Regd. No. A-4
ANDHRA PRABHA, CHITTOOR.
సంపుటి — సంచిక : 201
6 పేజీలు వెల : 7 నయాపైసలు
చిత్తూరు : గురువారం
2-8-1962

THE LARGEST CIRCULATED TELUGU DAILY

ఆంధ్రప్రభ

ఎడిటర్: నీలంరాజు వెంకట శేషయ్య

SIMULTANEOUSLY PUBLISHED FROM CHITTOOR & VIJAYAWADA

హాయిగానే ఉన్నామన్నారట!

గ్రేవింగ్‌స్టాడ్ (తూర్పు ట్రాన్స్‌వాల్), ఆగస్టు 1—

మోంబెర్గ్, క్రుగర్ అనే ఇద్దరు యువకులు వారం క్రిందట తమ భార్యలను మార్చుకున్నారు. అందరూ ఒప్పుకుని చేసిన పనే ఇది. ఎవరి భార్యతో వారు ఉండిపోండి అని స్థానిక మత గురువు సలహా చెప్పగా, ఈ మార్పువల్ల హాయిగానే ఉన్నామన్నారట. విడాకులు పుచ్చుకొని కొత్త దాంపత్యాలను స్థిరం చేసుకో సంకల్పించారు. తీరా నిన్న సాయంత్రం మోంబెర్గ్ తన కొత్త భార్యను టెలిఫోన్‌లో పిలిచి — మాట్లాడలేదు. ఆమెకు ఫోన్‌లో పిస్తోలు ప్రేలుడు విన వచ్చిందట. తలకొంచి గుండుపోయి అతడు చచ్చిపడి ఉన్నాడు!

హరిజన గృహ నిర్మాణం నిరర్థకమని ముఖ్యమంత్రి భావం

కంట్రాక్టరు కట్టే ఇళ్లు కూలిపోతున్నాయట

జాగా ఇచ్చి సహాయం చేయటం మంచిదని అభిప్రాయం

(ఆంధ్రప్రభ ప్రతినిధి) హైదరాబాదు, ఆగస్టు 1—

హరిజనులకు ఇళ్లు కట్టే కార్యక్రమం ప్రయోజనంలేదని ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి శాసనసభలో చెప్పారు. కట్టిన ఇళ్లల్లోకి హరిజనులు ప్రవేశించక ముందే, అవి కూలిపోయినాయన్నారు. అందువలన ఇళ్ళ స్థలాలిచ్చి ఇళ్ళు కట్టుకొనటానికి సహాయం చేయటం మేలు అని అన్నారు.

అనంతపురం జిల్లాలో ఇళ్ళు కూలిపోయినాయని శ్రీ వాగిరెడ్డి అన్నారు.

శ్రీ డి. సీతారామయ్య అడిగిన ప్రశ్నకు సమాధానంగా ముఖ్యమంత్రి ఇట్లా అన్నారు: ఇంటికి రూ. 1000 చొప్పున కేటాయించినా, దానిలో కొంతభాగం కంట్రాక్టరు మిగుల్చుకుంటాడు. ఈ సేవ పేరిట కంట్రాక్టరు పని చేయడు. లాభాలకోసం చూసుకుంటాడు. చౌకగా, గట్టిగా ఇళ్ళుకట్టే ఉపాయుంటే, ప్రభుత్వం సొమ్ము వ్యయం కేటాయిస్తుంది. కాని దీనికి శ్రమదానం కూడా కలిసి రావాలి. అందువలన ఇళ్ల స్థలాలు ఇచ్చి, ఇళ్లు కట్టుకొనటానికి ధనసహాయం చేయటం మేలు. కొన్ని ఇళ్లకు కలిపి ఒక [illegible] కూడా ఏర్పాటు చేయవచ్చు. మద్రాసులో, ధనాభావం వలన గృహనిర్మాణ పథకాలేమీ చేపట్టలేదు.

స్వ-పర భేదం

బాల్టిమోర్, ఆగస్టు 1—

"ఒక కొండ చరియనుంచి ఒక లారీ క్రిందకు దొర్లి వచ్చి, ఒక యింటి మీదపడి యిల్లు నాశనమయిందని బాల్టిమోర్ దినపత్రిక వార్తాసంపాదకుడు రిచర్డ్ బైర్టీకు ఎవరో ఫోన్‌లో వార్త అందించారు. బైర్టీ విసుగుతో "పడితే పడిందిలే. మాకు అవసరం లేదు" అని ఫోన్‌లో కసిరాడు. "ఇంత స్థిర చిత్తంతో మీరు ఈ వార్తవిని ఊర్కోగల్గినందుకు చాలా సంతోషిస్తున్నాము. ఆ లారీపడ్డది మీ ఇంటి మీదేలెండి" అని, అవతల వ్యక్తి ఫోన్‌లో చెప్పి ఫోను మూసివేశాడు.

శ్రీ సంజీవయ్యకు పేదరైతు ఆతిథ్యం

గోవా, ఆగస్టు 1—శ్రీ సంజీవయ్య ఒక పెద్ద హోటలులో విందుకు హాజరవుతూ వుండగా, ప్రవేశ ద్వారం వద్ద ఒక నిరుపేద రైతు వారిని ఆపి తన యింటిలో తయారుచేసిన ఒక రొట్టెను ఆప్యాయంగా అందించాడు. అంతకంటె ఎక్కువగా ఘనమైన ఆతిథ్యం ఇచ్చే శక్తి లేదనీ, శక్తి వున్నంతలో తాను ఇచ్చే యీ కానుక స్వీకరించవలసిందని అతడు కోరాడు. శ్రీ సంజీవయ్య ప్రీతితో దానిని తీసుకొని తిన్నారు. చాలారుచిగా ఉందని అన్నారు.

వ్యాపారంపై అమ్మకం పన్ను మినహాయింపు

రూ. 10 వేలకు పైగా పెంచే ప్రయత్నం

హైదరాబాదు, ఆగస్టు 1— వార్షిక క్రయ విక్రయాలపై అమ్మకం పన్ను మినహాయింపు పరిమితిని రూ. 10 వేలకు పైగా పెంచటానికి ఆర్థిక పరిశీలక మండలి అధ్యక్షుడు శ్రీ పి. యస్. లోకనాథం నివేదిక అందిన వెంటనే ప్రభుత్వం పరిశీలిస్తుందనీ, మినహాయింపు పరిమితి రూ. 10 వేల నుంచి రూ. 50 వేల వరకూ మద్రాసు రాష్ట్రం వలె పెంచేవట్ల రాష్ట్ర ప్రభుత్వానికి రూ. 50 లక్షలు నష్టం వస్తుందనీ ఆర్థిక శాఖ మంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి శాసన సభలో తెలియజేశారు.

కొలంబియా భూకంపం: దాదాపు 50 మంది మృతి

బగోటా, ఆగస్టు 1—మొన్న కొలంబియా నంతటినీ గడగడ వణికించిన భూకంపం ఫలితంగా మొత్తం 40 మంది 50 మంది వరకూ మరణించారని అధికారులు సేకరించిన లెక్కలను బట్టి తెలుస్తోంది.

అయితే ఈ భూకంపంవల్ల కూలిపోయిన భవనాలను వెదికితే మృతుల సంఖ్య ఇంకా పెరిగే అవకాశం ఉన్నదని తెలుస్తోంది.

భూమిశిస్తు చట్టం శాశ్వతమైనది కాదు

జలాధారాల వర్గీకరణను మార్చుకోవచ్చని మంత్రి భావం

హైదరాబాదు, ఆగస్టు 1—అదనపు భూమి శిస్తు చట్టం శాశ్వతంగా ఉండిపోతుందని గాని దానిని మార్చనేరాదని గానీ ప్రతిపక్షంవారు అనుకోరాదనీ, జలాధారాల వర్గీకరణను మార్చుకోవచ్చునని రెవెన్యూ మంత్రి శ్రీ మాకల రామచంద్రారెడ్డి అదనపు భూమి శిస్తు బిల్లుపై జరిగిన చర్చకు సమాధానమిస్తూ చెప్పారు.

శ్రీ రామచంద్రారెడ్డి ఇట్లా ప్రసంగించారు: శాసనసభ పరిశీలక సంఘంలో ప్రతిపక్ష సభ్యులు అనేక సూచనలు చేశారు—ఆరోపణలు చేశారు. కొన్ని సూచనలను స్వీకరించాము. ఆరోపణలను గురించి ఆలోచించ నక్కరలేదు. భూసారాన్ని బట్టి వర్గీకరణ చేయటం, భూములను తిరిగి పరిశీలించటం అన్నీ మంచి పనులే అవుతాయి. కానీ తృతీయ ప్రణాళిక లక్ష్యసాధనకోసం అదనపు పన్నులువేయాలి. పది ఏళ్లలో మళ్లీ భూముల సెటిల్మెంటు పూర్తి అవుతుంది. సెటిల్మెంటు జరిగి కొన్ని దశాబ్దాలు అయింది. అప్పటికీ ఇప్పటికీ పరిస్థితులు మారిపోయినాయి. శిస్తులు పాతకాలంనాటివి. ఉత్పత్తి, భూసారం, ధరలు పెరిగినాయి. అదనంగా వచ్చే ఆదాయాన్నంతో దిగుమింగేటంతగా వ్యవసాయ ఖర్చులు పెరగలేదు. పన్నులు ఇతర ఆదాయాలపైన కూడా విధిస్తున్నాము. తృతీయ ప్రణాళికలో రూ. 53 కోట్ల లోటు ఉన్నది. దీనిలో రూ. 38 కోట్లు అదనపు పన్నుల ద్వారా లభించాలి. అయితే ఏ రంగంలో ఎంతెంత పన్నుల మొత్తం వసూలు చేయాలనేది నిర్దుష్టంగా తేలలేదు. ఈ పన్నుల వలన మోసం ఏదో జరిగిందని అనుకుంటే, పంచాయితీలలోనూ, పురపాలక సంఘాలలోనూ జరిగే ఎన్నికలలో పాలకపక్షాన్ని ఓడించి, ప్రతిపక్షాలు తమ నిరసనను తెలుపుకోవచ్చు. రిజర్వు బ్యాంకులో రూ. 14 కోట్లు అదనంగా తీసుకున్నాము. ఆదాయం పరిస్థితి బాగాలేదు. అంతే గానీ, రైతును వంచించాలనే సంకల్పం లేదు.

పశ్చిమ గోదావరి జిల్లాలో సమగ్ర వ్యవసాయాభివృద్ధి పథకం ప్రారంభించాము. ఉత్పత్తి పెరిగింది. కాబట్టి ఈ బిల్లును తిరిగి తిరిగి పరిశీలన చేస్తూ, మార్పుతూపోతే దీనికి అంతం ఎక్కడ? పరిశీలక సంఘానికి ప్రభుత్వం లభింపజేసిన సమాచారం సరికాదని అంటున్నారు. సరిపడకున్నా పూర్తిగా తప్పుకాదు. పరిశీలక సంఘంలో సంఖ్యాబలాన్నిబట్టి ప్రభుత్వం వ్యవహరించలేదని చెప్తున్నాను. ప్రభుత్వానికి హృదయం ఉన్నది. లేకపోతే ప్రజలు ఎట్లా ఎన్నుకుంటారు? ప్రభుత్వానికి విద్వేషాలుగానీ, మారని సంకల్పాలుగానీ లేవు. భూమిమీద శిస్తు పెంచుతున్నాము. అన్ని భూములపైనా పెంచుతున్నాము. పెద్దా చిన్నా అనే విచక్షణ ఏదీ చూపలేదు.

హైదరాబాదులో హాయైన వాతావరణం

రాజేన్‌బాబు ప్రశంస

హైదరాబాదు, ఆగస్టు 1—హైదరాబాదులో వాతావరణం చాల ఆహ్లాదకరంగానూ, ఆరోగ్యదాయకంగానూ వున్నదనీ, ఇక్కడికి వచ్చిన తర్వాత తన ఆరోగ్యం చాలవరకూ కుదుటపడినదనీ మాజీ రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్రప్రసాద్ అన్నారు.

వీరి క్రిందివిధంగా తెలియజేశారు : ప్రధాని శ్రీ నెహ్రూ ఇక్కడ 2 రోజులు మాత్రమే విశ్రాంతి తీసుకున్నారు. మరి కొంతకాలం వుండి వుంటే చాల లాభదాయకంగా వుండేది. వారి ఆరోగ్యం కూడా చాలవరకూ కుదుటపడేది. నేను ఇక్కడికి వచ్చిన తర్వాత నా ఆరోగ్యం చాలవరకూ కుదుటపడినది. నేను రోజ ప్రస్తుతం 500 గజాలు బాగా నడువగలుగుతున్నాను. ఇక్కడి వాతావరణంమూలంగానే నా పరిస్థితి ఇంత మెరుగైనదని భావిస్తున్నాను. ప్రధాని శ్రీ నెహ్రూ కూడా ఢిల్లీకి వెళ్లినపుడు హైదరాబాదు వాతావరణాన్ని గురించి ప్రశంసించినందుకు సంతోషిస్తున్నాను. ప్రధాని శ్రీ నెహ్రూ కొంత కాలం ఇక్కడ విశ్రాంతి తీసుకోవటం ఉచితమని నేను భావిస్తున్నాను.

రాష్ట్రపతి ఇక్కడ సాలీనా కొంతకాలం విశ్రాంతి తీసుకొనే సంప్రదాయం యధావిధిగా కొనసాగాలని కోరుతున్నాను. నేను ఉత్తరాదివాడిని గనుక, దక్షిణప్రాంతంలో కొంతకాలం వుండాలని ఈ కార్యక్రమం నిర్ణయించుకోలేదు. రాష్ట్రపతి చాలకాలం ఢిల్లీలోనే తమ కాలం గడుపవలసి వస్తున్నందున, దక్షిణ ప్రాంతంలో కూడా కొద్దికాలం వుండటం సబబుగావుంటుంది.

ఏ వ్యక్తిగానీ రాష్ట్రపతిగా ఎన్నికైనపుడు, తాను దక్షిణాది, ఉత్తరాది వారమన్న భావం పోవాలి. నేను విదేశాలలో పర్యటించాలని గానీ, ఇతర రాష్ట్రాలలో వుండాలని గానీ నాకు ఏలాటి ఆశలు లేవు. నాకు ఈ వాతావరణం అనుగుణంగా వున్నంతవరకూ నేను ఇక్కడ వుండదలచుకొన్నాను. ప్రతిదినము అన్నివర్గాల ప్రజలను కలుసుకొంటున్నాను. ఈ విధంగా కొంతకాలం సద్వినియోగం కావటం నాకు సంతోషకరంగా వుంది. అన్ని రాష్ట్రాలు ప్రాంతీయ భేదాలను పెంచుకోకుండా అన్యోన్యంగా అభివృద్ధి చెందాలని నా ఆశ.

భూమిశిస్తు బిల్లుకు శాసనసభ ఆమోదం

స్వతంత్రపార్టీ సభ్యుల నిష్క్రమణ

హైదరాబాదు, ఆగస్టు 1—ఆంధ్రప్రదేశ్ అదనపు భూమి శిస్తు శాసనాన్ని సెలెక్టు సంఘ సిఫార్సులతో శాసనసభ ఆమోదించింది. ఈ శాసనానికి 55 వోట్లు అధికంగా వచ్చినవి. ఈ బిల్లుపై ప్రథమంగా తీవ్రమైన విమర్శలు జరిగాయి. శ్రీయుతులు పి.సుందరయ్య, తరిమెల నాగిరెడ్డి, మరి 12 మంది ప్రతిపక్ష నాయకులు తీవ్రంగా విమర్శలు చేశారు. శాసనానికి అనుకూలంగా 139 వోట్లు, ప్రతికూలంగా 91 వోట్లు వచ్చినవి.

ఈ శాసనాన్ని మరొక సెలెక్టు సంఘానికి నివేదించి రాబోవు శాసనసభ సమావేశంలో చర్చ జరగాలని శ్రీ కె. యల్. నరసింహారావు ఒక సవరణ ప్రతిపాదించారు. ఈ సవరణకు అనుకూలంగా 94, ప్రతికూలంగా 150 వోట్లు వచ్చినవి.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య మరి రెండు సవరణలు ప్రతిపాదించారు. ఈ రెండు సవరణలు కూడా వీగిపోయినవి.

శ్రీ జి. ఎస్. పట్టాభిరెడ్డి (స్వ) ప్రతిపక్షాలు ప్రతిపాదించిన అన్నిరకాల సవరణలకు వ్యతిరేకంగా ఓటుచేసి, భూమిశిస్తు శాసనంపై ఓటు జరిగినపుడు తటస్థంగా వుండిపోయారు.

ఈ శాసనం పట్ల నిరసనగా తాము సభ నుండి నిష్క్రమిస్తున్నామని స్వతంత్ర పార్టీ నాయకుడు శ్రీ గౌతు లచ్చన్న సభాపతికి తెలియజేశారు. రైతులకు అన్యాయం జరుగుతున్నందున ఈ శాసనంపై తాము చర్చించదలచుకోలేదని శ్రీ లచ్చన్న అన్నారు. స్వతంత్రపార్టీ సభ్యులందరూ సభనుండి నిష్క్రమించారు.

సమష్టి విపణిలో బ్రిటన్ చేరిక

భారతదేశం సింహళం పాకిల శ్రేయస్సుపై శ్రీలాల్ అనుమానం

బ్రస్సెల్స్, ఆగస్టు 1—సమష్టి విపణిలో బ్రిటన్ సభ్యత్వాన్ని గురించిన ఒప్పందంలో భారతదేశం, సింహళం, పాకిస్తాన్‌ల శ్రేయస్సు దెబ్బతినకుండా హామీ ఏమీ ఉండక పోవచ్చునని యూరప్‌లో ఆర్థిక వ్యవహారాల భారతీయ కమీషనర్ శ్రీ కె. బి. లాల్ అనుమానం వెలిబుచ్చారు.

ఈ విషయమై భారతదేశం సమర్పించిన విజ్ఞప్తి పత్రాన్ని బ్రిటన్‌కానీ, సమష్టి విపణి సభ్యదేశాలు కానీపూర్తిగా లెక్కలోకి తీసుకోలేదని లాల్ నిన్న ఇక్కడపత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ అన్నారు. భారతీయ విజ్ఞప్తి పత్రాన్ని వారు పరిశీలించాలని కోరారు.

లండన్, ఆగస్టు 1—1963 ఆగస్టు 31 లోగా నూతన మలయాసియా రాజ్యం ప్రావిర్భవించునని బ్రిటన్, మలయా ప్రభుత్వాలు నేడు సంయుక్త ప్రకటన చేశాయి.

హోసూరును ప్రత్యేక జిల్లా కేంద్రం చేయాలి

సేలంజిల్లా విభజన కార్యక్రమ ఉద్యోగికి విజ్ఞప్తి

హోసూరు, ఆగస్టు 1— సేలం జిల్లాను విభజించి చేయదగు ఏర్పాట్లను సూచించటానికి మద్రాసు ప్రభుత్వం నియమించిన ప్రత్యేకోద్యోగి శ్రీ కృష్ణస్వామికి, ఉత్తర సేలం ప్రాంతానికి హోసూరును జిల్లా కేంద్రంగా చేయాలని హోసూరు ప్రాంత సంస్థలు ప్రముఖులు విజ్ఞప్తులు చేశారు.

ఈ క్రింది సంస్థలు విజ్ఞాపనలు అందజేసినారు:— న్యాయవాదుల సంఘం, పంచాయతీ సంఘం, తాలూకా వాణిజ్య సంఘం, పొట్టి శ్రీరాములు సేవా సమితి, పౌర సంఘం. హోసూరు పుర ప్రముఖులే గాక, కేలమంగలం, దెంకనికోట, తలి, అంచెట్టి, ఉద్దనపల్లి, బాగలూరు ప్రముఖులు కూడా ఇట్లాగే చెప్పుకున్నారు.

వీరి విజ్ఞాపనల సారాంశం:— హోసూరు తాలూకా చాలా పెద్దది— 1200 చదరపు మైళ్ళున్నది. ఇదే ఒక జిల్లా కాదగినంతది. జిల్లాల ఏర్పాటును బ్రిటిష్ ప్రభుత్వం ఒక పద్ధతి ప్రకారం చేయలేదు. వాళ్ల అవసరాలు తీరటానికి అనువుగా ఏర్పాట్లు చేసుకున్నారు. మద్రాసు రాష్ట్రంలో సవ్య పద్ధతిలో ఏర్పాటు కాని జిల్లాలలో సేలం జిల్లా ఒకటి. 19వ శతాబ్దంలో బాలాఘాట్, బారామహల్, తాలాఘాట్ ప్రాంతాలను చేర్చి ఈ జిల్లాను రూపొందించారు. ఇవి ఒకే విధమైన ప్రాంతాలు కూడా కావు. అందువలన ఈ సేలం జిల్లాను మూడు జిల్లాలుగా విభజించటం ఉచితం. అప్పుడు ప్రజాస్వామ్యయుతంగా ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయటానికి కూడా అవకాశం కలుగుతుంది. హోసూరు తాలూకాలో 200 రెవిన్యూ గ్రామాలు—వెయ్యి శివారు గ్రామాలు ఉన్నాయి. జనాభా 3 లక్షలు. జనాభా పెరుగుతున్నది. అందువలన దీనిని ప్రత్యేక జిల్లా చేయటం సమంజసం. ఇటువంటి పరిమాణం గల జిల్లాలనేకం ఉన్నాయి. కేరళలో జిల్లాల సగటు వైశాల్యం 1100 నుంచి 1200 వరకూ ఉన్నది. నీలగిరి జిల్లా 984 చ. మై. కన్యాకుమారి జిల్లా 643 చ. మై. కూర్గు జిల్లా 1591 చ. మై. బీహారు లోని డాంబాన్ జిల్లా 689 చ. మై. మధ్యప్రదేశ్‌లో దాతియా జిల్లా 782 చ. మై. రాజస్థాన్‌లో దుంగార్పూర్ జిల్లా 1460 చ. మై. ఉత్తర ప్రదేశ్‌లోని డెహ్రాడూన్ జిల్లా 1201 చ.మై. హిమాచల్ ప్రదేశ్‌లో బిలాస్ పూర్ జిల్లా 448 చ. మై. సిర్మూర్ జిల్లా 1098 చ. మై. జమ్మూ జిల్లా 1147 చ. మై.

ఇవిగాక హోసూరుకు జిల్లా స్థాయిని కల్పించటానికి ఈ క్రింది అంశాలుకూడా అనుకూలం—

వాతావరణం బాగుంది సహజ సంపద చాలా ఉంది. చారిత్రిక, మత, క్షేత్రాలున్నాయి. జలధారాలున్నాయి. భూసారం అనేక పంటలకు అనువైనది. మద్రాసు, ఆంధ్ర, కర్నాటకలకు వ్యాపార సంబంధాలు సన్నిహితంగా ఉన్నాయి. వర్షం అన్ని ఋతు పవనాల ద్వారా లభిస్తుంది. త్వరలో రైలు స్టేషన్‌కూడా ఏర్పడనున్నది. విద్యాలయాలున్నాయి— కళాశాల ఏర్పడటం అవసరం. అనేక పరిశ్రమలు వృద్ధి చేయటానికి ముడి వస్తువులు లభిస్తాయి. అభివృద్ధి కోసం ఐదు బ్లాకులు ఏర్పడి పనిచేస్తున్నాయి. జాతీయంగా ఖ్యాతిగాంచిన వ్యక్తులు ఉద్భవించిన ప్రాంతం. అనేక రోడ్లకు కూడలి.

1830 నుంచి 1861 వరకూ సేలం జిల్లాకు హోసూరు కేంద్రంగా ఉండేది. ప్రస్తుతం సబ్‌కలెక్టర్ కార్యాలయం ఉన్నది.

ఈ ప్రాంతం సహజ సంపద పుష్కలంగా కలిగి ఉన్నా, దీనిని మద్రాసు ప్రభుత్వం అభివృద్ధి చేయటం లేదు. సహజ సంపదలేని అనేక తాలూకాలను ప్రభుత్వం ఎంతో అభివృద్ధి చేస్తున్నారు. గత 150 ఏళ్లలో ఈ తాలూకాలో జరిగిన అభివృద్ధి దాదాపు శూన్యం.

జిల్లా అవసరాలను తీర్చే కార్యాలయాల హంగులు హోసూరులో ఉన్నాయి. పశు సంపర్కక పరిశోధనాలయం, పట్టు పరిశ్రమ కేంద్రం కూడా ఉన్నాయి.

ఈ విజ్ఞాపనను అందజేసిన వారిలో శ్రీయుతులు కె. ఎస్. కోదండరామయ్య, శ్రీమతి కమలమ్మ, హనుమయ్య, బి. ఎస్. కృష్ణమూర్తి, కె. నారాయణస్వామి, టి. ఎం. రంగయ్యశెట్టి, డి. రాజనాయుడు, కె. టి. నారాయణరెడ్డి, పి. కృష్ణశెట్టి, డా. కె. వి. రావు, ఇంకా అనేకులు ఉన్నారు.

అమెరికాపరీక్షల వాయిదా

వాషింగ్టన్, ఆగస్టు 1—జాన్‌స్టన్ దీవిలో జులై 25 న అణ్వస్త్ర వాహక థార్ రాకెట్‌ను ధ్వంసం చేయటంలో చాల ఎక్కువగా విధ్వంసక క్రియ జరిగినదనీ, దీనిని సరిచేసుకొనేందుకు తిరిగి కొన్నివారాలు పట్టవచ్చుననీ అమెరికా అణుశక్తి సంఘం నేడు వెల్లడించింది.

త్వరలో తిరిగి అంతరాళంలో ఎత్తున అణ్వస్త్రాలు పేల్చటం జరుగుతుందట.

బాబూజీ....



తొందరపడవద్దు. 15 వ తారీకు దాటితే దుకాణదారులు నవ్వంగా మరీ అంత కటువుగాకుండా ప్రవర్తిస్తారు.

పుటకకు పూర్వమే రెండుగా చీలిన పాకిస్తాన్ ముస్లింలీగ్

ఈ ప్రభుత్వంతో చేరవద్దనే వారితో మంత్రివర్గపక్ష విభేదం

కరాచీ, ఆగస్టు 1—సైనిక శాసనంతో మరుగునపడిపోయి 45 మాసాల తర్వాత ఈనాడు గ్రహణంవదలి తిరిగి బైటపడుదామనుకొన్న పాకిస్తాన్ బృహద్రాజకీయ పక్షం 'ముస్లింలీగ్' పునర్జన్మ ఎత్తేలోగానే రెండుగా చీలిపోయే ప్రమాదం నేడు తీవ్రంగా ఆ పార్టీని ఎదుర్కొంటున్నది.

ముస్లింలీగ్ సభ్యులలో, ఇప్పటి ప్రభుత్వంలో ఉద్యోగాలు స్వీకరించరాదనేవారూ, మంత్రి మండలిలో ఉన్నవారి పక్షంవారూ, స్ఫుటంగా రెండుగా చీలి నిలిచి ఒకరి నొకరు ఎదుర్కొంటున్నారు.

రెండువారాల క్రితం పాకిస్తాన్ జాతీయ శాసనసభ రాజకీయ పక్షాల బిల్లును ఆమోదించినప్పటినుంచి, పశ్చిమ పాకిస్తాన్‌లోని పూర్వ ముస్లింలీగ్ కార్యకర్తలూ, సైనిక శాసనంతో అంతర్హితమయిన ఇతర పక్షాల నాయకులూ కూడా, ఈ బిల్లు ఆమోదించటంతో, పాకిస్తాన్‌లోని తమ తమ రాజకీయ పక్షాలన్నీ స్వయంసిద్ధంగా పూర్వస్థాయిలో యథాప్రకారంగా పునరుద్ధీతమయాయంటూ ప్రకటనలతో దేశాన్ని ముంచెత్తారు.

పశ్చిమ పాకిస్తాన్ మంత్రివర్గాలలోని సభ్యులు ముఖ్యంగా కేంద్ర అంతరంగిక మంత్రి శ్రీ హబీబుల్లాఖాన్ వంటి వారంతా, కొత్త చట్టం క్రింద పార్టీలు తిరిగి ఏర్పడవలసి ఉన్నదని వాదిస్తున్నారు.

పశ్చిమ పాకిస్తాన్‌లో ఇలా వివాదం చెలరేగుతుంటే అటు తూర్పు పాకిస్తాన్ వివిధ పక్షాల నాయకులు (ముస్లింలీగ్‌తో సహా) పార్టీలు అసలు తిరిగి తల ఎత్తి పనిచేయాలంటే పూర్తి ప్రజాస్వామ్యం, ప్రాథమిక హక్కులూ ఉండాలన్న తమ కోర్కెలను అనుసరించి ఈ వివాదం పట్ల పూర్తి నిర్లక్ష్యం చూపిస్తున్నారు.

తూర్పు పాకిస్తాన్ నేతలు ఈ రీతిగా అఖిల పాకిస్తాన్ రాజకీయ పక్షాల ఏర్పాటుకే తోడ్పడక రాష్ట్ర విభేదాలు తెచ్చిపెట్టి అసలు రాజకీయ పక్షాలన్నీ తూర్పు పశ్చిమ రాష్ట్ర విభేదాలతో వేరుపడే ప్రమాదాన్ని తెచ్చిపెట్టినారట.

దీనితో పశ్చిమ పాకిస్తాన్ ముస్లింలీగ్ సభ్యులు కొందరు, కొంత కొంత తమ దృక్పథం మార్చుకొంటూ తూర్పు పాకిస్తాన్ సభ్యులను కూడా తమలో చేర్చుకొనేందుకు ప్రయత్నాలు సాగించారు. అసలు తూర్పు పాకిస్తాన్‌లో స్వరాష్ట్ర రాజకీయ పక్షాలూ ఏకమయి ఐక్యరాజకీయ పక్షంగా ఏర్పడి ప్రజాస్వామ్యంకోసం ఉద్యమించే ప్రమాదం కనబడ్డది.

ఇప్పుడు తూర్పుపాకిస్తాన్‌లోని పాత ముస్లింలీగ్ మాజీ ఉపాధ్యక్షుడు మౌలానా అక్రంఖాన్ పాత ముస్లింలీగ్ మండలిని సమావేశపరచ చూడటంతో పరిస్థితులు మరింత గందరగోళంగా తయారయాయి.

ప్రభుత్వ వ్యతిరేకులైన పాత ముస్లింలీగర్లకందరకూ ఈ పర్య చాల బాగుగనే కనిపిస్తున్న ప్రభుత్వంలో ఉన్నవారికిది రుచించటం లేదు.

అక్రంఖాన్ సంకల్పం వినినంతనే రావల్పిండిలోని లీగ్ మంత్రులు, గత రెండు రోజులుగా అడావుడిగా సంప్రదింపులు జరుపుతున్నారు.

అసలు పాత కార్యవర్గం అంటూ ఇప్పుడు ఉండేందుకే వీలులేదనీ కొత్తచట్టం ప్రకారం కొత్తగా ముస్లింలీగు పునరుద్ధరణ కావలసి ఉన్నదనీ వీరివాదం అందుచేత తూర్పుపాకిస్తాన్‌లోని తొమ్మిదిమంది రాజకీయనాయకులు ఇన్నాళ్లూ చెప్పిన 'యునైటెడ్ ఫ్రంట్' కూడా తమను ఎదిరిండేందుకు జేషజంగా పైకిచూపిన ఎత్తేతప్ప వేరు ఏమీకాదని, పశ్చిమ పాకిస్తాన్ అధికారాలలో ఉన్న లీగ్ సభ్యులు భావిస్తున్నారు.

కర్నూలు కళాశాలలో ఇద్దరు బాలికల ఆత్మహత్య

ప్రిన్సిపాలు బెదరింపులు ప్రధాన కారణమని ముఖ్యమంత్రి వెల్లడి

హైదరాబాద్, ఆగస్టు 1— కర్నూలులోని కాశిరెడ్డి వెంకటరెడ్డి కళాశాల ప్రిన్సిపాల్ బెదరించి, చీవాట్లు పెట్టిన ఫలితంగా ఇద్దరు విద్యార్థినులు 1961 డిశంబరులో కర్నూలు-కడప కాల్వలోపడి ఆత్మహత్య చేసుకున్నారని ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి శాసనసభలో అన్నారు.

శ్రీ టి. నాగిరెడ్డి (క) అడిగిన ప్రశ్నలకు సమాధానంగా ముఖ్యమంత్రి యీ క్రింది విధంగా అన్నారు: పై ఇద్దరు విద్యార్థుల బాధ చాలా విచారకరమైనది. ఇరువురి శవాలను డిశంబరు 22, 25న బయటికి తీయటం జరిగింది. డిశంబర్ 22న దొరికిన శవం కుమారి సి. సరోజ (17) అని గుర్తు పట్టారు. ఆమె ప్రీయూనివర్సిటీ కోర్సు చదువుతూ ఉండేది. ఆమె కుమారి కైసు రాజ్యంతో కలసి పరారీ అయినది. డిశంబరు 13 నుంచీ కానరావటంవలన డిశంబరు 15న పోలీసులకు ఫిర్యాదు చేయటం జరిగింది. డిశంబరు 25న దొరికిన కళేబరం ఒక వివాహితగా [illegible] వయస్సు (19) [illegible] మెడలో తాళిబొట్టు వుండినది.

పై ఇద్దరు బాలికలు కన్పించటం లేదని ఫిర్యాదులు చేసిన ఫలితంగా పోలీసులు చాల తీవ్రంగా కృషిచేసే దర్యాప్తు సాగించారు. ఈ దర్యాప్తు ఫలితంగానే ఒక విద్యార్థిని శవం కర్నూలు—కడప కాలువలో దొరికింది.

డిశంబరు 13న ప్రిన్సిపాలు పై ఇద్దరు విద్యార్థినులను పిలిచి, ఇతర విద్యార్థుల ముందు చీవాట్లు పెట్టడట. కానీ ఇందుకు ప్రిన్సిపాలు ఒప్పుకోవటంలేదు. పరీక్షలలో విద్యార్థినులు కాపీచేస్తున్నందున ప్రిన్సిపాలుబెదరించి, చీవాట్లు పెట్టినదంటున్నారు. రెండవ విద్యార్థి కుమారి కైసు రాజ్యం శవం ఎంతగా గాలించినా దొరకలేదు. డిశంబరు 13న పై ఇరువురు విద్యార్థినులు దూదువర్ పేటవద్ద కాల్వతీరంలో ఉన్నట్లు సాక్ష్యాలు ఉన్నవి.

శ్రీ నాగిరెడ్డి:—ప్రిన్సిపాలు వారిని చీవాట్లు పెట్టడమే కాకుండా, కర్రతో కొట్టడం జరిగిందనీ, ఒక విద్యార్థి అక్కడే మూర్ఛపడిపోయిందనీ, తల్లిదండ్రులనుంచి మాకు ఫిర్యాదులు అందినవి. ఈ విషయం దర్యాప్తులో బయటపడిందా!

ముఖ్యమంత్రి లేదు. మాకు అందిన సమాచారంలో ఇతర విద్యార్థుల ముందు ప్రిన్సిపాలు పై ఇద్దరు విద్యార్థినులను చీవాట్లు పెట్టినట్లు మాత్రమే తెలుస్తున్నది.

శ్రీ నాగిరెడ్డి:—ప్రిన్సిపాలు కొట్టిన తర్వాత విద్యార్థులు కన్పించలేదట. వాస్తవమేనా?

ముఖ్యమంత్రి:— లేదు. కొందరు పై ఇరువురి విద్యార్థినులను కర్నూలు, కడప కాలువ వద్ద చూచారు. ఈ అవాంతర పరిస్థితులకు నేను చాలా విచారిస్తున్నాను.

"ప్రారంభోత్సవం"
బందరు-విజయలక్ష్మి టాకీస్
ఆధునిక సౌకర్యములతో నిర్మింపబడినది.



1-8-62 ఉదయం 8-30 గంటలకు
కృష్ణాజిల్లా కలెక్టరు
శ్రీ యస్. ఏ. కరీంగారు
ప్రారంభోత్సవము చేసినారు.
ప్రేక్షకులకు అత్యుత్తమ చిత్రములను అందించుటకు మేము సర్వదా ప్రయత్నించెదము.
ప్రేక్షకుల ఆనందమే - మా ఆశయం.
పాలకుర్తి జగన్నాధరావు అండ్ పార్టనర్సు.



ఈ క్రింది
ప్రత్యక్ష వైరుధ్యాలన్నీ
పెన్ పైన ఎండిపోదు
కాగితంపైన శీఘ్రం ఎండుతుంది
రంగు పక్కా అయినది
సరళంగా ప్రవహిస్తుంది
కాగితంపైన ఎప్పటికీ చెరగదు
కలాన్ని శుభ్రంగా కడగవచ్చు.
కలిసి సులేఖాసిరా
Sulekha
FOUNTAIN PEN INK
ఎందువలననే సులేఖా
... అవసరం అవుతున్నది.
SULEKHA WORKS LTD.
CALCUTTA • DELHI • BOMBAY • MADRAS

100% వాటరు ప్రూఫ్
తారపాలిన్లు
DAISY TRADING CORPN.,
Post Box No. 3185-Bombay-8.
Phone: 321757.

డాక్టర్ వృత్తి చేయండి!
ఇంటిలో విరామంగా కూర్చొని వుండేప్పుడు పోస్టల్ ట్యూషన్ద్వారా, హోమియోపతి చదువు కొని, గవర్నమెంటు రిజిస్టర్డు కాలేజిద్వారా డిప్లొమా పొందండి. ప్రాస్పెక్టస్ ఉచితము. వివరములకు వెంటనే వ్రాయండి.
INDIAN HOMOEOPATHIC COLLEGE (A.P.), JULLUNDUR CITY


ఉన్మాద చికిత్స
ఒక రోజు మందు వలన లాభము కలుగును. పది రోజుల మందు వెల రు. 25/— మెంటల్ ఆయిల్ వెల రు. 8/—
రాజవైద్య పం. మనోహర్ లాల్ మిశ్ర
శాస్త్రినిలయం, ఉన్మాద్ చికిత్సాలయం,
చౌక్ మైదాన్ ఖాన్, చార్మినార్
హైదరాబాద్ — ఆం. ప్ర.

సంగ్రహ ప్రకటనలు

కావలెను

తాడినాడ పంచాయతీ

కృష్ణాజిల్లా, కైకలూరు తాలూకా తాడినాడ పంచాయతీ ఆఫీసునకొక "ఆఫీసు ప్యూన్"గా పనిచేయుటకు యీ పంచాయతీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుగారికి 6—8—62 తేదీ చేరునట్లు దరఖాస్తులు కోరబడుచున్నవి. ఎలిమెంటరీ విద్యపూర్తికావలెను, 30 సంవత్సరముల వయస్సులోపు కల్గినవారలు. లోగడ సర్వీసులో అనుభవము కలవారి కధిక ప్రాధాన్యమివ్వబడును. కేర్టరు, కాండక్టు సర్టిఫికేట్లతో సహా వారి వారి అనుభవ సర్టిఫికేట్లు గూడ దరఖాస్తులకు జతపరచవలెను. పై తేదీకి అనంతరము చేరునవి త్రోసివేయబడును.
(సం) సిహెచ్. వెంకటస్వామి,
ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్.

అమ్మకము

హెయిని అండ్ సన్స్ రాయల్ సైజు ప్రింటింగు మిషన్ (డబుల్ క్రౌన్ ఫుల్ షీటు కూడ ప్రింటు కాగలదు.) మంచి వర్కింగ్ ఆర్డరులో ఉన్నది. బాక్స్ నెం. 1173 కు కేరాఫ్ ఆంధ్రప్రభ, విజయవాడ—3.

ఏజెంట్లు కావలెను

మా ఫొటో ఆఫ్సెట్ 1963 క్యాలెండర్లకు ఆర్డర్లు బుక్ చేయడానికి ఏజంట్లు కావలెను. మంచి షరతులు.
Shree Aruna Off-Set Printers,
217, South Masi St., Madurai-1.

ఉబ్బసం మందు

రిజిస్టర్డు ఉబ్బసం హిమాలయన్ మూలిక క్షీర పాయసంలో (ఖీర్) 15—8—62 పౌర్ణమినాడు పుష్యమికంలో ఉబ్బసం, దగ్గు, పడిశం, ఊపిరాడకపోవుట, మొదలైనవి పూర్తిగా నయమగును. జాబులు ఇంగ్లీషులో వ్రాయండి.
Manager, SHRI MAHATMA SIDH BABA SEVA ASHRAM, P.O. Chitrakot, U.P.

శుభకృతునామ సంవత్సరం
శ్రావణ శుద్ధ విదియ
1962 ఆగస్టు 2, గురువారం
శుద్ధ విదియ: సా. 6—31 గం. వరకు
పుష్య: రా. 2—7 గం. వరకు
వర్జ్యం: 15—34 ఘడియలకు పైగా

ఆంధ్రప్రభ
1962 ఆగస్టు 2, గురువారం

పంచాయతీరాజ్య సంప్రదాయ సృష్టి

ఏ వ్యవస్థ అయినా విజయవంతం కావడం దానిని నిర్వహించే వ్యక్తుల వ్యవహార దక్షతపై ఆధారపడి ఉంటుంది. వారిలో వ్యవహార దక్షత లోపించినప్పుడు ఎంత మంచి వ్యవస్థయినా విఫలమై పోకతప్పదు.

వికేంద్రీకరణ సిద్ధాంతాన్ని అనుసరించి రూపొందించ జరిగిన పంచాయతీ రాజ్య వ్యవస్థ చాల మంచి వ్యవస్థ అనడంలో ఎలాంటి సందేహంలేదు. కాని, ఇది సక్రమంగా నిర్వహించబడి సత్ఫలితాల నివ్వాలంటే, దీని నిర్వహణ బాధ్యత కలిగిన అధికార, అనధికార సభ్యులు తమ వ్యవహార దక్షతను ప్రదర్శించడం అత్యంతావశ్యకం.

వికేంద్రీకరణ సిద్ధాంతం ఉత్సాహమైన పంచాయతీ రాజ్య వ్యవస్థలో ప్రజలచే ఎన్నుకోబడిన అనధికార సభ్యులకే సకల బాధ్యతలు అప్పగించక ప్రభుత్వ ప్రతినిధులపైన అధికారులకు కూడా యిందులో కొంత బాధ్యత కల్పించాలని ప్రశ్నించేవా రుండవచ్చు. నిజమే కాని, ప్రస్తుత పరిస్థితులలో పంచాయతీ వ్యవస్థ ద్వారా జరగవలసిన పనులు చురుకుగా పక్రమంగా జరగడంకోసం ప్రభుత్వాధికారులను కూడా దీనిలో ప్రవేశపెట్టడం జరిగింది. ప్రజాభిప్రాయం ప్రజ లెన్నుకొన్న అనధికార సభ్యులలో ప్రతిబింబించగా ప్రభుత్వాధికార సభ్యులు దానికి దోహదం చేసి పనులు త్వరితంగా జరిగేటట్టు చెయ్యాలని సంకల్పం.

అనగా, అధికార అనధికార సభ్యుల పరస్పర సహకారంతో యీ వ్యవస్థా కార్యక్రమమంతా కొనసాగవలసి ఉంది. అట్టి సహకారం మీదనే వారి వ్యవహార దక్షత ఆధారపడి ఉన్నది. ఒకరికొకరు సహకరించుకోడానికి బదులు అవరోధించుకోడం వ్యవహార దక్షత అనిపించుకోదు. అది ఈ వ్యవస్థ నిర్మాణపు ముఖ్య లక్ష్యానికే విరుద్ధం.

పంచాయతీ రాజ్య వ్యవస్థను విజయవంతం చెయ్యడమే ఇలాంటి అధికారులూ అనధికారులు కూడా తమ ప్రధాన లక్ష్యంగా పెట్టుకోవాలి. తమ అధికార బాధ్యత లన్నింటినీ ఆ లక్ష్య సిద్ధికి వినియోగించుకోడానికే కుతూహలురై ఉండాలి. అంతేతప్ప, ఈ పంచాయతీ సంస్థలను కలహాలకు ఆటపట్టులుగా చెయ్యడానికి ఎంతమాత్రం పాల్పడరాదు.

సహకార ప్రవృత్తి అధికార అనధికార సభ్యుల మధ్యనేకాదు ఉండవలసినది. అనధికార సభ్యులు తమలో తాము సహకార భావంతో మెలగడం కూడా అత్యంతావశ్యకం. అలా మెలగ గలిగినప్పుడే, ఈ సంస్థల కార్యక్రమాలు నిర్నిరోధంగా కొనసాగి ఆయా ప్రాంతాల అభివృద్ధికి ఒక చక్కని దోహదం చెయ్యగలుగుతాయి. చక్కని సత్సంప్రదాయాల సృష్టి చెయ్యడం యిందుకు ఎంతైనా అవసరం.

ఆంధ్రప్రదేశ్ పంచాయతీ సమితులు, జిల్లా పరిషత్తుల పవరణ బిల్లు పరిశీలనకు సెలెక్టు కమిటీని నియమించే సందర్భంలో ఆంధ్రప్రదేశ్ శాసన మండలిలో ప్రసంగిస్తూ పంచాయతీ రాజ్య శాఖ మంత్రి శ్రీ చెన్నారెడ్డిగారు యీ సంప్రదాయ సృష్టిని గురించే ప్రత్యేకించి ప్రస్తావించారు. పంచాయతీ సమితులు, జిల్లా పరిషత్తులకు చెందిన సభ్యులెల్లరూ యీ హితవు శ్రద్ధగా పాటించడం అవసరం. అధికార సభ్యులు కొందరు సమావేశాలకు సరిగా హాజరుకాక నిర్లక్ష్య వైఖరి నవలంబిస్తున్నట్టు తెలుస్తున్నది. వారిని గట్టిగా హెచ్చరిక చేసి శ్రద్ధాభక్తులతో తమ బాధ్యతలు నిర్వహించేటట్టు చేయగల కీలకం మంత్రిగారి చేతుల్లోనే ఉన్నది.

జిల్లా పరిషత్తులు, పంచాయతీ సమితులలో ఉపాధ్యాయుల స్థితిగతులు చాల అధ్వాన్నంగా ఉంటున్నవి. ఉపాధ్యాయుల నియామకంలోనేమి, బదిలీలలోనేమి ప్రబలుతున్న అరాచకాన్ని నివారించి వాటిని క్రమబద్ధం చెయ్యడం చాల అవసరం. అలాగే అన్ని కార్యక్రమాలను క్రమబద్ధంచేసి, పార్టీ తగవులు కులతత్వాలు వీటిని చీకాకు పరచకుండే చర్యలు తీసుకుంటూ, సహకార ప్రవృత్తి ఎల్లరిలో ఉద్దిక్తమయ్యేటట్టు చేయగలిగే పర్యంతం పంచాయతీరాజ్య వ్యవస్థ సక్రమ పంథాలా పురోగమిస్తున్నట్టు కానేరదు.

నాడు - నేడు
శ్రీ నెహ్రూలో మార్పుపై శ్రీ మసానీ వివరణ

(ఎక్స్ప్రెస్ వార్తాసంస్థ)

అహమ్మదాబాద్, ఆగస్టు 1—కాలగమనంతో బాటు శ్రీ నెహ్రూ మనోభావాలు మారిపోయినట్లు స్వతంత్రపార్టీ నాయకుడు శ్రీ యం. ఆర్. మసానీ భావిస్తున్నారు.

శ్రీ మసానీ నిన్న పత్రికా విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ దాదాపు 25 ఏండ్ల క్రిందట శ్రీ నెహ్రూ ఒకదఫా ఐరోపాఖండంలో పర్యటిస్తుండగా ముస్సోలినీతో భేటీకి వచ్చిన ఆహ్వానాన్ని ఆయన మర్యాదగానే ఖచ్చితంగా నిరాకరించిన విషయం గుర్తుకు తెచ్చారు. అబిసీనియాను జయించిన ఇటలీ ఫాసిస్టు నియంత హస్తాలు అబిసీనియా ప్రజల రక్తంతో తడిసినవనే కారణంతో శ్రీ నెహ్రూ ఆహ్వానాన్ని నిరాకరించారు.

కాని అదే నెహ్రూ యిప్పుడు తన రక్షణ మంత్రి శ్రీ కృష్ణమీనన్, భారతీయ రక్తంతో కూడా తడిసిన ఎర్ర ఫాసిస్టు చైనా ప్రభుత్వ ప్రతినిధులతో సరససల్లాపాలు ఆడేందుకు అనుమతించారని శ్రీ మసానీ పేర్కొన్నారు.

మీనన్ చర్య - నెహ్రూ సమర్థింపు

చైనా విదేశాంగ మంత్రి శ్రీ చెన్యీతో శ్రీ కృష్ణమీనన్ సమావేశాన్ని శ్రీ మీనన్ చర్యను శ్రీ నెహ్రూ సమర్థింపును స్వతంత్ర పార్టీ నాయకుడు నిశితంగా విమర్శించారు.

ఆత్మ గౌరవం ఉన్న ప్రభుత్వం ఏనాడో చైనా వంటి దురాక్రమణదారుతో సంబంధాలు తెగతెంపులు చేసుకొని ఉండేదని అన్నారు.

స్వేచ్ఛగా వ్యవహరించేందుకు అవకాశం ఇచ్చే ఎడల నెహ్రూ ప్రభుత్వం భారత భూభాగాలను దత్తం చేసే పని కొనసాగించ వచ్చని శ్రీ మసానీ పేర్కొన్నారు.

స్వతంత్రపార్టీ, జనసంఘ్, ప్రజాసోషలిస్టు పార్టీ యితర ప్రజాస్వామ్య పార్టీలు వర్గాలు కలిసి జాతీయ ప్రజాస్వామ్య కూటమిగా ఏర్పడాలని మరొక సారి చెబుతూ, దురాక్రమణదారుని సంతృప్తిపరిచే ప్రభుత్వవిధానాన్ని నిరోధించేందుకు యిదొక్కటే మార్గం అని వివరించారు.

ఈ సారి జాతీయ ఎన్నికలలో జాతీయ ప్రజాస్వామ్య కూటమి కాంగ్రెసు కమ్యూనిస్టు పార్టీలతో తమ అభ్యర్థులను పోటీ పెట్టవచ్చునని అన్నారు.

విషమించిన నేరం

శ్రీ కృష్ణమీనన్ ఇటీవల జెనీవాలో చైనా విదేశాంగ మంత్రిని కలుకోడానికి ఆయనతో కలిసి విందు ఆరగించడానికి బాధ్యత తనదేనని ప్రధాని నెహ్రూ చెప్పడం ద్వారా నేరాన్ని విషమింప చేశారని శ్రీ మసానీ పేర్కొన్నట్లు పి. టి. ఐ. వార్త.

ముస్సోలినీతో కరచాలనం చేసేందుకు నిరాకరించిన శ్రీ నెహ్రూ, నేడు ఎర్రఫాసిస్టు (చైనా)కు విందు చేయడంలో, లేదా తన ప్రతినిధి అతనిని కలుసుకోవడంలో కీడు లేదని భావిస్తున్నట్టు కూడా వివరించారు.

శ్రీ నెహ్రూ ప్రభుత్వానికి అన్ని విషయాలు వదలి పెట్టే ఎడల రేపో మాపో భారతదేశం చైనా దురాక్రమణకు లొంగిపోవలసి వుంటుందని అన్నారు.

అనంతపురంలో కొత్త తపాలాఆఫీసు

అనంతపురం, ఆగస్టు 1—సంజీవనగరంకూ రామచంద్రనగరంకూ ఉపకరించే ఒకకొత్త తపాలా కార్యాలయానికి తపాలా మాపారం చెండెంటు శ్రీ డబ్బయ్యయు. పి. వాయుడు ప్రారంభోత్సవం చేశారు.

బౌదియాఫ్ విడుదల
త్వరలో సామరస్యం సాధ్యమని ప్రకటన

అల్జీర్స్, ఆగస్టు 1—

అల్జీరియా ఉపప్రధాని శ్రీ బెన్బెల్లా అనుకూల సైనికులచే మొన్నటి దినం అరెస్టు చేయబడిన అల్జీరియా ఉపప్రధాని శ్రీ మహమ్మద్ బౌదియాఫ్ను నిన్న విడుదల చేశారని శ్రీ బెన్బెల్లా అంతరంగిక సలహాదారుడైన శ్రీ మహమ్మద్ ఖాదర్ ప్రకటించారు.

శ్రీ బౌదియాఫ్ వెంటనే అల్జీర్స్ నగరానికి తిరిగి వస్తారని కూడా శ్రీ ఖాదర్ ప్రకటనవల్ల తెలుస్తోంది. శ్రీ బౌదియాఫ్ను అల్జీర్స్ నగరానికి వెంటబెట్టుకొని వచ్చే నిమిత్తం అల్జీరియా జాతీయ ప్రభుత్వంలో అంతరంగిక వ్యవహారాల మంత్రిగా ఉన్న శ్రీ రాబాహ్ బిటాత్ నిన్న అల్జీరియా జాతీయ సైన్యంలోని మొదటి విభాగం సైనికులకు కేంద్రంగా ఉన్న బాట్నా స్థావరానికి వెళ్ళడానికి సిద్ధమవుతూ ఉండినారనీ, వీరు నిన్నరాత్రికో ఈ రోజు ఉదయానికో బాట్నా స్థావరాన్నుండి ఒక ప్రత్యేక విమానంలో శ్రీ బౌదియాఫ్తోపాటు అల్జీర్స్ నగరానికి తిరిగి చేరుకొని ఉంటారనీ తెలుస్తోంది.

"అల్జీరియా నాయకత్వ సమస్య పరిష్కారం దరిదాపులకు వచ్చింది. ఈ తరుణంలో శ్రీ బౌదియాఫ్ అల్జీర్స్ నగరంలో ఉండడం అత్యవసరం. అందువల్ల సోదరుడు శ్రీ బౌదియాఫ్ను వెంటనే విడుదల చేయాలి" అని అల్జీరియా ప్రధాని శ్రీ బెన్యూసఫ్ బెన్ఖెడ్డా మొన్న ఒక ప్రకటన చేశారు.

శ్రీ బెన్బెల్లా అంతరంగిక సలహాదారుడైన శ్రీ ఖాదర్ నిన్న అల్జీరియా మూడవ సైనిక విభాగానికి కేంద్రంగా ఉన్న కాబిలే స్థావరానికి వెళ్లి అల్జీరియా జాతీయ ప్రభుత్వంలోని ఉపప్రధాని శ్రీ బెల్ కాశిం క్రిం తోనూ, సైనిక స్థావరం కమాండర్గా ఉన్న కర్నల్ ఓహాంద్ ఉల్హద్జ్లతో సంప్రదింపులు జరిపారు. అటు పిమ్మట ఒక ప్రకటన చేస్తూ, "అనూహ్యమైన పరిణామా లేవీ రాని పక్షంలో, అల్జీరియా వివాదం ఇంతటితో ముగిసినట్లే" అనీ, తాము ఈ తగాదాను పరిష్కరించుకొనడానికి ఒక క్రొత్తదారి త్రొక్కామని తెలియజేశారు.

శ్రీ క్రింతో తాను జరిపిన సంప్రదింపులలో ఈ సమస్యకు సంబంధించిన అన్ని అంశాలనూ తీసుకొని రాలేదనీ, ఈ రోజు (నిన్న) రాత్రికి శ్రీ బౌదియాఫ్ ఇక్కడికి వచ్చిన వెంటనే తాను వారితో సంప్రదింపులు జరుపవలసి ఉంటుందని శ్రీ ఖాదర్ చెప్పారు. అయితే ఏ ఆధారంపై తాను శ్రీ క్రింతోనూ, శ్రీ బౌదియాఫ్తోనూ అంగీకారం కుదుర్చుకొనడానికి ప్రయత్నిస్తున్నదీ వెల్లడించడానికి శ్రీ ఖాదర్ నిరాకరించారు. శ్రీ బెన్బెల్లాకు ముఖ్యమైన వ్యతిరేకిగా భావించబడుతున్న శ్రీ బౌదియాఫ్తో ఇంకా సంప్రదింపులు జరుపవలసి ఉండడం వల్లనే శ్రీ ఖాదర్ తన సంప్రదింపులకు ఆధారమేదో వెల్లడించడానికి, నిరాకరించిఉంటాడని తెలుస్తోంది.

ఈ సంప్రదింపులలో శ్రీ బెన్బెల్లా, ఈ మాసారంభంలో ఏర్పాటు చేసిన ఏడుగురు సభ్యుల రాజకీయ అధిష్ఠానవర్గంలో అల్జీరియా జాతీయ సైన్యంలోని మూడవ విభాగం కమాండరయిన కర్నల్ ఓహాంద్ హద్జ్కు ఒక స్థానాన్ని ఇవ్వాలనే ప్రతిపాదనను గురించి కూడా చర్చ జరిగిందని తెలుస్తోంది.

ప్రస్తుతం అల్జీరియాలో శ్రీ బెన్బెల్లా పక్షానికి వ్యతిరేకులైన వారికి ముఖ్యస్థావరంగా ఉన్న కాబిలే స్థావరం కర్నల్ హద్జ్ స్వాధీనంలోనే ఉంది. అల్జీరియా జాతీయ ప్రభుత్వంలో శ్రీ బెన్ఖెడ్డా నాయకత్వం క్రింద శ్రీ బెన్బెల్లాకు సహచరులుగా, అంటే ఉప ప్రధానులుగా ఉండిన శ్రీ బెల్ కాశిం క్రిం, శ్రీ మహమ్మద్ బౌదియాఫ్లు అల్జీరియా నాయకత్వ వివాదం ప్రారంభమైనప్పటినుండీ ఈ స్థావరంలోనే మకాంవేసి, శ్రీ బెన్బెల్లా వర్గాన్ని వ్యతిరేకిస్తున్నారు.

అల్జీరియాలోని నాలుగవ జాతీయ సైనిక విభాగానికి చెందిన సైనిక మండలిలో సభ్యుడుగా ఉన్న మేజర్ మహమ్మద్ను అల్జీర్స్ నగరంలో సైనిక కమాండర్గా నియమించినట్లు ప్రకటించారు. ఈ నాలుగవ సైనిక విభాగం గత ఆదివారంనాడు అల్జీర్స్ నగరాన్ని తన స్వాధీనం చేసుకుంది. ఈ సైనిక విభాగానికి కమాండర్గా ఉన్న కర్నల్ సిహాసన్కు అల్జీర్స్ నగర సైనిక కమాండర్గా నియమింపబడిన మేజర్ మహమ్మద్ ముఖ్యానుచరుడని తెలుస్తోంది.

ఇనాం కౌలుదార్లకు రైత్వారీ పట్టాలు

హైదరాబాదు, జూలై 31—రాష్ట్రంలోని ఆంధ్రప్రాంతంలో ప్రస్తుతం ఇనాం కౌలుదారీ శాసనం ఒకటి అమలులో వున్నదని ఈ శాసనాన్ని తెలంగాణాకు విస్తరింపచేయాలా? లేక ఒక సమగ్రశాసనాన్ని రాష్ట్రమంతటికీ రూపొందించాలా? అన్న విషయంపై ప్రభుత్వం ఆలోచిస్తున్నదనీ రాష్ట్ర రెవెన్యూ మంత్రి శ్రీ నూకల రామచంద్రారెడ్డి శాసన సభలో వెల్లడి చేశారు.

శ్రీ ఎస్. వేమయ్య అడిగిన ప్రశ్నలకు సమాధానం చెబుతూ, ఇనాం కౌలుదారీ శాసనంలోని రైత్వారీ పట్టా విషయంపైగల అంశాలను హైదరాబాదు ఇనాం రద్దుచట్టం ఫలితంగా అసలు జరుపకుండా వున్నారనీ, దానివల్ల ఇంతవరకూ ఇనాం కౌలుదార్లకు రైత్వారీ పట్టాలు మంజూరుకాలేదని మంత్రి అన్నారు.

విజయనగరం తాలూకాలో చెర్వుల మరామతు క్రింద రూ. 293615 మంజూరు చేశామనీ, ఇందు లోగడ జనవరి మాసంవరకూ రూ. 205409 మాత్రమే ఖర్చు అయినదనీ, కృష్ణా బ్యారేజి క్రింద 43776 ఎకరాలు సాగులోకి వచ్చినవని మంత్రి అన్నారు.

కాశ్మీర్ పాఠ్యగ్రంథ నిర్ణయ సంఘం
ప్రాతినిధ్యంకోసం జమ్ముపుస్తక విక్రేతల అభ్యర్థన

జమ్మూ, జూలై 31— రాష్ట్ర విద్యా శాఖ ఏర్పాటు చేసిన పాఠ్య గ్రంథాల నిర్ణయ సంఘంలో ప్రాతినిధ్యం కావాలని జమ్మూ పుస్తక విక్రేతల సంఘం కోరింది.

క్రొత్తగా నియమించిన విద్యా శాఖ డిప్యూటీ డైరెక్టరు శ్రీ గులాం రసూల్ ఆజాద్ గౌరవార్థం ఏర్పాటు చేసిన సన్మానంలో పుస్తక విక్రేతల సంఘ కార్యదర్శి శ్రీ రాద్కిషన్ ఆనంద్ మాట్లాడుతూ జమ్మూ విద్యార్థులు ఉపాధ్యాయుల శ్రేయస్సు దృష్ట్యా తమ సంఘానికి ప్రాతినిధ్యం ఉండాలని చెప్పారు. జమ్మూ పుస్తక విక్రేతలకు ఆటంకాలు కలిగిస్తున్నందుకు కాశ్మీర్ విశ్వవిద్యాలయాన్ని శ్రీ ఆనంద్ విమర్శించారు. జమ్మూ రాష్ట్రంకోసం పాఠ్య గ్రంథాలు కొనుగోలు చేసేందుకు విక్రేతలు శ్రీనగర్కు పోవలసి వస్తున్నదని అన్నారు.

శ్రీ గులాం రసూల్ఆజాద్ సన్మానానికి జవాబు చెబుతూ పుస్తక విక్రేతల సంఘం కోర్కె వాస్తవమైనదని, వారిని ఎదుర్కొంటున్న యిబ్బందులను విశ్వవిద్యాలయం తొలగించాలని అన్నారు.

అనంతపురంజిల్లాలో వాన
ప్రయోజనంలేదు

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

అనంతపురం, ఆగస్టు 1—

ఆదివారం సాయంత్రం వాన కురిసింది. అయితే, జిల్లా అంతటా కురవలేదు. కురిసిన చోట్లలోనైనా, సరిపోదు, ఈ వాన మూలంగా, తరిపంటలు వేసే వీలులేదు. అయితే కొన్ని మెట్ట పంటలు, ఈ కాస్తవాన మూలంగా తేరుకుని, వెంటనే పూర్తిగా ఎండిపోకుండా ఉంటాయి.

చెరువులు బావులు ఎండిపోయినవి ఎండే ఉన్నాయి. క్రొత్తగా ఈ వాన వలన వచ్చిపడిన నీరు ఏమీ లేదు. వానలకు నీరు తగలలేదు. అందువల్ల, ప్రస్తుతం తలపెట్టిన క్షామ నివారణ సహాయ చర్యలలో మార్పు ఏదీ ఉండదు. ఆదివారం ఉపయమే క్షామనివారణ కార్యక్రమాన్ని జిల్లా అధికారులు నిర్ణయింపుకున్నారు. అది సాగుతుంది.

రైల్వేల నిర్వహణకు స్వతంత్ర సంస్థ
రైల్వే పనివారి సూచన- ప్రమాదాల కారణాలపై వివరణ

ఉదయపూర్, ఆగస్టు 1—

రైల్వేల నిర్వహణకు స్వతంత్రమైన సంస్థ ఒకటి నెలకొల్పాలని ప్రభుత్వాన్ని కోరుతూ అఖిలభారత రైల్వే పనివారల సమాఖ్య నిన్న ఏకగ్రీవంగా తీర్మానించింది.

అంతటితో మూడు రోజులుగా జరిగిన మహాసభ సమాప్తం అయింది. 2 వేల మందికి పైగా రైల్వే పనివారలు ఈ సభకు వచ్చారు.

అధ్యక్షుడి తరవున శ్రీ ఎం. ఎల్. మాల్హి తీర్మానం ప్రతిపాదిస్తూ బ్రిటన్లోని రైల్వే రవాణా సంఘం లాంటి సంస్థ ఒక్కటే మన దేశంలోకల్లా గొప్ప రవాణా (రైల్వేలు)ను సమర్థవంతంగా నిర్వహించ గలదని చెప్పారు.

సమాఖ్య అధ్యక్షుడు శ్రీ ఎస్. గురుస్వామి మహాసభను ముగిస్తూ, రైల్వే పనివారలు తమ తమ కేంద్రాలకు తిరిగి వెళ్ళి సంస్థలో యితోధిక సమైక్యతకు కృషిచేసి పని చేయాలని కోరారు.

1960 కేంద్ర సిబ్బంది సమ్మె వల్ల నేర్చుకోవలసిన గుణపాఠాలు అనేకం ఉన్నవని రైల్వే పనివారలు వాటి ద్వారా లాభం పొందాలని అన్నారు.

రైలు ప్రమాదాలకు కారణాలు

రైలు ప్రమాదాలలో అనేక వాటికి యితర కారణాలతోబాటు లోప భూయిష్టమైన నిర్వహణ నిబంధనలు తగిన వస్తు సామగ్రి లేని రైలు పెట్టెలు వ్యాగన్లు కారణం అని మహాసభ మరొక తీర్మానంలో పేర్కొన్నది.

తీవ్రమైన ప్రమాదాలు తరచుగా సంభవించడం పట్ల సమాఖ్య గాఢమైన విచారం ప్రకటిస్తూ కుంజ్రూసంఘం నివారణ చర్యలు సూచించగలదని ఆశిస్తున్నట్లు పేర్కొన్నారు.

రైల్వే పనివారలు తమ బాధ్యతలను నిర్వర్తించడంలో అత్యంత అప్రమత్తత జాగురూకత ప్రదర్శించాలని కూడా కోరారు.

రైలు బండ్ల ప్రయాణాలకు సంబంధించిన సిబ్బంది ప్రస్తుతం అనేక ఇబ్బందుల క్రింద పనిచేస్తున్నారని వాటిని తొలగించే వరకూ పరిస్థితి మెరుగు పడదని వివరించారు.

సమాఖ్యకు చెందిన ఒక ప్రాంతీయ కార్యదర్శి శ్రీ టి. ఎస్. వాజ్పాయ్ మాట్లాడుతూ రైలు ప్రమాదాల సమస్యను గూర్చి చర్చించేందుకు నిపుణులు రైల్వే ఉన్నత ఉద్యోగులు రైలు సిబ్బందితో కూడిన ఒక సమావేశం ఏర్పాటు చేయాలని సూచించారు. అలాంటి సమావేశం వల్ల ప్రతిరోజు నిజంగా రైలు బండ్ల నడకతో సంబంధంకలిగిన వారి సలహా లభిస్తుందని అన్నారు.

మహాసభలో చేసిన మరికొన్ని తీర్మానాలు యివి: కరువు భత్యం ప్రశ్నను మధ్యవర్తి తీర్పుకు నివేదించాలి. కేంద్ర సిబ్బంది సమ్మె పర్యవసానంగా ఉద్యోగుల నుండి తొలగించిన 67 మంది భయమైన ఉద్యోగులకు 36 మంది పని నేర్చుకునే వారికి రైల్వేల క్రొత్త మంత్రి న్యాయం సమకూర్చగలరని సమాఖ్య ఆశిస్తున్నది.

అవసరమైనప్పుడు పనిలో పెట్టుకొనే 350 వేల మంది సిబ్బందిని మామూలు సిబ్బందిగా మార్చాలి.

దురాక్రమణ చేసినందుకు చైనా పాకిస్తాన్లను ఖండిస్తూ ప్రభుత్వానికి సంపూర్ణమైన మద్దతు ప్రకటిస్తూ వేర్వేరుగా 2 తీర్మానాలు చేశారు. హిమాలయ పర్వత ప్రాంతాలలోని మన సైనికులకు అభినందనలు ప్రకటించారు.

శ్రీ యస్. గురుపాదస్వామిని అధ్యక్షుడుగా శ్రీ పీటర్అల్వారిస్ను ప్రధాన కార్యదర్శిగా మహాసభలో మళ్ళీ ఎన్నుకున్నారు.

మహనీయుల సంస్మరణలు

హరిజన గిరిజన సేవకుడు శ్రీ మహమ్మద్ తహసీల్

నిజం దేవుడెరుగు, హరిజన, గిరిజన సేవకు ఉపయుక్తమని తాను భావించే కమ్యూనిజం ఒక శాసన సభ్యుడెరుగు. అతడు నిజమైన ప్రజా ప్రతినిధి అని ఆ నియోజకవర్గ మెరుగు,ఎక్కగా పాటి జనమునిని మెరుగు నెరుగు. ఇన్ని విధాల ఇందరెరిగిన మెరుగు శ్రీ మహమ్మద్ తహసీల్. భద్రాచలం ఆయన నెరిగి ఎప్పుకున్న నియోజకవర్గం.

ముప్పది అయిదేండ్ల శ్రీ తహసీల్కూ పరంలో పుట్టి అక్కడే ఎనిమిదవతరగతివరకు చదువు పూర్తిచేశారు. అంగీకారవాల్మీ (క్లెరింగ్) సంబంధించి జీవిక గడుపుతూ కమ్యూనిస్టు సాహిత్యం తెలుగు అనువాదాలు క్షుణ్ణంగా చదివారు. 1952 లో కమ్యూనిస్టు పార్టీలో చేరారు. 1953 లో గోదావరి వరద బాధితుల సహాయ కార్యక్రమాలలో పాల్గొని వ్యక్తిని పరిచ్చించారు. 1955 లో శాసనసభ కమ్యూనిస్టు అభ్యర్థిగా భద్రాచలంనుంచి 16000 మెజారిటీతో ఘన విజయం సాధించారు. తిరిగి, 62 లో ప్రముఖ శాసన సభ్యురాలు అయిన శ్రీమతి వాణీ- రామారావు (కాంగ్రెసు)ను ఓడించి దాదాపు 8,000 మెజారిటీతో ఎన్నికయినారు. జిల్లా కమ్యూనిస్టు కార్యవర్గ సభ్యులు, జిల్లా పరిషత్తు సభ్యులు, విధి విలాసం కూడా రాజకీయాలే.

భద్రాచలం ఏజెన్సీలోని గిరిజనులు, హరిజనులు శ్రీ మహమ్మద్ తహసీల్కు ఆప్తులు. ముఖ్యంగా గిరిజన సంక్షేమ కార్యక్రమాలకు నడుముకట్టి అటవీశాఖాధికారులకు, గిరిజనులకు మధ్య వచ్చే సమస్యలు, తగాయిదాలు సమరసంగా పరిష్కరిస్తూ శ్రీ తహసీల్ తొలినుండే గిరిజన సేవ చేస్తున్నారు. కాగా ఏజెన్సీ ప్రాంతంలో కమ్యూనిస్టు పార్టీని స్థాపించి సిద్ధాంత ప్రచారం చేశారు.

భద్రాచలం ప్రతినిధి అయిన శ్రీ తహసీల్కు 'దైవం' అంటే ఏ అభిప్రాయమూ లేదు. కాని ఆపేర సమాజంలో సాంఘిక న్యాయం నిమ్న జాతులకు జరగడంలేదని ఆయన వాదం. తన కుమారునికి ఒకసారి తీవ్రజ్వరం వచ్చి 'మంత్రంతో', కుదురుతుందని ఎందరు చెప్పినా ఆయన అంగీకరించలేదు. బంధువర్గానికే ఆయన ఆ విషయంలో ఎదురు తిరిగారు. కుమారుడు దక్కలేదు. అయినా మంత్రతంత్రాలను ఆయన నేటికీ నమ్మలేదు. 'మంత్రంవేస్తే బాగుండేది' అని వ్యాఖ్యానించినవారిని చూచి నవ్వుకున్నారు.

స్వతంత్రబుద్ధి, కార్యశూరత, మంచితనం, ఆధ్యాత్మశక్తిపై నిరభిప్రాయం శ్రీ తహసీల్లో ఉన్నాయి. అసెంబ్లీలో శ్రీ తహసీల్ కదులిక మెలకువతో మెలగే నిర్మిద్రాచలం—ధ్యేయం నిరంతర గిరిజన భద్రాచలం.

పాట్నా, ఆగస్టు 1—హెచ్చువేతనాలు భత్యాలకోసం నిరవధిగా జూలై 27 నుంచి పనిచేయడం మానివేసిన పాట్నా వైద్యులు, శస్త్రచికిత్సా నిపుణులు కేంద్ర ఆరోగ్య మంత్రి డా. సుశీలా నయ్యర్ను రైలు స్టేషన్లో కలుసుకొని ఒక వినతి పత్రాన్ని సమర్పించారు.

రెవిన్యూమంత్రి ప్రసంగం
శాసనసభలో గంద్రగోళం

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

హైదరాబాదు, ఆగస్టు 1—

అదనపు శిస్తు బిల్లుపై జరిగిన చర్చకు రెవెన్యూమంత్రి శ్రీ నూకల రామచంద్రారెడ్డి శాసనసభలో సమాధానం చెప్తుండగా, ప్రతిపక్ష సభ్యులు కొందరు మధ్య మధ్య అడ్డగించసాగారు. అట్లా అడ్డగించరాదని ఉప సభాపతి చెప్పగా గంద్రగోళం చెలరేగింది.

బిల్లుకు సంబంధించిన ఉద్రేకాలు సభలో నెలకొని ఉన్నాయి. మంత్రి ప్రసంగిస్తున్నప్పుడు శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు ఏదో అడ్డుమాట చెప్పగా, అడ్డుమాటలు చెప్పరాదని ఉపసభాపతి అన్నారు.

శ్రీ పుచ్చలపల్లి సుందరయ్య:—అడ్డుమాటలకు మంత్రి సమాధాన మివ్వటానికి ఉద్యుక్తులై ఉండగా, ఈ తీర్పు అవసరంలేదు. పెద్ద ప్రసంగం చేస్తున్నప్పుడు, మధ్యలో సందేహాలు వస్తాయి. వాటిని అడుగుతారు. చర్చకు అడ్డుమాటలే జీవం. మంత్రి సూడా సమాధాన మివ్వరాదని మీమతమా? అప్పుడు మేము కేకలు వెయ్యాలా?

ఉపసభాపతి:—రెండు రోజుల చర్చకు మంత్రి సమాధానం చెప్తున్నారు. వారు ఒకటిన్నర గంటలసేపు ప్రసంగిస్తున్నారు. అడ్డుమాటల వలన వారి ప్రసంగధోరణి చెడిపోతుంది.

శ్రీ సుందరయ్య:—తన ప్రసంగ ధోరణి దెబ్బతింటుందని మంత్రి అనుకోవటంలేదు. అందువలన మీరు తీర్పు ఇవ్వరాదు.

ఉపసభాపతి:—తీర్పుకాదు—సూచనచేశాను.

శ్రీ సుందరయ్య:—అయితే, కూర్చునే అవరోధాలు కల్పిస్తాము.

అప్పుడు సభ్యు లనేకులు లేచి మాట్లాడ సాగారు. అప్పుడు—

శ్రీ నాగిరెడ్డి:—అడ్డుమాటలు అడ్డు ప్రశ్నలు లేకుండా సభలో చర్చలు రాణించవు అని ఎక్కడ సభా సంప్రదాయాలను గమనించినా విదితమవుతుంది. అటువంటిదానిని కాదనటం అపూర్వం. చర్చ అంతా అయిన తర్వాత ఒక సందేహాన్ని అడగదలచాను. ఇది సభాసంప్రదాయం కాదంటే ఎట్లా? మంత్రి కూడా సమాధానం చెప్పటానికి సంసిద్ధులైనప్పుడు సభ్యులకు ప్రశ్నలువేసే హక్కు ఉంటుంది.

ఉపసభాపతి:—ఉద్రేకాలు పెరగటం నాకిష్టంలేదు. మంత్రికి సహాయపడాలనే ఈ అన్నాను.

శ్రీ నాగిరెడ్డి:—సభ్యులకు కూడా సహాయపడాలి.

ఉపసభాపతి:—ఒక ప్రశ్నను వేయనివ్వానంటే అందరి ప్రశ్నలనూ వేయనివ్వాలి.

శ్రీ నాగిరెడ్డి:—ప్రధాన మంత్రి ఉపన్యాసాలకు కూడా సభ్యులు అడ్డుతగులుతున్నారు. ఈ పద్ధతి ప్రతిచోటా ఉన్నదే.

ఉపసభాపతి:—చర్చ ఒకరి కొకరు సహాయపడేట్టుండాలి.

శ్రీ తెన్నేటి విశ్వనాథం:—మా ప్రశ్నలు అసలు మంత్రికే సహాయపడుతున్నవేమో!

శ్రీ అప్పన్న:—మంత్రి ప్రస్తావించే అంశాలకు సంబంధించినవే ఈ ప్రశ్నలు. అందువలన ఇవి అడ్డంకులు కావు.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు:— అడ్డు ప్రశ్నలు వేయరాదనే నిబంధన ఎక్కడాలేదు. మాకు సందేహంవస్తే అడుగుతాము. మీరు ఎక్కడాలేని కొత్త తీర్పు చెప్తున్నారు. మీ తీర్పు సభాసంప్రదాయాలకు విరుద్ధం.

శ్రీ సుందరయ్య:—పోనిండి — కూర్చుని కేకలు వేస్తాము.

ఉపసభాపతి:—అవిధంగా మీరు సభాకార్యక్రమానికి చేసే సహాయం ఏమీలేదు.

శ్రీ సుందరయ్య:—మీరూ మాకు సహాయపడటంలేదు.

శ్రీ సంజీవరెడ్డి:—అడ్డు ప్రశ్నలు మంత్రికి అభ్యంతరం లేకపోతే వేసుకోవచ్చునను కుంటాము. ఇకనుంచి అటువంటి పద్ధతినను సరించవచ్చు.

ఆ తర్వాత ఉపసభాపతి గట్టిగా గంటకొట్టి సద్దుమణిగించారు.

చిత్తూరునుంచి జిల్లా కేంద్రంమార్చరనిహామీ
ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి ప్రకటన

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

హైదరాబాదు, ఆగస్టు 1 —

చిత్తూరు నుంచి జిల్లా కేంద్రాన్ని తిరుపతికి మార్చాలని తిరుపతి పురపాలక సంఘం పంపిన తీర్మానాన్ని రాష్ట్ర ప్రభుత్వం త్రోసి పుచ్చిందని ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి శాసన సభలో వెల్లడి చేశారు.

శ్రీ టి. బాలకృష్ణయ్య (కాం) అడిగిన ప్రశ్నకు సమాధానం చెబుతూ ముఖ్యమంత్రి ఈ క్రిందివిధంగా అన్నారు:—జిల్లా కేంద్రాన్ని చిత్తూరునుంచి తిరుపతికి మార్చాలని తిరుపతి పురపాలక సంఘం కోరిన మాట వాస్తవమే. ఉన్నట్టు వుండి, జిల్లా కేంద్రాలను ఒక ప్రాంతంనుంచి మరొక ప్రాంతానికి మార్చటానికి వీలులేనందున తిరుపతి పురపాలక సంఘ విజ్ఞప్తిని ప్రభుత్వం త్రోసిపుచ్చింది.

పండితుల వేతనాలు

కళాశాలలలోని ప్రథమశ్రేణి అధ్యాపకులవలె, ప్రాంతీయ భాషలకు సంబంధించిన పండితులకు వేతనాలు సమానంగా ఇచ్చే విషయమై రాష్ట్రప్రభుత్వం పరిశీలిస్తున్నదని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి శ్రీ పి. వి. జి. రాజు అన్నారు. కళాశాలలలో పనిచేస్తున్న పండితులు, విశ్వవిద్యాలయాల ఆర్థిక సహాయ సంఘం వేసిన నిబంధనలకు సమానంగా విద్యార్హతలు కలిగి వుండలేదనీ, ఈ పండితులందరికీ అధ్యాపకులవలె సమానంగా వేతనాలు ఇవ్వాలని ఆంధ్ర విశ్వవిద్యాలయం వారు ఒక తీర్మానం చేశారనీ మంత్రి తెలియజేశారు. ప్రాంతీయ భాషలలో డిగ్రీలు, బిరుదులు పొందినవారందరికీ అధ్యాపకులకు సమానంగా వేతనాలు ఇవ్వాలని విశ్వవిద్యాలయాల మండలి సిఫార్సు చేసిందనీ, కళాశాల యజమానులు సమ్మతిస్తే, పండితులకు అధ్యాపకులకు సమానంగా వేతనాలు ఇవ్వటంలో ఏలాటి ఆక్షేపణలు లేవనీ, విద్యార్హతలు సరిగాలేని పండితులను అసిస్టెంటు లెక్చరర్ల గ్రేడు వేతనాలు ఇవ్వవచ్చునని మంత్రి తెలియజేశారు.

గరీబ్.... సంఘం శరణంగచ్ఛామి!

క్రీడాలోకం

ఫైనలుకు యం.ఇ.జి. చేరిక

మద్రాసు ఫుట్‌బాల్ షీల్డు పోటీ

మద్రాసు, ఆగస్టు 1—మద్రాసు ఫుట్‌బాల్ షీల్డు కటుటపోటీ రెండు బెంగుళూరు జట్ల మధ్య జరుగనున్నది. నిన్న సాయంత్రం కార్పొరేషన్ స్టేడియంలో మద్రాసు ఇంజనీరింగ్ గ్రూపు జట్టు తిరుమ్సూర్ కొచ్చిన్ మాలియబుల్సు జట్టును 3—0 గోలుతో వోడించి ఫైనలు చేరుకుంది. కటువటి పోటీలో యీ జట్టు గురువారంనాడు హిందూస్థాన్ ఏయిర్ క్రాఫ్టు జట్టును ఎదుర్కొనవున్నది.

యం. ఇ. జి. జట్టు ఆధిక్యత గురించి విమాత్రం సందేహం ఉండలేదు. వాళ్ల అనమాన నేర్పును ప్రదర్శించి అవలీలగా ప్రత్యర్థులను వోడించారు. కొచ్చిన్ మాలియబుల్సు జట్టు ఆటగాళ్లు తమ శక్తికొలది బాగానే ఆడారు గాని ఎదిరిజట్టు దాడుల ధాటికి వారు తట్టుకోలేకపోయారు. అరగంట విశ్రాంతికి 10 నిమిషాలు ఉన్నపుడు యం. ఇ. జి. ఆటకాడు డాన్ అందిచ్చిన బంతిని సదాశివన్ గోలులోకి కొట్టాడు. సదాశివన్ రెండవ గోలును కూడా సాధించాడు. ఆ తరువాత నారాయణస్వామి 3 వ గోలు గావించగలిగాడు.

యం. ఇ. జి. : కనకరాజ్, వెంకటేశ్, రామకృష్ణన్, జేలియర్, మాధవన్, నటాస్టియన్, దాస్, రాము, నారాయణస్వామి, ప్రసాద్, సదాశివన్.

కొచ్చిన్‌మాలియబుల్సు : తంపి, జార్జి (జాయ్) మాత్యూ, దొరస్వామి, లాజర్, పాల్, డాన్, జాన్‌పిల్, ఫజల్, రఫీల్, శ్యాంసుందర్ (మరేంద్రన్) తీరు, కోచు.

జకార్తాకు భారత ఫుట్‌బాల్ జట్టు

పి. కె. బెనర్జీకి బహుశా నాయకత్వం

కలకత్తా, జూలై 31—రోమ్ ఒలింపిక్ క్రీడలలో భారత ఫుట్‌బాల్ జట్టుకు నాయకత్వం వహించిన పి. కే. బెనర్జి జకార్తాయందు రాబోవు నెలలో జరిగే ఆసియా క్రీడలలో కూడా భారత జట్టుకు నాయకత్వం వహిస్తాడని ఇక్కడ విశ్వసనీయ వర్గాలవారిద్వారా రూఢిగా తెలుస్తున్నది.

అఖిల భారత ఫుట్‌బాల్ సమాఖ్య సెలెక్షన్ కమిటీ 16 మంది సభ్యులు కలిగిన భారత జట్టును ఎన్నుకునేందుకు హైదరాబాదులో రేపు సమావేశం కానున్నది. హైదరాబాదులో జరిగిన శిక్షణ శిబిరం రేపటితో అంతమవుతుంది.

మారుల్ అమిన్ (అస్సాం) జట్టు మేనేజరుగాను యస్. ఏ. రహీం శిక్షణాచార్యుడుగాను జట్టువెంట వెళతారు.

నాటింగ్‌హామ్ టెస్టు డ్రా

ముస్తాక్‌కు సెంచరి

నాటింగ్‌హామ్, జూలై 31—19 ఏండ్ల క్రికెట్ ఆటకాడు ముస్తాక్ మహ్మద్ అతి విలుకడగా వందపరుగులు సాధించినందున పాకిస్తాన్ జట్టు ఇంగ్లాండులో వాల్గవ టెస్టును డ్రా చేసుకోగలిగింది.

తుది స్కోర్లు: ఇంగ్లాండు 5 వికెట్లకు 428 (డిక్లేర్డు) పాకిస్తాన్ 219 మరి 6 వికెట్లకు 216. ముస్తాక్ 100 (అవుటు కాలేదు) సయ్యద్ అహ్మద్ 64 పరుగులు చేశారు.

నగరంబాస్కెట్‌బాల్ ఆహ్వాన పోటీలు

మద్రాసు, ఆగస్టు 1—కొత్తగా ఏర్పడిన అమెరికన్ మెస్సు క్లబ్ యిక్కడ బాస్కెట్‌బాల్ ఆహ్వాన పోటీ పందాలు జరుప తలపెట్టి ఉన్నది.

ఈ ఆహ్వాన పోటీలను త్యాగరాయనగరు రామకృష్ణ మిషను స్కూలు ఆవరణయందు విద్యుద్దీపకాంతులలో యీ సాయంత్రంనుండి సాగిస్తారు. పోటీల కార్యక్రమం యీ విధంగాఉంది. ఐ. ఏ. యస్. తాంబరం జట్టుకు రామకృష్ణ క్లబ్‌కు పోటీ. అమెరికన్ మెస్సు క్లబ్‌కు టి.ఏ.బి. మెమోరియల్ జట్టుకు పోటీ. మాంబలం యూత్సు జట్టుకు వై. యం. సి. ఏ. ఎస్సెనెక్ జట్టుకు పోటీ. ఎస్. క్లబ్‌కు దక్షిణ రైల్వేకి పోటీ.

జయందీప్ ముఖర్జీకి పరాజయం

మ్యాంచెస్టర్, జూలై 31—ఇక్కడ కుప్పన్ పందాల తొలివరుస పోటీలో జయదీప్ ముఖర్జీ జెనీప్కాట్‌ను ఎదుర్కొని మొదటి సెట్టులో 46 గేములవరకు హోరాహోరీగా పోటీయిచ్చి మిగతా రెండు సెట్లను సులభంగా వదులు కొన్నందున పోటీలో పరాజయమొందినాడు. జీప్కాట్ యీ పోటీలో ముఖర్జీని 24—22, 6—1, 7—5 తో వోడించాడు.

మలయాలో భారత హాకీ జట్టు

సింగపూరు, జూలై 31—మలయాలో కొద్ది రోజులు పర్యటన ఉద్దేశించిన భారత హాకీజట్టు యీ ఉదయం మలయాకెళ్లింది. భారతీయులు అక్కడ రేపు దక్షిణ మలయా జట్టుతో ఆడతారు.

భారతదేశం మలయాల మధ్య మొదటి టెస్టు పోటీ కౌలాలంపూరులో రాబోవు ఆదివారం జరుగుతుంది.

వ్యవసాయేతర భూమిపై అదనపు శిస్తు

పరిశీలకసంఘ సిఫారుసు: మంత్రి శ్రీ రామచంద్రారెడ్డి వెల్లడి

హైదరాబాదు, ఆగస్టు 1—

అదనపు భూమిశిస్తు శాసనాన్ని పరిశీలించిన పరిశీలక సంఘం సిఫార్సుల ఫలితంగా వ్యవసాయేతర భూములపై కూడా భూమి శిస్తును విధించటానికి రాష్ట్ర ప్రభుత్వం తీర్మానించుకొన్నదనీ, నన్ను కారు రైతులపై పన్నుల భారాన్ని తగ్గించటానికి ఈ విధంగా చేయనున్నామనీ రాష్ట్ర రెవిన్యూ మంత్రి శ్రీ నూకల రామచంద్రారెడ్డి శాసన సభలో తెలియజేశారు.

భూమిశిస్తు ఆధారంగా కాకుండా భూములపై రాబడిని ఆధారంగా చేసుకొని అదనపు శిస్తును విధించాలని కోరటం ఆచరణీయం కాదనీ, వ్యవసాయంపై రాబడి వాతావరణ పరిస్థితులపై ఆధారపడి వుంటుందనీ, మెట్ట భూములు, అనిశ్చిత నీటిపారుదల వసతులుగల భూములపై అదనపు శిస్తును చాలవరకు తగ్గించామనీ మంత్రి శ్రీ రామచంద్రారెడ్డి తెలియజేశారు.

అదనపు భూమిశిస్తు శాసనంపై చర్చను ముగిస్తూ, ఈ పన్ను ప్రతిపాదన పట్ల ప్రజాభిప్రాయాన్ని సేకరించటం చాలవరకూ లాభదాయకమని ప్రతిపక్ష నాయకుడు శ్రీ పి. సుందరయ్య తెలియజేశారు. ఈ శాసనాన్ని త్వరపడి ప్రవేశపెట్టడం దురదృష్టకరమనీ, మరొక పరిశీలక సంఘాన్ని నియమించి, సమగ్ర పరిశీలన జరిపించి, ఆ తర్వాత క్లాజువారీ చర్చకై సెప్టెంబరు మాసంలో శాసనసభ సమావేశాన్ని ప్రత్యేకంగా ఏర్పాటు చేయాలని కూడా శ్రీ సుందరయ్య సూచించారు. ఈ శాసనం పట్ల సెలెక్టు సంఘం త్వరపడి సిఫార్సులు చేయవలసి వచ్చింది. ఈ సంఘానికి ప్రభుత్వ ఉద్యోగులు అవసరమైన సమాచారాన్ని అంతటినీ అందజేయలేదు. రాష్ట్రంలోని నీటిపారుదల వసతులకు సంబంధించిన వివిధ రకాల సమాచారం ప్రభుత్వానికే సరిగా తెలియదు. వివిధ రకాల భూములపై పన్ను విధింపు, ఎనుమార్లు కూడా చాల అగమ్యంగా వున్నవి. రాష్ట్రంలోని కొన్ని చెర్వులు, జలాశయాలలో 3 మాసాలు కూడా నీరు లభ్యంకాదు. అటువంటి ఆయకట్టు భూములన్నీ ప్రథమశ్రేణి భూములుగా వర్గీకరించటం జరిగింది. కర్నూలు, అనంతపురం జిల్లాలలో హెచ్చునీటి వసతిగల జలాశయాలను గురించి ప్రభుత్వం తెలియజేస్తున్న లెక్కలు చాల ఆశ్చర్యకరంగా వున్నవి. ఇటువంటి బూటకపు లెక్కలను ఆధారంగా చేసుకొని ప్రభుత్వం పన్ను రాబడిని లెక్కచేయటం సరిగా లేదు.

నిన్న సాయంకాలం జరిగిన చర్చలో ఈ శాసనంపై ప్రజాభిప్రాయాన్ని సేకరించాలనీ, రాబోవు సమావేశాలకు చర్చ వాయిదా వేయాలనీ, మరొక సెలెక్టు సంఘానికి నివేదించాలనీ సవరణ తీర్మానాలు ప్రతిపాదించారు.

అదనపు పన్నులపై వ్యతిరేకంలో అనవసరంగా విమర్శలు బయలుదేరినందున ఇంత ఆందోళన పరిస్థితి ఏర్పడినదనీ, నీటిపారుదల వసతుల అభివృద్ధికి ప్రభుత్వం చేస్తున్న కృషి రైతులందరికీ తెలుసుననీ శ్రీ పి. జయరాజ్ (కాం) అన్నారు.

శ్రీ కె. వి. నారాయణరెడ్డి (ఐక్య ప్రజాస్వామ్య పక్షం) మాట్లాడుతూ ఈ క్రింది విధంగా అన్నారు:—ఈ పన్ను శాస్త్రీయంగా పరిశీలించినపుడు, సమానత్వం కన్పించటంలేదు. రైతుల ఆర్థిక స్తోమతుల దృష్ట్యా పన్ను విధించినట్లు కన్పించలేదు. రాష్ట్ర ప్రభుత్వానికి ఆర్థికస్తోమతు సరికానపుడు హెచ్చుగా ధన సహాయం చేయుమని కేంద్రాన్ని కోరవచ్చు. భూముల వర్గీకరణలో వర్షపాతం ఆధారంగా తీసుకొని వుండవలసినది. 30 అంగుళాలకు తక్కువగా వర్షపాతంగల భూములపై 25 శాతం, 30 అంగుళాలకు హెచ్చు వర్షపాతం గల భూములపై 50 శాతం అదనపు శిస్తు విధించివుంటే చాల బాగుండేది.

భూమిశిస్తుపై పరిశీలక సంఘం సిఫార్సులు చాల లాభదాయకంగానూ, సంతృప్తికరంగానూ వున్నవని శ్రీ పి. నరసారెడ్డి (కాం) అన్నారు.

శ్రీ వంకా సత్యనారాయణ (క) మాట్లాడుతూ, ఈ శాసనం రైతులపై పెద్దగా దెబ్బ తీస్తుందని అన్నారు. రాజకీయ ప్రయోజనాలకై కమ్యూనిస్టులు విరసన ప్రదర్శనలు చేస్తున్నారని అనటం భావ్యంకాదని కూడా వీరన్నారు.

ఈ అదనపు శిస్తు కొన్ని భూములపై రెట్టింపు గానూ, మరికొన్ని భూములపై 6 రెట్లుగానూ పెరిగిందనీ, ప్రభుత్వానికి చెల్లిస్తున్న శిస్తులకు తోడుగా పొలాలలో ఎలుకలను చంపటానికి రైతులు 25 నయాపైసల మేరకు ఖర్చు చేసుకోవలసి వస్తున్నదనీ వారన్నారు.

అభివృద్ధి కార్యక్రమాలను అమలు జరుపదలచుకొన్నపుడు అదనపు పన్నులు అనివార్యమని శ్రీ ఏ. రామారావు (కాం) అన్నారు. భూమి శిస్తు స్థానే ప్రభుత్వ రాబడిని పెంచటానికి ప్రతిపక్ష సభ్యులు నిర్మాణాత్మకమైన సూచనలు చేయాలని శ్రీ భువనరావు (కాం) అన్నారు. సముద్రతీర భూమి తోట భూములుగా లెక్కచేసి అదనపు పన్ను విధించాలని శ్రీ తిరుమలరావు (కాం) అన్నారు.

అనంతపురం జిల్లాలో క్షామ పరిస్థితుల సమీక్ష

రాయలసీమలోని క్షామ ప్రాంతాలను గురించి కోరినప్పుడు నివేదికలు పంపమని జిల్లా కలెక్టర్లను కోరామనీ, స్థానిక పరిస్థితులనుబట్టి ప్రభుత్వం చురుకుగానే నివారణ పనులకు పూనుకొంటున్నదనీ మంత్రి శ్రీ రామచంద్రారెడ్డి అన్నారు.

శ్రీయుతులు పి. ఆంథోనిరెడ్డి, పి. వి. చౌదరి, ఎల్. చిన్నపరెడ్డి, ఇ. గోపాలనాయక్, శ్రీమతి బి. రుక్మిణిదేవి, జి. సి. వెంకన్న (క) అడిగిన ప్రశ్నలకు సమాధానం చెబుతూ మంత్రి శ్రీ రామచంద్రారెడ్డి ఈ క్రిందివిధంగా అన్నారు:— అనంతపురం జిల్లాలో గత 5 ఏండ్లుగా క్షామం తీవ్రంగా వున్నవిషయం ప్రభుత్వం గుర్తించి, హెచ్చుగా నివారణ చర్యలకు పూనుకొన్నది. రైతులకు అవసరమైన సహాయాన్ని అంతటినీ అందజేస్తున్నాము. రైతులకు భూమిశిస్తు మినహాయింపులు, శిస్తు వసూళ్ళ వాయిదాలవారీ మంజూరుచేసి వున్నాము. ఈ జిల్లాలో 1961—62 లో వివిధ రకాల నివారణ కార్యక్రమాలకు రూ. 27 లక్షలు మంజూరు చేయటం జరిగింది.

"ఇటీవల హైదరాబాదు పరిసర ప్రాంతాలలో కొంతవర్షం పడినా, అనంతపురం జిల్లాలో మాత్రం వర్షం పూర్తిగా కురియలేదు. నివారణ పనులు ప్రభుత్వం ప్రారంభించినందుకు కృతజ్ఞత తెలియజేస్తున్నాను. కానీ ఈ పనులు చాలవు. హెచ్చుగా శాశ్వత కరువు నివారణ పనులు అమలు జరుపాలని కోరుతున్నాను" అని శ్రీ పి. ఆంథోనిరెడ్డి అన్నారు.

టాండన్, రాయ్‌లకు ఉత్తరప్రదేశ్ జోహార్లు

విధానసభలో ముఖ్యమంత్రి శ్రీ గుప్త ప్రస్తుతి

లక్నో, జూలై 31—శ్రీ పురుషోత్తమదాస్ టాండన్, డాక్టర్ బి. సి. రాయ్‌ల మృతికి ఉత్తరప్రదేశ్ విధానసభ నిన్న సంతాపం ప్రకటించింది. విధానసభ వర్షాకాలపు సమావేశం నిన్ననే ప్రారంభమయింది.

ముఖ్యమంత్రి శ్రీ సి. బి. గుప్త ప్రసంగిస్తూ, భారతదేశం ఇరువురు మహోన్నత వ్యక్తులను కోల్పోయిందనీ, వీరులేని లోటు తీరేది కాదనీ అన్నారు. త్యాగానికి, సేవానిరతికి వారు అభిజ్ఞులు అనీ, మాతృదేశ సేవయే వారి జీవిత ధ్యేయమనీ శ్రీ గుప్త అన్నారు.

ఉత్తరప్రదేశ్ విధానసభ సభాపతిగా శ్రీ టాండన్ సేవ అసాధారణమైనదనీ, అగణిత మైనదనీ, వారు భయమెరుగని స్వాతంత్ర్య సమరయోధులనీ, సుస్థిర సంకల్పంగల వ్యక్తి అనీ ముఖ్యమంత్రి ప్రస్తుతించారు.

డాక్టర్ బి. సి. రాయ్ సెక్కూ ఉన్నతమైన ఆదర్శాలకు నిలయమైన వ్యక్తి అనీ, తుది క్షణంవరకూ వారు మాతృదేశానికి సేవచేశారనీ, వైద్యశాస్త్రంలో అద్భుత ప్రావీణ్యాన్ని సాధించిన వ్యక్తి అనీ శ్రీ గుప్త జోహార్లు అర్పించారు.

శ్రీ కొత్త రఘురామయ్య హైదరాబాదుకు పయనం

ఢిల్లీ, జూలై 31—హైదరాబాదులో 3 రోజులపాటు వుండటానికి రక్షణ శాఖ సహాయ మంత్రి శ్రీ కొత్త రఘురామయ్య ఈ దినం ఢిల్లీనుంచి హైదరాబాదుకు వస్తారు. సాయంకాలం 6—30 గంటలకు హైదరాబాదు చేరుకొంటారు. ఇక్కడి రక్షణశాఖ విభాగాలను, శిక్షణ కేంద్రాలను దర్శిస్తారు. ఆగస్టు 2, 3 వ వారు వివిధరకాల స్థానిక సమావేశాలలో పాల్గొంటారు. ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డిని కూడా కలుసుకొని ఆగస్టు 4 వ తిరిగి ఢిల్లీ చేరుకుంటారు.

భారత - చైనా సరిహద్దు సమస్య

సమితికి నివేదించాలనే సూచనకు మాక్మిలన్ నిరాకృతి

లండన్, ఆగస్టు 1— భారత చైనా సరిహద్దు తగాదాను సమితిలో ప్రస్తావించేందుకు బ్రిటన్ ప్రయత్నించాలనే సూచనను ప్రధాని మాక్మిలన్ నిన్న తిరస్కరించారు.

ఉభయ దేశాల సేనలు శత్రు చర్యలకు పూనుకొంటున్న సరిహద్దు పరిస్థితిని గూర్చి బ్రిటిష్ ప్రధాని భారత ప్రధానితో సంప్రదిస్తారా అని నిన్న కామన్స్ సభలో లేబర్ పార్టీ సభ్యుడు శ్రీ ఆర్థర్ హెన్‌డర్సన్ ప్రశ్నించారు. శాంతికి ముప్పు కలిగించేదిగా ఈ విషయాన్ని సమితిలో ప్రస్తావించడం కోసం భారత ప్రధానితో సంప్రదించాలని కోరారు.

శ్రీ మాక్మిలన్ జవాబు చెబుతూ ఇలా అన్నారు: ఈ సమస్యా పరిష్కారం సాధించే పద్ధతులను భారత చైనా ప్రభుత్వాలకు వదలిపెట్టడం ఉత్తమం అని నా భావం.

శ్రీ హెన్‌డర్సన్: 1947లో స్వాతంత్ర్య ప్రదానానికి చాలకాలం ముందుగా అప్పటి భారత ప్రభుత్వం (నేడు) వివాద గ్రస్తమైన భూభాగం భారతదేశంలో భాగమని గుర్తించిన మాట నిజంకాదా?

శ్రీ మాక్మిలన్: నిజం.

సమితిలో చైనాకు సభ్యత్వం ఉంటే ఈ తగాదాకు శాంతియుత పరిష్కారం సమకూర్చేందుకు సమితి తన పలుకుబడిని వినియోగించే అవకాశం ఎక్కువగా ఉంటుందని లేబర్ పార్టీకి చెందిన మరొక సభ్యుడు శ్రీ విలియంవార్బ్ అన్నారు.

శ్రీ మాక్మిలన్: అప్పుడు ఉభయదేశాలు దానిని (సరిహద్దు సమస్య) సమితికి నివేదించడం సాధ్యంగా ఉంటుంది. కాని యిదీ ఈ దశలో మనం జోక్యం కలిగించుకోవలసిన వ్యవహారం కాదని నా విస్పష్ట అభిప్రాయం.

పశ్చిమ న్యూగినియా సమస్యా పరిష్కారం

అన్ని ముఖ్యాంశాలమీదా డచ్చి ఇండొనీషియాల అంగీకారం

వాషింగ్టన్, ఆగస్టు 1—

పశ్చిమ న్యూగినియా ప్రాంతం పరిపాలనాధికారాల మార్పిడికి సంబంధించిన "అన్ని ముఖ్యాంశాల మీద" డచ్చి, ఇండొనీషియా దేశాలకు అంగీకారం కుదిరిందనీ, ఇక ఈ సమస్యకు సంబంధించిన చివరి సంప్రదింపులను ఆగస్టు మధ్య భాగంలో జరుపుతారనీ నిన్న ఇక్కడి దౌత్య వర్గాలవారు చెప్పారు.

బంకర్ పథకాన్ని ఆధారంగా పెట్టుకొని డచ్చి, ఇండొనీషియా దేశాల వారు నిన్న ఇక్కడ కుదుర్చుకొన్న ప్రాథమికమైన అంగీకారం ప్రకారం పశ్చిమ న్యూగినియా పరిపాలనా వ్యవహారాలలో ఇండొనీషియా ప్రభుత్వానికి 1963 మే నెలలో (బహుశా మే 30 లోపుగా) నామమాత్రంగా కొంత అధికారాన్ని ఇస్తారనీ, ఆటుపిమ్మట బంకర్ పథకంలో సూచించిన ప్రకారం రెండు సంవత్సరాల కాలంలో క్రమంగా పూర్తి అధికారాలను అప్పజెప్పుతారని తెలుస్తోంది. మళ్ళీ కొన్ని సంవత్సరాలకు పశ్చిమ ఇరియన్ ప్రాంతంలోని ఏడు లక్షల మంది పాపువా జాతీయులకు సమితి ఆధ్వర్యం క్రింద స్వయం పరిపాలనా హక్కు ఇచ్చే విషయమై కూడా తగు హామీల నివ్వాలని బంకర్ పథకంలో సూచించారు.

నిన్న ఇక్కడ కుదిరిన ఒడంబడిక విషయమై డచ్చి ప్రభుత్వానికి తెలియజేసే నిమిత్తం అమెరికాలోని డచ్చి రాయబారి డా. వాన్ రియోజెన్ హేగ్ పట్టణానికి వెళ్తున్నట్లు ఇక్కడున్న డచ్చి రాయబార కార్యాలయం ప్రకటించింది.

ఈ సమస్యపై డచ్చి, ఇండొనీషియాలు తమ సంప్రదింపులను ఆగస్టు 17 లోగా పూర్తి చేయాలని నిర్ణయించుకున్నారని అభిజ్ఞ వర్గాలవారు చెప్పారు.

నిన్న రాత్రి ఇక్కడ ఇండొనీషియా విదేశాంగ మంత్రి డా. సుబాండ్రియోను కలుసుకొని వచ్చిన తర్వాత పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ సమితి ప్రధాన కార్యదర్శి శ్రీ థాంట్, ఆగస్టు మధ్యలో జరిగే డచ్చి ఇండొనీషియాల సంప్రదింపుల ఫలితం విషయమై తాను "ఆశాభావంతో" ఉన్నానని చెప్పారు.

డా. సుబాండ్రియో జకార్తాకు వెళ్ళి తమ ప్రభుత్వంతో సంప్రదింపులు జరిపి తిరిగి న్యూయార్కుకు వచ్చినప్పుడు డచ్చి, ఇండొనీషియాలు తాము కుదుర్చుకొన్న అంగీకారంపై ఒక న్యాయప్రాయమైన ఒప్పందాన్ని ఏర్పరుచుకుంటాయని అమెరికా విదేశాంగ శాఖోద్యోగి తెలియజేశారు. ఆగస్టు మధ్య భాగంలో ఈ సమస్యలోని ఆర్థిక, సాంకేతిక అంశాలకు సంబంధించిన విషయాలపై చర్చలు కొనసాగుతాయని అన్నారు.

సమితిఉపాధ్యాయులనియామకం విద్యాశాఖకు అప్పగించవచ్చు

నియామక సంఘాలకు స్వస్తి: మంత్రి సూచనలు

(ఆంధ్రప్రభ ప్రతినిధి) హైదరాబాదు, ఆగస్టు 1—

సమితుల పాఠశాలలలో ఏర్పడుతున్న ఖాళీలను భర్తీ చేయటంలో ఆలస్యం జరగకుండా ఉపాధ్యాయుల నియామకం విద్యాశాఖకు అప్పజెప్పవచ్చుననీ, పరిషత్తుల ఉపాధ్యాయ నియామక సంఘాలను రద్దుచేస్తూ ఉపాధ్యాయుల నియామకాలను రాష్ట్ర సర్వీసు కమిషన్‌కు అనుమతికై పంపవచ్చునీ రాష్ట్ర ప్రణాళికల మంత్రి డాక్టర్ మర్రి చెన్నారెడ్డి శాసన మండలిలో కొన్ని సూచనలు చేశారు.

రాష్ట్ర పంచాయతీ సమితుల, పరిషత్తుల సవరణ శాసనాన్ని పరిశీలించటానికి 32 మంది సభ్యులుగల ఒక సెలెక్టు సంఘాన్ని నియమించాలని కోరుతూ మంత్రి శ్రీ చెన్నారెడ్డి ఒక తీర్మానాన్ని ప్రతిపాదించారు. వారి క్రింది విధంగా అన్నారు:—ప్రజాస్వామ్య వికేంద్రీకరణ సంస్థలన్నింటిలోనూ అధికార, అనధికారులమధ్య హెచ్చు సాన్నిహిత్యం, సహకారభావం పెంపొందేలాగు చూడాలి. ఈ సంస్థలు స్థానిక కలతలకు యుద్ధభూములుగా పరిణమించరాదు.

ఒక సమితినుంచి మరొక సమితికి ఉపాధ్యాయులు తరచుగా బదిలీకావటాన్ని గురించి సమితులు, పరిషత్తులు ఒక నిర్దిష్టమైన విధానాన్ని రూపొందించుకోవాలి. చాలామంది ఉద్యోగులు సమితులు, పరిషత్తుల సమావేశాలకు హాజరుకావటంలేదని ఫిర్యాదులు వస్తున్నవి. భవిష్యత్తులో ఇట్లా జరిగితే ప్రభుత్వం కఠినంగా చర్యలు తీసుకుంటుంది.

స్థానిక సంస్థలన్నింటిలోనూ సహకార సంఘాల ప్రతినిధులను 'కో ఆప్ట్' చేసుకొనే విధానం లాభదాయకంగానేవుంది. జాతీయ అభివృద్ధి కార్యక్రమంలో సహకార శాఖ ప్రాధాన్యం హెచ్చుగా వున్నది. ఈ స్థానిక సంస్థలలో వివిధ సంఘాలకు ఆయావర్గాలకు సంబంధించిన సభ్యులనే ఎన్నుకోవాలని కొందరు వాదించటం ఆశ్చర్యకరంగా వుంది. మహిళా సంక్షేమ సంఘానికీ, మహిళలు, సాంఘిక సంక్షేమ సంఘానికి గిరిజనులు విధిగా సభ్యులుగా వుండాలని కోరటం సరికాదు. హరిజన సంక్షేమం పట్ల హరిజనేతరులు కూడా శ్రద్ధచూపాలి. అధికార పక్షాలకు సంబంధించిన వారి బంధువులకు ప్రయాణ బత్తెములు ఇప్పించుకోవాలన్న సంకల్పంతో ఈ 'కో ఆప్ట్' విధానాన్ని అమలు జరుపుతున్నారని విమర్శించటం సరికాదు.

మంచిపనులు ఎవరు చేసినా ప్రశంసనీయమైనవే. జిల్లా సెలెక్టు సంఘం ద్వారా ఉపాధ్యాయుల నియామకాలకు స్వస్తిచెప్పి, రాష్ట్ర పబ్లిక్ సర్వీసు కమిషన్ ద్వారా జరిపించటం చాల లాభదాయకంగానే వుంటుంది. ఈ విధంగా చేయటంవల్ల ఉపాధ్యాయులు హైదరాబాదుకు రావాలా? లేక ప్రాంతీయంగానే ఈ నియామకాలు జరిపించాలా? అన్న విషయమై ప్రభుత్వం యోచిస్తున్నది.

రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న ధన సహాయం పరిషత్తులు, సమితులవారీగా జరుగాలనటం సరికాదు. ఎక్కడి కక్కడ, స్థానిక పరిస్థితులను బట్టి ధనం మంజూర్లు జరుగుతూ రావాలి.

పంచాయతీ సమితుల పాఠశాలలలో ఏర్పడుతున్న ఖాళీలను భర్తీచేయటంలో ప్రస్తుతం చాల ఆలస్యం జరుగుతున్నది. ఈ ఉపాధ్యాయ నియామకాలన్నీ విద్యాశాఖ ద్వారా జరిపించటంవల్ల ఆలస్యాలను నివారించవచ్చు.

స్థానిక సంస్థలకు సంబంధించిన విద్యాస్థాయీ సంఘాలలో ఉపాధ్యాయులకు ప్రాతినిధ్యం వుండాలని కోరటం సరికాదు. కొందరు ఉపాధ్యాయులు ఈ పదవికి వీస్తీకైనారు. వారు ఉపాధ్యాయులుగాకాకుండా రాజకీయవాదులుగా వ్యవహరించవలసి వుంటుంది.

స్థానిక సంస్థలలోని అధికార, అనధికారుల అధికారాలను వర్గీకరించటంవల్ల ప్రయోజనం విమాత్రము వుండదు. చాలవరకూ అభివృద్ధి పనులను చట్టాలలో నిమిత్తంలేకుండా ముందు కొచ్చి సాధించవలసి వుంటుంది. ఇటువంటి చర్యలకు అనధికార ప్రతినిధులే చాలవరకూ ముందుకు రాగలరు.

స్థానిక సంస్థల అధ్యక్షులకు పరిపాలనా వ్యవహారాలలో చాలవరకూ అనుభవంసంపాదించుకోవలసి వుంటుంది. సమితుల ఎన్నికలు సక్రమంగా జరుగటానికి ఒక నిర్దుష్ట కార్యక్రమాన్ని రూపొందించుకొవాలని కోరుతున్నాము. అధ్యక్షస్థానానికి జరుగుతున్న ఎన్నికలలో, పలుకుబడిగలవారు సభ్యులనే ఎత్తుకపోతున్నట్లు ఫిర్యాదులు వస్తున్నవి.

32 మంది సభ్యులుగల సెలెక్టు సంఘానికి ఈ క్రింది శాసన మండలి సభ్యులను ఎన్నుకోవటం జరిగింది. :శ్రీయుతులు ఎన్. వి. గంగరాజు, శ్రీ సి. హెచ్. శంకరరావు, సి. సుబ్రహ్మణ్యం, శ్రీమతి ప్రేమన్నీ సాహెబం, ఎన్. వెంకటసుబ్బయ్య, పి. వి. రాఘవాచారి, సుబ్బరావు, పరకురామనాయుడు.

ఇందుపై చర్చను ప్రారంభిస్తూ శ్రీ ఐ. సదాశివన్ (క) ఈ క్రిందివిధంగా అన్నారు:—మహిళాసంఘాలలో మహిళలే సభ్యులుగా ఉండటం చాల ఉచితం. వివిధ సంఘాలలో నిపుణులను చేర్పించే సంప్రదాయం సరికాదు. వీరికి అనవసరంగా ప్రయాణబత్తెములు చెల్లించుకోవాలి. స్థాయీ సంఘాలకు 3 ఏండ్లు కాలపరిమితి వుండాలి.

పరిపాలనా లోపాల సాకుతో ఉపాధ్యాయులను ఒక సమితినుంచి మరొక సమితికి అన్యాయంగా బదిలీ చేస్తున్నారు. ఉపాధ్యాయుల నియామకం జిల్లా పరిషత్తు సెలెక్టు సంఘాలకే వదలి పబ్లిక్ సర్వీసు కమిషన్‌కు అప్పజెప్పాలి. సమితులు పాఠశాలలను ఏర్పాటు చేసుకొంటున్నవి. ఈ పాఠశాలలకు అవసరమైన ఉపాధ్యాయుల నియామకంలో విద్యాశాఖ అనుమతి 8 మాసాలకుగాని లభ్యంకాదు.

శ్రీ పి. రామచంద్రారెడ్డి (కాం) మాట్లాడుతూ పరిషత్తులకు, సమితులకు ప్రత్యక్ష ఎన్నికలు జరిపించాలనీ, బి. డి. ఓ. లను అనవసరంగా బదిలీ చేయకుండా కనీసం 3 సంవత్సరాలైనా ఒకచోట ఉండేలాగు చూడాలని అన్నారు.

సమితుల పరిపాలనా వ్యవస్థ సంపూర్ణంగా అభివృద్ధి చెందనిదే, మాధ్యమిక పాఠశాలల యాజమాన్యం అప్పజెప్పరాదనీ, సమితులలోని ఉపాధ్యాయులకు సక్రమంగా వేతనాలు ముట్టజెప్పడంలేదని శ్రీ కూర్మాచార్యులు అన్నారు.

పంచాయతీలకు అప్పజెప్పిన పోరంబోకులు భూముల్లో గ్రామ పంచాయతీలు చెట్లను నాటుడానికి ప్రయత్నించినపుడు పై భూమి ఇతరులకు చెందినట్లుగా కొందరు ఆక్షేపణలు చేస్తున్నారనీ, దానివల్ల వ్యవహారాలు పుట్టుకవస్తున్నవనీ, పంచాయతీలకు బదిలీచేసిన పోరంబోకులను గురించి రివెన్యూ ఉద్యోగులు నిజపటిలాలు సమర్పించాలనీ, రూ. 3 వేలు లోపు రాబడిగల గ్రామ పంచాయతీలు అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహించలేకున్నవనీ శ్రీమతి సూర్యవతిదేవి (క) అన్నారు.

నైరుతి ఆఫ్రికాపై సమితి సంఘ నివేదిక

పరిపాలన సమితి చేబట్టాలని ప్రజలు కోరుతున్నారట

సమితి, జూలై 31— "నైరుతి ఆఫ్రికా ప్రజలు చాలమట్టుకు తమ దేశ పరిపాలన ఐక్యరాజ్య సమితి చేబట్టాలని కోరుతున్నట్లు తమవిచారణవల్ల రూఢి అయింద"ని—నైరుతి ఆఫ్రికా పరిస్థితుల పరిశీలనకై సమితి ఏర్పరచిన ప్రత్యేక సంఘ అధ్యక్ష ఉపాధ్యక్షులు నిన్న సమితికి అందచేసిన తమ నివేదికలో తెలిపారు.

"ఆఫ్రికన్ సంస్థలన్నీ, దక్షిణాఫ్రికా ప్రభుత్వం అవలంబిస్తున్న జాతి విద్వేష (అపార్థెడ్) విధానం పట్ల తీవ్ర అసంతృప్తిని వెల్లడిస్తూ, వెంటనే తమ దేశ పాలన సమితి తన అధికారంలో స్వయంగా చేబట్టాలని కోరారు. అంతే త్వరలో స్వపరిపాలన స్వాతంత్ర్యాలకు తమను అర్హులుగా చేస్తూ, సమితి పరిపాలన చేబట్టాలని కోరారు.

ఫిలిప్పీన్ సభ్యుడు విక్టోరియా కార్పియో (అధ్యక్షుడు) ఉపాధ్యక్షుడు మెక్సికోసభ్యుడు డా. మారినెజడీ ఆల్వాలు తయారు చేసిన ఈ నివేదికను రెండున్నర గంటలసేపు—రహస్య సమావేశానంతరం బైలుపెట్టారు.

"ఆఫ్రికన్ ప్రజలకు మానవ ప్రాథమిక హక్కులు, స్వాతంత్ర్యాలూ, ఏవీకూడా లేకుండాచేసే వర్ణ విద్వేష విధానంలో దక్షిణాఫ్రికా ప్రభుత్వంవారిని అణిచి వేస్తున్నది. సమితి నిబంధనావళికీ, మానవ ప్రాథమిక హక్కులకూ కూడా వ్యతిరేకంగా దక్షిణాఫ్రికా ప్రభుత్వం తన పరిపాలనావిధానాలను సాగిస్తోంది.

ఈ విధానాలు మార్చుకొనే సూచనలు కూడా విమాత్రమూ దక్షిణాఫ్రికన్ ప్రభుత్వంలో కన్పించలేదు. సమితికి మాట యిచ్చి ఉన్న ప్రకారంగా, ఈ వలసల అభివృద్ధికిగాని, స్వయంపరిపాలనకు స్వాతంత్ర్యానికి వారిని తయారుచేయటానికిగాని దక్షిణాఫ్రికా ప్రభుత్వం కించిన్మాత్రమూ కృషిచేయలేదు" అని అధ్యక్ష ఉపాధ్యక్షులు తమ నివేదికలో తెలిపారు.

విమాన పరిచారిక అపహరణ నేరం

మేజిస్ట్రేట్‌ముందు ఇద్దరు ముద్దాయిలు హాజరు

ఢిల్లీ, జూలై 31—ఇండియన్ ఎయిర్ లైన్స్ సంస్థ విమాన పరిచారిక కుమారి ప్రేమాలకపూర్ అపహరణ నేరంక్రింద మొన్న ఢిల్లీలో అరెస్టు అయిన నలుగురిలో ఇద్దరిని నిన్న ఇక్కడి మేజిస్ట్రేటుముందు హాజరుపెట్టగా మేజిస్ట్రేట్ వారిని నిర్బంధంలో ఉంచవలసినదిగా ఆదేశించారు. ఈ నేరం క్రింద పోలీసులు ఇంకా ఇద్దరికోసం గాలిస్తున్నారు.

విమాన పరిచారికను సఫ్దర్‌జంగ్ విమానాశ్రయంనుంచి గత శనివారం సాయంత్రం ఎత్తుకపోయారు. ఆదివారం ఉదయం ఆమె ఇంటిముందు వదిలివేశారు. ఆమె ఇచ్చిన ఆచూకీ ఆధారంతోనే పోలీసులు ఇంతవరకూ బలుగురిని అరెస్టు చేశారు.

పాక్ - ఆఫ్గన్ తగాదా

ఇరాన్‌రాజు మధ్యవర్తిత్వంలో రాజీ కుదిరే అవకాశం

రావల్పిండి, ఆగస్టు 1— పాకిస్తాన్ ఆఫ్గనిస్తాన్‌ల మధ్య విభేదాలు, ఇరాన్ సుల్తాన్ మధ్యవర్తిత్వంలో సమసిపోయి రాజీ కుదిరే అవకాశం ఎక్కువగా కన్పడుతున్నదని, నిన్న పాక్ ఉద్యోగులు ఆశాభావం వెలిబుచ్చారు.

నిన్న ఇరాన్ సుల్తాన్ అకస్మాత్తుగా కాబూల్ నుండి రావల్పిండి రావటంలో రాజీకి కొన్ని కొత్త సూచనలు తెచ్చారని వీటితో రాజీ అవకాశం చాల పెరిగిందనీ, పాక్ అధికారులు అన్నారు.

ఇరాన్ సుల్తాన్ నిన్న నాలుగు గంటలసేపు అయూబ్‌ఖాన్‌తో సంప్రదింపులు జరిపి నిన్న సాయంత్రమే కాబూల్‌కు బయలుదేరి వెళ్లారు. ఆఫ్గన్ సుల్తాన్‌తో నేడు సంప్రదింపులు పూర్తి చేసుకోగానే రావల్పిండి, కాబూల్ నుండి ఏక కాలంలోనే ఒక సంయుక్త ప్రకటన జరుగగలదని ఇరాన్ సుల్తాన్ వెంటవచ్చిన ఉద్యోగులొకరు తెలిపారు.

ప్రస్తుతం పాకిస్తాన్ అధ్యక్షుడు అయూబ్‌ఖాన్, ఆఫ్గన్ సుల్తానులు కలుసుకొనే అవసరమేమీ కల్గలేదని ఇరాన్ సుల్తాన్ వెళ్ళి పోయిన తర్వాత శ్రీ ఆర్. డబ్ల్యూ విలేఖరులతో అన్నారు. నిన్నటి సుల్తాన్ రాక మధ్యవర్తిత్వం చేస్తానని ఇరాన్ సుల్తాన్ జూన్‌లో ఇచ్చి ఉన్న మాటల కనుగుణ్యంగా జరిగినదే తప్ప మరేమీ లేదని వీరన్నారు.

నిన్న రాత్రి ఇరాన్ సుల్తాన్ షా, తన విమానం తానే నడుపుకొంటూ పాకిస్తాన్ నుండి కాబూల్ చేరుకున్నారు. నిన్న సుల్తాన్ ఆఫ్గనిస్తాన్ దక్షిణంలో కందహార్ సందర్శించవలసి ఉన్నది కాని అకస్మాత్తుగా ఆఫ్గన్ రాజుతో చర్చల ఫలితంగా పాకిస్తాన్ ప్రయాణం పెట్టుకొని వెళ్ళి వచ్చారు.

పరిశ్రమలపై పెట్టుబడులు

సలహా సంఘం

ఢిల్లీ, జూలై 31— పారిశ్రామిక పరిశీలను జరిపి, వివిధ పరిశ్రమలకు తృతీయ ప్రణాళికలో పెట్టవలసిన పెట్టుబడులను నిర్ణయించటంలో సహాయపడటానికి ఒక సలహా మండలిని భారత పెట్టుబడుల కేంద్రం వారు నియమించారు. ఈ సంఘం బొంబాయిలో ఆగస్టు 17 వ సమావేశమవుతుంది.

సభ్యులు:— శ్రీయుతులు ఏ. నాగరాజరావు, ఎస్. మంజుదారు, పి. ఎల్. కుమార్, ఎం. డి. పరేఖ్, డి. పి. ఆంతియా, హెచ్. ఆర్. నాంజీ, బి. వి. బాలిగా, ఏ. నాయుడమ్మ, ఆర్. ఎల్. కిర్లోస్కార్, డి. ఎస్. ముల్లా, టి. ఆర్. సుబ్బు, ఎస్. ఆర్. కృష్ణస్వామి, కె. సి. మైత్ర, ఎస్. గోపాలన్, జి. టి. వాజే, ఓ. డి. కరేల్డాల్.

పోటీ కార్మిక సంఘ సభ్యుల కొట్లాట

జామ్‌షెడ్‌పూర్, జూలై 31— గత వారాంతంలో స్థానిక పంచదార మిల్లు ఆవరణంలో పోటీ కార్మిక సంఘాలకు చెందిన కార్మికుల మధ్య కొట్లాట ఫలితంగా యిద్దరిని అరెస్టు చేశారు.

పోటీ సంఘాలలో ఒకటి కాంగ్రెసు నాయకత్వం క్రింద ఉన్న భారత జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు. రెండోది కమ్యూనిస్టుల నాయకత్వం క్రింద ఉన్న అఖిల భారత ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్.

కొట్లాటలో జాతీయ ట్రేడ్‌యూనియన్ కాంగ్రెసుకు చెందిన ఇద్దరు గాయపడ్డారు.

ఈ సంస్థకు చెందిన ఒక కార్మికుడికి యిల్లు కేటాయించడం కొట్లాటకు కారణమట.

హావార్డ్స్ సెంటులు
స్వభావ పద్ధమైన వాసనగలవి
హావార్డ్స్ ట్రేడర్స్, మధుర-1

శ్రేష్ఠమైన తయారి. సరైన సైజు.

దేవీ బనియనులు
దేవీ నిట్టింగ్ కంపెని
GRAMS: "DEVI" తిరుప్పూర్. S.Rly. PHONE: 150

చర్మ వ్యాధులను పోగొట్టి చర్మమును ఆరోగ్యంగాను, పరిశుద్ధంగాను ఉంచడానికి ఎల్లప్పుడు
చంద్రికా ఆయుర్వేదిక్ టాయిలెట్ సబ్బు
వాడండి. ఇది అసలైన ఆయుర్వేద మూలికలతోను, ఉత్తమమైన శాకాహార నూనెలతోను తయారుచేయబడింది. 'చంద్రిక' శరీర సౌందర్యమును, ముఖవికాసమును పెంపొందించును.
S. V. PRODUCTS,
IRINJALAKUDA (KERALA)

'అనాసిన్'
అందలి నాలుగు ఔషధములతో నొప్పి నివారణకు చాలా మేలైనది
1. అనాసిన్ నొప్పిని అతివేగముగా నివారించును. అనాసిన్, వైద్యుని సురక్షితమైన ఔషధ నిర్ణయమువలె వైజ్ఞానికంగా కూర్చబడిన అందలి నాలుగు మందులతో, తల నొప్పి, జలుబులు, జ్వరము, పళ్లు నొప్పి, ఒళ్లు నొప్పులను అతి వేగముగాను, పూర్తిగాను, నివారించును.
2. అనాసిన్ నరముల పోట్లను శమనపరచును. అనాసిన్ నరముల బిగువును చాలాగుణవంతంగా సడలించి మీకు సౌఖ్యంగా విశ్రాంతి నిచ్చును.
3. అనాసిన్ నీరసమును పోగొట్టును. అనాసిన్ నొప్పి అనంతరం తరుచుగా సంభవించు నీరసమును పోగొట్టును.
4. అనాసిన్ జ్వరమును తగ్గించును. అనాసిన్ సూత్రమందు క్వినైన్ చేర్చబడుటవల్ల అది జ్వరములను తగ్గించ దగిన సంపూర్ణ మిశ్రమమైయున్నది.


ఆరోగ్యకరంగా సీలుచేయబడినట్టి సినాలో పేప్ పేకెట్లలో లభించును 2 బిళ్లలు 13 న. పై. మాత్రమే
Registered User: GEOFFREY MANNERS & CO. LIMITED
Z.44-TEL

మీకు నమ్మకమైన
నీలగిరి తైలం
కావాలంటే
కేమిల్ బ్రాండ్ వాడండి
అది కల్తీలేనిది

రేడియో సర్వీసింగ్
ఎలెక్ట్రికల్ వైర్ మెన్ కోర్సులు

ఎస్. ఎస్. ఎల్. సి. చదివినవారికి 4 వ ఫారం పాస్ అయినవారికి, రేడియో సర్వీసింగ్, ఎలెక్ట్రికల్ వైర్‌మెన్) కోర్సులు అనుభవశాలురైన ఇంజనీర్లచే నడుపబడుచున్నవి. కోర్సు పరిమితి పదినెలలుమాత్రం. ఫీజు అతిస్వల్పం. సిటి అండ్ గిల్డ్స్ లండన్ పరీక్షలకు,ఆం.ప్ర. గవర్నమెంటు పరీక్షలకు తర్ఫీదు చేయబడుదురు. ఈ పరీక్షలు పాస్ అయినవారు ఆల్ ఇండియా రేడియో, ఎలెక్ట్రిసిటి డిపార్టుమెంట్లలోను, ఇతర సంస్థలలోను మంచి ఉద్యోగములు సంపాదించినారు. ప్రాస్పెక్టసు అప్లికేషన్ ఫారంలకు 25 న. పై. లు పంపండి.

ఎస్ టి. జ్ఞానప్రకాశం, ఎం. ఇ., ఎ. ఎం. ఐ. ఇ. ప్రిన్సిపాల్.
సర్కార్స్ పాలిటెక్నిక్, మచిలీపట్టణం.

బాధగా
అసహ్యంగా వుండే
గజ్జినుంచి
త్వరగా
బయటపడండి.

గజ్జి అంటువ్యాధి. అది మీ కుటుంబంలోని ఇతరులకు వ్యాపించకుండా వుండేందుకు ముందుగానే, మీరు అమృతాంజన్ లిమిటెడ్‌వారి డెర్మల్ ఆయింటుమెంటును వాడి త్వరగా, పూర్తిగా ఉపశమనం పొందండి. మళ్లీ ఆ అంటువ్యాధి తల యెత్తకుండా వుండాలంటే, మీరు తగిన జాగ్రత్త తీసుకోవడం అవసరం.
అమృతాంజన్ డెర్మల్ ఆయింటుమెంటు డబ్బా ఒకటి ఎప్పుడూ యింట్లో ఉంచుకోండి. అది తామరకూ, పాసినకాళ్లకూ కూడా పనికివస్తుంది.



అమృతాంజన్ లిమిటెడ్ వారి
డెర్మల్ ఆయింట్‌మెంట్
అమృతాంజన్ లిమిటెడ్ 14/15, లజ్‌పత్ రోడ్డు, మద్రాసు-4
బొంబాయి-1, కలకత్తా-1, న్యూఢిల్లీ-1.
JWT AM/D/1749

తిరుమల - తిరుపతి దేవస్థానములు

1962 ఆగను 13 నుంచి 15 వరకు పవిత్రోత్సవం

తిరుమల తిరుపతి దేవస్థానమువారు పవిత్రోత్సవము అనగా పునీతోత్సవము తిరిగి ప్రారంభించినారు. సదరు ఉత్సవము తిరుమలలో 13—8—62 నుంచి 15—8—62 వరకు శ్రీవెంకటేశ్వరస్వామివారి ఆలయంలో జరుపబడును. అంకురార్పణము 12—8—62 రాత్రి జరుగును. పవిత్రోత్సవము శాస్త్రీయముగాను సంప్రదాయముగాను హోమములు, వేదపఠన ముఖ్యము విధులతో జరుపబడును. దేవతా విగ్రహములు పట్టుదారముల పవిత్రములతో అలంకరింపబడును. భక్తులు దేవతా విగ్రహములను పూజింపవలసిందిగా కోరబడుతున్నారు.

ఈ ఉత్సవములో మూడు రోజులకూ, అర్జితములకు రు. 1,500/— (పదిహేను వందల రూపాయలు) ఏర్పాటు చేయబడింది. సత్కార సౌకర్యములు, ప్రసాదములు మొదలైనవి అర్జిత బ్రహ్మోత్సవ గృహస్తులకువలెనే ఈ ఉత్సవ గృహస్తులకుకూడ గావింపబడును. తిరుచి ఉత్సవములు, అనగా స్వర్ణ గరుడ వాహనం, సర్వభూపాల వాహనం మొదలైనవి కూడ పూరేగింపు ఉత్సవముల సందర్భములో మామూలుగా నిర్ణయించిన కట్నములు చెల్లించి చేయించుకొనవచ్చును.

ఈ అవకాశమును వినియోగించుకొనవలసిందిగా భక్తులు కోరబడుతున్నారు.

తిరుపతి,
23—7—62.

సి. అన్నారావు. బి. ఏ.,
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.

హెవీ ఎలక్ట్రికల్సు [ఇండియా] లిమిటెడ్

(ఇండియా గవర్నమెంటు సంస్థ)

హెవీ పవర్ ఎక్విప్‌మెంటు ప్లాంటు, హైదరాబాద్ (దక్కన్)

టెండరు నోటీసు నెం. 10

హైదరాబాద్ దక్కను సమీపమున రామచంద్రపురం వద్ద హెవీ పవర్ ఎక్విప్‌మెంటు ప్లాంటుకు సంబంధించి, దిగువ పనులు చేయుటానికి ఇండియా గవర్నమెంటు, ఆంధ్రప్రదేశ్ గవర్నమెంటు, రైల్వేలు, మిలిటరీ ఇంజనీరింగు సర్వీసుల రిజిస్టర్డు కంట్రాక్టరులనుండి ప్రాజెక్టు ఇంజనీరుచే సీల్డు టెండర్లు కోరబడుతున్నవి. టెండరు డాక్యుమెంట్లు (ఒకరివి మరియొకరికి మార్చుకొనగూడదు.) దిగువ తెలిపిన ఖరీదు నగదుగాగానీ, మణియార్డరుద్వారా గానీ చెల్లించి (ఈ సొమ్ము ఏ పరిస్థితులలోను వాపసు చేయబడదు.) హైదరాబాద్ 4 (ఎ. పి.) వం. ఓ. 1—174 ఫతేమైదాన్ రోడ్డు, ప్రాజెక్టు ఇంజనీరు ఆఫీసునుండి పొందవచ్చును. టెండరు డాక్యుమెంట్లు 30—7—62 నుంచి 4—8—62 వరకు ఆఫీసు వేళలలో అమ్మబడును. టెండర్లు ప్రాజెక్టు ఇంజనీరుచే ఆయన ఆఫీసులో 6—8—62 మ. 3 గం. వరకు తీసుకొనబడును. టెండర్లు ప్రాజెక్టు ఇంజనీరు ఆఫీసులో అదేరోజు సా. 3—5 గం. కు తెరువబడును.

పనిపేరు	సుమారు మొత్తం.	ధరావతు సొమ్ము.	పనిపూర్తి చేయవలసిన కాలం.	టెండరు డాక్యుమెంట్ల ఖరీదు.
	రు.	రు.		రు.
హైదరాబాద్ ఏ. పి. రామచంద్రపురం హెచ్. పి. ఇ. పి. స్థలంవద్ద 200 మంది బాలురకు బ్లాక్ నెం. 2. హాస్టల్ బిల్డింగ్ నిర్మాణం.	4.20లక్షలు	5,250/—	9 నెలలు	25/—

ప్రాజెక్టు ఇంజనీరు.

రేడియో

(శుక్రవారం, ఆగస్టు 3)

తెలుగులో వార్తలు :
ఉదయం 7; మధ్యాహ్నం 1-50
సాయంత్రం 7 గం
ఆంగ్లములో వార్తలు :
ఉదయం 8; మధ్యాహ్నం 1-30;
సాయంత్రం 9 గం.

హైదరాబాద్ (ఎ)

405.4 మీటర్లలో: ఉదయం 6—30 సుప్రభాత్, 6—35 భక్తిరంజని: వోగిరాల వీరరాఘవ శర్మ దేవీ కీర్తనలు, 6—55 కార్యక్రమ వివరణ, 7—00 తె. వా. 7—15 గాంధి మార్గము (విజయవాడనుండి రిలే), 7—30 టి. ఎల్. ప్రసూనాంబ, 8—00 అం. వా. 8—15 హిం. వా. 8—30 హిందూస్తానీ సంగీత శిక్షణ: రాగజైజైవంతి, మధ్యాహ్నం: 11—40 మాధ్యమిక పాఠశాలలకు (విజయవాడనుండి రిలే), 12—10 మాధ్యమిక పాఠశాలలకు (ఉర్దూ), 12—30 కార్మికుల కార్యక్రమం (విజయవాడనుండి రిలే), 1—00 స్త్రీ సంసార్ (హిందీ), 1—30 శాస్త్రీయ సంగీతం, 1—50 తె. వా 2—10 ఉ. వా. 2—30 వాతావరణ సూచన. సాయంత్రం: 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాం.వా 7—00 తె. వా. 7—15 గాంధివద్ (హిందీ), 7—30 కర్నాటక సంగీత కచేరీ (మద్రాస్‌నుండి రిలే), 9—00 అం. వా. 9—15 ఉ. వా. 9—30 నాటిక (విజయవాడనుండి రిలే), 9—45 నాటిక (ఉర్దూ), 10—15 వి. వి. (శిఖండి: తుమ్రీ, 10—30 వాతావరణసూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్ (బి)

60.12 మీటర్లలో మధ్యాహ్నం: 12—10 వి. సరస్వతి: వీణ, 1—00 టి. ఎన్. రాజరత్నం పిళ్లె: నాదస్వరం, 2—00 వాతావరణ సూచన, సాయంత్రం 6—15 గ్రామస్థుల కార్యక్రమం, 7—00 తె. వా. 7—15 గ్రామస్థుల కార్యక్రమం, 9—00 అం వా. 9—15 సిహిరిక: వాద్య చిత్రము సమర్పణ: నిలయ విద్వాంసులు 9—45 శ్రుతిసుధ మాగజైన్ కార్యక్రమం మన ప్రముఖ సంగీత విద్వాంసులు: సెమ్మంగుడి వరదాచారియార్ ప్రబంధం: రాగాలాపన పద్ధతి, ఉదాహరణాత్మక ప్రసంగం నవరచన: తిల్లానా, 10—30 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

విజయవాడ :

357.1 మీటర్లలో: ఉదయం: 6—30 శుభోదయం, 6—35 భక్తిరంజని (హైదరాబాద్ నుండి రిలే), 6—55 ప్రసార తరంగిణి, 7—00 తె. వా. 7—15 గాంధి మార్గము, 8—00 అం వా. 8—15 హిం. వా. 8—30 ప్రసార సమాప్తి మధ్యాహ్నం: 11—30 లలిత సంగీతం, 11—40 మాధ్యమిక పాఠశాలలకు రాష్ట్ర పురోగమనము—ప్రణాళికలు ప్రసంగం, హిందీ పాఠము ఈవారధి కథ: గలివర్ ప్రయాణము, 12—10 గానసుధ, 12—30 కార్మికుల కార్యక్రమం డాక్టర్ వాక్చిత్రము రచన: కె. రామభద్రరావు, ఫిల్మ్‌గీతము కబుర్లు 1—00 కోట రామకృష్ణయ్య: వయొలిన్. 1—30 లలిత సంగీతం, 1—50 తె. వా. 2—00 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి. సాయంత్రం: 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాం. వా. 6—15 గ్రామస్థుల కార్యక్రమం సీలాటి రేవు స్త్రీల కార్యక్రమం, పలుకే బంగార మాయెనా కార్యరంగంలో అనుభవాలు: మహిళామండలి కార్యకర్తగా రంగులరాట్నం పిల్లల కార్యక్రమం జానపదగేయ శిక్షణ ప్రకటనలు, ధరలు, వాతావరణము, 7—00 తె. వా. 7—15 గ్రామస్థుల కార్యక్రమము గాంధి సుభాషితము, చేయంగల విన్నపాలు 7—30 సంగీత కచేరీ (మద్రాస్‌నుండి రిలే), 9—00 అం. వా. 9—15 క్లారినెట్‌పై రాగప్రసారం: ఎస్. సూర్యనారాయణ మూర్తి వాద్య బృందం సహా 9—30 అజ్ఞాత యోధులు—భగవత్ సింగ్ నాటిక రచన: ప్రయాగ కోదండరామ శాస్త్రి, 9—45 కోట రామకృష్ణయ్య: వయొలిన్, 10—30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మద్రాసు (ఎ)

416.7 మీటర్లలో ఉదయం: 6—45 మంగళగానం, 7—00 వాద్యగోష్ఠి, 8—00 మధురగీతం. మధ్యాహ్నం: 12—30 మాధ్యమిక పాఠశాలలకు 1—00 హిందూస్థానీ సంగీతం, 1—30 గానమంజరి, 1—40 హిం. వా. 1—50 గీత మంజరి, 2—40 విరామసంగీతం, 2—45 పాఠశాలలకు(తెలుగు), 3—15 వాతావరణ సూచన. సాయంత్రం 5—30 వేణువు: నిలయవిద్వాంసుడు, 6—00 భజన్, 7—30 ఎమ్. బాల మురళీ కృష్ణ, 9—00 వాద్య గోష్ఠి, 9—15 కదంబం, 9—30 పుదుమలర్: కొత్త పాటలు: 9—45 సంగీతామృతం ఎమ్. ఎల్. వసంతకుమారి, 10—30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మద్రాసు (బి)

211.3 మీటర్లలో ఉదయం: 7—00 తె. వా. 7—15 సంగీత మంజరి 8—00 అం. వా. మధ్యాహ్నం: 1—30 అం. వా. 1—40 గీత మంజరి, 1—50 తె. వా. 2—0 మధుర గీతం, సాయంత్రం 5—30 పాశ్చాత్య సంగీతం, 5—50 స్థానిక ప్రకటనలు, వాణిజ్య వార్తలు (ఆంగ్లం), 6—00 అం. వా. 6—20 కామాక్షి సుబ్రహ్మణ్యం, 7—00 తె. వా. 7—15 సంగీత మాల, 9—00 అం. వా. 9—30 పాశ్చాత్య సంగీతము, 10—30 ప్రసార సమాప్తి.

మద్రాసు (సి)

193.5 మీటర్లలో: వివిధభారతి (రిలే).

బొంబాయిరేవు కార్మికుల సమ్మె విరమణ

బొంబాయి, ఆగస్టు 1—జీతంతో వారాంతపు సెలవు ఇవ్వడానికి ఉద్యోగులు అంగీకరించడంతో బొంబాయి రేవు కార్మికులు సమ్మె నోటీసును ఉపసంహరించుకొన్నారు.



పొన్నేరిపద్ద మద్రాసు కలకత్తా మెయిల్, సోమవారం రాత్రి పట్టాలు తప్పిపోయింది. రైలుమార్గం ఊడ్చి పెట్టుకుపోయింది. అదృష్టవశాత్తూ ఎవ్వరికీ పెద్దగా ప్రమాదం జరగలేదు. ఒక రైలు పట్టా ఎంతిగా వంగిపోయినదో (క్రింద) చూడవచ్చు

'రాష్ట్రంలో ఎరువులు సమృద్ధిగా ఉన్నాయి'

శాసనసభలో మంత్రి ప్రకటన

హైదరాబాదు, జూలై 31—

రాష్ట్రమంతటా రసాయనిక ఎరువులు విరివిగా లభిస్తున్నాయనీ, అన్ని చోట్లా కావలసినన్ని నిల్వలు వున్నాయనీ వ్యవసాయ మంత్రి శ్రీ ఎ. బలరామరెడ్డి నేడు శాసనసభలో తెలియజేశారు.

1962—63 సంవత్సరంలో భారత ప్రభుత్వం ఇంతవరకూ చేసిన కేటాయింపులు ఏప్రిల్, జూన్ నెలల మధ్య కాలానికి మాత్రమే ననీ, అందుచేత 1961—62 సంవత్సరంలో కంటె 1962—63 సంవత్సరంలో కేటాయించిన రసాయనిక ఎరువుల పరిమాణం ఎక్కువా కాదా అన్న విషయాన్ని ఇప్పుడే చెప్పజాలమనీ, అయితే మొత్తం మీద క్రిందటి సంవత్సరం కంటె ఈ సంవత్సరం ఎరువుల సరఫరా చాలా సంతృప్తికరంగా, ప్రోత్సాహకరంగా వుందనీ మంత్రి చెప్పారు.

నత్రిత ఎరువులను అన్నింటినీ ఆంధ్ర ప్రాంతమంతటికీ గుత్త పద్ధతిపై సహకార సంఘాలకు అప్పగించడం జరిగిందనీ, తెలంగాణా ప్రాంతంలో ఒక్క అమోనియంసల్ఫేట్‌ను మాత్రం గుత్త పద్ధతిపై సహకార సంఘాలకు అప్పగించడం జరిగిందనీ వారు చెప్పారు.

సహకార సంఘాలు ముందుకు రానిచోట్ల, సహకార సంఘాలు పనిచేయని చోట్ల ప్రభుత్వ డిపోలద్వారా వ్యవసాయశాఖ పంపిణీ చేస్తున్నదని వారు చెప్పారు.

డాక్యుమెంటరీ చిత్రాల నిర్మాణం

రాష్ట్ర ప్రభుత్వం డాక్యుమెంటరీ చలన చిత్రాలను నిర్మిస్తున్నదనీ, 1962—63 లో మూడు చిత్రాలను నిర్మించిందనీ న్యాయశాఖామంత్రి తరఫున రెవిన్యూశాఖా మంత్రి శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి శాసనసభలో శ్రీ రాజగోపాలనాయుడు (స్వతంత్రపార్టీ) ప్రశ్నకు సమాధానం చెప్పారు. రాష్ట్రంలో సినిమా ప్రదర్శన శాలల్లో ఈ చిత్రాలను ప్రదర్శించడానికి రాష్ట్ర ప్రభుత్వం ఆలోచిస్తున్నదని మంత్రి చెప్పారు.

విశ్వవిద్యాలయ ఉద్యోగకల్పన సంస్థ

విశ్వవిద్యాలయ ఉద్యోగ కల్పన సంస్థను ఒకదానిని వాల్తేరులో ప్రారంభించారనీ, ఇదే మాదిరి సంస్థను ఒక దానిని 1962—63 సంవత్సరంలోఉస్మానియావిశ్వవిద్యాలయంలోనూ, 1963—64 సంవత్సరంలో వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలోనూ స్థాపించదలచారనీ కార్మిక, రవాణా శాఖల మంత్రి శ్రీ బి. వి. గురుమూర్తి శ్రీ రాజగోపాల నాయుడు అడిగిన మరొక ప్రశ్నకు సమాధాన మిచ్చారు.

అదే సభ్యుడు అడిగిన ఇంకొక ప్రశ్నకు సమాధానమిస్తూ శ్రీ గురుమూర్తి హైదరాబాదులో నిరుద్యోగ సమస్యా పరిష్కారానికి తీసుకొన్న చర్యలను వివరించే ఒక ప్రకటన సభ ఎదుట వుంచారు.

1961—62 సంవత్సరంలో 27 సహకార సంఘాలకు 5 లక్షల 82 వేల రూపాయలు ఋణాలు ఇచ్చారనీ, అదనపు ఉద్యోగ వసతులను కల్పించుకొనడం కోసం 878 మంది వ్యక్తులకు 1,55,000 రూపాయలు మంజూరు చేశారనీ వారు చెప్పారు.

పరిశ్రమలకు ప్రభుత్వ సహాయ చట్టం నిబంధనలను అనుసరించి 1961—62లో వ్యక్తులకు, సహకార సంస్థలకు సహాయం చేయడానికి ప్రభుత్వం 2,99,000 రూపాయలు మంజూరు చేసినట్లు వారు చెప్పారు.

మూడు నుంచి 6 నెలల వరకు శిక్షణ ఇవ్వడం ద్వారా సుమారు 1200 మందికి ఉద్యోగాలు కల్పించడానికి నిరుద్యోగుల సహాయ పథకం సంకల్పించిందని మంత్రి చెప్పారు. నిరుద్యోగుల సహాయానికి ముస్లిం మతాదాయ సంఘం రెండు పథకాలను సూచించిందనీ, వీటిని ప్రభుత్వం శ్రద్ధగా పరిశీలించిన పిదప ఆంధ్రప్రదేశ్ ముస్లిం మతాదాయ సంఘానికి $1\frac{1}{2}$ లక్షల రూపాయలు మంజూరు చేయడానికి నిశ్చయించిందనీ మంత్రి చెప్పారు.

కడపలో రిక్షావాలాల సమ్మె

కడప, ఆగస్టు 1— సోమవారం నుంచి సైకిల్ రిక్షావాలాలు సమ్మె చేస్తున్నారు. రిక్షా యజమానులు రోజుకు రూ. 3 ఇవ్వాలంటున్నారు. రిక్షావాలాలు రూ. 2—50 కంటే మించి ఇవ్వలేమంటున్నారు. సమ్మెకు కారణం ఇది. రిక్షావాలాలు పెద్ద ఊరేగింపు కూడా జరిపారు. ఈ అదను చూసుకొని జట్కావాలాలు (పీరు కొద్ది మంది) హెచ్చు చార్జీలు వసూలు చేసుకొంటున్నారు (మ.వి)

శుక్రవారం సరిహద్దు పరిస్థితిపై చర్చలు

పార్లమెంటు ప్రతిపక్ష నాయకులకు ప్రధాని ఆహ్వానం

ఢిల్లీ, ఆగస్టు 1—

చైనా భారత దేశ సంబంధాలను గూర్చి చర్చించే నిమిత్తం యీ నెల 3 తేది తనతో సమావేశానికి రావలసిందిగా ప్రధాని నెహ్రూ పార్లమెంటులోని ప్రతిపక్ష వర్గ నాయకులకు నిన్న ఆహ్వానాలు పంపారు.

ఈ సంబంధాలు ఋటీవల, ప్రత్యేకంగా గత మాసంలో లడఖ్‌లో జరిగిన కాల్పుల మీదట ఉద్రేకపూరితంగా పరిణమించినవి.

శ్రీ నెహ్రూ సరిహద్దు పరిస్థితిని ప్రతిపక్ష నాయకులకు తెలియజేయడమేకాక, తన ప్రోత్సాహంపై జెనీవాలో శ్రీకృష్ణమీనన్ చైనా విదేశాంగ మంత్రి మార్షల్ చెన్‌యీతో జరిపిన సంభాషణలను గూర్చి కలకత్తాలో తమ చేసిన ప్రకటనను స్పష్టీకరించవచ్చునికూడా తెలుస్తున్నది.

శ్రీ కృష్ణమీనన్ నిన్న ప్రధాని నెహ్రూను కలుసుకున్నప్పుడు చైనా భారత సరిహద్దు పరిస్థితిని, ప్రతిపక్ష నాయకుల సమావేశంలో చర్చకు వచ్చే ప్రశ్నలను కూడా సమీక్షచేసి ఉంటారని తెలుస్తున్నది.

లడఖ్ పరిస్థితిపై సమాచార లోపం

లడఖ్ ప్రాంతంలోని వివిధ స్థలాల్లో ఏర్పడిన తీవ్ర పరిస్థితిని గూర్చి కొత్త సమాచారం లోపించడం వల్ల ప్రజల్లో అశాంతి అనిశ్చితభావం కలిగినట్లు తెలుస్తున్నది.

గాల్వాన్ లోయలో చైనా సైనికులు చుట్టుముట్టిన చిన్న భారత స్థావరానికి ప్రమాదం తప్పిందా? చైనా సైనికులు అక్కడి నుండి వెళ్లిపోయారా? చైనా దాడులకు గురిఅయిన చిప్‌చాప్ నదీలోయలోని భారత స్థావరాలు పాన్‌గాంగ్ సరస్సు ప్రాంతంలోని భారత స్థావరాల పాటు ఏమిటి? 1960 లో చూపిన సరిహద్దు రేఖ ప్రకారం కోరిన ప్రాంతం అంతా చైనా ఆక్రమించిందా? కొన్ని వర్గాలు సూచిస్తున్నట్లు ఆ రేఖను గూడా దాటి ముందుకు వచ్చారా? ఇటీవలి భారత రక్షణ చర్యల వల్ల చైనా ఆక్రమించిన భారత భూభాగాన్ని ఎంతవరకు తిరిగి స్వాధీనం చేసుకున్నారు?

ప్రజలు వివరాలు కోరుతున్న అంశాలలో యివి కొన్ని అని పార్లమెంటు జనసంఘ్ పక్ష నాయకుడు శ్రీ అటల్‌బిహారీ వాజ్‌పాయ్ చెప్పారు.

ప్రధాన మంత్రి స్వయంగా పరిస్థితి తీవ్రంగా ఉన్నట్లు పేర్కొన్న మీదట, ప్రమాదకరమైన ఋటీవలి పరిణామాలు సంభవించిన వెనువెంటనే సరిహద్దు తగాదాపై పెకింగ్ ఢిల్లీ మధ్య సహాధానం కోసం ప్రయత్నిస్తారనే ఊహాగానాలు ప్రజల్లో కొంత అలజడి సృష్టించినవి.

పార్లమెంటు వర్షాకాలపు సమావేశం ఆగస్టు 6 తేది ప్రారంభం అయినప్పుడు యిదివరకే ఆయనకు పంపిన అసంఖ్యాక ప్రశ్నలకు సమాధానంగా ఉత్తర సరిహద్దు పరిస్థితిని గూర్చి ప్రభుత్వ అంచనాను ప్రధాన మంత్రి దేశానికి యితర ప్రపంచానికి వివరిస్తారని భావించవచ్చు.

పార్లమెంటు కాంగ్రెసు పక్ష సమావేశం

పార్లమెంటు కాంగ్రెసు పక్షం వచ్చే ఆదివారం సమావేశం అవుతుందని కార్యదర్శి శ్రీ రఘునాథసింగ్ నిన్న ప్రకటించారు. ప్రధాని నెహ్రూ ఈ సమావేశంలో ప్రసంగిస్తారని భావిస్తున్నారు.

నిజాం రాబడిపై ఆదాయం పన్ను

అప్పీలుకు సుప్రీంకోర్టు అనుమతి

ఢిల్లీ, ఆగస్టు 1—1950 జనవరి 26 నుంచీ నిజాంనవాబు రాబడులపై ఆదాయం పన్ను విధించవచ్చునని ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఇచ్చిన తీర్పుపై అప్పీలు చేసుకొనటానికి సుప్రీంకోర్టు అనుమతి మంజూరు చేసింది.

1950 జనవరి 26 కు పూర్వం నిజాం నవాబు రాబడులపై ఆదాయం పన్ను వసూలు చేయరాదని హైకోర్టు పై తీర్పులో పేర్కొన్న అంశంపై రాబడిపన్నుశాఖ కమీషనర్ కూడా అప్పీలు చేసుకోవటానికి సుప్రీంకోర్టు అనుమతి ఇచ్చింది.

1950—51, 1951—52 కాలంలో అంతర్జాతీయ శాసనాల రీత్యా తనపై రాబడి పన్ను వసూలు చేయటానికి వీలు లేదని నిజాం నవాబు వాదించారు. ఈ విషయమై హైకోర్టు తీర్పు కోరడం జరిగింది.

1950 జనవరి 26 నుంచి నిజాం నవాబు రాబడులపై రాబడిపన్ను వసూలు చేయటానికి వీలులేదనీ, ఆ తర్వాత తన కుటుంబం, ఇతర ధర్మాదాయ నిధులపై రాబడిపై నిజాంనవాబు పన్ను చెల్లించాలనీ హైకోర్టు తీర్పు చెప్పింది.

కలకత్తాలో మందుల పరిశీలన

80 శాతం మంచివే

కలకత్తా, జూలై 31— కేంద్ర ఔషధ పరిశోధనా శాలలో దేశంలో నలు మూలల నుంచీ వచ్చిన మందులను పరిశీలించగా, 80 శాతం మందులు సరియైనవే అని తేలినదని ఆ సంస్థ ప్రతినిధి చెప్పారు.

దిగుమతి అయిన ముడి పదార్థాలలో 90 శాతం సరిఅయినవేనట. అందువల్ల ఔషధాల నాణ్యం తగ్గిపడవే భయం అక్కరలేదని చెప్పున్నారు.

బెంగాలు, మహారాష్ట్ర, మద్రాసు రాష్ట్రాలలో పరిశోధనాలయా లున్నాయి. ఈ రాష్ట్రాలలో నుంచి తప్ప మిగతా రాష్ట్రాల మందుల పన్నింటినీ ఈ పరిశోధనాలయంలో పరిశీలిస్తారు. ఇటీవల పరిశీలనకు వచ్చే మందుల సంఖ్య పెరుగుతున్నది. మూడేళ్ళ క్రింటట సాలుకు 350 నమూనాలు పరిశీలనకు వచ్చేవట. ఇప్పుడు సాలుకు 1200 నుంచి 1300 నమూనాలు వస్తున్నాయి. అందువల్ల పరిశీలనాలయాన్ని విస్తృతం చేయాలని సంస్థ డైరెక్టరు డా. ఘోష్ చెప్పారు.

మార్కెట్ ధరలు

వెండి బంగారు

మద్రాసు

మద్రాసు, ఆగస్టు 1—

సవరన్ 8 గ్రాములు	99—00
పాట్నా బంగారు	
10 గ్రాములు	128—00
మూసా బంగారు	
10 గ్రాములు	126—00
వెండి కడ్డీ రెడీ	
1 కిలోగ్రాము	216—50
చిల్లర ధర	
10 గ్రాములు	2—25

నూనె ధరలు

వేరుసెనగ (80 కిలోగ్రాముల బస్తా) కోరమాండల్ వేలురకం కొత్తపంట. రు. 71—00, 72—00
వేరుసెనగ నూనె, 100 కిలోగ్రాములు మద్రాసుపద్ద (సుంకంతో సహా) రెడీ రు. 181—50
ఆగస్టు రు. 182—00
1963 జనవరి రు. 178—00
ఆముదం (100 కిలోగ్రాములు కాండీ తిరుపత్తూరు సరకు, మద్రాసుపద్దరు.150—00
కొబ్బరినూనె(16—6 కిలోగ్రాముల డబ్బా సన్నులతో సహా) యున్.ఎన్. క్వీలన్‌రు. 47—50
రాజా అంబు రు. 46—50
సెనగపిట్టు (72—06 కిలోగ్రాముల బస్తా) ఎక్స్‌పెల్లర్ రకం రు. 29—50
రు. 29—75
చక్కెర 100 కిలోగ్రాములు టోకు ధర రు. 113—62

న్యూయార్కు ప్రత్తిధర

న్యూయార్కు, జూలై 31—

నేటి ప్రారంభ ధర	34—10
నేటి ముగింపు ధర	34—07

భావే లండన్ వెళ్లే అవకాశం తక్కువ

సర్వ సేవాసంఘ వలంటీర్లను పంపితే పంపవచ్చునట

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

వారణాసి ఆగస్టు 1—ప్రఖ్యాత బ్రిటిష్ వేదాంతి అణ్వస్త్ర సత్యాగ్రహ నాయకుడు బెర్ట్రండ్ రస్సెల్ పిలుపుపై ఆచార్య వినోబా భావే లండన్‌లో సెప్టెంబరు 9 వ అణ్వస్త్ర సత్యాగ్రహంలో పాల్గొనేందుకు స్వయంగా వెళ్లగల అవకాశం లేనట్లు అఖిల భారత సర్వసేవా సంఘ నాయకులొకరు విన్న యిచట తెలిపారు.

"ఇప్పుడు ఆచార్య భావే తూర్పుపాకిస్థాన్ మీదుగా పశ్చిమ బెంగాలు వదిలివెళ్లే ప్రయత్నంలో ఉన్నారు. ఈ సమయంలో ఈ పనులన్నీ మానుకొని, ఎన్నో కష్టాల నెదుర్కొని సాధించిన ఈ ప్రయాణం వదులుకొని శ్రీ భావే లండన్ వెళ్లే అవకాశంలేదు.

అదీకాక ఆయన ఎక్కడకు ప్రయాణం చేయాలన్నా పాదయాత్రనే బయలుదేరుతారు.

అణ్వస్త్ర సత్యాగ్రహానికి తమ ప్రోద్బలం కూడా కలదని సూచించేందుకు చిహ్నమాత్రంగా కొందరు సర్వసేవా సంఘ వలంటీర్లను ఒక జట్టుగా పంపితే సెప్టెంబరు 9 నాటికి లండన్ పంపవచ్చును. లేదా న్యూఢిల్లీలోనే ఆట్టి సత్యాగ్రహ ప్రయత్నం చేయవచ్చును" అని సర్వసేవా సంఘ నాయకులు అన్నారు.

శ్రీ వినోబా భావే బెర్ట్రండ్ రస్సెల్ ఉత్తరానికి ఇంకా జవాబు పంపలేదట. కొద్దిరోజుల్లో పంపగలరని తెలుస్తోంది.

మిగ్ విమానాల ప్రతినిధి వర్గం

మాస్కోకు డాక్టర్ భగవంతం ప్రయాణం

ఢిల్లీ, జూలై 31— మిగ్ విమానాల కొనుగోలు భారతదేశంలో వాటి ఉత్పత్తి విషయాలపై రష్యా ప్రభుత్వంతో సంభాషణల కోసం వెళ్ళిన భారత ప్రతినిధి వర్గానికి నాయకత్వం వహించేందుకు రక్షణ శాఖ శాస్త్ర విజ్ఞాన సలహాదారుడు డాక్టర్ ఎస్. భగవంతం నేడు మాస్కోకు వెళ్ళారు.

ఆయన వెంబడి భారత వైమానిక దళ ఉద్యోగి హర్జిందర్‌సింగ్ మరి కొందరు ఉద్యోగులు వెళ్ళారు.

భారత ప్రతినిధి వర్గ సభ్యులలో కొందరు ఇదివరకే మాస్కో చేరుకున్నారు. మరికొందరు కొన్ని రోజుల్లో ఢిల్లీ నుండి బయలుదేరుతారు.

గ్రామీణ పరిశ్రమల ఉన్నతాధికార సంఘం

స్థాపనకు ప్రభుత్వపరిశీలన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

కాన్పూరు, ఆగస్టు 1—దేశంలో సమగ్ర గ్రామీణాభివృద్ధి కార్యక్రమాలు సక్రమంగా కొనసాగేటట్లు అజమాయిషీ వహించే నిమిత్తం గ్రామీణ పరిశ్రమల ఉన్నతాధికార సంఘం ఒకదాన్ని నియమించాలని కేంద్ర ప్రభుత్వం పరిశీలిస్తున్నట్లు తెలుస్తున్నది.

ఈ సంఘాన్ని నియమించడానికీ, దానికి కేటాయించే పరిశ్రమల నిర్ణయానికీ ప్రణాళికా సంఘంలోని గ్రామీణ పరిశ్రమల విభాగం వారు సన్నాహాలు చేస్తున్నట్లు కూడా తెలుస్తున్నది. ఖాదీ గ్రామోద్యోగ సంఘం, అఖిల భారత చేతిపనుల మండలి, పట్టు వ్యాపారాల మండలి, తాళ్ల వ్యవహారాల మండలులను ఈ కొత్త సంఘంలో విలీనం చేస్తారు.



పంటలకు చెఱువులు, తదితర జలాశయాల వినియోగం

రచన: శ్రీ కొత్తపల్లి సుబ్రహ్మణ్యశర్మ

ఆంధ్రరాష్ట్రంలో గోదావరి, కృష్ణవంటి పెద్దనదులు తమ ఉపనదులతోబాటుగా చాలాకాలం ప్రవహిస్తున్నప్పటికీ ఆ యా నదుల నీటినిబట్టి నగల పట్టణవాసులకు త్రాగడానికినీళ్ళు అనడానికు అనతిదూరంలోనేగల సేద్యపుభూములకునీరుగా, కరువై పోతున్నది.

ఈ నదులకు సరియైన చోట్ల వీలైనన్ని ఆనకట్టలుకట్టి ఆ నీటిని సేద్యానికి వినియోగపడేటట్లు చేయడం ఎంతోకాలం నుండి అవసరమౌతోంది. బ్రిటీషువారిపరిపాలనాకాలంలో అంటూ ఇదివరలో ఏవైనా నిర్మించిన సౌకర్యాలు అంటూవుంటే వాటి వల్ల కొద్దోగొప్పో భూభాగం పంటలకు లాయకీ కాబడింది. ఇదివరలో ఎప్పుడో వారు నిర్మించి పోయినఆనకట్టలువల్లే రైతు ''ఎలాబాగుచేయించాలి?'' అన్న సమస్యలలోకూడా మననాయకులలో ఎవరికివారే—దిగదిగేవారే కొరుగా భిన్నాభిప్రాయులై యున్నసమయంలో ఆయానదుల వల్ల పూర్తిలాభం పొందడానికి ఆంధ్రప్రజల నోములు యిప్పట్లోఫలించవన్నమాట సువ్యక్తం.

ఇదలోని యీ అనైకమత్యాన్ని అసరాగా గొని, పొరుగురాష్ట్రములవారు, తేలిపోని గొంతెమ్మ కోర్కెలు కల్పించుకుని, ఎలాగైనా సాధ్యమైనంత నీటిని కాజేయడానికి కనిపెట్టుకు కూర్చున్నారు.

ఇంకపోగా రాష్ట్రం నలుమూలలా చిన్నచిన్న నీటివనర్లు అసంఖ్యాకంగా వున్నవి. వీటిని క్రమంగా నిర్వహించుకొని, స్వల్పమైన ఖర్చులతో సరియైన రిజర్వాయర్లు, కాలువలు త్రవ్వించు కొన్నట్లయితే—సూక్ష్మంలో మోక్షం తప్పట్లుగా తక్కువఖర్చుతో ఇతోధికఫలితం పొందవచ్చును. ఈ వనరులవల్ల త్రాగునీటి సమస్యలు క్రమంగా తీరిపోయినప్పటికీ, మన పొలాలకు నీటిని చాలావరకు, అందించుకొనవచ్చును.

ఇదేగాక మన రాష్ట్రంలో వివిధ ప్రాంతాల్లో సముద్రాలవంటిచెరువులు అసంఖ్యాకముగా వున్నాయి. ఈ యాచెరువుల పరిస్థితులు కొంత జాగ్రత్తగాఆలోచింపచేసుకొని, వాటికొచ్చే నీటి ఆధారాలను బాగుచేయించి, వాటిపై సరియగు అజ్మాయిషీ వహిస్తేకూడా పొలాలకు నీటి సమస్య కొంతమేరకు వడలగలదు..

రాష్ట్రంలో—ఆసేతు ముఖ్యంగా ఆంధ్ర ప్రాంతంలో పాత జమీందారీ ప్రాంతాలలో మెట్ట ప్రాంతాలు యీనాడు చాలా విచిత్రమైన క్లిష్ట పరిస్థితులను ఎదుర్కొంటున్నాయి — అక్కడ పొలాలకు నీటి సమ్మెలు సమస్యలో.

ముఖ్యంగా మెట్ట ప్రాంతాలకు జలాధారం, కేవలం వర్షం. తర్వాత చక్కటి నీటివనర్లుగల చెరువులున్నా, మనదేశంలో ఈమధ్యనరుసగా వస్తున్న పరిస్థితులబట్టి వర్షాధారం చాలా అన్యాయంగావుంది. ప్రతి సంవత్సరమూ అతివృష్టి, అనావృష్టి అరిష్టాలకు చాలా ప్రాంతాలు గురియగుతున్నవి.

పూర్వం జమీందారులకాలంలో వారి యితర పరిపాలనలు ఎలాగ వుండినప్పటికీ, నీటి వ్యవహారంలో రైతుల మధ్య ఏర్పడిన వివాదాలను తొలగించడంలోనూ, జమీందారీలలోని జలాశయాలకు నీటివనర్లను సంరక్షించడంలోనూ మంచి శ్రద్ధ తీసుకునేవారు.

కొన్ని జమీందారీలలో రైతు చెరువునుండి తన పొలానికి నీరు తీసుకుపోవడానికి, కాలువలు త్రవ్వుకొందుకు సొమ్మును జమీందారులు యిప్పడమేగాకుండా ఆకాలువను ఏ సంవత్సరానికి, ఆసంవత్సరం సక్రమమైన రీతిగా త్రవ్వించుటకప్పుడు జాగ్రత్తగా వుంచుకొందుకు— నామక: అవండీ, విలాగనండీ, మరమ్మతులు—ముదరాలు' కూడా నగదురూపంలో యిచ్చి, రైతులను ప్రోత్సహించేవారు. అటు తర్వాత చెరువులు, రిజర్వాయర్లవంటి జలాశయాలకువచ్చే ''నీటివాళ్ళు'' మొదలగు ప్రవాహములతో, ఎవ్వరూ, ఏ విధంగానూ కలుగజేసుకోకుండా ఉద్యోగులను కాపలావుంచి జలాశయంలోనికివచ్చే నీటి పరిమితిని జాగ్రత్తగా వుంచేటందుకు చర్యలు తీసుకొనేవారు.

జమీందారీల రద్దుతోటి పై పద్ధతులన్ని పోయి జలాశయాలకునీరుచేరే లోపల, వాళ్ళు—ఎవరికిష్టముకూలంగావుంటే వారు ఉపయోగించుకొనడం జరుగుతోంది. ఇందు మూలంగా పూర్వం, మెరకలుగా వున్న భూభాగాలు యిప్పుడు పల్లపు సాగులోనికి వచ్చే ప్రయత్నాలు సాగుతున్నవి. ప్రభుత్వంనిర్వహించే ''అధికాహారోత్పత్తి ప్రోత్సాహపరిశ్రమ'' ప్రకారం ఇది ఆక్షేపణీయం కాకపోయినా—ఒక జలాశయానికి వచ్చే స్వాభావికమైన నీటివనరును ఆటకాయించినందువల్ల ఆ జలాశయంక్రింద ఆయకట్టుగా వున్న భూమికి, కల్గే ఉపకారం, పై ఉపకారంకన్నా నష్టాలు విధాల అధికంగా వుంటోంది. ప్రస్తుతం ప్రభుత్వం ఎవరైతేనే—నీరు వాడుకున్నందుకు—వన్ను చెల్లిస్తేనరికే—! అని, సంతృప్తి వహించి, మాట్లాడక పూరుకుంటోంది. ఇందువల్ల అనేక అనర్థాలు ఏర్పడుతున్నవి.

ఈ రకమైన చికాకులు ప్రభుత్వం తలచుకుంటే అరికట్టడం చాలా సులభం. అసలు దేశంలో మెరక ఎంత—పల్లమెంతో లెక్కతీసి క్రొత్తగా మెరకను—పల్లంగా మార్చుకునేముందు రైతుకుగల నీటివసతిని గురించి తగు ఏర్పాటు వుండేటట్లుగా చూచేటట్లయితే యీ నారకమైన చికాకులుండవు.

తర్వాత పూర్వపు జమీందారులవలెనే ప్రభుత్వం జలాశయానికి—వచ్చే నీటి వనరులను, ఎప్పటి కప్పుడు బాగుచేయించి నీటి పారుదల సరియగు పంతాలో జరిగేటట్లు జాగ్రత్త తీసుకుంటే కూడా ఈ సమస్యపరిష్కరింపబడుతుంది.

అలా కాకుండా, ఈ నీటి వ్యవహారంలో రైతుల స్వయంనిర్ణయాలకు వదిలితే గాలిలో దీపముంచినట్లే అవగలదు.

చెరువులు జలాధారాలయిన సందర్భంలో ప్రభుత్వం యింకోకప్పుదారిని పోలంది: జలాశయాలకు మరమ్మతులు, చిన్ననీటివనరుల పరిరక్షణ అంటూ ప్రతిసాలు ప్రభుత్వం కొంత సొమ్ము జలాశయాలసుమరమ్మత్తుల నిమిత్తం వెచ్చిస్తోంది. తీరా మరమ్మతులు ఏమిటయ్యా అంటే చెరువులగట్టులు ఎత్తు చెయ్యడం, లోపలి భాగం రాతితోటి సిమెంటుతోటి కట్టడం, చెరువులను లోతుగా త్రవ్వడమూను.

చెరువులకు పుష్కలంగా నీరుబలిపించే పక్షంలో ఈ రకమైన బందోబస్తు అంతా వుండవలసిందే. కానీ, ఆ చెరువులోనికి వచ్చే నీటి పరిమితియెడ ఉపేక్షవహించి, చెరువును బందోబస్తు చెయ్యడంలో అర్థం కనబడదు. ఇదంతా చూస్తే తింటానికి తిండిలేక పోయినా కట్టడానికి జల్తారు వస్త్రంలా వుంది.

చెరువులకు వచ్చేనీటి వనరులన్నీ ఆలనా పాలనాలేక ఎవరి ఇష్టం వచ్చినట్లుగా వారు ఆటకాయించి యిదివరలో మెరకలను, పల్లం సాగులోకి తెస్తున్నారు. ఏ కొలది నుంచి ప్రభుత్వం నీటి తిరువ వస్తేరా పన్నులు అంగీకరించి తృప్తి పొందుతోంది. అంతేగాని, ఆ వనరుల ఆధారంగల చెరువుల క్రింద ఆయకట్టు గల భూములకు నీటి ఎద్దడి కల్గి విశేషంగా నష్టం సంభవించడం ప్రభుత్వం గమనించడం లేదు. ఈ తప్పిదాన్ని సరిచేయడానికి, మెరక భూములను పల్లపుసాగులోకి సరియైన నీటి ఆధారంలేనిదే తీసుకురావడాన్ని అరికట్టవలెనే. మెరక ప్రాంతాలని, పల్లంసాగులోనికి తేదలచే రైతు ముందుగా ప్రభుత్వానికి తెలియబరచి అనుమతి పొందనిదే చెయ్యకూడదు.

అలాగ మెరక భూములను, పల్లపుసాగులోకి తెచ్చేటందుకు అనుమతియిచ్చేముందు ప్రభుత్వం—దానికి గల జలాధారాల్ని గురించి సంతృప్తి పొందాలి. యింతవరకూ జరిగిపోయిన వరకట్టడాలను దృష్టిలోవుంచుకొని, క్రొత్తగా ప్రతి చెరువుక్రిందగల ఆయకట్టునూ ప్రభుత్వం నిర్ణయించడంకూడా ముఖ్యమే.

చెరువులకు గల జలాధారాలు (నీటివనరులు) ఎక్కువగానిదే, వరకట్లకు ప్రభుత్వం అనుమతించరాదు.

పై విధంగా చెరువులే ముఖ్య జలాధారాలు గల, మెట్ట ప్రాంతాల్లో సరియగు నిబంధనలు ప్రభుత్వం రూపొందిస్తేతప్ప— మెట్ట ప్రాంతాలలో—పల్లపుసాగులకు నీటియెద్దడి తప్పదు.

జనుము - దానిని పైరు చేసే పద్ధతులు

దీనిని ఆంగ్ల భాషలో ''సన్ హెంప్'' అంటారు. జనుమును నార కొరకు మన దేశమందు అనేకభాగాలలో పైరు చేస్తున్నారు. ఐరోపా దేశములు దీనిని పొలంలో పెంచి పొలానికి సత్తువ కలుగుటకు దీనిని భూమిలోనికి కలియదున్నుతారు.

జనుములో రెండు జాతులున్నాయి. పెద్ద గింజల గల జాతిని నారకొరకు తొలకరిని చల్లుతారు. చిన్న గింజల జాతిని తరుచుగా వరి పొలాలలో కోత సమయంలో పశువులమేతకు లేక పచ్చి ఎరువుకు చల్లుతారు. వరి పొలాల్లో కోతల సమయంలో చల్లటానికి కావల్సిన విత్తనాల కొరకు చిన్న విత్తనాల జాతినితొలకరిలో కూడా చల్లుతారు. ఈ పంటనుండి కాయలు మాత్రం కోసికొని తక్కిందంతా భూమిలో ఎరువుగా దున్ని వేస్తారు. ఇదే గాక తెగులు పడితే, దేవికొరకు చల్లిన జనప పంటయినా సరే, భూమిలోకి దున్ని వేస్తారు. కొన్ని చోట్ల చెరకుమధ్య చల్లి కొంతవరకు పెరిగింతర్వాత కోసి చెరుకుమొక్కల మొదట్లో పూడ్చేసి మట్టిలో కప్పేస్తారు.

నార కొరకు జూన్ నెల ప్రాంతాన యకరానికి 70 శేర్ల చొప్పున పెద్ద జాతి గింజల్ని చల్లుతారు. ఆగస్టు నెల ముగిసేటప్పటికి కాయ తేర్పడుతాయి. కోయడాని కిదే మంచి సమయం. కోసిన తర్వాత చివరి భాగంలో కూడా 1½ అడుగులు కోసేసి ఆ మృదువైన భాగాన్ని పశువుల మేతకు ఉపయోగిస్తారు. తరువాత గుప్పెడు గుప్పెడు మొక్కలను ఒక్క కట్టగా కట్టి బురద బురదగావుండే నీళ్లలో నానేసి పైన మట్టిని కప్పుతారు. సరిగా నాని, మారిం తర్వాత వాటిని పైకితీసి వాటినుండి నారను తీస్తారు. 20 చిన్న కట్టల్నుండి తీసిన నారను ఒకకట్టగా కట్టే, యిలాంటి కట్టలను రెండేసిగా తీసి అంకెలు అంకెలుగా గట్టే పందిళ్లమీదఆరేస్తారు. ఒక యకరం పంటనుండి ఒక పుట్టెడు నార వస్తుంది. ఈ పంట విశేష లాభకారి కాకపోయినా పొలానికి బలంచేకూర్చే పంట అని వ్యవసాయ శాస్త్రజ్ఞుల అభిప్రాయం.

పశువుల మేతకు జనుమును పైరుచేయుట

జనుమును పశువుల మేతకు పైరు చేయదలిస్తే, చిన్న విత్తనాల జాతి జనుమును చలికాలంలో పైరుచేయవలెను. కృష్ణా గోదావరి జిల్లాల్లో వరి పైరు పండి, 5 లేక 7 దినాల్లో కోతకు వస్తుందనగానే యీ వరిపైరులో యకరానికి 30 శేరుల వంతున జనప విత్తనాల్ని చేతికి వచ్చినట్లు చల్లుతారు. ఈ విత్తనాల్ని చల్లేటప్పుడు పొలం చెమ్మగా, మెత్తగావుండాలి. దీనిలో నీరు నిల్చి వుండకూడదు. వరిపైరు కోతకువచ్చేందుకు కొన్ని దినాలకు ముందేనీరు తీసేస్తారు. ఇదే జనప విత్తనాల్ని చల్లటానికి మంచి సమయం. ఈ విత్తనాలు, చల్లిన 24 గంటల లోపలనే మొలుస్తాయి. మొక్క 5 అంగుళములు పెరిగే సమయంలో వరిపైరు కోస్తారు. జనప మొక్కలు తెగకుండా, మొక్కల పైనుండి వరిని కోస్తారు. ఈ పనికి కొంత జాగ్రత్త అవసరం.

రెండు నెలలకు జనప మొక్కలు 5 అడుగుల యెత్తు పెరిగిపూత పడతాయి. మేతకు వుపయోగించటానికి దీన్ని కోయుటకు యిదే మంచి సమయం. రెండు నెలల దాటి పెరగనిస్తే దీని దంటు సారం ముదిరిపోతుంది. అప్పుడు దీన్ని పశువులు మేయవు. మేసినా జీర్ణించుకోలేవు. కనుక రెండవ నెల పూర్తికాకమునుపే యీ పైరును కోసెయ్యాలి. ఈ మొక్కల్ని భూమినుండి 4 లేక 5 అంగుళాలకుపైగా కోసి వరుసలుగా పొలంమీద వేయాలి. ఒకవారం పొలంమీద ఎండిన తరువాత మోపులుగ కట్టి తీసుకుపోయి వాము వేస్తారు.

ఈ వామిపై వరి కసవు కప్పి వుంచాలి. దీనిమీద పడిన నీరుపడని పోవటానికి దీన్ని వీలువాలుగా ఏర్పాటు చేయాలి. ఇలా చేస్తే, యీ వామి ఎండకు వానకు చెడకుండా వుంటుంది. దీనిలో ఏమాత్రమైనా నీరూరినా చెడిపోతుంది. కనుక, వాన నుండి యీ పైరును కాపాడాలి. బాగా ఒక యకరంపొలంలో జనుము చల్లితే ఒకటున్న చొప్పు లభిస్తుంది.

ఈ జనుముపండిన పొలంలోనే వామివేసి, పశువుల్ని యీ పొలంలోనే కట్టి, యీ మేత వేస్తే, ఆ పశువుల మలమూత్రములు యీ పొలానికి ఎరువవుతాయి. వారు పాడులకు నిరవ తోట వేయటానికి, 'కృష్ణా, 'గోదావరి జిల్లాల్లో వరి పొలాలకు యీ విధంగానే ఎరువు అవుర్చిపొలాల్ని సత్తువచేస్తున్నారు.

వర్షాకాలంలో పెద్ద విత్తనముల జనుమును పైరుచేయు విధము

వర్షాకాలపు ప్రారంభంలో పొలాన్ని బాగా రెండుసార్లు దున్ని, ఒక యకరానికి 14 మానికల విత్తనాల్ని చల్లాలి. సాధారణపు మెట్ట పైరు విషయంలో అనుసరించే విధంగా విత్తనాల్ని మట్టితో కప్పటానికి రెండుసార్లు పై పై దున్నాలి. తరువాత దీని మీద పావట (తోలి) పొలాన్ని చదును చేయాలి. పైన ఉదహరించినట్లే పైరు పెరిగి, విత్తనాలు చల్లిన 60 దినాల్లో కోతకు వస్తుంది. వానాకాలంలో దీన్ని కోసి వామివేయటానికి వీలుపడని కారణంగా ఒక నెల పెరిగిన పైరును అప్పుడప్పుడు కోసి, పశువులకు మేపాలి. ఈ మేత మేసిన పశువుల్ని యీ పొలం మీదనే కట్టే వుంచితే వీటివలన కొంత ఎరువుకలుగుతుంది.

ఈ పైరుకు చీడ పుడితే దీన్ని తక్షణమే పొలంలోకి దున్నేయాలి. లేక దీన్ని కోసి ఎరువుగా వుపయోగించొచ్చు.

ఈ పైరును సంవత్సరం పొడుగునా పండింప వచ్చు. కనుక యెవరి కెప్పుడు అనుకూలమైతే అప్పుడు దీనిని పైరు చేయవచ్చు. ఇసుక భూములలో మాత్రం యిది పెరుగదు. సారంగల యితర భూముల్లో యిది బాగా పెరుగుతుంది. ఈ పైరు పెరిగే భూమిలో నీరు నిలిచి వుండ కూడదు.

—పింగళి పరశురామయ్య

వరంగల్‌లో ఆరుగురు బస్సుకండక్టర్ల లైసెన్సుల సస్పెన్షన్

వరంగల్, జూలై 30:— వరంగల్ సిటీ బస్సు సర్వీసులో ఓవర్‌లోడ్ చేసినందుకు కండక్టర్లు ఆరుగురి లైసెన్సును తాత్కాలికంగా జిల్లా అధికారులచే రద్దుచేయబడినవి. ఇందువల్ల సిబ్బందిలో అసంతృప్తి ప్రబలిపోతున్నది.

సిటీ సర్వీసులో అభివృద్ధి సాధించే వుద్దేశంతో జిల్లా రవాణాశాఖాధికారులు ఈ చర్య తీసుకున్నట్లు చెప్పబడుతున్నది.

రాజ్‌భవన్ వార్తలు

హైదరాబాదు, జూలై 31:— నిన్న ఉదయం కేంద్ర పురావస్తు శాఖ జాయింట్ డైరెక్టరు జనరల్ శ్రీ బి. పి. హెచ్. చోప్రా గవర్నరుగారిని కలుసు కున్నారు.

రవీంద్ర భారతిలో జరిగిన సాంస్కృతిక ప్రదర్శనాలకు గవర్నరు దంపతులు వెళ్లారు.

ముఖ్యమంత్రి ఇంట్లో జరిగిన విందుకు గవర్నరు దంపతులు హాజరైనారు.

ఓషధీ విజ్ఞానము:

నెల్లిచెట్టు

PREMNA INTERGRIFOLLIA
Natural order: VERBENECEAE

దీనిని సంస్కృతంలో ''అగ్నిమంథ'' అని తెలుగున ''నెల్లిచెట్టు'' లేక 'తక్కలిచెట్టు' లేక 'కూరనెల్లి'చెట్టనీ అంటారు. ఇది పొదరింటి చెట్టు. సుమారు అయిదారుగజాలఎత్తు వరకు పెరుగుతుంది.

వ్యవహారమునందు యీ చెట్టు కర్రనుయజ్ఞాదులయందు, అడవులను కాల్చినప్పుడు అగ్నిని పుట్టించుటకై వుపయోగిస్తారు. అందుచేతనే దీనికి ''అరణి'' (యజ్ఞాదులయందు గని అగ్నిపుట్టించుటకు తగులబెట్టు నప్పుడుగాను అగ్నిని పుట్టించుటకు సాధనంగా వుండేది.) అని ''అగ్నిమంథ'' (అగ్నిని బుట్టించునది) అనిపేరు వచ్చినవి. ఈ చెట్టు యొక్క కర్రల రెండింటిని గ్రహించి ఒకదానితో ఒకటిచేర్చి మధించిన అందుండే అగ్నిపుడుతుంది. ఈ అగ్నినే యజ్ఞాదులందుపయోగిస్తారు. ఈ వృక్షాలు ఎక్కువగా పెరిగేచోట్ల గాలికి ఒకదానితో మరొకటి రాసుకొని అగ్నిపుట్టి చుట్టుపట్ట వృక్షములన్నిటినీ తగులబెడుతుంది. అందుచేతనే దీనిని అడవులలో విశేషంగా పెరగనీయరు.

దీని ఆకులు జిగురుగల్గి గుండ్రంగా నుండి చివర కొనదేలి మొదట తొడిమగల్గి ఒక విధమయిన వాసనతో వుంటాయి. వీటిని కూరగా చేసుకుంటారు. పువ్వులు తెల్లగాగాని, పచ్చగాగాని పూస్తాయి. కాయలు కరివేపకాయలవలె గుండ్రంగా వుంటాయి. పండిన కొంచెం తీపి రుచి కల్గివుంటాయి. ఈ చెట్టు వల్లని పెట్ట కల్గి వుంటుంది. దీనికర్ర తెల్లగా వుంటుంది. దీనివేరుకే ఎక్కువ ప్రాధాన్యము. ఇది దశమూలములలో ఒకటి.

దీనిలో 'చిరునెల్లి' అని మరోరకముంది. ఇంచుమించు దీనిలాగే సుమారు ఒక గజమెత్తు వరకు పెరుగుతుంది. గుణములన్నీ రెండింటికి యించుమించు సమానములే. పెద్ద చిన్న భేదము మాత్రమే.

సామాన్యగుణాలు: ఇదికారము, చేదురుచులు, ఉష్ణవీర్యంకటువిపాకం కలది. వాతహరమైనది. కఫము, అగ్నిమాంద్యము, పాండు, ఉబ్బు, మలబద్ధము, మూలవ్యాధి, విషదోషం, ఆమదోషం, మేదోరోగం ప్రతిశ్యాయం, మొదలగువాటిని పోగొడుతుంది. దీనిని ప్రత్యేకంగా వుపయోగిస్తే కఫవాతములను పోగొట్టే పిత్తదోషాన్ని వృద్ధిపొందిస్తుంది. దశమూలములయందుగల యితర ద్రవ్యాలతో కలిపి ఉపయోగిస్తే త్రిదోషములను పోగొడుతుంది.

మూలవ్యాధికి: నెల్లి ఆకులను నీళ్లలోవేసి మరిగించి ఆ నీటిచే కాపడంపెడుతూ దాని ఆకులను మెత్తగా సన్నగిలో చేర్చివుంచుచేసి సేవించిన అర్శస్సుతగ్గుతుంది..

శీతపైత్యానికి: తక్కలివేరు మెత్తగా నూరి ఆవునేతిలోకలిపి వారంరోజులుసేస్తే శీతపైత్యం తగ్గుతుంది.

స్థౌల్యంకు: గోమూత్రంతోటి తక్కలివేరు కషాయంతో సేవిస్తే స్థౌల్యంతగ్గుతుంది.

సర్పవిషాలకు: నెల్లివేరు దొండాకు రసంలో నూరి పైనరాస్తే విసర్పవ్రణాలు తగ్గుతాయి. మేహవాత నెప్పులు పోతాయి.

వ్రణములకు: మామిడిపువ్వేరు, నెల్లివేళ్ళు కాండిసంతోనూరి లేపనంచేస్తే వాతజ్వరం తగ్గుతుంది.

ఊరుస్తంభమునకు: నెల్లివేళ్ళు, కానుగవేళ్ళు వానికషాయమును తయారుచేసి దానితో పైన తడుపుడు పై వేళ్లను గోమూత్రంతో నూరి పైన లేపనము చేస్తే ఊరుస్తంభవాతం తగ్గుతుంది.

ఉక్కు మేహము, విసామేహములకు: దీనివేళ్ళ కషాయం సేవిస్తుంటే తగ్గుతాయి.

గ్రంధికి: వెదురాకులను, నెల్లివేళ్లను మెత్తగా నూరిపూస్తే మంచిది.

వ్యంగ్యమునకు: నెల్లివేళ్ళను పాలతోమెత్తగానూరి లేపనంచేస్తే వ్యంగ్యము శీఘ్రంగా తగ్గుతుంది.

—డాక్టర్ కోట నిత్యానందశాస్త్రి.

అవనిగడ్డలో అగ్నిప్రమాదం

బందరు, జూలై 30:— దివితాలూకా అవనిగడ్డలో పి. లక్ష్మయ్య అనేవాని 40 ఎకరాల గడ్డివాము అగ్ని ప్రమాదానికి గురి అయింది. ఈ వార్త తెలియగానే ఇక్కడి అగ్నిమాపక దళం శ్రీ మహమ్మద్ ... వచ్చిందితో వెళ్ళి కొద్దిసేపట్లోనే ప్రమాదాన్ని నివారించారు.

గ్రామసీమల్లో అడవులు, తోపుల పెంపకం

వ్యవసాయానికి, అటవీ సంపదకూ అవినాభావ సంబంధం వుంది. ముఖ్యంగా వ్యవసాయ ప్రధానమైన భారతదేశ గ్రామాలకు వంటచెరకుకు, కలపకు, సేద్యపు పనిముట్లకు, పశువుల మేతకు వృక్ష సంపద ముఖ్యాధారమై వుంది. ఈ ఉత్పత్తులు రైతుకు అందు బాటులో లేకపోతే వ్యవసాయాభివృద్ధికి ఆటంకం కలుగుతుంది. వన మహోత్సవ ప్రణాళికలో గ్రామ అడవులు, లేదా క్షేత్రవనముల పెంపకము తలపెట్టబడింది. వ్యవసాయకంగా అభివృద్ధి చెందిన దేశాలలో ఇటువంటి క్షేత్ర వనములకు తగు ప్రాముఖ్యం వుంది.

క్షేత్రవన వ్యాప్తివల్ల ముఖ్యోత్పత్తులతో పాటు వ్యవసాయము అభివృద్ధి పరచడమే. ప్రతి గ్రామానికి చిన్న చిన్న అడవులు, తోపులు వుండాలి. గ్రామ కంఠములలో పోరంబోకులలో, చదులు, వాగుగట్ల పైన మొలాభూముల చుట్టూరా, పొలాలచుట్టూ ఇండ్ల చుట్టూ ఇట్టి వనాలు, తోపులు పెంచవచ్చు.

ఈ వనముల వల్ల, తోపులవల్ల అనేకలాభములు వున్నవి. రైతులకు వంట చెరుకుకు, కలపకు, సేద్యపు పనిముట్లకు అవసరమైన కర్ర లభిస్తుంది. వీనివల్ల పైరులకు తగు రక్షణ లభిస్తుంది. దేశ శీతోష్ణస్థితి వైపరీత్యములకు ఏరోను గాక సమశీతోష్ణస్థితి వుంటుంది. ఏదో విధంగా దేశ అటవీ సంపద నానాటికి తగ్గుతూ వుంటుంది. కాబట్టి ఈ వనాలు ఆ లోటును భర్తీ చేస్తూ వుంటాయి.

భారత తృతీయ పంచవర్ష ప్రణాళికలో వివిధ రాష్ట్రాలలో 12 లక్షల ఎకరాల విస్తీర్ణంలో క్షేత్ర వనములు, తోపులు, పెంచవలెనని తలపెట్టబడింది. ఇందుకై గ్రామం మొత్తానికి చెందిన భూములలో, రోడ్ల కిరుప్రక్కల, వాలుగట్లపైన, చెరువు కట్టలపైన గ్రామస్థులు ఉమ్మడిగా చెట్లు నాటి పెంచే అవకాశం కలుగుతుంది. ఇట్లా నాటిన చెట్లను కాపాడి పెంచే బాధ్యత గ్రామస్థులదే. కనుకనే ఈ కార్యక్రమాన్ని సామాజికాభివృద్ధి వ్యవస్థ ద్వారా నిర్వహించవలెనని ఉద్దేశించబడింది. ఇందుకు అటవీ శాఖవారు నాటే విత్తనములను, మొక్కలను సప్లయి చేయడమే గాక, ఎట్టి నేలలో యే చెట్లు పెంచాలి, యేవి త్వరగా పెరిగి బహుళ ప్రయోజనముల నిస్తాయి అన్న విషయాలపై సలహాలు కూడా ఇస్తారు. కార్యక్రమం విస్తృతిని బట్టి నారు మొక్కల కేంద్రాలు నెలకొల్పబడతాయి. రైతులకు చెట్ల పెంపకం, విషయమై తగు సూచన లివ్వడానికి బ్లాకు కొక అటవీ విస్తరణోద్యోగి నియమింపబడవచ్చు.

పొలాలగట్ల పై చెట్లు నాటితే నాటిపల్లపొలంలో వున్న పైరుకు నష్టంకలుగవచ్చునన్న అభిప్రాయమొకటి వుంది. అది సబబుగా పెరిగి నేలలోని చేవను పీల్చుకోవడానికై పైరుతో పోటీ పడే వేళ్ళుగల చెట్ల విషయంలో ఈ అభిప్రాయానికి తావుంది. కాని జీడి మామిడి, తెల్లమద్ది, వేపాడుగు, చెట్లు నాటితే పైరుకేమీ నష్టం వుండదు. సనిటి భూములలో నల్ల తుమ్మ, కోస్తా ప్రాంతాల్లో సరుగుడు చెట్లు వేస్తే గాలిని ఎంత వంట చెరుకు లభిస్తుంది. రాతి నేలల్లో వేప జమ్మి చెట్లు పెంచవచ్చు. ఇలా చెట్లు పెంచి పొలములను ఎడగాలి నుండి, కాపాడవచ్చు. అలా కాపాడితే పొలాలల్లోని చేవ ఎక్కువ పోదు. పెరిగినచెట్లు కర్ర కొట్టే వేళకు ఎరువుగా ఉపయోగపడుతుంది. కట్టెలకు వెతుక్కోవలసిన పని వుండదు. పశువుల పేడను పిడకలు చేసి కాల్చవలసిన దుస్థితి తప్పును. పేడను ఎరువు కొరకు ఉపయోగించవచ్చు. ఇంధన చెట్లు పడితే, సేద్యపు పనిముట్లకు చక్కని కర్ర లభిస్తుంది.

అతి ప్రాచీన కాలమునుండి మన పూర్వీకులు చెట్లు నాటవలసిన అవసరాన్ని, వాటి ప్రయోజనాన్ని పదేపదే చెబుతూ వచ్చారు. కొన్ని చెట్లను పూజిస్తూ కూడా వున్నారు. ఎందరో రాజులు రహదార్ల ప్రక్కల చెట్లు వేయించి పుణ్యాత్ములన్న పేరు తెచ్చుకున్నారు. మహాభారతంలో పదిమంది కొడుకులు ఒక బావితో సమానమని, పది బావులు ఒక చెరువుతో సమానమని, పది చెరువులు ఒక చెట్టుతో సమానమని, చెప్పబడివుంది. చెట్టులేని చోట, బొట్టు ఉండని పూలు అన్న సామెత కూడా ఉంది. అయినా మనం తరతరాలుగా ఎన్ని లాభాలు చేకూర్చుతూ కొన్ని చెట్లు నాటకుండా మన పూర్వికులు నాటినవి కొన్ని నరుకుతున్నాము. ఇందువల్ల ఎన్నో అనర్థాలు కలిగాయి. వర్షాలు సమంగా కురవడం లేదు. నేల కోత పడిపోతుంది. ... వరదలు ఎంతగా పెరిగి ... దేశానికి ... ఒక పోరపాటు. ఈ లోపాన్ని పూరించి పాతికేండ్లలో మన వృక్ష సంపదకు పూర్వస్థితికి తేవడానికే 1950 నుంచి వన మహోత్సవం ప్రతి యేటా జరుపు కుంటున్నాము. ఈ ఉత్సవాల సందర్భంలో గ్రామాలలోనే గాక పొలాలలో కూడా చెట్లు నాటి పెంచాలి.

(ఎ. సి. ఎ. ఆర్)

కృష్ణాజిల్లాలో హోమియోపతిక్ డిస్పెన్సరీలు

ముఖ్యకేంద్రాలలో నెలకొల్పాలని ప్రభుత్వానికి అభ్యర్థన

బందరు, జూలై 30:— కృష్ణాజిల్లా హోమియోపతిక్ మెడికల్ ప్రాక్టీషనర్స్ అసోసియేషన్ సర్వసభ్య సమావేశం జూలై 22 వ తేదీన డాక్టర్ పి. యస్. ఆర్. ఆంజనేయులు డిస్పెన్సరీలో శ్రీ జి. చలపతిరాయుడు అధ్యక్షతను జరిగింది.

1962—63 సంవత్సరపు కార్యవర్గానికి డాక్టరు పి. యస్. ఆర్. ఆంజనేయులు అధ్యక్షులు, శ్రీ జి. వెంకటపతినాయుడు ఉపాధ్యక్షులు, శ్రీ మేడిచర్ల నారాయణమూర్తి కార్యదర్శి, శ్రీ యస్. వీరాస్వామి సంయుక్తకార్యదర్శి, శ్రీ ఆర్. రంగారావు కోశాధికారి, శ్రీ యం. కృష్ణారావ్, శ్రీ జి. చలపతినాయుడు, రాష్ట్ర ప్రతినిధులు.

'బి' క్లాసులో ప్రావిజనలుగా రిజిస్టరు చేయబడిన వైద్యుల పరీక్షలు పలుమార్లు సవరించి శాస్త్రసమ్మతముగా నుండునట్లు తగు జాగ్రత్త వహించవలసినదిగాను జిల్లాలో కొన్ని ముఖ్య కేంద్రాలలో హోమియో డిస్పెన్సరీలు త్వరలో స్థాపించి తగు ప్రోత్సాహం ఇవ్వవలసినదిగా ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించడమైనది.

శ్రీ జి. చలపతినాయుడు వందన సమర్పణ చేశారు.

ముఖ్యమంత్రికి కాకినాడ ముస్లిముల కృతజ్ఞత

(మా విలేఖరి)

కాకినాడ, జూలై 29:— ఇక్కడి యంగ్ మెన్స్ ముస్లిం అసోసియేషన్ కార్యవర్గం అధ్యక్షులు మీర్ మూసేవ్ అధ్యక్షతన సమావేశమై ఈ క్రింది తీర్మానాలు ఏకగ్రీవంగా చేసింది.

'ఆంధ్రప్రదేశ్ ముస్లిములు ఆర్థికంగాను, విద్యారంగంలోనూ చాల వెనుకబడి యున్నారని, కనుక ప్రభుత్వము ముస్లిములను వెనుకబడినవారిలో లెక్కించాలి. ముస్లిం మహమ్మదీయులు ఒకటే అనియు వారి మతము 'ఇస్లాం' అని ప్రభుత్వం గుర్తించాలి. ఇటీవల మన ముఖ్యమంత్రి గౌరవనీయులైన శ్రీ నీలం సంజీవరెడ్డి ఆర్థికముగా వెనుకబడినవారికి ఆర్థిక స్థోమతనుబట్టి ప్రభుత్వ సహాయము ఇవ్వుట యుక్తమని వెలిబుచ్చిన అభిప్రాయము హర్షదాయకమైనది. జాతి సమైక్యత భావమును వెలిబుచ్చింది. ఈ సందర్భంలో శ్రీ మహ్మద్ ఇస్మాయిల్, ఎం. ఎల్. ఎ., శాసనసభలో చెప్పిన ఉపన్యాసమును శ్రీ నీలం సంజీవ రెడ్డి గారు హృదయపూర్వకముగా బలపర్చి తగు చర్యలు తీసుకొనగలమని హామీ యిచ్చుట వెనుకబడిన జాతులవారలకు ఆశాజనకమైంది'.

ఆహ్వానము

శ్రీ రామకృష్ణ ట్రేడింగ్ కార్పొరేషన్, భీమవరం

(డిస్ట్రిబ్యూటర్లు అండ్ ఏజంట్లు)

మా నూతన షోరూం, ఆఫీసు ది 2—8—62 గురువారం ఉ. గం. 8—13 ని. లకు శ్రీ ఇ. లక్ష్మీనారాయణ, ఎమ్. ఏ. (ప్రిన్సిపాల్ డబ్ల్యు. జి. బి. కాలేజి, భీమవరం) గారిచే ప్రారంభోత్సవము జరుపబడును. తాము తప్పక విచ్చేసి మమ్ము ప్రోత్సహించగోరుచున్నాము.

మెస్సర్స్ ఆట్మోరా (ఇండియా) లిమిటెడ్, మద్రాసువారి మార్ఫో అండ్ ఫ్రూట్ ప్రొడక్ట్సుకు, టిటాన్ ట్రేడింగ్ కో (ప్రైవేట్) లిమిటెడ్, బొంబాయివారి ... సామానులకు మేము డిస్ట్రిబ్యూటర్లుగా నియమించబడినాము. మావద్ద రేడియోలు, స్టీలు ఫర్నిచరు, ఫోమ్ రబ్బరు ప్రొడక్ట్సు, ఎలక్ట్రికల్ సామానులు అమ్మబడును అని తెలియపర్చుటకు సంతసించుచున్నాము.

జయకుమార్, సిహెచ్. ప్రొప్రయిటర్.





త్వరితముగా, నున్నగా గడ్డముచేసుకోగలరు — ఎంతో తక్కువ ధరలో కూడ!

వీటితో సమృద్ధిగా నురుగు వచ్చును



పామొలివ్ షేవ్ స్టిక్ ఎంతో తక్కువ ధరలో లభించును. దానితో గడ్డము బిరుసుకాకుండా ఉంచే నురుగు సమృద్ధిగా వచ్చును. ఒక స్టిక్‌లో మీరు మృదువుగా ఉండేలా త్వరితముగా చాల వారములు గడ్డము చేసుకోగలరు!

పామొలివ్ షేవింగ్ బ్రష్— స్టాండర్డ్ లేక డీలక్స్ కుచ్చుతో..! నురుగును బాగుగా వచ్చేటు చేసే బ్రష్!

PS/SB.G.I TEL

జర్మనీలో బ్రిటిష్ హెలికాప్టర్ ప్రమాదం

ఆరుగురు వైమానికుల మృతి

వారెన్‌బర్గ్, వెస్ట్‌ఫాలియా, జూలై 31— ఒక బ్రిటిష్ వైమానికశాఖకు చెందిన హెలికాప్టర్ కూలిపోవడంవల్ల అందులో ఉండిన ఆరుగురు బ్రిటిష్ వైమానికులు మరణించారని పశ్చిమ జర్మనీ పోలీసులు తెలియజేశారు.

రెండు రోటర్ యంత్రాలతో కూడిన ఈ హెలికాప్టర్ మామూలు ప్రకారం గ్యేటర్ స్లోహ్ వద్దనున్న అట్లాంటిక్ రక్షణకూటమికి చెందిన విమాన స్థావరాన్నుండి బయలుదేరిన కొన్ని నిముషాలకే, జర్మనీ పశ్చిమభాగంలోని హర్సే వింకెల్—మేరియన్ ఫీల్డ్ అనే గ్రామాల మధ్య ప్రాంతంలో కూలిపోయిందని పోలీసులు చెబుతున్నారు.

ఈ ప్రమాదానికి కారణం ఈ హెలికాప్టర్‌లోని రెండు రోటర్ యంత్రాలలో ఒకటి ధ్వంసం కావడమేనని స్పష్టంగా తెలుస్తున్నదని కూడా అన్నారు.

మొదట ఈ హెలికాప్టర్ ముందు భాగానికి నిప్పు అంటుకొని, ఆటుపిమ్మట ఒక రోటర్ యంత్రం కూలిపోయిందని ఈ ప్రమాదాన్ని స్వయంగా చూసినవారు పోలీసులకు చెప్పారు.

ఈ ప్రమాదం ఏర్పడనున్న సమయంలో హెలికాప్టర్ తలుపులు తెరువబడడం కనిపించిందని, అయితే అప్పటికే దానికి చెందిన రోటర్ యంత్రం భూమిపైకి దిగజారుతూ ఉండి కూలిపోయిందనీ వారు చెప్పారు.

ఈ హెలికాప్టర్‌లో ఉండిన ఆరుగురు వైమానికుల దేహాలూ గుర్తించడానికి వీలుకాని విధంగా కాలిపోయాయని పోలీసులు చెప్పారు.

జర్మనీలోని బ్రిటిష్ వైమానికదళానికి ముఖ్య కేంద్రమైన మోయెంచెన్—గ్లాడ్‌బాక్ వద్ద ఉన్న ముఖ్యోద్యోగి ఈ ప్రమాదాన్ని గురించి మాట్లాడుతూ, ఈ విషయమై జర్మనీ పోలీసులు తెలియజేసిన వివరాలు "పూర్తిగా యథార్థమైనవిగా" ఉన్నా యన్నారు. అయితే ప్రమాదానికి దారితీసిన కారణానికి సంబంధించిన సమాచారాన్ని తాను ధృవపరచజాలనని అన్నారు.

బళ్లారిలో కలరాసోకి నలుగురి మృతి

బళ్ళారి, ఆగస్టు 1—నగరంలో కలరా సోకిన ఆరుగురిలో ఇద్దరు మరణించారు. పురపాలక సంఘంవారు నగర పౌరులకు వ్యాధి నిరోధక టీకాలు వేస్తున్నారు.

హుబ్లీ ఆసుపత్రిలో నిన్న మరి 21 మంది కలరా వ్యాధిగ్రస్తులను చేర్చారు. వీరిలో ఇద్దరు మరణించారు. వీరితోసహా హుబ్లీ జిల్లాలో ఇంతవరకూ 32 మంది మరణించినట్లు, మొత్తం 437 మందికి సోకినట్లు.

చిన్న నీటివనర్ల వాడకందార్లపై పన్ను

పంచాయతీరాజ్ సమ్మేళనంలో సూచన

ఢిల్లీ, ఆగస్టు 1—

చిన్న నీటివనర్ల నిర్వహణ ఖర్చుల నిమిత్తం వాటి వాడకందార్ల నుంచీ పన్నులు వసూలు చేయడానికి పంచాయతీలకు అధికారాలు కల్పించే ఒక శాసనాన్ని అమలు చేయాలని సమాజాభివృద్ధి — పంచాయతీ రాజ్ సమ్మేళనంలో నిన్న సూచించారు.

"ఈ చిన్ననీటి వనర్లపై పంచాయతీ సంస్థలకు పూర్తి అదుపు ఉండాలి. ప్రభుత్వ సాంకేతిక శాఖలు వీటిపై అజమాయిషీ వహించడం కష్టమవుతుంది"—అని కూడా తీర్మానంలో పేర్కొన్నారు.

వెనుకబడినవారి పురోభివృద్ధి

ఇంకా ఈ సూచనలు చేశారు: సమాజంలో వెనుకబడిన వర్గాల శ్రేయస్సుకు తగు చర్యలు తీసుకోవాలి. వ్యవసాయోత్పత్తిని పెంచాలి. స్త్రీ శిశు సంక్షేమ కార్యక్రమాలను మరింత శ్రద్ధాసక్తులతో కొనసాగించాలి. బడిపిల్లలందరికీ ఉచిత మధ్యాహ్నం భోజన వసతి కల్పించాలి. వయోజన విద్యా కేంద్రాలు, పంక్తి భోజనాలు ఏర్పాటు చేయడానికి పంచాయతీ సంస్థలు కృషిచేయాలి. వీటిలో కూడా వెనుకబడిన వర్గాల వారు ఎక్కువగా పాల్గొనేందుకు ప్రోత్సాహం ఇవ్వాలి.

గ్రామ సీమలలో మంచి నీటి కొరతను తీర్చే నిమిత్తం రాష్ట్రప్రభుత్వాల సమాజాభివృద్ధి, స్థానికాభివృద్ధి, ఇతర శాఖలన్నింటిలోనూ ఇందుకై కేటాయించిన మొత్తాలన్నింటినీ కలిపి, ప్రతి బ్లాకులోని గ్రామాలన్నీ పరిశీలించి అత్యవసర గ్రామాలలో ముందు మంచినీటి వసతి కల్పించాలి. ఈ కార్యక్రమాలను పంచాయతీలు అమలు జరపాలి. పంచాయతీ సమితులు అజమాయిషీ వహించాలి.

"గృహ సదుపాయాల పథకాలను వెనుకబడిన తరగతుల ప్రజలు ఎక్కువగా ఉన్న గ్రామాలలోనే ముందు అమలు జరపాలి. మహిళా సంక్షేమ సంస్థలలో వెనుకబడిన తరగతులకు చెందిన స్త్రీలను ఎక్కువగా చేర్చుకోవాలి."

తృతీయ ప్రణాళికా లక్ష్యం ప్రకారం 15 కోట్ల టన్నుల సహజ ఎరువు ఉత్పత్తి చేయాలంటే వివిధ గ్రామాలలో స్థానికంగా సహజ ఎరువుల తయారీకి ప్రోత్సాహం ఇవ్వాలి. అవకాశాలు కల్పించాలని వ్యవసాయోత్పత్తి సంఘం సూచించింది.

పంచాయతీ రాజ్ సంస్థలలో స్త్రీలకు పంచాయతీ సమితి స్థాయిలో, జిల్లా పరిషత్తు స్థాయిలో శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని తీర్మానించారు.

పిల్లల కడుపునొప్పులు త్వరలో నివారించును



గ్రైపానిల్ (గ్రైప్ మిక్చర్)

'టువనాల్' వారి ఉత్పత్తి

మార్టిన్ అండ్ హారిస్ (ప్రైవేట్) లిమిటెడ్,

మెర్కెంటైల్ బిల్డింగ్స్, లాల్ బజారు, కలకత్తా-1.

బ్రాంచీలు: అహ్మదాబాదు, బెంగళూరు, బొంబాయి, చండీఘర్, ఎర్నాకుళం, కటక్, గౌహతి, జబల్పూరు, హైదరాబాదు, జమ్ము, కాన్పూరు, మద్రాసు, న్యూ ఢిల్లీ, పాట్నా, విజయవాడ.

G/P/3



ఈ చిత్రంతోబాటు అఖిలభక్తకోటికి ఆరాధనరక్షకుడని ఖ్యాతి వహించిన 'శ్రీ వేంకటేశ్వరస్వామి' అను తెలుగు డాక్యుమెంటరీ రీలు చూపబడును. ఇందు ప్రధాన మంత్రి శ్రీ నెహ్రూ, పదవీవిరమణ చేయకముందు రాష్ట్రపతి రాజేంద్రప్రసాద్ ప్రభృతులు సందర్శించిన సన్నివేశములు యిందు చక్కగా చిత్రీకరించబడినవి.

సీడెడ్: మెస్సర్స్ మహేశ్వరీ పిక్చర్స్, నంద్యాల నైజాం: మెస్సర్స్ రషీద్ మెహతా & కో., సికింద్రాబాద్



పంపిణీదార: మధు ఫిలింస్, మొగల్ రాజపురం, విజయవాడ—2.

మలయాసియా నిర్మాణంపై బ్రిటిష్ మలయాల ఒప్పందం

వివరాలు గురువారంనాడు వెల్లడిస్తారని శ్రీ తుంకు అబ్దుల్ రహమాన్ ప్రకటన

లండన్, ఆగస్టు 1—

ఆగ్నేయాసియాలో మలయాసియా అనే ఒక నూతన రాజ్యాన్ని స్థాపించే విషయమై బ్రిటన్ మలయా దేశాలు ఒక అంగీకారాన్ని కుదుర్చుకున్నాయని మలయా ప్రధాని శ్రీ తుంకు అబ్దుల్ రహమాన్ నిన్నరాత్రి ఇక్కడ ప్రకటించారు.

అయితే యీ ఒడంబడిక వివరాలను వెల్లడించడానికి నిరాకరించారు. రేపు గురువారం నాడు ఈ విషయమై బ్రిటిష్ కామన్సులో, వలసల వ్యవహారాల మంత్రి శ్రీ డంకన్ శాండీస్ బ్రిటిష్ పార్లమెంటులో ఒక ప్రకటనచేస్తారని, అదే సమయంలో మలయాలో కూడా ఈ విషయమై ఒక పత్రికా ప్రకటన చేయబడుతుందని అన్నారు.

నూతనంగా నిర్మించే ఈ మలయాసియా రాజ్యంలో మొత్తం అయిదు ప్రాంతాలు, అంటే మలయా, సింగపూర్, బ్రూనీ, సారవాక్, ఉత్తర బోర్నియో ప్రాంతాలను ఏకం చేస్తారు.

ఈ విషయమై లండన్‌లో జరిగిన సంప్రదింపులలో, వివరిదశలో సింగపూర్ ప్రధాని శ్రీ లీ కువాన్ యూ కూడా పాల్గొన్నారు. మలయాసియా నిర్మాణానికి పూర్వం ఈ విషయమై సింగపూర్‌లో ప్రజాభిప్రాయ సేకరణ అమలు జరపవలసి ఉంది.

ఆగస్టు 5 న ఢిల్లీకి మలయా ప్రధాని రాక

కౌలాలంపూర్, ఆగస్టు 1—మలయా ప్రధాని శ్రీ తుంకు అబ్దుల్ రహమాన్ లండన్ నుండి మలయాకు తిరిగి వెళ్తూ ఆగస్టు 5న ఢిల్లీలో కొద్ది సేపు ఆగుతారని విశ్వసనీయంగా తెలుస్తోంది.

ఆ సందర్భంలో మలయా ప్రధాని భారత ప్రధాని శ్రీ నెహ్రూను కలుసుకొన గోరుతున్నారని కూడా తెలుస్తోంది. అంతేకాకుండా భారతదేశంలోని మలయా రాయబారి శ్రీ సింగ్రతో శ్రీ రహమాన్ రేపు శీతాకాలంలో తాను జరుపదలచిన భారతదేశ పర్యటనకు సంబంధించిన కార్యక్రమాన్ని గురించి కూడా చర్చిస్తారని తెలుస్తోంది.

రేపు శీతాకాలంలో శ్రీ తుంకు అబ్దుల్ రహమాన్ భారత దేశానికి వచ్చి ఏడు రోజులు పర్యటించి, అటు పిమ్మట పాకిస్తాన్‌లో పర్యటించడానికి వెళ్తారు.

Printed and Published by S. V. Swamy B.A., on behalf of Andhra Prabha Limited and Printed at Andhra Prabha Press and published at Chittoor. Editor Neelamraju Venkataseshaiah.

ఉత్తరమైన అత్యాకర్షకమైన

స్టెయిన్‌లెస్ స్టీల్ పాత్ర సామానులు —మీరు కోరునవన్నీ గలవు.

అంద చందాల బహుమానాలు మిమ్మల్ని తప్పక మెప్పించగలవు. ఈ బహుమాన కూపనులను ఓ.కే. తయారీ వస్తువులమండి చేర్చిపెట్టండి.



మీరు కొను ఈ క్రింది ప్రతి ఓ.కే. తయారీ వస్తువులనుంచిన్నీ బహుమాన కూపనులను చేర్చిపెట్ట ప్రారంభించండి.

- ఓ.కే. వనస్పతి • ఓ.కే. డబుల్ రిఫైన్డ్ ఆయిల్
- గోల్డన్ సలడ్ ఆయిల్ • ఓ.కే. చందన సబ్బు
- ఓ.కే. ఓరియంటల్ రోజ్‌సబ్బు • ఓ.కే. నీమ్‌సబ్బు
- మియోకే సబ్బు • సోపుచిప్సు

మరిన్నీ ఆ మీ కూపనులకు మారుగా ఆకర్షణీయములగు స్టెయిన్‌లెస్ స్టీల్ పాత్రలను — మీకు ఇష్టమైన పరిమాణ ప్రమాణాలలో — మీకు అతిసమీపమునగల ఓ.కే. వ్యాపారి వద్దనుండి పొందండి.

ఈ ప్రత్యేక బహుమానయోజనల గురించిన విశేష వివరాలుగల సచిత్ర ఫోల్డరుగురించి మీ ఓ.కే. వ్యాపారిని అడిగి పొందండి.



EP-EAC-2 TEL

తయారుచేసినవారు: ది ఈస్ట్ ఏషియాటిక్ కం. (ఇండియా) ప్రైవేట్ లిడ్., మదరాసు-1



THE LARGEST CIRCULATED TELUGU DAILY ★ ★

Regd. No. A-4
ANDHRA PRABHA, CHITTOOR.
సంపుటి : 25 — సంచిక : 212
6 పేజీలు వెల : 7 నయాపైసలు
చిత్తూరు : శుక్రవారం
3-8-1962

ఆంధ్రప్రభ

ఎడిటర్: నీలంరాజు వెంకట శేషయ్య 802485

SIMULTANEOUSLY PUBLISHED FROM CHITTOOR & VIJAYAWADA

'చచ్చి' బతికిన వృద్ధురాలు

జబ్బల్‌పూర్, ఆగస్టు 2— ఇక్కడ ఆసుపత్రిలో మరణించిన ఒక వృద్ధురాలు తిరిగి బతికినది.

కొన్ని గంటల క్రితం ఈ వృద్ధురాలి ప్రాణాలు పోయినట్లు వైద్యులు ప్రకటించారనీ, బంధువులు అంత్యక్రియల ఏర్పాట్లు కూడా ప్రారంభించారనీ, ఇంతలో ఆ వృద్ధురాలు కళ్ళు తెరచి మరణశయ్యపై లేచి కూర్చొని, చుట్టూ ఉన్నవాళ్ళందరినీ చూస్తూ "ఏమిట్రా మీరంతా చూస్తున్నారూ?" అని ప్రశ్నించినదని ఆసుపత్రిలోవారు తెలిపారు.

నాగార్జునసాగర్ ముంచుకురాకముందే శ్రీశైలం ప్రాజెక్టును కట్టాలి

పార్లమెంటు సభ్యులకు ముఖ్యమంత్రి వివరణ

రాష్ట్ర సమస్యలు చిన్నవికూడా క్లిష్టమవుతున్నాయని విచారం

(ఆంధ్రప్రభ ప్రతినిధి) హైదరాబాదు, ఆగస్టు 2—

"నాగార్జునసాగరం నీరు కొద్దికాలంలో శ్రీశైలందాకా ఎదురు తన్నుతుంది. శ్రీశైలం దగ్గర ఇప్పుడు 40 అడుగుల లోతు నీరు ప్రవహిస్తున్నది. నాగార్జునసాగరం నీరు వస్తే 70 అడుగుల లోతు అవుతుంది. ఇక అప్పుడు అక్కడ ప్రాజెక్టు కట్టే అవకాశాలు ఉండవు. ఈ లోగానే కట్టాలి. ఆంధ్రప్రదేశ్ సమస్యలు చిన్నవి.

కాని పైకిపోతున్న కొద్దీ ప్రతి స్థాయిలో ఈ సమస్యలు జటిల మవుతున్నాయి. సక్రమంగా వాటిని గురించి ఆలోచించటం జరగటం లేదు" అని ముఖ్య మంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి పార్లమెంటులోని ఆంధ్ర సభ్యుల సమావేశంలో చెప్పారు.

సమావేశానికి శ్రీ కొత్త రఘురామయ్య, ...లు, ప్రధాన కార్యదర్శి, కార్యదర్శులు, ...క చీఫ్ ఇంజనీరు, వివిధ శాఖల అధిపతులు ...వారు.

శ్రీశైలం ప్రాజెక్టును రాష్ట్ర ప్రభుత్వం ...ప్పుకున్నదనీ, ఈ ఏడాది బడ్జెట్టులో ... 50 లక్షలు కేటాయించారనీ, ...ంతరాలు చెప్పినా పని ఆగదనీ, దీనిని ...నోతే రాబోయే తరాల వారు, ఈ తరం ...న్యాయం చేసినారని నిందిస్తారనీ శ్రీ ...రెడ్డి అన్నారు.

సంజీవరెడ్డి ఇట్లా ప్రసంగించారు:— ...ంటులో మన సమస్యలపై మన వారు మాట్లాడలేదన్న అపఖ్యాతి రాకూడదు. ...వల్ల ఈ విషయాలు చెప్తున్నాను. ఢిల్లీ మనలను కేవలం మరిచేపోతున్నారనీ, కటు ప్రవర్తిస్తున్నారనీ నేను అనటం లేదు. ...మెంటు సభ్యులకు ఈ విషయాలు తెలి... ఇతర రాష్ట్రాలతో పోల్చిచూస్తే మన ...కి అనేక సమస్యలు ఉన్నాయి. ఇతర ... అనేకం పారిశ్రామికంగానూ, విద్యుత్ ...లోనూ, ఇతరవనరుల విషయంలోనూ మన ... చాలా ముందంజ వేసినాయి. రాష్ట్రాల ...లను తీర్చటం జాతీయ సమైక్యతకు ...సం. ఇతర రాష్ట్రాలకంటే ఆంధ్రప్రదేశ్ ...ందుకు వెనుకబడి ఉండాలి? విద్యుచ్ఛక్తికి సంబంధించినంతవరకూ ఆంధ్రప్రదేశ్ కంటే ...స్థితిలో వున్న రాష్ట్రం అస్సాం మాత్రమే. ...త మూడేళ్ళుగా ఈ పరిస్థితిని మెరుగు చేయా... ని ప్రయత్నిస్తున్నాము.

ఎగువ సీలేరు

ఇక ఎగువ సీలేరు సంగతి—మద్రాసు రాష్ట్రా...నికీ ఒరిస్సాకూ ఏనాడో ఒప్పందం జరిగింది. ఒరిస్సా వారు తాము సీలేరు నీటిని కోరబో...న్నారు. కోరినా ఫరవాలేదు. ఎవరి అవసరాలు వారికి ఉంటాయి. అయితే ఏనాడో బ్రిటిష్ ప్రభుత్వం రోజులలో చేసుకున్న ఒప్పందాన్ని ...ము మన్నించ నక్కరలేదని ఒరిస్సా వా రంటు...న్నారు. అయినా సగం జలాన్ని ఒరిస్సా అనుభవించ ...వచ్చునని నేను చెప్పాను. ఆంధ్రకు విద్యుచ్ఛక్తి కావాలి. ఎగువ సీలేరు మూలంగా రెండు వేళ్ళల్లో 1.25 కిలోవాట్ల విద్యుచ్ఛక్తి లభిస్తుంది. ఈ ప్రాజెక్టును ఇక్కడ కట్టాలి అనేది తగాదాలో ఏదిది. ఒరిస్సా వారు బలిమెల వద్ద కట్టా లంటారు. అనువైన చోటు గుంటెవాడ అని మనం అంటున్నాము.

"బలిమెల, గుంటెవాడ స్థలాలు అనుకూల మైనవా కావా అనే విషయంలోనే ఆంధ్ర—ఒరిస్సా సాంకేతిక నిపుణుల మధ్య అభిప్రాయ భేదాలు వచ్చాయి. కేంద్ర జల విద్యుచ్ఛక్తి సంఘం ఆంధ్రలో స్థలమే అనువైనదని భావించి నది.

"ఒరిస్సా పథకాన్ని సంస్కరించుకొన్నది. ఆంధ్రలో కంటే చౌకగా పని అయేట్లు బలిమెలలో ప్రాజెక్టు నిర్మాణానికి ఒక కార్యక్రమాన్ని రూపొందించినది. అప్పటికి కూడా ఆంధ్రలోని గుంటెవాడ స్థలమే ... తెలిపినది. గుంటెవాడలో రిజర్వాయరేకాక, పెద్ద ఆనకట్టను కూడా నిర్మించవచ్చును. అదీకాక బలిమెల ప్రాంతంలో గత జూలై 11న 75 అంగుళాల వర్షం కురిసింది. బలిమెల పథకంపై ఈ వర్షం దెబ్బతీసేఉండేది.

ఆగస్టు 13, 14 తేదీలలో తను ఢిల్లీ వెళ్ళ తున్నట్లు అక్కడ ఒరిస్సా ముఖ్యమంత్రిని కలుసు కొని గుంటెవాడ పథకాన్ని తక్షణమే ప్రారంభించా లని వత్తిడిచేస్తానని వారుఈ పథకం ఎల్ల

(మిగత 2 వ పేజీలో)

వియత్నాం పరిస్థితిపై అంతర్జాతీయ సభ

తప్పకుండా జరగాలని చెన్‌యీ ప్రకటన

పెకింగ్, ఆగస్టు 2— జనీవాలో ఇటీవల అమెరికా విదేశాంగ శాఖ సహాయకార్యదర్శి శ్రీ అవెరెల్ హారిమన్‌తో తాను జరిపిన సంభాషణలు "మామూలుగా మంచిగానే" ఉండినా యని చైనా విదేశాంగ మంత్రి మార్షల్ చెన్‌యీ నిన్న రాత్రి ఇక్కడ చెప్పారు.

స్విట్జర్లాండ్ జాతీయ దినోత్సవ సందర్భంలో పెకింగ్‌లోని స్విస్ రాయబారి కార్యాలయంవారు పెకింగ్ త్యజిత నగర కుడ్యాల వద్ద ఏర్పాటు చేసిన వనభోజన కార్యక్రమంలో పాల్గొని ప్రసంగిస్తూ, మార్షల్ చెన్‌యీ, దక్షిణ వియత్నాం పరిస్థితి విషయమై ఒక అంతర్జాతీయ సమావేశాన్ని జరపక తప్పదని కూడా ప్రకటించారు.

స్విస్ రాయబారి శ్రీ నవిల్లీ చేసిన ఒక సంగ్రహమైన ప్రసంగానికి సమాధానమిస్తూ, శ్రీ చెన్‌యీ తన ప్రసంగాన్ని చాలా వరకు లావోస్ దక్షిణ వియత్నాంలలోని పరిస్థితులకు సంబంధించిన విషయాలపై కేంద్రీకరించారు.

జెనీవాలో లావోస్ తటస్థ విధానానికి హామీనిస్తూ 14 రాజ్యాల వారు కుదుర్చుకొన్న ఒడంబడికలో చైనా తరఫున సంతకం చేసి వచ్చిన పిమ్మట శ్రీ చెన్‌యీ బహిరంగ ప్రకటన చేయడం ఇదే మొదటిసారి.

జెనీవా ఒడంబడిక "లావోస్ ప్రజల పోరాటం యొక్క ఫలితం" అని శ్రీ చెన్‌యీ వర్ణించారు.

జెనీవాలో ఉండగా అమెరికా విదేశాంగ శాఖ కార్యదర్శి శ్రీ డీన్‌రస్క్, సహాయ కార్యదర్శి శ్రీ హారిమన్‌లు తనతో మాట్లాడుతూ లావోస్ ఒడంబడికను ... గౌరవిస్తారని తాము ఆశిస్తున్నామని తెలియజేశారనీ, దానికి సమాధానమిస్తూ తాను, చైనా నుండి ఏలాటి ఇబ్బంది కలుగదనీ, లావోస్ తన పొరుగు రాజ్యంగా ఉన్నప్పటికీ చైనా తన సైన్యాలను ఏనాడూ లావోస్‌లోనికి పంపించలేదని చెప్పాననీ శ్రీ చెన్‌యీ వెల్లడించారు. ఆటుపిమ్మట దక్షిణ వియత్నాం, థాయ్‌లాండ్‌ల నుండి అమెరికా సైన్యాలను ఉపసంహరించుకోవలసినదిగా తాను అమెరికా విదేశాంగ శాఖ అధికారులకు సలహాయివ్వగా, వారు తన సలహాను పెడచెవిని పెట్టారని శ్రీ చెన్‌యీ చెప్పారు.

బాలబాలికల్లో క్షయ వ్యాధి నివారణ కృషి

ధనికవర్గాల్లో సఫలం: రాష్ట్రపతి రాధాకృష్ణన్ వివరణ

(ఆంధ్రప్రభ ప్రతినిధి) బెంగుళూరు, ఆగస్టు 2—

బాలబాలికలు క్షయ వ్యాధికి గురికాకుండా నివారించటానికి వైద్యశాఖ, ప్రభుత్వం, ప్రజలు సమష్టిగా కృషి చేయాలనీ, ఈ వ్యాధిని ధనిక దేశాల్లో పూర్తిగా నివారించారనీ, మన దేశంలో కూడా ఈ కృషి ప్రధానంగా జరుగాలనీ రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ హితవు చెప్పారు.

రాష్ట్రపతి హైదరాబాద్‌నుంచి బెంగుళూరుకు ప్రత్యేక విమానంలో వచ్చారు. బెంగుళూరులోని ప్రభుత్వ క్షయవ్యాధి చికిత్స కేంద్రంలో ఏర్పాటు చేసిన బాల బాలికల వార్డుకు రాష్ట్రపతి ప్రారంభోత్సవం చేశారు. దేశంలోని బాలబాలికలు క్షయ వ్యాధికి గురికాకుండా చూడటం సాంఘిక బాధ్యతగా గుర్తించాలని భారతదేశంలో యీ వ్యాధి ... ప్రపంచం మొత్తంలో ధనికదేశాలన్నింటిలోనూ క్షయ వ్యాధిని నిర్మూలించటం జరిగిందని రాష్ట్రపతి అన్నారు. క్షయవ్యాధి చాలా సులభంగా నివారించ దగినదని, భారతదేశంలోకూడా యీ వ్యాధిని పూర్తిగా నిర్మూలించవచ్చని రాష్ట్రపతి అన్నారు.

క్షయవ్యాధి బాల బాలికల వార్డును బెంగుళూరులోని లైన్సు క్లబ్బువారు దానమిచ్చారు. రాష్ట్ర వైద్య శాఖమంత్రి డాక్టర్ నాగప్ప ఆల్వా రాష్ట్రపతికి స్వాగతం చెప్పారు. రాష్ట్రపతి తమ జీవితాన్నంతటినీ దేశంలో నైతికస్థాయి పెంపొందించటానికి త్యాగం చేస్తున్నారని పేర్కొన్నారు. మైసూరు రాష్ట్రంలో క్షయవ్యాధి రోగులకు 2,000 పడకలు ఉన్నవనీ, ఈ వ్యాధి నివారణకు రాష్ట్రంలో బి.సి.జి. టీకాల ఉద్యమాన్ని ప్రారంభించామనీ డాక్టర్ నాగప్ప ఆల్వా తెలియజేశారు.

లైన్సు క్లబ్బు కార్యక్రమాలను గురించి అధ్యక్షుడు డాక్టర్. జార్జి మత్తయ్య వివరించారు. శ్రీ జానాభాయ్ దేవదాస్ వందన సమర్పణచేశారు.

ఈ సమావేశానికి గవర్నరు శ్రీ జయచామ రాజ వడయార్, ముఖ్యమంత్రి శ్రీ నిజలింగప్ప కూడా వచ్చారు.

అణ్వస్త్రాల ఉత్పత్తిలో పోటీ

రాష్ట్రపతి గౌరవార్థం బెంగుళూరులో కార్పొరేషన్ సంఘం వారు పౌరసన్మానం చేశారు. ఈ సన్మానానికి సమాధానం చెబుతూ డాక్టర్ రాధాకృష్ణన్ యీ క్రిందివిధంగా అన్నారు: ప్రపంచంలోని వివిధ దేశాలు అణ్వస్త్రాల ఉత్పత్తిలో పోటీపడుతున్నందున ప్రజల మనస్సులన్నీయుద్ధాల వైపు తరలింపబడ్డాయి. ఆధునిక శాస్త్రీయ విజ్ఞానాన్ని పూర్తిగా సద్వినియోగం చేసుకోగలిగితే ప్రపంచంలో ఆనందదాయకమైన వాతావరణాన్ని కల్పించవచ్చు. కానీ, ప్రస్తుత పరిస్థితులు ఇందుకు విరుద్ధంగా ఉండటం నేను చాలా విచారిస్తున్నాను.

దేశంలో మురికిపేటలను హెచ్చుగా అభివృద్ధి చేయాలని అంటున్నారు. ప్రజలలోని మానసిక మురికిని తొలగించగలిగితే ప్రపంచంలోని కలుషిత వాతావరణం బాగు పడగలదు.

పత్రికలకు రాష్ట్రపతి ప్రశంసలు

హైదరాబాద్, ఆగస్టు 2—మనదేశంలోని పత్రికలన్నీ తమ విద్యుక్త ధర్మాలను సక్రమంగానే నెరవేర్చుకొంటున్నవనీ ప్రజలలో కుల తత్వ భావాలను, పరస్పర విరుద్ధ అభిప్రాయాలను రెచ్చగొట్టకుండా జాతీయ భావాలు పెంపొందేలాగు చూడాలనీ రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ హితవు చెప్పారు.

డాక్టర్ రాధాకృష్ణన్ యీదినం హైదరాబాదునుంచి బెంగుళూరుకు వెళ్ళారు. నిన్న ఉదయం వారు ఉపరాష్ట్రపతి బాబూ రాజేంద్రప్రసాద్‌ను కలుసుకొని కొంతసేపు సంప్రతింపులు జరిపారు. ఆ తర్వాత సాయంకాలం రాష్ట్రపతి నిలయంలో పత్రికా ప్రతినిధులను కలుసుకొని ముచ్చటించారు.

స్వాతంత్ర్యోత్సవం నాట్య, సంగీత, చిత్ర కళలలో భారతదేశం చాలా అభివృద్ధి చెందినదనీ, ఇందుకు చలన చిత్రాలు, పత్రికలు చాలా చురుకుగా పనిచేశాయని రాష్ట్రపతి అన్నారు.

భారతదేశ విభజన కాలంలో మనదేశీయ నాభా 35 కోట్లుగా ఉండేదనీ, ఇప్పుడు 442.0 లక్షలకు పెరిగిందనీ, అన్ని రకాల ఉత్పత్తి కార్యక్రమంలోనూ ఈ జనాభా వృద్ధిని దృష్టిలో వుంచుకోవాలనీ రాధాకృష్ణన్ అన్నారు.

తానిక్కడ 26 రోజులు హాయిగా గడిపాననీ, హైదరాబాదు వాతావరణం చాలా ఆహ్లాదంగా వున్నదనీ తనను ప్రతిరోజూ చాలా తక్కువమంది వచ్చి కలుసుకుంటూ వుండినందువ హెచ్చు విశ్రాంతి తీసుకోగలిగాననీ వారన్నారు.

రాష్ట్రపతికి బేగంపేట విమానాశ్రయంలో పలువురు రాష్ట్ర నాయకులు వీడ్కోలు చెప్పారు. ఉదయం 7 గంటల కల ప్రత్యేక విమానం "దర్భాంగా" బెంగుళూరుకు బయలుదేరింది. విమానాశ్రయానికి గవర్నరు శ్రీ భీమసేన్ సచార్, గుజరాత్ గవర్నరు శ్రీ మేహదీనవాజ్ జంగ్, ముఖ్య మంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి, రక్షణ శాఖ సహాయ మంత్రి శ్రీ కొత్త రఘురామయ్య, ఉపమంత్రి శ్రీ అహ్మద్ మొహియుద్దీన్ తదితరులు వచ్చారు.

విమానాశ్రయంలో సైనిక వందనాన్ని స్వీకరించారు. రాష్ట్రపతి హైదరాబాదులో ఉన్నంత కాలం పర్యటించిన విశేషాలను తెలియజేసే ఛాయా చిత్రాల సంపుటి ఒకదానిని రాష్ట్ర సమాచార శాఖవారు రాష్ట్రపతికి సమర్పించారు.

విమానాశ్రయానికి సభాపతి శ్రీ బి. వి. సుబ్బారెడ్డి శాసన మండలి అధ్యక్షుడు శ్రీ మాడపాటి హనుమంతరావు, రాష్ట్ర మంత్రులు కాంగ్రెసు ప్రధాన విప్పు శ్రీ ఎం. వి. సుబ్బరాజు, హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీ పి. చంద్రారెడ్డి కూడా వచ్చారు.

భారత, పాకిస్తాన్ పోలీసుల లాలూచీ

బెంగాల్ సరిహద్దున హిందువులకు బెడద

కలకత్తా, ఆగస్టు 2— సరిహద్దు ప్రాంతాలలో అల్పసంఖ్యాకులుగా వున్న హిందువులకు రక్షణ కల్పించాలనీ, అవినీతిపరులైన పోలీసు ఉద్యోగులను తొలగించాలనీ బెంగాల్ రాష్ట్ర హిందూమహాసభ అధ్యక్షుడు శ్రీ నిత్యనారాయణ బెనర్జీ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. శ్రీ బెనర్జీ ఇటీవల సరిహద్దు ప్రాంతాలలో పర్యటించి వచ్చారు. ముర్షిదాబాద్‌జిల్లాకు వలస వచ్చిన హిందువులను బెంగాల్‌లో భూమి వారి సంత లేదనే కారణంపై దండకారణ్యం పంపించి అక్కడ పునరావాసం ఏర్పాటు చేశారనీ, కాగా పాకిస్తాన్ నుంచి వలసవచ్చిన వందలాది ముస్లింలు మాత్రం భారతీయ ముస్లింలతో లాలూచీపడి ముర్షిదాబాద్‌లోనే తిష్ట వేశారనీ శ్రీ బెనర్జీ తన ప్రకటనలో పేర్కొన్నారు. సరిహద్దు ప్రాంతంగుండా పాకిస్తాన్‌లో ... వ్యాపారం (పసుమతీ, దిగుమతీ కూడా) బహిరంగంగా సాగుతున్నదనీ, భారతీయ ముస్లింలు ప్రయాణానుమతి పత్రాల అవసరం లేకుండానే సరిహద్దు పోలీసులను మంచి చేసుకొని పాకిస్తాన్‌కు వస్తూ పోతున్నారనీ, ఇది బహిరంగ రహస్యమనీ వారు పేర్కొన్నారు.

విజాయితీ గల సరిహద్దు అధికారులు ఎవరైనా వుంటే ఏదో వొక ఉపాయంతో వల పన్ని వారిని పాకిస్తాన్ పోలీసులు ఎత్తుకు పోతున్నారనీ, ఇందుకు మన సరిహద్దు పోలీసులలోని అవినీతి పరులు కొందరు సహాయం చేస్తున్నారనీ శ్రీ బెనర్జీ పేర్కొన్నారు. పశువుల దొంగతనాలు మరీ ఎక్కువ అవుతున్నాయనీ, దొంగిలించిన పశువులను పాకిస్తాన్‌కు ఎగుమతి చేస్తున్నారనీ, సరిహద్దు గ్రామాలలోని హిందువులకు ప్రాణ భయం ఎక్కువవుతున్నదనీ, అక్కడ జరిగే చర్యలను పోలీసులకు ఫిర్యాదు చేసే ధైర్యం, సాక్ష్యం చెప్పే ధైర్యం కూడా లేదనీ వారు తన ప్రకటనలో తెలియజేశారు.

సిమ్లాలో లారీ ప్రమాదం: నలుగురు బాలికల మృతి

చండీఘర్, ఆగస్టు 2—సిమ్లా కొండల లోని కందాఘాట్—చాయిల్ రహదారిపై ప్రయాణంచేస్తున్న ఒక లారీ నిన్న మధ్యాహ్నం ఒక లోయలోనికి దొర్లిపడిపోయిన ఫలితంగా నలుగురు బాలికలు మరణించారు. 21 మంది గాయపడ్డారు. వీరిలో నలుగురు తీవ్రంగా గాయపడ్డారు. గాయపడ్డవారిని సిమ్లా ఆసుపత్రిలో చేర్చారు.

పోర్చుగీసు శిబిరంలో అంగోలా జాతీయుల హత్య

లిస్బన్, ఆగస్టు 2—అంగోలాలోని అప్పర్ డాంగే ప్రాంతంలోని అడవులలో ఉన్న ఒక పోర్చుగీసు సైనిక శిబిరంపై ఆఫ్రికా జాతీయవాదుల బృందం ఒకటి దాడిచేసిందనీ, అయితే పోర్చుగీసు సైనికులు వారినందరినీ మట్టుబెట్టారనీ తెలుస్తోంది.

తాము ఆటవికమైన జీవితాన్ని విరమించుకొనదలచినట్లు నటిస్తూ ఈ ఆఫ్రికా జాతీయవాదులు, పోర్చుగీసు సైనిక శిబిరం దగ్గరకు వచ్చి, హఠాత్తుగా అక్కడున్న ఆయుధాలను తమ స్వాధీనం చేసుకున్నారనీ, అయితే వెంటనే పోర్చుగీసు సైనికులు వారినందరినీ కాల్చివేశారనీ, పరిస్థితులను చక్కబరిచారనీ లిస్బన్ అధికారులు ప్రకటించారు.

ఘనా అధ్యక్షునిపై హత్యా ప్రయత్నం

బాంబుకు ఒక విద్యార్థి బలి

అక్రా, ఆగస్టు 2—ఘనా ఉత్తర ప్రాంతంలోని ఒక గ్రామంలో ఒక పాఠశాల విద్యార్థులను కలుసుకొనడానికై కారునుండి క్రిందికి దిగిన ఘనా అధ్యక్షుడు డా. క్వామే ఎన్‌క్రుమాపై ఎవరో హంతకులు ఒక బాంబును విసిరివేశారు.

ఈ బాంబు ప్రమాదాన్నుండి డా. క్వామే ఎన్‌క్రుమా తప్పించుకొనగలిగినప్పటికీ, ఒక పాఠశాల విద్యార్థిమాత్రం ప్రాణాలు పోగొట్టుకొనవలసి వచ్చింది. ఆరుగురు తీవ్రంగా గాయపడ్డారు.

వెంటనే ఆ ప్రాంతాన్నంతటినీ చుట్టుముట్టి పోలీసులు మొత్తం 25 మందిని అనుమానంపై అరెస్టు చేశారు.

డా. ఎన్‌క్రుమా ఘనా అధ్యక్ష పదవిని స్వీకరించినది మొదలు వారిపై హత్యాప్రయత్నం జరగడం ఇదే మొదటిపర్యాయమని తెలుస్తోంది.

ఉ. ప్రదేశ్ శాసనసభలో గందరగోళం

జనసంఘ్ తీర్మానంపై సభాపతి నిర్ణయ ఫలితం

లక్నో, ఆగస్టు 2—నిన్న ఉత్తర ప్రదేశ్ శాసనసభలో సభాపతి శ్రీ మదన్‌మోహన్‌వర్మ ఒక ప్రతిపక్ష సభ్యుడిపేరు వెల్లడించి అతను తాత్కాలికంగా సభలో పాల్గొనరాదని నిషేధించినమీదట సభలో గందరగోళం చెలరేగింది.

పరిస్థితి సర్దుబాటు నిమిత్తం సభాపతి సభను వాయిదా వేసినమీదట కూడా ప్రతిపక్ష సభ్యులు సభలోనే కూర్చొన్నారు. ఒక సోషలిస్టు సభ్యుడు సభాపతి స్థానంలో కూర్చొని చర్చ కొనసాగించవలసిందిగా ఉత్తర్వు చేశారు.

ఈ విషయం తెలుసుకున్న సభాపతి 'ఇవి అతి ఆక్షేపణీయమైన రాజ్యాంగ విరుద్ధ చర్యలు. సభా గౌరవానికి భంగకరమైనవి' అని పేర్కొన్నారు.

ప్రతిపక్ష నాయకుడు శ్రీ యాదవేంద్ర దత్తదూబే మరో 4 గురు జనసంఘ్ సభ్యులు కలిసి ప్రతిపాదించిన తీర్మానం సక్రమంగాలేదని సభాపతి వెల్లడించిన నిర్ణయంతో ఏకీభవించని మరొక జనసంఘ్ సభ్యుడు శ్రీ రామేశ్వర్ ప్రసాద్ ఆ తీర్మానంపై తను చెప్పే విషయాలు వినాలని పట్టుపట్టడంతో గలభా చెలరేగింది.

భూమిశిస్తు పన్నును తగ్గించి కౌలుదార్లకు ఆస్తిహక్కులు యివ్వాలని ఆ తీర్మానంలో కోరారు.

రెవిన్యూమంత్రి శ్రీ హుకుంసింగ్ తీర్మానానికి అభ్యంతరం చెప్పారు. మరో ముగ్గురు మంత్రులు మరి కొందరు శ్రీ సింగ్ ఆక్షేపణను బలపరిచారు.

కాని ప్రతిపక్ష నాయకుడు శ్రీ దూబే రెవిన్యూ మంత్రి ఆక్షేపణ చెల్లదని వివరించారు. ప్రజాసోషలిస్టు, స్వతంత్ర పార్టీల నాయకులు కమ్యూనిస్టు, సోషలిస్టు సభ్యులు శ్రీ దూబే వాదాన్ని బలపరిచారు.

అందుమీదట సభాపతి సమావేశాన్ని వాయిదా వేస్తూ 15 నిముషాల తర్వాత తన నిర్ణయం చెబుతానని అన్నారు. సభ తిరిగి సమావేశమైన మీదట తీర్మానం సక్రమంగా లేదని సభాపతి వెల్లడించారు.

అప్పుడు జనసంఘ్ సభ్యుడు శ్రీ రామేశ్వర్ ప్రసాద్ లేచి సభాపతి నిర్ణయంతో తను ఏకీభవించడం లేదని యీ విషయంలో తను కొంత మాట్లాడదలచినట్లు చెప్పారు.

మాట్లాడేందుకు అనుమతి నిరాకరిస్తూ సభాపతి ఆ సభ్యుడిని కూర్చోమని కోరారు. కాని శ్రీ ప్రసాద్ వినలేదు. అమీదట సభ్యుడి పేరు పెట్టి సభనుండి వెళ్ళిపొమ్మని సభాపతి కోరారు. అప్పటికీ వినకుండా శ్రీ ప్రసాద్ గలభా మధ్య తన ఉపన్యాసం కొనసాగించారు.

ఈ దశలో రెవిన్యూ మంత్రి జోక్యం కలిగించుకొని శ్రీ ప్రసాద్‌ను 2 రోజులు సభకు రానివ్వకుండా నిషేధించాలని ప్రతిపాదించారు. ప్రతిపాదన నెగ్గినట్లు సభాపతి ప్రకటిస్తుండగా సిగ్గు సిగ్గు అని కేకలతో గందరగోళం వ్యాపించింది.

సభాపతి ఉత్తర్వుపై సభ శాంతిభద్రతల రక్షకోద్యోగి శ్రీ ప్రసాద్‌ను వెలుపలికి తీసుకొని పోయేందుకు ఆయనవద్దకు పోతుండగా ప్రతిపక్ష సభ్యులు ప్రభుత్వపక్ష సభ్యులు ఒకరిపై ఒకరు కేకలు వేసుకున్నారు. అప్పుడు సభాపతి 45 నిముషాలపాటు సభను వాయిదా వేశారు.

కాని ప్రతిపక్ష సభ్యులు తమ స్థానాలనుండి కదలలేదు. సోషలిస్టు సభ్యుడు శ్రీ లఖీసింగ్ సభాపతి స్థానంలో కూర్చొని చర్చ కొనసాగించ వలసిందిగా ఆదేశించారు.

శాంతిభద్రతల రక్షకోద్యోగి రెండుసార్లు వచ్చి సభ్యులు వెళ్ళిపోవలసిందిగా సభాపతి చేసిన ఉత్తర్వును వెల్లడించారు. కాని సభ్యులు చలించలేదు. తర్వాత పంకాలు విద్యుద్దీపాలు ఆర్పివేశారు. అప్పటికీ లాభంలేకపోయింది.

సభ తిరిగి సమావేశం అయినప్పుడు ముఖ్యమంత్రి శ్రీ చంద్రభాను గుప్తా కూడా వచ్చారు. సభాపతి చర్యలను గూర్చి కొంత వాగ్వివాదం జరిగింది. ఇంతలోనికి శ్రీ రామేశ్వర్ ప్రసాద్ సభాపతి హెచ్చరికను కాదని మళ్ళీ మాటాడడం ప్రారంభించారు.

అంతటితో సభాపతి సభను మరునటిరోజుకు వాయిదా వేశారు.

కౌలుదారీ చట్టంవల్ల రైతులకు రక్షణ

మంత్రి నరసింహారావు ఆశాభావం: శాసనమండలిలో చర్చ

(ఆంధ్రప్రభ ప్రతినిధి) హైదరాబాదు, ఆగస్టు 2—

ఆంధ్రప్రదేశ్ కౌలుదారీ చట్టం అమలులోకి వచ్చిన తరవాత రాష్ట్రంలోని లక్షలాది రైతులకు రక్షణ లభిస్తుందని సమాచార మంత్రి శ్రీ పి. వి. నరసింహారావు శాసనమండలి సమావేశంలో నిన్న మాట్లాడుతూ ఆశాభావం వెలిబుచ్చారు.

బిల్లుపై సభ్యుల చర్చకు రెవెన్యూ మంత్రి తరవున సమాధానం చెబుతూ సభ్యులు మంచి సూచనలు చేసినందుకు కృతజ్ఞత తెలిపారు. ఈ సూచన లన్నింటినీ సంయుక్త పరిశీలక సంఘం పరిశీలిస్తుందని హామీ యిచ్చారు.

కౌలుదార్లకు న్యాయవాదుల సహాయం: కౌలుదారీ సంస్థ రద్దు

ఈ బిల్లుద్వారా కౌలుదార్లకు రక్షణ కలిగించిన తరువాత 'కౌలుదారీ సంస్థ'ను రద్దు చేయాలని ప్రభుత్వం నిశ్చయించినట్లు మంత్రి తెలిపారు. కౌలుదార్లు 'కౌలు పత్రాలు' సంపాదించుకొనడానికై న్యాయవాదుల సహాయాన్ని కల్పించాలన్న సిఫారసును ప్రభుత్వం ఆమోదించినట్లు వెల్లడించారు. న్యాయశాఖ మంత్రుల సమావేశానికి తను హాజరు కానున్నట్లు,ఆతరువాతఈ సూచనను ఎట్లా అమలు జరుపాలో పరిశీలిస్తాననీ మంత్రి హామీ ఇచ్చారు.

సంయుక్త పరిశీలక సంఘం

ఆంధ్రప్రదేశ్ కౌలుదారీ బిల్లును పరిశీలించే నిమిత్తం ఉభయ శాసన సభల నుంచీ 32 మంది సభ్యులతో ఒక సంయుక్త సంఘాన్ని ఏర్పాటు చేయటానికి శాసన సభతో శాసన మండలి అంగీకరిస్తున్నట్లు మంత్రి ప్రకటించారు.

శాసన సభ సభ్యులు 24 మంది, శాసన మండలి సభ్యులు 8 మంది ఈ సంఘంలో ఉంటారు. మండలి నుంచి సభ్యుల పేర్లను మంత్రి ప్రకటించారు—శ్రీయుతులు కె. రామచంద్రారెడ్డి, వెంకటశెట్టి, గురవారెడ్డి, ఎ. ఎల్. నరసింహారెడ్డి, పరశురామ నాయుడు, సుబ్బశాస్త్రి, అప్పన్నదొర, సీతారామరెడ్డి.

తెలంగాణా సభ్యులు అనుకూలం: ఆంధ్ర సభ్యులు ప్రతికూలం

"శ్రీ నరసింహారావు ఇంకా యిట్లా అన్నారు: "కౌలుదారీ బిల్లును గురించి చర్చలో మొత్తం తొమ్మిది మంది సభ్యులు మాట్లాడారు. ఇందులో తెలంగాణా సభ్యులంతా కౌలుదార్లకు అనుకూలంగానే మాట్లాడారు. ఆంధ్ర సభ్యులు మాత్రం ఎక్కువగా భూస్వాముల శ్రేయస్సును బలపరిచారు.

"ఈ బిల్లులోకి హైదరాబాదు కౌలుదారీ చట్టంలోని మంచినంతనూ తీసుకొన్నారు.మొత్తం మీద బిల్లు సర్వసమగ్రమైనదిగా రూపొందినది. వ్యవసాయోత్పత్తి పెరగాలంటే కౌలుదారీసంస్థను తొలగించాలని మైసూరు మాజీ దివాన్ శ్రీ ఎన్. మాధవరావు సూచించారు. వారి సలహాకు అనుగుణంగానే హైదరాబాదు కౌలుదారీ బిల్లును రూపొందించారు. ఆ సలహానే ఇపుడు ఈ బిల్లులోనూ పాటిస్తున్నాము."

ప్రభుత్వం కౌలుదార్ల పక్షం ఉండి భూస్వాములను పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నదన్న కొందరు సభ్యుల ఆరోపణ సత్యదూరమని మంత్రి అన్నారు. కౌలుదారీ పంపక ఇపుడు నిరర్థకమైనదని తెలిపారు.

ఆంధ్రలో కౌలుదార్లు లేరు

ఆంధ్రప్రాంతంలోని భూతాస్వాములు కౌలుదార్లతో ఒక ఒప్పందానికి వచ్చారనీ, దీని ప్రకారం ఇపుడు ఆంధ్రలో కౌలుదార్లు లేనట్లేననీ ఆంధ్ర సభ్యులు తెలియజేయగా ప్రభుత్వం ఈ లక్ష్య సాధనకోసమే ప్రయత్నిస్తున్నదనీ భూమిని సాగు ప్రతి ఒక్కడూ భూస్వామి అయి వుండాలని ప్రభుత్వ ధ్యేయమని మంత్రి వెల్లడించారు. ఈ చట్టాన్ని అమలు జరిపేటప్పుడు సంధికాలంలో పరిణామాలు శాంతియుతంగా కొనసాగేట్లు జాగ్రత్తపడాలనీ రోగం కంటె వైద్యం ఎక్కువ బాధ కలిగించకూడదనీ హెచ్చరించగా సభ్యులు గొల్లున నవ్వారు.

మధ్యేమార్గాన్ని రూపొందించే ఉద్దేశ్యంతోనే సంయుక్త పరిశీలక సంఘంలో తెలంగాణాసభ్యులు ఆంధ్ర సభ్యులు ఉభయులను నియమిస్తున్నట్లు మంత్రి తెలిపారు. పరిశీలక సంఘం తప్పకుండా కొన్ని సూత్రాలు తీసుకు రావచ్చునని అపుడు

(మిగత 2 వ పేజీలో)

భార్యను హత్యచేసిన వైమానికోద్యోగి

ఢిల్లీ పోలీసులకు అప్పగింత

ఢిల్లీ, ఆగస్టు 2—భారత వైమానిక సైన్యంలో స్క్వాడ్రన్‌లీడర్‌గా ఉన్న ఎస్. జి. షియోరీ అను వ్యక్తి నిన్నరాత్రి తనభార్యను నిర్మలను తన నివాసం (కింగ్ ఎడ్వర్డు వెస్)లో నెత్తితో పొడిచి చంపినట్లు నేరారోపణపై ఢిల్లీ పోలీసులు నిర్బంధంలోకి తీసుకొన్నారు.

శ్రీమతి నిర్మలను వెంటనే ఢిల్లీ కంటోన్మెంటులోని సైనిక ఆసుపత్రికి చేర్చారుగాని ఆమె అక్కడే చనిపోయింది. షియోరీ స్వయంగా తనను వైమానికశాఖాధికారులకు అప్పగించుకొన్నాడు. వారు తరువాత ఢిల్లీ పోలీసులకు అప్పగించారు.

శ్రీమతి నిర్మల ఏ వాఙ్మూలం ఇచ్చేందుకు మొదటంటూ స్మృతిలేకుండానే ఉండిపోయిందని పోలీసు సూపరింటెండెంటు తెలిపారు. నిర్మల దేహాన్ని పోలీసువారు వశం చేసుకొన్నారు.

నేపాల్ పోలీసు కేంద్రం తిరుగుబాటు దారులవశం

జయనగర్ (బీహార్), ఆగస్టు 2—ఇక్కడకు సమీపంలో రౌతాహాట్ జిల్లా (నేపాల్)లో గల రఘునాద్‌పూర్‌లో పోలీసు కేంద్రాన్ని, కోశాగారాన్ని, రెవిన్యూ కార్యాలయాన్ని తిరుగుబాటుదారులు వశం చేసుకువ్వట్లు నేపాలీ కాంగ్రెస్ వర్గాల నుంచి ఇక్కడకు చేరిన సమాచారం వల్ల తెలిసింది. తిరుగుబాటు దార్లకు నేపాల్ సైనికులకు మూడు గంటలసేపు కాల్పుల యుద్ధం జరిగిన పిమ్మట పై కార్యాలయాలు తిరుగుబాటు దారుల వశమైనాయి. రఘునాద్‌పూర్ సమీప అరణ్యాలలో తిరుగుబాటుదారులకు రహస్య నివేశన స్థలాలు ఉన్నాయి. అక్కడనుంచే వారు కాల్పులు జరిపారు. పోలీసు కేంద్రంలోని ఆయుధాలను తుపాకి ముందులను వారు స్వాధీనం చేసుకున్నారు.

అనంతపురంజిల్లాలో భూమిశిస్తుమినహాయింపు

బకాయిల వసూళ్ళు వాయిదా: రాష్ట్ర ప్రభుత్వ ప్రకటన

(ఆంధ్రప్రభ ప్రతినిధి) హైదరాబాదు, ఆగస్టు 2—

అనంతపురం జిల్లాలో క్షామ పరిస్థితుల ఫలితంగా 1371 ఫసలీ, అంతకుముసుపు రెండు ఫసలీలలో 6 అణాలకు లోపుగా పంటలు పండిన మెట్ట భూము లన్నింటిపైన భూమి శిస్తు పూర్తిగా మినహాయిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఒక ప్రకటన చేసింది.

1371 ఫసలీలో మాత్రమే పంటలు దెబ్బతిని అంతకు ముసుపు రెండు ఫసలీలలో బాగా పండిన భూములలో 4 అణాలకు తక్కువగా పండిన భూములపై పూర్తి శిస్తు మినహాయింపు, 4 అణాలకు పైగా, 6 అణాలకు లోపుగా పంట పండిన భూములపై సగభాగం మినహాయింపులు మంజూరు చేశారు.

1371 ఫసలీకి సంబంధించినంతవరకూ రెవిన్యూ ఉద్యోగులు రైతుల నుంచి ఒక వేళ శిస్తు వసూలు చేసివుంటే పై ధనాన్ని రైతులకు తిరిగి చెల్లించకుండా రాబోవు శిస్తు జమల క్రిందికి సర్దుబాటు చేసుకోవటం జరుగుతుంది.

కళ్యాణదుర్గం, గుత్తి, హిందూపురం, పెనుగొండ, ఉరవకొండ, తాడిపత్రి, రాయదుర్గం తాలూకాలలో 6 అణాలకు లోపుగా మిరప పంట పండిన భూములపై ప్రత్యేక సుంకం పూర్తిగా మినహాయించారు.

భూమిశిస్తు, సర్‌చార్జి, తక్కావి ఋణాలు వాణిజ్య పంటలపై ప్రత్యేక సుంకాలు మొదలగు వాటిని గురించిన బకాయిలు యీ ఏడు చెల్లించవలసిన మొత్తాల వసూళ్ళు ఒక సంవత్సరం పాటు వాయిదా వేశారు. మిరప, పత్తి, వేరుశనగ పంటలపై సిల వాణిజ్య పన్నుల ప్రత్యేక సుంకాల వసూళ్లకు మాత్రం యీ ఉత్తర్వు వర్తించదు.

కదిరి, పెనుగొండ, హిందూపురం తాలూకాలలో క్షామం హెచ్చుగా కేసందువ తక్కావి ఋణాల బకాయిలను మాత్రం ఒక సంవత్సరం వాయిదా వేస్తూ యీ సంవత్సరానికి సంబంధించిన మొత్తాలను మాత్రం వసూలు చేస్తారు.

అబ్దుల్ ఖాసీకి 12 ఏండ్ల కఠినశిక్ష

హైదరాబాద్, ఆగస్టు 2—14 కన్నపు కోసీకేసు పూనుకొన్న అబ్దుల్‌ఖాసీ అనే ముద్దాయికి 8వ నగర మేజిస్ట్రేటు శ్రీమతి జయాదేవి 12 ఏండ్ల కఠినశిక్ష విధించారు.

హాంకాంగ్ అగ్ని ప్రమాదంలో 42 మంది మృతి

హాంగ్‌కాంగ్, ఆగస్టు 2—

చాలా కుటుంబాలు అద్దెకు ఉంటున్న ఒక నాలుగు అంతస్థుల మేడకు అగ్నిప్రమాదం సంభవించి నిన్న ఉదయం కౌలూన్ ప్రాంతంలో మొత్తం 42 మంది కాలి చనిపోయారని ఇక్కడి అగ్ని మాపక దళానికి చెందిన ఉద్యోగి తెలియజేశారు.

బాబూజీ ....



నాన్నా — నువ్వు నా హోంవర్కు చేసిపెట్టు - నేను నీ సైకిలు తుడుస్తాను.



కీళ్ల నొప్పులు, నడుమునొప్పులు కండరముల నొప్పులూ, అలసట మూలంగా కలిగే బాధలను, స్లోఆన్స్ లినిమెంట్ అనేమా గించండి. స్లోఆన్స్ మీ నొప్పిలను తక్షణం దూరంచేస్తుంది.
వార్నర్-లాంబర్ట్ ఫార్మస్యూటికల్ కంపెని
(పరిమితబాధ్యతతో యు.ఎస్.ఏ.లో స్థాపితము)
TEL.



ఆంధ్రప్రదేశ్ లోని అన్ని చోట్ల స్టాకిస్టులు కావలయును.

అప్పు తీసుకోండి
రు. 250/—నుంచి రు. 10,000/—
పెండ్లికి, వ్యాపారమునకు, ఇంటికి, కారుకు, స్కూటరు వగైరాలకు స్వంత పూచీపైన ఋణం తీసుకొనండి. సులభమైన నెలసరి వాయిదాలలో తీర్చవచ్చును. ప్రాస్పెక్టస్ ఉచితం. ఇంగ్లీషులోగాని, హిందీలోగాని వ్రాయండి.
KUBER FINANCE (P) LTD., (K-53) Amritsar-5.

ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ వర్క్సు శాఖ, నెల్లూరు
పనిపేరు: తిరుపతి వ్యవసాయ కళాశాలకు హాస్టలు బిల్డింగ్సు కట్టుట. తిరుపతి—చిత్తూరుజిల్లా.
సూపరింటెండింగు ఇంజనీరుగారి ఆఫీసులో 22—8—62 తేదిన పై పనికి యల్. యస్. ఫారములో సీల్డు టెండర్లు 'ఏ' క్లాసు కంట్రాక్టర్లనుండి తీసికొనబడును.
టెండరు డాక్యుమెంట్లు ఖరీదు: రూ. 10—20 నయాపైసలు.
టెండరు డాక్యుమెంట్లు కోరుటకు ఆఖరుతేదీ: 10—8—1962
టెండరు ధరావతు రుసుము 11,000—
మీర్ బషీరుద్దీన్ అహ్మెద్ఖాన్,
సూపరింటెండింగ్ ఇంజనీరు, నెల్లూరు సర్కిల్, నెల్లూరు.

శుభకృతునామ సంవత్సరం
శ్రావణ శుద్ధ తదియ
1962 ఆగస్టు 3, శుక్రవారం
శుద్ధ తదియ: రా. 9—6 గం. వరకు
పుబ్బ: రా. 4—2 గం. వరకు
వర్జ్యం: 0—25 ఘడియలకుపైగా

ఆంధ్రప్రభ
1962 ఆగస్టు 3, శుక్రవారం

పశ్చిమ ఇరియన్ పరిష్కారం

పశ్చిమ ఇరియన్ పరిపాలనాధికారాన్ని ఇండొనీషియా ప్రభుత్వానికి అప్పగించే విషయంలో హాలండ్, ఇండొనీషియాలమధ్య ప్రధానాంశాలపై సమాధానం కుదిరిందన్న వార్త ఇండొనీషియన్లకే కాక, ఆసియా ప్రజలందరకూ ఆనందదాయకం కాగలదు.

ప్రధానాంశాలపై ఇరు పక్షాలకు తాత్కాలిక సమాధానం కుదిరినా, యీ నెల పదిహేడవ తేదీకి గాని, ఒడంబడిక పూర్తి కాదట. ఒడంబడిక జరిగిన పిమ్మటనైనా రెండు సంవత్సరాల, అనంతరమే గాని పశ్చిమ ఇరియన్ పరిపాలన సంపూర్ణంగా ఇండొనీషియా వారి హస్తగతం కాబోదు.

ఇండియాలో మాజీ అమెరికన్ రాయబారిగా పనిచేసిన శ్రీ ఎల్స్వర్త్ బంకర్ లోగడ ఇరు పక్షాలవారికి సూచించిన రాజీ షరతుల ననుసరించి డచ్వారు అధికారంలో నుండి తొలగగానే మొదటి సంవత్సరంలో మిత్ర సమితి ప్రధాన కార్య దర్శిచే నియుక్తుడైన ఉద్యోగి పశ్చిమ ఇరియన్ పరిపాలనకు బాధ్యుడై ఉంటాడు. రెండవ సంవత్సరంలో సమితి ఉద్యోగులకు బదులు ఇండొనీసియన్లు అధికారం వహిస్తారు. రెండవ సంవత్సరాంతానికి గాని పరిపాలన యావత్తు ఇండొనీసియా పరంకాదు.

పై నుదహరించిన రాజీ విధానం ప్రకారం యీ ఆగస్టు నెలలో ఒడంబడిక పూర్తి అయినా, పశ్చిమ ఇరియన్పై యావదధికారం ఇండొనీషియన్ల హస్తగతం కావడానికి మరి రెండు సంవత్సరాలు గడిచేమాట వాస్తవమే. అంతేకాదు: పశ్చిమ ఇరియన్ ప్రజల ప్రత్యేక హక్కుల రక్షణకు, చివరకు వారి స్వయం నిర్ణయాధికారానికి సైతం ఇండొనీషియా అంగీకరించడం కూడా నిజమే అయినా, అందుకు ఎవ్వరూ విచారించ నక్కరలేదు.

పదహారు సంవత్సరాల నుంచి ఎంత ప్రయత్నించినా ముడివిడని సమస్య హాలండ్ ఇండొనీషియాల మధ్య యుద్ధ ప్రజ్వలనకు సహా దారితీసిన సమస్య, ఆసియా ఖండవాసులందరకూ తీవ్ర ఆవేదనను జనింపజేసిన సమస్య ఇప్పటికైనా యీ విధంగా పరిష్కారమైనందుకు తప్పక సంతోషించవలసిందే. ఈ దృష్టితో పరికించినప్పుడు, పశ్చిమ ఇరియన్ పరిపాలన పూర్తిగా తమ వశం కావడానికి ఇండొనీషియా మరి రెండేళ్ళు ఆగవలసి రావడం ఏమంత విశేషం కాదు.

అయినప్పటికీ, ఇండొనీషియా ఇట్టి సామరస్యాన్ని, సహనభావాన్ని కనుపర్చడం హర్షించదగిన విషయం. తమ దేశ స్వాతంత్ర్యంతో పాటే పశ్చిమ ఇరియన్ పరిపాలనాధికారం కూడా సహజంగా తమ హస్తగతం కావలసి ఉన్నా, సామ్రాజ్యతత్వ మొక్కటి తప్ప, పశ్చిమ ఇరియన్పై డచ్వారికి గలహక్కులను సమర్థించే ధర్మ సూత్రమేదీ లేకున్నా, మిత్ర సమితి సలహాకు బద్ధులై సంప్రదింపుల ద్వారా పరిష్కారానికి సిద్ధపడినందుకు ఇండొనీషియా పాలకులు అభినందనీయులు.

ఇట్టి శుభ పర్యవసానానికి సాయ పడినవారు ఇండియా మొదలైన ఆసియా దేశాలు మాత్రమేకాదు. అమెరికా కూడా ఎంతో తోడ్పడింది. ఇది అత్యంత ముదావహం. హాలండ్, ఇండొనీషియాలకు రాజీ ప్రతిపాదనలు చేసిన అమెరికన్ రాజ్యాంగవేత్త శ్రీ ఎల్స్వర్త్ బంకరేమి, సమాధాన పూర్వకమైన పరిష్కారానికి శక్తి వంచన లేకుండా పాటుబడిన ప్రెసిడెంటు కెన్నెడీ యేమి ప్రత్యేక ప్రశంసాపాత్రులు.

బహుశా, పశ్చిమ ఇరియన్ విషయంలో అమెరికన్ నాయకులు ఇట్టి సహేతుకమైన వైఖరిని ప్రదర్శించడంచేతనే డచ్ ప్రభుత్వం ఇంతటనైనా సమాధానానికి సుముఖతను కనపరించిందని చెప్పవచ్చు. ఎంతటి సామ్రాజ్య కాంక్షగల దేశమైనా చిరకాలం ప్రపంచాభిప్రాయాన్ని ధిక్కరించడం సాధ్యంకాదు గదా!

ఇండొనీషియా విదేశాంగ మంత్రి డాక్టర్ సుబాంద్రియో సూచించిన విధంగా ఆగస్టు పదిహేడవ తేదీని యీ సమస్యకు శాశ్వత పరిష్కారం కుదరగలదనీ, యీలోపల ఇరు పక్షాలలో ఎవరూకూడా సమాధానానికి భంగకరమైన వైఖరిని అవలంబించరనీ శాంతి కాముకులందరూ మనసారా ఆశిస్తారు.

పశ్చిమ ఇరియన్ జనాభా ఏడు లక్షలకు మించకున్నా, దేశ విస్తీర్ణం ఒక లక్ష అరవై వేల చదరపుమైళ్లు. అనేకమైన విలువగల ఖనిజాలకు అది నిలయమని ప్రతీతి. డచ్ వారి చేతులలో ఇంత కాలంగా ఏ మాత్రం అభివృద్ధి చెందక వెనుకబడిన పశ్చిమ ఇరియన్ చరిత్రలో నూతన ప్రకరణం ఇప్పుడే ప్రారంభమయింది. ఈ నూతన అధ్యాయం పశ్చిమ ఇరియన్ ఇండొనీషియాల శుభోదయానికి దారి తీయగలదని విశ్వసిస్తున్నాము.

శ్రీశైలం ప్రాజెక్టు

(1 వ పేజీ తరువాయి)

ప్రయోజనాలను గుర్తించి అంగీకరించవచ్చునని ముఖ్యమంత్రి అన్నారు.

ముఖ్యమంత్రి ఇంకా ఇట్లా వివరించారు: "రాష్ట్రంలో బొగ్గు కొరతవల్ల కొత్తగూడెంలో కానీ, రామగుండంలో కానీ థెర్మల్ విద్యుదుత్పత్తి కేంద్రాలు నెలకొల్పడం కష్టం. జలవిద్యుదుత్పత్తి కేంద్రాలను స్థాపించుకొనే అవకాశం కొద్ది రాష్ట్రాలకే ఉన్నది. ఈ కేంద్రాలలో శ్రీశైలం ఒకటి. కానీ దీని నిర్మాణం ఆలస్యంవుతుంది. అందుకని థెర్మల్ కేంద్రాన్నే స్థాపించాలని నిశ్చయించారు. ఇందుకు ప్రపంచ బ్యాంకునుంచి సహాయాన్ని సేకరించే ప్రయత్నాలు జరుగుతున్నాయి.

"శ్రీశైలం విద్యుత్ ప్రాజెక్టుకు మన ఆదనపు నీరు వాడుకొనడంలేదు. నాగార్జునసాగర్ నీరు చాలు. శ్రీశైలం ప్రాజెక్టును మన ప్రణాళికనుంచి తొలగించుకొనేది లేదు. ఈ ప్రాజెక్టు లేనిదే మనకు సాగదు. ఇది తెలంగాణాకే కాక రాయలసీమకు కూడా ప్రయోజనకరం. విద్యుచ్ఛక్తి కొరతవల్లనే మన రాష్ట్రంలో పరిశ్రమలు కూడా అభివృద్ధిలోకి రావడంలేదు."

"దేశానికి అంతకు ప్రయోజనకరమైన నాగార్జునసాగర్ ప్రాజెక్టును కొందరు తగు చర్యలు తీసుకొని ఈ ప్రాజెక్టుకు సత్వర నిర్మాణానికి సహాయం చేయాలి. ఈ బృహత్తర కార్యక్రమాన్ని చూచి అమెరికా ఇంజనీర్లు కూడా ఆశ్చర్యచకితులయినారు. ఆంధ్ర ఇంజనీర్లు ఎవరికీ తీసిపోయినవారుకారన్న గౌరవం మనకు దక్కినది."

"కేంద్ర సహాయ విషయంలోనూ ఆంధ్రకు అన్యాయం జరుగుతోంది. రాష్ట్రంలో కేంద్ర ప్రభుత్వపు భారీ పరిశ్రమ ఒక్కటీ లేకపోవడం శోచనీయం. విశాఖలో డీసెల్ ఇంజన్ల కర్మాగారం స్థాపిస్తామని ఆరేళ్లుగా అంటున్నారు. ఇంతవరకూ ఏమీలేదు. పొరుగురాష్ట్ర మద్రాసులో చాలా భారీ పరిశ్రమలు ఉన్నాయి. ఆంధ్రకు అన్యాయం జరుగకుండా పార్లమెంటు సభ్యులు శ్రద్ధాసక్తులతో కృషిచేయాలి. కేంద్రం ఒక్క చిన్నపాటి పనరుకు పంజాబు చేసినా దానికి డబ్బును తెచ్చుకొనేసరికే తలప్రాణం తోకకు వచ్చేట్లున్నది."

"రైల్వే సదుపాయాలలో కూడా ఇట్లాగే జరుగుతోంది. కాజీపేటనుంచి విశాఖకూ, నెల్లూరు—గూడూరుకు రైలు మార్గాలు నిర్మించడం చాలా అవసరం."

"రాయలసీమలో వరసగా కరువు కాటకాలు వస్తున్నాయి. అనంతపురం జిల్లా పరిస్థితి మరీ శోచనీయం రాష్ట్ర ప్రభుత్వం వీలయినంత సహాయం చేస్తున్నది. కానీ ఇది సరిఅయిన పరిష్కారమార్గం కాదు. ఎక్కువ పెట్టుబడితో శాశ్వత క్షామ నివారణ చర్యలు తీసుకోవాలి."

"దేశ సంరక్షణకు అన్ని రాష్ట్రాలు సహకరించడం అవసరమే. కానీ రాష్ట్రాలకు రక్షణ పరిశ్రమలు. కర్మాగారాల పంపిణీలో ఒక ప్రమాణం అంటూ కనుపించదు. ఆంధ్రకు సహాయం విషయంలో రక్షణశాఖ ఉపమంత్రి శ్రీ కొత్త రఘురామయ్య హామీ ఇచ్చారు."

కౌలుదారీ చట్టం

(1 వ పేజీ తరువాయి)

సభ్యులు తిరిగి చర్చించే అవకాశం ఉంటుందని అన్నారు.

నిస్సహాయ స్త్రీలకు వర్తించదు

మైనారిటీ దాటని విధవలు, ఇతర నిస్సహాయ స్త్రీలు స్వంతంగా భూమిని సాగుచేసుకోలేరు కాబట్టి వారికి ఈ చట్టం వర్తింప కూడదన్న సూచనను మంత్రి అంగీకరించారు. కాని స్వంత భూమి ఉన్న అందరు స్త్రీలకూ ఈ సదుపాయం చేయడానికి వీలులేదని లేనిపక్షంలో క్రమేణా ఆస్తులన్నీ స్త్రీల పేర్ల క్రిందకే వచ్చే ప్రమాదముందని మంత్రి చమత్కరించగా సభ్యులంతా మరొక సారి గొల్లున నవ్వారు.

సభ్యుల చర్చ

శ్రీ పరశురాము నాయుడు: భూస్వామికి రైతు చెల్లించే బాడుగను 25 శాతం నుంచి 50 శాతానికి పెంచాలి. భూమిపై చెల్లించే పన్ను పరిహారం కూడా కొంత పెంచాలి. రైతులు కౌలు పత్రాలు సంపాదించుకొవడానికై న్యాయవాదుల సహాయం కల్పించాలి.

శ్రీ సోమయాజులు: ప్రతి జిల్లాలో కొందరు న్యాయవాదులకు ఈ బాధ్యత అప్పచెప్పాలి.

ఆంధ్ర సభ్యులు: మొత్తం ఆదాయంలో 25 శాతం బాడుగ లెక్క కట్టడంలో చిక్కులు ఉన్నాయి.

మంత్రి: ఇంతవరకూ 50 శాతం బాడుగను ఏ విధంగా లెక్కకట్టుతున్నారో ఆట్లాగే.

శ్రీ సుబ్రహ్మణ్యం: ఈ బిల్లు భూస్వామికి వ్యతిరేకంగా ఉన్నది.

మంత్రి: లేదు. ప్రభుత్వం 'కౌలుదార్ల'ను 'యజమాను'లు చేస్తున్నది. అంతే. 'కౌలుదార్లు' అనే ప్రత్యేక వర్గాన్ని లేవదీయడానికి ప్రయత్నించడం లేదు. ఇందులో ఎవరూ ఎవరికీ వ్యతిరేకించ లేదు.

శ్రీ సుబ్రహ్మణ్యం: ప్రభుత్వాన్ని దారిద్ర్యాన్ని మాత్రమే పంచిపెట్టుతోంది.

మంత్రి: దరిద్ర దేశంలో దారిద్ర్య వికేంద్రీకరణ కూడా అవసరమే మరి. అన్ని దరిద్రాలు ఒకరివద్దే పేరుకొంటే ఎట్లా?

శ్రీ సుబ్రహ్మణ్యం: మంచి ఉద్దేశంతో అయితేనేం దోవతీసింది నరకానికేగా!

మంత్రి: నరకానికి అయితేనేం మంచి ఉద్దేశంతో ఆ మార్గాన్ని రూపొందించినపుడు 'సాంఘిక న్యాయం' సమకూరుతుంది. (సభలో హర్షధ్వానాలు)

విధవలు, మైనారిటీదాటనివారు, అనాధల భూముల సాగును గురించి నిర్ణయాలు చేసే బాధ్యతను కొంత ప్రభుత్వ ఆదనపు ఉద్యోగులను నియమించాలన్న సూచనను గురించి ప్రస్తావిస్తూ "ఆ ఉద్యోగులకు విధవలు, అవివాహిత స్త్రీలు, అనాధ స్త్రీలతో పొందును ఎందుకు ఇవ్వాలనుకొంటున్నారో తెలీదు" అని మంత్రి భావగర్భితంగా పలకడంతో సభ్యులు ఒక్కసారిగా నవ్వారు. "సగం ప్రభుత్వ సంబంధమైన ఉద్యోగులు కూడా ఈ హోదాకు అంగీకరించరని నా ఉద్దేశం" అని మంత్రి తిరిగి చమత్కరించడంతో సభ్యులంతా మరోసారి గొల్లున నవ్వారు.

ప్రభుత్వోద్యోగులకు కూడా ఈ చట్టం వర్తించకూడదన్న సూచనపై వ్యాఖ్యానిస్తూ "దీనితో నేను ఏకీభవించను. ప్రభుత్వోద్యోగులు 'విధవలా' కారు 'అనాథులూ' కారు. వారికి ప్రత్యేక రక్షణ అనవసరం" అని మంత్రి అన్నారు.

శ్రీ సోమయాజులు: బిల్లు 'న్యాయాన్నీ', 'అక్రమాన్నీ' గుర్తించినది కానీ 'యాజమాన్యాన్నీ' కాదు.

'కౌలుదారు' పదానికి నిర్వచనం స్పష్టంగా లేదన్న విమర్శను మంత్రి ఖండించారు.

రాజకీయ బాధితుల భూములకు ఈ బిల్లు వర్తించకూడదన్న సూచనపై వ్యాఖ్యానిస్తూ 'రాజకీయ బాధితులు 'దేశసేవ' చేసి, బహుమతిగా భూమిని తీసుకొన్నందుకు వారు దానిని అమ్ముకొనే హక్కు మాత్రం ఉంటుంది. తమను 'విధవలు', 'అనాథ'లతో జమ కట్టించుకొని తమ 'దేశసేవ'ను కలుషం చేసుకొవడానికి వారూ అంగీకరించారు" అని చమత్కారంగా జవాబివ్వడంతో సభ్యులు మళ్లీ నవ్వారు.

భూమి అమ్మకం! వివాదాల విచారణ

కౌలుదారు భూమిని మరొకరి పరం చేయడం కానీ, మరొకరికి అమ్మడం కానీ కూడదన్న సూచనలతో మంత్రి ఏకీభవించారు.

కౌలుదారీ బిల్లును గురించిన వివాదాలను విచారించే అధికారాన్ని పౌరన్యాయస్థానాలనుంచి రెవిన్యూ ఉద్యోగులకు బదిలీ చేశామని ప్రభుత్వాన్ని కొందరు విమర్శిస్తున్నారని కానీ ఈ బిల్లు రెవిన్యూ చట్టంలో విభాగమేనన్న విషయాన్ని విమర్శకులు గుర్తించాలని మంత్రి విజ్ఞప్తి చేశారు.

శ్రీ ఎ. ఎల్. నరసింహారావు: ఈ బిల్లు ధర్మాదాయ, దేవాదాయ భూములకు వర్తించడం లేదు. హైదరాబాదు కౌలుదారీ బిల్లు ఈ భూములకు కూడా వర్తించేది.

స్వతంత్రపార్టీ సభ్యుని విమర్శ

శ్రీ పరశురామనాయుడు (స్వ): స్వతంత్ర పార్టీ ఈ బిల్లును సిద్ధాంతరీత్యా అంగీకరించినది. కాని నిబంధనలనుబట్టి చూస్తే ఈ బిల్లుద్వారా రైతుకు కుడిచేత్తో ఇచ్చినదంతా ఎడంచేత్తో లాక్కున్నట్లుంది. భూమిలేనివారికి మంచి ఆశలే కల్పించారు. కాని పంచిపెట్టడానికి భూమిలేదు. ప్రభుత్వ పద్ధతి అయోమయంగా ఉంది. కాంగ్రెసువారు కమ్యూనిస్టు సిద్ధాంతాలను వ్యతిరేకిస్తున్నామంటారు. కానీ కమ్యూనిస్టు సిద్ధాంతాలనే అమలు జరుపుతున్నారు. కాంగ్రెసు 'అహింస'తో అయితే కమ్యూనిస్టులు 'దౌర్జన్యం'తో కమ్యూనిజాన్ని ప్రవేశపెట్టుతున్నారు.

ఒక కమ్యూనిస్టు సభ్యుడు: అబద్ధం! అనవసరంగా దూషిస్తున్నారు!!

శ్రీ నాయుడు: కాంగ్రెసు చెప్పేది ఒకటి. చేసేది పూర్తిగా వ్యతిరేకం.

అధ్యక్షుడు శ్రీ ఎం. హనుమంతరావు: మీరు ఏవైనా సూచనలు చేయదలుచుకుంటే చేయండి. (సభలో నవ్వులు)

శ్రీ నాయుడు: కౌలుదార్లకు ఇంకా ఎక్కువ శాతం మిగలాలి.

శ్రీ డి. గోవిందరాజులు: భూస్వాములు ఉద్యోగుల సహాయంతో కౌలుదార్లపై ఇప్పటికే అధికారం చెలాయిస్తూనే ఉన్నారు. హరిజనులు గిరిజనులు తమ భూములను వదులుకోవలసిన పరిస్థితి ఏర్పడుతున్నది. ప్రభుత్వం శ్రద్ధ తీసుకోవాలి.

శ్రీ బి. ఎస్. సుబ్రహ్మణ్యం: ఆంధ్రలో అమలు జరిపిన జమీందారీ రద్దు చట్ట ప్రయోజనాలను ప్రశంసించారు.

శ్రీమతి లక్ష్మీబాయమ్మ: స్వంత భూమి ఉన్న స్త్రీలు స్వంతంగా భూమిని సాగుచేసుకోలేరు. వారికి ఈ చట్టం వర్తించకూడదు.

శ్రీయుతులు కనకరాజు, ముసలయ్యవారు కూడా మాట్లాడారు.

రాష్ట్రపతి బెంగుళూరుప్రయాణం

హైదరాబాద్, ఆగస్టు 1—రాష్ట్రపతి డా. రాధాకృష్ణన్ నగరంలో 26 రోజులు గడిపిన అనంతరం రేపు గురువారం ఉదయం 7 గంటలకు బెంగుళూరు వెళ్లుతున్నారు. మైసూరు, మద్రాసు రాష్ట్రాలలో పర్యటనానంతరం ఆగస్టు 8 నాటికి రాష్ట్రపతి ఢిల్లీచేరు కొంటారు. మాజీ రాష్ట్రపతి డా. రాజేంద్రప్రసాద్ ఆచారం ప్రకారం డా. రాధాకృష్ణన్ కూడా ఏటా కొద్ది రోజులు దక్షిణాదిన హైదరాబాద్లో గడుపుతారు.

పంజాబ్ ధాన్యపు వ్యాపారుల కోర్కెలు

మంత్రుల పరిశీలన

చండీఘర్, ఆగస్టు 1—రాష్ట్రంలో ధాన్యపు వ్యాపారుల సమ్మె రెండవ రోజున నిన్న పంజాబ్ మంత్రుల యిష్టాగోష్ఠి సమావేశం జరిపి, పరిస్థితిని పరిశీలించారు.

ధాన్యపు వ్యాపారుల సంఘం అందజేసిన వినతి పత్రంలోని కోర్కెలను మంత్రుల ఉపసంఘం పరిశీలించినట్లు తెలుస్తున్నది.

ఈ కోర్కెలను ప్రభుత్వం సానుభూతితో పరిశీలించి నిజమని తోచినయెడల వ్యవసాయ మంత్రి మాస్టర్ గురుబంటు సింగ్ చెప్పారు.

తనకు అందిన వార్తల ప్రకారం సోమవారం రాష్ట్రం మొత్తం మీద 16 చోట్ల మాత్రం ధాన్యపు వ్యాపారం ఆగిపోయిందని తెలియజేశారు.

అంబాల ధాన్యపు వ్యాపారాలు కూడా సమ్మెలో చేరినట్లు వార్త వచ్చింది. రూపార్ వ్యాపార కేంద్రంలో పూర్తిగా హర్తాళ్ జరిగింది. అంబాలలో యితర వ్యాపారులు సానుభూతిగా హర్తాళ్ చేశారు.

అధికారుల ఉత్తర్వులతో ఆహారోత్పత్తి పెరగదు

రైతు తెల్వికితగ్గ అందుబాట్లు ఉండాలని కృష్ణమాచారి విమర్శ

ఢిల్లీ, ఆగస్టు 1— "ఉద్యోగులు ఢిల్లీలో కూర్చుని ఉత్తరువులూ, సర్క్యులర్లూ జారీ చేసినంత మాత్రాన దేశంలో వ్యవసాయోత్పత్తులు రెట్టింపు కాగలవనుకోటం అడియాస" అని పరిపాలనానుభవంలో పండి ముగ్గిన వృద్ధు శ్రీ వి. టి. కృష్ణమాచారి నేడు పంచాయతీ రాజ్య వార్షికోత్సవంలో అభివృద్ధి శాఖ అధికారులకు కుండ పగులగొట్టినట్లు నిర్మొగమోటంగా చెప్పారు.

"ప్రపంచంలో అందరికన్నా కూడా భారతీయ కర్షకుడు చాలా తెలివైనవాడు. మంచి విత్తులు, ఎరువులు, భూమి సారవంతం చేసే విధానాలు అతనికి అందుబాటులో ఉంచేటట్లు చేయాలే గాని, వాటిని ఉపయోగించు కోటంలో మన రైతు ఎంత మాత్రం వెనుక బడడు" అని శ్రీ కృష్ణమాచారి అన్నారు.

"వ్యవసాయం సత్వరాభివృద్ధి పొందాలన్న ఆదుర్దా దేశంలో సరిగా కలుగలేదనుకొంటే దానికి బాధ్యత రైతులపైనా, అనధికార వర్గాలపైనా ఎంతమాత్రం లేదు. తప్పంతా అధికారులలోనే ఉన్నది.

గ్రామీణ ఉత్పత్తి పెంపకం పథకాలు గ్రామ ప్రాతిపదికలో తయారు కావలసిన మూల అంశంలోనే వచ్చిన చిక్కంతా ఉన్నది. అసలు జనాభా పెరిగిపోతున్న ఈ దేశంలో వ్యవసాయోత్పత్తి ఆత్యవసరంగా వృద్ధి కావలసి ఉందన్న విషయం ముందు అధికారులు సరిగ్గా బుజువుగా అవగాహన చేసుకుంటే ఆ తర్వాత దానిని రైతుకు అందించవచ్చును" అని శ్రీ కృష్ణమాచారి అన్నారు.

అభివృద్ధి శాఖలో ఎక్స్టెన్షన్ ఉద్యోగాలు, ముఖ్యసేవికలు, గ్రామసేవికలు మొదలైన శ్రేణులలో సుశిక్షిత వ్యక్తులు చాల తక్కువగా ఉన్నందున ఆట్టివారి శిక్షణకై పంచాయతీ రాజ్య శిక్షణ కేంద్రాలను తగిన అనధికార వ్యక్తుల సహాయం ఉపయోగించవలసి ఉంటుందని నేటి సమావేశంలో సూచించారు.

కుటుంబ నియంత్రణ ప్రణాళికలలో స్త్రీ పురుషులను నిర్వీర్యులను చేసే పథకంలో కనీస లక్ష్యాలను నిర్ణయించు కోవాలని కోరారు.

ప్రయోజన విద్యా ప్రచారం, పంచాయతీ సమితులనే గ్రామ పరిశ్రమల నిర్వహణ, విద్యుదుత్పత్తిలో కొంత గ్రామీణ పరిశ్రమలకు కేటాయింపు, సంఘంలో బీదజాతుల సంక్షేమం కోసం పంచాయతీ నిధులలో కొంత ప్రత్యేకంగా కేటాయింపు మొదలైన విషయాలపై సూచనలు జరిగాయి.

సమావేశం సిఫారసుల నన్నింటినీ, శుక్రవారంనాడు ప్రధాని శ్రీ నెహ్రూ ప్రారంభించనున్న మంత్రుల సమావేశం క్షుణ్ణంగా చర్చిస్తారు.

మన శాసనసభ్యులు

ఆహార, వ్యవసాయ మంత్రి శ్రీ అద్దూరు బలరామరెడ్డి

వ్యవసాయానికి సంకేతం హలం. హలాయుధుడు బలరాముడు. శ్రీ బలరామరెడ్డి వ్యవసాయ మంత్రి కావడం ఎంతో సముచితం. తోడు మహోన్నత కృషి వారికి అనువంశికం. వ్యవసాయం చేసి ఫలసాయం తీసి, పంచి, మంచి పరిపాలించడం వారి సంప్రదాయం.

శ్రీ అద్దూరు బలరామరెడ్డి కాళహస్తి తాలూకా పోయనూరులో 1914 జూలై 19 వ తేదీని జన్మించారు. కాళహస్తి ఉన్నత పాఠశాలలోను, చిత్తూరులోను పాఠశాల విద్య ముగించ కొని, మద్రాసు ప్రెసిడెన్సీ కళాశాలలో ఇంటర్, అన్నామలై విశ్వవిద్యాలయంలో బి. యస్సి., చదివారు. చిన్నతనంనుంచి మహాభారత, భాగవత కావ్యామృత రసపానం చేసినవారు.

1942 లో 'క్విట్ ఇండియా' ఉద్యమంలో పాల్గొని ఒక సంవత్సరం రిమాండులో ఉన్నారు. అంతకుమించి కారాగారవాస క్లేశాలు పొందలేదు. 1949—'52 లో చిత్తూరు జిల్లాబోర్డు ఉపాధ్యక్షులయినారు. 1952 లో మద్రాసు (సంయుక్త) రాష్ట్ర అసెంబ్లీకి ఎన్నికయినారు. 1953 లో తమ సభ్యత్వానికి రాజీనామా యిచ్చి శ్రీ సంజీవరెడ్డి కాళహస్తినుంచి ఎన్నికకావటానికి కారకులైనారు. తరువాత రాజ్యసభకు ఎన్నికయినారు. 1959 నవంబరులో చిత్తూరు జిల్లాపరిషత్ అధ్యక్షులయినారు. 1962 వరకు ఆ పదవిని నిర్వహించారు. 1955 లో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులయినారు. '62 లో తిరిగి ఆంధ్ర శాసనసభకు కాళహస్తి నియోజకవర్గం నుంచి ఎన్నికై ఆహార వ్యవసాయ మంత్రిగా నియుక్తులయినారు.

తోటపని (హార్టికల్చర్) ఒకకళ, అందులో ఆరితేరినవారు శ్రీ రెడ్డి. వ్యవసాయ సమస్యలు క్షుణ్ణంగా తెలుసు. ఆహార సమృద్ధి సాధనకు వలసిన సూచనలు పదవపంపకంలో అనుభవజ్ఞానంతో చేయగలరట్లు.

వినయము భూషణమైన సహృదయ సమ్మతి మాటలోను, మనసులోను ఉన్న శ్రీ బలరామరెడ్డి పుణ్యసీమ అయిన చిత్తూరు మండలానికి ప్రతినిధి. సువర్ణముఖి పండిన పంట.

అడిగిన పుస్తక మియ్యని — విడిమేలపు దొరల గొల్చి విణుకుట

ఏలూరు, ఆగస్టు 2— పాఠ్యపుస్తకాలు లేక మాధ్యమిక పాఠశాలలు ప్రాథమిక పాఠశాలలు చాల బాధపడుతున్నవి. కొన్ని సమితులకు పాఠ్యపుస్తకాలు రాలేదు. కొన్ని సమితులకు వచ్చిన పాఠ్యపుస్తకాలు సరిపోలేదు.

విద్యార్థుల కోరు తీర్చ డానికి తలిదండ్రులు ఇతర సమితులకు వెళ్ళి అడిగినా, లాభంలేక పోతున్నది. పాఠ్య పుస్తకాల కొరతవల్ల కొన్ని పాఠశాలలలో పాఠాలు చెప్పడం మానుకొన్నారు. (మ. వి.)

భోపాల్లో పన్నుల వ్యతిరేక ప్రదర్శనలు

182 మంది అరెస్టు

భోపాల్, ఆగస్టు 1—పన్నులకు వ్యతిరేకంగా నిన్న ఇక్కడ శాసన సభా భవనం ఎదుట నిరసన ప్రదర్శనలు జరిపిన సందర్భంలో 182 మందిని అరెస్టు చేశారు. వీరిలో 51 మంది ప్రజాసోషలిస్టులు. మిగిలినవారు హిందూ మహాసభ స్వచ్ఛంద సేవకులు. అరెస్టు అయిన వారిలో పలుగురు శాసన సభ్యులు ఉన్నారు. అరెస్టు అయిన వారందరినీ మేజిస్ట్రేటు ఎదుట హాజరు పరచారు. వీరికి ఏడు రోజుల కారాగార శిక్ష విధించారు. హిందూమహాసభ తరపున ప్రదర్శనలు జరిపిన వారిలో ఏడుగురు పిల్లలు, ఒక స్త్రీ కూడా ఉన్నారు. వీరిని కోర్టు లేచేవరకు నిర్బంధంలో ఉంచారు.

పన్నులకు వ్యతిరేకంగా హిందూ మహాసభ నిన్న నగరంలో హర్తాళ్ నిర్వహించింది. దీనిఫలితంగా నగరంలో చెక్కు దుకాణాలను నిన్న మూసివేశారు.

చిత్తూరుజిల్లాలో రాజాజీ పర్యటన

చిత్తూరు, ఆగస్టు 2—స్వతంత్ర పార్టీ స్థాపకుడు శ్రీ సి. రాజగోపాలాచారి ఆగస్టు 17 నుంచి 20 వరకూ చిత్తూరు లోక్సభ నియోజకవర్గంలో పర్యటిస్తారు. చిత్తూరులో 17 న, పలమనేరు, పుంగనూరులలో 18 న, మదనపల్లిలో 19 న, కుప్పంలో 20 న ఉపన్యసిస్తారు.

త్రిపుర ప్రాంతీయ మండలి అధ్యక్షుని ఎన్నిక

ఆగర్తల, ఆగస్టు 2—శ్రీ ఎస్. ఎల్. సింగ్ (కాంగ్రెస్) నిన్న త్రిపుర ప్రాంతీయ మండలి అధ్యక్షుడుగా ఎన్నికైనారు. మండలి సభ్యులు అంతకుముందే ప్రమాణ స్వీకారం చేశారు.

ఆయిపోగానే బెల్ కొట్టేస్తా....

ఈనాటి ఎసెంబ్లీ సమావేశాలు చూడటానికి వెళ్లినప్పుడల్లా.. వెనుక స్పీకరు పదవి వహించిన స్వర్గీయ కాశేశ్వరరావుగారు జ్ఞాపకం వస్తూ వుంటారు.. సభను సమర్థతతోబాటు అనేక చలోక్తులతో నడుపుతూ వుండేవారు..

ఒకసారి వారు ఇంటిదగ్గర మాట్లాడుతూ కాబోలు అన్నారు: "నాకు చట్టం క్షుణ్ణంగా తెలుసు. తడుముకో అక్కరలేదు. బ్రిటిష్ ప్రొసీజరు బట్టీ పట్టా.. ఇంకెవరు మాట్లాడగలరు మనతో" అని. నిజానికి అంత క్షుణ్ణంగానూ వుండేవారాయన.

ఎసెంబ్లీలోనే వారొకసారి అన్నారు: "నేను స్పీకర్ని. మంత్రులందరూ నేను చెప్పినట్లు వినాలి.. కూచోమంటే కూచోవాలి. నుంచోమంటే నుంచోవాలి...అంతే" అని.

ఒకసారి 'టైం' విషయంలో వెనుకటి మంత్రివర్గంలో ఒక మంత్రిగారితో ఇలా ప్రసంగించారు:

"మీ స్పీచ్కి ఎంత టైం కావాలి?"

"గంటన్నర."

"ఇవ్వను."

"పోనీ, తక్కువైతే."

"ఇవ్వను..."

"పోనీ గంట పదిహేను నిమిషాలు."

"అంత వుండదు..."

"కనీసం గంట."

"ఆనరబుల్ మినిస్టర్ అడిగాడు గనుక సగం చేస్తున్నా.. అంటే 75 నిముషాలు... ఇక మొదలు ఆయిపోగానే బెల్ కొట్టేస్తా! అంతే" అని.

ఆరో జార్జి వచ్చినా అంతే....

క్రిందటి సంవత్సరం గగారిన్ హైదరాబాదు వచ్చినప్పుడు ఎసెంబ్లీ సమావేశం జరుగుతోంది. సాయంత్రం కూడా వుంది సెషన్. సభలోవారెవరో లేచి "సాయంత్రం గగారిన్ వస్తున్నాడు. ఎసెంబ్లీ ఆపుచేస్తారా?" అన్నారు.

"చెయ్యను. ఆరోజార్జి బ్రతికి వచ్చినా ఆపు చెయ్యను.. వీల్లేదు... అంతే" అన్నారు.

అసలు తమాషా ఏమంటే— సభవాయిదా వెయ్యడానికి విల్లేదన్న కాశేశ్వరరావుగారే గగారిన్ సన్మాన సభకు ముందుగా హాజరయ్యారు,—మరొకర్ని చెయిర్లో కూర్చోబెట్టి.

ఒకసారి కాశేశ్వరరావు విజయవాడ వచ్చారు. అక్కడనుంచి, మద్రాసు, బొంబాయి వెడతారనే వార్త పంపారు పత్రికలలో వెయ్యడానికి! ఆ సాయంత్రమే వారొక చిత్ర కళా ప్రదర్శనానికి ప్రారంభోత్సవం చేశారు. అక్కడికి మేమంతా వెళ్లాం.

వేదికపైకు వచ్చారు కాశేశ్వరరావుగారు. రాగానే ఎదురుగావున్న మేం కనిపించాం. సభ విషయం అలా వుంచి ముందుగా ఆయనగారిలా కేక పెట్టారు: "ఇదుగో! నేను బొంబాయి ఆదీ వెళ్లడంలా! నడుం నొప్పిపట్టింది కారులో వస్తుంటే.. చక్రం గోతులో పడింది. నడుం కలుక్కుమంది. డ్రైవరు క్రొత్తవాడు... అందుకని ప్రయాణం ఆపేశా.. అట్లా వాళ్లకు వ్రాసేశా!.. ఇంకోసారి వెడతాం.. మీరు వెయ్యకండి వెడుతున్నానని" అన్నారు.

మీ ఎడిటరు మంచివాడు

ఒక పత్రికా విలేఖరి ఆయనగారి దగ్గరకు వెళ్లి "నిన్న మీరు ఇచ్చిన వార్త పడింది యివ్వాళ పత్రికలో" అన్నాడట.

"అయితే వేశారన్నమాట" అన్నారట.

"ఆ! వెయ్యకేం చేస్తారు మీరు పంపితే?"

"ఫ్రంటు పేజా? లోపలి పేజీ!... తక్కువ"

"మా పత్రికలో ఫ్రంటు పేజా?"

వాళ్ళు లోపల వేశారు..."

"మీ పత్రికే మంచిది... ఎడిటర్ మంచివాడు... హెడ్డింగ్ సింగిల్ కాలమా? డబులా?"

"డబులే"..

"నే చెప్పలా! మీ ఎడిటరు చాలా మంచివాడు.. బాగానే వుంది" అన్నారు.

ఒకసారి వారి ఇంటికి వెడితే కూర్చోమని కుశల ప్రశ్నలన్నీ అడిగి, "నువ్వు షియాంగ్ కైషేక్ పెరుగుతున్నావా?" అన్నారు.

"తెలుసు" అన్నాం.

"వాడిపనిపట్టించా... పుర్నాయి... వాడి గతి అంతేకావాలి" అన్నారు..

"ఏం చేశారు?..."

"వాడికి శాస్తి చేసేశా..."

"ఎక్కడ కనపడ్డాడు? ఏం చేశారు?" అంటే.

"మీనా పుస్తకం వ్రాస్తున్నా.. అందులో వాడి బొమ్మ లేకుండా చేసేశా! దొంగ కుంక! ప్రభుత్వాన్ని పాడుచేసి పారిపోయాడు. వాణ్ణి గురించి ఒక్క పేజీ వ్రాశా.. ఎవడితో చెప్పుకుంటాడో చెప్పుకొనియ్యండి" అన్నారు.

"ఇంతా చేస్తే వాడిబొమ్మ వెయ్యడం మానేశారు. అంతేనా?" అంటే—

"అంతే వాడిగతి అంతే!... వాడొక్క ఫొటోగ్రాఫ్ లో పడివుండవలసిందే" అన్నారు.

పాపం, ఎవరన్నా చదువుకొంటారని

కొంచెం సేపైన తర్వాత, వ్రాస్తున్న కాగితాలు తీసి చూపించి, "ఈ పుస్తకం ఎందుకు వ్రాస్తున్నానో తెలుసా?" అన్నారు.

"తెలియదు! ఏదో మంచి పుద్దేశ్యంతోనే వ్రాస్తూవుంటారు బహుశః" అన్నాం.

"ఉద్దేశ్యం లేకేం వుంది, మంచి పుద్దేశ్యం వుంది..." అన్నారు చాలా సీరియస్గా.

"ఏమిటి?" అంటే...

"ఎందుకు వ్రాస్తున్నానో చెప్పనా!..ఎవరన్నా చదువుకొంటారని. పోనీ, పాపం చదువుకోనివ్వండి" అన్నా రాయన.

ఏదో పెద్ద పుద్దేశ్యం చెబుతారనుకొన్నాం... చివరకు "చదువుకోవడానికి" అని తేలిగ్గా చెప్పేశారు. పుస్తకాలు చదువుకోవడానిక్కాకపోతే తలక్రింద పెట్టుకోవడానికా? అనుకొన్నాం లోలోపల.

"మీరు ఫలానా సభకు విజయవాడ వస్తారనుకొన్నాం.. రాలేదేమంటి" అని అడిగితే..

"వచ్చాం. నందిగామదాకా వచ్చాం....వాన జోరైంది. ..వానలో విజయవాడకంటె హైదరాబాదే నయం అనుకొన్నాం నేనూ నాతోవున్న మంత్రి కలిసి.. అందుకని కారు వెనక్కి తిప్పాం. మూర్యాపేట దాటాం. వాన ఆగలే వెనక్కి రావడమే మంచి దనుకొన్నాం.. కానీ తిప్పమన్నాం... తిప్పాడు..

నాకు నిమోనియా రాలా?....

సూర్యాపేట చేరాం... చేరగానే ఆ తహసిల్దారుని వాళ్ళనీ పిలిపించాం. వచ్చారు. "ఈ రాత్రి ఇక్కడే వుంటాం అన్నాం". "సరే నన్నారు" వాళ్ళు. పాపం. ఉన్నాం...కొంచెం అన్నంతిన్నాం.. కాని తెల్లవారేసరికి నాతోవున్న మంత్రికి నిమోనియా వచ్చింది.. నాకు రాలా" అన్నారు.

ఆయనకు వచ్చిందని చెప్పి ఆపితే బాగానే వుండేది. అలా ఆపితే ఆ వాక్యంలో కాశేశ్వరరావుగారు కనిపించరు. 'నాకు రాలా' అనడంలోనే ఆయన వుంటారు.

ఒకసారి నలుగురు పత్రికా విలేఖరులు ఆయనగారిని చూడాలని వారింటికి వెళ్లారట. వాళ్ల నలుగురికీ నాలుగు బత్తాయి కాయలిచ్చి "తినండి. పలుచుకు తినండి" అన్నారట. వాళ్ళు ఒలుస్తున్నారట. అప్పుడు ఇంకో పత్రికా విలేఖరి పోటు జ్ఞాపకం వచ్చి—

"ఇప్పుడు వాడొస్తే ఏం చేస్తాడు?" అన్నారట.

"మాకు తెలియదండి" అన్నారట.

"ఏం చేస్తాడు! తెల్లముఖం వేస్తాడు. తెల్లముఖం వేస్తాడు" అన్నారట.

"ఎందువల్ల" అంటే.

"ఎందువల్లంటారేమిటి? వాడికి బత్తాయి కాయ ఎక్కడుంది? నాలుగే వున్నాయి.. ముందొచ్చిన వాళ్లకే అందాయి.. వాడికేం అందుతాయి?—మీరెవరన్నా పెడితే ఒక తొన పెట్టండి.. లేకపోతే లేదు. వాడి కర్మం! మనమేం చేస్తాం?" అన్నారట.

నేను పదింటికే తినివచ్చా....

ఎసెంబ్లీలో ఒకసారి ఏదో విషయంమీద చర్చ జరుగుతోందట... పన్నెండు గంటలు దాటిందట. అప్పుడు కాశేశ్వరరావుగారు "ఇది ఒంటిగంట దాటేలాగావుంది.. ఆనరబుల్ మెంబర్లకు ఆకలి అవుతున్నదంటే ఆపేద్దాం. లేదా కంటిన్యూ చేద్దాం" అన్నారట.

కొందరు ఆపుదామన్నారట. కొందరు కంటిన్యూ చేద్దామన్నారు. చివరికి కంటిన్యూ చేద్దామన్నవాళ్ళ సంఖ్యే ఎక్కువైంది. అప్పుడు కాశేశ్వరరావుగారు "సరే అలాగే చేద్దాం. మీకు ఆకలవుతుంటేమోనని చెప్పా... నేను పది గంటలకే భోంచేసి వచ్చా" అన్నారుట.

—రావూరు.

రేడియో

(శనివారం, ఆగస్టు 4)

తెలుగులో వార్తలు :
ఉదయం 7; మధ్యాహ్నం 1-50
సాయంత్రం 7 గం

ఇంగ్లీషులో వార్తలు :
ఉదయం 8; మధ్యాహ్నం 1-30;
సాయంత్రం 9 గం.

హైదరాబాద్ (ఎ)

405.4 మీటర్లలో ఉదయం: 6—30 సుప్రభాత్, 6—35 భక్తిరంజని (విజయవాడ నుండి రిలే), 6—55 కార్యక్రమ వివరణ, 7—00 తె. వా. 7—15 సంగీత శిక్షణ (విజయవాడనుండి రిలే), 8—00 ఆం.వా. 8—15 హిం. వా. 8—30 బృందగానము. మధ్యాహ్నం: 11—40 మాధ్యమిక పాఠశాలలకు (విజయవాడనుండి రిలే), 12—10 మాధ్యమిక పాఠశాలలకు (ఉర్దూ), 12—30 కార్మికుల కార్యక్రమం, 1—00 వనితా వాణి (విజయవాడనుండి రిలే), 1—30 రేడియో కళాశాల (విజయవాడనుండి రిలే), 1—50 తె. వా. 2—10 ఉ. వా. 2—30 వాతావరణ సూచన. 3—30 బాలానందము పిల్లల కార్యక్రమం, సాయంత్రం: 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—15 ఇవరన్ ఉర్దూలో కార్యక్రమం, 7—00 తె.వా. 7—15 హిందీలో కార్యక్రమం, 7—25 శ్రోతల ఉత్తరాలకు జవాబులు (హిందీ), 7—30 ప్రసంగం (విజయవాడనుండి రిలే), 7—40 ప్రాదేశిక్ సుగం సంగీత్, 8—00 ప్రసంగం డా. రహీముద్దీన్ కమల్ (ఉర్దూ), 8—10 విరామ సంగీతం, 8—25 విరామ సంగీతం, 8—40 విరామ సంగీతం, 8—45 చెప్పుకోతగ్గ వార్తలు వార్తా సమీక్ష, 9—00 ఆం.వా. 9—15 ఉ. వా. 9—30 అఖిలభారత సంగీత కార్యక్రమం, దినకర్ కైకిని: గాత్రం దేవేంద్ర మర్డేశ్వర్: వేణువు (ఢిల్లీనుండి రిలే), 11—00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్ (బి)

60.12 మీటర్లలో మధ్యాహ్నం: 12—10 మారెళ్ల కేశవరావు: వయొలిన్, 2—00 షేక్ హుస్సేన్ సాహెబ్: క్లారినెట్, 2—30 వాతావరణ సూచన. సాయంత్రం: 6—15 గ్రామస్థుల కార్యక్రమం, 7—00 తె. వా. 7—15 గ్రామస్థులకార్యక్రమం, 8—00 వాద్యబృందం, 9—15 బహురూప దర్శనం రూపకము రచన: దేవులపల్లి కృష్ణశాస్త్రి, 11—00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ :

357.1 మీటర్లలో ఉదయం: 6—30 శుభోదయం 6—35 భక్తిరంజని: దేవిమూర్తి. 6—55 ప్రసార తరంగిణి, 7—00 తె. వా. 7—15 సంగీత శిక్షణ 7—30 ఎస్. ముత్తు మీనాక్షి, 8—00 ఆం. వా. 8—15 హిం.వా. మధ్యాహ్నం: 11—30 లలితసంగీతం, 11—40 మాధ్యమిక పాఠశాలలకు 12—10 మోతె వేదకుమారి, 12—30 కార్మికుల కార్యక్రమం (హైదరాబాద్ నుండి రిలే), 1—00 వనితా వాణి స్త్రీల కార్యక్రమము, 1—30 రేడియో కళాశాల విశ్వవిద్యాలయాలకు 1—50 తె. వా. 2—00 హొమ్మరిల్లు, పిల్లల కార్యక్రమం, 3—00 వాతావరణ సూచన, సాయంత్రం: 6—00 స్థానికప్రకటనలు, 6—05 ప్రాం.వా. 6—15 గ్రామస్థుల కార్యక్రమం, 7—00 తె. వా. 7—15 గ్రామస్థుల కార్యక్రమం, 7—30 హిందీ సాహిత్యపరిచయం: గోపాలశరణ్ సిన్హా రచనలు ప్రసంగము, కె. రాజశేషగిరిరావు, 7—40 ఫిల్మ్ సంగీతం, 8—00 ఎస్. ముత్తులక్ష్మి, 8—40 ఎస్. రాజేశ్వరరావు, 8—45 హైదరాబాద్ వలె, 9—00 ఆం. వా. 9—15 వాటిక (హైదరాబాద్ నుండి రిలే), 9—30 అఖిల భారత సంగీత కార్యక్రమం దినకర్ కైకిని: గాత్రం దేవేంద్రమర్డేశ్వర్: వేణువు (ఢిల్లీనుండి రిలే), 11—00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మద్రాసు (ఎ)

416.7 మీటర్లలో ఉదయం: 6—45 మంగళగానం, 7—00 వాద్యగోష్ఠి, 7—30 చెంబై వైద్యనాథ భాగవతర్, 8—00 మధుర గీతం. మధ్యాహ్నం: 1—00 కదంబం, 1—30 గానమంజరి, 1—40 హిం. వా. 1—50 గీతమంజరి, 2—10 వయొలిన్ యుగళం: విలయ విద్వాంసులు 2—30 రంగనాయకీ వరదరాజన్, 3—00 వాతావరణ సూచన. సాయంత్రం: 5—30 టి. ఎస్. వాసుదేవన్, 7—30 మధి కొండన్ ఆర్. వి. రాజేశ్వరి, 8—00 ఎస్. సీత, 8—40 వాద్య సంగీతం, 8—45 వాద్య గోష్ఠి, 9—00 ద్వారం వెంకటస్వామినాయుడు వయొలిన్, 9—30 అఖిలభారత సంగీత కార్యక్రమం, దినకర్ కైకిని: గాత్రం, దేవేంద్రమర్డేశ్వర్: వేణువు (ఢిల్లీనుండి రిలే), 11—00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మద్రాసు (బి)

211.3 మీటర్లలో: ఉదయం 7—00 తె. వా. 7—15 సుప్రభాతం సంస్కృత కార్యక్రమం, 8—00 ఆం. వా మధ్యాహ్నం: 1—30 ఆం. వా. 1—40 గీతమంజరి, 1—50 తె. వా. 2—00 మధురగీతం, సాయంత్రం: 5—30 పాశ్చాత్య సంగీతం, 5—50 స్థానిక ప్రకటనలు, వాణిజ్య వార్తలు (ఆంగ్ల), 6—00 ఆం.వా. 6—20 వి. ఎస్. గణపతి: క్లారినెట్, 7—00 తె. వా. 7—15 సంగీత మాల, 8—30 వల్లియూర్ గురుమూర్తి, 9—00 ఆం. వా. 9—25 వాద్య సంగీతం, 9—30 పాశ్చాత్య సంగీతం, 11—00 ప్రసార సమాప్తి.

మద్రాసు (సి)

193.5 మీటర్లలో: వివిధ భారతి (రిలే).

వెల్లూరులో వస్త్రాల కర్మాగారం

వెల్లూరు, ఆగస్టు 1— వెల్లూరు పట్టణంలో త్వరలో 12 వేల కదురులతో సహకార వస్త్రాల మిల్లును స్థాపించ నున్నారు. సహకార సంఘాల రిజిస్ట్రార్ శ్రీ బాలసుందరం నిన్న ఇక్కడ సహకార బ్యాంకుల సమావేశంలో ఈ విషయం తెలియజేశారు.

'గోవాలో శీఘ్రంగా అభివృద్ధి సాధించాలి'

శ్రీ సంజీవయ్య హెచ్చరిక

పాంజిం, ఆగస్టు 1—

గోవా ఇప్పుడు మాతృదేశంలో విలీనం అయిపోయింది కనుక, ఈ ప్రాంతం కూడా త్వరగా అభివృద్ధిచెంది, మిగతా దేశంతో సమాన స్థాయిని అందుకోవాలనీ, ఇందుకోసం కృషి చేయడం మన అందరి విధ్యుక్త ధర్మమనీ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ సంజీవయ్య అన్నారు.

ఇక్కడకు 20 మైళ్ల దూరంలో గల బిచోలింలో నిన్న జరిగిన బహిరంగ సభలో ప్రసంగిస్తూ వారు పై విధంగా అన్నారు.

గోవాకు విముక్తి లభించిన తర్వాత ఇక్కడి ప్రజలలో నూతనోత్సాహం, ఆనందం తాండవిస్తున్నాయని వారు అన్నారు. గోవాకు విముక్తి కోసం ప్రాణాలు అర్పించిన స్వాతంత్ర్య వీరులకు శ్రీ సంజీవయ్య శ్రద్ధాంజలి ఘటించారు.

ఘన స్వాగతం

శ్రీ సంజీవయ్య నిన్న అంతా వివిధ కార్యక్రమాలలో పాల్గొన్నారు. పెక్కు ప్రదేశాలలో వారికి సంప్రదాయానుగుణంగా హారతి యిచ్చి స్వాగతం చెప్పారు. కొన్ని గ్రామాలలో స్త్రీలు శ్రీ సంజీవయ్యకు నుదుట కుంకుమ దిద్దారు.

శ్రీ సంజీవయ్య బిచోలిం పట్టణానికి చేరగానే "సంజీవయ్యే జిందాబాద్", "కాంగ్రెసు పార్టీ" అంటూ ప్రజలు హర్షధ్వానాలు చేశారు. "గోవాను మహారాష్ట్రంతో విలీనం చేయాలి." అని వ్రాసిన అట్ట ముక్కలను పట్టుకొని కొందరు పూరేగింపుగా వచ్చి స్వాగతం చెప్పారు. కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ కె. కె. షా కూడా శ్రీ సంజీవయ్య వెంట ఉన్నారు.

బిచోలింలోనూ, తర్వాత మాపుసాలోనూ శ్రీ షా ప్రసంగిస్తూ ఉండగా కొందరు ప్రజలు గోవాను మహారాష్ట్రంలో విలీనం చేయాలని నినాదాలు చేశారు. గోవా భవిష్యత్తును ప్రజలు తమ అభిప్రాయాలు స్పష్టంగా వ్యక్తం చేసుకొనేందుకు తగిన అవకాశం తప్పక ఉంటుందని శ్రీ షా హామీ యిచ్చారు. గోవా ప్రజలు తమభవిష్యత్తును తామే స్వేచ్ఛగా నిర్ణయించుకో వచ్చుననీ, వారికి ఇష్టంలేనిదానిని బలవంతంగా వారిపై విధించరనీ ఆయన చెప్పారు.

గోవా భవిష్యత్తు నిర్ణయంలో పార్టీ రాజకీయాలు వుండవు

విలీనం విషయంలో కాంగ్రెసు పార్టీ గోవా ప్రజలపై ఎటువంటి వత్తిడులుతీసుకురాదనీ, గోవా భవిష్యత్తును నిర్ణయించడంలో పార్టీ రాజకీయాలకు తావు యివ్వరనీ శ్రీ షా చెప్పారు. గోవా ప్రజలు, ఇక్కడి కాంగ్రెసు వారు కూడా తమ అభిప్రాయాలు స్వేచ్ఛగా వ్యక్తంచేసి, రెండు సంవత్సరాలలో ఈ ప్రాంతం భవిష్యత్తును నిర్ణయించుకో వచ్చునని వారు అన్నారు. ప్రస్తుతానికి ఈ విషయాన్ని మరచిపోయి ప్రజలు కొత్తగా సంపాదించుకొన్న స్వాతంత్ర్యాన్ని పరిరక్షించుకొనవలసిన తమబాధ్యతను గుర్తించాలని వారు విజ్ఞప్తి చేశారు. చిన్న చిన్న తగాదాలలో తలలు దూర్చుకుంటే వివేకాలు అయిను తీసుకుంటాయని కూడా వారు హెచ్చరించారు.

'నిస్వార్థంగా కృషి చేసేవారు కావాలి'

శ్రీ సంజీవయ్య ఇలా ప్రసంగించారు: "ప్రజల సౌభాగ్యంకోసం స్వార్థరహితంగా, చిత్తశుద్ధితో కృషిచేసే వ్యక్తులు ఈ నాడు ఎంతో అవసరం. మనం అందరం సమైక్యంగా లేనిదే, కష్టించి కృషిచేయనిదే, దేశ పునర్నిర్మాణ లక్ష్యంపై ఏకాగ్రమైన శ్రద్ధ వహించనిదే ఏ విధమైన అభివృద్ధినిగానీ మనంసాధించలేము. దేశ ప్రజలందరికీ సమాన హక్కులు వుండాలనీ, ప్రజలందరికీ సమానావకాశాలు కల్పించాలనీ కాంగ్రెసు వాంఛిస్తున్నది. నేను అస్పృశ్యుడినైనప్పటికీ దేశమంతటిలోనూ పెద్దదైన జాతీయ సంస్థకు అధ్యక్షునిగా నన్ను ఎన్నుకొన్నారు. సర్వ సమత్వంలో కాంగ్రెసుకు గల విశ్వాసానికి ఇది తార్కాణం.

"స్వార్థపరులు, దురాలోచనాపరులు రెచ్చగొట్టే ప్రాంతీయ, కుల, మత తత్వాలకు ప్రజలు లోను కారాదని నేను విజ్ఞప్తి చేస్తున్నాను. ఇటువంటి సంకుచిత తత్వాలన్నింటికి అతీతంగా, దేశాభివృద్ధికోసం ప్రజలంతా చేయిచేయి కలిపి కృషి చేయాలని నేను కోరుతున్నాను." ఇక్కడకు పది మైళ్ల దూరంలో గల మాపుసాలో శ్రీ సంజీవయ్యకు అఖండ స్వాగత మిచ్చారు. ఒక చోట కొన్ని వందల మంది ప్రజలు గుంపుగా వచ్చి వారి కారును చుట్టుముట్టి ఆయనకు, శ్రీ షాకు పూలమాలలు వేశారు.

మాపుసా బహిరంగ సభలో ప్రసంగిస్తూ, భారతదేశానికి రాజకీయ స్వాతంత్ర్యాన్ని తెచ్చిన కాంగ్రెసు సంస్థ యిప్పుడు దేశానికి ఆర్థిక స్వాతంత్ర్యాన్ని సాధించడానికి కృషిచేస్తున్నదనీ, ఈ ఉద్యమాన్ని గోవా, డయ్యు, డామన్‌లకు కూడా విస్తరింపజేయాలని శ్రీ సంజీవయ్య అన్నారు. దేశమంతటిలోకీ కాంగ్రెసు పెద్ద రాజకీయసంస్థ అనీ, ప్రజల గౌరవాభిమానాలను చూరగొన్న సంస్థ గనుక యింకా పెక్కు సంవత్సరాల వరకు కాంగ్రెసే అధికారంలో వుండగలదనీ, కేవలం నినాదాలతో పనిజరిపే ఇతర రాజకీయ పక్షాలు ఏవీ కూడా ఈ స్థాయిని సాధించ జాలవనీ వారు అన్నారు.

శ్రీ షా ప్రసంగిస్తూ గోవాలో త్వరలోనే కాంగ్రెసు పార్టీ ఎన్నికలు జరగవచ్చుననీ, పార్టీలో ప్రజా ప్రాతినిధ్యం వుండాలన్న గోవా ప్రజల అభీష్టం దీనివల్ల నెరవేర గలదని ఆశిస్తున్నానని అన్నారు.

తర్వాత శ్రీ సంజీవయ్య మాపుసాలోనూ, వాస్కోడగామాలోనూ బహిరంగ సభలలో ప్రసంగించారు. మార్గోవాలో "రామి" అనే జానపద సంగీతంతో, మేళతాళాలతో శ్రీ సంజీవయ్యను పూరేగించారు.

మోటార్ల ఊరేగింపులో రెండెడ్ల బండి

మాపుసాలో శ్రీ సంజీవయ్యను సభా వేదిక వద్దకు పూరేగింపుతో తీసుకు వెళుతూ ఉండగా వారి కారుల వరుసలో పొరపాటుగా దారిన పోతున్న ఒక ఎడ్ల బండి కూడా కలిసిపోయింది. కాంగ్రెసు పార్టీకి చిహ్నమైన రెండు ఎడ్ల బండి కాంగ్రెసు అధ్యక్షుని పూరేగింపులో కలవడం తమాషాగా ఉందని పార్టీ కార్యకర్తలందరూ అనుకున్నారు.

రాళ్లు రువ్వడంవల్ల పోలీసులకు దెబ్బలు

అహమ్మదాబాద్‌లో సంఘటన

అహమ్మదాబాద్, ఆగస్టు 1— మంగళవారం రాత్రి నగరంలోని షాహపూర్ పోలీసు చౌకీపై జనసమూహం రాళ్ళు రువ్వడం వల్ల ముగ్గురు పోలీసులకు గాయాలు తగిలినట్లు తెలుస్తున్నది.

జూలై 30 తేది అధిక ధరల నిరసన ప్రదర్శన సందర్భంగా ఒక స్థానిక బ్యాంకువద్ద రాళ్ళు రువ్విన సంఘటనలను గూర్చి తెలుసుకొనే నిమిత్తం పోలీసులు ఈ చౌకీ వాడ్లల్లోని ఒక వ్యక్తిని తీసుకొని వచ్చారట.

మాతన మహాగుజరాత్ జనతా పరిషత్ నాయకులు కొందరు చౌకికి వెళ్ళిన పిదప, ఆ వ్యక్తిని కొన్ని ప్రశ్నలు అడిగి పంపివేశారు. తర్వాత అర్ధరాత్రి వేళలో జనసమూహం చేరి పోలీసు చౌకీపై రాళ్ళు రువ్వారు. అదనపు పోలీసు బలం వచ్చిన మీదట వారు చెదరిపోయారు. జనసమూహం నుండి పోలీసులు యిద్దరిని నిర్బంధించినట్లు తెలుస్తున్నది.

భారతీయ వ్యాపారులకు శ్రీ మసాని సలహాలు

అహమ్మదాబాద్, ఆగస్టు 1— వ్యాపార సంస్థల నిర్వాహకులపై మోపబడు దుష్ప్రవర్తన అవినీతి ఆరోపణలను గూర్చి దర్యాప్తు చేసేందుకు [illegible] పద్ధతిలో ఒక అనధికార సంస్థను నెలకొల్పాలని స్వతంత్ర పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ యం. ఆర్. మసానీ నిన్న భారతదేశంలోని వ్యాపార పారిశ్రామిక నాయకులకు సూచించారు.

వ్యాపారం—ప్రజా బాధ్యత అనే విషయంపై శ్రీ మసానీ రోటరీ క్లబ్బులో మాట్లాడుతూ భారతదేశంలో గొప్ప వ్యాపారులను గూర్చి ప్రజలు కల్పించుకొన్న భావం ఆకర్షణీయంగా లేదని అన్నారు. కాబట్టి భారత వ్యాపారులు మొట్ట మొదట తమ వ్యవహారాలను సరిదిద్దుకోవాలని కోరారు.

గాంధీజీ పూహించిన ధర్మకర్తృత్వ పద్ధతిని పచ్చి వ్యాపారుల ముందు ఉంచేందుకు శ్రీ జయప్రకాశ్ నారాయణలాంటి వారు చేస్తున్న ప్రయత్నాలను, పారిశ్రామికులకు వ్యాపారులకు ప్రవర్తనా నియమావళిని ప్రచురించిన స్వేచ్ఛా వ్యాపార సంస్థను శ్రీ మసాని ప్రశంసించారు.

[illegible] పొందిన ఆశయాలను ప్రతిబింబించే రాజకీయ పార్టీలలో చేరే విషయంలో భారత వ్యాపారులు జపాన్ బ్రిటన్ అమెరికా వ్యాపారులను అనుసరించాలని విజ్ఞప్తి చేశారు.

అల్జీర్స్ నగరానికి శ్రీ బౌదియాఫ్ రాక

అల్జీర్స్, ఆగస్టు 1—నిన్న రాత్రి సెతిఫ్ ప్రాంతంలో శ్రీ బెన్‌బెల్లా అనుకూల సైనికులచే విడుదల చేయబడిన అల్జీరియా ఉపప్రధాని శ్రీ మహమ్మద్ బౌదియాఫ్ ఈ రోజు ఉదయం ఇక్కడికి తిరిగి వచ్చారు. అల్జీరియా సైనిక వ్యవహారాల మంత్రి శ్రీ రాబా బితాత్ వీరికి తోడుగా వచ్చారు.

శ్రీ బౌదియాఫ్ నేడు ఇక్కడ శ్రీ బెన్‌బెల్లా అంతరంగిక సలహాదారుడైన శ్రీ మహమ్మద్ ఖాదర్‌ను కలుసుకొని సంప్రదింపులు జరుపుతారు. దానికి పూర్వం తన సహచరుడైన ఇంకొక ఉప ప్రధాని శ్రీ బెల్ కాశెం క్రీము కలుసుకొనవలసి ఉంది.

నేడు ఇక్కడ శ్రీ బౌదియాఫ్, శ్రీ ఖాదర్‌లు అల్జీరియా నాయకత్వం తగాదాను అంతమొందించి, శ్రీ బెన్‌బెల్లాచే నియమింపబడిన ఏడుగురు సభ్యుల రాజకీయ అధిష్ఠాన వర్గాన్ని అల్జీర్స్ నగరంలో నెలకొల్పడానికి వీలు కలిగించే ఒక పరిష్కార మార్గాన్ని గురించి చర్చిస్తారని తెలుస్తోంది.

రాష్ట్రాలపై భారీ ఎత్తున మిడుతల దండయాత్ర

మరొక వంద దండులు రాగల సూచన

ఢిల్లీ, ఆగస్టు 1—దేశంలోని ఆరు రాష్ట్రాలు ఇప్పుడు మిడతలతో భీషణ యుద్ధం సాగిస్తున్నాయి. వివిధ ప్రాంతాలలో మొత్తం 35 దండులు స్వైరవిహారం చేస్తున్నాయి. రాగల కొద్దిరోజులలో తూర్పుదిశనుంచి, పాకిస్తాన్ నుంచి సుమారు వంద మిడతల దండులు భారతదేశం దండయాత్ర చేయగలవని కేంద్ర వ్యవసాయశాఖలో మంత్రి శ్రీ రామ్‌సుభాగ్‌సింగ్ లూధియానాలో తెలియజేశారు.

రాజస్థాన్, మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్, జమ్మూ, కాశ్మీర్ రాష్ట్రాలలో మిడతల సంహారానికై హెలికాప్టర్లనుంచి మందులు చల్లుతున్నారు. మిడతల బెడద అన్ని రాష్ట్రాలకంటె రాజస్థాన్‌కు ఎక్కువగా వుంది. మిడతల సంహారానికై పంజాబ్‌కు ఒక హెలికాప్టర్‌ను అందజేస్తున్నారు.

ఢిల్లీలోనూ, పరిసర ప్రాంతాలలోనూ ఇటీవలి సంవత్సరాలలో ఎప్పుడూ కనీవినీ ఎరుగనంత తీవ్రంగా మిడతలు దండయాత్ర సాగించాయి. ఈ దండయాత్ర క్రిందటి గురువారంనాడు జరిగింది. నిన్న మరొక దండు మెహరౌలీ ప్రాంతంపై దాడిచేసింది. ఈ దండు వైశాల్యం సుమారు ఒక చదరపు మైలు వుంది. ఈ ఏడాది ఢిల్లీ, పరిసర ప్రాంతాలపై దాడి చేసిన ఎనిమిదవ దండు ఇది. నజాఫ్‌ఘర్, షాదారా, మెహరౌలీ, అలీపూర్ బ్లాకులలో సుమారు 100 చదరపు మైళ్ళ మేర ఈ మిడతలు వాలాయి. ఢిల్లీ కేంద్ర పాలిత ప్రాంతంలో నిన్నటివరకు 106 గ్రామాలు మిడతల దాడికి గురియైనాయి. 15 గ్రామాలుమాత్రం క్షేమంగా వున్నాయి. ఈ 15 గ్రామాలలోనూ గొల్లభామ పురుగులు గుడ్లు పెట్టాయి.

ఉత్తరప్రదేశ్‌లోని 9 జిల్లాలపై అనేక మిడతల దండులు వాలివేసి క్షేత్రాలలో గుడ్లు పెట్టాయని అక్కడనుంచి వార్త తెలియజేసింది. ఈ దండులలో కొన్ని చాలా పెద్దవి—దాదాపు 100 చదరపు మైళ్ళ వైశాల్యం గలవి—వున్నవి. వేలకొలది ఎకరాల భూమి మిడతల గుడ్లతో నిండివుంది.

పంజాబ్‌లో సోమవారంనాడు సాయంత్రం ఆరు గ్రామాలపై ఒక పెద్ద గొల్లభామల దండు దాడిచేసింది. ఈ దండు ఒక మైలు పొడుగు వుంది. రైతులు శాయశక్తులా వాటిని సంహరించారు.

పంజాబ్‌లోని 11 జిల్లాలకు మిడతల తాకిడి తగిలింది. మొహెందర్‌ఘర్, రోహ్‌టక్, కర్నాల్ జిల్లాలలో పంటలు మరీ ఎక్కువగా పాడైపోయాయి. కపూర్థల జిల్లాలో 7 చదరపు మైళ్ళ వైశాల్యంగల మిడతల దండు తిరుగాడుతున్నది.

మొక్క జొన్న, ప్రత్తిపంట దెబ్బతిన్నాయి.

రాజేంద్ర పురపాలక ఉన్నత పాఠశాల

అనంతపురం, ఆగస్టు 1—రాజేంద్ర పురపాలక సంఘ ఉన్నత పాఠశాల శారదవ్రత సంఘ ప్రారంభోత్సవాన్ని, స్థానిక కళాశాలలో తెలుగు అధ్యాపకుడు శ్రీ వండాడి రామకృష్ణమాచార్య జరిపారు. ప్రధానోపాధ్యాయుడు శ్రీ డి. సాంబశివ రావు స్వాగతం చెప్పారు. శ్రీ డి. సి. నరసింహాలు అధ్యక్షత వహించారు.

ఢిల్లీ విద్యుచ్ఛక్తి కొరతకు కారణాలు

పరిశీలనకు దర్యాప్తు సంఘం నియామకం

ఢిల్లీ, ఆగస్టు 1—ఢిల్లీలో విద్యుచ్ఛక్తి కొరతకు కారణాలను దర్యాప్తు చేసే నిమిత్తం నియమించిన సంఘానికి కేంద్ర గృహనిర్మాణ, సరఫరాల శాఖ కార్యదర్శి శ్రీ ఆర్. థద్మవీర అధ్యక్షత వహిస్తారని ప్రకటించారు. ఈ క్రింది వారు సభ్యులుగా ఉంటారు. కేంద్ర జల, విద్యుచ్ఛక్తి సంఘం మాజీ అధ్యక్షుడు ఎస్. ఎస్. కుమార్, జల, విద్యుచ్ఛక్తి సంఘం సభ్యుడు శ్రీ కె.పి. ఎస్. నాయర్, ఢిల్లీ విద్యుచ్ఛక్తి సరఫరా సంఘం అధ్యక్షుడు శ్రీ బచిత్తార్ సింగ్, పంజాబ్ రాష్ట్ర విద్యుచ్ఛక్తి మండలి అధ్యక్షుడు శ్రీ హెచ్. ఆర్. భాటియా.

ఈ సంఘం 15 రోజుల్లో నివేదికను సమర్పిస్తుంది.

విజయవాడ పురపాలక ఎన్నికలు

నిలుపాలని హైకోర్టులో 'రిట్'

హైదరాబాద్, ఆగస్టు 2—ఆగస్టు 27 న జరగనున్న విజయవాడ పురపాలక ఎన్నికలను నిలిపివేయించవలసిందిగా కోరుతూ ఇంతకు ముందు 'రద్దు' అయిన పురపాలక సంఘ సభ్యుడు శ్రీ కలా వెంకటసుబ్రహ్మణ్యం ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో ఒక రిట్ పిటిషన్ దాఖలు చేశారు.

విజయవాడ పురపాలక సంఘం తాత్కాలికంగా మాత్రమే రద్దు అయింది గాని శాశ్వతంగా రద్దు చేయలేదనీ, కనుక అప్పటి సభ్యులనే 1963 జనవరి వరకు సభ్యులుగా పనిచేయ నివ్వాలనీ అర్థించారు.

ప్రభుత్వానికి ఎన్నికలోద్యోగికి ఆగస్టు 6 వ నోటీసు యివ్వగలరని, ఆగస్టు 7 వ తేదీ తీర్పు చెప్పగలదనీ ప్రధాన న్యాయమూర్తి తెలియజేశారు.

గర్భస్రావం కోసం టెలివిజన్ తార ప్రయత్నం

ఫొయెనిక్స్ (అరిజోనా), ఆగస్టు 1—టెలివిజన్ తార శ్రీమతి ఫింక్‌బైన్ థాలిడోమైడ్ తీసుకొనడం వల్ల కురూపి శిశువు పుట్టుతుందనే భయంతో గర్భస్రావం చేయించుకొనడానికి ప్రయత్నించగా చట్టం అంగీకరించలేదనీ, మరొక చోట ఆమెకు గర్భ చ్యుతి చేయించే నిమిత్తం బంధువుల ద్వారా ధనం సేకరిస్తున్నామనీ ఆమె భర్త శ్రీ రాబర్ట్ ఫింక్‌బైన్ తెలిపారు.

థాలిడోమైడ్ ఉపయోగించడం వల్ల అమెరికాలో మొత్తం 7 వేల కురూపి శిశువులు జన్మించవచ్చని ఒక పత్రికలో వ్యాసంలో పేర్కొన్నారు.

కొమిల్లాలో పోలీసుల లాఠీ ప్రయోగం: 25 మంది అరెస్టు

మంత్రి పర్యటనలో సంఘటనలు

ఢక్కా, ఆగస్టు 2—కొమిల్లా పట్టణంలో పాకిస్తాన్ కేంద్ర వ్యవసాయ మంత్రి శ్రీ ఫజ్లుల్‌ఖాదర్ చౌదరి ప్రసంగించ నుండిన ఒక సభా భవనంలోనికి, ఒక ప్రదర్శకుల బృందం ప్రవేశించగా పోలీసులు వారిపై లాఠీలు ప్రయోగించారనీ, ఫలితంగా విద్యార్థులతో సహా పలువురు వ్యక్తులు గాయపడ్డారనీ తెలుస్తోంది.

ప్రదర్శకులు విసరిన ఇటుక పెళ్ళల వల్ల కొంత మంది పోలీసులు కూడా గాయపడ్డారనీ, ఈ సందర్భంలో పోలీసులు ప్రదర్శన బృందం నాయకులను 25 మందిని అరెస్టు చేశారనీ తెలిసింది.

మొదట ఈ ప్రదర్శకులు కోమిల్లా పట్టణ మందిరం వద్ద చేరి పాకిస్తాన్ కేంద్ర వ్యవసాయ మంత్రి శ్రీ ఫజ్లుల్‌ఖాదర్‌కి వ్యతిరేకంగా నల్ల జెండాలు ఊపుతూ, నినాదాలు చేయడం ప్రారంభించారు. ప్రదర్శకులను ఈ మందిరానికి దూరంగా ఉంచడానికై పోలీసులు ఎంత ప్రయత్నించినా వీలు కాలేదు.

ఈ సంఘటన విషయమై కోమిల్లా ప్రాంతం డిప్యూటీ కమీషనరు చేసిన ప్రకటన ప్రకారం, ఈ ప్రదర్శకులను మంత్రి వర్యులు ప్రసంగించ నుండిన పట్టణ మందిరానికి దూరంగా ఉంచడానికై లౌడ్‌స్పీకర్ల ద్వారా పోలీసులు చేసిన ప్రయత్నాలు విఫలమైన వెంటనే ఆ ప్రాంతంలో 144వ సెక్షన్ క్రింద నిషేధాన్ని విధించడం జరిగిందనీ, ప్రదర్శకులను చెదరగొట్టే నిమిత్తం వారిపై నీటిని చిమ్ముడానికిగాను అగ్నిమాపక దళాన్ని పిలిపించారనీ తెలుస్తోంది.

ఈ పట్టణ మందిరంలో సభ ప్రారంభం కావడానికి చాలా ముందుగా 200 మంది విద్యార్థులు ఆక్షేపణకరమైన నినాదాలతో కూడిన అట్టముక్కలను ధరించి, చెప్పులు, వెదురు కర్రలు, నల్లమట్టి కూజాలు, గుడ్లు, ఇటుకపెళ్ళలు మొదలైన హింసాత్మకమైన ఆయుధాలతో ఈ పట్టణ మందిరం ఆవరణలో ప్రవేశించి, మందిరంలోనికి వెళ్ల దారికి అడ్డుగా నిల్చున్నారనీ, ఆ దారిలో వారు లౌడ్‌స్పీకర్ పరికరాలను కూడా అమర్చారనీ, క్రమంగా ఈ ప్రదర్శకుల సంఖ్య 600 మందికి పెరిగిందనీ, వారిని అక్కడి నుండి దూరంగా పంపించడానికై చేసిన ప్రయత్నాలన్నీ విఫలమయ్యాయనీ, ఈ ప్రదర్శకుల నాయకులు ప్రభుత్వాన్నీ, వ్యవసాయ మంత్రి శ్రీ చౌదరినీ తిడుతూ ప్రజలను రెచ్చగొట్టే ప్రసంగాలు చేశారనీ, పోలీసు డిప్యూటీ కమీషనరు వీరి నచ్చజెప్పి పంపించే ఉద్దేశంతో ప్రసంగించడానికి ప్రయత్నించగా, ఈ ప్రదర్శకులు చెప్పులను విసిరివేయడం కర్రలకు చెప్పులను, బూట్లను కట్టి ఊగించడం ప్రారంభించారనీ, పరిస్థితులు అదుపు తప్పిపోతూ ఉన్నందున అప్పటి కప్పుడు నిషేధాజ్ఞలను జారీచేసి, ప్రదర్శకుల గుంపును అక్కడి నుండి వెనుకకు నెట్టివేయడం జరిగిందనీ వారికి నాయకులుగా ఉండిన 25 మందిని పోలీసులు అరెస్టు చేయగానే ప్రదర్శకులు ఇటుకపెళ్ళలనూ, తదితర వస్తువులనూ విసరడం ప్రారంభించారనీ, అప్పుడు లాఠీలను ప్రయోగించవలసినదిగా పోలీసులకు ఆదేశించడం జరిగిందనీ డిప్యూటీ కమీషనర్ తన ప్రకటనలో తెలియజేశారు.

రైల్లోకూడ విద్యార్థుల నిరసన ప్రదర్శనలు

శ్రీ ఫజ్లుల్‌ఖాదర్ చౌదరి చిట్టగాంగ్ నుండి నవఖాళికి ప్రయాణం చేస్తూ ఉండిన రైలులో, కొంత మంది విద్యార్థులు నల్ల జెండాలు ధరించి, దారిలో ఎదురైన ప్రతి స్టేషన్‌వద్దా ప్రదర్శనలు జరుపుతూ ప్రయాణం చేశారని తెలుస్తోంది. నవఖాళీ స్టేషన్‌లో కూడా వీరు నిరసన ప్రదర్శనలు జరిపారని తెలుస్తోంది.

నవఖాళీ ప్రాంతం పోలీసు డిప్యూటీ కమీషనర్ చేసిన ప్రకటన ప్రకారం, ఈ రైలుపై ఇటుక పెళ్ళలను విసిరిన ఎనిమిది మందిని పోలీసులు తమ నిర్బంధంలోనికి తీసుకున్నారని తెలుస్తోంది.

శ్రీ చౌదరి ప్రయాణంచేసే రైలు పెట్టెల టాపులమీద కూర్చొని నల్ల జెండాలతో నిరసన ప్రదర్శన జరుపుతూ బయలుదేరిన ఈ విద్యార్థులకు సోనమూరి స్టేషన్ వద్ద మరి కొందరు విద్యార్థులు వచ్చి జతచేరారనీ, నవఖాళీ స్టేషన్ వద్ద ఈ ప్రదర్శకులు నల్ల జెండాలనూ, నిరసన నినాదాలతో కూడిన అట్టముక్కలనూ ఊపుతూ శ్రీ చౌదరి ఉన్న పెట్టె వద్దకు వెళ్లడానికి ప్రయత్నించగా, పోలీసులూ, అక్కడ చేరిన మరికొంత మంది ప్రజలూ కలిసి ఈ ప్రదర్శకులను స్టేషన్ వెలుపలికి గెంటి వేశారనీ, ఈ సందర్భంలో ప్రదర్శకులు విసరిన రాళ్ళ వల్ల మంత్రికి స్వాగతం చెప్పడానికై వచ్చి ఉండిన వారిలో కొందరు గాయపడ్డారనీ తెలుస్తోంది.

ఈ విద్యార్థులు నవఖాళీ వచ్చే దారిలో చాలాసారులు రైలులోని అలారం గొలుసును లాగారనీ, రైలు మీటికి కోడి గ్రుడ్లనూ, రాళ్ళనూ విసరి వేశారనీ తెలుస్తోంది.

బకింగ్‌హాం భారతీయులకు సినిమాహాలు

లండన్, జూలై 31— బర్మింగ్‌హాంలోని భారతీయులూ పాకిస్తానీయులూ తమ తమ దేశాల నుంచి వచ్చే ఫిలింలను తమ సొంత సినిమా ప్రదర్శనశాలలో చూసే సౌకర్యం ఏర్పడినది.

బర్మింగ్‌హాం శివార్లలో ఒకటైన స్మిత్‌విక్‌లో ఒక సినిమాహాలును బ్రిటన్‌లోని ఇండో పాక్ సినిమా సంఘం సేకరించినది. ఆ హాలుకు రూ 10 వేలు అయినది. ప్రొజెక్టర్, తెర, సీట్లవంటి వాటికి ఇంకో రూ. 5 వేలు ఖర్చు చేస్తారని ఆ సంఘం కార్యదర్శి శ్రీ ఎం. సర్దార్ చెప్పారు. సినిమాహాలును క్లబ్ థియేటర్‌గా నిర్వహించాలని సంకల్పించినారు. సంఘ సభ్యులకూ, వారి కుటుంబాలకూ మాత్రమే ఈ సౌకర్యం వినోద కాలక్షేపం ఏర్పాటు చేయడమే గాక, లాభాలు సంపాదించే ఉద్దేశం తమకు లేదన్నారు శ్రీ సర్దార్.

పాలసంస్థలు సహకార పద్ధతిలో నడపాలి

రాష్ట్ర ప్రభుత్వాలకు కేంద్రం సూచన

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

ఢిల్లీ- జూలై 31—రాష్ట్రాలలో కొత్తగా ఏర్పాటు కాబోయే పాల సరఫరా సంఘాల నన్నిటినీ సహకార పద్ధతులపై ఏర్పాటు అయేటట్లు చూడవలసిందిగా కేంద్ర వ్యవసాయ శాఖ రాష్ట్ర ప్రభుత్వాలను కోరినది.

పాల సహకార సంస్థలు ఏ పద్ధతిలో నడవాలో, వాటికి ఆర్థిక సహాయం ఎలా అందించాలో అన్నిటినీ వివరిస్తూ, ఇటీవల రాష్ట్ర ప్రభుత్వాలకు పంపిన వివరణలలో, ఈ విధానం రాష్ట్ర ప్రభుత్వాలు అమలు పరచవలసిందని కేంద్ర ప్రభుత్వం కోరింది.

పాల ఉత్పత్తి సహకార సంఘాలు లేక పాల సరఫరా సహకార సంఘాలకూ, పాడి పశువులను కొనుక్కొనేందుకు రుణ రూపంలో ప్రభుత్వాలు ముందు సహాయం చేయవచ్చును.

పాల సహకార సంఘాల పెట్టుబడి ఖర్చులో పాతికపాలు సబ్సిడీ క్రింద, అందులో సగంవాటా ధనం క్రింద ప్రభుత్వం సరఫరా చేయవచ్చుననీ మిగిలినది రుణ రూపంలో అందించవచ్చుననీ ఈ పథకంలో సూచించారు.

ప్రభుత్వం ఇచ్చే రుణం సంఘ సహకార సభ్యులు పాడి పశువులను కొనుక్కొనేందుకై అందిస్తారు. అంటే, వ్యవసాయానికి ప్రక్క వృత్తిగా ఈ సహకార సంస్థలను పెట్టుకొనే వారికే, మామూలు సహకార పద్ధతులలో బ్యాంకుల ద్వారా రిజర్వు బ్యాంకు ఇచ్చే రుణాలు సరఫరా చేయించడం అవుతుంది.

కేంద్రం యిచ్చిన పథకం ప్రకారం తమ తమ వివిధ రాష్ట్ర మండలాలలో పాల సంఘాలు పశువుల కొట్టాలు, అభివృద్ధిపరచే అవకాశాలను చూసుకొని, తమ తమ ప్రణాళికలను అందజేయవలసిందిగా రాష్ట్రాలను కేంద్రం కోరింది.

చిన్న చిన్న పట్టణాలకు కూడా పాల సరఫరా ఈ సహకార పాల సంఘాలు పశువుల కొట్టాల ద్వారా జరగాలని కేంద్రం ఉద్దేశం.

రోజూ 2500 నుండి 3000లీటర్ల పాల వ్యాపారం చేయగల సంస్థ ఏర్పాటులకు దాదాపు రు. 3 లక్షల పెట్టుబడి కావాలనీ, రోజూ వాల్నూ, ఐదువేల లీటర్ల పాల సరఫరా వ్యాపారం చేసే చిన్న సహకార గొప్ప నిర్మాణానికి ఆరులక్షల పాతికవేల రూపాయల వరకూ కావాలని అంచనా వేశారు.

కాంగోకు సమితి రాజ్యాంగ నిపుణులు

పంపడానికి శ్రీ థాంట్ సమ్మతి

సమితి, జూలై 31—కటాంగా తదితర రాష్ట్రాలకు ఎక్కువ ప్రాంతీయ పరిపాలనాధికారాలను ఇచ్చే ఒక నూతన కాంగో రాజ్యాంగాన్ని తయారు చేసే నిమిత్తం ఒక అంతర్జాతీయ రాజ్యాంగ నిపుణుల బృందాన్ని కాంగోకు పంపించడానికి సమితి ప్రధాన కార్యదర్శి శ్రీ థాంట్ అంగీకరించారని నేడిక్కడ ప్రకటించారు.

రాష్ట్రాలకు స్వయంపరిపాలనాధికారాలను ఇవ్వాలనే కటాంగా అధ్యక్షుడు శ్రీ మోయిసే త్షొంబే కోరికకు అనుగుణంగా కాంగో ప్రధాని శ్రీ సిరిల్ అదౌలా నిన్న లాంఛనప్రాయంగా ఈ నూతన రాజ్యాంగ ప్రతిపాదనను చేశారు.

ఈ నూతన రాజ్యాంగ ప్రతిపాదన వివరాలు నిన్న మధ్యాహ్నం కాంగో విదేశాంగ మంత్రి వ్రాసిన ఒక లేఖ రూపంలో ఇక్కడికి వచ్చి చేరాయి. ఈ ప్రతిపాదనలోని వివరాలను శ్రీ థాంట్ ఈ రోజున సమితిలోని 19 దేశాల కాంగో వ్యవహారాల సలహా సంఘంతో కలిసి పరిశీలిస్తారు.

నూతన రాజ్యాంగాన్ని సెప్టెంబరు నెల నాటికి కాంగో పార్లమెంటు ఎదుటపెట్టడానికి వీలుకలిగించాలని శ్రీ అదౌలా సమితి విజ్ఞప్తి చేశారు.

కాంగోకు ఫెడరల్ రాజ్యాంగాన్ని ప్రతిపాదిస్తూ శ్రీ అదౌలా చేసిన ప్రకటన తనకు చాలా సంతోషాన్ని కలిగించిందనీ, తాను ఇంత కాలం కోరుతూ వచ్చింది కూడా అదేననీ శ్రీ త్షొంబే నిన్న ఎలిజబెత్‌విలేలో వెల్లడిచేశారు.

కెన్నెడీ సోవన్నాల సంయుక్త ప్రకటన

వాషింగ్టన్, ఆగస్టు 1— లావోస్ స్వాతంత్ర్యానికీ, తటస్థ విధానానికీ భద్రతనిస్తూ జెనీవాలో కుదుర్చుకున్న 14 రాజ్యాల ఒడంబడిక ప్రకారం తమ బాధ్యతలను తాము పూర్తిగా నిర్వహించడానికి "పరస్పరం విశ్వసించుకొన్నట్లు" అమెరికా అధ్యక్షుడు శ్రీ కెన్నెడీ, లావోస్ ప్రధాని శ్రీ సోవన్నాఫౌమా ఒక సంయుక్త ప్రకటన చేశారు.

శ్రీ సోవన్నాఫౌమా అమెరికాలో నాలుగు రోజులు ఉండి శ్రీ కెన్నెడీ, అమెరికా ప్రధాన కార్యదర్శి శ్రీ డీన్‌రస్క్, తదితర ముఖ్యోద్యోగులతో సంప్రదింపులు జరిపి మొన్నటి దినం లావోస్‌కు తిరిగి వెళ్లారు. శ్రీ కెన్నెడీతో కలిసి శ్రీ ఫౌమా చేసిన సంయుక్త ప్రకటన వైట్‌హౌస్ నుండి నిన్న వెలువడింది.

జపాన్ శాంతి యాత్రికులకు బొంబాయిలో సన్మానం

బొంబాయి, ఆగస్టు 1— జపాన్ నుంచి వచ్చిన "శాంతి యాత్రికులు" నలుగురికి నిన్న సాయంత్రం ఇక్కడ భారత, జపాన్ మైత్రి సంఘం సన్మానం చేసింది. పోలండ్‌కు వెళుతూ వారు ఇక్కడకు వచ్చారు.

ఒక నూతన ...లు | మార్కెట్ ధరలు

...నప్పుడు బాగా వినియోగించవచ్చును. లేదా ... ఈ విధంగా ... పృష్ఠదర్శి ...

లీక్ ప్రూఫ్ స్టాపరుతో వాక్యూం ఫ్లాస్కు



స్టోరు స్టాకిస్టులకు వివా ఆర్డరున అడగండి. లేదా సరాసరి మాకు వ్రాయండి. మోడల్ ఇ 1004కు అమ్మబడును. విడిగా అమ్మబడును. ఈ లీక్—ప్రూఫు స్టాపరు ఒకపెంటు ... రెప్పు వ్యాక్యూం ఫ్లాస్కులకు సరిపడును.

ఎవరెస్ట్ ఫ్లాస్కు కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్,
బొంబాయి—కలకత్తా—ఢిల్లీ—మద్రాసు.

గౌరి కాఫీ బిళ్లలు



అవి ఇవిగో!
శ్రేష్ఠమైన రకం కాఫీ
తక్కువ ఖరీదు
ప్రతిచోట దొరకును

నార్థుహాన్ టీ సప్లయింగ్ కంపెనీ, ట్యుటికోరిన్.
VIVEKA RAJAN

నం. 10/6/187 ఉప్పులూరువారి సందు, విజయవాడ-1.
నం. 4004, మారుతివీధి. సికింద్రాబాద్.

దీపాలంకరణ నిన్న మరియు



ఇవాళ

"లాంతర్" భారతీయ గ్రామాలలోను, పట్టణాలలోను, ప్రతిచోటా ఈ హరికెన్ లాంతరు కనబడుతుంది. అయితే దీనిలో చాలా లోపాలు వున్నాయి, గట్టిగా గాలివీస్తే దీపం ఆరిపోతుంది. దాని చిమ్నీ గాజు పగిలిపోవచ్చు. ఇన్ని లోపాలు వున్నా హరికెన్‌లాంతరు భారత దేశానికి చాలా సంవత్సరాలు సేవచేసింది.

ఈ నాడు, మారుమూల గ్రామాలలో, మామూలు గృహాలలో మరొక రకపు దీపాలంకరణ కనబడుతుంది, పట్టుకొనడానికి వీలయినది, సురక్షితమైనది, ఎప్పుడూ ఆధార పడవచ్చు...ఏ వేళనైనా కాంతినిస్తుంది, సర్వదా వెలుగునిస్తుంది...టార్చి యొక్క కాంతివంతమైన వెలుగు.

కాంతివంతమైన వెలుగుకూ, చాలా కాలం మన్నికకూ, మంచి సేవకూ, ఎస్ట్రెలా "112" మరియు "113" ఫ్లాష్‌లైట్ బేటరీలు.

మీ టార్చిలో ఎస్ట్రెలా రాత్రిని పగలుగా మార్చి వేస్తుంది.

ఎస్ట్రెలా
ఫ్లాష్‌లైట్ బేటరీలు
టార్చిలు, బల్బులు

BB.G.13. TEL.

రూపవాణి

ఆశాజీవులు చిత్రంలో రమణమూర్తి, రాజశ్రీ

చిత్ర సమీక్ష:

మహామంత్రి తిమ్మరుసు

ఆంధ్ర భోజుడుగా అఖండ యశస్సు నార్జించిన శ్రీకృష్ణదేవరాయలుకు ఆయనకు మంత్రిగా వ్యవహరించిన తిమ్మరుసుకు సంబంధించిన సంఘటనలు యితివృత్తంగా రూపొందిన చిత్ర మిది:

శ్రీకృష్ణరాయలు శౌర్య పరాక్రమాలను చూసి అతని అన్న వీరనరసింహరాయలు సింహాసనం తనకుమారులకు దక్కదన్న భయంతో అతని నేలగైన మట్టు పెట్టించడానికి ఆలోచిస్తాడు. అతనిని చంపించవలసిన దని మంత్రి తిమ్మరుసుకు ఆదేశిస్తాడు. రాజ్యపాలనకు అర్హుడు రాయలే (ఎన్. టి. రామారావు) నని విశ్వసించిన తిమ్మరుసు (గుమ్మడి) రాయలను చంపించానని చెప్పి కాపాడుతూ వుంటాడు.

రాయలు ఛద్మవేషంతో సంచరిస్తూ తనను గురించి ప్రజాభిప్రాయం ఎలావున్నదో తెలుసుకొంటూ వుంటాడు. ఇదేసమయంలో శ్రీకాకుళంనుంచి వచ్చిన నర్తకి చిన్నాదేవి (ఎల్. విజయలక్ష్మి) ప్రదర్శనలో వైణికవేషం ధరించి ఆమెనుజయిస్తాడు. పరస్పరంగావారు ప్రేమించుకొని పెళ్ళిచేసుకుంటారు. అయితే తిమ్మరుసు అంతకుముందే శ్రీరంగ నగరాధీశుని కుమార్తె తిరుమలదేవి (ఎస్. వరలక్ష్మి) తో రాయలుకు పెళ్ళి నిశ్చయం చేస్తాడు. తిరుమలదేవిని రాయలు పెళ్ళిచేసుకుని ఆమెను పట్టపుదేవిగా చేస్తాడు.

రాయలు తనను దాసీపుత్రుడని నిరసిస్తున్న కళింగాధిపతి గజపతిపై అప్పాజీ (తిమ్మరుసును రాయలు పిలిచేపేరు) అనుమతి లేకనే దండయాత్రకు బయలుదేరుతాడు. కొండపల్లిదుర్గంలో ప్రతాపరుద్రగజపతి(ముక్కామల)కుమార్తె అన్నపూర్ణ (దేవిక) కృష్ణరాయలును చూసి ప్రేమిస్తుంది.

గజపతి 16 మంది పాత్రులను తన సహాయానికి రప్పిస్తాడు. కాని తిమ్మరుసు భేదోపాయంమూలంగా గజపతిచేతిలోనే ఆ 16 మంది మరణిస్తారు. ప్రతాపరుద్ర గజపతి కుమారుడు వీరభద్రగజపతి రాయలను బంధించపోయి తానే నిర్బంధానికి లోనౌతాడు.

విధిలేక తన కుమార్తె అన్నపూర్ణను రాయలకిచ్చి పెళ్ళిచెయ్యడానికి గజపతి అంగీకరిస్తాడు. కాని శోభనపుగదిలో భర్తను చంపమని కుమార్తెకు బాకునిస్తాడు. రాయలమీది ప్రేమాతిశయాన ఆమె ఆపనిచెయ్యక భర్తతో విజయనగరం వెళ్ళిపోతుంది. కుమార్తె ప్రవర్తనకు ప్రకుద్ధుడైన గజపతి తనదూరపు బంధువైన హంవీరుని (లింగమూర్తి) పంపిస్తాడు.

బహమనీ సుల్తానుల దండయాత్ర నెదుర్కొనడానికి వెడుతున్న కృష్ణదేవరాయలును తనకుమారుడు తిరుమల రాయలుకు పట్టంకట్టి వెళ్ళవలసినదిగా రాయలను కోరమని హంవీరుడు అన్నపూర్ణకు దుర్బోధ చేస్తాడు.

అధికారులు[?]రుసు ఆక్షేపిస్తాడు కాని రాయలపట్టు 24—8—[illegible]దండు. హంవీరుడు అచ్యుతదేవ 4 సంవత్సరాల పరశీరాయలు తమ్ముడు) పట్టంకట్టించి సామ్రాజ్యం నెరవుకోవాలనే ఆశతో తిరుమల కొండరుడార్కు విషంయిచ్చి చంపివేసి ఆనేరాన్ని యెదుట తెరువుటా తోసివేస్తాడు. ఆగ్రహావేశంతో కళ్ళుపేయవలసినదిగా రాయలు [illegible]డు. కాని నిజంతెలిసి పశ్చాత్తాప[illegible]

అభినయంలో కృష్ణదేవరాయలుగా రాజఠీవి ఉట్టిపడేటట్లు శ్రీ ఎన్. టి. రామారావు, [illegible]ంచిన రాజనీతిజ్ఞుడుగా, ప్రభుభక్తి[illegible] మహామంత్రి తిమ్మరుసుగా శ్రీ [illegible] దర్శించిన అభినయ కౌశలం [illegible] హంవీరుని పాత్ర పోషణలో శ్రీ లింగ[illegible]ంచిన నటనావైదుష్యం అమోఘం.

[illegible]గా ఎస్. వరలక్ష్మి, అన్నపూర్ణగా [illegible]గా ఎల్.విజయలక్ష్మి తమ పాత్రలను [illegible]గా నిర్వహించారు. ఎల్. విజయలక్ష్మి ఈ చిత్రానికి హైలైట్. కందోళిగా [illegible]గా నటించింది.

[illegible]లు ధరించిన శ్రీ రేలంగి, [illegible]లి, ప్రభాకరరెడ్డి, ముక్కామల, [illegible], సుబ్బారావు, గెస్ట్ [illegible]

నిర్మాణం: గౌతమీ ప్రొడక్షన్స్
నిర్మాతలు: ఎన్. రామబ్రహ్మం, వి. పుండరీకాక్షయ్య. దర్శకత్వం: కె. కామేశ్వరరావు. కథ, మాటలు, పాటలు: పింగళి నాగేంద్రరావు. సంగీతం: పెండ్యాల నాగేశ్వరరావు కళ: గోఖలే. శబ్దగ్రహణం: హరనాథ్. ఛాయాగ్రహణం: అన్నయ్య. పాటలు రికార్డింగ్: కోటేశ్వరరావు.
నటీనటులు: ఎన్. టి. రామారావు, గుమ్మడి, రేలంగి, లింగమూర్తి, మిక్కిలినేని, ధూళిపాళ, ప్రభాకరరెడ్డి, శోభన్‌బాబు, బి. ఎస్. ఆర్, (గెస్ట్ ఆర్టిస్టు) మహంకాళి వెంకటసుబ్బయ్య, వల్లం నరసింహారావు, రాజశ్రీ, దేవిక, ఎస్. వరలక్ష్మి, ఎల్. విజయలక్ష్మి, రాధాకుమారి మొదలగువారు.

ఆర్టిస్ట్ బి. ఎస్. ఆర్. లు తమకున్న అవధుల మేరకు బాగా నటించారు.

శ్రీ పింగళివారి మాటలు, పాటలు, ఎంతరసవంతంగా వున్నావో, శ్రీ పెండ్యాల వారి సంగీతం అంతమనోహరంగా వుంది. సాంకేతిక విలువలు ఉన్నతస్థాయిలో వున్నవి. శ్రీ కమలాకర కామేశ్వరరావు దర్శకత్వం అత్యంత విశిష్టంగా అతి ప్రతిభావంతంగా వుంది.

మహామంత్రి తిమ్మరుసు తప్పక చూడదగ్గ గొప్ప చారిత్రక చిత్రం.

శ్రీ గౌతమీ పిక్చర్స్‌వారు విడుదల చేసిన ఈ చిత్రం యిప్పుడు విజయవాడ జైహింద్ టాకీస్‌లో ప్రదర్శించబడుతూవుంది.

—రాధాకృష్ణ.

పనివారికి గ్రాట్యుయిటీ జీతాల చెల్లింపు

వాహిని విజయా స్టుడియోస్ నిర్వాహకుల నిర్ణయం

విజయా వాహినీస్టూడియోలలో పనిచేసిన వారికి నోటీసు జీతం యితర పరిహారాల క్రింద రమారమి ఏడులక్షల రూపాయలు చెల్లించివేస్తున్నామని విజయా ప్రొడక్షన్స్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ బి. నాగిరెడ్డి ప్రకటించారు.

జూలై 11 నుంచి పనివారు సమ్మెచేశారు. సమ్మె చేసినవారికి జూలై 10 వరకు, సమ్మె చేయనివారికి జూలై 31 వరకు జీతం, నోటీసుపే, రిట్రెంచిమెంటు పరిహారం, గ్రాట్యుయిటీలు చెల్లించబడగలవని పనివారికి విడివిడిగా తెలియజేశారు.



[?]కాంగ్' చిత్రంలో దారాసింగ్

చిత్ర సమీక్ష:

తీన్ కన్యా

ప్రఖ్యాత దర్శకుడు శ్రీ సత్యజిత్‌రాయ్ నిర్మించిన ఈ వంగభాషాచిత్రంలో శ్రీ రవీంద్రనాథ్ టాగూర్ రచించిన మూడుకథ లున్నాయి.

మొదటి చిత్రం: పోస్ట్ మేస్టర్. కలకత్తా నగరంలో నివాసానికి అలవాటుపడ్డ నందలాల్ (అనిల్ ఛటర్జీ)ఎక్కడో దూరంగా మారుమూల వున్న గ్రామానికి పోస్ట్‌మాస్టర్‌గా వెడతాడు. అక్కడ ఆయనకు చాకిరీచెయ్యడానికి రతన్ అనే పదేళ్ళ అనాథబాలిక (చందన్ బెనర్జీ) వుంటుంది. అంతకుముందు పోస్ట్‌మాస్టరుగా పనిచేసిన ఆయనకు కూడా ఆ బాలికే పరిచర్యలు చేసింది. కాని ఆయన ఆమెను నిరాదరణ చేసేవాడు.

కుగ్రామంలో ఏకాంతవాసానికి అలవాటుపడని నందలాల్ మలేరియాకు లోనైనపుడు ఆగ్రామంనుంచి ట్రాన్స్‌ఫర్ కోరుతాడు. ఆ వున్న రోజులలో ఆఅనాథ బాలికపట్ల అతడు చూపిన దయ ఆబాలికహృదయంలో హత్తుకుపోయింది. అతడు వెళ్ళిపోయేటప్పుడు ఆమె ఎంత అభిమానాన్ని చూరగొన్నది గ్రహించి బాధపడతాడు.

పదేళ్ళ బాలిక చందన్ బెనర్జీ నటన మరువలేము. అలాగే పోస్టుమాస్టర్ పాత్ర నిర్వహించిన అనిల్ ఛటర్జీ అభినయాన్ని కూడా.

మణిహారం

ఫణిభూషణ్ సాహా తన మేనమామ ఆస్తి సంక్రమించగానే ఆ ఆస్తిని స్వాధీనం చేసుకోడానికి మానిక్‌పూర్‌కు వస్తాడు. తాను సంతానవతిని కాజాలననే దిగులుతో బాధ పడుతున్న భార్య మణిమాలిక్ ఈ నూతన పరిసరాలలోనైనా ఆ దిగులును వీడగలదేమోనని ఆతడు ఆశిస్తాడు. కాని ఆమెకు కొత్త పరిసరాలకు రాగానే నగల మోజు పట్టుకొంటుంది.

ఫణిభూషణ్ బాబు జూట్ ఫ్యాక్టరీ గిడ్డంగి అగ్నిప్రమాదానికి లోబడినప్పుడు అతడు కలకత్తా వెడతాడు. ఆ నష్టాన్ని భర్తీ చెయ్యడానికి తన నగలను అమ్మివేస్తాడంటాడేమోనన్న భయంతో వాటినన్నిటినీ ధరించిపారిపోతుంది. స్వగ్రామానికి పోతూ నావ మునిగిపోగా మరణిస్తుంది.

కలకత్తానుంచి తన భార్యకు కొత్త నెక్లెస్ కొని తీసుకువస్తాడతడు. కాని ఆమె కానరాదే! అయితే మణిమాలిక్ నగలవిగాదిమోజుకొంది దయ్యమై వచ్చి ఆ మణిహారాన్ని సంగ్రహిస్తుంది.

ఒకసవలను వదిలి చెప్పినట్లు చూపించిన కథన విధానం రమ్యంగా వుంది. ఫణిభూషణ్‌గా కాళీబెనర్జీ, మణిమాలిక్‌గా కనికామజుందార్ చక్కగా నటించారు.

సమాప్తి

అమూల్యబాబు యువకుడు. కాలేజీ చదువు పూర్తిచేసి ఇంటికి వస్తాడు. తల్లి పెళ్ళిచేసుకోమని పట్టుపట్టుతుంది. బంధువుల అమ్మాయిని సెలెక్టు చేస్తుంది. ఆమెను చూడ్డానికి అతడు వెడతాడు. దారిలో అల్లరిపిల్ల మృణ్మయి తారసపడుతుంది. ప్రథమ సందర్శనంలోనే ప్రణయోదయం మవుతుంది.

తల్లితో ఈసంగతి చెప్పివేస్తాడు. చివరకు మృణ్మయినే పెళ్ళిచేసుకుంటాడు. తన స్వాతంత్ర్యము పోయిందనీ, తను స్వేచ్ఛగా ఆడుకొంటూ పాడుకొంటూ కాలంగడిపే అవకాశం లేదనీ ఆమె పెళ్ళినాటిరాత్రి చెప్పి, ఆరాత్రే కుసి గంజికి పారిపోతుంది.

మరునాటి ఉదయం ఆమెను బలవంతంగా తిరిగి తీసుకువస్తారు. భార్య అయిష్టతను గుర్తించిన అమూల్యబాబు ఆమెను పుట్టింటికి పంపివేసి తాను కలకత్తాకు వెళ్ళిపోతాడు. భర్తతో సంభవించిన ఈ వియోగసమయంలో ఆమెలో భావపరివర్తనం సంభవించి తిరిగి తనకు తానై భర్తయింటికి వస్తుంది.

అమూల్యబాబుగా సౌమిత్ర ఛటర్జీ, మృణ్మయిగా అపర్ణదాస్‌గుప్త నటించారు. ముఖర్జీ, మిహిర్‌చక్రవర్తి, దేవీనియోగి, గీతా డే మున్నగువారు మిగిలిన పాత్రలను ధరించారు.

ఈ మూడు చిత్రాలకు సత్యజిత్‌రాయ్ సినేరియో వ్రాశారు, సంగీతం సమకూర్చారు, దర్శకత్వం నిర్వహించారు.

మూడు చిత్రాలు సుధామధురములైన మూడు గీతికలవలె అడుగడుగున శ్రీ రాయ్ ప్రతిభను సువ్యక్తం చేస్తూ ప్రేక్షకులను పరవశులను కావిస్తాయి.

ఇంగ్లీష్ సబ్ టైటిల్స్ కల ఈచిత్రాలు అంతర్జాతీయ ఫిలిం ప్రదర్శనోత్సవాలలో ప్రశంసల నందుకొన్నవి.

రాజమండ్రి సత్యసాయి పిక్చర్స్‌వారు విడుదలచేస్తున్న ఈ చిత్రం ప్రివ్యూ విజయవాడలోని విజయాటాకీస్‌లో జూలై 29 వ తేదీ ఆదివారం ఉదయం పత్రికా ప్రతినిధులకు ప్రత్యేకంగా ప్రదర్శించబడింది.

'బెజుబాన్' చిత్రంలో నిరూపరాయ్, బాబూ



'మంచిమనసులు' చిత్రం శతదినోత్సవపు ట్రోఫీలతో సావిత్రి, జానకి, సూర్యకాంతం

బొంబాయి కబుర్లు

ఇటీవల బొంబాయిలో ఒక చక్కని విదేశీచిత్రం ప్రదర్శించబడింది. అది సోవియెట్ చిత్రం. దానిపేరు 'బాలెడ్ ఆఫ్ ఏ సోల్జర్' పెక్కు అంతర్జాతీయ ఫిలిం ప్రదర్శనోత్సవాలలో అది బహుమానాలు అందుకొన్నది. అనేకమంది విమర్శకుల మన్నన అందుకొంది.

ఇది ఫలానాది అనుకొన్నట్లు ప్రణయగాథ కాదు. మానవతను ప్రతిబింబించే రమణీయ వైచిత్ర్యరూపు. ప్రముఖ రచయిత, దర్శకుడు, నిర్మాత అయిన కాజా అహమ్మద్ అబ్బాస్ తన చిత్రం 'చార్ దిల్ చార్ రాహె'కు బదలాయింపుగా రష్యనులనుంచి రెండు సంవత్సరాల క్రితం ఈ చిత్రం డిస్ట్రిబ్యూషన్ హక్కులు పొందారు. అయితే విడుదల చెయ్యడానికి థియేటర్ లభ్యంగాక అలానే వుండిపోయింది.

డిస్ట్రిబ్యూటర్ గుల్షన్ రాయ్, ఎగ్జిబిటర్ ఎఫ్.ఎస్. బిల్లిమోరియాల పూనికపై యిప్పుడు విడుదల చెయ్యబడుతున్న ఈ చిత్రం యిటీవల బొంబాయిలోని లోటస్ థియేటర్‌లో ప్రత్యేకంగా ప్రదర్శించబడింది.

ద్వితీయ ప్రపంచ సంగ్రామ కాలంలో నాజీల దండయాత్రను అరికట్టడానికి రష్యనులు మహాద్భుతమైన శౌర్యసాహసాలతో ప్రతిఘటించి అనన్యసామాన్యమైన త్యాగాలు చేస్తున్న సమయంలో జరిగినట్లుగా చిత్రీకరించబడిన ఈ కథలో ఒక యువకుడు పరాక్రమంతో శత్రువులకుచెందిన రెండు టాంకులను ధ్వంసంచేశాడు. అధికారులు ఆతని ధైర్యాన్ని మెచ్చుకొని, స్వస్థానానికి వెళ్ళి తల్లిని చూసిరావడానికి కొన్ని రోజులు సెలవిస్తారు. తల్లిని చూడాలన్న కోరికతో అతడు ఒక రైలు ఎక్కుతాడు. ఆ బండిలో క్షతగాత్రుడైన ఒక సైనికుని కలుసుకొంటాడు. యావజ్జీవితం తన కుటుంబానికి తాను భారం కావలసి వుంటుంది కదా అని ఆ సైనికుడు కుమిలిపోతాడు. ఒక యువతికూడా ఆ బండిలోనే వుంది. ఆమె నతడు ప్రేమిస్తాడు.

ఆ రైలుపై బాంబులు వేస్తారు. ఆ బండిలో ప్రయాణం చేస్తున్నవారు అనేకమంది మరణిస్తారు. వారి పిల్లల దైన్యస్థితి గుండె లవియజేస్తుంది. వారి కుటుంబాలకు వార్తలను గొనిపోవలసిందని అధికారులు ఆ యువకునికి ఆదేశిస్తారు. ఆ పని పూర్తిచేసుకొని ఒక ట్రక్కులో తన గ్రామం చేరుకొంటాడు. ఏ రోడ్డుమీదుగా యుద్ధానికి తన కుమారుడు వెళ్ళాడో, ఆరోడ్డు దగ్గరనే ఆతని రాకకై కనిపెట్టుకుని వున్న తల్లిని కొన్ని నిమిషాలు మాత్రమే కలుసుకోగలుగుతాడు. అప్పటికే సెలవు పూర్తి అయిపోతుంది. ట్రక్కు డ్రైవరు తొందరపెడతాడు. ఆ కొలది నిమిషాలు తల్లీబిడ్డల మధ్య మౌనంగానే గడిచిపోయినై. కాని ఆ మౌనంలోనే వారిమధ్యగల అపార ప్రేమ ప్రస్ఫుటమైంది.

ఆ యువకుడు తిరిగి యుద్ధరంగానికి వెళ్ళిపోతాడు. తిరిగి రాడు. కాని ఆ మాతృమూర్తి నిష్ఫలంగా అలా నిరీక్షిస్తూనే వుంటుంది.

యువకుడుగా వ్లాడిమర్ ఇవషోవ్, అతని ప్రియురాలుగా జెన్నా ప్రెక్‌షొరెంకో, క్షతగాత్రుడైన సైనికుడుగా ఎవజెని అర్బన్‌స్కి, తల్లిగా అంటోనినా మాక్సిమోవాలు ఎంతోగొప్పగా నటించారు. గ్రెగరీ ఛుక్రాయ్ డైరెక్షన్ అపూర్వ కళావైదగ్ధ్యాన్ని చాటుతూవుంది. నయనానందకరమైన రంగులతో హృదయాన్ని గాపివేసే ఈ చిత్రం మానవతలోని విలువలను అమోఘంగా నిరూపించింది.

ఇటువంటి చిత్రాల నిర్మాణానికి మన నిర్మాతలు పూనుకొంటే ఎంత బావున్ను ?

శివాజీని కలుసుకొన్న అశోక్

తనకు ఒంట్లో బాగాలేకపోయినప్పటికీ నటుడు అశోక్‌కుమార్ యిటీవల బొంబాయి భారతీ కళామందిర్‌వారి ఆహ్వానంపై శివాజీగణేశన్ వచ్చినపుడు అశోక్‌కుమార్ వెళ్ళి కలుసుకొన్నాడు.

"శ్రీ శివాజీని కలుసుకోవాలని కొన్నిమాసాలనుంచి కోరుతున్నాను. అయితే పనితొందరలవల్ల సాధ్యపడిందికాదు. ఆయన అమెరికాకు బయలుదేరడానికి ముందు కలుసుకోవాలనుకొన్నాను. అదీ నెరవేరలేదు. ఇప్పుడు సాధ్యమైంది" అన్నారు అశోక్.

"భాభి (వదిన: అశోక్ సతీమణి) ఏదీ ?" అని అడిగాడు శ్రీ శివాజీగణేశన్. "ఆమెకుకూడా ఒంట్లో బాగాలేదు" అని జవాబిచ్చాడు అశోక్.

ప్రభురాం పిక్చర్స్‌వారు హిందీలో తయారుచేస్తున్న 'రాఖీ' చిత్రం రషీద్ చూసాక శివాజీగణేశన్ ఆయన అభినయ కౌశలాన్ని ప్రస్తుతించారు. "ఆయన నటించిన సన్నివేశాలు నాకు దుఃఖోద్వేగాలను కలిగించాయి" అన్నారు.

'రాఖీ' చిత్రానికి తమిళంలోని చిత్రం ఆధారం. ఆ చిత్రంలో నేను నాయకునిపాత్ర ధరించాను. నాకంటె ఆయన ఆ పాత్రనే చాలా గొప్పగా నటించారు. 'బాల్యంనుంచీ ఆయన నటించిన చిత్రాలంటే నాకు ఎంతో మక్కువ' అన్నారు.

డిసెంబర్‌లో శివాజీ బొంబాయి మరొకసారి వెళ్ళి అక్కడ కొన్ని నాటకాలు ప్రదర్శిస్తారు. అందులో రెండు క్రొత్తవి. ఒకటి సామ్రాట్ అశోక్. మరొకటి సాంఘికం.

లోకార్నోకు బిమల్‌రాయ్ పయనం

'బాలెడ్ ఆఫ్ ఏ సోల్జర్' చిత్రప్రదర్శనకు అనేకమంది దర్శకులు, నటీనటులు, నిర్మాతలు వచ్చారు. కాని బిమల్‌రాయ్ రాలేకపోయారు. ఆరోజుననే ఆయన తన 'కాబూలీవాలా' చిత్రం లోకార్నోలోని అంతర్జాతీయ ఫిలిం ప్రదర్శనోత్సవంలో ప్రదర్శించబడుతున్నందున స్విట్జర్లెండ్‌కు బయలుదేరి వెళ్ళారు. అయితే ఆయన ప్రయాణానికి ముందు సోవెక్స్‌పోర్ట్ ఫిలిమ్స్ నిర్వాహకుడు శ్రీ ఒడెన్‌కోవ్ 'సుజాత'ను రష్యాలో ప్రదర్శించడానికి వీలుగా దాని హక్కులను శ్రీ బిమల్‌రాయ్‌నుంచి కొనడం విషయంలో సంభాషించి ఏర్పాట్లు పూర్తిచేసుకొన్నారు.

కెనడాలోని వాన్‌కోవర్‌లో అంతర్జాతీయ ఫిలిం ప్రదర్శనం జూలై 11నుంచి జూలై 24 వరకు జరుగుతోంది. ఈచిత్రానికి ఇండియానుంచి 'ప్రపంచ్' మరాఠీ చిత్రం పంపబడింది.

కలకత్తా స్టుడియో వార్తలు

న్యూథియేటర్స్ (కలకత్తా) వారు చాలకాలం క్రితం ప్రమతేష్‌బారువా దర్శకత్వంలో నిర్మించిన శరత్‌నవల 'గృహదహ' చిత్రాన్ని నటుడు ఉత్తమ్‌కుమార్ తిరిగి నిర్మించనున్నారు. ఆయన ఈ చిత్రంలో నాయకుడుగా నటిస్తారు. సుచిత్రసేన్ నాయికగా నటిస్తుంది. ఆజయ్‌కర్ డైరెక్ట్ చేస్తారు.

• • •

డైరెక్టర్, ప్రొడ్యూసర్ శాంతారామ్ బెంగాలీలో ఒక చిత్రాన్ని తయారుచెయ్యడానికి సంకల్పించి 'యాత్రిక్' గ్రూప్ డైరెకర్స్‌తో కాంట్రాక్టు చేసుకున్నాడు. మనోజ్‌బోస్ వ్రాసిన కథ ఆధారంగా తయారయ్యే 'పలాతక్' అన్న ఈ చిత్రంలో అనూప్‌కుమార్ 'హీరో' గా బుక్ అయినాడు.

• • •

చిత్రహార్ 'మహాయురి' అనే చిత్రం నిర్మిస్తున్నారు. శివభట్టాచార్జీ డైరెక్టుచేసే ఈ చిత్రానికి యింతవరకు ప్లేబాక్ గాయకుడుగా వుంటూ వచ్చిన మన్నాడే సంగీత దర్శకత్వం నిర్వహిస్తారు.

ఈచిత్రంలోసావిత్రీచటర్జీ, మంజుసర్కార్, దీపికాదాస్, అసిత్‌బరన్, దిలీప్‌రాయ్, జహర్ గంగూలీ, ధీరాజె దాస్, పహరీ సన్యాల్ మున్నగువారు నటిస్తారు.

• •

అర్ధేందుముఖర్జీ బెంగాలీ చిత్రం 'బంధన్' విడుదల చెయ్యబడింది.



'బాత్ ఏక్ రాత్‌కి' చిత్రంలో సన్నివేశం

హాలీవుడ్ కాలింగ్

క్లెయిర్ ట్రెవర్‌ను నటుడు ఎడ్వర్డ్ జి. రాబిన్సన్ ఉత్తమ ఇల్లాలుగా తయారుచేయగలిగాడు. అంటే ఏమిటి అర్థం అని అడుగుతారు.

మిస్ ట్రెవర్, రాబిన్సన్‌లు 'కీ లార్గో' చిత్రంలో నటించారు. ఈ చిత్రంలో అభినయానికి ఆమె అకాడమీ బహుమతి పొందింది. ఆ తర్వాత 'ది అమేజింగ్ డాక్టర్ క్లిటర్‌హవుస్' అనే క్రయిమ్ చిత్రంలో ఉభయులు పాల్గొన్నారు. ఆ తర్వాత 'బిగ్‌టవున్' చిత్రంలో నటించారు.

రెండుతరాలకు పిదప యిప్పుడు ఉభయులు 'మిస్టర్ అండ్ మిసెస్'గా మెట్రోగోల్డ్విన్ మేయర్ వారి టూవీక్స్ ఇన్ అనదర్ టౌన్ అనే చిత్రంలో నటిస్తున్నారు. ఈ చిత్రంలోనే ఆయన ఆమెను 'ఉత్తమ ఇల్లాలు'గా మార్చుతారు. అమెరికా అంతట ఆగస్టులో విడుదల కానున్న ఈ చిత్రంలో కర్క్ డగ్లస్‌జార్జి హామిల్టన్‌లు కూడా నటిస్తున్నారు.

• • •

'లొలిటా' నవల చలన చిత్రంగా తయారవుతూవుంది. ఈ చిత్రంలో షెల్లీవింటర్స్ పీటర్‌సెల్లర్స్‌తో "చాచా" డాన్సుచేస్తుంది. లొలిటా పాత్రకు నిర్మాత జేమ్స్ బి. హారిస్, డైరెక్టర్ స్టాన్లీకుబ్రిక్‌లు వందలాదిగా వెండితెర అనుభవం వున్నవారిని, లేనివారిని కూడా చూశారు. అందరిలోను 'స్యూ లయన్' అనే అమ్మాయి వారికి నచ్చింది. జేమ్స్‌మేసన్‌ను, ఆమెను కలిపి ఒకసన్నివేశాన్ని షూట్‌చేసి టెస్ట్ చేశారు.

హాంబర్గ్‌లో స్కూల్ నాటకంలో తాను పాల్గొనడం విషయమై తగుపడిన ఆసన్నివేశంలో ఆమె చక్కగా నటించింది. ఫలితం! హారిస్ కుబ్రిక్ పిక్చర్స్ ఏడేళ్ళ కాంట్రాక్టు నిచ్చింది.

అయోవాలోని డవెన్‌పోర్ట్‌లో 1946 లో జన్మించిన స్యూ అభినయంలో 13 వ ఏటనే శిక్షణ పొందింది. ఒక టెలివిజన్ ప్రదర్శనలో పాల్గొన్నది. పాటీహావ్స్ ఆమెను 'లొలిటా' నిర్మాతల వద్దకు తీసుకువెళ్ళాడు. అదృష్టం ఆమెను వరించింది.

• • •

మెట్రోగోల్డ్విన్ మేయర్‌వారి 'ది హంటింగ్' చిత్రంలో థియోడురా భూమికకు క్లెయిర్ బ్లూమ్‌కు ఎన్నికైంది. ఈమె యిటీవలనే 'ది వండర్‌ఫుల్ వరల్డ్ ఆఫ్ బ్రదర్స్ గ్రిమ్' చిత్రంలో నటించింది.

• • •

ఇంచుమించుగా 300 మూక చిత్రాలలో చార్లీచాప్లిన్ హెరాల్డ్‌లాయిడ్, బాబ్‌హేల్, విలియన్‌గిష్ మున్నగువారితో నటించిన టెడ్ హెండర్సన్ తన 74 వ ఏట, జూలై 20 వ తేదీని మృతినొందాడు.

'కింగ్‌కాంగ్' చిత్రంలో దారాసింగ్, కుంకుం, కింగ్‌కాంగ్

చిత్ర సమీక్ష:

కింగ్ కాంగ్

హాలీవుడ్ నటుడు స్టీవ్ రివ్స్ బలప్రదర్శనకు అవకాశమిచ్చిన "ఫాంటసీ" ల ధోరణిలో తయారైన సంతోష్‌ప్రొడక్షన్స్‌వారి కింగ్ కాంగ్ చిత్రం స్టంట్ చిత్రాల అభిమానులకు పూర్తిగా సంతృప్తి నిస్తుంది.

కథ ఒకింత జానపదగాథల ధోరణిలో సాగింది. అనగనగా ఓరాజు. నిజానికి ఆరాజ్యం అతనిది కాదు. టార్జన్‌లా వుండే ఓ బలిష్టునిది. అతని తండ్రిని చంపి ఆరాజు రాజ్యాన్ని అపహరించాడు. టార్జన్‌ పోలిన ఈ బలిష్టుడు చాకులా వున్న ఆయుధంతో లోతుగావున్న నీటిలో మొసలిని చంపివేస్తాడు. ఎన్నో సాహసాలుచేస్తాడు. ఎందుకు? తన ప్రియురాలిని కాపాడుకొనడం కోసం.

సేనాపతి సింహాసనాన్ని అక్రమంగా ఆక్రమించుకొని వున్న రాజకుమార్తెను ప్రేమిస్తాడు. చిన్న టార్జన్‌లా వున్న మరోయువకుడు ఈ రాకుమార్తెను సేనాపతి బారినుంచి కాపాడతాడు. ఆమె హృదయాన్ని అపహరిస్తాడు. న్యాయంగా సింహాసనానికి వారసుడైన "పెద్ద టార్జన్"కు ఇతడు చిన్నతమ్ముడు అని వాన్నాసికి న్యాయంగా అధిపతి అయిన రాజుకు పెరికపుత్ర కుమారులని ఒక రక్షరేకు వెల్లడిస్తుంది. చివరకు తండ్రిని సంహరించి ప్రస్తుతం రాజ సింహాసనాన్ని ఆక్రమించుకొన్నారు.

దొంగరాజు, సేనాపతి ఈ అన్నదమ్ము లిద్దరిని నిర్బంధించాలని ఎన్నోవిధాల ప్రయత్నిస్తారు. అన్నదమ్ములు ఆ ప్రయత్నాలన్నిటిని విఫలం చేస్తారు. ఆ విఫలం చేయడంలో జరిగిన పోరాటాలు, సాహసకృత్యాలు ప్రేక్షక మహాజనంలో ఒకతరహా వారికి కావలసినంత వినోదాన్ని సమకూరుస్తాయి.

దర్శకుడు బాబూభాయ్ మిస్త్రీ దారాసింగ్ బలప్రదర్శనను చాలా చక్కగా వినియోగించుకొన్నారు. ట్రిక్‌ఫోటోగ్రఫీ ఎఫెక్ట్స్‌ద్వారా కొన్ని సాహసిక దృశ్యాలు చూపించారు. పతాక సన్నివేశాలు రంగుల్లో నిర్మించబడ్డాయి. నృత్యాలు, హాస్యం, స్టంట్స్ పుష్కలంగా వున్నాయి. దారాసింగ్, కింగ్‌కాంగ్‌ల కుస్తీ ప్రత్యేకాకర్షణ.

రాజకుమార్తెగా ప్రవీణ్ చౌధురీ, ఆమె చెలిగా షీలాకాశ్మీరీ, కథానాయకుని తల్లిగా లీలామిశ్ర, రాజుగా ఉమాదత్త్, సేనానిగా పాల్‌శర్మ తమపాత్రలను చక్కగా పోషించారు.

దారాసింగ్ సాహసిక దృశ్యాలు పిల్లలను, స్టంట్ చిత్రాల ఫాన్స్‌ను అలరిస్తాయి.

పూర్ణా ప్రొడక్షన్స్ వారు విడుదల చేసిన ఈచిత్రం యిప్పుడు శ్రీనివాసమహల్‌లో ప్రదర్శించబడుతోంది.

నిర్మాణం: సంతోష్ ప్రొడక్షన్స్.
నిర్మాత: దేవీశర్మ.
దర్శకుడు: బాబూభాయ్‌మిస్త్రీ.
కథ,స్క్రీన్‌ప్లే: వి.పాండే, మధుర్, మస్త్రీ
మాటలు: యన్. ఆర్. నవాబ్
పాటలు: మధ్రా.
సంగీతం: చిత్రగుప్త.
నృత్యం: సూర్యకుమార్.
ఛాయాగ్రహణం: కేకిమిస్త్రీ.
పాటల రికార్డింగ్: బి. ఎన్. శర్మ.
నటీనటులు: దారాసింగ్, కుంకుం, చంద్రశేఖర్, ప్రవీణ్ చౌధరి, షీలా కాశ్మీరీ, లీలామిశ్ర, కమల్ మెహరా, ఉమాదత్, కింగ్‌కాంగ్, తరుణ రావ్ మున్నగువారు.

సముద్రాలవారి షష్టిపూర్త్యుత్సవం

సినీరచయితగా ప్రసిద్ధిపొందిన శ్రీ సముద్రాల రాఘవాచార్యులుగారి షష్టిపూర్త్యుత్సవం జూలై 19 న మద్రాసులో మాజీ ప్రధాన న్యాయమూర్తి శ్రీ పి. వి. రాజమన్నారు అధ్యక్షతను జరిగింది.

శ్రీ అక్కినేని స్వర్ణకంకణం బహూకరించారు. పెక్కుమంది నటీనటులు ఈ కార్యక్రమానికి హాజరైనారు.

రక్తసంబంధం

రాజలక్ష్మి ప్రొడక్షన్స్ వారు ఎన్. టి. రామారావు, దేవిక, కాంతారావు, సావిత్రి, రేలంగి, రమణారెడ్డి, సూర్యకాంతం, కె. వి. ఎస్. శర్మ, మున్నగువారితో శ్రీ వి. మధుసూదనరావు దర్శకత్వాన తయారుచేస్తున్న రక్తసంబంధం చిత్రం షూటింగ్ వేగంగా సాగిపోతున్నది.

శ్రీ ముళ్ళపూడి వెంకటరమణ మాటలు, శ్రీ ఆరుద్ర, అనిసెట్టి, నారాయణరెడ్డి, కొసరాజు పాటలు సమకూర్చుతున్నారు.

శ్రీ సుందర్‌లాల్ నహతా, డూండీ, ఈ చిత్రం నిర్మాతలు.



'మంచిమనసులు' శతదినోత్సవం విజయవాడ మారుతీ సినిమాలో జరిగినప్పుడు ఫిలించేంబర్ విందులో నటీనటులు సావిత్రి, నాగేశ్వరరావు మున్నగువారు

సంగ్రహ ప్రకటనలు

యంత్రములు

ఆటోమోటివులు, ట్రక్కులకు, డీసెల్ యింజన్లకు, నాణ్యమైన క్రిమెన్స్ పిస్టన్లు మావద్ద దొరకును. వివరములకు:

Krimens Pistons.
Post Box No. 80, Pondicherry-1.

కావలెను

ఎస్.వి. హైస్కూలు, పెద్దాపురం, తూ. గో. జిల్లా.

ఒక మేథమాటిక్సు బి. ఇడి. అసిస్టెంటు, 2. సోషల్‌స్టడీస్ బి.ఇడి. అసిస్టెంటు, 3. హిందీపండిట్ కావలెను. 6—8—62 లోగా కరెస్పాండెంటుకు దరఖాస్తులు పంపుతూ కాపీ కాకినాడ డిస్ట్రిక్టు ఎడ్యుకేషనల్ ఆఫీసర్‌కు పంపవలెను.

కరస్పాండెంటు.

అద్దెకు

ఆధునిక సౌకర్యములతోను, గరాజితోను హైదరాబాద్, హుమయూన్ నగర్ వి. 4—69 వద్ద ఒక బంగళా అద్దెకు యివ్వబడును. వివరములకు: శ్రీ బకార్ అలీమీర్జా, ఎం. ఏ. ఫోన్ నెం: 32895.

నోటీసు

వరంగల్ అడిషనల్ మున్సిఫ్‌కోర్టులో

ఓ. ఎస్. నం. 56 ఆఫ్ 1962

సిటీ మునిసిపాలిటీ, వరంగల్ —వాది

మహబూబ్ అలీ —ప్రతివాది

క్లెయిము : ఇవ్వవలసిన పన్నుల వసూలు

ప్రతివాది అడ్రెసుకు పంపిన సమను సర్వుకాక వాపసు వచ్చింది. అందువల్ల కోర్టువారు సబ్‌స్టిట్యూటెడ్ సర్వీసుకు ఉత్తరువులు జారీ చేసినారు. 10—8—62 తేదీ ఉ. 11 గం. కు ప్రతివాది కోర్టులో హాజరు కావలసిందిగా ఇందు మూలమున తెలియపరచడమైనది. లేని ఎడల కేసు అతని పరోక్షముగా తీర్మానింపబడును.

హనుమకొండ, ఎం. నరసింహారావు,
13—7—62. వాదితరపు అడ్వకేటు.

ఏజెంట్లు కావలెను

ఆఫ్‌సెట్ క్యాలెండర్లకు ఆర్డర్లు బుక్‌చేయుటకు ఏజంట్లు కావలెను. మనోహరమైన డిజైన్లు, లాభదాయకమైన కమీషను వ్రాయండి.

ELITE CALENDAR CO.
P.B. 1927, MADRAS-1

ఉబ్బసం మందు

రిజిస్టర్డు ఉబ్బసం హిమాలయన్ మూలిక ఉచిత సాయంతో (ఫీర్) 15—8—62 పౌర్ణమినాడు పుచ్చుకుంటే ఉబ్బసం, దొమ్ము, దగ్గు, ఆయాసం పూర్తిగా నయమగును. జాబులు ఇంగ్లీషులో వ్రాయండి.

Manager, SHRI MAHATMA SIDH BABA SEVA ASHRAM,
P.O. Chitrakot, U.P.

టెండరు

ధవళేశ్వరం గ్రామ పంచాయతీ

తూర్పు గోదావరి జిల్లా ధవళేశ్వరం గ్రామ పంచాయతీ తాలూకు ఈ దిగువ ఉదహరించిన పనులకు పంచాయతీ ఆఫీసులో ఖరీదుపై పొందదగు నిర్ణీతమైన షెడ్యూలులో సీలువేసిన టెండర్లు కార్యనిర్వాహకాధికారిచే గాని వారిచే అధికారము పొందిన వరి వ్యక్తిచేతనైనను 24—8—62తేది(శుక్రవారం)సాయంత్రం 4 గంటల వరకు అందుకొనబడును. ఆ దినమే సాయంత్రం 4—30 గంటలకు హాజరైన టెండరుదార్లు లేక వారిచే నియమింపబడినవారి యెదుట తెరువబడును.

1. ధవళేశ్వరం పంచాయతీ ఆఫీసు బిల్డింగు కట్టుట.
   ఎస్టిమేటు మొత్తం రు. 34,000—
   ధరావతు రు. 1,700—
2. తుక్కు డిపోనుండి పోవు క్వారీరోడ్డునకు ప్రత్యేక మరమ్మతు.
   ఎస్టిమేటు మొత్తం రు. 2,600—
   ధరావతు రు. 130—
3. ధవళేశ్వరం కంచరదిబ్బ మెయిన్‌వీధి సోలింగు వేసి కంకర వేయుట.
   ఎస్టిమేటు మొత్తం రు. 2,900—
   ధరావతు రు. 145—
4. ధవళేశ్వరం కర్ణంగారి వీధి ప్రక్కగోడలుకట్టి తిరిగి మెటలు వేయుట.
   ఎస్టిమేటు మొత్తం రు. 2,300—
   ధరావతు రు. 115—
5. బండిగారి వీధి తిరిగి మెటలువేసి ప్రక్క గోడలు మరమ్మతు చేయుట.
   ఎస్టిమేటు మొత్తం రు. 1,600—
   ధరావతు రు. 80—
6. మార్కెటునకు పోవు రోడ్డు కంకరవేయుట.
   ఎస్టిమేటు మొత్తం రు. 1,900—
   ధరావతు రు. 95—
7. ధవళేశ్వరం క్రిస్టియన్ పేట నదిరోడ్డు ప్రక్క గోడలు మరమ్మతు చేయుట.
   ఎస్టిమేటు మొత్తం రు. 1,700—
   ధరావతు రు. 85—

2. కాంట్రాక్టునకు సంబంధించిన ఇతర వరతులు రికార్డులు పంచాయతీ ఆఫీసు పని చేయు రోజులలో ఆఫీసుకాలమందుపొందవచ్చును.

పి. అప్పారావు, కార్యనిర్వాహకాధికారి.

సవరణ

తిరుమలపై 13—8—1962 నుంచి 15—8—1962 వరకూ శ్రీ వేంకటేశ్వరస్వామి వారికి జరిగే పవిత్రోత్సవంలో, ఊరేగింపులకై గృహస్థులు రూ. 62 చెల్లించి, తిరుప్పు ఉత్సవం జరిపించుకొన వీలగును. ఈ మూడు రోజులలో ఇతర ఉత్సవాలేవి జరుపు వీలు లేదు.

తి. తి. దేవస్థానం.

టెండరు నోటీసు

కొవ్వూరులోని లోకల్ లైబ్రరీ గ్రంథాలయ భవనము నకు రు. 1,600—ల ఎస్టిమేటు ప్రకారము ఎలెక్ట్రిఫికేషన్ చేయుటకు సీలువేసిన టెండర్లు యీ క్రింద సంతకము చేసినవారిచే 10—8—62 తేదీ సాయంత్రం 5 గంటల వరకు తీసికొనబడును. టెండరుతోపాటు నూరు రూపాయల రొక్కం ధరావతుగ చెల్లింపవలెను. వివరములు, షరతులు ఆఫీసునుండి తెలుసుకొనవచ్చును. టెండర్లు 10—8—62 తేదీ సాయంత్రం 5—15 గంటలకు తెరవబడును.

పి. గోవిందరావు, సెక్రెటరీ,
లోకల్ లైబ్రరీ అథారిటీ (ప. గో. జిల్లా.)
ఏలూరు.

కావలెను

శ్రీ కన్యకా పరమేశ్వరీ విస్సంశెట్టి వెంకటరత్నం హిందూ హైస్కూలు కొత్తపేట విజయవాడకు ఒక క్వాలిఫైడ్ (టి.టి.సి. కలిగి యున్న) డ్రాయింగు మాస్టరు ఉద్యోగమునకు 5—8—62 లోపల అప్లికేషన్లు సెక్రెటరీ గారికి పంపించవలెను. జీతము గవర్నమెంటు స్కేలు యివ్వబడును.

టేలరు హైస్కూలు, నర్సాపురం
పశ్చిమ గోదావరి జిల్లా.

ఒక ఓరియంటల్ టైటిల్ సర్టిఫికేట్లు కల (తెలుగులో) గ్రేడ్ 2 తెలుగు పండితుడుగా పని చేయుటకు కావలెను. జీత భత్యములు గవర్నమెంటు రేటు ప్రకారం యివ్వబడును. ఇంటర్వ్యూకు పిలిచినచో స్వంత ఖర్చులతో వచ్చి వెళ్లవలెను. అనుభవ, అర్హతలు, పూర్తి వివరములు వ్రాయుచూ సర్టిఫికేట్లు నకళ్లు జతపరచిన దరఖాస్తులు కరస్పాండెంటుకు 15—8—62 వ తేదీ లోపున చేరులాగున పంపుతూ కాపీ జిల్లా విద్యాశాఖాధికారి, పశ్చిమ గోదావరి జిల్లా, ఏలూరుకు పంపవలెను.

కరస్పాండెంటు.

పెద్దాపురం తాలూకా అన్నవరములోని శ్రీ వీరవెంకట సత్యనారాయణస్వామివారి దేవస్థానపు సంస్కృతోన్నత పాఠశాలలో పనిచేయుటకు తర్కవిద్యాప్రవీణ ప్యాసు అయినవారివద్ద నుండి గ్రేడు II ఉద్యోగమునకు దరఖాస్తులు కోరడమైనది.

గవర్నమెంటు స్కేల్లను యితర అర్హతను బట్టి జీతము నిర్ణయింపబడును. దరఖాస్తులు కరస్పాండెంటు, దేవస్థానము, అన్నవరమువారికి ఆగస్టు 10 వ తారీఖులోగా చేరవలెను. కాపీ ఇన్‌స్పెక్టర్ ఓరియంటల్ స్కూల్సు, విజయవాడ వారికి కూడా పంపవలెను.

(Sd.) I. V. Gopalarao,
Hereditary Trustee.

ప్రకటనలు

చేకూరపాడు ఓరియంటల్ మిడిల్‌స్కూలులో ఈ క్రింది ఖాళీలకు అర్హులైన ఉపాధ్యాయులనుండి అప్లికేషన్లు కోరడమైనది: 7—8—1962 తేదీలోగా క్రింది అడ్రసునకు పంపుతూ నకలు శ్రీ ఓరియంటల్ స్కూల్సు ఇన్‌స్పెక్టరు, గాంధీనగర్, విజయవాడ—3 వారికి పంపవలెను. గవర్నమెంటు స్కేలు ప్రకారము జీతము యివ్వబడును.

1. సంస్కృత పండితుడు—1 (సాహిత్య విద్యాప్రవీణ లేక సాహిత్య శిరోమణి (టెయిన్డు).
2. హిందీ పండితుడు—1 (విశారద, లేక ప్రచారక (టెయిన్డు).
3. ఫిజికల్ ఎడ్యుకేషనల్ టీచరు పి.ఇ.టి.—1 (లోయర్ గ్రేడు (టెయిన్డు).

సెక్రెటరీ,
C.S.E. Committee, CHEKURAPADU
ONGOLE (Taluk).

జి. వి. జి. కె. ఆర్. ఓ. హైస్కూలు, పిల్లుట్ల (పోస్టు) పల్నాడు (తాలూకా) గుంటూరు (జిల్లా) తలపు పోస్టులో తెలుగు పండిట్‌గా పని చేయుటకు పూర్తి అర్హతలు కల్గిన అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరబడుచున్నవి. పూర్తి అర్హతలు లేని అభ్యర్థులు గూడా దరఖాస్తులు పెట్టుకొనవచ్చును. దరఖాస్తులు 10—8—62 లోగా చేరవలెను. దరఖాస్తు నకలును నర్సరావుపేట జిల్లా విద్యాశాఖాధికారి గారికి పంపవలెను.

N. GOPI REDDY Correspondent,
G.V.G.K.R.O. High School, Pillutla.

నోటీసు

డీలర్లకు నోటీసు

క్రంపెనీవారు యిప్పటినుంచి తమ బ్రాన్డుపు 25 మరియు 50 గ్రాములు, మరియు కాంపెల్ ప్యాకెట్లు టీ స్టాకులను లేబిల్సులో సహా ఉపసంహరిస్తున్నారు. తిరిగి తెలియజేయువరకు అమ్మకములు నిలిపివేయవలెను.

బాంబే టీ కంపెనీ, కాకినాడ. 27—7—62.

కావలెను

సుప్రసిద్ధ ఆర్టిస్టులచే అందముగా డిజైను చేయబడిన 1963 క్యాలెండర్లు సిద్ధంగా వున్నవి. వివిధ రకాలలో కలవు. కాన్వాసింగులో అనుభవంగలవారు ఇండియా అంతటా కావలెను.

THE AJANTA OFFSET PRINTERS
P.B. No. 132, SIVAKASI (S.I.)
Tel.: "AJANTA."

భారత సహాయక బృంద సహాయం

వినియోగంపై త్వరలో చర్చలు ప్రారంభం

ఢిల్లీ, ఆగస్టు 1— మూడో ప్రణాళిక రెండో సంవత్సరానికి భారత సహాయక బృంద సభ్యులు సోమవారం ప్రకటించిన సహాయాన్ని వినియోగించుకునే నిమిత్తం భారతదేశం, సహాయక బృందంలోని వివిధ సభ్యుల మధ్య ఉభయ పక్ష సంప్రదింపులు త్వరలో ప్రారంభం అవుతాయి.

ఆ సహాయాన్ని ఎక్కువగా ప్రణాళికలోని పథకాలకు వినియోగిస్తారు.

సహాయక బృందం వాగ్దానం చేసిన 87 కోట్ల డాలర్ల సహాయంలో ఏభాగం సమైక్య సహాయంగా ఉండేది నిన్నటివరకు తెలియలేదు. మిత్రదేశాలు యిచ్చే సహాయంలో కొంత సమైక్య సహాయంగా—అనగా ఏ పథకానికి ముడిపెట్టకుండా నిర్ణయించవలెనని భారతదేశం కోరుతూ వచ్చింది. అలా నిర్ణయించడంవల్ల ఆ సహాయాన్ని పారిశ్రామిక ముడిపదార్థాలు విడిభాగాల దిగుమతికి వినియోగించుకునే వీలు కలుగుతుంది. కొన్ని అమెరికా బ్రిటన్ పశ్చిమ జర్మనీలు భారత దేశానికి సమైక్య ఋణాలు యిచ్చి ఉన్నవి. ప్రస్తుతం ఆ దేశాలు యిస్తున్న సహాయంలో కొంత సమైక్య సహాయంగా ఉంటుందని భావిస్తున్నారు.

విదేశీమారక ద్రవ్య పరిస్థితి క్లిష్టంగా ఉన్నందువల్ల కొన్ని సందర్భాలు మినహాయిస్తే గత 2 నెలలుగా దిగుమతి లైసెన్సులు జారీ చేయలేదు. సమైక్య ఋణ సహాయాన్ని గూర్చిన వివరాలు అందగానే ప్రభుత్వం ప్రస్తుత కఠిన దిగుమతుల విధానాన్ని సమీక్షచేసి ఆగస్టు రెండో వారంనుండి లైసెన్సులు జారీచేయడం ప్రారంభిస్తారు.

సమైక్య ఋణసహాయం కొంత ఉదారంగా లభించినప్పటికి కూడా వాస్తవిక వినియోగదారులపై యిదివరకు విధించిన ఆంక్షలు తొలగించే అవకాశం లేదని తెలుస్తున్నది.

ఢిల్లీవర్గాల హర్షం - ఆశాభంగం

ఎక్స్‌ప్రెస్ వార్తాసంస్థ విలేఖరి యిట్లా వ్రాస్తున్నారు : మూడో ప్రణాళిక రెండో ఏడాదికి సహాయంగా 107 కోట్ల డాలర్లు యిస్తామని భారత సహాయక బృందం వాగ్దానం చేసినందుకు ఢిల్లీలోని అభిజ్ఞవర్గాలు హర్షం ప్రకటించినప్పటికీ, యింకా 8 కోట్ల డాలర్ల లోటు భర్తీకానందుకు ఆశాభంగం వెలిబుచ్చినవి.

అదనంగా 160 లక్షల డాలర్ల సహాయం మాత్రం ప్రకటించిన బ్రిటన్, భారతదేశం ఆశించినంత అదనపు సహాయం యిచ్చి ఉంటే యితర పాశ్చాత్యదేశాలు ఎక్కువ సహాయం ప్రకటించి ఉండేవని యీ వర్గాలు పేర్కొన్నవి. అభిరుచి పశ్చిమ జర్మనీ కూడా బ్రిటన్‌ను అనుసరించి ఉండవచ్చునని భావిస్తున్నారు.

ఫ్రాన్సు బెల్జియం నెదర్లాండ్స్ ఉదారంగా ఎక్కువ సహాయం యిచ్చినందుకు ప్రత్యేకంగా హర్షం ప్రకటిస్తున్నారు.

ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి భారత సహాయక బృందం ప్రకటించిన సహాయంవల్ల మూడో ప్రణాళికలో తీవ్రమైన మార్పులు అవసరం కాకపోయినప్పటికి దిగుమతులపై ప్రస్తుత ఆంక్షల సడలింపుకు అవకాశం ఉండదు.

1962—63 ఏడాదికి సహాయక బృందం వాగ్దానం చేసిన సహాయం 115 కోట్ల డాలర్లు పూర్తిగా అందివ్వవచ్చుననే ఆశను ప్రభుత్వ వర్గాలు యిప్పటికి విడనాడలేదు.

వచ్చే ఏడాది ప్రారంభంలో ప్రపంచ బ్యాంకు సమావేశమై ప్రణాళికకు మరికొంత సహాయం యిచ్చే విషయం ఆలోచిస్తారనే సంగతిని యీ సందర్భంలో గుర్తుపెట్టుకుంటున్నారు. అంతే గాక కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ మొరార్జీదేశాయ్ సెప్టెంబరులో లండన్‌కు వెళ్లి అక్కడినుండి వాషింగ్టన్‌కు పోతారు.

ఉత్పత్తిదారుల ఆశాభావం

బొంబాయి: 107 కోట్ల డాలర్ల సహాయం వాగ్దానం చేసినందుకు అఖిల భారత ఉత్పత్తిదారుల సంస్థ అధ్యక్షుడు శ్రీ ప్రభు వి. మెహతా అమెరికాకు భారత సహాయక బృందంలోని దేశాలకు ధన్యవాదాలు ప్రకటించారు. ఈ సహాయం దృష్ట్యా భారత ప్రభుత్వం అత్యవసరమైన ముడి పదార్థాల దిగుమతిపై ఆంక్షలు తొలగించగలదని ఆశిస్తున్నట్లు కూడా పేర్కొన్నారు.

జాతీయ సమైక్యత, మతతత్వం

అశోక్ మెహతా సంఘ ద్వితీయ సమావేశ ప్రారంభం

ఢిల్లీ, ఆగస్టు 1—జాతీయ సమైక్యత మత తత్వ విషయాలకు సంబంధించిన సంఘం శ్రీ అశోక్‌మెహతా అధ్యక్షత క్రింద రెండో వరుస సమావేశాల నిమిత్తం నిన్న యిక్కడ మళ్లీ సమావేశం అయింది.

ఈ నెల 4వ తేదీ వరకు యీ సమావేశాలు జరుగుతవి. ఆ తర్వాత తమ పని ముగించే నిమిత్తం యీ నెల 21వ తేదీ నుండి మూడో వరుస సమావేశాలు జరుపుతారు.

సెప్టెంబరు ఆఖరువారంలో లేదా అక్టోబరు ప్రారంభంలో బెంగుళూరులో సమావేశం అయ్యే జాతీయ సమైక్యతా మండలికి యీ సంఘం తన నివేదిక సమర్పించవలసి ఉన్నది.

ప్రధాన మంత్రి యింట్లో జరిగిన నిన్నటి సమావేశానికి శ్రీమతి ఇందిరాగాంధీ శ్రీ సాదిక్ ఆలీ శ్రీ నంబూద్రిపాద్ ఆచార్య ముజీబ్ శ్రీ బి. సి. సేత్ హాజరైనారు.

ఈ సందర్భంలో మత తత్వానికి తగిన నిర్వచనం యిచ్చే విషయమై సుదీర్ఘంగా చర్చించారు.

ఎక్స్‌ప్రెస్ వార్తాసంస్థ విలేకరి యిట్లా వ్రాస్తున్నారు: నిన్న యీ సంఘం మద్రాసు ముస్లింలీగ్ నాయకుడు శ్రీ మహమ్మద్ ఇస్మాయిల్‌ను విచారణ చేయవలసిఉండగా, ఆయన మరొక రోజు వస్తామని తెలియ చేశారు.

అకాలీ నాయకుడు మాస్టర్ తారాసింగ్ రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ నాయకుడు శ్రీ గోల్వాల్కర్ మొదలగు వారిని యీ సంఘం విచారిస్తుంది.

అనంతపురంలో 'బొంబాయి' ప్రదర్శన

పురపాలకసంఘ సమ్మతి: కొందరు సభ్యుల నిష్క్రమణ

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

అనంతపురం, ఆగస్టు 2—

ఇక్కడ సాగుతున్న బొంబాయి ప్రదర్శన మేనేజరుకు లైసెన్సును తిరస్కరించగా, అతడు పురపాలక సంఘానికి అప్పీలు చేసుకున్నాడు. పురపాలక సంఘం, అధ్యక్షుడు శ్రీ నరసింహులుశెట్టి అధ్యక్షతన సమావేశమై, లైసెన్సును కొనసాగించాలని నిర్ణయించింది. ఈ నిర్ణయం కూడదని కొందరు సభ్యులు వాదించారు.

కాంగ్రెసు సభ్యుడు శ్రీ వి. మునిరత్నం ఇట్లా వాదించారు:— బొంబాయి ప్రదర్శన ఉల్లాసం కల్పించేమాట నిజమే. కానీ జూదం వగైరా అక్రమ కాలక్షేపాలు కూడా నిర్వహిస్తున్నది. అందువలన దీనికి లైసెన్సు ఇవ్వరాదు. ఇది ప్రజలకు నష్టం. అంతే క్షామం మూలాన నష్టపడుతున్న ప్రాంతంలో, విద్యార్థులు కార్మికులు మధ్యతరగతి వారు వచ్చి ఈ అక్రమ కాలక్షేపాలలో పాల్గొని నష్టపోతారు. పైగా దీని వలన పురపాలక సంఘానికి వచ్చే ఆదాయమూ పెద్దది కాదు.

కాంగ్రెసు సభ్యుడు శ్రీ ఎస్. రామారావు ఇట్లా చెప్పారు:— శాంతి భద్రతల నిర్వహణకు ఈ బొంబాయి ప్రదర్శన అనువైనది కాదని పోలీసులు, కమీషనరు, లైసెన్సు ఇవ్వటానికి నిరాకరించారు. కాంగ్రెసు పక్ష సమావేశంలో ఈ విషయం చర్చించి, లైసెన్సు కూడదని తీర్మానించాము. పార్టీ నాయకుడు మరికొందరు ఇవతలికి వచ్చి పార్టీ నిర్ణయాన్ని భంగం చేయరాదు. జూదాలు వగైరా సంఘ వ్యతిరేక చర్యలు జరగకుండా ప్రజలను రక్షించవలసిన బాధ్యత పురపాలక సంఘం పైన ఉన్నది.

ప్రతిపక్ష సభ్యుడు శ్రీ కె. బాలయ్య ఇట్లా అన్నారు:—ప్రతి వార్డులోనూ ఒక చౌక ధాన్యం దుకాణం ఏర్పాటు చేయాలనీ, చౌకగా ధాన్యం సరఫరా చేయించాలనీ కలెక్టరును కోరుతూ ఇప్పుడే ఒక తీర్మానం చేశాము. ఈ తీర్మానం ఇప్పుడు చర్చిస్తున్న ఈ బొంబాయి ప్రదర్శనకు విరుద్ధమవుతుంది. ఈ ప్రదర్శన కూడదు.

ఈ తర్వాత వివిధ సభ్యులతో అధ్యక్షుడు మంతనాలు జరిపి, లైసెన్సు తీర్మానాన్ని వోటుకు పెట్టారు. తీర్మానం నెగ్గింది. కొందరు సభ్యులు సభనుంచి నిష్క్రమించారు.

డా. కట్జూ భవిష్యత్తు

ముఖ్యమంత్రి కాగలడని అనుయాయుల ఆశ

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

భోపాల్, ఆగస్టు 1—డా. కట్జూ మధ్యప్రదేశ్ శాసనసభ సభ్యులుగా ప్రమాణస్వీకారం చేయటంతో, ముఖ్యమంత్రిగా డా. కట్జూ పునస్థాపనకు కాంగ్రెసు అధిష్ఠానవర్గం సంకల్పించి వున్న ఆశ డా. కట్జూ అనుయాయులలో తిరిగి ప్రబలంగా తలఎత్తింది.

కాంగ్రెసు అధిష్ఠానవర్గం మధ్యప్రదేశ్ కాంగ్రెసు రాజకీయాలను అతిశ్రద్ధగా ఆవలోకిస్తున్నదని, ప్రస్తుతం శాసనసభలో అధిక సంఖ్యాకులు డా. కట్జూ ముఖ్యమంత్రి కావాలని కోరుతున్నారని కట్జూ అనుయాయులు తిరిగి ప్రచారం ప్రారంభించారు.

ప్రదేశ్ కాంగ్రెసు నాయకులు మాత్రం, కాంగ్రెసు శాసన సభ్యులలో నూటికి 60 మంది ఇప్పటికీ తమ పక్షాన్నే ఉన్నారనీ, అధిష్ఠానవర్గం కూడా "ప్రజాస్వామ్య విధానాలకు విరుద్ధంగా మధ్యప్రదేశ్ నాయకత్వ సమస్యను అధిక సంఖ్యాకుల అభిప్రాయాలకు విరుద్ధంగా తాము నిర్ణయించబోయేదిలేదని" స్పష్టపరిచి ఉన్నారని వాదిస్తున్నారు.

ముఖ్యమంత్రి శ్రీ బి. ఎ. మాండ్లాయ్ ఆగస్టు 3 వ ఢిల్లీ సమావేశానికి వెళ్లటం, తనకు శాసనసభ పని వత్తిడివలన వీలుపడదని విన్న తెలిపారు.

డా. కట్జూ ముఖ్యమంత్రి ఇంటనే బస చేశారు. విలేఖరులు డా. కట్జూను రాష్ట్ర రాజకీయాలపై అడిగిన ప్రశ్నలకు సమాధానమియ్యటానికి డా. కట్జూ నిరాకరించారు. అయితే ప్రదేశ్ కాంగ్రెసు కార్యవర్గాన్ని రద్దు చేయటం, అధ్యక్షుడు శ్రీ దేశ్‌లేహ్రా రాజీనామాలపై విలేఖరులడిగిన ప్రశ్నలకు డా. కట్జూ ఉర్దూ ద్విపద నొకదానిని చదివారు.

"సున్‌తో సహీ జహాఁ మేఁ హై తేరా ఫసానాకియా
కహతీహై తుఝ్‌కో ఖల్క్-ఏ ఖుదా ఘాయిబానా కియా"

"ఇలా వచ్చి విన్నవు గూరించి ప్రపంచంలో ఏం ప్రచారం సాగుతున్నదో విను. నీ పరోక్షంలో ప్రజలూ అనామకుడూ కూడా ఏమనుకొంటున్నారో తెలుసుకో" అని యీ పద్యం అర్థం. ఇంతకుమించి డా. కట్జూ వివరించలేదు.

భత్కల్‌లో పోలీసుకాల్పులనేరం

ముగ్గురు ఉద్యోగులపై నేరాలు రద్దు

కార్వార్, ఆగస్టు 1— భత్కల్‌లో పోలీసు కాల్పుల సందర్భంగా ముగ్గురు ఉద్యోగులపై ఆరోపించిన నేరాలను మైసూరు ప్రభుత్వం రద్దు చేసినది. వీరిపై ఆరోపణలను సెషన్సు న్యాయమూర్తి శ్రీ డి. వాస్వాహి విచారించి ప్రభుత్వానికి నివేదికను సమర్పించారు.

1958 జూన్‌లో కనరాజిల్లా భత్కల్‌లో జరిగిన పోలీసు కాల్పులలో ఆరోపణలకు గురి అయిన ఉద్యోగులు: సబిన్‌స్పెక్టర్ శ్రీ సలాస్కార్ ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేటులు శ్రీయుతులు, జి. సాల్వేన్, శిరశికార్. గుంపును చెదరగొట్టడానికి వీరు అన్ని ప్రయత్నాలు చేసి విఫలమయిన మీదటనే కాల్పులు జరిపించారని సెషన్సు న్యాయమూర్తి విశ్వసించారు.

ప్రపంచ యువజనోత్సవంపై

ఫిన్నిష్‌విద్యార్థుల నిరసన

హెల్‌సింకీ, జూలై 31—ఇప్పుడు జరుగుతున్న ప్రపంచ యువజన అష్టమ వార్షికోత్సవానికి నిరసనగా ఫిన్లండ్ విద్యార్థులు 3000 మంది "స్వతంత్ర ఫిన్లండ్ కావాలి" అంటూ నినాదాలు చేస్తూ వ్యతిరేక ప్రదర్శనలు సాగిస్తూ నగర మధ్యం చౌకీలో గుమిగూడిన మీదట వారిని చెల్లాచెదురుచేసేందుకు పోలీసులు బాష్పవాయుప్రయోగం చేశారు. 20 మంది విద్యార్థులను పోలీసులు అరెస్టు చేశారు. విద్యార్థులు యువక ఉత్సవంపై రాళ్లురువ్వి ప్రతినిధులను వెక్కిరిస్తూ అల్లరులు చేశారు. ఇది ఎవరో కొద్దిమంది బాలుర పని తప్ప ఫిన్లండ్ విద్యార్థి సంఘాలకు సంబంధం లేదని పోలీసులు వివరించారు.

ఆంధ్ర ఉద్యోగుల సంఘ నూతన కార్యవర్గం

హైదరాబాదు, ఆగస్టు 1— ఆంధ్రప్రదేశ్ ఉద్యోగుల సంఘం జూలై 28న వార్షిక సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు— అధ్యక్షుడు: డా. జి. ఎస్. మేల్కోటే. ఉపాధ్యక్షుడు: శ్రీ ఎస్. కె. శేషాచలం. కార్యదర్శి: శ్రీ ఎ. డి. సత్యనాథన్. సంయుక్త కార్యదర్శులు: శ్రీయుతులు బి. రంగారావు, డి. ఎస్. ఎస్. రావు. కోశాధిపతి: శ్రీ ఆర్. మదనగోపాల్. వ్యవస్థాపక కార్యదర్శి: శ్రీ బి. ఎస్. శ్యామారావు. కార్యవర్గ సభ్యులు: శ్రీయుతులు పి. నారాయణ, హృదయనాథన్, డి. వెంకట్రావు.

పార్లమెంటు సభ్యుడు డా. జి. ఎస్. మేల్కోటే అధ్యక్షత వహించారు.

మైసూరు విద్యార్థుల సమ్మె విరమణ

బెంగుళూరు, ఆగస్టు 1—తాత్కాలికంగా ఆపివేసిన సమ్మెను బేషరతుగా విరమించాలని మైసూరు రాష్ట్ర విద్యార్థుల తాత్కాలిక సంఘం నిన్న రాత్రి నిశ్చయించింది.

తాత్కాలిక సంఘం యీ సందర్భంలో ఒక తీర్మానం చేస్తూ తమ ప్రధాన లక్ష్యాన్ని సాధించినట్లు ముఖ్యమంత్రి యితర మంత్రులు ప్రతిపక్ష సభ్యులు పత్రికలు తల్లిదండ్రులు ప్రజల ఉదారభావంతోపూర్తి విశ్వాసం ఉంచి బేషరతుగా సమ్మె విరమిస్తున్నట్లు పేర్కొన్నారు.

అయినప్పటికి విద్యార్థుల శ్రేయస్సు కాపాడేందుకు రాజ్యాంగ పద్ధతుల ద్వారా కృషి చేయగలమని మళ్లీ హామీ యిచ్చారు.

అంతకు ముందు విద్యార్థులు ముఖ్య మంత్రి శ్రీ నిజలింగప్పను కలుసుకొని మాట్లాడారు.

నీగ్రో నేరస్థుని పునర్జన్మ

మరణశిక్షకు బదులు యావజ్జీవ కారాగారశిక్ష

చికాగో, జూలై 31— ఒక దోపిడీ నేరంలో ఒక రక్షక భటుని కాల్చి చంపిన నేరంపై వచ్చే శుక్రవారం మరణ శిక్ష (విద్యుచ్ఛక్తి కుర్చీలో) గురికానున్న నీగ్రో పాల్ క్రంప్ (వయస్సు 32) ను క్షమించి ప్రాణభిక్ష పెట్టాలనీ అతడు ఖైదులో ఉన్న తొమ్మిదేళ్ళలో పూర్తిగా మారిపోయాడనీ, ఇప్పుడు నీతి నిజాయితీలతో బతకగలడనీ ప్రముఖ న్యాయవాది శ్రీ లూయిస్ కైజర్ ఇక్కడి న్యాయస్థానంలో వాదించారు. ఈ నీగ్రో క్షమాభిక్ష అర్జీపైన ఇటీవల టెలివిజన్‌లో మాట్లాడాడు.

ఇల్లినాయిస్ గవర్నర్ ఈ నీగ్రో విధించిన మరణ శిక్షను రద్దుచేసి, దానికి బదులుగా యావజ్జీవకారాగారశిక్షను విధించారు.

పశ్చిమ బెంగాల్

సేవాదళం: నెహ్రూ ప్రశంస

కలకత్తా, జూలై 31—పశ్చిమ బెంగాల్ ప్రాంతీయ సేవాదళ కార్యక్రమాలు వాటిపై ప్రధాని శ్రీ నెహ్రూ ప్రశంసలను రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ పి. సి. సేన్ నిన్న రాత్రి ఇక్కడ కాంగ్రెసు కార్యకర్తల సమావేశంలో వివరించారు.

సేవాదళంలోని బాలురు చేసిన పారిశుధ్య పనులను శ్రీ నెహ్రూ స్వయంగా చూచి సంతోషించి వారు ఎక్కడ ఎట్లా నివసిస్తున్నారో అడిగి తెలుసుకొన్నారని ముఖ్యమంత్రి చెప్పారు. శ్రీ నెహ్రూ బాలుర సమావేశంలో ఉపన్యసించిన తరువాత అందరికీ రొట్టెలు పంచిపెట్టి తనూ ఒకటి తిన్నారని శ్రీ సేన్ తెలిపారు.

ఇంగ్లండులో రంగు జాతుల వేట

29 మందికి బ్రిటిష్ న్యాయస్థానంలో శిక్షలు

డర్బీ, ఇంగ్లండు, ఆగస్టు 1—రంగు జాతి వారిని ఆకలిగొన్న తోడేళ్లలా వెంటబడి వేటాడుతూ కొందరు బ్రిటిష్ దుండగులు ఇక్కడ జారిహోరి ప్రవర్తిస్తుంటే వారిని అరికట్టటానికి చుట్టుపట్ల మూడు పట్టణాలనుండి పోలీసు సిబ్బందిని రావింపవలసి వచ్చిందని నిన్న న్యాయస్థానంలో పోలీసులు వెల్లడించారు.

పోలీసు సూపరింటెండెంటు ఓ. డబ్ల్యు. హల్లా తలపై తగిలిన గాయాలకు కుట్లు కుట్టించుకొని కట్లు కట్టించుకొని న్యాయస్థానంలో హాజరయ్యారు.పోలీసులు 29 మందిపై 'జాతి విద్వేషాలు రెచ్చగొట్టుతున్నట్లు' నేరారోపణ చేశారు. ఐదు గంటల సేపు విచారణ జరిగిన తర్వాత న్యాయమూర్తి ముద్దాయిలకు కొందరికి జరిమానాలు మరి కొందరికి మూడు నెలలవరకు ఖైదుశిక్షలూ విడివిడిగా విధించారు. సూపరింటెండెంటు హల్లా ఇలా వివరించారు:

"శనివారం నాడు రాత్రి ఒక తెల్లవానికి ఒక రంగుజాతి వ్యక్తికీ కొట్లాటలో తెల్లవారిని ఆస్పత్రికి తీసుకొని వెళ్లి, అక్కడే కొద్ది చికిత్స చేయించి ఇంటికి పంపించారు.

కాని ఆది వారం రాత్రి బాధ్యతారహితులైన కొందరు తెల్లవారు గుంపుకట్టి రంగుజాతుల వ్యక్తులకై వేటాడుతూ బయలు దేరారు. పోలీసులు ఈ వార్త విని అప్పటికి ఆ గుంపును చెదరగొట్టారు. ఇలా బందోబస్తు చేసినా, మొన్న సోమవారం సాయంత్రం తిరిగి కొందరు తెల్లవారికి రంగు జాతుల వారికి కొట్లాట జరిగింది.కత్తి పోటులలో ఒక వ్యక్తిని ఆస్పత్రికి చేర్చి చికిత్స చేయించారు. మద్యపాన గృహాలన్నీ మూసివేయించారు. అంతా ప్రశాంత పడ్డట్టే అయింది.

ఇంతలో కొందరు తెల్లవారు మళ్లీ గుంపుగా బయలుదేరి, కర్రలు, లోడీలు, పాత సీసాలు, విరిగిన కుర్చీ కర్రలు మొదలైనవి పుచ్చుకొని రంగు జాతుల వేటకై బయలుదేరారు. అంతలో పోలీసులు అడ్డుపడితే వారితో కూడ ఘర్షణకు దిగారు. " అని సూపరింటెండెంటు హల్లా వివరించారు. ఈ ఘర్షణలో ఆయన స్పృహతప్పపడిపోయారట.

మైసూరు కళాశాలల రుసుం హెచ్చింపు

శాసనమండలినుండి ప్రతిపక్షసభ్యుల నిష్క్రమణ

బెంగుళూరు, ఆగస్టు 2—కళాశాలల రుసుం హెచ్చింపుపై చర్చకు విద్యాశాఖ మంత్రి శ్రీ ఎస్. ఆర్. కంఠి నిన్న మైసూరు శాసన మండలిలో సమాధానం యిస్తూండగా ప్రతిపక్ష సభ్యులు సభనుండి నిష్క్రమించారు.

సభ్యులలోని ఏకాభిప్రాయం దృష్ట్యా దీనిని పునరాలోచిస్తామని మంత్రి హామీ యిస్తారా అని ప్రజా సోషలిస్టు సభ్యుడు ఒకరు ప్రశ్నించారు.

శ్రీ కంఠి సమాధానమిస్తూ సభలో అనేక రకాల వాదనలు వెల్లడించారని వాటికి తను సమాధానం యిస్తున్నట్లు చెప్పారు.

అందుమీదట ప్రతిపక్ష నాయకుడు శ్రీ యం.పి. ఈశ్వరప్ప మాట్లాడుతూ ప్రభుత్వం ఎలాంటి వాగ్దానం చేయకపోవడం మూలాన ప్రతిపక్షం సభలో ఉండి లాభంలేదని కాబట్టి నిష్క్రమిస్తున్నట్లు ప్రకటించారు. ఆయన వెంబడి మరో 4 గురు సభ్యులు సభనుండి వెళ్లిపోయారు.

శ్రీ కంఠి తన సమాధానంలో ప్రభుత్వ నిర్ణయాన్ని సవరించడం తనకు సాధ్యం కాదని అన్నారు. కాని ఆ నిర్ణయాన్ని ఎలా అమలు జరుపడం అనే విషయమై ఆలోచిస్తామని, ఈ సందర్భంలో తలిదండ్రుల ప్రతినిధులను గూడా ఆహ్వానిస్తామని వివరించారు.

అంతకుముందు శ్రీ జె. బి. ముల్లారాధ్య (ప్రజాసోషలిస్టు) కళాశాలల రుసుం హెచ్చింపును గూర్చి తీర్మానం ప్రతిపాదిస్తూ కనీసం యీ హెచ్చింపును తాత్కాలికంగా ఆపుచేయాలని సూచించారు.

ఒరిస్సాలో బడిపిల్లలకు పాల సరఫరా ఆపివేత

భువనేశ్వర్, ఆగస్టు 1— ఒరిస్సాలో బడిపిల్లలకు పాలు పంచిపెట్టే పథకాన్ని, పాలకు వాడుతున్న పాలపొడి రసాయన పరీక్షలో మంచిదని ఋజువయ్యే వరకూ నిలిపివేయవలసిందిగా ప్రభుత్వం ఉత్తర్వు చేసింది.

ఇటీవల గంజాం జిల్లా పొండాఖోల్ గ్రామంలో ఈ పొడితో తయారు చేసిన పాలు త్రాగిన 24 మంది పిల్లలలో పదిమంది ఆకాల మరణానికి గురిఅవటంతో, ఈ పాలపొడిని రసాయన పరీక్షకై కలకత్తా పంపారు. పాలు త్రాగి జబ్బుపడ్డ మిగిలిన 24 మంది పిల్లలూ పురుషోత్తమపురం ఆస్పత్రిలో చికిత్స వల్ల తేరుకొని ఇప్పుడు సుఖంగా ఇళ్ళకు చేరుకున్నారు.

రసాయన పరీక్షలో పిల్లల పాలుకు వాడుతున్న పాలపొడిలో ఎట్టి దోషమూ లేదని నిరూపణ అయ్యేవరకూ బడి పిల్లలకు పాల సరఫరా నిలిపివేస్తారు. ఈ సంఘటనపై స్వయంగా దర్యాప్తుకై ఒరిస్సా ఆరోగ్య మంత్రి డా. వి. ఎ. జనార్దనరావు ఆ గ్రామం వెళ్తున్నారు.

డా॥ రాయ్ స్మారకనిధి:

శ్రీ నెహ్రూ విజ్ఞప్తి

కలకత్తా, ఆగస్టు 1— పశ్చిమ బెంగాల్ మాజీ ముఖ్య మంత్రి కీ. శే. బి. సి. రాయ్ స్మారక నిధికి దేశంలో అన్ని ప్రాంతాల ప్రజలు సహాయం చేయాలని ప్రధాని నెహ్రూ విజ్ఞప్తి చేశారు.

డా. రాయ్ స్మారక చిహ్నంగా నగరంలో అత్యాధునిక సదుపాయాలతో బాలల ఆసుపత్రిని నిర్మించాలని నిశ్చయించారు. ఈ ఆసుపత్రిలో బాలల గ్రంథాలయం, బాలల అభిమాన కాలక్షేప కేంద్రం కూడా ఏర్పాటు చేస్తారు. ఆసుపత్రి చుట్టూ పార్కులు ఉంటాయి.

పాకిస్తాన్ నూతన రాజ్యాంగద్వేషులు

శత్రువుల ప్రతినిధులని అయూబ్‌ఖాన్ ఆరోపణ

కరాచీ, ఆగస్టు 1—పాకిస్తాన్ దేశానికి తాను యిచ్చిన నూతన రాజ్యాంగాన్ని చించివేయాలని కోరుతున్న వా రందరూ "విధ్వంసకారులని, శత్రువుల ప్రతినిధులని" పాకిస్తాన్ అధ్యక్షుడు శ్రీ అయూబ్‌ఖాన్ ఆరోపించారు.

వారిలో కొందరు కమ్యూనిస్టులనీ, మిగిలిన వారు ఈ దేశానికి శత్రువులైన వారి ప్రతినిధులని శ్రీ అయూబ్‌ఖాన్ అన్నారు. రైలు ప్రయాణంలో ప్రజలను కలుసుకోవడాన్ని ఒక కార్యక్రమంగా పెట్టుకొని మూడు వారాల కాలంలో రెండవసారిగా సార్గోడా రైలు స్టేషన్‌లో జరిగిన సభలో ప్రసంగిస్తూ శ్రీ అయూబ్‌ఖాన్ తాను పాకిస్తాన్ దేశానికి యిచ్చిన నూతన రాజ్యాంగంలోని ప్రతి సూత్రాన్ని తాను సమర్థించ గలనని అన్నారు. అయినా యిది మానవులచే తయారు చేయబడిన రాజ్యాంగం గనుక కొన్ని సవరణలు చేయవలసిన అవసరం ఏర్పడవచ్చునని అన్నారు.

క్రితంలో కష్టాలను రుచిచూచి ఉన్న కొందరు వ్యక్తులు తన వద్దకు వచ్చి దేశానికి యీ రాజ్యాంగాన్ని యివ్వడంలో తాను త్వరపడినట్లు చెప్పారని సూచించారు.

ఈ నూతన రాజ్యాంగం క్రింద ఏర్పడిన శాసన సభలు పనిచేయడం ప్రారంభించిన వెంటనే కొందరు వ్యక్తులు దేశంలో కల్లోలాన్ని లేవదీసి, అయోమయావస్థను సృష్టించ సాగినారని ఇది చాలా గర్హించదగినదని వారి ప్రవర్తనా విధానం పాకిస్తాన్ సైనిక విప్లవానికి పూర్వం వుండిన విధానంలోనే వున్నదనీ అన్నారు.

శాంతిని భంగపరచడానికి ప్రయత్నిస్తున్నవారు తమ గోతులను తామే త్రవ్వుకొనడమే కాక దేశ వినాశనానికిగూడా దారి వేస్తున్నారని శ్రీ అయూబ్‌ఖాన్ హెచ్చరించారు.

ఇట్టి విధ్వంసకారుల మాటలను చెవిపెట్టవలదని శ్రీ అయూబ్‌ఖాన్ ప్రజలను కోరారు.

నూతన రాజ్యాంగ నిర్మాణ కృషిలో తాను క్రితంలో ఉండిన లోటుపాట్లను సరిదిద్ది, పాకిస్తాన్ స్థాపకుడైన శ్రీ ఆర్. ఎం. ఏ. జిన్నా, పాకిస్తాన్ మొదటి ప్రధాని శ్రీ లియాఖత్ అలీఖాన్‌ల మరణానంతరం ఈ దేశాన్ని పట్టుకున్న కష్టాలను తొలగించాలనే ఉద్దేశపడినానని శ్రీ అయూబ్‌ఖాన్ చెప్పారు.

మార్కెట్ ధరలు

వెండి బంగారు

మద్రాసు

మద్రాసు, ఆగస్టు 2—

సవరన్ 8 గ్రాములు	99—00
పాట్నా బంగారు 10 గ్రాములు	128—00
మూసి బంగారు 10 గ్రాములు	126—00
వెండి కడ్డీ రెడీ 1 కిలోగ్రాము	216—50
చిల్లర ధర 10 గ్రాములు	2—25

నూనె ధరలు

వేరుసెనగ (80 కిలో గ్రాముల బస్తా) కోరమాండల్ వేరుశనగ కొత్తపంట. రు. 72—00, 73—00

వేరుసెనగ నూనె, 100 కిలో గ్రాములు మద్రాసువద్ద (పంకంతో సహా) రెడీ రు. 181—70

ఆగస్టు రు. 182—00

1963 జనవరి రు. 179—50

ఆముదం (100 కిలోగ్రాములు కాండీ తీరు) పత్తూరు సరకు, మద్రాసువద్ద రు.150—00.

కొబ్బరినూనె(16—6 కిలోగ్రాముల డబ్బా సహా) యుస్.ఎస్. క్వెలన్‌రు. 47—50

రాజా అంబు రు. 46—50

నెనగపట్టు (72—06 కిలో గ్రాముల బస్తా) ఎక్స్‌పెల్లర్ రకం రు. 29—75

చక్కెర 100 కిలోగ్రాములు టోకు ధర రు. 113—44

'ట్రికా' బ్రాండ్ జింక్‌క్లోరైడ్, జింక్ సల్ఫేట్, జింక్ అసిటేట్, కాల్షియం క్లోరైడ్ ఫ్యూస్డ్ అండ్ అన్‌హైడ్రస్, కాల్షియం ఫార్మేట్

వివరములకు దిగువ విలాసానికి వ్రాయండి:

ది ఇంటర్‌నేషనల్ కెమికల్ ఏజెన్సీస్,
పోస్టు బాక్సు నెం. 6777, కలకత్తా—7.

లాభదాయకమైన లఘు పరిశ్రమ ప్రారంభించండి

"అధునాతన కుటీర పరిశ్రమలు" (తెలుగు) పుస్తకంలో లాభదాయకమైన వివిధ పరిశ్రమలు వున్నాయి. ఈ పరిశ్రమలలో వున్నవారు చక్కటి లాభాలు ఆర్జిస్తున్నారు. ప్రతి పరిశ్రమను గూర్చి సంక్షిప్తమైన వివరాలు, ముడి పదార్థాలు లభించే చోట్లు, ముడిపదార్థం కొనుగోలుకు, వాయిదాల పద్ధతిన యంత్రాల కొనుగోలుకు ప్రభుత్వం యిచ్చే సహాయం యిందులో వున్నాయి. లఘు పరిశ్రమలు ప్రారంభింప దలచుకున్న వ్యక్తుల సమస్యలకు తగిన పరిష్కార మార్గాలు యిందులో వున్నాయి. పుటలు 878, సుమారు 800 బొమ్మలు, ధర రూ. 13. తపాలా రుసుము రూ. 1—61. ఫోన్: 229835

COTTAGE INDUSTRIES (NA-68) P.B. 1262, Jamuna Road, Delhi-6.

టెండరు నోటీసు

నెల్లూరు జిల్లా సూళ్ళూరుపేట తాలూకా నాయుడుపేట పంచాయతీ

ఇందు క్రింద వహోదైన పనులకు సీలువేసిన టెండర్లు తే. 10—8—'62 ది. సాయంత్రము 4 గంటలకు నాయుడుపేట పంచాయతీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ వారిచే తీసుకొనబడును. నిర్ణీతమైన డిపాజిట్లు ఆఫీసులో చెల్లించి, రసీదులు పొంది, టెండరు ఫారములకు జతపరచి, పంపవలెను. అదే తేదిన టెండరుదార్ల సమక్షములో 4—30 గం. లకు తెరువబడును.

ఇతర విషయములు ఆఫీసు పనిచేయు కాలములో తెలుసుకొనవచ్చును.

వరుస నెం.	పని యొక్క పేరు	ఎస్టిమేట్ మొత్తం	కట్టవలసిన డిపాజిట్టు
1.	నాయుడుపేట కాలువలకు పైడు కాలువలు కట్టుట	5000/—	250/—
2.	నాయుడుపేట కాలువలకు పైడుకాలువలు కట్టుట	5000/—	250/—
3.	ఆఫీసుబిల్డింగునకు కాంపౌండుగోడ కట్టుట	3500/—	[illegible]5/—
4.	కావేరిపాకం వెంకటసుబ్బయ్య యింటి ప్రక్కన వుండు బావి మంది కాలువ 1 తొట్టిని కట్టుటకుగాను	700/—	35/—

(సం) కె. సుబ్బయ్య.
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు,
నాయుడుపేట పంచాయతీ,
నెల్లూరు జిల్లా.

పరిశోధన ఉపకార వేతనాలు

సమాజాభివృద్ధి తత్సంబంధమైన రంగాలలో

సమాజాభివృద్ధి, తత్సంబంధమైన రంగాలలో పరిశోధనలు నిర్వహించటానికి ఏడుగురు పరిశోధకులకు ఉపకార వేతనాలు మంజూరు చేసేందుకుగాను భారతీయుల నుండి దరఖాస్తులను ముస్సోరి సమాజాభివృద్ధి జాతీయ సంస్థ కోరుతున్నది.

కాలపరిమితి: పరిశోధనకార్యం అవసరాన్ని బట్టి ఒక సంవత్సరం నుంచి రెండేండ్ల వరకు.

విలువ: (1) నెలకు రూ. 250/— (2) పరిశోధనకు సంబంధించిన పనికి అయ్యే ఖర్చుల కొరకు రూ. 600/—

వయస్సు: 1962 జూలై 15 వ తేదీనాటికి 35 యేండ్లకు పైబడరాదు.

కనీసపు అర్హతలు: ఒక సాంఘిక శాస్త్ర విషయంలో రెండవ తరగతి మాస్టర్ డిగ్రీ.

ఈ ఉపకార వేతనాలు ఏ విశ్వవిద్యాలయంలో గాని విశ్వవిద్యాలయ అనుబంధ సంస్థలలోగాని యివ్వబడుతవి. ఈ పనికి ఎన్నికయ్యే విద్యార్థులు వారు డాక్టరేట్ డిగ్రీ పొందాలని అభిలషిస్తే పరిశోధనలను అంత వరకు సాగించటానికి అనుమతి ఇవ్వబడును.

ఈ విధంగా ఎన్నికయ్యే పురుషుడుగాని, స్త్రీగాని ఈ ఉపకార వేతనం తప్ప మరే ఉద్యోగంగాని చేయకుండా తమ పూర్తి వేళను తాము ఉద్దేశించిన పరిశోధనకే వినియోగించాలి.

దరఖాస్తులు అందజేసేందుకు గడువు: 1962 ఆగస్టు 20.

నమూనా దరఖాస్తు పత్రాలు యితర వివరాలకు దిగువ విలాసానికి వ్రాయండి:

డైరెక్టర్ ఆఫ్ రిసర్చి,
నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కమ్యూనిటి డెవలప్‌మెంట్
రాధాభవన్, ముస్సోరి.

DA-62/258

ఢిల్లీ మార్గంలో నేపాల్ విమానం అదృశ్యం

నేపాల్ రాయబారితోసహా 10 మంది ఉండినట్లు వార్త

ఢిల్లీ, ఆగస్టు 2—

8 గురు ప్రయాణీకులతో ఖాట్మండు నుండి ఢిల్లీకి వస్తుండిన నేపాల్ విమానయాన సంస డకోటా విమానం నిన్న దోవలో అదృశ్యమైన పిమ్మట దాని జాడ తెలియలేదు.

విమానంలోని ప్రయాణీకులలో భారతదేశంలోని నేపాల్ రాయబారి శ్రీ యన్. పి. థాపా ఒకరు.

పొద్దుపోవడంవల్ల నిన్న రాత్రి అన్వేషణ ఏర్పాట్లకు వీలులేకపోయిందని సఫ్దర్‌జంగ్ విమానాశ్రయ ఉద్యోగి చెప్పారు.

విమానంకోసం గమనించవలసిందిగా దాని ప్రయాణమార్గం వెంబడి ఉన్న పోలీసు రైల్వే అధికారులను హెచ్చరించారు.

నిన్న మధ్యాహ్నం దాదాపు ఒంటిగంటకు సఫ్దర్‌జంగ్ విమానాశ్రయంతో డకోటా విమాన వార్తా సంబంధాలు ముగిసినట్లు విమానాశ్రయ అధికారులు చెప్పారు.

ఆ సమయంలో విమానం తెలియపరచిన సమాచారాన్నిబట్టి గోరక్‌పూర్‌కు వాయవ్యంగా దాదాపు 65 మైళ్ల దూరంలో డకోటా విమానం ప్రయాణం చేస్తుండాలని కూడా వివరించారు. అనగా ఆ విమానం పర్వతాలను దాటినట్లు తెలుస్తున్నదని చెప్పారు.

విమానంలో 6 గురు ప్రయాణీకులు, 4 గురు వైమానికులు ఉండినారు.

నేపాల్ విమానం నిన్న సాయంత్రం 3—30 గంటలకు ఢిల్లీకి చేరవలసి ఉండినది. సాయంత్రం దాదాపు 4 గంటలకు ఢిల్లీలోని నేపాల్ విమానయాన సంస్థ కార్యాలయంవారు తొలిసారిగా డకోటా విమానం జాడ తెలియలేదని ఖాట్మండుకు తెలియపరిచారు.

భారత సరిహద్దు ప్రాంతాలలో అక్కడక్కడ్ల నుండి భూమార్గంలో అన్వేషణ జట్లు బయలుదేరినవి.

ఖాట్మండునుండి ఢిల్లీకి వచ్చే విమానాలు హిమాలయ పర్వతాలను కీకారణ్యాలను దాటుకొని రావలసి ఉన్నది.

అదృశ్యమైన విమాన ప్రయాణీకులలో ఒక భారతీయుడు, ఒక నేపాల్ దేశీయుడు, అమెరికావారు ఇద్దరు, కెనడా పోలెండు దేశీయులు ఒక్కొక్కరు ఉండినారు.

లోగడ భారత విమానయాన సంస్థలో పనిచేసిన వైమానికుడు కెప్టెన్ దస్తూర్ విమానం నడుపుతుండినారు.

డకోటా విమానం ఖాట్మండునుండి బయలుదేరిన 50 నిముషాలకు అక్కడి విమానాశ్రయంతో దాని వార్తా సంబంధాలు తెగిపోయినవి.

డకోటా విమానం చివరిసారి ఖాట్మండు విమానాశ్రయానికి సమాచారం ప్రసారం చేసినప్పుడు యిబ్బందిగా ఉన్నట్లు చెప్పలేదు.

విదేశీమారక ద్రవ్య అవసరాలు

శ్రీ మొరార్జీ దేశాయ్ ఆశాభావం

ఢిల్లీ, ఆగస్టు 2—మూడో ప్రణాళిక విదేశీ మారక ద్రవ్య అవసరాలను ప్రత్యేకంగా ప్రస్తుత సంవత్సర అవసరాలను తీర్చగల అవకాశాల అన్వేషణను గూర్చి ఆర్థిక మంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్ ప్రభుత్వంలోని తన సహచరులకు ఆశాభావం ప్రకటించినట్లు తెలుస్తున్నది.

ఇటీవల తను విదేశాలలో పర్యటించిన సందర్భంగా మూడో ప్రణాళిక రెండో విడాదికి సహాయంపొందే విషయమై విదేశీ ప్రభుత్వంతో తను జరిపిన చర్చలను గూర్చి శ్రీ దేశాయ్ యితర మంత్రులకు నివేదించారు.

భారత సహాయక బృందం మంగళవారం ప్రకటించిన సహాయాన్ని గూర్చి ప్రస్తావిస్తూ, ప్రస్తుత సంవత్సరంలో ప్రణాళికా ఖర్చులు భరించేందుకు లోటుగా ఉన్న 8 కోట్ల డాలర్ల లోటు ఎక్కువ శ్రమలేకుండా భర్తీ కావచ్చునని తను విశ్వసిస్తున్నట్లు చెప్పారు.

భారతదేశం తీసుకునే ఋణాలను వస్తు సామగ్రిరూపంలో తిరిగి చెల్లించే పద్ధతికి అనుమతి యివ్వాలనే కోర్కెను సహాయం చేస్తున్న దేశాలు ఎక్కువగా అర్థం చేసుకోవడం శ్రీ దేశాయ్ సంభాషణల ఫలితంగా కలిగిన ఒక ముఖ్య ఫలితంగా కనుపిస్తున్నది.

ఈ ప్రతిపాదనను ఖరారు చేసేలోగా మరి కొంతకాలం ప్రాథమిక సంభాషణలు జరుగవలసి ఉన్నది.

పత్తిపంట వృద్ధికి సమగ్ర పథకం

వ్యవసాయ నిపుణుల సిఫారసు

ఢిల్లీ, ఆగస్టు 1—ఆంధ్రప్రదేశ్, మైసూరు, మద్రాసు, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, గుజరాత్, ఉత్తరప్రదేశ్, రాజస్థాన్, పంజాబ్ రాష్ట్రాలలో పత్తిపంట అభివృద్ధికై సమగ్ర పథకాలను ప్రవేశపెట్టాలని ప్రభుత్వానికి వ్యవసాయ నిపుణులు సిఫారసు చేశారు.

కేంద్ర వ్యవసాయ—ఆహారశాఖ, ప్రణాళికా సంఘం ఆహ్వానంపై వ్యవసాయ నిపుణులు నిన్న ఇక్కడ సమావేశమైనారు. కొత్తగా సాగుక్రిందకు తీసుకువచ్చే భూములలో పత్తి, నూనె గింజల పంటలు పెంచాలని వీరు సూచించారు. అయితే ఈ కొత్త భూములలో రైతులు చెరుకుపైరు వేయకుండా హామీ లభించడానికి తగు చర్యలు తీసుకోవలసి ఉంటుంది. ఈ విషయంలో ప్రభుత్వం నిపుణుల సలహాలను కోరినది.

వ్యవసాయదార్లకు చెరుకు పంటపై ఉన్న మోజు పత్తిపంటపై లేదని ప్రభుత్వ ప్రతినిధి ఒకరు తెలిపారు.

అదనపు భూమిశిస్తు చట్టవిరుద్ధమైనది

శ్రీ తెన్నేటి విశ్వనాధం వివరణ

హైదరాబాదు, ఆగస్టు 2—

అదనపు భూమిశిస్తు ప్రామాణికంగావున్న అసలు తరం రేటుకు ప్రభుత్వ శాసన సమ్మతమైన అనుమతి లేనందున అదనపు పన్నుల శాసనం చట్టబద్ధం కాజాలదని శ్రీ తెన్నేటి విశ్వనాధం శాసన సభలో అన్నారు.

హైదరాబాదుతోని రివెన్యూశాసనాలు చాల అగమ్యంగావున్నవనీ, ఆంధ్రలో అటువంటి చట్టం అంటూ ఏదిగానీ లేదనీ, శిస్తు వసూళ్ల అధికారాన్ని 1864 ల్యాండు రివెన్యూ రికవరీ చట్టం క్రింద ఖాయపరచటం జర్గింది కానీ శిస్తువిధించే హక్కు మృగ్యంగా వున్నదనీ, ఈ విషయం 1903—1904 లో మద్రాసు హైకోర్టు న్యాయమూర్తులు శ్రీ సుబ్రహ్మణ్య అయ్యరు, శ్రీ భాష్యం అయ్యంగారు తమ తీర్పులలో వివరించి వున్నారనీ శ్రీ తెన్నేటి అన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం భూమి శిస్తు విధించటానికిగానీ, తగ్గింపు, హెచ్చింపు చేయటానికి గానీ హక్కును చట్టరీత్యా స్థిరపరుచలేదనీ, పూర్వం భారతదేశంలో రాజ్యాధికారి ఈ హక్కు కలిగివుండేదనీ, శ్రీ తెన్నేటి వ్యక్తపరిచారు.

భారత రాజ్యాంగ అమలులోనికి వచ్చిన తర్వాత బ్రిటిష్‌కాలంనాటి అనుభవసిద్ధమైన శాసనాలన్నీ రద్దు అయినవనీ, భారత రాజ్యాంగంలోని 265 సెక్షన్ ప్రకారం శాసన సమ్మతిలేనిదే ఏ పన్నుగానీ విధించరాదనీ, మోటారుబండ్ల చట్టం చేస్తున్నపుడు తాను ఈ విషయాన్ని తెలియజేశాననీ, ప్రభుత్వం ముందిగా వసూలుచేసిన పన్ను వసూళ్లకు పూనుకొన్నందున రూ. 2 కోట్లవరకూ తిరిగి చెల్లించవలసిన అవసరం ఏర్పడినదని శ్రీ తెన్నేటి అన్నారు. ఒకవేళ అదనపు భూమిశిస్తు శాసనాన్ని కూడా రద్దుచేస్తే, ప్రభుత్వం వసూలు చేయనున్న శిస్తు పూర్తిగా తిరిగి చెల్లించవలసి వస్తుందనీ, ఈ పరిస్థితి చక్కబడటానికి శాసన సంబంధమైన ఇతర సర్దుబాటు అవసరమనీ శ్రీ తెన్నేటి తెలియజేశారు.

శ్రీ ఎస్. ప్రసాదరావు (క):—వర్షాభావం వల్ల మెట్టభూములన్నింటిలోనూ భూసారం చాలవరకూ తగ్గిపోతున్నది. దానివల్ల ఉత్పత్తి కూడా చాలవరకూ దెబ్బతిన్నది. అటువంటి భూములపై శిస్తు పెంచటం చాల అన్యాయం. మెట్టభూముల సాగు లాభదాయకం కావటానికి ప్రభుత్వం రైతులకు హెచ్చుగా వసతులు కల్పించవలసి వుంటుంది. 1945—46 లో మెట్ట ఒక ఎకరానికి 415 పుట్లు పండుతూ వుండేది. ఇప్పుడు ఒక పుట్టికిపైగా పండటం లేదు. మెట్టభూముల సాగు ఖర్చులు విపరీతంగా పెరిగిపోయినవనీ, రాలుబడి పెరుగుటానికి భూసారం వృద్ధి చెందలేదని అనంతరామన్ సంఘం తమ నివేదికలో పేర్కొన్నది. కావున సాంఘికన్యాయం కలుగజేయటానికైనా మెట్టభూములపై అదనపు పన్ను విధించరాదు.

శ్రీ పి. వెంకటేశ్వర్లు (క):— అదనపు భూమిశిస్తు శాసనంలోని 3 వ సెక్షన్ శాస్త్రీయమైనదికాదు. పన్నువేయక పూర్వం తీసుకోవలసిన సెటిల్‌మెంటు కార్యక్రమాలను గురించి పన్నుల విచారణ సంఘం చేసిన సూచనలను ప్రభుత్వం ఖాతరు చేయలేదు. ఒక పర్యాయం పన్ను విధించినపుడు కనీసం 10 సంవత్సరాలైనా స్థిరత్వం వుండాలి.

కాంగోలో సమితి వ్యవహారాలు

భద్రతా మండలినుండి క్రొత్త ఆదేశాలు అక్కర్లేదట

సమితి, ఆగస్టు 1—కాంగోలోని సమితి వ్యవహారాల నిర్వహణకై భద్రతామండలినుండి ఒక నూతన ఆదేశానలిని పొందాలనే ఉద్దేశాన్ని సమితి ప్రధాన కార్యదర్శి శ్రీ థాంట్ పూర్తిగా వదలుకున్నారని తెలిసింది.

అయితే కాంగోలో సమితి కార్యక్రమాల విజయం కోసం సమితి సభ్య దేశాలన్నీ అన్ని విధాల ప్రయత్నించాలని శ్రీ థాంట్ నేడు విజ్ఞప్తి చేశారు.

కాంగోలోని సమితి కార్యక్రమాలకు సంబంధించిన సంపూర్ణ నివేదికను ఆగస్టు మధ్య కాలంలో తాను భద్రతామండలికి సమర్పిస్తాననీ, దీనికోసం సమితిని ప్రత్యేకంగా సమావేశపరచవలసిన అవసరంగానీ, అది ప్రత్యేకంగా తీసుకోవలసిన చర్యగానీ ఏదీలేదని శ్రీ థాంట్ సమితిలోని కాంగో వ్యవహారాల సలహా సంఘానికి తెలియజేశారని సమితి ఉద్యోగి ఒకరు చెప్పారు.

శ్రీ థాంట్ మొన్న కాంగో వ్యవహారాల సలహా సంఘానికి చేసిన విజ్ఞప్తి పూర్తి పాఠాన్ని ఈ రోజున ప్రకటిస్తారనీ, ఈ సంఘంలోని సభ్య దేశాల కన్నిటికీ ఈ విజ్ఞప్తి చేరిన తరువాతనే దీన్ని ప్రకటించాలన్న ఉద్దేశంతో ఆపి ఉంచడమైనదనీ సమితి ఉద్యోగి తెలియజేశారు.

అస్సాం—నాగా సరిహద్దు ప్రాంతం పరిస్థితి

చాలా బాగుపడినట్టు ప్రకటన

షిల్లాంగ్, ఆగస్టు 2—భద్రతాదళాలు కట్టుదిట్టాలను అధికం చేసినందువల్ల ఇప్పుడు అస్సాం—నాగా ప్రాంత సరిహద్దు పరిస్థితి కొంత ప్రశాంతంగా వున్నదని అస్సాం పోలీసు ఇన్‌స్పెక్టర్ జనరల్ శ్రీ ఆలీ తెలియజేశారు. వారు సరిహద్దు ప్రాంతాలలో పర్యటించి ఇటీవలనే తిరిగి వచ్చారు. సరిహద్దు ప్రాంతాలలో గస్తీ కేంద్రాలను ఇంకా ఎక్కువగా నెలకొల్పాలని స్థానిక ప్రజలు కోరుతున్నట్టు వారు చెప్పారు. అన్నిటికంటే ముఖ్యంగా ముందు ఆ ప్రాంతాలకు వార్తా సంబంధాల పరిస్థితిని అభివృద్ధిపరచాలని శ్రీ ఆలీ అన్నారు.

శ్రీ ఆలీ తన పర్యటనలో డేర్‌గాంలోని పోలీసు శిక్షణ కళాశాలను సందర్శించారు. అక్కడ ఒక అపరాధ పరిశోధన శిక్షణ పాఠశాలను స్థాపించే విషయం వారు అక్కడవారితో చర్చించారు. ఈ పాఠశాల 1963 నుంచి పని ప్రారంభించవచ్చునని వారు చెప్పారు. పాకిస్తానీయుల అక్రమ ప్రవేశాన్ని అరికట్టేందుకు భారత ప్రభుత్వం తాత్కాలికంగా ఒక పెద్ద సిబ్బందిని మంజూరు చేసినట్టు శ్రీ ఆలీ చెప్పారు.

రష్యా అణ్వాస్త్ర పరీక్షలు: జ్యోతిబాసు సమర్థన

కలకత్తా, ఆగస్టు 1—మాస్కోలో జరిగిన సంపూర్ణ నిరాయుధీకరణ— ప్రపంచ శాంతి సమ్మేళనానికి హాజరై వచ్చిన పశ్చిమ బెంగాల్ ప్రతినిధులను ప్రదేశ శాంతిమండలి నిన్న సత్కరించినది.

శాసన సభా ప్రతిపక్ష నాయకుడు శ్రీ జ్యోతిబాసు ఈ సందర్భంగా జరిగిన సభలో మాట్లాడుతూ అమెరికా అణ్వస్త్ర పరీక్షలకు నిరసనగా రష్యా కూడా అణ్వస్త్ర పరీక్షలను ప్రారంభించినదనీ, పాశ్చాత్య దేశాలు విరమించుకొంటే రష్యా కూడా తప్పకుండా విరమించుకొంటుందనీ అన్నారు. నిరాయుధీకరణ రాజకీయ సంబంధమైనది కాదు. హార్దిక సంస్కారం ద్వారా మాత్రమే సాధ్యమౌతుందని అన్నారు.

పార్లమెంటు సభ్యుడు హిఫ్జుర్‌రహమాన్ మృతి

ఢిల్లీ, ఆగస్టు 2—జమాయత్-ఉల్-ఉలేమా హింద్ ప్రధాన కార్యదర్శి, పార్లమెంటు సభ్యుడు మౌలానా హిఫ్జుర్ రహమాన్ నేటి ఉదయం ఇక్కడమరణించారు. వీరివయస్సు 62సంవత్సరాలు.

క్రీడాలోకం

పంజాబు పోలీసు జట్టు విజయం

ప్రదర్శన పోటీ

మద్రాసు, ఆగస్టు 1— పంజాబు పోలీసు జట్టు అసమాన ప్రజ్ఞతోఆడి మద్రాసు రాష్ట్రం జూనియర్ జట్టును కార్పొరేషన్ స్టేడియంలో ఈ సాయంత్రం 5—2 గోలుతో ప్రదర్శన ఫుట్‌బాల్ పోటీ యందు ఓడించింది.

పోలీసుజట్టు ఆటగాళ్ళు ఆది నుండి పద్ధతి పూర్వకంగా దాడులు సాగించి స్థానిక జట్టును అవలీలగా గెలిచారు. గోపాల్‌సింగ్ పోలీసుల తొలిగోలును 14 వ నిమిషాన సాధించాడు.

మరుక్షణంలో మద్రాసు జట్టు పట్టుదలతో ఒక గోలు గావించి సమానమైనారు. ఈ గోలును గంగాధరన్ వేశాడు. మళ్ళీ 24వ నిమిషాన గోపాల్‌సింగ్ మరోగోలువేసి పోలీసుజట్టు పైచేయియ్యేట్టు చేశాడు.

ఉత్తరార్థంలో మొదటి 10 నిమిషాలు స్థానిక జట్టువారే పైచేయిగా ఆడినారు. కదిరివేలు అద్భుతంగా ఒక గోలు సాధించి తన జట్టు సమానమగునట్లు చేశాడు. అప్పటి నుంచి పంజాబు పోలీసు జట్టువారు ఆటను గుత్తకు తీసుకొన్నట్లుగా ఆడుతూ జోగిందర్ మూడవ గోలు అర్జున్ సింగ్ నాల్గవగోలు వేశారు. ఆట ముగిసే క్షణంలో కుల్వంత్‌సింగ్ స్వప్రయత్నంతో 5వ గోలు సాధించాడు.

పంజాబు పోలీసుజట్టు:—చరంజిత్‌సింగ్, హోమ్‌ప్రకాశ్, గురుచరన్‌సింగ్, బంత్‌సింగ్, జోగిందర్‌సింగ్, రామదేవ్, కిషన్‌సింగ్, సుర్జిత్ సింగ్, అర్జున్ సింగ్, గోపాల్‌సింగ్, కల్వంత్ సింగ్.

మద్రాసు రాష్ట్రంలోని జూనియర్ జట్టు:—నారాయణన్, పురుషోత్తమన్, చొక్కలింగం, వెంగల్వరాయన్, రజని, మేనన్, నాధన్ అబ్దుల్లా, తంగప్పన్, గంగాధరన్, కదిరివేలు.

రెఫరి రహీం.

ఫుట్‌బాల్ శిక్షణ ట్రయిల్సు సమాప్తి

హైదరాబాదు, ఆగస్టు 1— ఆసియా క్రీడలకు వెళ్లే భారత ఫుట్‌బాల్ ఆటగాళ్ళకు తర్ఫీదు మకాము తత్సందర్భమున జరిగిన ట్రయల్సు పోటీలు నేడు కడపటి ఆటతో గోషామహల్ పోలీసు స్టేడియంలో అంతమైనవి.

భారతజట్టు ఆటగాళ్ళ పేర్లు రేపు ప్రకటితమగునని భారత ఫుట్‌బాల్ సమాఖ్య కార్యదర్శి శ్రీ కె. జియాఉద్దీన్ చెప్పారు.

ఐర్లాండుతో పాకిస్తాన్ పోటీ

డబ్లిన్, ఆగస్టు 1— పాకిస్తాన్ క్రికెట్ జట్టు, ఐర్లాండు జట్టును 167 పరుగులకు చెంగింపజేసి తాము సాయంత్రం ఆట ముగిసే వేళకు 4 వికెట్లు నష్టానికి 36 పరుగులు గావించారు.

మలయాలో భారత హాకీ జట్టు గెలుపు

కులా, ఆగస్టు 1— ప్రస్తుతం మలయాలో పర్యటిస్తున్న భారత హాకీ జట్టు ఈ దినం మలయా దక్షిణ యూనియన్ జట్టును 5—0 గోలులతో ఓడించింది. భారతీయులు అరగంట వేళకు 2—0 గోలులతో పైచేయిగా ఉండినారు.

మలయా భారతదేశాల మధ్య తొలిటెస్టు పోటీ రాబోవు ఆదివారం కౌలాలంపూర్‌లో జరుగుతుంది.

శ్రీమతి డి. ఆదిలక్ష్మి మృతి

మద్రాసు, ఆగస్టు 1—రష్యాలో లెనిన్‌గ్రాడ్ విశ్వవిద్యాలయంలో తమిళం, తెలుగు భాషల అధ్యాపకురాలుగా పనిచేస్తున్న శ్రీమతి డి. ఆదిలక్ష్మి జూలై 30 వ లెనిన్‌గ్రాడ్‌లో కాలధర్మం చెందారు. ఆమె మద్రాసు అఖిల భారత రేడియో కేంద్రంలో వాణి సంపాదకుడు శ్రీ డి. ఆంజనేయులు పత్ని.

4-8-62 నుండి మ్యాట్నీతో ప్రారంభం

అందాలరాణి 'నయిరా బాను' నటించిన

జవహర్ ఫిలిమ్సు

షాదీ

గుంటూరు — శ్రీ లక్ష్మి పిక్చర్ ప్యాలెస్

కాకినాడ — మినర్వా టాకీస్

త్వరలో: విజయవాడ — శ్రీనివాస మహల్

—నవయుగ

N.V.K.R.

నీవునొప్పితో బాధపడుతూ ఉంటే...



సారిడన్ 'రోష్'

నొప్పిని పోగొట్టును, సేదదేర్చును, నవోత్సాహము కలిగించును

సారిడన్ నొప్పులనుండి త్వరితముగా, నిశ్చయముగా, నిరపాయముగా స్వస్థత కలిగించును. ఒంటినొప్పి, తలనొప్పి, పంటినొప్పి, జ్వర చిహ్నములు మామూలు అస్వస్థతల మొదలైనవాటికి సారిడన్ వేసుకోండి.



పెద్దవారికి : 1 బిళ్ల.

పిల్లలకు: ½ నుండి ¼ బిళ్ల.

ఒకే ఒక బిళ్ల చాలును

ఒక బిళ్ల ఖరీదు 13 నయా పైసలు

'రోష్' తయారు

ఏకైక డిస్ట్రిబ్యూటర్లు: వాల్లాస్ లిమిటెడ్

JWT/VT/3524





అమ్మకు, నాయనకు, గీతకు, నాకు కూడా!

కుటుంబములో ప్రతివారికి ఒక, డాక్టర్ వెస్టు'స్ టూత్‌బ్రష్ గలదు

. పిల్లలకోసం ప్రత్యేక సైజు . శుభ్రమైన నైలాన్ కుంచెలు . శాస్త్రీయంగా— రూపొందించబడిన పిడి . ఎన్నుకోదగిన 6 స్వచ్ఛమైన రంగులలో గలవు . చాలాకాలం మన్నును.

డాక్టర్ వెస్టుస

అత్యుత్తమ గృహములకు

Aiyars DW 173-TEL

జెనీవాలో మీనన్ చెన్‌యీ జరిపిన చర్చలు

నిష్ప్రయోజనకరమట

ఢిల్లీ, ఆగస్టు 2—

రక్షణమంత్రి శ్రీ మీనన్‌కు, చైనా విదేశాంగమంత్రి మార్షల్ చెన్‌యీకి జెనీవాలో ఇటీవల జరిగిన చర్చలలో—సరిహద్దువద్ద సంఘర్షణలు జరగకుండా చూడాలని ఉభయ పక్షాలవారు అభిలాషను వ్యక్తం చేయడంతప్ప—ఏ విధమైన ప్రయోజనం సిద్ధించలేదని తెలిసింది.

శ్రీ మీనన్ తాను జరిపిన చర్చల సారాంశాన్ని నిన్న కేంద్ర మంత్రివర్గానికి నివేదించినట్టు కూడా తెలిసింది.

మార్షల్ చెన్‌యీ కోరినమీదనే ఈ చర్చలు జరిగాయనీ, ప్రధాని నెహ్రూ అనుమతి తీసుకుని శ్రీ మీనన్ చర్చలకు బయలుదేరి వెళ్లారనీ, చెన్‌యీ, మీనన్‌ల మధ్య రెండు సమావేశాలు జరిగాయనీ అభిజ్ఞవర్గాలు తెలియజేశాయి.

భారత, చైనా దేశాల మధ్య సరిహద్దు విషయమై మళ్లీ ఇప్పట్లో సంప్రతింపులు జరిగే అవకాశం లేదనీ, పైపెచ్చు ఇప్పుడువున్న ప్రతిష్టంభన కొనసాగవచ్చుననీ అభిజ్ఞవర్గాలు సూచించాయి.

చర్చలలో ఉభయులూ పరస్పరం తమ పూర్వపు అభిప్రాయాలనే తిరిగి వ్యక్తం చేసుకోవడం జరిగింది.

శ్రీ సంజీవయ్య గోవా పర్యటన పూర్తి

పాంజిం, ఆగస్టు 2—కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ దామోదరం సంజీవయ్య, కాంగ్రెసు కార్యదర్శి శ్రీ కె. కె. షాతో సహా గోవా పర్యటన పూర్తిచేసుకొని నేటి సాయంత్రం విమానంలో బొంబాయి మీదుగా ఢిల్లీకి బయలుదేరి వెళ్ళారు.

లెఫ్టినెంటు గవర్నర్ జి. ఎ. టి. శివశంకర్ కూడా వీరితో బొంబాయివరకూ వెళ్ళారు. ఢిల్లీలో పంచాయితీరాజ్య వార్షికోత్సవంలో మంత్రుల సమావేశానికి రేపు బొంబాయినుండి శ్రీ శంకర్ బయలుదేరి వెళ్తారు.

Printed and Published by S. V. Swamy B.A., on behalf of Andhra Prabha Limited and Printed at Andhra Prabha Press and published at Chittoor. Editor Neelamraju Venkataseshaiah.

కలకత్తా ట్రాం పనివారల సమ్మె

ప్రభుత్వ జోక్యానికి అభ్యర్థన

కలకత్తా, ఆగస్టు 2—ట్రాం కంపెనీవారు తమ కోర్కెలను తీర్చలేదనే విషయం ప్రభుత్వ దృష్టికి తీసుకొనివచ్చే నిమిత్తం కలకత్తా హౌరాలకు చెందిన ట్రాం పనివారలు 1000 మందికిపైగా నిన్న రాష్ట్ర శాసన సభకు పూరేగింపుగా వెళ్లారు.

రాజభవన్‌వద్ద పోలీసులు వారిని అడ్డగించి ఆపివేశారు. ప్రదర్శకుల ప్రతినిధులు శాసన సభా భవనంలోకి వెళ్లేందుకు మాత్రం అనుమతి యిచ్చారు.

ట్రాం పనివారల కేంద్ర సంయుక్త సంఘం కార్మిక శాఖ మంత్రికి సమర్పించిన విజ్ఞాపన పత్రంలో ప్రభుత్వం వెంటనే జోక్యం కలిగించుకోవాలని కోరారు.

ప్రతినిధులు తిరిగి వచ్చేవరకు ప్రదర్శకులు శాంతియుతంగా రాజభవన్‌వద్ద కూర్చొని తర్వాత వెళ్లిపోయారు.

నిన్న ట్రాంపనివారలలో అనేకులు పనికి వెళ్లలేదు. అయినప్పటికి కంపెనీవారు బహు కొద్ది ట్రాంబండ్లను నడుపగలిగినారు.

బ్రాజిల్ విమానంకూలి 10 మంది మరణం

రియోడిజెనీరో, ఆగస్టు 1—బ్రాజిల్ సైనిక శాఖకు చెందిన పది మంది సైనిక సిబ్బంది నిన్న వైమానిక శిక్షణకై విమానంలో పోతూ ఉండగా విమానం కూలి చనిపోయారు.

చనిపోయిన వైమానిక శాఖ సైనికులలో ఒక లెఫ్టినెంటు, కర్నల్, ఇద్దరు కెప్టెన్, ఏడుగురు సార్జంటులూ ఉన్నారు. నెప్ట్యూన్ పి—15 రకానికి చెందిన వీరి శిక్షణ విమానం, రెసిఫీవద్ద కూలిపోయినదట. ప్రమాదానికి కారణంగాని ఇతర వివరాలు గాని తెలియలేదు.

తుపానులో భారతీయ నావ

భూజ్, ఆగస్టు 1— కచ్‌లోని తూనా రేవుకు సమీపంలో "భారత లక్ష్మి" అనే చిన్న నావ తుపానుకు గురియై దెబ్బతిన్నది. ఈ నౌకలో వేరుశనగ బస్తాలు వున్నాయి. నష్టం ఎంతో ఇంకా అంచనా వేయలేదు.

మాస్కాట్ మేఫెయిర్ సింఫనీ

ఉద్యుక్తులైన కార్యనిర్వాహకులకు

విశిష్టమైన బిన్నీవారి షర్టింగులు

పొద్దున్న వేసుకున్న చొక్కాతోనే రోజంతా ఉంటారు. బిన్నీ మాస్కాట్* మేఫెయిర్* లేక సింఫనీ* ధరించండి. దిగుమతి కావింపబడిన మంచి రకపు నిడుపాటి స్టాపిల్ వస్త్రంతో తయారైనవి. తీరిక లేకుండా పనిచేసే రోజంతా కూడా ఇవి సరికొత్తగా ఉంటాయి.

ఈ మూడు కూడా తెల్లటి తెలుపు ఇంకా పాస్టెల్ రంగులలో లభిస్తాయి.

*ఈ మూడు బట్టలు "సాన్‌ఫొరైజ్డ్" అనే గుర్తును కలిగి ఉంటాయి. ఇది క్లూయెట్ పీబాడీ & కంపెనీ (స్థాపితము యు. ఎస్. ఎ.) వారి రిజిష్టర్డ్ ట్రేడ్ మార్కు. దీనిని ఉపయోగించుటకు మేము రిజిష్టరు కావింపబడినాము.

బెంగుళూరు ఉలెన్, కాటన్ & శిల్కు మిల్స్ కంపెనీ లిమిటెడ్

అగ్రహారం రోడ్డు, బెంగుళూరు-3

బిన్నీ & కంపెనీ (మద్రాసు) లిమిటెడ్ వారిచే

JWT/BM/MSM-1947

అందమైన ఎన్నోరకాల వస్త్రాలకు
బెంగుళూరు, బెనారస్, కంచి పట్టుచీరలకు
మా షోరూముకు దయచేయండి
మాజేటి రామమోహనరావు
ఫోను : 322, మెయిను బజారు, విజయవాడ-1.

THE LARGEST CIRCULATED TELUGU DAILY

ఆంధ్రప్రభ

ఎడిటర్: నీలంరాజు వెంకటశేషయ్య

SIMULTANEOUSLY PUBLISHED FROM CHITTOOR & VIJAYAWADA

Regd. No. A-4
ANDHRA PRABHA, CHITTOOR.
సంపుటి : 25 — సంచిక : 213
6 పేజీలు వెల : 7 నయాపైసలు
చిత్తూరు : శనివారం
4-8-1962

అభివృద్ధి పేరిట జీపుల్లో తిరుగుతూ అధికారం చెలాయించవద్దు

నిర్వహణ ఉద్యోగులకు ప్రధాని నెహ్రూ హితవు

పంచాయతీ సంస్థలో శాసన సభ్యుల జోక్యాలు కూడదు

(ఆంధ్రప్రభ ప్రతినిధి) ఢిల్లీ, ఆగస్టు 3—

'సమాజ విస్తరణోద్యోగులు జీపులు, కార్లలో ఇటూ అటూ తిరుగుతూ అధికారం వెలిగిస్తూంటే ప్రజలతో సత్సంబంధం ఏర్పడదు. ప్రజలపై 'అధికారులు'గా కాక ప్రజలకు సహోదర్లు'గా వ్యవహరించాలి" అని ప్రధాని శ్రీ నెహ్రూ పంచాయతీరాజ్ సమ్మేళనంలో మాట్లాడుతూ హెచ్చరించారు.

...అభివృద్ధి—పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యాన జరుగుతున్న ఈ సమ్మేళనానికి అన్నిరాష్ట్రాల మంత్రులు హాజరయారు. ...వాహనాలు ఖరీదయినవీ, ఖర్చుతో ...విషయాన్ని కూడా ఉద్యోగులు ...నెహ్రూ అన్నారు. కార్లు, తదితర హంగామాలకు ఖర్చు ఎక్కువ అయిపోతున్నదనీ వివరం వెలిబుచ్చారు.

దేశం సమాజాభివృద్ధి రెండవ దశలోకి ప్రవేశించినదనీ, మూడవ దశలో ప్రవేశించే సమయానికి దేశ వ్యాప్తంగా పంచాయతీ రాజ్ సుస్థిరం కావాలని శ్రీ నెహ్రూ అన్నారు.

...పంచాయతీ సమితులు జిల్లా పరిషత్తుల ...లలో పార్లమెంటు సభ్యులు, శాసన ...లు అనవసర జోక్యం కల్పించుకొని ఆ సంస్థల ...లకు బెడదకలిగించవద్దని శ్రీ నెహ్రూ ...చెప్పారు. "మనం ఈ సంస్థల హక్కులు ...లకు భంగం కలిగించకూడదు. పార్లమెంటు ..., శాసన సభ్యులు కూడా ఆ సంస్థలలో ...గా ఉండవచ్చును కానీ వాటిపై అధికారం ...యించకూడదు. ఉద్యోగులు బాధ్యతలను ...ంచి పంచాయతీరాజ్ సఫలవంతం కావడా... కృషిచేయాలి" అని శ్రీ నెహ్రూ వివరించారు. ...గ్రామస్థుల జీవన పరిస్థితులు ఇపుడు మెరుగు...నాయని శ్రీ నెహ్రూ అన్నారు. కానీ కొన్ని ...ంతాలు మాత్రం ఇప్పటికీ వెనుకబడి ...యనీ, వాటి అభివృద్ధికి తగు చర్యలు ...కొని మిగతా ప్రాంతాలతో సమం చేయ...కి ప్రణాళికా సంఘం శ్రద్ధ వహించాలని ...నెహ్రూ విజ్ఞప్తి చేశారు.

ప్రజలు డబ్బుకు అవసర ప్రాముఖ్యం ...వగా ఇస్తున్నారని శ్రీ నెహ్రూ విచారం ...బుచ్చారు. దక్షత గల ఒక వ్యక్తి డబ్బు ...కుండా విప్లవాత్మకమైన మార్పులను తీసుకు ...వచ్చునని అన్నారు. ఏ పని చేయాలన్నా ...ందు సిబ్బందికి వేతనాలు, వారికి జీపులు,

కడపజిల్లాలో చౌక దుకాణాలు

ప్రభుత్వానికి కలెక్టరు సిఫారు

కడప, ఆగస్టు 3—కడప పట్టణంలోనూ కడప తాలూకాలోనూ చౌకధాన్యం దుకాణాలు ప్రారంభించడం అవసరమని తాను ప్రభుత్వానికి సిఫారసు చేసినట్లు కలెక్టరు చెప్పారు. చౌకదుకాణాలు ప్రారంభిస్తే ధాన్యాల ధరలు తగ్గుతాయనివ్వా, వాతావరణం పంటలు ఎట్లా ఉన్నాయో తెలియ చేయవలసినదిగా తాము తహసీల్దార్లను కోరినానని సూడా చెప్పారు.

జిల్లాలో పశుగ్రాసం కొరతకూడా ఏర్పడినదని చెప్పగా, ఆ సంగతి తెలుసుకుని తగు చర్యలు తీసుకుంటావని కలెక్టరు అన్నారు.

రాయచోటి తాలూకాలో పశుగ్రాసం లేదు. ఆ తాలూకావారు కడపతాలూకాకువచ్చి బళ్లపైన గడ్డి తీసుకుపోతున్నారు. అందువల్ల కడప తాలూకాలో గడ్డి ఖరీదు పెరిగింది.

కేప్‌టౌన్, ఆగస్టు 2—ఆఫ్రికా జాతీయుల మాజీ అధిపతి శ్రీ ఆల్బర్టు లూతులీని ఏసు క్రీస్తుగా చిత్రిస్తూ ఒక వర్ణ జాతీయుడైన చిత్రకారుడు చిత్రించిన వర్ణ చిత్రాన్ని ఎవరూ ఎక్కడా ప్రదర్శించకూడదని దక్షిణాఫ్రికా సెన్సార్ బోర్డు వారు తీర్మానించారు.

బెంగుళూరు నగరపాలక సంఘంవారు రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్‌కు గురువారంనాడు పౌరసన్మానం చేసి, శివతాండవ విగ్రహంగల ఒక మనోజ్ఞమైన చందనపు పెట్టెను బహూకరించారు. డా॥ రాధాకృష్ణన్ ప్రక్కన బహూకరణ చేస్తున్న నగరపాలక సంఘాధ్యక్షుడు శ్రీ కృష్ణఅయ్యర్

అమెరికావద్ద భారీ అణువిద్యుత్ యంత్రాగారం క్రయానికి చిక్కు

అంతర్జాతీయ అణుశక్తి సంస్థ అధికారానికి భారతదేశ విముఖత

వాషింగ్టన్, ఆగస్టు 3—అమెరికావద్దనుండి భారీ అణువిద్యుత్ యంత్రాగారం కొనుగోలు చేయడానికి భారతదేశం ఆసక్తి చూపినట్లు, కాని, దానిపై అధికారాల ప్రశ్నవల్ల యిబ్బందులు కలుగుతున్నట్లు అధికారవర్గాలు నిన్న పేర్కొన్నవి.

బొంబాయి సమీపంలో నిర్మించదలచిన 3 లక్షల కిలోవాట్ల అణువిద్యుత్ యంత్రాగారం విషయమై 2 వారాలపాటు సంభాషణలు జరిపిన భారత సాంకేతిక బృందం రెండురోజుల క్రితం వాషింగ్టన్‌నుండి వెళ్లిపోయారు. ఆ బృందంలో ముగ్గురు సభ్యులు ఉన్నారు.

ఒప్పందం ఏదీ కుదుర్చుకోలేదని అధికారులు నొక్కి చెప్పారు. యంత్రాగారంలో ఉపయోగించే వస్తుసామగ్రిని తయారుచేసే వస్తు సామగ్రిని అణు ఆయుధాలకోసం మళ్లించకుండా చేసేందుకు తనిఖీ విషయంలో ఉభయ పక్షాలు ఖరారు నిర్ణయం తీసుకోవలసి ఉందని కూడా చెప్పారు.

అంతర్జాతీయ అణుశక్తి సంఘం అధికారం హామీలు నెరపడం తమకు యిష్టంలేదని భారత దేశం స్పష్టంగా తెలియచేసినట్లు భారతీయ వర్గాలు చెప్పినవి. అందుకు బదులు అమెరికాతో ద్విపక్ష ఏర్పాటు చేసుకుంటామని కూడా చెప్పినట్లు పేర్కొన్నారు.

అలాంటి ఏర్పాటు దాదాపు అమెరికా ఐరోపా అణుశక్తి సంస్థ మధ్య ఉభయపక్ష ప్రాతిపది... అంగీకరించారు. వాటివల్ల అణువిద్యుత్ కేంద్రాలను కేవలం శాంతియుత లక్ష్యాలకోసం వినియోగించే హామీ ఏర్పడింది.

కాని, భారత దేశానికి విక్రయించే అణువిద్యుత్ కర్మాగారం అంతర్జాతీయ అణుశక్తి అధికారానికి లోబడి ఉండాలనే సూత్రానికి అమెరికా కట్టుబడి ఉన్నట్లు తెలుస్తున్నది.

అదృశ్యమైన నేపాల్ విమానం

క్షేమంగా దిగినట్లు వార్త

పాట్నా, ఆగస్టు 3—బుధవారం ఢిల్లీకి వస్తూ దోవలో అదృశ్యమైన నేపాల్ డకోటా విమానం తనక్‌పూర్ వద్ద కనుపించినట్లు నేపాల్ విమానయాన సంస్థ కార్యాలయానికి నేటి మధ్యాహ్నం అందిన వార్త ద్వారా తెలుస్తున్నది.

తనక్‌పూర్ ఉత్తరప్రదేశ్—నేపాల్ సరిహద్దుకు 36 మైళ్ళ దూరంలో నేపాల్ భూభాగంలో ఉన్నది.

అనివార్యమైన కారణాల వల్ల డకోటా విమానం అక్కడ దిగవలసి వచ్చినదని, దానిలోని ప్రయాణీకులు అందరు క్షేమంగా ఉన్నారని నాకపోతే కొందరికి స్వల్ప గాయాలు తగిలినట్లు ఆ వార్తలో పేర్కొన్నారు.

సరిహద్దులో శాంతికి చర్యలు

పాక్-భారత ప్రభుత్వ కార్యదర్శుల తీర్మా...

...సరిహద్దు వద్ద పలు విద్వేషాలు, అక్రమ కాందిశీక ప్రవాహాలనూ నివారించి శాంతి నెలకొల్పడానికై తగు చర్యలు తీసుకోవలసిందిగా తమ ప్రభుత్వాలకు సిఫారసు చేయాలని పశ్చిమ బెంగాల్, అస్సాం తూర్పు పాకిస్తాన్ కార్యదర్శులు, త్రిపుర చీఫ్ కమిషనర్ తీర్మానించారు. కాందిశీకులను స్వదేశాలకు తిప్పి పంపడానికీ, వాళ్లకి పునరావాస సదుపాయాలు కల్పించడానికీ అంగీకరించారు.

సామ్యవాద వ్యవస్థ అంటే ...బడుల నిషేధం కాదు

...లకు సమాన ప్రతిపత్తి

డాక్టర్ రాధాకృష్ణన్ వివ...

...ప్రవేశ పెడుతున్నామని విని చాలమంది కలవర పడ్డారనీ, దేశంనుంచి పెట్టుబడులను నిషేధించ మన్నట్లుగా భావించరాదని ఉత్పత్తి రంగంలో అన్ని వర్గాలకు ప్రోత్సాహకరమైన వాతావరణం కల్పిస్తామనీ రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ తెలియజేశారు.

బెంగుళూరుకు 70 మైళ్ల దూరంలో వున్న బెళగొళలో స్థాపించిన మండ్య నేషనల్ పేపర్ మిల్లుకు రాష్ట్రపతి ప్రారంభోత్సవం చేశారు. ఈ కాగితపు మిల్లుకు ముడిపదార్థంగా చెరకుపిప్పి వాడటం జరుగుతుంది. ఈ విధంగా చెరకు పిప్పితో కాగితం తయారుచేసే కర్మాగారం ప్రథమంగా ఇక్కడనే స్థాపించటం జరిగింది.

దేశంలో సామ్యవాద స్థాపనకు ప్రధాని శ్రీ నెహ్రూ నాంది జరిపించడం చాల సంతోషదాయకమైన విషయం. మైసూరు రాష్ట్ర ప్రభుత్వం వారు ఏర్పాటుచేసిన అన్ని రకాల సదుపాయాలు సద్వినియోగం చేసుకుని ఇక్కడ ఒక కర్మాగారం స్థాపించటం జరిగింది. విదేశీయులు కూడా సాంకేతిక సహాయాన్ని అందజేశారు. దాన్నిబట్టిచూస్తే మన దేశంలో సంపద వృద్ధి కావటానికి అన్ని రకాల శక్తులు సమష్టిగా కృషిచేయాలి ఇందులో అధికోత్పత్తిని సాధించటమే మన ప్రభుత్వ లక్ష్యంగా ఉండాలి. ఈ కర్మాగార స్థాపనలో సహకార భావం హెచ్చుగా కన్పిస్తున్నది. నేను హెచ్చుగా చదివే ... కాగితం అంటే చాల ఇష్టం. విశ్వవిజ్ఞానాభివృద్ధికై నడుముకట్టిన మన దేశానికి కాగితం అవసరం హెచ్చుగా ఉంది.

దేశంలో దినదినానికీ వార్తా పత్రికలు చదువరుల సంఖ్య రాను రాను పెరిగిపోతున్నది. చదువరులకు సులభంగా పిలయ్యే మంచి కాగితాలు మనకు చాల అవసరము. ఇంతవరకూ చెరకు పిప్పిని చక్కెర కర్మాగారాలలో వంటచెరకుగా వాడుతుండేవారు. భవిష్యత్తులో జ్ఞానాభివృద్ధికై ఉపయోగపడే కాగితం తయారుకి ఉపయోగపడగలదు. "పేడిమికన్నా వెలుతురు చాల ముఖ్యమైనది."

ఈ కాగితం మిల్లు అధ్యక్షుడు శ్రీ సి. బి. తార్‌పోరేవాలా రాష్ట్రపతికి స్వాగతం చెప్పారు. కర్మాగార స్థాపనకు అన్నివిధాల సహాయం చేసిన మైసూరు రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞత తెలియజేశారు. ఈ కర్మాగారంలో దినసరి 35 టన్నుల కాగితం ఉత్పత్తి అవుతుంది. ఈ ఉత్పత్తి శక్తి 75టన్నుల వరకూ విస్తరింపజేయాలని సంకల్పం.

రాష్ట్రపతి తర్వాత కృష్ణరాజసాగర్ వద్ద వున్న 'బృందావన్' ఉద్యాన వనాలను దర్శించారు. ఆ తర్వాత మైసూరుకు వెళ్ళారు. మైసూరు పట్టణంలోని లలితా మహల్ పాలెస్‌లో రాష్ట్రపతి గౌరవార్థం గవర్నరు విందుచేశారు.

బాబూజీ....

...వ్యక్తి సమస్య ఎందువల్ల ...మయినదో తేల్చటానికి సంఘాన్ని వేశారయ్యా! ...రణోపాయాల సంగతి ఉంచు — ముందు ఆ ...ం కారణాలన్నీ చెప్పాలి గదా!

ఇరియన్ సమస్యపై థాంట్ ఆశాభావం

నమితి, ఆగస్టు 3—పశ్చిమ ఇరియన్ సమస్యపై ఇండోనీషియా—డచ్ చర్చలు ... సంయుక్తంగా ఒక తీర్మానాన్ని సమితి సర్వసభ్య సభకు సమర్పిస్తారనీ ఆ తరువాత సమితి ప్రతినిధి ఒకరిని పశ్చిమ ఇరియన్‌కు పంపుతారనీ ఉథాంట్ తెలిపారు.

అమెరికా విమాన... ...ం మాయం

మనిలా, ఆగస్టు 3— అమెరికా నౌకాదళానికి చెందిన సముద్ర విమానం ఒకటి పదముగ్గురు సిబ్బందితో, మామూలుగా తిరుగుతూనే ఆకస్మాతుగా అదృశ్యమయింది. రెండు రోజులుగా వెదుకుతున్నా ఇంత వరకూ పత్తా లేదట.

ఢిల్లీ, ఆగస్టు 3—సి. సి. వాంగ్ అనే చైనా పౌరుడు, అతడి ఇద్దరు భార్యలు భారత దేశం వదలి వెళ్ళి పోవలసినదిగా ప్రాంతీయ విదేశీయుల రిజిస్ట్రేషన్ ఉద్యోగి ఆదేశించగా వారు నిన్న హాంగ్‌కాంగ్‌కు వెళ్లి పోయారు.

అల్జీరియాలో రాజీ: ఆగస్టు 27న ఎన్నికలు

అల్జీర్స్, ఆగస్టు 3—నెలరోజులుగా కీచులాడుకొంటున్న బెన్‌బెల్లా ముఠా, బెల్ కాశిం ముఠా నిన్న రాజీకి వచ్చినాయి. ఉపప్రధాని బెన్‌బెల్లా తరఫున మహమ్మద్ ఖిద్దర్, ఉప ప్రధాని బెల్ కాశిం, మహమ్మద్ బూదియాఫ్‌ల పక్షాలలో పాల్గొని రాజీ సంగతి ప్రకటించారు.

బెన్‌బెల్లావర్గం ఏర్పాటుచేసిన రాజకీయ మండలి ఉంటుంది. అయితే ఇది ఉండటం తనకు ఇష్టంలేదనీ, రాజీ ఒప్పందం ప్రకారం ఆగస్టు 27 ప్రాంతంలో జాతీయ ఎన్నికలు జరిపిన తర్వాత దాని విషయమై ఆలోచించాలనీ బూదియాఫ్ అన్నారు. ఈ రాజకీయ మండలిలో ఏడుగురు సభ్యు లుంటారు. దీనిలో బూదియాఫ్ సూడా, తనకు ఇష్టంలేకపోయినా, దేశ పరిస్థితులనుబట్టి, ప్రస్తుతం చేరటానికి ఒప్పుకున్నారు. బాధ్యతగలవారుగా, తాము ఇలువంటి రాజీకి ఒప్పుకుంటున్నామని బూదియాఫ్ చెప్పారు.

ఎన్నికలు జరిగిన వారంలోగా జాతీయ విప్లవ మండలి సమావేశమై అప్పటి ఏర్పాట్లను గురించి నిర్ణయాలు చేస్తుంది. అప్పుడు రాజకీయ మండలి ఉండాలా లేదా అని సూడా విచారిస్తారు.

బెన్‌బెల్లా ముఠా చేతులలో నాలుగింట మూడువంతుల అల్జీరియా ఉన్నది. ప్రధాని బెన్‌ఖెడ్డాకు ఇది బెడద.

బెన్‌బెల్లా ఏర్పాటుచేసిన రాజకీయ మండలి ఒరాన్‌నుంచి వచ్చినేసి రేపటినుంచి అల్జీర్సు నుంచే వ్యవహరిస్తుండటు.

యూరపియన్లు అందరూ క్రమంగా అల్జీరియానుంచి వెళ్లిపోతున్నారు. దీనిమూలంగా అల్జీరియా ఆర్థిక స్థితికి దెబ్బతగులుతుందంటున్నారు.

మధ్యప్రదేశ్‌లోని వివిధ ప్రాంతాలలో నకిలీ పరిశుద్ధ జలం బుడ్డీలను పోలీసులు స్వాధీనపరచుకొన్నారు. ఒక ఇందూరులోనే 13 పెట్టెల నకిలీ పరిశుద్ధ జల బుడ్డీలను పట్టుకొన్నట్లు రాష్ట్ర ఔషధాల అదుపు ఉద్యోగి శ్రీ ఎస్. కె. అగర్వాల్ ఇందూరులో తెలిపారు.

దలైలామా రాకతో చైనాపై ఆరోపణలు మొదలుచేశారట!

పెద్దఎత్తున సంఘర్షణ ఏదీ ఉండదని చైనా ఉపప్రధాని భావం

జెనీవా, ఆగస్టు 3—

దలైలామా 1959 లో భారతదేశంలోకి పారిపోయిన తరవాతనే భారత ప్రభుత్వం చైనా దురాక్రమణను గురించి ఆరోపణలు చేయడం ప్రారంభించినదని చైనా ఉప ప్రధాని మార్షల్ చెన్‌యీ అన్నారు.

రేడియో టెలివిజన్ గోష్ఠిలో మాట్లాడుతూ సరిహద్దు ప్రాంతంలో కొన్ని సంఘటనలు జరిగినప్పటికీ ఉభయదేశాల మధ్య పెద్దఎత్తున యుద్ధం మాత్రం జరగదని కూడా మార్షల్ చెన్‌యీ ఆశాభావం వెలిబుచ్చారు.

శ్రీ చెన్‌యీ ఇంకా ఇట్లా అన్నారు: "1949 నుంచీ మేము రక్షణ సన్నాహాలు చేసుకొంటున్నాము. గత 13 ఏళ్ళగా మా సైనికులు ఉన్న కేంద్రాలనుంచీ కదలనే లేదు. చైనా దురాక్రమణ జరిపినదనడం నిరాధారం.

"భారతదేశం సంప్రదింపులు అంగీకరించకపోవడంవల్ల, చైనా భూభాగంలోనికి భారత సైనికులు చొచ్చుకురావడంవల్లనే సరిహద్దులో పరిస్థితులు విషమిస్తున్నాయి. భారత సైనికులు నేడు మరీ లోపలకు అతిక్రమించారు.

"అయినప్పటికీ సరిహద్దు సమస్య శాంతియుతంగా పరిష్కరించుకోవచ్చునే చైనా ఆశిస్తున్నది.

"భారత—చైనా సరిహద్దు రేఖను ఎప్పుడూ నిర్ణయించలేదు. బ్రిటిష్‌వారు భారతదేశంలో ఉన్నప్పుడు సరిహద్దు నిర్ణయ హక్కు వారి చేతుల్లో ఉండేవి. అపుడు తమ సరిహద్దులను ...కాపాడుకొనే అవకాశాలు శక్తి చైనాకు లేవు. కానీ సరిహద్దురేఖ నిర్ణయం అంతర్జాతీయ భారత విదేశాంగ మంత్రి అంటున్నారు."

ఫార్మోజాను గురించి మాట్లాడుతూ వియాంగ్‌కైషేక్ సైన్యాలు దాడి జరుపుతే ఎప్పటికీ మద్దతు ఇవ్వం అని చైనాకు అమెరికా హామీ ఇచ్చినట్లు ఉప ప్రధాని తెలిపారు. "ఫార్మోజా మాదే. ఎప్పటికైనా స్వాధీనపరుచు...కొం "ము" అని స్పష్టీకరించారు.

చైనాలో వ్యవసాయాన్ని గురించి ప్రస్తావిస్తూ మూడేండ్లుగా వాతావరణం సరిలేక ఆర్థిక వ్యవస్థ కొంత దెబ్బతిన్నదని ఉప ప్రధాని తెలిపారు.

విద్యార్థులకు సర్టిఫికెట్ల విక్రయం

ముజఫర్‌పూర్, ఆగస్టు 3—...మంది విద్యార్థులు సర్టిఫికెట్ రూ. 36 చొప్పున సీనియర్ కేంబ్రిడ్జి పరీక్షా సర్టిఫికెట్లను ఒక కలకత్తా సంస్థనుంచి కొనుక్కున్నారు. ఇక్కడ ఒక కళాశాలలో బి. ఏ. లో చేరారు. ఒక విద్యార్థి దర్భంగా జిల్లాలో ఒక విద్యాలయంలో చదివి వచ్చానని చెప్పుకున్నాడు. కానీ, తాను చదివిన పాఠ్యాంశాలు చెప్పలేకపోయాడు. అప్పుడు అనుమానం కలిగి దర్యాప్తు చేయగా ఈ సర్టిఫికెట్ల వ్యాపారం బయటపడింది. దర్యాప్తు సాగుతోంది.

రాజధానిలో నకిలీ శుద్ధజలం బుడ్డీలు

హైదరాబాద్, ఆగస్టు 3—హైదరాబాదు, సికిందరాబాదులలోని మందుల దుకాణాలనుంచి గత వారంలో రెండు లక్షల నకిలీ పరిశుద్ధ జలం బుడ్డీలను పోలీసులు స్వాధీనం చేసుకున్నట్లు అధికార ప్రకటన వెలువడింది.

దొంగ ఔషధ కర్మాగారాలపై పోలీసుల దాడి

రూ. 70 వేల నకిలీమందుల స్వాధీనం

గయ, ఆగస్టు 3—

నగరంలోనూ, జహానాబాద్‌లోనూ, ప్రభుత్వానుమతి లేకుండా ఔషధాలను తయారుచేస్తున్న రెండు పెద్ద అజ్ఞాత కర్మాగారాలపై పోలీసులు నిన్న రాత్రి దాడిజరిపి రూ. 70 వేల విలువగల నకిలీ మందులను స్వాధీన పరచుకొన్నారు. గయ కర్మాగారం గత ఆరేళ్లుగా దేశంలోని అన్ని ప్రాంతాల్లో తమ ఏజెంట్లకు నకిలీ మందులను సరఫరా చేస్తున్నట్లు తెలుస్తున్నది. రెండు కర్మాగారాల యజమానులూ పత్తాలేరు

అధిక ధరగల సిగరెట్లు సరాసరిగా వాటిధర ననుసరించి శ్రేష్ఠతలో ఉత్కృష్టమైనవి అని సామాన్య నమ్మకం. అది అన్ని సందర్భాలలో గాని లేక ఎల్లప్పుడూగాని నిజం కాదు ఈ సిగరెట్లధరలో ఎక్కువ భాగం వివిధ పన్నులక్రింద చెల్లిపోతున్నది.

ఎత్తుకెత్తు లభ్యగలదా ?



పనామా
మంచి సిగరెట్—
చివరిదమ్మువరకూ మంచిది

బొంబాయి-57
భారతదేశమందు ఇట్టి పరిశ్రమల్లో గొప్ప జాతీయ సంస్థ

GT. 710-A TEL
Greens Advts.

ఏజెంట్లు కావలెను
రతిమేవ్ అఫ్‌సెట్ క్యాలెండర్లకు
ఏజంట్లు కావలెను,
SRI KALA TRADERS,
Post Box No. 119, Sivakasi.

'హంస'
ప్రెసిషన్ పవర్ ప్రెస్సులు
ఇండియన్ తయారీ
గీర్డ్, అన్ గీర్డ్
5 నుంచి 60 టన్నుల కెపాసిటీ



హసంభాయ్ జెఠా
118, మెడోస్ వీధి, బొంబాయి - 1.

ఆంధ్రప్రదేశ్ గవర్నమెంటు అబ్‌స్ట్రాక్టు.

ధర్మాదాయములు—చిత్తూరు జిల్లా, కాళహస్తి టవున్—శ్రీ గోశాల పశుమఠం — అవకతవక మేనేజిమెంటు 1951 హిందూ దేవాదాయ ధర్మాదాయముల చట్టం నిబంధనలను వర్తింపజేయుట—ప్రిలిమినరీ నోటిఫికేషన్—జారీ చేయబడింది.

హోం [ఎండోమెంట్సు 1] డిపార్టుమెంటు

జి.ఓ. మిస్‌లేనియస్ నం. 1147 తేదీ 23—6—62.

దిగువ తెలిపినవి చదవడమైనది.

(1) డిప్యూటీ కమీషనరు, హిందూ దేవాదాయ ధర్మాదాయముల (అడ్మినిస్ట్రేషన్) డిపార్టుమెంటు, కర్నూలునుండి జాబు నం. ... 8624/58 — బి. 4. ... డిపార్టుమెంటు నుంచి జాబు నెం. బి 2/3798/62 తేదీ 23—3—62.

(3) రివ్యూబోర్డునుంచి జాబు నం.బి.పి. ఆర్.టి. 1264/62 తేదీ 26—4—62.

ఉత్తరువు:

ఆంధ్రప్రదేశ్ గెజెట్టులో దిగువ నోటిఫికేషన్ ప్రచురింపబడును.

నోటిఫికేషన్

దిగువ షెడ్యూలులో నిర్దేశించిన ప్రకారము చిత్తూరుజిల్లా కాళహస్తి టవున్‌లో శ్రీ గోశాల పశుమఠం అనే పేరుతో వ్యవహరింపబడే ధర్మాదాయము మేనేజిమెంటులో అవకతవక ఉన్నట్లుగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వమునకు తెలియజేయబడినందువల్లను,

సదరు ధర్మాదాయము అవక తవకగా నిర్వహింపబడుతున్నదని ప్రభుత్వం నమ్ముటకు కారణ ముండుటచేతను,

సదరు ధర్మాదాయం (శ్రీయుక్తు దృష్టిలో) దానికి 1951 ఆంధ్రప్రదేశ్ (ఆంధ్రభూభాగా) హిందూ దేవాదాయ మతాదాయముల చట్టం (ఆక్టు 19ఆఫ్ 1951) అన్ని నిబంధనలను దాని క్రింద చేయబడిన రూల్సును వర్తింపజేయడం అవసరమని ప్రభుత్వం తృప్తిచెందినందువల్లను,

సదరు ఆక్టు 3 వ సెక్షన్ (1) వ సబ్‌సెక్షన్ ద్వారా సంక్రమింపజేయబడిన అధికారం ఆనుసరించి, పైన తెలిపిన ధర్మాదాయమునకు సదరు ఆక్టు నిబంధనలను, దాన్నిక్రింద చేయబడిన రూల్సును వర్తింపజేయుడానికి ఆంధ్రప్రదేశ్ గవర్నరు ఉద్దేశించి యున్నందువల్లను,

సదరు (1) సబ్‌సెక్షన్ నిబంధనల ప్రకారం ఇందుమూలముగ తెలియ పరచున దేమనగా సదరు చట్టం నిబంధనలను, దాన్నిక్రింద చేయబడిన రూల్సును పై ధర్మాదాయమునకు వర్తింపజేయుటకు తలపెట్టిన నోటిఫికేషన్ ఎందుకు జారీ చేయరాదనో సదరు ధర్మాదాయములో ఆసక్తిగలవారు 20—9—62 లోగా కారణములను తెలియజేయవలెను.

హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ గవర్నమెంటు హోం (ఎండోమెంట్సు) డిపార్టుమెంటు, శ్రక్రెటరీకి పై తేదీలోగా చేరు ఏ ఉపవి అయినను, ఆంధ్రప్రదేశ్ గవర్నమెంటుచే పరిశీలించగా విచారింపబడును.

(ఆంధ్రప్రదేశ్ గవర్నరు పేరను, ఉత్తరువునను)

జి. వి. భట్,

డిప్యూటీ శక్రటరీ, గవర్నమెంటు.

షెడ్యూలు

1. బిల్డింగు వెనుకవైపు ఒకభాగం పడిపోయినా చాలాకాలంనుంచి దాన్ని మరమ్మతు చేసే దిక్కు మొక్కు లేకుండాపోయింది.

2. శ్రీ పి. ఎ. రామచంద్రరావుకు బిల్డింగు అద్దెకివ్వడంవల్ల (ఆక్టు ప్రధానోద్దేశ్యము అయిన, కాళహస్తి టవున్ సందర్శించుటానికి వచ్చే నాయిపోటి కులమునకు చెందిన యాత్రికులకు ఈ బిల్డింగులో వసతి సౌకర్యములను కలిగించు సంకల్పం విఫలమైనది.

(అసలుకాపీ.)

సూపరింటెండెంట్.

శుభకృతునామ సంవత్సరం
శ్రావణ శుద్ధ చవితి
1962 ఆగస్టు 4, శనివారం
శుద్ధ చవితి: రా. 1—41 గం. వరకు
ఉత్తర: రా. 5—55 గం. వరకు
వర్జ్యం: 16—10 ఘడియలకుపైగా

ఆంధ్రప్రభ

1962 ఆగస్టు 4, శనివారం

"మెత్తని వానిని మొట్టు బుద్ధి"

"ఆంధ్రరాష్ట్ర మాంధ్రరాష్ట్ర" మని చిరకాల మాందోళన చేసినది ఇందు నిమిత్తమేనా? ప్రాజాలొడ్డి ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించుకున్నందుకు ఫలిత మింతమాత్రమేనా?

దేశభక్తులు, దేశోద్ధారకు లెందరో అనవరతం కలలు గాంచిన రాష్ట్రాభ్యుదయ మిదేనా?

రాష్ట్ర ముఖ్యమంత్రి ఆహ్వానంపై నిన్న రాజధాని నగరంలో సమావేశమైన భారత పార్లమెంటు ఉభయ సభలలోని సభ్యులను, ఆ సమావేశంలో పాల్గొన్న ఇతరు లందరిని కూడా పై ప్రశ్నలు కలతపరిచి ఉండవచ్చు. ఇం దతిశయోక్తి లేదు.

ఆంధ్రు లానాడు అంతటి ఉద్యమాన్ని సాగించింది ఆంధ్రరాష్ట్ర మన్నపేరు చూచుకొని ఆత్మసంతృప్తి చెందడానికి కాదు. కలగా పులగమైన సమష్టి మద్రాసు రాష్ట్రంలో ఆంధ్రాభ్యుదయం అసంభవమని రుజువు కావడంచేత స్వరాష్ట్ర సంపాదన ద్వారా ఆర్థిక, సాంఘిక, సాంస్కృతికాది వివిధ రంగాలలో ఆంధ్రులు పురోగమింపగలరన్న అకుంఠిత విశ్వాసమే ప్రత్యేక రాష్ట్ర నిర్మాణానికి యావదాంధ్రులను పురికొల్పింది.

ఆంధ్ర రాష్ట్రం సిద్ధించింది. ఒక్క సంవత్సరం తక్కువగా ఒక్క దశాబ్దం గడవనున్నది. అచ్చటచ్చట ఏవో కొన్ని అల్ప ప్రయోజనాలను మినహాయింపు చేసి, సాటి వారితో పోల్చి చూస్తున్నప్పుడు, గత తొమ్మిది సంవత్సరాలలో సాధించబడిన రాష్ట్రాభ్యుదయం సగర్వంగా చెప్పుకోవలసింది కాదని అంగీకరించక తప్పదు. తక్కిన వాటికంటే ఆర్థిక, పారిశ్రామిక రంగాలలో యీ లోటు మరింత కొటవచ్చినట్టు కన్పించటం సహజం.

పారిశ్రామికంగా పురోగమించని ఏ ప్రాంతమైనా ఆర్థికాభివృద్ధిని కాంచలేదనడం ఎంత సునసిద్ధమో, ఏ రాష్ట్రానికైనా కేంద్ర సహాయం లేనిది పారిశ్రామికాభివృద్ధి సాధ్యం కాదనడం కూడా అంతటి నిర్వివాదమే. దాదాపు తొమ్మిదేళ్ళు నిండుతున్నా ఆంధ్ర రాష్ట్రం ఈనాటికి సైతం ఆర్థిక, పారిశ్రామిక రంగాలలో వెనుకబడిక్కడానికి ముఖ్యహేతువు కేంద్ర ప్రభుత్వాదరణను చూరగొనలేకపోవడమే.

ఇతరు లెవ్వరినోటనో ఈ మాటలు వెలువడి నట్లయితే వాని కంతగా విలువ కట్టకపోవచ్చు. ప్రతిపక్షాలకు చెందిన వారెవ్వరో కేంద్రంపై ఇట్టి ఆరోపణలుచేసిన పక్షాన స్వార్థ ప్రయోజనాలను, రాజకీయ పక్ష పాతాలను వారికి అంటగట్టవచ్చు.

కాని, ఈ సత్యాన్ని వెలిబుచ్చినవారు కాంగ్రెసు పక్షానికి చెందిన ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిగారు. శ్రీ రెడ్డిగారు సాధారణ కాంగ్రెసు వాదికారు. యావద్భారత కాంగ్రెసు మహాసభ అధ్యక్ష స్థానాన్ని అధిష్ఠించినవారు. కాంగ్రెసు అధిష్ఠాన వర్గానికి తలలో నాలుకవంటివారు. కాంగ్రెసు అగ్రనాయకులలో ఒకరు. అట్టి వ్యక్తి ప్రాంతీయాభిమానానికి లోనై కేంద్ర ప్రభుత్వానికి పక్షపాతాన్ని ఆరోపిస్తున్నా రనుకోకూడదు.

కాని, ఎంత మృదువుగా, ఎదటివానికి ఎంతో నొప్పి కలుగకుండా చెప్పినా, నిజంచెప్పి తీరవలసిందే. అందువలననే, శ్రీ సంజీవరెడ్డిగారు నిన్న పార్లమెంటు ఆంధ్ర సభ్యుల సమావేశంలో ప్రసంగిస్తూ ఆంధ్ర ఆశయాల విషయంలో అంతటి హృదయ వేదనను వెల్లడించక తప్పలేదు.

ఘన పొరుగున గల మద్రాసు రాష్ట్రం పారిశ్రామిక రంగంలో మనకంటే ఎంత పురోగామిగా ఉన్నదో గమనించినట్లయితే, శ్రీ సంజీవరెడ్డిగారు పల్కిన సత్యం మరింత ప్రస్ఫుటం కాగలదు. మద్రాసు రాష్ట్రాభ్యుదయాన్ని చూచి మనం అసూయ చెందుతున్నామని కాదు. కేంద్ర ప్రభుత్వ సహాయం లేనిదే ఎంత కాలమైనా మనమింతకు మించ లేమని విశద పరచేటందుకే.

ద్రవిడ స్థానాన్ని స్థాపించబోతున్నామని బెదరించే రాజకీయ పక్షాలు కొన్ని మద్రాసు రాష్ట్రంలో బయలుదేరడంచేత వారిని సంతృప్తి పరచడానికి కేంద్ర ప్రభుత్వమిట్టి పక్షపాతవైఖరిని అవలంబిస్తున్నదన్న మాటను విశ్వసించ లేకుండా ఉన్నాము. ఆంధ్రులట్టి పాపానికి ఒడిగట్ట నందువల్లనే, న్యాయమైన వారి ఆశయాలు ఉపేక్షించబడుతున్నవా? "మెత్తని వానిని చూస్తే మొట్ట బుద్ధి వేస్తుంద"న్న లోకోక్తి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్యకూడా వర్తించగలదా? పాపము శమించుగాక!

ఆంధ్రులలో సామాన్యులకే కాదు, విజ్ఞులు, అనుభవజ్ఞులైన ప్రజానాయకులలో సహా అంకురించిన యిట్టి అనుమానాలు రహితం కావాలంటే, భారత ప్రభుత్వం యింకనైనా ఆంధ్రుల ముఖ్యావసరాలను గమనించాలి. ఆంధ్ర ప్రజాభ్యుదయానికి తోడ్పడే ప్రణాళికలను అమలు జరపాలి.

బర్మాలో కమ్యూనిస్టుల నిర్మూలనం

థాకిన్‌సోతో కొందరు మాత్రం కొండల్లో అల్లాడుతున్నారట

రంగూన్, ఆగస్టు 3—థాకిన్‌సో నాయకత్వాన నడిచిన ఎర్రజెండా కమ్యూనిస్టు విప్లవకారులందరినీ దాదాపు పూర్తిగా బర్మానుండి తుడిచిపెట్టి వేశామనీ, ఒక్క థాకిన్‌సో, అతని భార్య, మరి ఒక్క నమ్మకమైన బంట్రైన అతని కుమారుడూ ముగ్గురూ మాత్రం ఇంకా పట్టుబడక ఆరాకాన్ కొండ ప్రాంతాలలో దిక్కులేక అల్లాడుతూ తిరుగుతున్నారనీ బర్మా పాలక సంఘమైన విప్లవ సంఘం నిన్న ప్రత్యేక ప్రకటన చేసింది.

కమ్యూనిస్టు నాయకులలో మిగిలిన పెద్దలంతా హతులవటమో, లొంగిపోవటమో జరిగినదట. సైనిక సంఘం గత మార్చిలో బర్మా పాలక అధికారం స్వీకరించిన తర్వాత ఏప్రిల్ మాసం నుండే ఎర్రజెండా కమ్యూనిస్టు దళాల వేట, ప్రభుత్వ పాత్రూప్ సైనికులను వాడుతూ విజయవంతంగా సాగించారు.

ఎర్రజెండా కమ్యూనిస్టుల ముఖ్య నాయకుడు మియింత్ ఆంగ్ కొండపరియలలో ప్రభుత్వ సైన్యాలు (బ్రిగేడియర్ సాన్‌యూ నాయకత్వాన దాడిచేసినప్పుడు తన సైన్యమంతటితోనూ ప్రభుత్వానికి లొంగిపోవటమేకాక పరిస్థితులు మారాయి గనుక ఎర్రజెండా సైనికులందరూ ప్రభుత్వానికి లొంగిపోవలసిందని ప్రకటన కూడా చేశారు.

ఆరాకాన్‌లో కమ్యూనిస్టులు థాకిన్‌సో నాయకత్వం అంగీకరించటం లేదని ప్రభుత్వం తెలిపింది. "థాకిన్‌సో ఎర్రజెండా కమ్యూనిస్టు పార్టీ దాదాపు బర్మాలో నశించిపోయినట్లే" అని ప్రభుత్వం ప్రకటించింది.

భారతదేశానికి అమెరికా సహాయం

ఆవశ్యకతపై 'న్యూయార్క్ టైమ్సు' సంపాదకీయం

ఢిల్లీ, ఆగస్టు 2—భారతదేశానికి అమెరికా ఆర్థిక సహాయాన్ని కొనసాగించడంలో కల ప్రాముఖ్యంపై నిన్న "న్యూయార్కు-టైమ్సు" సంపాదకీయం వ్రాసింది. ఆశించని విధంగా భారతదేశానికి ఏదో పెద్ద మొత్తం సహాయం వచ్చినదేతప్ప తృతీయ ప్రణాళిక రెండవ సంవత్సరం పథకాలకు విదేశీ సహాయంకోసం భారతదేశం దాని మిత్రదేశాలు చేస్తున్న ప్రయత్నాలు ప్రయోజనకరంగా వుండవనీ, క్రిందటి సంవత్సరంకంటే కూడా ధనం తక్కువ కావచ్చుననీ ఆ పత్రిక వ్రాసింది. అందుచేత యీ పరిస్థితిలో భారత దేశానికి అమెరికా సహాయాన్ని కొనసాగించవలసిన అవసరం ఎంతైనా ఉందని పత్రిక పేర్కొన్నది.

శ్రీ కృష్ణమీనన్‌తో మనకు అభిప్రాయ భేదాలు ఉన్నప్పటికీ కొన్ని భారతీయ విధానాలు మనకు సరిపడకపోయినప్పటికీ భారతదేశానికి సహాయం జాత్యత మనపై ఉంది" అని 'న్యూ...

ఘనా అధ్యక్షునిపై హత్యాప్రయత్నం

నల్గురిమృతి: 56 మందికిగాయాలు

హంతకులపై వేట

అక్రా, ఆగస్టు 3—ఘనా అధ్యక్షుడు క్వామే ఎన్‌క్రుమా కారు సమీపంలో ఎవరో దుండగులు విసిరిన బాంబు ప్రేలుడులో నిన్న నల్గురు చనిపోయారు. అధ్యక్షుని వెంటున్నవారిలో 56 మందికి గాయాలు తగిలాయి. అధ్యక్షునికేమీ గాయాలు తగులలేదు. విపత్ప్రాంతాలనుండి ఎన్‌క్రుమా క్షేమంగా బయటపడినందుకు అభినందనలు వచ్చాయి.

పోలీసులు గత రాత్రి అంతా ఉత్తర ఘనా ప్రాంతాలలో హంతకుల ముఠాకై వేట సాగించారు. ఇద్దరిని నిర్బంధంలోకి తీసుకొని వారి నుండి కూపీలకై ప్రయత్నిస్తున్నారు.

బాంబు పేలిన ప్రాంతం కులుంగుగూ గ్రామ సరిహద్దున రాజబాటను ఇటూ అటూ బంద్ చేసి, చుట్టుప్రక్కల అంతా అన్వేషణలు సాగిస్తున్నారు.

అధ్యక్షుడు ఎన్‌క్రుమా బాకాలో బాంబు పేలినచోట (గ్రామానికి 30 మైళ్ళ దూరంలో) వైద్యులచే పరీక్ష చేయించుకుని చిన్న చిన్న గాయాలకు చికిత్సపొంది అక్కడనుంచి ఉత్తర రాజధాని తమాలే చేరుకొని అక్కడ నిన్నటినుంచి విశ్రాంతి తీసుకొంటున్నారు. అంతకుముందే ఎగువ ఓల్టాలో అధ్యక్షునితో సంప్రదింపులు ముగించుకొని దక్షిణానికి తిరిగివస్తూ పిల్లల జట్టు స్వాగతం స్వీకరించేందుకు కారులోనుంచి దిగబోతూంటే ఈ బాంబు ప్రయోగం జరిగిందట.

ముగ్గురు పోలీసులు ఆస్పత్రికి చేర్చాక చనిపోయారు. ఒక బాలుడు అక్కడి కక్కడే చనిపోయాడు.

విమాన పరిచారిక అపహరణ కేసు

...ం ఐదుగురు అరెస్టు

ఢిల్లీ, ఆగస్టు 2—విమాన పరిచారిక అపహరణ కేసు సందర్భంగా నిన్న మరొక వ్యక్తిని అరెస్టు చేశారు. దీనితో ఈ కేసులో అరెస్టు అయిన వారి సంఖ్య 5 అయింది. ఇంకా ఒక వ్యక్తి కనుపించవలసి లేదు. అరెస్టు అయిన వానిని మేజిస్ట్రేట్ ఎదుట హాజరు పరచారు. వీరిని పోలీసుల నిర్బంధంలో వుంచవలసిందిగా మేజిస్ట్రేట్ ఉత్తరువు చేశారు.

కలకత్తారేవు కార్మికుల సమ్మె

కలకత్తా, ఆగస్టు 2—కలకత్తా రేవులో సరకుల ఓడలు ఎనిమిదింటిలో పని ఆగిపోయింది. రేవు పనివారు పనిచేయుడానికి నిరాకరించారు. ...పోర్ట్రడం వల్ల ఈ పరిస్థితి ఏర్పడిందని కలకత్తా రేవు కార్మికుల సంఘం కార్యదర్శి చెప్పారు. 'స్వా'

'ప్రధాని పదవి సరిపోయింది'

ఢిల్లీ, ఆగస్టు 3— ప్రధాని పదవి తనకు సరిపోయిందని శ్రీ నెహ్రూ అన్నారు.

సమాజాభివృద్ధి పంచాయతీ రాజ్ అనిర్వహణకు చెందిన మంత్రులు అధికారులు జరిపిన సమావేశంలో శ్రీ నెహ్రూ పై విధంగా అనగా అందరూ నవ్వారు. అయితే అది నవ్వులాటకోసం శ్రీ నెహ్రూ అన్నమాట కాదు. ప్రజాస్వామ్యం అంటే శాసన సభలూ, పార్లమెంటుకూ ఎన్నిక కావటమే కాదనీ, గ్రామ స్థాయిలో తగు సంబంధాలను కల్పించుకోవాలని శ్రీ నెహ్రూ అన్నారు. తాను గూడా గ్రామస్థాయిలో పని చేస్తూ, మధ్యలో పరిపాలనానుభవం లేకుండగానే ప్రధానినైనాననీ, అయినా ఈ పదవి తనకు సరిపోయినదనీ శ్రీ నెహ్రూ అన్నారు. దానికి కారణం 'ప్రజలునన్ను అర్థం చేసుకొన్నాం, వారిని నేను అర్థం చేసుకొనటం' అన్నారు.

గుజరాత్‌లో ఆత్మహత్యలు

అహమ్మదాబాద్, ఆగస్టు 3—గుజరాత్‌లో గత సంవత్సరంలో 1250 మంది ఆత్మహత్య చేసుకొన్నారు. వీరిలో 50 శాతంమంది బావిలోనో, నదిలోనో, సముద్రంలోనో దూకి ఆత్మహత్య చేసుకొన్నారని రాష్ట్ర ఆంతరంగిక శాఖ ఉపమంత్రి శ్రీ ఆర్. ఆర్. మణియార్ శాసన సభలో ప్రకటించారు. మిగతావారు ఎక్కువగా రైళ్లక్రిందకు దూకి, గుడ్డలకు నిప్పు అంటించుకొని, విషంమింగి మరణించారని ఉపమంత్రి తెలిపారు.

పట్టాలు తప్పిన రైలింజను-పెట్టెలు

ధన్‌బాద్, ఆగస్టు 3—పఠాన్ కోట—సీల్దాఎక్స్‌ప్రెస్ హజారీబాగ్ స్టేషన్‌వద్ద ఈ ఉదయం ఒక ట్రాలీకి గుద్దుకోగా ఇంజను రెండు పెట్టెలు పట్టాలు తప్పినవి. ఎవరికీ ప్రాణహాని కలుగ లేదు.

ఘనా అధ్యక్షునికి రాష్ట్రపతి సందేశం

బెంగుళూరు, ఆగస్టు 3—"మీపై దుర్మార్గపు హత్యా ప్రయత్నం జరిగినదని విని దద్దరిల్లాను. మీరు సుఖంగా ఉన్నారని విని మనస్సు తేటబడింది. మీకు నా హార్దిక శుభాకాంక్షలు" అని రాష్ట్రపతి డా. రాధాకృష్ణన్ నేడు ఘనా అధ్యక్షుడు యన్‌క్రుమాకు సందేశం పంపారు.

శ్రీమతి అశ్వర్థమ్మ మృతి

హిందూపురం, ఆగస్టు 3—శ్రీ ధూళిపేట ఎర్రప్పగారి సతీమణి శ్రీమతి ...82 వ ఏట మరణించారు. ...నిర్వహిస్తున్న బీద బాలుర వసతి ...మందికిపైగా బాలురునివసిస్తు...

మనరాష్ట్ర సచివులు

మునిసిపల్ వ్యవహారాలమంత్రి శ్రీ ఆలపాటి వెంకట్రామయ్య



ప్రసన్న వదనంతోటగా, మాట మనస్సు మనసు మరధిశంగా, దేశసురభిళ స్వాంత లతాంతమరంద మధురంగా సంతరించుకుని రాజకీయరమణీ రమణీయ పరిష్వంగంలో తన్మయతను మురువక మెలగే మధురమూర్తి శ్రీ ఆలపాటి వెంకట్రామయ్య.

శరత్కాల శతాబ్దానికి దాదాపు ఈ స్వదేశీ శతాబ్దానికి స్వతంత్ర్యోద్యమ నినాద శతాబ్దానికి సంకేతమైన పొందారు ఇద్దరులో పొందికైన వ్యక్తి, స్వర్గీయ కళావారి శుశ్రూషలో పెంపుకున్న ఏకరు దీయుక్తి, సమాశ్రిత స్థానిక ప్రజానురక్తి, అంతరాంతరంలో గం పేరుకొండ స్వామి భక్తి కలసి మెలసిన శక్తి శ్రీ ఆలపాటి.

"మాదేముంది. ఏది విశ్వవిద్యాలయ పట్టభద్రులం" అనే వినమ్రత ఆయన విద్యకు, విశ్వవిద్యాలయ సెనేట్ సభ్యత్వం ఆయన వినేకానికి చిహ్నాలు!

శ్రీ వెంకట్రామయ్య 1917 సెప్టెంబరు 9 వ తేదీన తెనాలి తాలూకా యడ్లపల్లిలో జన్మించారు. పుట్టింది సువర్ణ కుటుంబంలో; ధనిక రైతు కుటుంబంలో, పెరిగింది కొవ్వూరు వారు పల్లెసీమ పొలాలలో, తోటలలో, ఆరితేరింది వ్యవసాయ రంగంలో.

కాని ఆయనను ఆకర్షించింది స్వాతంత్ర్యోద్యమ పిలుపు. వరించింది రాజకీయ రంగం. అదే ఆయనలో చైతన్య తరంగం.

1937 లో ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ సభ్యులయినారు. 1942 'క్విట్ ఇండియా' మహోద్యమ హోమగుండంలో పరశురామ ప్రీతి అయిన 'ఆంధ్రాపరివ్ రైల్వే స్టేషన్, ఆహుతి అయిన వీరసహిత్యం, చెలరేగిన స్వేచ్ఛా జీవిత కాంక్షా పూర్వ తరంగాలు సన్నారా ఆయన పెరుగున్నారు. ఆ పట్నం ఆలపాటి మదిలో నాటిన నాటుకుపోయింది. కాంగ్రెస్ వాది పీర కాంగ్రెస్ వాది అయినారు. వీరత్వం కార్యశూరత్వంగా పరిమళించింది. చివరకు తాను 1959—62 వరకు తెనాలి మునిసిపల్ చైర్మన్ కాగానే అమృతవీరుల స్మారకార్థం ఏడు స్థూపాలు పట్టణం మధ్యలో నెలకొల్పారు.

శ్రీ కళా వెంకటరావు, శ్రీ కల్లూరి చంద్రమౌళి గురుద్యయంగా శ్రీ ఆలపాటి రాజకీయ జీవితం సాగింది. 1948 లో గుంటూరు జిల్లా కాంగ్రెసు అధ్యక్షులుగా ఆచార్య రంగాను ఓడించి గెలుపొందారు. 1952 నుంచి శాసనసభా సభ్యులు. అప్పటి ఎన్నికలలో కాంగ్రెసు అనేకచోట్ల జయం పొందింది. శ్రీ ఆలపాటి 10900 వోట్ల మెజారి... 1946 లో ఆంధ్రకేసరి... నిధికి తెనాలి వచ్చినప్పు... యలు ఆయనకు సేక... శ్రీ ఆలపాటికి రా... కీయ భూసేద్యంలో మెరుగుని కృషీవ... మానాయం తెలి... తిరుమల... ఆరునవత...

జిల్లా కో-ఆపరేటివ్ బ్యాంక్ అధ్యక్షులుగా ఉన్నారు. ఆంధ్రా యూనివర్సిటీ సెనెట్ సభ్యులుగా మూడేళ్లపాటు వ్యవహరించారు. ఆయనకు ఇరువురు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు.

తెలుగు, హిందీ భాషలు బాగా వచ్చును. సంఘంలో సాంఘికంలో స్నేహితాంతా లతాంత పరిస్పర పకాల సంపర్కంతో ప్రాణ మిత్రులు భాసిస్తారు. 'ఆలపాటి అపూర్వ స్నేహితు' అనేమాట ఆయనకు తాత్పర్యంగావేసుకుంటూర శాసనసభకు నాని. సచివాలయానికి నాని ఎక్కడకు వెళ్లినా శ్రీ వీరిని దిద్దిన తిలకం ఆయన ముదుల ఏవాడిస్తుంది. ఇప్పు డాయనకు దక్కిన మంత్రిత్వం ఆయన సామర్థ్యానికి, సమర్థత అద్దిన పదపకాశం.

విద్య, వినయాలకీ, స్వాతంత్ర్య, ధర్మ... ధర్మానికి మాతృక, అనుభవ పాఠశాలలో శిక్షణం విద్యార్థి అయిన విద్యాధరుడు శ్రీ విషయం, స్వాతంత్ర్య, ధనం, ధర్మం ఈ మాటలు శ్రీ ఆలపాటి వెంకట్రామయ్య నామనాచకానికి నానార్థాలు.

హిందూపురం... మాధ్యమిక పా...

హిందూపురం, ఆగస్టు 2 ...మిక పాఠశాల ప్రారంభో... ధ్యక్షుడు శ్రీ కల్లూ...

చిదంబరంలో రాష్ట్రపతి కార్యక్రమం

చిదంబరం, ఆగస్టు 2—రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ ఆగస్టు 5 వ చిదంబరంకు వచ్చినపుడు ఇక్కడి ప్రముఖ నటరాజ దేవాలయాన్ని దర్శిస్తారు. ఈ దేవాలయం ముందు రాష్ట్రపతికి దేవాలయ సంప్రదాయాలలో పూర్ణకుంభంతో స్వాగతం చెప్పాలని దేవాలయ ధర్మకర్తలు తీర్మానించుకొన్నారు. చిదంబరం పురపాలక సంఘంవారు సారసన్మానం చేస్తారు. ఇక్కడ నూతనంగా నిర్మించిన అన్నామలై విశ్వవిద్యాలయ ఆర్ట్సు కళాశాల భవనాలకు కూడా ప్రారంభోత్సవం చేస్తారు.

సిరియాలో మాజీమంత్రి మహమ్మద్ జెర్రా అరెస్టు

డమాస్కస్, ఆగస్టు 1—ఇటీవల సిరియాలో జరిగిన ప్రభుత్వ వ్యతిరేక విధ్వంసక చర్యలతో జోక్యం పెట్టుకున్నాడనే ఆరోపణపై మాజీ మేజర్ జనరల్ మహమ్మద్ జెర్రాను ఇక్కడి భద్రతా శాఖవారు అరెస్టు చేశారు.

సిరియా, ఆరబ్ రిపబ్లిక్‌లో ఒక రాష్ట్రంగా ఉండిన కాలంలో మహమ్మద్ జెర్రా ఆరబ్ రిపబ్లిక్ ఆంతరంగిక మంత్రిగానూ, భద్రతా వ్యవహారాల అండర్ సెక్రెటరీగానూ పని చేశారు.

సిరియా భద్రతా శాఖ వారు నిన్న ఇదే ఆరోపణపై ఆరబ్ రిపబ్లిక్ పార్లమెంటులో సిరియా ప్రజాప్రతినిధిగా ఉండిన శ్రీ అహ్మద్ ఇస్మాయిల్, శ్రీ ఇయాద్ హ్వకీలను కూడా అరెస్టు చేశారని తెలుస్తోంది.

సిరియా ఆంతరంగిక వ్యవహారాలలో ఆరబ్ రిపబ్లిక్ అధ్యక్షుడు శ్రీ నాసర్ అక్రమంగా జోక్యం కలిగించుకొంటున్నాడనే ఆరోపణను సవివరంగా తెలియజేసే నిమిత్తం సిరియా విదేశాంగ మంత్రి శ్రీ జమాల్ ఫర్రా ఇక్కడున్న బ్రిటిష్ రాయబారి శ్రీ థామస్ బ్రోమ్లీను మళ్ళీ కలుసుకున్నారు.

లెబనాన్‌లో శ్రీ నాసర్‌కు అనుకూలంగా కొనసాగుతున్న వ్యవహారాలను ప్రతిఘటించే నిమిత్తం సిరియా లెబనాన్‌లు దౌత్య ప్రతినిధులను మార్చుకోవాలని సిరియా ప్రధాని శ్రీ బషీర్ ఎల్‌అజ్మా లెబనాన్ ప్రభుత్వాన్ని కోరారని తెలుస్తోంది.

ఫోర్డుకార్ల ఉత్పత్తి కర్మాగారంలో సమ్మె

14 మంది చేసిన సమ్మెవల్ల 3 వేల మంది కృషి నిష్ఫలం

లండన్, ఆగస్టు 2—లండన్ సమీపంలోని డాగెన్‌హామ్ వద్ద ఉన్న ఫోర్ కార్ల ఉత్పత్తి కర్మాగారంలో ముఖ్యులైన 14 మంది ఉద్యోగులు సమ్మె చేయడంవల్ల, కర్మాగారం అధికారులు తప్పనిసరిగా కర్మాగారంలోని మూడు వేలమంది కార్మికులను పనిలేకుండా కూర్చోబెట్టవలసి వచ్చింది.

కార్ల విడిభాగాలను ఒకటిగా బిగించే భాగంలోని 14 మంది ఉద్యోగులూ తమ సమ్మెను రెండవరోజున కూడా కొనసాగించడంతో కర్మాగారంలోని పనిని ఇంకా ఎక్కువగా ఆపివేయవలసిన ప్రమాదం గోచరిస్తూ ఉంది.

తమ సహచరులైన 30 మంది ఉద్యోగులు, రంగువేయడం, హెచ్చుతగ్గులను సర్దుబాటుచేయడం, విడిభాగాలను ఒకటిగా కూర్చడం అనే మూడురకాల పనులకు సంబంధించిన వారిని వారు క్రితంలో చేస్తున్న పనులనుండి వేరే పనులకు మార్చినందుకు నిరసనగా ఈ 14 మంది ఉద్యోగులూ సమ్మె ప్రారంభించారు.

అమెరికా పెట్టుబడిదారుల యాజమాన్యం క్రింద ఉన్న ఈ కర్మాగారంలో ఈ సంవత్సరం సగటున వారానికి రెండు వివాదాలు ఏర్పడుతూ వస్తున్నాయి.

ఆస్ట్రేలియా ఆటవికులకు తెల్లవారితో సమత్వం

మద్యపానం విషయంలో ప్రభుత్వ సాధన

సిడ్నీ, ఆగస్టు 1— తెల్లవారితో పాటు, న్యూసౌత్‌వేల్సులోని ఆటవికులైన స్వదేశ జనంకూడా (దాదాపు 13,600 మంది) మద్యపానానికి అర్హులని న్యూసౌత్‌వేల్సు రాష్ట్ర మంత్రివర్గం నిన్న శాసనం చేసింది.

ఇంతవరకూ ఆటవికులకు మద్య ద్రవ్యాలు అమ్మకూడదని ప్రభుత్వం శాసనం ఉండేది. ఈ నిషేధం కూడా తొలగించటంతో ఆస్ట్రేలియాలో విదేశీయులైన తెల్లవారికీ స్వదేశీయులకూ మధ్య గల చివరి విభేదాన్ని కూడా తొలగించివేశామని న్యూసౌత్‌వేల్స్ ప్రభుత్వోద్యోగు లొకరు చెప్పుకొన్నారు.

కుమింగ్‌టాంగ్ చైనాతో లావోస్ సంబంధాలు

టోకియో, ఆగస్టు 3—కుమింటాంగ్ చైనా ప్రభుత్వంతో పూర్వపు లావోస్ కుడిపక్ష ప్రభుత్వం ఏర్పరచుకున్న దౌత్య సంబంధాల విషయం, ప్రస్తుత లావోస్ ప్రభుత్వం పునరాలోచించవలసి ఉంటుందని లావోస్ ప్రధాని సోవన్నా ఫౌమా అమెరికా నుంచి వియంటైన్ వెళ్తూ ట్రోవెలో యిక్కడ ఆగినప్పుడు విలేకరులతో అన్నారు.

తమ ప్రభుత్వం తటస్థ ప్రభుత్వమనీ, తమతో దౌత్య సంబంధాలు ఏర్పరచుకొన కోరిన ఏ ప్రభుత్వంతోనైనా స్నేహ సంబంధాలు నిలుపు కొన దలచిందనే ఫౌవన్నాఫౌమా అన్నారు.

ఆటా పాటా

ఎటుచూచినా పచ్చ దీపాలే!

దేవాదాయశాఖ నిర్వహిస్తున్న మంత్రిణి సదాలక్ష్మమ్మగారు... తా మెప్పుడూ సినిమా చూడలేదన్నారు. అంటే సినిమాల మీద తమకు అయిష్టం అని కాదట.

'ఇంతవరకు ఒక్క సినిమా అన్నా చూడలేదంటే! ఎలా సాధ్యమంటి' అని ప్రశ్నిస్తే...

"సినిమా చెడ్డదని కాదు నా తాత్పర్యం. అదొక వ్యసనం. నేను నా సంకల్ప బలానికి పెట్టుకొన్న చిన్న పరీక్ష—సినిమాలు చూడకపోవడం అన్నా రామె.

నిజమే, కొందరికి కొన్ని నిబంధనలుంటాయి. అవి ఎలాటివి అనేది కాదు సమస్య! వాటి నుంచి తప్పించుకోగలమా లేదా అనేది ముఖ్య విషయం. మనను చిలిపి కేడీలాగాగంతులువేస్తూ ఉంటుంది.

మంచి విషయాల వైపు ఉరికినప్పుడు అది వచ్చిక బయళ్లలో పరుగులు తీస్తున్నట్లే ఉంటుంది. కొంచెం వ్యసనాలవైపు దూకినప్పుడు పొదలో కొమ్ములు చిక్కుకొన్నట్టు కొట్టుకోవడం జరుగుతుంది. అయితే ఏవి వ్యసనాలో, ఏవి కావో తేల్చుకోవలసిన బాధ్యత ఆయా వ్యక్తులపైనే ఉంటుంది. నిజానికి, సదాలక్ష్మమ్మగారు చెప్పినట్టు, కొన్నిటివైపు నుంచి దృష్టిని మరల్చుకోవలసిన మనోబలం ఉండటం మంచిదే!

ముఖ్యంగా ఈ నాగరిక ప్రపంచంలో ఎటు చూచినా ఏవో ఒకరకమైన ఆకర్షణలే బయలు దేరాయి. అన్నీ మంచివేనని ఒప్పుకొన్నా.. అన్నిటిని చవిచూచే అవకాశా లెక్కడ ఉన్నాయి?

నేను వ్రాసిన 'పరితాపం' నాటకంలో భగవంతం అనే పాత్ర ఒకటి ఉంది. అతడంటాడొక చోట—"ఇన్ని పచ్చదీపాలు ఒక్కసారిగా వెలిగిస్తే ఎలాని పరుగెత్తుతుంది పాత ఇంజను?" అని భగవంతం చెప్పిన పచ్చదీపాలు చాలా ఉన్నాయి ఈనాటి ప్రపంచంలో. ఎలా అన్నిటినీ ఆలవాటు చేసుకొనేది?

రాజకీయవేత్తలకు సినిమాలుచూచే అవకాశం ఎక్కువ ఉండదంటారు., చాలామంది. అకొంచెం సేవా దేశానికి ఏదైనా సేవచేసే అవకాశం ఉంటుంది. దాన్ని పోగొట్టుకొని, అకాలాన్ని సినిమా క్రింద ఖర్చుపెట్టకుండా వుంచడం మంచిదే! ఒక ఉత్కృష్టమైన విషయాన్ని సాధించడానికి, అంతకన్న తక్కువ విషయాన్ని విస్మరించడం గొప్పదే!

వడ్డింగిపిట్టా—లంచాలపిట్టా

దేశసేవ అనేదానికి చాలా అర్థాలున్నాయి.... ఈ రోజుల్లో దేశసేవ రూపమే మారింది. దేశాన్ని మోసంచేసి తమసేవ తాము చేసుకొనే వాళ్ళూ ఉండవచ్చు. తమల్ని తాము మోసం చేసుకొని దేశాన్ని సేవించేవారూ ఉండొచ్చు.

ఇటీవల ఎక్కడో చదివాను. ఒక యువకుడు 'నేను దేశసేవ చేస్తున్నాను' అని చెప్పాడట. విన్నవారు 'ఏమిటి, తను చేస్తున్న సేవఏమిటే' మొన్న అడవి అంచున పోతున్నాను ఒక వడ్రంగి పిట్ట ముక్కుతో ఒక చెట్టును కొడుతోంది. అది అటవీశాఖకు నష్టంకదా అని పది నిమిషాలు ఆగి ఆ పిట్టను దూరంగా కొట్టి నా దారిని నేను వెళ్లాను' అన్నాడట.

నిజమేమిటి సేవ ఎంతచిన్నదైతేమాత్రమేం? అలాటి భావం కలగడం గొప్పగాని. తను వెళ్లే పనిలో పది నిముషాలు ఆలస్యమైనాసరేనని, ఇవ్వాళ వడ్రంగి పిట్టను కొట్టిన యువకుడు మరో రోజున తన పని పది రోజులు మానుకొని ఒక 'లంచాల పిట్టను' దూరంగా కొట్టవచ్చు.. కనుక, తీరికలేనప్పుడు దేశసేవ మనస్సులో మెదులుతున్నప్పుడు...కొన్ని విషయాలను విస్మరించడంలో ఎంతో మేలుంది.

రాజకీయవేత్తలు—సినిమాలూ అనే విషయంలోకి వస్తే కీ. శే. పట్టాభి సీతారామయ్యగారు తామెప్పుడూ సినిమా చూడలేదనిచెప్పారు. అంతేనే కాదు.. సినిమాలలో పనిచేస్తున్న వారిని చూస్తే కూడా కొంచెం కోపంగా వుండేవారు. కాని చివరకు వారు బొంబాయిలో ఏదో ఫిలిం చూశారనీ, 'బాగున్నదనీ' చెప్పుకున్నారు.

సుప్రసిద్ధ ఫిలిం నటుడు నాగేశ్వరరావు అరవై చిత్రాలు పూర్తి చేసిన సందర్భంలో జరిపిన మహోత్సవంలో ఆంధ్ర, మద్రాసు రాష్ట్రాల ముఖ్యమంత్రు లిద్దరూ హాజరైనారు....... నాగేశ్వరరావును ఆశీర్వదించారు... రాజకీయాల్లో మునిగి ఉన్న నన్ను నాగేశ్వరరావు తమ్ముడు సినిమాల్లోకి కూడా తీసుకువచ్చాడు అన్నారా రోజున శ్రీ నీలం సంజీవ రెడ్డిగారు. కామరాజ్ నాడారు గారు నాగేశ్వరరావు నటనా కౌశలాన్ని దాతృత్వాన్ని ఉగ్గడించారు.

ఈ రోజుల్లో రాజకీయవేత్తలు, సినిమాలతో చాల సన్నిహిత సంబంధం పెట్టుకొంటున్నారు. ... ప్రారంభోత్సవాల కేమిటి... శతదినోత్సవాలకేమిటి,ముఖ్యమంత్రులు, మంత్రులు అధ్యక్షత వహిస్తున్నారు. ఆయా చిత్రాన్ని, నటుల్ని అభినందిస్తున్నారు. ఆశీర్వదిస్తున్నారు.

కళా పీఠంమీద రాజకీయ నాయకులు, సినిమా నాయికులు, నాయకులు కలుసుకోవడం.. పక్కగా ఉపన్యసించడం ఫిలిం ప్రేక్షక లోకానికి ఒక పండుగగావి పండగగా మారిపోయింది.... శ్రీ నీలంసంజీవరెడ్డిగారిటీవలనే—ఒక హిందీ చిత్రానికి సంబంధించిన శతదినోత్సవంలో పాల్గొన్నారు. ఇతర మంత్రులు చాలా మంది శతదినోత్సవాలలో పాల్గొన్నారు.

నీటి పారుదల మంత్రిగారు నేటి సినిమా రంగాన్ని గురించి అభినందించారు ఇటీవల. అలాగే పురపాలక సంఘాల మంత్రిగారు కూడా ఫిలిమ్ లను గూర్చి ప్రసంగించారు. అధ్యక్షపీఠ మలంకరించి.. అందాకా ఎందుకు పాతకాలపు నాయకులు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్యగారు కూడా ఇటీవల ఒక శతదినోత్సవం సభలో పాల్గొని... కాసేపు కాంగ్రెసు వ్యవహారాల నావలకు నెట్టి నటీమణి సూర్యకాంతాన్ని అభినందించారట...

మంత్రులేకాదు, గవర్నర్లు కూడా ఫిలిం సభల్లో ఎక్కువగా పాల్గొంటూనే ఉన్నారు. ఫిలిం ప్రభుత్వ శాఖల్లో ఒకటిగా ఉందిప్పుడు. శ్రీ గోపాలరెడ్డిగారుశాఖను అభివృద్ధి పరచడానికి కావలసిన ప్రయత్నాలన్నీ చేస్తున్నారు. మంచి ఫిలిమ్సుల్ని మన ప్రభుత్వం విదేశాలకు పంపుతుంది.

ప్రతి సంవత్సరం ఉత్తమ చిత్రాలు, ఉత్తమ రచయితలను, నటీనటుల్ని, ఢిల్లీకి ఆహ్వానించి సత్కరిస్తూనే ఉంది. రాష్ట్రపతి కూడా ఈ సత్కారాల పండుగలో అప్పుడప్పుడూ పాల్గొంటున్నారు... ఇన్ని విధాలుగా ప్రభుత్వం, ఫిలిం పరిశ్రమా పెనవేసుకుపోయాయి... అభివృద్ధి కోసం అనువైన ప్రయత్నాలన్నీ చేస్తూనే ఉన్నాయి.

నాకు తీరికలేక....

మాలవిల్లేపంపుతా

ఒక రాజకీయవేత్త అన్నాడట—"నాకు సినిమాలు చూడాలని ఉంటుంది. కాని తీరిక లేదు. అందువల్ల నా ఆవిడ్ని పిల్లల్నీ పంపుతా వుంటా. వాళ్ళు వెళ్లి వచ్చి నాకు కథ చెపుతారు.. ఎవరెలా యాక్టు చేశారో వర్ణిస్తారు. ఆ వర్ణన మనసులో పెట్టుకొని వాళ్ళ (నటీనటుల్ని) ఒకసారి చూచినట్టే వుంటా"—అని.

భానుమతి పాటలు

నే పాడగలను...

ఒక ప్రముఖ కాంగ్రెసు నాయకుడు, శ్రీమతి భానుమతి పాడిన పాటలన్నీ, ఇంట్లో కూర్చుని పదేపదే పాడుకొంటూ వుంటాడట.. ఆమె నటించిన చిత్రం ఏది వచ్చినా, వరుసగా పది రోజులు చూచి, ముఖ్యంగా పాటల బాణీ పట్టుకొంటాడట. ఒకసారి ఆయనగారు శ్రీమతి భానుమతిని కలుసుకోవటం తటస్థించిందట.

ఆయనగారు కొంచెం సిగ్గుపడుతూనే చక్కపాటలో ఆమె పాడిన "చల్లచల్లగా మెల్లమెల్లగా రావె నిదురా హాయిగా" అనే పాటపాడి వినిపించారట. ఆ పాట సందర్భంలో ఆమె చేసిన అభినయం చేశారో, లేదో తెలియదు...

తారల ఫోటోలు సేకరించి—చక్కని ఆల్బం తయారుచేయించి దాచుకొన్నారట.. తారలకు సందేహించి. ఇతరుల ద్వారా వారి గ్రాఫ్‌లు కూడా తెప్పించుకొన్నారట.

అఖిల భారత రాజకీయ నాయకుల్లో ప్రముఖ నాయకుడు, పత్రికా విశేషకర ప్రశంసిస్తూ—"ఆయనారు ఇక్కడైనా, దేశంలో తారామణుల ఫోటోస్న్ సేచాను" అని నిర్భయంగా చెప్పారు.

ఇటీవల ఎన్నికల్లో ఓడిపోయిన రాజకీయవేత్త, ఆవేదన చల్లారడానికి ప్రతిరోజూ సినిమా చూడటం ప్రారంభించాడట. పది హేను రోజులు సినిమాల్లో కూరుకొని వెండితెర వెలుగులు తనలోకి తీసుకుంటూ వాడట.

రాజకీయవేత్తల్లో చాలామందికి నృత్యాభిమానం—అభిలాష ఉన్నాయి. 'రాజకీయ నర్తనకి మంచి పాటు పున్నదవ్వాడొక విమర్శకుడు. 'నృత్యతేలన' అని ఆహ్వానిస్తే వాళ్ళు చాలా అరుదు. ఇళ్లల్లో చాటుగా చేసేవాకున్నారో లేదో చెప్పలేంగాని... నాలకు హాజరు కావడం... మోజు మాత్రం ఉంది.

ఒకప్పుడు గాంధీజీ

డ్యాన్సుచేశాను

ఉదయశంకర్ నృత్యం చూసిన ఒక రాజకీయవేత్త— "పొరపాటు చేశాను... చిన్న నృత్యంలోకే దిగవలసింది" అని విచార పడ్డాడట. తారాచౌదరి నృత్యం చూచినప్పుడు "తప్పు తప్పుచేశాను" అని ప్రక్కనున్న వాళ్లతో వేదన చెప్పుకున్నాడట.

'నృత్యం' భారత జాతీయ జీవనంలో బిర్లాగా అల్లుకు పోయిన స్వర్ణలత -ఈనాటికి చాలామంది సినిమాలలో చూడటానికే వెడుతూ వుంటారు. ఫిలిం ప్రొడ్యూసర్లు అక్కడ లేకపో ముక్కుబడిలాగా అక్కడక్కడా రెండుపాటలు పెడుతూ ఉంటారు.

రాజకీయవేత్తలకు నృత్యం అంటే అప్పుడప్పుడు గాంధీజీవిషయం జ్ఞాపకం ఆయన బారిష్టరు పరీక్షకోసం ఇంగ్లండుకు వెళ్ళినప్పుడు—డ్యాన్సు, మ్యూజిక్ పాఠాలు ప్రారంభించారట. కొన్నాళ్ళు, సాయిన నృత్యంలో పడి తను వచ్చిన పని మరిచిపోయానే భావం కలిగి, అది మానేశారట.

మానేస్తేనేమాత్రమేం—బ్రిటిష్ గుండెలమీద నృత్యం చెయ్యగలిగారు ఆది. 'టాప్ డాన్సు' 'రాక్‌ఎండ్ రోల్' నానా అపస్థాపిపి.... స్వాతంత్ర్యమిడి అపెయ్యవయ్యా బాబూ అని ప్రతిక్కొన్నారు.

సినిమాలు, సినిమాలుగా నడిస్తే, ప్రమాటి నట మారిస్తే అవి వ్యసనాలు కావ్యజనాలుగా మారతాయి.

—రావు

సంపాదకునకు లేఖలు:

ఆహారధాన్యాల ధరలు ఇట్లా పెరిగినాయి

అర్యా,

ఆహార ధాన్యాల ధరలు దిన దినము పెరిగి ఇట్లా ఆకాశాన్ని అంటుకొంటూ వున్నాయి.

	1962 మార్చి	1962 ఆగస్టు
100 కి. గ్రా. వార్ధా కందిపప్పు	రు. 64—00	రు. 86—00
93 కి. గ్రా. ఆగ్రా కందిపప్పు	రు. 48—00	రు. 68—00
93 కి. గ్రా. పెసరపప్పు	రు. 47—50	రు. 53—00
100 కి. గ్రా. తెల్లజొన్నలు	రు. 38—00	రు. 50—00
100 కి. గ్రా. అక్కుళ్ళబియ్యం	రు. 58—00	రు. 63—00

ఈ ప్రకారం 3 నెలలో బస్తా ఒకటింటికి రు. 20—00 దాదాపు రు. 25—00 వరకు పెరిగినవి. ఆహార వస్తువుల ధరలు పెరిగినందున పేద, మధ్యతరగతి, కార్మికులు వారి కష్టాలతో దుర్భరమైన జీవితాలు గడుపుతున్నారు. నిత్యజీవిత ఆహార ధాన్యాలు పెరిగినందున జీవన వ్యయము పెరిగినందున, ముఖ్యముగా కార్మికులలో అసంతృప్తి అశాంతి ప్రబలుచున్నది. పరిస్థితులుపూర్తిగా విషమించకముందే ఆహార ధాన్యాల ధరలు అదుపులోకి తీసుకొని రావలయునని ప్రభుత్వాన్ని కోరుచున్నాం.

ఇట్లు,
పతంగే గోవిందరావు,
సహాయ కార్యదర్శి,
పట్టణ కాంగ్రెసు సంఘం,
గుంతకల్లు.

పత్తికొండ తాలూకాలో క్షామ పరిస్థితులు

అర్యా!

మాది కర్నూలు జిల్లా పత్తికొండ తాలూకా మద్దికెర గ్రామం. మా తాలూకాను క్షామ ప్రాంతముగ గుర్తించి ప్రభుత్వము వారు శిస్తు మాఫీ ప్రకటించినారు. కాని, కాటకం పను లింతవరకు ప్రారంభించనందున మా మద్దికెర గ్రామమునుండి దాదాపు రెండు వేలమంది పనుల కొరకన్యప్రాంతాలకు వెళ్ళవలసి వచ్చినది. గత మూడు సంవత్సరముల నుండి వర్షాభావం వలన, పంటలు పండక యీ ప్రాంతమున క్షామ దేవత భీకరరూపము ధరించినది. ఈ సంవత్సరం గూడ విత్తనం పడినది. మొదలింతవరకు వర్షమే లేనందున పైరులన్నియు వాడి పోయినవి. బావులన్నియు ఎండిపోయినవి. పశువులకు మేత లేదు. ప్రజలకు పనిలేదు, తిండిలేదు, త్రాగ నీరు లేదు, ప్రజలప్పుడే తండోపతండములుగా అన్యప్రాంతములకు వలస వెళ్లినారు. ఇంకను వెళ్ళుచున్నారు. తుదకు ఘరానా రైతులు కూడ తమ పశువులనమ్ముకొని పొట్టచేత పిడుకొని వెళ్లి పోవుచున్నారు.

గత ఎన్నికలలో కాంగ్రెసు అభ్యర్థినే గెలిపించు కున్నది మా నియోజకవర్గం. అయినను ప్రభుత్వము మా పైన ఎందుకో సవతితల్లి ప్రేమను చూపుచున్నది. మా ప్రక్కనవున్న ద్రోణాచలం తాలూకాకు లక్షల కొలది ద్రవ్యం ఖర్చుపెట్టుచున్నట్లు వింటున్నాము మా పత్తికొండ తాలూకాను క్షామ దేవత విలయ తాండవం చేయుచున్న యీ తాలూకాను, కన్నెత్తియైన చూడకున్నది. నేటి ప్రభుత్వం ఇప్పుడు తక్షణం సహాయక చర్యలు తీసుకొనని ఎడల పరిస్థితులు మరింత విషమించ గలవని విన్నవించు చున్నాము!—

ఇట్లు,
విల్పేటమెట్ల సుబ్బరాయుడు

చిత్తూరు జిల్లాలో చౌక దుకాణాలు కావాలి

అర్యా!

రైతు తన భూమిలో విత్తులు వేసే తరుణం చాల ముఖ్యమైనది. అటువంటి సకాలంలో వర్షాలు లేవు.

ఇప్పుడు చిత్తూరు జిల్లాలో చాలభాగం వర్షాలు కురియలేదు. మదనపల్లె, వాయల్పాడు, పుంగనూరు, పలమనేరు, చిత్తూరు, కుప్పం తాలూకాలలో చాల తక్కువ వర్షంపడి కొంతభాగం—వేరుశెనగ విత్తులు వేసినా, వరం లేనందున మొలకలు యెండి పోవుచున్నవి.

చాలభాగంలో రాగి మొదలగు మెట్టపంటల విత్తులు ఇంకా వేయలేదు. దుక్కి భూములు సిద్ధముగా యున్నవి. పచ్చికగడ్డికై వివిధ ప్రాంతాలనుండి పశుగ్రాసం తెచ్చుకొనుచున్నారు.

మరో వారం రోజుల్లో వర్షమే గనుకరాకున్న ఈ జిల్లా తీవ్రమైన క్షామమునకు గురికాబోవు ప్రమాద మున్నది. తరివంటలు కూడా బొత్తిగా పండే సూచనలు లేవు. మధ్యతరగతి, పేద రైతుకుటుంబాలు తమ తమ కుటుంబముల కవసరమగు ధాన్యములు లేక, మార్కెటు ధాన్యములను కొనవలసి, అధికధరలతో యిబ్బంది పడుచున్నారు.

ప్రభుత్వంవారు ఈ జిల్లాలోని ప్రస్తుత పరిస్థితులను పరిశీలించి, చౌకధాన్యపు దుకాణ ములు ప్రారంభించి తక్కువ ధరలకు ఆహార ధాన్యములను అమ్మించవలెను. వాటిని సక్రమముగా నడిపించు యేర్పాట్లు చేయించ విజ్ఞప్తి.

ఇట్లు,
గుడికోట గోవిందస్వామి,
పుంగనూరు.

చిత్తూరుజిల్లా వాక్ఫ్ మండలి

అర్యా!

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము రాష్ట్రములోని మహమ్మదీయ సంస్థలకు చెందిన ధర్మాదాయ ముల నిర్వహణకై ప్రతిజిల్లాలోనూ వాక్ఫ్ మండలిని స్థాపించినది. చిత్తూరు జిల్లాలో స్థాపించిన వాక్ఫ్ మండలి పనిచేయుటంలేదు. చట్టము అమలులోనికి వచ్చి రెండు సంవత్సరముల కాలమయినప్పటికీ, మసీదులకు, దర్గాలకు చెందిన మాన్యాలు వగైరాలు సద్వినియోగం కాకపోవటమేగాక, వాటిపైన ఏలాటి చర్యలను తీసుకొనలేదు.

ఆంధ్రప్రభుత్వమువారు ఈ మండలిని పునర్నిర్మాణముచేసి, సమర్థత గల సభ్యులను నియామకముచేసి, మహమ్మదీయుల ధర్మాదాయము లను సరిగా పాలింపజేయవలయునని కోరుచున్నాను.

ఇట్లు,
పి. ఇస్మాయిల్ ఖాన్,
జమ్మియతుల్ ఉల్ ఉలేమా కార్యదర్శి, చిత్తూరు.

బుర్రకథ కథకుడు శ్రీ నాజర్

సన్మానసంచిక ఆవిష్కరణోత్సవం

గుంటూరు, ఆగస్టు 3—శ్రీ నాజర్ సన్మానోత్సవ సంచిక ఆవిష్కరణోత్సవం శ్రీ సంజీవ్‌దేవ్ అధ్యక్షతన జరిగింది. శ్రీ మురారి సభికులకు స్వాగతం చెప్పారు. శ్రీ తిరువళ్ళూరి సుబ్రహ్మణ్యం నాదస్వర గానం చేస్తుండగా "నాట్యకళ" సంపాదకులు శ్రీ శ్రీనివాస చక్రవర్తి, సన్మానోత్సవ సంచిక నావిష్కరించారు. శ్రీ అమరేంద్ర సభను ప్రారంభిస్తూ 'నాజర్ బుర్రకథలలో ప్రజలలో కల్పించిన ఉత్తేజాన్ని గూర్చి చెప్పారు. శ్రీ మూర్తి శ్రీ ముప్పటిస్తూ ఆంధ్రదేశంలో బుర్రకథను సృష్టించడంలో నాజర్‌కు నాజరే సాటి అన్నారు. శ్రీ పి. హనుమయ్య, శ్రీ కొల్లా కృష్ణారావు, శ్రీ సంజీవదేవ్ ప్రసంగిస్తూ నాజర్ కుండాం తరఖ్యాతి కూడా ఆర్జించగలడనీ, గుంటూరు వాడైనందువల్ల తాము గర్వించతగిన విషయమనీ అన్నారు.

ఆవిష్కర్తకు, సంచిక సంపాదకుడు శ్రీ పురాణం వెంకటసుబ్బారావు అధ్యాన సంఘం తరఫున చందన తాంబూలాలిచ్చి శాలువతో సత్కరించారు. ఉత్సవానికి ధనసహాయం చేసిన గుంటూరు పొగాకు కంపెనీ అధిపతులకు అభినందనలు చెప్పారు.

ఆదోని ఆలూరు ప్రాంతాల స్థితి

న్యాయవాద సంఘ ఆందోళన

ఆదోని, ఆగస్టు 2—ఆదోని ఆలూరు తాలూకాలను బళ్లారి జిల్లాలో మళ్లీ చేర్చవలెనని మాజీ శాసన సభ్యుడు శ్రీ హెచ్. రామలింగారెడ్డి స్థానిక న్యాయవాది సంఘంలో తీర్మానం ప్రతిపాదించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈ రెండు తాలూకాలకు తగిన సహాయం ప్రాముఖ్యం యివ్వటం లేదు కాబట్టి పిటిని తిరిగి బళ్లారి జిల్లాకు చేర్చవలెనన్నారు రెడ్డిగారు.

దీనికి ప్రతిగా శ్రీ హెచ్. సత్యనారాయణరావు ఆదోనిని జిల్లా కేంద్రంగా చేసి ఆంధ్రప్రదేశ్ లోనే వుంచాలని ప్రతిపాదించారు. రెడ్డిగారి తీర్మానం భాషా వివాదాన్ని మళ్లీ లేకెత్తించి చాలా ప్రమాదాలకు దారితీస్తుంది కాబట్టి ఆ తీర్మానాన్ని ఆమోదించరాదన్నారు.

శ్రీయుతులు బషీర్ అహమ్మద్, నాగరాజారావు రెండవ తీర్మానాన్ని బలపరిచారు. తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదించారు. శ్రీ రెడ్డి తమ తీర్మానాన్ని ఉపసంహరించుకొన్నారు. (మ.వి.)

తిరుమల విశేషాలు

దొరకని దొంగలు

తిరుమల, ఆగస్టు 1—కొండపైన ప్రతిరోజూ దొంగల భయం హెచ్చు అవుతున్నది. పాపవినాశన తీర్థంలోనూ, ఆకాశగంగవద్ద కూడా దొంగతనాలు జరుగుతున్నాయి. చివరకు గుడి ఆవరణలో కూడా దొంగలు విహరిస్తూ ఉన్నారు. పోలీసులు పగలు రాత్రి వెయ్యి కళ్లు పెట్టుకుని చూస్తున్నారు. పోలీసు ఉద్యోగులు శ్రీ వై. ఎస్.ఎస్. మూర్తి, శ్రీ అప్పుకుట్టి, దొంగలను పట్టడానికి చాలా ప్రయత్నం చేస్తున్నారు. ఇంతవరకూ దొంగతనాలేకాని, దొంగలు దొరకలేదు.

శ్రీ పరకాలస్వామి తిరునక్షత్రం

మైసూరులో నివసించే శ్రీ అభినవ బ్రహ్మతంత్ర పరకాలయతీంద్ర దేశికుల వార్షిక తిరునక్షత్రం నాడు, వేద పారాయణం చేసి, శ్రీ లక్ష్మీహయగ్రీవులకు అర్చనలు చేశారు శ్రీ నరసింహాచారి.

స్థానిక గ్రంథాలయ సంస్థల నిర్మాణం

పెనుకుట, ఆగస్టు 31—ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ సంఘ కార్యదర్శి శ్రీ పాతూరి నాగభూషణం క్రింది ప్రకటన చేస్తున్నారు:—

"స్థానిక గ్రంథాలయ సంస్థల నిర్మాణంలో జరుగుచున్న ఆలస్యానికి ఆంధ్రప్రదేశ్ శాసనసభ సభ్యులు శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య కారణమనుగగా మన విద్యామంత్రి శ్రీ పి.వి.జి. రాజు ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ పరిషదానికి జిల్లా సంఘాలకు మధ్యగల తగవు ఒక కారణంగా పేర్కొన్నట్లు పత్రికలలో సమాచారం వచ్చింది. 1960వ సంవత్సరంలో గ్రంథాలయ చట్టం అమలులోనికి వచ్చింది. దీనిక్రింద ఏర్పడవలసిన నిబంధనలు రూపొందించుటకు ప్రభుత్వం సంవత్సర కాలం తీసికొన్నది.

"ఈ చట్టం ఏర్పడిన నాటినుండి ఇంత వరకు రాష్ట్ర గ్రంథాలయ సంఘ సమావేశమే జరుగ లేదు. 20 జిల్లాలలోనూ, రాజధాని నగరంలోనూ ఏర్పడవలసిన గ్రంథాలయ సంస్థలకు ప్రభుత్వం నియమించిన సభ్యులు విద్యా విషయంలోగాని, గ్రంథాలయ విషయంలోగాని ప్రముఖంగా సేవచేసిన వ్యక్తులుగా ఉండవలెనని చట్టం నిర్దేశిస్తూ ఉండగా దీనికి భిన్నంగా ప్రభుత్వము నియామకములో ఆంధ్ర గ్రంథాలయోద్యమంలో పనిచేసిన వివిధ జిల్లాలలోని ప్రముఖులకు స్థానమేలేకుండా చేసింది, ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ సంఘ నియమావళికి గ్రంథాలయ చట్టానికీ, మామూలు ధర్మానికి కూడా భిన్నంగా గ్రంథాలయ డైరెక్టరేమి ప్రభుత్వం వారేమి ఉత్తర్వులు జారీచేశారు.

"దీని మూలంగా సుమారు ఏబదేండ్లుగా పనిచేస్తూ ప్రజల మన్ననలను, పైవారి ప్రశంసలను చూరగొన్న మా సంఘంలో క్రమశిక్షణకు భంగం కలిగింది. ప్రజాసేవకై ఏర్పడిన సంస్థ ప్రభుత్వ మన్ననకు మారుగా అవమానానికి గురిఅయింది. అధికారంలో ఉన్న పెద్దలు తమ అనుచరులకు పదవులను కట్టబెట్టడానికై జరిపిన చర్యలను బహిరంగపరచకుండా ఉన్నందుకు చివరవరకూ నేరం మామీదే పడింది.

"అయితే ఇప్పుడువచ్చిన చిక్కేమిటంటే ఈ చర్యకు కారణభూతులైన వారిప్పుడు ప్రభుత్వంలో లేరు. అయినప్పటికీ మామీద మోపబడిన నేరానికి జవాబు చెప్పుకొనవలసిన అగత్యం మేర్పడినది. ఈ విషయమై మా అభిప్రాయాన్ని సంఘ పత్రికయగు గ్రంథాలయ సర్వస్వము 1962 వ సంవత్సరం మార్చి సంచిక సంపాదకీయంలో వెల్లడించియున్నాము.

"ప్రభుత్వము చర్యతీసుకునే పక్షంలో అసలు వారు దూరంగా ఉండి విధిలేక పైవారి ఆదేశంపై ఉత్తర్వులు జారీచేసిన ఉద్యోగులకు అన్యాయం జరుగవచ్చు. అయినప్పటికీ విషయం స్పష్టమయ్యేటందుకు ప్రభుత్వం కోరితే పూర్తి సమాచారాన్ని అందజేయడానికి మేము సంసిద్ధంగా ఉన్నాము.

గ్రంథాలయ సంఘ నిర్మాణంలో జరుగు చున్న ఆలస్యానికి మాసంఘంపై నేరం పెట్టుట న్యాయంకాదని మనవి చేయడమే యీ ప్రకటనలోని ముఖ్యోద్దేశము.

"గ్రంథాలయ సంస్థల సభ్యత్వంలో 6 ఖాళీలున్నప్పటికీ అధ్యక్షుని ఎన్నిక జరుగవచ్చునని ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చిన తరువాత కూడా విలంబన జరుగుతున్నదంటే ఎవరి లోపమో వేరే చెప్పనక్కరలేదు. ప్రభుత్వ యంత్రాంగంలో పాత ఆచారాలను వదలలేని అధికారుల చర్యలే దీనికి కారణమని మా అభిప్రాయం. సార్వజనిక గ్రంథాలయ ప్రతినిధులు ఎన్నికకు మూడవవంతు సభ్యులు హాజరు కావనే నను నిబంధన అమలువలో చాల చిక్కుగ కన పడుచున్నది. కనుక దీనిని మార్చవలెనని మైసూరు కోరినప్పటికీ ప్రభుత్వం మొండితనంగా పిలువదని చెప్పడం చాల దురదృష్టం. దీని వల్ల ప్రభుత్వం పౌరగ్రంథాలయ ప్రతినిధులు కూడా వృథా వ్యయ ప్రయాసలకు గురికావడం జరుగుచున్నది. సంఘం ప్రతినిధుల నియామకం సులభంగా జరిగే అవకాశమున్నది. ఈ విషయమై సంఘంతో సంప్రదించకుండా ప్రభుత్వమేర్పాటుచేసిన నిబంధనల మూలంగా కూడా కొన్ని చిక్కులేర్పడినవి. సంఘ కార్య నిర్వహణ సమితి అధికారమిస్తే, వారం రోజులలో మొత్తం నియామకాలను మేము పూర్తి చేయకలిగేవారము. ఇకముందైనా ప్రభుత్వం దీనికనుగుణంగా చట్టాన్ని సవరించే ఎడల ఎవరికిని చీకాకులుండవు. ఒక వ్యక్తికి అధికారం ఇవ్వడంకంటే సంఘం ఎన్నుకొన్న కార్యవర్గానికి అధికారం ఇయ్యటం సబబుగా ఉంటుంది.

ఇంటి కప్పు కూలి ముగ్గురు పిల్లల మృతి

కర్నూలు, ఆగస్టు 1—నిన్నరాత్రి ఇచ్చట ఒక ఇంటికప్పు కూలిపడటంలో ఇంట్లో నిద్రపోతున్న ముగ్గురు పిల్లలు, పెద్దమునెమ్మ (13 సంవత్సరాలు) చిన్నమునెమ్మ (8) అను ఇద్దరు అప్పచెల్లెండ్లు, వాళ్ళ సోదరుడు మునెయ్య అనే పదిహేండ్ల బాలుడు మరణించారు. ఏపి తల్లిదండ్రు ఒడిలోపెట్టుకొని ఉన్న వీరితల్లి తలమీద కొద్ది గాయాలతో బైటపడగల్గింది. పసిపిల్లకు అసలు దెబ్బ తగుల లేదు.

రెండు టన్నుల బరువుగల వెదురుకట్టలు ఇంటి గోడకు ఆనించి నిలువుగా నిలబెట్టారనీ, అర్ధరాత్రివేళ గోడ ఆకస్మాత్తుగా కూలి ఇంటి కప్పుతో కూడా పిల్లలమీదపడి పిల్లలు మరణించారని తెలుస్తోంది. ప్రమాదం వల్ల మృతినొందినట్లు శవ పరీక్షలో నిర్ధ యించి, పిల్లలకు అంత్యక్రియలు జరుపవలసిందిగా తీర్పు ఇచ్చారు.

సింగపూర్‌కు భారత ప్రతినిధివర్గం రాక

సింగపూర్, ఆగస్టు 2—ఇక్కడ వివిధ పరిస్థితులను గురించి, అవకాశాలను గురించి ప్రత్యక్షంగా చూసి తెలుసుకునే నిమిత్తం భారత దేశంనుంచి ఐదుగురు సభ్యులు వాణిజ్య ప్రతినిధి వర్గం నిన్న సాయంత్రం ఇక్కడకు విమానంలో చేరింది. ఈ ప్రతినిధివర్గానికి అధ్యక్షుడు భారత వాణిజ్య, పరిశ్రమల శాఖ సలహాదారుడైన శ్రీ ఎం. ఎం. వాడి. భారతదేశంనుంచి ఈ ప్రాంతాలకు ఇంజనీరింగ్ ఉత్పత్తులను ఎగుమతి చేసే అవకాశాలను వీరు పరిశీలిస్తారట.

భూమిశిస్తు శాసనంపై సవరణ ప్రతిపాదనలు

3 వ సెక్షన్‌కు శాసనసభ సమ్మతి

(ఆంధ్రప్రభ ప్రతినిధి

హైదరాబాదు, ఆగస్టు 3—

ఆంధ్రప్రదేశ్ అదనపు భూమిశిస్తు శాసనంపై ప్రతిపక్ష సభ్యులు ప్రతిపాదించిన 100 సవరణ తీర్మానాలను శాసనసభ త్రోసిపుచ్చింది. ఈ శాసనంలోని 3 వ సెక్షన్‌కు అనుకూలంగా 143 ఓట్లు, ప్రతికూలంగా 78 ఓట్లు వచ్చినవి.

ప్రతిపక్ష సభ్యులు ప్రతిపాదించిన 100 సవరణ తీర్మానాలపైకి 88 పై మౌఖికంగా ఓటింగు తీసుకోవటం జరిగింది. ఈ సవరణ లన్నింటికీ ప్రతిపక్ష సభ్యుడైన శ్రీ ఇ. టి. ఫెర్నాండెస్ మాత్రమే వ్యతిరేకంగా ఓటు వేశారు.

భూమి శిస్తు శాసనంపై 3 వ సెక్షన్‌కు శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య ఈ క్రిందివిధంగా సవరణ ప్రతిపాదించారు: భూమి శిస్తుమ పూర్తిగా పునర్వ్యవస్థీకరించి, భూకమతం, వసతి సంవత్సరానికి చెల్లించవలసిన శిస్తు ప్రాతిపదికగా సగభాగం వరకూ అదనపు శిస్తు ఈ క్రింది విధంగా పెంచాలి.

వసతి సంవత్సర శిస్తు మొత్తం	విధించవలసిన అదనపు శిస్తు
రూ. 10 వరకూ	శిస్తు లేదు
రూ. 100 వరకూ	యథావిధిగా వసూలు చేయాలి
రూ. 250 వరకూ	50 శాతం పెంపు
రూ. 500 వరకూ	రెట్టింపు
రూ. 500 కు పైగా	300 శాతం

వ్యక్తిగత కమతాల పరిమితి పెరిగేకొద్దీ శిస్తురేటును కూడా పెంచుతూ రావాలి ఈ సవరణకు అనుకూలంగా 78 ఓట్లు, ప్రతికూలంగా 139 ఓట్లు వచ్చినవి.

శ్రీ తెన్నేటి విశ్వనాథం ఈ క్రిందివిధంగా సవరణ ప్రతిపాదించారు: 3 వ సెక్షన్‌లో 'అదనపు శిస్తు' అన్న పదాన్ని మినహాయించి, ఈ క్రింది రేట్లకు మించకుండా అనే పదాన్ని పొందుపరచాలని అన్నారు.

భూకమతం పరిమితి	పన్నుల విధింపు
5 ఎకరాలకు లోపు	శిస్తు లేదు
1 ఎకరానుంచి 10 ఎకరాలవరకూ	10 శాతం పెంపు
11 ఎకరాలనుంచి 20 ఎకరాలు	20 శాతం పెంపు
21 ఎకరాలకు పైగావున్న కమతాలు	25 శాతం పెంపు

ఈ సవరణకు అనుకూలంగా 78 ఓట్లు ప్రతికూలంగా 141 ఓట్లు వచ్చినవి.

శ్రీ పువ్వుంపల్లి సుందరయ్య, మరి 8 మంది సభ్యులు ఈ క్రింది విధంగా సవరణ ప్రతిపాదించారు: 3 వ సెక్షన్‌లోని '75 శాతం' అన్న పదాన్ని మినహాయించి రూ. 50 కి లోపు శిస్తు గల పట్టాలపై 10 శాతం శిస్తు పెంపు అన్న పదాన్ని చేర్చించాలి.

ఈ సవరణకు అనుకూలంగా 78 ఓట్లు, ప్రతికూలంగా 192 ఓట్లు వచ్చినవి.

సాలినా వర్షపాతం 30 అంగుళాలకు తక్కువగా వున్న ప్రాంతాలలో భూమిశిస్తు 20 శాతం మాత్రమే పెంచాలని, ఏ పరిస్థితులలోనూ ఈ అదనపు శిస్తు ఎకరాకు రూ. 5 కు మించకుండా వుండాలని శ్రీ కె. వి. నారాయణరెడ్డి మరొక సవరణ ప్రతిపాదించారు.

ఈ సవరణకు అనుకూలంగా 78, ప్రతికూలంగా 144 ఓట్లు వచ్చినవి.

3 వ సెక్షన్‌లోని "ఏ పరిస్థితులలోనూ 50 పయిసాపైనకు తగ్గకుండా" అన్న పదాలను మినహాయించి, వాటిస్థానే ఈ క్రింది విధమైన వివరణలో శిస్తు విధించాలని శ్రీ పి. సుందరయ్య, 408 మంది సభ్యులు సవరణ ప్రతిపాదించారు.

తరం లేదు	శిస్తు నిర్ణయం
4 అణాలకు లోపుగాగల భూములు	గరిష్ఠ శిస్తు ఏ పరిస్థితిలోనూ 4 అణాలకు మించరాదు
4 అణాలు పైగా 8 అణాలకు లోపుగా వున్న భూములు	8 అణాలు
రూ. 1 పైగా, రూ 2 కు లోపుగా	2 రూపాయలు
8 అణాలకుపైగా రూ 1 లోపుగా	1 రూపాయి
రూ. 2 కు పైగా రూ 3 కు లోపు	3 రూపాయలు
రూ. 3 కి పైగా, రూ 4 కు లోపు	4 రూపాయలు
రూ. 4 కు పైగా, రూ 5కు లోపు	5 రూపాయలు
రూ. 5 కు పైగా రూ $7\frac{1}{2}$ కు లోపు	రూ. $7\frac{1}{2}$.
రూ. $7\frac{1}{2}$ కు పైగా రూ. 10 కి లోపు	రూ. 10.
రూ. 10 కి పైగా రూ. $12\frac{1}{2}$ కు లోపు	రూ. $12\frac{1}{2}$.
$12\frac{1}{2}$ కి పైగా రూ 15 కు లోపు	రూ. 15.

ఈ సవరణకు అనుకూలంగా 78 వోట్లు, ప్రతికూలంగా 144 వోట్లు వచ్చినవి.

భూమి శిస్తు సవరణ శాసనంలో 3 వ క్లాజుపై జరిగిన చర్చకు సమాధానంగా రెవిన్యూ మంత్రి శ్రీ రామచంద్రారెడ్డి ఈ క్రిందివిధంగా తెలియజేశారు:-అభివృద్ధి కృషి హెచ్చుగా జరుగుతున్న దేశాలన్నిటిలోనూ అదనపు శిస్తు అనివార్యమై వున్నది. మన ప్రణాళికా కార్యక్రమాలన్నీ సకాలంలో పూర్తికావటానికి అందరూ అదనపు పన్నుల భారాన్ని వహించాలి. ఈ విధంగా జరుగని పక్షంలో మనం చేస్తున్న కృషి అంతా తాత్కాలిక విహారంగా రూపొంది భావితరాల వారి ఆర్థిక పరిస్థితి చాల అయోమయం కాగలదు.

ఈ చర్చలో ప్రతిపక్ష సభ్యులు ఎవరుగాని నూతనమైన సూచనలు చేయలేదు. వానికొరకు భూములపై శిస్తు మినహాయింపు, అంచలవారీ విధింపు పద్ధతి, మెట్టభూములపై తక్కువ రాబడి మొదలగు అంశాలపై సమాధానాలు ఇదివరకే చెప్పాము. సిద్ధాంతరీత్యా ప్రతిపక్షాలు చేస్తున్న వాదనలన్నీ చాలవరకూ సమ్మతించదగినవే. కాని ఆచరణలో యథావిధిగా అమలు జరపటానికి హెచ్చు ఇబ్బందులను ఎదుర్కోవలసి వుంది. అంచలవారీగా పన్ను విధించటం వల్ల హెచ్చు అక్రమాలకు దారితీయగలదు.

వ్యవసాయ రాబడులపై పన్ను విధించటంతో అంత సులభమైన చర్యగా భావించరాదు. వ్యవసాయ ఆదాయంపై పన్ను విధించటం ఒక సమస్యగా పరిణమిస్తుంది. భూముల పరీకరణ, శిస్తు నిర్ణయాలు చాలకాలంనాటివన్న విషయం వాస్తవమే. ఇటీవల అమలు జరిపిన భూమి అభివృద్ధి కార్యక్రమాల దృష్ట్యా తిరిగి బూసారాన్ని నిర్ణయించాలి.

భూమి శిస్తు శాసనం 3 వ సెక్షన్‌పై శాసనసభ తమ ఆమోదాన్ని తెలియజేసిన తర్వాత, రాష్ట్ర రెవిన్యూ మంత్రి శ్రీ రామచంద్రారెడ్డి 4 వ సెక్షన్‌కు ఈ క్రిందివిధంగా అదనపు తీర్మానాన్ని ప్రతిపాదించారు: "వర్షం ఆధారంగాగల చెరువులు,ఇతర జలాశయాల జాబితాలో జిల్లాకలెక్టర్లు అప్పుడప్పుడు చేర్పులు, కూర్పులు చేయులానికి వీలుంటుంది.

ఈ అదనపు తీర్మానానికి వ్యతిరేకంగా 75 సవరణలు ప్రతిపాదించటం జరిగింది. ఇతర సెక్షన్‌లకు ఈవిధంగా సవరణలు ప్రతిపాదించ వలసిన అవసరం వున్నదా? లేదా? అన్న విషయాన్ని తాము పరిశీలించాలని ఉపసభాపతి అన్నారు.

"ఈవిధంగా వీటి వున్నుటిగా చర్చలు జరగటంవల్ల ప్రయోజనంలేదు. వివిధ సబ్ సెక్షన్ లన్ని ప్రత్యేకమైన భావాలను వ్యక్తపరుస్తున్నందున విడివిడిగా చర్చలు జరగాలి"—శ్రీ తెన్నేటి.

ఉపసభాపతి:—వీటన్నింటిపైన చర్చ చేయటానికి మాకు వసతి వున్నది.

మంత్రి :—మొత్తం క్లాజుపైన చర్చ జరగాలని మేము అన్నాము. ఎట్లా జరగాలి అనేది మీరే నిర్ణయించండి.

శ్రీ తెన్నేటి:—ప్రతి సబ్ సెక్షన్ ఒక నూతన మైన సిటీసారుదలకు సంబంధించినదిగా వున్నది. కాన విడివిడిగా చర్చ జరగటం సమంజసంగా వుంటుంది.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:—ఈ మూల శాసనంలో సెలెక్టు సంఘం చేసిన సవరణలు గమనార్హమైనవికావు. మూలశాసనంలోని లోపాల నివారణకు ఏవిధంగానూ ఉపయోగపడటంలేదు.

"చాల ముఖ్యమైన సవరణలకు కూడా అధికార పక్షం ఎదురుగా వోటుచేసింది. అసంత రామన్ సంఘ సిఫారసులకు అనుగుణంగా ఈ శిస్తు విధింపు జరగలేదు"—శ్రీ ఎన్. ప్రసాదరావు.

"కాంగ్రెసు సభ్యులు ఈ చర్చలో పాల్గొనటానికి సమ్మతిలేకున్నా, మమ్ములను నిర్బంధించటం సరికాదు"—శ్రీ పి. సుందరయ్య.

"ఈ అదనపు భూమి శిస్తు నిర్ణయం ఏ సిద్ధాంతం ప్రాతిపదికగా జరిగిందో నాకు అర్థంకావటంలేదు"— శ్రీ కె. రామచంద్రారెడ్డి (క).

గయా గుడ్డల మిల్లు మూసివేత

పాట్నా, ఆగస్టు 3—ఇక్కడి గుడ్డలమిల్లు కార్మికులు సమ్మెను నిరవధికంగా కొనసాగిస్తుండడం వల్ల మిల్లును మూసివేస్తున్నట్లు యజమానులు ప్రకటించారు.

మంజూర్‌ఖాదిర్

ప. పాకిస్తాన్ హైకోర్టు ముఖ్య న్యాయమూర్తిగా నియామకం

కరాచీ, ఆగస్టు 3—పాకిస్తాన్ మాజీ విదేశాంగ మంత్రి మంజూర్‌ఖాదిర్‌ను పశ్చిమ పాకిస్తాన్ హైకోర్టు ముఖ్య న్యాయమూర్తిగా అధ్యక్షుడు అయూబ్‌ఖాన్ నియమించినట్లు లాహోర్, కరాచీ పత్రికలు కొన్ని ప్రకటించినవి.

పాకిస్తాన్ నూతన రాజ్యాంగం మంజూర్ ఖాదిర్‌ను న్యాయరీత్యా నిర్మించారు. పశ్చిమ పాకిస్తాన్ హైకోర్టు ప్రస్తుత ముఖ్య న్యాయమూర్తి శ్రీ యం. ఆర్. కయ్యానీ అక్టోబరులో పదవీ విరమణ చేయగానే శ్రీ ఖాదిర్ ఆ పదవి స్వీకరించగలరట.

హజరత్ షాహీద్ సిద్దీకీ మృతి

హైదరాబాదు, ఆగస్టు 2—ప్రముఖ ఉర్దూ కవి హజరత్ షాహీద్ సిద్దీకీ (51) నిన్న ఉస్మానియా ఆస్పత్రిలో మృతిచెందారు. వారు సాలార్ జంగ్ పురావస్తు సంస్థకు సంబంధించిన గ్రంథాలయంలో ఉర్దూభాషపై పరిశోధన చేస్తూ ఉండిరి. ఈ మృతి పట్ల గవర్నర్ శ్రీ సవార్ తమ సంతాపాన్ని వ్యక్తపరుస్తూ రు. 250 దానంగా పంపారు.

చైనాపై శ్రీ సోవన్నా విశ్వాసం

జెనీవా ఒడంబడికను గౌరవిస్తుందని వెల్లడి

సమితి, ఆగస్టు 1—ఆగ్నేయాసియా ప్రాంతంలో శాంతియుత వాతావరణాన్ని చైనా అభిలషిస్తున్నదనీ, అందువల్ల లావోస్‌ను తటస్థ దేశంగా హామీయిస్తూ జెనీవాలో కుదుర్చుకున్న 14 దేశాల ఒడంబడికను అది గౌరవిస్తుందనీ తాను విశ్వసిస్తున్నట్లు లావోస్ ప్రధాని శ్రీ సోవన్నాఫూమా నిన్న ఇక్కడ తెలియజేశారు.

"జెనీవా ఒడంబడికపై తాను చేసిన సంతకాన్ని పెకింగ్ గౌరవిస్తుందని నేను దృఢంగా చెప్పగలను. నేను ఇలా భావించడానికి, క్రితంలో వాలాసార్లు శ్రీ మావోసెటుంగ్‌నూ, చైనా ప్రధాని శ్రీ చౌ ఎన్-లైనీ కలుసుకొని నేను జరిపిన సంప్రదింపులే ఆధారం" అని కూడా శ్రీ సోవన్నాఫూమా చెప్పారు.

సమితి ప్రధాన కార్యదర్శి శ్రీ థాంట్‌ను కలుసుకొని ప్రత్యేకంగా సంప్రదింపులు జరపడానికై శ్రీ ఫూమా నిన్న ఇక్కడికి వచ్చారు.

జెనీవా ఒడంబడికకు స్థిరత్వం, మన్నికలను కట్టుదిట్టం చేయాలంటే తప్పకుండా అండ వలసిన పరిస్థితులేవి?

"విదేశీ వ్యవహారాల దృష్ట్యా అయితే అగ్రరాజ్యాలవారూ, పరిసర రాజ్యాలవారూ మా దేశాన్ని దాని ఆచార సంప్రదాయాల ప్రకారం నడుచుకొనివ్వడం అవసరం. క్రితంలో లావోస్‌ను దాని ఇష్టప్రకారం నడుచుకొనివ్వలేదు" అని శ్రీ ఫూమా అన్నారు.

కమ్యూనిస్టు అనుకూల పాథెట్ లావో దళాలను నిరాయుధం చేయాలని మీరు ఉద్దేశించారా? అని ప్రశ్నించగా శ్రీ ఫూమా, సైనిక దళాల ఏకీకరణకోసం ఒక సంఘాన్ని ఏర్పాటు చేశామనీ, ఆ పని ముగిసిన తరువాత తాము తమ సైన్యాన్ని 20 నుండి 25 వేలమంది సైనికుల వరకు మాత్రమే ఉంచుకొని మిగిలినవారిని పంపించి వేయుడానికి పూనుకుంటామనీ అన్నారు.

పతితలకు సంఘంలో తగుస్థానం కల్పించాలి

కేంద్రమంత్రి శ్రీమతి సుశీలా నయ్యర్ సూచన

పాట్నా, ఆగస్టు 1—పతిత జనోద్ధరణ కొరకై స్వచ్ఛంద సేవా సంఘాలు, ప్రభుత్వ సంస్థలు పరస్పర సహకారంతో కృషిచేయాలని కేంద్ర ఆరోగ్య మంత్రి శ్రీమతి సుశీలానయ్యర్ నిన్న ఇక్కడ సూచించారు.

"వ్యభిచార నిర్మూలనలో ప్రభుత్వ, ప్రభుత్వేతర సంస్థల పాత్ర" అనే విషయంపై నైతిక, సాంఘిక ప్రమాణాల అభివృద్ధి సంఘం బీహారు శాఖ నిర్వహించిన సదస్సును ప్రారంభిస్తూ ఆమె పై విధంగా అన్నారు.

నైతికంగా పతనమైనతోటి స్త్రీలకు సమాజంలో స్థానం కల్పించడానికి ముందుకు రావలసిందిగా ఆమె స్త్రీలకు విజ్ఞప్తి చేశారు. జారవృత్తి నుంచి బయటపడి నీతిగా జీవిస్తున్నా స్త్రీలను విద్యాధికులయిన యువకులు వివాహం చేసుకోవాలనీ, అప్పుడు ఆ స్త్రీలు సమాజంలో గౌరవంగా జీవించడానికి అవకాశం వుంటుందనీ శ్రీమతి సుశీల నయ్యర్ అన్నారు.

వ్యభిచార వృత్తి అంతర్రాష్ట్ర వ్యాపారంగా పరిణమించిందనీ, ఇటువంటి వ్యాపారులు కొంద ప్రాంతాలలో ఎక్కువగా వుంటున్నారనీ, వీరు పోలీసులకు పెద్ద సమస్యగా తయారైనారనీ ఆమె చెప్పారు. ఇట్టి వ్యాపారులను, ముఠాలను పట్టి ఇవ్వడానికి స్వచ్ఛంద సేవా సంఘాలు సహాయం చేయాలనీ ఆమె సూచించారు.

తెట్టుగ్రామంలో హరిజనోత్సవం

కొత్తకోట, ఆగస్టు 3—హరిజన దిన ఉత్సవం తెట్టు గ్రామంలో జరిపారు. సమితి అభివృద్ధి ఉద్యోగులు సమితి అధ్యక్షుడు ప్రజలు ఒక ఫర్లాంగు రస్తా పొడవున ఇరుప్రక్కల 150 సీమకానుగ, 100 సరువ మొక్కలు నాటారు. 15 చెత్త తీకుడు గొయ్యిలు త్రవ్వారు. పంచాయతీ కార్యాలయం చుట్టూ కంచెగా ఉపయోగించబడే విత్తనాలు వేశారు. హరిజనులు తమ ఇండ్లనూ, పరిసర ప్రదేశాలనూ పరిశుభ్రం చేసుకున్నారు. వివిధ రకాల పోటీలు జరిగినాయి.

శ్రీ రామచంద్రారెడ్డి అధ్యక్షత వహించారు. పరిశుభ్రంగా ఇంటిని నిర్వహించుకున్నవారికీ, ఆరోగ్యంగా ఉన్న పిల్లలకూ, పోటీలలో శ్రీమతి స్వర్ణమ్మ బహుమానా లిచ్చారు. శ్రీయుతులు ఎ. నరసింగరావుగారు (సమితి అధ్యక్షుడు), శ్రీ టి. నారాయణరావు (సమితి అభివృద్ధి అధికారి) శ్రీ జి. కాంతమూర్తి (సాంఘిక విద్యా సంచాలకుడు), శ్రీ రామమూర్తి (పంచాయతీ అధ్యక్షుడు), ఉపన్యసించారు. శ్రీ టి. రాజారెడ్డి (గ్రామస్థాయి కార్యకర్త) వందన సమర్పణ చేశారు.

గుజరాత్ శాసనసభ ప్రతిపక్షంవారి నిష్క్రమణ

రాష్ట్ర ప్రభుత్వ పన్నుల విధానం

అహమ్మదాబాదు, ఆగస్టు 3—

గుజరాత్ ప్రభుత్వ పన్నుల విధానానికి నిరసనగా ప్రదేశ్ శాసన సభలోని ప్రతిపక్ష సభ్యులంతా సమావేశంనుంచి నిష్క్రమించారు.

భూమిశిస్తు, పట్టణాలు నగరాలలో ప్రత్యేక ఆస్తులపై ఎక్కువ 20 శాతం పెంపు విద్యాభివృద్ధి సుంకాల బిల్లుపై తొలి చర్చలను సభలో అధిక సంఖ్యాకులు ఆమోదించగానే ప్రతిపక్ష సభ్యులు సమావేశంనుంచి నిష్క్రమించారు.

ప్రతిపక్షం వారు ఓటింగ్ కోరగా బిల్లుకు అనుకూలంగా 92 ఓట్లు ప్రతికూలంగా 22 ఓట్లు వచ్చాయి.

ఫలితాలు ప్రకటించగానే స్వతంత్ర పార్టీ నాయకుడు ఒక ప్రకటన చదవబోగా సభాపతి నివారించారు. ముందుగా తన అనుమతిని తీసుకోవలసి ఉంటుందన్నారు.

ముఖ్యమంత్రి డా. జీవరాజ్ మెహతా ఈ బిల్లును సమర్థిస్తూ, ఇది కీదరైతులకూ, పట్టణాలు నగరాలలో మధ్య తరగతి ప్రజలకూ ఏవిధంగానూ బెడద కలిగించదన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత ప్రభుత్వం గ్రామీణ ప్రజల అభివృద్ధికి చాలా సహాయం చేసినదన్న విషయం ప్రతిపక్షాలు మరచిపోకూడదనీ, ఈ ప్రయోజనం పొందినందుకు గ్రామ ప్రజలు కొందరు పన్నుల భారాన్ని కూడా మోయాలనీ అన్నారు. ప్రజాస్వామ్యదేశంలో విద్యాభివృద్ధి ఆవశ్యకతను కూడా ప్రతిపక్షాలు అర్థంచేసుకోవాలని ముఖ్య మంత్రి విజ్ఞప్తి చేశారు.

రాయిటర్ జన్మ...

మొదటి పావురం టపా స్మృతి

ఆచెన్, (ప...) రాయిటర్ వార్తా సంస్థ విలేఖరి, పాల్ నగర మధ్యంలో 75 ఏళ్ళ క్రితం పావురాలను ఎగరవేసి వార్తలు కొనసాగించాడు. ఆ రోజున రాయిటర్ వార్తా సంస్థ ఉత్సవ పూర్వకంగా స్థాపించ [illegible] ఇప్పుడు దా యిల్లు "పావురాలఇల్లు" గా ఉన్నది. రాయిటర్ వార్తా సంస్థ ఇంటి దాపై నుండే రాయిటర్ మొదటి పావురం ఎగురవేసినట్లు కనుగొన్నది. జనరల్ మేనేజరు వాల్టన్ కోల్... వివరిస్తూ "బాధ్యతాయుతంగా ఆధునిక వార్తా పత్రిక నిర్వహణం జరగటానికి పునాదులు వేసిన ప్రభుత్వ పురుషుని గౌరవించడానికి ఆచెన్ నగరంతోపాటు మేమూ ఆ అర్హత కలిగి ఉండగలగటం మా భాగ్యమే" అని వ్యాఖ్యానించారు.

మధ్యప్రదేశ్ పన్నుల వ్యతిరేక ఉద్యమం

115 మంది ప్రజాసోషలిస్టుల అరెస్టు

భోపాల్, ఆగస్టు 3—పన్నుల వ్యతిరేక ఉద్యమం సందర్భంగా నిన్న మధ్యప్రదేశ్ శాసనసభవద్ద అరెస్టుచేసిన 115 మంది ప్రజాసోషలిస్టు ప్రదర్శకులలో పార్లమెంటు సభ్యుడు శ్రీ రమేశ్‌చంద్రఖండ్‌కర్ శాసనసభ్యులు నలుగురు ఉన్నారు.

ఆ తర్వాత న్యాయాధికారి వారికి ఒక్కొక్కరికి 7 రోజుల సాధారణ శిక్ష విధించారు.

జూలై 16 నుండి ప్రారంభించిన యీ ఉద్యమంలో నిన్నటివరకు ప్రజాసోషలిస్టు కమ్యూనిస్టు జనసంఘ హిందూమహాసభ ప్రదర్శకులు 1000 మందికి పైగా అరెస్టు అయినారు.

హవార్సన్ సెంటు
స్వభావ సిద్ధమైన వాసన
హవార్సన్ ట్రేడర్స్, మద్రాసు

పండిత డి. గోపాలాచార్యులవారి
అరుణ
స్త్రీల ఆరోగ్యసౌభాగ్యాలకు
ఆయుర్వేదాశ్రమం ప్రైవేట్ లిమిటెడ్ మద్రాసు 17

నేషనల్ డిఫెన్స్ అకాడమీ

30 వ కోర్సు—జూలై 1963

యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ వారు 1962 డిసెంబరు 24 మరియు 26 తేదీలలో అహ్మదాబాద్, అలహాబాద్, బెంగుళూరు, భోపాల్, బొంబాయి, కలకత్తా, కటక్, ఢిల్లీ, హైదరాబాద్, జయపూర్, జమ్మూ, మద్రాసు, నాగపూర్, పాటియాలా, పాట్నా, షిల్లాంగ్, మరియు తిరువనంతపురం నగరాలలో పై అకాడమీలో ప్రవేశానికి ఒక ప్రవేశ పరీక్షను జరుపుతారు.

వయఃపరిమితి : అభ్యర్థుల పుట్టిన తేదీ 1946 జనవరి 2 కి ముందుగాని, 1948 జూలై 1 కి తరువాత గాని ఉండరాదు. ఈ వయఃపరిమితి ఎవరి విషయంలోనూ సడలింపబడదు.

కనీస విద్యార్హత : మెట్రిక్యులేషను, లేక దానితో సమానమైనది. ఈ పరీక్షలకు హాజరైన, లేక హాజరుకాబోయే విద్యార్థుల నుండి కూడా దరఖాస్తులు తాత్కాలికముగా అంగీకరింపబడతాయి.

అభ్యర్థుల ఎన్నిక : వ్రాత పరీక్షలో ఉత్తీర్ణులైన అభ్యర్థులు సర్వీసెస్ సెలక్షన్ బోర్డుముందు ఇంటర్వ్యూకి, శరీర సామర్థ్య పరీక్షకి హాజరు కావలసి వుంటుంది.

దరఖాస్తు ఫారములు, పూర్తి వివరములు మీకు సమీపములో వుండే రిక్రూటింగ్ ఆఫీసు, మిలిటరీ సబ్—ఏరియా హెడ్ క్వార్టర్స్ నుండి కాని, నేషనల్ కేడెట్ కోర్ యూనిట్ నుండి కాని ఉచితంగా పొందవచ్చును. దరఖాస్తు ఫారములు, పూర్తి వివరములు, సెక్రెటరీ, యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్, ధోల్‌పూర్‌హౌస్, D H Q P. O., న్యూఢిల్లీ—11 అనే చిరునామాకు మనియార్డరు ద్వారా ఒక రూపాయి పంపించి కూడా పొందవచ్చును. (ఈ సొమ్ము తరువాత విద్యార్థి చెల్లించవలసిన రుసుముతో సరిపెట్టబడుతుంది). పోస్టల్ ఆర్డర్లు, చెక్కులు, కరెన్సీనోట్లు అంగీకరింపబడవు. అభ్యర్థి తాను పంపే మనియార్డరు కూపనులో "నేషనల్ డిఫెన్స్ అకాడమీ పరీక్ష, డిసెంబరు 1962" అని వ్రాస్తూ, తన పూర్తి పేరు, పోస్టల్ చిరునామా విడివిడి అక్షరాలతో వ్రాయాలి.

అవివాహితులైన పురుష అభ్యర్థులు మాత్రమే ఈ ప్రవేశ పరీక్షకు దరఖాస్తు చేయడానికి అర్హులు.

దరఖాస్తులు చేరవలసిన ఆఖరు తేదీ: ఇండియాలో నివసించేవారికి 1962 ఆగస్టు 27, విదేశాలలో నివసించేవారికి 1962 సెప్టెంబరు 10.

నేషనల్ డిఫెన్స్ అకాడమీలో శిక్షణ ఉచితముగా ఇవ్వబడుతుంది.

తమ తల్లితండ్రుల/సంరక్షకుల ఆదాయం నెలకు రూ. 300 కు మించి వుండక పోతే అటువంటి కేడెట్లకు ప్రభుత్వం ఆర్థిక సహాయం చేస్తుంది.

DA 62/216

ప్రపంచానికి ఇండియా కానుక



రీటా
కుట్టు
మెషినులు

రీటా ఇండియాలోను, విదేశములలోను ప్రఖ్యాతి గడించినది. మీరు 'రీటా' కొంటే తేలికగాను, ఖచితంగాను ఒక్క మంచి మెషినును నమ్మకంగాకొంటున్నారు. రీటా జీవితపర్యంతం ఎట్టి ఇబ్బంది పెట్టకుండా పనిచేస్తూ, ఆనందం కలిగించునని మీకు తెలుసును.

రీటా మెకానికల్ వర్క్సు, లూధియానా

ఆసియా క్రీడోత్సవాలకు వెళ్ళే భారతీయ ఫుట్‌బాల్ జట్టు

సి. గోస్వామి   పి. కె. బెనర్జీ   పి. తంగరాజ్   కార్త్యైల్‌సింగ్   ఏ. ఘోష్   ఓ. చంద్రశేఖర్   రాంబహదూర్   బలరాం   ఫ్రాంకో   యూసుఫ్‌ఖాన్

ప్రజాదరణ పొందిన

నరసుస్ కాఫీకి

నైజాని అన్ని ముఖ్య కేంద్రములకు స్టాకిస్టులు, డిస్ట్రిబ్యూటర్లు

కావలెను

ఏజెంటు, స్టోరులనుండి, సొసైటీలనుండి ఎంక్వయిరీలు కోరబడుచున్నవి.

హోటల్ బ్లెండ్ ఒక ప్రత్యేకత

నరసు (బెంగుళూరు) కాఫీ మాన్యుఫాక్చరింగ్ కంపెనీ,

గంగాధరచెట్టి రోడ్డు, బెంగుళూరు-1.

CHOKES * NIGHT LAMPS
BELLS * TRANSFORMERS
INDICATORS * IRONS
HOT PLATES * WATER HEATERS
GEYSERS * ETC.
CHOKES
Leader in Quality

సన్" ఎలెక్ట్రికల్ అపయన్సెస్ ఖరీదు ఎక్కువైనా దీర్ఘలం పనిచేయును. దేశమంతటా అమ్మబడుతున్నవి.

ఆంధ్రప్రదేశ్‌కు సోల్ రిప్రజెంటేటివులు

సెంట్రల్ ట్రేడింగ్ కంపెనీ,

3120 రాష్ట్రపతి రోడ్డు, సికింద్రాబాద్ (ఏ. పి.)

అలితాలియా విమాన ప్రమాద విచారణ

బొంబాయి, ఆగస్టు 3— అలితాలియా విమాన ప్రమాదాన్ని గురించి దర్యాప్తు జరుపుతున్న బొంబాయి హైకోర్టు న్యాయమూర్తి శ్రీ బి. ఎం. జి. కౌల్ అలితాలియా గ్రౌండ్ ఇంజనీర్ శ్రీ ఫినమోర్ పియత్రోను విచారించారు.

ప్రమాదానికి గురియైన విమానం బయలుదేరే ముందు తాను, మరి ఇద్దరు ఇంజనీర్లు విమానంలోని ఇంజన్‌నూ ఇతర యంత్రాలనూ మామూలు ప్రకారం తనిఖీ చేసినట్లు లోపాలు ఏమీ కనుపించలేదనీ శ్రీ పియత్రో తెలిపారు.

ఒక ప్రశ్నకు జవాబిస్తూ బాంగ్‌కాక్ తనిఖీ తప్ప మరామతులు ఏమీ చేయలేదని ఇంజనీర్ తెలిపారు.

ఇంతకు ముందు పూనా ప్రాంత పోలీసు డిప్యూటీ ఇన్‌స్పెక్టర్‌ను గ్రామీణ ప్రాంత డిప్యూటీ పోలీసు సూపరింటెండెంట్‌నూ విచారించారు. ప్రమాద స్థలం నుంచి స్వాధీన పరచుకొన్న వస్తువుల వివరాలను తెలిపారు.

దేశంలో విద్యార్థుల పర్యటన

ఢిల్లీ, ఆగస్టు 3—దేశంలో విద్యార్థుల విజ్ఞాన యాత్రలకై కేంద్ర ప్రభుత్వం రూ. 18200 ప్రత్యేకించినది.

తూర్పు జర్మనీతో రష్యా ఒడంబడిక

సమితి సభలకు స్వయంగా క్రుశ్చేవ్ వచ్చే తలంపు

వాషింగ్టన్, ఆగస్టు 3—సోవియట్ ప్రధాని శ్రీ క్రుశ్చేవ్ తూర్పు జర్మనీతో ప్రత్యేక సంధి పత్ర రచన పూర్తి చేస్తున్నారనీ, తూర్పు జర్మనీ కమ్యూనిస్టు నాయకుడు వాల్టర్ ఉల్‌బ్రిష్ట్‌తో సంప్రదింపులలో శాంతి ఒడంబడికకు తుదిరూపం ఇయ్యగలరని ఇచటి దౌత్య వర్గాల ద్వారా తెలుస్తున్నది.

యూరపియన్ కమ్యూనిస్టు దేశాల ప్రతినిధులు (బహుశా కమ్యూనిస్టు చైనా కూడా) ఈ శాంతి పత్రంపై మాస్కోలోనే సంతకాలు పెట్టగలరని తెలుస్తోంది.

సెప్టెంబరు అక్టోబరు మాస ప్రాంతంలో సోవియట్ ప్రధాని శ్రీ క్రుశ్చేవ్ సమితి సభలో బెర్లిన్, తూర్పు జర్మనీలపై సోవియట్ విధానం సమర్థించేందుకు న్యూయార్కు రాదలచినట్లు కూడా ఈ వర్గాలు చెపుతున్నారు. న్యూయార్కులోనో, వాషింగ్టన్‌లోనో అధ్యక్షుడు కెన్నెడీని క్రుశ్చేవ్ కలుసుకొనవచ్చునని కూడా వీ రంటున్నారు.

క్రీడా లోకం:

జకార్తాకు 16 మంది భారత ఫుట్‌బాల్ జట్టు

గోస్వామికి నాయకత్వం

హైదరాబాద్, ఆగస్టు 2—బెంగాల్ ఆటకాడు చునిగోస్వామి జకర్తాకు ఆసియా క్రీడలకుగాను వెళ్లి భారత ఫుట్‌బాల్ జట్టుకు నాయకత్వం వహిస్తాడు. బలరామ్ (బెంగాల్) వైస్ కేప్టెన్‌గా వ్యవహరిస్తాడు.

జకర్తాకు పోవటానికి యీ క్రింది ఆటగాళ్లు ఎన్నికైనారు.

గోల్: పి. తంగరాజ్ (బెంగాలు), పి. బర్మన్ (రైల్వేస్).

ఫుల్ బ్యాక్సు ఓ. చంద్రశేఖర్ (బొంబాయి) తర్లోక్‌సింగ్ (సర్వీసెస్) ఏ. ఘోష్ (బెంగాల్) జర్నెయిల్‌సింగ్ దిల్లాన్ (బెంగాల్).

హాఫ్ బ్యాక్స్: యఫ్. ఏ. ఫ్రాంకో (బొంబాయి) రామ్ బహదూర్ ఛెత్రి (బెంగాలు), ప్రశాంత సిన్హా (రైల్వేస్).

ఫార్వర్డులు: పి. కే. బెనర్జీ (బెంగాల్), యూసుఫ్‌ఖాన్ (ఆంధ్రప్రదేశ్), దోస్త్ మహ్మద్ ఖాన్ అఫ్జల్ (ఆంధ్రప్రదేశ్) సి. గోస్వామి (బెంగాల్) బలరామ్ (బెంగాల్), అరుమై నాయకం (బెంగాల్) డి. ఎతిరాజు (సర్వీసెస్).

భారత జట్టులో 8 మంది ఆటగాళ్లు బెంగాల్ నుండి ఆంధ్రప్రదేశ్ రైల్వేస్, సర్వీసెస్ బొంబాయిల నుంచి చేరీ యిద్దరు ఆటగాళ్లు ఉన్నారు. హైదరాబాద్ శిక్షణ ముకాములో తర్ఫీదు బడసిన 11 గురు ఒలింపిక్ ఆటగాళ్లలో 10 మందిని ఈ జట్టులోకి తీసుకొని ఉన్నారు.

మురుల్ అమిన్ (అస్సాం) జట్టు మేనేజరుగాను, యస్. ఏ. రహీం శిక్షణాచార్యుడుగాను జట్టు వెంట వెడుతారు.

యం.ఇ.జి.కి మద్రాసు ఫుట్‌బాల్ షీల్డు

మద్రాసు, ఆగస్టు 2—మద్రాసు ఫుట్‌బాల్ షీల్డును ఎం.ఇ.జి. జట్టు హిందూస్థాన్ ఏయిర్ క్రాఫ్టు జట్టును 3—1 గోలులతో ఓడించి గెలుచుకుంది.

ఎం ఇ.జి. తరఫున సదాశివన్, దాస్, నారాయణ స్వామి చెరీ ఒక గోలు వేశారు. ఏయిర్ క్రాఫ్టు తరఫున ఆరోగ్యదాస్ ఒక గోలు వేశాడు.

మలయాలో భారత హాకీ జట్టు గెలుపు

సెరెంబాన్, ఆగస్టు 2— భారత హాకీజట్టు నేడు నెగ్రిసెంబిలన్ రాష్ట్రపు జట్టును 2—0 గోలులతో ఓడించింది. మొదటి అరగంటలో ఎవరూ గోలువేయలేదు.

పాకిస్తాన్ ఐర్లాండు పోటీడ్రా

డబ్లిన్, ఆగస్టు 2—ఐర్లాండు, పాకిస్తాన్‌ల మధ్య సాగిన రెండు రోజుల పోటీ నేడు డ్రాగా ముగిసింది. స్కోర్లు ఐర్లాండు 167 మళ్లీ 8 గురికి 112 డిక్లేర్డు. పాకిస్తాన్ 6 వికెట్లకు 105 మళ్లీ 5 వికెట్లకు 127. డిక్లేర్డ్.

పార్లమెంటు కాంగ్రెసు కార్యవర్గం

రాజీనామాకు శ్రీ త్యాగి సంకల్పం

ఢిల్లీ, ఆగస్టు 3—పార్లమెంటు కాంగ్రెస్ పక్ష కార్యవర్గ సభ్యత్వానికి రాజీనామా యిచ్చేందుకు శ్రీ మహావీర త్యాగి ప్రధాని నెహ్రూ అనుమతి కోరినట్లు తెలుస్తున్నది.

ప్రధాని నెహ్రూకు శ్రీ త్యాగి ఒక లేఖ వ్రాసారట. ఇటీవల జరిగిన కాంగ్రెస్ పక్ష వార్షిక ఎన్నికలలో ఒక వర్గం వారికి ప్రాతినిధ్యం లభించలేదని శ్రీ త్యాగి భావిస్తున్నారు. తన రాజీనామా వల్ల యీ లోపాన్ని సరిదిద్ద వచ్చునని కూడా భావిస్తున్నారు.

పెద్దతరం కాంగ్రెసు వాదులలో ఒకరైన శ్రీ త్యాగి రాజ్యాంగ నిర్మాణ సభ రోజుల నుండి విఘాతం లేకుండా కాంగ్రెస్ పక్ష కార్యవర్గ సభ్యుడుగా ఉంటున్నారు.

ఇటీవలి కార్యవర్గ సభ్యుల ఎన్నికలో ఆయనకు అందరికన్నా ఎక్కువ వోట్లు వచ్చినవి.

అకాలీ నాయకుల విభేదాలు

తారాసింగ్‌తో రాజీ అవకాశం లేదని ఫతేసింగ్ స్పష్టీకరణ

ఢిల్లీ, ఆగస్టు 3—తనకు మాస్టర్ తారాసింగ్‌కు మధ్య సమాధానానికి అవకాశం లేదని తిరుగుబాటు అకాలీ నాయకుడు సంత్‌ఫతేసింగ్ విస్పష్టంగా ప్రకటించారు.

బుధవారంనాడు ఆయన యిక్కడ పత్రికా విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ పంజాబీ సుబా ఆందోళనలో తారాసింగ్ నాయకత్వాన్ని దుయ్యపట్టారు.

మొదటినుండి పంజాబీసుబా ప్రశ్నపై తారాసింగ్‌తో తనకు ప్రాథమికభేదాభిప్రాయాలు ఉన్నట్లు ఫతేసింగ్ వెల్లడించారు. పంజాబీసుబా విషయంలో మాస్టర్ తారాసింగ్ మత ప్రయోజనాలనుబట్టి వ్యవహరించగా తనుమాత్రం అది కేవలం భాషా సంబంధమైన సమస్య అని భావించినట్లు అవిధంగాక దానిని పరిగణించవలసి ఉన్నదని వివరించారు.

హిందూ సిక్కుల సామరస్యానికి భంగకరంగా సిక్కులు కాని ప్రజల మద్దతులేకుండా పంజాబీ సుబా ఏర్పడ్డం సాధ్యంకాదని కూడా మొదటి నుండి తను విశ్వసిస్తున్నట్లు చెప్పారు.

అకాలీదల్ అధ్యక్షుడు తారాసింగ్ తన బాధ్యతలను నెరవేర్చలేదని అన్నారు.

సంత్‌ఫతేసింగ్, ఆయనతోబాటు సమావేశానికి హాజరైన మరో యిద్దరు తిరుగుబాటు అకాలీనాయకులు శ్రీ లచ్మన్‌సింగ్‌జిత్, శ్రీ జీవన్‌సింగ్ ఉమ్రానంగల్ మాస్టర్ తారాసింగ్‌పై అనేక తీవ్ర ఆరోపణలు చేశారు.

తమ వాదానికి అనుకూలంగా సిక్కు/ప్రజల అభిప్రాయం సమీకరిస్తామని శ్రీ జిత్ చెప్పారు.

పంజాబీ సుబా కోర్కె

సమైక్యతా సంఘంలో తారాసింగ్ సమర్థన

ఢిల్లీ, ఆగస్టు 2—జాతీయ సమైక్యత మత తత్వ విషయాలకు సంబంధించిన సంఘం నిన్న సమావేశం అయినప్పుడు మత తత్వాన్ని ఎదుర్కొని జాతీయ సమైక్యతను పెంపొందించడానికి తీసుకోవలసిన చర్యలపై మాస్టర్ తారాసింగ్ యితర అకాలీ ప్రతినిధుల అభిప్రాయాలు ఆలకించారు.

తిరుగుబాటు ' అకాలీ నాయకుడు సంత్ ఫతేసింగ్, శిరోమణి అకాలీదళ్ న్యాయశాస్త్ర సలహాదారుడు శ్రీ హెచ్. ఎస్. గుజ్రాల్, అలీఘర్ విశ్వవిద్యాలయ ప్రో వాన్సలర్ ఆచార్య యూసఫ్‌హుస్సేన్ కూడా నిన్న సంఘ సభ్యులను కలుసుకున్నారు.

రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణలో వర్తింప చేసిన భాషా సూత్రాన్ని పంజాబ్ విషయంలో వర్తింప చేయకపోవడం వల్ల అకాలీలు కోరుతున్న పంజాబీసుబాను మాస్టర్ తారాసింగ్ సమర్థించినట్లు తెలుస్తున్నది. అలా చేయడం సిక్కుల పట్ల విచక్షణ చూపడం అని తను భావిస్తున్నట్లు, అందువల్ల సిక్కుల్లో విశ్వాసం లోపించినట్లు తెలుస్తున్నదని అన్నారు.

సంఘసభ్యులతో తారాసింగ్ చర్చల సందర్భంగా ఆయనకు శ్రీ గుజ్రాల్ సహాయ పడ్డారు. అకాలీదళ్ తరఫున 17 పేజీల వినతి పత్రం ఒకటి కూడా సమర్పించారు. ఏ ఒక్క పార్టీ జాతీయ సమైక్యత సాధించలేదని అన్ని పార్టీలు సమష్టిగా మాత్రమే సాధించ గలవని ఆ పత్రంలో పేర్కొన్నారు. మత తత్వ నిర్మూలనలో అకాలీదళ్ ఇతర పార్టీలతో సహకరించేందుకు సిద్ధమేనని వివరించారు.

ఫతేసింగ్ సంఘ సభ్యులతో మాట్లాడుతూ హిందువులు సిక్కులు ఒకే దేహంలోని అంగాలని, వారి మధ్య అపోహలు పోగొట్టాలని అన్నారు. మత తత్వ ప్రతిఘటనకు ఎట్టి నిర్ణయాలు చేసినప్పటికి తన మద్దతు ఉంటుందని హామీ ఇచ్చారు. పంజాబీసుబా కోర్కెను ఆమోదించాలని సంత్‌ఫతేసింగ్ కూడా చెప్పారు.

పంజాబీసుబా కోర్కెను మధ్యవర్తి తీర్పుకు నివేదించడం అంగీకారమా అని ఆ తీర్పుకు కట్టుబడి ఉంటారా అని మాస్టర్ తారాసింగ్‌ను శ్రీ అశోక్‌మెహతా ప్రశ్నించగా ఆయన యిదమిద్ధంగా చెప్పలేదని తెలుస్తున్నది.

నిన్న ఉదయం శ్రీ యూసఫ్‌హుస్సేన్ సభ్యులతో మాట్లాడుతూ మత పక్షాలు రాజకీయాలలో పాల్గొనేందుకు అవకాశం యివ్వరాదని అన్నారు. అలీఘర్ విశ్వవిద్యాలయంలో హిందూ ముస్లిం విద్యార్థుల మధ్య సౌభ్రాతృత్వం పెంపుదలకు తీసుకొన్న చర్యలను వివరించారు.

పాక్ అఫ్ఘన్‌లకు ఇరాన్ మధ్యవర్తిత్వం

టెహరాన్, ఆగస్టు 2-ఆఫ్ఘనిస్తాన్ పాకిస్తాన్‌ల వివాదాన్ని పరిష్కరించే నిమిత్తం జరిగే ప్రయత్నాలకు ఇరాన్ రాజు తన సహాయాన్ని యాథావిధిగా అందజేస్తానే ఉంటారని ఇరాన్ ఆఫ్ఘనిస్తాన్‌లు నేడిక్కడ విడుదల చేసిన ఒక సంయుక్త ప్రకటనలో వెల్లడించారు.

ఇరాన్ రాజు ఆఫ్ఘనిస్తాన్, పాకిస్తాన్‌లలో తన పర్యటనను ముగించుకొని ఒక ప్రత్యేక విమానంలో ఇక్కడికి తిరిగి వచ్చిన వెంటనే టెహరాన్, కాబూల్ నగరాలలో ఈ సంయుక్త ప్రకటనను ఒకేసారి విడుదల చేశారు.

ప్రతి రాష్ట్రంలో ఒక సమగ్ర బహూళార్థ సాధక పాఠశాల

కేంద్రంచే 50 శాతం సహాయం

ఢిల్లీ, ఆగస్టు 3—

తృతీయ ప్రణాళికా కాలంలో ప్రతి రాష్ట్రంలోనూ సర్వసమగ్రమైన ఒక బహూళార్థ సాధక పాఠశాల స్థాపనకై కేంద్ర ప్రభుత్వం 50 శాతం ఖర్చులను భరిస్తుందని నిన్న ఇక్కడ ఒక అధికార ప్రకటన వెలువడినది.

కాని కేంద్ర ప్రభుత్వం రూ. 2 లక్షలు మించి సహాయం చేయదు. మిగతా ఖర్చును రాష్ట్ర ప్రభుత్వాలే భరించుకోవాలి. ఇందుకు పథకాలను వచ్చే సెప్టెంబరు 30 లోగా సమర్పించవలసినదిగా రాష్ట్ర ప్రభుత్వాలను కేంద్ర ప్రభుత్వం కోరినది.

ద్వితీయ ప్రణాళిక అంతంనాటికి దేశంలో మొత్తం 2115 బహూళార్థ సాధక పాఠశాలలు ఏర్పడినాయి. ఇతర పాఠశాలలలోకంటే వీటిలో ఎక్కువ రకాల కోర్సులను బోధిస్తున్నారు. ఈ పాఠశాలల ద్వారా ఇంతవరకూ గడించిన అనుభవాన్ని క్రోడీకరించి దాని ప్రాతిపదికగా తృతీయ పంచవర్ష ప్రణాళికాకాలంలో నెలకొల్పే బహూళార్థ సాధక పాఠశాలలను అన్ని హంగులతోనూ రూపొందిస్తారని పత్రికా ప్రకటనలో వెలువడినది.

వినోబాభావేకు రస్సెల్ ఆహ్వానం

ఆమోదించక పోవచ్చునని సూచన

వారణాశి, ఆగస్టు 3—వచ్చేనెలలో బ్రిటిష్ నైమానికశాఖ ముందు అణ్వస్త్రాలకు నిరసనగా జరిగే సామూహిక ప్రదర్శనంలో పాల్గొనవలసిందిగా బ్రిటిష్‌తత్వవేత్త బెర్ట్రాండ్ రస్సెల్ పంపిన ఆహ్వానం అంగీకరించేది లేనిది ఆచార్య వినోబా భావే రేపో మాపో ప్రకటిస్తారు.

ఆచార్య భావే ఆహ్వానాన్ని అంగీకరించక పోవచ్చునని అఖిల భారత సర్వసేవాసంఘ ప్రతినిధి ఒకరు చెప్పారు. ఆచార్య భావే ప్రస్తుతం అస్సాంలో ఉన్నారు. అస్సాంనుండి పశ్చిమ బెంగాలుకు పోతూ ఆయన తూర్పు పాకిస్తాన్ సందర్శించవలసి ఉన్నది. ఆచార్య భావే తూర్పు పాకిస్తాన్‌లో 7, 8 రోజులు పర్యటిస్తారు. తూర్పు పాకిస్తాన్ ప్రయాణానికి అనుమతి పత్రం కూడా లభించినట్లు ఆ ప్రతినిధి తెలియచేశారు.

పదయాత్ర ద్వారానే ప్రయాణం చేస్తామని ఆచార్య భావే శపథం చేయడం, రస్సెల్ ఆహ్వానాన్ని ఆమోదించలేకపోవడానికి ఒక కారణం అని కూడా వివరించారు.

ప్రజలకు ప్రతినిధి కాంగ్రెసు

శ్రీ బి. గోపాలరెడ్డి ప్రసంగం

నెల్లూరు, జులై 31—"ప్రజా బాహుళ్యంపై కాంగ్రెసుకు గల ప్రభావ మెంతటిదో, ప్రజలకు కాంగ్రెసు యందు గల విశ్వాస మెటువంటిదో ఎన్నికలలో తేట తెల్లంగా నిరూపితమైంది" అని సమాచార శాఖా మంత్రి శ్రీ బెజవాడ గోపాల రెడ్డి కావలి తాలూకా కాంగ్రెసు సభలో వక్కాణించారు.

మంత్రికి జాయింటు కలెక్టర్ శ్రీ యస్.ఆర్ శంకర్, జిల్లాపరిషత్ అధ్యక్షుడు శ్రీ ఎన్. చంద్రశేఖర రెడ్డి స్వాగతం చెప్పారు.

శ్రీ గోపాలరెడ్డి కోవూరు పల్లెలో పంచాయితీ భవనానికి ప్రారంభోత్సవం చేశారు. గొసవరంలో ప్రాథమిక పాఠశాలకు శంకుస్థాపన చేశారు.

శ్రీ గోపాలరెడ్డి కావలిలోని కళాశాల విద్యార్థి సంఘానికి ప్రారంభోత్సవం చేశారు.

ప్రిన్సిపాల్ శ్రీ ఎస్. బి. భుజంగరాయశర్మ స్వాగతమిచ్చారు.

మంత్రి తన ఉపన్యాసంలో నేటి విద్యార్థులు రేపటి పౌరులని, కనుక వారు క్రమ శిక్షణ అలవరచుకొనడం అత్యంత ముఖ్యమని హితవుచెప్పారు.

అధికాహారోత్పత్తి

పంచాయతీ సమ్మేళన విజ్ఞప్తి

ఢిల్లీ, ఆగస్టు 3—గ్రామీణ స్థాయిలో రైతులు శ్రద్ధాసక్తులతో కృషిచేసి వ్యవసాయోత్పత్తిని పెంచాలని సమాజాభివృద్ధి—పంచాయతీ సమ్మేళనంలో నిన్న విజ్ఞప్తి చేశారు.

అన్ని అభివృద్ధి బ్లాకుల వారు ఆహారోత్పత్తి కార్యక్రమాలను తయారుచేసుకొని ఎరువులు, నీటివసర్లు, అప్పు, తెగుళ్ళ నిర్మూలన ఔషధ తదితర సదుపాయాలకోసం ప్రయత్నించాలని తీర్మానించారు.

ఎడతెగని పరిశోధనా ఫలితం—

హమ్‌దర్ద్ ఉత్పత్తుల సామర్థ్యం

హమ్‌దర్ద్ లేబొరేటరీస్ యందలి ఎడతెగని పరిశోధన, అంతకంతకూ శోధిత యునానీ ఉత్పత్తుల గుణమును వృద్ధిపరచినది. రసాయనిక వివరణా నమూనాల మూలకంగా జరుపబడిన—విపులమగు వైద్య పరిశీలనలు మరియు విడువని శోధనలు— హమ్‌దర్ద్ ఉత్పత్తులన్నిటికీ అతి శుద్ధతా శక్తులను గలిగించినవి.

కూరగాయలు మరియు జంతువుల యందలి వృష్టియొక్క మూలాధారముల పర్యాయ అర్థం చేసుకొనుటకున్ను మానవులకు అత్యంత ప్రయోజనమున్ను మేలును సమకూర్చే నిమిత్తం వాటిని సరియైన పరిధిలో సర్వసరచబడిన క్రొత్త కూడికలుగా రూపొందించుటకు సంమిశ్రమపరచే నిమిత్తం, హమ్‌దర్ద్ లేబొరేటరీలు తమ పరిశోధనలను కొనసాగించుచూనే యున్నవి.

మౌల్లహమ్

మందంగా తీవమైపోయే యౌవనంలోనున్న అత్యధిక దుంవనత్వవ పదార్థములగల ఔషధం. ఆకలిని, రక్తకణికలను వృద్ధిపరచి, క్రొత్త శక్తిని ఉత్సాహమును గలిగించుటవల్ల మానవ శరీర ప్రకృతి కంతయు చురుకుదనమును సమకూర్చును.

నౌనిహాల్

గ్రైప్ సిరప్ అండ్ బేబీ టానిక్, పిల్లలకు. మలబద్ధం, అజీర్ణం, అధికవాయువు, వాంతులు, నీళ్ళ విరేచనములు, పిత్తాశయ వ్యాధులు, నిద్రలేమి. అధిక ఉమ్మిఊరుట మరియు దప్పిక. ఈ వ్యాధులను నివారించే శక్తివంత ఔషధము.

సింకారా

పుష్టికరమైన, విటమినులు చేర్చబడిన టానిక్ (బలవర్ధ కౌషధము) వైద్యులకు వాటి ఓషధి విలువ తెలిసినటువంటి వివిధ మూలికలు దీనిలో చేర్చబడియున్నవి.

సాఫీ

రక్తమును శుద్ధపరచి, ప్రేసిలు, మూత్రపిండము, శరీరముపై చర్మమందర్వారా వ్యర్థ పదార్థమును తొలగించే పద్ధతిని ప్రారంభించే విధానము పురికొల్పును.

జోషీనా

పడిశెము, ముక్కుప్రావమైన జలుబు చికిత్సలకు ఉపయుక్తమైనది. జలుబుగాని తల భారముగాని స్వల్పచిహ్నము కనిపించగానే కొంచెం వేడినీళ్ళలో జోషీనావేసి సేవించండి



రూహ్‌అఫ్జా

హాయిగొలిపే పానీయము, ప్రత్యేకించి వేసవియందు, మండుటెండ వేడి సమయమున శక్తిని నిలిపియుంచి దప్పికను పోగొట్టును ఎండదెబ్బ క్రమను శమన పరచును అందలి పందొమ్మిది సహజ ఓషధి పదార్థములు సామాన్య ఆరోగ్యమును బాగుగా వుంచుటకు సహకరించును.

హమ్‌దర్ద్ ఢిల్లీ • కాన్పూర్ • పాట్నా

HMD-1367 Tel

రేడియో

(ఆదివారం, ఆగస్టు 5)

తెలుగులో వార్తలు :

ఉదయం 7; మధ్యాహ్నం 1-50

సాయంత్రం 7 గం

ఆంగ్లములో వార్తలు :

ఉదయం 8; మధ్యాహ్నం 1-30;

సాయంత్రం 9 గం.

హైదరాబాద్ (ఎ)

405.4 మీటర్లలో: ఉదయం 6—30 సుప్రభాత్, 6—35 భక్తిరంజని (విజయవాడ నుండి రిలే), 6—55 కార్యక్రమ వివరణ, 7—00 తె. వా. 7—15 సంగీత శిక్షణ (విజయవాడనుండి రిలే), 7—30 అమరవాణి సంస్కృత కార్యక్రమం, 7—45 గోవిందరావ్ దంతాలే: ఖయాల్, 8—00 ఆం. వా. 8—15 హిం. వా. 8—30 ఇండియన్ మార్చ్‌ట్యూన్స్, 8—35 సుబర్ణ సంగీతము, 8—45 పిల్లలకు పాటలు. 9—00 బచ్చోంకేలియే, మధ్యాహ్నం: 12—30 చిత్రజగత్, 1—00 రంగవల్లి స్త్రీల కార్యక్రమం. 1—50 తె. వా. 2—00 ప్రాదేశిక్ సుగం సంగీత్, 2—10 ఉ. వా. 2—20 బాలవినోదం పిల్లల కార్యక్రమం, 3—00 విజయవాడపలె, 4—00 వాతావరణ సూచన, సాయంత్రం: 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాం. వా. 6—15 నగరవాణి, 7—00 తె. వా. 7—15 ఖేల్ కే మైదాన్ సే క్రీడా సమీక్ష (ఉరూ), అసద్ జఫారీ, 7—30 వాద్యబృందము, 8—00 చిత్రసీమ, 8—30 గోవిందరావు దంతాలే: ఖయాల్, 9—00 ఆం. వా. 9—15 ఉ. వా. 9—45 సుగమ్ సంగీత్, 10—00 గోవిందరావు దంతాలే: ఖయాల్, 10—30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్ (బి)

60.12 మీటర్లలో: ఉదయం 8—30 ఈదర నాగరాజు, పి. కుప్పుస్వామి: వయొలిన్, ఎ. వెంకటేశ్వరరావు: మృదంగం, మధ్యాహ్నం: 2—10 శాస్త్రీయ సంగీతం, 4—00 వాతావరణ సూచన, సాయంత్రం: 6—15 గ్రామస్థుల కార్యక్రమం, 7—00 తె. వా. 7—15 గ్రామస్థుల కార్యక్రమం, 9—15 రాగలక్షణం: షడ్విధమార్గిణి ఉదాహరణాత్మక ప్రసంగం, వింజమూరి వరదరాజ అయ్యంగార్, 10—30 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

విజయవాడ :

357.1 మీటర్లలో: ఉదయం 6—30 శుభోదయం, 6—35 భక్తిరంజని: కాళిదాసుని దేవీస్తుతి రజని, ఎమ్.వి. రమణమూర్తి గోపాలరత్నం లక్ష్మి, 6—55 ప్రసార తరంగిణి, 7—00 తె. వా. 7—15 సంగీత శిక్షణ, 7—30 అమరవాణి సంస్కృత కార్యక్రమం (హైదరాబాద్ నుండి రిలే), 7—45 త్యాగరాజకృతి సమారాధనం ఎమ్. ఎస్. బాలసుబ్రహ్మణ్య శర్మ, 8—00 ఆం. వా. 8—15 హిం. వా. 8—30 పాలవెల్లి పిల్లల కార్యక్రమం. మధ్యాహ్నం: 12—30 శిష్ట్లా ప్రభాకర కృష్ణమూర్తి శాస్త్రి, 1—00 పన్నాలాల్‌ఘోష్: వేణువు, 1—30 లలితసంగీతం: ఎస్. వి. గోవిందాచారి, 1—50 తె. వా. 2—00 వాతావరణ సూచన, 3—00 సుబ్బారాయుడు నాటిక రచన: మొక్కపాటి నరసింహశాస్త్రి, నిర్వహణ: బందా కనకలింగేశ్వరరావు, 4—00 వాతావరణ సూచన, సాయంత్రం 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాం. వా. 6—15 గ్రామస్థుల కార్యక్రమం, 7—00 తె. వా. 7—15 గ్రామస్థుల కార్యక్రమం, 7—30 కల్పలత—శ్రోతలు కోరిన పాటలు, 8—00 వదలవాడ సుబ్బయ్య: వయొలిన్, అన్నవరపు గోపాలం: మృదంగం, 9—00 ఆంగ్లముడ వా. 9—15 లలిత సంగీతము: ఎస్. వి. గోవిందాచారి, 9—45 శిష్ట్లా ప్రభాకర కృష్ణమూర్తి శాస్త్రి, 10—00 ప్రార్థన, 10—30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మద్రాసు (ఎ)

416.7 మీటర్లలో ఉదయం 6—45 మంగళగానం, 7—00 వాద్యగోష్ఠి, 7—30 ఎ. ముత్తయ్య: వీణ, 8—00 మధుర గీతం, 8—15 అయ్యలూర్ కృష్ణన్ కుంభకోణం పి. కృష్ణస్వామి: వయొలిన్, మద్రాస్ ఎ. కణ్ణన్: మృదంగం, ఎమ్. ఎస్. బాలుఅయ్యర్: మోర్సింగ్, మధ్యాహ్నం: 12—30 కీర్తనమాల, 1—00 హిందూస్థానీ సంగీతం, కమల్‌నాయక్ మేర్వా, 1—30 గాన మంజరి, 1—40 హిం.వా. 1—50 గీత మంజరి, 2—10 వేణువు, గోటువాద్యం: నిలయవిద్వాంసులు 2—30 ఎమ్. ఇ. సుబ్రహ్మణ్యం, 3—00 వి. రంగనాయకి, టి. కేశవులు: వయొలిన్, తంజావూర్ నారాయణ స్వామి పిళ్ళై: మృదంగం, 4—00 వాతావరణ సూచన, సాయంత్రం 5—30 వలయూర్ కె. వెంకటరామన్, 7—30 దేవకోట్టై ఎ. నారాయణ అయ్యంగార్: వీణ, 8—00 మాధవీ రాజగోపాలన్, 8—30 బి. ఎ. చిదంబరనాథన్: వయొలిన్, 9—00 ముదికొండాన్, ఎల్. కృష్ణమూర్తి, 9—30 భక్తిపాడల్‌గల్, 10—00 సంగీతామృతం శీర్కాళి గోవిందరాజన్, 10—30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మద్రాసు (బి)

211.3 మీటర్లలో: ఉదయం: 7—00 తె. వా. 7—15 సంగీత మంజరి, 8—00 ఆం. వా. మధ్యాహ్నం 10—45 ఆటవిడుపు పిల్లల కార్యక్రమము, 1—00 వాద్య గోష్ఠి, 1—30 ఆం. వా. 1—40 తిరుప్పుగల్, 1—50 తె. వా. 2—00 మధుర గీతం, 5—30 పాశ్చాత్య సంగీతం, 5—55 స్థానిక ప్రకటనలు (ఆంగ్లం), 6—00 ఆం. వా. 6—20 కదంబం, 7—00 తె. వా. 7—15 క్లారినెట్: నిలయవిద్వాంసుడు, 9—00 ఆం.వా. 9—45 పాశ్చాత్య సంగీతం, 10—30 ప్రసార సమాప్తి.

మద్రాసు (సి)

193.5 మీటర్లలో వివిధ భారతి (రిలే).

భారత - జోర్డాన్ వాణిజ్య ఒప్పందం

అమ్మాన్, ఆగస్టు 3—భారతదేశం, జోర్డాన్ మధ్య వాణిజ్యాభివృద్ధికై ఉభయదేశాలు ఒక ఒప్పందం కుదుర్చుకోనున్నట్లు, నిన్న ఇక్కడ ఒక అధికార ప్రకటన వెలువడినది.

భారతదేశం ఫాస్ఫేట్, నూనె, ఉన్ని, మేక చర్మం మొదలయినవి జోర్డాన్‌నుంచి దిగుమతి చేసుకొంటుంది.

రహస్య సైనిక సంస్థ సైనికులకు 20 సంవత్సరాల కఠినశిక్ష

పారిస్, ఆగస్టు 3—లెఫ్టినెంట్ డానియల్ గోడాట్, సర్జెంట్ మేజర్ మార్కోవిచ్ అను వారిద్దరికి, ఫ్రాన్సులో రహస్యసైనిక సంస్థ (ఒ. ఎ. ఎస్) దుండగాలలో పాల్గొన్న నేరంపై ఇరవై యేసి సంవత్సరాల కఠిన పరకం శిక్షలను ఫ్రెంచి సైనిక న్యాయస్థానం నిన్న విధించింది.

లెఫ్టినెంట్ రోజర్ బెర్నార్డ్ అనే వానికి 10 సంవత్సరాల కఠినశిక్ష విధించారు.

ఈ ముగ్గురూ ప్రభుత్వాన్ని ఎదిరించి, సైన్యాన్ని ఎదిరిపెట్టి పారిపోయారని, గోడాట్, రోబెర్ట్ లపై హత్యానేరాలుకూడా నిరూపిత మయినాయని, బెర్నార్డ్ ఆయుధాలు దొంగిలించాడని న్యాయస్థాన విచారణలో నిరూపిత మైనదట.

రాయలసీమలో బస్సు మార్గాల జాతీయం

కర్నూలుజిల్లాకు ప్రాధాన్యం: తర్వాత నెల్లూరు కడపజిల్లాలు

ఆంధ్రప్రభ ప్రతినిధి
హైదరాబాదు, ఆగస్టు 3—

రాయలసీమ జిల్లాలపైకి ప్రథమంగా బస్సు మార్గాల జాతీయకరణ కర్నూలుజిల్లాలో ప్రవేశపెట్టి, ఆ తర్వాత నెల్లూరు, కడప జిల్లాలకు విస్తరింప జేయనున్నామని రాష్ట్ర రవాణాశాఖ మంత్రి శ్రీ బి. వి. గురుమూర్తి శాసన సభలో వెల్లడిచేశారు.

ఈ జాతీయ కార్యక్రమాన్ని గురించి ఎప్పటికప్పుడు రాష్ట్ర రవాణా మండలి తీర్మానాలు ప్రతిపాదిస్తూ అంతిమ నిర్ణయాలు చూస్తుందని కూడా మంత్రి అన్నారు.

శ్రీ పిల్లలమర్రి:—ఈ విషయాలు రవాణా మండలి తీర్మానిస్తుందని చెబుతూ తప్పుకోవటం ఈ చర్చలకు శాసన సభకు సంబంధం లేనట్లుగా భావించరాదు. ప్రభుత్వం తరపున రవాణా మండలికి శాసన సభ ధనంమంజూరు చేస్తున్నది. రాష్ట్ర రవాణా మండలి ప్రభుత్వం తరిపున వ్యవహరిస్తున్నది.

శ్రీ గురుమూర్తి:—ఈ విధానాలను గురించి రవాణా మండలి అంతిమ నిర్ణయాలు చేస్తుందనటంలో రవాణా మండలి ప్రత్యేకంగా వ్యవహరిస్తున్నట్లే భావించాలి. కానీ రవాణా మండలి తీర్మానాలన్నీ కడకు ప్రభుత్వమే ఆమోదించవలసిన విషయమని మరవరాదు.

శ్రీ పిల్లలమర్రి:—మీసమాధానం బండికి వెనుక గుర్రాన్ని కట్టినట్లున్నది.

మంత్రి:—ఈ విషయం రవాణా మండలి పరిపాలనా వ్యవహారాలకు సంబంధించినది. నేను దానిపై వ్యాఖ్యానం మాత్రమే చేశాను.

లఘుతరంగా కృష్ణపట్నం రేవు అభివృద్ధి

నెల్లూరు జిల్లాలోని కృష్ణపట్నం వోడరేవును, భారీ నౌకాశ్రయంగా కాకుండా చిన్న వోడ రేవుగా మాత్రమే అభివృద్ధి చేయుటం జరుగుతుందని, ఈ కార్యక్రమం తృతీయ ప్రణాళికలోనే పూర్తి కానున్నదని రాష్ట్ర నిర్మాణ కార్యక్రమాలశాఖ మంత్రి శ్రీమీర్‌అహ్మద్ అలీఖాన్ అన్నారు.

రాష్ట్రం మొత్తం మీద విశాఖపట్నం వోడ రేవు చాల పెద్దదిగా అభివృద్ధి చెందినదనీ, భవిష్యత్తు అభివృద్ధి కార్యక్రమాలను గురించి ఇంతవరకు ఏమీ తేలియదని వారన్నారు.

శ్రీ టి. వజ్రవేలు శెట్టి (క) అడిగిన ప్రశ్నకు సమాధానం చెబుతూ వ్యవసాయశాఖ మంత్రి శ్రీ ఎ. బలరామరెడ్డి ఈ క్రింది విధంగా అన్నారు:—చిత్తూరు జిల్లాలోని కుప్పంలో రెండు వ్యవసాయ కేంద్రాలు వున్నవి. నీటి యాజమాన్యం ఒకదానిని సమితికీ, మరొకదానిని జిల్లా వ్యవసాయశాఖకూ అప్పజెప్పారు. పై రెండు కేంద్రాల పరిశీలనా ప్రాంతాలు, వ్యవసాయశాఖ విస్తరణశాఖ ఉద్యోగుల అధికారాలను విడివిడిగా విభజిస్తూ తగు ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం జిల్లావ్యవసాయ శాఖ ఉద్యోగిని కోరింది.

రాష్ట్రంలో చిన్ననీటివనరులను సద్వినియోగం చేసుకోటం లోనూ, ఈ కార్యక్రమాలలో ... ఏర్పాట్లు చేయటానికి రాష్ట్ర ప్రభుత్వం రెండు పథకాలను రూపొందించిందనీ, ఈ కార్యక్రమం తృతీయ ప్రణాళికలో కొనసాగుతుందనీ, అన్ని నీటిపారుదల వనరుల మట్టి పనులు, నీరు నిలిచే పరిమాణం నీటి పంపిణీ, మొదలగు అంశాలపై ప్రత్యేకంగా పరిశీలనలు జరుగ గలవనీ, మంత్రి శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డి, శ్రీ సి. రాజగోపాలనాయుడు (స్వ. పా) అడిగిన ప్రశ్నకు సమాధానం చెప్పారు. రాష్ట్రంలోని చిన్న నీటి వనరులన్నీ హెచ్చుగా అభివృద్ధి చెందటానికి ఒక ప్రణాళికా బద్ధమైన కార్యక్రమాన్ని అమలు జరుపనున్నామనీ, బావుల వల్ల వ్యవసాయం సులభంగా సాగటానికి సులభ విధానాలు రూపొందిస్తామనీ వారన్నారు.

నాగార్జున సాగర్ ప్రాజెక్టు ప్రాంతంలో పని చేస్తున్న కార్మికులకందరికి అవసరమైన వైద్య సదుపాయాలు ఏర్పాటు చేశామనీ కూడా వీరన్నారు. ఇక్కడ 37 వేల మంది కార్మికులు పని చేస్తున్నారనీ, వారికి 80 పడకలు గల ఒక ఆస్పత్రి ఏర్పాటు చేసివున్నామనీ, మాచెర్ల, కారెంపూడి, వినుకొండ, చిలకలూరి, మిర్యాలగూడ, బొగ్గవాను, నకరేకల్లులలో ఔషధశాలలు కూడా వున్నవని మంత్రి అన్నారు.

ఆంధ్ర ప్రాంతంలోని బ్లాకులన్నిటిలో తెలుగురాని ఉద్యోగులెవరూ లేరనీ, తెలంగాణా ప్రాంతంలోని తెలుగురాని ఉద్యోగులస్థానే ఇతర ఉద్యోగులను నియమించే సంకల్పం ప్రభుత్వానికి లేదనీ, 45 ఏండ్లకు లోపుగా గల తెలుగురాని ఉద్యోగులందరూ తెలుగు భాషకు సంబంధించిన 2 వ తరగతి పరీక్షలలో ఉత్తీర్ణులు కావాలని ప్రభుత్వం ఉత్తర్వు చేసిందనీ రాష్ట్ర ప్రణాళికా శాఖ మంత్రి డాక్టర్ మర్రి చెన్నారెడ్డి తెలియజేశారు.

వివిధ గ్రామాలకు సంబంధించిన జలాధారాలు, పోరంబోకులు, గయాలు కమతాల జాబితా చిత్రాలను జిల్లా గెజెట్లలో ప్రచురించాలని జిల్లా కలెక్టరును కోరడం జరిగిందనీ కూడా మంత్రి చెన్నారెడ్డి అన్నారు. ఈ సమాచారం సమితులకు చాల ఉపయోగకరంగా వుంటుందని వారన్నారు.

మధ్యప్రదేశ్ భూమికి హెచ్చుధర

ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి వివరణ

లక్నో, ఆగస్టు 3—రిహాండ్ ప్రాజెక్టుకోసం తీసుకున్న మధ్యప్రదేశ్ భూమికి ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం హెచ్చుధర చెల్లించవలసి వచ్చిందని ముఖ్యమంత్రి శ్రీ గుప్తా నిన్న శాసనసభలో చెప్పారు. వారి భూమి మనకు అవసరం. మరి కోరినంత మనం ఇవ్వవలసి వచ్చింది—అని వివరించారు.

ఉత్తరప్రదేశ్ రైతుల వద్ద తీసుకున్న ఎకరాభూమికి ప్రభుత్వం రు. 25 ఇస్తుండగా మధ్యప్రదేశ్ భూమికి ఎకరాకు రు. 200 చొప్పున చెల్లించినట్లు ఒక సభ్యుడు చెప్పారు.

మధ్యప్రదేశ్ కోరిన ధరకన్నా ఉత్తరప్రదేశ్ ధరలు తక్కువగా ఉన్నవని సభ్యులు ఆందోళన ప్రకటించారు.

మొజాంబిక్ స్వాతంత్ర్యం

సమితిలో భారత ప్రతినిధి హెచ్చరిక

సమితి, ఆగస్టు 3—మొజాంబిక్ స్వాతంత్ర్య వాంఛను అణగద్రొక్క చూడటంలో పోర్చుగల్ తప్పుపైకి పెద్ద దుష్పరిణామం తెచ్చుకొంటున్నాడని, సమితిని ఎదిరిస్తున్న పోర్చుగల్ వలన తత్వపు సవాలును సమితి వెంటనే ఎదుర్కొని పోర్చుగల్‌ను సరిదిద్దాలని భారత ప్రతినిధి శ్రీ కె. సర్దార్‌సింగ్ నిన్న వలస విధానంపై సమితి ప్రత్యేక సంఘ సమావేశంలో హెచ్చరించారు.

"తూర్పు ఆఫ్రికన్ ప్రజలు విస్మయం నిరాశతో నిరవధికంగా స్వాతంత్ర్యాలకై ఎదురు చూస్తూ కూర్చోవటం అసంభవం. ఆ ప్రాంతంలో మహా సంఘర్షణ ఏదీ జరుగకుండా చూడాలంటే పోర్చుగల్ మొజాంబిక్ దేశానికి స్వాతంత్ర్యం ఇవ్వడానికి అంగీకరించి త్వరలో ఆ దేశస్థులకు అధికారం దత్తం చేయనున్నట్లు ప్రకటించాలి. ఖైదీలందరినీ త్వరలో విడుదల చేయించాలి. సమితి నిబంధనావళిగాని, మానవహక్కుల ప్రకటనలుగాని, 1960లో సమితి చేసిన ప్రకటనలుగాని, పాత సామ్రాజ్యదేశాలు బ్రిటన్ ఫ్రాన్సు మొదలైనవి వలసలను విముక్తం చేస్తూ వచ్చిన అభ్యుదయ విధానంగాని ఏమీ గమనించని గుడ్డితనంతో తన భ్రమల్లో తాను వోలలాడుతూ పోర్చుగల్ "మూర్ఖస్వర్గం" అనుభవంలో మునిగితేలుతున్నది.

మొజాంబిక్‌లో ఘాతుక చర్యల విషయం ఇటీవల ఆఫ్రికా వెళ్ళివచ్చిన సమితి సంఘం అక్కడ విన్నప్పుడు విభ్రాంతులైపోయారు. అక్కడి దుష్పరిపాలనను వెంటనే అంతమొందించాలి" అని శ్రీ సింగ్ వాదించారు.

బ్రిటన్‌లో సోబ్లెన్‌కు శరణు నిరాకరణ

అమెరికా తిరిగి పంపే ప్రయత్నం

లండన్, ఆగస్టు 3—అమెరికాలో "రష్యన్ గూఢచారి" అన్న నేరంపై శిక్షపడి బ్రిటన్‌కు పారిపోయి వచ్చిన డా. రాబర్ట్ సోబ్లెన్‌కు బ్రిటన్‌లో శరణు ఇయ్యటానికి ప్రభుత్వం నిరాకరించినట్లు బ్రిటిష్ అంతరంగిక కార్యదర్శి హెన్రీ బ్రూక్ నిన్న కామన్సు సభలో వెల్లడించారు.

డా. సోబ్లెన్‌ను తిరిగి అమెరికా చేర్చటానికి ప్రభుత్వం ఉత్తర్వు ఇచ్చినదట.

అమెరికా న్యాయస్థానం గూఢచారి అనే నేరంపై యావజ్జీవ శిక్ష విధించగానే డా. సోబ్లెన్ ఇజ్రేల్‌కు పారిపోయారు గాని ఇజ్రేల్ ప్రభుత్వం అక్కడినుంచి తరిమివేసింది. టెల్ అవీవ్ నుండి తిరిగి న్యూయార్కు వెళ్తుండగా డా. సోబ్లెన్ ఆత్మహత్యకు ప్రయత్నించగా, లండన్ ఆస్పత్రిలో ... చికిత్స చేశారు. తనను బ్రిటన్‌లో ఉంచవలసిందిగా న్యాయస్థానంలో వ్యాజ్యమాడి వోడిపోయి, చివరకు ప్రభుత్వానికి సోబ్లెన్ విన్నవించుకొన్నారు.

సోబ్లెన్ రాజకీయాభిప్రాయాలు బట్టిగాని, జాతి విభేదాలను బట్టిగాని అమెరికాలో యీయనను అకారణ హింసల పాలుచేసే అవకాశం ఏదీ లేనందువలనూ ప్రజాస్వామ్య సూత్రాలపై పాలింపబడుతూ, ప్రజల రాజ్యాంగ హక్కులను పాటించే దేశంలో గూఢచారిగా న్యాయస్థాన విచారణలో నిరూపితుడయి శిక్షపొంది ఉన్నందువలనూ డా. సోబ్లెన్‌కు శరణు ఇయ్యటానికి ఏ ఆధారమూ లేనందున ఈయన విలువలేదని బ్రిటిష్ ప్రభుత్వం నిర్ణయించినట్లు బ్రూక్ కామన్సు సభలో వెల్లడిచేశారు.

రాజస్థాన్‌లో 3 సిమెంటు ఫ్యాక్టరీలు

జోధపూర్, ఆగస్టు 3—తృతీయ ప్రణాళికాకాలంలో రాజస్థాన్‌లో మూడు సిమెంటు ఫ్యాక్టరీలను నెలకొల్పే విషయం జరిగినట్లు ముఖ్యమంత్రి శ్రీ మోహన్‌లాల్ సుఖాడియా ఇక్కడి పారిశ్రామికవాడలో ఒక ఉత్పత్తి సంస్థకు ప్రారంభోత్సవం చేస్తూ ప్రకటించారు.

మిగ్ విమానాల బేరం సమస్య

అమెరికా విలేఖరులకు కెన్నెడీ సమాధానాలు

వాషింగ్టన్, ఆగస్టు 2—రష్యా నిర్మించే మిగ్ యుద్ధ విమానాలను కొనడానికై భారతదేశం చేస్తున్న బేరం విషయంలో ఢిల్లీలోని అమెరికా రాయబారి శ్రీ కెన్నెత్ గాల్‌బ్రెయిత్, భారతదేశానికి మిత్రదేశంగా ఈ వ్యవహారంలో అమెరికా అభిప్రాయాలు ఎలా ఉన్నదీ సూచించడానికి మాత్రం ప్రయత్నించారని అమెరికా అధ్యక్షుడు శ్రీ కెన్నెడీ నిన్న ఇక్కడ ఒక పత్రికా విలేఖరుల గోష్ఠిలో వెల్లడించారు.

ప్రధాని శ్రీ నెహ్రూ ఈ మిగ్ విమానాల బేరాన్ని వదలుకునేటట్లు చేయడానికై శ్రీ గాల్‌బ్రెయిత్ చేసిన ప్రయత్నాలు సఫలమైనాయా? అని పత్రికా విలేఖరులు అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ శ్రీ కెన్నెడీ పైవిధంగా జవాబిచ్చారు.

"శ్రీ గాల్‌బ్రెయిత్ ప్రధాని శ్రీ నెహ్రూతో కొంత కాలంక్రిందట, కొన్ని వారాలకు పూర్వం సంభాషణలు జరిపారు. ఇటీవల మళ్ళీ వారు సంభాషణలు జరిపి ఉంటారని నేను విశ్వసించడం లేదు. మొదట వీరు సంభాషణ జరిపిన తర్వాత భారత వైమానికదళానికి చెందిన ఒక పరిశీలక బృందం లండన్‌కు వెళ్ళి, "మెరుపుతీగ" విమానాలను పరిశీలించింది. ఒక పరిశీలక బృందం మిగ్ విమానాలను పరిశీలించడానికై మాస్కోకు వెళ్ళినట్లు తెలుసుకున్నాను. ఇంతకూ ఈ విషయంలో భారత ప్రభుత్వం సర్వ సత్తాకమైన అధికారిగా తన ఇష్టంవచ్చిన నిర్ణయానికి వస్తుంది." అని కూడా శ్రీ కెన్నెడీ చెప్పారు.

వైమానికోద్యోగి ఆత్మహత్యా ప్రయత్నం

ఆగస్టు 13 వరకు నిర్బంధంలో ఉంచమని ఉత్తర్వు

ఢిల్లీ, ఆగస్టు 3—భారత వైమానికదళ ఉద్యోగి ఎస్. బి. షియోరీని 10 రోజులపాటు న్యాయశాఖ నిర్బంధంలో ఉంచి యీనెల 13వ తేదీన న్యాయస్థానంలో హాజరుపెట్టవలసిందిగా ఢిల్లీ సబ్ డివిజనల్ న్యాయాధికారి శ్రీ వీరేంద్ర ప్రకాశ్ నిన్న ఉత్తర్వు చేశారు.

మంగళవారంరాత్రి తన భార్యను కత్తితో పొడిచి హత్యచేసినందుకు షియోరీని బుధవారంనాడు పోలీసులు నిర్బంధంలోకి తీసుకొన్నారు. పోలీసు నిర్బంధంలో ఉండగా ఆత్మహత్యకు ప్రయత్నించినందువల్ల ఏర్పడిన గాయాలకు షియోరీ సఫ్దర్‌జంగ్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. న్యాయాధికారి ఆసుపత్రికి వెళ్ళి ... ఆత్మహత్యకు ప్రయత్నించినందుకు పోలీసులు షియోరీపై నేరం నమోదుచేశారు. భార్యను హత్యచేసినందుకు లోగడ అతనిపై పోలీసులు హత్యానేరం నమోదుచేసి ఉన్నారు.

వైమానికదళ అధికారులు బుధవారం షియోరీని పోలీసులకు అప్పగించినప్పుడు అతనివద్ద ఉండిన సంచిలో కొన్ని పుస్తకాలు తువాలు ఒక రేజరుఉండినట్లు, పోలీసు నిర్బంధంలో ఉంచినప్పుడు షియోరీ రేజరుబ్లేడుతో ఆత్మహత్యకు ప్రయత్నించడం గమనించిన ఒక కానిస్టేబులు అడ్డుపడి నివారించినట్లు పోలీసులు చెప్పారు. తర్వాత ఆసుపత్రిలో షియోరీకి నెత్తురు ఎక్కించి గాయాలు కుట్టివేశారు.

తనభార్య శీలాన్ని శంకించడం వల్ల ఆమెను కత్తితో పొడిచినట్లు షియోరీ పోలీసులకు చెప్పినట్లు తెలుస్తున్నది. మంగళవారం రాత్రి షియోరీ కత్తిపోట్లకు గురిఅయిన అతని భార్య కేకలు పెట్టడం వల్ల అడ్డుపోయిన ఆమె తల్లికి చేతుల మీద గాయాలు తగిలినవి. వైమానికోద్యోగి అయిన షియోరీ బంధువు కూడా అడ్డుపోవడం వల్ల గాయాలు తగిలినవి. ఆమె తల్లిని చికిత్సనిమిత్తం ఆసుపత్రినుండి పంపివేశారు. షియోరీ బంధువు ఆసుపత్రిలోనే ఉన్నారు.

మార్కెట్ ధరలు

వెండి బంగారు

మద్రాసు

మద్రాసు, ఆగస్టు 3—

సవరన్ 8 గ్రాములు	99—00
పాటా బంగారు 10 గ్రాములు	128—20
మూసా బంగారు 10 గ్రాములు	126—10
వెండి కడ్డీ రెడీ 1 కిలోగ్రాము	217—00
వెల్లర ధర 10 గ్రాములు	2—25

నూనె ధరలు

వేరుసెనగ (80 కిలో గ్రాముల బస్తా) కోరమాండల్ మేలురకం కొత్తపంట. రు. 72—00, 73—00

వేరుసెనగ నూనె, 100 కిలో గ్రాములు మద్రాసువద్ద (సుంకంతో సహా) రెడీ రు. 182—00

ఆగస్టు రు. 182—00

1963 జనవరి రు. 179—50

ఆముదం (100 కిలోగ్రాములు కాంకీ లేదు) సత్తూరు సరకు, మద్రాసువద్ద రు. 150—00

కొబ్బరినూనె (16—6 కిలోగ్రాముల డబ్బా సన్నుతో సహా) యమ్.ఎస్. క్వీలన్ రు. 49—00

రాజా అంబు రు. 48—00

సెనగపిట్టు (72—06 కిలో గ్రాముల బస్తా) ఎక్స్‌పెల్లర్ రకం రు. 29—75

చక్కెర 100 కిలోగ్రాములు టోకు ధర రు. 113—44

బొంబాయి

బొంబాయి, ఆగస్టు 3—

వెండి రెడీ	213—40
వాయిదా	214—10
బంగారం రెడీ	125—90
వాయిదా	125—10
సవరను	98—00
ఐ. సి. సి జరిలా ప్రత్తి మార్చి	731—00
ఆముదాలు సెప్టెంబరు	172—00
వాయిదా	171—25
వేరుసెనగ	223—00
వేరుసెనగ నూనె రెడీ	19—40
వేరుసెనగ రెడీ	48—20
ప్రత్తిగింజలు సెప్టెంబరు	108—00
అవిశనూనె రెడీ	18—25
ఆముదాలు రెడీ	34—20

ఆసియా క్రీడలకు భారత జట్టు

ఫుట్‌బాల్ జట్టుకు గోస్వామి నాయకత్వం

హైదరాబాదు, ఆగస్టు 3—జకార్తాలో జరుగనున్న ఆసియా క్రీడోత్సవాలలో పాల్గొనటానికి వెళ్లే 16 మంది సభ్యులు గల భారత ఫుట్‌బాల్ జట్టుకు శ్రీ చున్నీ గోస్వామి (బెంగాల్) నాయకత్వం వహిస్తారు. ఈ జట్టులో శ్రీ అప్పలరాజు, సర్మద్‌ను చేర్చిస్తారని భావించడం జరుగుతుండేది. కాని వారిస్థానే శ్రీ అరుమైనాయగం (బెంగాల్) పేరును చేర్చింటారు.

భారత ఫుట్‌బాల్ జట్టులోని సభ్యుల పేర్లు:—తంగరాజ్ (బెంగాల్), బర్మాన్ (రైల్వేస్), చంద్రశేఖర్ (బొంబాయి), తర్‌లోక్‌సింగ్ (సర్వీసెస్), జర్నైల్‌సింగ్ (బెంగాల్), అరుణ్ ఘోష్ (బెంగాల్), అఫ్జల్ (ఆంధ్ర), ఫ్రాంకో (బొంబాయి), రాంబహదూర్ (బెంగాల్), ఎత్తిరాజ్ (సర్వీసెస్), సిన్హా (బెంగాల్) పి. కె. బెనర్జీ (రైల్వేస్), యూసుఫ్ ఖాన్ (ఆంధ్ర), బలరాం (బెంగాల్), అరుమైనాయగం (బెంగాల్), చున్నీ గోస్వామి (బెంగాల్).

వీరిలో శ్రీ పి. కె. బెనర్జీకి హెచ్చు అనుభవం వున్నా, వారి స్థానే జట్టు నాయకుడుగా శ్రీ గోస్వామిని నియమించటం జరిగింది. ఈ జట్టులో బెంగాల్ ఆటగాళ్ళకు హెచ్చుగా ప్రాతినిధ్యం లభించింది. ఆంధ్ర, బొంబాయి రాష్ట్రాలు, ప్రభుత్వ ఉద్యోగులు, రైల్వే శాఖలకు చెరి 2 చొప్పున 8 మందిని ఎన్నుకున్నారు.

సివిల్ యింజనీరింగు కాలేజి

మచిలీపట్నం (రిజిస్టర్డు)

ఎ. ఎం. ఐ. ఇ. (ఇండియా) పరీక్షలకు ప్రముఖ సంస్థ.

సీటుకొరకు యెక్కువ వత్తిడి ఉన్నందువలన కాలేజీలో స్టూడెంటుషిప్. సెక్షను-ఎ, సెక్షను-బి, లలో చేరుటకు వ్యవధి 10.8.1962 వరకు పొడిగించడమైనది. తక్షణం చేరమని హెచ్చరిక!

యస్. టి. జ్ఞానప్రకాశం, ఎం. ఇ., ఎ. ఎమ్. ఐ. ఇ., ప్రిన్సిపాల్.

ఐ. ఏ. ఎఫ్. ఎయిర్‌మెన్ రిక్రూటుమెంటు

ఇండియన్ ఎయిర్ ఫోర్సులో ఎయిర్ మెన్‌కు రిక్రూటుమెంటు జరుగును

వయస్సు: 31—12—62 నాటికి 17 నుంచి 20 సం.లు అగా ఆనాటికి 20 సం. ల వయస్సు దాటి వుండకూడదు.

అర్హత: టెక్నికల్ ట్రేడ్సుకు, ఎస్. ఎస్. ఎల్. సి., మెట్రిక్ లేదా 10 వ తరగతి పాసు సర్టిఫికెట్టు—పరిగణింపబడిన హైయర్ సెకండరీ స్కూలునుండి — సైన్సు లెక్కల సబ్జెక్టులతో.

నాన్ మెట్రిక్యులకు ఖాళీలు లేవు.

శరీరప్రమాణము: కనీస ఎత్తు 5 అ. లు (ఐ. ఏ. ఎఫ్. పోలీస్, జి. టి. ఐ. కి 5 అ. 6 అం. లు.)

కనీస బరువు: 105 పౌన్లు.

ఛాతీ కొలత: 30 అం.లు. ఊపిరి పీల్చినప్పుడు 32 అం.లు.

చూపు, వినికిడి శక్తి, సర్వసాధారణ ఆరోగ్యం మామూలు ప్రమాణంలో ఉండవలెను.

సెలెక్షను: ఎయిర్‌ఫోర్సు రిక్రూటింగు ఆఫీసరు చేసే పరీక్షలలో హాజరుకావలెను. అర్హులైన అభ్యర్థులు సమీపములోగల సెంటరుకు దిగువ తెలిపిన టూర్‌ప్రోగ్రాం ప్రకారం తమ సొంత ఖర్చులమీద స్వయంగా హాజరు కావలెను. వారు తమ వెంట దిగువ డాక్యుమెంట్లను ఒరిజినలులో తీసుకు రావలెను.

(ఏ) విద్యార్హతల సర్టిఫికెట్టు, (బి) ఒక గెజెటెడ్ ఆఫీసరునుండి, గతసారి చదివిన పాఠశాల ఉపాధ్యాయుని వద్దనుంచి ప్రవర్తనకు సంబంధించిన సర్టిఫికెట్టు (గత ఆరుమాసములు లోగా సేకరించి ఉండవలెను.) (సి) వయస్సు సర్టిఫికెట్టు—గతసారి చదివిన లేదా హైస్కూలు లేదా కాలేజి ప్రధాన ఉద్యోగినుంచి—ఎస్. ఎస్. ఎల్. సి. పుస్తకంలో పుట్టిన తేదీ. ఏదైనా యితర శాఖలో ప్రవేశించినప్పుడో దానికి సరియైన ఇంగ్లీషుసకకం తెలుపవలెను. (డి) 18 సం.కు లోపు వయస్సుగల అభ్యర్థులు తమ తల్లిదండ్రులు ... గాని, గార్డియన్ నుంచి గాని అంగీకా... సర్టిఫికెట్టును చూపించవలెను.

నోట్: (1) బంగారు ఫారములు సెలెక్షన్ సమయములోనే యివ్వబడును. (2) లోగడ ఏ ఎయిర్‌ఫోర్సు రిక్రూటింగు ఆఫీసులోనైనా పరీక్షించబడి, సెలెక్టు కాకుండ ఉన్న అభ్యర్థులు గత పరీక్షకు ఆరుమాసములు గడిచిన తరువాత తిరిగి హాజరు కావచ్చును. (3) సెలెక్షన్ మొదటిరోజున సెలెక్టు అయిన అభ్యర్థులు మాత్రమే దరిమిలా పరీక్షలకు అర్హులగుదురు. అట్టి అభ్యర్థులు తమ స్వంత ఖర్చులతో సెలెక్షన్ సెంటరువద్ద దరిమిలా పరీక్షలకుగాను 3. 4 రోజులు ఉండవలెను. దిగువ తెలిపిన రోజులలో తప్ప మరే యితర రోజులలోను క్రొత్తగా సెలెక్షన్ చేయబడదు.

సెలెక్షను ప్రోగ్రాం

ఎయిర్ ఫోర్సు రిక్రూటింగ్ ఆఫీసర్, ఇన్‌ఫెంట్రీ రోడ్డు చివర, హైగ్రౌండ్స్, బెంగుళూరు-1.

తేది	వేళ	స్థలము
21—8—62	ఉ. 8—30	మునిసిపల్ హైస్కూలు ఉదకమండలం (నీలగిరిస్)
25—8—62	ఉ. 8—30	మహారాజా హైస్కూలు (బాలురు) మైసూరు.
28—8—62	సా. 4 గం.	గవర్నమెంటు హైయ్యర్ సెకండరీ స్కూలు, మెర్కారా (కూర్గు)

2. ఎయిర్‌ఫోర్సు రిక్రూటింగ్ ఆఫీసరు, ఎయిర్‌ఫోర్సు స్టేషన్, తాంబరం.

* 4—8—62	ఉ. 8—30	ట్రావెలర్సు బంగళా విజయనగరం.

* (ప్రాథమిక సెలెక్షన్ మాత్రమే ఏ. ఎఫ్. ఆర్. ఓ. చే. చేయబడును. గెలుపొందిన అభ్యర్థులకు ఫైనల్ పరీక్షలు విశాఖపట్నం, ఆర్మీ రిక్రూటింగు ఆఫీసువద్ద జరుగును.)

5—8—62	మ. 2 గం.	ఆర్మీ రిక్రూటింగు ఆఫీసు, విశాఖపట్నం.
21—8—62	ఉ. 9 గం.	ట్రావెలర్సు బంగళా, కర్నూలు.

DA-271(27)/62.

సంగ్రహ ప్రకటనలు

కావలెను

వహాలవాని జంపకానాలకు, గట్టి వాయి దుప్పట్లకు కమీషన్ ఏజంట్లు కావలెను.

MATHUMATHI TEXTILES,
P.O. Bhavani (Via) Erode.

కావలెను

6వ క్లాసు—తెలుగు I & II (శ్రీనివాస—మనోరమ వాచకములకు) అత్యుత్తమ గైడు తయారైనది! వ్యాపారస్థులకు, పాఠశాలలకు మంచి కమీషను లభించును! వి. పి. పద్ధతి. ఆర్డర్లుగాని ప్రతులు మార్చి నెలలో వాపసు. ఎక్కువగా ప్రతులు అమ్మిన వారికి మార్చి నెలలో స్పెషల్ కమిషన్‌బోనస్ లభించును! ప్రతులకు త్వరపడుడు.

UMA BOOK HOUSE, Anantapur.

ప్రకటన

గుంటూరుజిల్లా భట్టిప్రోలు గ్రామములోని టి. యం. రావు హయ్యర్ సెకండరీ స్కూలులో 11, 12 తరగతులకు నాచురల్ సైన్సు బోధించుటకు ఎం.ఎస్‌సి., బి.ఇడి. గాని, బి. ఎస్‌సి; బి. ఇడి. గాని అప్లికేషన్సు పంపవలెను. బి.ఎస్‌సి. వారుకూడ అప్లికేషన్సు పంపవచ్చును. 7—8—62 లోపుగా అప్లికేషన్సు కరస్పాండెంట్ గారికి చేరవలెను.

సి. హెచ్. బ్రహ్మయ్య, హెడ్మాస్టరు.

అమ్మకము.

24 మేలురకం సీమపందులు

నా వద్ద 20 కిలోగ్రాములు మొదలు 250 కిలోగ్రాములు బరువుగల సీమపందులు వున్నవి. ధర సరసముగా యివ్వబడును. విడివిడిగా కూడా అమ్మబడును. చూడటానికి కూడా ఉన్నవి. కావలసినవారు కిలోగ్రాము బరువు ఏ ధరకు కొనేది తెలియపర్చవలెను.

కన్నూరి రామమూర్తి, కొప్పవరం పి.ఓ., (వయా) అనపర్తి, తూ.గో.జి. ఆంధ్ర.

కనబడుట లేదు

నా తమ్ముడు చి. గబ్బిట కృష్ణమూర్తి, వయస్సు 32, వర్ణము ఎరుపు, కుడికాలిమీద కాలినమచ్చ, దృష్టిమాంద్యము, మతిస్థిమితము లేమి, చిరిగినబట్టలతో జులై 16న ఇంటినుండి వెళ్లిపోయినాడు. ఎవరికైనా కనుపించే పక్షాన, దయచేసి, దిగువ అడ్రసుకు చేర్చినచో ఖర్చులు ఇచ్చుకొని సంతోషపెట్టగలను.

గబ్బిట వాగేశ్వరరావు, షేక్ ఇమాంరోడ్డు, రామానాయుడుపేట, బందరు.

టెండరు నోటీసు

శ్రీ సింహాచలం దేవస్థానం
(వయా) వాల్తేరు. ఆర్. యస్.

శ్రీసింహాచలం దేవస్థానం కొండపైన నేతి పరిశ్రమల వస్తువిక్రయశాల నిర్మించుటకు సీలువేసిన రేటు టెండర్లు ఆహ్వానించడమైనది. సదరు టెండర్లు 10—8—1962 తేదీ సాయంత్రం 4 గంటలులోగా దేవస్థానం ఆఫీసుకు చేరవలెను.

1. శ్రీ సింహాచలం దేవస్థానం కొండపైన నేతి పరిశ్రమల వస్తువిక్రయశాల నిర్మాణము. ఎస్టిమేటు మొత్తము రూ. 12,580— ధరావతు మొత్తము రూ. 629— షెడ్యూలు టెండరుఫారముల ఖరీదు రూ. 2— పూర్తి చేయుటకు పరిమిత కాలము రెండు మాసములు.

1. టెండరు షెడ్యూలు ఫారములు దేవస్థానం ట్రెజరీ రశీదు పొందినచో, దేవస్థానం ఆఫీసులో పొందగలుగుదురు.
2. ధరావతు రశీదు టెండరు ఫారమును అనుసరించి వుండవలెను. సదరు ధరావతు సొమ్ము శ్రీ సింహాచలం దేవస్థానం ట్రెజరీలో జమ చేసుకొనబడును.
3. టెండరు షెడ్యూలు ఫారములు యిచ్చుటకు ఆఖరు తేదీ 8—8—1962.
4. ధరావతు సొమ్ము పుచ్చుకొనుటకు ఆఖరుతేదీ 9—8—1962.
5. టెండర్లు విప్పుతేదీ (సాయంత్రం 5 గంటలకు) 10—8—1962.

ఇతర వివరములు శ్రీ సింహాచలం దేవస్థానం ఆఫీసులో అడిగి తెలుసుకొనవచ్చును.

ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.

కావలెను

కురావనకిస్సిండ్వారా మా బట్టలను అమ్మటానికి ఏజంట్లు కావలెను. వివరములకు —

KANWALPHOOL TEXTILES CO.,
(Regd.) Ludhiana.

టెండరు

చిత్తూరు కో ఆపరేటివ్ ల్యాండు మార్టుగేజి బ్యాంకి లిమిటెడ్, చిత్తూరు.

వసంచి అనుభవము కల కంట్రాక్టర్లనుండి చిత్తూరు కో ఆపరేటివ్ ల్యాండ్ మార్టుగేజి బ్యాంకి లిమిటెడ్ చిత్తూరుకు రు. 27,500 — ఖర్చుతో భవనం నిర్మించటానికి టెండర్లు కోరబడుచున్నవి. టెండర్లు చిత్తూరు ల్యాండ్ మార్టుగేజిబ్యాంక్ లిమిటెడ్ ప్రెసిడెంటు గారికి తే. 17—8—1962 సాయంత్రం 4—00 గం. లోపు చేరులాగు పంపవలెను. అదే రోజు సాయంత్రం 4—30 గం. లకు టెండర్లు తెరువబడును. టెండరు వివరాలుగల ఫారములకు చిత్తూరు కో ఆపరేటివ్ ల్యాండ్ మార్టుగేజి బ్యాంకు ఆఫీసునుండి ఆఫీసు పనివేయు వేళలలో 6—8—62 నుండి రూ. 10 — చెల్లించి పొందవచ్చును. (ఈ పైకం వాపసు చేయబడదు). టెండరుతో బాటు ఎస్టిమేటెడ్ సొమ్ము విలువలో 2½% వంతు ఎర్నెస్ట్ ధనంగా డిపాజిట్టు చేయవలెను. టెండరును అంగీకరించిన తర్వాత 2½% చెల్లించవలెను. అంగీకరింపబడని టెండరుల డిపాజిట్లు ... వాపసు చేయబడును.

చిత్తూరు, 2—8—'62. డి. నరసింహారెడ్డి, ప్రెసిడెంటు.

నోటీసు

చిత్తూరు కో-ఆపరేటివ్ షుగర్స్ లిమిటెడ్, చిత్తూరు.

చిత్తూరు షుగర్ ఫ్యాక్టరీకి నాను 62 నవంబరు నెలనుండి 1963 ఏప్రిల్ నెలాఖరునకు సుమారు లక్షా యాభై వేలటన్నుల చెరకును రోజుకు వెయ్యిటన్నుల ప్రకారము మెంబర్ల పొలములనుండి తోలవలసి యున్నది. చెరకు పొలాముట్టుకు చిత్తూరు తాలూకా గ్రామములనుండి తోలవలసి వచ్చును.

లారీ సొంతదారులు తమరేట్లను ఒక టన్నుకు ఒక మైలుకు యీ క్రింద కనుపరచిన వివరముల ప్రకారము పంపగోరడమైనది.

(1) ఐదుమైళ్ళకుపైన 10 మైళ్ళలోపల.
(2) పదిమైళ్ళకుపైన పదునైదుమైళ్ళ లోపల.
(3) 15 మైళ్ళకుపైన 20 మైళ్ళ లోపల.
(4) 20 మైళ్ళ పైన.

మిగతా వివరములను ఫ్యాక్టరీ ఆఫీసునందు పొందవచ్చును.

ప్రెసిడెంటు.

ఏజెంట్లు కావలెను

ఆకర్షణీయమైన డిజైనులలో మా ఆఫ్‌సెట్ క్యాలండర్లకు ఆర్డర్లు బుక్ చేయుటకు ఏజంట్లు కావలెను. మంచి కమీషను. వివరాలకు వ్రాయండి:

AJANTA ART CALENDAR MFG. CO
Post Box No. 255, MADRAS-1

క్రమపద్ధతిపై మా ఆకర్షణీయమైన కేలండర్లకు—డైరీలకు ఆర్డర్లు సేకరించుటకు ఏజెంట్లు కావలెను.

DIPTI PRINTING CO.,
66, College Street, Calcutta-12.

ఏజెంట్లు కావలెను

మా ఫోటో ఆఫ్‌సెట్ 1963 క్యాలెండరకు ఆర్డర్లు బుక్‌చేయుటకు ఏజంట్లు కావలెను. మంచి షరతులు.

Shree Aruna Off-Set Printers,
217, South Masi St., Madurai-1.

ఉబ్బసం మందు

రిజిస్టర్డు చిత్రకూట కొండ మూలిక 15—8—62 పూర్ణిమనాడు పాల పాయసం (క్షీరం)తో తీసికుంటే ఉబ్బసం, రొమ్మునొప్పి, దగ్గు, ఊపిరాడక పోవటం మొదలైనవి నివారణమగును. జాబులు ఇంగ్లీషులో వ్రాయండి.

Manager, Shri Mahatma Naga Baba,
Ayurvedashram P.O. Chitrakot, U.P.

10



పది సంవత్సరాల క్రితం చేనేత పరిశ్రమ అత్యంత క్లిష్టపరిస్థితిని ఎదుర్కొనవలసి వచ్చింది. చేనేత వస్త్రాల విలువలు నానాటికి పెరిగిపోయాయి. అమ్మకం తగ్గిపోయింది. ఉత్పత్తిని అపుచేయవలసి వచ్చింది. వేలకొలది చేనేత పనివారు నిరుద్యోగులై పోయే ప్రమాదం ఎదురైంది.

అలాంటి సమయంలో వారికి చేయూత కావలసి వచ్చింది.

సంవత్సరాల సేవ

అఖిల భారత చేనేత సంస్థ 1952లో స్థాపింపబడింది. అప్పటి నుంచి ఈ పరిశ్రమ ఎదుర్కొనిన క్లిష్ట పరిస్థితులను తొలగించి, అది చక్కని మార్గములో పురోగమించటానికి ఈ సంస్థ అనేక చర్యలను తీసుకొన్నది. మూడవ పంచవర్షప్రణాళిక లక్ష్యం 2,800 మిలియను గజాల చేనేత వస్త్రాలను ఉత్పత్తి చేయడం. 1952లో ఉత్పత్తి అయిన 1100 మిలియను గజాలతోను, 1960లో ఉత్పత్తి అయిన 1900 మిలియను గజాలతోను పోల్చిచూస్తే ఈ లక్ష్యం పెద్దదే. మనకు అత్యంత ప్రధానమైన ఈ కుటీర పరిశ్రమ ఈ లక్ష్యసాధనకు పురోగమించుతూంది.

అఖిల భారత చేనేత సంస్థ

చేయూతగా బృహత్తరమైన మన కుటీర పరిశ్రమకు తోడ్పడుతూంది

DA 62/281

IN THIS TRANSISTOR AGE THE NAME IS BUSH





manufactured by
MULCHANDANI ELECTRICAL & RADIO INDUSTRIES LIMITED,
Sukh Sagar Sandhurst Bridge, Bombay 7
A COMPANY IN ASSOCIATION WITH THE RANK ORGANISATION LIMITED.



బెంగుళూరు పౌరసన్మానంలో ప్రసంగిస్తున్న రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్



రాష్ట్రపతి డా॥ రాధాకృష్ణన్‌కు బెంగుళూరు విమానాశ్రయంలో స్వాగతం: మేయర్ కృష్ణయ్యర్ ముఖ్య మంత్రి నిజలింగప్ప డా॥ రాధాకృష్ణన్, గవర్నర్ శ్రీ జయచామరాజ వడయార్, ప్రధాన కార్యదర్శి

మతకలహాలు జరిగే ప్రాంతాల్లో శాంతిసంఘాలు

జాతీయైక్యతా సాధనకు భద్రతా ఉద్యోగుల సూచన

ఢిల్లీ, ఆగస్టు 3—

మత కలహాలు సంభవించే అవకాశాలు ఉన్న ప్రాంతాలలో 'శాంతి సంఘాల'ను లేక 'జాతీయైక్యతా సంఘా'లను నియమించాలని శాంతిభద్రతల శాఖోద్యోగులు సూచించారు.

మత తత్వంపై జాతీయ సమైక్యతా సంఘం (అశోక్ మెహతా సంఘం) నిన్న తిరిగి సమావేశమైనది. వివిధ రాష్ట్రాల కార్యదర్శులు, శాంతి భద్రతల ఉద్యోగులు హాజరయ్యారు.

మత విద్వేషాలు ప్రజ్వరిల్లడానికి మూల కారణాలను గురించి సంఘం చర్చించినది. లోక్‌సభలో స్వతంత్రపార్టీ వర్గ నాయకుడు శ్రీ పి. కె. దేవ్‌ను సంఘం ప్రత్యేకంగా ఆహ్వానించినది. మతపక్ష సూచనను శ్రీ దేవ్ బలపరిచారు.

రాష్ట్ర భద్రతా ఉద్యోగులతో సభ్యుల చర్చా సమయంలో జబ్బల్‌పూర్ మత కలహాల ప్రస్తావన వచ్చినది. జబ్బల్‌పూర్‌లో మతకలహాల నివారణకు తీసుకోవలసిన చర్యలను జిల్లా మేజిస్ట్రేట్ మధ్యప్రదేశ్ ప్రభుత్వ కార్యదర్శి వివరించారు.

స్వాతంత్ర్య సిద్ధి అనంతరం దేశంలో మత కలహాలు క్రమేణ తగ్గుముఖం పట్టాయని అందరు కార్యదర్శులూ అంగీకరించారు. తమ రాష్ట్రాలలో శాంతి భద్రతలకు ఉపాయాలను వెల్లడి చేశారు.

ఈ మత తత్వాలు చివరకు ప్రాచీనుల ఆధునికుల మధ్య దృష్టి భేదంగా రూపొందినదని సంఘాధ్యక్షుడు శ్రీ అశోకమెహతా ప్రకటించినట్లు తెలుస్తున్నది.

యూరోప్ విపణికి మొరార్జీ సందేశం

వ్యాపారానికి చెందిన హామీల విషయమై

బ్రస్సెల్స్, ఆగస్టు 2—నేడు యూరప్ సమష్టి విపణికి చెందిన ఆరుదేశాల మంత్రుల సమావేశం కావడానికి కొంచెం ముందుగా, సమష్టి విపణి వ్యవహారాల భారత రాయబారి శ్రీ కె. బి. లాల్ సమష్టి విపణి సమావేశం అధ్యక్షుడైన లగ్జెంబర్గ్ విదేశాంగ మంత్రి శ్రీ యూజీన్ స్కాస్‌ను కలుసుకొని భారత ఆర్థిక మంత్రి శ్రీ మొరార్జీదేశాయ్ పంపిన ఒక సందేశాన్ని వారికి అందజేశారు.

బ్రిటన్ యూరోప్ సమష్టి విపణిలో చేరితే, భారత పాకిస్తాన్ సింహళ దేశాల వ్యాపారాల విషయంలో ఏర్పడే సమస్యల పరిష్కారాన్ని గురించి [illegible] చేసిన ప్రతిపాదనలు; అంతకుపూర్వం భారత ఆర్థిక మంత్రి శ్రీ మొరార్జీదేశాయ్ తమ యూరప్ పర్యటన సందర్భంలో ఈ ఏడు దేశాల మంత్రులతోనూ ఉన్నతాధికారులతోనూ కలుసుకొని జరిపిన చర్చలకు అనుగుణంగా లేవని తెలియజేయడమే ఈ సందేశంలోని సారాంశమని శ్రీ లాల్ రాయిటర్ వార్తాసంస్థ విలేఖరికి తెలియజేశారు.

పిడుగుపడి 10మంది మృతి

9 మందికి గాయాలు

నైరోబి, ఆగస్టు 2—ఇక్కడ ఒక శ్వేత జాతీయుని పొలంలో, గాలి వాన కురుస్తున్న సమయంలో పనిచేస్తూ ఉండిన 19 మంది ఆఫ్రికా జాతీయులలో 10 మంది పిడుగుపాటు వల్ల మరణించారనీ, మిగిలినవారు గాయపడ్డారనీ, అందులో నలుగురి పరిస్థితి ప్రమాదకరంగా ఉన్నదనీ తెలుస్తోంది.

మరణించిన వారిలో ఒక యువతి కూడ ఉన్నదని తెలుస్తోంది.

అంతర్జాతీయ ద్రవ్యనిధినుంచి 2½కోట్లడాలర్లు

ఢిల్లీ, ఆగస్టు 2—అంతర్జాతీయ ద్రవ్యనిధినుంచి కిందటినెల భారతదేశం 250 లక్షల డాలర్ల ధనం తీసుకున్నట్లు అధికారపూర్వకంగా తెలిసింది.

బాలల సంక్షేమానికి ప్రారంభ పథకాలు

రాష్ట్రానికొక బ్లాకులో అమలు: రూ. 16620 వేలు కేటాయింపు

ఢిల్లీ, ఆగస్టు 3—

రూ. 16620 వేల వ్యయంతో ప్రతి రాష్ట్రంలోని ఒక బ్లాకులోనూ బాలల సంక్షేమ సంరక్షణకై సర్వ సమగ్రమైన ప్రారంభ పథకాలను అమలు జరపాలని నిశ్చయించారు.

16 ఏళ్ల వయస్సు వరకూ బాలల సంక్షేమానికి ఈ కార్యక్రమాల క్రింద హామీ ఇస్తారు.

సమాజాభివృద్ధి—పంచాయతీరాజ్, సహకార శాఖల ఆధ్వర్యాన నిన్న ఇక్కడ అభివృద్ధి కమీషనర్ల సమావేశమై పై నిర్ణయానికి వచ్చారు. కొన్ని పథకాలకు 1962 అక్టోబరు 2 (గాంధి జయంతి)న ప్రారంభోత్సవం చేయాలని నిశ్చయించారు. సమావేశంలో శ్రీమతి ఇందిరాగాంధి, సమాజాభివృద్ధి శాఖ ఉప మంత్రి శ్రీ బి. ఎస్. మూర్తి ఉపన్యసించారు.

ఈ సంక్షేమ కార్యక్రమాల క్రింద మాతా శిశు సంక్షేమం, ఉచిత మధ్యాహ్న భోజనం, విద్య, వైద్యం, మానసిక ఆరోగ్యం, క్రీడలు, అభిమాన వినోదాలు, స్కౌటింగ్, నృత్యం, నటన, సంగీతం మొదలయిన విషయాలలో బాలల శ్రేయస్సును కాపాడుతారు. బాలల మానసిక తత్వాలనుబట్టి వారి పురోభివృద్ధికి సలహాలు ఇచ్చే నిపుణులను నియమిస్తారు.

ఈ పథకాల అమలుకు రాష్ట్రస్థాయిన విద్య, ఆరోగ్యం, సంఘ సంక్షేమం, ప్రణాళికలు, సంఘ కార్మిక సంక్షేమం, పారిశ్రామిక శాఖలు సహకరిస్తాయి.

భారతీయ శిశు సంక్షేమ మండలి అధ్యక్షురాలు మాట్లాడుతూ బాలల సంక్షేమ ఆవశ్యకతను వివరించి ఈ ప్రారంభ పథకాలు సత్ఫలవంత మవుతాయనే ఆశాభావం వెలిబుచ్చారు.

శ్రీ బి. ఎస్. మూర్తి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో బాలల సంక్షేమానికి ప్రత్యేకశ్రద్ధ తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

విద్యాశాఖ ఉపమంత్రి శ్రీమతి సౌందర్యం రామచంద్రన్ మాట్లాడుతూ దేశ భవిష్యత్ కార్య కలాపాలకు నిజమైన లేబరేటరీలు ఈ బాలల సంక్షేమ పథకాలేనని అన్నారు.

Printed and Published by S. V. Swamy B A on behalf of Andhra Prabha Limited and Printed at Andhra Prabha Press and published at Chittoor Editor Neelamraju Venkataseshaiah.

ఐర్లండు అధ్యక్షునికి దృష్టి మందగింపు

భారతదేశ పర్యటన సాధ్యంకాక పోవచ్చుట

డబ్లిన్, ఆగస్టు 3— భారతదేశం వెళ్లి పాత మిత్రుడు ప్రధాని నెహ్రూను చూడాలని ఉన్నప్పటికీ దృష్టి మందగించడం వల్ల ఈ ప్రయాణం సాధ్యం కాకపోవచ్చని ఐర్లండు అధ్యక్షుడు శ్రీ డివాలెరా (వయస్సు 80) అనుమానం వెలిబుచ్చారు.

ఐర్లండు భారత రాయబారి శ్రీ ఎం. సి. చాగ్లా అధ్యక్షుని నిన్న కలుసుకొని భారతదేశ ఆహ్వానాన్ని అందజేయగా వారు ఈ అనుమానం వెలిబుచ్చారు.

ప్రస్తుత రాజకీయ సమస్యలను గురించి అధ్యక్షునితో చర్చించ లేదని శ్రీ చాగ్లా పత్రికా ప్రతినిధులకు తెలిపారు.

పంజాబ్ ధాన్యపు వ్యాపారుల సమ్మె

వ్యవసాయమంత్రి ఆశ్చర్యం -కొనసాగింపుకు నిర్ణయం

జలంధర్, ఆగస్టు 2—నిజమైన కారణం ఏదీ లేకుండా ధాన్యపు వ్యాపారులు సమ్మె చేయాలని నిశ్చయించినందుకు పంజాబ్ వ్యవసాయ మంత్రి మాస్టర్ గురుభచ్‌సింగ్ ఆశ్చర్యం ప్రకటించారు.

వ్యాపారులు ముందుగా విజ్ఞాపన పత్రంకాని హర్తాల్ సంకల్ప పత్రం కాని అందచేయలేదని మంత్రి పత్రికా ప్రతినిధులతో చెప్పారు. ఏమైనా ఇబ్బందులు ఉంటే సంప్రదింపుల ద్వారా పరిష్కరించుకోవచ్చునని కూడా అన్నారు.

పంజాబ్ వ్యవసాయ పంటల విక్రయ చట్టం క్రింద రూపొందించిన నిబంధనలు హాని కలిగించవని వ్యాపారుల శ్రేయస్సుకు నష్ట దాయకం కాదని వివరించారు.

బుధవారం ఉదయం వ్యాపారుల ప్రతినిధివర్గం లూడియానాలో తనకు ఒక విజ్ఞాపన పత్రం అందజేసినట్లు చెప్పారు.

రాష్ట్రం మొత్తంమీద 126 ధాన్యపు వ్యాపార కేంద్రాలు ఉండగా సోమవారం నుండి 100కి పైగా ధాన్యపు వ్యాపార కేంద్రాలలో హర్తాల్ జరుగుతున్నట్లు రాష్ట్ర ఆహార ధాన్యాల వ్యాపారుల సంఘ అధ్యక్షుడు శ్రీ రాంశరణదాస్ చెప్పారు.

27 కేంద్రాలలో మాత్రం సమ్మె సాగుతున్నట్లు వ్యవసాయమంత్రి మంగళవారం నాడు చెప్పారు.

న్యాయమైన కోర్కెను అంగీకరిస్తామని వ్యవసాయ మంత్రి హామీ యిచ్చినప్పటికీ సమ్మె కొనసాగించాలని వ్యాపారుల సంఘం నిన్న నిశ్చయించినట్లు లూడియానా వార్త.

బుక్కపట్నంలో ఆరోగ్య కేంద్రం అక్కరలేదా?

విరాళం ఇచ్చిన ఆసామి ఆవేదన

బుక్కపట్నం, ఆగస్టు 3— శ్రీ చిలమకూరి సంజీవ్ ఇట్లా వ్రాస్తున్నారు:— కొత్తచెరువు పంచాయితీ బుక్కపట్టణంలో ఆరోగ్య కేంద్రాన్ని స్థాపించటానికి సమితి మార్చి 19న చేసిన తీర్మానం ప్రకారం గుడుపులోగా రు.10 వేలకూ చెక్కు వ్రాసి సమితికి ఇచ్చినాను. చెక్కును సమితివారు స్వీకరించినారు. రెండు ఎకరాల భూమి నిమిత్తం ధనాన్ని సిద్ధంచేసి ఉంచాను. ప్రస్తుతం లోకల్ ఫండ్ వైద్యాలయం ఉన్న స్థలానికి, కలెక్టరు ధర నిర్ణయం చేసిన వెంటనే, ఆ పైకాన్ని చెల్లించుకొంటాను. ఈ విధంగా, ఆరోగ్య కేంద్రాన్ని కట్టటానికి, సమితి నిబంధనల ప్రకారం అన్ని పనులూ చేసినాను. అయితే ఇంత వరకూ సమితి వారు ఏర్పాట్లు ఏవీ చేయలేదు. పైగా నేను ఇచ్చిన చెక్కును తమ వద్దనే ఉంచుకొని, జమ కట్టకుండానే, నాకు నావను పంపుతూ, కొత్త చెక్కును ఇవ్వమన్నారు. దీనిని బట్టి చూడగా సమితివారు మా ఫిర్యాదుకు న్యాయంగా ఏ సహాయమూ చేస్తారనే నమ్మకం కలగటంలేదు. ఈ విషయమై పై అధికారులకు కూడా తెలియజేసుకొనటమైనది. ఎవ్వరూ ఇంతవరకూ ఏమీ చెప్పలేదు. అందువలన చివరకు మీ పత్రిక ద్వారా తెలియజేసుకుంటున్నాను. దీనిని చూసి అయినా ప్రభుత్వం వారు బుక్కపట్టణంలో ఆరోగ్య కేంద్ర స్థాపనకు పూను కొంటారని ఆశిస్తున్నాను.

భారతీయ నాట్యకళామండలి (మదరాసు) వారిచే
చంద్రగుప్త
అను నాటకమును 4-8-62 తేది శనివారం రాత్రి 9.15 గంటలకు అనంతపురం లలితకళా పరిషత్ ఆవరణలో ప్రదర్శింపబడును.
దూళిపాళ, అళ్ళ రామలింగయ్య, వంగర, పాదిరి M. S. R. శాస్త్రి, నారాయణరావు, శ్రీమతి తిలకం, కల్యాణి, కుమారి రాధారాణి నటించెదరు.
టిక్కెట్లు:— రు. 10/—, 5/—, 2/—, 1/—
చూచి ఆనందించండి!

అరవింద్ షీట్ మెటల్ మెషినులు



అన్ని సైజులలో స్టాకువద్ద దొరకును.
హసంభాయ్ జేతా
షో రూము
118, మెడోస్ స్ట్రీటు, ఫోర్టు, బొంబాయి-1

రేడియో సర్వీసింగ్
ఎలెక్ట్రికల్ వైర్‌మెన్ కోర్సులు
ఎస్. ఎస్. ఎల్. సి. చదివినవారికి 4 వ ఫారం పాస్ అయినవారికి, రేడియో సర్వీసింగ్, ఎలెక్ట్రికల్ వైర్‌మెన్స్ కోర్సులు అనుభవశాలురైన ఇంజనీర్లచే నడుపబడుచున్నవి. కోర్సు పరిమితి పదినెలలుమాత్రం. ఫీజు అతిస్వల్పం. సిటి అండ్ గిల్డ్స్ లండన్ పరీక్షలకు, ఆం. ప్ర. గవర్నమెంటు పరీక్షలకు తర్ఫీదు చేయబడుదురు. ఈ పరీక్షలు పాస్ అయినవారు ఆల్ ఇండియా రేడియో, ఎలెక్ట్రిసిటి డిపార్టుమెంట్లలోను, ఇతర సంస్థలలోను మంచి ఉద్యోగములు సంపాదించగలరు. ప్రాస్పెక్టసు అప్లికేషన్ ఫారంకు 25 న. పై. లు పంపండి.
ఎస్. టి. జ్ఞానప్రకాశం, ఎం. ఇ., ఎ. ఎం. ఐ. ఇ. ప్రిన్సిపాల్
పర్కార్స్ పాలిటెక్నిక్, మచిలీపట్టణం.

దిగ్విజయమైన 2 వ వారం
శ్రీనివాస మహల్ - విజయవాడ
నేడే ప్రారంభం మ్యాట్నీతో
విజయ టాకీసు - రాజమండ్రి
దారాసింగ్ నటించిన
సంతోష్ ప్రొడక్షన్సువారి
కింగ్ కాంగ్

దర్శకత్వం: బాబూభాయి మిస్త్రీ
మ్యూజిక్: చిత్రగుప్త
మరియు కింగ్‌కాంగ్, కుంకుం, చంద్రశేఖర్.
—పూర్ణా ప్రొడక్షన్స్ విడుదల
Variety

జలుబు మరియు గొంతు నొప్పి నుంచి పూర్తిగా విముక్తి పొందండి
గొంతు నొప్పిగాని, హఠాత్తుగా జలుబుకాని వస్తే, 'ఆస్ప్రో' వేసుకొని తక్షణం ఉపశమనం పొందండి. మీకు గొంతునొప్పిగావుంటే 'ఆస్ప్రో' కరిగిన వెచ్చని నీళ్లతో పుక్కిలించండి. ప్రపంచంలో లక్షలాది మందికి కుటుంబ ఔషధమైన 'ఆస్ప్రో' మీ శరీరంలో బాధిత భాగాల మీద నేరుగా పని చేసి, తప్పకుండా ఉపశమనం కలిగిస్తుంది. ఇంటిల్లిపాదికోసమూ 'ఆస్ప్రో'ను దగ్గిర వుంచుకోండి.
'ఆస్ప్రో'
ఇంటిల్లపాదికీ

"ఆస్ప్రో" పనిచేసే విధం చూడండి



రోజా, తీరాండుగుల పేరుచేసిన పట్టీ కావాలని అడగండి.
'ఆస్ప్రో' తీసుకోండి
తిరిగి నిజముగా స్వస్థత పొందండి
నికొలాస్‌వారి N తయారు నాణ్యతకు మరియు శుద్ధతకు మీకు గ్యారంటీ కండి

Regd No A 4
ANDHRA PRABHA, CHITTOOR.
సంపుటి : 25 — సంచిక 214
10 పేజీలు వెల 13 నయాపైసలు
చిత్తూరు : ఆదివారం
5-8-1962

THE LARGEST CIRCULATED TELUGU DAILY ★ ★

ఆంధ్రప్రభ

ఎడిటర్: నీలంరాజు వెంకట శేషయ్య

SIMULTANEOUSLY PUBLISHED FROM CHITTOOR & VIJAYAWADA

తూర్పు బెంగాల్ నుంచి 11,750 మంది శరణార్థులు

కలకత్తా, ఆగస్టు 4— తూర్పు పాకిస్తాన్‌నుంచి మార్చి తర్వాత 11,750 మంది శరణార్థులు వచ్చినారనీ, వీరిలో ఆరుగురికి తుపాకి దెబ్బలుకూడా తగిలి ఉన్నాయనీ శాసనసభలో మంత్రి శ్రీమతి ఆభామైతీ చెప్పారు. 1000 మంది సంతాల్ శరణార్థులను దండకారణ్యానికి పంపించామని గూడా చెప్పారు.

2 వ పంట పండని ప్రథమశ్రేణి భూములకు అదనపుశిస్తు మాఫీ

నీరులేని చెరువు ఆయకట్టుపై కూడా

రామచంద్రారెడ్డి హామీ: బడ్జెట్టు సమావేశం వాయిదా

(ఆంధ్రప్రభ ప్రతినిధి) హైదరాబాద్, ఆగస్టు 4—

ఇరుగారు భూముల్లో ఒకవేళ రెండవ పంట పండని పట్ల అదనపు భూమి శిస్తు చెల్లించవలసిన ఆవసరం లేదనీ, సంవత్సరం పొడవునా నీరురాని చెరువుల ఆయకట్టు భూములపై శిస్తు మినహాయింపులు కూడా మంజూరు చేస్తామనీ రెవిన్యూమంత్రి శ్రీ నూకల రామచంద్రారెడ్డి శాసన సభలో హామీ యిచ్చారు.

అదనపు భూమి శిస్తు శాసనంలోని 4 వ సెక్షన్‌పై జరిగిన చర్చకు సమాధానం చెబుతూ మంత్రి శ్రీ రామచంద్రారెడ్డి ఈ క్రింది విధంగా అన్నారు:—చాలవరకూ ఇరిగేషన్ భూములను ప్రథమశ్రేణి జాబితాలో చేర్పించినందున చాల ఇబ్బందిగా వున్నదనీ, ఇదేవిధంగా జలాశయాల వర్గీకరణ కూడా జరిగి వున్నందున పై జలాశయాల ఆయకట్టు భూములపై రైతులు హెచ్చుగా పన్నులు చెల్లించవలసి వస్తున్నదనీ ప్రతిపక్షాలు చేస్తున్న వాదనలు సరికావు. ఒకవేళ ఏదేని జలాశయంలో [illegible] సంవత్సరం పొడవునా నీరు రాకుండాపోయినట్లు జలాశయ ఆయకట్టుపై శిస్తు పూర్తిగా మినహాయించటం జరుగుతుంది. ఈ జలాశయాల వర్గీకరణను గురించి కాంగ్రెసు సభ్యులు కూడా చాల ఆదుర్దా చేస్తున్నారు. (ప్రతి [illegible] గు తమ నియోజకవర్గంలోని జలాశయా

(మిగతా 2 వ పేజీలో)

శ్రీ నెహ్రూకు డాక్టర్ ఇవాన్స్‌చే వైద్యపరీక్ష

ఢిల్లీ, ఆగస్టు 4— ప్రధాని నెహ్రూ ఈసారి లండన్‌కు వెళ్ళినప్పుడు ఎలిజబెత్ రాణి [illegible] వైద్య సలహాదారులలో ఒకరైన ఇవాన్స్ [illegible] చేత వైద్య పరీక్ష చేయించుకుంటారని తెలుస్తున్నది. ప్రస్తుత: శ్రీ నెహ్రూకు తీవ్రమైన జబ్బు ఏమీ లేదని ఇంతకుముందు వారిని పరీక్షించిన వైద్య ప్రవీణులు స్పష్టంగా చెప్పారు.

స్వర్గీయ డాక్టర్ బి. సి. రాయ్ ఇంతకు ముందు శ్రీ నెహ్రూ దేహపరిస్థితిని పరీక్షించి [illegible] డాక్టర్ ఇవాన్స్ పంపించి, సలహా [illegible] తెలుస్తున్నది. డాక్టర్ రాయ్ అభిప్రాయంతో ఏకీభవిస్తూ, తాను కూడా శ్రీ నెహ్రూను ఒకసారి పరీక్షించి, సలహాలు ఇవ్వగలనని డాక్టర్ ఇవాన్స్ తెలియ జేశారట.

లోక్‌సభలో ప్రతిపక్షం

రూపొందించడానికి కృషి

ఢిల్లీ, ఆగస్టు 4—స్వతంత్రపార్టీ, జనసంఘం సభ్యులతోనూ, కొందరు స్వతంత్ర సభ్యులతోనూ కలిసి లోక్‌సభలో ఒక ప్రతిపక్షాన్ని రూపొందించడానికి కృషి జరుగుతున్నది.

ప్రతిపక్షంగా గుర్తింపు పొందాలంటే కనీసం 10 వంతుమంది పార్టీలో ఉండాలి. ఇప్పుడు లోక్‌సభలో ప్రతిపక్షం అంటూ ఒకటి లేదు. ఉన్నవన్నీ వర్గాలే. వీటిలో అన్నిటికంటె పెద్ద వర్గం కమ్యూనిస్టుపార్టీది. వీరిసంఖ్య 33.

ఈ ప్రతిపక్షాన్ని రూపొందించాలని సంకల్పించిన వారిలో ముఖ్యుడు హిందూమహాసభ సభ్యుడు శ్రీ బిషన్‌చంద్రసేట్. వారు తమ సంకల్పాన్ని తెలియజేస్తూ సుమారు 50 మంది ప్రతిపక్ష సభ్యులకు లేఖలు వ్రాశారు. వారందరూ అంగీకరిస్తారని ఆశిస్తున్నారు.

ప్రతిపక్షాల ముఖ్య సభ్యులు కొందరు వచ్చేవారం సమావేశమై ఈ విషయాన్ని గురించి చర్చించగలరని తెలుస్తున్నది.

లోక్‌సభలోని ప్రతిపక్షాలలో కమ్యూనిస్టులది పైచేయి కావడం విచారించ తగ్గ విషయమనీ, కమ్యూనిస్టు సిద్ధాంతాలు శ్రీ నెహ్రూ బలపరుస్తూ ఉండటమే దీనికి కారణమనీ శ్రీ సేట్ తన లేఖలో పేర్కొన్నారు.

మద్రాసుకు రాష్ట్రపతి ఆగమనం

మద్రాసు, ఆగస్టు 4—రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ నేటి మధ్యాహ్నం 12 గంటలకు బెంగుళూరు నుంచి ఇక్కడకు ప్రత్యేక విమానంలో చేరారు.

గవర్నర్ శ్రీ విష్ణురామ్ మేధీ ముఖ్యమంత్రి శ్రీ కామరాజ్ నాడార్, రాష్ట్ర మంత్రులు శ్రీయుతులు భక్తవత్సలం, ఆర్. వెంకటరామన్, శ్రీమతి జ్యోతి వెంకటాచలం, మద్రాసు ప్రధాన న్యాయమూర్తి శ్రీ రామచంద్రఅయ్యర్ విమానాశ్రయంలో రాష్ట్రపతికి స్వాగత మిచ్చారు.

విమానాశ్రయంనుంచి డాక్టర్ రాధాకృష్ణన్ గవర్నర్‌తో కలిసి మైలాపూర్‌లో ఎడ్వర్డ్ ఇలియట్స్ రోడ్డులోగల తన నివాసానికి కారులో వెళ్ళారు.

పంజాబు వర్తకుల హర్తాళ్ ముగింపు

చండీఘర్, ఆగస్టు 4—పంజాబు ఆహార ధాన్యాల వర్తకులు 35 రోజులుగా జరుపుతున్న హర్తాళ్‌ను నేటితో ఆపివేశారు. నిబంధనల అతిక్రమణ నేరానికి చర్య ఏదీ తీసుకోరని మంత్రి హామీ ఇచ్చారు.

మొజాంబిక్‌లో పోర్చుగల్ ఉద్యోగుల పైశాచికాలు

బాలలచేతగూడా వెట్టిచాకిరి చేయించి చంపుకుతిన్న సంఘటనలు

బొంబాయి, ఆగస్టు 4—గోవాపైన భారత దేశం చర్యతీసుకొన్న తర్వాత మొజాంబిక్‌లోని భారతీయులనందరినీ పోర్చుగల్‌వారు నిర్బంధించి, వెట్టి చాకిరీ చేయించుకున్నారనీ, నానా యాతనలూ పెట్టటం వల్ల, ఆబాధలు పడలేక ఐదుగురు పిల్లలూ, ఒక మధ్యవయస్కుడూ మరణించారని భారతదేశానికి తిరిగివచ్చిన కుమారి కుసుమలతాప్రాగ్‌జీ చెప్పారు.

కుమారి ప్రాగ్‌జీ (21 ఏళ్ళు) కూడా నిర్బంధంలో ఉన్నది. విడుదలపొంది స్వదేశానికి తిరిగివచ్చినది. ఆమె ఇట్లా చెప్పింది:— ఒక గదిలో పదిమందిని వేసి కుక్కారు. వారిచేత నాలుగు నెలలు వానాచాకిరీలు చేయించారు. మధ్య మధ్య వారిని పడవేసి చితక కొట్టారు. వారిచేత రాతిబండలు దూలాలు మోయించారు. వారి చుట్టపక్కాలను చూడనివ్వలేదు. ఒకతల్లి ఇట్లా గడుపుతూ ఉండగా ఆమెబిడ్డ మరణించింది. ఆ బిడ్డ అంత్య క్రియలకు ఆమెను హాజరుకానీయ లేదు. దుస్తులను నెలరోజులుపోయినా మార్చుకోనీయలేదు. ఎండలోనూ, కాళ్ళుతల కాలుతుండగా ఇసుకలో నిలబడి, భోజనంచేయవలసి వచ్చింది. పిల్లల వద్దనుంచి చివరకు బంతులను కూడా లాగివేసుకున్నారు. ఇదేమి అన్యాయం అన్నవారికి రెండు నెలలు నిర్బంధం విధించారు.

భారతీయులనందరినీ ఇట్లా నిర్బంధంగా చాకిరీ చేయడానికి పంపి, వారి దుకాణాలను ఇళ్లనూ పూర్తిగా దోచివేశారు. హిందూ [illegible] లోని ఒక హిందూదేవాలయాన్ని మూ [illegible] పూజారిని అరెస్టు చేశారు. అక్కడ భా [illegible] శాలను మూసివేశారు. విలువైన [illegible] ఏ భారతీయునివద్దా లేకుండా చేశారు. [illegible] చేయించుకుని, వానానికి పది పిల్లలను [illegible] వారు.

మే 11వ భారతీయులను కొందరి దలచేసి, 9 రోజుల్లో అందరూ మొజాంబిక్ వదలి పోవాలని శాసించారు. ఇళ్లనుంచి వెళ్లగొట్టారు. పోయినెహ్రూను [illegible] కొండి అన్నారు. తమ వస్తువులుగానీ గానీ ఏవీపోలేదని, తాము ఇచ్ఛికంగా మొజాంబిక్ విడిచిపోతున్నామనీ వ్రాయించుకుని, కాపలాతో అందరినీ ఓడ కెక్కించారు.

ప్రస్తుతం 12 కుటుంబాలకు చెందిన మంది భారతదేశానికి తిరిగివచ్చారు.

అనేకులు 35 ఏళ్ళుగా భారతదేశాన్ని చూచి ఎరుగరు. మొజాంబిక్‌నే స్వస్థలంగా ఎంచుకొని జీవిస్తున్నారు. వీరిలో చాలామందికి పోర్చుగీసు భాషతప్ప వేరే ఏభాషా రాదు.

ఇంకా 30 వేల మంది భారతీయులు మొజాంబిక్‌లో ఉన్నారు. వీరిలో అనేకులు భారతదేశంలో ఎవ్వరినీ ఎరుగరు.

ఇప్పుడు వచ్చినవారిలో ఒక కుటుంబంలో ఇద్దరు పిల్లలు వెంటరానేలేకపోయారు.

'చైనా టుడే'

కమ్యూనిస్టు ముద్రణాలయంలో ఇక అచ్చువేయరట

ఢిల్లీ, ఆగస్టు 4—ఢిల్లీలో చైనా రాయబార కార్యాలయం ప్రకటించే "చైనాటుడే" అన్న మాస పత్రికను ఇకమీదట భారతీయ కమ్యూనిస్టుపార్టీ "న్యూఏజ్" ముద్రణాలయంలో అచ్చువేయరాదని భారతీయ కమ్యూనిస్టు పార్టీ నిర్ణయించినది.

ఆగస్టు 1959నుండి న్యూఏజ్ ముద్రణాలయంలో "చైనా టుడే" పత్రికను అచ్చువేస్తున్నారు. ఈ పత్రికలో భారత భూభాగాలపై భారత ప్రభుత్వ సార్వభౌమత్వాన్ని శంకిస్తూ భారత జాతీయతకు భంగకరంగా వ్యాసాలు [illegible] టుడే పత్రిక అచ్చువేయటం [illegible]

ఇరికివారి పల్లెలో దొమ్మీ: ముగ్గురిమృతి

14 మందికి గాయాలు: 12 మంది అరెస్టు

అనంతపురం, ఆగస్టు 4—

కదిరి తాలూకా ఇరికివారి పల్లెలో గ్రామ కక్షలు చెలరేగి, పెద్ద దెబ్బలాట జరిగి, ముగ్గురు మరణించారు. 14 మందికి గాయాలు తగిలినాయి. గాయపడిన వారిలో నలుగురిని ఆసుపత్రికి తెచ్చారు. పోలీసులు 12 మందిని అరెస్టు చేశారు. పోలీసు సూపరింటెండెంటు శ్రీ సాల్డానా దర్యాప్తు చేస్తున్నారు. (మ. వి.)

చిత్తూరులో శ్రీసంజీవయ్య కార్యక్రమం

చిత్తూరు, ఆగస్టు 4—కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ దామోదరం సంజీవయ్య ఆగస్టు 6 సోమవారం రాత్రి చిత్తూరుకువచ్చి, లోక్‌సభ నియోజకవర్గంలో అప్పైన మూడు రోజులూ ఉపఎన్నిక సందర్భంగా పర్యటిస్తారు.

7 వ తేదీ నుంచి 8 తేదీ మధ్యాహ్నం వరకూ చిత్తూరు తాలూకాలో పర్యటిస్తారు. 7 సాయంత్రం చిత్తూరులో బహిరంగ సభ. 8 మధ్యాహ్నం పుంగనూరు, మదనపల్లె, 9 ఉదయంపలమనేరు, ఆపైన కుప్పంలలో పర్యటిస్తారు.

'లడఖ్ పరిస్థితి ఇంకా తీవ్రంగానే వుంది'

చైనావైఖరిలో మార్పువస్తేనే చర్చలు సాధ్యం: నెహ్రూప్రకటన

ఢిల్లీ, ఆగస్టు 4—

లడఖ్‌లో పరిస్థితి ఇంకా తీవ్రంగానే వుందనీ, చైనా మళ్ళీ దాడి తలపెట్టినట్లయితే ఎదుర్కొనడానికి సిద్ధంగా వుండవలసిందిగా అక్కడ భారత గస్తీ కేంద్రాలను హెచ్చరించడం జరిగిందనీ ప్రధాని నెహ్రూ నిన్న ఇక్కడ పార్లమెంటు ప్రతిపక్ష సభ్యుల బృందంతో జరిపిన గోష్ఠిలో తెలియజేసినట్లు తెలుస్తున్నది.

భారత—చైనా సరిహద్దు పరిస్థితిని గురించి సమీక్షిస్తూ, వారు ఇటీవల లడఖ్ ప్రాంతంలోని గాల్వాన్ లోయలో జరిగిన సంఘటనలను ప్రస్తావించారు.

పార్లమెంటులోని వివిధ రాజకీయ పక్షాలకు చెందిన సభ్యులు సమావేశానికి హాజరైనారు. కొందరు పార్లమెంటు సభ్యుల కోరికపై ఈ సమావేశం జరిగింది.

ప్రస్తుతం చైనా అనుసరిస్తున్న వైఖరిలో మార్పులేనిదే సరిహద్దు వివాద పరిష్కారానికి చైనాతో సంప్రతింపులు జరిపేది లేదని శ్రీ నెహ్రూ చెప్పినట్లు తెలిసింది.

సరిహద్దుల్లో చైనా పన్నే వ్యూహం ఏమిటో

పఠాన్‌కోట ఎక్స్‌ప్రెస్ ప్రమాదం

కలకత్తా, ఆగస్టు 4—హౌరాకు 346 కిలోమీటర్లదూరాన హజారీబాగ్ రోడ్ స్టేషన్‌వద్ద నిన్న మధ్యాహ్నం 1—30 గంటలకు పఠాన్‌కోట సీల్డా ఎక్స్‌ప్రెస్ ఇంజను మొదటి రెండు పెట్టెలు పట్టాలు తప్పి పడిపోవటంతో నల్గురు రైల్వే ఉద్యోగులతోసహా 21మందికి చిన్నచిన్న గాయాలుమాత్రం తగిలినవట. గాయపడ్డ వారికి స్థానిక ఆస్పత్రిలో వైద్యులు చికిత్స చేశారు.

పఠాన్‌కోట సీల్డా ఎక్స్‌ప్రెస్, హజారీబాగ్ రోడ్ స్టేషన్‌లో చేరుతుండగా లూప్‌లైన్‌లో ఒక రైల్వే ట్రాలీకి ఇంజను ఢీకొని పట్టాలు తప్పిందట. ధనబాద్ డివిజనల్ సూపరింటెండెంటు, ఇతర రైల్వే అధికారులు [illegible]

ప్రొద్దటూరులో మసూచి మూలంగా భారీనష్టం

(ఆంధ్రప్రభ ప్రతినిధి) ప్రొద్దటూరు, ఆగస్టు 4—

ప్రొద్దటూరులో క్రిందటి నెలలో మసూచి వగైరా అంటు వ్యాధులవలన నూరుమంది మరణించినట్లు విదితమవుతున్నది. అధికారులు ఈ విషయాన్ని ధృవపరచటంలేదు గానీ, మా విలేఖరి వసంత పేట, రామేశ్వరం ప్రాంతాలలో ఇళ్లకు వెళ్లి విచారించగా 10 ఏళ్ల లోపు పిల్లలు నూరుమంది అయినా మరణించి ఉంటారని తేలింది. నాలుగు నెలలుగా రామేశ్వరంలో ఈ వ్యాధి వ్యాపిస్తున్నది. అక్కడినుంచి వసంత పేట వ్యాపించింది. అనేక మసూచి, పొంగు, ఆట వగైరా అంటువ్యాధులు వ్యాపించినాయి. ఈ ప్రాంతం చేనేత నివాస ప్రాంతం.

కొత్తగా కమీషనర్ ఆరోగ్య శాఖాధికారిగా శ్రీ బిపిన్ చంద్రకు యమై చెప్పగా, వెంటనే తీసుకుంటామన్నారు. శాఖవారు అందరికీ వేస్తున్నారు.

కోల్గేట్‌తో నోటినించి దుర్వాసన రాకుండా చేసుకోండి
రోజంతా దంతక్షయం రాకుండాకూడా కాపాడుకోండి!



ఎందుకంటె : ఒక్క సారి తోముకొంటేనే కాల్గేట్ డెంటల్ క్రీమ్ నోటిలో దుర్వాసన మరియు దంతక్షయమునకు కారణమైన సూక్ష్మక్రిములను 85% వరకు తొలగించును. కాల్గేట్ 10 మందిలో 7 గురికి నోటి దుర్గంధమును వెంటనే ఆపుతుందని మరియు భోజనము అవగానే కాల్గేట్ పద్ధతిలో పళ్లు తోముకొనుట ద్వారా ఎక్కువ మందికి ఎక్కువ దంతక్షయము అరికట్టబడిందని దంతశాస్త్ర చరిత్రలో పూర్వము ఎన్నడూ తెలియచేయనంతటా శాస్త్ర పరిశోధనా ఫలితముగా నిరూపింపబడినది! ఊరికే నోటిలో నీళ్లు పోసుకొని పుక్కిలించుట చాలదు. భోజనము అయిన వెంటనే క్రమంతప్పకుండా కాల్గేట్‌తో పళ్లు తోముకోండి. దాని చురుకైన నురుగు పళ్ల మధ్య కనపడకుండా ఉండే సందులలోనికి వెళ్లి నోటి దుర్వాసనకు మరియు దంతక్షయమునకు కారణమైన కుళ్లి పోతున్న ఆహారపు తునకలను తీసివేస్తుంది! పిల్లలు కాల్గేట్‌తో పళ్లు తోముకొనుటకు యిష్టపడతారు. ఎందుకంటె దాని సేపు ఉండే దాని పిప్పరమెంటు వంటి రుచి అంటే వారికి ప్రీతి!

మీకు పొడరు కావాలంటే, ఈ శాశ్వత మేలున్నిటిని మీరు కాల్గేట్ టూత్‌పౌడరు ద్వారాపొందగలరు ...ఒక రీతిగా వెంట వస్తుంది!



కాల్గేట్‌తో క్రమం తప్పకుండా పళ్లు తోముకొంటే
✓ నోటి దుర్వాసను పోగొట్టును
✓ దంతక్షయమును నిరోధించును
✓ పళ్లను మెరుస్తూ ఉండేలా ఉంచును

కోరు ఎక్కువ శుభ్రముగా, తాజాగా ఉండుటకు మరియు పళ్లు ఎక్కువ తెల్లగా ఉండుటకు ప్రపంచములో ఏ యితర పళ్ల తోముకొనే క్రీమ్ కన్న కాల్గేట్‌నే ఎక్కువ మంది వాడుతున్నారు.



సినిమా

గైక్ అండ్ కో యాజమాన్యాన వార పత్రికగా ప్రతి శుక్రవారం వెలువడనున్నది. విడిప్రతి 20 నయాపైసలు. గ్లేజుకాగితంపై క్రౌన్ సైజులో ఆకర్షణీయంగా వెలువడుతుంది. ఎడిటర్: మధుమూర్తి. (తొలి సంచిక నుంచి పాఠకుల ప్రశ్నలకు హీరో నాగేశ్వరరావు జవాబు లివ్వటానికి అంగీకరించారు.) పాఠకులు తమ ప్రశ్నలను ఈ దిగువ అడ్రసుకు ఆగస్టు 10 వ తేదీలోగా పంపవచ్చు. ప్రతివారం సినీవిహారం, తెరవెనుక గాథలు, తారల స్కెచ్‌లు ప్రచురింపబడు తుంటాయి.

ఏజెంట్లు తమకు కావలసిన కాపీలకు ఐదు వారాలకు సరిపడసొమ్ము 25% కమీషన్ తగ్గించుకొని పంపినవారికే ఏజెన్సీయివ్వబడును ప్రారంభ సంచిక ఆగస్టు 15 న. వెలువడును.

గైక్ అండ్ కో. (ఫోన్: 24424)
19 బ్రాడ్వేవీథి, మదరాసు—1.

మీ గుండె కాపాడుకోనండి

లబ్-డబ్-నిజమైన
హృదయ స్పందనము

నిలకడలేని నాడి.
మూర్ఛవచ్చేట్లు ఉండడం.
బరువుగా ఉండడం.
ఊపిరి ఆడకపోవడం.
పాలిపోయిన ముఖం.
ఎడమచేయి నొప్పి.
కాళ్ళ వాపు.
గుండె దడ.

మొదలైనవి గుండెజబ్బు లక్షణాలు
మంచి ఆరోగ్యం తిరిగి
పొందటానికి
వీరిని సంప్రదించండి.

కవిరాజ్ పండిత్
దుర్గాదత్తశర్మ
వైద్యవాచస్పతి

NAVRATNA-KALPA PHARMACY
Jullundur City (India).
67

ఎస్కార్ట్స్‌తో
అలవాటు

శుభకృతునామ సంవత్సరం
శ్రావణ శుద్ధ పంచమి
1962 ఆగస్టు 5, ఆదివారం
శుద్ధ పంచమి: రా. 4—9 గం. వరకు
ఉత్తర: ఉ. 8—33 గం. వరకు
వర్జ్యం: 30—5 ఘడియలకుపైగా

ఆంధ్రప్రభ

1962 ఆగస్టు 5, ఆదివారం

'కపట నాటకం'

లడఖ్ ప్రాంతంలో ఇండియా పుచ్చుకొన్న రక్షణ చర్యల ఫలితంగా సుమారు 2500 చదరపు మైళ్ళ భూభాగాన్ని చైనా దురాక్రమణకు గురికాకుండా కాపాడుకున్నామని నిన్న పార్లమెంటు ప్రతిపక్ష నాయకుల సమావేశంలో ప్రధాని నెహ్రూ వెల్లడించడం ముదావహం.

ఆదినుంచీ ఇదేవిధంగా మనం అప్రమత్తతతో మెలగినట్లయితే చైనావారు యీనాడింతగా కళ్ళు తలపైకివచ్చి ఉండవు. సరిహద్దుల రక్షణ విషయంలో మనకట్టి చిక్కులెన్నటికీ తటస్థించి ఉండవు. రాజ్యాంగ వేత్తల మహోద్భావ ప్రకటనలు వేరు. విదేశాలపట్ల వారవలంబించే రాజనీతి వేరు. ఇరుగు పొరుగువారు ఎంతటి మైత్రీ భావాన్ని ప్రకటించినా, దేశరక్షణ పరంగా ఎవరి జాగరూకతతో వారు ఉండితీరాలి. 12000. (అక్షరాలా పన్నెండు వేల) చదరపుమైళ్ళ భారత భూభాగాన్ని చైనావారికి చేజేతులా సమర్పించుకొని మన మీ గుణపాఠాన్ని నేర్చుకొన్నాము. ఇంత మూల్యాన్ని చెల్లించి నేర్చిన యీపాఠాన్ని విస్మరించడం విజ్ఞత కాజాలదు.

[illegible] ప్రాథికంగా పస్మృతమైన సరిహద్దురేఖ ఇప్పుడు క్రొత్తగా నిర్ణయించబడవలసి ఉన్నదనీ మార్షల్ చెన్‌యీ ఆడిన మాటలుకూడా చైనా కపటనాటకానికి ప్రబల నిదర్శనం. భారత సైనికులే చైనా సరిహద్దు స్థావరాల దరిదాపులకు చొచ్చుకు వచ్చారట. తమకు చెందిన ప్రాంతంనుంచి చైనా సేనలు వైదొలగడం అసంభవమట. 65 కోట్ల చైనా ప్రజల అభిమతానికి అది విరుద్ధమట.

అయితే, ఇక ఇరుదేశాల మధ్య సమాధానానికి అవకాశమెక్కడ? భారత విదేశాంగ వ్యవహారశాఖ ప్రతినిధి నేడొక ప్రకటనలో పేర్కొన్నట్లు "తన చేతికి చిక్కిన దేదో తమ అట్టిపెట్టుకొని, మిగిలిన దానికొరకు బేరమాడడమే" చైనా తలంపైన పక్షంలో ఉభయదేశాల మధ్య సామరస్యానికి గానీ, సంప్రతింపులకు గానీ అవకాశమెంతమాత్రం లేదు.

అంగుళం మేరఅయినా భారత భూభాగం చైనా ఆక్రమణకింద లేకుండా చైనీస్ సైనికులు సరిహద్దులనుంచి మొదట వెనుకకు నడవాలి. ఆటుపిమ్మటనే సంప్రదింపుల మాట మాట్లాడాలి. మరొక మార్గం లేదు.

కాదన్న తీర్మానంపై మళ్ళీ చర్చ

ఉ. ప్రదేశ్ సభాపతి పునర్నిర్ణయం

లక్నో, ఆగస్టు 3— బుధవారం ఉత్తర ప్రదేశ్ శాసనసభలో గందరగోళానికి కారణమైన జనసంఘ సభ్యుల తీర్మానాన్ని నిన్న సభవారు చర్చించి తిరస్కరించారు.

తీర్మానానికి వ్యతిరేకంగా 166 వోట్లు, అనుకూలంగా 98 వోట్లు వచ్చినవి.

తీర్మానం సక్రమంగా లేదని బుధవారం నాడు సభాపతి దానిని నిరాకరించారు. ఆ తీర్మానం ప్రతిపాదనకు అడ్డుగా ఉన్న నిబంధనలను సభాపతి నిన్న తాత్కాలికంగా రద్దు చేయడం ద్వారా దానిపై చర్చకు వీలుకలిగించారు. ప్రత్యేక సందర్భంగా తీర్మాన ప్రతిపాదనకు అనుమతి యిస్తున్నట్టు, ప్రజలకు సంబంధించిన ఏ తీర్మానాన్నీ నిరాకరించడం తన ఉద్దేశం కాదని సభాపతి యీ సందర్భంలో పేర్కొన్నారు.

ప్రతి పక్ష నాయకుడు శ్రీ యాదవేంద్ర దూబే తర్వాత ముఖ్యమంత్రి శ్రీ చంద్రభాను గుప్తా మాట్లాడుతూ తీర్మానంపై చర్చను వ్యతిరేకించాలనే ఉద్దేశం ప్రభుత్వానికి లేదని అన్నారు. బుధవారం సభాపతి ఇచ్చిన నిర్ణయాన్ని పునఃపరిశీలన చేయవలసివచ్చినా అభ్యర్థనను గుర్తుకు తెచ్చారు.

ఆ తర్వాత ప్రతిపక్ష నాయకుడు, క్రిందటి రోజు సంఘటన పట్ల విచారం ప్రకటించడం, జనసంఘ సభ్యుడు శ్రీ తాంత్రేశ్వర్ ప్రసాద్‌పై విశేషపుటుత్తర్వును సభాపతి ఉపసంహరించడం జరిగింది.

చర్చకు రెవిన్యూ మంత్రి శ్రీ చరణ్ సింగ్ సమాధాన మిస్తూ రాజకీయ ఉద్దేశంతో ఆ తీర్మానం ప్రవేశపెట్టినట్లు చెప్పారు.

క్షామ ప్రాంతాల్లో ప్రాజెక్టులు నిర్మించటం ప్రధానం

అన్ని ప్రాజెక్టులనూ ఒక దాని వెంట ఇంకొకటి చొప్పున నిర్మిస్తారట

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

హైదరాబాదు, ఆగస్టు 4—రామపాదసాగరం నిర్మాణాన్ని రాష్ట్ర ప్రభుత్వం వదలివేసినదనీ, దానికిమారుగా ఇప్పూరువద్ద ఒక రిజర్వాయర్‌నూ, [illegible] ఒక బరాజ్‌నూ నిర్మించాలని ఉద్దే[illegible] విధానాలు మారకుండా నిర్దిష్టా గట్టి చేయగలరా?

మంత్రి:—మంత్రులు—మారవు.

శ్రీ విశ్వనాథం [illegible]

రామచంద్రారెడ్డి హామీ

(1 వ పేజీ తరువాయి)

అను వర్గీకరించి వాటిలో చేర్చరాదని భావించటం సహజంగానే వుంటుంది. ఈ శాసనంలోని అంశాలలో సెక్షన్ కమిటీ స్థాయిలో హెచ్చుగా రైతులకు రక్షణ కల్పించటం జరిగింది. వ్యవసాయంపై రాబడి రాను రాను సన్నగిల్లుతున్నదని చెప్పడం కేవలం వాదనవాగ్రతమే. విత్తన ఉత్పత్తి కేంద్రాలకు భూమి కావాలన్నపుడు ప్రభుత్వం ఒక ఎకరం కూడా కొనుక్కోలేకున్నది. అదనపు భూమి శిస్తు చాల తక్కువగా వుండాలని ప్రతిపక్షాలు కోరుతున్నవి. ఈ విధమైన కోర్కెలకు ఒక పరిమితి అంటూ లేదు.

రెండవ పంట పండని భూము లన్నింటిపైన అదనపు భూమి శిస్తు మినహాయించటం జరుగుతుంది. ఒకవేళ నీటుంకీ కూడా రైతులు 2 వ పంట పండించని పక్షం అదనపు శిస్తు విధిగా చెల్లించవలసి వుంటుంది. పాత జలాశయాలకు చెందిన భూములపై నీటితీరువు రూ. 3 మాత్రమే వసూలు చేయటం జరుగుతున్నది. నూతన ప్రాజెక్టు ఆయకట్టు భూములపైన నీటితీరువ రూ. 15 వేలకు వసూలు చేస్తున్నాము. ఈవిధంగా నీటి తీరువలో తేడాలు వుండటం సరికాదు.

ఈ నాల్గవ సెక్షన్‌పై ప్రతిపాదించిన 72 సవరణలకు మంత్రి సమాధానం చెప్పిన అనంతరం ఓటింగు జరిగింది. మంత్రి ప్రతిపాదించిన రెండు సవరణలు మినహాయించి మిగత ప్రతిపక్ష సవరణలన్నీ వీగిపోయినవి.

ఈ శాసనంలోని జలాధారాల వర్గీకరణ చాల విచిత్రంగా వున్నదనీ, చిన్న పూడ్చు చెరువు అను పెద్ద ప్రాజెక్టులుగా లెక్కవేయటం జరుగుతున్నదనీ శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు అన్నారు.

వ్యవసాయ సరకుల ధరలు 5 రెట్లు పెరిగిన మాట వాస్తవమేననీ, వ్యవసాయ ఖర్చులు కూడా 20 రెట్లు పెరుగటం గమనించవలసిన విషయమనీ శ్రీ పి. సుందరయ్య అన్నారు.

శాసనసభ నిరవధికంగా వాయిదా

రాష్ట్ర అదనపు భూమిశిస్తు శాసనాన్ని శాసనసభ ఆమోదించింది. ఈ శాసనంపై గత 6 రోజులుగా చర్చలు జరిగినవి. ఈ దినంతో శాసనసభ బడ్జెట్టు సమావేశాలు నిరవధికంగా వాయిదా పడినవి.

బిల్లుపై ఓటింగ్ అనంతరం ప్రతిపక్ష నాయకుడు శ్రీ పి. సుందరయ్య ఉపన్యసిస్తూ ఈ క్రిందివిధంగా అన్నారు: అధికార పక్షానికి సభలో అధిక సంఖ్యాబలం వున్నందున ఏలాంటి శాసనాన్ని అయినా ఆమోదించవచ్చుననీ ప్రజా సంక్షేమం దృష్ట్యా అవసరమైన సూచనలను ప్రతిపక్షాలు పలు పర్యాయములు సభకు తెలియజేయుటం తప్ప వేరే చేయగలిగిం దేమీలేదు. ప్రజలపై పన్నుల భారం తక్కువ చేయగిలిగే సూచనలన్నీ శాసన సభముందు ఎన్ని పర్యాయము ప్రతిపాదించవచ్చు.

గ్రాములు, వ్యవసాయ సరకుల ధరలు పెరిగినందున భూమిశిస్తు పెంపు న్యాయమని ప్రభుత్వం చేస్తున్న వాదనలు న్యాయంగా లేవు. ప్రతిపక్షాలు అవసరమైనను చాలవరకూ ప్రతిపాదించారు. [illegible] ఏ సవరణ తీర్మానాన్ని ఆమో[illegible] అంగీకరించని ప్రభుత్వం పక్షాన [illegible]

ప్రభుత్వ నిర్ణయం

అదనపు భూమిశిస్తు శాసనాన్ని గాదించుచున్నప్పుడు, ఈ బిల్లుపై ప్రతిపక్ష సభ్యులందరూ సభనుంచి [illegible]. ఈ శాసనం ద్వారా రాష్ట్ర రూ. 5 కోట్లకు పైగా రాబడి

[illegible] సైకిపై వ్యాఖ్యానిస్తూ మంత్రి [illegible] సెక్షన్ ఈ క్రింది విధంగా ప్రభుత్వ ఆర్థిక దుస్థితిపై సానుభూతి చూపలేకున్నది [illegible] ధనం వున్నంతవరకే పనులు సాగిస్తూ [illegible] దృష్టితోనే ఈ పన్నులు [illegible] భూమి పైనా గరిష్ఠ పరిమితి విధించటం జరగదు. వ్యవసాయ దారులకు సన్నగిల్లుతున్నదని ఒక శ్రీ పి. యస్. లోకనాథం వివేదిక అంశాలు ఉదహరించారు. తమకు వుచ్చు లెక్కలు మాత్రమే తీసుకొని [illegible]ంచటం సహజమే.

భూమిపైగానీ గరిష్ఠ పరిమితి విధించమని ప్రభుత్వం సోమా[illegible] శ్రీ పి. సుందరయ్యకోరారు. [illegible]లోని వర్షాధారంగల అన్న పద [illegible] తొలగించాలని వారు కోరారు. [illegible] తక్కువ ఆయకట్టు గల కూడా ఈ సెక్షన్ రీత్యా ఎక్కు[illegible] క్రిందికి వస్తవని వారన్నారు. [illegible] జిల్లా కలెక్టర్లు చేస్తున్న ప్రకటన [illegible] గెజిట్‌లో కాకుండా రాష్ట్ర గెజిట్ శాసన సభ్యులందరూ చూడ [illegible] వుంటుందని వా రన్నారు.

సీతారామయ్య(క):—[illegible] ఎక్కువైన ఎక్కడగాని 30 అంగు[illegible] వర్షం పడటం లేదు. ఈ [illegible] 3 సెక్షన్ 2 వ క్లాజు [illegible] చాలవరకూ అన్యాయం. [illegible] చెర్వులకు నీరు ఎట్లా [illegible]లోతరంరేట్లుకూడా చాలవరకు [illegible] రూ. 4 వరకూ మాత్రమే [illegible] భూమిశిస్తు వట్టం [illegible] ఎకరానికి రూ. 9 [illegible]తుంది. కనిష్ఠశిస్తు రూ.

[illegible] (క):—3 వ సెక్షన్ [illegible] భూములను వర్గీకరించి [illegible] పరిమితి 20 ఎకరాలు మించి [illegible] పెంచాలి.

శ్రీ. నరసింహారావు (క) విజప్తి [illegible]ములు చాల వెనుకబడినవి. ఆ మంచినీటి సౌకర్యాల నినుటలు సమానంగా శిస్తు విధించారు. [illegible] పోయినప్పుడు శిస్తు మినహా [illegible] పవరించటానికి ప్రయ[illegible]

రాష్ట్రప్రభుత్వ నిర్వహణ ఖర్చు 10 శాతం తగ్గింపు

తాత్కాలికఉద్యోగులసర్దుబాటు: శ్రీ సంజీవరెడ్డి వివరణ

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

హైదరాబాదు, ఆగస్టు 4—

రాష్ట్ర ప్రభుత్వ నిర్వహణ ఖర్చుల్లో 10 శాతం తగ్గించాలని అన్ని శాఖలను కోరామనీ, ఇందుకు తాత్కాలిక ఉద్యోగుల సర్దుబాటు జరుగుతుందనీ, 10 శాతం ఉద్యోగులను బర్తరఫ్ చేస్తామని భావించరాదనీ ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి శాసన సభలో ఒక ప్రకటన చేశారు.

శ్రీ పూల సుబ్బయ్య (క) అడిగిన ప్రశ్నలకు సమాధానం చెబుతూ ముఖ్యమంత్రి ఈ క్రింది విధంగా అన్నారు:—ప్రభుత్వశాఖల నిర్వహణ ఖర్చుల్లో 10 శాతం తగ్గించాలని కోరాము. ఇందుకు 1 సంవత్సరంలోగా తాత్కాలిక నియామకాల ఉద్యోగుల్లో సర్దుబాట్లు జరుగుతవి. గత కొద్ది సంవత్సరాలుగా అన్ని ప్రభుత్వ శాఖల్లోనూ అవసరమైనదానికన్నా హెచ్చుగా నిర్వహణ ఖర్చులు జరుగుతుండటం వల్ల ఈ విధంగా చేయవలసి వచ్చింది.

ఈ చర్యలవల్ల రాష్ట్రం మొత్తంపైన ఎంతమంది తాత్కాలిక ఉద్యోగులను బర్తరఫ్ చేయవచ్చునో చెప్పడానికి వీలు లేదు. పొదుపుగా ఖర్చు చేయటాన్నిగురించి ఆయాశాఖలలో నిపుణులైన అధికారులు అప్పుడప్పుడు చెప్తారు. భవిష్యత్తులో ఏర్పాటుకావచ్చు నూతన శాఖలకు క్రొత్తవారిని నియమించకుండా తాత్కాలిక ఉద్యోగులలోనే సర్దుబాటుచేసుకోవడం జరుగుతుంది. ఈ విధమైన సర్దుబాట్ల వల్ల రూ. 7.69 లక్షలు పొదుపు చేయవచ్చునని కార్యదర్శి అంటున్నారు. ఉద్యోగం ఖాయపడిన వారందరినీ ఏవిధంగానూ తొలగించడానికి వీలుండదు. రాష్ట్రంలో పబ్లిక్‌సర్వీస్ కమీషన్ అనుమతిలేని ఉద్యోగుల సంఖ్య చాల విపరీతంగా పెరిగి పోయినది. ఈ విధంగా ఉద్యోగుల సంఖ్య పెరుగకుండా చూడవలసిన అవసరం ఉన్నది.

శ్రీ తెన్నేటి:—ఈ విధంగా తాత్కాలిక ఉద్యోగులను నియమించడం, తిరిగి బర్తరఫ్ చేయటం దేనికి? ప్రభుత్వానికి కొంత దూర దృష్టి ఉండాలి. తాత్కాలిక ఉద్యోగులను బర్తరఫ్ చేయడం వల్ల వారిభార్య, బిడ్డలు చాల ఇబ్బందులను ఎదుర్కొంటారు.

ముఖ్యమంత్రి:—అవసరం కొద్దీ తాత్కాలిక ఉద్యోగుల నియామకం జరుగుతూ ఉంటుంది. 1 సంవత్సరంలోగానే ఈ ఉద్యోగులను ఖాయపరచాలని ప్రభుత్వం సూచించింది.

శ్రీ వావిలాల:—చిన్న ఉద్యోగుల సంఖ్యను తగ్గించడానికి ప్రయత్నించేకన్నా ఉన్నతోద్యోగుల సంఖ్యను చాలవరకూ పరిమితం చేయరాదా?

ముఖ్యమంత్రి:—అటువంటి చర్యల వల్ల హెచ్చుగా ధనం పొదుపు చేయలేము. ఉన్నతోద్యోగులకు చేతినిండా పనులున్నందున తీసివేయడానికి వీలు లేదు. వీరి అవసరం హెచ్చుగా ఉంది.

కార్మిక పాఠశాలలు సమితులకు బదిలీ

రాష్ట్రంలోని కార్మిక పాఠశాలల యాజమాన్యాన్ని సమితులకు, పరిషత్తులకు అప్పచెప్పాలని ప్రభుత్వం తీర్మానించుకొన్నదనీ, ఈ పాఠశాలలు ప్రస్తుతం సాంఘిక సంక్షేమశాఖ ఆధ్వర్యంలో పనిచేస్తున్నవని ముఖ్యమంత్రి అన్నారు.

అనంతపురం జిల్లాలోని కార్మిక పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు వేతనాలు చాల ఆలస్యంగా ఇస్తున్నారనీ, కొందరికి 6 మాసాలుగా వేతనాలు ఇవ్వలేదనీ, ఈ ఉపాధ్యాయులందరికీ మూడవ వేతనాలకోసం సంబంధించిన అధికారులు ఇంతవరకూ చెల్లించలేదని శ్రీ వి.కె. ఆదినారాయణరెడ్డి (క) అన్నారు.

ఢిల్లీలోని హైదరాబాదు భవనాలను కేంద్రం కొనుక్కోనిపక్షం, ఆ భవనాలను ఇతరులకు అమ్మివేయటం జరుగుతుందనీ, ఈ భవనాల బాడుగల క్రింద కేంద్రం సాలీనా రూ. 125 వేలు చెల్లిస్తున్నదనీ, ఢిల్లీలో ఈ భవనం చాల పెద్దదిగా ఉన్నందున మరామత్తులకు హెచ్చుగా ధనం ఖర్చు అవుతున్నదనీ ముఖ్యమంత్రి అన్నారు.

తిరుపతిలోని శ్రీ వేంకటేశ్వర కాగితపు అట్టల కర్మాగారాన్ని ప్రభుత్వమే నడపదలచుకొన్నదని కూడా వీరన్నారు.

కడప రిక్షాల సమ్మె సమాప్తం

కడప, ఆగస్టు 4—నాలుగు రోజులుగా సమ్మె చేస్తున్న రిక్షా వాలాలు నిన్నటినుంచీ సమ్మె విరమించుకున్నారు. యజమానులు రోజుకు రూ. 2.50 అద్దె పుచ్చుకొనటానికి సమ్మతించారు. ఆదివారాలు అద్దెపుచ్చుకోరు. తహసీల్దారు శ్రీ కుప్పుస్వామి, పురపాలక సంఘ సభ్యులు శ్రీ కె. గండూరావు, శ్రీ వి. ఆర్. గోపాలకృష్ణ ఈ సమాధానం కుదర్చారు. (మ.వి.)

సిద్ధవటంలో హత్య

కడప, ఆగస్టు 3—రాయచోటి తాలూకా సిద్ధవటం గ్రామంలో పీరారెడ్డి అనే కుర్రవాడిని ఎవ్వరో హత్యచేసి జూలై 29న ఒక వాగులో పారవేశారు. పోలీసులు ఒక వ్యక్తిని అరెస్టు చేశారు. కడప పోలీసు డిప్యూటీ సూపరింటెండెంటు శ్రీ టి. కృష్ణారెడ్డి దర్యాప్తు చేస్తున్నారు. (మ.వి.)

ప్రపంచ దేశాలమధ్య ఆర్థిక తేడాలు

అంతర్జాతీయ అశాంతికి కారణమని రాష్ట్రపతి వివరణ

మైసూరు, ఆగస్టు 3—ప్రపంచంలోని వివిధ దేశాల మధ్య హెచ్చుగా సంపద భేదాలు, ఆర్థిక సర్దుబాట్లు ఉండరాదనీ, ఈ భేదం భవిష్యత్తులో యథావిధిగా కొనసాగితే ప్రపంచంలో శాంతి లోపిస్తుందని రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ అన్నారు. మనదేశంలో యీ ఆర్థిక తేడాల నివారణకు ప్రధాన కృషి జరుగుతున్నదనీ, ఇతరదేశాలలో కూడా ఈ ఆర్థిక తేడాల నివారణకు కృషి చేయాలని రాష్ట్రపతి హితవు చెప్పారు.

మహారాజ కళాశాల పరిశోధన శాఖవారు అంతర్జాతీయ రాజనీతిపై కౌటిల్యుని సూక్తులు అన్న గ్రంథాన్ని ప్రచురించారు. రాష్ట్రపతి ఈ ప్రచురణను ఆవిష్కరించారు.

ప్రపంచంలో ప్రస్తుతం బడుగు దేశాలన్నీ అభివృద్ధిచెందిన దేశాలనుంచి సహాయం పొందుచున్నవనీ, అభివృద్ధి చెందిన దేశాలకు లోటుగాఉన్న సరుకులను బడుగుదేశాలు కూడా సరఫరాచేయాలని రాష్ట్రపతి అన్నారు. ఈ విధంగా ప్రపంచంలో వివిధ దేశాల మధ్య ఇచ్చి పుచ్చుకొనటంలో సహకారభావం హెచ్చుగాపెంపొందాలనీ, ఇతరులనుంచి మనకు లేనిది హెచ్చుగా పుచ్చుకోవచ్చనీ, ఇందుకుతోడుగా మన శక్తికి తగ్గట్లుగా ఇతరులకు సహాయం చేయాలని రాష్ట్రపతి అన్నారు.

పూర్వం వివిధ దేశాల కార్యకలాపాలు ఆయా దేశాలకే పరిమితంగా వుండేవనీ, భవిష్యత్తులో అంతర్జాతీయ సాంఘిక వ్యవస్థ పెంపొందగలదనీ, రాను రాను ప్రపంచంలోని అన్ని దేశాలు రాజకీయ, ఆర్థికరంగాలలో ఒకదేశంపై మరొక దేశం హెచ్చుగా ఆధారపడవచ్చుననీ, ఆధునిక విజ్ఞానం, సాంకేతిక శాస్త్రాలు ప్రపంచ దేశాలను చాల సన్నిహితం చేస్తున్నవనీ రాష్ట్రపతి అన్నారు. "ఈ పరస్పర సాన్నిహిత్యాన్ని చాల పవిత్రంగా చూడడమే మన ప్రభుత్వ విధి. భౌతిక, ఆర్థిక రంగాలలో మనకు సన్నిహిత సంబంధం ఏర్పడినప్పుడు, నైతిక సాన్నిహిత్యం కూడా పెంపొందాలి" అని రాష్ట్రపతి హితవు చెప్పారు.

డాక్టర్ రాధాకృష్ణన్ ఇంకా ఈ క్రింది విధంగా అన్నారు:— ఈ కళాశాలలోని కౌటిల్యుని రాజనీతిని గురించి పరిశ్రమ చేస్తున్నవారందరూ చాలవరకూ యువకులుగా ఉండటం సంతోషకరమైన విషయం. ప్రపంచంలో ఈనాడు పాతను విడనాడి, ఆధునిక స్థాయిని అందుకోవటానికి అన్ని దేశాలు ఎడతెరిపిలేనికృషి చేస్తున్నవి. ఈ వ్యవస్థ జాతీయత నుంచీ అంతర్జాతీయతకు దారి తీస్తున్నది. ఆధునిక విజ్ఞాన రంగంలో ఎంత ముందు పడుతున్నా సమస్యలు మాత్రం తీరడం లేదు. అయితే ఈ సమస్యల పరిష్కారానికి కావలసినంత అనుభవం, విజ్ఞానం సంపాదించుకొనగలుగుతున్నందుకు అందరు సంతోషించాలి. ఈ సమస్యల ఫలితంగా చాల మంది చనిపోతున్నారు. వారీవిధంగా ఎందుకు చనిపోతున్నారని కొందరు అడుగ వచ్చు. సరియైన పరిష్కారం, జీవన పరిస్థితులు ముఖ్యమైన కారణంగా చనిపోయారని సమాధానం చెప్పడం సమర్థనీయమైనది కాదు. కానీ ఈ సంఘటనలు మనలో నూతన జ్యోతిని ఉద్భవింపజేస్తున్నవన్న విషయం మరువరాదు.

ప్రపంచంలో ప్రస్తుతం జరుగుతున్న కృషి పూర్తిగా పై సమస్యల పరిష్కారానికి మాత్రమే. ఈ కృషిలో యువకులకు యిప్పటి నుంచీ హెచ్చుగా ప్రోత్సహించటం చాల వరకూ లాభదాయకము.

ద్రవిడ మున్నేట్రకజగం సభ్యులపై నేరవిచారణ

క్షమాపణయిచ్చిన మీదట కొందరి విడుదల

మద్రాసు, ఆగస్టు 3—మధురై, వెల్లూరు, మద్రాసు నగరాలలో జరిగిన ప్రదర్శనలు పికెటింగ్‌లో పాల్గొన్నందుకు ద్రవిడ మున్నేట్ర కజగం నాయకులు కార్యకర్తలపైన మోపిన నేరాలు నిన్న ఆయాచోట్ల న్యాయస్థానాలలో విచారణకు వచ్చినవి.

మద్రాసు హైకోర్టులో న్యాయమూర్తి శ్రీ సదాశివం కజగం నాయకుడు శాసన సభ్యుడు అయిన శ్రీ యస్. యస్. రాజేంద్రన్‌ను జామీనుపై విడుదల చేశారు.

కజగం పికెటింగ్ సందర్భంగా నేరం ఆరోపించిన 28 మంది వ్యక్తులకు నగర గ్రామాధికారి బుధవారం జామీను నిరాకరించారు.

జులై 19 తేదీ అరెస్టు చేసిన 13 మందిని నిన్న నగర ప్రధాన న్యాయాధికారి ముందు హాజరుపెట్టారు. వీరిలో ఒక పార్లమెంటు సభ్యుడు ఉన్నారు.

పై పదముగ్గురిలో యిద్దరు కలెక్టరాఫీసు ముందు పికెటింగు చేసినట్టు ఒప్పుకొని క్షమాపణ చెప్పడంవల్ల న్యాయాధికారి వారిద్దరిని విడుదల చేశారు.

మద్రాసు నగర పాలక సంఘం మాజీ అధ్యక్షుడితో ఎవ్ మిగతా 11 మంది నేరం చేయలేదని చెప్పడంవల్ల వారిపై విచారణ యీ నెల 8 తేదీకి వాయిదా వేశారు.

వెల్లూరులో కజగం నాయకుడు శ్రీ అన్నాదురైమీద మరో 11 గురిమీద నేర విచారణను కలెక్టరు యీ నెల 7 తేదీకి నిర్ణయించారు. వారు అందరు నేరం చేయలేదని అన్నారు.

మధురైలో అరెస్టు చేసిన 1058 కజగం కార్యకర్తలలో 885 మందిని మరో 14 రోజుల పాటు నిర్బంధంలో ఉంచమని జిల్లా కలెక్టరు ఉత్తర్వు చేశారు. బుధవారంనాడు క్షమాపణ యిచ్చినమీదట 172 మందిని విడుదల చేశారు. నిన్న జామీనుపై మరొకరిని విడుదల చేశారు.

ఉత్తర మధురైలో అరెస్టు చేసిన 611 మందిలో బుధవారంనాడు 171 మందిని క్షమాపణ యిచ్చిన తర్వాత విడుదల చేశారు. మరో 4 గురిని జామీనుమీద విడుదల చేశారు. మిగత 436 మందిని మరో 14 రోజులు నిర్బంధంలో ఉంచారు.

బొంబాయిలో తిలక్‌వర్ధంతి

ఊరేగింపులు, సభలు

బొంబాయి, ఆగస్టు 2—లోకమాన్య బాలగంగాధర తిలక్ 42వ వర్ధంతి సందర్భంగా నిన్న ఇక్కడ పతాక వందనాలు, ఊరేగింపులు, బహిరంగ సభలు జరిగాయి. రాజకీయ పక్షాలు, సాంఘిక విద్యా సంస్థలు ఈ కార్యక్రమాలలో ప్రధానంగా పాల్గొన్నాయి. బొంబాయి ప్రదేశ్ కాంగ్రెసు సంఘం, సంయుక్త మహారాష్ట్ర సమితి, ప్రజాసోషలిస్టు పార్టీ ఉదయంచౌపాతీ మైదానంలో లోకమాన్యతిలక్ విగ్రహం వద్ద పతాక వందనం జరిపాయి. పలువురు నాయకులు ప్రసంగించారు. ఇకముందు తిలక్ వర్ధంతిని రాజకీయ పక్షాలు అన్నీ కలిసి జరపాలని ప్రదేశ్ కాంగ్రెసుఅధ్యక్షుడు శ్రీయాజ్ఞిక్ సూచించారు.

కమ్యూనిస్టు ప్రతిపక్ష సభ్యుడు శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు

[illegible] పిల్లలమర్రి మాటలు నీటు మరోటి లేదనిపించే నీరవాక్కు. తెలుగువారి శాసనసభలో వెలిగే తెలుగుతనం వెలుగుతో పాటు వేడిమికూడా ప్రసరించే కొద్దిమందిలో పిల్లలమర్రి వేంకటేశ్వర్లు ఒకరు. భాషకు మస్తాబు ఉండకపోయినా మురిపెంతో మురుస్తూ ఉంటుంది. గళం అనర్గళంగా సాగించి దాదాపు తొడగొట్టి సవాల్ చేస్తున్నట్లు ఉంటుంది విమర్శాధోరణి.

శ్రావణమాసంలో ఒడ్డులు దరిసి నుడిసి మిడిసిపడుతూ పరవళ్ళుత్రొక్కే కృష్ణా ప్రసంగి ఆయన ఉపన్యాస విన్యాసం. అప్పుడప్పుడు స్పీకర్‌కొట్టే బెల్లు ముహూర్ ముహుర్నినదిస్తేగాని హెచ్చరికలు మందలింపులు రానిస్తేగాని ఆయన శాంతపరచదు. మాటతీరు ఎంతో మురిపితీరూ అంతే.

1914 సంవత్సరంలో తెనాలిలో జన్మించారు శ్రీ పిల్లలమర్రి వేంకటేశ్వర్లు. గుంటూరు ఏ. సి. కాలేజీలో ఇంటర్‌వరకూ చదివారు. విద్యార్థిగా 'మార్క్స్' పరిశ్రమలలోకాక పరోక్షంగా ఆయనను వరించింది. మార్క్స్ సిద్ధాంతప్రాయుక్షై నిరంతర పఠనంతో విలువైన ఉత్తేజితుడై కమ్యూనిస్టు పార్టీలో చేరారు. 1946లో గుంటూరు, కృష్ణా, పశ్చిమ గోదావరి కార్మిక నియోజకవర్గంనుంచి మద్రాస్ (సంయుక్త) రాష్ట్ర శాసనసభకు తెలుగునాడు ఎన్నుకున్న ఏకైక కమ్యూనిస్టు సభ్యుడు. రాష్ట్ర జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు కార్యకర్తగా, నాయకుడుగా ప్రసిద్ధి కెక్కారు. 1940—41లో ప్రభుత్వ దూషణ నేరం క్రింద అరెస్టయి తొమ్మిదినెలల పాటు బళ్ళారి, వెల్లూరు కారాగారాలలో ఉన్నారు. 1948లో ఆరునెలలు అజ్ఞాతవాసంలో —అరణ్యవాసం చేశారు.

1948—52లో మూడేళ్ళపాటు కమ్యూనిస్టు రహస్యకార్యకర్తగా, ముఖ్య నాయకుడుగా తిరిగి అరెస్టయి 'డిటెన్యూ' గా బంధితులైనారు. 1952లో జగ్గయ్యపేట నియోజకవర్గంనుంచి 22000 మెజారిటీతో ఎన్నికయినారు. 1955, 1962లలో నందిగామ నియోజకవర్గంనుంచి గెలుపొందారు.

మునగాల పరగణా, జగ్గయ్యపేట ఫిర్కా, నందిగామ తాలూకాలలో స్థానికంగా శ్రీ పిల్లలమర్రి ముకుటం వల్ల మహారాజు కాలేము. కానీ ప్రజాభిమానం మకుటమై ఆయనను మహారాజును చేసింది. 1946నుంచి నేటికీ ఒక్కతీరున వోటమిలేక శాసనసభ్యత్వం పొందగలిగినారు.

శ్రీ పిల్లలమర్రి విస్వశక్తికి చిహ్నం. స్నేహానికి సదనం. నిర్మొగమాటం అతనిమాట నిర్విరామకృషి అతని జీవితం. పశ్చిమకృష్ణా జిల్లాలో కమ్యూనిస్టుపార్టీని పటిష్ఠం చేసిన వారు. ఆంధ్రరాష్ట్ర కమ్యూనిస్టు కౌన్సిల్ సభ్యులు.

రాష్ట్ర రాజకీయార్థిక విషయ వివరాలు క్షుణ్ణంగా తెలిసిన కొద్దిమందిలో శ్రీ పిల్లలమర్రి ఒకరు. ప్రతిపక్ష నాయకత్వానికి స్తోమతుగంటి వారు. నిర్మాణాత్మక సూచనలు చేయడంలో మాత్రం ఆయనధోరణి యిదమిత్థంగా ఎవరికీ తెలియదు. ఆయనశక్తి ఆ విషయంలో ఎరిగిన వారు తరుదు. విమర్శ తప్ప పరామర్శ ఎరుగని నీరవాక్కు శ్రీ పిల్లలమర్రి.

భారత భూభాగంపై చైనా ఏడేళ్ల దురాక్రమణ

42 సంఘటనలు వివరిస్తూ కేంద్రంచే పుస్తక ప్రచురణ

ఢిల్లీ, ఆగస్టు 4—

1955 జూన్‌నుంచి 1962 జూలై ఆరంభం వరకు — 7 సంవత్సరాల కాలంలో — భారత భూభాగంపై చైనా దురాక్రమణలు చేసిన 42 సంఘటనలను పేర్కొంటూ భారత ప్రభుత్వం నిన్న ఇక్కడ ఒక చిన్న పుస్తకాన్ని విడుదల చేసింది.

బారాహోతివద్ద చైనీయుల బృందం మకాం వేయడం మొట్టమొదటి సంఘటన. దీనిపై భారతదేశం 1955 జూన్ 28 వ తేదీన ఆక్షేపణ తెలియజేసింది.

చిప్‌చాప్, చాంగ్‌చెనో, పాంగాంగ్ ప్రాంతాలలో చైనా కొత్త కేంద్రాలను స్థాపించడం చిట్టచివరి సంఘటన. ఈ చర్యపై భారత ప్రభుత్వం 1962 జూలై 12 వ తేదీన ఆక్షేపణ తెలియజేసింది.

1955 మొదలుకొని ఇప్పటివరకు చైనా జరిపిన దురాక్రమణలను చూపే ఒక దేశపటాన్ని కూడా ఈ చిన్న పుస్తకానికి జతపరిచారు. భారత భూభాగంపై చైనా దురాక్రమణ క్రమక్రమంగా లడఖ్—టిబెట్ సరిహద్దుకు పశ్చిమంగా ఏవిధంగా సాగుతున్నదీ ఈ దేశపటం వివరిస్తుంది.

1947 నుంచి 1962 వరకు చైనా—భారత్ సంబంధాలలోని ముఖ్య అంశాలను, సంఘటనలను ఈ పుస్తకం సమీక్షిస్తుంది. ఈ పుస్తకం ఈ క్రింది వివరాలు పేర్కొన్నది. 1947 నుంచి 1955 వరకు చైనా మైత్రి బాగానే వుంది. ఉభయదేశాల మధ్య సరిహద్దు వివాదం ఏమీలేదన్న అభిప్రాయం కలిగించింది. రెండుదేశాలు ఒకరి సార్వభౌమత్వాన్ని మరొకరు గౌరవించాలనీ, ఏవైనా చిన్న సమస్యలు వుంటే సామరస్యపూర్వకంగా, ఉభయ ప్రభుత్వాల ప్రతినిధుల సంప్రతింపుల ద్వారా పరిష్కరించుకోవచ్చుననీ, తూర్పుప్రాంతంలో మెక్‌మోహన్ రేఖను సరిహద్దుగా గుర్తించాలనీ చైనా చెబుతూ వచ్చింది. 1954 ఏప్రిల్ 29 వ తేదీన పంచశీల (సహజీవనానికి ఐదు సూత్రాలు) ప్రాతిపదికగా టిబెట్‌పై ఒడంబడిక కుదిరింది. పంచశీలను ధ్రువకరిస్తూ 1954 జూన్‌లో చౌ ఎన్—లై భారతదేశం వచ్చినప్పుడు ఉభయ ప్రధానులు సంయుక్త ప్రకటనలో జారీచేశారు.

1954 లో ప్రధాని నెహ్రూ చైనా సందర్శించినపుడు, చైనా కొన్ని దేశపటాలను తప్పుగా ప్రచురించిన విషయాన్ని చైనా ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చారు. ఆ పటాలలో భారతదేశానికి చెందిన 50 వేల చదరపు మైళ్ళ భూభాగాన్ని చైనాలోని భాగంగా చిత్రించారు. ఇది పొరపాటున జరిగి వుండవచ్చునని శ్రీ నెహ్రూ చైనా ప్రభుత్వానికి తెలియజేశారు. కాని చౌ ఎన్—లై వాటిని తప్పు అని ఒప్పుకొనక అవి పాత దేశపటాల పునర్ముద్రణమాత్రమేననీ, తాము కొత్తగా మార్చినదేమీ లేదని చెప్పారు.

1956 నవంబరులో చౌ ఎన్—లై భారతదేశాన్ని సందర్శించినప్పుడు ఉభయ ప్రధానులు అంతర్జాతీయ వివాదాలతోపాటు భారత—చైనా సరిహద్దును గురించి కూడా చర్చించారు. వివాదం అంటూ ఏమీలేదనీ, ఏమైనా చిన్న చిన్న సమస్యలు వుంటే ప్రభుత్వాల ప్రతినిధుల చర్చల ద్వారా సామరస్యపూర్వకంగా పరిష్కరించుకోవచ్చుననీ ఉభయులూ అంగీకరించారు. మెక్‌మోహన్ రేఖను భారత—చైనా సరిహద్దుగా గుర్తించడానికి కూడా వారు అంగీకరించారు.

ప్రధాని నెహ్రూతో శ్రీ తానుపిళ్ళై భేటీ

ఢిల్లీ, ఆగస్టు 4—కేరళ ముఖ్యమంత్రి శ్రీ పట్టం తాను పిళ్ళై నిన్న ప్రధాని నెహ్రూను కలుసుకున్నారు. తాను కేవలం మర్యాద పూర్వకంగా వారిని కలుసుకున్నానని, పత్రికల వారికి తెలియజేసేటంత విశేషాలేమీ లేవని శ్రీ తానుపిళ్ళై చెప్పారు.

సమాజాభివృద్ధిపై రాష్ట్ర మంత్రుల సమావేశం సందర్భంగా వారు ఇక్కడకు వచ్చారు.

శ్రీ పిళ్ళై, కేరళ పరిశ్రమల మంత్రి శ్రీ దామోదర మీనన్ నిన్న కేంద్ర మంత్రి శ్రీ కె. డి. మాలవీయను కూడా కలుసు కున్నారు. దక్షిణాదిన నెలకొల్పదలచిన నూనెశుద్ధి కర్మాగారాన్ని కేరళలో స్థాపించాలని వారు వత్తిడి చేసినట్లు తెలుస్తున్నది.

శ్రీ గాడ్గిల్ భేటీ

ఢిల్లీ, ఆగస్టు 4—పంజాబ్ గవర్నర్ శ్రీ ఎన్. వి. గాడ్గిల్ నిన్న ప్రధాని నెహ్రూను, హోంశాఖ మంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రిని కలుసుకొన్నారు. కేవలం మర్యాద పూర్వకంగా వారిని కలుసుకొన్నట్టు శ్రీగాడ్గిల్ తెలియజేశారు. తనరాజీనామాను ఎప్పుడు ఆమోదిస్తారో, తన తర్వాత గవర్నర్ పదవిని ఎవరు చేపట్టుతారో తనకు తెలియనివారు విలేఖరులకు చెప్పారు.

స్వీడన్‌లో శ్రీమతి లక్ష్మీమీనన్

స్టాక్‌హోం, ఆగస్టు 3— భారత విదేశాంగ శాఖలో మంత్రి శ్రీమతి లక్ష్మీమీనన్ స్వీడన్‌లో మూడు రోజుల పర్యటనార్థం నిన్న ఉదయం విమానంలో స్టాక్‌హోం చేరుకున్నారు. విమానాశ్రయంలో భారత రాయబారి శ్రీ కేవల్‌సింగ్ సతీసమేతులై వీరికి స్వాగతం ఇచ్చారు.

నిన్న శ్రీమతి మీనన్ స్వీడన్ వాణిజ్య మంత్రి శ్రీ గున్నార్‌లాంగేను కలుసుకున్నారు. సాయంత్రం స్వీడిష్ ప్రధాని టాగెఎర్లాండర్‌ను కలుసుకొన్నారు.

నేడు ఇక్కడి పారిశ్రామిక సంస్థలను ఇతర సంస్థలను దర్శించి, రాత్రి స్వీడిష్—ఇండియా సంఘం వారి విందులో పాల్గొంటున్నారు.

శనివారం నాడు స్టాక్‌హోం నుండి బయలుదేరి కోపెన్‌హాగెన్ చేరుకొంటారు.

దుర్గాపూర్ విద్యుత్ కేంద్ర అగ్ని ప్రమాదం

కారణాలను గూర్చి వివరణ

కలకత్తా, ఆగస్టు 3— జూలై 24 తేదీ దుర్గాపూర్ విద్యుచ్ఛక్తి కేంద్రంలోని రెండో విభాగంలో సంభవించిన అగ్ని ప్రమాదానికి ప్రమాద వశాత్తు చమురు కారడం కారణం అని శ్రీ హెచ్. పి. నందా నిన్న పత్రికా విలేఖరులతో చెప్పారు.

దుర్గాపూర్ విద్యుత్ కేంద్రం నిర్మించిన జర్మనీ కంపెనీకి శ్రీ నందా అధ్యక్షుడు.

ఈ ప్రమాదంలో 30 నిమిషాలసేపు 50 అడుగుల ఎత్తున మంటలు లేచినవి దాదాపు రు 2 లక్షలు నష్టం వాటిల్లినట్లు కూడా శ్రీ నందా చెప్పారు. ప్రమాద సమయంలో హాజరుగా ఉండిన ఇంజనీరు జాగ్రత్త వల్ల మరింత నష్టం తప్పినట్లు చెప్పారు.

ఈ ప్రమాదం వల్ల ఆపివేసిన రెండో విభాగం మళ్ళీ జూలై 29 నుండి పని చేస్తున్నది

మార్కెట్ ధరలు

వెండి బంగారు

మద్రాసు

మద్రాసు, ఆగస్టు 4—

సవరన్ 8 గ్రాములు	99—00
పాటా బంగారు 10 గ్రాములు	128—25
మూసా బంగారు 10 గ్రాములు	126—25
వెండి కడ్డీ రెడీ 1 కిలోగ్రాము	217—50
చిల్లర ధర 10 గ్రాములు	2—25

నూనె దరలు

వేరుసెనగ (80 కిలో గ్రాముల బస్తా) కోరమాండల్ వేలరకం కొత్త పంట రు. 72—00, 73—00

వేరుసెనగ నూనె, 100 కిలో గ్రాములు మద్రాసువద్ద (సుంకంతో సహా) రెడీ రు. 182—50

ఆగస్టు రు. 183—00

1963 జనవరి రు. 181—50

ఆముదం (100 కిలోగ్రాములు కాండీ తిరువత్తూరు వరకు, మద్రాసువద్ద రు. 150—00

కొబ్బరినూనె (16—6 కిలోగ్రాముల డబ్బా సన్నుతో సహా) యుప్.ఎస్. క్వీలన్ రు. 49—00

రాజా అంబు రు. 48—00

సెనగపిట్టు (72—06 కిలో గ్రాముల బస్తా) ఎక్స్‌పెల్లర్ రకం రు. 29—75

చక్కెర 100 కిలోగ్రాములు టోకు ధర రు. 113—81

బొంబాయి

బొంబాయి, ఆగస్టు 4—

వెండి రెడీ	213—25
వాయిదా	213—90
బంగారం రెడీ	125—45
వాయిదా	125—10
సవరను	98—00
జి. సి. సి జరిలా ప్రత్తి మార్చి	742—00
ఆముదాలు సెప్టెంబరు	172—70
వేరుసెనగ రెడీ	48—25
ప్రత్తిగింజలు సెప్టెంబరు	108—00
అవిశెమూనె రెడీ	18—30
ఆముదాలు రెడీ	34—37
అవిశెగింజలు రెడీ	41—62
అవిశెగింజలు	42—37
	42—87
వేరుసెనగనూనె	19—70
సెప్టెంబరు	—

నగరి మార్కెట్

నగరి, ఆగస్టు —

రాజాసంబావు వడ్లు 64 శేర్ల బస్తా	ధర రు. 34—00
సంబావు వడ్లు 64 శేర్ల బస్తా	ధర రు. 30—00
చిన్నబైకొండ వడ్లు 64 శేర్ల బస్తా	ధర రు. 31—00
పెద్దబైకొండ వడ్లు 64 శేర్ల బస్తా	ధర రు. 27—00
నెం. 2. వడ్లు 64 శేర్ల బస్తా	ధర రు. 29—00
సన్నసంబావు వడ్లు 64 శేర్ల బస్తా	ధర రు. 29—00
తెల్లకారు వడ్లు 64 శేర్ల బస్తా	ధర రు. 25—00
బుడ్డ సంబావు వడ్లు 64 శేర్ల బస్తా	ధర రు. 25—00
ఒట్టు కిచ్చిలి వడ్లు 64 శేర్ల బస్తా	ధర రు. 28—00
రాగులు 64 శేర్ల బస్తా	ధర రు. 35—00
సజ్జలు 64 శేర్ల బస్తా	ధర రు. 40—00
మాగులు 64 శేర్ల బస్తా	ధర రు. 73—00
వేరుసెనగ పప్పు బారువ	ధర రు. 205—00

చంద్రభాను

చిత్తూరు, ఆగస్టు 3—బాలల మాసపత్రిక "చంద్రభాను" మా కార్యాలయం చేరింది. సంపాదకుడు శ్రీ కోటపాటి. వెల 40 న. పై. ప్రచురణ కర్తలు— చంద్రభాను పబ్లికేషన్స్ నెల్లూరు.

ఢిల్లీలో నల్లజాతుల పట్ల విద్వేషం

అల్లరులలో మరిఇద్దరి అరెస్టు

డడ్లీ, ఆగస్టు 4— ఇంగ్లాండు, మిడ్ లాండ్స్ పారిశ్రామిక నగరాలలో ఒకటైన డడ్లీలో ఇటీవల వరుసగా మూడు రాత్రులుగా రేగుతున్న వర్ణ విద్వేషపు దుండగాలు అల్లరులలో నిన్న మరి ఇద్దరు తెల్లవారిని బీభత్సాలకు ఒడిగట్టి బెదిరింపులకు దిగినారన్న నేరాలపై అరెస్టు చేశారు. ఒకరికి రెండు నెలలు జైలు శిక్ష విధించారు. మరొకడు 1946లో పోలీసులకు అల్లరులలో ఒకర్ని అరెస్టు చేయటానికి సహాయం చేసి ఉన్నాడన్న సుగుణంపై, నిన్న కూడా, పోలీసులకు సహాయానికే ప్రయత్నిస్తున్నానని వాదించుకొన్న మీదట నెల రోజులు మాత్రమే జైలు విధించారు.

ఇంత వరకు చాల మంది యువకులను ఈ అల్లరులతో నిర్బంధంలోకి తీసుకోవటం జైలు శిక్షలు విధించటం జరిగింది.

నిన్న పోలీసు అధికారులు, నగర మధ్యమందు చౌరస్తాకు దూరంగా ఉండవలసిందని నగర వాసులను హెచ్చరించారు.

మొన్న న్యాయస్థానంలో కూడా ఇట్టి హెచ్చరికే చేయటం జరిగింది. కాని మొన్న రాత్రి తిరిగి నూరు మందికి పైగా అక్కడ మూగి అల్లరులు ప్రారంభించారు.

ఇప్పుడు పరిస్థితులు ప్రశాంత మైనట్లు పోలీసులు వివరించారు.

కృష్ణపట్టణంలో రేవునిర్మాణం

చిన్ననీటి వనరులపై పరిశోధన - శిక్షణ పథకాలు

హైదరాబాదు, ఆగస్టు 3—నెల్లూరు జిల్లాలోని కృష్ణపట్టణంలో రూ. 5 లక్షల వ్యయంతో ఒక చిన్నరేవును నిర్మించాలని ప్రభుత్వం నిశ్చయించినట్లు భవన నిర్మాణ శాఖమంత్రి శ్రీ ఎం. ఆర్. అహమ్మద్ ఆలీ ఖాన్ శాసనసభలో ప్రకటించారు.

తృతీయ ప్రణాళికా కాలంలో చిన్ననీటి వనరుల జలాల వినియోగాన్ని గురించి పరిశోధన, శిక్షణ సదుపాయాలకై రాష్ట్ర ప్రభుత్వ ఆహారశాఖ రెండు పథకాలు రూపొందించినట్లు జల విద్యుచ్ఛక్తి మంత్రి శ్రీ పి. సి. సుబ్బారెడ్డి తెలిపారు.

లోక్‌సభలో దేశాయ్‌చే ఆర్థికస్థితి వివరణ

ఢిల్లీ, ఆగస్టు 4—లోక్‌సభ వర్షర్తు సమావేశానికి ఆగస్టు 6 న ప్రారంభం కాగానే మొదటి రోజున భారత ఆర్థిక మంత్రి శ్రీ మురార్జీ దేశాయ్, భారత దేశ విదేశీ మారక పరిస్థితులు బ్రిటన్ యూరప్ సమష్టి విపణిలో చేరటంలో భారత వాణిజ్యానికి రక్షలకై జరుగుతున్న సంప్రదింపులు, మొదలగు వాటన్నిటిపై ఒక సమగ్ర ప్రకటన చేయగలరని తెలుస్తున్నది.

కొత్తరైలుమార్గాలకై రాష్ట్రప్రభుత్వ ప్రయత్నం

కేంద్రం ఏమీ చేయటంలేదు అని మంత్రి విచారం

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

హైదరాబాదు ఆగస్టు 4— తృతీయ ప్రణాళికా కాలంలో ఆంధ్ర ప్రదేశ్‌లో కొత్త రైలు మార్గాల నిర్మాణాన్ని చేపట్టాలని కేంద్రంలో రాష్ట్ర మంత్రులు చెపుతూనే ఉన్నారనీ, రైల్వేల మంత్రి "ఆంధ్రకు ఏదో ఒకటి చేయాలి" అనటమేగానీ, ఏదీ జరగటం లేదనీ మంత్రి శ్రీ అహమద్ ఆలీఖాన్ శాసనసభలో చెప్పారు.

పెద్ద పెద్ద వంతెనలు వగైరా నిర్మాణాలు లేనటువంటి నంద్యాల—కడప రైలుమార్గమైనా చేపట్టండని కేంద్రాన్ని రాష్ట్ర ప్రభుత్వం కోరినదనీ, కానీ ఇది గూడా జరగడం లేదనీ మంత్రి చెప్పారు.

శ్రీ ఎం. రామగోపాలరెడ్డి అడిగిన ఒక ప్రశ్నకు సమాధానంగా మంత్రి ఇట్లా చెప్పారు: తృతీయ ప్రణాళికా కాలంలో ఒంగోలు నుంచి నాగార్జునసాగరం మీదుగా హైదరాబాదుకు ఒక రైలుమార్గం వేయాలనీ, దానిని సిర్పూరు వరకూ పొడిగించాలని కోరినాము. ఈ క్రింది మీటర్‌గేజ్ మార్గాలు గూడా సూచించాము— రాయచూరు, శ్రీ. రాంనగర్, నల్లగొండ, ఖమ్మం, కొత్తగూడెం దీని నుంచి మాచెర్లకు ఒక శాఖామార్గం— కొత్తగూడెం నుంచి విశాఖ పట్నానికి బ్రాడ్‌గేజ్ మార్గం. ఇది భద్రాచలాన్ని బస్తర్‌లోని బైల దీళ్లకు కలుపుతుంది. రామగుండం నుంచి నిజామాబాదుకు బ్రాడ్‌గేజి—నెల్లూరు నుంచి మైదుకూరుకు, నంద్యాల నుంచి మైదుకూరు, కడప, పీలేరు, పాకాల మీదుగా కాట్పాడికి మార్గాలు ఇదిగాక కాకినాడ మీదుగా మద్రాసు హౌరా మార్గాన్ని మళ్లించటం.

ఏ మార్గాన్ని నిర్మించినా, అది డబ్బు వచ్చేదిగా ఉండాలి. పరిశ్రమల ప్రాంతాలకు వీలుగా ఉండాలి. సాలుకు 5 శాతం ఆదాయం రావాలి. అయితే వీటిల్లో ఇతర రాష్ట్రాలతో కలిపే మార్గాలకు క్రమ ప్రాధాన్యం ఇవ్వవచ్చు. ఇదిగాక బెజవాడ వాల్తేరు మార్గానికీ, హైదరాబాదు వరంగల్లు మార్గానికీ, హైదరాబాదు కర్నూలు మార్గానికీ విద్యుచ్ఛక్తి అమర్చవలసినదిగా కూడా కోరాము. కేంద్రం దేనినీ ఆమోదించలేదు.

చిత్తూరు ప్రాంతంలో దొంగ సారాయి

చిత్తూరు, ఆగస్టు 2—అసిస్టెంటు మద్య నిషేధోద్యోగి శ్రీ పి. రామమూర్తి, సబ్ఇనస్పెక్టరు శ్రీ ఎం. నరసింహం వేపమూరులో సోదాలుచేసి ఆరుచోట్ల సారాయి కాస్తున్నవారిని పట్టుకున్నారు. ఎనిమిది గ్యాలనుల సారాయిని, 500 గ్యాలనుల వూటను జప్తుచేశారు.

మాంచెస్టర్‌లో అస్వాల్డ్ మోస్లే ఆదివారంనాడు జరిపిన ఒక సభను భగ్నం చేయటానికి ఫాసిస్టు వ్యతిరేకులు చేసిన ప్రదర్శనను చెదరగొట్టుతున్న పోలీసులు

భారతదేశానికి నఫీల్డ్ సంస్థ ఆర్థిక సహాయం

లండన్, ఆగస్టు 1—నఫీల్డ్ నిధి సంస్థ 1961—62 సంవత్సరంలో పెక్కు కామన్వెల్త్ దేశాలకు 18 లక్షల పౌనుల మేరకు ఆర్థిక సహాయం చేసింది. ఈ ఆర్థిక సహాయాన్ని పొందిన దేశాలలో భారతదేశం కూడా ఒకటి. భారతదేశంలో ఆంగ్లభాషా బోధనకై 13 వేల పౌనుల ధనాన్ని ఈ సంస్థ కేటాయించింది. ఈ సంస్థ నిన్న ఇక్కడ వెలువరించిన వార్షిక నివేదికలో ఈ వివరాలు వున్నాయి.

జెకోస్లోవాకియా శరణుకోరిన అమెరికన్ సైనికుడు

ప్రేగ్, ఆగస్టు 3—అమెరికన్ సైన్యంలో అణ్వస్త్రముఖరిత రాకెట్ ప్రయోగశాఖలోని ఒక ఉద్యోగి, అమెరికాలోని 'వర్ణవిభేదం' భరించలేనందున జెకోస్లొవేకియాలో రాజకీయంగా శరణార్థియై వచ్చినట్లు ఇచటి అధికార ప్రకటన వల్ల తెలుస్తోంది.

పశ్చిమజర్మనీలో ఒక 'రాకెట్టు' బెటాలియనుకు తాను నాయకుడననీ, పేరు ఆర్. ఎస్. హొరెల్ అని ఇతడు చెప్పుకొన్నాడట

పథేట్‌లావో ఖైదీలు

వియంటైన్, ఆగస్టు 3—ప్రధాని సోవన్నా ఫౌమా స్వదేశానికి వచ్చి ఆజ్ఞలు ఇయ్యగానే పథేట్‌లావోస్ సైన్యాల చేజిక్కిన ఖైదీలను కొద్ది రోజులలోనే విడుదల చేయనున్నట్లు కమ్యూనిస్టు అభిమాన పథేట్‌లావో పక్ష నాయకుడు, సోఫనువాంగ్ రాకుమారుడు, నిన్న జార్స్ మైదానం నుండి ఇక్కడకు రాగానే విలేఖరులతో చెప్పారు.

5 మంది అమెరికన్లు 1 ఫిలిప్పిన్ నివాసి పథేట్ లావో వశంలో ఖైదీలుగా ఉన్నారట. మరి 11 అమెరికన్లు, నల్గురు ఫ్రెంచి మత గురువులు, మరొక ఇటాలియన్ మత గురువు, ఒక ఫిలిప్పిన్ నివాసి, వీరివత్తా తెలియదట.

శ్రీ నెహ్రూ ప్రకటన

(1 వ పేజీ తరువాయి)

ప్రాంతంలో ఇటీవల వచ్చిన పరిణామాలను వారు ప్రస్తావించారు. మొత్తంమీద సైనిక బలం భారతపక్షాన్నే ఎక్కువగా వుందనీ, అయితే సంఖ్యలోమాత్రం చైనా సైనికులే ఎక్కువగా వున్నారనీ వారు తెలియజేశారు. సరిహద్దు రక్షణకు చేసిన ఏర్పాట్లు సంతృప్తికరంగానే వున్నాయని వారు అన్నారు.

గాల్వాన్ లోయలో భారత గస్తీ కేంద్రం సమీపంనుంచి చైనా సైనికులు వెనక్కి వెళ్ళిపోయిన తర్వాత తిరిగి మళ్లీ సంఘటనలేమీ జరగలేదనీ, పరిస్థితి యథాతథంగానే వుందనీ, అక్కడ మన సైనికులకు అవసరమయే పదార్థాలను విమానాల ద్వారా పంపిస్తున్నారనీ వారు చెప్పారు.

శ్రీ మీనన్‌కు, చైనా విదేశాంగ మంత్రి శ్రీ చెన్‌యీకి జరిగిన సంభాషణలను గురించి ప్రస్తావిస్తూ, భారతదేశపు అభిప్రాయాలను స్పష్టంగా మరొకసారి నొక్కిచెప్పడం జరిగిందనీ, ఈ సంభాషణలవల్ల ఫలితం వుంటుందని ఆశించలేదనీ, భారతదేశం సంప్రతింపులకు సిద్ధంగానే వున్నప్పటికీ, చైనా వైఖరి దృష్ట్యా అవి ఇప్పట్లో జరిగే అవకాశంలేదనీ శ్రీ నెహ్రూ చెప్పారు.

భారత ప్రభుత్వం స్థిరమైన విధానాన్ని అనుసరించడం లేదన్న ఆరోపణను వారు ఖండించారు. భారత ప్రభుత్వ విధానం ఈ విషయంలో ఎప్పుడూ స్థిరంగానే వుందనీ, మనం పట్టిన పట్టును విడవడంలేదని చైనా ఆరోపిస్తూనే వుంది కూడాననీ శ్రీ నెహ్రూ చెప్పారు.

చౌ ఎన్—లై భారతదేశం వచ్చినా, ప్రధాని నెహ్రూ చైనాను సందర్శించలేదని చైనా విమర్శిస్తున్న విషయాన్ని వారు పార్లమెంటు సభ్యుల దృష్టికి తెచ్చారు.

లడఖ్‌లో ఇటీవల జరిగిన సంఘటనల దృష్ట్యా చైనాతో భారతదేశం దౌత్యసంబంధాలను తెగతెంచుకోవాలన్న సూచనను శ్రీ నెహ్రూ ఖండించారు. అది తీవ్రమైన చర్య అనీ, పైపెచ్చు సంప్రతింపులు కూడా ఇకముందు జరగడానికి అవకాశంలేకుండా పోతుందనీ వారు చెప్పారు.

చైనా దురాక్రమణకు వ్యతిరేకంగా భారతదేశానికి మద్దతు చేకూర్చుకొనడంకోసం ఆగ్నేయ ఆసియా రాజ్యాలతో—ముఖ్యంగా చైనాతో సరిహద్దుగల రాజ్యాలతో—మహాసభను నిర్వహించాలన్న ప్రతిపాదనను కూడా శ్రీ నెహ్రూ త్రోసిపుచ్చారు. ఇటువంటి చర్యవల్ల ప్రయోజనం అంతగా వుండదనీ, అంతేగాక ఆ దేశాలు సైనికంగా అంత బలిష్ఠమైనవని చెప్పడానికి వీలు లేదనీ వారు అన్నారు.

చైనాతో సంబంధాలు బాగా లేనందువల్ల ఇప్పటి పరిస్థితుల్లో పాకిస్తాన్‌తో సంబంధాలను చక్కబరచుకోవడం మంచిదికాదా అని ప్రశ్నించగా, భారతదేశం మొదటినుంచి అందుకు ప్రయత్నిస్తూనే వుందనీ, కాని పాకిస్తాన్ మాత్రం భారతదేశాన్ని దెబ్బగొట్టడానికి ప్రయత్నిస్తూ చైనాతో చేతులు కలుపుతున్నదనీ ప్రధాని అన్నారు.

సమావేశానికి రక్షణ మంత్రి శ్రీ కృష్ణమీనన్ కూడా హాజరైనారు. చైనా విదేశాంగ మంత్రితో శ్రీ కృష్ణమీనన్ జరిపిన సంప్రతింపులపట్ల కొందరు సభ్యులు విమర్శలు చేశారు. చైనాతో పెద్ద యుద్ధం సంభవించే అవకాశాలు లేవని శ్రీ మీనన్ ఇటీవల చేసిన ప్రకటనకు భావమేమిటని వారు ప్రశ్నించారు.

లడఖ్ ప్రాంతానికి రాకపోకలు సాగించడం చాలా కష్టంతో కూడిన పని అయినప్పటికీ అక్కడి భారత గస్తీకేంద్రాలను అభివృద్ధి చేయడం జరుగుతున్నదనీ, అక్కడి సైనికులకు పదార్థాలను చేరవేస్తూనే వున్నారనీ శ్రీ నెహ్రూ చెప్పారు.

సరిహద్దు ప్రాంతాలను సందర్శించడానికి పార్లమెంటు సభ్యుల ప్రతినిధివర్గాన్ని ఒకదాన్ని పంపించడం మంచిదని సభ్యులు కొందరు సూచించగా, అటువంటి పర్యటనను నిర్వహించడం చాలా కష్టమని శ్రీ నెహ్రూ చెప్పారు.

కాంగ్రెసు పార్టీ తరపున సమావేశానికి హాజరైనవారు ఇద్దరే..వారు డాక్టర్ హరేకృష్ణ మెహతాబ్, శ్రీ ఎస్. ఎం. ఘోష్. సమావేశానికి హాజరైన వారిలో శ్రీయుతులు ఎం. ఎస్. గోవిందన్ నాయర్, యు. ఎన్. త్రివేది, పి. కె. దేవ్, ఎస్. ఎన్. ద్వివేది, గంగాశరణ్ సిన్హా, ఎ. బి. వాజ్‌పేయీ, ఫ్రాంక్ ఆంతోనీ, నాథ్ పాయ్, బి. సి. సేథ్, ఆర్. ఎస్. యాదవ్, శ్రీమతి రేణుచక్రవర్తి వున్నారు.

విదేశాంగ వ్యవహారాల శాఖ కార్యాలయంలో ఈ సమావేశం 90 నిమిషాలసేపు జరిగింది.

'1955 నుంచి నిరసన తెలుపుతున్నాము'

చెన్‌యీ ఆరోపణకు జవాబు

ఢిల్లీ, ఆగస్టు 4—"ఇప్పుడు ఎవరి ఆక్రమణ క్రింద వున్న భూమిని వారే వుంచుకుని, మిగతా దానికోసం చర్చలు జరుపుదాము" అన్న చైనా ధోరణి మారేవరకు సరిహద్దు వివాద పరిష్కారానికి సంప్రదింపులు జరిపేదిలేదని విదేశాంగ శాఖ ప్రతినిధి ఒకరు నిన్న స్పష్టంచేశారు.

చైనా విదేశాంగమంత్రి మార్షల్ చెన్ యీ నిన్న చేసిన ప్రకటనపై వ్యాఖ్యానిస్తూ వారు పై విధంగా అన్నారు. చైనా సైనికులు తమ భూభాగంనుంచి తామే వైదొలగిపోవడం అసంభవమనీ, అది లక్షలాది చైనా ప్రజల అభీష్టానికి విరుద్ధమనీ మార్షల్ చెన్‌యీ తన ప్రకటనలో పేర్కొన్నారు. ఉభయదేశాలకు ఆమోదయోగ్యమైన సరిహద్దును నిర్ణయించడానికి సంప్రతింపులు ఏర్పాటు చేయాలనికూడా చెన్‌యీ ప్రకటనలో అన్నారు.

ఇటాలియన్—స్విట్జర్లండ్ రేడియో—టెలివిజన్‌లో జరిపిన ఒక గోష్ఠిలో చెన్ యీ పై ప్రకటన చేశారు. "ఎవరి క్రింద వున్న భూభాగాన్ని వారే వుంచుకొని మిగతా దానికోసం సంప్రతింపులు జరపాలి" అని వారు తన ప్రకటనలో సూచించారు.

చైనా ధోరణి ఈ విధంగా వున్నంతవరకు సంప్రదింపులు జరిపేది లేదని భారత విదేశాంగ శాఖ ప్రతినిధి తెలియజేశారు. దలైలామా భారతదేశంలో అడుగుపెట్టినప్పటినుంచే చైనా దురాక్రమణ జరుపుతున్నట్లు భారతదేశం ఆరోపించడం ప్రారంభించినదని చెన్ యీ అన్న మాటలను వారు ఖండించారు. భారతదేశం 1955 జూన్ 28 వ తేదీ నుంచి కూడా చైనా దురాక్రమణపట్ల నిరసన తెలియజేస్తూనే వుందని ప్రతినిధి అన్నారు.

అనాథశరణాలయాల ఆర్థికసహాయం పెంపు

హైదరాబాదు, ఆగస్టు 1—రాష్ట్రంలోని అనాథ శరణాలయాలకు ప్రభుత్వం ప్రతిబిడ్డకు మాసానికి రూ. 8 చొప్పున గ్రాంటు మంజూరు చేస్తున్నదనీ, ఈ మొత్తాన్ని పెంచేటట్లు అయిన అదనపు ఖర్చులను కేంద్రం భరించాలని కోరామనీ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి శ్రీ పి. వి. జి. రాజు అన్నారు.

ఈ విషయమై కేంద్రం ఏవిధమైన సమాధానం చెప్పునున్నదో అర్థం కావటంలేదనీ, రాష్ట్రంలో ప్రస్తుతం 125 వసతి గృహాలు, అనాథ శరణాలయాలు వున్నవనీ ఈ అనాథశరణాలయాలన్నీ ప్రభుత్వేతర వ్యక్తులే నడిపిస్తూ, ప్రభుత్వ సహాయం పొందుతున్నారనీ మంత్రి అన్నారు.

సాంఘిక సంక్షేమ శాఖ నిర్వహిస్తున్న విద్యార్థి వసతి గృహాలకు తలసరి మాసానికి రూ. 15 మంజూరు చేస్తున్నామని వీరన్నారు.

మెదక్ జిల్లా సంగారెడ్డిలోని జిల్లా కేంద్ర ఆస్పత్రిలో ఏర్పాటైన ఎక్స్‌రే కేంద్రం పని చేయుటంలేదనీ, ఈ విషయమై మద్రాసు ఎలెక్ట్రిక్ సంస్థకు తెలియుటచేసి వున్నందున ఆ సంస్థ ఇంజనీర్లను పంపుతున్నారనీ రాష్ట్ర వైద్యశాఖ మంత్రి శ్రీ దూర్లగడ్డ శివరామ ప్రసాద్ అన్నారు.

గుంటూరు పురపాలక సంఘానికి, మురికినీరు పారుదల పథకం క్రింద ఋణాలను మంజూరు చేయుమని జీవిత బీమా సంస్థను కోరామనీ, ప్రథమంలో ఈ ఋణాన్ని సద్వినియోగం చేసుకొని, తర్వాత ఇతరంగా సహాయానికి ప్రభుత్వం వద్దకు రావచ్చుని రాష్ట్రపట్టణ పాలకశాఖమంత్రి శ్రీ అలపాటి వెంకటామయ్య తెలియజేశారు.

BELL'S ARROWROOT For Quality
P.V. ITTOOP POST BOX 431 MADRAS-3
బెల్సు ఆరో రూటుకు స్టాకిస్టులు కావలెను

లోధ్ర
కేసరి కుటీరం (ప్రైవేట్) లిమిటెడ్ రాయపేట, మద్రాసు-14
ఏజంట్లు: సీతారామ జనరల్ స్టోర్సు (ఏజన్సీస్)



పెద్దవారికి సామాన్య సైజులలోను పిల్లలకు ప్రత్యేక సైజులలోను లభించుచున్నవి.
Aryan Regd.
ఆర్యన్ మీరు కొనుటకు అత్యుత్తమమైనది
పళ్ళు సుఖగు బాగా పట్టాలంటే ఎల్లప్పుడూ ఆర్యన్ షేవింగ్ బ్రష్‌నే వాడండి

సంగ్రహ ప్రకటనలు

కావలెను

S.S.L.C. & MATRIC, హెచ్. ఎస్. సి. విద్యార్థి, విద్యార్థినులకు టెలిగ్రాఫిస్టులుగను, సిగ్నలర్సుగను, టెలిఫోన్ ఆపరేటర్సుగను, వైర్‌లెస్ ఆపరేటర్లుగను శిక్షణ యివ్వబడును. మంచి ఉద్యోగ అవకాశములు గలవు. ప్రాస్పెక్టస్ అండ్ అప్లికేషన్ ఫారంనకు 50 న. పై. పంపవలయును.

A.T. & W.T. COLLEGE, Pothurivarithota, GUNTUR.

టెండరు ప్రకటన

పెదకూరపాడు పంచాయతీ

సత్తెనపల్లి తాలూకా పెదకూరపాడు పంచాయతీ ఎగ్జిక్యూటివ్ ఆథారిటీవారిచే యీ దిగువ నుదహరించిన సామానులు సప్లై చేయుటకుగాను 16—8—62 వ తేదీ సాయంత్రం 4—00 గంటలవరకు సీల్డు టెండర్లు తీసుకొనబడును. అదే రోజున టెండర్లు తెరువబడును.

1. 1962—63 సం. స్టేషనరీ సామానులు సప్లయి చేయుట. డిపాజిట్టు రు. 20—
2. కంపోస్టుబండి ఖరీదునకు సప్లయి చేయుట. డిపాజిట్టు రు. 50—
3. పాకీవాని తోపుడు బండి. (Wheel barrow drum) డిపాజిట్టు రు. 15—

ఎస్. బి: వివరములు పంచాయతీ ఆఫీసు పని చేయు కాలములో తెలుసుకొనవలెను.

(సం) వి. కోటేశ్వరరావు, ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్.

"భజగోవిందం"పై ప్రసంగాలు

శ్రీ స్వామి చిన్మయానందుల వారిచే ఆగస్టు 11 నుండి 1962 ఆగస్టు 16 వరకు ఉదయం 6—30 నుండి 7—30 వరకు, సాయంత్రం 6—30 నుండి 8—00 వరకు అబట్స్ బరీలో 84, మౌంట్‌రోడ్డు తేనాంపేట— మద్రాసు—18. అందరికి స్వాగతం.

చిన్మయామిషన్—మద్రాసు.

సి. పి. డబ్లియు. డి. మద్రాసు

విశాఖపట్నంలో ఆఫ్‌షోర్ ఫిషింగ్ స్టేషనుకు ఆఫీసు, వర్కుషాపు నిర్మించే నిమిత్తం సీల్డు టెండర్లు 17—8—62 తేదీవరకు మద్రాసు—10, సి. పి. డబ్లియు. డి. మద్రాసు సెంట్రల్ డివిజన్, ఎగ్జిక్యూటివు ఇంజనీరుచే కోరబడుతున్నవి. ఎస్టిమేటు ఖరీదు రు. 1,09,422— టెండరుఫారం ఖరీదు రు. 10— మిగతా వివరములకు 4—8—62 తేదీ ఇండియన్ ట్రేడ్ జర్నల్ చూడండి.

డి ఎ—925(14)62

దక్షిణ రైల్వే

టెండరు నోటీసు

రైల్వే వారు నిర్వహిస్తున్న ఫలహార శాలలకు సీలువేసిన టెండర్లు పంపవలసినదిగా గుంతకల్లు దక్షిణ రైల్వే డివిజనల్ సూపరింటెండెంట్ కోరుతున్నారు.

వరుస నెం.	వస్తువు పేరు	ఫలహారశాల పేరు	కాంట్రాక్టు కాల పరిమితి
1.	పాలు	గుంతకల్లు	1—11—62నుండి
2.	పాలు	కడప	15—11—62నుండి

టెండరు పత్రాల జారీకి గడువు 20-8-62 తేదీ సా. 3 గంటలు. డివిజనల్ పే మాస్టరు అండ్ క్యాషియర్, దక్షిణ రైల్వే, గుంతకల్లు వారికి ప్రతి టెండరుకు రు. 150/—ఎర్నెస్టు ధనం చెల్లించడానికి గడువు 27-8-62 తేదీ సా. 3గం. టెండర్లు చేరడానికి గడువు 31—8—62. తేదీ సా. 3గం.లు. టెండరుపత్రాలు మరెవ్వరికి బదిలీ చేయరాదు. ఒక్కొక్క టెండరు పత్రానికి రు. 5 — మనీఆర్డరు ద్వారాగాని, స్వయంగా గాని డివిజనల్ పే మాస్టరు, దక్షిణరైల్వే, గుంతకల్లుకు చెల్లించి డివిజనల్ సూపరింటెండెంటు, దక్షిణ రైల్వే, గుంతకల్లు వారి ఆఫీసు నుంచి టెండరు పత్రాలను పొందవచ్చును. ఇతర వివరాలు టెండరు పత్రాలపైన చూడవచ్చును.

గమనిక:—ఆహారశాలలకు సరఫరాచేసిన పాలకు ఏ రోజు డబ్బు ఆ రోజునే అక్కడికక్కడే చెల్లిస్తారు—కాని ఈ పద్ధతి మార్పు చెందవచ్చును.

డివిజనల్ సూపరింటెండెంట్,
గుంతకల్లు, 29—7—62.

చిత్తూరు జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ లిమిటెడ్

నెం యు 531 చిత్తూరు

అమ్మకం నోటీసు

చిత్తూరు జిల్లాలోని కావలసిన రైతులకు కంట్రోలు ధరలకు అమ్మటానికి ఈ క్రింది ఇనుము—ఉక్కు వస్తువులు లభ్యమవుతాయి. ఈ రకాలను పారిశ్రామిక అవసరాలకు కూడా అమ్ముతారు.

1.	ఎం.ఎస్. రౌండ్సు	3/4×18'	— 900 సింగిల్స్.	రూ. 7.95	ఒక సింగిల్
2.	,,	3/4×15'	— 398 సింగిల్స్	రూ. 6.77	,,
3.	,,	3/4×12'	— 6 సింగిల్స్	రూ. 5.30	,,
4.	ఎం.ఎస్. రాడ్స్,	5/8×18'	— 560 సింగిల్స్	రూ. 5.64	,,
5.	ఎం.ఎస్.స్క్వేర్స్.	1¼×16.4 అడుగులు	—296 సింగిల్స్	రు. 41.15	ఒక సింగిల్
6.	ఎం.ఎస్. ఫ్లాట్స్.	2 1/8×5/8×18'	449 జతలు.	రు. 48.53	ఒకజత.
7.	,,	2 1/8×5/8×17'	15 జతలు	రూ. 46.68	,,
8.	,,	2 1/8×5/8×16	15 జతలు	రూ. 44.01	,,
9.	ఎం.ఎస్.ఫ్లాట్స్	1 7/8×5/8×17	292 జతలు	రూ. 46.68	,,
10.	,,	1 7/8×5/8×14	37 జతలు.	రూ. 38.67	,,
11.	,,	1 7/8×5/8×12	13¼ జతలు.	రూ. 33.33	,,

కొన దలపెట్టిన వారు, బిజినెస్ మేనేజరు—చిత్తూరు డిస్ట్రిక్ట్ కోపరేటివ్ మార్కెటింగ్ సొసైటీ లిమిటెడ్, చిత్తూరు, రిజిష్టర్డ్ ఆఫీసు నెం. 92/13 తిరువేంగడస్వామి నాయుడు వీధి, చిత్తూరు—వారిని కలుసుకోవచ్చును.

చిత్తూరు, 2—8—1962.

సం. ఎస్. పి. చెంగల్రాయనాయుడు, అధ్యక్షుడు.

భారత దేశపు జనాభాలెక్కలు 1961

తుది జనాభాలెక్కల వివరాలు తెలిపే పుస్తకం ఆగస్టు నెలలో సిద్ధమౌతుంది

ఇది వివిధ రాష్ట్రాల, యూనియన్ ప్రాంతాల, పరిపాలనా విభాగాల, జిల్లాల, నగరాల, పట్టణాల, ఇతర ప్రాంతాల తుది జనాభా వివరాలను తెలిపే, ఆంగ్లభాషలో 600 పేజీల డెమ్మీ క్వార్టో సంపుటము. గడచిన 60 సంవత్సరాలలోనూ జనాభా మార్పును గురించిన భోగట్టా మాత్రమేకాక, ప్రతి పరిపాలనా విభాగములోని గ్రామీణ, పట్టణ ప్రాంతాలలోని ప్రజలలో చదువుకొన్న వారి సంఖ్య, నిరక్షరాస్యుల సంఖ్య, పనిచేసేవారి సంఖ్య, పనివారలు కాని వారి సంఖ్య, స్త్రీలలోనూ, పురుషులలోనూ వేరు వేరుగా ఇవ్వబడింది. ప్రతి పరిపాలనా విభాగములోని షెడ్యూల్డు కులాలు, జాతులకు చెందినవారి సంఖ్యను బట్టి కూడా ఈ వివరాలు యివ్వబడినాయి.

ఈ సంపుటములో జనాభా లెక్కల తొలి ఫలితాలను పరిశీలించే 100 పేజీల ఉపోద్ఘాతము, 27 మ్యాపులు, అనేక ఛార్టులు, మూడు అనుబంధాలు, 1961 జనాభా లెక్కల ప్రచురణల ప్లాను ఉన్నాయి.

ప్లానింగ్, పరిపాలన, పరిశోధన, వ్యాపార రంగములలోను, తమ వస్తువులను ఇతోధికముగా విక్రయించడానికి తోడ్పడే అమూల్యమైన సంపుటము.

ప్రతులు స్థానిక ఏజెంట్ల వద్ద కాని, ఈ క్రిందివారి వద్ద కాని విక్రయమునకు లభించగలవు:

ది మేనేజర్
గవర్నమెంట్ ఆఫ్ ఇండియా పబ్లికేషన్స్ బ్రాంచి, సివిల్‌లైన్స్, ఢిల్లీ.

DA 62/283

Evergreen Expanded Metals
ఎవర్‌గ్రీన్ ఎక్స్‌పాండెడ్ మెటల్సు
మైయనూర్ రోడ్డు, శేలం-4.
ఇండియా అన్ని స్టేట్సులోను, విదేశాలలోను
సెల్లింగ్ ఏజంట్లు కావలెను.

ఊపిరి తిరగనీయకుండా బాధించే పొడి
దగ్గుకు
త్వరితమైన, నిశ్చయమైన గృహస్థ నివారిణి
Alembic గ్లైకోడిన్
టెర్ప్ వసాకా

నేడే చూడండి!
మ్యాట్నీతో ప్రారంభం
అలంకార్ - విజయవాడ



సైన్ ఆఫ్ ది
గ్లాడియేటర్ (ఇంగ్లీషు)
—శ్రీ ఫిలింస్.

ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక
దీపావళి కథల పోటీ

1,200 రూపాయలు బహుమతులు

ప్రతి ఏడాదివలెనే శుభకృతు సంవత్సరంలో కూడ దీపావళి సందర్భంలో ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక కథల పోటీ నిర్వహిస్తున్నదని ప్రకటించడానికి ఆనందిస్తున్నాము.

1961 దీపావళి కథల పోటీకి రు 1,000 ల బహుమతులు ఇచ్చాము. రచయితలు అందజేస్తున్న సహాయ సహకారాలకు కృతజ్ఞతతో, రచయితలకు ఇతోధికమైన ప్రోత్సాహమివ్వడానికి 1962 దీపావళి కథల పోటీకి రు 1,200 ల బహుమతులు ఇవ్వాలని సంకల్పించాము.

తెలుగు రచయితలు ఈ అవకాశం వినియోగించుకొని, పాఠకులకు ఉత్తమమైన కథలు సమర్పించాలనే మా పూనిక విజయవంతంగా నెరవేరడానికి తోడ్పడాలని అర్థిస్తున్నాము.

మొదటి బహుమతి రు 500 లు: రెండవ బహుమతి రు 300 లు
మూడవ బహుమతి రు 200 లు
రెండు కన్సొలేషన్ బహుమతులు : చెరొక రు 100 లు

దీపావళి కథల పోటీలో పాల్గొనేవారు పాటించవలసిన నిబంధనలు:

1. రచన రఠావు పైజులో 10-12 పేజీలకు మించరాదు.
2. సిరాతో కాగితానికి ఒక ప్రక్కనే వ్రాయాలి.
3. ఇతివృత్తం ఆంధ్రుల జీవితానికి సంబంధించినదై ఉండాలి.
4. సాంఘిక, చారిత్రిక ఇతివృత్తం ఏదైనా ఎన్నుకొనవచ్చు.
5. అనువాదాలు అంగీకరించబడవు. స్వీయరచనలు మాత్రమే పంపాలి.
6. బహుమతి పొందని కథలలో ప్రచురణార్హమైనవి ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రికలో ప్రచురించే హక్కు మాకు ఉన్నది.
7. బహుమతి పొందని రచనలలో ప్రచురణార్హం కాని వాటిని రచయితలకు త్రిప్పిపంపగలము.
8. పోటీకి రచన పంపేటప్పుడు కవరు మీద 'దీపావళి కథల పోటీకి' అని స్పష్టంగా వ్రాయాలి.

బహుమతి పొందిన కథలను ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక దీపావళి ప్రత్యేక సంచికలో ప్రచురించగలము

దీపావళి కథల పోటీకి రచనలు మాకు చేరవలసిన ఆఖరి తేదీ | 1962 సెప్టెంబరు 25

ఎడిటర్

రేడియో

(సోమవారం, ఆగస్టు 6)
తెలుగులో వార్తలు :
ఉదయం 7; మధ్యాహ్నం 1-50
సాయంత్రం 7 గం
ఆంగ్లములో వార్తలు :
ఉదయం 8; మధ్యాహ్నం 1-30;
సాయంత్రం 9 గం.

హైదరాబాద్ (ఎ)

405.4 మీటర్లలో ఉదయం: 6—30 సుప్రభాత్, 6—35 భక్తిరంజని:వెంకటాద్రి స్వామి కీర్తనలు, 6—55 కార్యక్రమ వివరణ, 7—00 తె. వా, 7—15 సంగీత శిక్షణ (విజయవాడనుండి రిలే), 7—30 మాణిక్‌వర్మ ఖయాల్, 8—00 ఆం. వా, 8—15 హిం. వా, 8—30 హిందూస్థానీ సంగీత శిక్షణ:రాగ్‌జైజైవంతి, మధ్యాహ్నం: 11—40 మాధ్యమిక పాఠశాలలకు (విజయవాడనుండిరిలే) 12—10 మాధ్యమిక పాఠశాలలకు (ఉర్దూ), 12—30 కార్మికుల కార్యక్రమం (విజయవాడనుండి రిలే), 1—00 సువర్ల లక్ష్మీనరసింహశాస్త్రి:వయొలిన్, 1—30 లయ విన్యాసం, 1—50 తె. వా, 2—10 ఉర్దూలో వార్తలు, 2—30 వాతావరణ సూచన, సాయంత్రం: 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—15 కదంబ కార్యక్రమం(హిందీ), 7—00 తె. వా, 7—15 సోక్—ఓ—సాజ్, 7—30 కర్ణాటక సంగీత కచేరీ (విజయవాడనుండి రిలే), 9—00 ఆం. వా, 9—15 ఉర్దూలో వార్తలు, 9—30 ఆర్. డి. జోషి:వయొలిన్ 9—45 రసమయి (విజయవాడనుండి రిలే), 10—30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్ (బి)

60.12 మీటర్లలో మధ్యాహ్నం: 12.10 గాత్ర కదంబం, 2—00 సువర్ల లక్ష్మీనరసింహశాస్త్రి:వయొలిన్, 2—30 వాతావరణ సూచన, సాయంత్రం: 6—15 గ్రామస్థుల కార్యక్రమం, 7—00 తె. వా, 7—15 గ్రామస్థుల కార్యక్రమం, 9—15 ఎంకిపాటలు: ఎస్. బాలమురళీకృష్ణ, 10—30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ :

357.1 మీటర్లలో ఉదయం: 6—30 శుభోదయం, 6—35 భక్తిరంజని (హైదరాబాద్‌నుండి రిలే), 6—55 ప్రసారతరంగిణి 7—00 తె. వా, 7—15 సంగీత శిక్షణ, 7—30 హైదరాబాద్‌వలె, 8—00 ఆం. వా, 8—15 హిం. వా, మధ్యాహ్నం: 11—30 లలిత సంగీతం, 12—10 గీత మంజరి, 12—30 కార్మికుల కార్యక్రమం 1—00 మంచాల జగన్నాధరావు:వీణ, 1—30 శాస్త్రీయ సంగీతం, 1—50 తె. వా, 2—00 వాతావరణ సూచన, సాయంత్రం: 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—15 గ్రామస్థుల కార్యక్రమం, 7—00 తె. వా, 7—15 గ్రామస్థుల కార్యక్రమం, 7—30 ఎస్. పి. జగన్నాధాచార్యులు ఎస్. పి. హెచ్. కృష్ణమాచార్యులు:వయొలిన్ డి. రామమోహనరావు మృదంగం, 9—00 ఆం. వా, 9—30 వాద్య సంగీతం, 9—45 రసమయి సాహిత్య కార్యక్రమం పాండురంగ మహాత్మ్యము రామకృష్ణుని రచనాశిల్పం ప్రసంగం దీపాల పిచ్చయ్యశాస్త్రి, 10—00 భక్తిరంజని:పెద్దింటి సూర్యనారాయణ దీక్షితర్ కీర్తనలు, 10—30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మద్రాసు (ఎ)

416.7 మీటర్లలో ఉదయం: 6—45 మంగళగానం, 7—00 వాద్య సంగీతం, 7—30 పి. గిరిజ, 8—00 మధురగీతం, మధ్యాహ్నం: 1—30 గానమంజరి, 1—40 హిం. వా, 1—50 గీతమంజరి, 2—00 తమిళమున వార్తలు, 2—40 వాతావరణ సూచన, సాయంత్రం: 5—30 జానకీనాధన్: వీణ, 7—50 వాద్య సంగీతం, 8—00 శ్రీరంగం వి. ఎస్. కృష్ణమూర్తి, 8—30 కవియూర్ పి. కె. రేవవర్మ, 9—00 కదంబం, 9—15 ప్రసంగం (హిందీ), (తిరుచ్చినుండిరిలే) 9—30 కల్పకం స్వామినాధన్, మయూరం వెంకటేశన్:మృదంగం, 10—30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మద్రాసు (బి)

211.3 మీటర్లలో ఉదయం: 7—00 తె. వా, 7—15 వాద్యగోష్ఠి, 8—00 ఆం.వా మధ్యాహ్నం: 1—00 కదంబం, 1—30 ఆం. వా, 1—40 గీతమంజరి, 1—50 తె. వా, 2—00 మధురగీతం, సాయంత్రం: 5—30 పాశ్చాత్య సంగీతం, 5—50 స్థానిక ప్రకటనలు వాణిజ్యవార్తలు(ఆంగ్లం), 6—00 ఆం. వా, 6—35 మంగళం రామమూర్తి, 7—00 తె. వా, 7—15 పెరియస్వామి తూరన్ కృతులు కె. ఎస్. వెంకటరామన్, 7—50 సముదుపాల్ పెట్టి, 8—00 శ్రోతలు కోరిన పాటలు, 9—00 ఆం. వా, 9—15 ఏటికావరి నాటిక రచన: బి. సుందరమ్మ, 9—30 రేడియో నాటక గీతాలు, 9—45 రసమయి (విజయవాడనుండి రిలే), 10—30 ప్రసార సమాప్తి.

మద్రాసు (సి)

193.5 మీటర్లలో వివిధభారతి (రిలే)

దుమాన్ రైలు ప్రమాదం: ఆగస్టు 25 నుండి విచారణ

ఢిల్లీ, ఆగస్టు 3—జులై 21 తేది దుమాల్ స్టేషన్ వద్ద అమృతసర్—హౌరా మెయిలు గూడ్సు రైలుతో ఢీకొట్టిన ప్రమాదంపై విచారణకు భారత ప్రభుత్వం పంజాబ్ హైకోర్టు మాజీ న్యాయమూర్తి శ్రీ బిషన్ నారాయణ్ అధ్యక్షత క్రింద నియమించిన సంఘం ఈ నెల 25 తేదీ నుండి మాక్డోనాల్డ్ రస్తాపై ఉన్న అతిధిగృహంలో విచారణ కార్యక్రమం ప్రారంభిస్తుంది అని నిన్న ప్రకటించారు.



మైసూరులో కన్నడ దినపత్రిక 'సాధ్వి' రజతోత్సవాలలో శుక్రవారంనాడు రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్‌కు ఉత్సవ సంఘ అధ్యక్షుడు శ్రీ తిమ్మప్ప ఒక సాలంకృత పేటికను బహూకరించారు

నాగార్జునసాగర్‌ను కేంద్రం నిర్వహిస్తే రాష్ట్రానికి లాభం

పార్లమెంటు సభ్యులు ప్రత్యేకశ్రద్ధ చూపాలని ముఖ్యమంత్రి విజ్ఞప్తి

(ఆంధ్రప్రభ ప్రతినిధి) హైదరాబాదు, ఆగస్టు 4—

నాగార్జునసాగర్ ప్రాజెక్టు నిర్మాణం, రాష్ట్రంలో విద్యుచ్ఛక్తి ఉత్పత్తి పెంపు గురించి పార్లమెంటు సభ్యులు హెచ్చుగా కృషి చేయాలనీ, నాగార్జునసాగర్‌ను కేంద్రం చేపట్టితే ఈ ప్రాజెక్టు పద్దులను ఇతర కార్యక్రమాలకు వాడుకోవచ్చనీ ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి పార్లమెంటు సభ్యులకు హితవు చెప్పారు.

ఆంధ్ర పార్లమెంటు సభ్యుల సమావేశంలో ఉపన్యసిస్తూ ముఖ్యమంత్రి ఈ క్రింది విధంగా అన్నారు:— రాష్ట్ర వ్యవసాయ పరిశ్రమల అభివృద్ధికి విద్యుచ్ఛక్తి ఉత్పత్తి చాలా అవసరమని ఇదివరకే కేంద్రానికి నచ్చచెప్పటం జరిగింది. ఈ సమస్యలకు సంబంధించిన అన్ని రకాల సమాచారాన్ని పార్లమెంటు సభ్యులు రాష్ట్ర ప్రభుత్వం నుంచి గ్రహించి ఇందుకు సంబంధించిన అన్ని రకాల కార్యక్రమాలు త్వరగా మంజూరు అయ్యేలాగు చూడాలి. రాష్ట్రానికి అవసరమైన విదేశీమారక ద్రవ్యం మంజూరుకై పార్లమెంటు సభ్యులు కేంద్రానికి నచ్చచెప్పాలి.

నాగార్జునసాగర్ ప్రాజెక్టు రాష్ట్ర తృతీయ ప్రణాళికకు సంబంధించినది కాదని అందరికీ తెలిసిన విషయమే. ఈ ప్రాజెక్టును కేంద్రం చేపట్టినట్లైన ఇందుకు మంజూరైన 50కోట్ల రూపాయలను ఇతరఅభివృద్ధి పనులకు వాడుకోవచ్చును.

ఈ ప్రాజెక్టును ప్రణాళికేతర కార్యక్రమంగా నిర్ణయించినా, నిర్ణయించకపోయినా, ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా ధనాభావంవల్ల కొన్ని పనులు నిలుపుదల చేసుకోవలసి వస్తున్నది. నాగార్జునసాగర్ ప్రాజెక్టును రాష్ట్ర ప్రభుత్వం ధనం హెచ్చుగా ఖర్చు కాకుండా, ఈ భారాన్ని కొంతవరకూ కేంద్రం భరించేలాగు చూడాలి.

క్షామ నివారణకై ఇంతవరకూ అమలు జరిపిన పథకాలన్నీ ఏమంత సంతృప్తికరంగా లేవు. కొన్ని తాలూకాలలో ప్రజల ఇబ్బందులు తీరటానికి కొన్ని తాత్కాలిక నివారణ పనులు చేయించారు. ఈ పనులన్నీ శాశ్వతమైన లాభాలను చేకూర్చలేక పోయినవి. ఈ కార్యక్రమాలన్నీ తాత్కాలిక మైనవిగా భావించవలసి వుంది.

తృతీయ ప్రణాళికా పథకాల నుంచీ వరద నివారణ పనులనుకూడా వేరు చేయవలసి వున్నది. ఈ కార్యక్రమాలను అమలు జరుపటానికి కూడా మనం హెచ్చుగా ధన ఇబ్బందులు ఎదుర్కొనవలసి వున్నది. ఆంధ్ర పార్లమెంటు సభ్యులలో అనుభవజ్ఞులైన డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డి, డాక్టర్ బూర్గుల రామకృష్ణరావువంటివారు వుండటం చాలా లాభదాయకము. వీరుకాక పార్లమెంటు సభ్యులలో చాలమంది యువకులున్నందున అన్ని రకాల సమస్యలపైన చాలా ఉత్సాహంతో పని చేయగలరని ఆశిస్తున్నాను. రాష్ట్రానికి సంబంధించిన నీటి పారుదల, విద్యుచ్ఛక్తి, విద్య, పరిశ్రమలు, సమాచార రహదార్లకు, పార్లమెంటు సభ్యులు వివిధ సంఘాలుగా విడిపడి చర్చలు జరుపటం లాభదాయకం కాగలదు.

చర్చను ప్రారంభిస్తూ శ్రీ రామేశ్వరరావు (మహబూబ్ నగర్) ఈ క్రింది విధంగా అన్నారు: రాష్ట్రానికి సంబంధించిన అవసరాలన్నీతెలియజేసే బొగట్టా ముందుగా పార్లమెంటు సభ్యులకు అందజేయాలి. గత కొద్ది సంవత్సరాలుగా మనం రంగంలో సాధించిన అభివృద్ధి అంత సంతృప్తికరంగా లేకపోవటం చాలవిచారకరమైన విషయం. రాష్ట్ర సమగ్ర అభివృద్ధిని గురించి శాశ్వతమైన 20 ఏండ్ల ప్రణాళిక రొకదానిని రూపొందించుకొని అమలు జరుపటానికి కృషి చేయటం చాల అవసరమైన విషయం. ప్రభుత్వశాఖ లన్నిటిలోనూ ఒక్కొక్క ప్రణాళికా విభాగాలు ఏర్పాటు చేయటం లాభదాయకంగా వుంటుందని సూచిస్తున్నాను.

రాష్ట్ర ఆర్థిక పరిస్థితులను గురించి శ్రీ లోకనాథం ఒక సమగ్రమైన నివేదికను సమర్పించారు. ఈ నివేదికలోని అన్ని అంశాలను క్షుణ్ణంగా పరిశీలించి అమలుజరుపటానికి అవసరమైన ఆర్థిక వనరులను చేకూర్చుకోవటానికి ప్రయత్నించాలి. ప్రథమంగా రాష్ట్రంలో మనం ధనం ఎంతవరకూ సమకూర్చుకోవచ్చో లెక్క చూసుకోవాలి.

రాష్ట్రానికి సంబంధించిన అన్ని రకాల పథకాలలోనూ అవసర క్రమాన్ని నిర్ణయించుకోనిదే, ఈ కార్యక్రమాలపై అంత హెచ్చుగా శ్రద్ధ చూపటంచాల క్లిష్టతరం కాగలదు. మనవరిపాలనా విధానాలను కూడా చాలవరకూ పునర్వ్యవస్థీకరించుకోవలసిన అవసరం వున్నది. పాత కాలపు విధానాలతో పనులు జరపడం చాల క్లిష్టతరమైనది.

ప్రభుత్వ ఖర్చుల్లో దుబారం కాకుండా చూడటానికి గత నూరు సంవత్సరాలుగా లేనిపోని నిబంధనలు రూపొందించుకొంటూ నేవస్తున్నాము. కానీ ఒక పైసా పొదుపు చేయటానికి లక్షల కొలది ధనం ఖర్చు కారాదు. తృతీయ ప్రణాళికకు సంబంధించిన సమస్త బొగట్టా ఇంతవరకూ పార్లమెంటు సభ్యులకు తెలియజేయలేదు. రాష్ట్రంలో వ్యవసాయంతోపాటు ఇతర సమస్యలకు కూడా హెచ్చు ప్రాధాన్యం ఇవ్వనిదే త్వరగా అభివృద్ధి చెందే సూచనలు కన్పించవు.

శ్రీ అక్బర్ అలీఖాన్ ఈ క్రింది విధంగా అన్నారు:—కేంద్ర బడ్జెట్టు సమావేశాలకు పూర్వమే రాష్ట్ర పార్లమెంటు సభ్యులందరూ సమావేశమై చర్చలు జరపనిదే, రాష్ట్ర సమస్యలన్నీ కేంద్రానికి నచ్చచెప్పటం చాల క్లిష్టతరం కాగలదు. కేవలం ఆహార సమస్యనే ప్రధానంగా చూడరాదు. విద్యా సమస్యలకు కూడా తగు ప్రాధాన్యం ఇవ్వాలి.

శ్రీ నార్ల వెంకటేశ్వరరావు (రాజ్యసభ) ఈ క్రిందివిధంగాఅన్నారు:-పార్లమెంటుసభ్యులందరికీ రాష్ట్ర అవసరాలను గురించి ప్రథమంగా తెలియజేయాలి. ఇతర దేశాలన్నింటితో పాటు మనంకూడా హెచ్చుగా అభివృద్ధిని సాధించటానికి పారిశ్రామిక రంగంపై హెచ్చుగా మొగ్గు చూపడంకన్నా వేరే మార్గం కన్పించదు. ఇటలీ, తూర్పు జర్మనీ లాంటి చిన్నచిన్న దేశాలు నూతన పరిశ్రమలను స్థాపించుకొని హెచ్చుగా అభివృద్ధి చెందినవి. కృష్ణ, గుంటూరు జిల్లాల వాస్తవ్యులు చాలమంది నూతన పరిశ్రమలను స్థాపించటంలో హెచ్చు ఆసక్తి చూపుతున్నారు. కానీ ఈ నూతన పరిశ్రమల స్థాపనగురించి హెచ్చు సమాచారం తెలియదు. కేంద్ర సహాయం అరిస్తున్నప్పుడు మన అవసరాలకన్నా హెచ్చుగా కోరుతూ రావాలి. ఈ విధంగాచేస్తే కనీసంమన అవసరాల కోసం ధనం చేకూరగలదు.

డాక్టర్ కె. యల్. రావు (విజయవాడ) ఈ క్రింది విధంగా అన్నారు:—లోకనాథం నివేదికలో చాల లోపాలువున్నవి.ఉదాహరణకు మనరాష్ట్రంలో బొగ్గు నిల్వలు 12 కోట్ల టన్నులుగా చూపటం జరిగింది. కానీ వాస్తవానికి బొగ్గు నిల్వలు 40 కోట్ల టన్నులుగా వున్నవి. మన రాష్ట్రానికి ప్రత్యేకంగా లఘు పరిశ్రమలు ప్రాంతీయ ఎగుమతులు, ఇనుము, కంట్రోలరు, కార్యాలయాలు అవసరమైనవి.

శ్రీ తెన్నేటి విశ్వనాథం మాట్లాడుతూ ఈ క్రింది విధంగా అన్నారు:—రాష్ట్ర అవసరాలను గురించి కేంద్రం అన్ని సందర్భాలలోనూ పాక్షికంగానేవ్యవహరిస్తున్నది. చిన్న చిన్న పరిశ్రమలకు అవసరమైన రూ. 30, 40, 50 లక్షల ధనానికి కూడా రాష్ట్ర ప్రభుత్వం అనవసరంగా కేంద్ర ప్రభుత్వాన్ని అర్థించటం ఏమంత గౌరవప్రదంగా లేదు. రాష్ట్ర పరిస్థితులకు సంబంధించినంతవరకూ ఎవరు ప్రశ్నించినా, విదేశీ మారక ద్రవ్యం లేదనీ, ముడి పదార్థాలను, సాంకేతిక అనుమతిని కేంద్రం మంజూరుతి చేయ లేదనీ రాష్ట్ర ప్రభుత్వం చెబుతున్నది.

వరద నివారణ కార్యక్రమాలు, పథకాలు ప్రణాళికాబద్ధమైనవి కానందున ప్రణాళికలో చేర్పించవలసిన అవసరం కన్పించదు. రాష్ట్ర అవసరాలను గురించి పార్లమెంటు సభ్యులందరూ కేంద్రంపై గట్టిగా ఒత్తిడి చేస్తే మన అవసరాలన్నీ త్వరగానే మంజూరు కాగలవు. రాష్ట్రంలో కాఫీ పంటల పెంపకానికి కేంద్రం తనుమతి నిస్తున్నది. ఈ కార్యక్రమ ఫలితంగా కేంద్రం హెచ్చుగా విదేశీ మారక ద్రవ్యాన్ని సంపాదించుకొన్నది. ఈ కారణంగానే త్వరగా అనుమతి లభ్యమైనది.

శ్రీ జి. లచ్చన్న (స్వ. పా.) ఈ క్రింది విధంగా తెలియజేశారు. రాష్ట్రానికి కూడా ఒక ప్రణాళికా మండలి విధిగా అవసరమై వున్నది. ప్రభుత్వం, ప్రభుత్వేతర కార్యక్రమాల మధ్య హెచ్చు విచక్షణాభావం, పాక్షిక దృష్టి వుండరాదు. పరిశ్రమలు స్థాపించదలచుకొన్నవారందరికీ తగు విధంగా ప్రాధాన్యమిచ్చి, అవసర సహాయాన్ని అందజేయాలి.

ఈ సమావేశంలో ముఖ్యమంత్రి చేసిన సూచనలను బలపరుస్తూ శ్రీ నివర్తి వెంకటసుబ్బయ్య (ఆదోని) శ్రీమతి అమ్మన్నరాజా, రాష్ట్ర మంత్రులు శ్రీ పి. వి. జి. రాజా, శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి ఉపన్యసించారు. రాబోవు సంవత్సరంనుంచీ కేంద్రానికి సాలీనా రూ. 2 కోట్ల మేరకు పద్దులు చెల్లించాలని వా రన్నారు.

వివిధ రకాల ఉపసంఘాలకు సమావేశకర్తలుగా ఈ క్రిందివారిని ప్రకటించటం జరిగింది:—డాక్టర్ కె. యల్. రావు (నీటి పారుదల, విద్యుచ్ఛక్తి), శ్రీ అక్బర్‌అలీఖాన్ (విద్య, ఆరోగ్యం) వై. ఈశ్వరరెడ్డి (క్షామ నివారణకు పథకాలు), శ్రీమతి అమ్మన్న రాజా (రహదార్లు, సమాచారం),

అనంతపురంజిల్లా పొలాలగట్ల నిర్మాణం

రు. 190 వేలు మంజూరు: శాసనసభలో ప్రకటన

హైదరాబాద్, ఆగస్టు 1—అనంతపురం జిల్లాలో పొలాలలో గట్ల నిర్మాణానికై 1962—63 సంవత్సరానికి రూ. 190 వేలు మంజూరు చేశారని శ్రీ పి. అంతోనిరెడ్డికి వ్యవసాయ మంత్రి శ్రీ అద్దూరు బలరామరెడ్డి వ్రాతపూర్వకంగా జవాబిచ్చారు.

రాష్ట్రంలో ఎరువుల మిశ్రమాలు తయారు చేసే సంస్థలు మొత్తం 70 ఉన్నాయనీ, గుంటూరు జిల్లాలో 28, తూర్పు గోదావరి జిల్లాలో 8, పశ్చిమ గోదావరి జిల్లాలో 7, కృష్ణలో 5, నెల్లూరులో 2, కర్నూలులో 4, కడపలో 4, నిజామాబాదులో 8, చిత్తూరు, హైదరాబాద్, వరంగల్, మెదక్ జిల్లాలలో ఒక్కొక్కటి వంతున ఉన్నాయనీ శ్రీ ఎన్. వెంకటస్వామికి శ్రీ రెడ్డి తెలిపారు.

రాష్ట్రంలో మొత్తం 139 మంది ఐ. ఎ. ఎస్. ఉద్యోగులు ఉన్నట్లు శ్రీ కోదాటి రాజమల్లుకు ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి చెప్పారు.

చిత్తూరు జిల్లా, కుప్పంలోని జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో తరగతి గదులు, తదితర వసతులను అత్యవసరంగా కల్పించవలసి ఉన్నదనీ, రూ. 54 వేలు మంజూరు చేసే విషయమై పరిశీలిస్తున్నారనీ శ్రీ ఎ. పి. వజ్రవేలుకు విద్యామంత్రి శ్రీ పి. వి. జి. రాజా తెలిపారు.

అనంతపురం తాలూకా కొరకోడు గ్రామంలోని చెరువు మరామతును అంచనాలకు చీఫ్ ఇంజనీరు ఆమోదించగానే పని మొదలు పెట్టుతారని శ్రీ పి. అంతోనిరెడ్డికి మంత్రి శ్రీ ఎ. పి. సుబ్బారెడ్డి జవాబిచ్చారు.

సమాచార—పౌరసంబంధాలశాఖ ఉద్యోగాలు వేటికీ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌తో సంబంధం లేకుండా చేశారని శ్రీ కొండయ్యకు మంత్రి శ్రీ పి. వి. నరసింహారావు తెలిపారు.

నెల్లూరులో స్త్రీ హత్య

నెల్లూరు, ఆగస్టు 3— మూలాపేటలోని మేజర్ కె. పి. ఎస్. రెడ్డి ఇంట్లో ఒక మధ్య వయస్కురాలు గురువారంనాడు మరణించింది. గోవిందరెడ్డి అనేవంటివాడు హత్య చేసిఉంటాడని అనుమానం—పైగా ఇతడు ఇంకా పోలీసులకు దొరకలేదు. పోలీసు అసిస్టెంటు సూపరింటెండెంటు శ్రీ కె. ప్రభాకర రావు దర్యాప్తు చేస్తున్నారు. (మ. వి.)

సంగ్రహ ప్రకటనలు

వేలం ప్రకటన

గుంటూరు కో-ఆపరేటివ్ సేల్ సొసైటీ లిమిటెడ్, గుంటూరు.
నం. ఎస్. 737

ఇందుమూలముగా అందరికి తెలియజేయునది ఏమనగా గుంటూరు కో-ఆపరేటివ్ సేల్ సొసైటీ లిమిటెడ్ (లాలాపేట, గుంటూరు) సంఘము వారికి చెందినట్టిన్నీ, బాపట్ల తాలూకా గోపీపురం గ్రామము తాలూకు డి. నెం. 132—2 చెందిన య 2—51 ట్లు, మింజుమలె య 1—43 ట్లు సేరిమాగాణి భూమిన్నీ, గోపీపురం గ్రామములో పూరచెరువు కట్టకు దక్షిణమున అనుకొనియున్న 0—08 సెంట్ల స్థలమున్ను, అందులోని ఇల్లులోపల రెండు అయిటముల అస్తిని సదరు సంఘము ప్రెసిడెంటు అయిన నిశ్శంకరావు రత్తయ్యగారివల్ల 11—8—62 తేదీన సొసైటీ ఆవరణములో ఉదయం 11 గంటలకు వేలము వేయబడును. వలయువారు వేలము వివరములన్నిటిని సంఘము ప్రెసిడెంటు గారి దగ్గర తెలుసుకొనవచ్చును.

గుంటూరు, 30—7—62. నిశ్శంకరావు రత్తయ్య వ్రాలు, ప్రెసిడెంటు.

ప్రకటన

ఒంగోలు సబార్డినేట్ జడ్జీవారి కోర్టులో, బాపట్ల సబ్‌కోర్టు ఫైలు ఓ. ఎస్. 117/28 ఒంగోలు సబ్‌కోర్టు ఓ.ఎస్. 32/1954 స్కీము డిక్రీల ననుసరించి నియమింపబడిన ట్రస్టీల కాల పరిమితి 23—1—62 తేదీన మీరినది. నూతనముగా తిరిగి ట్రస్టీలను నియమింప కోర్టువారు 13—8—62 తేదీ నిర్ణయించినారు. ట్రస్టీలుగా ఉండగోరువారు వ్రాతపూర్వకముగా కోర్టువారికి మనవి దాఖలు చేసుకొనవలసిందిగా ఇందువలన తెలుపడమైనది.

(సం) వాయుని సత్యనారాయణ, అడ్వొకేటు.

టెండరు నోటీసు

విద్యుల్లోలు పంచాయతీ

ఈ దిగువ సంతకము చేసినవారిచే సీలు వేయబడిన టెండర్లు 17—8—62 వ తేదీ సాయంత్రము 4 గంటల వరకు ఈ దిగువ సుదహరించిన అయిటములకు నిడుబ్రోలు పంచాయతీ ఆఫీసులో తీసికొనబడును. సాయంత్రం 4—30 గంటలకు టెండర్లు పరిశీలించబడును. డిపాజిట్టు చెల్లించని టెండర్లు అంగీకరించబడవు. ఇతర వివరములు ఆఫీసు పనివేయు కాలములో తెలుసుకొనవలెను.

1. 1962—63 సం.నకు కావలసిన స్టేషనరీ డిపాజిటు రు. 30—
2. R.C. PIPES డిపాజిటు రు. 50—
3. నైట్‌సాయిల్ లాగుడుబండ్లు, డ్రమ్ములు, బకెట్లు. డిపాజిటు రు. 50—
4. వీధి పంపులకు కావలసిన విడిభాగములు. డిపాజిటు రు. 10—

(సం) యం. నాగేశ్వరరావు, బి.కాం., కార్యనిర్వహణాధికారి.

టెండరు నోటీసు

కొల్లిపర పంచాయతీ

తెనాలి తాలూకా కొల్లిపర పంచాయతీలో మెటలు, రబ్బీష్‌కలిసి మొత్తం రు. 6880—లు విలువగల వర్క్సులకు 9—8—62 సాయంత్రం 3 గంటలకు కొల్లిపర పంచాయతీ ఆఫీసులో సదరు పంచాయతీ కార్యనిర్వహణాధికారిచే సీల్డు టెండర్లు తీసుకొబడి అదేరోజు సాయంత్రం 3—30 గంటలకు హాజరైన టెండరుదార్ల సమక్షమున సీల్సు తెరువబడును. ప్రతి పనికి ఎస్టిమేటు విలువపై 5 పర్సెంటు టెండరు ధరావతు చెల్లించవలయును. ఇతర వివరములకు ఆఫీసు పనివేయు కాలములో తెలుసుకొనవలెను.

జి. ఏ. కరీం, కార్యనిర్వహణాధికారి.

టెండరు

ఆంధ్ర విశ్వవిద్యాలయం, వాల్తేరు.

ఫిజిక్సు డిపార్టుమెంటుకు ఫర్నిచరు సప్లయి చేసే నిమిత్తం సీల్డు టెండర్లు వాల్తేరులోని ఆంధ్ర యూనివర్సిటీ రిజిస్ట్రారుగారిచే 10—8—62 శుక్రవారం సాయంత్రం 4 గంట వరకు తీసుకొనబడును.

షెడ్యూల్సు, స్పెసిఫికేషన్సు వాటి ఖరీదు క్రింద రు. 4— చెల్లించి దరఖాస్తుమీద రిజిస్ట్రారునుండి పొందవచ్చును.

అసిస్టెంటు రిజిస్ట్రారు (అకౌంట్సు)

చిట్ టెండరు

పశ్చిమ గోదావరి జిల్లా కొవ్వూరు తాలూకా గౌరవరం గ్రామములోని ది గౌరవరం విశాల సహకార పరపతి సంఘంవారి గొడౌన్ కట్టుటకు రిజిస్టర్డు కాంట్రాక్టర్లనుండి సీలువేసిన టెండర్లు 8—8—'62 తేదీన మధ్యాహ్నం 2 గంటలకు కోరబడి అదేరోజున తెరువబడును.

ఎస్టిమేటు మొత్తం రు. 11,500 లు
డిపాజిట్టు రు. 575 లు

మిగతా వివరములు ఆఫీసు పనిచేయు కాలములో తెలుసుకొనవచ్చును.

ప్రెసిడెంటు.

ట్రాక్టర్

ట్రాక్టర్ ఫెర్గుసన్ 56 మోడలు అమ్మకానికి ఉన్నది. మంచి కండిషన్‌లో ఉంది.
రాజస్థాన్ ట్రేడింగ్ కార్పొరేషన్,
12, నీలకంఠమెహతా స్ట్రీట్, టి. నగర్,
మద్రాసు—17.

ఏజెంట్లు కావలెను

మా జంపకానాలకు, దుప్పట్లకు ఆర్డరు బుక్‌చేయడానికి కమీషన్‌మీద ఏజెంట్లు కావలెను.
CHITRAKALA TEXTILES,
Bhavani Post, S. India.

ప్రకటన

"హిందుస్థాన్ ఎలెక్ట్రిక్" స్లిప్‌రింగ్ మోటార్ 25హెచ్. పి. 960 ఆర్. పి. ఎమ్. బేర్‌షాఫ్టు—రు. 2,805/—, (2) 20 హెచ్. పి. 960 ఆర్. పి. ఎమ్. 'ఎంజెల్'తో ఆయిల్ ఇమ్మెర్సుడ్ స్టార్టర్ రు. 3,22 /— 30 హెచ్. పి. క్రాంప్టన్ మోటార్ "ఎంజె" ఆయిల్ ఇమ్మెర్సుడ్ స్టార్టరుతో క్యాష్ట్ రు. 945/— "జిఇసి" "బిర్" "హిష" మొదలైనవి మోటార్లు 5 హెచ్. పి. నుండి 30 హెచ్. పి. వరకు స్టార్టర్లు, స్విచ్ ఎక్స్ స్టాక్ నుండి లభించును. వివరాలకు ఇంజనీరింగ్ కంపెనీ (ఏజెన్సీస్) పి. బి. 909, అడయారు, మద్రాసు 20 లేక 1/11, ఎర్ర బాలుచెట్టిస్ట్రీట్, మద్రాసు 1. లేక పెన్నుబోలు వార్డురోడ్డు, తెప్పకుళం పోస్టు—తిరుచిరపల్లి.

కావలెను

మా 1963 క్యాలెండర్లు, వివిధ ఆకర్షణీయమైన డిజైనులలో అమ్మడానికి ఏజెంట్లు కావలెను. మంచి కమీషన్.
REGENT CALENDAR PVT. LTD.,
4, BEADON ST., CALCUTTA-6

ఉబ్బసం మందు

రిజిస్టర్డు ఉబ్బసం హిమాలయన్ మూలికా క్షీర పాయసంతో (ఖీర్) 15—8—62 శార్ణమినాడు, పుచ్చుకుంటె ఉబ్బసం, రొమ్ము పడిశం, పూపిరాడకపోవుట, మొదలైనవి పూర్తిగా నయమగును. జాబులు ఇంగ్లీషులో వ్రాయండి
Manager, SHRI MAHATMA SIDH BABA SEVA ASHRAM,
P.O. Chitrakot, U.P.

ప్రకటన

మా 1963 క్యాలెండర్ల ఏజెన్సీ షరతులకు వ్రాయండి. ఉచితము.
Imperial Calendar Co. (A.P.) P. Ltd
20, Sova Bazar St., Calcutta-5.

ఏజెంట్లు కావలెను

ఆకర్షణీయమైన డిజైనులలో మా ఆఫ్‌సెట్ క్యాలెండర్లకు ఆర్డర్లు బుక్ చేయుటకు ఏజంట్లు కావలెను. మంచి కమీషను. వివరాలకు వ్రాయండి:
AJANTA ART CALENDAR MFG. CO
Post Box No. 255, MADRAS-1

మా యొక్క 1963 సం. అందమైన క్యాలెండర్లకు ఆర్డర్లు తెచ్చి పెట్టాడానికి మంచి కమీషను, బోనసు పద్ధతిపైన ఏజెంట్లు కావలి. ఇష్టపడేవారు దిగువ విలాసానికి వ్రాయండి. క్యాలెండర్సు ఎంపోరియం, 493 ఆర్థర్‌రోడ్, తార్‌దేవ్ సమీపాన, బొంబాయి—34.

EDUCATIONAL

ఇంజనీరింగ్ పుస్తకములు

ప్రిన్సిపాల్సు చేతను, కలకత్తా, యింజనీర్సు ఇన్‌స్టిట్యూషను చేతను నిర్ణయింపబడినవి.

Applied Mechanics (Polytechnic 1 Year) Rs. 4.50
Applied Mechanics (B.E., A.M.I.E. & Polytechnic II Year) Rs. 6.50
Building Materials Rs. 3.75
Prabha Publications Madras-5.
స్టాకిస్టులు: విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్, విజయవాడ—2.

టెండరు నోటీసు

కొవ్వూరులోని లోకల్ లైబ్రరీ గృహమునకు రు. 1,600—గల ఎస్టిమేటు ప్రకారము ఎలెక్ట్రిఫికేషన్ చేయుటకు సీలువేసిన టెండర్లు, యీ క్రింద సంతకము చేసినవారిచే 10—8—62 తేదీ సాయంత్రం 5 గంటల వరకు తీసికొనబడును. టెండరుతోపాటు నూరు రూపాయలు రొక్కం ధరావతుగ చెల్లించవలెను. వివరములు, షరతులు ఆఫీసునుండి తెలుసుకొనవచ్చును. టెండర్లు 10—8—62 తేదీ సాయంత్రం 5—15 గంటలకు తెరవబడును.

సి. గోవిందరావు, సెక్రెటరీ,
లోకల్ లైబ్రరీ అథారిటీ (ప. గో. జిల్లా,)
ఏలూరు.

ప్రకటన

జి. వి. జి. కె. ఆర్. ఓ. హైస్కూలు, పిల్లుట్ల, (పోస్టు) పల్నాడు (తాలూకా) గుంటూరు (జిల్లా) లలో పోస్టులో తెలుగు పండిట్‌గా పని చేయుటకు పూర్తి అర్హతలు కల్గిన అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరబడుచున్నవి. పూర్తి అర్హతలు లేని అభ్యర్థులు గూడా దరఖాస్తులు పెట్టుకొనవచ్చును. దరఖాస్తులు 10—8—62 లోగా చేరవలెను. దరఖాస్తు నకలును నర్సరావుపేట జిల్లా విద్యాశాఖాధికారి గారికి పంపవలెను.
N. GOPI REDDY Correspondent,
G.V.G.K.R.O. High School, Pillutla.

ఏజెంట్లు కావలెను

ఆఫ్‌సెట్ క్యాలెండర్లకు ఆర్డర్లు బుక్‌చేయుటకు ఏజంట్లు కావలెను. మనోహరమైనడిజైన్లు లాభదాయకమైన కమీషను వ్రాయండి.
ELITE CALENDAR CO.
P.B. 1927, MADRAS-1

కావలెను

సుప్రసిద్ధ ఆర్టిస్టులచే అందముగా డిజైను చేయబడిన 1963 క్యాలెండర్లు సిద్ధంగా వున్నవి. వివిధ రకాలలో కలవు. కావ్యాసింగులో అనుభవంగలవారు ఇండియా అంతటా కావలెను.
THE AJANTA OFFSET PRINTERS
P.B. No. 132, SIVAKASI (S.I)
Tel: "AJANTA."

ఆంధ్రప్రభ కళా సాహిత్య విజ్ఞాన వేదిక

ప్రబంధం ఆంధ్రుల సృష్టి అనడం సమంజసం కాదు

'స్ఫూర్తిశ్రీ'

ఈ నాడు సాహిత్య సింహావలోకనం చేసే సమయంలో పురాణయుగమూ, ప్రబంధ యుగమూ, యక్షగాన యుగమూ, అన్నట్లుగా యుగ విభాగం చెయ్యడం జరుగుతూ ఉంది. సంగ్రహణ దృష్టికి ఒక విభాగ మెప్పుడూ అవసరమే. పదకొండవ శతాబ్దినుంచి నేటివరకు మొత్తం తొమ్మిది వందల యేండ్ల సాహిత్యాన్ని సమాలోకనం చెయ్యాలంటే ఈ విధమైన విభాగం ఎంతయినా ఉపకరిస్తుంది. ప్రత్యేక కాలంలో ఉండే వైశిష్ట్యాన్ని వేరువేరుగా గుర్తించడానికీ, పరిణామాన్ని పరిశీలించడానికీ కూడా 'యుగవిభాగం' సహకరిస్తుంది. నన్నయ భట్టునుంచి పెద్దన వరకూ పురాణయుగంగా గణించడం జరిగింది. పెద్దనతో మొదలు పెట్టి నాయకరాజుల యుగం వచ్చేవరకు ప్రబంధ యుగంగా ప్రతిష్ఠ గడించుకుంది. నాయక రాజుల కాలం యక్షగానయుగం. ఈ విధంగా స్థూలంగా నిర్ణయించడం కనిపిస్తుంది. కొందరు ఇంతకన్నా సూక్ష్మంగా నిర్ణయించాలన్న ఉద్దేశముతో నన్నయ, నన్నిచోడ, తిక్కన, శివకవి, శ్రీనాథ యుగాలుగా మొదటిపురాణయుగాన్ని విభాగించారు. ఇందులో నన్నయాదులు సృష్టించిన సాహిత్యమే ఆ యుగానికి సర్వసాహిత్య విధానమై ఉండి పోయింది. శివకవి యుగంలో ప్రధానంగా పాల్కురికి సోమన వచ్చినా పండితారాధ్యమల్లికార్జునుడు మొదలైనవారు కూడా స్థానాన్ని సంపాదించు కుంటారు. మొదటి పురాణయుగం కన్నా, ఈ విధమైన విభాగం సాహిత్యాన్ని సన్నిహితంగా పరిశీలించ డానికి అవకాశం కలుగజేస్తుంది.

ఈ తరువాత వచ్చేయుగం ప్రబంధయుగం కృష్ణరాయల పరిపాలనాకాలంలో ప్రారంభమయినది. ప్రజలు సుఖ సంపదలతో తుల తూగుతూ ఉన్నారు. కవులకు మంచి ఆశ్రయం దొరికింది. "కవితా వనితా లతా నిరాశ్రయా నశోభన్తే" అని అన్నారు కదా! దొరికిన ఆశ్రయాన్ని అనుకూలంగా ఉపయోగించుకున్నారు అనాటి కవులు. ఆంగ్ల దేశ చరిత్రలో ఎలిజబెత్ కాలాన్ని "ది నెస్ట్ ఆఫ్ సింగింగ్ బర్డ్స్" అని అంటారు. అదే విధంగా ఆంధ్ర సాహిత్య చరిత్రలో రాయలయుగం స్వర్ణకాంతులని పండించుకుంది. ప్రజ్వలమైన కవిత్వసృష్టి జరిగింది. ఒకే యుగంలో ఇంతకుముందెప్పుడూ ఇంతమంది కవులు లేరు. ఒక వేళ ఆ కాలంలో ఉండి వున్నా ఈ కాలంవరకూ జీవించలేక పోయారు. ఒక్క రాయలకాలంలోని కవులు మాత్రమే అధిక సంఖ్యలో అస్తిత్వాన్ని నిలబెట్టుకోగలిగారన్నది నిర్వివాదసత్యం.

ఇక్కడే సాహిత్యచరిత్రలో అతిశయోక్తులు వినిపిస్తున్నాయని నా విశ్వాసం. "ఆంధ్రుల సృష్టి ప్రబంధం" అనీ, ఇది 'నాన్యతో దర్శనీయం' అని అంటూ దృఢంగా పలికేవారు కొందరున్నారు. ప్రబంధం అనే ప్రక్రియ సంస్కృతంలో లేనే లేదనీ, తెలుగువాళ్ళమాత్రమే స్వతంత్రంగా సృష్టించుకున్నారనీ కూడా తమ అభిప్రాయాన్ని నిశ్చయంగా వెలిబుచ్చుతూ ఉన్నారు. అంటే సంస్కృతంవారికి సుతరామూ తెలియని ఒక నవ్య ప్రక్రియ తెలుగులో ఉన్నదనుకోవడం తెలుగు వారికి గౌరవకారణం. కాని ఆ విధమైన గౌరవం ఆంధ్రులు ఆశించ దగ్గదే అయినా ఈ విషయములో మట్టుకు ఆటువంటి గౌరవం లభించే అవకాశం లేదు. ప్రబంధ మనే పదం కాని, ప్రబంధప్రక్రియ కాని సంస్కృతం వారికి కొత్తవి కావు. అంతే కాదు. సంస్కృత సాహిత్యమే తెలుగు ప్రబంధసాహిత్యానికి మూలమని కూడా నిశ్చయంగాచెప్పవచ్చు. అయితే వైయుక్తికంగాఉండే వైశిష్ట్యాన్నీ, ప్రబంధకవులలోని ప్రాశస్త్యాన్నీ గుర్తించడమూ, అభినందించడమూ సాహిత్యవ్రతులకూ, సమాలోచకులకూ అవసరమే.

"ముక్తకేషుహి ప్రబంధేష్విద రసబంధాభినివేశినః కవయోదృశ్యన్తే" అని ధ్వన్యాలోకకర్త అయిన ఆనందవర్ధనాచార్యులు అన్నారు. దానిని బట్టి చూస్తే సాహిత్యగ్రంథాలు ముక్తకాలనీ, ప్రబంధాలనీ రెండురకాలుగా విభాగించేసినట్టు స్పష్టంగా తెలుస్తూనే ఉంది. శతకాలూ, చాటువులూ, ప్రాసంగికాలూ, స్తోత్రాలూ మొదలయినవన్నీ ముక్తకాలు. కథా శరీరం కలిగి సర్గబంధంకలవాటిని ప్రబంధాలని అంటారు. క్షేమేంద్రుడు తన 'ఔచిత్యవిచార చర్చ' అనే గ్రంథములో 'ప్రబంధౌచిత్యం' అనే పేరులో ఔచిత్యభేదాన్ని పరిగణించాడు. ఈ విధంగా సంస్కృత లాక్షణికులు ప్రబంధతత్వాన్ని యెరిగి ఉన్నారనీ, కావ్యంతో సమంగానే భావించారని తెలుస్తూనే ఉంది. అందువల్ల సంస్కృతంవారిని విడిచిపెట్టి, ప్రబంధ యుగానికిపూర్వ వర్తులయిన తెలుగువారికి ఈ పదమూ, ప్రక్రియా ఎంతవరకు తెలుసునో చూద్దాము.

నన్నిచోడ మహాకవి తన కుమార సంభవ కావ్యంలో అవతారికాభాగంలో ప్రబంధం అనే పదాన్ని ఉపయోగించాడు. ఆ పద్యం ఇది—

"జంగమ మల్లికార్జును ని
సర్గ కవిత్వవనీయ సూక్తి యు
క్తింగొనియాడి సత్కవిత
గేసముతేకనురక్తయైన భా
షాంగ్రదక్క నేలిన మ
హత్త్వము లోకమునంబ్రసిద్ధిగా
భంగిగ విస్తరించెదు బ్ర
బంధము సద్రసబంధురంబుగాన్."

ఇక్కడ ప్రబంధ పదం స్పష్టంగా కావ్యంతో సమానార్థంగా ఉపయోగపడిం దనడం సమంజసం. భారతమూర్తియైన తిక్కన మహాకవి "ఈ ప్రబంధమండలి కధినాథునిగా నే పురుషుని జేర్పంగ నౌదునా" అని కందంలో నిబంధించడమేకాకుండా "అని పూని యా దృశంబులగు పుణ్యప్రబంధంబులు" అని వచనంలోకూడా చేర్చి పలికాడు. ఎర్రాప్రెగ్గడకు "ప్రబంధపరమేశ్వరుడు" అనే బిరుదమే ఉంది. శ్రీనాథుడతడిని "సత్ప్రబంధ మహేశ్వరు శంభుదాసు" అని బిరుద పూర్వకంగా పేర్కొన్నాడు. శ్రీనాథుడు కాశీఖండ పీఠికలో వేమభూపాలుడు తనతో అన్నట్లుగా చెప్పిన పద్యంలో "ఇప్పుడు చెప్పదొడంగిన యీ ప్రబంధమంకితము సేయుము వీరభద్రయ్యపేర" అని వ్రాశాడు. దానిపైని తన నిశ్చయాన్ని తెలియ జేస్తూ "వీరభద్రేశ్వరు ప్రబంధ విభుసేజేసి కాశికాఖండము తెనుంగుగానొనర్తు" అని వ్రాశాడు. మల్లా వచనంలో "అని తమ్మహాప్రబంధకల్పనాకుతూహలాయత్త చిత్తుండనై" అంటూ పూర్వకవులను ప్రస్తుతించాడు. శృంగారనైషధకావ్యావతారికలో ఈ విధంగా వచనంలో వ్రాశాడు—

"నవరస భావామంబంధ బంధురంబుగా నొక్క ప్రబంధంబు నిర్మింపందలంచి కౌతూహలాదీనమానసుండనై తన్మహాప్రబంధప్రారంభంబునకుం దగిన పుణ్యశ్లోకపురాతన మహారాజచరిత్రం బెయ్యదియొకో యని వితర్కించు నవసరంబున" ఇందురెండుచోటులు ప్రబంధశబ్దాన్ని వాడాడు. కృతిభర్త "వాకు నొక్క ప్రబంధంబు పుణ్యశ్లోక పురాతన రాజర్షి చరితానుబంధ బంధురంబుగా రచియింపు" మనుటయే కాక "నైషధసత్కావ్య మంధ్రభాష నవయు యొనరింపు నాపేర నంకితముగ" అని కోరుకున్నాడు. దానికి అనుగుణంగానే శ్రీనాథుడు షష్ఠ్యంతాలు పూర్తయినతర్వాత "అభ్యుదయ పరంపరాభివృద్ధిగా నాయొనర్పంబూనిన యమ్మహాప్రబంధంబునకుం గథా నాయకుడు" అని అంటూ కథను మొదలుపెట్టాడు. కవి వ్రాయదలచుకున్నదీ, కృతి భర్తకు కావలసిందీ, కవి వ్రాసిందీకూడా ప్రబంధమే. దానిని ప్రబంధం కాదనీ, మరేదో అనీ అనడం యథార్థాన్ని మరుగుపుచ్చడమే అవుతుంది. క్రీడాభిరామకర్త "ద్విపదప్రబంధమున వీరనీకమ్ముంబాడె నొక్కత" అని పలనాటివీరుల కథను ద్విపద ప్రబంధంగా ముచ్చటించాడు.

సమగ్రమైన ప్రబంధమనీ ప్రప్రథమప్రబంధమనీ ప్రసిద్ధిని పొందిన మనుచరిత్రనే పరిశీలించి చూద్దాము. కృష్ణరాయలు పెద్దనతో "కృతి రచింపుముమాకు శిరీషకుసుమపేశల సుధామయోక్తుల బెద్దనార్య" అని చెప్పాడు. తరువాత కర్పూరతాంబూలంకూడా ఇస్తే పెద్దన అందుకుని "మహాప్రసాదం బని మోదంబున నమ్మహాప్రబంధనిబంధనంబునకు ప్రారంభించితి" అని చెప్పాడు. షష్ఠ్యంతముల తరువాత "అభ్యుదయ పరంపరాభివృద్ధిగా నాయొనర్పంబూనిన స్వారోచిషమనుసంభవం బను మహాప్రబంధంబునకు గథాక్రమం బెట్టిదనిన" అంటూ కథను ప్రారంభించాడు. కృష్ణరాయలు "కృతిని" కోరాడు పెద్దన ప్రబంధాన్ని ఇచ్చాడు. ఆయన అడిగింది వేరూ, ఈయన ఇచ్చిందివేరూ కావడానికి వీలు లేదు. కృతిఅంటే కావ్యం. ప్రబంధమన్నా కావ్యమే. అందువల్లనే పెద్దన రెండుపదాలు కావ్యార్థంలో నిరభ్యంతరంగా వాడుకున్నాడు.

ఇంతకూ ప్రబంధయుగానికిపూర్వమే ఎంతో కాలంగా ప్రబంధపదం బహుళప్రచారంలో ఉంది. ఆ యా కవులు తమ గ్రంథాలను ప్రబంధాలని ఘంటాపథంగా చెప్పారు. సంస్కృతంలోకూడా ప్రబంధపదాన్ని కావ్యానికి పర్యాయంగా వాడుకున్నారు. ఈ విధంగా మనుచరిత్ర పుట్టడానికి పూర్వమే ప్రబంధప్రతిష్ఠితమై ఉందని స్పష్టంగా తెలుస్తుంది. అటువంటప్పుడు తక్కిన గ్రంథాలేవీ ప్రబంధాలుకావనీ, మనుచరిత్రాది గ్రంథాలుమాత్రమే ప్రబంధాలనీ ఎందువల్ల ఏవిధంగా నిర్ణయించారో అర్థంకాకుండా ఉంది. పోనీ! లాక్షణికులు దీని కేమయినా విశేషలక్షణం చెప్పారా? దానినిబట్టి కవులనిర్ణయాన్ని త్రోసిపుచ్చి కొన్నింటినిమాత్రమే ప్రబంధా లనవచ్చు ననుకుంటే అలాంటి దేమీ కనిపించదు. పైగా అప్పకవిసాక్ష్యం దానికి విరుద్ధమై కూడా కనిపిస్తుంది.—

"అట్టి కావ్యంబు ద్వివిధమై యతిశయిల్లు బరువడి ప్రబంధ చాటుప్రబంధము లన సర్గముల సంస్కృతమున, నాశ్వాసములను దెనుగున ప్రబంధ మనునది తనరు కృష్ణ."

దీనిని బట్టి సంస్కృతంలోని సర్గ బంధకావ్యమే తెలుగులో ప్రబంధమని బుజువయింది. అంతే కాదు. సంస్కృత కావ్యాన్ని కూడా ప్రబంధ మన వచ్చునని కూడా తేలిపోయింది.

తెలుగులో ఉండేపద్యాన్ని పద్యమంటున్నాము: సంస్కృతంలో ఉన్నట్లయితే శ్లోక మంటున్నాము. సంస్కృతపద్యాన్ని పద్య మనకూడ దనే నియమం ఎక్కడాలేదు. అయినా ఒక అభ్యాసం వల్ల శ్లోకమనీ, పద్యమనీ వేరువేరుగా పలుకుతున్నాము. అలాగే సంస్కృతగ్రంథాన్ని కావ్యమనీ తెలుగు గ్రంథాన్ని ప్రబంధమని పలకడం ఒక అలవాటు. అంతకుమించి యేదయినా భేదం ఉన్నట్టు ఏలాక్షణికుడూ చెప్పలేదు. పైగా సంస్కృత కావ్య లక్షణాలే ప్రబంధానికి విధించారు. దీనినిబట్టి, ప్రక్రియనుబట్టి ప్రబంధం కావ్యానికి ఏమాత్రమూ భిన్నంకాదని తనకు తానే ప్రకటించుకుంటుంది. ఇటువంటి పరిస్థితులలో ఆంధ్రులకుమాత్రమే ప్రబంధమార్గం తెలుసుననీ, అదివారిసొంతసృష్టి అనీ, ఇతరులెవ్వరూ దీనిని ఎరుగనే యెరుగరనీ చెప్పుకోవడం సమంజసంకాదు. అమాయికులని అపమార్గం పట్టించే దిగాకూడా ఉంది. కాబట్టి మనుచరిత్రాది గ్రంథాలప్రాశస్త్యాన్ని మరొక మార్గంలో నిరూపించడం మంచిది. ప్రబంధం కావ్యమయిన ప్రతి గ్రంథానికీ వర్తిస్తుంది. దానిని ఆవిధంగానే వాడుకోవడం శుభం.

'బతుకు బరువు' (సలిలవర్ణ చిత్రము)

చిత్రకారుడు శ్రీ శీలం యతిరాజు

శ్రీ ఆకురాతి కోటేశ్వరరావు

బాలబాలికలలోని మంచిఅభిరుచులను గ్రహించి సంరక్షకులు వారినిఆయారంగాలలో వృద్ధికి తేవలెను. అంతేగాని పసితనముననే పిల్లలను విధినిషేధములతో, అదలింపులతో, బెదరింపులతో పెంపుడు కుక్కలనుగా చేయరాదు. సామాన్యముగా పిల్లలకు లలితకళలపై ఆసక్తి అధికము. కొందరుపిల్లలు నృత్యమునందు, కొందరు చిత్రలేఖనమునందు, మరి కొందరు సంగీతమునందు: ఇంకొందరుశిల్పమునందు, మరికొందరు నటనము నందు సహజాతమయిన అభిరుచిని, కొంత అభినివేశమును చూపుట మనకందరకు తెలిసిన విషయమే. కాని పిల్లలలో ఎందరు తమ ముకుళిత ప్రజ్ఞాపుష్పమును వికసితము గావించుకొనగల్గుచున్నారు? మనదేశమున పిల్లలస్థితి అధోగతియందున్నదనియే చెప్పవచ్చును. అసామాన్య కళాకారులు కాగలిగిన కొందరు పిల్లలు సామాన్య కార్మికులుగనో, కఠిన కష్టజీవులుగనో తయారగుచున్నారు. ఆటంకములనెదిరించ జాలిన ఆత్మస్థైర్యము, ఆశయసిద్ధికి తగిన ఆవరణము అందరికి నుండవు. బాల్యముననే చిత్రకళపై అంతులేని ఆసక్తి కలిగి, ఆకళలో వృద్ధికి రావలెనని ఆశించి సంస్కృతిలేని కస్వతంత్రుడివలన విలక్షణ సంస్కృతిగల గురువువలన అడుగడుగున ఎదురయిన అడ్డంకులను ఎదుర్కొనుచు తన ఆశయసిద్ధిని పొందిన చిత్రకారుడు శ్రీశీలం యతిరాజా ఈయనలోని చిత్రలేఖన మంతయు బహుకష్టార్జితమని చెప్పవలెను.

1925 లో గుంటూరులో ఇతడు ఒకసాధారణ కులిందకుటుంబములో జన్మించినాడు. ఆదినుండి అధ్యయనమునకు, చిత్రకళాభ్యాసనమునకు ఈయనతండ్రి విముఖుడు. అయిదవ యేట వర్ణమాలను, గుణితమునుమూడురోజులలోనే కష్టన్నముగా నేర్చిన ధీమంతుడు శ్రీయతిరాజా. దైవదత్తమయిన ధీశక్తియుండియు, కన్నకుటుంబములోగల ప్రోత్సాహము లేకపోవుటచేమామూలు చదువులకే నోచుకొనలేక పోయినాడు. పోనీ, ఒకవంక ఏవోబొమ్మలను గీయుచున్నను, ఆచిత్రలేఖనమునకు పితరండ్రి హిరణ్యకశిపుడగుచుండెను. బొమ్మలువేసిన చేతులు విరుగగొట్టెదనని వీరావేశము ప్రదర్శించును. బొమ్మలుకూడా పెట్టునా? చదువులు చంకనాకనా? అను దురాగ్రహముతప్ప మరి విచక్షణ మెరుగడు ఆపిత్రదేవుడు. తత్కారణమున యతిరాజునకు చిత్రలేఖనముగాని, సామాన్యవిద్యగాని అరకొరగా అప్పటికి అబ్బినది. 1942 లో వీరికుటుంబము చీరాల పట్టణము వచ్చివేసినది. అనంతరము అదృష్టవశాత్తున, అడివి బాపిరాజు ప్రియ శిష్యులయిన శ్రీ దాసరి వీరయ్యగారి పరిచయము లభించినది. శ్రీ వీరయ్యగారు ప్రోత్సాహపరులుగా నాలనోత్సాహముతో శ్రీ యతిరాజు చిత్రలేఖనమునకు ఎక్కువకాలము వినియోగింపసాగెను. అప్పుడే కళావిరోధమయినతండ్రియుదివంగతుడయ్యెను. కాని ఒక ప్రమాదము తప్పిన మరియొక ప్రమాదము ఎదురయినది. అది కుటుంబభారము. అయినను పూర్వప్రమాదములకంటె ప్రస్తుత ప్రమాదము తోడునీడగానున్న సోదరీ సోదరుల ప్రేమవలన అంతగా బాధించలేదు. శ్రీ వీరయ్యగారిని గురువుగా భావించి— సేవించి—శుశ్రూషించి చిత్రకళలో సుశిక్షితుడుకావలెనని కాంక్షించినాడు. కాని శ్రీ వీరయ్యగారి శిక్షాపద్ధతి కపికిశోరన్యాయమునకు (శిష్యుడు ఎల్లవేళల గురువుననుసరించియుండి సమస్తము తానై నేర్వవలసి యుండు పద్ధతికి) చెందినట్టిది. అంతేగాదు విద్యార్థి ఆసక్తిని అడుగడుగున పరీక్షించు కఠిన శిక్షావిధానమునకు చెందినది. అయినను శ్రీ యతిరాజా నిర్విరామపరిశ్రమములో, అకుంఠిత దీక్షతో కళార్చనముచేసి 1949 లోను, తదనంతరమును ప్రభుత్వ చిత్రలేఖన పరీక్షలలో కూర్చుండి కృతార్థుడయి అచ్చినగుంటపాలెము (గుంటూరుజిల్లా) ఉన్నత పాఠశాలలో చిత్రకళాధ్యాపకునిగా మొట్టమొదటి వరకునుండి ప్రస్తుతము చీరాలకు సమీపమున నున్న సందిళ్ళ పల్లెలో ఆవృత్తిలోనే యున్నాడు.

శ్రీ యతిరాజా కుంచియునుండి వెల్వడిన చిత్రములను—కల్పనా చిత్రములు, ప్రతిరూప చిత్రములు అనిముఖ్యముగా రెండురకములక్రింద విభజింపవచ్చును. కల్పనా చిత్రములు సర్పనృత్యము, మన్మథలాస్యము పాములవాడు, వంపు సొంపుల వరి మోపరులు, అంధభిక్షువు, గంగిరెడ్డు, సంక్రాంతిగాజులు, పాలసుండి, బిచ్చగత్తె, డూడూ బసవన్న, వెరకు తిపెరిగిసతునకము, గీతాబోధ మొదలగునవి. ఇందు చాలవరకు ఆంధ్రప్రభ హార సంచికలలో ప్రచురింపబడినవికూడ.

'బతుకు బరువు' నీటిరంగుల చిత్రములోని వర్ణవిన్యాసము, రేఖాంకనము, చిత్రణాశైలి యతిరాజులోని పరిణత కళాప్రజ్ఞకు చక్కని నిదర్శనములు. ధూమ్రవర్ణము, బులుగు వర్ణములను మాత్రమే యెక్కువగా నుపయోగించి వస్తువును (సబ్జెక్ట్) భావనిష్యందిగా ప్రదర్శించినాడు. నిరాడంబరముగానుండి జీవన భారమును అతిసరళముగా సువ్యక్తము చేయుచున్నది చిత్రము. 'గీతాబోధ', 'బిచ్చగత్తె' నూనెరంగులలో ప్రశంసనీయముగా చిత్రింపబడినవి. చిత్రణము నీటిరంగులలో నొకతీరుగను, నూనెరంగులలో నింకొకతీరుగను నుండును. చిత్రకారులకు ఈ విషయము లెస్సగ తెలియును. ఒక్కొక్కరి కొక్కొకటి చక్కగా పట్టుబడును. ఏ కొలదిమందికో రెండును హస్తగతమగును. ఈ చిత్రకారునకు రెండింటితో అనుభవమున్నను తైలవర్ణ చిత్రణమునందే మొగ్గు ఎక్కువ. ఈయన బొమ్మలలో తైలవర్ణములనే అధికముగా నుండుట యిందుకు సాక్ష్యము. తైలవర్ణ ప్రయోగమునందలి సౌలభ్యమును శ్రీ యతిరాజు చక్కగా అలవరించుకొన్నట్లున్నది. అందువల్లనే ఇతడు వ్రాసిన ప్రతిరూప చిత్రములు స్వల్పకాలమునందే అరువదికి మించినవి. ప్రతిరూప చిత్రములలో ఇతడు కొన్ని చమత్కారములను చూపుచున్నాడు. ప్రేతచిత్రముల (డెడ్ బాడీస్ ఫొటోస్)లోని మృతవ్యక్తులు వికృతాకారములతో—మూతలువడ్డ కళ్ళతోనో, తెరచిన నోటితోనో, నిలువు గ్రుడ్లతోనో, పట్టుదప్పిన మెడలతోనో, కాలుసేతులతోనో—ఉండుట సాధారణము. ఇట్టి వానిని ఆధారముగా తీసికొని సజీవ వ్యక్తి రూపమున నవ్యముగా చిత్రించుట, చిత్రించి ఆర్డరిచ్చినవారిని మెప్పించుట ఎంతో కష్టము. ఈ కష్టముపడుటకు చాలమంది చిత్రకారులు సాహసింపరు, ఉత్సహింపరు. కాని శ్రీ యతిరాజు ఈ సాహస కార్యమున ముందడుగువేసి విజయము సాధించుట విశేషమైన విషయము.

'బిచ్చగత్తె' (తైలవర్ణ చిత్రము)

సాయిలీల, బాలభారత వీరులు, లవకుశ మున్నగు గ్రంథములకు ముఖచిత్రములు, కథా చిత్రములు గీసి పలువురు ప్రశంసలకు పాత్రుడయినాడు ఈ చిత్రకారుడు.

శ్రీ యతిరాజు గీసిన బొమ్మలలో ఆధునిక చిత్రలేఖనాధోరణి కానరాదు. ఆధునికత్వము పేరున అత్యంతముగా వెర్రితలలు వేయుచున్న నవ్యచిత్రలేఖనా విధానమునకు ఆమడదూరాన ఈతడుండును. ఇటీవల నేనీతనిని కలిసికొన్నప్పుడు ఇట్లు ప్రశ్నించితిని—

"ఈనాడు ఎందరెందరో చిత్రకారులు చిత్రకళాపథాన క్రొత్తక్రొత్త నడకలు నడచుచున్నారు. మీరును అట్లేల నడువరాదు ?"

"బుద్ధికే ప్రాధాన్యమిచ్చి హృదయమునకు చోటీయని ఆధునికత్వమును నేనామోదించజాలకున్నాను" అని వ్యగ్రముగా యతిరాజాగారనిరి.

"లోకమంతయు మారిపోవుచున్నది. సాంప్రదాయిక చిత్రకారులను ఈ 'క్రొత్త'ను అవలంబించుచు అనేక చిత్రకళా ప్రదర్శనములలో పురస్కారములను పొందుచున్నారు. మరి మీరు మీ 'మడి'ని విడువకపోవుట హాస్యాస్పదముగును" అని నేను నవ్వితిని.

నా మాటలకేమియు నొచ్చుకొనక అతడును కొంచెముగా నవ్వి "అయ్యా, కళాకారులందరు ఒకరకమయిన పిచ్చివారు. ఎవరిపిచ్చి వారి కానందము. మనదేశములో ఆధునిక చిత్రకారులుగా చెల్లుబడి యగుచున్నవారిలో చాలమంది, పడమటిదేశాలలో భౌతికవాదనలతో యాంత్రికమయిన యంత్రణాయుతమయిన జీవనము గడుపుచున్న చిత్రకారులు గీసిన బొమ్మలకు నకలులందియుచున్నారన్న సత్యమునుమీరు మరవకండి. పరిశీలించినచో వస్తువున (సబ్జెక్ట్) గాని, శైలిని (స్టయిల్) గాని పాశ్చాత్యమునగాని చిత్రము లను మన తెలుగుదేశములో ఎవరు గీసినారో దయచేసి చూపుడు ?" అని నాపైపు చూచెను.

ఈ మాటలలో ఎంతటి నిక్కమున్నది! యతిరాజేనా ఇంతటి మాటలు పలికినది అని నేనాశ్చర్యచకితుడనయితిని. నా విస్మితస్థితిని గమనించి నెమ్మదితో ఇతడు మరల ఇట్లు ప్రసంగించెను—

"రావుగారూ, గొప్పగ చదువుకొనని నా మాటలలో సభ్యత ఉండకపోవచ్చును, నన్ను మన్నించుడు. మన దేశమును, జాతిని, సంస్కృతిని మరచిపోక వానిని తమ్మ కళాసృష్టితో చూపించెడి కళాకారులకు నేనెప్పుడును విధేయుడనే"

ఇట్లు కళోపాసనద్వారా శ్రీ యతిరాజా మంచి సంస్కారమును పొందినాడు. చిత్రకళతోనే పరిమితుడుగాక దైహిక వ్యాయామము, యోగాసనములు, నృత్యము, నైపథ్యము (మేకప్), అభినయము—ఈ కళలలోను, గురు సాహాయ్యము లేకుండగనే, తగిన అభినివేశము పొంది ప్రదర్శనలిచ్చి అవునవిపించుకొన్నాడు. గ్రామసీమలలోనుండుటచే గ్రామీణ ప్రజకు కళాసక్తిని, కళాపోషణాసక్తిని కలిగించుచున్న యీ చిత్రకారుడు ఇంకను అభివృద్ధినిఅందగలడని ఆశించుచున్నాను.

కుర్చీలో కూనిరాగం

"ఆంధ్రుల అదృష్టం-అకాడమీ పుస్తకం"

"ఆరుద్ర"

సరుకులు పెట్టుకున్న అందగత్తెలాగ సామెతలు వాడిన రచనలు ముచ్చటగా ఉంటాయి. జీవితంలో ప్రతి మనిషి ఎప్పుడో ఒకప్పుడు ఏదో ఒక సామెత వాడుతాడు. సామెతలు వాడడం రానివాడుసైతం "ఏదోసామెత చెప్పినట్టు" అనే మాట వాడి తన అభిప్రాయం ప్రకటిస్తాడు.

శాస్త్రం పండితులకెంత ప్రమాణమో సామెత పామరులకు అంత వేదవాక్యం. సామెతకు పర్యాయ పదంగా 'శాస్త్రం' అన్నమాటను చాలామంది వాడుతారు. నిజానికి కొన్నిసామెతలు శాస్త్రాలు చెప్పలేని విషయాలను సూటిగా చెప్తాయి. ఇంచుమించుగా ప్రతి సామెతా ఒక చిన్నసైజు కావ్యం. అల్పాక్షరాలలో అనల్పార్థాన్ని చెప్పేది గొప్ప శిల్పం. చెప్పేవిషయాన్ని వాచ్యంగా కాక వ్యంగ్యంగా చెప్పేదాన్ని కూడా ఉత్తమ కావ్యంగా పరిగణిస్తారు. ఎన్నెన్నో సామెతలలో ఈ సుగుణం కనబడుతుంది.

'పెరటిచెట్టు మందుకు పనికిరాదు' అన్నట్లు మనభాషలోని గొప్పతనాన్ని, మనం గుర్తించం. పరదేశీయులు ఉద్ధరించేదాకా మనభాషలో చెల్లాచెదురైన వాటిని సేకరించే నాథుడు లేక పోయాడు. మెకంజీదొరగారు స్థానిక చరిత్రలను సంపాదించారు. బ్రౌన్‌దొరగారు సాహిత్యాన్ని సేకరించారు. అలాగే 'మదరాసు సిబ్బంది సేన'లో పనిచేసే కెప్టెన్ ఎం. డబ్ల్యు. కార్గారు 1869 లో అనగా ఇంచుమించు నూరేళ్ల కిందట తెలుగు సామెతలు కొన్నింటిని ప్రోగుచేసి వాటికి యింగ్లీషులో వివరణ వ్రాసి పరదేశీయు సామెతలకీ, వీటికీగల పోలికలు చూపించారు. వారుప్రకటించినవి పదకొండువందల ఎనభై నాలుగు.

ఆతరువాత వివిధ వ్యక్తులూ, సంస్థలూ సామెతల సేకరణకు పూనుకొని యింకా కృషి చేస్తున్నారు. నందిరాజు చలపతిరావుగారు 1906 లో "ఆంధ్ర లోకోక్తి" చంద్రిక అనే పుస్తకాన్ని ప్రచురించారు. డాక్టర్ విలుకూరి నారాయణరావుగారు లక్ష సామెతలను సేకరించారట. తెలుగుభాషలో సామెతల సంకలన గ్రంథాలు ఇప్పుడు ఒకడజను పైచిలుకు దొరుకుతాయి.

అయితే అన్నీ అసమగ్రమే. ఒకదాంట్లో ఉండేవి ఇంకో దాంట్లో కనబడక పోవచ్చును.

సామెతల సమగ్ర సంకలనం ప్రకటించాలని ఎందరో యత్నించారు. అయితే ఇదివ్యక్తులవల్ల జరిగే పనికాదు. పరిషత్తులూ, అకాడమీలూ పూనుకొని చెయ్యవలసిన కార్యం. మన ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ 'తెలుగుసామెతలు' అనే ఒక పుస్తకాన్ని ప్రకటించింది. దీనికి విశ్వనాథ సత్యనారాయణగారూ, యస్. రఘునాథాచారిగారూ సంపాదకులు. ఈ పుస్తకం ధర పదిరూపాయలు.

అకాడమీవారు ప్రచురించిన కొద్దికాలానికే జాతీయ జ్ఞానమందిరం (మద్రాసు—20) వారు శ్రీ నేదునూరి గంగాధరంగారు సంకలనం చేసిన 'పసిడి పలుకులు' అనే గ్రంథాన్ని ప్రచురించారు. దీని ధర కూడా పదిరూపాయలే. గంగాధరంగారి పుస్తకంలో నాలుగువేల నలభై ఆరు తెలుగు సామెతలున్నాయి. రెండువేల డెబ్బైఏడు జాతీయాలున్నాయి. ఇవికాక నానా దేశోక్తులు మొదలైనవెన్నో యిందులో ఉన్నాయి.

విశ్వనాథ సత్యనారాయణగారి గురించి ఇవాళ ఆంధ్రదేశానికి కొత్తగా ఏదైనాచెపితే చెప్పేవాడు హాస్యాస్పదుడవుతాడు. సూర్యుణ్ణి చూపించడానికి టార్చిలైటు వెయ్యనక్కరలేదు. ఆయన తెలుగువాడు. శతాధిక గ్రంథకర్తలు. అంతటి గొప్పవారు సంకలనం చేసిన గ్రంథం వారంత గొప్పగానూ ఉండాలనేది పాఠకుల కనీసపు కోరిక. అయితే గంగాధరంగారి పుస్తకంతో సరిపోల్చి చూస్తే సత్యనారాయణగారి సామెతల పుస్తకం ఆశాభంగం కల్గిస్తుంది.

తాము సంపాదకులుగా పనిచేసిన పుస్తకంలోని పీఠికలో సత్యనారాయణగారి సంతకంకూడా కనబడదు. సంపత్ గారొక్కరే ఆపీఠిక వ్రాసినట్టు వారొక్కరిపేరే ఉంది. ఈ తొలిపలుకులు కూడా పుస్తకంలాగే లోటుగా కనిపిస్తాయి. ఏదైనా సంకలనగ్రంథంలో సంపాదకులు పెట్టుకొన్న ఆశయాలు, అనుసరించిన విధానాలు, పొందిన సహాయాలూ పేర్కొనడం సముచితం. కాని అకాడమీవారి ప్రచురణలో అవేమీ కనబడవు. లక్ష్యమేమిటి? సాధించినదేంటి? మొదలైన ప్రశ్నలు నిస్సమాధానంగా మిగిలిపోతాయి.

గంగాధరంగారు ప్రాథమిక పాఠశాల సామాన్యోపాధ్యాయులు. "[illegible]

[మిగతా 8 వ పేజీలో]



'అమ్మవారి కొలువు' (నీటిరంగులచిత్రము)

వర్ణసంగీత యంత్రం

కాన్‌స్తాంతిన్ లియోన్‌త్యేవ్

'వర్ణ—సంగీతం' అన్నది, ఇటీవల సోవియట్ దేశంలో రూపకల్పనచెయ్యబడిన ఒక కొత్త యంత్రం. ఒక రంగును ప్రసరింపజేసి ఈ యంత్రం, వెను వెంటనే దానికి అనుగుణమైన సంగీత శబ్దాలను ప్రసారణచేస్తుంది. పందొమ్మిది వందల అరవై ఒకటి వేసవిలో, లండన్‌లో జరిగిన సోవియట్ వాణిజ్య ప్రదర్శనలో ప్రేక్షకులు ప్రప్రథమంగా దీనిని చూశారు. ఈ వ్యాస రచయిత కాన్‌స్తాంతిన్ లియోన్‌త్యేవ్ ఈయంత్రాన్ని డిజైన్ చేశారు. యువ ఇంజనీర్ లియోన్‌త్యేవ్ సృష్టించిన ఈ యంత్రం ప్రజాభిప్రాయాన్ని ఎంతగానో చూరగొని, పలు ప్రశంసలను అందుకొన్నది. మాస్కోలోని సోవియట్ దేశ ఆర్థిక విజయాల ప్రదర్శనలో ఇప్పుడు ఈ వర్ణ—సంగీతం ప్రదర్శించబడుతున్నది.

—సంపాదకుడు.

వర్ణసంగీతం అన్న మాట విన్నప్పుడుమనకు ఈనాటికీ ఎంతో ఆశ్చర్యమని అనిపిస్తున్నది. అయినా బహు కాలంగా ప్రజాభిమానాన్ని చూరగొంటున్న కళలలో ఇది గణనీయమైనది.

మొట్టమొదట రంగు శబ్దంతో కూడిన ఈ కళకు ఉజ్వల భవిష్యమున్నది. దర్శించినది మహత్తర గ్రీక్‌తత్వవేత్త అరిస్టాటిల్. రంగు, శబ్దం— ఆ రెండింటిసమ్మేళన అపురూపమైన ఆనందాన్ని ఒనగూరుస్తుందని ఆయన నొక్కి చెప్పారు. ఆ తరువాతి శకాలలో అనేకమంది విజ్ఞాన శాస్త్రజ్ఞులు, కవులు, గాయకులు, కళాకారులు, ఈ కళాభ్యున్నతికున్న విస్తృతమైన అవకాశాలను గురించిఅనేక విధాలుగాఊహించారు. న్యూటన్, లామొనోసొవ్, గొథే, రనిపోవ్ ఈ కళను ఎంతో అభిమానించారు. స్క్రియాబిన్ అన్న సుప్రసిద్ధ రష్యన్ స్వరకారుడు ఈ కళను ప్రత్యక్షంగా ప్రచారంలోకి తీసుకురావాలని ఎన్నో విధాల ప్రయత్నించారు. "ప్రొమిథియస్" అన్న పేరిట ఆస్వరకారుడు సృష్టించిన రాగమునం రికి ఆయన ఒక ప్రత్యేక వర్ణరేఖనే నంతరించి పెట్టారు.

రంగులూ, వాటితోబాటు శబ్దాలూ—సంగీత ఝరిలా కదులుతున్నప్పుడు ఎట్లా ఉంటుంది?

అనాది నుంచీ ప్రజలు—ఇంద్రధనుస్సును చూచిఆనంద పడుతూనే వచ్చారు. వజ్రాలు, మణులు మొదలైన వాటిలో మెరుస్తూ వ్యక్తమవుతుండే వర్ణాలను, రంగు రంగుల రమణీయ ప్రకృతిని ప్రజలు అభిమానిస్తూనే ఉన్నారు. తేజోవంతంగా కనిపించే పతాకలు, రంగురంగుల దుస్తులు ప్రజలకు ఒక విధంగా ఉద్దీపన అవుతున్నాయి. రంగుల కలయిక ఒక్కొక్కరిని ఒక్కొక్క విధంగా ప్రభావితం చేస్తుంటుంది. "రంగులను—వాటి సమ్మేళనను చూచి ఆనందించగలగటం సౌందర్యాభిరతికి ఒక ప్రతీక" అని కారల్‌మార్క్స్ అన్నారు.

మరి వర్ణ—సంగీతం అన్న ఈ కళను మనం దేనికి చెప్పుకోదగ్గంతగా పెంపొందించు కొనలేకపోయాము. సంగీత కళను పెంపొందించుకొనటానికి ఎన్ని వేల సంవత్సరాలు పట్టింది? గాయకుడి కంఠం, వయొలిన్, తీగలనీద ఉద్భూతమయ్యే ధ్వని— ఈ రెండూ మానవుడి మేధస్సుకు లోబడే ఉంటాయి. మానవుడి అంతరానుభూతిని బట్టి వాటి వ్యక్తీకరణం ఉంటుంది. కాని రంగు కంఠం వచ్చినంతగా మానవుడి అదుపులోనికి రాదు. మానవుడు తనకు నచ్చిన రంగును సృష్టించ గలుగుతున్నాడు. కానీ దానికి కదలిక లేదు. కాని ప్రకృతిలోని వర్ణ సంపదను చూడండి. వాటికి ఒక గమనం వున్నది. ఆ చలన శక్తిని మానవుడు ప్రతి సృష్టించలేక పోవటంవల్ల, మానవుడి ఊహాద్విగ్నతకు తగ్గట్టు భావనకు తగ్గట్టు రంగులను వర్తింప చేయ లేకపోవటంవల్ల మానవుడి అనుభూతికి తగ్గట్టు ఇంతకాలం వరకూ నాటిని గనింపచెయ్యలేక పోవటంవల్ల ఈ కళ అంతగా పరిపుష్టం కాలేదు.

అందుచేత మానవుడి ఇచ్ఛానుసారం ఏ రంగు కావాలంటే, ఆ రంగును సృష్టించిపెట్టే ఒక యంత్రాన్ని రూపొందించు కొనటం ఒక ఆవశ్యకత అయింది.

(మిగతా 8 వ పేజీలో)

అమోఘమైన చికిత్స
జమ్మివారి
లివర్‌క్యూర్
పసిబిడ్డల లివర్, స్ప్లీన్ వ్యాధులకు పరమౌషధము
వ్యాధి లక్షణాలను ఆదిలోనే గుర్తించండి:
ఆకలి మందగించటం — అజీర్ణం — చిరాకుగా ఏడుస్తూండటం — కొంచెంగా జ్వరం — పొట్ట పెరగటం — మట్టిరంగుగా రేడా పెల్లిగా విరేచనం.

జమ్మివారి డాక్టర్లు ముఖ్యమైన పట్టణాలకు ప్రతి నెలా వస్తారు. వివరాలకు వ్రాయండి:
జమ్మి వెంకటరమణయ్య-అండ్ సన్స్
హెడ్ ఆఫీసు: మద్రాసు-1
బ్రాంచీలు: బొంబాయి-4 — బెంగుళూరు-2 — కలకత్తా-7 — ఢిల్లీ-6 — కుంభకోణం — లక్నో-1 — నాగపూరు-1 — పాట్నా-1 — తిరుచిరాపల్లి-2 — విజయవాడ-3 — విజయనగరం.
JV-11-78

పాపికొండలు

శ్రీ జి. వి. కృష్ణరావు

(గత ఆదివారం సంచిక తరువాయి)

16

"డాక్టరుగారూ, డాక్టర్‌గారూ!"

"రోగులను చూట్టానికి ఇప్పుడే వూళ్ళోకి వెళ్ళారు. లోపలికి వచ్చి కూర్చోండి. తొందరగానే వస్తారు."

ఆ సమాధానం విని శారద చకితురాలయింది. అచ్చుగా అది పశ్యంతి గొంతే. సందేహంలేదు. వరసగా నాలుగేళ్లు - ఒకే బెంచీమీద కలిసిమెలిసి కూర్చున్నప్పుడు తానా గొంతు గుర్తుపట్టలేక పోతుందా? అయితే పశ్యంతి తన్ను బహువచనంతో సంబోధిస్తుందా? నెల్లక్రిందట కలుసుకొన్నప్పుడుకూడా అలా చేయలేదు. కాబట్టి అది ఆమె గొంతుకావటానికి వీల్లేదు. డాక్టర్లే పరిహాసార్థం అలా అని ఉంటాడు. ఇంతకూ పరిహాసం ఆ వరితో? శారదకు కొంచెం చీకాకు కలిగింది. ఎరిగి నరిగా పడ్డించకపోతే లాభంలేదని నవ్వుతూ అన్నది.

"చందాలకోసం ఎవరూ రాలేదండి!"

"ఓహోహో! నీవా? రా, రా!" చిన్నరెక్కల తలుపుల తెరచుకొని, డాక్టర్‌ప్రసాదు కన్సల్టేషన్‌గదివాకిట్లో నిలబడి ఆహ్వానించాడు.

శారద స్త్రీలగదిలోకి వెళ్లబోయింది.

"అటుకాదు, ఇటు" డాక్టరు కన్సల్టేషన్ రూము చూపాడు, రాజసౌధంలో మహారాజ్ఞికి దారి చూపుతున్న కంచుకివలె.

"ఇంతకూ నన్ను తొందరగానే పంపిస్తారన్న మాట! లోపలికి వెళ్లి శారద డాక్టరు టేబులుకు ఎదురుగా ఉన్న కుర్చీలో కూర్చున్నది.

పశ్యంతి బీరువావద్ద నిలబడి శస్త్ర పరికరాలు సర్దుతున్నది.

"ఏమిటి అభాండాలువేస్తున్నావు! ఏదురొచ్చిడు చెప్పాడు?" డాక్టరు నవ్వుతూ శారదను ప్రశ్నించాడు.

ఊరక ఎందుకు ఉలికిపడతారు? చందాలకోసం రాలే దన్నాను. తప్పా? పశ్యంతి నవ్విస్తే కదా! ఆమెనే చెప్పమనండి!" శారద నవ్వింది.

పశ్యంతి మాటాడలేదు. వచ్చేనవ్వు దిగమింగుకొన్నది.

"ఇదిగో అమ్మాయి, నేను వరుణ్ణివెదకి పట్టుకునేస్తేగాని మీనాన్న నీకుపెళ్లిచేయడు ఇది కాస్తగుర్తుపెట్టుకో!"

'డాక్టర్‌గారూ' అంటూ ఒకవ్యక్తి తలుపు నెట్టుకొని వచ్చి చేతులు నులుముకొంటూ నిలబడ్డాడు.

"ఏమయ్యా, ఇందాకనే చెప్పానుగా! రెండు వందలు తెచ్చావా?" డాక్టరు గొంతులో ఆకస్మికంగా కర్కశత్వం గోచరించింది.

"కాస్త కనికరించాలి." ఆవ్యక్తి రూపాయి నోట్లకట్టలు రెండు బల్లమీదపెట్టాడు.

"ఎంత?"

"నూటయాభై అండి!"

"ఏమయ్యా, ఇది ఏమన్నా చింతపండు బేరమా?" డాక్టరు నోట్లకట్టలు విసిరికొట్టాడు.

"ఏదో బీదవాళ్లము. తమలాంటివారు కనికరించకపోతే ఎలా?" క్రిందపడిన కట్టలు, తీసి సగం చినిగిన ప్రాణాలతో ఆగంతుకుడు టేబులుమీద పెట్టాడు.

"ఇందాకే చెప్పాను. అయినా డాక్టరు లీలావతిగారికేసు నే నెలా చూస్తాను? ఆమె సమర్థురాలు. చక్కగానాస్పత్రిగలక్కుండా రోగం కుదురుస్తుంది, డాక్టరు చట్టున శారదవైపు తిరిగి ప్రసంగం ప్రారంభించాడు. ఆమె నిర్ఘాంతపోయింది. ఒకసారి ఆగంతుకునివైపు చూచింది. అతడు కన్నీళ్ల పర్యంతమై నిలబడ్డాడు. ఏదో ప్రాణాలమీదికి వచ్చి ఉండాలి. లేకపోతే మనిషి అంతగా క్రుంగిపోతాడా? రోగాలకునిలవే ఈ డాక్టర్లకు కూడా జాలిలేదనుకొన్నది.

"సరే, మాటకోరినట్లే కానిండి. నీతలో తాకట్టుపెట్టే సాయంత్రం మిగతా యాభై పుచ్చుకొంటాను. మరి బయలుదేరండి" ఆగంతుకుడు హెచ్చరించాడు.

"మరి లీలావతిగారి సంగ తేమిటి? ఆమెవద్దనుంచి అనుమతిపత్రం తీసుకురండి" డాక్టరు నోట్లకట్టలు రెండూ జేబులో పెట్టుకొన్నాడు.

"రోగిని ఆమెకు ఒకసారి చూపించాము. శిశువు తల్లిగర్భంలోనే పోయినట్టుంది. ఎక్స్‌రే తీయించి చెప్తామన్నారండి. బిడ్డ పోయి ఉంటే వెంటనే ఆపరేషన్ చెయ్యాలి. జాగుచేస్తే తల్లి కూడా బ్రతకటం కష్టం' అని ఆమె అన్నది. వెంటనే మీదగ్గరకు వచ్చేశాము. అలాంటప్పుడు ఆమె అనుమతి దేనికి? ప్రాణాలమీదికి వచ్చినప్పుడుకూడ పట్టింపులు పెట్టుకొని కూర్చుంటే రోగి ఏమి కావాలి? కనికరించి కాస్త తొందరగా బయలుదేరండి!"

"రోగి ఎక్కడ?" డబ్బు జేబులో పడ్డాక డాక్టరుకు ఆసక్తి కలిగింది.

"గంటక్రిందటనే తీసుకు వచ్చాను. మీ 12వ గదిలోని రోగి మాకు దూరపుబంధువు. అక్కడ ఉంచాను. ఇంకా ఆలస్యం చేయకండి!"

డాక్టరు టేబులుమీది ఫోనెత్తి లీలావతిని పిలిచాడు. ఆకేసు తీసుకొంటే తన కెలాంటి అభ్యంతరం లేదని ఆమె చెప్పింది. "ఇదిగో ఇప్పుడే వస్తాను. ఇక్కడే ఉండు శారదా" అంటూ ప్రసాదు ఆగంతుకుని వెంట 12వ గదికి వెళ్లాడు.

"ఏమి మానవులో?" తన్ను తాను ప్రశ్నించుకొంటున్నట్లు శారద పెద్దగా అన్నది.

పశ్యంతి బీరువాతలుపు మూసివచ్చి శారద కుర్చీపై వ్రాలి, "స్థితిగతులు తెలియనప్పుడు అంతా విద్యాత్రంగానే ఉంటుంది. కొందరు దేవతల్లాగా,కొందరు పిల్లల్లాగా కనిపిస్తారు. వాస్తవానికి అంతాఒకటే" అంటూ తాను నిట్టూర్చింది.

బసవయ్యగారు భాష్యంతపై యాకరణులు, పేరుమోసిన వైద్యులు. ఆయన నిదానాలు, చికిత్సావిధానాలు ఈ నాటికీ ఆప్రాంతాల్లో కట్టుకథలుగా చెప్పుకొంటారు. "దర్శనస్పర్శ ప్రశ్నైఃపరీక్షేత చ రోగిణమ్," అని శాస్త్రం ఆదేశిస్తున్నా ఆయన రోగిని ఏనాడూ ప్రశ్నించేవాడు కాదు. రోగి ఎన్నాళ్లనుంచి ఏయేబాధలు పడుతున్నాడో, క్రిందటి రాత్రి ఏయేపదార్థాలు తిన్నాడో,ఆ ఉదయాన విరేచనం అయిందో లేదో చెప్పి అతన్ని ప్రక్కవారినీ చకితులను చేసేవాడు. ఎప్పుడో అవసరమైతేతప్ప ఔషధమంటూ ఒకటి వాడేవాడు కాదు. ఆహారవిహారాలమార్పులతోనే చాలవరకు రోగులకు స్వాస్థ్యం చేకూర్చేవాడు. తానుపెట్టిన పథ్యం తప్పిన రోగిని ఎంత ధనికుడైనా, ఎంత అధికారి అయినా తిరిగి తన గుమ్మంతొక్క నిచ్చేవాడు కాదు. ఒకసారి ఒక కుర్రవానికి ఏదో జ్వరం వచ్చింది. జ్వరం తగ్గిన తరువాత అతనికి పథ్యంపెట్టించి ఒక మండలం రోజులు గట్టిగా నోరుమూయాలని చెప్పాడు. పథ్యకాలంపూర్తి కావచ్చింది. ఇంకా ఏమూడో నాలుగో రోజు లున్నాయి. ఆ ఉదయాన బసవయ్యగారు కుర్రవానిచేయి చూచి, "నిన్న నీ యింకాలం ఏమి తిన్నావురా బాబు?" అని అడిగాడు. అతని గొంతులో జాలి, కోపం మసలాడాయి. కుర్రవాడు రెండుచేతులెత్తి నమస్కరించాడు. "అపథ్యంచేసినా హాయిగానే ఉన్నానే. ఇలాంటి కఠినపథ్యంతో ఈ కష్టోటకుడు ఎందుకు వేధిస్తాడనేగా నీప్రశ్న? ఇకనుంచి నీ కిష్టమైన గడ్డిగాదం అంతా తిను. ఆరునెల్లకు చలిజ్వరంతో నాదగ్గరకు పరిగెత్తుకురా. ఇప్పటిది అప్పటిది కలిపి రెండింతల పథ్యం ఆనాడు చేదువులే" అంటూ చిరునవ్వు రాల్చి ఆయన వెళ్లిపోయాడు. లెక్కపెట్టినట్లుగా ఆరునెల్లకు ఆ కుర్రవాడు ఆయనదగ్గరకు వెళ్లాడు. ఆరునెలలు కఠినపథ్యం చేయనూ చేశాడు.

ఏదో కుర్రవాడు, జిహ్వాచాపలం తప్పదని కనికరించి బసవయ్యగారు అతన్ని క్షమించి మందిచ్చారు. కాని పెద్దవాళ్లనుమాత్రం ఆయన ఎప్పుడూ క్షమించలేదు.

ఆయన పేరు ప్రఖ్యాతులు విని ఒకసారి పొరుగూరినుంచి ఒక రోగి వచ్చి ఆయనను ఆశ్రయించాడు. ముక్కునుంచి అతనికి ఒకటే దుర్గంధపునీరు. ఆ దుర్వాసన అంతాయింతా కాదు. కొడుకులే కాదు, కట్టుకొన్న భార్యకూడ అతనిదాపునకైనా రాలేక వెలివేసింది. బసవయ్యగారుమాత్రం సంకోచించ లేదు. నాడిచూచి, "మూన్నాళ్ల కష్టపడాలి. పడగలవా?" అని హెచ్చరించాడు.

"ఇప్పుడుపడుతున్న అవస్థకన్నా ఆమూడు రోజులు అవస్థ ఘోరమంటారా? చెప్పండి, తప్పకుండా చేస్తాను" రోగిలో భక్తివిశ్వాసాలు వెల్లివిరిచాయి.

"చక్కగా పండిన అరటిగెల ఒకటి కొను. పనిమనిషిచేత ఆగెల పట్టించుకొని పొలాలలో ఉన్న దొరువువద్దకు తెలతెలవారుతుండగా వెళ్లు. కాలకృత్యాలు తీర్చుకో. ప్రొద్దుపొడుస్తూ ఉండగా దొర్లో దిగి గొంతుబంటి నీళ్లలో నిలబడి ఈ పండ్లన్నిందు వేసుకో. సూర్యాస్తమయం అయ్యేటంతవరకూ నీళ్లలోనుంచి బయటికి రాకు. ఆకలయితే అరటికాయలు, దప్పిక అయితే నీరు పనిమనిషిని అంది మ్మను. అంతేకాని నీవు బయటికి రావద్దు. లఘుశంక గలిగినా, మరొకటి కలిగినా అక్కడే. అస్తమయం కాగానే బయటికిరా. ఇలాగే తతిమ్మా రెండు రోజులు. ఇదిగో మూడుపొట్లాలు. నాలుగోనాడు ఉదయాన కనిపించు," ఆయన కర్తవ్యం ఉపదేశించాడు.

రోగి సెలవుతీసుకొని వెళ్లి నాలుగవనాటి ఉదయాన కనిపించాడు. ఆయన అతనిముక్కు చూచి "బాగుంది. పీడవదిలింది పో. ఈ పొడి నూనెలో కలిపి ఒకవారంపాటు రేపుమాపులు రాస్తూ ఉండు. ఈ కుష్మరోగం మళ్ళీ నిన్నెన్నడూ బాధించదు. అయితే ఈ జన్మలో నీకూ పుచ్చకాయకూఋణంతీరిపోయింది.తెలిసిందా?" ఆయన అతనివంక తీక్ష్ణంగా చూచాడు.

"ఆ, ఈజన్మలో మళ్ళీ పుచ్చకాయ తాకరాదంటారు!"

"తాకవద్దనటంలేదు.తినరాదంటున్నాను."

ఆయన పద్దానుగు పొట్లాలిచ్చి పంపించాడు. వారంతిరిగివచ్చేటప్పటికి ముక్కుమీది ఎర్ర పుండు మచ్చైనా కనిపించక మానిపోయింది. ఆరుసంవత్సరాలు అతడు హాయిగా గడిపాడు. ఆసంవత్సరం మంచి పుచ్చకాయలు అమ్మకానికి వచ్చాయి. ఆగ్రహస్తుడు బసవయ్యగారిమాట మనసులో మెదిలింది,మరొకప్రక్క కాస్త ముక్క చవిచూడగూడదా అన్న ప్రలోభం పొడసూపింది. 'ఎందుకు, వద్దులే'అని అనుకొంటూనే ఉన్నాడు. కాయబాగున్నదంటూ భార్య ఒక చెక్క కోసి పట్టుకొచ్చింది. నిగ్రహించుకోలేక అతడు ఆ ముక్కలో సగమే తిన్నాడు. మరునాటినుంచి ముక్కునుండి దుర్గంధపు నీరు. లబోదిబో మంటూ అతడు బసవయ్యగారి గుమ్మంలోకి వెళ్ళాడు. "ఛీఛీ! నీముఖం చూస్తేనే పాపం చుట్టుకొంటుం"దని గుమ్మంలోనివాణ్ణి గుమ్మంలోనుంచే తరిమివేశాడు.

అలాంటి బసవయ్యగారు డబ్బుకోసం వైద్యం చేయలేదు. రోగులు స్వస్థులై కృతజ్ఞతతో ఇచ్చింది పుచ్చుకొనేవాడు.అందువల్ల ఆయనంటే ప్రజకు ఎనలేని భక్తి, గౌరవం. ఒకసారి మొదటినుంచి గురిగిలిగి తన్ను నమ్ముకొన్న కుటుంబంలో ఒకరికి శీతజ్వరం వచ్చింది. ఆయన రోజూ వెళ్లి చేయిచూచి మందిస్తూవచ్చాడు. ఒకనాటి ఉదయము రోగినాడిచూచి విస్మెరపోయాడు. తెప్పరిల్లుకొని నిన్న ఏమి జరిగిందని ప్రశ్నించాడు. కుటుంబంలోనివారంతా 'ఏమీ జరగలేదం'టే ఏమీ జరగలే'దన్నారు. చివరికి రోగితల్లి నిజం చెప్పింది. వాళ్ళబంధువు ఆంగ్లవైద్యుడు ఏదో సూదిమందు ఇచ్చిపోయాడని మొత్తుకొని, తన కొడుకును ఎలాగైనా ఒడ్డుపడవేయమని ప్రతిమాలుకొన్నది. "ఎందుకమ్మా కాళ్ళు తొక్కుకుంటావు? రోగం నయంచేసం దేదైనా మందే. మీ అబ్బాయికి వచ్చిన ప్రమాదమేమీలేదు. నాడి బాగుంది. ఆయనచేతనే మందిప్పించండి." గిరుక్కున ఆయన అచటినుంచి తిరిగిపోయాడు.

అది మొదలు ఆయన వైద్యం మానివేశాడు. తరువాత ఎందరోవచ్చి ఎన్నోవిధాల ప్రతిమాలుకొన్నారు. ఏవో ఆశలు చూపారు. కాని, ఆయన మళ్ళీ సంచికట్టు విప్పలేదు. ఆయన కొడుకే మార్కండేయులు.

మార్కండేయులు ఇంగ్లీషు చదువుకొంటానన్నాడు. తండ్రి అడ్డుచెప్పలేదు. ఇంటర్‌ప్యాసై వైద్యం చదువుకొంటానన్నాడు. ఆయన కాదనలేదు. కొడుకుచట్టాపుచ్చుకొనివచ్చేటప్పటికి పిత్రార్జితం నిశ్శేషమైపోయింది. తండ్రిని, భార్యను,ముగ్గురు పిల్లలను వెంటబెట్టుకొనివెళ్లి ఒక చిన్న బస్తీలో ప్రాక్టీసు ప్రారంభించాడు. తండ్రినుంచి పొందిన ఆత్మాభిమానం, దయాదాక్షిణ్యాలుఅతడు చంపుకోలేక పోయాడు. అందువల్ల అంతగా నిలవచేయలేకపోయాడు. అయినా సంసారయాత్ర సుఖంగానే సాగిపోతున్నది.

ఆ మార్కండేయులుగారి పెద్దబ్బాయే ప్రసాదు. ప్రసాదుబుద్ధి నిశితం. హృదయం కోమలం. అతడంటే తాతకు ప్రాణాలులేచివచ్చేవి. అతణ్ణి తనవాణ్ణి చేసుకోవాలి. ఏమి చేయాలి? ఇచ్చేటందుకు ఆస్తిపాస్తులు లేవు. చెప్పడానికి ఇంగ్లీషు చదువులు రావు. ఇకదారి ఏమిటి? ప్రసాదు కొంచెం పెరిగి వూహాపోహలు గడించిన పిమ్మట కొడుకు ఆసుపత్రిలోని రోగులనాడులు పరీక్షించి రోగాలను నిదానించటం క్రమంగా నేర్పాడు. కాని చికిత్సావిధానంమాత్రం చెప్పలేదు.

ప్రసాదు ఇంటర్ ప్యాసయ్యాడు. అప్పటికే అతనికి సాహిత్యంలో అభిరుచి ఏర్పడింది. అడపదడప కథాగ్రట్టా వ్రాస్తున్నాడు. కొడుకును మెడిసన్ చదివించి తన ప్రాక్టీసు అతనికప్పగించాలని మార్కండేయుల కోర్కె. లిటరేచర్ ఆనర్సు చదువుకొంటానని ప్రసాదుపట్టుపట్టాడు. తండ్రి ఒప్పుకోలేదు. సాహిత్యం కూడు పెడుతుందా, గుడ్డ ఇస్తుందా? అన్నాడు. ప్రసాదుకు అది నచ్చలేదు. మార్కండేయులు తన తండ్రికి సంగతి సందర్భాలు అన్నీచెప్పాడు. ఎలాగైనా వాణ్ణి ఒప్పించి మెడిసన్‌కి పంపించండని కోరాడు. రెండుతరాల నుంచి తమ కుటుంబంలోవున్న వైద్యం అంతరించపోతున్నదని మొత్తుకొన్నాడు.

తాత మనుమనికి ఏమిచెప్పాడో తెలియదు. సాహిత్యానికి తోడు మరొకశాస్త్రం తెలిసిఉంటే రచనకు లోటుపాటులు సమకూరుతవన్నాడో, మానవతత్వాల తెలివికి, వైద్యం ఎంతైనా తోడ్పడుతుందన్నాడో, శాస్త్రానికీ కళకూ విరోధం లేదన్నాడో, బ్రతికి ఉంటేనేకదా ఏ కళైనా, ఏధర్మమైనా అని చెప్పాడో తెలియదు. కాని ప్రసాదు వైద్యకళాశాలలోనూ తాతవరలోకం పోను చేరటం సంభవించింది.

ప్రసాదు మెడికల్ చదువు ప్రారంభించాడే కాని మనసంతా సాహిత్యంమీదనే. ఎప్పుడూ గోష్ఠులతోనో, రచనలతోనో, కావ్యపఠనంతోనో కాలంగడుపుతుండేవాడు. పట్టికకోబరంమాత్రం మెడికల్‌కాలేజీకి వెళ్ళి వస్తుండేది. దీనికితోడు అతనిరచనలు అప్పుడప్పుడు పత్రికలలో పడుతుండేవి. ఒకటిరెండుసార్లు కథలపోటీలలో ప్రథమబహుమానం పొందటం సంభవించింది. దానితో అతనికి సాహిత్యప్రీతి మెండయింది. అదే ప్రపంచంగా, పురుషార్థంగా కనిపించసాగింది. దానితో మెడిసిన్‌లో ఆసక్తి సన్నగిలింది. ఎలాగో నాలుగేళ్ళు నెట్టుకువచ్చాడు. కాని అది అంతా ఆత్మవంచన అనిపించసాగింది. అదిమాని ఎలాగైనా లిటరేచరు చదువుకోవాలని నిశ్చయించుకొని తండ్రికి ఉత్తరం వ్రాశాడు.

ఉత్తరం చేరగానే మార్కండేయులు దిగ్భ్రాంతుడయ్యాడు. అంతలోనే దుఃఖక్రోధాలుముంచుకువచ్చాయి. వెంటనే బయలుదేరాలంటే ఉన్న ప్రాక్టీసును ఏమిచేయాలి? ఎలాగో సర్దుబాటు చేసుకొని పయనం కట్టి వెళ్ళి రాత్రి 8 గంటలకు కొడుకు గదికి చేరుకొన్నాడు. తీరాచూస్తే తలుపుతాళం పెట్టి ఉన్నది. అతనిమనస్సు పరిపరివిధాల పోయింది. ఉత్తరం చేరగానే తాను వస్తానని పసికట్టి ఎక్కడైనా వెళ్ళిపోయాడా? స్నేహితులతో కలిసి సినిమాకైనా వెళ్ళాడా? పదిన్నర దాకా చూస్తే తేలిపోతుందని అతడు వరండాలో వున్న కుర్చీలో నడుం వాల్చాడు.

రాత్రి భోజనం చేసి 10 గంటలకు ప్రసాదు గది చేరువకు రాగానే కుర్చీలో కూర్చున్న తండ్రి కనిపించాడు. అతనికి భయవిస్మయాలు కలిగాయి. తన ఉత్తరం చూచుకొనే ఆయన వచ్చిఉంటాడు. తండ్రి ఇన్నాళ్ళవలె లేడు. శరీరం కృశించింది. వయోభారం ఆకస్మికంగా ఆయనను వరించినట్లు కనిపించింది. నాలుగు నెలల క్రిందట చూచినప్పుడు ఇలా లేడు. ఏమంటాడో? కంటబడకముందే జారుకుంటే? ఆరాత్రి ఏమిత్రుని గదిలోనైనా గడపవచ్చును. ఆలెక్కకువస్తే పదిరోజులపాటు ముఖం తప్పించవచ్చును. కాని ఆయన తండ్రి తనకోసం దుంపలు దుంపలు చేసుకొని వచ్చాడు. ముఖం ఎలా తప్పిస్తాడు? తన మీద ప్రాణాలు పెట్టుకొన్నవాణ్ణి ఎలా వంచిస్తాడు? ఎప్పటికైనా ఎదుటపడ కతప్పదు. అసలు ఆయనను ఒప్పిస్తే కదా తాను లిటరేచర్ ఆనర్సు చదువుకోటానికి వీలుపడేది? ఎలాగో ధైర్యం తెచ్చుకొన్నాడు.

"ఎంతసేపయింది వచ్చి?"

"ఎనిమిదింటికే వచ్చానురా? ఇప్పటిదాకా ఎక్కడున్నా?" ఆకంఠం వాత్సల్యం ఒలికింది.

"ఇవాళతో పరీక్షలై పోయాయి. మిత్రులతో కలిసి సినిమాకు వెళ్ళాను. భోజనం కాలేదుగా. చేసివద్దురు కాని రండి!"

"రాత్రి భోజనం మానివేశాను. ఇంతకుముందే వెళ్ళి కాసిని పాలుత్రాగి వచ్చాను."

ప్రసాదు తన తల్లి ఆరోగ్యం, సోదరుల చదువుసంధ్యలు ఎలా ఉన్నవని అడిగాడు. "తల్లి ఆరోగ్యం ఎప్పటిలాగానే ఉన్నది. ఒంట్లో అంత ఉనులు లేదు. సోదరులు ఏదో మిణుకుతూనే ఉన్నారు." మార్కండేయులు కుర్చీలోనుంచి లేచి చుట్టముట్టించి పచార్లు ప్రారంభించాడు. కొంతసేపటిదాకా తండ్రికొడుకులలో ఎవరూ మాటాడలేదు. చివరకు తండ్రి అందుకొన్నాడు.

"మొన్నటి ఉత్తరం చేరింది."

ప్రసాదు మాటాడలేదు.

"చదివేచదువు మానేసి లిటరేచర్ ఆనర్సులో చేరుతానని వ్రాశావేమిటి? నీకేమన్నా మతి పోయిందా?" కొంచెం ఉద్రిక్తుడయ్యాడు.

"మతిపోయినట్టు కనిపిస్తున్నానా?"

"మాటలో! కనిపించడంలేదు. కనిపిస్తే ఈపాటికే ఆసుపత్రిలో చేర్పించి ఉండేవాళ్ళే, మరి [illegible] ఇంతటివారంవిడి [illegible] పిచ్చి పిచ్చి పోకడలు మా నకో. నిర్ణయం జరిగిపోయింది. నాలుగుసంవత్సరాలు గడచి ఇప్పుడు మళ్ళీ మొదలంటే అర్థంలేదు. మీ తాతగారు వైద్యులు. ప్రతిభాశాలి. ఆయన పేరు ఇప్పటికీ నావెంట ఉన్నది. ఆ ప్రజ్ఞ, ఆ నైపుణ్యం నాకు లేవు. లేకపోయినా వైద్యవృత్తి మానుకోలేదు. సాగిస్తూనే ఉన్నా. ఏదో ప్రాక్టీసు ఉంది. చదువుతున్నది కాస్త [illegible] వేరే వెదుక్కోనక్కరలేదు. [illegible] వృత్తిలో చేరవచ్చు. ఆ ఉద్దేశంతోనే నిన్ను మెడిసన్‌కు పంపాను. అంతేకాని డబ్బు ఉండికాదు. సరదాలకికాదు. పిచ్చి పిచ్చి వూహాలు కట్టిపెట్టు. [illegible] అన్నీ అవస్థలుగానే వినిపిస్తాయి. నీ స్థితిలో నేను [illegible] కనిపిస్తాను. కాని ఏమి చేయను? ఇప్పుడు?"

"వేయి చెప్పండి, లక్ష చెప్పండి సాహిత్యం నాకు అవసరం. కేవలం నేను చాపలంతో అంటున్న మాటలుకావు నాన్నగారూ! అది లేకపోతే నాజీవితమే శూన్యం" ప్రసాదు తెగించి అనివేశాడు.

తండ్రి మాటాడలేదు. కొడుకు మళ్ళీ ప్రారంభించాడు. "వైద్యమనేది ఒక మహాసామ్రాజ్యం కాదు. అది సంక్రమించకపోతే బ్రతకలేకపోను. అదేదోమహాసామ్రాజ్యమైనట్లు,నేనేమో యువరాజైనట్లు, నే నా పదవి అంగీకరించకపోతే అల్లకల్లోలం ప్రారంభంకాబోతున్నట్లు మాట్లాడుతున్నారు." ఆ గొంతులో ఆవేశం కనిపించింది.

"నిజమేరా, సాహిత్యం బాగానే ఉంటుంది. నేను కాదనను. తన్మా, లోకాన్ని విస్మరించి స్వప్నలోకంలో హాయిగా తిరగవచ్చు. అంతేగా, ఆ సంగతి నాకు తెలుసు. అది ఎంతగా ఆకర్షిస్తుందో నెరుగకపోలేదు. నేను చెప్పేదికూడా కాస్త విను. సాహిత్యం వినోదం కల్పిస్తుంది. సందేహం లేదు. కాని అది వృత్తికాదు. జీవయాత్రకు వృత్తి అవసరం రా."

"ఆ విషయాలన్నీ ఇప్పుడు అనవసరం." ప్రసాద్ మొండికెత్తాడు.

"పోనీ, మెడిసన్‌గూర్చి అయినా ప్రస్తావించవచ్చునంటావా? దానికికూడా నాకు అర్హత లేదంటావా? మనవృత్తికంటె ఉత్తమవృత్తి ఏమున్నది? ప్రతిరోజూ, ప్రతిగడియ ఇక్కడ ఈ మెడికల్ కాలేజీలో నీవుగడుపుతున్నజీవితంగుర్తుకు వచ్చినప్పుడల్లా ఎంతో అసూయకలుగుతుంది. ఎన్నో క్రొత్తవిషయాలు వింటున్నావు. చూస్తున్నావు, నేర్చుకొంటున్నావు. నాకలాంటి అవకాశం లేదు. ఎప్పుడూ ఒకేవిధమైన రోగాలు, చికిత్సలు. బ్రతుకంతా గానుగ ఎద్దు బ్రతుకయిపోయింది. ఎప్పుడైనా పొరపాటున విచిత్రమైన కేసు వస్తే అవకాశంలేక, ధైర్యంచాలక మీ హాస్పిటలకు పంపవలసివస్తున్నది. మీకువలెనే నాకూ నూతన పరిశోధనలు, చికిత్సావిశేషాలు తెలుసుకొనే భాగ్యమే ఉంటేనా? ఎందుకుంటుంది? ఇటీవల ఎన్నెన్నో విశేషాలు కనుగొంటున్నారు? మెడికల్ జర్నల్సు ఏవైనా చూస్తున్నావా? చెడిన కణ గ్రంథుల్ని తీసి ఏలాగో ఏమో పెడుతున్నారు ఇదంతా ఆశ్చర్యకరంగా లేదూ?"

"లేకపోవడమేమి? కాని అలాంటి అవకాశాలు జీవితంలో ఎన్ని లభిస్తాయి? ఒకవేళ లభిస్తేనే అనుకొందాము. కొన్నివందలమందికి కళ్ళుతీసి కళ్ళు పెడతాము. అదేనా జీవితపరమార్థం?"

"కాదా? చదువుకున్న విద్యాలూ, కథల పరమార్థాలు?"

"ఎందుకు కావు?"

"ఛీఛీ! నీలాంటి కృతఘ్నుడు మరొకడు పుట్టనూ పుట్టడు, పెరగనూ పెరగడు. నీకోసం ఎంత త్యాగం జరుగుతున్నదో, ఎంత అవస్థ పడుతున్నామో ఆలోచించవా?"

"ఆ మాత్రపు తెలివికూడా లేదు. నన్నేమి చేయమంటారు?" అతడు ఎదురుతిరిగాడు.

"నీవు అపరధన్వంతరివవుతావని అనుకోలేదు. కోరటమూలేదు. నేను ఏదోసామాన్యపు డాక్టర్ని. చిన్నబస్తీలో కాలయాపనచేస్తున్నాను. నాలాగైనా తయారవుతావని ఆశించాను." తండ్రి నిట్టూర్చాడు.

"మీలాగా సామాన్యపు డాక్టర్నైనా కాలేను నాన్నగారూ! నావద్దకు వచ్చిన రోగులంతా చచ్చిపోతారు."

"అర్థంలేనివాగుడు ఎందుకు చస్తారు? కారణం?"

"ఒకటికాదు. సవాలక్ష. పురచేతివాణ్ణి. పైగా ఎక్కడలేని వణుకు. చిన్నబస్తీలో ప్రాక్టీసు పెట్టే డాక్టరుకు అన్ని శాఖలు తెలియాలి. నేను పోస్టువేకాని కోస్తానా అంటే కుదరదు. రోగనిదానంలో అంత మూర్ఖుణ్ణి కాదు. ముఖం చూడగానే చెప్పగలను. కాని ఆచూపు సాహిత్యానికి పనికివస్తుందేకాని వైద్యానికి పనికిరాదు."

"ఏమిటిరా ఆ వాగుడు?"

"వాగుడు కాదు, నాన్నగారు!"

"ఇంతకూ నువ్వనేదేమిటి? గ్రుడ్డి నమ్మకంతప్ప, ఇంతవరకూ శాస్త్రదృష్టే అలవడలేదంటావు ఇన్నేళ్ళు చదువు బూడిదలో పోశానంటావు!"

"శాస్త్రం నా కనవసరం. నిజం చెప్పాలంటే నా కందులో అణుమాత్రంకూడా నమ్మకం లేదు."

"శాస్త్రంలోనే నమ్మకం లేదా?....నమ్మకం ఉన్నా లేకపోయినా చదువక తప్పదు" ఇక చెప్పవలసింది లే దన్నట్లుగా అతడు కొడుకువంక చూచాడు.

[సశేషం]

గృహిణిగా మహిళ

శ్రీమతి కె. రామలక్ష్మి

పెండ్లిచేసుకుని యింట్లోకూర్చుంటే తల్లిదండ్రులు చదివించిన చదువంతా వృధా కదా? అందుకే, పెళ్లి అయాక కూడ ఉద్యోగమో, కనీసం చదువుకున్న చదువుకి సార్థకం కల్గించే ఏ వృత్తో స్వీకరించాలి అంటూ వుంటారు. కాని ఇది సాధ్యమా?

పూర్వం ఆడపిల్లలని పెద్ద చదువులకి పంపే ధోరణి గమ్మత్తుగా వుండేది. మంచిసంబంధం వచ్చేదాకా—యింట్లో కూర్చోపెట్టి ఏంచేస్తాం అన్నట్లు కాలేజీలో ప్రవేశపెట్టే వారు. వారు సంబంధాలు వెతుకుతూ వుండగానే అమ్మాయికాస్తా డిగ్రీలు, డబుల్‌డిగ్రీలు పుచ్చుకోడమూ, ఉద్యోగంలో ప్రవేశించడమూ కూడా జరిగి పోయేది. కాని యీనాడు చూస్తే యీ పరిస్థితుల ఫలితం మటుకు విపరీతంగా వుంటూ వుంది. ఎం. ఏ. లేకుంటే బి. ఏ. ఆనర్సు పాసయిన కన్యకి వరుణ్ణి తేవడం అంత సులభం కాదు. సంసార పక్షంగా చదువుకున్న అమ్మాయికయితే ఏ డబుల్ గ్రాడ్యుయేటునో వెతకవచ్చు. పెళ్లికొడుకంత అమ్మాయి చదువు కుంటే యిక అబ్బాయిది ఇంకో చేయి పైచేయి కావాలి కదా? ఒక్క సంగతి మరచిపోకూడదు. యీ బాధ అంతా సోషల్ ప్రెస్టేజీని డిగ్రీలతో కొలిచే వారికేనన్నదే ఆ సంగతి. అమ్మాయి కంటే అబ్బాయి ఎక్కువ చదువుకోకపోతే కొంపలంటు కుంటాయి అని బాధపడిపోతారు. (అంతకంటె చిన్నతన పడిపోతారు! అనడం నిజం! !) అలా లేకుంటే జీవితం సాఫీగా సాగదు, సంఘంలో గౌరవం వుండదు, అమ్మాయికి సుఖం వుండదు—అని నిశ్చ యించుకుని ఎంతేసి కట్నాలైనా పోయడానికి సంసిద్ధులయి పెద్ద చదువులు చదివిన అబ్బాయిల వేట ప్రారంభిస్తారు. యీ వేటలో ముఖ్యాంశం ఎక్కువ చదువే అవుతూందిగాని—సంస్కారం అవక పోవడం మూలాన్ని ఎన్నో కుటుంబాలు నాశనం అయిపోతున్నాయి. సంస్కార లోపితం అయిన చదువు వున్నా లేకున్నా ఒకటే అన్నది గుర్తించలేని పెద్దల చిన్నతనం తెచ్చిపెట్టే బెడద యిది. కొంచెం తక్కువ చదువుకున్నా సంస్కారం, సద్గుణం అన్నా వున్నవరుడు కనబడ్డప్పుడు అమ్మాయిని ఎందుకు కదిపి చూడరు యీ పెద్దలు?

ఇక పెళ్లి అంటూ అయాక చదువుకున్న చదువా? కట్టుకున్న భర్తా? అన్న దృక్పథం కంటే అమ్మాయి అభీష్టం ఏమిటి అని అనుకుంటే బాగుంటుంది. పెళ్లిఅయిన కొత్తలో ఏ యువతీ ఉద్యోగం వెలిగిద్దాం అని అనుకోదు, అసలు యిష్ట పడదు కూడా. యీ అభీష్టానికి అడ్డు చెప్పే పెద్దలు వుండకూడదు. కుటుంబం అంటూ ఏర్పడ్డాక దాని బాగోగులు చూచుకుందుకు హమేషా ఒక మనిషి అవసరం ఎప్పుడూ వుంటుంది. యీ మనిషి పనిమనిషి ఎందుకవాలి? ఇంటి గృహిణి ఎందుకు కాకూడదు? యిలా అంటే కొందరు ఒక ఆర్గ్యుమెంటు చెపుతారు— చదువుకున్న చదువు. దాని ద్వారా చేయ గలిగిన పని—దానివలన వచ్చే ఆర్జన—అది ఎక్కువగా వుండేప్పుడు, ఓ పని మనిషిని ఇంట్లో పెట్టి యింటిగృహిణి ఉద్యోగం చేయాలి అంటారు. పనిమనిషికి యిచ్చే జీతం కంటే యిల్లాలు గడించే జీతం ఎంతో ఎక్కువకదా అని వీరి వాదన. కాని పనిమనిషి — పనిమనిషే, అది జీతంకోసం మాత్రమే మనింట్లో పనిచేస్తుంది, అంతే కాని మనయింటిమీది అభిమానంతో కాదన్నది గుర్తించరేం? దీని పనిలో హృదయం ఏదీ ? అదీ కాక,భార్యా భర్తాకూడఅలసియింటికి వస్తే యింట్లో పరిస్థితి వూహించుకోలేరా? వాతావరణం స్తంభించి వూపిరి సలప నీయదు.

కొత్తమోజులో ఒకరికి ఒకరు చేదోడు వాదోడుగా వుంటూ యిద్దరూ ఒకేమారు తెమలి ఉద్యోగాలకి పోవడం అదో హైఫాషన్‌గా బాగానే వుంటుంది. కాని రాను రాను విసుగెత్తి భర్త మామూలుగా తయారై పోతాడు. ధాంతో భార్య, ఆయనగారికి అన్నీ అమర్చి, యింట్లోపనంతా చూసుకుని ఉద్యోగానికి బయలుదేరాలి. సాయంత్రము యింటికి రాగానే విశ్రాంతి వుండదు, ప్రాణానికి నెమ్మది వుండదు. ఇంతెందుకు... గృహిణిగా వుంటే ఒకటే ఉద్యోగం—ఇల్లు చక్కబెట్టుకోవడం. గృహిణిగా వుంటూ పైఉద్యోగం చేయడం అంటే—రెండు ఉద్యోగాలు ఒప్పుకోవడం అన్నమాట—అంటే రెండింటికీన్యాయం చేయలేక పోవడం.

ఎంత చదువుకున్న స్త్రీ అయినా సరే గృహస్థాశ్రమం స్వీకరించాక, అది ఆర్థికంగా అత్యవసరం అయితే తప్పించి ఉద్యోగం చేయడానికి ఒప్పుకోకూడదు. ఏదైనా పార్ట్‌టైం ఉద్యోగమైతే బాధలేదుగాని, ఫుల్‌టైం ఉద్యోగం ఒప్పుకోవడం — మానసికమైన నిస్పృహకి దారి తీస్తుంది.వివాహితులైనస్త్రీలకని సరియైనఉద్యోగావకాశాలను కల్గించే పథకాలను సంక్షేమ సంఘాలు తయారు చేస్తే బాగుండును. యీ సంఘాలు మనకు మన అంటే కోట్ల కొద్దీ అంకెలు ఏకరువు పెడతాయి. కాని మనుష్యుల సంఖ్య పొళ్ళకి లెక్కలోది కాదేమో!!

అసలు తల్లి దండ్రులుకూడా పిల్లలకి పెళ్లి చేయాలన్న ఉద్దేశం ఉన్నప్పుడు కొంత చదువు చదివించి ఉపయోగమైన విషయాలు(వంటావార్పూ మొదలైనవి)నేర్చుకొనే అవకాశం కల్గించాలి. అంతే కాని గుడ్డిగా ఏ ఫిజిక్సులోనో, ఏ కెమిస్ట్రీలోనో అమ్మాయికి డాక్టరేటు యిప్పించి తగిన వరుడు దొరక లేదంటే కర్మం అబ్బాయిలూ—అదే కదా చదువుకోవాలి. పోనీ అని యిలా డాక్టరేటు పుచ్చుకున్న వధువుని ఆ తండ్రి నెమ్మదిగా వుండనివ్వడు—జాతకాల కట్టలు సంచీలో వేసుకుని అలా సంబంధాలు వెతుకుతూనే వుం డు. ఇది అమ్మాయికీ, అమ్మాయి చదువుకున్న చదువుకూకూడ సిగ్గుచేటని ఆ తండ్రి కెందుకు తోచదు?

ఈ రోజుల్లో ఉద్యోగంచేస్తూన్న అమ్మాయిలు కావాలనికూడా కోరుతున్నారు పెళ్లికొడుకులు. ఎంత పరాధీనులు! అసలు కట్నం కోరడమే తపులేమిని, చేతకానితనాన్ని చెప్పుకొనడం అనుకుంటూవుంటే, భార్యవచ్చాకకూడా ద్యోగం చేస్తూ తనకి శారీరకంగానూ, ఆర్థికంగానూ తనతల్లిదండ్రులకు పారమార్థికంగానూ (అంటే శనివారాలూ అవీ వుంటూ వుండాలి, మడిగా వుండాలి, పూజలూ గట్రా చేస్తూ వుండాలి) ఉపయోగపడుతూ వుండాలి అని కోరే నేటి యువకుల దౌర్బల్యం తలచకుంటేకూడా సిగ్గుచేటు! మరి మనవాళ్ల శివశ్రీ అంతా ఏ గంగలో కలిసిపోయిందో!

పెళ్లయిన అమ్మాయి యిల్లు సర్దుకుని, విశ్రాంతిగా బ్రతకడం అలవరచుకుంటే చాలు, ఉద్యోగం చేసినంత ఫలితం. నేటి వైవాహిక బంధాలు తుమ్మితే ఊడిపోయే ముక్కులాగా తయారవుతున్నాయి. నిర్వాసితులైన గృహిణులసంఖ్యలు కావాలంటే— లెక్కకుమించి దొరుకుతాయి. జిల్లాకు రెండు చొప్పున ఆఫ్టర్‌కేర్‌గృహాలు వీరికై కేటాయించినా సరిపోవడం లేదట! అలాంటి పరిస్థితిలో చదువు కొని యింగితంవున్న అమ్మాయి చేయ గల్గినది ఒక్కటే—సంసారపు పునాది పటిష్టం చేసుకోవడం. అది యింటిదగ్గరవుండి సాదరంగా సాధించగల్గినది గాని, అధికధనార్జనవల్ల సాధించ కల్గేదికాదని నమ్మాలి.

పావన గౌతమీ తీరంలో పుణ్యక్షేత్రాలు

శ్రీ నేదునూరి గంగాధరం

గౌతమీ నది పుట్టిన పావన క్షేత్రము త్రియంబకము. ద్వాదశ జ్యోతిర్లింగ క్షేత్రములలో ఒకటి. ఇచ్చటగల కుశావర్త తటాకము ప్రసిద్ధ మయినది. ఇందలి స్నానము పుణ్యప్రదమయినది. గంగ, యమున, సరస్వతి, నర్మద, కావేరి,మొదలగునదులు పాతాళముగుండా గౌతమీనదిలోనికి ప్రవహించునని పురాణములు వర్ణించుచున్నట్టి ఈ దినములను మనము పుష్కరములనియును, త్రియంబకమువారు సింహస్థి అనియును వ్యవహరించుచున్నాము.

కుంభకోణమునందు మహామాఖము వలెనూ, అలహాబాదునందు కుంభమేళవలెనూ ఈ త్రియంబకమునందలి సింహస్థి విశేషమైనదిగా భావించబడుతున్నది.

నాసిక

ఇది పవిత్రమయినది. గౌతమీ నదీతీరమందున్నది. పశ్చిమ హిందూదేశపు 'కాశీ' అని దీనికి ప్రసిద్ధ నామము. గంగానదికి కాశీ యెట్టిదో గోదావరి నదికి నాసిక నగరము యట్టిది. నాసిక నగరము గౌతమీ నదికి ఉభయ పార్శ్వములందును కలదు. గౌతమ మహర్షి ఇచ్చట గోదావరి మహిమను శ్రీరామచంద్రునకు వివరించినట్లు ఐతిహ్యము కలదు. నాసికయందు గోదావరిరెండువైపులను దేవాలయములతోడను, మఠములతోను, ధర్మశాలలతోను, పాషాణ సోపాన నేత్రానందముగా నుండును. యిచటి పంచవటి దేవాలయము ప్రఖ్యాత మయినది. నది తూర్పు గట్టున అయిదు మర్రిచెట్ల నీడను ఈ దేవాలయము కట్టబడినది. లక్ష్మణస్వామి సూర్పణఖ ముక్కును కోసిన స్థల మగుటచే దీనికి నాసిక అను పేరు వచ్చిన దనుచున్నారు. నాశికలో గల శివాలయము అతి పురాతనమయినది. బలరాముని దేవాలయము సుందరతమ మయినది. పంచవటి చెంతగల కుండమునకు రామకుండమని పేరు. శ్రీరామచంద్రుడిందు స్నానము చేయుచుండుట వలననే దీని కీ పేరు వచ్చిన దనుచున్నారు. నాశికలో శ్రాద్ధకర్మలు, మొదలగునవి ఆచరించు చున్నారు.

కాళేశ్వరము

గొప్ప శివక్షేత్ర మిది. ఇచటి దేవునిపేరు కాళేశ్వరుడు. ఆ దేవుని వలననే యీ క్షేత్రమునకు కాళేశ్వరమనుపేరు వచ్చెను. ఇది గోదావరితీరమున మంథెనకు దగ్గర నున్నది. ప్రాచీనకాలమందు మహోన్నత మందిన దివ్యక్షేత్రము.

ఆంధ్రదేశమునకు త్రిలింగదేశమను నామము 1. దాక్షారామము, 2. శ్రీశైలము, 3. కాళేశ్వరము అందుగల లింగముల వలననే వచ్చినది.

ధర్మపురి

గౌతమీ తీరమందున్న గొప్ప నరసింహ క్షేత్రము. శేషప్ప యను కవి "భూషణవికాశ శ్రీ ధర్మపురనివాస" అను మకుటముతోగల శతకమును ఈ దేవుని పేరుననే రచియించెను. శ్రీ బమ్మెర పోతరాజు వ్రాసినదని చెప్పబడు నారాయణ శతకములో "ధర్మపురి లక్ష్మీనాథుడు" ఈ దైవమే. స్త్రీలు పాడుకొను పాముపాటలో చెప్పబడు ధర్మపురియును ఇదే.

మంత్రకూటము

"మంథెన" అనుదానినే మంత్రకూటమందురు. గౌతమీ నదీతీరమందున్న పుణ్యభూమి. యాత్రాస్థలము అగు యీ మంత్రకూటము అను పేరు వచ్చుటకు కారణ మాలోచింపదగినదే.

పర్ణశాల

భద్రాచలమునకు ఉత్తరమున 22 మైళ్ళ దూరమునందు పర్ణశాల వున్నది. పర్ణశాల దరిని నదియందలి ఒక రాతిపై సీతాదేవి కూర్చుండి స్నానము చేసిన గుర్తులు చూపుచున్నారు. రాతి మీద సీతాదేవి అడుగు ఆనవాళ్ళు స్పష్టముగ నున్నవి. ప్రక్కన రాళ్ళపై పచ్చని రంగు గలదు. ఆ రంగు సీతాదేవి ఆరవేసిన చీరరంగని కొందరునూ ఆ యమ్మ వంటికి రాచుకొనుటకై పెట్టిన పసుపు ఆనవాళ్ళని కొందరునూ చెప్పుచున్నారు.

ఆ ప్రదేశమున నల్లనైన కొండ యొకటి యున్నది. శ్రీరామచంద్రుడు కాశీఘట్టి ఆరవేయుటచే నల్లనైన కొండయని దానిని చూపుదురు. ఆ పాషాణము మీద నల్లటిచారిక లున్నవి. సీతాదేవి నలుగుపిండిని ప్రతిరోజూ ఒకచోట పారవేయుచుండగా, అది యొక మిట్ట అయ్యెను. దానిని నలుగులమిట్ట యని చెప్పుదురు. అది గోదావరికి అవతలి తట్టున కలదు.

పర్ణశాల యందలి విష్ణుగుడికి వెనుక తట్టున నొక పల్లమున్నది. దీనిని సీతామతల్లిని రావణాసురుడు ముట్టిపెళ్ల సహితముగ యెత్తుకపోయిన స్థలమని చెప్పుచున్నారు. దానిపరిసరమున శివాలయ మున్నది. మాయావౌని వేషమున రావణాసురుడు ఈ శివాలయమున అర్చన చేసెను. శ్రీరామనవమికి భద్రాద్రి వెళ్ళేవారు తప్పకుండా పర్ణశాలకు వెళ్ళుదురు.

భద్రాచలం

భద్రుడనే భక్తుడు శ్రీరామచంద్రుని రాకకు పూర్వ మిచ్చట నుండెను. అతనిని బట్టియే దీనికి భద్రాచలమని పేరువచ్చెను. ఆ భక్తశిఖామణి శ్రీరామున కాతిథ్య మిచ్చెను. రావణసంహారానంతరము శ్రీ రామచంద్రుడు యిచటికి తిరిగివచ్చి భద్రునకు మోక్ష మిచ్చెను. ఇది శ్రీరామచంద్రుని నివాసభూమి అనియును, కలియుగ వైకుంఠ మనియును ప్రశంసింపబడుతున్నది. ప్రతి సంవత్సరము చైత్రశుద్ధ నవమి దినమునందు శ్రీ సీతారాముల కళ్యాణమహోత్సవము ప్రఖ్యాతవంతముగ జరుపుదురు.

గుండాల

భద్రాచలమునకు ఐదు మైళ్ళ లోపున గుండాల యున్నది. పరీక్షిత్తు కుమారుడయిన జనమేజయుడు సర్పయాగము చేసిన స్థలమని చెప్పుదురు. ఇచ్చట గోదావరి గర్భమున ఒక ఉష్ణగుండము కలదు. సర్పములు ఆహుతియైన గుండ మిదియే యని చెప్పుదురు.

కుమారస్వామిగూడెం

భద్రాచలమునకు దిగువను 26 మైళ్ళలో నిది కలదు. శివుని కుమారుడైన కుమారస్వామి దేవాలయ మిందున్నది. ఇది అతి ప్రాచీనమును, పవిత్రమును అయిన దేవాలయము.

కుమారస్వామికి స్త్రీవ్యసన మెక్కువై, పరిభ్రమించుచుండగా, శివుడు కుమారస్వామికి ప్రతి స్త్రీయు మాతృదేవి యగు పార్వతీదేవి స్వరూపమున కనుపించుగాక యని పలికెను. ఆ పలుకు ప్రభావమున గోదావరిచెంత ఈ గూడెమున [illegible] మిచ్చెను. అందువిమీద కుమారస్వామి పరమానంద మంది ఇచట గోదావరి యందలి స్నానము విశేష పుణ్యప్రదమగునట్లు వరమును ప్రసాదించెను.

శ్రీరామగిరి

భద్రాచలమునకు దిగువను నలుబదినాలుగు మైళ్ళ దూరమున యీ గిరి కలదు. సీతాపహరణమగు రావణుని అడ్డుకొని యుద్ధముచేసి దెబ్బలుతినిన జటాయువు ఇచట రామలక్ష్మణులకు జరిగిన వృత్తాంతమును విన్నవించెను. భార్యయొక్క కుశలవార్త వినెను. కావున యిచటి రామునకు కుశల రాముడనిపేరు. పర్ణశాల చెంతగల రామునకు శోకరాముడనిపేరు. శ్రీరామగిరియందు శ్రీరామచంద్రుడు జటాయువునకు అంత్యక్రియలు జరిపెను.

వాలి సుగ్రీవాద్రి

ఇది శ్రీరామగిరి దరిని కలదు. వాలి తమ్ముడగు సుగ్రీవుడు శ్రీరామచంద్రునకు సీతను గూర్చిన విషయములను విన్నవించిన స్థలము. కాబట్టి ఈ కొండకు వాలి సుగ్రీవాద్రి అనే పేరు వచ్చిన దని చెప్పుచున్నారు.

మహానందీశ్వరము

మహానందీశ్వరము పట్టిశమునకు, యెగువను నాల్గు మైళ్ళలో నున్నది. ఇది చిన్నకొండ. ఈ కొండ కుండ బోర్లించి నట్లుండును. వరద దినములలో చుట్టును గోదావరి పరివేష్టించి యుండును. చూడచక్కని దృశ్యము. పట్టిశ వీరభద్రస్వామికి వాహనమగు నంది యొక్క నివాసమని చెప్పుదురు. మిక్కిలి ప్రాచీనమైన దేవాలయము. శాతవాహనులలోని వసిష్ఠపుత్రుని శాసనము ఒకటియున్నది. ఈకొండపై నొక గుహకలదు. అందుండి భూమార్గము కాశికి పోవచ్చునని చెప్పుచున్నారు.

పాతపట్టిశము

ఇది గోదావరి మధ్యను ఒక చిన్న కొండమీద నున్నది. పోలవరమునకు మూడుమైళ్లదూరము. ఈ కొండమీద వీరభద్రస్వామి గుడికలదు. ఇక్కడ శివరాత్రికి గొప్ప ఉత్సవము జరుగును. ఈ ఆలయమున "1. అనీశ్వరి, 2. పునీశ్వరి" అను రెండుస్త్రీ విగ్రహము లున్నవి. సంతానమును కాంక్షించు స్త్రీలు యీ విగ్రహములను పూజించెదరు. ఈ ప్రతిమల ముందు చప్టామీద స్త్రీ కాలుంచి తనకు ముత్యమువంటి బిడ్డ పుట్టినచో ఆ దేవికి ముత్యము యిత్తునని మొక్కుకొనును. శివుడు వసించు యీ పర్వతమునందుగల మహిమను శ్రీనాథ కవిరాజు కాశీఖండములో చక్కగా వర్ణించినాడు. ఈ దేవాలయమున వేరొకచోట దుర్గ, మహిషాసుర మర్దనుల విగ్రహములు కలవు. ఈ కొండచెంతనే భద్రకాళి గూడెము అనునొక ప్రదేశము కలదు. యిక్కడ గోదావరి నది గర్భమున ఒక మడుగు కలదు. దానిని "తల్లిబావి" అని పిలుతురు. ఇందలి స్నానము మహిమోపేతమైనది.

గోపాల క్షేత్రం

రాజమహేంద్రవరమునకు పడమరగా గోదావరి గట్టున నున్న యీ క్షేత్రమే కొవ్వూరు. దీనిని గోవూరు, కొవ్వూరు, గోపాద క్షేత్రము, అనే పేర్లతో పిలుతురు. ఇది గౌతమ మహర్షి తపస్సు చేసిన ఆశ్రమస్థలము. ఈ మహర్షియే తన తపశ్శక్తిచే యీ నదిని తీసుక వచ్చుటవలన ఆయనపేరున "గౌతమీనది" అని పిలువబడుచున్నది. ఆ మహర్షి పెక్కుగోవులను పెంచెడివాడు. వాటి యడుగుల రూపము లిప్పటికిని కానవచ్చుచున్నవి. అవి ఎన్నివరదలు వచ్చినను పూడిపోవు.

మార్కండేయ క్షేత్రము

ఇది రాజమహేంద్రవర తీరమునకు సంబంధించి కోటి లింగాలనుండి అనగా కోటిగిరినుండి కోనగిరి వరకు. ఇదివరలో 9—7—61 తేదీ ఆంధ్రపత్రికలో ప్రచురింపబడినది.

ధవళేశ్వరము (రామపాదక్షేత్రము)

సుద్దరాలతో యిక్కడ కొండ తెల్లగా నుండును. ఆ కారణముచేత దీనికి "ధవళగిరి" అనుపేరు వచ్చినది. అఖండ గౌతమి ఇచ్చట ఖండ ఖండములైనది. సప్తమహర్షులు సప్తశాఖలను యిక్కడినుండి గొంపోయి సాగర సంగమము చేయించిరి (ఆ వృత్తాంతము "గౌతమీ జననము—ఉపనదులు—సప్తశాఖలు" అనే వ్యాసములలో వ్రాయబడును). ఇచ్చట పూర్వము నారదుడు అనుమహర్షి వసించుచుండెను. అతడే యిటుగల కొండపై జనార్దనస్వామి గుడిని కట్టించెను. ఈ కొండపై గల గుహాద్వారా కాశికి మార్గమున్నదని చెప్పుదురు. ఈ గుహలో "కొండనివాసుడు" అనియు "సంతాన గోపాలస్వామి" అనియు పేరులుగు దేవతా విగ్రహము కలదు. సంతానము కోరిన స్త్రీలు యీ స్వామిని సేవింతురు. ఈ కొండపైనుండి అఖండ గౌతమిని, ఆనకట్టను చూడవచ్చును. కొండ దిగువను గౌతమీ తీరమున ఆంజనేయస్వామి ఆలయమున్నది. ఈ గుడిలో శ్రీరాముని అడుగులు రాతిపై చెక్కబడి వున్నవి. అందుచేతనే ధవళేశ్వరమును రామపాద క్షేత్రమందురు. ఇక్కడి స్నానఘట్టమున 108 శివాలయములు మునిగియున్న వందురు. పుష్కరకాలమున ఇచటికి "ప్రజలు" విశేషముగ వత్తురు.

బోడసకుర్రు

ఇది అమలాపురము తాలూకాలోనిది. గౌతమేశ్వరుడని యిక్కడి ఈశ్వరుని పిలుతురు. దీనికి సమీపమునగల చిందాడు గరువు నందలి మడుగులో అర్జునుడు మత్స్య యంత్రమును గొట్టెనని చెప్పుదురు.

ముక్కామల

తణుకు తాలూకాలో నున్నది. దీనిని "ఖండవిల్లి ముక్కామల" అని పిలుతురు. ఈ యూరికడ వశిష్ఠ గోదావరి యందలి స్నాన ఘట్టమును "బ్రహ్మగుండములు" అని వచింతురు. ఇచ్చట బ్రహ్మ యజ్ఞము గావించెను. వరద దినములలో యిక్కడ గోదావరి సుడిగుండములతో మహా భీకరముగా నుండును.

మందపల్లి

ఇది రాజోలు తాలూకాలో నున్నది. ప్రసిద్ధమైన పుణ్యక్షేత్రము. ఇక్కడ మందేశ్వరుని ఆలయము గలదు. ప్రతి శనిత్రయోదశికి స్వామి వారికి తైలాభిషేకము చేయుదురు.

వాడపల్లి

వాడపల్లి వేంకటేశ్వరుని ఆలయము గోదావరి మండలములందు ఎన్నిక కెక్కినది.

వ్యాఘ్రేశ్వరము

పూర్వకాలమున నొక బ్రాహ్మణుని, ఒక వ్యాఘ్రము తరుముకొనిరాగా అతడు భయపడి పరువెత్తి ఒకబిల్వ వృక్షమునెక్కెను. వ్యాఘ్రము వృక్షముచుట్టును తిరుగుచు కాండ్రించుచూ; బ్రాహ్మణునివైపు చూచుచూ, భయావహముగా సంచరించు చుండెను. అంతట బ్రాహ్మణుడు బిల్వదళమును పంచాక్షరీ మంత్రముతో అభిమంత్రించి దాని మీద వేయగా ఆ పులి శివలింగముగా మారినది. ఆ లింగమునకే వ్యాఘ్రేశ్వరుడని పేరు.

కోటిపల్లి

కోటి ఫలితము నిచ్చు పుణ్యక్షేత్రము. కావున "కోటిఫలి" అనుచుండిరి. రానురాను కోటిపల్లి అనుపేరు వాడుకలో నిల్చినది. ఇచ్చోట ప్రవహించు గౌతమీ నది మాత్ర గమనాపహారి. అనుప్రసిద్ధ సోమేశ్వరస్వామి ఆలయమున్నది.

తాపేశ్వరము

ముని రూపమును ధరించి, మునీంద్రులను విందునకు బిలిచి వారిని చంపుచుండిన వాతాపి, ఇల్వలుడు అనురాక్షసులలో వాతాపిని ఇక్కడ అగస్త్యుడు చంపెను. అద్దాన దీనిని వాతాపేశ్వరమను చుండిరనియు, రానురాను తాపేశ్వరమనుచున్నారనియు చెప్పుదురు.

లక్ష్మీశ్వరము

ఇది నరసాపురమునకు రెండుమైళ్ళ దూరములో గౌతమీ నది యొడ్డునకు సమీపమున నున్నది. ఇచ్చట గాలిగోపురము ఏడు అంతస్తులు గలది. దీనిపైనుండి చూచిన పాలకొల్లు గాలిగోపురము కనిపించునట. పాలకొల్లు క్షీరారామము, ఈ గోపురము ఎత్తులో పేరుబడ్డది.)

(మిగతాది 8వ పేజీలో)

చర్మ వ్యాధులను పోగొట్టి చర్మమును ఆరోగ్యంగాను, పరిశుద్ధంగాను ఉంచడానికి ఎల్లప్పుడు

చంద్రికా ఆయుర్వేదిక్ టాయిలెట్ సబ్బు

వాడండి. ఇది అసలైన ఆయుర్వేద మూలికలతోను, ఉత్తమమైన శాకాహార నూనెలతోను తయారుచేయబడింది. 'చంద్రిక' శరీర సౌందర్యమును, ముఖవికాసమును పెంపొందించును.

S. V. PRODUCTS,
IRINJALAKUDA (KERALA)





సంచోదనా పరివర్తం

(గత ఆదివారం సంచిక తరువాయి)

ప్రముదితులైన ప్రమదాజనాలు తూర్యారావాలతోపాటు సురుచిర సుమధురంగా గాథలను గానంచేస్తున్న సమయంలోనే, సురనరుల శుద్ధప్రవంతులమయ్యే దశదిశలలోను ఉన్న జనులు పర్వతాలు ప్రతిధ్వనించే ఆ తూర్యారావాలతోపాటు ఈ విధంగా ప్రబోధించారు:

కృతత్వంయు హితకర బహుగుణ జనతో
నిజనితు జనగుణ విరతి గతిమా
స్మరస్మర పురిపుక ప్రతితప వరగా
లఘుప్రవజ్ర దుమవరు స్ఫుట దమమృతం
సుత్సాషిత వరవరు జనగుణ రహితా
త్వంయుమతి ప్రభిజలు అమృతరసదదా
దశబలగుణధర బుధజన మహితం
లఘుత్వంయునరపతి విభజహి అమృతం.''

ఇలాంటిగాథలలోను, ఇలాటి మరికొన్నిగాథలలోను వారు ఉద్బోధించారు. వాటి భావమిది:

''ఓ గుణనిధీ, నీవు జనానికి ఎంతో హితం చేకూర్చినావు. వారి జీవితంలో జనగుణాలను చేకూర్చినావు. పూర్వం నీవు చేసిన మహాత్కార్యాలను స్మరించు. ప్రతితపశ్చరణం కోసం త్వరగా ద్రుమరాజాన్ని ఆశ్రయించు. అమృతపదం స్పృశించు.

''జనగుణాలు లేనివారూ, దర్పిగొన్నవారూ అయిన నరులకు, సురలకు నీవు మతిని, బలాన్ని, అమృతరసాన్ని ఇచ్చేవాడివి. ఓ దశబల గుణవంతుడా! నరపతీ! బుధజన మహితమైన అమృతాన్ని నీవు లోకంలో పంచిపెట్టు.

''పూర్వ జన్మలలో నీవు ధనమణికనకాలను, పుత్రమిత్రకళత్రాలను, నగరనిగమ సహితమైన భూమిని త్యజించినవాడివి. నీ కరచరణాలను, శిరస్సునుగూడ ఇతరులకోసం త్యాగించేసిన వాడివి. జగత్తులో జనగుణనిరతుడు, లోకహితకరుడు అయినవాడు మరొకడెవరు?

''పూర్వం నీవు నృపకుమారుడుగా జన్మించినప్పుడు, ఒక నరుడువచ్చి ''నగర నిగమ పూర్ణమయిన ఈ మహీమండలాన్ని నాకు దానంచేయు'' అని కోరాడు. అప్పుడు నీవు సకల మహీ వలయాన్ని విడిచిపెట్టినావు. అప్పుడుగూడ నీ మనస్సు ప్రమోదించిందేకాని, సంక్షోభించలేదు.

''ఓ వరమతీ! నీవు బ్రాహ్మణుడుగా అవతరించిన జన్మలో గురుజనులకు పరిచర్యచేశావు. ఎవరికీ ద్రోహం చేయలేదు. నీవు మరుల్లోకం నుంచి ఈ సంసారానికి చ్యుతుడయినావు. బహుజనకుశలం కలుగజేయి.

''ఓ నృపసుతా! నీవు ఋషిగా ఉన్న జన్మలో కలివృపతి నీ కరచరణాలు నరికివేశాడు. అయినా, నీవు నీ కులక్రమాగతమైన ధర్మాన్నే ఆచరించినావుగాని మనక్షోభ పడలేదు. నరికివేయబడిన నీ కరచరణాలనుంచి పాలుకారిందికాని రక్తం కార లేదు.

''నీవు పూర్వం ఒక జన్మలో ఋషికుమారుడివై ఉన్నప్పుడు ప్రశాంతుడవై గిరివరనిలయంలో నివసిస్తూ తపస్సు చేస్తున్నావు. అప్పుడు ఒక రాజు నిన్ను విషలిప్తమైన బాణంతో కొట్టాడు. ఆరాజుకిహియంలో నీవు కృపచేశావు గాని, మనస్సు క్షోభపడలేదు.

''నీవు పూర్వం ఒక జన్మలో మృగపతిగా ఉన్నప్పుడు, గిరినదీ జల ప్రవాహంలో ఒకమానవుడు పడిపోయి కొట్టుకొని పోతుండగా, నీవు అతని హితంకోరి స్థలపథం (ఒడ్డు)ఎక్కించావు. అతడు ఒడ్డు ఎక్కినతరువాత నీకు శత్రువయ్యాడు. అయినా నీవు క్షోభపడలేదు.

''ఓ నరవరా! నీవు పూర్వం వణిక్పుత్రుడుగా పుట్టినప్పుడు నీవు ఎంతో శ్రమతో సంపాదించిన చింతామణి విపులాగాధ సముద్రంలో పడిపోయింది. అప్పుడు నీవు సముద్రాన్ని శోషింపజేసి, ఆ ధనమణిని మరల సంపాదించినావు. ఎంతో ధృతబలం కలవాడివి. వృషభ సహసుడివి.

''ఓ సుపురుషుడా! నీవు పూర్వం ఋషివరుడుగా జన్మించినప్పుడు, ఒక బ్రాహ్మణుడు నీ వద్దకు వచ్చి 'నాకు శరణుయివ్వండి. న శత్రువు వెంటాడు తున్నాడు' అని ప్రార్థించాడు. అప్పుడు నీవు ఆ ద్విజునికోసం నీ శరీరం త్యజించావే కాని ద్విజుణ్ణి త్యజించలేదు.

''పూర్వం నీవు ఒక ద్రుమతలంలో తపస్సు చేస్తూ ఉన్నప్పుడు ఒక ఋషివచ్చి 'ఈ చెట్టులో ఎన్ని చిగుళ్లు ఉన్నాయో చెప్పు' అన్నాడు. అప్పుడు నీవు చెప్పావు. ఆ ఋషి తర్వాత వాటిని లెక్క పెట్టి, నీవుచెప్పినది సరియైన లెక్కఅయ్యే సరికి ఆశ్చర్యపడ్డాడు. అప్పుడు నీవు ఆప్తవాక్కు, సమవాక్కు అయినావు.

''ఓ ఉత్తమ గుణుడా! పూర్వం నీవు చిలుకవై ఒకవృక్షాన్ని ఆశ్రయించి వున్నావు. ఆ చెట్టు క్షీణించి పోయినా నీవు మాత్రం విశ్వాసంకొద్దీ ఆ వృక్షాన్ని విడువలేదు. దీన్ని గమనించిన యింద్రుడు చాలా సంతోషించి మెచ్చుకోగా అతనివల్ల ఆ వృక్షానికే మేలు కలిగించావు.

''వ్రతాలూ, తపస్సూ చరించే ఉత్తముడా! ఈ విధంగా నీవు చాలా ఉత్తమ కార్యాలు చేసి ఉత్తమగుణుడవని అనిపించుకున్నావు. ఇప్పుడు నగరంతోకూడిన రాజ్యాన్ని విడిచిపెట్టు. దానికి ఇదే తగిన సమయం. వేగంగా బయలుదేరు. జినగుణాచరణంతోలోకాన్ని స్థిరంగానిలుపు.

ప్రమదారత్నాలు శుభ్రమైన వస్త్రాలు ధరించి, ఆభరణాలతో శరీరాన్ని అలంకరించుకొని, మనోజ్ఞంగా గానం చేస్తూ, దశదిక్కులలోను ఉన్న జినుల తేజస్సుతో ఇంకా ఇలాంటి విచిత్రగాథలను తూర్య రావాలతో పాటు ఆలపించారు.

''తవప్రభేరీ పురితే బహుకల్పాం
లోకప్రదీపా
జరమరణ గ్రసితే అహు లోకే
త్రాసుభవిష్యే,
స్మరపురిమ ప్రణిధిం పరసింహ
యాతి,అభాషీ
అయు సమయోత్థ మిహా ద్విపదేంద్ర
నిష్క్రమణాయ''

ఇంకా ఇలాంటి గాథలూ వెలువడ్డాయి. వాటి తాత్పర్యమిది.

''లోకానికి ప్రదీపం వంటి ఓ రాజ కుమారా! నీవు పూర్వం ఎన్నో కల్పాలు ప్రణిధిగా వుండి జరామరణాలు మింగి వేస్తున్న లోకాన్ని ఉద్ధరించావు. ఓ పురుషోత్తముడా! నరసింహుడా! పూర్వం ప్రణిధివై ఉన్న విషయాన్ని జ్ఞప్తికి తెచ్చుకో! రా. ఇదే తగిన సమయం. గృహంనుండి అభినిష్క్రమణం చెయ్యి.

''ఓ రాజకుమారా! భవనాలతో కూడా నీవు ఇక్కడ అనేకాలైన దానాలను ఇచ్చి వున్నావు. ధనాన్నీ, బంగారాన్నీ, రత్నాలనూ, విలువయిన వస్త్రాలనూ, విచిత్రాలైన గొప్ప వస్తువులనూ, కరచరణాలనూ, ప్రియపుత్రులనూ దానంచేసి వున్నావు. నీ రాజ్యం సమృద్ధంగానే వున్నది. నీవు స్వపోన్ని విడిచి పెట్టి వచ్చినా దోషం లేదు. యాచకులకు కష్టం వుండదు.

''ఓ రాజకుమారా! నీవు శశికేతుడనే వాడుగాను, సుచంద్రుడుగాను, కరుణామానసుడైన మణిచూడుడు గాను, చంద్రప్రదీపుడ వనే

శ్రీయుతులు :
తిరుమల రామచంద్ర, బులుసు వేంకటరమణయ్య

రాజుగాను పూర్వ జన్మలలో అవతరించి మహాకారుడిగా పేరు పొందినావు, దాననిరతుడివై నయుత సంఖ్యగల రాజుల ప్రశంసలుపొందావు. ఆ జన్మలలో ఎన్ని అపకారాలు జరిగినా నీ దాన శీలానికి దెబ్బ తగల లేదు.

''ఓ సుగతుడా! నీవు బహుకల్పాలుగా ఉత్తమ శీల చర్యను ఆచరిస్తున్నందున నీ శీల సంపద విమల మణిరత్న సదృశమైంది. చమరీమృగం తన వాలాన్ని ఎంత జాగ్రత్తగా రక్షించుకొంటుందో శీలరతుడవైన నీవూ అంతజాగ్రత్తగా పుణ్యార్థమైన శీలాన్ని కాపాడు కున్నావు.

''నీవు పూర్వం గొప్ప గజంగా అవతరించి, ఎంతో చక్కగా ఉన్నావు. అప్పుడు ఒక వ్యాధుడు నీ చక్కని దంతాల కోసం నిన్ను బాణంతో కొట్టినాడు. అతనిపై కోపం చూపకుండా ఎంతో దయను ప్రకటించి అతనికి దంతాలు ఇచ్చివేశావు. అతనికి ఎట్టి హానినీ కలిగించలేదు. అలని విపరీతచర్య కూడా నీ శీలానికి భంగం కలిగించ లేదు.

''లోకం అనేకాలైన అహితాలతో నిండి వేలక్కిద్దీ దుఃఖాలతోనూ, మిక్కిలి కఠినాలయిన మాటలతోనూ, వధలూ, బంధాలూ అశాంతులతోనూ నిండివుండగా నీవు పూర్వం వాటి న్నిటినీ సహించి అందరికీ సుఖాన్ని కలిగించి క్షాంతిని నెలకొల్పినావు. నీవు పరిహరించిన వారే నీకు మారకులుగా పరిణమించారు. అయినా నీవు క్షాంతిని వదలలేదు.

''పూర్వం నీవు కొండప్రదేశంలో భల్లూకంగా వుండినప్పుడు చంద్రుడి మంచు కిరణాలనే జలంగా గ్రహిస్తూ వున్నావు. ఒక మనుష్యుడు నిన్నుచూచి మిక్కిలి భయపడగా వానికి పరిచర్య చేశావు. వివిధ ఫలాలనూ, దుంపలనూ ఇచ్చి అతనిని సంతోషపెట్టావు. అతడు నిన్ను చంపదలచినా, శాంతిని వహించి క్షమించావు.

''నీ పరాక్రమం చలించనిది. దానిని ఎవ్వరూ కదల్ప లేరు. గొప్ప జ్ఞానమూ, గుణాలూ నీకున్నవి. వ్రతాలూ, తపస్సూ ఆచరిస్తున్నావు. సన్మార్గంబోధిలో ఆసక్తి ఎక్కువ. నీవు నీ పరాక్రమబలంచేత నముచిని బలహీనుణ్ణిగా చేసి లొంగదీసుకున్నావు. ఓ పురుషసింహుడా! అభినిష్క్రమణానికి నీకు యిదే తగిన సమయం!

''నీవు పూర్వం బంగారు చాయగల అశ్వరాజంగా వున్నప్పుడు శీఘ్రంగా ఆకాశమార్గాన రాక్షసద్వీపానికి పోయావు. కరుణాహృదయుడవై అక్కడ చెరలో వుండి బాధ పడుతున్న మనుష్యులను చెరతప్పించి, వారికి క్షేమాన్ని కలిగించావు. ఈ విధంగా నీ పరాక్రమం లోక ప్రసిద్ధమైనది.

''నీవు ధ్యానం చేస్తున్నవారిలో అగ్రేసరుడవై నిలయంలో వున్నప్పుడు క్లేశాలనుశమింపజేసి, తెలికయ్యె చపలంగా వున్న చిత్తంలో విషయేచ్ఛలు కలుగకుండా అరికట్టినావు. లోకం మేలు కోరుతూ ధ్యానవిమగ్నుడవైనావు. ఓ గొప్ప సత్వం కలవాడా! మళ్లీ ధ్యాననిమగ్నుడవగుటకు ఇదే తగిన సమయం!

''నీవుపూర్వం ఒకమహర్షివై ధ్యానంతోమునిగివున్నావు. మునిగివున్నప్పుడు తగిన రాజు లేక ల్లాడుతూన్న జనులు నిన్ను ప్రార్థించి రాజ్యానికి అభిషేకం చేశారు. తండ్రివలెవేవారికి దశ విధాలైన కుశలాలనూ కలిగించావు. బ్రహ్మపథంలో నడిపించావు. బ్రహ్మలోకంనుండి చ్యుతులైన మనుష్యుల నందరినీ తిరిగి బ్రహ్మలోకానికి పంపించావు.

దిక్కులందునూ, మూలలందునూ వివిధాలయిన గతులను తెలుసుకోవడంలో నీవు ఆరితేరినవాడవు. జగత్తులో సత్యజ్ఞానాన్ని గురించీ, ఇంద్రియజ్ఞానాన్ని గురించీ వరు వినయాలను గురించీ, ఇంకా వివిధ విషయాలను గురించీ నీకే బాగుగా తెలియును. ఓ నృపసూనూ! గృహం నుండి అభినిష్క్రమణం చెయ్యడానికి ఇదే నీకు తగిన సమయం.

''లోకంలోని జను లందరూ జరామరణాల వల్లనూ వివిధాలయిన కష్టాలతోనూ గుడ్డివారై మిక్కిలి బాధ పడుతూ వుండగా నీవు పూర్వం ఎంతో కరుణతో లోకాన్ని బుజుమార్గానికి తెచ్చావు. వారికి అజ్ఞానాంధకారం పోగొట్టావు. లోకంలో మహార్థం వ్యాపింపజేశావు.

ఈవిధంగా రుచిరగుణ యుక్తాలైన వివిధ విచిత్ర గాథలు జినతేజస్సుతో తూర్యధ్వనులలో పాటు బయలు వెడలి, ''దుఃఖభరితమైన జనము చూచి, ఉపేక్షించవద్దు. ఓ ఉత్తమ బుద్ధి గలవాడా? అభినిష్క్రమణానికి నీకుఇదే సమయం'' అని ప్రోత్సహించాయి.

విచిత్ర వస్త్ర రత్నహార గంధమాల్య భూషితలు, ప్రసన్నచిత్తలు, ప్రహర్షితలు, ప్రేమ పరిపూర్ణలు అయిన ఆ మహిళలు వాయించే తూర్యాల నుంచి, ఇంకా ఈ విధంగా జినాను భావం గల గాథలు వెలు వడ్డాయి.

''యస్యార్థి తుల్య కల్పనేక
త్యక్తుత్యాగ దుస్త్యజా
సుచీర్ణ శీలు క్షాంతి వీర్య
ధ్యానప్రజ్ఞ భావితా,
జగద్ధితార్థ సోతికాలు
సాంప్రతం ఉపస్థితో
నైష్క్రమ్య బుద్ధి చింతయాశు
మా విలంబ నాయక''
''త్యక్తపూర్వి రత్నకోశ
స్వర్ణరూప్య భూషణా
యష్టాతియజ్ఞ నైకరూప
తాను తాను జాతిను,
త్యక్తభార్య పుత్రధీత
కాయు రాజ్య జీవితం
బోధిహేతు దప్రమేయు
త్యక్తు దుస్త్యజా త్వయా.''

ఈ గాథల, మరికొన్ని ఇలాటి గాథల తాత్పర్యమిది.

''యాచకుల కోసం నీవు దుస్త్యజమైన త్యాగాలు అనేక కల్పాలలోచేశావు. నీశీలంవిస్పృతమైనది, క్షాంతి వీర్య ధ్యాన ప్రజ్ఞాభావితమైనది. జగద్ధితం కోసం పాటు పడవలసిన కాలం సమీపించింది. నైష్క్రమ్య బుద్ధిని గురించి ఆలోచించు. విలంబం చేయకు.

''నీవు పూర్వం రత్నకోశ స్వర్ణరూప్యభూషణాలను దానం చేసిన వాడివి. ఆయా జన్మలతో అనేకరూపాలయిన యజ్ఞాలు చేశావు. భార్యాపుత్రాదులను, కాయాన్ని, రాజ్యాన్నీ, జీవితాన్ని దానంచేశావు. అప్రమేయమైన సంబోధి కోసం నీవు దుస్త్యజమైన వాటిని త్యజించావు.

'నీవు ఒకజన్మలో మహా సంపదగల ఆదీన పుణ్యుడవనే రాజుగా ఉన్నావు. నిమింధరుని, నిమి అని, కృష్ణుడని, బ్రహ్మదత్తుడని, కేసరి అని, సహస్ర యజ్ఞుడని, ధర్మచింతుడని, అర్చిమంతుడని,దృఢధను అని, సుచింతితార్థుడని అయా జన్మలలో పేరు పొంది, ఎవరూత్యాగం చేయని త్యాగాలు చేశావు.

''సుమసోముడు, దీప్త వీర్యుడు పుణ్యరశ్మి అనే జన్మలు ఎత్తి త్యాగవంతుడివి,స్థామవంతుడివి అయ్యావు. రాజర్షి, చంద్రనాపుడు, సూరుడు, సత్యవర్ధనుడు, సుభాషిత గవేషి, సుమతి, సురతుడు అనే రాజజన్మలు ఎత్తావు.

''చంద్రప్రభుడు,విశేషగామి,రేణుభూదిశామిపతి, ప్రదాసు శూరుడు, కాశిరాజు, రత్నచూడుడు, శాంతగుడు, మొదలయిన జన్మలలో దుస్త్యజమైన వాటిని త్యజించావు. అప్పుడు త్యాగం వర్షించి సక్తే ధర్మాన్ని వర్షించావు.

''ఓ సత్యసారుడా, పూర్వం గంగావాలుకా సదృశమైన వస్తువులను ఒక జన్మలోచూచావు. అప్రమేయమైన చింతతో బుద్ధ పూజ చేశావు. సకలప్రాణులకు మోక్షం కలిగించే శ్రేష్ఠమైన బోధి ఉదయిస్తున్నది. కనుక ఓ శూరుడా, పురవరంనుంచి నిష్క్రమించడానికి సమయం ఆసన్నమైంది.

''ఓ అమోఘ దర్శీ, మొదట విరోచనుడు నిన్ను కాలి పుష్పాలతోపూజించి, ప్రసన్నచిత్తుడై క్షణంలో వెళ్లి పోయాడు. దుందుభి స్వనం వంటి గంభీరధ్వని గల నీనుంచి హారీతకి అనే యక్షి ధాన్యం తీసుకొని పిడికిలిలో పెట్టుకోగా చందనమైంది.

''ఓ సత్యసారుడా! అన్య జన్మలలో ఇలాటివి, పూర్వ పూజితాలయినవి. అయిన నానారూప విచిత్రాలను స్మరించు.ఆశాస్త్రలపూజలనుగూడ స్మరించు. అనాథులకు బలం కలుగ జేసేవాడా, శోక పూర్ణులను ఉపేక్షించకు. నిష్క్రమించు.

''దీపంకరబుద్ధుని దర్శన మాత్రంచేతనే ఉత్తమ క్షాంతి, అచ్యుతమైన అనులోమిక పంచాభిజ్ఞ జ్ఞానమూ కలిగాయి. అసంఖ్య కల్పాలలో సర్వ లోక ధాతువులలోను ప్రత్యేక బుద్ధులను వెలయింప జేసినావు.

''ఓ అప్రమేయుడా, ఆ బుద్ధులందరూ నిర్వాణం పొందారు. వారందరూ నీ ఆత్మ ధ్యానంలో వారే ఎక్కడికో వెళ్లి పోయారు. ఈసంసారంలో నిత్యమనేది ఏదీ లేదు. సర్వమూ క్షయాంతధర్మియే—(క్షయమయ్యేదే). ఈకామ రాజ్యభోగమంతా అనిత్యం. పురవరం నుంచి నిష్క్రమించు.

''దారుణమైన జర, వ్యాధి, మృత్యువు మహాభయం కలిగిస్తూ, కల్పాంత భయంకరాగ్ని వలె పెద్ద మంటలతో ముంచుకొని వస్తున్నాయి. సర్వ భావాలు అంతంలో క్షయం పొందేవి (క్షయాంత ధర్మాలు). ఈ సంసారంలో నిత్యమనేది ఏదీ లేదు. కష్టాలలో మునిగిన ప్రాణులను రక్షించడానికి, ఓ గుణంధరా వెంటనేనిష్క్రమించు.'' (సశేషం.)

★ కల్లాలు ★

''కల్లము అంటే వాచస్పతి నిఘంటుదీత్యా పొన్నుని అర్థం. క్రొత్తగా వివాహమైన వధూవరులను పండుకారిన ముసలవ్వలు గర్భాదానగదిలోనికి పంపునపుడు పెళ్లికూతుర్ల భయము పోగొట్టడానికై గడపవద్ద నిలిచి పాడే పదాలకు కల్లా లనేవారు. ఇవి నేటికిని రేనాటి ప్రాంతములందక్కువప్రచారమం దున్నవి. కొన్ని పదాలు కేవలం బూతురక శృంగారంతో కూడియుంటవి. మరికొన్ని చాల నిగూఢార్థభావాలతో నిండి నిబిడీకృతమై ఉప్పెనలా వెల్లువలై పారుతుంటవి. కల్లాలు రెండు రకాలు. ఒకటి ఏకతాలకల్లాలు, రెండు దిక్కితాల కల్లాలు. ఈ నాటి కక్కడక్కడా ఏకతాలకల్లాలు అరగొరగాపాడు కొంటూ యుండుట అలవాటు. దిక్కితాలకల్లాలలో పచ్చి శృంగారంచేష్ట లవర్ణనలుకుప్పలుగా వర్ణించి యుండుటచే ఏనాడో మరుగుపడి మటుమాయమైనవి. పడకటింటిలోనికి పంపెడు వధూవరుల అంగాంగవర్ణనాసౌష్ఠవములు కల్గి కల్లాలొల్లికవనాలతోమనోజ్ఞముగాఅల్లబడి రంగ

శ్రీ మల్లెల నారాయణ

రంగమై భవంగాపురంగలంకరించుకొనుటవల్లరాను రాను కాలానుగుణ్యముగా వాటి ప్రాశస్త్యము తగ్గి ప్రజానీకమం దవి అపహాస్యం పాలైనవి.

కల్లా లీనాటివి కావు. జైన, బౌద్ధ మతాల పుట్టుకనుండి ఈ రహస్యకేళి విలాసకవకవలు దేవాలయప్రాకారకుడ్యసౌధ భాగాలతోనూ—కొండ గుహాదరులలోనూ మంచి తొలచిన వారే—పురందారు శాసనముపో—

''కంద్రల్ శిల్పకల్ప వల్ప....విద్యా..దక్కు స్మృతి'' అని యుంది. ఈ కామకేళీ సరసిజమం డెన్నోరకరకములైన విచిత్ర శిల్పకళా ఖండప్రతిమల తీరుతీయముల తీర్చిదిద్దినారట. కాన కల్లికవిధానం అతిప్రాచీనమైనదనే తేలినది. కాలక్రమేణ కల్లికయే కైవారపుయి కైవారగీతికలుగా మారినవి. కైవార మన సుత్తి, పొగడ్త యని అన్నప్పటికీని శృంగారరసాత్మకమైనవిమాత్రము కానే కావు. కల్ల మన బతిమాలుచూ అంజలొసర్పుట కాదు. ఇక్కడ గర్భాదాన మొనర్పువేళ పెళ్లికూతురు కనలినా పెళ్లికొడుకు కనలినా వారిరువురిని సదుద్దేశపూర్వకముగా బుజ్జగించుతూ పాడు పదాలకు కల్లా లనే వారు. వాస్తు శాస్త్రదృక్పథముగా నట్టి శిల్పఖండికలు పరిశీలించినప్పుడు చిత్రకుంజిత విన్యాస విద్యాతలేక కొంత కొంత మార్పులో సంతరించుకొన్నట్లు తోచును. బౌద్ధభిక్షువులందరూ బుద్ధ భగవానుని చుట్టూ మూగి శిరస్సులవంచి హస్తముల ముందుకు సాచి కైవారమొనర్చినట్లు గల ప్రతిమలు నాగపూర్ప్రాంతమందలి సనోకా—పాలందిని—మిదుమల్లి గ్రామాలలో కోకొల్లలు. అంతెందుకు? ఈ స్వరూపంగల విజయవాడ ద్వారపాలకుని చెన్నపట్నం మ్యూజియంలో చూడవచ్చు. మరి ఆ కోవకు చెందిన కైవారగీతాలున్నవి కాని,కానీ వాటికిప్రచారముబహుతక్కువ. 17వ శతాబ్దములోని తంజావూరు రఘునాథరాయల యాస్థానమందలి బాచర్ల చిట్టయ్య, ముంతా నారాయణుడు వ్రాసిన ''తుంగావిలాసము''—కవిహోర మాహాత్మ్యము మొదలైన శృంగారకావ్యాలలోని దృక్పథమును బాగా ఆకళించుకొని అనుకరించి అవలంబించినట్లు నా గురువర్యులు శ్రీ. శ్రీ. మానవల్లి రామకృష్ణయ్య కవిగారు వ్రాసిన ''తంజావూరు కవులు'' అన్న అముద్రిత ఆంగ్లభాషా చారిత్రపరిశోధనా గ్రంథములో పేర్కొనినారు.

కొండరుపండితులీ కల్లాల ఆచారాను కన్నడికుల సాంప్రదాయ మనే వాకొనుచుంటారు. వీటినే కన్నడభాషలో 'ఆనికె' 'తనుర' యని అంటారు. ఈ అమర పాటలు నృపతుంగుని కాలమునుండి అనగా క్రీ. శ. 9 4 వ శతాబ్దమునకు పూర్వమైయుండినవట. అమోరశతక మని కన్నడమునం దొకశతక ముండినట్లు ప్రతీతి. దానిని అమారప్రజనాథు డా భాషలో మధురాతిమధురమైన మార్గకవితారీతిలో నడిపించినాడట. అది మకుటములేని మహాకావ్యము. ఈతడు క్రీ. శ. 12 వ శతాబ్దమువాడు. శైవమతస్థుడై నప్పటికీ మత ప్రచారాను గుణ్యయోగ్యమై నట్టిదిగా కూర్పలేదన్న కారణముచేత నాతనికంతము ఖండించినారట. కన్నడములో — అమూర్‌హాడిదోహ మెల్లాహన్నిద'' అన్న సామెతొకటుంది. అన్నారు గీతాలు పాడితే సర్పాలు సైతము పడగలువిప్పి ఒళ్లుమరచి నాట్యమాడేవట. ఇదెంత సత్యాస్పదమైనట్టిదో తెలియదు. ఈ అమోర్ పదాలన్నియూ కువని—అరువన్ని—కువెంబు—మిజ్జేడి—పండిక—పరుతి—అరస — ఎలని—పుజ్జి—తరత మున్నగు దేశి ఛందస్సుతో కూడి కదలీపాకతతిమై గంగాతరంగిణి వలె ధారాళముగా సాగుచుండును.

ఇట్టి సందర్భాలలో పాడు పదాలకే ఇల్లాల్లు ''పడ్డి'' యని—తమిళులు ''నిద్దల్ నేదిలి'', యని —మహమ్మదీయులలోని పఠానీలు — ''అజాష్'' యని—రాజస్తాన్ ప్రాంతీయులు ''ఓల'' యని—ఒంద్రులు''కబ్బి''యని—మలయాళీముస్లిములు ''పెనయుక్కామిల్'' యని అంటారు. ఆక్సిరెండ్లోండ్లు ''బానిక్'' అంటారు. అనగా వొసటన బాసికము కట్టిన తర్వాతనే గర్భాదానము జరుగుకార్యము కాబట్టి బానిక్ యని యుండవచ్చు. పర్షియన్ లోని యూనిస్ తెగవారు—''కెనక్'' యని అంటారు. ఇదెట్లేర్పడినదీ తెలియదు. బహుశా కెనవరీస్ యన్న యొకమత సంస్థలోని విధవలు గర్భాదానవేళలందు కవిగట్టి పాడుటవల్ల సార్థకనామ ధేయమై యుండవచ్చు. ఇక యిరోపా ఖండ దేశముల సంస్కృతి వికాస ఛాయలు తడివినట్లుయి నచో ఈకోవకుచెందిన గ్రీకువారిలో ప్రత్యేకించి కన్పిస్తవి. వారు వీటికి ''జిపట్'' అంటారు. మనదేశమందలి సవరడ్లు కల్లాలకే 'చిపట్ లేక జపనీ' యని అంటారు. గ్రీకులలో పెళ్లైన వధూవరులను ఒకేమారు పడకగదిలోనికి పంపరట. వరుని లోనికి పంపి నాల్గైదుదినములన్న తర్వాత విరహవేదనాతరంగితుడై బాధపడుచుండుట తలంచినప్పుడే వధూరత్నమును పంపే వాడుకట. అదికూడా అత్తను వరుడు పలుమార్లు కాళ్లా వ్రేళ్లా పడి బతిమాలు కొనగా కడకు దయామయుయై కరుణించి కనికరించినప్పుడే. ఈ సంఘటన కా భాషలో ''మిడ్ వెండ్ గ్లూషాప్''అంటారు. ఆ తర్వాత వచ్చిన ఆంగ్లేయులు దీనినే ''మిడ్ గ్లూ'' అని కుంచించి పలికేవారు. కల్లాలు మార్గకవితకు సంబంధించిన ఛందోబద్ధధోరణిలో యుండవు. ఇంతవరకా రీతి సాగిన కావ్య మే యొక్కటేని

(మిగతా 9 వ పేజీలో)

గ్రంథాలయోద్యమ నాయకుడు అయ్యంకి వెంకటరమణయ్య

''వాయువు ఎల్లవారికి ఎట్లు స్వాధీనమై యున్నదో
జ్ఞానముకూడా అట్లు స్వాధీనము కావలయును.
ఉదకము ఎల్లవారికిని ఎట్లు సేవ్యమై యున్నదో
జ్ఞానముకూడ అట్లు సేవ్యము కావలయును.
సూర్యచంద్ర మండలముల తేజస్సు ఎల్ల వారికిని ఎట్లు సౌఖ్యప్రదముగ నున్నదో
జ్ఞానముకూడా అట్లు సౌఖ్యప్రదము కావలయును''.

ఈ వాక్యాలకు గ్రంథాలయోద్యమస్థాపకులు అయ్యంకి వేంకటరమణయ్యగారు 'గ్రంథాలయ వేదము' అని పేరు పెట్టారు. వీటిని పెద్ద అక్షరాలతో అచ్చువేసే అట్టలకు అంటించి వూరూరూ తిరిగి ఆ ఉద్యమాన్ని ప్రజలలోనుంచి చొచ్చుకొనివచ్చిన ఒక విప్లవంగా పరిణామము పొందించిన మేటి నాయకుడు ఆయన.

ఖద్దరు పంచా, లాల్చీ కండువా ధరించి, కాలేజి కుర్రవాడిలా చేతిలో పుస్తకాలు పట్టుకొని ఆ చేతినుంచే వేలాడే సంచితో సాగిపొయ్యే ఆ గిరజాల జుట్టుగలవ్యక్తి ఈ ఇరవై యవశతాబ్ద మహానాయకులలో ఒకరు అంటే ఎరుగనివాళ్ళు ఆశ్చర్యపడతారు. బెజవాడలోనే కాదు, మద్రాసులోనూ, ఆంధ్రప్రదేశ్‌లోనూ ఎక్కడ తలుచుకుంటే అక్కడే కనపడతారు ఆయన. అదే 'పోజు' లో. కాదాయేనంటే అబొద్దు మీసాలు పూర్వము కాస్త నల్లగా ఉండేవి., చాయలో మరికాస్త పసిమి, సంచీలో మరిన్ని బత్తాయీలు ఉండేవి.

చిరుతిళ్ళకు నోరూరే చిన్నతనములో అవి మానేసిన డబ్బులతో పుస్తకాలు కొని, చదివి, ఆయన ఆలోచనలో పడేవారు. పెద్ద ఏనుగును మావటి కుర్రవాడు అంకుశంతో పొడుస్తూ ఉంటే అది 'మొర్రో' అని గీపెట్టి వాడు చెప్పినట్టు నడుస్తున్నది. ఎందుకంటే, వాడికి ఏనుగును నడిపే 'జ్ఞానము' ఉన్నది. అలాగే ప్రజలు జ్ఞానము సంపాదించి ఆఏనుగులాంటి పశుత్వములోనుంచి బయట పడాలి లేకపోతే అభివృద్ధి దేశానికిలేదు, వాళ్ళకీ లేదు. తాను, తోటిమానవులూ జ్ఞానము సంపాదించాలి అని ప్రతియువకుడూ పట్టుపట్టి పాటుపడాలి.

ప్రభాతసమయములో సూర్యరశ్మి లాగున ఈఆలోచన ఆయన హృదయ పద్మాన్ని వికసింపజేసింది. ఇక పట్నమనక, పల్లె అనక, ఆయన పూరూరూ తిరిగి ప్రచారము చేశారు. సూదంటురాయి సూదులను ఆకర్షిస్తుంది. ఆసూదులు మరికొన్నిటిని ఆకర్షిస్తాయి. అలాగే ఆయన భావాలు యువకులలో జొరబడ్డాయి, ఆయస్కాంతాలై చుట్టుప్రక్కల యువకులను ఆకర్షించినయి. ఊరూరా గ్రంథాలయాలు వెలసినయి. నేటి ఆంధ్ర భీష్ములు, శాసన పరిషత్ అధ్యక్షులు శ్రీ మాడపాటి హనుమంతరావుగారు అన్నట్లు ''ఎక్కడ ఆయితే గ్రంథాలయము ఉన్నదో, అక్కడ తోటి మానవుల వర్గంతో ముఖాభివృద్ధికి పరితపిస్తున్న ఒక యువకహృదయము తప్పకుండా ఉన్నదన్నమాట.''

ఈ ఉద్యమాన్ని సంఘటిత పరచి నడపడానికి ఆంధ్రదేశ గ్రంథాలయ సంఘాన్ని వేంకటరమణయ్యగారు 1914 లో స్థాపించి జ్ఞానానికి అధిదేవత అయిన సరస్వతీ దేవిని ఈ సంఘానికి చిహ్నముగా నిర్ణయించారు. ఈ సంఘము తరపున ఆయన ప్రచురించిన ''గ్రంథాలయ సర్వస్వము'' అనే మాసపత్రిక మంచి ప్రబోధము కలిగించింది. మొదటినుంచీ నాళం కృష్ణారావుగారు వీరికి సహాయులు. వేంకటరమణయ్యగారు దివ్యజ్ఞాన సమాజములో ఆంతరంగిక సభ్యులుగా ఉండడము గ్రంథాలయోద్యమానికి బాగా ఉపయోగపడ్డది. 1919 లో ఆయన 29 వ ఏట సంభవించిన భార్యా వియోగము గ్రంథాలయోద్యమానికి పూర్ణకాల సేవకుడుగా ఆయనను తయారుచేసింది. 'బాయ్‌స్కౌట్' తరిఫీదు ఆయన సేవాధురీణతకూ, నియమబద్ధంగా పనిచేసే శక్తికీ మెరుగుపెట్టింది. ఆయన ఎవరితోనూ వాదించేవారు కారు. చెప్పినది ఎదటివారు కాదంటే తనదే తప్పు అని తెలుసుకున్నట్లు నవ్వడము ఆయనకు అలవాటు. అందుచేతనే ఆయన అన్నిపార్టీలవాళ్ళకు సమానుడూ సన్నిహితుడూ అయ్యాడు. సేవ చెయ్యడమే కాని ఆయన ఏపదవినీ ఎన్నడూ కాంక్షించలేదు. ఈ గుణగణాలన్నీ ఉద్యమాభివృద్ధికి తోడ్పడ్డాయి.

ఉద్యమాభివృద్ధికి ఆయన అవలంబించిన క్రొత్త పద్ధతులలో 'గ్రంథాలయయాత్ర' ఒకటి 'గ్రంథాలయ వేదము' తో ఈ యాత్రలకు ఆయన బయలుదేరేవారు. ఈ యాత్రికుల జట్టు రెండువర్గాలుగా ఉండేది. ముందు మొదటి వర్గమువారు ఒకగ్రామానికి వెళ్ళి గ్రంథాలయ యాత్రికుల రాకను గురించి చెప్పేవారు. తరువాత రెండవవర్గమువారు వచ్చేసరికి గ్రామస్థులు ఎదురుగావచ్చి స్వాగతము చెప్పేవారు. ప్రబోధగీతాలు పాడుతూ, భజనలు చేస్తూ వీరందరూ గ్రామవీధులవెంట వూరేగింపుగా నడిచేవారు. గ్రంథాలయము స్థాపించడానికీ, ఇదివరకే ఉంటే దానిని చక్కగా నిర్వహించడానికీ ఏర్పాట్లు చేసేవారు. గ్రంథవర్గీకరణము, రిజిస్ట్రర్లు మొదలైన వివరాలను గురించి సలహా లిచ్చేవారు. పిమ్మట మీటింగు జరిపే చోట గ్రామఫోను పాటలు ప్రారంభం కాగానే గ్రామస్థులు అక్కడ సమావేశము అయ్యేవారు. గ్రంథాలయ ప్రదర్శనలో వివిధదేశాల గ్రంథాలయ భవనాలూ ఉద్యమ విశేషాలూ, చార్టులూ ఉద్యమనాయకుల బొమ్మలూ, పత్రికలూ ఉండేవి. ఉపన్యాసాల తరవాత విజ్ఞాన విషయాలను గురించి మ్యాజిక్ లాంతరు ప్రదర్శనము జరిగేది. మీటింగుపూర్తి కాగానే మొదటివర్గమువారు మరొకగ్రామానికి వెళ్ళేవారు. ఇలా కాలినడకనూ, ఒక్కొక్కప్పుడు సైకిళ్ళమీదా ఈ యాత్రలు సాగేవి. వీటిలో వెంకటరమణయ్యగారితోపాటు పాల్గొన్నవారిలో శ్రీయుతులు శరణం రామస్వామి, వావిలాల గోపాలకృష్ణయ్య,మామిడిపల్లి రామచంద్రశాస్త్రి, తేకుమళ్ళ రామచంద్రరావు (రచయిత), తేతలి సత్యనారాయణమూర్తి, భూపతిరాజు తిరుపతిరాజు పాలకోడేటి సత్యనారాయణశర్మ, మల్లెల శ్రీరామమూర్తి, మాజేటి రామచంద్రరావుగార్లు మొదలైనవారు ఉన్నారు.

మన దేశములో ఈ ప్రచారమే ముఖ్యము. ఎందుకంటే మన ఉద్యమము మన ప్రజల ఉత్సాహములోనుంచి పుట్టుకొనివచ్చింది. మన సాంప్రదాయానుగుణ్యంగానూ, ఏప్రాంతానికి ఆప్రాంతంలోగల ప్రజల లక్ష్యాలకూ, ఆదర్శాలకూ ప్రతిబింబంగానూ అది పెరిగి పెద్దయింది. వేంకటరమణయ్యగారి దృక్పథంలో,



ఆలోచనలలో, చర్యలలో సాంప్రదాయ సిద్ధమైన భారతీయత స్వచ్ఛమైన తెలుగుతనమూ విస్పష్టంగా గోచరిస్తాయి. అవి ప్రాతిపదికలుగా లేని ఉద్యమము వేరులేని చెట్టువంటిదనిఆయన నమ్మకము.

యాభై అరవై ఏళ్ళ క్రితమువరకూ దేవాలయము మన ప్రజాజీవితములో సామాజిక

శ్రీ తేకుమళ్ల రాజగోపాలరావు

కూడలిగా ఉండేది. కాలాన్ని బట్టి అది వెనుకపడడముతో దానిస్థానములో గ్రంథాలయం ప్రవేశించింది. ఇదితప్ప ఆ స్థానములో ప్రవేశించ తగినది ఇంకొకటి లేదు. ''సాంఘిక జీవితానికి కేంద్రముగా, జ్ఞానానికేగాక సౌభ్రాతృత్వపూరితమైన ప్రేమకు నెలవుగా, పరస్పర సహకారానికి ఆటపట్టుగా గ్రంథాలయాన్ని తీర్చిదిద్దడమే ఆంధ్రగ్రంథాలయోద్యమము యొక్క లక్ష్యము. అని బొంబాయి విశ్వకళాపరిషత్తు సోషియాలజీ ప్రొఫెసర్ శ్రీ యస్. ఎన్. ఘెర్యానీ వెంకటరమణయ్యగారి అభిప్రాయాన్ని ప్రస్ఫుటము చేశారు. వేంకటరమణయ్యగారి ఉద్దేశములో గ్రంథాలయము భగవంతుడి విశ్వరూపము వంటిది. ప్రజలకు కావలసిన సమస్తానికి గ్రంథాలయమే సర్వస్వమూను. గోదావరీ పుష్కరాలలో స్వచ్ఛంద సేవ చెయ్యడమూ గాంధీగారి నిర్మాణ కార్యక్రమములో పాల్గొనడమూ కూడా గ్రంథాలయపు పనులలో భాగాలే. గ్రంథాలయాలూ జ్ఞానదానము చెయ్యాలి. ఇదిగాక ఏమంచిపనినైనా గ్రంథాలయము చెయ్యవచ్చును. ఆయన మాటలలో చెప్పాలంటే ''మనకు నియమాలేగాని నిషేధాలు లేవు''.

పాశ్చాత్య దేశాలలోని గ్రంథాలయోద్యమాలకు అక్కడి ప్రజల వైజ్ఞానికావధులను విస్తృతము చెయ్యడమే ఆశయము. మన ఉద్యమాశయము ఇదిమాత్రమేగాక, ప్రజలకు కావలసిన జ్ఞానాన్ని వారికి అందించి వారి జీవితాన్ని సుఖసంతోషసంభరితముగాను, భారతీయులుగా పుట్టడమువల్లా, పెరగడమువల్లా ఏర్పడిన పవిత్ర భావాలను చైతన్యవంతమైనవిగానూ ప్రయోజనకరమైనవి గానూ, దిద్దడమూను. పాశ్చాత్యోద్యమాలలోనిమంచినిగ్రహించవలసినదే. అయితే మన గ్రంథాలయోద్యమాన్ని సరిగ్గా అర్థం చేసుకున్నప్పుడు గాని ఆ మంచిని ఏవిధంగా,ఏసందర్భంలో గ్రహించాలో తెలుసుకోలేము. గ్రంథాలయ యాత్రల ద్వారా నూ ఇంకా అనేక రీతులనూ ప్రజలలో ప్రచారము చెయ్యడమే కాకుండా పైన చెప్పిన ఆకళింపుతో ప్రచారముచెయ్యడమే మన గ్రంథాలయోద్యమానికిప్రాణమూ, అది విజయవంతము అవడములో ఉన్నకిటుకూను. దీనికోసమే ఆయన ఒక 'సేనను తయారుచేశారు. 1934 లో ఇది ప్రారంభమై ''ఆంధ్రదేశ గ్రంథాలయసేవక మహాసంఘము'' గా రూపొందింది. దానికి ఇప్పటి వరకూ ఆయనే అధ్యక్షులు అజ్ఞానాంధకారాన్ని ఛేదించే జ్ఞానజ్యోతిని ఈ సంఘానికి చిహ్నముగా ఆయన ఏర్పాటు చేశారు.

అమెరికా ఇంగ్లాండులలో కార్నీజీలాంటి మహాదాతల విరాళాలు గ్రంథాలయోద్యమాన్ని ముందుకు నడిపినయి. ప్రభుత్వము శాసనాలు చేసి ప్రోత్సహించింది. మన దేశములోనూ గ్రాంట్లు పొందడానికే ఆయన ప్రభుత్వానికి ఎంతో నచ్చచెప్పవలసివచ్చింది. 1948 లో మొదటి శాసనము పుట్టడానికి ఒకటిన్నర పుష్కరాలు దేశవ్యాప్తంగా ఆయన ఆందోళన చేశారు. ఈ కారణంచేత ప్రజలమీద ఆధారపడి అద్భుతమైన ప్రజోద్యమముగా ఇది మరింత వేరు తన్నుకొని నిలబడ్డది. ఇందుకు ఆయన ప్రజలను సంఘటిత పరిచారు.

మనదేశములో బరోడా మహారాజా శ్రీ శాయాజీరావుగారు తమ సంస్థానములో గ్రంథాలయోద్యమాన్ని ప్రోత్సహించారు. మిగతా భారతభూమిలో ఈ ఉద్యమాన్ని ప్రజోద్యమముగా తీర్చిదిద్దే బాధ్యతను వెంకటరమణయ్యగారు స్వీకరించారు. 1919 లో సూరి వెంకటనరసింహశాస్త్రి గారితో కలిసి 'భారతపౌర గ్రంథాలయ సంఘాన్ని ఆయన స్థాపించారు. ''ఇండియన్ లైబ్రరీ జర్నల్''ను ప్రచురించడము ప్రారంభించారు. ఆసేతు హిమాచల పర్యంతము తిరిగారు. ప్రొఫెసర్ శాంతారామ్ భాటియాగారు 'ది మోడరన్ లైబ్రేరియన్' అనే లాహోరు గ్రంథాలయ సంఘ పత్రికలో ''పంచనదులచే పునీతమైన మా(పంజాబు) రాష్ట్ర గ్రంథాలయోద్యమానికి వేంకటరమణయ్యగారే స్థాపకులు అని వ్రాశారు. అలాగే మద్రాస్, బెంగాల్ మొదలైన రాష్ట్రాలలోని ఉద్యమాలకు కూడా ఆయనే మూలపురుషులు.

ఇంతేకాదు, స్వయంకృషి చేసిన గ్రంథాలయ శాస్త్రాన్నీ, ఆందలి సాంకేతిక రహస్యాలనూ అభ్యసించి వేసవి తరగతులను పెట్టి ఇవి అందరికీ బోధించారు. ప్రజలకు గ్రంథాలు అందుబాటు కావడానికి సంచార గ్రంథాలయాలను పెట్టారు, వీటిమీద ప్రయాణంచేసే పడవలలో కూడా గ్రంథాలయాలు వెలసినవి. వయోజన విద్య కోసము కూడా ఆయన విస్తృత కృషిచేశారు.

ఈ విధంగా ఉద్యమము బలపడడము వల్ల దేశములో రాజకీయ చైతన్యము ప్రబలడమే కాకుండా, రాజకీయోద్యమము ఒకటిరుగా వెన్నుగా నడిచింది. చక్కగా దున్నిన చేలల్లో అదునుకు పైరువాటినట్లు మనము తెచ్చుకొన్న స్వరాజ్యాన్ని సరిగా వినియోగించుకోడానికి ప్రజలు తగినంత జ్ఞానవంతులు అయ్యారు.

1942 లో గుంటూరులో జరిగిన బ్రహ్మాండమైన ఆయన సన్మాన మహాసభలో ఆంధ్ర విశ్వ కళాపరిషదధ్యక్షులు కే. శే. శ్రీ కట్టమంచి రామలింగారెడ్డిగారు ఆయనకు సన్మాన సంచికను బహూకరించారు. జయపూర్ విక్రమదేవ వర్మ మహారాజావారు అధ్యక్షత వహించారు. ఆసందర్భంలో మద్రాసు గ్రంథాలయ సంఘాధ్యక్షులు శ్రీ కె. వి. కృష్ణస్వామి అయ్యంగారు ''ఓ ఆంధ్రదేశమా నీకు జోహార్లు. గ్రంథాలయోద్యమ సేవకుడికి సన్మాన సంపుటి బహూకరించడములో కూడా నీదే ముందంజ'' అన్నారు. ఆంధ్రవిశ్వ కళాపరిషత్ గ్రంథాలయాధికారి ప్రొఫెసర్ ఎం. ఓ. థామస్‌గారు ''గ్రంథాలయవృత్తిలో ఉన్న మేమందరమూ వేంకటరమణయ్యగారి ముందు తలలు వంచకొని నిలబడతాము అన్నారు. మద్రాసు గ్రంథాలయసంఘకార్యదర్శి, మద్రాస్ విశ్వకళాపరిషత్తు గ్రంథాలయాధికారి ప్రొఫెసర్ ఎస్. ఆర్. రంగనాథన్‌గారు ఇలా వ్రాశారు. ''తెలుగు దేశములో ఒక పినాకినీ నదీ తమిళదేశములో ఇంకో పినాకినీ నదీ ప్రవహిస్తున్నాయి. మైసూరులో అవి పుట్టినచోట్ల చేరొక నందివిగ్రహమున్నది. వేంకటరమణయ్యగారిని తలుచుకుంటే మన రెండు ప్రాంతాలనూ సస్య శ్యామలము చేస్తున్న ఈ నదుల జన్మస్థలాలలోని రెండు నందులూ కలిసి ఒకే మహానందిగా వుంటే ఎలా ఉంటుందో నామనస్సుకు అలాగోచరిస్తారు ఆయన.'' ఆయన ''గ్రంథాలయ శాస్త్ర విశారద'' అనే గౌరవ పట్టముపొందారు. 'గ్రంథాలయోద్ధారక' అనే బిరుదము ఆయనకు సమర్పించబడింది ఆయన గ్రంథాలయ 'పితామహుడు.'

ఆంధ్రోద్యమము, సర్వోదయము, రామదండు విప్లవోద్యమము అన్నిటిలోనూ ఆయన కార్యకర్తగా పనిచేశారు. కాకినాడ కాంగ్రెసు వాలంటీర్లకు ఆయన వైస్ కాప్టెన్. ప్రకృతి వైద్యము వేంకటరమణయ్యగారికి మరొక అభిమాన విషయము. 'ప్రకృతి' అనే తెలుగు పత్రికనూ 'ది ఇండియన్ నాచురోపతి' అనే ఇంగ్లీషు పత్రికనూ చాలా పుస్తకాలను ఆయన ప్రచురించారు. దివ్యజ్ఞాన ప్రచారము చేసే తత్సంబంధమైన అనేక గ్రంథాలను ఆయన ప్రచురించారు.

స్వరాజ్యము వచ్చిన తరువాత మన ప్రజాస్వామ్యము రాజకీయముగానూ, ఆర్థికముగానూ, సాంఘికముగానూ బలపడడానికి కృషిచేసే బాధ్యతను స్వీకరించడము గ్రంథాలయోద్యమము యొక్క విధి. గ్రంథాలయాలు ప్రజాబాహుళ్యానికి విశ్వవిద్యాలయాలు. సరియైన తరిఫీదు పొంది సేవానురక్తి, సమయస్ఫురణ, ఆలోచనాశక్తి గలసిబ్బంది, తగు ధన సహాయము, ప్రజాసహకారము ఉన్నట్లయితే గ్రంథాలయాలు ఎవరికి ఏవిజ్ఞానము కావాలో దానిని అందించే 'జనతావిశ్వకళాపరిషత్తు'లు అవుతాయి. శాసనము, నిబంధనలు రాష్ట్రజిల్లా కమిటీలు శరీరము దాని భాగాలు మాత్రమే. మనదేశ గ్రంథాలయోద్యమములో మునిగి తేలి, గ్రంథాలయోద్యమాన్ని సరిగా అర్థం చేసుకున్న డైరెక్టరు దానికి ప్రాణము.

గ్రంథాలయోద్యమము యొక్క భవిష్యత్తు ఎలావుండాలో ఏ లక్ష్యాలతో అదిపురోగమించాలో కూడా ఆయన ఆలోచించారు. దేశానికి ప్రజలే రాజులైన ఈ నాడు వారు జ్ఞానవంతులై సంస్కృతిగల వారైతేనే దేశము బాగుపడుతుంది. ఐశ్వర్యము సౌఖ్యము కరతలామలకములు అవుతాయి. అటువంటి 'సరస్వతీ సామ్రాజ్యము. ప్రభవించాలని వెంకటరమణయ్యగారు గుర్తించారు. ఇందుకోసము పదేళ్ళ క్రిందట ఆయన షష్టిపూర్తి సందర్భములో 'సరస్వతీ సామ్రాజ్యం' అనే సంస్థను ఆయన స్థాపించారు. యావత్ప్రపంచానికి ఇది చక్కని ఆదర్శము. ప్రపంచమంతటాసరస్వతీదేవిసామ్రాజ్యము వేసిన నాడు, విజ్ఞానము సంస్కృతీ వెల్లివిరిసిననాడు యుద్ధాలు వుండవు. పరిష్కరించడానికి సమస్యలూ ఉండవు. భగవంతుడు మనుష్య సహజాను నుండి అపేక్షించే సర్వమానవ సౌభ్రాతృత్వము మల్లెపువ్వుల లాంటి మన అందరి హృదయాల నుంచీ ప్రేమ సౌరభాన్ని దశదిశాంతాలకూ వ్యాపింప జేస్తుంది.

గౌరవ డాక్టరేట్ పట్టాలు ఇచ్చేటప్పుడు మన విశ్వకళా పరిషత్తులూ, పద్మవిభూషణ లాంటి కితాబులు ఇచ్చేటప్పుడు మన ప్రభుత్వాలూ ఆయన కృషిని ఈ సంవత్సరమైనా గుర్తిస్తే ప్రజలకూ గ్రంథాలయోద్యమానికీ న్యాయం చేశారనే కీర్తిని పొంద గలుగుతాయి.

రచయితలకు సూచన

కళా, సాహిత్య, విజ్ఞానవేదికకు పంపదలచిన వ్యాసములు సాధారణంగా మూడుకాలములకు మించరాదు. రచన శిష్టవ్యావహారికంలో ఉంచవలెను. రచయితలు గమనించ ప్రార్థితులు. —ఎడిటర్.



అహా...

«అవతరించు మహానుభావ!»

మోహమయ సంసారమందున
మోసపాళి తరించు మార్గము
వాసి చూపిన బుద్ధ దేవా!
వేయిచూపు పలొక్కొ (తోవ.

ప్రతి పేటన ''ఆటము'' లతో
జాతి యిలవేయుచుండెను!
మానవత్వము మరిగి హృదిలో
దానవత్వము తాండవించెను!

తోటి మానవ సుఖము వోర్వని
స్వార్థమయ మయ్యెను ప్రపంచము
వహ్నిరమ్మను బాటనై, వయ
నించు చుండెను జనసమూహము!

తను సృజించిన 'ఉచ్చులందు'న
తానె చిక్కెను నేటి మానిసి
శాస్త్ర విజ్ఞానము భయంకర
అస్త్రముల బంధించె—ఆతనిని!

ఎపుడు జరిగే ఘోరవారణ
హాలాహమునకో ఇంకా పునాది?
విరుగ మెప్పుడు ప్రళయకాలపు
వికట తాండవమునకు నాంది?

ఈ పరిస్థితి మార్చ మరలా,
అవతరించుము బుద్ధదేవా!
నిత్య ధర్మ ప్రతిష్ఠనముచే
శాంతి నొసగుమహానుభావా!

—ఎ వి. సత్యనారాయణాచార్యులు
గుంటూరు

'మానాన్న...!'

మా నాన్న వస్తాడు
మా కెన్నో తెస్తాడు.... !
చదువు కోమ్మని చెప్తాడు
బోధ లెన్నో చేస్తాడు. . '!

బడికెళ్ళి రాగానే
బొమ్మలెన్నోయిస్తాడు... !
బుద్ధిగా మేముంటే,
కథ లెన్నో చెప్తాడు. . !!

ఆటలాడి రాగానే
అన్నం తిన మంటాడు.... !
మంచి పాట లెన్నో పాడి
మమ్ము నిద్ర పొమ్మంటాడు. . !!

''నేటి బాలలే రేపటి
పౌరులని'' మురిపెంగా
మా కెన్నో నీతులే చెప్తాడు!
మా నాన్నవంటి వాడు మహిలోన లేడు.!!
మానాన్న వస్తాడు ......!
మా కెన్నో తెస్తాడు..... !!

—తంగెళ్ళ పాండురంగశర్మ

పొడుపుకథలు

1. నాల్గు మూలాల బావి, సందవాల బావి
   త్రాగ నీళ్ళు లేని తండవాల బావి
2. పేడు చూడ బల్‌జర్ది గాడు
   వాని మూపున మూరెడు తాడు
   వాడు లేనిచో ఊరే పాడు.
3. పండ్రెండు శాఖల వృక్షం, పడితేలేవదు.
4. వంకలు జూపీ జింకలు బెదురు
5. ఆకుల్లేని అడవిలో జీవంలేని జంతువు
   జీవ జంతువులను వెతికి వేటాడుతుంది
6. పచ్చని చెట్టుక్రింద పాముపంటుంది
   పాముపామే కాదు పగలేనిపాము
7. చెరువు నిండగ పాము మండును
8. నూతికి నూరు రంధ్రా ు
9. నల్లని గుళ్ళో తెల్లని తామర.
10. పచ్చని చెట్టుపై ఎర్రని పిచ్చుకలు
11. వరికాని వరి
12. పెట్టెలోనముత్యాలు, పెట్టెపై నతాళం
   జవాబులకు చివరి కాలం చూడండి.

కృతజ్ఞత

మా బాబు చి. రవికిశోర్ ఉపనయనానికి స్వయంగా వచ్చి, గ్రీటింగ్స్ పంపి, ఆశీర్వదించిన బాలవిహారం సభ్యులైన తమ్ముళ్ళకు, చెల్లాయిలకు, బంధుమిత్రులకు, ముఖ్యంగా సర్వవిధాలా తోడ్పడిన తమ్ముడు ముళ్ళపూడి సత్యనారాయణకు (చిన్నన్నయ్య) కృతజ్ఞుణ్ణి.

— అన్నయ్య

హర్షవర్ధనుడు

మహాకవులు కావ్యాలు వ్రాయడం దాన్ని రారాజుల కంకితమిచ్చి సన్మానాలు పొందడం అనాదిగా వస్తున్న సాంప్రదాయమే ననుకోండి! కాని రాజులు కవితాప్రియులేకాక రచనాప్రియులై గంటంపట్టడం ఒక క్రొత్తవిషయం, విశేషం కూడా! భోజరాజు, కృష్ణదేవరాయలు, రావు సింగ మహీపాలుడు వీరందరి విషయం మనం తరచు చదువుతూనే వుంటాం! వింటూనే వుంటాంకూడా.

రాజాధిరాజులు, మహాచక్రవర్తులు ఏకచ్ఛత్రాధిపత్యంగా పరిపాలనచేసినవారిలో మొట్టమొదట చంద్రగుప్తమౌర్యునితో ప్రారంభమైన మౌర్యవంశం అశోకమహీపతివరకూ అవిచ్ఛిన్నంగా సాగి ఆ తర్వాత అంతమయిందని మనందరికీ తెలిసిందే. ఆ వెనువెంటనే వచ్చిన గుప్తులు మహాసామ్రాజ్యవిస్తరణతో స్వర్ణయుగ నిర్మాతలుగా షుమారు రెండు వందల సంవత్సరాలు ఉచ్చస్థితిలో వెలుగొందారు కాని అదీ హూణులవల్ల విచ్ఛిన్నమై పోయింది.

ఆ తర్వాత నూరు సంవత్సరాలకు మహాచక్రవర్తులలో స్థానేశ్వరాన్ని స్థాపించి సింహాసనం అధిష్ఠించిన శ్రీ హర్షవర్ధనుడు బహుధా ప్రశంసనీయుడు, అగ్రగణ్యుడు. ఫణిఫణాగ్రోద్దీప్తరత్నమణిమాలకాంతి సందీప్తమై కవిజనహృదయసాగరోచ్ఛలితసలిలతరంగాలపై కదలే వెలుగులనావ అతడు ఉదయించిన సుధాకరుని శీతలద్యుక్కులసాగి మధ్యమధ్య ఆదిత్యుని తీక్ష్ణవేడిమిలా వెలిగి, పాలబుగ్గల నిగ్గుదనం, పసిడిమెరుగుల తళతళలు, సుళ్ళుతిరిగే సెలయేటి గంగలలితో, రమ్యంగా, మధురంగా, మందమలయానిలంలా సాగి సాగి మత్తెక్కించే సుగంధసౌరభంతో నడుమ నడుమ హృదయాంతరాళం నుంచి ప్రభవిల్లి ఆలపించే విషాదగీతి కలలు అలిపించి కడకు వెన్న మీగడల కమ్మదనంతో కథాంతంకావడం శ్రీహర్షుని కవిత్వంలో చెప్పుకోతగిన విశిష్టత. క్రీ. వెనుక 606 నుంచి 647 వరకు శత్రుభయంకరుడై, మిత్రులపాలిటి అప్పుడై, ఆర్తులపాలిటి కల్పతరువై ప్రజాపాలన చేసిన మహారాజకవి స్వీయచరిత్ర పైకి గొప్పగా కనిపించినా, మహారాజహృదయంలో దావాగ్నిలా వెంటాడే వేదనలు, విషాదాలు వింటుంటే జాలివడకమానం!

ప్రభాకరవర్ధనుడు వంశాచారప్రకారం వచ్చిన సింహాసనాన్ని అధిష్ఠించినా శత్రువులకు బెదరి ఆరణ్యాలు పట్టిపోయాడు. అప్పుడు పదిహేడు సంవత్సరాల ప్రాయంగల హర్షవర్ధనుడు గద్దె నెక్కి శత్రువులపాలిటి ప్రళయకాలరుద్రుడై కడకు గద్దెరక్షించుకున్నాడు! ఇతని సోదరి రాజశ్రీ. భర్తసింహాసనవిహీనుడు కావడంతో అతనివెంట అడవులకువెళ్ళిపోయి పడరాని ఇడుములు పడుతున్న సమయంలో హర్షుడే ఆమెభర్తకు రాజ్యం సంపాదించి పట్టాభిషేకం చేశాడు. 620 ప్రాంతంలో నర్మదానదికేసి వెళ్ళి దక్షిణావని పులకేశితో పోరి ఓడిపోయాడు. ఈ దండయాత్రల సమయంలోనే ఒక రాచకన్యను వలచి గాంధర్వవివాహంచేసుకుని చివరికి రాక్షస వివాహంలా తీసుకొచ్చేశాడు తన రాజ్యానికి.

ఇతని భార్య లలితశ్రీ మరణించడంతో దుస్సహ వియోగ వేదనని భరించలేక పిచ్చివాడిలా అయిపోయాడు ఇద్దరు కుమారులు, ఒకకుమార్తె చిన్నవారు వారి నిమిత్తం తిరిగి వివాహంచేసుకోమని సింధనిరాజ మంత్రి, పురోహితాదు లెంత మొత్తుకున్నా వినక తనదృష్టిని కవనంవేపు మళ్ళించాడు.

తనభార్య రూపురేఖలు గల విగ్రహాన్ని చేయించి ఎదుట వుంచుకొని ఎడతెగని కావ్యాలు వ్రాశాడు. 'నాగానందం' 'ప్రియదర్శిక' 'రత్నావళి' సంస్కృత నాటకాలు, మరొక వ్యాకరణగ్రంథం వ్రాశాడు నాగానందం మధ్యలో వుండగా చిన్న కుమారుడు చనిపోతాడు! రత్నావళి అంతంలో కుమార్తె మరణిస్తుంది. దానితో కవనంకూడా తనకి అచ్చిరాలేదని వాపోతాడు. చనిపోయిన భార్యాబిడ్డల్ని అనుక్షణంతలుచకుని కళ్ళనీళ్ళు కారుస్తుండేవాడు. ఆఖరికి ఒకనాడు ఆ మొదటిబిడ్డ కూడా చనిపోవడంతో తప్పనిసరయి పద్మశ్రీని వివాహం చేసుకుంటాడు. ఆమె కాపురానికి రాకపూర్వమే మరణిస్తుంది.

ప్రతి అయిదు సంవత్సరాలకు ప్రయాగలో మహాసభలుపెట్టి తనధనంఅంతా పంచేసేవాడుట అతని కష్టచరిత్ర కారణంగా మిక్కిలి దయాస్వభావుడై బీదసాదలని, అనాథలని అమిత ప్రేమగా చూసేవాడని చెబుతారు అతని ఆస్థానకవుల్లో బాణుడు సుప్రసిద్ధుడు. ఈయన వ్రాసిన 'కాదంబరి' బహుజనాదరణ పొందింది.

హర్షవర్ధనునికాలంలోనే వచ్చిన చైనీయుడు 'హ్యూయన్‌సాంగ్' వర్ణించిన హర్షసామ్రాజ్యపు వైభవం, పరిపాలనాదక్షత, త్యాగనిరతి, ధర్మపరాయణత, దయాగుణాలనుగురించి చదువుతుంటే 'హర్షా! నీవుబహుజనప్రియహర్షుడివి' అనిపించక మానదు.

'వాళ్ళకేం! మహారాజులు!' అని మనం తేలిగ్గా అనేస్తాం! పంజరంలో చిలకల్లా, బంగారుసంకెళ్ళ మధ్య అనుక్షణం ఏరాజ రణభేరి మ్రోగిస్తాడోనని వెయ్యికళ్ళతో కనిపెడుతూ అప్రమత్తులై వుండి, మాయల్లో మాయలు అయినవాళ్ళలోనే కనిపించే మంత్రాంగాలు, ఎదురుగా పొగిడి చాటున తెగిడే మనఃప్రవృత్తులలో నటించి గెలిచి మనిషిగా మెలగడంకోసం వేసే వింతవేషాలకి విసిగి ఎంత త్వరితంగా ఈ వలయాలనుంచి బయల్పడదామాని తపించేరాజులు, చక్రవర్తులు ఎందరో మన కేం తెలుస్తుంది! మహారాజయినా శ్రీవేదనలు పడ్డా ఆనాడు ప్రజాపాలనలో లోపం ఉంచుకుని వారిని బాధించలేదు. తను కష్టాలు పడినా మానసికంగా ప్రజలకి ఆనందాన్నిచ్చాడు నరిగదా, ఈనాటిక్కూడా మన్ని ఆనందపరిచే మధురకవనాన్ని అందించాడు. అందుకే శ్రీహర్షుడు బహుజనప్రియహర్షుడై కీర్తి నందాడు.

—ఏ. శారదారాణి

కలంస్నేహితులు

కొత్తసభ్యుల పేర్లు

821 ఎ సుబ్బరామయ్య, సెకండ్ బి.కామ్ రాజమండ్రి బాలవిహారశాఖకు ట్రెజరర్, జాంపేట, ఆశపువీధి, రాజమండ్రి. నవలలు చదవడం, సినిమాలు చూడటం, సంఘకార్యక్రమాల్లో పాల్గొనడం తమ్ముడి హాబీలు. వయస్సు 19 ఏళ్ళు.

822. యస్. మల్లికార్జునరావు, జాంపేట, పెద్దివారివీధి, రాజమండ్రి. రాజమండ్రి బాలవిహారశాఖకు సహాయ కార్యదర్శి. యస్. యస్, యల్. సి. చదివాడు. నవలలు వ్రాయడం ఆటలు ఆడటం, పాటలు వినడం సరదాలు. వయస్సు 17 ఏళ్ళు.

823. ఆర్. బుచ్చిరాజు, పి. యు. సి. జాంపేట, ఆశపువీధి, రాజమండ్రి. కథలు వ్రాయుట, ఆటలాడుట సరదాలు.

824. కె. సత్యనారాయణమూర్తి, పి యు. సి., జాంపేట, దేవాలయంవీధి, రాజమండ్రి. రాజమండ్రి బాలవిహారశాఖకు తమ్ముడు వైస్ ప్రెసిడెంట్. రాజకీయాలంటే తమ్ముడికి సరదా. నవలా రచయితట. వయస్సు 19 సంవత్సరాలు

825. ఆర్. జనార్దనరావు, పి యు. సి. జాంపేట, శీలావారివీధి, రాజమండ్రి. పుస్తకములు చదువుట, సంఘకార్యక్రమాల్లో పాల్గొనడం, ఆటలాడటం, ఆటోగ్రాఫ్‌లు తీసుకోవడం సరదాలు. వయస్సు 18 సంవత్సరాలు.

826. ఏ. లలితాదేవి, ఫోర్త్‌ఫారం, కేరాఫ్ ఏ. వెంకట్రావుగారు, బాలానంద విహార్, శ్రీరామానగర్, రాజమండ్రి. వయస్సు 13 సంవత్సరాలు వ్యాసరచన, వక్తృత్వపోటీల్లోనూ ఆటలపోటీల్లోనూ పాల్గొనడం చెల్లిసరదాలు.

827. టి జి. వెంకటరమణ, యస్. యస్. యల్. సి., కేరాఫ్ జి. సత్యనారాయణ, 44 — 12—11(బి)అన్నపూర్ణమ్మపేట, రాజమండ్రి. ప్రాచీన ఆధునిక గ్రంథాలు చదవడం, నాటకాలు, గేయాలు వ్రాయడం, చిన్నచిన్న వస్తువులు తయారుచేయడం సరదాలు. వయస్సు 16 సంవత్సరాలు.

828. ఏ. మల్లికార్జునరావు, యస్. యస్. యల్. సి., పిచ్చికవీధి, 28—11—20 జాంపేట, రాజమండ్రి. వ్యాసరచన, ఉపన్యాస, నాటకములలో పాల్గొనడం హాబీలు. వయస్సు 17 సంవత్సరాలు.

829. కె. కోటేశ్వరరావు, జాంపేట, ఆశపువీధి, రాజమండ్రి. వయస్సు 20 సంవత్సరాలు. పుస్తకాలు చదవడం, అందరితో స్నేహం చేయడం సరదాలు.

830. జి. సత్యనారాయణ, గొట్టిపల్లి బిల్డింగ్స్, మెజిస్టిక్‌వీధి, కాకినాడ. తమ్ముడు బి. కామ్. ఫైనలియర్ చదువుతున్నాడు. వయస్సు 20 సంవత్సరాలు. తమ్ముడికి కబుర్లు చెప్పడం సినిమాలు చూడ్డం, పిక్నిక్‌లకెళ్ళడం సరదాలు. ఒకటి రెండుత్తరాల్లో ముగించే స్నేహం వద్దుట.

831. పి. సుబ్బరాయుడు, కేరాఫ్ పి. విశ్వేశ్వరరావుగారు, తూర్పుగోదావరిజిల్లా, రాజోలు. తమ్ముడు యస్. యస్. యల్. సి. పరీక్ష వ్రాసాడు. శరత్‌సాహిత్యం, ప్రకృతి పరిశీలన, నటించడం తమ్ముడి సరదాలు.

832. ఏ. కల్పవల్లి, బీటగుంట. 'చెల్లాయి ఏ. శారదారాణి అడ్రసు: 26—25—16 దుర్గివారి వీధి, గాంధీనగర్ విజయవాడ—3.

833. వి. యస్. యస్. మూర్తి, దార్లపూడి, విశాఖజిల్లా, వయా నర్సీపట్నంరోడ్డు. తమ్ముడు మెట్రిక్ పరీక్షకి వెళ్ళాడు. వయస్సు 23 సంవత్సరాలు. వాలీబాల్, బాట్మింటన్, క్యారమ్స్ మొదలగు ఆటలు ఆడటం, గ్రామాభివృద్ధికి పాటుపడట్టం తమ్ముడి సరదాలు.

834. పి. శ్రీనివాసరావు, గద్యాలపొన్ను. 'తమ్ముడు! ఈ రెండుమాటలతోనీకు వుత్తరాలు అందుతాయి. నాతో స్నేహం చెయ్యడానికి చెయ్యొచ్చు. కాని ఉద్యోగనిర్వహణలో అనేకులకి వ్రాయాలంటే కష్టంగదా! కనుక ఇకముందు ఎవరు ఈమాటడిగినా ప్రయత్నిస్తానడంమినహా ఆచరణ దుర్లభం కావచ్చు.'

835. యు. గోపాల్, కేరాఫ్ యు. టి. చారి, 5—258, డాబాగార్డెన్స్, విశాఖపట్నం—4. తమ్ముడి వయస్సు 10 సంవత్సరాలు. అయిదవ తరగతి చదువుతున్నాడు. రేడియో వినడం, కలం స్నేహం తమ్ముడి సరదాలు.

836. మంత్రిప్రగడ కృష్ణమూర్తి, టీచరు, గవర్నమెంట్‌స్కూలు, సమగిరి, దేవరాపొన్న వయా నర్సీపట్నం, విశాఖపట్నంజిల్లా. తమ్ముడు సినిమా పాటలు బాగా పాడగలడు. విషాదాంత కథలు మాత్రం నచ్చవు వయస్సు 22 సంవత్సరాలు. ''ప్రకృతిమాతలో రూపుగా నిలిచేవి ఈరకం సీమలే తమ్ముడూ! పర్వతప్రాంతాల తోచకపోవడం సహజమేకాని ప్రకృతిలో లీనమవడం నేర్చుకుంటే ఇంత ఒంటరితనం ఫీలవవు. అయినా క్లబ్బులో చేరావుగా. స్నేహితులతో కావాల్సినంత కాలక్షేపం.'

837. ఆర్. సీతాదేవి, కేరాఫ్ సుబ్బారాయుడు గారు, బి.ఏ బి., యల్. భీమవరం. వయస్సు 15. చిత్రలేఖనం, కుట్లు, రేడియోవినడం సరదాలు. సోదరీమణులతో స్నేహం చేస్తుంది

పొడుపు కథలకు జవాబులు

1. సందుగుపెట్టె.
2. చీపురు
3. ముగ్గు
4. చెప్పులు
5. దువ్వెన
6. పొట్లకాయ
7. దీపము
8. జల్లెడ
9. కొబ్బరి
10. మిరపకాయ
11. గోదావరి
12. దానిమ్మకాయ.

సేకరణ: ఏ పద్మావతి, ఏలూరు.

ఏ. జి. గార్డనర్

ఇంగ్లీషు వ్యాసరచయితలైన జి కె. చెస్టర్‌టన్, హెచ్ జి. వెల్స్, జి. బి షా మొదలైన ప్రఖ్యాతిగాంచిన వారిలో ఏ జి గార్డనర్ ఒకరు ఏరి వ్యాసాలు ఎప్పటికప్పుడు నూతనత్వం చెంది, విజ్ఞాన వికాసానికి ఎంతో తోడ్పడతాయి.

ఈయన 1865లో ఇంగ్లండులో చేమ్స్‌ఫర్డు అనే గ్రామంలో జన్మించాడు. ఈయన 'ఎసెక్స్ కంట్రీ క్రానికల్', 'నార్తరన్ డెయిలీ టెలిగ్రాఫ్' అనే పత్రికలో పనిచేశాడు ఈ విధంగా ఈయనఅనేక ఒడుదుడుకులనుతట్టుకొంటూ 15 సంవత్సరాలు ఎంతో కష్టపడి, తన రచనలను ఎంతో ఉత్తమంగాను, సుస్పష్టంగాను ఉండేటట్లు వృద్ధిచేసుకొన్నారు. ఈయన 1919 సంవత్సరంవరకు 'డెయిలీ న్యూస్' అనే పత్రికకు సంపాదకుడుగా ఉన్నారు.

ఈయన 1915 సంవత్సరంలో రచయితల సంస్థకు అధ్యక్షుడుగా ఎన్నుకోబడ్డారు. వీరు రెండు ప్రపంచ సంగ్రామములు చూచి, వారి జీవితానుభవాలను కళ్ళకు కట్టినట్లు రచియించి చివరకు 1946 వ సంవత్సరములో పరమపదించారు.

వీరి రచనలలోని సరళత్వం చూడాలంటే వీరి వ్యాసాలు చదివితేగాని తనివితీరదు. వీరి వ్యాస రచనలు ఎప్పటి కప్పుడు నూతనత్వాన్ని పొంది 'పాత కథను క్రొత్త కళ్ళతో చదివినట్లు' ఉంటుంది. ఒక్కొక్కసూక్తి ఒక్కొక్క వజ్రంలా ఉంటుంది.

వీరి రచనలలో "On writing an article" లో ఒక రచయిత, మరో కార్యసాధకుడు వారి కార్య నిర్వహణలో ఏ విధంగా తబ్బిబ్బులవుతుంటారో నిరూపించారు. ఈయన ఒకసారి వ్యాసం వ్రాయటానికికూర్చున్నారట. కాని వారిబుర్రలో అనేక వూహాలు ఒకదానికొకటి పోటీపడుతూ, 'మజ్జిగ చిలికినట్లు' చిందరవందరగా ఉన్నాయి వారు వాటన్నింటికీ ప్రత్యేకస్థానం ఇవ్వాలనుకొన్నారు ఒక్కొక్కటిగా తీసుకొని వ్రాయబోయే సరికి వారిని ఉక్కిరిబిక్కిరి చేసిన వూహాలన్నీ, ఒక్కొక్కటిమబ్బువిడిపోయినట్లు దూదిపింజలా విడిపోయి, వాటి స్థానం ఖాళీ ఏర్పడి, ఏమీ వ్రాయలేక తెల్లమొహంవేసుకొని, నల్లకలం బల్లమీద పెట్టి వృథాగా కూర్చోవలసి వచ్చింది ఆ సమయంలో ఆయన ఉదహరించిన చక్కని సామెత "It is not that subjects are so few. It is that they are so many It is not poverty you suffer from, but an embarassment of riches, you are like buriden's ass" That wretched creature starved between two bundles of hay, because he could not make up his mind which bundle to turn to first." దీని అర్థం ''ఒక గాడిద రెండు గడ్డ మోపులమధ్య నిలబడి ఏది ముందు తినాలా అన్న సమస్య తెమలక, ఏదీ తినకుండా ఆకలితో ప్రాణాలు విడిచిందట'' అనేవిధంగా రచయితలకు ఒక్కొక్క సారి ఎదురయ్యేక్లిష్టసమస్యలను పొందుపర్చారు.

వీరి మరో వ్యాసం ''"ON HABITS" అనే వ్యాసంలో వీరి నిశిత దృష్టి తేటతెల్లమౌతుంది ఈ వ్యాసంలో మానవుల అలవాట్లకు లోబడి ఎంత దౌర్బల్యవంతులవుతారో విపులంగా వివరించారు, ప్రతివారు అలవాట్ల గురించి చెప్పగలవారే వాటిమంచి చెడ్డలు చెప్పగలిగేవారే. కాని వాటిలోని సరళత్వాన్ని భాషలోని మృదుత్వంతో, జీవత్వంగ్గి నిత్య నూతనత్వంతో విలసిల్లే విధంగా చెప్పగల సమర్థులు ఒక్క ఏ జి గార్డనర్ మాత్రమే అంటే అతిశయోక్తి కనబడదు

వీరి మరో వ్యాసం "ON PAINTED FACE" ఈ వ్యాసంలో, వీరు ఆత్మవంచన చేసుకొంటూ సంఘాన్ని ద్రోహంచేస్తూ బ్రతికే నీచమానవుల బండారం వెళ్ళగక్కారు. ఈయన తన భావాలన్నీ గుప్పించి మెప్పించేటట్లుగా వ్రాశారు. ఇందులో వారనేది "If the painted face of age is horrible the painted face of youth is disgusting It is artistically bad and spiritually worse' బహుశా ఈ వాక్య అలంకరణలు చేసుకొని, పైపై మెరుగులు పెట్టుకొని తిరిగే వారికి రుచించవేమో? వారి మరో సూక్తి చూడండి "The paint on the face does not stop at the cheeks It stains the soul" అన్నది ఎంతవరకు సత్యమో? హృదయాన్ని అడగవలసిందే?

ఏ. జి. గార్డనర్ మరో చక్కని, వ్యాసము "ON SAYING PLEASE" అన్నది. ఈ వ్యాసంలో గార్డనర్ ప్ర త్యే క త ం తా ఒలకబోసినట్లుంటుంది. ఇందులో ప్రతి మానవుడు నేర్చుకోవలసిన ఎనేక సంగతులను, సభ్యతలని వివరించారు. ఉదాహరణకు—మనం మనింట్లోకూర్చొని అర్ధరాత్రివేళ గట్టిగా గానమాలాపిస్తామనుకొండి. ఆగానం మన ఇంట్లో చేసుకొంటున్నామనే ధీమా మన కుండవచ్చు. ఆ గానంతో మనపరవశత్వంచెంది తన్మయత్వంచెందవచ్చు. కాని తోటి సోదరుల నిద్రాభంగం సంగతి విచారించడంకూడా ఎంతో అవసరం. ఇతరుల కష్టాన్ని గ్రహించకుండా, స్వలాభంకోరకు తన సౌఖ్యం చూచుకోవడం సభ్యతకు లక్షణం కాదంటారు. ఇట్లాగే అనేక చిన్న చిన్న విషయాలలో గల నిబిడ గూఢరహస్యాలు వెలికిచూపి, ప్రబోధించారు. అటువంటిదే మరో విషయం: మనం మాట్లాడేటప్పుడుగాని, మరొకరు మనతో మాట్లాడే సందర్భంలోగాని ఎదుటివానికి వినసొంపుగాలేదని, మాట్లాడే వ్యక్తిని చీదరించుకోవడం ఎంతో తప్పు. కాని వారు సంఘానికి అనుగుణంగా మనతత్వాన్ని మార్చుకొని ప్రవర్తించడం ఎంతో ముఖ్యమంటారు. ఎందుకంటే మన కిష్టంగదాని, ఎదుటవాడి కిష్టంలేని పనిచేయమని నిర్బంధించి వాడితో తగాదా పెట్టుకోవడం,

[మిగతా 1 వ కాలంలో]

[3 వ కాలం తరువాయి]

దాంతో రభసచేసుకోవడం మానవుల లక్షణం కాదంటారు. ఈ విధంగా వారి వ్యాసాలు ప్రతి ఒక్క వాక్యం ఒక్కొక్క ప్రాధాన్యత పొందుతుంది.

వీరి రచనలలోని వచనాలు ఒక్కొక్క నీతివాక్యం. విద్యార్థులు వీటిని క్షుణ్ణంగా చదివి అర్థంచేసుకొని, వారి నడవడికను, మార్చుకొని ప్రవర్తిస్తే, భావిభారత పౌరులకు కావలసిన చక్కనిలక్షణాలు, గుణాలు అలవడుతాయి. ఏ. జి. గార్డనర్ వ్రాసిన వ్యాసాలలో అతి ప్రాధాన్యంగాచదవవలసినది "On keyhole Morals" ఈ వ్యాసంలో ఇతరుల రహస్యాలలో తలదూర్చ కూడదని. కాని మానవనైజం పూరుకోదు. కనీసం కొన్ని మాటలైనా చెవిలో పడకుండా ఉండలేరు. కాని ఒక్కొక్కసారి ఇతరులరహస్యాలు వాటంతటవే మనచెవులో పడుతుంటాయి ఉదాహరణకు బస్సుల్లోను, రైళ్ళలో ప్రయాణం చేస్తున్నప్పుడు సాధారణంగా ఇతరుల రహస్యాలు వినటం జరుగుతుంది. అయినావాటిని వినీవిననట్లుండాలి కాని వాటితో జోక్యం కలుగ జేసుకోరాదంటారు. ఈ వ్యాసం చదువుచున్నంతసేపు మానవులలో గల బలహీనతనంతా వెళ్ళగక్కినట్లుగా ఉంటుంది.

కాబట్టి విద్యార్థులు వీరివ్యాసాలను విధిగా చదివితే కొంతవరకైనా మంచిఅలవాట్లు అబ్బుతాయని చెప్పవచ్చు

—ఎస్. చంద్రశేఖరాచారి

కుర్సీలో కూనిరాగం

(5 వ పేజీ తరువాయి)

రాలకుపైగా వీరు తెలుగు పల్లెపట్టులలో ఏనుగూ వీరవమెరుగక సంచారంచేసి ఈ వాఙ్మయాన్ని సేకరించారు. వారు తాము సంపాదించిన వాటిలో కొన్నింటిని— ఇంతవరకూ ప్రచురించబడిన పన్నెండు గ్రంథాలలోని సామెతలతో జతపరచి, ఆయా గ్రంథకర్తలకు హృదయపూర్వకంగా వంద నాలర్పించి ఈ పుస్తకాన్ని ప్రచురించారట. వారు సేకరించిన వాటిలో అన్నింటినీ ప్రచురించడానికి వీలుచిక్కలేదు. అందులో సగం మాత్రమే కూర్చగలిగారు ''మిగిలిన వాటిని వింగడించి సేపు వ్రాయుటకు సహాయ సంపత్తులు కావాలి'' అని అర్థిస్తున్నారు.

అకాడమీవారు ప్రచురించిన పుస్తకంకన్నా ఒక 'సామాన్య'వ్యక్తి సేకరించి ప్రచురించిన పుస్తకమే ఎక్కువ తృప్తినిస్తోందంటే వారు అనుసరించిన విధానంలో ఏదో ఒక్కువ ఉన్న దన్నమాటే. సంస్థలకెన్నో నదుపాయాలుంటాయి, సహాయకు లుంటారు. అంగబలం అర్థబలం రెండూ ఉన్నప్పుడు ఆసక్తి శ్రద్ధా ఉన్నవాళ్ళు సాధించ లేనిదే ఉండదు.

అకాడమీవారు ప్రచురించిన పుస్తకంలో ''దక్షిణాంధ్రయుగము నందు సాహిత్యములో సామెతల ప్రభావము, ప్రయోగము ఎక్కువయ్యెను'' అని సంపాదకులు చెప్పారేగాని యక్షగానాలలోని సామెతలను చాలా యిందులోచేర్చలేదు పోనీ పాత పుస్తకాల్లోని సామెతలను చేర్చడం వీరి లక్షణం కాదనుకుందామా అంటే 'గతకాలముమేలు వచ్చుకాలము కంటెన్' అనే నన్నయ గారి సామెతను చేర్చారు డాక్టరు యస్వీ జోగారావుగారు యక్షగానాలమీద చాలా పరిశోధన చేశారు. వారు తమ పుస్తకంలోయక్షగానాలలోని సామెతలను ఇచ్చారు. అవి ఏ సంకలనంలోనైనా ఉండవలసినవే. ముఖ్యంగా అకాడమీ వంటి సంస్థలు ప్రచురించే పుస్తకాలలో విధిగా ఉండాలి. శ్రీ జోగారావుగారు ఉదహరించిన సామెతలను మచ్చుకి చూపిస్తాను.

1 కానుగవాసాలు గదోయి కతాలుసాహేబంటే —పుచ్చిన దాకాపుండవా బురానుసాహేబన్నట్లు.
2 చావు కేడిచి చాటుకుటోతే మృత్యు దేవత ముందర గూర్చున్నట్లు.
3 తిరు తిరు గుడ్డలు గుట్టక తిరణాలకు బోతే ఊరికొక గుడ్డ ఊసిబోయినట్లు.
4 నక్కనారాయణు డెక్కడో, తోకనారాయణు డక్కడే.
5 పట్ను పట్లమీద జావపిరిస్తే మరిచి మాను పక్కనపండినట్లు
6 సన్నికల్లు కడగరా నయిదల్లి అంటే కడిగినట్లే నాకినాను ఖుదాతోడన్నట్లు

జోగారావుగారు జాబితా చేసిన వాటిలో కొన్నే చూపించాను. ఇలాంటివి చాలా ఉన్నాయి. శ్రీ నార్ల వెంకటేశ్వరరావుగారు అరవై సామెతలువాడుతూ 'శకునపక్షి' అని ఒక ఏకాంకిక వ్రాశారు. అందులోని సామెతలలో అన్నీ అకాడమీ వారి గ్రంథములోనికి ఎక్కలేదు.

ఉదా:—దంచినమ్మకు బొక్కిందే కూలి. బ్రహ్మకైన ఉండు రిమ్మతెగులు. (ఈ రెండూ గంగాధరంగారి పుస్తకంలో ఉన్నాయి. రెండోది కొద్ది మార్పుతో ఉంది.)

'క్ష' కారంతో మొదలయ్యే సామెతలలో అకాడమీ వారి పుస్తకంలో ఒకే ఒక్కటుంది. అది 'క్షేత్రమెరిగి విత్తనము—పాత్రమెరిగి దానము' అన్నది. గంగాధరంగారు పుస్తకంలో ఇంకో మూడు కూడా యిచ్చారు. (2) క్షామమున తొన్న—వర్షమున పడ్డా పండును.(3) క్షణము తీరిక లేదు—దమ్మిడీ ఆదాయంలేదు. (4) క్షణము చిత్తము—క్షణము మాయ మన్నట్లు అనేవి ఎక్కువగా కనబడతాయి.

చిత్రమేమిటంటే విశ్వనాథ సత్యనారాయణగారు తమపుస్తకాలలోవాడే సామెతలనే కొన్నివారు సంపాదకులైన ఈ గ్రంథంలో కనబడవు 'వేయి పడగలు'' మొదటి పేజీలోనే 'గుడ్డివాడి చేయి రాయి'అనే సామెత వాడిన సత్యనారాయణగారు యిందులో దీనిని చేర్చనే లేదు. 'మాస్వామి' అనే విశ్వేశ్వరశతకంలో చిట్టచివర 'తేనెలు తాగిన నోటికి నీళ్ళు అందించినట్లు' అనే సామెతను వాడారు. ఇందులో అది కనబడదు.

లోకంలో అందరికీ తెలిసిన కొన్ని సామెతలు అకాడమీవారి పుస్తకంలో కనబడనే కనబడవు. ఉదా:—అంతకు తగ్గ బొంత, పీకపట్టుకు గెంటుతూఉంటే, పెనక పట్టుకొని వేళ్ళాడుతాడు మొదలైనవి. చర్లపిల్ల వెంకటశాస్త్రిగారు ఎన్నెన్నోసామెతలు తమ కథలూ, గాథలూ సంపుటాలలో వాడారు. అకాడమీవారి పుస్తకంలో కొన్నే చేరాయి. 'అక్కకి రిక్కి' మొదలైనవి చేరలేదు.

'జాతీయ శబ్ద రత్నాకరం' అనే వ్యాసంలో (జూన్ 1961—భారతి) శ్రీపాదసుబ్రహ్మణ్య శాస్త్రిగారు ''ఒకనాడు ప్రసంగవశాన, వాకు బాగా జ్ఞాపకం ఉన్న సామెతలు కొన్ని మిత్రులు శ్రీ సంపత్తుగారి కిచ్చాను. వారవి ఆంధ్రప్రదేశ్ అకాడమీ ప్రకటించిన తమ తెలుగు సామెతల గ్రంథంలో చేర్చుకొని వున్నారు.'' అని వ్రాశారు. శ్రీ పాదవారి ప్రసక్తిగాని, సామెతలు ఎవరెవరివద్దనుంచి సంపాదించినదిగాని అకాడమీ వారి గ్రంథంలో కనబడవు. పోనీ పాఠాంతరాలైనా అన్నింటికీ ఉన్నాయా అంటే అవీ లేవు. కీ. శే. శ్రీ పాద సుబ్రహ్మణ్యశాస్త్రిగారు భారతి వ్యాసంలో ''కూతురికి బుధారంశనోరం, కోడలికి దీరికి దీరికి''అనే సామెత నిచ్చారు. అకాడమీ వారి గ్రంథంలో ''కూతురికి మంగళవారం శుక్రవారం, కోడలుకు దివ్వెలు దివ్వెలు'' అన్నదే కనబడుతుంది. అదే పేజీలో రెండు సామెతలకు పాఠాంతరాలు బ్రాకెట్లలో ఉన్నాయి గాని దీనికి లేవు

నిజం చెప్తే విస్మారమేగాని, తమ్ముడు తనవాడైనా తగువుధర్మం సరిగ్గా చెప్పాలి. ప్రజాధనంతో ప్రచురించే పుస్తకాలు సర్వాంగ సుందరంగా, సమగ్రంగా ఉంటాయని ఉండాలని ఆశించడంతో తప్పు లేదు. లోకోత్తరులైనవారి సంపాదకత్వంతో వెలువడేది వెలితిగా ఉంటే ''అంత ఉరిమీ ఇంతేనా కురిసేది!'' అనిపించక తప్పదు.

ఏనాట కానాటే చెప్పుకోవాలి.

అకాడమీ వారి పుస్తకంలో ఎనిమిదివేలు పైచిలుకు సామెతలున్నమాట వాస్తవమే. ఆంధ్ర మహాభారతంలోని మొట్టమొదటి సామెత దగ్గర్నుంచీ, ఫిలాసఫీ గ్రాపూకాదు, పిండివంట కూరా కాదు అనే అత్యంత ఆధునిక సామెతదాకా అన్నీ చేర్చాలని ప్రయత్నించినమాట వాస్తవమే. అయితే ప్రజల డబ్బుతో ప్రభుత్వ మేర్పరచిన అకాడమీ ప్రచురించే పుస్తకం కాబట్టే ఇంత చెప్పుకోవలసి వస్తోంది అకాడమీలో పనిచేసేది మనుష్యులే అయితే వ్యక్తులు విడివిడిగా చేయలేనివనులు ఈసంస్థలు చేయగలవు. సామెతలన్నీ సమగ్రంగా సేకరించి ఆతరవాతే పుస్తకం ప్రకటిస్తే బాగుండేది. ఒక్క ఏడాది ఆలస్యమైతేనేం?

అదేం శాపమో గాని అకాడమీవారు ప్రచురించే పుస్తకాలలో కొన్నింటికి అట్టలు మాసేలోగా రెండో ముద్రణ (తప్పులు సవరించి) వేయవలసిన గతి తప్పడంలేదు. అయితే ఈ పుస్తకాలు 'లేని బావకన్న గుడ్డి బావ నయం' అనిపిస్తాయి. అదెంతకాదు?

వర్ణసంగీత యంత్రం

(5 వ పేజీ తరువాయి)

అవశ్యకతకు తగ్గట్టు అటువంటి యంత్రాలకు సోవియట్ దేశంలోను, అమెరికా, ఇంగ్లండ్ జర్మనీలలోను రూపకల్పన చెయ్య బడ్డది. దృగ్గోచరం కాని రంగులతో సంగీత చిత్రాలనునిర్మించటం కూడా మొదలైంది. ఇన్ని ప్రయత్నాలు జరిగినప్పటికీ—వర్ణాన్నీ, సంగీతాన్నీ సమన్వయించే చక్కటి సాధన రావేలేదు.

ఈ సంక్లిష్ట సమస్యకు ఒక చక్కని పరిష్కారంగా

వర్ణసంగీత సమన్వయం అన్నది అసలు సంభవనీయమైనదేనా అన్న ప్రశ్న తలఎత్తింది. వివిధ ప్రవృత్తులను, అభిరుచులను, ఆకాంక్షలను, ఉద్వేగాలను రంగులలోకి అనువదించి చెప్ప వీలవుతుందా ? వాటికి సంగీతంతో బొమ్మలు కట్టవచ్చునా ? ఆధునిక తత్త్వశాస్త్రం, మనోధర్మశాస్త్రం, అవయవ నిర్మాణ శాస్త్రం—వీటితో సాధించబడిన ప్రగతిని పునస్కరించుకొని, మానవుడి విభిన్న ఉద్వేగాలకు ఒక పొందిక ఉన్నదని స్పష్టపడ్డది. అట్లాగే మన చుట్టూవున్న బాహిర ప్రకృతికీ ఒక పొందికైన రూపు ఉన్నది. మానవుడికీ ప్రకృతికీ మధ్యన ఒకవిధమైన అనుబంధం కూడా వ్యక్తమవుతూనే ఉన్నది.

ఒక లక్ష్యాన్ని సాధించాలని మానవుడు అనుకొన్నప్పుడు— మానవుడి వివిధ అవయవాలూ ఆ లక్ష్యసిద్ధికి ఏకాగ్రతతో పనిచేస్తుండడాన్ని ఇవాన్ పావ్లోవ్ అన్న శరీర ధర్మశాస్త్రజ్ఞుడు ప్రప్రథమంగా ప్రస్తుటం చేశారు. వినిపించని పరిస్థితి — అంటే చెముడు వచ్చినప్పుడు, దానివల్ల ఇతర జ్ఞానేంద్రియాలు కూడా దెబ్బతింటుండటం సహజంగా మనం చూస్తున్నదే. దీనినిబట్టి వెలుగు, రంగు, శబ్దప్రసరణలలో వచ్చే పరిణామాలు వినేశక్తిమీద ఎట్లా ప్రభావాన్ని వేస్తున్నాయో గుర్తించటం అవసరమైంది. అంటే శ్రవణశక్తిని చూపు, రంగు, ఎట్లా ప్రభావితం చేస్తున్నాయో తెలుసుకొన వీలవుతున్నది. వినేశక్తికీ, చూచేశక్తికీ వున్న పరస్పర సంబంధాన్ని గూర్చి ఎలక్ట్రానిక్స్, కాంతికి సంబంధించిన సాంకేతిక విజ్ఞాన రంగాలలో కృషిచేస్తున్న ప్రవీణులు విపుల పరిశోధనలు జరిపారు.

ప్రప్రథమ యంత్రం

సోవియట్ దేశ విజ్ఞానశాస్త్ర పరిషత్తు అధ్యక్ష వర్గాదేశాన్ని పురస్కరించుకొని గత సంవత్సరం, మాస్కోలో వర్ణ—సంగీతయంత్రానికి రూపకల్పన చెయ్యబడ్డది. ఇది సర్వాంగ రూపొందిన యంత్రమని భావించటం పొరపాటు. కానీ శబ్దాన్నీ, రంగునూ సమన్వయించి ప్రసరింపజెయ్యటానికి ఇది ఎంతో ఉపయుక్తమైన సాధన అయింది.

ఒక సంగీతసభా మందిరంలో వర్ణ—సంగీత గోష్ఠులు జరుపబడ్డాయి. ప్రేక్షకుల ముందర ఒక పెద్ద సినిమా తెర పెట్టబడ్డది. ఒక వయొలిన్ వాద్యకారుడు వేదికమీదికి వచ్చి వాద్యవాదన చెయ్య మొదలుపెట్టేసరికి తెరమీద కాంతి తరంగాలు ప్రవహించ మొదలుపెట్టాయి. రాగం వివిధ స్థాయిలను అందుకొంటుండగా ఈ రంగులూ రకరకాలుగా మార్పుచెందసాగాయి కంటికి ఈ రంగులు ఒక విందుచేసినట్లుగా ప్రతిభాసించాయి. అట్లాగే సంగీతమూ శ్రవణపేయ మైనిపించింది. రంగూ, రాగం—ఒక దానితో ఒకటి సరితూగటం విశేషం.

'వర్ణ—సంగీత' ఉపకరణం ప్రత్యేకంగా, ప్రేక్షకులకు కనుపించకుండా ఒక కోశంలో పెట్టబడ్డది. మైక్రోఫోన్ వయొలిన్ వాదన ధ్వనులను గ్రహించి ఒక ఎలక్ట్రానిక్ విశ్లేషణ విభాగానికి ఆ శబ్దాలను అందజేసింది. ఆ ఉపకరణ ఏ ధ్వనికి తగ్గరంగు ఏదో నిర్ణయించి దానిని ప్రసరింపజేసింది. ఈ విశ్లేషణోపకరణానికి రంగుల కాంతి స్వయంచాలకంగా పనిచేసే రెగ్యులేటర్లద్వారా పంపబడ్డది. ఈ రెగ్యులేటర్లు కాంతి మూలాధారాలుగా పనిచేశాయన్న మాట.

బృంద సంగీత కార్యక్రమాన్నేకాని, టేప్ రికార్డ్ చెయ్యబడిన సంగీతాన్నేగాని ఈ ప్రక్రియ ద్వారా రంగులతో సమన్వయించి— రెంటినీ ఏకకాలంలో ప్రదర్శించ వీలవుతున్నది.

సంగీత స్వరాలకు తగ్గట్టు, మానవుడు ఒక వర్ణసంపుటీకరణాన్ని, ఒక క్రమాన్ని నిర్దిష్టంగా రూపొందించుకున్నట్టయితే — ఈ కళా ప్రదర్శనను ఎంతో ముందుకు తీసుకుపోవచ్చు.

భావి పథకాలు

ముఖ్యంగా ఈ కళ, నాటక, చలనచిత్ర ప్రయోక్తలకూ, దర్శకులకూ ఎన్నోవిధాల ఉపయుక్తమవుతుంది. నృత్య సంగీత ప్రదర్శనలను ఈ సాధనలతో ఎంతో ప్రతిభావంతంగా, తేజోవంతంగా నిర్వహించవచ్చు. దీనికి సరియైన ఆకృతిలో ఒక మంచితెరను కూడా తయూరు చేసుకోవాలి.

వర్ణసంగీత సాధనను అభివృద్ధిపరచటానికి ఇంజనీర్లు అనేకవిధాల ప్రయత్నిస్తున్నారు.—రంగుల కదలికలలోని లయకుతగ్గట్టు—ఈ యంత్రాలు పనిచెయ్యాలి. వినికిడీ—చూపు ఏటిసీద వర్ణ చలన ప్రభావాన్ని పూర్తిగా అవగాహన చేసుకోవాలి. బహుముఖాలుగా విజ్ఞానశాస్త్రజ్ఞుల, కళాకారుల సంయుక్త కృషితో—శైశవంలోవున్న ఈ కళను ఉన్నతస్థాయికి తీసుకపోవటానికి నమ్మర్ధ ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఈ యంత్ర నిర్మాణం వర్ణ సంగీత కళావికాసానికి ధ్రువతార అవుతున్నది.

పావన గౌతమీ తీరంలో

(6 వ పేజీ తరువాయి)

రామేశ్వరము

లక్ష్మీశ్వరమునకు ఎదురుగా గోదావరికి అవ్వలి యొడ్డున నున్నది. ఆ హిమహిరాబణులనుండి రక్షించి రామ లక్ష్మణులను చెలియుక కావడి కొమ్మునందును, ఉంచుకొని వచ్చుచు ఆంజనేయులు ఇచ్చట కావడి దింపెనినియు, ఆయా కొమ్ములు దింపినచోట రామేశ్వరము, లక్ష్మీశ్వరము అనుక్షేత్రము లేర్పడినవనియు వాక్పాహిత్యము గలదు.

అంతర్వేది

వశిష్ఠ గోదావరి ఇచ్చట సాగరముతో సంగమించు చున్నది. సప్తసాగర యాత్రికులు సేవించు తుదితీర్థరాజము. వశిష్ఠుని ప్రార్థనచే ఇక్కడ లక్ష్మీనరసింహస్వామి వెలసినాడు ఈ ప్రదేశమున పూర్వము రక్త విలోచనుడను రాక్షసు డుండెను. అశ్వారూఢాంబయనియు, గుర్రాలక్కయనియు పిలువబడు స్థానిక స్త్రీదేవత తోడ్పాటున లక్ష్మీనరసింహస్వామి ఆ రాక్షసుని హతమార్చెను. అంతర్వేదియందు గుర్రము నెక్కియున్న స్త్రీదేవత శిలా విగ్రహము కలదు. వశిష్ఠుని కోరికపై లక్ష్మీనరసింహస్వామి అచ్చట నుండుటకు నిశ్చయించి ఒక పుట్టలో దాగుకొనెననియు, ఒక యాదవుని గోవు తెలివివేత బయలుపడెననియు, కెండమూర్లంక వల్లె కులస్థుడి గుడిని కట్టించెననియు చెప్పుచున్నారు.

శివకోడు

ఇచ్చట శివాలయము శ్రీరామచంద్రునిచేత నిర్మింపబడిన దందురు. రావణుని చంపిన పాపము పోగొట్టుకొనుటకు శ్రీరామచంద్రుడు కోటి శివలింగములనుప్రతిష్ఠించెననియు, ఇచ్చటి ఆలయముతో కోటిలింగములు పూర్తి అయ్యెననియు, ఆనోట యీ నోట క్రమక్రమ పలుకుబడివలన ''శివకోడు'' అయ్యెననియు ప్రజావాణి నమ్మకము.

కోరంగి

సప్త సాగర యాత్రికులు సేవించు పవిత్రస్థలములలో నిదియొకటి. ఇక్కడనే ఆత్రేయ సాగర సంగమము ఆత్రేయ మహర్షి తెచ్చిన గోదావరిశాఖ యిచ్చట సముద్రమును పొందినది సీతా రాములు పర్ణశాలలో నుండగా రావణునిచే పంపబడిన మాయలేడి వేషమున వచ్చిన మారీచుని శ్రీరామచంద్రుడు యిచ్చటనే చంపెనని చెప్పుదురు. కోరంగీశ్వరస్వామి ఆలయమున్నది. ఈ శివాలయమును శ్రీరామచంద్రుడు ప్రతిష్ఠించెనని చెప్పుచున్నారు.

పలివెల

ఇచ్చట కొప్పేశ్వరుని ఆలయ మున్నది. ఈ స్వామి దర్శనము జన్మసార్థక మందురు ఆలయము సుప్రసిద్ధమైనది.

చొల్లంగి

కాకినాడకు ఆరుమైళ్ళ దక్షిణమున నున్నది గోదావరి సాగరమున సంగమించు ఏడుతావులలో నిదియొకటి. తుల్య అను మునీశ్వరునిచే తీసుకొని రాబడి అతని పేరుతో వ్యవహరింపబడు గోదావరి శాఖ యిచ్చట సముద్రమున కలియుటచేత, దీనికి తుల్యాసాగర సంగమ మనిపేరు. సప్తసాగర యాత్రికులుసేవించు ప్రథమయాత్రాస్థలమిది.

ముక్తేశ్వరము

క్షణ ముక్తేశ్వర మనియు నందురు. ఇచ్చట గౌతమ మహర్షి పత్ని ... కోసం వాసి జలవంతము చేసినాడట. అంతట ఋషి భార్యను శపించినాడట. అందుమీద ఋషిభార్య ఇచ్చట గోదావరి యందు స్నానముచేసి, శుచియై తపశ్చర్యకు పూను కొనెనట. రావణ సంహారముచేసి శ్రీరామభద్రుడు అయోధ్యకు పోవుచు యిక్కడికి వచ్చి ఈమె తపంబునకు జాలినొంది ఈశ్వరుని చేత ముక్తినిప్పించెనట.

ముక్తేశ్వరము చెంతగల ''అయిన విల్లి''లో సిద్ధి వినాయక దేవాలయ మున్నది. ఇది ప్రసిద్ధమైన దేవళము. శివుని మామయగు దక్షుడు ద్రాక్షారామములో తాను యాగము చేయుటకు ముందుగా దీనిని నిర్మించినాడని చెప్పుదురు.

గమనిక: రాజమహేంద్రవర పరిసరాలలో క్షేత్రమందరి మదన గోపాల, కోటిలింగం క్షేత్రము సంఖ్యతో 33 పుణ్యక్షేత్రము లయినవి. 33 సంఖ్య సాంఖ్య శాస్త్రరీత్యా పరమ పవిత్రమైనది.

మీ వెండ్రుకలకు నిగనిగ, అందము చేకూర్చుకొనండి.
బెంగాల్ కెమికల్స్
కాంతరిడైన్ హెయిర్ ఆయిల్
వాడండి

ఇతర మాదిరీలు తక్కువ ఖరీదే కావచ్చును. దీనివలె మంచివిగావే కనబడవచ్చును. అవి ఒరిజినల్ బి. సి. పి. డబ్ల్యు. ప్రాడక్టుతో తూగలేవు.
బెంగాల్ కెమికల్
కలకత్తా, బొంబాయి, కాన్పూరు,
మద్రాసు స్టేటుకు డిస్ట్రిబ్యూటర్లు
ఆర్. ఎల్. గౌడర్ అండ్ కంపెనీ
59 బందరువీధి, మద్రాసు.
ఆంధ్రస్టేటుకు డిస్ట్రిబ్యూటర్లు
... కుమ్మరివీధి, విజయవాడ—1
అండ్ విజయనగరం.

పేరొందిన గోయెల్ క్లాత్, హెయిర్ కటింగు కత్తెరలు, కత్తులు తయారు చేసినవారిచే వసురింపబడు మర్యాదమైన
గోయెల్ హెయిర్ క్లిప్పింగ్ మెషినులు
ఏ విదేశి మెషినుతో నైనా సరితూగగలది. అయినా ఖరీదు తక్కువ.
GOEL STEEL WORKS, RAILWAY ROAD, MEERUT (U.P.)

బెంగాల్ పాటరీస్‌వారి అందమైన పింగాణి సామగ్రిలో ధగధగా మెరిసే కొత్త డిజైను పీలీరంగు, బంగారు వన్నెలలో సూర్యకిరణాలను పోలిన నమూనా. ఇలా అత్యధునాతన ఉష్మి సెట్‌పై ఈ నమూనా వేయడంతో అత్యంత శోభాయమానంగా కనుపిస్తుంది డిన్నర్ సెట్‌గా మాత్రమే లభ్యంకాగలదు. సెట్ నెం. డబ్ల్యు 210

బెంగాల్ పాటరీస్ లిమిటెడ్
మేలిరకం పింగాణీ సామగ్రి ఉత్పత్తిదారులు
సోల్ సెల్లింగ్ ఏజంట్లు: అలైడ్ డిస్ట్రిబ్యూటర్స్ కం. 33 బ్రాబోర్న్ రోడ్, కలకత్తా.
BPC-69 TE
సోల్ ఏజంటు:
పొప్పాట్ జమాల్ అండ్ సన్స్
182 బ్రాడ్వే, మద్రాసు.

తారాబలం-చంద్రబలం

5—8—1962 మొదలు 11—8—1962 వరకు

గ్రహస్థితి

వృషభంలో కుజుడు, కర్కాటకంలో రవి రాహువులు. కర్కాటక సింహాలలో బుధుడు. కన్యలో శుక్రుడు. మకరంలో శని కేతువులు. కుంభంలో గురుడు. కన్య, తుల, వృశ్చిక, ధనస్సులలో చంద్రుడు—

వ్యాపార భవిష్యత్తు:

బంగారము—నిలుకడ, వెండి—తేజీ, ప్రత్తి, నూలు వస్త్రములు—తేజీ, విత్తనములు, నూనె—మందము, పసుపు—తేజీ.

మేషం

(అశ్వని, భరణి, కృత్తిక 1 పా.)

ఈ వారంలో మీకు గ్రహబలం అంత బావుండి కాదు. నిలుకడలేని వ్యక్తుల మాటలనునమ్మి కొని వ్యవహారములు నడపకండి. విశం మాట్లాడటం వల్ల సిందలకు నిష్ఠురములకు గురికావలసి వస్తుంది. అనవసర ప్రస్తావనలో మీ ఉద్దేశాన్ని తప్పుగా చెప్పే వారు కొందరు తటస్థ పడుతారు. ఓర్పు మిగుల అవసరం. ఉద్యోగ—వ్యాపారములలో ఏమరుపాటు తగదు. ఇతరుల నమ్మి మీ బాధ్యతలను మరువరాదు. నౌకరులవల్ల కొన్ని చిక్కులు వస్తవి. కుటుంబ విషయాలలో సామాన్య ఇబ్బందులున్నా విధోవిధంగా తల పెట్టిన శుభ సంతోషకార్యాలు నెరవేరుతవి. ప్రయాణాలలో జాగ్రత అవసరం. మీ అజాగ్రత వలన విలువగల వస్తువులను పారవిడచే అవకాశం కలదు. శాకపోకలతో అదనపు ఖర్చులు అధిక మవుతవి.

వృషభం

(కృత్తి 2,3,4 పా., రోహి, మృగ 1,2పా.)

ఇంతకుముందుకన్నా మీ ఆరోగ్యము బావుంటుంది. ధనలాభమున కుపకరించు పనులు శ్రమ లేకుండగనే కలిసివస్తాయి. పెద్దలతో స్నేహము, సామాజికంగా గౌరవము లభిస్తుంది. మీ విద్యా వ్యాసంగములు ప్రోత్సాహకరంగా ముందుకుసాగుతవి. ఎదురుచూస్తున్న ఆదాయము చేతికంది ఆందోళన తొలగుతుంది. నూతన వస్త్రాలంకార భూషణములు ప్రాప్తిస్తాయి. కుటుంబములో సామాన్య ఇబ్బందులు కనిపిస్తున్నా తలపెట్టిన శుభసంతోష కార్యాలు నెరవేరుతవి. ఉద్యోగములలో చెప్పుకోతగ్గ మార్పు కనుపించదు. విద్యయే వృత్తిగా గలవారికి కాలం కొంత అనుకూలిస్తుంది. నొప్పుడుడుకులు కనుపిస్తున్నా మొత్తముమీద వ్యాపారము లాభదాయకంగానే సాగిపోతుంది.

మిథునం

(మృగ 3, 4 పా., ఆరు, పున 1,2,3 పా.)

ఈ సమయంలో అనవసరముగు ప్రస్తావనలతో, వాదనలలో మీ ఉద్దేశాన్ని తప్పుగాపట్టే వారు కొందరు తటస్థపడుతారు. ఆగ్రహావేశములకు లోబడి శ్రేయస్సుకు భంగకరమైన వివాదములను కొనితెచ్చుకోవద్దు. సాధ్యమైనంతవరకు కార్యభారం తగ్గించుకొని ఆరోగ్యం శ్రద్ధగా కాపాడుకొనుట ముఖ్యం. లాభదాయకమగు ప్రయాణములు, కుటుంబ విషయాలలో సౌఖ్యము. శుభకార్య నిర్వహణ, వివాహితులకు సంతానము, ఉన్నత రాజకీయపదవి మొదలగు కొన్ని శుభ ఫలితములు జరుగుతవి. ఆస్తికి సంబంధించిన పనులు అనుకూలంగా నెరవేరుతవి. ఆదాయము చేతికి అంది అందకముందే ఖర్చులు సిద్ధంగా కాచి ఉంటాయి. ఉద్యోగములలో అనుకూలత అభివృద్ధి కనుపిస్తుంది. నౌకరులవలన కొత్త చిక్కులు రాగలవు. వ్యాపారములో మీ శ్రమకు తగిన ఫలితం లభిస్తుంది. ఇతరులను నమ్మి డబ్బు చేతికిచ్చే సమయంకాదు.

కర్కాటకం

(పున 4 పా., పుష్య, ఆశ్రే.)

అన్నివిధాలా జాగ్రత చూపవలసిన సమయం. మీ మాటలలో మీ పనులలో తప్పులు వెదుకుటకు ప్రయత్నించేవారుంటారు. ఆస్తి, హక్కు, అధికారముల గూర్చి పోటీవారితో విరోధములకు సిద్ధపడవలసివస్తుంది. సమర్థులగు మిత్రుల తోడ్పాటుతో ఎక్కడికక్కడే అట్టివి పెత్తుల పొగకుండా చేసుకుంటారు. మీ జాగ్రత్తవలన రాబోవు వ్యవహారిక ఇబ్బందులను ముందుగా తొలగించుకో కలుగుతారు. కార్యభారం అధికమగుట వలన దేహసౌఖ్యము లోపిస్తుంది. ఆదాయం చేతికంది అవసరములు తీరుతవి. కుటుంబములో శుభసంతోషకార్యాలు నెరవేరుతవి. బంధుమిత్రుల రాకపోకలతో ఖర్చులు పెరుగుతవి. మధ్యమధ్య అనేక వొడుదుడుకులు సంభవిస్తున్నా నిర్వహించి మీ ఉద్యోగ వ్యాపారములలో మీ కర్తవ్యాన్ని జయప్రదంగా నిర్వహిస్తారు.

సింహం

(మఖ, పుబ్బ, ఉత్తర 1 పా.)

మీకు గ్రహబలం బావుంది. మీ ఆలోచనలకు అనుకూలంగా అవకాశములు అందివస్తుంటాయి. బంధుమిత్రుల పనులలో భారం పైవేసుకొని కార్యం సాధించకలుగుతారు. ఆధ్యాత్మిక విషయా సక్తి అధికమవుతుంది. మీ విజ్ఞానాత్మకమగు కృషి కార్యరంగంలో స్ఫుటపడుచు సామాజికంగా గౌరవం చేకూరుస్తుంది. పదవిలో పాల్గొని సన్మానాలను అందుకుంటారు. వృత్తి, వ్యాపారాలలో ప్రోత్సాహకరమైన సమయం. మీ శ్రమకు తగిన ఫలితం లభిస్తుంది. నిరుద్యోగ సమస్యలు తొలగుతవి. ఎదురుచూస్తున్న ఆదాయం చేతికంది అభివృద్ధి కార్యకలాపాలు ముందుకుసాగుతవి. బంధువులనుండి శుభవార్తలందుతవి. శుభసంతోష కార్యాలతో కుటుంబ జీవితం సుఖప్రదంగా సాగిపోతుంది.

కన్య

(ఉత్త 2,3,4 పా., హస్త, చిత్త 1,2 పా.)

గొప్పవారితో స్నేహం, సమాజంలో గౌరవం లభిస్తుంది. కాని, వ్యవహారిక, రాజకీయరంగాలలో తరచుగా ఏదో నొక సందర్భములో సామాన్య పేచీలు, పట్టుదలలవా రావటం సహజంగా ఉంటుంది. బంధుమిత్రులనుండి అనుకూలవార్తలు అందుతవి. ఆస్తికి, డబ్బుకు సంబంధించిన వ్యవహారములలో తలిగిన చిక్కులను ఒక పరిష్కార మార్గానికి తీసుకురాకలుగుతారు. కొంతఅభివృద్ధికర మార్గములలో మీ వ్యాపారం ముందుకు సాగుతుంది. ఉద్యోగములలో చెప్పుకోదగ్గ మార్పు కనుపించదు. ఎంత శ్రమపడినా అధికారులను మెప్పించడం కష్టం. ఎదురుచూస్తున్న ఆదాయం చేతికందుతుంది. కుటుంబంలో శుభసంతోష కార్యాలు నెరవేరుతవి. పిల్లలకు స్వల్ప అనారోగ్యం సూచించి వెంటనే నెమ్మదిస్తుంది.

తుల

(చిత్త 3,4 పా., స్వాతి, విశా 1,2,3 పా.)

బాహ్య విషయాలలో మర్యాద, మన్ననలు బావుంటాయి. అధికారవర్గంలో మీమాటకు గౌరవం లభిస్తుంది. ఈ సమయంలో ఏపని జరిగినా ముందుముందు మీ అనుకూలతకు మార్గం అవుతుంది. సాహితీహారాలలో కృషి చేయువారికి సమర్థతకు తగిన అవకాశములు లభిస్తాయి. ఉద్యోగములలో హోదా, అధికారములు పెరిగే సమయం. ప్రయత్నించండి. ఫలితం దక్కుతుంది. వ్యాపారములో మీ ధైర్యసాహసాలు కొంతవరకు అనుకూలిస్తాయి. వాయిదా వ్యాపారములు ప్రమాదం ఏసికిరావు. ఆర్థికస్థితి కొంత మెరుగ్గా ఉంటుంది. విలువగల వస్తువులు కొంటారు. కుటుంబములో శుభములుగూర్చి ఖర్చులు పెరుగుతవి. శుభ పుణ్యకార్యాలు నెరవేరుతవి.

వృశ్చికం

(విశా 4 పా., అనూరాధ, జ్యేష్ఠ.)

మంచిమాటలతో మిమ్ము వశపరచుకొని మీ డబ్బుతో తమ కార్యాలను గట్టెక్కించుకొనుటకు కొందరు యత్నిస్తుంటారు. మోమోటము లకు సాధ్యమైనంత దూరంలో ఉండటంమంచిది. కార్యభారం తగ్గించుకొని ఆరోగ్యం శ్రద్ధగా చూచుకొనుచుండాలి. పిల్లల ఆరోగ్యం అంత బావుండదు. శుభసంతోష కార్యాలు జరుగుతవి. భవిజవ్యాపార పారిశ్రామికులకు కాలం అనుకూలంగా కలిసివస్తుంది. నూతన నిర్మాణాది శుభ కార్యాలోచనలు సుముఖంగా సాగుతవి. ఆర్థికంగా నిర్వహణాటలు జేసుకోవలసిన తొందరలు అధికమవుతవి. దైవికంగా తుదిక్షణంలో ద్రవ్యము సమకూరి సమస్యాంతి లభిస్తుంది. ఉద్యోగ, వ్యాపారములలో ఇంతకుముందు కనుపిస్తున్న భయాందోళనలు తొలగి అన్నివిధాలా స్వస్థత చిక్కుతుంది.

ధనుస్సు

(మూల, పూషా., ఉషా 1 పా.)

విశ్వాసంలేని మనుష్యులతో వ్యవహరించవలసి వస్తుంది. ఇంతకుముందు మీ సహాయాన్ని పొందినవారే పరోక్షంగా మీ మార్గానికి అవరోధములు కల్పిస్తుంటారు. ఎన్ని అంతరాయములు ఎదురవుతున్నా విగ్రహించి ముందుకుపోకలుగుతారు. విధిలేక ఒప్పుకున్న పనులలో మీ బాధ్యతను సక్రమంగా నిర్వహించి వలుగురిలో మీ గౌరవం నిలబెట్టుకుంటారు. వ్యవహారరంగంలో మీ మాటకు విలువలభిస్తుంది. అనారోగ్యములతో అదనపు ఖర్చులతో కుటుంబ విషయాలు మీ శక్తిని పరీక్షిస్తుంటాయి. ఎదురుచూస్తున్న ఆదాయం చేతికంది అవసరములు తీరుతవి. ఏదో విధంగా తలపెట్టిన దైవకార్యాలు నెరవేరుతవి. ఉద్యోగ—వ్యాపారములలో అదృష్ట మావవలగుపిస్తాయి. మీ ఆలోచనలకు తగిన అవకాశములు లభిస్తాయి. ప్రయాణములవలన కార్యసిద్ధి, ధనలాభము కనుపిస్తుంది.

మకరం

(ఉషా 2,3,4 పా., శ్రవ, ధని 1,2 పా.)

మీ ఓర్పుకు, పరిశ్రమకు తగిన ఫలితం పొందకలుగుతారు. గొప్పవారి ప్రోత్సాహ సహకారములు లభిస్తవి. సాహిత్య పరిశ్రమలలో గౌరవంతోబాటు ఆదాయమును కలిసివస్తుంది. లాభదాయకమగు ప్రయాణాలు సాగుతవి. వృత్తి వ్యాపారాలలో అభివృద్ధి కనుపిస్తుంది. ఉద్యోగములలో మీ సమర్థత కార్యరంగంలో స్ఫుటపడుచు అధికారుల ఆదరాభిమానాలకు పాత్రులవుతారు. ఆర్థికస్థితి ఇంతకుముందుకన్నా మెరుగ్గా ఉంటుంది. సౌకర్యములగూర్చి విలువగల వస్తువులు కొంటారు. కుటుంబంలో శుభసంతోషకార్యాలు నెరవేరుతవి. పశ్చిమదిక ప్రయాణములవలన కార్యసిద్ధి యును, శుభవార్తలు అందుటయును సంభవిస్తుంది.

కుంభం

(ధని 3, 4 పా., శత, పూభా 1,2,3 పా.)

మిత్రులపై ఆధారపడి భంగపడుటకన్న ప్రతి పని స్వయంగా సమర్థించుకోవడం మంచిది. డబ్బుతో సమర్థించుకోవలసిన అవసరములన్నీ ఒకేసారి విద్యుం వచ్చి మీ శక్తిని పరీక్షిస్తుంటాయి. అప్పటప్పు సమయానికి చేతికంది అవసరములు తీరుచుంటవి. అధికార వర్గంలో మీ మాటకు విలువ లభిస్తుంది. నూతన వ్యాపారములలో ప్రభుత్వ అనుమతులు లభిస్తాయి. సాహిత్య పరిశ్రమకు ప్రోత్సాహం లభిస్తుంది. ఆస్తికి సంబంధించిన వ్యవహారములలో కొంత ప్రతికూలతను ఎదుర్కొని జయం సాధిస్తారు. ప్రయాణాలలో, వాహనములు, యంత్రములు ఉపయోగించుటలో జాగ్రతచూపవలసిన సమయం. బంధుమిత్రులతో డబ్బుగూర్చి వాదనలొస్తాయి. కుటుంబములో శుభసంతోషకార్యాలుజరుగుతవి.

మీనం

(పూభా 4 పా., ఉభా, రేవతి.)

శుభసూచన లగుపిస్తుంటాయి. పడిన శ్రమ ఫలించి, జరుగవలసిన కార్యక్రమాలకు మార్గం లభిస్తుంది. మీ శ్రేయోభివృద్ధికి అన్నివిధాలా తోడ్పడి ముందుకు నడుపించగల స్నేహం సహాయం లభిస్తవి. నూతన వ్యక్తులలో అనుకూలంగా వర్తక ఒడంబడికలు కుదురుతవి. ప్రస్తుతం పెట్టుబడుల రూపంలో విస్తారంగా ధనవ్యయమవుచున్నా అందుకులగిన ప్రయోజనం కనుపిస్తుంది. ఉద్యోగములలో అనుకూలత, అధికారుల ఆదరణ లభిస్తుంది. తరుచు గొప్పవారితో సమావేశాలు సంభవిస్తుంటాయి. కుటుంబములో శుభములు కూడివచ్చి సుఖసంతోషాలు లభిస్తాయి.

★ జీవనగీత ★

కాళోజీకారుణ్యా ఉపనిషత్తు

ఖలీల్ జిబ్రాన్ రచించిన దిప్రాఫెట్ అన్న గ్రంథాన్ని శ్రీ కాళోజీ నారాయణరావు 'జీవన గీత' అనే కావ్యంగా తెలుగులో మలచారు. ఖలీల్ జిబ్రాన్ మహాకవి, తాత్వికుడు, ప్రపంచ ప్రఖ్యాతి గన్న చిత్రకారుడు.

జీవన గీత అశేష మానవ కోటికీ అమరులుగా మార్చగల కవితామృతం.

ఎంతో సంక్షేమమేంరకు లక్ష్యంగా రచనా వ్యాసంగాన్ని కొనసాగించిన బహుకొద్ది మంది తెలుగు కవులలో శ్రీ కాళోజీ నారాయణరావు ఒకరు. గాంధేయ తత్వాన్ని, భారతీయవ్యక్తిత్వాన్ని ఆకళింపు చేసుకుని విశ్వమానవ శ్రేయస్సునే ఆకాంక్షించిన కావ్యతపస్వి కాళోజీ. భారతస్వాతంత్ర్యోద్యమంలో పాల్గొనడమే కాక, ఆ తర్వాత జరిగిన తెలంగాణా విముక్తి ఉద్యమంలో సహితమూ కవిగా ఆయన నిర్వహించిన పాత్ర విహంగారు. దేశంమొత్తంమీద విశేషించి, తెలంగాణాలోనూ గత ముప్పది ఏండ్లుగా సాగిన ప్రజాఉద్యమాలన్నిటిలోనూ ఆయన ప్రాతినిధ్యంవున్నది. ఆయా సందర్భాలలో ప్రజలబాధలనూ, గాథలనూ ఆయన ఎలుగెత్తిచాటారు. జాతి మతాం ప్రసక్తి లేకుండా అశేష మానవకోటి ఆక్రందనలకూ ఆయనహృదయం స్పందించి, జాలువారినంత స్వభావసుందరంగా వుంటుంది, ఆయన కవితాప్రవంతి. కాళోజీ కారుణ్యమూర్తి, ఎక్కడ ఎవరికి ఏ అన్యాయం జరిగినా ఆయన సహించి ఊరుకోలేడు. కవిగా గొంతెత్తి తనఅసమ్మతిని ప్రకటిస్తాడు. దుష్కృత్యాన్ని బహిష్కరిస్తాడు. దుర్మార్గాన్ని దూషిస్తాడు. క్రౌర్యాన్నిఖండిస్తాడు. ప్రేమనీ, స్నేహాన్నీ, సహనాన్నీ, త్యాగాన్నీ ఆరాధిస్తాడు. స్థూలంగా ఈ లక్షణాలే ఆయన కవితత్వంలో ప్రతి బింబిస్తాయి. 'కలముపోటు వేల్పోటుపకున్న కాళోజీకాయమే వాలింక' అని ప్రజలలో చైతన్యాన్ని కలిగించిన కావ్య రచన చేసేకన్న మరణించడమే మేలని, అనునిత్యమూ ప్రజలను ఉత్తమలక్ష్యాలవైపు అభిముఖమొనరించే రచనలనే చేస్తూ కవిగా జీవిస్తున్నాడు. నమ్మిన ఆశయాన్ని అక్షరాలా ఆచరిస్తున్నాడు. అట్టి ఆయన అద్భుతలేఖినినుండి అనంతమైన కావ్య వృష్టి కురిసింది.

ఇప్పుడాయన ఖలీల్‌జిబ్రాన్ కారుణ్యోపనిషత్తును మథించి, 'జీవన గీత' అనే నవనీతాన్ని, నవగీతాన్ని అందజేస్తున్నారు. ఖలీల్ జిబ్రాన్ ఆంధ్రులకు క్రొత్తవాడైతే కావచ్చును కాని, ఆయన కావ్యాలు యీ వరకే హిందీలో, మరాఠీలో, ఇంగ్లీషులో అనేకభాషలలోనికి అనువదించబడి ఆయా భాషలవారిని రంజింపజేస్తూనే వున్నాయి.

ఖలీల్ జిబ్రాన్ మహాకవి, తాత్వికుడు, ప్రపంచ ఖ్యాతి గన్న చిత్రకారుడు. శిల్పకారునిగా విశ్వవ్యాప్తమైన ఖ్యాతిగల అగస్టరోడిన్ జిబ్రాన్ చిత్రరచనను విలియమ్‌బ్లేక్‌తో పోల్చాడు. ప్రపంచమంతటా జిబ్రాన్ ఇరువదవశతాబ్దపువిలియమ్ బ్లేక్‌గా గుర్తింప బడినాడు.

జిబ్రాన్ జన్మస్థానము లెబనాన్. బసారాలో జన్మించాడు. 1883 లో ఆతడు జన్మించిన నాటికి లెబనాన్ సిరియాలో ఒకభాగము. 1948 లో స్వతంత్రదేశంగా ఏర్పడింది.

జిబ్రాన్‌మాతృభాష అరబ్బీ. తల్లిదండ్రులు క్రైస్తవమతానికి సంబంధించినవారు. జిబ్రాన్ రచనా వ్యాసంగమంతా అరబ్బీతోనే సాగినా, ఆతడు దాదాపు తొమ్మిది పుస్తకాలు తానే యింగ్లీషులో వ్రాసికొన్నాడు. అక్కినవ రచనలన్నీ 1931 తర్వాత ఇంగ్లీషులోనికి తర్జుమా చేయబడినవి.

స్పిరిట్స్ రెబిలియస్, ది మేడ్ మెన్, ది ఎర్త్ గాడ్స్, ది వాండరర్, ది ప్రాఫెట్, ది గార్డెన్ ఆఫ్ ది ప్రాఫెట్, ది బ్రోకెన్ వింగ్, జీసస్ ది సన్ ఆఫ్ మేన్, ది ఫోర్‌రన్నర్, టియర్స్ అండ్ లాఫ్టర్, సేండ్ అండ్ ఫోమ్, ది సీక్రెట్స్ ఆఫ్ హార్ట్ మొదలైన అనేక గ్రంథాలను ఖలీల్ జిబ్రాన్ వ్రాశాడు. 1931 లో న్యూయార్కులో ఆతడు పరమపదించాడు. 1948 లో లెబనాన్ స్వతంత్రరాజ్యంగా వెలసినతరువాత న్యూయార్కులోని ఆతనిసమాధి పెకలించబడి లెబనాన్‌కు మార్చబడింది. ప్రస్తుతం లెబనాన్‌లో ఆతనిసమాధి ఒక యాత్రాస్థలం.

లెబనాన్‌లోని బసారా అనే గ్రామంలో అల్ హిక్‌మత్ పాఠశాలలో చదువుముగించుకొని శాశ్వతంగా మాతృదేశాన్నివదలి వెళ్ళిపోయాడు జిబ్రాన్. ఫ్రాన్స్ చేరుకుని అక్కడ అయిదారేళ్ళ పాటు చిత్రకళని అభ్యసించాడు. ఆ తర్వాత జీవితాంతంవరకూ అమెరికాలోనే ఉండిపోయాడు.

ది ప్రాఫెట్ అనే గ్రంథాన్ని జిబ్రాన్ తన బాల్యములోనే వ్రాసెండవచ్చుననే అరబ్బీలో రచించాడని ఒక ప్రతీతి వుంది. ఈ గ్రంథాన్ని 1920 సంవత్సరంలో జిబ్రాన్ స్వయంగా ఇంగ్లీషులోనికి తర్జుమా చేశాడు. కాని 1923 దాని అది ప్రకటింపబడలేదు.

ది ప్రాఫెట్ అన్న యీ గ్రంథాన్నే కాళోజీ 'జీవన గీత'గా తెలుగులోనికి అనువదించారు. జీవనగీత రచనలోనూ, నిర్వహణలోనూ కూడా మన ఉపనిషత్తులను పోలివుంటుంది. ప్రాపంచిక ధర్మాలనునిర్వహించిన మహర్షుల ఉపనిషద్వాక్యాల సరళినే 'జీవనగీత'కూడా గానం చేస్తుంది. విశేషించి 'జీవనగీత'లో కారుణ్యమే మూర్తీభవించి వున్న కారణాన్నిబట్టి, 'జీవనగీతను' కారుణ్యోపనిషత్తుగా భావించవచ్చు.

ఈ 'జీవనగీత' సఖ్యము, ప్రేమ, వైవాహిక బంధనము, పిల్లలు, దానము, కాయకష్టము, సంతోషము—దుఃఖము, క్రయము — విక్రయము, నేరము—శిక్ష, శాసనము, స్వాతంత్ర్యము, వివేకము, విద్యా బోధనము, మైత్రి వంటి అనేకప్రాపంచికవిషయాలను నిర్వచించి వ్యాఖ్యానిస్తుంది. అన్నిటా కారుణ్యమే, పరస్పరానురాగమే, సహనమే, త్యాగిలమే నిండి తొణికిసలాడుతుంది.

ఇందులో అల్ ముస్తఫ ప్రవక్త. అర్ఫలీజ పట్టణమే విశాలమైన యీ ప్రపంచానికంతకూ ప్రతిబింబం. అందా ప్రవక్త పరిపూర్ణమైన జీవితాన్ని గడిపి బ్రహ్మత్వాన్ని పొందబోతాడు. అయితే బ్రహ్మైక్యతాసిద్ధికి అనజీవితమే, అర్ఫలీజ పట్టణవాతావరణమే, అక్కడివారి సాహచర్యమే—ప్రధానమైన కారణ మని అల్‌ముస్తఫ విశ్వాసం. అందుకనే ఆయనఅర్ఫలీజ పట్టణాన్ని వదలిపెట్టివెళ్ళటానికి విపరీతంగా బాధపడతాడు.

చిరకాలం వసించిన ప్రపంచాన్ని వదలివెళ్ళడం ఎంతటి జ్ఞానికైనా విచారకరమే కదా! బాధపడని, బరువుకాని హృదయంతో యీ ప్రమాణానికి దూరంకావడం అల్‌ముస్తఫకి సాధ్యంకాని విషయం. ఏదో దేహంనుండి వస్త్రాన్ని తీసి పారవేయడంవంటిది కాదు. తనుపత్యాన్ని తనే వొలుచుకుంటున్నా ఉన్నమాట. కేవలం ఒకస్మృతిని మాత్రమే తను వదలివెళ్ళడంలేదు. అప్పటిదాన్ని సేవించిన హృదయాన్నే ఒక్కడ వదలి వెడుతున్నాడు. వెళ్ళడం తప్పనిసరి కనుక వెడుతున్నాడు. తుదిసారిగా వీడి వెడలిపోతున్న ఈ గాలిని ఒక్కసారి హాయిగాపీల్చుకోవాలి. ఒక్కకంట పడని యీ పరిసరాలని మనసారా ఒక్కసారి చూచుకోవాలి. అక్కడితో యీ బ్రదుకు వాగు, యీ జీవనదము ఒకే ఒక్కమెరిక తిరుగుతుంది. అప్పుడు—ఆ క్షణంలో—అనంతమైన బిందు వొకటి అనంతమైన సాగరంలో కలిసిపోతుంది.

కళ్ళ తెరిచే ఈ వీడ్కోలుసమయంలో ఏ ఒకటీ వదులుకోలేకపోతోంది మనస్సు—ఇక్కడిదంతా తనవెంట తీసుకు వెళ్ల గలిగితే ఎంత బాగుండును. కని, పెంచిన భూమిమీది మమకారం అతన్ని పట్టుకొని వ్రేళ్లాడుతూనే వుంది. అయితేమాత్రం ఈ కోరిక ఎలా నెరవేరుతుంది?

నాలుక, పెదవులు, శ్వాస మొదలైన అనేక ఉపాంగాలు మాట అనే పక్షికి రెక్కలిచ్చి అంతరిక్షంలోకి వదిలిపెడతాయి. ఆ మాట—ఆ నాలుకనీ, ఆ పెదవులనీ అన్నిటినీ వదలి అనంతమైన ఆకాశంలో కలిసిపోయి బ్రహ్మత్వాన్ని పొందుతుంది. అలాగే తనూ తనను కని, పెంచిన ప్రపంచాన్ని తనతో తీసుకుపోవడం సాధ్యం కాదు. అల్‌ముస్తఫ యీ వ్యాఖ్యానంలోనే జీవన్మరణాలమధ్య రహస్యం సుబోధకమైనట్టుగా వుంటుంది.

ఇది ఎంత విజమైనా ఈ వీడ్కోలు మాత్రం దుర్భరమే! వీడ్కోలువాక్యాలు పలికే యీ తరుణమే శాశ్వతమైన కలయికకు కారణమవుతోంది. ఏమంటే సరిగ్గా యీ తరుణమే, తనకు ప్రపంచంపైగల నిజమైన ప్రేమనీ అనురాగాన్ని ద్యోతకంచేస్తోంది. కనుక...

"విడిపోయేడి పాడు గడియ
దాపురించినపుడుగాని,
ప్రేమకు సైతము తెలియదు
ప్రేమలోని లోతు పాతు"

విజానికి యీ అస్తమయమే వాస్తవంగా ఉదయంలా కనిపిస్తోంది. ఈ సాయంసంధ్యయే ప్రాతఃసంధ్యలా తోస్తోంది. వయోవృద్ధులైన పౌరులూ, పుర ప్రముఖులూ, పెద్దలూ అందరూ గుంపులుగుంపులుగా అల్‌ముస్తఫ కడకు నడచివస్తున్నారు.

"హద్దులేని మా మమతలు
అంతులేని మా ప్రేమలు
యున్నినాళ్ళు మూగనోము
పట్టి యుండె కానవడక"....

అని వారి ప్రేమనీ, బిడారాన్నీ ప్రకటిస్తున్నారు. వారి మనసులు అనే పావురాలు అల్‌ముస్తఫ కట్టెదురుగా వాపురుమని రోదిస్తున్నాయి.

"మా అందరి మధ్య నీవు
గడిపినట్టి వాసరాల
వాస్తవాల నిప్పుడిపుడె
స్మృతి జేయుకు .....

అని వారు అల్‌ముస్తఫని ప్రాధేయ పడుతున్నారు.

అల్‌మిత్ర, సన్యాసిని. అర్ఫలీజ పట్టణంలో కాలుపెట్టిన తొలిరోజునే ఆమె అల్‌ముస్తఫయెడల శ్రద్ధా భక్తులను ప్రకటించింది. అల్‌ముస్తఫ ప్రవక్త అని ఆమె ఆనాడే గుర్తించింది. ఆమె అంటుంది:

"మా ప్రేమ నిన్ను బధించదు
మా అక్కర ని న్నాపదు.
పొమ్ము, లేదు అటంకము
కాని, కలదు ఒక యాచన
శాశ్వత తత్వము సత్యము
నిత్యము సాక్షాత్కారము
కలిగినవాడవు కావున
కాంచిన సత్యమును మాత్ర
మిపుడు మాకు ఇచ్చి పొమ్ము.
మేము దానిని భద్రపరచి
వారసత్వ పెన్నిధిగా
మాపిల్లల కర్పింతుము
మాపిల్లలు తమపిల్లల
కిచ్చెద రది భద్రపరచి
ఈ తీరుగ శాశ్వతము
నీ తత్త్వము మా మధ్యన......"

అల్‌ముస్తఫ హృదయం అనందంతో ఉప్పొంగి లాడింది. సగము చాలు దుప్పి నాగిట వదలి వచ్చినవానికి తన ఉపదేశం సస్యాన్ని పండించి చేతిలో పెట్టలేదు. కాని ఆ కృషిపై గాడమైన విశ్వాస్పష్టి, ఫలితంయెడల ఆశాభావాన్ని మాత్రం హామీ చేస్తుంది. ఆదే ఈ కావ్యంలో అల్‌ముస్తఫ చేస్తాడు. ఆతనిహృదయం ఇప్పుడు ఫలభారంతో వంగిన వృక్షంలా వుంది. విరాట్పురుషుని హస్త సరస్పర్శతో నాదామృతవాహినియగు వీణయగా స్పందిస్తోంది. విశ్వము యీ వికొలవులు ఊరువుతో గానామృతవాహినియగు వేణువులా నిశ్వసిస్తోంది. ఆ వీణానాదమే, ఆ వేణుగానమే కావ్యమంతా నిండి లోకాన్ని పునీతం చేస్తుంది. అందులో ప్రేమ జాలువారుతుంది. భక్తి తొణికిసలాడుతుంది. ధర్మార్థ ధ్వనిస్తుంది. కరుణ ప్రవహిస్తుంది. ఆనందం వెల్లివిరుస్తుంది. సౌఖ్యం గుబాళిస్తుంది. విజ్ఞాన చంద్రికలను వెదజల్లుతుంది. అనంతమానవప్రకృతి, ఈ కావ్యతీర్థముతో, ఈ పవిత్రగంగాజలంతో మునుకలిడి దైవాంశసంభూతమై ప్రకాశిస్తుంది.

కష్టాలతో కావేషాలతో, కార్పణ్యాలతో కలగిపోయే మానవలోకంలో కారుణ్యాన్ని ప్రవహింపచేస్తుంది జీవనగీత! ఒక్కమాటలో—కాళోజీ కమనీయ స్వప్నాలకు ఖలీల్‌జిబ్రాన్ రూపకల్పన చేశాడు. కాళోజీ కల ఫలించింది. జీవన గీత అవతరించింది. సకలమానవలోకానికి సామరస్యమే సాధన మవుతుంది. సహజీవం వెల్లివిరుస్తుంది.

లోకాః సమస్తాః సుఖినో భవంతు!

రచన:

శశాంక

చదరంగం

నిమ్‌జోవిచ్ రక్షణ

నిమ్‌జోవిచ్ రక్షణలో తెల్లబలము సామిష్‌దాటికి ప్రయత్నించవచ్చు. ఇందు. . .

1. బ—మ 4 — గు—రా 3
2. బ—మ 4 — బ—రా 3
3. గు—మ 3 — శ—గు 5
4. బ—మ 3

నాల్గవ ఎత్తువద్ద బ—మ 3 తో ప్రారంభించు క్రమములనే సామిష్ పద్ధతి అందురు. ఈ ఎత్తును ఎదిరించుటకు నల్ల బలము సిద్ధపడి ఉండవలె. లేనిచో అసలు ఈ రక్షణ పద్ధతి అవలంబించడం ప్రమాదము కాగలదు.

. . . . 4. శ×గుషా

5. బ×శ

ఇప్పటనుంచి నల్లబలము తన క్రమము మార్చవచ్చు.

మొదటి క్రమం:

. . . . . .	5. బ—శ 4
6. బ—రా 3	గు—శ 3
7. శ—మ 3	బ—రా 4
8. గు—రా 2	బ—మ 3
9. 0—0	మ—రా 2
10. బ—రా 4!	

ఇప్పుడు బంటు చంపుడు ఇచ్చి తెల్లబలము దాడికి ప్రయత్నించెను కాని. నల్లబలము ఆ బంటును పుచ్చుకోక

. . . . . .	10. గు—మ 2
11. బ—శ 4	బ—ముగు 3
12. గు—రాగు 3	బ—రాగు 3
13. బబ×రాబ	మబ×బ
14. బ—మ 5	గు—మవి 4
15. ఏ—ఏ 2	గు—గు 2
16. ఏ(2)—రాశ 2	గు—మ 3
17. శ—ఏ 6	రా—మ 1

ఈ పద్ధతిలో ఆట రసవత్తరంగా సాగును.

రెండవ పద్ధతి

(మొదటి 4 ఎత్తులు పై చెప్పబడినవే).

5. బ×శ	0—0
6. బ—రాశ 3	గు—ఏ 4
7. గు—ఏ 3	బ—రాశ 4
8. బ—రా 4	

తెల్లబలము ఈ ఎత్తువేయకుండ ఉండాలని నల్లబలము ప్రయత్నించింది కాని లాభం లేకపోయింది. ఇప్పటనుంచి నల్లబలము జాగ్రత్తగా ఆడాలి.

. . . . . .	8. బ×బ
9. శ—గు 5	మ—రా 1
10. బ×బ	బ—రా 4

ఈ క్రమంలోకూడా ఆట పట్టుగా సాగుతుంది.

మూడవ పద్ధతి

5. బ×శ	బ—ముగు 3
6. బ—శ 3	శ—ఏ 3
7. బ—రా 4	

ఈ పద్ధతిలో నల్లబలము తెల్లమంత్రి శకటు బంటును చంపప్రయత్నించెను. తెల్లబలము నల్లరాజుమీదకు దాడిచేయును. ఈ పద్ధతిలో ఆట నిదానంగా సాగుతుంది.

గేము నెంబరు : 51

1. బ—మ 4	గు—రాశ 3
2. బ—మశ 4	బ—రా 3
3. గు—మశ 3	శ—గు 5
4. బ—మవి 3	శ×గుషా
5. బ×శ	బ—శ 4
6. బ—రా 3	గు—శ 3
7. శ—మ 3	బ—ముగు 3
8. గు—రా 2	0—0
9. బ—రా 4	గు—రా 1 (అ)
10. 0—0	బ—మ 3
11. బ—రా 5 (ఆ)	మబ×బ
12. బ×రాబ	శ—గు 2 (ఇ)
13. శ—శ 4	బ—శ 4
14. బ×బ (దారిలో చంపుడు)	బ—రా 4 (ఉ)
15. బ×బ !	ఏ×శ
16. గు×వి	బ×గు
17. శ×బషా (క)	రా×శ
18. మ—ఏ 5 షా	రా×బ
19. మవి—మ 1	మ—శ 3 (గ)
20. ఏ—మ 7 షా	రా—శ 1
21. ఏ×శ	గు—మ 1 (చ)
22. ఏ—మ 7	గు—రాశ 2
23. మ—మ 5	ఏ—గు 1
24. ఏ—రా 1	బ—శ 6
25. ఏ—రా 3 (ట)	నల్లబలము ఓటమి అంగీకరించెను.

నోట్సు :

(అ) పై చెప్పబడిన క్రమాలలో ఏ ఒక్కదాన్ని అవలంబించలేదు. అంతా కలగల్పు.

(ఆ) ఈ ఎత్తు దాడికి ప్రాతిపదిక.

(ఇ) గు×బ అయిన 13. శ×బ షా మంత్రి పోతుంది.

(ఉ) ఈ ఎత్తువల్ల వచ్చిన పరిణామం వూహించటం కష్టం... ఆట పూర్తయిన తర్వాత ఈ ఎత్తు తొందరపాటని చెప్పడం సులభం.

(క) ఇప్పటనుంచి తెల్లబలము దాడిచేసిన విధానం చెప్పుకోతగ్గది.

(గ) ఏ—రా 2 అయిన 20. రా—రా 1, మ—శ 2, 21. మ—గు 4 షా తర్వాత ఏ—మ 7 వల్ల ఆట పోవును.

(చ) ఇప్పట 21. . . ఏ—మ 1 వల్లకూడా లాభం లేదు. అప్పుడు 22. ఏ—రా 1, గు—రా4, 23. బ—ఏరా4, గు—రాశ 2, 24. ఏ×ఏబ తర్వాత క్రమంగా నల్లబలముఆట పోతుంది.

(ట) ఏ—శ 3 వల్ల ఆటపోతుంది. ఈ ఆటలోని దాడిక్రమం చిరస్మరణీయం.

కల్లాలు

(7 వ పేజీ తరువాయి)

యీ మమ్మువికైనా కన్పింపదు. కేవల మస్వర—తాల—రాగ—లయ ప్రాధాన్యతనహించి ప్రజారంజకతను చూరగొనడానికి జోళించినవ కులానికి ఖండ—ద్విస్త్ర—త్రిస్త్ర—చతురశ్రగతులలో సాగిన కవితా ప్రవంతి అంతరంగా హేమాత్యదదరీకుకిలా జలజలాప్రవహింపుచట్టనే బోలెడు.

ఒక పండుబారిన ముసలి ముత్తైదువ గర్భాదానమందిరంలోనికి పెళ్లికూతురును పంపుతూ—

"పిడుకొండలాసడుమా ఎందాని బావుంది
జావికి గిలకైనా లేదూ ఆ
మాయాకి సెద్దైనా లేదూ!
—రంగో! శ్రీరంగో

కల్కురాలి జావి రొట్టెలాటి ఒండు
కల్పాలేని యార్తి కనరాక దీయాలి
—రంగో! శ్రీరంగో

ఉప్పులాటి నీరు తిప్పలాటి తేటు
గుప్పున్న త్రాగ లో కప్పులా గాండ్రడంద్రూ
—రంగో! శ్రీరంగో"

అన్న పదాన్ని తీర్ఘంగా పరామర్శించి చూస్తే అందలి భావన కేవలం మర్మభాగానికి సంబంధించిన అనాళ్య శృంగారచేష్టయునియే ద్యోతకమవుతుంది. గర్భాదానమందిరంలో వరుడు అలిగినట్లైన ఆడువారందరూ—

"కసలాకు కసలాకు ఓ పెళ్లి కొడుకా
కన్నెైన యున్నదీ ఓ పెళ్లి కొడుకా
కన్నైన పెట్టవోయి ఓ పెళ్లి కొడుకా
కరుణించి యేలుకో ఓ పెళ్లి కొడుకా
గొనగాకు గొనగాకు ఓ పెళ్లి కొడుకా
గొబ్బెమ్మ యున్నదీ ఓ పెళ్లి కొడుకా
గుబ్బలానంటాక ఓ పెళ్లి కొడుకా
అత్తరూ పన్నీరు ఓ పెళ్లి కొడుకా
దుత్తలతో రుద్దేము ఓ పెళ్లి కొడుకా
పంతంబు పట్టాకు ఓ పెళ్లి కొడుకా
పట్టెమంచమిత్తూ ఓ పెళ్లి కొడుకా
చిత్తగించవాకు ఓ పెళ్లి కొడుకా
పొతి కొరవొలిత్తు ఓ పెళ్లి కొడుకా"

అంటూ అలక తీర్చుతారు. ఒక వేళ వరునికి ఒప్పందం కుదిరితే సరి. పెసరి యుయితే—

"దున్నపోతూ ముక్కు
బూడ మూతి పళ్ళు
మాలాకాకి రంగు
కొంగకాళ్ళ కోతి
సొంగు గారే మూతి
ముప్పరాతి మూపు
తిప్పలాతి బొమ్మ
అటి దేక అటలు
గూబలేని చెవులు
నక్కజిత్తులవారి
టక్కు టిక్కుల టాతి
సైగలేని నోసలు
పాకులేని పంత
కోథలేని సాదు
మబము లేని బ్రతుకు
సౌలేకను రాము రామూ! శ్రీరాము సే
వేసేకనూ రాము ఓ రామా"

అని అవహేళన చేస్తాడు. అదెబ్బతో కన్నెమూతి ముడుచుకొని మూడుబావులనీరు ముప్పొద్దూ త్రాగవలసిందే. పెళ్ళైన పదునైదవ నాటికి వరుని గదిలోనికి పంపుతూ—

"దొంపిరి కొండకేమ
దొంతవండ్ల రెండుగొప్ప
వంత్తవంట థక్కు లేవరురా!
ఓ రంజకాడా!
కంట పేకముండు తోకురా!
దొడగిరి పొదలలోన
దనం మతుకం మొలిగాగి
జాడనంత అమ్మ దోతిరా! ఓ కంబకాడా!
కాపులైన కొనగర్రైరిరా!

చంద్రగిరి కోటలోన చారుబగడా చెక్కమొక్క
ఇంద్రుడైనై లేచి యుండెరా ఓ రంజకాడా!
చంద్రుడైనై లేచి మండెరా!"

అంటూ సిగ్గు సింగారం లేని ఆడువారు వచ్చిగా పాడుతారు. అందుకు నమ్మతవడని మునిమెత్తని హృదయంగలవాడైనచో—

"సంద్రమందు దావ నోగె
పక్కనైన పిన్నివాద
చుక్కనైన చిక్కబట్టరా — ఓ రంజకాడ!
మావులకైతె సెదరపీకురా!
పొరాగునాలి ఊరుమానె
మూరుకొంటె మానుకోకు
లంగరైన లాగియెత్తరా — ఓ రంజకాడ!
లావ దాటి ముందు కోవరా
మేపుతోడ ఆగవద్దు
చంద్రవంక సిగకేమయ్ — ఓ రంజకాడ!
పోని పాలు పల్లగామురా!"

అంటూవారింక ఎన్నిట్టుగో అలుసుకుండిస్తారు. దానితో యీచిక్కులన్నీ తప్పించుకోలేని అంబెదర్కై 'అనకున్నై ఎగతాలిపాలై' తికమకపడుతాడు. పడకటింటికి సాలలో పనుకులంతా జేరి

"కల్లాము పాదాన కదిరి మువ్వి
అల్లాము బిల్లాము అరటి అవ్వుల్లు
అరటి మొగ్గేసి అందాన బెట్టేము
—కల్లాము
మరువాల దవనాల మల్లెలు మాపేసి
కురులా కొమ్మా కొప్పు కొంతికిని కుట్టేవ్వా
—కల్లాము"

అని కాళ్లాగ్రేళ్లాందీ మిత్రత్వాన్ని భంగపడి బ్రతిమాలుకొంటారు. వా రంగీకరించినచో—

"పావానివారికి బ్రతుకే లేదు
కోడూరు కొమ్మన్న కొడుకుల్ల నీడు
తొండూరు తిమ్మన్న కోడళ్ల నీడు
మెండూరు మారన్న కండ్లైన వీడు".

అన్న ఆ ఆందోళన లేవదీస్తారు. ఆ భయాని కైనా ఆ అబలలు అలిసి అప్పాకరమై అలోకిక శృంగారమయమై అభూత బూతుకల్పనలను తప్పక పాడవలసిందే. ఏదెట్లైనా ఈలాటి వాటిని ఓపికతో గాలించి సేకరింపవలసి తెలుగులకు కొంతైనా శ్రేయస్కరం.

(పాడినవారు:—తోట నాగమునెమ్మ. పోలూరు. —పి. ఆర్. శాస్త్రి (14—8—1958) వారికి నిష్పాక్షికతజ్ఞతలు)



స్వీకారం

విశ్వకవి : రచన వేల్చ సాంబశివరావు, హింది పండితుడు, శ్రీ బండ్ల బాపయ్య హిందూ హైస్కూల్ సెకండరీస్కూలు, పేటపాలెం. 0—50 న. పై.

కావ్యసుశీలనము : రచన ఏం. కులశేఖరరావు, పి. యశోదారెడ్డి, వెల నాలుగు రూపాయలు, ప్రతులకు వేంకటరమణ పబ్లికేషన్స్, సుల్తాన్‌బజారు, హైదరాబాదు.

రవీంద్రుని సాహిత్యం—1—జరి : తెలుగు రచన ఎస్. ఆర్. కె. శర్మ కూచిపూడి, తెనాలి తాలూకా, వెల రు. 1—00.

మహాప్రస్థానము(అధ్యాయిక)ఎరిప్రపుణము, ప్రథమభాగము—రచన పర్వా వెంకటకృష్ణయ్య, వెల, రెండు రూపాయలు, ప్రతులకు రచయిత, చిలకలపూడిపోస్టు, మచిలీపట్నము.

పోతనామాత్యుడు : రచన కంచర్ల పాండురంగశర్మ, తెలుగుపండిట్ బాధరన్ హైస్కూలు తర్లుపాడు, వెల మేలుప్రతి 0—75, సాదా ప్రతి 0—50.

శ్రీ శనివారపు సుబ్బారావు జీవితము—ప్రశంసలు వ్యాససంపుటి—(స్మారక సంచిక), సంపాదకులు, శ్రీ చర్ల గణపతిశాస్త్రి, శ్రీ తల్లాప్రగడ నరసింహశర్మ, ప్రకాశకుడు : మేడిచర్ల గోపాలకృష్ణమూర్తి, కృష్ణాయపాలెం.

శారదావ్యాసమాల, రచయితలు : వాసా కృష్ణమూర్తి, వాసా సుబ్రహ్మణ్యశాస్త్రి, మూల్యము రు. 1—50 న. పై., ప్రకాశకులు : శ్రీనివాస పబ్లిషింగ్‌హౌస్, రాజమండ్రి.

పేదపిల్ల : రచయిత : మల్లాది, వెల రు. 1—75, ప్రతులకు మల్లాది సూర్యనారాయణ, పాములపర్రు పోస్టు, వయా ఉండి, భీమవరం తాలూకా.

కథలు—గేయాలు : రచన : పురాణపండ కామేశ్వరరావు, వెల : 1—25, ప్రతులకు : పురాణపండ 'ప్రతి', రాజమండ్రి, విక్రమ హాలు, తూ. గో. జిల్లా.

కురుక్షేత్రం : రచన : పద్మశ్రీ, వెల 3—00, ప్రతులకు, ప్రగతి ప్రచురణ, 6—3—628—1—13, రవీంద్రనగర్, ఖైరతాబాద్, హైదరాబాద్—4.

ఉజ్జయిని పతనం : తెలుగు 'విజయ', మూల్యము 3 రూపాయలు, ప్రతులకు. జాగృతి ప్రచురణ, బకింగ్‌హాంపేట, విజయవాడ—2.

ఆరుసారా కథలు : రచన, రావకొండ విశ్వనాథశాస్త్రి, వెల రు. 1—00, ప్రతులకు : విశాలాంధ్ర ప్రచురణాలయం, విజయవాడ—4.

జాడిపాటలు : రచన—పైడిపాటి సుబ్బరామశాస్త్రి, మూల్యం రు. 3—00, ప్రతులకు : భారతీనికేతన్, విజయవాడ—4.

ఆధునిక సంగీతము—(మొదటిభాగము). గీత రచన : మంచాల జగన్నాథరావు, సంపాదకుడు, "పురుష", మూల్యము రు. 3—75 న. పై., ప్రతులకు : మేనేజరు, కాంతిలతా పబ్లికేషన్స్, 6—2—962 ఖైరతాబాద్, హైదరాబాద్.

శ్రీరామాంజనేయ యుద్ధం (హనుమంద్రామ సంగ్రామము) రచన : గూనాపు పెంటారావు, ఏలేశ్వరం, తూ. గో. జిల్లా, వెల 1—50.

మహామంత్రి (చారిత్రిక నాటకము), రచన : 'ఆరాల', వెల 1—25, ప్రతులకు దీపికా ప్రింటర్సు, గుంటూరు—2.

శ్రీరామ స్తోత్రావళి : సంపాదకులు : పురాణపండ రామమూర్తి, వెల 31 న. పై., ప్రతులకు : కార్యదర్శి, ఆధ్యాత్మ ప్రచారక సంఘం, రాజమండ్రి.

మల్లికార్జున ప్రార్థనావళి : రచయిత : తోట పల్లి కృష్ణమూర్తి, మునికొండ, మహబూబునగరంజిల్లా, వెల . 80 న. పై.

శ్రీ గోపాలకృష్ణప్రశంస (పద్యకావ్యము) కృతికర్త : శ్రీ ఓంకారము గురవరాజకవి, కంథం, మూల్యము : యాభై నయాపైసలు.

శ్రీ వెంకటేశకరకము(మధురాక్కర), ప్రణేత : పసల సూర్యప్రకాశరావు, ఏనుగుమహల్, కొత్తపేట తాలూకా, తూర్పు గోదావరిజిల్లా. వెల : 0—50,

భారత చిత్రశాల : రచయిత : డా. యస్. యోహాను, ఆయుర్వేద బిరక్, కొత్తగూడెం, వెల : 0—2—0.

కవితా పబ్లికేషన్సు, విజయవాడ—2, వారి పుస్తకములు :

నవయుగ నిర్మాత కందుకూరి వీరేశలింగం, రచన : పరకాల పట్టాభిరామారావు, వెల : రు. 1—00, 'శ్రీవాత్సవ' గారి రచనలు : అయిలు, వెల : 0—50, 2. అసూః వెల, రు. 0—50, ఉప్పు : వెల — రు. 0—50, ఇనుము—ఉక్కు : మూల్యము — 0—50, పూలు : వెల — రు. 0—75.

గృహజ్యోతి : ఆంధ్ర క్రైస్తవ సచిత్ర మాసపత్రిక జులై 1962 సంచిక, ప్రధాన సంపాదకుడు : రెవ. వి. పి. వాసిలామణి, సంపాదకుడు : జి. యు. జేకబ్, కార్యాలయము : 3—6—27—5 బషీర్‌బాగ్, హైదరాబాద్—1. వెల : 35 నయాపైసలు.

శ్రీ నాజర్ సన్మానోత్సవ సంచిక—జులై 1962, సంపాదకుడు : పురాణం వెంకటసుబ్బారావు,

'ఉష్పవ' అభినందన ప్రతిభ (సన్మానసంచిక) శ్రీ ఉన్నవతీ అభినందన సమితి, మద్రాసు.

భూమి-దాని పుట్టుక

విజ్ఞానశాస్త్ర పరిశోధనాలయంలో—ఇటీవల సోవియెట్ శాస్త్రజ్ఞులు భూగ్రహోత్పత్తి వివిధంగా జరిగిఉంటుందో ఆ ప్రక్రియలను ప్రతిబింబించి ప్రదర్శించారు.

జూన్ 30 వ జరిగిన సోవియెట్ దేశవిజ్ఞాన శాస్త్రపరిషత్తు సాధారణ సమావేశ సందర్భంగా ఈ ప్రదర్శన ఏర్పాటు చెయ్యబడ్డది. భూ రసాయన శాస్త్రం, రసాయనిక విశ్లేషణశాస్త్రం, విద్యాసంస్థ దర్శకుడు ఎకడమీషియన్ అలెగ్జాండర్ వినాగ్రదోవ్ ప్రదర్శిత ప్రయోగికాంశాలను విశదీకరించారు.

రసాయనిక పదార్థ రచనలో—భూమి, దాని నిర్మాణమూ అంతరిక్షంలోనుంచి పడుతూవుండే శిలలవంటి ఉల్కలను పోలివున్నది. ఈ ఉల్కల రూపనిర్మాణం—సూర్యగ్రహ నిర్మాణాన్ని పోలివుంటున్నది. భూమి, సూర్యుడు, ఉల్కలూ ఒకే విధమైనవి. ఒకే విధంగా పుట్టారు. సోవియెట్ విజ్ఞానశాస్త్రజ్ఞుడు ఆటో స్కిమ్‌దిత్ మొట్టమొదట భూమి చల్లటిరాళ్ళు ఒకదానితో ఒకటి అంటుకొని శిలామయంగా ఉండేదని, గురుత్వాకర్షణశక్తి ఎక్కువైనకొద్దీ ఆ రాళ్ళు, వివిధాణువులు ఏకంచెయ్యబడి ఒకే పిండాకృతిని ధరించినదని వివరించారు.

ఉరేనియమ్ ఐసోటోపులు, థోరియమ్ మొదలైన మూలద్రవ్యాలు, రేడియో యాక్టివ్ పదార్థాలు ఈ భూ నిర్మాణంలో కలిసి, ఆ శిలలు పాడి పాడిగా రాళిటప్పుడు తీవ్రమైన ఉష్ణతరంగాలు ఉద్భూతమైనవని, దానితో ఈ రాళ్ళన్నీ కరిగాయని, ఆ ప్రవాహపు తాకిడి వాటితో స్థానపరివర్తన కూడా వచ్చినదని చెప్పుకొన వీలవుతున్నది.

భూమి యీవత్తు తుపరిణామానికిలోనైంది. ఇంజినీరింగ్‌లో ఈవిధంగా 'కరిగిన' పదార్థం ఒక విభాగమునుంచి, మరొక కొనకు ప్రవహించటాన్ని — జోన్ మెల్టింగ్ అంటారు.

భూరసాయన శాస్త్రం, రసాయనిక విశ్లేషణ శాస్త్ర విద్యాసంస్థ కార్యకర్తలు శిలా సంబంధమైన ఒక ఉల్కను ఈ ప్రయోగంలో ద్రవీకరింప జేశారు. ఆ కరిగిన పదార్థం ఉల్కా చక్కలనుంచి ప్రవహించినపుడు దానిలో అనేక పరిణామాలు వచ్చాయి. 'కాండ్రూల్స్' లేక వునీకరించిన సిలికేట్ బిందువులు ఉల్కాపడేటప్పుడు — అంటే ఉల్కాపాత సమయంలో ఉద్భూతమై మట్టి అదృశ్యమైంది.

గ్యాసులతో కూడిన వాయు సంబంధమైన, విద్యుదీకృత శకలాలు ఉల్కలోని శిలా అంతాలనుంచి ప్రభవించాయి. భూమి పుట్టేటప్పుడు కూడా ఇటువంటిపరిణామమేవచ్చి, వాయువూ, నీరూ దానిని చుట్టుకొని, క్రమేణ ఉండవచ్చు. ఆవిధంగాపూర్వవాయు, జలమండలాలురూపొందివుండవచ్చు. ఆవిధ్యాస్ఫియర్, హైడ్రోస్ఫియర్. ఆ తరువాత ఈ ద్రవపదార్థంలో —ప్రయోగ సమయంలో—కాచ విద్యుత్ సంబంధమైన—గాజు పొరవంటి ఒక పదార్థం—శిలాకృతి ధరించింది. ఇటువంటివి భూ ఉపరితలాన కూడా కనుపిస్తూనే ఉన్నాయి. సులభంగా కరిగే డ్యునైట్, ఒక పొరవంటి పాలాశాయనము భూ పట్టకం పిందకూడా కనుపిస్తుంది. ఈ డ్యునైట్ పదార్థము దిగువన ఉల్కల వచనలోని మూలపదార్థం ఉన్నది. ప్రయోగం పరిపూర్తి అయ్యేటప్పటికి—భూమిపుట్టు పూర్వరూపం రూపొందుంచిది—భూగర్భ శాస్త్రజ్ఞులకు సుపరిచితమైనది — ఇక్కడ ఉత్పన్నమైనది.

భూమివివాద ప్రాణికోటి అంటూ ఆడుగు పెట్టకపూర్వం—జీవావతరణానికిపూర్వం—భూమి ఎటువంటి పరిణామాలకు లోనై ఉంటుందో శాస్త్రజ్ఞులు ఈ ప్రయోగంద్వారా ప్రత్యక్షంగా చూచారు. (నోవాస్తి వార్తాసంస్థ)

రష్యన్ సినీరంగంలో నూతన పరిణామాలు

ఇటీవల సంవత్సరాలలో సోవియట్ చలన చిత్రాలలో వస్తువులోనూ, శైలిలోనూ, ప్రజానాట్యక ధోరణిలోనూ పుష్పంత వైవిధ్యం గతంలో ఎన్నడూలేదని సినిమా దర్శకుడు గ్రిగోరి చుక్‌రాయ్ ఇవాళ "ప్రావ్దా" పత్రికలో వ్రాశారు. "నలభై ఒకటి", "ఒకసైనికుని గాథ", "నిర్మలాకాశం" చిత్రాలకు దర్శకుడైన చుక్‌రాయ్ సోవియట్ చలనచిత్ర కళా సమస్యల గురించి యీ వ్యాసంలో చర్చించారు. గత కొద్దిసంవత్సరాలలో నిర్మించబడిన చిత్రాలను గురించి చెబుతూ ఆయన, తప్పులేత్తి చూపడం ఉపదేశాలు చెయ్యడం, ప్రచార ధోరణి, కొన్ని "ఫార్ములా"లను అనుసరించడం — యిలాంటి వాటిలో లేవని నొక్కిచెప్పారు. తత్ఫలితంగా అవి దేశంలోనూ, విదేశాలలోనూ లక్షోపలక్షల సినిమా ప్రేక్షకులపై మాసే ప్రభావం బాహ్యమైనది గాక, హృదయాన్ని తాకి ప్రాహాజనితమైన ప్రయోజనం కాక వాస్తవమైన ప్రయోజనం కలిగిస్తుంది.

"మన విజయాలవల్ల మన మిత్రులే కాకుండా, మన శత్రువులు కూడా మహత్తర సోవియట్ చలన చిత్రకళ పునరుజ్జీవనం గురించి, మన చిత్రాలలో మానవత, నైతిక నైర్మల్యం గురించీ, మన కళాకారుల ప్రతిభావిశేషాల గురించీ వ్రాయవలసి వస్తున్నది. సోవియట్ చలనచిత్ర కళావిజయాలు మనదేశపు రాజకీయ, సాంస్కృతిక జీవితంలో వచ్చిన మహత్తర ఎరిణామాలకు ప్రబల నిదర్శనంగా వున్నాయి", అని వ్రాశారాయన. ఆయనింకా యిలా ఉద్ఘాటించారు:

"పార్టీ 20వ మహాసభ తరవాత సోవియట్ సినిమా రంగంలో వచ్చిన మహత్తరమైన మార్పులనునిరక్షక్యస్వభావులు మాత్రమే గుర్తించలేరు. వ్యక్తి ఆరాధనా తత్వాన్ని బట్టబయలు చేయడం, దేశ రాజకీయ జీవితంలోనే కాక సోవియట్ కళారంగంలో కూడా ఒక మైలు రాయి.

మీకు కావలసిన అన్నిరకముల
• ఆల్మిక దుస్తులకు (బనియన్లు
• కాటన్ వెస్టులకు
• పుల్ ఓవర్లకు
• స్లిప్ ఓవర్లకు
ఎలిగెంట్ ప్రాడక్ట్సు
తిరుప్పూర్
వారిని అడగండి.
ఇవి నమ్మకమైన ఫ్రేలిరకం సరుకులు.

ప్రకటన

JHUNJHUN

క్రిమిసంహార కౌషధాలు, తెగుళ్లనివారణ మందులు ఉత్పత్తిచేయటానికి ఆధునిక పరికరాలు, యంత్రాలు భారత దేశంలోకల్లా భారీ ఎత్తున నెలకొల్పి, ఉత్పత్తిని ప్రారంభించి నామని తెలియజేయటానికి సంతసిస్తున్నాము.

డి.డి.టి., బి.హెచ్.సి. లిండేన్, ఎండ్రిన్, హెప్టాక్లోర్, క్లోర్డేన్, మలాతియన్ వగైరా ప్రాతిపదికపై తయారుచేసినటువంటివి ఉపయోగానికి అనువైన పొడి రూపంలోనూ, తడిపి వాడటానికి వీలైన పొడిరూపంలోనూ, నీళ్ళలో బాగా కలిపి వాడటానికి వీలుగానూ, కణములు కణములుగానూ తయారైన సరుకు సరఫరాకు సిద్ధంగా ఉన్నది.

ప్రాతినిధ్యం లేనిచోట్ల ఏజెంట్లు కావాలి

జియో ఇండస్ట్రీస్ అండ్ ఇన్‌సెక్టిసైడ్స్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్

308/9, లింగిచెట్టి స్ట్రీట్, మద్రాసు — 1.

ఫోన్‌లు: ఆఫీసు: 24573 ఫ్యాక్టరీ: 51275

గ్రామ్స్: JHUNJHUN

రాష్ట్రంలో రాజకీయ హత్యలను వారించాలి

శాంతి భద్రతలకై పార్టీలకు శ్రీ సంజీవరెడ్డి హితవు

ఆంధ్రప్రభ ప్రతినిధి

హైదరాబాదు, ఆగస్టు 4—

రాష్ట్రంలో అక్కడక్కడ ఏర్పడుతున్న రాజకీయ విభేదాలు హత్యలకు దారి తీస్తున్నవనీ, ఇటువంటి చర్యలను అరికట్టి శాంతి భద్రతలు నెలకొల్పే కార్యక్రమంలో అన్ని రాజకీయ పక్షాలు ప్రభుత్వంతో సహకరించాలనీ ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి శాసనసభలో ఒక విజ్ఞప్తి చేశారు.

శ్రీ జె. వెంగళరావు (కాం) ప్రతిపాదించిన ఒక స్వల్పవ్యవధి తీర్మానానికి సమాధానం చెబుతూ ముఖ్యమంత్రి ఈ క్రింది విధంగా అన్నారు:— వరంగల్లు జిల్లాలో శాంతిభద్రతలు ఏమంత సంతృప్తికరంగా లేవు. గత జూన్ మాసంలో ఒక కాంగ్రెసు కార్యకర్త హత్య కావటానికి రాజకీయ కలతలే ప్రధాన కారణం. ఈ హత్య సంభవించిన తర్వాత అసలు రాజకీయం ఆర్ధ్రమైనది. ప్రతి గ్రామంలోనుపోలీసు స్టేషన్‌లు ఏర్పాటు చేయటం వీలుకాదు.

ఖమ్మం జిల్లాలో కాంగ్రెసు కార్యకర్త హత్య కావటానికి కమ్యూనిస్టులే ప్రథమ కారకులని శ్రీ జె. వెంగళరావు (కాం) అన్నారు.

ఖమ్మం హత్యా నేరానికి సంబంధించిన ముద్దాయిలందరూ అజ్ఞాతంలో వున్నందున ఎవరినిగానీ అరెస్టు చేయుటానికి వీలులేకపోయిందనీ, ఈ జిల్లాలో గత జూలై మాసంలో 7 హత్యలు సంభవించినవనీ, పోలీసు ఉద్యోగులు అప్పుడప్పుడు గ్రామాలకు వెళ్లి పరిస్థితులు విషమించకుండా చూడాలని ఆదేశించామని ముఖ్యమంత్రి అన్నారు.

ములుగు తాలూకాలో హరిజనులు, యాదవుల మధ్య గృహాలు కట్టుకోవటంలో తగాదాలు సంభవించాయనీ, ఈ పరిస్థితులను పోలీసులు అదుపులో పెట్టగలిగారనీ శ్రీ నీలం సంజీవరెడ్డి అన్నారు.

అభివృద్ధికృషిలో సాంకేతిక విద్యా ప్రాధాన్యం

హైదరాబాదు, ఆగస్టు 2—దేశం మొత్తం మీద అభివృద్ధి కార్యక్రమాలు చాల చురుకుగా సాగటానికి సాంకేతిక విద్య హెచ్చుగా అభివృద్ధి చెందాలనీ, సాంకేతిక నిపుణులు లేనిదే అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించటం చాల క్లిష్టతరంగా వుస్తుదనీ ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి అన్నారు.

మల్లంపల్లిలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ సంస్థలో ఏర్పాటైన ఎ. యం. ఐ. ఇ. కోర్సుకు ముఖ్యమంత్రి ప్రారంభోత్సవం చేశారు. వారీ క్రిందివిధంగా అన్నారు: దేశంలో హెచ్చుగా ఇంజనీరింగ్ కళాశాలలను స్థాపించేకన్నా పాలిటెక్నిక్ సంస్థలు ఏర్పాటు చేయటం చాల లాభదాయకంగా కన్పిస్తున్నది. సాంకేతిక విద్యను అభ్యసించటంవల్ల యువకులందరూస్వతంత్రంగా జీవించుకోవటానికి అనుభవాలను గడించగల్గుతున్నారు. హెచ్చుగా సాంకేతిక నిపుణులకు తర్ఫీదు ఇవ్వటానికి రక్షణశాఖవారు సహాయపడుతున్నందుకు కృతజ్ఞత తెలియజేస్తున్నాను. మునుపటివలెకాక ప్రస్తుతం రక్షణ శాఖ తమకు అవసరమైన సరకులన్నింటినీ ఉత్పత్తి చేసుకోవటానికి తీవ్రంగా కృషి చేస్తున్నది.

రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ యం. పి. పాయ్ స్వాగతం చెప్పారు. బ్రిగేడియర్ సేన్‌గుప్త వందన సమర్పణ చేశారు.

పట్టణాల మురుగు పారుదల పథకాలు

శ్రీ స్వర్ణ వేమయ్య (క) అడిగిన ప్రశ్నకు సమాధానం చెబుతూ రాష్ట్ర పట్టణ పాలక శాఖ మంత్రి శ్రీ ఆలపాటి వెంకట్రామయ్య ఈ క్రింది విధంగా సమాధానం చెప్పారు:— హైదరాబాదు, విజయవాడ, ఏలూరు, నెల్లూరు, తెనాలి, గుంటూరు పట్టణాలలోని మురికి నీటి పారుదల పథకాలను రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసింది. కానీ గుంటూరు, నెల్లూరు, తెనాలి పురపాలక సంఘాలకు ధనాభావం హెచ్చుగా వున్నందున ఋణాలు మంజూరు చేయాలని జీవితబీమా సంస్థను కోరటం జరిగింది.

ఖమ్మంజిల్లా బూర్గంపాడు తాలూకాలోని సీసపాక గ్రామంలో సహకార బ్యాంకు కాలనైజేషన్ సంఘాన్ని ఒకదానిని రిజిస్టరు చేశారనీ, ఈ సంఘం 158 ఎకరాల స్థలాన్ని స్వాధీనం చేసుకున్నదనీ మంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి తెలియజేశారు.

తాలూకా కేంద్రాలలోని ఆస్పత్రుల వైద్యులు తమ అవసరాలను బట్టి స్థానికంగా ఔషధాలు కొనుక్కోవటానికి వీలున్నదనీ, ఈ విధంగా తీసుకొనే ఔషధాలకు సంబంధించిన అనుబంధ సరఫరా పథకాలు ప్రభుత్వానికి సమర్పించాలనీ మంత్రి శ్రీ యార్లగడ్డ శివరామ ప్రసాద్ తెలియజేశారు.

అమెరికా గోధుమలలో విషం

వాషింగ్‌టన్ దౌత్య సిబ్బంది సమర్థన

ఢిల్లీ, ఆగస్టు 3—పశ్చిమబెంగాల్‌లోనూ, అస్సాంలోనూ విషం కలిపిన ఆహార పదార్థాల వల్ల మరణాలు సంభవించిన సంఘటనలపై అమెరికా దౌత్య కార్యాలయం ఒక ప్రకటనచేస్తూ అమెరికా ఉద్యోగులు తమ దేశంలో ఆహార పదార్థాలను ఎంత జాగ్రత్తగా ఉంచుకొంటారో విదేశాలకు పంపే ఆహార పదార్థాలను కూడా అంత జాగ్రత్తగానూ ఉంచుతారని పేర్కొన్నారు.

అమెరికా ధర్మ సంస్థలు పంపిన గోధుమలలో ఫాస్ఫేట్ సంబంధమైన క్రిమి సంహార కౌషధాలు కలిసిఉన్నట్లు, అస్సాం పశ్చిమ బెంగాలులలో మరణాలకు ఇదే కారణమన్న వివరాలు పాఠకులకు విదితమే.

ఆహార పదార్థాలను నిలువచేయడానికి అమెరికాలో ఫాస్ఫేట్ సంబంధమైన క్రిమిసంహార కౌషధాలను అసలు ఉపయోగించరని కూడా అమెరికా దౌత్య కార్యాలయం ప్రకటించినది.

చావుకు తెచ్చిన కయ్యం

తిరుపతి, ఆగస్టు 2—గత శనివారం రేణిగుంటలో అంకయ్య, గురవయ్య అనే ఇద్దరి మధ్య ఏదో విషయంపై మాట మాట పెరిగి గురవయ్య తలపై అంకయ్య క్రూరతో కొట్టగా పెద్ద గాయం తగిలినది. గురవయ్యను తిరుపతి ఆస్పత్రికి తీసుకువచ్చారు. కాని మరణించాడు.

పోలీసు సబ్‌ఇన్‌స్పెక్టర్ శ్రీ శ్రీనివాసులు నాయుడు, రేణిగుంట సబ్‌ఇన్‌స్పెక్టర్ శ్రీ రంగరాజు సహాయంతో దర్యాప్తు చేస్తున్నారు. అంకయ్యను పోలీసువారు అరెస్టు చేశారు.

కటాంగాపై ఆర్థిక దిగ్బంధాలు

వివిధ ప్రభుత్వాల సూచనకై యూథాంట్ నిరీక్షణ

సమితి, ఆగస్టు 3— కాంగో సమస్యతో సంబంధీకులైన ప్రభుత్వాలు ఒకటి రెండు రోజులలో తనకు, కటాంగా అధికారులను లోబరుచుకొని రాగల ఆర్థిక దిగ్బంధాల ప్రయోగం విషయంలో సూచనలు చేయగలరని తాను ఎదురు చూస్తున్నట్లు సమితి కార్యదర్శి శ్రీ యూథాంట్ నిన్న విలేఖరుల గోష్ఠిలో తెలిపారు.

ఇటీవల తన పర్యటనలో కాంగో సమస్య పరిష్కారానికై వివిధ ప్రభుత్వాలతో చేసిన సంప్రదింపుల ఫలితంగా ఈ సూచనలకై తాను ఎదురుచూస్తున్నట్లు యూథాంట్ వివరించారు.

కటాంగా ఏర్పాటున శాశ్వతంగా అంతం చేసేందుకు తీసుకోవలసిన చర్యల విషయమై సెప్టెంబరు సమితి సర్వ సభా సమావేశాల్లో చర్చకు రాగలదని యూథాంట్ అన్నారు.

కటాంగా గనుల కంపెనీ, యూనియన్ మినియెర్, తను యీయవలసిన కప్పాలన్నిటినీ కటాంగా రాష్ట్ర అధికారుల కియ్యటం, బెల్జియం ప్రభుత్వం కాంగోకు స్వాతంత్ర్య మిస్తూ చేసిన ఒప్పందాలకు విరుద్ధమని యూథాంట్ వివరించారు. అయితే కాంగో కేంద్ర ప్రభుత్వంతో కటాంగా సమాధానపడి వేర్పాటు అంతంకాగానే ఈ సమస్యలేవీ ఉండబోవని సమితి కార్యదర్శి అన్నారు.

నేటి కాంగో క్లిష్ట పరిస్థితులు ఆర్థిక మూలాలనే, అందుచేత పరిష్కార మార్గం కూడా ఆర్థిక పద్ధతులపైనే ఉండాలనే శ్రీ థాంట్ అన్నారు.

'మళయాళ మనోరమ' పత్రికకు ఆటంకం

కొట్టాయం, ఆగస్టు 3—పట్టణంలో విద్యుచ్ఛక్తి సరఫరా ఆగిపోవడం వల్ల "మళయాళ మనోరమ" దినపత్రిక రెండు రోజులుగా వెలువడటంలేదు. జూలై 31 నుంచీ పట్టణంలో విద్యుచ్ఛక్తి సరఫరా సరిగా లేదు.

సమష్టి విపణిలో బ్రిటన్ చేరిక

ప్రాతిపదిక షరతులపై ఒడంబడికల తయారీ

బ్రస్సెల్సు, ఆగస్టు 3—

యూరప్ సమష్టి విపణి ఆరు దేశాలూ, శనివారంలోగా బ్రిటన్ సమష్టి విపణిలో చేరేందుకు అనువుగా కావలసిన షరతులను నిర్ణయించే నిమిత్తం ప్రాతిపదిక ఒడంబడికలను చాల వాటిని నిన్న తయారు చేసుకోగల్గారు.

నిన్న బ్రిటన్ ప్రిపీసీల్ అధికారి ఎడ్వర్డు హీత్, ఆరుదేశాల మంత్రులతో 5 గంటల సేపు సమాలోచనలు జరిపిన మీదట, బ్రిటన్ సమష్టి విపణిలో చేరే పక్షంలో దానితోపాటు బ్రిటన్‌పై ఆధారపడిఉన్న దేశాలూ, బ్రిటిష్ వలసలూ, మొత్తం మూడొంతుల యింటిని కూడా సమష్టి విపణితో కూడి ఉండేందుకు అంగీకరించారు.

కామన్వెల్తులోని స్వతంత్ర ఆఫ్రికన్ రాజ్యాలకు (ఘనా, నైజీరియా వంటి వానిని) అవి కోరే పక్షంలో సమష్టి విపణితో బాంధవ్యం ఏర్పరిచేందుకు కూడా నిన్నటి సమావేశంలో చాల వరకు అంగీకరించు కున్నారు.

సమష్టి విపణి వ్యవసాయ విధానం సరిదిద్దగల ఆర్థిక నిబంధనలను కూడా సమావేశంలో అంగీకరించారు.

శ్రీ మొరార్జీ సందేశం

మధ్యాహ్నం తిరిగి భారతదేశ, పాకిస్తాన్ వాణిజ్య వ్యవహారాలపై సంప్రదింపులు జరిపే ముందు యూరపియన్ వాణిజ్య వర్గాలకు భారత రాయబారిగా వ్యవహరిస్తున్న శ్రీ బి. కె. లాల్, భారత ఆర్థిక మంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్ సమష్టి విపణి దేశాలకు పంపిన ప్రత్యేక సందేశాన్ని విపణి సభ్యులకు అందజేశారు.

శ్రీ దేశాయ్ యూరపియన్ పర్యటనలో యూరపియన్ మంత్రులతో జరిపిన చర్చలూ సంప్రదింపులకూ, ఇప్పుడు యూరపు రాజ్యాలు ఏడూ, ఇండియా పాకిస్తాన్ సింహళాల విషయాలలో చేసిన సూచనలకూ, ఎట్టి పోలికా లేదని శ్రీ దేశాయ్ సందేశంలో ఉన్నట్లు శ్రీ లాల్ విలేఖరులకు తెలిపారు.

బ్రిటన్ సమష్టి విపణితో చేసుకొనే ఒడంబడికలో భారత, పాకిస్తాన్, సింహళదేశ ప్రయోజనాలు సరిగా రక్షించబడుతాయని తనకు ధైర్యం లేదని శ్రీ లాల్ విలేఖరులకు తన అపనమ్మకం వెలిబుచ్చారు.

చౌకీదార్ల జీతాలతో ఫైర్‌మన్ పరారీ

బరోడా, ఆగస్టు 3—సూనె సహజనాయువు సంఘ హెడ్ ఫైర్‌మన్ సంఘానికి చెందిన ఒక జీపుతోనూ, రూ. 5 వేలు డబ్బుతోనూ పత్తా లేకుండా వెళ్లిపోయినట్లు తెలుస్తున్నది. చౌకీదార్లకు జీతాలు పంచిపెట్టవలసినదిగా ఇతడికి రూ. 5 వేలు యిచ్చారట. పోలీసులు గాలిస్తున్నారు.

Printed and Published by S. V. Swamy B.A., on behalf of Andhra Prabha Limited and Printed at Andhra Prabha Press and published at Chittoor. Editor Neelamraju Venkataseshaiah.

జెనీవాకు త్షోంబే ప్రయాణం

ఎలిజబెత్‌విల్లీ, ఆగస్టు 3—కటాంగా అధ్యక్షుడు మోయిషే త్షోంబే నిన్న ఇచటనుంచి జెనీవాకు విమానంలో వెళ్లారు.

కాంగో సంప్రతింపుల అనంతరం ఎలిజబెత్‌విల్లీ రాగానే తన ఆరోగ్యం తేరుకొనేందుకు చికిత్సకై స్విట్జర్లాండు వెళ్లదలచి కూడా పని తొందరలచే ఇంతవరకూ ఆగిపోవలసి వచ్చినట్లు త్షోంబే విమానాశ్రయంలో విలేఖరులకు తెలిపారు. వారం రోజుల పాటు ఇప్పుడు చికిత్సకై జెనీవాలో ఉంటారట.

ట్రిటాన్ ట్రేడింగ్ కో (ప్రై) లిమిటెడ్, బొంబాయి

మా పెట్రోమాక్సు లైట్లు, స్టౌలు, వాటర్ హీటర్సు, రిలాక్సు పంకాలు, "333" బ్రాండ్ ఇన్సులేషన్ టేపులకు

కృష్ణా, పశ్చిమ గోదావరి, తూర్పు గోదావరి, వైజాగ్, శ్రీకాకుళం జిల్లాలకు

శ్రీ రామకృష్ణ ట్రేడింగ్ కార్పొరేషన్ భీమవరంవారిని మా డిస్ట్రిబ్యూటర్సుగా నియమించినామని ప్రకటించుటకు సంతసించుచున్నాము.

నేడు మా డిస్ట్రిబ్యూటర్సు భీమవరంలో తమ నూతన షో రూం, ఆఫీసు ప్రారంభించిన సందర్భంలో మా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలుపుటకు సంతసించుచున్నాము.

నేడే చూడండి!

మ్యాట్నీతో ప్రారంభం

అందాలరాణి సయిరాబాను నటించిన

బహార్ ఫిలింస్

"షాదీ" (హిందీ)



గుంటూరు - శ్రీలక్ష్మీపిక్చర్ ప్యాలెస్

కాకినాడ - మినర్వా టాకీస్

త్వరలో

విజయవాడ - శ్రీనివాస మహల్

—నవయుగ

పనికి అనువుగా జిండాల్ గొట్టం ఉన్నది



ఉక్కు గొట్టం ఫిట్టింగుల తయారీలో భారతదేశంలోకల్లా జిండాల్ అగ్రేసరమైనది. వాటి అత్యుత్తమ నాణ్యత మూలంగా అవి యిదివరకే ఎగుమతి అయి విదేశీయ మారకం సంపాదిస్తోంది.

భారత ప్రమాణికల నిర్ణయం 1239—1958ని అనుసరించి, నీటికీ, ఆవిరికీ, నూనెకూ, గ్యాసుకూ వాయువుకూ అనుకూలమైన గ్యాలవనైజు చేసిన వల్ల ఉక్కుగొట్టం ఫిట్టింగులు. ¼"(8 మి.మీ) నుంచి 8"(200 మి. మీ) వరకూ అడ్డుకొలత గల గొట్టాలు.

Jindal

జిండాల్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్

రిజిస్టర్డ్ ఆఫీసు:— 2/1, అహమద్ మామూజీ స్ట్రీట్

పి. ఓ. లిల్లూవా (LILLOOAH) హౌరా జిల్లా

నగర ఆఫీసు:—161/1, మహాత్మాగాంధీరోడ్డు, కలకత్తా-7

అభినందనలు

గ్రైమిక్స్ పోటీలో గెలుపొందినవారు

బూట్స్ ప్యూర్ డ్రగ్ కంపెనీ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్‌వారు గ్రైమిక్స్ పోటీలో గెలుపొందిన వారిని అభినందించడానికి సంతసిస్తున్నారు. ఈ పోటీ మహా విజయవంతం కావడానికి తోడ్పడినవారికి ధన్యవాదాలు సమర్పిస్తున్నారు.

మొదటి మూడు బహుమతి దారులు

మొదటి బహుమతి రు. 3,500/—
మిస్. ఆర్. కృష్ణవేణి, 2. రంగారావురోడ్డు బసవన్‌గుడి—బెంగుళూరు—4.

రెండవ బహుమతి రు. 1,000/—
డా: (శ్రీమతి) ఆర్. శోభ 3—ఏ, రిజిస్ట్రార్స్ క్వార్టర్సు వెలింగ్టన్ హాస్పిటల్—న్యూఢిల్లీ.

మూడవ బహుమతి రు. 500/—
శ్రీ సునీల్‌కుమార్ ఎస్. రూప్‌కర్ 484, నారాయణపేట్, గురుప్రసాద్ పూనా—2.

తక్కిన చెరి రు. 100/— 30 కన్సొలేషన్ బహుమతులను పొందిన వారికి తపాలు ద్వారా తెలియపరచడమైనది.

GRYMIX

A QUALITY PRODUCT OF Boots

NATIONAL BG 3696B

ఎందువల్ల బర్క్లీ* సిగిరెట్లు బహు మంచివి?

పరుస క్రమంలో రెండవది



గలగలా జరిగిపోతూవుండే కాగితంమీద క్రమమైన దూరంలో క్రమం తప్పకుండా బర్క్లీ పేరు ముద్రించబడుతూ వుండడం, తరువాత పొగాకు వచ్చి పడి, ఒకవైపు కాగితపు చుట్ట అంటుకొనిపోయి, సిగిరెట్లు తయారు వస్తూవుంటవి. సిగిరెట్లను తయారుచేయడంలో అధునాతన యంత్రాలు, అత్యధునాతన మార్గాలు వినియోగించబడుతూ వున్నందున బర్క్లీ సిగిరెట్లు కమ్మని రుచి, ధారాళంగా పొగ విచ్చేటట్లు తయారు అవుతున్నవి.

కమ్మని రుచి ధారాళమైన పొగ

* ప్రతి బర్క్లీ సిగిరెట్టు పెట్టెమీదవున్న నక్షత్రం మార్కు. ఇది ప్రఖ్యాతమైన దట్లు. డి. & హెచ్. ఓ. విల్స్ నాణ్యత కలిగివున్న వనడానికి గ్యారంటీ.

TBC 19 TE

Regd. No. A-4
ANDHRA PRABHA, CHITTOOR.
సంపుటి : 25 — సంచిక : 215
6 పేజీలు వెల : 7 నయాపైసలు
చిత్తూరు : సోమవారం
6-8-1962

THE LARGEST CIRCULATED TELUGU DAILY ★ ★

ఆంధ్రప్రభ

ఎడిటర్: నీలంరాజు వెంకట శేషయ్య 802488
SIMULTANEOUSLY PUBLISHED FROM CHITTOOR & VIJAYAWADA

దైఖాటాలో పాక్ దురాక్రమణ

కలకత్తా, ఆగస్టు 5—దక్షిణ బెరుబారీ మండలం ప్రక్కనే భారత భూభాగం జల్పాయిగురి జిల్లాలో దైఖాటా ప్రాంతంలో ఒక గ్రామాన్ని పాకిస్తాన్ గత జూలై 8 నుండి ఆక్రమించుకొని ఉన్నట్లు, పశ్చిమ బెంగాలు ముఖ్యమంత్రి శ్రీ పి. సి. సేన్ నిన్న రాష్ట్ర శాసన సభలో తెలిపారు. కేంద్ర ప్రభుత్వానికి ఈ విషయం తెలిపారట.

పార్లమెంటు శాసనసభ సభ్యులు పంచాయతీ సంస్థల్లో ఉండరాదు

అధ్యక్షులకు జీతాలు ఇవ్వరాదని సిఫార్సు

శిశు సంక్షేమానికి ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వాలని హితవు

ఢిల్లీ, ఆగస్టు 5—

పంచాయతీరాజ్య సంస్థలలో పార్లమెంటు సభ్యులకు, శాసన సభ్యులకు పదవులు ఉండరాదనీ ఇందుకు అనువుగా చట్టాలను సవరించాలనీ రాష్ట్ర సమాజాభివృద్ధి శాఖ మంత్రుల సమావేశం నిన్న సిఫార్సు చేసింది.

పంచాయతీ రాజ్యం సాధించిన అభివృద్ధినీ, దాని సమస్యలను సమావేశం సమీక్షించింది.

పంచాయతీ రాజ్య సంస్థలలో పార్లమెంటు సభ్యులు, శాసన సభ్యులు పదవులు చేపట్టకుండా చేయడానికిగాను ప్రస్తుతం అమలులోవున్న చట్టాలను సవరించాలని సమావేశం సూచించింది. గ్రామ పంచాయతీల ద్వారాగానీ, పంచాయతీ సమితుల ద్వారగానీ, శేష వరాసరి ఎన్నికద్వారాగానీ ఎన్నిక అయినప్పటికీ పార్లమెంటు సభ్యులను, శాసన సభ్యులను పంచాయతీ రాజ్య సంస్థల పదవులలో వుండనీయరాదని పంచాయతీరాజ్య సంస్థలలోవారికి ఓటింగు హక్కు కూడా లేకుండా చేయడం మంచిదని సమావేశంలో మంత్రులు అభిప్రాయపడ్డారు.

పంచాయతీ సమితులు, జిల్లా పరిషత్తుల అధ్యక్షులకు ప్రయాణం ఖర్చులు, కరువు భత్యం మొదలయినవి తప్ప జీతం ఏమీ ఇవ్వకూడదని కూడా వారు అభిప్రాయపడ్డారు. ఈ భత్యాలు కాకుండా అదనంగా గౌరవ వేతనం చెల్లిస్తున్న రాష్ట్రాలలో ఈ విషయాన్ని పునరాలోచించాలని సమావేశం సిఫార్సు చేసింది.

శిశు సంక్షేమ ప్రదర్శన పథకాలను గురించి కూడా మంత్రులు చర్చించారు. భారత శిశు సంక్షేమ మండలి అధ్యక్షురాలు శ్రీమతి ఇందిరాగాంధీ చర్చలో పాల్గొన్నారు. శిశు సంక్షేమాభివృద్ధికి ఇంతవరకు క్రమబద్ధమైన కృషి ఏమీ జరుగలేదనీ, దీనికి అన్నిటికంటే ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వాలనీ ఆమె అన్నారు.

గ్రంథాలయాలలో జీతాలులేవు

నెల్లూరుజిల్లాలో స్థితి

గూడూరు, ఆగస్టు 5—నెల్లూరుజిల్లా స్థానిక గ్రంథాలయ వ్యవస్థలో పనిచేసే సిబ్బందికి మూడు నెలలుగా జీతాలు ఇవ్వలేదు. జిల్లాలో ఈ వ్యవస్థక్రింద 20 గ్రంథాలయా లున్నాయి.

స్థానిక సంస్థలు వసూలుచేసే గ్రంథాలయ సుంకమూ, ప్రభుత్వ విరాళం ఈ గ్రంథాలయాల పనులకు ఆధారం. కొన్ని స్థానిక సంస్థలు ఈ సుంకపు ధనాన్ని ఇవ్వలేదట. ప్రభుత్వం ఆదుకోకపోతే, జీతాలూ రావు గ్రంథాలయాలకు ఫర్నిచర్ కూడా అభ్యంకాని స్థితి ఏర్పడవచును.

దారుణనేరాలను మాఫీ చేయరాదు

సంజీవరెడ్డిపై నేరంలో జడ్జి విమర్శ

హైదరాబాదు, ఆగస్టు 5—రాష్ట్ర జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు కార్యదర్శి సిర్పూర్ కాగితాలమిల్లు ఏట్సు మిల్లు కార్మికుల సంఘ అధ్యక్షుడు, సిర్పూర్‌నుంచి కాంగ్రెస్ శాసనసభ్యుడు శ్రీ జి. సంజీవరెడ్డిపైన గల నేరాలను ఉపసంహరించుకొనడానికి ప్రభుత్వ ప్రేరేపణపైన వచ్చిన అభ్యర్థనను ఆదిలాబాదు జిల్లా సెషన్సు జడ్జి తిరస్కరించారు.

ఈ నేరంలో శ్రీ సంజీవరెడ్డితోపాటు మరి 29 మంది ఉన్నారు.

హత్య, దొమ్మి, దహనం, దౌర్జన్యం వగైరా దారుణ నేరాలు చేసినట్లు ఆరోపణలు ఉన్నప్పుడు, న్యాయాన్ని త్యజించి, అరాచకాన్ని ప్రోత్సహించే పద్ధతిలో "పారిశ్రామిక శాంతి" సముపార్జనకు పూనుకోరాదని జడ్జి హెచ్చరించారు. చట్టాలను ఇంత తేలికగా, నిర్లక్ష్యంగా చూడరాదని కూడా అన్నారు.

1959 డిసెంబరు 29 వాడు జరిగిన సంఘటనల దృష్ట్యా సంజీవరెడ్డి ప్రభృతులపై దారుణ నేరాలు చేసినట్లు ఆరోపించడం జరిగింది. ఆదిలాబాదు పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఆరోపణల ఉపసంహరణకై అడగమని ప్రభుత్వం ఆదేశించింది. (మ. వి)

శ్రీ త్యాగి రాజీనామా

ఢిల్లీ, ఆగస్టు 5— కేంద్ర కాంగ్రెసు పార్లమెంటరీ పక్ష సమావేశం నేడు శ్రీ మహవీర్‌త్యాగి రాజీనామాను అంగీకరించి, ముఖ్య సమావేశాలన్నిటికి ఆయనను అతిథిగా ఆహ్వానించుకో తీర్మానించింది.

ప్రధాని నెహ్రూ నేటి సమావేశానికి అధ్యక్షత వహించారు.

సరిహద్దుల రక్షణ—ఆపద్ధర్మంగా యుద్ధం

భారత విధానం స్థూలంగా ఇదేనని శ్రీ మీనన్ ప్రకటన

పూనా, ఆగస్టు 5—

సరిహద్దులను శాయశక్తులా రక్షించుకోడం, చైనాగానీ, పాకిస్తాన్‌గానీ యుద్ధానికి దిగితే బలప్రయోగంతో వారిని ఎదుర్కొనడం భారతదేశపు రక్షణ విధానమని రక్షణమంత్రి శ్రీ కృష్ణమీనన్ నిన్న ఇక్కడ ఒక బహిరంగ సభలో స్పష్టం చేశారు.

దేశ సంప్రదాయాన్ని అనుసరించి భారత చైనా సరిహద్దు వివాదాన్ని శాంతియుతంగా పరిష్కరించుకోవాలనే భారతదేశం శాయశక్తులా ప్రయత్నిస్తున్నదనీ, శాంతికోసమని లొంగిపోవడం మాత్రం జరగదనీ వారు చెప్పారు.

చైనా తన విదేశాంగ విధానంవల్ల, భారతదేశంతో పెట్టుకున్న సరిహద్దు వివాదంవల్ల ఈ వాడు ప్రపంచంలో ఏకాకిగా వుందని శ్రీ మీనన్ చెప్పారు.

పూనా నగర కాంగ్రెసు సంఘం ఆధ్వర్యంలో ఈ బహిరంగ సభ జరిగింది.

"ఐకమత్యం, సుస్థిరత" అనే విధానమే భారతదేశానికి అత్యంత శక్తిమంతమైన ఆయుధమని శ్రీ మీనన్ అన్నారు.

భారతదేశం పూర్వం అనేకసార్లు స్వాతంత్ర్యాన్ని కోల్పోయింది అంటే అందుకు కారణం శత్రువులు బలిష్ఠులు కావడంకాదనీ, దేశంలోని కలహాలు, అనైక్యత కారణమనీ వారు అన్నారు.

విదేశాలలో మన పలుకుబడి దేశంలోని పరిస్థితి మీదనే ఆధారపడి వుంటుందనీ, ప్రజలు దేశ భక్తులు కానిదే, బాధ్యతలను గుర్తించనిదే ఏ దేశమూ ఆత్మరక్షణ చేసుకొనజాలదని కూడా వారు చెప్పారు.

సైనిక బలసంపత్తి, పారిశ్రామిక, ఆర్థిక అభివృద్ధి ఒకదానిపై మరొకటి ఆధారపడి వున్నాయని శ్రీ మీనన్ అన్నారు. రక్షణకోసం ప్రణాళికా విధానాన్ని మార్చుకోవాలని బాధ్యత గల వ్యక్తులే అర్థం లేకుండా సలహా ఇవ్వడం విచారకరమని వారు అన్నారు.

మన రక్షణ బలాన్ని ఉన్న పళంగా పెంచివేయడం సాధ్యంకాదనీ, మన అవసరాలకోసం ఎక్కువగా ఇతరుల మీద ఆధారపడకూడదనీ శాంతి కాలంలో అన్ని రంగాలలో మన శక్తిసామర్థ్యాలను పెంపొందించుకోవడం అత్యవసరమనీ వారు చెప్పారు.

శ్రీ శాస్త్రితో పుదుచ్చేరి పాలకపక్ష సభ్యుల భేటీ

ఢిల్లీ, ఆగస్టు 5— పుదుచ్చేరి పాలక వర్గ సభ్యులు ఆరుగురు నిన్న దేశీయాంగశాఖ మంత్రి శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రిని కలుసుకొని, పుదుచ్చేరి భవిష్యత్తును గురించి చర్చించారు. వారు మొన్న ప్రధాని నెహ్రూను కలుసుకొన్నారు. ప్రజా ప్రతినిధులకు ఎక్కువ అధికారాలు వుండేలాగున పుదుచ్చేరికి తగిన ప్రజాస్వామిక వ్యవస్థను రూపొందించవలసిందని వారు విజ్ఞప్తి చేశారు.

నేపాల్ విమానం దొరకనే లేదు

బంగూసరాయ్‌లో ఎవ్వరికీ తెలియదట!

లక్నో, ఆగస్టు 5—మాయమైపోయిన నేపాల్ విమానంకోసం సాగిస్తున్న అన్వేషణలో కొత్త పరిస్థితి ఎదురైనది. వాన మూలంగా, ఆ విమానం దిగినదని చెప్పున్న బంగూసరాయ్ గ్రామ ప్రాంతాన్ని నిక్కచ్చిగా పసిగట్టటం అసాధ్యమయింది. చివరా ఒక నేపాల్ హెలికాప్టర్ ఆ పూర్ని దిగింది. ఆ పూరి జమిందారు, ఆ ప్రాంతంలో విమానం ఏదీ దిగనేలేదని ఆశ్చర్యం ప్రకటించాడు!

పాకిస్తాన్ పోలీస్ అరెస్టు

కలకత్తా, ఆగస్టు 5— రంగ్‌పూర్ జిల్లా (తూర్పు పాకిస్తాన్)లోని సయ్యద్‌పూర్‌లో రైల్వే పోలీసు దళానికి చెందిన ఒక పాకిస్తానీ పోలీసు కానిస్టేబుల్‌ను మొన్న కూచ్‌బిహార్ జిల్లాలోని హల్దిబారి రైల్వే స్టేషన్‌వద్ద భారతీయ పోలీసులు అరెస్టు చేసినట్లు నిన్న అధికార వార్త చేరింది. ఆ పోలీసు వద్ద ప్రయాణానుమతి పత్రాలు లేనందువ ఆరెస్టు చేశారు.

సమష్టి విపణితో బ్రిటన్ సంప్రదింపులు వాయిదా

కామన్వెల్తు సమావేశంలోగా ఒడంబడికకు యత్నాలు భగ్నం

(బ్రసెల్సు), ఆగస్టు 5—

యూరప్ సమష్టి విపణిలో బ్రిటన్‌ను చేర్చుకొనేందుకు జరుగుతున్న సంప్రదింపులు శరదృతువు వరకు వాయిదా వేశారు. నేటి ఉదయం ఆరు గంటల వరకూ పద్నాలుగున్నర గంటల సేపు జరిగిన చర్చలలో ముఖ్యాంశమైన కామన్వెల్తు వ్యవసాయోత్పత్తుల ఎగుమతుల విషయంలో ఎట్టి ఒడంబడిక కుదరక సమావేశం వాయిదా వేసుకొన్నారు.

లండన్‌లో సెప్టెంబరు 10 వ జరిగే కామన్వెల్తు ప్రధానుల సమావేశంలో ఒడంబడిక స్థూల రూపాన్నైనా చూపించవచ్చునన్న పట్టుదలతో నిన్నంతా అతి దీర్ఘంగా సమావేశమయి ఒడంబడికకై శాయశక్తులా ప్రయత్నించినా ముఖ్యాంశాలలో అంగీకారం కుదరలేదు.

అయితే కామన్వెల్తు దేశాల ఎగుమతుల ఒడంబడికలు కామన్వెల్తుమండి సమష్టి విపణికి మార్పిడి చేసుకొనే మధ్యకాలంలో సమస్యల విషయంలో బ్రిటన్ సమష్టి విపణికి చేరేవక్షంలో వ్యవసాయపు ఎగుమతులు పడిపోకుండా రక్షణ షరతుల విషయంలో అంగీకారాలు కుదిరినట్లు ఫ్రెంచి ప్రతినిధివర్గ నాయకుడు లొకరు అన్నారు.

బెల్జియన్ విదేశాంగమంత్రి శ్రీ హెన్రీ స్పాక్ విలేఖరులతో ప్రసంగిస్తూ, "విజానికి పరిస్థితులు చాల సున్నిత స్థితిలోనే ఉన్నవి కాని ప్రతిష్టంభన ఏదీ ఏర్పడినట్లు నేను భావించను" అన్నారు.

అస్సాంకు పాకిస్తాన్ రైతుల ప్రవాహం

సారవంతమైన భూమికై ఎగబడుతున్నారని భావే వాక్య

వారణాసి, ఆగస్టు 5—ఇరుగు పొరుగు ప్రాంతాలనుండి అస్సాం రాష్ట్రంలోకి పెద్ద పెట్టున కర్షక జనప్రవాహం వచ్చిపడటానికి కారణం, అస్సాంలో వ్యవసాయర్హమై సారవంతమైన భూమి ఎక్కువగా ఉండటమేనని, సర్వోదయ నాయకుడు ఆచార్య వినోబా భావే వ్యాఖ్యానించినట్లు శ్రీ నారాయణ దేశాయ్ వెల్లడించారు.

"ఈ ప్రవాహాన్ని అరికట్టేందుకు ఒక్కటే మార్గ మున్నది. ఏ గ్రామంలో ఉన్న భూమి ఆ గ్రామానికి మొత్తంగా సాముదాయక క్షేత్రంగా హక్కు ఏర్పరిస్తే, అస్సాంలోకి ప్రవేశించాలన్న ఆకర్షణ ఇరుగు పొరుగు రైతులలో నశిస్తుంది" అని శ్రీ భావే సూచించారట.

శ్రీ నారాయణ దేశాయ్ ఆచార్య భావేతో అస్సాం అంతటా పాదయాత్రలో పర్యటించి కాశీ చేరుకున్నారు.

కాందిశీక ప్రవాహాన్ని అరికట్టేందుకు 'గ్రామదాన' ఉద్యమం ఒక్కటే తరుణోపాయ మన్న ఆచార్య భావే సూచనను అస్సాం ప్రభుత్వం పరిశీలిస్తున్నదని శ్రీ నారాయణ దేశాయ్ తెలిపారు.

అనంతపురం, ఆగస్టు 5—క్షామ పరిస్థితుల విచారణకై, ప్రభుత్వం ఏర్పాటుచేసిన కలెక్టర్ల సమావేశం వాయిదా పడింది. కాని అనంతపురం కలెక్టరును మాత్రం హైదరాబాదుకు పిలువ నంపారు.

"అదృష్టమో దురదృష్టమో ఆయనతో నాకు పని పడలేదు"

శ్రీ టి. టి. కృష్ణమాచారి విషయంలో ఆహారమంత్రి శ్రీ పాటిల్ వ్యాఖ్య

ఢిల్లీ, ఆగస్టు 5—

"అదృష్టమో, దురదృష్టమో నాకైతే తెలియదుగాని ఇంతవరకు ఆహారశాఖల సమన్వయ విషయంలో శ్రీ టి. టి. కృష్ణమాచారితో నా కింతవరకూ ఏ విధంగానూ పని కల్గలేదు. అసలు ఇంత వరకూ ఆయనా నేనూ మాట్లాడుకొన్న సందర్భమే లేదు. వారు వేరే శాఖల సమస్యలతో తీరిక లేకుండా ఉన్నారు. ఇక నా విషయమో, అందరికీ భోజనాలు పెట్టి సంతృప్తిపరచి హాయిగా ఉంచటమే" అని కేంద్ర ఆహారమంత్రి శ్రీ పాటిల్, "శాఖలేని మంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి మీ ఆహారశాఖ వ్యవహారాల సమన్వయంలో మీకు తోడ్పడుతున్నారా" అన్న విలేఖరుల ప్రశ్నకు జవాబు చెప్పారు.

చెరకు ధరలతో చక్కెర 'రాబడి'కి లంకె

రైతుకు నష్టదాయకం కాదని ఆహారమంత్రి వెల్లడి

ఢిల్లీ, ఆగస్టు 5—కేంద్ర ఆహార వ్యవసాయ మంత్రి శ్రీ యస్. కె. పాటిల్ నిన్న కాంగ్రెసు పార్లమెంటు సభ్యుల సమావేశంలో "చెరకుగడ ధరలకు చక్కెర ఉత్పత్తి రాబడికి ముడిపెట్టిన ప్రభుత్వ నూతన విధానంవల్ల చెరకుపంట రైతులకు నష్టం వాటిల్లదని వివరించి చెప్పారు.

డిప్యూటీ లీడర్, శ్రీ హరేకృష్ణ మెహతాబ్ అధ్యక్షతన నిన్న జరిగిన సమావేశంలో పార్టీ సభ్యులు రెండు గంటలసేపు ప్రభుత్వ చక్కెర విధానంపై తీవ్రంగా చర్చించారు. పంచదార ప్రభుత్వం రప్పించుకోటంలోనూ, ధరలోనూ ప్రభుత్వం నిర్ణీత ప్రమాణాలు ఏర్పరిచినందున, చెరకుపంట రైతులకు ఎట్టి నష్టమూ వాటిల్లదని ప్రభుత్వం హామీలు ఇయ్యాలని కొందరు సభ్యులు కోరారు. మరికొందరు కొత్త విధానంవల్ల రైతులు తప్పక దెబ్బతిని తీరుతారని వాదించారట.

పంచదార రాబట్టటం కేవలం ఫ్యాక్టరీలకు వదిలేది లేదనీ, చక్కెర పంపిణీ, తగిన అధికార సంఘం ఒకటి ఆ పని చూస్తుందనీ శ్రీ యస్. కె. పాటిల్ చెప్పినట్లు తెలుస్తున్నది. సెంట్రల్ ఎక్సైజ్ గణాంకశాఖ, చక్కెర ఉత్పత్తి, చెరకుపంట వినియోగాలపై కూడా తగిన లెక్కలు తయారు చేయగలదనీ అందు చేత ఫ్యాక్టరీ యజమానులు పంచదార రాబట్టే పద్దులలో తప్పు లెక్కలు చూపే అవకాశం ఉండదని అనుకొంటాననీ శ్రీ పాటిల్ వివరించారట.

"ఏ సందర్భంలోనూ చెరకుపంట రైతుకు, చెరకు గడలకు మణుగుకు రు. 1—50 న. పైసలకు తక్కువ వచ్చే అవకాశంలేదు. ఫ్యాక్టరీ గేటు వద్ద రైతులకు మణుగుకు రు. 1—62 న. పైసలకు తక్కువ లభించిన సందర్భాలలో ప్రభుత్వం ఫ్యాక్టరీనుండి రాబట్టే అదనపు మినహాయింపులనుండి అట్టి తక్కువ పంట చెరకు పొలాల అభివృద్ధికి అదనపు నీటి సౌకర్యాలు, రవాణా రోడ్లు మొదలైనవి ఏర్పాటు చేస్తుంది. గత సంవత్సరం చెరకుగడ మణుగు రు. 1—62 నయాపైసలు అమ్మినచోట్ల ప్రభుత్వం నూటికి పదిపాళ్ళ చొప్పున 'రికవరీ' మొత్తం (తిరిగి రాబట్టే సొమ్ము) నిర్ణయించింది. ఈ సంవత్సరం నూటికి 9.8 పాళ్ళ 'రికవరీ' నిర్ణయించింది. అందువల్ల రైతులు ఫ్యాక్టరీ యజమానుల దయాధర్మ భిక్షాలపై ఆధారపడవలసిన పనిలేదు.

రెండు మూడు సంవత్సరాలలో చక్కెర సమస్యకు శాశ్వత పరిష్కారం లభ్యమయి, చక్కెర పరిశ్రమ సుస్థిరంగా నిలదొక్కుకొని వృద్ధి పొందగలదని ఆశిస్తున్నాను" అని శ్రీ పాటిల్ తెలిపారు.

ఉత్తరప్రదేశ్‌నుండి వచ్చిన పార్లమెంటు సభ్యుల ప్రశ్నలకు, చెరకు పరిశ్రమకు నవంబరు నుండి ఏప్రిల్‌వరకూ రుతువుగా భావిస్తామనీ, ఉత్తరప్రదేశ్‌లో చెరకుపై రికవరీలు విలువ గట్టటంలో ఈ కాలంలో లెక్కలను గణించగలమనీ తెలిపారు.

వ్యవసాయశాఖ మంత్రి శ్రీ రామసుభాగ్ సింగ్ కూడా సమావేశంలో పాల్గొన్నారు. పదిమంది సభ్యులు, చెరకుగడ ధరల నిర్ణయం శాస్త్రీయ పద్ధతిలో జరగాలనీ, పంచదార ప్రజలకు లభించే ధర తగ్గాలనీ వాదించారు.

సభ్యుల సూచనలను వేటినైనా, ప్రభుత్వ విధానం అమలు చేయటంలో మార్పులకు సలహాలు సహా తాము జాగ్రత్తగా పరిశీలించనున్నామని శ్రీ పాటిల్ హామీ ఇచ్చారు.

పాకిస్తాన్ దురాశ

భారతచైనాలు ఘర్షణ పడాలని

ఢిల్లీ, ఆగస్టు 5—భారత చైనాలు ఘర్షణకు దిగటం పాకిస్తాన్ అభిమతమనీ, వారి ప్రచారమంతా ఈ లక్ష్యంతోనే సాగుతున్నదనీ శ్రీ నెహ్రూ పార్లమెంటు కాంగ్రెసుపక్ష సమావేశంలో చెప్పారు. చైనావారు ఇకనుంచి భారత ప్రభుత్వానికి వ్రాసే జాబులను నరాసరి భారత ప్రభుత్వానికి పంపాలనీ, ముందుగానే వాటిని ప్రకటించరాదనీ తాము పెకింగ్‌కు వర్తమానం పంపినట్లు శ్రీ నెహ్రూ చెప్పారు.

లడఖ్‌లో కొందరు ప్రజలకు నివాస వసతులు కల్పించటమే బాగుంటుందని కొందరు సభ్యులు సూచించగా, ఆ ప్రాంతం చాలా ఎత్తున ఉన్నదనీ, నివాసం కష్ట సాధ్యమనీ శ్రీ నెహ్రూ అన్నారట.

లడఖ్ పరిస్థితిపై శ్రీ నెహ్రూ ప్రకటన

లోక్‌సభలో సోమవారంనాడు

ఢిల్లీ, ఆగస్టు 5—లడఖ్ పరిస్థితిపై ప్రధాని నెహ్రూ రేపు (సోమవారం) లోకసభలో ఒక ప్రకటన చేస్తారని తెలుస్తున్నది. ప్రశ్నోత్తరాల కార్యక్రమం పూర్తి కాగానే వారు ఈ ప్రకటన చేస్తారు.

1961 నవంబరునుంచి 1962 జూలై వరకు భారత, చైనా దేశాలమధ్య సరిహద్దు వివాదం విషయమై నడిచిన ఉత్తర ప్రత్యుత్తరాలను గురించి ఒక అధికార వివరణ పత్రాన్ని శ్రీ నెహ్రూ లోకసభకు సమర్పిస్తారు.

ఇటీవల యూరప్‌లో జరిపిన పర్యటనగురించి ఆర్థిక మంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్, దుర్గాపూర్ రైల్వే ప్రమాదాన్ని గురించి సర్దార్ స్వరణ్‌సింగ్ కూడా రేపు లోకసభలో ప్రకటన చేస్తారు.

అంగవికలులకు ఉద్యోగాలు

ఢిల్లీ, ఆగస్టు 5—గుడ్డి, చెవిటి వగైరా అంగవికలులకు తగు ఉద్యోగాలు చూపేటందుకు హైదరాబాదులో ఒక ప్రత్యేక ఉద్యోగ సాధక కార్యాలయాన్ని కేంద్రం మంజూరు చేసింది. ఇటువంటి కార్యాలయాలు ఢిల్లీ, బొంబాయి, మద్రాసులలో ఉన్నాయి. త్వరలో కలకత్తా, బెంగుళూరులలో కూడా నెలకొల్పుతారు.

శ్రీ విశ్వనాథం నాయకత్వాన నేషనల్ డెమోక్రాటిక్ పార్టీ

శాసనమండలి నాయకుడుగా శ్రీ రాఘవాచారి

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

హైదరాబాదు, ఆగస్టు—5

శ్రీ తెన్నేటి విశ్వనాథం నాయకత్వాన 8 మంది శాసన సభ్యులు, 6 మంది శాసనమండలి సభ్యులు కలసి 'నేషనల్ డెమొక్రాటిక్ పార్టీ'ని ఏర్పాటు చేసుకున్నారు. శాసనమండలిలో ఈ పార్టీ నాయకుడుగా శ్రీ వి. పి. రాఘవాచారిని ఎన్నుకున్నారు.

నిన్న ఈ పార్టీ సభ్యులందరూ చేరి హైదరాబాదులోని పత్రికా రచయితల కందరికీ నియోగ్నేసూరు కేఫ్‌లో విందు చేశారు. నిన్నటివరకూ జరిగిన శాసనసభ సమావేశాలలో పత్రికా రచయితలు తమకు సహకరిస్తూ, వచ్చినందుకు శ్రీ తెన్నేటి కృతజ్ఞత తెలియజేశారు.

అదనపు భూమిశిస్తు శాసనం ఫలితంగా మెట్ట ప్రాంతాలలోని చాలమంది రైతులు కొలది కాలంలోనే కూలీలుగా మారనున్నారని వారన్నారు. ఈ భూమిశిస్తువల్ల పన్నుల భారం పల్లపు భూములకన్నా మెట్ట భూములపై హెచ్చుగా వున్నదని వారన్నారు. పంటలతో నిమిత్తం లేకుండా నీటి పారుదల వసతులనుబట్టి రాష్ట్రం మొత్తంపై ఈ శిస్తు రేట్లను పునర్వ్యవస్థీకరించవలెనని శ్రీ ఎం. రామగోపాల్‌రెడ్డి అన్నారు.

జమ్మూలో భూభాగాలకై పాకిస్తాన్ ప్రయత్నాలు

జమ్మూ, ఆగస్టు 5—జమ్మూకు నైరుతి దిశగా 60 మైళ్ళ దూరంలో ఛాంబ్ ప్రాంతంలో భారత సరిహద్దులోపల పశువులను మేపుకొంటున్న కాపరులపై జులై 27 నుండి ఆగస్టు 1 వరకు ఐదు రోజులపాటు పాకిస్తాన్ పౌరులు కాల్పులు సాగిస్తూ వచ్చారు. ఈ కాపరుల రక్షణకై భారతీయ సరిహద్దు గస్తీ పోలీసులు తిరిగి కాల్పులు సాగింపవలసి వచ్చిందట. ఎవరూ గాయపడలేదు.

ఛాంబ్ ప్రాంతంలో నాథన్‌వద్ద చిన్న భూభాగం తమదంటూ పాకిస్తాన్ నాయకులొకరు ఇటీవల వాదన ప్రారంభించారట. సెంపత్సరం క్రితం కూడా ఇక్కడ పాక్ సైన్యాలు భారతీయులపై కాల్పులు సాగించి ఈ ప్రాంతం వశం చేసుకోచూచి విఫలు లయ్యారు.

సెకోవాల్ బాలకోటలను మరి రెండు ప్రాంతాలలో కూడా పాక్ సైన్యాలు పెక్కుసార్లు భూభాగం వశం చేసుకొనేందుకు ప్రయత్నించి భారత గస్తీ పోలీసులతో తగాదాపడి వెనుకకు తగ్గుతూ వచ్చారు. ఛాంబ్‌వద్ద కాల్పుల సమయానికి సమితి పరిశీలకులు అక్కడికి వచ్చారు. ఈ భూభాగం తగాదా పరిష్కారానికి అంగీకరించారు.

లండన్‌లో శ్రీ జయప్రకాశ్

లండన్, ఆగస్టు 5— ప్రపంచ శాంతి సేనా మండలి సమావేశానికి హాజరయే నిమిత్తం సర్వోదయ నాయకుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ్ ఇక్కడకు వచ్చారు. వారు నిన్న భారత రాయబార కార్యాలయంలో భారతీయ విలేఖరులను కలుసుకున్నారు. విలేఖరులతో ఇష్టాగోష్ఠి జరుపుతూ వారు భారతదేశ సమస్యలను గురించి, ప్రపంచ సమస్యలను గురించి మాట్లాడారు. విలేఖరులు అడిగిన పెక్కు ప్రశ్నలకు సమాధానమిచ్చారు.

భారత ఉపరాయబారి శ్రీ టి. ఎన్. కౌల్ కూడా ఆసమయంలో ఉన్నారు.

మంగళవారం నాడు బొంబాయిలో జరిగే శాంతి మండలి సమావేశానికి హాజరయే నిమిత్తం శ్రీ జయప్రకాశ్‌నారాయణ్ రేపు బయలుదేరి వెళ్తారు.

సెప్టెంబరు 9 వ తేదీ నుంచి తాము ప్రారంభించే అణ్వస్త్ర వ్యతిరేక ప్రదర్శనంలో పాల్గొనవలసిందిగా ఔల్డర్మాస్టన్ రసెల్ ప్రభృతు ఇటీవల శ్రీ జయప్రకాశ్‌నారాయణ్‌కు ఆహ్వానం పంపినట్లు తెలిసింది. ఈ ఆహ్వానాన్ని శ్రీ జయప్రకాశ్ ఆమోదిస్తారని ఆశిస్తున్నారు.

ఆవ్రో 748 జెట్ విమానం 'సువ్రత్'తో ప్రదర్శనయానం

పదముగ్గురు సిబ్బందితో తొలిసారి ఆగ్నేయాసియా పర్యటన

కాన్పూరు, ఆగస్టు 5— భారతదేశంలో నిర్మితమైన తొలి ఆవ్రో—748 జెట్ విమానం నిన్న గ్రూప్ కెప్టెన్ యం. భాస్కరన్ నాయకత్వాన పదముగ్గురు సిబ్బందితో కాన్పూరు నుండి బయలుదేరి, బర్మా, థాయ్‌లాండ్, మలయేసియా, ఇండోనేషియాలలో ప్రదర్శనార్థం పర్యటనకై వెళ్ళింది.

స్క్వాడ్రన్ లీడర్ కె. భార్గవ విమానం నడిపిస్తున్నారు. మొదట విమాన పరీక్షలలో కూడా "టెస్ట్ పైలట్" గా వీరే దీనికి చోదకులుగా ఉన్నారు. ఇంతకుపూర్వం ఈ విమానం దీర్ఘప్రయాణం చేసినది బొంబాయి వరకే.

కీ: శే: సుబ్రత ముఖర్జీ స్మృత్యర్థం ఈ జెట్ విమానానికి "సువ్రత" అని పేరు పెట్టారు.

ఆగ్నేయాసియా దేశాలు తొలిసారిగా ఈ విమానాలను కొనుక్కొందామని భారత ప్రభుత్వాన్ని ఇంతకు ముందు వివరాలు అడిగి ఉన్నవి. డకోటా విమానాలకు బదులు ఆవ్రో విమానం బాగా వాడకం చేయవచ్చునని తెలుస్తోంది. ఇండియన్ ఎయిర్ లైన్సు కార్పొరేషన్ వారు కూడా ఈ విమానాలు కావాలని ఆర్డరు ఇచ్చి ఉన్నారు.

ప్రస్తుతం చాకేరి విమాన కర్మాగారంలో మరి మూడు ఆవ్రో విమానాలు కూర్చుకు సిద్ధంగా ఉన్నాయి. ఈ సంవత్సరాంతంలో ఇవికూడా ప్రయాణాలకు సిద్ధంకాగలవట. విమానాల నిర్మాణం జోరుగా సాగటం ప్రారంభించాక ఈ కర్మాగారం నెలకు మూడు విమానాల చొప్పున తయారు చేయకలదట.

ఈ విమానాలు, ఆధునిక ప్రయాణాలకై నిర్మితమయి, చక్కని ప్రయాణ సౌకర్యాలు, భద్రత, కల్గి ఉంటూ అతిచౌక తయారు చేయుటకు వీలున్నవట. ఇవిగాక కర్మాగారంలో ఆవ్రో 748 (సీరిస్ 2) విమానాలను కూడా తయారు చేస్తున్నారు. ఆ రకం విమానాలలో ఇంకా శక్తివంతమైన ఇంజన్లు అమర్చి ఇంకా ఎక్కువగా ప్రయాణీకులను, బరువును మోసేందుకు వీలుగా తయారు చేస్తారు.

అభివృద్ధి అయినకొద్దీ, 748—ఇ, 748—యం. యఫ్. మొదలైన ఆవ్రో విమానాలు తయారు చేసే అవకాశమున్నది. 748—ఇ ఆవ్రో విమానంలో 48 నుండి 60 వరకూ ప్రయాణీకులు వెళ్ళవచ్చునట.

భారత ప్రభుత్వం నిన్ననే తొలిసారిగా ఈ విమానాల వివరణల నిన్నటినే ప్రచురించింది.

అనంతపురంజిల్లాలో వేరుశనగకు ఎర్రపురుగు

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

అనంతపురం, ఆగస్టు 5—

సింగనమల, కళ్యాణదుర్గం, ఉరవకొండ, గుత్తి సమితుల ప్రాంతాలలో వానతో పెరిగే పంటలు, వాన సరిగా రాక కొంత భాగం నశించగా, మిగిలిన భాగానికి ఎర్రపురుగు పట్టింది. ఇట్లా జరగటానికి ఇది ఐదవ సంవత్సరం. క్రిమిసంహారకౌషధాలు చల్లాలని ప్రభుత్వం ఆదేశించినది.

దెబ్బ తింటున్న పంటలు వేరుశనగ, జొన్న వగైరాలు. ఈ ఎర్రపురుగు ఒక అంటువ్యాధివలె వ్యాపిస్తున్నది. కాబట్టి, దీనిని సత్వరం నిర్మూలనం చేయుటానికి విమానం నుంచి మందు చల్లితే ఉపయుక్తంగా ఉంటుందని ప్రభుత్వానికి అర్జీలు వెళ్ళినాయి. కలవా, మసూచి వగైరా అంటువ్యాధులను ఎమర్జెన్సీ పద్ధతిలో అరికట్టినట్లే దీనినీ ఎమర్జెన్సీగా పరిగణించాలని ఈ అర్జీలలో కోరారు. పదివేల ఎకరాలకు పైగా ఈ తెగులు పట్టింది. చేతితో మందు చల్లితే చాలా ఆలస్య మవుతుంది. నష్టం హెచ్చు అవుతుంది. జిల్లా వ్యవసాయాధికారి శ్రీ ఎస్. కృష్ణమూర్తి రావు; తెగులు తీవ్రంగానే ఉన్నదని చెప్పారు.

నైవేలీ విద్యుత్ కేంద్ర ప్రారంభోత్సవం

రష్యాసాంకేతిక సహాయానికి రాష్ట్రపతి ప్రశంసలు

నైవేలీ, ఆగస్టు 5— నైవేలీలో స్థాపించిన థర్మల్ విద్యుత్ కేంద్రానికి ఈ దినం ఉదయం రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ ప్రారంభోత్సవం చేశారు. ఇక్కడ 50 మెగావాట్ల ఉత్పాదక యంత్రాన్ని అమర్చారు. ఈ విద్యుత్ కేంద్రస్థాపనకై రూ. 26 కోట్ల ఖర్చు అయినది. ఈ పరిశ్రమ స్థాపన భారత, రష్యా సాంకేతిక సంస్థల సమన్వయ కృషికి నిదర్శనమని రాష్ట్రపతి అన్నారు. రాష్ట్రపతి విచ్చేయగానే విద్యుత్ కేంద్రానికి ముందుగా వున్నగంట ఆంగ్లం, హిందీ, తమిళ భాషలలో వ్రాసివున్న ఫలకాలు ఆకర్షణవంతంగా మెరిసినవి. ఇందులో ప్రస్తుతం 25 మెగావాట్ల ఉత్పత్తి యంత్రం మాత్రమే అమర్చారు. ఈ ఉత్పత్తి కేంద్ర ప్రథమదశలో 250 మెగావాట్ల ఉత్పత్తి కాగలదు. రెండవదశలో అదనంగా 150 మెగావాట్ల ఉత్పత్తి కాగలదు. దానివల్ల మద్రాసులో విద్యుచ్ఛక్తి కొరత పూర్తిగా నివారణ కాగలదు.

ఈ ఉత్సవానికి చుట్టుపట్ల గ్రామ ప్రజ అందరూ తండోపతండాలుగా వచ్చారు. అంతా ఉదయమే ముస్తాబై సభా పందిరిలోనికి చేరుకున్నారు. రాష్ట్రపతి సభా మందిరం వద్దకు వచ్చినపుడు ప్రజలందరూ జయజయ ధ్వానాలు చేశారు.

రాధాకృష్ణన్ ప్రత్యేక రైలు బండిలో నైవేలీకి వచ్చారు. వారివెంట గవర్నర్ శ్రీ మెడీ, ముఖ్యమంత్రి శ్రీ కామరాజ్ నాడార్, ఆర్థికమంత్రి శ్రీ భక్తవత్సలం, పరిశ్రమల మంత్రి శ్రీ వెంకట్రామన్, సమాచారశాఖ మంత్రి భూపరాఘవన్; కేంద్ర మంత్రులు శ్రీ కె. డి. మాలవీయ, శ్రీ సి. సుబ్రహ్మణ్యం వచ్చారు.

నైవేలీ లిగ్నైట్ కార్పొరేషన్ డైరెక్టర్ శ్రీ టి. యం. ఎస్. మణి రాష్ట్రపతికి స్వాగతం చెప్పారు.

మంగుళూరు, ఆగస్టు 5— ఇక్కడకు 61 మైళ్ళ దూరంలోగల షిరాడీ వద్ద క్రిందటి బుధవారంనాడు ఒక పెద్ద వృక్షం కూలిన ఫలితంగా ఐదుగురు వ్యక్తులు మరణించారు. వీరిలో ఇద్దరు వెంటనే మరణించారు. మరణించిన వారుకాక మరొక ఆరుగురు గాయపడ్డారు.

సింకారా

పుష్టికర మైన, విటమిను చేర్చబడిన టానిక్, విరతాయాసంవంటి వాటి వొకొర వలన ప్రసిద్ధయమున్న ఇంకర సూరిశంలో గాని అమ్ముడి. కోళ్ళేజున శక్తినిశ్యరలో మరల నవవుర్చును.

వరలంగా ప్రవహించే కాంతివంతమైన

ఐరిస్ సిరాలు

రిసర్చి కెమికల్ లాబొరేటరీస్
బెంగుళూరు—12 మద్రాసు—20

మంచి రహస్యం

గ్లోరియా ద్రవాన్ని మీ ముఖానికి రుద్ది తుడిచినంతలో అద్భుతమైన కాంతిని మంచి అందాన్ని వెంటనే తెచ్చును. ముఖంలోమొదిరోపులు పొగొట్టి చక్కని లేతదనాన్ని తెచ్చును ఎండకువట్టే నలుపును. మొటిమలను నమ్మకంగా పోగొట్టును వెల రు 1-75. అన్ని షాపుల్లో దొరుకును.
JANITA PRODUCTS, ELURU. A.P.

హావార్డ్స్ సెంటులు

స్వభావ సిద్ధమైన వాసనగంధి
హావార్డ్స్ బ్రదర్స్, మధురై-1.

వేకో విరోచన చాక్లెట్

కమ్మ పులో మెలిపెట్టదు.
తియ్యగా పూడును. అన్ని హోటల్లలో దొరకును
ఇండియన్ డ్రగ్ కంపెనీ, విజయవాడ-2.

నాకాస్

నేటివుండి ఉబ్బసవు వ్యాధితో బాధపడనవ సరంలేదు. ఈవ్యాధి నిర్మూలనకుగాను 30 సం.ల పరిశోధనా ఫలితముగా లభ్యపరచుకొనబడి వరమ వూలస క్రియలుగు మూలికలతో తయారైన ఆయుర్వేదవుషధం. ఎంత మొండివ్యాధికైనను అక్షణమే భాధ నివారింపజేయుటయే గాక కొంత కాలము సేవించిన తిరిగి చూపెట్టదు.
8 ఔ. సీసా రు. 3—75. పోస్టేజి ప్రత్యేకము
ఇండియన్ మెడిసన్ హౌస్,
విజయవాడ—2.

డాక్టర్ వృత్తి చేయండి!

ఇంటిలో విరామంగా కూర్చొని వుండేప్పుడు పోస్టల్ ట్యూషన్ద్వారా, హోమియోపతి చదువు కొని, గవర్నమెంటు రిజిస్టర్డు కాలేజిద్వారా డిప్లమా పొందండి. ప్రాస్పెక్టస్ ఉచితము. వివరములకు వెంటనే వ్రాయండి.
INDIAN HOMOEOPATHIC COLLEGE (A.P.), JULLUNDUR CITY

నాగార్జున సాగరం నిర్మాణం ఖర్చులు ఎందువల్ల పెరిగినాయి?

కంట్రాక్టర్ల అసామర్థ్యం మూలానేనని మంత్రిసూచన

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

హైదరాబాదు, ఆగస్టు 4—

"నాగార్జున సాగరం మొదటి దశ నిర్మాణానికి మొదట రూ. 9112 లక్ష లవుతుందన్నారు. తీరా ఇది రూ. 137 కోట్లకు పెరిగింది. దీనికి కారణం సిమెంటు, ఇనుము ధరలు పెరగటమే కాక, కంట్రాక్టర్లు కూడాను. మరొక కారణం ఉన్నది గానీ, సభ్యులు నన్ను ఆ విషయమై అడగకుండా ఉంటే మంచిది" అని మంత్రి శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డి శాసన సభలో అన్నారు.

శ్రీ రాంగోపాల్‌రెడ్డి అడిగిన ఒక ప్రశ్నకు సమాధానంగా మంత్రి పై విధంగా చెప్పి, 1970—71 నాటికి మొదటిదశ పూర్తి అవుతుందనీ, వెంటనే రెండవ దశను ప్రారంభిస్తారనీ, ప్రస్తుతం తవ్వవలసిన సారంగాల్లో రెండవదాన్ని తవ్వటం విషయమై నిర్వహణ మండలిలో ఈ సారి ఆలోచిస్తారనీ చెప్పారు.

శ్రీ రాంగోపాల్ రెడ్డి:— ఖర్చులు పెరగటానికి అసామర్థ్యం కారణమా?

మంత్రి:—నేను అట్లా ఒప్పుకోను. అసలు సామర్థ్యం అసామర్థ్యం సంగతి ఎందుకు? మన ఇంజనీర్లు దేశంలో కల్లా సమర్థులైన ఇంజనీర్లు.

సభాపతి శ్రీ బి. వి. సుబ్బారెడ్డి:— బహుశా అది కంట్రాక్టర్ల అసామర్థ్యం అయి ఉంటుంది.

రెండు టర్బో ఆల్టర్నేటర్లు

విద్యుచ్ఛక్తి లోటును తీర్చటానికై రెండు గ్యాస్‌టర్బో ఆల్టర్నేటర్లకుగాను భారత ప్రభుత్వం విదేశీ ద్రవ్యాన్నివ్వటానికి ఆమోదించినదనీ, అమెరికాలో బేరం కుదర్చి రెండింటినీ తెప్పిస్తారనీ మంత్రి శ్రీ సుబ్బారెడ్డి చెప్పారు. ఇవి 11 మెగా వాట్లవి అనీ, తాము అధమం 15 మెగావాట్లవైనా తెప్పించాలని కోరినామనీ చెప్పారు. రెండిటి ధర రూ. 163 లక్షలవుతుందన్నారు.

సత్యవేడు తాలూకాలో వదిరి, వన్నూరు వగైరా గ్రామాలకు విద్యుచ్ఛక్తిని లభింప జేయటానికి ఆమోదించటం జరిగింది. అని గూడా మంత్రి తెలియజేశారు.

పన్నులు చెల్లించని పంచాయతీలు

శ్రీ వ్రజవేలు శెట్టి అడిగిన ఒక ప్రశ్నకు సమాధానంగా పంచాయతీల మంత్రి ఇట్లా సమాధాన మిచ్చారు:— మూడేళ్ళుగా కొన్ని పంచాయతీలు పన్నులేవీ చెల్లించలేదు. జిల్లాలవారీగా వాటి సంఖ్య—శ్రీకాకుళం 29, విశాఖపట్నం 3, తూర్పు గోదావరి 5, గుంటూరు 5, నెల్లూరు 72, చిత్తూరు 129, కడప 65, కర్నూలు 111, అనంతపురం 99, హైదరాబాదు 28, మెదక్ 53, ఖమ్మం 6, ఆదిలాబాదు 127. ఈ పంచాయతీలపైన చర్యలు తీసుకుంటారు. ఈ పంచాయతీల సభ్యులకు, అధ్యక్షులకు నిబంధనల విజ్ఞానం కల్పించవలసినదిగా ఉద్యోగులను ఆదేశించటమైనది.

సిర్పూరు కార్మికులకు బోనస్ చెల్లింపు సమస్య

మంత్రి శ్రీ బి. వి. గురుమూర్తి మరొకరి ప్రశ్నకు సమాధానం మిచ్చారు:— సిర్పూరు మిల్లులవారు కార్మికులకు 1959—60 కి బోనసు ఇచ్చారు కానీ, మరుసటి సంవత్సరానికి ఇవ్వలేదు. సిర్పిల్క్‌వారు ఈ రెండు సంవత్సరాలకూ ఇవ్వలేదు. ఈ తగాదాను మధ్యవర్తికి నివేదించారు. అయితే 1960—61 కి బోనస్ కావాలని సిర్పిల్క్ కార్మికులు అడగలేదు.

శాసన సభ్యులకు అవమర్యాద

హైదరాబాద్, ఆగస్టు 5—రవీంద్ర భారతిలో జరిగిన సాంస్కృతిక ప్రదర్శనలకు హాజరైన శాసన సభ్యులకు సరిగా ఆదరణ జరగలేదని శాసనసభలో కొందరు ప్రస్తావించగా వాద ప్రతివాదాలు చెలరేగాయి.

ఈ సాంస్కృతిక ప్రదర్శనలకు సభాపతి, శాసన మండలి అధ్యక్షుడూ సభ్యులను ఆహ్వానించారు.

ఇకముందు ఇలాంటి సంఘటనలు జరగనివ్వనని సభాపతి హామీ ఇచ్చారు.

ప్రశ్నలకాలం తరువాత శ్రీ కె. ఎల్. నరసింహారావు గతనెల 28 వతేదీనా, ఈనెల 1 వ తేదీనా, రవీంద్ర భారతి థియేటరు వద్ద సభ్యులపట్ల అనాదరణ జరిగిందనీ, ముందు కూర్చున్నవారిని లేపి పంపివేయడం జరిగిందనీ, ఆ స్థానాలు అధికారులకు కేటాయించినట్లు చెప్పారనీ అన్నారు.

సభాపతి: అవును. ఆ విషయం నా దృష్టికి వచ్చింది. శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు చెప్పారు. ఆ విషయం సరిచేసే బాధ్యతను నేను తీసుకుంటాను. ఇకముందు ఇలాంటివి జరుగకుండా చూస్తాను. ప్రభుత్వం సభ్యులను ఆహ్వానించకపోతే మంచిదే. కాని ఆహ్వానాలు పంపినప్పుడు వారికి సరైన సీట్లు చూపాలి. వారు కూర్చున్న కుర్చీలలోనుంచి లేచిపొమ్మనకూడదు.

శ్రీ సుందరయ్య: ఇది మొదటిసారి కాదు. ఇలాంటివి ఇదివరకు జరిగాయి. అప్పుడు శాసన సభ్యులకు అధికారులకన్నా ప్రాధాన్యం ఇవ్వాలని సభాపతి తీర్పు ఇచ్చారు. శాసన సభ్యులను లేచిపొమ్మనడం చాలా విచారకరమైన విషయం. దానికి బాధ్యులైనవారు ఎవరైనాసరే కనుక్కొని శిక్షించాలి.

ఆర్థికమంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి: నేను చాలా విచారపడుతున్నాను. నిజానికి స్థానాలు ఎవరికీ ప్రత్యేకించలేదు. వచ్చినవారు వచ్చినట్లుగా కూర్చున్నారు.

చాలామంది సభ్యులు: లేదు, లేదు అది నిజం కాదు.

శ్రీ రెడ్డి:డాక్టర్ రాజేంద్రప్రసాద్, గవర్నరులాంటివారికి మినహాయించి ఎవరికీస్థానాలు ప్రత్యేకించలేదు. విద్యుచ్ఛక్తిశాఖమంత్రి కూడా రెండవవరసలో కూర్చున్నారు. న్యాయశాఖ మంత్రి కూడా అక్కడే కూర్చున్నారు. థియేటరులోకి వచ్చేవారిని ఎవరినీ అడ్డగించరాదని మేము అందుకు సంబంధించినవారికి చెప్పాము. నిజానికి ఎవరిని పంపివేసిందీ మాకు తెలియదు.

ఒక కాంగ్రెసు సభ్యుడు: మేము ఆరవ వరసలో కూర్చున్నాము...

శ్రీ వంకా సత్యనారాయణ: నేనూ, శ్రీ పిల్లలమర్రి ముందువరసలో కూర్చోవడానికి ప్రయత్నిస్తుండగా అవి ప్రత్యేకించినవని చెప్పారు.

సభాపతి:ఆ విషయం దర్యాప్తు చేయించి ఇకముందు అలాటివి జరగకుండా చూడగలను.

తిరుపతిలో తిలక్ వర్ధంతి

తిరుపతి, ఆగస్టు 4—'గాం తత్త్వ ప్రచార కేంద్రంలో తిలక్ 42 వ వర్ధంతి సభ జరిపారు. తత్త్వ ప్రచారకుడు శ్రీ సంబారి సుబ్బరాజు అధ్యక్షత వహించారు. శ్రీ రవిబాబు ఉపన్యసించారు. తరువాత శ్రీ చెరుకూరి లక్ష్మీ నరసయ్య తిలక్ మహాశయుని 'గీతా రహస్యము' లోని ప్రాముఖ్యాన్ని గురించి మాట్లాడారు.

తరువాత తిలక్ పాండిత్యం, సాహిత్య వ్యాసంగం, రచనా నైపుణి, చరిత్ర పరిశోధనలను గురించి శ్రీ సుబ్బరాజు వివరించారు.

అనేకమంది విద్యార్థులు, పౌరులు సభలో పాల్గొన్నారు.

సహాయ తత్త్వ ప్రచారక్ శ్రీ శ్యామప్రసాద్ వందన సమర్పణ చేశారు.

అదనపు భూమిశిస్తు

25 శాతానికి పెరగకుండా చూడాలి

హైదరాబాదు, ఆగస్టు 3—అదనపు భూమిశిస్తు ఏ పరిస్థితిలోనూ 25 శాతానికి పెరగకుండా అన్ని రకాల భూముల పైన విధించేలాగు చూడాలనీ, ప్రస్తుతం వ్యవసాయి ఖర్చులన్నీ విపరీతంగా పెరిగినందున ప్రభుత్వం తలపెట్టిన భూమిశిస్తు చాల ఆందోళనకరంగా వుస్తుందనీ ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డిని కోరుతూ విశాఖపట్నం, శ్రీకాకుళం జిల్లాల శాసన సభ్యులు ఒక విజ్ఞప్తి పత్రాన్ని సమర్పించారు. ఈ విజ్ఞప్తి పత్రంపై శ్రీయుతులు కె. అప్పుడుదొర, పి. గున్నయ్య, చంద్రమాడమణి, జి. సూర్యనారాయణ, మిగతా 17 మంది చేవ్రాళ్ళు చేశారు.

అదనపు భూమిశిస్తు శాసనంవల్ల వ్యవసాయం పూర్తిగా దెబ్బతింటుందనీ, తాజాగా సర్వే జరిపించి మెట్ట, పల్లపు భూములను సరిగా సర్వే చేయించి భూమిశిస్తు పెంచాలని వీరు కోరారు.

భోపాల్ శాసనసభలో ప్రేక్షకుల అల్లరి

సమావేశం పూర్తి అయ్యేవరకూ ఐదుగురికి జైలుశిక్ష

భోపాల్, ఆగస్టు 4—మధ్యప్రదేశ్ శాసన సభ ప్రేక్షకుల స్థానాలనుండి తరుమవేయబడిన ఐదుగురు వ్యక్తులు సభ ప్రాంగణంలో ప్రదర్శనలు జరుపుతున్నందుకు నిన్న సభాపతి శ్రీ కె. ఎల్. దూబె ఈ ఐదుగురిని ప్రస్తుత శాసనసభ సమావేశాలు పూర్తి అయ్యేవరకూ జైలులో ఉంచవలసిందిగా ఉత్తర్వుచేశారు.

నిన్న భూమిశిస్తు బిల్లుపై శాసనసభలో చర్చ జరుగుతుండగా ఈ ఐదుగురు (ప్రజా సోషలిస్టు పక్షంవారు) పన్నులకు నిరసనగా నినాదాలుచేస్తూ సభలో ప్రేక్షకస్థానాలనుంచి కరపత్రాలు విసిరివేశారు.

సభాపతి సభాహక్కుల సంఘంతో సంప్రదించి ఈ నిర్ణయం చేశారు. పై ప్రదర్శనలపై సభాహక్కుల సంఘ నిర్ణయాన్ని కోరుతూ తీర్మానం ఒకటి ముందు శ్రీ ముఖ్యమంత్రి శ్రీ మాండ్లాయ్ ప్రవేశ పెట్టారు.

నిన్నటి ప్రదర్శకులలో మునుపు శాసనసభ ప్రాంగణంలో పన్నుల నిరసన ప్రదర్శన జరిపి అరెస్టయి విడుదల అయిన వారు ఇద్దరు ఉన్నారు. వారిద్దరి విషయం వచ్చే సమావేశ సమయంలో కూడా ఆలోచించవలెనని సభాహక్కుల సంఘం సూచించింది.

పంతొమ్మిది రోజులుగా జరుగుతున్న ఈ ఉద్యమం ఇంతవరకూ శాసనసభ ప్రాంగణం వెలుపలనే జరుగుతూ వచ్చింది. శాసనసభలో ప్రదర్శనలు జరుపటం నిన్ననే మొదలు.

బీహార్ ప్రభుత్వ వైద్యుల సమ్మె కొనసాగింపు

పాట్నా, ఆగస్టు 3— పాట్నా దర్భాంగా వైద్య కళాశాల ఆస్పత్రులలోని ప్రభుత్వ వైద్యులు 152 మంది పని విరమించి నిన్నటికి 7 రోజులు అయింది. కాని తగాదా పరిష్కార సూచనలు కనుపించటం లేదు.

వైద్యులు పనిచేయడం విరమించడం వల్ల ప్రధానమైన ఈ రెండు ఆస్పత్రులలో వైద్య సౌకర్యాలను పరిమితం చేశారు.

రాష్ట్ర ప్రభుత్వం వైద్యుల కోర్కెలను ఆమోదించని పక్షంలో శనివారం సామూహిక సమ్మె చేయాలని పాట్నా వైద్య కళాశాల సిబ్బంది సంఘం నిశ్చయించింది.

ఆచార్యభావే లండన్‌కు వెళ్ళరట

వారణాసి, ఆగస్టు 4—బెర్ట్రాండ్ రస్సెల్ ప్రభువు సెప్టెంబరు 9 వ తేదీన జరిపే అణ్వస్త్ర వ్యతిరేక ప్రదర్శనలో పాల్గొనడానికి ఆచార్య వినోబా భావే లండన్‌కు వెళ్ళరని అఖిల భారత శాంతి సేనామండలి కార్యదర్శి శ్రీ నారాయణ్ దేశాయ్ తెలియజేశారు. అస్సాంలో ఆచార్య భావేను కలుసుకుని శ్రీ దేశాయ్ ఇక్కడకు తిరిగి వచ్చారు. అయితే ఈ ప్రదర్శనలో పాల్గొని, దానిని బలపరచవలసిందిగా ఆచార్య భావే అఖిల భారత సర్వసేవా సంఘానికి సలహా ఇచ్చారనీ, ఏవిధంగా పాల్గొనాలో సంఘమే నిర్ణయించుకోవాలని ఆయన చెప్పారని శ్రీ నారాయణ్ దేశాయ్ చెప్పారు.

సభలో సమాధానాలకు మంత్రులు బాధ్యులు

హైదరాబాదు, ఆగస్టు 4—శాసనసభలో తెలియచేసిన సమాధానాలకు మంత్రులు బాధ్యులు కాదా? అన్న విషయం నిన్న శాసనసభ చర్చల సందర్భంలో ఒక ప్రశ్న ఉద్భవించింది. ఇటువంటి సమాధానాలకు మంత్రులు సంపూర్ణంగా బాధ్యతన్నీ ఆయా శాఖలు సమాచారాన్ని మాత్రమే అందజేస్తాయనీ ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి అన్నారు.

జిల్లాలవారీగా ప్రభుత్వేతర పాటశాలలను గురించి తెలియజేయవలసిందిగా శ్రీ కె.యల్. నరసింహారావు (క) కోరారు. ఇందుకు విద్యాశాఖ మంత్రి సమాధానం చెప్పారు. ఈ సమాచారాన్ని బట్టి చూస్తే తెలంగాణా జిల్లాలలో ప్రభుత్వేతర పాఠశాలలు లేనట్లుగా భావించవలసి వుందని శ్రీ నరసింహారావు అన్నారు.

శ్రీ పి. వి. జి. రాజు:—విద్యాశాఖ పొందుపరచిన సమాచారాన్ని శాసనసభకు అందజేశాము. అందులో లోపాలు ఏవైనా వుంటే సరిచూస్తాను.

శ్రీ తెన్నేటి:—సమాచారం ప్రభుత్వ శాఖ అందజేస్తున్నదనీ, మంత్రి సమాధానం చెప్పుతారని సభలో చెప్పడం ఏమంత సమంజసంగా లేదు.

శ్రీ పి. వి. జి. రాజు:—ప్రభుత్వ శాఖ అందచేసిన సమాచారానికి నేను బాధ్యుణ్ణికాదు.

శ్రీ పి. సుందరయ్య: ప్రభుత్వ శాఖకు బాధ్యత వున్నదని చెప్పడం సరికాదు.

ముఖ్యమంత్రి:—సభలో చెప్పుతున్న సమాధానాలకు మంత్రులు సంపూర్ణంగా బాధ్యులే. అటువంటి సమాచారంలో ఏవైనా లోపాలు వుంటే, వాటిని మంత్రులు పరిశీలిస్తారు. సభలో వెల్లడిచేయకపూర్వమే మంత్రులు పై సమాధానాలను పరిశీలించాలి.

శ్రీ వావిలాల:—ముఖ్యమంత్రి కూడా ఈ విధంగా అంటున్నారు.

సభాపతి:—ఈ విషయమై చర్చ అనవసరము. శ్రీ తెన్నేటి విశ్వనాథం చెప్పినది పూర్తిగా సమంజసమైనది. సభలో తెలియజేసే సమాధానాలన్నింటికీ మంత్రులు బాధ్యులు. అన్ని విషయాలు తెలిసిన మంత్రులు వుండకపోవచ్చు. కావున ఆయా శాఖలనుంచి సమాచారాన్ని కోరటం సహజమే.

రైల్వేస్టేషన్‌పై దుండగుల దాడి

ఉద్యోగులను చితకమోది, ఖజానా కొల్లగొట్టి పరారీ

ఫరూఖాబాద్, ఆగస్టు 5—ఇక్కడకు సమీపంలో గల ఖాదియాగంజ్ రైల్వే స్టేషన్ పై నిన్నరాత్రి సాయుధులైన దుండగుల ముఠా దాడి చేసింది. దుండగులు స్టేషన్ ఉద్యోగులను బాగాకొట్టి, తర్వాత స్టేషన్‌లోని డబ్బునంతటినీ కొల్లగొట్టుకుపోయారు. స్టేషనును కొల్లగొట్టడం పూర్తి అయిన తర్వాత స్టేషన్ సిబ్బందిని నివాసాలపై దాడిచేసి, వస్త్రాలను, ఇతర సామగ్రిని వీలైనంతమట్టుకు పట్టుకుపోయారు.

ఖాదియాగంజ్ రైల్వే స్టేషన్ ఉత్తర రైల్వేలోని ఫతేఘర్—కాన్పూర్ సెక్షన్‌లో వుంది. దుండగులు స్టేషన్ ఉద్యోగులందరినీ ఒకగదిలో పెట్టి తాళంవేసి తర్వాత దోపిడీ సాగించారు. టెలిఫోన్ తంతులను కూడా వారు పాడుచేసిపోయారు. సిబ్బంది గృహాలపై దాడి చేసినప్పుడు వారు శ్రీమంతు పెంచించి వారి వగలను దోచుకున్నారు.

శ్రీ కంఠాపురం లోక కార్యక్షేత్రం

హిందూపురం, ఆగస్టు 2—శ్రీ కంఠాపురం లోకకార్యక్షేత్ర (భారత సేవక్ సమాజ్) నూతన కార్యాలయంలో క్షేత్ర అధ్యక్షుడు శ్రీ లేపాక్షి వెంకట నారాణప్ప అధ్యక్షతన గ్రామ సంచాలకుల సమావేశం జరిగింది. శ్రీ ఎం. సుబ్బారావు క్షేత్ర ఆదాయవ్యయ నివేదికను చదివారు.

ఈ క్రింది తీర్మానం ఆమోదించారు: శ్రీ లేపాక్షి వెంకటనారాణప్ప, చోళసముద్రం పంచాయతీ అధ్యక్షుడు శ్రీ సి. ఏ. గురుమూర్తి, శిరివరం పంచాయతీ అధ్యక్షుడు శ్రీ టి. రంగయ్య, చలివెందల గ్రామనివాసి శ్రీ జి. నవిరెడ్డిలతో ఒక సంఘాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. వీరు క్షామపీడిత గ్రామాలు సందర్శించి గ్రామీణుల కష్టనిష్ఠూరాలు తెలిసికొని, నివారణోపాయాలను శాశ్వత సహాయ కార్యక్రమం మున్నగు కార్యక్రమాలలో తగు సూచనలివ్వాలి. కొడిగెనహళ్ళి పంచాయతీ సమితి అభివృద్ధి ఉద్యోగి, సమితి ఇంజనీరింగ్ సూపర్‌వైజరు ఈ సంఘంతో సహకరించి, తమ విలువైన సలహాలను ఇవ్వవలసినదిగా ఈ క్షేత్రంవారు ప్రార్థిస్తున్నారు.

సులభ పద్ధతిని హిందీ అభ్యాసనం

'పరిచయ' పరీక్షకు అవకాశాలు

విజయవాడ, ఆగస్టు 5—హిందీ ప్రచార సభ ఆంధ్రశాఖ రజత జయంతి సమితి కార్యదర్శి శ్రీ ఉప్పల రాజగోపాలకృష్ణయ్య ఇలా వ్రాస్తున్నారు:

"దక్షిణ భారత హిందీ ప్రచారసభ—ఆంధ్రశాఖ రజత జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని ఆంధ్రప్రదేశ్‌లో 50 వేల మందికి హిందీ పరిచయం కలగజేసి సంభాషణద్వారా పరీక్షించి యోగ్యతా పత్రాలివ్వటానికి రజత జయంతి సమితి నిశ్చయించింది.

అందుకుగాను 'హిందీ పరిచయ' పుస్తకం—హిందీ తెలుగు లిపులలో ప్రచురించారు. పరీక్ష ఫీజు ఒకరూపాయి ఏబది నయాపైసలు. పరీక్షార్థులందరికు "హిందీ పరిచయ" పుస్తకం ఉచితంగా ఇస్తారు. పరీక్ష దరఖాస్తు పుస్తకం కూడా పుస్తకంలోనే ఉండును. పుస్తకాలు దక్షిణ భారత హిందీ ప్రచారసభ ఆంధ్ర, హైదరాబాద్ కార్యాలయంలోనూ, విజయవాడ హిందీ ప్రచారసభ కార్యాలయంలోను ప్రమాణిక ప్రచారకుల వద్దనూ లభింపగలవు.

"25 మంది విద్యార్థులున్న చోట పరీక్షా కేంద్రమిస్తారు. పరీక్షలు 1962 అక్టోబర్ మొదటివారంలో జరుగుతాయి. ఈ పరీక్షలకు హాజరుకాగోరే విద్యార్థులు పరీక్షా రుసుంతోసహా ఆగస్టు 22 లోగా విజయవాడ కార్యాలయానికి గానీ కార్యదర్శి రజత జయంతి సమితి, హైదరాబాద్, హైదరాబాద్—4 కుగాని పంపుకోవలెను".

శుభకృతునామ సంవత్సరం
శ్రావణ శుద్ధ షష్ఠి
1962 ఆగస్టు 6, సోమవారం
శుద్ధ షష్ఠి: రా. 3—4 గం. వరకు
హస్త: ఉ. 9—15 గం. వరకు
వర్జ్యం: 28—11 ఘడియలకుపైగా

'మత పక్షాల నిషేధంతో మతతత్వం పోదు'

జాతీయ ఐక్యత ఉప సంఘానికి శ్రీ మున్షీ సూచన

ఢిల్లీ, ఆగస్టు 4—జాతీయైక్యతా సంఘం, మత విభేదతత్వ పరిశీలనకై నియమించిన ఉపసంఘం నిన్న 'కమ్యూనలిజం' భావంపై, స్వతంత్రపార్టీ నుండి శ్రీ కె. యం మున్షీ సోషలిస్టు పక్షం నుంచి శ్రీ రాంసేవక్ యాదవ్ మొదలైన రాజకీయ నాయకుల అభిప్రాయాలను తెలుసుకొన్నది.

"మత పక్షాల"ను నిషేధించినంతమాత్రాన దేశంలో 'మత విభేదం' అంతరించదనీ, దేశంలో కొన్ని సంవత్సరాలపాటు సమగ్ర విధానంలో ప్రజలకు ప్రబోధమొనరించి ఉన్నత విద్యను సమగ్రమొనరిస్తే తప్ప జాతీయైక్యత సాధన సంభవంకాదనీ శ్రీ మున్షీ తెలిపారు.

నిజాయితీకి ప్రసిద్ధి కన్న వ్యక్తులతో కేంద్ర ప్రభుత్వం ఒక కేంద్ర రక్షక దళాన్ని స్థిరించి, దేశంలో ఎక్కడెక్కడ సంక్షోభం తల ఎత్తితే అక్కడక్కడల్లా శాంతి భద్రతలను కాపాడి, చట్టాలను నెలకొల్పేందుకు వారిని పంపాలని శ్రీ మున్షీ సూచించారు.

వర్ణమత విభేద సమస్య, సాంఘిక, ఆర్థిక మూలమైన సమస్య అనీ, వర్ణాంతర వివాహాలను ప్రభుత్వమే ప్రోత్సహించాలనీ శ్రీ యాదవ్ సూచించారు.

ఈనాటి చరిత్ర పాఠ్య పుస్తకాలు సరిగా లేవనీ, జాతీయ ఐక్యతకు దోహదకరాలు కావనీ, సరియైన ఆధునిక దృక్పథంతో దేశ చరిత్రను తిరిగి వ్రాయించుకోవలసిన అవశ్యకత ఉందనీ శ్రీ జాదవ్ అన్నారు.

జాతీయ ఐక్యత ఉపసంఘం నేడు జమాయత్ ఇస్లాం నాయకుల అభిప్రాయాలను సేకరించి, తిరిగి ఆగస్టు 21 తేదీవరకు వాయిదా పడుతుంది. ఆ తర్వాత సమావేశమైనప్పుడు ఉపసంఘ అధ్యక్షుడు శ్రీ అశోక్ మెహతా తాను విచారణలవల్ల అప్పటికి ఏర్పరచుకొన్న అభిప్రాయాలను సంఘ సభ్యులకు వివరిస్తారు.

ప్రొద్దటూరు తాలూకా దొంగల అరెస్టు

ప్రొద్దుటూరు, ఆగస్టు 5—ప్రొద్దుటూరు తాలూకాలో అనేకచోట్ల చోరీలు చేసినారనే అనుమానంపై ఎరుకల చిన్న వెంకటస్వామి అనే ఎర్రోడునూ, బాలసాని సుబ్బిగాడు (రేగళ్ళ పల్లి) ను, రూ. 2200 చోరీ ధనంతో అరెస్టు చేశారు. వీరికోసం సబ్ఇన్‌స్పెక్టర్లు వి. వి. శాస్త్రి, టి. రామమూర్తి, డి. వెంకటప్పయ్య, బి. లాక్ అన్వేషించి పట్టుకున్నారు. ప్రొద్దుటూరు జుడిషియల్ సెకండ్ క్లాస్ మేజస్ట్రేటు శ్రీ కృష్ణమూర్తి, ఈ దొంగలకు 5 నెలలు కఠినశిక్ష విధించారు. (మ. వి.)

మహాశాసన సభ్యులు

శ్రీ పులుపుల శివయ్య

నష్టేయు ధంలక్ష్మి కొలువు, ప్రత్యక్ష రాజకీయంలో కొంతగా జలుపుతగ్గినా, పులుపుల తగ్గనివారు శ్రీ పులుపుల శివయ్య. కార్యదీక్షా కంకణం విసర్జించకపోయినా దైనందిన కలాపం లేకున్నా పిన్నల కార్యదక్షతకు పర్యవేక్షకుడైన ఆంధ్ర కమ్యూనిస్టు అగ్రనాయకుడు శ్రీ శివయ్య. అసెంబ్లీగోసల విద్యాధికులలో శ్రీ శివయ్య ఒకరు.

వినుకొండలో 1910 అక్టోబరులో వైదిక కుటుంబంలో ఆయన జన్మించారు. నిత్య సంగావ జీవితానికి అదే నాంది. ఆగస్టు శ్రీమంతుడు. కాశీ హిందూ విశ్వవిద్యాలయంలో ఎమ్.ఎస్‌సి. వరకు చదివి ప్రత్యక్ష రాజకీయాలలో ప్రవేశించారు. గుంటూరు ఏ. సి. కాలేజీలో ఇంటర్ చదువుతుండగానే 1928 లో కాంగ్రెస్ చేరారు. 1930 లో సహాయ నిరాకరణోద్యమంలో పాల్గొని ఒక సంవత్సరం జైలు శిక్ష పొందారు. 1934 లో కమ్యూనిస్టు పార్టీలో చేరిన తొలి ఆంధ్రులలో ఒకరు. గుంటూరు జిల్లాలో కార్మిక రక్షక సంఘం స్థాపించారు.

1940 లో యుద్ధ వ్యతిరేక ప్రచారంలో పాల్గొనుటకై వినుకొండలో తమ ఇంటనే బంధితులైనారు. కాని గృహబంధం ఉల్లంఘించి సంవత్సరంపాటు అజ్ఞాతవాసంలోకి వెళ్లిపోయారు. 1941 డిశంబరులో పట్టుబడి 21 నెలలపాటు జైలు శిక్షకు పాత్రులయినారు. అయిదు నెలలు శిక్ష అనుభవించి అల్లీపురం జైలునుంచి తప్పించుకున్నారు. రెండు సంవత్సరాలు తిరిగి అజ్ఞాతవాసం చేశారు. 1943 లో కమ్యూనిస్టు పార్టీపై ఆంక్ష రద్దు అయింది. తప్పించుకుపారిపోయిన నేరానికి పట్టుబడి మరో ఆరు నెలలు జైలు అనుభవించారు. ప్రకాశం(మద్రాసు, మంత్రివర్గంలో కమ్యూనిస్టు పార్టీపై నిషేధం వచ్చినప్పుడు తిరిగి 9 నెలలు అజ్ఞాతవాసం చేశారు. తొలి స్వాతంత్ర్య దినోత్సవంనాడు అజ్ఞాతంలోనుండి బయటకు వచ్చారు. 1948—50 లో తిరిగి నిషేధంరాగానే రెండేళ్ళ మళ్ళీ అజ్ఞాతవాసం చేశారు. 1949 ఆఖరుకు పట్టుబడి కడలూరులో డిటెన్షన్‌లో ఉంచబడినారు.

1952 లో వినుకొండనుంచి అఖండవిజయం సాధించి శాసన సభ్యులుగా ఎన్నికైనారు. 1955, 1962 లలో తిరిగి ఎన్నికయినారు. పార్టీలోరాజకీయ సిద్ధాంత బోధకులుగా మార్క్సు రాజకీయ ప్రవక్తగా గణుతికెక్కారు. కొత్తపట్నం, మంతెనవారిపాలెం వేసవి బడులు నిర్వహించి రాజకీయ, ఆర్థిక సిద్ధాంత ప్రవచనం చేశారు. నేడు రాష్ట్రంలో ఉన్న కమ్యూనిస్టు ప్రముఖ కార్యకర్త లనేకులు ఆ బడులలో చదివారు. జైలులో ఉండగా వేదాంత గ్రంథాలు అనేకం పఠించారు. కమ్యూనిస్టు కార్యకర్తలకు 'మార్క్సు' సిద్ధాంతాలు వివరించి ప్రక్రమ కార్యక్రమం బోధించడమే ఆయన జైలు జీవితం. కేరళ కమ్యూనిస్టు మంత్రివర్గంలో కార్మిక మంత్రిగా పనిచేసిన శ్రీ కె. పి. గోపాలన్ శ్రీ శివయ్యకు జైలులో శిష్యులు.

ఒకప్పుడు 'పలనాడు వెలలేని మాగాణిరా' అంటూ శ్రీ శివయ్య వ్రాసిన ప్రబోధ గీతం గుంటూరు మండలంలో రాజకీయ చైతన్యం కలిగించింది. అనేక రచనలు చేశారు. శ్రీ డాంగే రచించిన 'ఇండియా ఫ్రమ్ ప్రిమిటివ్ కమ్యూనిజం టూ స్లేవరి' అనే గ్రంథాన్ని శ్రీ శివయ్య తెలుగులోకి అనువదించారు. అది ఎంపి ప్రజాదరణ పొందినది. కానా సంబై ఎకరాల పొలం అమ్మి రాజకీయాలు పోషించారు. బాడ్మింటన్, టెన్నిస్, ఫుట్‌బాల్ ఆటలలో ఆరితేరినవారు.

ధీమంతుడు. ఆనాలు, రాజకీయం, విజ్ఞానం, పీటపై నిర్దిష్ట అభిప్రాయాలు కలవారు. నేడు శాసనసభలో సామాన్యంగా మాట్లాడరు. సాక్షిమాత్రులై సభాపర్వాలు పరికిస్తూ వుంటారు.

మిత్రగోష్ఠిలో వేదాంత, రాజకీయ సమ్మిళిత సూక్ష్మవిషయ వివరణ చేస్తుంటే అర్థాల లోతులు ఆయన తలపిస్తారు. ప్రజ్ఞాశాలి శ్రీ శివయ్య అనుభవజ్ఞులైన శాసనసభ్యులలో ముఖ్యులు.

వేంబాకంలో శిక్షణ శిబిరం

సత్యవేడు, ఆగస్టు 5—పంచాయతీ సమితి ఆధ్వర్యాన వేంబాకం గ్రామంలో గ్రామ సహాయకుల శిక్షణ శిబిరం జరిపారు. శ్రీ కె. వెంకటాచలసెట్టి (రెవిన్యూ డివిజనల్ ఆఫీసరు) ప్రారంభోత్సవం జరిపారు. సమితి అధ్యక్షుడు శ్రీ కె. ఏ. చంద్రశేఖరరెడ్డి అధ్యక్షత వహించారు. 50 మంది గ్రామ సహాయకులకు శిక్షణనిచ్చారు.

విస్తరణశాఖాధికారులు ఆయా శాఖలకు సంబంధించిన విషయాలలో ఉపన్యాసాలిచ్చారు. ప్రతిరోజూ వినోద కార్యక్రమాలు, ఆటలు పోటీలు జరిగినాయి. రోజువారీ కార్యక్రమాలకు శ్రీ పేరా రెడ్డి అధ్యక్షత వహించారు. గ్రామస్థులు వీధి నాటకం ప్రదర్శించారు. బుర్రకథ పార్టీవారు బుర్రకథ చెప్పారు ఆటల పోటీలు వినోద కార్యక్రమాలలో పాల్గొనినవారికి శ్రీ గోవిందస్వామి మొదలి బహుమతులు పంచిపెట్టారు.

ఆటా—వేటా

డీలక్సువచ్చి నిలిస్తే....

నిక్కులు చూశావా

"బస్సు తప్పిన ప్రయాణీకులు...'—అనే సామెత ఒకటి ఉంది. అంటే మంచి అవకాశాలు జారవిడుచుకొన్న వాళ్ళని అర్థం....నిజానికి జీవితాల్లో చాలామందికి, మంచి మంచి అవకాశాలు దగ్గరికి వచ్చినట్లు వచ్చి దూసుకుపోతూ ఉంటాయి. వాళ్ళను గురించి చెప్పవలసి వచ్చినప్పుడు "పాపం ఆయనకు కొద్దిలో బస్సు తప్పింది" అంటూ ఉంటారు.

నిజానికి బస్సుల్లో ప్రయాణించేవా రెండరుంటారో, 'జీవితంలో బస్సుతప్పిన ప్రయాణీకులు' అంతకు మించే వుంటారు.

'ఆరు సంవత్సరాల క్రింద, తీరా సిద్ధమైన తర్వాత, అనుకోకుండా బస్సు తప్పింది. అప్పటినుంచి, జీవితం ఇలాగే ఉంది....అనేక బస్సులు రోడ్డుమీద పోతున్నాయి....వేసుమాత్రం ఇలా రోడ్డు ప్రక్కగావడి వడిచిపోతూనే ఉన్నాము... ఒక్కటి ఆగలేదు...సీటున్నదని కేక పెట్ట లేదు' అనుకొనేవారు చాలామంది ఉంటారు...

ఒకాయన అన్నారు "నా పరిస్థితి ఏం చెప్పను. అసలే పాత సైకిల్, అందులో రోడ్డు మధ్యలో గొలుసు తెగింది....ప్రక్కకు లాక్కుపోయి బాగుచెయ్యాలని అవస్థపడుతూ ఉంటాడా సైకిల్ దారుడు.....అది అతకదు....అతడే దాన్ని తోసుకొనో, మోసుకొనో పోవాలి.....సరిగ్గా అలాటి స్థితిలోనే ఉంది నా పని.

"ఏనాడో చేసుకొన్న పాపం కాకపోతే ఈ పాత సైకిల్ బాగుచేసుకొంటూ కూర్చోవడమేమిటి కర్మ?....దీనికంతకూ కారణం.....ఇరవై సంవత్సరాల క్రింద వచ్చి ఎక్కన నిలబడిన డీలక్స్ బస్ ఎక్కలేకపోవడం...అప్పుడు దిక్కులు చూశాను....అది కాస్త దాటిపోయింది...ఇప్పుడు దికులే నా వంకచూసి ఎక్కిరిస్తున్నాయి....... ఇప్పుడు డీలక్స్ బస్సు కాదుగదా....కంకర లారీ కూడా వచ్చి నిలవడంలేదు....పోనీ రాళ్ళమీదే కూర్చుందాం అనుకొన్నా" డాయన.

ఇది ఇంగ్లీషు భాషలోనుంచి వచ్చిన సామెత అయినా — ఈనాడు మనకు బోలెడు బస్సు లొచ్చిపడ్డాయి....పట్నాల్లో, నగరాల్లో ఉండే వారికి ప్రతి నిత్యం 'బస్సులు తప్పడం' అలవాటు, ఆచారమైంది గుటక....ఈ సామెతను మనం కూడా నిరివిగా వాడుకోనచ్చు..

మొన్న బస్సు స్టాండులో నిలబడితే, అక్కడున్న ఒక యువకుడు "ఇప్పటికి మూడు బస్సులు తప్పినాయి....ఎప్పటికో చేరడం" అన్నాడు. అదివిన్న ఒక అరవై పత్సరాల ఉద్యోగి "నాయనా మూడు బస్సులకే ఇలా అంటున్నావు....నా తిక్కడ ముప్పయేళ్ళ మంచి బస్సులు తప్పుతున్నాయి. నెవరితో చెప్పుకోను" అన్నాడు.

"ముప్పయి సంవత్సరాల మంచి వడుస్తున్నాయా బస్సులిక్కడ? అని ఎవరో ప్రశ్నించారు.

బస్సు తప్పిందేమో....

బల్లదగ్గిర లేదు....

"ఈ బస్సులు సరే నాయనా! ఒకటి కాకపోతే ఒకటి అందుతుంద్ది.....ఆఫీసుల్లో కూడా అరగంట లేటైనా "బస్సు తప్పింది" అంటే ఫర్వాలేదు అంటారు పాపం. పది దాటినతర్వాత వచ్చేవాళ్ళు—వాళ్ళ సైకిళ్ళమీద వచ్చినాసరే, బస్సు తప్పినవాళ్ళ క్రిందే జమ...." అన్నాడాయన.

ఆఫీసర్లు ఏ గుమాస్తా కోసమో కబురుచేస్తే 'ఆయన బస్సు తప్పించల్లే ఉంది బల్లదగ్గర లేదు' అని చెప్పడం కద్దు...

ఒక ఆఫీసరుగారి భార్య భర్తతో అన్నది. "భోజనంచేసిన తర్వాత పదినిముషాలు కూర్చోండి వెంటనే పరుగెడితే ఆయాసం వస్తుంది" అని

"నీ ముఖం! ఆయాసందాకా ఎక్కడ! రెండు మూడు బస్సులు వరుసగా తప్పేటప్పటికి, ఆ దిగులుతో తిన్న అన్నం అరిగి, మళ్ళీ ఆకలవుతుంది. అంత అవస్థపడి, బస్సులో పడ్డ ఘటాన్ని ఆఫీసుదగ్గిర క్రిందికి దించాలంటేనే బాధగాఉంది. ఏ జేడో, అణో రేటు పెట్టి బస్సుస్టాండునుంచి ఆఫీసుదాకా 'స్ట్రెచర్స్' ఏర్పాటు చేసినా బాగుండును" అన్నా డాయన.

పోనీ కాస్త పులుసుముద్ద కలిపివ్వనా!

"అంత అవస్థ పడుతున్నారా రోజూ!" పోనీ కాస్త పులుసూ ముద్దాకలిపి కారియర్‌లో పెట్టి ఇవ్వనా! వెళ్ళగానే తినవచ్చు' అందామె. ఎందుకూ పనికిరాని ముఖంపెట్టి....

"అసలే ఆస్ట్రేలియా వారియర్‌లాగా పోతున్నావా? — రెండు చంకల్లో రెండు ఫైళ్ళు, ఒక చంకన ఫ్లాస్కు — వాలక ఇంకా కారియర్ కూడానా!......మొన్న బస్సులోకి గబాలున ఎక్కుతుంటే, ఫ్లాస్కు ఎగిరి ఒకావిడ ముఖాన కొట్టుకుంది..." ఆవిడ "యూ! యూ...." అని కొరకొర చూచింది.

నేను "సారీ! సారీ!" అంటూ నుంచున్నాను. ప్రక్కనున్న వాళ్ళంతా నవ్వలబడి నవ్వారు — అన్నా డాయన.

ఒకరింటికి వెళ్ళాను....ఆవిడ భర్త అప్పటి కప్పుడే ప్రయాణ మయ్యాడు ఆఫీసుకి. ఆవిడ టిఫిన్ తయారుచేసి, ఇవ్వడం ఆవలేదు. 'ఏం, ఇంకా కాలా! అవతల టైం అయిపోతోంది" అని అరిచా డాయన.

"టైం, టైం, అని ఇక్కడ కేకలే గాని బస్సు స్టాండులో ఎంతసేపో ఉంటారు...సిగ్నల్ ఇవ్వని గూడ్సు బండిలాగా...అంతగా అయితే, మీరు వెళ్ళండి నే తెచ్చి బస్సుస్టాండులో ఇస్తా" అంది. "ఒకవేళ బస్సు ముందే అందితే? అన్నాడాయన కోపంగా 'మీకా ముందుగా అందడమా?.....ఈ ఇరవై ఏళ్ళలో ఎప్పుడూ వినలేదు, అలా అందిందని...అన్నదట ఆవిడ.

"సరే, ఈ సణుగుడంతా దేనికి! రొట్టె పట్టుకురా నే పోతా" అంటూ ఆయన వెళ్ళాడట. ఇలాటి వాళ్ళు కూడా చాలామంది ఉంటారు సామాన్య ప్రజల్లో....

మా మిత్రు డొకాయన, ఒకసారి నాతో సినిమాకు వచ్చాడు. సినిమా చూచి తిరిగి వస్తుండగా ఎవరో దంపతులు దిగుతున్నారు మాతోపాటు. మా మిత్రు డావిణ్ణి చూపించి "ఇది నాకు తప్పిపోయిన బస్సు" అన్నాడు.

'అదేమిటి, తప్పిపోయిన బస్సేమిటి?' అన్నాడు. "అవును. ముందీ పిల్లను నాకిస్తామన్నారు. నే వెళ్ళి చూశాను. వచ్చిందని చెప్పాను. ఆ అమ్మాయి అలాగే అంది. కాని రేటు దగ్గిర తగాదావచ్చి తప్పిపోయింది' అన్నాడు.

"అలాగా! నీకో తప్పిపోయిన బస్సు ఈ వూళ్ళోనే ఉన్నదన్నమాట" అన్నాను...

'ఒకటేమిటి? అయిదారున్నాయి. ఒకటి రాజమండ్రిలో ఉంది...ఒకటి కాకినాడగావన్ను... ఇంకోటి గుడివాడలో ఉంది. ఒకటి ఏ రూటులో నడుస్తున్నదో తెలియదు. సరే ఒకటి వూళ్ళోతుందా! ఇంకోటి నాషెడ్డులోనే పడివుంది' అన్నాడు.

ఒక స్పెషల్ బస్సుంది....

ఒక స్పేర్ బస్సుంది....

చాలాకాలం క్రింద ఒకసారి, ఒక ఎం. ఎల్. ఏ. గారిని కలుసుకోవడం తటస్థించింది. మిత్రుడొకాయన ఆయన్ని నాకు పరిచయం చేస్తూ "మంత్రి కావలసిన వాడండీ.....కొంచెంలో బస్సు తప్పిపోయింది" అన్నాడు. అంటే అప్పటికి మొదటిసారిగా మంత్రుల్ని ఎన్నుకోవడం అయిపోయిం దన్నమాట.

వెంటనే ఆ ఎం. ఎల్. ఏ. గారిలా అన్నారు— 'బస్సు లెక్కడికి పోతాయిలెండి.....ఇది పోతే ఇంకోటి....ఈ నెలలో ఒక స్పెషల్ బస్సు వేస్తారని తెలిసింది....ఆ తర్వాత కొన్ని స్పేరు బస్సులు కూడా రావచ్చు....ఎందులో లేక అందులో ఎక్కడం ఖాయం' అన్నాడు.

మరో ఆయన మాట్లాడుతూ "నాకు బస్సు అందనూ లేదు. తప్పనూలేదు" అన్నాడు. 'అదేమిటి, అలాటి త్రిశంకు స్వర్గమెలా ప్రాప్తించింది' అని ప్రశ్నిస్తే...

"నేను బస్సుని వదల్లేదు ఫుట్‌బోర్డుమీదే నుంచున్నా......చువ్వ గట్టిగా పట్టుకొన్నా.... కాని ఆ బస్సు ఇంకా కదలలేదు. మనమేంచేస్తాం? అన్నాడు.

ఇలా చాలామంది జీవితాలు...అవకాశాలు వచ్చినట్లు వచ్చినట్లూ కాక, రానట్లూ కాక... ఉంటాయి....అలాటి సమయాలలో, వాళ్ళ మనస్సులు రాక్షసి బొగ్గులూ కాక.... రత్న మాణిక్యాలూ కాక ఆయోమయ స్థితిలో ఉంటాయి...

సామాన్యంగా పరీక్షలో తప్పినవాళ్ళను బస్సు తప్పిందనీ, పడవ వెళ్ళిపోయిందనీ, అంటూ ఉంటారు. ఇరవై అయిదు దాటేవరకూ ప్రమోషన్ రానివాళ్ళు పాపం, ఆ తర్వాత ఎంతో చింతలో మునిగిపోతూ ఉంటారు. 'ఏమండీ! అలా ఉన్నారు' అంటే —

"ఏం చెయ్యమంటారు....బస్సు తప్పింది. శాశ్వతంగా తప్పింది" అని మదురు బాదుకొంటూ ఉంటారు.

కొందరు ఏదైనా పదవకాశాన్ని అందుకోకలిగినా, అక్కడ స్థిమితంలేక, అవస్థ పడవలసి వస్తూ ఉంటుంది. అలాటి సమయంలో, 'బస్సు దొరకడానికి దొరికింది కాని ఏం లాభం? అనేక బోల్తాలు కొడుతోంది...వారిద్వారా బస్సుల్లాగా! స్థిరంగా కూర్చునే దెక్కడ?... జీవితాన్ని ముఖపెట్టుకొనే దెక్కడ? అనుకొంటూ ఉంటారు.

కొందరికి రైళ్ళే తప్పుతున్నాయి పాపం!

కొందరి కిలా బస్సులు తప్పుతుంటే కొంతమందికి, రైళ్ళే తప్పుతూ ఉంటాయి. అంటే, జీవితంలో ఏవో అవకాశాలు తప్పటం కాదు... అసలు జీవితాశయాలే తప్పిపోతూ ఉంటాయి... అలాటి వాళ్ళకు మళ్ళీ రైలు రావడమంటే, మళ్ళీ జీవితం ప్రారంభం కావడమే అవుతుంది. అవును మరి రైలుకీ, రైలుకీ మధ్య గడువు ఒక జీవితకాలం—అదెంతో ఎలా చెప్పడం?...

పాపం, ఒకావిడ పదే పదే అనుకొంటూ ఉంటుంది...."ఈ జీవితంలో ఈ ప్యాసెంజరు బండి అందింది....నా గోడు ఎంతవుంటే మాత్రమేం, దాని స్పీడు దాందే! రవంత హెచ్చదు...' అని—

అసలు రైళ్ళు ఆ రోజుల్లో ఎక్కువగా తప్పడంలేదు. అవి కొంచెం ఆలశ్యంగానే వస్తున్నాయి. స్టేషనుకు వచ్చినవారు విరాశపడకుండా చేస్తున్నాయి....ఆశయాల రైళ్ళే అందకుండా పారిపోతున్నాయి చాలామందికి...కొందరికి మాత్రం ఆ భగవంతుడు స్పెషల్ రైళ్ళు పంపుతున్నాడు. అవి ఆగి, వారిని పిలిచి, కూర్చోపెట్టుకుని సాగుతున్నాయి.....

ఈ బస్సులు, రైళ్ళు కథలు మరికొన్ని పిలైతే ఉసారి.

—రావూరు.

శ్రీ గోపాలరెడ్డి- 55 ఏళ్లు సరస జీవితం

ఈ ఆదివారం అపూర్వమైన ఆదివారం. ఈనాడు నవ్యాంధ్ర వికాసానికి, సంస్కృతి వైభవానికీ ఏభై అయిదో జయంతి. "విశ్వకవిసార్వభౌమ గురుదేవ రవీంద్రమునీ ప్రేమల సన్నుత వ్యవసాయాదృత సంస్కృతి" చూరగొని స్వతంత్రభారత పవిత్రమైన విద్వన్మణి డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డిగారి ఏభై అయిదో పుట్టిన రోజు.

సరసస్మేరాకారులైన గోపాలరెడ్డిగారు స్మితభాషీ హితభాషీని. అందుకనే ఆయన మిత్రమందారులు. కాబట్టి ఆయన స్నేహవల్లరీ, యశోవల్లరీ క్షణక్షణం విస్తరించి యావద్భారత వ్యాప్తిచెందాయి. దినదిన ప్రవర్ధమానమైనది ఆయన స్నేహప్రవృత్తి. అసలు ఇంటిపేరు బెజవాడ, మద్రాసులో, హైదరాబాదులో, ఢిల్లీలో, ఎక్కడున్నా ఉండే ఇంటిపేరు విజయవిహార్. పుట్టింది బుచ్చిరెడ్డి పాలెంలో. చదివింది నెల్లూరులో. రాజకీయనేతృత్వం నెల్లూరులోనూ, మంత్రిత్వం మద్రాసులోనూ ప్రారంభమై ఈనాటికి పరాకాష్ఠ నందుకున్నాయి. వేషభాషలలో అలంకారప్రియులు ఆయన. అన్నిప్రాంతాలవారి దుస్తులనూ ఆప్యాయంతో ధరించి ఆనందించినట్లే, అందరి భాషలూ నేర్చుకొని, అందరిసొంపునూ, ఇంపునూ అనవరతం ఆస్వాదించే బహుభాషావేత్త. మాజీ విద్యామంత్రి అయినా అపారమైన జ్ఞానతృష్ణతో అన్నివిషయాలను గురించి అనుమానం తెలుసుకుంటూఉండే నిత్యవిద్యార్థి. అపాతమధురమైన సంగీతాన్ని, ఆలోచనామృతమైన సాహిత్యాన్ని సమానంగా ఆదరించి ఆనందించగల సహృదయులు. స్వయంగా కవులు. కవి మిత్రులూను. కనుకనే ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ అధ్యక్షపదవి, తెలుగుభాషాసమితి సారథ్యం, తమకు తామై ఆదినుంచీ ఆయుననే వరించి వచ్చాయి. ఆయన సమర్థమైన ఆధ్వర్యంలో అఖిలభారతానికే ఆదర్శప్రాయమైన కృషిని కొనసాగిస్తున్నారు. అది ఆంధ్రభాష అదృష్టం.

శ్రీ గోపాలరెడ్డిగారి కీర్తి, మూర్తి రెండు కూడా ఈ సంధికాలంలో ఆంధ్రలో వెల్లివిరిసిన చైతన్యనవంతిలో స్నాపితమై, ప్రభాతిమై, సముజ్జ్వలంగా రాణించుకుంటూ వచ్చాయి. సమకాలీన యుగధర్మపు ముద్రలు ఆయన వ్యక్తిత్వంపై చాలా కనిపిస్తాయి. రవీంద్రుని విశ్వమానవ కల్యాణకాంక్ష, కవితావేశం, మహాత్ముని దేశభక్తి, త్యాగనిరతి ఆయనలో ముద్దకట్టి మూర్తీభవించాయి. ఇటువంటి అదృష్టం అందరికీ అందుబాటైనది కాదు.

అన్నగారి ఘనత

అసలు హలం పట్టవలసిన గోపాలరెడ్డిగారి చేత కలం పట్టించి, సంకుచితమైన వ్యవసాయ క్షేత్రంనుంచి, సువిశాలమైన భారత రాజకీయ క్షేత్రంలోకి తరలించిన ఘనగౌరవం ఆయన అన్న చంద్రశేఖరరెడ్డిగారిది. అప్పటికే ఆయన ప్రజ్ఞుడు, ఉత్తమ దేశభక్తుడు. జిల్లాకాంగ్రెసు కమిటీపై అధ్వర్యం వహించి స్వాతంత్ర్యరంగంలో ముందుకురికిన ధీరుడు. ఆయన ప్రోత్సాహంతోనే గోపాలరెడ్డిగారు పదమూడేళ్ల వయసులో, భారత రాజకీయాలలో గాంధీ హయాం ప్రారంభమైన కొత్తలో ప్రభుత్వ సహాయం పొందుతున్న పాఠశాలను కాంగ్రెసు ఆదేశానుసారం పరిత్యజించి, బందరు జాతీయ కళాశాలలో చేరారు. జాతీయ కళాశాల ఆ రోజులలో ఇలాంటి దేశభక్తు లెందరినో చేరదీసి విద్యాబుద్ధులు గరిపి వారి వర్చస్సు ముఖ వికాసానికి ఎంతగానో తోడ్పడింది. అప్పుడే డాక్టర్ పట్టాభి సీతారామయ్య, కోపల్లె హనుమంతరావు, కోలవెన్ను రామకోటేశ్వరరావు, కులపతి భాగిరాజు, చెరుకువాడ వేంకట నరసింహం, ముట్నూరు కృష్ణారావు, ప్రమోద్ కుమార్ ఛటర్జీ, కౌతా శ్రీరామశాస్త్రి వంటి మహామహుల స్నేహం గోపాలరెడ్డిగారికి లభించింది. అక్కడే ఆయనకు జాతీయత్వం, జాతీయతత్వం బాగా వంటపట్టాయి. అప్పుడే బాలగంగాధరతిలక్, బిపిన్‌చంద్రపాల్, లాలా లజపతిరాయల వంటి మహానాయకుల ప్రసంగాలూ ప్రబోధాలూ వినిరెంటిలో ఉత్తేజితులను చేశాయి.

1920 డిసెంబరులో నాగపూర్ కాంగ్రెస్ మహాసభ ముగిసిన వెంటనే, గోపాలరెడ్డిగారూ, ఆయన తమ్ముడు రామారెడ్డిగారూ జనవరి 28వ తేదీని నెల్లూరులో ప్రభుత్వ సహాయం పొందుతున్న ఉన్నత పాఠశాల చదువుకు స్వస్తి చెప్పి, బందరువచ్చి జాతీయ కళాశాలలో అన్న ఎనిమిదో తరగతిలోనూ, తమ్ముడు ఐదో తరగతిలోనూ చేరారు. అక్కడున్న నలభై మాసాలలోను నలభై ఏళ్ల విజ్ఞానాన్ని నాయకత్వదక్షతను పొందారు. ఇప్పటికీ ఆనాటి అనుభవాలను ఆవేశపూరితంగా సంస్మరిస్తూనే ఉంటారు. రెడ్డిగారు. పాఠాలు శ్రద్ధగా చదువుకోవటంతో పాటు రాబర్ట్సన్‌పేట పార్కులో జరుగుతూఉండే బహిరంగ సభలకు హాజరవుతూ ఉండడం, జిల్లాకాంగ్రెసు కమిటీ పూరేగింపులలో పాల్గొంటూ ఉండడం, కృష్ణాపత్రిక, జన్మభూమి, యంగ్ఇండియా వంటి పత్రికలు చదవడం, నేటరాజకీయాలు చర్చించడం వీరి నిత్యకృత్యమైపోయింది. అప్పటికే ఆయనకు హిందీలో బాత్‌చీత్‌కరనా బాగా వచ్చు. అయితే బందరు జాతీయ కళాశాలలో చేరిన తరువాత, సంస్కృతభాషాధ్యయనం ప్రారంభించారు. కాశీకృష్ణాచార్యులవారి శుస్సృత ప్రథమ

> రచన
> "భాస్కరాచార్య"

పాఠాలతో మొదలుపెట్టిన చదువు మేఘసందేశం ముగిసిన తర్వాత కుమార సంభవంతో పూర్తి అయింది. ఆ సమయంలోనే ఆయన కర్ణాటక సంగీతాన్ని శాస్త్రకట్టుగా కొంతకాలం అభ్యసించారు. అప్పుడే తెలుగు సారస్వతంపై అనూనమైన అభిరుచి ఏర్పడింది. మనుచరిత్ర, భాస్కరరామాయణం, భాగవతం వగైరా కావ్యాలన్నింటినీ క్షుణ్ణంగా చదివారు. అయితే తెలుగు కవితపై ఆయనకు ఇంతటి అనురాగానికి కారణం ఒక విధంగా తిక్కనమహాకవే అని చెప్పాలి. ఆయనకు తొమ్మిదేండ్ల వయస్సునుంచీ భారతంపై, అందునా తిక్కన అనువదించిన భారత భాగాలపై మక్కువ ఎక్కువ. మొదట పురాణశ్రవణంతో ప్రారంభమైన ఆ అభినివేశం నేటికీ పరిశీలన కొనసాగుతూనే ఉంది. ఆ తరువాత వీరేశలింగం పంతులుగారి విగ్రహం, చిన్నయసూరి మిత్రలాభం మిత్రభేదం రెడ్డిగారిని తమ వంకకు ఆకర్షించాయి. ఇప్పటికీ చిన్నయసూరి విత్రశైలిని ఆయన మరువలేదు. ఆత్మీయులూ అప్పులూ అయిన వారి సన్నిధిని ఆయన గద్యలను గడగడా అప్పచెప్పుతూంటారు.

వేదంవారి ప్రభావం

ఆ తరువాత ఆయనను ఎక్కువగా ప్రభావితులను చేసింది. శ్రీ వేదం వేంకటరాయశాస్త్రిగారి రచనలు. శాస్త్రిగారి రచనలంటే ఆంధ్రదేశంలో అందరికీ అభిమానమే. అంతే నెల్లూరువారికి మరియును బందరునుంచి గోపాలరెడ్డిగారు 1924లో శాంతినికేతనంలో విద్యార్థిగా చేరారు. అక్కడి కవితా వాతావరణం రెడ్డిగారిలో ఉన్న కవి హృదయాన్ని జాగరితంచేసి వారిలో సారస్వతాభిరుచిని ప్రోదిచేసింది. బెంగాలీల స్నేహసౌహార్ద్రాల మధ్య ఆయన తెలుగుభాషాభిమానం బాగా పెంపొందింది. అక్కడుండగానే పానుగంటి లక్ష్మీనరసింహం పంతులుగారి "సాక్షి" రచనలు ఆయనను ఆకట్టుకున్నాయి. అప్పుడే కొత్త ఫక్కీలో రచించబడిన కృష్ణశాస్త్రిగారి "కృష్ణపక్షం" ఆయనలో నవ్యసారస్వతంపట్ల ప్రశంసనీయమైన ఆదరాన్ని కలిగించింది. బందరు జాతీయ కళాశాలలోనూ, గురుదేవుని ప్రేమల శాంతినికేతనంలో విద్యాభ్యాసం చేయడం వల్లనే సమకాలీన నాయకు లెవ్వరిలోనూ కానరానంతగా కళలపట్ల అభిమానం కవితాహృదయం సహృదయత్వం దేశభక్తి, కష్టసహిష్ణుత, సువిశాల దృక్పథం సమస్త సంస్కృతుల పట్ల సమానమైన ఆదరణ ఆప్పి ఆయనకు అలవడ్డాయి. ఇది ఇలా జరుగడం భగవద్విలాసం. తన జీవితంలో ఈదశ అత్యంతప్రధానమైనదని చెప్పుతూ ఆనాటి అనుభూతులను ఈనాడు కూడా ఎంతో ఆప్యాయంతో, ఆవేశంతో సంస్మరించుకుంటూ ఉంటారు శ్రీ రెడ్డిగారు. శాంతినికేతనంలో శిక్షాభవన్‌లో ఉన్నప్పుడే బెంగాళీభాషను బాగానూ, ఒరియా, అస్సామీ భాషలను కొంచెంగానూ, అభ్యసించారు. కర్ణాటక సంగీత సాధన వదలి రవీంద్ర సంగీత సాధన చేశారు. ఈ విధంగా జాతీయ భావోత్తేజితమైన వాతావరణంలో విశ్వకవి ప్రేమల విద్యార్థిగా జీవితాన్ని ప్రారంభించిన గోపాలరెడ్డిగారు విద్యార్థిదశ ముగిసిన వెంటనే మనస్ఫూర్తిగా రాజకీయాలకు, దేశసేవకు అంకితమైపోయారంటే అందులో ఆశ్చర్యమేముంది? విశ్వభారతిలో పొందిన ఉత్తేజమే ఆయనను బహుభాషావేత్తగా తీర్చి దిద్దినది. ఉర్దూను, గుజరాతీని కూడా నేర్చుకోవడమేగాక, మరాటీ నేర్చుకోవటం కోసం పూనాకువెళ్లి తిలక్ విద్యాలయంలో చేరారుకూడా!

కాంగ్రెసులో చేరిక

విద్యార్థిదశ ముగిసిన వెంటనే రెడ్డిగారు అనుకున్నది బహుశా అన్నగారు అరవింద భక్తులైనందున ఆయన స్థానే ఆస్తిపాస్తులు చూసుకోవలసి వస్తుందని అప్పుడు ఆయనకేం తెలుసు? తాను యూనివర్సిటీ మద్రాసు రాష్ట్రానికి, ఆతరువాత ఆంధ్ర రాష్ట్రానికి పిమ్మట యావత్తు భారతదేశానికీగల ఆస్తిపాస్తులను పెంపొందించే బాధ్యత వహించవలసి వస్తుందని! అసలు మంత్రి అవుతానని కొన్నారా? ఏమైనా? అయితే తనలో నెల్లుబుకుతున్న దేశభక్తిని వెల్లడించడానికి కాంగ్రెసులో చేరడం మహాత్ముని అనుయాయిగా ఉండటం ఒక మార్గమని అప్పట్లో భావించారు. దానికి అన్న ప్రోత్సాహం తోడ్పడింది.

ఆరో ముందు వెనుకలు చూసుకోకుండా దేశసేవకు పూనుకున్నారు. నాటినుండి నేటివరకూ కాంగ్రెసును ఆదే నిశ్చల భక్తితో నిర్మలమైన నిష్ఠతో ఆరాధిస్తూనే ఉన్నారు. సంస్థలో ఇలక్ష్యపుణ్యశైన నైతికనువరీత నాయకుల ఆదేశాలను మాయంపాటలేకుండా అనుసరించారు. విజయపరంపరలు ఆయనను అనేకంగా వచ్చాయి. 1930 ఏప్రిల్ 13వ తేదీన మైపాడులో ఉప్పు సత్యాగ్రహం చేసినప్పుడు ఆయన నాయకత్వం వహించారు. అందుకోసం ఆనాటి బ్రిటిష్ ప్రభుత్వం 3 నెలలు శిక్ష విధించి కడలూరుజైలుకు పంపింది. పుట్టుభోగి, ఆగర్భశ్రీమంతులు అయిన ఆయన త్యాగమయ జీవితానికదే నాంది. కడలూరులోనే పట్టాభిగారితో సన్నిహిత పరిచయం, కళావెంకట్రావుతో మైత్రి గారంభమైయాయి. శిక్షముగిసింది మే 25వ తేదీని విడుదలై 29వ తేదీకి నెల్లూరు చేరుకున్నాడు. చేరుకొని చేరుకోగానే అప్పుడక్కడ సమ్మెచేస్తున్న విద్యార్థుల పూరేగింపునకు నాయకత్వం వహించారు. వెంటనే పోలీసులు నిర్బంధించి కేసుపెట్టి 6 మాసాలు కఠిన శిక్ష విధించి నెల్లూరు జైలుకు పంపించారు. అప్పుడే ఆయనకు రాజాజీతో సహ అనేకమంది మహానాయకులతో సన్నిహిత పరిచయం పెంపొందింది. 1931 ఫిబ్రవరి 7వ తేదీని శిక్షను పూర్తిగా అనుభవించి జైలునుంచి విడుదలై వచ్చిన తరువాత నెలరోజులకు గాంధీ—ఇర్విన్ ఒడంబడిక అమలులోకి వచ్చింది. మిగతా రాజకీయ ఖైదీలంతా అర్ధాంతరంగా విడుదలయ్యారు.

1931 లోనే ఆయన శ్రీ న్యాపతి నారాయణమూర్తితోపాటు ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు కమిటీకి సహాయకార్యదర్శిగా ఎన్నికైయ్యారు. కాశేశ్వరరావుగారు ప్రధాన కార్యదర్శి. గంపలగూడెం రాజాగారు అధ్యక్షులూను వీరు ముగ్గురు అప్పట్లో ఆంధ్రదేశంలో కాంగ్రెసు ఉద్యమం వ్యాప్తికి ఎంతో కృషిచేశారు. ఆ సంవత్సరమే అఖిలభారతకాంగ్రెసు కమిటీకి కూడా ఎన్నికైయ్యారు. అప్పటినుంచి ఇప్పటివరకూ సభ్యత్వం అలాగే కొనసాగుతూ ఉంది. 1932లో మళ్లీ నెల్లూరు జైలుయాత్ర తప్పలేదు. ఈసారి 18 మాసాలు కఠిన శిక్ష. 500 వందల రూపాయలు జరిమానా విధించారు. ఇది మళ్లీ సరిగ్గా రెండేండ్ల అనంతరం మే 26వ తేదీనే జరుగడం గమనార్హం. 1933 జూన్ 30 తేదీని శిక్షణకాల పరిమితి పూర్తికాకుండానే విడుదలైవచ్చారు. ఆ తరువాత నాలుగేండ్లు, కాంగ్రెసు సంస్థ నిర్మాణంపై దృష్టిని కేంద్రీకరించి కృషి చేశారు. ఇంతలో 1937లో కాంగ్రెసు సభ ప్రవేశానికి అంగీకరించి జనరల్ ఎన్నికలలో పాల్గొంది. ఆ ఎన్నికలలో రెడ్డిగారి పార్లమెంటరీ జీవితం ప్రారంభమైంది.

హేమాహేమీలతో పోటీ

శ్రీ బెజవాడ రామచంద్రారెడ్డిగారు గోపాలరెడ్డిగారికి సన్నిహిత బంధువులు. జ్ఞాతులు. మంచి పలుకుబడి కలిగిన పెద్దమనుషులు. జస్టిస్‌పార్టీ హేమాహేమీలలో ఒకరై కౌన్సిల్ ప్రెసిడెంట్‌గా ఉంటూ ఉండేవారు. ఆ రోజులలో నెల్లూరుజిల్లాలో ఆయన పలుకుబడి అప్రతిహతంగా ఉండేది. అలాంటి మహావ్యక్తికి పోటీగా కాంగ్రెసు గోపాలరెడ్డిగారిని నిలబెట్టింది. నెగ్గుతామనే నమ్మకం లేకపోయినా కాంగ్రెసు ప్రముఖ్యతకు తలఒగ్గి కొండను పొట్టేలు ఢీకొన్నట్లు పోటీచేశారు. ఆశ్చర్యం కొండ పోడిపోయింది! ఆనాడు మద్రాసు రాష్ట్రంలో కల్లా ఎక్కువవశాతం వోట్లు సంపాదించినెగ్గారు. అప్పటినుంచి ఆయన విజయపరంపర ప్రారంభమైంది. ఆయన నెత్తిప్రతిబోటు ఉండేప్రతిష్ఠ "విజయవిహార్" అయింది. నాటినుంచి నేటివరకూ ఆంధ్రావని ఆయనకు అఖండ సన్మానపరంపరలు అందిస్తూనే ఉంది. తన ప్రతినిధిగా ప్రతిసారి ఎన్నుకొని నిండుగర్వంతో విర్రవీగుతూనే ఉంది. రాజకీయంగా ఆంధ్ర నాయకులు అందుకోకలిగిన అన్నిగౌరవాలు ఆయనకు అందుబాటులోవివే అయ్యాయి. ఆయన కోరకపోయినా అన్ని పదవులూ ఆయనను వెతుక్కూనే వచ్చాయి. నిష్కామంగా నిరాడంబరంగా, నిరహంకారంగా ఆయన ఏపదవిలో ఉన్నా ప్రజలతో సన్నిహిత సంబంధాలను పెంపొందించుకుంటూనే ఉన్నారు. ప్రజా సమస్యలను గురించి ఆలోచించుతూనే ఉన్నారు. ఆవిధంగా గోపాలరెడ్డిగారు పదవులకు పదవులమధ్య కలిగిన విరామాన్ని సద్వినియోగం చేసుకుంటూ వచ్చారు. 1940లో వ్యక్తి సత్యాగ్రహంలో జైలుకువెళ్లి ఏడాది కఠినశిక్షను అనుభవించారు. మళ్లీ 1941 అక్టోబరు 6వ ప్రకాశం పంతులు రాజాజీలతోపాటు తిరుచునాపల్లి జైలునుంచి విడుదలై వచ్చారు. అదే రాజాజీ ఆఖరు జైలుయాత్ర. ఆ తరువాత మరి కృష్ణజన్మస్థానం చూడనేలేదు. తిరిగి 1942లో జిల్లాబోర్డులు పంచాయితీలు వగైరా స్థానిక సంస్థలవారిని యుద్ధకృషికి వ్యతిరేకంగా తీర్మానాలు చేయవలసిందని ప్రోత్సహించినందుకు 6 మాసాలు శిక్ష విధింపబడింది. బళ్లారిజైలులో శిక్ష గడిపి విడుదలైన రోజునే మళ్లీ గేటుదగ్గర అరెస్టుచేసి డిటెన్యూగా వెల్లూరుకు పంపించి వేశారు. అప్పట్లో అక్కడ ఉన్న ఇప్పటి మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ భగవంతరావు మండలాయి, రవిశంకరశుక్లా వగైరా సి. పి. నాయకులతో స్నేహము కలిసింది. ఆ తరువాత 43 నవంబరులో తంజావూరు జైలులో ఒక నెలరోజుల పెరోల్ మీద విడుదలయ్యారు. కానీ తిరిగి వెళ్లితే "జైలు"లోకి పోనివ్వమన్నారు.

'స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత

ఇంతలో యుద్ధం ముగిసింది. స్వతంత్రభారతం అవతరణకు అన్ని సిద్ధమయ్యాయి. అందుకు తొలిమెట్టుగా 1946లో జనరల్ ఎన్నికలు జరిగాయి. ఎన్నికలలో శ్రీ గోపాలరెడ్డిగారు మళ్లీ మద్రాసు అసెంబ్లీకి ఎన్నుకోబడ్డారు. ఎందుకోగాని రాజాజీస్థానే ముఖ్యమంత్రి అయిన ప్రకాశంగారు గోపాలరెడ్డిగారిని కళా వెంకట్రావుగారిని మంత్రి మండలిలోకి తీసుకోలేదు! అంతే! ఏడాది తిరుగక ముందే ప్రకాశం మంత్రివర్గం పడిపోయింది. రామస్వామిరెడ్డి నాయకత్వాన కొత్త మంత్రివర్గం ఏర్పడింది. అందులో ఏరికోరి గోపాలరెడ్డిగారు ఆర్థికమంత్రి అయ్యారు. ఈ విధంగా అతి చిన్నవయస్సులోనే మొదటి కాంగ్రెసు ప్రభుత్వంలోనే కేబినెట్ మంత్రిపదవి వరించారు. అంతవరకు జస్టిస్‌పార్టీ ముఖ్యమంత్రులచే అతిప్రధానమైనదిగా నిర్వహింపబడే స్థానిక స్వపరిపాలనశాఖను చేపట్టి, జయప్రదంగా నిర్వహించి ఒకమాదిరిగా ఇప్పటి పంచాయితీరాజ్‌కు పునాదులువేసిన ఘనతఆయనది. రామస్వామిరెడ్డియార్ మంత్రివర్గంలోనూ ఆ తరువాత కుమారస్వామిరాజా మంత్రివర్గంలోకూడా ఆయన ఆర్థికమంత్రిగా ఉండడమేగాక సభా నాయకుడుగా కూడా వ్యవహరించారు. 1952 ఎన్నికలలో పోటీ చేశారు. కాని ప్రముఖ కాంగ్రెసు నాయకులందరితో పాటుగా ఓడిపోయారు. ఆ వెనువెంటనే ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులయ్యారు. అప్పుడే ఆయన అపురూపంగా దొరికిన ఆ విరామ సమయంలో గురుదేవుని గ్రంథాలు కొన్నింటిని అనువదించి ఆంధ్ర ప్రజానీకానికి అందించారు. తిరిగి 1955లో జరిగిన మధ్యంతర ఎన్నికలలో రెండు నియోజక వర్గాల నుంచి ఎన్నుకోబడిన అఖండ విజయాన్ని సాధించారు. ఇట్టి అపూర్వ గౌరవం ఆంధ్ర కాంగ్రెసు నాయకులలో వీరికొక్కరికే దక్కింది. ప్రకాశం పంతులుగారి తర్వాత ఆయన ఆంధ్రరాష్ట్రానికి ముఖ్యమంత్రియై విద్యాశాఖను చేపట్టి ప్రాథమిక విద్యాసంస్కరణలకు పునాదులు వేశారు. ఆంధ్రప్రదేశ్ అవతరణ అనంతరం సంజీవరెడ్డిగారు ముఖ్యమంత్రి అయినప్పుడు ఆయన ప్రధాని సలహాపై, ఎంతో సహృదయంతో సంజీవరెడ్డిగారి మంత్రివర్గంలో చేరి, దేశీయ ఆర్థిక శాఖలను నిర్వహించారు. ఆ తరువాత 1958లో పండిట్‌జీ ఆహ్వానంపై కేంద్ర ప్రభుత్వంలో ఆర్థిక మంత్రిత్వ శాఖలో ఆదాయ, వ్యయాల మంత్రిగా పదవి స్వీకారం చేశారు. రాజ్యసభకు ఎన్నుకోబడ్డారు. మళ్లీ 1962లో కావలి నియోజక వర్గం నుంచి బెజవాడ రామచంద్రారెడ్డిగారిపై అఖండ విజయం పొంది కేంద్ర ప్రభుత్వ సమాచార శాఖామంత్రి అయ్యారు.

ఆయన హైదరాబాదులో ఉన్నప్పుడే ఆయన ఉర్దూ భాషాభిరుచి బాగా పెంపొందింది. అక్కడి ముస్లిం ప్రముఖుల గౌరవాభిమానాన్ని విశేషంగా చూరగొనడమే గాక ఉర్దూ కవి సమ్మేళనాలెన్నింటికో హాజరై యువకవులను ఎంతగానో ప్రోత్సహించారు.

ప్రభుత్వం ఏ మంచిపని చెయ్యాలన్నా డబ్బు చాలకావాలని అందుకు వెనుకొంచకుండా హెచ్చు పన్నులు ఏదోటా విధించుతూ ఉండడం అవసరమని ఆయన మొదట్లో వాదిస్తూ ఉండేవారు. అంటుకనే ఆదిలో 6 కోట్లు లోపు ఉండే అమ్మకాల పన్ను ఆదాయం ఆయన హయాంలో పదహారు కోట్లకు పైగా పెరిగింది.

విద్యావినోది

కవితా ప్రియులు, విద్యావినోదులు అయిన రెడ్డిగారికి సాంస్కృతిక విద్యా సంస్థల పట్ల మక్కువ ఎక్కువ కావడంలో ఆశ్చర్యమేముంది! ఆంధ్ర విశ్వవిద్యాలయంతో ఆయన సాంగత్యం రెండు శతాబ్దాల నాటిది. విద్యా, విజ్ఞానఖని డాక్టర్ కట్టమంచి రామలింగారెడ్డిగారి ప్రోత్సాహంతో ఆయన 1944లో ఆంధ్ర విశ్వవిద్యాలయం సిండికేట్‌కు ఎన్నుకోబడ్డారు. రెండు టరములు సభ్యుడుగా ఉండి తర్వాత తనంత తామగా విరమించుకొన్నారు. 1951లో జయపురం మహారాజా విక్రమదేవవర్మగారి నిర్యాణానంతరం ఆంధ్ర విశ్వవిద్యాలయం ప్రొఛాన్సలర్‌గా నియమితులై ఆరు సంవత్సరాలు విశ్వవిద్యాలయాభివృద్ధికి అమోఘమైన సేవ చేశారు. 1955లో ఆయనకు గౌరవ డాక్టరేట్ బిరుదమిచ్చి సత్కరించి ఆంధ్రవిశ్వవిద్యాలయం తన్నుతాను గౌరవించుకుంది. ఈ మధ్య కాలంలో పెక్కు సారస్వత సంస్థలలో సన్నిహిత సంబంధం పెట్టుకొని ఆంధ్రదేశంలో, సాహిత్యాభివృద్ధికి వైజ్ఞానిక, వాఙ్మయాభివృద్ధికి రసవత్తరమైన కవనా వ్యాసంగానికి ఎంతో దోహదమిచ్చారు. ఈ సందర్భంగా అనేక గ్రంథాలు ఆయనకు వ్రాసిన పీఠికలూ, భూమికలూ పరిచయాలూ, ఆయనసహృదయమైన శైల్యానికి, అభిరుచికి పొందికీ ప్రకర్షకు నిదర్శనాలు. నిజానికి ఆయన ప్రతిరోజు ఏదో ఒక సాహిత్య సభకు, గోష్ఠికి లేదా పాటకచ్చేరికి, నృత్యనాటక ప్రదర్శనానికి లేదా చిత్ర కళా ప్రదర్శనానికి ప్రారంభోత్సవమైనా చేస్తూంటారు. లేదా అధ్యక్షత వహిస్తారు. బహుశా మంత్రిగా పాల్గొన్న మంత్రి వర్గ సమావేశాల కంటె, మనిషిగా, సహృదయుడుగా సాహితీ ప్రియుంభావుకుడుగా ఆయన పాల్గొన్న సభలూ, సమావేశాల సంఖ్య ఎక్కువని నా నమ్మకం. ఇది అందరికీ లభించేది కాదు. ఇవన్నీ ఆయనపట్ల ప్రజలకుగల గౌరవాభిమానాలకు, కవులు; రచయితలు, కళాకారుల పట్ల ఆయనకు గల ఆదరణకీ నిదర్శనాలు.

అలాగే టాగూర్ గ్రంథాలను స్వయంగా, చక్కగా అనువదించడమే గాక, అనువాదకులెందరినో ప్రోత్సహించారు. టాగూర్ మహాకవి, మనిషిని, కవితా హృదయాన్ని వివరిస్తూ ఎన్నో వ్యాసాలు వ్రాసి ప్రచురించారు. భారతదేశమంటే, ఒక్క ఢిల్లీయే కాదని మిగతా దేశం అంతా— కూడా భారతదేశమేనని చెప్పగలిగిన తాహతు, చెప్పే ధైర్యం ఆయనకు ఒక్కరికేఉందని కేంద్ర సమాచార మంత్రిగా ఆయన చేసిన ప్రసంగాలు ఋజువు చేస్తున్నాయి. అలాగే ఉరికేకాలాన్ని వృధా చెయ్యకుండా రచనా వ్యాసంగానికి పూనుకొని దేశానికి విజ్ఞాన వివేకభిక్ష పెట్టవలసిందని ఆయన ఉద్యోగులెందరినో ప్రోత్సహించారు. సనాతనమూ, నిత్యనూతనమూ అయిన భారతమాత సత్యసుందర స్వరూపాన్ని, సంస్కృతీ సంపదనూ సమగ్రంగా ప్రదర్శించే అదృష్టమూ, అవకాశమూ ఆయన కిప్పుడు లభించాయి. ఈ మహత్తర కృషిలో ఆయనకు కవులూ, రచయితలు, కళాకారులు సంపూర్ణ సహకారం తప్పక లభించగలదు కూడా.

నిజానికి ఆయన సాన్నిధ్యం కవులకూ, కళాకారులకూ, నిత్యోత్తేజకరమైనది. ఆయన పదిన్నినాటి నుండి నేటి వరకు ఎన్నో కావ్యకన్యలకు కృతి భర్త అయ్యారు. రెండు పుష్కరాలకు పూర్వం కల్యాణి కింకిణితో, గోపాలోదారతంతో ప్రారంభమైన ఈ కృతి స్వీకరణోత్సవాలు ఈ నాటికీ నిత్య కల్యాణం, పచ్చ తోరణంగా కొనసాగుతూనే ఉన్నాయి. ఆయనను చూచి, ఆయనలో మాట్లాడి కవితావేశం తెచ్చుకొన్న వారెందరో ఉన్నారు. కనుకనే ఆన్మత్రియ మిత్రులు శ్రీ పింగళి గణపతిశాస్త్రిగారు తన 'ప్రాచీన గాథాలహరి' మొదటి భాగాన్ని రెడ్డిగారికంకితమిస్తూ సార్థకంగా ఇలా వ్రాశారు.

"అలనాడంధ్ర సమంతధరాధిపతులై
ఆందోళికా గౌరవ
మ్ముల పర్పించిరి సాహితీరమ రసా
ఖోరాములా శేముషీ
విలయుల్ రెడ్డినృపాల శేఖరులు! నీ
వెమ్మోముపై లేనవ
వ్యాలయన్ నాటి మనోజ్ఞగాథ లివిలో
మప్పొంగె విద్వన్మణీ!"

నిరుపుడకు చేరిన చామనచాయ, ఆరడుగుల దగ్గర ఎత్తు, విజ్ఞాన తేజస్సును వెదజల్లే విశాలఫాలం సామభూతి సౌహార్దాలను వెల్లడించే మస్మిత వదనం, శ్రావ్యమూ గంభీరమూ అయిన మధుర గాత్రం, అన్నింటినీ మించి తరళ సరళ హృదయంతో అంజలిని ఆదరించి తనియింపజేసే కళాభిమానం కల తరుణ వస్తు ముంటరమూర్తి గోపాలరెడ్డిగారికి పూర్ణపురుషాయుర్దాయాన్ని, ఆరోగ్య భాగ్యాన్ని ప్రసాదించవలసిందిగా ఈ శుభ సమయంలో భగవంతుణ్ణి మనసారా ప్రార్థించ గలగడం కన్న మనవంటి వారికి కావలసిందేమిటి? భవతు.

శతమానం భవతి శతాయుః పురుషశ్శతేంద్రియః ఆయుష్యేవేంద్రియ ప్రతి తిష్ఠతి ఏకం జీవేమ శరదశ్శతం''

ఆల్జీర్సుకు బెన్‌బెల్లా రాక

సర్వపక్షాల ఘనస్వాగతం

ఆల్జీర్సు, ఆగస్టు 4—నిన్న రాత్రి మహమ్మద్ బెన్‌బెల్లా విమానంలో ఇక్కడికి రాగానే వేలకొలది ప్రజలు సంతోషంతో ఆయనకు ఘనస్వాగతం ఇచ్చారు.

ఆల్జీరియా విమోచన సైన్యాల రెండు దళాలు ఉపప్రధానికి సైనిక వందనాలు చేశాయి.

తాత్కాలిక ప్రభుత్వ మంత్రులు మహమ్మద్ యాజిద్, రాబట్ బిటాట్‌లు, అధ్యక్షుడు అబ్దుల్ రహ్మాన్ ఫేరిస్, బెన్‌బెల్లా మాత మహమ్మద్ ఖైదర్ మొదలైన పెద్దలంతా బెన్‌బెల్లాకు స్వాగతం ఇచ్చారు.

ఖెడ్డా ప్రకటన

"ఓరాన్‌నుండి ఆల్జీర్సు వస్తున్న మన సోదరుల నందరినీ హృదయపూర్వకంగా ఆహ్వానిస్తున్నాం" అని ప్రధాని బెన్‌కెడ్డా నిన్న విలేఖరుల గోష్ఠిలో తెలిపారు.

"యప్. యల్. యన్. పొలిటికల్ బ్యూరో" ఇకనుంచి ఎన్నికలకు సన్నాహాలు చేయుంచి, యప్. యల్. యన్. ను స్వయంగా శాసిస్తూ, ఆల్జీరియన్ విప్లవ సంఘం సమక్షంలో తమను హాజరు పెట్టుకోవాలి" అని కెడ్డా వివరించారు.

ఆల్జీరియా విప్లవ ప్రభుత్వ మాజీ ప్రధాని ఫెర్హాట్ అబ్బాస్, నిన్న మోటారు కారులో ఓరాన్‌నుండి ఆల్జీర్సు చేరుకొన్నారు. పొలిటికల్ బ్యూరో వారితో యను ఉన్నట్లు అనిపించుకోరాదని అబ్బాస్ ఇలా చేశాడని భావిస్తున్నారు. వీరివెంట బెన్‌బెల్లా పక్ష నాయకుడు అహ్మద్ బూమెన్‌జెల్, అహ్మద్ ఫ్రాంకాస్ (మాజీ ఆర్థిక మంత్రి) ఉన్నారు.

కెడ్డా తన విలేఖరుల గోష్ఠిలో ఎక్కువ భాగం జాతీయ విమోచన సైన్యం విధ్యుక్త ధర్మాలను గురించి వివరించారు. ఆల్జీరియన్ యుద్ధకాలంలో ట్యునిస్, మొరాకోలో నివసించినవారిలో చాలమంది బల ప్రయోగంపై విశ్వాసముంచుతున్నారనీ ఇట్టి భావం చాలా ప్రమాదాలకు దారితీస్తుందని కెడ్డా అన్నారు.

న్యూస్ ప్రింట్ దిగుమతి కోత

విదేశీద్రవ్య లోపమని

శ్రీ గోపాలరెడ్డి వెల్లడి

హైదరాబాదు, ఆగస్టు 5—విదేశీ ద్రవ్య మారక వనరులు చాలవరకూ లోపంగా ఉన్నందున న్యూస్‌ప్రింట్ దిగుమతులను హెచ్చుగా తగ్గించుకోవలసి వచ్చిందనీ, ఇతోధికంగా ప్రభుత్వానికి సంబంధించిన అన్నిశాఖల వాడకాలు చాలవరకూ సర్దుబాటు చేసుకోవాలని కేంద్ర సమాచారశాఖ మంత్రి డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డి అన్నారు.

హైదరాబాదులోని పత్రికా సంపాదకులు మంత్రి శ్రీ గోపాలరెడ్డి గౌరవార్థం విందు చేశారు. వారికీ క్రిందివిధంగా అన్నారు:—పత్రికా పరిశ్రమ ఎంతో ముఖ్యమైనదనీ, న్యూస్‌ప్రింట్ కోత తగ్గించాలని కేంద్ర సమాచారశాఖ విచారాత్రం అటువంటికి వీలు లేదు. దేశీయ అవసరాలను బట్టే దిగుమతులను తగ్గించుకొంటున్నారు. ప్రస్తుతం ఆదివారం పత్రికలలో హెచ్చుగా పుటలు ఉంటున్నవి. ఈ పుటల సంఖ్య చాలవరకూ తగ్గించుకోవడానికి ప్రయత్నించాలి. మీకు లభ్యమయ్యేవరకును చక్కగా వాడుకోవడాన్ని గురించి ప్రభుత్వం మీకు సలహా ఇవ్వనక్కర లేదు,, మీరే ఏదోవిధంగా సర్దుబాటు చేసుకోవాలి.

పత్రికా సంపాదకులందరూ సమష్టిగా మంత్రి శ్రీ గోపాలరెడ్డికి విజ్ఞప్తి పత్రాన్ని సమర్పించారు. పత్రికలకు అవసరమైన కాగితం సరఫరా చేయడం లేదనీ, పత్రికల అమ్మకాలు పెంచుకోవడానికి హెచ్చు ఇబ్బందులు పడుతున్నామనీ పై విజ్ఞప్తి పత్రంలో తెలియజేశారు.

దక్కన్ క్రానికల్ మేనేజింగ్ ఎడిటరు శ్రీ కె. ఆర్. పట్టాభిరామన్ మంత్రికి స్వాగతం చెప్పారు.

పొరుగు రాష్ట్రాలతో గోవా విలీనం ప్రశ్న

తగుసమయంలో పరిశీలన— కాంగ్రెస్ అధ్యక్షుని హామీ

పాంజిం, ఆగస్టు 2—ఇరుగు పొరుగు రాష్ట్రాలు అయిన మహారాష్ట్ర, మైసూరులతో గోవా విలీనం ప్రశ్నను తగిన సమయంలో పరిశీలించవచ్చుననీ, ఈ సమస్యపై గోవా ప్రజలు తమ అభిప్రాయాలను స్వేచ్ఛగా ప్రకటించేందుకు పుష్కలమైన అవకాశం ఉంటుందని కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ దామోదరం సంజీవయ్య చెప్పారు.

గోవాలో 3 రోజుల పర్యటన ముగిసినప్పుడు శ్రీ సంజీవయ్య నిన్న వాస్కోడగామాలో పత్రికా ప్రతినిధుల సమావేశంలో అడిగిన ఒక ప్రశ్నకు పైవిధంగా జవాబు చెప్పారు.

తన ఉపన్యాసాన్ని కొంకణి భాషలోకి గాని మరాఠీభాషలోకి తర్జుమా చేయాలని కోరుతూ సోమవారం, మంగళవారం బహిరంగ సభలవద్ద జరిగిన ప్రదర్శనలకు తను ప్రాధాన్యం ఇవ్వడం లేదని శ్రీ సంజీవయ్య చెప్పారు. కొంకణి భాష అందరికి అర్థం అవుతుంది కాబట్టి తన ఉపన్యాసాలు ఆ భాషలోకి అనువదించడం న్యాయమేనని పేర్కొన్నారు.

కాంగ్రెసువారు—మద్యపాన నిషేధం

గోవా కాంగ్రెస్‌వాదుల విషయంలో మద్యపాన నిషేధ ప్రశ్నను గూర్చి అడగ్గా, ఒక విధంగా మద్యపాన నిషేధంలో సడలింపు ప్రసక్తి లేదని చెప్పారు. కాని గోవా ప్రజలకు వారి పాత సంప్రదాయాలు అలవాట్లు సంస్కృతి ఉన్నవనీ వీటి గూర్చి ఆలోచించవలసి ఉందని అన్నారు. హఠాత్తుగా మార్పు తీసుకొని రావడం అంత వాంఛనీయంకాదని చెప్పారు. కాంగ్రెస్ ఈ సమస్యను చాల జాగ్రత్తగా పరిశీలిస్తుందని అన్నారు. ఇది కేవలం సర్దుబాటు వ్యవధికి సంబంధించిన విషయం అని పేర్కొన్నారు.

ప్రకటించిన ప్రకారం అవసరమైన ఏర్పాట్లు చేసి ఎడల పంచాయతీ ఎన్నికలు ఇతర ఎన్నికలు వాయిదా వేయవలసిన అగత్యంలేదని చెప్పారు.

సుందర దృశ్యాలతో కూడిన గోవా భూభాగం తనకు నచ్చిందనీ, గోవా ప్రజలు దయ మర్యాద సభ్యత కలిగినవారని వివరించారు.

వ్యాపార ఇబ్బందులు

దిగుమతి చేసుకున్న కొన్ని వస్తువులను గోవానుండి ఇతర ప్రాంతాలకు పంపే విషయంలో విధించిన ఆంక్షల ఉపసంహరణను గూర్చి ఢిల్లీకి తిరిగి వెళ్లినమీదట ప్రభుత్వంతో మాట్లాడుతానని చెప్పారు.

గోవా విముక్తికిపూర్వం పోర్చుగల్ ప్రభుత్వం మంజూరు చేసిన లైసెన్సులు ఆధారంగా దిగుమతి చేసుకున్న కొన్ని వస్తువుల స్వాధీనం చేసుకోవడంలో ఆలస్యంవల్ల కలుగుతున్న ఇబ్బందులను గూర్చి గోవా వ్యాపారులు అందజేసిన విజ్ఞాపనలను స్వయంగా పరిశీలిస్తానని కూడా తెలియజేశారు.

పత్రికా ప్రతినిధుల సమావేశం మీదట కాంగ్రెస్ అధ్యక్షుడు సామాజిక విందులో పాల్గొన్నారు. దాదాపు 400 మంది కార్యకర్తలను ఈ విందుకు ఆహ్వానించారు.

తర్వాత శ్రీ సంజీవయ్య కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ కె. కె. షా వాస్కోడగామానుండి బొంబాయికి వెళ్లారు. దాబోలిం విమానాశ్రయంలో పలువురు వీడ్కోలు చెప్పారు.

విభక్త బెంగాలు రాష్ట్ర ఏకీకరణ

డాక్టర్ లోహియా సూచన

కలకత్తా, ఆగస్టు 2—విభక్త బెంగాలు రాష్ట్రాన్ని తిరిగి ఏకం చేసే ఉద్యమం ప్రారంభించేందుకు సమయం అనుకూలంగా ఉన్నదని సోషలిస్టు నాయకుడు డాక్టర్ రాంమనోహర్ లోహియా చెప్పారు.

బెంగాలీ భాషపట్ల రావల్పిండి (పాకిస్తాన్ ప్రభుత్వ) వైఖరితో తూర్పు పాకిస్తాన్ ముస్లింలు అసంతృప్తి చెందారు. ఢిల్లీ ప్రభుత్వం పట్ల పశ్చిమ బెంగాలుకు కూడా వారి ఫిర్యాదులు ఉన్నవి. ఉభయ బెంగాలులోని అసంతృప్తిని విభజన పట్ల అసంతృప్తిగా ఏకీకరణకు గాఢమైన వాంఛగా మార్చకలిగిన ఎడల తూర్పు బెంగాలు ప్రజలు హృదయాలు స్పందింప చేయగలడని వివరించారు.

సమైక్య బెంగాలు కృషి చేపట్టేందుకు శరత్‌చంద్రబోస్ నేడు జీవించి ఉంటే బాగుండేదని లేదా ఆలాంటి వ్యక్తి పరలోకరు లేదా పటిష్ఠమైన రాజకీయపార్టీ కావాలి కోరుతున్నట్లు చెప్పారు.

నిన్న ఇక్కడ డాక్టర్ లోహియా ఒక బహిరంగ సభలో ప్రసంగిస్తూ ఇక 2, 3 ఏండ్లపాటు సత్యాగ్రహోద్యమం తలపెట్టవద్దని సోషలిస్టుపార్టీకి సలహా ఇచ్చారు.

బహుళసంఖ్యాకులచే సహాయ నిరాకరణ సాధ్యం కానప్పుడు మాత్రమే కొద్దిమంది శాసనోల్లంఘనం అవసరమని పేర్కొన్నారు.

క్రిందటి ఏండ్ల అనుభవాన్నిబట్టి పటిష్ఠమైన శాసనోల్లంఘనానికి ప్రజల మనోవికాసం నిర్వహణ ఏర్పాట్లు చాల బలహీనంగా ఉన్నట్లు తెలిసిందని చెప్పారు. కాబట్టి 2, 3 ఏండ్లపాటు సత్యాగ్రహం తలపెట్టవద్దని సోషలిస్టుపార్టీకి సలహా ఇచ్చారు.

శ్రీ కరుణానిధికి మూడునెలలు శిక్ష

తంజావూరు, ఆగస్టు 5—మద్రాసు శాసనసభలో ప్రతిపక్ష డిప్యూటీ నాయకుడు శ్రీ ఆర్. యం. కరుణానిధి, మరి ముప్పైమందిని నిన్నటి విచారణలో తంజావూరు సబ్ డివిజనల్ మేజిస్ట్రేటు దోషులుగా నిర్ణయించి మూడేసి నెలల కఠిన ఖైదు శిక్షలు విధించారు.

జూలై 19వ ద్రవిడమున్నేట్ర కజగం ఉద్యమంలో ఇచటి కలెక్టరేట్ కెదురుగుండా పికెటింగ్‌చేసేందుకు పిలిచి పోలీసులు అరెస్టుచేసి క్రిమినల్ లా అమెండ్‌మెంట్ చట్టం 7వ సెక్షన్ క్రింద కోర్టులో నేరారోపణ చేశారు.

సంగ్రహ ప్రకటన

ప్రకటన

శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం

శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయానికి చెందిన విద్యార్థులలో నలుగురికి ఎం. ఏ. సోషియాలజీలోనూ, నలుగురికి ఎం. ఏ. జాగ్రఫీలోనూ ఉస్మానియా విశ్వవిద్యాలయంవారు సీట్లు ప్రత్యేకించినారు. ఈ సీట్లకు దరఖాస్తులు పంపుకునేవారు, పరిగణన పొందిన విశ్వవిద్యాలయంలో సోషియాలజీగానీ జాగ్రఫీగానీ మెయిన్ సబ్జక్టుగాగానీ, లేక సమమైన అన్సిలరీ సబ్జక్టులో ఒకటిగాగానీ 40 శాతం మార్కులు తెచ్చుకున్న బి. ఏ. పట్టభద్రులై ఉండాలి. 1962 ఆగస్టు 10 లోగా తిరుపతి శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం రిజిస్ట్రారుకు, ఈ క్రింది వివరాలను తెల్పుతూ, అభ్యర్థులు దరఖాస్తులు చేరాలి.

(1) పేరు, చిరునామా బ్లాక్ అక్షరాలలో (2) పుట్టినతేదీ. (3) ఉత్తీర్ణత గాంచిన పరీక్షలు, మార్కులు. నిజమైన, సర్టిఫై చేసిన మార్కుల జాబితా నకళ్లను జతపరచాలి. (4) రెవెన్యూశాఖలో డిప్యూటీ తహసీల్దారు హోదాకుతగ్గని ఉద్యోగి చేత, ఈ క్రింది విధమైన నేటివిటీ సర్టిఫికేట్ పైన సంతకం చేయించి, దానిని కూడా జతచేయాలి.

"This is to certify that Sri...... son/daughter of .... is a native of .... (Village/Town) in .... District."

యూనివర్సిటీ ఆఫీసు,
తిరుపతి, రిజిస్ట్రారు.
4—8—1962.

సివిల్ యింజనీరింగు కాలేజి
మచిలీపట్నం (రిజిస్టర్డు)
ఏ. ఎం. ఐ. ఇ. (ఇండియా) పరీక్షలకు ప్రముఖ సంస్థ.
సీటుకొరకు యెక్కువ వత్తిడి ఉన్నందువలన కాలేజిలో జూలైంటు ఏప్. సెకను-ఏ, సెకను-బి. లలో చేరుటకు వ్యవధి 10-8-1962 వరకు పొడిగించడమైనది. తక్షణం దరఖాస్తు చేయవలెను!
ఆచార్య ఎ. జి. బాల ప్రకాశరావు, ఎం. ఇ., ఎ. ఎమ్. ఐ. ఇ.,
ప్రిన్సిపాల్.

ఎల్. జి.
మార్క
ఇంగువ
లాల్‌జి గోధూ అండ్ కంపెనీ
హెడ్డాఫీసు : బొంబాయి
ప్రతి చోట
నాణ్యతకు ఉత్తమమైనదిగా
పరిగణించబడినది
దేశీయ ఉత్పత్తి
దేశవ్యాప్తంగా పేరొందినది.
సావుకారుపేట, మద్రాసు-1
బ్రాంచి : కుంభకోణం

★ అందానికి, ★ ఆనందానికి, ★ నాణ్యానికి
మోహన్
రేడియోలు
ఆంప్లిఫయర్లు
అద్వితీయం

మాన్యుఫాక్చరర్స్:
మోహన్ రేడియో అండ్ ఎలక్ట్రానిక్స్ మాన్యుఫాక్చరింగ్ కంపెనీ,
యిండస్ట్రియల్ ఎస్టేట్, సామర్లకోట, తూర్పుగోదావరి జిల్లా.
హెడ్డాఫీసు: హమామ్ హౌస్, హమామ్ స్ట్రీట్, బొంబాయి-1.
ఆంధ్రదేశానికి సోల్ ఏజెంట్లు: మెస్సర్స్ ట్రేడ్ ప్రమోటర్స్,
పోస్టు బాక్సు నెం. 530, గాంధీనగరం, విజయవాడ—3.

మీ ఇంపోర్టు లైసెన్సుమీద ఆర్డరు బుక్‌చేయగలము
స్పానిష్ ఆరిజిన్
అక్రిలిక్ ప్లాస్టిక్ షీట్లు
ఎం. ఓ. పి. అండ్ సటిన్ ఫినిష్
ఇంపోర్టు లైసెన్సు హోల్డర్లు దయచేసి వ్రాయండి
నోబుల్ ప్లాస్టిక్ వర్క్సు
22, మంగేష్ షెనాయ్ వీధి, ఫోర్టు, బొంబాయి-1.
ఫోన్ : 261172



ఆంధ్రప్రదేశానికి సోల్ ఏజంట్లు :
మెసర్స్ మూర్తి ఇండస్ట్రియల్ ఎంటర్‌ప్రైజెస్,
రంగాయప్పరావు వీధి, విజయవాడ—1.

టెండరు నోటీసు

కర్నూలుజిల్లా, మార్కాపురం పంచాయితీకి సంబంధించిన 1962—63 సం. పను ఈ క్రింద వివరించినవాటికి 17—8—62 వ తేది సాయంత్రము 4 గంటలవరకు సీలు వేయబడిన టెండర్లు పంచాయితీ కార్యనిర్వహణాధికారిచేత తీసుకోబడును. వివరములు పంచాయితీ పనివేయు కాలములో తెలుసుకొనవచ్చును.

(1) స్టేషనరీ సామానులు— ధరావత్తు రు. 30—
(2) పబ్లిక్‌హాల్ మరియు ఎం. టి. సి. సెంటరు సామానులు ధరావత్తు రు. 20—

రోడ్లపనులు

వరుస నెం.	పని వివరం	ఎస్టిమేటు మొత్తం	ధరావత్తు
		రు.	రు.
1.	10 వ వార్డులో వోవరుకీరు చిన్నయ్య ఇంటినుంచి వి. సిలేమాన్ యింటివరకు సి. సి. రోడ్డు వేయుట.	3100—	155—
2.	2 వ వార్డులో ఈసూఫ్‌బేగ్ యింటినుంచి బండి కేశవులు యింటివరకు సి. సి. రోడ్డు.	3000—	150—
3.	చిన్నంసావునుండి డాక్టరు మహబూబ్‌ఖాన్ యింటివరకు సి. సి. రోడ్డు.	4000—	200—
4.	5 వ వార్డులో రామకోటయ్య ఇంటినుండి రామమూర్తి బావివరకు సి. సి. రోడ్డు.	3000—	150—
5.	ఎల్. మహబూబ్‌ఖాన్ హైస్కూలు వద్దనుండి ప్రస్తుతమున్న గవర్నమెంటు ఆసుపత్రినుండి వి. ఎం. యింటివరకున్న రోడ్డువరకు సి. సి. రోడ్డు వేయుట.	3400—	170—
6.	టి. బాదుల్లా యింటినుండి వి. సి. హెచ్. వెంకటస్వామి యింటివరకు సి. సి. రోడ్డు వేయుట.	3000—	150—
7.	పటాన్‌నాసరుసాహెబ్ ఇంటినుండి పోస్టుమ్యాను మస్తాన్ సాహెబ్ యింటివరకు సి. సి. రోడ్డు వేయుట.	2900—	145—
8.	కంభంపై పోకంరోడ్డు నుండి సిపాని ఫ్యాక్టరీ వరకు సి. సి. రోడ్డు వేయుట.	4200—	——
9.	3 వ వార్డు మంగలిగేరిలో సి. సి. రోడ్డు వేయుట.	2800—	140—

మార్కాపురం. (సం) జి. ఎస్. ఆర్. ఆంజనేయగుప్త.
తేది. 31—7—1962. కార్యనిర్వహణాధికారి, పంచాయితీ ఆఫీసు, మార్కాపురం.

మీకు నమ్మకమైన
నీలగిరి తైలం
కావాలంటే
కేమిల్ బ్రాండ్ వాడండి
అది కల్తీలేనిది

హాయైన చిరునవ్వు
కృష్ణా మిఠాయిలను మీ బిడ్డలకు యిచ్చి వారు సంతోషిసుంటే మీరు చూచి ఆనందించండి.
Krishna
CHOICE QUALITY
SWEETS
తయారు చేయువారు:—
కె. సి. పి. లిమిటెడ్.
38 మౌంట్ రోడ్డు, మద్రాసు - 6.

శాసనసభలో స్వల్పవ్యవధి ప్రశ్నలు

ప్రస్తుతవిధానాలు మారాలని సభాపతి వివరణ

హైదరాబాదు, ఆగస్టు 3—శాసనసభలో ప్రస్తుతం అమలు జరుగుతున్న విధానాలలో మార్పులు కానిదే స్వల్ప వ్యవధి ప్రశ్నలకు సకాలంలో సమాధానాలు పొందుపరచటానికి వీలులేదనీ, ఈ విషయమై ముఖ్యమంత్రితో సంప్రతించి తగువిధమైన సర్దుబాట్లు చేయుటానికి కృషి చేస్తామనీ సభాపతి శ్రీ బి. వి. సుబ్బారెడ్డి శాసనసభలో వెల్లడిచేశారు.

నిన్న సాయంకాలం ప్రశ్నోత్తరాల కాల పరిమితి ముగిసిన తర్వాత శ్రీ కె. యల్. నరసింహారావు మాట్లాడుతూ, తాను 12 రోజుల క్రితం స్వల్ప వ్యవధి ప్రశ్నను పంపాననీ, ఇంత వరకూ పై విషయం సభాపతి దృష్టి కిరానందున ఈ సమావేశాలలో పై ప్రశ్నకు సమాధానం అందదని తాను భావిస్తున్నారనీ అన్నారు. పై ప్రశ్నకు రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి సమాధానాన్ని అంగీకరించాలనీ, స్వల్ప వ్యవధి ప్రశ్నలకు 4 రోజులలోపల సమాధానాలు అందాలని శ్రీ నరసింహం ఫిర్యాదు చేశారు.

శ్రీమతి సదాలక్ష్మి:—మా ప్రశ్నకు సమాధానం తెలియచేయటానికి ప్రయత్నిస్తున్నాను. ఇందుకు రెండుమాసాలు కూడా పంపాను. అయినా సమాధానం త్వరగా అందటంలేదు.

శ్రీ రామభద్రప్ప:—నేను కూడా ఒక స్వల్ప వ్యవధి ప్రశ్నను పంపాను.

సభాపతి:—రేపు పరిశీలనకు వస్తుంది.

మరికొందరు సభ్యులు:—మేము కూడా స్వల్ప వ్యవధి ప్రశ్నలు పంపాము.

సభాపతి :—నేనొక విషయం సభకు చెప్పదలచుకున్నాను. ఈ ఆలస్యాలు కార్యాలయంలో జరిగితే అందుకు నేను బాధ్యుణ్ణికాను.

శ్రీ నాగిరెడ్డి:—ఆలస్యం చేస్తే ఎవరిని ప్రశ్నించాలి?

సభాపతి:—నేను మాత్రం ఎవరిని అడిగేది? నా పరిస్థితి వారు అర్థం చేసుకోవాలి. నేనీవిషయమై ముఖ్యమంత్రితో సంప్రతించి ప్రస్తుత నిబంధనలను కొంతవరకూ మార్చటానికి ప్రయత్నిస్తాను. ఈ నిబంధనలు మారనిదే ఆలస్యాలు మాత్రం అనివార్యంగానే వుంటవి. నేనేమీ చేయజాలను.

శ్రీ వావిలాల:—మేమింకా మరీ అధ్వాన్న పరిస్థితిలో వదాము. ఈ పరిస్థితిని చక్కదిద్దటానికి సభాపతి చేస్తున్న కృషిలో మేము కూడా సహకరిస్తాము.

కడపజిల్లా సర్వోదయ మండలి

కడప, ఆగస్టు 3—జిల్లా లోకసేవకుల సమావేశం శ్రీ సి. వి. చారి (ఆంధ్రప్రదేశ్ సర్వోదయ మండలి కార్యదర్శి) ఆధ్వర్యాన జరిగింది. శ్రీ చారి అఖిల భారత సర్వసేవా సంఘ ఉద్దేశ్యాలు, ప్రాథమిక సర్వోదయ మండలుల ఏర్పాట్లు, జిల్లా సర్వోదయ మండలి ఏర్పాట్ల ఆవశ్యకత, భూదాన గ్రామదాన లక్ష్యాలను గురించి చెప్పారు. "సత్యాహింసలమీద విశ్వాసం గలిగి కుల మత భేదాలను పాటించక రాజకీయాలకతీతంగా మెలిగి లోకనీతిని స్థాపించటం ద్వారానే ప్రపంచానికి నిజమైన స్వాతంత్ర్యం చేకూర్చగలరు" అని వారు చెప్పారు.

పిమ్మట కడప జిల్లా సర్వోదయ మండలిని ఈ క్రింది వారితో ఏర్పాటు చేయడమైనది. శ్రీ పి. వీరనారాయణరెడ్డి— సంచాలకుడు. శ్రీయుతులు కె. శేషశర్మ, కె. బాలమునెయ్య, కె. నరసింహులు, వి వీరబ్రహ్మం, ఎ. ఎల్. నరసింహులు, టి. పి. బాలమునిరెడ్డి, జె. మునిస్వామి, డి. పురుషోత్తం, బి. కె. రామారావు. అఖిలభారత సర్వసేవా సంఘ ప్రతినిధిగా శ్రీ ఆర్ కె రాంసు జిల్లా ప్రతినిధిగా ఎన్నుకున్నారు

మిల్క్ ఆఫ్ మెగ్నీసియా అంటే ఏమిటి?

అది మెగ్నీసియం హైడ్రాక్సైడ్ యొక్క ఎమల్షన్—పిత్తమును అరికట్టి, విరేచనకారిగా పనిచేసి, సకల విధములగు గ్యాస్ట్రిక్ పరిస్థితులను మాన్పుటకు విరివిగా వాడబడుచున్న పదార్థము.

మిల్క్ ఆఫ్ మెగ్నీసియాకు మెగ్నీసియం హైడ్రాక్సైడ్ మిక్చరు బి. పి., మెగ్నీసియా మాగ్మా యూ. ఎస్. పి., క్రీం ఆఫ్ మెగ్నీసియా బి. పి., మొదలగు పేర్లు గూడా ఉపయోగిస్తారు. దానికి ఏపేరు పెట్టినా, అసలు పదార్థము ఒక్కటే. ఎల్లరు అంగీకరించే ఫార్మాకోపియాలో విధించిన కఠిన మాత్రాలను, ప్రమాణాలను అనుసరించియే ఇది తయారుచేయబడుతుంది. వ్యాపార నరళి కొరకు ఒక పేరు పెట్టి మిల్క్ ఆఫ్ మెగ్నీసియాను అమ్మినప్పటికీ, ఆ వస్తువు నాణ్యత ఎంతమాత్రము తగ్గుట గాని, హెచ్చుటగాని జరుగదు. దానిని తయారుచేయువారిని గుర్తించుటకు మాత్రమే ఆ పేరు పనికొస్తుంది.

కాని, వాడుకదారుని మన స్తత్వము ప్రకారము ఈ వ్యాపార నామమునకు ముఖ్యత ఏర్పడుతుంది. ఏమంటే, ఎల్లరు మంచిదిగా ఎరిగిన పేరు దానిని తయారుచేయువారి నిజాయితీని గూర్చి వాడుకదారునికి వలసిన హామీ నిస్తుంది. అందువలననే లెక్కకు మిక్కుటమగు వాడుకదార్లు ప్రతిరోజు MandH మిల్క్ ఆఫ్ మెగ్నీసియాను కొంటున్నారు. అది యునైటెడ్ స్టేట్స్ ఫార్మాకోపియాలోని మాత్రాల ననుసరించి తయారుచేయబడి, ఉత్పత్తివిధానంలో ప్రతిమెట్టు వద్ద దాని నాణ్యత కొరతపడకుండ పరీక్షింపబడి, స్వచ్ఛతలోను, పనితనములోను సంపూర్ణ దోషరహితముగ నుండుటయేకాక, అన్నిటికన్న మిన్నగ, తదితర MandH ఫార్మాస్యూటికల్ వస్తువులవలె ఔషధ క్షేత్రంలో ఏభై ఏండ్లకు పైగా గడించిన అనుభవము దీని వెంటియుండుట తటస్థించినది.

మార్టిన్ అండ్ హారిస్
ప్రైవేట్ లిమిటెడ్,
మర్కెంటైల్ బిల్డింగ్స్,
లాల్ బజారు, కలకత్తా-1



శనివారంనాడు మద్రాసు విమానాశ్రయంలో డా॥ రాధాకృష్ణన్‌కు గవర్నరు శ్రీ బిష్ణురాం మేధీ స్వాగతం



సంస్కృత భాషా ప్రచారంకై ఆస్థానకవి ఆసక్తి

అన్ని జిల్లాలలో సంస్థలను నెలకొల్పడానికి ప్రత్యేక సంఘం ఏర్పాటు

(ఆంధ్రప్రభ ప్రతినిధి) గుంటూరు, ఆగస్టు 4—

సంస్కృత భాషను విరివిగా ప్రచారం చేసే ఉద్దేశంతో, ఆస్థాన కవి మహోపాధ్యాయ శ్రీ కాశీకృష్ణాచార్యులవారు 'సంస్కృత సామ్రాజ్య సమితి'ని వారి 92 వ జన్మదినోత్సవం నాడు ఏర్పాటు చేశారు. త్వరలో అన్ని జిల్లాలలో ప్రాతినిధ్యం కలగజేస్తూ ఏర్పాట్లు చేయనున్నారు.

శ్రీ కాశీ కృష్ణాచార్యుల 92 వ జన్మదినోత్సవం 26 వ తేదీన ఇక్కడ వైభవంగా జరిపారు. ఈ సందర్భంలో శ్రీ రామనామ క్షేత్రంలో జరిగిన సభలో శ్రీ కృష్ణాచార్యులు హైదరాబాదు వాస్తవ్యులు శ్రీ వరదాచార్యులకు కాశ్మీరు శాలువ రు. 116, 'బ్రాహ్మీభూషణ'అనేబిరుదునిచ్చి సన్మానించారు. ఈ విధంగా ప్రతి సంవత్సరం తమ జన్మదినంనాడు ఒక విద్వాంసుని గౌరవించదలచుకున్నానని శ్రీ కృష్ణాచార్యులు ప్రకటించారు.

శ్రీ జమ్మలమడక మాధవరామశర్మకు కూడా నూతన వస్త్రాలు బహూకరించి "బ్రాహ్మీభూషణ" బిరుదం ఇచ్చి, గౌరవించారు. శ్రీ రామనామ క్షేత్రవాసుల తరఫున శ్రీ మానూరి వెంకట రమణయ్య సంస్కృతంలో సన్మానపత్రం సమర్పించారు.

పుర ప్రముఖులు, అనేక సంస్థల ప్రతినిధులు శ్రీ కృష్ణాచార్యులకు పుష్పమాలలు, ఫలాలు, శాలువలు సమర్పించి తమ గౌరవాదరభావాన్ని ప్రకటించుకున్నారు.

సాయంకాలం సభలో శ్రీ ఆచార్యులవారు తమ జీవితమంతా సంస్కృతభాషా ప్రచారానికి అంకితంచేశారు గాన తమ 92 వ జన్మదినోత్సవ సందర్భంలో సంస్కృత భాషాభిమానులైన ఆంధ్ర ప్రజలు సంస్కృతభాషను విరివిగా ప్రచారం చేయటానికి 'సంస్కృత సామ్రాజ్య సమితి' అనే సంస్థను నెలకొల్పారు. దానికి శ్రీ కృష్ణాచార్యులు అధ్యక్షుడు. శ్రీ కల్లూరి చంద్రమౌళి ఉపాధ్యక్షుడు. శ్రీ జమ్మలమడక మాధవరామశర్మ కార్యదర్శి. త్వరలో ఆంధ్రదేశంలో అన్ని జిల్లాల ప్రాతినిధ్యంతో సర్వాంగసుందరంగా ఈ సంస్థను రూపొందించాలని శ్రీ జంధ్యాల సీతారామశాస్త్రి ప్రతిపాదించిన తీర్మానాన్ని సభవారు ఏకగ్రీవంగా ఆమోదించారు.

శ్రీ కల్లూరి వీరభద్రశాస్త్రి సదస్యులకు స్వాగతం చెప్పారు. శ్రీయుతులు కల్లూరి చంద్రమౌళి, జిల్లా విద్యాశాఖాధికారి శ్రీ పి. శరభాచార్యులు, న్యాయవాద సంఘ అధ్యక్షుడు శ్రీ పడాలి కోటయ్యనాయుడు సంస్కృతభాష లేకపోతే భారత సంస్కృతే లేదనీ, అందువల్ల భారతీయులందరూ విధిగా సంస్కృతం అభ్యసించాలనీ అన్నారు.

లారీల వేగంపై అదుపు ప్రయత్నం

తడ—గూడూరుల మధ్య 120 మందిపై చర్య

గూడూరు, ఆగస్టు 5—

గత మూడురోజులుగా తడ గూడూరుల మధ్య లారీల వేగాన్ని అదుపు చేయటానికి పోలీసు ఇన్‌స్పెక్టర్ శ్రీ ఎ. వరదరాజు సిబ్బందితో కృషి చేస్తున్నారు. మొత్తం 120 లారీ డ్రైవర్లపై వేగంగా పోతున్నందుకు నేరారోపణ చేశారు. ఈ రోడ్డుపైన గంటకు 25 మైళ్ళకు మించి లారీలు పోరాదు. రోజూ 300 లారీలు వెళ్తూ ఉంటాయి (మ. వి.)

కాంగోకు మరొక జట్టు భారత సైన్యం

18 మంది నర్సులు, ఉద్యోగులతో సహా 600 మంది ప్రయాణం

బొంబాయి, ఆగస్టు 4—సమితి ఆయత్తం చేసిన 'బ్లాట్‌ఫర్ట్' నౌకలో భారతీయ సైన్యాలలో ఉద్యోగులు, సైనికులు, 18 మంది ఆడ నర్సు ఉద్యోగులతో సహా మొత్తం 600 మంది నేడు బొంబాయి రేవునుండి కాంగోకు బయలుదేరారు.

ఈ దళం లెఫ్టినెంటు కర్నల్ జె. జె. డిలోవ్ (సైనిక వైద్య బృందం) ఆధిపత్యాన బయలుదేరింది. వీరిలో చాలమంది సైనిక వైద్య బృందంవారు ఉన్నారు. కాంగోలో ప్రస్తుతం ఉన్న 'సప్లై, సిగ్నల్' దళాల సైనికులను ఇప్పటికి త్రిప్పిపంపివేసి వారిస్థానే వీరు కాంగోలో ఉంటారు.

సర్వసైన్యాధిపతి వీరికి వీడ్కోలు సందేశంలో అభినందనలు తెలుపుతూ కాంగోలో భారతీయ ప్రతిష్ఠను నిలబెట్టేందుకు మిమ్ములను ఎన్నుకొన్నామని హెచ్చరికతోవీరిని ప్రోత్సహించారు.

నగరి ప్రాంతంలో విద్యుచ్ఛక్తిలోపాలు

నగరి, ఆగస్టు 5—ఈ ప్రాంతంలో విద్యుచ్ఛక్తి సరఫరాలో ఆటంకాలు ఎక్కువైనాయి. గంటలో ఆరుఏడూర్లు ఆగడం, ఆగిన కొన్ని నిముషాలపాటు విద్యుచ్ఛక్తి సరఫరా లేకపోవడం జరుగుతున్నవి.

ఇది మామూలు అయింది. ఈ అవకతవకల వల్లపంపుసెట్లు, కాలిపోయి రైతులకు తీరని నష్టాలు కలిగిస్తున్నవి.

పెట్టిన పైర్లు, ఎర్లాలు లేక కొంత భాగం దెబ్బ తగులుతుంటే పనులు పుండి కూడా విద్యుచ్ఛక్తి సరఫరాలో కలుగుతున్న ఆటంకాలవల్ల కొంతభాగం పంటలు దెబ్బ తింటున్నవి.

ఈ ఆటంకాలకు కారణాలు ఏమిటో తెలియజేసేవారు లేరు.

రాత్రులలో విద్యుద్దీపాలు సరిగా వెలగడం లేదు. విద్యుచ్ఛక్తి వున్నవారుకూడా కిరసనాయిలు దీపాలు వెలిగించి పెట్టుకొంటూ వున్నారు. సినిమా హాలులో పెట్రోమాక్సు లైట్లు వెలిగించుకోవడం జరుగుతున్నది. (మ.వి)

రాజకీయ వ్యవహారాల్లో ప్రభుత్వ ఉద్యోగుల పాత్ర

ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి వివరణ

హైదరాబాదు, ఆగస్టు 4— ప్రభుత్వ ఉద్యోగులుగా వుంటూ అన్నిరకాల రాజకీయ బహిరంగ సభలకు వెళ్లి ఉపన్యాసాలు వినవచ్చుననీ, రాజకీయ పార్టీల విత్య కార్యక్రమాలలోనూ, విరుద్ధ చర్యలలోనూ ఉద్యోగులు పాల్గొనరాదనీ ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి శాసన సభలో అన్నారు. రాజకీయ పక్షాల బహిరంగ సభలకు హాజరుకారాదని ఉద్యోగులను ఆక్షేపిస్తూ ప్రభుత్వం ఏలాటి ఉత్తర్వులు జారీ చేయలేదనీ, ఇందుకు సంబంధించిన పాత నిబంధనలే అమలులో వున్నవనీ ముఖ్యమంత్రి అన్నారు.

శ్రీ టి. నాగిరెడ్డి :—చట్ట విరుద్ధమైన రాజకీయ కార్యకలాపాలలో ఉద్యోగులు పాల్గొనరాదని ముఖ్యమంత్రి అంటున్నారు. ఉద్యోగులు పాల్గొనదగిన రాజకీయ చర్యలు ఏవైనావున్నవా?

ముఖ్యమంత్రి :—రాజకీయ కార్యకలాపాలలో పాల్గొనరాదనటంలో ఆక్షేపణీయమైన చర్యలకు పూనుకోరాదని భావించాలి.

శ్రీ తెన్నేటి:—ఉద్యోగులపై ఆధారపడిన వారికి కూడా ఈ నిబంధనలు వర్తిస్తవా? ఆర్థికంగా ఒకరిపై ఆధారపడివుండవచ్చు. కానీ మానసికంగా కాదుకదా?

ముఖ్యమంత్రి :—ఆర్థిక స్వాతంత్ర్యం సిద్ధించేంతవరకూ అటువంటివారిని అదుపులో పెట్టడం మంచిది. (నవ్వు)

శ్రీ కె. యల్. నరసింహారావు :—ఉద్యోగులపై ఆధారపడినవారు రాజకీయులలో పాల్గొనరాదంటున్నారు. పార్లమెంటు సభ్యురాలు శ్రీమతి లక్ష్మీకాంతమ్మ భర్త ప్రస్తుతం ఆడిషనల్ కన్సర్వేటర్‌గా పనిచేస్తున్నారుగదా?

ముఖ్యమంత్రి:—ఇటువంటి పరిస్థితులు ఇతర రాష్ట్రాలలో కూడా వున్నవి. మరొక రాష్ట్రంలో ప్రధాన కార్యదర్శి భార్య మంత్రిగావున్నది. భర్త భార్యవద్దకు వెళ్లి 'గౌరవనీయమైన మంత్రిగారు' అని సంబోధించవలసి వస్తున్నది. ఇటువంటి సభ్యులు శాసనసభలలోనూ, పార్లమెంటులోనూ వున్నారు.

శ్రీ వావిలాల:—మన రాష్ట్రానికి సంబంధించినంతవరకూ మంత్రులకు సంబంధించిన భార్య, భర్తలు ఎవరుగానీ ప్రభుత్వ ఉద్యోగులుగా వున్నారా?

శ్రీ స్వర్ణ వేమయ్య:—"ఉద్యోగులపై ఆధారపడినవారు" అన్న పదంలో 'భర్త' అనే పదం కూడా చేరుతుందా?

ముఖ్యమంత్రి:—అవును. ఒక్కొక్కప్పుడు భర్తలు, భార్యలపై ఆధారపడి వుంటారు.

శ్రీ నాగిరెడ్డి :—ప్రభుత్వ ఉద్యోగులు రాజకీయ కార్యకలాపాలలో పాల్గొనవచ్చనీ, ఆక్షేపణీయమైన చర్యలలో పాల్గొనరాదనీ ఇప్పుడే ఏర్పడినది.

ముఖ్యమంత్రి :—నిర్ణయం ఏమంత అగమ్యంగా లేదు. అపాయకరమైన ప్రతిచర్య ఆక్షేపణీయమే.

రేడియో

(మంగళవారం, ఆగస్టు 7)

తెలుగులో వార్తలు :
ఉదయం 7; మధ్యాహ్నం 1-50
సాయంత్రం 7 గం
ఆంగ్లములో వార్తలు :
ఉదయం 8; మధ్యాహ్నం 1-30;
సాయంత్రం 9 గం.

హైదరాబాద్ (ఎ)

405.4 మీటర్లలో ఉదయం: 6—30 సుప్రభాత్, 6—35 భక్తిరంజని (విజయవాడనుండి రిలే), 6—55 కార్యక్రమ వివరణ, 7—00 తె. వా, 7—15 సంగీత శిక్షణ (విజయవాడనుండి రిలే), 7—30 విజయవాడవలె, 8—00 ఆం. వా, 8—15 హిం. వా, 8—30 పి. ఎస్. ఘోటికర్: వయొలిన్, మధ్యాహ్నం: 11—40 ఉన్నత పాఠశాలలకు, 12—10 ఉన్నత పాఠశాలలకు (ఉర్దూ), 12—30 కార్మికుల కార్యక్రమం, 1—00 నరకావర్మ: గీత్, భజన్, 1—15 కమలాదేవి ధన్‌శ్రీ: ఖయాల్, 1—30 వాద్యగోష్ఠి, 1—50 తె వా. 2—10 ఉర్దూలో వార్తలు, 2—30 వాతావరణ సూచన, సాయంత్రం: 6—00 స్థానికప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—15 సాహిత్యనందిని సాహిత్య కార్యక్రమం, 6—30 నగరవాణి, 7—00 తె. వా, 7—45 రేడియో వార్తావాహిని, 8—00 ప్రసంగం (ఉర్దూ). అల్లాఉద్దీన్ హబీబ్, 8—10 వివాహ సంగీతం, 8—15 శ్రోతల ఉత్తరాలకు జవాబులు, 8—30 కె. ఆర్. సుబ్రహ్మణ్య అయ్యర్, 9—00 ఆం. వా, 9—15 ఉర్దూలో వార్తలు, 10—00 పి. ఎస్. ఘోటికర్: వయొలిన్, 10—15 కమలాదేవి ధన్‌శ్రీ: ఖయాల్, 10—45 పి. ఎస్. ఘోటికర్: వయొలిన్, 11—00 వాతావరణ సూచన ప్రసారసమాప్తి.

హైదరాబాద్ (బి)

60.12 మీటర్లలో మధ్యాహ్నం: 12—10 వి. సరస్వతి: వీణ, 2—00 కె. ఆర్. సుబ్రహ్మణ్య అయ్యర్, 2—30 వాతావరణ సూచన, సాయంత్రం: 6—30 గ్రామస్థుల కార్యక్రమం, 7—00 తె. వా, 7—15 గ్రామస్థుల రేడియో గోష్ఠి, 8—00 లయచిత్రం ఖండజం పెతాళం, 9—15 శాస్త్రీయ సంగీతం, 10—00 హరికథ (విజయవాడనుండి రిలే), 11—00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ :

357.1 మీటర్లలో ఉదయం: 6—30 శుభోదయం, 6—35 భక్తిరంజని: ప్రయాగ రంగదాస్ కీర్తనలు, 6—55 ప్రసార తరంగిణి, 7—00 తె. వా, 7—15 సంగీత శిక్షణ, 7—30 చిత్తూర్ సుబ్రహ్మణ్య పిళ్ళై, 8—00 ఆం. వా, 8—15 హిం. వా, మధ్యాహ్నం: 11—30 లలిత సంగీతం, 11—40 ఉన్నత పాఠశాలలకు (హైదరాబాద్ నుండి రిలే), 12—10 వయొలిన్ యుగళం, 12—30 కార్మికుల కార్యక్రమం (హైదరాబాద్‌నుండి రిలే), 1—00 పేరంటం (స్త్రీల కార్యక్రమం, 1—30 లలిత సంగీతం: వి. సరళ, 1—50 తె. వా, 2—00 వాతావరణ సూచన, సాయంత్రం: 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—15 సాహిత్యనందిని సాహిత్య కార్యక్రమం (హైదరాబాద్‌నుండి రిలే), 6—30 గ్రామస్థుల కార్యక్రమం, 7—00 తె. వా, 7—15 గ్రామస్థుల కార్యక్రమం, 7—45 రేడియో వార్తావాహిని (హైదరాబాద్‌నుండి రిలే), 8—0 ఇంద్ర ధనుస్సు మహారాణి నాటికఃరచన: వి వి. రామనాథం నిర్వహణ:నండూరి విఠల్, 8—30 ఉభయకుశలోపరి శ్రోతల ఉత్తరాలకు: జవాబులు, 8—45 ఫిల్మ్ సంగీతం, 9—00 ఆం. వా, 9—15 రాధికా మోహన్ మైత్రి: సరోద్, 9—30 విశ్వవిద్యాలయాలకు (హైదరాబాద్ నుండిరిలే), 10—00 హనుమత్సందేశం హరికథా కాలక్షేపం ర్యాలి రామచంద్రరావు, 11—00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మద్రాసు (ఎ)

416.7 మీటర్లలో ఉదయం: 6—45 మంగళగానం, 7—00 వాద్యగోష్ఠి, 7—30 ఆర్. కమలః వయొలిన్, 8—00 మధురగీతం, మధ్యాహ్నం: 1—00 కదంబం, 1—30 గానమంజరి, 1—40 హిం. వా, 1—50 గీతమంజరి, 2—10 ఉన్నత పాఠశాలలకు, 2—40 వాతావరణ సూచన, సాయంత్రం: 5—30 ఆర్. లీలామణి, 6—05 ప్రాంతీయ వార్తలు, 7—30 చిత్రగానం, 9—00 సంగీతమాల, 9—15 దక్షిణ కథానిక, 9—50 శక్తి ఏడు సంగీత మాగజైన్ కార్యక్రమ సమర్పణ: సంధ్యావందనం శ్రీనివాసరావు, 10—30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మద్రాసు (బి)

211.3 మీటర్లలో ఉదయం: 7—00 తె. వా, 7—15 సంగీతమంజరి, 8—00 ఆం. వా, మధ్యాహ్నం: 1—30 ఆం. వా, 1—40 గీతమంజరి, 1—50 తె. వా, 2—00 మధురగీతం, సాయంత్రం: 5—30 పాశ్చాత్య సంగీతం, 5—50 స్థానిక ప్రకటనలు వాణిజ్యవార్తలు (ఆంగ్లం), 6—00 ఆం. వా, 7—00 తె. వా, 7—15 వేణువు: నిలయ విద్వాంసుడు, 9—00 ఆం. వా, 9—50 వాద్య సంగీతం, 10—00 నందాలాల్ ఘోష్: సరోద్, 10—30 ప్రసారసమాప్తి.

మద్రాసు (సి)

193.5 మీటర్లలో వివిధభారతి రిలే)



రంగుల రాజు
ఎక్కువ మెరుగునిచ్చే మేలిరకం డూలక్స్ వాతావరణంలోని ఎగుడుదిగుడు లన్నిటినీ ఎదుర్కొనగలదు. స్ప్రేయింగ్‌కు గాని, బ్రష్‌తో అందంగా రంగులు వేయడానికిగాని, మెషీన్లకు, రవాణా వాహనాలకు కూడా వాడవచ్చు. నలుపు, తెలుపుతో సహా 30 రకాల రంగులు కలవు. డూలక్స్ వెనువెంట సర్వదా ఉచితంగా సాంకేతిక సలహాలు లభించగలవు.
ఇంపీరియల్ కెమికల్ ఇండస్ట్రీ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్ కలకత్తా బొంబాయి మద్రాసు న్యూ ఢిల్లీ

సంపాదకునకు లేఖలు:

అనంతపురం జిల్లాకు క్షామం నుంచి విముక్తి కలుగుతుందా?

అయ్యా,

అనంతపురంజిల్లా, యువజన సంఘము వారి పున ముఖ్యమంత్రికి ఒక విజ్ఞాపన సమర్పించి టిమి. అందులో అనంతపురంజిల్లా ఐదారు వత్సరములుగా తీవ్ర క్షామమునకు గురియై గావున్నయుండున్నదనియూ, ఈ ప్రాంత క్షామ నారణకై శాశ్వతమైన పథకమును మంజూరుచేయవలెననియు, నివేదించుకొని ఉంటిమి. సందర్భమున ఇటీవలనే ప్రభుత్వమువారినుండి ఈ క్రింది అంశములుగల ఒక లేఖ నా కార్యాలయమునందినది.

అందులో ఈ క్రింది సూచనలు చేయబడినవి. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వమువారు క్షామప్రాంతములు అభివృద్ధి పరుచుటకై రు. 307 లక్షలు ఖర్చుచేయు పథకమును రచించి కేంద్ర ప్రభుత్వామోదమునకై పంపినారనియూ, కేంద్ర ప్రభుత్వమువారు ఉదారముగా ఇందుకై అదనపు గ్రాంటులను మంజూరుచేసినచో అనంతపురం జిల్లా అభివృద్ధికై రూ. 131 లక్షల రూపాయలు వెచ్చింపబడుననియు సూచింపబడినది. ఈ పథకముక్రింద, లాగునీటిబావులు, సేద్యపు బావులు, త్రవ్వించుకొనుటకు గ్రాంటులు మంజూరుచేయబడును.

చిన్ననీటివనరు, క్రిందకువచ్చు చెరువులు మరమ్మత్తు చేయబడును. పంపుసెట్లు సరఫరా చేయబడును. ఆబోతులు, పొట్టేళ్ళు, కోడి పుంజుల పెంపకము, ప్రోత్సహింపబడును. పశువైద్యశాలలు విరివిగా స్థాపింపబడును. తేనె టీగల పరిశ్రమ పోషింపబడును. పండ్ల వృక్షముల పెంపకమునకై ఋణములు మంజూరు చేయబడును. కొత్త పరిశ్రమలు స్థాపింపబడును. వగైరా వగైరా.

ఈ సూచనలు నిజముగానోరూరించునట్లే వే సందేహములేదు. అవి జారీలో పెట్టినచో ఈ జిల్లాలోని క్షామపరిస్థితి చాలవరకు అంతరించుట వాస్తవం. అది నెరవేరినచో ఈజిల్లా వాసులు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వమువారికి ముఖ్యమంత్రి శ్రీ పి. సంజీవరెడ్డిగారికి ఈ సంతతివారే కాదు భావిసంతతివారు కూడా శాశ్వతముగా కృతజ్ఞులై ఉండగలరు.

సదరు రాష్ట్ర ప్రభుత్వమువారు వెంటనే కేంద్ర ప్రభుత్వామోదమును బడయుటకు తీవ్రకృషిచేసి యీ పథకమును అమలు జరుపుటకు ఉద్యమింతురుగాక అని కోరుచున్నాము. కాని ఈ మొత్తములు పూరాగా గ్రామీణ రైతులకే నూటికి నూరుపాళ్ళు అందునట్లు ప్రభుత్వమువారు జాగ్రతవడవలయును. ఇప్పటి పద్ధతులను గమనించినచో అధికారాధికారదళారీదార్లు మధ్యలోనే ఎక్కువ భాగం కాజేయుదురు. ఈ విషయమై ప్రభుత్వమువారు కఠిన చర్యలుగైకొని పేదరైతులను ఈ దళారీదార్లబారినుంచి రక్షించవలెనని ప్రార్థించుచున్నాము.

మరియు ఈ సీరా పిశాచము పేదభూతమై పేదరైతుల ధనమాన ప్రాణములను హరించుచున్నది. ఈ క్షామప్రాంతములలో ఈ సీరా సంఘాలను రద్దుచేసి, గ్రామీణ జీవితములో ప్రశాంతిని నెలకొల్పవలెనని ప్రభుత్వమువారిని ప్రార్థించుచున్నాము. పూజ్య బాపూజీ జీవించి ఉన్నచో తాను మహోన్నతాదర్శములతో ప్రారంభించిన మద్యనిషేధోద్యమం పేరిట కాంగ్రెసు ప్రభుత్వముచే సీరా సంఘాలపేరిట పులికల్లును అమ్మించుట గాంచియున్నచో తప్పక ప్రాయోపవేశము చేసి ఉండునుఅనుటకు సందేహములేదు.

మహాత్ముని దివ్యస్మృతికిని, అప్పటి కాంగ్రెస్ వాదుల ఆత్మసాక్షికిని అపచారమైన ఈ సీరా ఉద్యమము అంతరించువరకు కాంగ్రెసు సంస్థ లెన్నడు ప్రతిష్ఠ, పలుకుబడి దేశములో నానాటికి క్షీణించుచునుటనిర్వివాదాంశము. కాంగ్రెస్ ప్రభుత్వము త్వరలో యీ సత్యమును గుర్తించి తమ పరిపాలనను గాంధీ సూత్రముల కనుగుణముగ మార్పు కొన్నప్పుడే కాంగ్రెసు ప్రతిష్ఠ యిబ్బడిగా అభివృద్ధి చెందగలదు.

ఇట్లు,
కలువల రామయ్య
జిల్లా యువజన కాంగ్రెసు కార్యదర్శి.

అనంతపురంలో పరిశ్రమల వృద్ధి

అయ్యా!

అపారమైన ఖనిజసంపత్తికి నిలయం రాయలసీమ. అందులో అనంతపురానికి అగ్రతాంబూలం. రాయలసీమ జిల్లాలనుండి త్రవ్వితీయబడే ముడిసరుకును విదేశాలకు ఎగుమతి చేయుడమో లేక యితర రాష్ట్రములలోని పరిశ్రమల స్థాపనకు వినియోగింపబడడమో జరుగుతూ వుందే కాని, ఈ సీమలోనే ఆ సంపదతో పరిశ్రమలు స్థాపించుటకు యింతవరకూ ప్రయత్నించలేదు. ఇది చాలా విచిత్రమైన విడ్డూరం.

ఉదాహరణకు "ఒక అనంతపురం జిల్లాలోనే 1951—55 సంవత్సరములలో 20 వేల టన్నులకు పైగా ఇనుపరాయి ఉత్పత్తి చేయబడింది. 1960 లో ఈ ఒక్కజిల్లానుండే 13,000 టన్నుల ఇనుపరాయి, 5000 టన్నుల సున్నపురాయి, 5000 టన్నుల బంకమట్టి, 15,000 టన్నుల ముగ్గురాయి (బెరైటిస్) 2,500 టన్నుల తెల్లరాయి (స్టీటైటు) ఉత్పత్తి చేయబడి ఎగుమతి చేయబడింది.

60% దిగుబడి అయ్యే 5 లక్షల టన్నుల హెమటైటుగల రాగిపర్వతపంక్తి రాయదుర్గం తాలూకాలో వుంది. తాడిపత్రి తాలూకాలోని మచ్చుకోట, మడుగుపల్లి రిజర్వు అడవిలో ఆంధ్రప్రదేశ్‌లోనే ఉన్నత స్థాయికి చెందిన టాల్క్ అత్యధికంగా లభ్యమవుతూవుంది. ఉన్నత శ్రేణికి జెందిన సున్నపురాయి ఈ జిల్లాలో సమృద్ధిగా వుంది. 1955—56 లో ఈ జిల్లా నుండి 4 వేలకోట్ల టన్నుల సున్నపు రాయి ఎగుమతి చేయబడింది. ఆంధ్రప్రదేశ్‌లో సమృద్ధిగా బెరైటీస్ లభ్యమయ్యే జిల్లాలో అనంతపురం ఒకటి.

అందుకై ఈ జిల్లాలో త్రవ్వి తీయబడే ఖనిజ సంపత్తిని పొరుగు రాష్ట్రాలకు ముడి సరకుగా ఎగుమతి చెయ్యకుండ, ఇందుకు సంబంధించిన పలురకాల పరిశ్రమలను ప్రభుత్వమే ప్రారంభించాలి. అవసరమైతే పొరుగు రాష్ట్రాల నుండి పెట్టుబడిని రప్పించి అయినా ఈ పనిని తక్షణం చేపట్టాల్సి వుంది.

వేరుశనగ పంటలో ఆంధ్రప్రదేశ్‌లోనే ఈ జిల్లాది (6 లక్షల ఎకరములు) ప్రప్రథమ స్థానము. ప్రత్తిపంటకు (2 లక్షల ఎకరములు) రెండవ స్థానం. ఈ ప్రధాన వ్యాపార పంటలకు తగు సహకారం, ప్రోత్సాహం లేక రాను రాను ఈ పంటలు క్షీణించిపోతున్నాయి. ఆంధ్రప్రదేశ్ సరాసరి వేరుశనగ పంట 1 ఎకరమునకు 918 పౌన్లు అయితే, ఈ జిల్లా పంట 896 పౌన్లు మాత్రమే. సాలీనా 2 లక్షల 60 వేల టన్నుల దిగుబడి అయ్యే ఈ పంటకు సంబంధించిన అభివృద్ధి, పరిశోధన కేంద్రాలను స్థాపించడం, మూలబడిన గ్రామీణ నూనెగ పరిశ్రమలను పునరుద్ధరింపడం, ఆ పంటకు సంబంధించిన భారీ పరిశ్రమలను రెండు, మూడు ఈ జిల్లాలోనే స్థాపించడం కరువు తీవ్రత దృష్ట్యా చాలా అవసరం. అదేవిధంగా ప్రత్తికి సంబంధించిన భారీ పరిశ్రమలను—ఇంకా ఒకటి రెండు ఆ ప్రాంతాలలో స్థాపించడం గూడా చాలా అవసరం. ఈ పరిశ్రమ స్థాపన ద్వారా పనిపాటలు లేనివారికి పనులు దొరకడం, ప్రాంతం అభివృద్ధిగావడం తద్వారా ప్రజలు పరిశ్రమల వైపుకు ఆకర్షింపబడి వ్యవసాయంపై వత్తిడి తగ్గడం ఫలితంగా క్షామ తీవ్రత తగ్గడం జరుగుతుంది.

క్షామపీడిత రాయలసీమ సత్వర శాశ్వతాభివృద్ధికి సంబంధించిన ఆంధ్ర, కేంద్ర పథకాలు, ప్రణాళికలు, సమగ్ర పథకాలు, నివేదికలు గతంలో కొల్లలుగా వున్నాయి. "ఎక్కువ పథకాలు—తక్కువ ఫలితాలు" పొందిన ప్రాంతం ఇదితప్ప ఇంకొకటి భారతదేశంలోనే వుండదు.

అని చాలక, దీని అభివృద్ధికి ప్రయోగాత్మక పథకం ఒకటి ప్రవేశపెట్టాబడుచున్నా ప్రకటించారు. దీనిలో గూడ పాతపురాణ పారాయణం తప్ప ('మిశ్రమ వ్యవసాయం' అన్న నామకరణంతో చిన్ననీటి వనరుల నిర్మాణం బావుల త్రవ్వకం, పందులు, తేనెటీగలు, కోళ్ల పెంపకం వగైరాలు) ఖనిజ సంపద త్రవ్వకం—పరిశోధనలు, ఇందుకు సంబంధించిన పెద్ద, చిన్న పరిశ్రమల స్థాపన మొదలగు వాటి ప్రసక్తి మాత్రం పూజ్యం!

చిన్ననీటి వనరుల కార్యక్రమాలకు నాలుగు రాయలసీమ జిల్లాలకు కలిపి కేటాయించిన మొత్తం—ప్రయోగాత్మక పథకానుసారం—రు. 140 లక్షలు మాత్రమే. మొత్తం ఆంధ్రప్రదేశ్‌లోని కరువు వాతబడ్డ ప్రాంతాల పరిశ్రమాభివృద్ధికి కేటాయింపు రు. 170 లక్షలు మాత్రమే.

పై అంచనాల ప్రకారం అనంతపురం జిల్లాకు వచ్చే వాటాతో కరువు సమస్య పరిష్కరింపబడుతుందనుకోవడం వుద్ధ అవివేకము. ఈ జిల్లాలకు కరువు మారినుండి శాశ్వత రక్షణ సిద్ధించాలంటే ఒక్కొక్క జిల్లాకు రు. 5 కోట్లు—వ్యవసాయ అభివృద్ధికి రు. 3 కోట్లు—పారిశ్రామికాభివృద్ధికి రు. 2 కోట్లు—అయినా అవసరమన్న విషయం సత్యాన్ని ఈ ప్రాంతాల పరిస్థితులతో పరిచయం, పరిజ్ఞానం వున్న ప్రతి వ్యక్తీ గుర్తిస్తాడు.

ఇంతవరకు జరిగిన ఆంధ్రప్రదేశ్ ప్రజా ప్రతినిధుల సమావేశాల్లో గూడ ఈ ప్రాంతాల కరువు నివారణకు శాశ్వత పునాదులు వేయబడలేదు.

1896—97 లో క్షామంపై నివేదికలో "షిప్లీ" అనే ఆంగ్ల రచయిత ఈ జిల్లా దురవస్థను ఈవిధంగా వర్ణించాడు:

"జిల్లాలోని అత్యధిక జనాభా కోటికి—చేటికి—దుర్గండం—దినం నూరేండ్ల ఆయుస్సు లాగ జీవితాన్ని వెళ్లబుచ్చుచున్నారు. 1878 నుండి నేటివరకు ఒకట్రెండు సంవత్సరాలు తప్ప, తతిమ్మా కాలమంతా కరువు కాటకాలలో పడి కొట్టుకున్నారు. కాలం కలిసి వచ్చిన మంచి సంవత్సరాలనుమాత్రం ఒంటిచేతి వ్రేళ్ళమీద లెక్కించవచ్చు! ఇప్పుడు రైతులు ఇండ్లు కట్టిస్తే, మునుపటిలాగ ధాన్యపు గరిశల కట్టించడం మానివేశారు"

నాటి దారుణ పరిస్థితులు నేటికి కూడా వున్నాయి. ప్రజలు ఇంతటి ప్రమాదకర పరిస్థితులలో వుంటే గూడా, ఇంతవరకు ఆగిన 15 సంవత్సరాల కాలం చాలక, ఇంకా 20 సంవత్సరాలు ఆగమంటున్న ముఖ్యమంత్రి, తమ ప్రభుత్వాన్ని గూర్చి 1 నుండి రు. 30 వరకు పన్నుగట్టే 2 లక్షల 80 వేల పన్నుదారు రైతులు కట్టే రు. "52 లక్షలు" చిల్లర చిల్లర వ్యాపారులపైన విధించే ఆధాయం అమ్మకం పన్నుల వసూళ్లను గూడ ఆపుజేయడం, పై తెగకు జెందిన వారిబిడ్డలకు సాంకేతిక—ఉన్నత విద్యల వరకు రుసుం వసూళ్లను, పై వారినుండి అన్ని రకాల ప్రభుత్వ బాకీల వసూళ్లను గూడ అంతవరకు ఆపుజేయడం ఉచితం!

అనంతపురంలాంటి జిల్లాలు దేశంలో వుండబట్టే భారతావనికి "రత్నగర్భ" అని పేరు వచ్చింది. దేశానికే "కీర్తి కిరీటాన్ని" పెడుతూ వున్న 'అనంతసాగరం' జిల్లా నేటి కరువుకు గూడ గురిచేయబడిందంటే మిక్కిలి అవమానం, అపహాస్యకరం!

"తేపాల్తి బసవయ్యా—లేచివచ్చేదాకా" ప్రభుత్వం ఆగినా ప్రజలు ఆగరన్న విషయాన్ని గుర్తించి, "ప్రకృతి వైపరీత్యం" పైన నిందలు వేయడం మాని, 'కంబళి—అంబలి—గతుకు—బతుకుం'కు గూడ నోచుకోని అసంఖ్యాక రాయలసీమ మూగజీవుల శాంతం ఓర్పులను యిక పరీక్షించడం మాని, రాయలసీమను "శిల పొంగే జీవగడ్డగ", "పాలుపారే భాగ్యసీమగా" తీర్చిదిద్దే బహుముఖ విస్తృతగల శీఘ్రతర ప్రాజెక్టు నిర్మాణం, పారిశ్రామిక, వ్యాపారాయిక అభివృద్ధి ఈ మూడవ పంచవర్ష ప్రణాళిక ముగిసేలోగానే సాధించుటకు, అన్ని పార్టీల ప్రజా ప్రతినిధులు బద్ధకంకణులు గమ్మని విజ్ఞప్తి. ప్రజలు భిల్లాకపు పెట్టుదలలో భగీరథ ప్రయత్నాలు చేస్తే తప్ప తమ భవిష్యత్తు అభివృద్ధికి భద్రతలేదన్న పరమసత్యాన్ని గుర్తించి పని పనిసి.

ఇట్లు,
గుర్రం వెంకటరెడ్డి.

పుత్తూరులో పంటల పరిస్థితి బాగాలేదు

ఎరువుల పంపిణీ కూడా సరిగా లేదట

వగరి, ఆగస్టు 1—పుత్తూరు సమితిలోని కొండప్రాంతంలో వర్షాలు లేక బావులలో నీరు లేక పైర్లు ఎండిపోతున్నాయి. కొద్దిగా నీరు వున్న బావుల క్రింద పంట పాలికభాగం కూడా చేతికందేటట్లు లేదు. వేరుసెనగ, సజ్జ పూర్తిగా ఎండిపోయినవి. కొద్ది ఆధారంతో నాటిన వరి పైరుతో ప్రతి రైతు కొద్ది కొద్దిగా కాపాడుకొంటున్నాడు. ఇక ఒకటి రెండు వారాలలో వర్షం రాకపోతే పైర్లు పూర్తిగా ఎండిపోతుంది. తరువాత వర్షం పడినా ఏ పంటా పండదు.

సహాయ కార్యక్రమాలు ప్రారంభించాలని తిన్నమాఫీకై సిఫార్సు చేయాలని జిల్లాకలెక్టరును కోరుతూ, బావులను లోతుచేయటానికి రైతులకు సత్వరం అప్పులు మంజూరు చేయాలని అధ్యక్షిస్తూ సమితి స్థాయి సంఘ సమావేశంలో శ్రీ ఆర్. గోపాలరాజు ప్రతిపాదించిన తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదించారు.

రసాయనిక ఎరువుల పంపిణీకి కార్డుల పద్ధతి రైతులకు చాలా అసౌకర్యంగా వున్నదని రసాయనిక ఎరువులు చాలా తక్కువగా వచ్చినందువలన రైతులకు చాలడం లేదని ఈ పద్ధతిని రద్దుచేస్తూ పాత పద్ధతిలో పంచాయతీ అధ్యక్షులు పర్మిట్లద్వారా పంపేటట్లు చేయాలని కూడా కోరారు.

సమితి అధ్యక్షుడు శ్రీ పి. భక్తవత్సలు నాయుడు అధ్యక్షతను స్థాయి సంఘ సమావేశం జరిగింది. (మ. వి.)

ప్రొద్దుటూరులో హరికథా గానం

ప్రొద్దుటూరు, ఆగస్టు 1—శ్రీ అగస్త్యేశ్వరస్వామి ఆలయంలో నెల్లూరు వాస్తవ్యులు శ్రీ వాడరేవు సీతారామాంజనేయ భాగవతర్ దాదాపు నెల రోజులు హరికథాగానం చేశారు. రామ పట్టాభిషేకం గత శనివారంనాడు వైభవంగా జరిపారు. పుర ప్రముఖులు పలువురు వచ్చి హరిదాసును ప్రశంసించారు.

శ్రీ ఆసం రామకృష్ణారెడ్డిగారి అధిపత్యాన, శ్రీ భాస్కర సీతారామయ్య, శ్రీ హరిహరన్ ప్రభృతుల ప్రోత్సాహంతో, పలువురు మిత్రుల సహకారంతో కార్యక్రమం జయప్రదముగ జరిపారు.

పట్టాభిషేకం రోజున పురజనులు హరిదాసుకు నూతన వస్త్రాలు, పూలహారాల్ని ఇచ్చి, సన్మానించారు.

వేద పండితులు శ్రీ షడ్దర్శనం వేంకట సుబ్బావధాన్లు వేద విద్యావిశారద షడ్దర్శనం సోమసుందరశర్మ పట్టాభిషేక సమయంలో వేదోక్తంగా హరిదాసును ఆశీర్వదించి శ్రీ మద్రామాయణ ప్రాశస్త్యాన్ని, హరిదాసు పాండిత్య ప్రతిభను ఉగ్గడించారు. (మ. వి.)

మదనపల్లె మహిళా సంక్షేమ సహకార సంఘం

మదనపల్లె, ఆగస్టు 1— మదనపల్లె మహిళా సంక్షేమ సహకార సంఘ తృతీయ వార్షికోత్సవం వాసవీ భవనంలో అఖిల భారత కాంగ్రెస్ సభ్యురాలు శ్రీమతి టి. ఎస్. అనసూయాదేవి అధ్యక్షత క్రింద జరిగింది. విద్వాన్ ఆర్. విమల ప్రార్థన చేశారు. శ్రీమతి టి. నాగలక్ష్మమ్మ (అధ్యక్షురాలు) స్వాగతం చెప్పారు. కార్యదర్శిని కుమారి ఎస్. పాపులమ్మ జమా ఖర్చుల నివేదికను చదివారు. శ్రీమతి నాగలక్ష్మమ్మ తమ వార్షిక నివేదికలో ధనం లేనందు వలన ఎక్కువ పనులు సాధ్యం కాకపోయినవని, ఎక్కువ మంది సభ్యులు చేరి వాటాధనం పెంచి స్త్రీల సంక్షేమానికి తోడ్పడాలని అన్నారు.

రోటరీక్లబ్ కార్యదర్శి శ్రీ జి. సుబ్రహ్మణ్యం ఉపన్యసిస్తూ స్త్రీలు రాజకీయంగా సాంఘికంగా ముందంజ వేయాలని కోరుతూ పురుషులు వారితో సహకరించాలన్నారు.

పిమ్మట కుమారి పంచరత్న, బి. కోమల నాట్యం చేశారు. (మ. వి.)

పాపిరెడ్డిపల్లెలో నూతన పాఠశాల భవనం

కోడూరు, ఆగస్టు 1—కోడూరు పంచాయతీ సమితి ఆధ్వర్యాన పాపిరెడ్డిపల్లెలో గ్రామ సహాయకుల శిక్షణ శిబిరం జరిగింది.

కోడూరు విజ్ఞాన మందిరం అధికారి శ్రీ ఏ. రామచంద్రారెడ్డి జాతీయ పతాకావిష్కరణ చేశారు. సమితి అధ్యక్షుడు శ్రీ మలిసెట్టి వరదరామయ్య పాఠశాల భవనానికి ప్రవేశోత్సవం జరిపారు. భవనము త్వరలో పూర్తిచేసినందులకు శ్రీయుతులు పి. రంగారెడ్డి, సి. శేషారెడ్డి, సి. జయరామరెడ్డి, ఎస్. కమాల్ సాహెబ్‌లను కొనియాడారు. శ్రీయుతులు ఎం. దక్షిణామూర్తి, బలరామిరెడ్డి, బి. సుధాకరమూర్తి, జె. హనుమంతశాస్త్రి, కె. చెన్నరాయుడు, ఎస్. జయరామిరెడ్డి ఉపన్యసించారు. శ్రీ వెల్లా రాఘవరెడ్డి బహుమతులను పంచిపెట్టారు. శ్రీ ఎం. వి. సుబ్బయ్య వందన సమర్పణ చేశారు.

చిత్తూరు జిల్లా లోక్ సేవక్ సమావేశం

మదనపల్లె, ఆగస్టు 1—చిత్తూరు జిల్లా లోక్ సేవకుల సమావేశం శ్రీ సూతి రాధాకృష్ణయ్య అధ్యక్షతను ధ్యాన మందిరంలో జరిగింది. సర్వోదయ మండల ప్రధాన కార్యదర్శి శ్రీ సి. వి. నారి, శ్రీ పీర్బుజ్మాం కూడా హాజరయ్యారు. ఆంధ్రలో భూదాన విరాళాలుగా చేకరించిన భూమున్నిటినీ సక్రమంగా పంపిణీ చేయించి సాగుకు అనుకూలంగా అభివృద్ధి చేయించటానికై ఐదుగురు సభ్యులతో రాష్ట్ర ప్రభుత్వం ఒక సంఘాన్ని త్వరలో నియమిస్తుందన్నారు. సర్వే కార్యక్రమాన్ని నిర్వహించటానికై జిల్లా లోక్ సేవక సంఘ కార్యకర్తలను నియమిస్తుందన్నారు. చిత్తూరు జిల్లా ప్రతినిధిగా శ్రీ ఓలేటి శ్రీనివాసులును జిల్లా సర్వోదయ మండలి సంయోజకుడుగా శ్రీ సి. నారాయణరెడ్డిని ప్రాథమిక సర్వోదయ మండల సంయోజకురాలుగా శ్రీమతి ఓలేటి నాగలక్ష్మమ్మను ఎన్నుకున్నారు. (మ. వి.)

3వ ప్రణాళికలో 10 కోట్ల టన్నుల ఆహార ధాన్యాలు

లక్ష్యం పూర్తిగా సాధించగలమని శ్రీ పాటిల్ విశ్వాసం

ఢిల్లీ, ఆగస్టు 4— మూడవ ప్రణాళికలో లక్ష్యంగా పెట్టుకొన్న పదికోట్ల టన్నుల ఆహార ధాన్యాల ఉత్పత్తిని తప్పక సాధించగలమని, కేంద్ర ఆహార వ్యవసాయ మంత్రి శ్రీ యస్. కె. పాటిల్ సంపూర్ణ విశ్వాసాన్ని వెల్లడించారు.

శ్రీ పాటిల్ విలేఖరుల గోష్ఠిలో ప్రశ్నలకు సమాధానమిస్తూ, ఆహార విషయంలో తనకూ ప్రణాళిక మంత్రి శ్రీ నందాకు అభిప్రాయ భేదాలున్నవన్నమాట సత్యదూరమని ఖండించారు.

"ప్రణాళికలో నిర్ణయించుకొన్న లక్ష్యాల సాధనకు నా మంత్రిత్వశాఖకు తగిన నిధులు మంజూరు కాకపోతే అవి సాధించేదాకా నా మంత్రి వర్గం పోరాడి తెచ్చుకు తీరుతుంది" అని శ్రీ పాటిల్ అన్నారు.

గత మూడు సంవత్సరాలలో ఆహారోత్పత్తి మొత్తంగా చూసుకొంటే నూటికి 15 పాళ్ళు పెరిగిందని అందుచేత వ్యవసాయాభివృద్ధి విషయంలో అలజపడవలసిన పనిలేదని వ్యవసాయ మంత్రి అన్నారు.

"భారతీయ రైతుకు సరియైన విశ్వాసం కల్పించి కావలసినవి సరఫరా చేస్తామన్న నమ్మకం కల్పిస్తే సిద్ధ కాలాలను గడిచి తీరగలమని నా నిశ్చయం. ఇప్పటికే చాలవటుకు దీన్ని గడిచి వచ్చాం. ఇంక చేయవలసిన కొరవలు కూడా పూర్తి చేస్తాం" అని శ్రీ పాటిల్ అన్నారు.

మొత్తంమీద ఆహారపరిస్థితి దేశంలో చాలా బాగున్నట్లే శ్రీ పాటిల్ వర్ణిస్తూ వచ్చారు.

చెరకు ధరల నిర్ణయం కూడా అమలు చేయగానే పంచదార ధరలు కొంత తగ్గుతవనీ, అమెరికానుండి గోధుమ సరఫరా కూడా శీఘ్రంగా జరిపించగలమని, ఎత్తిలో కూడా ఇకనైనా, ముప్పై లక్షల బేళ్ళ నిల్వలతో విప్ప ప్రారంభించగలమని శ్రీ పాటిల్ అన్నారు.

వెంకటగిరిలో మధ్యాహ్న భోజనం

మహిళామండలి కృషి

వెంకటగిరి, ఆగస్టు 2—మహిళామండలి వారు పంచాయితీ సమితి అధ్యక్షుడు శ్రీ పాదిలేటి వెంకటస్వామిరెడ్డి ప్రోత్సాహంతో పేద విద్యార్థులకు మధ్యాహ్నభోజనం ఏర్పాటు చేయ దానికి పలువురు దాతలనుండి 4 పుట్ల ధాన్యం రు. 1500 నగదు సేకరించారు. శ్రీమతి వరలక్ష్మమ్మ 150 మంది పేదవిద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం ప్రారంభోత్సవం చేశారు. సభకు నెల్లూరు స్త్రీ సంక్షేమశాఖ అసిస్టెంటు ఆఫీసరు కుమారి నవనీతమ్మ అధ్యక్షత వహించారు. మహిళాసంఘ కార్యదర్శి శ్రీమతి కోటాకు రుక్మిణమ్మ నివేదికను చదివారు. విరాళాలుగా రు. 1510—65 న.పై. సేకరించి, సర్వోదయ పాత్రంద్వారా 1114 సేర్ల బియ్యం సేకరించి, 120 మంది పేద విద్యార్థులకు మధ్యాహ్నభోజనం ఏర్పాటుచేశారు.

మహిళా సంఘ అధ్యక్షురాలు శ్రీమతి కె. త్రిపుర సుందరమ్మ ఉపాధ్యక్షురాలు శ్రీమతి టి. రాజలింగేశ్వరమ్మ, సమితి అభివృద్ధి అధికారి శ్రీ కె. హనుసింగ్, సమితి విద్యా విస్తరణ అధికారి శ్రీ పి. లింగయ్య, ఉపాధ్యాయకేంద్ర సంఘ కార్యదర్శి శ్రీ కె. వెంకటసుబ్బయ్య ఉపన్యసించారు.

వెంకటగిరి గ్రామసేవక్ శ్రీ మోహన్‌రావు వేణుగానం చేశారు.

కడపజిల్లా సంక్షేమ ఉపాధ్యాయులు

కలెక్టరుకు విజ్ఞాపన

ఆగస్టు 3— కడపజిల్లా హరిజన ప్రాంతంలో పనిచేస్తున్న సాంఘిక సంక్షేమ ఉపాధ్యాయులకు 1—11—58 నుండి నూతన వేతనాల తేడాల బకాయీలు మూడేండ్లు గడిచినా యివ్వలేదనీ, ధనం రాలేదని చెప్పుతున్నారనీ, పది ఏళ్లనుంచి పనిచేస్తున్న ఉపాధ్యాయులను కూడా ఖాయం చేయలేదనీ, ప్రావిడెంటు ఫండులకౌంటు ప్రారంభించలేదనీ, క్యాజువల్ సెలవులు తప్ప మరేట్టి సెలవులూ జీతంపైన మంజూరు చేయటంలేదనీ జిల్లా కలెక్టరుకు విజ్ఞాపన చేసుకున్నారు. జిల్లా ఉపాధ్యాయ సంఘాధ్యక్షుడు శ్రీ వి. విజయరామరాజు కలెక్టరుకు వినతిపత్రం సమర్పించారు. వారం రోజుల్లో ఈ సమస్యలు పరిష్కార మార్గాన పడతవని ఆశిస్తున్నారు.

కడపజిల్లాలో వైద్యులు లేని ఆసుపత్రులు

కడప, ఆగస్టు 4—జిల్లాలోని 13 ఆరోగ్య కేంద్రాలలో కొండాపురం, కోడూరు (రాజంపేట తాలూకా) బాదివేడు, సిరసాపురం, కోయిలారు (బద్వేలు తాలూకా) కేంద్రాలలో మాత్రమే వైద్యులున్నారు. మిగిలిన కేంద్రాలలో వైద్యులు లేరు. విదినాంచెర్లలో 2—3—1960 నాడు, ముద్దనూరులో 9—1—1961 నాడు ఆరోగ్య కేంద్రాలను ప్రారంభించారు. ఇంతవరకూ వైద్యులులేరు. ఈ సంవత్సరం ఫిబ్రవరి 23 నాడు ప్రారంభించిన సంతకొవ్వూరు కేంద్రాన్ని వైద్యుడు లేనందున ఇంకా తెరవలేదు. (మ. వి.)

ఉద్యోగులు - ఉద్యోగాలు

హైదరాబాదు, ఆగస్టు 2—మహబూబ్‌నగర్‌లో జిల్లా పశువైద్యశాఖ ఉద్యోగిగా పనిచేస్తున్న శ్రీ కె. నారాయణరావును సంబంధిరుకు బదిలీ చేశారు. ఈ స్థానంలో పనిచేస్తున్న శ్రీ ఏకానపా ఆలంఖాన్‌ను నెల్లూరు జిల్లా పశువైద్యశాఖ ఉద్యోగిగా శ్రీ బి. ఉత్తరయ్యనాయుడు స్థానే బదిలీచేశారు. శ్రీ బి. ఉత్తరయ్యనాయుడును చిత్తూరులోని శ్రీ అబ్దుల్ కరీంఖాన్ స్థానే బదిలీ చేశారు. శ్రీ అబ్దుల్ కరీంఖాన్‌ను మహబూబ్‌నగర్‌లోని గొర్రెల పెంపక కేంద్ర సూపరింటెండెంటుగా బదిలీ చేశారు.

పోలీసు శాఖలో తాత్కాలిక డిప్యూటీ ఇన్‌స్పెక్టర్లుగా పనిచేస్తున్న ఈ క్రిందివారికి ఉద్యోగాలను ఖాయపరుస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వు చేసింది. శ్రీయుతులు కె. కుమారస్వామి, పి. కామేశ్వరరావు, డి. విజయరంగం, వి. సుబ్బారావు, పి. యస్. రామచంద్రారెడ్డి, జి. పి. తిరుపతి, జి. కుప్పుస్వామినాయుడు, యం. రంగారెడ్డి, పి. నారాయణరావు, పి. రంగా రామానాయుడు, యస్. యస్. రెడ్డి, మహమ్మద్ ఖాసిం హుస్సేన్, ఇ. వి. సుబ్బారావు.

కర్నూలు సహకార బ్యాంకు సూపర్వైజర్లు

కర్నూలు, ఆగస్టు 1— కర్నూలు జిల్లా కేంద్ర సహకార బ్యాంకు సూపర్వైజర్ల సమావేశం శ్రీ టి. ఆర్. రామచంద్ర శాస్త్రి అధ్యక్షతన జరిగింది. శ్రీ కె. అచ్చయ్య శెట్టి ప్రారంభోపన్యాసమిచ్చారు. అప్పుల వసూళ్లకై రూ. 2 లక్షలు కేటాయించినట్లు బ్యాంకు అధ్యక్షుడు శ్రీ పల్లె కేశవరావు చెప్పారు. నంద్యాల ప్రాంతంవారు అప్పుల వసూలులో ఇతర ప్రాంతాలకంటె మిన్నగా చేశారు. రు.10 వేలు వసూలు చేసిన సూపర్వైజరుకు రూ. 100 బహూకరిస్తారు.

నడుస్తున్న లారీలోని వస్తువుల చోరీ: ముగ్గురికి శిక్ష

విజ్రోబోలు, ఆగస్టు , జూన్ 21 రాత్రి మినిపల్లి—పొన్నూరు మధ్య పయనిస్తున్న లారీలోని వస్తువులు దొంగిలించిన నేరానికి వరికూటి రామయ్య, వెలివల వెంకట్రాయుడు, గండబోలు వెంకటేశ్వర్లుకు శిక్ష విధిస్తూ పొన్నూరుజుడిషియల్ సెకండ్‌క్లాస్ మేజిస్ట్రేట్ శ్రీ ఎస్. కృష్ణమోహన్ రావు తీర్పుచెప్పారు.

ముద్దాయిలు వల్లలూరు వాస్తవ్యులు. వారు నేరం ఒప్పుకున్నారు. కాని, వారు చిన్న వారయి వుండుట, ఇటువంటి నేరం చెయ్యడం ఇదే మొదటిసారి అయినందువలన కారాగార శిక్ష విధించక రెండు సంవత్సరాలపాటు జిల్లా ప్రొబేషన్ ఆఫీసరు (తెనాలి) అజమాయిషీలో వుండాలని మేజిస్ట్రేట్ తీర్పులో పేర్కొన్నారు.

నేపాల్ విమానం ఇంకా దొరకలేదు

పర్వతంవల్ల అన్వేషణకు అంతరాయాలు

లక్నో, ఆగస్టు 4— తప్పిపోయిన నేపాలీ విమానం బలవంతంగా భారత నేపాల్ సరిహద్దుల్లో దిగినదని వార్త చేరినా, ఆ చోటును సరిగా విమానాలు గుర్తుపట్టలేకపోతున్నాయి. పర్వతంవల్ల ఏదీ కనపడక, అన్వేషణకై బయలుదేరిన నాలుగు విమానాలూ తిరిగి వచ్చినాయి. బంగా సరాయ్ అనే గ్రామం వద్ద ఆ విమానం దిగిందంటున్నారు. అక్కడనుంచి ఐదుమైళ్లదూరంలో బార్డియా అనే తాలూకా కేంద్ర పట్టణంఉన్నది. ఇక అన్వేషణకు కొందరు నడిచి వెళ్తున్నారు. పైగా ఇదంతా గిరిగహన దుర్గమారణ్య ప్రాంతం. విమానం దిగిన చోట దగ్గరగానే ఒక గ్రామం ఉన్నదట. అక్కడ ఒక జమీందారు, ప్రయాణీకులకు ఆతిథ్యం ఇస్తున్నాడని ఒక గ్రామోద్యోగి నిన్న వార్త తెచ్చాడు.

శానిటరీ ఇన్‌స్పెక్టర్ అరెస్టు

సామర్లకోటలో విచిత్ర సంఘటన

సామర్లకోట, ఆగస్టు 2—ఇక్కడి శానిటరీ ఇన్‌స్పెక్టరుగా పనిచేస్తున్న ఆర్. సూర్యనారాయణ అనే అతనిని అవినీతి నేరారోపణపై అరెస్టు చేశారు.

ఇక్కడున్న 'కోదండరామ విలాస్' లో 25 వ తేదీని యీ అరెస్టు జరిగింది. శానిటరీ ఇన్‌స్పెక్టరువద్ద అయిదు పది రూపాయల నోట్లు పట్టుబడ్డాయి.

ముందుగా ఈ కరెన్సీనోట్ల నెంబర్లు ఇద్దరు మధ్యవర్తుల వద్ద ఉంచారు. కాకినాడ లోని మొదటి తరగతి మేజిస్ట్రేటుకు కూడా యీ నెంబర్లు పంపారు.

నోట్లు స్వాధీనం చేసుకొన్న వెంటనే శానిటరీ ఇన్‌స్పెక్టరును చేతులు నీళ్లలో ముంచమన్నారు. ముంచగా అనీళ్ళన్నీ ఎర్రబడ్డాయి. ఇలా ఎర్రబడే విధానంకూడా ముందుగా పన్నిన వ్యూహమే.

ఈ వ్యూహం పన్నినది అవినీతి నిరోధక డిప్యూటీ సూపరింటెండెంటు శ్రీ పుల్లయ్య.

పరిమెల దొమ్మీలో ముద్దాయిలకు శిక్షలు

(మన విలేఖరి)

తాడేపల్లిగూడెం, ఆగస్టు 2—ఎర్రంపు వెంకయ్య, గంప రంగయ్యలకు ఏడు సంవత్సరాలు కఠినశిక్ష విధిస్తూ శ్రీ నందగిరి వెంకట్రావు, (సెషన్సుజడ్జి ఏలూరు) తీర్పు చెప్పారు. పరిమెళ్ల (తాడేపల్లిగూడెం తాలూకా) దొమ్మీ కేసులో నేరంచేసిన 12 మందిలో ఇద్దరు ముద్దాయిని మాత్రం విడుదల చేశారు. మిగతా వారికి వేర్వేరుగా శిక్షలు విధించారు.

ఈ కేసులో ఉభయవర్గాలూ హరిజనులు. సామూహికభూమి వ్యవసాయం చేసుకునే విషయంలోనూ అవిధంగా వ్యవసాయం చేసుకుంటే వచ్చిన పంట పంపకం చేసుకోవటం లోనూ తగాదాలువచ్చి, దావాలు వేసుకోవటం జరిగింది. తర్వాత ఉభయవర్గాల మధ్య దొమ్మీ జరిగింది. దొమ్మీలో ఒక మనిషి చచ్చిపోవటం, అనేక మందికి గాయాలు తగలటం జరిగింది.

శ్రీ జి. ఎస్. రామారావు ప్రాసిక్యూషన్ నిర్వహించారు. శ్రీయుతులు యం. నరసింహారావు సిద్ధమర్తి వరహాలు, టి. డి. శివకుమార శాస్త్రి ముద్దాయిల తరపున వాదించారు.

భారతీయ వస్త్రవ్యాపారులకు ప్రత్యేక సౌకర్యాలు రద్దు

1967 నుండి ఉండవని సమష్టి విపణిలో బ్రిటన్ అంగీకారం

బ్రస్సెల్సు, ఆగస్టు 4— ఇండియా, పాకిస్తాన్, సింహళాలనుండి వచ్చే వస్త్రాలపై ప్రత్యేక వాణిజ్య సుంకాల మినహాయింపులు, కామన్వెల్తు సభ్యదేశ సౌకర్యాలు, 1967 నుండీ, (మధ్యలో మార్పిడి కాలం గడుపు పూర్తి అయినప్పటి నుంచి) రద్దు కాగలవని యూరప్ సమష్టి విపణిదేశాల షరతులకు నిన్న బ్రిటన్ అంగీకరించింది.

నిన్న సమష్టి విపణిదేశాలు ఆరింటితో బ్రిటన్ పది గంటల సేపు చర్చలు జరిపిన అనంతరం బ్రిటన్ సమష్టి విపణిలో చేరే షరతులలో ఈ ఒడంబడికకు అంగీకరించినట్లు విపణిదేశాల నాయకులొకరు వెల్లడించారు.

ఈ మూడుదేశాలనుండి బ్రిటన్‌కు చేరే వస్త్రాలపై మొదటివిడుతలో (బ్రిటన్ సమష్టి విపణిలో చేరిన వెంటనే) విపణి విదేశ వాణిజ్య సుంకాలలో సగం వంతు (నూటికి 20 పాళ్ళు) విధిస్తారని, ఆ తర్వాత 18 నెలల అనంతరం నూటికి మరొక 20 పాళ్ళు హెచ్చింపు జరుగుతుందని, మరొక 18 నెలల అనంతరం మరో మూడు పాళ్ళు పెంచగలరని బ్రిటన్ ఒప్పుకొన్నది.

1967 జనవరి 1 వ తేదీకి సమష్టి విపణిలోనే ఈ మూడు దేశాలు తమతమ వాణిజ్య ఒడంబడికలను సుంకాల వరకులను నిర్ణయించుకోవలసి ఉంటుంది.

ఈ మూడుదేశాల వాణిజ్యం ఇంతలో వాల దెబ్బతినేపక్షంలో, సరిదిద్దు కొనేందుకు ఏమైనాలు లేకుండా అంగీకరించిన విషయంలో మొత్తం మంజూరు చేసేందుకు తగ్గ చర్యలు తీసుకో చూస్తారట.

సోషలిస్టుపార్టీ పన్నుల నిరాకరణోద్యమంవాయిదా

లక్నో, ఆగస్టు 4—పన్నులకు నిరసనగా అఖిలభారత సోషలిస్టుపార్టీ సంకల్పిత సత్యాగ్రహ ఉద్యమం ప్రారంభించుట ప్రస్తుతానికి వాయిదా వేసుకున్నదనీ,అయితే పరిస్థితులు మారి ప్రభుత్వ వ్యతిరేక ప్రదర్శన ఉధృతమై సత్యాగ్రహం చేయదలచేస్తితి వస్తే నిర్ణయం మార్చుకోవచ్చునని అఖిలభారత సోషలిస్టు పార్టీ అధ్యక్షుడు శ్రీ రాజనారాయణ ఇచట విలేఖరులకు తెలిపారు.

ఇట్టి ఉద్యమాలలో ప్రజలు సమంగా సహకరించక వెనుకుడుతూ రావడం తమకు అనుభవైకవేద్యమయినదనీ, అందుచేత ఒకటి రెండు సంవత్సరాలపాటు ముందు ప్రజలలో, సత్యాగ్రహం, శాసనోల్లంఘన ఉద్యమాల ప్రాముఖ్యాన్నిగూర్చి ప్రజలకు గట్టిగా తాము ప్రచారం చేయుదలచామనీ శ్రీ రాజనారాయణ చెప్పారు.

నారాయణవనం దేవాలయం

అభివృద్ధికి ప్రభుత్వ ఆసక్తి

పుత్తూరు, ఆగస్టు 2—దేవాదాయ కమీషనరు శ్రీ పైడి లక్ష్మయ్య, నారాయణవనంలోని శ్రీ కళ్యాణ వేంకటేశ్వరస్వామి దేవాలయాన్ని దర్శించి ఈ దేవాలయ ధర్మకర్తల అధ్యక్షుడు శ్రీ కె. ఎస్. కుప్పుస్వామి విజ్ఞాపనలకు సమాధానమిస్తూ ఈ దేవాలయ అభివృద్ధికి కృషి చేయగలమని తెలియజేస్తూ శ్రీ వెంకటేశ్వరుని కళ్యాణోత్సవం జరిగిందనే విషయం అందరికి తెలుసుననీ ఈ దేవాలయాన్ని తిరుపతి దేవస్థానంతో చేర్చడానికి ప్రయత్నించాలని అన్నారు.

అసిస్టెంటు కమీషనరు శ్రీ రంగనాథరావు కూడా వచ్చారు.

సంగ్రహ ప్రకటనలు

అద్దెకు

ఇల్లు అద్దెకు కావలయును

సుమారు 3,500 చదరపు అడుగుల వైశాల్యమునకు తక్కువ కాకుండా, టోకు వ్యాపారము నడుపుకొనుటకు వీలుగా యుండి, ఆఫీసు, గోడౌన్లు కలసివుండుటకు అవకాశము కలిగియుండి, విజయవాడలోని వ్యాపార సంస్థల సామీప్యమున వుండే మేడలోని క్రిందిభాగము అద్దెకు కావలయును. వివరములకు:
ఈస్టిండియా ఫార్మస్యూటికల్ వర్క్సు లి.
వెన్యాసిరాజా రోడ్డు,
గాంధీనగరం పి. ఒ., విజయవాడ—3.

ప్రకటన

గుంటూరుజిల్లా రెంటచింతల గ్రామములోని శ్రీ యెనిసెట్టి రంగనాయకులు హైస్కూలులో ఈ క్రిందివానికి దరఖాస్తులు కోరడమైనది. దరఖాస్తులు ది. 10—8—62 లోపుగా కరస్పాండెంటుకు పంపుతూ ఒక నకలు జిల్లా విద్యాశాఖాధికారి, నర్సరావుపేటకు పంపవలెను.

1. హిందీ పండితుడు (సెకండరీ గ్రేడు అయి వుండవలెను.)
2. తెలుగు జూనియర్ పండితుడు.
3. క్రాఫ్టు టీచరు.
4. కంబైండ్ డ్రిల్ అండ్ డ్రాయింగు టీచరు.

రిటైరు అయినవారు కూడ దరఖాస్తులు పంపవచ్చును.
పెరుమాళ్ల శేషయ్య, కరస్పాండెంటు.

EDUCATIONAL

వి.ఎం.హోమియోకాలేజి (గుంటూరు 2)
(ఎ. పి. గవర్నమెంటు రికగ్నైజ్డు)
సర్టిఫికెట్లు, డిప్లొమా కోర్సులకు S.S.L.C. తప్పిన, ప్యాసైనవారు అప్లికేషన్లు పంపవచ్చును. ప్రాస్పెక్టసు 50 న. పై.

EDUCATIONAL

WANTED a B.Sc., B.Ed. for Science and Maths; a B.A., B.Ed with histories main for S.S. and a drawing master with Higher T.T.C. Retired and untrained may also apply to Correspondent, St. Joseph's High School, Rentachintala, Guntur Dt.

పుస్తకములు

How to speak and write correctly 240 పేజీలు (ఇంగ్లీషు) రు. 2—50. పోస్టుద్వారా రు. 3—30. A. S. MONEY & CO. (P) 14, Sambier St. Madras-1.

టెండరు నోటీసు

శ్రీ సింహాచలం దేవస్థానం.
వయా వాల్తేరు, ఆర్. యస్.

శ్రీసింహాచలం దేవస్థానం కొండపైన చేతి పరిశ్రమల వస్తువిక్రయశాల నిర్మించుటకు గాను సీలువేసిన రేటు టెండర్లు ఆహ్వానించడమైనది. సదరు టెండర్లు 10—8—1962 తేదీ సాయంత్రం 4 గంటలలోగా దేవస్థానం ఆఫీసుకు చేరవలెను.

1. శ్రీ సింహాచలం దేవస్థానం కొండపైన చేతి పరిశ్రమల వస్తువిక్రయశాల నిర్మాణము. ఎస్టిమేటు మొత్తము రూ. 12,580— ధరావతు మొత్తము రూ. 629— షెడ్యూలు టెండరుఫారము ఖరీదు రూ. 2— పనిపూర్తి చేయుటకు పరిమిత కాలము రెండు మాసములు.

1. టెండరు షెడ్యూలు ఫారములు దేవస్థానం ట్రెజరీ రశీదు పొందినచో, దేవస్థానం ఆఫీసులో పొందగలుగుదురు.
2. ధరావతు రశీదు టెండరు ఫారమును అనుసరించి వుండవలెను. సదరు ధరావతు సొమ్ము శ్రీ సింహాచలం దేవస్థానం ట్రెజరీలో చేసుకొనవలెను.
3. టెండరు షెడ్యూలు ఫారములు యిచ్చుటకు ఆఖరు తేది 8—8—1962.
4. ధరావతు సొమ్ము పుచ్చుకొనుటకు ఆఖరుతేదీ 9—8—1962.
5. టెండర్లు విప్పుతేదీ (సాయంత్రం 5 గంటలకు) 10—8—1962.

ఇతర వివరములు శ్రీ సింహాచలం దేవస్థానం ఆఫీసులో అడిగి తెలుసుకొనవచ్చును.
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.

కావలెను

కమీషన్‌సిస్టంద్వారా మా బట్టలను అమ్మడానికి ఏజంట్లు కావలెను. వివరములకు —
KANWALPHOOL TEXTILES CO., (Regd.) Ludhiana.

టెండరు నోటీసు

చిత్తూరు మునిసిపాలిటీ

దిగువ వాటిని సప్లయి చేయుటకు చిత్తూరు మునిసిపాలిటీ కమీషనర్ గారిచే 16—8—62 తేది సాయంత్రం 4 గంటలవరకూ సీల్డు టెండర్లు కోరబడుచున్నవి.

(1) పాయిఖానా డ్రమ్ములు:
25 గాలన్లు, పూర్తిగా ఉక్కు పాయిఖానా డ్రమ్ములు—14 జి. ఎం. ఎస్. షీటింగ్ కల తకటానికి సరిపడే మూత గలవి.

(2) చేతి తుప్పు బండ్లు:
పూర్తి ఉక్కు తుప్పు బండ్లు సైజు 4'—0" × 2'—6" × 1'—6" ఫ్లోరింగ్ 10 జి. సైడ్సు 14 జి రియర్ డోర్. 16 × 4 న్యూమాటిక్ చక్రాలు అమర్చినవి—2 ఇండర్‌కోట్సు, ఒక కోట్ గ్రే పెయింటు.

టెండరుతోబాటు చేతితుప్పు బండ్లకు రు. 100/—పాయిఖానా డ్రమ్ములకు రు. 50/— ఎర్నెస్టు ధనం ధరావతు కట్టాలి.
మునిసిపల్ ఆఫీసు, జి. శేషేంద్రవర్మ,
చిత్తూరు, 4—8—62. కమీషనరు.

టెండరు

ఆంధ్ర విశ్వవిద్యాలయం, వాల్తేరు

టెక్నాలజీ డిపార్టుమెంటుకు ఒక షెడ్ నిర్మించే నిమిత్తం సీల్డు టెండర్లు 18—8—62 సా. 4 గం. వరకు వాల్తేరులో ఆంధ్ర యూనివర్సిటీ రిజిస్ట్రారుగారిచే కోరబడును. షెడ్యూళ్ళు, స్పెసిఫికేషనులు వాటి ఖరీదు క్రింద రు. 6— చెల్లించి, దరఖాస్తు మీద రిజిస్ట్రారునుండి పొందవచ్చును.
జి. వి. ఎస్. ఎల్. నరసింహం,
అసిస్టెంటు రిజిస్ట్రారు, అకౌంట్సు,
యూనివర్సిటీ ఆఫీసు, వాల్తేరు.

టెండరు నోటీసు

పూళ్ళ కోఆపరేటివ్ రూరల్ బ్యాంకి లిమిటెడ్ నం. 4161

పూళ్లలో గోడౌన్ నిర్మించే నిమిత్తం 20—8—62 మ. 3 గం. వరకు పూళ్ల కోఆపరేటివ్ రూరల్‌బ్యాంక్ లిమిటెడ్ ప్రెసిడెంటుచే సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. టెండర్లు నిర్ణీత ఫారములో పంపవలెను. సదరు ఫారములు రు. 2— చెల్లించి సెక్రటరీనుండి పొందవచ్చును. టెండర్లు ప్రెసిడెంటుచే ఆదేరోజు సా. 4 గం. కు హాజరైన టెండరుదారుల సమక్షమున తెరవబడును. ప్రతి టెండరుతోను రు. 350— ధరావతు సొమ్ముక్రింద రూరల్ బ్యాంకు సెక్రటరీకి చెల్లించి సదరు రశీదు టెండరుతో జతపరచి పంపవలెను. లేనిచో టెండర్లు నిరాకరించబడును. టెండరు డాక్యుమెంట్లు పై ఆఫీసునుంచి 10—8—62 నుంచి 18—8—62 వరకు ఆఫీసు వేళలలో పొందవచ్చును. మిగతా వివరములు పై ఆఫీసు నుంచి ఆఫీసువేళలలో పొందవచ్చును.
ఎ. వి. ఆర్. పార్థసారధి, ప్రెసిడెంటు.

ప్రకటన

ఉపాధ్యాయులు కావలెను

శ్రీ దండు రామక్రిష్ణారెడ్డి సెకండరీ స్కూలు, కొరిశపాడు, ఒంగోలు తాలూకా, గుంటూరు జిల్లా లో పనిచేయుటకు అర్హతగల ఈ క్రింద సమోదుచేసిన ఉపాధ్యాయులు (పురుషులు, స్త్రీలు) కావలసియున్నది. ఇదివరలో పనిచేసి రిటైర్లు అయివుండి 60 సంవత్సరముల లోపు వయస్సు కలవారుకూడా దరఖాస్తులు పంపుకొనవచ్చును. సదరు ఉద్యోగములకు గవర్నమెంటువారిచే నిర్ణయింపబడిన అర్హతలు కలిగియుండవలెను. సెలక్టు అయినవారు వెంటనే ఉద్యోగములో చేరవలయును. దరఖాస్తులు ది 9—8—62 తేదీలోగా చేరవలయును.

ఉద్యోగము. సంఖ్య.
1. హెడ్‌మాష్టరు బి. ఎ., బి. ఇడి (లెక్కలు)
2. సైన్సు అసిస్టెంటు బి. ఎస్‌సి., బి. ఇడి
3. సెకండరీగ్రేడు టీచర్లు
4. జూనియర్ తెలుగు పండిట్
5. హిందీ పండిట్
6. ఫిజికల్ ట్రైనింగ్ ఇన్‌స్ట్రక్టరు (హైయ్యర్ లేక లోయరు)
7. డ్రాయింగు టీచరు
8. క్రాఫ్టు ఇన్‌స్ట్రక్టరు
9. గుమాస్తా

(సం.) దండు బలరామిరెడ్డి, సెక్రటరీ,
దండు రామక్రిష్ణారెడ్డి సెకండరీ కమిటీ హైస్కూలు,
కొరిశపాడు, ఒంగోలు తాలూకా.

గమనిక: అర్జీలు యీ క్రింది అడ్రస్‌కు పంపవలెను:
చైర్మన్: దండు రామక్రిష్ణారెడ్డి మల్టిపర్పస్ హైస్కూలు కమిటీ, కొరిశపాడు, ఒంగోలు తాలూకా.

పోయినది

మా నల్ల అల్సేషియన్ ఆడకుక్కపిల్ల పది రోజులనుండి కనుపించుటలేదు. మెడక్రింద పెద్ద తెల్లమచ్చ గలిగి, కాళ్ళు తెల్లగా నున్న ఈ కుక్క 18" ఎత్తు, 30 పౌండ్లు బరువు ఉండును. దీనిపేరు "జాలీ". దీనిని కొని కారులో తీసుకుపోయిన జాడ తెలిసినది. ఆచూకీ తెలిపినవారికి రూ. 50— బహుమతి.
వివరములు క్రింద చిరునామాకు తెలుపవలసినది: మోవర్ల పార్థసారధి,
426, హిమాయత్‌నగర్, హైదరాబాద్—29.

టెండరు నోటీసు

నూతక్కి గ్రామ పంచాయతీ

గుంటూరు జిల్లా గుంటూరు తాలూకా నూతక్కి గ్రామ పంచాయతీకి యీ దిగువ సుదహరించిన సామానులు సప్లయి చేయుటకు సీలువేయబడిన టెండర్లు సదరు పంచాయతీ కార్యాలయమువద్ద సదరు పంచాయతీ ఎగ్జిక్యూటివు ఆఫీసరుగారిచే ది 13—8—62 వ తేది సాయంత్రము 4—00 గంటలవరకు స్వీకరించబడి ఆదేరోజు 4—30 గంటలకు హాజరుగానున్న టెండరుదార్ల లేదా వారి ఏజెంట్ల సమక్షములో తెరువబడును. సప్లయి చేయవలసిన సామానుల వివరములు తదితరషరతులు వగైరా ఆఫీసు పనిచేయు వేళలయందు పొందవచ్చును.

1. స్టేషనరీ సామానులు. ధరావతు రు. 10—
2. ఆఫీసు కుర్చీలు చేతులు 6.
3. చేతు వ్రాయటము గలిగిన ప్రేముకుర్చీలు. (Sitting & Backing) 2
4. 4'—6" × 2'—6" × 2'—6" సైజు 5 సొరుగులుగల టేకు టేబుల్సు—2.
5. గాడ్రెజి యినుప రికార్డు ర్యాక్—1. 2నుంచి 5వ ఐటములకు ధరావతు రు25—
6. ఆఫీసు గోడ గడియారము —1. ధరావతు రు. 5—
7. రోలింగు జండా —1 ధరావతు రు. 10—

(సం) ఎ. సుబ్బారావు, ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్.

BOILER TUBES
బాయిలర్ ట్యూబులు
స్టీల్ ఫ్లాంజెస్ సి.ఐ. అండ్ ఎం. ఎస్. పైపులు
M. J. PATEL & CO.,
177, Nagdevi St., Bombay-3.
Phone: 39183.

11—8—1962
ఆంధ్రలో విడుదల

రాజన్ ఫిలిమ్సు వారి
తేల్ మాలిష్
బూట్ పాలిష్
కుంకుం, చంద్రశేఖర్, షేక్ ముఖ్తార్, ఆగా, మదన్‌పురి.
మ్యూజిక్ : చిత్రగుప్త
* కార్మిక జీవనాధారవృత్తి నవహాతన్నత్వం పొందినవాడే :
* కులమత వర్గ విభేదం నశిస్తేనే భారత దేశం కీర్తివంతం అవుతుంది.
ఇదిన్నిర్వచన నిరూపణగాథయే యీ మహాచిత్రం!
• • •
ఇతి తారలో: అజిత్, షకీలా, అన్సారి నటించిన
టవర్‌హౌస్ వచ్చుచున్నది.
—నిమోల్కైట్ రిలీజు
RAVIN



మద్రాసు విమానాశ్రయంలో డాక్టర్ రాధాకృష్ణన్— మంత్రి శ్రీ భక్తవత్సలం, ప్రధాన న్యాయమూర్తి శ్రీ రామచంద్ర అయ్యర్ లతో కరచాలనం

కూచిపూడి సిద్ధేంద్ర కళాక్షేత్రం తరపున, నర్తకి కుమారి యామినీ కృష్ణమూర్తికి, జూలై 30 నాడు హైదరాబాదులోని రవీంద్రభారతి జాతీయ రంగశాలలో, ఒక 'వాలుజడ'ను, రాష్ట్రపతి డా॥ రాధాకృష్ణన్ బహూకరించారు. కుమారి యామిని త్వరలో న్యూజీలాండ్, ఆస్ట్రేలియాలలో పర్యటించనున్నది.

నియోజకవర్గాల పునర్వ్యవస్థీకరణ

ఎన్నికల నిర్వహణపై సమీక్ష: ఉన్నతాధికారుల చర్చలు

ఢిల్లీ, ఆగస్టు 5—

దేశంలోని నియోజక వరాల పునర్వ్యవస్థీకరణకు తీసుకోవలసిన చర్యలు, ఎన్నికల నిర్వహణ శాసనాలపై సమీక్షలు చేస్తూ నూతనంగా అమలుజరప దలచు కొన్న విధానాలను రూపొందించు కొసేందుకు హైదరాబాదులో 3 రోజుల పాటు రాష్ట్ర ప్రధాన ఎన్నికోద్యోగులు ఆగస్టు 10 నుంచీ సమావేశాలు జరుప నున్నారు.

ఈ సమావేశాలకు కేంద్ర ఎన్నికల ప్రధాన ఉద్యోగి శ్రీ కె. వి. కె. సుందరం అధ్యక్షత వహిస్తారు. అన్నిజిల్లాలలోనూ, ఒక జిల్లా ఉద్యోగి ఆధ్వర్యంలో ప్రస్తుతం వోటర్ల జాబితాలు వ్రాయటం, పునవ్యవస్థీకరించటం సరిగా వున్నదా! లేదా? అన్న విషయాలు పరిశీలిస్తారు.

ఎన్నికల నిర్వహణలో ఇంతవరకూ జరుగుతూ వచ్చిన అవకతవకలను భవిష్యత్తులో నివారించటానికి తగు చర్యలు తీసుకోవటం జరుగుతుంది. ఇందుకు అవసరమైతే శాసనాలను కూడా సవరిస్తారు. పోలింగ్ కేంద్రంనుంచీ వోట్ల లెక్కింపు కేంద్రానికి వోట్ల పెట్టెలను చేరవేయటంలోనూ, బ్యాలట్ పత్రాలను, నాశనం చేయటానికి పెట్టెలలో 'చెదలు' చేయటం లాంటి చర్యలను నివారించటానికి తగు చర్యలు తీసుకోవటం జరుగుతుంది. ఇటువంటి చర్యలను నివారించే శాసనాలు ఏవిగానీ ఇప్పుడు అమలులోలేవు.

పోలింగ్ అయిపోయినతర్వాత పోలింగ్ కేంద్రాలలోనే వోట్లు లెక్కవేయటం లాభదాయకంగానూ, ఆచరణీయంగానూ వుంటుందా? లేదా? అన్న అంశాలను పరిశీలించటం జరుగుతుంది. ఈ విధంగా జరిగేటట్లు పోలింగ్ జరిగిన రాత్రి ఎన్నికల ఫలితాలు వెల్లడి చేయటానికి వీలుంటుంది.

బ్యాలట్ పత్రాలు లెక్క చేయటంలో అవకతవకలు జరిగినపుడు, తిరిగి వోట్ల లెక్క చేయమని అభ్యర్థులు కోరినప్పుడు అందుకు రిటర్నింగ్ ఆఫీసర్లు సమ్మతించటం లేదని చాలవరకూ ఫిర్యాదులు అందినవి. ఈ విషయంలో ప్రభుత్వం కొంతవరకు జోక్యం కల్పించుకొనవలసిన అవసరం వున్నది. ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా ఎన్నికల నిర్వహణ మండలి ఫలితాలు ప్రకటించక పూర్వమే ఏమిగానీ చేయలేకున్నది.

శాసన సభ్యులకు సభాపతి కృతజ్ఞత

హైదరాబాదు, ఆగస్టు 4—రాష్ట్ర శాసనసభ కార్యక్రమాలపాలు సంప్రదాయ యుక్తంగా జరిపినస్తూ, సభా గౌరవాన్ని కాపాడటానికి తనతో సహకరించిన సభ్యులందరికీ విస్న సభాపతి శ్రీ బి. వి. సుబారెడ్డి కృతజ్ఞత తెలియజేశారు.

రాష్ట్ర శాసనసభ బడ్జెట్టు చర్చల అనంతరం సభా కార్యక్రమంపై సమీక్ష చేస్తూ శ్రీ సుబ్బారెడ్డి ఈ క్రింది విధంగా అన్నారు: ఈ ప్రథమ సమావేశంలో చర్చలు చాల తీవ్రంగా జరిగినవి. సమావేశ కాలం కూడా చాలవరకూ పొడిగించటం జరిగింది. ఈ దినంతో సమావేశాలు నిరవధికంగా వాయిదా పడినవి. ఈ చర్చలలో చాల ఉద్రిక్తమైన సందర్భాలన్నీ, ముఖ్యమంత్రి చాల చాకచక్యంగా నిర్వహించగలిగారు. ఒకటి, రెండు సందర్భాలలో ముఖ్యమంత్రికి కొంత కోపంవచ్చినా గౌరవం, దీమాతోనే వ్యవహరిస్తూ వచ్చారు. ఉద్రిక్తమైన సంఘటనలపట్ల ముఖ్యమంత్రి విచారాన్ని కూడా వ్యక్తపరిచారు. ప్రతి శాఖకు సంబంధించిన సభ్యుల ప్రతిపాదనలలోనూ, చర్చలకు సమాధానాలు చెప్పడంలోనూ మంత్రులు కూడా తమ విధ్యుక్త ధర్మాలను సక్రమంగా నిర్వహించుకోగలిగినారు.

చర్చలు జరుగుతున్నప్పుడు కొన్ని సందర్భాలలో ప్రతిపక్ష నాయకుడు ఉద్రిక్తులైనారు. శ్రీ పి. సుందరయ్య ప్రతిపక్ష నాయకుడుగా ఎన్నికైనప్పుడు నేను అనుకున్నంత పని చేశారు. ఇదే విధంగా ప్రతిపక్ష సభ్యులందరూ వ్యవహరిస్తే చాల బాగుండేది. శ్రీ నాగిరెడ్డి గొప్ప వాగ్ధాటి కలవారు. వారికి త్వరగా కోపం వస్తుంది. కోపమే రాకుండా మరికొంత ప్రజ్ఞ చూపగలరు.

కమ్యూనిస్టు సభ్యులైన శ్రీ రామచంద్రారెడ్డి, శ్రీ కె. యల్. నరసింహారెడ్డి చాల గడుసుగా ప్రకటనలు చేస్తూ వచ్చారు.

ఈ సభ చర్చలలో శ్రీ కె. వి. నారాయణ రెడ్డి నాయకత్వాన ఐక్య ప్రజాస్వామ్య పక్షం అంత గొప్పగా రాణించలేదు. శ్రీ గౌతు లచ్చన్న చాల సందర్భాలలో ఉద్రేకపడుతూ వచ్చారు. కాని ఆ ఉద్రేకాలను అదుపులో పెట్టుకోగలిగి నందున గొప్ప భావాలను వ్యక్తపరుచగలిగినారు. శ్రీ తెన్నేటి విశ్వనాథం సభయందులో ఒక్కరుగానే నిలబడ్డారు. ఆ తర్వాత 10, 12 మంది సభ్యులను తనవైపు ఆకర్షించుకోగలిగినారు. ఇంకా మిగిలివున్న సభ్యులందరూ శ్రీ తెన్నేటి నాయకత్వాన వ్యవహరిస్తారని ఆశిస్తున్నాను. శ్రీ తెన్నేటి పార్లమెంటరీ వ్యవహారాలలో చాల అనుభవజ్ఞులు.

మహిళా సభ్యులలో కొందరు మాత్రమే మాట్లాడుతూ వచ్చారు. వారు కూడా అవసరమైనప్పుడల్లా మాట్లాడలేదు.

సభాపతి శాసనసభ కార్యక్రమాలను గౌరవప్రదంగా జరిపించగలిగినందుకు ముఖ్యమంత్రి కృతజ్ఞత తెలియజేశారు.

సింహళ సుందరి — కుమారి జెనిఫర్ లార్బోరీ (21 ఏళ్లు). ప్రపంచ సుందరీమణుల పోటీలో పాల్గొనటానికి అమెరికా వెళ్తూ, మద్రాసు విమానాశ్రయంలో శుక్రవారం నాడు దిగింది. ఊదా చీర, నారింజ రంగు గాజులు, గంటల లాంటి లోలాకులు ధరించి, నిరాడంబరంగా ఉన్న ఆమెను విమానాశ్రయంలో పలువురు వేయికళ్లు పెట్టుకుని చూశారు.

నకిలీ శుద్ధజలం నిషేధించాలి

ఔషధ విక్రేతలకు శ్రీ రమణమూర్తి విజ్ఞప్తి

విజయవాడ, ఆగస్టు 5—కలకత్తాలోని 16 ఔషధ ఉత్పత్తి సంస్థ తయారుచేసిన "సెలైన్" "స్వచ్ఛజలం" మాలిన్యాలు కలిగి వున్నందున పై ఔషధాలను రాష్ట్రంలోని అందరు వ్యాపారులు నిషేధించాలని కృష్ణా జిల్లా ఔషధ విక్రేతల సంఘ అధ్యక్షుడు శ్రీ జె. వి. రమణమూర్తి ఒక విజ్ఞప్తి చేశారు. ఈ ఔషధాలు చాలవరకూ ప్రమాదకరమని పశ్చిమబెంగాలు ప్రభుత్వం కూడా నిర్ణయించింది. ఈ సరుకు వాణ్యమైనదిగా విక్రేతలు భావించేటట్లు, పై విషయాన్ని ఔషధాల ఇన్‌స్పెక్టర్ దృష్టికి తీసుకుపోవాలనీ, సరకు నిల్వలను గూడా తెలియజేయాలనీ వీరన్నారు.

'బొగ్గు కొరతవల్ల ఏ పరిశ్రమా ఆగిపోదు'

రైల్వేశాఖ ఉపమంత్రి శ్రీ రామస్వామి హామీ

బొంబాయి, ఆగస్టు 4—బొగ్గు కొరత కారణంగా దేశంలో ఏ పరిశ్రమను మూసివేయ వలసిన పరిస్థితి రాదని రైల్వేశాఖ ఉపమంత్రి శ్రీ ఎస్. వి. రామస్వామి నిన్న హామీ యిచ్చారు.

భారత వాణిజ్యమండలి రవాణా, వాణిజ్య ఉపసంఘం సమావేశంలో మాట్లాడుతూ వారు పై విధంగా చెప్పారు. బొగ్గు కొరత ఏర్పడకుండా ఉండేందుకు రైల్వేశాఖ తీసుకొన్న పెక్కు చర్యలను వివరిస్తూ, బొగ్గు రవాణా శీఘ్రగతిని జరిగేందుకై దుర్గాపూర్‌నుంచి కలకత్తా రేవుకు విద్యుచ్ఛక్తి తంతులను వేసే పథకాన్ని చతుర్థ ప్రణాళికలో కాక తృతీయ ప్రణాళికలోనే చేర్చడం జరిగిందని శ్రీ రామస్వామి తెలియజేశారు. తృతీయ ప్రణాళికలో రైల్వేశాఖకు అదనంగా 195 కోట్ల రూపాయలు కేటాయించడం జరిగిందనీ, దీనివల్ల ప్రణాళికా లక్ష్యాలను సాధించడం సాధ్యం కాగలదనీ వారు చెప్పారు.

రైల్వే ఛార్జీలను 23 శాతం పెంచవలసిందిగా రామస్వామి మొదలియార్ సంఘం సిఫార్సు చేసిందనీ, ఇంతవరకు పెంచిన ఛార్జీలు ఈ సంఘం సూచించినదానికన్నా తక్కువేననీ వారు తెలియజేశారు.

ప్రయాణికుల రైల్వేఛార్జీలు హెచ్చింపు విషయం ప్రస్తావిస్తూ, అనేక సంవత్సరాలుగా వాటిని పెంచడం లేదనీ వీటి ఛార్జీలు ప్రపంచ మంతటిలోకి చాలా తక్కువనీ, అందుచేత వీటి హెచ్చింపు ఆందోళన పడవలసినంతగా ఏమీ లేదనీ వారు చెప్పారు.

బొగ్గు కోటా తగ్గింపుపట్లగల దురభిప్రాయాన్ని తొలగించడానికై వారు వ్యాగన్ల పరిస్థితిని వివరించారు. ప్రస్తుత పరిస్థితిని దృష్టిలోకి తీసుకునే బొగ్గు రవాణాకోసం అధికంగా వ్యాగన్లు కేటాయించాలని ఇటీవల ఉత్తర్వు చేశారనీ శ్రీ రామస్వామి తెలియజేశారు.

భారత సహాయ దేశాలు చేసే ఋణం

ప్రణాళిక రెండవ ఏడాదికి చేసిన మంజూరు

ఉమ్మడి పరపతి రూపంలో వుంటుందట

ఢిల్లీ, ఆగస్టు 5—

భారత సహాయ దేశాల బృందం తృతీయ ప్రణాళికలోని రెండవ సంవత్సరానికి మంజూరు చేసిన ఋణం ఉమ్మడి పరపతి రూపంలో ఉంటుందని ఆశిస్తున్నారు. ఈ ఋణాన్ని ఇదివరకు మాదిరిగానే ఇనుము, ఉక్కు కాక మిగిలిన లోహాలను, రసాయనిక ఎరువులను, వ్యవసాయానికి, పరిశ్రమలకు కావలసిన ఇతర వస్తువులను దిగుమతి చేసుకోవడానికి ఉపయోగిస్తారు.

భారత సహాయ దేశాల బృందం తృతీయ ప్రణాళికకు సహాయం చేసే 87 కోట్ల డాలర్లలో సుమారు 20 నుంచి 25 శాతంవరకు ధనాన్ని ప్రణాళిక రెండవ సంవత్సరానికి మంజూరు చేసినట్లు ఇటీవల వాషింగ్టన్‌లో ప్రకటించడం జరిగింది.

ఆర్థికమంత్రి శ్రీ మొరార్జీదేశాయ్ సోమవారం నాడు లోకసభలోచేసే ప్రకటనలో, ఏఏ అప్పులు ఉమ్మడి పరపతి రూపంలో వుంటాయో సూచిస్తారు. వివిధ దేశాలు యిచ్చే ఋణాలను ఏఏ పథకాలకోసం వినియోగిస్తారో కూడా వారు స్థూలంగా ప్రకటిస్తారు.

పశ్చిమ జర్మనీ ఇచ్చే 13 కోట్ల డాలర్ల ఋణాన్ని ప్రణాళికలోని రెండవ సంవత్సరానికి ఉపయోగించే విషయమై బాన్‌లో సంప్రతింపులు జరుగుతున్నాయి.

ఉమ్మడి పరపతి రూపంలో మరింత ఎక్కువగా ఋణాలను ఇవ్వవలసిందని భారతదేశం కోరుతున్నప్పటికీ పశ్చిమ జర్మనీ అందుకు సుముఖత చూపడం లేదు.

బ్రిటన్ ఉమ్మడి విపణిలో చేరే పక్షంలో భారతదేశం, పాకిస్తాన్, సింహళం దేశాల ఎగుమతులకు కల్పించే భద్రతలను గురించి ఉమ్మడి విపణి తీసుకొన్న నిర్ణయాలపై భారత ప్రభుత్వపు అభిప్రాయాలను శ్రీ మొరార్జీదేశాయ్ సోమవారంనాడు లోక్ సభలో ప్రకటిస్తారు.

తేయాకు ఎగుమతులపై సుంకాలను రద్దు చేయడానికి చేసిన నిర్ణయంపట్ల ఇక్కడి వాణిజ్య, రాజకీయవర్గాలు హర్షాన్ని ప్రకటించాయి. కాని కామన్వెల్తు దేశాలకు ప్రత్యేకంగా ఇచ్చే కొన్ని సౌకర్యాలను భారత దేశపు వస్త్రపు ఎగుమతులకు లేకుండా చేయాలన్న నిర్ణయం ఏ మాత్రం చాలా నిరుత్సాహాన్ని కలిగించింది. తేయాకు పీద సుంకాలను రద్దు చేయటంవల్ల భారతదేశంలో తేయాకు వాడకాన్ని తగ్గించి పశ్చిమజర్మనీ వంటి దేశాలకు ఎగుమతులను ఎక్కువ చేయడానికి అవకాశం వుంటుంది. నూలు వస్త్రాల ఎగుమతులకు కామన్వెల్తు దేశాలకు కల్పించే ప్రత్యేక సౌకర్యాలను రద్దుచేయడంవల్ల—ఉమ్మడి విపణి దేశాలు ఇంతకుముందు వాగ్దానం చేసినట్లు భద్రత కల్పించడానికి చర్యలు తీసుకునేవరకు—వస్త్రాల ఎగుమతులు బాగా దెబ్బతింటాయి. భారతదేశం విదేశ మారక ద్రవ్యం నష్టపోవలసి వస్తుంది.

జనపనార, ఇతర వస్తువుల ఎగుమతులపై ఎట్టి నిర్ణయాలు తీసుకుంటారోనని ఆతృతతో ఎదురు చూస్తున్నారు.

తేయాకు, సుగంధ ద్రవ్యాలు, వనస్పతులు ముతకవస్త్రాలు, జనపనార వస్తువులు, పీచు వస్తువులు, తివాసీలు, చర్మపు వస్తువుల ఎగుమతులపై సుంకం లేకుండా చేయాలని కోరుతూ భారతదేశం ఉమ్మడి విపణి దేశాలకు ఒక వినతి పత్రం పంపింది.

ఇంతకుముందు అనుకున్నట్లు బ్రిటన్ 1963 జనవరి 1 వ తేదీన కాక 1964 జనవరి 1 వ తేదీన ఉమ్మడి విపణిలో చేరగలదని తెలుస్తున్నది.

నెహ్రూతో పుదుచ్చేరి పాలకవర్గం చర్చలు

ప్రత్యేక రాష్ట్రం కావాలని అభ్యర్థన

ఢిల్లీ, ఆగస్టు 4—మాజీ ఫ్రెంచి పాలిత ప్రాంతాలను కేంద్ర పరిపాలన క్రిందకు తీసుకొనకుండా, వాటన్నింటినీ కలిపి ఒక ప్రత్యేక రాష్ట్రంగా రూపొందించాలని పుదుచ్చేరి పాలకవర్గ సభ్యులు ఆరుగురు నిన్న ప్రధాని నెహ్రూకు విజ్ఞప్తి చేశారు.

ఈ సభ్యులు ప్రధాని నెహ్రూతో గంటసేపు సంభాషించారు. దేశీయాంగ శాఖ మంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి, విదేశాంగ శాఖ కార్యదర్శి శ్రీ ఎం. జె. దేశాయ్ కూడా సమావేశానికి హాజరైనారు.

39 మంది సభ్యులు గల శాసనసభ ఈ ఆరుగురిని పాలకవర్గం సభ్యులుగా ఎన్నుకున్నది.

మాజీ ఫ్రెంచి పాలిత ప్రాంతాలకు ప్రజాస్వామ్యం పరిచితమైనదేననీ, పరిపాలను నిర్వహించగల అనుభవం ప్రజలకు వున్నదనీ అందుచేత వాటికి ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు చేయాలని వారు కోరారు.

వీరి విజ్ఞప్తి పట్ల శ్రీ నెహ్రూ వైఖరి సుముఖంగా వున్నట్లు తెలుస్తున్నది. ఈ ప్రాంతాలలో ప్రస్తుతం వున్న పరిపాలనా వ్యవస్థపట్ల, ముఖ్యంగా చీఫ్ కమిషనర్ పాలనపట్ల పాలకవర్గ సభ్యులు అసంతృప్తి ప్రకటించారు.

మణిపూర్, త్రిపుర ప్రాంతాల మాదిరిగా ఈ ప్రాంతాలు వెనకబడినవి కావనీ, అందుచేత వీటికి కేంద్ర పరిపాలన అవసరంలేదనీ వారు చెప్పారు.

Printed and Published by S. V. Swamy B.A., on behalf of Andhra Prabha Limited and Printed at Andhra Prabha Press and published at Chittoor, Editor Neelamraju Venkataseshaiah.

IODEX
అయొడెక్స్ నర్పిడి నివారణ చేయును
'Iodex' is a trademark X: PA 22 Ind

తెలుసుకొని బాగుపడండి!



దాంపత్యసుఖాలు అనుభవించుచుకూడా, ఆపరేషను, మందులు లేకుండా పిల్లలు పుట్టకుండా చేసుకోడానికి ప్రపంచంలోని పెద్ద డాక్టర్లు కనిపెట్టిన, నవీనమైన 60 మార్గాలు "సంతానము" అనే తెలుగు పుస్తకంలో వున్నాయి. అవసరం లేనపుడు గర్భం రాకుండా చేసే మార్గాలు. ప్రమాదాలు లేకుండా, సుఖప్రసవానికి గర్భిణీ స్త్రీలు ముందుగా తీసుకోవలసిన జాగ్రత్తలు. పసిపిల్లలను రోగాలు లేకుండా, పుష్టిగా ఆరోగ్యంగా, ఎక్కువ ఖర్చు లేకుండా పెంచే మార్గాలు. అవసరమైనచోట్ల బొమ్మలతోసహా ఏ. ఎస్. మూర్తి, ఎం.ఏ. వారు సంతానము అనే తెలుగు పుస్తకంలో వ్రాశారు. అనేక సంసార సమస్యలను తీర్చగల అపూర్వగ్రంథం మీరు చదివితీరవలసిన పుస్తకం వెల రూ. 3.50 పోస్టుఖర్చులు ఉచితం. దేశసేవ ప్రచురణలు, అశోకనగరు, ఏలూరు, ఆంధ్రకు ఉత్తరం వ్రాసినా మాకు కూడా ఒకపుస్తకం వెంటనే వి.పి. పోస్టు ద్వారా పంపబడును.

లాభదాయకమైన లఘు పరిశ్రమ ప్రారంభించండి
"ఆధునాతన కుటీర పరిశ్రమలు" (తెలుగు) పుస్తకంలో లాభదాయకమైన వివిధ పరిశ్రమలు వున్నాయి. ఈ పరిశ్రమలలో వున్నవారు చక్కటి లాభాలను ఆర్జిస్తున్నారు. ప్రతి పరిశ్రమను గూర్చి సంక్షిప్తమైన వివరాలు, ముడి పదార్థాలు లభించే చోట్లు, ముడిపదార్థం కొనుగోలుకు, వాయిదాల పద్ధతిన యంత్రాల కొనుగోలుకు ప్రభుత్వం యిచ్చే సహాయం యిందులో వున్నాయి. లఘు పరిశ్రమలు ప్రారంభించ దలచుకున్న వ్యక్తుల సమస్యలకు తగిన పరిష్కార మార్గాలు యిందులో వున్నాయి. పుటలు 878, సుమారు 800 బొమ్మలు, ధర రూ. 13. తపాలా రుసుము రూ. 1—61. ఫోన్: 229835
COTTAGE INDUSTRIES (NA-69.) P.B. 1262, Jamuna Road, Delhi-6.

10—8—62 నుండి
గుంటూరు
సరస్వతి పిక్చరు ప్యాలెస్‌లో
మెట్రోవారి
బెన్‌హర్
(టెక్నికలర్‌లో)
రోజు 2 ఆటలు మాత్రమే
సాయంత్రం 5-30 రాత్రి 9-30
ఆదివారములు ఉ. 9-30 ఆటకలదు.
రేట్లు: 2.25; 1-50; 1-00; 0-62నయా
మొదటి 2 క్లాసులకు ప్రతిరోజు ఉదయం 9-11½ గం. మధ్య అడ్వాన్సు బుకింగు కలదు.
ఫ్రీ ప్యాసులు చెల్లనేరవు.

THE Royalty IN LAMPS



IMPERIAL ELECTRIC & RADIO MART
BASHEER BAGH, HYDERABAD H.O. DELHI
బ్రాంచి: 111 మౌంట్‌రోడ్డు, మద్రాసు-6.
జీవితకాలం పనిచేసే అందమైన బ్యూరర్ లైట్లను మీ ఇండ్లలో అమర్చుకొనండి. మీరిదివరకెన్నడు చూడని అనేక రకాలను మా షాపులో చూడండి.

'జీప్' బండ్లు
దేశసేవ చేయుచున్నవి



టీ మరియు కాఫీ పంటలు పెరిగే పర్వత ఏటవాలు ప్రాంతములందు 'జీప్ యూనివర్సల్' ఏకాలములోనైనా అత్యంత సులభంగా సంచరించును 4-వీల్ డ్రైవ్ విశేషతతో, ముందు మరియు వెనుక చక్రముల, ఉభయత్ర సమకూర్పు శక్తివల్ల ఈ జీప్ యితర సాంకేతిక సంప్రదాయకమైన బండ్లు పోజాలని ఏటవాలు, బురద మరియు కఠినమైన ప్రదేశములందు సులువుగా సంచరించును. 'జీప్ యూనివర్సల్' ఎల్లతోట లేక పంటల నిమిత్తం, స్ప్రే చేయుట మొదలుకొని సరకు మార్కెట్టుకు చేరువరకు అగత్యమైన అన్ని పనులకు మిక్కిలి ఉపయుక్తమైనది.

Jeep
మీ సమీపమునగల విల్లీస్ జీప్ వ్యాపారి వద్దకు వెళ్లండి. మీ సరకుల సరఫరా మరియు జీప్ పోషణ చిక్కులను పరిష్కరించే నిమిత్తం ఆయన ప్రత్యేక శిక్షణ పొంది యున్నాడు. అంతే గాక, ఈ వ్యాపారి వద్ద, దీర్ఘకాలము పనిచేసే విల్లీస్ జీప్‌కు అవసరమైనట్టి, ఫేక్టరీచేత ఆమోదించబడిన అసలైన విడిభాగములు ఎల్లప్పుడూ మీకు లభించును.

'జీప్' యూనివర్సల్ - ప్రపంచమందలి మిక్కిలి శ్రేష్ఠమైన చిన్న వాహనము
మహీంద్ర అండ్ మహీంద్ర లిమిటెడ్,
బొంబాయి • కలకత్తా • ఢిల్లీ • మద్రాస్
దక్షిణ ప్రాంతానికి ఆమోదిత వ్యాపారులు :
ఇండియా గేరేజ్, 18, సెంట్ మార్క్సు రోడ్, బెంగుళూర్. ఇండియా గేరేజ్, "గోవె బిల్డింగ్," మౌంట్ రోడ్, మద్రాస్. టి. వి. సుందరమ్ అయ్యంగార్ అండ్ సన్స్ ప్రైవేట్ లిమిటెడ్, పోస్టు బాక్స్ నం. 21, మధురై. ఆటోమోటివ్ మేన్యుఫేక్చరర్స్ ప్రైవేట్ లిమిటెడ్, రాష్ట్రపతి రోడ్, సికింద్రాబాద్. గారపాటి గేరేజ్ (1959), గాంధి నగర్, విజయవాడ-2.



THE LARGEST CIRCULATED TELUGU DAILY ★ ★

ఆంధ్రప్రభ

ఎడిటర్: నీలంరాజు వెంకట శేషయ్య 802489

SIMULTANEOUSLY PUBLISHED FROM CHITTOOR & VIJAYAWADA

Regd. No. A-4
ANDHRA PRABHA, CHITTOOR.
సంపుటి: 25 — సంచిక: 216
6 పేజీలు వెల: 7 నయాపైసలు
చిత్తూరు: మంగళవారం
7-8-1962

పేదలపైనకూడా భరించరాని పన్నులు వేసే బిల్లు అశాస్త్రీయం

అదనపు భూమిశిస్తుపై శాసనమండలిలో విమర్శ

75 శాతం కంటే మించి శిస్తు పెరుగుతోందని ఆందోళన

(ఆంధ్రప్రభ ప్రతినిధి) హైదరాబాదు, ఆగస్టు 6—

అదనపు భూమిశిస్తు బిల్లును చూడగా, పన్నుల విధింపుపట్ల ప్రభుత్వానికి గల అశాస్త్రీయవైఖరి, ప్రజాభిప్రాయంపట్ల నిర్లక్ష్యం, సభా సంప్రదాయాలంటే మన్నన లేకపోవటం ద్యోతకమవుతున్నవని శాసన మండలిలో ప్రతిపక్ష సభ్యులు అన్నారు. ఈ బిల్లువలన పేదలకు కూడా బాధ కలుగుతుందనే సంగతి ప్రభుత్వం లెక్కపెట్టలేదని కూడా ఏకకంఠంతో విమర్శించారు.

బిల్లుపై చర్చను ప్రారంభిస్తూ ప్రతిపక్ష ఉపనాయకుడు శ్రీ ఆరుట్లలక్ష్మీ నరసింహారెడ్డి ఇట్లా అన్నారు:—"రిజర్వుబ్యాంకువారు చేసిన పరిశీలనలో, ఆంధ్ర రైతులు అదనపు పన్నులు చెల్లించే స్తోమతుగలవారు కావని తేలింది. ఇప్పటికే అప్పులలో మునిగి ఉన్నారు. పేరుకొన్న శిస్తు బకాయిలను చూస్తే ఈ సంగతి బోధపడుతుంది. రైతుల స్థితి మెరుగైనది. కాబట్టి ఈ అదనపు శిస్తు వేస్తున్నామని ప్రభుత్వం చేస్తున్న వాదం సరికాదు. ఇటువంటి రైతులపై పన్నువేయటం, పన్ను విధింపు నియమాలకు విరుద్ధం. పైగా ఒకే విధమైన పన్నుల భారాన్ని భాగ్యవంతులపైనా పేదలపైనా వేశారు. బతుకుతెరువు భారమైన వారిపైనా కూడా ఇంత భారమూ వేశారు. వారు ఈ అదనపు పన్ను భరించలేరు. భూసారం పెరగలేదు. ఈ శిస్తును ఏనాటినుంచో వేయవలసి ఉండెనన్నవాదం విన్నారం. జలాధారాలకు దగ్గరగా ఉన్న భూములపైనా, దూరంగా ఉండి జలం ఆలస్యంగా వచ్చే భూములపైనా ఒకే విధంగా శిస్తు విధించటం అశాస్త్రీయం. జలాధారాల వర్గీకరణం కూడా క్రమబద్ధంగా లేదు. శిస్తు 75 శాతం పెంచుతామన్నది 300 శాతం, 400 శాతంవరకూ కూడా పెరుగుతున్నది. తెలంగాణాలో భూములపై ఇప్పటికే పన్నుల భారం ఎక్కువగా ఉన్నది. కానీ, ఆంధ్రలో ఉన్న అదే రకం భూములపై తక్కువ శిస్తు పడుతుంది. ఈ తేడావల్ల ఇది విచక్షణ పూర్వకమైన శాసనం అవుతున్నది".

అవసరాలు తీర్చరేమి?

శ్రీ సింగరాజు రామకృష్ణయ్య:—"రైతుల అవసరాలను తీర్చకుండా, శిస్తును పెంచటం సముచితం కాదు. రైతుల పంటలకు రక్షణ లేదు. పంటల భీమా ప్రారంభిస్తామనీ కొన్ని ఏళ్లుగా చెప్తున్నారు. అది జరగలేదు. ఈ అంశాలన్నింటినీ ఆలోచించకుండా, శిస్తులను పెంచటం అసమంజసమవుతుంది. పంటలు నాశనమవుతే, నామకార్థంగా కొంత సహాయం చేస్తారు. ఈ సహాయం అసలు నష్టానికి ఏమూలా పోలదు. భూమి తక్కువ ఉంటే, శిస్తు పెరుగుతున్నది. కొన్నిచోట్ల ఈ అదనపు శిస్తును చూస్తే, ఇది అసలు శిస్తుకు 600 శాతం పెరుగుతున్నది. ఈ శిస్తుకు రాష్ట్రం అంతా, సభ్యులందరూ వ్యతిరేకులే. చిన్న రైతులనైనా మినహాయించవలసినది. అప్పుడు ఈ బిల్లుకు కొందరి సమర్థనైనా లభించేది. ఇప్పటికైనా ఈ బిల్లును ప్రజాభిప్రాయార్థం ఆపి ఉంచాలి".

రాజ్యాంగ విరుద్ధం

శ్రీ ఎన్. సోమయాజులు:—"అన్ని శాసనాలూ రాజ్యాంగాన్ని అనుసరించి ఉండాలి. అసలు భూమి శిస్తు విధింపును సక్రమంచేసే చట్టం ఏదీలేదు. అటువంటి శిస్తును పెంచటం సక్రమం కాదు. ఈ బిల్లు రాజ్యాంగంలో 265 వ అధికరణం ప్రకారం చెల్లదు. కాంగ్రెసువారనేకులు తామూ రైతు బిడ్డలమే నంటారు. మరి ఈ బిల్లును చూస్తే విరుద్ధంగా ఉన్నది. దీనిని రైతులు మెచ్చుకోరు. రైతులు ప్రస్తుతం రూ. 18 కోట్ల ఋణంలో మునిగి ఉన్నారు. దీనినెట్లా భరిస్తారు? పైగా పంటలకు రక్షణ లేదు. ఈ బిల్లును న్యాయశాస్త్ర నిపుణులచేత పరిశీలింప జేయాలి. లాభాలపైన పన్ను వేయాలి. లాభంలేనివాటిపైన పన్ను లిట్లా పెంచరాదు."

శ్రీ గడియారం వెంకటశేషశాస్త్రి:—"ఈ బిల్లును అమలు చేయటంతో, క్షామ బాధితులైన రాయలసీమవారిని మినహాయించాలి. మెట్టపంటలపైన 75 శాతం శిస్తు పెంచటం భరించరానిది. పేదలు భరించలేరు. కౌలుదారు తీసుకున్న పంటపోగా, శిస్తు కట్టటానికి భూస్వామికి ఏమీ మిగలదు".

నేపాల్ విమానం జాడ తెలియలేదు

ధన్‌గర్హి జిల్లాలో కనుపించనట్టు వార్త

ఢిల్లీ, ఆగస్టు 6— తప్పిపోయిన నేపాల్ విమానం ఆచూకీ ఇంత వరకు తెలియలేదు. ఈ విమానం క్రిందటి బుధవారం నుంచి కనిపించడం లేదు. దానిలో మొత్తం పది మంది వున్నారు. భారతదేశంలోని నేపాల్ రాయబారి శ్రీ ఎన్. పి. థాపా కూడా అందులో వున్నారు. ఇప్పటికి ఆరురోజులుగా ఈ విమానం కోసం భూమిమీద, ఆకాశంలోనూ కూడా అన్వేషణ సాగిస్తున్నారు.

బంగుసారీ వద్ద నేపాల్ విమానాన్ని చూసినట్లు చెప్పిన పట్వారీని అరెస్టు చేసినట్లు పత్రికలు ప్రచురించిన వార్త నిజంకాదని ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వ అంతరంగిక వ్యవహారాల శాఖ కార్యదర్శి తెలియజేశారు. పట్వారీ చెప్పినది సరికాదని తర్వాత తేలింది.

విమానాన్ని ఒక "యోగి" చూశాడనీ, అతడు పట్వారీకి ఆ ప్రదేశాన్ని చూపించాడనీ ఇంతకు ముందు వార్త వచ్చిందనీ, ఇదంతా అబద్ధమనీ ఆ కార్యదర్శి చెప్పారు. "అసలు ఆ 'యోగి' యోగికాదు.—దోబీ" అని వారు తెలియజేశారు. అతని పేరు "పేరు" అని కూడా వారు చెప్పారు. ఆ దోబీ (రజకుడు) కోసం ఇప్పుడు వెతుకుతున్నారు.

ధన్‌గర్హి జిల్లా సమీపంలో ఈ విమానాన్ని చూసినట్లు లఖింపూర్ జిల్లా కలెక్టర్‌కు కొన్ని అనధికార వార్తలు వచ్చాయి.

శాసనమండలిలో హాజరు తక్కువ

హైదరాబాదు, ఆగస్టు 6—శాసన మండలిలో నేడు భూమిశిస్తుపై అదనపు శిస్తు బిల్లును గురించి చర్చించేటప్పుడు, కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ ఐ. సదాశివన్‌కు ఒక సందేహం వచ్చింది. చర్చలో పాల్గొంటున్న 14 మంది సభ్యులలో 11 మంది ప్రతిపక్షంవారు. ముగ్గురు కాంగ్రెస్ వారే చర్చలో పాల్గొన్నారు. ఒకవర్గంవారినే మాట్లాడ మంటున్నారేమి అని అధ్యక్షుడు శ్రీ మాడపాటి హనుమంతరావును శ్రీ సదాశివన్ అడిగారు. హాజరుగా ఉన్నవారి పేర్లు పిలుస్తానని అధ్యక్షుడు అన్నారు. సభలో రెవెన్యూ మంత్రితోసహా 9 మంది కాంగ్రెసువారు, 12 మంది ప్రతిపక్షసభ్యులు మాత్రమే ఉన్నారు.

భారత - చైనా ఉత్తర ప్రత్యుత్తరాలు

ఢిల్లీ, ఆగస్టు 6— సరిహద్దు సమస్యపై భారతదేశం చైనా మధ్య 1961 నవంబరు నుంచి 1962 జూలై వరకూ నడిచిన ఉత్తర ప్రత్యుత్తరాల ప్రతిని (ఆరవ శ్వేతపత్రం) లోక్‌సభకు ప్రధాని నెహ్రూ, రాజ్యసభకు విదేశాంగ శాఖ ఉప మంత్రి శ్రీ దినేశ్‌సింగ్ సమర్పించారు.

ఈ ప్రతిలో భారతదేశం పంపిన 90 సందేశాలు, చైనా నుంచి వచ్చిన 25 సందేశాలు ఉన్నాయి. సరిహద్దు సంఘటనలు, విమాన అతిక్రమణలు, టిబెట్‌పై 1954 ఒప్పందం, భారతదేశంలో చైనా పౌరులను బాగా చూడటం లేదన్న ఆరోపణ, పెకింగ్‌లో భారత దౌత్య కార్యాలయం చైనా వ్యతిరేక ప్రచురణలను విడుదల చేసినదన్న ఆరోపణ, కాలింపాంగ్‌లో చైనా [illegible] సంస్థ మొదలయిన విషయాలను గురించి ఈ సందేశాలు, లేఖలు ఉన్నాయి. వీటన్నిటినీ పత్రికలు ఎప్పటికప్పుడు ప్రచురించాయి.

తైపే, ఆగస్టు 6—ఫార్మోజా ఉత్తరతీరాన ఇలాన్ నగరం నిన్న ఉదయం నాల్గు గంటలసేపు వీచిన గాలివానకు గురియై అధమం 31 మంది చనిపోయారు. 4000 ఇళ్ళు నాశనమయాయి అని నిన్న తైపేకు చేరిన వార్తవల్ల తెలుస్తోంది. గాలి 175 మైళ్ళ వేగం చొప్పున వీచినదట.

మంత్రివర్గ విస్తరణకు అనుమతి పొందాలి

రాష్ట్ర ముఖ్యమంత్రి వూనికపై శ్రీ సంజీవయ్య స్పష్టీకరణ

(ఆంధ్రప్రభ ప్రతినిధి) హైదరాబాదు, ఆగస్టు 6—

ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గాన్ని విస్తరించే ప్రతిపాదనను గురించి అఖిలభారత కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ దామోదరం సంజీవయ్యను పత్రికా ప్రతినిధులు అడగగా, దానికి పార్లమెంటరీ బోర్డు అనుమతిని తీసుకోవాలనీ, ఒరిస్సా ముఖ్యమంత్రి అట్లా అనుమతి తీసుకున్నారనీ చెప్పారు.

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసువారు రాష్ట్ర కాంగ్రెసు ఎన్నికల నిర్వాహకుని నాలుగింట మూడు వంతుల సంఖ్యాబలంతో ఎన్నుకోలేక పోయారు గనక, ఈ విషయమై ఆగస్టు 12 న ఢిల్లీలో సమావేశమవుతున్న కాంగ్రెసు కార్యవర్గం ఆలోచిస్తుందన్నారు.

ఢిల్లీనుంచి వస్తూ శ్రీ సంజీవయ్య కొంతసేపు బేగంపేట విమానాశ్రయంలో ఆగారు. ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య, కార్యదర్శులు శ్రీయుతులు పెమ్మరాజు వెంకటరావు, చొక్కారావు, శ్రీయుతులు అల్లూరి సత్యనారాయణరాజు, పిడతల రంగారెడ్డి, టి. ఎన్. సదాలక్ష్మి, వి. బి. రాజు, మంతెన వెంకటరాజు, సిరాజుద్దీన్ బాబాఖాన్, జి. వెంకటస్వామి, టి. అంజయ్య, కె. ఎస్. నారాయణ ప్రభృతులు స్వాగతం చెప్పారు.

ముందు గోవాను స్థిమితపడనివ్వాలి

గోవా తమదేనంటూ తమదేనని మహారాష్ట్ర, మైసూరునాని ఇప్పుడు భాషాప్రయుక్తంగా వాదించరాదనీ, ముందుగా గోవాలో పరిస్థితులు స్థిమితపడాలనీ శ్రీ సంజీవయ్య అన్నారు. గోవాలో పరిస్థితులు కేంద్ర పరిపాలన క్రింద క్రమేణా దోవ కొస్తున్నాయని అంటూ శ్రీ సంజీవయ్య ఇట్లా చెప్పారు: "గోవాలో పర్యటించాను. ఉత్సాహంగా ఉన్నది. అందమైన ప్రాంతం. సమీపంలోని చిన్న చిన్న దీవులు దానికి ఎంతో సొంపు నిచ్చాయి. ప్రజలు పర్యాటకులు(?)" బొంబాయిలో ప్రజలు తనపట్ల చూపిన ఆదరాభిమానాలకు తాను ముగ్ధుడనైనానని కూడా అధ్యక్షుడు చెప్పారు. మధ్యప్రదేశ్ నాయకత్వం వ్యవహారంపై అధిష్ఠానవర్గం ఆలోచిస్తున్నదనీ, ఇప్పుడప్పుడే తేల్చి చెప్పే వీలులేదనీ అన్నారు.

ఈ నెలలోనే తాను గుజరాత్, పంజాబులలో పర్యటించనున్నానని కూడా శ్రీ సంజీవయ్య చెప్పారు.

శ్రీ సంజీవయ్య 7, 8, 9 తేదీలలో చిత్తూరులోక్ సభ నియోజకవర్గంలో కాంగ్రెస్ ప్రచారం చేస్తారు. ఇక్కడ కాంగ్రెసు అభ్యర్థి శ్రీ టి. ఎన్. విశ్వనాథరెడ్డికీ, స్వతంత్రపార్టీ అభ్యర్థి శ్రీ ఎన్. జి. రంగాకూ పోటీ జరుగుతున్నది. ఆగస్టు 10 న శ్రీ సంజీవయ్య తిరిగి ఢిల్లీకి వెళ్తారు.

జాతీయ సమైక్యతా సాధనసాగుతూఉంటుంది

మద్రాసు, ఆగస్టు 6—మద్రాసు విమానాశ్రయంలో పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ శ్రీ సంజీవయ్య, జాతీయ సమైక్యతా సాధన ఒకటి రెండు రోజులలో సిద్ధించేది కాదనీ, అది సాగుతూనే ఉంటుందనీ, దీనికై అందరూ సహకరించి పని చేయాలనీ అన్నారు. దేశ విచ్ఛిన్న శక్తుల కృషి చివరకు విఫలమవుతుందనీ, దక్షిణాదిన జరిగే 'విచ్ఛిన్న కార్యక్రమాల'పై కేంద్ర ప్రభుత్వం తన ఆలోచనను కేంద్రీకరించే ఉంటారనీ కాంగ్రెసు అధ్యక్షుడు చెప్పారు.

ధరలు పెరిగాయన్నందుకు 500 మంది రష్యన్ల వధ

డాన్ డెల్టాలో ప్రదర్శకులపై సైనికులు కాల్పులు జరిపారట

లండన్, ఆగస్టు 6—

డాన్ నదీ డెల్టాప్రాంతం నోవ్ చెర్కాస్క్‌లో, ఆహార పదార్థాల ధరల పెరుగుదలకు నిరసనంగా జరిగిన ప్రదర్శనలలో ప్రభుత్వ సైనికులు కాల్పులు సాగించినందున 500 మంది రష్యన్లు ఊచకోతగా హతులై పోయినట్లు హెల్సిన్కీ డైలీ ఎక్స్‌ప్రెస్ పత్రిక నిన్న రాత్రే తనకు వార్త తెలిసినట్లు నేటి సంచికలో మొదటి పుటలో ప్రకటించింది. రష్యాలో ఇతర ప్రాంతాలనుండి కూడా సైనికులను రప్పించి వెంటనే తిరుగుబాటు అణిచివేశారని కూడా ఈ వార్తలో తెలిపారు.

రష్యాచే రెండవ మహాణ్వస్త్ర ప్రయోగం

4 కోట్ల టన్నుల డైనమైట్ ప్రేలుడు శక్తికలదని సూచన

ఉప్సాలా (స్వీడెన్), ఆగస్టు 6—

ఇంతవరకూ ప్రేల్చిన అణ్వస్త్రాలలోకల్లా శక్తిలో రెండవ స్థానం ఆక్రమించగలదన్న ఒక మహా అణ్వస్త్రాన్ని నిన్న గ్రీన్‌విచ్ కాలమానం ప్రకారం 9-25 గంటలకు, ధ్రువప్రాంతంలో గాలిలో అతిఎత్తున రష్యా ప్రేల్చినట్లు, స్వీడన్‌లోని ఉప్సాలా పరిశోధనాగారంలోని భూకంపమాన యంత్రాలు సూచించినట్లు, ఇచట అధికారులు తెలిపారు.

4 కోట్ల టన్నుల డైనమైట్ ప్రేలుడుకు సమానమైన ప్రేలుడు శక్తికల అణ్వస్త్రమని యంత్రాలు సూచించినవట. క్రితంసారి రష్యా అణ్వస్త్రాలు ప్రేల్చిన నొవాయా జెమ్లా ప్రాంతంలోనే గాలిలో ఎత్తున ఈ అస్త్రం ప్రేల్చారట.

పూర్వపు సోవియట్ అణ్వస్త్ర ప్రయోగాలు జరిపిన ఎత్తుకన్నా గాలిలో ఇంకాఎత్తున ఈ అణ్వస్త్రం ప్రయోగించినట్లు ఉప్సాలా పరిశోధనాగార అధికారులు తెలిపారు.

(మాస్కోనుండి అణ్వస్త్రం ప్రేల్చినట్లు ఈ ఉదయం వరకూ ప్రకటన ఏదీ జరగలేదు. కాని గత మాసంలో తిరిగి అణ్వస్త్ర పరీక్షలు వరుసగా సాగిస్తామని రష్యా చేసిన ప్రకటనకు అనుగుణ్యంగా నిన్న రష్యన్ సైన్యాలు, సోవియట్ ధ్రువమండల ప్రాంతాన్ని [illegible] తమ ఆజ్ఞాయుక్తిలోకి తీసుకొన్నట్లు రాయిటర్ విలేఖరి తెలిపాడు.)

ఫిన్లండ్‌లోని భూకంపన పరిశోధనాగారంలోని యంత్రాలు కూడా అణ్వస్త్ర ప్రయోగం జరిగినట్లు సూచించాయి గాని, అణ్వస్త్ర శక్తి ఒకటి రెండు కోట్ల టన్నులడైనమైట్ ప్రేలుడు పరిమితిలో మాత్రమే ఉన్నట్లు అచటి అధికారులు తెలిపారు.

హిరోషిమాపై ఆటంబాంబు ప్రయోగించిన సరిగా 17 సంవత్సరాల అనంతరం నిన్న రష్యా ఈ మహాస్త్ర పాటవ పరీక్ష సాగించింది. అయితే ఈ మహాణ్వస్త్రం జపాన్‌లో హిరోషిమా నగరంపై వేసిన ఆటంబాంబుకన్నా 200 రెట్లు శక్తివంతమైనది.

అమెరికా అణుశక్తి సంఘం కూడా నిన్న రష్యా అణ్వస్త్రం పేల్చినట్లు తన యంత్రాల ద్వారా తెలిసిందని ప్రకటించింది.

పసిఫిక్ సముద్రంలో అమెరికా గాలిలో అణ్వస్త్రాలు పేల్చినప్పుడు వచ్చేమాసంలో తాను కూడ గాలిలో తిరిగి అణ్వస్త్ర ప్రయోగపాటవాలు సాగించగలమని రష్యా ప్రకటించిన ఇప్పటి ప్రయోగాల శ్రేణిలో ఇది మొదటి అణ్వస్త్ర పాటవ పరీక్ష కాగలదు. గత సంవత్సరం సెప్టెంబరు, అక్టోబరు, నవంబరు నెలలలో రష్యా దాదాపు 50 అణ్వస్త్ర పాటవ పరీక్షలు ఈ నోవా జెమ్ల్యా మండలంలోనే గాలిలో ఎత్తున సాగించింది.

అమెరికా క్రిస్మస్ దీవులలో ఈ సంవత్సరం ఏప్రెల్ 25 నుండి తన అణ్వస్త్ర ప్రయోగాలు సాగించి జూలై 11 వ ముగించింది.

దీనికి ప్రతి క్రియగా జూలై 21 న రష్యా తిరిగి తన నూతన అణ్వస్త్ర పరీక్షలు ఈ నెలలో ప్రారంభిస్తానని ప్రకటించింది.

మాస్కో ప్రపంచ నిరాయుధీకరణ సమావేశంలో సోవియట్ ప్రధాని కృశ్చేవ్, "ఈ విషయం చాల దూరంవరకూ పోయింది. సోవియట్ యూనియన్ తదితర కమ్యూనిస్టు దేశాల రక్షణకు మేము ఇతర చర్యలు తీసుకోకుండా వూర్కోనేందుకు వీలులేని పరిస్థితి వచ్చింది. అణ్వస్త్రాలు అభివృద్ధి చేసుకోవటం సోషలిస్టు దేశాలకు విధాయకకృత్యమయింది" అని వెల్లడించారు.

స్వీడిష్ యువకుల నిరసన ప్రదర్శన

ధ్రువప్రాంతం నోవాజెమ్లాలో నిన్న రష్యా కావించిన అణ్వస్త్ర ప్రయోగానికి నిరసనగా 20 మంది స్వీడిష్ యువకులు నిన్న స్టాక్‌హోంలోని రష్యన్ దౌత్యాలయానికి దూరంగా నిరసన ప్రదర్శనలు సాగించారు.

స్వీడిష్ ప్రభుత్వం రక్షణశాఖనూ, దేశంలోని (మిగతా 2 వ పేజీలో)

పంజాబ్ గవర్నర్‌గా శ్రీ కె. సి. రెడ్డి

నియామకం అత్యంత సంభవమట

ఢిల్లీ, ఆగస్టు 6—పంజాబ్ గవర్నర్‌గా కేంద్ర వాణిజ్య, పరిశ్రమలశాఖామంత్రి శ్రీ కె. సి. రెడ్డి నియామకం కావడం అత్యంత సంభవమని ముఖ్యమంత్రి సర్దార్ స్వరణ్‌సింగ్ నిన్న ఇక్కడ పత్రికా విలేఖరుల గోష్ఠిలో తెలియజేశారు. ఈ విషయమై తనకు వర్తమానం ఏమీ రాలేదని వారు చెప్పారు.

ప్రస్తుతం గవర్నర్‌గా వుంటున్న శ్రీ ఎన్. వి. గాడ్గిల్ పదవికి రాజీనామా చేశారు. త్వరగా పదవినుంచి తప్పుకోవాలని కోరుతున్నట్టు వారు పదేపదే వ్యక్తం చేస్తూ వచ్చారు.

స్వతంత్ర జమైకా అవతరణ

కింగ్‌స్టన్, ఆగస్టు 6—గతరాత్రి 12 గంటలు కాగానే జమైకా స్వతంత్ర రాజ్యంగా కామన్వెల్తులో భాగస్థ దేశంగా అవతరణ పొందినది. కామన్వెల్తులో కొత్త స్వతంత్ర రాజ్యంగా చేరిన ఈ దేశపు బంగారు ఆకుపసుపు వర్ణాలజండా, కరిబ్బియన్ దీవులలో మొట్టమొదటిసారిగా నేడు ఎగరసాగింది.

బ్రిటిష్ రాణీ సోదరి మార్గరెట్ రాకుమారి ఆమె భర్త స్నోడన్ ప్రభువులు జమైకా నేషనల్ స్టేడియంలో బ్రిటిష్ జండా యూనియన్ జాక్ దించివేసి, బంగారు పచ్చరంగుల జమైకా పతాకను ఎగుర వేసే ఉత్సవంలో పాల్గొని నాయకత్వం వహించారు. స్వాతంత్ర్య అవతరణ చిహ్నంగా చర్చీలలోనూ పాఠశాలల్లోనూ జేగంటలు మోగించారు. బాణా సంచా ప్రేలుళ్ళతో, [illegible] మోతలతో, నౌకల సైరన్ల కూతలతో ఉత్సవం ఉజ్జ్వలంగా సాగింది.

వైఖరి మార్చుకోకుండ ఆరోపణలు చేస్తున్నారు

చైనా జవాబుపై నెహ్రూ అసంతృప్తి: శ్రీ మికోయాన్‌తో చర్చించారట

ఢిల్లీ, ఆగస్టు 6—

ఉద్రేకాలను సడలించుకొని సంప్రదింపులు జరపడానికి అనువైన వాతావరణం కల్పించుకొందామని భారతదేశం జూలై 26 న పంపిన సందేశానికి చైనా నిన్న ఇచ్చిన జవాబు అసంతృప్తికరంగా ఉన్నదని ప్రధాని శ్రీ నెహ్రూ లోక్‌సభలో వ్యాఖ్యానించారు.

శ్రీ నెహ్రూ ఇంకా ఇట్లా అన్నారు: "చైనా తమ దుశ్చర్యలను కొనసాగిస్తున్నప్పటికీ, చెప్పేదానికీ చేసేదానికీ ఎక్కడా పొంతన లేకపోయినప్పటికీ భారతదేశమాత్రం శాంతియుత సంప్రదింపులద్వారా పరిష్కారాన్ని కోరుతున్నది.

అవసరమైతే బలప్రయోగం

"అవసరమైతే దేశ సరిహద్దులను సంరక్షించుకొనడంకోసం కృతనిశ్చయంతో బలప్రయోగం కూడా చేస్తాము.

"శాంతియుత సంప్రదింపులు జరుపుకొందామన్న భారతదేశ సూచనకు చైనా అనుకూలంగానే జవాబిచ్చినప్పటికీ తమ వైఖరిని మాత్రం ఏమీ మార్చుకోరు. పైగా భారతదేశంపైననే ప్రత్యారోపణలకు పాల్పడుతారు."

ఉభయ ప్రభుత్వాల ఉద్యోగుల నివేదిక ప్రాతిపదికగా సరిహద్దుపై చర్చలు కొనసాగించుదామన్న భారతదేశ సూచనకు చైనా జవాబు చివరి పేరాగ్రాఫును శ్రీ నెహ్రూ చదివి వినిపించారు.

చైనా జవాబు సారాంశం: ఇటువంటి చర్చలకు ముందుగా షరతులు అవసరం ఏమీలేదు. కానీ భారత సైనికులు చైనా భూభాగంలోకి అతిక్రమణ చర్యలను ఆపుచేస్తేనే కానీ ఉభయ దేశాల మధ్య ఉద్రేకాలు తగ్గుముఖం పట్టవు. ఉభయులూ సరిహద్దు సమస్యను శాంతియుతంగా సంప్రదించుకోవాలనే కోరుతున్నారు. కాబట్టి ఉద్యోగుల నివేదిక ప్రాతిపదికగా చర్చలను ఇక ఎక్కువకాలం వాయిదా వేయకూడదు.

చర్చలకు తేదీ నిర్ణయం చేయాలని సూచన

"తేదీ నిర్ణయాలు దౌత్యవర్గాల ద్వారా తక్షణమే చేయాలి. ఈ సూచనను భారత ప్రభుత్వం పరిశీలించి వెంటనే జవాబు ఇస్తుందని ఆశిస్తున్నాము."

భారత ప్రభుత్వం వెంటనే జవాబిస్తుందనీ, తరువాతి పరిణామాలను పార్లమెంటుకు ఎప్పటికప్పుడు తెలియజేస్తూ ఉంటామనీ శ్రీ నెహ్రూ [illegible].

జూలై 26 వ భారతదేశం చైనాకు పంపిన సందేశంలో చివరి పేరాను కూడా శ్రీ నెహ్రూ చదివి వినిపించారు.

ఇటీవల ఢిల్లీకి వచ్చిన రష్యా నాయకుడు (శ్రీ మికోయాన్)తో భారత-చైనా సరిహద్దు సమస్య తీవ్రపరిస్థితిని గురించి తెలియజేసినట్లు, ఈ విషయంపై ఉభయుల మధ్య చర్చ ఏమీ జరగలేదనీ శ్రీ నెహ్రూ వెల్లడి చేశారు.

ఉభయదేశాల మధ్య ఉద్రేకాలు సడలించుకొనే నిమిత్తం సరిహద్దు ప్రాంతంనుంచి ఉభయ సైన్యాలనూ ఉపసంహరించుకోవాలని భారతదేశం తిరిగి చేసిన సూచనను చైనా తిరిగి (మిగత 2 వ పేజీలో)

నాగావిద్రోహుల ప్రధాన రహస్య స్థలం నేల మట్టం

పెక్కు ఆయుధాలు, రహస్య పత్రాలు స్వాధీనం: పలువురి అరెస్టు

షిల్లాంగ్, ఆగస్టు 6—నాగా విద్రోహుల రహస్య నివేశన స్థలాలన్నింటిలోకి పెద్దదైన "మెగూ"ను క్రిందటి బుధవారంనాడు భద్రతా దళాలు ధ్వంసం చేసినట్టు అధికారపూర్వకంగా తెలిసింది. ఈ రహస్య స్థలం కోహిమాకు 24 మైళ్ళ దూరంలో వుంది. దీనిలో వందమందికి పైగా దాక్కునేందుకు చోటు వుంది. వివిధ రకాల ఆయుధాలను, బోలెడంత తుపాకి మందును, ఐదుజతల ఆకుపచ్చటి దుస్తులను, కొన్ని రహస్య పత్రాలను భద్రత దళాలు స్వాధీనం చేసుకున్నాయి.

క్రిందటి వారం మొత్తం 18 మంది నాగ విద్రోహులను భద్రతా దళాలు అరెస్టు చేశాయి. వీరిలో ఇద్దరు గ్రామ పంచాయతీ అధ్యక్షులు.

భద్రతా దళాలు జూలై 31 వ తేదీన జాఖో, నాగాప్‌టుంగ్ ప్రాంతాలలో సోదాలు జరుపగా 81 తుపాకులు దొరికాయి.

మొకొక్‌చుంగ్‌కు 25 మైళ్ళ దూరంలో గల తామ్లూవద్ద ముగ్గురు నాగా విద్రోహులు పౌర అధికారులకు లొంగిపోయారు. మరొక ద్రోహి హ్సోంగ్‌కు 15 మైళ్ళ దూరంలో సైనిక అధికారులకు లొంగిపోయాడు.

పన్నులు రెట్టింపు చేసిన ప్రభువు చరిత్రలో లేదు

శాసన మండలినుంచి నిష్క్రమిస్తూ స్వతంత్రపార్టీ నాయకుని ప్రకటన

హైదరాబాదు, ఆగస్టు 5—

"ఏ ప్రభువూ, ఎంత నిరంకుశుడైనప్పటికీ, పన్నులను ఒకేసారి రెట్టింపు చేసిన సంఘటన ఏదీ చరిత్రలో లేదు. ఈ ప్రభుత్వం చేస్తున్నపని అపూర్వమైనది" అని అదనపు భూమి శిస్తు బిల్లును శాసన మండలిలో ప్రవేశపెట్టినప్పుడు, స్వతంత్ర పార్టీ నాయకుడు శ్రీ చీకటి పరశురామనాయుడు అన్నారు.

శ్రీ పరశురామ నాయుడు, మిగిలిన ముగ్గురు స్వతంత్రపార్టీ సభ్యులు ఈ బిల్లుకు నిరసనగా సభనుంచి నిష్క్రమించారు.

ఈ కొత్త పన్నులను భరించే శక్తి రైతులకు ఉన్నదో లేదో తెలుసుకోకుండగానే, ఇటువంటి శాసనం చేయటం విరుద్ధమని చెప్తూ, శ్రీ నాయుడు తమ పక్షం తరఫున నిరసన తెలియజేసి, సభనుంచి నిష్క్రమించారు.

ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక

దీపావళి కథల పోటీ

1200 రూపాయలు బహుమతులు

ప్రతి ఏడాదివలెనే శుభకృతు సంవత్సరంలో కూడా దీపావళి సందర్భంలో ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక కథల పోటీ నిర్వహిస్తున్నదని ప్రకటించడానికి ఆనందిస్తున్నాము.

1961 దీపావళి కథల పోటీకి రు 1,000 ల బహుమతులు ఇచ్చాము. రచయితలు అందజేస్తున్న సహాయ సహకారాలకు కృతజ్ఞతతో, రచయితలకు ఇతోధికమైన ప్రోత్సాహమివ్వడానికి 1962 దీపావళి కథల పోటీకి రు 1,200 ల బహుమతులు ఇవ్వాలని సంకల్పించాము.

తెలుగు రచయితలు ఈ అవకాశం వినియోగించుకొని, పాఠకులకు ఉత్తమమైన కథలను సమర్పించాలనే మా పూనిక విజయవంతంగా నెరవేరడానికి తోడ్పడాలని అర్థిస్తున్నాము.

మొదటి బహుమతి రు 500 లు: రెండవ బహుమతి రు 300 లు

మూడవ బహుమతి రు 200 లు

రెండు కన్సొలేషన్ బహుమతులు: చెరొక రు 100 లు

దీపావళి కథల పోటీలో పాల్గొనేవారు పాటించవలసిన నిబంధనలు:

1. రచన రచావు సైజులో 10-12 పేజీలకు మించరాదు.
2. సిరాతో కాగితానికి ఒక ప్రక్కనే వ్రాయాలి.
3. ఇతివృత్తం ఆంధ్రుల జీవితానికి సంబంధించినదై ఉండాలి.
4. సాంఘిక, చారిత్రిక ఇతివృత్తం ఏదైనా ఎన్నుకొనవచ్చు.
5. అనువాదాలు అంగీకరించబడవు. స్వీయరచనలు మాత్రమే పంపాలి.
6. బహుమతి పొందని కథలలో ప్రచురణార్హమైనవి ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రికలో ప్రచురించే హక్కు మాకు ఉన్నది.
7. బహుమతి పొందని రచనలలో ప్రచురణార్హం కాని వాటిని రచయితలకు త్రిప్పిపంపగలము.
8. పోటీకి రచన పంపేటప్పుడు కవరు మీద 'దీపావళి కథల పోటీకి' అని స్పష్టంగా వ్రాయాలి.

బహుమతి పొందిన కథలను ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక దీపావళి ప్రత్యేక సంచికలో ప్రచురించగలము

దీపావళి కథల పోటీకి రచనలు మాకు చేరవలసిన ఆఖరి తేది **1962 సెప్టెంబరు 25**

ఎడిటర్

సంగ్రహ ప్రకటనలు

కనబడుటలేదు

మందా రాంబాబుకు

నాయనా, నీవు ఇల్లు విడిచి వెళ్ళినది మొదలు మీ అమ్మ మంచం పట్టినది. నువ్వు ఎక్కడ వున్నా నీ వివరములు తెలియజెయ్యి. డబ్బు పంపుతాను. ఇట్లు మీ నాన్న,
మందా రంగారావు, లక్ష్మీవారపేట, ఏలూరు.

EDUCATIONAL

శ్రీ కాంతి ఆశ్రమము—తూ.గో. జిల్లా

20—35 సం.రముల వయస్సు కలిగి కనీసము 5 వ తరగతి వరకూ చదివిన స్త్రీలకు ఇ. ఎస్. ఎల్. సి. పరీక్షకు కావలసిన విద్య నేర్పుటకు రెండు సం.రముల కోర్సు ఆగస్టు నెలలో ప్రారంభింపబడును. భోజన వసతి సౌకర్యములు ఉచితము. దరఖాస్తులు 1. పేరు, 2. ఇంటి పేరు, 3. పుట్టినతేదీ, 4. తండ్రి లేక సంరక్షకుని పేరు, 5. తండ్రి లేక సంరక్షకుని సం.రపు ఆదాయము, 6. రికార్డు షీటు లేక ట్రాన్స్‌ఫర్ సర్టిఫికేటు. ఈ వివరములతో 15—8—62 లోపుగా పంపవలెను.

ఈ కోర్సు నిమిత్తము ఒక బి. ఇడి. మరియొక ఎస్. ఎస్. ఎల్. సి. ట్రెయిండ్ స్త్రీ టీచర్లు కావలెను. రిజిస్టర్డు నర్సు కూడ అర్హులే. వారు హాస్టలులోనే వుండవలెను. దరఖాస్తులు 15—8—62 లోపుగా పంపవలెను.

వి. యల్. యస్. మూర్తి,
శ్రీరామనగరం, కాకినాడ—3.

నోటిఫికేషన్

హైదరాబాదు ఆంధ్ర బోర్డులో 1956 ఆంధ్ర యాక్టు 26 సెక్షన్ 27(1)(సి) క్రింద తాత్కాలికంగా రిజిస్టరైన హోమియోపతిక్ మెడికల్ ప్రాక్టీషనర్లకు పరీక్షలు 1962 సెప్టెంబరు 3, 4 తేదీలు విజయవాడలోని శ్రీ వేంకటేశ్వర ఆయుర్వేదిక్ కాలేజీలో జరుగునని ఇందుమూలమున తెలియపరచడమైనది.

పరీక్షలకు రు. 20— రుసుముతో దరఖాస్తులు ఈ ఆఫీసులో లేటు ఫీ లేకుండ 26—8—62 వరకు తీసుకొనబడును. రు. 1 లేటు ఫీతో 31—8—62 వరకు తీసుకొనబడును. సప్లిమెంటరీ అభ్యర్థులు సబ్జెక్టుకు రు. 5— వంతున రుసుము చెల్లించవలెను.

పరీక్షలకు దరఖాస్తులు, యితర వివరములు క్వీన్సురోడ్ హైదరాబాద్—2, చార్‌మినార్, మోతిగల్లి, ఆయుర్వేద, హోమియోపతి బోర్డుల రిజిస్ట్రారు ఆఫీసునుండి పొందవచ్చును.

టి. శ్రీనివాసరావు, రిజిస్ట్రారు.

వేలం నోటీసు

విశాఖపట్టణం కో-ఆపరేటివ్ మోటార్ ట్రాన్స్‌పోర్టు సొసైటీ, విశాఖపట్టణం

పెట్రోలుతో నడిచే దిగువ లారీలు 1942—46 మోడల్, ఒక కారు బహిరంగ వేలంలో 26—8—62 ఉ. 9 గం. కు విశాఖపట్టణం బస్‌స్టాండు సమీపమున విశాఖపట్టణం కో-ఆపరేటివ్ మోటార్ ట్రాన్స్‌పోర్టు సొసైటీ ఆఫీసులో అమ్మబడును.

ఏ. పి. పి. నంబరు 951, 939, 945, 948, 938, 941, 937, 952, 936, 942, 949, కారు 47.

2. బండ్ల స్పెసిఫికేషనులు సొసైటీ సెక్రెటరీ నుండి తెలుసుకొనవచ్చును. బండ్లు వున్నవి వున్నట్లుగా, పర్మిట్లు లేకుండ అమ్మబడును.
3. పాట పెట్టదలచినవారు ఒక్కొక్క పాటకు ధరావతుసొమ్ము క్రింద ఈ ఆఫీసులో రు.250లు నగదుగా వేలం తేదీ ఉదయం 8 గం. లోపుగా డిపాజిట్టు చేయవలెను. గెలుపొందని పాటదారుల ధరావతు సొమ్ము వేలం ముగిసి ఖాయం చేయబడిన వెంటనే వాపసు చేయబడును.
4. వేలమునకు ఉద్దేశింపబడిన బండ్లను ఆఫీసు వేళలలో ఎప్పుడైనను సెక్రెటరీ అనుమతితో తనిఖీ చూచుకొనవచ్చును.
5. పబ్లిక్ క్యారియర్ పర్మిట్లు లేకుండా బండ్లు వేలం వేయబడును.
6. హెచ్చుపాట సామాన్యంగా సెక్రెటరీ ఇష్టానుసారం అంగీకరింపబడుతుంది. అయితే ఏట్టి కారణములు తెలుపకుండ వేలం కొంత భాగంగాని, మొత్తంగాని అంగీకరించడానికి, నిరాకరించడానికి, రద్దుచేయడానికి దిగువ సంతకముదారుకు హక్కు కలదు.
7. హెచ్చు పాటదారునిపేర పాట కొట్టి వేయబడిన వెంటనే పాట మొత్తంలో 25% చెల్లించవలెను. మిగతా పాటమొత్తం అమ్మకం తేదీనుండి 10 రోజులలోపల సొసైటీకి చెల్లించవలెను. పాట ఎవరిపేర కొట్టివేయబడినదో సదరు పాటదారు 10 రోజుల లోపల పాట మొత్తం చెల్లించకపోయినచో మొదటి పాట మొత్తంలో 15% సొసైటీకి భుక్తపరచుకొనబడి మిగతా సొమ్ము సదరు పాటదారుకు వాపసు చేయబడును.
8. పైన తెలిపిన ప్రకారం పది రోజుల లోపల పాట సొమ్ము చెల్లించిన తరువాత బండ్లు పాటదారుకు డెలివరీ చేయబడును.
9. బండ్లు ప్రస్తుతమున్న స్థితిలోనే పాటదారుకు డెలివరీ చేయబడును.
10. ఇతర వివరములు కావలసినచో దిగువ సంతకందారు ఆఫీసునుంచి తెలుసుకొనవచ్చును.

ఎం. రంగారావు, సెక్రెటరీ,
విశాఖపట్టణం, 24—7—62.

కావలెను

తూ. గో. జిల్లా శ్రీ శాంతి ఆశ్రమములో పని చేయుటకు ఒక రిజిస్టర్డు బి.ఇడి. టీచరు కావలెను.
వి. యల్. యస్. మూర్తి,
శ్రీరామనగరం, కాకినాడ.

అమ్మకము

సుమారు 500 చ. గజముల స్థలము మాచవరంలో తుమ్మసింబవద్ద అమ్మబడును.
శీతెపల్లి అన్నపూర్ణమ్మ, రామానగరం,
ఈశ్వర్‌మహల్ వెనుక, విజయవాడ—3.

శుభకృతునామ సంవత్సరం
శ్రావణ శుద్ధ సప్తమి
1962 ఆగస్టు 7, మంగళవారం
శుద్ధ సప్తమి: రా. 4—37 గం. వరకు
చిత్త: ఉ. 11—36 గం. వరకు
వర్జ్యం: 28—౨ ఘడియలకుపైగా

ఆంధ్రప్రభ

1962 ఆగస్టు 7, మంగళవారం

డాన్ పత్రిక ఆక్రోశం

భారతదేశాన్ని పరమ శత్రువుగా పరిగణించడం పాకిస్తానుకు పరిపాటి కాబట్టి, ఇండియాపట్ల ఆది యే ఒక్కింత సద్భావాన్ని ప్రకటించినా మన కానాడు పండుగగా తోచటం సహజం.

జాతి పిత గాంధీమహాత్ముని తరువాత ఆయన అడుగు జాడలలో నడువజాలిన వారందరిలో ఆచార్య వినోబా భావే అగ్రగణ్యుడు. గాంధీజీ వలెనే ఆచార్య వినోబా ఆధ్యాత్మిక శక్తిసంపన్నుడేగాక, సర్వభూతహితుడు. గాంధీజీకి వలెనే ఆచార్య వినోబాకు కూడా నత్యాహింసలు ఉచ్ఛ్వాస నిశ్వాసాలు.

స్వాతంత్ర్య సంపాదనానంతరం భారత జాతికే గాక యావత్ప్రపంచదృష్టి నాకర్షించిన ఏ ఉద్యమమైనా—పేర్కొనదలచిన పక్షంలో ఆచార్య వినోబా నిర్వహించిన భూదాన మహోద్యమాన్నే ఉదహరించవలసి ఉంటుంది. అంతేకాదు. ఈనాటి ఇండియాలో గాంధీ తత్వ ప్రచారం ఏమాత్రంగానైనా కొనసాగుతున్నదంటే అందుకు ముఖ్య కారకులుగా చెప్పుకోదగిన వారు ఆచార్య వినోబా, ఆయన అనుయాయులు మాత్రమే.

వినోబాభావే రాజకీయవాది కాదు. ప్రభుత్వంతో గాని, పార్టీలతో గాని ఆయనకు సంబంధం లేదు. వ్యక్తి మాత్రుడై అతడు తన శాంతి సందేశాన్ని సర్వోదయ భావాన్ని భారతదేశానికే కాక దిగంతాలకు గూడా అందజేస్తున్నాడు.

దేశ విభజనానంతరం హిందూ ముసల్మానుల మధ్య ప్రజ్వరిల్లిన విద్వేషానలానికి పరితపించి మహాత్మా గాంధీ తూర్పు పాకిస్తాన్‌లో పర్యటన చేయదానికి ఉద్యుక్తుడై నట్లే, ఇటీవల తిరిగి ఆ రాష్ట్రంలో తలెత్తిన అల్లరులవల్ల వినోబా భావే హృదయం తీవ్రమైన ఆవేదనకు లోనై, తూర్పు పాకిస్తాన్ పర్యటనకు ఆయనను ప్రేరేపించడంలో ఆశ్చర్యం లేదు.

ఏ వైఖరిలో ఉన్నదో యేమో, పాక్ ప్రభుత్వం మాత్రం తూర్పు పాకిస్తాన్‌లో వినోబా పర్యటనకు సమ్మతించింది. భారతీయుల పట్ల పాకిస్తాన్ అధికారులు సాధారణంగా అనుసరించే విధానాలను బట్టి చూచినట్లయితే, ఆచార్య వినోబా విషయంలో మాత్రం వారు ఉదారంగా వ్యవహరించారని అంగీకరించక తప్పదు. అందుచేతనే, భారత ప్రధాని నెహ్రూ సయితం గత మాసం 27 తేదీ కలకత్తాలో ఉపన్యసిస్తూ గాంధీ మహాత్ముని నిజశిష్యుడైన ఆచార్య వినోబా తూర్పు పాకిస్తాన్ పర్యటనకు సమ్మతించినందుకై పాకిస్తాన్ ప్రభుత్వం పట్ల కృతజ్ఞతను ప్రకటించారు.

కాని పశ్చిమ పాకిస్తాన్ నుంచి వెలువడే 'డాన్' పత్రికకు మాత్రం పాక్ ప్రభుత్వ చర్య రుచించడం లేదు. తూర్పు పాకిస్తాన్‌యాత్ర సంకల్పించడంలో శ్రీ వినోబా ఉద్దేశ్యమేమైనప్పటికీ, ఆయన రాష్ట్రంలో అడుగు పెట్టడం తోటే అపరిమితమైన ప్రచారం బయలుదేరగలదనీ, అల్పసంఖ్యాకులుగా ఉండే హిందువుల సమస్యకు అనవసరమైన ప్రాముఖ్యం రాక తప్పదనీ డాన్ పత్రిక ఆక్రోశాన్ని వెలిగ్రక్కుతున్నది.

ఒక్క భారతదేశపు పత్రికలే కాదు. 'లండన్ టైమ్సు' వంటి విదేశాల పత్రికలు సహా ('డాన్' పత్రిక అనుమానించే) దుష్ప్రచారానికి విపరీతంగా దోహదమివ్వగలవనీ, మైనారిటీ సంఘాల పట్ల పాక్ ప్రభుత్వ విధానాలను, దుర్విమర్శలకు గురి చేయగలవనీ అది వాపోతున్నది.

పై కారణాలనుబట్టి, వినోబాజీ పర్యటనకు అనుమతిస్తూ పాకిస్తాన్ ప్రభుత్వం లోగడ చేసిన నిర్ణయాన్ని మార్చుకొనవలసిందిగా 'డాన్' పత్రిక తన ప్రభుత్వానికి సలహా ఇచ్చింది.

'డాన్' పత్రిక సలహాను పాకిస్తాన్ పాలకులు పాటిస్తారో, పాటించరో చెప్పలేము గాని, ఆచార్య వినోబా పర్యటన విషయంలో 'డాన్' పత్రిక ఎందుకింత అసహనాన్ని ప్రదర్శిస్తున్నదో గ్రహించడం మాత్రం కష్టం కాదు. తూర్పుపాకిస్తాన్‌లో ఇటీవల జరిగిన అల్లరులలో పెక్కుచోట్ల హిందువులు అమానుషమైన దౌర్జన్యాలకు గురి కాబడ్డారు. పాకిస్తాన్ అధికారులు సైతం యీ అత్యాచారాలకు లోలోపల తోడ్పడ్డట్టు కూడా వార్తలు బయటికి పొక్కినవి.

రచ్చకు రాకుండా అణగద్రొక్కబడిన ఆ ఉదంతమంతా ఆచార్య వినోబా భావే పర్యటన వల్ల ఒక్కసారి బయటికి పొక్కవచ్చు. భారతదేశపు పత్రికలే గాక, విదేశీ పత్రికలు గూడ వాటికి విపుల ప్రచారమివ్వవచ్చును. తద్వారా, అశేష ప్రపంచానికి పాకిస్తాన్ గుట్టు బట్టబయలు కావచ్చు. డాన్ పత్రిక నావహించిన భయానికి ఇంతకంటే కారణమూహించలేము.

కటాంగా విమాన యానాలపై ఆంక్ష

కాంగో ప్రభుత్వం కోరికపై సమితి అధికారుల చర్య

ఎలిజబెత్‌విల్లీ, ఆగస్టు 6—

కటాంగాలో సమితి అధీనంలో ఉన్న విమానాశ్రయాల నుండి సమితి విమానాలు తప్ప ఇతర విమానాలు ఏవీ బైటికి పోవటంగాని, బైటనుండి రావటంగాని జరుగరాదని సమితి అధికారులు నేడు శాసించారు.

ఈ రీత్యా కటాంగా అధ్యక్షునిపై కాంగోతో విలీనం అయేందుకు వత్తిడి తెచ్చేందుకు సమితి ఇలా చేసిందని ఎలిజబెత్‌విలీ వర్గాలు భావిస్తున్నారు.

సమితి ఉద్యోగు లొకరు "కాంగో కేంద్ర ప్రభుత్వం కోరికపైననే సమితి అధికారులు ఈ శాసనం చేసినట్లు" వెల్లడించారు.

ఈ ఆంక్షవల్ల, ముఖ్యంగా బెల్జియం విమాన సంస్థ విమానాలు, వారానికి నాలుగుసార్లు బ్రస్సెల్స్‌నుండి ఉసుంబురా మీదుగా ఎలిజబెత్ విలీకి రాకపోకలు జరిపే ప్రయాణాలకు గట్టి ఆటంకం కల్గించింది.

నిన్న బ్రస్సెల్స్‌నుండి ఉసుంబురామీదుగా ఎలిజబెత్‌విలీ వస్తున్న బెల్జియం విమాన సంస్థ డి. సి. 7 విమానం 50 మంది ప్రయాణీకులతో ఎలిజబెత్‌విలీ సమీపంవరకూ వచ్చి ఇక్కడ దిగకుండా ఉసుంబురాకు తిరిగి వెళ్ళిపోయింది. ఈ విమానంలో ఉత్తరకటాంగా ఆల్‌బర్ట్ విలీలో ఐక్యరాజ్యసమితి ముఖ్యోద్యోగి శ్రీ గామిల్ హాలిచ్ కూడా ఉన్నారట. నిన్నటి విమానం ఎలిజబెత్‌విలీలో దిగేందుకు సమితి అధికారులు అనుమతి ఇచ్చినా కూడా దిగలేదు. దిగితే మళ్లీ వెళ్లనియ్యరని భయపడినట్లు తెలుస్తున్నది. దాదాపు 60 మంది ప్రయాణీకులు విమానాశ్రయంలో విమానంకోసం వేచి నిలిచారు.

మధ్యప్రదేశ్‌లో పన్నుల వ్యతిరేక ప్రదర్శనలు

మొత్తం 800 మంది అరెస్టు

భోపాల్, ఆగస్టు 6—పన్నుల వ్యతిరేక ప్రదర్శనల సందర్భంగా అరెస్టు ఆయిన సుమారు 800 మందిలో ముగ్గురు పార్లమెంటు సభ్యులు కూడా వున్నారు. వీరు—శ్రీ హోమీ ఎఫ్. దాజీ (స్వతంత్రుడు), శ్రీ రామచంద్ర బడేదే, శ్రీ హుకుంచంద్ (జనసంఘం)

శాసనసభ ప్రతిపక్ష నాయకుడు శ్రీ వీరేంద్ర కుమార సక్లేచా, భారత కమ్యూనిస్టు పార్టీ కేంద్ర కార్యవర్గ సభ్యుడు శ్రీ బాలకృష్ణ గుప్త కూడా ఈ ప్రదర్శనల సందర్భంగా అరెస్టైయారు. పిల్లలను చంకన వేసుకుని వచ్చిన 50 మందికి పైగా స్త్రీలను కూడా పోలీసులు అరెస్టు చేశారు.

రాజధాని విశేషాలు

మా హైదరాబాద్ విలేఖరి

బొలారం బోసిపోయింది

ఈ నెల 2వ తేదీన రాష్ట్రపతి రాధాకృష్ణన్ గారు హైదరాబాదు వికాంతుంచి వెళ్ళిపోయారు. బొలారంలో రాష్ట్రపతినిలయం బోసిపోయింది. ఆయనగారు నగరంలో, పుష్పన్నాళ్ళు బొలారం రోడ్ను మిలిటరీ సైకిళ్ళతో, లారీలతో, ఉద్యోగస్తుల కార్లతో అరిగిపోయింది. పీరందరూ కాక, ఆయన సందర్శనంకోసం వెళ్ళేవారి టాక్సీలు అంతులేకుండా నడిచినాయి ఆ రోడ్ను మీద.

రాష్ట్రపతి అనేకసార్లు హైదరాబాదు నగరంలోకి వచ్చి కొన్ని సంస్థలు సందర్శించారు. వారు వచ్చేముందు.. ఆ సమయంలో కొంచెం సేపు ట్రాఫిక్ ఆపివేయడం, పరివారంతోపాటు రాష్ట్రపతి కారు రావడం జరుగుతూ వుండేది. ఆయన కారుచుట్టూ అంగరక్షకులు మోటారు సైకిళ్ళమీదుగా వలయాకారంగా అమరి వరుగు తీస్తుంటే ఒక పరిమళ పుష్పాన్ని రంగురంగుల సీతాకోక చిలుకలు చుట్టు కున్నట్టుండేది.

రాష్ట్రపతి ఢిల్లీలో వారానికి రెండు రోజులు ప్రజలకు దర్శనమివ్వడానికి ఏర్పాటుచేశారు. ఆ అనుమతి రాజధానికి మాత్రమే పరిమితం చేయడం జరిగింది. హైదరాబాదు వాసులు "మాక్కూడా ధర్మదర్శనం ఉంటుందనుకున్నాం, అది దక్కలేదు" అని నైరాశ్యం చెందినమాట నిజమే.

అలాటి ఏర్పాటుకూడా ఉంటే వారానికి రెండు రోజులు బొలారంలో అంతులేని కోలాహలంగా వుండేది. అనేక గ్రామాలనుండి జనంవచ్చి రాష్ట్రపతిని దర్శించి, తన్మయులై వెళ్ళేవారు... ఒక సామాన్య పౌరుడు భారత సామ్రాట్టు వంటి రాష్ట్రపతికి రెండడుగులదూరంలో నిలిచి, రెండుచేతులు ముకుళించి, ముసిముసినవ్వులతో ఆయన అందించే ప్రత్యభివందనా న్నందుకోవడంలో ఎంత ఆనందం ఉంది. రాష్ట్రపతిని చూచి వచ్చిన ఒక పౌరుడు "నా జీవితంలో మరువరాని క్షణ మిది" అన్న వాక్యంతో ఎంతో సత్యం వుంది.

రాష్ట్రపతి పురప్రముఖుల్ని, శాసనసభ కౌన్సిలు సభ్యుల్ని, పత్రికా విలేఖరుల్ని టీపార్టీకి ఆహ్వానించారు. ఇది రాష్ట్రపతి నిలయప్రాంగణంలో వరుసగా రెండు రోజులు జరిగింది. ఆంధ్రప్రదేశ్ గవర్నర్ శ్రీ పవార్, మాజీ గవర్నర్లు రామకృష్ణారావు, తిరుమలరావుగార్లు, కౌన్సిలు అధ్యక్షులు శ్రీ మాడపాటి హనుమంతరావు, ఎసంబ్లీ స్పీకరు సుబ్బారెడ్డిగార్లు హాజరయ్యారు. ఆ సమయంలో నగరంలోవున్న కేంద్రమంత్రి గోపాలరెడ్డిగారు కూడా సభకు వచ్చారు.

పార్టీకి వచ్చినవారందరివద్దకూ వచ్చారు రాష్ట్రపతి. అందరి వందనాలూ స్వీకరిస్తూ తిరిగారు కొంతసేపు. పార్టీ అయిపోయిన తరువాత చాలామందికి యింటర్వ్యూలు యిచ్చారు. మాడవచ్చినవారిని తన ప్రక్కన కూర్చోబెట్టుకుని రెండు నిముషాలు మాట్లాడి పంపారు. అలాంటి అవకాశం కలిగినందుకు ఎంతో సంతోషించారు వారందరూ.

"రాష్ట్రపతి" అంటే అందని ఆకాశంలో వందమామ అనేభావం తొలగిపోయింది. ప్రజారాజ్యానికి ప్రబలనిదర్శనంగా కనిపించినారాయన. నగరంలో అనేకసంస్థలు దర్శించారు. ఉస్మానియా ఆస్పత్రిలోవున్న ఒకమిత్రుని చూడడానికి నవరివారంగా ఆయన వెళ్ళారంటే.. ఆయనలోగల సౌభ్రాతృత్వం, సౌమనస్యం అర్థమవుతాయి.

ప్రతిదినం విసుపులేకుండా వచ్చినవారికి ఇంటర్వ్యూలిస్తూ, కుశల ప్రశ్నలు వేస్తూ, ఎంతో కాలం గడిపారాయన. ఒకరోజున వారివద్ద వుండే ప్రచారశాఖోద్యోగిని కలుసుకొని, 'ఇవాళ ఎవరు వచ్చారు ఇంటర్‌వ్యూకి' అని అడిగితే 'పేర్లు చెప్పటం కష్టం. చాలామంది వచ్చారు' అన్నాడాయన. అధ్యక్షులు ప్రజాపతిగా ప్రత్యేకత వహించి, దూరంగా ఉండకుండా ప్రజాహితుల సన్నిహితులుగా వ్యవహరించారు.

ఇంతమంది వచ్చినా వారికి విసుగనిపించ లేదనడానికి ఒకటే తార్కాణం. విజిటర్లను గురించి ప్రతికా విలేఖరులతో మాట్లాడుతూ, "బొలారం దూరం అవడంవల్ల అంతగా విజిటర్లు వచ్చిపడలేదు" అని చమత్కారంగా అన్నారు. రాష్ట్రపతిలో గల సహనానికి, సన్నిహితత్వానికీ, ఇది ఆనవాలు.

ఒక కాంగ్రెసువాది విజయవాడనుంచి రాష్ట్రపతికి లేఖ వ్రాశాడు: "నేను వచ్చి తమర్ని దర్శించాలని ఎంతో ఆశగా ఉంది. నేను చిరకాలంగా కాంగ్రెసు వాదిని. ఇప్పటికీ ఆదే సేవలో మునిగివున్నాను. దర్శనానికి అనుమతి ఇస్తే తప్పకుండా హైదరాబాదు రాగలను" అని అందులో వుంది.

రాష్ట్రపతి దానికి జవాబిచ్చారట: "మీ జాబు అందింది. సంతోషం. మీరు వ్యయప్రయాసలకు లోనై ఇంతదూరం రావద్దు. నేను విజయవాడ వచ్చినప్పుడు తప్పకుండా మిమ్మల్ని ఆహ్వానిస్తాను." ఇలాంటి అప్యాయతా, అభిమానం రాష్ట్రపతికీ, ఆ పదవికీ వెలలేని అలంకారాలు.

ఎయిర్ కండిషన్డు సిటీ

రాష్ట్రపతి విలేఖరులతో ప్రసంగిస్తూ, హైదరాబాదు నగరంలో వున్నకాలాన్ని తామెంతో హాయిగా గడిపా మన్నారు. ఇది తెలుగు, మరాఠీ, కన్నడ, హిందీ భాషలకు శృంగాటకమనీ, జాతీయ నమైక్యతకు హైదరాబాదు ఆనవాలనీ చెప్పారు. ఆంధ్రప్రదేశ్‌లోని పత్రికలను రాష్ట్రపతి అభినందించారు. "ఎయిర్ కండిషన్డ్ సిటీ ఆఫ్ ఇండియా" అని పేరు సంపాదించిన హైదరాబాద్ నగర్ రాష్ట్రపతి ప్రశంసలను కూడా అందుకోగలిగింది.

రాధాకృష్ణ పండితులే కాదు, నగరాన్ని మెచ్చుకొంది. లేక్‌వ్యూ గెస్టు హవుసులో వున్న రాజేంద్రప్రసాద్‌జీని చూచివచ్చా మిటీవల. ఆయనగారి వాతావరణాని కెంతో సంతృప్తి చెందారు. వచ్చి నప్పటికీ, ఇప్పటికీ వారి ఆరోగ్యంలో చాలా తేడా వున్నదన్నారు. వారి శ్రీగిరం ఎంతో అనుకూలంగా వున్నదనడం ఎంతో సంతోషించదగిన విషయం.

మరి కొంతకాల మిక్కడే వుండి ఆరోగ్యాన్ని కుదుటపరచుకో తలుచుకున్నామన్నారు ప్రసాద్‌జీ. ప్రసాద్‌జీ వచ్చినవారందరికీ ఇంటర్‌వ్యూ లిస్తున్నారు. శాంతం, గంభీరతా, ఆయన ముఖ్యలక్షణాలు. ఏదో ప్రసక్తి వచ్చి "అధ్యక్షుడైన వ్యక్తి ఏ ప్రాంతానికి చెందడు— భారతదేశానికి చెందిన వ్యక్తి అవుతాడు" అన్నారు. ఒక్క అధ్యక్షుడే కాదు, ప్రతి దేశసేవకునికీ అలాటి దృష్టి ఉండాలి. దానికోసమే ప్రజలు ప్రభుత్వం కృషిచేస్తున్నాయి. సమైక్యతాభావం ప్రతి జీవిలో తొంగిచూచిననాడే జాతీయజీవనంలో నూతన చైతన్యం వెల్లివిరుస్తుంది. శాంతప్రవృత్తులు పూలపుప్పొళ్ళుగా వెదజల్లబడుతాయి. రాజకీయ విషయం వచ్చి చిత్తూరు పార్లమెంటు ఎన్నికల ప్రసక్తి తెచ్చారు. దాని ఫలితంకోసం ఎదురు చూడాలన్నారు. ఒక విలేఖరి ఇద్దరు అభ్యర్థులూ ఇదివరలో వోడిపోయినవారే అనగా ప్రసాద్ చిరునవ్వుతో "మంచిది" అన్నారు. ప్రసాద్ జీ ఆరోగ్యం బాగుపడుతున్న సంతోషం భారతదేశానికే ఒక శుభవార్త.

డిసెంబరు నెలాఖరులో హైదరాబాదు నగరంలో నాటకోత్సవాలు జరుపడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఆంధ్ర నాటక కళా పరిషత్తు వార్షికోత్సవాలు ఇక్కడ జరుపవలసిందిగా ఆంధ్రప్రదేశ్ నాట్యసంఘం ఆహ్వానించింది. పరిషత్తు అందుకు అంగీకరించింది. మూడునాలుగు రోజులీ ఉత్సవాలు జరుగుతాయి.

ఆ సమయంలోనే ఆల్ ఇండియా థియేటరు కన్‌వెన్షన్ కూడా ఇక్కడ జరిపేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. ప్రతిసంవత్సరం ఈ కన్‌వెన్షన్ ఢిల్లీలో జరిగేది. ప్రప్రథమంగా హైదరాబాద్‌నగర్ ఆహ్వానం పంపింది. వారు ఆహ్వానించారు. వారు అంగీకరించారు.

వీరు నాట్యకళోద్ధరణకు కావలసిన ప్రణాళికలు వగైరాలు చర్చించటంకోసం ప్రతి సంవత్సరం సమావేశమౌతూ వుంటారు. నాటక కళాపరిషత్తు సమావేశం సమయంలో అఖిలభారత స్థాయికి చెందిన కొందరు కళోపాసకులు కూడా రావడం ఎంతో గర్వించదగిన విషయం.

ఈ సందర్భంలో ఆంధ్రప్రదేశ్ గ్రామ ఫెస్టివల్ కూడా జరుపడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఇదివరలో రెండుసార్లు వీటిని జరిపారు. ఈ పండుగకు యితర ప్రాంతాల నుండి నాటక సంఘాలను ఆహ్వానించటం ఆచారం. మొదటిసారి ఢిల్లీ థియేటర్సువారు ఆహ్వానింపబడ్డారు. రెండవసారి తమిళనాడును ఆహ్వానించారు. ఈసారి బెంగాలును ఆహ్వానించాలని ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తున్నది.

మొత్తం పదిరోజులు నగరంలో నాటకోత్సవాలు అతి వైభవంగా జరుపడానికి సన్నాహాలు జరుగుతున్నాయి. హైదరాబాదు రాజకీయ కేంద్రంగానేకాక, సాంస్కృతిక కేంద్రంగా కూడా రాణించే ఆవకాశాలు చాలా వున్నాయి. సాహిత్యవేత్తలు, కళాకారులు, తగిన దోహదం కల్పిస్తే అలాంటి ఉన్నత శిఖరా లందుకోవడం ఎంతో సులభం.

—రావూరు.

కటక్, ఆగస్టు 6—ఉత్కళ శాసనసభలో కాంగ్రెసుపక్ష ప్రధాన సచేతక్ శ్రీ మదన్ మోహన్ పట్నాయక్ ఈ ఉదయం ఇక్కడ వైద్య కళాశాల ఆసుపత్రిలో మరణించారు. అంత్యక్రియలకు ముఖ్యమంత్రి, ఇతరమంత్రులు, ప్రదేశ కాంగ్రెసు అధ్యక్షుడు, ప్రదేశ కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి, ప్రజాసోషలిస్టు పార్టీ నాయకుడు పెక్కుమంది ప్రజలు హాజరయ్యారు.

శ్రీ నెహ్రూ అసంతృప్తి

(1 వ పేజీ తరువాయి)

తిరస్కరించబడిన విదేశాంగశాఖ ఉపమంత్రి శ్రీ దినేశ్‌సింగ్ తెలిపారు.

వాయిదా తీర్మానం తిరస్కరణ

లడక్‌తో సరిహద్దు సమస్యపై వివరంగా చర్చకు సభ్యులకు అవకాశం ఇస్తూ శ్రీ పి. కె. దేవ్ (ఇభ్యుతులు) ప్రవేశపెట్టిన వాయిదా తీర్మానాన్ని సభాపతి తిరస్కరించారు.

శ్రీ ఎస్. ఎం. ద్వివేది (ప్రజాసోషలిస్టు): శ్రీ నెహ్రూ జవాబు ఇచ్చేలోగా లడక్‌పై చర్చ జరగడం అవసరం.

శ్రీ నెహ్రూ: విదేశాంగ వ్యవహారాలపై చర్చ జరిగేటప్పుడు లడక్‌లో పరిస్థితిని గురించి కూడా చర్చించవచ్చు. కానీ నేను విదేశ ప్రభుత్వాలకు లేఖలు వ్రాసే ముందుగా అందులో విశేషాలను ముందుగానే సభకు తెలియజేయాలంటే అంగీకరించను.

సభాపతి: సభా కార్యకలాపాల సలహా సంఘంలో ఈ విషయమై చర్చించి తేదీ నిర్ణయం చేస్తాము.

శ్రీ నెహ్రూ: భారత భూభాగంలోకి చైనా అతిక్రమణలు ఇంకా కొనసాగకుండా నివారించ దానికి మనం తీసుకొనే చర్యలను పార్లమెంటు గత సమావేశంలో వివరించాను. ఈ చర్యలను ఇంకా కొనసాగిస్తాము.

చైనా ఆటలిపుడు సాగడంలేదు

"సరిహద్దుల రక్షణకై పెక్కు సైనిక స్థావరాలను కూడా నెలకొల్పుకొన్నాము. చైనా వారు ఇక తమ దుశ్చర్యలను కొనసాగించడం కష్టమే అవుతుంది. చైనా ఆరోపణలు ఇప్పుడు దాదాపు దూషణల రూపం ధరించడాన్నిబట్టే వారి ఆటలు సాగడం లేదని అర్థమౌతోంది.

"ఇటీవల చైనా సైన్యాలు మన సైనిక స్థావరాలకు మరీ దాపుకువచ్చి బెదిరించడానికి ప్రయత్నించాయి. ఈ విషమ పరిస్థితిలో కూడా మన సైన్యాలు ఓర్పుతోనూ, గణనీయమైన ధైర్యంతోనూ, గుండె నిబ్బరంతోనూ వ్యవహరించారు. దానితో చైనా సైన్యాలు కొంత వెనకడుగువేశాయి.

ఇద్దరు భారత సైనికులకు గాయాలు

"చిప్ చాప్ లోయలో ఒక భారతీయ సైనికుడు గస్తీ తిరుగుతుండగా చైనా సైనికులు ఒక్కుమ్మడిగా తుపాకులు, మరతుపాకులతో కాల్పులు జరిపారు. ఆత్మరక్షణ కోసం భారతీయ సైనికులు తిరుగు కాల్పులు జరపవలసి వచ్చినది. ఇద్దరు భారత సైనికులకు గాయాలు తగిలాయి.

"పాన్‌గాంగ్ ప్రాంతంలో మరొకసారి ఇటువంటి సంఘటనే జరుగగా భారత సైనికులు ఓర్పు వహించి తిరుగు కాల్పులు అసలు జరపలేదు.

"కానీ చైనా సైనికులనే భారత సైనికులు చుట్టు ముట్టించారని చైనా దుష్ప్రచారం సాగిస్తూ తమ తప్పును కప్పిపెట్టుకొనడానికి ప్రయత్నిస్తున్నది. చైనా ఆరోపణలు నిరాధారమని భారత ప్రభుత్వం పంపిన జవాబులను సభకు సమర్పించాము.

గోవా డయ్యూడామన్ సభ్యుల ప్రమాణ స్వీకరణ

లోక్ సభ వర్షాకాల సమావేశ ప్రారంభం

ఢిల్లీ, ఆగస్టు 6—

నేడు లోక్‌సభ వర్షాకాల సమావేశారంభంలో, గోవా డయ్యూ డామన్‌ల నూతన ప్రతినిధులుగా లోక్‌సభకు నియమితులైన డా. ఆంటోనియో కోలాకో, డా. పి. డి. గైటోండీల ప్రమాణ స్వీకరణోత్సవాలు జరుగుతుంటే సభ్యులు యావన్మందీ మహదానందంతో వారిని అభినందించారు.

ప్రధాని నెహ్రూ పుదుచ్చేరి పరిస్థితిని నేడు లోక్‌సభలో వివరిస్తూ, మాజీ ఫ్రెంచి పరిపాలిత ప్రాంతాల ప్రజలు ఇతరత్రా నిర్ణయించుకొనేవరకూ పుదుచ్చేరిని ఒక ప్రత్యేక ప్రాంతంగా గణిస్తామని తెలియజేశారు.

అనగా ఆ ప్రాంతానికి కేంద్ర పాలిత ప్రాంత ప్రతిపత్తి లో, లేక ప్రజలకు పూర్తి స్వయంపాలన అధికారంగల మరొకరకమైన మరేదో ఒక అంతిరంగిక విధానంలో సర్దుబాటు జరుపు కొంటువెనా జరుగుతుందని ప్రధాని నెహ్రూ వివరించారు.

పుదుచ్చేరిని మద్రాసు రాష్ట్రంలోనూ, మాహేను కేరళ రాష్ట్రంలోనూ, బెంగాలు రాష్ట్రంలో, చంద్రనగరును విలీనం చేయుటున్నారా చేయనున్నారా అని శ్రీ పి. కె. దేవ్ అడిగిన ప్రశ్నకు నెహ్రూ పై సమాధానం ఇస్తూ, పుదుచ్చేరిని ప్రత్యేక ప్రాంతంగా గణిస్తామని పూర్వమే స్పష్టంగా చెప్పి ఉన్నామనీ, ఆ మాటమీదే ఇప్పటికీ నిలుస్తున్నామనీ అన్నారు.

పుదుచ్చేరికి వేరే ప్రత్యేక శాసనసభ ఏర్పాటు చేస్తారా అని శ్రీమతి రేణుచక్రవర్తి అడిగిన ప్రశ్నకు ఈ విషయం కేంద్రం ఆలోచిస్తున్న దనీ, ఇంతవరకూ ఈయరాదన్న నిర్ణయం ఏదీ జరుగలేదనీ శ్రీ నెహ్రూ జవాబు చెప్పారు.

"పుదుచ్చేరి ప్రజలకు ప్రస్తుతం ఉన్న హక్కులను వేటిని రద్దుచేసే ప్రమేయం ఏమీ లేదు. భారత ప్రభుత్వం పుదుచ్చేరి ప్రజలకు పూర్వమైనంత ఎక్కువగానే స్వపరిపాలనాధికారం ఇవ్వదలచింది" అని శ్రీ హీరేన్ ముఖర్జీ ప్రశ్నకు ప్రధాని నెహ్రూ సమాధానం చెప్పారు.

"పూర్వపు ఫ్రెంచి పాలనలో పింఛను పుచ్చు కొన్న ఉద్యోగుల పింఛను హక్కులు మొదలైనవి దొరకనిస్తారా" అని శ్రీ ఉమానాథ్ అడిగారు. "ఆ విషయం ఇంతకు పూర్వమే ఆలోచనలో ఉన్నది. పూర్తిగా ముందు ముందు ఆలోచించగలం" అని ప్రధాని నెహ్రూ జవాబిచ్చారు.

ఆస్ట్రియాలో దౌత్యోద్యోగి మృతి సందర్భం

ఆస్ట్రియాలో భారత దౌత్యోద్యోగిగా వ్యవహరిస్తూ గత డిసెంబరులో ఆకస్మాత్తుగా మరణించిన కే. కే. మిత్ర చనిపోయిన పరిస్థితుల విషయంలో దర్యాప్తు గావించి నిజం తేల్చి చెప్పవలసిందిగా ఆస్ట్రియన్ అధికారులను భారత ప్రభుత్వం కోరినట్లు ప్రధాని నెహ్రూ నేడు లోక్‌సభలో వెల్లడించారు.

ఇంతవరకు బయల్పడిన విశేషాలనుబట్టి శ్రీ మిత్ర ఆత్మహత్య చేసుకొన్నారనే భావించవలసి వస్తున్నదనీ, అయినా భారత ప్రభుత్వం దర్యాప్తు చేయించవలసిందిగా ఆస్ట్రియన్ ప్రభుత్వాన్ని కోరిందనీ ప్రధాని నెహ్రూ ప్రశ్నలకు సమాధానంగా చెప్పారు.

అంతకుముందు విదేశ వ్యవహారాల ఉపమంత్రి శ్రీ దినేష్‌సింగ్, శ్రీ హెచ్. వి. కామత్ ప్రశ్నకు సమాధానమిస్తూ వియన్నాలో భారత దౌత్యాలయంలో ప్రథమ కార్యదర్శిగా పనిచేస్తూఉండిన శ్రీ మిత్ర మరణం విషయంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారనీ దర్యాప్తు ఫలితాలు ఇంకా ప్రకటితం కాలేదనీ తెల్పారు.

శ్రీ కామత్:—పోలీసులు ఆస్ట్రియన్ సి. ఐ. డి. శాఖ, వైద్య పరిశోధక శాఖల సహాయం కూడా తీసుకొని దర్యాప్తు సాగిస్తున్నారా? ఇది హత్య తప్ప ఆత్మహత్య కాదని ఆస్ట్రియా సి. ఐ. డి. స్పెషల్ పరిశోధక శాఖలు నిర్ణయించాయన్నమాట నిజమేనా?

సభాపతి శ్రీ హుకుంసింగ్ కలుగజేసుకొని దర్యాప్తు ఇంకా జరుగుతుండగా 'హత్య' అని నిర్ధారణగా చెప్పటం ఎలా కుదురుతుంది అని ప్రశ్నించారు.

శ్రీ నెహ్రూ కామత్‌కు సమాధానమిస్తూ దర్యాప్తు చేస్తున్న పోలీసువారు, నిపుణులతో తప్పక సంప్రదిస్తారని చెప్పారు.

శ్రీ కామత్:—శ్రీ మిత్రా చనిపోయేముందు కొద్దికాలం క్రితమే, కొన్ని సమాచారాలు సేకరించి భారత ప్రభుత్వానికి అందించారనే వాటిలో బంగారు దొంగవ్యాపారం ముఠాతో సంబంధం కల వాళ్ల ప్రఖ్యాతిగల పురుషుల పేర్లు కూడా నివేదికలో తెలిపారని చెప్పే విషయాల్లో నిజమెంత ఉన్నది. ప్రధాని నెహ్రూ తనకా విషయమే తెలియదని అన్నారు. ఇంతవరకూ ఇది ఆత్మహత్య అనే తమ భావిస్తున్నట్లు తెలిపారు.

"బంగారం దొంగ రవాణా వ్యాపారం కథకు చాలా ప్రచారంవచ్చి ఉన్నందున, ప్రభుత్వం ఇప్పుడీవిషయంలో దర్యాప్తు కేవలం ఆస్ట్రియన్ అధికారులకే వదలివేస్తుందా, భారత సిబ్బందిని కూడా వినియోగిస్తుందా" అని శ్రీమతి రేణు అడిగినమీదట, భారత ప్రభుత్వం కూడా ఏదైనా దర్యాప్తు చేయించవలసిన అవసరం ఉంటే తప్పక చేయిస్తుంది. ప్రస్తుతం చేయిస్తున్నట్లే ఉన్నది కూడా.

శ్రీ హేంబరువా:—శ్రీ మిత్ర, బంగారం దొంగరవాణా విషయం దర్యాప్తు స్వయంగా చేస్తున్నారన్న విషయం ఇక్కడ దానితో సంబంధం కలవారికి తెలిసికైనా, పెత్తలు ఎవరైనా వెల్లడి చేశారా?

ప్రధాని నెహ్రూ:—ఆ ప్రశ్నకు జవాబు నేను చెప్పలేను.

శ్రీ ప్రభాత్‌కార్:—లోక్‌సభ క్రితం సమావేశంలో ఆర్థిక మంత్రి, "ఇది ఆత్మహత్య" అని నిస్సంకోచంగా సభలో వెల్లడించారు. ఇప్పుడు దర్యాప్తు ఇంకా జరుగుతున్నదంటున్నారు. మిత్రా మరణానికి, బంగారం దొంగ వ్యాపారం ముఠాను బైటపెట్టటానికీ సంబంధం ఉన్నదంటున్నారు. అసలు పరిస్థితి నిజానిజాలు తెలుపకోరుతున్నాను.

ప్రధాని నెహ్రూ: "భారత ప్రభుత్వానికి ముందు శ్రీ మిత్రా ఆత్మహత్య చేసుకొన్నారని ఆ ప్రభుత్వం తెలిపారు. దానిపై ఈ విషయంలో ఇంకా దర్యాప్తు సాగించవలసిందిగా భారత ప్రభుత్వం వారిని కోరింది. ఆర్థికమంత్రి చెప్పినమాట సరియైనదే. ఇప్పటికీ పరిస్థితులలో తెలిసినదంతవరకు మాత్రమే అయినా ఆస్ట్రియన్ అధికారులను పరిశోధన కొనసాగించవలసిందనీ, ఇంతవరకూ గమనించని కొత్త అంశాలు తెలిస్తే తెలుపవలసిందనీ కోరాము" అని నెహ్రూ జవాబు చెప్పారు.

మౌలానా రహమాన్‌కు శ్రీ నెహ్రూ జోహార్లు

ఢిల్లీలో సంతాప సభ

ఢిల్లీ, ఆగస్టు 6—స్వర్గీయ మౌలానా హిఫ్‌జుర్ రహమాన్ గొప్ప సాహసంగల నాయకుడనీ, వారు ఏ సలహా చెప్పినా దానికి ఎంతో విలువ వుండేదనీ ప్రధాని నెహ్రూ నిన్న ఇక్కడ అన్నారు.

శ్రీ హిఫ్‌జుర్ రహమాన్ స్మృతికి సంతాపం తెలియజేయడానికై జమాయత్ ఉలేమా—ఇ— హింద్ ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రసంగిస్తూ శ్రీ నెహ్రూ పై విధంగా అన్నారు.

శ్రీ రహమాన్ క్రిందటి గురువారం నాడు మరణించారు.

శ్రీ రహమాన్ వివిధ క్లిష్ట సమస్యలకు పరిష్కారమార్గాలను సూచించడమే కాక, పరిష్కారానికి సహాయ పడేవారు కూడాననీ, అటువంటి వ్యక్తి మరణించడం ఎంతైనా విచారకరమనీ శ్రీ నెహ్రూ అన్నారు.

గడిచిన 40 సంవత్సరాలుగా తాము శ్రీ రహమాన్‌ను ఎరుగుదుమనీ, ఉత్తర ప్రదేశ్ కాంగ్రెసులో సభ్యులుగా తాము ఇద్దరూ కలిసి పని చేశామనీ, స్వాతంత్ర్యోద్యమంలో చేయి చేయి కలిపి పని చేశామనీ వారు తెలియజేశారు. శ్రీ రహమాన్ స్మృతి వ్యక్తిగతంగా తనకు మాత్రమేకాక, దేశమంతటికీ కూడా తీరని నష్టమనీ వారు అన్నారు. ప్రజలందరూ మౌలానా రహమాన్ వంటి గొప్ప వ్యక్తుల జీవితాల నుంచి ఎన్నో పాఠాలను నేర్చుకోవలసి వుందనీ, వారు చూపిన మార్గాలలో ఏయు వించాలనీ శ్రీ నెహ్రూ సలహా ఇచ్చారు.

ఢిల్లీ మేయర్ శ్రీ నూరుద్దీన్ అహమ్మద్ సభకు అధ్యక్షత వహించారు.

వివిధకవితాకావ్యాలు

కవి, ప్రవక్త శ్రీ గడియారం వేంకట శేషశాస్త్రి

'కవి: కాలస్య కారణం' అను సూక్తికి వ్యక్తిత్వమే మహాకవి శ్రీ గడియారం వేంకటశేషశాస్త్రి. గడియారం కాలనిర్ణయుని. అది వారి నంటిపెట్టుకుని వుండడం వింతలలో వింత.

కవిత్రయాన్నీ పోతన మహాకవినీ ఒక వ్యక్తిగా చూడగలిగిన భాగ్యం శ్రీ శాస్త్రిగారివలన తెలుగు వారికి కలిగింది. కవిత్రయం వారి ధారా శిల్పపాక కవిత్వాలు, పోతనార్యుని పారమార్థిక పరాయణ కవనం, హాలికజీవనం శ్రీ శాస్త్రిగారిలో సమావిష్టమైనాయి.

శ్రీ శేషశాస్త్రి కడపజిల్లా జమ్మలమడుగు తాలూకా నెమల్లదిన్నెలో 3—4—1897 లో జన్మించారు. ప్రస్తుత నివాసం ప్రొద్దుటూరు. చిరుతప్రాయంలో శ్రీ రూపావతారం శేషశాస్త్రిగారికడ కావ్యనాటకాలంకారతర్క వ్యాకరణాలు, శ్రీ ఇడ్దర్మసం వాసుదేవ అవధానులవద్ద యజుస్సంహిత, ఉపనిషత్, స్మార్త, జాతక, వాస్తు శాస్త్రాలు కూలంకషంగా అభ్యసించారు. పదునారేండ్ల ప్రాయముననే శ్రీ దుర్భాక రాజశేఖర శతావధానిలో కలిసి జంటకవులై అవధాన పంచానషులు, కవిసింహాలు అయినారు. 1920 నుంచి పదేండ్లపాటు హాలికవృత్తిలో జీవించారు. 1930 లో ప్రొద్దుటూరు కన్యకాపరమేశ్వరీ సంస్కృత పాఠశాలలో అధ్యాపకులుగా ఉన్నారు. 1932 లో మునిసిపల్ హైస్కూలులో తెలుగు పండితులుగా చేరారు. అయితే 1943 వరకు తెలుగు దేశము ఈ మహాకవి నెరుగదు.

కాని 53 ఏండ్ల ప్రాయమున 'శివభారతము' వంటి మహాగ్రంథముతో వారు ఒకనాడు ఆంధ్ర ప్రజాపండిత మండలిముందు నిరాడంబరులై నిలచినారు. ఆంధ్ర సారస్వత ప్రపంచమున కది యొక దీపావళి అయినది. ఆశుభ్యోతు లెల్లెడ ప్రవాళించినవి. నన్నయ తిక్కనలనాటి మహాకవి మరొకరు ఉదయించిరని విపశ్చిన్మండలి పొంగిపోయినది. 'దిగ్దేశాద్యక్షిత యావదాంధ్ర వసుధాధిష్ఠానవత్ పద్య వాగీశానంద మరంద తుందిల మహోన్నాద్భీనయా వాణి' అని శ్రీ శాస్త్రిగారి కవితను శ్రీ వేటూరి శివరామశాస్త్రివంటివారు అభివర్ణించారు. 'ఇంత మహాకవిని నేనింతవరకు చూడలేకపోయినందుకు నాలో నేనే నా అజ్ఞత ఎంతటిది అని ఆశ్చర్యచకితుడనైనాను' అని శ్రీ వేటూరి ప్రభాకరశాస్త్రి వంటివారు నిర్విణ్ణులైనారు. 'అరకప్పు కాఫీతో ఆకలి తీర్చుకొను రోజులలో మహాకవు లెవరుండరంటేనే' అని శ్రీ రాళ్లపల్లి అనంతకృష్ణ శర్మ ముక్కున వేలిడుకున్నారు. 'చదివితి మీ శివగీతము పాదుగున మొగమిడిన లేగపోలిక' అన్నారు శ్రీ రాయప్రోలువారు. 'నన్నయ తిక్కనలు తక్క సాటిరానిమేటి' అని శ్రీ విశ్వనాథ సత్యనారాయణ కీర్తించారు.

స్వాతంత్ర్య సాధన పరాయణమైన ఉద్యమమే కవితగా 'శివభారత' రచనగా వెలువడింది. ప్రత్యక్ష రాజకీయంలో తాత్కాలిక ప్రభావానికి బదులు స్వాప్య జీవితాశయం చెరగిపోకుండా



శాశ్వతప్రభావం కల మహాకావ్యం శ్రీ శాస్త్రిగారు రచించారు. ఆ రచన ద్వారా తెలుగుదేశానికే కాక భారతదేశానికే వారొసర్చిన సేవ శాశ్వతమైనది.

'ఈ గ్రంథ రచన వరకు నది యొక కవితా తపస్సు. మూడు పర్వముల ప్రాయముతో ఆర్ష్య — అజ్ఞాత వాసముల సంస్కారముతో బక్కమయిన భారతగాథ అది. సోమయాజి కవిత్వముగ ఉత్తర గోగ్రహణములో విధిగా నీ శివభారత రచన యారంభమైనది. 'ఇంతియు ధర్మదేవతావరప్రసాదము. అప్పటి నా యితర కృతులు లోకమెచ్చడో జరుపవచ్చును. నా కవిత్వమునుపేర నిప్పటికి శివభారతము చాలును' అని శ్రీ శేషశాస్త్రి గ్రంథాదిని పేర్కొన్నారు.

తెలుగు సాహితీ రంగ రాజకీయములకు పొత్తు, మదెల్లి సంపర్కములు రానీక ప్రొద్దుటూరు కాపురమై యున్న ఈ మహాకవిని 1959 డిసెంబరు 21 వ తేదీని రాష్ట్ర శాసన పరిషత్తు సభ్యులుగా ప్రభుత్వము సముచితంగా నియమించినది. మొన్న జూన్ 30 వ తేదీకి సభ్యత్వపు గడువు దాటిపోయినది. తిరిగి మరొకసారి శ్రీ శాస్త్రిగారు నియుక్తులగుట ముదావహము. శాసన మండలి సభ్యులుగా శ్రీ శాస్త్రిగారు పరిషత్తులో పలుమారులు ప్రసంగించి తమ పరిశోధనా పాండితీచేత, విషయగుణగ్రహణశక్తిచేత సాటివారిలో ఉత్తమశ్లోకులు కూడా అయినారు. అవినీతినిరోధం, మద్యపాననిషేధం శాసనాలవల్ల సాధ్యంకావని, వేదంకూడా 'న సురాం పిబేత్' అని శాసించిందని, ఆ శాసనం అలనాడు తలదాల్చినట్లు నేడు ప్రజ అంగీకరించరని, దీనికి నైతిక స్థాయి పెంచవలసిన అగత్యం కలదని శ్రీ శాస్త్రిగారు ఇటీవల శాసనపరిషత్తులో ప్రకటించారు. దీనికి ప్రజలే బాధ్యత వహించాలని ఆయనవాదం.

ప్రాచీన అర్వాచీన జీవన విధానాలు, రాజకీయ సాంఘిక శాస్త్ర విజ్ఞానం క్షుణ్ణంగా తెలిసిన శ్రీ శేషశాస్త్రివంటి కోవిదుల సహాయ సహకారాలతో నేటి ప్రభుత్వం ఎంతయినా సంస్కరణ ప్రవణం కావలసి ఉన్నది. 'భావసంస్కారం నేడు ప్రధానం. సంఘసంస్కరణ కాదు. అయినా అది భావవిషయుకమైతే వ్యవస్థా సంస్కరణమే అవుతుంది' అంటారు.

ఈనాటి తెలుగు కవిత వైరితలు మేస్తున్నదని వాపోయే పెద్దలమాటపై శ్రీ శాస్త్రిగారి అభిప్రాయ మిది—'కాలాంతరమై కవిత రాజిల్లవలెనంటె, అది పద్ధతి నియమం అనుసరించక తప్పదు. విశృంఖలం కారాదు. కావ్యం తాత్కాలిక ప్రయోజనకారి కాదు. జీవనది వంటిది. వర్షఋతువులలో వరదలో బురదలై పారే జీవనది ఇతర ఋతువులలో కల్మషాలు లేక ప్రసన్నమై ప్రవహిస్తుంది. అలాగే కవిత కూడా కాలికదైశిక కల్మషాలతో నిండవచ్చును. కాని నిత్యమలినం కాదు. దానిని మనం విసర్జింపలేము.'

'బూటకమాడి రంగులను పూయుచు, తీయుచు, రాజకీయపు న్నాటకరంగ మెక్కుటలు నాకు రుచింపవు, తొల్తనుండి బావాటముగా మురారిపదాబ్జ మరందములను తేటినై పాటలు పాడుకొందు చౌరజారుడు పుణ్యనదిద్వయంబులన్' అనే నిస్సంగతబుద్ధి రాజకీయాల పట్ల వారు కనపరచినా జాతీయభావోత్తేజకంగా—

'చెదరిపోయిన ఆంగిముల్ కుదురు పరచి
పడలువారిన తంతువుల్ పెక్కుదీర్చి
అనుగతశ్రుతి భూమమోహనముగాగ
హాయి పలికింప లెమ్ము జాతీయవీణ.'

అని ప్రబోధించడం వారిలో ఉండనే ఉంది.

శివాజీచరిత్రను రచించిన ఈ మహాకవి నేడు 'శ్రీకృష్ణదేవరాయ చరిత్రము' అనే ప్రౌఢ కావ్యం రచిస్తున్నారు. ఆ రచనకు వలసిన చారిత్రికాధారాలు వారికి సప్రమాణంగా అందించే బాధ్యత నేటి ప్రభుత్వంపై ఎంతయినా ఉంది. భారతజాతీయ సంస్కృతి సాంప్రదాయాలు, కుటుంబ వ్యవస్థ, ప్రజాస్వామ్య పద్ధతి దీపించేటట్లు నూతన దృక్పథంలో 'రామాయణ' మహాకావ్యం రచిస్తున్నారు.

కవిగా, ప్రవక్తగా, శాసన మండలి సభ్యుడుగా మహాకవి శ్రీ గడియారం వేంకటశేషశాస్త్రి జీవితం తెలుగునాటి కేనాటికేకాక, ఏనాటికీ విజయ వైజయంతిక.

పోలీసు స్టేషన్లు అధికమైనా అక్రమ చర్యలు తగ్గనేలేదు

తిరుపతి పట్టణ కాంగ్రెసు విచారం

(ఆంధ్రప్రభ ప్రతినిధి) తిరుపతి, ఆగస్టు 6—

క్షేత్ర రాజమైన ఈ పట్టణంలో పోలీసు స్టేషన్ల సంఖ్య పెరిగినప్పటికీ, అక్రమాల సంఖ్య మాత్రం తగ్గక పెరుగుతూనే ఉన్నదనీ, ప్రజలకు భద్రత తక్కువవుతున్నదనీ, అధికారులు తగు అనక్తి చూపటం అవసరమనీ పట్టణ కాంగ్రెసు సంఘం శ్రీ మునిరెడ్డి అధ్యక్షతన సమావేశమై తీర్మానించింది.

ఈ క్రింది విధంగా తీర్మానం చేశారు:

"తిరుపతిలో పోలీసు స్టేషన్ల సంఖ్య పెరిగినది. ప్రజలలో భయం మాత్రం తగ్గలేదు. దొంగతనాలు, దొంగ సారాయి దుకాణాలు, రవుడీల చర్యలు. మోసగాళ్ళు, జూదరులు అధికంగా అయినారు. పట్టణ కాంగ్రెసు అధ్యక్షుడు ఈ విషయమై అధికారులకు తెలియజేయవలసినదిగా కోరుతున్నాము.

మద్రాసు రాష్ట్రంలో బిచ్చగాళ్ళపై చర్య తీసుకుంటున్నందువలన అక్కడి బిచ్చగాళ్ళు, ముఖ్యంగా కుష్ఠురోగులు తిరుపతి చేరుకుంటున్నారు. దేవాలయం ముందరను, కోనేరు చుట్టూను, హోటళ్ళ ముందును నిలబడి అసహ్యం కలుగజేస్తున్నారు. అందువల్ల తిరుపతిలో బిచ్చగాళ్ళను నిషేధించటానికి చర్య తీసుకోవలసినదిగా ప్రభుత్వాన్ని కోరడమైనది.

శీషీచలయ్య వీధిలో దేవస్థానం సత్రం ఎదుట, దేవస్థానంవారు రోడ్డుకు అడ్డంగా బస్సులను నిలిపి రాకపోకలకు అడ్డం కలుగజేస్తున్నందున, దీనిని నివారించవలసినదిగా ప్రభుత్వాధికారులను కోరడమైనది.

బస్సు స్టాండులో అనవసరంగా వానులు, బస్సులు నిలబడి యాత్రికులకు ఇబ్బంది కలుగజేస్తున్నవి. అందువల్ల బస్సు లన్నిటికీ ప్రత్యేకమైన షెడ్డుండాలి. బయలుదేరటానికి అరగంట మునుపు స్టాండుకు వస్తే సౌకర్యంగా ఉంటుంది. ఈ విషయంలో తగు చర్య తీసుకోవలసినదిగా అధికారులను కోరడమైనది. పై తీర్మానంలో ప్రసక్తికి వచ్చిన అంశాల విషయమై వాకబు చేయగా ఈ వివరాలు తెలుస్తున్నాయి:

ప్రజా సహకారం లేనందువలన కొన్ని అక్రమాలపై చర్య తీసుకోవడం కష్టంగా ఉన్నది. సాక్షులు రావడం లేదు. పోలీసుల చుట్టూ ఎవ్వరు తిరగగలరు? సాక్షులు సరిగ్గా లేకుంటే కోర్టులో కేసులను తోసివేస్తున్నారు. దొంగతనం జరిగినది అని పోలీసులకు చెప్తే ఇక చెప్పుకున్నవాడు, ఆ పోలీసుల చుట్టూ తిరుగుతూ ఉండవలసినదే. దీనికి భయపడి దొంగతనాలైనా సహిస్తారు. పోలీసులకు ఫిర్యాదు చెయ్యరు. దొంగ సారాయి దుకాణాలున్న వీధులలో ప్రజలు ధైర్యంగా పోలీసులకు సహాయపడితే, పోలీసులు చర్య తీసుకోగలరు. ప్రజలు ఏమంటారంటే, "మేము పోలీసులకు సహాయంగా ఉన్నామంటే, మాపైన రవుడీలు దౌర్జన్యం చేస్తారు. పోలీసులు కాపాడుతారంటే, ఒక్క రోజు, రెండు రోజులు సహాయంగా ఉంటారేగాని, ప్రతిరోజూ పోలీసులు మాకు కాపలా ఉంటారా?" అంటారు. ప్రజా సహకారం లేనిదే కేవలం అధికారులే ఈ చట్ట విరుద్ధ చర్యలు అరికట్టలేరు.

ఈ విషయంలో అధికారులు అనధికారులు కలిసి ఒక సమావేశం జరిపి ప్రజా సహకారాన్ని పొందే మార్గాన్ని రూపొందించుకోవాలి.

ఒక నెలకు మునుపు ఎవ్వరో రవుడీ, తిరుపతి మునిసిపల్ ఆఫీసువద్ద పట్టపగలే బస్సును నిలిపి కండక్టరునో డ్రైవరునో కొట్టాడట. అందరూ చూస్తూనే వున్నారట. కానీ పోలీసులువెళ్ళి సాక్ష్యం చెప్పండని ప్రయాణీకుల నడిగితే, "నేను సరిగ్గా చూడలేదండీ—నాకు ఎందుకులెండి" అన్నారట. కానీ తిరిగి ప్రతివారూ, "ఏం పోలీసులండీ! ఇంత అక్రమం జరుగుతుంటే దిక్కే లేదే!" అంటారు.

తిరుపతిలో యాత్రికుల సంఖ్య పెరుగుతున్నది. యాత్రికులు రాత్రి పగలు తిరుగుతుంటారు. ఎవరు యాత్రికుడు, ఎవరు దొంగ అని తెలుసుకోవడం కష్టంగా ఉన్నది. రాత్రివేళల్లో కూడా రైళ్ళు వస్తూ ఉంటాయి. పోతూ ఉంటాయి. ఇతర చోట్లలో అయితే కొత్తవారిని సందేహించి చర్య తీసుకోవడం సులభం. కానీ తిరుపతిలో శ్రమ.

అధికారులు, అనధికారులు సమావేశమై, వీధి వీధికీ ఒక స్వచ్ఛంద సేవాదళాన్ని ఏర్పాటు చేసి పోలీసులతో సహకరించి పని చేస్తేనే తిరుపతిలో చట్టవిరోధ చర్యలు అణచగలమని తెలిసినవారి మాట.

ఆకాశవాణి హిందీ సరళంగా ఉండాలి

ఢిల్లీ, ఆగస్టు 6—

ఆకాశవాణి ఉపయోగించే భాష సాధ్యమైనంత సరళంగా ఉండాలని ప్రధాని నెహ్రూ చేసిన సూచనను పార్లమెంటు కాంగ్రెసు పక్షం నిన్న ఆమోదించింది.

ఈ విషయమై అభిప్రాయం తెలుసుకునేందుకు సమాచార, ఆకాశవాణి శాఖల మంత్రి డాక్టర్ బి. గోపాలరెడ్డి ఒక సంఘాన్ని నియమించవచ్చునని శ్రీ నెహ్రూ సూచించారు.

హిందీ భాషను సాధ్యమైనంతవరకు సరళం చేయవలసిందేగాని, హిందీభాషలోని వివిధ స్వరూపాలను మార్చరాదనీ శ్రీ నెహ్రూ చెప్పినట్లు సమావేశానంతరం పార్టీ ప్రతినిధి ఒకరు తెలియజేశారు.

ఆకాశవాణి ఉపయోగించే హిందీ ఆ భాష వైశిష్ట్యానికి విరుద్ధంగా వుంటున్నదన్న విమర్శలపై తాను ప్రత్యేకంగా ఒక అభిప్రాయం చెప్పజాలననీ, తాను రేడియోలో భాషా కార్యక్రమాలను అంతగా వినడంలేదనీ శ్రీ నెహ్రూ చెప్పినట్లు వారు తెలియజేశారు.

పార్లమెంటులో ప్రశ్నలకు హిందీలో సమాధానాలు ఇస్తున్నప్పుడు ఆ భాష తనకు సరిగా అర్థంకావడం లేదనీ, భాష ఇంకా సరళంగా వుండాలని శ్రీ నెహ్రూ అన్నారు. అయితే హిందీ సారస్వతంలో ఉపయోగించే భాష వేరే విధంగా వుండవచ్చునని కూడా వారు అన్నట్టు తెలిసింది.

ఈ విషయమై అందరూ కలిసి కూర్చుని చర్చించి, ఒక పరిష్కారాన్ని కనుగొనాలని శ్రీ నెహ్రూ సూచించారు. శ్రీ గోపాలరెడ్డి శాంతినికేతనంలో విద్యాభ్యాసం చేసిన వ్యక్తి అనీ. వారికి ఇంగ్లీషు, తెలుగు భాషలేకాక, హిందీ, బెంగాలీ భాషలు కూడా వచ్చుననీ శ్రీ నెహ్రూ ఈ సందర్భంలో అన్నారు.

చర్చలో ఆచార్య ఆర్. డి. దినకర్ ప్రసంగిస్తూ, ఆకాశవాణి హిందీ భాషాస్వరూపాన్నే [illegible] దనీ, హిందీని సరళం చేయుడానికి రేడియో వారు అనుసరిస్తున్న విధానాన్ని పెక్కు వార్తాపత్రికలు కూడా తీవ్రంగా విమర్శిస్తున్నాయనీ అన్నారు.

తూర్పు పాకిస్తాన్‌లో భావే పాదయాత్ర

కూడదని పత్రికల దుష్ప్రచారం

కరాచీ, ఆగస్టు 4—అస్సాంనుంచి తూర్పు పాకిస్తాన్ మీదుగా పశ్చిమబెంగాల్‌కు పాదయాత్ర జరుపడానికి ఆచార్య వినోబాభావేకు అనుమతి యివ్వాలన్న నిర్ణయాన్ని పాకిస్తాన్ ప్రభుత్వం మరోసారి పరిశీలించడం అవసరమని పాకిస్తాన్‌లోని ప్రముఖ దినపత్రిక 'డాన్' నిన్న వ్రాసింది.

గాంధీజీకి నిజమైన శిష్యుడైన ఆచార్య భావే పాదయాత్రకు అనుమతించినందుకు ప్రధాని శ్రీ నెహ్రూ జూలై 29వ తేదీన కలకత్తాలో ప్రసంగిస్తూ పాకిస్తాన్ ప్రభుత్వానికి కృతజ్ఞత తెలియజేశారు. ఆచార్య భావే పాదయాత్ర ఉభయదేశాలమధ్య సంబంధాలకు చక్కపరచడానికి తోడ్పడగలదని శ్రీ నెహ్రూ ఆశాభావం వ్యక్తం చేశారు.

పాకిస్తాన్ ప్రభుత్వ నిర్ణయంపై వ్యాఖ్యానిస్తూ 'డాన్' పత్రిక ఇలా వ్రాసింది: "పాకిస్తాన్ భూభాగంలో పాదయాత్ర పేరిట భావే వేసే వేషాలన్నింటికీ అనుమతి ఇవ్వడంలో పాకిస్తాన్ ప్రభుత్వం చాలా పొరపాటు చేసింది. భారతదేశంలో భావే ఘనకార్యాలే చేయవచ్చును గాక. కానీ వారు పాకిస్తాన్‌లో అడుగుపెడితే మాత్రం పెద్ద ప్రచారాన్ని లేవదీస్తారు. హిందూ అల్పసంఖ్యాకవర్గం సమస్యను తిరిగి దోడుతాడు."

మధ్యప్రదేశ్‌లో కొత్త బొగ్గుగనులు

రు. 270 లక్షల, యంత్రాలకు రష్యాతో ఒడంబడిక

రాంచి, ఆగస్టు 5—మధ్యప్రదేశ్ రాష్ట్రంలో చింకీ, సూరాకచార్ అనే ప్రాంతంలో భూగర్భంలోని రెండు బొగ్గు గనులకు కావలసిన యంత్రాల సరఫరాకై, జాతీయ బొగ్గు అభివృద్ధి సంస్థ ఒక సోవియట్ కర్మాగారంతో ఒడంబడికలు రెండు కుదుర్చుకొన్నట్లు అభివృద్ధి సంస్థ నిన్న ప్రకటించింది.

కోర్బా బొగ్గు గనుల మండలంలో ఉన్న ఈ రెండు ప్రాంతాలలోని భూగర్భపు గనుల నుండి మొత్తం 170 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి సాధించగలమనీ, 1965 ఏప్రిల్ నాటికి ఉత్పత్తి ఈ లక్ష్యానికి అందుకొని పూర్తిగా సాగగలదనీ ప్రకటనలో తెలిపారు.

సోవియట్ సంస్థతో ప్రస్తుతం చేసికొన్న ఒడంబడికననుసరించి, రెండు సంవత్సరాల పాటు సోవియట్ నిపుణుల జట్టు ఈ దేశంలో ఉండి ఇక్కడివారికి ఈ యంత్రాలు అమర్చటం లోనూ, నిర్వహణలోనూ శిక్షణ ఇస్తారు. గనుల నిర్వహణపై సోవియట్ నిపుణులు తయారు చేసియిచ్చిన ప్రణాళికను జాతీయ బొగ్గు అభివృద్ధి సంస్థ ఇదివరకే ఆమోదించింది.

1957 నవంబరులో భారత ప్రభుత్వం సోవియట్ రష్యాతో చేసుకొన్న 50 కోట్ల రూబుళ్ళ ఋణపు ఒడంబడికకు అనుబంధంగానే ఇప్పు డీ ఒడంబడికలు ఏర్పాటు చేశారు.

విమాన పరిచారిక అపహరణ కేసు

ఆరవ నేరస్తుని లొంగుబాటు

ఢిల్లీ, ఆగస్టు 6—విమాన పరిచారిక అపహరణ కేసుతో సంబంధంగల రాజేందర్ నిన్న ఢిల్లీ మేజిస్ట్రేట్ కోర్టులో లొంగిపోయాడు. ఇతనికోసం పోలీసులు వారం రోజులుగా వెతుకుతున్నారు. అతనిని కోర్టు ఆఫీసులో వుంచవలసిందిగా మేజిస్ట్రేటు ఉత్తర్వు చేశారు.

ఈ కేసుతో సంబంధంగల మరొక ఐదుగురు వ్యక్తులు ఇంతకుముందే అరెస్టు అయ్యారు.

స్వయం సమృద్ధి చాలదు—ఎగుమతులు చేయాలి

తృతీయ ప్రణాళిక లక్ష్యంపై శ్రీ మొరార్జీదేశాయ్ వివరణ

ఢిల్లీ, ఆగస్టు 6—

వ్యవసాయ, పారిశ్రామిక ఉత్పత్తులలో స్వయంసమృద్ధిని సాధించడం మాత్రమే కాక, ఇతర దేశాలకు ఎగుమతి చేయగల స్తోమతును కూడా సాధించడం తృతీయ ప్రణాళికా లక్ష్యమని ఆర్థికమంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్ నిన్న ఇక్కడ తెలియజేశారు.

ఢిల్లీ ప్రదేశ్ కాంగ్రెసు సంఘం కార్యకర్తల సమావేశంలో ప్రసంగిస్తూ వారు పై విషయం తెలియజేశారు.

ఉక్కు, భారీయంత్రాలలో స్వయం సమృద్ధి పదేళ్లలో సాధ్యం

రాబోవు 10 సంవత్సరాలలో దేశం ఉక్కు, అల్యూమినియం, భారీ యంత్రాల ఉత్పత్తిలో స్వయంసమృద్ధిని సాధించగలదని వారు చెప్పారు. ప్రత్తి, జనుము, చెరకు మొదలయిన ముడి పదార్థాలను భారతదేశం ఎంత ఎక్కువగా ఉత్పత్తి చేయగలిగితే అంత ఎక్కువగా విదేశ మారక ద్రవ్యం ఆర్జించవచ్చుననీ, ఆ విధంగా దేశ ఆర్థిక వ్యవస్థ పటిష్ఠం కాగలదనీ శ్రీ దేశాయ్ చెప్పారు.

ఇతర విషయాలలో అభిప్రాయభేదాలు ఎన్ని వున్నప్పటికీ కూడా అనేక దేశాలు భారతదేశానికి ఆర్థిక సహాయం చేస్తున్నాయనీ, దీనివల్లనూ, ఇతర విధాల చేసిన కృషివల్లనూ మనకు డబ్బు ఇబ్బంది 8 కోట్ల డాలర్ల మేరకు తగ్గిందనీ వారు చెప్పారు. ఇంకా అవసరమయ్యే డబ్బు కూడా లభిస్తుందని ఆశిస్తున్నారనీ, ఒకవేళ అది సాధ్యం కాకపోతే దేశంలోనే ఏదోవిధంగా డబ్బు పుట్టించవలసి వుంటుందనీ, ఏమయినాసరే తృతీయ ప్రణాళిక మాత్రం ఆగిపోవడానికి వీల్లేదనీ శ్రీ దేశాయ్ చెప్పారు.

ఈ సందర్భంలో వారు ఇంకా ఇలా ప్రసంగించారు:

"ఈ పరిస్థితిలో కాంగ్రెసుకు చాలా పెద్ద బాధ్యత వుంది—ముఖ్యంగా దేశ పునర్నిర్మాణంలో కాంగ్రెసు గురుతర బాధ్యతను నిర్వహించవలసి వుంది. కాంగ్రెసువారిలో ప్రతి ఒక్కరూ కూడా క్రమశిక్షణతో వున్నప్పుడే బాధ్యత నిర్వహించడం సాధ్యమవుతుంది. క్రమశిక్షణ మీద శ్రద్ధ, గౌరవం లేనివారు పార్టీలోనుంచి తొలగిపోవడం మంచిది. తమలో తమకు ఏటువంటి అభిప్రాయభేదాలు వున్నా, పరస్పరం సంస్థలోనే చర్చించుకోవాలి గానీ, బహిరంగంగా వాటిని వాదించుకోరాదు. కాంగ్రెసువారందరూ సమైక్యంగా వుండాలి. పార్టీ ఆదేశాలకూ, కార్యక్రమాలకూ బద్ధులై వుండాలి—అవి వారికి నచ్చినాసరే, నచ్చకపోయినాసరే. తమ తప్పులను ఒప్పుకోవాలి. ముందు ముందు సరిగా నడుచుకోవడం నేర్చుకోవాలి.

"కొన్ని లోపా లున్నప్పటికీ కాంగ్రెసుకు దేశంలో ఒక ప్రత్యేక స్థానం వున్నది. దేశాన్ని బాగు చేయుడానికి ఏ సంస్థ కూడా కాంగ్రెసు కంటె గొప్ప కృషి చేయలేదు. కాంగ్రెసు ప్రభుత్వపు విదేశాంగ విధానం, సహకార విధానం మొదలయినవి ప్రజాదరణను చూరగొనలేకపోయాయని ప్రతిపక్షాలు విమర్శించవచ్చును గాక. కాని ప్రజలలో అత్యధిక సంఖ్యాకులు ఈ విధానాలను బలపరుస్తున్నారు.

"కాంగ్రెసు ప్రభుత్వానికి, కాంగ్రెసు సంస్థకు మధ్య సమన్వయం చాలా అవసరం. ఈ సమన్వయం లేకపోవడంవల్ల పార్టీ బలహీనపడటమేకాక, దేశానికి కూడా చాలా హాని కలుగుతుంది. అవి రెండూ ఒకదానిపై మరొకటి ఆధారపడి ఉన్నాయి.

"పట్టుదల, తీవ్రమైన కృషి వుంటే జాతీయ సమైక్యతా లక్ష్యాన్ని మనం సాధించగలం. సోషలిస్టు సమాజాన్ని నెలకొల్పగలం. కాంగ్రెసువారిలో ప్రతి ఒక్కరూ ఇందుకు కృషి చేయాలి.

మహాస్త్ర ప్రయోగం

(1 వ పేజీ తరువాయి)

పరిశోధనాగారా లన్నిటినీ హెచ్చరిస్తూ, రష్యన్ అణ్వస్త్ర పాటవ ప్రయోగాల ఫలితంగా మృత్యుధూళి ఎక్కడైనా రాలుతున్నదేమో వెంటనే పరిశీలించవలసిందని ఉత్తర్వు లిచ్చారు.

నార్వే పౌర రక్షణ శాఖ ఉద్యోగులు, మృత్యుధూళి పడుతుందనగానే ప్రజలకు హెచ్చరిక యిచ్చే విధానాన్ని నిన్నటి నుంచి అమలులో పెట్టారు. రష్యన్ ప్రయోగాలకు నూరు మైళ్ళదూరంలో ఉత్తర నార్వే ప్రాంతాలలో అణుధూళి పరిశోధక యంత్రాల కేంద్రాలను స్థాపిస్తున్నారు.

పాశ్చాత్య సైనిక నిపుణులు అనుకొన్న దేనట

పాశ్చాత్యదేశాల సైనిక నిపుణులు, రష్యా మహాస్త్రం ఒకటి నిన్న ప్రేల్చినదన్న పాశ్చాత్య వర్గ వార్తలవల్ల విభ్రమం చెందలేదు. రష్యా సైన్యాలు ఉత్తర ధృవ ప్రాంతాలలో జరుపుతున్న సైనిక విన్యాసాలు కూడా వారు వూహించనవేనట.

జూలై 24 న సోవియట్ ప్రభుత్వం రష్యన్, తదితర దేశాల నౌకలను విమానాలనూ, "ఆగస్టు 5 నుండి అక్టోబరు పదవ తేదీవరకు ఉత్తర ధృవ ప్రాంతంలో సంచరించవద్దని" హెచ్చరించి ఉన్నందువలన, ఇది జరుగగలదని పాశ్చాత్య వర్గాలు లెక్కవేసుకొన్నదేనట.

ఈ సైనిక విన్యాసాలలో ప్రత్యక్ష యుద్ధ రంగంలో వాడే మహాస్త్రాలన్నింటినీ కూడా ఈ ప్రయోగంలో రష్యా పరీక్షించి చూడ గలదని కూడా వీరు అంచనా వేస్తున్నారు.

టోకియోలో సమావేశ విభ్రమం

అటంబాంబు హైడ్రొజన్ బాంబులకు నిరసనగా టోకియోలో జరుగుతున్న ప్రపంచ మహాసభ అష్టమవార్షికోత్సవానికి వచ్చిన సభ్యులను రష్యా తిరిగి నిన్న ఈ మహాస్త్రప్రయోగం చేయటం దద్దరిల్ల చేసింది.

"మానవ సంక్షేమం దృష్ట్యా అణ్వస్త్ర ప్రయోగాలు ఏ దేశమూ చేయకుండా మనం ఆపించివేయాలి. రష్యా అమెరికాలు రెండూ కూడా తమ అణ్వస్త్ర ప్రయోగాలను వెంటనే ఆపవలసిందిగా కోరుతున్నాము" అని మహాసభ అధ్యక్షుడు శ్రీ కరోరాయా సూయీ అన్నారు.

అమెరికా అధికారుల విషాదం

వాషింగ్టన్, అమెరికన్ ప్రభుత్వ వర్గాలు, సోవియట్ యూనియన్ తిరిగి అణ్వస్త్ర పరీక్షలు ప్రారంభించటం, "తీవ్ర విషాద సంఘటన" అని విచారం వెలిబుచ్చుతూ అణ్వస్త్ర ప్రయోగ నిషేధపుటొడంబడికకై రష్యా తమతో పోటీగా కృషి చేయగలదని ఆశిస్తున్నామని అన్నారు. ఇర్వురం సమాధాన పడడానికి కొత్త అవకాశాలు ఉన్నవని అమెరికా అనుకొంటున్నప్పుడే రష్యా తిరిగి రెండవ విడత అణ్వస్త్ర ప్రయోగాలు ప్రారంభించింది. అంతర్జాతీయంగా పరిశీలన విధానం ఏర్పరచుకొనేందుకు జనీవాలో 18 రాజ్యాల నిరాయుధీకరణ సమావేశ సభ్యులతోనూ ఇతరులతోనూ చర్చలు సాగించి ఒడంబడిక కుదుర్చుకోవాలని అమెరికా నూతన ప్రయత్నాలు చేస్తున్నది" అని అమెరికన్ ఉద్యోగులన్నారు.

రష్యన్ సైనికశాఖ హెచ్చరిక

నిన్న సోవియట్ ధృవ మండలంలో విస్తృత ప్రాంతాలను సోవియట్ సైన్యాలు వశం చేసుకొంటూ సోవియట్ నౌకలు, విమానాలు, ఇతర రాజ్యాల విమానాలు నౌకలు గూడా ఆర్కిటిక్ ప్రాంతంలో చేరింట్లు కారా సముద్రాలు, నోవాజెమ్లా ప్రాంతాలలో ఎక్కడా తిరుగరాదని హెచ్చరిస్తూ ఇక 11 వారాల పాటు సోవియట్ సైన్యాలు ఇచట వివిధ ఆధునికాస్త్రాలను పరీక్ష చేస్తూ సైనిక విన్యాసాలు జరుపగలవని మాత్రమే ప్రకటించాయి తప్ప నిన్నటి అణ్వస్త్ర పరీక్ష జరిపినట్టు రూఢిగా తెలుపలేదు.

బొంబాయిలో యంత్రాల సూచన

సోవియట్ రష్యా నిన్న ప్రేల్చిన అణ్వస్త్ర విషయం, ప్రయోగం జరిగినట్టు నిన్న సాయంత్రం 3—13 గంటలకు బొంబాయి కొలాబాలోని భూకంపమాన యంత్రాలు అతి క్షీణంగా సూచించాయట. (ప్రేలుడు జరిగినదని చెప్పిన కాలానికి అరగంట తర్వాత యంత్రాలలో ఈ సూచన కనబడిందట)

తిరిగి రాత్రి 8 గం. 8 నిముషాలకు కూడా ప్రేలుడువల్ల బయలుదేరిన రెండవ తరంగపు కంపనం కూడా కొలాబా యంత్రాలు సూచించాయి. అయితే గత సంవత్సరం అక్టోబరు 20, అక్టోబరు 30, తేదీల సూచనల కన్నా ఇవి స్వల్పంగా సూచితమవటంవలన గాలిలో చాల ఎత్తున ఈ ప్రయోగం జరిగి ఉండవచ్చునని లేబరేటరీ అధికారులు చెప్తున్నారు.

గురజాడ శతజయంతి

సెప్టెంబర్ నుంచీ ఒక్క సంవత్సరం

తిరుపతి, ఆగస్టు 6—విద్యాశాఖా డైరక్టర్ అన్ని విద్యా సంస్థలకూ సెప్టెంబర్ నెలనుంచీ ఒక్క సంవత్సరం గురుజాడ అప్పారావు శత జయంత్యుత్సవాలు జరుపవలసినదిగానూ, అందుకు విద్యార్థుల సారస్వత సంఘాల నిధినుంచి ఖర్చు పెట్టవచ్చుననీ తెలియజేసినారు.

విద్యాశాఖాధికారి ఈ క్రింది సూచనలు చేసినారు: 'కన్యాశుల్కం'నుంచి వివిధ పాత్రలను నటించటం, వాటి విశేషాలను వివరించటం.

'కొండుభట్టీయం'ను ప్రదర్శించడం వ్యాసరచన పోటీలు ఏర్పాటు చెయ్యడం. వక్తృత్వం పోటీలు ఏర్పాటు చేయడం. దేశభక్తి గీతాలను పాడడం. (మ. వి.)

రాష్ట్ర విద్యుత్పథకాలకు సాంకేతిక మంజూరులేదు - విదేశీద్రవ్యంలేదు

రాష్ట్రప్రభుత్వ వివరణ పత్రంలో కేంద్రప్రభుత్వం చేసి పెట్టని పనుల ప్రకటన

(ఆంధ్రప్రభ ప్రతినిధి) హైదరాబాదు, ఆగస్టు 6—

తృతీయ ప్రణాళికలోని విద్యుత్పథకాలకు అవసరమైన సాంకేతిక ఆమోదాలు గానీ, విదేశీ ధన వసతిగానీ కేంద్రం నుంచి ఇంతవరకూ లభించలేదనీ, ఎన్నిసార్లు విజ్ఞాపనలు చేసినా ఫలితం కానరావటం లేదనీ, ఆంధ్రప్రదేశ్ పార్లమెంటు సభ్యులకు ఒక వివరణ పత్రాన్ని రాష్ట్ర ప్రభుత్వం అందజేసింది. పరిశ్రమలకుగానీ, వ్యవసాయానికి గానీ విద్యుచ్ఛక్తి సరిపోనందువలన, చాలా క్లిష్ట పరిస్థితి ఏర్పడుతున్నదనీ కేంద్ర ఆమోదంలేనిదే అనేక కార్యక్రమాల అమలు అసాధ్యమనీ గూడా వివరణలో చెప్పారు.

వివరణపత్రంలో ఇంకా ఇట్లా ఉన్నది:—

ఎగువసీలేరు విద్యుదుత్పత్తి పథకానికి వివిధ దశలలో ఒరిస్సా ప్రభుత్వం ప్రదర్శిస్తున్న అభ్యంతరాలవలన, నిర్మాణానికి అవరోధాలు కలుగుతున్నాయి. పైగా వివాదాంశాలపైన, కేంద్ర ప్రభుత్వం అభిప్రాయమూ చెప్పకపోవటంవలన, మరింత ఆలస్యమవుతున్నది.

పదకొండు లక్షల రూపాయల మేరకు విదేశీ ద్రవ్యం లభించవలసి ఉన్నది. అవసరమైన ట్రాన్స్‌ఫార్మర్లకోసం ఇంతవరకూ లైసెన్సులను కేంద్రం మంజూరు చేయలేదు. లైసెన్సులకోసం ఏప్రిల్ 1962 లో దరఖాస్తు పెట్టుకున్నాము.

మొదటి వాయిదా చెల్లింపు జరిగిన నాటి నుంచీ సరఫరా ప్రారంభమవుతుంది—కాని భారత ప్రభుత్వ అనుమతి ఇంతవరకూ లభించనందున, ఇంతవరకూ చెల్లింపులు సాధ్యంకాలేదు.

కొత్తగూడెంలో 60 మిలియన్ వాట్ల జెనరేటర్లను నెలకొల్పాలని సంకల్పం. దీనికోసం ప్రపంచ బ్యాంకునుంచి అప్పు కావాలని అర్థించాము. ప్రపంచ బ్యాంకువారు ఒకటిన్నర సంవత్సరాలుగా ఈ విషయమై పరిశీలనలు మంతనాలు జరుపుతున్నారు. వారి ప్రతినిధులు అనేక పర్యాయాలు వచ్చి చూశారు—వారికి కావలసిన వివరాలన్నింటినీ లభ్యం చేశాము. ఇటీవల జూన్‌లో కూడా బ్యాంకు ప్రతినిధి శ్రీ పీటర్ జాకబ్ వచ్చి వెళ్లారు. కాని ఇంతవరకూ ఆ అప్పుసంగతి తేలనేలేదు. సమాచారమేదీ రాలేదు.

తుంగభద్ర—నెల్లూరు విద్యుత్పథకానికై స్విచ్‌గేర్లు కావాలని, 'డెలే' అనే ఫ్రెంచి సంస్థకు బేరం ఇచ్చాము. ఫ్రెంచివారి ఫ్రాంకులలోనే ఈ బేరం పరిష్కారం చేయాలని అర్థించాము. కానీ ఫ్రెంచివారు తమ పద్ధతుల ప్రకారమే బేరం పరిష్కారం చేస్తామన్నారు. దీనివలన ధరలు పెరుగుతాయి. దీనికి కూడా ప్రభుత్వం ఒప్పుకున్నది. అయితే ఈ విషయంలో భారత—ఫ్రెంచి ప్రభుత్వాలకు ఒప్పందం కుదరలేదు. ఇందువల్ల వారు స్విచ్‌గేర్ల తయారీని ప్రారంభించనేలేదు. అయితే వీటి దిగుమతికై లైసెన్సు మాత్రం లభించింది.

సింహాచలం సబ్‌స్టేషన్‌లో మెటిరింగు, క్యారియర్ పరికరాలు కావాలనీ, దీనికోసం విదేశీ ద్రవ్యం అవసరమనీ, దరఖాస్తు పెట్టుకున్నాము. దీనికోసం స్విట్జర్లాండ్‌తో మంతనాలు సాగుతున్నాయి. ఇవి ఫలోన్ముఖం కావాలి.

శ్రీశైలం ప్రాజెక్టుకు అభ్యంతరాలు

శ్రీశైలం ప్రాజెక్టుకు సంబంధించిన ప్రాథమిక చర్యలను 1959—60 లోనే ప్రారంభించటం జరిగింది. కానీ 1951 నాటి నదీ జలాల ఒప్పందాన్ని పునఃపరిశీలన చేస్తున్నారు. కాబట్టి, ఈ ప్రాథమిక కార్యకలాపాలను సాగించవద్దని భారత ప్రభుత్వం వ్రాసింది. నాగార్జునసాగరం విద్యుత్పథకాన్ని, శ్రీశైలం విద్యుత్పథకంలో భాగంగా రూపొందించాము. కానీ వీటిని విడివిడిగా తయారుచేసి పంపవలసినదిగా, కేంద్రం కోరింది. 1961 జూలైలో విడివిడిగా నివేదికలు పంపటం జరిగింది. అప్పటినుంచీ ఇది ఉత్తర ప్రత్యుత్తరాల దశలోనే ఉన్నది ప్రణాళికా మండలి, ఈ రెండు పథకాలనూ కలిపి, ఏక పథకంగానే పరిశీలించటానికి సుముఖంగా ఉన్నది. కానీ, కేంద్ర జల—విద్యుత్ సంస్థవారుమాత్రం విడివిడిగా ఉండాలని అంటున్నారు.

మునీరాబాదు నుంచి వాటా రాలేదు

రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ చట్టంలోని 107, 108 సెక్షన్ల ప్రకారం, తుంగభద్ర వద్ద మునీరాబాదు విద్యుదుత్పత్తి కేంద్రంలో ఉత్పత్తి అయ్యే విద్యుచ్ఛక్తిలో, ఆంధ్రకు తగు వాటా రావలసి ఉన్నది. కానీ దీనికి మైసూరు ప్రభుత్వం ఒప్పుకోలేదు. 1959 లోనే దీనిని భారత ప్రభుత్వానికి మధ్యవర్తిత్వంకోసం నివేదించాము. ఇంతవరకూ ఇది తేలలేదు. ఈ నెలలో ఒక సమావేశం జరిపిస్తారట.

రూ. 20 వేల దొంగ చేతి గడియారాలు

700 తులాల దొంగ వెండినగలు స్వాధీనం

జబ్బల్‌పూర్, ఆగస్టు 6—ఇక్కడి రైల్వే స్టేషన్‌లో ఎక్సైజ్ ఉద్యోగులు గత శుక్రవారం ఒక ప్రయాణీకుని నుంచి రూ. 20 వేలు విలువగల చేతి గడియారాలను స్వాధీనపరచుకొన్నారు.

ప్రయాణీకుడు బొంబాయి ఎక్స్‌ప్రెస్‌లో వారణాసికి వెళ్ళుతూండగా పట్టుబడినాడు. దొంగ రవాణా నేరంపై పోలీసులు ఇతడిని నిర్బంధంలోకి తీసుకొన్నారు. చేతి గడియారాలు ఒక పెట్టెలోనూ, సంచీలో దాచి ఉన్నాయి.

ఈ పట్టణంలోనే వెండి బంగారం మార్కెట్‌లో పోలీసులు గత శనివారం ముగ్గురు వ్యక్తుల నుంచి 700 తులాల దొంగ వెండినగలను కూడా స్వాధీనపరచుకొన్నారు. పున్నాలాల్, రామ్‌లాల్, జవాహర్‌లాల్ అనే ఈ ముగ్గురి నిర్బంధంలోకి తీసుకొన్నారు.

అలహాబాద్‌లో ఆరితేరిన దొంగల ముఠా ఒకటి ఉన్నదనీ, నగర ప్రాంతంలో ఇటీవల పెద్ద పెద్ద దొంగతనాలు ఈ ముఠా జరిపినదే అని పోలీసులు అనుమానపడుతున్నారు.

1962 రామన్ మాగ్సేసే బహుమానం

కలకత్తా మిషనరీ మదర్ తెరిసాకు లభ్యం

కలకత్తా, ఆగస్టు 5—అంతర్జాతీయ సౌహార్దం పెంపొందించిన ప్రసిద్ధ వ్యక్తులకిచ్చే రామన్ మాగ్సేసే బహుమానం, 1962 సంవత్సరానికి కలకత్తా 'మిషనరీస్ ఆఫ్ ఛారిటీ' సంస్థను 1948 లో స్థాపించి ఈనాటికీ ఆ సంస్థలో కృషి చేస్తున్న శ్రీమతి మదర్ తెరిసాకు ఇచ్చినట్లు నిన్న మనిలానుండి ఆమెకు అందిన కేబుల్ తంతివార్తవల్ల తెలిసింది.

ఫిలిప్పీన్సు మనీలాలో ఈ బహుమాన నిర్ణయ సంస్థవారు శ్రీమతి మదర్ తెరిసాకు ఇచ్చిన తంతిలో "విదేశంలో దరిద్ర ప్రజలకై కృషి చేస్తూ, వారి కొక నూతన సంఘంగా స్థాపించిన మీ కృషిని ప్రశంసించి మీకీ బహుమానం ఇస్తున్నాం" అని వివరించారు.

మదర్ తెరిసా, యుగోస్లావియాలో జన్మించారు. 1929 నుండి భారతదేశం తన నివాస స్థలంగా చేసుకొని భారతీయ పౌరసత్వం పొంది ఇక్కడే ప్రజాసేవ చేస్తున్నారు. ఈ సంవత్సరం భారత ప్రభుత్వం మదర్ తెరిసా మానవ సేవాపరాయణత్వాన్ని అభినందిస్తూ ఆమెకు పద్మశ్రీ బిరుద మిచ్చారు.

ఈమె స్థాపించిన "మిషనరీస్ ఆఫ్ ఛారిటీ" సంస్థ మురుగు పేటలలోని బీద జనోద్ధరణ కృషిలో దేశంలో వివిధ ప్రాంతాలకు విస్తరించింది. ఈనాడు దేశమంతటా ఈ సంస్థలో పనిచేసే 'సిస్టర్సు' దాదాపు 169 మంది ఉన్నారు.

ఆగస్టు 31 వ తేదిని మనిలాలో జరుగనున్న బహుమానోత్సవానికి సంస్థవారు ఈమెను మనిలా రావలసిందిగా ఆహ్వానించారు.

కొత్త స్కాలర్‌షిప్ అప్పులు మంజూరు

మెడిసిన్, ఇంజనీరింగ్, టెక్నాలజీ విద్యార్థులకు 52 మందికి 1962 లో కెనరా బ్యాంకు అప్పులుగా స్కాలర్‌షిప్పు లిచ్చినది. దీనితో ఆటువంటి స్కాలర్‌షిప్పులు పొందుతున్నవారి సంఖ్య 237. ఇప్పటికి స్కాలర్‌షిప్పుల క్రింద మంజూరుచేసినది రూ. 264400. దేశంలో వివిధ ప్రాంతాలనుంచి, కెనరా బ్యాంకు జూబిలీ ఎడ్యుకేషన్ ఫండ్ వారు ఈ విద్యార్థులను ఎన్నుకుంటారు.

కెనరా బ్యాంక్ లిమిటెడ్
(స్థాపన: 1906)
— ప్రజాసేవకు అంకితం —



ఈ బావి (తేనాంపేటలో) సురక్షితమైనది కాదు. ఇటువంటి నరకకూపాలు మద్రాసులో ఎన్ని ఉన్నాయో తెలియదు. కొద్ది రోజులక్రిందట ఒక 11 ఏళ్ల బాలుడు ఈ బావిలో పడి మరణించాడు. అయినా పిల్లలు పక్కనే ఏమీ తెలియకుండా ఆడుకుంటూనే ఉన్నారు.

గాలిదొరకుండా ప్యాక్‌చేసి, అందంగా చేసి, మీ అమ్మకమును వృద్ధి చేసికొనండి



TRAYONS

ట్రేయాన్స్ ట్రయోఫేన్

ట్రేయాన్స్ ట్రయోఫేన్ అద్భుతమైన ఆధునిక ప్యాకింగు వస్తువు. ఇది మీ వస్తువులకు చెమ్మ అంటనీయకుండా చేయును. ట్రేయాన్స్ ట్రయోఫేన్‌తో మీరు తయారు చేసిన సామగ్రిని ప్యాకింగు చేసినయెడల అది క్రొత్తదనం కలిగియుంటూ, కంటికి కనబడుతూంటుంది. ట్రేయాన్స్ ట్రయోఫేన్ 96% భాగం స్పష్టపరుస్తుంది

స్టాకిస్టులు:

రేయాన్ ట్రేడర్స్ ప్రైవేట్ లిమిటెడ్

61, సెంబుదాస్ వీధి, మద్రాసు-1
ఫోన్ నెంబరు 21641 తంతి 'CELYARN'

బ్రాంచీలు:
ఫోన్ 3253 తంతి 'CELYARN' 68/416, మెయిన్‌రోడ్, షెవ్వాపేట, సేలం.
ఫోన్ 2698 తంతి 'CELYARN' 114/A, సౌత మాసి వీధి, మధురై.
ఫోన్ 3441 తంతి 'RAYONS' యునైటెడ్ ఇండియా బిల్డింగ్, అవనాసి రోడ్, కోయంబత్తూరు.

జలుకొనిని ప్రతిసారి ఈ టాల్కం పౌడరు
మీ చర్మానికి రెట్టింపు రక్షణ సమకూరుస్తుంది

కుటికురా టాల్కం పౌడరు మూలంగా మీకు చేకూరే లాభం యిదే. మీ చర్మానికి ఇది రక్షణ కల్పించిన విధంగా మరే పౌడరూ కలిగించదు. దీనికి కారణం కుటికురాలో తగుమాత్రం ఔషధాలు కలియటమే.

కుటికురా వంటిపై చెమటపట్టనీయదు. చికాకు కలిగించే చెమ్మను శాంతపరుస్తుంది. వానపట్టించే చమటలను పీల్చి, మిమ్ము రోజంతా పూవులా మృదువుగా వుంచుతుంది. దీనికి చేర్చిన ఒక ప్రత్యేకమైన సువాసన మీకెంతో ఉత్తేజాన్ని కలిగిస్తుంది. ఈ నాడే ఒక కుటికురా డబ్బా కొనండి. ఈ టాల్కం పౌడరుకు 110 సంవత్సరాల సాంప్రదాయముంది.

కుటికురా

కుటుంబానికి అంతటికీ పనికివచ్చే ఉత్తమ ఔషధోపయోగకరమైన టాల్కం పౌడరు

కుటికురా ఆయింట్‌మెంట్, పుండ్లను మాన్పుతుంది. వంటి పూతనూ, చర్మదురదనూ మాపి చర్మరోగాల్ని కాపాడుతుంది.

NATIONAL C 30162A.

కాల్గేట్ టూత్ బ్రష్

మీ దంతములను ఎక్కువ శక్తివంతముగా శుభ్రపరుచునట్లుగా తయారైనది!



శాస్త్రోక్తముగా తయారు చేయబడిన కాల్గేట్ టూత్ బ్రష్ చాల సులభముగా పండ్ల సందులలోకి పోవును.... లోపలిభాగమును, వెలుపలిభాగమును ఎక్కువ శక్తివంతముగా శుభ్రపరుచును.... మెత్తగా తోమినచో చిగుళ్ళను గట్టి పరచును: కాల్గేట్ టూత్ బ్రష్ వాడి మీ పండ్లను, చిగుళ్ళను జాగ్రత్తగా నుంచండి.

4 సైజులు: ★ పెద్దలకు ★ చిన్న వారికి ★ పిల్లలకు ★ పసిపిల్లలకు

★ గట్టివి ★ ఓమాదిరివి ★ మెత్తనివి

అంతేగాక డీలక్స్ ఆరోగ్యదాయకమైన ప్లాస్టిక్ పెట్టెలోగూడా లభించును!

శాశ్వతమైన శుద్ధిచేసిన నైలాన్ కుచ్చుల వలన ఇది బాగా మన్నుతుంది!

SHORT HEAD COLGATE Nylon TOOTH BRUSH NYLON STERILISED COLGATE MEDIUM

TB/G/123

క్రొత్త

ప్రొటెక్స్ అన్నింటికీ పనికివచ్చే టాల్కం పౌడరు. కుటుంబములోని వారందరూ వాడుటకు దివ్యమైనది



చక్కని సువాసన, సర్వ ప్రయోజనకరమైన మేలు రకం టాల్కు కలది ప్రొటెక్స్. స్నానాల తరువాత, ఎండ రోజులలోను కుటుంబంలో ప్రతి వారు వ్రాసుకోడానికి ఆదర్శ ప్రాయమైనది. అతి తక్కువ, చవక ధరకు పెద్ద డబ్బా నిండా వచ్చే ప్రొటెక్స్ కొనుక్కోండి.

ప్రొటెక్స్

అన్నింటికీ పనికివచ్చే టాల్కం పౌడర్

PTP-8-7 TEL.

మార్కెట్ ధరలు

వెండి బంగారు

మద్రాసు

మద్రాసు, ఆగస్టు 6—

సవరన్ 8 గ్రాములు	99—00
పాలా బంగారు 10 గ్రాములు	128—20
మెరాసా బంగారు 10 గ్రాములు	126—00
వెండి కడ్డీ రెడీ 1 కిలోగ్రాము	217—50
చిల్లర ధర 10 గ్రాములు	2—25

నూనె ధరలు

వేరుసెనగ (80 కిలో గ్రాముల బస్తా) కోరమాండల్ వేలురకం కొత్త పంట.
రు. 73—00, 74—00

వేరుసెనగ నూనె, 100 కిలో గ్రాములు మద్రాసువద్ద (ఘటంతో సహా) రెడీ
రు. 184—00

ఆగస్టు రు. 184—00

1963 జనవరి రు. 182—50

ఆముదం (100 కిలోగ్రాములు కాండీ తిరుపత్తూరు సరకు, మద్రాసువద్ద రు. 148—00

కొబ్బరినూనె (16—6 కిలోగ్రాముల డబ్బా పప్పుతో సహా) యుఎస్. క్వీన్ రు. 49—00

రాజా అంబు రు. 48—00

సెనగపిట్టు (72—06 కిలో గ్రాముల బస్తా) ఎక్స్‌పెల్లర్ రకం రు. 29—75

చక్కెర 100 కిలోగ్రాములు టోకు ధర రు. 114—00

సంగీత రీతుల సమ్మేళన ఆవశ్యకత

త్యాగరాజ గానసభలో శ్రీ రామలింగశాస్త్రి సూచన

ఏలూరు, ఆగస్టు 5—హిందూస్తానీ కర్నాటక సంగీత సంప్రదాయాలు రెండూ చేతులు కలుపుకొని, హృదయాలు మేళవించుకొని, వెలుగుబాటలో పురోగమించాలి అని సంగీత శాస్త్రోపాధ్యాయుడు శ్రీ మంగిపూడి రామలింగశాస్త్రి (కొవ్వూరు) శ్రీ త్యాగరాజ గానసభ ఆధ్వర్యంలో జరిగిన గోష్ఠిలో అన్నారు. వాయులీన వేత్త శ్రీ ఎస్. కె. తిరుమలాచారి అధ్యక్షత వహించారు.

శ్రీ రామలింగశాస్త్రి ఇలా చెప్పారు: "ద్వైవాంశ సంభూతమే సంగీతం. శబ్దం ఆహతం, అనాహతం అని ద్వివిధం. ఆహతం వాచ్యం. మనం వినే సంగీతమంతా ఆహతమే. వింధ్యకు ఉత్తర భాగాల్లో వుండేది హిందూస్తానీ సంగీతం అంటున్నాము. దక్షిణ భాగంలో ఉండే సంగీతాన్ని కర్నాటక పద్ధతి అంటున్నాము. ఆచరణాదృష్ట్యా రెండింటికీ కొంత వ్యత్యాసముంది. అయినా రెండు రీతులకూ ప్రాతిపదికమాత్రం సప్తస్వరాలే. కర్నాటక సంప్రదాయంలో 22 శ్రుతులున్నాయి. హిందూస్తానీ సంగీతంలోమాత్రం 12 శ్రుతులేవున్నాయి. ఇక రాగాల విషయంలో 72 మేళకర్తలు కర్నాటకానికి వుంటే, 10 మేళకర్తలమీద మాత్రమే హిందుస్తానీ రాగాలు ఆధారపడివున్నాయి. అయినా యిది అంత తేడా అని చెప్పలేదు. ఇక విభేదం అల్లా వాట్లగమకాల్లో వుంది. అర్ధచంద్రకాంతులలో చల్లగా మెల్లగా నిద్రాముద్రిత నేత్రాలతో పొడుగ్గా ప్రాకుకొంటూ పోయే నదీమతల్లిలా హిందుస్తానీ రాగం సాగుతుంది. గమకాల బాహుళ్యంతో కుదింపు కుదుపులతో, కురచ కురుచగ తొణికిస లాడుతుంది కర్నాటకం. కర్నాటకంలో స్వర ప్రస్తారం అపారం. ఒక్కొక్కప్పుడు పరిధులను కూడా లంఘించేస్తుంది. కర్నాటక స్వర ప్రస్తార పరిజ్ఞానం, హిందుస్తానీ సుఖం ఉచితరీతిని మేళవించి సంగీత విద్య పురోగమించాలి."

శ్రీయుతులు కె. వి. రాఘవాచారి, ఎస్. కె. తిరుమలాచారి వాయులీన కచేరీ జరిపారు. శ్రీ ఎ. ఎస్. రంగాచారి మృదంగం నిర్వహించారు.

కార్యదర్శి శ్రీ కె. వి. సుబ్బారావు వందన సమర్పణ చేశారు.

రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ ఇటీవల శ్రీశైలానికి వెళ్ళినప్పుడు— శ్రీశైల సూర్యసింహాసనాధిపతి శ్రీ వాగీశ పండితారాధ్య స్వామి ఆదరం

ప్రముఖ శిల్పి, చిత్రకారుడు శ్రీ డి. పి. రాయ్‌చౌదరికి, లలిత కళా అకాడమీ తరఫున గుజరాత్ గవర్నర్ శ్రీ మెహదీనవాజ్, మద్రాసులో శుక్రవారంనాడు జరిగిన ప్రత్యేక సభలో బహూకరణలు చేశారు. వెనక శ్రీ పి. వి. రాజమన్నారు

"కార్మికులను శత్రు భావంతో చూడవద్దు"

పారిశ్రామికులకు శ్రీ శాస్త్రిసలహా

ఢిల్లీ, ఆగస్టు 5—

కార్మికులను శత్రుభావంతో చూడవద్దని దేశీయాంగ మంత్రి శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి ఉత్పత్తిదారులకు సలహా ఇచ్చారు.

ఇక్కడకు సమీపంలోగల షాదారాలో నిన్న వాణిజ్య మండలి సమావేశంలో ప్రసంగిస్తూ వారు పై విధంగా సలహా ఇచ్చారు.

ఉత్పత్తిదారులకు, కార్మికులకు మధ్య వైషమ్యాలను ప్రస్తావిస్తూ వారు ఇలా అన్నారు: "కార్మికులపట్ల మన దృక్పథాన్ని మార్చుకోవలసివుంది. పరిశ్రమల అభివృద్ధిని నిరోధించడమే కార్మికుల ఉద్దేశం అన్న అభిప్రాయం సరియైనది కాదు. దేశ అభివృద్ధిలో అన్నింటికీ ఎంత ప్రాముఖ్యం వుందో, కార్మికులకు అంత ప్రాముఖ్యం వుంది. జాతీయ సంపద అన్ని వర్గాలమధ్య సమానంగా పంపిణీ కావాలన్న మన సాంఘిక దృక్పథం—జాతీయాదాయాన్ని పెంపొందించడానికై కార్మికులను ప్రోత్సహించడానికి దోహదకారి కావాలి. జాతీయాదాయం పెరిగితేనే తలసరి ఆదాయం పెరుగుతుంది. "మన ఉత్పత్తిదారులు అమెరికా, తదితర అభివృద్ధి చెందిన దేశాల ఉత్పత్తిదారులను దృష్టిలో వుంచుకోవాలి. కార్మిక సంక్షేమం విషయంలో వారిని ఆదర్శంగా వుంచుకోవాలి. యాజమానుల పట్ల అవిశ్వాసాన్ని తొలగించుకొని కార్మికులు వారితో సహకరించాలి. యజమానులకు, కార్మికులకుమధ్య సంబంధాలు చక్కగా వుంటేనే ఉత్పత్తి పెరుగుతుందనీ, అప్పుడే నిజమైన అభివృద్ధి సాధ్యమవుతుందనీ గుర్తుంచుకోవాలి. పరిశ్రమలకు సంబంధించిన సమస్యలను, వివాదాలను చర్చించే అవకాశం కార్మికులకు కల్పించడానికై మండలులను, సంఘాలను రూపొందించాలని ప్రభుత్వం ఆలోచిస్తున్నది."

పరమార్థం ఒక్కటే

పురోభివృద్ధికి అదేమార్గమని డాక్టర్ రాధాకృష్ణన్ ప్రబోధం

అన్నామలై నగర్, ఆగస్టు 6—

"సృష్టిలో ఒక్కటే పరమార్థం ఉన్నదని గుర్తించడమే నిజమైన పురోభివృద్ధి. సమతా ప్రాతిపదికపై గల సాంఘిక వ్యవస్థ ఒకటే భగవానుని దృష్టిలో వుండేది. చిదంబర రహస్యం ఇదే. భక్త నందనార్ జీవితంలో మనకు ద్యోతకమయ్యేది ఇదే" అని రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ నిన్న ఇక్కడ అన్నారు.

అన్నామలై విశ్వవిద్యాలయంలో ఆర్ట్స్, సైన్సు కళాశాల భవనానికి ప్రారంభోత్సవం చేస్తూ వారు పై విధంగా అన్నారు.

చిదంబరంలోని 'దేవాలయాన్ని' అన్నామలై నగర్‌లోని నూతన 'విద్యాలయాన్ని' ఒకదానితో మరొకదానిని వారు పోల్చి చెప్పారు.

గణితశాస్త్రం అన్నింటికీ ప్రాతిపదిక అనీ, అన్ని శాస్త్రాల అభివృద్ధి గణితశాస్త్రం అవసరమనీ వారు అన్నారు. ప్రసిద్ధ గణిత శాస్త్రవేత్త స్వర్గీయ రామానుజంను వారు ప్రస్తుతించారు. ప్రతిభవల్ల తగు అవకాశాలవల్ల గొప్పతనం సిద్ధిస్తుందనీ, తీవ్రమైన కృషివల్ల, స్వార్థరహితమైన భక్తిశ్రద్ధలవల్ల మాత్రమే గొప్పతనం వస్తుందని డాక్టర్ రాధాకృష్ణన్ అన్నారు. విద్యార్థులు క్రమశిక్షణను, తాము చదివే విషయాల పట్ల ఏకాగ్రమైన భక్తిశ్రద్ధలను అలవరచుకోవాలని వారు సలహా ఇచ్చారు.

ఒక విషయాన్ని పరిశీలించడానికి వివిధ దృక్పథాలను వారు ప్రస్తావించారు. తార్కిక దృక్పథం, ఆధ్యాత్మిక దృక్పథం, మనస్తత్వ దృక్పథం ఎంత విలువైనవో, రసిక దృక్పథం కూడా అంత విలువైనదని వారు అన్నారు.

'కళ' అనే పదానికి అర్థాన్ని వివరిస్తూ, అగోచరమైన పరబ్రహ్మ స్వరూపాన్ని సంకేతాల ద్వారా వ్యాఖ్యానింప యత్నించేదే 'కళ' అని వారు అన్నారు. పరబ్రహ్మ రూపాన్ని వ్యక్తం చేయడానికి మానవుడు సాక్షాత్కరింపచేసుకున్న భావ, సమైక్యతకు నటరాజస్వామి ఒక మహత్తరమైన అభిజ్ఞ అని డాక్టర్ రాధాకృష్ణన్ చెప్పారు.

ఆధ్యాత్మిక ఆలయానికి దారులు ఎన్ని అయినా గమ్యం ఒక్కటేననీ, భగవంతుడున్నాడని అంగీకరించినా దీన్ని తెలుసుకోలేకపోవడం కేవలం మూర్ఖత్వమేననీ వారు అన్నారు. మానవ సౌభ్రాతృత్వాన్ని గుర్తించినప్పుడే మానవుడు నిజమైన మత విశ్వాసంగల వ్యక్తి అవుతాడని వారు అన్నారు.

అంతకుముందు శ్రీ విశ్వనాథమేథీ అధ్యక్షోపన్యాసమిస్తూ, రాష్ట్రపతికి చిరకాలంగా విద్యాసంస్థలతో సంబంధం వున్నదనీ, భారత దేశానికి వారు గొప్ప భవిష్యత్తును తీర్చిదిద్దగలరనీ అన్నారు.

విశ్వవిద్యాలయం ప్రధానులర్ శ్రీ ముత్తయ్య చెట్టియార్ రాష్ట్రపతికి స్వాగతం చెప్పారు.

విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షుడు శ్రీ సుబ్బ హ్మణ్యం వందన సమర్పణం చేశారు.

శ్రీమతి ఎలెన్ శర్మ— మద్రాసులో చిన్న పిల్లలకు విద్యాబోధన చేయటానికి ఒక విద్యాలయాన్ని (చిల్డ్రన్స్ గార్డెన్ స్కూల్) పెట్టి ఆదర్శంగా నిర్వహించ గలిగిన డా॥ వి. ఎన్. శర్మగారి సతీమణి. డా॥ శర్మ జర్మనీలో చదువుకున్నారు— డాక్టరేట్ తెచ్చుకున్నారు— జర్మనీ వనిత శ్రీమతి ఎలెన్‌ను పెళ్లి చేసుకున్నారు. శ్రీమతి శర్మ మద్రాసుకు వచ్చినప్పటినుంచీ మద్రాసు విశ్వవిద్యాలయంలో— గత 26 ఏళ్లుగా జర్మన్ భాషను బోధిస్తున్నారు. భారత జర్మనీల సౌహార్దానికి కృషి చేస్తున్నారు. డా॥ శర్మ అనేక జర్మన్ గ్రంథాలను తెలుగు చేశారు. భార్యాభర్తలిద్దరూ తాము స్థాపించిన బాలల విద్యాలయాన్ని చక్కగా నిర్వహిస్తున్నారు. ఈ విద్యాలయంలో శిక్షణ పొందుతున్నంత మంది చిన్నపిల్లలు దేశంలో మరే బాలవిద్యాలయంలోనూ లేరు. విదేశాలలో జర్మనీ భాషకు చేస్తున్న సేవకై, శ్రీమతి శర్మకు, జర్మనీలోని గోథె సంస్థవారు ప్రత్యేక పతకం పంపారు.

ఉన్నత పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత

స్కూల్ ఫైనల్‌వరకూ ఉపాధ్యాయులబిడ్డలకు ఉచితవిద్య

హైదరాబాదు, ఆగస్టు 5—ఉన్నత పాఠశాలలో ఆంగ్ల తరగతులను నిర్వహించగల ఉపాధ్యాయులు చాల తక్కువగా వున్నారని ఈ కొరత భర్తీ చేయటానికి ప్రభుత్వం అదనంగా ఉపాధ్యాయులను నియమించనున్నదనీ, హయ్యర్ ఎలిమెంటరీ ఉపాధ్యాయులకు కూడా ప్రత్యేకంగా శిక్షణ వసతులు కల్పిస్తున్నామనీ రాష్ట్ర విద్యాశాఖమంత్రి శ్రీ పి. వి. జి. రాజు శాసన మండలిలో తెలియజేశారు.

ఉపాధ్యాయుల బిడ్డలకు ఎస్. ఎస్. ఎల్. సి. వరకూ ఉచితంగా విద్యా బోధనలు జరిగేలాగు ఏర్పాట్లు చెయ్యాలని ప్రభుత్వం అభిప్రాయపడుతున్నదని మంత్రి అన్నారు.

అనంతపురం జిల్లాలోని చౌక దుకాణాలన్నింటిలోనూ ధాన్యం పుష్కలంగా లభ్యమౌతున్నదనీ, ధాన్యం లేక ఏ దుకాణంకానీ మూసివేయలేదనీ శ్రీ తరిమెల నాగిరెడ్డి ప్రతిపాదించిన స్వల్ప వ్యవధి తీర్మానానికి సమాధానం చెబుతూ రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి శ్రీ అద్దూరి బలరామరెడ్డి తెలియజేశారు.

రాష్ట్రంలోని అన్ని పాఠశాలల్లోనూ 3 వ తరగతి నుంచీ ఆంగ్లభాషాబోధనలు ప్రవేశపెట్టడం చాల లాభదాయకంగా వుంటుందని మంత్రి శ్రీ పి. వి. జి. రాజు సమర్థించారు. మన బిడ్డల భవిష్యత్తు దృష్ట్యా ఉద్యోగాలకే కాకుండా, ఉపయోగకరమైన భాషలను బోధించాలని వీరన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలోని పాఠశాలలన్నింటిలోనూ, హిందీ, ఆంగ్లం, ప్రాంతీయ భాషలను నేర్పుతున్నారనీ, ఆంగ్లం బోధనా భాషగా వుండే పాఠశాలలను హెచ్చుగా స్థాపించాలని పట్టణాలలో హెచ్చుమంది కోరుతున్నారనీ వీరన్నారు. "బాలలకు ఉపయోగంలేని భాషలు విధిగా నేర్చుకోవాలని నిర్బంధించటానికి ఎవరికిగానీ హక్కు లేదు." అని శ్రీ రాజు అన్నారు. రాబోవు 50 సంవత్సరాలలో ప్రపంచానికంతటికీ ఆంగ్లం సాంకేతిక భాష కాగలదని వారన్నారు. రాష్ట్రం మొత్తంపైన ఈ కార్యక్రమం ప్రథమంగా అమలు జరపటానికి 15 వేల మంది ఉపాధ్యాయులు అవసరమని మంత్రి అన్నారు.

భారత-మొరాకో వాణిజ్య ఒప్పందం

టాంజీర్, ఆగస్టు 5—మొన్న ఇక్కడ మొరాకో—భారత వాణిజ్య ఒప్పందంపై సంతకాలు జరిగాయి. ఈ ఒప్పందం ఒక ఏడాది వరకు వర్తిస్తుంది. రెండు వారాలపాటు సంప్రతింపులు జరిగిన పిమ్మట ఈ ఒప్పందం జరిగింది. దీన్ని అనుసరించి మొరాకో ధుక్కసీసాన్ని, జీలుగు బెండును, రసాయనిక ఎరువులను, భాస్వరం రాళ్ళనూ భారతదేశానికి ఎగుమతి చేస్తుంది. వీటికి బదులుగా భారతదేశం నుంచీ వేరుసెనగనూనె, వస్త్రాలను, వ్యవసాయ పరికరాలను దిగుమతి చేసుకుంటుంది.

జాతీయ సమైక్యతకు దేశ సమగ్ర అభివృద్ధి

రాష్ట్రపతి రాధాకృష్ణన్ వివరణ

నైవేలి, ఆగస్టు 5—

జాతీయ సమైక్యతను స్థాపించేందుకు దేశంలోని అన్ని ప్రాంతాలు సమానంగా అభివృద్ధి చెందాలనీ, ఏ ప్రాంతంపైగానీ నిర్లక్ష్య భావం కూడదనీ నైవేలీ థర్మల్ విద్యుత్ కేంద్రానికి ప్రారంభోత్సవం చేస్తూ రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ అన్నారు.

వారింకా ఇలా అన్నారు:—త్వరలోనే నైవేలి లిగ్నైట్, సేలం ముడి ఇనుము సహాయంతో ఇక్కడ ఒక ఉక్కు కర్మాగారం స్థాపించనున్నందుకు సంతోషిస్తున్నాను. సోవియట్ దేశంలో విద్యుచ్ఛక్తి ఉత్పత్తి ఒక జాతీయ నినాదంగా వుంది. మనదేశంలో గ్రామ పంచాయతీలతో పాటు విద్యుచ్ఛక్తి కూడా జాతీయ ప్రాధాన్యం పొందాలి. విద్యుచ్ఛక్తి నాగరికతకు ప్రధాన చిహ్నమై వున్నది. దేశంలో దారిద్ర్యాన్ని నిర్మూలించి, ప్రజలందరూ సుఖంగా జీవించటానికి తగు అనుకూలమైన వాతావరణాన్ని ఏర్పాటు చేసుకోవాలి. ఇందుకు ప్రజలందరిలోనూ సంఘభావం హెచ్చుగా అభివృద్ధి చెందాలి.

ఈ కర్మాగారంలో పనిచేస్తున్న కార్యకర్తలు, కూలీలు, సాంకేతిక నిపుణులందరూ సహకారభావంతో విద్యుత్ కేంద్ర అభివృద్ధికి పూనుకోవాలి. ప్రతి ఒక్కరు తమ జాతీయ అభివృద్ధికి పాటుపడుతున్నట్లే భావించాలి. ఈ విద్యుత్ కేంద్ర స్థాపనకు ధన, సాంకేతిక సహాయం చేసిన రష్యా ప్రభుత్వానికి కృతజ్ఞత తెలియజేస్తున్నాను.

ఈ కేంద్ర స్థాపన అంతర్జాతీయ సహకార, సమిష్టి కృషికి మరొక నిదర్శనమని కేంద్ర మంత్రి శ్రీ కె. డి. మాలవీయ అన్నారు. ఈ కేంద్రం ఫలితంగా ఇక్కడ హెచ్చుగా పరిశ్రమలు స్థాపించుకోవచ్చని వారన్నారు.

ఢిల్లీ, ఆగస్టు 6—పుదుచ్చేరిని రాష్ట్రాల జాబితాలో చేర్చడానికి వీలుగా రాజ్యాంగాన్ని సవరించడానికై పార్లమెంటులో ఒక బిల్లును ప్రవేశపెడతారని ప్రధాని నెహ్రూ నిన్న పార్లమెంటు కాంగ్రెసుపక్షం సమావేశంలో తెలియజేశారు.

నూరు రూపాయల దొంగనోట్లు తయారీ

కేరళ మద్రాసు వ్యక్తులు 9 మంది అరెస్టు

తిరువనంతపురం, ఆగస్టు 4—తిరువనంతపురం నూరు రూపాయల నోట్లు, రెండు రూపాయల నోట్లు కృతకంగా తయారు చేసేందుకు ప్రయత్నిస్తున్నారన్న నేరంపై తిరువనంతపురం (కేరళ) జిల్లాలోనూ, కన్యాకుమారి మద్రాసు జిల్లాలోనూ వివిధ ప్రాంతాలలో ఒక ముఠాకు చెందిన తొమ్మిది మందిని పోలీసులు అరెస్టు చేశారు.

కరెన్సీనోట్లు అచ్చువేసే ఒక ముద్రణ యంత్రం, నోట్ల అచ్చుకు తయారు చేసిన కొన్నిబ్లాకులు కూడా పోలీసులు పట్టుకొన్నారు. అరెస్టు చేసినవారిని తిరువనంతపురం వద్ద నెయ్యాట్టింకారాలో మేజిస్ట్రేట్ ముందర హాజరు పరచి పోలీసులు కస్టడీలోకి తీసుకొన్నారు.

తిరువనంతపురం సమీపంలో నేమాన్ పోలీసులు, గత శనివారం రాత్రి కన్యాకుమారి నుండి తిరువనంతపురం జోరుగా వెళ్తున్న ఒక ప్రైవేటు కారును ఆపి సోదాచేయగా, కరెన్సీనోట్ల అచ్చు వేయటానికి వాడేదని అనుమానం తగిలిన ఒక చిన్న ముద్రణ యంత్రం దొరికింది. కారులో ఉన్న ఐదుగురిని అరెస్టు చేసి ముద్రణ యంత్రం పోలీసులు స్వాధీనం చేసుకొన్నారు.

తర్వాత పోలీసులు తిరువనంతపురం జిల్లా అరసాలలో ఒక ఫోటోగ్రాఫ్ స్టూడియో సోదా చేయగా కొన్ని కరెన్సీనోట్ల బ్లాకులు, నెగెటివ్‌లు, నూరు రూపాయల నోట్ల ప్రూఫ్ కాగితాలు లభించాయి. స్టూడియో యజమానిని నాగర్‌కోయిల్ (మద్రాసు) నుండి వచ్చి ఉన్న మరొక వ్యక్తినీ పోలీసులు అరెస్టు చేశారు.

మొన్న కన్యాకుమారిలో మద్రాసు పోలీసుల సహాయంతో తిరువనంతపురం, పోలీసులు మరి ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసి, అందులో ఒకరి ఇల్లు సోదాచేసి, నూరు రూపాయల నోట్లు, రెండు రూపాయల నోట్లు అచ్చు వేసేందుకు కావలసిన మరికొన్ని బ్లాకులను పట్టుకొన్నారు.

అనంతపురంలో బొంబాయి తమాషా

కలెక్టరుకు పురపాలక సంఘసభ్యుల విజ్ఞప్తి

అనంతపురం, ఆగస్టు 5—అనంతపురం ప్రాంతంలో క్షామం తాండవం చేస్తున్న పరిస్థితులలో, బొంబాయి తమాషా ప్రదర్శనకు పురపాలక సంఘం అనుమతి యివ్వడం అనుచితమనీ, అనుమతి నివ్వడానికి గల కారణాలను వివరించనందువ పురపాలక సంఘం తీర్మానం అమలుకు యోగ్యమైనది కాదనీ, పురపాలక సంఘ సభ్యులు శ్రీయుతులు బి. మునిరత్నం, ఎన్. రామారావు, కె. బాలయ్య, జిల్లాకలెక్టరుకు విజ్ఞాపన చేసుకున్నారు. తమ అభిప్రాయాలను పురపాలక సంఘ అధ్యక్షునికీ, కమిషనరుకూ, పోలీసు సూపరింటెండెంటుకూ కూడా తెలియజేశారు. (మ. వి.)

చిత్తూరులోక్‌సభ ఉపఎన్నికలో ఇరుపక్షాల ప్రచారసరళి

స్త్రీల ఓట్ల సంపాదనకై ప్రయత్నం

మదనపల్లె, ఆగస్టు 6—

చిత్తూరు లోక్‌సభ ఉపఎన్నికలో స్వతంత్రపార్టీ, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు పోటీ చేస్తున్నారు. ఇంటింటికి వెళ్ళి ఓటర్లను ప్రార్థించి, వారికి నచ్చచెప్పుతున్నారు. ముఖ్యులైన పెద్దలను కలుసుకుంటున్నారు.

శ్రీమతి టి. ఎస్. విశ్వనాథరెడ్డి, మరి కొంతమంది మహిళలతో ఇంటింటికీ వెళ్ళి, తన భర్తకే ఓటు యిచ్చి కాంగ్రెస్‌నే గెలపించాలనీ, కాంగ్రెసే స్త్రీల ఓటింగ్ హక్కులకై పోరాడిన సంస్థ అనీ నచ్చచెపుతున్నారు.

స్వతంత్రపార్టీవారు తవణంపల్లి, చిత్తూరు, వేపంజేరి నియోజక వర్గాలలో తమకు పూర్తిగా మద్దతు కలదని అంటున్నారు. మదనపల్లె, పుంగనూరు, పలమనేరులలో కాంగ్రెస్‌కు బలం ఉందట. కుప్పం నియోజకవరం ఫలితాన్ని తేల్చుతుందనే భావంతో అక్కడనే కాంగ్రెస్ వారు ఎక్కువగా ప్రచారం చేస్తున్నారు. స్వతంత్రపార్టీవారు మదనపల్లె, పుంగనూరు నియోజక వర్గాలలో ఎక్కువగా ప్రచారం చేయాలని పూనుకున్నారు.

మేక మార్కు బీడి

ఏ. అబ్దుల్ జబ్బార్ సాహెబ్ అండ్ సన్సు,

79, మెయిన్ బజార్, వేలూరు.



మా పాత లేబిల్ ఒకే నలుపు రంగులో ఉండడంవల్ల కొంతమంది చాలా సులభంగా మా డిజైన్ లేబిల్లు, రాపర్సు పిటు చేయించి, "అసలు మేక మార్కు బీడి" అని ప్రజలను మోసము చేస్తూ ఉన్నారు.

అందుచేత మా మేక మార్కు బీడీల రాపర్సు లేబిల్సు అన్నీ పై కనుపించిన డిజైనును అయిదు రంగులుగా మార్చించి ఉన్నాము. 19-7-62 తేది నుంచి బజారులో దొరుకుతున్నవి. ఇప్పుడు బజారులో వస్తున్న మా మేక మార్కు అంపమైన అయిదు రంగులు గలది. బండిల్సు పైటలు చూచి ఏ విధమైన సందేహమూ పడక ఖరీదుచేసి ఉపయోగించి ఆనందించండి. ఇప్పుడు నాదా బీడి మాత్రమే రంగు మార్చించి ఉన్నాము. జాడీ బీడీ మామూలుగా ఒకే రంగులోనే ఉంటుంది.

సంగ్రహ ప్రకటనలు

ప్రకటన

సాక్షి

(ఉజ్వల జాతీయ వారపత్రిక)
ఆగస్టు 15 ప్రారంభ సంచిక.
రమణశ్రీ, ఎడిటర్, ఎల్లభాయ్ వీధి, కాకినాడ.

కావలెను

మా 1963 క్యాలెండర్లకు, ప్లాస్టిక్ వినోద వస్తువులకు ఆర్డర్లు సంపాదించడానికి కమీషను మీద ప్రతిచోట పర్మనెంటు ఏజంట్లు కావలెను. జాబులు ఇంగ్లీషులో వ్రాయండి.
Pratibha Calendar Co., Lucknow

ఏజెంట్లు కావలెను

రాజమండ్రిలో కమీషన్‌మీద ఏజంటు, కాకినాడలో జీతంమీద సేల్సుమెన్ (కం. క్వార్టర్) కావలెను. ఏజంటు సెక్యూరిటీ రు. 1000— అవసరం. స్థానికంగా వున్నవారికి ప్రాధాన్య మివ్వబడును. స్వయంగావచ్చి కలుసుకోవండి.
జాంబే టీ కంపెనీ, కాకినాడ.

అమ్మకము

విజయవాడ బస్‌స్టాండ్ సమీపమున 650 చ. గ. ల స్థలం గ. 1 కి రూ. 70/— కు (సుమారు) వెంటనే అమ్మబడును. బాక్సు నెం. 1174 ఆంధ్రప్రభ, విజయవాడ—3.

పాలిసీ పోయినది

జీవితభీమా కార్పొరేషన్ ఆఫ్ ఇండియా

(1956 జీవితభీమా కార్పొరేషన్ అక్టు క్రింద స్థాపింపబడింది.)
మచిలీపట్నం డివిజనల్ ఆఫీసు.

గన్నవ తిరుపయ్య, పురుషోత్తపల్లి జీవిత మున్నై జీవితభీమా కార్పొరేషన్ ఆఫ్ ఇండియా మచిలీపట్నం డివిజనల్ ఆఫీసుచే జారీచేయబడిన 12955897 నంబరు పాలసీ పోయినదని తెలుపబడినందున యీ తేదీలగాయితు ఒక నెలలోగా ఎవరైన ఎట్టి ఆక్షేపణలు దాఖలుకాజేయనియెడల డూప్లికేటు పాలసీ జారీచేయబడునని ఇందు మూలముగా తెలియపరచడమైనది.
(సం) పి. ఎన్. సుందరం, డివిజనల్ మేనేజరు, మచిలీపట్నం, 21—7—62.

టెండరు నోటీసు

ఉపూరుపాలెం పంచాయతీ

బోపట్ల తాలూకా, ఉపూరుపాలెం పంచాయతీ ఏరియాలో యీ దిగువ నుదహరించిన పనులు చేయుటకు గాను సీలువేయబడిన టెండర్లు ఈ దిగువ సంతకము చేసినవారిచేగాని, లేక వారి అధికారము పొందినవారిచేగాని 16—8—62 తేదీ పంచాయతీ కార్యాలయముందు సాయంత్రం 3 గంటల వరకు అందుకోబడును. మరియు అదే దినము 4 గంటలకు వచ్చిన అన్ని టెండర్లు హాజరైన టెండరుదార్లను, లేక వారి ఏజంట్లుసమక్షములో పరిశీలింపబడును. టెండరు షరతులు యింకా యితర అవసర విషయములు ఆఫీసు పనివేళలందు తెలుసుకోవచ్చును.

1. ఆంధ్రకేసరి రోడ్డుకు గ్రావెల్ పరచుట
   ఎస్టిమేటు రు. 2100
   డిపాజిట్టు రు. 105
2. ఆంధ్రరత్న బజారుకు గ్రావెల్ పరచుట
   ఎస్టిమేటు రు. 1200
   డిపాజిట్టు రు. 60
3. సాతరపాలెం డొంకరోడ్డుకు గ్రావెల్ పరచుట
   ఎస్టిమేటు రు. 3000
   డిపాజిట్టు రు. 150
4. నత్రం వీధికి మట్టిరోడ్డు వేయుట.
   ఎస్టిమేటు రు. 1400
   డిపాజిట్టు రు. 70

(సం) ఎం. కోటిసూర్యప్రకాశరావు, ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.

టెండరు నోటీసు

చిత్తూరు మునిసిపాలిటీ

దిగువ వాటిని సప్లయి చేయుటకు చిత్తూరు మునిసిపాలిటీ కమీషనర్‌గారిచే 16—8—62 తేదీ సాయంత్రం 4 గంటలవరకూ సీల్డు టెండర్లు కోరబడుచున్నవి.

రెండు వక్కల డయల్ 18" డయామీటర్ టవర్ క్లాక్ విద్యుచ్ఛక్తితోగాని, విద్యుచ్ఛక్తి లేకుండాగాని పని చేసేది. ఎవరి తయారీ వాటి వివరాలతో టెండరులతోపాటు రు. 100/— ఎర్నెస్టు ధరావతు కట్టాలి. సప్లయికి సంబంధించిన యితర వివరాలు కూడ తెలుపవలెను.
మునిసిపల్ ఆఫీసు, జి. శేషేంద్రశర్మ, చిత్తూరు, తేదీ 4—8—62. కమీషనర్.

ఉబ్బసం మందు

రిజిష్టర్డు చిత్రకూట కొండ మూలిక 15—8—62 పూర్ణిమనాడు పాల పాయసం (క్షీరం)తో తీసికుంటే ఉబ్బసం, రొమ్మునడి శం, దగ్గు, ఊపిరాడక పోవటం మొదలైనవి నివారణమగును. జాబులు ఇంగ్లీషులో వ్రాయండి.
Manager, Shri Mahatma Naga Baba, Ayurvedashram P.O. Chitrakot, U.P.

కావలెను

S.S.L.C. & MATRIC, హెచ్. ఎస్. సి. విద్యార్థి, విద్యార్థినులకు టెలిగ్రాఫిస్టులుగను, సిగ్నలర్సుగను, టెలిఫోన్ ఆపరేటర్లుగను, వైర్‌లెస్ ఆపరేటర్లుగను శిక్షణ యివ్వబడును. మంచి ఉద్యోగ అవకాశములు గలవు. ప్రాస్పెక్టస్ అండ్ అప్లికేషన్ ఫారంకు 60 న. పై. పంపవలయును.
A.T. & W.T. COLLEGE, Pothurivarithota, GUNTUR.

రేడియో

(బుధవారం, ఆగస్టు 8)
తెలుగులో వార్తలు :
ఉదయం 7; మధ్యాహ్నం 1-50
సాయంత్రం 7 గం
ఆంగ్లములో వార్తలు :
ఉదయం 8; మధ్యాహ్నం 1-30;
సాయంత్రం 9 గం.

హైదరాబాద్ (ఎ)

405 మీటర్లలో, ఉదయం:6—30 సుప్రభాత్, 6—35 భక్తిరంజని: రవీంద్ర సంగీతం, 6—55 కార్యక్రమ వివరణ, 7—00 తె. వా. 7—15 సంగీత శిక్షణ (విజయవాడ నుండి-రిలే) 7—30 టి. కె. రంగాచారి, 8—00 ఆం. వా. 8—15 హిం. వా. 8-30 హిందూస్థానీ సంగీత శిక్షణ: మధ్యాహ్నం 11—40 ఉన్నత పాఠశాలలకు, 12—10 ఉన్నత పాఠశాలలకు (ఉర్దూ)12-30 కార్మికుల కార్యక్రమం (విజయవాడనుండి రిలే), 1—00 మహిళా సమాజం స్త్రీల కార్యక్రమం,1—30 విలాయత్‌ఖాన్: సితార్, 1—50 తె. వా. 2—10 ఉ. వా. 2—30 వాతావరణ సూచన, సాయంత్రం: 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 7—00 తె. వా. 7—15 ఆదాన్ ప్రదాన్ గుజరాతీకా సంత సాహిత్య ఉదాహరణాత్మక ప్రసంగం (హిందీ)లలిత్‌కుమార్ పరేఖ్, 7—30 శ్రోతలు కోరిన పాటలు, 8—00 నాటిక (విజయవాడ నుండి రిలే), 8—40 శాస్త్రీయ సంగీతం 9—00 ఆం. వా. 9—15 ఉ. వా. 9—45 సుగమ్ సంగీత్, 10—00 రంగారావ్ కాదంబరి ఖయాల్, 10—30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్ (బి)

60.12 మీటర్లలో మధ్యాహ్నం: 12—10 జావళీలు: వి. బి. కనకదుర్గ, 2—00 మునవ్వర్ పరదరాజన్, 2—30 వాతావరణ సూచన, సాయంత్రం: 6—15 గ్రామస్థుల కార్యక్రమం, 7—00 తె. వా. 7—15 గ్రామస్థుల కార్యక్రమం, 9—15 సంగీత రూపకమునుండి పాటలు హసంత సమీరము, 10—30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ ;

357.1 మీటర్లలో, ఉదయం:6—30 శుభోదయం, 6—35 భక్తిరంజని (హైదరాబాద్ నుండి రిలే) 6—55 ప్రసార తరంగిణి, 7—00 తె. వా. 7—15 సంగీత శిక్షణ, 7—30 హైదరాబాద్ ఎ రిలే, 8—00 ఆం. వా. 8—15 హిం. వా. మధ్యాహ్నం: 11—30 లలిత సంగీతం, 11—40 ఉన్నత పాఠశాలలకు (హైదరాబాద్‌నుండి రిలే)12—10 యుగళ గాలు, 12—30 కార్మికుల కార్యక్రమం, 1—00 మహిళా సమాజం, (హైదరాబాద్ నుండి రిలే), 1—30అరియక్కుడి రామానుజ అయ్యంగార్, 1—50 తె. వా. 2—00 వాతావరణ సూచన, సాయంత్రం:6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—15 గ్రామస్థుల కార్యక్రమం, 7—00 తె. వా. 7—15 గ్రామస్థుల కార్యక్రమం, 7—30 బొమ్మరిల్లు పాటలు: జేజిమామయ్య పాటలు రచన: రజని, 7—45 రవీంద్రసంగీత్, 8—00 పోస్ట్ ఆఫీస్ నాటిక మాతృక: రవీంద్రనాథ్ టాగూర్ తెలుగుసేత విద్వాన్ విశ్వం, 8—30 ఎ. ఐ. ఆర్. వాద్య బృందం, 9—00 ఆం. వా. 9—15 రవీంద్ర సంగీత్, 9—45 జి. ఎస్. బాలసుబ్రహ్మణ్యం, 10—30 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

మద్రాసు (ఎ)

416.7 మీటర్లలో, ఉదయం:6—45 మంగళగానం, 7—00 వాద్యసంగీతం, 7—15 తమిళమున వార్తలు, 7—30 వయొలిన్ యుగళం, 8—00 మధురగీతం, మధ్యాహ్నం: 12—30 మాధ్యమిక పాఠశాలలకు, 1—30 గానమంజరి, 1—40 హిం. వా. 1—50 గీతమంజరి, 2—40 వాతావరణ సూచన, సాయంత్రం: 5—30 రుక్మిణీ అలప్పన్:వీణ, 8—00 ఎస్. ఎస్. కృష్ణస్వామి అయ్యంగార్, 8—30 మద్రాస్ బి వలె, 9—00 భక్తి సంగీతం: పి. ఎ. ఎస్. రాజశేఖరన్, 9—30 అపూర్వ కీర్తనై: మాయవరం వేణుగోపాల అయ్యర్, 9—45 వేదారణ్యం వేదమూర్తి వాద్యస్వరం, 10—30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మద్రాసు (బి)

211.3 మీటర్లలో, ఉదయం:7—00 తె. వా. 7—15 వాద్యగోష్ఠి, 8—00 ఆం. వా. మధ్యాహ్నం:1—00 కదంబం, 1—30 ఆం. వా 1—40 గీతమంజరి, 1—50 తె. వా. 2—00 మధురగీతం, సాయంత్రం: 5—30 పాశ్చాత్య సంగీతం, 5—50 స్థానిక ప్రకటనలు, వాణిజ్యవార్తలు (ఆంగ్లం), 6—00 ఆం. వా. 6—15 కార్యక్రమ వివరణ, 6—20 కదంబం, 7—00 తె. వా. 7—15 బృందగానం 7—30 రాగవిశ్లేషణ: మరుత్తువక్కుడి ఎస్. రాజగోపాల అయ్యర్, 7—45 భారత నవోదయము హిందూమతో ద్యమము, ప్రసంగము, 8—00 మండోదరి, నాటిక రచన: జలమూర్తం రుక్మిణీ నాథశాస్త్రి, 8—30 ఎస్. ఎస్. పద్మ, 9—00 ఆం. వా. 9—25 వాద్య సంగీతం, 9—45 పాశ్చాత్య సంగీతం, 10—30 ప్రసార సమాప్తి.

మద్రాసు (సి)

193.5 మీటర్లలో వివిధ భారతి (రిలే).

రాష్ట్ర అభివృద్ధికి రు. 1,773 కోట్లు అవసరం

సర్వతోముఖాభివృద్ధికి శ్రీ లోకనాథన్ సిఫార్సులు

హైదరాబాదు, ఆగస్టు 5—

జాతీయ ఆర్థిక పరిశోధకమండలి డైరెక్టర్ జనరల్ శ్రీ లోకనాథన్ రూపొందించిన ఆర్థిక సాంకేతిక, పరిశీలనలోగల సిఫారసులను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రకటించింది. భవిష్యత్‌లో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి కావడానికి చాలా అవకాశాలు కలవని, అయితే ప్రధానమైన అనేక వనరులను సరిగా వినియోగించుకోవలసి వుంటుందని శ్రీ లోకనాథన్ తమ పరిశీలనలో వ్యక్తపరిచారు.

రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఎక్కువగా వ్యవసాయంమీద ఆధారపడి ఉందని, వ్యవసాయ రంగం దుర్బలంగా ఉన్నదని, పారిశ్రామిక రంగం వెనుకబడి ఉన్నదని శ్రీ లోకనాథన్ తన పరిశీలనలో పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ ఆహార ధాన్యాల విషయంలో స్వయంపోషకంగా ఉన్న మాట నిజమే అయినప్పటికీ జీవనోపాధికి మాత్రం సరిపడడానికి మాత్రమే పండిస్తున్నట్లు పంటలు పండించే విధానం ఉన్నదని ఆయన పేర్కొన్నారు. ఈ తీరున పంటలు పండిస్తున్నప్పటికీ, అవి స్థిరంగా సమృద్ధిగా ఉంటున్నాయా అంటే దానికి కారణం భూసారం, నీటిసారం, నీటివనరులు ముఖ్యమైనవే అని ఆయన వివరించారు.

గనుల పరిస్థితికూడా ఇలాగే ఉందని, అటవీ సంపదలను, మత్స్యసంపదను, వాణిజ్య ప్రయోజనాలకు వినియోగించుకోవడం ఇంతవరకూ ప్రారంభం కాలేదని ఆయన పేర్కొన్నారు.

పారిశ్రామిక రంగం దుర్బలంగా ఉందని, రాష్ట్ర ఆదాయంలో పరిశ్రమలనుండి వాటికి 13 వంతులు మాత్రమే వస్తోందని, అంతేకాక పారిశ్రామిక రంగంలో కుటీర పరిశ్రమలు లఘు పరిశ్రమలు మాత్రం ఎక్కువ ఉన్నాయని, వాటికోసం పెట్టే భారీ పరిశ్రమలు తక్కువేఅని ఆయన అన్నారు.

రాష్ట్రంలో జనాభాసంఖ్య 3 కోట్ల 60 లక్షలు. ఏటా మాటికి 1.3 చొప్పున జనాభా పెరుగుతోంది. జనాభా ఈ విధంగా పెరుగుతున్నది. కనుక ఆదాయాన్ని పెంచుకోడానికి ఇప్పుడున్న వనరులన్నింటినీ తగినట్లుగా వినియోగించి అభివృద్ధి చేయాలని ఆయన సిఫారసు చేశారు.

వచ్చే ఏడాది విధిగా వ్యవసాయరంగం ప్రధాన పాత్ర వహించాలని, పారిశ్రామిక కరణకు అవసరమైన ప్రోత్సాహం ఇవ్వాలనీ ఆయన సలహా ఇచ్చారు. ఇప్పుడు నిర్మాణంలోవున్న ప్రాజెక్టులు పూర్తి అయితే ఇప్పుడు సాగుతున్న పంట భూముల విస్తీర్ణం ఇకముందు రెండింతలు అవుతుందని ఆయన పేర్కొన్నారు.

సరియైన పద్ధతిలో వ్యవసాయ రంగాన్ని మళ్లించాలని, పంటలను పండించేటరు మూలాలని ఎక్కువ విలువగల పారిశ్రామిక వాణిజ్యపంటలు పండించాలని ఆయన సూచించారు.

నూతన ప్రాజెక్టులవల్ల సాగులయ్యే ఆయకట్టు స్థానిక ప్రాంతాలలోని మెట్ట భూములకు విస్తరించవలెనని, వరి పంటల పద్ధతికి ముఖ్యంగా సర్కారుజిల్లాలలో వెంటనే మార్పు తీరాలని, మెట్ట ప్రాంతాలల్లో అవకాశం ఉన్న చోట్లా, విద్యుచ్ఛక్తి సహాయంతో నీటిని తోడే పద్ధతిని ప్రవేశ పెట్టాలని ఆయన సలహా యిచ్చారు.

ఇట్టి కార్యక్రమాన్ని అమలు జరుపుతున్నప్పుడు, అభివృద్ధి చెందుతున్న దశలో ఉన్న ప్రాంతాలు, పెట్టుబడికి ధనంలేక, పనులు చేయడానికి మనుష్యులు లేక యిబ్బంది పడతాయని శ్రీ లోకనాథన్ గుర్తించారు. యీ ఇబ్బందిని నివారించాలంటే, అభివృద్ధి పొందిన ప్రాంతాల నుంచి, ఎక్కువజనాభాగల ప్రాంతాలనుంచి రైతు కుటుంబాలు విర్మాణాత్మకంగా, నూత్న ప్రాజెక్టుల ప్రాంతాలకు తరలివెళ్లడం అవసరమని ఆయన సూచించారు.

ఈ సందర్భాన్ని పురస్కరించుకొని 1961—71 సంవత్సరాలమధ్య అనగా పదేండ్ల కాలంలో 600 కోట్ల రూపాయలు ఖర్చు కాగల ఒక నిర్మాణాత్మక పథకాన్ని శ్రీ లోకనాథన్ వూహించారు.

రాష్ట్రంలో పశుసంపద వ్యాపారరీత్యా వినియోగింప బడడానికి పశు సంతతి అభివృద్ధికి ఆయన అనేక సూచనలు చేశారు. కోళ్ల పెంపకం పాడి సంపద హెచ్చు కావడానికి మాంసం ముఖ్యంగా విక్రయించి వ్యాపారం భారీగా సాగింపడానికి ఆయన అనేకమార్గాలను సూచించారు.

ఆంధ్రప్రదేశ్‌కు కోస్తాతీరం చాలా పెద్దది. చెరువుల సంఖ్య హెచ్చు. మత్స్య పరిశ్రమ నిర్లక్ష్యం చేయబడుతోంది. కాగా, తృతీయ, చతుర్థ ప్రణాళికా కాలంలో ఏటా 10 లక్షల టన్నుల చేపలను ఉత్పత్తిచేయుడానికి ఆయన కొన్ని సూచనలు చేశారు.

అడవులలో టేకు, సరుగుడు, జీడిమామిడి, యూకలిప్టస్, రోజావుడ్, చింతచెట్లు, కుంకుడుచెట్లు, వెదురు పొదలు ఎక్కువగా పెంచాలని ఆయన సిఫారసు చేశారు. అంతేకాక అటవీ ప్రాంతాల్లో ఆయన కాఫీ తోటలు పెంచాలని, కడెం, నాగార్జునసాగర్ తుంగభద్రా ప్రాజెక్టు ప్రాంతాలలో యిటువంటి వాటిని ఎక్కువగా పెంచాలని ఆయన సలహా ఇచ్చారు.

రాష్ట్రంలో అనేకరకాల గనులున్నప్పటికీ పరిశ్రమలకు పనికివచ్చే ఖనిజాలు సరిపోయేటంతగాలేవని, తృతీయ ప్రణాళికాకాలం ముగిసే నాటికి కనీసం ఏటా 25 వేల టన్నుల నారరాయి ఉత్పత్తిచేయాలని ఆయన సూచించారు.

రాష్ట్రంలో భారీవిద్యున్న ఈ ఫ్యాక్టరీని నెలకొల్పడానికి ఇక్కడున్న ఇనుపగనులు ఉపకరించక పోయినప్పటికీ, చిన్నదుక్కు ఇనుము ఫ్యాక్టరీలు పెట్టుకోడానికి సరిపోతాయనీ, మన్నపురాళ్ల గనులు ఎక్కువగా ఉండటం వల్ల హెచ్చు సిమెంటు ఫ్యాక్టరీలు కట్టుకోవచ్చుననీ, శాస్త్రీయ పద్ధతులపై మైకా గనులను అభివృద్ధి పరచి మైకా ఎగుమతులను ఎక్కువ చేసుకోవచ్చుననీ ఆయన వ్యక్తీకరించారు.

ఆర్థిక పరిస్థితి సమతుల్యంగా ఉండాలంటే వెంటనే బృహత్తర పరిశ్రమలు ఎక్కువకావాలనీ, ఇది జరుగకపోతే కష్టం అని ఆయన అన్నారు.

తృతీయ చతుర్థ ప్రణాళికల కాలంలో అభివృద్ధికావడానికి వ్యవసాయ రంగంపై ఆధారపడినవి ఇతర వనరులు కొన్ని కలవు. ఇట్టి పరిశ్రమలను ఈ విధంగా రూపొందించాలని ఆయన సిఫారసు చేశారు. అవి ఇవి: రోజూ20 వేల టన్నుల చెరకును ఆడగిల్లే పంచదార ఫ్యాక్టరీలు, ఏటా 6 కోట్ల 30 లక్షల పౌనుల నూలు ఉత్పత్తిచేసే కొత్త నూలుమిల్లులు, రోజూ 450 టన్నుల కాగితం తయారుచేసే ఆరు కాగితం గుజ్జుచేసేరు మిల్లులు, ఏటా 1,200 టన్నులు ఉత్పత్తిచేసే బేరియం కెమికల్ పరిశ్రమలు ముఖ్యమైనవి.

ఆంధ్రప్రదేశ్‌లో లఘుపరిశ్రమల అభివృద్ధికి అవకాశం ఉంది. ఇప్పుడున్న కుటీర పరిశ్రమలను చాల వాటిని లఘుపరిశ్రమలుగా మార్చాలని ఆయన సిఫారసు చేశారు.

ఆయన సూచించిన పరిశ్రమల అభివృద్ధికీ, ఇతర రంగాల అభివృద్ధికీ 1965—66 నాటికి 500 మెగావాట్లు, 1970—71 నాటికి 1,000 మెగావాట్ల విద్యుచ్ఛక్తి అవసరం. ఈ విద్యుచ్ఛక్తిని సరఫరా చేయడానికి 600 మెగావాట్లు ఉత్పత్తిచేసే హైడ్రో విద్యుత్ కేంద్రం, 400 మెగావాట్లు సరఫరా చేయగల థర్మల్ స్టేషన్లు నిర్మించాలని ఆయన సిఫారసు చేశారు.

రాను రాను సరుకులు ఎక్కువగా రవాణా అవుతున్నాయి. కనుక ఎక్కువగా రవాణాసౌకర్యాలు కలిగించడానికి 1800 మైళ్ల నేషనల్ హైవేస్, 13650 మైళ్ల సర్వీస్‌రోడ్లు, గ్రామీణ ప్రాంతాల్లో 35500 మైళ్ళ పొడుగున రోడ్లు నిర్మించాలని ఆయన సిఫారసు చేశారు. నాలుగు కొత్త రైల్వే మార్గాలను విశాఖపట్నం రేవు వద్ద నౌకా స్థావరాన్ని విస్తృతం చేయాలని ఆయన సిఫారసు చేశారు.

సాంకేతిక శిక్షణ సౌకర్యాలుకూడా హెచ్చించాలని 11000 ఇంజనీర్లు, 59,000 నిపుణులు, అర్ధనిపుణులు, 88,000 మంది ఉపాధ్యాయులు అవసరమని ఆయన సిఫారసుచేశారు. పబ్లిక్ ప్రైవేట్ రంగంలో తృతీయ చతుర్థ ప్రణాళికల కాలంలో ఆయన సూచించిన అభివృద్ధి పనులకు 1733 కోట్ల రూపాయలు అవసరం.

దీనిలో 1035 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం యివ్వగలదని ఆశించబడుతోంది.

అయితే డాక్టర్ లోకనాథన్ కావించిన తాత్కాలిక అంచనాలు, రాష్ట్ర ప్రభుత్వం వద్దనుంచి 384 కోట్ల రూపాయలు మాత్రమే లభించగలదని సూచిస్తున్నవి. కాగా అదనపువనరుల వినియోగం అనివార్యమై కేంద్ర సహాయం ఆపేక్షింపబడుతున్నది.

ఒక తరాన్నికి చెందిన ఈ అభివృద్ధి ప్రణాళిక లక్ష్యం రాష్ట్ర ప్రజల తలసరి రాబడిని హెచ్చింపడమనీ, ఈదశలో మన ఆంధ్రప్రదేశ్ ప్రజల తలసరి రాబడి భారతదేశ స్థాయికి చేరుకోగలదనీ, ఈ కార్యక్రమాలను అమలు జరిపినట్లయితే 1971 నాటికి రాష్ట్ర ఆదాయం 1595 కోట్లు కాగలదనీ, 1956 లో రాష్ట్ర ఆదాయం 768 కోట్ల రూపాయలే కనుక, ఈ పెరుగుదల ఏటా మాటికి 5.5 వంతులు సూచించగలదనీ, ఆయన తెలియజేశారు. ఈ అంచనాల ప్రకారం ఆంధ్రప్రదేశ్ ప్రజల తలసరి రాబడి 1971 సంవత్సరానికి 380 రూపాయలస్థాయికి చేరుకోగలదు. అప్పటికి అఖిలభారతస్థాయిని ఈ రాబడి 396 రూపాయలు ఉంటుంది.

అణ్ణామలైనగర్‌లో డాక్టర్ రాధాకృష్ణన్

కళాశాల భవనానికి ప్రారంభోత్సవం

అణ్ణామలై నగర్, ఆగస్టు 6—రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ నిన్న సాయంత్రం ఇక్కడ అణ్ణామలై విశ్వవిద్యాలయం ఆర్ట్స్, సైన్స్ కళాశాల భవనానికి ప్రారంభోత్సవం చేశారు. మద్రాసు గవర్నర్ శ్రీ విష్ణురాంమేథీ అధ్యక్షత వహించారు. విశ్వవిద్యాలయాల ఆర్థిక సహాయ సంఘం సహాయంతో 5,30,000 రూపాయల ఖర్చుతో ఈ భవనాన్ని నిర్మించారు.

రాష్ట్రపతి నైవేలీనుంచి ఇక్కడకు కారులో వచ్చారు. నైవేలీనుంచి చిదంబరం వరకు దారి పొడుగునా ప్రజలు బారులుతీరి నిలిచి హర్షధ్వానాలు చేశారు. రాష్ట్రపతి ఇక్కడకు చేరగానే విశ్వవిద్యాలయం ప్రోచాన్సలర్ డాక్టర్ ఎం. ఎ. ముత్తయ్యచెట్టియార్ వారికి పూలమాలవేశారు. విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షుడు కర్నల్ పి. సుబ్రహ్మణ్యం స్వాగతం చెప్పారు.

విశ్వవిద్యాలయం సెనేట్ హాలులో డాక్టర్ రాధాకృష్ణన్ గౌరవార్థం తేనీటివిందు జరిగింది. విశ్వవిద్యాలయ అధ్యక్షుడు గవర్నర్ అయిన శ్రీ విష్ణుధామ్‌మేథీ, ప్రోచాన్సలర్ శ్రీ ముత్తయ్య చెట్టియార్, ఉపాధ్యక్షుడు కర్నల్ సుబ్రహ్మణ్యం, సిండికేట్ సభ్యులు హాజరైనారు. ముఖ్యమంత్రి శ్రీ కామరాజనాడార్, మంత్రులు శ్రీ భక్తవత్సలం, ఆర్. వెంకట్రామన్, శ్రీ భూవరాహన్ కూడా ఈ సందర్భంలో హాజరైనారు.

తేనీటివిందు అనంతరం డాక్టర్ రాధాకృష్ణన్ ఆర్ట్స్, సైన్స్ కళాశాల భవనానికి ప్రారంభోత్సవం చేశారు. ఉత్సవానికి పలువురు ప్రముఖులు, విశ్వవిద్యాలయ సిబ్బంది, విద్యార్థులు విచ్చేశారు.

ఈ కార్యక్రమం తర్వాత రాష్ట్రపతి నటరాజస్వామి ఆలయాన్ని సందర్శించడానికై కారులో చిదంబరం వెళ్లారు. ఆలయ ప్రాంగణంలోనికి ప్రవేశించగానే ధర్మకర్తలు వారికి ఆలయ మర్యాదలతో, పూర్ణకుంభంతో స్వాగతంచెప్పారు.

పూజానంతరం చిదంబరంలోని దీక్షితారులు రాష్ట్రపతికి స్వాగతపత్రం సమర్పించారు.

రాష్ట్రపతి, వారిపరివారం రాత్రి చిదంబరంనుంచి ప్రత్యేక రైలులో మద్రాసుకు వెళ్లారు.

న్యాయమూర్తి పదవికి ఉత్తమ వ్యక్తులను ఆకర్షించేస్థితి కలగాలి

అధికారుల సహాయాలకై తాపత్రయపడే దుర్యోగం కల్పించరాదని శ్రీ సిన్హా హితవు

మద్రాసు, ఆగస్టు 6—

న్యాయవాద వృత్తినీ, న్యాయమూర్తుల పదవులనూ ఆకర్షవంతంగా చేయాలనీ, పదవీ విరమణ చేయనున్న న్యాయమూర్తులు వేరే ఉద్యోగాలకోసం అధికారుల సహాయం కోరి తాపత్రయ పడే దుస్థితిని కల్పించరాదనీ, న్యాయమూర్తులను భయరహితులుగా, సమర్థవంతులుగా ఉంచకపోతే న్యాయాన్ని ఆశ్రయించుకునిఉన్న ప్రజాస్వామ్య వ్యవస్థ ఫలవంతంకాదనీ, సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీ బి. పి. సిన్హా, మద్రాసు హైకోర్టు శతజయంతి ఉత్సవాలలో హెచ్చరించారు.

శ్రీ సిన్హా ఈ ఉత్సవాలకు అధ్యక్షత వహించి ఇట్లా ప్రసంగించారు:—"పదవీ విరమణ వయసులో సుప్రీంకోర్టు న్యాయమూర్తులకూ, హైకోర్టు న్యాయమూర్తులకూ మధ్య విభేదం చూప నక్కరలేదు. పరిశుద్ధమైన పరిసరాలలో జీవించే ఏర్పాట్లు, దానివలన పెరిగే ఆరోగ్య ఆయుర్దాయాలు ఉన్నప్పుడు, హైకోర్టు న్యాయమూర్తులు 60 వ ఏటనే పదవీ విరమణ చేయాలనే నిబంధన అనవసరం. హైకోర్టులను స్థాపించినప్పుడు ధరలు చాలా తక్కువగా ఉండేవి. ఇప్పుడు పదిరెట్లు పెరిగినాయి. జీతం 70 ఏళ్లవరకూ అదే. భారత రాజ్యాంగం అమలులోకి రావటంతో ఆ జీతం తగ్గింది. రాజ్యాంగాన్ని, ప్రాథమిక హక్కులనూ సమర్థించవలసిన న్యాయమూర్తులు, రాజ్యాంగానికి వ్యతిరేకంగా మాట్లాడలేరు. కానీ న్యాయ వ్యవస్థలో ఉన్నత స్థానాలను ఆక్రమించటానికి, ఉత్తమ వ్యక్తులను ఆకర్షించాల్సి అవసరం ఉన్నది. న్యాయవాదులుగా బాగా పరిణతులై ఉన్నత శ్రేణికి చేరినవారినే ఇటువంటి ఉన్నత స్థానాలలో నియమించాలి అనేది నిర్వివాదాంశం. లేకుంటే నైపుణి దిగజారిపోతుంది. అందువలన, సమాజం తన శ్రేయస్సును కాంక్షించి, హెచ్చు రుసుం చెల్లించటానికి ఒప్పుకోవాలి. ఈ విషయమై రాజ్యాంగాన్ని సంస్కరించటం ఇష్టం లేకుంటే, పదవీ విరమణానంతరం కూడా అదే జీతాన్ని గానీ, లేక దానిలో హెచ్చు భాగాన్ని గానీ ఇస్తూఉండాలి. అప్పుడు న్యాయమూర్తి పదవి, ఆకర్షణీయమవుతుంది. అప్పుడు న్యాయవాదులుగా అత్యున్నత శ్రేణికి వచ్చినవారు, న్యాయమూర్తి పదవికి రాగలుగుతారు. రాబడి వన్ను పెరుగుతోంది. 50 ఏళ్ల క్రిందట న్యాయమూర్తి కిచ్చే జీతం, నేడు ఇచ్చే జీతానికి 12 రెట్లు విలువైనది. స్వాతంత్ర్యం వచ్చేనాడు లభిస్తున్న జీతం విలువ నేటి జీతానికి ఆరురెట్లు విలువైనది. ఇదంతా నేను ఇట్లా బహిరంగంగా ఎందుకు చెప్పుతున్నానంటే, ప్రముఖులు, పార్లమెంటు సభ్యులు ఈ విషయాన్ని గ్రహిస్తారని ఆశ. పరిస్థితులు చెడిపోకముందే, వాటిని సరిదిద్దాలి. పదవీ విరమణకాలం సమీపిస్తున్నదనగానే, న్యాయమూర్తులు, తమ భవిష్యత్తుకోసం, అధికారంలో ఉన్నవారిని ఆశ్రయించాలని తంటాలు పడ్తున్నారు. ఇది పెరిగిపోవచ్చు. దీనివలన న్యాయ వ్యవస్థ స్వాతంత్ర్య స్థితికి భంగం కలుగుతుంది. న్యాయమూర్తులకు ఉన్న గౌరవం క్షీణిస్తుంది."

ప్రతిసారీ త్యాగాలు చేయాలనరాదు

"జీతంకోసం కొంతవరకూ త్యాగం చేయటం అవసరం అని అంగీకరిస్తాను. కానీ అందరూ ఎల్లకాలం త్యాగాలు చేయాలని ఆశించరాదు. అది మానవ నైజానికి విరుద్ధం. చట్ట సమ్మతమైన పరిపాలన లేనిదే ప్రజాస్వామ్యం నిలవదు. కాని భయంలేని, మొహమాటంలేని, పక్షపాతంలేని న్యాయపాలన వ్యవస్థ లేనిదే న్యాయసమ్మతమైన పరిపాలన సాగదు. అందువలన చిరకాలం హాయిగా పని చేయటానికి న్యాయమూర్తులకు సౌకర్యం కలిపించాలి. వారు స్వార్థానికై ఆరాటపడే స్థితి ఉండరాదు. అమెరికాలో న్యాయమూర్తులు జీవితాంతం పదవిలో ఉంటారు. వారు పదవీ విరమణ చేసినా, అదే జీతం లభిస్తుంది. బ్రిటన్‌లో న్యాయమూర్తులు 75 వ ఏట పదవీ విరమణ చేస్తారు. వారికి జీతంలో 75 శాతం పింఛను ఇస్తారు. మన న్యాయపాలన వ్యవస్థ సరిగా ఉండాలంటే, న్యాయమూర్తుల పదవీ విరమణ వయస్సును పెంచాలి. హైకోర్టు న్యాయమూర్తులను 65 వ సంవత్సరం వరకూ పదవిలో ఉండనీయాలి. ఇతర దేశాలలోవలెనే పింఛను ఇవ్వాలి."

మంగళగిరిలో జనసంఘ్ వారి నిరశనం

మంగళగిరి, ఆగస్టు 6—జనసంఘ్ పార్టీ కార్యకర్తలు పెక్కుమంది ఇక్కడి దక్షిణ తవరా డిప్యూటీ కమీషనర్ కార్యాలయముందు ఈ ఉదయంనుంచి నిరశనవ్రతం ప్రారంభించారు. 24 గంటలసేపు కొనసాగిస్తారు.

ప్రభుత్వం ఈ జిల్లాలో ఎక్కువ చౌకదుకాణాలు నెలకొల్పనందుకు నిరసనగా ఈ నిరాహారదీక్ష సవలంబిస్తున్నారు. పట్టణ జనసంఘ్ కార్యదర్శి శ్రీ జి. రమేష్‌కాపుత్ ప్రభృత నాయకులు ఈ రోజు సత్యాగ్రహంలో పాల్గొంటున్నారు. పోలీసులు జిల్లా కేంద్రంలోనూ, పట్టుపట్టు ప్రాంతాలలోనూ తగు భద్రతా చర్యలు తీసుకొన్నారు.

సంగ్రహ ప్రకటనలు

ప్రకటన

హోమియోపతి వైద్యం తపాలా ద్వారా నేర్చుకొని యం. డి. హెచ్. డిప్లమా పొందండి. ఉచిత ప్రాస్పెక్టస్ కొరకు హింద్ హోమియోపతి కాలేజి సోనెపట్ (పంజాబ్) కు వ్రాయండి.

అమ్మకం నోటీసు

తిరుమల-తిరుపతి దేవస్థానములు, తిరుపతి

ఇందువలన అందరికీ తెలియజేయునదేమనగా తిరుమల—తిరుపతి దేవస్థానములకు చెందిన దేవస్థాన అనుభవములోవున్నందు ఈ దిగువ కనిన భూములు కర్నూలు జిల్లా డోన్ తాలూకా ప్యాపిలి గ్రామంలో 27—8—1962 వ తేదీ మధ్యాహ్నం 2 గం.లకు దేవస్థానం వారిచే ఇందునిమిత్తం నియమింపబడిన ఆఫీసరుగారిచే బహిరంగ వేలములో అమ్మబడును. ఈ వేలములో పాడదలచేవారు అమ్మకం ఉద్యోగి వద్ద రు. 250/— (రూపాయలు రెండువందలయాభై) డిపాజిట్టు చెల్లించి వేలంలో పాల్గొనవలెను. ఈ అమ్మకం సరియైనదని అధికారియొక్క ఆమోదం పొందవలసి వుంటుంది. వేలం ముగిసిన వెంటనే హెచ్చు పాటదారు ఇదివరకు చెల్లించిన రు. 250/— డిపాజిట్టు కాక పెంపొందిన మొత్తములో అర్ధభాగం సొమ్మును వేలం అధికారికి చెల్లించవలెను. వేలము అమ్మకము, ఇతర షరతులు ఆ సమయంలో అమ్మకం అధికారిచే చదువబడును. డిపాజిట్టు మొత్తం రు. 250/—హెచ్చింపుటకు గాని—తక్కువ చేయుటకుగాని అమ్మకం అధికారి అధికారం వహించి వున్నారు.

సొత్తు వివరణ:
కర్నూలు జిల్లా, డోన్ తాలూకా పల్లెపల్లి గ్రామం సర్వే నంబరు 100 ఎ. 25—68 సెంట్లు— మెట్టభూమి.
కర్నూలు, (సం) సి. అన్నారావు,
3—8—62. ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్.

సమష్టి విపణిలో సుంకాలులేని భారతీయ సరుకులు

జాబితా చిన్నదిగా ఉన్నందుకు భారతదేశ విచారం: లోక్‌సభలో మొరార్జీ వివరణ

ఢిల్లీ, ఆగస్టు 6—

యూరప్ సమష్టి విపణిలో బ్రిటన్ చేరినతరవాత, సుంకాలు లేకుండా చాలా కొద్ది భారతీయ సరుకులను మాత్రం విపణిలో ప్రవేశ పెట్టడానికి అనుమతి లభించినందుకు ఆర్థిక మంత్రి శ్రీ మొరార్జీదేశాయి లోక్‌సభలో విచారం వెలిబుచ్చారు.

యూరప్‌లో ఇటీవల తన పర్యటనను గురించి, విదేశమారకద్రవ్యం కొరతను గురించి శ్రీ మొరార్జీ మాట్లాడుతూ ఇంకా ఇట్లా అన్నారు: "సమష్టి విపణిలో బ్రిటన్ చేరిన వెంటనే భారతదేశ ఎగుమతులు, అభివృద్ధి ప్రణాళికలకు కూడా విదేశ సుంకాల నిబంధనలు దశల వారీగా వర్తింప చేయడం తీవ్రమైన విషయమే అవుతుంది."

"నేను తిరిగి వచ్చిన తరువాత సమష్టి విపణి సభ్యదేశాలు బ్రిటన్ మధ్య చర్చల పరిణామాలను గురించిన సమాచారం భారతదేశానికి ఎప్పటికప్పుడు అందుతూనే ఉన్నది. అసలు ప్రతి పాదనలను కొంతవరకూ మెరుగు చేసినట్లు తెలుస్తున్నది. అప్పటికీ కూడా పరిస్థితులు మనకు ఏ మంత అనుకూలం కాదు. మన ఎగుమతులను బాగా వృద్ధి చేసుకోవలసి ఉన్నది. కాబట్టి సమష్టి విపణిలో ప్రస్తుత ఏర్పాట్లవల్ల భారతదేశ వాణిజ్యం స్థాయి ఏమాత్రం దిగజారినా తీవ్రమైన అసంతృప్తిని వెల్లడిచేస్తాము.

విదేశ ద్రవ్యసమస్య పరిష్కార కృషి

"విదేశద్రవ్యం కొరతను తీర్చడానికి కూడా ప్రభుత్వం తగు చర్యలు తీసుకొంటున్నది. దిగుమతులు సాధ్యమైనంతవరకూ తగ్గిస్తున్నది. నిరర్థకమైన, అనుమతిలేని విదేశ యాత్రలను నివారిస్తున్నది. అంతేగాక అంతర్జాతీయ ద్రవ్య నిధినుండి 250 లక్షల డాలర్లు సేకరించినది. ఈ ద్రవ్యాన్ని పొదుపుగా ఉపయోగించుకొనే ప్రయత్నాలు జరుగుతాయి."

"తృతీయ పంచవర్ష ప్రణాళిక మొదటి రెండు సంవత్సరాలకూ ప్రపంచ బ్యాంకు ద్వారా అమెరికా తప్ప ఇతర దేశాల నుంచి రూ. 1126 కోట్ల మేరకు సహాయ లభిస్తున్నది. అమెరికా నుంచీ మరికొంత సహాయం లభిస్తుంది. ప్రణాళిక మొదటి రెండు సంవత్సరాల కూడా విదేశ సహాయం లభించే సూచనలు ఉన్నాయి."

"వర్తకులు కూడా ఎగుమతులను వీలయినంతగా పెంచి విదేశమారక ద్రవ్యం కొరతను తీర్చడంలో ప్రభుత్వంతో సహకరించాలి."

హాలీఉడ్ నటి మార్లీన్ మన్రో మృతి

లాస్‌ఏంజెల్స్, ఆగస్టు 6—హాలీఉడ్‌లో ప్రముఖ నటి మార్లీన్ మన్రో (36 సంవత్సరాలు) నిన్న నిద్రపోతూనే మరణించింది. నిద్రపోవటానికి మాత్రలు ఎక్కువగా వేసుకుని చనిపోయిందట. మొదవరకూ దుప్పటి కప్పుకుని ఉన్నదట— ఒక చేతిలో టెలిఫోన్ రిసీవర్ పట్టుకొని ఉన్నదట. పోలీసులు కిటికీలోంచి గదిలోకి వెళ్లగలిగారు. మార్లీన్ మన్రో తననటనా కౌశలంతో సినిమా ప్రేక్షకుల మన్ననలు అమోఘంగా సంపాదించింది. మూడుసార్లు పెళ్లి చేసుకుంది గానీ, మూడుసార్లూ విడాకులివ్వవలసి వచ్చింది. చివరకు ఒక బిడ్డను పెంచుకోవాలని విశ్వయించుకుంది.

చిన్ననాడు పేదరికంవలనా, వాత్సల్యం బాగా అనుభవించనందువలనా, మార్లీన్ మన్రో ప్రవర్తన అతోక విధంగా ఉండేదని ఆమె మిత్రులనేవారు. మార్లీన్‌మన్రో పుట్టగానే, ఆమె తల్లికి పిచ్చిఎక్కింది. తల్లి తండ్రుల ప్రేమ సరిగా ఎరగదు. ఆమెను పెంచే పెద్దలు 12 మంది మారారు. చివరకు ఒక అనాథ శరణాలయంలో చేర్పించారు. యుద్ధకాలంలో మార్లీన్ మన్రో ఒక విమానాల కర్మాగారంలో రంగులు కొట్టే పని చేసింది. పారాచూట్ ఇన్‌స్పెక్టరుగా కూడా పని చేసింది.

ప్రస్తుతం హాయిగానే ఉన్నది. కానీ ఇట్లా మరణించింది.

అమెరికా ఇచ్చే అణుశక్తి యంత్రాలు

పర్యవేక్షణ వుండాలని షరతు

వాషింగ్టన్, ఆగస్టు 5—బొంబాయికి సమీపంలోగల తారాపూర్‌లో స్థాపించే అణుశక్తి కర్మాగారానికి అణుశక్తి ఉత్పాదక యంత్రాన్ని సరఫరాచేసే సందర్భంలో, తాము సరఫరాచేసే అన్నియంత్ర పరికరాలపైనా భద్రతకోసం పర్యవేక్షణ వుండాలని అమెరికా గట్టిగా అడగదలచింది. భారత అణుశక్తి సంఘానికి, అమెరికా అణుశక్తి సంఘానికి మధ్య ఈ వారారంభంలో చర్చలు జరిగినప్పుడు ఈ విషయాన్ని అమెరికా స్పష్టంగా తెలియజేసింది. అమెరికా ప్రభుత్వ ప్రతినిధి శ్రీ లింకన్ వైట్ నిన్న ఈ విషయం వెల్లడించారు.

అణుశక్తి ఉత్పాదక యంత్రాన్ని అమెరికా నుంచి తీసుకునే విషయమై భారతదేశం ఏ నిర్ణయం తీసుకోలేదనీ, ఇంకా సుదీర్ఘమైన సంప్రతింపులు జరుగుతున్నాయనీ వారు చెప్పారు. అమెరికా ఇచ్చే యంత్రం ఉత్పత్తిచేసే యురేనియం ఇంధనాన్ని ఫ్లుటోనియంగా అణ్వాస్త్రాలకు ఉపయోగించుకోకుండా చూసేందుకై పర్యవేక్షణ వుండాలని అమెరికా కోరుతున్నదని వారు చెప్పారు. ఈ పర్యవేక్షణ అంతర్జాతీయ అణుశక్తి సంస్థ జరపడం మంచిదని అమెరికా భావిస్తున్నదనీ, దీనికి భారతదేశం అభ్యంతరం చెప్పేటట్లయితే అమెరికా స్వయంగా పర్యవేక్షణ జరిపే విషయాన్ని పరిశీలిస్తుందనీ వారు చెప్పారు.

ప్రధాని నెహ్రూతో శ్రీ కైరాన్ భేటీ

ఢిల్లీ, ఆగస్టు 6—పంజాబ్ ముఖ్యమంత్రి శ్రీ ప్రతాప్‌సింగ్ కైరాన్ నిన్న ప్రధాని నెహ్రూను కలుసుకున్నారు. శ్రీ నెహ్రూ ఆరోగ్యం చక్కగా వుందని వారు చెప్పారు. ప్రధాని చాలా ఉల్లాసంగా, హాయిగా వున్నారని వారు విలేఖరులతో అన్నారు. శ్రీ కైరాన్ నిన్న దేశీయాంగమంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రిని కూడా కలుసుకున్నారు. వారిద్దరినీ కూడా తాను కేవలం మర్యాదపూర్వకంగా కలుసుకున్నట్లు శ్రీ కైరాన్ చెప్పారు.

టొమాటో తోటలకు కొత్త రసాయనం

లండన్, ఆగస్టు 6-రామములగ(టొమాటో) తోటలకు ఉపయోగపడే కొత్త రసాయనాన్ని బ్రిటన్‌లో ఒక సంస్థ తయారు చేసినది. ఇది పాడి. క్రిములూ,సీముల నిరోధానికి, మొక్కపూగా పెరిగి ఫలసాయం ఎక్కువ కావడానికి తోడ్పడుతుంది. తోటలలో పెంచే మొక్కలకూ, గాజుకుండ్లలో పెంచే మొక్కలకూ కూడా దీనిని చల్లవచ్చు.

టొమాటో మొక్కలకు చల్లడానికి ఉపయోగపడే రసాయనాలలో సార్వంగా లభించే మొదటి రసాయనం ఇదేనని అంటున్నారు.

కటాంగాలో విమాన యానాల నిషేధం

ఎలిజబెత్‌విల్, ఆగస్టు 6—కటాంగాలో ఐక్యరాజ్య సమితి ఆధీనంలోని విమానాశ్రయాల మధ్య సమితి విమానయానాలు తప్ప మిగతా విమానయానాలన్నింటినీ సమితి నిషేధించినది. ఎలిజబెత్‌విల్‌లో విమానాశ్రయానికి వచ్చే విమానాలు, విమానాశ్రయంనుంచి వెళ్లే విమానాలపై కూడా ఆంక్షలు విధించినట్లు సమితి ప్రతినిధి ఒకరు తెలిపారు.







దక్షిణ కొరియాలో — జనరల్ పార్క్ చుంగ్ హీ ప్రభుత్వాన్ని పడగొట్టటానికి కుట్ర చేసినారన్న ఆరోపణలపై నిర్బంధంలో ఉన్న సియోల్ మాజీ మేయరు కింసాంగ్‌నూ, మరి 24 మందినీ న్యాయస్థానంలో శుక్రవారంనాడు హాజరు పెట్టారు. కింసాంగ్ చేతులకు కట్టిన తాళ్ళను ఒక సైనిక పోలీసు విప్పుతున్నాడు

సమష్టి హక్కులున్న చెరువుల క్రింద ఆయకట్టుపై 1/3 భాగంశిస్తు

పూర్తి పంటకు నీరు రానపుడు శిస్తు మినహాయింపు: మంత్రి వివరణ

(ఆంధ్రప్రభ ప్రతినిధి) హైదరాబాదు, ఆగస్టు 5—

సమష్టి హక్కుగల జలాధారాల ఆయకటు భూములపై 1/3 భాగం మాత్రమే శిస్తు విధిస్తున్నామనీ, 4 మాసాల నీటి పారుదల వసతి గల భూములకు 2 మాసాలు మాత్రమే నీరు లభ్యమైనపుడు శిస్తు మినహాయింపు మంజూరు చేయడం జరుగుతుందనీ రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి శ్రీ నూకల రామచంద్రారెడ్డి శాసన సభలో అన్నారు.

రాష్ట్ర శాసనమండలిలో అదనపు భూమి శిస్తు శాసనాన్ని మంత్రి శ్రీ రామచంద్రారెడ్డి ప్రతిపాదించారు. వారు శాసనాన్ని, సెలెక్టు సంఘం చేసిన సవరణలను మంత్రి వివరించారు. భూమిశిస్తును గురించి ప్రభుత్వం నియమించిన వివిధ సంఘాల సిఫార్సులన్నింటినీ పరిశీలించి ఈ బిల్లును రూపొందించామని వీరన్నారు.

జమాబందీ కాలంలో చిన్న జలాధారాలను ఉన్నతస్థాయికి వర్గీకరించి, శిస్తులు పెంచే వీలున్నదని ఒక సభ్యుడు ఫిర్యాదు చేశారు.

ఈ బిల్లుపై శాసనసభలో జరిగిన చర్చ సందర్భంలో శ్రీ తెన్నేటి విశ్వనాథం ఈ క్రింది విధంగా అన్నారు:—భూమిశిస్తు మినహాయింపు ననుగురించి నిర్దుష్టమైన శాసనం ఏదీకానీ అమలులో లేదు. ఈ కారణంగా రైతులు శిస్తు మినహాయింపును కోరడానికి ఏలాటి హక్కులులేవు. రెవెన్యూబోర్డు స్టాండింగు ఆర్డర్సు' ప్రకారం శిస్తు మినహాయింపులు ప్రభుత్వ దయాదాక్షిణ్యాలకు సంబంధించినవి మాత్రమే.

'ఈ శాసనంలోని 5వ క్లాజు రాష్ట్రంలోని 90 వేల ఎకరాల ఆయకట్టుకు మాత్రమే సంబంధించబడి ఉన్నందున, ఈ అంశాన్ని మినహాయించవచ్చునని శ్రీ తెన్నేటి అన్నారు. కానీ ఇందుకు మంత్రి సమ్మతించ లేదు. కనీసం అదనపు శిస్తుపై తిరిగి సుంకాలు వసూ చేయకుండా చూడాలని శ్రీ పి. సుందరయ్య కోరారు. ఈ విజ్ఞప్తిపై కూడా మంత్రి తమ వైముఖ్యాన్ని వ్యక్తపరచారు.

జిల్లాలలో వర్షాధారంగల చెరువుల జాబితాలో కలెక్టరు చూసే చెర్వులు కాలువలను గురించి జిల్లా గెజిట్‌లోగాక, రాష్ట్ర గెజిట్‌లో ప్రచురించాలని శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య చేసిన సవరణను శాసనసభ సమ్మతించింది.

ఈ శాసనంలోని 3వ సెక్షన్ 4వక్లాజుమండీ వర్షాధారంగల చెర్వుల ఆయకట్టు పరిమితి 20 ఎకరాలకు లోపుగా ఉన్నప్పుడు అన్వయింప చేయరాదని శ్రీ సుందరయ్య ప్రతిపాదించిన మరొక సవరణకు ప్రభుత్వం తమ సమ్మతి తెలియచేసింది.

ఆ తర్వాత 11వక్లాజుపై వ్యాఖ్యానిస్తూ మంత్రి శ్రీ రామచంద్రారెడ్డి ఈ క్రింది విధంగా అన్నారు:—ఈ ఒక్క అంశం ఫలితంగా ఇతర శాసనాలను సవరించడానికి ప్రయత్నించే కన్నా ప్రభుత్వం వేరుగానే ఒక శాసనం చేయవచ్చు. స్థానిక సంస్థల సెస్సుల పరిమితిని తగ్గించడానికే ఈ అంశాన్ని పొందుపరచారు. కానీ ఈ అంశంలో ఇతర శాసనాలు సవరణ అవుతున్నందున పూర్తిగా ఉపసంహరించుకోవాలని యోచిస్తున్నాము.

శ్రీ సుందరయ్య:—11వ క్లాజును ఏ పరిస్థితుల్లోనూ ఉపసంహరించుకోవడానికి వీలు లేదు.

ముఖ్యమంత్రి:—ఈ అంశం వల్ల అంత పెద్దగా ఏలాటి తగాదా లేకుండా అట్లాగే ఉంచడానికి ప్రభుత్వానికి ఏలాటి అభ్యంతరం లేదు.

శ్రీ సుందరయ్య:—ఇప్పుడు ఉపసంహరిస్తామని కోరటం పరికాదు. సెలెక్టు సంఘ సిఫార్సులలో పై బిల్లును ఆమోదించడం జరిగింది.

సభాపతి:— మనకు తెలిసికూడా ఎందుకు పొరపాటు చేయాలి?

శ్రీ సుందరయ్య:—ఇటువంటి పరిస్థితులను నిషేధించే అంశాలు రాజ్యాంగంలో లేవు.

సభాపతి:—ఈ విధానం అంత సబబుగా ఉన్నట్లు నామనస్సుకు తట్టడం లేదు.

శ్రీ నాగిరెడ్డి:—స్థానిక సంస్థల శాసనాలను ప్రభుత్వం సవరించిన తరువాత మనం ఈ అంశాన్ని భూమిశిస్తు శాసనంనుంచి మినహాయించవచ్చు. సుంకాలను తగ్గించడానికే సెలెక్టు సంఘం 11వ క్లాజును పొందు పరచింది. ఈ క్లాజును ఇప్పుడు ఉపసంహరిస్తే సెలెక్టు సంఘం రైతులకు ఇవ్వదలచుకొన్న రక్షణకు భంగం వాటిల్లగలదు.

ముఖ్యమంత్రి:—ఈ విధానం ఒక నిర్దుష్టమైన సంప్రదాయంగా ప్రతిపక్షాలు లెక్కకు తీసుకొనకపోతే, పై అంశాన్ని యథావిధిగా ఉంచడానికి మాకేలాటి అభ్యంతరం లేదు.



ఇంపీరియల్ కెమికల్ ఇండస్ట్రీస్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్

సమితిలో భారత శాశ్వత ప్రతినిధిగా నియుక్తులైన శ్రీ బి. ఎన్. చక్రవర్తి, సమితి కార్యదర్శి శ్రీ థాంట్‌కు, జూలై 30 నాడు తమ అధికార పత్రాలను సమర్పించారు

వార్తల్లో విడ్డూరాలు:—

'స్టాలిన్ గ్రాడ్ ముట్టడి కథ సర్వం బూటకం'

అమెరికాచే ఎక్కువపని చేయించటానికి కల్పించారట

టక్సాన్, అగస్టు 6—

"స్టాలిన్ గ్రాడ్ ముట్టడిని గూర్చి బ్రహ్మాండంగా ప్రచారం చేసిన కథఅంతా వట్టి నాటకం. బూటకం యుద్ధ కృషిలో అమెరికా చేత ఎక్కువపని చేయించటానికి అల్లిన కల్పనతప్ప వారేమీకాదు" అని యుద్ధకాలపు మాజీ మేజర్ జనరల్ ఎడ్విన్ వాకర్ నిన్న విలేఖరుల గోష్టిలో ప్రకటించారు.

స్టాలిన్‌గ్రాడ్ ముట్టడిలో ఏనాడు 30000 మంది జర్మన్ సైనికులకు మించిలేరు. 1942 యుద్ధంలో మూడుసార్లను మించి స్టాలిన్ గ్రాడ్ నగరంపై నూటినా దాడిజరిగినదేలేదు. ప్రాచ్యరంగాన జర్మనీతో యుద్ధంలో ఈ ముట్టడితోనే యుద్ధం పరిస్థితి తారుమారైనట్లు అనుకోటం అంతా భ్రమ.

పన్నెండు సంవత్సరాల క్రితం అమెరికన్ యుద్ధ కార్యాలయ సభ్యులకు సంగతులు నివేదిస్తూ మాస్కోలోని అమెరికన్ మిషన్‌తో ఉన్న ఒక అమెరికన్ సేనాపతి "స్టాలిన్‌గ్రాడ్ యుద్ధం కథ అంతా బూటకం. అమెరికాచే ఎక్కువ కృషి చేయించటానికి పన్నిన నాటకం" అని అమెరికన్ సేనాపతులకు వివరించాడని వాకర్ తన మాటలను సమర్థిస్తూ ఉటంకించారు.

ప్రపంచ శాంతిపక్షాల ముష్టాముష్టి యుద్ధం

బ్రిస్‌బేన్, అగస్టు 6—ప్రపంచ శాంతి సాధనకై కృషి చేస్తున్న రెండు 'శాంతి పక్షాలు, నిన్న ఇక్కడే ఒకేచోట బహిరంగ సమావేశాలు ఏర్పరచటానికి పోటీ పడటంలో గంటన్నర సేపు పెద్ద గందరగోళం గ్రుద్దులాటలూ అయి, 'ఒకరినొకరు పిడికిళ్ళతో పొడుచుకుంటూ, తన్నుకుంటూ, కొట్లాడ కొంటూ ఒకరినొకరు హేళనతో కేకలు సాగించారు. ఇదటి 'హైడ్ పార్క్ కార్నర్'లో జరిగిన ఈ గల్లంతును ఆపటానికి ప్రత్యేక పోలీసు బృందాలకు రపింపవలసి వచ్చింది.

క్వీన్స్‌లాండ్(ఆస్ట్రేలియా) కార్మిక పక్షం యువజన సంఘం, క్వీన్స్‌లాండ్ శాంతి సంఘమూ, ఇర్వురూ కూడా, నిన్న హిరోషిమా పై అటంబాంబు ప్రయోగ 17 వ వార్షికోత్సవ సమావేశానికై ఈ పార్కులో బహిరంగ సభ జరుపుకొనేందుకు పోటీపడ్డారు. యువజన సంఘ నాయకుడు, శాంతి సంఘాన్ని కమ్యూనిస్టులను తిట్టసాగాడు. యువజన సంఘ పతాకాలను, బ్యానర్లను, శాంతిసంఘం చింపి చిందరవందర చేశారు.

ఎస్కిమోలకు పొంగు వ్యాధి

ఫ్రాంబిషర్‌బే, అగస్టు 6—కెనడా వాయువ్య ప్రాంతంలోని ఫ్రాంబిషర్‌బే ఆస్పత్రికి, పొంగు వ్యాధితో ఐదుగురు ఎస్కిమోలు మెర్విల్లీద్వీపు కర్ణం నుగ్ యాలిక్ నుండి నిన్న విమానంలో చేరుకొన్నారు. (మెర్విల్లీలో ఈ సెటిల్‌మెంటు ప్రాంతం ధృవ మండలం అంచుకు 200 మైళ్ళు ఉత్తరంగా ఉన్నది). మరొక ఎస్కిమో విమానం దిగగానే ఇదే వ్యాధితో మరణించాడు. గత కొద్ది వారాలలో పొంగు వ్యాధితో బధపడి 40 మందైనా ఇలా ఇవటికి వచ్చినట్లు ఆస్పత్రి వైద్యుడు డా. పి. స్పర్డ్ వెల్లడించారు.

తెల్లవారు ఉత్తర ధృవ ప్రాంతంలో ప్రవేశించకపూర్వం ఎస్కిమోలు పొంగు వ్యాధి ఉంటుందనే ఎరుగరు. ఈ వ్యాధిని తెల్లవారే అక్కడికి సంక్రమింప చేశారు. ఎస్కిమోలు పొంగువస్తే తట్టుకోలేరు. ఈ వ్యాధిని ఎదిరించగల శక్తి వారిలో చాల తక్కువ అయినందున ఎస్కిమోలకు ఈ వ్యాధి చాల ప్రమాదకరంగా పరిణమిస్తుందని పేస్సర్గ్ అన్నారు.

తనుతప్పిపోయినట్లు తెలియని కెన్యామంత్రి

లండన్, అగస్టు 6—కెన్యా ఆర్థికమంత్రి శ్రీ జేమ్సు గిచురూ మొన్న ఒకచోటికి వస్తానని చెప్పి తిరిగి కనబడకపోవటంతో తప్పిపోయాడనీ పత్రికలలోనూ, పోలీసు వర్గాలలోనూ అలజడి కల్లోలం ఈయనకోసం వెదకుతూ లండన్ పరిసరాలంతటా సాగాయి.

తీరా నిన్నరాత్రి ఈయన స్వయంగా ఏ అలజడి లేకుండా ఎడిన్‌బర్గ్ రైలు స్టేషన్‌లో లండన్‌కు తిరుగు టిక్కెట్టుకొని ప్రయాణమవుతూ కనిపించారు. వారాంతంలో హాయిగా గడిపేందుకు ఈయన ఎడింబర్గ్ వెళ్ళి మరుసటి రోజంతా అక్కడ హాయిగా గడిపారని లండన్‌లోని కెన్యా ఏజెంటు ఆర్బర్ వెల్లడించారు.

ఇలా తను తప్పిపోయినట్లు ప్రకటించారని కూడా జేమ్సు గిచురూకు తెలియదట. సోమవారం లండన్‌లో తన హోటలులో ఎవరితోనో పనులుండి అందు నిమిత్తం నిన్న రాత్రి లండన్‌కు బయలుదేరారట.

అంతర్రాష్ట్రీయ సాంస్కృతిక బృందాలు

హైదరాబాదు, అగస్టు 6—వివిధ రాష్ట్రాల ప్రజలమధ్య సాంస్కృతిక సంబంధాలను పెంపొందించే ఉద్దేశంతో భారత ప్రభుత్వం అంతర్ రాష్ట్ర సాంస్కృతిక బృందాల మార్పిడి కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఈ కార్యక్రమం క్రింద పంజాబీ, కేరళ రాష్ట్రాల బృందాలు 1961 లోనూ, ఒరిస్సా మధ్యప్రదేశ్‌ల బృందాలు 1962 లోనూ ఆంధ్రప్రదేశ్‌కు వచ్చాయి. అలాగే ఆంధ్రప్రదేశ్ కూడా ఈ సంవత్సరం ఒక బృందాన్ని పంజాబ్‌కు పంపింది.

అదే విధంగా ఈ ఏడు సెప్టెంబర్, అక్టోబరు నెలలో అస్సాం, మణిపూర్‌లకు ఒక బృందాన్ని పంప నిర్ణయించారు. ఈ సందర్భంలో ఆ బృందాని కయ్యే రాకపోకల ఖర్చు లన్నిటినీ ప్రభుత్వమే భరిస్తుంది. అంతేగాక దిన భత్యాన్ని స్వంత ఖర్చులకు డబ్బు కూడా ఇస్తారు. ఈ బృందాల కార్యక్రమాలను చూడటానికి అమ్మే టిక్కెట్లపై వచ్చిన డబ్బును ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు ఆ బృందం ఖర్చులకే వినియోగించి మిగిలిన డబ్బును ఆ బృందానికి ప్రతిఫలంగా ఇస్తారు.

ఈ బృందాలు ప్రదర్శించే కార్యక్రమాలలో కూచిపూడి నాట్యం, కర్నాటక సంగీతం, తెలుగు జానపద నృత్యాలు, కవాలీ, భజనలు, ఆంధ్రప్రదేశ్‌లో ప్రచారంలోవున్న వాద్య సంగీతాలు వంటివి వుంటాయి. అంతేగాక ఆంధ్రప్రదేశ్ ప్రజల జీవన విధానాన్ని ప్రతిబింబింపచేసేవాటిని కూడా యీ కార్యక్రమాలలో చేర్చవచ్చు. అయితే అటువంటి ప్రదర్శనలు 15 నిముషాల కన్నా ఎక్కువ వుండకూడదు.

అమెరికాచే మరొక ఉపగ్రహం విడుదల

కాలిఫోర్నియా, అగస్టు 6—అమెరికా వైమానికశాఖ నిన్న కాలిఫోర్నియాలో ఆర్గుయెల్లో అగ్రంనుండి ఒక ఉపగ్రహాన్ని రోదసిలోకి పంపినది. ఈ ఉపగ్రహాన్ని కక్ష్యలోకి పంపటంలో అట్లాస్—ఏజీనా రాకెట్‌ను వాడారని ప్రకటించింది. ఇంతకుమించిన వివరా లేవీ తెలుపలేదు.

ఏడాదికి 140 లక్షల టన్నుల ముడి పెట్రోలు

1966 నాటికి లక్ష్యాన్ని సాధించగలమని శ్రీ మాలవీయ విశ్వాసం

మద్రాసు, అగస్టు 5—

ముడి పెట్రోలు ఉత్పత్తికి నిర్దేశించిన 140 లక్షల టన్నుల లక్ష్యాన్ని 1966 నాటికి సాధించగలమని విశ్వసిస్తున్నట్టు కేంద్ర గనులు, ఇంధనముల శాఖ మంత్రి శ్రీ కె. డి. మాలవీయ నిన్న ఇక్కడ తెలియజేశారు.

తృతీయ ప్రణాళిక అంతంనాటికి దేశంలో పెట్రోలు వాడకం ఎంతవుంటుందో ఉత్పత్తి కూడా అంతే వుండేటట్లు చూడాలనీ, అంటే దాదాపు 150 లక్షల టన్నుల నూనెను ఉత్పత్తి చేయవలసి వుంటుందనీ వారు చెప్పారు.

శ్రీ మాలవీయ నిన్న ఉదయం ఢిల్లీనుంచి విమానంలో ఇక్కడకు వచ్చారు. నైవేలీలో థర్మల్ విద్యుచ్ఛక్తి కేంద్రం ప్రారంభోత్సవానికి హాజరయే నిమిత్తం వారుఇక్కడకు వచ్చారు. విమానాశ్రయంలో పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ వారు పై విధంగా తెలియజేశారు.

46 కోట్ల రూపాయల విలువగల రంగులను, పరికరాలను, ఇటలీనుంచి అప్పుగా పొందే విషయం ఎంతవరకు వచ్చిందని ప్రశ్నించగా, ఇంతవరకు ఏమీ నిర్ణయం కాలేదని వారు చెప్పారు.

ఎగువ అస్సాంలో నూనె బావుల అన్వేషణ విషయంలో అస్సాం ప్రభుత్వంతో ఏకీభావం కుదిరిందా అని ప్రశ్నించగా త్వరలో ఈ చిన్న సమస్యలన్నీ పరిష్కారం కాగలవని వారు చెప్పారు.

రాజస్థాన్‌లోని జైసల్మేర్ ప్రాంతంలో నూనె బావుల అన్వేషణ విషయం ప్రశ్నించగా నూనె సహజ వాయువుల సంపదానికి సహాయం చేస్తున్న ఫ్రెంచి కంట్రాక్టర్లు అక్కడకు ప్రత్యేక బృందాన్ని పంపారని శ్రీ మాలవీయ చెప్పారు. వచ్చే శీతాకాలంలో ప్రత్యక్ష పరిశీలన జరుపుతారని వారు చెప్పారు.

దక్షిణాదిన స్థాపించ దలచిన నూనె శుద్ధి కర్మాగారాన్ని ఎక్కడ నెలకొల్పాలో నిర్ణయించడానికి ఇంకా పరిశీలనలు సాగుతున్నాయని వారు తెలియజేశారు.

హిమాచల్ ప్రదేశ్‌లో నికెల్, కోబాల్ట్ గనులు

హిమాచల్‌ప్రదేశ్‌లో నికెల్, కోబాల్ట్ గనులను ఇటీవల కనుగొన్నారని శ్రీ మాలవీయ తెలియజేశారు.

ఈ ఖనిజాల పరిమాణాన్ని అంచనా వేయడానికై భారత భూగర్భ పరిశోధనశాఖ పరిశీలన జరుపుతుందని వారు చెప్పారు.

భారత భూగర్భ పరిశోధనశాఖ మద్రాసు, కేరళ విభాగాల సిబ్బంది సమావేశంలో ప్రసంగిస్తూ వారు పై విషయం తెలియజేశారు.

ఖనిజాలకోసం భూగర్భ శాస్త్రజ్ఞులు దేశమంతటా తీవ్రంగా గాలిస్తున్నారనీ, త్వరలోనే ఖనిజ సంపదను పూర్తిగా వెలికి తీయడానికి ప్రయత్నిస్తున్నారనీ వారు అన్నారు.

భారతదేశంలోనూ, చైనాలోనూ నిజానికి ఆసియా అంతటిలోనూ కూడా ఇనుము, ఉక్కుకాక ఇతర లోహాల గనులు చాలా తక్కువగా వున్నాయని ఇటీవల అంతర్జాతీయ భూగర్భ శాస్త్రజ్ఞుల మహాసభలో పేర్కొన్నారనీ, అయితే తాను అలా భావించడం లేదని, భారతదేశం త్వరలో ఒకనాటికి రాగి ఉత్పత్తిలో స్వయం సమృద్ధంకాగలదని భావిస్తున్నాననీ వారు చెప్పారు. తృతీయ ప్రణాళిక అంతానికి 27 వేల టన్నులు, నాల్గవ ప్రణాళిక అంతంనాటికి 40 వేల టన్నులు రాగి ఉత్పత్తి చేయగలమనడంలో సందేహంలేదని వారు చెప్పారు

-Printed and Published by S. V Swamy B.A., on behalf of Andhra Prabha Limited and Printed at Andhra Prabha Press and published at Chittoor. Editor Neelamraju Venkataseshaiah.


బిన్నీవారి టస్సూర్‌తో రంగు కోట్లు డ్రిల్‌తో* తెల్ల ట్రౌజర్లు
ఆఫీసు పనికి ధరింపదగిన జత

బిన్నీవారి టస్సూర్లు మరియు డ్రిల్సు ఎంతో తేలికగా, సుఖంగా, మన్నికగా వుంటాయి. అవి శ్రేష్ఠమైన పత్తితో తయారైనవి. ఆకర్షణీయమైన అనేక రంగులలో మరియు తెలుపులో కూడా దొరకును.

ది బెంగుళూర్ ఉలెన్, కాటన్ & సిల్క్ మిల్స్ కంపెని లిమిటెడ్ అగ్రహారం రోడ్డు, బెంగుళూరు-2

బిన్నీ అండ్ కొ (మద్రాసు) లిమిటెడ్ వారి గా

*వాలామటుకు ఈ బట్టలు 'శాన్ ఫొరైజ్డ్' ట్రేడు మార్కు కలిగి ఉంటాయి. అవి మెస్సర్స్ క్లూయెట్ పీబాడీ & కంపెని ఇంక్ యు. ఎస్. ఎ. వారిది. దీనిని ఉపయోగించుటకు మేము రిజిష్టరు కావింపబడినాము.

JWT/BM/TD/1782

కేశ శృంగారమునకు తగిన హేర్ ఆయిల్

ప్రతి రోజూ శిరస్సునకు నూనె పూసి ఇవికేటట్లు మర్దన చేయుటవల్ల భారతీయ పురుషుల కేశములు ఒత్తుగా పెరుగుటయు మరియు నలుపుగాను వుంటాయి.

నూనె ధారాళంగా మొదలంట చేరుచుండుటవల్ల శిరోజములు ఒత్తుగా పెరుగుతాయి. అందుచేతనే పుట్టియందుగల సహజసారమును హెచ్చించేనిమిత్తం వాడే నూనెను ఎన్నుకొనుట మానవునికి చాలాముఖ్యాంశం.

టాటావారి హేర్ ఆయిల్స్ మీ శిరోజములకు పోషక సారముల నిచ్చి, వాటిని ఒత్తుగా పెరుగుటకును, ఆరోగ్యముగా నుంచుటకును సహాయపడును. ఇవి కేశములకు ప్రకాశమునిచ్చి నున్నగా అణచి వుంచుతాయి.

టాటావారి కోకొనట్ మరియు కేస్టర్ హేర్ ఆయిల్స్ మనోహరమైన పరిమళం గలవి. మూడు సైజులలో లభించు చున్నవి.

టాటావారి హేర్ ఆయిల్స్

THOY-11-TEL

Regd. No. A-4
ANDHRA PRABHA, CHITTOOR.
సంపుటి : 25 — సంచిక : 217
4 పేజీలు వెల : 7 నయాపైసలు
చిత్తూరు : బుధవారం
8-8-1962

THE LARGEST CIRCULATED TELUGU DAILY

802490

ఎడిటర్: నీలంరాజు వెంకట శేషయ్య
SIMULTANEOUSLY PUBLISHED FROM CHITTOOR & VIJAYAWADA

అనంతపురం పంటల తెగుళ్లకు విమానాలనుంచి మందు

అనంతపురం, ఆగస్టు 7— సింగనమల, ఉరవకొండ, రాయదుర్గం, గుత్తిసమితి ప్రాంతాలలో వేరుశనగ వగైరా పంటలకు పట్టిన ఎర్రపురుగు తెగులును నివారించటానికి విమానంనుంచి మందు చల్లటానికి ప్రభుత్వం ఒప్పుకుంది. రైతులు సగం ఖర్చు భరించాలి. రైతులకు మారుగా సమితులు సగం భరించాలని జిల్లా వ్యవసాయ శాఖాధికారి సిఫార్సుచేశారు. (మ. వి.)

అదనపు శిస్తు బిల్లుకు శాసనమండలి ఆమోదం

అన్యాయాలు రాకుండా చూస్తానని మంత్రి హామీ

'చిన్న రైతులను మినహాయిస్తే భూములు ఖండాలవతాయి'

(ఆంధ్రప్రభ ప్రతినిధి) హైదరాబాదు, ఆగస్టు 7— అదనపు భూమిశిస్తు బిల్లును శాసనమండలి నేడు ఆమోదించి సభ నిరవధికంగా వాయిదా పడింది. చట్టం అమలుచేయటంలో ఎవ్వరికైనా అన్యాయం జరుగుతే, తాను దానిని సరిచేయగలనని మంత్రి హామీఇచ్చారు. చిన్న రైతులను ఈ శిస్తు విధింపునుంచి మినహాయిస్తే, భూములన్నీ చిన్న చిన్న ఖండాలయి పోతాయని మంత్రి వివరించారు. కమ్యూనిస్టులు బిల్లుకు నిరసనగా సభనుంచి విష్క్రమించారు.

ప్రతిపక్షాలవారు 89 సవరణలు ప్రతిపాదించారు. వేటినీ సభ ఆమోదించ లేదు. ప్రతిపక్ష సభ్యులు శ్రీయుతులు సదాశివన్, టి. ఎన్. రామారావు, పింగరాజు రామకృష్ణయ్య ప్రభృతులు సవరణలను ప్రతిపాదించారు.

వివిధ సవరణలకు సమాధానమిస్తూ మంత్రి ఇట్లా చెప్పారు:—"ఉన్న శిస్తులను, పన్నులను మంకాలను అన్నింటినీ గురించి సక్రమంగా ఆలోచించినమీదటనే ప్రభుత్వం ఈ బిల్లును రూపొందించినది. ఈ బిల్లుమూలంగా రూ. 12 కోట్లు అదనపు ఆదాయమొస్తుందనుకుంటారు. పరిశీలక సంఘంలో ప్రతిపక్ష సభ్యులు చేసిన సూచనలలో ఆచరణయోగ్యమైన వాటిని ఆమోదించాము. వాణిజ్యపు పంటలపైన మంకం తీసివేసి, వాటిపై కూడా ఈ శిస్తు విధిస్తున్నాము. వాణిజ్యపు పంటల మంకం చాలా జటిలంగా ఉన్నది. పైగా దాని వలన పెద్ద ఆదాయమూ లేదు. ముందు ముందు డబ్బుకోసం తిరిగి వాణిజ్యపంటలపై పన్ను విధించుతామేమో (నవ్వులు). ఎవ్వరికైనా గట్టిగా అన్యాయం జరిగితే, దానిని ప్రభుత్వం సరిచేస్తుందని హామీ ఇస్తున్నాను. అవసరమైనప్పుడు చట్టాన్ని సవరిస్తాము. తెలంగాణాలో శిస్తు హెచ్చుగా ఉన్నమాట నిజమే. ఇప్పుడు మరీ పెరుగుతుంది. చిన్నసీటి వసరుల మరామతులను ఆయకట్టుదారులకే అప్పగిస్తున్నాము. కంట్రాక్టర్లు ఉండరు. చిన్న చెరువుల క్రింద ఆయకట్టుకు ఒకేవిధమైన శిస్తు వేయాలని ప్రతిపక్షం చేసిన సూచనను పరిశీలక సంఘంలో ఆమోదించాము. ప్రకాశం గారి పేరు చెప్పిఅయినా, పదిరూపాయలలోపు శిస్తువారిని మినహాయించాలని ఒకరు కోరారు. చిన్నవారిని మినహాయిస్తే, భూములన్నీ చిన్నఖండాలై పోతాయి. అది మంచిదికాదు. శిస్తు మాఫీ చేసినప్పుడు సెస్సులను కూడా రద్దుచేసే వీలు లేదు. సెస్సులు స్థానిక సంస్థలకు పోతాయి. స్థానిక సంస్థలకు డబ్బు లేకుండా చేయరాదు."

బీహారు నాన్‌గెజెటెడ్ ఉద్యోగుల నిరసన

పాట్నా, ఆగస్టు 7—తాత్కాలిక సహాయం చేయాలనీ, వేతన ప్రమాణాలను పెంచాలనీ, ఉద్యోగ సౌకర్యాలను అధికం చేయాలనీ తాము కోరుతున్న కోరికలను ప్రభుత్వం దృష్టికి తీసుక రావడానికై సెప్టెంబరు ఆఖరు వారంలోగానీ, అక్టోబరు మొదటి వారంలోగానీ మూక ఉమ్మడిగా 'కాజువల్' సెలవు పెట్టాలని బీహార్ రాష్ట్ర నాన్—గెజెటెడ్ ఉద్యోగుల సమాఖ్య మొన్న నిర్ణయించింది.

ఢేబర్‌సంఘ సిఫార్సుల అమలుకు నిర్ణయం

ఢిల్లీ, ఆగస్టు 7—షెడ్యూల్డు ప్రాంతాలు షెడ్యూల్డు జాతులపై ఢేబర్ సంఘం చేసిన సిఫారసులను అమలు జరపాలని ప్రభుత్వం నిశ్చయించినట్లు దేశీయాంగమంత్రి శ్రీ లాల్ బహదూర్‌శాస్త్రి రాజ్యసభలో తెలిపారు.

పాకిస్తాన్ నుంచి భారత దేశానికి రావలసిన డబ్బు విషయంలో ఉభయదేశాలు ఇంత వరకూ ఒక అంగీకారానికి రాలేకపోయినట్లు ఆర్థికమంత్రి శ్రీ మొరార్జీదేశాయ్ తెలిపారు.

ప్రాథమిక విద్యకు ప్రత్యేక డైరెక్టరు

హైదరాబాదు, ఆగస్టు 7—ప్రాథమిక విద్యనిర్వహణకై ప్రభుత్వం ప్రత్యేక డైరక్టరును నియమించ తలపెట్టినదని, మంత్రి శ్రీ పల్లంరాజు శాసనమండలిలో చెప్పారు. మంత్రివర్గం ఈ విషయమై పరిశీలిస్తున్నదని విద్యామంత్రి శ్రీ పి. వి. జి. రాజు చెప్పారు.

లడఖ్ పై ఆగస్టు 13న లోక్‌సభ చర్చ

ఢిల్లీ, ఆగస్టు 7—లడక్‌లో సరిహద్దు పరిస్థితులను గురించి లోక్‌సభ ఆగస్టు 13న చర్చిస్తుందని, సభా కార్యకలాపాల సలహా సంఘం నిన్న సమావేశమయినప్పుడు ఈ నిర్ణయం చేసినట్లు తెలుస్తున్నది.

ఢిల్లీలో విద్యుచ్ఛక్తి లోటును గురించి కూడా చర్చించాలని సంఘంనిశ్చయించినట్లుతెలుస్తోంది.

జోర్హాట్‌లో 500 గృహాలకు వరదముంపు

జోర్హాట్, ఆగస్టు 7—జోర్హాట్‌లో తోకాళి నదీతీరాన గల సుమారు 500 గృహాలు నిన్న వరదనీటిలో మునిగిపోయాయి. రైల్వేస్టేషన్ సమీపంలో సైనిక సరఫరా కేంద్రానికి కూడా వరదతాకిడి తగిలింది.

శివ నివేదనకు కాశ్మీర్ 'రాజదండం'

అమరనాథ్ సందర్శనానికి సాధువుల యాత్ర

శ్రీనగర్, ఆగస్టు 6—సాధువుల ముఠా ఒకటి అమరనాథ్‌లో (13000 అడుగుల ఎత్తైన హిమాలయాల్లో ఉన్న శివ క్షేత్రం) మహేశ్వరుని మంచులింగం సందర్శనార్థం నిన్న సాయంత్రం శ్రీనగర్‌నుండి బయలుదేరింది. సాధువులు రంగు రంగుల కాటీలు ధరించి, ఒక రజత దండాన్ని ఉత్సవ ముఖాన పట్టుకొని నడుస్తూ శంఖాలు పూరిస్తూ బయలుదేరి వెళ్లారు.

అంతకుముందు యువరాజా శ్రీ కరణసింగ్ తమ ఈ రాజదండానికి దేశ్నామి అఖ్రారా మందిరంలో పూజాదికాలు కావించి వీరిని బయలుదేరదీశారు. ఆగస్టు 15 నాటికి వీరు అమరనాథ్‌లో శివాలయంలో హిమలింగ సందర్శనం చేసుకుంటారు.

అదృశ్యమైన నేపాల్ విమానం

జాడకోసం 6 రోజులుగా నిష్ఫల అన్వేషణ

ఢిల్లీ, ఆగస్టు 7—ఢిల్లీకి వస్తూ దోవలో అదృశ్యమైన నేపాల్ డకోటా విమానం కోసం నేపాల్ విమానాలు భారత వైమానికదళ విమానాలు 6 రోజులుగా సాగించిన అన్వేషణ వల్ల నిన్నటికూడా ప్రయోజనం లేకపోయింది.

విమానానికి నిప్పు అంటుకొని కూలిపడినట్లు తెలిసిన చోటికి చేరుకోడానికి ఆదివారం లక్ష్మీపూర్‌నుండి భూమార్గంలో బయలుదేరిన బృందం వాతావరణ ప్రాతికూల్యంవల్ల ఆచోటు చేరుకోలేక పోయారు.

లాసా-భారత నిస్తంత్రీ సంబంధాలు బంద్

నేపాల్ సరిహద్దు దాడులలో భారత జోక్యం లేదని అంగీకారం

ఢిల్లీ, ఆగస్టు 7— లాసాలో భారత సలహాదారు కార్యాలయానికీ భారతదేశానికీ మధ్య నిస్తంత్రీ సంబంధాలను చైనా బంద్ చేసినదని ప్రధాని శ్రీ నెహ్రూ లోక్‌సభలో తెలిపారు.

"చైనా అంగీకరించనపుడు నిస్తంత్రీ సదుపాయాల విషయంలో న్యాయం అన్యాయం అనేది ఏమీ లేదు. ఈ సదుపాయాన్ని కొనసాగించుకోడానికి వీలు లేదు—" అని శ్రీ నెహ్రూ స్పష్టం చేశారు.

ప్రశ్న: ఇందుకు ప్రతిగా భారతదేశం ఏ చర్యలయినా తీసుకొన్నదా?

శ్రీ నెహ్రూ: చైనావారు భారతదేశం నుంచి చైనాకు నిస్తంత్రీ సందేశాలు ఏవీ పంపుకో లేదు.

నేపాల్‌లోకి సరిహద్దు నుంచి తిరుగుబాటుదార్ల దాడులలో భారత దేశ జోక్యం ఏమీ లేదన్న విషయంలో ఉభయదేశాల ఉద్యోగులు అంగీకరించినట్లు శ్రీ నెహ్రూ తెలిపారు.

ఉభయ దేశాల ఉద్యోగులు సరిహద్దు సంఘటనలపై దర్యాప్తు చేస్తున్నారు. భారత భూరులు సరిహద్దు దాటినట్లు ఇంత వరకూ రుజువులు ఏమీ లేవని శ్రీ నెహ్రూ వివరించారు.

వ్యవసాయోత్పత్తి అభివృద్ధి సంస్థ

సహకార విధానాలతో వ్యవసాయోత్పత్తినీ, మరికొన్ని సరుకుల ఉత్పత్తినీ అభివృద్ధిచేయడానికై స్వతంత్రాధికార సంస్థ నొకదానిని స్థాపించే నిమిత్తం ప్రవేశపెట్టిన బిల్లుపై రెండవ దఫా చర్చ నిన్న పూర్తి అయినది.

బిల్లును పరిశీలక సంఘానికి సమర్పించాలన్న శ్రీ యు. ఎం. త్రివేది (జనసంఘ్) సూచనను సభ తిరస్కరించినది. చర్చలో శ్రీయుతులు సి. ఎల్. నరసింహారెడ్డి (స్వతంత్ర పార్టీ), డా: ఎల్. ఎం. సింఘ్వీ (స్వతంత్రుడు) ప్రభృతులు పాల్గొన్నారు. సహకార విధానాల వల్ల ఫలితాలు తక్కువ అని విమర్శించారు.

కర్ణఫూలీ ఆనకట్ట సమస్య

కర్ణఫూలీ ఆనకట్ట పై భారత దేశ అభ్యంతరానికి పాకిస్తాన్ జవాబిస్తూ భారత దేశంలో ఏ ప్రాంతానికి ఈ ఆనకట్ట వల్ల బెడద కలగదని పేర్కొన్నదని జల విద్యుచ్ఛక్తి మంత్రి హఫీజ్ మహమ్మద్ ఇబ్రహీ తెలిపారు.

భారతదేశం జపాన్‌లలో 'ప్రణాళికా విధానాలు ఆర్థికాభివృద్ధిని గురించి పరిశీలించే సంఘం ప్రణాళిక సంబంధమైన కొన్ని విశేషాలను అనువదించ ప్రయత్నాలు చేస్తున్నట్లు ఇంద్రజిత్ గుప్తాకు ప్రణాళికల మంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా చెప్పారు.

సింహళంలో భారతీయుల భవితవ్యాన్ని గురించి ఇక్కడి విదేశాంగ శాఖోద్యోగులతో సింహళ హైకమీషనర్ చర్చలు జరుపుతున్నట్లు శ్రీ రఘునాథ్ సింగ్‌కు విదేశాంగ శాఖ ఉపమంత్రి శ్రీ దినేశ్‌సింగ్ తెలిపారు.

శస్త్రచికిత్స ఖర్చులు తగ్గే పద్ధతి

పింప్రీలోని హిందుస్తాన్ మందుల కర్మాగారంలోని లేబొరేటరీలో పరిశోధనలు జరిపి శస్త్ర చికిత్స వ్యయాన్నీ, అందు ఉపయోగించే వస్తువుల సంఖ్యనూ తగ్గించే పద్ధతి కనుగొన్నారని పరిశ్రమల మంత్రి శ్రీ నిత్యానంద కనుంగో ప్రకటించారు.

కల్తీశుద్ధజలం బుడ్డీలు స్వాధీనం

మధ్యప్రదేశ్ ప్రభుత్వం చర్య

ఇండోర్, ఆగస్టు 7—మధ్యప్రదేశ్‌లో ఔషధాల కంట్రోలర్ ఇటీవల జరిపిన సోదాలలో సుమారు 5 లక్షల కల్తీ శుద్ధజలం బుడ్డీలను సుమారు వెయ్యి ఇతర సూదిమందు బుడ్డీలను జప్తు చేశారు. ఈ మందులను కలకత్తాలోని ఏడు సంస్థలు ఉత్పత్తి చేశాయి. వీటిలో సుమారు 2 లక్షల నకిలీ శుద్ధజలం బుడ్డీలు ఇండోర్‌లోని సుమారు 20 సంస్థలు ఉత్పత్తి చేసినవి.

ఒక స్థానిక సంస్థ అనుమతిలేకుండా ఉత్పత్తి చేసిన 60 వేల "సి" విటమిను మాత్రలను కూడా జప్తు చేశారు.

అశోకచక్రాంకితులు:

ఢిల్లీ, ఆగస్టు 7—ప్రథమ, ద్వితీయ, తృతీయ శ్రేణి అశోక చక్రాలను పొందిన ప్రభుత్వ పౌరశాఖల ఉద్యోగులు తమ పేర్ల చివర "ఎ.సి." (అశోక చక్రం) అని వ్రాసుకోవచ్చునని భారత ప్రభుత్వం నిర్ణయించింది.

సరిహద్దుపై మళ్లీ చర్చలు

ఢిల్లీ సూచనకు చైనా సమ్మతి

పారిస్, ఆగస్టు 7— చైనా భారత సరిహద్దు సమస్యపై మళ్ళీ చర్చలకు భారత ప్రభుత్వ సూచనను ఆమోదిస్తూ భారత దేశానికి ఒక పత్రం పంపినట్లు కమ్యూనిస్టు చైనా నిన్న వెల్లడించిందని పెకింగ్ నుండి పంపిన వార్తలో నవచైనా వార్తా సంస్థ తెలియజేసింది.

పెకింగ్‌లోని భారత రాయబార కార్యాలయానికి యీ నెల 4 తేది పంపిన పత్రంలో చైనా విదేశాంగశాఖ తన ఆమోదం ప్రకటించినట్లు కూడా ఆ వార్తా సంస్థ పేర్కొన్నది.

1960లో జరిగిన చైనా భారత ప్రభుత్వ ఉద్యోగుల సమావేశం తయారు చేసిన నివేదిక ఆధారంగా చర్చలు జరగాలని భారతదేశం చేసిన సూచనకు పెకింగ్ విదేశాంగ శాఖ ఆమోదం ప్రకటించినట్లు వార్తాసంస్థ తెలియజేసింది.

అంతేగాక అలాంటి చర్చలు వీలైనంత త్వరగా జరగాలని, చర్చలు ఏస్థాయిలో ఎప్పుడు ఎక్కడ అనే విషయాలను పద్ధతికి సంబంధించిన విషయాలను దౌత్యవర్గాలద్వారా సంప్రదింపుల వల్ల వెంటనే నిర్ణయించాలని కూడా చైనా ప్రభుత్వం ప్రతిపాదించింది.

భారతదేశానికి రు. 50 కోట్లు అప్పు

పశ్చిమ జర్మనీ వెల్లడి

బాన్, ఆగస్టు 7—భారతదేశానికి 47 కోట్ల మార్కులు—అనగా సుమారు రు. 50 కోట్ల ఋణం మంజూరు చేస్తున్న ఒప్పందంపై గత ఆదివారం యిక్కడ సంతకం చేసినట్లు పశ్చిమ జర్మనీ ఆర్థికశాఖ నిన్న ప్రకటించింది.

ఈ నెల రెండో భాగంలో పశ్చిమ జర్మనీ భారత ప్రతినిధులు ఢిల్లీలో ఒప్పందంపై సంతకాలు చేస్తారని కూడా వెల్లడించారు.

భారతదేశపు మూడో ప్రణాళిక రెండో ఏడాదికి జర్మనీ ఎంత సహాయం యిస్తుందీ అనే విషయంలో ఉభయదేశాల సంప్రదింపుల ఫలితంగా యీ ఒప్పందం జరిగింది.

మూడో ప్రణాళికకు 170 కోట్ల మార్కులు అనగా దాదాపు రు. 200 కోట్ల రూపాయలు భారతదేశానికి యివ్వాలని పశ్చిమ జర్మనీ ఉద్దేశం.

బీహార్ కాంగ్రెస్ అధ్యక్ష పదవి

అబ్దుల్ ఖయూం అన్సారీ రాజీనామా

పాట్నా, ఆగస్టు 7—బీహార్ ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షపదవికి శ్రీ అబ్దుల్‌ఖయూం అన్సారి నిన్న రాజీనామా యిచ్చారు.

ప్రదేశ్‌కాంగ్రెసు అధ్యక్షుడుగా ఉన్నవ్యక్తి మంత్రి పదవిలో ఉండరాదని కాంగ్రెసు కార్యవర్గం ఆదేశించిన ప్రకారం శ్రీ అన్సారీ రాజీనామా యిచ్చినట్లు తెలుస్తున్నది.

గత మార్చినెలలో శ్రీ అన్సారీని మంత్రిగా నియమించారు.

కొత్త అధ్యక్షుడి ఎన్నిక తేదీ నిర్ణయించే నిమిత్తం బీహార్ కాంగ్రెసు కార్యవర్గం ఈ నెల 21వ తేదీ రాంచీలో సమావేశం అవుతుంది.

కాశ్మీర్ కుట్రకేసుపై విచారణ పునఃప్రారంభం

జమ్మూ, ఆగస్టు 7—కాశ్మీర్ కుట్రకేసు విచారణ నిన్న తిరిగి ప్రారంభమయింది. షేక్ మహమ్మద్ అబ్దుల్లాపైనా, మరొక 25 మంది పైనా విచారణ జరుగుతున్నది. బలప్రయోగం ద్వారా, హింసాత్మక చర్యల ద్వారా కాశ్మీర్ ప్రభుత్వాన్ని కూలద్రోసి, రాష్ట్రాన్ని పాకిస్తాన్‌లో కలపడానికి కుట్రచేశారని వీరిపై ఆరోపించారు. నిందితులందరూ నిన్న కోర్టులో హాజరైనారు.

గ్వాతమాలాలో అగ్నిపర్వతం

గ్వాతమాలాసిటీ, ఆగస్టు 7—పెక్కువందల సంవత్సరాలుగా నిద్రాణమై ఉన్న అగ్నిపర్వతం ఒకటి గ్వాతమాలా మధ్యప్రదేశంలో పోకాట్ పెగూశ్ వద్ద నిన్నటినుంచి లావా, మంటలు క్రక్కుతూ ప్రేలటం ప్రారంభించి పరిసర జనపదాలన్నిటినీ భయభ్రాంతులను చేసింది. 3800 మీటర్ల ఎత్తున ఉన్న ఈ అగ్నిపర్వతంనుండి ప్రవహించిన లావాద్రవం, పారిన మేరంతా పచ్చని చెట్లన్నిటినీ భస్మంచేసివైచింది. ఇంతవరకూ ప్రమాదాలేవీ లేవు. ప్రమాదానికి అతి సన్నిహితంగా ఉన్న ఆల్కెనంజి జిల్లాలో 800 కుటుంబాలను గ్వాతమాలా ప్రభుత్వం అక్కడినుంచి సురక్షిత ప్రాంతాలకు తరలించారు.

పంజాబ్‌లో మిడతలు

చండీఘర్, ఆగస్టు 7—పంజాబ్‌లో సుమారు వెయ్యి గ్రామాలలో మిడతలు గుడ్లు పెట్టాయని ఇక్కడకు వార్తలు చేరాయి. రాష్ట్రంలోని దాదాపు అన్ని జిల్లాలలోనూ మిడతలు గుడ్లు పెట్టాయి. 300 టన్నుల మందులను అధికారులకు అందజేశారు. మూడు విమానాలు ఈ మందులను చల్లుతున్నాయి.

రాజస్థాన్‌లో

1817 గ్రామాలు దెబ్బ తిన్నవట

జయపూర్, ఆగస్టు 7—రాజస్థాన్‌లో, 1817 గ్రామాలు మిడతల దాడికి గురియైనట్టు ఇక్కడకు చేరిన వార్తలవల్ల తెలుస్తున్నది. అన్నిటికంటే జయపూర్‌జిల్లా బాగాదెబ్బతిన్నది. ఈజిల్లాలో 842 గ్రామాలలో మిడతలు గుడ్లు పెట్టాయి. జయపూర్ జిల్లాలోని దూదూ, సంభార్ పంచాయతీ సమితులలో కొత్తగా మళ్ళీ ఐదుదండులు తిరుగుతున్నట్లు వార్తలు వచ్చాయి. సంభార్ పంచాయతీ సమితి గ్రామాలలో గొల్లభామలు కూడా చేరాయట.

ఒక్క నెలలో 181 రైలు ప్రమాదాలు!

లోక్ సభలో ఆందోళన

ఢిల్లీ, ఆగస్టు 7— ఇటీవల రైలు ప్రమాదాలు మరీ ఎక్కువ అయినందుకు లోక్‌సభ సభ్యులు తీవ్రమైన ఆందోళన వెలిబుచ్చారు. ఈ సంవత్సరంలో జూన్ 23 నుంచీ జూలై 31 లోగా మొత్తం 181 రైలు ప్రమాదాలు సంభవించాయి.

రైల్వే సిబ్బంది లోపాల వల్ల 53 ప్రమాదాలు, ఇతరుల లోపాల వల్ల 6 ప్రమాదాలు, యంత్ర సరంజామా లోపాలవల్ల రైలు మార్గంలో లోపాల వల్ల 10 ప్రమాదాలు, హఠాత్తుగా 7 ప్రమాదాలు జరిగినట్లు మంత్రి శ్రీ షానవాజ్‌ఖాన్ తెలిపారు.

ఈ సందర్భంగా సభ్యులు ప్రశ్నల వర్షం కురిపించారు.

శ్రీ హెచ్. వి. కామత్ (ప్రజాసోషలిస్టు): రైలు ప్రమాద నివారణకు ఏ చర్యలు తీసుకొన్నారు?

శ్రీఖాన్: ప్రతి ప్రమాదానికీ కారణాలను దర్యాప్తు చేసి వాటిని నివారించడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి.

శ్రీమతి రేణుకా చక్రవర్తి (కమ్యూ): అసలు ఎన్ని ప్రమాదాల విషయంలో చర్యలు తీసుకొన్నారు?

మంత్రి సర్దార్ స్వరణ్‌సింగ్: రెండు రోజులలో సమగ్రమైన ఒక ప్రకటనచేస్తాను.

శ్రీయుతులు కె. ఆనందన్ నంబియార్, ప్రకాశ్‌వీర్ శాస్త్రి (స్వతంత్రుడు) కూడా ప్రశ్నలు వేశారు.

విషం కలిసిన గోధుమలపై దర్యాప్తు

అమెరికా నుంచి వచ్చిన గోధుమలలో విషం కలిసి ఉండటం వల్ల పెక్కు మంది మరణాలు మరికొంత మందికి పక్షవాతం వంటి రోగాలు వచ్చిన సంఘటనలపై దర్యాప్తు పూర్తి కాలేదనీ ఇంత వరకూ ఏ ఆహారాకీ తెలియలేదనీ ఆహార శాఖ ఉపమంత్రి శ్రీ ఎ. ఎం. థామస్ లోక్‌సభలో ప్రకటించారు. ఈ గోధుమ వల్ల అస్సాం, బెంగాల్ రాష్ట్రాలలో 630 మందికి పక్షవాతం వచ్చినట్లు తెలిపారు.

కలకత్తాకు విద్యుచ్ఛక్తి సరఫరాను ఎక్కువ చేయడానికి దామోదర్‌లోయ విద్యుచ్ఛక్తి సంస్థ అంగీకరించినట్లు జలవిద్యుచ్ఛక్తి మంత్రి హఫీజ్ మహమ్మద్ ఇబ్రహీం తెలిపారు.

పైర్ల భీమా పథకం అసలు విషయంలో భారత ప్రభుత్వం జపాన్ భీమా నిపుణుల సహాయాన్ని సేకరించినట్లు శ్రీమతి యశోదారెడ్డి, శ్రీ ఇంద్రజిత్ మల్హోత్రాలకు ఆహార మంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్ చెప్పారు.

మిడతల దండువల్ల నష్టం ఎక్కువగా లేదుట

ఇటీవల మిడతల దండ్ల వల్ల పైర్లకు ఎక్కువ నష్టం సంభవించలేదని వ్యవసాయ శాఖ సహాయ మంత్రి డా. రామ్‌సుభాగ్‌సింగ్ చెప్పారు.

మిడతల దండ్లు దాడివల్ల పంజాబ్, ఉత్తర ప్రదేశ్, రాజస్థాన్, మధ్యప్రదేశ్‌లో కొన్ని ప్రాంతాలలో పైర్లు కొంత దెబ్బ తిన్నాయి. మిడతల దండ్ల సంహారానికీ, పైర్లు దెబ్బతినకుండా రక్షించడానికి మిడతల సంహారక దళాలు చేసిన కృషి శ్రీ సింగ్ వివరించారు.

ట్రంక్ టెలిఫోన్‌లో మాట్లాడేవారి మధ్య త్వరలో సంబంధం కలపడానికై మద్రాసు, ఢిల్లీ, బొంబాయి, కలకత్తాలలో ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని ప్రభుత్వం నిశ్చయించినట్లు శ్రీ పి. ఆర్. చక్రవర్తికి రవాణాశాఖ ఉపమంత్రి శ్రీ బి. భగవతి తెలిపారు.

బొంబాయిరేవును ఆధునిక పద్ధతుల ప్రకారం అభివృద్ధి చేయడానికై ప్రపంచ బ్యాంకుకు చెందిన అంతర్జాతీయ అభివృద్ధి సంస్థ రు. 857 లక్షలు అప్పు ఇస్తున్నట్లు నౌకాయానాల మంత్రి శ్రీ రాజ్‌బహదూర్ వెల్లడి చేశారు.

రూ. 62 లక్షల ఆహార ధాన్యం చెడిపోయిందట!

రాజ్యసభలో ఉపమంత్రి వెల్లడి

ఢిల్లీ, ఆగస్టు 7— గత సంవత్సరం దిగుమతి చేసుకొన్న ఆహార ధాన్యాలలో రూ. 18 లక్షల విలువగలవి పాడయిపోయినట్లు, ఇవికాక ప్రభుత్వ గోదాములలోని రూ. 44 లక్షల విలువగల 7889 టన్నుల ఆహార ధాన్యాలు కూడా మనుషులు తినడానికి నిరుపయోగమయినట్లు ఉపమంత్రి శ్రీ ఎ. ఎం థామస్ రాజ్యసభలో తెలిపారు.

గత సంవత్సరం మొత్తం రు. 62 లక్షల విలువగల తిండిగింజలు చెడిపోయినట్లు శ్రీ బి. ఎస్. భార్గవ ప్రశ్నకు జవాబిస్తూ శ్రీ థామస్ ఇట్లా వివరించారు: "దిగుమతి చేసుకొన్న ఆహార ధాన్యంలో చెడిపోయినవాటి ధరను రవాణాదార్లనుంచీ, ఇతరులనుంచీ తిరిగి పుచ్చుకొనే ప్రయత్నాలు జరుగుతున్నాయి.

"పూనాలోనూ, ఉత్తరప్రదేశ్‌లోను వరదల వల్ల ఆ క్రిందటి సంవత్సరంకంటే గత సంవత్సరంలో ప్రభుత్వ గోదాములలో చాలా ఎక్కువ ఆహార ధాన్యాలు చెడిపోయాయి.

"ప్రభుత్వ గోదాములలో చెడిపోయిన ధాన్యాన్ని పశువులకూ, పక్షులకూ కూడా పెట్టడానికి ఉపయోగపడవు. ఎరువు క్రింద అమ్మివేశారు.

అనువైన భూమి ఉన్న చోట్ల ప్రభుత్వ వ్యవసాయ క్షేత్రాలు

అనువైన భూమి ఉన్న రాష్ట్రాలలో ప్రభుత్వ వ్యవసాయ క్షేత్రాలను ప్రారంభించవచ్చుని ఆహార వ్యవసాయ మంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్ ప్రకటించారు.

ప్రభుత్వ ఆధ్వర్యాన యంత్రాలతో భారీ ఎత్తున వ్యవసాయం చేయడానికై ఆంధ్రప్రదేశ్, ఒరిస్సా, గుజరాత్, మధ్యప్రదేశ్‌లలో ఎక్కువ స్థలాలు పరిశీలనలో ఉన్నాయని శ్రీ రామ్‌సుభాగ్‌కి శ్రీ థామస్ తెలిపారు.

కొచ్చిన్‌లో రెండవ నౌకా నిర్మాణ కేంద్రాన్ని నెలకొల్పే నిమిత్తం సాంకేతిక సహకార సంపాదనకై పరిశీలనలు జరుగుతున్నట్లు డా. ఎ. సుబ్బారావుకు నౌకాయానాల మంత్రి శ్రీ రాజ్‌బహదూర్ చెప్పారు.

దొంగమందులపై ఆందోళన

దేశంలో భారీఎత్తున జరుగుతున్న దొంగ మందులు, నకిలీ మందుల తయారీపై రాజ్యసభలో ఆందోళన వెలిబుచ్చారు. ఈ మందుల తయారీదార్లపై తీవ్రమైన చర్యలు తీసుకోవాలని కోరారు.

మందులను తయారు చేస్తున్న 2400 మందిలో 120 మందికి మాత్రమే తగినంత సరంజామా, అవకాశాలు ఉన్నట్లు తేలినదని ఆరోగ్యమంత్రి డా. సుశీలానయ్యర్ వెల్లడి చేశారు. దొంగమందులను తయారుచేసి పట్టుబడిన ఏడు వర్తక సంస్థల పేర్లను మంత్రి తెలిపారు.

తృతీయ శాసన పరిశీలక సంఘం సిఫారసు చేసిన ప్రకారం దావాలు తదితర కార్యకలాపాలను పరిమితం చేయడానికై చట్టాలను సవరించే నిమిత్తం అధికారాలు ఇచ్చే 'పరిమితుల బిల్లు'ను పార్లమెంటు సంయుక్త పరిశీలక సంఘానికి బదిలీచేయడానికి సభ అంగీకరించినది.

గులాతీ నివేదికపై రాష్ట్రాలతో కేంద్రంచర్చ

ఢిల్లీ, ఆగస్టు 7— కృష్ణ, గోదావరీ జలాల పంపిణీని గురించి సిఫారసులు చేస్తూ గులాతీ సంఘం నివేదికను సమర్పించిన తరువాత వివాదం గల రాష్ట్రాలతో చర్చలు జరపాలని కేంద్రప్రభుత్వం నిశ్చయించినట్లు జల విద్యుచ్ఛక్తి మంత్రి హఫీజ్ మహమ్మద్ ఇబ్రహీం రాజ్యసభలో తెలిపారు.

మంత్రి ఇంకా ఇట్లా అన్నారు: "ముగ్గురు సభ్యులుగల గులాతీ సంఘం నివేదిక దాదాపు పూర్తి అయినది. కొంతభాగాన్ని ముద్రణాలయానికి కూడా పంపారు. ముద్రణ పూర్తి కాగానే నివేదిక ప్రతులను రాష్ట్ర ప్రభుత్వాలకు పంపుతారు. ఈ నివేదిక ఫలితంగా కృష్ణ, గోదావరీ జలాల పంపిణీపై రాష్ట్రాల మధ్య వివాదాలు పరిష్కారమవుతాయని ఆశిస్తున్నాను.

"నివేదిక తయారీకి నిర్ణీత గడువుకంటే ఆలస్యమైనది. గులాతీ సంఘం ఎన్నో విషయాలను పరిశీలించవలసి వచ్చినది. కొంత సమాచారం రాష్ట్ర ప్రభుత్వాలవద్ద వెంటనే అభ్యం కాలేదు. సంఘాన్ని 1961 మే 1 న నియమించారు. కృష్ణ, గోదావరీ నదీజలాల పంపిణీపై ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, మైసూరు మధ్య వివాదాలను పరిష్కరించడం లక్ష్యం."

మైసూరు—మహారాష్ట్ర సరిహద్దుపై చర్చను ఆపివేయాలన్న మైసూరు సభ్యుని సూచనను దేశీయాంగ మంత్రి శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి తిరస్కరించారు. ఆ రాష్ట్రాల మధ్య సామరస్య ఒప్పందం కుదర్చడం అత్యవసర చర్యగా మంత్రి భావించారు.

జనతాకారు పథకంపై ఉన్నతస్థాయి ఉద్యోగులు నిర్ణయం చేయవలసి ఉన్నదని భారీ పరిశ్రమల మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం తెలిపారు. శ్రీయుతులు ఎస్. జైపూరియా, ఎ. ఎం. తారిక్‌ల ప్రశ్నకు జవాబిస్తూ "ఆర్థిక మంత్రి విదేశ పర్యటనను ముగించుకు వచ్చారు. పర్యటన ఫలితాలు మనందరికీ తెలుసు. జనతాకారు పథకంపై నిర్ణయాలు త్వరలోనే జరగవచ్చు" అని మంత్రి వివరించారు.

అణు విద్యుత్ యంత్రాగారం కొనుగోలులో భారత వైఖరి

అంతర్జాతీయ అణుశక్తిసంఘ ఆందోళన

వియన్నా, ఆగస్టు 22—అంతర్జాతీయ అణుశక్తి సంఘ అధికారాన్ని మినహాయించి ఉభయపక్షాలు కుదుర్చుకునే ఏర్పాట్ల ఆధారంగా అమెరికాలో లేదా ఫ్రాన్సులో భారీ అణువిద్యుత్ యంత్రాగారం కొనుగోలుకు భారతదేశ ప్రయత్నంవల్ల అణుశక్తి సంఘం చాల ఆందోళన చెందుతున్నట్లు సంఘ ప్రతినిధి ఒకరు నిన్న చెప్పారు.

భారత ప్రభుత్వం తన వైఖరిని సమర్థించుకొని ఎడల అంతర్జాతీయ అణుశక్తి సంఘ కార్యకలాపాలకు సంబంధించిన సూత్రాలకే ముప్పు కలిగించగల ఉదాహరణ ఏర్పడవచ్చునని అన్నారు.

అణుశక్తి సంస్థకు యిది (భారతదేశ ప్రయత్నం) అతి ముఖ్యసమస్య. శాంతియుత లక్ష్యాలకు అణుశక్తి వినియోగ కార్యక్రమాన్ని అణుశక్తి సంఘం నిర్వహించడంలో యీ వ్యవహారం స్మిత్ నివేదికలోని సిఫారసుల అమలుకు ఒక పరీక్ష. ఉభయపక్ష ఒప్పందాలకన్నా అంతర్జాతీయ ఒప్పందం మంచిదని ఆ నివేదికలో పేర్కొన్నారు.

అధికారం అనేది ముఖ్యవిషయం అయినప్పటికీ, ఈ వ్యవహారం కేవలం అధికారానికి సంబంధించిన విషయం కాదు. అణుశక్తి సంఘం అణువస్తు సామగ్రి సరఫరావారి స్వాతను కూడా నిర్వహించవలసి ఉన్నది. ఇది కూడా సంఘం నెరవేర్చవలసిన విధులలో ముఖ్యమైనది—అని ఆ ప్రతినిధి వివరించారు.

భారతదేశానికి యిచ్చే అణువిద్యుత్ యంత్రాగార విషయంలో తీసుకునే నిర్ణయం అణుశక్తి సంఘం అభివృద్ధికి అతి ముఖ్యమైనదని కూడా పేర్కొన్నారు.

అభివృద్ధి చెందుతున్న దేశంలో 300 మెగావాట్ల శక్తిగల అణువిద్యుత్ యంత్రాగారం నెలకొల్పడం యిదే మొదటిసారి కావడం వల్ల యీ విషయంలో అణుశక్తి సంఘం ఆందోళనపడుతున్నట్లు పరిశీలకులు వ్యాఖ్యానించారు.

ప్రీమియర్ ఇన్స్యూరెన్సు కంపెనీ లిమిటెడ్,
హెడ్డాఫీసు
ప్రీమియర్ ఇన్స్యూరెన్సు బిల్డింగ్సు, మద్రాసు-1.
దక్షిణ ఇండియాలో సుప్రసిద్ధ మోటార్ భీమా కంపెనీ
సాలీనా ప్రీమియం ఆదాయం సుమారు రు. 20 లక్షలు.
ఆస్తులు సుమారు రు. 20 లక్షలు.
ప్రీమియర్ ఇన్స్యూరెన్సు కంపెనీవారు తమ వ్యాపార విస్తరణ కార్యక్రమంలో వివిధ ముఖ్య ప్రదేశములలో ఇన్‌స్పెక్టర్లను నియమించదలచి ఉన్నారు. అనుభవము కలిగి ఇన్‌స్పెక్టర్లుగా పనిచేయదలచినవారుగాని, వృత్తిగా భీమా రంగంలో ప్రవేశింపదలచినవారుగాని పూర్తి వివరములకు వ్రాయవచ్చును.

అతిమూత్రవ్యాధి వివరములు ఉచితముగా
ఈ వ్యాధికి మంచి మందు
— S. M. QUADRI, Bramin Wadi Out-side Yakutpura Hyderabad. (A.P.)
సంప్రతింపువేళలు: ఉ. 9, 12 గం. సా. 4, 6 గం.

హొవార్డ్స్ సెంటులు
స్వభావ సిద్ధమైన వాసనగంధి
హొవార్డ్స్ ట్రేడర్స్, మధుర-1.



మద్రాసు సేల్సు డిపో, 2/121, ఆదియప్ప నాయక్ వీధి, జి. టి. మద్రాసు.

గోల్డెన్ చందనపు సబ్బుతో స్నాన సౌఖ్యం అనుభవించండి

సున్నితమైన సువాసనగలది.
పొలుగాను శమనకారిగాను ఉండును.
బెంగాల్ కెమికల్
కలకత్తా; బొంబాయి; కాన్పూర్.
మద్రాసు స్టేట్‌కు డిస్ట్రిబ్యూటర్లు: ఆర్. ఎల్ గౌడర్ అండ్ కంపెనీ
59, బందరు వీధి, మద్రాసు.
ఆంధ్ర స్టేట్‌కు డిస్ట్రిబ్యూటర్లు: సత్యనారాయణ ఫార్మశీ
కుమ్మరి వీధి, విజయవాడ—1 అండ్ విజయనగరం

సంగ్రహ ప్రకటనలు

ఏజెంట్లు కావలెను

ఆఫ్‌సెట్ క్యాలెండర్లకు ఆర్డర్లు బుక్‌చేయుటకు ఏజంట్లు కావలెను. మనోహరమైన డిజైన్లు లాభదాయకమైన కమీషను వ్రాయండి. ELITE CALENDAR CO. P.B. 1927, MADRAS-1

కావలెను

కన్వల్‌ఫూల్ ద్వారా మా బట్టలను అమ్మడానికి ఏజంట్లు కావలెను. వివరములకు — KANWALPHOOL TEXTILES CO., (Regd.) Ludhiana.

అద్దెకు

ఇల్లు అద్దెకు కావలయును

ఎనవారు 3,500 చదరపు అడుగుల వైశాల్యముకు తక్కువ కాకుండా, టోకు వ్యాపారము నడుపుకొనుటకు వీలుగా యుండి, ఆఫీసు, గోడౌన్లు కలిసివుండుటకు అవకాశము కలిగియుండి, విజయవాడలోని వ్యాపార సంస్థల సామీప్యమున వుండే మేడలోని క్రిందిభాగము అద్దెకు కావలయును. వివరములకు: ఈస్టిండియా ఫార్మస్యూటికల్ వర్క్సు లి. వ్యాసరాజా రోడ్డు, గాంధీనగరం పి. ఒ., విజయవాడ—3.

ఏజెంట్లు కావలెను

ఆకర్షణీయమైన డిజైనులలో మా ఆఫ్‌సెట్ క్యాలెండర్లకు ఆర్డరు బుక్ చేయుటకు ఏజంట్లు కావలెను. మంచి కమీషను. వివరాలకు వ్రాయండి: AJANTA ART CALENDAR MFG. CO Post Box No. 255, MADRAS-1

శుభకృతునామ సంవత్సరం శ్రావణ శుద్ధ అష్టమి
1962 ఆగష్టు 8, బుధవారం
శుద్ధ అష్టమి: రా. 5—53 ని. వరకు
స్వాతి: ఉ. 2—11 ని. వరకు
వర్జ్యం: 34—29 ఘడియలకు పైగా

ఆంధ్రప్రభ
1962 ఆగష్టు 8, బుధవారం

ప్రభుత్వ విధానాలు

అనవరతం గోదావరి మహానది ప్రక్కనే ప్రవహిస్తున్నా రాజమహేంద్రవరం పురవాసులు మంచినీటికి నానా అవస్థలూ పడుతున్నందుకు స్థానిక పరిపాలనా శాఖామాత్యుడు శ్రీ అలపాటి వెంకట్రామయ్యగారు ఇటీవల విచారం వెలిబుచ్చారు.

రాజమహేంద్రవరం పురపాలక సంఘంవారు చేసిన సన్మాన సభలో ప్రసంగిస్తూ ప్రస్తుతం నిర్మించబడుతున్న రెండు లక్షల గాలన్లు పట్టే రిజర్వాయరుకు బదులు దానికి రెండింతలుపట్టే రిజర్వాయరును నిర్మాణం చెయ్యవలసిందిగా సలహా చెప్పి, ప్రభుత్వంద్వారా అందుకు తాము తోడ్పడగలమని కూడా హామీ ఇచ్చారు.

స్థానిక పరిపాలనా మంత్రి చేసిన వాగ్దానానికి సంతోషించవలసిందే. ఒక్క రాజమహేంద్రవరమే కాదు. మన రాష్ట్రంలోని అనేక పట్టణాల స్థితి అంతకంటే ఏ మాత్రం మెరుగుగా లేదు. ప్రక్కన జీవనదులు ప్రవహించే రాజమహేంద్రవరం విజయవాడలవంటి పట్టణాల పరిస్థితులే ఇంత దయనీయంగా ఉన్నప్పుడు, తగు జలాధారాలు లేని ఇతర పట్టణాలలోని ప్రజల కడగళ్లు అడగనవసరంలేదు.

ఉద్దేశ పూర్వకమైనవి కానీ, కాకపోనీ, ప్రస్తుతం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న వివిధ విధానాలు పల్లెపట్టులనుంచి ప్రజలను పట్టణాలకు ఆకర్షించు నట్టివే. అట్టి స్థితిలో పట్టణ జనాభా ఏటేటా పెరిగిపోతున్నదని ఆందోళన పడడంలో అర్థంలేదు. అభివృద్ధి పొందుతున్న పట్టణాలకు ఆధునిక సౌకర్యాలు సమకూర్చడానికి ప్రభుత్వం శక్తి వంచన లేకుండా ప్రయత్నించాలి.

ఆదే సభలో శ్రీ వెంకట్రామయ్యగారు ఇంకా మాట్లాడుతూ పట్టణాలు, తాలూకాలలోని, మంచినీటి సరఫరా పథకాలను ప్రైవేటు సంస్థల నిర్వహణకు అప్పగించే విషయమై రాష్ట్ర ప్రభుత్వం యోచన చేస్తున్నదనీ, ఈ పద్ధతి ఇప్పుడు ఇంగ్లండు అమెరికా దేశాలలో అమలులో ఉన్నదనీ కూడా పేర్కొన్నారు.

ఇతర దేశాలలో ఇటీ పథకాలు నిపుణవంతంగా అమలు జరుగుతూ ఉండవచ్చు. అందుకు అనేక కారణాలు తోడై ఉండవచ్చు. అయితే, అట్టి పరిస్థితులు మన దేశంలో, విశేషించి మన రాష్ట్రంలో ఉన్నవా? ఈ ప్రశ్నకు తృప్తికరమైన సమాధానం చెప్పడం కష్టం.

నిజానికి, విద్యుచ్ఛక్తి సరఫరా మొదలైన పథకాలకు సంబంధించి కొంతకాలం క్రిందట ఇదే విధానాన్ని మన రాష్ట్రంలో కూడా అమలు జరపడానికి ప్రయత్నాలు జరిగినవి. చాలినంత పెట్టుబడి లేనందువల్ల కావచ్చు, ఇతర దేశాలనుంచి అవసరమైన యంత్రసామగ్రిని తెప్పించలేకపోవడంచేత కావచ్చు, నిపుణులైన పనివారిని సమకూర్చుకొనలేని హేతువుచే కావచ్చు, అనుభవ రాహిత్యంవల్లనే కావచ్చు, ఏమైతేనేమి మొత్తం మీద ప్రైవేటు యాజమాన్యం క్రింద యీ పథకాలు ఇచటిలో ఫలవంతం కాలేదు.

అందుచేతనే, దాదాపు పదిపన్నెండు సంవత్సరాలుగా ప్రైవేటు యాజమాన్య పద్ధతిని విరమించి, స్థానిక సంస్థల నిర్వహణ విధానాన్నే ప్రభుత్వం ప్రోత్సహిస్తూ వచ్చింది. తిరిగి, ఇప్పుడు ఈ పద్ధతిని మార్చు చెయ్యవలసిన అవసరం కానీ, మార్చినందువల్ల కలిగే ప్రయోజనంగానీ ఎంతమాత్రం ఊహించలేము.

ప్రజా సంక్షేమ రాజ్యంలో ప్రజకు అత్యవసరమైన సౌకర్యాలను ప్రభుత్వం, లేదా స్థానిక పరిపాలనా సంస్థలు నిర్వహించడమే సర్వవిధాలా సమంజసం.

గమనార్హం

ఆకాశవాణి హిందీ ప్రసారాలకు సంబంధించిన భాష వివాదం దేశమంతటిలో, ప్రత్యేకించి ఉత్తర దేశంలో పెద్ద గాలి దుమారాన్ని లేవదీసింది.

తుదకు కాంగ్రెసు పార్లమెంటరీ సభలో భారత ప్రధాని స్వయంగా ఒక తీర్మానాన్ని ప్రతిపాదించే వరకూ కూడా ఈ వ్యవహారం కొనసాగింది.

ఆకాశవాణి హిందీ వార్తా ప్రసారాలలో సాధ్యమైనంత వరకు సులభమైన భాషనే వాడవలెననీ, ఇందుకుగాను రేడియో శాఖామాత్యుడు ఒక కమిటీ నియామకం చెయ్యవలెననీ కాంగ్రెసు పార్లమెంటరీ బోర్డు పై తీర్మానంలో కోరింది.

ఈ కోర్కె నిరాక్షేపణీయమే; సందేహం లేదు. ఇదివరకు మేమీ సందర్భంలో సూచించినటు, వాడుకలో ఉన్న ఇతర భాషలకు చెందిన పదజాలాన్ని అవి ఉర్దూ పదాలుగానీ, ఆంగ్ల పదాలుగానీ, మరే భాషకు చెందనీ — వెలివేయ నక్కరలేదు. ఎక్కువ మంది ప్రజలకు సుబోధకంగా ఉండడమే ఇందలి ముఖ్యోద్దేశం.

అయితే జటిలమైన సంస్కృత సమాసాలతో హిందీ ప్రసారాలను నింపడం ఎలా పనికిరాదో, అదే విధంగా అర్థంకాని ఉర్దూ శబ్దజాలాన్ని ప్రయోగించడం కూడా నిరుపయోగమే. ముఖ్యంగా, వంగ రాష్ట్రీయులూ దక్షిణాది ప్రజలూ లక్ష్యంగా యావద్భారత భాషగా రూపొందవలసిన హిందీకి, ఉర్దూకంటే సంస్కృతమే ఎక్కువ సన్నిహితమని గ్రహించడం అవసరం.

ఈ సాన్నిహిత్యాన్ని గమనించడం చేతనే భారత రాజ్యాంగం కూడా హిందీ విశేషంగా సంస్కృత భాష ద్వారానే సంపన్నం కావాలని ఆదేశించింది. ఈ విషయాన్ని విస్మరించడం వల్ల వ్రతము చెడి ఫలము దక్కని స్థితి మిగులగలదు.

నిరాహార దీక్షల నిషేధం

రాష్ట్ర కార్మికమంత్రుల సమ్ముఖత- నిరుద్యోగ సహాయ పథకానికి ఆమోదం

ఢిల్లీ, ఆగస్టు 7—రాష్ట్ర కార్మికవ్యవహారాల మంత్రులు నిన్న ఇక్కడ సమావేశం అయినప్పుడు నిరాహార దీక్షలను నిషేధించే నిమిత్తం క్రమ శిక్షణ నిబంధనావళి సవరణను అనుకూలంగా ప్రకటించినట్లు తెలుస్తున్నది.

నిరాహార దీక్షలకు దిగిన సందర్భాలలో తగాదాను మధ్యవర్తికి నివేదించడం లాంటి సౌకర్యాలు కలుగచేయరాదని, నిరాహార దీక్షను నిబంధనావళి ఉల్లంఘనగా పరిగణించాలని మంత్రులు అభిప్రాయ పడినారు.

నిరుద్యోగ సహాయ నిధి పథకానికి కూడా మంత్రుల సమావేశం ఆమోదం ప్రకటించింది. సంస్థలను మూసివేయడం ద్వారా ఉద్యోగాలు కోల్పోయిన కార్మికులకు సహాయపడి వారికి ప్రత్యామ్నాయ వృత్తిలో శిక్షణ యివ్వడం యీ పథకంలోని ఉద్దేశం. అంతేగాక మూసివేసిన సంస్థలను లేదా మూసివేసే ప్రమాదం ఉన్న సంస్థలకు ప్రభుత్వం లేదా కార్మిక సహకార సంఘాలవంటి సంస్థలు తాత్కాలికంగా నిర్వహించే నిమిత్తం వాటిని స్వాధీనం చేసుకునేందుకు కూడా యీ పథకం క్రింద వీలు కలిగించారు.

ప్రభుత్వ రంగంలోని కార్మిక సంబంధాలను యీ సమావేశంలో సమీక్ష చేశారు. ప్రభుత్వ పరిశ్రమలు కార్మిక శాసనాలను పాటించే విషయంలో నిర్ణీతకాలప్రకారం నివేదికలు సమర్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వాలు అంగీకరించినట్లు తెలుస్తున్నది.

ప్రభుత్వ పరిశ్రమల్లో కార్మిక వ్యవహారాలను కేంద్ర ప్రభుత్వమే చేపట్టే విషయంలో గల లాభ నష్టాలను గూర్చి మంత్రులు పరిశీలించారు. ఈ విషయంలో విభిన్నాభిప్రాయాలు ఉన్నందువల్ల ఒక నిర్ణయానికి వచ్చేలోగా మరికొంత పరిశీలన అవసరమని అంగీకరించారు.

సమావేశానికి 12 మందికి పైగా రాష్ట్ర కార్మిక వ్యవహారాల మంత్రులు వచ్చారు. శ్రీ గుల్జారీలాల్ నందా అధ్యక్షత వహించారు.

చర్చల సందర్భంగా కొందరు మంత్రులు యాచ్ఛిక మధ్యవర్తిత్వ పద్ధతిని ప్రయోగించడంలోగల చిక్కులను ప్రస్తావించారు.

కార్మికులపై ఎదురు దెబ్బ తీయకుండా కాపాడే చర్యలను దృఢతరం చేయాలని మధ్యప్రదేశ్ కార్మిక మంత్రి శ్రీ ద్రావిడ్ చెప్పినట్లు తెలుస్తున్నది.

ప్రతిక్రియగా శిక్ష పొందిన కార్మికులకు జీవనోపాధిభత్యం ఇవ్వాలని పశ్చిమ బెంగాలు కార్మికమంత్రి శ్రీ బిజయ్‌సింగ్ నహార్ సూచించారు.

కార్మిక సంఘాల మధ్య పోటీ నివారణకు చర్యలు, నిర్వహణలో కార్మికులు పాల్గొనే అవకాశాల విస్తరణ, కార్మిక సంఘాలలో యితరులు పాల్గొనడంపై ఆంక్షలు క్రమశిక్షణ నిబంధనావళికి చట్ట సమ్మతమైన అధికారం విషయాలను కూడా చర్చించారు.

'భారతదేశం మనకు శత్రువు'

పాక్ రాజకీయనాయకులకు అధ్యక్షుడు ఆయూబ్ హెచ్చరిక

కరాచీ, ఆగస్టు 7—"పాకిస్తాన్‌కు నేడు పైదేశాలనుండి రాగల ప్రమాదాలను మరచిపోయి, నూతన రాజ్యాంగాన్ని, కేవల విధ్వంసక విమర్శలతో దుయ్యబట్టడం మాని వేయండి" అని పాకిస్తాన్ అధ్యక్షుడు ఆయూబ్‌ఖాన్ నిన్న పాక్ రాజకీయ నాయకులందరినీ హెచ్చరించారు.

క్వెట్టాలో ఒక బహిరంగసభలో ఉపన్యసిస్తూ భారతదేశం విషయం ప్రసక్తించేసి భారతదేశం పాకిస్తాన్‌ను శత్రువుగా గణిస్తున్నదని వివరించారు.

"పాకిస్తాన్ దుష్ప్రచారానికి భారత ప్రధాని శ్రీ నెహ్రూ ఏమాత్రం అవకాశమున్నా వదలకుండా తిట్టిపోస్తున్నారు. భారతసైన్యం మన సైన్యానికి మూడింతలు పెద్దదని గుర్తించుకొని మనపై దాడిరాకుండా రక్షణలో నిత్యం పాకిస్తాన్ అప్రమత్తమై ఉండాలి" అని ఆయూబ్‌ఖాన్ అన్నారు.

అణ్వస్త్ర నిషేధ ఒడంబడిక

త్వరలో సాధించాలని ఇండియా బ్రెజిల్ నైజీరియాల విన్నపం

జెనీవా, ఆగస్టు 7—నిన్నటి నిరాయుధీకరణ సమావేశంలో భారత, బ్రెజిల్, నైజీరియాల ప్రతినిధులు అణ్వస్త్ర ప్రయోగాల నిషేధపు ఒడంబడికను త్వరలో సాధించవలెనంటూ మూడు విడివిడి విన్నపాలు అందజేశారు.

భారత ప్రతినిధి శ్రీ ఆర్థర్ లాల్, రష్యా అమెరికాలు రెండూ తిరిగి అణ్వస్త్ర పరీక్షలు ప్రారంభించినందుకు భారతదేశం తీవ్ర ఆందోళనను చెందుతున్నదనీ, త్వరలో అణ్వస్త్ర నిషేధపు ఒడంబడికను సాధించలేని పక్షంలో ప్రయోగించే అణ్వస్త్రాల సంఖ్య, శక్తి ప్రమాణాలూ కూడా చాలా పెరిగిపోయి ఇక ప్రపంచానికి శాంతి అంటూ ఉండదని విచారం వెలిబుచ్చారు. జెనీవా రాజ్యాల నిరాయుధీకరణ సమావేశ సభ్యులు ఎలా అయినా త్వరలో ఈ నిషేధపు ఒడంబడికను సాధించాలని విన్నవించారు.

బ్రెజిల్ ప్రతినిధి శ్రీ ఆరాజో కాస్ట్రో ఈ సమావేశంలో తక్కిన సమస్యలు వేటికన్నా కూడా అణ్వస్త్ర నిషేధపు ఒడంబడిక సాధనకు ప్రప్రథమ స్థానం ఇవ్వాలనీ, రష్యా తిరిగి అణ్వస్త్ర ప్రయోగాలు ప్రారంభించటంతో ఈ అవసరం మరింత ఎక్కువైందనీ అన్నారు. ఈ 'ప్రయోగాల' పోటీ యుద్ధం ఇక ఆపివేయాలని కోరారు.

నైజీరియా ప్రతినిధి "రష్యా అమెరికాలు వెంటనే ఒకవిధమైన సమాధానానికి వచ్చి నిరాయుధీకరణ సమావేశంలో సంపూర్ణ నిరాయుధీకరణ మూడుదశలలో సాగే ఒడంబడికను తయారుచేయ గల్గేందుకు సహాయపడాలని" కోరారు.

సోవియట్ ప్రతినిధి శ్రీ జోరిన్ సమాధానం చెప్తూ, తటస్థ రాజ్యాలు ఎనిమిదీ కలిసి చేసిన విజ్ఞాపనలో సూచనలు ఆధారంగా ఒడంబడిక చేసుకొనేందుకు రష్యా సిద్ధంగా ఉన్నదని ప్రకటించారు.

"అమెరికా కొత్తగా చేస్తామని చెప్పిన సూచనలు విన్న అమెరికన్ ప్రతినిధి డీన్ ఆర్థర్ వివరించగా విన్నప్పుడు, నాకు చాలా నిరాశ కల్గింది. అణ్వస్త్ర పరీక్షల విషయంలో అమెరికా తనవాదం మార్చుకొన్నదని చెప్పగా ఎంతో ఆశించాను కాని విధానం ఏమీ మారలేదు. ఎనిమిది రాజ్యాలు చేసిన సూచనలు కూడా అమెరికా దృక్పథం ఆధారం చేసుకొనే చేసినవి. కాని మేము వాటిని ఒడంబడిక తయారీకి ఆధారంగా అంగీకరిస్తున్నాము. అయినా శ్రీ డీన్‌తో నేటి రేపటి సంభాషణలలో ఇంకేమైనా కొత్త విషయాలు తెలిసి, కాస్త ఏమైనా ముందుకు సాగగలమేమో చూస్తాను" అని జోరిన్ అన్నారు.

"సోవియట్ రష్యా సర్వ అణ్వస్త్ర ప్రయోగాల నిషేధాన్ని ఆమోదిస్తుంది. అమెరికా అణ్వస్త్ర ప్రయోగాలు తిరిగి ప్రారంభించినందుననే రష్యా కూడా గత్యంతరంలేక అణ్వస్త్ర ప్రయోగాలు తిరిగి ప్రారంభించవలసి వచ్చింది" అని జోరిన్ అన్నారు.

నిన్నటి సమావేశ కార్యక్రమంలో అణ్వస్త్ర నిషేధపు ఒడంబడిక చర్చ లేకపోయినా, ఈ చర్చ ఫలితంగా ఎనిమిది రాజ్యాల సూచనలతో పూర్తిగా ఏకీభవించనిదైనా ఒక అణ్వస్త్ర నిషేధపు ఒడంబడిక అంగీకారం కుదిరితే సమావేశం దానిని తప్పక అంగీకరించగలదంటూ ఈ చర్చను ముగించారు.

తక్కిన సమావేశకాలమంతా గతవారం ప్రారంభమయి సాగుతున్న అణ్వస్త్ర వాహక అస్త్రాల విధ్వంసంపై సాగింది.

బస్తీలలోని మంచినీటి సరఫరా పథకాలు

ప్రైవేటువ్యక్తుల నిర్వహణకు విడిచిపెట్టాలని ప్రభుత్వం యోచిస్తున్నటు అలపాటి ప్రకటన

రాజమండ్రి, ఆగస్టు 7—

పట్టణాలలోనూ, తాలూకాలలోనూ గల మంచినీటి సరఫరా పథకాలను ప్రైవేటు వ్యక్తుల నిర్వహణకు అప్పగించాలని సంజీవరెడ్డి మంత్రివర్గం ఆలోచిస్తున్నదని పురపాలక వ్యవహారాలమంత్రి శ్రీ అలపాటి వెంకట్రామయ్య తనకు జరిగిన పౌర సన్మానానికి జవాబు చెపుతూ వెల్లడించారు.

ఈ పద్ధతి ఇప్పుడు అమెరికాలోనూ, ఇంగ్లండులోనూ అమలు జరుగుతున్నదనీ, దానివల్ల సామర్థ్యం పెరగడమేగాక, పనులు త్వరితగతిని జరగగలవనీ మంత్రి అభిప్రాయ పడ్డారు.

పవిత్ర గోదావరినది ప్రక్కన ప్రవహిస్తున్నా రాజమండ్రి జనాభా పెరుగుదలవల్ల మంచినీటికి ప్రజలు పడుతున్న అవస్థలను ప్రస్తావించి ఇప్పుడు నిర్మిస్తున్న 2 లక్షల గ్యాలనుల శక్తిగల రిజర్వాయరు బదులు నాలుగు లక్షల గ్యాలనుల శక్తిగల పెద్ద రిజర్వాయరును నిర్మించమని శ్రీ వెంకట్రామయ్య పురపాలక సంఘానికి సలహా యిచ్చారు. ఇందుకు తాను రాష్ట్రస్థాయిన పూర్తిగా సహాయపడగలనని మంత్రి అన్నారు.

రాజమండ్రిలో మురుగు నీటిపారుదల పథకం అమలుచేయమని కోరిన కోర్కెను ప్రస్తావించి రాష్ట్రంలోని 45 మునిసిపాలిటీలలోనూ మురుగునీటి పథకాల అమలుకు రూ. 210 కోట్లు కావాలనీ, మన రాష్ట్రానికి మొత్తం తృతీయ ప్రణాళికకుగాను రు. 325 కోట్లు మాత్రం కేటాయించడం జరిగినదనీ మంత్రి అన్నారు.

అన్ని పథకాలు ఈ సొమ్ముతోనే అమలు జరుపుకోవాలనీ, ఇది గారడితో ఒక్కరాత్రిలో జరిగే పనులు కావనీ శ్రీ వెంకట్రామయ్య అన్నారు. అంచెలవారీగా ప్రభుత్వం అన్ని రంగాలలోనూ అభివృద్ధి సాధించడానికి ప్రయత్నిస్తున్నదని మంత్రి అన్నారు.

సభ్యులు ప్రజల సేవకు రోజూ కొంత కాలాన్ని కేటాయించాలని ఆయన సలహా యిచ్చారు.

పురపాలక సంఘాధ్యక్షుడు శ్రీ ఎస్. వి. నరసింహం మంత్రికి పౌరసన్మాన పత్రం సమర్పించారు.

అంతకుముందు మంత్రి మంచినీటి సరఫరా విస్తరణ పథకానికి వాటర్‌వర్క్సు ఆవరణలో శంకుస్థాపన చేశారు.

పంజాబ్ ధాన్యపు వ్యాపారుల కష్టాలు

వచ్చే సోమవారం ప్రభుత్వంతో చర్చలు

చండీఘర్, ఆగస్టు 7—పంజాబ్ వ్యవసాయ పంటల వ్యాపార చట్టంలోని వివాదాస్పదఅంశాలను గూర్చి వచ్చే సోమవారం ఇక్కడ ప్రభుత్వానికి రాష్ట్ర ఆహారధాన్యాల వర్తకుల సంఘ ప్రతినిధులకు మధ్య సంభాషణలు జరుగుతవి.

వ్యాపారుల యిబ్బందులు తొలగించేందుకు వీలైనంత వరకు సహకరిస్తామని వ్యవసాయ మంత్రి మాస్టర్ గురుభక్‌సింగ్ నిన్న చెప్పారు. కొత్త యిబ్బందులు ఏమైనా ఉంటేవాటి జాబితా పంపమని కోరినట్లుకూడా చెప్పారు.

6 రోజుల హర్తాల్ తర్వాత దాదాపు 30 వేలమంది ధాన్యపువ్యాపారులు నిన్నటినుండి మళ్ళీ వ్యాపారం ప్రారంభిస్తున్నట్లు లూధియానా వార్త.

ఈ హర్తాల్‌వల్ల ప్రభుత్వానికి వ్యాపారులకు కలిసి దాదాపు రు. 8 లక్షలు నష్టం కలిగినట్లు వ్యాపారుల సంఘ కార్యదర్శి చెప్పారు.

'హిందీకి రక్షణ కల్పించాలి'

శ్రీ నెహ్రూకు స్వామీ రామేశ్వరానంద్ వినతి

ఢిల్లీ, ఆగస్టు 7—పార్లమెంటు సభ్యుడు, పంజాబ్ హిందీ రక్షా సమితి అధ్యక్షుడు అయిన స్వామి రామేశ్వరానంద సరస్వతి నిన్న ఇక్కడ ప్రధాని నెహ్రూను కలుసుకొన్నారు. దేశంలోనూ, ముఖ్యంగా పంజాబ్‌లోనూ హిందీకి రక్షణ కల్పించాలని కోరుతూ వారు ఒక వినతి పత్రాన్ని సమర్పించారు.

ప్రాథమికదశలో తమ పిల్లలకు ఏ భాష నేర్పించుకోవాలో ఎంచుకునే హక్కు తల్లిదండ్రులకు వుండాలన్న విషయంలో ప్రధాని నెహ్రూ ఇచ్చిన హామీని పంజాబ్ ప్రభుత్వం ఉల్లంఘిస్తున్నదని వినతిపత్రం పేర్కొన్నది.

విద్యలో ఏ దశలోనూ ఏ భాష నేర్చుకోవాలన్న నిర్బంధాలు వుండకూడదన్న హామీని కూడా పంజాబ్ ప్రభుత్వం పాటించడం లేదని వినతి పత్రంలో ఫిర్యాదు చేశారు. ఈ విషయంలో ప్రధాని నెహ్రూ స్వయంగా రాష్ట్ర ప్రభుత్వంతో సంప్రతించాలని స్వామీ రామేశ్వరానంద్ విజ్ఞప్తి చేశారు.

యూరప్‌లో సర్వ సామాన్య పరిస్థితులు

శ్రీ టి. జి. కృష్ణమూర్తి వివరణ

ఆదోని, ఆగస్టు 6—స్థానిక కళాశాల సంఘ అధ్యక్షుడు శ్రీ టి. జి. కృష్ణమూర్తి ఇటీవల నూనెధాన్యాల గానుగపిండి పరిశోధన కేంద్రాలను పరిశీలించటానికి 6 వారాలు ఇంగ్లండు, హాలెండు, జర్మనీ, డెన్మార్కు, నార్వే, బెల్జియం, స్వీడెన్‌లలో పర్యటించి వచ్చారు. నూనె విత్తుల సంఘం, ప్రత్తి దూది వ్యాపారుల సంఘం, సరాఫ్, జవుళి మొదలగు సంస్థలు వారికి సన్మానం విందు చేసినప్పుడు తమ అనుభవాలను ఇట్లా వివరించారు:

ఇంగ్లండులో ఒక పెద్ద హోటలులో దిగాను. దానిలో 1000 గదు లున్నాయి. అన్ని విధాలయిన సౌకర్యాలతో ఉన్నది. అక్కడి సిబ్బంది యాత్రికులను సగౌరవంగా చూస్తారు. మన పట్టణాలకంటే నాలుగైదు రెట్లు జనసంచారం గల ప్రాంతం. రోడ్లు విశాలం. మోటారు బండ్లు వేగంగా పోయినా, అందరూ రహదారి నియమాలను పాటించి క్రమశిక్షణకు లోబడి ఉండటంవల్ల ప్రమాదాలు అరుదుగా జరుగవు.

అనేక కర్మాగారాలను చూశాను. ఒకదానిలో ప్రధానంగా పశుపోషణకు పనికివచ్చే 120 రకాల తిండి పదార్థాలు తయారు చేస్తున్నారు. పశువుల వ్యాధులకు తగిన ఔషధాలను కూడా తయారు చేస్తున్నారు.

బట్టల మిల్లులలో బట్టలు అతి సున్నితంగా తయారు చేస్తారు. మిల్లులో అనేక కార్మికులు పనిచేస్తూ, క్రమశిక్షణకు లోబడి హాయిగా గడుపుతున్నారు. తరువాత హాలెండులో "ఆమ్‌స్టర్ డామ్" చూశాను. ఇది ఎక్కువ జనాభా గలిగిన వ్యవసాయ దేశము. ఇక్కడినుండి ఆహార పదార్థాలు ఇంగ్లాండుకు సరఫరా చేస్తారు. వీరు ప్రకృతిని ఎదిర్చి సుమారు 25 లక్షల ఎకరాల భూమిని సేద్యానికి అనుకూలం చేసుకున్నారు. మరి ఐదుఏండ్లలోగా 20 లక్షల ఎకరాలు సేకరించాలని వారి దృఢ సంకల్పం. భూమిని సేకరించటానికిగాను సముద్రానికి అడ్డుగా డాంను నిర్మించి, నీటిని వెనుకకు నెట్టి, సేకరించిన స్థలంలో ఇసుక తిన్నెలలో వర్షజలాన్ని పారించి, క్రమేపీ భూమిని సాగుకు అనువుగా చేసుకొనడమే వారు భూమిని సేకరించే విధానం.

తరువాత జర్మనీ, డెన్మార్కు, హాలెండు మొదలగు దేశాల పట్టణాలలో ప్రతి చిన్న వ్యాపారి ఒక కారు, ఒక రేడియో, ఫోను, లెక్కలు చేసే యంత్రం కలిగి ఉంటున్నారు.

అక్కడ కర్మాగారాలలో విషయాలను తెలుపవలసిందిగా కోరినప్పుడు వారు ఏవిధమైన అభ్యంతరం లేక, పరికరాలను తయారు చేసే విషయాలు పూసగ్రుచ్చినట్లు తెలియ జేసారు.

అల్జీర్సు, ఆగస్టు 6— స్థానిక అల్జీరియన్ సైనికాధికారులు నిన్న 20 మంది యూరోపియన్లను విడుదల చేస్తూ, "అల్జీరియన్ల క్షమాశక్తికి ఇది నిదర్శనమని ప్రకటించారు.

విడుదల అయిన వారిలో ఒక ఫ్రెంచి సైనికుడు, ఒక వృద్ధ స్త్రీ కూడా ఉన్నారు. తప్పిపోయిన బంధువులకై వెదుకు కొంటున్న వందల కొద్ది యూరోపియన్లు, బారకాసుల బైట, తమ వారెవరైనా ఉన్నారేమోనని ఆతృతతో వీరిని గుర్తించటానికి గుంపు కట్టి నిలిచి ఉన్నారు.

గయజిల్లాలో గ్రామ పంచాయితీ ఎన్నికలు

గయ, ఆగస్టు 6— గయ జిల్లాలో క్రిందటి వారం పెక్కు గ్రామాలలో పంచాయతీ ఎన్నికలు జరిగాయి. ఎన్నికల సందర్భంగా పెక్కుచోట్ల ప్రతికూల వర్గాల మధ్య కొట్లాటలు జరిగినట్టు ఇక్కడకు అధికార వార్తలు వచ్చాయి.

క్రిందటి గురువారం నాడు ఆదన్‌బిఘా కొట్లాటలో ఒక వ్యక్తి తుపాకిగుండు తగిలి గాయపడ్డాడు. ఇతర విధాల గాయపడ్డ పలువురిని ఆస్పత్రిలో చేర్చారు. వీరిలో కొందరి పరిస్థితి ఇంకా ఆందోళనకరంగా వుంది.

జెహనాబాద్‌లో జరిగిన ఎన్నికలలో కూడా కొట్లాటలు సంభవించాయి. కాల్పులు జరగగా ముగ్గురు గాయపడ్డారు. కొన్ని గ్రామాలలో కొట్లాట వల్ల ఎన్నికలు వాయిదా పడ్డాయి.

విషంకలిసిన గోధుమపల్ల మరణాలు

రాజ్యసభలో విచారం

ఢిల్లీ, ఆగస్టు 6— ఆహార పదార్థాలలో విషం కలిసి ఉండటం వల్ల అస్సాం, పశ్చిమ బెంగాల్‌లలో మరణాలను గురించి రాజ్యసభ సభ్యులు విచారం వెలిబుచ్చారు.

ప్రభుత్వ గోదాములలోని ఆహార పదార్థాలలో విషం కలవకుండా తగు చర్యలు తీసుకొన్నట్లు, విషం కలిసిన ఆహార పదార్థాలను సప్లైచేసిన ఆపు చేయించినట్లు ఆహారశాఖ ఉపమంత్రి శ్రీ ఎ. ఎం. థామస్ తెలిపారు.

శ్రీ బి. ఎన్. భార్గవ (సభ్యులు): ప్రభుత్వం ఏ చర్యలు తీసుకొన్నది?

ఆరోగ్య మంత్రి డా. సుశీలానయ్యర్: ఆహార కల్తీ నివారణ చట్ట నిబంధనలను తీవ్రతరం చేశారు. చట్టాన్ని తీవ్రంగా అమలు చేయవలసినదిగా రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు.

శ్రీ థామస్: వనస్పతిలో కల్తీలను గురించి దర్యాప్తు చేస్తున్న సంఘం త్వరలో నివేదికను సమర్పించ వున్నది.

పుథోల్ చెరువులో ముగ్గురు బాలికల మున్క

తిరువారూరు, ఆగస్టు 6— ఇక్కడికి సమీపంలో పుథోల్ గ్రామంలో నిన్న ఒక చెరువులో స్నానం చేస్తున్న ముగ్గురు బాలికలు నీటిలో మునిగి చనిపోయారు.

ఒక బాలిక స్నానం చేస్తూ కాలుజారి లోపలికి జారి మునిగినది. ఆమెను రక్షించటానికి తక్కిన ఇద్దరూ కూడా ముందుకు వెళ్ళి మునిగిపోయారు. వీరి శవాలను నిన్నవే చెరువు అడుగు నుండి బైటకి తీశారు.

బస్సుతో వ్యాను ఢీ కొట్టగా 6 గురి మృతి

మధురై, ఆగస్టు 7—ఆదివారం రాత్రి కుర్తాళం నుండి విరుధునగర్‌కు ప్రయాణీకులను తీసుకొనిపోతుండిన మోటారు వ్యాను శివపల్లిపుత్తూరు సమీపంలో ఎదురుగా వస్తుండిన ప్రయాణీకుల బస్సుతో ఢీ కొట్టడంవల్ల వ్యానులోని ప్రయాణీకులు 6 గురు తక్షణం మరణించారు. [illegible] ముగ్గురికి గాయాలు తగిలినవి.

వ్యాను డ్రైవరు కూడా మరణించాడు.

రాగితీగెల దొంగలకు మూడేళ్ళ కఠినశిక్ష

రాయ్‌పూర్, ఆగస్టు 7—తాతానగర్‌నుంచి భిలాయ్‌కు పంపించే రాగితీగలను దొంగిలించిన నేరానికై భిలాయ్ ఉక్కు కర్మాగారానికి చెందిన 9 మంది కార్మికులకు మూడేసి సంవత్సరాల కఠిన కారాగార శిక్ష విధించారు. మరొక ఇద్దరు నిందితులను—తగిన సాక్ష్యం దొరకనందున విడుదల చేశారు. ఈ పదకొండుమంది క్రిందటి సంవత్సరం 30 వేల రూపాయల ఖరీదువేసే 75 చుట్టల రాగితీగలను దొంగిలించినట్లు ఆరోపించారు. ఈ తీగల చుట్టలన్నింటినీ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

అల్జీరియా రాజకీయ సప్తసభ్య సంఘం

సభ్యుల పనుల విభజన

అల్జీర్సు, ఆగస్టు 6—అల్జీరియా విమోచన సంస్థ (యఫ్.యల్.యన్.) ఏర్పరచిన సప్తసభ్య రాజకీయ ఆధిష్ఠానసంఘంలో వివిధ సభ్యులకు పనుల బాధ్యతలను ఈ క్రిందివిధంగా నిన్న రాత్రి ఏర్పరిచారు.

ముహమ్మద్ ఖైదర్: సచివాలయశాఖ, ఆర్థిక సమాచార శాఖలు.

యం. బెన్‌బెల్లా: సైనిక వ్యవహారాలు.

అహ్మద్ బెన్‌బెల్లా: అంతరంగిక సమన్వయం, తాత్కాలిక కార్యవర్గ నిర్వహణ.

యం. రెబాబిటాట్: జాతీయ సంఘాలు, విమోచనోద్యమ పక్ష నిర్మాణ కార్యక్రమాలు.

ముహమ్మద్ బూదియాఫ్: విధాన నిర్ణయం, విదేశాంగ వ్యవహారాలు.

యం. ముహమ్మదీ: విద్యా ప్రజారోగ్యశాఖలు

ఇకనుంచి రాజకీయ ఆధిష్ఠానవర్గమే తాత్కాలిక పాలక కార్యవర్గ స్థానమూ, అల్జీరియా తాత్కాలిక జాతీయ ప్రభుత్వ (జి. పి. ఆర్. ఎ.) స్థానమూ కూడా ఆక్రమించి పరిపాలనా వ్యవహారాలు తానే చూచుకోగలదని పరిశీలకులు భావిస్తున్నారు.

అల్జీరియా విమోచనోద్యమ అధిష్ఠానవర్గం అల్జీరియా విధానాలన్నిటినీ సమన్వయపరచటం, సంధానించి చేయటం కూడా తానే చేపట్టుతుందని కూడా శాఖా విభజనలు తెలుపుతూ చేసిన ప్రకటనలో వెల్లడించారు.

కాంగ్రెసు అధ్యక్షునితో రాణావర్గం సమావేశం

ఢిల్లీ, ఆగస్టు 6— రాజస్థాన్ కాంగ్రెసులో శ్రీ కుంభరాణాఆర్య పక్షానికి చెందిన పెక్కుమంది కాంగ్రెసువారు, నిన్న కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ దామోదరం సంజీవయ్యను కలుసుకొని, శ్రీ ఖండూభాయ్ దేశాయ్ రాజస్థాన్ కాంగ్రెసు వాదుల క్రమ శిక్షణా రాహిత్యంపై అందించిన నివేదికలో పరస్పర విరుద్ధాంశాలపై తమ వాదాలను తెలియబర్చినారట.

కాంగ్రెసు క్రమ శిక్షణ సంఘ సభ్యులను కూడా, (శ్రీ గుల్జారీలాల్ నందా, శ్రీ జగజీవన్‌రాంలతోసహా) కలుసుకొని తమ నివేదనను తెలిపారట.

శ్రీ ఆర్య క్రమశిక్షణా రహితంగా ప్రవర్తించారన్న ఆరోపణను వీరు ఖండించారు. ఈ వచ్చిన బృందంలో దాదాపు 25 మంది శాసన సభ్యులు జిల్లా కాంగ్రెసు సంఘాల అధ్యక్ష కార్యదర్శులు ఉన్నారు. నేడు వీరు ప్రధాని నెహ్రూ, శ్రీ లాల్ బహదూర్‌శాస్త్రులను కలుసుకొన్నారు.

పాట్నా, ఆగస్టు 7—ఢిల్లీలో ఆగస్టు 10 తేదీన రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్‌కు, ఉపరాష్ట్రపతి డాక్టర్ జకీర్ హుస్సేన్‌కు సత్కారం చేయాలని అఖిలభారత ప్రాథమికోపాధ్యాయుల సమాఖ్య, అఖిలభారత సెకండరీ ఉపాధ్యాయుల సమాఖ్య నిర్ణయించినట్లు నేడు ఒక పత్రికా ప్రకటన వెలువడింది.

మన శాసనసభ్యులు

రాజకీయ వేదాంతి శ్రీ టి. వి. రాఘవులు



మతంలేని రాజకీయం నేటి వీరకాయ సామెతగా త్రోసివేసే ధీమా, అవిశ్వాసంతో మొదలైన అరాచకానికి బాటవేసే 'మెజారిటీ'పట్ల నిరసన నిత్య విభిన్న వేదాంతశాస్త్ర గ్రంథపఠనం కలిగి గోష్ఠిలో ఎంత జటిల శాస్త్ర విషయమైనా అరటిపండు వలిచి చేతి కిచ్చినట్లు వివరించగల నేర్పుతో రాణిస్తారు కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ ఉపనాయకుడు శ్రీ తానేటి వీరరాఘవులు.

రసకందం చిప్పిలితే ఉప్పొంగి ఉదధిలా భావించడం, తనవారం కాస్తకు ఇంకొన్నాగా తోటివారికి చెప్పడం, నిర్దిష్టమైన తన ఉద్దేశ్యాలు నిష్కర్షగా కాల పాత్రపక్షపాతులదాటి చాటడం ఆయనకే చెల్లు.

తెలుగు సారస్వతం తీసుకుంటే పింగళి సూరన కళాపూర్ణోదయ వృత్తాంత కథనవిధానం లోతులకించిన తన బిందువులే గురు సింధువులుగా ఆయనను ఆ కట్టుకున్నాయి. కళాపూర్ణోదయం ఆయనకు అక్కడే ద్యోతకమైనది.

శ్రీ వీరరాఘవులు తాడేపల్లిగూడెం తాలూకా నారాయణపురంలో 1917 జులై 6 వ తేదీని ఒక హరిజన కుటుంబంలో జన్మించారు. మచిలీపట్నంలో ప్రసిద్ధ సంస్కర్త శ్రీ వేమూరి రాంజీరావు నిర్వహించిన హాస్టల్‌లో ఉండి యూనివర్సిటీలోకల్లా ప్రథములుగా హిందూ కాలేజీలో పట్టభద్రులైనారు. హరిజన కులంబాల సముద్ధరించిన శ్రీ రాంజీరావుగారికి మహాత్మునివరకు మానవ సమానతా వాదులందరూ "అస్పృశ్యుడగు భగవంతునికి ప్రత్యక్ష ప్రతినిధులు" అని ఆయనను వర్ణిస్తారు.

తరువాత మదరాసులో న్యాయవాద పట్టభద్రులైన తొలి తెలుగు హరిజనుడు. 1942 'క్విట్ ఇండియా' ఉద్యమంలో పాల్గొన్నారు. కాంగ్రెస్‌లో చేరారు. విశాఖపట్నంలో పదేళ్ళు న్యాయవాద వృత్తిలో ఉన్నారు.

"రాజకీయంలో చేరింది దేశసేవా భావంతోనే కాని స్వప్రయోజనాలకోసం కాదు" అంటారు. హరిజనోద్ధరణకు, కార్మిక శ్రేయస్సుకు కృషిచేసిన కార్యవర్తి.

1955 లో కొవ్వూరు నియోజకవర్గం నుంచి 22,000 మెజారిటీతో ఎన్నికయినారు. మొన్నటి ఎన్నికలలో గోపాలపురం నియోజకవర్గంనుంచి తిరిగి ఎన్నికయినారు. కుమరప్ప కమిటీ, కార్మిక కనీస వేతనాల సలహా సంఘాలలో సభ్యులుగా యావద్భారతం పర్యటించారు. పదేళ్ళుగా ఆంధ్ర విశ్వవిద్యాలయం సెనేట్, సిండికేట్ సభ్యులుగా ఉన్నారు. శాసనసభ్యుడుగా ఆయన లేని కమిటీ దాదాపు లేదు.

సహకార శాఖవంటి పాలక శాఖలపై శ్రీ రాఘవులుకు విస్పష్టమైన అభిప్రాయాలు కొన్ని ఉన్నాయి. చట్టాల పట్టాలపై సహకారం, మద్యనిషేధం, సోషలిజంవంటి రథాలు నడపలేవని ఆయన నమ్మకం. సహకారం అనేది శాసన ప్రసాదం కాదని, అది మానవుని రక్తంలో సహజ గుణమని ఆయన వాదన. చట్టాలవల్ల అది పట్టాలు తప్పుతుందని ఆయన వివరిస్తారు.

"సోషలిజం కొత్తగా పశ్చిమాంతరంనుంచి ఎగిరివచ్చిన విహంగం కాదు. అది మన భారతీయ సంసారిక, సాంఘిక జీవనంలో నిబిడమై ఉన్న సదాచారం. మనుధర్మ శాస్త్రంలో కులంవారీగా నిర్ణయించిన వృత్తులుగాని, విధించిన శిక్షలుగాని సోషలిజం నిరూపిస్తాయి. వాటిని సూక్ష్మంగా విడదీసి తమ వాదానికి వేదం ఆధారంగా చూపగల పండితుడు శ్రీ రాఘవులు.

సర్వకాల దేశాలకు నైతికంగా, సంఘ ధర్మం, మనోధర్మం బోధించే గీతా రహస్యాలు ఆయనకు కరతలామలకాలు. సంభాషణలో దిగితే విషయ మణిగణం వెచ్చించి యిచ్చే తరగని గని శ్రీ రాఘవులు.

అవిశ్వాసం, నాస్తికం, రాజకీయంలో పోయి పదవీ దాహాలు నశించి గాంధీ ఆశించిన రాజ్యం రావాలంటే మతం సమ్మతం కాకతప్పదని ఆయన ఉద్దేశం. కాలపురుషునితో కాలు కలిపి ముందడుగు వేస్తూనే సాంప్రదాయం కాని పరాధీనం కాని మనిషి కలగడానికి పరమత సహిష్ణుత గల మతం కావాలని అభిప్రాయం.

ప్రాయంతో అభిప్రాయం పండి సేవ్యమూ భావ్యమూ కాగల స్నేహానికి ఆయన నెలవు. పిన్నవారు తెలుసుకోదగిన కలుసుకొని పొందదగిన మంచి నేర్చుకోదగిన అనుభవ పాళలు ఆయన కెన్నో కలవు.

సంగ్రహ ప్రకటనలు

అమ్మకము

మోటారుకారు అమ్మకం

ల్యాండ్‌మాస్టర్ 1955 మోడల్ మోటార్ కార్ నం. ఏపిఎక్స్ 9586 ఎంజిన్లోలో వున్నది అమ్మకమునకు దొరకును. ఆఫీసు రోజులలో ఉ. 10 గం. నుంచి సా. 6 గం. వరకు తనిఖీ చూచుకొనవచ్చును. ఆఖరు 16—8—62 వరకు. వివరములకు నం. 34738 ఫోన్ చేయండి. జనరల్ మేనేజర్, హైదరాబాద్ పూల్ ఇండస్ట్రియల్ సెంట్రల్ కో-ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్. 3—4—248, కాచిగూడ, హైదరాబాద్.

కావలెను

ఎం. ఎస్. ఎం. హైస్కూలు, గూడపల్లి (గుంటూరు జిల్లా)

గవర్నమెంటు స్కేల్సు జతపరిచిన వెంటనే దిగువ తెలిపినవారు కావలెను:

1. శలవు ఖాళీలో 1963 ఏప్రిల్ ఆఖరువరకు అర్హత కలిగిన జూనియర్ తెలుగు పండిట్ కావలెను.
2. అర్హతకలిగిన నెల్లూరు ట్రెయినింగు కాలేజి ట్రెయిండు కొయ్యపని టీచరు కావలెను. పర్మనెంటు.

దరఖాస్తులు కరెస్పాండెంటుకు పంపుతూ కాపీ ఒకటి జిల్లా డిస్ట్రిక్టు ఎడ్యుకేషనల్ ఆఫీసర్‌కు పంపవలెను.

కరస్పాండెంటు.

టెండరు నోటీసు

కొత్తవలస పంచాయతీ

విశాఖపట్నం జిల్లా, శృంగవరపుకోట తాలూకా, కొత్తవలస పంచాయతీ కార్యనిర్వాహక అధికారిచే వారి ఆఫీసులో 20—8—62 తేదీ సోమవారం మధ్యాహ్నం 3 గంటలవరకు యీ దిగువ పనులకు సీలువేసిన టెండర్లు కోరబడుచున్నవి. టెండర్లు అదే రోజున హాజరైన టెండరుదార్ల ఎదుట మధ్యాహ్నం 4 గంటలకు తెరువబడును. టెండరు డిపాజిట్లు చెల్లించి సదరు రశీదు టెండరుతో జతపరచవలెను. డిపాజిట్లు చెల్లించని టెండర్లు అంగీకరించబడవు. ఇతర షరతులు ఆఫీసు పనిచేయు వేళలయందు తెలుసుకొనవచ్చును.

1. చీపురువలస గ్రామములో రావాడవీథిలో రెండు ఆర్. సి. పైపు కల్వర్టులు కట్టుట.
 ఎస్టిమేటు మొత్తం రు. 290—
 ధరావతు పైకం రు. 15—00
2. చీపురువలస గ్రామములో మట్టి మరియు గ్రావలు రోడ్డు వేయుట.
 ఎస్టిమేటు మొత్తం రు. 1,940—
 ధరావతు పైకం రు. 99—00
3. రాజపాత్రునిపాలెం రోడ్డునుండి శ్మశానము వరకు ఎప్రోచిరోడ్డుకు మట్టి గ్రావలురోడ్డు.
 ఎస్టిమేటు మొత్తం రు. 1,700—
 ధరావతు పైకం రు. 85—00
4. డాబాలు మంచినీళ్లచెరువు ఫెన్సింగువేయుట.
 ఎస్టిమేటు మొత్తం రు. 3,000—
 ధరావతు పైకం రు. 150—00
5. జంగాలు వీధి పైడుకాలువ కట్టుట.
 ఎస్టిమేటు మొత్తం రు. 760—
 ధరావతు పైకం రు. 38—00
6. చీపురుపలస యాతపేట మెటలు రోడ్డు వేయుట.
 ఎస్టిమేటు మొత్తం రు. 580—
 ధరావతు పైకం రు. 29—00
7. కొత్తవలస గ్రామము హరిజనవీధి ఎప్రోచి రోడ్డు మెటలు రోడ్డు వేయుట.
 ఎస్టిమేటు మొత్తం రు. 1,530—
 ధరావతు పైకం రు. 76—50
8. కొత్తవలస గ్రామము పాత ఎలిమెంటరీ స్కూలువద్ద రేంపు కట్టుట.
 ఎస్టిమేటు మొత్తం రు. 1,000—
 ధరావతు పైకం రు. 50—00

పరా:—పై పనులు 31—12—62 తేదీ లోగా పూర్తిచేయవలెను.

(సం.) హెచ్. జగన్నాథరావు,
కార్యనిర్వాహక అధికారి, కొత్తవలస పంచాయతీ.

టెండరు నోటీసు

పూళ్ళ కోఆపరేటివ్ రూరల్ బ్యాంకి లిమిటెడ్ నం. 4161

పూళ్లలో గోడౌన్ నిర్మించే నిమిత్తం 20—8—62 మ. 3 గం. వరకుపూళ్ల కోఆపరేటివు రూరల్‌బ్యాంక్ లిమిటెడ్ ప్రెసిడెంటుచే సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. టెండర్లు నిర్ణీత ఫారములో పంపవలెను. సదరు ఫారములు రు. 2— చెల్లించి సెక్రటరీనుండి పొందవచ్చును. టెండర్లు ప్రెసిడెంటుచే అదేరోజు సా. 4 గం. కు హాజరైన టెండరుదారుల సమక్షమున తెరవబడును. ప్రతి టెండరుతోను రు. 350— ధరావతు సొమ్ము క్రింద రూరల్ బ్యాంకు సెక్రటరీకి చెల్లించి సదరు రశీదు టెండరుతో జతపరచి పంపవలెను. లేనిచో టెండర్లు నిరాకరింపబడును. టెండరు డాక్యుమెంట్లు పై ఆఫీసునుంచి 10—8—62 నుంచి 18—8—62 వరకు ఆఫీసు వేళలలో పొందవచ్చును. మిగతా వివరములు పై ఆఫీసు నుంచి ఆఫీసువేళలలో పొందవచ్చును.

వి. వి. ఆర్. పార్థసారథి, ప్రెసిడెంటు.

ఉబ్బసం మందు

రిజిష్టర్డ్ ఉబ్బసం హిమాలయన్ మూలిక క్షీర పాయసంతో (ఖీర్) 15—8—62 పౌర్ణమినాడు పుచ్చుకుంటె ఉబ్బసం, రొమ్ము పడిశం, శ్వాసరోగాలు, మొదలైనవి పూర్తిగా నయమగును. జాబులు ఇంగ్లీషులో వ్రాయండి.

Manager. SHRI MAHATMA SIDH BABA SEVA ASHRAM, P.O. Chitrakot, U.P.

రేడియో

(గురువారం, ఆగస్టు 9)

తెలుగులో వార్తలు:
ఉదయం 7; మధ్యాహ్నం 1-50
సాయంత్రం 7 గం.

ఆంగ్లములో వార్తలు:
ఉదయం 8; మధ్యాహ్నం 1-30
సాయంత్రం 9 గం.

హైదరాబాద్ (ఎ)

405.4 మీటర్లలో, ఉదయం: 6—30 సుప్రభాత్, 6—35 భక్తిరంజని (విజయవాడ నుండి రిలే), 6—55 కార్యక్రమ వివరణ, 7—00 తె. వా. 7—15 సంగీతశిక్షణ (విజయవాడనుండి రిలే), 7—30 విజయవాడ వలె, 8—00 అం. వా. 8—15 హిం. వా. 8—30 సంగీత పరిచయ కార్యక్రమం, మధ్యాహ్నం: 11—40 మాధ్యమిక పాఠశాలలకు (విజయవాడనుండి రిలే), 12-10 పారిశ్రామిక పాఠశాలలకు (ఉటా) 12—30 కార్మికుల కార్యక్రమం 1—00 స్త్రీల కార్యక్రమం, (ఉర్దూ), 1—30 లలిత్ సంగీత్: ఎస్. లక్ష్మీనరసింహాచారి, 1—50 తె. వా. 2—10 ఇ. వా. 2—30 వాతావరణ సూచన, సాయంత్రం: 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—15 ఉర్దూలో కదంబ కార్యక్రమం, 7—00 తె. వా. 7—30 ప్రజాకార్యోత్సవం: పాలములో ప్రసంగము జి. సత్యనారాయణ, 7—45 రాగం, తానం, పల్లవి, (మద్రాస్‌నుండి రిలే), 8—40 విరామ సంగీతం, 8—45 రైసాజేగం: ఖయాల్, 9—00 అం. వా. 9—15 ఉ.వా. 9—30 అఖిలభారత నాటక కార్యక్రమం, కాంచీకావేరి నాటిక (విజయవాడ నుండి రిలే) 10—30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్ (బి)

60.12 మీటర్లలో, మధ్యాహ్నం: 12—10 ఎస్. ఎస్. శ్రీనివాసన్: వేణువు, 1—00 కె. ఆంజనేయులు: వీణ, 2—30 వాతావరణ సూచన, సాయంత్రం: 6—15 గ్రామస్థుల కార్యక్రమం, 7—00 తె. వా. 7—15 గ్రామస్థుల కార్యక్రమం, 9—00 అం. వా. 9—15 లలిత్ సంగీత్: ఎ. వి. సావిత్రి, 10—30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ:

357.1 మీటర్లలో, ఉదయం: 6—30 శుభోదయం, 6—35 భక్తిరంజని దోమా వెంకటస్వామిగుప్త కనకదుర్గా సుప్రభాతం, ముఖుట్ల సదాశివశాస్త్రి, 6—55 ప్రసార తరంగిణి, 7—00 తె. వా. 7—15 సంగీత శిక్షణ, 7—30 పెనుగంచిప్రోలు పెదమస్తాన్ సాహెబ్: క్లారినెట్, 8—00 అం. వా. 8—15 హిం. వా. మధ్యాహ్నం: 11—30 లలిత సంగీతం, 11—40 మాధ్యమిక పాఠశాలలకు, 12—10 గానసుధ, 12—30 కార్మికుల కార్యక్రమం (హైదరాబాద్‌నుండి రిలే) 1—00 పెనుగంచిప్రోలు పెదమస్తాన్ సాహెబ్: క్లారినెట్ 1—30 గీత మాధురి, 1—50 తె. వా. 2—00 వాతావరణ సూచన, సాయంత్రం: 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—15 గ్రామస్థుల కార్యక్రమం, 7—00 తె. వా. 7—15 గ్రామస్థుల కార్యక్రమం, 7—30 గ్రామస్థుల కార్యక్రమం, 7—30 ప్రసంగము (హైదరాబాద్‌నుండి రిలే) 7—45 రాగం, తానం, పల్లవి (మద్రాస్ నుండి రిలే), 8—40 లలిత సంగీతం, 9—00 అం. వా. 9—15 ఫిల్మ్ సంగీతం, 9—30 అఖిలభారత నాటక కార్యక్రమం, కాంచీకావేరి, 10—30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మద్రాసు (ఎ)

416.7 మీటర్లలో, ఉదయం: 6—45 మంగళగానం, 7—00 వాద్యగోష్ఠి, 7—30 గంగారంగనాథన్, 8—00 మధురగీతం, మధ్యాహ్నం: 12—30 మాధ్యమిక పాఠశాలలకు, 1—00 మహిళామండలి స్త్రీల కార్యక్రమం, 1—30 గానమంజరి, 1—40 హిం. వా. 1—50 గీతమంజరి, 2—40 వాతావరణ సూచన, సాయంత్రం: 5—30 కె. ఆర్. శివానందం పిళ్ళై: నాదస్వరం, 7—15 తమిళమున వార్తలు, 7—40 పాడిపయుగుపోం—పాటనేరు కుందాం, 7—50 కాప్పుకట్టి చిత్రం సీరియల్ రూపకం, రచన: కూతపిరన్, 8—10 గీత మంజరి, 8—40 వాద్య సంగీతం, 8—45 సంగీతమాల, 9—00 పుదుక్కోట్టై ఆర్: రామనాథన్, వయొలిన్, 10—30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మద్రాసు (బి)

211.3 మీటర్లలో, ఉదయం: 7—00 తె. వా. 7—15 సంగీతమంజరి, 8—00 అం. వా. మధ్యాహ్నం: 1—00 కదంబం, 1—30 ఆ. వా. 1—40 గీతమంజరి, 1—50 తె. వా. 2—00 మధురగీతం, సాయంత్రం: 5—30 పాశ్చాత్య సంగీతం, 5—50 స్థానిక ప్రకటనలు (ఆంగ్లం), 6-00 అం. వా. 6—20 కల్యాణీ వరదరాజన్ 7—00 తె. వా. 7—15 వీణ, క్లారినెట్: నిలయవిద్వాంసులు, 7—45 రాగం, తానం, పల్లవి మహారాజపురం విశ్వనాథ అయ్యర్, చిత్తూర్ గోపాలకృష్ణన్: వయొలిన్, ఉమయాలు రం కె. శివరామన్: మృదంగం, 8—30 శ్రోతలుకోరిన పాటలు, 9—0 అం. వా. 9—25 వాద్య సంగీతం, 9—30 కాంచి కావేరి నాటిక (విజయవాడనుండి రిలే), 10—30 ప్రసార సమాప్తి.

మద్రాసు (సి)

193.5 మీటర్లలో, వివిధ భారతి (రిలే.)

రెహమాన్, టాండన్, రాయ్‌లకు లోక్‌సభ శ్రద్ధాంజలి

ఢిల్లీ, ఆగస్టు 7—కీ. శే. మౌలానా హిఫ్‌జూర్ రెహమాన్, పురుషోత్తమదాస్ టాండన్, డా. బి. సి. రాయ్‌ల స్మారకార్థం లోక్‌సభ సభ్యులు నిన్న ఒక నిముషంసేపు మౌనాన్ని పాటించారు.

అంతర్జాతీయ చట్టంద్వారా దురాక్రమణల నిరోధం

ఆ రోజు వస్తుందని మద్రాసు హైకోర్టు శతవార్షికోత్సవంలో రాష్ట్రపతి ప్రకటన

మద్రాసు, ఆగస్టు 7—

అంతర్జాతీయ చట్టాన్ని క్రోడీకరించే రోజు త్వరలోనే వస్తుందనీ, దాని పర్యవసానంగా దురాక్రమణ పరులైన దేశాలపై చర్య తీసుకొనేందుకు సమర్థవంతమైన అంతర్జాతీయ పోలీసు దళం కూడా ఒకటి ఏర్పడగల్గదనీ రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ నిన్న ఇక్కడ అన్నారు.

మద్రాసు హైకోర్టు శతవార్షికోత్సవాన్ని ప్రారంభిస్తూ వారు పైవిధంగా అన్నారు:

మద్రాసు హైకోర్టులో గొప్ప సంప్రదాయాలను నెలకొల్పడానికి దోహదం చేసిన ప్రముఖ న్యాయమూర్తులకు వారు శ్రద్ధాంజలి ఘటించారు.

న్యాయమూర్తులను ఎంచుకొనడంలో అత్యంత జాగరూకతతో వ్యవహరించాలనీ, న్యాయమూర్తులు రాజకీయాలకు, పక్షపాతాలకు లోను కాకుండా, చిత్తశుద్ధితో న్యాయనిర్ణయం చేసేలాగున చూడాలనీ వారు అన్నారు.

హైకోర్టు ఆవరణలో ప్రత్యేకంగా నిర్మించిన పందిళ్లలో ఈ ఉత్సవం జరిగింది. పందిళ్లను శోభాయమానంగా అలంకరించారు. రాష్ట్రపతి మీట నొక్కగానే ఒక వంద పెద్ద పెద్ద విద్యుద్దీపాలు ఒక్కసారిగా వెలిగాయి.

భారత మాజీ ప్రధాన న్యాయమూర్తి శ్రీ ఎం. పతంజలిశాస్త్రి, కేరళ, ఒరిస్సా, మైసూరు అస్సాం రాష్ట్రాల ప్రధాన న్యాయమూర్తులు, మద్రాసు హైకోర్టు, దేశంలోని ఇతర హైకోర్టుల న్యాయమూర్తులు వేదికపై ఆసీనులైనారు. కేంద్ర భారీ పరిశ్రమల మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం, మద్రాసు రాష్ట్ర మంత్రులు కూడా ఉత్సవానికి హాజరైనారు.

అంతకుముందు రాష్ట్రపతి భారత ప్రధాన న్యాయమూర్తి, మద్రాసు ప్రధాన న్యాయమూర్తి, హైకోర్టు న్యాయమూర్తులతోనూ, ముఖ్యమంత్రి శ్రీ కామరాజుతోనూ కలిసి పూరేగింపుతో వేదికవద్దకు వచ్చారు.

శతవార్షికోత్సవం సందర్భంగా హైకోర్టు భవనానికి ఎర్రటి రంగు వేశారు. భవనమంతా రంగు రంగు విద్యుద్దీపాలతో శోభాయమానంగా అలంకరించారు.

శతవార్షికోత్సవ సందర్భాన్ని పురస్కరించుకొని తంతి, తపాలా శాఖ ప్రత్యేక తపాలా బిళ్లలను జారీచేసింది.

భారత ప్రధాన న్యాయమూర్తి శ్రీ బి. పి. సిన్హా ఉత్సవానికి అధ్యక్షత వహించారు. సుప్రీం కోర్టు న్యాయమూర్తులకు వలెనే హైకోర్టు న్యాయమూర్తులకు కూడా పదవీ విరమణ వయస్సు పరిమితిని 65 కు పెంచాలనీ, వారు పదవీ విరమణ చేసిన తర్వాత కూడా వారికి పూర్తి జీతం, లేదా జీతంలో అధికభాగం చెల్లిస్తూ వుండాలని శ్రీ సిన్హా సూచించారు. వీటివల్ల న్యాయమూర్తి పదవి పట్ల శ్రద్ధాసక్తులు పెరగగలవని వారు అన్నారు.

మద్రాసు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీ ఎస్. రామచంద్ర అయ్యర్ అతిథులకు స్వాగతం చెప్పారు. మద్రాసు గవర్నర్ శ్రీ విష్ణురామ్ మేధీ, డాక్టర్ సి. పి. రామస్వామి అయ్యర్, భారత ప్రథమ ప్రధాన న్యాయమూర్తి డాక్టర్ పి. వి. రాజమన్నార్ కూడా ఈ సందర్భంలో ప్రసంగించారు.

డాక్టర్ రాధాకృష్ణన్ ప్రసంగిస్తూ విశేషమైన విజ్ఞానం, అధ్యయనం, ప్రతిభ అనుభవం, చిత్తశుద్ధి గలవారినే న్యాయమూర్తులుగా ఎంచుకోవాలని సూచించారు.

శాసన నిర్మాణవిభాగం, కార్యనిర్వాహకవిభాగం, న్యాయ నిర్ణయవిభాగం సమన్వయంతో పని చేయాలని వారు అన్నారు.

స్థూలంగా పరిశీలిస్తే దేశంలో న్యాయ నిర్ణయ ప్రమాణాలు బాగానే వున్నాయనీ, అయితే అప్పుడప్పుడూ హైకోర్టు న్యాయ నిర్ణయం వుండవలసినంత ఉన్నత ప్రమాణంలో లేని సందర్భాలు కానవస్తున్నాయనీ డాక్టర్ రాధాకృష్ణన్ అన్నారు.

న్యాయశాస్త్ర బోధన ఉన్నత ప్రమాణంలో కట్టుదిట్టంగా జరగాలనీ, న్యాయశాస్త్రంలో పరిశోధన జరపడానికి అవకాశాలు కల్పించాలనీ వారు సూచించారు.

హైకోర్టులలో రిట్ పిటిషన్లు చాలా చికాకు కల్గించేవిగా వుంటున్నవనీ, దాదాపు ప్రతి కేసులోనూ రిట్ పిటిషన్లు దాఖలు చేసుకుంటున్నారనీ, వీటిని అంతగా ప్రోత్సహించరని తాను ఆశిస్తున్నాననీ రాష్ట్రపతి అన్నారు.

రాజ్యాంగ చట్టం, అంతర్జాతీయ చట్టం కూడా చాలా క్లిష్టంగా తయారైనాయనీ, ఏమయినప్పటికీ చట్టం అనేది ఆవతరించడం మానవ అభ్యుదయ చరిత్రలో గొప్ప అంశమనీ వారు అన్నారు.

డాక్టర్ సి. పి. రామస్వామి అయ్యర్ ప్రసంగిస్తూ మద్రాసు హైకోర్టు ప్రత్యేకతను ప్రస్తుతించారు.

డాక్టర్ రాజమన్నార్ మాట్లాడుతూ, రాజ్యాంగంలో సుప్రీంకోర్టుకు, హైకోర్టుకు ఎన్నో ఉన్నతమైన అధికారాలు ఇచ్చినప్పటికీ, ఆచరణలో మాత్రం వాటి అధికారాలు పరిమితమై పోతున్నాయని అన్నారు. ఉదాహరణకు పన్నుల విధింపు విషయం వారు ప్రస్తావించారు. పన్నులు ఎంతవరకు విధించవచ్చు అనేదానికి రాజ్యాంగంలో ఒక పరిమితి అంటూ నిర్దేశించలేదనీ, అందువల్ల హైకోర్టుగానీ పౌరులకు పన్నుల విషయంలో రక్షణ కల్పించజాలదనీ, రాజ్యాంగంలో మంజూరు చేసిన ప్రాథమిక హక్కులు ఇక్కడ కొరగాకపోవని వారు చెప్పారు.

ధర్మదేవతలకు ఆవాహన

ఉత్సవ సందర్భంగా నిన్న "ధర్మ దేవతల"ను, "స్మృతికారుల"ను ఆవాహన చేయడానికి వేద మంత్రపఠనం జరిగింది. ముఖ్యమంత్రి శ్రీ కామరాజ్, రాష్ట్ర మంత్రులు, న్యాయమూర్తులు ఈ సందర్భంలో హాజరైనారు. ఉత్సవం సందర్భంగా హైకోర్టు ఆవరణలో ఒక ప్రదర్శనం కూడా ఏర్పాటు చేశారు.

ప్రధాని నెహ్రూ సందేశం

మద్రాసు, ఆగస్టు 7—మద్రాసు హైకోర్టు శతవార్షికోత్సవ సందర్భంగా ప్రధాని నెహ్రూ ఈ క్రింది సందేశం పంపారు.

"వంద సంవత్సరాలు నిండిన మద్రాసు హైకోర్టుకు ఈ సందర్భంలో నేను శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. ఈ నూరు సంవత్సరాలలో ఎందరో ప్రసిద్ధ న్యాయమూర్తులు ఈ హైకోర్టులో పనిచేశారు. వారందరూ భారతీయ న్యాయపరిపాలన గౌరవ ప్రతిష్ఠలను పెంపొందింపచేశారు. నేను న్యాయవాద వృత్తిని సాగిస్తున్న రోజుల్లో మద్రాసు హైకోర్టులో తీర్పులను గురించి చాలా గొప్ప అభిమానంతో చదువుతూ వుండేవాడిని. ప్రజాస్వామ్య సాధానికి నిజాయితీగల న్యాయపరిపాలన ఒక ఆధారస్తంభం వంటిది. దీనిలో మద్రాసు హైకోర్టుకు కూడా ప్రముఖపాత్ర వున్నది. ఇదివరకువలెనే ఇకముందు కూడా ఈ హైకోర్టు తన ప్రతిష్ఠను నిలబెట్టుకోగలదని ఆశిస్తున్నాను."

భారత పాకిస్తాన్ల సమాఖ్య

ప్రజలకు డాక్టర్ లోహియా విజ్ఞప్తి

కలకత్తా, ఆగస్టు 7—స్వతంత్రవాన భారత పాకిస్తాన్లతో కూడిన సమాఖ్యవిషయమై ప్రజలు ఆలోచించడం మొదలెట్టాడం ప్రారంభించాలని సోషలిస్టు నాయకుడు డాక్టర్ రాం మనోహర్‌లోహియా కోరారు.

అలాంటి సమాఖ్య ఏర్పడిన మీదట 10, 20 ఏండ్లలోగా అది రద్దు కావడమో లేక ఉభయదేశాల సమైక్య సమాఖ్యగా వృద్ధిచెందడమో జరుగుతుందని తను విశ్వసిస్తున్నట్లు చెప్పారు.

స్వతంత్ర భారత పాకిస్తాన్ దేశాల సమాఖ్యలో తూర్పు పశ్చిమ బెంగాలు కలిసి ఏక రాష్ట్రంగా ఉండాలని అన్నారు.

మూర్ఖవాది అయిన పాకిస్తానీ యీ ఆలోచన పాకిస్తాన్ నాశనం చేసేందుకు ఉద్దేశించిన యుక్తి అని ఖండించవచ్చునే, మూర్ఖవాది అయిన భారతీయుడు కూడా యీ ఆలోచనను నిరాకరిస్తాడని తనకు తెలుసునని డాక్టర్ లోహియా వివరించారు.

ఆహారం ఆరోగ్యం అధికోత్పత్తి వగైరా విషయాలలో భారత పాకిస్తాన్‌లు రెండు ప్రపంచదేశాల జాబితాలో ఆఖరున ఉన్నట్లు చెప్పారు. ప్రస్తుత పరిస్థితి నిరాశాపూరితంగా ఉన్నదని భవిష్యత్ అవకాశాలు ఆశాజనకంగా లేవని పేర్కొన్నారు.

ఉభయ దేశ ప్రభుత్వాలకు గొప్పగా ఆలోచించడం లేదా గొప్పచర్య తీసుకోవడం సాధ్యం కాదని ప్రజలు వారి భవిష్యత్తును గూర్చి ఆలోచించవలసి ఉన్నదని చెప్పారు.

పాకిస్తాన్‌లో ప్రజాస్వామ్యంకై ప్రజల ఉద్యమం

రాజకీయ ఖైదీల నందరినీ విడుదల చేయాలని తీర్మానం

ఢక్కా, ఆగస్టు 7—

పాకిస్తాన్‌లో రాజకీయ ఖైదీల నందరినీ విడుదలచేసి, ఇంకా రాజకీయ పక్షాల సభ్యులు, విద్యార్థులు, పత్రికా రచయితలు మున్నగువారిపై ప్రస్తుతమున్న వారంట్లను ఉపసంహరించుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతూ టాంగాల్‌లో జరిగిన మహాసభలో తీర్మానించారు.

ఇటీవల సమీపంలో ఉన్న టాంగాల్‌లో ఆదివారం సాయంత్రం, మాజీమంత్రులు, హమీదుల్‌హక్‌చౌదురి, అతార్‌రహ్మాన్‌ఖాన్, షేక్ ముజిబూర్ రహమాన్, తదితర పూర్వ పాకిస్తాన్ రాజకీయ పక్షనాయకులు 'పదనాయక' ప్రకటనలో భాగస్థులైన నాయకులందరూ కూడి ఏర్పరచిన మహాసభలో దాదాపు 20000 మందికిపైగా ప్రజలు సమావేశము, పాకిస్తాన్‌లో ప్రజాస్వామ్యం తిరిగి స్థాపించాలనీ ప్రజాస్వామ్య రాజ్యాంగం ఏర్పరచాలని కోరుతూ తీర్మానాలు చేశారు.

మాజీ కేంద్రమంత్రి హమీదుల్‌హక్ చౌదురి ఉపన్యసిస్తూ "నియంతృత్వానికి ప్రజాస్వామ్యానికి మధ్యేమార్గమంటూ ఏదీలేదు. మన ప్రస్తుత పరిస్థితులలో శాసనాధికారాలనుండి వ్యక్తుల ప్రాథమిక హక్కులను రక్షించే హామీలు ఏమీలేవు.

"నేడు మేము తొమ్మిదిమంది నాయకులు చేసిన ప్రకటనలో, దేశంలో సర్వాంగీకృతమైన ప్రజల రాజ్యాంగ నిర్మాణానికి అంగీకారం కుదిరేలోగా అస్థిరమైన శూన్య పరిస్థితులను కల్పించే ఉద్దేశ్యం ఎంతమాత్రమూ లేదు. ప్రస్తుతం అయూబ్‌ఖాన్ రాజ్యాంగమే అమలులో ఉండనీయండి. అయితే న్యాయమైన ప్రాథమిక హక్కులు, ఇంకా విస్తృతంగా ప్రజలకు వోటింగు హక్కు, శాసనసభలు విస్తరింపజేసి వాటికి ఇంకా ఎక్కువగా సరియైన పాలనాధికారాలు ఇచ్చి వాటిని వెంటనే అమలు పరచేటట్లు మాత్రం చూడాలని కోరుతున్నాం' అని చౌదురి అన్నారు.

అతార్‌రహ్మాన్‌ఖాన్ 1958 విప్లవం సంభవించి, పాలనాధికారం న్యాయంగా ప్రజలెన్నుకున్న ప్రతినిధులనుండి, పాకిస్తాన్ ప్రజలు ప్రజాస్వామ్యానికి అర్హులు కారన్న మిషచెప్పి పూడబెరుకున్నారని విమర్శించారు. "పాశవికశక్తితో, పార్లమెంటరీ ప్రభుత్వాన్ని కైటికి తరిమివేశారు. ప్రజలనుండి బలవంతాన లాక్కొన్న హక్కులన్నింటినీ తిరిగి ప్రజలకు ఇవ్వాలి. అధ్యక్షుడు అయూబ్‌ఖాన్ ప్రజాభిప్రాయాన్ని ఆదరించి ప్రజల ఉద్దీక్షను గ్రహించి ప్రజాస్వామ్య రాజ్యాంగానికి అవకాశం యివ్వాలి" అని రహ్మాన్ అన్నారు.

పీర్‌మొహిసానుద్దీన్ (ఒకప్పుడు నిజాంసి ఇస్లాంపార్టీ ఉపాధ్యక్షుడు, నాయకుల ప్రకటనలో సంతకం చేసినవారు) ప్రసంగంలో నేటి రాజ్యాంగం కేవల నియంతృత్వమేననీ చివరికి చూసుకుంటే అధికారాలన్నీ అధ్యక్షుని చేతిలోనే ఉన్నాయనీ చెప్పి నాలుగు సంవత్సరాల క్రితం తమనుండి లాక్కొన్న హక్కులను తమకియ్యటం న్యాయమని కొరానుండి ఉదాహరణలు చూపారు.

స్పానిష్ నవలా రచయిత మృతి

మాడ్రిడ్, ఆగస్టు 6— ప్రసిద్ధ స్పానిష్ నవలా రచయిత రామన్ పెరెజ్ డి అయాలా తన 81వ ఏట నిన్న మాడ్రిడ్‌లో స్వగృహంలో మరణించారు. వీరు లండన్‌లో స్పానిష్ రిపబ్లిక్ రాయబారిగా 1931 నుండి 1936 వరకు వ్యవహరించారు.

అణ్వాస్త్రవ్యతిరేకప్రదర్శనలో భారతీయులు ఉండరు

లండన్, ఆగస్టు 7—సెప్టెంబరు 7 తేదీ యిక్కడ బ్రిటిష్ వైమానికశాఖ ముందు అణ్వాస్త్ర వ్యతిరేక సంఘం తలపెట్టిన ప్రదర్శనంలో భారతీయప్రతినిధులు పాల్గొనే అవకాశం లేదు.

ప్రదర్శనంలో పాల్గొనవలసిందిగా రస్సెల్ పంపిన ఆహ్వానాలకు ఆచార్య వినోబాభావే శ్రీ జై.ప్రకాశ్‌నారాయణ్ సమాధానం పంపుతూ లండన్‌కు రాజాలమని తెలియజేశారు.

మార్కెట్ ధరలు

వెండి బంగారు

మద్రాసు

మద్రాసు, ఆగస్టు 7—

సవరన్ 8 గ్రాములు	99—00
పాటా బంగారు 10 గ్రాములు	127—80
మూసా బంగారు 10 గ్రాములు	125—80
వెండి కడ్డీ రెడీ 1 కిలోగ్రాము	217—25
చిల్లర ధర 10 గ్రాములు	2—25

నూనె ధరలు

వేరుసెనగ (80 కిలో గ్రాముల బస్తా) కోరమాండల్ వేలురకం కొత్తపంట. రు. 73—00, 74—00

వేరుసెనగ నూనె, 100 కిలో గ్రాములు మద్రాసువద్ద (సుంకంతో సహా) రెడీ

	రు. 185—20
ఆగస్టు	రు. 186—00
1963 జనవరి	రు. 184—00

ఆముదం (100 కిలోగ్రాములు కాండీ తిరువత్తూరు వరకు, మద్రాసువద్ద) రు. 148—00

కొబ్బరినూనె (16—6 కిలోగ్రాముల డబ్బా పన్నుతో సహా) యమ్.ఎస్. క్వీలన్ రు. 49—00

రాజా ఆంబు రు. 48—00

సెనగపిట్టు (72—06 కిలో గ్రాముల బస్తా) ఎక్స్‌పెల్లర్ రకం రు. 29—75

చక్కెర 100 కిలోగ్రాములు టోకు ధర రు. 113—31
రు. 113—56

బొంబాయి

బొంబాయి, ఆగస్టు 4—

వెండి రెడీ	213—25
వాయిదా	213—90
బంగారం రెడీ	125—45
వాయిదా	125—10
సవరను	98—00
ఐ. పి. సి జరితా ప్రత్తి మార్చి	742—00
ఆముదాలు సెప్టెంబరు	172—70
వేరుసెనగ రెడీ	48—25
ప్రత్తిగింజలు సెప్టెంబరు	108—00
అవిశనూనె రెడీ	18—30
ఆముదాలు రెడీ	34—37
అవిశగింజలు రెడీ	41—62
అవిశగింజలు	42—37
	42—87
వేరుసెనగనూనె	19—70
సెప్టెంబరు	—

న్యూయార్కు ప్రత్తిధర

న్యూయార్కు, ఆగస్టు 7—

టి ప్రారంభ ధర	33—81
నేటి ముగింపు ధర	33—80

అంతర్రాష్ట్ర నదీలోయ సంఘాల ఏర్పాటు

ప్రభుత్వం పరిశీలిస్తున్నట్లు రాజ్యసభలో మంత్రి వెల్లడి

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

ఢిల్లీ, ఆగస్టు 7—

వరదలను మరింత జాగ్రతతో అదుపులో పెట్టేనిమిత్తం కృష్ణ, గోదావరి, సట్లెజ్, బియాస్, రావి, యమునా, కావేరీ తదితర నదులపై అంతర్రాష్ట్ర నదీలోయ సంఘాలను ఏర్పాటుచేసే విషయం పరిశీలనలో ఉన్నట్లు కేంద్ర జల విద్యుచ్ఛక్తి మంత్రి హాఫిజ్ మహమ్మద్ ఇబ్రహీం రాజ్యసభలో తెలిపారు.

మంత్రి ఇంకా ఇట్లా అన్నారు: "మహానది తపతి, మాహి నదులపై ఇటువంటి సంఘాలను ఎప్పుడోనే ఏర్పాటు చేశారు.

"ఈ సూచనను సిద్ధాంతరీత్యా రాష్ట్ర ప్రభుత్వాలు అంగీకరించాయి. దేశంలో వరదలను నివారించాలంటే రాష్ట్రాల మధ్య సహకారం ఎంతో అవసరం. ఎక్కువ వరదలు రెండు మూడు రాష్ట్రాలలో ప్రవహించడంవల్ల ఈ సహకారం తప్పని సరి.

ఈ ఏడు వరదలలో 64 మంది మృతి

"ఈ సంవత్సరం వర్షాకాలం ప్రారంభమయిన తరవాత వివిధ రాష్ట్రాలలో వరదల వల్ల 14 లక్షలకు పైగా ఎకరాలు పైర్లు దెబ్బతిన్నాయి, రూ. 150 వేల ఆస్తి, 64 మంది మరణించారు. 385 పశువులు మరణించాయి. 27460 ఇళ్లు కూలిపోయాయి.

"అస్సాం, బీహార్, మణిపూర్‌లలో తీవ్రమైన వరదలు వచ్చాయి. కేరళ, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, పంజాబ్, రాజస్థాన్, ఉత్తర ప్రదేశ్, పశ్చిమ బెంగాల్, త్రిపురాలలో మధ్యరకం, తక్కువరకం వరదలు వచ్చాయి. కేరళలోని ఆలెప్పీ జిల్లాలో నదీతీరం వెంబడి ఏప్రిల్‌లోనూ ఆ తరువాత కూడా కొన్ని ప్రాంతాలలో పెక్కు తాలూకాలు మునిగిపోయాయి.

కొత్తరాష్ట్రాలలో వరదలు: కొత్త సమస్యలు

"వరదల నివారణకు చాలా చర్యలు తీసుకొన్నప్పటికీ గత కొద్ది ఏళ్లలో కొత్తరకమైన సమస్యలను ఎదుర్కొనవలసి వచ్చినది. కొత్తగా ఆలోచనలు చేయవలసిన అవసరం ఏర్పడినది. ప్రస్తుతం వరదల బెడద లేని రాష్ట్రాలలో కూడా ఈ సంవత్సరంలో వరదలు వచ్చాయి.

మున్నేట్ర కళగంపై పోలీసు దౌర్జన్యాలు

రాష్ట్రపతి రాధాకృష్ణన్‌కు వినతిపత్ర సమర్పణ

మద్రాసు, ఆగస్టు 7—ద్రవిడ మున్నేట్ర కళగం నాయకుడు, పార్లమెంటు సభ్యుడు శ్రీ సంపత్, శ్రీ మనోహరన్ నేడు రాష్ట్రపతి రాధాకృష్ణన్‌ను కలుసుకొని, జూలై 19 న ద్రవిడ మున్నేట్ర కళగం పలంటీర్ల రివిన్యూ కార్యాలయం ముందు పికెటింగు చేసినప్పుడు పోలీసులు అత్యాచార సంఘటనలను డి. యం. కె. దృష్ట్యా వివరించి ఏడు పోజీల విన్నపాన్ని, పోలీసు దౌర్జన్యం వివరించే ఎనిమిది ఫోటోగ్రాఫ్‌లను రాష్ట్రపతికి సమర్పించారు. ఐదు నిముషాల సేపు వీరితో సంభాషణ జరిపిన మీదట రాష్ట్రపతి ఈ విషయం పరిశీలిస్తాననీ తనకు మాట యిచ్చి పంపినట్లు శ్రీ మనోహరన్ విలేఖరులకు తెలిపారు.

దారాసుతులను చంపిచచ్చిన వ్యక్తి

రాంపూర్, ఆగస్టు 7—ఒకవ్యక్తి తన భార్యను నలుగురు పిల్లలను చంపివేసి, తాను ఆత్మహత్య చేసుకున్నట్లు నిన్న ఇక్కడ పోలీసు కేంద్ర కార్యాలయానికి చేరిన వార్తవల్ల తెలిసింది. ఆవ్యక్తి తన భార్య శీలాన్ని శంకించినట్లు వార్త తెలియజేసింది. వారి దేహాలను రాంపూర్ ఆస్పత్రికి శవపరీక్షకై పంపారు.

శ్రీ సుబ్రహ్మణ్యేశ్వరస్వామి దేవస్థానం, తిరుత్తణి.

టెండరు నోటీసు

క్రింద కనుబరచిన కట్టడపు పనులకు స. దేవస్థానం నిర్వాహక అధికారిచే 27—8—62 సాయంకాలము 4 గంటలువరకున్ను సీలువేసిన టెండర్లు పుచ్చుకొనబడును. ఇతర వివరములు ఆఫీసు కార్యాలయము పనిచేయు వేళలలో తెలుసుకొనవచ్చును.

పనిపేరు	ఎస్టిమేటు మొత్తం	డిపాజిట్టు
లైబ్రరీ మరియు కల్యాణ మంటపము.	రు. 65,000/—	రు. 3,250/—

ఎమ్. ఎస్. షణ్ముగం, నిర్వాహకాధికారి.

సివిల్ యింజనీరింగు కాలేజి
మచిలీపట్నం (రిజిష్టర్డు)

ఎ. ఎం. ఐ. ఇ. (ఇండియా) పరీక్షలకు ప్రముఖ సంస్థ.

సీటుకొరకు యెక్కువ వత్తిడి ఉన్నందువలన కాలేజీలో స్టూడెంటు షిప్, సెక్షను-ఎ, సెక్షను-బి, లలో జేరుటకు వ్యవధి 10-8-1962 వరకు పొడిగించడమైనది. తక్షణం చేరమని హెచ్చరిక!

యు. టి. జ్ఞానప్రకాశం, ఎం. ఇ., ఎ. ఎమ్. ఐ. యి.,
ప్రిన్సిపాల్.



అపూర్వ ఆరోగ్యానికి ఆనందమైన చమత్కారము

స్వస్తిక్ మెడిసినల్ కేస్టర్ ఆయిలు

స్వస్తిక్ ... బొంబాయి

మీ క్రమ సేవింగ్స్‌ను వృద్ధిచేయండి



I.O.B
రిక్కరింగ్ డిపాసిట్‌లో డబ్బు పెట్టండి

చిన్నమొత్తముతో ఆరంభించండి— రూ 5/-లు అయినా చాలు— 34, 48 లేక 85 నెలలు తరువాత పెద్ద మొత్తముగా వచ్చును

రిక్కరింగ్ డిపాసిట్ విధానమును వివరించు ఫోల్డరును అడగండి

25 YEARS FOUNDED ON FRIENDLY SERVICE SILVER JUBILEE

ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంక్ లిమిటెడ్
(సెంట్రల్ ఆఫీసు)
151 మౌంట్‌రోడ్డు, మద్రాసు-2

IWT-IOB 1950

ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక

దీపావళి కథల పోటీ

1200 రూపాయలు బహుమతులు

ప్రతి ఏడాదివలెనే శుభకృతు సంవత్సరంలో కూడా దీపావళి సందర్భంలో ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక కథల పోటీ నిర్వహిస్తున్నదని ప్రకటించడానికి ఆనందిస్తున్నాము.

1961 దీపావళి కథల పోటీకి రు 1,000 ల బహుమతులు ఇచ్చాము. రచయితలు అందజేస్తున్న సహాయ సహకారాలకు కృతజ్ఞతతో, రచయితలకు ఇతోధికమైన ప్రోత్సాహమివ్వడానికి 1962 దీపావళి కథల పోటీకి రు 1,200 ల బహుమతులు ఇవ్వాలని సంకల్పించాము.

తెలుగు రచయితలు ఈ అవకాశం వినియోగించుకొని, పాఠకులకు ఉత్తమమైన కథలు సమర్పించాలనే మా పూనిక విజయవంతంగా నెరవేరడానికి తోడ్పడాలని అర్థిస్తున్నాము.

మొదటి బహుమతి రు 500 లు: రెండవ బహుమతి రు 300 లు

మూడవ బహుమతి రు 200 లు

రెండు కన్సొలేషన్ బహుమతులు: చెరొక రు 100 లు

దీపావళి కథల పోటీలో పాల్గొనేవారు పాటించవలసిన నిబంధనలు:

1. రచన రఠావు సైజులో 10-12 పేజీలకు మించరాదు.
2. సిరాలో కాగితానికి ఒక ప్రక్కనే వ్రాయాలి.
3. ఇతివృత్తం ఆంధ్రుల జీవితానికి సంబంధించినదై ఉండాలి.
4. సాంఘిక, చారిత్రిక ఇతివృత్తం ఏదైనా ఎన్నుకొనవచ్చు.
5. అనువాదాలు అంగీకరించబడవు. స్వీయరచనలు మాత్రమే పంపాలి.
6. బహుమతి పొందని కథలలో ప్రచురణార్హమైనవి ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రికలో ప్రచురించే హక్కు మాకు ఉన్నది.
7. బహుమతి పొందని రచనలలో ప్రచురణార్హం కాని వాటిని రచయితలకు త్రిప్పిపంపగలము.
8. పోటీకి రచన పంపేటప్పుడు కవరు మీద 'దీపావళి కథల పోటీ' అని స్పష్టంగా వ్రాయాలి.

బహుమతి పొందిన కథలను ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక దీపావళి ప్రత్యేక సంచికలో ప్రచురించగలము

దీపావళి కథల పోటీకి రచనలు మాకు చేరవలసిన ఆఖరి తేది **1962 సెప్టెంబరు 25**

ఎడిటర్

ఆంధ్రప్రదేశ్ గవర్నమెంటు అబ్‌స్ట్రాక్టు

ధర్మాదాయములు—నెల్లూరు జిల్లా, నెల్లూరు టవున్, శ్రీ చీదెళ్ళవారి ధర్మసత్రం ఆపకతనా మేనేజిమెంటు—1951 ఆంధ్రప్రదేశ్ (ఆంధ్ర ఏరియా) హిందూమత ధర్మాదాయ సంస్థల చట్ట నిబంధనలనువర్తింపజేస్తూ, తుది నోటిఫికేషన్ ప్రచురణ.

హోం [ఎండోమెంట్సు I] డిపార్టుమెంటు

జి. ఓ. మిస్ నం. 1239 తేదీ 7—7—62.

దిగువ పత్రములు చదవబడ్డైనది.

తిరిగి చదవబడ్డైనది.

1. జి. ఓ. మిస్. నం. 551 హోం (ఎండోమెంట్సు) తేదీ 11—3—1960

దిగువ తెలిపినవికూడ చదవబడ్డైనది.

2. శ్రీ ఎం. సీతాపతిరావునుండి, అడ్వకేటు, స్టోన్ హావున్‌పేట, నెల్లూరు రిప్రజెంటేషన్ తేదీ 15—6—60.

3. చిదెళ్ళ వెంకట రాఘవులునుండి, రిప్రజెంటేషన్, తేదీ 15—6—60

4. హెచ్. ఆర్. అండ్ సి. ఇ. (ఏ) డిపార్టుమెంటు, కమీషనర్‌నుంచి, లెటర్ ఓ 2/2 1072/55—42 తేదీ 14—6—61

5. రివిన్యూ బోర్డునుండి లెటర్ నం. డిస్. సి. 4/5461/61 తేదీ 8—5—62

ఆర్డరు:

నెల్లూరుజిల్లా, నెల్లూరు టవున్, శ్రీ చీదెళ్ళ వారి ధర్మసత్రం అని వ్యవహరింపబడే ధర్మాదాయ సంస్థకు 1951 హిందూమత ధర్మాదాయముల చట్టం సెక్షన్ 3 సబ్ సెక్షన్ (1) నిబంధనల క్రింద సదరు ఆక్టు నిబంధనలను దాని క్రింద చేయబడిన రూల్సును వర్తింపజేయుటకు తమఉద్దేశ్యమును వెల్లడిస్తూ, గవర్నమెంటు తమ జి. ఓ. మిస్. నం. 551 హోం తేదీ 11—3—1960 ద్వారా ఒక నోటిఫికేషన్ ప్రకటించి, సదరు ధర్మసంస్థకు ఆక్టు నిబంధనలను దాని క్రింద చేయబడిన రూల్సును ఎందుకు వర్తింపచేయకూడదో కారణములుతెలుపవలసిందిగా కోరుతూ, యిందుకు సంబంధించిన వారి నందరినీ కోరడమైనది.

1. శ్రీ ఎం. సీతాపతిరావు, అడ్వకేటు, నెల్లూరు శ్రీ చిదెళ్ళ వెంకటరాఘవులుచెట్టి, సత్రం మేనేజింగు ట్రస్టీ, పై ఉద్దేశ్యములను ఆక్షేపిస్తూ తమ రిప్రజెంటేషనులను దాఖలు చేసినారు. వారి ఆక్షేపణల ముఖ్యసారాంశమిది.

చిదెళ్ళ వెంకటరమణయ్య సంతతివారి ధర్మసత్రం అని వ్యవహరింపబడే ధర్మం ప్రయివేటు ధర్మం. కొన్ని ఆదేశములతో మగ సంతతి వారికి మేనేజిమెంటు అధికారం యివ్వబడింది. 1951 హిందూ దేవాదాయమతాదాయములచట్టం దానికి వర్తించదు. అందువల్ల ట్రస్టుకు ఆక్టు నోటిఫికేషను న్యాయవిరుద్ధము. చట్ట విరుద్ధము.

2. ట్రస్టు అసలు ఆదేశములను పాటించని పరిస్థితులు సాంఘిక పరిస్థితులను బట్టి ఆర్థిక స్థితులను బట్టి ఏర్పడినవి. చేసిన చర్యలువివేకముతోచేయబడినవేగాని, వాటిలో ఎట్టి ఉపకారకులు లేవు.

3. ఓడులో ఏర్పాటుచేసిన అసలు ధర్మములు అమలు పరచడానికి వీలులేకపోయింది. అయితే, దాతల ఉద్దేశ్యములకనుగుణంగా ధర్మములు చేయబడినవి.

4. ఆర్థిక పరిమితులకు లోబడి అన్నదానం సాధ్యమయినంతవరకు మంచిస్థితిలో ఉంచబడినవి.

5. లెక్కలు సక్రమంగా ఉంచబడినవి.

6. ట్రస్టీలలో కొన్ని అభిప్రాయభేదములున్నా ట్రస్టు మేనేజిమెంటు విషయములో ఒకరి కొకరికి దురభిప్రాయములు లేవు.

హిందూ దేవాదాయ, మతాదాయ ధర్మముల (అడ్మినిస్ట్రేషన్) కమీషనరుతోను, రివిన్యూ బోర్డుతోను, సంప్రదించి, పై ఆక్షేపణలను గవర్నమెంటు శ్రద్ధగా పరిశీలించింది. విచారణ రికార్డుమబట్టి పై ఆక్షేపణలు నిరాధారమయినవని రుజువయినది. రేషనింగు ఎత్తివేసినతరువాత అన్నదానం తిరిగి పునరుద్ధరించకపోవడానికి ఎట్టి కారణమూలేదనీ, అనేక సంవత్సరాలు ఎట్టి కారణం లేకుండా అన్నదానంపూర్తిగా నిలిపివేయబడిందనీ, ఇళ్ళు మరమ్మత్తులను కోరుతున్నాయనీ, లోగడ మేనేజింగు ట్రస్టీయే ఒప్పుకున్నాడు. ట్రస్టు లెక్కలు సక్రమంగా వుంచబడలేదు. వాటిని ఆడిట్ చేయించనే లేదు.

పై ఆక్షేపణలు నిలువజాలవని గవర్నమెంటు అభిప్రాయపడుతున్నది. సదరు ధర్మాదాయము అపకతవకగా నిర్వహింపబడుతున్నదనీ, 1951 ఆంధ్రప్రదేశ్ (ఆంధ్ర ఏరియా) హిందూ దేవాదాయ, మతాదాయ ధర్మములచట్టం నిబంధన లన్నింటినీ, వాటి క్రింద చేయబడిన రూల్సును సదరు సంస్థకు వర్తింపజేయడం అవసరమని ప్రభుత్వం సంతృప్తి పడింది. అందువల్ల 1951 ఆంధ్రప్రదేశ్ (ఆంధ్ర ఏరియా) హిందూ దేవాదాయ, మతాదాయ ధర్మాదాయముల చట్టం అన్ని నిబంధనలనూ దాని క్రింద చేయబడిన రూల్సును నెల్లూరు జిల్లా, నెల్లూరు టవును శ్రీ చీదెళ్ళవారి ధర్మసత్రం అని వ్యవహరింపబడే ధర్మసంస్థకు వర్తింపచేయవలెనని ప్రభుత్వం ఉత్తర్వు చేస్తున్నది.

ఈ ఆర్డరుకు జతపరచిన నోటిఫికేషనును ఆంధ్రప్రదేశ్ గజెట్టులో ప్రకటింపబడును.

(ఆంధ్రప్రదేశ్ గవర్నరు ఉత్తర్వు క్రిందను వారిపేరను జారీచేయబడింది)

జి. వి. బట్,

గవర్నమెంటు డిప్యూటీ సెక్రటరీ.

నోటిఫికేషన్

దిగువ షెడ్యూలులో నిర్దేశించిన ప్రకారం, నెల్లూరు జిల్లా, నెల్లూరు టవున్, శ్రీ చీదెళ్ళవారి ధర్మసత్రం అని వ్యవహరింపబడే ధర్మాదాయ నిర్వహణలో అపకతవకలు కలవని ఆంధ్రప్రదేశ్ గవర్నమెంటుకు నివేదింపబడినందువల్లను,

సదరు ధర్మాదాయసంస్థ సక్రమంగా నిర్వహింపబడటం లేదని ప్రభుత్వం అభిప్రాయపడుటకు తగిన కారణము లున్నందువల్లనూ,

1951 ఆంధ్రప్రదేశ్ (ఆంధ్ర ఏరియా) హిందూమత ధర్మాదాయసంస్థల చట్టం (1951 ఆక్టు 19) సెక్షను 3, సబ్ సెక్షను (1) నిబంధనల ప్రకారం యిదివరకు ఒక నోటీసు ప్రకటింపబడినందువల్లనూ,

సదరు నోటీసు సంబంధించి చేరిన ఆక్షేపణలు సూచనలు ప్రభుత్వం పరిశీలించి, నందువల్లనే

సదరు ధర్మసంస్థ నిర్వహణ శ్రేయస్సుదృష్ట్యా పై ఆక్టు నిబంధనలను, దాని క్రింద చేయబడిన రూల్సును పై ధర్మసంస్థకు వర్తింపజేయవలసిన అవసరం ఏర్పడినట్లు ప్రభుత్వం సంతృప్తి చెందినందువల్లనున్నూ,

సదరు చట్టం సెక్షను 3 సబ్‌సెక్షను (1) మూలంగా సంక్రమించిన అధికారం ననుసరించి పై నతెలిపిన ధర్మసంస్థకు పై చట్ట నిబంధనలను దాని క్రింద చేయబడిన రూల్సును ఆంధ్రప్రదేశ్ గవర్నరు యిందుమూలమున వర్తింపజేస్తున్నారు.

షెడ్యూలు

1. ఎండోమెంటు ఉద్దేశ్యములకు విరుద్ధంగా ట్రస్టు ఆస్తులు అనగా, పూరిళ్ళు, తోపు, చెరువులు, ఉపేక్షింపబడి అవి ట్రస్టు మేనేజిమెంటు నుంచి జారిపోయేట్లు చేయబడినవి.

2. ఓడులో ఏర్పాటు చేయబడిన అసలు ధర్మములు నిర్వహింపబడవేలేదు.

3. ఎట్టి కారణము లేకుండాకొద్దిపాటి ధర్మం కూడా నిలిపివేయబడింది.

4. అసలు ట్రస్టు ఉద్దేశ్యములకు విరుద్ధముగా చర్యలు చేయబడినవి.

5. ట్రస్టీలమధ్య దురభిప్రాయములేర్పడి ట్రస్టు నిధులు వృధాగా వ్యయం చేయబడినవి.

6. నెలకు ఇంటికొక్కింటికి రు. 7 నుండి రు. 15 ల వరకు అద్దె వస్తున్నను ఆస్తులను సరైనస్థితిలో ఉంచలేదు.

7. ట్రస్టు సొమ్ముకు సరైన లెక్కలను వుంచలేదు. లెక్కలను ఆడిటు చేయించలేదు.

సూపరింటెండెంటు.

కమతాల చట్టంలో 5 రకాలు సర్వేల్లో 12 రకాలుగా ఉన్న భూములు శిస్తుకోసం 2 రకాలే అయినవేమి?

ఇంత త్వరగా బిల్లును ఆమోదింపజేయటం రైతులకు విస్మయకరంగా ఉన్నదని శాసనమండలిలో విమర్శ

(ఆంధ్రప్రభ ప్రతినిధి) హైదరాబాదు, ఆగస్టు 7—

"అదనపు భూమిశిస్తు బిల్లులో కోస్తా భూములను రెండు వర్గాలుగా విభజించారు. ఇది సమంజసంకాదు. భూకమతాల పరిమితి చట్టంలో భూమిని ఐదు వర్గాలుగా విభజించారు. సర్వే సెటిల్మెంటులో భూమిని 12 వర్గాలుగా విభజించారు. కోస్తా ప్రాంతంలో సముద్రతీర భూములు చౌడుపట్టినవి. ప్రభుత్వ లెక్కల ప్రకారమే ఆ భూములు ఎనిమిది అణాల శిస్తుకంటే ఎక్కువగా చెల్లించటానికి వీలు కలవికావు" అని శాసనమండలిలో శ్రీ రామలింగరాజు భూమిశిస్తు బిల్లునుగురించి చెప్పారు.

శ్రీ రామలింగరాజు ఇట్లా ప్రసంగించారు: "దేశాభివృద్ధికోసం రైతులు తగు భారాన్ని వహించటానికి వెనకాడరు. కానీ ఈ బిల్లు ద్వారా 75 శాతం శిస్తును పెంచుతామని చెప్తూ, కోస్తా ప్రాంతంలో, గోదావరి డెల్టాలో 300 శాతం, 400 శాతం పెంచుతున్నారు. కోస్తాలోని సముద్రతీరపు భూములలో మొదటి పంట సరిగా పండదు కాబట్టి, విధిగా రెండవ పంట వేసుకుని కాలక్షేపం చేస్తూ ఉంటార్లు. తీరా ఆ భూములను గూడా రెండు పంట వర్గంలో చేర్చారు. వాటిని ఏక్‌ఫసలీ భూముల క్రింద చేర్చటం సహేతుకం. ఆ ప్రాంతంలో పంట పండటం అనేది దేవుని దయ. అటువంటి భూములపైన ఇట్లా శిస్తు విధిస్తామంటే, ఆ భూములను విడిచి వెళ్లటం తప్ప గత్యంతరం ఉండదు. శాసనసభా పరిశీలక సంఘంవారు రాష్ట్రంలో పర్యటించి, గ్రామాలలో పరిస్థితులను తెలుసుకుని, రైతుల విజ్ఞాపనలను విని, వ్యవహరించి ఉండవలసినది. ఇంత త్వరగా ఈ బిల్లును ఆమోదింపజేయటం చూసి రైతులు విస్మయపడుతున్నారు. ఈ బిల్లను అమలు చేయటంలో చాలా చిక్కులు ఎదురౌతాయి. కొందరు కాంగ్రెసువారు కూడా ఈ బిల్లుకు వ్యతిరేకులే. ఎవరి పడుమునో విరగకొట్టి, దేశాభివృద్ధి చేయాలని ప్రయత్నించరాదు. రైతులు ఈ దేశానికి వెన్నెముక, గోదావరి ఆనకట్టకు మరామతులు లేకుండా గడుపుతున్నారు. దీని మరామతులకోసం ఒక కోటి రూపాయల ధనం రైతుల నుంచి సేకరించగలను. ఈ ఆనకట్టను నిర్మించి ఏనాడో వంద ఏళ్ళు దాటింది. అది ఏనాడైనా చెడిపోవచ్చు. గోదావరి ప్రాంత రైతులకు దీని విషయమై భయం పట్టుకున్నది. దీనిని సత్వరం బాగు చేయాలి".

తేడాలు కూడవు

శ్రీ మండుముల నరసింగరావు:— అనేక త్యాగాలు చేసి సంపాదించిన స్వాతంత్ర్యాన్ని కాపాడుకొనటానికి పేదరికాన్నీ, నిరక్షరాస్యతనూ, అనారోగ్యాన్నీ తుడిచిపెట్టాలి దేశం కృషి చేస్తున్నది. స్వాతంత్ర్యోద్యమ కాలంలో త్యాగాలు చేసినట్లే, దేశాభివృద్ధికోసం కూడా త్యాగాలు చేయాలి. ఇంత పన్నును భరించగలమా లేదా అని చూడకూడదు. గ్రామీణ ప్రాంతాలు ఈ పది ఏళ్లలో ఎంతగానో అభివృద్ధి చెందినాయి. పాఠశాలలు, ఆరోగ్య కేంద్రాలు వెలకొంటున్నాయి. తెలంగాణాలో శిస్తులు ఇప్పటికే అధికంగా ఉన్నాయి. ఈ బిల్లు మూలంగా మరింతగా పెరుగుతాయి. అప్పుడు ఆంధ్రకూ, తెలంగాణాకూ శిస్తులలో చాలా తేడా ఏర్పడుతుంది. తేడా యుండటం వలన ప్రజలలో నిరుత్సాహం ప్రబలుతుంది."

శ్రీ జి. బి. అప్పారావు:— పాలకవర్గం వారికి ప్రజలతో సంబంధం తెగిపోవటం దురదృష్టకర విషయం. రామరాజ్యంలో కూడా ఆరవ వంతు ఆదాయాన్ని రైతులు శిస్తుగా ఇచ్చినారని రెవిన్యూ మంత్రి అంటున్నారు. అప్పటిస్థితి వేరు. ఇప్పుడు అభివృద్ధికి సగం ఖర్చు భరించాలంటున్నారు. రైతుల అభ్యున్నతికి ప్రభుత్వం చేస్తున్న మేలు ఏదీ లేదు. సుఖాలు అనుభవిస్తున్న వారిపైన పన్నులు వేయాలి గానీ, కష్టపడేవారిపైన వేయరాదు. దీనివలన సహాయ నిరాకరణ చేయుటం తప్పనిసరి అవుతున్నది."

ఎక్కువమంది సుముఖులు కారు

శ్రీ డి. వి. సుబ్బాశాస్త్రి:— భూమి శిస్తును పెంచవలసినదిగా అన్ని రాష్ట్రాలకూ కేంద్రం ఆదేశాలు పంపించినది. బొంబాయి వారుమాత్రం ఈ ఆదేశాన్ని ఇంకా పాటించలేదు. కానీ వ్యవసాయం మీదనే ఆధారపడి ఉన్న ఆంధ్రప్రదేశ్ మాత్రం ఈ ఆదేశాన్ని శిరసావహించి, రైతులపైన ఈ భారాన్ని వేస్తున్నది. శాసనసభలోని 301 మంది సభ్యులలో 136 మంది ఈ బిల్లుకు బహిరంగంగా ప్రాతికూల్యం చూపారు దీనినిబట్టి తేలేదేమంటే, నైతికంగా ఈ బిల్లుకు అధిక సంఖ్యాకుల అండలేదు. ఇటువంటి బిల్లును అమలు చేయటం చిక్కులతో కూడుకున్నవని అవుతుంది. దీనిని అమలు చేయటంవల్ల రైతుల ఆర్థికశక్తి కుప్పకూలుతుంది. జలాధారాల వర్గీకరణ అక్రమంగా ఉన్నది. దీనికి ఉదాహరణగా పిఠాపురం చెరువు, కొల్లిమాకల వాగులను వర్గీకరించిన పద్ధతిని చెప్పవచ్చు. 1939 నుంచీ రూపాయి ధర తగ్గ కొస్తున్నది. తగ్గిపోయింది. ఆదాయం అంతా నిండైన ఆదాయము కాదు. రైతుల ఆదాయం క్షయమై పోయింది. ఈ పన్నులు, శిస్తు బకాయిలు, అప్పులు ఇన్నీకలిసి రైతును కుంగదీసి వేస్తాయి."

శ్రీ రామచంద్రయ్య:—వివరాలు ఏవీ సేకరించకుండానే ఈ బిల్లును ఆమోదింప జేసుకుంటున్నారు. మద్యనిషేధం ఎంతమంచి కార్యక్రమమయినా, అది సరిగా అమలు కావటం లేదు. దానిని ఆపివేసి, ఈ శిస్తు హెచ్చింపును విరమించాలి.

రాజస్థాన్ కాంగ్రెస్ వ్యవహారాలు

కాంగ్రెస్ పెద్దలకు కుంభరాంఆర్యవర్గీయుల విజ్ఞప్తి

ఢిల్లీ, ఆగస్టు 7—శ్రీ కుంభారాం ఆర్య వర్గానికి చెందిన రాజస్థాన్ కాంగ్రెస్ ప్రతినిధి వర్గం ఒకటి నిన్న ప్రధాని నెహ్రూను, హోం యాంగ మంత్రి శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రిని కలుసుకున్నారు.

రాజస్థాన్ కాంగ్రెస్‌లో క్రమశిక్షణా రాహిత్యంపై శ్రీ కందూభాయ్ దేశాయ్ చేసిన వివాద గ్రస్త నిర్ణయాలకు వ్యతిరేకంగా యీ ప్రతినిధులు తమ వాదాన్ని శ్రీ నెహ్రూకు, శ్రీ శాస్త్రికి వివరించారు.

ప్రతినిధి వర్గంలో దాదాపు 25 మంది శాసనసభ్యులు. ముగ్గురు ఉపమంత్రులు ఉన్నారు. శ్రీ కందూభాయ్ దేశాయ్ నివేదికపై ఏలాంటి చర్య తీసుకోవద్దని రాజస్థాన్ కాంగ్రెసు వ్యవహారాలపై సరి కొత్త విచారణ జరిపించాలని వారు కాంగ్రెసు పెద్దలను కోరినారట.

శ్రీ కుంభారాం ఆర్య వర్గంతో ఏకీభవిస్తున్న రాజస్థాన్ అంతరంగిక వ్యవహారాల మంత్రి శ్రీ మధురదాస్ మధూర్, వ్యవసాయ మంత్రి శ్రీ మిర్ధా కూడా కాంగ్రెసు పెద్దలతో సంభాషణల నిమిత్తం నిన్న ఢిల్లీకి వచ్చారు. తర్వాత శ్రీ మధూర్ శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రిని కలుసుకొన్నారు.

రాష్ట్ర ప్రభుత్వాలచే ఋణ సేకరణ

మొత్తం రు.9350 లక్షలు

బొంబాయి, ఆగస్టు 7—14 రాష్ట్ర ప్రభుత్వాలు కొత్త ఋణాలు కావాలని ప్రకటించినట్లు రిజర్వుబ్యాంకు నిన్న ప్రకటించింది. వాటి మొత్తం రు. 9350 లక్షలు. సాలీనా 4½ శాతం వడ్డీ యిస్తారు. 1974 ఆగస్టు 27 తేదీ ప్రభుత్వం యీ ఋణాలు తిరిగి చెల్లిస్తుంది.

వివిధ రాష్ట్రాలు కోరిన అప్పు మొత్తం అమ్మకం విలువ వివరాలు యివి:

ఆంధ్రప్రదేశ్—రు. 10 కోట్లు (రు. 100 కు రు. 99.50 చొప్పున తీసుకుంటారు) అస్సాం—రు. 3 కోట్లు (రు. 99.50 చొప్పున బీహార్—రు. 4 కోట్లు (రు. 99 చొప్పున) గుజరాత్—రు. 6 కోట్లు (నూటికి నూరు రూపాయలు చెల్లించాలి) కేరళ—రు. 4 కోట్లు (రు. 99.50 చొప్పున) మధ్యప్రదేశ్—రు. 5 కోట్లు (రు. 99.50 చొప్పున) మద్రాసు—రు. 12 కోట్లు (రు. 99.75 చొప్పున) మహారాష్ట్ర—రు. 12.5 కోట్లు (నూటికి నూరు రూపాయలు చెల్లించాలి) మైసూరు— రు. 6 కోట్లు (రు. 99.75 చొప్పున) ఒరిస్సా—రు. 7 కోట్లు (రు. 99.50 చొప్పున) పంజాబ్—రు. 3.5 కోట్లు (రు. 99—50 చొప్పున) రాజస్థాన్—రు. 4 కోట్లు (రు. 99.50 చొప్పున) ఉత్తరప్రదేశ్—రు. 9 కోట్లు (రు. 99.75 చొప్పున) పశ్చిమబెంగాలు—రు. 7 కోట్లు రు 99.75 చొప్పున.)

సోబ్లెన్‌ను అమెరికా తీసుకొని వెళ్లం

ఇజ్రేలు మంత్రివర్గ నిర్ణయం

జెరూసలేం, ఆగస్టు 6—అమెరికాలో గూఢచారిగా శిక్షపడిన డా. సోబ్లెన్‌ను బ్రిటన్ శరణం నిరాకరించి అమెరికా పంపివేయమని ఉత్తర్వు ఇచ్చిన అనంతరం డా.సోబ్లెన్‌ను ఎట్టి పరిస్థితులలోనూ అమెరికాకు తమ విమానంలో తీసుకుని వెళ్ళేదిలేదని, ఇజ్రేలు మంత్రివర్గం నిన్న తీర్మానించింది.

డా. సోబ్లెన్ లండన్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. అమెరికాలో శిక్ష అనుభవించటానికి ఆయన తీసుకొనిపోవలసిందిగా బ్రిటన్ ఉత్తరువు చేసింది.

ఇజ్రేల్ అధికారులు డా. సోబ్లెన్‌ను బ్రిటన్ నుండి తీసుకొనివెళ్లటానికి నిరాకరించిన పక్షంలో వారిపై బ్రిటన్ వ్యాజ్యం వేయగలదని బ్రిటిష్ పార్లమెంటు సభ్యులొకరు అన్నారు.

బ్రిటన్ రవాణా నిబంధనల ప్రకారం బ్రిటన్‌లోకి ఏ వ్యక్తినైనా తీసుకొని వచ్చిన విమానమే, ఆ వ్యక్తిని బ్రిటిష్ ప్రభుత్వం వెలికి పొమ్మన్నప్పుడు, స్వయంగా తిరిగి ఆ వ్యక్తిని బ్రిటన్ నుండి తీసుకొనిపోయే బాధ్యత వహించవలసి ఉన్నదట.

కంబోడియా నూతన ప్రభుత్వం

సెప్టెంబరులో ఏర్పరుస్తామని సిహనౌక్ ప్రకటన

నామ్‌పెన్, ఆగస్టు 6—కంబోడియాలో నూతన ప్రభుత్వం ఏర్పాటు చేయగలనని సిహనౌక్ రాకుమారుడు మొన్న ఒక ప్రకటన చేశారు. నెలరోజుల వ్యవధిలో నూతన ప్రభుత్వ సభ్యులను ఆయన ఎన్నుకొంటారట.

అంతవరకు జాతీయ శాసనసభ తాత్కాలిక ప్రభుత్వం ఏర్పరుస్తుంది. సభ అధ్యక్షుడే మంత్రివర్గ అధ్యక్షుడుగా వ్యవహరిస్తారు. అసెంబ్లీ సంఘాల పెద్దలు, వివిధ శాఖలలో ప్రభుత్వ కార్యదర్శులుగా వ్యవహరిస్తారని సిహనౌక్ వెల్లడించారు.

శిస్తుల విషయమై చిక్కులు కలిగిస్తే అభివృద్ధి దెబ్బతింటుంది

ప్రతిపక్షాలు ఉద్రేకపడరాదని రెవిన్యూమంత్రి హితవు

(ఆంధ్రప్రభ ప్రతినిధి) హైదరాబాదు, ఆగస్టు 7—

"భూమిశిస్తు బిల్లునుగురించి ప్రతిపక్ష సభ్యులు రైతులలో ఉద్రేకాలు పెంచవద్దనీ, ఆందోళనలు జరపవద్దనీ కోరుతున్నాను. శిస్తుల వసూళ్ళలో చిక్కులు కల్పిస్తే, అభివృద్ధి కార్యక్రమాలు దెబ్బతింటాయి" అని రెవిన్యూ మంత్రి శ్రీ నూకల రామచంద్రారెడ్డి శాసన మండలిలో, అదనపు భూమిశిస్తు బిల్లుపై క్లాజువారీ చర్చ ప్రారంభానికి ముందు చెప్పారు.

ప్రథమ పఠనాన్ని సభవారు 35 వోట్లతో ఆమోదించారు. 14 వోట్లు ప్రతికూలం, ఒక వోటు తటస్థంగానూ వచ్చాయి.

బిల్లుపై అనుభవాన్నిబట్టి సంస్కరిస్తారనీ, రైతుల కష్టాలను పరిగణిస్తారనీ శ్రీ రామచంద్రారెడ్డి హామీ యిచ్చారు. ప్రభుత్వం ప్రజాభిప్రాయం వ్యతిరేకంగా ఉంటుందని భయపడటం లేదనీ, ఈ ప్రభుత్వం ప్రజలు ఎన్నుకుంటేనే వచ్చినదనీ మంత్రి చెప్పారు. ఈ బిల్లుమూలంగా వచ్చే ధనం ఏ వ్యక్తుల జేబులోకీ పోలేదనీ, దేశాభివృద్ధి కోసమే ఖర్చు అవుతుందనీ మంత్రి అన్నారు. భూముల వర్గీకరణ విషయంలో తిరిగి కృషి చేసే అవకాశం లేదనీ, వర్గీకరణ కున్నంగా జరిగే వరకూ అభివృద్ధిపనులు ఆగవనీ మంత్రి భావించారు.

శ్రీ రెడ్డి ఇంకా ఇట్లా వివరించారు:— "రైతుల ఆదాయం పెరుగుతున్నది. వ్యవసాయ పద్ధతులు మెరుగు అవుతున్నాయి. ఎకరానికి రూ. 400 ఆదాయం వస్తున్నదని రైతులు కొందరు చెప్పారు. పన్నుల పద్ధతిని సంస్కరించాలని గూడా ప్రభుత్వం ఆలోచిస్తున్నది. పన్నులు వేయడం సుఖప్రదమైన పనికాదు. రైతులు అసంతుష్టులవుతారని ప్రభుత్వానికి తెలుసును. పరిపాలనలో వృధా ఖర్చులను తగ్గించడానికి గూడా ప్రభుత్వం చర్యలు తీసుకొంటున్నది. పరిపాలనా సంస్కరణలుగూడా చేయాలని ప్రయత్నిస్తున్నాము. ప్రతిశాఖవారూ 10 శాతం ఖర్చులు తగ్గించాలనీ, అదనపు శాఖలను అసలు శాఖలలో విలీనం చేయాలనీ ఆదేశించడమైనది. తెలంగాణాలో కూడా మద్యనిషేధం అమలుచేయాలని ఉన్నది కాని నిరుద్యోగం పెరుగుతుందనే భయంతో ప్రభుత్వం నిరీక్షిస్తున్నది. మద్యనిషేధంలో అవినీతి ప్రబలిపోయిందంటున్నారు. కానీ అవినీతి సమాజంలోనే ఉన్నది. మనం ప్రతిదీ సరిదిద్దుకోవాలి."

మేము దానిని రూ. 4 కు తగ్గించాము. కొన్ని భూములపై శిస్తు 400 శాతం పెరుగుతున్న మాట నిజమే. కొండ ప్రాంతాల ప్రజలకు ఆహారం, విద్య, వైద్యం, రవాణా వసతులు చేయడం ప్రభుత్వం బాధ్యత. ఆర్థికశక్తి లేని వర్గాలకు సహాయం చేయాలి. అందుకోసం పన్నులు వసూలు చేయాలి. చెల్లించే శక్తిగలవారినుంచే పన్నులు వసూలుచేయాలి. మరే రాష్ట్రంలోనూ రైతులు చెల్లించని శిస్తులను ఆంధ్రరైతు చెల్లిస్తున్నాడు. నిజమే. ఆ మామూలును నిలబెట్టుకోవాలి. మిగతా రాష్ట్రాలలో శిస్తులు వేయడం లేదని నేను అనడం లేదు. మహారాష్ట్ర ప్రభుత్వం విద్యా సుంకాన్ని పెంచి రూ. 2 కోట్లు ఆదాయం సేకరిస్తున్నది. అదిగాక, చెరుకు భూములపైన ఎకరానికి రూ. 180 శిస్తు వసూలుచేస్తున్నారు. వాణిజ్యపంటల పన్నులు, సర్‌చార్జీలు మనం రద్దు చేయ సంకల్పించాము.

అన్ని పన్నులూ రైతు భరించాల్సిందే!

శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు:—"ఈ బిల్లు బుల్‌డోజర్‌లాగా వర్తిస్తుంది. అన్నిరకాల భూములపైనా విచక్షణ లేకుండా ఈ పన్ను పడ్తుంది. రైతులలో హెచ్చు మందికి అన్యాయం జరుగకుండా చూడాలి. పరిశీలకసంఘం విచారణదశలో నైనా, భారం తగ్గిస్తారేమోనని చూశాను. కానీ ఏమీ జరుగలేదు. వాణిజ్యపు పంటలపైన విధించే రూ. 170 లక్షలనూ ఆ పన్నును రద్దుచేసి పోగొట్టుకొనటమెందుకు? ఆ పన్నును రద్దుచేసి కొత్తగా అందరికీ ఈ భారం ఎందుకుపెట్టాలి? ఆ పన్నుద్వారా వచ్చే ధనంతోపాటు మరొక రూ. 3 కోట్ల రాబడి వచ్చే మార్గాలు చూడవలసి ఉన్నది. గోపాలరెడ్డిగారు ఒక క్రమశ్రేణిలో పన్నుల విధింపును ఏర్పాటు చేశారు. అప్పుడు ఆ భారం ఎవ్వరికీ భారంగా కనపించలేదు. భూమి ధరలు పెరిగినాయని ప్రభుత్వం అంటున్నది. ఇది నిలిచే వాదం కాదు. భూమిని అమ్మేవారెవ్వరున్నారు? ఎద్దులు, కూలి, వ్యవసాయోపకరణాలు అన్నీ ధరలు పెరిగినాయి. ఆరురెట్లు పెరిగినాయి. ధాన్యం ధరలు పెరిగి కూడా రైతుకు లాభంలేకుండా పోయింది. రైతులుకాని వారిపై కూడా పన్నులు వేస్తామంటున్నారు. అమ్మకం పన్ను పెంచవచ్చు. కానీ ఆ అమ్మకంపన్ను భారంకూడా రైతుపైననే పడ్తుంది. అతడు కొనే సబ్బు, మానె, అగ్గిపెట్టె, అన్నీ ధరలు పెరుగితాయి. వర్తకుడు ఇవన్నీ అందరిపైనా వసూలు చేస్తాడు. ఆతనికి పోయే దేమీ లేదు. భూమిని సరిగ్గా వర్గీకరించాలి. అన్నిరకాల భూములపైనా ఒకే విధమైన పన్ను విధించరాదు. ఆందోళనలను అణచడానికి ఇది పోలీసు రాజ్యంకాదు. పెద్ద భూస్వాములపైన పన్ను వేయవచ్చు. కానీ రైతులందరినీ శత్రువులుగా చేసుకోరాదు."

క్షామప్రాంతాల వారిపై ఈ శిస్తు వేయరాదు

శ్రీ ఐ. సదాశివన్:—"క్షామప్రాంతాల వారిపైన ఈ అదనపు భారాన్ని వేయడానికి ప్రభుత్వానికి హక్కులేదు. పెద్ద పెద్ద జీతాలనూ, వర్థిల్లే వర్క్‌చార్జీలో వృధా వ్యయాలనూ తగ్గించి, మద్యనిషేధాన్ని రద్దుచేసుకొని డబ్బు సేకరించుకోవచ్చు. కేంద్రంనుంచి తగు సహాయంకోసం కృషి చేయండి. ప్రతిపక్షం కూడా సహాయం చేస్తుంది. దీనిని ప్రజాభిప్రాయంకోసం విడుదలచేస్తే, దీనిని ప్రజలు ఆమోదించరని తెలిసి, ఇంత త్వరగా దీనిని శాసనం చేస్తున్నారు. కానీ దీనిఫలితంగా పెద్ద ఆందోళన పుట్టుకొస్తుంది."

శ్రీమతి ద్రోణంరాజు లక్ష్మీబాయమ్మ:— వాణిజ్యపంటలపైన పన్నును రద్దుచేయవద్దు. ఈ విధంగా శిస్తును పెంచనూ వద్దు.

శ్రీ చౌటపల్లి హనుమంతరావు:—పరిపాలనలో వృధాఖర్చులు చాలా జరుగుతున్నాయి. వాటిని తగ్గించాలి. ఆవిధంగా చాలాడబ్బు కలిసివస్తుంది.

డా: టి. కనకరాజు:—ఉచితంగా విద్య, వైద్యం, గృహవసతి వగైరాలు ప్రభుత్వం కల్పించాలి అంటున్నాం కాబట్టే, పన్నులు తప్పవు.

శ్రీ సుబ్రహ్మణ్యంనాయుడు:—ఈ బిల్లు వలన రైతులందరూ బాధపడ్తారని అనుకోను.

శ్రీ టి. ఎస్. రామారావు:—ఇది సరిగా రచించినబిల్లు కాదు. తొందరపడరాదు. ఇప్పుడు తొందరపడి ఆమోదింపచేసుకొనడం దేనికీ, ఆపైన తిరిగి సంస్కరించుకొనడం దేనికీ? ఇప్పుడే బాగా ఆలోచించి చేయవచ్చును కదా?

శ్రీమతి వల్లభనేని కమలాకుమారి:—రైతుల కష్టాలను విచారించేటందుకు జిల్లా పరిషత్ అధ్యక్షునితోపాటు మరి కొందరిని ప్రతి జిల్లాలో ఒక సంఘంగా నియమించాలి. ఉత్పత్తి వృద్ధికై సహాయపడాలి.

శ్రీ శంకరరావు:— ప్రతిపక్షాలవారికి అభివృద్ధి ప్రణాళికలు వెన్నెలలాగా ఉన్నాయి. మరి వాటికోసం పన్నులువేస్తే, అది బౌరంగ జేబు తత్వంలాగా ఉందనటం సబబుకాదు.

శ్రీ ఏ. పి. రాఘవాచారి:—ఇంతగా అందరినీ ఆందోళనపరచిన బిల్లు ఈ మధ్యకాలంలో ఇది తప్ప మరేదీ లేదు. పన్నుల విధింపు ఒక క్రమశ్రేణీబద్ధంగా జరగాలి. పడావు భూములపైనకూడా పన్ను వేయరాదు.

శ్రీ మాలకొండారెడ్డి:— కేంద్ర ప్రభుత్వ వత్తిడివలన రాష్ట్రం ఈ పన్నులు వేయవలసి వస్తున్నది. కానీ ఇది బంగారు గుడ్లు పెట్టే బాతును చంపినట్లున్నది. రైతులను చంపరాదు. ఇంతకంటే మద్యనిషేధాన్ని రద్దు చేసి రూ. 17 కోట్లు మిగల్చుకోవచ్చును.

శ్రీ డి. గోవిందరాజులు:—ఈ బిల్లు మూలంగా చిన్న చిన్న రైతులు భూములు వదలుకోవలసి వస్తుంది.

మధ్యప్రదేశ్ పన్నుల వ్యతిరేక ఉద్యమం

సోమవారం 884 మంది అరెస్టు

భోపాల్, ఆగస్టు 7—పన్నుల వ్యతిరేక ఉద్యమ సందర్భంగా నిన్న మధ్యప్రదేశ్ శాసనసభ ద్వారాలవద్ద మొత్తం 884 మంది ప్రదర్శకులను అరెస్టు చేశారు. వీరిలో ముగ్గురు పార్లమెంటు సభ్యులు అనగా యిద్దరు జనసంఘం వారు ఒక స్వతంత్రుడు ఉన్నారు.

వారుగాక రాష్ట్ర శాసనసభలోని ప్రతిపక్ష నాయకుడు శ్రీ వీరేంద్ర కుమార్‌సక్లేచా, 24 గురు శాసనసభ్యులు, కమ్యూనిస్టుపార్టీ కేంద్ర కార్యవర్గ సభ్యుడు శ్రీ బాలకృష్ణ గుప్తా కూడా అరెస్టయినారు.

నిన్న శాసనసభ భవనంవద్ద కమ్యూనిస్టు పార్టీ జనసంఘం వేర్వేరుగా మహిళల ప్రదర్శనం కూడా ఏర్పాటు చేశారు. మొత్తం 38 మంది స్త్రీలు, 8 మంది పిల్లలు పాల్గొన్నారు. స్త్రీలలో కొందరు తమ పసిబిడ్డలను ఎత్తుకొని వచ్చారు. 3 వారాలుగా జరుగుతున్న యీ ఆందోళన సందర్భంగా నిన్నటి ప్రదర్శనలు పెద్దవి.

జనసంఘం ప్రదర్శనంలో పాల్గొనేందుకు సిహోరిజిల్లా గ్రామంనుండి ఒక అంధుడు వచ్చాడు. ఆతడు జనసంఘం జెండాను పట్టుకొని ఉండగా పోలీసులు అరెస్టు చేశారు.

ప్రదర్శనలకు ముందు ఉభయ పార్టీలవారు నగరంలో ఊరేగింపులు జరిపారు.

అరెస్టు చేసినవారిని తర్వాత న్యాయాధికారిసద్దకు హాజరుపెట్టగా నేర విచారణ మీారట మహిళలను, పిల్లలను విడుదల చేశారు. గ్రుడ్డివానికి న్యాయస్థానం సనిముగిసేవరకు శిక్ష విధించారు. మిగతా వారికి 7 రోజులు సాధారణ శిక్ష విధించారు.

నిన్నటి ప్రదర్శనంలో పాల్గొన్న గిరిజన ప్రదర్శకులు అరెస్టు అయ్యేముందు జానపద నృత్యాలు చేశారు.

ఉత్తరప్రదేశ్‌లో ప్రజాసోషలిస్టు సత్యాగ్రహం

అలహాబాద్, ఆగస్టు 6—ఉత్తర ప్రదేశ్ శాసనసభ కొత్త పన్నులు వేస్తూ బిల్లు ఆమోదించగానే రాష్ట్ర వ్యాప్తంగా ప్రజాసోషలిస్టు పార్టీ సత్యాగ్రహం ప్రారంభించగలదని పార్టీ పన్నుల నిరసన సంఘ సంచాలకుడు, శాసనసభ్యుడు శ్రీ సాలిగ్రామ్ జైస్వాల్ విలేఖరులకు తెలిపారు. "సత్యాగ్రహ" ప్రమాణాలు చేయించి ఉద్యమానికి సత్యాగ్రహులను ఎన్నుకొంటారట. సెప్టెంబరు 10 న లక్నోలో ప్రజాసోషలిస్టు ఒక్క ప్రదర్శనలు సాగుతవనీ, ఆగస్టు 12 నుండి 18 వరకూ "పన్నుల నిరసన వారం" రాష్ట్ర మంతటా జరిపి, ప్రజలకు సత్యాగ్రహ ప్రణాళికను వివరిస్తామనీ వీ రన్నారు.

Printed and Published by S. V Swamy B.A., on behalf of Andhra Prabha Limited and Printed at Andhra Prabha Press and published at Chittoor, Editor Neelamraju Venkataseshaiah.

బాధ్యతలు భారాలు పెరిగిన మాట నిజం

"వాగుల క్రింద ఉన్న నాలుగవ శ్రేణి భూములపైన రూ. 5 విధిస్తే చాలునని ప్రతిపక్ష నాయకుడు శ్రీ మందరయ్య సూచించారు.

లోక్‌సభలో రాద్ధాంతం

ఢిల్లీ, ఆగస్టు 6—భారత—చైనా సరిహద్దు సమస్యపై ఇతర ప్రతిపక్షాలు లోక్‌సభలో తరుచు రాద్ధాంతం లేవదీస్తున్నారనీ, దీనివల్ల సరిహద్దు సమస్యపై భారతదేశంలోనే అభిప్రాయభేదాలు ఉన్నాయని విదేశాలు భావించవచ్చనీ కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ హీరేన్‌ముఖర్జీ హెచ్చరించారు.

దీనిపై ప్రజాసోషలిస్టు సభ్యుడు శ్రీ హేంబారువా, శ్రీయుతులు హెచ్. వి. కామత్, నాథ్‌పాయ్ ఆక్షేపణ తెలిపారు. శ్రీ ముఖర్జీ తమను బాధ్యతారహితులుగా వర్ణిస్తున్నారనీ, సభాపతి ఈ విషయంలో తగు ఉత్తరువులు జారీచేయాలనీ సూచించారు. సభలో రాద్ధాంతం పదప్రయోగంపై శ్రీ కామత్ అభ్యంతరం చెప్పారు.

ఊపిరి తిరగనీయకుండా బాధించే పొడి దగ్గుకు

త్వరితమైన, నిశ్చయమైన గృహస్థ నివారిణి

Alembic గ్లైకోడిన్ టెర్ప్ వసాకా

GTV 733

Dalf

డాల్ఫ్ ఇంట్లో నల్లులన్నింటినీ పూర్తిగా నాశనం చేస్తుంది.

డాల్ఫ్

మరింత శక్తివంతమైనది. ఉపయోగించడం సులభం. ఒక డాల్ఫ్ సీసాతో అరగేలను కిరసనాయిలు కలుప వచ్చును. అంచాత దీని మూలంగా పొదుపు కూడా.

డాల్ఫ్

మీ ఇంట్లో వున్న నల్లులనన్నింటినీ పూర్తిగా నాశనం చేస్తుంది. అంతే కాదు డాల్ఫ్ శక్తి మూలంగా నల్లులు చాలా కాలం మీ ఇంటిదరికి రావు.

BAYER

A »Bayer« PRODUCT

అన్ని దుకాణాలలో దొరుకుతుంది

డిస్ట్రిబ్యూటర్లు: జెఫ్రి మేనర్స్ & కం. లిమిటెడ్

ULKA-GD-3-7816

Regd. No. A-4
ANDHRA PRABHA, CHITTOOR.
సంపుటి : 25 — సంచిక : 218
4 పేజీలు వెల : 7 నయాపైసలు
చిత్తూరు : గురువారం
9-8-1962

File Copy
Dept. of Information and Public Relation, Hyd. A. P.

THE LARGEST CIRCULATED TELUGU DAILY

ఆంధ్రప్రభ

ఎడిటర్: నీలంరాజు వెంకట శేషయ్య

802491

SIMULTANEOUSLY PUBLISHED FROM CHITTOOR & VIJAYAWADA

ఆంధ్రులు ఈ మర్యాదను నిలుపుకోవ[ాలి]

చిత్తూరు, ఆగస్టు 8—అఖిలభారత కాంగ్రెసు అధ్యక్షపదవికి సంజీవరెడ్డి గారు అధ్యక్షులైనారు. వారి తర్వాత వారసత్వంవలె,—మరొక ఆంధ్రుడనైన నాకు ఆ అధ్యక్షపదవి సంక్రమించినది. ఆంధ్రులకు ఇంత మర్యాద లభించింది. చరిత్రలో మోతీలాల్ నెహ్రూగారినుంచి అధ్యక్షపదవి వారి కుమారుడైన జవాహర్ లాల్ నెహ్రూగారికి దక్కింది. ...లకు ఇటువంటి మహత్తర ఆ... లభించేకాలంలో, మనం ఆ మర్యాదను నిలుపుకుని, కా... అభిమానించి వ్యవహరించటం ... చిత్తూరు లోక్‌సభ నియో... వోటర్లకు శ్రీ సంజీవయ్య విజ్ఞ...

'3వ ప్రణాళికలో ఎక్కువభాగం గ్రామప్రాంతాలకే కేటాయించాం'

రు.305 కోట్లలో 20 కోట్లు మాత్రమే నగరాలలో ఖర్చు

శిస్తు హెచ్చింపులపై శ్రీ బ్రహ్మానందరెడ్డి సమర్థన

(ఆంధ్రప్రభ ప్రతినిధి) హైదరాబాదు, ఆగస్టు 8—

"తృతీయ పంచవర్ష ప్రణాళికలో రాష్ట్రీ కృషికి లక్ష్యంగా పెట్టుకొన్న మూడువందలఐదుకోట్ల రూపాయలలో, ఒక్క ఇరవై కోట్ల రూపాయలు మాత్రమే నగరాలు పట్టణాలపై ఖర్చు పెడుతూ, మిగిలిన సొమ్ము అంతా గ్రామసీమల అభివృద్ధికే పూర్తిగా వినియోగిస్తున్నాము."

అని రాష్ట్ర ఆర్థిక మంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి నేడు విలేఖరుల గోష్ఠిలో భూమి శిస్తు పెంపకాన్ని సమర్థిస్తూ వెల్లడించారు.

శ్రీ బ్రహ్మానందరెడ్డి ఇంకా ఇట్లా వివరించారు: "ప్రభుత్వం తన ఆదాయాన్ని పెంచాలన్న విషయంలో ఎట్టి అభ్యంతరాలూ లేవు. ఇక ఎవరిపై పన్నులు వేసి రాబట్టాలా అన్న విషయంలోనే వచ్చిన విభేదమంతా! గ్రామసీమల్లో ప్రజలకు ఇంత ఎక్కువగా ప్రయోజనాలు ఉద్దేశించినప్పుడు, సహజంగా ప్రభుత్వదృష్టి గ్రామీణ భూములపైకి మళ్ళింది."

"ఏటా గ్రామసీమల పరపతి రవాణాలపై ప్రభుత్వం 20 కోట్ల రూపాయలు వినియోగిస్తున్నది. ఇందులో నగరవాసులకు పట్టణవాసులకు లాభించేది ఏమీ లేదు. నీటి సరఫరా మురుగు పథకాలు, గృహవసతులు మొదలైన కొద్ది అంశాలపై తప్ప నగరాలలో పట్టణాలలో ప్రభుత్వం ఖర్చుపెట్టున్నది ఏమీ లేదు. ప్రణాళికలో లక్ష్యంగా పెట్టుకొన్న ఖర్చులన్నీ ఎక్కువ గ్రామ ప్రాంతాలకు ఉద్దేశించినవే.

ఏటా పశ్చిమ గోదావరి జిల్లాలో 4 కోట్ల రూపాయలు అధికాహారోత్పత్తి పథకంలో ఎకరం పంట అభివృద్ధికి వినియోగిస్తున్నాము. దీనివలన దాదాపు జిల్లాలో రైతులందరూ కూడా పంటను చాలా పెంచగలిగారు.

డబ్బు, విత్తులు, ఎరువులు ఇత్యాది సౌకర్యాలు

ఇలాగే గ్రామసీమలలో తక్కావి ఋణాలు, ఎరువులు, విత్తుధాన్యాలు, సరఫరా చేస్తూ ఆ ప్రాంతాల విద్యాసౌకర్యాలు, వైద్య సౌకర్యాలు కూడా పెంచుకొంటూ వచ్చాము. ఈ ప్రణాళికలన్నిటి ఫలితంగా రైతుల ఆదాయం పెరిగి ఖర్చులు చాలా తగ్గిపోయినవి.

మూడవ ఫారం వరకు ఉచితవిద్య అభిమృప్పందువల్ల రైతు ఈనాడు మునుపటికన్నా ఒక్కొక్కడు పిల్లడు చదువుపైనా ఏటా 30 రూపాయలు ఆదా చేయగల్గుతున్నాడు. హైస్కూళ్ళు గ్రామసీమలలోనే ఏర్పాటు చేసినందువల్ల పిల్లలను పట్టణాలకు పంపి చదివించే అదనపు ఖర్చులు తగ్గిపోయాయి. గ్రామసీమలలో ఎక్కువ వైద్య కేంద్రాలు ఆస్పత్రులు ఏర్పరచటంవల్ల వైద్య సౌకర్యాలు గ్రామసీమల ప్రజలకు ఎక్కువగా అందుబాటులోకివచ్చి ఆ విధంగా రైతులకు వైద్యం ఖర్చులుతగ్గాయి. ఈ పన్నులన్నీ కాక, అసలు పారుదల నీటి సదుపాయాలు విద్యుచ్ఛక్తి సమపాయాలు రైతులకు ప్రభుత్వమే సమకూర్చి పెట్టున్నది.

పెంచిన పన్ను సినిమా ఖర్చులమాత్రంలేదు

అందుచేత ఏదో కొద్దిగా పన్నులు పెంచినంత మాత్రాన—ఎకరానికి పదిరూపాయల వరకూ కూడా హెచ్చించినా, రైతులు గొణగవలసిన పనిలేదు. కొన్ని ప్రాంతాలలో ఎకరానికి రెండు రూపాయలు మాత్రమే పన్ను హెచ్చింది. మరికొన్ని చోట్ల మూడురెట్లు హెచ్చినది. కాని మొత్తం మీద చాల వరకు ఈ హెచ్చింపు, రైతులు సినిమాలకూ వాటికి ఖర్చు పెట్టేటంత మాత్రము కూడా లేదు.

తుంగభద్ర ప్రాజెక్టు క్రింద రైతులు ఎకరానికి 20 రూపాయలు పన్ను చెల్లిస్తున్నప్పుడు, మాగాణి భూములైన కృష్ణ, గోదావరీ డెల్టా పొలాల రైతులు అంతమాత్రం ఇచ్చేందుకు కష్టపడవలసిన పనిలేదు. హెచ్చింపదలచిన పన్ను కూడా ఆ మాత్రానికే అవుతుంది. మాగాణి పొలాల రైతులు మెట్ట పొలాల ప్రజలకు ఈ మాత్రం సహాయం చేసేందుకు సిద్ధంగా ఉండాలి" అని శ్రీ బ్రహ్మానందరెడ్డి చెప్పారు.

మధ్యప్రదేశ్ కాంగ్రెసు నాయకత్వంపై చర్చ

భోపాల్, ఆగస్టు 8—మధ్యప్రదేశ్ శాసనసభ కాంగ్రెసు పక్ష నాయకత్వాన్ని గురించి ఈదినం తిరిగి చర్చలు జరుగనున్నవి. ఈ విషయమై వివిధవర్గాల అభిప్రాయాలు తెలుసుకోవటానికి కాంగ్రెసు సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ కె. కె. షా కూడా భోపాల్‌కు వచ్చారు.

ఈ సమావేశానికి అందరు కాంగ్రెసు సభ్యులు అందరూ రావాలని కాంగ్రెసు పార్టీ ప్రధాన విప్పు శ్రీ గగ్‌మోహన్‌దాస్ నిన్న ఒక తాఖీదు పంపారు. మధ్యప్రదేశ్ కాంగ్రెసు నాయకత్వాన్ని గురించి పత్రికలలో విశేషాలు వున్నట్లు ప్రకరణలు జరిగినందున, వివిధ వర్గాల అభిప్రాయాలను తెలుసుకొని రాజీ ప్రయత్నాలు చేయటానికి తానిక్కడికి వచ్చానని శ్రీ షా అన్నారు.

మధ్యప్రదేశ్ శాసనసభ నాయకుడుగా తిరిగి శ్రీ కైలాసనాథకట్జూను ఎన్నుకున్నందున గత 3 మాసాలుగా కాంగ్రెసు పార్టీలో విభేదాలు హెచ్చుగా చెలరేగినవి. ఇప్పుడున్న ముఖ్యమంత్రి శ్రీ భగవంతరావ్ మండ్లోయ్ యధావిధిగా వుండాలని కొందరు, శ్రీ కైలాసనాథ కట్జూ ముఖ్యమంత్రి పదవిని స్వీకరించాలని మరి కొందరు అంటున్నారు. ఈ పరిస్థితులను గురించి పరిశీలించవలసిందిగా అధిష్ఠానవర్గం రైల్వేమంత్రి శ్రీ స్వరణ్‌సింగ్‌ను పంపింది. వారిటీవల రెండు రోజులపాటు పర్యటించి, కాంగ్రెసు సభ్యులను కలుసుకొని నాయకత్వ భవిత్వ్యాన్ని గురించి చర్చలు జరిపారు.

రాజస్తాన్ కాంగ్రెస్ వ్యవహారం

ఢిల్లీ, ఆగస్టు 8—రాజస్తాన్ కాంగ్రెసు పార్టీలోని అసంతృప్తి చెందిన పక్షం నాయకుడు శ్రీ కుంభారాం ఆర్యపై శ్రీ కందాభాయ్ షా సమర్పించిన నివేదికను 7 గురు సభ్యులు గల క్రమశిక్షణ విచారణ సంఘం నిన్న పునఃపరిశీలన చేసింది. ఈ విషయమై సంఘం ఏమైనా నిర్ణయాలు చేసిందా? ఇంకా చర్చలు అసంపూర్ణంగానే వున్నవా? అన్న సమాచారం తెలియలేదు. రేపు ఈ విషయమై తాను ఏదో ఒక విషయం చెబుతానని కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ కె. కె. షా తెలియజేశారు. ఈ వ్యవహారాన్ని కాంగ్రెసు అధిష్ఠానవర్గానికి పంపుతారని తెలుస్తున్నది. ఆగస్టు 12 న కేంద్ర కాంగ్రెసు సమావేశం ఇక్కడ జరుగనున్నది.



మద్రాసు హైకోర్టు శత జయంతి ఉత్సవాలను రాష్ట్రపతి డా॥ రాధాకృష్ణన్ సోమవారంనాడు ప్రారంభోత్సవం చేశారు. ఉత్సవ చిహ్నంగా నూరు దీపాలను వెలిగించటానికి రాష్ట్రపతి మీటను నొక్కుతున్నప్పుడు. ప్రధాన న్యాయమూర్తి శ్రీ రామచంద్రయ్యర్, రాష్ట్రపతి, సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీ బి. పి. సిన్హా

'యుక్తాయుక్త విచక్షణ లోపించింది'

నేటి ప్రపంచ విపత్కర స్థితిపై రాష్ట్రపతి అభిప్రాయం

మద్రాసు, ఆగస్టు 8—

ప్రపంచం ఉపద్రవకర పరిస్థితిలో పడడానికి, ప్రజలు పరస్పర భయంతో, అవిశ్వాసంతో మనుగడ సాగించడానికి కారణం వస్తుసంపత్తి లేకపోవడంగానీ, మేధాసంపత్తి లేకపోవడంగాని కాదనీ, మంచి-చెడు విచక్షణ చేయగల గాంభీర్యం, వివేకం లోపించడమే దానికి కారణమనీ రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ నిన్న అన్నారు.

విద్యయొక్క ప్రయోజనం కూడా యుక్తాయుక్త విచక్షణా శక్తిని పెంపొందించడమేనని వారు అన్నారు.

నిన్న సాయంత్రం క్రైస్తవ కళాశాల పూర్వ విద్యార్థులు తమకు చేసిన సన్మానానికి సమాధానమిస్తూ వారు పైవిధంగా అన్నారు.

శ్రీ రాధాకృష్ణన్ ఇంకా ప్రసంగించారు: "ఈ ప్రపంచంలో మనం ఎందుకోసం వున్నామనే విషయాన్ని తెలియచెప్పడమే విద్య ప్రయోజనం. గొప్పగా సంపదను ఆర్జించడం, విజ్ఞానాన్ని కూడబెట్టటమేనా మన జీవిత ప్రయోజనం? లేక నీకు నీవుగా పరిపూర్ణత్వాన్ని సాధించుకుని పరమాత్మకు నిన్ను నీవు అంకితం చేసుకోవడమా? ఈ రెండింటిలో ఏదీ జీవిత పరమార్థమో తెలిపేది విద్య.

"సంపదవల్ల, విజ్ఞానంవల్ల మానవుడు పరితృప్తుడు కాజాలడు. వైరాగ్యభావాన్ని, పరిత్యాగబుద్ధిని పెంపొందించుకుని, తను తాను మరింత ఉన్నతమైన పరమార్థ సాధనకోసం అంకితం చేసుకోవడంలో మానవునికి తృప్తి లభిస్తుంది. అప్పుడే మానవునికి ఆత్మజ్ఞానం, ఉన్నత సిద్ధి ప్రాప్తిస్తాయి. దానిని సాధించడం మన ధ్యేయం కావాలి.

ఆత్మ సంశోధన అవసరం

"ప్రజలు భౌతికమైన వస్తు వ్యామోహంలోపడి, సంపదను ఆర్జించడంలోనే సుఖాన్ని, తృప్తినీ పొందుతున్న ఈ కాలంలో ఆత్మపరీక్ష, ఆత్మవిమర్శ, ఆత్మజ్ఞానం అవసరమని గుర్తించాలి.

"నేను తత్వశాస్త్రాన్ని చేపట్టడం 'కేవలం ప్రమాదవశాత్తూ' జరిగింది. జీవితానికి ప్రయోజనాన్ని నిర్దేశించుకోవడంలోనూ, నా కృషికి ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకోవడంలోనూ నాకు తత్వశాస్త్రం తోడ్పడింది. వాస్తవంగా చెప్పాలంటే—వేదాంతం అంటే ఆధ్యాత్మిక విజ్ఞానం వున్నదన్న అహంకారంకాదు. విజ్ఞానం పట్ల జిజ్ఞాస. నీకు ఎంత విజ్ఞానం వున్నదికాదు కావలసినది. నీకు ఎంత జిజ్ఞాస వున్నది అన్నది ప్రధానం. వేదాంతం అంటే ఈ దేశంలోగానీ, మరే దేశంలోగానీ మమతారహితతత్వం అని అర్థం.

మమతారహితంగా ప్రపంచాన్ని దర్శించాలి

"కాలానికి, అస్థిత్వానికి బద్ధమై వున్న భౌతిక ప్రపంచానికి ద్రష్టవు కావాలంటే నీవు భౌతిక వ్యామోహ ప్రవాహంలో పడి కొట్టుకుపోకుండా ఒడ్డుననుంచుని మమతారహితుడవై నీ జన్మకు కారణమైన ప్రపంచాన్ని దర్శించాలి. అప్పుడు నీవు ప్రపంచంలో నీవు వస్తువుగా వుండవు. ప్రపంచంలో వుంటూనే ప్రపంచం నుంచి ముక్తుడవవుతావు. ఆ ముక్తియేలేక ఆ స్వేచ్ఛయే ప్రపంచ అభ్యుదయానికి కీలకం. నీవు నీ ప్రాపంచిక అవసరాలకు బానిసవైపోతే జీవనపాశానికి బద్ధుడివైపోతే, నీవు నిగ్రహం లేని, స్వేచ్ఛలేని నిర్వీర్యుడవైపోతే ప్రపంచంలో అభ్యుదయమే వుండదు ఎందుచేతనంటే మానవునిలో దివ్యాగ్ని నిబిడమై వుంది. ప్రాపంచిక వస్తువులవల్ల అది అంతరించేదికాదు. ఆ అగ్ని వల్లనే మానవుడు భవిష్యత్తులోనికి పురోగమించగలుగుతున్నాడు.

"చెయిసిన్న, అపరిపూర్ణతవల్ల సాగించే నిరంతర సంగ్రామమే స్వాతంత్ర్యం. నీవు నిజమైన మానవుడివే అయితే, నీ స్వాతంత్ర్యాన్ని నీవు గుర్తించినవాడివైతే, నీమీద గురుతరమైన బాధ్యత వున్నదని గుర్తించగలవు. భవిష్యత్తు పట్ల భయం, ఆశ కూడా నెలకొనివున్న ఈ తరుణంలో కావలసింది ఏమిటంటే తాత్విక దృష్టిపథం. రేపు ఏమికానున్నదో, ఎల్లుండి ఏమి కానున్నదో మనం చెప్పలేముగాని మానవ అభ్యుదయంపట్ల ఒక్కసారి పరిశీలిస్తే మానవుడు భావవ్యక్తీకరణను సాధించగలడని ఇదివరకే గుర్తించాడు. మానవుని వూహాశక్తి మహోజ్వలమైంది. మానవుని ఆత్మజ్యోతియైంది. ఇప్పటికి మానవుడు పురోగతికి చిహ్నాలు. మనం నిరు...

(మిగతా 2 వ పేజీలో)

ఢిల్లీకి రాష్ట్రపతి పునరాగమనం

ఢిల్లీ, ఆగస్టు 8—రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ నేడు మద్రాసునుంచి విమానంలో ఇక్కడకు చేరారు. దక్షిణాదిన వారువున్న నెల రోజులలో మైసూరు, బెంగుళూరు, నైవేలి, మద్రాసు, హైదరాబాదు సందర్శించారు.

కేంద్ర ఉద్యోగుల మద్యసేవనం

ఢిల్లీ, ఆగస్టు 8—కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు మదపానం చేయటం విషయమై తగు నిబంధనలను త్వరలో రూపొందించనున్నట్లు దేశీయాంగమంత్రి శ్రీ లాల్‌బహదూర్ లోక్‌సభలో చెప్పారు.

పనివేళల ఉండగా త్రాగి ఉండరాదనీ, అయినా ఈ విషయమై రాష్ట్ర ప్రభుత్వాల అభిప్రాయం గూడా అడగటం జరిగినదనీ మంత్రి చెప్పారు.

శ్రీ మొసలికంటి తిరుమలరావు: ఈ ఉద్యోగులు ఇళ్ళల్లో కూర్చుని తాగవచ్చునా?

మంత్రి: ఏ పరిస్థితులలో కేంద్ర ఉద్యోగులు తాగరాదో రాష్ట్రాల అభిప్రాయాన్నిబట్టి చూడాలి.

పట్టణాలలో హోటళ్లు శుభ్రంగా ఉంచే యత్నం

(ఆంధ్రప్రభ ప్రతినిధి) తిరుపతి, ఆగస్టు 8—

కేంద్ర ప్రభుత్వంవారు ముఖ్య పటణాలలో భోజనశాలలు, ఇతర ఆహారాలు అమ్మే నలాలు, ఆరోగ్య విధులననుసరించి నడవాలనీ, దీనికోసం ప్రచారం చేసే నిమిత్తం ఏర్పాట్లు చేయాలనీ సూచించారు.

ఈ విషయమై రాష్ట్ర ప్రభుత్వం ఆలోచించి ఆంధ్రదేశంలోని ప్రతి పురపాలక సంఘంలోనూ ఒక అనధికార సంఘం ఏర్పాటు చేయవలసినదిగా ఉత్తర్వు జారీచేసింది.

"ప్రస్తుతం వున్న చట్టప్రకారమే ఆరోగ్యవిధులను సక్రమంగా నిర్వహించేటట్లు చూడవచ్చును. కానీ కేవలం చట్ట నిర్వహణలవల్లనే సాధ్యంకాదు" ప్రజలలో ప్రచారంచేసి వారి తోడ్పాటును అందజేయాలి. అందువల్ల ప్రచారం చేసే నిమిత్తం ప్రతి పట్టణంలో ఒక అనధికార సంఘాన్ని ఏర్పాటు చేయాలి" అని ప్రభుత్వం నిర్ణయించింది. (మ. వి.

కటాంగానుండి మరెక్కడికీ తపాలా తంతివార్తలు బంద్

వ్యాపారసంస్థల బ్రాంచీలనుకూడా నిషేధిస్తూ కాంగో కేంద్రప్రభుత్వ ఉత్తరువు

లియోపాల్డ్‌విల్లీ, ఆగస్టు 8—

కటాంగాతో ఇతర ప్రపంచానికి తంతి తపాలా, వైర్లెస్ వార్తలు ఏవీ నడువరాదని కాంగో కేంద్ర ప్రభుత్వం నిన్న నిషేధపుటుత్తరువు జారీచేసింది.

ఆలాగే లియోపాల్డ్‌విల్లీలోని వ్యాపార సంస్థలకు కటాంగాలో గాని కటాంగా సంస్థలకు లియోపాల్డ్‌విల్లీలోగాని ఏజెన్సీలుండరాదనికూడా నిషేధం ప్రకటించింది.

కాంగోలోని స్వదేశ విదేశ వ్యాపార సంస్థలు, తమ వ్యాపారం కేవలం కాంగోలో గాని లేదా కేవలం కటాంగాలోగాని చేసుకోవచ్చును తప్ప అక్కడా ఇక్కడా రెండుచోట్ల వ్యాపారం కొనసాగించుకోటానికి వీలులేదని మంత్రి మండలి రాజకీయ సంఘం నిన్నటి ప్రకటనలో తెల్పింది.

ఈ ఆంక్షలను ఉల్లంఘించే సంస్థలపై ఎట్టి చర్యలు తీసుకోవలసిందీ ప్రభుత్వం ఆలోచిస్తున్నదని తెలిపారు.

టెలి—కమ్యూనికేషన్స్ (వైర్‌లెస్ వార్తా ప్రసారాలు) పై నిషేధపుటుత్తరువులో ఇకనుంచి కటాంగా రేడియో విదేశాలకు 'బీం సర్వీస్' ప్రత్యేక ప్రసారాలు చేసుకొనేందుకు వీలులేదని ప్రకటించారు. అమెచూర్ రేడియో ప్రసారాలకు కూడా ఈ నిషేధం వర్తిస్తుంది.

వ్యాపార సంస్థల బ్రాంచీల నిషేధానికి పెద్దగా గురిఅయ్యే సంస్థ కటాంగా గనుల సంస్థ యూనియన్ మినేరే. ప్రపంచ రాగి ఉత్పత్తిలో చాలభాగం ఇక్కడి నుండే వస్తున్నది. కోబాల్టు ఖనిజం కూడా ప్రపంచ ఉత్పత్తిలో నూటికి 60 పాళ్ళు ఈ గనులనుండే లభ్యమవుతున్నది.

కాంగో ప్రభుత్వం చేసిన ప్రకటనలో, కాంగోలోని, గనుల కంపెనీలు, వ్యాపార సంస్థలు, కాఫీ ఇత్యాది తోటల వ్యాపారులు, ఒకవైపు కటాంగా వేరుగా ఉంటూ కేంద్ర ప్రభుత్వాన్ని ఎదిరిస్తూ విచ్ఛిన్నకరంగా ప్రవర్తించటానికి తోడ్పడుతూ మరొకవైపు కాంగోలో వ్యాపారంవల్ల లాభాలు పొందుతూండటాన్ని ఇక ప్రభుత్వం సహించలేదని వెల్లడించారు.

కాంగో ప్రధాని సిరిల్ అడౌలా, కాంగో వాణిజ్య మండలినీ, వ్యాపారస్థుల ఫెడరేషన్ సంస్థను పిలిపించి నిన్న వారికి ఈ విషయం తెలియచేశారు.

కాంగో ప్రభుత్వం బైట ప్రపంచానికి అన్ని వార్తలూ, లియోపాల్డ్‌విల్లీ ద్వారానే వెళ్ళాలని ఇతరత్రా పంపరాదనీ నిషేధం ప్రకటించినా కూడా, రొడీషియాకు టెలిఫోను, టెలిక్సు, వార్తలు, బ్రస్సెల్సు ద్వారా యూరప్‌కు కేబుల్ వార్తలు మామూలుగానే అందుతున్నట్లు, ఎలిజబెత్‌విల్లీలోని రాయిటర్ విలేఖరి తెలిపారు.

విమానయానాలకు సమితి పర్మిట్లు ఆపుదల

లియోపాల్డ్‌విల్లీలోని సమితి అధికారులు నిన్న "కటాంగాకు విమానయానాల అనుమతులు మంజూరు చేయటం ఇక ఆపివేసినట్లు" ప్రకటించారు.

తమ శాసనాలకు అనువుగా లేని కటాంగాలో విమాన ప్రయాణాలన్నీ కాంగో ఆకాశ నిబంధన

(మిగతా 2 వ పేజీలో)

ఐదేళ్ళలో షెడ్యూల్డు జాతుల పురోభివృద్ధి

ప్రభుత్వ నిర్ణయం: రాజ్యసభలో మంత్రి వివరణ: రాష్ట్రాలపై సభ్యుల విమర్శ

ఢిల్లీ, ఆగస్టు 8—

ఐదేళ్లలో షెడ్యూల్డు జాతుల జీవన ప్రమాణాలను పెంచి వారి అభ్యుదయానికై తగినంత కృషి చేయాలని ప్రభుత్వం నిశ్చయించినట్లు దేశీయాంగ మంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి రాజ్యసభలో నిన్న ప్రకటించారు.

షెడ్యూల్డు ప్రాంతాలు—షెడ్యూల్డు జాతులపై ఢేబర్ సంఘ నివేదికను గురించి చర్చ ప్రారంభింపచేస్తూ సంఘం సిఫార్సులను అమలు జరపాలని ప్రభుత్వం నిశ్చయించినట్లు తెలిపారు.

ఢేబర్ సంఘం కృషిని సభ్యులు ప్రశంసించారు. కానీ రాజ్యాంగప్రకారం వెనుకబడిన తరగతులవారి పునరుద్ధరణ కార్యకలాపాలలో రాష్ట్ర ప్రభుత్వం తగిన కృషిచేయలేదని విమర్శించారు.

శ్రీ ఎ. డి. మణి : షెడ్యూల్డు జాతుల సంక్షేమానికై ఒక ప్రత్యేకశాఖను ఏర్పాటు చేయాలి.

శ్రీ రామరెడ్డి : రాష్ట్రాలలోని గిరిజన ప్రాంతాలలో పరిశ్రమలు విరివిగా స్థాపించాలి.

జాతీయైక్యతకు పోలీసుల కృషి

పోలీసు ఇన్‌స్పెక్టర్ జనరల్—ఇటీవల సమావేశమయినపుడు జాతీయైక్యతా కార్యక్రమాలలో పోలీసులు చేయదగిన కృషిని గురించి చర్చించారని శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి ప్రకటించారు.

రహస్య పోలీసుశాఖ డైరెక్టర్ అధ్యక్షతన ఒక ఉపసంఘాన్ని ఏర్పాటు చేశారు. ఈ ఉపసంఘం ఇంకా నివేదికను సమర్పించలేదు.

పోలీసులను గురించి గాంధీజీ మాటలను గుర్తుకు తెస్తూ వారు (పోలీసులు) హిందువులూ కారు, ముస్లింలూ కారు, సిక్కులూకారనీ ఏమతంతోనూ సంబంధంలేకుండా ఒక కట్టడికి ఒదిగి వ్యవహరించే భారతీయులని మంత్రి అన్నారు.

పొగతాగడంవల్ల చెడు ఫలితాలను గురించి పరిశోధనలు జరిపించాలని శ్రీ ఎ. డి. మణి (స్వతంత్రుడు) కోరారు.

అన్ని రాష్ట్రాలూ త్రైభాషా—ప్రణాళికలు అంగీకరించి పాఠశాలలలో అమలు జరుపుతున్నాయని శ్రీ బి. ఎస్. భార్గవకు విద్యామంత్రి డా. కె. ఎల్. శ్రీమాలి తెలిపారు.

విశ్వవిద్యాలయాల ఆర్థిక సహాయ సంఘ సహాయంతో ఇంతవరకూ 12 విశ్వవిద్యాలయాలలో 'గాంధిభవన్' లను నెలకొల్పే నిర్ణయం జరిగినట్లు శ్రీదేవకీనందన్ నారాయణ్‌కు మంత్రి తెలిపారు.

విదేశ ఇంజనీర్ల స్థానే భారతీయ ఇంజనీర్లు

1964 నాటికి దేశంలోని అన్ని ఉక్కు కర్మాగారాలలోనూ విదేశ ఇంజనీర్ల స్థానే భారతీయ ఇంజనీర్లను నియమించవచ్చని ఉక్కు-భారీ పరిశ్రమల మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం ఆశాభావం వెలిబుచ్చారు.

దిలీప్‌సింగ్ ఖాన్లేను ఖోలాపూర్ మహారాజా దత్తపుత్రుడుగా స్వీకరిస్తూ జరిపిన ఉత్సవం పద్ధతి ప్రభుత్వానికి నచ్చలేదని దేశీయాంగ మంత్రి తెలిపారు. తనకు కొడుకులేనపుడు సోదరి కుమారుని దత్తపుత్రునిగా స్వీకరించవలసినది—అని మంత్రి సూచించారు.

కాంగోలో భారతసేన

ఉపసంహరించుకొనే ఉద్దేశం లేదట

ఢిల్లీ, ఆగస్టు 8—కాంగోలోని భారతీయ సేనలను ప్రస్తుతానికి ఉపసంహరించుకొనే ఉద్దేశంలేదనీ, ఐక్యరాజ్యసమితి ఉత్తరువులేకుండా భారతదేశం ఆ సంబంధమైన చర్యలేమీ తీసుకోదనీ ప్రధాని శ్రీ నెహ్రూ రాజ్యసభలో ప్రశ్నోత్తరాల సమయంలో తెలిపారు.

కాంగోలో భారతీయ సేనల [illegible] ఆసియా-ఆఫ్రికా దేశాల మధ్య భారతదేశం 'ఏకాకి' అయినదన్న శ్రీ పీరేష్ మెహ్రా అభిప్రాయంతో శ్రీ నెహ్రూ ఏకీభవించలేదు. పెక్కు ఆఫ్రికా దేశాల కోరికమైనే భారత సైన్యాలు అక్కడ ఉన్నాయన్నారు.

చైనాలో భారతీయ రాయబారి స్థానం

చైనాలో భారతీయ రాయబారి స్థానాన్ని తగిన సమయంలో భర్తీ చేస్తారని ప్రధాని శ్రీ నెహ్రూ తెలిపారు.

పెకింగ్‌లో భారతీయ దౌత్య సిబ్బందిపై ప్రత్యేకమైన ఆంక్షలు నిబంధనలు లేవని శ్రీ ఎ. బి. వాజపేయికి జవాబిచ్చారు.

ప్రస్తుతం పెకింగ్‌లో రాయబారి స్థానాన్ని తక్షణమే భర్తీ చేయవలసిన అత్యవసర పరిస్థితి ఏమీలేదని శ్రీ నెహ్రూ తెలిపారు.

20 మంది నేపాలీ సైనికుల వధ

తిరుగుబాటుదారుల చర్య

రాక్సాల్, ఆగస్టు 8—నేపాల్ భూభాగంలోని భిఖానతోరీ—చితవాన్‌గస్తీ కేంద్రంపై క్రిందటి ఆదివారం రాత్రి తిరుగుబాటుదారులు దాడిచేసి 20 మంది నేపాలీ సైనికులను వధించినట్లు నేపాల్ కాంగ్రెసువర్గాలు నిన్న ఇక్కడ తెలియజేశాయి. తిరుగుబాటుదారులు ఆ గస్తీ కేంద్రాన్ని వశం చేసుకున్నాయో లేదో తెలియదని పై వర్గాలు తెలిపాయి.

ప్రీమియర్ ఇన్స్యూరెన్సు కంపెనీ లిమిటెడ్,
హెడ్డాఫీసు:
ప్రీమియర్ ఇన్స్యూరెన్సు బిల్డింగ్సు, మద్రాసు-1.
దక్షిణ ఇండియాలో సుప్రసిద్ధ మోటార్ బీమా కంపెనీ
సాలీనా ప్రీమియం ఆదాయం సుమారు రు. 20 లక్షలు.
ఆస్తులు సుమారు రు. 20 లక్షలు.
ప్రీమియర్ ఇన్స్యూరెన్సు కంపెనీవారు తమ వ్యాపార విస్తరణ కార్యక్రమంలో వివిధ ముఖ్య ప్రదేశములలో ఇన్‌స్పెక్టర్లను నియమించదలచి ఉన్నారు. అనుభవము కలిగి ఇన్‌స్పెక్టర్లుగా పనిచేయదలచినవారుగాని, వృత్తిగా భీమా రంగంలో ప్రవేశింపదలచినవారుగాని పూర్తి వివరములకు వ్రాయవలెను.

సంగ్రహ ప్రకటనలు

LEGAL NOTICE

మహారాజశ్రీ కర్నూలు డిస్ట్రిక్టు జడ్జి కమ్ ఇనామ్ ఎబాలిషన్ ట్రిబునల్ కోర్టువారి సముఖమునకు
Rs. As. 1,62
జంకా రంగయ్య — అపెలెంటు
డిస్ట్రిక్టు కలెక్టర్ కర్నూలు and others } రెస్పాండెంట్లు

నెల్లూరు అసిస్టెంటు సెటిల్‌మెంటు ఆఫీసర్ గారి తీర్పు S.R 51/15(1) 8—12—61పై దాఖలు చేయబడిన అప్పీలులో 4 వ రెస్పాండెంటు, అయిన యీదర వెంకటసుబ్బయ్యగార్కి నోటీసు కు గా ను 21—8—62 తేదీన ఉదయం 10—30 గంటలకు పై కోర్టులో వాయిదావేయబడినది. కావున అభ్యంతరములున్నఎడల వచ్చి తెల్పుకోవలసినదని యిందుమూలకముగా తెలియపర్చడమైనది.

(సం) ఎం. డి. వై. రామమూర్తి
అపెలెంటు అడ్వకేట్.

టెండరు నోటీసులు

చినగంజాం పంచాయతీ (బాపట్ల తా.)

చినగంజాం పంచాయతీ ఏరియాలో యీ దిగువ నుదహరించిన పని చేయుటకున్నూ, సామానులు సప్లయి చేయుటకున్నూ సీలువేయబడిన టెండర్లు 21—8—62 తేదీన సాయంత్రం 4 గంటలవరకు పంచాయతీ ఆఫీసు వద్ద యీ దిగువ సంతకం చేసినవారిచే గాని లేక వారి అనుమతిచే అధికారం పొందబడినవారిచేగాని తీసుకొనబడును. టెండర్లు అదేరోజు సాయంత్రము 4—30 గంటలకు హాజరైన టెండరుదార్ల సమక్షంలో తెరువబడును.

టెండరు షరతులు ఇతర వివరములు ఆఫీసునుండి ఆఫీసు పనిచేయు కాలమందు పొందవచ్చును.

1. సాల్టు చప్టానుండి రైల్వేగేటు వరకు గల రోడ్డును మెటలు చేయుట.
   ఎస్టిమేటు మొత్తం రూ. 3,000—
   కట్టవలసిన డిపాజిట్టు రూ. 150—
2. (1) ఆఫీసు డ్రాయరు ఒకటి (2) డస్కు బెంచితో ఒకటి.
   కట్టవలసిన డిపాజిట్టు రూ. 15—

(సం) కె. పాపారావు, కార్యనిర్వాహక అధికారి.

కుంకలమర్రు పంచాయతీ

టోపెట్ల తాలూకా, కుంకలమర్రు పంచాయతీలో రు. 8,600—00 లకు మట్టిరోడ్డు పంచాయతీ పార్కు సిమెంటుపోల్సుతో ముళ్లతీగ వేసి బిగించుట, మాలచెరువు త్రవ్వుటకు సీలు వేసిన టెండర్లు 13—8—62 సాయంత్రము 4 గం. లోగా దిగువ ఆడ్రసుకు దాఖలు చేసుకొనవలయును. అదేరోజు సాయంత్రము 5 గం. లకు హాజరైన టెండరర్ల సమక్షములో టెండర్లు పరిష్కరించబడును. డిపాజిట్టు 100 కి రూ. 5—00 చెల్లించి రశీదు టెండరు ఫారముకు జతపర్చవలెను. వివరములు ఆఫీసు వేళలలో తెలుసుకొనేది.

జి. క్రిష్ణారావు, ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.

ఆలమూరు పంచాయతీ కార్యాలయం
రామచంద్రపురం తాలూకా, తూ. గో. జిల్లా.

ఆలమూరు గ్రామ పంచాయతీకి ఈ దిగువ నుదహరించిన కొలతలు గల ఆర్.సి. సిమ్మెంటు తూరలు, డస్టుబిన్నులు ఈ ఆఫీసుకు చేరవేయుటకు సీలువేసిన టెండర్లు ఈ పంచాయతీ కార్యనిర్వాహణాధికారిచే గాని లేక వారి అనుమతిపొందిన అధికారిచే గాని — 18—8—1962 తేదీ మధ్యాహ్నం 3—30 గం. తీసుకొనబడును. ఆదే దినమున హాజరైన టెండరుదారుల సమక్షములో 4 గం.లకు పరిశీలించబడును. కావలసిన వివరములు ఆఫీసు పని చేయు కాలమున తెలుసుకొనవలెను. ధరావతు రూ. 100 లకు రూ. 5 ల చొప్పున చెల్లించవలెను.

1. 1' (అడుగు) డయామీటరు, 3' (అడుగు) పొడవు గలవి—50—తూరలు.
2. 1½' (అడుగు) డయామీటరు, 3' (అడుగు) పొడవు గలవి—25—తూరలు.
3. 2' (అడుగు) డయామీటరు, 3' (అడుగు) పొడవు గలవి—25—తూరలు.
4. 2½' (అడుగు) డయామీటరు, 3' (అడుగు) ఎత్తుగలవి—25—డస్టుబిన్నులు.

(సం) పి. వి. యస్. ప్రకాశరావు, బి.ఏ., ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.

దర్శి పంచాయతీ సమితి

ఈ దిగువ నుదహరించిన పనికి సీలు వేసిన టెండర్లు దర్శి పంచాయతీ సమితి బ్లాక్ డెవలప్‌మెంటు ఆఫీసరుగారిచే 20—8—62 సాయంత్రం 4—00 గంటల వరకు తీసికొనబడును. అదేరోజు సాయంత్రం 4-30 గం.లకు అప్పటు హాజరైన టెండరుదార్ల సమక్షమున టెండర్లు తెరువబడును.

2. టెండరు ఫారములు తదితర వివరములు 13—8—62 వ తేదీనుండి ఆఫీసు పనిచేయు కాలములో ఆఫీసు మేనేజరుగారివద్దనుండి పొందవచ్చును. టెండరు ఫారముల కొరకు పంపు దరఖాస్తుతో దాని ఖరీదును దర్శి సబ్ ట్రెజరిలో "దర్శి పంచాయతీ సమితి ఫండ్సుకు జమకట్టి" దాని చలానాను జతపరచి పంపవలెను. హై వేస్సు, పి. డబ్ల్యు.డి., మైనర్ ఇరిగేషన్' 'జిల్లాపరిషత్', డిప్యూటెడ్ ఇంజనీరింగు వరస్సు, కంట్రాక్టర్లు టెండర్లు పెట్టుటకు అర్హులు.

3. టెండరు యే ఒకటిగాని, లేక అన్ని యునుగాని యే కారణం తెలుపకయే నిరాకరించుటకు యీ సమితి బ్లాక్ డెవలప్‌మెంటు ఆఫీసరువారు అధికారము కలిగియున్నారు. ఆదాయపు పన్ను బాకీలేదన్న సర్టిఫికేటు టెండరుతో జతపరచి పంపవలెను.

1. దర్శి పంచాయతీ సమితి కార్యాలయ భవన నిర్మాణము. ఎస్టిమేటు రు. 57,600.
   కంట్రాక్టు వివరము : రేటెడ్.
   ముందుగా కట్టవలసినడిపాజిట్ రు. 1,440
   తర్వాత కట్టవలసిన డిపాజిట్ రు. 1,440
   టెండరు ఫారము ఖరీదు రు. 15—30

బ్లాక్ డెవలప్‌మెంటు ఆఫీసరు, దర్శి.

శుభకృతునామ సంవత్సరం
శ్రావణ శుద్ధ నవమి
1962 ఆగు 9, గురువారం
శుద్ధ నవమి: రా. 5—59 గం. వరకు
విశాఖ: ప. 3—37 గం. వరకు
వర్జ్యం: 34—5 ఘడియలకు పైగా

ఆంధ్రప్రభ

1962 ఆగస్టు 9, గురువారం

రైలు ప్రమాదాలు

గత జూన్ నెల 23 మొదలు జూలై 21 వరకు మొత్తం భారత దేశంలో 181 రైలు ప్రమాదాలు సంభవించాయనీ, వానిలో 83 ప్రమాదాల విషయమై విచారణ ఇంకా పూర్తికాలేదనీ, నిన్న లోక్ సభలో రైల్వే డిప్యూటీ మంత్రి శ్రీ షానవాజ్‌ఖాన్ సభ్యుల ప్రశ్నలకు సమాధానం చెప్పారు.

విచారణ ముగిసిన ప్రమాదాల విషయంలో నూటికి 53 వంతులు రైల్వే సిబ్బంది నిర్వాహణలో పంపల్లనూ, పది వంతులు యంత్ర సంబంధమైన పరికరాల లోపంవలననూ, ఆరు వంతులు రైల్వే ఉద్యోగేతరుల మూలంగానూ తటస్థించాయని కూడా ఆయన పేర్కొన్నారు.

కారణమేదైనా, ఇటీవల కొలది మాసాలనుంచి వివిధ ప్రాంతాలలో జరిగిన రైలు ప్రమాదాలు కేవలం సంఖ్యను బట్టి చూచినా, లేక ప్రయాణీకులకు వాటిల్లిన ప్రాణనష్టాన్ని పరికించినా అసాధారణమని చెప్పక తప్పదు.

ఈ పరిస్థితి మూలంగా రైలు ప్రయాణాలంటే ప్రజలకు భయమేర్పడిన మాట విస్పందియం. అందుచేత, లోక్ సభలో నిన్న శ్రీ విజయనగరం మహారాజ కుమార్ శ్రీ హెచ్. వి. కామత్ ప్రభృతులు పలువురు యీ సందర్భంలో ప్రకటించిన ఆందోళన సహేతుకమే.

ఈ నెల 1 వ తేదీ జరిగిన రైల్వే పనివారల సమాఖ్య కూడా ఇటీవల తరుచుగా సంభవిస్తున్న రైలు ప్రమాదాలపట్ల ఆందోళనను వెల్లడించి, రైల్వే పనివారు, తమ విధినిర్వహణలో అప్రమత్తులుగా ఉండాలనీ, ప్రమాదాల నివారణకు కుంజ్రూ కమిటీ తగు చర్యలను సూచించాలనీ కూడా తీర్మానించింది.

ఒక్క మనదేశంలోనేకాదు, ప్రపంచంలో అన్ని దేశాలలోనూ రైలు ప్రమాదాలు అప్పుడప్పుడు సంభవిస్తూనే ఉంటాయి. అయితే యిటీవల మన దేశంలో జరిగిన ప్రమాదాలు అసాధారణ పరిస్థితులను సూచిస్తున్నాయి.

ఇదివరకటి కంటే ఇప్పుడు ఇంత తరుచుగానూ ఇంత తీవ్రంగానూ ప్రమాదాలు వాటిల్లడానికి కారణాలేవని ప్రభుత్వం శ్రద్ధగా పరిశీలించి, తప్పుచేసినవారిని తగువిధంగా శిక్షించడం జరుగుతున్నదా? లేక, పనివారిలో ఇట్టి అలక్ష్యభావం పెరగడానికి ఇతర కారణాలింకేమైనా కలవా?

వీటి నన్నిటను గురించి సంగ్రహమైన విచారణ జరపడం అత్యవసరం. వీనితోపాటు యంత్ర పరికరాలకు సంబంధించిన లోటుపాటులను కూడా ప్రభుత్వం వెంటనే సవరించి ప్రజల భయాందోళనలను నివారించాలి.

పత్రికలకు మనవి

ప్రజాహిత జీవితంలో పత్రికల ప్రాముఖ్యాన్ని గుర్తించక ప్రభుత్వం క్రొత్తగా అమలు పరచిన నిబంధనల కారణంగా ముఖ్యంగా దిన పత్రికలు ఉపయోగించే (న్యూస్‌ప్రింట్) కాగితము సరఫరా విపరీతంగా తగ్గిపోయింది. ఇందువల్ల నేటి నుంచి "ఆంధ్రప్రభ" దినపత్రిక ఆరు లేక ఎనిమిది పుటలకు బదులు నాలుగు పుటలతోనే వెలువడడం అనివార్యమైంది.

ప్రజావసరాలను గమనించి ప్రభుత్వం తిరిగి ఈ లోపాన్ని సవరించే పర్యంతం పాఠక మహాశయులు తమకు కలిగే ఈ అసౌకర్యానికి మమ్ము మన్నించాలని కోరుతున్నాము.

చెన్ ఈతో వినాన్ చర్చలు

విమానాల కొనుగోలుపై స్వతంత్ర విధానం

ఢిల్లీ, ఆగస్టు 8—చైనా విదేశాంగమంత్రి మార్షల్ చెన్—ఈతో చర్చించినపుడు చైనా చర్యలన్నిటి ప్రస్తావన తీసుకువచ్చినట్లు రక్షణ మంత్రి శ్రీ వి. కె. కృష్ణమీనన్ లోక్‌సభలో వెల్లడిచేశారు.

చైనా మంత్రితో 'తేనీటివిందులు భోజనాల' సమయంలో సరిహద్దును గురించి ఏమయినా మాట్లాడారా? అన్న శ్రీ హెచ్. వి. కామత్ ప్రశ్నకు జవాబిస్తూ "నేను అక్కడకు (జెనీవా) వెళ్లినది సంప్రదింపులకోసంకాదు" అని తెలిపారు.

చైనా ఆరోపణలను గురించిన ప్రశ్నలకు జవాబులిస్తూ చైనాలోకి భారతదేశం ఎప్పుడూ అతిక్రమించలేదని శ్రీ మీనన్ స్పష్టీకరించారు.

శ్రీ వాజ్‌పాయ్, మరి ఏడుగురు సభ్యులు: భారత ప్రభుత్వంపై ఆరోపణలు చేస్తూ జూన్ 28 వ చైనా సందేశం ప్రభుత్వానికి చేరినదా?

రక్షణశాఖ సహాయమంత్రి శ్రీ కొత్త రఘురామయ్య: చేరినది. సభకు శ్రీ నెహ్రూ సమర్పించిన ఆరవ 'ప్రభుత్వ ప్రకటన' (శ్వేతపత్రం) లో వివరాలు ఉన్నాయి.

శ్రీ ఎం. ఎల్. ద్వివేది: ఆరోపణలను భారతదేశం తిరస్కరించినపుడు చైనా ఏమిచేసినది.

శ్రీ మీనన్: నిరసన తెలుపుతూ భారతదేశం చైనాలోకి అతిక్రమించినదని తిరిగి ఆరోపించినది.

లోక్‌సభలో కాంగ్రెసు సభ్యులు ప్రతిపక్షాల సభ్యులు ఎంతగా ప్రశ్నలవర్షం కురిపించినప్పటికీ భారతదేశం రష్యానుంచి మిగ్‌విమానాలను కొనడానికీ, భారతదేశంలో వాటి తయారీకి నిర్ణయం జరిగినదీ లేనిదీ స్పష్టంకాలేదు.

ప్రశ్న: రష్యానుంచి మిగ్ విమానాలు కొనడానికి ఏర్పాట్లు తుది నిర్ణయాలు జరిగాయా?

శ్రీ మీనన్: లేదు. ఈ విమానాలు ఇతర మార్గాలలో కూడా లభించే అవకాశాలు ఉన్నాయి. ప్రభుత్వం పరిశీలిస్తున్నది. ప్రజల శ్రేయస్సు దృష్ట్యా వివరాలను వెల్లడి చేయడానికి వీలులేదు.

సభ్యులు ఎన్ని ప్రశ్నలు వేసినప్పటికీ మంత్రి ఏమీ బయటపెట్టలేదు. ప్రజల శ్రేయస్సు దృష్ట్యా నిర్ణయం... వివరాలు కొందరు మంత్రులు ఏ విషయాన్నీ చెప్పడంలేదని ప్రతిపక్షాల సభ్యులు ఆరోపించారు.

ప్రశ్న: ఒక ప్రత్యేక సమాచారాన్ని వెల్లడి చేసేదీ లేనిదీ నిర్ణయించేది మంత్రిగారా సభాపతా?

సభాపతి: మంత్రులకు ఈ హక్కు ఉన్నదో లేదో సభలో ఇంతకుపూర్వం ఎప్పుడూ నిర్ణయం కాలేదు.

శ్రీ హెచ్. సి. మథుర్: ఈ బేరంలో పాశ్చాత్యదేశాలు పత్తిడి ఎంతవరకు?

శ్రీ మీనన్: ఆ రెండు ప్రశ్నకూ ఈ ప్రశ్నకూ సంబంధంలేదు.

ప్రశ్నలు వేయడానికి చాలవుంది. లేవి మంచోనా—

సభాపతి: మిగ్ విమానాల బేరంలో ప్రభుత్వం ఏ పక్షానికి అనుకూలంగా (రష్యా—పాశ్చాత్య దేశాలు) నిర్ణయం చేస్తుందా అని తెలుసుకొనడానికి సభ్యులు ఆత్రుతగా ఉన్నట్లున్నారు.

శ్రీ మీనన్: మనది స్వతంత్రదేశం. ఆత్మగౌరవంగల ప్రజలం. మన ఇష్టం వచ్చిన నిర్ణయానికి వస్తాం.

విజయవాడ పౌర ఎన్నికలపై రిట్ దావా

ఆగస్టు 13 న హైకోర్టులో విచారణ

హైదరాబాదు, ఆగస్టు 8—విజయవాడ పురపాలక సంఘాన్ని తాత్కాలికంగా రద్దుచేస్తూ, తిరిగి నూతన ఎన్నికలు జరిపించటానికి ప్రభుత్వానికి ఏలాటి హక్కు లేదని రద్దయిన పురపాలక సంఘ సభ్య డాక్టరు హైకోర్టులో రిట్ దరఖాస్తు దాఖలు చేశారు. ఈ రిట్ దరఖాస్తును డివిజన్ బెంచి న్యాయమూర్తులు శ్రీ యం. శేషాచలపతి, శ్రీ ఇ. వెంకటేశం దాఖలు చేసుకున్నారు.

1959 సెప్టెంబరు 9 న విజయవాడ పురపాలక సంఘాన్ని 2 ఏండ్లు రద్దుచేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఒక ఉత్తర్వు చేసింది. ఈ కాల పరిమితిని 1962 మార్చివరకూ పొడిగించటం జరిగింది. ఈ మధ్యకాలంలో విజయవాడ పురపాలక సంఘాన్నిపునర్వ్యవస్థీకరించటానికి 1962 సెప్టెంబరు 9 వరకూ కాలాన్ని పొడిగిస్తూ రాష్ట్ర శాసనసభ జిల్లా పురపాలక సంఘాల చట్టాన్ని సవరించింది. ఈ వ్యాజ్యంపై ఆగస్టు 13 న విచారణ జరుగనున్నది.

మున్నేత్ర కళగం నాయకుల విడుదల

మద్రాసు, ఆగస్టు 8— పికెటింగులలోగాని, మరే ఇతర ప్రదర్శనలలో గాని పాల్గొనబోము అని హామీకత్తు వ్రాసిఇచ్చినమీదట, ద్రవిడ మున్నేట్రకళగం నాయకులైన మేయర్ కుప్పేలర్, ప్రతిపక్ష నాయకుడు నెడుంజెళియన్, ఎం. వేదాచలం, వి. మునుస్వామి, సి. పి. సిట్టరసు, ఎస్. ఎం. దొరైరాజ్, శ్రీమతి సత్యవాణి ముత్తులను నిర్బంధంనుంచి విడుదల చేయవలసినదిగా హైకోర్టు ఆదేశించింది. వీరందరూ రూ. 1000 పూచీ ఇచ్చారు. ఒక్కొక్కరికీ ఇద్దరిద్దరు చొప్పున వీరికి హామీ సలవారు కూడాను.

పాకిస్తాన్ సరిహద్దుల్లో గోవుల అపహరణ

తూ. పాకిస్తాన్ శాసనసభలో రభస

ఢక్కా, ఆగస్టు 8—గత జూలై 13 న పాకిస్తాన్ భూభాగంనుండి కొందరు గోవులను భారత భూభాగంలోనికి తోలుకొనిపోయిన సంఘటనలు తూర్పు పాకిస్తాన్ శాసనసభలో చర్చకు వచ్చినప్పుడు పెద్ద రభస బయలుదేరింది. ఈ విషయాలు పార్లమెంటరీ వ్యవహారాల కార్యదర్శిచేసిన ప్రకటన వాల అనుచితంగా వున్నందున ప్రతిపక్ష సభ్యుల సభామర్యాదలకు విరుద్ధమైన తీవ్ర విమర్శలకు పూనుకున్నారు. ఈ చర్య ఫలితంగా అధికార పక్షం, ప్రతిపక్షాలమధ్య పెద్దగా అరుపులు, పరస్పర దూషణలు జరిగినవి.

భారత పాకిస్తాన్ సరిహద్దులో గోవులను దోచుకపోవటం ఏమంత కొత్తది గాదనీ, సరిహద్దులో యుద్ధంతప్ప వేరే లేదనీ, ఇట్టి డెటువంటి యుద్ధంతప్ప వేరే లేదనీ, ఇట్టి డెటువంటి చర్యలు అప్రస్తుతమనీ పార్లమెంటరీ వ్యవహారాల కార్యదర్శి శ్రీ అబ్దుల్ ఆలం అన్నారు. "కాదు—కాదు" అని సభలోని సభ్యులందరూ పెద్ద పెట్టున కేకలు వేశారు.

పాకిస్తాన్ సరిహద్దులో కొందరు భారతీయ గూఢచారులు వున్నారని అనుమానాలను రెచ్చగొట్టి, వారు ప్రతిపక్ష పార్టీలతోకూడి ఇటువంటి జాతీయ విరుద్ధ చర్యలకు పూనుకుంటూ రని చెబుతూ, ప్రభుత్వ గౌరవాన్ని మంటగలపటానికి ప్రతిపక్షాలు యత్నిస్తున్నట్లుగా శ్రీ అబ్దుల్ ఆలం ఒక ఆరోపణ చేశారు.

శ్రీ ఆలం చేసిన ఆరోపణలను ఉపసంహరించుకోవలసిందిగా చాలమంది సభ్యులు నిలబడి పెద్దగా గోల చేశారు. సభలో గలాటా లేకుండా శాంతియుతంగా చర్చలు జరగాలని సభాపతి శ్రీ అబ్దుల్ హమీద్ చౌదరి ఒక విజ్ఞప్తి చేశారు. ఈ విషయంపై ఉద్రేకాలు పెంచుకో రాదని కూడా సభాపతి అన్నారు.

రష్యాలో స్వంతయిళ్ళ నిర్మాణం తగ్గింపు

రాజధానులలో వ్యక్తులకు గృహస్థలాలు, ఋణాలపై ఆంక్ష

మాస్కో, ఆగస్టు 8—సంఘంలో వ్యక్తులకు ఇళ్ళు పొలాలు అన్న వ్యక్తిగత ఆస్తులు లేకుండా చేసే ప్రయత్నంలో సోవియట్ ప్రభుత్వం నిన్న మరొక్క అడుగు ముందుకువేస్తూ ఒక చర్య తీసుకొంది.

సోవియట్ యూనియన్‌లోని పదిహేను రిపబ్లిక్ రాష్ట్ర రాజధానులలో, ప్రైవేటు వ్యక్తులకు నివేశన స్థలాలు గాని, ఇళ్ళు కట్టుకొనేందుకు ఋణాలుగాని ఇవ్వటం ఆపివేయవలసిందిగా ఉత్తరువు చేసినట్లు కమ్యూనిస్టుపార్టీ ప్రభుత్వ ఆజ్ఞలను నిన్న సోవియట్ పత్రికలన్నీ ప్రకటించాయి.

ఒక్క కుటుంబానికి మాత్రమే చాలే గృహ నిర్మాణాలనుండి ఆధునిక సహకార సాముదాయక గృహావాసాల నిర్మాణానికి తరలవలసిందిగా ప్రభుత్వం హెచ్చరించింది. సాముదాయక గృహ సహకార సంస్థలకు నిర్మాణ ఖర్చులలో నూటికి 60 పాళ్ళు ఋణంగా (పది పదిహేను సంవత్సరాలలో తీర్చే వ్యవధితో) ప్రభుత్వం ఇస్తుంది.

ఇంతవరకూ స్వంత యిళ్ళని ఎవరికి వారు తాము కూడబెట్టిన డబ్బుతోనూ, నగరసంఘాలు ఇచ్చే అప్పులతోనూ కట్టుకొంటున్నారు. నగరాలలో నివసించేవారు చాలమటుకు, స్థానిక సంస్థలకు చెందిన భవనాలలో భాగాలలో నివసిస్తున్నారు. కొన్నిచోట్ల ఈ భవనాలు సహకార సంస్థల అధికారంలో ఉన్నవి.

విపణితో బ్రిటన్ సంప్రదింపులు

భారత వాణిజ్య సమస్యల విషయమై హీత్ నివేదిక

లండన్, ఆగస్టు 8—బ్రిటన్ యూరప్ సమష్టి విపణిలో చేరేపక్షంలో భారత పాకిస్తాన్ సింహళ వ్యాపార సమస్యలపై సమష్టి విపణి సంఘంతో బ్రిటన్ చేసికొన్న ప్రత్యేక ఒప్పందాలను వివరిస్తూ, బ్రిటన్ తరఫున సమష్టి విపణితో సంప్రదింపులు జరుపుతున్న శ్రీ ఎడ్వర్డ్ హీత్ నేడొక నివేదికలో వెల్లడించారు. ముఖ్య సమస్యఅయిన కామన్వెల్తు వ్యవసాయపు ఎగుమతుల విషయంలో ఇంకా చాలా పని మిగిలే ఉన్నదనీ, ఇంకా చాల సంప్రదింపులు జరుగవలసి ఉన్నవనీ శ్రీ హీత్ తెలిపారు.

కెనడా ఆస్ట్రేలియా న్యూజీలాండ్ వ్యవసాయోత్పత్తుల ఎగుమతుల విషయంలో బహుదీర్ఘ చర్చలు జరిగినవనీ, ఉభయులూ (విపణి—బ్రిటన్లు) చాలవరకు అంగీకారంలోకి రాగలిగారని హీత్ తెలిపారు.

ఇంకా పరిష్కారం కావలసిన సమస్యలతోపాటు, పారిశ్రామిక ముడి పదార్థాల కొన్నిటి ఎగుమతులపై సుంకా లేవీ ఉండరాదన్న బ్రిటన్ సూచనలూ, తయారీ ఆహార పదార్థాలపై సుంక విధానాల విషయం కూడా చర్చించుకోవలసి ఉన్నదట. ఇవిగాక బ్రిటన్ వ్యవసాయోత్పత్తుల విషయం అసలు తేలనే లేదట.

శ్రీ హీత్ తన నివేదికను బ్రిటిష్ పార్లమెంటుకు చేయగల 'శ్వేతపత్రం' రూపంలో తయారుచేశారు.

సాంఘిక సంక్షేమ మండలి అధ్యక్షురాలుగా శ్రీ మతిమత్తాయ్

ఢిల్లీ, ఆగస్టు 8— కేంద్ర సాంఘిక సంక్షేమ మండలి అధ్యక్షురాలుగా శ్రీమతి జాన్ మత్తాయ్‌ను ఆగస్టు 12 నుంచీ, శ్రీమతి దుర్గాభాయ్ దేశ్‌ముఖ్ స్థానే నియమించటం జరిగింది. శ్రీమతి దుర్గాభాయ్ పదవీ కాలపరిమితి ఆగస్టు 12న ముగియనున్నది. ఆగస్టు 9, 10న కేంద్ర సాంఘిక సంక్షేమ మండలి సమావేశాలు ఢిల్లీలో జరుగుతాయి.

ఆదోని కళాశాల శంకు స్థాపన

ప్రజల కృషికి సంజీవరెడ్డి హర్షం

ఆదోని, ఆగస్టు 8—ఆదోని కళాశాల భవనానికి ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి మొన్న శంకుస్థాపన చేశారు. ఆదోని—ఎమ్మిగనూరు మార్గంలో 39 ఎకరాల స్థలంలో ఈ కొత్త కళాశాల ఏర్పడుతున్నది.

పురపాలక సంఘాధ్యక్షుడు శ్రీ ఆర్. సుబ్బయ్య, శాసన సభ్యుడు శ్రీ పి. ఒ. సత్యనారాయణరాజు, కళాశాల సంఘ అధ్యక్ష కార్యదర్శులు శ్రీ టి. జి. కృష్ణమూర్తి, శ్రీ హెచ్. సీతారామరెడ్డి స్వాగతమిచ్చారు. సభకు మంత్రి డాక్టర్ మర్రి చెన్నారెడ్డి అధ్యక్షత వహించారు. శుభసందేశాలను శ్రీ ఎస్. రామారావు చదివారు. ఆదోని, ఆలూరు సమితుల తరఫున వాటి అధ్యక్షులు శ్రీ టి. జి. పంతులప్ప, శ్రీ లింగారెడ్డి స్వాగత పత్రాలు సమర్పించారు. ఆదోని, ఆలూరు, మడకశిర తాలూకాలలోని కన్నడిగులకు సౌకర్యంగా ఉండే నిమిత్తం ఉపాధ్యాయ శిక్షణాలయాన్ని ఏర్పాటు చేయాలని వై. ఎం. కే. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీ సిద్ధలింగశర్మ కోరారు. సబ్ కోర్టును ఆదోనిలో ఖాయంచేయాలనీ, కర్నూలు జిల్లాను రెండు జిల్లాలుగా విభజించి, ఆదోనిని ఒక జిల్లా కేంద్రం చేయాలనీ న్యాయవాద సంఘాధ్యక్షుడు శ్రీ కె. రామచంద్రరావు కోరారు.

పాలిటెక్నిక్ కోసం 2 లక్షలు సేకరించండి

ఆర్ట్సు కళాశాలలు స్థాపించటంకంటే, వృత్తి విద్యాలయాలను నెలకొల్పటం అవసరమనీ, ఆదోనిలో పాలిటెక్నిక్ స్థాపనకై పురప్రముఖులు రూ. 2 లక్షలు సేకరిస్తే మేలు అనీ, విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకోవాలని శ్రీ సంజీవరెడ్డి కోరారు. కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ నారాయణరావు వందనలు చెప్పారు.

తర్వాత పురపాలక సంఘంవారు, మంత్రులకు సన్మానం చేసి, బళ్లారి ఆదోని రోడ్డు రైలుగేటువద్ద వంతెన కట్టాలని కోరారు. మంత్రులు కాంగ్రెసు కార్యకర్తల సమావేశంలో ప్రసంగించారు. అంతకుముందు సహకారకుటీర పరిశ్రమలవాడను డా. చెన్నారెడ్డి చూశారు. పరిశ్రమల సంఘ అధ్యక్షుడు శ్రీ రజాబ్ ఆలీ సయీద్, అక్కడ జరుగుతున్న కమ్మరం, వడ్రంగం పనులను గురించి వివరించి చెప్పారు.

ఆ తర్వాత మంత్రులు, డిప్యూటీ కలెక్టర్ శ్రీ వెంకటరెడ్డి కలసి ఆస్పత్రికి వెళ్లారు. (మ.వి.)

ధాన్యాల ధరలు సరిగానే ఉన్నవి

టోకు చిల్లరధరలలో పెద్ద తేడాలేదని మంత్రి సమర్థన

ఢిల్లీ, ఆగస్టు 8— ఆహార ధాన్యాల టోకు ధరలకూ చిల్లర ధరలకూ మధ్య చాలా తేడా ఉన్నదన్న విమర్శలను ఉపమంత్రి శ్రీ ఎ. ఎం. థామస్ ఖండించారు. టోకు ఎర్పక కేంద్రాల నుంచి చిల్లర దుకాణాలకు రవాణా, కనీస లాభం లెక్కలోకి తీసుకొంటే టోకు ధరకూ చిల్లర ధరకూ తేడా ఉచితంగానే కనిపిస్తుందని శ్రీ థామస్ అన్నారు.

ఆహారంలో కల్తీ నివారణ చట్టాన్ని తీవ్రంగా అమలు జరుపుతున్నట్లు, కల్తీ నేరానికి కనీసం రు. 500 తక్కువ కాకుండా శిక్ష విధించనున్నట్లు, ఆరోగ్య మంత్రి డా. సుశీలా నయ్యర్ లోక్‌సభలో తెలిపారు.

మిడుతలదండు పంజాబ్‌లోని 1000 గ్రామాలలో స్థిర్దు పెట్టినట్లు పంజాబ్ ప్రభుత్వం సుంచి వచ్చిన వార్త వల్ల తెలుస్తున్నది.

నేరస్థుల బహిష్కరణ శాసనాన్ని క్రోడీకరించి సవరించే బిల్లుపై లోక్‌సభ నిన్న అనంపూర్తి చర్చ జరిపినది.

పారిశ్రామిక క్రమశిక్షణ

యజమానులు కార్మికుల హామీ

ఢిల్లీ, ఆగస్టు 8—క్రమశిక్షణ నిబంధనల అమలుకు సహకరిస్తామని యజమానులు కార్మికుల ప్రతినిధులు ఇక్కడి ప్రారంభమైన భారత కార్మిక సమ్మేళనంలో హామీ ఇచ్చారు.

కార్మిక సంఘాల గుర్తింపు, మధ్యవర్తిత్వం విషయాలలో యజమానులు ఈ నిబంధనలను పూర్తిగా పాటించడంలేదని కార్మిక ప్రతినిధులు ఫిర్యాదుచేయగా మధ్యవర్తిత్వం ఐచ్ఛికంగా జరిగిడానికి ఈ పద్ధతి అవసరమని యజమానులు పేర్కొన్నారు.

పారిశ్రామిక శాంతిభద్రతల రక్షణ లక్ష్యంతో క్రమశిక్షణ నిబంధనలను 1958 జూన్‌నుంచీ అమలు జరిపారు.

ఉజ్జయినిలో కళాశాలల స్థాపన

రాష్ట్ర ప్రభుత్వానికి జిల్లాకాంగ్రెస్ హెచ్చరిక

భోపాల్, ఆగస్టు 7—ఉజ్జయినిలో వైద్య కళాశాల ఇంజనీరింగ్ కళాశాల వ్యవసాయ కళాశాల స్థాపనకు మధ్యప్రదేశ్ ప్రభుత్వం అవసరమైన చర్యలు తీసుకోని ఎడల శాంతియుత ఆందోళన ప్రారంభిస్తామని ఉజ్జయిని జిల్లాకాంగ్రెసు సంఘం హెచ్చరించింది.

నిన్న యీ విధంగా ఒక తీర్మానంచేస్తూ విక్రమ విశ్వవిద్యాలయ కేంద్రమైన ఉజ్జయిని పట్ల రాష్ట్రప్రభుత్వం సవతి తల్లిప్రేమ చూపుతున్నట్లు ఆరోపించారు.

గత 6 ఏండ్లుగా విశ్వవిద్యాలయ అధికారం క్రింది ప్రాంతంలో 30 కళాశాలలు ప్రారంభించినప్పటికీ వాటిలో ఒక్కటి కూడా ఉజ్జయినిలో నెలకొల్పలేదని పేర్కొన్నారు. విశ్వవిద్యాలయానికి రావలసిన రూ. 2 కోట్ల డబ్బును రాష్ట్రప్రభుత్వం యివ్వక పోవడంవల్ల అభివృద్ధి సంతృప్తికరంగా జరుగలేదని కూడా వివరించారు.

కటాంగా వార్తలపై కాంగో ఆంక్షలు

(1 వ పేజీ తరువాయి)

లను ఉల్లంఘించినట్లు కాంగో కేంద్ర ప్రభుత్వం ప్రకటించి ఉన్నందున, ఒకవేళ సమితి అధికారులు అనుమతించినా ఆ విమాన ప్రయాణాలకు భద్రత ఉంటుందనే విశ్వాసం సమితి అధికారులకు లేనందువ, సమితి అనుమతి అంటే ప్రయాణభద్రతకు హామీ ఇయ్యటంకాక, ఇట్టి హామీ ఇయ్యలేనందున, సమితి అధికారులు విమానయానాలకు అనుమతు లివ్వటం ఆపివేశామని సమితి అధికారులు తెలిపారు.

ఇకనుంచీ దక్షిణ కటాంగాకు, దక్షిణకటాంగా నుండి ప్రయాణం చేసే విమానాలన్నీ లియోపాల్డ్‌విల్లి సమీపంలోని ఎన్‌డ్జిలీ విమానాశ్రయంలో ఆగి, కాంగోకు చెందిన అనుమతులను, ప్రయాణానుమతులను పొంది మరీ ప్రయాణం చేయవలసి ఉంటుందని కాంగో కేంద్ర ప్రభుత్వ విదేశాంగ మంత్రి శ్రీ జస్టిన్ బొంబోకో నిన్న ఒక ప్రకటన చేశారు.

కాంగోకు విదేశస్థులను చేరవేయటం ద్వారా విదేశస్థులు కాంగోలో నివసించేందుకు తోడ్పడే విదేశీ విమాన సంస్థలు, అట్టి వ్యక్తులు తిరిగి వెళ్లేటప్పుడు కాంగోలో నివాసానికి అనుమతులు లేకుండా ఉండే పక్షంలో, ఆ దేశాల విమాన సంస్థలే వీరి విషయంలో కాంగో ప్రభుత్వానికి బాధ్యత వహించవలసి ఉంటుందని" ప్రకటనలో తెలిపారు.

త్షోంబే బెల్జియం రాకకు అనుమతి నిరాకరణ

బుధవారంనాడు జెనీవానుండి బెల్జియం చేరదలచుకొన్న కటాంగా అధ్యక్షుడు మొయిసీ త్షోంబేకు బెల్జియం ప్రభుత్వం వీసానే బెల్జియం రాకకు అనుమతి నిరాకరించింది.

ప్రస్తుతం బ్రస్సెల్సుకు త్షోంబే వచ్చే పక్షంలో కాంగో రాజకీయాలు అసలే మసిస్థితంగా ఉన్నవి. ఇప్పుడు మరింత క్లిష్టం కావచ్చునన్న దృష్టితో త్షోంబేకు అనుమతి నిరాకరించినట్లు బ్రస్సెల్సులో ప్రభుత్వ ఉద్యోగులొకరు తెలిపారు.

అంతేకాక ఇటీవల కటాంగా విదేశాంగ మంత్రి ఎవరిస్టే కింబా బ్రస్సెల్సుకు స్వంత పనిమీద వచ్చినపుడు అనాంఛితమైన రాజకీయ ప్రకటనలు చేశాడన్న విషయం కూడా ఈ నిరాకరణకు తోడ్పడినదట.

యూథాంట్ వ్యాఖ్య

సమితి కార్యదర్శి యూథాంట్ మంగళవారం నాడు రియోడిజనైరోలో పత్రికా విలేఖరుల గోష్ఠిలో కాంగో సమస్యను పరిష్కరించుకోవేందుకు కాంగో ప్రజలు మాత్రమే అర్హులని వ్యాఖ్యానించారు.

ఈలోగా కాంగో ఆర్థిక సాంస్కృతిక అభివృద్ధికై ఆర్థిక సాంకేతిక సహాయాలవందించే ఒక పథకాన్ని అమలు పరచేందుకు తాను ప్రయత్నించినట్లు యూథాంట్ చెప్పారు. సమితి సాంకేతిక సహాయ పథకాలకు ఇప్పుడు రష్యా అమెరికాలు రెండూ కూడా స్వచ్ఛందంగానే ఎక్కువ చందాలిమ్మన్నవని థాంట్ తెలిపారు. ఏ ప్రమాదంవల్లనో ప్రపంచ యుద్ధం సంభవించగల ఆస్కారం అది అట్టే ఉన్నా, ప్రపంచ పరిస్థితులు సద్దిభావంలోనే పరిణామముఖంగా నడువగలవన్న ఆశను యూథాంట్ వెలిబుచ్చారు.

శ్రీ డి. వి. సుబ్బారావు మృతికి శాసనసభ సంతాపం

హైదరాబాదు, ఆగస్టు 8—ఇటీవల మరణించిన శాసన సభా సభ్యుడు శ్రీ డి. వి. సుబ్బారావు మృతికి శాసనసభ సంతాపాన్ని తెలియజేస్తూ, 2 నిమిషాలపాటు నిశ్శబ్దంగా ప్రార్థనలు చేశారు. ఈ సంతాప తీర్మానాన్ని ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి ప్రతిపాదించారు. శాసనసభలో చర్చకు వచ్చిన అన్ని రకాల సమస్యలపైన అనర్గళంగా ఉపన్యసించే వారిని శ్రీ సంజీవరెడ్డి అన్నారు. ఈ అభిప్రాయంతో ప్రతిపక్ష నాయకుడు ఏకీభవిస్తూ, ప్రతిపక్ష నాయకుడు శ్రీ టి. నాగిరెడ్డి సుబ్బారెడ్డి సేవను ప్రస్తుతించారు.

రాష్ట్రపతి అభిప్రాయం

(1 వ పేజీ తరువాయి)

త్సాహపడవసరంలేదు. మనముందు పున్న అవరోధాలు ఎదుర్కొనగలము. మరింత నిర్మాణాత్మకంగా, పురోగామిగా ప్రపంచాన్ని రూపొందించగలం. దేశంలోని యువతీ యువకులందరూ మానవజాతి పురోగమించడానికి గల మహత్తర అవకాశాలను గుర్తించగలరనడంలో నాకుసందేహం లేదు. ప్రతిఒక్కరి జీవితానికి ప్రయోజనం వుండాలి.

అవకాశాల పరంపర జీవితం

"అవకాశాల పరంపరయే జీవితం. మనకు ఏ కొద్ది అవకాశం దొరికినా, అంత అవధిలోనే కొయికున్నలా ప్రయత్నం చేస్తే మనకు ధన్యతను ఆశీర్వాదం వుంటుంది. చిన్నదైనా పెద్దదైనా ఏ పని చేపట్టినరే, నిన్ను నీవు ఆ కార్యానికి అంకితం చేసుకున్నావంటే, భక్తి శ్రద్ధలతో పనిచేశావంటే—పాండిత్య ప్రమాణాలన్నిటిని జయించి సాధించినా, అపజయమే వచ్చినా—కనీసం నీ ధర్మాన్ని నీవు నిర్వర్తించినవాడివి అవుతావు.

"మీలో ప్రతి ఒక్కరికి పౌరుషం, బుద్ధికుశలత వుండాలి. ఏ పని లభించినా ఉత్సాహంతో, పూర్తిశక్తిని వినియోగించి చేయాలి. నన్ను గురించి నేను చెప్పాలంటే ఒకటి— నేను విద్యార్థిగా వున్నప్పుడు నా శక్తినంతా విద్యాభ్యాసానికి వినియోగించవలెనని ప్రయత్నించాను. అవకాశం, దానికి తగిన కృషి కూడివచ్చినప్పుడే గొప్పతనం సిద్ధిస్తుంది. ఈ రెండింటి మేళవింపువల్ల జీవితంలో విజయం చేకూరుతుంది.

"నా జీవితంలో నాకు ముఖ్యమైనది ఏంతో విశ్వాసంవుంది. నన్ను నేను తెలుసుకొగలిగినప్పటినుంచి సృష్టికర్తపై, ఏకాంతవ్యాప్తిపై నాకు అచంచలమైన విశ్వాసం ఏర్పడింది. ఈ విశ్వాసం ఎప్పుడూ సడలలేదు. వివిధ కార్యకలాపాలలో నిరంతరం నాకు శక్తినిస్తున్నది ఆ విశ్వాసమే."

కళాక్షేత్రం నాటక సందర్శన

డాక్టర్ రాధాకృష్ణన్ నిన్న సాయంత్రం కళాక్షేత్రం విద్యార్థులు ప్రదర్శించిన "శ్రీరామ వనగమనం" నాటకాన్ని తిలకించారు.

బీహారులో భూమిశిస్తు 25 శాతం పెంపు

పాట్నా, ఆగస్టు 8—బీహారు రాష్ట్రంలో భూమి శిస్తును 25 శాతం పెంచాలని నిన్న రాష్ట్ర మంత్రిమండలి తీర్మానించుకొన్నట్లు తెలుస్తున్నది. ఈ శిస్తు పెంపువల్ల రాష్ట్ర ప్రభుత్వ భూమిశిస్తు రాబడి రూ. 7 కోట్ల నుంచి రూ. 9 కోట్లవరకూ పెరుగగలదని అంచనా. ప్రజా సంక్షేమ కార్యాలకు బీదుగా వుంచిన భూములపై కూడా ఈ అదనపు శిస్తును విధించనున్నందున అదనంగా రూ. 1 కోటి రాబడి వస్తుందని తెలుస్తున్నది.

ఈ నూతన పన్ను ప్రతిపాదనలను గురించి సెప్టెంబరు మొదటివారంలో శాసనసభ కాంగ్రెసు పక్షం సమావేశమై చర్చించి చిత్తు శాసనాన్ని రూపొందించటం జరుగుతుంది. ఈ శాసనం సెప్టెంబరులో జరుగనున్న శాసన సభలో చర్చకు రావచ్చు.

గోవా డెమొక్రాటిక్ పార్టీ కాంగ్రెసులో విలీనం

పాంజిం, ఆగస్టు 8—గోవా డెమొక్రాటిక్ పార్టీ పూర్తిగా రద్దుచేసి, కాంగ్రెసు సంస్థలో కలసి పోవాలని తీర్మానించుకొన్నట్లు డెమొక్రాటిక్ పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ పి. జోతి కోడనాక్ ఒక పత్రికా ప్రకటన చేశారు. ఈ విషయమై కాంగ్రెసు పార్టీ కార్యదర్శి శ్రీ కె. కె. షా లో డెమొక్రాటిక్ పార్టీ కార్యవర్గం చర్చలు జరిపిందనీ, ఇప్పటికి డెమొక్రాటిక్ పార్టీ సభ్యత్వం 2 వేలకు పైగా వుంది అని వీరన్నారు.

మార్కెట్ ధరలు

వెండి బంగారు

మద్రాసు

మద్రాసు, ఆగస్టు 8—

సవరన్ 8 గ్రాములు	99—00
పాటా బంగారు 10 గ్రాములు	127—75
మూసా బంగారు 10 గ్రాములు	125—75
వెండి కడ్డీ రెడీ 1 కిలోగ్రాము	217—50
విల్లర ధర 10 గ్రాములు	2—25

నూనె ధరలు

వేరుసెనగ (80 కిలో గ్రాముల బస్తా) కోరమాండల్ వేలురకం కొత్తసంట. రు. 74—00, 75—00

వేరుసెనగ నూనె, 100 కిలో గ్రాములు మద్రాసువద్ద (సుంకంతో సహా) రెడీ రు. 186—00

ఆముదం (100 కిలో గ్రాములు రాండ్ తిరువత్తూరు నరకు, మద్రాసువద్ద) రు 148—00

కొబ్బరినూనె (16—6 కిలోగ్రాముల డబ్బా సుంకంతో సహా) యు.పి.ఎస్. క్రిమ రు. 49—00

రాజా అంబు రు. 48—00

గోగు పట్టు (72—06 కిలో గ్రాముల బస్తా) ఎక్సెల్లెర్ రకం రు. 30—00

పక్కార 100 కిలోగ్రాములు టోకు ధర రు. 113—31 నుండి రు. 113—56

బొంబాయి

బొంబాయి, ఆగస్టు 8—

వెండి రెడీ	213—15
వాయిదా	213—00
బంగారం రెడీ	125—10
వాయిదా	124—90
సవరను	98—00
ఐ. సి. సి జరిలా (పత్తి) మార్చి	744—25
ఆముదాలు సెప్టెంబరు	172—00
వేరుసెనగ రెడీ	49—00
ప్రత్తిగింజలు సెప్టెంబరు	108—00
అవిశనూనె రెడీ	18—35
ఆముదాలు రెడీ	34—37
అవిశగింజలు రెడీ	41—50
అవిశగింజలు	42—60
	41—25
వేరుసెనగనూనె	19—90
సెప్టెంబరు	—

న్యూయార్కు ప్రత్తిధర

న్యూయార్కు, ఆగస్టు 7—

టి ప్రారంభ ధర	33—87
నేటి ముగింపు ధర	33—80

రాష్ట్రంలో ఖనిజ పరిశీలనకు యత్నం

హైదరాబాదు, ఆగస్టు 8—రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి అవసరమైన ఖనిజాలను హెచ్చుగా ఉత్పత్తిచేసి, సద్వినియోగం చేసుకోవటానికి వీలుగా రాష్ట్రంమొత్తంపైన భూగర్భం ఖనిజ పరిశీలన చాల చురుకుగా సాగించనున్నామని ఆర్థిక మంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి పత్రికా విలేఖరులకు తెలియజేశారు. ఈ కార్యక్రమాల క్రింద బడ్జెట్టులో మరికొన్ని లక్షల రూపాయలు కేటాయించవలసి వుండేదనీ, అవసరమైన సాంకేతిక నిపుణులు లేనందున ధన మంజూర్లు జరుగలేదని మంత్రి అన్నారు. రాష్ట్రంలో హెచ్చుమంది సాంకేతిక నిపుణులు, సాంకేతిక యంత్రసామగ్రి లభించే ఈ కార్యక్రమం చురుకుగా సాగదనీ, రాష్ట్ర ... అభివృద్ధిమండలి ఈ కార్యక్రమానికి సాగించటానికి ప్రభుత్వం హెచ్చుగా సహాయం చేస్తుందని వీరన్నారు.

మహారాజ్య సభ్యులు

శ్రీ వందేమాతరం రామచంద్రరావు

గద్వాలలో శిష్ట కుటుంబంలో పుట్టి, శరవేండకే అన్ని విద్యాలలో గడిదేరి కఠిన జైలుశిక్ష, దేహశుద్ధి, ఏకరిత న్యాయవిచారణలు, ద్వీపాంతరవాసాలు చవిచూచి దెబ్బతింటూనే పైదెబ్బతీస్తూ జబ్బపరుచుకుంటూ ఉద్యమ మల్ల యుద్ధరంగాలలో దూకిన ఒక వ్యక్తి శ్రీ వందేమాతరం రామచంద్రరావు తెలుగునాటి కెరటం.

తరువాత నిజాం వ్యతిరేక సారస్వత ప్రస్థానం, రజాకారీ వ్యతిరేక వ్యవహార్తగా 'గన్' కూడా చేతపట్టి గస్తీ తిరిగిన జబర్దస్తీకి మెచ్చి, దేశభక్తి పారవశ్యంనచ్చి ఈ తెలుగు వ్యక్తికి మహారాష్ట్రంలోని పండరీపురంలో మనస్వాగతమిచ్చి 'వందేమాతరం' ఉద్యమంలో అంకితమైన అతని అభిమన్యతకు మాన్యతకు మెచ్చి 'వందేమాతరం రామచంద్రరావు'గా పిలుచుకున్న పట్టం కూడా తెలుగువారితోపాటు మహారాష్ట్రుల కెరుక.

శ్రీ వందేమాతరం రామచంద్రరావు అనే ఉద్యమం 1918 లో గద్వాలలో పుట్టింది. ఉస్మానియాలో బి. ఏ. మొదటి సంవత్సరం చదువుతూ శ్రీ రామచంద్రరావు 1938 అక్టోబరులో వందేమాతరం ఉద్యమంలో పాల్గొని ఒక ఏడాది కఠిన జైలు శిక్షకు, విపరీతమైన పోలీస్ ప్రహారాలకు గురి అయినారు. చంచల్‌గూడా జైలులో ఆయన తిన్న దెబ్బలు వంటితో పాటు పట్టుదలను గట్టిపరచినాయి.

విద్యార్థిగా సమ్మెలు, ఉద్యమాలు నడిపి— 1935 లో సివిల్ లిబర్టీస్ యూనియన్‌లో సభ్యులయినారు. తరువాత హిందూమహాసభలో చేరారు. అఖిలభారత హిందూమహాసభ జనరల్ సెక్రటరీ అయినారు. 1940 లో హైదరాబాదులో ఒక బహిరంగసభలో చేసిన దేశభక్తి ప్రపూరిత గంభీరోపన్యాసానికి ఆరెస్టు అయి

నేరం క్రింద పంపిలేనా కారాగారం ఆవరణలో న్యాయవిచారణ నెదుర్కున్నారు. నేరం బుజువు కాకపోయినా ద్వీపాంతరవాస శిక్షకు పాత్రులయినారు. కాని తరువాత అది రెండేళ్ల కఠిన కారాగార శిక్షకు తగ్గింపబడింది.

1942 లో బాగల్పూర్ (బీహార్) లో డాక్టర్ శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీతోపాటు 'క్విట్ ఇండియా' ఉద్యమంలో పాల్గొన్నారు.

మహాత్ముని హత్య జరిగిన వెనువెంటనే హిందూమహాసభతో తమకు గల సంబంధాలు త్రెంచుకున్నారు. స్వతంత్రులుగా ఉన్నారు.

విప్లవరంగంలోనే కాక నిర్మాణ కార్యక్రమ రంగంలో కూడా శ్రీ వందేమాతరం అందెవేసిన చేయి. నల్గొండజిల్లా మల్లాపురంలో 220 కుటుంబాలతో 6,600 ఎకరాల భూమిని సహకార పద్ధతిని వ్యవసాయం చేయించి అయిదేళ్ళు విజయవంతంగా నడిపించారు.

1959లో ఆసిఫ్‌నగర్ నియోజకవర్గంనుంచి మాజీమంత్రి శ్రీ వల్లూరి బసవరాజుతో పోటీ చేసి నోడిపోయి ఆ ఎన్నిక చెల్లనేరదని ఎన్నికల ట్రిబ్యునల్‌కు పిటిషన్‌పెట్టి బై—ఎలక్షన్‌లో నెగ్గారు. 3000 మెజారిటీ సాధించారు.

1962 లో మెహబూబ్‌నగర్ నియోజకవర్గంనుంచి మాజీ ఉపముఖ్యమంత్రి శ్రీ కె. వి. రంగారెడ్డిని ఓడించి మంచి మెజారిటీతో ఎన్నికయినారు. స్వతంత్ర సభ్యులుగా ఉన్నారు.

శ్రీ వందేమాతరం ఆంధ్ర, ఆంగ్ల, హిందీ, ఉర్దూ, మరాఠీ భాషలలో పండితుడు, వక్త, రచయిత. 'పోలీస్ ఏక్షన్ ఎగైనెస్ట్ హైదరాబాద్' అనే గ్రంథం ఆంగ్లంలో రచించారు. ఆంధ్ర సారస్వత పరిషత్తు దానిని తెలుగులోనికి అనువాదం చేయించి ప్రామాణ్యగ్రంథంగా నిర్ణయించింది. 'రియల్ పేస్ ఆఫ్ హైదరాబాద్' అనే గ్రంథాన్ని నిజాం ప్రభుత్వం నిషేధించి ప్రతులు స్వాధీనం చేసుకున్నది.

నిజాం వ్యతిరేకోద్యమాలు ఇంతగా నిర్వహించి ప్రాణాలతో ఉండడం ఆశ్చర్యమేనని శ్రీ కె. ఎం. మున్షీ శ్రీ 'వందేమాతరం' పాత్రను, దేశభక్తిని వివాహానంతరం ప్రశంసించారు. బహిరంగ సభలలో కీర్తించారు.

వేదాంతశాస్త్ర పఠనం, యోగాసనాలు ఆయన హాబీలు. శ్రీ ఆనందస్వామి రచన 'స్టోరీ ఆఫ్ మాన్' తెలుగులోనికి అనువదించారు. 1939 లో 'హిందూ సంఘటనము' అనే గ్రంథం రచించినారు. కొన్నాళ్లు స్టైన్, గ్రెసిన్ షూటింగులు నేర్పుతూ పాఠశాలలు నిర్వహించారు.

విశాలవక్షంతో—భుజంపై తుండుభరించి, జబర్దస్తీగా నడుస్తూ మితభాషిగా దారిపస్తూ ఉంటారు శ్రీ 'వందేమాతరం'.



పామోలివ్‌తో
నున్నగా ఉండేలా
ఎంతో సౌఖ్యముగా
గడ్డము
చేసుకోవచ్చును

మీరు సబ్బు నురుగు లేక బ్రష్‌లెస్ షేవింగ్ క్రీమ్ సీటిలో ఏది కావాలన్నా పామోలివ్ తయారులతో నున్నగా ఉండేలా, ఎంతో సౌఖ్యముగా గడ్డము చేసుకోవచ్చును.

పామోలివ్ – సర్వత్ర విజయము



గడ్డము మృదువుగా ఉండి, ముఖముపై తక్కువగా ఎక్కువ...

బ్రష్ అక్కరలేదు వేగముగా, మృదువుగా గడ్డము చేసుకోవచ్చును!

PLBS.G.4.TEL.

లాభదాయకమైన లఘు పరిశ్రమ ప్రారంభించండి

"అధునాతన కుటీర పరిశ్రమలు" (తెలుగు) పుస్తకంలో లాభదాయకమైన వివిధ పరిశ్రమలు వున్నాయి. ఈ పరిశ్రమలలో వున్నవారు చక్కటి లాభాలు ఆర్జిస్తున్నారు. ప్రతి పరిశ్రమను గూర్చి సంక్షిప్తమైన వివరాలు, ముడి పదార్థాలు లభించే చోట్లు, ముడిపదార్థం కొనుగోలుకు, వాయిదాల పద్ధతిన యంత్రాల కొనుగోలుకు ప్రభుత్వం యిచ్చే సహాయం యిందులో వున్నాయి. లఘు పరిశ్రమలు ప్రారంభించ దలచుకున్న వ్యక్తుల సమస్యలకు తగిన పరిష్కార మార్గాలు యిందులో వున్నాయి. పుటలు 878, సుమారు 800 బొమ్మలు, ధర రూ. 13. తపాలా రుసుము రూ. 1—61. ఫోన్: 229835

COTTAGE INDUSTRIES (NA-70) P.B. 1262, Jamuna Road, Delhi-6.

చర్మ వ్యాధులను పోగొట్టి చర్మమును ఆరోగ్యంగాను, పరిశుద్ధంగాను ఉంచడానికి ఎల్లప్పుడు

చంద్రికా ఆయుర్వేదిక్ టాయిలెట్ సబ్బు

వాడండి. ఇది అసలైన ఆయుర్వేద మూలికలతోను, ఉత్తమమైన శాకాహార నూనెలతోను తయారుచేయబడింది. 'చంద్రిక' శరీర సౌందర్యమును, ముఖవికాసమును పెంపొందించును.

S. V. PRODUCTS,
IRINJALAKUDA (KERALA)

సైనిక పాఠశాలలు

బస వసతి కలిగిన పబ్లిక్ పాఠశాలలు

కపుర్తల (పంజాబ్), చిత్తోడ్‌గఢ్, జామ్‌నగర్, సతారా, కోరుకొండ, (ఆంధ్రప్రదేశ్) తిరువనంతపురం, భువనేశ్వర్, పాంఫ్లెట్‌హిల్ (పశ్చిమబెంగాల్), రేవా (మధ్యప్రదేశ్), అమరావతినగర్ (మద్రాస్).

1963 జనవరి నుండి ప్రారంభమయ్యే తరగతులకు ప్రవేశ పరీక్ష

1963 జనవరి నుండి తరగతులు ప్రారంభమయ్యే వివిధ సైనిక పాఠశాలల్లో ఖాళీలను భర్తీచేయడానికి 9—14 సంవత్సరాల వయస్సుగల బాలుర నుండి దరఖాస్తులు కోరబడుచున్నవి. 1962 అక్టోబరు 21 వ తేదీన యావద్భారత దేశములోను జరిగే ప్రవేశ పరీక్షలోను, ఆ తరువాత జరిగే మౌఖిక పరీక్షలోను ఉత్తీర్ణులైన అభ్యర్థులకు ఆయా తరగతులలో ఈ క్రింద వివరించిన ప్రకారము వారివారి వయస్సుకు తగిన విధముగా ప్రవేశము లభిస్తుంది.

1963 జనవరి 2 వ తేదీ నాటికి వయస్సు:

9 సంవత్సరములు, కాని 10 సంవత్సరాలలోపు	— V క్లాసు
10 సంవత్సరాలు, కాని 11 సంవత్సరాలలోపు	— VI క్లాసు
11 సంవత్సరాలు, కాని 12 సంవత్సరాలలోపు	— VII క్లాసు
12 సంవత్సరాలు, కాని 13 సంవత్సరాలలోపు	— VIII క్లాసు
13 సంవత్సరాలు, కాని 14 సంవత్సరాలలోపు	— IX క్లాసు

పాఠ్యక్రమము: ఈ పాఠశాలలో చక్కని విద్యాబోధనతో పాటు బస వసతి, మంచి వడవడికను ఖువుడింపజేసే పాఠ్యేతర కార్యక్రమాలు, శరీర సౌష్ఠవ శిక్షణ వుంటాయి. ఈ పాఠశాలలు బాలురను ఇండియన్‌స్కూల్ సర్టిఫికేట్ పరీక్షకి, ఖడక్ వాస్లాలోని నేషనల్ డిఫెన్స్ అకాడమీ ప్రవేశ పరీక్షకి తయారు చేస్తాయి.

పాఠశాల రుసుము: బస, భోజనం, ట్యూషను, పాఠ్యపుస్తకాలు, స్కేలరు దుస్తులతో సహా ఏడాదికి రూ. 1900, లేక నెలకి రూ. 200 చొప్పున పది నెలలు. దుస్తులకు మొదటి సంవత్సరం విద్యార్థికి రూ. 300, ఆ తరువాత ప్రతియేటా రూ. 150. జాగ్రతకు డిపాజిట్ చేయవలసిన సొమ్ము రూ. 150, ఈ సొమ్ము విద్యార్థి పాఠశాలను విడిచివెళ్ళిపోయేటప్పుడు వాపసు చేస్తారు, విద్యార్థి చిల్లర ఖర్చులకు సంవత్సరానికి రూ. 100.

స్కాలర్‌షిప్పులు: సైనిక పాఠశాలలు స్థాపించబడిన రాష్ట్రాలలో ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు ఉదారముగా స్కాలర్‌షిప్ ప్రణాళికలను ప్రవేశపెట్టాయి.

ప్రవేశ పరీక్ష ఫలితాలను బట్టి ప్రస్తుతము పని చేస్తున్న ఇదివరలో పనిచేసిన జె. సి. ఓ.లు, మరియు ఇతర ర్యాంకుల, మరియు రక్షణశాఖలో దానికి సమానమైన రాంకులలో పనిచేసేవారి. కొడుకులకు కేంద్ర ప్రభుత్వ స్కాలర్‌షిప్పులు లభిస్తాయి. దరఖాస్తు ఫారములు, ప్రాస్పెక్టసులు: తమకు ప్రవేశము కావలసిన సైనిక పాఠశాల ప్రిన్సిపాల్ నుండి 1962 ఆగస్టు 15 వ తేదీ తరువాత 1 రూపాయి చెల్లించి, దరఖాస్తు ఫారములు, ప్రాస్పెక్టసులు, పొందవచ్చును.

ఆఖరు తేదీ: నిర్ణీత ఫారముల మీద 2 రూపాయల క్రాస్డ్ పోస్టలు ఆర్డరుతో సహా ప్రిన్సిపాలుకు దరఖాస్తులు చేరవలసిన ఆఖరు తేదీ 1962 సెప్టెంబరు 24

DA-62 279

రేడియో

(శుక్రవారం, ఆగస్టు 10)

తెలుగులో వార్తలు:
ఉదయం 7; మధ్యాహ్నం 1-50
సాయంత్రం 7 గం.

ఆంగ్లములో వార్తలు:
ఉదయం 8; మధ్యాహ్నం 1-30;
సాయంత్రం 9 గం.

హైదరాబాద్ (ఎ)

405.4 మీటర్లలో, ఉదయం: 6—30 సుప్రభాత్, 6—35 భక్తిరంజని: ఎం. లక్ష్మీ ప్రభాను, 6—55 కార్యక్రమ వివరణ, 7—00 తె. వా. 7—15 గాంధీమార్గము, 7—30 ఎస్. ఎస్. సుబ్రహ్మణ్యం, 8—00 ఆం. వా. 8—15 హిం. వా. 8—30 హిందూస్థానీ సంగీత కచేరీ: రాజేశ్వరైపంతి, మధ్యాహ్నం: 11—40 మాధ్యమిక పాఠశాలలకు (విజయవాడనుండి రిలే) 12—10 మాధ్యమిక పాఠశాలలకు (ఉర్దూ), 12—30 కార్మికుల కార్యక్రమం (విజయవాడనుండిరిలే) 1—00 శ్రీ రంపార్ (హిందీ), 1-30 శంకర్‌రావు: సితార్, 1—50 తె. వా. 2—10 ఉ. వా. 2—30 వాతావరణసూచన, సాయంత్రం: 6-00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—15 మరాఠీ శ్రోతలకు, 7—00 తె. వా 7—15 గాంధీపద్ (ఉర్దూ) 7—30 కరాటక సంగీత కచేరీ (మద్రాస్‌నుండి రిలే), 9—00 ఆం. వా. 9—15 ఉ. వా. 9—30 ప్రకటన ఉర్దూ నాటికకు (తెలుగు), 9—45 నాటిక (హిందీ), 10—15 అబ్దుల్ కరీంఖాన్: శాస్త్రీయ సంగీత్, 10—30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్ (బి)

60.12 మీటర్లలో, మధ్యాహ్నం:12—10 వాద్య వైవిధ్యం: నిలయవిద్వాంసులు, 1—00 నాదస్వరం, 2—00 ఎస్. ఎస్. సుబ్రహ్మణ్యం, 2—30 వాతావరణ సూచన, సాయంత్రం: 6—15 గ్రామస్థుల కార్యక్రమం, 7—00 తె. వా. 7—15 గ్రామస్థుల కార్యక్రమం, 9-00 ఆం. వా. 9—15 నీహారిక: వాద్యచిత్రం సమర్పణ: నిలయవిద్వాంసులు, 9—45 భద్రాచల రామదాసు, అల్లూరి వెంకటాద్రిస్వామి, తాళ్ళపాక అన్నమాచార్యుల కృతులు: నిలయవిద్వాంసులు, 10—30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ:

357.1 మీటర్లలో, ఉదయం: 6—30 శుభోదయం, 6—35 భక్తిరంజని (హైదరాబాద్‌నుంచి రిలే), 6—55 ప్రసార తరంగిణి, 7—00 తె. వా. 7—15 గాంధీ మార్గము గాంధీజీ జీవిత గాథలు భజన్, 7—30 హైదరాబాద్ ఏరి, 8—00 ఆం. వా. 8—15 హిం. వా. మధ్యాహ్నం: 11—30 లలిత సంగీతము, 11—40 మాధ్యమిక పాఠశాలలకు, 12—10 ఆర్. బాల సరస్వతీదేవి, 12—30 కార్మికుల కార్యక్రమం, 1—00 కె. తిరుమాలాచార్యులు, వీణ, 1—30 భక్తిగీతాలు, 1—50 తె. వా. 2—00 వాతావరణ సూచన, సాయంత్రం 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—15 గ్రామస్థుల కార్యక్రమం, 7—00 తె. వా. 7—15 గ్రామస్థుల కార్యక్రమం, 7—30 సంగీత కచేరీ (మద్రాస్‌నుండి రిలే), 9—00 ఆం. వా. 9—15 సుబద్ధ సంగీత్, 9—30 నాటిక (హైదరాబాద్‌నుండి రిలే) 9—45 కె. తిరుమాలాచార్యులు: వీణ, 10—30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మద్రాసు (ఎ)

416.7 మీటర్లల్లో, ఉదయం: 6—45 మంగళవాసం, 7—00 వాద్యగోష్ఠి, 8—00 మధురగీతం, మధ్యాహ్నం:1—00 హిందూస్థానీ సంగీతం: 1—30 గానమంజరి, 1—40 హిం. వా. 1—50 గీతమంజరి, 2—00 తమిళమున వార్తలు, 2—40 విరామ సంగీతం, 2—45 పాఠశాలలకు (తెలుగు) సాయంత్రం: 6—30 ముఖవీణ: నిలయవిద్వాంసుడు, 6—00 భజన్, 7—30 టి. బృందం, టి. ముక్త ఆర్. కె. వెంకటరామశాస్త్రి వయొలిన్ కోయంబత్తూర్, ఎస్. రామస్వామి: మృదంగం, 9—00 వాద్యగోష్ఠి, 9—15 కదంబం, 9—30 మెల్లిశై, 9—45 సంగీతామృతం, నేదునూరి కృష్ణమూర్తి, 10—30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మద్రాసు (బి)

211.3 మీటర్లల్లో, ఉదయం: 7—00 తె. వా. 7—15 సంగీత మంజరి, 7—15 సంగీతమంజరి, 7—30 దేవీస్తుతి, 8—00 ఆం. వా. మధ్యాహ్నం:1—30 ఆం. వా. 1—40 గీతమంజరి, 1—50 తె.వా. 2—00 మధురగీతం, సాయంత్రం: 5—30 పాశ్చాత్య సంగీతం, 5—50 స్థానిక ప్రకటనలు (ఆంగ్లం) 6—00 ఆం. వా. 6—20 టి. ఎస్. పట్టాభిరామ్, 7—00 తె. వా. 7—15 సంగీతమాల, 7—30 మద్రాస్ ఏ వశి, 9—00 ఆం. వా. 9—30 పాశ్చాత్య సంగీతం, 10—30 ప్రసార సమాప్తి.

మద్రాసు (సి)

193.5 మీటర్లల్లో వివిధభారతి (రిలే)

బి. సి. రాయ్‌టాండన్‌లకు రాజ్యసభ శ్రద్ధాంజలి

ఢిల్లీ, ఆగస్టు 6— రాజ్యసభ సభ్యులు ఈ ఉదయం ఒక నిమిషంసేపు మౌనాన్ని పాటించి కీ. శే. పురుషోత్తమటాండన్, బి. సి. రాయ్‌లకు శ్రద్ధాంజలి సమర్పించారు.

డా. జకీర్ హుస్సేన్ మాట్లాడుతూ రాజకీయ, సాంఘిక, సాంస్కృతిక రంగాలలో కీ. శే. టాండన్ సేవను వివరించారు. డా. రాయ్ విజ్ఞాన ప్రతిభనూ, అనుభవాన్నీ ప్రశంసించారు. పదునైదు నాలుగు దశాలు ముఖ్యమంత్రి హోదాలతో వారు చేసిన సేవను వివరించారు. వివిధ సంస్థలు డా. రాయ్, టాండన్‌ల స్మారక విగ్రహాలను నెలకొల్పుతున్నట్లు తెలిపారు.

నౌఖాలీ విద్యార్థుల ప్రదర్శనం

ప్రభుత్వ ఆరోపణపై తూర్పు పాకిస్తాన్ శాసనసభలో ఖండన

ఢక్కా, ఆగస్టు 7—కేంద్ర ఆహారశాఖ మంత్రి శ్రీ ఫజ్లూర్ కాదర్ చౌదరి జూలై నెల 1 తేది నౌఖాలీకి వచ్చిన సందర్భంలో విద్యార్థుల ప్రదర్శనం విదేశీల తరపు వ్యక్తులు రెచ్చగొట్టిందని ప్రభుత్వం చేసిన ఆరోపణను నిన్న తూర్పు పాకిస్తాన్ శాసన సభలో ప్రతిపక్షం అయిన నేషనల్ డెమొక్రాటిక్ పక్ష నాయకుడు శ్రీ అబ్రురుద్దీన్ గట్టిగా ఖండించారు.

ప్రదర్శనం సందర్భంగా పోలీసులు లాఠీలు ప్రయోగించి పలువురు విద్యార్థులను అరెస్టు చేసి నిర్బంధించడంవల్ల ఏర్పడిన పరిస్థితి గూర్చి చర్చించాలని కోరుతూ శ్రీ అబ్దుల్ మాలిక్ అనే సభ్యుడు సభలో వాయిదా తీర్మానం ప్రతిపాదించారు.

శ్రీ అబ్రురుద్దీన్ వాయిదా తీర్మానాన్ని బలపరుస్తూ ప్రదర్శనంలో పాల్గొన్న విద్యార్థులు అందరు విదేశాల తరపు పనిచేసే వ్యక్తులని ఆరోపించిన సంగతి గుర్తుకు తెచ్చి, చిక్కులతో కూడిన సందర్భాన్ని ఎదుర్కొనడానికి అది పద్ధతి కాదని చెప్పారు.

ఏ పద్ధతి పెట్టి అయినా అసమ్మతి ప్రకటించేందుకు నల్ల జెండాల ప్రదర్శనం అందరు అంగీకరించిన మార్గం అని పేర్కొన్నారు. అమాయకులైన విద్యార్థులపై పోలీసులు నిర్దాక్షిణ్యంగా లాఠీలు ప్రయోగించారని, ఒక మంత్రి అలాంటి ప్రదర్శనలను ఎదుర్కొనవలసి వచ్చినప్పుడు దేశంలో పర్యటించడం ఎందుకో అర్థంకావడంలేదని చెప్పారు.

తన ఉపన్యాసానికి అడ్డు తగులు తుండిన ప్రభుత్వ పక్ష సభ్యులను ఉద్దేశించి శ్రీ అబ్రురుద్దీన్ మాట్లాడుతూ ప్రతిపక్షంలో ఉన్నవారు బహుకొద్ది మందికావడంవల్ల ప్రభుత్వం వారిని నిర్బంధంలో పెట్టవచ్చునని, కాని దేశం అంతా వారివెంబడి ఉన్నదనే విషయం గుర్తుంచుకోమని కోరారు. ఆదేశాలవల్ల ఏదీ సాధించలేరని చెబుతూ విద్యార్థుల సమస్యలను సానుభూతితో సామరస్య వైఖరితో పరిశీలించాలని కోరారు.

శ్రీ అబ్దుల్ మాలిక్ తన వాయిదా తీర్మానం ప్రవేశ పెట్టుతూ కేంద్ర ఆహార మంత్రి సన్మాన సంఘంతో సంఘ విద్రోహ శక్తులకు ఒక మాజీ నేరస్థుడికి సంబంధం ఉండినట్లు ఆరోపించారు.

పార్లమెంటరీ కార్యదర్శి శ్రీ మౌరుద్దీన్ చర్చకు సమాధానం చెబుతూ విద్యార్థుల ప్రదర్శనం లాఠీల ప్రయోగం అరెస్టులు మొదలగు సంఘటనపై ప్రభుత్వం విచారణ ఏర్పాటు చేసిందని చెబుతుండగా ప్రతిపక్ష సభ్యులు అడ్డుతగిలారు. శాంతిభద్రతల రక్షణలో ప్రతిపక్ష సభ్యులు ప్రభుత్వానికి సహాయపడాలని విజ్ఞప్తి చేశారు. ప్రజలు విద్యార్థుల హక్కులను కాపాడేందుకు ప్రభుత్వం కూడా సమాన ఆసక్తి కలిగి ఉందని చెప్పారు.

చివరకు తీర్మానం వోడిపోయింది.

విచిత్రహంతకునికి మరణశిక్ష

నుదుటిమీద కొట్టి చంపడం ప్రత్యేకత

కాన్పూర్, ఆగస్టు 7—1959 నవంబరు నెలలో కాన్పూర్ నగరంలో సుమారు 20 మందిని హత్యచేసిన బాబాలక్ష్మణ్ దాస్‌కు నిన్న జిల్లా సెషన్స్ జడ్జి మరణ శిక్ష విధించారు. ఈ లక్ష్మణదాసు బాగా నిద్రలో వున్నవారిని చూసి సుత్తితోనో, లేక మరేదైనా పదునైన ఆయుధంతోనో నుదుటి కణతం మీద కొట్టి చంపేవాడని ఆరోపించారు. అతను 1959 నవంబరు 15 వ తేదీన రాధేశ్యామ్ అనే వ్యక్తిని ఇలాగే చంపాడు. రాధేశ్యామ్ తన ఇంటిముందు మంచం వేసుకుని నిద్రిస్తూ వుండగా ఇతను సుత్తితో అతన్ని నుదుటి కణత మీద కొట్టాడు.

1959 డిసెంబరు 24 వ తేదీన పోలీసులు లక్ష్మణదాసును అరెస్టు చేశారు. రక్తసిక్తమైన ఒక గొడ్డలి, ఒక సుత్తి, ఒక కత్తి, కొన్ని దుస్తులు అతని ఇంటిలో దొరికాయి. ఒకవేళ అతనికి మతిస్థిరం లేదేమోననే అనుమానంతో ఆగ్రాలోని పిచ్చి ఆస్పత్రిలో పరీక్ష చేయించగా అతను పిచ్చివాడు కాదని తేలింది.

ప. బెంగాలులో జపాన్ వ్యవసాయ ప్రయోగం

కలకత్తా, ఆగస్టు 6—ఇండియా—జపాన్ సాంకేతిక సహకార పథకం క్రింద రాణాఘాట్‌లో నిర్మించిన మొదటి వ్యవసాయ ప్రయోగ—శిక్షణ క్షేత్ర కేంద్రానికి నిన్న పశ్చిమ బెంగాలు ముఖ్యమంత్రి శ్రీ పి. సి. సేన్ ప్రారంభోత్సవం చేశారు. ఈ క్షేత్రం కలకత్తాకు 50 మైళ్ల దూరంలో ఉన్నది.

భారతదేశంలో జపాన్ రాయబారి డా. కేటో ఆత్మురారియాకు ముఖ్యమంత్రి ఉత్సవ లాంఛనాలతో వరి నారు కొంత అందించారు. డా. కేటో తమ జపాన్ వ్యవసాయ నిపుణులను ముఖ్యమంత్రికి అప్పగిస్తూ, వీరిచే మీరిక పని చేయించుకోండని అన్నారు.

1962 ఏప్రిల్‌లో భారతదేశం జపానుల మధ్య జరిగిన వ్యవసాయపు ఒడంబడిక కనుగుణంగా నిర్మించే నాలు భారత—జపాన్ సాంకేతిక నిపుణ సహకార ప్రయోగ శిక్షణ కేంద్రాలలో ఇది ఒకటి. మిగిలినవి ఒరిస్సా, బీహార్, గుజరాత్‌లలో ఏర్పరుస్తారు.

నేపాల్ విమానంకోసం అన్వేషణ పునఃప్రారంభం

ఢిల్లీ, ఆగస్టు 8—తప్పిపోయిన నేపాల్ విమానంకోసం అన్వేషణ నేడు తిరిగి ప్రారంభించారు. భారత నివానాదళానికి చెందిన మూడు విమానాలు, ఒక హెలికాప్టర్, ఒక నేపాల్ విమానం అన్వేషణ సాగిస్తున్నాయి.

నాగారాష్ట్రబిల్లు

అస్సాం శాసనసభలో అభిప్రాయ భేదాలు

షిల్లాంగ్, ఆగస్టు 8—నాగా రాష్ట్ర బిల్లును గురించి అస్సాం ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన తీర్మానంపై ప్రదేశ శాసనసభలో అభిప్రాయ భేదాలు వచ్చాయి. అభిప్రాయసేకరణ నిమిత్తం ఈ బిల్లును రాష్ట్రపతి అస్సాం శాసన సభకు పంపారు. ఈ బిల్లు క్రింద ప్రత్యేక నాగా రాష్ట్రం రూపొందించవలసి ఉంటుంది.

జాతీయైక్యత దృష్ట్యా నాగాం ప్రాంతాన్ని ప్రత్యేక రాష్ట్రంగా రూపొందింపడం మంచిది కాదనీ, అవసరమయితే ఆ ప్రాంతంవారికి కొన్ని ప్రత్యేక సదుపాయాలు చేయవచ్చునీ, అస్సాం ప్రభుత్వం ఆజమాయిషీ క్రిందనే ఆ ప్రాంతానికి ఒక ప్రత్యేక పాలక మండలిని ఏర్పాటు చేయవచ్చునీ ప్రతిపక్షంవారి తరఫున శ్రీ ఎల్. పి. గోస్వామి ఒక సవరణను ప్రతిపాదించారు.

కానీ నాగాలు ప్రత్యేక రాష్ట్రంకోసం దౌర్జన్యానికి పాల్పడగా తప్పనిసరి పరిస్థితులలో కేంద్ర ప్రభుత్వం, ప్రధాని శ్రీ నెహ్రూ వారితో అంగీకరించినారనీ, ఇప్పుడు కాదనడం మంచిదికాదనీ ముఖ్యమంత్రి అన్నారు. నాగాలకు ప్రత్యేక రాష్ట్రం ఇచ్చినప్పటికీ అస్సాంలో ఐక్యతకు భంగం కలగకుండా చూచుకోవచ్చని హామీ ఇచ్చారు.

శ్రీ గోస్వామి : నాగారాష్ట్ర ప్రభుత్వానికి పూర్తి అధికారాలు ఇవ్వకూడదు.

శ్రీ మధుసూదన్ దాసు (స్వతంత్రుడు) నాగారాష్ట్రానికి స్వతంత్ర ప్రాంతీయ అధికారాలు ఇచ్చినప్పటికీ అస్సాంలో అంతర్భాగంగానే ఉండాలి.

శ్రీ ఒ. కె. దాసు (కాం): కాంగ్రెసు ప్రభుత్వం క్రింద నాగాలకు పూర్తి స్వతంత్రాధికారాలు ఉండాల్సిందే.

శ్రీ రతీన్‌సేన్ : 'ఫెడరల్ మైన్' ఈ బిల్లును రాష్ట్ర ప్రభుత్వం, ప్రజలు బలపరచకూడదు. కేంద్ర ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించడం మంచిది.

శ్రీ ప్రవీణ్ కుమార్ చౌదరి (కాం): నాగాకొండలు అస్సాంనుంచి విడిపోవడం విచారించవలసిన విషయమే. దేశంలో అనైక్యతను మరింత పెంపొందింపగా కొత్త తప్పులు చేయకుండా జాగ్రత్తపడాలి.

కావేరి ప్రాంతంలో నూనెగనులు

శ్రీ మాలవీయ వివరణ

మద్రాసు, ఆగస్టు 7—కావేరి నది లోయలో నూనె గనులు కనుపించే అవకాశాలు ముందు భావించిన దానికన్నా ఎక్కువగా ఉన్నట్లు కనిపిస్తున్నదని చమురుగనులు ఇంధనశాఖ కేంద్రమంత్రి శ్రీ కె. డి. మాలవీయా చెప్పారు.

శ్రీ మాలవీయా నిన్న ఇక్కడ సచివాలయంలో ముఖ్యమంత్రి శ్రీ కామరాజును కలుసుకున్న తర్వాత పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ అంతవరకూ దక్షిణాదిలో జరిపిన భూసంపద పరిశీలనను బట్టి చమురు రాయగనులు ఉన్నట్లు తెలుస్తున్నదని వివరించారు. ఆదవు వివరాల సేకరణకు ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు.

దక్షిణాదిలో నూనె శుద్ధి కర్మాగార స్థాపన విషయమై 4 నెలల్లో ఒక నిర్ణయం తీసుకుంటారని శ్రీ మాలవీయా తెలియజేశారు.

తిక్కతిరిగిన రోగి ఐదుగురిని పొడిచాడు

కలకత్తా ఆస్పత్రిలో సంఘటన

కలకత్తా, ఆగస్టు 7—కలకత్తాలోని ఒక ఆస్పత్రిలో ఒక రోగికి పిచ్చెక్కి, పుట్టి పెరుగెత్తుతూ ఐదుగురిని కత్తితో పొడిచేశాడు. కత్తిపోట్లు తిన్నవారిలో ఇద్దరు డాక్టర్లు కూడా వున్నారు.

ఈ రోగి జఠరకోశంలో పుండుతో బాధపడుతున్నాడు. మొన్నరాత్రే అతన్ని ఆస్పత్రిలో చేరారు. నిన్న ఉదయం ఒక డాక్టరు అతన్ని పరీక్షిస్తూ వుండగా హఠాత్తుగా అతను పరుపు క్రిందనుంచి కత్తితీసి డాక్టరును, నర్సును పొడిచాడు.

తర్వాత అతను మరొక గదిలోకి పరుగెత్తుకు వెళ్ళి ఒక డాక్టరును, ఒక మందుల అమ్మకందారుని పొడిచాడు. ఆస్పత్రిలో పరుగెత్తుతుండగా ఎవరో అడ్డుపడ్తే ఆ వ్యక్తిని పొడిచాడు. తర్వాత అందరూ కలిసి అతన్ని పట్టుకుని పోలీసులకు అప్పగించారు. గాయపడ్డ వారిలో ఇద్దరి స్థితి ఆందోళనకరంగా వుంది. వారికి శస్త్ర చికిత్స చేశారు.

తూర్పుపాక్ కల్లోలాల్లో మృతుల సంఖ్య

ఢిల్లీ, ఆగస్టు 8 తూర్పు పాకిస్తాన్‌లో జూలై 1 నాడు జరిగిన వత కల్లోలాలలో 25 మంది మరణించినారనీ, 50 మందికి గాయాలైనవనీ శ్రీ నెహ్రూ రాజ్యసభలో శ్రీ వాజపేయి, శ్రీ జే. సి. ఛటర్జీల ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. ఆస్తినష్టం కూడా కలిగిందన్నారు.

హైదరాబాద్‌కు శ్రీ నంబూద్రిపాద్ రాక

హైదరాబాదు, ఆగస్టు 8—హైదరాబాదులో జరుగనున్న కేంద్ర కమ్యూనిస్టు పార్టీ జాతీయ మహాసభలలో పాల్గొనటానికి భారత కమ్యూనిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ ఇ. ఎం. ఎస్. నంబూద్రిపాద్ నేడు ఢిల్లీనుంచి హైదరాబాదుకు వచ్చారు. వీరికి కమ్యూనిస్టు నాయకులు శ్రీ పి. సుందరయ్య, శ్రీ రాజ్‌బహదూర్‌గౌడు స్వాగతం చెప్పారు. శ్రీ నంబూద్రిపాద్‌తోపాటు కేంద్ర సంఘ కార్యవర్గ సభ్యులు శ్రీ హర్‌కిషన్ సింగ్ సుర్జిత్, శ్రీ జోగేంద్రశర్మ వచ్చారు.

ఈదినం సాయంకాలానికల్లా శ్రీ జ్యోతిబాసు వస్తారు. ఆగస్టు 10 న శ్రీ డాంగే, శ్రీ భూపేశ్‌గుప్త వస్తారు. కేంద్ర కార్యవర్గ సంఘం ఈదినం సమావేశం అవుతుంది. ఆగస్టు 11 న జాతీయ కార్యవర్గ సంఘ సమావేశం జరుగుతుంది. ఈ సంఘ వర్గాలు ఆగస్టు 14 మంది 20 వరకూ జరుగుతవి.

యుద్ధ నివారణకు భారతదేశ కృషి

సప్త ప్రపంచ సమావేశంలో శ్రీ బి. కె. నెహ్రూ వివరణ

స్వెడోర్ బాహి, ఆగస్టు 8—"మానవ జాతినే నిర్మూలించగల భీతావహమైన మూడవ ప్రపంచ యుద్ధం అనేది రాకుండా చేసేందుకు, మా దేశం శాయశక్తులా కృషి చేస్తున్నది" అని అమెరికాలో భారత రాయబారి శ్రీ బి. కె. నెహ్రూ బ్రెజిల్‌లో ప్రపంచ ప్రతిష్టంభన నివారణకై జరుగుతున్న సప్త ప్రపంచ సమావేశంలో నిన్న వివరించారు.

"మేము నిరాయుధీకరణను బలపరచేవారిలో ఒకరము ఇప్పుడూ బలపరుస్తూనే ఉన్నాము. ప్రపంచ శాంతి సుస్థిర స్థాపనకు నిరాయుధీకరణ అత్యవసరంగా జరగాలి. ప్రత్యక్ష ఫలితాలు త్వరలో లభించగలవని ఆశిస్తున్నాం. అంతేకాక ప్రపంచ ప్రజలకు వినాశహేతువులైన అణ్వస్త్రాల పాటవ పరీక్షలను మేము వ్యతిరేకిస్తున్నాం కూడా.

అమెరికా రష్యాలకుమధ్య నేడు కల విభేదాలు ఆయుధ ప్రసక్తి లేకుండానే సమసిపోవాలని ఆశిస్తున్నాం. అలాకాక ఆయుధ ప్రయోగమే జరిగితే ప్రపంచం అపార వినాశానికి గురి కావలసి వస్తుంది" అని శ్రీ బి. కె. నెహ్రూ అన్నారు.

మద్రాసు జాలర్లకు సింహళనావ రక్షణ

కొలంబో, ఆగస్టు 8—మద్రాసు రాష్ట్రానికి సంబంధించిన కన్యాకుమారిజిల్లా జాలర్లు 6 మంది గత శుక్రవారం చేపల వేటకై బయలుదేరి నడి సముద్రంలో చిక్కుకున్నారు. వారు ఈ విధంగా 36 గంటలు అవస్థపడ్డారు. శనివారం సాయంకాలం ఒక సింహళ నావ వారికి రక్షణ కల్పించింది. ఈ జాలర్లందరూ నిన్న సాయంకాలం రైలు బండిలో భారతదేశానికి ప్రయాణమైనారు.

జాలర్లు వెళ్ళిన పడవలోని ఇంజను చెడిపోయిన ఫలితంగా, నడి సముద్రంలో అవస్థపడవలసివచ్చిందని ఒకరన్నారు. ఈ జాలర్లందరూ గత ఆదివారం కొలంబో చేరుకున్నారు. వారు భారతదేశానికి తిరిగి రావటానికి సింహళంలోని భారత హైకమిషనరు తగు విధమైన ఏర్పాట్లు చేశారు.

డాక్టర్ వృత్తి చేయండి!

ఇంటిలో విరామంగా కూర్చొని వుండేప్పుడు పోస్టల్ ట్యూషన్‌ద్వారా, హోమియోపతి చదువుకొని, గవర్నమెంటు రిజిస్టర్డు కాలేజీద్వారా డిప్లొమా పొందండి. ప్రాస్పెక్టస్ ఉచితము. వివరములకు వెంటనే వ్రాయండి.

INDIAN HOMOEOPATHIC COLLEGE (A.P.), JULLUNDUR CITY

సంగ్రహ ప్రకటనలు

వేలం నోటీసు

విజయవాడ డిస్ట్రిక్టు మునసబు కోర్టులో

OS. 695/55 EP. 231/61

సింగరాజు లింగయ్య—వాది, డిక్రీహోల్డరు తాడేపల్లి తాతఅబ్బాయి వగైరాలు—ప్రతివాదులు

ఈ నెంబరు 2 నుంచి 4, 7 అండ్ 8 ప్రతివాదుల తాలూకు యీ దిగువ నుదహరించిన తనఖా ఆస్తిని 20—8—62 తేదీ ఉదయం 10 గంటల లగాయతు వేలం వేయుదురు గాన కావలసినవారు పాట పాడుకొనవచ్చును.

కృష్ణా డి. విజయవాడ సబ్ రిజిస్ట్రారు ఇలాకా పడమటలంక గ్రామంలో వేలం కావలసిన తనఖా ఆస్తి వివరం.

1 వ అయిటం య.0—08 ట్లు ఇందులో గల 8—¼ పెంకుటిల్లు 2 వ అయిటం య. 0—11—½ ఇందులో వున్న 6—¼ పెంకుటిల్లు వెరశి య. 0—19—½ ట్లు నివేశన స్థలం ఇందు గల రెండు పెంకుటిండ్లకు పూరిపాక బావికి హద్దులు.

తూర్పు: అవిభిగిద్ద సత్యము వగయిరాల ఆస్తి, దక్షిణం: కళ్లేపల్లి వెంకటేశ్వర్లుకు, ప్రతివాదులకు హక్కు గల జాయింటు సందు, పడమర: కొట్టగిద్ద సత్యం, యీ భూషయ్యగార్ల స్థలం ఇళ్ళు, ఉత్తరం: కొంపెమ ప్రకాశరావు స్థలం.

వాది కిమ్మతు: రు. 4,000—
కోర్టువారి కిమ్మతు: రు. 4,000—

నిప్పా నాగేశ్వరరావు, వాది త. అడ్వొకేటు.

ప్రకటన

బొబ్బిలి తాలూకా మహిళామండలిచే నడుపబడుచున్న సకలార్థక మాతా శిశు సంరక్షణాలయాలలో పనిచేయుటకు అర్హతగలిగిన ట్రెయిండ్ "మిడ్‌వైఫ్"లు నెల 1 కి రు. 90—జీతము, క్రాఫ్ట్, గ్రామసేవిక ట్రెయిండ్ అభ్యర్థులు నెల 1 కి రు. 90—జీతముమీద వేసుకొనబడుదురు. కాన దరఖాస్తులు 15—8—62 తేదీ లోపుగా మా ఆఫీసుకు చేరవలెను.

(సం) పి. శకుంతలాదేవి, కరస్పాండెంట్ అండ్ ప్రెసిడెంట్, మహిళామండలి, పిరిడి, బొబ్బిలి తాలూకా.

అమ్మకము

మోటారుకారు అమ్మకం

ల్యాండ్‌మాస్టర్ 1955 మోడల్ మోటార్ కార్ నెం. ఏపిఎక్స్ 9586 మంచిస్థితిలో వున్నది అమ్మకమునకు దొరకును. ఆఫీసు రోజులలో ఉ. 10 గం. నుంచి సా. 6 గం. వరకు తనిఖీ చేసుకొనవచ్చును. ఆఖరు 16—8—62 వరకు. వివరములకు నం. 34738 ఫోన్ చేయండి. జనరల్ మేనేజర్, హైదరాబాద్ పూల్ ఇండస్ట్రియల్ సెంట్రల్ కో—ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్, 3—4—248, కాచిగూడ, హైదరాబాద్.

ప్రసిద్ధకళాకారుడు శ్రీ వెంకటప్పకు సన్మానం

బెంగుళూరు, ఆగస్టు 7—ప్రసిద్ధ కళాకారుడు శ్రీ కె. వెంకటప్పకు లలిత కళా అకాడమీ నిన్న ఇక్కడ సన్మానం చేసింది. శ్రీ వెంకటప్ప గృహంలో జరిగిన ఈ సన్మాన సభకు అకాడమీ అధ్యక్షుడు, గుజరాత్ గవర్నర్ అయిన శ్రీ మెహిదీనవాజ్ జంగ్ అధ్యక్షత వహించారు. లలితకళా అకాడమీ తరఫున వారు శ్రీ వెంకటప్పకు తామ్రపత్రాన్ని, అంగవస్త్రాన్ని సమర్పించి గౌరవించారు. ముఖ్యమంత్రి శ్రీ నిజలింగప్ప అతిథులకు స్వాగతం చెప్పారు.

పి. పి. డబ్ల్యు. డి. మద్రా

విజయవాడలో హెచ్. పి. ట. నిర్మించే నిమిత్తం సీల్డు టెండర్లు 25—8—62 వరకు మద్రాసు మౌంట్‌రోడ్డు, పొన్నప్పనాయకర్ బిల్డింగ్ సందరి పి. పి. డబ్ల్యు. డి. పి. అండ్ టి. ఎగ్జిక్యూటివ్ ఇంజనీరుచే కోరబడుచున్నవి. షెడ్యూలు ఖరీదు రు. 2,98,136— ఫారం ఖరీదు రు. 15— వివరాలు 4—8—62, 11—8—62, 18—8—62 తేదీల ఇండియన్ ట్రేడ్ జర్నల్ చూడండి.

DA—927(36)'62

మీకు నమ్మకమైన
నీలగిరి తైలం
కావాలంటే
కేమిల్ బ్రాండ్ వాడండి
అది కల్తీలేనిది

ప్రజాదరణ పొందిన

నరసుస్ కాఫీకి

ప్రాతినిధ్యములేని అన్ని ముఖ్య కేంద్రములయందు స్టాకిస్టులు, డిస్ట్రిబ్యూటర్లు

కావలెను

పేరొందిన కిరాణామండి, స్టోరులుమండి, సాపైలర్లుమండి ఎంక్వయిరీలు కోరబడుచున్నవి.

హోటల్ బ్లెండ్ ఒక ప్రత్యేకత

నరసు (బెంగుళూరు) కాఫీ మాన్యుఫాక్చరింగ్ కంపెనీ,

2, గంగాధరచెట్టి రోడ్డు, బెంగుళూరు-1.

అమ్మకమునకు దొరకును

నగరెట్లు తయారుచేయడానికి మెషినరీ ఎక్విప్‌మెంటుతో ఒక పూర్తి సెట్టు సప్లయర్ల ఒరిజినల్ ప్యాకింగులో అమ్మబడును. కెపాసిటీ, 8 గంటలు పనిచేస్తే రోజుకు 3,50,000 PCS తయారుచేయవచ్చును.

మిగతా వివరములు దిగువ అడ్రసునుంచి తెలుసుకోవచ్చును:

శ్రీ ఎం. హరిశ్చంద్రప్రసాద్, ఎం.ఎల్.ఏ.,
తణుకు. ప. గో. జిల్లా, ఆంధ్రప్రదేశ్.

పిల్లలకు పెద్దలకు అనువైన... శీఘ్రంగా గుణమిచ్చు అమోఘ చికిత్స.
కాస్టోఫోస్ మాన్యుఫాక్చరింగ్ కం.
మద్రాసు—18.

ఆయుర్వేద పరీక్షలు

ఆంధ్ర ఆయుర్వేద బోర్డు మూడవ బ్యాచి పరీక్షలు సెప్టెంబరు 29, 30 తేదీలలో జరుగును. శిక్షణకు అవసరమైన పాఠ్యగ్రంథములు. రిఫరెన్సు పుస్తకములు మా వద్ద దొరకును.

(1) 1, 2 బ్యాచిల బోర్డు పరీక్షలకు సంబంధించిన ప్రశ్నాపత్రములకు సమాధానములు సిలబసు ననుసరించిన 6 సబ్జక్టులకు నోట్సు.

(2 రోగ విజ్ఞానము—చికిత్స (నిదాన చికిత్సా విజ్ఞానము).

ఒక్కొక్క సైంజు రు. 5-00 లు. పోస్టేజి అదనము.

క్రియాకల్ప ఫార్మసీ అండ్ స్టోర్సు,
గాంధీనగరం, విజయవాడ-3.

4½ శాతం

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి ఋణం 1974

అమ్మకం వెల రూ. 99-50 శాతం

1962 ఆగస్టు 27 తేదీన ప్రారంభం

దాదాపు రూ. 10 కోట్లు వసూలు అయిన వెంటనే యెట్టి ప్రకటన చేయకుండానే ఋణ స్వీకారాన్ని ఆపుచేయడం జరుగుతుంది. అయితే ఎట్టి పరిస్థితులలోను 1962 సెప్టెంబరు 1 వ తేదీన పనివేళల తర్వాత ఋణస్వీకారం జరుగదు.

అ. బెంగుళూరు, బొంబాయి, కలకత్తా, మద్రాసు, నాగపూర్, క్రొత్త ఢిల్లీలలోని రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియా కార్యాలయాలలోను, ఆ. పాట్నాలోని స్టేటుబ్యాంకు ఆఫ్ ఇండియా బ్రాంచిలోను, ఇ. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రభుత్వ వ్యవహారాలను నిర్వహిస్తున్న స్టేటుబ్యాంకు ఆఫ్ హైదరాబాదు బ్రాంచీలలోను, ఈ. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో స్టేటుబ్యాంకు ఆఫ్ హైదరాబాదు శాఖలు లేనిచోట్లలో స్టేటుబ్యాంకు ఆఫ్ ఇండియా శాఖలలోను, ఉ. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో స్టేటుబ్యాంకు ఆఫ్ హైదరాబాదు, స్టేటుబ్యాంకు ఆఫ్ ఇండియా శాఖలు లేనిచోట్లలో ప్రభుత్వ ట్రెజరీలు, సబ్ ట్రెజరీలలోను దరఖాస్తులు స్వీకరించబడతాయి.

పూర్తి వివరాలను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని పైన పేర్కొన్న కార్యాలయాలలోగానీ, లేదా శాఖలలోగానీ, లేదా ఏదైనా ట్రెజరీలోగానీ, సబ్ ట్రెజరీలోగానీ తెలుసుకొనవచ్చును.

దేనినిగూర్చి వారంత తన్మయులై యున్నారు?...

ది బ్యాంక్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ లో
ఒక సేవింగ్స్ బ్యాంక్ ఎక్కౌంటు—
వారికి ఒక స్వంత పాస్ బుక్! నిలవయుంచిన
మొత్తములు పెరుగుచుండగా గమనించుట ఎంత ఆనందకరం!!
...జీవితంలో చిన్నతనముంచే
సొమ్మును నిలవ చేసికొను అలవాటును
చిన్న పిల్లలు అలవర్చుకొందురుగాక.

ప్రత్యేక సౌకర్యము ■ సంవత్సరమునకు మీకు 100 చెక్కులు: ఎప్పుడు కావలసిన అప్పుడు, ఎంతనొమ్మునయిన, ముందుగా నోటీసు యివ్వనక్కరలేకుండగనే తీసికొనవచ్చును—మరి, మీరు నిలవయుంచిన ధనమునకు సంవత్సరమునకు 3% వడ్డీ వృద్ధి పొందుచుగదా.

ది బ్యాంక్ ఆఫ్ ఇండియా లిమిటెడ్
టి. డి. కన్సారా, జనరల్ మేనేజర్

B/C/17/A 78



మద్రాసు హైకోర్టు శత జయంతి ఉత్సవాలలో రాజాజీ, డా॥ సి. పి. రామస్వామి అయ్యర్, శ్రీ కామరాజనాడార్



ఉన్మాద చికిత్స

ఒక రోజు మందు వలన లాభము కలుగును. పది రోజుల మందు వెల రు. 25/— మెయిల్ అంపల్ వెల రు. 8/—
రాజవైద్య పం. మనోహర్ లాల్ మిశ్రా
హాస్పిటలు, ఉన్మాద్ చికిత్సాలయం,
చౌక్ మైదాన్ ఖాన్, చార్మినార్
హైదరాబాద్ — ఆం. ప్ర.

18 వ వారం

బాబూ మూవీస్... శ్రీఫిల్మ్స్ రిలీజ్

మంచిమనసులు

దర్శకుడు: ఆదుర్తి సుబ్బారావు :: నిర్మాత: సి. సుందరం

'రంగాను ఓడించడమే మా ప్రధాన కార్యక్రమం'

శ్రీ సుందరయ్య ప్రకటన: భూమి శిస్తుపై ఆందోళన చేస్తాము

(ఆంధ్రప్రభ ప్రతినిధి) హైదరాబాదు, ఆగస్టు 8—

చిత్తూరు పార్లమెంటు ఉపఎన్నికలలో 'గుడ్డికన్నా మెల్ల మేలన్నట్లు' స్వతంత్రపార్టీ అభ్యర్థి రంగాను ఓడించాలన్న ఉద్దేశంతో తాము కాంగ్రెసును బలపరుస్తున్నామని రాష్ట్ర కమ్యూనిస్టుపార్టీ నాయకుడు శ్రీ పి. సుందరయ్య ఒక పత్రికా ప్రకటన చేశారు.

శ్రీ సుందరయ్య ఈ క్రింది విధంగా అన్నారు: కాంగ్రెసు, స్వతంత్ర పార్టీలమధ్య పోటీ ఏర్పడినప్పుడు తక్కువ లోపాలుగల కాంగ్రెసునే కమ్యూనిస్టుపార్టీ బలపరుచ దలచుకొన్నది. ప్రపంచ వ్యవహారాలలో భారతీయ తటస్థ విధానాన్ని విధానాన్ని స్వతంత్రపార్టీ వ్యతిరేకిస్తున్నది. భారతదేశం సామ్రాజ్యవాద దేశాలతో చేతులు కలుపాలని స్వతంత్రపార్టీ వాదం. భూసంస్కరణలకు, అంచలవారీ పన్నుల పద్ధతికి, పారిశ్రామిక ... వ్యతిరేకిస్తున్నది. ఆచార్య రంగా, అతని పార్టీ అన్ని రకాల అభివృద్ధి విధానాలను వ్యతిరేకిస్తున్నది.

కమ్యూనిస్టుల పోటీ రంగాకు అనుకూలం

చిత్తూరు ఉపఎన్నికలలో కమ్యూనిస్టుపార్టీ తటస్థంగా వుండదలచుకోలేదు. కమ్యూనిస్టు పార్టీ ఒక అభ్యర్థిని పోటీ పెట్టేటట్లు, ఓట్లు విభజింపబడి, రంగా గెలుపటానికి హెచ్చు అనుకూల వాతావరణం కల్పించినట్లు కాగలదు. అటువంటి పరిస్థితులు ఏర్పడరాదని మేము ఆశిస్తున్నాము.

కాంగ్రెసు, స్వతంత్ర పార్టీలను మేము ఓడించగలిగి వుంటే చాల సంతోషించగలిగేవారము. కానీ ఈ ఉపఎన్నికలలో ఇట్లా జరుగలేదు. ఇప్పుడు వున్నవాటిలో ఏది మేలు అన్న వాదనలోనే పడ్డాము.

ఆగస్టు 20 న జాతీయ కమ్యూనిస్టుపార్టీ మహాసభలు ముగియనున్నవి. ఆ తర్వాత నేను కూడా చిత్తూరు పార్లమెంటు నియోజకవర్గాలలో పర్యటించనున్నాను.

స్వతంత్రపార్టీ విధానాలు మాకు నచ్చనందున కాంగ్రెసును బలపరుస్తున్నాము. దానితో కాంగ్రెసు విధానా లన్నింటినీ మేము బలపరుస్తున్నామని భావించరాదు. కాంగ్రెసు పార్టీపై పెత్తనం చెలాయించటం, పలుకుబడి వినియోగించే పరిస్థితులు మాకు లేవు. కానీ పార్లమెంటులో ఒక చిన్న అభివృద్ధి నిరోధక శక్తికి నాయకుడుగా అన్ని రకాల అభివృద్ధి కార్యక్రమాలను వ్యతిరేకించే పరిస్థితి, ఏర్పాటు ఆచార్య రంగాకు ఏర్పడటం కమ్యూనిస్టుపార్టీ ఏ పరిస్థితులలోనూ సహించదు.

చిత్తూరు జిల్లాలో కమ్యూనిస్టుపార్టీ సానుభూతిపరులు 75 వేల మంది వున్నారని గత ఎన్నికలలోనే తేలింది. వారందరూ రంగాకు, వ్యతిరేకంగా వోటు చేస్తారని ఆశిస్తున్నాను. రాష్ట్రంలోని వోటర్లలో 35 శాతం కమ్యూనిస్టు సానుభూతిపరు లున్నారని అందరికీ తెలిసినదే. ఈ పలుకుబడి 1952 ఉపఎన్నికలనుంచీ తగ్గలేదు.

అదనపు భూమిశిస్తుపై ఆందోళన సాగిస్తాము

శ్రీ పి. సుందరయ్య ఇంకా ఈ క్రింది విధంగా అన్నారు:—రాష్ట్ర ప్రభుత్వం అదనపు భూమిశిస్తు శాసనాన్ని ఉపసంహరించుకొన్నంతవరకు, ఈ చర్యలకు నిరసనగా కమ్యూనిస్టుపార్టీ జరుపుతున్న ఆందోళన యథావిధిగా కొనసాగించాలని తీర్మానించుకొన్నాము. అవసరమైతే ప్రత్యక్ష చర్యలకు కూడా పూనుకుంటాము.

అదనపు భూమిశిస్తు శాసనంలో కొన్ని మార్పులు తీసుకవస్తామని ప్రభుత్వం సూచనప్రాయంగా సూచించి యిచ్చింది. ఈ భూమిశిస్తును అమలు జరుపబోయేముందు రాష్ట్ర ప్రభుత్వం కొన్ని సవరణలకు, శిస్తు రేట్లు పునర్వ్యవస్థీకరణకు పూనుకొంటుందని ఆశిస్తున్నాం. రాష్ట్ర శిస్తు పరిస్థితులను గురించి ప్రభుత్వానికి సరియైన భోగట్టా లభ్యం కాకపోవటం చాల విచారకరంగా వుంది. ఈ కారణంగా శిస్తు శాసనాన్ని రూపొందించకపూర్వం ప్రభుత్వానికి సరియైన సమాచారం లభ్యం కానందున అవాంతర పరిస్థితులు ఏర్పడినవి.

ప్రభుత్వం తమ మొండి పట్టుదలను విడనాడకుంటే, కమ్యూనిస్టుపార్టీ శిస్తు విరాకరణ ఉద్యమాన్ని ప్రారంభిస్తుంది. ఈ కార్యక్రమంపై అంతిమ నిర్ణయాలు ఫిబ్రవరి, మార్చి మాసాలమధ్య జరుగుతుంది. ఈ ఉద్యమాన్ని రాష్ట్రం మొత్తంపైన సాగించాలా? లేదా? అన్న అంశాలు రైతుల సహకారం, ప్రజాభిప్రాయంపై ఆధారపడి వుంది. ప్రస్తుతానికి రాష్ట్రం మొత్తంపైన ఏలాటి ఆందోళనా లేదు.

ఈ అదనపు శిస్తు భోగట్టా హెచ్చుగా డెల్టా ప్రాంతాలవారికే వర్తిస్తుందనీ, రాయలసీమ, తెలంగాణా ప్రాంతాలకు వర్తించదని చాలమంది వాదనలు చేస్తున్నారు. కానీ వాస్తవిక పరిస్థితులు ఇందుకు భిన్నంగా వున్నవి. డెల్టా ప్రాంతాలలో శిస్తు ప్రస్తుతానికి హెచ్చుగానే వున్నందున, అదనపు శిస్తు పెంపు హెచ్చుగా లేదు. కానీ రూ. 5 శిస్తుగావున్న తెలంగాణా, రాయలసీమ ప్రాంతాలలో రూ. 12 వరకూ పెరిగింది.

ఈ అదనపు భూమిశిస్తును గురించి ప్రతిపక్షాలు, ప్రజలు హెచ్చుగా ఆందోళన చేస్తున్నందున, ప్రభుత్వం పై ఆందోళన పరిస్థితిని ఖాయం చేయకుండా గుడ్డిగా అమలు జరుపటానికి ప్రయత్నించటం ఏమంత సబబైన చర్యగా కన్పించదు. కనీసం 1 ఎకరా పల్లపు భూమి, 5 ఎకరాలు మెట్ట భూములకు అదనపు గిశిస్తు మినహాయించాలని కమ్యూనిస్టుపార్టీ చెబుతూ వుంది.

దేశంలోని బీద ప్రజలమధ్య కులాల ప్రాతిపదికగా ప్రత్యేక వసతులను ఏర్పాటు చేయుటం వల్ల సాంఘిక తేడాలు, కాల భావాలు రేచ్చిపోతున్నందున అన్ని కులాలవారికీ వసతులు కల్పించాలని ముఖ్యమంత్రి అంటున్నారు.

కానీ ప్రభుత్వం కానీస విద్యార్హతలు కలవారందరికీ వసతులు కల్పించగలిగినవాడే ఈ కార్యక్రమం సాధ్యం. అంతవరకూ వెనుకబడిన వర్గాలకు ప్రత్యేక వసతులు అవసరమై వున్నవి. ఈ నూతన పరిస్థితులను ప్రభుత్వం కల్పించకుండా ప్రస్తుత విధానాలను రద్దు చేయటానికి ప్రయత్నిస్తే, దాసివల్ల జాతీయ సమైక్యతకన్నా, జాతీయ అనైక్యత పెరిగిపోగలదు.

కమ్యూనిస్టు పార్టీ జాతీయ మహాసభలు

కమ్యూనిస్టుపార్టీ జాతీయ మహాసభలు ఆగస్టు 14 నుంచీ 20 వరకూ జరుగనున్నవి. ఈ సమావేశాలలో సోవియట్ కమ్యూనిస్టుపార్టీ 22 వ మహాసభలో జరిగిన సిద్ధాంతీకృత తీర్మానాలపై పునఃచర్చ జరుగుతుంది. భారతదేశంలో జాతీయ ఎన్నికలు, కమ్యూనిస్టుపార్టీ ప్రచార వ్యవస్థ మొదలగు అంశాలపై కూడా చర్చలు జరుపుతారని శ్రీ సుందరయ్య అన్నారు. రాబోవు 20 సంవత్సరాల లోపల ప్రపంచంలో అన్ని దేశాల కమ్యూనిస్టు యుగం కాగలవని తాను ఆశిస్తున్నట్లు శ్రీ సుందరయ్య తెలియజేశారు. భారత కమ్యూనిస్టుపార్టీలో సిద్ధాంత విభేదాలు వుండటం వాస్తవమేనీ ఈ విభేదాలు సమసిపోవటానికి సుదీర్ఘమైన చర్చలు జరుపుతామనీ, భారత, చైనా సరిహద్దు సమస్య శాంతియుతంగా పరిష్కారం కావటానికి హెచ్చు అనుకూల పరిస్థితులు వున్నవని శ్రీ సుందరయ్య అన్నారు.

Printed and Published by S. V. Swamy B.A., on behalf of Andhra Prabha Limited and Printed at Andhra Prabha Press and published at Chittoor. Editor Neelamraju Venkataseshaiah.

చిత్తూరు లోక్‌సభ ఉపఎన్నిక

శ్రీ తెన్నేటి ప్రభృతులు ప్రకటన

హైదరాబాదు, ఆగస్టు 7—చిత్తూరు లోక్‌సభ నియోజకవర్గంలో జరిగే ఉప ఎన్నికలో ప్రజలందరూ స్వతంత్రపార్టీ అభ్యర్థి శ్రీ ఎన్. జి. రంగాకే వోట్లు ఇవ్వాలని నేషనల్ డెమోక్రాట్ పక్ష నాయకుడు శ్రీ తెన్నేటి విశ్వనాధం, శ్రీ టి. కె. ఆర్. శర్మ, శ్రీ ఎం. వి. రాఘవరావు, శ్రీ పి. వి. కృష్ణారెడ్డి (అందరూ శాసనసభ్యులే,) ప్రజాపార్టీ సంయుక్త కార్యదర్శి శ్రీ భవానీ ప్రసాద్ ఒక ప్రకటన చేశారు.

వారి ప్రకటనలో ఇట్లా ఉన్నది:—కాంగ్రెసువారి హద్దూ పద్దూలేని పైఖరిని ఎదుర్కోవాలి. ప్రస్తుతమూ, భవిష్యత్తులోనూ గూడా పరిస్థితులు సరిగా ఉండటంకోసం ప్రతిపక్ష అభ్యర్థి అయిన శ్రీ రంగానే ప్రజలు ఎన్నుకోవాలి. పార్లమెంటులో కాంగ్రెసుకు సంఖ్యాబలం ఉన్నది. ప్రజాస్వామ్య పక్షాలు ఏవీ ఎన్నికకాకుండా, కొత్తవారెవ్వరూ రాజకీయరంగంలోకి రాకుండా ప్రతి ఉప ఎన్నికలోనూ కాంగ్రెసువారు పోటీచేయటం అర్థంలేనిపని. కాంగ్రెసువారు ఇటీవలికాలంలో సాగిస్తున్న పరిపాలన, ముఖ్యంగా, పేదలను బాధించే అదనపు భూమిశిస్తు చట్టం, చాలా నిషిద్ధమైనది. దీనిని అందరూ ఎదిరించాలి. చివరకు ఐదారు ఎకరాల పేద రైతులను గూడా వీరు మినహాయించలేదు. అందువలన కాంగ్రెసు అభ్యర్థిని ఎదిరించవలసినదే."

ఈ ఉపఎన్నికలో కాంగ్రెసు అభ్యర్థికోసం ప్రచారం చేయటానికిగాను, కమ్యూనిస్టుపార్టీ ఆదేశానుసారం శ్రీ మఖ్దూం మొహియుద్దీన్ చిత్తూరుకు బయలుదేరారు.

మంత్రుల ఏర్పాటుపై లచ్చన్న 'రిట్' దావా

హైకోర్టుచే త్రోసివేత

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

హైదరాబాదు, ఆగస్టు 8— ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రిని మినహాయించి, మిగత అందరు మంత్రుల నియామకం రాజ్యాంగబద్ధంగా జరుగలేదని రాష్ట్ర స్వతంత్రపార్టీ శాసనసభ పక్ష నాయకుడు శ్రీ గౌతు లచ్చన్న హైకోర్టులో దావాచేసిన రిట్ దరఖాస్తును న్యాయమూర్తి శ్రీ జగన్‌మోహనరెడ్డి త్రోసిపుచ్చారు.

కేంద్రంలో ప్రధాన మంత్రిని రాష్ట్రపతి నియమిస్తున్నారనీ, తర్వాత ప్రధాన మంత్రి సలహా మేరకు ఇతర మంత్రుల నియామకం జరుగుతున్నదనీ అర్జీదారుడు ఒక సూచన కూడా చేశారు.

రాష్ట్ర ముఖ్య మంత్రి నియామకం, ముఖ్యమంత్రి సలహా మేరకు ఇతర మంత్రుల నియామకం ఏకకాలంలో జరగటం అందరికీ విదితమే. రాష్ట్ర మంత్రుల నియామకం, ముఖ్య మంత్రి సలహా మేరకు జరుగలేదనీ, ఈ చర్య రాజ్యాంగం లోని 164 సెక్షన్‌కు విరుద్ధంగా ఉన్నదనీ గవర్నరు ఒక్క ముఖ్య మంత్రిని మాత్రమే స్వతంత్రించి నియమించాలనీ, మిగిత మంత్రుల నియామకం ముఖ్యమంత్రి సలహా మేరకు జరుగాలనీ అర్జీదారుడు వాదించారు.

ముఖ్యమంత్రి నియామకం జరిగిన తర్వాత తాను ప్రమాణ స్వీకారం చేసి, పదవిని స్వీకరించిన తర్వాతనే శాసనరీత్యా ముఖ్యమంత్రి కాగలడనీ, ముఖ్యమంత్రి నియామకంపై గవర్నరు ప్రకటన కేవలం ప్రకటన మాత్రమేననీ, ఈ ప్రకటన అనంతరం ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారం చేసినా, పదవిని స్వీకరించకుండానే ఇతర మంత్రుల నియామకంపై సలహాలు ఇవ్వటం సరికాదనీ అర్జీదారుని తరఫున వాదించటం జరిగింది. ఈ కారణంగా రాష్ట్ర మంత్రులు తమ అధికార కార్యక్రమాలకు పూనుకోకుండా నిలుపుదల చేస్తూ తాత్కాలిక ఉత్తర్వు జారీ చేయాలని వీరన్నారు.

ఈ వాదనలు చట్టసమ్మతంగా కన్పించలేదని, హైకోర్టు జోక్యం కల్గించుకోవలసిన అవసరం కన్పించదనీ న్యాయమూర్తి తమ తీర్పులో అభిప్రాయపడ్డారు.

జినీవా, ఆగస్టు 8— యూరప్ 17 రాజ్యాలలో 1960 సంవత్సరంలో రోడ్డు ప్రమాదాలలో 51,145 మంది చనిపోయారనీ, 1,703,572 మంది గాయపడ్డారనీ, సమితి ఆర్థిక సంఘం యూరపియన్ శాఖ ప్రకటించిన లెక్కల వల్ల తెలుస్తోంది. జర్మనీ రోడ్లపై అన్నిటికన్నా ప్రమాదాలు ఎక్కువట. బ్రిటన్‌లో రోడ్డు ప్రమాదాలు అతి తక్కువట.

ఆరోగ్యము మరియు ఉత్సాహమునకు హేమో ద్రాక్షో మాల్ట్!

హేమో-ద్రాక్షో మాల్ట్ శీఘ్రశక్తి హెచ్చించి, ఆకలిని పుట్టించే ఒక టానిక్కు. అది మీ ఆరోగ్యమును జాగుచేసే శారీరకమైన మరియు మానసికమైన అలసటను పోగొట్టును. హేమో-ద్రాక్షో మాల్ట్‌లో శక్తినిచ్చే ఖనిజ లవణములు కలవు. అవి రక్తవర్ధకమైనవి కనుక వరముల వటుత్వమును ఉస్తాయి. ... హేమో-ద్రాక్షో మాల్ట్ ... శక్తిఉత్సాహము లతో ... సహకరిస్తుంది.

అలెంబిక్ ఉత్పత్తి

A 62-472 TELU

ఈ క్రింది ప్రత్యక్ష వైరుధ్యాలన్నీ
పెన్‌పైన ఎండిపోదు
కాగితంపైన శీఘ్రం ఎండుతుంది
రంగు పక్కా అయినది
సరళంగా ప్రవహిస్తుంది
కాగితంపైన ఎన్నటికీ చెరగదు
కలాన్ని శుభ్రంగా కడగవచ్చు
కలసి సులేఖాసిరా

Sulekha
FOUNTAIN PEN INK

అందువలననే సులేఖ
హెచ్చుగా అమ్మకం అవుతున్నది.

SULEKHA WORKS LTD.
CALCUTTA • DELHI • BOMBAY • MADRAS

రోజూ తొడిగే దుస్తులు
సన్‌లైట్ వల్ల
ఎంత తెలుపో
ఎంత కాంతియో

సొగసుగాను, శుభ్రంగాను,
మరియు తెల్లగాను, కాంతిగాను, వుంటవి.
మీ బట్టలను వుతికే సన్‌లైట్
గుణం అదే: మీ బట్టలన్నిటినీ ఇంట్లో
సన్‌లైట్‌తో వుతుక్కోండి.

సన్‌లైట్ ఉత్తమ నురగనిచ్చే శుద్ధమైన సబ్బు

S. 32A-X32 TL హిందుస్థాన్ లీవర్ ఉత్పత్తి

సూపర్‌ఫాస్ఫేట్
వేసి మీ పొలంనుంచి ఎక్కువ ఫలసాయం తీయండి

సత్తువకు ఎరువులకు సూపర్‌ఫాస్ఫేట్‌ను కూడా చేరిస్తే భూసారం బాగా అభివృద్ధిగాంచి, ప్రతి ఎకరానికి పంటల దిగుబడి పెరగడమే గాక పంట నాణ్యంకూడా మేలుకాగలదు కనుక మీ పొలంనుంచి మీకు వచ్చే ఆదాయం పెరుగగలదు.

సూపర్‌ఫాస్ఫేట్‌నే, ఎందుకు వేయాలి?

● పంట ఎపుగాను, పుష్టిగాను పెంచడానికి అత్యవసరమైన భాస్వరపు ఎరువులలో సూపర్‌ఫాస్ఫేట్ విశ్వోత్కృష్టమైనది.
● విత్తులు మొలకెత్తేటప్పుడు, మొలకెత్తిన తర్వాత వెనువెంటనే ...
● సూపర్‌ఫాస్ఫేట్‌లో నూటికి 16 శాతం వరకు నీటిలో త్వరితంగా కరిగిపోయే భాస్వరపు ఆమ్లం కలదు. అందుచేత దీనిని వేసిన వెంటనే ఇది మొక్కలకు చేరగలదు.

మీ పొలానికి కావలసింది
సూపర్‌ఫాస్ఫేట్
పూర్తి వివరాలకు:
సదరన్ రీజినల్ కమిటీ
(ది ఫెర్టిలైజర్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా
పి. బి. నెం. 12, మద్రాసు.)

FDS/FA/1 TG



50 వ రోజు

నవశక్తి ఫిలింస్
కలిమి లేములు
జి.రామినీడు సంగీతం అశ్వత్థామ జయదేవ్
ఆంధ్ర: పూర్ణా
మైసూర్: విక్రమ్

పిల్లల కడుపునొప్పులు త్వరలో నివారించును



గ్రైప్‌వాటర్
(గ్రైప్ మిక్చర్)

'టవనార్' వారి ప్రొడక్ట్
'మార్టిన్ అండ్ హారిస్ (ప్రైవేట్) లిమిటెడ్,
[మర్కెంటైల్ బిల్డింగ్స్], లాల్ బజారు, కలకత్తా-1.
బ్రాంచీలు:
అహ్మదాబాదు, బెంగళూరు, బొంబాయి, చండీఘర్, ఎర్నాకుళం, కటక్, గౌహతి, జబల్పూరు, హైదరాబాదు, జమ్ము, కాన్పూరు, మద్రాసు, న్యూ ఢిల్లీ, పాట్నా, విజయవాడ

C/P/3



THE LARGEST CIRCULATED TELUGU DAILY

ఆంధ్రప్రభ

ఎడిటర్: నీలంరాజు వెంకట శేషయ్య 802492

SIMULTANEOUSLY PUBLISHED FROM CHITTOOR & VIJAYAWADA

Regd. No. A-4
ANDHRA PRABHA, CHITTOOR.
సంపుటి: 25 — సంచిక: 219
4 పేజీలు వెల: 7 నయాపైసలు
చిత్తూరు: శుక్రవారం
10-8-1962

గుంతకల్లునుంచి అనంతపురానికి రైలు రవాణా ఆలస్యం!

ధాన్యం 6 రోజులకు కూడా చేరుకోలేదట

చౌక దుకాణాలకు చిక్కు

(ఆంధ్రప్రభ ప్రతినిధి) అనంతపురం, ఆగస్టు 9—

చౌకధాన్యం దుకాణాలకు సరఫరా చేయటానికిగాను గుంతకల్లు రైలుస్టేషన్‌లో ఆగస్టు 2 న పంపిన ధాన్యం బస్తాలు, ఆగస్టు 7 నాటికికూడా అనంతపురానికి (43 మైళ్లు) చేరుకోలేదు. అనుకున్న రోజుకు ధాన్యంరాక రెండురోజులపాటు దుకాణాలు మూతపడినాయి.

కచేరీ లాంఛనాలన్నీ పూర్తి అయిన తర్వాత నిన్నటికి దుకాణాలకు ధాన్యాన్ని సరఫరా చేయ కలిగినారు. కొంత ధాన్యాన్ని లారీలలో కూడా తెచ్చి, రెవిన్యూ ఉద్యోగులు, జిల్లా మార్కెటింగ్ సంఘ ఉద్యోగులు ఈ వారం రోజులు నానా అవస్థలూ పడి మొత్తానికి దుకాణాలు ఎక్కువ కాలం మూత పడకుండా చూశారు. ఆగస్టు 4 నుంచీ 8 వరకూ దుకాణాలన్నీ ధాన్యం లేక మూతపడిపోయినాయి. దుకాణాలు మూత పడటంచూసి, మామూలుగా ధాన్యం అమ్మే వారు, మామూలుగా తమ దుకాణాలలో ఎక్కువగా ఉన్న ధరలను మరింత పెంచి అమ్మకాలు సాగించారు. జూలైలో ఒకసారి ఇట్లాగే జరిగింది. ధాన్యం రాలేదు. బజార్‌లో ధరలు పెరిగినాయి.

సమీపంలోని రైలు స్టేషన్‌కు ధాన్యం సరఫరా చేయగలమని ప్రభుత్వం చెప్పింది. కానీ రవాణాలు ఆలస్యమవుతున్నాయి. పోనీ—లారీలద్వారా తెప్పించాలంటే, బస్తాకు అదనంగా ఒక రూపాయి చెల్లించుకోవలసి వస్తుంది. రైల్వేవారు సకాలంలో రవాణా ఏర్పాట్లు చేయురనేది అనుభవంలోకి వచ్చిన విషయం.

...పావలు లేవు. ఎక్కువమంది ప్రజలు చౌక ధాన్యం దుకాణాలమంచే ధాన్యం కొనుక్కుంటున్నారు. నెలకు సరఫరాచేసే 2500 టన్నుల ధాన్యం సరిపోదనీ, ఈ మొత్తాన్ని పెంచాలనీ పలువురు అభ్యర్థిస్తున్నారు. ఇదిగాక, రెండు వారాలకు సరిపడే ధాన్యాన్ని నిలవ ఉంచుకోవాలని కూడా ప్రభుత్వాన్ని కోరుతున్నారు. అదిగాక సరుకును త్వరగా రవాణా చేసే సదుపాయాలు కావాలి.

బెంగాల్ రాజకీయ ఖైదీల విడుదల

ఆగస్టు 15 వ తేదీన

కలకత్తా, ఆగస్టు 9—బెంగాల్ రాష్ట్రంలోని రాజకీయ ఖైదీలందరినీ ఆగస్టు 15 వ తేదీన విడుదల చేస్తారని ముఖ్యమంత్రి శ్రీ పి. సి. సేన్ నిన్న ప్రకటించారు. మొత్తం రాజకీయ ఖైదీల సంఖ్య 25. వీరిలో చాలామంది డమ్‌డమ్—బాశీర్‌హట్ దాడి కేసు సందర్భంగా 12 నుంచి 13 సంవత్సరాల వరకు ఖైదులో వున్నారు. భారత విప్లవ కమ్యూనిస్టు పార్టీ నాయకుడు శ్రీ పన్నాలాల్ దాస్ గుప్త కూడా వీరిలో ఒకరు.

ఈ ఖైదీలను విడుదల చేయాలన్న నిర్ణయాన్ని రాజకీయ సంబంధాలతో నిమిత్తం లేకుండా అన్నివర్గాలు హర్షించగలవని శ్రీ సేన్ ఆశాభావం వ్యక్తం చేశారు.

వాతావరణంలో మళ్లీ రష్యా అణ్వస్త్ర పరీక్ష

వాషింగ్టన్, ఆగస్టు 9—రష్యావారు వాతావరణంలో మళ్లీ ఇంకొక అణ్వస్త్ర పాటవ పరీక్షను జరిపారని వేడిక్కడి అణుశక్తి సంఘం ప్రకటించింది.

ఆగస్టు 7 న సైబీరియా మధ్యభాగంలో జరిపిన ఈ అణ్వస్త్ర పాటవ పరీక్ష చిన్నరకానికి చెందినదేనని తెలియజేసింది. ఆగస్టు 5 న ఆదివారంనాడు పరీక్షించిన అణ్వస్త్రం 30 మెగాటన్నుల, అంటే మూడుకోట్ల టన్నుల టి. ఎన్. టి. శక్తితో కూడుకొన్నదని అంచనా వేయుడం జరిగిందని కూడా తెలియజేసింది.

జనాభా 21 శాతం వృద్ధి: మొత్తం 4390 లక్షలు

ఢిల్లీ, ఆగస్టు 9—భారతదేశ జనాభా పాండిచేరీ, గోవాలతోకలిపి (21 శాతం పెరిగి 4390 లక్షలయిందని లోక్‌సభలో ప్రకటించారు. ఆంధ్ర, బీహారు, కాశ్మీరు, మద్రాసు, ఉత్తరప్రదేశ్‌లలో వృద్ధి 21 శాతానికి లోపు. అస్సాంలో మాత్రం 34.45 శాతం, బెంగాలులో 32.79 శాతం పెరిగింది. 1951 లో 1000 మంది పురుషులకు 946 మంది స్త్రీలు—1961 లో 941 మంది స్త్రీలు. 1951 లో అక్షరాస్యులు 16.6 శాతం—1961 లో 24 శాతం. పురుషులలో అక్షరాస్యత 34.4 శాతం. 12.9 శాతం స్త్రీలు.

నేపాల్ విమానంకోసం అన్వేషణ

ఢిల్లీ, ఆగస్టు 9—తప్పిపోయిన నేపాల్ విమానంకోసం నిన్న కూడా విమానాలు అన్వేషణ సాగించాయి. నేపాల్ విమానం తప్పిపోయి వారం రోజులయింది.

బొకారో కర్మాగారం 3 వ ప్రణాళికలో లేదుట

ఢిల్లీ, ఆగస్టు 9—

బొకారో ఉక్కు కర్మాగారాన్ని తృతీయ ప్రణాళికా కాలంలో నెలకొల్పరనీ, ప్రణాళికా అవసరాలు తీర్చుకొనడం కోసం ఇతర ఉక్కు కర్మాగారాల విస్తరణ కార్యక్రమాలను చురుకుగా అమలు జరిపే ప్రయత్నాలు జరుగుతున్నాయనీ ఉక్కు—భారీ పరిశ్రమల మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం లోక్‌సభలో నిన్న ప్రకటించారు.

26 సభ్యులు అడిగిన ప్రశ్నకు జవాబు చెప్తూ బొకారో ప్రాజెక్టు ఆర్థిక, సాంకేతిక విశేషాల పరిశీలనలను అమెరికా నిపుణుల ఇంకా పూర్తి చేయలేదని మంత్రి తెలిపారు.

శ్రీమతి యశోదారెడ్డి (కమ్యూ): ఈ బృందం తమకు నిర్దేశించిన పనిని మించి దేశం అంతటా పరిశీలనలు జరుపుతున్నమాట వాస్తవమేనా?

మంత్రి: లేదనుకొంటా.

శ్రీమతి రేణు చక్రవర్తి (కమ్యూ): విస్తరణ కార్యక్రమాలు అమలు జరిపే ప్రభుత్వ రంగంలోనేనా?

మంత్రి: అవును.

శ్రీమతి చక్రవర్తి: ఈ బృందం దేశంలో మొత్తం అవసరాలను లెక్క కట్టుతున్నదా?

మంత్రి: బొకారో కర్మాగారం మనకు అవసరమా కాదా అని పరిశీలిస్తున్నదా?

మంత్రి: బొకారో కర్మాగారం మనకు అవసరమన్న విషయం స్పష్టంగా తెలిసినది. బృందం నివేదిక కోసం వేచి ఉండాలి.

దత్తస్వీకారం బిల్లు ఆమోదం

తల్లిదండ్రులు వదలిపెట్టిన శిశువులను కానీ, తల్లిదండ్రులు ఎవరో తెలియని శిశువులను కానీ పెంచుకొనేందుకు అవకాశాలు కల్పించే బిల్లు లోక్‌సభలో ఆమోదించినది. ఈ రకమైన శిశువును హిందువుగా పెంచుకోవాలి.

బిల్లును న్యాయశాఖ మంత్రి శ్రీ అశోక్‌సేన్ ప్రవేశపెట్టారు. ఈ బిల్లు క్రింద 'సంరక్షకుడు'— అనే పదానికి అర్థం విస్తృత దృక్పథంలో ఏర్పడుతుంది. శిశువును ఆదుపాజ్ఞలలోపెట్టి సంరక్షించే వ్యక్తి 'సంరక్షకుడు' (గార్డియన్) అవుతాడు.

జనసంఘ సభ్యులు, స్వతంత్ర సభ్యుడు శ్రీ గౌరీశంకర్ తప్ప మిగతా సభ్యులంతా ఈ బిల్లును బలపరిచారు. అన్ని మతాలకు చెందేట్లు సమగ్రమైన నిబంధనావళి రూపొందించాలని కొందరు సభ్యులు కోరారు.

చర్చకు శ్రీ సేన్ జవాబు చెబుతూ ఇట్లా అన్నారు: "ఈ బిల్లు విషయంలో అభ్యంతరమల్లా ఒక ముస్లిం శిశువును ఒక హిందువు పెంచు కొంటాడేమో అనే అనుమానం ఒక్కటే. కానీ ఇట్లా జరిగే అవకాశాలు చాలా తక్కువ. తల్లిదండ్రులులేని, లేక తల్లిదండ్రులు ఎవరో తెలియ నేరానికి ఒక అనాథ శిశువును ఒక హిందూ కుటుంబానికి లేక జైన లేక సిక్కు కుటుంబానికి దత్త శిశువు అయి, వారి స్నేహాభిమానాలను పొందే అవకాశం చేయడం మంచిది కాదనుకొంటాను" (సభలో హర్షధ్వానాలు)

క్రైస్తవ వివాహాల బిల్లు

భారతదేశంలోని క్రైస్తవ వివాహాలను గురించిన శాసనాన్ని సవరించి క్రోడీకరించే బిల్లును సంయుక్త పరిశీలక సంఘానికి పంపారు.

ఇంత వరకూ ఆంగ్లేయ శాసనానికి బద్ధంగా జరుగుతున్న క్రైస్తవుల వివాహ పద్ధతులను ఈ బిల్లు సంస్కరిస్తుందని మంత్రి శ్రీ అశోక్‌సేన్ తెలిపారు. వయస్సు, సంరక్షకులు, వధూవరులమధ్య నిషేధమైన బాంధవ్యం, విడాకులు తదితర విషయాలను గురించి ఈ బిల్లును రూపొందించారు.

బారౌనీ నుంచి ఢిల్లీకి, కలకత్తాకు పెట్రోలియంగొట్టాల ఏర్పాటుకై ఇటలీ సంస్థ ఒక పథకాన్ని సమర్పించినట్లు గనులు ఇంధనాల మంత్రి శ్రీ కె. డి. మాలవీయ తెలిపారు.

అమెరికా గోధుమలో విషం కలిసినట్లు దేశంలో రెండు చోట్ల తప్ప మరెక్కడి నుంచి ఫిర్యాదులు రాలేదనీ, ఈ గోధుమలతో చేసిన పదార్థాలు తినడం వల్ల 60 మందికి పక్షవాతం వచ్చినట్లు ఆహార మంత్రి శ్రీ పాటిల్ చెప్పారు.

ఆంధ్ర నూతన రైలుమార్గాల నిర్మాణ కార్యక్రమం వాయిదా

ఢిల్లీ, ఆగస్టు 9—తృతీయ ప్రణాళికా కార్యక్రమాలకు ఆర్థిక వనరులు చాల లోపంగా వున్నందున, ఆంధ్రప్రదేశ్‌లో నిర్మించ తలపెట్టిన 7 నూతన రైలు మార్గాల నిర్మాణం వాయిదా పడిందనీ, ఈ కార్యక్రమం తృతీయ ప్రణాళికా కాలంలో వీలుకాదనీ శ్రీ పి. కె. కుమారన్ అడిగిన ప్రశ్నకు సమాధానం చెబుతూ రైల్వేశాఖ ఉపమంత్రి రాజ్యసభలో అన్నారు.

లండన్, ఆగస్టు 9—బ్రిటిష్‌ఉత్తరువును ఉల్లంఘిస్తూ సంచరిస్తున్న అమెరికన్ [illegible]కుడు రాక్‌వెల్‌ను అరెస్టుచేశారు.

ఆంధ్ర గవర్నరుగా జనరల్ శ్రీనగేశ్

శ్రీ కె. సి. రెడ్డికి పంజాబు గవర్నరు పదవి

ఢిల్లీ, ఆగస్టు 9—

ఆంధ్రప్రదేశ్ గవర్నర్‌గా ప్రస్తుతం అస్సాం గవర్నర్ శ్రీనగేశ్‌ను, పంజాబ్ గవర్నర్‌గా కేంద్ర వాణిజ్యశాఖ మంత్రి శ్రీ కె. సి. రెడ్డిని నియమిస్తూ కేంద్రం ఒక ప్రకటన చేసింది.

ప్రస్తుతం పంజాబు గవర్నర్‌గా పని చేస్తున్న శ్రీ ఎన్. వి. గాడ్గిల్ గవర్నర్ పదవి నుంచి విరమించుకోవాలని తాను ఇదివరకే కోరి ఉందున ఈ విధంగా జరిగిందట.

అస్సాం గవర్నర్‌గా జనరల్ శ్రీ శ్రీనగేశ్ స్థానే కేంద్ర ప్రణాళికామండలి సభ్యుడు శ్రీ విష్ణుసహాయ్‌ను నియమించారు.

ఈ నూతన నియామకాలు సెప్టెంబరు 1 నుంచి అమలులోనికి వస్తుంది. సెప్టెంబరు 15 అస్సాం గవర్నర్ శ్రీ శ్రీనగేశ్, కేంద్ర ప్రణాళికా మండలి సభ్యులు శ్రీ విష్ణుసహాయ్ నూతన పదవులను స్వీకరిస్తారు. పంజాబ్ గవర్నర్ పదవిని శ్రీ కె. సి. రెడ్డి సెప్టెంబరు 15న స్వీకరిస్తారని తెలుస్తున్నది.

శ్రీ హెచ్. వి. కామత్ అరెస్టు

భోపాల్, ఆగస్టు 9—భోపాల్‌లో ప్రస్తుతం ప్రజాసోషలిస్టు పార్టీ కార్యకర్తలు శిస్తు నివారణ ఉద్యమం లేవదీశారు. ఈ ఉద్యమ ఫలితంగా చాలవరకూ ప్రదర్శనలు జరిగాయి. ఈ సందర్భంలో పోలీసులు 229 మంది ప్రజాసోషలిస్టులను అరెస్టు చేశారు. అరెస్టు అయిన వారిలో పార్లమెంటు సభ్యుడు శ్రీ హెచ్. వి. కామత్ కూడా వున్నారు.

కార్మిక సంఘాలపట్ల యజమానుల నిర్లక్ష్యం

శ్రీ గుల్జారీలాల్ నందా వివరణ

ఢిల్లీ, ఆగస్టు 9—వివిధ రకాల కార్మిక సంఘాలను గుర్తించటంలోనూ, న్యాయ నిర్ణయాలను కాలదన్నటంలోనూ హెచ్చుగా పారిశ్రామిక యజమానులు క్రమశిక్షణ విధానాలను భిన్నపరుస్తున్నారనీ, ఇటువంటి చర్యల ఫలితంగా పరిశ్రమలలో అశాంతి వాతావరణం హెచ్చుగా ప్రబలినదనీ కేంద్ర కార్మిక మంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా అన్నారు.

ఢిల్లీలో 3 రోజులపాటు జరుగునున్న కార్మిక మహాసభలకు శ్రీ నందా అధ్యక్షత వహించారు. వారీ క్రింది విధంగా అన్నారు: యజమానులు అందరూ చట్టహితమైన కార్మిక సంఘాలను గుర్తించి, న్యాయ నిర్ణయాలకు కట్టుబడి వుండాలి. కార్మిక తగాదాలలో హెచ్చు భాగం యజమానుల అవకతవకలే గోచరిస్తున్నవి.

వివిధ కార్మిక సంఘాలమధ్య భేదాభిప్రాయాలు చెలరేగుతున్నవనీ, దానివల్ల కార్మిక తగాదాలలో పరిష్కార మార్గాలు చాల క్లిష్టతరం అవుతున్నవనీ కార్మిక సంఘాల ప్రతినిధులు అన్నారు. అవసరమైన సభ్యతగల సంఘాలు, ఇతర అర్హతలన్నీ వున్నప్పుడు, అటువంటి సంఘాలను విధిగా గుర్తించవలసి వుంటుందని శ్రీ నందా తెలియజేశారు. ఒకే సంఘం ఏర్పాటైన తర్వాత, అందుకు అనుబంధంగా సృష్టింపబడే ఇతర సంఘాలు తగాదాలు రెచ్చగొట్టరాదని మంత్రి హితవు చెప్పారు. యజమానులు అందరూ ఒక తాటిపై నిలబడినప్పుడు

(మిగత 2 వ పేజీలో)

సమితి పరిశీలకులపై పాక్ సైనికుల కాల్పులు

జమ్మూ, ఆగస్టు 9—సమితికి చెందిన ఒక పరిశీలకునిపై పాకిస్తాన్ సైనికులు క్రిందటి సోమవారంనాడు కాల్పులు జరిపినట్లు నిన్న ఇక్కడకు వార్త చేరినది. ఇక్కడకు సుమారు 50 మైళ్ల దూరంలో పూంచ్ ప్రాంతంలోగల కందేర్, బురేజల్ గ్రామాలకు సమితి పరిశీలకుడు వెళ్లాడు. అంతకుముందు అక్కడ జరిగిన కాల్పుల సంఘటనను దర్యాప్తు చేయడానికై ఆయన వెళ్ళారు. జీప్ దిగి కాల్పులు జరిగిన ప్రదేశానికి నడిచి వెడుతూండగా పాకిస్తాన్ సైనికులు ఆయనపై కాల్పులు జరిపారు. ఆయన వెంటనే సమితి పతకాన్ని గాలిలో వూపారు. తర్వాత కొద్దిసేపటికి సైనికులు కాల్పులు ఆపుచేశారు.

నేపాల్ సైనికులకు విప్లవకారులకు యుద్ధం

ఖాట్మండూ, ఆగస్టు 9—ఖాట్మాండూకు 7 మైళ్ళ దూరంలోగల ధోరీ ప్రాంతంలో నేపాల్ సైనికులకు, తిరుగుబాటుదారులకు మధ్య సంఘర్షణ జరిగినట్లు నిన్న వార్తలు వచ్చాయి. తిరుగుబాటుదారులు ఆదివారం ఆదివారం మధ్యాహ్నం దాడి చేసినట్లు వార్తలు పేర్కొన్నాయి.

పాక్ చే 3 నెలల్లో 93 అతిక్రమణలు!

అయూబ్‌ను కలుసుకొనే ఏర్పాటు ప్రస్తుతానికి లేదని ప్రధాని నెహ్రూ ప్రకటన

ఢిల్లీ, ఆగస్టు 9—

పాకిస్తాన్ సైన్యాలు జమ్మూ కాశ్మీర్‌లలో గత మూడు నెలలలో 93 సార్లు అతిక్రమణలు జరిపి నిర్యుద్ధ ఒప్పందాన్ని ఉల్లంఘించాయని ప్రధాని శ్రీ నెహ్రూ లోక్‌సభలో తెలిపారు.

శ్రీ ఎస్. ఎస్. దాసు ప్రశ్నకు సమాధానం చెప్తూ 79 సంఘటనల విషయంలో భారత ప్రభుత్వం ఐక్యరాజ్య సమితి ఉద్యోగులకు ఫిర్యాదుచేసినట్లు, ఐదు సంఘటనల విషయంలో పాకిస్తాన్‌పై నేరాన్ని దృఢపరుస్తూ సమితి ప్రధాన సైనిక పరిశీలకులకు తీర్పు ఇచ్చినట్లు శ్రీ నెహ్రూ వెల్లడించారు. 10 సంఘటనలపై ఫిర్యాదులను త్రోసిపుచ్చినట్లు మరి 64 సంఘటనల విషయంలో తీర్పు చెప్పవలసి ఉన్నదనీ రుజువయిన అతిక్రమణ నేరాల విషయంలో మాత్రం పాకిస్తాన్‌కు తీవ్రమైన ఆక్షేపణ తెలియచేసినట్లు కూడా శ్రీ నెహ్రూ తెలిపారు.

పాకిస్తాన్ అధ్యక్షుడు శ్రీ అయూబ్‌ఖాన్‌ను కలుసుకునే ఏర్పాట్లు ఏవీ ప్రస్తుతానికి లేవని శ్రీ నెహ్రూ ప్రకటించారు. తూర్పు పాకిస్తాన్‌లోని నౌఖాలీజిల్లా చేమోహాని బజారులో హిందూ అల్పసంఖ్యాకులకు ప్రతికూలంగా జరిగిన సంఘటనలను గురించిన ప్రశ్నకు జవాబిస్తూ శ్రీ నెహ్రూ పై విషయాన్ని తెలిపారు.

శ్రీ డి. సి. శర్మ: భారతదేశంలో ఈ రకమైన సంఘటన ఎంత చిన్నది జరిగినా పాకిస్తాన్ విదేశాంగమంత్రి విరుచుకు పడతాడు. తూర్పు పాకిస్తాన్‌లో అంత తీవ్రమైన సంఘటనలు జరుగుతున్నా అక్కడి మన ప్రతినిధులకు చీమ కుట్టినట్లయినా ఉండదేం?

శ్రీ నెహ్రూ: అయితే ఏమి చెయ్యమంటారు? ఔచిత్యం ప్రయోజనం లేకుండా పూరకే అరవడం ఎందుకు? అల్పసంఖ్యాకుల శ్రేయస్సు విషయంలో ఉభయదేశాలమధ్య ఒప్పందం ఉన్నది. దానిని పాటించాలని పాకిస్తాన్‌కు హెచ్చరిస్తాము.

గోవాలో భారతీయ చట్టాల అమలుకు కృషి

గోవా, డయ్యూ డామన్‌లలో కూడా మిగతా భారతదేశంలోని ముఖ్య శాసనాలను అమలు జరిపే విషయమై కేంద్ర ప్రభుత్వం పరిశీలిస్తున్నట్లు శ్రీ ఇంద్రజిత్‌గుప్తాకు విదేశాంగ శాఖ ఉపమంత్రి దినేశ్‌గుప్తా తెలిపారు.

శ్రీ నెహ్రూ: భారతీయ రాజ్యాంగ విరుద్ధమైన పోర్చుగీసు చట్టాలను తొలగించడమే ఈ ప్రయత్నంలో కేంద్ర ప్రభుత్వ లక్ష్యం.

బాలల చలనచిత్ర సంఘ కార్యకలాపాలను ముగ్గురు ప్రభుత్వోద్యోగులు పరిశీలిస్తున్నట్లు త్వరలోనే నివేదికలు సమర్పిస్తారనీ సమాచార శాఖ ఉపమంత్రి శ్రీ శ్యామ్‌నాథ్ తెలిపారు.

జనతాకారు పథకం వాయిదా: రైలు ప్రమాదాలపై చర్చ

జనతాకారు పథకం అమలు ప్రయత్నాన్ని ప్రస్తుతానికి వాయిదా వేయాలని కేంద్ర ప్రభుత్వం నిశ్చయించినట్లు భారీ పరిశ్రమలశాఖమంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం ప్రకటించారు.

ఇటీవలి రైలు ప్రమాదాలను గురించి చర్చ జరగాలని శ్రీ ఎస్. ఎన్. బెనర్జీ కోరగా ఈ సూచనను పరిశీలిస్తానని సభాపతి శ్రీ హుకుమ్‌సింగ్ హామీ యిచ్చారు.

జూన్ 23—ఆగస్టు 3 మధ్య 15 రైలు ప్రమాదాలు జరిగాయనీ, మొత్తం 72 మంది మరణించారనీ, 164 మందికి గాయాలు తగిలాయనీ రైల్వేమంత్రి సర్దార్ స్వరణ్‌సింగ్ తెలిపారు.

ఔషధాలకు ప్రభుత్వ గిడ్డంగులు

ధరల అదుపుకృషి: రాష్ట్ర వైద్యశాఖ మంత్రి వివరణ

హైదరాబాదు, జులై 9—ఔషధాల ధరలు పెరుగకుండా కొంత అదుపులో వుంచుతూ, రోగులకు కల్తీ మందుల సరఫరా కాకుండా చూడటానికి ప్రభుత్వమే ఒక ఔషధ గిడ్డంగులు ఏర్పాటుచేసే విషయమై పరిశీలిస్తామని రాష్ట్ర వైద్యశాఖ మంత్రి శ్రీ యార్లగడ్డ శివరావు ప్రసాద్ పత్రికా విలేఖరులతో అన్నారు.

కల్తీ మందులు అమ్మటం చాలవరకూ అపచారమనీ, ఇటువంటి చర్యలకు పూనుకున్నవారిని కఠినంగా శిక్షించాలని మంత్రి అన్నారు. రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖలను విలీనం చేయటం, దేశీయ వైద్యాభివృద్ధికి ప్రత్యేకశాఖను ఏర్పాటుచేయటం లాంటి ప్రతిపాదనలను పూర్తిగా పరిశీలించనిదే అంతిమ నిర్ణయాలు చేయటానికి వీలులేదని వారన్నారు. ప్రభుత్వంపై ప్రతిపాదన అన్నింటినీ పరిశీలిస్తుందని వారన్నారు. దేశీయ వైద్యాన్ని గురించి అంతిమ నిర్ణయాలు చేయటానికి ముందుగా మాల్‌కోటే సంఘ నివేదికను పరిశీలించాలనీ, ఈ నివేదికపై ఎదురు చూస్తున్నామనీ, రాష్ట్రంలో సంతాన నిరోధక ఔషధాలను ఉత్పత్తి చేయటానికి ఇంతవరకూ ఎవరుగానీ ముందుకు రావటంలేదనీ, ఈ కర్మాగారంలో ఉత్పత్తి కానున్న మందులన్నీ ప్రభుత్వమే కొంటుందని హామీ కూడా ఇచ్చామనీ మంత్రి తెలియజేశారు.

తిరుపతిలో కొళాయిల సంఖ్య పెంచవీల్లేదు

తిరుపతి, ఆగసు 9—గత సంవత్సరం పురపాలక సంఘం తిరుపతిలో నీరు సరఫరా అధికం చేసే నిమిత్తం బజారు కొళాయిలను 167 నుండి 200 కి పెంచటానికీ, ఇండ్ల కొళాయిల సంఖ్యను 941 నుండి 1000 కి పెంచటానికీ అనుమతికై ప్రభుత్వ ఇంజనీర్‌ను కోరారు. సూపరింటెండింగ్ ఇంజనీర్ పరిశీలించి ప్రస్తుతమున్న కొళాయిలకే ప్రతి రోజూ 4,42,100 గ్యాలన్ల నీరు కావాలనీ, కానీ రోజుకు ప్రస్తుతం 3,59,000 గ్యాలన్ల నీరే లభిస్తున్నదనీ తెల్పి, సంఖ్యను పెంచటానికి అనుమతి నిరాకరించారు. రోజుకు 4,50,000 గ్యాలన్ల నీరు లభించటానికి చర్య తీసుకోమని సలహా ఇచ్చారు.

పురపాలక సంఘం ఈ విషయమై ఇంజనీరు పునరాలోచన చేయవలసినదిగా కోరారు. (మ.వి.)

చైనాలో భారత దౌత్య సిబ్బందికి అగౌరవం!

ఢిల్లీ, ఆగస్టు 9—

పెకింగ్‌లో భారతీయ దౌత్యోద్యోగులు కొందరిని చైనావారు అగౌరవపరచిన సంఘటనలు కొన్ని ఉన్నాయని ప్రధాని శ్రీ నెహ్రూ లోక్‌సభలో అంగీకరించారు.

శ్రీ నాథ్‌పాయ్‌కి జవాబు చెప్తూ ఇటువంటి సంఘటనలు తరుచు జరిగేవికావని శ్రీ నెహ్రూ అన్నారు.

పెకింగ్‌లోనూ, టిబెట్‌లోనూ భారతీయ దౌత్య సిబ్బందిపై ఆంక్షలు నిబంధనలు ఇంకా ఉన్నాయనీ అయితే వాటిని ఇంకా తీవ్రతరం చేయడంమాత్రం జరగలేదనీ శ్రీ పి. కె. దేవ్‌కు విదేశాంగశాఖ ఉపమంత్రి శ్రీ దినేశ్ సింగ్ తెలిపారు.

శ్రీ నెహ్రూ: ముఖ్యంగా భారతీయ దౌత్యోద్యోగుల కదలికలపై ఈ ఆంక్షలు విధించారు. అనుమతిలేకుండా వారు 20 కిలోమీటర్లదూరం మించి కదలకూడదు. మరికొన్ని ఆంక్షలు కూడా ఉన్నాయి. కానీ వాటి తొలగింపుకు భారతదేశం ప్రయత్నిస్తున్నది.

ప్రశ్న: భారతదేశంలో రాయబారిని నియమించం—అని చైనా తెలియజేసిందా?

శ్రీ నెహ్రూ: లేదు.

టిబెట్‌లో నిర్బంధితులయిన భారతీయుల విడుదలకై ప్రయత్నాలలో అభివృద్ధి ఏమీ జరగలేదని శ్రీ భక్తదర్శన్‌కు శ్రీ నెహ్రూ తెలిపారు.

BELL'S
ARROWROOT
For Quality
P.V.ITTOOP
POST BOX 431 MADRAS-5

బెల్సు ఆరో రూటుకు
స్టాకిస్టులు కావలెను



మీకు
'ZEPHROL'
TRADE MARK BRAND
'జెఫ్రోల్'
కాఫ్ సిరప్
అవసరం
దగ్గులను త్వరగా
నిలుపును
పిల్లలకు ప్రీతైనది
'జెఫ్రోల్'

నిర్మాతలు
మే అండ్ బేకర్ లిమిటెడ్
మే అండ్ బేకర్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్
బొంబాయి . కలకత్తా . గౌహాతి . మద్రాస్
ఢిల్లీ

హామార్లిక్స్
సెంటు
[illegible]

రీజనల్ ఆఫీసు (ఆంధ్రప్రదేశ్)
ఎంప్లాయీస్ స్టేట్ ఇన్సూరెన్సు కార్పొరేషన్
లేబర్, ఎంప్లాయిమెంటు మంత్రిత్వశాఖ, ఇండియా గవర్నమెంటు
462 (ఏ) 14 ముషిరాబాద్, (పి. ఓ.)
హైదరాబాద్—20.

టెండరు నోటీసు

కార్పొరేషను ఫారములు అచ్చు వేయుటకై పేపరు ఖరీదు కలుపుకుని, పేరొందిన ఫరములనుండి సీల్డు టెండర్లు కోరబడుతున్నవి. సదరు టెండర్లు చివర పంపుటకుదారువేది 31—8—62 సా. 5 గం. వరకు తీసుకొనబడి 1—9—62 ఉ. 11 గం. కు హాజరైన టెండరుదారుల సమక్షమున తెరువబడును. అచ్చు వేయవలసిన ఫారముల పూర్తి వివరములు, స్పెసిఫికేషనులు స్పెసిమెన్ ఫారములు, టెండరు షరతులు వగైరా ఉచితంగా ఈ ఆఫీసు నుంచి 31—8—62 వరకు ఉ. 10 గం. నుంచి సా. 4 గం. వరకు పొందవచ్చును. టెండరుకు రు. 200—ధరావతు సొమ్ము చెల్లించవలెను. సదరు సొమ్ము నగదుగా టెండరుతో పంపవలెను. 7లుపొందిన టెండరుదారులు ఆర్డరు విలువలో 5 పర్సెంటు నగదు సెక్యూరిటీ చెల్లించవలెను.

బి. డి. చోప్రా,
రీజనల్ డైరెక్టరు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
ప్రజారోగ్య,యింజనీరింగ్ శాఖ

విశాఖపట్నం నీటి సరఫరా అభివృద్ధి— తాడిపూడి రిజర్వాయరు పథకం స్టేజ్ 2 బి— విశాఖపట్నంలోని బ్లాకు 3, 4 కొరకు ప్రస్తుతం ఉన్న హైలెవల్ సర్వీసువద్ద 7.27 గ్యాలనుల నీటి పరిమాణంగల (గ్రౌండు లెవల్ సర్వీసు రిజర్వాయరు నిర్మించడం.

కంట్రాక్టు విధానం	ఎల్. ఎస్.
కంట్రాక్టు మొత్తం	రూ. 1,50,000
ఒయానా మొత్తం	రూ. 3,750
పని పూర్తిచేయు కాలము	8 నెలలు

అ. విశాఖపట్నం — 1 లోని ప్రజారోగ్యం (అర్బన్ డివిజన్) ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, 1962 ఆగస్టు 16 వ తేదీ సా. 3—30 గంటలవరకు పై పనికి సంబంధించిన సీలు వేసిన టెండర్లను స్వీకరించి అదేరోజు సా. 4 గంటలకు టెండర్లను తెరుస్తారు.

ఆ. ప్రజారోగ్య (అర్బన్ డివిజన్) ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు కార్యాలయంలో 62 ఆగస్టు 3 వ తేదీనుండి 62 ఆగస్టు 13 వ తేదీవరకు ఆఫీసు పనిచేయు రోజులలో కంట్రాక్టు పత్రాలను పొందవచ్చును. దీనికై అమ్మకం పన్నుతోసహా రూ. 10—20 న. పై. చెల్లించాలి.

(సం) మహమ్మదు గులాంజీలానీ,
ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, (పిహెచ్)

శుభకృతునామ సంవత్సరం
శ్రావణ శుద్ధ దశమి
1962 ఆగస్టు 10, శుక్రవారం
శుద్ధ నవమి: ఉ. 6—51 గం. వరకు అపైన దశమి.
అనూరాధ: సా. 5—41 గం. వరకు
వర్జ్యం: 43—14 ఘడియలకు పైగా

ఆంధ్రప్రభ
1962 ఆగస్టు 10, శుక్రవారం

పాకిస్తాన్ పన్నాగాలు

ఇరాన్, పాకిస్తాన్, ఆఫ్ఘనిస్తాన్ దేశాలు మూడూ చేరి ఒకే సమాఖ్యగా రూపొందాలని పాకిస్తాన్ ప్రెసిడెంటు శ్రీ అయూబ్‌ఖాన్ చేసిన సూచన ఆశ్చర్యాన్ని కలిగించదు.

కానీ, ఆటువంటి సమాఖ్య నిర్మాణం కావడానికి ఆయన పేర్కొన్న కారణాలుమాత్రం పాకిస్తాన్‌తో సత్సంబంధాలను వాంఛించే ఇరుగు పొరుగుదేశాలకు ఆశ్చర్య మునేగాక, ఆందోళననుకూడా జనింపచేయడంసహజం.

ఇరాన్, పాకిస్తాన్ ఆఫ్ఘనిస్తాన్‌లు ఏక సమాఖ్యగా రూపొందడానికి శ్రీ అయూబ్ ఖాన్ పేర్కొన్న కారణాలు రెండు. పై మూడు దేశాల ప్రజలంతా ఒకే మతాన్ని అవలంబించినవారు కావడం మొదటి కారణమట. మూడు దేశాలను బలయుతమైన రాజ్యాలు చుట్టు ముట్టి ఉండడం రెండవ కారణమట. ఆ మూడు దేశాలూ ఏకంగా ఉంటేనే గాని వాటికి భద్రత లేదట.

మతానుబంధం చేత పై మూడు రాజ్యాలు ఏకం కావాలనడం పాకిస్తాన్ ప్రధాన మంత్రాలు ఏమిటో ఆహితమైనదే. కానీ, పాకిస్తాన్ పుట్టినదాదిగా ఆఫ్ఘనిస్తాన్, పాకిస్తానుల మధ్య పఖ్తూనిస్తాన్ సమస్య విషయమై తగాదా కొనసాగుతున్నది. పఖ్తూనిస్తాన్ ప్రజలకు పాక్ ప్రభుత్వం తన పరమశత్రువులుగా పరిగణిస్తూ, వారి వ్యక్తిత్వాన్ని అణిచివేస్తున్నప్పుడు మతం ఆధారంగా అట్టి సమాఖ్య ఎలా సంభవం కాగలదో చెప్పలేము.

ఒకే సమాఖ్యగా రూపొందించే ప్రయత్నం శాతపోయినా, మత సంబంధంచేత పాకిస్తాన్ ఇదివరకు అనేకమార్లు ఈజిప్టు మొదలైన అరబ్ రాజ్యాల పొత్తుకు ప్రయత్నించడం, రాజకీయ విధానాలు వేరైన కారణంగా అట్టి ప్రయత్నాలు విఫలం కావడం సుప్రసిద్ధమే.

పోతే, దేశ రక్షణ వ్యాజంపై పాకిస్తాన్ ఇదివరకే ఆగ్నేయాసియా రక్షణసంధి, బాగ్దాద్ రక్షణసంధి మొదలైన సైనిక ఒడంబడికలలో తలదూర్చింది. దానివల్ల తనకు చేకూరని రక్షణ ఈ సమాఖ్యవలన ఎల్లా సిద్ధించగలదో దురూహ్యం.

ఏది ఏమైనా, ఇరాన్, పాకిస్తాన్, ఆఫ్ఘనిస్తాన్ దేశాలు మూడూ ఏక సమాఖ్యగా రూపొందడానికి ఇచ్ఛగించిన పక్షంలో అందుకు అభ్యంతరం చెప్పేవారుండరు. కానీ, క్వెట్టా సభలో పై సూచనను చేసిన సందర్భంలోనే, ప్రెసిడెంటు అయూబ్‌ఖాన్ ఇండియాను దుయ్యబట్టడం, ఇండియా సైనిక బలాన్ని చూచి పాకిస్తాన్ సర్వదా జాగరూకత కలిగి ప్రవర్తించాలని వాకొనడం అతని రాజకీయ పరిజ్ఞానానికి గానీ, విజ్ఞతకు గానీ నిదర్శనం కాజాలదు.

సైనిక సంధులలో ప్రవేశించి ఆసియా రాజ్యాలకు కూడా అశాంతి పరిస్థితులను వ్యాపింపచేసినది పాకిస్తాన్. మత ప్రాతిపదికపై కాశ్మీర్ సమస్యను సృష్టించి ఇండియా పాకిస్తాన్ల మధ్య ఎడతెగని వైరుధ్యాన్ని పెంచుతున్నది పాకిస్తాన్.

అంతులేకుండా అమెరికన్ యుద్ధ సామగ్రిని చేత నిడుకొని చీటికిమాటికి భారతదేశంపై కయ్యానికి కాలుదువ్వుతున్నది పాకిస్తాన్. పలుమార్లు భారతదేశం నిర్యుద్ధ సంధికి ఆహ్వానించినా దానిని నిరాకరించి తన శాంతి 'కాముకతను' చాటుకొన్నది పాకిస్తాన్. చివరకు ఇటీవల ప్రధాని నెహ్రూ సుడివినట్లు, తన రాజకీయ సిద్ధాంతాల నన్నిటికీ తిలోదకాలిచ్చి ఇండియాపై చైనాను యుద్ధానికి పురికొల్పు దానికి సైతం ఉద్యుక్తురాలైనదీ పాకిస్తానే.

ఇట్టి సచ్చరితగల పాకిస్తాన్ ఆత్మరక్షణకై తనపాట్లు తాను పడటం తప్పులేదు గాని ఇతరులను దూషించడం మాత్రం గురివిందగింజ సామెతను గుర్తుకు తేకమానదు.

శ్రీ నందా వివరణ

(1 వ పేజీ తరువాయి)

కార్మిక సంఘాల గుర్తింపును గురించి కూడా కొన్ని నిబంధనలు ప్రవేశపెట్టగలమని మంత్రి అన్నారు.

పరిశ్రమలలో చట్టాలను ఆధారం చేసుకుని శాంతిని నెలకొల్పడం వీలుకాదని కార్మిక సంఘ అధ్యక్షుడు శ్రీ ఎస్. ఆర్. వాసవద తెలియజేశారు. యజమానులకు ఎంతో పెద్ద సంఘాలున్నా, కార్మిక సంఘాలను గుర్తించటానికి నిరాకరించడం చట్ట విరుద్ధమైన చర్య కాగలదని వారన్నారు. పారిశ్రామిక తగాదాలలో రాజీ సంప్రతింపులు విఫలమైనప్పుడు న్యాయస్థానాల తీర్పులు తప్ప వారే గత్యంతరం లేదని వారన్నారు. న్యాయస్థానాల తీర్పులకు యజమానులు కట్టుబడి వుండకపోతే ప్రభుత్వం సంజాయిషీ తాఖీదు కోరి తక్షణం తగు చర్యలు తీసుకోగలదని మంత్రి హెచ్చరించారు. కార్మికులు తమ వేతనాలను పెంచాలని కోరటం ఒక ప్రత్యేక హక్కుగా భావించరాదని వారన్నారు. కార్మిక సంక్షేమాన్ని గురించి వివిధ రాష్ట్రాల మంత్రులు కూడా హెచ్చు శ్రద్ధ తీసుకోవాలని మంత్రి విజ్ఞప్తి చేశారు.

ప్రస్తుతం దేశం మొత్తంపైన కార్మికులు, యజమానులకు ఒప్పందంగల న్యాయ నిర్ణేతలు హెచ్చుగా అక్కర లేదని భావించారు అని కార్మిక మంత్రి శ్రీ యం. జి. మూర్తి అన్నారు. ప్రభుత్వ సంస్థలుగావున్న రైల్వే, రక్షణశాఖ, పబ్లిక్‌వర్క్సు శాఖలలో కూడా కార్మిక శాసనాలు సక్రమంగా అమలు జరుగలేదని వారన్నారు.

పారిశ్రామిక వివాదాలు సంబంధాల తీరుతెన్నుల అవసరంగా పని నిలిపివేయుటలు చట్ట విరుద్ధంగా భావించాలని ఆంధ్ర కార్మిక మంత్రి శ్రీ బి. వి. సుబ్బారెడ్డి ఒక నూతన తీర్మానాన్ని ప్రతిపాదించారు. ఈ తీర్మానాన్ని కార్మిక ప్రతినిధులు హెచ్చు వ్యతిరేకత చూపించడంతో చివరికి ఆ తీర్మానం నిర్ణయానికి రాలేదు.

విన్న జరిగిన చర్చలలో కార్మికుల ఉద్యోగాలకు రక్షణ, నూతన వేతనాల అమలు అన్నీ రెండు అంశాలు మాత్రమే ప్రధానంగా చర్చకు వచ్చినవి. పై రెండు అంశాలపైన 3 గంటలపాటు చర్చలు జరిగినవి.

అర్జెంటీనాలో సైనిక తిరుగుబాటు

సైనిక కార్యదర్శి
జనరల్ లోజా రాజీనామా

బ్యూనస్‌ఎయిర్స్, ఆగస్టు 9—తనకు వ్యతిరేకంగా ప్రారంభమైన సైనిక తిరుగుబాటును అంతమొందించే నిమిత్తం అర్జెంటీనా యుద్ధ వ్యవహారాల మంత్రి జనరల్ జువాన్‌బాటిస్టా లోజా తమ పదవికి రాజీనామా ఇచ్చారని విన్న రాత్రి ఇక్కడ ప్రకటించారు.

అర్జెంటీనా ఉత్తరభాగంలోని సాల్టా రాష్ట్రంలో ఉన్న సైనిక కమాండర్ జనరల్ ఫెడరికో టొరాంజో మాంటెరో తిరుగుబాటు చేసి, అర్జెంటీనా సర్వసైన్యాధిపతి తానే అని ప్రకటించుకోవడంవల్ల, జనరల్ లోజా తాను నిర్వహిస్తూ ఉండిన అర్జెంటీనా సైనిక కార్యదర్శి పదవికి, సర్వసైన్యాధిపతి పదవికి రాజీనామా ఇచ్చారని తెలుస్తోంది.

వీరి ఈ తిరుగుబాటు పూర్తిగా సైనిక వ్యవహారాలకు సంబంధించినదేననీ, ఇది అర్జెంటీనా అధ్యక్షుడైన శ్రీ గుయిడో ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రారంభమైనది కాదనీ నిన్న ఉదయం ఇక్కడికి అందిన వార్తలు తెలియజేశాయి.

ఈ తిరుగుబాటువల్ల జనరల్ ఫెడరికో, వారి సహాయాలూ సాధించ దలచిన ఆశయాలు ముఖ్యంగా అయిదు ఉన్నాయని అభిజ్ఞులు చెబుతున్నారు. అవి ఈ విధంగా ఉన్నాయి—1. అర్జెంటీనా సైన్యంలోనికి జనరల్ లోజావల్ల పునః ప్రవేశపెట్టబడిన పెరాన్ పక్షం సైనికోద్యోగులను బలవంతాన బయటికి పంపించడం. 2. సైనిక కార్యదర్శి పదవినీ, సర్వసైన్యాధికారి పదవినీ విడదీయడం. 3. సైన్యం నడపడిక ప్రాంతీయ సైన్యాధికారులకు అమోదకరమైనదిగా ఉండేటట్లు చేయడం. 4. సైన్య స్వరూపాన్ని పునర్వ్యవస్థీకరించడం. 5. వివిధ సైనిక విభాగాలకు సంబంధించిన చిల్లర మల్లర కొరతలను తీర్చడం.

మంగుళూరు, ఆగస్టు 8—మంగుళూరు జిల్లాలో ఇంకా ఎక్కువగా బియ్యం చౌక డిపోలను స్థాపించనందుకు నిరసనగా కమ్యూనిస్టులు ఒక రోజు 'నిరసన దీక్ష' ప్రారంభ ప్రాయంగా చేశారు. సుమారు 12 వందల మంది కమ్యూనిస్టులు నిరాహారదీక్ష పూనారు.

మొజాంబిక్ ప్రాంతానికి వెంటనే స్వాతంత్ర్యం

ఇవ్వాలని సమితి సంఘంలో 11 దేశాల ప్రతిపాదన

సమితి ఆగస్టు 9—

ఆఫ్రికా తూర్పు భాగంలో తమ వలస రాజ్యంగా ఉన్న మొంజాబిక్ దేశానికి పోర్చుగల్ వెంటనే స్వాతంత్ర్యం ఇవ్వకుంటే, దానికిగాను అవసరమైతే పోర్చుగల్‌పై తగిన చర్యలు తీసుకోవాలని నేడు సమితి వలసల వ్యవహారాల సంఘంలో భారతదేశంతోపాటు మొత్తం 11 దేశాల ప్రతినిధులు ఒక తీర్మానాన్ని ప్రతిపాదించారు.

భారతదేశం, కాంబోడియా, ఎథియోపియా, మడగాస్కర్, మాలి, పోలెండ్, సిరియా, టాంగనీకా, ట్యునీషియా, రష్యా, యుగోస్లేవియాలు కలిసి ప్రతిపాదించిన ఈ తీర్మానంలో మొజాంబిక్ ప్రజలకు వ్యతిరేకంగా తీసుకొంటున్న సాయుధ చర్యలనూ, హింసా కాండలనూ పోర్చుగీసు ప్రభుత్వం వెంటనే ఆపివేయాలని కోరారు. సమితి సభ్య దేశాలు పోర్చుగల్‌కు ఆయుధాలను సరఫరా చేయడం విరమించుకోవాలని కూడా కోరారు.

మొజాంబిక్‌లోని పోర్చుగీసు విధానాలూ, చర్యలూ అంతర్జాతీయ శాంతి భద్రతలకు తీవ్రమైన ప్రమాదాన్ని తెచ్చిపెట్టే పరిస్థితిని సృష్టించుతున్నవనడంలో సందేహం లేదని పోర్చుగీసు వలసల పరిస్థితులను పరిశీలించడానికై సమితి నియమించి ఉండిన ఏడుగురు సభ్యుల ప్రత్యేక సంఘం తన నివేదికలో తెలియజేసింది.

పోర్చుగల్ వెంటనే తన వలస ప్రాంతాలకు అన్నిటికీ స్వాతంత్ర్యం ఇవ్వాలని సూచించే నివేదికను ఈ పరిశీలక సంఘం నిన్న ఆమోదించినది.

పోర్చుగల్ ప్రభుత్వం సమితి ప్రణాళికకూ, పరాధీన ప్రాంతాల విషయమై సమితి సర్వసభ్యమండలి చేసిన తీర్మానాలకూ అనుగుణంగా ప్రవర్తించేటట్లు చేయడానికై సమితి సర్వసభ్య మండలి తగు చర్యలు తీసుకోవాలని కూడా ఈ సంఘం తన నివేదికలో కోరింది.

సైనికుల పింఛను ప్రమాణాల హెచ్చింపు

ఢిల్లీ, ఆగస్టు 8—సైన్యంలోని క్రింది తరగతుల ఉద్యోగుల పింఛను ప్రమాణాలను పెంచుతూ భారత ప్రభుత్వం ఒక ప్రకటన చేసింది. ఇటీవల పౌర ప్రమాణాలను సవరించిన సందర్భంలో పింఛను ప్రమాణాలను కూడా పెంచారు. 15 సంవత్సరాలు పనిచేసిన ఎన్. జి. ఓ.లకు ఇంతవరకు నెలకు 17 రూపాయలు పింఛను ఇస్తారు. ఇంతకు ముందు వీరికి నెలకు 15 రూపాయలే ఇచ్చేవారు. 15 సంవత్సరాలకు పైన ప్రతి సంవత్సరాలు ఎక్కువ పనిచేస్తే అన్ని పదిహేను రూపాయలు అదనంగా ఇస్తారు. నౌకాదళంలో 15 సంవత్సరాలు పనిచేసిన క్రింది తరగతివారికి నెలకు 26 రూపాయలు పింఛను ఇస్తారు. 15 సంవత్సరాలు పనిచేసిన 'ఏ' వర్గం సిపాయికి నెలసరి పింఛను 27 నుంచి 30 రూపాయలకు పెంచారు.

అక్టోబర్ 2 వ అణ్వస్త్రాల వ్యతిరేక దినం

ఢిల్లీ, ఆగస్టు 8—దేశం మొత్తంపైన అక్టోబర్ 2 వ అణ్వస్త్రాల వ్యతిరేక దినాన్ని జరుపాలని అణ్వస్త్ర వ్యతిరేక మహాసభ కార్యాచరణ సంఘం తీర్మానించుకొన్నది. ఆ రోజున ఊరేగింపులు, బహిరంగసభలు, అణ్వస్త్ర నిషేధాన్ని గురించి భారతీయ భాష అన్నింటిలోనూ ఉపన్యాసాలు ప్రముఖ ప్రధాన కార్యక్రమంగా వుంటుంది.

నిన్న ఈ కార్యాచరణ సంఘం సమావేశం జరిగింది. భారతదేశానికి సంబంధించిన అన్ని ప్రాంతాల ప్రతినిధులు పాల్గొన్నారు. అణ్వస్త్ర పరీక్షలు, అణ్వస్త్రాల వినియోగాన్ని నిషేధించాలని కోరుతూ దేశం మొత్తంపైన సంతకాల ఉద్యమాన్ని కూడా ప్రారంభించాలని తీర్మానించుకొన్నారు.

బెంగుళూరులో చిన్నకారు తయారి

ఢిల్లీ, ఆగస్టు 8—బెంగుళూరులోని హిందూస్తాన్ విమానోత్పత్తి కర్మాగారంవారు ఒక తేలికైన చిన్నకారును తయారు చేసినారనీ, దీనికి నాలుగు తలుపులుంటాయనీ, ఐదుగురు కూర్చోనవచ్చుననీ, 25 పౌండ్ల సామాను తీసుకెళ్ళవచ్చుననీ రక్షణమంత్రి శ్రీ కృష్ణమీనన్ లోకసభలో చెప్పారు. దీని ఇంజనును కూడా అక్కడే తీర్చిదిద్దారట.

ఆకాశవాణి హిందీని సరళంచేసే ప్రయత్నం

ఢిల్లీ, ఆగస్టు 8—ఆకాశవాణి ప్రసారాలలో ఉపయోగించే హిందీని సరళం చేయటానికి తగు సలహా లిచ్చే నిమిత్తం ఈ క్రిందివారితో ఒక సంఘాన్ని ఏర్పాటు చేసినట్లు డా. బెజవాడ గోపాలరెడ్డి ప్రకటించారు:—శ్రీయుతులు మామా వారేర్కార్, గోపాల్‌సింగ్, గంగా శరణ్ సిన్హా, రాంధారి సిన్హా దినకర్, మోటూరి సత్యనారాయణ, సేథ్ గోవింద్‌దాస్, మహావీర్ త్యాగి, హెచ్. ఎన్. ముఖర్జీ, ప్రకాశ్ వీర్ శాస్త్రి, నవల్ ప్రభాకర్, లలిత్ సేన్.

భారత దేశంపై పాక్ దుష్ప్రచారం

వీలైనంతగా ప్రతిప్రచారం

ఢిల్లీ, ఆగస్టు 5—విదేశాలలో పాకిస్తాన్ వారు భారతదేశంపై చేస్తున్న దుష్ప్రచారాలను ఎదుర్కొనటానికి భారత ప్రభుత్వం ఏమి చేస్తున్నదని రాజ్యసభలో శ్రీ సత్యచరణ్ శాస్త్రి అడగగా, ప్రధాని నెహ్రూ ఇస్తే సమాధానమిచ్చారు:—

"అవసరమైనప్పుడల్లా అటువంటి ప్రకటనలను ఖండిస్తూ ఉంటాము. కానీ ప్రతి ప్రకటన చేసిన వెంటనే మనం చెప్పే అంశాలనన్నింటినీ ఆ ఆ దేశాలవారు నమ్ముతారనే మనం అనుకోరాదు. మనకు గూడా ఇతరదేశాలను గురించి సరిగా తెలియదు. అసలు ఏదేశంవారికి ఆ దేశంలో జరిగే సంగతులే తెలియవు. ఈ ప్రచారాలనూ, సంఘటనలనూ గమనిస్తూ పోవటం కష్టం. ఇవిగాక కొందరికి కొన్నిద్వేషాలు ఉంటూ ఉంటాయి. ఇవన్నీ చిక్కులే. అయినా, సాధ్యమైనంతవరకూ, భారతవైఖరిని గూడా వివరిస్తూ ఉంటాము."

కార్మికుల పనికాలం

పారిశ్రామికులలోని కార్మికుల చేత వారానికి 40 గంటలు మించి పనిచేయించకూడదన్న అంతర్జాతీయ కార్మిక సమ్మేళన సిఫారసు భారతదేశంలో ప్రస్తుత పరిస్థితులలో ఆచరణయోగ్యంకాదని శ్రీ బి. ఎస్. భార్గవకు కార్మికశాఖ సహాయమంత్రి శ్రీ హాతీ రాజ్యసభలో తెలిపారు.

కూలంకషమైన పరిజ్ఞానం లేకుంటే రాణించరు

న్యాయశాస్త్ర విద్యార్థులతో
శ్రీ బి. పి. సిన్హా సలహా

మద్రాసు, ఆగస్టు 9—న్యాయశాస్త్రం చదివే విద్యార్థులు తమ పాఠ్య విషయాలను, విస్తృతంగానూ, శ్రద్ధాసక్తులతోనూ చదవాలనీ, కూలంకషమైన పరిజ్ఞానం లేనిదే న్యాయవాద వృత్తిలో రాణించరని భారత ప్రధాన న్యాయమూర్తి శ్రీ బి. పి. సిన్హా అన్నారు. నిన్న సాయంత్రం ఇక్కడ న్యాయ కళాశాలలో ప్రసంగిస్తూ వారు పై విధంగా సలహా ఇచ్చారు.

జకార్తాకు భారత ఆవ్రో విమానం రాక

జకార్తా, ఆగస్టు 8—భారతదేశంలో నిర్మించిన ఆవ్రో 748 విమానం "స్మృతి" ఇండొనేషియా ప్రభుత్వ ఆహ్వానంపై నిన్న ఇక్కడకు చేరింది. విమానంలో 13 మంది సిబ్బంది వున్నారు. భారత విమాన దళానికి చెందిన కెప్టెన్ ఖాన్నా ఈ సిబ్బందికి నాయకుడు. అమ్మకాలను పెంపొందించడానికి పది రోజులు పర్యటించే నిమిత్తం ఈ విమానం వచ్చింది.

లలితకళా అకాడమి కార్యవర్గం

బెంగుళూరు, ఆగస్టు 9—కేంద్ర లలిత కళా అకాడమీ ఉపాధ్యక్షుడుగా ఆచార్య ఎన్. ఎస్. బెంద్రే నిన్న ఎన్నికైనారు. ఈ అకాడమీ అధ్యక్షుడు గుజరాత్ గవర్నర్ శ్రీ మెహ్దీ నవాజ్ అకాడమీ సర్వసభ్య మండలి సమావేశంలో ఈ ఎన్నిక జరిగింది. కార్యవర్గ సభ్యులుగా ఈ క్రిందివారు ఎన్నికైనారు: శ్రీ ముల్క్‌రాజ్ ఆనంద్, ఆచార్య ప్రదోష్‌దాస్ గుప్త, శ్రీ కె. సి. ఎస్. పణిక్కర్, శ్రీ ఠాకూర్‌సింగ్, శ్రీ గోపాల్ ఘోష్, శ్రీ ఎం. వి. ఎస్. నార్లీ, కారల్ జె. ఖండలవాలా, శ్రీ విమల్ కుమార్, శ్రీ టి. కె. శుక్ల.

నవాబ్ సికందర్ మృతి

హైదరాబాదు, ఆగస్టు 9—నిజాం నవాబ్‌కు చాల సన్నిహిత బంధువు, ప్రముఖ ఉర్దూ కవి, సంగీత విద్వాంసుడు అయిన నవాబ్ సికిందర్ నవాబ్‌జంగ్ (68) ఈ దినం ఉదయం మరణించారు.

లైలాబేగం మృతి

నిజాం నవాబు రాణులలో ఒకరైన లైలా బేగం (48) ఈ దినం ఉదయం మరణించారు. వారు అంతఃపుర రాణివాసంలో చాల ప్రధానమైనవారు. ఈమెకు 5 గురు పుత్రులు, ఇద్దరు కుమార్తెలు వున్నారు. జుడా మసీదులో అంత్యక్రియలు జరిగినవి.

ఇండొనీషియాకు రష్యానుండి మళ్లీ మూడు విమానదళాలు

జకార్తా, ఆగస్టు 9— ఇండోనీషియా వైమానిక బలానికి నేడు మళ్ళీ రష్యా నుండి శబ్దాధిక వేగంతో నడిచే విమానాలతో కూడిన మూడు విమాన దళాలు వచ్చి కలిశాయనీ, అందులో మిగ్ యుద్ధ విమానాల దళం ఒకటీ మిగ్ 21 యుద్ధ విమానాల దళం ఒకటీ, టి. యు—16 బాంబర్ విమానాల దళం ఒకటీ ఉన్నాయనీ నేడు "అంటారా" వార్తా సంస్థ ప్రకటించింది.

ఇక జాతీయ విత్తనాల సంస్థ

ఈసంవత్సరం చక్కెర ఎగుమతి

ఢిల్లీ, ఆగస్టు 9—మేలురకం విత్తనాలను ఉత్పత్తి చేసేవారికి ఆర్థిక సహాయం చేయడానికీ, సాంకేతిక సలహాలు ఇవ్వడానికీ జాతీయ విత్తనాల సంస్థ నొకదానిని ప్రభుత్వం త్వరలోనే స్థాపించనున్నట్లు వ్యవసాయశాఖలో మంత్రి శ్రీ రావ్‌సుభాగ్ సింగ్ రాజ్యసభలో ప్రకటించారు.

శ్రీ భార్గవ ప్రశ్నకు జవాబిస్తూ ఈ సంస్థను భారతీయ కంపెనీల చట్టంక్రింద నమోదు చేస్తారని శ్రీ సింగ్ తెలిపారు.

రాష్ట్రాలలో మేలురకం విత్తనాలను సహకార సంస్థలు లేక నిర్ణీత వ్యక్తులు లేక జాయింట్ స్టాక్ సంస్థల బాధ్యతపై ఉత్పత్తి చేస్తారు.

ఈ సంవత్సరం 410 లక్షల మెట్రిక్ టన్నుల చక్కెరను ఎగుమతి చేయాలని కేంద్ర ప్రభుత్వం నిశ్చయించినట్లు ఆహారశాఖ ఉపమంత్రి శ్రీ ఎ. ఎం. థామస్ తెలిపారు.

భారతదేశం ఈ సంవత్సరం అప్పుడే అమెరికాకు 42572 మెట్రిక్ టన్నులు, కెనడాకు 101280 టన్నులు, మలయాకు 50800 టన్నులు, ఇతరత్రా 57380 టన్నుల చక్కెర ఎగుమతి చేసినట్లు ఉపమంత్రి తెలిపారు.

రస్క్ - డోబ్రినిన్ సంప్రదింపులు

బెర్లిన్ నిరాయుధీకరణ సమస్యలను గురించి

వాషింగ్టన్, ఆగస్టు 9— అమెరికా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ డీన్‌రస్క్, నేడు అమెరికాలోని రష్యా రాయబారి శ్రీ అనటోలీ డోబ్రినిన్‌ను పిలిపించుకొని 70 నిమిషాల కాలం విదేశాంగ శాఖ కార్యాలయంలో కూర్చొని నిరాయుధీకరణ, బెర్లిన్ సమస్యలను గురించి చర్చలు జరిపారు.

ఈ సంప్రదింపులలో శ్రీ రస్క్ ఎక్కువ భాగం నిరాయుధీకరణ సమస్యను గురించే ప్రసంగించారనీ, నిరాయుధీకరణ కార్యక్రమానికి అమెరికా, రష్యాలకూ, పరస్పరం ఆమోదయోగ్యమైన అణ్వస్త్ర పాటవ పరీక్షల నిషేధం ఒడంబడికను కుదుర్చుకొనే వ్యవహారానికి అమెరికా ఇస్తున్న ప్రాముఖ్యాన్ని గురించి నొక్కి చెప్పారని అమెరికా విదేశాంగ శాఖోద్యోగి ఒకరు చెప్పారు.

ఇటీవలనే రష్యా నుండి అయిదు సంవత్సరాల తన ఉద్యోగ కాలపరిమితిని పూర్తి చేసుకొని తిరిగి వచ్చిన అమెరికా రాయబారి శ్రీ లెవెల్లిన్ థామ్సన్ కూడా అమెరికా అధ్యక్షుడు శ్రీ కెన్నెడీతో సంప్రదింపులు జరిపి, అటుపిమ్మట విదేశాంగ కార్యాలయానికి వచ్చి కొన్ని నిమిషాల కాలం శ్రీ రస్క్, శ్రీ డోబ్రినిన్‌ల సంప్రదింపులలో పాల్గొన్నారు. శ్రీ థామ్సన్ తాను రష్యా నుండి తిరిగి రావడానికి పూర్వం చివరిసారిగా రష్యా ప్రధాని శ్రీ నికితా కృశ్చేవ్‌ను కలుసుకొని బెర్లిన్ విషయమై జరిపిన సంప్రదింపుల వివరాలను శ్రీ కెన్నెడీకి తెలియజేశారు.

బెర్లిన్ సమస్యపై థాంప్సన్ ఆశాభావం

ఉభయ పక్షాల వారూ కొంతెం ఉదారంగా ప్రవర్తిస్తే, బెర్లిన్ సమస్య సులభంగా పరిష్కారం మవుతుందని తాను ఇప్పటికే ఆశిస్తున్నానని శ్రీ థాంప్సన్ చెప్పారు.

పశ్చిమ బెర్లిన్ నగరంలోని ఒక స్టేషన్ వద్ద తనకు చెందిన ఒక రైలుపై బాంబు ప్రయోగం విషయమై తూర్పు జర్మనీ ప్రభుత్వం నేడు బ్రిటన్—ఫ్రాన్స్ అమెరికా దేశాలకు తన తీవ్రమైన నిరసనను తెలియజేసింది.

ఈ నగరం విషయమై నాలుగు అగ్ర రాజ్యాల వారు కుదుర్చుకొన్న ఒడంబడిక ప్రకారం బెర్లిన్ నగరంలో అంతటా రైళ్లను నడిపే హక్కు తూర్పు జర్మనీకి ఇవ్వడం జరిగింది.

బ్రిటన్ నుండి సోబ్లెన్ బహిష్కరణ

శుక్రవారం రాత్రివరకూ
కాలవ్యవధి పొడిగింపు

లండన్, ఆగస్టు 9—బ్రిటన్, అమెరికా, ఇజ్రేల్ దేశాల మధ్య అపూర్వమైన దౌత్య, న్యాయశాస్త్ర సంబంధమైన వివాదం బయలుదేరడానికి మూలకారకుడైన డా: రాబర్ట్ సోబ్లెన్‌కు క్రితంలో నిర్దేశించిన దానికంటే ఇంకా ఒక రోజు ఎక్కువగా, అంటే శుక్రవారం అర్ధరాత్రి వరకూ బ్రిటన్‌లో ఉండడానికి అనుమతి నిచ్చారు.

రష్యా గూఢచారిగా పనిచేశాడన్న నేరంపై అమెరికా న్యాయస్థానంలో జీవితాంత కారాగార వాస శిక్షను పొందిన డా:సోబ్లెన్‌ను ఇజ్రేల్‌లో అరెస్టు చేసి లండన్ మీదుగా అమెరికాకు తీసుకొని వెళ్లే సందర్భంలో దారిలో విమానంలో డా: సోబ్లెన్ ఒక కత్తితో తనదేహంపై చేసుకున్న గాయాలకు చికిత్సచేసే నిమిత్తం ఇక్కడున్న ఒక ఆసుపత్రికి తీసుకొని రావడం జరిగింది. అయితే బ్రిటన్ రాజకీయ శరణాగతి చట్టంక్రింద డా: సోబ్లెన్ ఇక్కడ విముక్తిని పొందాడు. దానితో బ్రిటన్, అమెరికా, ఇజ్రేల్ దేశాలకు దౌత్య, న్యాయశాస్త్రాలకు సంబంధించిన వివాదం బయలుదేరింది. అందువల్ల డా: సోబ్లెన్‌ను బ్రిటన్ నుండి గురువారంలోగా వెళ్లిపోవలసిందిగా బ్రిటన్ ప్రభుత్వం ఆదేశించింది. అయితే ఈ బహిష్కరణ ఉత్తర్వు కాల వ్యవధిని ఒక రోజు ఎక్కువచేస్తూ మళ్ళీ ఒక ప్రకటన చేసింది. కారణం తెలియజేయలేదు. ఈలోగా డా: సోబ్లెన్ అమెరికా అధ్యక్షునికి ఒక విజ్ఞప్తినిచేస్తూ తనను క్షమించి వదలిపెట్టవలసినదిగా ప్రార్థించారు.

రేడియో

(శనివారం, ఆగస్టు 11)

తెలుగులో వార్తలు :
ఉదయం 7; మధ్యాహ్నం 1-50
సాయంత్రం 7 గం
ఆంగ్లములో వార్తలు :
ఉదయం 8; మధ్యాహ్నం 1-30;
సాయంత్రం 9 గం.

హైదరాబాద్ (ఎ)

405.4 మీటర్లలో ఉదయం: 6—30 సుప్రభాత్, 6—35 భక్తిరంజని (విజయవాడనుండి రిలే) 6—55 కార్యక్రమ వివరణ, 7—00 తె. వా. 7—15 సంగీత శిక్షణ (విజయవాడనుండి రిలే) (7—30 విజయవాడవలె, 8—00 ఆం. వా. 8—15 హిం.వా. 8—30 బృందగానం, మధ్యాహ్నం: 11—40 ఉన్నత పాఠశాలలకు, 12—10 మాధ్యమిక పాఠశాలలకు (ఉర్దూ) 12—30 కార్మికుల కార్యక్రమము, 1—00 వనితావాణి (విజయవాడనుండి రిలే) 1—30 విశ్వవిద్యాలయాలకు; 1—50 తె. వా. 2—10 ఉ. వా. 2—30 వాతావరణ సూచన, 3—30 బాలానందం—పిల్లల కార్యక్రమం, సాయంత్రం : 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయవార్తలు 6—15 నవరస్—ఉర్దూలో కార్యక్రమం, 7—00 తె. వా. 7—15 భారత్‌కే గీత్ 7—25 శ్రోతల ఉత్తరాలకు జవాబులు (ఉర్దూ) 7—30 ప్రసంగం (విజయవాడనుండి రిలే) 8—00 హమారీ భావనా ఏక్‌హై—ప్రసంగం (హిందీ) గయా ప్రసాద్‌శాస్త్రి, 8—10 విరామ సంగీతం, 8—25 విరామ సంగీతం, 8—40 విరామ సంగీతం, 8—45 చెప్పుకోదగ్గ వార్తలు—వార్తా సమీక్ష, 9—00 ఆం. వా. 9—15 ఉ. వా. 9—30 అఖిలభారత సంగీత కార్యక్రమం, రవీంద్ర సంగీతం (ఢిల్లీనుండి రిలే) 11—00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్ (బి)

60.12 మీటర్లలో మధ్యాహ్నం: 12—10 ఎస్. భానుమతి, 2—00 ఎస్. భానుమతి, 2—30 వాతావరణ సూచన, సాయంత్రం : 6—15 గ్రామస్థుల కార్యక్రమం, 7—00 తె. వా. 7—15 గ్రామస్థుల కార్యక్రమం, 8—00 సుసరాగతాళం: విరజుమూరి వరదరాజ అయ్యంగార్, 9—15 నాటిక (విజయవాడనుండి రిలే) 11—00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ :

357.1 మీటర్లలో ఉదయం: 6—30 శుభోదయం, 6—35 భక్తిరంజని: శ్రీ వెంకటేశ్వర సుప్రభాతం, 6—55 ప్రసార తరంగిణి, 7—00 తె. వా. 7—15 సంగీత శిక్షణ 7—30 కొమాండూరి కృష్ణమాచారి: వయొలిన్, 8—00 ఆం. వా. 8—15 హిం. వా. మధ్యాహ్నం: 11—30 లలిత సంగీతం, 11—40 ఉన్నత పాఠశాలలకు (హైదరాబాద్ నుండి రిలే) 12—10 గీతమంజరి, 12—30 కార్మికుల కార్యక్రమం, (హైదరాబాద్‌నుండి రిలే) 1—00 వనితావాణి—స్త్రీల కార్యక్రమం, 1—30 విశ్వవిద్యాలయాలకు 1—50 తె. వా. 2—00 బొమ్మరిల్లు—పిల్లల కార్యక్రమం, 3—00 వాతావరణ సూచన, సాయంత్రం : 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—15 గ్రామస్థుల కార్యక్రమం, 7—00 తె. వా. 7—15 గ్రామస్థుల కార్యక్రమం, 7—30 కలకు, ప్రసంగం —జి. శ్రీరామశాస్త్రి, 7—40 ఫిల్మ్ సంగీతం, 8—00 కొమాండూరి కృష్ణమాచారి: వయొలిన్, 8—40 విరామ సంగీతం, 8—45 హైదరాబాద్‌వలె, 9—00 ఆం. వా. 9—15 నందనవనం—నాటిక, 9—30 అఖిల భారత సంగీత కార్యక్రమం, రవీంద్ర సంగీతం (ఢిల్లీనుండి రిలే) 11—00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మద్రాసు (ఏ)

416.7 మీటర్లలో ఉదయం: 6—45 మంగళగానం, 7—00 వాద్యగోష్ఠి, 8—00 మధురగీతం, మధ్యాహ్నం: 1—00 కదంబం, 1—30 గానమంజరి, 1—40 హిం. వా. 1—50 గీతమంజరి, 2—10 వయొలిన్ యుగళం: నిలయవిద్వాంసులు, 2—30 ఎ. ఆర్. కృష్ణన్, 3—00 వాతావరణ సూచన, సాయంత్రం: 5—30 శిరోమణి సదాశివబిళ్లై, 7—30 ఎన్. లలిత, 8—00 వి. ఎ. మంగళగౌరి: వీణ, 8—40 వాద్యసంగీతం, 8—45 వాద్యగోష్ఠి, 9—00 కె. ఎస్. నారాయణస్వామి: వీణ, 9—30 అఖిల భారత సంగీత కార్యక్రమం, టాగూరుకు అంజలి, రవీంద్ర సంగీతం, (బెంగాలీ, ఇతర ప్రాంతీయ భాషలలో) (ఢిల్లీనుండి రిలే) 11—00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మద్రాసు (బి)

211.3 మీటర్లలో ఉదయం: 7—00 తె. వా. 7—15 సుప్రభాతమ్—సంస్కృత కార్యక్రమం, 8—00 ఆం. వా. మధ్యాహ్నం: 1—30 ఆం. వా. 1—40 గీతమంజరి, 1—50 తె. వా. 2—00 మధురగీతం, సాయంత్రం: 5—30 పాశ్చాత్య సంగీతం, 5—50 స్థానిక ప్రకటనలు, వాణిజ్యవార్తలు 6—00 ఆం. వా. 6—20 ఆలత్తూర్ జి. నాగరాజన్ : వేణువు, 7—00 తె. వా. 7—15 సంగీతమాల, 8—20 వాద్య సంగీతం, 8—30 పి. ఎస్. నారాయణస్వామి, 9—00 ఆం. వా. 9—25 వాద్యసంగీతం, 9—30 పాశ్చాత్య సంగీతం, 11—00 ప్రసార సమాప్తి.

మద్రాసు (సి)

193.5 మీటర్లలో వివిధ భారతి (రిలే)

ఢిల్లీ, ఆగస్టు 8—ఆంధ్రప్రదేశ్‌లో దుక్క ఇనుము కర్మాగారం స్థాపించే విషయమై పరిశీలించి సిఫార్సులు చేయుటానికి ఒక సాంకేతిక సంఘాన్ని నియమించినట్లు భారీ పరిశ్రమల మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం లోకసభలో చెప్పారు.

సంగ్రహ ప్రకటనలు

కావలెను

సోషల్ వెల్‌ఫేర్ హైస్కూలు
కోరిమెర్ల, ఆత్మకూరు తా. నెల్లూరు జిల్లా.

దిగువ ఉద్యోగములకు భారత పౌరులనుండి దరఖాస్తులు కోరబడుతున్నవి.

1. తెలుగు పండిట్, విద్వాన్, పండిట్స్ ట్రెయినింగు లేదా హైయర్ గ్రేడ్ ట్రెయినింగు.
జీతం: రు. 80—4—100—5—150.

2. పీ.టి.ంగ్ ఇన్‌స్ట్రక్టర్ 3వ ఫారం ఆర్ట్సు కోర్సు లేదా నేతకో టీటిసి.
జీతం: రు. 80—4—100—5—150.

పిలిచినప్పుడు నెల్లూరు కలెక్టరు యెదుట ఇంటర్వ్యూ నిమిత్తం అభ్యర్థులు తమ స్వంత ఖర్చులతో హాజరు కావలెను.

(సం.) కె. సత్యనారాయణ ఫర్ కలెక్టర్.

టెండరు

ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడు ట్రాన్సుపోర్టు కార్పొరేషన్

ఆటోమేటిక్ టిక్కెట్ ఇష్యూయింగు మెషినులు మోడల్ నం. 12 లో వాడుటకు 2" వెడల్పు×1.1/4" వెడల్పులో 70 అ. ల పొడవు ఖాళీ టిక్కెట్ రోల్సు సప్లైచేయుటకు సీల్డు టెండర్లు కోరబడుతున్నవి.

పై వాటికి షెడ్యూల్సు టెండరు ఫారములు రు. 5—చెల్లించి మా చీఫ్ ఆఫీసరుకు (జనరల్) 1962 ఆగస్టు 16 నుంచి 24 వరకు పొందవచ్చును. పూర్తిచేసిన టెండర్లు, ఆయన ఆఫీసులో 30—8—62 మ. 2—30 గంటలవరకు తీసుకొనబడి అదేరోజు మ. 3 గం.కు తెరువబడును.

గు రు ప ర్ షా ద్,
8—8—62 చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.
ముషీరాబాద్, హైదరాబాద్(ఏపి)

ప్రకటన

మాపిత్రార్జిత సమిష్టి కుటుంబము, సుమారు ఇరువదివేల రూపాయలు విలువచేయు స్థిరాస్తి గలదు. ఆ ఆస్తి మా తాతగారైన చెన్నుపల్లి లక్ష్మయ్యగారి స్వార్జితమై యున్నది. ఆ ఆస్తికి మేము ఇరువురు సోదరులమున్నూ, మా తండ్రిగారున్నూ సమాన వాటాదారులమై యున్నాము. మా తండ్రిగారైన చెన్నుపల్లి సర్వారాయలుగారు మా సమిష్టి ఆస్తిని మాకు తెలియకుండా అన్యాక్రాంతము చేయు ఉద్దేశముతో వున్నారు. కనుక మా తండ్రిగారినుండి ఎవరు క్రయము పొందినను, ఆ ఆస్తిపై ఋణములు ఇచ్చినను, కౌలు పొందినను, దానము పొందినను, మరి ఏవిధమైన అస్తి వ్యవహారములు జరిపినను అవి చెల్లనేరవు. యిందువలన కలుగు నష్టములకు బాధ్యులు కాదు. ఈ ప్రకటన మూలముగా తెలియజేయడమైనది.

ఇట్లు,
చెన్నుపల్లి సోమసుందరరావు,
చెన్నుపల్లి కొండలరావు.

నోటీసు

విశాఖపట్టణం డి॥ జడ్జి కోర్టులో
టి. ఓ. పి. 47/1962.

పిటీషనర్లు: 1. శ్రీ పూసపాటి లక్ష్మీనరసింహరాజు, ఈ సీతారామరాజు, ఈ వేమర్మ, ఈ సూర్యవర్మ.

రెస్పాండెంటు: ఆంధ్రప్రదేశ్ స్టేట్ తరపున విశాఖపట్నం జిల్లా కలెక్టరు.

విజయనగరం తాలూకా, గొడపతి అగ్రహారం నరబరిందించేసిన డిపాజిటు పరిహార మొత్తం రు. 14,870 క్లెయిముచేస్తూ దాఖలుచేసిన పై పిటీషను విచారణకు 16—8—62 తేదీకి వాయిదా వేయబడింది. ఆక్షేపణలు తెలుపదలచినవారు ఆరోజు ఉ.11గం.కు హాజరుకావలెను.

ఏ. ప్రభాకరరావు, పిటీషనర్ల తరపు అడ్వకేట్.

ప్రకటన

క్రింద మని వెప్పిన్లు (1) పోలెక్స్ అమెరికన్ లేక్ సేన్ ప్లేనర్ 12"×4" రు. 1950/- (2) "డొమినియన్" ఇంగ్లీషు బెంచ్ ప్లేనర్ 6" రు. 1,380 (3) జెకోస్లెవేకియన్ "క్యూ" సర్ఫేసర్ సా 12" రు. 2,973 ఎక్స్‌స్టాక్ మండి లభించును. కావలసిన వారికి: ది వెల్కమ్ ఇంజనీరింగ్ కంపెనీ (ఏజెన్సీస్) పి. బి. నెం. 1909, మద్రాసు—20 లేక 1/11, ఎర్రబాలుచెట్టి వీధి, మద్రాసు—1.

టెండరు నోటీసు ప్రకటన

పశ్చిమ గోదావరిజిల్లా చింతలపూడి తాలూకా, పోలవరంగూడెం సహకార సహకార పరపతి సంఘం (నెం. ఇ. 924 రు. ఉల్మ్యా. బి.) నకు గోదాము నిర్మించుటకు రిజిష్టర్డు కాంట్రాక్టర్ల వద్దనుండి 15—8—62 తేదీ మధ్యాహ్నం గం. 2 లలోగా సీలువేసిన టెండర్లు కోరబడుచున్నవి. సదరు టెండర్లు ఆదే రోజున సాయంత్రం గం. 4 లకు సంఘము ఆఫీసులో తెరువబడి ప్రెసిడెంటుగారిచేత పరిష్కరింపబడును.

ఎస్టిమేటు మొత్తం రు. 11,300 లు
ధరావతు రు. 500 లు
పోలారంగూడెం, ముళ్ళపూడి పుల్లయ్య,
తేది 3—8—62. ప్రెసిడెంటు.

కావలెను

పేరొందిన టెక్స్‌టైల్ మిల్సు ప్రాడక్ట్సు మద్రాసు, మైసూరు, ఆంధ్రస్టేట్సులో అమ్మకములు నిర్వహించుటకు అనుభవంగల సేల్సుమెన్ కావలెను. కావలసిన జీతం తెలుపుతూ, యోగ్యతా పత్రములతో దరఖాస్తులను పంపండి.

TRADERS & TRADERS.
428 Mint Street, Madras.

మలబద్ధమును పోగొట్టుకొనుటకు

లాగ్జిల్

వాడండి. ఆహ్లాదకరమైన రుచి వాసనగల విరేచనకారి

బెంగాల్ కెమికల్

కలకత్తా బొంబాయి - కాన్పూరు.

గౌరి కాఫీ బిళ్లలు

డిపో.

నం. 10/6/187 ఉప్పలూరువారి సెరిదు, విజయవాడ-1.

నం. 4004, మారుతివీధి, సికింద్రాబాద్.

ఫాస్ఫోర్ బ్రాంజి వైర్ గేజి

60 మెష్ 2' వెడల్పు రు. 1/— చ. అ.

స్టెయిన్‌లెస్ స్టీల్ వైర్ గేజి

100 మెష్ 3' వెడల్పు రు. 18/— చ. అ.

Harishchandra & Co., Jaliwala

(పర్ఫరేటెడ్ మెటల్ షీట్సు తయారుచేయువారు)

233, అబ్దుల్ రహమాన్ వీధి, బొంబాయి-3.

Phone: 322907, 323161. Gram: "HARIJALI"

మైసూరు ఫారెస్టు డిపార్టుమెంటు

దక్షిణ కూర్గు డివిజన్, హున్సూరు, 1962 జూలై 23 వ తేదీ

ఈ ప్రకటన ద్వారా అందరి యెరుక నిమిత్తము తెలియపరచున దేమనగా యీ క్రింద తెలుపబడిన డిపోలలోగల కలపజాతులు, పరిమాణములు, డివిజనలు ఫారెస్టు ఆఫీసరు, దక్షిణ కూర్గు డివిజన్, హున్సూరు వారిచేగాని, లేక వారిచే నియమింపబడు మరే ఇతర అధికారిచే గాని బహిరంగవేలంలో విక్రయింపబడును.

డిపో వుండు స్థలము	అమ్మకపు తేదీ కాలము	అమ్మకమునకుగల పరిమాణం
కూర్గు టింబరు డిపో, హున్సూరు	1962 ఆగస్టు సెం 27 వ తేదీ, సోమవారం, 28 వ తేదీ మంగళవారం, 29 వ తేదీ బుధవారం ఉ. 10 గంటలకు.	సుమారు 1,00,000 ఘ. అ. టేకు, బీటి (శీసమాను రకము) హొన్నె, నంది, మత్తి, ఆరిమలోని, నరికాను సుమారు 10,000 టేకు గడలు, సుమారు 8,000 ఘ. అ. రంపపు మిల్లు కోత కలప.
మత్తిగూడె సెంట్రల్ డిపో, తిత్తిమతి రేంజి	1962 ఆగస్టు 30వ తేదీ గురువారం ఉ. 11 గంటలకు.	సుమారు 38,000 ఘ. అ. అడవి కలప జాతులు.
కొలంగెరె సెంట్రల్ డిపో, కంపాల్ల రేంజి.	1962 ఆగస్టు 31వ తేదీ శుక్రవారం ఉ. 11 గంటలకు.	సుమారు 50,000 ఘ. అ. అడవి కలప జాతులు.

వేలము షరతులకు, డివిజనలు ఫారెస్టు ఆఫీసరు, దక్షిణ కూర్గు డివిజను, హున్సూరు వారికి వ్రాసి తెలిసికొనవచ్చును. పిప్‌మెంటు రకములైన రోజ్‌వుడ్ మొద్దులు 1962 ఆగస్టు 27 వ తేదీ సోమవారం ఉ॥ 10 గంటలకు విక్రయింప బడును.

దక్షిణకూర్గు. (సం) వి. పి. సొగమల్లప్ప, డివిజనల్ ఫారెస్టు ఆఫీసరు.

సైనిక పాఠశాలలు

బస వసతి కలిగిన పబ్లిక్ పాఠశాలలు

కపుర్థల (పంజాబ్), చిత్తోడ్‌గడ్, జామ్‌నగర్, సతారా, కోరుకొండ, (ఆంధ్రప్రదేశ్) తిరువనంతపురం, భువనేశ్వర్, పొంచెట్‌హిల్ (పశ్చిమబెంగాల్), రేవా (మధ్యప్రదేశ్), అమరావతినగర్ (మద్రాస్).

1963 జనవరి నుండి ప్రారంభమయ్యే తరగతులకు ప్రవేశ పరీక్ష

1963 జనవరి నుండి తరగతులు ప్రారంభమయ్యే వివిధ సైనిక పాఠశాలలో ఖాళీలను భర్తీచేయుటకి 9—14 సంవత్సరాల వయస్సుకల బాలుర నుండి దరఖాస్తులు కోర బడుచున్నవి. 1962 అక్టోబరు 21 వ తేదీన యావద్భారత దేశములోను జరిగే ప్రవేశ పరీక్షలోను, ఆ తరువాత జరిగే మౌఖిక పరీక్షలోను ఉత్తీర్ణులైన అభ్యర్థులకు ఆ యా తరగతులలో ఈ క్రింద వివరించిన ప్రకారము వారివారి వయస్సుకు తగిన విధముగా ప్రవేశము లభిస్తుంది.

1963 జనవరి 2 వ తేదీ నాటికి వయస్సు :

9 సంవత్సరములు, కాని 10 సంవత్సరాలలోపు	— V క్లాసు
10 సంవత్సరాలు, కాని 11 సంవత్సరాలలోపు	— VI క్లాసు
11 సంవత్సరాలు, కాని 12 సంవత్సరాలలోపు	— VII క్లాసు
12 సంవత్సరాలు, కాని 13 సంవత్సరాలలోపు	— VIII క్లాసు
13 సంవత్సరాలు, కాని 14 సంవత్సరాలలోపు	— IX క్లాసు

పాఠ్యక్రమం: ఈ పాఠశాలలో చక్కని విద్యాబోధనతో పాటు బస వసతి, మంచి నడవడికను అలవరిచేటట్లు పాఠ్యేతర కార్యక్రమాలు, శరీర సౌష్ఠవ శిక్షణ వుంటాయి. ఈ పాఠశాలలు బాలురను ఇండియన్‌స్కూల్ సర్టిఫికేట్ పరీక్షకి, ఖడక్ వాస్లాలోని నేషనల్ డిఫెన్స్ అకాడమీ ప్రవేశ పరీక్షకి తయారు చేస్తాయి.

పాఠశాల రుసుము: బస, భోజనం, ట్యూషను, పాఠ్యపుస్తకాలు, స్టేషనరీలతో సహా ఏడాదికి రూ. 1900, లేక నెలకి రూ. 200 చొప్పున పది మాసాలు. దుస్తులకు మొదటి సంవత్సరం విద్యార్థికి రూ. 300, ఆ తరువాత ప్రతియేటా రూ. 150. జాగ్రతకు డిపాజిట్ చేయవలసిన సొమ్ము రూ. 150, ఈ సొమ్మును విద్యార్థి పాఠశాలను విడిచివెళ్ళిపోయేటప్పుడు వాపసు చేస్తారు, విద్యార్థి చిల్లర ఖర్చులకు సంవత్సరానికి రూ. 100.

స్కాలర్‌షిప్పులు: సైనిక పాఠశాలలు స్థాపింపబడిన రాష్ట్రాలలో ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు ఉదారముగా స్కాలర్‌షిప్ ప్రణాళికలను ప్రవేశపెట్టాయి.

ప్రవేశ పరీక్ష ఫలితాలను బట్టి ప్రస్తుతము పని చేస్తూన్న ఇదివరలో పనిచేసిన జె. సి. ఓ.ల, మరియు ఇతర ర్యాంకుల, మరియు రక్షణశాఖలో దానికి సమానమైన ర్యాంకులలో పనిచేసేవారి కొడుకులకు కేంద్ర ప్రభుత్వ స్కాలర్‌షిప్పులు లభిస్తాయి.

దరఖాస్తు ఫారములు, ప్రాస్పెక్టసులు: తమకు ప్రవేశము కావలసిన సైనిక పాఠశాల ప్రిన్సిపాల్స్ నుండి 1962 ఆగస్టు 15 వ తేదీ తరువాత 1 రూపాయి చెల్లించి, దరఖాస్తు ఫారములు, ప్రాస్పెక్టసులు, పొందవచ్చును.

ఆఖరు తేదీ: నిర్ణీత ఫారముల మీద 2 రూపాయల క్రాస్డ్ పోస్టలు ఆర్డరుతో సహా ప్రిన్సిపాలుకు దరఖాస్తులు చేరవలసిన ఆఖరు తేదీ 1962 సెప్టెంబరు 24

DA-62.279

మార్కెట్ ధరలు

వెండి బంగారు

మద్రాసు

మద్రాసు, ఆగస్టు 9—

సవరన్ 8 గ్రాముల	99—00
పాటా బంగారు	
10 గ్రాములు	128—00
మూసా బంగారు	
10 గ్రాములు	125—75
వెండి కడ్డీ రెడీ	
1 కిలోగ్రాము	217—50
చిల్లర ధర	
10 గ్రాములు	3—25

నూనె ధరలు

వేరుసెనగ (80 కిలో గ్రాముల బస్తా) కోరమాండల్ వెలురకం పేసవిపంట. రు. 74—00.

వేరుసెనగ నూనె, 100 కిలో గ్రాములు మద్రాసువద్ద (సుంకంతో సహా) రెడీ రు. 186—50

ఆముదం (100 కిలోగ్రాములు కాండీ తిరుపత్తూరు సరకు, మద్రాసువద్దరు. 148—00

కొబ్బరినూనె (16—6 కిలోగ్రాముల డబ్బా వస్తుతో సహా) యమ్.ఎన్. క్వైలన్‌రు. 49—00

రాజా ఆంబు రు. 48—00

సెనగపిట్టు (72—06 కిలో గ్రాముల బస్తా) ఎక్స్‌పెల్లర్ రకం రు. 30—00

చక్కెర 100 కిలోగ్రాములు టోకు ధర రు. 113—31 నుండి రు. 113—56

బొంబాయి

బొంబాయి, ఆగస్టు 9—

వెండి	213—55
వాయిదా రెడీ	214—05
బంగారం రెడీ	125—25
వాయిదా	125—00
సవరము	97—75
జ. సి. సి జరిలా ప్రత్తి మార్చి	745—00
ఆముదాలు సెప్టెంబరు	171—25
వేరుసెనగ రెడీ	49—00
ప్రత్తిగింజలు సెప్టెంబరు	106—00
అవిశనూనె రెడీ	18—40
ఆముదాలు రెడీ	34—00
అవిశగింజలు రెడీ	41—50
అవిశగింజలు	41—50
వేరుశనగగింజలు	49—00
వేరుసెనగనూనె	19—86

రాష్ట్రంలో పారిశ్రామిక వాడల పరిస్థితులు

పెట్టుబడులు విద్యుచ్ఛక్తిలోపం : శ్రీ జి. భాస్కరరావు నివేదిక

హైదరాబాదు, ఆగస్టు 8—రాష్ట్రంలోని పారిశ్రామిక వాడలకు అవసరమైన భవనాలు, యంత్ర సామగ్రి కొనుక్కోవటానికి ప్రభుత్వ సంస్థలు విరివిగా ఋణ సహాయం చేస్తూవున్నా, పారిశ్రామిక వాడలలోని విభాగాలు సరిగా పని చేయుటానికి అవసరమైన పెట్టుబడి, విద్యుచ్ఛక్తి, ముడిసరుకులు లభ్యం కానందున వాటి స్థితి ఏమంత సంతృప్తికరంగా లేదని రాష్ట్ర ఆర్థిక సహాయ మండలి గణాంకవేత్త శ్రీ జి. భాస్కరరావు తెలియజేశారు.

ఉస్మానియా విశ్వవిద్యాలయంలోని వాణిజ్య శాఖవారు ఏర్పాటుచేసిన సదస్సులో ఉపన్యసిస్తూ శ్రీ రావు ఈ క్రిందివిధంగా అన్నారు:—రాష్ట్ర ఆర్థిక సహాయ మండలి హెచ్చుగానే ఋణాలను మంజూరు చేస్తున్నది. కానీ ఈ సహాయం ఏ కొద్దిమందో మాత్రమే పొందగలుగుతున్నారు. పరిశ్రమల అభివృద్ధికి చేస్తున్న ఆర్థిక సహాయాన్ని గురించి చాల మందికి అర్థం కాకుండా వున్నందున ఈ విధంగా జరుగుతున్నది. రసాయనిక సంబంధమైన పరిశ్రమలలో హెచ్చుగా ఒడుదుడుకులు ఏర్పడు తున్నవి. రాష్ట్ర ఆర్థిక సహాయ మండలి చేస్తున్న ఆర్థిక సహాయం వెనుకబడిన ప్రాంతాల వారందరికీ అందేలాగు చూడాలి.

ఈ సదస్సుకు అధ్యక్షత వహించిన ఆచార్య వి. వి. రామనాథం ఈ క్రింది విధంగా అన్నారు: ప్రస్తుతం ఆర్థిక సహాయ మండలిలో చాల తక్కువ ఋణ నిధులు సద్వినియోగం కాలేదు. చాలమంది దీర్ఘకాలిక ఋణాలే కోరుతున్నారు. ఇందుకు 3 ప్రధాన కారణాలు వున్నవి. చిన్న, మధ్యరకం పారిశ్రామికవేత్తలు ఋణాలు పుచ్చుకోవటానికి అవసరమైన పూచీకత్తులు పారిశ్రామిక మండలి కోరుతున్న విధంగా ఇవ్వ లేకపోతున్నారు. ఈ పరిశ్రమ లన్నింటికీ సాంకేతిక విజ్ఞానం చాలవరకూ లోపించి వున్నది. దరఖాస్తులు కూడా సక్రమమైన పద్ధతిలో మంజూరు కావటానికి చాల ఆలస్యం జరుగుతున్నది.

డాక్టర్ కె. టి. రామకృష్ణ ఈ క్రింది విధంగా అన్నారు:—చిన్న చిన్న పరిశ్రమలు ఋణాలు పుచ్చుకోవటం చాల వ్యయ ప్రయాసలతో కూడుకొన్న చర్యగా వున్నది. ఈ పరిశ్రమ లన్నింటికీ ముడి సరుకులు కూడా సకాలంలో పంపిణీ జరగటం లేదు. చాల దూర ప్రాంతాలలో చేస్తున్న క్రయ విక్రయాలకు ఆర్థిక సహాయ మండలి అందుబాటులో లేనందున, స్టేట్ బ్యాంకు ద్వారానే ఋణాలు పుచ్చుకోవటం జరుగుతున్నది.

కొందరు పారిశ్రామికవేత్తలు పరిశ్రమల అభివృద్ధి పేర ఋణాలు పుచ్చుకొని దుర్వినియోగం చేస్తున్నారనీ, వివిధ రకాల పరిశ్రమలకు ఋణాలు మంజూరు చేయుటలో నిపుణుల సాంకేతిక సలహాలు అవసరమనీ సిద్ధిపేట ప్రభుత్వ కళాశాలల ప్రిన్సిపాలు శ్రీ యన్. కృష్ణమూర్తి తెలియజేశారు.

ఇదివరకూ సక్రమంగా పని చేయని పారిశ్రామిక వాడలను స్వాధీనపరచుకోవటానికి పారిశ్రామిక ఆర్థిక సహాయ మండలిలో ఒక ప్రత్యేక పరిపాలనా విభాగం ఏర్పాటు కాలేదని శ్రీ ఏ. యస్. జగన్నాథరావు అన్నారు.

ఇండియాలో రాకెట్ కేంద్ర స్థాపన

రాజ్యసభలో నెహ్రూ వివరణ

ఢిల్లీ, ఆగస్టు 9—

ఐక్యరాజ్యసమితి ఆధ్వర్యాన భారతదేశంలో రాకెట్ గమన గుర్తింపు కేంద్రస్థాపనకు భారత ప్రభుత్వం అంగీకరించినట్లు, అయితే ప్రధాన అగ్రరాజ్యాలు ఇందుకు సహకరించాలని షరతు పెట్టినట్లు ప్రధాని శ్రీ నెహ్రూ రాజ్యసభలో తెలిపారు.

ఈ కేంద్రాన్ని నెలకొల్పుతే అక్కడ భారతీయ శాస్త్రజ్ఞులు మాత్రమే కార్య కలాపాలను కొనసాగించాలనీ విదేశాల జోక్యం ఉండకూడదనీ శ్రీ నెహ్రూ అన్నారు.

కంగోలో ప్రాంతానికి సరఫరాలు

కటాంగా స్వంత బాధ్యత అని ప్రకటన

ఎలిజబెత్‌విలే, ఆగస్టు 9—కటాంగా రాష్ట్రానికి చెందిన కంగోలో ప్రాంతానికి కావలసిన సరఫరాలను యథాతథంగా విమానాల ద్వారా కొనసాగిస్తూ ఉండాలని కటాంగా ప్రభుత్వం ఉద్దేశించిందని కటాంగా ప్రభుత్వోద్యోగి ఒకరు చెప్పారు.

కటాంగా రాష్ట్రానికి చెందిన ఈ కంగోలో ప్రాంతం చుట్టూ కాంగో కేంద్ర ప్రభుత్వానికి చెందిన భూభాగం ఆవరించి ఉంది.

కటాంగాలో అవసరమైన ప్రాంతాలకు ఇక మీదట తన విమానాలే సరఫరాలను చేరవేస్తూ ఉంటాయని మొన్న సమితి చేసిన ప్రకటనలను గురించి వ్యాఖ్యానించవలసినదిగా పత్రికా విలేఖరులు కోరగా, కటాంగా ప్రభుత్వోద్యోగి, "ఉత్తర కటాంగాలోని ప్రాంతాలకు తానే సరఫరాలను చేరవేయాలని సమితి చేసుకున్న నిర్ణయం ఏకపక్ష నిర్ణయం మాత్రమే. కంగోలో ప్రాంతానికి సరఫరాలను చేరవేసే వ్యవహారం పూర్తిగా కటాంగా ప్రభుత్వానికి సంబంధించిన వ్యవహారం. అందువల్ల అక్కడికి సరఫరాలను చేరవేసే కార్యక్రమాన్ని కటాంగా విమానాలే కొనసాగిస్తాయి" అని అన్నారు.

కటాంగాతో కొట్లాడటం సమితికి ఇష్టంలేదు

కటాంగానుండి విదేశాలతో జరిగే తంతి తపాలా వ్యవహారాలన్నీ ఇకమీదట లియోపాల్డ్‌విలే మీదుగానే జరగాలని కాంగో కేంద్ర ప్రభుత్వం జారీచేసిన ఉత్తరువును అమలులో పెట్టడానికై ఎలిజబెత్‌విలేలోని తపాలా కార్యాలయాన్నీ, రేడియో వార్తా ప్రసార, ప్రసార గ్రాహక కార్యాలయాలనూ సమితి స్వాధీనపరచుకొనదలిచిందా? అని పత్రికా విలేఖరులు అడిగిన ప్రశ్నకు జవాబిస్తూ సమితి ఉద్యోగి ఒకరు ఇలా అన్నారు "కటాంగావారితో కొట్లాటలు రాకుండా చూసుకొనడమే మావిధానం, ఈ ఉత్తరువును అమలు జరపడానికై మేము ఏ సందర్భంలోనూ బలప్రయోగానికి పూనుకొనము.

ఎలిజబెత్‌విలేనుండి రోడీషియాకు, బ్రస్సెల్స్ మీదుగా యూరోప్ ఖండంలోని దేశాలకూ తంతి సంబంధాలు ఈ రోజున కూడా యథావిధిగా కొనసాగుతున్నాయి.

తెలివిగల పేద విద్యార్థులకు సాయం

సాంకేతిక కళాశాలల్లో చదివేవారికి

హైదరాబాదు, ఆగస్టు 6— ఇంజనీరింగ్, వైద్యం, వ్యవసాయం, పశువైద్యం చదివే కళాశాలల విద్యార్థులలో తల్లిదండ్రుల రాబడి నెలకు రు. 500కు తక్కువ వుండి, 50 మార్కులకు తక్కువ కాకుండా వచ్చిన వారికి, వడ్డీ లేకుండా అప్పు ఇవ్వటానికి ఒక పరిమిత సహాయ పథకాన్ని రాష్ట్రంలో అమలు చేస్తున్నట్లు విద్యామంత్రి శ్రీ పి. వి. జి. రాజు శాసనమండలిలో చెప్పారు.

అన్ని కోర్సులలో వారికి ఈ పథకాన్ని విస్తరింపజేయటం అనేది, లభించే ధనాన్నిబట్టి ఉంటుందని మంత్రి చెప్పారు. ఉపాధ్యాయుల బిడ్డలకూ, ఎన్. జి. ఓ.ల బిడ్డలకూ తగు మార్కులు వస్తే ఈ సహాయం వారికీ లభిస్తుందన్నారు. వైద్యం, ఇంజనీరింగ్ చదివే వారికి సాలుకు రూ. 1000, వ్యవసాయం, పశువైద్యం చదివే వారికి సాలుకు రూ. 800 పాలీటెక్నిక్‌లలో చదివే వారికి సాలుకు రూ. 600 కుమించకుండా సహాయం ఇస్తారు. ఇదే వరసక్రమంలో ఈ విద్యార్థుల మంచి చదువు అయిన తర్వాత రూ. 40, రు. 30, రు. 25 చొప్పున ధనాన్ని వసూలు చేస్తారు.

ఉపాధ్యాయినులు లేని ప్రభుత్వ బాలికల పాఠశాల

ప్రొద్దుటూరు, ఆగస్టు 9—ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల ఉపాధ్యాయినులు లేకనే సాగుతున్నది.

ప్రస్తుతం ఖాళీగా ఉన్న రెండు ఎల్. టి. స్థానాలకుగాను గడచిన ఆగస్టునుంచీ ఒక స్థానాన్నీ పాఠశాల తెరిచినప్పటినుంచీ మరొక స్థానాన్నీ భర్తీచేయలేదు. పై తరగతుల విద్యార్థినులకు "సైన్సు" ఉపాధ్యాయిని లేకపోవడం అతిదండ్రుల ఆవేదనకు కారణం, ఆ సంగతి ప్రభుత్వంవారు గమనించవలసి ఉంది. (సమాచారం పంపినవారు) (...)

అల్జీరియాలోని గెరిల్లా సైన్యాలు

త్వరలోనే శాంతికాలపు సైనిక దళాలుగా మార్పు

అల్జీర్స్, ఆగస్టు 9—ప్రస్తుతం అల్జీరియా దేశం మొత్తంమీద అత్యధిక శక్తివంతమై నవిగా ఉన్న గెరిల్లా సైనిక దళాలను త్వరలోనే శాంతి కాలపు సైనిక దళాలుగా మారుస్తారు.

మొన్న కాన్‌స్టాంటైన్ నగరంనుండి అల్జీరియాలోని ఈశాన్య ప్రాంతం సైనిక దళాధికారి చేసిన ప్రకటనలో ఈ సమాచారాన్ని వెల్లడించారు. దీనిప్రకారం ప్రస్తుతం అల్జీరియాలో ఉన్న మొత్తం ఆరు సైనిక విభాగాలనూ శాంతి కాలపు సైనిక దళాలుగా మారుస్తారు. దీనివల్ల ఇటీవలనే స్వాతంత్ర్యం పొందిన అల్జీరియా దేశంలో ఒకే కేంద్ర ప్రభుత్వాధికారాన్ని సాధించడానికి ప్రతిబంధకంగా ఉన్న ఒక ముఖ్య సమస్యను పరిష్కరించినట్లు కాగలదు.

అల్జీరియా అగ్ర నాయకులలో ఒకరైన శ్రీ మహ్మద్ బెన్ బెల్లా కాన్‌స్టాంటైన్ నగరానికి వచ్చిన కొద్దికాలానికి వెలువడిన ఈ ప్రకటన ప్రకారం గెరిల్లా సైనిక దళాలను శాంతికాలపు సైనిక దళాలుగా మార్చడానికై రాజకీయాధికారాన్ని సైన్యాన్నుండి వేరు చేస్తారని తెలియజేశారు.

జాతీయ ఎన్నికలు సెప్టెంబరు 2 న

అల్జీరియా జాతీయ ఎన్నికలు నిర్ణీత కార్యక్రమం ప్రకారం సెప్టెంబరు 2 న జరుగుతాయనీ, అందులో ఏలాటి మార్పు లేదనీ, ఈ ఎన్నికల ప్రచారం అధికారరీత్యా ఆగస్టు 15 నుండి ప్రారంభమై ఆగస్టు 30 వరకు జరుగుతుందనీ అల్జీరియా సూత్రప్రాయమైన ప్రభుత్వ అధ్యక్షుడు శ్రీ అబ్దుల్ రహమాన్ ఫారెస్ ప్రకటించారు.

అల్జీరియా నిర్వాసులకు అమెరికానుండి గుడారాలు

అల్జీరియా తూర్పు ప్రాంతంలో ఉండడానికి ఇండ్లు లేకుండా ఉన్న ప్రజలతో దాదాపు 12 వేలమందికి గృహ వసతిని కల్పించే నిమిత్తం అమెరికా నౌకాదళ శాఖవారు త్వరలో 10 వేల గుడారాలను పంపిస్తున్నారు.

అల్జీరియాలో ప్రభుత్వ సాంఘిక వ్యవహారాల శాఖ విజ్ఞప్తిని మన్నించి అమెరికావారు ఈ సహాయం చేస్తున్నారు.

క్రితంలో అల్జీరియా దేశానికి అమెరికా వారు 30 వేల పౌన్ల మందులనూ వైద్య పరికరాలనూ పంపించారు. ట్యునీస్‌లోని అల్జీరియా రెడ్ క్రెసెంట్ సంస్థకు అమెరికా రెడ్‌క్రాస్ సంస్థవారు ఒక లక్ష డాలర్ల చెక్కును బహూకరించారు.

కల్తీ మందులపై రాజ్యసభలో చర్చ

కఠినచర్యలు తీసుకోవాలని పలువురు సభ్యుల సూచన

ఢిల్లీ, ఆగస్టు 6—కల్తీ మందులను ఉత్పత్తి చేసేవారిపై తీవ్రమైన చర్య తీసుకోవాలని నేడు రాజ్యసభలో పలువురు సభ్యులు ప్రశ్నోత్తర సమయంలో సూచించారు. ఈ విషయంలో ఆరోగ్యమంత్రిణి శ్రీమతి సుశీలా నయ్యర్ కూడా ఆందోళన వ్యక్తం చేశారు.

ఔషధాల ఉత్పత్తికి అనుమతులిచ్చే విషయంలో దయాదాక్షిణ్యాలు పనికిరావని ఆమె అన్నారు. ఔషధాల ఉత్పత్తికి అనుమతులు పొందిన 2400 సంస్థలలో నిజాయితీగా మందులు తయారు చేయడానికి తగిన సౌకర్యాలు, హంగులుగల సంస్థలు సుమారు 120 మాత్రమేననీ ఆమె చెప్పారు.

సూదిమందులకు ఉపయోగించే శుద్ధజలం కల్తీగా ఉన్న కారణంపై మహారాష్ట్రలో ఇటీవల శుద్ధ జలం బుడ్డీల నిల్వలను స్వాధీనం చేసుకున్న విషయాన్ని ఆమె ప్రస్తావించారు. ఈ సందర్భంలో ఆమె కొన్ని సంస్థల పేర్లను వెల్లడించారు. పశ్చిమ బెంగాల్‌లో 14 సంస్థలు తయారు చేస్తున్న మందుల నాణ్యం తగినంతగా లేదని కూడా ఆమె చెప్పారు.

లోగడ కొన్నిసార్లు నకిలీ మందులను తయారు చేసే కొన్ని సంస్థలను రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకురావడం జరిగిందనీ, కొన్ని స్థానిక కారణాల వల్ల వాటిపై చర్య తీసుకోవడానికి వీల్లేకపోయిందనీ శ్రీమతి నయ్యర్ తెలియజేశారు.

ఔషధాల ఉత్పత్తిని జాతీయం ఎందుకు చేయకూడదని అంతకుముందు శ్రీ రఘునాథ రెడ్డి ప్రశ్నించారు.

దేశంలో మందుల కల్తీలు ఎంతగా జరుగుతున్నాయో ఖచ్చితంగా అంచనా వేయడం కష్టమనీ, కల్తీ మందులను సోదా చేయడానికి కట్టుదిట్టాలను అధికం చేయాలనీ, మందులను పరీక్ష చేయడానికి ఏర్పాట్లు ఎక్కువ చేయాలని ప్రభుత్వం ఆలోచిస్తున్నదనీ శ్రీమతి నయ్యర్ చెప్పారు.

సెకండరీ స్కూళ్లకు ప్రభుత్వ సహాయం

హైదరాబాదు, ఆగస్టు 6—ప్రభుత్వ సహాయంతో నడిచే సెకండరీ స్కూళ్లకు ధనం ఇచ్చే పద్ధతిని 1962—63 ఆర్థిక సంవత్సరంనుంచీ ఇట్లా రూపొందించారు. ఉపాధ్యాయులకూ, గుమాస్తాలకూ (మినియల్ సిబ్బంది మినహా) అంతటికి క్రిందటి సంవత్సరం ఇచ్చిన వేతనాల మొత్తానికి సరిపడిన ధనం ఇస్తారు. ఇదిగాక ఈ మొత్తంలో 10 శాతం నిర్వహణ ఖర్చులకు ఇస్తారు. ఈ మొత్తంలోంచి, విద్యార్థులు ఇచ్చే రుసుం మొత్తాన్నీ, రుసుములకు పరిహారంగా ప్రభుత్వం ఇచ్చే ధనాన్నీ మినహాయిస్తారు. ప్రభుత్వానికి తెలియకుండా, రుసుములను పెంచటంగానీ తగ్గించటంగానీ చేయరాదు. ఇప్పటి జటిల పద్ధతికి మారుగా ఈ సుగమ పద్ధతిని ఏప్రిల్ 1 నుంచీ అమలులోకి తెస్తారు. దీనివల్ల ఆఖ్పు ఖర్చు ఏదీ ప్రభుత్వంపైన పడదు. (...)

సంగ్రహ ప్రకటనలు

ఏజెంట్లు కావలెను

ఆకర్షణీయమైన మా 1963 ఆఫ్‌సెట్ బొమ్మల క్యాలెండర్లకు అన్ని పట్టణములలో ఏజంట్లు కావలెను. మంచి కమిషను సిక్సర్ ఆల్బంకు రు. 5—మనిఆర్డరు చేయండి.

ASOK CALENDAR SUPPLYING CORPORATION
Sivakasi (S.I.) Phone: 118

బహిరంగ వేలము

పశ్చిమ గోదావరిజిల్లా, ఏలూరు తాలూకా, ద్వారకా తిరుమల గ్రామంలో వేంచేసియున్న శ్రీ వేంకటేశ్వరస్వామివార్ల బంగారము, వెండి, తల నీలాలు, ఆయిలు యింజను, డైనమో వగైరాలు.

అయిటము 1:—శ్రీ వేంకటేశ్వరస్వామివార్లకు డిబ్బీలో భక్తులచే వేయబడిన వెండి. బంగారములు వెండి సుమారు (2260) తులములు, బంగారం సుమారు (36) తులములున్నూ.

అయిటము 2:—శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి 1372 వ ఫసలీలో (అనగా ది 1.7.1962 నుండి ది 30.6.1963 వరకు) యాత్రీకులచే సమర్పింపబడు తలనీలాలు (మొక్కుబడి కత్తిరింపు జుట్టు) తనరబు చేసుకునే హక్కున్నూ.

అయిటము 3:—18—20 హార్సు పవరు కూపరు డీసల్ ఆయిలు యింజను, వాటరు పంపు వగైరా వాటి పరికరములు, డి. సి. డైనమో (115 వోల్ట్సు) స్విచ్ బోర్డు వగైరా పరికరములు, జి. ఇ. సి. అంప్లిఫయర్, జి. ఇ. సి. పెద్ద హారన్లు 2, వాల్వు యూనిట్లతోసహా, మైక్, పనికిరాని పాత యిత్తడి, వగైరా మిసిలేనియస్ సామానున్నూ.

ది 19—8—62 తేదీ ఆదివారం 2, 3 అయిటములు, ఉదయం 9—0 గం. నుండి 12—30 గం. వరకున్ను, 1 అయిటము మధ్యాహ్నం 2 గం. నుండిన్నీ బహిరంగవేలం వేయబడును. గాన యావన్మంది పాట షరతులు వగైరా దేవస్థానం ఆఫీసులో తెలుసుకుని మరియు పాటలో పాల్గొనవలసినదిగా యిందుమూలముగా కోరబడుచున్నారు.

తాయి నరసింహారావు, ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, దేవస్థానం ఆఫీసు, ద్వారకా తిరుమల.

ఏజెంట్లు కావలెను

ఆఫ్‌సెట్ క్యాలెండర్లకు ఆర్డర్లు బుక్‌చేయుటకు ఏజంట్లు కావలెను. మనోహరమైన డిజైన్లు లాభదాయకమైన కమీషను వ్రాయండి.

ELITE CALENDAR CO.
P.B. 1927, MADRAS-1

కావలెను

కమీషన్‌సిస్టం ద్వారా మా బట్టలను అమ్మడానికి ఏజంట్లు కావలెను. వివరములకు —

KANWALPHOOL TEXTILES CO., (Regd.) Ludhiana.

AJANTHA BANIANS

అజంతా AKM బనియనులు

TRADE MARK REGD. NO. 181065

AJANTHA KNITTING MILLS — TEL: AJANTA — TIRUPUR — PHONE: 281

అజంతా బనియన్లు ఆంధ్రప్రదేశ్ అంతటా దొరుకును.

ఎందువల్ల బర్క్లీ సిగిరెట్లు బహు మంచివి?

వరుస క్రమంలో మూడవది



బర్క్లీ సిగిరెట్లను ఉలపెంట్రుక ప్రమాణం కూడా వ్యత్యాసం లేకుండా చేసేటట్లు రూపొందింపబడినవి. ఇందువల్ల ప్రతి బర్క్లీ సిగిరెట్టులోను సరిసమానంగా పొగాకు వుంటుంది. ఈ విధంగా సర్వదా నాణ్యత కలిగి వుంటున్నందున ప్రతి బర్క్లీ సిగిరెట్టూ కమ్మని రుచి కలిగి, ధారాళమైన పొగ విస్తుంది.

కమ్మని రుచి ధారాళమైన పొగ

✲ ప్రతి బర్క్లీ సిగిరెట్టు పెట్టెమీదవున్న నక్షత్రం మార్కు.

ఇది ప్రఖ్యాతమైన డబ్ల్యు. డి. & హెచ్. ఒ. విల్స్ వారికి కలిగివున్న వనతానికి గ్యారంటీ.

30 సంవత్సరములు పైగా పేరొందినవి

ATLAS WEIGHING MACHINES



ఇండియాలో తూనికల మిషనుల తయారీలో ఇండియాలోనే పెద్ద, అగ్రగణ్యమైన వారు. వివిధ సైజులలోను, కెపాసిటీలోను, మెషీనులు దాని సుసంఘటితమైన ఫ్యాక్టరీలో 1 కిలోగ్రామునుంచి 400 మెట్రిక్ టన్నుల వరకు తూచుటానికి తయారుచేయబడును.

అట్లాస్ ఉత్పత్తుల రకాలు: ప్లాట్‌ఫారం బ్రిడ్జీలు, కార్టు వెయి బ్రిడ్జీలు, ఇంకను లారీ వెయి బ్రిడ్జీలు, ప్లాట్‌ఫారం మెషీనులు, డయల్ స్కేల్సు, వగైరా.

ఇండియా మెషినరి కంపెనీ లిమిటెడ్

దాస్‌నగర్ • హౌరా

Printed and Published by S. V. Swamy B.A., on behalf of Andhra Prabha Limited and Printed at Andhra Prabha Press and published at Chittoor. Editor Neelamraju Venkataseshaiah.

THE LARGEST CIRCULATED TELUGU DAILY ★ ★

ఆంధ్రప్రభ

ఎడిటర్: నీలంరాజు వెంకట శేషయ్య

SIMULTANEOUSLY PUBLISHED FROM CHITTOOR & VIJAYAWADA

Regd. No. A-4
ANDHRA PRABHA, CHITTOOR.
సంపుటి : 25 — సంచిక : 220
4 పేజీలు వెల : 7 నయాపైసలు
చిత్తూరు : శనివారం
11-8-1962



802493

జాతీయ సమైక్యత 2 నాలుకల వాదం అయింది!

కేరళ గవర్నరు విమర్శ

రాష్ట్రాలు స్వతంత్ర దేశాలవలె కీచులాడుతున్నాయని విచారం

కోయంబత్తూరు, ఆగస్టు 10—

"దేశంలో, జాతీయ సమైక్యత కావాలని అంటూనే, జాతీయ విచ్ఛిత్తికోసం చేయవలసిన పనులన్నీ చేస్తున్నారు. రెండు నాలుకలతో మాట్లాడుతున్నాము. రెండు మనస్సులతో వ్యవహరిస్తున్నాము. ఏ నాలికనూ, ఏ మనస్సునూ ఎప్పుడు ప్రయోగించాలో కూడా తెలియని స్థితిలో పడ్డాము" అని కేరళ గవర్నరు శ్రీ గిరి, రోటరీ క్లబ్బులో అన్నారు.

శ్రీ గిరి ఇట్లా ప్రసంగించారు: "భాషా రాష్ట్ర నిర్మాణం జరగాలని కాంగ్రెసు వాదించినప్పుడు, దానికి తగిన కారణాలు ఉండేవి. ఒకే భాషవారిని ఒకే రాష్ట్రంలో ఉంచితే, వారందరూ కలసి, దేశీయుల సాముదాయాభివృద్ధికి కృషిచేయగలుగుతారనే ఆశతో, గత పదిహేండ్లుగా భాషా రాష్ట్రాల నిర్మాణంలో కృషిచేస్తున్నాము. కానీ ఆచరణలోమాత్రం దానికి విరుద్ధంగా జరుగుతున్నది. కొంతకాలంపాటు, అది ఎంతకు వాదం అయినా భాషా రాష్ట్ర వాదం అవసరమని నేను కూడా అనుకున్నవాడినే. కానీ వచ్చే పదేళ్లలో ఉత్తర దక్షిణ పూర్వ పశ్చిమ మధ్యప్రాంతాలవారిపట్నే భావమైనా కలిగించటం అవసరం. అప్పటికీ తాము విడిగా ఉండాలి అనే దుర్భావం వదలకపోతే, ఇక అప్పుడు, రాష్ట్రాలన్నీ ఏక [illegible] రూపొందించవలసినదే. జాతీయ [illegible] ప్రయోజనం అయిపోయినప్పుడు, అంతర్జాతీయవాదాన్ని అవలంబించాలి. [illegible] సమితి పరిపాలించే రోజులు వస్తాయి."

"జాతీయ సమైక్యతా సాధనలో వైవిధ్యాన్ని గురించి యోచించటంకంటే, ఐకమత్యాన్ని గురించే ఆలోచించాలి. భారతీయులుగానే ఆలోచించాలి. రాష్ట్రాలన్నీ, కేంద్రంపైన ఆధారపడి ఉన్నవే. కానీ విద్యుచ్ఛక్తి, నీరు వగైరా విషయాలలో ఒకదానితో ఒకటి కీచులాడుకుంటున్నాయి. భాషాసంబంధమైన సమస్యలపైన తలలు పోట్లాడుకునేకంటే, తలలను ఉపయోగించుకోవాలి. ప్రాంతీయభాష, ప్రధానమైనది. ప్రాంతీయ భాషలోనే పరిపాలన సాగించాలి. జాతీయభాషగా రూపొందుతున్న హిందీని కూడా నేర్చుకోవాలి. ఇంగ్లీషు కూడా ముఖ్యమే. అయితే హిందీని నిర్బంధం చేయరాదు. భారతదేశానికి వ్యాపారంలో కూడా విదేశాలలో సరి అయిన ఖ్యాతిలేదు. నమూనాగా ఒక వస్తువును చూపి, దానినే సరఫరా చేయక, వేరేరకం సరుకుని పంపిస్తారని ప్రతీతి. పేరుపోయింది. భారత ప్రభుత్వం ఈ విషయమై ఆసక్తి వహిస్తున్నందుకు సంతోషం"

ప్రముఖ వ్యాపారి శ్రీ జి. డి. నాయుడు ఆ తర్వాత శ్రీ గిరికి రూ. 20 వేలు బహూకరించారు. దీనితో ప్రభుత్వ ధనపత్రాలు కొని, వాటిపైన వచ్చే వడ్డీని, ఇంజనీరింగ్ విద్యార్థులకు ఉపకారవేతనం క్రింద, శ్రీ గిరిపేరిట ఇస్తారు. ఈ దనాన్ని శ్రీ నాయుడు "హుండీ" ద్వారా వసూలు చేశారు.

భారత ఆఫ్రికా దేశాల మైత్రీ సంఘం

భారత కమిషనర్‌పై ఆరోపణకు సమాధానం

నైరోబీ, ఆగస్టు 10—ఇక్కడి భారత కమిషనర్ శ్రీ కె. ఆర్. యస్. కిల్నాని కెన్యా రాజకీయాలలో పాల్గొంటున్నారని, కెన్యా ఆఫ్రికా ప్రజల ప్రజాస్వామ్య సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ మార్టిన్ షికుకు చేసిన ఆరోపణకు [illegible] విషయాల దృష్ట్యా అప్పారంలేదని [illegible] విరుద్ధమని నైరోబీలోని భారత ప్రతినిధి కార్యాలయం ఒక ప్రకటనలో పేర్కొ[illegible]

భారత ఆఫ్రికా దేశాల మైత్రి సంఘ స్థాపన శ్రీ కిల్నాని ప్రయత్నం సందర్భంగా శ్రీ [illegible] పై ఆరోపణ చేస్తూ భారత కమిషనరు స్వదేశానికి తిరిగి రప్పించివేయాలని కోరారు.

శ్రీ సంఘ స్థాపన సన్నాహాలకోసం శ్రీ [illegible] యింట్లో జరిగిన సమావేశానికి శ్రీ [illegible]తోబాటు కెన్యా ఆఫ్రికా ప్రజల[illegible] కూడా ఆహ్వానించినట్లు వెల్ల[illegible]

భారత ఆఫ్రికా దేశాలమధ్య సుహృ[illegible] సహకారాలు పెంపొందించడం సంఘం[illegible] ఆహ్వానాలలో పేర్కొన్నట్లు[illegible]

[illegible] యింట్లో జరిగిన సమావేశానికి [illegible] మాట నిజం కాదని శ్రీ [illegible]ంచారు.

హరిదాస్ ముంద్రాకు 4 ఏండ్ల శిక్ష

కలకత్తా, ఆగస్టు 10—భారతదేశంలోని హోస్లర్ కంపెనీ డైరెక్టరు యస్. ఓ. ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ కంపెనీ మేనేజింగ్ డైరెక్టరు అయిన హరిదాస్ ముంద్రాకు డబ్బు దుర్వినియోగం చేశారనే నేరాల క్రింద ఎగర న్యాయాధికారి శ్రీ యస్. పి. దాస్ నిన్న 4 ఏండ్లు కఠిన శిక్ష విధించారు.

హోస్లర్ కంపెనీ రద్దుకోసం వ్యాపారం ఆపి వేశారు.

పై రెండు కంపెనీలలో డైరెక్టర్‌గా ఉన్న గోవాల్‌దాస్ ముంద్రా (హరిదాస్ ముంద్రా తండ్రి) కు మనిక్‌చంద్ బాగ్రికు న్యాయాధికారి ఒక్కొక్క సంవత్సరం చొప్పున కఠినశిక్ష విధించారు. కంపెనీల డబ్బు దుర్వినియోగానికి కుట్ర చేశారనేనేరం క్రింద వారికి శిక్ష విధించారు.

షేర్హోల్డరులకు ప్రోత్సహించారనే నేరం విషయంలో మాత్రం హరిదాస్ ముంద్రాను, గోవాల్‌దాస్ ముంద్రాను న్యాయాధికారి విడుదల చేశారు.

డబ్బు దుర్వినియోగానికి కుట్ర చేశారనే నేరంక్రింద హరిదాస్ ముంద్రాకు ప్రత్యేక శిక్ష విధించలేదు.

హోస్లర్ కంపెనీకి చెందిన మరో డైరెక్టర్ జి. డి. ఓనానిపై అన్ని నేరాలను న్యాయాధికారి కొట్టివేశారు.

శిక్షపడిన ముద్దాయిలు హైకోర్టులో అప్పీలు చేసుకునేలోగా ఒక్కొక్కరికి రు. 5 వేలు చొప్పున జామీనుపై తర్వాత విడుదల చేశారు.

నేర విచారణ సందర్భంలో 26 గురు సాక్షులను విచారించారు. 200 లెక్కల పుస్తకాలు, పత్రాలను కూడా దాఖలు చేశారు.

కంపెనీల రిజిస్ట్రారు ప్రధాన న్యాయాధికారి వద్ద 1956 లో దాఖలుచేసిన ఫిర్యాదుపై యీ విచారణ జరిగింది.

సమితి ఉద్యోగుల అక్రమ ప్రవర్తన

థాంట్ విచారణ

సమితి, ఆగస్టు 10—సమితి కార్యాలయంలోని పాశ్చాత్యదేశీయులైన ఇద్దరు ముఖ్యోద్యోగుల నడవడిక అక్రమంగా ఉన్నదని రష్యా చేసిన ఆరోపణపై సమితి ప్రధాన కార్యదర్శి శ్రీ థాంట్ విచారణ జరుపనున్నారని విశ్వ ఇక్కడ ప్రకటించారు.

సమితిలోని ముఖ్యోద్యోగులైన శ్రీ బెరెండ్‌సెన్ (న్యూజిలాండ్), కుమారి [illegible] లైన్ యార్లో (అమెరికా)లపై [illegible]కు సంబంధించిన "వాల శిక్షణమైన ఆరోపణ" చేయడం జరిగిందని, విచారణ జరిగితే నిజమేదో బయట పడగలదని సమితి కార్యదర్శికి న్యాయ వ్యవహారాల సలహాదారుడుగా ఉన్న శ్రీ కాన్‌స్టాంటిన్ స్టావ్‌రపోలస్ చెప్పారు.

పార్టీలకు ఎన్నికల గుర్తులు

విధిగా 4 శాతం ఓట్లు వస్తేనే

ఢిల్లీ, ఆగస్టు —10

గత జాతీయ ఎన్నికలలో కనీసం 4 శాతం వోట్లకుపైగా వచ్చిన రాజకీయ పార్టీలకు మాత్రమే ప్రత్యేక ఎన్నిక గుర్తులను నిర్ణయిస్తూ కేంద్ర ఎన్నికల ఉన్నతాధికార మండలి వివిధ రాష్ట్రాలకు నూతన జాబితాను రూపొందించింది.

ఈ విధంగా వివిధ రాజకీయ పక్షాలకు వచ్చిన వోట్ల సంఖ్యలో, ధరావత్తులు కోల్పోయిన అభ్యర్థుల వోట్లు లెక్కకు తీసుకోలేదు. ఈ నూతన జాబితా ప్రకారం కాంగ్రెసుపార్టీ దేశంలోని అన్ని రాష్ట్రాలలోనూ, కేంద్ర పాలిత ప్రాంతాలలోనూ పాత ఎన్నికల గుర్తులే ఉంచుకోవచ్చు. కమ్యూనిస్టు పార్టీ గుజరాత్, మధ్యప్రదేశ్, మైసూరు, ఉత్తరప్రదేశ్, త్రిపుర ప్రాంతాలలో మినహాయించి మిగత అన్ని ప్రాంతాలలోనూ పాతగుర్తు ఉంచుకోవచ్చు. ద్వితీయ జాతీయ ఎన్నికలలో మధ్యప్రదేశ్, మైసూరు, హిమాచల్‌ప్రదేశ్‌లలో మినహాయించి మిగత అన్ని రాష్ట్రాలలోనూ కమ్యూనిస్టుపార్టీని ఒక రాజకీయ పక్షంగా ఎన్నికలమండలి గుర్తించింది.

ఆంధ్ర, మైసూరు, పంజాబు, రాజస్థాన్ పశ్చిమబెంగాలు రాష్ట్రాలు మినహాయించి మిగత అన్ని ప్రాంతాలలోనూ ప్రజాసోషలిస్టుపార్టీ తన పాతగుర్తు ఉంచుకోవచ్చు. ఇందుకు పూర్వం ఈ పార్టీకి పంజాబు, రాజస్థాన్, త్రిపుర మినహాయించి మిగత అన్ని ప్రాంతాలలోనూ గుర్తింపు ఉండేది.

ఇటీవల స్వతంత్రపార్టీని, ఆంధ్ర, బీహార్, గుజరాత్, మద్రాసు, ఉత్తరప్రదేశ్, హిమాచల్ ప్రదేశ్‌లలో రాజకీయపార్టీగా గుర్తించారు. ఇప్పుడు ఆంధ్ర, మైసూరు, గుజరాత్, మద్రాసు, మైసూరు, ఒరిస్సా, రాజస్థాన్, హిమాచల్ ప్రదేశాలలో మాత్రమే గుర్తింపు లభ్యమైనది.

జనసంఘం మధ్యప్రదేశ్, పంజాబు, రాజస్థాన్, ఉత్తరప్రదేశ్, ఢిల్లీలలో మాత్రమే ప్రత్యేక ఎన్నికల గుర్తు ఉంచుకోవచ్చు.

రిపబ్లికన్ పార్టీకి ఇదివరకూ మహారాష్ట్ర, పంజాబులలో మాత్రమే గుర్తింపు ఉండేది. ఇప్పుడు మైసూరు, హిమాచల్ ప్రదేశాలకు విస్తరింపజేశారు.

సోషలిస్టుపార్టీకి ఉత్తరప్రదేశ్, మణిపూర్‌లలో మాత్రమే గుర్తింపు లభ్యమైనది. ఇంతకుపూర్వం ఈ గుర్తింపు ఆంధ్ర, బీహార్, మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఉత్తరప్రదేశ్, మణిపూర్‌లలో కూడా ఉండేది.

జార్‌ఖండ్ (బీహారు), ముస్లింలీగ్ (కేరళ), ద్రవిడమున్నేట్రకళగం (మద్రాసు), హిందూ మహాసభ (మహారాష్ట్ర), అకాలీదళ్ (పంజాబ్), ఫార్వర్డ్ బ్లాకు (పశ్చిమబెంగాలు), పార్టీలు ఆయా రాష్ట్రాలలో తమ పాత ఎన్నికల గుర్తులు ఉంచుకోవచ్చు.

ఇదివరకూ రాజకీయపార్టీ గుర్తింపు ఉండేది కాదు. ఇప్పుడు ఒక్క అస్సాం రాష్ట్రానికి మాత్రం ఈ గుర్తింపు లభ్యమైనది.

ఈ జాబితాను గురించి వివిధ రాజకీయ పార్టీలకు ఏమైనా ఆక్షేపణలు ఉండేటట్లయితే ఆగస్టు 20 లోపల కాంగ్రెసుకేంద్ర ఎన్నికల ఉన్నతాధికార మండలికి తెలియచేసుకోవాలి. ఆ తర్వాత ఈ జాబితాలపై అంతిమ నిర్ణయాలు జరుగుతవి.

అస్సాంలోని గిరిజన జాతుల మహాసభకు

మధ్యప్రదేశ్ నాయకుడుగా శ్రీ మండొలాయ్ ఉండాలి

శాసనసభా కాంగ్రెసు నిర్ణయం

భోపాల్, ఆగస్టు 10—

మధ్యప్రదేశ్ శాసనసభ కాంగ్రెసు పక్ష నాయకత్వ భవితవ్యాన్ని గురించి తెలుసుకోవటానికి జరిగిన రహస్య ఓటింగులో, కాంగ్రెసు పార్టీ నాయకుడుగా శ్రీ భగవంత్‌రాయ్ మండొలాయ్ వుండాలని అధిక సంఖ్యాకులు తమ అభిప్రాయాలను వ్యక్తపరిచినట్లు భారత కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ కె. కె. షా ప్రకటించారు.

"ముఖ్యమంత్రిగా శ్రీ మండొలాయ్ వుండాలని మధ్యప్రదేశ్ శాసనసభ కాంగ్రెసుపక్షం అభిప్రాయపడుతున్నది. కావున అందరు సభ్యులు శ్రీ మండొలాయ్‌కు హృదయపూర్వకమైన సహకారాన్ని అందజేయాలని కోరుతున్నాము." అని శ్రీ కె. కె. షా ఒక పత్రికా ప్రకటన చేశారు.

ఈ వోటింగు జరుగకపూర్వం ఉభయవర్గాల మధ్య రాజీ కుదుర్చటానికి శ్రీ షా హెచ్చుగా కృషి చేశారు. ఒక వర్గంవారు శ్రీ కైలాసనాథ ఖట్జూ వుండాలనీ, మరొక వర్గంవారు శ్రీ మండొలాయ్ యథావిధిగా ముఖ్యమంత్రి పదవిని చేపట్టాలనీ పట్టుపట్టారు.

పార్టీ నిర్ణయాలపట్ల డాక్టర్ ఖట్జూ కూడా తమ సమ్మతిని తెలియజేస్తూ శ్రీ మండొలాయ్‌తో సహకరిస్తానని ఒప్పుకోవటం చాల సంతోషదాయకమైన చర్య అని శ్రీ షా అన్నారు. మధ్యప్రదేశ్ కాంగ్రెసు నాయకత్వాన్ని గురించి గత 3 మాసాలుగా వుంటూవచ్చిన విభేదాలు ఈ సమావేశంతో అంతమైనవి. రాష్ట్ర శాసనసభకు డాక్టర్ ఖట్జూ తిరిగి ఎన్నికైనందున ఈ విభేదాలు చాల రోసినవి.

మధ్యప్రదేశ్, కాంగ్రెసు సంస్థ శ్రేయస్సు ప్రతిష్ఠ కాపాడే విధంగా కాంగ్రెసు సభ్యులందరూ వోటు చేయాలని శ్రీ షా ముందుగానే ఒక విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర కాంగ్రెసులో ఇంత వరకూ వుంటూవచ్చిన ప్రతిష్టంభన ఈ వోటింగుతో సమసిపోవాలనీ, వోటింగు ద్వారా ఒక నిర్ణయానికి వచ్చినతర్వాత అందుకే సభ్యులందరూ కట్టుబడి వుండాలనీ, స్వేచ్ఛగానే వోటింగులో పాల్గొనాలనీ శ్రీ షా విజ్ఞప్తి చేశారు.

ప్రభుత్వోద్యోగులకు పరీక్షలు

1965 తరువాత

హిందీతోపాటు ఆంగ్లంలోకూడా

ఢిల్లీ, ఆగస్టు 10—కేంద్ర ప్రభుత్వోద్యోగాల ఇప్పుడానికి నిర్వహించే పరీక్షలనూ, అఖిల భారత స్థాయిన జరిగే ఇతర పోటీ పరీక్షలనూ 1965 తరవాత హిందీలో వ్రాయాలనీ, హిందేతర ప్రాంతాలవారి శ్రేయస్సు దృష్ట్యా ఇంగ్లీషులో వ్రాసే అవకాశం కల్పిస్తారనీ దేశీయాంగశాఖ సహాయమంత్రి శ్రీ ఓ. ఎస్. దాతార్ రాజ్యసభలో తెలిపారు.

కేంద్ర పబ్లిక్ సర్వీస్ కమీషన్ 1961 నివేదికపై చర్చకు సమాధానం చెప్పుతూ కమీషన్ పరీక్షలలో ఇంగ్లీషు తొలగింపు సమస్య లేదని దాతార్ స్పష్టం చేశారు.

కమీషన్ అనధికార సభ్యులకు కూడా పదవీ విరమణ అనంతరం పింఛన్ వసతి కల్పించే విషయమై ప్రభుత్వం పరిశీలిస్తున్నట్లు తెలిపారు.

సభ్యులు కమీషన్ నివేదికపై చర్చిస్తూ వ్యక్తిత్వాన్ని గురించిన పరీక్షలనూ, ప్రభుత్వోద్యోగుల నియామకంలో క్రమంలోపించినందుకూ విమర్శించారు.

మాల్దాలో పక్షవాత రోగాల కారణం

ఆవనూనెవల్ల నేవచ్చుందని పరిశోధనలో తేలిందట

కలకత్తా, ఆగస్టు 10—మాల్దాలో ఇటీవల ఆకస్మాత్తుగా కొందరు పక్షవాతానికి గురిఅవటం, మైదాపిండి చెడటంవల్ల వచ్చింది కాదనీ, ఆవనూనె పాడయినందువల్ల వచ్చినదనీ భారత ప్రభుత్వ ఆరోగ్య పరిశోధక సంస్థ పరిశోధనలవల్ల తేలినట్లు తెలిపారు.

పక్షవాతపు జబ్బులకు గురియైన కుటుంబాలు వాడిన మైదాను, ఆవనూనెను కూడా తీసుకొని వచ్చి "తెల్ల ఎలుకలపై" వాడి చూడగా మైదావల్ల వాటికేమీ చెరుపు కలుగలేదనీ, ఆవనూనె ఇచ్చినప్పుడుమాత్రం, మనుష్యులకు వచ్చినట్లుగానే ఈ ఎలుకలకు కూడా పక్షవాతరోగం వచ్చిందనీ, పరిశోధక సంస్థ తెలిపారు. ఆవనూనె ముదిగిపోయి పాడయి, ఈ రోగానికి కారణమైనట్లు వీరు నిర్ధారణచేశారు.

'బాలపక్షవాతానికి దనిక పక్షపాతం'

ఢిల్లీ, ఆగస్టు 10—బొంబాయిలోని బాలపక్షవాతం (పోలియో) పరిశోధక కేంద్రం దేశంలో మూడు రకాల బాలపక్షవాతం రోగాలు వ్యాపించాయని తేలినట్లు ఆరోగ్యమంత్రి డా. సుశీలానయ్యర్ రాజ్యసభలో తెలిపారు.

సాధారణంగా తక్కువరాబడిగల కుటుంబాలలో పిల్లలకు ఈ వ్యాధి ఐదేండ్ల వయస్సులోపలనే వస్తున్నదనీ, అధికరాబడిగల కుటుంబాలలో పిల్లలకు ఆ తరువాత (వయస్సు 5 దాటిన తరువాత) వస్తున్నదనీ కూడా ఈ పరిశోధక కేంద్రం తేలినట్లు మంత్రి తెలిపారు.

అదృశ్యమైన నేపాల్ విమానం కూలిందట

ఢిల్లీ, ఆగస్టు 10—

అదృశ్యమైన నేపాల్ విమానాన్ని అన్వేషకులు పశ్చిమ నేపాల్‌లోని ధోర్ పటాన్‌కు నైరుతి దిశన 5 మైళ్ళ దూరంలో కనుగొన్నారు. కూలిన విమానం చుట్టూ 9 శవాలను కూడా వారు కనుగొన్నట్లు ఇక్కడకు అందిన వార్తల ద్వారా తెలుస్తున్నది.

ఖాట్మండూ విమానాశ్రయంవారి అభ్యర్థనపై భారతీయ వైమానికదళం హెలికాప్టర్ ఒకటీ, విమానం ఒకటీ ఈ ఉదయం అన్వేషణకు బయలుదేరాయనీ, వాతావరణం సరిలేక ఈ మధ్యాహ్నం 1—30 గంటలవరకూ విమానం కూలిన చోట క్రిందకు దిగలేకపోయాయని అధికారపూర్వక సమాచారం ద్వారా తెలుస్తున్నది.

కూలిన నేపాల్ విమానం ఆగస్టు 1 నుంచి కనుపించడం లేదు. విమానంలో 10 మంది ఉన్నారు. భారతదేశంలో నేపాల్ రాయబారి శ్రీ ఎల్. పి. తాపా కూడా అందులోనే ఉన్నారు. విమానం ధోర్‌పటాన్‌వద్ద కూలిన సమాచారాన్ని నేపాల్ ప్రభుత్వం కూడా స్పష్టపరిచినట్లు లక్నోలోని అమౌసీ విమానాశ్రయానికి వచ్చిన సందేశం ద్వారా తెలుస్తున్నది.

విమానంలో ఉన్న ఇతర ప్రయాణీకులు: ఒక భారతీయుడు, ఇద్దరు అమెరికన్లు, ఒక కెనడియన్, ఒక పోలెండ్ పౌరుడు. విమానంలో ఐదుగురు ఉద్యోగులు ఉన్నారు.

కాశ్మీర్‌కు మత పక్షాల ప్రమాదం

శ్రీనగర్, ఆగస్టు 10—పాకిస్తాన్‌లో భారత—విరుద్ధ శక్తులతో దేశంలోని మత పక్షాలు, కాశ్మీర్‌లో అస్థిరతను అవ్యవస్థను, అరాచకాన్ని కల్పించటానికి చేతులు కలుపుతున్నవా అన్నట్లు ప్రమాదకరంగా తయారవుతూ రాష్ట్రాభివృద్ధినీ, తద్వారా భారత దేశాభ్యుదయాన్నీ కూడా కుంటుపరుస్తున్నవనీ, కాశ్మీర్ ప్రధాని బక్షీగులాం మహమ్మద్ హెచ్చరించారు.

"పాకిస్తాన్, భారత విద్వేష పత్రిక డాన్ పత్రికా, ఆర్. యస్. యస్. పక్ష అధికార పత్రికా, రెండూ కూడా కాశ్మీర్ విషయంలో దాదాపు ఒకే భాషను మాట్లాడటం గమనిస్తే ఆందోళన కలుగుతుంది. ఈ రెండు పత్రికలూ కూడా కాశ్మీర్ మంత్రివర్గంలో చీలికలు వస్తున్నవని జోస్యాలు చెప్తున్నాయి. ఇది అసంభవం" అని బక్షీ అన్నారు.

సమన్వయ పాఠ్యవిధానం లోపభూయిష్టంగా వుంది

ఉపాధ్యాయ ప్రతినిధుల విమర్శ

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

హైదరాబాదు, ఆగస్టు 10—

రాష్ట్ర ప్రభుత్వం అమలు జరుప తలపెట్టిన సమన్వయ పాఠ్యభాగాలు, బోధనా విధానాలు, లోపభూయిష్టంగా వున్నవనీ, ఒక స్థాయికీ మరొక స్థాయికి సంబంధం లేదనీ శాసన మండలిలోని ఉపాధ్యాయ ప్రతినిధులు ఒక సమష్టి ప్రకటన చేశారు.

ఈ నూతన పాఠ్యభాగాలు, బోధనాభాషను ప్రవేశపెట్టే కార్యక్రమం చాల అయోమయంగా వున్నదని వీరన్నారు. విధావిధానానికి సంబంధించిన భాషా సమస్యలు, పాఠ్య పుస్తకాల జాతీయం, బేసిక్ విద్య, ప్రాథమిక నిర్బంధ విద్యా కార్యక్రమాలు అయోమయంగా వున్నవని వీరన్నారు.

శాసన మండలిలోని ఉపాధ్యాయ ప్రతినిధులు శ్రీయుతులు వి. పి. రాఘవాచారి, డి. వి. సుబ్బశాస్త్రి, పి. శ్రీరామమూర్తి, ఎస్. రామకృష్ణయ్య, సి. హెచ్. లక్ష్మయ్య ఈ క్రింది విధంగా సమష్టి ప్రకటన చేశారు:—రాష్ట్రంలోని ఆంధ్ర, తెలంగాణా పాఠశాలలన్నింటికీ, ప్రాథమిక, ఉన్నత విద్యావిధానాన్ని నిర్దేశించే ఒక సమన్వయ పాఠ్యభాగ విధానాన్ని ప్రభుత్వం ప్రకటించింది. ఇందులోని ఎలిమెంటరీ పాఠశాలకు సంబంధించిన 7 వ తరగతి పాఠ్య

(మిగతా 2 వ పేజీలో)

చిన్నకారు పథకం వాయిదాకు కారణం

డబ్బు విదేశీద్రవ్యం పరికరాలు లేవట

ఢిల్లీ, ఆగస్టు 10—డబ్బు, విదేశమారక ద్రవ్యం, వస్తు సంపదలోటువల్లనే జనతా కారు పథకాన్ని ప్రస్తుతానికి వాయిదా వేయాలని ప్రభుత్వం నిశ్చయించినట్లు భారీ పరిశ్రమల మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం లోక్‌సభలో తెలిపారు. ఈ పథకానికి ప్రస్తుతం ఏమంత ప్రాముఖ్యం కూడా లేదని మంత్రి అన్నారు.

కార్ల పరిశ్రమపై 1959 లో నియమించిన తాత్కాలిక సంఘం ఈ పథకాన్నిగురించి సిఫారసు చేసినది.

చిన్నకారు పథకానికి డబ్బులోటు, విదేశ ద్రవ్యంలోటే కాక తగినంత ఉక్కు, విద్యుచ్ఛక్తి సరఫరా, రవాణా వసతులు, పరికరాలు కూడా లోపిస్తాయని మంత్రి తెలిపారు.

ఢిల్లీలో 15 రోజులుగా విద్యుచ్ఛక్తి సరఫరా లోపాన్ని గురించి లోక్‌సభలో తీవ్రంగా విమర్శించారు. పరిశ్రమలకేకాక ప్రజల దైనందిన జీవితానికి కూడా దీనివల్ల ఇబ్బందులు కలిగినట్లు తెలిపారు.

ఈ విషయంలో న్యాయవిచారణ జరిపించాలన్న సూచనను జలవిద్యుచ్ఛక్తి మంత్రి హాఫీజ్ మహమ్మద్ ఇబ్రహీం తిరస్కరించారు. ఇందుకు బాధ్యులు ఎవరో తెలుసుకొని ప్రయోజనం లేదని మంత్రి అన్నారు.

త్రైపక్ష తీర్మానాలకు ప్రభుత్వ రంగమూ బద్ధమే

కార్మికసభలో శ్రీ నందా వివరణ

ఢిల్లీ, ఆగస్టు 10—

ప్రభుత్వ వ్యాపార రంగంలో కార్మిక సంబంధాలను గురించి ప్రసంగిస్తూ, నేడు ప్రభుత్వ వ్యాపారరంగం కూడా త్రైపక్ష కార్మిక సంఘంలో భాగస్తురాలే గనుక, ఆ సంఘం తీర్మానాలకు సూచనలకూ ప్రభుత్వరంగం కూడా అవశ్యం బద్ధమై ఉంటుందని శ్రీ నందా నిన్న అఖిలభారత కార్మిక సమావేశంలో వివరించారు.

ప్రభుత్వ రంగానికి సంబంధించిన మంత్రులు సంఘ సూచనలు తీర్మానాల విషయంలో తమ కేమయినా అభ్యంతరాలుగాని ఉంటే సమావేశాలలో చెప్పుకోవచ్చును, అలా చెప్పటం వినటం అన్నీ అయినాక జరిగిన తీర్మానాల విషయంలో ఈ నిర్ణయాలలో తాము భాగస్తులం కామని మంత్రులు తప్పించుకొనే వీలు లేదని శ్రీ నందా వివరించారు.

కార్మిక సంఘాల హక్కుల గుర్తింపు

త్రైపక్ష సమావేశం నిర్ణయించిన క్రమశిక్షణ నిబంధనావళి పత్రంలో గుర్తింపు పొందిన కార్మిక సంఘాల హక్కులను, యజమానుల ప్రతినిధులు కొన్ని అట్టి సంఘాలకు సమకూర్చవలసిన విషయాల్లో కొన్ని అభ్యంతరాలు చెప్పినా సభవారు మొత్తం మీద అంగీకరించారు.

ఈ నిబంధనావళి ప్రకారం, క్రమశిక్షణ నిబంధనావళిలో గుర్తింపు పొందిన కార్మిక సంఘాలు మాత్రమే ఏదైనా ఒక పరిశ్రమలో గాని పారిశ్రామిక సంస్థలోగాని యజమానులతో కార్మిక పక్షాన ఉద్యోగ నియామకం షరతులు నియామకాలు తదితరాలపై సమష్టిగా బేరం చేయ అర్హతగల్గి ఉంటాయి. ఒక పరిశ్రమలో

(మిగతా 2 వ పేజీలో)

పాకిస్తాన్ సైనికులచే కందకాల త్రవ్వకం

భారత సరిహద్దు కేంద్రముఖంగా

కలకత్తా, ఆగస్టు 10—బాన్‌గావ్ సమీపంలో పశ్చిమ బెంగాలు—తూర్పు పాకిస్తాన్ సరిహద్దు పొడవునా పాకిస్తాన్ సైనికులు కందకాలు త్రవ్వినట్లు నిన్న యిక్కడికి అందిన వార్తల ద్వారా తెలిసింది.

బాన్‌గావ్ కలకత్తాకు 46 మైళ్ళ దూరంలో ఉన్నది.

పాకిస్తాన్ సైనికులు భారత సరిహద్దు కేంద్రం అయిన మోయిషాంపూర్ ముఖంగా 8 కందకాల త్రవ్వకం పూర్తిచేసినట్లు ఆ వార్తల్లో పేర్కొన్నారు.

ఈ త్రవ్వకం పనులు సరిహద్దుపై సంఘటనల నివారణ నిమిత్తం భారత పాకిస్తాన్ దేశాలు ఒప్పందం క్రింద ఏర్పాటు చేసుకున్న భూతల నిబంధనలకు విరుద్ధమని తెలుస్తున్నది.

మరొక వార్త ప్రకారం యీ నెల 7 తేదీ పాకిస్తానీలు అక్రమంగా ముర్షిదాబాద్ జిల్లాలోని రఘునాథ్‌గంజ్ వద్ద భారత భూభాగంలో ప్రవేశించి కొన్ని పశువులను అపహరించినట్లు తెలిసింది.

లోక్‌సభ సమావేశం

ఢిల్లీ, ఆగస్టు 10—లోక్‌సభ ప్రస్తుత సమావేశం సెప్టెంబరు 7 వరకూ జరుగుతుందని [illegible] మంత్రి శ్రీ సత్యనారాయణ సిన్హా ప్రకటించారు.

పాటుక్సెంట్, మేరీలాండ్, ఆగస్టు 10—అమెరికా నౌకాదళానికి చెందిన సూపర్ కాన్‌స్టెలేషన్ విమానం ఒకటి నిన్న 18 మంది ప్రయాణీకులతో ప్రయాణం చేస్తూ ఇక్కడున్న ఒక నౌకా స్థావరంవద్ద తుఫానులో చిక్కుకొని ప్రేలిపోవటంవల్ల ముగ్గురు మరణించారనీ, మిగిలినవారిలో కొందరు గాయపడ్డారనీ తెలిసింది.

అధిక ధరగల సిగరెట్లు సరాసరిగా వాటిధర ననుసరించి శ్రేష్ఠతలో ఉచ్చమైనవి అని సామాన్య నమ్మకం. అది అన్ని సందర్భాలలో గాని లేక ఎల్లప్పుడూగాని నిజం కాదు. ఈ సిగరెట్టుధరలో ఎక్కువ భాగం వివిధ పన్నులక్రింద చెల్లిపోవుచున్నది.

ఎత్తుకెత్తు లబ్ధిగలదా ?



పనామా
మంచి సిగరెట్—
చివరిదమ్మువరకూ మంచిది

GTC GOLDEN TOBACCO COMPANY PRIVATE LTD.
బొంబాయి-57
భారత దేశమందు ఇట్టి పరిశ్రమల్లో గొప్ప జాతీయ సంస్థ

GT. 710-A TEL
Greens' Advtg.

'హంస'
హెవీ డ్యూటి ప్లానింగ్
మెషను
ఇండియన్ తయారీ
6 "నుంచి 18" స్ట్రోక్

HASAMBHOY JETHA,
118, Medows St., Bombay-1.

పండిత
డి. గోపాలాచార్యులువారి
అరుణ
స్త్రీల ఆరోగ్యసౌభాగ్యాలకు
ఆయుర్వేదాశ్రమం
మద్రాసు

ఎగ్జిమాకు

మొటిమలకు

కోతలకు

గాయములకు

బొబ్బలకు

దినినే
అడగండి

Germex

లిటిల్సు
ఓరియంటల్ బాం అండ్
ఫార్మస్యూటికల్సు
లిమిటెడ్, మద్రాసు-2.

సంగ్రహ ప్రకటనలు

ఏజెంట్లు కావలెను

ప్రసిద్ధియమైన డిజైనులతో మా ఆఫ్ సెట్ క్యాలెండర్లకు ఆర్డర్లు బుక్ చేయుటకు ఏజంట్లు కావలెను. మంచి కమీషను. వివరాలకు వ్రాయుండు:
AJANTA ART CALENDAR MFG. CO
Post Box No. 253, MADRAS-1

ఏజెంట్లు కావలెను

ప్రసిద్ధియమైన మా 1963 ఆఫ్ సెట్ క్యాలెండర్లకు అన్ని పట్టణములలో ఏజెంట్లు కావలెను. మంచి కమీషను. పిక్చర్ ఆల్బము ఉచితంగా పంపబడును. వ్రాయుండి.
ALOK CALENDAR SUPPLYING CORPORATION
Sivakasi (S.I.) Phone: 118

శుభకృతునామ సంవత్సరం
శ్రావణ శుద్ధ ఏకాదశి
1962 ఆగస్టు 11, శనివారం
శుద్ధ దశమి: ఉ. 7—1 ని. వరకు
ఆప్పైన ఏకాదశి.
జ్యేష్ఠ: సా. 6—6 ని. వరకు
వర్జ్యం: లేదు

ఆంధ్రప్రభ

1962 ఆగస్టు 11, శనివారం

"ఎక్కువ సమంజసం!"

ఇటీవల హైదరాబాద్‌లో జరిగిన ఆంధ్రప్రదేశ్ ఔషధ వ్యాపారుల అసోసియేషన్ 16 వ వార్షిక సమావేశంలో ప్రసంగిస్తూ రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ శివరామకృష్ణప్రసాద్ కల్తీ మందుల వ్యాపారాన్ని తీవ్రంగా ఖండించారు. మానవ జాతికి అది మహాపచారమనీ, అందుకు బాధ్యులైన వారిపై కఠిన శిక్షలు విధించాలనీ కూడా వారు హెచ్చరించారు.

మధ్య దళారీలు ఎక్కువ లాభాలను ఆశించడం చేత ఆధునిక ఔషధాలవల్ల కలుగవలసిన ప్రయోజనాలు పేదవారికి అందుబాటులో ఉండడంలేదనీ, ప్రజల ఆరోగ్య రక్షణ దృష్ట్యా ఔషధ వ్యాపారులు తమంతట తామే మందుల ధరలను అదుపులో పెట్టడానికి ప్రయత్నించాలనీ ఆరోగ్య మంత్రి విజ్ఞప్తిచేశారు.

ఈ విషయంపై లోగడ మేము వ్రాసిన సంపాదకీయంలో ఔషధ వ్యాపారస్తులకు ఆరోగ్య శాఖామంత్రి చేసిన విజ్ఞప్తి ఏరకమైన ఫలించగలదో చెప్పలేమని మా అనుమానాన్ని వెలిబుచ్చాము.

ప్రభుత్వం కూడా ఇంచుమించు ఇదే అభిప్రాయానికి వచ్చిన సూచనలు కనిపిస్తున్నవి. నిన్న హైదరాబాద్‌లో ఆరోగ్య మంత్రి పత్రికా ప్రతినిధుల గోష్ఠిలో ముచ్చటిస్తూ మందుల ధరలు అదుపులో ఉంచడానికీ, కల్తీలేని మందుల సరఫరా చెయ్యడానికీ అనువుగా ప్రభుత్వం స్వయంగానె 'మెడికల్ స్టోర్సు' ను యేర్పరచే విషయాన్ని పరిశీలిస్తున్నట్లు ప్రకటించారు.

కల్తీ మందుల నిషేధమే కాదు దుర్ఘటమైన పని. ఎంతో కాలంనుంచి ఔషధాల కంట్రోలు చట్టం అమలులో ఉన్నా కల్తీ మందుల వ్యాపారాన్ని పూర్తిగా అతికట్టడానికి ప్రభుత్వానికి సాధ్యం కాలేదు. ఈ చట్టాన్ని అమలు పరచడంలో అన్ని రాష్ట్రాల ప్రభుత్వాలూ, కేంద్రం కూడా తగినంత పటుదల చూపినప్పుడే ఈ దుస్థితిని నివారించడానికి వీలౌతుంది.

నకిలీమందుల తయారీనీ, విక్రయాన్ని అరికట్టడం కోసమై కేంద్ర ప్రభుత్వం ఇన్‌స్పెక్టరులను నియమించగలదనీ, రాష్ట్రాలలోని ఔషధ కంట్రోల్ సంస్థల సహకారంతో వారు కృషి చేయగలరనీ, ఆయుర్వేద, యునానీ, మందులను కూడా ఔషధ చట్టం క్రిందికి తెచ్చే విషయాన్ని ప్రభుత్వం ఆలోచిస్తున్నదనీ ఇటీవలనే తెలియవచ్చింది. ఇందువల్ల కొంత ప్రయోజనం కలగవచ్చు.

పోతే, పేదలకు, సామాన్య ప్రజలకు అందుబాటులో ఉండే టట్లుగా సక్రమమైన ధరలకు మందులను అందజెయ్యడం విషయంలో ప్రభుత్వం స్వయంగా మెడికల్ స్టోర్సును నెలకొల్పి ఔషధ విక్రయావికి పూను కొనడం అత్యంత సమంజసం.

ప్రజారోగ్య సంరక్షణ ప్రభుత్వాల ప్రధాన బాధ్యత. పరిశుభ్రమైన నీటిని, ఆహారాన్ని సమకూర్చినట్లే కల్తీలేని మందులను ప్రజలకు చౌకగా అందజెయ్యడం కూడా ప్రభుత్వం తన ముఖ్యకర్తవ్యంగా పరిగణించాలి.

దుకాణాలలో విక్రయించబడే ఔషధాలు నూటికి 50 వంతులు పైగా నకిలీ ఔషధాలే నని ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిగారన్న మాటలలో ఏమంత అతిశయోక్తి లేదు. ఈ దుర్వ్యాపారం ఎంత విస్తృతంగా వ్యాపించిందో, ఎంత వేరు పాతుకుపోయిందో శాస్త్రీ ప్రభుత్వాధికారులకు సువిదితమే కాబట్టి, సాధ్యమైనంత త్వరలో దీనిని తుదముట్టించడానికి ఎంతమాత్రం వెనుకాడరని విశ్వసిస్తున్నాము.

కోలార్‌లో పోలీసు కాల్పులు

కార్మిక ఘర్షణ ఫలితంగా ఒకరి మృతి: ఇరువురికి గాయాలు

బెంగుళూరు, ఆగస్టు 10—

కోలారు బంగారుగనుల ప్రాంతంలో రెండు కార్మిక ముఠాలమధ్య జరిగిన ఘర్షణ ఫలితంగా ఒకరు మరణించారు. ఇరువురికి గాయాలు తగిలినవి. పరిస్థితులను అదుపులో పెట్టడానికి వచ్చిన పోలీసులపై రెండు పక్షాలనుండి కార్మికులు రాళ్లు రువ్విన ఫలితంగా పోలీసులు కాల్పులు సాగించారు.

ఈ పోలీసు కాల్పుల ఫలితంగా ఒకరికి గాయాలు తగిలినవి. కార్మికులు పోలీసులపై రాళ్లు రువ్విన ఫలితంగా ముగ్గురు జవానులకు గాయాలు తగిలిన ఫలితంగా పరిస్థితులు విషమిస్తున్నప్పుడంతో కాల్పులు సాగించవలసి వచ్చింది.

ఈ సంఘటనలు రాబర్ట్సన్‌పేటలోని ఛాంపియన్ రీఫ్ గని కార్మికుల సంఘ కార్యాలయం ముందు జరిగాయి.

కార్మికుల మధ్య గత 3 రోజులుగా కొట్లాటలు జరుగుతున్నవి. ఈ సంఘటనల తర్వాత మరొక కార్మికుని ఒకచోట, మరొకచోట మరొక కార్మికుని విరోధిపక్షంవారు కొట్టారు.

ఇక్కడి ఛాంపియన్‌రీఫ్ గని కార్మికుల సంఘంలోని రెండు ముఠాల మధ్య పెద్దగా విభేదాలు చెలరేగినవని అంటున్నారు.

ఇక్కడి పరిస్థితులను పరిశీలించేందుకై పోలీసు ఇన్‌స్పెక్టరు జనరల్ శ్రీ సి. చాండీ, డిప్యూటీ కమీషనర్ శ్రీ ఎస్. నంజుండయ్య కోలారు గనుల ప్రాంతాన్ని దర్శించారు. మంగళవారం నుంచీ ఛాంపియన్ కార్మిక సంఘంవారు పనికి పోలేదు. వీరికి సానుభూతిగా బుధవారంనుంచీ మైసూరు గని కార్మికులు కూడా పనిని విరమించారు.

శ్రీ నందా వివరణ

(1 వ పేజీ తరువాయి)

కార్మికుల వద్ద నుండి చందాలు వసూలు చేసేందుకు కర్మాగారం ఆవరణలో నోటీసులు ముద్రించి ప్రకటించేందుకు ఇట్టి గుర్తింపబడిన సంఘాలకు మాత్రమే హక్కు ఉంటుంది. ఇట్టి నోటీసులే కాక, కార్మిక సమావేశాల నోటీసులు, సంఘం లెక్కలు మొదలైన వాటిని, (దుర్భాషలతోగాని, అమర్యాదకరంగా గాని, తప్పుగొప్పేదీనా గాని లేని నోటీసులను మాత్రమే) నోటీసు బోర్డులపై ప్రకటించ వచ్చని అంగీకరించారు.

గుర్తింపు పొందిన కార్మిక సంఘాలకు గల హక్కులను మొట్టమొదటిసారిగా స్పష్టంగా సమావేశంలో క్రోడీకరించారు.

పరిశ్రమలలో పనిచేసే కార్మికులకు, వినియోగదారుల సహకార సంఘాలు ఏర్పరుచవచ్చునని సమావేశంలో అంగీకరించారు. ఇట్టి సంఘాల నిర్మాణానికి పూర్తిగా ప్రోత్సాహం ఇయ్యగలమని యజమానుల ప్రతినిధులు హామీ ఇచ్చారు.

ఫ్యాక్టరీల చట్టం, పారిశ్రామిక వివాదాల చట్టం, భారత ట్రేడ్‌యూనియన్ల చట్టాల నిబంధనలపై ప్రతిపాదించిన కొన్ని సవరణలను, త్రైపాక్షిక స్థాయీ కార్మిక సంఘం అక్టోబరు 17, 18 తేదీలలో సమావేశమైనప్పుడు చర్చించాలని వదలి పెట్టారు.

కార్మికులను యజమానులు 'ద్వేషపూరితంగా నాశనంచేయకుండా' ఉండేందుకు తీసుకోవలసిన మరికొన్ని చర్యల విషయమై కూడా స్థాయీ సంఘం చర్చిస్తుంది.

ప్రభుత్వ తృతీయ పంచవర్ష ప్రణాళికలో వేతనాల వ్యవహారాలు ఏ పద్ధతిని నడుస్తున్నవో పరిశీలించేందుకు త్రైపాక్షిక సంఘాన్ని నియమించాలని హింద్‌మజ్దూర్ సభ చేసిన ప్రతిపాదనలపై "జాతీయ వేతన పంపిణీ స్వరూపం"పై మహాలనోబిస్ సంఘ నివేదిక ప్రకటన వరకూ ఆగవలసిందని సమావేశంలో నిర్ణయించారు.

కేంద్ర ప్రభుత్వానికీ ప్రభుత్వ సిబ్బందికీ మధ్య సరియైన బాంధవ్యాలు సక్రమపరుస్తేందుకు సంప్రదింపుల అవకాశం ఉండే ఒక సాధన సంఘాన్ని నియమించాలని కేంద్ర ప్రభుత్వం తయారుచేస్తున్న బిల్లు, త్రైపాక్షిక స్థాయీ సంఘం చర్చల నాటికి తయారు కాగలదని శ్రీ నందా వివరించారు.

సమావేశాన్ని ముగిస్తూ, శ్రీ నందా ఇలా అన్నారు: "కార్మికులూ యజమానులూ కూడా కొన్ని ఆరోపణలు చేస్తున్నా, కొన్ని అడ్డంకులు ఎదురవుతున్నాకూడా త్రైపాక్షిక సంఘ విధానంలో కార్మిక సమస్యలను పరిష్కరించే అవకాశం నానాటికీ బలపడుతున్నది. ఎన్నో కష్టమైన పరిస్థితులూ, ఒక్కొక్కప్పుడు ఇక పరిష్కార సాధ్యం కావన్న సమస్యలూ ఏర్పడినా కూడా, కాస్త నిదానంతో, ఇంగిత జ్ఞానంతో, వ్యవహరించు కొంటూరాగా, నెమ్మది నెమ్మదిగా కొన్ని సమస్యలకు పరిష్కారాలు సాధించుకొంటూ రాగల్గుతున్నాం. ఇక మిగిలిన సమస్యలుకూడా ఎట్టి దుష్కరమైనవి కూడా ఇదే పద్ధతిలో పరిష్కారసాధ్యాలు కాగలవని ఆశిస్తున్నాం.

"మేము దేశం సర్వతో అభ్యుదయానికి అభివృద్ధికి ప్రయత్నిస్తున్నపుడు, దేశంలో అపారమైన దారిద్ర్యం నిరుద్యోగం ఇంకా తాండవ మాడుతున్నవన్న విషయం కన్నుల ముందుంచుకొని, దేశానికి మూలాధార స్తంభాలలో ఒకరనీ, దేశంలో అత్యుత్తమ అభివృద్ధిని వీరే సాధించి పెట్టాలని మేము అనుకొంటున్న కార్మిక వర్గాల కష్టాలకీ మా చేతనైనంత సర్వ సహాయాలూ చేస్తాం" అని నందా తన ప్రసంగం ముగిస్తూ అన్నారు. సమావేశం నిన్నటితో ముగిసింది.

పాఠ్య విధానాలు

(1 వ పేజీ తరువాయి)

భాగాలు 2 సంవత్సరాల క్రితమే ప్రభుత్వం ప్రకటించింది. ఇంటర్‌లోని ఎలిమెంటరీ పాఠశాలలకు సంబంధించిన 7 వ తరగతి పాఠ్యభాగాలు 2 సంవత్సరాల క్రితమే ప్రభుత్వం ప్రవేశపెట్టింది. కానీ ఈ. ఎ. తప్పకుండా అమలు జరుపలేదు. ఉన్నత పాఠశాలలోనూ, హయ్యర్ సెకండరీ పాఠశాలలలోనూ ఈ నూతన పాఠ్యవిధానం రాబోవు సంవత్సరంనుంచీ అమలు జరుపడం జరుగుతుంది. పై రెండు పాఠ్యభాగాలలోనూ ఒకదానితో మరొకటి ఏ కోశాన సంబంధం వున్నట్టు కన్పించదు. ఈ ఉన్నత పాఠశాల పాఠ్యభాగాలకు, ప్రాథమిక పాఠశాలల పాఠ్యభాగాలకు మధ్య పెద్ద అఘాతం ఏర్పడింది.

ఉన్నత పాఠ్యభాగాలకు సంబంధించిన విధానాల ఫలితంగా మొదలియార్ సంఘం సిఫార్సు చేసిన బహుళార్థ సాధక కార్యక్రమం పూర్తిగా మంటగలిసిపోయినట్లైంది.

కళాశాలలలో ఆంగ్లభాషలో బోధనలు యధావిధిగా కొనసాగుతున్నప్పుడు ప్రాథమిక, సెకండరీ, విశ్వవిద్యాలయ తరగతుల మధ్య భాషా సమస్యలు ఉత్పన్నం కాకున్నవి. తృతీయ పంచవర్ష ప్రణాళికాకాలంలోనికి కళాశాలలలో బోధనలు ప్రాంతీయ భాషలలో జరుగాలని కేంద్రం తీర్మానించుకొన్నది. కానీ ఈ విషయమై మన రాష్ట్ర ప్రభుత్వానికి ఒక నిర్దిష్ట కార్యక్రమం ఆలోచనలేదు. ఇందుకు భిన్నంగా ఉన్నత పాఠశాలలలో ఆంగ్లభాషలో బోధనలు జరిపించాలని విద్యాశాఖ మంత్రి ఇటీవల శాసనమండలిలో ఒక ప్రకటన చేశారు. ఈ ప్రకటన కేంద్ర ప్రభుత్వ విధానానికి చాలా విరోధంగా వున్నది. త్వరగా ప్రభుత్వం కళాశాలలో బోధనాభాషగా ప్రాంతీయ భాషను ప్రవేశపెట్టనిదే ప్రాంతీయ భాషలలో ఆవశ్యకమైన విజ్ఞాన గ్రంథాలు వెలువడటానికి వీలుండదు.

హిందీభాష, తెలంగాణాలో 4 వ తరగతినుంచీ, ఆంధ్రలో 6 వ తరగతినుంచీ నిర్బంధంగా ప్రవేశపెట్టారు. రాష్ట్ర ప్రభుత్వం 3 వ తరగతినుంచీ ఆంగ్ల భాష ప్రవేశపెట్టనున్నది. అంతర్జాతీయ ప్రాధాన్యం దృష్ట్యా ఆంగ్లభాష అవసరాన్ని ఎవరూనూ కాదనలేరు. కాని ఈ భాషా బోధనలు ఏ స్థాయిలో జరుగాలో కొంత ఆలోచించడం ఉచితంగా వుంటుంది.

చిన్న తరగతులలో జాతిపౌరులకు పరిసర పరిస్థితులకు అనుగుణంగా భాషాబోధనలు జరగాలి. ఇందుకు ఆంగ్లభాష అనుగుణంగా లేదు.

ఉపాధ్యాయ వృత్తికి కనీస విద్యార్హతలు మెట్రిక్యులేషన్ వరకూ వుండాలని నిర్ణయింపటం జరిగింది. తిరిగి రాష్ట్ర ప్రభుత్వం హయ్యర్ గ్రేడు శిక్షణ ఏర్పాట్లు జరిపించటంవల్ల విద్యా విధానం చాలవరకూ సన్నగిల్లనున్నది.

పుస్తకాల జాతీయంలో రచన మరీ దారుణంగా వున్నది. ఒక్కొక్క తరగతి పుస్తకానికి గ్రంథకర్త ఒక్కొక్కరుగా వుంటున్నందున, ఒక తరగతికి, మరొక తరగతికి సంబంధం వుండదు. ఒక రచయిత ఏమి వ్రాస్తున్నాడో, మరొక రచయితకు తెలియదు. ఈ పుస్తకాలలోని ఒకే పాఠ్యభాగం రెండు తరగతులలో చదవవలసి వస్తూ వుంటుంది.

రాష్ట్రంలో చాలచోట్ల పాఠ్యపుస్తకాలు సకాలంలో లభ్యంకావటం లేదని చాలవరకూ విద్యార్థులు వాపోతున్నారు. జనరల్ విద్యావిధానం బాలబాలికలకు ఎంతవరకు లాభదాయకమో ఇంకా తేలలేదు. ఈ విషయంలో గోపాల్‌రావు ఎక్బోటే సంఘ సిఫార్సులు ఎంతవరకూ అమలు జరిగినవో అర్థంకాలేదు.

ప్రాథమిక పాఠశాలలలో మహిళలను ఉపాధ్యాయులుగా నియమించరాదు. రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాలలో విద్యాస్థాయి చాల తక్కువగా వున్నది. ఇందుకు ప్రభుత్వం తగు విధంగా చర్యలు తీసుకోవాలి. అన్నిరకాల విద్యా సంఘాలలో ఉపాధ్యాయులకు తగు విధమైన ప్రాధాన్యం వుండాలి. స్థానిక సంస్థలకు సంబంధించిన స్థాయీ సంఘాలలో కూడా ఉపాధ్యాయులకు ప్రాతినిధ్యం కల్పించాలి.

గోవా లాటరీ నిషేధం

పోరుజిం, ఆగస్టు 10—90 ఏండ్లుగా జరుగుతున్న గోవా లాటరీని గోవా డయ్యూ డామన్ ప్రాంతాలలో నిషేధించారు.

ప్రజా సహాయశాఖకు ముఖ్య రాబడి మార్గంలో యీ లాటరీ ఒక మార్గంగా ఉండేది.

మాజీ పోర్చుగల్ ప్రభుత్వం యీలాటరీని ఒక విభాగంగా చేపట్టిన 15 వ బార్టికోత్సవాలోజే కాకతాళీయంగా ఆఖరిసారి లాటరీ టికెట్లు ఎత్తారు.

ఈ లాటరీని నిషేధించడం మూలాన లాటరీ టికెట్లు అమ్ముతుండినవారు దాదాపు 2 వేలమందికీ ఉద్యోగం పోయింది. వారిలో కొందరు పక్షాన్తరులుగా ఆ పనిలో ఉంటున్నారు. వేరే పని చూపెట్టవలసిందిగా వారు పార్లమెంటులోని గోవా సభ్యులకు తంతివార్తలు పంపారు.

దాదాపు 100 ఏండ్ల క్రితంఉటి చొరవ కలిగిన వ్యక్తులు కొందరు యీ లాటరీ ప్రారంభించారు. ఒక శాసనం ద్వారా 1947 ఆగస్టు 7 తేదినుండి దానిని ప్రభుత్వంలోని ప్రజా సహాయ విభాగానికి అప్పగించారు. ఆ శాసనం ప్రకారం లాటరీ రాబడిలో మూడింట రెండు వంతులు బహుమతులుగా పంచిపెట్టాలి. మిగతా డబ్బులో అన్ని ఖర్చులు పోను మిగిలిన సొమ్మును ప్రజా సహాయ విభాగం తక్షణ క్రింది ధర్మ సంస్థల ఖర్చులకు కేటాయించారు.

బౌద్ధమతంపై మంత్రి శ్రీ గోపాలరెడ్డి ఆసక్తి

కలకత్తా, ఆగస్టు 10—కేంద్ర సమాచార శాఖమంత్రి డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డి నిన్న బుద్ధ విగ్రహాన్ని పూజించారు. నిన్న శ్రీ రెడ్డి మహాబోధి ఆలయాన్ని దర్శించారు. విగ్రహం ముందు పుష్పాలను సమర్పించి, కర్పూర హారతి యిచ్చారు. ఆ తర్వాత మంత్రి బుద్ధ విగ్రహం ముందు కూర్చోగా, బుద్ధ భిక్షులు మంత్రోచ్చారణ చేశారు.

ఇక్కడ నిర్మించనున్న ధర్మశాల సాంస్కృతిక సంస్థ స్థలాన్ని కూడా శ్రీ గోపాలరెడ్డి సందర్శించారు. ఈ భవనాలకు 1957 జనవరిలో శ్రీ పంచన్‌లామా శంకుస్థాపన చేశారు. బుద్ధ సంఘ కార్యదర్శి శ్రీ దేవప్రియవాలీసిన్హా బుద్ధ మత గ్రంథాలను, ఇతర ప్రచురణలను మంత్రి శ్రీ రెడ్డికి సమర్పించారు.

విదేశాలలో భారతీయులకు బియ్యం

ఏటా 25 వేల టన్నుల ఎగుమతి: రూ. 250 లక్షల విదేశ ద్రవ్య సంపాదన

ఢిల్లీ, ఆగస్టు 10—

పబ్లిక్ లా 420 ఒప్పంద నిబంధనలను సడలించి విదేశాలలోని భారతీయులకు మేలు రకం బియ్యం ఎగుమతి చేయడానికై భారతదేశానికి అమెరికా అనుమతి ఇచ్చినది.

ఫలితంగా భారతదేశం ఏటా 25 వేల టన్నుల బియ్యం ఎగుమతిచేసి రూ. 250 లక్షల విలువగల విదేశ మారక ద్రవ్యాన్ని సంపాదించుకొనడానికి అవకాశం లభిస్తుందని ఆశాభావం.

అమెరికానుంచి తిరిగివచ్చిన ఆహారశాఖ కార్యదర్శి శ్రీ ఏ. శంకర్ ఈ విషయాన్ని తెలియజేశారు.

కార్యదర్శి వాషింగ్టన్‌లో వ్యవసాయశాఖ, విదేశ సహాయశాఖ ఉద్యోగులతో సంప్రదింపులు జరిపి పబ్లిక్ లా 420 ఒప్పందం నిబంధనలను సడలించవలసినదిగా కోరారు. భారత—అమెరికా ప్రతినిధుల వార్షిక సమావేశానికి కూడా హాజరయినారు. పబ్లిక్ లా 420 ఒప్పందం క్రింద కార్యకలాపాలను ఈ సమావేశంలో సమీక్షించారు.

పాట్నా, ఆగస్టు 10—దుర్ఘాన్‌పద్ద అమ్మాపుర్—హౌరా రైలు ప్రమాదంలో గాయపడిన కలకత్తా నివాసి శ్రీ వయామత్ అలీ నిన్న ఇక్కడి వైద్య కళాశాల ఆసుపత్రిలో మరణించారు. దీనితో సహా దుర్మార్గ రైలు ప్రమాదంలో మొత్తం 73 మంది మరణించినట్లు. గాయపడిన మరి 22 మంది ఈ ఆసుపత్రిలో ఇంకా చికిత్స పొందుతున్నారు.

నిరాయుధీకరణకు అడ్డు సమస్యలు

శ్రీ వి. కె. కృష్ణమీనన్ వివరణ

ఢిల్లీ, ఆగస్టు 10—రాజకీయ బలాబలాలు తేల్చుకోటంలో యిన్నూ ఒక వైపుకు పోతున్న వేసోస్సా భయం, అగ్రరాజ్యాలు రష్యా అమెరికాలలో ఒకరిపట్ల ఒకరికిగల అవనమ్మకాలు, మొదలైన సిద్ధ సమస్యలు ప్రపంచ నిరాయుధీకరణకు ఏ విధంగా అడ్డుతగులుతున్నదీ, నిన్న భారతీయ పార్లమెంటరీ అధ్యయన సంఘం సమావేశ ఉపన్యాసంలో వివరించారు. సమావేశం శ్రీ వివాన్ గౌరవార్థం చేసిన విధులలో ప్రసంగిస్తూ, నిరాయుధీకరణ సాధనకై అగ్రరాజ్యాలు రెండూ ఒకరి కొరకు చేసిన సూచనలు ప్రతి సూచనలు అన్నిటి స్వరూపం ఆయన వివరించారు. ఇంక వీనిని ఇరువురూ ఒప్పుకోలేదనటంలో ఆశ్చర్య మేమీ లేదన్నారు.

ఇటీవల జెనీవాలో 17 రాజ్యాల నిరాయుధీకరణ సమావేశం సాధించినదల్లా, కేటీ ఒకదానికి ఉపోద్ఘాతంలో మొదటి మూడు సూత్రాలపై అంగీకారత కుదిరించటం మాత్రమేనని శ్రీ విహాన్ వివరించారు.

"అసలు ఈ సమావేశం ప్రారంభంలోనే రెండు ఆతంకాలతో సాగవలసి వచ్చింది. ఈ సమావేశంలో చేసిన ఎట్టి తీర్మానానికీ తాను బాగస్వామ్యంగాని బాధ్యతనుగాని వహించనంటూ ఫ్రాన్స్ దూరంగా నిలిచింది. నిరాయుధీకరణ చరిత్రలో ఇది ఇదునార్ధమైన ఘట్టం. ఒక అణుబాంబు శాలుతో ఫ్రాన్స్ కూడా అణ్వస్త్ర కూటమిలో చేరింది. యూరప్ రాజకీయాలలో ఫ్రాన్స్ ముఖ్యపాత్ర వహిస్తోంది గనుక దాని మాట త్రోసివేయలేని స్థితి అంతర్జాతీయ రాజకీయాలకు పట్టుకొంది. ఇంక చైనా అడ్డంకు, చైనా ఈ సమావేశంలో లేకపోవటం.

"ఈనాడు అణ్వస్త్ర బల రాజ్యాలలో అగ్రరాజ్యాలు ఏవీ కూడా కేవలం రాజకీయ సిద్ధాంతాల హెచ్చుతగ్గుల తేల్చుకోటంకోసం యుద్ధానికి దిగే ప్రమాదం లేదు గానీ, అగ్రరాజ్యాలలో ఎవరైనా దురదృష్ట వశాత్తూ యుద్ధానికి సిద్ధపడితే రష్యా అమెరికాల యుద్ధం కేవలం రాజకీయ సిద్ధాంతాలను హేతువులుగా పెంపొందే ఆవకాశం మాత్రం ఉంటది" అని వివాన్ అన్నారు. నిరాయుధీకరణ ఒడంబడికకి కుదురుకోటంలోనే ఇరుపక్షాలు ఆంతరంగికంగా ఉన్నవి గాని, ఒకరు నొకరు నమ్మలేకపోతే ఒడంబడిక కుదరటం కష్టం అని శ్రీ విహాన్ వ్యాఖ్యానించారు.

పార్లమెంటులో గోవా ప్రాంతాల ప్రతినిధులు

ప్రత్యేక ఎన్నికలు జరపాలని శ్రీ నెహ్రూపద్దకు రాయబారం

ఢిల్లీ, ఆగస్టు 9—పోర్చుగీసు ఇదివరకు ప్రాంతాలైన గోవా, డయ్యూ, డామన్‌లలో పార్లమెంటుకు ప్రత్యక్ష ఎన్నికలు జరిపించటానికి వీలుగా భారత రాజ్యాంగాన్ని సవరించి ప్రకటన చేయాలని గోవా ప్రజాస్వామ్య హక్కుల ఆచరణ సంఘానికి సంబంధించిన నలుగురు ప్రతినిధులు ప్రధాని శ్రీ నెహ్రూను కలుసుకొని ఒక విజ్ఞప్తి పత్రాన్ని సమర్పించారు.

ప్రస్తుతం ఈ ప్రాంతాలలోని స్థానిక సభ్యులకు ఎన్నికలు జరిపించటానికి సన్నాహాలు జరుగుతున్నవనీ, పార్లమెంటుకు ఎన్నికలు జరిపించటంలో కొంత ఆలస్యం జరుగుటం తప్ప వేరు ఆక్షేపణ లేదనీ ప్రధాని శ్రీ నెహ్రూ అన్నట్లు తెలుస్తున్నది. ఈ విషయమై రాజ్యాంగాన్ని సవరించడానికి ఒక బిల్లును రూపొందిస్తున్నారనీ, రాబోవు పార్లమెంటు సమావేశంలో ప్రతిపాదించటం జరుగుతుందనీ, ప్రధాన కార్యదర్శి శ్రీ ఆంటోయిన్ విరేకర్ అన్నారు.

పోర్చుగీసు పాలన ప్రాంతాలు భారతదేశంలో విలీనమైన తర్వాత అన్నిరకాల సంస్థలకు, పార్లమెంటుకు ప్రత్యక్ష ఎన్నికలు జరుగనందున ప్రజలు ప్రజాస్వామ్య హక్కులు అనుభవించే వీలులేకపోయినదని ఈ ప్రాంతాలకు కేటాయించిన ప్రత్యేక స్థానాలకు ఎన్నికలు జరిగేంతవరకూ ప్రభుత్వ నియామకాలు నిలుపుదల చేయాలని గోవా ప్రాంత ప్రతినిధులు కోరారు.

రష్యాతో జపాన్ వ్యాపారుల బేరం

కావాలంటే టాంకర్లు సరఫరా చేస్తారట

మాస్కో, ఆగస్టు 10—జపాన్ వ్యాపారులు రష్యాకు టాంకర్లనూ, వ్యాపార నౌకలనూ, అన్ని పరిశ్రమల యంత్రాలనూ అమ్మడానికి ఇష్టపడుతున్నారని జపాన్‌లోని పెద్ద ఇంజనీరింగ్ సంస్థ "కొమాట్సూ"కు అధ్యక్షుడుగా ఉన్న శ్రీ యోషినరీ కవాయ్ నిన్న రాత్రి ఇక్కడ తెలియజేశారు.

శ్రీ కవాయ్ జపాన్‌లోని పెద్ద నౌకా, యంత్ర నిర్మాణ సంస్థల ప్రతినిధివర్గం నాయకుడుగా ఇక్కడికి వచ్చారు. వీరు రష్యా జపాన్ వ్యాపార సంబంధాల విషయమై రెండు వారాలకాలం ఇక్కడి ఉద్యోగులతో సంప్రదింపులు జరిపి, సైబీరియాలోని కర్మాగారాలను దర్శిస్తారు.

ఇందిర, నందాలతో కుంభరాంఆర్య భేటీ

ఢిల్లీ, ఆగస్టు 9—రాజస్థాన్ కాంగ్రెసు నాయకుడు శ్రీ కుంభరాం ఆర్య నిన్న ఇక్కడ శ్రీమతి ఇందిరాగాంధీని, శ్రీ గుల్జారీలాలనందాను కలుసుకున్నారు. తనపై ఆరోపించిన క్రమశిక్షణారాహిత్యం విషయమై శ్రీ ఆర్య చర్చించారు. రాజస్థాన్ అంతరంగిక, వ్యవసాయశాఖా మంత్రులు, ప్రదేశ్ కాంగ్రెస్ సంఘాధ్యక్షుడు కూడా వారి వెంట వచ్చారు.

ప్రదేశ్ కాంగ్రెసు సంఘంలో ఇప్పుడు నిర్వహిస్తున్న పదవినుంచి తప్పుకోవలసిందని అధిష్ఠానవర్గం శ్రీ ఆర్యకు ఆదేశించినట్లు తెలుస్తున్నది.

అర్జెంటీనా సైనిక కార్యదర్శిగా కౌంటిలో

సైనిక తిరుగుబాటువల్ల లోజా రాజీనామా

బ్యూనస్‌ఎయిర్స్, ఆగస్టు 10—అర్జెంటీనా సైనిక కార్యదర్శి పదవికి శ్రీ కాంటిలో ను నియమించినట్లు ప్రకటించారు.

క్రితంలో ఈ పదవిని నిర్వహిస్తూ, ఉండిన శ్రీ జువాన్‌బాటిస్టా లోజా, తనకు వ్యతిరేకంగా ఒక సైనిక విభాగం తిరుగుబాటు చేయడంవల్ల తమ పదవికి రాజీనామా యిచ్చారు.

ప్రస్తుతం ఉన్న సైనిక పరిస్థితిని తెలుసుకొనే నిమిత్తం అర్జెంటీనాలోని అన్ని సైనిక విభాగాల నాయకులనూ తాను సమావేశ పరుస్తున్నానని శ్రీ కాంటిలో ప్రకటించారు. సైనిక కళాశాల మాజీ ముఖ్యాధికారి జనరల్ జూలియో ఆల్సోగరేను సైనిక ఉపకార్యదర్శిగా నియమించినట్టు కూడా శ్రీ కాంటిలో తెలియజేశారు.

గనిలో పైకప్పు కూలి ఇద్దరి మృతి

ధన్‌బాద్, ఆగస్టు 10—ఇక్కడి దిష్నాడిహ్ బొగ్గు గనిలోని పైకప్పులో కొంత భాగం తొలుచుకుపోయి కార్మికులపై పడగా ఇద్దరు మరణించారు. మరి ముగ్గురికి తీవ్రమైన గాయాలు తగిలాయి. గాయపడిన వారిని ఆసుపత్రిలో చేర్చారు. వారి పరిస్థితి మరీ విషమంగా ఉన్నట్లు తెలుస్తున్నది.

భారతదేశం పట్ల అమెరికా సానుభూతి

శ్రీ గాల్‌బ్రైత్ వివరణ

ఢిల్లీ, ఆగస్టు 9—ఉత్తర సరిహద్దు విషయంలో భారతదేశం ఎదుర్కొంటున్న క్లిష్ట సమస్యల పట్ల అమెరికాకు సానుభూతి వుందని భారతదేశంలోని అమెరికా రాయబారి శ్రీ గాల్‌బ్రైత్ నిన్న ఇక్కడ తెలియజేశారు. భారతదేశం తన సరిహద్దు వివాదాన్ని సామరస్యపూర్వకంగా పరిష్కరించుకోగలదని అమెరికా ఆశాభావంతో వున్నట్లు వారు చెప్పారు.

శ్రీ గాల్‌బ్రైత్ ఇంకా ఇలా వివరించారు: "భారత—చైనాల మధ్య తాటస్థ్యాన్ని వహించడమే విషయంలో అమెరికా పోషించ వలసి ఉన్నందుకు ఆక్షేపించడం నాకు తెలుసు. కాని భారతదేశం ఎదుర్కొంటున్న సమస్య ప్రమాదకరమైనది. నిజానికి 1959లో దలైలామా టిబెట్‌నుంచి పారిపోయినప్పుడు భారతదేశంపట్ల చైనా ద్వేషభావం, శత్రుభావం మరింత ఎక్కువగా వ్యక్తమైంది. అప్పటి ప్రభుత్వం ఇతరుల సలహాలతోపాటు మాజీ రాయబారులు చెస్టర్ బౌల్స్, జాన్ షెర్మన్ కూపర్‌ల సలహా కూడ కోరింది. వారు మొగమాటం లేకుండా భారతదేశానికి అమెరికా ప్రభుత్వానికి సలహా ఇచ్చారు. భారతదేశానికి అమెరికా సర్వత్రా తోడ్పడాలి — అప్పుడు మరొక హిమ ప్రాంతం జరిగినప్పటికి ఆ విషయాన్ని బయటపెట్టి ప్రకటించే నైతిక ప్రేరణను కలిగి ఉండటానికి కొంత ఓర్పుగా ఉండాలని వారు భావించారు.

భారత-అమెరికా సంబంధాలు

"భారతదేశానికి అమెరికా 11 సంవత్సరాలుగా సహాయం చేస్తున్నది. భారతదేశ అంతరంగిక విధానాన్ని, విదేశాంగ విధానాన్ని తనకు తాను గుణంగా తిప్పుకోవడానికి పరిస్థితులు తీసుకువచ్చే దురుద్దేశం అమెరికాకు ఎప్పుడూ లేదు. మేము ఎప్పుడూ భారతదేశం అంతరంగిక విషయాలలో జోక్యం చేసుకోలేదు. ఇకముందు జోక్యం చేసుకోవాలన్న తలంపు కూడా మాకులేదు. ఇతరుల తోనే మేము సహాయాలు చేస్తున్నట్లయితే ఈపాటికి మేము వారిని ఎలా అదుపులో పెట్టాలో తెలుసుకుని వుండేవారము."

"తృతీయ ప్రణాళికలోని మొదటి రెండు సంవత్సరాలకు మమ్మల్ని అడగకుండానే సహాయం చేస్తామని అన్నాము. మేము మంజూరు చేసిన సహాయం బహుశః భారతదేశం ఆశించినదానికంటే ఎక్కువేమోనుకుంటాను. ఇంతకంటే మరింత ఎలా వుండాలో మాకు తెలియదు."

మా ర్కెట్ ధరలు

వెండి బంగారు

మద్రాసు

మద్రాసు, ఆగస్టు 10—

సవరన్ 8 గ్రాములు	99—00
పేటా బంగారు	
10 గ్రాములు	127—75
మెరుగు బంగారు	
10 గ్రాములు	125—75
వెండి కడ్డీ రేటు	
1 కిలోగ్రాము	217—50
చిల్లర ధర	
10 గ్రాములు	2—25

నూనె ధరలు

వేరుసెనగ (80 కిలో గ్రాముల బస్తా) కోశపానాడలో వేసురకం పేరుబడింట.

రు. 74—00.

వేరుసెనగ నూనె, 100 కిలో గ్రాముల మద్రాసువద్ద (పంపుతో సహా) రేటు రు. 186—50

ఆముదం (100 కిలో గ్రాముల గాని బస్తా పరుగు, మద్రాసువద్ద) రు. 148—00

కొబ్బరినూనె (16—6 కిలో గ్రాముల డబ్బా పన్నుతో సహా) యుడ్ ఎన్. క్వీలన్ రు. 49—00

రాజా బండి రు. 48—00

నెయ్యి (72—06 కిలో గ్రాముల బస్తా) ఎక్స్‌పెల్లర్ రకం రు. 30—00

చక్కెర 100 కిలో గ్రాముల టోకు ధర రు. 113—31 నుండి రు. 113—56

బొంబాయి

బొంబాయి, ఆగస్టు 10—

వెండి		213—75
వాయిదా	రేటు	214—25
బంగారం	రేటు	125—55
వాయిదా		125—15
సవరను		97—00
ఆముదాలు	సెప్టెంబరు	173—75
వేరుసెనగ	రేటు	49—85
అవిశనూనె	రేటు	18—40
ఆముదాలు	రేటు	34—62
అవిశగింజలు		41—37
వేరుశనగగింజలు		49—00
వేరుసెనగనూనె		19—95

ఆర్థికాభివృద్ధి నైతిక విచ్ఛిత్తికి దారితీయరాదు

బాబూ రాజేంద్రప్రసాద్ హితవు

హైదరాబాదు, ఆగస్టు 10—

యువకులంతరూ నైతిక సంప్రదాయాలను అభివృద్ధి చేసుకోవాలనీ ఆర్థికాభివృద్ధి పట్ల హెచ్చుగా కేంద్రీకరించటం నైతిక పతనానికి దారితీయరాదనీ మాజీ రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్రప్రసాద్ హితవు చెప్పారు.

రాష్ట్ర యువజన కాంగ్రెసు సమావేశంలో ఉపన్యసిస్తూ డాక్టర్ ప్రసాద్ ఈ క్రింది విధంగా అన్నారు:—ప్రస్తుతం అవినీతి ఆరోపణలు పెరుగుతున్నట్లు హెచ్చుగా ఫిర్యాదులు వస్తున్నవి కానీ, ఇందుకు కేవలం ప్రభుత్వాన్ని నిందించి లాభం లేదు. ప్రజలందరూ తమ వ్యక్తిత్వాన్ని అర్థం చేసుకొని గురుతర బాధ్యతలను నెరవేర్చుకోడానికి ప్రయత్నించనిదే ఏలాటి ప్రయోజనం ఉండదు. ఈ విధంగా ప్రతి వ్యక్తిలోనూ నైతికస్థాయి పెరగనిదే సాంఘిక అనాచారాలు ఒక అదుపులోనికి రావు. ఇందుకు యువకులంతరూ ఆధ్యాత్మిక సంబంధమైన గ్రంథాలు చదివి, ఇతరుల మోసాలకు లోనుకాకుండా నిగ్రహశక్తిని పెంపొందించుకోవాలి.

పనులు చేయగల యువకులందరికీ చేతినిండా పనిలేదని నేను భావించడం లేదు. ప్రతిఫలం ఆశించకుండా పనిచేయగల వ్యక్తులు దేశంలో చాల కొరతగా ఉన్నారు. ఇటువంటి వ్యక్తులు చేయగల పని హెచ్చుగా ఉన్నది. మనం కొన్ని శతాబ్దాలపాటు బానిసత్వంలో ఉండి ఇప్పుడిప్పుడే స్వతంత్ర్యాన్ని సంపాదించుకొన్నాము. బానిసత్వంలో ఉన్నప్పుడు దేశీయ ఆర్థిక నైతిక ఆధ్యాత్మికస్థాయి చాలవరకూ సన్నగిల్లినది.

దేశంలో ప్రతిఫలాన్ని ఆశించకుండా సేవ చేయగల కార్యకర్తలను తయారు చేయుటయే యువజన కాంగ్రెసు ప్రధాన కర్తవ్యం. ఇప్పుడు మనం హెచ్చు సమస్యలను ఎదుర్కొనవలసి వస్తున్నది. యువకులందరూ స్థాయి పెంచుకొనిదే ఈ సమస్యల పరిష్కరించుకోవటం చాల కష్టమైనది.

ఏపార్టీ అధికారంలో ఉన్నదన్న ప్రస్తుతానికి మనకు అనవసరం. అధికారంలో ఉన్నవారందరూ యోగ్యులుగా ప్రధానం. అధికారులు గొప్పవారైనప్పుడు కూడా వారిని అనుసరిస్తారు.

మానవ జీవితానికి కావాలి, ఇప్పుడు ప్రధాన మన్ని సంకల్పంతో ప్రభుత్వ ఆర్థికాభివృద్ధి పట్ల హెచ్చు ప్రాధాన్యం చూపు తున్నది. కానీ తిండితోనే మనం అన్నికార్యాలు సాధించలేము. ప్రజలలో నైతికస్థాయి నిల్చిగిల్లకుండా దేశీయ దారిద్ర్యాన్ని నిర్మూలించడానికి పూనుకోవాలి.

ప్రపంచంలోని అగ్రరాజ్యాలు అణుశక్తి ఆయుధాలను తయారుచేయకుండా నిషేధించాలని కోరుతూ ఒక తీర్మానం చేశారు. ఈ తీర్మానంపై డాక్టర్ ప్రసాద్ కూడా సంతకం చేశారు. మాజీ రాష్ట్రపతికి యువజన సాంస్కృతిక క్రీడా సంస్థలవారు 100 మంది పూలమాలలు వేశారు.

నెహ్రూ సలహా

ఢిల్లీ, ఆగస్టు 10—యువకులు సమస్యలను ధైర్యంతో ఎదుర్కొని పరిష్కరించే భావం వృద్ధిచేసుకోవలసిందిగా ప్రధాని శ్రీ నెహ్రూ కోరారు.

నిన్న దేశం అంతటా సప్తమ యువజనోత్సవం నిర్వహించిన యువజన కాంగ్రెసుకు శ్రీ నెహ్రూ ఒక సందేశం పంపుతూ ఆధునిక ప్రపంచంలో పురోగమనం విజ్ఞాన సాంకేతిక శాస్త్రాల మీద కష్టపడి పనిచేయడం మీద ఆధారపడి ఉన్నదని పేర్కొన్నారు.

యువకులు, యువతులు తాము సంరంభకాలంలో మనదేశం దృష్ట్యా ప్రపంచం దృష్ట్యా కూడా—జీవిస్తున్నట్టు భావించాలి. మనం అనేకరం ఎదుర్కొనవలసిన సమస్యలు అనేకం ఉన్నవి. బృహత్తర పరిణామం అభివృద్ధి కలుగుతున్న దేశాలలో అలాంటి సమస్యలు ఎదురు కావడం సహజం. మనం సమస్యలను ధైర్యంతో ఎదుర్కొని పరిష్కరించే భావం వృద్ధిచేసుకోవాలి.

ప్రపంచానికి, దేశానికి కాంగ్రెసు తన స్వంత విధానాలను సూచించింది. అవి ఏదో ఊహాసికమైన కొర్కెలమీద ఆధారపడినవి కావు; విస్పష్టమైన ఆలోచనంపై ఆధారపడినవి. మన విదేశాంగ నీతి జాతీయ విధానం వెనుకఉన్న యీ ఆలోచనలను యువజనులు అర్థం చేసుకుంటారని ఆశిస్తున్నాను. దేశీయ రంగంలో ప్రతి ఒక్కరికీ పురోగమనంలో సమాన అవకాశం, అన్ని మతాలకు గౌరవం ప్రభుత్వం ఏదో ఒక్కదానిపట్ల అభిమానం చూపి ఇతర మతాలను నిర్లక్ష్యం చేయని మతాతీత రాజ్యంకోసం కృషిచేయాలని మన అభిలాష. ఆధునిక ప్రపంచంలో పురోగమనం విజ్ఞాన సాంకేతిక శాస్త్రాల మీద సర్వదా కష్టపడి పనిచేయడంమీద ఆధారపడి ఉన్నది. సోషలిస్టు తరహా సమాజం మన లక్ష్యం.

శ్రీమతి ఇందిరాగాంధీ తన సందేశంలో భారత యువజనులు అణ్వస్త్ర పరీక్షల పట్ల నిరసన వెల్లడించి ఆ పరీక్షల విరోధక చర్యలలో ప్రపంచ యువజనులతో చేతులు కలపాలని కోరారు.

ప్రపంచం అన్యాయంగా యుద్ధం వైపు పోయేందుకు కొన్ని జాతులు అవిశ్వాసిక ప్రతిష్ఠాభావం సంతృప్తికోసం మనం పీల్చేగాలిని నిశ్చబ్దంగా కలుషితం చేసేందుకు అవకాశం యివ్వరాదని అన్నారు.

శ్రీ సంజీవయ్య సందేశం

కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ దామోదరం సంజీవయ్య తన సందేశంలో, యువజన కాంగ్రెస్ అణ్వస్త్ర పరీక్షలకు ప్రత్యేక ప్రాధాన్యం యిచ్చి యువజనోత్సవం జరుపుతున్నందుకు సంతోషం ప్రకటించారు. శాంతికి నేటి తరం వారి ఆరోగ్యానికే గాక ముందు తరాలవారి ఆరోగ్యానికి ప్రమాదకరమైన ఈ పరీక్షల విషయంలో పెద్దలతో పనిచేసే ఏకైక యువకులు మాత్రమే ప్రపంచవాతావరణాన్ని మార్చగలరని పేర్కొన్నారు.

హ్యూలెట్స్ మిక్స్చర్
వాడి వెంటనే విముక్తి పొందండి

చిత్తశుద్ధి పోషించుకోవడమేగాక ఇంటిపని కూడా చేస్తూ మీరు కష్టమైన రెండు బాధ్యతలను ఒకేసారి నిర్వహిస్తున్నారు. అలాంటప్పుడు అజీర్ణంవల్ల మీ దినచర్య వెనుకోలేక బాధపడటం దేనికి? హ్యూలెట్స్ మిక్స్చర్ తీసుకోండి. అది త్వరగా శాశ్వతమైన నివారణ నిస్తుంది. ఆది జీర్ణకోశం లోపలి భాగమున సురక్షితమైన పూతగా ఏర్పడి అందరి చిరాకు కల్గించు ఆమ్లసారములను నిర్వీర్యము చేసి ఆహారం సక్రమంగా జీర్ణమగుటకు తోడ్పడును

హ్యూలెట్స్ మిక్స్చర్ వల్లం జీర్ణాశయ బాధలకు కూడా చక్కగా పనిచేస్తుంది. అధికంగా పనిచేసినపుడు మందు చేర్చిన హ్యూలెట్స్ మిక్స్చర్ ను తీసుకోండి. హ్యూలెట్స్ మిక్స్చర్ జీర్ణశక్తికి తోడ్పడును.

ఏ.జె. హ్యూలెట్ & సన్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్
88/A నైనియప్ప నాయకన్ వీధి, మద్రాసు-1

IWT/CHL-1938

కలకత్తా



కలకత్తా ఫ్యాన్ వర్క్స్ ప్రైవేట్ లిమిటెడ్

IAEC

ఆంధ్రకు డిస్ట్రిబ్యూటర్లు: ఇండస్ట్రియల్ అండ్ ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ కంపెనీ, హైదరాబాదు అబిడ్స్, సికింద్రాబాదు, హైదరాబాదు.

టెండరు నోటీసు
మాచర్ల పంచాయితీ

గుంటూరుజిల్లా, మాచర్ల పంచాయతీకి ఈ క్రింద సుదహరించిన సామానులు సప్లయి చేయుటకున్నూ, క్రింది పనులు చేయుటకున్నూ సీలువేయబడిన టెండర్లు 20—8—62 తేదీ సాయంత్రము 3 గంటల వరకు పంచాయితీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు గారిచేగాని, వారివలన అధికారము యివ్వబడినవారిచేగాని స్వీకరించబడును. అదేరోజు సాయంత్రము 4 గంటలకు హాజరయిన టెండరుదార్ల సమక్షములో టెండర్లు తెరువబడును. ఇతర వివరములు పంచాయితీ ఆఫీసు పనివేళల కాలములో తెలుసుకొనవచ్చును.

క్ర.సం.	పనివివరము	ఎస్టిమేటు మొత్తము కావలసిన సామానుల వివరము	చెల్లించవలసిన డిపాజిట్టు మొత్తం
1.	1962—63 సం. నకు కావలసిన స్టేషనరీ సామానులు సప్లయి చేయుట.	—	50—00
2.	1962—63 సం. కావలసిన లైటింగు సామానులు సప్లయి చేయుట.	—	25—00
3.	1962—63 సం. కావలసిన పబ్లిక్ హెల్తు సామానులు సప్లయి చేయుట.	—	25—00
4.	రోడ్లమరమ్మత్తులుచేయు పనులు (రెండు)	2580—	150—00
5.	ఆర్. సి. డబ్బా బిళ్లలు (సిమెంటు) సప్లయి చేయుట (సైజు 3' ఎత్తు 36" చుట్టు కొలత కలిగి. (ఏరా — ప్రభుత్వముచే అప్రూవు కాబడిన కంపెనీవారే టెండర్లు దాఖలు చేయవలెను.)	40 గొట్టాలు	100—00
6.	గ్యాడెన్ కుర్చీలు సప్లయి చేయుట.	12 గొట్టాలు	15—00

(సం) షేకు మస్తాను,
కార్యనిర్వహణాధికారి.

సి. పి. డబ్ల్యు. డి. హైదరాబాద్

హైదరాబాద్, నవబ్‌నగర్‌లో ఆహార ధాన్యముల గిడ్డంగి నిర్మించే నిమిత్తం (ఫేజు 5) ప్లాన్ అయిటం రేటు టెండర్లు హైదరాబాద్, సి. పి. డబ్ల్యు.డి.సి. అండ్ టి డివిజన్ హైదరాబాద్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌చే ఇండియా ప్రెసిడెంట్ తరఫున సి. పి. డబ్ల్యు. డి. అప్రూవుడు ఎలిజిబుల్ కంట్రాక్టర్ల నుండి, ఎం. ఇ. ఎస్. రైల్వే, స్టేట్ పబ్లిక్‌వర్క్సు డిపార్టుమెంటు అప్రోప్రియేట్ జాబితాలోని కంట్రాక్టర్ల నుండి 24—8—62 సా. 3 గం. వరకు కోరబడుచున్నవి. కెపాసిటీ 3,800 టన్నులు ఎస్టిమేట్ ఖరీదు రు. 2,11,688 ధరావతు సొమ్ము రు. 5,292.

టెండర్లు అదేరోజు సా. 3—30 గం.కు తెరువబడును. ధరావతుసొమ్ము స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియాలో చెల్లించి, సదరు చలాను టెండర్లతో జతపరచవలెను. లేదా, షెడ్యూల్డు బ్యాంకుల కాల్ రసీదుమీద డిపాజిట్టు రూపమున డిపాజిట్టు చేయవలెను. ఫారములు, టెండరు ఫారములు అయిన ఆఫీసునుండి ఆఫీసు రోజులలో ఉ. 11 గం. నుండి సా. 4 గం. వరకు 22—8—62 వరకు రు. 15 లు చెల్లించి (వాపసుచేయబడదు) ఇన్‌కంటాక్సు క్లియరెన్సు సర్టిఫికేట్టు, ఎలిజిబిలిటీ సర్టిఫికేట్టు చూపించిమీదట పొందవచ్చును. పైని తెలిపిన ప్రకారం ధరావతు సొమ్ము డిపాజిట్టు చేయకుండా పంపే టెండర్లు వెంటనే నిరాకరింపబడును.

డి. ఎ. 969 (13) 62.

అతిమూత్రవ్యాధి పీడితులకు శుభవార్త:
ఈ వ్యాధికి మంచి చికిత్స:
S M. QUADRI, Bramin Wadi Out-side Yakutpura Hyderabad, (A.P.)
సంప్రతింపువేళలు: ఉ. 9, 12 గం. సా. 4, 6 గం.

ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్

అడ్వర్‌టైజ్‌మెంట్ నం. (6)
1962—63

ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రీస్ సబార్డినేట్ సర్వీసులో సెంట్రల్ స్టోర్సు పర్చేస్ డిపార్టుమెంటులోని డైరెక్టు రిక్రూటుమెంటు ద్వారా చేయబడు దిగువ ఉద్యోగముల నియామకమునకు దరఖాస్తులు 6—9—62 సా. 5 గం. వరకు కోరబడుచున్నవి.

ఉద్యోగం పేరు	ఖాళీల సంఖ్య
1. ఇన్‌స్పెక్టర్ (మెకానికల్ ఇంజనీరింగ్)	1
2. ఇన్‌స్పెక్టర్ (టానింగు)	1
3. ఇన్‌స్పెక్టరు (కెమికల్ ఇంజనీరింగు)	1
4. ఇన్‌స్పెక్టర్ (మెడికల్)	1
5. ఇన్‌స్పెక్టరు (టెక్స్‌టైల్స్)	1

నోటు: ఈ ఉద్యోగములు ప్రస్తుతం తాత్కాలికము. అయితే—దీర్ఘకాలము కొనసాగవచ్చును.

అర్హతలు: దిగువ అర్హతలు, లేదా వాటికి సమానమైన అర్హతలు (ఇండియన్, లేదా, విదేశపు) కలిగి వుండవలెను.

ఇన్‌స్పెక్టర్లు (కెమికల్ ఇంజనీరింగ్ మెడికల్ మినహా)

ఆయా ఇంజనీరింగు బ్రాంచిలలో లేదా టెక్నాలజీలో డిగ్రీ, లేదా, డిప్లమో పొందటి, ఆరు మాసములు అనుభవం కలిగి యుండవలెను.

ఇన్‌స్పెక్టరు (కెమికల్ ఇంజనీరింగ్)

(1) పరిగణింపబడిన ఏ యూనివర్సిటీలోనైనా ఎం.ఎస్‌సి. డిగ్రీ (2) ఏ అనలిటికల్ లేబరేటరీలోనైనా ఆరునెలలపాటు అనుభవము.

ఇన్‌స్పెక్టరు (మెడికల్)

(1) పరిగణింపబడిన ఏ యూనివర్సిటీలోనైనా బి. ఫార్మా డిగ్రీ (2) డ్రగ్ మాన్యుఫాక్చరింగ్ కంపెనీలో ఆరునెలలపాటు అనుభవము.

వయస్సు: 1—7—62 నాటికి 18 సం.పైన 30 సం. లోపు వుండవలెను.

గరిష్ఠ వయఃపరిమితిలో సౌకర్యములు యివ్వబడిన వ్యక్తుల తరగతులు 'అభ్యర్థులకు కమీషన్ ఇన్‌స్ట్రక్షన్సులో' నిర్దేశింపబడినవి.

జీతం: నెలకు రు. 180—7½—210—10—290—15—350.

పూర్తి వివరములు దరఖాస్తు ఫారము హైదరాబాద్—దక్కన్ ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమీషను సెక్రటరీ నుండి పొందవచ్చును. ఇందుకుగాను ఉద్యోగంపేరు తెలుపుతూ, లిఖిత పూర్వకముగా రిక్వెజిషన్ పంపి, స్వంత అడ్రసు వ్రాసి, తగినంత పోస్టేజి అంటించిన కవరున్నూ, ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీసు కమీషను సెక్రటరీకి చెల్లింపబడేటట్లు 50 న.పై.లకు ట్రెజరీ రశీదున్నూ, లేదా, క్రాసుచేసిన ఇండియన్ పోస్టల్ ఆర్డరున్నూ జతపరచి పంపవలెను. ట్రెజరీ రశీదు విషయంలో సదరు సొమ్ము గవర్నమెంటు ట్రెజరీలోగాని, రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియాలోగాని, ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్ జమలో "XXI-Miscellaneous Departments-(a) Fee for Application form-Andhra Pradesh Public Service Commission." హెడ్ క్రింద చెల్లించవలెను.

ఆంధ్రప్రదేశ్ స్టేట్ వెలుపల ఏ ట్రెజరీలో అయినా సొమ్ము చెల్లించినచో చలాను పైభాగము కుడిమూల బాగా కనబడేటట్లు ఎర్ర సిరాతో 'ఆంధ్రప్రదేశ్ స్టేట్' అనే మాటలు వ్రాయవలెను.

పోస్టలు ఆర్డర్లు, లేదా ట్రెజరీ రశీదుల బదులు కమీషను ఆఫీసులో మనియార్డర్లుగాని, నగదుగాని, అంగీకరింపబడవు. స్టాంపు అంటించిన కవరున్నూ, ట్రెజరీ రశీదున్నూ, లేదా పోస్టల్ ఆర్డరున్నూ జతపరచకుండా పంపే రిక్విజిషన్ గమనించబడదు.

కవరు: స్వంతం అడ్రసు వ్రాసిన కవరు 9" పొడవు ఉండి, దానిమీద 15 న.పై. పోస్టేజి అంటించవలెను.

రేడియో

(ఆదివారం, ఆగస్టు 12)

తెలుగులో వార్తలు:
ఉదయం 7; మధ్యాహ్నం 1-50
సాయంత్రం 7 గం
ఆంగ్లములో వార్తలు:
ఉదయం 8; మధ్యాహ్నం 1-30;
సాయంత్రం 9 గం.

హైదరాబాద్- (ఎ)

405.4 మీటర్లలో ఉదయం: 6—30 సుప్రభాత్, 6—35 భక్తిరంజని (విజయవాడ నుండి రిలే), 6—55 కార్యక్రమ వివరణ, 7—00 తె. వా, 7—15 సంగీత శిక్షణ (విజయవాడనుండి రిలే), 7—30 అమరవాణి సంస్కృత కార్యక్రమం (విజయవాడనుండి రిలే), 7—45 ఎన్. డి. పార్థసారథి: వేణువు, 8—00 ఆం. వా, 8—15 హిం. వా, 8—30 ఇండియన్ మార్కెట్ న్యూస్, 8—35 సుబ్బలక్ష్మి సంగీతం, 8—45 పిల్లలకు పాటలు, 9—00 ట పోస్టింకోడీతో, మధ్యాహ్నం: 12—30 విత్త జనత్, 1—00 రంగసల్లి స్త్రీల కార్యక్రమం, 1—50 తె. వా, 2—00 ప్రాదేశిక మ్యూజిక్ సంగీత్, 2—10 ఉర్దూలో వార్తలు, 2—20 జాతీయోదయ పిల్లల కార్యక్రమం, 3—00 తరుణభారతి యువజనుల కార్యక్రమం (విజయవాడనుండి రిలే), 4—00 వాతావరణ సూచన, సాయంత్రం: 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—15 నగరవాణి కార్యక్రమం, 7—00 తె. వా, 7—15 మెహఫిల్—ఇ—షేర్: స్వీయకవిత (ఉర్దూ) మహీంద్రమీర్జా, 7—30 వాద్య బృందం: నిలయవిద్వాంసులు, 8—00 చిత్రాలు, 8—30 సికింద్రాబాద్: ఖవ్వాలి, 8—45 ప్రభుదేవ్ సర్కార్: ఉడుపాల్, 9—00 ఆం. వా, 9—15 ఉర్దూలో వార్తలు, 9—45 సంగీతసభ: టిక్కెల్ల బృందం: బాపారావు జాల్లిపాటులో ఆహుతులు సమక్షమున జరిగిన కచేరీ, 11—15 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్ (బి)

60.12 మీటర్లలో ఉదయం: 8—00 హైదరాబాద్ ఏ వలె, 8—30 ఎస్. ఎస్. శ్రీనివాసన్: వేణువు, మాలేశ్వ కేశవరావు: వయొలిన్ వి. ఎస్. లక్ష్మీనారాయణ: మృదంగం, మధ్యాహ్నం: 2—10 శాస్త్రీయ సంగీతం, 4—00 వాతావరణ సూచన, సాయంత్రం: 6—15 గ్రామస్థుల కార్యక్రమం, 7—00 తె. వా, 7—15 గ్రామస్థుల కార్యక్రమం, 9—15 రాగలక్షణం: ఖరహరప్రియ ఉదాహరణాత్మక ప్రసంగం, 11—15 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

విజయవాడ:

357.1 మీటర్లలో ఉదయం: 6—30 శుభోదయం, 6—35 భక్తిరంజని: మృత్యుంజయ స్తోత్రం ఎన్. సి. సత్యనారాయణ, వి. లక్ష్మి, 6—55 ప్రసార తరంగిణి, 7—00 తె. వా, 7—15 సంగీత శిక్షణ, 7—30 అమరవాణి సంస్కృత కార్యక్రమం సుభాషిత సుబ్రహ్మణ్యశాస్త్రి, 7—45 త్యాగరాజ కృతి సమ్మోహనం: వోలేటి వెంకటేశ్వర్లు, 8-00 హిం. వా, 8—15 హిం. వా, 8—30 పాటలు, పిల్లల కార్యక్రమం, మధ్యాహ్నం: 12.30 టి. ఆర్. మహాలింగం:వేణువు, 1—00 డి. హెచ్. భీమశంకరరావ్ ఎన్. కుప్పుస్వామి: వయొలిన్, ఎన్. వరహాల: తబ్లా, 1—30 లలిత సంగీతం: వి. సీత, వి. సరస్వతి, 1—50 తె. వా, 2—00 వాతావరణ సూచన, 3—00 తరుణభారతి యువజనుల కార్యక్రమం, 4-00 వాతావరణ సూచన, సాయంత్రం: 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—15 గ్రామస్థుల కార్యక్రమం, 7—00 తె. వా, 7—15 గ్రామస్థుల కార్యక్రమం, 7—30 కల్పతరు: శ్రీశైల కోదండ పాటలు, 8—00 చిలకలపూడి వెంకటేశ్వర శర్మ, డి. పోతురాజు: వయొలిన్, కె. హాను మంతరావు: మృదంగం, 9—00 ఆం. వా., 9—15 లలిత సంగీతం: వి. సీత, వి. సరస్వతి 9—45 టి. ఆర్. మహాలింగం: వేణువు, 10—15 ప్రార్థన, 10—30 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

మద్రాసు (ఎ)

416.7 మీటర్లలో ఉదయం: 6—45 మంగళవాద్య, 7—00 వాద్యగోష్ఠి, 7—15 తమిళములో వార్తలు, 7—30 జి. ఎస్. దతిగ పాట: సీరా. 8—00 సంగీతం, 8—15 ట్రిటేంత్రం ఆర్. ఎస్. మణి, వి. గోవిందస్వామి నాయకర్: వయొలిన్, తిరుచ్చి ఎస్. రాఘవన్: మృదంగం, మధ్యాహ్నం: 12—30 కీర్తనలు, 1—00 హిందుస్థానీ సంగీతత స్వరంతో నికోడి, 1—30 గానమంజరి, 1—40 హిం. వా, 1—50 గీతమంజరి, 2—10 నిలయవిద్వాంసులు, 2—30 ఎస్. ఎస్. లక్ష్మి, 3—00 మంచి మనుసులు రేడియో సంక్షిప్త చలచిత్రం, 4—00 వాతావరణ సూచన, సాయంత్రం: 5—30 చెట్టై నారాయణన్, 7-30 ఎ. సుబ్రహ్మణ్యం, సీలా, 8—00 జ్ఞాన సరితారం, 9—00 టి. డి. శంకరఅయ్యర్: వయొలిన్, 9—00 హెచ్. వై. నారాయణన్, 9—30 భక్తి పాటలు, 10—00 సంగీతాన్నుతం: మదురై మణి అయ్యర్, 10—30 వాతావరణసూచన ప్రసార సమాప్తి.

మద్రాసు (బి)

211.3 మీటర్లలో ఉదయం: 7—00 తె. వా, 7—15 సంగీతమంజరి, 8—00 ఆం. వా, మధ్యాహ్నం: 10—45 ఆటవిడుపు: పిల్లల కార్యక్రమం, 1—00 వాద్యగోష్ఠి, 1—30 ఆం. వా, 1—50 తె. వా, 2—00 మధురగీతం, సాయంత్రం: 5—30 పాశ్చాత్య సంగీతం, 5—55 స్థానిక ప్రకటనలు, (ఆంగ్లం) 6—00 ఆం. వా, 6—20 కదంబం, 7—00 తె. వా, 7—15 వాద్యగోష్ఠి, 7—30 శ్రీ చిదంబర మహాత్మ్యం కథాకాలక్షేపం: సి. సరస్వతీబాయి, 9—00 ఆం. వా, 9—45 పాశ్చాత్య సంగీతం, 10—30 ప్రసారసమాప్తి.

మద్రాసు (సి)

193.5 మీటర్లలో వివిధభారతి (రిలే)

సంగ్రహ ప్రకటనలు

అమ్మకము

అమ్మకమునకు సిద్ధముగా సున్నది. 1951 డిసోటో స్పేషన్ వాగన్ మంచి కండిషన్‌లో సున్నది. వివరములకు యూస్. అండ్ వి. కలెసెర, పవర్‌పేట, ఏలూరు. ఫోన్: నం. 71.

మెషినరీ అమ్మకం

రోలింగ్ షట్టర్ మెషిన్ ఇతర ఎటాచ్ మెంట్లుతో, మంచిస్థితిలో పూర్తిగా అమ్మబడు.
GENERAL AUTO ELECTRIC CORPORATION
Anaesley Rd, Near Minerva Talkies Bombay-7.

టెండరు నోటీసులు

నర్సరావుపేట మునిసిపాలిటీ

ఈ దిగువ సుదహరించిన పనులకు 20—8—62 తేదీ సాయంత్రము గం. 4—00 లోపు సీలువేసిన టెండర్లు నరసరావుపేట మునిసిపల్ కమీషనరుగారిచే తీసుకొనబడును. ఆదేరోజు గం. 4—30 లకు టెండర్లు తెరువబడును. టెండరు షెడ్యూళ్ళు ఒక్కొక్కటి రు. 1—0—0 చొప్పున చెల్లించి పొందవచ్చును. తదితర వివరములు ఆఫీసు పనివేళలు కార్యాలయమందు మునిసిపల్ మునిసిపల్ ఓవర్‌సీరుగారి ద్వారా తెలుసుకొనవచ్చును.

1. పాతసంత మార్కెట్టునకు ఫైరుమెన్ చేయుటకు
ఎస్టిమేటు మొత్తం రు. 2,000
2. పెరుగు మార్కెట్టు కొట్లు కట్టుటకు
ఎస్టిమేటు మొత్తం రు., 4,000
3. 1 వ వార్డులో మొదటి వీధికి మెటలు రోడ్డు వేయుటకు ఎస్టిమేటు మొత్తం
రు. 2,400
4. మునిసిపల్ హయ్యర్ సెకండరీ స్కూలుతో పాత పెరికటి భవనమును పడగొట్టుటకు
ఎస్టిమేటు మొత్తం రు. 1,300
5. 2'—0", 1'—6", 1'—0" లు డయామీటరు గల సాకెట్టులతో కీయున్ పోర్టు సిమెంటు కాంక్రీటు పైపులు సప్లయి చేయుటకు ఎస్టిమేటు మొత్తం రు. 2,350—
6. 0'—6", 0'—9" డయామీటరు గల సీమెంటు రౌనటను స్లాబు నిమిత్తం ఎస్టిమేటు మొత్తం రు. 1,900.

కమీషనర్

మునగపాక పంచాయితీ

విశాఖపట్నం జిల్లా అనకాపల్లి తాలూకా మునగపాక పంచాయితీ ఏరియాలో మెరక వీధి మరడి (అనకాపల్లి పోయే రోడ్డు నుండి పీర్లచావడి) మెటలు రోడ్డు వేయుటకు 30—8—62 తేదీ సాయంత్రము 4 గంటల వరకు కార్యనిర్వాహకోద్యోగిచే సీలువేసిన టెండర్లు తీసుకొనబడును. సదరు టెండర్లు అదే రోజు సాయంత్రం 4—30 గంటలకు తెరువబడును. మిగతా వివరములు ఈ ఆఫీసు పనివేళలు కాలములో తెలుసుకొనవచ్చును.

పని వివరం: మెరకవీధి రోడ్డునుండి గ్రావెల్ రోడ్డు వేయుటకు
ఎస్టిమేటు మొత్తం రూ. 2,700
డిపాజిటు రూ. 135
కె. పేరోజు బి. ఏ., కార్యనిర్వాహకాధికారి.

అమ్మకము

వరిగసోరు అమ్మకం

నాటుటకు శేషీగా సొవ్యామైనది మా వద్ద దొరకును. వివరములకు:
అప్పయ్యగారి వెంకయ్య, పొలకి, కృష్ణాజిల్లా.

వేలం నోటీసు

తిరుమల-తిరుపతి దేవస్థానములు, తిరుపతి.

తిరుమల తిరుపతి దేవస్థానమువారికి చెందిన శ్రీ వెంకటేశ్వర క్షౌర ఫారములోని సింధీకొని మూడిను, హోరిసా కోడేమూడలు సంవత్సరము ష్యాజీనవి. 2½ సంవత్సరముల లోపువి. 18—8—62 తేదీ సాయంత్రము 4 గం.లకు శ్రీ వెంకటేశ్వర క్షౌర ఫారములో శ్రీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ వారిచల్ల గాని, వారి అధికారము పొందిన మరి ఏ ఇతర ఆఫీసర్‌వారి వల్లగాని, బహిరంగముగా వేలము వేయబడును.

(1) వేలములో పాల్గొనువారు, వేలం ఆఫీసర్ వారి వద్ద రూ. 50— ధరావత్తు చెల్లించవలెను.
(2) ఏ పశువునకు గాని వేలములో తగిన ధరరానియెడల, సదరు పశువునకు సంబంధించిన పాటలను నిలుపుటకుగాని, రద్దు చేయుటకు గాని దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుకు గాని, వారి తరఫున అనుమతిపొందిన వారికి గాని అధికారము కలదు.
(3) ఏ కారణమును తెలుపకయే వేలమును మరియొక తేదికి వాయిదాంచుటకుగాని, లేక నిలుపుటకు గాని అధికారము కలదు.
(4) వేలములో ఎక్కువ పాటపాడిన సవాలుదారు పశువుల పూర్తి ఖరీదును, మంజూరు ఉత్తరవు పొందిన 3 రోజులలోపుగా చెల్లించి తీసుకొనవలెయును.
(5) ఏ కారణము చేతనైనను వేలములో ఎక్కువ పాటపాడిన సవాలుదారు సదరు పైకం చెల్లించి పశువులను తీసుకొని పోనియెడల వదరు ఒకటవ కండిషనులోని ధరావత్తుగా చెల్లించిన సొమ్ము దేవస్థానంవారికే చెందును; వాపసు యివ్వబడదు.
(6) ఒకటవ కండిషనులోని ధరావత్తు పైకము పాట పూర్తి అయిన తరువాత ఏలములో పాట నిలువనివారికి మాత్రము వాపసు ఇవ్వబడును.
(7) పశువులను గూర్చి మిగతా విషయములను వెంకటేశ్వర క్షౌర ఫారము ఆఫీసులోనుండి పొందవచ్చును.

తిరుపతి, 7—8—62. (సం) సి. అన్నారావు, ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్.

అరవింద్ షీట్ మెటల్ మెషినులు

అన్ని సైజులలో స్టాకువద్ద దొరకును.
హసంభాయ్ జేతా
షో రూమ్సు
118. మెడోస్ స్ట్రీటు, ఫోర్టు, బొంబాయి-1

WRIGHTS
రైట్స్ ఒలింపిక్ సైకిల్ సీట్లు

90/3B ఒలింపిక్ డబుల్ కాయిల్ తోలు సీటు

దృఢంగా వుంటుంది... ముచ్చటగొలుపుతూ వుంటుంది— హాయినిస్తుంది

మీరు చక్కని కొత్త సైకిలు కొనేటప్పుడు చక్కని దృఢమైన సీటుకూడా వుండాలిగదా మరి! ప్రయాణం చేసేటప్పుడు బాధాకరంగా వుండకూడదు. అందుకోసం రైట్స్ ఒలింపిక్ సీటునే కొనండి.
రైట్స్ ఒలింపిక్ సీట్లలో రెండురకాలున్నాయి-90/3B ఒలింపిక్ డబుల్ కాయిల్ తోలుసీటు. 95/IS ఒలింపిక్ సింగిల్ కాయిల్ తోలు సీటు. రెంటికి ముందు భాగంలో బూపు వుంటుంది. రెండూ శ్రేష్ఠమైన తోలుతో అమర్చబడినవే. చాలాకాలం మన్నుతాయి.
హెర్క్యులిస్, ఫిలిప్స్ కొత్తసైకిళ్ళలో రైట్స్ ఒలింపిక్ సీట్లు అమర్చబడినవి.

వతిగిపోయి అరిగిపోయే సైకిలు సీటుమీద కూర్చొని తొక్కడం బాధగావుంటుంది. కాని ఒలింపిక్ సీటు అలా కాదు. ఎన్నేళ్లు వాడినా దాని ఆకృతి మారదు.

ఒలింపిక్ సీటుకు మంచి తోలు ఉపయోగించబడుతోంది. ఇది దృఢంగాను చక్కగానూ వుంటుంది.

దృఢంగా వుండనే విషయాన్ని మీరే చూసుకోండి: ఒలింపిక్ సీటును నొక్కి చూస్తే అది దృఢంగా వున్నట్టు మీకే తోస్తుంది.

ఎగుడు దిగుడు రోడ్లమీద వెళుతున్నా, ఒలింపిక్ సీటుకు వాడుగు చుట్టు స్ప్రింగు వుండటంమూలాన బాధ అనిపించదు.

Member TI Group
నిర్మాతలు: రైట్ శాడిల్స్ ఆఫ్ ఇండియా, అంబత్తూరు (మదరాసు)

JWT/TI/WSJ/1672 Rev.

మీరు గిఫ్ కొంటే నాణ్యమైనది కొంటున్నారు.
గిఫ్ టార్చిలు
• శ్రేష్ఠమైన ఇత్తడితో తయారైనవి
• ఉత్తమమైన క్రోమియం ఫినిష్
• ఇతర ఏ శ్రేష్ఠమైన దానితో నైనా సమానమైనది

గిప్ ఫ్లాష్ లైట్ ఇండస్ట్రీస్ లిమిటెడ్, అలహాబాద్.

4½% స్టేట్ గవర్నమెంటు ఋణములు 1974

	స్టేటు	మొత్తం (కోట్ల రూపాయలలో)	నూటికి ఇష్యూ ధర
1	ఆంధ్రప్రదేశ్	10	99-50
2	అస్సాం	3	99-50
3	బీహార్	4	99-50
4	గుజరాత్	6	100-00
5	కేరళ	4	99-50
6	మధ్యప్రదేశ్	5	99-50
7	మద్రాసు	12	99-75
8	మహారాష్ట్ర	12½	100-00
9	మైసూరు	6	99-75
10	ఒరిస్సా	7	99-50
11	పంజాబ్	8½	99-50
12	రాజస్థాన్	4½	99-50
13	ఉత్తరప్రదేశ్	9	99-75
14	పశ్చిమ బెంగాల్	7	99-75

అదనంగా చేరినసొమ్ములో పైన తెలిపిన మొత్తంకంటె అదనంగా నూటికి పదివంతులు వరకు చందాలను వుంచుకొనడానికి అన్ని స్టేట్ గవర్నమెంటులకు హక్కుకలదు.

పై అన్ని ఋణములు 27—8—1974 తేదివాటికి సరికిసరి తీర్చివేయబడును.

ఋణములు 27-8-62 సోమవారం చందాలకు తెరవబడి, 1-9-62 శనివారంగాని, ఒక్కొక్క ఇష్యూకు రమారమి కావలసిన మొత్తమునకు సరిపోవు చందాలు చేరినచో యీలోపుగా తిరిగి తెలియపరచకుండాగాని ముగింపబడును.

అన్ని ఋణములకు 27—8—62 నుంచి వడ్డీ యివ్వబడును.

చందాలు నగదుగాగాని చెక్కుల ద్వారాగాని అన్ని ఋణములకు యివ్వవచ్చును.

3% బాంబే ప్రావిన్షియల్ డెవలప్‌మెంటు ఋణము 1962 సెక్యూరిటీలు, 3¾% బాంబే స్టేట్ డెవలప్‌మెంటు ఋణము 1962 సెక్యూరిటీలు, మహారాష్ట్ర గవర్నమెంటు కొత్త ఋణమునకు మార్పిడి నిమిత్తం సరికిసరి అంగీకరింపబడును. 3¾% మధ్యప్రదేశ్ ఋణము 1962 సెక్యూరిటీలు, మద్రాసు గవర్నమెంటు 3¾% ఋణము 1962 సెక్యూరిటీలు, 3¾% ఉత్తరప్రదేశ్ ఋణము 1962 సెక్యూరిటీలు, 3¾% పశ్చిమబెంగాల్ ఋణము 1962 సెక్యూరిటీలుకూడ, ఆ యా స్టేట్ గవర్నమెంటుల కొత్త ఋణములకు మార్పిడి నిమిత్తం సరికిసరి అంగీకరించబడును.

మార్పిడికి యివ్వబడిన 3% బాంబే ప్రావిన్షియల్ డెవలప్‌మెంటు ఋణము 1962 సెక్యూరిటీలమీద వడ్డీ 31—7—62 కలుపుకుని అప్పటివరకు సాలుకు 3% వంతునయున్ను, 1962 ఆగస్టు 1 నుంచి 26 వరకు ఆరోజాతో సహా సాలుకు 4¾% వంతునయున్న వడ్డీ యివ్వబడును. మార్పిడికి యివ్వబడిన యితర సెక్యూరిటీలమీద వడ్డీ 26—8—62 కలుపుకుని అప్పటివరకు సాలుకు 3¾% వంతున యివ్వబడును.

అన్ని ఋణములకు దరఖాస్తులు బెంగుళూరు, బొంబాయి, కలకత్తా, మద్రాసు, నాగపూరు, న్యూఢిల్లీలలోని రిజర్వుబ్యాంకు ఆఫ్ ఇండియా ఆఫీసులలోను, పాట్నాలో స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా బ్రాంచిలోను, హైదరాబాద్‌లో స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాదు బ్రాంచిలోను తీసుకొనబడును.

దరఖాస్తులు ఆ యా స్టేట్సులో యితర చోట్లకూడ దిగువ తెలిపిన ప్రకారం తీసుకొనబడును:—

1. గవర్నమెంటు పని చేస్తున్న స్టేట్‌బ్యాంక్ ఆఫ్ బికనీర్ బ్రాంచిలు, స్టేట్‌బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండోరు, స్టేట్‌బ్యాంక్ ఆఫ్ జైపూర్, స్టేట్‌బ్యాంక్ ఆఫ్ మైసూరు, స్టేట్ బ్యాంక్ ఆఫ్ పాటియాల, స్టేట్ బ్యాంక్ ఆఫ్ సౌరాష్ట్ర.
2. గవర్నమెంటు పనిచేస్తున్న దాని సబ్సిడియరీ బ్యాంకుల బ్రాంచి లేనిచోట్ల స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచీలు.
3. పై బ్యాంకులు లేనిచోట్ల ట్రెజరీలలోను, సబ్ ట్రెజరీలలోను (అస్సాం, పశ్చిమబెంగాల్ స్టేట్సులోతప్ప.)

నోటిఫికేషన్ కాపీలు, దరఖాస్తు ఫారములు ఏ రిసీవింగు ఆఫీసునుంచి అయినా పొందవచ్చును.

బెంగుళూరు, బొంబాయి, కలకత్తా, మద్రాస్, నాగపూరు, న్యూఢిల్లీలోని రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆఫీసులలో దరఖాస్తులను యివ్వదలచిన దరఖాస్తుదార్లు, దరఖాస్తు చేసిన మొత్తంకంటె అధికంగా చందాలు చేరినపరిస్థితుల్లో తమ నగదు వాపసులను, యింకను చందాలు తక్కువైన ఏ యితర స్టేటు గవర్నమెంటు ఋణమునకైనా బ్రాన్ఫరు చేసుకొనవచ్చును. ఈ సౌకర్యం వినియోగించుకొనటానికి, దరఖాస్తుదారులు, "స్పెషల్ ఆప్షన్ ఫారము" పూర్తిచేసి యివ్వవలెను. ఏవరు ఫారములు, పైన తెలిపిన రిజర్వుబ్యాంక్ ఆఫ్ ఇండియా తాలూకు ఏ ఆఫీసులో నైనా లభించును.

నిరశన వ్రతాలతో సమ్మెలపట్ల నిరసన

కార్మిక త్రైపక్ష సమావేశం తుది రోజున తీర్మానం

ఢిల్లీ, ఆగస్టు 9—

కార్మికవర్గాలు తమ కోర్కెలను సాధించటంలో నిరశన వ్రతాలు సమ్మెలో ఆయుధంగా వాడటాన్ని గర్హిస్తూ, అఖిలభారత కార్మికత్రైపక్ష ఇరువదవ మహాసభ నేటి తుది సమావేశంలో తమ నిరసన తెలిపారు.

అయితే కార్మికులు యజమానులు కలిసి ఏర్పరచుకునే శిక్షణ సూత్రాలలో నిరశన వ్రతాలపై నిషేధం చేర్చడం వ్యవహారసాధ్యం కాదని సమావేశంలో భావించారు.

కేంద్ర కార్మికమంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా, "కేంద్రప్రభుత్వమూ రాష్ట్ర ప్రభుత్వాలూ కూడా, నిరసన వ్రతాల విషయం, ఏమాత్రం పట్టించుకోమని నిర్ణయానికి వచ్చినవని" సభలో వెల్లడించారు.

"నిరశన వ్రతాలు వాంఛనీయాలు కావు మేము వాటిని ఖండిస్తున్నాము. కాని ప్రభుత్వమూ, యజమానులూ కూడా, కార్మికులు విస్పృహతో నిరసన వ్రతాలకు దిగవలసిన స్థితులు లేకుండా ఉంచగలమని రూఢిగా కార్మికులకు హామీ యియ్యవలసిన బాధ్యత మాత్రం వీరిద్దరిపైనా ఉన్నది" అని నందా అన్నారు.

ఢిల్లీ, ఆగస్టు 10—ప్రధాని శ్రీ నెహ్రూ ఆగస్టు 19న బొంబాయివెళ్ళి, సర్దార్ వల్లభాయ్ పటేల్ ఇంజనీరింగ్ కళాశాలకు ప్రారంభోత్సవం చేసి మర్నాడు ఢిల్లీకు తిరిగివస్తారు.

సమితికి కాశ్మీర్ సమస్య

పాకిస్తాన్ ఆలోచనపై

శ్రీ మహమ్మద్ అలీ వివరణ

రావల్పిండి, ఆగస్టు 10—కాశ్మీర్ సమస్యను సమితి సర్వసభ్య సమావేశానికి నివేదించడం వాంఛనీయమా అనే విషయంపై పాకిస్తాన్ ప్రభుత్వం ఆలోచిస్తున్నట్లు, పాకిస్తాన్ విదేశాంగ మంత్రి శ్రీ మహమ్మద్ అలీ చెప్పారు.

నిన్న శ్రీ మహమ్మద్ అలీ పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ యీ విషయంలో ప్రభుత్వం యింకా ఒక నిర్ణయం తీసుకోలేదనీ, ఒకవేళ కాశ్మీర్ సమస్యను సర్వసభ్య సమావేశానికి నివేదించాలని నిర్ణయించినప్పటికి అవసరమైన మూడింట రెండువంతులు బలం పొందడానికి వీలుగా కాలం నిర్ణయించవలసి ఉంటుందని చెప్పారు.

సమితి కార్యాలయానికి యీ విషయమై వ్రాత మూలకంగా తెలియపరిచేందుకు పాకిస్తాన్‌కు యీ నెల 18 వరకు గడువు ఉన్నట్లు పేర్కొన్నారు. అప్పటికి ఒక నిర్ణయానికి రాలేక పోయినప్పటికి అనుబంధ కార్యక్రమ జాబితాలో కాశ్మీర్ సమస్యను చేర్చవలసిందిగా కోరవచ్చునని చెప్పారు.

ముగ్గురు అక్రమ వ్యాపారుల వధ

భారత పాకిస్తాన్ సరిహద్దుపై

అమృతసర్, ఆగస్టు 9—భారత—పాకిస్తాన్ సరిహద్దుపై భారత పోలీసులు ముగ్గురు అక్రమ వ్యాపారులను వధించారు. వీరితో ఇద్దరిని నిన్న ఉదయం తింభ్రాల్ గ్రామంలో కాల్చి చంపారు. అంతకుముందు పోలీసులకు, అక్రమ వ్యాపారులకు మధ్య కాల్పుల సంఘర్షణ జరిగింది. వారి వద్దనుంచి పోలీసులు 4 వేల రూపాయల విలువగల వస్త్రాల మూటను స్వాధీనం చేసుకున్నారు. భారత, పాకిస్తాన్ సరిహద్దు పోలీసు ఉన్నతాధికారులు నిన్న శేఖ్‌కరన్‌వద్ద మూడు గంటలసేపు రహస్య సమావేశం జరిపి అక్రమ వ్యాపారాన్ని అరికట్టేందుకు తీసుకోవలసిన చర్యలను గురించి చర్చించారు.

ఆంధ్రప్రదేశ్ లోని
అన్ని చోట్ల స్టాకిస్టులు కావలయును.

స్లోన్స్ బామ్ వాడి నొప్పిని వెంటనే పోగొట్టుకోండి



స్నాయువుల బిగువులు, పెడ పట్టులు మరియు బెణుకులు, కీళ్ల ఉబ్బురు వాదివ్యాధి మరియు నడుమునొప్పి మొదలగు నొప్పులకు నొప్పిగా ఉన్నచోట్లల్లా కొంచెము స్లోన్స్ బామ్ రాయండి. తక్షణమే దాని ఉపశమనము కూర్చే వేడి లోపలికి వ్యాపించి నొప్పిగా ఉన్న చోటుకు ఉద్రపరచే రక్తము క్రొత్తగా ప్రవహించుటలో సహకరించును. వెంటనే ఉపశమనము కలిగించే ఒక స్లోన్స్ బామ్ సీసాను ఎల్లప్పుడూ యింట్లో ఉంచుకోండి

వాతరోగము * బెణుకులు * స్నాయువుల నొప్పులకు

వార్నర్-లేంబర్ట్ ఫార్మస్యూటికల్ కంపెనీ (పరిమితమైన బాధ్యతతో యు.ఎస్.ఏ.లో స్థాపించబడినది)

ఉచితం



సుందరమైన స్త్రీల చేతిరుమాల వాడుటకు
ఆహ్లాదకరమైన సబ్బు, మాయా
నాలుగు బిళ్లలు కొన్నప్పుడు
సరకు ఉన్నంతవరకు
స్వస్తిక్ ఆయిల్ మిల్స్ లిమిటెడ్



110 అంటాడు మా అక్కౌంటెంటు. అతడు స్వీడను, యింకా అనేకయితర దేశ ద్రవ్యముల మారకపు విలువలను యిట్టే చెప్పగలడు. ఏబదికి పైబడిన వివిధ దేశములనుండి వివేకవంతులైన కొనుగోలుదార్లు బిన్నీ గుడ్డల ధరల వివరముల కొరకై వ్రాస్తుంటారు. వారి మెప్పు పొందాలంటే మంచి నాణెత సమర్థమైన పనితనము వుండాలి. ఆ దేశములందు బిన్నీ అనే పేరు ప్రశస్తమైనది, విశ్వసనీయమైనది.

నాణ్యతా నిర్ణయము

బిన్నీవారు శ్రేష్ఠమైన గుడ్డలను తయారుచేయుటలో అందెవేసిన చేయి అని పేరు పొందారంటే దానికి కారణం గుడ్డల తయారీలో వారు పాటించు సునిశితమైన నాణ్యతా పరిశీలనాపద్ధతి. తయారుచేయునపుడు అడుగడుగునా అణుమాత్రంకూడా లోపం రాకుండా పరిశోధనాలయంలో పరీక్షించు పద్ధతి. అన్ని రకముల బిన్నీ గుడ్డలకు పటుత్వమును, మన్నికను కల్గించి రక్షించు పద్ధతి అది.

ప్రతి సంవత్సరం బిన్నీవారు 82 మిలియను మీటర్లకు అధికంగా చొక్కా గుడ్డలు - ఖాకి డ్రిల్సు - తెలుపుచేసిన మరియు రంగు వేసిన డ్రిల్సు-టవల్సు-మడతచెరగని సూటింగులు-టస్సూర్సు యూనియన్ గుడ్డలు - సిల్కు చీరలు తయారుచేస్తారు.

చొక్కా గుడ్డలు - ఖాకి డ్రిల్సు - తెలుపుచేసిన మరియు రంగువేసిన డ్రిల్సు - టవల్సు - మడత చెరగని సూటింగులు - టస్సూర్సు - యూనియన్ గుడ్డలు - సిల్కు చీరలు తయారుచేస్తారు.

మీకు కావలసిన బిన్నీవారి గుడ్డలను కంట్రోలు ధరలకే ఈ సైనుబోర్డుగల బిన్నీ వ్యాపారస్థుల వద్దనే కొనండి.

WE STOCK
QUALITY FABRICS
THE BUCKINGHAM & CARNATIC CO. LTD. MADRAS
THE BANGALORE WOOLLEN COTTON & SILK MILLS CO. LTD. BANGALORE
BINNY & CO. (MADRAS) LTD

బిన్నీ-వస్త్రములలో ప్రసిద్ధమైన పేరు *స్వీడన్ దేశపు నాణెము





ది బకింగ్‌హామ్ & కర్నాటిక్ కంపెని లిమిటెడ్ ది బెంగుళూర్ ఉలెన్, కాటన్ & సిల్క్ మిల్స్ కంపెని లిమిటెడ్ బిన్నీ & కంపెని (మద్రాసు) లిమిటెడ్ వారి శాఖ

JWT/BY-1-1032

Printed and Published by S. V. Swamy B.A., on behalf of Andhra Prabha Limited and Printed at Andhra Prabha Press and published at Chittoor. Editor Neelamraju Venkataseshaiah.

THE LARGEST CIRCULATED TELUGU DAILY ★ ★



ఆంధ్రప్రభ

ఎడిటర్: నీలంరాజు వెంకట శేషయ్య

802494

SIMULTANEOUSLY PUBLISHED FROM CHITTOOR & VIJAYAWADA

Regd. No. A-4
ANDHRA PRABHA, CHITTOOR.
సంపుటి : 25 — సంచిక : 221
8 పేజీలు వెల : 13 నయాపైసలు
చిత్తూరు : ఆదివారం
12-8-1962

మనిషితో రోదసిలోకి మూడో స్పుత్నిక్ ప్రయోగం

ప్రతి 88 నిముషాలకు ఒక ప్రదక్షిణం

రోదసీ యాత్రికుడు స్వయంగా ఎట్లా చోదిస్తాడో చూస్తారట

మాస్కో, ఆగస్టు 11—"వోస్టోక్ 3" అనే స్పుత్నిక్‌ను, మేజర్ ఆండ్రియన్ నికొలయేవ్ అనే వ్యక్తితోపాటు రష్యావారు రోదసిలోకి ప్రయోగించారు. ఈ స్పుత్నిక్‌ను ఉదయం 8-30 కు (భారత కాలమానం మధ్యాహ్నం 2 గంటలు) ప్రయోగించారు. ప్రతి 88 నిముషాల 5 సెకండ్లకూ ఒక ప్రదక్షిణం సాగుతున్నది.

ఈ క్రింది వివరాలు తెలియజేశారు :— రోదసీయాత్రికుడు క్షేమంగానే ఉన్నాడు. భార రహిత స్థితికి బాగానే తట్టుకున్నాడు. భార రహిత స్థితిని గురించి ఇంకా తెలుసుకొనటానికీ, రోదసీ యాత్రికుడు స్వయంగా దీన్ని నడుపుతూ ఎట్లా భూమిమీదకు దించుకువస్తాడో తెలుసుకొటానికీ ఈ ప్రయోగాన్ని చేశారు.

ఈ స్పుత్నిక్ 183 కిలోమీటర్లకూ 251 కిలోమీటర్లకూ మధ్యన తిరుగుతున్నది. ఎన్ని ప్రదక్షిణాలు చేస్తారో తెలియదు. మేజర్ నికొలయేవ్, తన అనుభవాలను, స్పుత్నిక్ గతిని నిరంతరం తెలియజేస్తున్నాడు—క్రిందనుంచి వెళ్ళే ఆదేశాలను స్వీకరిస్తున్నాడు.

హైదరాబాద్ నగర పాలక సంఘం

సమావేశంనుండి అధ్యక్షుడి నిష్క్రమణ

హైదరాబాద్, ఆగస్టు 11—హైదరాబాద్ నగర పాలక సంఘ చరిత్రలో తొలిసారిగా నిన్న అధ్యక్షుడు సమావేశంనుండి నిష్క్రమించారు. మరొకరు అధ్యక్ష స్థానం వహించేందుకు గాను నగరపాలక సంఘాధ్యక్షుడు అధ్యక్ష స్థానం ఖాళీ చేయడం ద్వారా ఆశ్చర్యం కలిగించారు. విద్యాసంస్థలకు సహాయం నిరాకరిస్తున్న తీర్మానంపై నగరపాలక సంఘ నిర్ణయ సందర్భంలో అధ్యక్షత వహించేందుకు శ్రీ నాయుడు అయిష్టత ప్రకటించారు. బోగుల్‌కుంట బాలికల ఉన్నత పాఠశాలకు 400 చదరపు గజాల భూమి కేటాయించాలని స్థాయీ సంఘం చేసిన తీర్మానాన్ని నగరపాలక సంఘం తర్వాత నిరాకరించింది.

శ్రీ రామమూర్తి నాయుడికి బదులు కాంగ్రెస్ సభ్యుడు శ్రీ కె. వి. నరసింహాచార్యులు తాత్కాలిక సభాధ్యక్షుడుగా ఎన్నుకొని మిగతా కార్యక్రమం కొనసాగించారు.

తాత్కాలిక అధ్యక్షుడి ఎన్నిక సందర్భంగా సమావేశంలో గంటకు పైగా గందరగోళం ఏర్పడింది. స్థాయీ సంఘ తీర్మానం నిరాకరించడంలో పాలకపక్ష వైఖరికి నిరసనగా ప్రతిపక్ష సభ్యులు 17 మంది సమావేశంనుండి నిష్క్రమించారు.

శ్రీ నరసింహాచార్యులు అధ్యక్షత క్రింద జరిగిన సమావేశంలో ఓటర్ల జాబితాను తెలుగు ఉర్దూ హిందీ భాషలలో ప్రచురించడానికి డబ్బు చిక్కులను గూర్చి పరిశీలించే నిమిత్తం ఆ తీర్మానాన్ని మళ్ళీ స్థాయీ సంఘానికి నివేదించారు.

కాడ్మియం 109 అనే నూతన ధాతువు

అమెరికావారి అణ్వస్త్ర పరీక్షలవల్ల పుట్టిందట

వాషింగ్టన్, ఆగస్టు 11—అమెరికావారు జూలై 8వ జాన్‌స్టన్ ద్వీపంలోనుండి చాలా ఎత్తుకు ఎగరవేసి పరీక్షించిన అణ్వస్త్ర ప్రయోగంలో కాడ్మియం 109 అనే ఒక క్రొత్త ధార్మిక ధాతువు వెలువడిందని నిన్న ఇక్కడ ప్రకటించారు.

అమెరికా భౌతికశాస్త్రశాఖ, అణుశక్తి సంఘాలు ... ప్రకటించాయి. ఈ ధాతువు క్రొత్తది కావడంవల్ల చాలా సులభంగా ధార్మిక-రసాయనిక పరిశోధనలతో కనుకొనడానికి వీలౌతుందని తెలిపారు.

ఈ అణ్వస్త్ర పరీక్షవల్ల చాలా కొద్దిగా మాత్రమే ఈ నూతన ధాతువు వాతావరణంలోనికి కలిగిందనీ, ఇది ఏమంత ప్రమాదకరం కాదనీ తెలిపారు. ఈ పదార్థం తన ధార్మికశక్తిని 15 నెలల కాలంలో కోల్పోతుందనీ ఇది 20 మైళ్ళ ఎత్తునుండి తిరిగి భూమిమీదికి చేరుకొవడానికి దాదాపు ఒక సంవత్సరం కాలం పడుతుందనీ తెలియజేశారు.

కల్తీ శుద్ధజలం: రెండేళ్ళ జైలు

కలకత్తా, ఆగస్టు 11—కల్తీ శుద్ధజలం బుడ్డీలను నిల్వచేసినందుకు, ఉత్పత్తి చేసినందుకు కలకత్తాలోని ఆర్యన్ కెమికల్ వర్క్స్ సంస్థ డైరెక్టర్ శ్రీ నారాయణ్ చంద్ర చక్రవర్తికి రెండు సంవత్సరాల కఠిన కారాగార శిక్ష విధించారు. ఇదికాక 2 వేల రూపాయలు జరిమానా కూడా విధించారు.

కులాలను బట్టి ఉద్యోగాలు

శ్రీ సంజీవయ్య వివరణ

హైదరాబాదు, ఆగస్టు 11—కులాలను బట్టి ఉద్యోగ సౌకర్యాలు కలిగించే ప్రభుత్వ ఉత్తర్వువల్ల యితర వర్గాలమీద పరిపాలనా సామర్థ్యంమీద పడగల ప్రభావాన్ని గూర్చి ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి ప్రధాన మంత్రికి దేశీయాంగ మంత్రికి వ్రాసిన లేఖ తనకు తెలియదని కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ సంజీవయ్య చెప్పారు.

దాని విషయమై ప్రధాన మంత్రితో చర్చిస్తారా అని ప్రశ్నింపగా తన అభిప్రాయాలు అందరికి తెలుసునని అన్నారు.

ఉద్యోగాలకు తగిన గిరిజన అభ్యర్థులు లభింపకపోవడంవల్ల హరిజన గిరిజనులకోసం ప్రత్యేకించిన 18 శాతంలో 3 శాతం గిరిజనులకు పంచిపెట్టవచ్చునని తను సూచించినట్లు చెప్పారు.

కులాలనుబట్టి ఉద్యోగ వసతుల ఏర్పాటు ఉత్తర్వుకు హరిజన గిరిజన వెనుకబడిన జాతులకు స్థానాల కేటాయింపుకు తను కర్త అని శ్రీ సంజీవయ్య నొక్కి చెప్పారు.

అంతకుముందు హైదరాబాద్ నగర పాలక సంఘ సభ్యులు 13 మంది శ్రీ కేశవ ప్రసాద్ మిశ్రా నాయకత్వం క్రింద కాంగ్రెస్ అధ్యక్షుడిని కలుసుకొని స్థాయీ సంఘాలను యితర సంఘాలను ఒకేవర్గానికి చెందిన సభ్యులతో నింపివేసినట్లు, యీ సభ్యులను నియమించే అధికారం అధ్యక్షుడికి యివ్వడం ప్రజాస్వామ్య ఆచారానికి విరుద్ధమని విన్నవించారు.

ఆ విషయం ఆంధ్రప్రదేశ్ ప్రధాన కార్యదర్శితో చర్చించాలని శ్రీ సంజీవయ్య సమాధానం చెప్పారు.

నదీజలాల పంపకం

కృష్ణ గోదావరి నదీజలాల పంపకం విషయంలో గుల్హాటి సంఘ నివేదికలోని సిఫారసుల దృష్ట్యా తగు నిర్ణయాలు తీసుకుంటారని చెప్పారు. ప్రాంతీయఅవసరాలన్నిటిని గుర్తించుకొంటారని కూడా చెప్పారు. సాంకేతిక నిపుణులు తమ అభిప్రాయాలు ప్రకటించినమీదట సామాన్యులు వాటికి కట్టుబడి ఉండవలసి ఉంటుందని, కాని ప్రభుత్వం ఆచరణ సంబంధమైన వాస్తవాలను ఎదుర్కొనవలసి ఉంటుందని పేర్కొన్నారు.

కాంగ్రెస్‌లో క్రమశిక్షణా రాహిత్యంపై త్వరగా తీవ్ర చర్యలు తీసుకుంటారని, క్రమశిక్షణా రాహిత్య నివారణకు అదొక్కటే మార్గమని చెప్పారు.

కాంగ్రెస్ రహస్యంగా ద్రావిడకజగంవంటి మత సంస్థలతో చేతులు కలుపుతున్నదనే ఆరోపణ బూజుపు కావలసి ఉన్నదని, కొన్ని పార్టీలు యాన్త్రికంగా కాంగ్రెస్‌ను బలపరచవచ్చునని అందుకు కాంగ్రెస్‌పై బాధ్యత వేయరాదని అన్నారు.

యువకులను కాంగ్రెస్‌లో చేర్చేందుకు అన్ని ప్రయత్నాలు జరుగుతున్నట్లు త్వరలో కాంగ్రెస్ యాజమాన్యం క్రింద ఒక యువజన మహాసభ జరుగుతుందని శ్రీ సంజీవయ్య చెప్పారు.

'బేసిక్ విద్య విఫలమైన మాట వాస్తవమే'

శ్రీమాలి ఒప్పుకోలు: పథకం మోసమని ఉపరాష్ట్రపతి భావం!

ఢిల్లీ, ఆగస్టు 11—దేశంలో బేసిక్ విద్యా పథకం—వ్యావహారికమైన అర్థం ప్రకారం—ప్రయోజనాన్ని సాధించలేకపోయిన మాట వాస్తవమేననీ, అయితే బేసిక్ విద్యలోని మూలతత్వం దేశంలో బాగా ప్రచారమయిందనీ, ఆ రంగంలో చాలా విజయాన్ని సాధించడం జరిగిందనీ విద్యా మంత్రి శ్రీ కె. ఎల్. శ్రీమాలి అంగీకరించారు. నిన్న ఇక్కడ జాతీయ బేసిక్ విద్యా మండలి ప్రథమ సమావేశంలో ప్రసంగిస్తూ వారు పై విధంగా అన్నారు.

సమాజాభివృద్ధి కార్యక్రమంపైనా, ప్రజాస్వామ్య వికేంద్రీకరణ కార్యక్రమంపైనా బేసిక్ విద్య ప్రభావం సత్ఫలితాలను సాధించిందని వారు చెప్పారు.

జాతీయ బేసిక్ విద్యా మండలికి డాక్టర్ శ్రీమాలి అధ్యక్షులు. విద్యాశాఖ ఉపమంత్రిణి శ్రీమతి సౌందరం రామచంద్రన్; ప్రణాళికా సంఘం సభ్యులు డాక్టర్ ఎ. ఎన్. ఖోస్లా, శ్రీ శ్రీమన్నారాయణ్, బేసిక్ విద్యా ప్రవీణులు శ్రీ ఆర్యనాయకం, గాంధీగ్రాం డైరెక్టర్ శ్రీ జి. రామచంద్రన్, శ్రీ యు. ఎన్. ఢేబర్ సమావేశానికి హాజరైనారు. వీరందరూ ఈ మండలిలో సభ్యులు.

రాష్ట్ర ప్రభుత్వాలు అమలు జరుపుతున్న బేసిక్ విద్య కేవలం మోసమని ఉపరాష్ట్రపతి డాక్టర్ జకీర్ హుస్సేన్ అప్పట్లో శ్రీ ఆర్యనాయకం బేసిక్ విద్యా మండలికి వ్రాసిన ఒక లేఖను డాక్టర్ శ్రీమాలి ప్రస్తావించారు. డాక్టర్ జకీర్ హుస్సేన్ పై అభిప్రాయాన్ని వ్యక్తం చేసే వుంటే దాన్ని గురించి తీవ్రంగా ఆలోచించవలసి వుందనీ, ఈ యావత్తు విషయంపై ఆత్మ సంశోధనం చేసుకోవలసిన అవసరం ఎంతైనా వుందనీ వారు అన్నారు.

"ఒక దృక్పథంతో పరిశీలిస్తే, బేసిక్ విద్య అపజయం పొందిన మాట నిజమే. దాన్ని ఒప్పుకొనడానికి నేను సందేహించను. ఎందుకంటే మనం బేసిక్ విద్య విషయంలో ఒక నిర్దిష్ట విధానాన్ని అనుసరించలేకపోతున్నాము. కాని పెక్కు రాష్ట్ర ప్రభుత్వాలు బేసిక్ విద్యా కార్యక్రమాన్ని క్రమబద్ధంగా రూపొందించడానికి తీవ్రంగా కృషి చేశాయి. అయినప్పటికీ పురోభివృద్ధిని అంతగా సాధించలేకపోయాయి. ఈ విషయాన్ని మండలి క్షుణ్ణంగా పరిశీలిస్తుంది" అని డాక్టర్ శ్రీమాలి అన్నారు. అయితే మరికొంత విశాలమైన దృక్పథంతో పరిశీలించేటట్లయితే బేసిక్ విద్యా పథకంలోని మూల తత్వం దేశంలో బాగా అభివృద్ధి చెందినట్లు తెలుస్తుందని కూడా వారు అన్నారు.

కాలానుగుణంగా విద్యా విధానంలో మార్పులు తీసుకురావడం అవసరమని, విద్యారంగంలో బేసిక్ విద్య ప్రధానమైన పద్ధతిగా వుండాలంటే సమాజ పరిణామానికి అనుగుణంగా అది కూడా మారాలని వారు అన్నారు. విద్యా మంత్రి ప్రసంగం అనంతరం జరిగిన చర్చలో శ్రీ జి. రామచంద్రన్, శ్రీ శ్రీమన్నారాయణ్, డాక్టర్ ఆర్యనాయకం, శ్రీ ఢేబర్, శ్రీ విద్యాలంకార్ పాల్గొన్నారు.

బేసిక్ విద్యా పథకాన్ని అమలు జరపడంలో అధికారులు నిజాయితీగా వుండడం లేదని శ్రీ రామచంద్రన్ అన్నారు.

ప్రాంతీయ భాషలకంటె, జాతీయ భాషకంటె ఇంగ్లీషుకు ఇప్పటికే ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వడంవల్లనే బేసిక్ విద్య జయప్రదం కాలేదని శ్రీ శ్రీమన్నారాయణ్ అన్నారు.

రాష్ట్రాల్లో పిచ్చాసుపత్రులు ఉండాలి

బాలల ఆరోగ్యం పట్ల కూడా శ్రద్ధ చూపాలని కేంద్ర ఆదేశం

ఢిల్లీ, ఆగస్టు 11—ప్రతి రాష్ట్రంలోనూ, ప్రాంతాలవారీగా మొత్తం 750 మందికి పడకలుండేటట్లు పిచ్చాసుపత్రులు నిర్మించాలని కేంద్ర ప్రభుత్వం ఆదేశించింది. మానసిక వ్యాధుల నిరోధానికి చికిత్సకూ ఏర్పాట్లు చేయటంలో రాష్ట్రాలు జాప్యం జరుగుతున్నదని కూడా వీరు హెచ్చరించుతూ, వైద్యులకు మానసిక వ్యాధుల చికిత్సలో ప్రత్యేకంగా తరగతులను నిర్వహించాలని సూచించారు. దావాలలో సంక్రమించే వైద్య సంబంధమైన వ్యవహారాల పరిశీలనకై ఒక ప్రత్యేక వైద్య—న్యాయశాస్త్రవేత్తల వర్గాన్ని తయారుచేయాలని గూడా కేంద్రం కోరింది. పాఠశాలలోని బాలల ఆరోగ్య పరీక్షకు పరిరక్షణకు తగు ఏర్పాట్లు చేయాలనీ, శిశు సంరక్షణ సౌకర్యాలు చేసే వ్యవస్థను రూపొందించాలనీ, జననాన్ని గురించి టీకాలను గురించి ధృవీకరణ పత్రాలను జారీచేయిస్తూ ఉండాలనీ గూడా వీరు కోరారు.

హైకోర్టు న్యాయమూర్తుల పదవీ విరమణ వయస్సు

ఢిల్లీ, ఆగస్టు 11—ప్రజాప్రతినిధులు ... హైకోర్టు న్యాయమూర్తుల పదవీ విరమణ వయస్సును 60 సంవత్సరాలనుంచి 62 సంవత్సరాలకు పెంచాలన్న సూచనను ప్రధాని శ్రీ నెహ్రూ పార్లమెంటులో బలపరచినట్లు తెలుస్తున్నది.

శ్రీ హెచ్. సి. మథుర్ ఈ తీర్మానాన్ని వ్యతిరేకించారు. కాని ఈ సూచనను అమలు జరుపవలసిన ఆవశ్యకతను మంత్రులు శ్రీయుతులు లాల్‌బహదూర్, ఎ. కె. సేన్‌లు వివరిస్తూ పార్లమెంటు ప్రస్తుత సమావేశంలోనే బిల్లును ప్రవేశపెట్టనున్నట్లు తెలిపారు.

అస్సాంలో అనుమతి పత్రాలులేని పాకిస్తానీలు

షిల్లాంగ్, ఆగస్టు 11—తగిన ప్రయాణానుమతి పత్రాలు లేకుండా అస్సాంలో నివసిస్తున్న పాకిస్తానీయులను రాష్ట్రంనుంచి సాధ్యమైనంతత్వరలో తరిమి వేయాలని సూచిస్తూ అస్సాం ప్రదేశ్ కాంగ్రెస్ సంఘం మొన్న ఒక తీర్మానాన్ని ఆమోదించింది.

సూరత్, ఆగస్టు 11—జపాన్‌సహకారంతో సేద్య శిక్షణ క్షేత్రాన్ని వ్యారాలో స్థాపించారు.

కలకత్తా, ఆగస్టు 11—పశ్చిమ బెంగాల్ తూర్పు పాకిస్తాన్ సరిహద్దులపై బోన్‌గాంవద్ద పాకిస్తాన్ సైనికులు కందకాలు త్రవ్వినందుకు 24 పరగణాల జిల్లా మేజిస్ట్రేట్ జెస్సూర్ (పాకిస్తాన్) మేజిస్ట్రేట్‌కు తీవ్రంగా ఆక్షేపణ తెలియజేశారు.

అవసరమైతే పోర్చుగల్‌పై ఆంక్షలు

మొజాంబిక్ విముక్తికోసం సమితిసంఘం సిఫారసు

సమితి, ఆగస్టు 11—ఆఫ్రికా తూర్పు ఖండంలోని మొజాంబిక్ ప్రాంతానికి వెంటనే స్వాతంత్ర్యం ఇచ్చేటట్లు చేసే నిమిత్తం అవసరమైతే ఆంక్షలతో సహా పోర్చుగల్‌పై తగిన చర్యలు తీసుకోవాలని సమితి వలసల సంఘం నేడు భద్రతా మండలిని కోరింది.

భారతదేశంతో సహా 11 దేశాలు ప్రతిపాదించిన ఈ తీర్మానానికి అనుకూలంగా 12 వోట్లు, వ్యతిరేకంగా నాలుగు వోట్లు పడ్డాయి. బ్రిటన్, అమెరికాలు ఈ తీర్మానాన్ని ఆమోదించడం మంచిదికాదని హెచ్చరించాయి. ఇటలీ, ఆస్ట్రేలియాలు కూడా ఈ తీర్మానాన్ని వ్యతిరేకించాయి.

ఈ తీర్మానానికి వ్యతిరేకంగా అమెరికా ప్రతినిధి చెప్పిన మాటలనుబట్టి చూస్తే అట్లాంటిక్‌కూటమి దేశాలు ఈ తీర్మానాన్ని ఆచరణలో పెట్టవని తెలుస్తోంది.

తెలికపిండి ఎగుమతి: నూనెపై సుంకం రద్దు

ఢిల్లీ, ఆగస్టు 11—వేరుసెనగ తెలికపిండి ఎగుమతులను పెంపొందించే ఉద్దేశంతో వేరుసెనగనూనెపై ఎక్సైజు సుంకాన్ని మినహాయించాలని నిర్ణయించారు. నూనెపై ఇప్పుడు మెట్రిక్ టన్నుకు 68.90 రూపాయల వంతున ఎక్సైజు పన్ను వసూలు చేస్తున్నారు. ఉత్పత్తిదారుడు ఎంత తెలికపిండి ఎగుమతి చేస్తాడో అందులో మూటికి 6 వంతులు బరువుగల నూనెకు మాత్రమే మినహాయింపు వర్తిస్తుంది. అంతకుమించిన నూనెకు సుంకం మినహాయింపు వుండదు. విదేశాలకు ఎగుమతి చేయడానికి అంగీకరించిన నూనెపైనే మినహాయింపు వుంటుంది.

నైరుతి ఆఫ్రికా పరిస్థితి

సమితి, ఆగస్టు 11—నైరుతి ఆఫ్రికా సమస్యను త్వరగా పరిష్కరించకుంటే దానివల్ల చాలాదారుణమైన రాజకీయ పరిణామాలు తప్పవని సమితి సర్వసభ్య మండలికి హెచ్చరిక చేయాలని నైరుతి ఆఫ్రికా వ్యవహారాల సమితి ప్రత్యేక సంఘం నేడు ప్రతిపాదించింది.

మధ్యవర్తులద్వారా కాశ్మీర్ సమస్యా పరిష్కార కృషి

మళ్ళీ ప్రారంభమయిందని పాకిస్తాన్ విదేశాంగమంత్రి ప్రకటన

కరాచీ, ఆగస్టు 11—మధ్యవర్తుల ద్వారా కాశ్మీర్ సమస్యా పరిష్కారానికి మళ్ళీ ప్రయత్నాలు జరుగుతున్నాయని పాకిస్తాన్ విదేశాంగ మంత్రి శ్రీ మహమ్మద్ ఆలీ నిన్న లాహోరులో చెప్పారని పాకిస్తాన్ రేడియో వెల్లడించింది.

అయితే ఈ సమస్యాపరిష్కారానికి ఎవరు మధ్యవర్తిత్వం నిర్వహిస్తున్నది శ్రీ మహమ్మద్ ఆలీ వెల్లడించలేదు. అయితే ఈ విషయమై ఇంకా ముందుకు వెళ్ళడానికి పూర్వం పాకిస్తాన్ ప్రభుత్వం ప్రస్తుత ప్రయత్నాల ఫలితాలను పరిశీలించవలసి ఉంటుందని అన్నారు.

సమితి సర్వసభ్య మండలికి ఈ సమస్యను తీసుకొని వెళ్ళడానికి పాకిస్తాన్ నిశ్చయించుకొన్నదనీ, అయితే ఎప్పుడు తీసుకొని వెళ్ళవలసినదీ ఇంకా నిర్ణయించుకొనవలసి ఉన్నదనీ అన్నారు.

భారత ప్రధాని నెహ్రూ కాశ్మీర్ విషయంలో చూపుతున్న "ఉద్రేకమే" ఈ సమస్యా పరిష్కారానికి పెద్ద అడ్డంకిగా ఉన్నదని కూడా శ్రీ మహమ్మద్ ఆలీ చెప్పారు.

భారత సైన్యాల మధ్య యుద్ధాన్ని రెచ్చగొట్టడానికై పాకిస్తాన్ ప్రయత్నిస్తున్నదన్న ఆరోపణ నిజంకాదనీ, పై రెండు దేశాలమధ్య యుద్ధం వస్తే దానివల్ల పాకిస్తాన్ కూడా చాలా కష్టాలపాలు కావలసి ఉంటుందనీ అన్నారు.

కాశ్మీర్ విషయంలో మత యుద్ధాన్ని ప్రారంభించాలని "ఆజాద్‌కాశ్మీర్" నాయకులు చేసే ప్రకటనలను గురించి వ్యాఖ్యానించవలసిందిగా కోరగా, అట్టి యుద్ధాన్ని ప్రారంభించవలసిన అవసరం ఇంకా ఏర్పడలేదని అన్నారు. ప్రస్తుతం కొనసాగుతున్న మధ్యవర్తిత్వ ప్రయత్నాలు పాకిస్తాన్ అంతర్జాతీయ వివాదాల పరిష్కారం విషయంలో అనుసరిస్తున్న "పరస్పర సంప్రదింపులు", మధ్యవర్తిత్వం, మధ్యవర్తి తీర్పు" అనే విధానానికి అనుగుణంగా ఉన్నాయని అన్నారు.

కాశ్మీర్ వ్యవహారంలో రష్యా మద్దతును సంపాదించుకొనే నిమిత్తం తాను ఒక ప్రతినిధి వర్గాన్ని రష్యాకు తీసుకొని వెళ్ళనున్నట్లు "ఆజాద్‌కాశ్మీర్" అధ్యక్షుడు శ్రీ కె. హెచ్. ఖుర్షీద్ చేసిన ప్రకటనను గురించి ప్రశ్నించగా శ్రీ మహమ్మద్‌ఆలీ అట్టి చర్య తీసుకొనడానికి కాలం ఇంకా కలిసి రాలేదని అన్నారు.

కాశ్మీర్ సరిహద్దులలో యుద్ధ విరమణ రేఖను గౌరవించడానికీ, హింసాత్మకమైన చర్యలు తీసుకోకుండా ప్రజలకు నచ్చచెప్పడానికీ పాకిస్తాన్ ప్రభుత్వం కృషిచేస్తున్నదని అన్నారు.

ఈ సమస్యను సమితి సర్వసభ్య మండలికి తీసుకొనివెడితే, అక్కడ మూడింట రెండు వంతులు మద్దతును పొందడం పాకిస్తాన్‌కు సాధ్యమేనా? అని ఒక విలేఖరి ప్రశ్నించగా శ్రీ మహమ్మద్‌ఆలీ, "ఇంతవరకూ సమితి సర్వసభ్య మండలిలో తగినంత మద్దతును పొందడంలో పాకిస్తాన్ ప్రయత్నాలు ఎప్పుడూ విఫలం కాలేదు. ఈ సారిమాత్రం మేము విఫలమవుతామని మీరు ఎందుకు భావిస్తున్నారు?" అని అన్నారు.

అమ్మకంపన్నుద్వారా మరింత రాబడి సాధ్యమేమో చూస్తారు

శ్రీ సంజీవరెడ్డి వెల్లడి: మంత్రివర్గాన్ని పెంచరు

మద్రాసు, ఆగస్టు 11—ఆంధ్రప్రదేశ్‌లో అమలులో ఉన్న అమ్మకంపన్ను వ్యవస్థను గురించి తగు పరిశీలనచేసి, ఈ పన్నుద్వారా మరికొంత ఆదాయాన్ని రాబటుకునే వీలు ఉన్నదేమో చూడవలసినదిగా భారత ఆర్థిక పరిశోధనా పరిషత్తు డైరెక్టరు జనరల్ డా॥ పి. ఎస్. లోకనాధన్‌ను రాష్ట్ర ప్రభుత్వం అడిగినట్లు ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి చెప్పారు.

వివిధ అభివృద్ధి కార్యక్రమాల అమలుకోసం అదనపు భూమి శిస్తులాంటి పన్నులు వెయ్యొత్తప్పదనీ, ఆదాయం పెంపటానికి ప్రభుత్వం చాలా చర్యలు తీసుకుంటున్నదనీ చెప్తూ, శ్రీ సంజీవరెడ్డి పై విధంగా చెప్పారు.

చిత్తూరు లోక్‌సభ నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారంచేసి ముఖ్యమంత్రి హైదరాబాదుకు పోతూ విమానాశ్రయంవద్ద పత్రికా ప్రతినిధులతో చిత్తూరు ఉప ఎన్నికలో కాంగ్రెస్ తప్పక గెలుస్తుందన్నారు.

ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గ విస్తరణ విషయమై వెలువడిన వార్తలపై అడిగిన ప్రశ్నలకు ఇట్లా సమాధాన మిచ్చారు:— "ప్రస్తుతం మంత్రివర్గ విస్తరణ ప్రసక్తి ఏదీలేదు. ముందు ముందు ఏమవుతుందో చెప్పలేను. మద్రాసు ప్రభుత్వం 9 మంది మంత్రులతో గడుస్తుండగా, ఆంధ్రప్రదేశ్ 16 మందితో గడటావేకేం? మంత్రివర్గాన్ని విస్తరించనున్నానని నేను ఏనాడూ అనలేదు. విస్తరించవలసిన అవసరం ఇప్పుడు లేదు."

మంత్రివర్గ విస్తరణ, ఉపమంత్రులు

ముఖ్యమంత్రి చర్చించలేదని కాంగ్రెస్ అధ్యక్షుడి వివరణ

హైదరాబాద్, ఆగస్టు 11—చిత్తూరు ఎన్నికల పర్యటన సందర్భంగా శ్రీ సంజీవరెడ్డిని కలుసుకున్నప్పుడు రాష్ట్ర మంత్రివర్గ విస్తరణను గూర్చి కాని, ఉపమంత్రుల నియామకాన్ని గూర్చికాని తను చర్చించలేదని కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ సంజీవయ్య నిన్న యిక్కడ చెప్పారు.

మంత్రివర్గంలో యితర వర్గీయులను చేర్చుకోలేదనే విషయమై యీ రాష్ట్రంనుండి ఏలాంటి విన్నపం తనకు అందలేదని ఒక ప్రశ్నకు సమాధానం చెప్పారు.

విమానంలో ఢిల్లీకిపోతూ బేగంపేట విమానాశ్రయంలో ఆగిన శ్రీ సంజీవయ్యకు శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి, కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శులు స్వాగతం చెప్పారు.

కాంగ్రెస్ కార్యవర్గంచే ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ ఎన్నికోద్యోగి నియామకం విషయమై అడిగిన ప్రశ్నకు శ్రీ సంజీవయ్య జవాబు యివ్వకుండా అది స్వల్పవిషయం అని చెప్పారు.

వాతావరణంలో రష్యా అణ్వస్త్ర పరీక్ష

వాషింగ్టన్, ఆగస్టు 11—ఒక మెగా టన్నుకంటే తక్కువ శక్తివంతమైన ఒక అణ్వస్త్ర ప్రయోగాన్ని రష్యావారు నిన్న నోవాయా జెమ్లియా ప్రాంతంలో వాతావరణంలో జరిపారని అమెరికా అణుశక్తి సంఘం ప్రకటించింది.

రష్యావారు వాతావరణంలో జరిపే అణ్వస్త్ర పరీక్షలవల్ల స్వీడన్‌పై [illegible] 1959 లో ఉండిన పరిమాణంకన్నా [illegible] ఉన్నదని నిన్న స్టాక్‌హోంలో ప్రకటించారు.

అమెరికాచే కూడా

వాషింగ్టన్, ఆగస్టు 11—వాతావరణంలో అమెరికా వారు తమ అణ్వస్త్ర పరీక్షలు సెప్టెంబరు మధ్యభాగంలో పునఃప్రారంభించవచ్చునని తెలుస్తోంది.

ఢిల్లీ, ఆగస్టు 11—భారతదేశంలో నిర్మించిన "ఆవ్రో 748" విమానం "సుబతో" ఇండోనేషియాలో కెమాయోరన్ విమానాశ్రయంలో మెరుపు విన్యాసాలు జరిపింది. పలువురు ప్రభుత్వ ప్రముఖులు, ప్రజలు విన్యాసాలను తిలకించారు.

విదేశాల్లో గాంధీ తత్వప్రచార యత్నం

ఢిల్లీ, ఆగస్టు 11—గాంధీజీకి సన్నిహితులుగా ఉన్న కొందరు ప్రముఖులు, వివిధ దేశ రాజధానులలో గాంధీతత్వాన్ని గురించి ప్రచారం చేయాలనీ, అణ్వస్త్ర పరీక్షలను తిరిగి ప్రారంభించిన ఈకాలంలో ఇటువంటి ప్రచారం అవసరమనీ, గాంధీశాంతి సంఘంవారు ఆలోచిస్తున్నారు. నిర్ణయమేమీ చేయలేదు. శాంతి సంఘం సమావేశంలో శ్రీయుతులు నెహ్రూ, మొరార్జీ, ఢేబర్, దివాకర్, జి. రామచంద్రన్ పాల్గొన్నారు.

ప్రీమియర్ ఇన్స్యూరెన్సు కంపెనీ లిమిటెడ్,

హెడ్డాఫీసు:

ప్రీమియర్ ఇన్స్యూరెన్సు బిల్డింగ్సు, మద్రాసు-1.

దక్షిణ ఇండియాలో సుప్రసిద్ధ మోటార్ బీమా కంపెనీ

సాలీనా ప్రీమియం ఆదాయం సుమారు రు. 20 లక్షలు.

ఆస్తులు సుమారు రు. 20 లక్షలు.

ప్రీమియర్ ఇన్స్యూరెన్సు కంపెనీవారు తమ వ్యాపార విస్తరణ కార్యక్రమంలో వివిధ ముఖ్య ప్రదేశములలో ఇన్‌స్పెక్టర్లను నియమించదలచి ఉన్నారు. అనుభవము కలిగి ఇన్‌స్పెక్టర్లుగా పనిచేయదలచినవారుగాని, వృత్తిగా బీమా రంగంలో ప్రవేశింపదలచినవారుగాని పూర్తి వివరములకు వ్రాయవచ్చును.

గృహసామ్రాజ్యాన్ని ఏకచ్ఛత్రంగా ఏలిన గుండమ్మను పదభ్రష్టురాల్ని చేసి, మూడునాళ్ల ముచ్చటగా తాత్కాలిక ప్రభుత్వం వెలిగించి, చివరికి ముష్టియుద్ధంలో చిత్తయి పలాయనం చిత్తగించిన కాకిబుద్ధి కనకదుర్గమ్మ కథ —



నిర్మాతలు.... నాగిరెడ్డి & చక్రపాణి

...... మద్రాసు కాసినోలో ఇప్పుడు ప్రదర్శింపబడుచున్నది....

స్త్రీల ఆరోగ్య సౌభాగ్యములకు
లోధ్ర

కేసరి కుటీరం (ప్రైవేట్) లిమిటెడ్
రాయపేట, మద్రాసు-14
ఏజంట్లు: సీతారామ జనరల్ స్టోర్సు (ఏజన్సీస్)

మీకు కావలసిన అన్నిరకముల
* అల్లిక దుస్తులకు (బనియన్లు
* కాటన్ వెస్టులకు
* ఫుల్ ఓవర్లకు
* స్లిప్ ఓవర్లకు
ఎలిగెంట్ ప్రొడక్ట్సు, తిరుప్పూర్
వారిని అడగండి.
ఖచ్చితమైన మేలిరకం సరుకులు.

డెంటోనిక్
అంటి సెప్టిక్ టూత్ పౌడరు

ఆది శక్తి వంతంగా క్రిమిసు నాశన మొనర్చి దుర్వాసన పోగొట్టును. చిగుళ్లను కాపాడి, దంతములను తెల్లపరచును. డెంటోనిక్కు క్లోరోఫిల్ చేర్చడంవల్ల నోటిలోని మెరుగులను మాన్పును.
సాధారణ క్లోరోఫిల్ లేని దొరకును.
బెంగాల్ కెమికల్
కలకత్తా - బొంబాయి - కాన్పూర్.

నెల్లూరు, మద్రాసు, వేలూరు, బెంగుళూరు పిలుపు
మద్రాసులో సంప్రతింపు వేళ మార్పు, వేలూరులో సంప్రతింపు వేళ తేదీల మార్పు దయచేసి గమనించుడు.
మీ వ్యాధులకు కవిరాజ్ పండిత్ దుర్గాదత్తశర్మ వైద్యవాచస్పతిని

దిగువ చోట్లలో సంప్రతించండి.
1. నెల్లూరు ప్రతినెల 14 వ తేదీ (ఉ. 7—30 నుండి మ. 1—30 గం. వరకు) అజంతా హోటలు, ట్రంక్‌రోడ్డు. ఫోను నెం. 100.
2. మద్రాసు ప్రతినెల 14 వ తేదీ (సా. 4 గం. నుండి రా. 7—00 గం. వరకు) 15వ తేదీ (ఉ. 7—30 నుండి మ. 12—30 గం. వరకు,) తిరిగి 28 వ (ఉ. 7—30 నుంచి మ. 3—00 వరకు.) ఉడ్‌లాండ్సు హోటలు. ఎడ్వర్డు ఇలియట్సు రోడ్డు, మైలాపూరు, ఫోను నెం. 86461.
3. వేలూరు ప్రతి నెల 15వ తేదీ (సా. 4 గం. నుండి 6-30 గం. వరకు) అజీజ్‌మాన్షన్సు, చునాంబుకార వీధి, ఫోను నెం. 123.
4. బెంగుళూరు ప్రతినెల 16వ తేదీ (ఉ. 7-30 గం. నుండి మ. 12-30 గం. వరకు సా. 4 గం. నుంచి 7. గం. వరకు) మళ్లీ 27 వ తేదీ (ఉ. 10 గం, నుండి మ. 6 గం. వరకు) మద్రాసు ఉడ్‌లాండ్సు హోటలు 5 సంపంగి టాంక్‌రోడ్, ఫోను నెం. 2161.
వీరు వేళకు సరిగా హాజరయ్యేందుకు విమానంలో ప్రయాణం చేస్తారు.
పై షెడ్యూలు గమనించి ఈ దిగువ జబ్బులకు ఆరితేరిన వీరి సలహా పొందండి:
గుండెజబ్బు, నరముల బలహీనత, జీర్ణ సంబంధమైన వ్యాధులు, ఉన్మాదము, అతిమూత్ర వ్యాధి, హిస్టీరియా, ఉబ్బసము, బొల్లి, సైనస్, బోదవ్యాధి, ఫిస్టులా, మూలవ్యాధి, రక్తం విషమెక్కుట తదితర క్లిష్ట వ్యాధులకు:
NAVRATNA-KALPA PHARMACY
Jullundur City, India.

సంగ్రహ ప్రకటన
కావలెను
వచ్చే 1963 క్యాలెండర్లు, వివిధ ఆకర్షణీయమైన డిజైనులలో అమ్మడానికి ఏజంట్లు కావలెను. మంచి కమీషన్.
REGENT CALENDAR PVT. LTD., 4, BEADON ST., CALCUTTA-6

శుభకృతునామ సంవత్సరం
శ్రావణ శుద్ధ ద్వాదశి
1962 ఆగష్టు 12, ఆదివారం
శుద్ధ ఏకాదశి. ఉ. 6—35 గం. వరకు
పూర్వా: సా. 6—32 గం. వరకు
వర్జ్యం: 26—18 ఘడియలకు పైగా

ఆంధ్రప్రభ
1962 ఆగష్టు 12, ఆదివారం

దేవాదాయాలకు సమగ్ర శాసనం

డాక్టర్ సి. పి. రామస్వామి అయ్యర్ ఆధ్యక్షత క్రింద భారత ప్రభుత్వంచే నియమించబడిన హిందూ దేవాదాయాల పరిశీలక సంఘం మొత్తం భారతదేశంలో అన్ని మత సంస్థలకూ వర్తించడానికి అనువైన కొన్ని ముఖ్య సూచనలను చేసింది.

రామస్వామి అయ్యర్ సంఘం సమర్పించిన సమగ్ర నివేదిక మా చేతికి అందిన పిమ్మట ఆయా విషయాలను గురించి విపుల పరిశీలన చేయడానికి వీలుండగలదు. ప్రస్తుతం వార్తా పత్రికల ద్వారా వెలువడిన సంగ్రహ నివేదికను మాత్రం ఆధారం చేసుకుని స్థూలంగా మా అభిప్రాయాలను ఇక్కడ సూచిస్తున్నాము.

ఒక్క హిందూ దేవాదాయాల విషయంలోనే కాక, భారతదేశంలో గల ముస్లిములు, క్రైస్తవులు, పార్సీలు, యూదులు, సిక్కులు మొదలైన వివిధ మతాలవారి దేవాదాయ ధర్మాదాయాలకు సైతం వర్తించే శాసనాన్ని రూపొందించాలనీ, ఆయా మతాలకు చెందిన ప్రత్యేక సమస్యల పరిష్కారానికి అవసరమైన సదుపాయాలను అందులో కలిగించవచ్చుననీ సంఘం వారు చేసిన సూచనలలో ప్రధానమైనవి.

హిందూ దేవాదాయ, ధర్మాదాయాల సంఖ్య అత్యధికమైనప్పటికీ, అన్య మతాలకు చెందినవారి ధర్మ సంస్థలు అనేకం కూడా లేకపోలేదు. వాటిలో పెక్కింటి పరిపాలన లోపభూయిష్టం కాక పోలేదు. అట్టి సంస్థలనుకూడా చట్టం క్రిందికి తెచ్చి, వాటి పరిపాలనను ఇందుకు చక్కబెట్ట రాదన్న ప్రశ్న చాలా కాలంగా ప్రజ లడుగుతున్నదే. మొట్టమొదటిసారిగా రామస్వామి అయ్యర్ సంఘం ఇట్టి సూచనను చెయ్యడం మెచ్చదగింది.

దాదాపు దక్షిణ రాష్ట్రా లన్నిటిలో దేవాదాయ, ధర్మాదాయాల పరిపాలన కొంతకాలంనుంచీ చటబద్ధంగా కొనసాగుతూనే ఉన్నది. ఉత్తరదేశంలో మాత్రం ఈ పరిపాలన ఇంత సక్రమంగానూ, సువ్యవస్థితంగానూ సాగడంలేదు. ముఖ్యంగా ఏవిధమైన చట్టాలుగానీ అమలులేని అస్సాం, పంజాబ్, పశ్చిమ బెంగాల్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాలలో వెనువెంటనే తగిన శాసనాలను రూపొందించి, ఆ రాష్ట్రాలలోని దేవాదాయ, ధర్మాదాయాలన్నిటినీ వాటి నిర్వహణ క్రిందికి తేవలసిందిగా రామస్వామి అయ్యర్ సంఘం చేసిన సూచన పేర్కొనదగింది.

పోతే దేవాదాయ ధర్మాదాయాలకు చెందిన నిధులు (వీని ఆస్తిపాస్తులు మొత్తం 1000 కోట్ల రూపాయలని సంఘం వారు అంచనా వేశారు) పలు విధాల దుర్వినియోగం కాకుండా ఆయా ప్రత్యేక సంప్రదాయాలననుసరించి మత ప్రచారానికీ, విద్యా ప్రబోధాలకూ వెచ్చించవలసిందన్న సిఫారసుకూడా సమంజసమైనదే.

కేవలం మతాభిమానంతో నిర్దిష్టమైన లక్ష్యాల నిమిత్తం భక్తులిచ్చిన కానుకలనూ, ఇతర ధర్మాలనూ ఏతేతరమైన ప్రయోజనాలకు వ్యయపరచరాదని, మత సంబంధమైన విద్యా ప్రచారాలకు మాత్రమే వినియోగించాలనీ దేవాదాయ పరిశీలక సంఘంవారు నిర్ణయించడం ఎంత మాత్రం అసమంజసం కాదు.

దేవాలయాలలో పూజలు చేసే అర్చకులు తమ జీవనానికి ఇతరులను దేబిరించవలసిన అవసరం లేకుండా, యాత్రికులను వంచించి డబ్బు గుంజవలసిన దుస్థితి పట్టకుండా వారికి న్యాయమైన జీత బత్తెములను నిర్ణయించవలెనని పరిశీలక సంఘం సూచించినందుకు సంతోషిస్తున్నాము.

అయితే పై సూచనతోపాటు అర్చకులు, పూజారులు, పండాలు మొదలయినవారు విశుద్ధ జీవనులై, శాస్త్ర సంప్రదాయాలకు కట్టుబడిన వారై, సదాచార సంపన్నులై ప్రవర్తించేట్టు చూడడం కూడా చాలా అవసరం.

మతాధిపతులు, అర్చకులు మొదలైన వారిలో అనేకులు శిష్టాచారపరులు, శీలవంతులు కాకపోవడం చేతనే దేశంలో అనేక మతాలు, దేవాలయాలు, తదితర మత సంస్థలు అప్రతిష్ఠపాలవుతున్న వనడం సత్యేతరం కాదు. విద్యాధికులయిన వారిలో చాలామంది కీనాడు మతంపై వైముఖ్యం జనించడానికి, మత ప్రబోధకుల పట్ల ఏవగింపు కలగడానికి ఇదొక ముఖ్యకారణ మనడం అతిశయోక్తి కాదు.

అందుచేత, దేవాదాయాలతో సంబంధం కలవారందరూ సంఘంలోని ఇతర ప్రజలందరికీ ఆదర్శ ప్రాయులుగా, నీతి పరులుగా మెలిగేటట్టు చూడడం అత్యవసరం.

దేవాలయాల జీర్ణోద్ధరణకంటే, దేవాలయాలలో జరిగే నిత్యోత్సవాలకంటే కూడా ఇది చాలా ముఖ్యమైన సంస్కరణగా మేము భావిస్తున్నాము. రామస్వామి అయ్యర్ సంఘంవారి నివేదిక ఫలితంగా ప్రభుత్వం ఇట్టి సంస్కరణను సాధించగలిగిన పక్షంలో దేవాదాయాలకే గాక, మొత్తం దేశానికే గొప్ప మేలు చేకూరగలదు.

రైల్వేల నిర్వహణ మండలి
కొత్త అధ్యక్షుడుగా శ్రీ బైజాల్ నియామకం

ఢిల్లీ, ఆగష్టు 11—ఈ నెల 16 తేదీ రైల్వేల నిర్వాహణ మండలి అధ్యక్ష పదవినుండి విరమిస్తున్న శ్రీ కర్నాయిల్ సింగ్‌కు బదులు ఆ స్థానానికి శ్రీ డి.సి. బైజాల్‌ను నియమించారు.

ప్రస్తుతం మండలి సభ్యుడుగా ఉన్న శ్రీ బైజాల్ ఇంజనీరు. 12 ఏండ్లుగా రైల్వేల నిర్వాహణ మండలిలో అనేక హోదాలలో పని చేశారు. 1959 లో మండలి సభ్యుడు అయ్యేందుకు ముందు ఈశాన్య సరిహద్దు రైల్వే మండలానికి తొలి జనరల్ మేనేజరుగా పని చేశారు.

శ్రీ బైజాల్ స్థానానికి వారణాసిలోని డీసిల్ ఇంజన్ల కర్మాగారం జనరల్ మేనేజరు శ్రీ జి. పి. షహానీని నియమించారు.

శ్రీ షహానీ స్థానానికి శ్రీ చక్రవర్తిని నియమించారు.

న్యాయస్థాన ధిక్కార నేరాల చట్టాలు
క్రోడీకరించాలని సిఫారసు

పాట్నా, ఆగష్టు 11—న్యాయస్థానాన్నీ శాసనసభనూ ధిక్కరించే నేరాలకు సంబంధించిన చట్టాలను క్రోడీకరించాలని సిఫారసు చేస్తూ భారతీయ పరిపాలనా వ్యవహారాల మండలి కార్యవర్గం ఒక తీర్మానాన్ని ఆమోదించింది. బీహారు అడ్వకేట్ జనరల్ శ్రీ మహాబీర్ ప్రసాద్ అధ్యక్షతన కార్యవర్గం ఈ వారారంభంలో ఇక్కడ సమావేశమయింది.

శ్రీ మలయాళస్వాములవారి మండలారాధన

చిత్తూరు, ఆగష్టు 11—శ్రీ వ్యాసాశ్రమ స్థాపకులు కే. శి. మహర్షి శ్రీ సద్గురు మలయాళ స్వాములవారిమండలారాధన శ్రీ వ్యాసాశ్రమంలో ఆగష్టు 20 న జరుగుతుంది. షోడశపూజ, శ్రీ సద్గురు సమాధిమందిర శంకుస్థాపన, శ్రీవారి సంకల్పానుసారం అనాధలగు స్త్రీలకు వస్త్రదానం జరుపుతారు. భక్తులెల్లరూ ఆరాధనోత్సవంలో పాల్గొనవలసిందిగా కార్యనిర్వాహక సంఘంవారు కోరుతున్నారు.

చిత్తూరు ఉపఎన్నిక
కాంగ్రెస్ గెలుపుపై శ్రీ సంజీవయ్య నమ్మిక

మద్రాసు, ఆగష్టు 11—నిన్న మధ్యాహ్నం విమానంలో ఢిల్లీకి వెళ్లేముందు కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ దామోదరం సంజీవయ్య విమానాశ్రయంలో పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ, చిత్తూరు, తిరుచెంగోడు లోక్‌సభ ఉప ఎన్నికలలో కాంగ్రెసు గెలుస్తుందని విశ్వసిస్తున్నట్లు చెప్పారు.

చిత్తూరు జిల్లాలో తను అనేక గ్రామాలు సందర్శించి అనేక బహిరంగసభలలో ఉపన్యసించడమేగాక స్థానిక నాయకులను, కార్యకర్తలను కలుసుకున్నట్లు చెప్పారు. పరిస్థితి మంచి అనుకూలంగా ఉన్నట్లు తనకు తోచిందని, ప్రజలు రాజకీయ చైతన్యంతో పరిస్థితిని చక్కగా గ్రహిస్తున్నారని అన్నారు. కాంగ్రెసులో వారు అపారవిశ్వాసం చూపినట్లు పేర్కొన్నారు. తను తిరుచెంగోడు సందర్శించనప్పటికీ తనకు అందిన వార్తలు ప్రోత్సాహకరంగా ఉన్నట్లు చెప్పారు.

శ్రీ సంజీవయ్య ఢిల్లీకి పోతూ దోవలో బేగంపేట విమానాశ్రయంలో విమానం ఆగినప్పుడు, చిత్తూరు పార్లమెంటు ఉప ఎన్నికలో కాంగ్రెసు విజయానికి ఆశాజనకమైన అవకాశాలు ఉన్నట్లు చెప్పారని హైదరాబాద్‌నుండి 'ఆంధ్రప్రభ' విలేఖరి వ్రాస్తున్నారు. ప్రజల్లో ఎక్కువ ఉత్సాహం కనుపించినట్లు కూడా శ్రీ సంజీవయ్య చెప్పారు. ఇటీవలి అదనపు భూమిశిస్తుబిల్లు యీ ఎన్నికపై దెబ్బతీస్తుందని స్వతంత్రపార్టీ నేర్పుగా సాగిస్తున్న ప్రచారం నిజంకాదన్నారు.

కొన్ని సరిహద్దు ప్రాంతాలలో తమిళులు ఉన్నందువల్ల, మద్రాసు ముఖ్యమంత్రి కూడా చిత్తూరుకు వెళ్ళవచ్చునని శ్రీ సంజీవయ్య చెప్పారు.

ఆచార్య రంగా ఆ స్థానం గెలుచుకోడానికి కమ్యూనిస్టుపార్టీ ఎప్పుడూ అవకాశం యివ్వదని ప్రతిపక్ష నాయకుడు శ్రీ పుచ్చలపల్లి సుందరయ్య చేసిన ప్రకటనను కాంగ్రెసు అధ్యక్షుని దృష్టికి తీసుకొనిరాగా, ఇటీవలి ఎన్నికలలో కమ్యూనిస్టులు కుప్పం, మదనపల్లి శాసనసభ స్థానాలను గెలుచుకోవడం వల్ల చిత్తూరు జిల్లాలో వారికి ఆధారం ఉందాలని చెప్పారు.

చక్కెర రాబడిపై చెరకుధర నిర్ణయం
పాటిల్ సమర్థన

ఢిల్లీ, ఆగష్టు 9—చక్కెర రాబడి ఆధారంగా చెరకు ధరలను నిర్ణయించటం చాల సమర్థనీయంగానూ, న్యాయంగానూ వున్నదని కేంద్ర ఆహారశాఖ మంత్రి శ్రీ ఎస్. కే. పాటిల్ అన్నారు. చక్కెర వాణ్యాన్నిబట్టి కూడా ధరలను నిర్ణయించాలనీ, ఈ విధంగా జరగరాదని వాదించేవారందరూ వ్యాపార దృష్ట్యా వ్యవహరిస్తున్నారని శ్రీ పాటిల్ అన్నారు. రాచక్కెర బడిలో మణుగుకు 9 శాతం చెరకుధరలు నిర్ణయించటం రైతులకు గిట్టుబాటుగా వుంటుందని, దాని వల్ల రైతులు ఉన్నతమైన చెరకును ఉత్పత్తి చేయగలరనీ, చక్కెర పరిశ్రమ కూడా లాభదాయకంగా అభివృద్ధి చెందుతుందనీ వీ రన్నారు.

నిరుటి సంవత్సరం 247 వేల టన్నుల చక్కెర ఎగుమతి చేయటంవల్ల రూ. 13 కోట్లవరకూ విదేశీమారక ద్రవ్యం లభ్యమైనదని శ్రీ పాటిల్ తెలియజేశారు.

దేశంలో చక్కెర ఉత్పత్తి ధరలు తగ్గటానికి చెరకు రాబడి పెరగాలనీ, ప్రస్తుత సగటు రాబడి ఎకరానికి 14,16 టన్నులుగా వున్నదని, 20,25 టన్నులకు పెరిగినపుడే చక్కెర ఉత్పత్తి ధరలు తగ్గుతవనీ మంత్రి అన్నారు. చెరకుపై విధిస్తున్న సుంకాలను పూర్తిగా చక్కెర పరిశ్రమ వృద్ధికి ఖర్చు చేయాలని ప్రభుత్వం తీర్మానించుకొన్నదనీ, చక్కెరపై ఎక్సయిజు సుంకాలు తగ్గించటంవల్ల దేశంలోనే చక్కెర గిరాకీ పెరగగలదని శ్రీ డి. డి. పూరా చేస్తున్న సూచనలు సరికావనీ వీరన్నారు. దేశీయ ప్రజలు సాలీనా చక్కెర వాడకాలపై రు. 5 కోట్లు ఖర్చు చేస్తున్నారనీ, ఈ కారణంగా మన దేశీయ చక్కెరకు విదేశాలలో గిరాకీ ఏర్పాటు చేసుకోవటమే ఉచితమనీ, ఎందుకు ఎగుమతులను ప్రోత్సహించవలసి వున్నదనీ, ఈ విషయమై విదేశాలతో ఒడంబడికలు కూడా కుదిరినవనీ వా రన్నారు.

బొగ్గుపరిశ్రమకు అవరోధాలు
శ్రీ మాలవీయ వివరణ

ఢిల్లీ, ఆగష్టు 11—బొగ్గు పరిశ్రమ సాఫీగా సాగిపోకుండా ఈ పరిశ్రమతో సంబంధంలేని కొందరు పారిశ్రామికులు సమస్యలు, సందేహాలు సృష్టిస్తున్నందుకు కేంద్ర గనులు, ఇంధనముల శాఖమంత్రి శ్రీ కె. డి. మాలవీయ నిన్న విచారాన్ని వ్యక్తం చేశారు.

బొగ్గు గనుల యజమానులు సంయుక్త కార్యవర్గ సమావేశంలో ప్రసంగిస్తూ వారు పై అభిప్రాయాన్ని వెల్లడిచేశారు. ప్రభుత్వం బొగ్గు ఉత్పత్తి విషయంలో అనుసరిస్తున్న విధానంపై భారత వాణిజ్య, పరిశ్రమల మండలుల సమాఖ్యచేసిన విమర్శను మనస్సులో ఉంచుకొని శ్రీ మాలవీయ మాట్లాడారు. పారిశ్రామికులు కొందరు అనవసరంగా సందేహాలు సృష్టిస్తూ ప్రభుత్వానికి, బొగ్గుగనుల యజమానులకు మధ్య సహకారానికి అవరోధాలు కల్పిస్తున్నారనీ వారు అన్నారు.

రైతులకు అనుకూలంగా వ్యవసాయ సరుకుల ధరలు

ఢిల్లీ, ఆగష్టు 10— వ్యవసాయదారుల శ్రేయస్సు దృష్ట్యా వారికి అనుకూలంగా వ్యవసాయ సరుకులకు హెచ్చు ధరలు నిర్ణయించడానికి ప్రభుత్వం తగు చర్యలు తీసుకొంటుందని వ్యవసాయ శాఖ సహాయ మంత్రి డా. రామ్ సుభాగ్‌సింగ్ తెలిపారు.

నిరాయుధీకరణపై అమెరికా పథకం
పాతపాటేనని జోరిన్ విమర్శ

జెనీవా, ఆగష్టు 10—నిరాయుధీకరణ విషయమై అమెరికా ప్రతిపాదించిన నూతన పథకాన్ని రష్యా నేడు నిరాకరించింది.

అమెరికా వారి ఈ ప్రతిపాదనలు పాతపాటను గొంతు మార్చి పాడటం వంటివేననీ, ఇందులో ప్రాథమిక ఉద్దేశాలను అంగీకరిస్తున్నట్లు సూచించలేదని రష్యా ప్రతినిధి శ్రీ వలేరియన్ జోరిన్ చెప్పారు.

అణ్వస్త్ర పాటవ పరీక్షల విరమణ విషయమై ఒక ఒడంబడికను అమలులోనికి తీసుకొనిరావడానికి గాను ఒక పథకాన్ని ప్రతిపాదిస్తూ జెనీవా నిరాయుధీకరణ సమావేశంలో పాల్గొన్న తటస్థ దేశాల ప్రతినిధులు చేసిన విజ్ఞప్తినే రష్యా బలపరుస్తున్నదని శ్రీ జోరిన్ చెప్పారు.

అణ్వస్త్ర పాటవ పరీక్షల విరమణను తప్పించుకొనడానికే అమెరికా ఈ నూతన ప్రతిపాదనలను తీసుకొని వచ్చిందని ఆరోపించారు. ఈ ప్రతిపాదనలలో చెప్పుకొనదగిన మార్పు ఏదీ లేదని అన్నారు.

నిన్న ఇక్కడ బ్రిటన్, అమెరికా, రష్యాల ప్రతినిధులతో కూడిన అణ్వస్త్ర పాటవపరీక్షల విరమణ ఉపసంఘం సమావేశం ముగిసినపిమ్మట అమెరికా ప్రతినిధి శ్రీ ఆర్థర్ డీన్ పత్రికా విలేఖరులతో ప్రసంగిస్తూ, అణ్వస్త్ర పరీక్షలు జరిగినట్లు సందేహంగా ఉన్న ప్రాంతాలలో తప్పని సరిగా దర్యాప్తు జరిపించాలనే సూత్రానికి రష్యా అంగీకరించనిదే నిరాయుధీకరణ విషయమై సవివరమైన చర్చలు జరపడానికి అస్కారం ఉండదని అన్నారు. దీనికి రష్యా అంగీకరిస్తే, అణ్వాస్త్రాల అదుపు, నిషేధాల విషయంలో అమెరికా కొంత ఉదారంగా ప్రవర్తిస్తుందని అన్నారు.

రిజర్వు బ్యాంకు ఉద్యోగులప్రదర్శనలు

ఢిల్లీ, ఆగష్టు 11—రిజర్వు బ్యాంకు ఉద్యోగులు నిన్న సాయంత్రం ఇక్కడ బ్యాంకు ఆవరణ వెలుపల నినాదాలు చేస్తూ ప్రదర్శనలు జరిపారు. తమకు, యాజమాన్యం వారికి మధ్యగల వివాదంపై తీర్పును త్వరగా ప్రకటించాలని కోరుతూ వారు ఈ ప్రదర్శనలు జరిపారు.

ఈ వివాదాన్ని రెండున్నర సంవత్సరాలక్రితం ఒక న్యాయ స్థానానికి నివేదించారు. క్రిందటి డిసెంబరు నెలతో కేసుపై విచారణ ముగిసింది. కాని ఇంతవరకు తీర్పును ప్రకటించలేదు. ఈ విషయంలో న్యాయస్థానం, ప్రభుత్వం చూపుతున్న నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ ప్రదర్శనలు జరపవలసిందిగా అఖిల భారత బ్యాంకు ఉద్యోగుల సంఘం ఆదేశించింది.

ఈ ప్రదర్శనలో వెయ్యిమందికి పైగా పాల్గొన్నారు.

ప్రాంతీయ భాషలలో బోధన
విద్యామంత్రి శ్రీమాలి ఆశాభావం

ఢిల్లీ, ఆగష్టు 10—తృతీయ పంచవర్ష ప్రణాళిక అంతంనాటికి చాలా విశ్వవిద్యాలయాలలో కనీసం అండర్—గ్రాడ్యుయేట్ స్థాయిలో అయినా బోధనా భాషగా ప్రాంతీయ భాషలను ప్రవేశపెట్టుతారని కేంద్ర విద్యామంత్రి డా. కె. ఎల్. శ్రీమాలి ఆశాభావం వెలిబుచ్చారు.

విద్యాశాఖ పార్లమెంటరీ సలహా సంఘ సమావేశంలో అధ్యక్షోపన్యాసం ఇస్తూ 46 విశ్వవిద్యాలయాలలోకి అప్పుడే 27 విశ్వవిద్యాలయాలలో ప్రాంతీయ భాషలలో బోధిస్తున్నారని డా. శ్రీమాలి తెలిపారు.

ప్రాథమిక పాఠశాలలనుంచి విశ్వవిద్యాలయాలకూ ఉపాధ్యాయుల వేతనాల పరిస్థితులను గురించి సమావేశంలో చర్చించారు.

భూమివిలువపైపన్ను

(ఎక్స్‌ప్రెస్ వార్తాసంస్థ)

కాన్పూర్, ఆగష్టు 11—రాష్ట్ర బడ్జెట్‌లో రు. 13 కోట్లకు మించిన లోటును భర్తీ చేసేందుకు ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం భూమి విలువపై నూటికి 2½ చొప్పున పన్ను విధించాలని సంకల్పించినట్లు తెలుస్తున్నది.

ఈ పన్ను ప్రస్తుతం రైతు చెల్లిస్తున్న భూమిశిస్తుపై నూటికి 125 పాళ్ళుగా ఉంటుందని భావిస్తున్నారు. కాని ప్రభుత్వం కొంత రెమిషన్ యిస్తుంది కాబట్టి కొంతకాలంపాటు మాత్రం అదనపు పన్ను నూటికి 50 పాళ్ళకు తగ్గుతుంది.

ఈనెల 20 తేదీ కొత్త పన్నుల ప్రతిపాదనలు వెల్లడిస్తారని భావిస్తున్నారు.

కొత్త పన్ను విధింపుకోసం రైతులను మూడు వర్గాలుగా విభజిస్తారు.

తూర్పు ప్రాంతం జనసంఘ కార్యదర్శి శ్రీ నానాజీ దేశ్‌ముఖ్ ద్వారా యీ వివరాలు తెలిసినవి.

శ్రీకాకుళంజిల్లాలో శిస్తు మినహాయింపు

హైదరాబాదు, ఆగష్టు 10—శ్రీకాకుళం జిల్లాకు సంబంధించిన టెక్కలి, నర్సన్నపేట, చీపురుపల్లి తాలూకాలలో సంభవించిన క్షామం ఫలితంగా 1371 ఫసలీకి ప్రభుత్వం శిస్తు మినహాయింపులు మంజూరు చేసింది. విశాఖపట్నం జిల్లాలో క్షామంవల్ల దెబ్బ తిన్న భూములపై మునుపటి బకాయిలు, ఇప్పుడు చెల్లించవలసిన మొత్తాల వసూళ్ళు వాయిదా వేయటం జరిగింది. ఈ వసూళ్ళ 1962 నవంబరు వరకూ వాయిదా వేశారు. ఈ పద్దుల క్రింద ఇంతవరకూ చెల్లించిన మొత్తాలను రాబోవు బకాయిల క్రింద జమకట్టుకోవటం జరుగుతుంది. శ్రీకాకుళం జిల్లాలోని క్షామ బాధిత ప్రాంతాలలో 4 అణాలకు తక్కువగా పండిన భూములకు పూర్తి శిస్తు మినహాయించారు. శిస్తు బకాయిలను కూడా వాయిదా వేశారు.

అర్జెంటీనా సైనిక తిరుగుబాటు
పునఃప్రజ్వలనం

బ్యూనస్ ఎయిర్స్, ఆగష్టు 11—అర్జెంటీనా సైనిక తిరుగుబాటులో పాల్గొన్న మొదటి మోటార్ల సైనిక విభాగం పాలెర్మో సైనిక స్థావరంనుంచి కదలివచ్చి నిన్న బ్యూనస్ ఎయిర్స్ నగరంలోని యుద్ధ వ్యవహారాలశాఖ కార్యాలయాన్ని స్వాధీనం చేసుకుంది.

ఈ సైనిక విభాగానికి కర్నల్ ఫెర్నాండెజ్ స్యూన్స్ నాయకుడుగా ఉన్నారు.

ఈలోగా బ్యూనస్ ఎయిర్స్ నగరంలోని మధ్య భాగమైన ప్లాజామేయో ప్రాంతంలో పదాతి అశ్వికదళాలూ, కేంద్ర ప్రభుత్వ పోలీసులూ రక్షణ వ్యూహాలను ఏర్పాటు చేశారు.

శ్రీ కొంటెలోను సైనిక కార్యదర్శిగా నియమించడం తమకు ఇష్టంలేదని తిరుగుబాటు దారులు తెలియజేశారు.

నిన్న మూడవ రోజున ఈ సైనిక తిరుగుబాటు మరింత తీవ్ర రూపాన్ని ధరించింది. నౌకాదళం కూడా ఈ తిరుగుబాటులో చేరింది.

జనరల్ లోజా రాజీనామావల్ల ఏర్పడిన ఖాళీలో అర్జెంటీనా యుద్ధ వ్యవహారాల మంత్రిగా మాజీ జనరల్ ఎడ్వర్డో సెనోరాన్స్‌ను నియమించినట్లు అధ్యక్షుడు శ్రీ జోస్ మేరియో గుయిడో ప్రకటించారు. మాజీ జనరల్ సెనోరన్స్ నిన్న పదవీ స్వీకారం చేశారు.

అయితే మాజీ జనరల్ సెనోరన్స్‌ను కూడా తాము వ్యతిరేకిస్తున్నామనీ, జనరల్ అర్టూరో ఒస్సోరియో అరానా అర్జెంటీనా యుద్ధ వ్యవహారాల మంత్రిగా పదవిని స్వీకరించాలనీ సైనిక తిరుగుబాటు నాయకులు ప్రకటించారు.

డి. యం. కె. నాయకుల కారాగార శిక్షలు

తిరుచురాపల్లి, ఆగష్టు 10—డి. యం.కె. నాయకుడు, పార్లమెంటు సభ్యుడు అయిన శ్రీ ఇ. చెజియన్ జులై 19 న కలెక్టరు, తాలూకా కార్యాలయంముందు పికెటింగ్ జరిపినందుకు 2 మాసాలు కఠిన శిక్షను విధిస్తూ ప్రత్యేక మేజిస్ట్రేట్ తీర్పుచెప్పారు.

శ్రీ చెజియన్‌పై 143, 7 వ సెక్షన్ల క్రింద రెండు నేరాలు మోపారు. పై రెండు నేరాలకు చెరి 2 మాసాలు కఠిన శిక్ష విధించటం జరిగింది. కానీ పై రెండు శిక్షలు ఏక కాలంలోనే అమలుజరుగుతవి. వారిని 'ఏ' క్లాసు ఖైదుగా నిర్ణయించారు.

పై నేరాల క్రింద మరి 14 మంది కార్యకర్తలకు 9 మాసాల కఠిన శిక్ష విధించారు.

మిగతా 22 మంది కార్యకర్తలపై జామీను శిక్ష విధిస్తూ రు. 2 వందలకు పూచీకత్తు తీసుకున్నారు. వీరందరూ 1 సంవత్సరంపాటు అక్రమచర్యలకు ఒడికట్టుకోకుండా వుండాలి.

శ్రీ గోవిందరాజన్‌కు శిక్ష

మద్రాసు కార్పొరేషన్‌లోని డి. యం. కె. సభ్యుడైన శ్రీ ఖి. యస్. గోవిందరాజన్ జులై 19 న పికెటింగ్ జరిపినందుకు 4 మాసాలు కఠినశిక్ష విధిస్తూ రెండవ నగర మేజిస్ట్రేటు తీర్పు చెప్పారు. మిగతా 75 మంది 1 సంవత్సరంపాటు అక్రమ చర్యలకు పూనుకోకుండా వుండటానికి రూ. 200 నుంచి 300 వరకూ పూచీకత్తులు తీసుకొని వదిలివేశారు.

ఢిల్లీలో విద్యుచ్ఛక్తిలోటు — ప్రభుత్వబాధ్యత

ఢిల్లీ, ఆగష్టు 10—ఢిల్లీ కేంద్రపాలిత ప్రాంతం కాబట్టి రాజధానిలో విద్యుచ్ఛక్తి లోటు విషయంలో ప్రభుత్వానికి బాధ్యతలేకపోలేదని ప్రధాని శ్రీ నెహ్రూ రాజ్యసభలో ప్రకటించడంతో సభ్యులు హర్షధ్వానాలు చేశారు.

విద్యుచ్ఛక్తి సరఫరా లోటును గురించి నగరపాలక సంస్థను నిందించేకంటే ప్రభుత్వమే అత్యవసర చర్యక్రింద విద్యుచ్ఛక్తి సరఫరా బాధ్యతను ఎందుకు స్వీకరించకూడదని శ్రీ వాజపేయి ప్రశ్నించారు.

శ్రీ మణి: పార్లమెంటు సభ్యులకు ప్రభుత్వ వసతి గృహాలలో కొవ్వొత్తులు కూడా లేక ఇబ్బందిపడుతున్నారు.

ఈ సమస్యపై రాజ్యసభలో చర్చకు అధ్యక్షుడు డా. జకీర్‌హుసేన్ అంగీకరించారు.

డాక్టర్లరోగం కుదిరింది

బాన్, ఆగష్టు 11—

జీర్ణకోశ వ్యాధుల నిపుణుల మహాసభ ఒకటి మ్యూనిచ్ నగరంలో జరిగినప్పుడు మ్యూనిచ్ నగర పురపాలక సంఘం వారి కొక విందు ఏర్పాటు చేసింది. విందుకి ముందు యీ నిపుణులంతా ప్రపంచంలో ఉన్న జబ్బులన్నీ ఎక్కువగా తినడం చేత, తాగడంచేత కల్గుతున్నాయని దీర్ఘోపన్యాసాలు చేశారు. వీటిని ప్రశాంతంగా విన్న నగరపు మేయరు, నీతులు చెప్పిన వారిచేతనే వాటిని అనుసరింప చేయాలని నిశ్చయించుకున్నాడు. అందుచేత విందు సమయంలో ప్రతి వారికీ ఒక చిన్ని గ్లాసుడు "బీరు" ఒక చిన్న రొట్టెముక్క, పొప్పు బిళ్ళంత వెన్న, విందు సమయంలో వారి ఎదుట పెట్టారు. దీర్ఘ ప్రసంగాలుచేసి అలిసిపోయి ఆకలితో ఆటమటిస్తున్న డాక్టర్లందరూ ఒకరి మొఖాలు ఒకరు చూసుకుంటూ కుర్చీలలో చేరపడ్డారు. చివరకి ఒక సుప్రసిద్ధ వైద్య డొకాయన మేయర్‌తో "మేమూ మనుష్యులమే ఇంత తక్కువ పెట్టినా ప్రమాదకరమే ఇది అసంతృప్తి విసుగుదల కల్గచేసి ప్రమాదానికి దారితీస్తుందని" చెప్పినతర్వాత మేయర్ నవ్వి వారికి సంతుష్టిగా విందు చేశారు.

భారత-చైనా సరిహద్దుపై రాజ్యసభ చర్చ

ఢిల్లీ, ఆగష్టు 10—భారత—చైనా సరిహద్దును గురించి లోక్‌సభలో ఆగష్టు 13 చర్చిస్తారనీ, రాజ్యసభలో ఆ తర్వాత చర్చించడానికి అనుమతి ఇస్తారనీ పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి శ్రీ సిన్హా తెలిపారు.

నూనె సహజ వాయువుల నివేదికలను గురించి ఆగష్టు 14 న, జీవిత భీమా సంస్థను గురించి ఆగష్టు 16 న రాజ్యసభలో చర్చిస్తారని ప్రకటించారు

'ఉపాధ్యాయులు జాతి నిర్మాతలు' - రాష్ట్రపతి
'విద్యాబోధన గౌరవప్రదమైన ఉద్యోగం' - ఉపరాష్ట్రపతి

ఢిల్లీ, ఆగష్టు 11—విద్యా బోధన దేశ భవితవ్యాన్నే తీర్చిదిద్దేది కనుక దానిని ఒక వృత్తిగా కాక, స్వచ్ఛంద సేవగా పరిగణించాలని రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ నిన్న ఇక్కడ అన్నారు.

భారతీయ ప్రాథమిక, సెకండరీ పాఠశాలల ఉపాధ్యాయుల సమాఖ్య తనకు, ఉపరాష్ట్రపతి డాక్టర్ జకీర్ హుస్సేన్‌కు చేసిన సత్కారం సందర్భంలో వారు పై విధంగా అన్నారు.

ఉపాధ్యాయులు జాతి నిర్మాతలని రాష్ట్రపతి అన్నారు. యువతరంవారిలో పరస్పర అవిశ్వాసాన్నీ, అసూయా ద్వేషాలనూ రూపుమాప గలిగితే ఉపాధ్యాయులు తమ లక్ష్యాన్ని సాధించినట్లేనని కూడా వారు అన్నారు.

ఉపాధ్యాయుల జీవితావసరాలపట్ల ప్రభుత్వం, ప్రజలు కూడా శ్రద్ధతీసుకోగలరని తాను విశ్వసిస్తున్నానని వారు అన్నారు.

అఖిల భారత ప్రాథమికోపాధ్యాయుల సమాఖ్య, అఖిల భారత సెకండరీ ఉపాధ్యాయుల సమాఖ్య ఢిల్లీ రాష్ట్ర ఉపాధ్యాయుల సంఘాల ప్రతినిధులు దేశమంతటినుంచి విచ్చేశారు.

ఉపాధ్యాయ ఉద్యోగానికంటె ఉత్తేజకరమైనది, గౌరవప్రదమైనది మరొకటి లేదని డాక్టర్ జకీర్ హుస్సేన్ అన్నారు. విద్యార్థి తన వ్యక్తిత్వపు ముద్రలను వేయకుండా, అతనిలో స్వయం ప్రతిభను ఉద్దీపింపచేసేవాడే ఆదర్శ ఉపాధ్యాయుడని వారు అన్నారు.

ఉపాధ్యాయుల హక్కులను త్రోసిరాజనగలవారెవరూ లేరనీ, ఉపాధ్యాయులే స్వయంగా సమాజంలో తమ స్థానాన్ని తాము స్వీకరించాలనీ, తమ జీవితాలను సార్థకం చేసుకోవాలని శ్రీ జకీర్ హుస్సేన్ అన్నారు.

అంతకుముందు ఉపాధ్యాయుల సమాఖ్య రాష్ట్రపతికి, ఉపరాష్ట్రపతికి స్వాగతపత్రం సమర్పిస్తూ, ఉపాధ్యాయులకు ఉద్యోగ సౌకర్యాలను ఎక్కువ చేయాలనీ, ప్రైవేటు, ప్రభుత్వ ఉపాధ్యాయులందరకూ ఒక విధమైన వేతనాన్ని నిర్ణయించాలనీ కోరింది.

రక్షణమంత్రి శ్రీ మీనన్, విద్యామంత్రి శ్రీ కె. ఎల్. శ్రీమాలి కూడా ఈ సందర్భంలో హాజరైనారు.

కాంగోకు అంతర్జాతీయ రాజ్యాంగనిపుణులబృందం
భారత ప్రతినిధిగా శ్రీ బి. మాలిక్

సమితి, ఆగష్టు 9—ఒక నూతన ఫెడరల్ రాజ్యాంగాన్ని రూపొందించుకొనడంలో కాంగో కేంద్ర ప్రభుత్వానికి సహాయపడే నిమిత్తం సమితి తరఫున వెళ్లే నలుగురు సభ్యుల రాజ్యాంగ నిపుణుల బృందంలో భారతదేశం తరఫున అలహాబాద్ న్యాయస్థానం మాజీ ముఖ్యన్యాయాధికారి శ్రీ బి. మాలిక్‌ను ఎంచుకున్నారు.

శ్రీ మాలిక్ క్రితంలో మలయాలోనూ, కెన్యాలోనూ రాజ్యాంగ వ్యవహారాల సలహాదారుడుగా కూడా పనిచేశారు.

ఈ అంతర్జాతీయ రాజ్యాంగ నిపుణుల బృందంలో భారతదేశం, నైజీరియా, కెనడా, స్విట్జర్లాండ్‌లకు చెందిన నిపుణులను నియమించారు. సమితి ప్రధాన కార్యదర్శి శ్రీ థాంట్ నియమించిన ఈ సంఘం సభ్యులను కాంగో కేంద్ర ప్రభుత్వ ప్రధాని శ్రీ సిరిల్ అదౌలా ఆమోదించారు.

దక్షిణ భారత మైకాగని యజమానుల సంఘం

గూడూరు, ఆగష్టు 9—దక్షిణ భారత మైకా గని యజమానుల సంఘ సర్వసభ్య సమావేశం శ్రీ దువ్వూరు జయరామరెడ్డి అధ్యక్షతన సమావేశమై క్రిందివారిని కార్యవర్గానికి ఎన్నుకొన్నారు. అధ్యక్షుడు:—శ్రీ తిక్కవరపు రామిరెడ్డి, ఉపాధ్యక్షుడు:—శ్రీ దువ్వూరు జయరామరెడ్డి, సంయుక్త కార్యదర్శులు:—శ్రీయుతులు మారంరెడ్డి రమణారెడ్డి, ఆలా రెడ్డి శ్యామసుందరరెడ్డి, కోశాధికారి:—శ్రీ పుచ్చూరు బలరామరెడ్డి. సభ్యులు:—శ్రీయుతులు గోగినేని వెంకటేశ్వరరావు, కె. సుబ్బరామరెడ్డి, వి. వి. వి. కృష్ణయాచేంద్ర, పి. ఆర్. రావు, పి. వి. కృష్ణారెడ్డి, ఎన్. సుందరరామయ్య, డి. నారపరెడ్డి, ఎన్. బలరామయ్య, వి. శివకోటారెడ్డి, కాట్రగడ్డ పున్నయ్యనాయుడు. (మ. వి.)

కోడలిని చంపిన అత్త ఉరి

కాలిఫోర్నియా, ఆగష్టు 9—గర్భిణిగా ఉన్న తన కోడలిని ఇద్దరు హంతకులను వినియోగించి చంపిన నేరంపై శ్రీమతి ఎలిజబెత్ డన్కన్ అనునామెను నిన్న సాన్‌క్వెంటిన్ జైలులో గాస్‌ఛాంబర్‌లో పెట్టి (విషవాయువు ప్రయోగంవల్ల) మరణశిక్ష అమలు జరిపారు. ఈ జైలులో ఇలా మరణ శిక్షకు గురిఅయిన స్త్రీలలో ఈమె రెండవది.

ఎలిజబెత్ డన్కన్ వయస్సు 58 సంవత్సరాలు కొన్నాళ్ళు వ్యభిచార గృహాలు నడిపింది. కోడలు ఓల్గాడన్కన్ తన కుమారుని ప్రేమ చూరగొని అతనిని తన నుండి వేరుచేస్తున్నదన్న అక్కసుతో ఆమెను కురూపిని చేయించేందుకు మొగంపై ఆసిడ్ చల్లమని కొందరిని వినియోగించింది. ఆ తర్వాత 1958 నవంబరులో ఇద్దరు హంతకులు కోడలు వోల్గాడన్కన్‌ను కర్రలతో మోది గొంతుపిసికి, ప్రాణాలతో ఉండగానే పాతిపెట్టారు. వారిద్దరిని కూడా నిన్న మరణ శిక్ష అమలు చేశారు.

ఇంగ్లీషు వార్తా పత్రికలకు దహనక్రియ

వారణాసి, ఆగష్టు 11—బహిరంగ ప్రదేశాలలో ఇంగ్లీషు వ్రాతలు వ్రాయడంపట్ల నిరసనగా మొన్న మీర్జాపూర్‌లో ఒక బహిరంగ సభలో ఇంగ్లీషు దినపత్రికలను దహనం చేశారు. సోషలిస్టుపార్టీ ఆధ్వర్యంలో ఈ దహనక్రియలు జరిగాయి.

దేవాదాయసంస్థల నిర్వహణ
రామస్వామిఅయ్యర్ సంఘ నివేదిక

ఢిల్లీ, ఆగష్టు 11—దేవాదాయ ధర్మాదాయ సంస్థల పరిపాలనకు ఒకేరకమైన చట్టాన్ని రూపొందించాలనీ, వివిధ సమాజాలకు తగినట్లు నిర్వహణ జరపటానికి వీలుగా కొన్ని సౌకర్యాలు చట్టబద్ధంగా రూపొందించవచ్చుననీ డా. సి. పి. రామస్వామి అయ్యర్ అధ్యక్షతన నియమించిన విచారణ సంఘం సూచించింది.

వీరి నివేదికలో ఈ క్రింది అంశాలు ఉన్నాయి: సంప్రదాయాలకు చెందిన తగాదాల పరిష్కారానికి ఉన్నతాధికార సంఘాలను నియమించాలి. అర్చకులకు పూజారులకు బ్రతుకుతెరువుకు అనువైన వేతనం నిర్ణయించి, వారికి ప్రావిడెంటు ఫండు, పింఛను ఏర్పాట్లు చేయాలి. హిందూ దేవాదాయ శాసనాలు లేని అస్సాం, పంజాబు, ఉత్తరప్రదేశ్, పశ్చిమబెంగాల్‌లలో అటువంటి శాసనాలను అమలుచేయాలి. మత ధర్మనిధుల చట్టం (1960) ని ముస్లిములు, పార్శీలు, యూదులు, సిక్కులకు కూడా వర్తింపజేయాలి. సంప్రదాయ నిర్ణాయక సంఘంలో, న్యాయశాస్త్రవేత్త, పరిపాలకుడు, మత సంప్రదాయం మెరిగిన వ్యక్తి ఉండాలి—ఐదుగురు సభ్యులు కనీసం ఉండాలి. చిన్న దేవాలయాల అర్చకులకు కనీసం రూ. 60 నెల జీతం, భత్యం ఆదనంగా ఇవ్వాలి. చిన్న దేవాలయాలు అట్లా ఇవ్వలేకపోతే, దేవాలయాలన్నిటికీ కలిపి నిధిని చేర్చి, దానినుంచి ధనం తీసుకోవాలి. పూజారుల అర్చకుల ఉద్యోగాలకు నిర్దిష్ట నిబంధనలు ఉండాలి. దేవాలయానికి వచ్చే బహుమానాలు అన్నీ దేవాలయంవే —ప్రత్యేకంగా చెప్పి ఇచ్చే బహుమతులే వ్యక్తులకు చెందుతాయి.

ఉత్తర భారతదేశంలో 'పండా'ల పైన అదుపు ఉండాలి—పండాలు రిజిష్టరు చేయించుకోవాలి—వారు యాత్రికులకు మార్గదర్శకులుగా ఉండాలి—వారిని అదుపు చేసే నిబంధనలు అవసరం. పూజారులకు, అర్చకులకు, పండాలకు రాష్ట్ర ప్రభుత్వాలు శిక్షణాలయాలు నెలకొల్పి, ఆ గ్రామాలలో అర్చనలో, పద్ధతిలో శిక్షణ నివ్వాలి.

అర్చకుల పూజారుల అనువంశిక హక్కులను ఉంచవచ్చును. అనువంశిక హక్కులున్నా, శిక్షణను విధిగా పొంది ఉండాలి.

మఠాల ఆదాయాన్ని హిందూమత ప్రచారానికీ, సంప్రదాయ వ్యాప్తికీ మాత్రమే వినియోగించాలి. మఠాధిపతులు నైతికంగా, మతవిషయికంగా, యోగ్యులై ఉండాలి. మఠాధిపత్యం, ధర్మకర్త పదవికి వంశపారంపర్యం హక్కు తగాదాలలో పడ్డే, చట్టరీత్యా నెలకొన్న విచారణ సంస్థలు, ఆ తగాదాను పరిష్కరించాలి. హిందూ వారసత్వం చట్ట (1956) కు మఠాధిపతి నిర్ణయంలో వర్తింపచరాదు. ఒక సన్యాసి సేకరించిన ఆస్తి, వారి పూర్వాశ్రమ బంధువులకు దఖలుకాదు అని చట్టాన్ని సవరించాలి. అట్లాగే పూర్వాశ్రమంలో ఉన్న ఆస్తిలో భాగం సన్యాసికి చెందదు.

ప్రతి మత సంస్థా కూడా, ఆదాయ వ్యయాల అంచనాలు, జమాఖర్చుల వివరాలు వ్రాసిఉంచాలి.

మత సంస్థలను స్థాపించటంలో లక్ష్యాలను, ప్రభుత్వమూ న్యాయస్థానాలు కూడా దృష్టిలో ఉంచుకుని వ్యవహరించాలి. అవసరమైతే దీనికై రాజ్యాంగాన్ని మార్చాలి. వివాదాలకు అస్కారమియరాదు.

కొత్తపంచాయితీ ఏర్పాటుకు అభ్యంతరం

హైదరాబాద్, ఆగష్టు 11—హైకోర్టులో నిన్న న్యాయమూర్తి శ్రీ జగన్మోహనరెడ్డి ఒక రిట్ అర్జీని దాఖలుచేసుకొంటూ, యీ నెల 15 తేదీనుండి వడనిలిపాలెం పంచాయతీ ఏర్పడుతుందని జారీచేసిన ప్రకటనను మళ్లీ ఉత్తర్వు చేసేవరకు ఆచరణలో పెట్టవద్దని ఏలూరులోని జిల్లా పంచాయతీ ఆఫీసరును ఆదేశించారు.

ఉల్లంపర్రు పంచాయతీ అధ్యక్షుడు శ్రీ మద్దలరామన్న యీ రిట్ అర్జీ దాఖలుచేశారు. ప్రస్తుతం ఉల్లంపర్రు పంచాయతీలో చేరి ఉన్న వడనిలిపాలెంను వేరుచేయడం అశాస్త్రీయమని అందుకు అధికారంలేదని శ్రీ రామన్న తన అర్జీలో పేర్కొన్నారు. లోగడ ఉల్లంపర్రు పంచాయతీని ఏర్పరుస్తూ జారీచేసిన ప్రకటన అమలులో ఉండగా కొత్త ప్రకటనలేకుండా ప్రత్యేకంగా ఒక పంచాయతీని ఏర్పాటు చేయడం ఆంధ్రప్రదేశ్ గ్రామ పంచాయతీల చట్టానికి విరుద్ధమని కూడా వివరించారు. (మ. వి.)

రాజ్‌పూర్‌లో తులసీదాసుజయంతి

అలహాబాద్, ఆగష్టు 9—అలహాబాద్‌కు 50 మైళ్ళ దూరంలో యమునానదీ తీరంలోగల రాజపూర్ పట్టణంలో నేడు తులసీదాసు జయంతి జరిగింది. తులసీదాసు జన్మస్థలం ఈ పట్టణమేనని ప్రతీతి. తులసీదాసు 17 వ శతాబ్దికి చెందినవారు. ఆయన నివసించిన ప్రదేశంలోనే నిన్న జయంతి ఉత్సవం జరిగింది. బీహారు విద్యామంత్రి శ్రీ సత్యేంద్ర నారాయణ్‌సిన్హా ఉత్సవానికి అధ్యక్షత వహించారు.

ఇండోర్‌కు జపాన్ శాంతిబృందం రాక

ఇండోర్, ఆగష్టు 11—నలుగురు సభ్యులుగల జపాన్ శాంతి బృందం నిన్న ఇక్కడకు వచ్చారు. భారతదేశంలో 31 రోజులు పర్యటించడానికై వారు వచ్చారు. జపాన్ బౌద్ధుల సంఘం ఉపాధ్యక్షుడు ఈ బృందానికి నాయకుడు.

శ్రీ గోపాలరెడ్డి కార్యక్రమం

ఢిల్లీ, ఆగష్టు 8— కేంద్ర సమాచార శాఖా మంత్రి డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డి ఆగష్టు 14 మంగళవారం గ్రాండ్‌ట్రంక్ ఎక్స్‌ప్రెస్‌లో బయలుదేరి గురువారం నెల్లూరు చేరుకుంటారు. శనివారం ఉదయం ఆలూరు సాయంత్రం మహేంద్రపురం—రాత్రి గూడూరు. అక్కడినుంచి ఆదివారం ఉదయం బెజవాడ, అక్కడి నుంచి రైల్లో తిరిగి ఢిల్లీకి వెళ్తారు.

సంగ్రహ ప్రకటనలు

కావలెను

మా మేలిరకం గట్టిచాయ జంపకానాలకు దుప్పట్లకు కమీషనుమీద ఏజంట్లు హోల్‌సేల్ డీలర్లు కావలెను. వివరములకు:

KANAGAM & CO., Bhavani (S. India)

అద్దెకు

రైసుమిల్లు అద్దెకు

నిడదవోలు గ్రామములో ఉన్న వడ్లబియ్యం ఉప్పుడుబియ్యం తయారుచెయ్యగల ఇన్సామియా రైసుమిల్లు 15—8—62 తేదీ లగాయితు రెండు సంవత్సరములకు అద్దెకు ఇవ్వబడును. గనుక, కావలసినవారు యీ క్రింది అడ్రసు వారితో షరతులు మాట్లాడుకొనవలెను.

ఎం. ఎ. అజీజు, అడ్వొకేటు, నిడదవోలు.

టెండరు నోటీసు

గొల్లపూడి పంచాయతీ

ఈదిగువ నుదహరింపబడిన పనులకు సీలు వేయబడిన టెండర్లు 21—8—1962 తేదీ సాయంత్రం 4—00 గం.ల వరకు యీ దిగువ సంతకము చేసినవారిచే తీసుకొనబడును. టెండరు కండిషన్లు, తదితర విషయములు, ఆఫీసు పనిచేయు దినములలో విజయవాడ తాలూకా, గొల్లపూడి పంచాయతీ ఆఫీసు నుండి తెలుసుకొనవచ్చును.

1. గొల్లపూడి పంచాయతీ ఏరియాలో మెటలు రోడ్లు వేయుట.
   ఎస్టిమేటు మొత్తం రు. 7800
   టెండరు ధరావతు రు. 390
2. డిటో రబ్బిషు రోడ్లు వేయుట.
   ఎస్టిమేటు మొత్తం రు. 1875
   టెండరు ధరావతు రు. 95

గొల్లపూడి, (సం) లంక భాస్కరరామమూర్తి, విజయవాడతాలూకా, కార్యనిర్వాహకోద్యోగి.

టెండరు

నల్లజర్ల విశాలసహకారపరపతిసంఘం లిమిటెడ్. నెం. 4135.

నల్లజర్లలో గోడవును నిర్మించే నిమిత్తం 24—8—62 మధ్యాహ్నం 3 గంటల వరకు నల్లజర్ల విశాల సహకార పరపతి సంఘం లిమిటెడ్ ప్రెసిడెంటుచే సీల్డు టెండర్లు కోరబడు తున్నవి. టెండర్లు నిర్ణీత ఫారములో పంపవలెను. సదరు ఫారములు రు. 2 లు చెల్లించి శక్రటరీ నుండి పొందవచ్చును. టెండర్లు ప్రెసిడెంటుచే అదేరోజు సాయంత్రం 4 గంటలకు హాజరైన టెండరుధారుల సమక్షమున తెరువబడును. ప్రతి టెండరుతోను రు. 350 ధరావతుసొమ్ము క్రింద విశాల సహకార సంఘసెక్రటరీకి చెల్లించి సదరు రశీదు టెండరుతో జతపరచి పంపవలెను. లేనిచో టెండర్లు నిరాకరింపబడును. టెండరు డాక్యుమెంట్లు పై ఆఫీసునుండి 14—8—62 నుండి 22—8—62 వరకు ఆఫీసు వేళలలో పొందవచ్చును. మిగతా వివరములు పై ఆఫీసు నుండి ఆఫీసువేళలలో పొందవచ్చును.

వి. రామచంద్రరావు, ప్రెసిడెంటు, నల్లజర్ల, ఎల్. ఎస్.

ఏజెంట్లు కావలెను

ఆకర్షణీయమైన డిజైనులలో మా ఆఫ్‌సెట్ క్యాలండర్లకు ఆర్డర్లు బుక్ చేయుటకు ఏజంట్లు కావలెను. మంచి కమీషను. వివరాలకు వ్రాయండి:

AJANTA ART CALENDAR MFG. CO
Post Box No. 255, MADRAS-1

EDUCATIONAL

ఇంజనీరింగ్ పుస్తకములు

(ప్రిన్సిపాల్సు చేతను, కలకత్తా, యింజనీర్సు ఇన్‌స్టిట్యూషను చేతను నిర్ణయింపబడినవి.

Applied Mechanics (Polytechnic 1 Year) Rs. 4.50

Applied Mechanics (B.E., A.M.I.E. & Polytechnic II Year) Rs. 6.50

Building Materials Rs. 3.75

Prabha Publications Madras-5.

స్టాకిస్టులు: విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్, విజయవాడ—2.

వేలము ప్రకటన

శ్రీ శైలదేవస్థానము తాలూకు (శ్రీశైలములో యుండే దేవస్థానము క్యాంటిన్ (సంయు వేటుగా నడుపుకొనుటకు 1372 వ ఫసలికి ఏది మాసములకు ది 1 — 9 — 62 నుండి 30—6—63 వరకు నడుపుకొను హక్కును దేవస్థానము ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుగారిచే ది 27—3—62 న మధ్యాహ్నము 3 గంటలకు బహిరంగవేలము వేయబడును. సదరు క్యాంటినుకు సంబంధించిన దేవస్థానమువారు కట్టించియుండు బిల్డింగు, అందులో యుండు కుర్చీలు, బల్లలతో కూడా (పాత్ర సామానులు వగైరా తప్ప) వేలము వేయబడును. వేలను షరతులు మరియూ ఇతర వివరములు కావలసియుండిన ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు శ్రీ భ్రమరాంబ మల్లికార్జునస్వామి దేవస్థానము, శ్రీశైలము, కర్నూలు జిల్లా అని వ్రాసికొని గాని, స్వయముగా వచ్చి గాని తెలుసుకొనవచ్చును.

శ్రీశైలము, 6—8—62. ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్,

ఒక మంచి తరుణము

ఎల్. ఎస్. ఉదయా మోటారు ట్రైనింగ్ స్కూలు, ఆఫీసర్సులైన్, చిత్తూరు(ఆంధ్ర) చదివి పనిలేక కష్టపడు యువకులారా! ఆంధ్రలో ప్రసిద్ధి పొందిన మా స్కూలులో 3 నెలల కాలంలో మోటారు డ్రైవింగ్, మెకానిజం నేర్పించి, గవర్నమెంటు పర్మనెంటు లైసెన్సు తీసియివ్వబడును. ఇప్పటికే దూర ప్రదేశముల నుండి (గుంటూరు, బెజవాడ, కడప, కాళహస్తి, గోదావరి, కర్నూలు) మొదలగు ప్రాంతములనుండి అనేకులు వచ్చి తర్ఫీదు పొంది, లైసెన్సు తీసుకొని పని చేయుచున్నారు. ప్రస్తుతం నేర్చుకొనుచున్నారు కూడాను. కనుక మీరు మీ కాలమును వ్యర్థ పుచ్చక వచ్చి చేరవచ్చును. వివరములకు 2 ఏనిమిది వ. పై. స్టాంపులు పంపవలెను.

చిత్తూరు, 10—8—62 వి. మార్టిన్ జారిడ్, మేనేజింగ్ డైరక్టరు,

టెండరు నోటీసు

వాల్తేరులోని ఆంధ్ర యూనివర్శిటీహాస్టలుకు ఈ దిగువ వ్రాసిన సామానులు 1—9—62 నుండి 28—2—63 వరకు సరఫరా చేయుటకు సీలువేసిన టెండర్లు కావలెను. సదరు టెండర్లు తే 16—8—62 ది మధ్యాహ్నము 4 గంటల లోగా దాఖలు చేయవలెను. వివరములు హాస్టలు ఆఫీసునుండి తెలుసుకొనవచ్చును.

1. సరుగుడు కర్రలు, 2. పాలు, 3. నేయి, 4. బియ్యము, 5. విస్తరాకులు, 6. పప్పులు, మిర్చి, చింతపండు, పోపు సామానులు వగైరా, 7. మాంసము, కోళ్లు, చేపలు, కోడిగ్రుడ్లు, 8. దేశవాళీ కూరగాయలు, 9. ఇంగ్లీషు కూరగాయలు, 10. కాఫీపొడి, 11. పండ్లు.

వార్డన్.

ప్రకటన

నా పేరిటికి అనగా, పానుగంటి నరసింహారావు సన్‌ఆఫ్ నరసింహారావుకి ది 13—12—1957 న మా అత్తగారైన ధుమ్మాశావు లక్ష్మీనరసింహారావుగారి భార్య హనుమాయమ్మ తన తాలూకు ఆస్తిని నాకు దఖలుపరచి వుండెను. సదరు దస్తావేజురీత్యా సదరు ఆస్తిని నేను సంపూర్ణ హక్కుభుక్తములతో అనుభవించుచున్నాను.

నా పేరిటికి పైన తెలియపరచిన విధముగా వ్రాయించి యిచ్చిన దఖలు దస్తావేజు కాగితములు 5—8—62 న వెలగపూడి సుబ్బారావు వరంగా నర్సరావుపేట పంపినంతట సదరు దస్తావేజు రిక్షాలో జారి పడిపోయినది. తరువాత పోయిన సంగతి గ్రహించి ఎక్కడ వెదికినను కనుపించలేదు. కనుక యిందుమూలముగా ఎల్లరకు తెలియజేయునది ఏమనగా పైన పేర్కొనబడిన దస్తావేజు ఎవరికైనా దొరికిన యెడల నా పరంగా దిగువ అడ్రసుకు పంపించగోరెదను. సదరు కాగితములు యిచ్చువారికి పది రూపాయలు బహుమతి యివ్వబడును.

పానుగంటి నరసింహారావు, ది 1—6, కొత్తపట్టాభిపురం, గుంటూరు—4

సంగ్రహ ప్రకటనలు

అమ్మకము

ప్రశస్తమైన ఫెర్గుసన్ 26 హె. ప. ఆయిలు ఇంజన్‌తో మంచి కండిషన్‌లో నున్నటువంటి ట్రాక్టరు, టూ వీల్సు ట్రయిలర్, ప్లౌవింగ్ సెట్సు, కల్టివేటరు సెట్సు, వాటర్ పుల్లీ మరియు స్పేరు సామానులు అమ్మకమునకు సిద్ధముగా యున్నవి. పూర్తి వివరములకు: శ్రీ కనకదుర్గా టాకీసు, అత్తిలి, ప. గో. జిల్లా.

అచ్చమైన పాత బర్మాటేకు వాసములు రీపర్లు, తలుపులు, కిటికీలు వివిధ సైజులలోను, మెంగుళూరు, నాటు పెంకులు, కడపరాళ్ళు, రబ్బిష్ అమ్మబడును. జహీరా ట్రేడింగ్ కంపెనీ, పాత హైడ్ పోస్టాఫీసు, కాశేశ్వరరావు మార్కెట్ ఎదుట, విజయవాడ—1.

టెండరు

పశ్చిమ గోదావరిజిల్లా, ఏలూరు తాలూకా, జోగన్నపాలెం విశాల సహకార పరపతి సంఘంవారి గోడౌను కట్టుటకు రిజిస్టర్డు కంట్రాక్టరులనుండి సీలువేసిన టెండర్లు 14—8—62 తేది మధ్యాహ్నం గం. 3—0 ల వరకు సంఘ ప్రెసిడెంటుగారిచే తీసుకొనబడును. టెండరు చేయువారు పబ్లిక్‌వర్క్సు డిపార్టుమెంటులో గాని, హైవేసు డిపార్టుమెంటులో గాని, రిజిస్టరయిన అనుభవముకల కంట్రాక్టర్సు అయి వుండవలెను. టెండర్లు 17—8—62 తేదీ మధ్యాహ్నం గం. 3—00 లకు సంఘ ప్రెసిడెంటుగారిచే తెరువబడును.

పని వివరములు: 2 గదులుగల ఆఫీసుబిల్డింగు మరియు ఒక పోలుగల గిడ్డంగి,

టెండరుఫారముల రుసుం రు. 10.
డిపాజిట్టు రు. 800 లు.
ఎస్టిమేటు మొత్తం రు. 17,100.

మిగిలిన వివరములు ఆఫీసు పనిచేయు కాలములో సంఘ ప్రెసిడెంటుగారి వద్దనుండి గానీ, శక్రటరీ వద్దనుండి గాని పొందవచ్చును. సదరు సంఘం టెండర్లు అంగీకరించుటకు గానీ, నిరాకరించుటకు గానీ సర్వహక్కులు కలిగియున్నది.

పాలకవర్గంవారి అనుమతిని
అలూరు జనార్దనరావు, ప్రెసిడెంటు.

కావలెను

కృష్ణా సిమెంట్ వర్క్సు

కృష్ణా సిమెంట్‌వర్క్సు పోస్టు, గుంటూరుజిల్లా.

ఒక ఆడ నర్సు కావలెను. ఎస్. ఎస్. ఎల్. సి. లేదా దానికిసమానమైన పరీక్ష ప్యాసై, పరిగణింపబడిన ఇన్‌స్టిట్యూషనులో జనరల్ నర్సింగ్, మిడ్‌వైఫరీ సర్టిఫికెట్టు పొంది, పరిగణింపబడిన ఆస్పత్రిలో కనీసము అయిదు సంవత్సరముల అనుభవము కలిగివుండవలెను.

జీతము: రు. 100—10—180—12—204—ఇబి—12—300.

తెలుగు తెలిసివుండాలి. 27 సం. మించి వయస్సు వుండకూడదు. దరఖాస్తులను స్వదస్తూరిలో, పూర్తి వివరములతో 21—8—62 తేదీ మించకుండా చేరునట్లు పంపవలెను.

మేనేజరు, కృష్ణా సిమెంట్ వర్క్సు.

కనావల్‌సిన్సండ్వారా మా బట్టలను అమ్మడానికి ఏజంట్లు కావలెను. వివరములకు —

KANWALPHOOL TEXTILES CO., (Regd.) Ludhiana.

మెషినరీ అమ్మకం

రోలింగ్ షట్టర్ మెషిన్ ఇతర ఎక్విప్‌మెంట్సుతో, మంచిస్థితిలో వున్నది అమ్మబడును.

GENERAL AUTO ELECTRIC CORPORATION
6 Anaesley Rd, Near Minerva Talkies Bombay-7.

ఏజెంట్లు కావలెను

ఆకర్షణీయమైన మా 1963 ఆఫ్‌సెట్ బొమ్మల క్యాలెండర్లకు అన్ని పట్టణములలో ఏజంట్లు కావలెను. మంచి కమిషను పిక్చర్ ఆల్బంకు రు. 5—మనిఆర్డరు చేయండి.

ASOK CALENDAR SUPPLYING CORPORATION
Sivakasi (S.I.) Phone: 118

కమిషను పద్ధతిపై మా ఆకర్షణీయమైన కేలండర్లకు—డైరీలకు ఆర్డర్లు సేకరించుటకు ఏజెంట్లు కావలెను.

DIPTI PRINTING CO.,
66, College Street, Calcutta-12.

ఆఫ్‌సెట్ క్యాలెండర్లకు ఆర్డర్లు బుక్‌చేయుటకు ఏజంట్లు కావలెను. మనోహరమైన డిజైన్లు లాభదాయకమైన కమీషను వ్రాయండి.

ELITE CALENDAR CO.
P.B. 1927, MADRAS-1

ప్రకటన

మా 1963 క్యాలెండర్ల ఏజెన్సీ షరతులకు వ్రాయండి. ఉచితము.

Imperial Calendar Co. (A.P.) P. Ltd.,
20, Sova Bazar St., Calcutta-5.

ఎగుమతి సరుకుల ధరల పరిశీలన

ఇద్దరు నిపుణులతో శాశ్వత సంఘ నియామకానికి నిర్ణయం

ఢిల్లీ, ఆగస్టు 9—

ఎగుమతుల అభివృద్ధి కార్యక్రమం క్రింద వివిధ వ్యవసాయ, పారిశ్రామిక సరుకులధరలను రహస్యంగా పరిశీలించే నిమిత్తం ఇద్దరు నిపుణులతో ఒక శాశ్వత సంఘాన్ని నియమించాలని కేంద్ర ప్రభుత్వం నిశ్చయించినట్లు అంతర్జాతీయ వాణిజ్య మంత్రి శ్రీ మనూభాయ్‌షా రాజ్యసభలో నిన్న ప్రకటించారు.

ఎగుమతులు— దిగుమతులపై మొదలియార్ సంఘ నివేదికను గురించి చర్చలో జోక్యం కల్గించుకొంటూ మంత్రి ఇట్లా వివరించారు: "ముఖ్యంగా చక్కెర, నూనెగింజలు, గుడ్డలు, పత్తి, చిన్నరకం ఇంజనీరింగ్ సరకుల ధరలను ఈ నిపుణులు పరిశీలిస్తారు. ధరల పెరుగుదలకు కారణాలను దర్యాప్తు చేస్తారు. ఉత్పత్తి, ప్రభుత్వ విధానాలు, పన్నులు రవాణా ఖర్చుల తీరును పరిశీలించి ఉచితమైన ధరల నిర్ణయానికి తోడ్పడుతారు.

ఎగుమతి సరుకుల మేలిమి తనిఖీ

"ఎగుమతి సరకులు మంచివి అయి ఉండేట్లు ప్రభుత్వం ఒక శాసనాన్ని అమలు జరుపనున్నది. సరకులను వోడలలో వేసే ముందు తనిఖీ ఏర్పాట్లు చేస్తారు. సరుకుల మేలిమి విషయంలో మొదలియార్ సంఘం తగు శ్రద్ధ తీసుకొనక పోవడం విచారించవలసిన విషయం.

"ఎగుమతులు—దిగుమతుల స్థిరీకరణ నిధిని ఏర్పాటు చేయాలన్న మొదలియార్ సంఘం సిఫారసును ప్రభుత్వం అంగీకరించినది. కానీ ప్రస్తుత పరిస్థితిలో రూ. 10 కోట్లు లేక 2 కోట్ల డాలర్లకు మించి ఈ నిధిని ఏర్పాటు చెయ్యండ సాధ్యం కాకపోవచ్చు."

చర్చలో శ్రీ రామమూర్తి (కమ్యూ), సంతానం (కాం) ప్రభృతులు పాల్గొన్నారు. ప్రస్తుత ఎగుమతుల విధానం ఎగుమతులను ఎక్కువ చేయడానికి బదులు ఎగుమతి దార్లకు లాభాలు ఎక్కువ చేయడంలో మాత్రమే సత్ఫలవంతమైనదని విమర్శించారు.

ప్రభుత్వ వాణిజ్య అభివృద్ధి ఆవశ్యకత

ప్రభుత్వ వాణిజ్యాన్ని విస్తరింప చేసుకోవలసిన సమయం వచ్చినదనీ, ప్రభుత్వ వాణిజ్య సంస్థ ఇక ఎగుమతుల వృద్ధిపై ఎక్కువ శ్రద్ధ వహించాలని మంత్రి శ్రీ షా అన్నారు. గనులు—లోహాలకై మరొక ప్రభుత్వ వాణిజ్య సంస్థను నెలకొల్పాలని కేంద్రం నిశ్చయించినట్లు తెలిపారు. ఎగుమతి దార్లకు అధికార లాంఛనాలు లేకుండా చేయాలన్న సూచనను అంగీకరించారు. వయూరప్‌దేశాలకు ఎక్కువ ఎగుమతులు చేయడానికై ఒక ఒప్పందం కుదురుతుందనే ఆశాభావం వెలిబుచ్చారు. విదేశాలకు మన ఎగుమతులపై పరిమాణపు నిబంధనలు, సుంకాల సడలింపుకై కృషి చేయవలసి ఉంటుందన్నారు. ఏది ఏమయినా ప్రజలు కృతనిశ్చయులయితే ఎగుమతుల అభివృద్ధి సాధ్యమేననీ ఇందుకు ప్రజలు వర్తకులు కొంత త్యాగం చేయవలసి ఉంటుందని మంత్రి విజ్ఞప్తి చేశారు.

ఎగుమతుల కోటా పెంచాలని శ్రీ టి. ఎస్. శెట్టియార్ (కాం) ప్రభృతులు కోరారు.

గిరిజన సంక్షేమానికై సమన్వయ కృషి

షెడ్యూల్డు జాతులపై దేబర్ సంఘ సిఫారసులు చాలా భాగం ప్రభుత్వం అమలు జరుపుతుందని దేశీయాంగ శాఖ ఉపమంత్రి శ్రీమతి మరగతం చంద్రశేఖర్ రాజ్యసభలో హామీ ఇచ్చారు.

సంఘ నివేదికపై చర్చకు సమాధానం చెబుతూ కేంద్ర స్థాయిన, రాష్ట్ర స్థాయిన గిరిజన సంక్షేమ కార్యక్రమాలను సమన్వయపరిచే కృషి జరుగుతుందని శ్రీమతి చంద్రశేఖర్ తెలిపారు.

ప్రతి రాష్ట్రంలోనూ గిరిజన సంక్షేమ డైరెక్టరు కార్యాలయాలను నెలకొల్పాలని డా. బూర్గుల రామకృష్ణారావు సూచించారు.

ప్రభుత్వ అటవీ విధానం గిరిజనులకు వ్యతిరేకంగా ఉన్నదనీ, కేంద్ర ప్రభుత్వోద్యోగులలో గిరిజనులకు ఎక్కువ అవకాశాలు లేవని శ్రీ ఎం. ఎస్. గోవిందన్ నాయర్ (కమ్యూ) విమర్శించారు. గిరిజనులలో సహకార వ్యవసాయాన్ని శ్రీ ఎం. రత్నస్వామి (స్వ) వ్యతిరేకించారు.

ప్రశ్న: ఐక్యరాజ్య సమితిలో కాశ్మీర్ సమస్యను గురించి ఐర్లండు తీర్మానంపై వోటింగ్‌లో ఘనా, సంయుక్త అరబ్ రిపబ్లిక్ దేశాలు పాల్గొనలేదేమి?

శ్రీ నెహ్రూ: ఈ విధంగా మనం ఆలోచించకూడదు. వారు తటస్థంగా ఉండటమే మన పట్ల మైత్రిని ప్రకటిస్తున్నట్లు భావించాలి.

రష్యాకు అరటిపళ్లు ఎగుమతిపై ఉభయ దేశాల మధ్య చర్చలు జరుగుతున్నాయనీ అయితే అరటిపళ్లు పాడవక వుండే రవాణా, పంపిణీ కార్యక్రమాలు ఎట్లా పూర్తి చేయాలా అన్నది సమస్యగా రూపొందినదనీ మంత్రి శ్రీ మనూభాయ్ షా తెలిపారు.

కాన్పూరు జైల్ వార్డెన్ హత్య!

లక్నో, ఆగస్టు 11—సెలవుపై ఇక్కడకు వచ్చి నిన్న ఉదయం ఇక్కడి జిల్లా కారాగారం వరండాలో కూర్చున్న కాన్పూర్ జైలు వార్డన్‌ను ఎవరో పొడిచి చంపారు.

గుప్తా ప్రభుత్వంపై అవిశ్వాసం

అవినీతి లంచగొండితనం దక్షతలోపం ఆరోపణలు

లక్నో, ఆగస్టు 11—శ్రీ గుప్తా మంత్రివర్గంపై ఉత్తరప్రదేశ్ శాసనసభలో ప్రతిపక్షం తరపున శ్రీ దూబే అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశ పెట్టారు. మొన్నటి వోటింగ్‌లో అనుమతి లభించినది. మంత్రి మండలిపై అవినీతి, లంచగొండితనం, దక్షత లోపం, స్వజన పక్షపాతం మొదలయిన నేరారోపణలు చేస్తూ నిన్న చర్చ జరిగినది.

శ్రీ సత్యదేవ్‌సింగ్ (ప్రజాసోషలిస్టు): గ్రామీణ ప్రాంతాలలో పరిస్థితి మరీ 'భరించలేని' విధంగా ఉన్నది.

శ్రీ సింగ్ (స్వ): గ్రామీణ ప్రజలు ఆదాయం 9 అణాలకు తగ్గింది.

శ్రీ రాయ్ (కమ్యూ): రాష్ట్ర సంపదలు కొద్దిమంది పెట్టుబడిదారులు చేతుల్లో పేరుకొంటున్నవి.

శ్రీ ఉగ్రసేన్: రాష్ట్రంలో దారిద్ర్యం నిరుద్యోగం చిందులాడుతున్నాయి. ప్రభుత్వం పన్నులు పెంచినది.

జైళ్ల మంత్రి శ్రీ గోవిందసహాయ్: ఈ తీర్మానం నిలవడానికి అసలు వీలే లేదు. కాంగ్రెసువారు సామ్యవాద సమాజ స్థాపనకు కృతనిశ్చయులయినారు. ఇంతవరకూ జరిగినవి ప్రారంభచర్యలు మాత్రమే. ప్రతిపక్షంవారు గోరంతలు కొండంతలుగాచేసి ఆరోపణలు చేశారు.

తూర్పు పాకిస్తాన్‌లో వినోబా పాదయాత్ర

పాకిస్తాన్ ప్రభుత్వ సమ్మతి

కరాచి, ఆగస్టు 11—తూర్పు పాకిస్తాన్ మీదుగా అస్సాంనుండి పశ్చిమ బెంగాల్‌కు నడచి వెళ్లాలని భూదానోద్యమ నాయకుడు ఆచార్య వినోబా భావే ప్రతిపాదించిన పాదయాత్రా కార్యక్రమాన్ని పాకిస్తాన్ విదేశాంగమంత్రి శ్రీ మహమ్మద్ ఆలీ నిన్న ఇక్కడ అంగీకరించి ఆహ్వానించారు.

ఆచార్య వినోబా భావే పాదయాత్రా కార్యక్రమంవల్ల భారత పాకిస్తాన్ దేశాల సంబంధాలలో చాలా సత్ఫలితాలు కలుగుతాయని కూడా శ్రీ మహమ్మద్ ఆలీ చెప్పారు. ఈ పాదయాత్రా కార్యక్రమాన్ని భారతదేశం రాజకీయ ప్రయోజనాలకోసం దుర్వినియోగ పరుస్తుందనే వారి అభిప్రాయాలతో తాను ఏకీభవించనని అన్నారు.

కరాచినుండి వెలువడే "డాన్" పత్రికతో సహా పాకిస్తాన్‌లోని కొన్ని దినపత్రికలు ఈ పాదయాత్రా కార్యక్రమాన్ని "ఒక కుతంత్రం"గా విమర్శించాయి.

రష్యా మనను పూర్తిగా సమర్థిస్తుంది

భారత రాయబారి శ్రీ సుబిమల్‌దత్ వివరణ

కలకత్తా, ఆగస్టు 11—భారతదేశం తన అనుయాయిగా వుండాలని రష్యా కోరడంలేదని రష్యాలోని భారత రాయబారి శ్రీ సుబిమల్‌దత్ నిన్న ఇక్కడ అన్నారు.

భారత—రష్యా సాంస్కృతిక సంఘం కలకత్తా విభాగం చేసిన విందులో ప్రసంగిస్తూ వారు పై విధంగా అన్నారు. భారత విధానాన్ని రష్యా పూర్తిగా అవగాహన చేసుకున్నదనీ, మనను పూర్తిగా సమర్థించడానికే ప్రయత్నిస్తున్నదని వారు చెప్పారు.

శాంతియుత సహజీవనంలో నిజమైన విశ్వాసం గల దేశం ఏదైనా వున్నదీ అంటే అది రష్యాయే నని, భారతదేశం తటస్థంగా వుండాలనే రష్యా కోరుతున్నదని శ్రీ దత్ అన్నారు.

పోర్చుగల్‌పై చర్యలు తీసుకొనడం సబబే

సమితి సంఘంలో భారత ప్రతినిధి సమర్థన

సమితి, ఆగస్టు 10—మొజాంబిక్ ప్రాంతానికి స్వాతంత్ర్యం యివ్వాలనే సమితి కోరికను పోర్చుగల్ మన్నించేటట్లుచేసే నిమిత్తం అవసరమైతే పోర్చుగల్‌పై చర్యలు తీసుకోవాలని కోరే తీర్మానాన్ని నేడు సమితి వలసల సంఘంలో భారతదేశం సమర్థించింది.

ప్రపంచ ప్రజాభిప్రాయానికి అనుగుణంగా నడుచుకునేటట్లు పోర్చుగల్‌కు నచ్చచెప్పడానికి ప్రయత్నించాలే గాని, ఇలా చర్యలు తీసుకోవాలనే బెదరింపులవల్ల ప్రయోజనం ఉండదనీ, పైపెచ్చు పోర్చుగల్ మరింత మెడసరిగా తయారయ్యే ప్రమాదం ఉన్నదనీ, అందువల్ల ఈ తీర్మానం సమితి సంఘంలో విభేదాలను లేవదీస్తుందేగానీ, ఏలాటి ఫలితాన్నీ సాధించిపెట్టలేదనీ బ్రిటన్ ప్రతినిధి శ్రీ హ్యూజ్ ఫూట్ చేసిన వాదాన్ని భారత ప్రతినిధి శ్రీ ఎ.బి. భాద్‌కంకర్ నిశితంగా ఖండించారు. "పోర్చుగల్ చర్యలూ, దాని మూర్ఖత్వాలు" వల్లనే ఈ తీర్మానాన్ని ప్రతిపాదించవలసి వచ్చిందని అన్నారు.

రేడియో

(సోమవారం, ఆగస్టు 13)

తెలుగులో వార్తలు :
ఉదయం 7; మధ్యాహ్నం 1-50
సాయంత్రం 7 గం

ఆంగ్లములో వార్తలు :
ఉదయం 8; మధ్యాహ్నం 1-30;
సాయంత్రం 9 గం.

హైదరాబాద్ (ఎ)

405.4 మీటర్లలో ఉదయం: 6—30 సుప్రభాత్, 6—35 భక్తిరంజని: శ్రీరామస్తోత్రం, 6—55 కార్యక్రమ వివరణ, 7—00 తె. వా, 7—15 సంగీత శిక్షణ (విజయవాడనుండి రిలే), 7—30 వి. జి. జోగ్ వయోలిన్, 8—00 ఆం. వా, 8—15 హిం. వా, 8—30 హిందూస్థానీ సంగీత శిక్షణ: రాగ జైజైవంతి, మధ్యాహ్నం: 11—40 ఉన్నత పాఠశాలలకు, 12—10 ఉన్నత పాఠశాలలకు (ఉర్దూ), 12—30 కార్మికుల కార్యక్రమం (విజయవాడనుండి రిలే), 1—00 వయోలిన్, 1—30 రామదాస్ కీర్తనలు, పర్వతనేని వీరయ్యచౌదరి, బృందం, 1—50 తె. వా, 2—10 ఉర్దూలో వార్తలు, 2—30 వాతావరణ సూచన, సాయంత్రం: 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—15 హిందీలో కదంబ కార్యక్రమం, 7—00 తె. వా, 7—15 సోజ్—ఒ—సాజ్: క. ఎమ్. బేగ్, 7—30 వింజమూరి వరదరాజ అయ్యంగార్ వారి నాగభూషణం: వయోలిన్, కోలంక వెంకటరాజు:మృదంగం, ఎన్. వెంకటరమణ:ఘటం, 9—00 ఆం. వా, 9—15 ఉర్దూలో వార్తలు, 9—30 ఫ్రాంక్ టాకూర్‌దాస్‌గారి 'లాండ్‌మార్క్స్ ఆఫ్ ది ఫ్రీడం స్ట్రగుల్' కు తెలుగు, 10—00 విజయవాడ వలె, 10—30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్ (బి)

60.12 మీటర్లలో మధ్యాహ్నం: 12.10 గాత్ర కదంబం, 2—00 వయోలిన్, 2—30 వాతావరణ సూచన, సాయంత్రం: 6—15 గ్రామస్థుల కార్యక్రమం, 7—00 తె. వా, 7—15 గ్రామస్థుల కార్యక్రమం, 9—15 లలిత సంగీత్, 10—30 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

విజయవాడ :

357.1 మీటర్లలో ఉదయం: 6—30 శుభోదయం, 6—35 భక్తిరంజని (హైదరాబాద్‌నుండి రిలే), 6—55 ప్రసార తరంగిణి, 7—00 తె. వా, 7—15 సంగీత శిక్షణ, 7—30 హైదరాబాద్‌వలె, 8—00 ఆం.వా, 8—15 హిం. వా, మధ్యాహ్నం; 11—30 రాష్ట్రగానం, 11—40 ఉన్నత పాఠశాలలకు (హైదరాబాద్‌నుండి రిలే), 12—10 గీతలహరి, 12—30 కార్మికుల కార్యక్రమం, 1—00 వి. అనసూయాదేవి, 1—30 భజన్, 1—50 తె. వా, 2—00 వాతావరణ సూచన, సాయంత్రం: 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—15 గ్రామస్థుల కార్యక్రమం, 7—00 తె. వా, 7—15 గ్రామస్థుల కార్యక్రమం, 7—30 సంగీత కచేరీ (హైదరాబాద్‌నుండి రిలే), 9—00 ఆం. వా, 9—30 ఫ్రాంక్ టాకూర్ దాస్‌గారి 'లాండ్‌మార్క్స్ ఆఫ్‌ది ఫ్రీడం స్ట్రగుల్' అను ఆంగ్ల రూపకమునకు తెలుగు (హైదరాబాదునుండి రిలే), 10—00 భక్తిరంజని:త్యాగరాజ కృతులు, 10—30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మద్రాసు (ఎ)

416.7 మీటర్లలో ఉదయం: 6—45 మంగళగానం, 7—00 వీణ, గోటువాద్యం, 7—30 ఎ. ఎస్. సుబ్బులక్ష్మి, 8—00 మధురగీతం, మధ్యాహ్నం: 12—30 మాధ్యమిక పాఠశాలలకు, 1—30 గానమంజరి, 1—40 హిం. వా, 1—50 గీతమంజరి, 2—40 వాతావరణ సూచన, సాయంత్రం: 5—30 డి. కిట్టప్ప:గోటువాద్యం, 8—00 పూవనూర్ ఎన్. రామమూర్తి, 8—30 నిర్మలా రామచంద్రన్, 9—00 కదంబం, 9—30 ఫ్రాంక్ టాకూర్‌దాసుగారి 'లాండ్‌మార్క్స్ ఆఫ్ ది ఫ్రీడమ్ స్ట్రగుల్' అను ఆంగ్ల రూపకమునకు తమిళము, 10—00 సంగీతామృతం, 10—30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మద్రాసు (బి)

211.3 మీటర్లలో ఉదయం: 7—00 తె. వా, 7—15 వాద్యగోష్ఠి, 8—00 ఆం. వా, మధ్యాహ్నం: 1—00 కదంబం, 1—30 ఆం. వా, 1—40 గీతమంజరి, 1—50 తె. వా, 2—00 మధురగీతం, సాయంత్రం: 5—30 పాశ్చాత్య సంగీతం, 5—50 స్థానిక ప్రకటనలు వాణిజ్యవార్తలు (ఆంగ్లం), 6—00 ఆం. వా, 6—35 బెజవాడ వినాయకరావు చౌదరి, 7—00 తె. వా, 7—15 సంగీతమాల, 7—30 తాళవాద్య కచేరీ:పల్లాట్ టి. ఎస్. మణి మృదంగం, 7—50 శ్రోతల పరిచయం శ్రోతల ఉత్తరాలకు జవాబులు, 8—00 శ్రోతలు కోరిన పాటలు, 9—00 ఆం. వా, 9—15 గగనకుసుమము నాటిక రచన: ఎన్. జి. కె. ప్రతాపరావు పాల్గొను వారు: బి. హెచ్. వెంకటేశ్వరరావు, ఎన్. లక్ష్మీ కుమారి, 9—30 ఫ్రాంక్ టాకూర్‌దాసుగారి 'లాండ్‌మార్క్స్ ఆఫ్‌ది ఫ్రీడం స్ట్రగుల్' అను ఆంగ్ల రూపకమునకు తెలుగు (హైదరాబాద్‌నుండి రిలే), 10—00 భక్తిరంజని (విజయవాడనుండి రిలే), 10—30: ప్రసారసమాప్తి.

మద్రాసు (సి)

193.5 మీటర్లలో వివిధభారతి (రిలే)

చిత్తూరు లోక్‌సభ ఎన్నికనాడు సెలవు

హైదరాబాదు, ఆగస్టు 11—చిత్తూరు లోక్‌సభ నియోజకవర్గ ప్రాంతంలో ఆగస్టు 25 నాడు ఉపఎన్నిక జరుగుతున్నది కాబట్టి ఆనాడు సెలవు దినంగా ప్రభుత్వం ప్రకటించింది.

అమ్మకమునకు దొరకును

సిగరెట్లు తయారుచేయడానికి మెషినరీ ఎక్విప్‌మెంటుతో ఒక పూర్తి సెట్టు సప్లయర్ల ఒరిజినల్ ప్యాకింగులో అమ్మబడును. కెపాసిటీ, 8 గంటలు పనిచేస్తే రోజుకు 3,50,000 PCS తయారుచేయవచ్చును.

మిగతా వివరములు దిగువ అడ్రసునుంచి తెలుసుకొనవచ్చును:

శ్రీ ఎం. హరిశ్చంద్రప్రసాద్, ఎం.ఎల్.ఏ.,
తణుకు, ప. గో. జిల్లా, ఆంధ్రప్రదేశ్.

ఆయుర్వేద పరీక్షలు

ఆంధ్ర ఆయుర్వేద బోర్డు మూడవ బ్యాచీ పరీక్షలు సెప్టెంబరు 29, 30 తేదీలలో జరుగును. శిక్షణకు అవసరమైన పాఠ్యగ్రంథములు. రిఫరెన్సు పుస్తకములు మా వద్ద దొరకును.

(1) 1, 2 బ్యాచీల బోర్డు పరీక్షలకు సంబంధించిన ప్రశ్నాపత్రములకు సమాధానములు సిలబసు ననుసరించిన 6 సబ్జక్టులకు నోట్సు.
(2) రోగ విజ్ఞానము—చికిత్స (నిదాన చికిత్సా విజ్ఞానము).
ఒక్కొక్క బైండు రు. 5—00 లు. పోస్టేజి అదనము.

క్రియాకల్ప ఫార్మశీ అండ్ స్టోర్సు,
గాంధీనగరం, విజయవాడ—3.

ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక

దీపావళి కథల పోటీ

1200 రూపాయలు బహుమతులు

ప్రతి ఏడాదివలెనే శుభకృతు సంవత్సరంలో కూడా దీపావళి సందర్భంలో ఆంధ్రప్రభ పవిత్ర వారపత్రిక కథల పోటీ నిర్వహిస్తున్నదని ప్రకటించడానికి ఆనందిస్తున్నాము.

1961 దీపావళి కథల పోటీకి రు 1,000 ల బహుమతులు ఇచ్చాము. రచయితలు అందజేస్తున్న సహాయ సహకారాలకు కృతజ్ఞతతో, రచయితలకు ఇతోధికమైన ప్రోత్సాహమివ్వడానికి, 1962 దీపావళి కథల పోటీకి రు 1,200 ల బహుమతులు ఇవ్వాలని సంకల్పించాము.

తెలుగు రచయితలు ఈ అవకాశం వినియోగించుకొని, పాఠకులకు ఉత్తమమైన కథలు సమర్పించాలనే మా పూనిక విజయవంతంగా నెరవేరడానికి తోడ్పడాలని అర్థిస్తున్నాము.

మొదటి బహుమతి రు500లు: రెండవ బహుమతి రు 300
మూడవ బహుమతి రు 200 లు
రెండు కన్సొలేషన్ బహుమతులు: చెరొక రు 100 లు

దీపావళి కథల పోటీలో పాల్గొనేవారు పాటించవలసిన నిబంధనలు

1. రచన రరావు సైజులో 10-12 పేజీలకు మించరాదు.
2. సిరాతో కాగితానికి ఒక ప్రక్కనే వ్రాయాలి.
3. ఇతివృత్తం ఆంధ్రుల జీవితానికి సంబంధించినదై ఉండాలి.
4. సాంఘిక, చారిత్రిక ఇతివృత్తం ఏదైనా ఎన్నుకొనవచ్చు.
5. అనువాదాలు అంగీకరించబడవు. స్వీయరచనలు మాత్రమే పంపాలి.
6. బహుమతి పొందని కథలలో ప్రచురార్హమైనవి ఆంధ్రప్రభ పవిత్ర వారపత్రికలో ప్రచురించే హక్కు మాకు ఉన్నది.
7. బహుమతి పొందని రచనలలో ప్రచురార్హం కానివాటిని రచయితలకు త్రిప్పిపంపగలము.
8. పోటీకి రచన పంపేటప్పుడు కవరుమీద 'దీపావళి కథల పోటీకి' అని స్పష్టంగా వ్రాయాలి.

బహుమతి పొందిన కథలను ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక దీపావళి ప్రత్యేక సంచికలో ప్రచురించగలము

దీపావళి కథల పోటీకి రచనలు మాకు చేరవలసిన ఆఖరి తేది	1962 సెప్టెంబరు

ఎడిటరు

4½ శాతం
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి ఋణము
1974 నకు దయచేసి పెట్టుబడి పెట్టండి
ఋణం మొత్తం రూ. 10 కోట్లు
అమ్మకం వెల రూ. 99-50 శాతం
ప్రారంభ దినం 1962 ఆగస్టు 27 వ తేదీ



రావల్‌గావ్
లెమన్
అండ్
రాస్‌బెర్రి
సాఫ్ట్‌సెంటర్

అపురూప ఆనందం...
రావల్‌గాన్స్ లెమన్ అండ్ రాస్‌బెర్రీ సాఫ్ట్ సెంటర్లు
ప్రత్యేకతరం ఆనందమును సమకూర్చును.
రావల్‌గాన్ నుండి స్వీట్లు కొనండి.
లాకొ టాన్ దావ్ పేమిరీ



Pratibha-62-2 Tel. సెల్లింగ్ ఏజెంట్లు: పెన్సర్స్, హెూతీలాల్-గిర్ధారిలాల్ అహూర్కర్, మాలెగోన్, జిల్లా నాసిక్

ఆంధ్రప్రదేశ్‌కు సబ్‌ఏజెంట్లు: వి. మిలింద్ అండ్ కంపెనీ, 15—8—350, బేగంబజార్, హైదరాబాద్:

హిమాని
ఆత్మాలంకరణలో
అసమానమైనది



హిమాని స్నో
నిష్కల్మషమైన శరీర ఛాయకు
హిమాని బ్యూటీ పౌడర్
అహ్లాదకర పరిమళ పటలం
హిమసార్ హెయిర్ ఆయిల్
ఉష్ణప్రాంతాలలో శీతలోపచారిణి

హిమాని ప్రైవేట్ లిమిటెడ్, కలకత్తా — 2.

ప్రజలు ఎందుకు

సపట్ లోషన్

ముఖ్యంగా కోరుకుంటారు ?

దురద, మంట, గజ్జి, తామర, డ్రై ఎగ్జిమా వగైరా చర్మ వ్యాధులకు అది

శీఘ్రంగా గుణమిస్తుంది.
సులభంగా రాయవచ్చును.
శీఘ్రంగా ఆరిపోతుంది.

మరకకాదు - జిడ్డుగా వుండదు

తయారుచేసినవారు: సపట్ అండ్ కంపెనీ, బొంబాయి—2.
ఏజెంట్లు: ట్రేడ్ ప్రమోటింగ్ కార్పొరేషన్, పి.బి. 350, విజయవాడ—2.

పాండ్స్
డ్రీంఫ్లవర్ టాల్క్
పోటీ
ఫలితములు!

మా 'పాండ్స్ డ్రీంఫ్లవర్ గరల్ పేరు' పోటీ లోని ఫలితములను సంతోషపూర్వకముగా ప్రకటిస్తున్నాము. ఈ పోటీలో పాల్గొన్న వారందరికి మా వందనములు. మొదటి అయిదుగురు విజేతల పేర్లు దిగువ తెలుపబడినవి:

1 వ బహుమతి: మిస్ ఎం. కాంతా, మూర్కత్ హౌస్, కుతనూర్, పాల్‌ఘాట్, కేరళ స్టేట్.
2 వ బహుమతి: శ్రీ ఎం. పి. శర్మ, 77, అజాద్‌గంజ్ విపి, జాన్సీ (యు. పి.)
3 వ బహుమతి: శ్రీ ఎ. ఎన్. శ్రీనివాసన్, 10, కార్నిక్ రోడ్డు, బెంగుళూరు-4.
4 వ బహుమతి: శ్రీ అరవింద్ జే. రంగనేకర్, హెచ్. ఇ. ఎల్. హాస్పిటల్, పిప్లాని, భోపాల్.
5 వ బహుమతి: శ్రీ ఇంజేటి ప్రభాకరరావు, ఎఫ్. పి. బి. సి. ఐ. డి. హైదరాబాద్ దక్కన్, ఏ. పి.

100 కన్సొలేషన బహుమతి విజేతలకు పోస్టుద్వారా తెలియజేయబడును

చీస్‌బ్రో పాండ్స్ ఇంక.
(పరిమితమైన బాధ్యతతోఅమెరికాలో స్థాపింపబడింది)

JWT.P. 4173

సబ్‌ఇన్‌స్పెక్టర్‌పై కార్మికుల దౌర్జన్యం

గాలిలోకి కాల్పులు :

ఘర్షణలో 11 మందికి గాయాలు

బొంబాయి, ఆగస్టు 10—ఉత్తర బొంబాయిలోని ఒక బట్టల మిల్లులో నిన్న సమ్మె చేస్తున్న కార్మికులనుంచి ఆత్మరక్షణార్థం ఒక సబ్‌ఇన్‌స్పెక్టర్ గాలిలోకి కాల్పులు జరిపాడు.

సబ్‌ఇన్‌స్పెక్టర్ సమ్మెచేయని కార్మికులను మిల్లులోకి తీసుకువెళ్లడం చూచి సమ్మెదార్లు అతడిని ఎదుర్కొన్నారనీ, ఒకరు అతని చేతిపై బాకుతో పొడవగా సబ్‌ఇన్‌స్పెక్టర్ ఆత్మరక్షణార్థం పిస్టల్ బయటకు తీసి గాలిలోకి కాల్పులు జరిపాడనీ తెలుస్తున్నది. సమ్మెదార్లకూ పోలీసులకూ ఘర్షణవల్ల, సమ్మెదార్లు రాళ్లు విసరడంవల్ల నలుగురు పోలీసులు, ముగ్గురు సమ్మెదార్లతో సహా మొత్తం 11 మందికి గాయాలు తగిలాయి. పోలీసులు ముగ్గురిని అరెస్టు చేశారు.

మధ్యప్రదేశ్‌లో

మిడతల బెడద

భోపాల్, ఆగస్టు 9—జూలై 6 నుంచి ఆగస్టు 3 లోపల మధ్యప్రదేశ్‌లోని వివిధ ప్రాంతాలలో 13 మిడతల దండ్లులు పంటలను నష్టపరచాయి. ఆగస్టు 1న రాత్రి 6 మైళ్ల పొడవు గల ఒక మిడతలదండును అంబా తాలూకాలో క్రిమి సంహారసంఘం వారు నాశనం చేశారు. మధ్యప్రదేశ్‌లోని ఉత్తర, ఈశాన్య ప్రాంతాలలో హెచ్చుగా మిడతల దండు ప్రవేశించకుండా ప్రభుత్వం నూతన చర్యలు తీసుకొంటున్నది. ఈ మిడతలు ఇంతవరకూ ఎక్కడగానీ గుడ్లు పెట్టడం జరుగలేదు.

సి. పి. డబ్ల్యు. డి. హైదరాబాద్

గుల్బర్గాలో (మెయిన్ ట్రాన్సుమిటర్ బిల్డింగ్) ఎ. ఐ.ఆర్.కు 20కె.డబ్ల్యు.ఎం.డబ్ల్యు. ట్రాన్సుమిటర్ స్టేషను స్టేజు 2(ఏ) నిర్మించే నిమిత్తం సీల్డు అయిటంరేటు టెండర్లు సుల్తాన్ బజారు, పి.పి.డబ్ల్యు. డి.పి. అండ్ టి. డివిజన్ హైదరాబాద్ ఎగ్జిక్యూటివ్ యింజనీరుచే ఇండియా ప్రెసిడెంట్ తరపున సి. పి. డబ్ల్యు. డి. అప్రూవుడు ఎలిజబుల్ కంట్రాక్టర్ల నుండి, ఎం. ఇ. ఎస్. రైల్వే, స్టేట్ పబ్లిక్‌వర్క్సు డిపార్టుమెంటు అప్రోప్రియేటు జాబితాలోని కంట్రాక్టర్లనుండి 24—8—62 సా. 3. గం. వరకు కోరబడుతున్నవి. ఎస్టిమేటు ఖరీదు రు. 1,09,300. ధరావతుసొమ్ము రు. 2733.

టెండర్లు అదేరోజు సా. 3—50 గం.కు తెరువబడును. ధరావతుసొమ్ము ట్రెజరీలో—స్టేట్‌బ్యాంక్‌ఆఫ్‌ఇండియాలోనిగా చెల్లించి,సదరు చలాను టెండర్లతో జతపరచవలెను. లేదా, షెడ్యూల్డు బ్యాంకుల కాల్ రసీదుమీద డిపాజిటు రూపములో డిపాజిట్టు చేయవలెను. షరతులు, టెండరు ఫారములు ఆయన ఆఫీసునుండి ఆఫీసు రోజులలో ఉ. 11 గం. నుండి సా. 4 గం. వరకు 22—8—62 వరకు రు. 10 లు చెల్లించి (వాపసుచేయబడదు), ఇన్‌కంటాక్సు క్లియరెన్సు సర్టిఫికెట్టు, ఎన్‌లిస్టుమెంటు సర్టిఫికెట్టు చూపించినమీదట పొందవచ్చును. పైన తెలిపిన ప్రకారం ధరావతు సొమ్ము డిపాజిట్టు చేయకుండా పంపే టెండర్లు వెంటనే నిరాకరించబడును. డి. ఎ. 969(14)62.

అణ్వస్త్ర వ్యతిరేక ప్రదర్శనలకు మద్దతు

ప్రజలకు అఖిలభారత శాంతి సేనమండలి విజ్ఞప్తి

బొంబాయి, ఆగస్టు 9—బ్రిటిష్ తత్వవేత్త బెర్ట్రాండ్ రస్సెల్ ప్రభృతి లండన్‌లో జరిపే అణ్వస్త్ర వ్యతిరేక ప్రదర్శనలకు మద్దతు ఇవ్వవలసిందిగా ప్రజలకు విజ్ఞప్తిచేస్తూ ఒక ప్రకటనను జారీ చేయాలని అఖిల భారత శాంతి సేన మండలి నిశ్చయించింది. మండలి శ్రీ జయప్రకాశ్ నారాయణ్ అధ్యక్షతన మొన్న, నిన్న ఇక్కడ సమావేశమయింది.

శాంతికోసం కృషి చేయడానికై మండలి కొంత ధనాన్ని సేకరించ దలచింది. ఒకపూట భోజనం మానివేసి, ఆ విధంగా మిగిల్చిన కొద్ది పైకాన్ని వారణాసిలోని రాజ్‌ఘాట్‌లోగల మండలి కార్యాలయానికి పంపవలసిందిగా ప్రజలకు విజ్ఞప్తి చేయాలని కూడా నిశ్చయించారు.

తనకు, ఆచార్యా భావేకు అణ్వస్త్ర వ్యతిరేక ప్రదర్శనలలో పాల్గొనడానికి బెర్ట్రాండ్ రస్సెల్ ఆహ్వానం పంపారనీ, అయితే తమకు వెళ్ళేందుకు వీలుపడదు కనుక తమ తరఫున ప్రదర్శనలలో పాల్గొనవలసిందిగా శ్రీమతి ఆశాదేవి ఎరియ వాయకంను కోరడం జరిగిందని శ్రీ జయప్రకాశ్ నారాయణ్ చెప్పారు.

శాంతినౌక పంపే సంకల్పం

రష్యా ప్రజలకు శాంతి సందేశాన్ని కొనిపోయేందుకు, అణ్వస్త్రాల అరిష్టాన్ని ప్రకటించేందుకు అణ్వస్త్ర పరీక్షల నిషేధావశ్యకతను నొక్కి చెప్పేందుకు "అంతర్జాతీయ బసిబ్బంది" లెనిన్‌గ్రాడ్ ఒక నావను పంపడానికి ప్రపంచ శాంతిసేన, అమెరికా అహింసాత్మక కార్యాచరణ సంఘం నిర్ణయించినట్టు శ్రీ జయప్రకాశ్ చెప్పారు. ఈ నావను సంపాదించడం జరిగిందనీ, దీనికి 'ఎవ్రిరిమాన్—3' అని పేరు పెట్టారని వారు చెప్పారు.

లోక్‌సభలో స్వతంత్రపార్టీ బలం

నిర్బంధజీవిత భీమా ఆచరణయోగ్యం కాదట

ఢిల్లీ, ఆగస్టు 11—లోక్‌సభకు ఉత్తరప్రదేశ్,మధ్యప్రదేశ్‌లనుంచి ఎన్నికయినస్వతంత్ర సభ్యులు శ్రీయుతులు యశ్‌పాల్‌సింగ్, భవానీలు స్వతంత్రపార్టీ వర్గంలో చేరినట్లు పార్టీ ప్రతినిధి ఒకరు తెలిపారు. లోక్‌సభలో స్వతంత్రపార్టీ బలం ఇపుడు 27 కు పెరిగినది.

రైలు ప్రమాదాలను గురించి లోక్ సభ ఆగస్టు 16 వ చర్చిస్తుంది. భారత—చైనా సరిహద్దుపై సోమవారం చర్చిస్తుంది.

సంపాదించే ప్రతి భారతీయ పౌరునికీ జీవిత భీమా నిర్బంధంచేసే విషయమై ఒక పరిశీలక సంఘాన్ని నియమించాలని శ్రీ డి. సి. శర్మ ప్రవేశపెట్టిన తీర్మానాన్ని ఉపసంహరించుకొన్నారు. ఈ తీర్మానం మంచిదే అయినా ఆచరణయోగ్యంకాదని ఆర్థికశాఖ ఉపమంత్రి శ్రీ బి. ఆర్. భగత్ అన్నారు.

వ్యతిరేక కార్మిక సంఘాలు ఎప్పటికపుడు తమ బలాబలాలను పరీక్షించుకొనడానికై నిర్బంధంగా రహస్య వోటింగ్ జరుపుకొనే నిమిత్తం ఒక శాసనం చేయాలని శ్రీ ఎస్. ఎం. బెనర్జీ (స్వతంత్రుడు) ప్రవేశపెట్టిన తీర్మానాన్ని లోక్‌సభ తిరస్కరించినది.

విస్తృత సమాఖ్యను నిర్మించే సంకల్పంలేదు

మలయాప్రధాని వివరణ

కలకత్తా, ఆగస్టు 9—మలయా ప్రధాని టెంకో అబ్దుల్ రహమాన్ నిన్న ఇక్కడ పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ విస్తృత సమాఖ్యను దేన్నయినా రూపొందించాలన్న సంకల్పం తనకులేదని చెప్పారు.

లండన్‌వారు మలయాసియా సమాఖ్య పథకంపై బ్రిటిష్ ప్రభుత్వంతో సంప్రతింపులు జరిపారు. ఈ సంప్రతింపులు జయప్రదమైనాయి. లండన్‌నుంచి స్వదేశానికి వెడుతూ వారు ఇక్కడ డండం విమానాశ్రయంలో కొద్ది సేపు ఆగారు.

ఫిలిప్పైన్ దీవులతో కలుపుకుని విస్తృత సమాఖ్యను రూపొందించుకోవచ్చునని ఫిలిప్పైన్స్ అధ్యక్షుడు చేసిన ప్రతిపాదనపై వ్యాఖ్యానించవలసిందిగా కోరగా, చిన్న దేశాలు మరింత సన్నిహితంగా రావాలని కోరుతూనే వున్నాయనీ, కానీ దీన్నిగురించి ఇంకా బాగా ఆలోచించవలసి వుంటుందని శ్రీ రహమాన్ చెప్పారు.

సింగపూర్ ప్రధాని శ్రీ లీకువాన్‌యూ కూడా అదే విమానంలో ప్రయాణిస్తున్నారు. వారికి శ్రీ రహమాన్‌కు డండం విమానాశ్రయంలో స్వాగతమిచ్చారు.

మలయాసియా సమాఖ్యకు కౌలాలంపూర్ (మలయా) రాజధానిగా వుండగలదని శ్రీ రహమాన్ సూచించారు.

శ్రీ పి. ఆర్. చక్రవర్తి రాజీనామా

ఢిల్లీ, ఆగస్టు 9—కేంద్ర కాంగ్రెసు కార్యాలయ కార్యదర్శిగానూ, పార్లమెంటులో వ్యవహారాల విభాగ కార్యదర్శిగానూ 1948 నుంచీ పనిచేస్తున్న శ్రీ పి. ఆర్. చక్రవర్తి పై రెండు పదవులకు రాజీనామా చేశారు. వీరు లోక్‌సభ సభ్యులుగా కూడా వుంటున్నారు. తమ కాలాన్ని పూర్తిగా పార్లమెంటరీ కార్యక్రమాలకే వినియోగించదలచుకొన్నట్లు శ్రీ చక్రవర్తి అన్నారు.

నిరుద్యోగంపై రాజ్యసభలో తీర్మానం తిరస్కృతి

ఢిల్లీ, ఆగస్టు 11—లక్షలాదిమంది నిరుద్యోగులకు వెంటనే ఉద్యోగాలు కల్పించే నిమిత్తం తృతీయ ప్రణాళిక కార్యక్రమాలలో సవరణలు చేయాలని ఆర్. ఎస్. ఖండేకర్ రాజ్యసభలో చేసిన తీర్మానం వీగిపోయినది.

మార్కెట్ ధరలు

వెండి బంగారు

మద్రాసు

మద్రాసు, ఆగస్టు 11—

సవరన్ 8 గ్రాములు	99—00
పాటా బంగారు 10 గ్రాములు	128—00
మూసా బంగారు 10 గ్రాములు	126—00
వెండి కడ్డీ రెడీ 1 కిలోగ్రాము	217—50
చిల్లర ధర 10 గ్రాములు	2—25

నూనె ధరలు

వేరుసెనగ (80 కిలోగ్రాముల బస్తా) కోరమాండల్ నేలురకం వేసవిపంట. రు. 74—75.

వేరుసెనగ నూనె, 100 కిలోగ్రాములు మద్రాసువద్ద (సుంకంతో సహా) రెడీ రు. 187—00

ఆముదం (100 కిలోగ్రాములు కాండీ తిరుపత్తూరు సరకు, మద్రాసువద్ద రు.148—00

కొబ్బరిమానె(16—6 కిలోగ్రాముల డబ్బాపన్నుతో సహా) యమ్.ఎస్. క్వీన్‌రు. 49—00

ఆరోన్ రు. 48—00

సెనగపిట్టు (72—06 కిలోగ్రాముల బస్తా) ఎక్స్‌పెల్లర్ రకం రు. 30—00

చక్కెర 100 కిలోగ్రాములు టోకు ధర రు. 112—56 నుండి రు. 112—81

బొంబాయి

బొంబాయి, ఆగస్టు 11—

వెండి	214—30
వాయిదా రెడీ	214—90
బంగారం రెడీ	125—85
వాయిదా	125—60
సవరను	98—00
కొబ్బరినూనె	272—00
ఆగస్టు వాయిదా.	276—25

నగరి మార్కెట్

నగరి, ఆగస్టు —

రాజానంబావు వడ్లు 64 శేర్ల బస్తా	ధర రు. 34—00
సంబావు వడ్లు 64 శేర్ల బస్తా	ధర రు. 30—00
చిన్నబైకొండ వడ్లు 64 శేర్ల బస్తా	ధర రు. 31—00
పెద్దబైకొండ వడ్లు 64 శేర్ల బస్తా	ధర రు. 27—00
నెం. 2. వడ్లు 64 శేర్ల బస్తా	ధర రు. 29—00
సన్నసంబావు వడ్లు 64 శేర్ల బస్తా	ధర రు. 29—00
తెల్లకారు వడ్లు 64 శేర్ల బస్తా	ధర రు. 25—00
బుడ్డ సంబావు వడ్లు 64 శేర్ల బస్తా	ధర రు. 25—00
ఒట్టు కిచ్చిలి వడ్లు 64 శేర్ల బస్తా	ధర రు. 28—00
రాగులు 64 శేర్ల బస్తా	ధర రు. 35—00
సజ్జలు 64 శేర్ల బస్తా	ధర రు. 40—00
సాగులు 64 శేర్ల బస్తా	ధర రు. 73—00
వేరుసెనగ పప్పు బారువ	ధర రు. 205—00

న్యూయార్కు ప్రత్తిధర

న్యూయార్కు, ఆగస్టు 9—

ప్రారంభ ధర	33—75
నేటి ముగింపు ధర	33—84

యూరప్‌లో బుల్ పప్ రాకెట్ల ఉత్పత్తి

బ్రిటన్, నార్వే, డెన్మార్క్, టర్కీల సంయుక్త కృషి

పారిస్, ఆగస్టు 11—అమెరికావారి "బుల్ పప్" రాకెట్లను యూరోప్‌లో ఎక్కువగా నిర్మించే నిమిత్తం బ్రిటన్, నార్వే, డెన్మార్క్, టర్కీ దేశాలు ఒక సంఘంగా ఏర్పడినాయని ఇక్కడున్న ఉత్తర అట్లాంటిక్ కూటమి కేంద్ర కార్యాలయం ప్రకటించింది.

ప్రాథమికంగా "కొన్నివేల సంఖ్యలో" ఈ రాకెట్లను తయారుచేసే ఈ సంఘానికి అమెరికా సాంకేతిక సహాయాన్ని అందజేస్తుందని అట్లాంటిక్ కూటమి ఉద్యోగి ఒకరు చెప్పారు.

ఈ సంఘంలోని నాలుగు దేశాలలోనూ ఈ రాకెట్లను తయారుచేసి, అన్నిటినీ నార్వేలోని కాంగ్స్‌బెర్గ్ వద్ద ఒకటిగా చేరవేస్తారు.

ప్రస్తుతం యూరోప్‌దేశాలలోని అమెరికా నౌకా, వైమానిక దళాలు ఉపయోగిస్తున్న ఈ "బుల్‌పప్" రాకెట్లు ఆకాశాన్నుండి భూమి మీదికి ప్రయోగించే రకానికి చెందినవి. వీటి మూలంగా ఫైటర్ బాంబర్ విమానాల శక్తి చాలా పెరుగుతుంది.

ఉత్తరాది రాష్ట్రాల్లో వరదలు: 5 గురిమునక

పాట్నా, ఆగస్టు 11—ఉత్తర ప్రదేశ్‌లో బారీగండక్, దాని ఉపనదులు పొంగి వరదనీరు 1815 గ్రామాలలోకి వచ్చినది. 4 లక్షలమందికి బెడద కలిగినది. నలుగురు మునిగిపోయారు.

బీహార్‌లో భాగ్మతీనది పొంగి వరదలకు బైరాగ్నియా ప్రాంతంలో పెక్కు ఇళ్ళుకూలిపోయాయి. ఒక రైలు వంతెనకు కూలిపోయే ప్రమాదం ఏర్పడినది. నదిపై పడవలో ప్రయాణం చేస్తున్న 10 మందిలో ఒకరు మునిగిపోయారు. 5 వేల ఎకరాలలో పైర్లకు దెబ్బ.

అస్సాంలో సింగ్లా, మాక్రా నదులు పొంగి కరింగంజ్ ప్రాంతంలో చాలా భాగం మునిగిపోయినది.

హవార్డెన్స్ సెంటులు
స్వభావ సిద్ధమైన వాసనగలవి
హవార్డెన్స్ బ్రదర్స్, మధుర-1.

ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమీషన్

అడ్వర్‌టైజ్‌మెంట్ నం. (7)

1962—63

ఇండియన్ మెడిసన్ సబార్డినేట్ సర్వీసులో డైరెక్టు రిక్రూటుమెంటుద్వారా చేయబడు 11 మంది జూనియర్ వైద్యులు, 13 మంది జూనియర్ హకీముల, ఉద్యోగ నియామకమునకు దరఖాస్తులు 7—9—62 సా. 5 గం. వరకు కోరబడుతున్నవి. 11 మంది జూనియర్ వైద్యుల నియామకములో 7 ఖాళీలున్నా 13 మంది జూనియర్ హకీముల నియామకములో 8 ఖాళీలున్నా తెలంగాణా ఏరియాలో 15 సం. నివాసపు డామిసైల్ అర్హత కలిగివున్న అభ్యర్థులకు కేటాయింపబడ్డవి.

అర్హతలు: విద్య: దిగువ అర్హతలు కానీ, వాటికి సమానమైన అర్హతలు గానీ, (ఇండియన్, లేదా విదేశపువి) కలిగియుండవలెను.

1. జూనియర్ వైద్యులు (1) ఆంధ్రప్రదేశ్ స్టేట్ అండ్ సబార్డినేట్ సర్వీసుల రూల్సులో నిర్దేశించిన కనీస సర్వసాధారణ విద్యార్హతలు అనగా, కాలేజీ కోర్సుకు ఎలిజిబిలిటీతో ఎస్. ఎస్. ఎల్. సి. గాని, హెచ్. ఎస్. సి. గాని ప్యాసు, లేదా, కొంత వర్సంటేజి మార్కులతో ఎస్. ఎస్. ఎల్. సి., లేదా, హెచ్. ఎస్. సి., కంప్లీటు చేయవలెను. లేదా దానికి సమానమైన అర్హత (2) దిగువ అర్హతలలో ఏదైనా ఒకటి (1) హైదరాబాద్ గవర్నమెంటు ఆయుర్వేదిక్ కాలేజీచే యివ్వబడిన ఆయుర్వేద విశారద, (2) మద్రాసు ఇంటిగ్రేటెడ్ మెడిసన్ కాలేజీచే యివ్వబడిన జి. సి.ఐ. ఎం. (ఆయుర్వేద) (3) మద్రాసు ఇంటిగ్రేటెడ్ మెడిసన్ కాలేజీచే యివ్వబడిన హెచ్. పి. ఐ. ఎం. (పోస్టు గ్రాడ్యుయేట్ అర్హత) (4) మద్రాసు ఇంటిగ్రేటెడ్ మెడిసన్ కాలేజీచే యివ్వబడిన ఎల్. ఐ. ఎం. (ఆయుర్వేద) (5) జాంనగర్ పోస్టు గ్రాడ్యుయేటు ట్రైనింగ్ సెంటరుచే ఆయుర్వేదంలో యివ్వబడిన పోస్టు గ్రాడ్యుయేటు.

2. జూనియర్ హకీములు: (1) ఆంధ్రప్రదేశ్ స్టేట్ సబార్డినేట్ సర్వీసస్ రూల్సులో నిర్దేశించిన కనీస సర్వసాధారణ విద్యార్హతలు అనగా కాలేజీ కోర్సుకు ఎలిజిబిలిటీతో ఎస్. ఎస్. ఎల్. సి. లేదా, హెచ్. ఎస్. సి. ప్యాసు లేదా, కొంత వర్సంటేజి మార్కులతో ఎస్. ఎస్. ఎల్. సి. లేదా హెచ్. ఎస్. సి. పూర్తి చేయవలెను. లేదా, దానికి సమానమయిన అర్హతలు.

(2) దిగువ అర్హతలలో ఏదైనా ఒకటి (1) హైదరాబాద్ నిజామియా టిబ్బి కాలేజీచే యివ్వబడిన తబీబ్, ముస్తానద్, తబీబ్ — ఏ — మహిర్ లేదా, జి. పి. యు. ఎం. (హైదరాబాద్) (2) ఆలిగర్ తిబ్బియా కాలేజీచే యివ్వబడిన బి. యు. ఎం. ఎస్., (3) ఢిల్లీ ఆయుర్వేదిక్ యూనాని తిబ్బి కాలేజీచే యివ్వబడిన కమిల్—ఏ — తిబ్ — జరహత్, ఫజిలుతో టిబ్‌వల్ జర్రహత్ (4) మద్రాసు ఇంటిగ్రేటెడ్ మెడిసన్ కాలేజీచే యివ్వబడిన జి. సి. ఐ. ఎం. (యూనాని)

భాష:—జూనియర్ వైద్యులుగా నియమింపబడు అభ్యర్థులు తెలుగు, లేదా హిందీ బాగా తెలిసి వుండవలెను.

నోటు: అభ్యర్థి హైస్కూలు కోర్సులో సదరు భాషలో సరిజ్ఞానం సంపాదించిన గాని, అతని మాతృభాష అట్టి భాషలో ఉన్నయెడల గాని, అతడు తెలుగులో గాని హిందీలోగాని పరిజ్ఞానం సంపాదించినట్లుగా పరిగణింపబడును.

వయస్సు: 1—7—62 తేదీనాటికి 18 సం. పైన, 35 సం. లోపు వుండవలెను.

నోటు: గరిష్ట వయఃపరిమితి విషయంలో సౌకర్యం యివ్వబడిన వ్యక్తుల తరగతులు 'అభ్యర్థులకు కమీషన్ ఇన్‌స్ట్రక్షన్సులో' నిర్దేశింపబడినవి.

జీతం: నెలకు రు. 180—7 —210.

పూర్తి వివరములు దరఖాస్తు ఫారము 'హైదరాబాద్—దక్కన్' ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమీషను సెక్రటరీ, నుంచి పొందవచ్చును. ఇందుకుగాను ఉద్యోగంపేరు తెలుపుతూ, లిఖిత పూర్వకముగా రిక్విజిషన్ పంపి, స్వంత అడ్రసు వ్రాసి, తగినంత పోస్టేజి అంటించిన కవరున్ను, ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీసు కమీషను సెక్రటరీకి చెల్లింపబడేటట్లు 50 న.పై.లకు ట్రెజరీ రశీదున్నూ, లేదా, క్రాసుచేసిన ఇండియన్ పోస్టల్ ఆర్డరున్నూ జతపరచి పంపవలెను. ట్రెజరీ రశీదు విషయంలో సదరు సొమ్ము గవర్నమెంటు ట్రెజరీలోగానీ, రిజర్వు బ్యాంక్ ఆఫ్‌ఇండియాలోగానీ, ఆంధ్రప్రదేశ్‌గవర్నమెంట్ జమలో "XXI-Miscellaneous Departments-(a) Fee for Application form-Andhra Pradesh Public Service Commission." హెడ్ క్రింద చెల్లించవలెను.

ఆంధ్రప్రదేశ్ స్టేట్ వెలుపల ఏ ట్రెజరీలో అయినా సొమ్ము చెల్లించినచో చలాను పైభాగము కుడిమూల బాగా కనబడేటట్లు ఎర్ర సిరాతో 'ఆంధ్రప్రదేశ్ స్టేట్' అనే మాటలు వ్రాయవలెను.

పోస్టలు ఆర్డర్లు, లేదా ట్రెజరీ రశీదుల బదులు కమీషను ఆఫీసులో మణియార్డర్లుగానీ, నగదుగానీ, అంగీకరింపబడవు. స్టాంపు అంటించిన కవరున్నూ, ట్రెజరీ రశీదున్నూ, లేదా పోస్టల్ ఆర్డరున్నూ జతపరచకుండా పంపే రిక్విజిషన్ గమనించబడదు.

షరా: స్వంత అడ్రెసు వ్రాసిన కవరు 9" పొడవు ఉండి, దానిమీద 15 న.పై. పోస్టేజీ అంటించవలెను.

వాటర్‌బరీస్ విటమిన్ కాంపౌండు



ఆరోగ్యానికి శక్తికి

దీనిని ఎంచుకొనదగిన నాలుగు కారణాలు.

1. సంవత్సరమంతా,అన్ని ఋతువులలోను, వాతావరణాలలోను. పిల్లలకూ, పెద్దలకూ ఆనందదాయకమైన, రుచికరమైన టానిక్కు.
2. రక్తాన్ని బలపరుస్తుంది, నరాలకు సత్తువ నిస్తుంది.
3. ఆకలి పుట్టించడానికి, జబ్బునుంచి తేరుకొనేవారికి ఇదిమంచిది. ఆహార లోపాన్ని ఇది పూర్తి చేస్తుంది.
4. కోల్పోయిన ఆరోగ్యాన్ని తిరిగి సమకూర్చుకొనేటందుకు ఇది సాటిలేనిది. అనారోగ్యం, ఆకలిలోపం, అలసట, ఖనిజలోపం, భౌతిక,మానసిక అలసట- వీటిని దూరం చేస్తుంది.

వాటర్‌బరీస్ విటమిన్ కాంపౌండు
వార్నర్ - లాంబర్ట్ ఫర్మాస్యూటికల్ కంపెనీ
(మిత బాధ్యతలతో యు.ఎస్.ఎ. లో స్థాపితము)



"ఎడిసన్" ఎలెక్ట్రికల్ అప్లయన్సెస్ ఖరీదు ఎక్కువైనా దీర్ఘ కాలం పనిచేయును. దేశమంతటా అమ్మబడుతున్నవి.

ఆంధ్రప్రదేశ్‌కు సోల్ రిప్రజెంటేటివులు
సెంట్రల్ ట్రేడింగ్ కంపెనీ,
3120 రాష్ట్రపతి రోడ్డు, సికింద్రాబాద్ (ఎ. పి.)

"ఏవిటీ! ఇంట్లో అమృతాంజనం లేదా?

మరి యీ దిక్కుమాలిన జలుబుకు నేనేం చేసేది?"

ఏమో ఎప్పుడు అవసరమొస్తుందో ఎప్పుడూ అమృతాంజనం దగ్గర వుంచుకోవటం ఉత్తమం. అమృతాంజనం యింట్లో వుందంటే మీరు నిశ్చింతగా వుండవచ్చు.



అమృతాంజన్ లిమిటెడ్
14/15 లజ్ చర్చిరోడ్డు, మద్రాసు-4
బొంబాయి-1, కలకత్తా-1, న్యూఢిల్లీ-1.

JWT-AM 1880

భారత దేశపు జనాభాలెక్కలు 1961

తుది జనాభాలెక్కల వివరాలు తెలిపే పుస్తకం
ఆగస్టు నెలలో సిద్ధమౌతుంది

ఇది వివిధ రాష్ట్రాల, యూనియన్ ప్రాంతాల, పరిపాలనా విభాగాల, జిల్లాల, నగరాల, పట్టణాల, ఇతర ప్రాంతాల తుది జనాభా వివరాలను తెలిపే, ఆంగ్లభాషలో 600 పేజీల డెమ్మీ క్వార్టో సంపుటము. గడచిన 60 సంవత్సరాలలోనూ జనాభా మార్పును గురించిన లెక్కలు మాత్రమేకాక, ప్రతి పరిపాలనా విభాగములోని గ్రామీణ, పట్టణ ప్రాంతాలలోని ప్రజలలో చదువుకొన్న వారి సంఖ్య, నిరక్షరాస్యుల సంఖ్య, పనిచేసేవారి సంఖ్య, పనివారలు కాని వారి సంఖ్య, స్త్రీలలోనూ, పురుషులలోనూ వేరు వేరుగా ఇవ్వబడింది. ప్రతి పరిపాలనా విభాగములోని షెడ్యూల్డు కులాలు, జాతులకు చెందినవారి సంఖ్యను బట్టి కూడా ఈ వివరాలు యివ్వబడినాయి.

ఈ సంపుటములో జనాభా లెక్కల తొలి ఫలితాలను పరిశీలించే 100 పేజీల ఉపోద్ఘాతము, 27 మ్యాపులు, అనేక ఛార్టులు, మూడు అనుబంధాలు, 1961 జనాభా లెక్కల ప్రచురణల ప్లాను ఉన్నాయి.

ప్లానింగ్, పరిపాలన, పరిశోధన, వ్యాపార రంగములలోను, తమ వస్తువులను ఇతోధికముగా విక్రయించడానికి తోడ్పడే అమూల్యమైన సంపుటము.

ప్రతులు స్థానిక ఏజెంట్ల వద్దకాని, ఈ క్రిందివారి వద్ద కాని విక్రయమునకు లభించగలవు:

ది మేనేజర్
గవర్నమెంట్ ఆఫ్ ఇండియా పబ్లికేషన్స్ బ్రాంచి, సివిల్‌లైన్స్, ఢిల్లీ.

DA 62/283

రైలు పెట్టెల మెట్లమీద ప్రయాణం చేయవద్దు!



మెట్లు ప్రయాణం కోసం ఏర్పరచినవి కావు. కాని ఈ సంగతి ఎవరికి తెలిసినట్లు లేదు. లేకపోతే అది కేవలం నిర్లక్ష్యమనుకోవాలా: లేక బడాయా! ఏది ఏమైనా మెట్లమీద ప్రయాణంచెయ్యడం ఎంతమాత్రము తగని పని. తలుపుకి అలా అడ్డంగ గుంపుగా వేలాడేవాళ్ల వల్ల ఎక్కిదిగే ప్రయాణీకులకు చాలా ఇబ్బందిగా వుంటుంది.

పక్కనించి రైల్వే స్తంభాలు మధ్య మధ్య తగులుతుంటాయి. ఇలా నుంచుని ప్రయాణం చేస్తే వీటివల్ల ప్రమాదం కలిగి ప్రాణానికే హాని కలుగవచ్చు.

మీ క్షేమం ఆలోచించి అయినా ఎప్పుడూ మెట్లమీద ప్రయాణం చేయవద్దు.

ES.SR.



దక్షిణ రైల్వే

ఆంధ్రప్రభ కళా సాహిత్య విజ్ఞాన వేదిక

చారిత్రక సాహిత్యం:

సోమవల్లీ యోగానంద ప్రహసనం

రచన:
శ్రీ రావూరి దొరసామి శర్మ

సంఘములో చరిత్రకు గల స్థానము విశిష్టమైనది. సంఘజీవనమునకది చరిత్ర దర్పణము వంటిది. చారిత్రక విజ్ఞానము లేకున్నచో ఆయా కాలములలోని ప్రజల జీవిత విధానము, ప్రతి సంస్కృతి యెట్టిట్లు ఏర్పాటు పొందుచు వచ్చెనో తెలియరాదు. దేశచరిత్ర రచనకు గల యాధారములలో ముఖ్యమైనది సాహిత్యము. సాహిత్యనిర్మాణమునకు ముఖ్యోద్దేశము భాషావికాసమయ్యెను. అది చరిత్ర రచనకు తోడ్పడుచున్నది. చరిత్ర దృష్టితో వ్రాసిన గ్రంథములు ప్రాచీన సంస్కృతాంధ్ర వాఙ్మయములలో తక్కువ. నేటి లెక్కకు నాడు ఆంధ్ర వాఙ్మయములు రాజపోషణముచే వర్ధిల్లినవి. కవులు, పండితులు జీవనార్థము రాజాశ్రయము నొందుట అనివార్యమైనది. అందుచేతనే "నిరంకుశాః కవయః" అన్న లోకోక్తి గూడ పుట్టినది. రాజులకొరకు వారి సామంతులు, దండనాథులు కవులకాశ్రయమిచ్చి వారిని పోషించి సత్కరించి వారిచే గ్రంథములు వ్రాయించి తమ కంకితము చేసికొనెడువారు. ఆ కవులు గ్రంథావతారికలలోను ఆశ్వాసాంతములలోను, తమ పోషక ప్రభువుల వంశ కీర్తి ప్రతాపాదులను, వారి పూర్వుల ఘనతను ప్రశంసించెడువారు. ప్రతాపరుద్రయశోభూషణాదులు లిట్టి జాతికి చెందిన గ్రంథములు.

ఇక చరిత్ర కుపయుక్తములగు ఒకటి రెండు విషయములు సూత్రప్రాయముగా ప్రస్తావించు గ్రంథములు కొన్ని యున్నవి. అట్టి చరిత్రోపయుక్తములకు సంబంధించిన పద్య(శ్లోక)ములు లుండవు. కవిపోషకుల ప్రస్తావన లోకాంత చేయబడును. ఇది కవి కాలనిర్ణయమునకు తోడ్పడుచు వాఙ్మయచరిత్రకు సహకరించును. సంస్కృతమున డిండిమకవి రచించిన సోమవల్లీ యోగానంద ప్రహసనము ఈ తరగతికి చెందినది.

సోమవల్లీ యోగానంద ప్రహసనము పేరే యిది యొక ప్రహసనమని తెల్పుచున్నది. ప్రహసనము దశరూపకములలో నొకటి. ప్రహసనము హాస్యప్రధానమైన దని—అనగా, ఏదో ప్రధానమైన వస్తువు అధికముగా గలది ప్రహసన మనబడును. "యత్ర వంద్యంగవృత్యప్రహసనం ఖలు వ్యత్యాసః ప్రధానస్యార్థవే ప్రహసనమిహేత్" అని ప్రహసన లక్షణము. ఇందలి ప్రధాన రసము హాస్యము. ఇది బాణుముందు ఆడే కావి, యుంచుకు భేదము కలదు. బాణమునందువలె ప్రహసనము పుట్టినదని వాఙ్మయశాస్త్రవిదులు చెప్పుదురు.

ప్రహసనములు మూడు విధములు శుద్ధము, వికృతము, సంకీర్ణము అని. పాషండులు, బ్రాహ్మణ బ్రువులు మొదలైనవారి హాస్యకు చేష్టలతో గూడి చేతలతోనుపవాక్యములన్నై యుండును. పరిశుద్ధ ప్రహసనము. ఇందు పాషండులైన భిక్షుకులపై హాస్యవచనములుండును. కాముకాది వేషభాషలతో నపుంసక కంచుకి తాపసాదులతో గూడి హాస్యప్రయుక్తమైనది వికృతము. చోర ద్యూతకరాది ధూర్తుల చేరికవల్ల గలది సంకీర్ణము. ప్రహసనములు ఏకాంకికలుగా ఉండి వృత్తము కల్పితము. సీసోత్రాల దుష్టీలను హాస్యరస నిష్యందముగా ప్రదర్శించునది. ప్రహసనము. హాస్యముతో శృంగారరసము కలసి యుండును. ఇందు హాస్యములు శృంగారాదులలో సంస్కృత ప్రహసనములలో ప్రసిద్ధి ఎక్కువ. సంస్కృతి భాషలో ప్రహసనము లనేకములు గలవు. అందు హైరంధ్రిక, సాగర కౌముది, కందర్పకేళీ ధూర్తచరిత, ధూర్త సమాగమ, లటకమేళక, ఆనందకోశ, హాస్యార్ణవ, కౌతుక సర్వస్వ, కౌతుక రత్నాకర, భగవదజ్జుక ఏకాదశ లీలవ, పటవట. దామక ప్రహసనములు ప్రసిద్ధములు.

సోమవల్లీ యోగానంద ప్రహసనము వలన తెలియవచ్చు చరిత్రాంశములు రెండు ఒకటి ప్రస్తావనలో కర్తయగు డిండిమకవి వృత్తాంతము. ఆ వాక్యములు (సూత్రధారుడు చెప్పినవి)

"అస్తి ఖలు వరేంద్ర ప్రహార నాయకమణేః సామవేద పారాంగతస్య, అష్టభాషా కవితా సామ్రాజ్యాభిషిక్తస్య ఉల్లాసరయ ఘటక కవికుల గర్వ పర్వత వజ్ర నామావిగజకేసరిణః శ్రీ కవి ప్రభోః పౌత్రః, పుత్రః శ్రీరాజనాథ దేశికస్య బ్రహ్మాండభాండ పిచండ మండలిత విజయడిండిమ చండిమ్నః, శ్రీ కంతాగమ శిఖండ మండనమణేః శ్రీ డిండిమ ప్రభోర్జామాతృః, శ్రీ మద్భరమ రామికాపృనంధయః, సభాపతి భట్టారకాచార్య భాగినేయః, శ్రీడిండిమ కవిసార్వభౌమ ఇతి ప్రథిత ద్వారా

వీరుదాంత నామధేయః, సరస్వతీ ప్రసాదలబ్ధ కవితా నిధిః శ్రీ మదరుణగిరి నాథః తేన కృతేః యోగానంద ప్రహసనేన సభానియోగ మనుతి ష్ఠామి."

ఈ వాక్యముల వలన తెలియవచ్చు నంశములు—

ఈ ప్రహసనకర్త అరుణగిరినాథుడు, డిండిమ కవిసార్వభౌమ బిరుదము కలవాడు, గౌడ బ్రాహ్మణుడు, సామవేద శాఖీయుడు, వరేంద్ర ప్రహార సామ్రాజ్యమును, అష్టభాషా కవితా సామ్రాజ్యాభిషిక్తుడగు శ్రీ కవిప్రభుని పౌత్రుడు, (ఈ కవిప్రభుని విజయమైన పేరు వృత్తరా జాని మహా డిండిమ విరచిత వీరభద్ర విజయ డిండిమము వలన తెలియవచ్చుచున్నది.) తాతగారయిన యీ కవిప్రభుడు ఉల్లాసరత్న స్థాన కవీశ్వరుల మదమణచిన వాడు, వారి నాగసరవి నోడించినవాడు, మహా కవికుంజర రాజన రాదేశికుడు, లట్లీ అభిమానిక, మహామహుడు డిండిమ ప్రభుడు, విజయడిండిమము గలవాడు, శైవాగమ పారంగతుడు, మేనమామ సభాపతి భట్టారకాచార్యుడు.

దీనివలన డిండిమకవి వంశము స్పష్టముగా తెలియుచున్నది. ప్రహసనకర్త అరుణగిరినాథుని మాతామహుడు ప్రథమ డిండిమకవి. మన అరుణగిరినాథునికి ఈ డిండిమ కవిసార్వభౌమ బిరుదము మాతామహ పారంపర్యముగా లభించెను. విజయడిండిమ మను వాద్యవిశేషము వీరికి పారంపర్యముగా లభించిన గౌరవచిహ్నము.

ఇక రెండవ చరిత్రాంశము

ఈ ప్రహసనమందలి భరతవాక్యములో "దీర్ఘాయు ర్దేవరాయో ప్సవతు వసుమతీ చక్రమాచంద్ర తారమ్" అని యున్నది.

దీనిబట్టి యీ డిండిమకవి విజయనగర ప్రభువగు దేవరాయల యాస్థానములోనివాడని నిర్ధారింపవచ్చు! దేవరాయలను పేరుగలవారు విద్యానగర ప్రభువులలో పలువురున్నారు. కాని యీ హరిహరరాయల కుమారుడగు దేవరాయలు యొకడున్నా, తర్వాత అతని మనుమడగు దేవరాయలయందును, మాత్రమే రూఢముగా గనబడుచున్నది. ఈ రెండవ దేవరాయలకు ఇమ్మడి దేవరాయలని, ప్రౌఢదేవరాయలని, ప్రతాపదేవరాయలని నామాంతరములు గలవు. ప్రథమ దేవరాయలు క్రీ.శ. 1406 మొదలు 1422 వరకు, రెండవ దేవరాయలు 1423 మొదలు 1446 వరకు రాజ్యము చేసిరి.

ఇట్లే డిండిమ భట్టారకులు నలుగురైరు గనుచున్నారు. ప్రథమ డిండిమభట్టు మన యోగానంద ప్రహసనకర్తయొక్క మాతామహుడు. అతని తర్వాత ఆ బిరుదమును మన ప్రహసన కర్తయగు అరుణగిరినాథుడు ధరించెను. అరుణగిరినాథుని యనంతర మాతని సంతతివారు డిండిమ బిరుదాంకితులయిరి. అరుణగిరినాథుని పుత్రుడు రెండవ రాజనాథుడు (ఇతడు సాళువ నరసింహరాయల కాశ్రితుడై సాళువాభ్యుదయ మను 14 సర్గల మహాకావ్యమును సంస్కృత భాషలో రచించెను) ఈ రాజనాథుని కుమారుడగు రెండవ అరుణగిరినాథుడు (ఇతడు వీర నరసింహరాయ కృష్ణదేవరాయల కాలమువాడు, వీరభద్ర విజయమను డిమము రచించె) ఇతని కొడుకు మూడవ రాజనాథుడు (అచ్యుతరాయల కాలమువాడు, అచ్యుతరాయాభ్యుదయకర్త). తాను డిండిమ భట్టారకులని ప్రశంసించుకొన్నారు. ఈ డిండిమభట్టారకులందరు కర్ణాట రాజాస్థానములోనివారుగా యున్నారు. మూడవ డిండిమభట్టు సాళువ నరసింహరాయల కాశ్రితుడు (1485—1490) కావున ప్రహసన కర్తయగు రెండవ డిండిమభట్టు రెండవ దేవరాయల కాలములోని వాడనుట యేర్పడుచున్నది.

ఈ చరిత్రాంశము లిట్లుండగా, ఈ డిండిమ కవికి ప్రౌఢదేవరాయలని ప్రసిద్ధిగాంచిన యీ రెండవ దేవరాయలకు మన ఆంధ్ర వాఙ్మయ చరిత్రలో శ్రీనాథకవిసార్వభౌముని కిక్కిరి సంబంధ మేర్పడియున్నది.

శ్రీనాథుని చరిత్ర చెప్పునప్పుడు డిండిమకవి దేవరాయలను జేర్కొనక తప్పదు.

తెనుగులో శృంగార నైషధ భీమఖండ కాశీఖండ హరవిలాసాది మహాకావ్యముల నిర్మించిన శ్రీనాథ కవిసార్వభౌముని చరిత్ర యెరుంగని వారుండరు. ఇతడు 1380 మొదలు 1455 వరకున్నవాడని కవిచరిత్రకారుల నిర్ణయము. శ్రీనాథుడు యౌవనారంభమున కొండవీటి రాజ్యమునకు జేరి లబ్ధప్రతిష్ఠుడైన పెదకోమటి వేమారెడ్డి యొక్క మంత్రియైన మామిడి సింగనామాత్యు నాశ్రయించి యతనికి శృంగార నైషధము సంకితముచేసి, యతనిద్వారా పెదకోమటి వేమారెడ్డి యాస్థానములో ప్రవేశించి విద్యాధికారి పదవిలో విరాజిల్లెను. కొండవీటి రెడ్డి రాజ్యము 1424 ప్రాంతమున అస్తమించెను. శ్రీనాథుని కాశ్రయము నశించుటచే దేశాటనము మొదలుపెట్టెను. దేశసంచారము జేయుచు విజయనగర రాజ్యమునకేగి కర్ణాటాధీశ్వరుడైన ప్రౌఢ దేవరాయల సందర్శించి యాతని యాస్థానములోని డిండిమ భట్టారకు నుద్భట వివాద ప్రౌఢి నోడించి యతని కంచుఢక్కను (విజయ డిండిమమును) బగులగొట్టించి యా రాజుచే గనకాభిషేక సత్కారమునకు బడసి కవిసార్వభౌమ బిరుదమును గాంచెను.

ప్రౌఢదేవరాయల యాస్థానములోని డిండిమభట్టు విజయాది వృత్తాంతమును శ్రీనాథుని ఈ క్రింది ప్రసిద్ధ చాటుపద్యము వ్యక్తము చేయుచున్నది.

'దీనార టంకాల తీర్థమాడించితి
దక్షిణాధీశు ముత్యాలశాల,
పగులగొట్టించి తుద్భట వివాద ప్రౌఢి
గౌడ డిండిమభట్టు కంచు ఢక్క
చంద్రభూష క్రియాశక్తి రాయలయొద్ద
పాదు కొల్పితి సార్వభౌమ బిరుదు,
పలుకుదోడై తాంధ్రభాష మహాకావ్య
నైషధ గ్రంథ సందర్భమునకు,
ఎటుల మెప్పించెదో నన్ను నింకమీద
రావు సింగమహీపాల దీపశాల
నిండు కొలువున వెలకొని యుండి నీవు
సరస సద్గుణ నికురుంబ శారదాంబ!'

ఈ పద్యము రాయల సత్కారమందిన తర్వాత రాచకొండ ప్రభువగు సర్వజ్ఞసింగ భూపాలుని (రెండవవాడు 1425—1450 సం.) సందర్శించుటకు బోయిన సందర్భమున జెప్పినది. ఇందలి దక్షిణాధీశుడు—కర్ణాటాధీశ్వరుడు అనబడు విద్యానగర ప్రభువు ప్రౌఢ దేవరాయలు, గౌడ డిండిమభట్టు—యోగానంద ప్రహసనకర్త అరుణగిరినాథుడు. ఉభయులకు నడచిన ఆ వివాదము దేనిగూర్చినదో తెలియదు. అది సంస్కృత భాషలో శాస్త్రచర్చయై యుండునని యూహింపనగును.

రాయల సభాప్రవేశమునకు ముందు ముమ్మకవిని జూచి శ్రీనాథు డీ విధముగా జెప్పెను:

'పంపా విరూపాక్ష బహుజటాజూటికా
రగ్వధప్రసవ సౌరభ్యములకు,
తుంగభద్రా సముత్తుంగవీచీఘటా
గంభీర ఘుమఘుమారంభములకు
కళసాపురప్రాంత కదళీవనాంతర
ద్రాక్షాలతా ఫలస్తబకములకు,
కర్ణాటకామినీకర్ణహాటక రత్న
తాటంకయుగ ధాళధళ్యములకు,
నిర్నిబంధనిబంధమై నెగడు కవిత
తెలుగునను సంస్కృతంబున బలుకనేర్తు
ప్రౌఢ దేవేంద్ర రాయభూపాలవరుని
సమ్ముఖంబున దయజూడు ముమ్మ సుకవి!'

ఉభయ భాషా కవిత్వపటుత్వ మహత్త్వమేకాక—

'సంస్కృత ప్రాకృత శౌరసేనీ ముఖ్య
భాషాపరిజ్ఞాన పాటవంబు,
పన్నగపతి సార్వభౌమ భాషిత మహా
భాష్యవిద్యా సమభ్యాసబలము
అక్షపాదకణాదపక్షిలో దీరిత
న్యాయకళా కౌశలాతిశయము
శ్రుతి పురాణాగమస్మృతి సాంఖ్య సిద్ధాంత
కలిత వ్యుత్పత్తి గౌరవంబు
పూర్వకవిముఖ్య విరచితాపూర్వ కావ్య
భావరస సుధాచర్వణ ప్రౌఢతయును,

గలవాడని నాచికేతూపాఖ్యానకర్త దగ్గుబల్లి దుగ్గనకవి ప్రశంసవలన తెలియుచున్నది.

ఈ స్వర్ణాభిషేక సత్కారమును దర్వాతి రచనయగు కాశీఖండమున శ్రీనాథుడు,

'కర్ణాట క్షితిపాల మౌక్తిక సభాగారాంతరాకల్పిత స్వర్ణస్నాన జగత్ప్రసిద్ధ కవిరాట్పంస్తుత్యచారిత్ర' అని ప్రకటించుకొన్నాడు.

డిండిమము ఒక వాద్యవిశేషము. ఇది విజయచిహ్నము. డిండిమకవి రాజసభ కేగునపుడు వానికి ముందర ఈ వాద్యము మ్రోగింపబడును. ఇది కంచుఢక్కయని శ్రీనాథుని చాటుపద్యము తెల్పుచున్నది. మన డిండిమకవి 'బ్రహ్మాండభాండ చండ మండలిత విజయ డిండిమచండిముడు, కవి సార్వభౌముడు' అని యోగానంద ప్రహసనమువలనను, చేర చోళ పాండ్య దేశములలో ప్రథమారాధ్యుడు చిత్ర ప్రబంధ పరమేశ్వరుడు అష్టభాషా పరమేశ్వరుడు అష్టదిగ్విజయ పటహీకృత బిరుద డిండిమాడంబరుడు షడ్దర్శని పారగుడు అని సాళువాభ్యుదయమువలనను తెలియవచ్చుచున్నది. ఇట్టి కవిసార్వభౌము నుద్భట వివాద ప్రౌఢిని జయించి డిండిమమును బగులగొట్టించి కవిసార్వభౌమ బిరుదమును లాగుకొని కనకాభిషేక సత్కారమును గాంచిన మన ఆంధ్రకవి శ్రీనాథుని కవితా పాండిత్య శౌండీర్యమును వర్ణింప నలవిగాదు. ఈ చరిత్ర ఆంధ్రులకు గర్వకారణము. ఆంధ్ర ప్రశస్తిని సంస్కృత వాఙ్మయచరిత్రలో విజయడిండిమ ముతో మ్రోగించుచున్నది.

(మిగతా 6 వ పేజీలో)

'మహిషాసుర మర్దని'— అమరావతి దేవాలయంలోని ప్రాచీన శిల్పం

శాసనసభను రక్తి కట్టించిన పద ప్రయోగం

'వెధవ' పదప్రయోగోపసంహారాలతో ఇటీవల ఒకనాడు ఆంధ్రశాసనసభ ఒకింతసేపు రక్తి కట్టింది.

ప్రయోగం

'ఎవడో ఒకవెధవ లంచగొండి అయినంత మాత్రాన మొత్తం డిపార్టుమెంటుకు అంతా చెడ్డపేరు పెట్టడం సబబుకా'దని ఇరిగేషన్ మంత్రి అన్నాడు.

వెంటనే ఒకసభ్యుడులేచి 'వెధవశబ్ద ప్రయోగం సభా మర్యాదకు తగిందేనా?' అని అధ్యక్షుణ్ణి అడిగాడు.

అప్పుడు అధ్యక్షుడు 'వెధవశబ్ద ప్రయోగం సభా మర్యాదకు తగిందికాదు. నేనే ఆక్షేపిస్తుం చెప్పాలను కుంటున్నాను. ఈ లోగా సభ్యుడు ఒకడు ఆక్షేపిస్తుం చెప్పనే చెప్పాడు. కాబట్టి ఆ 'వెధవ' శబ్దప్రయోగాన్ని ఇరిగేషన్‌మంత్రి ఉపసంహరించుకోవాలి' అని చెప్పాడు.

ఇంతలో మరోసభ్యుడులేచి 'వెధవ అని మంత్రి ఎవరినీ పేరుపెట్టి పేర్కొనలేదు. మామూలుగా వాడారు. దానికి అంతఘరావాలేదు' అన్నాడు.

ఉపసంహారం

ఈ జేఘర్వామాటలు పట్టించుకోక మంత్రి ఇట్లా అన్నాడు. 'లంచంపట్టేవాడు వెధవ కాక మరొకడు ఎట్లా అవుతాడు అనే ఉద్దేశంలో నేను ఆ పదాన్ని ప్రయోగించాను. కాదూకూడదంటే దానిని ఉపసంహరించుకోవడానికి నా అభ్యంతరం లేదు.

ఈ ఉపసంహారణంవల్ల లంచంపట్టే వాళ్లని శాసన సభాంగణంలో కూడా వెధవలుగా పరిగణించ దానికి వీలులేదనీ, 'వెధవ' పదం సభామర్యాదకు అనుగుణమైంది కాదనీ తేలిపోయింది.

శాసనసభా మర్యాదకు అనుగుణమైంది అయినా, కాకపోయినా 'వెధవ' అనే పదాన్ని తెలుగు వారు చాలా విరివిగా వాడతారు.

అయితే తెలుగు నిఘంటువును చూచినా అందులో 'వెధవ' శబ్దం ఉండదు. ఆశబ్దమే లేనప్పుడు దాని అర్థంమాత్రం అందులో ఏమి దొరుకుతుంది?

స్త్రీ లింగం

కాబట్టి దీని అర్థానికి మనకు లోకవ్యవహారమే శరణ్యం కావాలి. లోక వ్యవహారంలో 'వెధవ' అనేది ఒక తిట్టుగా ఉంది.

తిట్టుల్లోనూ ఇదిఒక పెద్ద తిట్టుగా ఎంచబడుతూ ఉంది.

తెలుగు నిఘంటువుల్లో లేకపోయినా 'వెధవ' శబ్దం తెలుగుశబ్దమేకాదనీ, అది సంస్కృతంలోని విధవశబ్దం యొక్క వికృతి అనీ శబ్దవిదులు అంటారు.

విధవ అంటే భర్తను కోల్పోయింది అని అర్థం. పెనిమిటి లేకపోవడంకంటె స్త్రీకి దురదృష్టం ఇంకొకటిలేదు. కాబట్టే వెధవతనం అనేది స్త్రీ పరంగా పెద్ద తిట్టుగా ఉంటూ ఉంది.

పుల్లింగం

అయితే ఇక్కడ ఒక చిత్రం జరిగింది. 'విధవ' శబ్దం ప్రకృతిలో అనగా సంస్కృతంలో స్త్రీ పరమైన తిట్టుకాగా దాని వికృతి అయిన 'వెధవ' అనేది తెలుగులో పురుష పరంగా నే వాడుకలో ఉంది.

రచన:
శ్రీ ఆండ్ర శేషగిరిరావు

లోకంవాడుకలో వెధవ అనగా మగవాడు అనే అర్థం. శాసనసభలో 'వెధవ' పదన్ని ప్రయోగించినప్పుడు మంత్రి ఉద్దేశం మగవాడు అనే.

అది మర్యాదఅయినమాట కాదన్న శాసన సభ్యుడూ, అది జేఘర్వాఅయినమాటే అన్న శాసన సభ్యుడుకూడా వెధవ అనేదాన్ని పుల్లింగార్థంలోనే వాడారు.

ఈ 'వెధవ' శబ్దాన్ని ఆడదానికి వాడాలంటే దానికి ముండశబ్దాన్ని అనుప్రయుక్తం చేయాలి.

'వెధవ' అంటే మగవాడు అనిన్నీ, వెధవముండ అంటేనే ఆడది అనిన్నీ వాడుకలో అర్థం.

వికృతిలోనే 'వెధవ'కు ఈ కొత్త వింత అర్థరీ. ప్రకృతిలో 'విధవ' స్త్రీ పరమే అయిఉంది.

తిట్టు

ప్రకృతిఅయిన 'విధవ'కు వికృతి అయిన 'వెధవ' ఆడ, మగభేదాలు పనిగూడాయి కాని అంతర్యంలో రెండూ కూడా తిట్లే అయి ఉన్నాయి.

'వెధవ' శబ్దం తప్పు అనిన్నీ, వత్తు 'ధ' తెనుగులోలేదనీ, అందుచేత 'వెధవ' ను తెలుగులో సంప్రదాయ ప్రకారం పలకాలంటే 'వెదవ' అని తేల్చి పలకాలనీ వ్యాకరణశాస్త్ర మర్మజ్ఞులు అనడం కద్దు.

వత్తు 'ధ' కాకుండా 'వెదవ' అని తేల్చి పలికినా దాని అర్థంలో మార్పులేదు. వెదవ అనేది కూడా తిట్టే అనీ, తిట్టుల్లోనూ అది పెద్ద తిట్టనీ అంటారు.

మనది మల్లినాథునివంటి వ్యాఖ్యాతను ప్రసవించిన మహనీయమైన జాతి కాబట్టి 'వెధవ' శబ్దానికి మనలో వింత వ్యాఖ్యానం ఒకటి బయలు దేరింది.

అది ఏమంటారా?

వె=వెంటనే, ద=దవడమీద, వ=వడ్డించమని 'వెదవ' పదానికి మన వ్యాఖ్యాతలు చెప్పే వివరణ.

వెంటనే దవడమీద వడ్డించవలసిన దెంపకాయ పెట్టు పెట్టదగిన మనిషి అని.

'వెదవ' అనేది తిట్టు కాబట్టి ఆ తిట్టుతిట్టిన వానికి వెంటనే చెంపకాయ పెట్టవలసిందే అనే అర్థం అందులో గర్భితమై ఉందని పండితులయినవారు పెండితార్థంగా తేల్చి చెబుతారు.

పండితులైనవారు మత్సరపూర్ణమతులు కాబట్టి కొందరు పండితులు ఈవాదానికి ఒప్పుకోవడం లేదు.

వారు 'వెదవ' అని తేల్చి పలకడానికి వీలులేదనీ, దానిని వత్తు 'ధ' తోనే 'వెధవ' అని ఒత్తి పలకాలనీ గట్టిగా చెబుతున్నారు.

దీవెన

సైగా వారు 'వెధవ' అనేది తిట్టుకాక దీవెన అనిన్నీ చెబుతున్నారు.

'వెధవ' అనేది తిట్టుకాక దీవెన అనేవారు దానికి సైవ్యాఖ్యానంతో భిన్నమైన వ్యాఖ్యానం చేస్తారు.

వారి వ్యాఖ్యప్రకారం 'వె ధ వ' అంటే వెయ్యేళ్లు, ధనముతో, వర్ధిల్లు అని అర్థమని తెలుస్తూ ఉంది.

వెయ్యేళ్లు ధనములో వర్ధిల్లు అనే ఆశీర్వాదం యొక్క సామసీకృతరూపమట 'వెధవ అనేది.

లోక వ్యవహారంలో 'వెధవ' అంటే తిట్టు, దీవెన అనే రెండు వాదాలు ఉన్నట్లే శాసన సభలోకూడా, వెధవ శబ్దం సభామర్యాదకు భంగకరమైందని ఒకవాదం, అంత పర్వాలేదని మరో వాదం పొడసూపాయి.

గ్రంథకర్తల్లో

ఆంధ్రలోకంలోనూ, ఆంధ్రశాసనసభలోనూ మాత్రమేకాక 'వెధవ'నుగురించి ఈ ద్వైవిధ్యము ఆంధ్ర గ్రంథకర్తల్లో కూడా ఉన్నట్లు తరచుగా తెలుస్తూఉంది.

ఆంధ్ర గ్రంథకర్తలు కొందరు 'వెధవ'ను లాఘవ పరిచారు. మరికొందరు వెధవ మేలు ఎంచారు.

'వెధవ' మేలుఎంచిన గ్రంథకర్తల్లో గురుజాడ శ్రీపాద, పానుగంటి మున్నగువారు ఉన్నారు.

మేలెంచేవారు

గురుజాడవారు తమకన్యాశుల్కం నాటకంలో విధవల్ని పొగుడుతూ గిరీశంచేత ఒక ఆంగ్లగీతం బనాయించారు.

శ్రీ పాదవారు 'ఇల్లు పట్టిన వెధవ ఆడపడుచు' అనే శీర్షికతో ఒకకథవ్రాసి 'వెధవ'కు శీర్షిక గౌరవం ఇచ్చారు.

ఇక పానుగంటివారు వెధవకు ఇచ్చిన గౌరవ మర్యాదలు అనంతాలు.

వారి వాక్యాలు కొన్ని పరికించండి:

"వెన్నెవాసనములేనియిల్లున్నది. మందునాలేని యిల్లున్నది. సూయిలేని యిల్లున్నది. దేవతార్చనలేనియిల్లున్నది. మగవాడులేని యిల్లున్నది. పిల్లలేనియిల్లున్నది. విధవలేని ఇల్లుమాత్రము లేదు. వింతంతువే యింటికి బునాది. ఏటికి యెండల్లదాటిన విధవపున్యస్త్రీతో సమానులాలు. అనాథ సంబంధమైన దోషమంతయు నర్ధశతాబ్దములోపలనే. ఎందుచేతననగా స్త్రీలకు బుతు సంబంధమైన దోష మేబదితో గట్టువడును. అది యెప్పుడు కట్టువడిన యప్పుడు కన్యాత్వమన్నమాటయే. క్యాయనునది సువాసినియేకాదా? కాబట్టి ఆమె ఒడిలో పెళ్లికూతురుని గూరుచుండబెట్టి గౌరీపూజ జేయింప వచ్చును."

లాఘవపరచేవారు

ఇట్లా ఆధునికులైన ఆంధ్రగ్రంథకర్తలు ఎందరో 'వెధవ'ల మేలెంచి ఉన్నారు.

అయితే ఆధునికమైన సంస్కారానికి నోచిపుట్టని ప్రాచీనాంధ్ర గ్రంథకర్తలు కొందరు విధవల్ని తమతమ రచనల్లో లాఘవపరచి ఉన్నారు.

(మిగతా 7 వ పేజీలో)

చర్చలో కూనిరాగం:

ఏకవచన ప్రయోగం

"ఆరుద్ర"

కొంతమంది తెలుగు కవులు ఎంతగొప్పవాడైనా 'నీవు' అని ఏకవచనం ప్రయోగించి, పద్యాలలో సంబోధిస్తారు. అలా పిలవడానికి లైసెన్సు కవులకుందని విమర్శకులూ, ప్రజలూ, ఏకవచనంలో పిలిపించుకున్నా గొప్పవాడూ, సరిపెట్టుకుంటారు. అయితే, యిందులో తెలుగుతనం మాత్రం లేదు.

తెలుగువాడు మర్యాదస్తుడు. ఆతడికి ఎవరినెలా పలకరించాలో తెలుసు. కొత్తవాళ్ళతో పరిచయం చేసుకొనడంలో కలుపుగోలుతనం కనబరుస్తాడు. ముక్కూ, మొఖం ఎరుగనివాడిని ఆత్మీయుని గాచేసుకొనడానికి "మన దేవూరు?" అని ప్రశ్నిస్తాడు. పూరి పొలిమేరలలో ఇమిడిపోయే రాజ్యం పాలించే జమీందారులను ఏలినవారు "ప్రభువులు" అని మర్యాదగా సంభోదిస్తాడు. మరి పద్యాలలో 'నీవు' అనే ఏకవచన ప్రయోగం ఎలా వచ్చింది?

ఆంధ్రమహాభారతం లోని ఆదిపర్వాన్ని తీసుకుందాం. అందులో అవతారిక భాగాన్ని చూస్తే, నన్నయగారిని చూచి, రాజరాజనరేంద్రుడు భారతాన్ని "తెలుగున రచియింపుము" అని ఏకవచన ప్రయోగంతో ఆనతిచ్చినట్లూ, నన్నయగారు కూడా రాజరాజును చూసి, భారతి భారతీసముద్రాన్ని బ్రహ్మానైతం ఈదలేడు. "అయినను దేవా! నీ అనుమతంబున" రచిస్తాను అని ఏకవచన ప్రయోగంతోనే బదులు చెప్పినట్లూ కనబడుతుంది.

నన్నయగారి కాలంలోనుంచీ మర్యాదలు లేవా? పెద్దవాళ్ళనూ, గురువులనూ 'మీరు' అనక 'నీవు' అని పిలిచేవాళ్ళా? కాదే! అప్పుడూ పెద్దతరం, చిన్నతరం, అంటూ తారతమ్యం ఉండేది. మాట్లాడేటప్పుడు వినయవిధేయతలు కనపరిచేవారు.

నన్నయగారు లోకజ్ఞులు. వారికి సంభాషణలలో మర్యాదలు తెలియవనుకోవడం పొరపాటు. వారి కాలంలో పెద్దవాడిని "మీరు" అని పిలవడమే ఆచారమన్న సంగతి వారి రచనలలోనుంచే తెలుసుకోగలం. తాము రచించిన భారతభాగంలో ఆనాటి లోక వ్యవహారాలను నన్నయగారు సందర్భోచితంగా వాడుకున్నారు. దీనికి ఎన్ని ఉదాహరణలైనా ఇవ్వవచ్చును.

ఆదిపర్వం ప్రథమాశ్వాసంలోనే పురోహితుని కోసం అన్వేషించుతున్న జనమేజయుడు ఒక ముని పల్లెకు వెళ్ళి అక్కడున్న శ్రుతశ్రవసుడనే మహామునిని చూసి నమస్కరించి యిలా అన్నాడు:

"కరుణించి యిందు నాకుం
బురోహితునింగాగ మీ సుపుత్రు బవిత్రుం
బరమ తపోనిష్ఠు కుబా
సుర యష్టనియమాభిరాము సోమశ్రవసున్"

ఈ పద్యంలోని 'యిండు' అనేమాటనూ, మీ సుపుత్రుణ్ణి అనే మాటనూ గమనిస్తే, నన్నయగారి కాలంలో మహనీయులపట్ల మహారాజులు ఎటువంటి భాషను ఉపయోగించేవారో తెలుస్తుంది. మహాముని "మీ కుమారుణి యివ్వండి" అని జనమేజయుడు ప్రార్థించినట్లు వ్రాసిన నన్నయగారే రాజరాజు తనతో 'రచియింపుము' అని ఏకవచనప్రయోగం చేసినట్లు వ్రాస్తారా? అయితే, జనమేజయుడు చేసినది ప్రార్థన, రాజరాజు ప్రార్థించలేదు. ఆనతిచ్చాడు. అందుచేత నన్నయగారు అలా వ్రాశారు అని సరిపెట్టుకుందా మనుకున్నా, సంతృప్తి కలుగదు.

నన్నయగారు రాజరాజనరేంద్రుని కులబ్రాహ్మణులు. అంటే గురువులు. గురువుగారిని శిష్యుడు "మీరు" అని సంబోధించడమే నాటికీ, నేటికీ వాడుక. ఏకలవ్యుడి ఘట్టం చూస్తే, ఆనాటి మర్యాద కనబడుతుంది. ద్రోణుడు ఏకలవ్యుడి వద్దకు వెళ్ళాడు. వాడూ ఎదురుగావచ్చి ద్రోణునకు మ్రొక్కి, "యేను మీ శిష్యుండ, మిమ్మారాధించి యిష్విలువిద్య" నేర్చుకున్నాను అని పలికినట్లు నన్నయగారే వ్రాశారు.

ఆ కాలంలో కూడా, రాజులూ, గురువులూ, అధికారచిహ్నంగా 'రాయల్ వుయ్' వాడేవారు. ఏకలవ్యుడితో ద్రోణాచార్యులవారు "అట్లేని మాకు గురుదక్షిణ యిమ్ము!" అన్నారట. శిష్యుడు "మీరు" అనడం, గురువు "మేము" అనడం ఎంతో సముచితంగా ఉంది. ఈ ఔచిత్యమే నన్నయగారి లోకజ్ఞతకు నిదర్శనం.

—అన్నట్లు ఈ ఘట్టంలోనే ఇంకొంచెం ముందుగా ద్రోణాచార్యులవారివద్దకు అర్జునుడు ఆందోళనతో వచ్చి మొరపెట్టుకుంటాడు. అప్పుడూ గురువుగారితో శిష్యుడు మర్యాదగానే మాట్లాడుతాడు. "విలువిద్య నాకంటె మీ కగ్గలము లేకుండ నన్ను గరపుదుననిమున్ పలికితిరి" అంటాడు. ఇక్కడ 'పలికితిరి' అనే బహువచన ప్రయోగం గమనించ తగ్గది. ఆ తరువాతపద్యంలో "నా కంటెను, మా కంటెను లోకములో నధికుడు" కనబడ్డాడు అతడును 'భూకుం ప్రియశిష్యుడట!' అని అర్జునుడంటాడు. అయితే, ఈ పద్యంలో ఒక సంస్కృత సంబోధన వుంది. అది ఏకవచనంలోనే వుంది. ద్రోణాచార్యులవారిని అర్జునుడు 'అమిత్ర వచనా?' అని పిలుస్తాడు. సంస్కృతం వాడినప్పుడు ఉండేమోగాని, తెలుగు మాటలలో ఏకవచన ప్రయోగం నన్నయగారు ఇటువంటి మట్టాలలో వాడలేదు.

నన్ను ఉదహరించిన ఈ రెండు ఉదాహరణలవల్ల, నన్నయగారి కాలంలో రాజులూ, శిష్యులూ పెద్దవాళ్ళపట్ల ఏకవచనప్రయోగం చేయలేదని తెలుస్తుంది. క్రియనుకూడా సముచితంగా బహువచనంలోనే వాడేవారని ఈ ఉదాహరణలు నిరూపిస్తున్నాయి. కాబట్టి రాజరాజు నన్నయగారిని సగౌరవంగానే సంబోధించా డనుకుందుకు ఆస్కారం ఉంది. 'రచియింపుము' అనకుండా 'రచియింపుడు' అని మర్యాదగానే చెప్పివుంటాడు.

నన్నయగారి కాలంలోనే కాదు, తిక్కనగారి కాలంలోకూడా పూజ్యులను 'మీరు' అని సంబోధించటమే ఆనవాయితీ. తనకొలువులో చేరడానికి, వచ్చే ధర్మరాజుని విరటుడు ఎప్పుడూ 'మీరు' అనే పిలిచాడు. తిక్కనగారు ఆ ఘట్టమంతా అలాగే నడిపించారు. విరాటపర్వంలోనే కాదు,

[మిగతా 6 వ పేజీలో]



ప్రఖ్యాతిగాంచిన దంతవైద్యులు నిరూపించేరు

కాల్గేట్ క్లోరోఫిల్



చిగుళ్లను గట్టి పరుస్తుంది

నోటి దుర్గంధమును ఎక్కువ నమ్మకముగా పోగొట్టును! 'ఆస్మోస్కోప్' దంత పరీక్షల ద్వారా ఇతర టూత్ పేస్టులకన్న కాల్గేట్ క్లోరోఫిల్ టూత్ పేస్ట్ ఎక్కువ శక్తివంతముగా నోటి దుర్గంధమును పోగొట్టినట్లు తేలినది.

దంతక్షయమునకు కారణమైన క్రిములను నంహరించును! ముఖ్యముగా, భుజించిన వెంటనే కాల్గేట్‌తో దంతములను తోముకొన్న ఎడల దంతక్షయమునకు కారణభూతమైన క్రిములు నశించును.

కాల్గేట్ వారి ప్రత్యేకమైన తయారు వద్ధతిలో క్లోరోఫిల్ యొక్క పూర్తి లాభమును పొందండి...క్లోరోఫిల్ టూత్ పేస్ట్ లేక క్లోరోఫిల్ టూత్ పౌడర్ కొనండి!

కాల్గేట్ క్లోరోఫిల్ టూత్ పేస్టుతో దంతములను క్రమము తప్పకుండ తోముకుంటే యిందులోని సచేతనమైన క్లోరోఫిల్ చిగుళ్లను ఆరోగ్యముతో గట్టిగా నుంచును! ఇది ప్రపంచములోకెల్ల భారీ ఎత్తున టూత్ పేస్టు చేయుటలో ఎంతో అనుభవముగల వారిచే తయారుచేయబడిన మిక్కిలి మేలైన టూత్ పేస్టు!

ఇంతకు మించి సచేతనమైన క్లోరోఫిల్ కలిగివున్న మరొక టూత్ పేస్ట్ లేదు—
ఆహ్లాదకరమైన దీని రుచి పిల్లలకు హితవైనది!



TPA-G-10 TEL.

పాపికొండలు

(గత ఆదివారం సంచిక తరువాయి)

"ఎలాగైనా నన్ను వైద్యం చదివించటమే ముఖ్య మనుకొంటున్నారుకాని రోగుల సంగతి ఆలోచించటంలేదు. ప్రాక్టీసు తరతరాలు అవిచ్ఛిన్నంగా సాగిపోవాలన్న కారణంతప్ప నా వైద్యపు చదువుకు మరొక కారణం కనిపించటంలేదు.''

''లేకపోవట మేమిటి, ఉన్నది.''

కొంతసేపు ఎవరూ మాట్లాడలేదు. తండ్రి వాత్సల్యంతో ప్రారంభించాడు:

''మా ప్రొఫెసరుతోమాట్లాడుదామని ఇవాళ ఉదయమే వచ్చాను. మాట్లాడాను. చిల్లర పనులు ఒకటి రెండుంటే చూచుకొన్నాను. నీ ప్రోగ్రెస్ బాగానే ఉన్నదటగా... ప్రొఫెసరు చెప్పాడు.''

''ఇటీవల రాస్తే వస్తు ఇంటి చదివాను.''

''ఇలా ఉన్నావు, బాగుంది. ఈ రెండేళ్లు కూడ ఇలాగే కష్టపడితే డాక్టరువవుతావు. ఈ రోజుల్లో నన్నేందు కవస్థ పెడుతా? అన్నట్లు రోగి నిదానంలో పరవాలేదంటున్నావు. మా ప్రొఫెసరు అలాగే అన్నాడు. నా కేసొకటి ఉన్నది. నీ అభిప్రాయంకూడ వినాలని ఉన్నది.''

''ఇంతకూ నన్ను పరీక్షించ దలచుకొన్నా రన్నమాట!'' ప్రసాదు కొంత తడబడ్డాడు.

''ఈ కేసు అంత కష్టమయింది కాదులే. విని జాగ్రత్తగా ఆలోచించి చెప్పు. ఒక రోగి వచ్చి తన బాధ చెప్పాడు. సంవత్సరంనుంచి ఆకలి చచ్చిపోయిందట. తొమ్మిది నెలలనుంచి శుష్కిస్తున్నాడు. దాదాపు 20 పౌనులు తగ్గాడు. విరేచనం ఏ రెండురోజులకో ఒకసారట. అన్నం తిన్న తరువాత పొట్ట పైభాగంలో ఉబ్బరంగా ఉంటుంది.''

''వాంతి వస్తున్న ట్లుంటుందా?'' ప్రసాదు కుతూహలంతో అడిగాడు.

''లేదు.''

''వాంతి అవుతుందా ?''

''కాదు. కాని కడుపు పైభాగంలో ఏదో నిండుగా ఉన్నట్లుంటుంది.''

ప్రసాదు కొంచెంసేపు ఆలోచించి అన్నాడు:

''రోగికి కడుపులో కాన్సర్.''

''ఆపరేషన్ చేయవచ్చు నంటావా, శక్య ఆ స్థితికూడ దాటిపోయిందంటావా?''

''ఎక్స్‌రే పరీక్ష చేయాలి.''

''అయితే ఇదిగో!'' మార్కండేయులు తన సంచిలోనుంచి ఎక్స్‌రే నెగటివ్ తీసి అందించాడు.

''మేము ఇంకా అందక రాలేదు.''

''అయితే నేను చెబుతా విను. ఇదిగోపొట్టలో క్కడ ఈ భాగం దెబ్బతిన్నది. అంత్రముఖం క్కడ ఈ భాగం దెబ్బతిన్నది. కాని అడుగు ఇంతవరకూ బాగానేఉన్నది. భాగం కొంచెం ఎడమ్మ తక్కుకుపోయింది.''

''ఆ, కనిపిస్తూనే ఉన్నది.''

''ఈ స్థితిలో ఆపరేషన్ చేస్తావా?''

ప్రసాదు విషాదసూచకంగా నవ్వి అన్నాడు: నేనే అయితే ఆపరేషన్ చెయ్యను. ఈ బాధకూ ప్రపంచానికి అతీతం కావాలంటే మార్ఫియా మోతాదు మీమాత్రం కావలసి ఉంటుందో ప్రసన్నంగా రోగికి చెబుతాను. మీరైనా మరొక డాక్టర్లైనా ఆపరేషన్ చేసి మరికొన్నిమాసాలపాటు రోగిని అవస్థ పెట్టవచ్చు.''

''ఇంతకూ ఆపరేషన్ చేస్తామేఅనుకో. పర్యవసానం ఎలా ఉంటుంది?''

''ప్రాణం పోక తప్పదు. అప్పుడు కాకపోయినా ఆతరువాత నైనా అది అనివార్యం.'' ప్రసాదు నజ్జుకేకుండ చెప్పివేశాడు.

''రోగి ఎంతకాలం బ్రతుకుతా డంటా?''

''కడుపులో కాన్సర్ అయినప్పుడు నిక్కర్షగా ఇంత కాలానికి చనిపోతాడని చెప్పలేము.''

మార్కండేయులు నెగటివ్ తిరిగి సంచిలో పెట్టసాగాడు.

''ఇంతకూ నేనుచేసిన నిదానం సరిగానే ఉన్న దంటా రా?'' ప్రసాదు భయపడుతూ భయపడుతూ అడిగాడు.

''అలాగే తోస్తున్నది. మా ప్రొఫెసర్ది అదే అభిప్రాయం. స్వానుభవంకూడ అలాగే చెబుతున్నది.''

''స్వానుభవమా?'' ప్రసాదు తెల్లబోయాడు.

''అవును; ఆరోగి నేనే'', మార్కండేయులు నిబ్బరంగా కొడుకువంక చూచాడు.

ప్రసాదు కన్నుల్లో గిర్రున నీళ్లు తిరిగాయి. తండ్రి ముఖం చూడలేక తల వాల్చుకొన్నాడు. ''దారుణం, దారుణం!'' తనకు తాను సణుగుకొన్నాడు.

''దారుణమే కావచ్చు. కాని సత్యాన్ని దాయలేము. కాదని కళ్లు మూసుకొంటే ప్రయోజనం లేదు. బుద్ధిమంతుడైనవాడు తెలుసుకొని జీవితాన్ని పరిష్కరించు కొంటాడు. అంతకన్నా దారిలేదు. గుండె నిబ్బరం కావాలి. నీకు ఆ నిబ్బరంలేదు. నేను మోస్తున్న భారంకూడా అల్పం కాదు. అసలు ఆ భారం నీమీద వెయ్యకూడదనే ఉన్నది. కాని ఏమీ చెయ్యను తప్పటం లేదు. ఇంటికి వెళ్లుతాను. గంట గంటన్నరలో బండి ఉన్నది. ఇక్కడ సర్దవలసినవి సర్ది వచ్చి ఆపరేషన్ చేయించుకొంటాను. అయితే రోగం నయమవుతుందన్న నమ్మకం నాకేమాత్రంలేదు. మీ గురు శిష్యుల అభిప్రాయం కూడ అంతే కదా! మరి ఈ ఆపరేషన్ దేనికం టావా? నా విధి నేను నిర్వర్తించాలి. దుర్వహమైన నా బాధ్యత నేను తీర్చాలి. నీవుకూడ ఇలాగే ప్రవర్తిస్తావని ఆశ. నా అనంతరం కుటుంబభారం వహించాలి. ఇది అంత తేలిక కాదు. ఇన్నేళ్ళ సంపాదించినదంతా బ్యాంకు దివాళాతో తుడిచిపెట్టుకుని పోయింది. మిగిలి ఉన్న నీ కోర్సు పూర్తి చేసుకోటానికి ఏర్పాట్లు చేస్తాను. చదువు ముగించి నీవు కుటుంబ భారం వహించాలి. తోబుట్టువుల చదువు సంధ్యలు నెగ్గించాలి. మీ అమ్మకు అండదండగా నిలవాలి. ఇది అంత తేలిక కాదు. నాకే తల మునకలుగా ఉన్నది. నిజానికి ఏనిమిషానైనా కావాలనుకుంటే బయట పడగలను. చిన్న సిరెంజీతో నరక విముక్తి పొందగలను. మార్ఫియా ఏ మోతాదులో విమోచనం కలిగిస్తుందో తెలుసు. అయితే ఈ బాధ అంతా దేనికి? ఇదేగా నీ ప్రశ్న. నా జీవితభీమా మొత్తం నీకు సంక్రమించాలి. నీ చదువుపూర్తి కావాలి.

శ్రీ జి. వి. కృష్ణరావు

కుటుంబానికి ఆశ్రయం లభించాలి. కాదని నా సుఖం నేను చూచుకొంటే ఇన్స్యూరెన్సు డబ్బు ఎలా వస్తుంది? మన కుటుంబం ఏమవుతుంది? ఇందుకే సాహిత్యం సంగతి మరచిపోయి మెడిసిన్ పూర్తిచేయ మంటున్నాను. నీవంత పిరికివందవు కావని నా నమ్మకం.'' మార్కండేయులు నిన్నరంగమైన సముద్రమయ్యాడు.

''నాన్నగారు, నాన్నగారు!'' ప్రసాదు కంఠం శోకరుద్ధమైపోయింది.

''ఆ దుర్బలతే వద్దంటాను'' గీతోపదేశం కావించిన కృష్ణునివలె అతడు నవ్వాడు.

ఆ రాత్రి రెండుగంటల బండికి ప్రసాదు తండ్రిని పంపించి వచ్చాడు. అనుకొన్నట్లే మార్కండేయులు కన్ను మూశాడు. ప్రసాదు మనస్సును ఆకట్టుకొని మెడిసిన్ పూర్తిచేసి బయటపడ్డాడు. అప్పటికి తండ్రి ఇన్స్యూరెన్సు మొత్తంలో నాలుగువేలు మిగిలాయి. తండ్రి ఉండగా తన కుటుంబం లేదనుకోకుండా బ్రతికింది. తల్లి అప్పటి కర్చులకు అలవాటు పడ్డది. పెళ్ళి దండిచేయు ఒక్కసారిగా ఎలా మానుకొంటుంది? తన పెత్తనంలో కుటుంబానికి ఇరుకు నరుకులు కల్పించటం ఏమాత్రం ఇష్టం లేదు. ఉన్న డబ్బు తల్లికి అప్పగించాడు. సొంత ప్రాక్టీసు పెట్టుకోవాలంటే మెసలుబాటు లేదు. ఏమి చేయాలి? మానాభిమానాలు చంపుకొని ఆత్మీయులనుకొన్న మిత్రులను ఒకరిద్దరిని అడిగి చూచాడు, సహాధ్యాయుల సహాయం అర్థించాడు. లాభం లేకపోయింది. మరొకబస్తీకి వెళ్లి కాస్త ప్రాక్టీసుఉన్న డాక్టరువద్ద అసిస్టెంటుగా కుదిరాడు. సేవావృత్తి, సేవావృత్తే. అహర్నిశ వుకొని విశ్రాంత జాగృతితో మెలగ సాగాడు. వైద్యవృత్తిలో సంప్రదాయాలుగా నెలకొంటున్న అవకతవకలన్నీ గోచరింపసాగాయి. అవసరం లేకపోయినా రక్తమలమూత్రాదుల పరీక్షలకని రోగులవద్ద ఫీజులు వసూలు చేయటం, వాళ్ళ మందులుండగా ఖరీదు గల మందులు కొనిపించటం, పదిమంది రోగులకు సరిపడ మందులు ఒకరోగిచేతనే కొనిపించటం, రోగనిదానం చేయకుండానే తోచినమందులు కొనిపించటం, రోగి స్థితిమత్తుకనిపెట్టి నిపుణులన్నపేరు చెప్పి పదిమంది డాక్టర్లచుట్టూ తిప్పించి కన్సల్టేషన్ ఫీజుల్లో కమిషన్ కొట్టటం అతడు గమనిస్తూనే వచ్చాడు. కాని మాటాడలేదు. లోపల హృదయం కుయ్యో కుయ్యో మంటూనే ఉన్నది. ఒక్కొక్కప్పుడు బాస్ అతని సలహా అడిగేవాడు. అలాంటప్పుడు ప్రసాదు తెలివితేటలు ప్రదర్శించినా చిక్కే, ప్రదర్శించకపోయినా చిక్కే. రాజుగారితో విదూషకుడు చదరంగమాడినంత శ్రమపడాలి. బాస్‌కున్న జ్ఞానంలో వెయ్యోవంతు లేదన్నట్లు రోగులవద్ద ప్రవర్తించాలి. బాస్ పొరపడితే చాటుగా కలుసుకొని సూచనప్రాయంగా సరిదిద్దాలి. ఈ పాట్లన్నీపడుతూనే వచ్చాడు. కాని వైద్యంలో బాస్‌కంటె అతనిదే అందెవేసిన చేయి అని రోగులు గ్రహించటానికి ఎంతోకాలం పట్టలేదు. పైగా రోగులుకూడా ఇంజెక్షన్, కన్సల్టేషన్, ఆపరేషన్, మున్నైనవాటిల్లో ప్రసాదును అభిమానిస్తుండేవారు. ఈ పనులన్నీ బాస్‌కు కష్టంకలిగిస్తుండేవి.

ఒకసారి ఒక పెద్ద ఆఫీసరుభార్యకు రాకరాక 40వ పడిలో గర్భంవచ్చింది. ఇన్నాళ్లకు సంతానం కలగబోతున్నదన్న సంతోషం ఒకప్రక్కన, తల్లి ఆరోగ్యం ఎలా ఉంటుందోనన్న భయం వేరొక ప్రక్కన అంకురించాయి. అతడు ప్రసాదును ప్రత్యేకంగా కలుసుకొన్నాడు. తన భార్యకేసు సొంతకేసుగా తీసుకోవలసిందని కోరాడు. ప్రసాదు కాదని ఆమెను యజమాని అనుపత్రికి తీసుకు రావలసినదని సలహాయిచ్చాడు. తల్లి బిడ్డలన్న సురక్షితంగా అప్పగిస్తానని పూచీపడ్డాడు. అధికారి ఒప్పుకొనక తప్పలేదు. ప్రసాదు తనబాస్‌కు చెప్పి ఆమెను పేమెంట్‌పేషంటుగా నమోదుచేయించి వారాని కొకసారి వారింటికి వెళ్లి ఆమెను పరీక్ష చేసి తగిన సలహాలిస్తూ వచ్చాడు. మూడుమాసాల తరువాత ఒక అర్ధరాత్రాన కబురు వచ్చింది. అతడు తన సంచితో ప్రసూతిగృహంలో ప్రవేశించి తెలివితేటలు, చాకచక్యం ఉపయోగించి చికిత్సచేసి చైతన్యరహితంగా పుట్టినబిడ్డకు ప్రాణం, తల్లికి ఆరోగ్యం సమకూర్చాడు. అధికారి సంతోషించి తల్లి స్నానానంతరం అనుకొన్నఫీజుకు బాస్‌పేర ఒక చెక్కు, ప్రసాదుకు ప్రత్యేకపు కానుకగా మరొకరెండువందలచెక్కు అందించాడు. స్నేహాన్ని బట్టి ప్రసాదుకు ఆనపేరిట ఇచ్చిన చెక్కు తీసుకోక తప్పలేదు. బ్యాంకు గుమాస్తాద్వారా ఆ కానుక చెక్కుసంగతి బాస్‌కు చేరింది. అప్పుడే ప్రసాదు రోగికి ఇంజెక్షన్ ఇస్తున్నాడు. బాస్ అతన్ని పిలిపించి ''కంగ్రాట్యులేషన్స్'' అన్నాడు.

''దేనికంటారు ?'' ప్రసాదు తెల్లబోయి చూచాడు.

''జయప్రదంగా సొంతప్రాక్టీసు ప్రారంభించినందుకు. డాక్టరయినవాడికి యింతకంటె కోరదగింది ఏముంటుంది ?'' అతడు విషపునవ్వు నవ్వాడు.

''వెరీమెనీ థాంక్స్, డాక్టర్! ఇంతకూ సొంత ప్రాక్టీసుఎప్పటినుంచి ప్రారంభించమంటారు ? తమలాంటివారు కన్‌సల్టేషన్‌కువస్తే వెంటనే ప్రారంభించాలని ఉన్నది'' ప్రసాదు ముఖం జేవురించింది.

బాస్ ముఖాన నెత్తురుచుక్క లేదు. ''ఎవరితో మాట్లాడుతున్నావో తెలుసా ?''

''తెలియకపోవటమేమి, కనిపిస్తూనే ఉన్నదిగా ఆఫీసరుగారి కేసు మీకిప్పించాను. ఒప్పుకొన్న ఫీజుకూడ మీకు ముట్టింది. ఆతడేదో అభిమానం కొలది బహుమానం ఇచ్చాడు. మొహమాటం కొలది నేను తీసుకోక తప్పలేదు. అయితే ఇంత వరకూ నేను డాక్టరువృత్తే చేశానుకాని సి. ఐ. డి. వృత్తి చేయలేదు. అయినా బ్యాంకు గుమాస్తా నీ అకౌంటు ఎలాబయటపెట్టాడో కనుక్కొంటాను. కాస్త మీ పలుకుబడి ఉపయోగించి నిర్భాగ్యుడికి ఉద్యోగభిక్ష పెట్టండి. ఇంతకూ ఈనెల నేను పనిచేయటం అవసరమంటారా ?''

బాస్ ఇలా అవుతుందనుకోలేదు. కాస్త భయపెడితే అణగిమణగి ఉంటాడనీ, వీలైతే బహుమతిగా వచ్చిన రెండువందలు సొంతకాతాలో జమవేయించుకోవచ్చుననీ అనుకొన్నాడు. కాని కథ అడ్డం తిరిగింది. పైగా తన సర్వీసునుంచి మానుకొంటానని వెలసరి నోటీసిస్తున్నాడు. వాస్తవానికి ప్రసాదు వచ్చింతరువాత అతని ప్రాక్టీసు కొంతపెరిగింది. అలాంటి అసిస్టెంటును పోగొట్టుకోవటం తెలివితక్కువతనమే కాని మరొకటి కాదు. ఇంతలెక్క వచ్చింతరువాత ఈ నెలరోజులు ఉండిపొమ్మనటం తనగౌరవానికే భంగంకాదా ? ఒకవేళ ఉండమన్నా అతడు తన తొల్లిటి భక్తిశ్రద్ధలు చూపుతాడా ? వెంటనే పొమ్మంటే అతన్ని మరొకరు అసిస్టెంటుగా తీసుకోటానికి సందేహిస్తారు. తన్ను దిక్కరించి వెళ్లేవానికి తగినశాస్తి జరగాలి. ఇంతవరకు వచ్చినతరువాత వెనకాడటంలో అర్థంలేదు.

''అవసరమని నేను చెప్పను''.

ప్రసాదు రాజీనామా యిచ్చి వెంటనే బయటపడ్డాడు. నిరుద్యోగసమస్య మళ్ళీ ఎదురయింది. ఇంతా చదువుకొని తల్లిపై ఆధారపడటం అతనికి మనస్కరించలేదు. అచటినుంచి అతడు వెంకన్నగారుంటున్న బస్తీకి వెళ్లాడు. కాఫీకి, తిండికీ వాస్తూ రెండుమూడు నెలలు గడిపాడు. దారిద్ర్యమంటే ఏమిటో అతనికి అర్థమయింది. ఒకసారి అతడు వెంకన్నగారికి తటస్థపడ్డాడు. వెంకన్నగారికి కనబడ్డ పామును కలుగులో దాగనిచ్చేవాడుకాదు. కాబట్టి ఆరాతీశాడు. బసవయ్య గారి మనుమడనీ, యం. బి. బి. యస్.అనీ తెలుసుకొన్నాడు. అతనిస్థితిచూచి జాలిపడి తాను కొన్న భవనాలలో ఒకదానిలో ఆసుపత్రి పెట్టుకొమ్మని, వలసిన పెట్టుబడియిచ్చి నిలుకడమీద తీర్చుకోమన్నాడు. నాటినుంచి ప్రసాదు అక్కడే ప్రాక్టీసు సాగిస్తున్నాడు.

ప్రసాదు రోగిని, ఆగంతుకుని వెంటబెట్టుకుని కన్సల్టేషన్ గదికి వచ్చాడు. రోగికి చోళీ ముంగలి భాగం తడిసి ఉన్నది.

''అనవసరంగా భయపడుతున్నావమ్మా! పరవాలేదు. నేనున్నానుగా, కుర్చీలో కూర్చో! ఆ ఏదీ మరొకసారి చేయిచూడనీ!'' డాక్టరు రోగి చేయి చూడనారంభించాడు.

పశ్యంతి వెళ్ళి డాక్టరుదాపున నిలబడ్డది.

''ఏమిటిజబ్బు?'' శారద ఆగంతుకునివైపు తిరిగి ఆతురతతో ప్రశ్నించింది.

''ఏమీలేదండి! రాత్రినుంచి పాలు కారి పోతున్నవి. లోపలపిండం పోయిందేమోనని భయంగా ఉన్నది.''

''ఉండవయ్యా, నీయిల్లు నేలగట్ట! రోగిని ఏమన్నా అడగనిస్తావా, లేదా? ఏమమ్మా జున్ను ఎలాగుంది? కొత్తబెల్లం ఎక్కువ పడ్డదా, తక్కువ పడ్డదా?''

రోగి అవస్థపడుతుంటే డాక్టరు పరిహాసమేమిటని శారద, పశ్యంతి, ఆగంతుకుడు విస్తుపోయారు.

''తక్కువ పడితే ఆ జున్ను కొంచెం మాకు కూడా లభించేది. పడవలసిన దినుసులన్నీ సరియైన పాళ్ళలో పడ్డవి. అందువల్లనే అది మాదాకా రాలేదు. అంతేనా?'' డాక్టరు నవ్వాడు.

ఆ అమ్మాయి సిగ్గుతో తలవంచుకొన్నది.

''అవతల రోగి పరిస్థితి ఏమిటి? ఇవతల మీ పరిహాసాలేమిటి?'' శారద కోపంతో మందలించింది.

''అవును, నాకు పెట్టకుండా తింటే జబ్బు చేయదా ఏమిటి?'' డాక్టరు చిన్నపిల్లవానివలె బుంగమూతిపెట్టాడు.

ముగ్గురూ నివ్వెరపోయారు. రోగిణి సిగ్గుతో కుంగిపోతూ నమస్కరించి మెల్లగా అన్నది. ''జున్ను అనగానే ప్రాణాలులేచివచ్చాయి. కొంచెం ఎక్కువగానే తిన్నానండి.''

''ఆ పోకిరిపిల్ల ఉన్నదే ఆ శారదకు కాస్త బుద్ధి చెప్పు. ఇందాకటినుంచి నన్నేదో ఆడిపోసుకుంటున్నది.''

''ఇంతకూ లోపలిబిడ్డ క్షేమమేకదా?'' ఆగంతుకుడు ఆతురతతో అడిగాడు.

''అదిగులేమీ అక్కరలేదు. ఈ ఒక్కమ్మాయికి ఇప్పుడు ఏనిమా చేయిస్తాను. విరేచనం అయినసహనుక కాంపౌండరు మిక్‌స్చర్ ఇస్తాడు. రోజుకు మూడుసార్లు ఇవ్వండి. రెండురోజుల కొకసారి వచ్చి మందు తీసుకెళ్లండి. వారానికొకసారివచ్చి రోగి కనబడిపోవాలి. అన్నట్లు మిగతా యాభైరూపాయలు ఈసాయంకాలం పంపించండి. పశ్యంతీ! ఈఫీజు కాంపౌండరుకిచ్చి సుశీలను ఈమెకు ఏనిమా చేయమను.''

పశ్యంతి చీటికోసం చేయిచాచింది. ఆమె అరచేయి చూచి డాక్టరు చకితుడయ్యాడు. వెంటనే తెప్పరిల్లుకుని 'ఇక్కడే ఉండు నీతో పనిఉన్నది' అంటూ బెల్లు మోగించాడు. సుశీల వచ్చింది. ఆమెకు కర్తవ్యం నిర్దేశించాడు. రోగిణిని, ఆగంతుకుని వెంటబెట్టుకొని ఆమె డిస్పెన్సరీలోకి వెళ్ళింది. పశ్యంతికి చెమటలు పట్టాయి. డాక్టరు ఆమెను రెండు అరచేతులూ చూపమన్నాడు. వణకుతూ ఆమె రెండు అరచేతులూ ముందుకుచాచి, ''15 రోజులక్రిందట చూచుకొంటే అరచేతుల్లో ఈ మచ్చలు కనుపించాయి. అప్పటినుంచీ రాయని ఆయింటుమెంటు, వాడని లోషన్ లేదు. డాక్టరుగారు! ఆ బిళ్ళలనీ ఈ బిళ్ళలనీ తింటూనే ఉన్నాను. కాని పోవటంలే'' దని గద్గద కంఠంతో చెప్పింది.

''ఈమధ్య ఏకూళ్ళు కుడుస్తున్నా వేమిటి?'' డాక్టరు క్రీగంట శారదవంకకు చూచాడు.

పశ్యంతి కన్నులు బొటబొట వర్షించాయి.

''హాస్యానికైనా ఒక హద్దూ పద్దూ ఉండాలి డాక్టరుగారు!'' శారదముఖం జేవురించింది.

''మాగ్నిఫయింగ్ గ్లాసు ఒకసారి పట్టుకురా'' పశ్యంతిని డాక్టరు ఆదేశించాడు.

బీరువాలోనుంచి తెచ్చి ఆమె వణుకుతున్న చేతులతో అందించింది. అతడు ఆమెచేతిలోని ఎర్రడాగులు పరీక్షిస్తూ, ''లేచినవేళ చాలా మంచిది'' అన్నాడు.

''దేనికి? రెండువందలు పట్టి ఉడియుంగా వచ్చినవనా, నోటిదురద తీరిందనా?'' శారద అక్కసు వెళ్ళబోసింది.

''వలయకాలి ప్రత్యక్షమౌతుందనుకున్నాను.'' అతడు ముసి ముసి నవ్వులు నవ్వాడు.

''కాక కాక నీలాంటి పుణ్యాత్ములకే ప్రత్యక్షం కావాలి.''

''సరేకాని శారదా నీజాడ్యం ముప్పాతిక ముప్పీసం పోయిందిపో!'' అంటూ తలయెత్తక డాక్టరు పశ్యంతి అరచేతిమచ్చలు పరీక్షించాడు. వాటి అంచులు అల్లుకొని పోతున్నట్లు లేవు.

''వెనకటికి ఎవరో మోకాట మెడ నరంపట్టిం దన్నారట.''

''శారద మాటలకేమి గాని పశ్యంతి ఇటు చూడు. నీవు సరియైన ఆహారం తీసుకోవటం లేదు. దానివల్ల రక్తంలో కొన్ని పదార్థాలులోపించి ఈమచ్చలు వచ్చాయి. అంతేకాని మరేమీలేదు. భయపడకు. పాలూపండ్లూ పుష్కలంగా తీసుకో. కారాలు, పచ్చళ్ళుపూర్తిగా మానేయి. తెలిసిందా? వట్టిమందులవల్ల ప్రయోజనం లేదు. అర్థమయిందా? ఇంకా ఏడుపు దేనికి?''

''నిజమేనంటారా?''పశ్యంతి హసన్నయనాలు తుడుచుకొంటూ అడిగింది.

''నేను చెప్పినట్లు చెయ్యి. మళ్ళీ 15 రోజులకు ఆ మచ్చలు కనిపిస్తే నన్నడుగు. ఈగ్లాసు ఎప్పటిచోట పెట్టు.''

ఆమె మాగ్నిఫైయింగ్ గ్లాసు కొనిపోయి బీరువాలోపెట్టి లోపలికి వెళ్ళింది.

''డాక్టరు గారికి వైద్యమేకాక హస్తసాముద్రికం కూడ వచ్చు ననుకొంటున్నానే?'' శారద నవ్వింది.

''పరిహాసాల కేమిగాని ఒంట్లో ఎలా ఉంది? రాత్రులు సరిగా నిద్రపడుతున్నదా?''

''ఇంతకుముందే చెప్పారుగా రోగం ముప్పాతిక ముప్పీసం పోయిందని!''

''శాస్త్రప్రకారం అంతే. వాస్తవమేమిటో తెలుసుకోవాలిగదా?''

''మీ శాస్త్రాన్నే మీరు నమ్ముతారు గాని నామాట నమ్మరుగా?'' శారద చిలిపితనానికి దిగింది.

''ఇంతకూ తమరు వచ్చింది దేనికి?''

''పొట్లాటకు.''

''డాక్టర్ సాబ్! మీది స్టేడియమా, హాస్పిటలా?'' ధర్మారావు నవ్వుతూ రెక్క తలుపు నెట్టుకొని లోపలికి వచ్చాడు.

''మహాత్మా! సమయానికే వచ్చావు, రా కూర్చో!'' డాక్టరు మందహాసంతో ఆహ్వానించాడు.

''ఎవరిమీదనో కేకలు వేస్తున్నా వనుకొన్నానే కాని, సలహాలిస్తున్నా వనుకోలేదు. సారీ! 15 నంబరులోని మా పేషెంటును ఒకసారి చూసి వస్తా. మీకన్సల్టేషన్ పూర్తిచేసుకోండి!'' శారద ఎరుగున్నట్లు నటిస్తూ ధర్మారావు వెనుకకు మళ్ళాడు.

''కన్సల్టేషన్ అయిపోయిందిలే. ఆటుకూర్చో. నీతో మాట్లాడాలి'' డాక్టరు అతనికి ప్రక్కనఉన్న కుర్చీ చూపాడు.

''డాక్టరుగారూ! మరి సెలవు'' శారద లేచి నమస్కరించి బయలుదేరబోయింది.

''ఇంతకూ మీయిద్దరికీ పరిచయం లేదన్నమాట.'' డాక్టరు విస్తుపోయాడు.

''దేశంలో 40 కోట్ల జనాభా ఉంది.....'' శారద అరోక్తితో కదిలింది.

''అవునవును. శతకోటి లింగాలలో ఒకబోడి జంగం. చక్కగా అన్నావు. నేనే సెక్రటరీ నయ్యానని ఈమధ్య తెగనీలుగుతున్నాడులే.'' డాక్టరు పెద్దపెట్టున నవ్వాడు.

''బాగుంది వ్యాఖ్యానం! అనదలుచుకొన్నదేదో సూటిగా అనరాదూ? పద్య సాకు దేనికి?'' ధర్మారావు నవ్వాడు.

శారద బయలుదేరింది.

''ఇదిగో అమ్మాయి! అంత యీసడింపు పనికిరాదు. లోకంలో అంతా అందమైనవాళ్లే ఉంటారా?'' ధర్మారావుమీద డాక్టరు చిలిపి చూపులు గుమ్మరించాడు.

''అవునవును. కల్లుత్రాగిన ముసలికోతులు కూడా ఉంటాయి'' శారద వెంటనే నాలుక కరచుకొన్నది.

డాక్టరు దిగ్భ్రాంతుడయ్యాడు. శారద అంత మాటఅనేస్తుందనుకోలేదు. ధర్మారావుముఖంలో ముసిముసి నవ్వులు దోబూచులాడాయి. ఇంతలో పశ్యంతి, 'డాక్టరుగారు, డాక్టరుగారు!' అంటూ ఆందోళనతో గదిలోకి పరిగెత్తుకు వచ్చింది.

''ఏమిటే పశ్యంతి?'' ప్రసాదు తెప్పరిల్లుకుని ప్రశ్నించాడు.

''త్వరగా బయలుదేరాలి.''

''ఏదో ఎమర్జెన్సీ వచ్చినట్లుంది. క్షమించాలి. వస్తా.''

''సాయంకాలం ఉంటారా?'' ధర్మారావు డాక్టర్ని అడిగాడు.

''తీరుబాటైతే నేనే వస్తాను. అమ్మా శారదా! రేపొకసారి మళ్ళీకన్పించు'' ప్రసాదు పశ్యంతి వెంట రోగులదుగులవైపు వెళ్ళిపోయాడు.

''పాపం, గొంతుమీదికి ఏమి వచ్చిందో!'' శారద కర్తవ్యోన్ముఖి అయింది.

(సశేషం)

చారిత్రక సాహిత్యం

(5 వ పేజీ తరువాయి)

దీనిచే శ్రీనాథ ప్రౌఢదేవరాయ డిండిమభట్టారకులు సమకాలికు లనుట యేర్పడుచున్నది.

ఇక నీ ప్రహసనములోని వృత్తాంతము, కవితారీతి యెట్టిదో యించుక తెలుపుచున్నాను.

ఇందలి యితివృత్తము సోమవల్లి యోగానందుల క్రీడ. సోమవల్లి దామోదర భట్టారకుని భార్య, కులట, ఇంటికి వచ్చిన యతిథితో వలయిన మంత్రము జరిపెను. ఆ యతిథి యోగానందు డను మస్కరి. సోమవల్లీ యోగానందుల యసభ్య కాముకీ కాముక దుశ్చరిత్రము యితివృత్తముగా గలిగి యీ ప్రహసనము బండబూతులు, అవాచ్యశబ్దములు నిండిన శ్లోకముల తోడను సంభాషణలతోడను అశ్లీలమై పఠనయోగ్యము గాకున్నది. కాని యీ కాలపు సాంఘిక స్థితి కొంత యెరుకపడుచున్నది. మన డిండిమకవి కాలమున నిట్టి రచనలు బహుళముగా సంస్కృతాంధ్రములలో జూపట్టుచున్నవి. వామన భట్టు శృంగారభూషణ భాణము, శ్రీనాథుని క్రీడాభిరామవీథి, యోగానంద ప్రహసన సమకాలికములు. వామనభట్టబాణుడు శృంగారభూషణబాణమున బదర్శించినట్లుగా యోగానంద ప్రహసనములో తుంగభద్రాతీరమందలి హంపీ విరూపాక్షేశ్వరుని తిరునాళ్లలో జరిగెడు శృంగార విషయముల నిరూపించినాడు మన కవి.

యోగానంద ప్రహసనము చాలవరకు సభ్యమై మిక్కిలి హృద్యముగా నున్నదని శృంగారశ్రీనాథములో వేటూరి ప్రభాకరశాస్త్రిగారు వ్రాసిరి. హృద్యమనుటకు 'లోకోభిన్నరుచి' యన్న మేరకు అర్థముచేయవచ్చుగాని యిది సభ్యమనుట మాత్రము పొసగదు. గ్రంథము అమూలాగ్రము అసభ్యమని పరికించిన దెల్పియగలదు. చంద్రరేఖావిలాపాదుల దలదన్నుచున్న దీ ప్రహసనము. ఇట్టి దొకటి కాళిదాస అంబోదర ప్రహసనము సంస్కృతమున నున్నది.

ఇది యిట్లసభ్య శ్లోకములతో నిండి యుండుట విషయపూరితమై యుంటచే గాబోలు ముద్రితముగాక మూలబడియున్నది. దీని వ్రాతప్రతి యొకటి నాగరలిపిలో మదరాసు ఓరియంటల్ లైబ్రరీలో గలదు. మరి దీనికి కన్నడ లిపిలోను గ్రంథాక్షరలిపిలోను వ్రాతప్రతులు రెండున్నట్లు దెలియవచ్చెను.

ఈ ప్రహసనమునుండి యుదాహరించుట యసభ్యమయ్యు కొంచెము మేలైన వినోదప్రదమైన శ్లోకములు పంక్తులు చూపెద.

నాందిలోని దీ శ్లోకము

''కల్యాణాయా స్తు వః కామః,
కారుణ్యా ద్యస్య వాసవః,
ఏకం ప్రయు జ్యాహల్యాయాః,
పున ర్లేభే సహస్రథా.''

సభ్యులగూర్చి సూత్రధారుని పలుకులు :

''పణ్యస్త్రీ గృహమేధినః
పరవధూ స్వీకారనారాయణాః
పునసంభోగమహేశ్వరాః, గురువధూ
భోగక్షపాకాముకాః
వీకస్త్రీరతిపాండవాః హాయవధూ
రాగ్రాగమహీశ్వరాః,
పుత్రీ కామపితామహాః కథమమీ
సభ్యాస్సమ భ్యాగతాః''.

''అయే, సమాగత మనంగాగమ కనకనికషపాషాణైః మణిత సత్కారాదిమంత్రావర్తన మాంత్రికైః ఆక్తద్యూత దక్షైః విధికరణ కుశల వేశ్యాయత్తైః అభిసారికా శాలి కాశుకైః పుష్పిణీ పుష్పరస పుష్పంధయైః విధవాసురత విశ్వానాదరాయణైః పరదారభోగరసానుభూతి పరిభూతః పురుహూత ప్రశస్తి విస్తరైః సభాస్తారైః...''

ఆ కాలమున వ్యభిచారవృత్తి, అభిసారికాంగనా గూఢవేషములు, సురాపానము బహుళము. కాపాలిక క్షపణకులు మిలిసిరి యున్నారు. శైవాగము పారంగతుడగు డిండిమకవి యాకాలపు క్షపణ కాచార వర్తనముల బరిహసించుటకై ఈ ప్రహసనము వ్రాసియుండును గాబోలు.

కపట సన్యాసులంగూర్చిన వర్ణన :

కృత ప్రశిక్షణాదివా కృతకవేష భిక్షాటన చ్ఛలేన శఫలీ రీదృశం స్వపక మానయంత్యేధునిపీయ సరసాం సురాం నిశిచగూఢవేషోవధూః సరాగ మనుభూయతే బత వసంతి సన్న్యాసినః.

గురు శిష్యులకు జరిగిన కాముకవృత్తి చర్చలో మస్కరి చెప్పిన యీ వాక్యములు వినోద హాస్యప్రదములు.

'వత్స! న కిం శృంగారరసో దేవేష్వపి, శ్వశ్రూ స్వీకారకరణో నకిం నారాయణః, దుహితృధర్షణపరోహి నకిం ద్రుహిణః, అహల్యాభిసరణోద్యమో నకిం, వాసవః, గురుదారానుభూతి మహిమకరో నకిం హిమకరః, బడబాభిధువనకరో నకిం అహిమకిరణః, తపోధన వనితా తోన్మనా న కిం దమునాః, కందళిక వధూసురతోల్లాసో వ్యాసః.'

ఈ వాక్యములు మనుచరిత్రలోని 'వెలిపెట్టి రే బాడబులు పరాశరుబట్టి దాశకన్యాకేళి తప్పుజేసి' అను పద్యమును దలపించెడు. బహుశా, ఇట్టి దానిని చూచియే పెద్దన యట్లు వ్రాసెనేమో!

అహింసా పరమోధర్మః, రాజానుమతో ధర్మః, క్షపణకాచారం సుఖలేశవివర్జితమ్ — ఇత్యాది సూక్తులు గొన్ని యిందు గలవు. వినితో 'స్త్రియః సర్వాంగతో మేధ్యాః' ఇత్యాది హాస్యోక్తులు నవ్వుపుట్టించును.

ఇంచుక వాఙ్మయచరిత్ర కుపయోగించుచు, కపట సన్యాసుల దుష్ప్రవర్తనముల బ్రకటించుచు, మోహశృంగార ప్రియులైన యువకపాఠకులకు వినోదమును ఆనందమును గూర్చునది యీ యోగానంద ప్రహసనము.

సవరణ

ఆగస్టు 5 ఆదివారం కళాసాహిత్య విజ్ఞాన వేదికలో 'గ్రంథాలయోద్యమ నాయకుడు శ్రీ అయ్యంకి వెంకట రమణయ్య' అనే శీర్షికను వెలువడిన వ్యాసమును రచించినవారు శ్రీ తేకుమళ్ల రామచంద్రరావుగారు.

బాలవిహారం

రామతీర్థస్వామి

చిట్టితమ్ముళ్లూ! చిన్ని చెల్లాయిలూ నాకు తెలిసిన ఒక మహనీయుని జీవిత చరిత్రని మీకు తెలుపాలని ఉంది. మరి మీరుతెలుసుకుంటారా?

మీమీ క్లాసుల్లో లీడర్లు ఉంటారు గదూ! అట్లాగే మహాపురుషులు కూడ మనదేశానికి నాయకులు. వారిలో శ్రీరామకృష్ణ పరమహంస వివేకానంద, శ్రీరామతీర్థ, గాంధీ మొదలైనవారు. మనకు సుపరిచితులైన మహనీయులు. వీరిలో యిప్పుడు మీకు శ్రీరామతీర్థ స్వామినిగురించి చెబుతాను. ఇలాంటివారి జీవన విధానం, ఉపన్యాసాలు మొదలైనవి తెలుసుకొని ఆచరించగలిగితే కొంతవరకైనా మనం వారి మహనీయతలో భాగం పంచుకోగల మనుటలో సందేహం లేదు.

దేశకాల పరిస్థితులు అల్లకల్లోలంగాఉండి, దేశ శాంతికి, దేశ కళ్యాణానికి భంగం వాటిల్లబోతున్న సమయంలో యిట్టి మహాపురుషులు ఉదయించి, విశ్వ కళ్యాణం, సుస్థిర శాంతి స్థాపన కాగానే అస్తమిస్తుంటారనేది మీకు తెలుసు కదా! అలాంటి మహ నీయులలోఒకరే శ్రీరామతీర్థస్వామి.

రామతీర్థ స్వామి జీవితం అరణ్య కేదారాల్లో శృతి గలిపి విశ్వశాంతి ప్రేమల వర్షిస్తూ సాగిన ఒక జానపద గీతం, పంజాబు దేశంలోని గుజ్రాన్వాలా జిల్లాలోని మురలివాలా గ్రామంలో1873 లో ఒక నిరుపేద బ్రాహ్మణ కుటుంబంలో జన్మించారు. వీరి తండ్రి గోస్వామి హీరానందుడు. తులసీదాసు కూడా వీరి వంశ వృద్ధుడే. రామతీర్థగారు పుట్టిన కొద్ది రోజులలోనే వీరితల్లి పరమ పదించడంవల్లఆవుపాలతో ఈ యనను పెంచారు.

ఆయన బాల్యమంతా నిరంతర విద్యా కృషిలో గడిచింది. పెద్ద పెద్ద తరగతులలో తండ్రి తగినంత సహాయం చేయలేక పోవుటచేత విద్యార్థి జీవితం కటిక దారిద్ర్యంతో గడిచింది. ఒకొక్కొ రెండు లాగులు, ఒక తలపాగా యివి ఆయన దుస్తులు. లాంతరు నూనెకని, ఒక్కొక్కసారి అన్నం కూడ మానేవారు. వారాల తరబడి పస్తులుండేవాడు. అంత క్లిష్ట పరిస్థితిలో కూడా ప్రశాంతితో, ఓర్పుతో, గంటలు గంటలు చదువుతూ కళాశాలలో కాలం గడిపేవారట. కాలేజీలో చదివే సమయంలో కూడ కేవల పాఠ్య గ్రంథాలే కాక ఎన్నో వేదాంత, తార్కిక గ్రంథాల్ని పఠించారు. 24 గంటల్లో ఏ ఒకటో రెండో గంటలు మాత్రం నిద్రించే వారట.

ఈ విధంగా యిరవయ్యో ఏడు వచ్చేసరికి గణిత శాస్త్రంలో ఎం. ఏ. పట్టం పొందారు. పిమ్మట గణిత శాస్త్రంలో ప్రధానాధ్యాపకుడుగా నుండి 1899 సం. అంతంలో అరణ్యవాసం చేస్తూ రామతీర్థుల వారు సన్యసించారు. ఇంకొక సంగతి చెప్పడం మరచాను. వీరు విద్యార్థిగాఉన్నప్పుడు అధ్యాపకుల సహాయం లేకుండానే లెక్కలు చేయాలని ఒక ప్రతిజ్ఞ పూనారట. కళాశాలలో యిది చాలా కష్టం. యిది ఎందుకంటే కొన్ని సమస్యలు అధ్యాపకులకే పరిష్కరించడానికి రావు. అలాంటివి వీరు అహోరాత్రాలు పరిశ్రమచేసి సాల్వ్ చేసేవారట. ఒక రోజు ఎంత చేసినా ఒక సమస్య తీరకకాక పోయేసరికి యింటి కప్పుమీది కెక్కి, తదేక ధ్యానంలో కూర్చుండిపోయారట. అప్పుడు ఆ యునకు భావంతట్టి వెండనే వచ్చి ఆ సమస్యను చేసుకొన్నారట. ఇటువంటి తదేక నిష్ఠ ఆయన పరిశ్రమ చేశారు.

విశ్వవిద్యాలయంలో ఉన్నత పరీక్షల్లోఉత్తీర్ణుడు కావడమే కాకుండా హాఫీజ్, మౌలానా, రూమీ, మహర్షి, ఉమర్‌ఖయ్యాం మొదలైన ప్రసిద్ధ పారశీక తాత్త్వికకవుల రచనలన్నీ ఆయన జీర్ణించుకొన్నారు. ప్రాచ్య, ప్రాశ్చాత్య, వైదాంతిక,సాహిత్యమంతా ఆయన ఆకళింపు చేసుకొన్నారు. హిందీ, ఉరుదూ, పారశిక, పంజాబీ కావ్యాల్లోని సౌందర్యాన్ని సంపూర్ణంగా దర్శించారు.

తీవ్ర పరిస్థితుల వల్ల నిరంతర శ్రమ వల్ల తీర్థరాముల ఆరోగ్యం చెడిపోయింది. ఆయన ఎం. ఏ. ప్యాసై వచ్చే సరికల్లా ఎముకలప్రోగైన ఆయనను చూసి ఈ అస్థిపంజరంలో ప్రాణం ఎలా కొట్టుకుంటుందా అని ఆశ్చర్యపడేవారట చూచినవారు.అయితేఆయననిత్యంక్రమవ్యాయామంతో క్రమాహారంతో తిరిగి ఆరోగ్యం పొందారు. నూతన వ్యాయామ రీతులు కనిపెట్ట గలిగారు. ఇంకొక నిముషానికి శరీర పరిత్యాగం చేస్తారనగా కూడా వ్యాయామం చేశారట. ఆయన సన్యాసిగా ఉన్నప్పుడు రోజుకు40 మైళ్లు నడిచేవారు. ఒకసారి వినోదార్థం 40మైళ్ల పందెంలో పరుగెత్తి పోటీ చేసిన సైనికుల కంటె రెండు గంటల ముందే గమ్యస్థానం చేరగలిగారట. కౌపీనమాత్రపరిధానుడై ఒక గొంగడి మాత్రం కప్పుకొని స్వామి గంగోత్రి, యమునోత్రి, బదరీనాథ శిఖరాల నధిరోహించారు. మంచుపెళ్లలపై దుప్పటి పరుచుకుని అలాగే పండుకొనేవారట. యమునోత్రి నుంచి గంగోత్రికి హిమ వాహినులలో నడిచి పోయినారు. వేళ్లు కొంకర్లు పోయే మంచు గడ్డల్లో నివసించారు. కొండ గుహల్లో నిద్రించేవారు. అరణ్య గర్భాల్లో నివసించేవారు.

అర్థరాత్రులందు స్వామి ఆసనం మీదినుంచి లేచి కాటుకలాంటి కటిక చీకటిలో, ఛాయరాని కీకారణ్యాల్లో నిర్భయంగా నడుస్తుంటే పులులు సైతం భయపడి పారిపోయేవట.

రాముని వ్యక్తిత్వం ఒక ప్రచండమైనఅగ్ని పర్వతం లాంటిది.కొన్ని నెలల పర్యంతం మహా మౌనంలోఉండి హఠాత్తుగా పర్వతం బ్రద్దలైనట్లు తన దివ్యభావాలను బహిర్గతం చేసేవారు. ఆయన ఒక్కొక్క పలుకు అనాఘ్రాత పుష్పంలాంటిది. ఆయన నిరంతర ఏకాంతాభిలాషి. జలజలమని నృత్యం చేసే ఆ కొండ వాగులనూ, అనంత నీలాకాశమును చూస్తూ కొండ రాళ్ళ మీద సంధ్యారాగకాలం పండుకొని నిమీలిత నేత్రుడై శాంతినిముగ్నుడై వుండే వాడట.

స్వామి మాధుర్యం అని హృదయపూర్వమైంది. ఏ జాతివారైనా, ఏ కులస్థుడైనా వీరిని ఆత్మబంధువుగా చూసుకొనే వారు.

ఆయన మనోజ్ఞ సందర్శనంలో ఉన్న యింకో గొప్ప విషయం భావనా స్వాతంత్ర్యము. స్వామి ఏది చెప్పినా ఊహించి చెప్పేవారు కాదు. ప్రతి వాక్యం ఆయన జీవితానుభవంలోంచి వస్తుంది. ''ప్రతివ్యక్తి తన జయాపజయాల ద్వారా తన జీవితానుభూతులద్వారామాత్రమే దైవసాన్నిధ్యం పొందవలసి వున్నది. ''జీవితమే సర్వోత్కృష్ట నిరూపణ''మని ఎలుగెత్తి చాటిన మహనీయుడు.

రెండు సంవత్సరాలు హిమవత్పర్వతాల్లోగడిపి పిమ్మట ప్రజల మధ్యకు వచ్చి తాను కనుగొన్న బ్రహ్మానందాన్ని ప్రజలకు పంచి పెట్టారు. టోకియోలోని ఒక క్రైస్తవ ప్రవక్త వీరిని ప్రశంసిస్తూ ''పరవశ వేదాంత ప్రవక్త'' అని పేర్కొన్నారు. అమెరికాలో రెండు సంవత్సరాలున్నారు. శాన్‌ఫ్రాన్సిస్కోలో చాలా ఉపన్యాసాలు యిచ్చారు. అమెరికాలో ఉన్న రెండు సంవత్సరాలూ చాలా ఏకాంతంగా గడిపారు. ఎంతో నిరాడంబరంగా జీవించేవారు. అమెరికాలో స్వయంగా కట్టెలు కొట్టుకొని నెత్తిన పెట్టుకొని తెచ్చేవారు. ఈయన దివ్యోపన్యాసాలను అభినందిస్తూ పత్రికల్లోవ్రాసిన రచనలను చూచి వాటన్నింటినీ కట్టకట్టి శక్రమెంటో నదిలో పారవేశారట కిట్టనివారు.

1905 లో మాతృదేశానికి, జీవిత విధానాలన్నిటిలో నిర్మాణాత్మకంగా కృషి చేయటం, ఐక్య కార్యాచరణ అనేవి దృష్టిలో పెట్టుకొని వచ్చారు. ఈయన జీవితంలో ఇంకా ఎన్నో మహోత్కృష్టమైన సంఘటనలున్నను స్థలాభావంచేత ఇక్కడ తెలుపుటకు వీలు లేదు. కావున స్వామివారి ఉపన్యాసములు మీకు ఎక్కడైనా లభించిన తప్పక చదవండి, అందులో మన జీవిత సమస్యల కెన్నిటికో సమాధానాలు దొరుకుతాయి.

ఆయన తన స్వానుభవంలో ఈ క్రింది మాటలు చెప్పారు.

''నిరంతర కృషి, సంతత పరిశ్రమ, సంపూర్ణ వ్యాసంగం, యివికార్యసిద్ధి కొక మూలరహస్యం. కృషిచేయందే నీవెన్నడూ దేన్నీ సాధించలేవు. కృషి అంటే ఏమిటో దీపం చక్కగా బోధిస్తుంది. తనశరీరాన్ని, తనవత్తిని, తన చమురును నిరంతరం దహించి వేయడం ఆచేతనే దీపమంత ప్రకాశవంత మగుచున్నది. నిరంతర కృషిలో అది తన శరీరాన్ని హుతి చేస్తుంది. ఒకనిముషం అది బద్ధకపునితే, ఒక నిముషం శరీరాన్ని దాచదలిచితే అంతా అంధకార మవుతున్నది. తేజోవిహీనం అవుతున్నది. పరాజయం, విఫలత్వం సంభవిస్తున్నవి. నీ నిరంతర కృషివల్ల, నీ కార్య కలాపాల ద్వారా, నీ నిత్య జీవితం వల్ల నీ కండరాల్ని దేహాన్ని భస్మపటలం చేయాలి'' అని బోధించారు. మనం మన విద్యార్థిదశలో దీనిని ఆచరణలో పెడితే తప్పక ప్రతిఫలం లభించ గలదు. రామతీర్థులవారు చెప్పినట్లే తమ దేహాన్ని దగ్ధీభూతం చేసి అఖండప్రతిభతో వెలుగొందారు. వత్తి పెద్దదైతే, ఎక్కువగా ప్రకాశిస్తే దానిలోనూనె తొందరగా ఐపోయి దీపం త్వరగా ఆరిపోతుంది గదా! అట్లాగే ఆయనకు మనకు తన స్వానుభవం ద్వారా సంపాదించిన మహోత్కృష్టమైన సందేశాలనే అధిక ప్రకాశాన్నందచేయటం వలన అచిర కాలంలోనే తన 33 వ సం. లోపరమ పదించారు. 1906 అక్టోబరు దీపావళి పుణ్యదినంనాడు స్నానంచేస్తూ పొంగులుపొరుతున్న గంగానదిలోమునిగిపోయారు.

ముందు మనం మహనీయుల జీవితవిధానాన్ని, వారి ఉపదేశాలను ఆచరిస్తే, మనందరం మంచి వాళ్ళం ఐపోతాం. అప్పుడు దేశాన్ని బాగుచేయాలనే సమస్య ఉండదుగా. ఎందుకంటె మనందరం కలిస్తేనేగా దేశంఅయ్యేది. మహనీయుల ఉపదేశాలున్నాయే చూశారా! అవి మొదట క్వినైన్ మాత్రలంత చేదుగాఉన్నా, అవి చలిజ్వరాన్ని పోగొట్టటానికెట్లు దోహదమిస్తాయో అట్లాగే ఉపదేశాలు మన జీవితసమస్యల్ని పారద్రోలటానికి బాగా ఉపకరిస్తాయి.

— కె. ఉమాకుమారి, బాపట్ల.

సుభాషితాలు

అలులేనివానికిల్లు, వినయ విశ్వాసములులేని కొడుకు, జాతకములేని జ్యోతిషచర్య వ్యర్థము.

• • •

చెడుమంత్రివలన రాజ్యము, మదపుటేనుగువలన గ్రామము, మేనమామవలన సర్వస్వము, బావమరదివలననిల్లు నాశనమగును.

• • •

ఓర్పునకు మించిన తపస్సు, తృప్తికి మించిన సౌఖ్యము అధికాశవంటి వ్యాధి, దయను మీరిన ధర్మములేదు.

• • •

దెబ్బ గలచోట నొకదెబ్బతగులుట, సిరిపోయిన నాకలిహెచ్చుగుట, ఆపదలందు వైరమధికమగుట, కష్టములపై కష్టములు వచ్చుట సహజము.

సేకరణ: ఓలేటి మనోరంజకం, మదనపల్లి

విజయవాడ బాలవిహారం

స్థానిక సమావేశం

ఆగస్టు 15 వ తేదీని స్వాతంత్ర్య వార్షికోత్సవం సందర్భంగా మా ఇంటిలో (14—13—9 కుటుంబరావువీధి, హనుమాన్ పేట, విజయవాడ) సాయంత్రం 3—30 గంటలకు సమావేశం జరుగుతుంది. కనుక తమ్ముళ్లు, చెల్లాయిలు రావాలని కోరుతున్నాను. ఆగస్టు 15 ప్రాధాన్యం గురించి సభ్యులు ప్రసంగించవచ్చు. —అన్నయ్య

అనంతపురంలో బాలవిహారం

అనుబంధ శాఖ

''ఆగస్టు 19 వ తేదీ ఆదివారం అనంతపురంలో బాలవిహారం అనుబంధశాఖ యేర్పాటు చేయబోతున్నాము. స్థానికంగావున్న బాలవిహారం సభ్యులంతా 19—8—62 ఆదివారం ప్రొద్దున 9 గం. లకి లలితకళాపరిషత్తులో కలియవలెనని'' తమ్ముడు చక్రవర్తి పి. యస్. వేణుగోపాల్ బి. ఏ. కోరుతున్నాడు.

కుర్చీలో కూనిరాగం

(5 వ పేజీ తరువాయి)

ఉద్యోగపర్వంలో కూడా ఇటువంటి ఔచిత్యాన్ని తిక్కనగారు ప్రదర్శించారు. ద్రుపదుడు శ్రీకృష్ణునికి తండ్రివరుస వాడు. అందుచేత కృష్ణుడు అతణ్ణి ఎప్పుడూ ''మీరు'' అని పిలిచినట్లే తిక్కనగారు వ్రాశారు. ఈ వాక్యాలు చూడండి.

'ద్రుపదు నాలోకించి మీరు మా కెల్లవారికి గురుస్థానంబు, మీమాటయునిన ధృతరాష్ట్రుండు బహుమానంబుసేయు, విమ్ము శాంతనవుండును గొనియాడు, మీయందు ద్రోణ కృపాచార్యులు సఖ్యంబు వాటింతురు' ఇలాగే ద్రుపదునిపట్ల కృష్ణుడు ఔచిత్య పేశలమైన బహువచనమే ప్రయోగించాడు.

అయితే, కొన్ని మినహాయింపులు లేకపోలేదు. తన కొలువులో చేరడానికి వుందు కంకుభట్టుని ''మీరు'' అన్న విరటుడు దక్షిణగోగ్రహణ ఘట్టంలోనూ, తరువాత 'నీవు' అనడం కూడా కనబడుతుంది. విరటుణ్ణి సుశర్మ ఓడించాడు. బంధించాడు. అప్పుడు ధర్మరాజు తమ్ముల సహాయంతో సుశర్మని ఓడించి, విరటుణ్ణి విడిపిస్తాడు. కృతజ్ఞతాసూచకంగా విరటుడిలా అన్నాడట: ''మానము ప్రాణము గావితి దీనికి సరిగా నీ మదికి ప్రియమొనగంగా'' ఏదో కాదు ఏదైనా చేస్తాను. ఇక్కడ 'నీ మదికి' అన్న మాట తిక్కనగారు వ్రాసినదేనా ? అది యుద్ధభూమి. అప్పుడు విరటుడి పరిస్థితి 'ఆదరము సంభ్రమము, మోదము, తన మనమున ముప్పిరిగొన్న తరుణం'' అందుచేత ఏకవచన ప్రయోగం చేశాడా !

ఉత్తర గోగ్రహణం విజయవంతంగా తన కుమారు డాపినవార్త విన్నాక విరటుడు కంకుభట్టుతో జూదమాడుతూ కూర్చుంటాడు. కంకుభట్టు ఉత్తర కుమారునివిజయాన్ని కొంత శంకిస్తాడు. అప్పుడు విరటుడు ''ఇంతవట్టు సైరించి తీవుగాన, యింక నీ మాట లాడుగుము కంకుభట్ట !'' అంటాడు. ఇది కోపంతో అన్న మాట. అందుచేత 'ఈవు' ''నీ మాటలు'' అనే ఏకవచనప్రయోగా లున్నవనుకుందామా ?

సంభాషణలలో కొంతదాకా'మీరు—మీరు' అంటూ ఆ నోటితోనే 'నీవు' అనడం కూడా మన కావ్యాలలో పరిపాటి. పాల్కురికి సోమనాథుడు తన బసవపురాణంలో ఇలా వ్రాశాడు. ''నారదుడు శివునకు భూలోకవృత్తాంత మెరింగిస్తూ, ''నరలోకమున నుమానాథ ! మీ భక్తిచరిత మేమియును విస్పష్టంబుగాదు... యిది కారణముగాగ నీశ! మీ భక్తి తుదమొదలిదియన దోపదెవ్వరికి''అని చెప్పాడట. ఉన్నట్టుండి ఆ సంభాషణలోనే ఆ నారదుడే ఆ శివుణ్ణి ''నీవ ప్రసన్నుండవై వచ్చి లోకపావనంబుగా భక్తి భావింపవలయు'' అంటాడు. ఇందులో 'నీవ' అనేమాట ప్రాస యతి స్థానంలో ప్రాసస్థానంలో వుంది.

దేవుణ్ణి కొంతసేపు 'మీరు' అనటం, వెంటనే 'నీవు' అనడం తరువాత రచనలలోకూడా కనబడుతుంది. సింహగిరి వచనాలలో ''మీ దాసులకు కులగోత్రం బెన్న నేమిటికి ?'' అనే బహువచన ప్రయోగం కనబడుతుంది. శఠగోప విన్నపములలో ''అఖిలాండకోటి బ్రహ్మాండనాయకా నీకు పునఃపునః ప్రదక్షిణ నమస్కారంబులు. శరణాగత వజ్రపంజరా ! నా దురితంబులు ఖండించి, మీ దాసానుదాసులకు దాసుండనై వర్తించే బుద్ధిపుట్టించి, నా దుర్గుణంబులు మూడక, మీ పతితపావనబిరుదు ప్రతిష్ఠించి, పతితుండనైన నన్ను రక్షింపవే ఆశ్రితజన మందారా!'' అని ఏకవచన, బహువచన మిశ్రం కనబడుతుంది.

కవిసార్వభౌముడు శ్రీనాథుడు భీమఖండంలో ఈవచనాలవంటి చూర్ణిక రచించాడు. అందులో ''... ... కంఠేకాల ! మీ కంఠమూలంబున గలుగవలెదండ కైవడం గనుపట్టు ...'' అని పూజ్యతచూపే బహువచనం ప్రయోగించి, పోను పోను ''ముక్కంటి ! నీకు మొక్కులు, శివా! నీకు నమాంజలి, భవా ! నీకు నభివాదంబు'' అంటూ ఏకవచనంలోనికి దిగాడు. తాళ్ళపాకవారి వైరాగ్యవచనాలలోనూ ఇంతే. కొంతసేపు బహువచనం, తరువాత ఏకవచన ప్రయోగం.

అయితే, కొన్ని కొన్ని కావ్యాలలో మాత్రం ఔచిత్యం చెడకుండా ఎవరి కివ్వవలసిన గౌరవం వాళ్ళకిస్తూ, వ్రాసినభాగా లున్నాయి. గౌరన తన నవనాథచరిత్రలో ఇటువంటి ఔచిత్యం ప్రదర్శించాడు. రాజోద్యోగులు చిత్రాంగి నగరుకు వెళ్ళి ఆమెకు క్రాస్ ఎగ్జామినేషన్'' చేసే ఘట్టంలో ఆమెను వాళ్ళు బహువచనంలోనే సంబోధించినట్లు గౌరన వ్రాశాడు. ఇలాగే విజయ విలాసంలో చేమకూర వేంకటకవిగారు ఔచిత్యం చెడకుండా వ్రాశారు. అర్జునుడు కపటయతివేషంలో ఉన్నప్పుడు ఆబాలగోపాలం అతణ్ణి ''స్వాములవారు మీరు '' అనడమే చేమకూర వారు చెప్పారు.

అన్నట్లు మనుచరిత్రలో అల్లసానిపెద్దనగారు సంవాదాల్లో వ్రాసినచోట్ల ఔచిత్యం ప్రదర్శించారు. తన యింటికి వచ్చిన సిద్ధుణ్ణి ప్రవరుడు ఆసాంతం 'మీరు మీరు మీరు' అనే పిలుస్తాడు. అయితే, పాపం, పెద్దనగారిని కృష్ణదేవరాయలవారు 'నీవు' అని ఏకవచన ప్రయోగమే చేశారు. రాయలవారు అధికార దర్పంతో 'రాయల్ వుయ్' ప్రయోగించి, ''కృతి రచింపుము మాకు'' అన్నారు. ఆ నోటితోనే పెద్దనగారిని ''ఎవ్వ రీడు పేర్కొన నీకున్''అని ఏకవచన ప్రయోగంలోనే భూషించారు.

నన్నయ గారికే తప్పలేదు ఏకవచన ప్రయోగం, పెద్దనగా రొక లెక్కా ?

చర్మ వ్యాధులను పోగొట్టి చర్మమును ఆరోగ్యంగాను, పరిశుద్ధంగాను ఉంచడానికి ఎల్లప్పుడు
చంద్రికా ఆయుర్వేదిక్
టాయిలెట్ సబ్బు
వాడండి. ఇది అసలైన ఆయుర్వేద మూలికలతోను, ఉత్తమమైన శాకాహార నూనెలతోను తయారుచేయబడింది. 'చంద్రిక' శరీర సౌందర్యమును, ముఖవికాసమును పెంపొందించును.
S. V. PRODUCTS,
IRINJALAKUDA (KERALA)

బొరాన్ని
చర్మవ్యాధులకు
ప్రత్యేక చికిత్స
కేటలాగు.సలహా..ఉచితం.
జి.వి.రెడ్డి&కో రిజి
గోపాలపురం.
తూర్పుగోదావరి జిల్లా.
250 శాస్త్రీయ ఆయుర్వేద ఔషధములు లభించును

లలితవిస్తర మహాపురాణం

సంచోదనా పరివర్తం

(గత ఆదివారం సంచిక తరువాయి)

నారీగిణం సుఖశయ్యాగతుడైన మనుజాధిప కుమారుణ్ణి తూర్యరవాలతోను, వివిధ తూర్య రవాలతోను ప్రతిబోధిస్తుండగా, ఆ తూర్యరవాలనుంచి ఇంకా ఈ విధమైన హెచ్చరిక కలుగజేసే గాథలు వెలువడ్డాయి.

''జ్వలితం త్రిభవం జరవ్యాధిదుఃఖైః
మరణాగ్నిప్రదీప్త మనాథ మిదం,
భవ నిస్సరణే సదమూఢజగత్
భ్రమతీ భ్రమరో యథకుంభగతో
అధ్రువం త్రిభవం శరదభ్రనిభమ్.
నటరంగ సమాజగిరూర్మిరుచి,
గిరినద్యసమం లఘుశీఘ్రజవం
వ్రజతా యుజగే యధవిద్యుపథే.'

ఈ గాథలు, ఇలాంటి మరికొన్ని గాథలు తాత్పర్య మిది :

''ఓ రాజకుమారుడా ఈ త్రిభువనం జరా, వ్యాధి దుఃఖాలతో మండిపోతున్నది. మరణాగ్నితో మండిపోతూ అనాథగా ఉన్నది. ఈ జగత్తులోని మానవులు సంసారంనుంచి విడిపడలేక మూఢులై కొట్టుమిట్టాడుతున్నారు. కుండలోపడిన తుమ్మెద కుండలోనే తిరుగుతూ ఉన్నట్లు ఈ మూఢమైన లోకం ఈ సంసారంలో తిరుగుతూ ఉంటున్నది.

''ఈ త్రిభువనం స్థిరమైనది కాదు. శరత్కాలంలోని మేఘం వంటిది. దుఃఖ మోహ భరితమైన ఈ జగత్తు నటులతో కూడిన రంగస్థలం వంటిది. ఈ జగత్తులో ఆయుస్సు ఆకాశంలోని మెరుపులాగ, పర్వతశిఖరంనుండి పడే సెలయేరులాగా మహావేగంతో గడిచిపోతూ వుంటుంది.

''భూలోకమూ, దేవలోకమూ కూడా త్రివిధాపాయాలకున్నూ మార్గములై వున్నవి. జన సమూహం సంసారపు ఆశకూ, అవిద్యకూ వశమై ఉన్నది. కుమ్మరివాని చక్రం తిరుగుతూ వున్నట్లుగా అజ్ఞులు పంచవిధాలైన గతులలోనూ తిరుగుతూ ఉంటారు.

''కలిపాశంలో పడిన ఈ జగత్తు ప్రియమైన చక్కని రూపాలతోనూ, ప్రేమను వ్యక్తం చేసే ధ్వనులతోనూ, శుభకరాలైన గంధాలతోను, రసాలతోనూ, మంచి సుఖస్పర్శలతోనూ ఆవరించి ఉన్నది. వేటగాని వలలోచిక్కుకున్న వరాహం ...యొడే కానవస్తున్నది.

''కామగుణాలు భయంతోనూ, రణంతోనూ కూడినవి. వైరాన్నీ, ఉపద్రవాన్నీ దానిమూలంగా లోకాన్నీ కలిగిస్తాయి. కత్తిధారతో అవి సమానమైనవి. విషపత్రాల వంటివి. మలకుంభాలవంటివని ఆర్యులు విడిచిపెడుతారు.

''ఈకామగుణాలు స్మృతిలోకాన్నీ, అజ్ఞానాన్నీ కలిగిస్తాయి. భయహేతువులు. సదా దుఃఖకారణాలు సంసారతృష్ణాలతను వృద్ధిపరచేవేగాని, తగ్గించేవి కావు. భయాన్నీ, కలహాన్నీ కలిగిస్తూ ఉంటాయి.

''మండే నిప్పుగుండం ఎలా భయం కలిగిస్తుందో, కామనలు అలాంటివేనని విదితార్థులు

శ్రీయుతులు : తిరుమల రామచంద్ర, బులుసు వేంకటరమణయ్య

అయిన జనానికి తెలుసు. అంతేకాదు, ఇవి మహాపంకసమానమైనవి. అసిధారతో సమానమైనవి. తూమాలు అంధార వంటివి కావు. తేనెపూసిన అసిధారవంటివి.

''ఈ కామగుణాలు నేతిగుంట వంటివని, మూత్రఘటాలవంటివని, తూల్యమాంసమాలు పక్కుల పేశీలవంటివని, కుక్కనోటిలోని ఎముకలవంటివని విద్వాంసులకు తెలుసు.

''కామగుణాలు నీటిలోని చంద్రుని వంటివి. ప్రతిబింబాలవంటివి. కొండలలో కలిగే ప్రతిధ్వనుల వంటివి. భ్రమాత్మకమైన ప్రతిభాసాల వంటివి. నటుల రంగస్థలాల వంటివి. స్వప్నాల వంటివి అని ఆర్యులు అంటున్నారు.

''కామగుణాలు క్షణికాలూ, శూన్యాలూ అనవి. మాయగానున్న ఎండమావులవంటివి. గాలిపోగులను పోలినవి. నీటిబుగ్గలతోనూ, నురుగుతోనూ సమానమైనవి. నిరుపయోగమైనవి. ఈవిధంగా బుద్ధవిజ్ఞానవేత్తలు చెప్పుతున్నారు.

''ఈ శరీరం ప్రథమ వయస్సులో చక్కని రూపం కలిగి వుంటుంది. బాల్యంలో ప్రియంగానూ, ఇష్టంగానూ కానవస్తుంది. ముసలితనమూ, వ్యాధి మున్నగువానివల్ల దుఃఖం సంభవించినప్పుడు శరీరంలోని తేజస్సంతా నశిస్తుంది. అట్టి దేహాన్ని ఎండిపోయిన నదినివృగాలు విడిచిపెట్టినట్లుగా అందరూ విడిచిపెడుతారు.

''చిన్నప్పుడు వ్యక్తి ప్రియంగానూ, ఇష్టంగానూ ఉంటాడు. ధనధాన్యాలతో తులతూగుతూ, ఎక్కువ సొత్తు కలిగి బలవంతుడునూ అవుతాడు. ఆ ధనమంతా నశించి, చిక్కులలో పడిపోయినప్పుడు శూన్యమైన అడవిని విడిచిపెట్టి పోయినట్లు అందరూ విడిచిపెట్టి పోతారు.

''మనుష్యుడు దానాలు చేస్తూవున్నప్పుడు పువ్వులతో కూడిన చెట్లవలెనూ, ఫలాలనిచ్చే వృక్షాలవలెనూ అందరికీ ప్రీతిపాత్రుడై వుంటాడు. అతడు ధనహీనుడై, వార్ధక్యం వల్ల బాధపడుతూ అందరినీ యాచించే స్థితిలో వున్నప్పుడు గ్రద్దవలెనే అందరికీ అప్రియమైనవాడు అవుతాడు.

''మానవుడు ప్రభువై చక్కని రూపమూ, ధనమూ, బలమూ వుండి ఇష్టులతో కలిసిమెలిసి అందరికీ ఎంతోప్రీతిని కలిగిస్తూ వుంటాడు. అతడే వార్ధక్యంవల్లనూ, వ్యాధులవల్లనూ బాధపడి దుఃఖిస్తూ, ధనహీనుడై వుండగా, మృత్యువువలెనే అందరికీ అప్రియం కలిగిస్తాడు.

''వయస్సు అతిక్రమించిన మనుష్యుడు ముసలితనంవల్ల బాధపడుతున్నప్పుడు పిడుగుపడి వికారంగాఉన్న వృక్షంవలె కానబడుతాడు. ముసలితనం జీర్ణ గృహంవంటిది. అది భయంకరమైనది. ఓ మునీ! ఈ జరను నశింపజేసే సులభమైన మార్గాన్ని త్వరగా తెలుపు.

''స్త్రీపురుషుల సమూహాన్ని ముసలితనం, మాలులత మద్దిచెట్లవనాన్ని కుష్కింపజేసినట్లు కుష్కింపజేస్తుంది. ముసలితనం వీర్యాన్నీ, పరాక్రమాన్నీ, వేగాన్నీ హరింపజేస్తుంది. బురదలో కూరుకుపోయిన మానవుడు బయటకు రాలేనట్లే ముసలితనం వచ్చినవాడూ బైటపడలేడు.

''ముసలితనంవస్తే చక్కనిరూపంవికారమైన రూపంగా మారిపోతుంది. అది తేజస్సునూ, బలపరాక్రమాలనూ నశింపజేస్తుంది. అదిసౌఖ్యాన్ని పోగొట్టి పరిభవాన్ని కలిగిస్తుంది. అది కాంతిని హరించి, మరణాన్ని కలిగిస్తుంది.

''ప్రాణులు అనేకవిధాల రోగాలచేతనూ, దుఃఖాలచేతనూ, బాధపడుతూన్న లోకం జ్వలిస్తున్న మృగంవలె కానవస్తుంది. జరావ్యాధులతో నిండివున్న యీ లోకాన్ని గమనించి దుఃఖనివారణోపాయాన్ని శీఘ్రంగా ఉపదేశించు.

''శిశిరఋతువులో ఎక్కువగా కురుస్తున్న మంచు తరుగుల్మాలు, లతలు, ఓషధుల ఓజస్సును నశింపజేస్తూవున్నట్లు, అనేక రోగాలూ, ముసలితనమూ కాంతిని నశింపజేస్తాయి. అవి ఇంద్రియ రూప బలాలను నశింపజేస్తాయి.

''జరా వ్యాధులు ధనధాన్యాదులనూ, సంపదనూ నశింపజేస్తాయి. అవి విక్కిలి పరితాపాన్ని కలిగిస్తాయి. అవి ప్రాణులుమనిపివేస్తాయి. ఇష్టులకు కూడా విరోధాన్ని కలిగిస్తాయి. సూర్యుడు ఆకాశంలో ఎక్కువ తాపాన్ని కలిగిస్తున్నట్లు జిములకు తాపాన్ని కలిగిస్తాయి.

''మరణం వియోగాన్ని కలిగిస్తుంది. ఇష్టులవల్లనూ, ద్రవ్యంవల్లనూ, ఇతరులవల్లనూ శాశ్వతమైనవియోగాన్ని కలిగిస్తుంది. మరణించినవాడు తిరిగి రావేరాడు. నదీప్రవాహంలో చెట్లఆకులురాలిపడితే ఆ ప్రవాహంలో కొట్టుకుపోయినట్లు మరణం యీ లోకంనుంచి ఈడ్చుకు పోతుంది.

''మరణం ప్రాణుల వశిత్వాన్ని పోగొట్టుతుంది. దానికి అందరూ లొంగిపోవాలి. నదిలో పడిన దారువు కొట్టుకుని పోయినట్లు మరణం ఈడ్చుకుని పోతుంది. అసహాయుడైన మానవుడు దానికి లొంగి ఒంటరిగానే పోతాడు. అతడు తన కర్మఫలానికి తగినట్లు దానికి వశుడై పోతాడు.

''జలంలోఉన్న మొసలి ప్రాణులను హరించినట్లూ, గరుడుడు పామును తన్నుకునిపోయినట్లూ, మృగరాజ ఏనుగును హరించినట్లూ, అగ్ని తృణాన్నీ, ఓషధీవర్గాన్నీ ప్రాణిసమూహాన్నీ కాల్చివేసినట్లూ మరణం వందలకొద్దీవుండే ప్రాణిసమూహాన్ని మింగివేస్తుంది.

''ఓ రాజకుమారా! ఈలాటి అనేక కష్టాలనుంచి లోకాన్ని విడిపించడానికి నీవు పూర్వమే ప్రణిధిగా నిర్ణయించబడివున్నావు. వెనుకటి ఆ విషయాలను జ్ఞప్తికి తెచ్చుకో. నీవు గృహంనుంచి అభినిష్క్రమణంచేయుడానికి ఇదే తగిన సమయం.''

ప్రహర్షితమైన నారీగణం మహామౌని అయిన సిద్ధార్థుని తూర్యారావాలతో మేల్కొల్పుతున్నప్పుడు అష్టదిక్కుల నుగతుల ప్రభావంవల్ల ఇంకా విచిత్రమైన గాథలు బయలుదేరాయి.

''లఘుతద్భుంజతి సర్వసంస్కృతం
అచిరస్థాయి నభేవ విద్యుతః
అయుకాలు తవా ఉపస్థితః
సమయో నిష్క్రమణాయ సువ్రత
సంస్కార అనిత్యఅధ్రువా
అమకుంభోపమ భేదనాత్మకాః
పరకేరకయాచితోపమాః
పాంశునగరోపమ తావకాలికాః

ఈ గాథల, ఇలాటి మరికొన్ని గాథల తాత్పర్య మిది:

''ఆకాశంలో విద్యుత్తు కొంతసేపే వుండి, తిరిగి మరుగైపోయినట్లుగా ఈ సకల సంసారం త్వరలో నశించేదే. కనుక, ఓ సువ్రతుడా నిష్క్రమణానికి నీకు సమయం ఆసన్నమైంది.

''ఈ జగత్తులు అనిత్యాలు, అధ్రువాలు. పచ్చికుండలలాగా త్వరలో పగుల్పువారేవీని. పరకేరకయాచితతో సమానమైనవి. ఇసుకతో నిర్మించిన నగరాలలాగే తాత్కాలికమైనవి.

''ప్రలోభమనే ప్రధానలక్షణంగల ఈజగత్తు వర్షాకాలంలో చెదరిపోయినలేపనం (రంగు) వంటిది. ప్రత్యయాధీన స్వభావ దుర్బలమయిన జగత్తు నదుల ఇసుకగట్లవలె నిర్బలంగా కూలిపోయేది.

''ఈ సంసార మనేది ప్రదీపకాంతులలాగా త్వరలో పుట్టి వ్యాపించే స్వభావంగలవి. అనవస్థితమైన గాలి వంటిది. ఫేనపిండం (నురుగుముద్ద) వలె అసారమైనది- దుర్బలమైనదీని.

''ఊంసారాలు(సంసారాలు) నిరీహాశూన్యాలు చూడవానికి అరటిబోదెలవంటివి. పసిపిల్లల ఉల్లాసాలు, పసిపిల్ల పట్టిన పిడికిళ్ళలాగ మాయలలాగ చిత్తవ్యామోహన మైనవి.

''హేతువులచేత, ప్రత్యయాలచేత ఈ సకల జగత్తు ప్రవర్తిస్తున్నది. అన్యోన్యప్రత్యయహేతువుల్ల ఈ విషయాన్ని బాలులవంటివారు గ్రహించలేకపోతున్నారు.

''ఘటీయంత్రానికి తాడు పట్టినప్పుడు వ్యాయామబలంచేత దాన్ని లాగితే చక్రం తిరుగుతూ యంత్రం పనిచేస్తుంది. అంతేకాని, దేని కది ప్రత్యేకంగా ప్రవర్తించటం లేదు. ఆ విధంగా ఒకదానికి ఒకటి అంగంగా వుండే అన్నీ ఒకదానికి యింకొకటి సంబంధించి వుంటాయి. ఒకటి ముందూ, ఒకటి వెనుకా అనే పద్ధతి వుండదు.

''బీజమనేది వుంటేనే దాన్నివల్ల అంకురం ఏర్పడుతుంది. బీజం లేకపోతే అంకుర మనేదే వుండదు. అది లేకపోతే యిదీ ఉండదు. ఈ విధంగానే ఈ అనుచ్ఛేదం (సంసారం) అశాశ్వత లక్షణం కూడ.

''ఈ సంస్కారం అవిద్యాప్రత్యయం. అంతేకాని గుణాలు ఉన్నట్లు భాసిస్తాయి. నిజానికి ఆ గుణాలు దీనిలో లేవు. ఈ సంసారం అసత్తు. శూన్య మొక్కటే నిజం. జనం ఈ విషయం తెలియనివారు.

''ముద్రనుంచి ప్రతిముద్ర కనుపిస్తుంది కాని, ముద్ర సంక్రాంతి కనిపించదు. ముద్ర లేకపోతే ముద్రసంక్రాంతీ లేదు. ఈ విధంగానే ఈ సంస్కారానుచ్ఛేదమూ ఆశాశ్వతమైనది.

''రూపంపై చక్షువును ప్రసరింపజేసినప్పుడు చాక్షుషప్రతీతి (జ్ఞానం) కలుగుతుంది. చక్షువు రూపనిశ్రితం కాదు. చక్షువులో రూపసంక్రాంతి లేదు.

''ధర్మవిషయంలో నైరాత్మ్యంవల్ల శుభం కలుగుతుంది. అయితే, ఆత్మకు శుభాలు కలుగుతాయని కల్పించబడుతున్నది. ఈ కల్పన చాల విపరీతమైనదీ, అసత్తు కూడాను. చక్షుషజ్ఞానం దీనివల్లనే కలుగుతూ వుంటుంది.

''విజ్ఞానం కామనిరోధంవల్ల కలుగుతుంది. యోగి అయినవాడు ఈ విజ్ఞానోత్పాదవ్యయాన్ని గతాన్నీ, ఆగతాన్నీ, మాయాసదృశమైన శూన్యాన్నీ చూస్తాడు.

''అరణి'' ఉత్తరారణి, చేతితో తరచటం (హస్తవ్యాయామం) ఇవిమూడూ కలిస్తే అగ్ని ఉత్పన్నమవుతుంది. పుట్టినది బాగా వెలిగి త్వరలో చల్లారుతుంది.

''పండితుడెవడో, ఒకడు ఇది ఎక్కడినుంచి వచ్చింది, ఎక్కడికి పోతుంది అని దిక్కులు, విదిక్కులు వెదుకుతారు. దీని రాకగానీ, పోకగానీ తెలియదు.

''ఈ ధాతువులు స్కంధధాత్వయతనాలు తృష్ణ, అవిద్య అనేవి కర్మప్రత్యయాలు. సామగ్రి ఏమో సత్త్వసూచన. వీటి పరమార్థం తెలుసుకోలేము.

''కంఠం,పెదవులూ,దౌడలూ,నాలుక—అనేవాని కదలికవల్ల అక్షరాలు ఏర్పడుతాయి. అయితే, తరచిచూస్తే కంఠంలోగాని, తాలువులలోగాని ఒక్క అక్షరమన్నా లభించదు.

''ఈ కంఠతాలుజిహ్వోష్ఠ ప్రతీతివల్లమాట మనోబుద్ధి వశంతో వెలువడుతుంది. మనస్సనేది అదృశ్యరూపి. లోపలగాని, వెలుపలగాని కనిపించదు.

''ఈ వాక్కులు రుతఘోషాల ఉత్పత్తి వద్దని గ్రహించిన పండితుడు సర్వవాక్కులు ప్రతిశ్రుతి సదృశాలూ, క్షణికాలు, శూన్యాలు అని గ్రహిస్తాడు.

''ఈ వాక్యబద్ధాలాగే తంత్రి, దారువు, హస్తవ్యాయామం (చేతితో మీటడం) ఈమూడింటిడింటి సంగతి వలన తుణ, వీణ సుఘోషకాదుల నుంచి శబ్దం పుడుతుంది.

''ఒకానొక పండితుడు 'ఈ శబ్దం ఎక్కడి నుంచి వచ్చింది ? ఎక్కడికి పోతుంది ?' అని దిక్కులను, విదిక్కులను వెదికినా, ఈ శబ్దం గమనాగమనాలను తెలుసుకోలేడు.

''హేతువులచేత, ప్రత్యయాలచేత, సర్వసంస్కారవద్ధతులూ ప్రవర్తిస్తున్నాయి. శూన్యసంస్కారుడూ, నిరీహుడూ అయిన యోగి మాత్రమే వీటి కంతటికీ మూలమైన భూతాలను చూడటంవల్ల సమస్తమూ తెలుసుకోగలుగుతున్నాడు.

''స్కంధాయతనాలూ, ధాతువులూ, శూన్యమైన ఆధ్యాత్మికాలూ, శూన్యబాహ్యకాలు, సత్త్వాత్మవివిక్తమనాలయాలు, ధర్మాకాశానికి స్వభావ లక్షణాలు.

''ఇంకా యిలాంటి ధర్మలక్షణాలను నీవు దీపంకరబుద్ధుని దర్శనంతో స్వయం తెలుసుకున్నావు. నీవు తెలుసుకున్నవిధంగా దేవతలకూ, మనుష్యులకూ, అందరికీ బోధించు.

''ఓ నాయకుడా! ఈ లోకం విపరీతమైన అభూతకల్పనలతోను, రాగదోషాలతోను మండిపోతూన్నది. కృపామేఘాలనుంచి శీతలమైన అమృతధారలను వర్షించు.

''ఓ పండితుడా! నీవు బహుకల్పకోటులలో పలువురికి పలుదానాలుచేశావు. దానివల్ల ఉత్తమమైన బోధిని పొందావు. ప్రాణులకుకూడా ఉత్తమబోధిని కలిగించి ఆర్యధనసంగ్రహం కలిగించు.

''సమస్త సత్త్వాలకూ, సారథిఅయినవాడా, పూర్వచరితాన్ని స్మరించు. ఆర్యధనహీనులను దరిద్రులను, దుఃఖితులను ఉపేక్షించవద్దు. వారికి ఆర్యధనసంగ్రహం కలిగించు.

''లోకాల అపాయాలను కప్పిపుచ్చడానికి నీయందు ఎల్లప్పుడూ ఉత్తమశీలం,సురక్షితమై వున్నది. కోట్లకొలదిగా ఉన్న ప్రాణులకు ఉత్తమమైన స్వర్గామృతద్వారాన్ని చూపించు.

''నీవు పూర్వచరిత్ర స్మరించు. నరకద్వారాలను మూసివేయి. స్వర్గామృతద్వారం తెరువు. శీలచింతను శీలవంతులచర్యను అభివృద్ధిపరచు.

''క్రోధంతోను, కోపంతోను ఉన్న ప్రాణుల యెడలను, నీవు ఎల్లప్పుడూ శాంతాన్నే వహించి వుంటావు. సంసారార్ణవంనుంచి ప్రాణులను తరింపజేయుడానికి నీవు తాపరహితమైన క్షేమాన్ని స్థాపించగలవు.

''విరోధాలూ, వధలూ, హింసలూ మున్నగు వాటిలో కలతపడుతూవున్న యీలోకవృత్తాన్ని బాగుగా జ్ఞప్తి ఉంచుకో. హింసించేవారిని ఎంతమాత్రం ఉపేక్షించవద్దు. ఈ లోకాన్ని శాంతిస్థానంలో స్థిరంగా నిలుపుము.

''నీవు నీ బలపరాక్రమాలను ఉపయోగించి, ధర్మం అనే నావను నడుపుతూ లోకాన్ని సంసారసముద్రంనుంచి దాటించి, తాపరహితమై క్షేమకరమైన స్థానంలో నిలుపగలవు.

''వాలుగు ఓఘాలచేతనూ, లోకం పరవశమై వున్న సంగతిని గుర్తించు. నీ వీర్య, బల, పరాక్రమాలను ఉపయోగించి నాయకుడులేని యీ జగత్తును త్వరగా ఉద్ధరించుము.

''నీవు జగత్తుకోసం ధ్యానక్లేశాలు ముందు అనుభవించావు. ఆ జగత్తు భ్రాంతేంద్రియం ప్రాకృతేంద్రియం. అంటే చిత్తభ్రాంతి. అజ్ఞానం కలది. అలాంటిదానికి నీవు చిత్తార్థపథంలో ఉంచు.

''క్లేశ సమూహాలతో చిక్కిలి కలతపడివున్న యీ లోకాన్ని నీవు బాగా యోచించు. క్లేశపడుతూవున్న దీన్ని ఉపేక్షించవద్దు. ఈ ప్రజా సమూహాన్ని ధ్యానైకాగ్రస్థితిలో స్థిరంగా స్థాపించు.

''మోహాంధతోనూ, అవిద్యతోనూ, అంధతమోబంధురమైన యీ లోకంలో నీవు పూర్వం చక్కగా ప్రజ్ఞను వ్యాపింపచేశావు. వందలకొద్దీ వున్న అనేక ధర్మాలను చూడడానికి చక్షుస్సులకు తత్త్వదర్శనశక్తిని ప్రసాదించు.

''మోహావిద్యాంధతమోవృతమైన ఈ జగత్తుకు గొప్ప ప్రజ్ఞను, తేజస్సును, విమలమూ, నిరంజనమూ అయిన ధర్మచక్షుస్సునూ అనుగ్రహించు.''

''ఇయమీదృశగాథనిశ్చరీ
తూర్యసంగీతరవాత్తు నారిణాం
యంశుత్వ విద్ధం వివర్జ్యయా
చిత్తు ప్రేక్షతి వరాగ్రబోధయే.''

మహిళల తూర్య సంగీతరవాలనుంచి ఇలాంటి గాథలు వెలువడ్డాయి. రాజకుమారుడు వాటిని విని అలస్యంవదలి ఉత్తమమైన బోధియందు చిత్తం లగ్నం చేశాడు. — (సశేషం)

అఫ్ఘన్ స్నో సౌందర్య పోషకములు
మీ అందమును, సమ్మోహనమును పెంపొందించడానికి అనేక సాధనములు కల్పించును... అఫ్ఘన్ స్నో సౌందర్య పోషకములు మీ ముఖమును, వికాసమును, మీ తలవెండ్రుకలను, మీ వక్షములను, పోషించి మీ సౌందర్య సమస్య లన్నిటినీ పరిష్కరించును.



ఫేస్ క్రీం — పౌడర్లు — లిప్‌స్టిక్ — గోరుపాలిష్ — బ్రిలియన్ టైన్స్
హెయిరాయిల్సు — లవెండర్ — పెర్ఫ్యూములు — షాంపూలు —
టాయిలెట్ సబ్బు.
నేడే అఫ్ఘన్ స్నో సౌందర్య పోషకములను అడుగుము
మీరు జీవితమంతా వాటిని మీ మిత్రులుగా వాడుకుంటారు.
అఫ్ఘన్ స్నో
సౌందర్య పోషకములు
E. S. PATANWALA. BOMBAY-27.

తారాబలం-చంద్రబలం

12—8—1962 మొదలు 18—8—1962 వరకు

గ్రహస్థితి

మిథునంలో కుజుడు, కర్కాటకంలో కేతువు. కర్కాటక సింహాలలో సూర్యుడు. సింహంలో బుధుడు. కన్యలో శుక్రుడు. మకరంలో శని రాహువులు. కుంభంలో గురుడు. ధనుర్మకర కుంభమీనాలలో చంద్రుడు.

వ్యాపార భవిష్యత్తు:

బంగారము—తేజీ, వెండి—నిలుకడ, ప్రత్తి, నూలు వస్త్రములు—తేజీ, నూనె విత్తనములు మందము, పసుపు——మందము.

మేషం

అశ్వని, భరణి, కృత్తిక 1 పా.

ప్రోత్సాహకరమగుసమయం. తలపెట్టిన కార్యాలు సకాలంలో నెరవేరి సంతృప్తి లభిస్తుంది. మీశ్రేయోభివృద్ధికి తోడ్పడగలస్నేహం సహాయం లభిస్తుంది. ధన సంబంధమైన చిక్కులు ఒక పరిష్కారమార్గానికి వచ్చి మనశ్శాంతి లభిస్తుంది. ఉద్యోగ వ్యాపారములతోగౌరవంతోబాటు ఆదాయము కలసివస్తుంది. కుటుంబములో శుభ సంతోష కార్యాలు జరుగుతవి. బిడ్డల ఉద్యోగములలో అభివృద్ధికనుపిస్తుంది. నిరుద్యోగసమస్యలు తొలగుతవి. సోదరవర్గంతో భేదాభిప్రాయములు రాగల అవకాశములున్నవి. బంధువర్గ శుభ కార్యములతో బాధ్యత వహించాల్సివస్తుంది. అనుకూల వార్తలు, లాభదాయకమగు ప్రయాణాలు సంతాన ప్రాప్తి మొదలగు శుభ ఫలితాలు జరుగుతవి.

వృషభం

(కృత్తి 2,3,4 పా., రోహి, మృగ 1,2పా.)

ఒక పనిచేయాలని అనుకుంటే వెంటనే అవకాశం లభించదు. ప్రయోజనంలేని పనులు ప్రసంగాలు ఆ సమయానికి అడ్డువస్తుంటాయి అందువల్ల జరిగే ప్రత్యేక ఇబ్బందులు అగపించకపోయినా, నిర్వహించవలసినబాధ్యతలు. కార్యక్రమాలు పెరిగిపోవు చుంటవి. అనవసరంగా ధనవ్యయముగుచుంటుంది. మీరు ప్రయత్నించకపోయినా ఉద్యోగ, వ్యాపారములలో అనుకూలమార్పులు, అభివృద్ధి సూచనలు అగుపిస్తాయి. సాహిత్య పరిశ్రమచక్కగా కొనసాగి గౌరవధనలాభములు లభిస్తాయి. తరచు పండితులతో సమావేశాలు చేస్తారు. తలవనితలంపుగా ద్రవ్యములభించి. అవసరములు గడుస్తాయి. కుటుంబములో శుభ సంతోష కార్యాలు నెరవేరుతవి. మీ ఆరోగ్యం కొంచెం శ్రద్ధగా చూచుకొను చుండాలి. వాదనలలో ఉద్రేకం కూడదు.

మిథునం

(మృగ 3, 4 పా., ఆరు, పున 1,2,3 పా.)

ఏ విషయంలోనూ తొందరపడి ఒక నిర్ణయానికి రాకూడదు. ఆధారంలేనివార్తలునమ్మి ఆవేశాలు పెంచుకోవద్దు. మీ చుట్టూచేరి చికాకుపరిచే మనుష్యులతో సమావేశాలు కొంతవరకు తగ్గించాలి. సాధ్యమైనంతవరకు కార్య భారం తగ్గించుకొని ఆరోగ్యం శ్రద్ధగా కాపాడుకొనుట అవసరం. ఆసక్తి సంబంధించిన వ్యవహారములలో అనుకూలత లభిస్తుంది. ఎవరు ఎన్నివిధాల అవరోధములు కల్పిస్తున్నా మీ ఉద్యోగవ్యాపారములు యథాక్రమంలో సాగిపోవుచునే ఉంటాయి. రాబడితగ్గదు. హోదాతగ్గదు. కలహప్రసంగాలకు దూరంగా ఉండాలి. బంధువులరాకపోకలతో ఖర్చులు పెరుగుతవి. కుటుంబములో శుభములు కూడివచ్చి సుఖ సంతోషాలు లభిస్తాయి.

కర్కాటకం

(పున 4 పా., పుష్య, ఆశ్రే.)

మీ పరిస్థితులలో కొంచెం వ్యతిరేకవాతావరణ సూచన అగుపిస్తుంటాయి. ఏమూలనుంచి ఏ చిక్కు రాగలదోనన్న భావంతోస్తుంది కాని మీప్రయత్నం అంతగాఅవసరంలేకుండగనే ఎక్కడిక్కడే మిత్రులు తోడ్పడుచు శత్రువుల ఎత్తులను చిత్తు చేస్తుంటారు. మిమ్ములను అడ్డం పైచుకునో, ఆధారంచూచుకునో విరోధ వర్గాలు తమ కష్టలను సాధించుకొనుటకు ప్రయత్నిస్తుంటాయి. తటస్థంగాయుండి తప్పించుకొని తిరగటం మంచిది. త్రిప్పటతో కూడిన కార్యక్రమాలు తగ్గించుకొని ఆరోగ్యం కాపాడుకొనుట ముఖ్యం. ప్రయాణాలలో జాగ్రత్త చూపవలసిన సమయం. ఇరుగుపొరుగు వారితో కలహకారణాలగుపిస్తాయి. ఓర్పు అవసరం. నమ్మించి మోసగింపజూచేవారిని కొంచెంకనిపెట్టిఉండాలి. ఎంతడబ్బు వచ్చినా చాలనట్లే తోస్తుంది. చిక్కులు వస్తున్నా ఉద్యోగ వ్యాపారములు యథాక్రమంలో సాగిపోవుచునే ఉంటవి. శుభ సంతోష కార్యాలు నెరవేరుతవి.

సింహం

(మఖ, పూ ఫ., ఉ. ఫ, 1 పా.)

దైవబలం బావుంది. మీ కార్యక్రమాలను స్వయంగా సమర్థించుకొని ముందుకు పోగల శక్తి స్థైర్యములు లభిస్తాయి. ఆర్థికాభివృద్ధి నానగు పనులు అనాయాసముగా కలసివస్తాయి. నూతన నిర్మాణాది శుభ కార్యాలోచలన్నీ ముమ్ముంగా సాగుతవి. కుటుంబములో శుభ సంతోష కార్యాలు జరుగుతవి. వివిధ రూపాలలో బంధుమిత్రులకు సాయంచేయకలుగుతారు. నిరుద్యోగ సమస్యలు తొలగుతవి. లలిత కళలలో పరిశ్రమచేయు ఎల్లరకును సమర్థతకు తగిన అవకాశములు గౌరవధన లాభములు సమకూరుతవి. అధికార వర్గంలో మీమాటకు విలువ లభిస్తుంది. నూతన వ్యాపార పెట్టుబడులనుగూర్చి కొంత డబ్బును వినియోగిస్తారు. ఉద్యోగములలో హోదా అధికారాలు పెరిగే సూచనలున్నవి. ప్రయత్నించ తగు సమయం.

కన్య

(ఉఫ 2,3,4 పా , హస్త, చిత్త 1,2 పా.)

ఏదో రూపంతో మీ సహాయాన్ని వాడుకొన జూచువారేకాని, మీ అవసరాన్నిగుర్తించి తోడ్పడగల వారొక్కరూ కనుపించరు. మోమోటములకు కొంచెందూరంగా ఉండటం మంచిది. నమ్మించి మోసగించుటకు కొందరు ప్రయత్నిస్తారు. అట్టివారిని కొంచెం కనిపెట్టిఉండాలి. సాహిత్య పరిశ్రమ చక్కగా సాగుతుంది. ఉన్నత భావంతో మీ విద్యావ్యాసంగములు ముందుకుసాగి గౌరవ ధనలాభములు సమకూరుతవి. ఉద్యోగ వ్యాపారములు ఉత్సాహంగా ముందుకు సాగుతవి. ప్రజాహిత కార్యక్రమాలలో పెద్దల ప్రోత్సాహం లభిస్తుంది. కుటుంబములో శుభ పుణ్య కార్యాలు నెరవేరుతవి. బంధుమిత్రుల రాకపోకలతో ఖర్చులు అధికమౌతవి.

తుల

(చిత్త 3, 4 పా., స్వాతి, విశా 1,2,3 పా.)

పడినశ్రమ ఫలితముకు వచ్చి మీ ఆశయాలు నెరవేరుతవి. అనుకూల మార్పులొచ్చి వచ్చేసంగాల దనుకొన్న వ్యాపారాలు లాభదాయకంగా పరిణమిస్తాయి. వృత్తి ఉద్యమాభివృద్ధిని గూర్చి మీ డబ్బునుకొంత వినియోగింపవలసి వచ్చినా అందుకు తగిన ప్రయోజనం కనుపిస్తుంది. ఉద్యోగ, వ్యాపారాలు ఉత్సాహంగా ముందుకు సాగుతవి. నూతన మార్గాలలో ఆదాయం లభించి అవసరములుతీరుతవి. జర్నలిజంలో కృషిచేయు ఎల్లరకునూ సమర్థతకు తగిన అవకాశములు అభివృద్ధి కనుపిస్తుంది. గొప్పవారితో స్నేహం సంఘంలో గౌరవం లభిస్తుంది. కుటుంబములో శుభ సంతోష కార్యాలు జరుగుతవి. నూతన వస్త్రాలంకార భూషణములు ప్రాప్తిస్తాయి. దూరపు ప్రయాణ సూచన అగుపిస్తాయి.

వృశ్చికం

(విశా 4 పా., అనూరాధ, జ్యేష్ఠ.)

ముందాలోచనలు, మూఢనమ్మకాలు పనికిరావు. సమయసందర్భాలనుపాటిస్తూ ముందుకు సాగాలి. ముఖప్రీతి మాటల నమ్మి మోసపోకండి. సామాజికపు తీరు సరసంగా ఉండదు. ఒకప్రక్క మీ సహాయము వాడుకుంటూనే మీ అవసరాన్ని నిర్లక్ష్యంగా చూస్తారు. ఆరోగ్యం కాపాడుకునే విషయాల్లో అశ్రద్ధతగదు. ఉద్యోగములలో జాగ్రత్త చూపవలసిన సమయం. నౌకరులవలన కొన్ని చిక్కులు వస్తాయి. పాటివారి తప్పులను సమర్థించబోయి ఇరుకున పడకండి. వ్యాపారం లాభదాయకంగా సాగిపోతున్నా దండుగమారి ఖర్చులుఅధికముగుటచేసుఖంకనుపించదు. ఎదురుచూస్తున్న ఆదాయం చేతికందుతుంది. శుభ సంతోష కార్యాలనుగూర్చికుటుంబంలో ఖర్చులు పెరుగుతవి.

ధనుస్సు

(మూల,పూషా., ఉషా 1 పా.)

ముఖప్రీతి మాటలనమ్మి వృత్తి వ్యాపారాలలో లోతుకు దిగకండి. ఇంతకుముందు ఇతరులతో ఒకవిధంగా నిర్ణయానికొచ్చిన, నిబంధనలకే తిరిగి పేచీలు రాగల సూచనలున్నవి. ధనసంబంధమైన చిక్కులను స్వశక్తితో సర్దుబాటు జేసుకొని మీ కార్యక్రమాలను ముందుకు కొనసాగించ కలుగుతారు. కుటుంబములో సామాన్య యిబ్బందులు స్వల్ప అనారోగ్యములు కనుపిస్తున్నా తలపెట్టిన శుభ సంతోష కార్యాలు నెరవేరుతవి. నూతన వస్త్రాలంకార భూషణములు ప్రాప్తిస్తాయి. బంధుమిత్రులనుండి అనుకూలవార్తలందుతవి. ఉద్యోగములలో ప్రశాంతవాతావరణంకనుపించదు. కొందరికి బదిలీకాగల సూచన అగుపిస్తాయి. వ్యాపారములో భారాన్ని పెంచుకునే సమయం కాదు.

మకరం

(ఉషా 2, 3, 4 పా., శ్రవ, ధని 1, 2 పా.)

పరిస్థితులు అనుకూలించక పోయినా పట్టుదలతో పనిజేసి మీ ఆశయాలను నెరవేర్చుకుంటారు. మీ శ్రేయోభివృద్ధికి తోడ్పడగల స్నేహాలు లభిస్తాయి. మధ్యవర్తిత్వాద్వారా వ్యవహారిక సమస్య లొక దారికి వచ్చి మనశ్శాంతి లభిస్తుంది. సాహితీ రంగంలో గౌరవస్థానం లభిస్తుంది. నూతన మార్గాలలో ఆదాయము లభించి అవసరములు తీరుతవి. గృహావసరములనుండి, కొందరికి ఆదాయము చేతికందుతుంది. కుటుంబంలో ఖర్చులు అధికముయినా తగిన ప్రయోజనం, సుఖము లభిస్తవి. శుభ సంతోష కార్యాలు నెరవేరుతవి. ఉద్యోగ వ్యాపారములలో దైవికంగా జరిగే మార్పులు ముందు ముందు మీ అనుకూలతకు మార్గం అవుతుంది. వ్యాపారాభివృద్ధిని గూర్చి కొందరికి ఇతర ప్రదేశాలలో వుండిపోవలసి వస్తుంది.

కుంభం

(ధని 3, 4 పా., శత, పూభా 1,2,3 పా.)

మీమనోధైర్యంకొలదీశక్తికిమించినభారాన్ని పెంచుకుంటారు. మిత్రులను గూర్చి తప్పనిసరిగా వ్యవహారిక, రాజకీయ రంగాలలో పాల్గొని కొంత శ్రమపడవలసి వస్తుంది. చిన్న చిన్న పేచీలు తగాదాలు సహజంగా వస్తుంటాయి. సంఘములో మీ మాటను చెలామణీ చేసుకోకలుగుతారు. అధికారులతో కాగలపనులు అనుకూలంగా నెరవేరుతవి. ముందు ముందు లాభించే వ్యాపారాలను గూర్చి ప్రస్తుతం పెట్టుబడుల రూపంలో మీడబ్బును విస్తారంగా వినియోగింపవలసి వస్తుంది. అప్పులు పెరుగుతవి. ఉద్యోగలలో, అనుకూలత అధికృత, కనుపిస్తుంది. కుటుంబములో శుభములు కూడి వచ్చి సుఖ సంతోషాలు లభిస్తాయి. ఆరోగ్యం శ్రద్ధగా చూచుకొనటం, ప్రయాణాలలో జాగ్రత్త చూపడం ముఖ్యం.

మీనం

(పూభా 4 పా., ఉభా, రేవతి.)

మీకు గ్రహబలం బావుంది. ఏపని తలపెట్టినా ఎదురులేకుండా సాగిపోతుంది. పట్టుదల జూపి వ్యవహారిక రాజకీయ రంగాలలో కొంతవరకు విజయం సాధిస్తారు. మిమ్ములను అపార్థం జేసుకుని అపనిందలు మోపేవారు కొందరు లేకపోలేదు. అట్టివారిని గూర్చి ఆలోచించాల్సిన సమయం కాదు. కలహ ప్రసంగాల నడుమ మధ్యవర్తిత్వం వంటి బాధ్యతలను పైకెత్తు కోవద్దు. వ్యాపారాభివృద్ధిని గూర్చి కొంత వరకు చేసి విడచిన పనులు ఈ సమయంలో కార్యరూపానికి వస్తాయి. ఉద్యోగ వ్యాపారములలో అభివృద్ధి అనుకూలత లభిస్తాయి. అనుకూల వార్తలంది ప్రయాణాలు అవసరమవుతాయి. కుటుంబంలో శుభ సంతోషకార్యాలు నెరవేరుతవి.

పదప్రయోగం

[5 వ పేజీ తరువాయి]

అట్టివారిలో శ్రీనాథుడు అగ్రేసరుడుగా కనిపిస్తున్నాడు.

శ్రీనాథుడు తనకావ్యాల్లో ఒకచోట పుణ్యస్త్రీకి, విధవకుగల తారతమ్యాన్ని 'మగవారి సరివోల్ప దగదు విధవ' అనేపల్లవి పెట్టి సీసపద్యం సాగ తీశాడు.

విధవను ఇట్లా లాఘవపరచిన పూర్వకాలంలో కూడా మహానుభావులయిన కొందరుగ్రంథకర్తలు విధవలకు యథాయోగ్య గౌరవం ఇస్తూ సత్కృతులుగా ప్రస్తావనలు చేశారు.

క్రీడాభిరామ గ్రంథకర్త కాబోలు 'విధవనెడవాడిన వోరుపుచ్చదే?' అన్నాడు.

వెధవకంటె అధముడు

ఇట్లా విధవల మేలెంచే పద్యాలు కావ్యాల్లోనే కాకుండా చాటువుల్లో కూడా ఉన్నాయి. ఒక చాటువు చిత్తగించండి:

క: విధవైన మేలు మగనికి
తిథిపెట్టును దానమిడును తీర్థముసేగున్
అధముడవు దాని కంటెను
విధవాయా! వేముగుంట వేంకట్రాయా !

ఈ చాటువులో విధవకంటే అధమమైన వర్గం ఒకటి సూచితమైంది.

అంచగొండుల విషయప్రస్తావనలో 'విధవ' శబ్దం ఉపసంహృతమైంది కాబట్టి ఆ వెధవలకంటె అధములుగా పై చాటుకవి సూచించిన వర్గంలోకి అంచగొండులను కేటాయించడానికి మంత్రులకుకాని, శాసనసభ్యులకుకాని అభ్యంతరం ఉండదను కుంటాను.

FREE INDIA WATCH Co.
POST BOX No 6765 CAL. 7

స్కిడ్‌చేయడమనేది



కొందరికి వినోదముగా నుండవచ్చును
కాని అది చాలా అపాయకరమైనది
అతిగిపోయిన టయర్ల నుపయోగించి అనేకమంది
ప్రాణములకేకాక, మీ కార్లకుకూడ అపాయమును
కలిగించుటెందులకు?

మీ టయర్లకు **టయర్‌సోల్స్** ట్రీట్‌మెంట్ ఇవ్వండి.

టయర్‌సోల్స్ టయర్లకు పరిపూర్ణ రక్షణను ఇచ్చుచున్నది:
టయర్‌సోల్స్ ఇచ్చుచున్న ప్రత్యేక లోడెడ్ పొజిషన్ క్యూర్ (Exclusive loaded-position cure) మీ టయర్లను త్రోవతో సమముగా అణచుటయేగాక (Better Road Holding) రోడ్డుమీద పోవుచున్నప్పుడు ఉష్ణమును కలుగనీయకుండా చల్లదనము నిచ్చుచున్నది. (cooler running)
అదియునుగాక టయర్లు చాలారోజులు మన్నికకు వచ్చుటకును, ఎక్కువ మైళ్లు పోవుటకునునూడా ఉపయోగపడుచున్నది.

టయర్‌సోల్స్ తిరిగి క్రొత్తటయర్ మైలేజ్ ఇచ్చుచున్నది.

స్టేన్స్ టయర్ & రబ్బర్ ప్రాడక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్.
తిరుచ్చి రోడ్, కోయంబత్తూరు, సౌత్ ఇండియా.
మరియు ఫ్యాక్టరీలు :
విజయవాడ, వెల్లూరు, మద్రాసు, మంగళూరు, తిరుచ్చి & కోట్టయం

TEL-EP-STR-2.

లాభదాయకమైన లఘు పరిశ్రమ ప్రారంభించండి

"అధునాతన కుటీర పరిశ్రమలు" (తెలుగు) పుస్తకంలో లాభదాయకమైన వివిధ పరిశ్రమలు వున్నాయి. ఈ పరిశ్రమలలో పుస్తవారు చక్కటి లాభాలు ఆర్జిస్తున్నారు. ప్రతి పరిశ్రమను గూర్చి సంక్షిప్తమైన వివరాలు, ముడి పదార్థాలు లభించే చోట్లు, ముడిసరుకు కొనుగోలుకు, వాయిదాల పద్ధతిపై యంత్రాల కొనుగోలుకు ప్రభుత్వం యిచ్చే సహాయం యిందులో వున్నాయి. లఘు పరిశ్రమలు ప్రారంభించ దలచుకున్న వ్యక్తుల సమస్యలకు తగిన పరిష్కార మార్గాలు యిందులో వున్నాయి. పుటలు 878, సుమారు 800 బొమ్మలు, ధర రూ. 13. తపాలా రుసుము రూ. 1—61. ఫోన్: 229835

COTTAGE INDUSTRIES P B (NA-71) 1262, Jamuna Road, Delhi-6.

శ్రీ సుబ్రహ్మణ్యేశ్వరస్వామి దేవస్థానం, తిరుత్తణి.
టెండరు నోటీసు

క్రింద కనుబరచిన కన్స్ట్రక్షన్ పనులకు ఈ దేవస్థానం నిర్వాహక అధికారిచే 27—8—62 సాయంకాలము 4 గంటలువరకున్ను సీలువేసిన టెండర్లు పుచ్చుకొనబడును. మిగత వివరములు ఆఫీసు కార్యాలయము పనిచేయు వేళలలో తెలుసుకొనవచ్చును.

పనిపేరు	ఎస్టిమేటు మొత్తం	డిపాజిట్టు
లైబ్రరీ మరియు కళ్యాణ మంటపము.	రూ. 65,000/—	రూ. 3,250/—

ఎమ్. ఎస్. షణ్ముగం, నిర్వాహకాధికారి.

నేడే విడుదల! విజయవాడ - శేష్ మహల్‌లో

రాజన్ ఫిలింస్‌వారి

తేల్ మాలిష్-బూట్ పాలిష్



తారాగణం: షేక్ ముఖ్తార్, చంద్రశేఖర్ కుంకుం, ఆగా, నజీరీన్ మొదలగువారు

సంగీతం: చిత్రగుప్త.

కుల, మత, వర్గ విభేదం నమసిననాడే మన దేశం సౌభాగ్యవంత మవుతుందను మహాత్మా గాంధి సందేశమే యీ అత్యుత్తమ సాంఘిక చిత్రముయొక్క యితివృత్తము! అందరూ తప్పక చూడవలసిన చిత్రరాజము.

సీడెడ్ డిస్ట్రిబ్యూటర్లు: శ్రీ శ్రీనివాస పిక్చర్స్, కర్నూలు.

—నియోలైటు రిలీజ.

NAVIN

రికరింగ్ డిపాజిట్ స్కీము

నెలసరి చిన్న మొత్తాల డిపాజిట్లు 34, 46, 86 నెలలు తరువాత పెద్ద మొత్తంగా వృద్ధి అవుతాయి.

నెలసరి డిపాజిట్లు	34 నెలలు	46 నెలలు	86 నెలలు
రు.	రు.	రు.	రు.
10-00	360-00	500-00	1000-00
15-00	540-00	750-00	1500-00
20-00	720-00	1000-00	2000-00
30-00	1080-00	1500-00	3000-00

కనీస మొత్తం రూ. 10/-
అత్యధిక మొత్తం రూ. 500/-

34, 46, 86 నెలలకు డిపాజిట్లు 1 జూలై 62 నుండి అంగీకరింపబడుతవి

ఇతర వివరాలకు మీకు సమీపంగానుండే బ్యాంకి శాఖనుండి పొందవచ్చును.

జి. యస్. సుందరం. కార్యదర్శి.

ఇండియన్ బ్యాంక్ లిమిటెడ్
ఇండియన్ ఛేంబర్ బిల్డింగ్సు
మద్రాసు-1.

కాంగ్రెసు రద్దుచేయాలి-లేదా సంస్కరించాలి

పాత కాంగ్రెస్‌వాది శ్రీ మహావీర్ త్యాగి సూచన

ఢిల్లీ, ఆగస్టు 11—ప్రస్తుత పరిస్థితులలో కాంగ్రెస్ సంస్థను రద్దుచేయాలని లేదా సంస్థ నిబంధనావళిలో అతి తీవ్రమైన మార్పులు కొన్ని చేయాలని పార్లమెంటు కాంగ్రెస్ సభ్యుడు, చాలాకాలంగా అఖిల భారత కాంగ్రెస్ సంఘ సభ్యుడు అయిన శ్రీ మహావీర్ త్యాగి కాంగ్రెస్ అధ్యక్షుడికి వ్రాసిన లేఖలో పేర్కొన్నారు.

కాంగ్రెస్ పునర్వ్యవస్థీకరణను గూర్చి శ్రీ త్యాగి ప్రధాని నెహ్రూకు కూడా వ్రాసినట్లు తెలుస్తున్నది

కాంగ్రెస్ సభ్యులలో లక్షలకొలది బూటకపు సభ్యులు ఉండగా కాంగ్రెస్ సంస్థ తన నిజస్వరూప స్వభావాలను కాపాడుకొనగలదని ఆశించడం అసంగతమైన విషయమని శ్రీ త్యాగి కాంగ్రెస్ అధ్యక్షుడికి వ్రాసిన లేఖలో చెప్పారు.

అవాస్తవిక సభ్యుల మద్దతుతో భారత జాతీయ కాంగ్రెస్ ప్రతినిధులుగా కూడా ఎన్నిక అయ్యేందుకు యిష్టంలేని పాత కాంగ్రెస్‌వాదులు వేలకొలది ఉంటారని వివరించారు.

వ్యక్తిగత ఆశలకోసం బూటకపు సభ్యుల మద్దతుతో సంస్థను వశంచేసుకోవాలని కోరేవారు కాంగ్రెస్‌లో జొరబడేందుకు అవకాశం యివ్వరాదని చెప్పారు.

పునర్వ్యవస్థీకరణ సూచనలు

కాంగ్రెస్ వ్యవహారాల పునర్వ్యవస్థీకరణ విషయంలో కాంగ్రెస్ సంఘ పరిశీలన నిమిత్తం శ్రీ త్యాగి కొన్ని సూచనలు చేస్తూ 4 అణాల సభ్యులకు సంస్థలో ఎట్టి ఓటు హక్కు యివ్వరాదని చెప్పారు. అలాంటి సభ్యులు కాంగ్రెస్ కార్యక్రమ విధానాల ఆచరణలో తోడ్పడేందుకు కేవలం సహసభ్యులుగా ఉండాలని అన్నారు.

శాశ్వత సభ్యుల జాబితాలు ఏర్పాటు చేయాలని, యీ క్రిందివర్గాలవారు మాత్రం సంస్థ ఎన్నికల్లో ఓటుచేసే సభ్యులుగా ఉండాలనిచెప్పారు: ఒకటి—స్వాతంత్ర్య పోరాటంలో జైలుకుపోయినవారు, రెండు—మండల కాంగ్రెస్ సంఘం లేదా జిల్లా ప్రదేశ్ అఖిల భారత కాంగ్రెస్ సంఘ కార్యకర్తలు లేదా సభ్యులు, మూడు—పార్లమెంటుకు శాసనసభకు లేదా స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసేందుకు కాంగ్రెస్ టికెట్ పొందినవారు, నాలుగు—కొత్తవారు సంస్థలో చేరేందుకు వీలుగా ప్రతి మండల కాంగ్రెస్ సంఘం తన సహసభ్యులనుండి కనీసం మూడు ఏండ్లు సభ్యులుగా ఉన్నవారిని ప్రతి ఏటా తన సంఖ్యాబలంలో నాలుగోవంతు మేరకు చేర్చుకోవడం.

కాంగ్రెస్ కార్యవర్గం తన సూచనలకు సుముఖంగా లేనిఎడల వచ్చే కాంగ్రెస్ మహాసభలో తన ప్రతిపాదనలపై ఒక తీర్మానం ప్రవేశపెట్టేందుకు శ్రీ త్యాగి అనుమతి కోరినట్లు ఎక్స్‌ప్రెస్ వార్తా సంస్థ విలేఖరి వార్త.

'కర్నఫూలీ' పై పాక్ అవినీతి

ఢిల్లీ, ఆగస్టు 10— తూర్పు పాకిస్తాన్‌లో కర్నఫూలీ ఆనకట్ట నిర్మాణం ద్వారా పాకిస్తాన్ 'అంతర్జాతీయ అవినీతి'కి పాల్పడినదని పాకిస్తాన్ ప్రభుత్వానికి ఆక్షేపణ తెలిపినట్లు వ్యవసాయశాఖ సహాయ మంత్రి శ్రీ బి. వి. అలగేశన్ లోక్‌సభలో తెలిపారు.

ఈ ఆనకట్ట నిర్మాణం వల్ల భారత భూభాగంలో కొన్ని గ్రామాలు మునిగి పోతాయి.

సమితికి అమెరికాచే 10 కోట్లు డాలర్ల అప్పు

వాషింగ్టన్, ఆగస్టు 9— అమెరికా ప్రజా ప్రతినిధుల సభలోని విదేశీ వ్యవహార సంఘం నేడు సమితికి 10 కోట్ల డాలర్లను అప్పుగా ఇచ్చే విషయమై అంగీకారానికి వచ్చిందని సంఘ అధ్యక్షుడు శ్రీ థామస్ మోర్గాన్ చెప్పారు.

క్రితంలోనే సెనెట్ ఆమోదాన్ని పొందిన ఈ బిల్లు విషయమై తమ సంఘంలో రేపు వోటింగ్ ఉంటుందనీ అటుపిమ్మట దీన్ని ప్రజాప్రతినిధుల (లోక్) సభకు పంపిస్తారనీ చెప్పారు.

సమితిలోని ఏ సభ్యదేశాన్నీ మామూలుగా అది చెల్లించ వలసిన ధనాన్ని చెల్లించ కుండా వదలి పెట్టడానికిగానీ, సమితికి ఆది చెల్లించ వలసిన ధనాన్ని కొంత తగ్గించడానికి గానీ ఈ అప్పును వాడకూడదనే ఒక షరతుకూడా ఈ బిల్లుకు జత చేయబడిందని శ్రీ థామస్ మోర్గాన్ చెప్పారు.

భాషారాష్ట్రాల కోసం చేసిన కృషి మేలా?

శ్రీ నిజలింగప్ప పునరాలోచన

బొంబాయి, ఆగస్టు 10—స్వల్ప విషయాలపై రాష్ట్రాలమధ్య స్పర్థవల్ల భాషాప్రయుక్త రాష్ట్రాలకోసం లోగడ చేసిన కృషి వివేకవంతమైనదా అని, భారతదేశం అంతటికీ ఏకైక ప్రభుత్వం నెలకొల్పి ఉంటే మంచిది కాదా అని తరచుగా తనకు ఆలోచన కలుగుతున్నట్లు మైసూరు ముఖ్యమంత్రి శ్రీ యస్. నిజలింగప్ప చెప్పారు.

నిన్న యిక్కడ కర్నాటక సంఘ ఆధ్వర్యం క్రింద జరిగిన బొంబాయి కన్నడిగుల సమావేశంలో శ్రీ నిజలింగప్ప మాట్లాడుతూ పై విధంగా అన్నారు.

మైసూరు ఉత్తరపు సరిహద్దులో కొన్ని ప్రాంతాలను గూర్చి మైసూరు మహారాష్ట్ర మధ్య ఏర్పడిన తగాదాను ప్రత్యక్షంగా ప్రస్తావించకుండా యిలా అన్నారు: మనం విభిన్న భాషలు మాట్లాడడం మూలాన కలిగే విభేదాల రాజకీయ లాభాలు పొందరాదు. అందుకు బదులు వాస్తవిక మైత్రి వృద్ధిచేసుకోవాలి.

మనం మాట్లాడే భాషపట్ల మనం చూపకలిగినంత ప్రేమ చూపవచ్చు కాని యితర భాషలను ద్వేషించేవరకు మన భావాలను లేనిపోనివిధంగా పెంచుకోరాదు. ఇదిమనందరికీ—కన్నడిగులు లేదా మహారాష్ట్రీయులు గుజరాతీలు బెంగాలీలు కావచ్చు—వర్తిస్తుంది.

భాషా సంబంధమైన వ్యవహారాలలో వాస్తవిక దృక్పథం వృద్ధి చేసుకోవలసిన అగత్యం ప్రత్యేకంగా సంఘ నాయకులలో ఎక్కువగా ఉన్నది.

మహారాష్ట్ర ప్రజలు అల్పులు కాదు కాబట్టే దేశంలోని యితర ప్రాంతాలవారు బొంబాయిలో స్థిరపడిపోయి జీవితంలో కృతార్థులు అయినారు. అదే విధంగా మైసూరుకు చెందినవారు బెంగుళూరులో ఆనందమయ జీవితం గడుపుతున్నారు. ఈ పద్ధతి తల్లకిందులు చేయకపోవడం నాయకుల విధి. ఎందువల్లనంటే బొంబాయి కేవలం మహారాష్ట్రులకు చెందినది కాదు. అదే విధంగా బెంగుళూరు కన్నడిగులకు మాత్రమే చెందినది కాదు. అవి రెండు భారత పౌరులఆయిన మనందరికి చెందినవి.

గోవా విముక్తి అనంతరం చెలరేగిన గగ్గోలు సందర్భంగా ప్రపంచ రాజ్యాలలో తనకు మిత్రులు ఎవరు శత్రువులు ఎవరు అనేది భారతదేశం గ్రహించవలసి వచ్చిందని శ్రీ నిజలింగప్ప గుర్తించారు.

తను భారత పౌరుడుగా గాక కన్నడిగి అని లేదా మహారాష్ట్రీయుడని ఎవ్వరు వ్యవహరించరాదని శ్రీ నిజలింగప్ప యీ సందర్భంలో విజ్ఞప్తి చేశారు.

సాంస్కృతికంగా మనం అందరము ఒక్కటే. మన జీవిత విధానం ఒక్కటే. ప్రార్థనలు చేయడంలో హిమాలయాలనుండి కన్యాకుమారివరకు మనం ఒకే జాతి వారము అని ప్రకటించడంలో గర్వపడుతున్నప్పటికి చారిత్రకంగా మనం ఒకే జాతిగా ఉండినట్లు చెప్పడం కష్టం. రాజకీయ సన్నిహిత్వం కూడా మనం వృద్ధి చేసుకోలేదు. కాబట్టి మనం మన భాషను విడిచిపెట్టలేక ఎప్పటికి అల్ప బుద్ధులను విసర్జించాలి అని చెప్పారు.

శ్రీ నిజలింగప్ప తన ఉపన్యాసంనుండి ముగిస్తూ కన్నడ వాదం మహారాష్ట్రం వర్ధిల్లాలి అని కాని అన్నిటికన్నా ఎక్కువగా భారతీయత వర్ధిల్లాలని అన్నారు.

ప. బెంగాల్ బొగ్గుగనులు రాష్ట్రప్రభుత్వ స్వాధీనం

ఢిల్లీ, ఆగస్టు 10—పశ్చిమ బెంగాల్‌లోని ప్రభుత్వ పరిశ్రమల ఖర్చులకుగాను ధన సేకరణ నిమిత్తం రాష్ట్రంలో బొగ్గు గనులను ప్రభుత్వ రంగం క్రింద రాష్ట్ర ప్రభుత్వమే నిర్వహించడానికై కేంద్ర ప్రభుత్వం పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం మధ్య ఒప్పందం కుదిరినట్లు గనుల మంత్రి శ్రీ కె. డి. మాలవీయ రాజ్యసభలో తెలిపారు. ఒప్పందం ప్రతులను పార్లమెంటు ఉభయ సభలకూ సమర్పించారు.

టిటానియం రాకెట్టు ప్రయోగ వైఫల్యం

కేప్‌కానవెరాల్, ఆగస్టు 10—రెండవ అంచెలో టిటానియం కవచంతో ప్రయాణం చేసే విధంగా తయారుచేసి ప్రయోగించిన ఒక మూడు అంచెల రాకెట్టు నిన్న ఇక్కడ ప్రయోగించిన పిమ్మట ఒక నిమిషం కాలానికే ప్రేలిపోయింది.

ఏదో అవ్యక్తమైన లోపంవల్లనే ఇలా జరిగిందని ఇక్కడి ఉద్యోగులు చెప్పారు. నష్టం ఏదీ వాటిల్లలేదు. ప్రయోగించిన వెంటనే ఈ రాకెట్టు సముద్రంపైపు వెళ్ళడానికి బదులుగా భూమి వైపుగా ప్రయాణం చేస్తున్నట్లు కనిపించి ప్రేలిపోయిందని పరిశీలకులు చెబుతున్నారు.

ఇంధనంతో ప్రయాణంచేసే ఈ రాకెట్టు రెండవ దశలో ఉక్కుకుమారుగా టిటానియం కవచాన్ని ఉపయోగించి, దీని ప్రయాణ దూరాన్ని గానీ, దీని శక్తినిగానీ ఎక్కువ చేయాలని ఉద్దేశపడ్డారు. దీని రెండవ అంచెకు టిటానియం కవచాన్ని ఉపయోగించడంవల్ల దీని బరువులో నూటికి 30 వంతులు తగ్గింది.

కటాంగాపై ఆర్థిక తదితర చర్యలు

తీసుకోవాలని సమితికి అమెరికా ప్రతిపాదన

సమితి, ఆగస్టు 10— కటాంగాను శాంతియుత మార్గంలో కాంగోలో విలీనం చేయడానికి తోడ్పడే నిమిత్తం తీసుకోదగిన పర్యవసానమైన 21 అంశాల పథకాన్ని ఒక దానిని అమెరికా నేడు సమితికి సమర్పించింది.

బ్రిటన్, బెల్జియం, ఫ్రాన్సులతో సంప్రదించిన పిమ్మట తయారు చేసిన ఈ పథకంలో అమెరికా వారు కటాంగాపై ఆర్థిక తదితర చర్యలను తీసుకోవాలని సూచించినట్లు తెలుస్తోంది. అయినా ఇందులోని కొన్ని అంశాలకు బ్రిటన్ తన అసమ్మతిని తెలుపుతున్నదని కూడా తెలుస్తోంది.

ఎలిజబెత్‌విలీ నుండి వచ్చే తంతి వార్తలను సరాసరి గ్రహించడానికి బురుండి ప్రభుత్వం నిరాకరించినదని విశ్వసనీయ వర్గాల ద్వారా తెలుస్తోంది. కటాంగా నుండి విదేశాలకు వెళ్ళే తంతి తపాలా బట్వాడాలన్నీ లియోపాల్డ్‌విల్లీ మీదుగా వెళ్ళాలనీ, ఎలిజబెత్‌విల్లీ నుండి సరాసరి వెళ్ళకూడదనీ నిషేధిస్తూ కాంగో కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన ఉత్తరువుకు అనుగుణంగా బురుండీ ప్రభుత్వం ఈ చర్య తీసుకొన్నట్లు తెలుస్తోంది.

అయితే ఎలిజబెత్‌విల్లీ నుండి సరాసరి రొడీషియాకు (బెస్సెల్సు) మీదుగా యూరోప్ దేశాలకు తంతి సంబంధాలు ఇంకా యథావిధిగా కొనసాగుతూనే ఉన్నాయని తెలుస్తోంది.

కాంగోలోని సమితి సైన్యాలకు ఉప సైన్యాధిపతిగా స్వీడన్ జాతీయుడైన మేజర్ జనరల్ కార్ల్ గస్టర్‌ను నియమించినట్లు సమితి ప్రధాన కార్యదర్శి శ్రీ థాంట్ ప్రకటించారు.

కటాంగాను "ఏకాకిని"చేసే నిమిత్తం చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేయడం ద్వారా బెల్జియం ప్రభుత్వం కాంగో ఆంతరంగిక వ్యవహారాలలో జోక్యం కలిగించుకొన్నదని కాంగో కేంద్ర ప్రభుత్వం నేడు ఆరోపించింది.

కటాంగా విమాన యానాల, తంతి వార్తా సంబంధాల విషయమై, కటాంగాలోని వ్యక్తి స్వామిక వ్యాపార సంస్థల విషయమై ఇటీవల బెల్జియం ప్రభుత్వం తీసుకొన్న చర్యలు న్యాయానికి కాంగో కేంద్ర ప్రభుత్వాధికారానికి సంబంధించినవని కాంగో సమాచార శాఖ మంత్రి శ్రీ ఆండ్రీ డిగెంజే ప్రకటించారు.

కాంగో కేంద్ర ప్రభుత్వం ఈ విషయమై అనుసరిస్తున్న ఈ విధానం వల్ల బెల్జియం కాంగోల సంబంధాలు మళ్ళీ చెడిపోయే ప్రమాదం ఉన్నదని లియోపాల్డ్‌విల్లీలోని దౌత్య వర్గాల వారు భావిస్తున్నారు.

కాంగోలో రష్యా రాయబారిగా శ్రీ సెర్జియో నెంహినాను నియమించినట్లు "టాస్" వార్తా సంస్థ ప్రకటించింది.

మధ్యప్రదేశ్ ప్రభుత్వంపై అవిశ్వాసం

శాసనసభలో తీర్మానం ఓటమి

భోపాల్, ఆగస్టు 10—మధ్యప్రదేశ్ మంత్రి మండలిపై అవిశ్వాసాన్ని ప్రకటిస్తూ సోషలిస్టు సభ్యుడు ప్రదేశ శాసనసభలో నిన్న ప్రవేశపెట్టిన తీర్మానాన్ని గురించి వోటింగ్ తీసుకోగా వీగిపోయినది.

తీర్మానాన్ని బలపరుస్తూ ప్రజాసోషలిస్టు నాయకుడు శ్రీ సి. పి. తేవారి:—అధికార పక్ష నాయకస్థానం విషయంలో ఏమీ తేలడం లేదు. రాష్ట్ర ప్రభుత్వం బస్సులను జాతీయం చేస్తే కొత్తపన్నులు విధించకుండా సరిపోయేది. ఉత్తరప్రదేశ్‌నుంచీ విద్యుచ్ఛక్తి సరఫరా ప్రయత్నాలు చేయలేదు. ధరలు పెరిగిపోయాయి.

కాంగ్రెసు సభ్యులు శ్రీయుతులు బాబూలాల్ పటోడీ, అర్జునసింగ్ ప్రభృతులు ఈ తీర్మానాన్ని వ్యతిరేకించారు.

సంస్కృతిక పాఠ్య గ్రంథాలలో నిషిద్ధమైన పాఠాలను గురించిన విమర్శకు విద్యామంత్రి డా: శర్మ జవాబిస్తూ ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వ బాధ్యత 'పరోక్షమైనది' మాత్రమే అని అన్నారు.

శ్రీ బి. ఎ. మండ్లాయ్: ఈ అవిశ్వాస తీర్మానాన్ని శాసనసభ సమావేశం చివరిలో ప్రవేశ పెట్టడం 'నాటకాన్ని హాస్యాస్పదంగా ముగించినట్లు' అయినదని అన్నారు.

అకాలీదళం నుంచి ఫతేసింగ్ తొలగింపు

అమృతసర్, ఆగస్టు 11—శిరోమణి అకాలీదళం అధ్యక్షుడు మాస్టర్ తారాసింగ్ నిన్న శిరోమణి గురుద్వారాప్రబంధక్ సంఘం ఉపాధ్యక్షుడు సంత్ ఫతేసింగ్‌ను అకాలీదళంనుంచి తొలగించారు. సంస్థ ఆదర్శాలకు విరుద్ధంగా వర్తించవద్దని తాను ఎంతగానో చెప్పిచూచానని, అకాలీదళంలో ఫతేసింగ్ సభ్యత్వాన్ని తాత్కాలికంగా రద్దు చేయవలసి వస్తున్నందుకు తాను విచారిస్తున్నాననీ తారాసింగ్ విలేఖరులతో చెప్పారు.

చైనా దురాక్రమణపై శ్రీ మిరాజ్‌కర్ నిరసన

పాంజిం, ఆగస్టు 11—అఖిల భారత ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ ఎస్. ఎస్. మిరాజ్‌కర్ నిన్న సాయంత్రం ఇక్కడ బహిరంగసభలో ప్రసంగిస్తూ భారత భూభాగంలో చైనా దురాక్రమణలను తీవ్రంగా ఖండించారు. కొత్తగా రూపొందిన "పీపుల్స్ ఫ్రంట్" ఆధ్వర్యాన ఈ సభ జరిగింది.

సరిహద్దు వివాదంపై యుద్ధం కూడదనీ, దీనిని శాంతియుతంగా పరిష్కరించుకోవాలనీ ఏదే ఏదే ప్రకటిస్తున్న శ్రీ నెహ్రూతో తాను పూర్తిగా ఏకీభవిస్తున్నానని వారు అన్నారు.

Printed and Published by S. V. Swamy B.A., on behalf of Andhra Prabha Limited and Printed at Andhra Prabha Press and published at Chittoor. Editor Neelamraju Venkataseshaiah.

టి.కె.కె. బనియనులు
ఖాన్నూర్ నిట్టింగ్ కంపెని
పి.బి.నెం. 119, తిరుపూర్.

నేడే విడుదల
అలంకార్ — విజయవాడలో
రోజూ 3 ఆటలు

హిందూదేశంలో ప్రప్రథమంగా నిర్మించిన సినిమాస్కోప్ చిత్రం గేవాకలరులో

★

అనుపమచిత్ర వారి

ప్యార్ కి ప్యాస్

★

డైరెక్షన్: మహేష్ కౌల్

కథ: పండిట్ ముఖ్రామ్‌శర్మ

మనోజ్ఞమైన, ఆంధ్ర సామ్రాజ్యాన్ని రాయ సామ్రాజ్యాన్ని చెయ్యగల సమర్థుడూ... మహామంత్రి తిమ్మరుసు ... శిక్ష విధించారు! ...

గౌతమీ వారి
మహామంత్రి తిమ్మరుసు
చూడండి!!

నేడే చూడండి!
ప్రపంచంలో సాటిలేని మేటి ఇంగ్లీషు చిత్రం
గుంటూరు-శ్రీసరస్వతీ పిక్చరు ప్యాలెస్‌లో



మెట్రోవారి
బెన్హూర్
(టెక్నికలర్‌లో)

రోజూ 2 ఆటలు. సాయంత్రం 5-30, రాత్రి 9-30.
ఆదివారములు ఉదయం 9-30 ఆటలు కలవు.

రేట్లు: 2-25; 1-50; 1-00; 0-62 నపై.

ప్రతిరోజు ఉదయం 9, 11.30 మధ్య మొదటి రెండు క్లాసులకు అడ్వాన్సు బుకింగ్ కలదు.

అన్ని రకముల ఫ్రీ పాసులు చెల్లనేరవు.

మిఠాయి & టాఫీలు-మిఠాయి & టాఫీలు-మిఠాయి & టాఫీలు-మిఠాయి & టాఫీలు-మిఠాయి

పార్లేవారి పిప్పరమెంట్స్
లాక్టో బాన్ బాన్
బాలురు వీటిని ప్రీతిగా మ్రింగివేయుదురు

పార్లేవారి
ఫిగ్ బాన్ బాన్
వనితలు ఆనందంగా భుజింతురు

పార్లేవారి
డిన్నర్ మింట్
దంపతులు ఆప్యాయంగా స్వీకరింతురు



పార్లేవారి
మిల్క్‌మెయిడ్ టాఫీస్
పిల్లలకు ప్రీతి



ఇతర మనోహరమైన పార్లె వివిధరకాలు దిగువనున్నవి:
పిప్పర మెంట్స్:
మిక్స్డ్ కాండీస్, పిక్-ఎన్-ప్యాక్, ఆర్చర్డ్ ఫ్రూట్, సన్నీ ఫ్రూట్ అండ్ డైరీ మిల్క్ టాఫీస్.
లక్స్, మేఫేర్ అండ్ డైరీ మిల్క్

ఉత్తమ పిప్పరమెంట్స్ కొనండి పార్లేవారివి కొనండి

మిఠాయి & టాఫీలు-మిఠాయి & టాఫీలు-మిఠాయి & టాఫీలు-మిఠాయి & టాఫీలు-మిఠాయి
PP. 703 TEL EVEREST

ప్రపంచమంతటిలోనికి అతి ముఖ్యుడు
సావ్లాన్
బేబీ పౌడర్‌తో
అతనిని హాయిగా,
ఆనందంగా వుంచండి



ఇంపీరియల్ కెమికల్ ఇండస్ట్రీస్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్

లిటిల్స్
ఓరియంటల్ బామ్

డబ్బయి అయిదు సంవత్సరాలకుపైగా, సమస్తమైన జలుబులను, పోటులను, నొప్పులను నివారించుటలో నమ్మకమైన మందు



లిటిల్స్ ఓరియంటల్ బామ్ అండ్ ఫార్మస్యూటికల్స్ లిమిటెడ్,
ఎక్స్‌ప్రెస్ ఎస్టేట్స్, మద్రాసు—2.

LOB-505

THE LARGEST CIRCULATED TELUGU DAILY ★ ★

Regd. No. A-4
ANDHRA PRABHA, CHITTOOR.
సంపుటి : 25 — సంచిక : 222
4 పేజీలు వెల : 7 నయాపైసలు
చిత్తూరు : సోమవారం
13-8-1962

ఆంధ్రప్రభ

ఎడిటర్: నీలంరాజు వెంకట శేషయ్య 802495

SIMULTANEOUSLY PUBLISHED FROM CHITTOOR & VIJAYAWADA

సహాయం చేయడంలో ప్రధాని ఆసక్తి

ఢిల్లీ, ఆగస్టు 12— ప్రధాని శ్రీ నెహ్రూ కార్యక్రమాలన్నింటిలోనూ ఎక్కడగానీ ఆలస్యానికి నిర్లక్ష్యానికి తావుండదు. ఉత్తర ప్రదేశ్ ఉపమంత్రి శ్రీ హెచ్. యల్. బహుగునా, ఫర్వాత గ్రామంలో సంభవించిన అగ్నిప్రమాదానికి సహాయం చేయవలసిందిగా ప్రధాని శ్రీ నెహ్రూకు ఒక లేఖ వ్రాశారట. వారు రాబోయే శుక్రవారం లక్నోకు తిరిగి వచ్చేలోపల ప్రధానినుంచి జవాబు వస్తుందని ఉపమంత్రి ఆశ. కానీ నిన్న సాయంకాలానికే ప్రధాని శ్రీ నెహ్రూ కార్యదర్శి నుంచీ రూ. 10 వేలకు ఒక చెక్కు వచ్చింది.

మనిషితో రోదసిలోకి 4 వ స్పుత్నిక్ ప్రయోగం

2 స్పుత్నిక్‌ల మధ్య వార్తా ప్రసారాలు

24 గంటల కాలంలో రష్యాచే రెండు ప్రధాన ప్రయోగాలు

మాస్కో, ఆగస్టు 12— మనిషితో మూడవ స్పుత్నిక్ (వోస్తోక్ 3)ను ప్రయోగించిన 24 గంటలలో, మరొక మనిషితో వోస్తోక్ 4 అనే ఇంకొక స్పుత్నిక్‌ను రష్యా నేడు ఉదయం 11.02 కు (భారత కాలమానం మధ్యాహ్నం 1.32) ప్రయోగించింది. నాలుగవ స్పుత్నిక్ చోదకుడు పావెల్ పొపొవిచ్. నాలుగవ స్పుత్నిక్ కూడా ప్రతి 88½ నిమిషాలకూ ఒకసారి భూప్రదక్షిణం చేస్తున్నది. మూడవ స్పుత్నిక్ వలెనే 111 మైళ్ళకూ 158 మైళ్ళకూ మధ్య తిరుగుతున్నది. ఈ రెండు స్పుత్నిక్‌లూ పరస్పరం సమాచారాన్ని ప్రసారం చేసుకుంటూ భూమి మీదకు కూడా ప్రసారాలు చేస్తున్నాయి.

ఈ రెండు స్పుత్నిక్‌లూ సేకరించే సమాచారాన్ని పోల్చి చూస్తారు. మూడవ స్పుత్నిక్ ఈ ఉదయానికి 15 భూ ప్రదక్షిణాలు చేసింది.

రెండు రోదసీ వాహనాలమధ్య పరస్పరధాలను కల్పించటం, వాటి కార్యక్రమాలను సమన్వయం చేయటం, ఇరువురు రోదసీ యాత్రికులు తెలియజేసే సమాచారాన్ని పోల్చి చూడటం, శాస్త్రవేత్తలు ఈ ప్రయోగాల ద్వారా చేయ దలపెట్టిన పని.

కల్నల్ పావెల్ రోమనోవిచ్ పొపొవిచ్ వయస్సు 32 సంవత్సరాలు. ఉక్రెయిన్‌లో జన్మించాడు. భార్య పేరు మేరియా. ఒక కుమార్తె ఉన్నది.

బ్రిటన్‌నుండి డా. సోబ్లెన్ వెలివేత

లండన్, ఆగస్టు 12—రష్యా తరపున వేగుల చర్యలలో పాల్గొన్నాడన్న నేరంపై అమెరికాలో యావజ్జీవ ఖైదు శిక్షపడి బ్రిటన్‌కు పారిపోయి వచ్చిన డా. సోబ్లెన్‌ను వెంటనే బ్రిటన్‌నుండి పంపివేయవలెనని బ్రిటిష్ ప్రభుత్వం నిన్నరాత్రి ఉత్తరువు చేసింది. కాని ఇంతవరకు సోబ్లెన్‌ను ఎలా పంపించేందుకూ ప్రయత్నాలేవీ జరుగలేదు.

బ్రిక్స్‌టన్ జైలులో ...దులోఉన్న డా. సోబ్లెన్‌కు గత రాత్రి ప్రభుత్వం ఈ ఉత్తరువు అందించింది. లండన్‌నుండి అమెరికాకు వెళ్ళే ఒక విమానంలో సోబ్లెన్‌ను తీసుకొని వెళ్ళటానికి ఉత్తరువు లిచ్చినట్లు సోబ్లెన్‌కు ఇచ్చిన పత్రంలో తెలిపారు.

డా. సోబ్లెన్ తరపు న్యాయవాదులు ఈ ఉత్తరువు చెల్లదని వెంటనే న్యాయ స్థానంలో ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు.

ఆరు వారాలక్రితం టెల్‌అవీవ్‌నుండి అమెరికా వెళ్తున్న విమానం లండన్ చేరుతుండగా డా. సోబ్లెన్, లండన్ ఆస్పత్రిలో ఉండిపోవచ్చునన్న ఆశతో ఆత్మహత్యకు ప్రయత్నించినట్లు సోబ్లెన్ వివరించారు.

రాజస్థాన్‌లో దారుణంగా మిడతల దాడి

జైపూర్, ఆగస్టు 12—రాజస్థాన్‌లో గడిచిన 30 సంవత్సరాలలో ఎన్నడూలేనంత దారుణంగా ఈ ఏడాది మిడతలు దాడిచేసినాయి. దాదాపు మూడువేల గ్రామాలలో పంటలు బాగా దెబ్బతిన్నాయి. దాదాపు వంద దండులు రాజస్థాన్‌లో ప్రవేశించినట్లు మంత్రి శ్రీ నాథూరామ్‌మీర్ధా చెప్పారు. త్వరలోనే రాష్ట్రం మీదికి మరొకదాడి సంభవించవచ్చునని కూడా వారు చెప్పారు.

ధోర్‌పటన్ సమీపంలో విమానం కూలిన వార్త

స్విట్జర్లండ్ సాంకేతిక నిపుణునిచే ధ్రువీకరణ

ఖాట్మాండూ, ఆగస్టు 12—ధోర్‌పటన్ సమీపంలో విమానం కూలిన ప్రదేశానికి వెళ్ళి వచ్చిన స్విట్జర్లండ్ సాంకేతిక బృందం సభ్యుడు శ్రీ పాల్ విమానం కూలిన విషయాన్ని, అక్కడ కొండపై శవాలు కనిపించిన విషయాన్ని ధ్రువపరిచారు. శ్రీ పాల్ నిన్న ఆ ప్రదేశానికి వెళ్ళి ఈ రోజు తిరిగి వచ్చారు. ధోర్‌పటన్‌వద్ద పని చేస్తున్న స్విట్జర్లండ్ సాంకేతిక బృందం వీరిని అక్కడకు పంపింది. కూలిన విమానాన్ని, 9 శవాలను చూసినట్లు నాలుగు రోజుల క్రితం ఒక గ్రామస్థుడు చెప్పారు. ఈ వార్త నిజమో కాదో తెలుసుకునేందుకే వీరు వెళ్ళారు. ధోర్‌పటన్‌కు నైరుతి దిశగా కొద్ది మైళ్ళమేరలో 9 శవాలు అక్కడక్కడ చెల్లాచెదరుగా పడి కనిపించాయని శ్రీ పాల్ చెప్పారు.

నేపాల్ ప్రభుత్వానికి చెందిన ఒక హెలికాప్టర్ నేడు ఉదయం ధోర్‌పటన్‌కు వెళ్ళింది. అక్కడినుంచి శ్రీ పాల్‌ను తీసుకొని ప్రమాద స్థలానికి వెళ్ళింది.

ధోర్‌పటన్‌నుంచి నేపాల్ అధికారులను, వైద్యులను ప్రమాద స్థలానికి తీసుక వెళ్ళడానికి నేటి ఉదయం ఒక డజను గుర్రాలను సిద్ధంగా ఉంచారు. కొండవిూదనుంచి శవాలను క్రిందికి తీసుకు రావలసిందిగా నేపాల్ అన్వేషక బృందానికి ఉత్తర్వులు చేరాయి.

డబ్బుతో పార్టీలను కొనబోయే ప్రయత్నం

పాకిస్తాన్‌లో అమెరికా దౌత్యోద్యోగులపై ఫిర్యాదు

రావల్పిండి, ఆగస్టు 12—అమెరికా దౌత్యోద్యోగు లిద్దరు తమ పార్టీకి రూ. 50 వేలు ఇవ్వడానికి ప్రయత్నించారని పాకిస్తాన్‌లో ఇటీవల నూతనంగా స్థాపించబడిన ఆల్ జంహూర్ పక్షం ప్రధాన కార్యదర్శి శ్రీ జహీద్ మల్లిక్ నేడిక్కడ ఆరోపించారు.

వారు ఇస్తామన్న ఈ డబ్బును తీసుకొనడానికి తాను నిరాకరించానని చెబుతూ శ్రీ మల్లిక్ వెంటనే పాకిస్తాన్ అధ్యక్షుడు ఈ ఇద్దరు అమెరికా దౌత్యోద్యోగులనూ అవాంఛ నీయులుగా ప్రకటించాలనీ, ఇట్టి "విచ్ఛిన్న కార్యాలకు" వ్యతిరేకంగా అమెరికా ప్రభుత్వానికి నిరసన తెలియజేయాలనీ కోరారు.

తమ నూతన పార్టీని గట్టిపరిచి, ఉభయ దేశాల ప్రజలమధ్య సన్నిహితత్వాన్ని పెంపొందించడానికీ, కమ్యూనిజాన్ని వ్యతిరేకించడానికీ అమెరికా దౌత్యోద్యోగులు తమ పార్టీకి ఈ డబ్బును ఇవ్వబోయారని శ్రీ మల్లిక్ చెప్పారు.

అమెరికా దౌత్యోద్యోగులు ఇట్టి ప్రయత్నం చేసినట్లు పాకిస్తాన్‌లోని ఒక వార్తాసంస్థ కూడా ప్రకటించినట్లు తెలుస్తోంది.

బీహారు వరదలు

వేలకొలది ఎకరాల పంట నష్టం

పాట్నా, ఆగస్టు 12—కోసీనది నీటిమట్టం మొన్న కొంచెం తగ్గినట్లు కనిపించింది కాని నిన్న మళ్ళీ పెరగటం ప్రారంభించింది. వరద నీటి పరిమాణం 1,87,000 క్యూసెక్కుల నుంచి 2,43,000 క్యూసెక్కులకు పెరిగింది. ... బాగ్మతి, బర్హీ, గండక్, సిక్రహాన, కమలాబాలన్ నదులలో నీటిమట్టం తగ్గుతున్నది. చంపారన్, ముజాఫర్‌పూర్, దర్బాంగా, సహర్సా, మాంఘీర్ జిల్లాలలో వరదముంపు సంభవించిన ప్రాంతాలలో ఇంకా నీరు నిలిచే ఉంది. బర్హీ గండక్ నది వరదలవల్ల సాహెబ్‌పూర్, కమల్, మన్సీలమధ్య 50 చదరపు మైళ్ళ విస్తీర్ణంగల మొక్కజొన్న పంట మునిగిపోయింది.

వరదలవల్ల పెక్కు తాలూకాలలో వేలకొలది ఎకరాల పంటలు దెబ్బతిన్నాయి. మధేపూర్, ఫూల్‌పరాన్ ఠాణాలలో 150 చదరపు మైళ్ళ మేర పంటలు కొట్టుకుపోయాయి. వరదముంపు సంభవించిన ప్రాంతాలలో రాకపోకలు, వార్తాసంబంధాలు ఆగిపోయాయి. తగినన్ని పడవలు కూడా అందుబాటులో లేవు.

ఫార్మోజా పెకింగ్‌ల మధ్య రహస్య సంధి!

చాంగ్ కైషేక్ జీవితకాలంలో కమ్యూనిస్టులు యుద్ధానికి దిగరు

లండన్, ఆగస్టు 12— ఫార్మోజా కుమింటాంగ్ ప్రభుత్వంతో పెకింగ్ కమ్యూనిస్టు చైనా ప్రభుత్వం ఫార్మోజా విషయంలో రహస్యంగా సంధి చేసుకొన్నదని అబ్జర్వర్ పత్రిక సింగపూర్ విలేఖరి కథనంగా నేడు ప్రకటించింది.

ఏడు సంవత్సరాలుగా ఈ ఒడంబడికకు రహస్య ప్రయత్నాలు జరిగా యనీ, ఒడంబడిక ప్రకారం చాంగ్ కైషేక్ జీవితకాలంలో ఉభయ పక్షాలూ ఒకరిపై కొకరు తీవ్ర యుద్ధప్రయత్నాలకు దిగరనీ ఒప్పందం చేసుకొన్నారట.

చాంగ్ అనంతరం, ఫార్మోజా కుమింటాంగ్ ప్రభుత్వ అధీనంలోనే ఉంటూ, లాంఛనమాత్రంగా చైనాలో భాగంగాచేరి, టిబెట్‌వలెనే, సర్వస్వతంత్ర రాష్ట్రంగా ఉంటూ ఉంటుందట.

ఆ తర్వాత పది, ఇరవై సంవత్సరాల మధ్య ఫార్మోజాలో జనవాక్య సేకరణ జరిపి ఫార్మోజా స్వతంత్రంగా వేరుగా ఉండేదీ, లేక కమ్యూనిస్టు చైనాలో భాగంగా ఉండేదీ నిర్ణయిస్తారట.

చైనా తీరాన కుమింటాంగ్ అధీనంలో ఉన్న క్వీమోయ్ ద్వీపంపై కమ్యూనిస్టు చైనా దాడి చేయరాదని కూడా ఒప్పందం జరిగినట్లు అబ్జర్వర్ పత్రిక సింగపూర్ విలేఖరి తెలిపారు. క్వీమోయ్ ద్వీపమూ, దానికి ఎదురుగా చైనాలో 'అమోయ్' రేవూ రెండూ కలిపి, ఉభయులకు మధ్యస్థపాలిత ప్రాంతంగా ఉంచుతూ, రెండు ప్రాంతాలకు మధ్య రాకపోకల స్వేచ్ఛ ఏర్పరుస్తారట.

ఈజిప్టు-సిరియా వివాదం

ఆరబ్ లీగ్ ద్వారానే పరిష్కారం కావాలట

కైరో, ఆగస్టు 12—ఆరబ్ రిపబ్లిక్‌కు వ్యతిరేకంగా సిరియా చేసిన ఆరోపణను ఆరబ్ లీగ్ వెలుపలనే విచారించాలని ఆరబ్ రిపబ్లిక్ లీగ్ ప్రధాన కార్యదర్శి చేసిన ప్రతిపాదనను ఆరబ్ రిపబ్లిక్ ప్రభుత్వం నిరాకరించింది.

ఈ ఆరోపణను గురించి సిరియా ఆరబ్ రిపబ్లిక్‌లు పరస్పరం సంప్రదింపులు జరపాలని లీగ్ కార్యదర్శి శ్రీ హస్సూనా ప్రతిపాదించగా ఆరబ్ రిపబ్లిక్ దానికి ఏ మాత్రం అంగీకరించ లేదని "ఎల్‌అహ్రాం" పత్రిక ప్రకటించింది.

సిరియాలోని పరిస్థితి

డమాస్కస్, ఆగస్టు 12—సిరియా పరిస్థితి నేడు బాహాటంగా ప్రశాంతంగాఉన్నట్లు కనిపిస్తున్నప్పటికీ, ఏక్షణంలో నైనా రేగవచ్చునని విదేశీ పరిశీలకులు భావిస్తున్నారు.

గత పక్షం రోజులలోనూ డా: బషీర్‌అజ్మీ నాయకత్వం క్రింద ఉన్న సిరియా ప్రభుత్వం తమను కూలద్రోయాలని ఆరబ్ రిపబ్లిక్ అధ్యక్షుడైన శ్రీ నాసర్ అనుకూల వర్గాల వారైన ఉద్యోగులు చేసిన బహుళ ప్రయత్నాలకు తట్టుకొని నిలబడిందనీ, ఇక ఇప్పట్లో దీనికి ఆకస్మికమైన ప్రమాద మేదీ లేనట్లే ద్యోతక మవుతున్నదనీ, కైరోనుండి వత్తిడి ఇంకా కొనసాగుతూనే ఉన్నప్పటికీ ప్రమాద మేదీ లేనట్లేననీ ఈ పరిశీలకులు భావిస్తున్నారు.

తిరుగుబాటు ప్రయత్నంతో సంబంధంగల దాదాపు 30 మంది ఉద్యోగులను అరెస్టు చేసినట్లు తెలుస్తోంది.

కాని డా: అజ్మీ ప్రభుత్వంపై సైనిక నాయకులు చాలా విశ్వాసంతో ఉన్నారు. అయితే రాజకీయమే వృత్తిగాగల వారు తిరిగి అధికారంలోనికి వస్తే అనుసరించే విధానాలేవో సైన్యానికి దృఢంగా తెలియటం లేదని కొన్నివార్తలు తెలుపుతున్నాయి.

ఈ పరిస్థితిలో ఇరాక్, సౌదీఅరేబియాలు సిరియాతో కొత్తగా ఒక సమాఖ్యగా ఏర్పడాలని ప్రయత్నిస్తున్నాయి. అయితే సిరియా ఈ విషయమై ఇంకా ఒక నిశ్చయానికి రాలేకుండా ఉంది.

ఇరాన్ యువరాజు జీతభత్యాలు తగ్గింపు

టెహరాన్, ఆగస్టు 12—ఇరాన్ నవాబు ఈ సంవత్సరం ఇరాన్ బడ్జెట్టులో మూడు కోట్ల పౌనులు లోటు కన్పిస్తున్నందువల్ల, ఇరాన్ యువరాజు రేజాకు జీతభత్యాలు క్రింద ఇచ్చే లక్ష పౌనులు ఈ సంవత్సరం బడ్జెట్‌లో తగ్గించివేయవలసిందిగా ఉత్తరువు చేశారు.

నికొలయేవ్ 3 రోజులు రోదసిలో ఉంటాడు

మాస్కో, ఆగస్టు 12— నిన్న నుంచీ ఆంద్రియస్ నికొలయేవ్ రోదసిలో నడుపుతున్న స్పుత్నిక్ "వోస్తోక్ 3" మూడురోజులపాటు భూప్రదక్షిణలు చేస్తుందని తెలియ వస్తున్నది. ఈలోగా వాతావరణంలో అణ్వస్త్ర పరీక్షలుచేసి, రోదసీ యాత్రికుని క్షేమానికి భంగం కలగజేయవద్దని అమెరికాకు రష్యా విజ్ఞప్తి చేసింది.

రోదసీ పరిశోధన అన్ని దేశాలవారికీ ముఖ్యమే కాబట్టి, అమెరికా వారు ఇట్లా సహకరించాలని కోరినది. అమెరికావారు కొన్ని వారాలవరకూ వాతావరణంలో పరీక్షలు చేయబోవడం లేదనీ అమెరికా వారు ప్రకటించారు.

ప్రస్తుతం రోదసీయాత్ర చేస్తున్న మేజర్ ఆంద్రియస్ నికొలయేవ్ వయస్సు 32 సంవత్సరాలు. ఇంకా పెళ్ళి కాలేదు. నెమ్మదిగల మనిషి. నిపుణుడైన వైమానికుడు. తల్లి శ్రీమతి అన్నానికొలయేవా, ఈ రోదసీ ప్రయోగవార్త విని సంతసం వెలిబుచ్చింది. రోదసీవాహనంలో సుఖంగా పని చేస్తూ కాలక్షేపం చేస్తున్నట్లు టెలివిజన్ ద్వారా తెలుస్తున్నది. నికొలయేవ్ నాలుగవ ప్రదక్షిణం చేయటం ప్రారంభించినప్పటి నుంచి టెలివిజన్‌లో అన్ని వివరాలూ చూపనారంభించారు. ప్రధాని శ్రీ కృశ్చేవ్ శ్రీ నికొలయేవ్ పరస్పరం శుభాకాంక్షలు పంపుకున్నారు.

ఇంగ్లండ్‌లోని జోడ్రెల్ బ్యాంకు పరిశోధనాలయ డైరక్టర్ సర్ బెర్నార్డ్ లోవెల్ "ప్రస్తుతం రష్యా చేసిన ప్రయోగంతో, రోదసీ యాత్రికుని మూడు రోజులపాటు రోదసిలోనే ఉంచడం జరుగుతే, రష్యావారు చంద్రమండల యాత్రకోసం చేసే కృషిలో చాలా ముందుకు వెళ్ళినట్లే అనుకోవాలి" అన్నారు.

నికొలయేవ్ ఉన్న వాహనంలో వాతావరణం—25 డిగ్రీలు సెంటిగ్రేడు. యంత్రాలన్నీ సరిగానే పనిచేస్తున్నాయి. అతడు భోజనం సరిగానే చేస్తున్నాడు. భోజనంలో మామూలుగా తినే పదార్థాలను గూడా చేర్చారట. అతడు తన వాహనం గదిలో ఇటూ అటూ తిరుగుతున్నాడు. రాత్రి పదిగంటలకు నికొలయేవ్ నిద్రపోయాడు. ఈ స్పుత్నిక్ 111 మైళ్ళనుంచి 145 మైళ్ళ ఎత్తున తిరుగుతున్నది.

రోదసీయానాల చరిత్ర-పోలికలు

	తితోవ్	గగారిన్	కార్పెంటర్	గ్లెన్
తేదీ	6—8—1961	12—4—1961	24—5—1962	20—2—1962
ఎత్తు	111 నుంచి 160 మైళ్ళు	109 నుంచి 188 మైళ్ళు	99 నుంచి 184 మైళ్ళు	99నుంచి 162 మైళ్ళు
తిరిగిన దూరం	437500 మైళ్ళు	25000 మైళ్ళు	81200 మైళ్ళు	81000 మైళ్ళు
వేగం	17750 మైళ్ళు గంటకు	17400 మైళ్ళు గంటకు	17532 మైళ్ళు గంటకు	17545 మైళ్ళు గంటకు
ప్రయాణ కాలం	25 గంటల 18 నిముషాలు	108 నిముషాలు	4 గంటల 56 నిముషాలు	4గంటల 56 నిముషాలు
ప్రదక్షిణాలు	17	1	3	3
వాహనం బరువు	10430 పౌండ్లు	10460 పౌండ్లు	4200 పౌండ్లు	4200 పౌండ్లు
వాహనం పేరు	వోస్తోక్ 2	వోస్తోక్ 1	అరోరా 7	ఫ్రెండ్‌షిప్ 7
రాకెట్ త్రోపుడుశక్తి	800000 పౌండ్లు	800000 పౌండ్లు	360000 పౌండ్లు	360000 పౌండ్లు
భారరహిత కాలం	25 గంటలు	1 గంట 29.1 నిముషాలు	4 గంటల 40 నిముషాలు	4గంటల 40 నిముషాలు

విమాన విధ్వంసక అస్త్రం

ఎగ్లిన్‌బేస్, ఫ్లోరిడా, ఆగస్టు 12—వైమానికుడు లేకుండా స్వయంబోధితంగా గాలిలోకి పంపిన ఒక జెట్ యుద్ధ విమానాన్ని నిన్న ఎగ్లిన్ వైమానిక స్థావరంనుంచి పంపిన ఒక బొమార్క్—బి—అస్త్రం, విజయవంతంగా గాలిలో అడ్డుతగిలినట్లు అమెరికన్ వైమానిక శాఖ ప్రకటించింది.

శత్రు అస్త్రాలను మార్గంలోనే విధ్వంసం చేసే ప్రత్యస్త్రాలను తయారు చేయడంలో అమెరికా వైమానికశాఖ ఈ రకం అస్త్రాన్ని ముందు సాధించినదట. జెట్ యుద్ధ విమానం ఈ అస్త్రం బారినుండి తప్పించుకొనేందుకు స్వయంగా ప్రక్కలకు పైకి క్రిందికి ఎగురుతూ ప్రయత్నాలు చేసిందట. కాని, ఈ అస్త్రం సునాయాసంగా దానిని కొన్నదట. ఇది రాకెట్ రకం కాదు. ద్వితీయ ప్రపంచ సంగ్రామంలో వి—1 అస్త్రం వదలిన పద్ధతిలో (రామ్—జెట్ విమానమని పేరు) దీనిని శక్తియుతంగా పైకి వదలి కల్పిందట.

రాబోయే ఎన్నికలకు కాంగ్రెసు సన్నాహం

వచ్చే జూన్‌లోనే అభ్యర్థుల నిర్ణయం

ఢిల్లీ, ఆగస్టు 12—కాంగ్రెసు వారు పోటీ పోయిన నియోజక వర్గాలలో 1967 ఎన్నికలలో నిలబెట్టబోయే కాంగ్రెసు అభ్యర్థులను వచ్చే జూన్‌లోగా నిర్ణయించాలనీ, వచ్చే 12 నెలలో ఎన్నికలకు సన్నాహాలు చేయాలనీ, అఖిల భారత కాంగ్రెసు కార్యవర్గం నిర్ణయించింది. మధ్యప్రదేశ్ కాంగ్రెసు వారులపై తీసుకున్న క్రమశిక్షణ చర్యను ఆమోదిస్తూ, రాజస్థాన్‌కాంగ్రెసు వారులపై చర్య విచారణను వాయిదా వేశారు. రాజస్థాన్ మంత్రివర్గ వ్యవహారాలను చర్చించారు.

గాంధీ శాంతి సంఘంలో కాంగ్రెసు వారు సహకరించాలని కోరారు.

ప్రదేశ కాంగ్రెసులకు ఎన్నికోద్యోగులను ఎక్కడ అవుతసరమవుతే అక్కడ నియమించటానికి కాంగ్రెసు అధ్యక్షునికి అధికారమిచ్చారు.

పశ్చిమ ఇండీస్‌దీవులలో మృత్యుధూళి

బార్బడాస్, ఆగస్టు 12—అణ్వస్త్ర ప్రయోగాలవల్ల రాలే మృత్యుధూళి పరిశోధన బ్రిటన్‌లో కన్నా పశ్చిమ ఇండీస్ బ్రిటిష్ దీవుల్లో ఎక్కువ తేలికగా సాధ్యమవుతున్నదని, రోదోంతరాళంనుండి రాలిన రేడియో ఆక్టివ్ ధూళి ఇక్కడ ఎక్కువ కనిపించినదనీ, మాంచెస్టర్ విశ్వవిద్యాలయ బ్రిటిష్ శాస్త్రజ్ఞుడు విలియం మార్టిన్ నిన్న వెల్లడించారు.

ఎన్నికల నిర్వహణలో పంచాయతీల బాధ్యతలు

ఓటర్ల జాబితా ప్రచురణ కూడా

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

హైదరాబాదు, ఆగస్టు 12—ఎన్నికల నిర్వహణ కార్యక్రమంలో గ్రామ పంచాయతీలకు హెచ్చు బాధ్యతలు అప్పగించాలనీ, ఓటర్ల జాబితాలు పునర్వ్యవస్థీకరించే కార్యక్రమం కూడా అప్పజెప్పాలనీ ఎన్నికల నిర్వాహకోద్యోగులు అభిప్రాయపడుతున్నారు.

వివిధ రాష్ట్రాల ఎన్నికల ప్రధాన ఉద్యోగుల సమావేశాలు గత 3 రోజులుగా హైదరాబాదులో జరుగుతున్నవి. కేంద్ర ఎన్నికల ప్రధాన నిర్వాహకుడు శ్రీ కె. వి. కె. సుందరం అధ్యక్షత వహించారు.

వోట్ల లెక్కింపు కార్యక్రమాన్ని గురించి ప్రతినిధులలో ఏకాభిప్రాయం కుదురలేదు. పోలింగు జరిగిపోయినతోడనే వోట్ల లెక్కింపు జరుగటంవల్ల అన్ని కార్యక్రమాలు సాఫీగా జరిపించటానికి వీలులేకుండా వున్నదని వోట్ల లెక్కింపులో ఒక్కొక్క ఉద్యోగికి 1, 2 శాసనసభ నియోజకవర్గాలకన్నా హెచ్చుగా నిర్ణయించరాదనీ, వోట్ల లెక్కింపు ఉద్యోగుల సౌకర్యార్థం ముందుగానే పార్లమెంటు, శాసనసభ బ్యాలట్ పత్రాలను వేరుచేసి, లెక్కింపు చేయాలని చాల మంది అభిప్రాయపడుతున్నారు.

ఈ సమావేశాలు సోమవారంతో ముగియనున్నవి. ఈ రోజు సమావేశ ప్రతినిధులందరూ నాగార్జునసాగర్‌ను దర్శించేందుకు వెళ్ళారు.

1951—52 లో దేశం మొత్తంపైన ఎన్నికలు జరిపించటానికి 4 మాసాలు పట్టింది. ఈ కార్యక్రమం రెండవ జాతీయ ఎన్నికల కాలంలో 10 రోజులు జరిగింది. పంజాబ్, కేరళ, ఢిల్లీ ప్రాంతాలు ఒకే రోజున పోలింగ్ పూర్తి చేసినవి. హెచ్చుగా పోలీసు సిబ్బంది, ఎన్నికల నిర్వహణ సిబ్బంది, రవాణా వసతులు వున్నచోట్ల ఎన్నికలు చాల త్వరగా జరిపించటానికి వీలుంటుంది.

కొన్ని ఎన్నికల గుర్తులను రాజకీయ పార్టీలకు, స్వతంత్ర అభ్యర్థులకు కేటాయించటం సరిగా లేదనీ, ఒకే గుర్తును ఇద్దరు, ముగ్గురు అభ్యర్థులు కోరటంవల్ల ఇబ్బందులు ఏర్పడుతున్నదనీ, కొన్ని నియోజకవర్గాలలో నియమిత ఎన్నికల గుర్తులకన్నా హెచ్చుగా అభ్యర్థులు నిలబడటంవల్ల చాల ఇబ్బందులు ఎదురైనవనీ మరికొందరు విమర్శలు చేశారు.

ప్రతి పోలింగ్ కేంద్రానికి 900 మంది వోటర్లను మాత్రమే కేటాయించాలనీ, హెచ్చు మంది పోలింగ్ కేంద్రాలలో వోట్లు వేయటంతో గానీ, వేయలేకపోవటంతో గానీ, ఎన్నికల నిర్వహణ సిబ్బందికి ఏలాటి సంబంధం లేదనీ, పోలింగ్ స్టేషన్‌లో నిరక్షరాస్యుడైన వోటరుకు ఒకే ఏర్పాటు రెండు బ్యాలట్ పత్రాలు ఇవ్వటంవల్ల పరిస్థితి ఏరీ విషమించి పోతున్నదనీ, పోలింగ్ కేంద్రాలలో వోటర్లకు సలహాలు యిచ్చే కార్యక్రమం పూర్తిగా నిషేధించాలనీ చాలమంది ప్రతినిధులు సూచించారు.

నేపాల్ తనిఖీ కేంద్రం

తిరుగుబాటుదార్ల వశం అయినట్లు వెల్లడి

రక్సాల్ (బీహార్), ఆగస్టు 12—తిరుగుబాటు సేనలు నేపాల్ భూభాగంలోని భిఖ్నాతోరి తనిఖీ కేంద్రాన్ని వశపరచుకొన్నట్లు, నేపాల్‌తిరాయ్‌లోని చితవాన్ జిల్లాలో అనేక చోట్ల ప్రభుత్వ సేనలకు తిరుగుబాటుదారులకు మధ్య ఘర్షణలు సాగుతున్నట్లు ఇక్కడి నేపాల్ కాంగ్రెసు వర్గాలు నిన్న పేర్కొన్నవి.

ఎరుపురంగులో ఉన్న గుర్తు తెలియని విమానం యీ నెల 8 వ తేదీ భిఖ్నాతోరి సమీపంలో తిరుగుబాటుదారుల రహస్య స్థావరాలపై బాంబులు వేసినట్లు కూడా చెప్పారు.

బెర్లిన్ సరిహద్దున తూర్పు జర్మన్ సైన్యాలు

రాత్రికి రాత్రి మోహరింపు

బెర్లిన్, ఆగస్టు 12— నిన్న రాత్రి చీకటి మరుగున తూర్పు జర్మనీ సైన్యాలను బెర్లిన్‌లో ప్రాక్పశ్చిమ విభజన రేఖ పొడుగునా పశ్చిమరాజ్య విభాగాల అంచులనంతటా సమీకరించి నిలిపినట్లు బెర్లిన్ పశ్చిమ విభాగ వార్తలు తెలుపుతున్నవి.

పశ్చిమ రాజ్యాలకు సోవియట్ రష్యా అందించిన లేఖను అమెరికా తిరస్కరించిన మీదట ప్రాక్పశ్చిమ బెర్లిన్‌లకు మధ్య తూర్పు బెర్లిన్ ప్రభుత్వం గోడను నిర్మించడం ప్రారంభించి సోమవారంనాటికి సరిగా ఏడాది అవుతుంది. ఈ వార్షికోత్సవ దినం సమీపించిన కొద్దీ ఉభయపక్షాల మధ్య సంక్షోభం తీవ్రతరమవుతూవచ్చిన తూర్పు జర్మన్ సేనలు సరిహద్దుకు చేరినవి.

పశ్చిమ బెర్లిన్‌నుండి, పశ్చిమ రాజ్యాలు సరిహద్దు ఇవతల బెర్లిన్ నగర ప్రజలను రెచ్చగొట్టే చర్యలకు దిగుతున్నదని రష్యా అందించిన ఆక్షేపణ పత్రాన్ని పశ్చిమ బెర్లిన్ పాలకులు అర్థంలేని ఆరోపణలంటూ త్రోసి వేశారు.

సరిహద్దు గోడలో కీలక గస్తీ స్థానాలన్నిటా తూర్పు జర్మనీ గస్తీదళాలను మెషిన్‌గన్‌లతో ఆయత్తంచేసి రెట్టింపు చేశారని పశ్చిమబెర్లిన్ సైనికోద్యోగులు తెలుపుతున్నారు. సోమవారం నాటి ఉత్సవాలలో అల్లర్లకు అవకాశం లేకుండా బహిరంగ సమావేశాలను ఏర్పాటు చేయకుండా శాంతంగా ఉత్సవం జరుపుకోవలసినదని పశ్చిమ బెర్లిన్ ప్రజలను అధికారులు హెచ్చరించారు.

సోమవారం మిట్ట మధ్యాహ్నం పశ్చిమబెర్లిన్ అంతటా మూడు నిమిషాలపాటు 'మౌనం' అవలంబించి అంతటా నిశ్శబ్దంగా ఉంచుతారు. పశ్చిమబెర్లిన్ మేయర్ విల్లీబ్రాండ్, పశ్చిమ జర్మనీ అధ్యక్షుడు డా: హేనిక్‌లూబ్కే రేడియోలో ప్రజలకు ప్రబోధాలు వినిపిస్తారు. సాయంత్రం ఒక గంటసేపు ప్రజలే స్వచ్ఛందంగా కర్ఫ్యూ అమలు చేస్తారు. చర్చిలలో ప్రార్థనలు జరుగుతుంది.

ఇక దిగుమతుల కోత కూడదు

శ్రీ మనుభాయ్ షా వివరణ

బొంబాయి, ఆగస్టు 12—దేశాన్ని ఎదుర్కొంటున్న విదేశీమారక ద్రవ్య సమస్యను అధిగమించడానికి దిగుమతుల కోత ఒక్కటే మార్గం కాదని, ఎగుమతుల ద్వారా యితోధిక ఆర్జన ఉత్తమ పరిష్కారమార్గమని కేంద్ర ప్రభుత్వంలోని అంతర్జాతీయ వ్యాపారశాఖ మంత్రి శ్రీ మనుభాయ్‌షా చెప్పారు.

నిన్న ఇక్కడ అఖిలభారత ఉత్పత్తిదారుల సంస్థ చేసిన విందులో శ్రీ షా మాట్లాడుతూ విదేశీమారక ద్రవ్య చిక్కుల వల్ల కొందరు అతిగా ఖంగారుపడి ఎగుమతులను విచక్షణారహితంగా తగ్గించాలని కోరుతున్నట్లు చెప్పారు.

ప్రస్తుత దిగుమతులను యిదివరకే కనీస స్థాయికి తగ్గించివేసారని నిర్దుష్టంగా చెప్పగల స్థితిలో ఉన్నట్లు శ్రీ షా వివరించారు. మరి కొంత తగ్గించే ఎడల ఉత్పత్తి దెబ్బ తింటుందని అన్నారు.

ఇక పారిశ్రామిక వేత్తలు ఎక్కువ ఉత్పత్తి చేసి ఎక్కువగా ఎగుమతి చేసేందుకు ప్రయత్నించాలని అన్నారు. భారతదేశంలో తలసరి ఎగుమతి నేడు ప్రపంచంలో కల్లా తక్కువగా ఉండటం అతి విచారకరమైన విషయమని పేర్కొన్నారు.

ప్రమాణబద్ధమైన మేలురకం వస్తుసామగ్రి ఉత్పత్తి అవసరం గుర్తించాలని నొక్కి చెబుతూ జపాన్ తన వస్తుసామగ్రిని ఉన్నత ప్రమాణాలను కాపాడేందుకోసం గత 10 ఏండ్లలో అద్భుతమైన మార్పులు తీసుకొని వచ్చినట్లు చెప్పారు. నేడు జపాన్‌లో వ్యాపార సంస్థలు నడిపే ప్రయోగశాలలు 78 వేలు ఉన్నవని, యివిగాక వారి ఎగుమతి వస్తువుల ప్రమాణాలను పరిశీలించే ప్రత్యేక సంస్థలుకూడా ఉన్నవని వివరించారు.

ప్రమాణం వృద్ధి అయితే ఎగుమతులు కూడా వృద్ధి కాగలవని దేశానికి అది ఎంతో సహాయకారి అని శ్రీ షా పేర్కొన్నారు. పెట్టుబడులకు తగినంత లాభాలు లభించకపోయినప్పటికీ వ్యాపారులు సమయోచితంగా వ్యవహరించాలని విజ్ఞప్తి చేశారు.

ఇంతవరకు భారతదేశానికి విదేశాలు యిచ్చిన సహాయం పరిపోదని అన్నారు. విదేశీ సహాయం ఏదో ధర్మంగా చూడరాదని చెప్పారు.

అంతకుముందు ఉత్పత్తిదారుల సంస్థ అధ్యక్షుడు మాట్లాడుతూ ఎగుమతుల వృద్ధి కోసం ఉత్పత్తిదార్లకు ఎక్కువ ప్రోత్సాహం యివ్వాలని కోరారు. దిగుమతుల శాసనాలను సడలించాలని కూడా కోరారు.

ఉత్పత్తిచేసే వస్తుసామగ్రి ప్రమాణాలు ధరలతో ముడిపడి ఉన్నవని చెబుతూ ధరల దృష్ట్యా భారతీయ వస్తుసామగ్రి విదేశీ సరుకుతో పోల్చతగినదని పేర్కొన్నారు.

కలకత్తా, ఆగస్టు 12—భూదాన ఉద్యమ నాయకుడు ఆచార్య వినోబాభావే సెప్టెంబరు ఆరంభంలో తూర్పు పాకిస్తాన్‌లో రెండు వారాలు గడపగలరని తెలిసింది. పాకిస్తాన్‌లో వారి కార్యక్రమం ఇంకా సిద్ధం కాలేదు.

ప్రత్యక్ష చర్యకు ఉపాధ్యాయుల నిర్ణయం

అక్టోబరు 10 లోగా మూడు రకాల సౌకర్య పథకం అమలుజరగాలని కోర్కె

ఢిల్లీ, ఆగస్టు 12— ఉపాధ్యాయులకు పింఛను జీవిత భీమా ప్రావిడెంట్‌ఫండు సౌకర్యాలతోకూడిన పథకాన్ని అక్టోబరు 10 తేదినాటికి అమలు జరపనిఎడల ప్రత్యక్ష చర్య ప్రారంభించాలని అఖిల భారత సెకండరీ ఉపాధ్యాయుల సమాఖ్య నిశ్చయించింది.

సమాఖ్య అధ్యక్షుడు పశ్చిమ బెంగాలు శాసనమండలి సభ్యుడు అయిన శ్రీ ఎస్. పి. రాయ్ అధ్యక్షత క్రింద నిన్న ఇక్కడ జరిగిన సమాఖ్య కార్యవర్గ సమావేశంలో యీ నిర్ణయం చేశారు. బెంగాలు బీహార్ అస్సాం ఉత్తరప్రదేశ్ మధ్యప్రదేశ్ రాజస్థాన్ పంజాబ్ ఢిల్లీ ప్రాంతాలనుండి ప్రతినిధులు హాజరైనారు.

కేంద్రప్రభుత్వం పదేపదే అభ్యర్థించినప్పటికీ రాష్ట్రప్రభుత్వాలు పైమూడు రకాల వసతుల పథకం అమలు జరుపడంలో చూపుతున్న ఉదాసీనత పట్ల కార్యవర్గం తమ ప్రగాఢ నిరసనను నమోదుచేస్తూ ఒక తీర్మానం ఆమోదించారు.

అక్టోబరు 12వ తేది కటక్‌లో జరిగే సమాఖ్య వార్షిక మహాసభలో ప్రత్యక్షచర్య స్వభావాన్ని వెల్లడిస్తారని ఆ తీర్మానంలో పేర్కొన్నారు.

కార్యవర్గం కోరిన ఇతర కోర్కెలలో ముఖ్యమైనవి కొన్ని ఇవి: దేశం అంతటా ఉపాధ్యాయుల వేతనాలు ఉద్యోగ సౌకర్యాలు ఒకే విధంగా నిర్ణయించాలి.

విశ్వవిద్యాలయాలకు విధుల కేటాయింపు సంఘం ధోరణిలో పాఠశాలలకు విధులకేటాయింపుసంఘం నియమించాలి.

ఆర్తులైన ఉపాధ్యాయులకు సహాయం చేయడంలో రాష్ట్రప్రభుత్వాలు సమాఖ్యలోని రాష్ట్ర సంస్థలను సంప్రదించాలి. పంజాబ్ ప్రభుత్వం ఉపాధ్యాయులను వృత్తిపన్నునుండి మినహాయించాలి.

పంజాబ్‌లో ప్రభుత్వ సహాయం పొందుతూ వ్యక్తుల ఆధ్వర్యంక్రింద నడుస్తున్న పాఠశాలల ఉపాధ్యాయుల విషయమై ప్రభుత్వంతో మాట్లాడేందుకు 6 గురు సభ్యులతో కార్యవర్గం ఒక ఉపసంఘం నియమించింది.

బెంగాలు బీహారు మధ్యప్రదేశ్ పంజాబ్ రాష్ట్రాలలోని ఉపాధ్యాయుల సంఘాలకు సహాయకారిగా 4 స్థాయీ సంఘాలు కూడా ఏర్పాటు చేశారు.

శ్రీ రాయ్ నాయకత్వం క్రింద ఒక ప్రతినిధివర్గం నిన్న కేంద్ర విద్యామంత్రి డాక్టర్ కె. ఎల్. శ్రీమాలిని కలుసుకొని కేంద్ర విద్యా మండలిని గూర్చి సెకండరీ విద్యాస్థాయీ సంఘాన్ని గూర్చి సమాఖ్య విన్నపాలను వ్యక్తుల యాజమాన్యం క్రింద ప్రభుత్వ సహాయంతో నడుస్తున్న పాఠశాలలను గూర్చి చర్చించారు.

బ్యాంకు చట్టాల సవరణకు ఆలోచన

(ఎక్స్‌ప్రెస్ వార్తాసంస్థ)

ఢిల్లీ, ఆగస్టు 12—ముఖ్యమైన మూడు లక్ష్యాలను సాధించే నిమిత్తం కేంద్ర ప్రభుత్వం భారత రిజర్వు బ్యాంకు చట్టాన్ని బ్యాంకు కంపెనీల చట్టాన్ని సవరించే ప్రతిపాదనను గూర్చి ఆలోచిస్తున్నారు.

ఆ మూడు లక్ష్యాలు యివి: ఎగుమతిదార్లకు ఎక్కువ ఋణ సౌకర్యాలు, లఘు పరిశ్రమలకు ఉదారమైన ద్రవ్య సహాయం, బ్యాంకులకు ఎక్కువ ద్రవ్య వసతులు సమకూర్చడం.

ఈ చట్టాల సవరణకు సంబంధించిన బిల్లులను పరిశీలిస్తున్నారు. ఈ బిల్లులు ప్రస్తుత పార్లమెంటు సమావేశంలో ఆమోదిస్తారని భావిస్తున్నారు.

సవరణ బిల్లు ప్రకారం ఎగుమతిదార్లకు బ్యాంకులు ముందుగా యిచ్చే డబ్బు విషయంలో రిజర్వు బ్యాంకు 180 రోజులవరకు మళ్ళీ ముదరా వసతులు యిచ్చేందుకు వీలుఉంటుంది. ప్రస్తుతం 90 రోజులవరకు మాత్రమే అలాంటి సౌకర్యం వర్తిస్తుంది.

ఇంజను చెడి నెల్లూరులో మెయిలు నిలుపుదల

నెల్లూరు, ఆగస్టు 12—ఈ దినం ఉదయం 4 గంటలకు నెల్లూరు రైల్వే స్టేషన్ చేరుకున్న మద్రాసు మెయిలు బండి ఇంజను చెడిపోయిన ఫలితంగా 1½ గంటకాలం ఆలస్యంగా వెళ్ళింది. ఇంజను, బండి రైల్వేస్టేషన్‌లో ప్రవేశిస్తున్నప్పుడు 'కనెక్షన్ రాడ్', 'ఆక్సెంట్రిక్ రాడ్', 'బెండ్ ఆంగిల్ బాక్సు' చెడిపోయింది.

చోదకుడు బ్రేకువేసి బండికి ఏలాటి ప్రమాదం సంభవించకుండా నిలుప గలిగాడు. బిట్రగుంటనుంచి మరొక యింజను వచ్చి రైలు బండి 6-30 గంటలకు నెల్లూరు వదలివెళ్ళింది.

మంచి రహస్యం
గ్లోరియా ద్రవాన్ని మీ ముఖానికి రుద్ది తుడిచినంతలో అద్భుతమైన కాంతిని, మంచి అందాన్ని వెంటనే తెచ్చును. ముఖంలో ముదిరూపును పోగొట్టి చక్కని లేతదనాన్ని తెచ్చును ఎండకువచ్చే నలుపును, మొటిమలను నమ్మకంగా పోగొట్టును వెల రు 1-75. అన్ని షాపుల్లో దొరుకును
JANITA PRODUCTS, ELURU. A P

నెర్విటాల్
నరముల బలహీనతకున్నూ, రక్తపోటునకున్నూ రామబాణము. అనుభవ యుక్తముగా చేయబడినది.
8 ఔ సీసా 5-75 పోస్టేజి 1-75
ఇండియన్ మెడిసిన్ హౌస్, విజయవాడ-2.

టెండరు

ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ హెల్తు ఇంజనీరింగు శాఖ

సీలువేసిన లంపం కంట్రాక్టు టెండర్లు యీ దిగువ ఆఫీసరువారిచే పి. డబ్ల్యు. డి. లగానీ, పబ్లిక్ హెల్తు డిపార్టుమెంటులో గానీ, రిజిస్టరయివున్న "ఏ" క్లాసు కంట్రాక్టర్ల వద్ద నుండి యీ దిగువ నుదహరించిన పనులకు 15—9—62 వ తేదీ మధ్యాహ్నం 3 గం. వరకు తీసుకొనబడును. టెండరు షెడ్యూలు వగైరా 16—8—62 నుండి 11—9—62 వరకు వాటి ఖరీదు (పోస్టు ఖర్చులు మినహా) చెల్లించి తీసుకొనవచ్చు.

1. విజయవాడ మురికినీటి పారుదల పథకము యొక్క ప్రైమరీ ట్రీటుమెంటుకు సంబంధించిన క్లారిఫైయర్లు స్లడ్జిడైజెష రు కట్టియిచ్చుటకు
   టెండరు షెడ్యూలు ఖరీదు రూ. 7—65
   ధరావతు సొమ్ము రూ. 6,560
2. విజయవాడ మురికినీటి పారుదల పథకము యొక్క ప్రైమరీ ట్రీటుమెంటుకు సంబంధించిన స్లడ్జి డ్రైయింగుబెడ్సు కట్టియిచ్చుటకు
   టెండరు షెడ్యూలు ఖరీదు రూ. 4—85
   ధరావతు సొమ్ము రూ. 4,500
3. ఏలూరు నీటిపారుదల పథకముక్రింద 6 లక్షల గాలనుల పరిమాణముగల రాపిడ్ (గ్రావిటీ ఫిల్టరేషను ప్లాంటు, తదితర యంత్ర పరికరాలను సప్లయిచేసి, అమర్చుటకు
   టెండరు షెడ్యూలు ఖరీదు రూ. 6—64
   ధరావతు సొమ్ము రూ. 2,450

(సం) సి. ఆర్. రామప్రసాద్,
ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, పబ్లిక్ హెల్తు డివిజన్, పోస్టుబాక్సు 526, విజయవాడ—3

దక్షిణ రైల్వే నోటీసు

ఇందుమూలముగ తెలియపరచున దేమనగా దక్షిణ రైల్వేమీద నామకల్ బౌట్ ఏజన్సీకి వాడకం నిమిత్తం సప్లయి చేయబడిన లోకల్ పెయిడ్ గూడ్సు ఇన్‌వాయిస్ బుక్ నం. 127000 మంచి 127099 ఫాయిల్సులో 127099 నంబరు ఫోలియోలో ట్రాన్సిట్ ఇన్‌వాయిస్ ఫాయిలో నామకల్ బౌట్ ఏజన్సీలో పోయినట్లు తెలియజేయబడింది.

పై రైల్వే రసీదు ఫాయిలు మోసంగా వాడబడడానికి అవకాశం ఉంది. కాబట్టి ప్రజలు యీ విషయములో జాగ్రత్తగా ఉండవలెనని హెచ్చరింపబడుతున్నారు.

డివిజనల్ సూపరింటెండెంటు.
ఒలవకోట, 2—8—62.

హైదరాబాదులో స్కూటర్ల ఉత్పత్తి

మంత్రి శ్రీ గురుమూర్తి విజ్ఞప్తి

హైదరాబాదు, ఆగస్టు 12—హైదరాబాదు పట్టణంలో స్కూటర్లు, అందుకు సంబంధించిన విభాగాలను తయారుచేసే కర్మాగారాన్ని ఒకదానిని స్థాపించవలసిన అవసరం హెచ్చుగా ఉన్నదని రాష్ట్ర రవాణాశాఖ మంత్రి శ్రీ బి. వి. గురుమూర్తి అన్నారు.

ఫతే మైదానంలో ఏర్పాటుచేసిన యునైటెడ్ సేల్సు కంపెనీ వారి ప్రదర్శన శాలకు ప్రారంభోత్సవంచేస్తూ మంత్రి శ్రీ గురుమూర్తి ఈ క్రింది విధంగా అన్నారు. దేశంలో సైకిళ్లస్థానే స్కూటర్లను వాడేటట్లు హెచ్చుగా రోడ్డు ప్రమాదాలు నివారించడానికి వీలున్నది. ప్రస్తుత స్కూటర్ల ధరలు రూ. 2500 గా ఉన్నవి. ఈ ధరలను చాలవరకూ తగ్గించడానికి హెచ్చుగా స్కూటర్ల ఉత్పత్తి జరగాలి. స్కూటర్లను కార్లను మంచిస్థితిలో ఉంచడానికి మరమతు కేంద్రాలు, విడిభాగాలు తయారు హెచ్చుగా జరగాలి. ఇంగ్లండులాంటి ప్రధాన దేశాలలో 50 సంవత్సరాల శకటాలు కూడా మంచి స్థితిలో ఉంటవి. కానీ భారత దేశంలో 2 సంవత్సరాలు వాడగానే మరామతు పనులు లోపించి మూలబడుతున్నవి.

ఈ సమావేశానికి భారత ఆటోమొబైల్సు కంపెనీసంస్థ ప్రతినిధి (శ్రీ యస్. సి. బోస్ బొంబాయి) అధ్యక్షత వహించారు. దేశంలో ప్రస్తుతం మాసానికి 1000 స్కూటర్లు తయారవుతున్నవని, ఈ శకటాలకు హెచ్చు గిరాకీ ఉన్నదనీ, ఉత్పత్తికి అవసరమైన విడిభాగాలలో 25 శాతం విదేశాలనుంచి దిగుమతి చేసుకోవలసిన అవసరం ఉన్నదనీ వీరన్నారు.

నగరి, ఆగస్టు 9—నగరిలో ఆహార వస్తువుల ధరలు పెరిగినవి. కందిపప్పు, శనగపప్పు, ఉద్దిపప్పు ధరలు 25 శాతం పెరిగినవి.

ప్రజలే నాటకాలలో సత్సంప్రదాయాలు కోరాలి

శ్రీ వేంకటేశ్వర నాట్యకళా పరిషత్తులో సూరిబాబు హితవు

(ఆంధ్రప్రభ ప్రతినిధి)
తిరుపతి, ఆగస్టు 7—

ప్రజలను రంజింపచేయటానికి ఏదోవిధంగా నాటకాలు వేస్తుంటే, ప్రజలు ఊరుకోరాదనీ, సత్సంప్రదాయాలను విస్మరించిన నటులకు ఆ సంగతిని వెంటనే తెలియజేసి, సత్సంప్రదాయాల పరిరక్షణకు ప్రజలే పూనుకోవాలని శ్రీ పి. సూరిబాబు విజ్ఞప్తిచేశారు.

గతనెల 26 న ప్రారంభించిన శ్రీ వెంకటేశ్వర నాట్యకళా పరిషత్తు నాటకనాటికల పోటీలు మొన్నటితో పూర్తి అయినాయి. ప్రముఖ నటుడు శ్రీ పి. సూరిబాబు అధ్యక్షత వహించారు. శ్రీ వేంకటేశ్వర వ్యవసాయ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ సి. కృష్ణమూర్తి బహుమతులు పంచి పెట్టారు. శ్రీ సింగరాజు సచ్చిదానందం ప్రార్థన గానం చేశారు. పరిషత్తు అధ్యక్షుడు శ్రీ చెలికాని అన్నారావు పరిచయ వాక్యాలు చెప్పారు.

పరిషత్తు కార్యదర్శులలో ఒకరు ఆంధ్ర సంగీత నాటక అకాడమీ సభ్యుడు శ్రీ పి. నాగేశం స్వాగతం చెప్పి ఇట్లా అన్నారు:— ఈ పరిషత్తు దినదినాభివృద్ధి చెందుతున్నది. పౌరాణిక చారిత్రిక నాటకాలకు ప్రత్యేక అవకాశాలున్నా ప్రోత్సాహం కనపడడం లేదు. రానురాను పౌరాణిక, చారిత్రిక నాటకాలను ప్రదర్శించటానికి ఎక్కువమంది ముందుకురాగలరని ఆశిస్తున్నాను. మా పరిషత్తు పోటీలలో అనేక సంస్థలుపాల్గొనటానికుతూహల పడుతున్నాయి. ప్రాథమిక పరిశీలన జరిపి అర్హతగల నాటక సంస్థలకే అవకాశం కలిగించు తున్నాము. ఈ సంవత్సరం 75 సంస్థలు పాల్గొనటానికి అనుమతి కోరినాయి. ప్రాథమిక పరిశీలన జరిపి 40 సంస్థలకు పాల్గొనే అవకాశం ఇవ్వగలిగాము. తిరుపతి పౌరులు మాకు చేదోడువాదోడుగా ఉండి ఈ పరిషత్తుకు అన్ని విధాలా ప్రోత్సాహం కలిగిస్తున్నందుకు మా కృతజ్ఞత".

మరొక కార్యదర్శి శ్రీ సి. కె. ఆర్. జయరామకృష్ణన్ గత సంవత్సరం పోటీల నిర్వహణను గూర్చి నివేదికను చదివారు.

పిమ్మట పోటీలలో పాల్గొన్న సంస్థల ప్రతినిధులు శ్రీయుతులు జి. ఎస్. ఆర్. మూర్తి, జి. ప్రభాకరరావు, ఆర్. జగన్నాథరావు, డి.ఎన్. పుల్లయ్యశర్మ, మాధవయ్య ఈ పరిషత్తును ఇంకా బాగా నిర్వహించటానికి కొన్ని సూచనలను చేశారు.

పరిషత్తు అధ్యక్షుడు శ్రీ అన్నారావు, కార్యదర్శి శ్రీ నాగేశం కొన్ని సూచనలను అంగీకరించి, మరికొన్నిటిని ఆలోచిస్తామని వాగ్దానం చేశారు.

శ్రీ సూరిబాబు ఇట్లా ప్రసంగించారు. 1926 నుంచి నేను నాటక రంగంలో పని చేస్తున్నాను. తిరుపతిలోని ప్రాచీన నాటక ప్రదర్శనశాలలో ఎందరో ఖ్యాతి వహించిన నటీ నటులు నాటకాలు వేశారు. ఆ కాలంలో ఇక్కడ తెలుగునాటకాలకు అంత ప్రోత్సాహం కనపడేది కాదు. తమిళనాడు నుంచి గొప్ప గొప్ప వారు వచ్చి నాటకాలు వేసేవారు. నేను కూడా చాలకాలంగావచ్చి ప్రదర్శనలు చేస్తున్నాను. నా నాటకానికి రు 30 నుంచి రు. 3 వేల వరకూ వసూలయినది. తిరుపతి బ్రహ్మాండమైన కళాక్షేత్రంగా రూపొందుతున్నది. ఆంధ్రప్రదేశానికి కళలకు ఒక ముఖ్యస్థానంగా రూపొందుతున్నది".

"నాటక ప్రదర్శనలోని కష్ట నిష్ఠూరాలు నాకు బాగా తెలుసు. ప్రజల మనస్తత్వాలు నాకు తెలుసు. మైసూరులో ప్రేక్షకులు క్రమ శిక్షణతో చూడడమేగాక తప్పులుంటే వెంటనే చెప్పేవారు. ఆంధ్రదేశంలో కొన్ని చోట్ల ప్రజల ప్రవర్తన కళకు విరుద్ధంగా ఉండటం చూస్తున్నాం. ప్రజలకు సరియైన కళా సంప్రదాయాలను నిలబెట్టే మనస్తత్వం ఉండాలి. లేకపోతే నటీనటులు ప్రజలకు ఏవి ఇష్టమో వాటిని ప్రదర్శించి వెళ్లిపోతారు. అవి కళా సంప్రదాయాలకు విరుద్ధంగా ఉన్నా ఫలవా లేదుకదా. ప్రజలు కళకు విరుద్ధంగా ఉన్న ప్రదర్శనను అసహ్యించుకుంటే కళాకారులు ప్రదర్శించరు. మైసూరులో ఒక ప్రదర్శనలో వశిష్ఠుడు యోగదండం తెచ్చుకొనటం మరచిపోయాడు. ప్రేక్షకులు 'యోగదండం, యోగందండం' అని కేకలు వేశారు. కానీ మన ప్రాంతంలో కృష్ణుని వేషంలో ఉన్న నటుని 'చింతామణి'లోని భవానీ శంకరుని పద్యాలను పాడుమని ఘోషిస్తారు. సీత వేషంలో ఉన్న నటి నైలాన్ చీర కట్టుకొని వుంటే కొన్ని చోట్ల ఆనందిస్తారు. అసహ్యంగా ప్రవర్తిస్తారు. అందువల్ల ప్రజలే నాటక సంప్రదాయాన్ని కాపాడటానికి దోహదం చేయాలి. లేకపోతే ఈ కళ రానురాను క్షీణించి పోతుంది".

మేము ఇటీవల హైదరాబాదులో కొత్తగా నిర్మించిన రవీంద్ర మందిరంలో నాటకం ప్రదర్శించాం. చక్కని మందిరం. అన్ని సాంకేతిక హంగులకు అక్కడ అవకాశాలు ఏర్పాటు చేశారు. శ్రీ రాజరాజేశ్వరి నాట్య మండలివారం ఈ నెల ఒకటిన రాష్ట్రపతి నిలయంలో రాష్ట్రపతికోసం 'విప్రనారాయణ' నాటకం ప్రదర్శించాం. తిరుపతిలో నాటక పోటీలు చక్కగా నిర్వహిస్తున్నందుకు నాకు సంతోషం. ప్రతిఏటా నేను కూడా రెండు వెండి కప్పులు బహూకరిస్తాను".

పిమ్మట శ్రీ సి. కృష్ణమూర్తి బహుమతులు పంచిపెట్టారు.

బహుమతులు పొందిన సంస్థలు:పౌరాణిక చారిత్రక నాటకాలు వేయటంలో ఉత్తమ నాటక సంస్థలు

ప్రథమ బహుమతి: "శ్రీ వేంకటేశ్వర మహాత్మ్యం" ప్రదర్శించిన నరసరావుపేట విజయ ఆర్ట్సు థియేటర్సు (ఎవర్ రోలింగ్ షీల్డు—బహూకరించినవారు శ్రీ ప్రభాకర్ కన్‌స్ట్రక్షన్—పులివెందల)

ద్వితీయ బహుమతి:— 'హరిశ్చంద్ర' ప్రదర్శించిన బైటకోడియం బట్టు, భారతి నాట్యమండలి.

పురుషపాత్ర నిర్వహణలో ప్రథమ బహుమతి: శ్రీ వేంకటేశ్వర మహాత్మ్యం'లో శ్రీనివాస పాత్రధారి శ్రీ ఎస్. వి. చలపతిరావు.

ద్వితీయ బహుమతి: 'హరిశ్చంద్ర'లో నక్షత్రక పాత్రధారి శ్రీ కె. సుబ్రహ్మణ్యం.

స్త్రీ పాత్ర నిర్వహణలో ప్రథమ బహుమతి: హరిశ్చంద్రలో చంద్రమతి వేషధారిణి కుమారి సావిత్రి.

ద్వితీయ బహుమతి: శ్రీ వేంకటేశ్వర మహాత్మ్యంలో పద్మావతి పాత్రధారిణి శ్రీమతి శేషు కుమారి.

సహాయపాత్ర నిర్వహణ: శ్రీ వేంకటేశ్వర మహాత్మ్యంలో గొల్లవేషధారి శ్రీ కొప్పర పురుషోత్తం.

ఉత్తమ సంగీతం: శ్రీ వేంకటేశ్వరమహాత్మ్యంలో నారదపాత్రధారి శ్రీ పోలేపెద్ది లక్ష్మీకాంతం.
(రెండవ బహుమతికి రోలింగ్ షీల్డ్ బహూకరించినవారు శ్రీ పి. వి. సుబ్బారామశర్మ).

సాంఘిక నాటకాలలో:

ప్రథమ బహుమతి: విజయవాడ ఆంధ్ర సిమెంటు కంపెని ఉద్యోగుల కల్చరల్ వింగ్, వీరు 'మట్టే బంగారం' ప్రదర్శించారు.

ద్వితీయ బహుమతి: "తప్పునాదే" ప్రదర్శించిన గుడివాడ శ్రీ శివశ్యామలా నాట్య మండలి. (దీనికి రోలింగ్ షీల్డు బహూకరించినవారు శ్రీ రాజాశెట్టి.)

పురుషపాత్రనిర్వహణలో ప్రథమ బహుమతి: 'తప్పునాదే' నాటకంలో 'భక్తవత్సలం పాత్రధారి శ్రీ కోడూరు అచ్చయ్య.

ద్వితీయ బహుమతి: 'మట్టే బంగారం'లో జోగినాథం పాత్రధారి శ్రీ జి. ఎస్. ఆర్. మూర్తి.

స్త్రీ పాత్రకు ప్రథమ బహుమతి: 'మట్టే బంగారం'లో మంగతాయారు వేషధారిణి కుమారి రమ.

ద్వితీయ బహుమతి: 'తప్పునాదే' నాటకంలో ఉష పాత్రధారిణి శ్రీమతి ఝాన్సీ.

వేషానికి ప్రథమ బహుమతి: కోడుమూరు రిక్రియేషన్ క్లబ్‌వారు ప్రదర్శించిన 'చైర్మన్' నాటకంలో చైర్మన్‌గా నటించిన శ్రీ ఎన్. సుబ్రహ్మణ్యం.

చక్కని సంభాషణ: "తప్పునాదే" నాటకంలో భక్తవత్సలం పాత్రధారి శ్రీ కోడూరు అచ్చయ్య.

హాస్య నటనకు బహుమతి: నెల్లూరు నటీనట సమాఖ్యవారు ప్రదర్శించిన 'ప్రెసిడెంటు పట్టయ్య' లో పోలయ్య పాత్రధారి శ్రీ ఎస్. సుబ్బారాయుడు.

సహాయ పాత్రకు బహుమతి: విజయవాడ శ్రీ వెంకట కనకనటరాజ సమాఖ్య వారు ప్రదర్శించిన 'తస్మాత్ జాగ్రత్త'లో కుమార వేషధారి శ్రీ బి. కె. రాధ.

నాటికలలో ప్రథమ బహుమతి: 'పరువు కోసం' ప్రదర్శించిన విజయవాడ విద్యానంద దాయని అసోసియేషన్ (రోలింగ్ షీల్డ్ బహూకరించినవారు శ్రీ సయ్యద్ రహీంసాహెబ్, శ్రీ ఖాదర్‌భాషా సాహెబ్.)

ద్వితీయ బహుమతి: 'అనంతం' ప్రదర్శించిన అల్లూరు యువజన కళాసమితి. (రోలింగ్ షీల్డ్ బహూకరించినవారు శ్రీ రామచంద్ర విష్ణురాం సింధే.)

పురుషపాత్ర నిర్వహణలో ప్రథమ బహుమతి: "అనంతం'లో అనంతం వేషధారి శ్రీ హజారత్ రెడ్డి.

ద్వితీయ బహుమతి: 'పరువు కోసం' లో రామం పాత్రధారి శ్రీ కోటేశ్వరరావు.

స్త్రీ పాత్ర: ప్రథమ బహుమతి: పరువు కోసం'లో జానకి పాత్రధారిణి కుమారి రమ.

ద్వితీయ బహుమతి: అనపర్తి ఇంక్లీష్ రిక్రియేషన్ క్లబ్ వారు ప్రదర్శించిన "మన సత్త్వాలు" లో విశాలాక్షి పాత్రధారి శ్రీ కె. వెంకటేశ్వరరావు (పురుషుడే స్త్రీ పాత్ర నిర్వహించారు.)

చక్కనివేషం: తిరుపతి శ్రీ వెంకటేశ్వర డ్రమెటిక్ అసోసియేషన్ వారు ప్రదర్శించిన 'ఉద్ధారకులు' లో శ్రీ ఎస్. ఆనందం.

శ్రీ కె. వి. నరసింహమూర్తి వందనలు సమర్పించారు.

ఈ 10 రోజుల నాటక నాటికోత్సవాలలో ప్రతిరోజు అనేకులు ప్రదర్శనాన్ని క్రమశిక్షణతో చూచి ఆనందించారు. ముఖ్యంగా శ్రీ వెంకటేశ్వర మహాత్మ్యం ప్రదర్శించిన రోజు అధిక సంఖ్యాకులు వచ్చారు. స్త్రీలు చాలామంది వచ్చారు.

సాధారణంగా యువకులలో నటనాశక్తి రాను రాను అభివృద్ధి అవుతున్నట్లు కనపడుతున్నది. దీనికి కారణం ఈ పరిషత్తు నిర్వహణ. పరిషత్తు నిర్వహణకు కృషి చేస్తున్న శ్రీ అన్నారావు, శ్రీ నాగేశం, శ్రీ సచ్చిదానందం, శ్రీ నరసింహమూర్తి, శ్రీ సి. కె. ఆర్. జయరామకృష్ణన్, శ్రీ అల్లాడి రామకృష్ణన్ మొదలగు వారిని అనేకులు అభినందించారు.

న్యాయ నిర్ణేతలుగా క్రిందివారు పని చేశారు పౌరాణిక చారిత్రిక నాటకాలకు: శ్రీ జి. రెడ్డి చెన్నారెడ్డి, శ్రీ ముట్నూరి సంగమేశం, శ్రీ గౌరిపెద్ది రామసుబ్బ శర్మ. నాటకాలకు: శ్రీ తిమ్మావజ్ఝల కోదండరామయ్య, శ్రీ నెల్లూరి కృష్ణయ్య శ్రీ సింగరాజు సచ్చిదానందం. నాటికలకు: శ్రీ కోదండరామయ్య, శ్రీ కృష్ణయ్య, శ్రీ రామసుబ్బ శర్మ.

9 ఏళ్ల తర్వాత పదవి తగ్గింపు

కూడదని తీర్పు

అనంతపురం, ఆగస్టు 9—ఎక్సైజ్ సూపరింటెండెంట్ కార్యాలయంలోని శ్రీ ఎస్. ఆహోబిలాచారి అనే గుమాస్తాను, పై శ్రేణి గుమాస్తా పదవినుంచి క్రిందిశ్రేణి గుమాస్తా పదవికి తగ్గించివేయటంపై వచ్చిన దావాను జిల్లా మున్సిఫ్ శ్రీ సి. నారాయణరెడ్డి విచారించి, 9 ఏళ్లు ఒకపదవిలో ఉన్న వ్యక్తిని క్రింది పదవికి తోసివేయటం న్యాయంకాదని తీర్పు చెప్పారు.

శ్రీ ఆహోబిలాచారి తరఫు కథనం: 1944 ఫిబ్రవరి 14 న శ్రీ ఆచారి క్రిందిశ్రేణి గుమాస్తాగా పనిలో చేరాడు. 1944 నవంబరులో వారిని పై శ్రేణి గుమాస్తాగా నియమించారు. ఈ ఉద్యోగాన్ని 1947 అక్టోబరు 14 నుంచి క్రమబద్ధం చేస్తూ మద్రాసుప్రాంత డిప్యూటీ కమీషనరు 1948 ఆగస్టు 22 న ఉత్తర్వు పంపించాడు. కానీ ఇతరులు పెట్టుకున్న అర్జీల ఫలితంగా 1958 లో తిరిగి డిప్యూటీ కమిషనరు ఉత్తర్వుమేరకు, శ్రీ ఆచారిని క్రిందిశ్రేణి గుమాస్తాగా మార్చినారు.

ప్రభుత్వ న్యాయవాది శ్రీ ఎం. వెంకన్న ఇట్లా వాదించారు:—పై శ్రేణి గుమాస్తా పదవికి, ఉద్యోగ కాలపరిమితి క్రమాన్నిబట్టి, పంపిస్తూ ఉంటారు. 1944 నవంబరులో, ఈ క్రమాన్ని చూడకుండా, శ్రీ ఆచారిని పై శ్రేణిలో నియమించటం క్రమబద్ధంకాదు—ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధం.

మున్సిఫ్ తీర్పులో ఇట్లా ఉన్నది:—శ్రీ ఆచారిని 9 ఏళ్లు మించి పై శ్రేణి గుమాస్తాగా పనిచేశాడు. ప్రొబేషన్‌కాలం 9 ఏళ్లు, ఆ గడువును దాటినాడు. అందువల్ల అదే పదవిలో అతడు ఖాయమైనట్లే. శ్రీ ఆచారి పని సంతృప్తికరంగానే ఉన్నది. ఆతనిని 1948 లో పైశ్రేణి గుమాస్తాగా నియమించినప్పుడు ఎవ్వరూ తమకు అన్యాయం జరిగింది కాబట్టి, ఈ చర్యపైన పునర్విమర్శ అవసరమని అర్జీ పెట్టుకోలేదు. 1958 లో తిరిగి ఆతనిని క్రింది పదవికి పంపాలని చేసిన ఉత్తర్వు అక్రమం. అతనికిచ్చిన హెచ్చుజీతాన్ని తిరిగి వసూలు చేయాలనే ఉత్తర్వు కూడా అక్రమం. ఈ రెండూ రాజ్యాంగంలో 311 అధికరణానికి విరుద్ధం.

శ్రీ ఆచారి తరఫున శ్రీ డి. సుబ్బారావు వాదించారు. (మ. వి.)

అణుశక్తిపై కొత్తశాసనం

ఢిల్లీ, ఆగస్టు 10—అణుశక్తిపై ఒక కొత్త శాసనాన్ని పార్లమెంటు ప్రస్తుత సమావేశంలో ప్రవేశపెట్టనున్నట్లు ప్రధాని శ్రీ నెహ్రూ అణుశక్తి శాఖ సలహా సంఘ సమావేశంలో తెలిపారు. ప్రస్తుత శాసనం ప్రస్తుత కాలానికి అనువైనదికాదని కూడా తెలిపారు.

రాష్ట్రంలో 3 ప్రయోగాత్మక ప్రాంతీయ పరిశ్రమ పథకాలు

అనంతపురం గుంటూరు నల్లగొండలలో

అక్టోబర్ 2 న ప్రారంభం: మంత్రి వెల్లడి

(ఆంధ్రప్రభ ప్రతినిధి)
హైదరాబాద్, ఆగస్టు 10—

అక్టోబర్ 2 న గుంటూరు, నల్లగొండ, అనంతపురంలలో, 3 ప్రాంతీయ పారిశ్రామిక ప్రయోగాత్మక ప్రాజక్టులను ప్రారంభించడం జరుగుతుందని రాష్ట్ర లఘుపరిశ్రమల మంత్రి డాక్టర్ యం. యస్. లక్ష్మీనరసయ్య పత్రికా విలేఖరులతో అన్నారు.

ఈ 3 ప్రయోగాత్మక ప్రాజెక్టులు ఆంధ్ర, తెలంగాణా, రాయలసీమ ప్రాంతాలకు ప్రాధాన్యం వహిస్తవని వా రన్నారు. ఈ ప్రాజెక్టులకు అనుబంధంగా శిక్షణ — ఉత్పత్తి కేంద్రాలన, కూడా ఏర్పాటు చేయటం జరుగుతుందనీ గ్రామీణ పరిశ్రమలకు హెచ్చుగా ప్రాధాన్యం వుంటుందనీ వారన్నారు. ఈ 3 ప్రాజెక్టులకూ అయ్యే ఖర్చులను కేంద్రం భరిస్తున్నది. ప్రతి ప్రాజెక్టు అభివృద్ధికి సాలీనా రూ. 20 లక్షలమేరకు నాలుగు సంవత్సరాలపాటు కేంద్రం ధన సహాయం చేస్తుంది.

ఈ మూడు కేంద్రాలకు రాష్ట్ర స్థాయిలో ఒక సలహా సంఘాన్ని ఏర్పాటు చేయటం జరుగుతున్నది. ఇవికాక ప్రతి ప్రాజెక్టుకు ఒక అనధికార సంఘాన్ని ఏర్పాటు చేయనున్నాము.

ఈ కార్యక్రమ ఫలితంగా నూతన పరిశ్రమలను స్థాపించనున్నవారికి ఋణాలు, ఇతర సబ్సిడీలు మంజూరు చేయటం జరుగుతుంది.

ఎర్రగడ్డలో కేంద్ర ముద్రణాలయం స్థాపన

అక్టోబర్ 2 న ఎర్రగడ్డలో కేంద్ర ముద్రణాలయాన్ని ఒకదానిని స్థాపించేందుకు శంకుస్థాపన జరుగుతుందనీ, ఇందుకు ప్రథమంగా రూ. 50 లక్షలు చేయగల ఒక భవనాన్ని నిర్మించనున్నామనీ పరిశ్రమల మంత్రి అన్నారు. ప్రభుత్వానికి సంబంధించిన అన్ని రకాల పనులు జరిపించటానికి ఈ ముద్రణాలయాన్ని స్థాపించనున్నామని కూడా వా రన్నారు. ఇవికాక రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించిన ముద్రణాలయం ప్రస్తుతం వివిధ భవనాలలో వుంటున్నందున ఈ ముద్రణాలయం ఏర్పాటుకు 20 ఎకరాల స్థలాన్ని కేటాయించనున్నామనీ, కర్నూలులోని ముద్రణాలయాన్ని ప్రస్తుతం హైదరాబాదుకు మార్చదలచుకోలేదనీ, ప్రభుత్వ ముద్రణాలయంలోని 2 వేల కార్మికులుపైకి 8 వందల మందికి గృహ వసతి కల్పించనున్నామనీ మంత్రి అన్నారు. ఈ ముద్రణాలయ విస్తర్ణకు రూ. 10 లక్షలు ఖరు చేయనున్నామనీ మంత్రి అన్నారు.

చిత్తూరు జిల్లాలో కరువుప్రాంతాలు

శ్రీ రామస్వామిరెడ్డి విజ్ఞాపన

పుంగనూరు, ఆగస్టు 10—శాసనసభ్యుడు శ్రీ వి. రామస్వామిరెడ్డి ఇలా తెలియజేస్తున్నారు: చిత్తూరు జిల్లాలో కొన్ని ప్రాంతాలలో ఇప్పటి వరకూ వర్షాలు పడ లేదు. మెట్ట పంటలు దెబ్బ తిన్నవి. రైతులంతా వర్షానికి ఎదురు చూస్తున్నారు. చెరువులు, బావులు తదితర జలాధారములన్నీ పూర్తిగా ఎండి బీటలు వారినవి. వార్షికపు పంటకై ఏరినార్లు, నేయడానికికూడా చేపలబావులలో నీరు లేదు. చెదబావులలో త్రాగడానికి కూడా నీరు కొన్ని ప్రాంతాలలో కరువైనది. పశువులకు మేత అసలే కరువైనది. నెలకు ముందు పడవలసిన వర్షాలు ఇప్పటికీ బొత్తిగా పడ లేదు.

ఇటు ఆహారపు కొరత, అటు నీటియద్దడి అప్పైన పశువులకు గ్రాసం కరువు. కూలీ పనులు బొత్తిగా లేవు.

ప్రభుత్వం వెంటనే కపిల బావులు, చేద బావులు 6 అడుగుల లోతుచేయడానికీ, పాత బావులను పునరుద్ధరించడానికీ, సబ్సిడీగాను అర సబ్సిడీగాను రైతుల కిచ్చేలాగున సమితులకు ధన సహాయం చేయాలి. రైతులు చెల్లించవలసిన అప్పులకాలం పొడిగించాలి. శిస్తువసూలు ప్రస్తుతానికి ఆపాలి. చెరువుల మరామతులు, క్రొత్తరోడ్లు వేయడం మొదలయిన పనులను వెంటనే ప్రారంభించాలి. చౌకదుకాణాలు ఇప్పుడున్నవికాక అదనంగా స్థాపించాలి. పశువుల మేత రిజర్వులో తెచ్చుకొనడానికి తాత్కాలిక ఉత్తర్వులు జారీచేయాలి. బాధ్యతగల ఉద్యోగులను వెంటనే పంపి పరిశీలించే ఏర్పాట్లు చేయాలనీ, ప్రజలకు తోడ్పడాలనీ కోరుతున్నాను.

డా|| రాయ్ స్మారక చిహ్నం: సలహాయసంఘం ఏర్పాటు

ఢిల్లీ, ఆగస్టు 10—డా. బి. సి. రాయ్ స్మారక సంఘ కార్యకలాపాలను సమన్వయ పరిచే నిమిత్తం పార్లమెంటులో అన్నిపక్షాల సభ్యులు నిన్న ఇక్కడ సమావేశమై ప్రధాని శ్రీ నెహ్రూ అధ్యక్షుడుగా, కేంద్ర సలహా సంఘాన్నొకదాన్ని ఏర్పాటుచేశారు. కార్యదర్శిగా పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి శ్రీ సత్యనారాయణ సిన్హాను ఎన్నుకొన్నారు. డా. రాయ్ స్మారక చిహ్నంగా కలకత్తాలో బాలల ఆసుపత్రి నొకదానిని నిర్మిస్తారు.

శ్రీ నెహ్రూ మాట్లాడుతూ డా. రాయ్ స్మారకనిధి క్రింద పశ్చిమ బెంగాల్ ప్రజలేకాక ఇతర రాష్ట్రాల ప్రజలు కూడా విరాళాలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

నకిలీ మందులు- వైద్యుల లోటు

డాక్టర్ కనకరాజు సూచన

హైదరాబాద్, ఆగస్టు 11—భారతీయ వైద్య సంఘం ఆంధ్రప్రదేశ్ శాఖ అధ్యక్షుడు శాసనమండలి సభ్యుడు అయిన డాక్టర్ టి. కనకరాజు నిన్న యిక్కడ పత్రికా ప్రతినిధుల సమావేశంలో మాట్లాడుతూ దుకాణాలలో దగాకోరు మందుల సమస్యను పరిష్కరించే నిమిత్తం ఔషధాల తనిఖీ ఇన్‌స్పెక్టర్లను ఎక్కువగా నియమించాలని ప్రభుత్వాన్ని కోరారు.

వైద్యవృత్తికి ప్రజలకు కూడా యీమందులు ప్రమాదకరమైనవని చెప్పారు.

ఔషధాల పరిశీలనకు తాత్కాలికంగా అదనపు ఏర్పాట్లు చేయాలని అన్నారు.

రాష్ట్రంలో వైద్యుల కొరత లేదని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలోని ఖాళీలు భర్తీ చేసేందుకు స్వయంగా వైద్యవృత్తి సాగిస్తున్న వైద్యులను పదవీ విరమణ చేసిన వైద్యులను 5 ఏండ్ల ఒప్పందంపై వందలకొలది ఏర్పాటు చేస్తామని ప్రభుత్వానికి సూచించారు.

వైద్యశాస్త్రంలో పట్టా తీసుకున్న యువకులను వెంటనే గ్రామీణ వైద్యశాలల్లో స్వతంత్ర వైద్యులుగా నియమించరాదని, పెద్ద ఆస్పత్రులలో వారు కనీసం 3, 4 ఏండ్ల అనుభవం గడించి ఉండాలని చెప్పారు.

ప్రజారోగ్యానికన్నా వైద్యానికి ఎక్కువ డబ్బు కేటాయిస్తున్నారని చెబుతూ వ్యాధి నివారణ పట్ల ఎక్కువ శ్రద్ధ చూపాలని అన్నారు.

బూటకపు వైద్యుల పెరుగుదల నివారణకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తగు శాసనాలు చేయాలని సూచించారు.

ఆయుర్వేద యూనాని హోమియోపతి వైద్య పద్ధతుల మధ్య సహకారానికి ప్రత్యేక విభాగాలు నెలకొల్పాలని డాక్టర్ కనకరాజు చెప్పారు.

చిల్లర దుకాణంలో ప్రభుత్వ ఒడంబడిక పత్రాల జప్తు

రాయపూరు, ఆగస్టు 9—మధ్యప్రదేశ్ విద్యుచ్ఛక్తిమండలికి సంబంధించిన 110 ఒడంబడిక పత్రాలు, ఇతర అధికార పత్రాలు ఒక చిల్లర దుకాణంలో దొరికినవి. ఈ పత్రాలను విస్తర్లవలె వాడుతున్నారట. ఒక వ్యాపారి కొన్న చిత్తుకాగితాలలో ఈ పత్రాలు కూడా ప్రధానంగా కన్పించాయట. ఇందులో విద్యుచ్ఛక్తి కావాలని ప్రజలు కోరుతున్న దరఖాస్తులుకూడా ఉన్నవట. స్థానిక విద్యుచ్ఛక్తి శాఖవారు ఒక దుకాణంపై దాడిజరిపి పై సరకును స్వాధీనపరచుకొన్నారు.

రాష్ట్రంలో ఖనిజ సంపద

భూగర్భ పరిశీలన నివేదిక

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

హైదరాబాదు, ఆగస్టు 9—ఆంధ్రప్రదేశ్ భూనిక్షిప్తమై ఉన్న ఖనిజాల పరిమాణాన్ని సర్వే చెయించి, ఈ ఖనిజాల పరిమాణాన్ని సద్వినియోగం చేసుకోవడానికి రాష్ట్రప్రభుత్వం ఒక ప్రత్యేక కార్యక్రమాన్ని రూపొందించనున్నది. మన రాష్ట్రంలో ప్రధానంగా రాతినార, బ్యారైటు, క్రోమియం, వైనాబంకమన్ను, బొగ్గు, వజ్రాలు, బంగారు, గాల్సనైటు, ఇనుము, సున్నపురాయి, అభ్రకం, తగరం, రాతి పలకలు, టిటానియం, మాంగనీసు లభ్యమయ్యే సూచనలు హెచ్చుగా కన్పిస్తున్నవి.

రాతినార ఉత్పత్తిలో దేశం మొత్తంపైకి ఆంధ్రప్రదేశ్‌లో 90 శాతం లభ్యం కానున్నది. కానీ ఈ ఖనిజాలకు సంబంధించిన గనులు హెచ్చుగా అభివృద్ధి కాలేదు. యంత్రాల వాడకము కూడా ప్రవేశపెట్టలేదు. ఈ ఖనిజం ప్రస్తుతం సిమెంటురేకుల వాడకానికి మాత్రమే ఉపయోగిస్తున్నారు. ఇతర దిగుమతి సరకుల వాడకాలను గురించి నూతన కార్యక్రమం ఏర్పాటు చేసుకోవాలి.

అనంతపురం, కర్నూలు, కమ్మం, కడప, కృష్ణా జిల్లాలలో హెచ్చుగా లభ్యం కానున్నది. ఇందులో పులివెందుల తాలూకాలో హెచ్చుగా దొరుకుతుంది. ఈ ఖనిజాన్ని రసాయినిక పరిశ్రమలలో వాడడానికి ఇంతవరకూ ఏలాటి ప్రయత్నాలు జరుగ లేదు. దేశంలో బేరియం ఖనిజాలకు హెచ్చు గిరాకీ ఉన్నది. 1961—62 లో బ్యారైటు ఖనిజం 22443 టన్నులు లభ్యమైనది.

కృష్ణా జిల్లాలలోని పశ్చిమ కొండల్లోనూ, కమ్మం జిల్లాలోని కొన్ని ప్రాంతాలలో క్రోమియం దొరుకుతుంది. పింగాణీపరిశ్రమకు వాడే వైనాబంకమన్ను తూర్పు గోదావరి, నల్లగొండ, ఆదిలాబాదు, ప్రాంతాలలో దొరుకుతుంది. 1960—61లో ఈ ఖనిజం 9066 టన్నులు లభ్యమైనది.

కృష్ణానది తీర ప్రాంతాలలో కోహినూరు వజ్రాలు లభ్యం కానున్నవి. ఈ వజ్రాలనిధులున్న ప్రాంతాలలో త్రవ్వకాలు జరిపించాలని ప్రభుత్వం నూతనమైన కార్యక్రమాన్ని రూపొందించుకొని ఉంది.

అనంతపురం జిల్లాలోని రామగిరి, చిత్తూరు జిల్లాలోని పశ్చిమ ప్రాంతాలలో బంగారు లభ్యమయ్యేవిషయమై తిరిగి త్రవ్వకాలు ప్రారంభించవలసి ఉంది. ఉభయ గోదావరి జిల్లాలు, కమ్మం జిల్లాలోని పలవంచ ప్రాంతాలలో గాల్సనైటు ఖనిజాలు ఉన్నవి. 1960—61లో అశ్వారావుపేట గనుల్లో 478 టన్నులు ఉత్పత్తి అయినది.

అనంతపురం, కడప, కర్నూలు, కమ్మం, చిత్తూరు, వరంగల్లు, కృష్ణ, తూర్పుగోదావరి, కరీంనగర్, ఆదిలాబాదు జిల్లాలలో ఇనుపఖనిజం దొరికేచోట్లు హెచ్చుగా ఉన్నవి. ఈ ప్రాంతంలో లఘుతర ఉక్కుకర్మాగారాలు స్థాపించడానికి వీల్లు కన్పిస్తున్నవి. 1960—61లో 1.33 లక్షల టన్నులు ఉత్పత్తి అయినవి. ఈ ఖనిజం మొత్తం విదేశాలకు ఎగుమతి చేశారు.

సిమెంటు కర్మాగారాలకు ఉపయోగపడే సున్నపురాళ్లు ఆదిలాబాదు, హైదరాబాద్, నల్లగొండ, మహబూబ్‌నగర్, కర్నూలు, విశాఖపట్నం, కడప జిల్లాలలో లభ్యమవుతున్నది. కర్నూలు, అనంతపురం, ఆదిలాబాద్ జిల్లాలలో రసాయినిక పరిశ్రమలకై ఉపయోగపడే ఉన్నతమైన సున్నపురాళ్లు లభ్యం కానున్నవి.

ఇవికాక రాష్ట్రంలో అక్కడక్కడ చలువరాళ్లు కూడా లభ్యం కానున్నవి. ఈఏడు 10.36 లక్షల టన్నులు చలువరాళ్లు లభ్యమైనవి. ఈ ఖనిజాల వినియోగాన్ని గురించి కేంద్ర భూగర్భశాఖ, రాష్ట్రగనులశాఖవారు ఒక నిర్దుష్టమైన కార్యక్రమాన్ని రూపొందిస్తున్నారు. నిరుటి సంవత్సరం అన్నిరకాల ఖనిజాలు 89 వేల టన్నులు ఉత్పత్తి అయినవి. ఈ సరకు పూర్తిగా విదేశాలకు ఎగుమతి చేయడం జరిగింది.

హైదరాబాదు పరిసర ప్రాంతాలలో గాల్సనైట్, అనంతపురం, కర్నూలు జిల్లాలలో తగరం విస్తారంగా లభ్యమవుతుంది. ఇటీవల మహబూబ్‌నగరం జిల్లాలో కూడా తగరం దొరికే చోట్లు కన్పించాయి.

కర్నూలుజిల్లాలోని మార్కాపురంలో బలపరాయి, పలకరాళ్లు హెచ్చుగా లభ్యమవుతున్నవి శ్రీకాకుళం జిల్లాలో మాంగనీసుఖనిజం విస్తారంగా లభ్యమయ్యే సూచనలు కన్పిస్తున్నవి.

సైకిల్ రిక్షాలసంఖ్య పెంపుపై నిలుపుదల ఉత్తర్వు

హైదరాబాదు, ఆగస్టు 10—రాష్ట్ర ప్రభుత్వం సైకిల్ రిక్షాల లైసెన్సుల సంఖ్యను పెంచటం చట్టవిరుద్ధంగానూ, ప్రభుత్వ విధానాలకు భిన్నంగానూ వున్నదని హైకోర్టులో దాఖలు చేసిన రిట్ దరఖాస్తు ఫలితంగా న్యాయమూర్తి శ్రీ జగన్మోహనరెడ్డి ప్రభుత్వ చర్యలపై ఒక నిలుపుదల ఉత్తర్వు జారీచేశారు.

1962 జూలై 17 ప్రభుత్వం జారీచేసిన ఉత్తర్వు ప్రకారం సైకిల్ రిక్షాల సంఖ్యను ఏవిధంగానూ పెంచరాదని ప్రభుత్వం తెలియజేసింది. స్థానికంగా ఒకవేళ హెచ్చు అవసరాలు ఏర్పడేటట్లయితే జిల్లా కలెక్టర్లు పోలీసు ఉద్యోగులతో సంప్రతింపుల జరిపి తగువిధంగా లైసెన్సులు మంజూరు చేయాలని తెలియజేయటం జరిగింది.

ఈ ఉత్తర్వు కేంద్ర ప్రభుత్వ విధానానికి విరుద్ధంగా వున్నదనీ, రాను రాను సైకిల్ రిక్షాలను హెచ్చుగా తగ్గించాలని కేంద్రం కోరుతున్నదనీ, రాష్ట్ర ప్రభుత్వం కూడా ఇటీవల పై విధంగానే తమ ఉద్యోగులను కోరివుందనీ సైకిల్ రిక్షాల సంఘ అధ్యక్షుడుగా వున్న అర్జీదారుడు వాదించాడు.

వివాహం

మద్రాసు, ఆగస్టు 8—తిరుపతి ఆంధ్ర పశువైద్య కళాశాల మాజీ ప్రిన్సిపాలు డాక్టరు కె. గోవిందశాస్త్రి కుమారుడు డా|| కె. ఎల్. కాంత్‌కూ, శ్రీ ఓరుగంటి విశ్వనాథం కుమార్తె చి|| సౌ. రామప్రియకూ ఆళ్వారుపేటలోని ఎత్తిరాజ కళ్యాణనిలయంలో ఆగస్టు 5 న వివాహం జరిగింది

సంపాదకునకు లేఖలు:

అనంతపురంజిల్లాలో కాటకాలకు కారణాలు

ఆర్యా!

ఇటీవల కాలంలో అనంతపురంజిల్లా కరువుకాటకాలకు ఆలవాలమైనది.

19వ శతాబ్దం ఆరంభంలోనే (1802సం) అనావృష్టి కరువు కాటకాలు ఈ జిల్లాను ఆవరించాయి. ఆనాటినుండి నేటివరకు కరువు పీడ ఈ జిల్లాను వదలలేదు. ఏ ఏటి కాఏడు కరువు తీవ్రత పెరుగుతూనే ఉంది.

"పెనుగొండలక్ష్మి" నివాసస్థానంలో వజ్రపు గనులకు (వజ్రకరూరు), బంగారు నిధులకు (రామగిరి) నిలయమై, "పెన్నిధి"లాంటి పెన్నానది, చిత్రావతి, పాపాఘ్ని, స్వర్ణముఖి ప్రవహిస్తూ "పెన్నేటిపాట"పాడవలసిన ఈ జిల్లా ప్రజలు "కన్నీటి పాటం"తో కుమిలిపోతూ ఉండడం చిత్ర విచిత్రమైన పరికొత్త సంఘటన! ఆదినుండి "అనంతసాగరం"గా గణుతి కెక్కిన ఈ జిల్లాలో నీటి కరువుకూడా తాండవిస్తూవుంది!

అనావృష్టి ఫలితంగా 1961—62లో జిల్లాలోఉన్న 905 గ్రామాలలో 811 గ్రామాలు కరువు పరిస్థితులకు గురియయ్యాయి. 1960—61లో 696 గ్రామాలు, 1959—60లో 685 గ్రామాలు, 1958—59లో 500 గ్రామాలు కరువు తీవ్రతకు గురిఅయినాయని ఈమధ్యనే రెవిన్యూ మంత్రి ప్రకటించారు. పై అభిప్రాయాన్నిబట్టే కరువు తీవ్రత ఏ ఏటికాఏడు (1958—59లో కరువు వాతబడ్డ గ్రామాలు 500 ఉంటే, 1961—62 నాటికి వాటిసంఖ్య 811కు పెరిగింది). కరువు పెరుగుతూ ఉందేగాని, తరగడం లేదన్న విషయం సుస్పష్టం! అందుకై ఈ జిల్లాను కరువుమారి వదలిపోయిన ఏడంటూ లేదు కాబట్టే 'ఈ ఏడు కరువు వచ్చిందన్న' సమస్యే లేదు!

అందుకై సదయ హృదయులు ఈ సమస్యను శాస్త్రోక్తంగా పరిశీలించి, సరియైన పరిష్కార మార్గాలను చూపెట్టి గట్టి కృషికి పుపక్రమించాల్సి ఉంది.—

కరువు కాటకాలకు పర్యాయపదంగా పరిణమించిన రాయలసీమలోనే ఈ జిల్లా ప్రప్రథమ స్థాన మాక్రమించుకొంటూ ఉంది. వర్షపాతంలోనూ (సరాసరి సాలుకు 22.4'') వర్షం కురిసే దినాల్లోనూ (సాలీనా 38 దినాలు) రాష్ట్రంలోనే ఈ జిల్లాది అధమస్థానం! భారతదేశంలోనే తక్కువ వర్షపాతంలో ప్రథమ బహుమతి పొందిన తాలూకా (రాయదుర్గం—సాలీనా వర్షపాతం 19'') ఈ జిల్లాలోనేవుంది. జిల్లాలో 68.4% భూభాగం ఆహార పంటలే పండించబడుతూవున్నా గూడా కూటి కరువు తప్పడం లేదు.

"నీటిపారుదల సౌకర్యాలు తక్కువగా వున్న ఫలితంగా, దురదృష్టకరమగు భౌగోళిక పరిస్థితులు, రెండు ఋతుపవనాల చివరి భాగంలో ఉన్నందువల్ల, జిల్లాసాగు విస్తీర్ణంలో సగానికి పైగా విస్తారమైన భూములుగానున్న కారణంగా జిల్లా మొత్తం పలుమారు కరువు మారికి గురి అవుతూవుంది" అని పలుసార్లు పరిశీలించినవారి నివేదికలలోని మాట.

ఈ జిల్లాలో బోడి కొండలు, గుట్టలు ఎక్కువ. అందుకై వడగాల్పులు, పోరుగాలి వీస్తూవుంటుందేకాని పైరుగాలి స్వల్పం. ఈ జిల్లా పీఠభూమిగానుండుటవల్ల వాతావరణం చాలా పొడిగా వుంటుంది. చెట్లు చేమలు అతిస్వల్పం. ఇక్కడ వర్షపాతం రాను రాను తగ్గుతూవుంది. 1915 లో వర్షపాతం 28.8'' వుంటే 1956లో 22.4''కు తగ్గింది. అంటే 40 సంవత్సరాలలో 6.4'' వర్షం తగ్గిందన్న మాట. వర్షాన్ని రాబట్టే రిజర్వు అడవులు గూడా యిక్కడ తక్కువే (10% మాత్రమే).

ఒక్క గుత్తి తాలూకా తప్ప, మిగతా 9 తాలూకాలలోనున్న భూములలో 80% చేరెడు వేస్తే పురికడు పండే తువ్వ, ఎర్ర చవిటి పర్రెలు (సారను భూములు). కనీసం నెలకు మూడుసార్లు కుంభవృష్టి కురిస్తే తప్ప సాధారణ పంటలైనా పండవు. ఇక్కడ సాగు చేయుబడుతూవున్న భూమి సుమారు 26 లక్షల ఎకరములు. ఒక్క కర్నూలుజిల్లా తప్ప ఇంత ఎక్కువ భూమి సేద్యం క్రింద వున్న జిల్లా ఆంధ్రప్రదేశ్‌లోనే లేదు. ఇక్కడ సజీవ నీటి వనరులుగూడా చాలా తక్కువ. జిల్లాలోనున్న చెరువుల మొత్తం 2240. నీటి క్రిందనున్న ఆయుకట్టు మాత్రం 77 వేల ఎకరములు. అంటే ఒక్కొక్క చెరువుక్రింద సాగు సరాసరి 34 ఎకరములు. ఇది మిక్కిలి అధ్వాన్న పరిస్థితి.

మొత్తం చెరువులలో సగానికిపైగా నీరురాని, నీరునిలవని జాలాధారాలు, వాగుల, వంకల ద్వారా నిండే చెరువులు చాలా తక్కువ. వానదేవునిపైన ఆధారపడిన చెరువులే చాలా ఎక్కువ. 100 ఎకరములకన్న తక్కువ ఆయకట్టు చెరువులు 1500. నూరు ఎకరములకు పైగా సాగువున్నవి 740. ఈ చెరువులలో 3 భాగాలకు పైగా మమ్మతు చేయవలసినవి. వీటికి సరియైన మరమ్మతులు జరిగి, వర్షాలు వచ్చినప్పుడు ప్రవహించే వాగుల, వంకల నీరు పృథగాకుండా చెరువులలోనికి మరలించగలిగితే ప్రస్తుతం వున్న 77 వేల ఎకరములు గ్యారంటి పండడమేగాకుండా, అదనంగా 1½ లక్షల ఎకరములు తరిగా మారుతుంది.

జిల్లా మొత్తంపైన ఉసాగుకు పనికించే బావులు 58300. చేయబడుతూవున్నసాగు 67½ వేల ఎకరములు మాత్రమే. అంటే ఒక్కొక్క బావి క్రింద సరాసరిసాగు 1¼ ఎకరములు మాత్రమే. 2½.వేల బావులు నిరుపయోగంగా పడివున్నాయి. ఈ విపరీత పరిస్థితి ఇంకే జిల్లాలోగూడ లేదు. ఈ బావులన్నియు సక్రమంగా మరమ్మతు చేయబడితే, ఒక్కొక బావిక్రింద కనీసం 3 ఎకరములకు తక్కువ గాకుండా—అంటే మొత్తం బావుల క్రింద అదనంగా 75వేల ఎకరములను సాగు క్రిందకు తేవచ్చు.

నిర్మాణ విషయంలో ప్రభుత్వ ఆలోచనలో వున్న రామగిరి చెరువు, తీగెల్లవాగు మొదలగు చిన్న నీటి వసరుల నిర్మాణం ద్వారా స్వల్ప ఖర్చులతో (రు. 8 లక్షలు) 1000 ఎకరములకు పైగా అదనంగా సాగు క్రిందకు తేవచ్చు.

లాభసాటివిగావని, నిర్మాణం నిలిపిన గంతిమర్రి, విద్యారణ్యస్వామ, ఉప్పులపాడు మొదలగు చెరువుల నిర్మాణం పూర్తిచేస్తే స్వల్ప ఖర్చులతో (రు. 7 లక్షలు) 800 ఎకరములకు పైగా సాగు క్రిందకు తేవచ్చు.

ఈ జిల్లాలోని పుష్కరం చిన్ననీటి వనరుల నిర్మాణం మరమ్మతు జరిగితే భారతదేశంలో రెండవకారు పండించే సరాసరి భూమికి (12%) సరి సమానంగానైనా ప్రస్తుతంవున్న మొదటి కారుపంట 11.5% మాత్రమే) పండించ వచ్చు. ఇక ఇక్కడ రెండవకారు పండించే భూమి 22% మాత్రమే. ఈ విషయంలో ఈ జిల్లాకు భారతావనిలోనే ప్రథమ బహుమానం. (జిల్లా విస్తీర్ణంలో ¼ కు పైగా (14 లక్షల ఎకరములు) ఏదోవిధంగా సాగుకు లాయకైనా, సాగుచేయుబడని, పడావు భూములున్నాయి. ఈ పరిస్థితి ఏ జిల్లాలోనూ లేదు.

ఈ జిల్లాలో— సాగుకు లాయకు కానిది గాక— సాగుకులాయకైన బంజర్లు (పడావులు, శాశ్వత పడావులు మొదలగునవి) 10 లక్షల ఎకరముల పైబడి అంటే సుమారు 20% వున్నాయి. ప్రభుత్వ సంఘాల అంచనాల ప్రకారం నీటి సౌకర్యం వున్న భూములు అదనంగా 45% పంట పండుతాయి. అందుకై వీటికి నీటి సౌకర్యం కలుగజేస్తే ఖచ్చితంగా కనీసం ఒక్కసారి పంటనైనా పండించ వచ్చు. తద్వారా లక్షలాది ప్రజలకు జీవనోపాధి కల్పించ బడుతుంది. కరువు తీవ్రత తగ్గించబడుతుంది. కాని ప్రభుత్వం ఇక్కడి భూములను శాస్త్రీయ పరిశోధనలు సలిపి, నీటి సౌకర్యం కల్పించడం ద్వారా పడావు, బీడు భూములను, పంట పొలాలుగా మార్చడం అత్యవసర కర్తవ్యంగా గుర్తించాల్సివుంది.

సన్నకారు రైతు జనాభా ఇక్కడ అత్యధికం. 1 రూపాయ మండి 10 రూపాయలలోపు పన్నుగట్టే పట్టాదారులు 175000 మంది. వారు కట్టే పన్ను రు. 5262000. వారి కున్న భూమి, 1171900 ఎకరములు. 10 రూపాయల మండి 30 రూపాయల వరకు పన్ను గట్టే పట్టా దారులు 33000. ఉన్నభూమి 546000 ఎకరములు. కట్టే శిస్తు రు. 422835! అంటే ఒక్క రూపాయ మొదలు 30 రూపాయల వరకు పన్నుగట్టే వారిసంఖ్య 280,000. వారికున్న భూమి 1718000 ఎకరములు. కట్టే పన్ను రు. 57 లక్షలు. అంటే ఈ తెగకు చెందిన రైతులు జిల్లాలో సుమారు 80% వరకు వున్నారు. వ్యవసాయ దారుల శాతం యిక్కడ అత్యధికం. ఆంధ్రప్రదేశ్ సరాసరి 70.62% అయితే యిక్కడివారు 71.68% వరకు వున్నారు. 66.2% ప్రజలు పనిపాటలు లేక ఇతరుల పైన ఆధార పడినారు. వీరి బ్రతుకు తెరువుకు భద్రతగాని, భూములకు రక్షణగాని లేదు. ఇంత వరకు ప్రకృతి చిన్న చూపుకున్న, ప్రభుత్వ స్వల్ప చూపె ప్రధానంగా వీరికి పలువిధాల వష్టకష్టాలను కొని తెస్తూ వుంది. పన్నుల విధింపు వసూళ్ళు, అప్పువసూళ్ళు సాయసంపత్తి తదితర విషయములో ఒక ప్రత్యేక దృష్టి ప్రభుత్వానికి వుంటేనే తప్ప అక్కడి కాటక సమస్య పరిష్కరించ బడదు.

ఇట్లు,
గుర్రం వెంకటరెడ్డి,
కర్నూలు.

బైరెడ్డిపల్లె ప్రాంత దుస్థితి

ఆర్యా!

ఈ ప్రాంతమునందు వర్షము లేనందున బావులలో నీరు దొరకక చాల కష్టముగా ఉన్నది. పశువులకు గ్రాసములేక ఎడ్లబండ్లను కట్టుకొని పంగడెండు, ఇరవై మైళ్ళు దూరపు ప్రాంతములకు పోయి అతి కష్టముపైగా గ్రాసము తెచ్చుకొని కాలము గడుపుతున్నారు. చిన్నపాటి రైతులు ఎండు దుక్కులలోవున్న ధాన్యమును చల్లి, నాటినుండి పూర్తిగ వర్షము లేనందున వ్యర్థపడినారు. ప్రభుత్వ మీ బీద ప్రజలపై కనికరముంచి ఈ క్షామ ప్రాంతమునందు క్షామ కార్యక్రమమును మొదలుపెట్టి కూలిలేని ప్రజలకు కూలిపాటు కలిగించి ఇచటి ప్రజల క్షామము తొలగించగలరని ప్రార్థించుచున్నాను.

ఇట్లు,
టి. ఎం. రంగయ్య నాయుడు.

విజయవాడలో నిషేధాజ్ఞ

విజయవాడ, ఆగస్టు 10—విజయవాడ పురపాలక సంఘ ఎన్నికల సందర్భంలో పోటీ చేయనున్న అభ్యర్థుల మధ్య పరస్పర విభేదాలు హెచ్చిపోయి ఉన్నందువల్ల భవిష్యత్తులో అలజడి సంఘటనలు జరుగకుండా అరికట్టడానికి పోలీసు సూపరింటెండెంటు శ్రీ పి. సుందర రామిరెడ్డి నిషేధాజ్ఞలు అమలు జరిపారు. ఈ పట్టణంలో ఆగస్టు 27న పురపాలకసంఘ ఎన్నికలు జరుగనున్నవి. ఈ నిషేధాజ్ఞలు రేపటి నుంచి 29 రోజులు అమలో ఉంటుంది. గ్రామంలో ప్రజలు ఎవ్వరుగానీ ముందుగా అనుమతి పొందనిదే, బహిరంగసభలు, ఊరేగింపులు చేయరాదని కట్టుబాటు చేయడం జరిగింది. ఆగస్టు 10 ఉదయం 6 గంటలనుంచి సెప్టెంబరు 7 సాయంకాలం 6 గంటలవరకూ ఈ నిషేధాజ్ఞలు అమలులో ఉంటవి. బహిరంగ సభలో ఊరేగింపులు చేయ తలపెట్టిన వారు ముందుగా లైసెన్సు పొందాలి.

బ్రహ్మపుత్రపై రైలు వంతెన

బెంగుళూరు, ఆగస్టు 11—బ్రహ్మపుత్రా నదిపై రైలువంతెనను 3½ సంవత్సరాలలో నిర్మించారనీ, ఇంత శీఘ్రకాలంలో ఏవంతెననూ నిర్మించలేదనీ రైల్వేమండలి అధ్యక్షుడు సర్దార్ కర్నాల్‌సింగ్ నిన్న ఇక్కడ తెలియజేశారు. ఈ వంతెనకు తుదిమెరుగులు దిద్దుతున్నారనీ, త్వరలో దీనికి ప్రారంభోత్సవం చేస్తారనీ వారు చెప్పారు.

మిల్క్ ఆఫ్ మెగ్నీసియా అంటే ఏమిటి?

అది మెగ్నీసియం హైడ్రాక్సైడ్ యొక్క ఎమల్షన్—పిత్తమును అరికట్టి, విరోచనకారిగా పనిచేసి, సకల విధములగు గ్యాస్ట్రిక్ పరిస్థితులను పూన్పుటకు విరివిగా వాడబడుచున్న పదార్థము.

మిల్క్ ఆఫ్ మెగ్నీసియాకు మెగ్నీసియం హైడ్రాక్సైడ్ మిక్చరు బి. పి., మెగ్నీసియా మాగ్మా యూ. ఎస్. పి., క్రీం ఆఫ్ మెగ్నీసియా బి. పి., మొదలగు పేర్లు గూడా ఉపయోగిస్తారు. దానికి ఏపేరు పెట్టినా, అసలు పదార్థము ఒక్కటే. ఎల్లరు అంగీకరించే ఫార్మాకోపియాలో విధించిన కఠిన సూత్రాలను, ప్రమాణాలను అనుసరించియే ఇది తయారుచేయబడుతుంది. వ్యాపార సరళి కొరకు ఒక పేరు పెట్టి మిల్క్ ఆఫ్ మెగ్నీసియాను అమ్మినప్పటికీ, ఆ వస్తువు నాణ్యత ఎంతమాత్రము తగ్గుట గాని, హెచ్చుటగాని జరుగదు. దానిని తయారుచేయు వారిని గుర్తించుటకు మాత్రమే ఆ పేరు పనికొస్తుంది.

కాని, వాడుకదారుని మనస్తత్వము ప్రకారము ఈ వ్యాపార నామమునకు ముఖ్యత ఏర్పడుతుంది. ఏమంటే, ఎల్లరు మంచిదిగా ఎరిగిన పేరు దానిని తయారుచేయువారి నిజాయితీని గూర్చి వాడుకదారునికి వలసిన హామీ నిస్తుంది. అందువలననే లెక్కకు మిక్కుటమగు వాడుకదార్లు ప్రతిరోజు MandH మిల్క్ ఆఫ్ మెగ్నీసియాను కొంటున్నారు. అది యునైటెడ్ స్టేట్స్ ఫార్మాకోపియాలోని సూత్రాల ననుసరించి తయారుచేయబడి, ఉత్పత్తివిధానంలో ప్రతిమెట్టు వద్ద దాని నాణ్యత కొరతపడకుండ పరీక్షింపబడి, స్వచ్ఛతలోను, పనితనములోను సంపూర్ణ దోషరహితముగ నుండుటయేకాక, అన్నిటికన్న మిన్నగ. తదితర MandH ఫార్మాస్యూటికల్ వస్తువులవలె ఔషధ క్షేత్రంలో ఏభై ఏండ్లకు పైగా గడించిన అనుభవము దీని నంటియుండుట తటస్థించినది.

మార్టిన్ అండ్ హారిస్
ప్రైవేట్ లిమిటెడ్,
మర్కెంటైల్ బిల్డింగ్స్,
లాల్ బజారు, కలకత్తా-1

డాక్టర్ వృత్తి చేయండి!

ఇంటలో విరామంగా కూర్చొని వుండేప్పుడు పోస్టల్ ట్యూషన్ద్వారా, హోమియోపతి చదువుకొని, గవర్నమెంటు రిజిస్టర్డు కాలేజీద్వారా డిప్లొమా పొందండి. ప్రాస్పెక్టస్ ఉచితము. వివరములకు వెంటనే వ్రాయండి.

INDIAN HOMOEOPATHIC COLLEGE (A.P.), JULLUNDUR CITY

ది నేషనల్ ట్రేడింగ్ కంపెనీ,
బొంబాయి-2, మద్రాసు-1.
ఆంధ్రకు ఏజంట్లు:—మెసర్స్ కె. వి. నారాయణరావు అండ్ సన్స్, శేషయ్యవీధి, పి. ఓ. బాక్స్ నం. 16, విజయవాడ.

శుభకృతునామ సంవత్సరం
శ్రావణ శుద్ధ త్రయోదశి
1962 ఆగస్టు 13, సోమవారం
శుద్ధ ద్వాదశి: ఉ. 6—1 గం. వరకు
ఆపైని త్రయోదశి.
సూ. ఉ. సా. 6—19 ని. వరకు
వర్జ్యం: 50—50 ఘటియలకు పైగా

రేడియో

(మంగళవారం, ఆగస్టు 14)

తెలుగులో వార్తలు :
ఉదయం 7: మధ్యాహ్నం 1-50
సాయంత్రం 7 గం
ఆంగ్లములో వార్తలు :
ఉదయం 8: మధ్యాహ్నం 1-30;
సాయంత్రం 9 గం.

హైదరాబాద్ (ఎ)

405.4 మీటర్లలో ఉదయం: 6—30 సుప్రభాత్, 6—35 భక్తిరంజని (విజయవాడనుండి రిలే), 6—55 కార్యక్రమ వివరణ, 7—00 తె. వా, 7—15 సంగీత శిక్షణ (విజయవాడనుండి రిలే), 7—30 విజయవాడవలె, 8—00 ఆం. వా, 8—15 హిం. వా, 8—30 శంకరరావు:సితార్, మధ్యాహ్నం: 12—30 కార్మికుల కార్యక్రమం, 1—00 సుగమ్ సంగీత్:ఉషాబిందు—గీత్, భజన్, 1—15 గోవిందరావ్ రాజూర్కర్:ఖయాల్, 1—30 వాద్యగోష్ఠి, 1—50 తె. వా, 2—10 ఉర్దూలో వార్తలు, 2—30 వాతావరణ సూచన, సాయంత్రం: 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—15 సాహిత్యనందిని(విజయవాడనుండి రిలే) 6—30 నగరవాణి స్వాతంత్ర్యవాహిని నాటిక రచన: దాశరధి, 7—00 తె. వా, 7—30 సుగమ్సంగీత్ 7—45 రేడియో వార్తావాహిని, 8—00 ఈద్—ఇ—మిలాద్, 8—15 శ్రోతల ఉత్తరాలకు జవాబులు, 8—30 కర్ణాటక గాత్ర సంగీతం, 9—00 ఆం. వా, 9—15 ఉర్దూవార్తలు 9—30 హిందూస్థానీ సంగీతకచేరీ(బొంబాయినుండి రిలే), 11—00 వాతావరణసూచన, ప్రసారసమాప్తి.

హైదరాబాద్ (బి)

60.12 మీటర్లలో మధ్యాహ్నం: 2—00 కర్ణాటక గాత్ర సంగీతం, 2—30 వాతావరణ సూచన, సాయంత్రం: 6—30 గ్రామస్థుల కార్యక్రమం, 7—00 తె. వా, 7—15 గ్రామస్థుల రేడియో గోష్ఠి, 8—00 లయచిత్రం, 9—15 కాంచనమాల నాటిక రచన: వి. చంద్రశేఖరం నిర్వహణ: వి. సహజానంద, 11—00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ :

357.1 మీటర్లలో ఉదయం: 6—30 శుభోదయం, 6—35 భక్తిరంజని: అన్నమాచార్యుల కృతులు, 6—55 ప్రసార తరంగిణి, 7—00 తె. వా, 7—15 సంగీత శిక్షణ, 7—30 వి. ఎల్. జానకిరాం:వీణ, 8—00 ఆం. వా, 8—15 హిం. వా, మధ్యాహ్నం: 12—30 కార్మికుల కార్యక్రమం (హైదరాబాద్నుండి రిలే), 1—00 పేరంటం (స్త్రీల కార్యక్రమం), 1—50 తె. వా, 2—00 వాతావరణ సూచన, సాయంత్రం: 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—15 సాహిత్యనందిని సాహిత్య కార్యక్రమం, 6—30 గ్రామస్థుల కార్యక్రమం, 7—00 తె. వా, 7—15 గ్రామస్థుల రేడియో గోష్ఠి, 7—45 రేడియో వార్తావాహిని(హైదరాబాద్నుండి రిలే), 8—0 ఇంద్ర ధనస్సు-పరిణిత నాటిక రచన: అమరేంద్ర నిర్వహణ:నండూరి సుబ్బారావు, 8—30 ఉభయకుశలోపరి—:శ్రోతల ఉత్తరాలకు జవాబులు, 8—45 ఫిల్మ్ సంగీతం, 9—00 ఆం. వా, 9—15 గానసుధ, 10—30 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

మద్రాసు (ఎ)

416.7 మీటర్లలో ఉదయం: 6—45 మంగళగానం, 7—00 వాద్యగోష్ఠి, 7—30 లలితాశాస్త్రి:వయొలిన్, 8—00 మధుర గీతం, మధ్యాహ్నం: 12—30 మాధ్యమిక పాఠశాలలకు, 1—00 కదంబం, 1—15 వాద్యగోష్ఠి, 1—30 గానమంజరి, 1—40 హిం. వా, 1—50 గీతమంజరి, 2—40 వాతావరణ సూచన, సాయంత్రం: 5—30 ఎ. పద్మనాభన్, 7—30 చిత్రగానం, 7—45 ఎ. కె. పి. నటరాజన్:క్లారినెట్ (తిరుచ్చినుండి రిలే), 9—00 సంగీతమాం, 9—15 టి. కె. గోవిందరావు టి. ఎన్. మణి:వయొలిన్ కోయంబత్తూర్ ఎస్. రామస్వామి: మృదంగం ఆర్. ఎస్. కృష్ణమూర్తిరావు:ఘటం, 10—30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మద్రాసు (బి)

211.3 మీటర్లలో ఉదయం: 7—00 తె. వా, 7—15 సంగీతమంజరి, 8—00 ఆం. వా, మధ్యాహ్నం: 1—30 ఆం. వా, 1—40 గీతమంజరి, 1—50 తె. వా, 2—00 మధురగీతం, సాయంత్రం: 5—30 పాశ్చాత్య సంగీతం, 5—50 స్థానిక ప్రకటనలు వాణిజ్యవార్తలు(ఆంగ్లం), 6—00 ఆం. వా, 6—30 జ్ఞానం సుబ్రహ్మణ్యన్, 7—00 తె. వా, 7—15 గోటువాద్యం:నిలయవిద్వాంసుడు, 9—00 ఆం. వా, 10—30 ప్రసార సమాప్తి.

మద్రాసు (సి)

193.5 మీటర్లలో వివిధభారతి (రిలే)

ఆసిఫాబాద్ కార్మికుల అప్పీలు త్రోసివేత

హైదరాబాదు, ఆగస్టు 12—ఆసిఫాబాద్ కార్మిక నాయకులు శ్రీ దేవయ్య, కృష్ణయ్య, సైలూర్, బుచ్చయ్య, బాలయ్య, ఆదిలాబాద్ సెషన్సుకోర్టులో దాఖల్ చేసుకున్న అప్పీలు డరఖాస్తులు త్రోసిపుచ్చటం జరిగింది. ఈ ముద్దాయిలకు క్రిమినల్ వేరాల్ క్రింద సిరిపూర్ మేజిస్ట్రేటు 3 మాసాలపాటు కఠినశిక్ష విధించారు. ఈ శిక్షను సెషన్సు న్యాయమూర్తి 15 రోజులకు తగ్గించారు.

శాసనసభలద్వారా సోషలిజం అసాధ్యం

ఆందోళన పోరాటాలు ఏకైక మార్గమని లోహియా వివరణ

అలహాబాద్, ఆగస్టు 12—

శాసనసభల ద్వారా యీ దేశంలో సోషలిజం తెచ్చి పెట్టడం సాధ్యంకాదని, ఆందోళన పోరాటాల ద్వారానే అది సాధ్యమని సోషలిస్టు నాయకుడు డాక్టర్ రాం మనోహర లోహియా చెప్పారు.

డాక్టర్ లోహియా నిన్న అలహాబాద్ విశ్వవిద్యాలయ విద్యార్థుల సమావేశంలో ప్రసంగిస్తూ నేడు యీ దేశంలో ధనికులు బీదలమధ్య అంతరం, శాసన సభలద్వారా తొలగించడం కష్టమేగాక అసాధ్యమైనంత ఎక్కువగా ఉన్నదని అన్నారు.

ఇందుకు ఉదాహరణగా లోక్ సభ సభ్యుడు లేదా శాసన సభ సభ్యుడు ప్రతినెలా తీసుకునే జీతభత్యాలను వ్యవసాయ కార్మికుడి రాబడిని పేర్కొన్నారు. శాసన సభ్యుడికి నెలకు రు. 1500 రాబడి వస్తుండగా వ్యవసాయ కార్మికుడి నెలసరి రాబడి రు. 15 అని వివరించారు.

ఆ విధంగా ఉభయుల మధ్య తేడా 100 శాతం అని చెప్పారు. ఈ పరిస్థితుల క్రింద లోక్ సభ ద్వారా లేదా విధాన సభ ద్వారా సోషలిజం స్థాపన సాధ్యంకాదని పేర్కొన్నారు.

ఇంగ్లాండులో కాని అమెరికాలో కాని శాసన సభ్యుడి రాబడి కార్మికుడి రాబడి మధ్య ఇంత గొప్ప తేడా లేదని డాక్టర్ లోహియా చెప్పారు. ఇంగ్లాండు అమెరికాలలో శాసన సభ్యుడి రాబడి భాతర శాసన సభ్యుడితో సమానం అయినప్పటికీ ఆదేశాలలోని కార్మికుడి రాబడి దాదాపు రు. 500 అని పేర్కొన్నారు.

ఇందువల్ల శాసన సభలు యీ దేశంలో సోషలిజం ఏర్పాటుచేయలేవని స్పష్టంగా తెలుస్తున్నట్లు చెప్పారు. సోషలిజం సాధనకు ఆందోళన ఒక్కటే మార్గం అని కూడా చెప్పారు.

గత 15 ఏండ్లలో దేశం కొంత పురోగమించినట్లు డాక్టర్ లోహియా అంగీకరించారు. కాని ఆదేకాలంలో యితర దేశాల పురోగమనంతో పోల్చి చూచినప్పుడు మన పురోగమనం అత్యల్పమని అన్నారు. ఇటీవల విముక్తి పొందిన ఘనా భారతదేశంకన్నా ఎక్కువ పురోగమించింది. వాస్తవానికి భారత ఆర్థిక వ్యవస్థ భగ్నమైపోతున్నదని ప్రజల ఆర్థిక స్థితి మరింత అధ్వాన్నం అవుతున్నదని చెప్పారు.

భారత పురోగమనంలో మాంద్యానికి ప్రధాన కారణం రాబడిలో ఎక్కువ భాగం విలాసాలకోసం ఖర్చుచేసి అధికోత్పత్తికి చాల తక్కువ ఖర్చు చేయడం అని సోషలిస్టు నాయకుడు వివరించారు.

ఇంగ్లీషు కుట్రను భగ్నం చేయాలి

పాఠశాలలు కళాశాలల్లో ఇంగ్లీషుకొనసాగింపుకు వ్యతిరేకంగా విద్యార్థులు గట్టి ఆందోళన ప్రారంభించాలని డాక్టర్ లోహియా కోరారు. అలాంటి ఆందోళన పూర్తిగా శాంతియుతంగా అహింసాయుతంగా ఉండాలని చెప్పారు.

ఇంగ్లీషు తెలిసిన 50 లక్షల మంది యీదేశంలోని మిగత 43 కోట్ల ప్రజలపై తమ ఆధిక్యతను కాపాడుకునేందుకు పాఠశాలలు కళాశాలల్లో ఇంగ్లీషు బోధన కొనసాగిస్తున్నారని అన్నారు.

43 కోట్ల ప్రజలపై పెత్తనం చెలాయించేందుకు ఇంగ్లీషు తెలిసిన 50 లక్షల మంది చేస్తున్న కుట్రయిది. ఈ కుట్రను మనం భగ్నం చేయాలి అని డాక్టర్ లోహియా కోరారు.

ఉపాధ్యాయులు భూగోళశాస్త్రం చరిత్ర రసాయనిక భౌతిక శాస్త్రాలు మొదలగు వాటిని ఇంగ్లీషులో బోధించడానికి విద్యార్థులు అవకాశం యివ్వరాదని కోరారు. హిందీలో లేదా ప్రాంతీయ భాషలో బోధించాలని విద్యార్థులు ఆందోళనచేసి ఒత్తిడి తీసుకొని రావాలని చెప్పారు.

ఉన్నత పాఠశాల పరీక్షలలో యువజనులు విశేషంగా నెగ్గలేకపోవడం నిర్భ్రాంతికరంగా ఉన్నట్లు చెప్పారు. ఇందుకు కూడా ఇంగ్లీషు తెలిసిన 50 లక్షల మంది కుట్ర కారణమని భావిస్తున్నట్లు డాక్టర్ లోహియా చెప్పారు.

మధ్యప్రదేశ్ కాంగ్రెస్ వ్యవహారాలు

శ్రీ నెహ్రూ ప్రభృతులతో శ్రీ దేశ్‌ముఖ్ చర్చలు

ఢిల్లీ, ఆగస్టు 12—మధ్యప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్ష పదవినుండి యిటీవల రాజీనామాచేసిన శ్రీ యం. పి. దేశ్‌ముఖ్ నిన్న ప్రధాని నెహ్రూను కలుసుకొని మధ్యప్రదేశ్ కాంగ్రెసు వ్యవహారాలపై సంభాషణలు జరిపారు.

శ్రీ దేశ్‌ముఖ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ సంజీవయ్యను కార్యదర్శి శ్రీ కె. కె. షాను శ్రీ సుబ్రహ్మణ్యంను కూడా కలుసుకొని ప్రదేశ్ కాంగ్రెసు సంస్థ వ్యవహారాలను గూర్చి ప్రత్యేకంగా ప్రదేశ్ కాంగ్రెసు 'కార్యవర్గం బదులు ఏర్పాటుచేసిన తాత్కాలిక సంఘ విధులను గూర్చి చర్చించారు.

ప్రదేశ్ కాంగ్రెసును దృఢతరం చేసేందుకు శ్రీ దేశ్‌ముఖ్ అనేక సూచనలు చేశారని తెలుస్తున్నది. ప్రదేశ్ కాంగ్రెసు సంస్థలో శాసన సభ కాంగ్రెసు పక్షంలో కూడా ఆయన వర్గానికి హెచ్చు సంఖ్యాబలం ఉన్నది.

ఢిల్లీ, ఆగస్టు 12—మిడతల సంహారానికై పొలాలలో మందులు చల్లుతున్న ఒక విమానం మొన్న నైనిటాల్ జిల్లాలోని కాశీపూర్ సమీపంలో కూలిపోయింది. విమాన చోదకుడు మరణించాడు. ఈ విమానం వాతావరణ పరిశోధన శాఖకు చెందినది.

సిరిపూరు కార్మికుల నిరాహారదీక్ష

హైదరాబాదు, ఆగస్టు 12—సిరిపూరులోని కాగితపు కర్మాగార కార్మికుల సంఘం, సిరిసిల్క్ కార్మికుల సంఘాలకు సంబంధించిన ఇద్దరు కార్మికులు జులై 25 నుంచీ నిరాహారదీక్షకు పూనుకున్నారు. కార్మికులకు బోనస్ కావాలని, ఇతర వసతులు కల్పించాలని వారు కోరుతున్నారు. జులై 25 నుంచీ కార్మికులందరూ సమ్మె చేస్తున్నారు. సమ్మె ప్రశాంతంగా జరుగుతున్నది.

ఈ కార్మికుల సమస్యలను పరిష్కరించటానికి నిన్న రాష్ట్ర కార్మికమంత్రి, కార్మికశాఖ కమీషనర్, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సమావేశమై ఆగస్టు 16 న కార్మిక ప్రతినిధులతో సమావేశం జరిపి రాజీ కుదుర్చాలని తీర్మానించుకొన్నారు. ఈలోగా కార్మికులు నిరాహారదీక్షను విరమించేలాగు కృషి చేయాలని కార్మిక సంఘాల అధ్యక్షులను కోరుతూ వారు ఒక విజ్ఞప్తి కూడా చేశారు.

దక్షిణ రైల్వే

ప్రెస్ నోటీసు

ధనుష్కోడి, తలైమన్నార్ పీర్స్ మధ్య ఫెర్రీ సర్వీసుల సంఖ్య

ప్రయాణీకులకు, సామానుకు, పార్సెల్సుకు గూడ్సు వగైరాలకు, దక్షిణ రైల్వేమీది రైల్వే స్టేషన్లమధ్యను, వయా ధనుష్కోడి సిలోన్ గవర్నమెంటు రైల్వే స్టేషన్లమధ్యను తీసుకొనిపోయే నిమిత్తం ధనుష్కోడి, తలైమన్నార్ పీర్స్‌మధ్య దక్షిణ రైల్వేచే 15—7—62 లగాయితు, వారానికి 6 రోజులు బదులు మూడు రోజులు మాత్రమే ఫెర్రీ సర్వీసు నిర్వహించబడునని యిదివరకు ప్రకటింపబడింది.

లోగడ తెలిపిన ప్రకారంకాక, సర్వీసుల సంఖ్య తగ్గింపబడదనీ, వారమునకు 6 రోజులు ఇప్పటివలె సర్వీసు కొనసాగింపబడునని ప్రజలకు యిందుమూలముగ తెలియపరచడమైనది.

చీఫ్ కమర్షియల్ సూపరింటెండెంటు.

★ అందానికి, ★ ఆనందానికి, ★ నాణ్యానికి

మోహన్ రేడియోలు
ఆంప్లిఫయర్లు
అద్వితీయం

మాన్యుఫాక్చరర్స్:
మోహన్ రేడియో అండ్ ఎలక్ట్రానిక్స్ మాన్యుఫాక్చరింగ్ కంపెనీ.
యిండస్ట్రియల్ ఎస్టేట్, సామర్లకోట, తూర్పుగోదావరి జిల్లా.
హెడ్డాఫీసు: హమామ్ హౌస్, హమామ్ స్ట్రీట్, బొంబాయి-1.
ఆంధ్రదేశానికి సోల్ ఏజెంట్లు: మెస్సర్స్ ట్రేడ్ ప్రమోటర్స్,
పోస్టు బాక్సు నెం. 530, గాంధీనగరం, విజయవాడ—3.

మీకు అవశ్యకం
ఫెన్సిక్
సురక్షిత బాధ నివారిణి



తలనొప్పికి,
బాధకు
జ్వరమునకు
ఫెన్సిక్ అతి వేగంగా పనిచేయును



ఎట్లు
సంతృప్తికరమైన
యజమాని డ్రైవర్
అగుటెట్లు?

దక్కని 'స్పార్క్ ప్లగ్' వల్ల ఇంజన్ అద్భుతముగా పనిచేయును.

అభివృద్ధి చెందిన టెక్నిక్. మోటారుకార్లు తక్కువ ఖర్చులోనూ. సరిగామా పనిచేయాలంటే స్పార్క్ ప్లగ్ యొక్క విద్యుత్, యాంత్రిక, రాసాయనిక మరియు థర్మల్ పటుత్వాన్ని, ఆశిస్తుంది.

'మైకో' స్పార్క్ ప్లగ్ పెంపొందుచున్న అవసరాలను తీరుస్తుంది. ఇది కారు 'యజమానులకు - డ్రైవర్లకు' అద్భుతముగా ఉపయోగపడుతుంది. దీనిని విశ్వసించి వారు నిశ్చింతిగా కారు నడుపవచ్చు.

MICO

మోటార్ ఇండస్ట్రీస్ కం. లిమిటెడ్, బెంగళూరు.

దక్షిణ ప్రాంతానికి డిస్ట్రిబ్యూటర్లు:— రాణే (మద్రాసు) లిమిటెడ్. 5 పాతుల్లో రోడ్డు. మౌంట్ రోడ్డు, మద్రాసు-2. ప్రీమియర్ ఏజెన్సీస్. 141 రాష్ట్రపతి రోడ్డు, సికింద్రాబాదు.

అతి మంచి సీలింగ్ పంకాలు
"EVEREST"



ది జనరల్ ఎలక్ట్రిక్ కం. ఆఫ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్

ఎక్కడ అత్యంత శ్రేష్ఠమైనవాటికే తావుగలదో, అక్కడ...
కుటుంబ శ్రేయస్సుకు తల్లివాడేది డాల్డా!

చవిచూడ నువ్విళ్లూరే అత్యంత ఆత్రం ... ప్రేమపొంగి పొరలే తల్లి వండిన ఫలహారం! సహజ రుచులతో నోరూరించే ప్రియమైన పిండివంటలను తల్లి వాడే వంట సాధన .. డాల్డా. అత్యుత్తమ వనస్పతి నూనెల నుండి తయారైనది డాల్డా ఇది, శుద్ధత, రాజాదనం చెక్కుచెదరకుండా ఆరోగ్యకరంగా సీలుచేయబడిన డబ్బాలలో లభించుచున్నది. ఎదిగే పిల్లల శ్రేయస్సుకోసం డాల్డాలో విటమిన్లు చేర్చబడినవి మీ ఇంట్లోకూడా డాల్డా ఎందుకు వాడగూడదు?



డాల్డా వనస్పతి-రుచికరమైన వంటకాలకు పెట్టింది పేరు

హిందుస్థాన్ లీవర్ ఉత్పత్తి.

శిరోజాలంకరణలో సొగసు ఉంది
బాగుగా దువ్వుకొన్న కేశముల కట్టులోను, ఆకర్షణలోను అందము ఉంది. స్వస్తిక్ పెర్‌ఫ్యూమ్డ్ కేస్టర్ ఆయిల్‌ను ఉపయోగించి మీ కేశములను మనోహరముగా ఉంచుకోండి

స్వస్తిక్
పెర్‌ఫ్యూమ్డ్ కేస్టర్ ఆయిల్



స్వస్తిక్ శిరోజాలంకరణ — "కోల"

కొంచెము స్వస్తిక్ పెర్‌ఫ్యూమ్డ్ కేస్టర్ ఆయిల్‌ను రాసుకొని మీ జుట్టును కుదురుగా దువ్వుకొన్న తరువాత రిబ్బనులో ముడివేయండి. జుట్టును రెండు పాయలు చేయండి. ఒక భాగమును ముడిచుట్టి పిన్నులు పెట్టండి, రెండవ భాగము జడ అల్లి ముడిమీద అమర్చండి.

నెల్లూరు, మద్రాసు, వేలూరు, బెంగుళూరు పట్టణాలు

మద్రాసులో ఎంప్రదింపు సేవకార్లు, నెల్లూరులో సంప్రదింపు ప్రదేశ కార్యాలయము గమనింపుడు.



మీ వ్యాధులకు కవిరాజ్ పండిత్ దుర్గాదత్తశర్మ వైద్యవాచస్పతిని

దిగువ చోట్లలో సంప్రదించండి.

1. నెల్లూరు ప్రతినెల 14వ తేదీ (ఉ. 7—30 నుండి మ. 1—30 గం. వరకు) అజంతా హోటలు, ట్రంక్‌రోడ్డు. ఫోను నెం. 100.
2. మద్రాసు ప్రతినెల 14వ తేదీ (సా. 4 గం. నుండి రా. 7—00 గం. వరకు) 15వ తేదీ (ఉ. 7—30 నుండి మ. 12—30 గం. వరకు), తిరిగి 28 వ (ఉ. 7—30 నుండి మ. 3—00 వరకు.) ఉడ్‌లాండ్సు హోటలు. ఎడ్వర్డు ఇలియట్సు రోడ్డు, మైలాపూరు, ఫోను నెం. 86461.
3. వేలూరు ప్రతి నెల 15వ తేదీ (సా. 4 గం. నుండి 6-30 గం. వరకు) అజీజ్‌మాన్షన్సు, చునాంబుకార వీధి, ఫోను నెం. 123.
4. బెంగుళూరు ప్రతినెల 16వ తేదీ (ఉ. 7-30 గం. నుండి మ. 12-30 గం. వరకు సా. 4 గం. నుండి 7. గం. వరకు) మళ్లీ 27 వ తేదీ (ఉ. 10 గం, నుండి మ. 6 గం. వరకు) మద్రాసు ఉడ్‌లాండ్సు హోటలు 5 సంపంగి టాంక్‌రోడ్, ఫోను నెం. 2161.

వీరు వేళకు సరిగా హాజరయ్యేందుకు విమానంలో ప్రయాణం చేస్తారు.

పై షెడ్యూలు గమనించి ఈ దిగువ జబ్బులకు ఆరితేరిన వీరి సలహా పొందండి:

గుండెజబ్బు, నరముల బలహీనత, జీర్ణ సంబంధమైన వ్యాధులు, ఉన్మాదము, అతి మూత్ర వ్యాధి, హిస్టీరియా, ఉబ్బసము, బొల్లి, సైనస్, బోదవ్యాధి, ఫిస్చులా, మూలవ్యాధి, రక్తం విషమెక్కుట తదితర క్లిష్ట వ్యాధులకు.

NAVRATNA-KALPA PHARMACY
Jullundur City, India.

'సమితిలో ప్రచ్ఛన్న యుద్ధంప్రమాదకరం'

శ్రీ ఎరిక్‌లో విజ్ఞప్తి

బెతల్‌హామ్, ఆగస్టు 12— సమితిలో ప్రచ్ఛన్న యుద్ధం యథావిధిగా కొనసాగటం ప్రపంచానికే చాల ప్రమాదకరమని దక్షిణాఫ్రికా విదేశాంగశాఖ మంత్రి శ్రీ ఎరిక్ లో ఒక విజ్ఞప్తి చేశారు. శ్రీ లో గౌరవార్థం జరిగిన విందులో మాట్లాడుతూ ఈ క్రింది విధంగా అన్నారు:— ప్రస్తుతం సమితిలో 56 ఆసియాఫ్రికా దేశాలు, 11 సోవియట్ అనుబంధ దేశాలు, 5 పశ్చిమ దేశాలు సమితిలో ఒక కూటమిగా వున్నవి. ఈ దేశాలకు 2/3 భాగాలు సంఖ్యాబలం వున్నందున ప్రపంచ వ్యవహారాలన్నీ ఏకతాటిపై జరిపించ గలిగిన శక్తి వున్నది. ఈ దేశాలకు పీలుగా 1946 లో 3 ఆఫ్రికా దేశాలు మాత్రమే సమితి సభ్యత్వం వుండేది. దక్షిణాఫ్రికా పరిస్థితులు ప్రస్తుతానికి ప్రశాంతంగానేవున్నా ప్రపంచ భవిష్యత్తు ప్రమాదాలను గురించి మేము తీవ్రంగా యోచిస్తున్నాము. దక్షిణాఫ్రికా ప్రజలమైన మేము ఈ దేశాన్ని వదలుకోవటానికి సమ్మతించటంలేదు. అందరూ సోదరులవలె ప్రశాంతంగా జీవించటమే మా లక్ష్యం. ఇందుకు దక్షిణాఫ్రికాపై జరుగుతున్న బెదరింపులను అణగద్రొక్కటానికి ఈ ప్రాంతంలోని ఉభయ భాషలు మాట్లాడే ప్రజలు ఐకమత్యంతో వ్యవహరించవలసి వుంటుంది.

తిరుచెన్‌గోడు ఉప ఎన్నిక

పోలింగ్ సమాప్తి: సోమవారం ఫలితం వెల్లడి

సేలం, ఆగస్టు 12—సేలంజిల్లా తిరుచెన్‌గోడు లోక్‌సభ ఉపఎన్నిక సందర్భంగా నిన్న నూటికి దాదాపు 45 వంతులు వోటర్లు వోట్లు వేశారని తెలుస్తున్నది.

క్రిందటిసారి యీ స్థానంనుండి ద్రావిడ మున్నేట్ర కజగం ప్రజాసోషలిస్టు స్వతంత్ర అభ్యర్థులను వోడించి ఎన్నికైన కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ పి. సుబ్బరాయన్‌ను మహారాష్ట్ర గవర్నర్‌గా నియమించడంవల్ల యీ ఉపఎన్నిక జరిగింది.

ప్రస్తుత ఉపఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ టి. ఆర్. సేన్ గౌండర్ ద్రావిడ మున్నేట్ర కజగం అభ్యర్థి శ్రీ యస్. కందప్పన్‌మధ్య ముఖాముఖి పోటీ జరిగింది.

సోమవారం ఫలితం ప్రకటిస్తారు.

ఫ్రాన్సులో అమెరికాదూతగా ఛార్లెస్‌బోలెన్ నియామకం

పేరిస్, ఆగస్టు 12—ఫ్రాన్సులో అమెరికా రాయబారిగా ఛార్లెస్ బోలెన్‌ను నియమిస్తున్నట్లు అమెరికా అధ్యక్షుడు కెన్నెడీ నిన్న ప్రకటించారు. ఇంతవరకు జేమ్సు గావిన్ ఫ్రాన్సులో రాయబారిగా ఉండి ఇటీవల రాజీనామా ఇచ్చారు. బోలెన్ ప్రస్తుతం డీన్ రస్క్‌కు రష్యన్ వ్యవహారాలలో ప్రత్యేక సహోద్యోగిగా పని చేస్తున్నారు.

అర్జెంటీనా యుద్ధమంత్రి నియామకంపై ఒప్పందం

జనరల్ సారావియో ఎన్నికతో తాత్కాలికంగాప్రతిష్టంభన అంతం

బ్యూనస్ ఏయిర్స్, ఆగస్టు 12—

ఎప్పుడో ఉద్యోగ విరమణ చేసిఉన్న సైన్యాధిపతి జనరల్ జార్జి సారావియాను అర్జెంటీనా యుద్ధమంత్రిగా నిన్న నియమించటంతో అర్జెంటీనాలో ఏర్పడిన సైనిక వర్గాలమధ్య విషమ పరిస్థితులు తాత్కాలికంగా సమసి పోయినట్లయినవి.

నిన్న అర్జెంటీనా అధ్యక్షుడు జోస్ మేరియా గైడో, నిన్నటి సేనాపతి జనరల్ టోరెంజో మాంటి రోసా, ప్రభుత్వ సేనాపతులనూ సమావేశపరచి మూడు గంటలసేపు తన భవనంలో సంప్రదింపులు సాగించినమీదట, మాజీ సేనాపతి జనరల్ సారావియాను యుద్ధమంత్రిగా నియమించినట్లు అధికార ప్రకటన చేశారు.

ఈ ప్రకటన జరిగిన కొంత సేపటిలోనే జనరల్ మాంటిరో కూడా శ్రీ సారావియో నియామకంతో తాను సంతృప్తుడైనట్లు ప్రకటించడంతో సైనిక వర్గాల మధ్య విభేదం ప్రస్తుతానికి సమసినట్లే కనిపించింది.

జనరల్ మాంటిరో బలవంతంపై, గత నాల్గురోజుల్లో విషమ పరిస్థితులలో ఇద్దరు యుద్ధమంత్రులు రాజీనామా లియ్యడం జరిగింది.

పూర్వపు యుద్ధశాఖమంత్రి జవాక్‌బాప్సి సాలోజా, పేరాన్ పక్ష ఉద్యోగులపై చాల పక్షపాతంతో ప్రవర్తిస్తున్నట్లు మాంటిరో ఆరోపణలు చేసినమీదట జనరల్ లోజా బుధవారంనాడు రాజీనామా యిచ్చాడు. ఈయన స్థానే నియమించిన మరోమంత్రి జనరల్ ఎడ్వర్డు సెనోరాన్స్ అధికారం స్వీకరించగానే మొన్నరాత్రి మాంటిరో పక్షసైన్యాలూ, ప్రభుత్వసైన్యాలూ ఉభయులూ కూడా కదలికలు ప్రారంభించడంతో నిన్న ఉదయం ఎడ్వర్డు సెనోరాన్స్ కూడా మంత్రి పదవికి రాజీనామా యిచ్చాడు.

అర్జెంటీనా సైన్యాలకు సర్వాధిపతిగా తనకు తామగా తనను ప్రకటించుకొన్న జనరల్ మాంటెరోను నిన్న ఉదయం అధ్యక్షుడు గైడో తన భవనానికి పిలిపించాడు. 20 మంది నిన్నటి సేనాపతుల అండతో మాంటెరో అధ్యక్షుడు గైడో భవనానికి వెళ్ళి, అక్కడ ఆయన పిలిపించిన ప్రభుభక్తులైన సేనాపతులను కూడా కలుసుకొన్నారు.

గైడో సేనాపతులలో వ్యర్థాలు తగ్గించుకొని సామరస్యాన్ని కుదుర్చవలసిందని విన్నవించారు. తిరిగి ఎధ్యాత్యం సాగి ఫర్యంతో సామరస్యం కుదిరింది. సైనిక వర్గాలమధ్య ప్రత్యక్ష సాయుధ సంఘర్షణ తప్పిపోయింది. రక్తపాతం లేకుండా ఒక విషమ ఘట్టం సర్దుబాటు అయింది.

కొత్త పన్నులకు నిరసనగా ఆందోళన కార్యక్రమం

కమ్యూనిస్టుపార్టీ తీర్మానం

హైదరాబాదు, ఆగస్టు 12—ఇంతవరకూ కొత్త పన్నులు ప్రతిపాదించిన రాష్ట్రాలు, ప్రతిపాదించనున్న రాష్ట్రాలన్నింటిలోనూ నూతన పన్నులకు నిరసనగా దేశం మొత్తంపైన కమ్యూనిస్టుపార్టీ ఆందోళన ఉద్యమాన్ని లేవదీయ దలచుకొన్నదని ప్రధాన కార్యదర్శి శ్రీ ఇ. యం. యస్. నంబూద్రిపాద్ పత్రికా విలేఖరులతో అన్నారు.

కేంద్ర కమ్యూనిస్టుపార్టీ జాతీయ మహాసభలు జరుగవలసివున్న చర్చలకుగానూ, ప్రస్తుత కార్యవర్గ సమావేశాలలో ఒక తీర్మానాల జాబితాను రూపొందిస్తున్నామని వారన్నారు. ఇందులో భారత, చైనా సరిహద్దు తగాదా ప్రధానమైనదనీ, ఇంతవరకూ సంభవించిన అభివృద్ధికర సంఘటనల దృష్ట్యా ఉభయ దేశాల సంబంధాలలో పునఃశ్చరణ అవసరమనీ, శ్రీ నంబూద్రిపాద్ అన్నారు. భారత, ఉత్తర ప్రత్యుత్తరాల ప్రత్యుత్తరాల వివరాలను కేంద్రం ప్రచురించిన సందున, ఈ ఉత్తర ప్రత్యుత్తరాల దృష్ట్యా సరిహద్దు సమస్యను గురించి భారత ప్రభుత్వ వైఖరిలో నూతన మార్పులు తీసుకరావాలని అవసరం హెచ్చుగా వున్నదని కమ్యూనిస్టుపార్టీ భావిస్తున్నట్లు శ్రీ నంబూద్రిపాద్ తెలియజేశారు.

ప్రపంచ శాంతి, నిరాయుధీకరణను గురించి ప్రపంచ శాంతి మహాసభ తీర్మానాలు, అణ్వస్త్రాల నిషేధంపై భారత ప్రభుత్వం తీసుకొన్న చర్యలు ప్రధానంగా పరిశీలిస్తామని వారన్నారు.

కమ్యూనిస్టుపార్టీ జాతీయ మహాసభలో ఆగస్టు 14 నుండి 20 వరకూ జరుగనున్నవి. ఈ చర్చలలో శ్రీ యస్. ఎ. డాంగే, శ్రీ ఇ. యం. యస్. నంబూద్రిపాద్, బి. టి. రణదివే, పి. సుందరయ్య, భూపేష్ గుప్త, యస్. వి. ఘాటే పాల్గొంటారు.

వరంగల్లు నిజామాబాదు మంచినీటి పథకాలు

హైదరాబాదు, ఆగస్టు 12—వరంగల్లు, నిజామాబాద్ పట్టణాలకు సంబంధించిన త్రాగునీటి సారుదల పథకాలపట్ల కేంద్ర జలవిద్యుత్ మండలి తమ ఆమోదాన్ని తెలియజేసింది. వరంగల్లు పట్టణ పథకానికి సంబంధించిన ప్రథమదశ పనులకు రూ. 31 లక్షలు, నిజామాబాద్ పట్టణానికి రూ. 18 లక్షలు ఖర్చు అవుతవి. పై రెండు పట్టణాలలోనూ పని చాల చురుకుగా సాగుతూ ఉంది

చిలీ కొత్తరాయబారిచే అధికారపత్రాల సమర్పణ

ఢిల్లీ, ఆగస్టు 11—భారతదేశంలో చిలీ రాయబారిగా నియామకమైన శ్రీ లుయిస్ మెలో లెకరోస్ నిన్న సాయంత్రం రాష్ట్రపతికి అధికార పత్రాలను సమర్పించారు.

సంగ్రహ ప్రకటనలు

పోయినది

దేవకి సత్యనారాయణ, కనిగిరి అని అడ్రసు గల నా తాలూకు ఎస్. ఎస్. ఎల్. సి. రిజిష్టరు ట్రాన్సుఫరు సర్టిఫికెట్టు, కాండెక్టు సర్టిఫికెట్టు లోగడ 18—6—62 బెజవాడ సిటీ బస్సులో పోయినవి. దొరికినవారు యీ క్రింది అడ్రసుకు పంపినచో తగిన బహుమతి యివ్వబడును.

దేవకి సత్యనారాయణ, సన్ ఆఫ్ వెంకట్రామయ్య, కనిగిరి, నెల్లూరుజిల్లా.

EDUCATIONAL

శ్రీ రాఘవేంద్ర గైడ్సు

ఆంధ్ర యూనివర్శిటీ ఏరియాకు 3, 4, 5 తరగతులకు 1, 2, 3 ఫారములకు తెలుగు, ఇంగ్లీషు, హిందీ, సోషల్, సైన్సు పుస్తకములకు నోట్సులు సిద్ధముగా నున్నవి. డి. వేంకటేశ్వర అండ్ కో., గుడివాడ, (కృష్ణాజిల్లా.)

టెండరు నోటీసు

వెల్వడం పంచాయతీ

విజయవాడ తాలూకా, వెల్వడం పంచాయతీ ఏరియాలో యీ క్రింద వివరించిన పనిని పూర్తి చేయుటకు సీలువేసిన టెండర్లు యీ క్రింద సంతకము చేసినవారిచే ది 22—8—1962 న సాయంత్రము 3 గం. వరకు తీసుకొనబడి అదే రోజు సా. 4—00 గం.లకు టెండరుదార్ల సమక్షమున తెరువబడును. ధరావతులేని టెండర్లు నిరాకరించబడును. తదితర వివరములు ఆఫీసు పనిచేయు వేళలందు తెలుసుకొనవచ్చును.

1. పాత పాయిఖానా దొడ్డికి నాలుగు వైపులా గోడలు కట్టుట.

ఎస్టిమేటు మొత్తం	రు. 4,300.
కట్టవలసిన ధరావతు	రు. 215.

(సం.) తాడికొండ వెంకటేశ్వరరావు, ప్రెసిడెంట్.

అమ్మకము

విజయవాడ బస్‌స్టాండ్ సమీపమున 650 చ. గ. ల స్థలం గ. 1 కి రూ. 70/— కు (సుమారు) వెంటనే అమ్మబడును. బాక్సు నెం. 1174 ఆంధ్రప్రభ, విజయవాడ—3.

కావలెను

పెయింటు ప్రొడక్టులకు ఆంధ్రప్రదేశ్‌లో సేల్సు ఏజంట్లు కావలెను. వివరములకు బాక్సు నం 1175 కేరాఫ్ ఆంధ్రప్రభ, విజయవాడ-3.

అమ్మకము

ఫియట్ అండ్ అష్టర్ కార్లు అమ్మబడును. జహుకొంచెంగా నాడబడినవి. మంచి స్థితిలో ఉన్నవి. బ్రోకర్లు లేరు. వివరములకు దస్తగిరి, బ్యాంక్ హౌస్, కె. వి. పాల్యం, పొదనూరు పోస్టు, వయా., కోయంబత్తూరు.

జనరల్ ప్రదేశ్ అధికారులు గుర్తించిన
ఐరిస్ సిరాలు
రిసర్చి కెమికల్ లాబొరెటరీస్
ఓంగోలు—12 వ్యాదా—20

వేకో
విరేచనకారి చాక్లెట్
ఉపయోగించడం
సులభం
తియ్యగా వుండును. అన్ని షాపుల్లో దొరకును. ఇంటియన్ డ్రగ్ కంపెనీ, విజయవాడ-2.

మీకు నమ్మకమైన నీలగిరి తైలం కావాలంటే కేమిల్ బ్రాండ్ వాడండి అది కల్తీలేనిది
S.d.Rao

తెలుసుకొని బాగుపడండి!



దాంపత్యసుఖాలు అనుభవించుచుకూడ, ఆపరేషను, మందులు లేకుండా పిల్లలు పుట్టకుండా చేసుకోడానికి ప్రపంచంలోని పెద్దడాక్టర్లు కనిపెట్టిన, నవనవమైన 60 మార్గాలు "సంతానము" అనే తెలుగు పుస్తకంలో వున్నాయి అవసరం లేనపుడు గర్భం రాకుండా చేసే మార్గాలు, ప్రమాదాలు లేకుండా, సుఖప్రసవానికి గర్భిణీ స్త్రీలు ముందుగా తీసుకోవలసిన జాగ్రత్తలు, పసిపిల్లలను రోగాలులేకుండా, పుష్టిగా ఆరోగ్యంగా, ఎక్కువ ఖర్చులేకుండా పెంచే మార్గాలు, అవసరమైన చోట్ల బొమ్మలతోసహా పి.ఎస్. మూర్తి, ఎం.ఏ. గారు సంతానము అనే తెలుగుపుస్తకంలో వ్రాశారు అనేక సంసార సమస్యలను తీర్చగల అపూర్వగ్రంథం మీరు చదివితీరవలసిన పుస్తకం వెల రూ 3.50 పోస్టు ఖర్చులు ఉచితం. దేశసేవప్రచురణలు, అశోకనగరు, ఏలూరు, ఆంధ్రకు ఉత్తరం వ్రాస్తే మీకు కూడ ఒక పుస్తకం వెంటనే వి.పి పోస్టు ద్వారా పంపబడును.

RH ఆర్, ఎచ్ బారు సబ్బులో... కొత్తవాటివలె శుభ్రంగాను, కాంతిగాను వుండును!



మీ బట్టలను ఆర్.ఎచ్. బారుసబ్బుతో సులభంగాను, పూర్తిగాను, ఉతకండి. పొంగి వచ్చే, శుద్ధమైన సమృద్ధియగు దాని నురగ, త్వరలో, పూర్తిగా మురికిని తొలగించును. ఆర్.ఎచ్. బారు సబ్బు తో ఉతుకు నప్పుడు బట్టలను బాదక్కర్లేదు, కొట్టక్కర్లేదు. మురికిని మరకను బాగుగా పోగొట్టును. అది సున్నితమైన బట్టలకు సురక్షితమైనది కూడా!

ఉతుకుటలో అలసటను, శ్రమను తగ్గించునది

RH
ఆర్ ఎచ్ బారు సబ్బు

రవి వెజిటబుల్ ఆయిల్ ఇండస్ట్రీస్, దావనగిరి

లోపం ఏమిటి....?



ఏమి లోపమో మీకు తెలుసా? అవును-వ్యక్తిత్వం. మీ ముఖము అందంగా వుండవచ్చు, మీరు విలువైన టై వేసుకోవచ్చు; అయితే వ్యక్తిత్వం బయట పడాలంటే, మంచి నాణ్యమైన షర్టు కావాలి. మఫత్‌లాల్ గ్రూప్ షాప్లిన్‌ల నుంచి షర్టు కుట్టించుకొంటే, మీకూ ఆవ్యక్తిత్వం వస్తుంది.

మఫత్‌లాల్ గ్రూప్ షాప్లిన్‌లు

TEL

మేలురకం కార్పెట్లు ఉజ్జ్వల జీవనానికి

బిర్లా నార కార్పెట్లు



ELEPHANT BRAND

రమణీయమైన నమూనాలు, మనోజ్ఞమైన రంగుల కలయికలు, గృహాలకు, ఆఫీసులకు, స్కూళ్లకు, హోటళ్లకు అనువైనవి. జాకార్డ్, డాబీ, టేపెస్ట్రీ, రబ్బర్, మ్యాట్ మ్యాటింగ్స్—అన్ని రకాలూ లభ్యం.

బిర్లా జ్యూట్ మాన్యుఫాక్చరింగ్ కంపెనీ, లిమిటెడ్. జ్యూట్‌కార్పెట్సు & వెబ్బింగ్స్ డిపార్ట్‌మెంట్ 14, రాధాబజార్ లేన్, కలకత్తా-1. ఫోన్: 22-4465. గ్రామ్: JUTWEAVER.

ఆంధ్ర, మద్రాసు, కేరళలకు విక్రయ ప్రతినిధులు: మోడరన్ ట్రేడ్ ప్రొమోటర్స్ గాంధీనగర్, విజయవాడ—3. ఫోన్: 457. గ్రామ్: PROMOTERS 42, లింగిచెట్టి స్ట్రీట్, మద్రాసు—1. ఫోన్: 5739 గ్రామ్: JUTEMAT.

PPS-8J-4-60

IODEX

బెణుకులకు అయొడెక్సును వాడండి

'Iodex' is a trademark X PA 32 Ind

హమామ్
నా చర్మాన్ని దయతో చూస్తుంది,
దాని సువాసన
ఎంతో మనోహరమైంది

మా కుటుంబంలో అందరికీ హమామ్ అంటేనూ, దాని గుప్త విశేషముం టేను* ఎంతో ఇష్టం దీనిమూలంగా పొదుపు కూడా.

నాకు హెచ్చు నురగ ఇష్టం హమామ్‌లో అది ఎంతో వుంది

హమామ్‌లో ఏముందోగాని నాకు మరింత తాజాగా వుంటుంది.

* వనస్పతి నూనెల ప్రత్యేక కలయిక మూలంగా హమామ్ కడదంటా దిట్టంగానూ, సువాసనతోనూ వుంటుంది. గుర్తుంచుకొనండి, హమామ్ బిళ్ల చాలా కాలం వస్తుంది.

టాటా ఉత్పత్తి

THY-22-TEL.

Printed and Published by S. V. Swamy B.A., on behalf of Andhra Prabha Limited and Printed at Andhra Prabha Press and published at Chittoor. Editor Neelamraju Venkataseshaiah.

Regd. No. A-4 THE LARGEST CIRCULATED TELUGU DAILY ★ ★ ANDHRA PRABHA, CHIT

సౌభాగ్యమైన
వస్త్రములు
బంగారపు ఆభరణములు
సూరజ్‌మల్స్
(1895 సంలో స్థాపించబడినది)
313, నేతాజీ రోడ్డు, మదరాసు-1
ఫోన్: 21650

ఆంధ్రప్రభ
ఎడిటర్: నీలంరాజు వెంకట శేషయ్య 802496
SIMULTANEOUSLY PUBLISHED FROM CHITTOOR & VIJAYAWADA

ఆంధ్రప్రభ
స్వాతంత్ర్యదిన ప్రత్యేక సంచిక
ఆగస్టు 15 వ తేదీన వెలువడు 'ఆంధ్రప్రభ' స్వాతంత్ర్య దిన ప్రత్యేక సంచిక 18 పుటలకు తక్కువకాకుండా వివిధ వ్యాసానుబంధంతో ఆకర్షణీయంగా వెలువడుతున్నది.
వెల: 15 నయాపైసలు మాత్రమే.
- మేనేజరు.

సంపుటి: 25 — సంచిక: 223 ★ చిత్తూరు: మంగళవారం 14-8-1962 ★ 4 పేజీలు — వెల: 7 నయాపైసలు

చైనా సైన్యాలు వెనుకకు మరలితేనే సరిహద్దు సంప్రదింపులు సాధ్యం

శ్రీ నెహ్రూ ప్రకటనపై లోక్‌సభలో హర్షం

సంక్షోభం సడలించే చర్యలకై సంప్రదింపులకు సిద్ధమని సూచన

ఢిల్లీ, ఆగస్టు 13—

చైనా-భారత సరిహద్దు విషయంలో ఉభయ ప్రభుత్వాల అధికారుల నివేదికలపై చైనా ప్రభుత్వంతో ఏ చర్చలైనా జరపటానికిముందు చైనా సైన్యాలు దురాక్రమణతో మార్చివేయటానికి పూర్వం ఉన్న సరిహద్దు స్థాయిని ముందు అంగీకరించి, అచటికి సైన్యాల నుపసంహరించి, ప్రస్తుత వైరుధ్యాన్ని సడలించటం అత్యవసరమని నేడు ప్రధాని నెహ్రూ లోక్‌సభలో ప్రకటించగానే సభలో హర్షధ్వానాలు మిన్ను ముట్టాయి.

పరస్పర వైరుధ్య భావాన్ని సడలించటం ఎలాగా అన్న విషయంలో ఏ చర్యలు తీసుకోవలసి ఉంటుందో పరస్పరం చర్చించుకొనేందుకు, ముందు ముందు చర్చలకు సామరస్యం కుదిరే విధానంలో ప్రయత్నించటానికీ భారతదేశం సంసిద్ధంగా ఉన్నదని ప్రధాని నెహ్రూ భారత చైనా సరిహద్దు సమస్యపై — ముఖ్యంగా లడఖ్ పరిస్థితులపై లోక్‌సభలో చర్చను ప్రారంభిస్తూ అన్నారు.

సరిహద్దు సమస్యపై ఏ చర్చలు సాగించాలన్నా ముందు ఈ రెండు విషయాలూ సమస్యయపడితే, అప్పుడు ఉభయ ప్రభుత్వాల అధికారుల నివేదికలు ప్రాతిపదికగా సరిహద్దు సమస్యను పరిష్కరించేందుకు సంప్రదింపులు జరగవచ్చునని ప్రధాని నెహ్రూ అన్నారు.

అధికారుల నివేదికలు ప్రాతిపదికగా సరిహద్దు చర్చలు జరపవలెనని ఆగస్టు 4 న చైనా చేసిన సూచనకు ఇంతవరకు భారత ప్రభుత్వం జవాబు పంపలేదని ప్రధాని నెహ్రూ వివరించారు. నేడు సభలో వెల్లడించిన సూత్రాలపైనే ఒకటి రెండు రోజులలో జవాబు తయారుచేసి చైనా ప్రభుత్వానికి పంపగలమని తెలిపారు.

"భారత—చైనా సరిహద్దు పరిస్థితులు ఇప్పుడు కూడా ముసుపటివలెనే ఆందోళన జనకంగానే ఉన్నది, ఇంకా కొన్నాళ్ళు ఇలాగే ఉండగలవు కూడా" అని ప్రధాని నెహ్రూ అన్నారు.

చైనా సైన్యాలచే మూడుసార్లు కాల్పులు

ఇటీవల చైనా సైన్యాలు దూరదూరాల నుంచే భారత సైన్యాలపై మూడుసార్లు కాల్పులు సాగించినట్లు ప్రధాని నెహ్రూ వెల్లడించారు.

"జులై 27, జులై 29, ఆగస్టు 4-మూడు రోజులలోనూ ఈ సంఘటనలు జరిగినవి.

జులై 27 న పాంగాంగ్ సరస్సు ప్రాంతంలో చైనావారు రెండుసార్లు తుపాకులు పేల్చారు. మన సైన్యాలమీదికే ఉద్దేశించి కాల్చినట్లు కనబడుతున్నది. జులై 29 న తిరిగి అదే ప్రాంతంలో మరి మూడుసార్లు కాల్పులు కాల్చారు. ఆగస్టు 4 న దౌలతాబేగ్ స్థావరానికి వాయువ్య దిశలో ఒకసారి కాల్చిన చప్పుడు వినపడింది. ఈ కాల్పులన్నీ దూరాలనుంచే సాగాయి. ప్రమాదంగాని, నష్టంగాని ఏమీ జరగలేదు.

మొదటి రెండు కాల్పులను గురించి భారత ప్రభుత్వం చైనాకు తన అధిక్షేపణను తెలిపి ఉన్నది.

మాకు తెలిసిన సమాచారాలనుబట్టి చైనా సైన్యాలు గల్వాన్‌లోయ పరిసర ప్రాంతాలలో తచ్చాడుతూ, మధ్య మధ్య అక్కడ గోతులు త్రవ్వుతూ కనబడ్డట్లు వార్తలు వచ్చాయి. ఇవి మినహాయిస్తే లడఖ్ ప్రాంతమంతా మామూలుగానే ఉన్నదనవచ్చును.

చైనా సరిహద్దు పటాలను గుర్తించమని చెప్పాం!

"చైనా ప్రకటించిన దేశపటాలలోని భారత—చైనా సరిహద్దును భారతదేశం ఎంతమాత్రం గుర్తించేదిలేదని ఎన్నిమార్లో చైనాకు భారత ప్రభుత్వం తెలిపిఉన్నది. మన దేశపటాలలో చూపించిన అంతర్జాతీయ సరిహద్దులు సరియైనవనే మేము గట్టిగా చెప్పుతున్నాము. ఇవి సరియైనవనేందుకు భారతీయ ఉద్యోగులు చాలా సాక్ష్యాలను కూడా తమ నివేదికలలో సేకరించి ఉన్నారు" అని ప్రధాని నెహ్రూ అన్నారు.

సైనిక కూటాల్లో చేర వద్దు

కొత్త దేశాలకు మీనన్ విజ్ఞప్తి

ఢిల్లీ, ఆగస్టు 13—కొత్తగా స్వాతంత్ర్యం సంపాదించుకున్న దేశాలు ముందు తరాల ప్రజల ఆక్షేపణకు గురికాకుండా ఉండాలంటే నిజమైన స్వతంత్రదేశాలుగా మనగలగాలంటే ఏవిధమైన సైనిక సంబంధాలలో కానీ, సైనిక ఒప్పందాలలో గానీ తలదూర్చకుండా ఉండాలని రక్షణమంత్రి శ్రీ వి. కె. కృష్ణమీనన్ సలహా ఇచ్చారు.

ఐక్యరాజ్య సమితి యువజన సంఘం ఏర్పాటు చేసిన సత్కార సభలో మాట్లాడుతూ శ్రీ మీనన్ ఇంకా ఇట్లా అన్నారు: "ఒక దేశం ఒక అగ్రరాజ్యం సైనిక సంబంధాలు కలుపుకొనడం తమ అధికారాలన్నీ ఆ అగ్రరాజ్యానికి అప్పచెప్పడం వంటిదే. ఇక ఆదేశానికి మిగిలే స్వాతంత్ర్యం సిద్ధాంతరీత్యా స్వాతంత్ర్యమేకాని అసలయినది కాదు".

గుజరాత్‌లో నూనె గొట్టాల నిర్మాణం

ఇటలీ సంస్థకు పని అప్పగింత

ఢిల్లీ, ఆగస్టు 13—గుజరాత్ రాష్ట్రంలోని నూనెబావుల ప్రాంతంలో గొట్టాలను నిర్మించే పనిని ఇటలీ ప్రభుత్వ యాజమాన్యంలోగల ఒక సంస్థకు భారత ప్రభుత్వం అప్పగించినట్లు తెలుస్తున్నది. రాష్ట్రంలోని నూనెబావుల ప్రాంతాలను, బరోడా సమీపంలో గల కోయలీవద్ద ప్రభుత్వ రంగంలో స్థాపించబడనున్న నూనె శుద్ధి కర్మాగారాన్ని కలిపే విధంగా గొట్టాలను నిర్మిస్తారు.

నూనె సహజవాయువు సంఘ పునర్వ్యవస్థీకరణ

ఢిల్లీ, ఆగస్టు 13—తృతీయ పంచవర్ష ప్రణాళిక లక్ష్యం ప్రకారం 35 లక్షల టన్నుల ముడినూనె ఉత్పత్తిచేసే ఉద్దేశంతో నూనె సహజ వాయువు సంఘాన్ని పునర్వ్యవస్థీకరించాలని ప్రభుత్వం పరిశీలిస్తున్నది.

సంఘ శాశ్వత సభ్యుడు శ్రీ పి. ఆర్. నాయక్‌ను సంఘ నిర్వహణ సమన్వయశాఖ సభ్యుడుగా నియమించారు. ఇదికాక ఇండియన్ రిఫైనరీస్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ పదవిని వీరు నిర్వహిస్తూనే ఉంటారు.

సంఘ సభ్యులకు ఎక్కువ అధికారాలు ఇచ్చే ఉద్దేశం ఉన్నది.

రష్యా మరొక స్పుత్నిక్‌ను ప్రయోగిస్తుందా?

రోదసీ నౌకాస్థావర స్థాపన ప్రయత్నంపై ఊహాగానాలు

మాస్కో, ఆగస్టు 13—రష్యా మరొక మనిషితో ఒక ఉపగ్రహాన్ని ప్రయోగించి, రోదసీ నౌకా స్థావరాన్ని ఏర్పాటు చేయటానికి గల అవకాశాలను పరిశీలించి చూస్తున్నదని పరిశీలకుల భావన.

ప్రపంచంలోని శాస్త్రవేత్తలు, రాజ్యాధిపతులు, రష్యాను అభినందిస్తూ సందేశాలు ప్రకటిస్తున్నారు. నేటి ఉదయానికల్లా నికొలేయెవ్ 29 సార్లు భూమి చుట్టూ తిరిగాడు—అంటే 750000 మైళ్ళు తిరిగాడు. పొపొవిచ్ 13 సార్లు ప్రదక్షిణలు చేసి 351250 మైళ్ళు తిరిగాడు. ఇద్దరూ తమ స్పుత్నిక్‌ల నుంచి ఒకరి స్పుత్నిక్‌ను ఒకరు చూసుకోగలిగారు. నిన్న రాత్రి ఇద్దరూ సుఖంగా నిద్రించారు. ఆహారం తీసుకున్నారు. వ్యాయామాలు చేశారు.

అయితే కొంతవరకూ, ఇద్దరు రోదసీ యాత్రికులకూ స్వల్పంగా రోదసీ వాతావరణ ప్రసారదోషం కలుగుతుందని శాస్త్రవేత్తలు చెప్పుతున్నారు. ఈ రెండు స్పుత్నిక్‌లూ చాలా కాలం పరిభ్రమిస్తూ ఉంటాయట.

ఈ రెండు స్పుత్నిక్‌లనుంచీ ప్రసారమయ్యే టెలివిజన్ బొమ్మలు, మాస్కోనుంచి లండన్‌కు పునఃప్రసారం కాగా, వాటిని అప్పుడే అమెరికాలో చూపుతున్నారు. అయితే టెల్‌స్టార్ (అమెరికా ఉపగ్రహం) ద్వారా రష్యా స్పుత్నిక్‌లనుంచి ప్రసారాలు చేయాలని అమెరికావారు చేసిన అభ్యర్థనను రష్యా నిరాకరించింది.

అమెరికావారివి 12 ఉపగ్రహాలు ప్రస్తుతం రోదసిలో సంచరిస్తున్నాయి. అవి గూడా ఒక చోట కలుసుకునే ఏర్పాట్లు అమెరికావారు చేస్తున్నారేమోనని బ్రిటన్ శాస్త్రవేత్త సర్ లోవెల్ అనుమానం.

పశ్చిమ న్యూగినియాలోని డచ్చి జాతీయులు

ఆంస్టర్‌డాం, ఆగస్టు 13—పశ్చిమ న్యూగినియానుండి డచ్చి జాతీయులైన స్త్రీ శిశువులను మొత్తం 178 మందిని తీసుకొని డి. సి. 8 జెట్ విమానం నేడిక్కడికి వచ్చింది. మొత్తం ఏడువేలమంది డచ్చి స్త్రీలనూ, శిశువులనూ పశ్చిమ న్యూగినియానుండి ఇక్కడికి రెండు నెలల్లో చేరవేయవలసి ఉంది.

జర్మన్ సమస్యపై రస్క్-డోబ్రినిన్ సమావేశం

వాషింగ్టన్, ఆగస్టు 13—జర్మన్ సమస్యను గురించి చర్చించే నిమిత్తం అమెరికాలోని రష్యా రాయబారి శ్రీ అనటోలీడోబ్రినిన్ రేపు అమెరికా విదేశాంగశాఖ ప్రధాన కార్యదర్శి శ్రీ డీన్ రస్క్‌ను కలుసుకొనగోరారని తెలిసింది.

అకాలీదళ్ కార్యవర్గసభలో గందరగోళం: ఒకరికి కత్తిపోట్లు

తారాసింగ్‌పై అవిశ్వాస తీర్మానం

అమృతసర్, ఆగస్టు 13—

అకాలీదళ్ కార్యవర్గ సమావేశంలో నిన్న ఒక అరగంట సేపు గందరగోళం జరిగినది. ఒక సభ్యుని ముఖంపై కత్తి గాయాలు తగిలాయి.

కార్యవర్గ సమావేశం ఇక్కడి స్వర్ణ దేవాలయంలో జరిగినది. సాయుధ 'సేవాదార్'లు ఉండటానికి కొందరు సభ్యులు అభ్యంతరం చెప్పడంతో వివాదం రగులుకొన్నది. క్రమేణా ఘర్షణ స్థాయికి ప్రజ్వరిల్లినది. కర్నల్ సింగ్ అనే ఒకరిముఖంపై 'కిర్పాన్' (కత్తి) గాయాలు తగిలాయి.

పోలీసులు హత్యాప్రయత్న నేరాన్ని నమోదు చేశారు.

ఎగర అకాలీదళ్ ఆధ్వర్యాన నిన్నటి సమావేశం జరిగింది. సంత్ ఫతేసింగ్, ఇతర ప్రతిపక్షాల వారిపై తీసుకొన్న చర్యలకు మాస్టర్ తారాసింగ్ సంజాయిషీ చెప్పవలసి ఉన్నది. (సంత్ ఫతేసింగ్‌ను రెండేళ్లపాటు బర్తరఫ్ చేశారు)

మాస్టర్ తారాసింగ్‌పై అవిశ్వాస తీర్మానాన్ని ప్రతిపక్షాలవారు ఆగస్టు 19 న జరిగే అకాలీదళ్ సర్వసభ్య సమావేశంలో ప్రవేశపెట్టనున్నట్లు పంజాబ్ శాసన సభలో అకాలీదళ్ పార్టీ ఉప నాయకుడు శ్రీ లక్ష్మణ్ సింగ్ గిల్ ఢిల్లీలో ప్రకటించారు.

ఫతేసింగ్‌కు సంజాయిషీ నోటీసు

అమృతసర్, ఆగస్టు 13—అకాలీదళ్ ఉపాధ్యక్షులలో పెద్ద అయిన సంత్‌ఫతేసింగ్‌ను సంస్థనుండి బహిష్కరించే విషయంలో కార్యవర్గం ఒక నిర్ణయం తీసుకోడానికి వీలుగా ఆయన తన ప్రవర్తనమునుగూర్చి యూనెల 17 తేదీలోగా సంజాయిషీ చెప్పుకోవాలని అకాలీదళ్ అధ్యక్షుడు మాస్టర్ తారాసింగ్ కోరారు.

ఈ సందర్భంలో ఫతేసింగ్‌కు వ్రాసిన లేఖను నిన్న ఇక్కడ విడుదల చేశారు. ఫతేసింగ్ అకాలీదళ్‌ను విచ్ఛిన్నం చేసేందుకు ఉద్దేశించిన క్రమశిక్షణా రాహిత్య చర్యలకు దిగిన సందర్భాలను ఆ లేఖలో తారాసింగ్ పేర్కొన్నారు.

స్వయంగా తనవద్దకు వచ్చి సంజాయిషీ చెప్పుకోవచ్చునని కూడా తెలియచేశారు.

సంత్‌ఫతేసింగ్‌ను ప్రస్తుతం సంస్థనుండి తాత్కాలికంగా తొలగించారు.

రాష్ట్రపతి ఎ. డి. సి. గా శ్రీ కటారి నియామకం

ఢిల్లీ, ఆగస్టు 13—ఇటీవలవరకు భారత నౌకా దళాధ్యక్షుడుగా వుండి, పదవీ విరమణ చేసిన శ్రీ ఆర్. డి. కటారీ ఇప్పుడు రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్‌కు గౌరవ ఎ. డి. సి. గా నియామకమైనారు. వీరుకాక మరి నలుగురు వ్యక్తులు కూడా గౌరవ ఎ. డి. సి.లుగా నియామకమైనారు.

బీహార్‌లో గంగానది వరదలు

వేలకొలది ఎకరాల పంట ముంపు

పాట్నా, ఆగస్టు 13—గంగానదిలో వరదలు తీవ్రంగా వున్నాయి. బీహార్‌లోని మొంఘిర్ జిల్లాలో దాదాపు వంద చదరపు మైళ్ళమేర వరదల్లో తుడిచిపెట్టుకుపోయింది. సుమారు లక్షమంది ప్రజలు కష్ట నష్టాలకు గురియైనారు.

బీహార్‌లోని భాగల్పూరు, పూర్ణియా జిల్లా అధికారులకు, పశ్చిమ బెంగాల్‌లోని మాల్దా జిల్లా అధికారులకు మొంఘిర్‌జిల్లా మేజిస్ట్రేట్ వరద ప్రమాదాన్ని గురించి హెచ్చరించారు.

ఖగారియా సబ్ డివిజన్‌లోని సుమారు 10 వేల ఎకరాలలో వరినారు, మొక్కజొన్న, కంది పంటలు దెబ్బతిన్నాయి. ఖగారియా సబ్ డివిజన్‌లో వరదనీరు రైలు కరకట్టలను ఒరుసుకుని ప్రవహిస్తున్నాయి. సమస్తిపూర్ సబ్ డివిజన్‌లో బర్హీగండక్ నది నీటిమట్టం ప్రమాద స్థాయికి పించి ఆరు అడుగులు వుంది

లక్క దీవులలో స్వాతంత్ర్యదినోత్సవం

కాలికట్, ఆగస్టు 13—లక్క దీవులలో ఆగస్టు 15 వ స్వాతంత్ర్య దినోత్సవం జరుగుతుంది. ఖర్చులకై ప్రజలనుంచి రూ. 450 వసూలు చేశారు. బాలలకు మిఠాయి, పాయసం, పాలు పంచిపెట్టుతారు. కల్పేని దీవిలో హిందీలో వినోదాలు, వక్తృత్వం పోటీ జరుగుతాయి.

భారత ప్రభుత్వం లక్క దీవుల (కేంద్ర పాలిత ప్రాంతం)కు ఈ సంవత్సరం 6 గురు సభ్యులతో సలహా మండలిని ఏర్పాటు చేసింది. ఇందులో పార్లమెంటు సభ్యుడు శ్రీ కె. ఎల్ల కోయా ఒకరు.

మినికాయ్ దీవి ప్రజలు ఐచ్ఛిక కృషితో సమనానా పళ్ళతోట నొకదానిని పెంచనున్నారు.

ఎన్నికల నిర్వహణలో కలెక్టరుకు అధికారం

రాష్ట్రాల అభిప్రాయ సేకరణ

హైదరాబాదు, ఆగస్టు 13—ఎన్నికల నిర్వహణలో జిల్లా ప్రధాన ఉద్యోగికి చట్టరీత్యా కొన్ని అధికారాల సంక్రమింపజేసే విషయమై రాష్ట్ర ప్రభుత్వాలు అభిప్రాయాలను సేకరించాలని, హైదరాబాదులో జరుగుతున్న వివిధ రాష్ట్రాల ఎన్నికోద్యోగుల సమావేశంలో తీర్మానించారు. ఈ సమావేశాలకు భారత ప్రధాన ఎన్నికల నిర్వహణ ఉద్యోగి శ్రీ కె. వి. కె. సుందరం అధ్యక్షత వహించారు. ఇదికాక ఎన్నికల నిర్వహణ సిబ్బంది, ఇతర పరిపాలనా సంబంధమైన సమస్యలు కూడా చర్చకు వచ్చినవి. పనికిరాని బ్యాలట్ పెట్టెలను తీసివేయాలని తీర్మానించుకొన్నారు.

పార్లమెంటు, శాసనసభ ఎన్నికలు ఒకే కాలంలో జరుగుతున్నప్పుడు ఒకే రకమైన సిబ్బంది ద్వారా రెండు పనులు జరిపించాలనీ, వోట్ల లెక్కింపు సిబ్బందికి, లెక్కింపు తేదీకి ఒక రోజు ముందుగా పోలింగ్ కార్యక్రమాలు అప్పజెప్పకుండా వుండేటట్లు కొంత విశ్రాంతి వుంటుందని తీర్మానించటం జరిగింది.

పోలింగ్ కేంద్రాల సిబ్బందిగా స్థానికులైన ఉపాధ్యాయులు, ఇతర గ్రామోద్యోగుల నియామకాలు యథావిధిగా కొనసాగాలనీ, ఎన్నికల నిర్వహణలో రాష్ట్ర ప్రభుత్వాలు నిర్ణయించే స్థానిక శలవు దినాలను లెక్కలోనికి తీసుకోవలసిన అవసరం లేదనీ మరొక తీర్మానం చేశారు.

బ్యాలట్ పత్రాలపై అభ్యర్థుల పేర్లు సరిగా ముద్రించటం, అక్షర క్రమంలో పేర్ల వరుస వ్రాయటం మొదలగు అంశాలు కూడా చర్చకు వచ్చినవి. దేశంలోని హెచ్చు ప్రాంతాలలో 'ఇంటి పేరు' వుండనందున వ్యక్తి పేరు ముందుగానూ, ఆ తర్వాత ఇంటి పేరు వుండేలాగు చూడాలని తీర్మానించారు. ఈ విషయాలన్నీ అభ్యర్థులు తమ అభ్యర్థి పత్రాలలోనే తెలియజేయాలి. అభ్యర్థుల పేర్లకు సంబంధించిన గౌరవ బిరుదులు (డాక్టర్, పండిట్, మహారాణి, మహారాజకుమార్) బ్యాలట్ పత్రాలపై ముద్రించటం జరుగదు.

పోలింగ్ కేంద్రాలలోనే వోట్ల లెక్కింపు జరిగేపట్ల ఏయే ప్రాంతంవారు ఎవరికి వోట్లు వేసింది తెలిసిపోతుందనీ, దానివల్ల స్థానికంగా శాంతికి భంగకరమైన పరిస్థితులు ఏర్పడే ప్రమాదం వున్నదనీ చాలమంది ప్రతినిధులు సూచించారు. ఈ కారణంగా వోట్ల లెక్కింపు కేంద్రాలలో అన్ని గ్రామాలకు సంబంధించిన బ్యాలట్ పత్రాలను ఒకటే రాసిగా పోసి, లెక్కచేయటం సముచితంగా వుంటుందని తీర్మానించుకొన్నారు.

నేపాల్ విమానం కూలి పోయింది

నేపాల్ ప్రభుత్వంచే ధ్రువీకరణ

ఖాట్మాండూ, ఆగస్టు 13—థోర్‌పటన్ సమీపంలో కూలిపోయిన విమానం నేపాల్ ప్రభుత్వ విమానమేనని నేపాల్ ప్రభుత్వం నిన్న ధ్రువపరచింది. ఆగస్టు 1 వ తేదీన ఈ విమానం ఖాట్మాండూనుంచి ఢిల్లీకి బయలుదేరి వెళ్లింది. గమ్య స్థానాన్ని చేరకుండా దారి తప్పిపోయింది. దీనికోసం దాదాపు పదిరోజులు వెతికారు.

పశ్చిమ నేపాల్‌లోని బాగ్లుంగ్ ప్రాంతంలోగల థోర్‌పటన్ సమీపంలో 11,200 అడుగుల ఎత్తుగల ఒక కొండపై ఈ విమానం కూలిపోయింది. విమానంలో పదిమంది వున్నారు. భారతదేశంలోని నేపాల్ రాయబారి కూడా వీరిలో ఒకరు.

నేపాల్ విమాన ప్రమాదంలో మృతులు

శవాలను తీసుకురావడానికి ప్రయత్నాలు

ఖాట్మాండూ, ఆగస్టు 13—నేపాల్ విమాన ప్రమాదంలో మరణించిన రాయబారి శ్రీ సర ప్రతాప్ థాపా దేహాన్ని కొండమీదనుంచి క్రిందికి తీసుకురావడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. ప్రమాదంలో మరణించిన మిగిలిన 9 మంది శవాలను వెతికి తీసుకురావడానికై ఒక నేపాల్ హెలికాప్టర్, ఒక భారతీయ హెలికాప్టర్ ప్రయత్నిస్తున్నాయి

తిరుచెంగోడులో కాంగ్రెసు ఓటమి

సేలం, ఆగస్టు 13—

తిరుచెంగోడు నియోజకవర్గం నుంచి లోక్ సభకు జరిగిన ఉపఎన్నికలో కాంగ్రెసు 720 ఓట్లు తక్కువతో ఓడిపోయినది. ద్రావిడ మున్నేట్ర కళగం అభ్యర్థి శ్రీ కందప్పన్ గెలిచారు.

ఓట్లు	416657
పోలయినవి	197037
శ్రీ ఎస్. కందప్పన్ (కళగం)	96275
శ్రీ టి. ఆర్. ఎస్. గౌండర్ (కాం)	95555
మురిగిపోయినవి	5207

తిరుచెంగోడునుంచీ లోక్‌సభ సభ్యుడు డా. పి. సుబ్బరాయన్‌ను బొంబాయి గవర్నర్‌గా నియమించిన కారణంగా ఈ ఉప ఎన్నిక జరిగినది.

జెనీవాలో జోరిన్‌కు బదులు కుజ్నెత్సోవ్

జెనీవా, ఆగస్టు 12—జెనీవా నిరాయుధీకరణ సమావేశాలలో రష్యన్ ప్రతినిధివర్గ నాయకత్వం వహించేందుకు సోవియట్ ప్రథమ విదేశాంగ ఉపమంత్రి వాసిలీ కుజ్నెత్సోవ్ నిన్న రాత్రి జెనీవా చేరుకొన్నారు.

ఇంతవరకు ఈ సమావేశాలలో రష్యన్ ప్రతినిధి వర్గానికి నాయకత్వం వహించి వాలెరిన్ జోరిన్ తనకు కొంత విశ్రాంతి కావాలని కోరారట. వచ్చే నెలలో సమితి సమావేశాలలో పాల్గొనేలోపల కొంత విశ్రాంతికై జోరిన్ [illegible] నట్లు భావిస్తున్నారు. ఇంతకుమించి ఈ మార్పుకు వేరే ప్రాముఖ్యం లేదని పాశ్చాత్య వర్గాలు భావిస్తున్నాయి.

భారత్ సేవక్ సమాజ్ జన్మదినోత్సవాలు

కేంద్ర నాయకుల సందేశాలు

ఢిల్లీ, ఆగస్టు 13—భారత్ సేవక్ సమాజ్ 11 వ జన్మదినోత్సవాల సందర్భం రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్, ఉపరాష్ట్రపతి డాక్టర్ జకీర్ హుస్సేన్, ప్రధాని నెహ్రూ, మాజీ రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్రప్రసాద్ శుభ సందేశాలు పంపారు.

డాక్టర్ రాధాకృష్ణన్ ఈ క్రిందివిధంగా తెలియజేశారు: "భారతీయ సాంఘిక సమైక్యతా సాధనలో భారత్ సేవక్ సమాజ్ హెచ్చుగా కృషి చేస్తున్నది. ఈ సంస్థ నైతికస్థాయి అభివృద్ధి కృషి చేస్తున్నా సేవ చాల ప్రధానమైనది. భవిష్యత్తులో ఈ సంస్థ హెచ్చు విజయం సాధించాలని కోరుతున్నాను."

ప్రధాని శ్రీ నెహ్రూ: దేశంలో భారత్ సేవక్ సమాజ్‌వారు వివిధ ప్రాంతాలలో నిర్వహిస్తున్న నిర్మాణాత్మక కార్యక్రమాలు నన్ను ఆశ్చర్యచకితున్ని చేసినది. గత 10 సంవత్సరాల క్రితం ఈ సంస్థను స్థాపించాలనుకున్నప్పుడు, సంస్థ ఆశయాలు నన్ను చాలవరకూ ఆకర్షించినవి. అప్పట్లో ఈ ఆశయాలు ఎట్లా సాధ్యమౌతాయో తీవ్రంగా యోచించలేదు. 10 సంవత్సరాల తర్వాత ఈ సంస్థ కార్యక్రమాలు దేశంలోని వివిధ ప్రాంతాలకు విస్తరించాయి. ఈ సంస్థ ప్రస్తుతం దేశంలోని నలుమూలల నిర్మాణాత్మకమైన కార్యక్రమాలను చేపట్టి విజయవంతంగా జరిపిస్తున్నది. ఈ సంస్థ సభ్యులందరూ సంఘ సేవాకృషిలో సంతృప్తికరమైన సేవకు పూనుకున్నారు. భవిష్యత్తులో కూడా ఈ సంస్థ కృషి యధావిధిగా కొనసాగాలని నా సంకల్పం.

డాక్టర్ జకీర్ హుస్సేన్:—ఆగస్టు 12 కల్లా భారత్ సేవక్ సమాజ్‌కు 10 సంవత్సరాలు పూర్తికావటం నాకు సంతోషదాయకంగా వుంది. ఈ సంస్థ కార్యక్రమాలన్నీ విజయవంతం కావాలని కోరుతున్నాను.

డాక్టర్ ప్రసాద్:—ఈ సంస్థ గర్వించదగిన కృషికి పూనుకున్నది. అన్నిరకాల ప్రోత్సాహం ఎంతైనా అవసరం.

ఈవిధంగా వివిధ రాష్ట్రాల గవర్నరులు, ముఖ్యమంత్రులు శుభసందేశాలు పంపారు.

ఆంధ్రప్రదేశ్ భారత్ సేవక్ సమాజ్‌వారు కూడా ఈ జన్మదినోత్సవాలను జరిపించారు. ఉత్తరప్రదేశ్ మాజీ గవర్నరు శ్రీ బూర్గుల రామకృష్ణ రావు అధ్యక్షత వహించారు. దేశీయ ప్రజలకు పుష్కలంగా కూడు, గుడ్డ, ఆరోగ్యవసతులు, విద్యాసౌకర్యాలు ఏర్పాటు చేయటానికి అందరూ హృదయపూర్వకమైన సేవకు పూనుకోవాలని తీర్మానాలు చేశారు.

శ్రీ బూర్గుల రామకృష్ణరావు ఈ క్రింది విధంగా అన్నారు: — ప్రణాళికా కార్యక్రమాలలో ప్రజలకు హెచ్చు ఉత్సాహం, ఆసక్తి కల్గించాలన్న ఉద్దేశంతో 10 ఏండ్ల క్రితం భారత్ సేవక్ సమాజ్‌ను స్థాపించటం జరిగింది. ఈ సంస్థ కేంద్ర ప్రణాళికా మండలికి అనుబంధమై, అనధికార సంస్థగా కృషిచేస్తున్నది. ఈ సంస్థ కృషివల్ల ప్రజలు, ఉద్యోగుల మధ్య హెచ్చు సన్నిహిత సహకారం ఏర్పాటుకానున్నది.

సంఘంలో భారత్ సేవక్ సమాజ్ కార్యక్రమాల ఫలితంగా నూతన ఉత్తేజం, గ్రామీణ ప్రజలలో ఉత్సాహం కల్గించగలిగినదని ప్రణాళిక మంత్రి డాక్టర్ చెన్నారెడ్డి అన్నారు.

ప్రజలందరూ స్వయంకృషితో, స్వతంత్రించి బతికేలాగు నూతన ఆశయాలను ఉద్బోధించటమే ఈ సంస్థ ప్రధాన ఆశయమని అధ్యక్షుడు శ్రీ యం. నరసింగరావు అన్నారు.

స్థానికసంఘ సమావేశకర్త ఆచార్య బి. యస్. ఖాన్, భారత ఆర్థిక శాస్త్ర మండలి డైరెక్టరు ఆచార్య యన్. వి. అయ్యరు కూడా ఉపన్యసించారు.

ఇదేవిధంగా కేరళ రాష్ట్రంలోని అన్ని భారత్ సేవక్ సమాజ్ సంస్థలు జన్మదినోత్సవాలను జరుపుకొన్నవి. మురికిపేటలను శుభ్రంచేయటం, శ్రమదానం, సాంస్కృతిక కార్యకలాపాలు. సంస్థ ఆశయాల వివరణకు బహిరంగ సభలు ప్రధానంగా జరిగినవి.

శ్రీ చర్చిల్ ప్రతిభకు ప్రధాని అభినందనలు

ఢిల్లీ, ఆగస్టు 13—సర్ విన్‌స్టన్ చర్చిల్ ధైర్య సాహసాలుగల పోరుడనీ, ద్వితీయ ప్రపంచ సంగ్రామంలో చర్చిల్ నాయకత్వమే లేకుంటే ఇంగ్లండును జర్మనులు ముట్టడించేవారనీ ప్రధాని శ్రీ నెహ్రూ అన్నారు.

భారత సేవక్ సమాజ్ జన్మ దినోత్సవంలో ఉపన్యసిస్తూ శ్రీ నెహ్రూ ఈ క్రింది విధంగా అన్నారు:—"ద్వితీయ సంగ్రామంలో జర్మనులు ఫ్రాన్సును ముట్టడించి, ఇంగ్లండు పొలిమేరవరకూ రాగలిగారు. అటువంటి పరిస్థితిలో చర్చిల్ దేశంలో ప్రజాశక్తిని కూడగట్టగల్గి, జర్మనులను తిరుగుముఖం పట్టించారు. జర్మనులను బ్రిటన్‌లో అడుగు పెట్టకుండా చేయాలని ఇంగ్లండులోని ప్రజలందరూ ఏకమనస్కులై ముందడుగు వేసిన ఫలితంగానే తమ దేశాన్ని రక్షించుకోగలిగారు."

ఇరాన్‌నుండి పాకిస్తానీల తరిమివేసే పరిస్థితి

పాకిస్తాన్ సంఘంద్వారా ఉత్తరాలలో చెప్పుకొన్నారట

ఢక్కా, ఆగస్టు 13—

ఇరాన్‌లో నివసిస్తూనే పాకిస్తానీయులు ఆ దేశంనుండి తరలిపోవలసిన పరిస్థితులు ఏర్పడినవంటూ ఇరాన్‌లోని పాకిస్తాన్ సంఘం పంపిన ఉత్తరాల ద్వారా తెలిసినట్లు ఢక్కా పత్రికలలో ఉత్తరాలు ప్రకటించారు.

ఇటీవల కొన్ని మాసాలుగా ఇరాన్ కార్మిక మంత్రివర్గం పాకిస్తానీయులకు 'కార్మిక అనుమతి పత్రాల' కాలం పొడిగించడానికి నిరాకరిస్తూ, ఇక వాటిని పునరుద్ధరించేది లేదని నిష్కర్షగా చెప్పివేస్తూ, అక్కడి పారిశ్రామిక యజమానులు వీరిని పనులలో పెట్టుకొనేందుకు ఇష్టపడకున్నారుకూడా, పాకిస్తానీయులను ఇరాన్‌నుంచి వెడల నడుపుతున్నారని ఈ ఉత్తరాలలో తెలిపారు.

"ఇరాన్‌లో [illegible] వందల మంది పాకిస్తానీయులు మాత్రమే ఉన్నారు. ఇక పాకిస్తాన్‌లో 20 వేలమంది ఇరానీవారు వ్యాపారాలు చేస్తూ, ధనసంపాదనలు సాగిస్తూ, సర్వసౌకర్యాలూ అనుభవిస్తున్నారు. పాకిస్తాన్ అధ్యక్షుడు అయూబ్ ఖాన్ పాకిస్తాన్‌లో ఇరానీల కుండే సౌకర్యాలన్నీ ఇరాన్‌లో పాకిస్తానీయుల కుండేటట్లు ప్రభుత్వంపై వత్తిడి తేవాలి" అని ఈ ఉత్తరంలో ఇరాన్‌లోని పాకిస్తాన్ సంఘం కోరినది.

ఆఫ్రికా ఖండ విముక్తి కార్యక్రమం

ఈ ఏడే పూర్తికావాలని సమితికి ఘనా విజ్ఞప్తి

ట్యునీస్, ఆగస్టు 13—ఈ సంవత్సరాంతంలోగా ఆఫ్రికా ఖండంలోనుండి వలసరాజ్య పరిపాలకులు అందరూ నిష్క్రమించాలని కోరవలసిందిగా ఘనా అధ్యక్షుడు డా. క్వామే ఎన్‌క్రుమా సమితికి విజ్ఞప్తి చేశారు.

ట్యునీషియాలోని ఒక వార పత్రికలో ప్రచురించిన ఒక వ్యాసంలో డా. ఎన్‌క్రుమా త్వరలో ప్రారంభం కానున్న సమితి సర్వసభ్య మండలి సమావేశాన్ని పూర్తిగా ఆఫ్రికాలోని వలస రాజ్యాల సమస్యను చర్చించడానికే వినియోగించాలని సూచించారు.

వలస రాజ్యాల నిర్మూలన విషయమై తాను చేసిన ప్రకటనలు ఆచరణలోనికి వచ్చేవరకు సమితి ఇక ఏమాత్రం ఆలస్యం చేయకుండా నిరూపించవలసి ఉన్నదని కూడా డా. ఎన్‌క్రుమా హెచ్చరించారు.

హిందీ వార్తలలో ఇంగ్లీషు పదాలు

ఆకాశవాణిపై "ఆంగ్లభాషా నిషేధ" మహాసభ విమర్శ

అలహాబాద్, ఆగస్టు 13—ఆకాశవాణి హిందీ వార్తలలో ఇంగ్లీషు పదాలను ఉపయోగించడం పట్ల "ఆంగ్లభాషానిషేధ" మహాసభ తీవ్రంగా విమర్శించింది. "అంగ్రేజీ హటావో సంఘం" ఈ మహాసభను నిర్వహించింది.

హిందీ భాష శ్రేయస్సుకు విరుద్ధంగా భారత ప్రభుత్వం అనుసరిస్తున్న ఈ విధానాన్ని ఇంగ్లీషు ఉపయోగాన్ని కొనసాగించాలన్న ప్రతిపాదనను విరసించవలసిందిగా మహాసభ ప్రజలకు విజ్ఞప్తి చేసింది.

ఇంగ్లీషును తొలగించడానికి, హిందీకి తగు స్థానం కల్పించడానికి పోరాడవలసిందని మహాసభ సాహిత్య, సాంస్కృతిక సంస్థలకు విజ్ఞప్తిచేసింది. మూడవ తరగతినుంచే ఇంగ్లీషును బోధించాలన్న ఉత్తరప్రదేశ్ ప్రభుత్వ నిర్ణయంపట్ల నిరసన తెలియజేస్తూ మహాసభ ఒక తీర్మానం చేసింది.

పరీక్షలలో ఒక ఇంగ్లీషులో మాత్రమే తప్పితే అట్టి విద్యార్థులను పై తరగతికి ఉత్తీర్ణులను చేయాలని తీర్మానం పేర్కొన్నది.

రాజ్యాంగంలో 348 నిబంధన ననుసరించి హైకోర్టులో ఇంగ్లీషును తొలగించవలసిందిగా రాష్ట్రప్రభుత్వాలపై వత్తిడి తీసుకు రావాలని మహాసభ దేశంలోని శాసనసభ్యులకు విజ్ఞప్తి చేసింది.

పశ్చిమ ఇరియన్ సమస్య

సమితి, ఆగస్టు 13—పశ్చిమ న్యూగినియా సమస్య విషయమై ఇండొనీషియా విదేశాంగ మంత్రి డా. సుబాండ్రియో, డచ్చి రాయబారి డా. జె. హెచ్. వాన్‌రోయిజెన్‌లు నేడు ఇక్కడ సమితి ప్రధాన కార్యదర్శి శ్రీ థాంట్ ఆధ్వర్యం క్రింద తమ సంప్రదింపులను కొనసాగిస్తారని విశ్వసనీయవర్గాలవారు చెప్పారు.

అయితే ఈ సంప్రదింపులు ప్రాథమికమైనవేననీ, లాంఛనప్రాయమైన సంప్రదింపులు అంతా సవ్యంగా ఉంటే మంగళవారంనాటికి గానీ ప్రారంభంకావనీ ఒక అభిజ్ఞుడు చెప్పారు.

లాంఛనప్రాయమైన సంప్రదింపులను ప్రారంభించడానికి దాదాపు ఈ సమస్యకు సంబంధించిన అన్ని అంశాలమీదా అంగీకారం కుదుర్చుకొనడం అవసరమని డా. సుబాండ్రియో కూడా నిన్న ఉదయం స్వయంగా చెప్పారు.

ఎడుపుం రేపేకై ఎదురుచూడండి!
టపర్ హౌస్
NEOLITE RELEASE

విడుదలైంది!
వెండితెర
ఎడిటర్: కొలను బ్రహ్మానందరావు
ఆగస్టు సంచిక విడుదలైంది. సాహిత్యసంపుటి పోటీలో బహుమతులు ప్రకటించబడినవి. రెండవ పోటీ ప్రవేశపెట్టబడినది. అందరూ ఉత్సాహంతో పాల్గొనండి. వివరములకు:
3-బి. కుప్పుస్వామివీధి, మద్రాసు-17.

స్వాతంత్ర్య దినోత్సవ కానుక
ఆగస్టు 15న మాట్నీతో
భీమవరం మినర్వా ఆర్టు థియేటరులో
బ్రహ్మాండమయిన విడుదల. ఎమ్.జి.ఎమ్. వారి
బెన్ హర్
రేట్లు: 1—56, 1—00, 0—78 పై., 0—50 పై. మ్యాటినీ 2—45 మొదటిఆట 6—45, రెండవఆట 10—30


"కాశ్మీర్ బ్యూటీ" చేనేత చీరలు రు 8/—లకే పొందండి. రెండు చీరలు రు. 15/— మూడు చీరలు రు 21/— పోస్టేజి ఉచితం. 3 చీరలు కొన్న వారికి ఒక బ్లవ్‌పేన్, ఒక పాకెట్ డైరీ ఉచితముగా యివ్వబడును.
SATISH & CO.
(A.P.V.) Urdu Bazar,
DELHI-6.

'హంసం'
ప్రెసిషన్ యూనివర్సల్ మిల్లింగ్ మెషిన్లు
ఇండియన్ తయారీ
డివైడింగ్ హెడ్, వర్టికల్ అటాచిమెంటులతో
నం. 1, 2, 3
టేబిల్ సైజులు 48"×11" వరకు

HASAMBHOY JETHA.
118, Medows St., Bombay-1.

సంగ్రహ ప్రకటనలు

టెండరు నోటీసులు

చీపురుపల్లి పంచాయతీ

సీలువేసిన టెండర్లు యీ దిగువ సుదహరించిన పనులకు తే. 24—8—62 దీ సాయంకాలం 4 గం. వరకు చీపురుపల్లి పంచాయితీ ఆఫీసులో యీ దిగువ చిరునామా దారునిచే తీసుకొనబడి అదేరోజున 4—30 గం. లకుతెరువబడును. తదితర టెండరు షరతులు ఆఫీసు పని చేయుకాలమందు తెలుసుకొనవచ్చును.

1. రెండుగదులు ఆఫీసు సిబ్బంది నివశించువసతి గృహము ఒకటి కట్టుటకు
   ఎస్టిమేటు మొత్తం రూ. 6400
   ధరావతు రూ. 320
2. రెండు గదుల ఆఫీసు సిబ్బంది నివసించు వసతి గృహములు రెండు కట్టుటకు
   ఎస్టిమేటు మొత్తం రూ. 11500
   ధరావతు రూ. 575

(సం) కె. శ్రీహరిరావు,
ప్రెసిడెంటు మరియు కార్యనిర్వహణాధికారి,
చీపురుపల్లి పంచాయితీ, శ్రీకాకుళం జిల్లా.

రామచంద్రపురం మునిసిపాలిటీ

రామచంద్రపురం మునిసిపాలిటీలో ఈ దిగువ సుదహరించిన పనులు చేయుటకు శ్రీ మునిసిపలు కమీషనరు వారిచే సీలువేసిన టెండర్లు ది. 25—8—1962 తేది శనివారం సాయంకాలం గం. 4—00 ల వరకు రిజిష్టర్డు కంట్రాక్టర్ల వద్దనుండి తీసుకొనబడును. సదరు టెండర్లు సదరు తేదీ సాయంత్రం గం. 5—00 లకు తెరువబడును. నిర్ణీత టెండరు ఫారములను మునిసిపలు ట్రెజరీలో ఫారం 1కి రు. 1 చొ. న కట్టి పొందవచ్చును. కట్టవలసిన ధరావతులు ఆయా అయిటములు కెదురుగా చూపబడిన మొత్తములు జమకట్టి రసీదు టెండరుతో బాటు జతపర్చవలెను.

1. బ్రాడీపేట వీధికి తారురోడ్డు వేయుట
   ఎస్టిమేటు రూ. 5000
   ధరావతు రూ. 250
2. తోటవారివీధికి తారురోడ్డు వేయుట
   ఎస్టిమేటు రూ. 2700
   ధరావతు రూ. 135
3. ముచ్చుమిల్లి వీధికి తారురోడ్డు వేయుట
   ఎస్టిమేటు రూ. 4000
   ధరావతు రూ. 200
4. ఆర్. సి. సి. స్లాబులు, 2 నెం. ర్లు ($10'.0'' \times 6' \times 0/10\frac{1}{2}''$) సైజు
   ఎస్టిమేటు రూ. 540
   ధరావతు రూ. 28

ఎస్. జగ్గిరెడ్డి, ఎం. ఏ.,
మునిసిపలు కమీషనరు మరియు స్పెషలాఫీసరు.

శుభకృతునామ సంవత్సరం
శ్రావణ శుద్ధ చతుర్దశి
1962 ఆగస్టు 14, మంగళవారం
శుద్ధ చతుర్దశి: రా. 3—25 గం. వరకు
ఉ. షా.: సా. 5—44 గం. వరకు
వర్జ్యం: 39—22 ఘడియలకు పైగా

ఆంధ్రప్రభ

1962 ఆగస్టు 14, మంగళవారం

మెచ్చదగిన కృషి

స్వాతంత్ర్యసంపాదనకు పూర్వం భారతీయులనమస్త శక్తియుక్తులూ దాస్యవిమోచనం పైనే కేంద్రీకృతమైనవి. స్వాతంత్ర్యం సిద్ధించిన పిదప దేశసమస్యలు బహుళాతిబహుళంగా పెరిగిపోయినవి.

రాజకీయదాస్యం తొలగినంత మాత్రాన భారత ప్రజాశయాలు సిద్ధించినట్లు కాదు. ఆర్థిక సాంఘికాది ఇతర రంగాలలో దేశం సమధికంగా పురోగమించినప్పుడే స్వాతంత్ర్య సంసిద్ధివలన సంపూర్ణ ప్రయోజనాలను ప్రజ లనుభవించగలరు.

సర్వతోముఖమైన ఇట్టి దేశాభివృద్ధికి ప్రభుత్వకృషి మాత్రమే చాలదు. దేశ క్షేమాన్ని కోరే ప్రతివ్యక్తి శక్తివంచన లేకుండా జాతి పునర్నిర్మాణయానికి తోడ్పడం తన కర్తవ్యంగా భావించాలి.

ఇట్టి పవిత్ర ఆశయంతో నెలకొల్పబడినట్టిదే భారత సేవక సమాజం. మొన్నటితో పదిసంవత్సరాలు నిండిన యీ సమాజానికి యావద్భారతంలో ఈనాడు పదిలక్షలమంది సభ్యులున్నారు. 5000 శాఖలలో మొత్తం 50,000 మంది కార్యకర్తలు పనిచేస్తున్నారు.

జాతి మత విచక్షణ లేకుండా ప్రజలందరికీ అన్నవస్త్రాలు, గృహవసతులు, ఆరోగ్యవైద్య సౌకర్యాలను కలగజెయ్యడం యీ సమాజం వారి ప్రధాన లక్ష్యం.

ఉన్నతమైన లక్ష్యంతోనే భారత సేవక సమాజంవారు తృప్తి చెందలేదు. దేశాభివృద్ధికి సాయపడగల బహుముఖమైన నిర్మాణకార్యక్రమంలో పాటుబడి గత పది సంవత్సరాలలో సుమారు ఏడు కోట్ల రూపాయలను ప్రభుత్వానికి వారు ఆదా చేయగలిగారు. ఇది విజంగా ప్రశంసించదగిన విషయం.

మురికిగూడెములను తొలగించి పేదలకు ఆవాససౌకర్యాన్ని కల్గించడంలో, వారికి ఆరోగ్యాన్ని వృద్ధి పొందించడంలో, వివిధ భాషలలో విజ్ఞాన విషయకమైన పత్రికలను నిర్వహించి ప్రజాప్రబోధాన్ని కొనసాగించడంలో భారత సేవక సమాజంవారు ఇంతవరకు చేసిన పని స్తవనీయమే.

అయితే నిన్న హైదరాబాద్ సభలో ప్రసంగిస్తూ మాజీ ఉత్తర ప్రదేశ్ గవర్నరు శ్రీ బూర్గుల రామకృష్ణరావు గారు సూచించినట్లు మన రాష్ట్రంలో మరింత విస్తృతంగా యీ కార్యక్రమాన్ని కొనసాగించడానికి ప్రభుత్వం యీ సమాజానికి తగిన ఆర్థిక సహాయం చెయ్యడం కూడా అత్యవసరం, అట్టి సహాయాన్ని రాష్ట్ర ప్రభుత్వం అందజెయ్యగలదని ప్రణాళికల మంత్రి డాక్టర్ చెన్నారెడ్డి అభయమివ్వడం ముదావహం.

ఆంధ్రప్రదేశ్‌లో భారత సేవా సమాజాలు తెలంగాణా, సర్కార్, రాయలసీమలలో ప్రత్యేకశాఖలుగా పని చెయ్యవలసిన అవసరం లేదు. అట్టి విభాగం వాంఛనీయం కూడా కాదు. అందుచేత పై మూడు శాఖలను ఏకంచేస్తూ రాష్ట్ర శాఖాధ్యక్షులు శ్రీ యం. నరసింగ రావుగారు నిన్న సభలో ప్రకటించడం కూడా సమంజసమే.

పంజాబ్‌లో మిడతల సంహార కార్యక్రమం

రు. 3 లక్షలఖర్చుతో భారీఎత్తున ప్రారంభం

చండీఘర్, ఆగస్టు 12—మిడతల సంహారానికై పంజాబ్ ప్రభుత్వం భారీఎత్తున ఏర్పాటు చేసింది. మిడతలు 17 జిల్లాలలోని 1781 గ్రామాలలో గ్రుడ్లు పెట్టాయి. గడచిన కొన్ని సంవత్సరాలుగా ఎన్నడూ లేనంత దారుణ పరిస్థితి రాష్ట్రంలో ఏర్పడిందని నిపుణులు తెలియజేశారు.

రాష్ట్ర ప్రభుత్వ రెవిన్యూ, సమాజాభివృద్ధి, వ్యవసాయశాఖల సిబ్బంది యావత్తూ మిడతల సంహార కార్యక్రమానికి ఆయత్తమయింది.

ఈ కార్యక్రమంకొరకై రాష్ట్ర ప్రభుత్వం 3 లక్షల రూపాయల ధనం బోలెడు క్రిమిసంహారక ఔషధాలు, మందులను జిమ్మే పరికరాలను అందజేసింది.

రాష్ట్రంలోని ఆరు జిల్లాలలో గొల్లభామలు కూడా చేరాయి.

మూడు పెద్ద మిడతల దండ్లు రాష్ట్రంలో ఒక చోటినుంచి మరొకచోటికి స్వేచ్ఛా విహారం చేస్తున్నాయి. నాలుగు జిల్లాల్లో జొన్న, మొక్కజొన్న పంటలు దెబ్బతిన్నాయి. కొన్ని ప్రాంతాల్లో ప్రత్తిపంట కూడా పాడయింది.

బిజ్నోర్ జిల్లాలో మిడతల ప్రవేశం

బిజ్నోర్, ఆగస్టు 12—బిజ్నోర్ జిల్లాలో మిడతలు భారీఎత్తున దాడి జరిపాయి. జిల్లాలోని నాలుగు తాలూకాలలోకి చొచ్చుకు వచ్చాయి. ఒకటినుంచి మూడు మైళ్ల వరకు పొడుగు గల మూడు పెద్ద దండులు మీరట్, మొరదాబాద్, ముజాఫర్‌నగర్ జిల్లాలనుంచి వచ్చాయి.

ఇండొనేషియా పారాచూట్ దళాలు

సమితికి డచ్చివారి ఫిర్యాదు

సమితి, ఆగస్టు 11—పశ్చిమ న్యూగినియా సమస్యను శాంతియుతంగా పరిష్కరించుకొనడానికై వాషింగ్టన్‌లో సంప్రదింపులు జరుగుతూ ఉండగానే ఈ వారంలో ఇండొనేషియా రెండు పారాచూట్ దళాలను పశ్చిమ న్యూగినియాలో దించిందని ఆరోపిస్తూ, డచ్చి ప్రభుత్వం ఈ విషయమై సమితికి తన నిరసనను తెలియజేసింది.

ప్రస్తుత పరిస్థితులలో ఇండొనేషియా వారి ఈ చర్యలను తాము చాలా పెద్దవిగానూ, తీవ్రమైనవిగానూ పరిగణిస్తున్నామని వాషింగ్టన్‌లోని డచ్చి రాయబారి తెలియజేశారు.

ఉత్తర బోర్నియో వివాదం

మనీలా, ఆగస్టు 11—ఉత్తర బోర్నియో ప్రాంతం తన అధికారానికి చెందిన ప్రాంతమేనని ఫిలిప్పైన్స్ చేస్తున్న వాదానికి ఇండొనేషియా అడ్డుతగలబోదని ఇండొనేషియా విదేశాంగమంత్రి డా: సుబాండ్రియో చెప్పారు.

ఇక్కడ ఫిలిప్పైన్స్ ఉపాధ్యక్షుడు శ్రీ ఎమాన్యూల్ పెలేజ్‌ని కలుసుకొని సంప్రదింపులు జరిపారు.

ఉత్తర బోర్నియో ప్రాంతం ప్రస్తుతం బ్రిటిష్ పెత్తనం క్రింద ఉంది. ఈ ప్రాంతాన్ని తాము బ్రిటన్‌కు కౌలుకు ఇచ్చామేగాని, వదలుకొనలేదని ఫిలిప్పైన్స్ వాదిస్తూ ఉంది.

ప్రస్తుతం నిర్మించ దలచిన మలయాసియాలో ఉత్తర బోర్నియోను చేర్చాలని బ్రిటన్ మలయాలు అంగీకరించాయి. అందువల్ల ఈ సమస్య విషయంలో ఫిలిప్పైన్స్‌కు మలయా తోడ్పడవలసి ఉంటుందని డా॥ సుబాండ్రియో అన్నారు.

సమితి నిర్బంధంలోని రొడీషియా వైమానికులు

వెంటనే విడువాలని సమితిపై వత్తిడి

కాలిన్‌బరీ, ఆగస్టు 13—కాంగోలో నిర్బంధింపబడిన ముగ్గురు రొడీషియా వాణిజ్యసంస్థ వైమానికుల విడుదలకొరకు సమితిపై సాధ్యమైనంత ఎక్కువ వత్తిడి తీసుకొనిరావడం జరిగిందని రొడీషియా సమాఖ్య ప్రభుత్వ వర్గాలవారు నేడు ధృవపరిచారు.

గత వారంలో రొడీషియా వాణిజ్య సంస్థకు చెందిన ఒక విమానాన్ని ఉత్తర కటాంగాలో బలవంతాన క్రిందికి దించిన సందర్భంలో సమితి సైనికులచే నిర్బంధింపబడిన ఈ ముగ్గురు వైమానికుల విడుదల విషయమై నిరవధికంగా వేచిఉండడానికి రొడీషియా సమాఖ్య ప్రభుత్వం సిద్ధంగా లేదని కూడా వారు చెప్పారు.

ఈ ముగ్గురు వైమానికులనూ వెంటనే విడుదల చేయని పక్షంలో సమితిపై తాము ప్రతీకార చర్యలు తీసుకుంటామని రొడీషియా సమాఖ్య ప్రధాని శ్రీ రాయ్ వెలెన్‌స్కీ సమితికి ఒక అల్టిమేటం ఇచ్చాడని బ్రిటిష్ వార్తాసంస్థలు ప్రచురించాయి. అయితే ఈ వార్తల విషయమై శ్రీ వెలెన్‌స్కీ వ్యాఖ్యానం ఎలా ఉంటుందో తెలుసుకోవడానికి వారు ఇక్కడ లేరు.

కాని ప్రస్తుత దశలో శ్రీ వెలెన్‌స్కీ సమితితో బలప్రదర్శనకు పూనుకొంటాడనడం అసంభవమనీ, ఒకవేళ కావాలంటే వారు కటాంగాలోని సమితి విమానాలకు తను విమానాశ్రయంలో చేకూర్చిన రాకపోకల సౌకర్యాలను ఉపసంహరించుకొవడం ద్వారా, తమ రైలు మార్గాల మీదుగా సమితికి కావలసిన సామాను, సరఫరాలను ఆపివేయడం ద్వారా సమితిని తిప్పలు పెట్టవచ్చునని ఇక్కడి పరిశీలకులు భావిస్తున్నారు.

ఢిల్లీ, ఆగస్టు 13—భారత ప్రభుత్వం బ్రిటన్‌లోని 'లైట్‌నింగ్ ఫైటర్' విమానాలనూ, ఫ్రాన్స్‌లోని 'మైరేజ్—111' విమానాలనూ కూడా బేరం చేసినదనీ రష్యావారి మిగ్ విమానాలే లాభసాటిగా కనుపిస్తున్నాయనీ రక్షణమంత్రి శ్రీ వి. కె. కృష్ణమీనన్ లోక్‌సభలో తెలిపారు.

ఇంగ్లీషును సహా అధికార భాషగా చేసే ప్రయత్నం

ప్రతిఘటించాలని ప్రజలకు ఢిల్లీ మహాసభ విజ్ఞప్తి

ఢిల్లీ, ఆగస్టు 12—

ఇంగ్లీషును దేశానికి సహ అధికార భాషగా చేసే నిమిత్తం రాజ్యాంగ చట్టానికి తలపెట్టిన సవరణను ప్రజలు ప్రతిఘటించవలసిందిగా నిన్న యిక్కడ ప్రారంభమైన అఖిల భారతీయ భాషల మహాసభలో ఉపన్యాసకులు విజ్ఞప్తి చేశారు.

మహాసభ ప్రారంభ సమావేశానికి పార్లమెంటు సభ్యుడు మామవరేర్కార్ అధ్యక్షత వహిస్తూ, నిరవధికంగా ఇంగ్లీషును సహజాతీయ భాషగా చేసే నిమిత్తం ఒక బిల్లు ప్రవేశపెట్టాలని ప్రభుత్వం ఉద్దేశించినట్లు దేశీయాంగమంత్రి ఇటీవల పార్లమెంటులో వెల్లడించినందుకువిచారం ప్రకటించారు.

1965 లో ఇంగ్లీషుకు శాశ్వతంగా వీడ్కోలు చెప్పాలని లోగడచేసిన శపథంపై ప్రజలు గట్టిగా నిలబడాలని కోరుతూ యీ సమస్యపై దాడికి వీల్లేదని ప్రకటించారు.

దేశ పరిపాలనకు ఇంగ్లీషుభాష గొంతుపట్టు నుండి విముక్తి కలిగినప్పుడే భారతీయ భాషలు వర్ధిల్లగలవని మామవరేర్కార్ అన్నారు.

రోజురోజుకు యీ ఆందోళన గాఢంగా అలముకుంటున్నట్లు చెప్పారు.

మహాసభకు వివిధ రాష్ట్రాలనుండి దాదాపు 200 మంది ప్రతినిధులు వచ్చారు.

రాజకీయ స్వాతంత్ర్య సిద్ధి తర్వాత ప్రభుత్వంలో ఇంగ్లీషు భాష ఎక్కువగా పాతుకుని పోతున్నందుకు మామవరేర్కార్ విచారం ప్రకటించారు.

హిందీ వ్యాప్తికోసం మహాత్మ గాంధీ ఓపికతో చేసిన ప్రయత్నాలన్నీ వృధాచేస్తున్నారని, ఇంగ్లీషు ఆధిక్యతవల్ల భారతీయ భాషలు క్షీణించిపోతున్నవని వివరించారు.

బాగా స్థిరపడిన ఒక చిన్నవర్గం ఆంగ్లభాష కొనసాగింపులో స్వార్థచింత పెంచుకున్నారని, అనగా నూటికి 2 పాళ్ళగా ఉన్న ఇంగ్లీషుతెలిసిన నూటికి 98 పాళ్ళగా ఉన్న అధికసంఖ్యాకులపై ఇంగ్లీషు తెలిసిన 2 శాతం అల్పసంఖ్యాకుల ఆధిపత్యం అని వివరిస్తూ దీనిని ప్రతిఘటించాలని చెప్పారు. ఇంగ్లీషులో ఏమాత్రం కూడా సంబంధంలేని దేశాలు ప్రపంచంలో అనేకం ఉన్నవని ఆ దేశాలు వాటి స్వంతభాషలలో అతి జయప్రదంగా వాటిపని నిర్వహిస్తున్నవని పేర్కొన్నారు.

ఆహ్వాన సంఘాధ్యక్షుడు డాక్టర్ రఘువీర ప్రతినిధులకు స్వాగతం చెప్పారు. కాకా కలేల్కర్ సభను ప్రారంభించారు.

మాజీ రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్రప్రసాద్, వినోబాభావే, డాక్టర్ రామమనోహర లోహియా యితరులు మహాసభ విజయవంతం కావాలని సందేశాలు పంపారు.

ఓట్లకోసం ప్రజలభాష పరిపాలనకు ఇంగ్లీషు

కాకా కాలేల్కర్ సభను ప్రారంభిస్తూ స్వాతంత్ర్య సమరం రోజుల్లో దేశ నాయకులు ప్రజలను వారి వారి భాషల ద్వారా ఉత్తేజపరిచి ఎవరి మాతృభాష వారికి గర్వకారణంగా భావించవని కోరినట్లు చెప్పారు. కాని స్వాతంత్ర్యం సిద్ధించినవెంటనే అదే నాయకులు నిస్సహాయులు అయినారని ప్రతిచోట ఇంగ్లీషు మాట్లాడుతున్నారని అన్నారు.

ఆధునిక శాస్త్ర విజ్ఞానం, సాంకేతికవిజ్ఞానం పొందడానికిగాను ఇంగ్లీషు బోధనకు తను వ్యతిరేకి కాదని చెబుతూ, కాని ప్రజల భాషలలో దేశ పరిపాలన నిర్వహించరాదనడం తనకు అర్థం కావడం లేదని పేర్కొన్నారు.

ప్రజల ఓట్లకోసం వారి భాషలో ఉపన్యసించే మన నాయకులు ప్రజలకు అర్థంకాని ఇంగ్లీషులో దేశ పరిపాలన జరుగుతుందని వారికి యిప్పుడు చెప్పడం ఆశ్చర్యంగా ఉన్నదని అన్నారు. ఇంగ్లీషు ఆధిక్యత మన యువజనులను భారతీయ సంస్కృతిభావాల నుండి దూరంగా తరిమివేస్తున్నదని, వారు రామాయణ మహాభారతాలను కూడా ఇంగ్లీషులో చదవడానికి యిష్టపడుతున్నారని చెప్పారు.

రష్యాలో ఇనుపతెర ఒకటి ఉన్నది. భారత దేశంలో మరొక రకమైన ఇనుప తెర ఉన్నది. ఈ దేశంలో నూటికి 2 పాళ్ళ ప్రజలకు ఇంగ్లీషు విద్య చెప్పించడంద్వారా మిగత ప్రజా బాహుళ్యం భారతదేశానికి వెలుపల ఏమి జరిగేది తెలుసుకునే అవకాశం లేకుండా చేశారు.

ప్రస్తుతానికి ఇంగ్లీషు ఆధిక్యత వహించవచ్చు. కాని ప్రజలు చాలకాలం యీ దాస్యాన్ని సహించారని విశ్వసిస్తున్నట్లు చెప్పారు.

బ్రిటిష్‌వారుకూడా ఊహించలేరు

డాక్టర్ రఘువీర మాట్లాడుతూ భారతీయులలో జాతీయతత్వం లేకుండా చేసేందుకు ఇంగ్లీషును ఎట్లా ప్రవేశపెట్టి వృద్ధిచేసింది వివరించారు.

మత ప్రచారకులు మెకాలేలు చల్లిన విత్తులు తాము వెళ్లిపోయిన తరువాత గొప్పగా ఫలించగలవని బ్రిటిష్‌వారు కూడా వూహించలేదని అన్నారు.

ఇంగ్లీషు భాషాదాస్యం నుండి ప్రజలను విముక్తంచేయాలని గాంధీజీ ఎలా కోరింది నిరూపించేందుకు ఆయన వ్రాతలు ఉపన్యాసాల నుండి భాగాలను డాక్టర్ రఘువీర ఉల్లేఖించారు. స్వాతంత్ర్యసిద్ధితో ప్రజల భాషలు స్వాతంత్ర్య భాషలు అవుతాయని పెట్టుకున్న ఆశలు నిరాశలు అయినట్లు పేర్కొన్నారు.

డబ్బు అధికారం ప్రతిష్టలు ఇంగ్లీషుతో జతపడడంవల్ల మన సజీవభాషలు దైన్యంగా నిస్థితిలో ఉండిపోయినట్లు చెప్పారు.

ఇంగ్లీషును చట్టరీత్యా సహ జాతీయ భాషగా చేయడం అంటే దేశీయ భాషల దాస్యాన్ని స్థిరపరచడం అని చెప్పారు. ఇంగ్లీషు అధికారులు ప్రత్యేక భాషగా ఉంటుందని, శతాబ్దాల తరబడిగా ప్రజాభాషల ఉపయోగంపై పెట్టుకున్న ఆశలకు యిప్పుడు చట్టరీత్యా చావుదెబ్బ కొట్టడానికి ప్రయత్నిస్తున్నారని వివరించారు.

డాక్టర్ రాజేంద్రప్రసాద్ తన సందేశంలో అన్ని రాష్ట్రాల ప్రజలు వారి భాషలపట్ల చూపుతున్న ప్రేమ గర్వాలను చాలకాలంపాటు అణగదొక్కారని విశ్వసిస్తున్నట్లు చెప్పారు.

అంతర్రాష్ట్రీయ ఉత్తర ప్రత్యుత్తరాలకు ఇంగ్లీషు పనికిరాదని అదీగాక ఇంగ్లీషు భాషాజ్ఞానం క్రమంగా తగ్గుతున్నదని అన్నారు. అప్పుడు వివిధ రాష్ట్రాల ప్రజలు సంతోషంగా హిందీని ఆమోదిస్తారని చెప్పారు.

ఆచార్య వినోబాభావే సహ అధికారభాషగా ఇంగ్లీషుపై గడువును తొలగించడం సమర్థించారు. కాని వీలైనంత త్వరగా రాష్ట్రాల పరిపాలన ప్రజల భాషలో నిర్వహించాలని అన్నారు.

పనికి తగ్గట్టు కార్మిక వేతనాలు పెంచాలి

శ్రీ ఎ. ఎస్. డాంగే విజ్ఞప్తి

హైదరాబాద్, ఆగస్టు 12—కార్మికులకు పనికి తగినంతగా వేతనాలుముట్టచెప్పాలనీ, పూర్తికాలం పనికి పూర్తి వేతనం మంజూరుచేయాలనీ, భారత కార్మిక సంఘ ప్రధాన కార్యదర్శి, అంతర్జాతీయ కార్మిక సమాఖ్య ఉపాధ్యక్షుడు అయిన శ్రీ యస్. ఏ. డాంగే ఒక విజ్ఞప్తి చేశారు.

ప్రాగా పనిముట్ల కర్మాగార కార్మికుల సంఘ సమావేశంలో ఉపన్యసిస్తూ శ్రీ యస్. ఏ. డాంగే ఈ క్రిందివిధంగా అన్నారు. కార్మికులకు గిట్టుబాటుగా వేతనాలు చెల్లిస్తే ఉత్పత్తి పెంపొందటానికి అందరూ ముందుకొస్తున్నారు. గత 10 సంవత్సరాలుగా పరిశ్రమల రాబడులు విపరీతంగా పెరిగిపోతున్నా వేతనాల స్థాయి రానురాను దిగజారిపోతున్నది. అధికోత్పత్తికి కార్మికులను ఇతోధికంగా ప్రోత్సహించవలసి ఉంది. యజమానులలో అవకతవకల ఫలితంగా కార్మికులు కొన్ని సందర్భాలలో పొరపాట్లు చేయవచ్చు. ఇందుకు కార్మికులను దూషించి ప్రయోజనం లేదు. కష్టానికి తగిన పరిహారం చెల్లించేపక్షాన కార్మికులందరూ ఉత్సాహంతో పనిచేయగలరు. ఇందుకు పరిశ్రమల రాబడులనుబట్టి వేతనాలు పెంచాలి ఈ కార్యక్రమం పై విధంగా ఎక్కడగానీ సాఫీగా కొనసాగటంలేదు. కార్మికుల అదనపు వేతనాలు కావాలని కోరినప్పుడల్లా యజమానులు తిరస్కారభావాన్ని వ్యక్తపరుస్తున్నారు.

యజమానులతో, ప్రాగా కార్మికులు ఒడంబడికకుదుర్చుకొన గలిగినందుకుసంతోషిస్తున్నాను కాగా ఈ ఒడంబడికను అమలు జరుగుటానికి కార్మికులు హెచ్చుగా కృషిచేయాలి.

కార్మిక సంఘ అధ్యక్షుడు శ్రీ యస్. సత్యనారాయణరెడ్డి స్వాగతం చెప్పారు.

వివాహం

చిత్తూరు, ఆగస్టు 12—స్థానిక వర్తక ప్రముఖుడు మిట్టా కృష్ణయ్యచెట్టి, చి.సౌ. భగవతికీ, శ్రీ సామిచెన్నకేశవులుచెట్టి (మద్రాసు) కుమారుడు చి. వకుళాభరణంకూ శ్రీ కన్యకా పరమేశ్వరి సత్రంలో వైభవంగా వివాహంచేశారు.

ఆర్థిక వ్యత్యాసాల తగ్గింపుకు చర్యలు

కాంగ్రెసు ఆర్థిక సంఘానికి శ్రీ నందా నివేదిక

ఢిల్లీ, ఆగస్టు 13—దేశంలో ఆర్థిక, సాంఘిక వ్యత్యాసాలను తగ్గించడానికి తీసుకున్న చర్యలను గురించి ప్రణాళికా మంత్రి శ్రీ గుల్జారీలాల్‌నందా అఖిలభారత కాంగ్రెసు ఆర్థిక సంఘానికి సమర్పించిన నివేదికలో సమీక్షించారు. జమీందారీలు, జాగీర్లు, ఈనాములు మున్నగు వాటిని రద్దుచేయడం వల్ల కనీసం 2 కోట్లమంది రైతుల ఆర్థిక స్థాయిపెరిగిందనీ, అంతేకాక రైతులు ప్రభుత్వానికి చెల్లించే శిస్తు తగ్గిందనీ, కొన్ని రాష్ట్రాలలో రైతులకు భూస్వామ్యం హక్కులుకూడా లభించాయనీ శ్రీ నందా తన నివేదికలో పేర్కొన్నారు.

గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి రంగంలో తీసుకున్న మరొక ముఖ్యమైన చర్య కమతాల గరిష్ఠ పరిమితి నిర్ణయం అనీ, ఈ విషయంలో ఆంధ్రప్రదేశ్, గుజరాత్, ఉత్తరప్రదేశ్, కేరళ, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, ఒరిస్సా, రాజస్థాన్, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాలలోనూ, పంజాబ్‌లోని పూర్వపు పాటియాలా ప్రాంతంలోనూ, కేంద్ర పాలిత ప్రాంతాలలోనూ కమతాల గరిష్ఠ పరిమితి శాసనాలు చేయడం జరిగిందనీ, బీహారు, మద్రాసు, మైసూరు రాష్ట్రాలలో ఇట్టి శాసనాలకోసం బిల్లులు ప్రతిపాదించడం జరిగిందని వారు నివేదికలో తెలియజేశారు.

ఆర్థిక వ్యత్యాసాలను తగ్గించడానికి అనేక విధాల కృషి జరుగుతున్నదనీ, ప్రభుత్వ రంగాన్ని విస్తృతం చేయడం ప్రధానమైన పద్ధతి అనీ వారు తెలియజేశారు.

రోడ్డు నదీమార్గాల్లో బొగ్గు రవాణా

వసతులు పెంచాలని సలహాసంఘాధ్యక్షుని సూచన

లక్నో, ఆగస్టు 13—తృతీయ పంచవర్ష ప్రణాళిక లక్ష్యం ప్రకారం 32 కోట్ల టన్నుల బొగ్గును రోడ్లు, నదీ మార్గాలలో కూడ విరివిగా రవాణాచేయడానికి సదుపాయాలు కల్పించాలని బొగ్గు రవాణా సలహా సంఘం అధ్యక్షుడు శ్రీ మోహన్‌లాల్ గౌతమ్ అన్నారు.

రైళ్లలో 25 కోట్ల టన్నుల బొగ్గును రవాణా చేస్తారనీ, మిగతా 7 కోట్ల టన్నులు రోడ్లు, నదీ మార్గాలలో రవాణా చేయవలసి వస్తుందనీ శ్రీ గౌతమ్ తెలిపారు.

20 లక్షల టన్నుల బొగ్గును రవాణా చేయడానికై వోడలలో రవాణా సదుపాయాలను రెట్టింపు చేస్తారు. సలహాసంఘం ఒక ఉపసంఘాన్ని ఏర్పాటు చేసినట్లు కూడా శ్రీ గౌతమ్ తెలిపారు.

సిరియా లెబనాన్ ఎల్లల్లో సైనిక గస్తీ

డమాస్కస్, ఆగస్టు 13—అరబ్ రిపబ్లిక్ అనుకూలవాదుల ప్రతినిధులు సిరియాలోనికి ప్రవేశించకుండా అరికట్టే నిమిత్తం సిరియా ప్రభుత్వం నేడు లెబనాన్ వైపుగా ఉన్న తన సరిహద్దు ప్రాంతానికి కాపలా కాయడానికై చాలా సైన్యాన్ని పంపించింది.

సిరియా దేశమంతటా నిండుకొనిఉన్న అరబ్ రిపబ్లిక్ అనుకూల వాదులకు లెబనాన్ మీదుగా ఆయుధాల సరఫరా కూడా కొనసాగుతున్నదని సిరియా అధికారులు ఆరోపించారు.

ఇటీవల డమాస్కస్ జైలునుండి తప్పించుకొని కైరోకు పారిపోయిన సిరియా మాజీ ఉపాధ్యక్షుడు శ్రీ హమీద్ అబ్దుల్ సెర్రాజ్ రహస్యంగా లెబనాన్‌కు వచ్చి వెళ్ళారు, ఈ సరిహద్దు గుండా విధ్వంసక చర్యలను నడిపిస్తున్నాడని ఇక్కడి అభిజ్ఞవర్గాలవారు చెబుతున్నారు.

కాలాలతోపాటు న్యాయశాస్త్రం కూడా పరిణతి చెందాలి

అఖిలభారత న్యాయసంఘ మహాసభ తృతీయ సమావేశంలో ప్రబోధాలు

ఢిల్లీ, ఆగస్టు 12—

"న్యాయశాస్త్రం, చట్టాలు, సంఘంలో వ్యక్తికి ప్రయోజనకరం కాగల ఆశయంతో బయలుదేరాయి. వ్యక్తి పురోగమనానికి న్యాయశాస్త్రం దోహదకారి అవాలి. కాలాలతోపాటు న్యాయశాస్త్రమూ, చట్టాలూ కూడా పరిణతి అందుకొంటూ రావాలి"

అన్న విషయం బలపరుస్తూ నేడు ఉదయం అఖిల భారత న్యాయశాస్త్ర తృతీయ మహాసభలో భారతదేశ ప్రధాన న్యాయమూర్తి, అటార్నీ జనరల్, కేంద్ర న్యాయశాఖ మంత్రి ముగ్గురూ కూడా ముఖ్య ప్రసంగాలుచేశారు.

కేంద్రమంత్రి శ్రీ అశోక్‌సేన్, న్యాయశాస్త్రం కేవలం నిషేధసూత్రాల క్రోడీకరణగా ఉండేకాలంపోయిందనీ, ఇక సంఘంలో మానవ జీవితం ఎలా ఉండాలో నిర్దేశించుకొన్న ఆదర్శ ముఖంగా దాన్ని తీర్చిదిద్దటంలో ముఖ్యపాత్ర వహించవలసి ఉన్నదని వివరించారు.

అటార్నీ జనరల్ శ్రీ సెతల్వాడ్ సమావేశానికి వచ్చిన ప్రతిపాదనలలో, వ్యక్తి హక్కులకు భంగం కాకుండా న్యాయం అమలు జరిగేందుకు, ఒక పరిశీలక సంఘం ఏర్పరచాలనీ, వ్యక్తులకు కోర్టులు వ్యాజ్యాలలో న్యాయవాదన సహాయాలందీయాలనీ, స్వీడన్‌లో ఉన్నటువంటి చట్ట పరిశీలక సంఘాన్ని ఏర్పరచాలనీ, ఇత్యాది సూచనల వన్నిటినీ ఖండించారు.

న్యాయ కళాశాలలలో విద్యార్థులకు శిక్షణ బోధనలు సరిగా లేవని చీఫ్ జస్టిస్ శ్రీ బి. పి. సిన్హా తీవ్రంగా విమర్శించారు. భారత న్యాయశాఖ విద్యార్థులు చాలా తీసికట్టుగా ఉన్నారనీ, కళాశాలలలో బోధన కూడా చాలా అసమగ్రంగా ఉంటున్నదనీ, కేవలం పుస్తక విద్యేకాక అమెరికా వలె, ప్రత్యక్షవ్యవహారజ్ఞానం కూడా విద్యార్థులకలవర్చాలని శ్రీ సిన్హా చెప్పారు. కమర్షియల్ టాక్స్, మర్కంటైల్ లా, ఇత్యాది శాఖలలో మన విద్యార్థులకు ఉత్సాహమూ శిక్షణా కూడా తక్కువగా ఉన్నవన్నారు.

అమెరికాలో న్యాయ కళాశాల జీతాలు ఎక్కువగా ఉండటమేకాక, న్యాయశాస్త్ర అధ్యాపకులు చాల పండితులనీ, ప్రతి విద్యార్థి రోజు కష్టపడి దాదాపు 10 గంటలు కృషిచేస్తే తప్ప న్యాయశాస్త్రంలో నెగ్గుకు రాలేడనీ అంత ఓపికలేని అసమర్థులు, న్యాయవాదులుగా అవగలమన్న ఆశ వదలుకొని వెనుకకు తగ్గటంవల్ల, మంచి శ్రేష్ఠమయిన న్యాయవాదులే అక్కడ మిగులుతున్నారనీ వివరించారు.

అక్కడి యువక లాయర్లను, జడ్జీలే తమకు సహాయకులుగా పెద్దజీతాలిచ్చి తీసుకుంటున్నారనీ ప్రాక్టీసు ప్రారంభించేవారు కాక ఇతరులలో చాలమంది కమర్షియల్ టాక్స్, మర్కంటైల్‌లా మొదలగు శాఖలలో నైపుణ్యం సంపాదించి, మంచి జీతాలపై వాణిజ్య సంస్థల న్యాయ కార్యాలయాలలో పనిచేయ వెళ్తారని శ్రీ సిన్హా తెలిపారు. అందుచేతనే అమెరికా యువకలాయర్లకు మంచి విలువ గలదనీ, నిత్యజీవితంలో వచ్చే చట్టాలతో వారికి అతి పరిచయం ఉండటమే ఇందుకు ముఖ్య కారణమనీ వివరించారు.

రాష్ట్రానికి 5 వరద నివారణ పథకాలు

సత్వర మంజూరుకై కేంద్రానికి విజ్ఞప్తి: రూ. 492 లక్షలు ఖర్చు

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

హైదరాబాదు, ఆగస్టు 12—ప్రస్తుతం కేంద్ర జల విద్యుత్ మండలి పరిశీలనలో ఉన్న రాష్ట్ర వరద నివారణ పథకాలను ఐదింటినీ త్వరగా మంజూరు చేయాలని ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి కేంద్రానికి ఒక విజ్ఞప్తి చేశారు. ఈ పథకాలకు రూ. 492 లక్షలు ఖర్చు కాగలదని అంచనా.

వరద నివారణ పథకాలు:— తమ్మిలేరు పథకం రూ. 121.1 లక్షలు, ఉప్పుటేరు పథకం రూ. 58.78 లక్షలు, ఎర్రకాల్వ పథకం రూ. 50.52 లక్షలు, ఏలేరు పథకం రూ. 196.34 లక్షలు, తాండవ పథకం రూ. 115 లక్షలు. ఈ పథకాలన్నింటినీ చాలాకాలంక్రితమే సాంకేతిక మంజూరుకై పంపినా ఇంతవరకూ కేంద్రం నిర్లక్ష్యంగా ఉండటం పట్ల రాష్ట్ర ప్రభుత్వం తమ విచారాన్ని వ్యక్తపరిచింది.

ఈ విషయంలో కేంద్రం చాలా జాగు చేస్తున్న ఫలితంగా రాష్ట్ర ప్రభుత్వం రూ. 25 కోట్లు ఖర్చుకాగల ఒక సమగ్ర పథకాన్ని కేంద్రానికి సమర్పించింది. ఇందులో రూ. 12.79 కోట్లు మాత్రమే ప్రణాళికా మండలి ప్రథమంగా మంజూరుచేసింది. తిరిగి ఈ మొత్తం రూ. 3.5 కోట్లకు తగ్గించటం జరిగింది, రాష్ట్ర నీటిపారుదల అభివృద్ధి కార్యక్రమాల క్రింద కనీసం రూ. 7 కోట్లు కావాలని రాష్ట్రప్రభుత్వం విజ్ఞప్తిచేసింది. కేంద్రం మంజూరు చేసిన రూ. 3.5 కోట్లను కేంద్ర వరద నివారణ మండలి తిరిగి ప్రథమంగా రూ. 3 కోట్లకు తగ్గించింది. తర్వాత రూ. 1.28 కోట్లకు తగ్గించారు. ఈ విషయమై రాష్ట్ర ప్రభుత్వం ఆందోళనచేసిన ఫలితంగా ఈ మొత్తాన్ని రూ. 1.77 కోట్లకు పెంచారు. దీన్నిబట్టిచూస్తే రాష్ట్ర ప్రభుత్వం రూ. 25 కోట్లు కావాలని కోరినందుకు కేంద్రం రూ. 1.77 కోట్లను మాత్రమే కేటాయించింది.

పై పథకాలన్నీ ఇదివరకే మంజూరు అయినవి కానందున ఇట్లా చేయవలసి వచ్చిందని కేంద్రం వాదించటం సమంజసంగా లేదు. ఈ పథకాలన్నీ ఇదివరకే కేంద్ర జల విద్యుత్ మండలి, ప్రణాళికా మండలి పరిశీలనతో ఉన్నవే.

1958లో సంభవించిన వరదలవల్ల రాష్ట్రంలో రూ. 3 కోట్ల వరకూ ఉభయ గోదావరి జిల్లాలలో నష్టం కలిగింది. అప్పుడు రక్షణ కార్యక్రమం క్రింద రూ. 650 వేలు ఖర్చుచేయటం జరిగింది. 1958 లో తుఫాను ఫలితంగా నాగవల్లి, వంశధార, శారద నదులకు గట్టు అభివృద్ధిచేసే కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. దీనివల్ల రాష్ట్రప్రభుత్వం రూ. 3.41 కోట్లు కావాలని 1960లో పునర్వ్యవస్థీకరింపబడిన అంచనాలను పంపవలసి వచ్చింది.

ఈ పథకాలన్నీ రాష్ట్ర శ్రేయస్సు దృష్ట్యా అనివార్యమై ఉన్నందున కేంద్రం ఏదోవిధంగా సమ్మతి తెలియజేస్తుందన్న ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రాథమిక సన్నాహాలకు హెచ్చుధనం ఖర్చుచేసింది. ఇంతేకాదు. ద్వితీయ ప్రణాళికాంతంలో కేంద్రం ఈ కార్యక్రమాల క్రింద రూ. 177 లక్షలు మంజూరు చేస్తున్నామని తెలియజేసింది. ఈ కార్యక్రమం క్రింద ద్వితీయ ప్రణాళికా కాలంలో రాష్ట్ర ప్రభుత్వం రూ. 243.5 లక్షలు ఖర్చుచేసిఉంది. ఈ పథకాలకు అంచనాలకన్నా రూ. 66 లక్షలు అదనంగా ఖర్చుచేయవలసి వచ్చింది. ఈ అదనపు ధనాన్ని ప్రస్తుతం ఋణంగా మంజూరుచేయాలని రాష్ట్రప్రభుత్వం కేంద్రాన్ని కోరుతున్నది.

హైదరాబాదులో ఉన్నత సాంకేతిక విద్యాసంస్థ

హైదరాబాదులో ఒక ఉన్నత సాంకేతిక విద్యాలయాన్ని స్థాపించాలని ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి కేంద్రానికి ఒక విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం మన రాష్ట్రంలో 5 ఇంజనీరింగ్ కళాశాలలు ఉన్నవి. ఈ 6వ సంస్థ కూడా రాష్ట్ర ప్రజలకు చాలలాభదాయకంగా వుంటుంది. హైదరాబాద్‌లో కేంద్ర ఉన్నత సాంకేతిక విద్యా సంస్థ స్థాపనకు ఉస్మానియా ఇంజనీరింగ్ కళాశాల చాల అనువుగా ఉన్నది. కానీ ఈ విజ్ఞప్తిని కేంద్రం ఖాతరు చేయకుండా ద్వితీయ ప్రణాళికా కాలంలో ఈ కళాశాలను కేంద్రం మద్రాసులో స్థాపించింది. ఈ నిర్ణయంపై రాష్ట్ర ప్రభుత్వం హెచ్చుగా తమ విచారాన్ని వ్యక్తపరిచింది. ఇటువంటి కళాశాలను కనీసం తృతీయ ప్రణాళికలోనైనా స్థాపించవలని ముఖ్యమంత్రి కేంద్రాన్ని కోరుతున్నారు.

ఆంధ్రప్రదేశ్‌లో ప్రస్తుతం హెచ్చుగా సాంకేతిక నిపుణుల కొరత ఏర్పడినది. రాష్ట్రంలో ఉద్యోగాలు కావాలని కోరేవారు 72887 మంది ఉన్నారు. ఇందులో సాంకేతిక పరిజ్ఞానం కలవారు 6965 మాత్రమే. ఈ సాంకేతిక ఉద్యోగుల కొరతను తీర్చటానికి రాష్ట్రప్రభుత్వం త్వరలో "అప్రెంటీస్ చట్టాన్ని" అమలు జరుపనున్నది.

భరత్ షంషేర్‌పై హత్యాప్రయత్నం

సుబర్ణషంషేర్ ఆక్షేపణ

కలకత్తా, ఆగస్టు 11—నేపాల్ పార్లమెంటు మాజీ ప్రతిపక్ష నాయకుడు శ్రీ భరత్‌షంషేర్‌పై మొన్నజరిగిన హత్యాప్రయత్నం పట్ల నేపాల్ కాంగ్రెసు పార్టీ అధ్యక్షుడు శ్రీ సుబర్ణషంషేర్ నిన్న తీవ్రంగా ఆక్షేపణ తెలియజేశారు.

శ్రీ భరత షంషేర్ తన ఇంటికి తిరిగి వస్తుండగా అమానతుల్లాఖాన్ అనే వ్యక్తి కత్తితీసి ఆయనపై కలియబడడానికి ప్రయత్నించినట్లు ఆరోపించారు. కాని స్థానిక ప్రజలు చూచి అడ్డుపడ్డారు.

మార్కెట్ ధరలు

వెండి బంగారు

మద్రాసు

మద్రాసు, ఆగస్టు 13—

సవరన్ 8 గ్రాములు	99—00
పాటా బంగారు 10 గ్రాములు	128—15
మూసి బంగారు 10 గ్రాములు	126—40
వెండి కడ్డీ రెడీ 1 కిలోగ్రాము	218—00
చిల్లర ధర 10 గ్రాములు	2—25

నూనె ధరలు

వేరుసెనగ (80 కిలో గ్రాముల బస్తా)
కోరమాండల్ వేలురకం రు. 80—00
నేసవిపంట. రు. 77—00
వేరుసెనగ నూనె, 100 కిలో గ్రాములు మద్రాసువద్ద (మంకంతో సహా) రెడీ రు. 188—00
ఆముదం (100 కిలోగ్రాములు కాండీ తిరుపత్తూరు వరకు, మద్రాసువద్ద) రు. 148—00
కొబ్బరినూనె (16—6 కిలోగ్రాముల డబ్బా సమ్మతో సహా) యస్.ఎస్. క్వీన్ రు. 49—00
ఆరోస్ రు. 48—00
సెనగపిట్టు (72—06 కిలో గ్రాముల బస్తా) ఎక్స్‌పెల్లర్ రకం రు. 30—00
చక్కెర 100 కిలోగ్రాములు టోకు ధర రు. 112—06 నుండి రు. 112—31

బొంబాయి

బొంబాయి, ఆగస్టు 13—

వెండి	214—70
వాయిదా రెడీ	215—20
బంగారం రెడీ	126—00
వాయిదా	125—75
సవరను	97—75
కొబ్బరినూనె	272—00
ఆగస్టు వాయిదా.	276—25
ఆముదాలు సెప్టెంబరు	173—50
వేరుసెనగ రెడీ	49—37
అవిశనూనె రెడీ	18—40
ఆముదాలు రెడీ	34—50
అవిశగింజలు	41—25
వేరుశనగగింజలు	49—37
వేరుసెనగనూనె	19—90

బర్ద్వాన్ లోక్‌సభ స్థానం

కాంగ్రెస్ అభ్యర్థి ఎన్నిక రద్దు

బర్ద్వాన్, ఆగస్టు 12—బర్ద్వాన్ పార్లమెంటు నియోజకవర్గంనుండి కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ గురుగోవింద బాసు ఎన్నికను రద్దుచేస్తూ కొత్తగా ఎన్నిక జరిపించవలసిందిగా ఎన్నికల న్యాయస్థానం న్యాయమూర్తి శ్రీ యస్. కె. చక్రవర్తి నిన్న ఉత్తర్వు చేశారు.

శ్రీ బాసు జీవిత భీమా సంస్థకు హిందూస్థాన్ ఉక్కు సంస్థకు దుర్గాపూర్ ఉక్కు కర్మాగారానికి ఆడిటరుగా, పశ్చిమ బెంగాలు ద్రవ్య సంస్థ డైరెక్టరుగా ప్రభుత్వం క్రింద లాభదాయకమైన పదవులు నిర్వహించడంవల్ల యితర కారణాలవల్ల ఆయన ఎన్నిక చెల్లదని బర్ద్వాన్ నియోజకవర్గం ఓటర్లు యిద్దరు ఆక్షేపించారు.

గత ఫిబ్రవరిలో జాతీయ ఎన్నికల సందర్భంగా యీ నియోజక వర్గంనుండి శ్రీ బాసు ఫార్వర్డ్‌బ్లాకు అభ్యర్థి శ్రీ సుబిమన్ ఘోష్‌ను 32,470 వోట్ల తేడాతో వోడించి లోక్‌సభకు ఎన్నికైనారు.

కి॥శే॥ రాయ్‌స్మృతిచిహ్నం స్థాపనకు విరాళాలు

రు. 26 లక్షలకు పైగా వసూలు

కలకత్తా, ఆగస్టు 13—పశ్చిమ బెంగాల్ గవర్నర్ కుమారి పద్మజా నాయుడు నిన్నటితో "బిధాన్ చంద్రవారం" ను ముగించారు. ఆమె నిన్న రాజభవనంలో రెండు గంటలసేపు స్వయంగా విరాళాలను స్వీకరించారు. ఈ రెండు గంటలలోనూ 45 వేల రూపాయలు వసూలు అయింది.

డాక్టర్ బి. సి. రాయ్ స్మారక చిహ్నంగా ఒక బాలల ఆసుపత్రిని స్థాపించడానికి విరాళాలు సేకరించడానికై ఆగస్టు 5 తేదీనుంచి బిధాన చంద్రవారాన్ని నిర్వహించారు. విరాళాలు సమర్పించిన వారిలో పెక్కుమంది బాలబాలికలు కూడా ఉన్నారు. వీరు మట్టితో చేసిన భరిణెలలో దాచుకున్న డబ్బును తీసుకువచ్చి ఇచ్చారు.

పశ్చిమ బెంగాల్‌లో ఇంతవరకు ఈ నిధికి వసూలయిన మొత్తం 26 లక్షలు రూపాయలకు పైగా ఉన్నదని నిధిసేకరణ సంఘ ప్రతినిధి ఒకరు చెప్పారు.

జలుబు మరియు ఫ్లూ?
పూర్తిగా విముక్తి పొందండి
'ఆస్ప్రో'
తీసుకొనండి
నొప్పులు బాధలు, తలనొప్పి, పంటిసలుపు, ఒళ్ళు నొప్పులు, జలుబు, ఫ్లూ, జ్వరం, గొంతునొప్పి, మొదలైన వాటినుంచి పూర్తిగా నివారణ పొందండి.
తిరిగి నిజముగా స్వస్థత పొందండి
నికొలాస్‌వారి తయారు నాణ్యతకు మరియు శుద్ధతకు మీకు గ్యారంటీ కలదు

లిటిల్స్
గ్రైప్ వాటర్
పంటి బిడ్డలకు, ఎడ బిడ్డలకు తరచు వచ్చే అజీర్ణము మొదలైన ఉదరవ్యాధులను నివారించును. ఉదరమును చక్కబెట్టుటలో పిల్లల ముఖము ఆనందంతో వికసింపజేయును.
తయారుచేయువారు.
లిటిల్స్ ఓరియంటల్ బామ్ & ఫార్మస్యూటికల్స్ లి.,
మద్రాసు—2.

ఎంచుకొందుకు వీలుగా సొగసైన
వివిధ మోడలుల
నేషనల్ ఎక్కో
రేడియోలు



మోడలు ఎ-730: ఎసి సెట్. 9 విధములుగా పనిచేసే 6 'నోవల్' వాల్వులు, 8 బ్యాండులు. కఱ్ఱ క్యాబినెట్.
మోడలు యు-730: ఎసి/డిసి సెట్. 9 విధములుగా పనిచేసే 6 'నోవల్' వాల్వులు, 8 బ్యాండులు. కఱ్ఱ క్యాబినెట్. రు. 570.00

నేషనల్-ఎక్కో రేడియోల వివిధ మోడలులలో ఒకటి మీకు తప్పకుండా నచ్చుతుంది! నేషనల్-ఎక్కో రేడియో ఏదైనా శ్రేష్ఠమైనది. అద్భుతముగా పనిచేస్తుంది. అది గంటలతరబడి వినోద కార్యక్రమములను అందచేస్తుంది. దానిని ఏళ్లతరబడి విని ఆనందించగలరు.
నేషనల్-ఎక్కో రేడియోలు 10 అద్భుతమైన మోడలులలో కలవు. వాటి ధర రు. 125.00 అంత తక్కువనుండి రు. 725.00 వరకు ఉంది.
అన్ని ధరలూ ఎక్సైజ్ డ్యూటీతో సహా; పన్నులు అదనము



మోడలు బి-755: బ్యాటరీ సెట్.5 'నోవల్' వాల్వులు. 3 బ్యాండులు. కఱ్ఱ క్యాబినెట్.
మోడలు యు-755: ఎసి/డిసి సెట్.6 'నోవల్' వాల్వులు, 3 బ్యాండులు. కఱ్ఱ క్యాబినెట్. రు. 355.00



మోడలు ఎ-744: ఎసి సెట్. 9 విధములుగా పనిచేసే 6 'నోవల్' వాల్వులు, 4 బ్యాండులు. అందమైన క్యాబినెట్. రు. 405.00



మోడలు యు-764: ఎసి/డిసి సెట్. 5 వాల్వులు, 3 బ్యాండులు. అందమైన క్యాబినెట్.
మోడలు బి-764: బ్యాటరీ సెట్. 4 వాల్వులు, 3 బ్యాండులు. రు. 265.00

మోడలు యు-758 (జనతా): ఎసి/డిసి సెట్. 3 వాల్వులు మరియు రెక్టిఫైయర్. 2 బ్యాండులు: మీడియమ్ వేవ్, షార్ట్‌వేవ్. సొగసైన క్యాబినెట్.
రు. 125.00

నేషనల్-ఎక్కో రేడియోలు శ్రేష్ఠమైనవి... అవి మాన్‌సూనైజ్ చేయబడినవి
జెనరల్ రేడియో & అప్లయన్సెస్ లిమిటెడ్
బొంబాయి • కలకత్తా • మద్రాసు • ఢిల్లీ • పాట్నా • బెంగుళూరు • సికిందరాబాదు
అమ్మకమునకు మరియు సర్వీసు చేయుటకు దేశమంతటా 600 మందికి పైగా అధికారముపొందిన డీలర్లు ఉన్నారు

సంగ్రహ ప్రకటనలు

పుస్తకములు

శ్రీ సాయి భక్తులకు

శ్రీ పేరూరు శర్మగారి ప్రసిద్ధ రచనలు (1) శ్రీసాయిప్రభ అను సాయి సచ్చరిత్ర (నిత్య పారాయణగ్రంథం) (2) వేదోక్త పూజా వ్రతకల్పం. కొద్ది ప్రతులే ఉన్నాయి. పోస్టేజితో రు. 5—50 న. పై. త్వరపడండి.
శ్రీసాయీ రిలీఫ్ సర్వీసు, కాకినాడ—1.

నోటిఫికేషన్

ఆంధ్ర విశ్వవిద్యాలయం, వాల్తేరు

మెట్రిక్యులేషన్, ప్రీయూనివర్శిటీ, ఇంటర్మీడియెట్ పరీక్షలు. 1962 మార్చిలో ప్యాసైన అభ్యర్థుల ప్యాసు సర్టిఫికెట్లకు దరఖాస్తులు 18—11—62 వరకు తీసుకొనబడును. ప్యాసు సర్టిఫికెట్లకు పెట్టుకొను దరఖాస్తులలో ఒక్కొక్కదానికి రు. 3—చలాను, సరైన ఐడెంటిఫికేషన్ సర్టిఫికెట్లు జతపరచి పంపవలెను. అభ్యర్థులు నేరుగా పంపు దరఖాస్తులు అంగీకరింపబడవు. సదరు తేదీ తరువాత ప్యాసు సర్టిఫికెట్లకు దరఖాస్తులు పెట్టుకొను అభ్యర్థులు ఒక్కొక్కదానికి రు. 10—చెల్లించవలెను. అభ్యర్థులను ఐడెంటిపై చేయువారికి రాబోవు డిసెంబరు 15 తేది తరువాత సర్టిఫికెట్లు జారీచేయబడును.

(అనుమతిని)
యూనివర్శిటీ ఆఫీసు, కె.వి. గోపాలస్వామి,
వాల్తేరు, 7—8—62. రిజిస్ట్రారు.

కావలెను

టెలిగ్రాఫిస్టులుగను, సిగ్నలర్లుగను, వైర్లెస్ ఆపరేటర్లుగను, టెలిఫోను ఆపరేటర్లుగను నెలకు 125 మండి 220 రూపాయలు జీతాలుగల ఉద్యోగములలో (ట్రెయినింగ్ పొందుటకు దరఖాస్తులు కోరబడుతున్నవి. ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెలికమ్యూనికేషన్స్, రాజమండ్రి-2కి 25 న.పై. పంపి దరఖాస్తులు, పూర్తి వివరములు పొందవలెను.

క్వాలిటీ కలిగిన బట్టలను అమ్మడానికి ఏజంట్లు కావలెను. వివరములకు — KANWALPHOOL TEXTILES CO., (Regd.) Ludhiana.

ప్రకటనలు

ఆంధ్ర విశ్వవిద్యాలయం, వాల్తేరు.

దిగువ తెలిపిన రాబోవు పరీక్షలు ఆయా ఐటములు ఎదుట తెలిపిన తేదీలలో జరుగును. ఈ పరీక్షలకు దరఖాస్తులు పెట్టుకున్న అభ్యర్థులు తాము సెలక్టు చేసుకున్న ఆయా సెంటర్లకు పరీక్షల ప్రారంభమునకు మూడు రోజులు ముందుగా వెళ్ళి, సరైన ఐడెంటిఫికేషన్ సర్టిఫికెట్లను చూపించి, ఆయా సెంటర్ల చీఫ్ సూపరింటెండెంటునుంచి స్వయంగా హాలు టిక్కెట్లను తీసుకొనవలెను.

మెట్రిక్యులేషన్, ప్రీయూనివర్శిటీ, ఇంటర్మీడియెట్, బి. ఏ., బి. ఎస్సి., బి. కాం, (ఎస్. ఆర్.) అండ్ (ఓ. ఆర్) పరీక్షలు. 10—9—62
ఓరియంటల్ టైటిల్స్ పరీక్ష (ప్రిలిమినరీ) భాషాప్రవీణకోర్సుకు అడ్మిషన్ టెస్టు 10—9—62
ఓరియంటల్ టైటిల్సు పరీక్ష (ఫైనల్) 15—9—62

(అనుమతిని)
యూనివర్శిటీ ఆఫీసు, కె. వి. గోపాలస్వామి,
వాల్తేరు, 7—8—62. రిజిస్ట్రారు.

సదరన్ రైల్వే క్లర్కుషిప్ పరీక్ష

తప్పక విజయం పొందడానికి 'Guide to Railway Clerkship etc. Examinations & Interview' చదవండి. రచయిత ఏ. కే. బెనర్జీ రు. 2—50 న.పై. పోస్టేజీ 50 న.పై.
BENSON'S,
89, Mahatma Gandhi Road, Calcutta-7.

హోమియోపతి వైద్యం తపాలా ద్వారా నేర్చుకొని యం. డి. హెచ్. డిప్లమా పొందండి. ఉచిత ప్రాస్పెక్టస్ కొరకు హింద్ హోమియోపతి కాలేజి సోనెపట్ (పంజాబ్)కు వ్రాయండి.

టెండరు నోటీసు

గోవాడ పంచాయతీ

తెనాలితాలూకా, గోవాడపంచాయితీ కార్యనిర్వాహకాధికారిచే ది. 20—8—62వ తేదీ సోమవారం సాయంత్రం గం. 4—00ల్కు యీ దిగువ నుదహరించిన పనులకు సీల్డు టెండర్లు పంచాయితీలో రిజిష్టరు అయినవారివద్దనుండి తీసుకొనబడి అదేదినము సాయంత్రంగం.4న్నరలకు హాజరైన టెండరుదార్ల సమక్షమున తెరువబడును. రిజిష్టరు కాదలచినవారు యీలోపున రు. 10లు చెల్లించి, పంచాయితీలో నమోదు చేయించుకోవలెను. డిపాజిట్లులేని టెండర్లు అంగీకరింపబడవు. ఇతర వివరములు పంచాయితీ పనిచేయు కాలమందు తెలుసుకొనవచ్చును.

1. గాంధీవిగ్రహమునుండి పడమర వుట్ బ్రిడ్జి వరకు రబ్బిష్ మెటలుతో మెయిన్ టెనెన్సు చేయుట.
ఎస్టిమేటు మొత్తం రు. 2,400
చెల్లించవలసిన ధరావతు రు. 120
2. మెయిన్ బజారులో తారురోడ్డు వేయుట
ఎస్టిమేటు మొత్తం రు. 7200
చెల్లించవలసిన ధరావతు రు. 360
సం. వి. నాగేశ్వరరావు, కార్యనిర్వహణాధికారి.

అమ్మకము

విజయవాడ బస్‌స్టాండ్ సమీపమున 650 చ. గ. ల స్థలం గ. 1 కి రూ. 70/— కు (సుమారు) వెంటనే అమ్మబడును. బాక్సు నెం. 1174 ఆంధ్రపత్రిక, విజయవాడ—3.

రేడియో

(బుధవారం, ఆగస్టు 15)
తెలుగులో వార్తలు :
ఉదయం 7; మధ్యాహ్నం 1-50
సాయంత్రం 7 గం
ఆంగ్లములో వార్తలు :
ఉదయం 8; మధ్యాహ్నం 1-30;
సాయంత్రం 9 గం.

హైదరాబాద్ (ఎ)

405.4 మీటర్లలో ఉదయం: 6—30 వందేమాతరం, 6—35 భక్తిరంజని: దేశభక్తి గీతావళి, 6—55 కార్యక్రమ వివరణ, 7—00 తె. వా. 8—00 ఆం. వా. 8—15 హిం. వా. 8—20 రాష్ట్రీయగాన్, 8—30 రాష్ట్రాభ్యుదయంకోసం గోష్ఠి, మధ్యాహ్నం: 11—30 రేడియో సంక్షిప్త శబ్దచిత్రం, 12—30 కార్మికుల కార్యక్రమం, (విజయవాడనుండి రిలే) 1—00 మహిళా సమాజం, 1—30 బడే గులాం ఆలీఖాన్: సుబద్ధ సంగీత్, 1—50 తె. వా. 2—10 ఉ. వా. 3—00 వాతావరణ సూచన, 4—00 బాలరాజ్యం—పిల్లల ప్రత్యేక కార్యక్రమం, (ఆహూతుల సమక్షమున), సాయంత్రం: 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయవార్తలు, 7—00 తె.వా. 7—30 అమర్‌వీర్—అల్లూరి సీతారామరాజు, ప్రసంగం (హిందీ) 7—45 సంగీత రూపకం (ఉర్దూ) 8—00 నాటిక (విజయవాడ నుండి రిలే) 8—40 రవిశంకర్: సితార్, 9—00 ఆం. వా. 9—15 ఉ. వా. 9—50 నగరంలోని స్వాతంత్ర్యదినోత్సవ వేడుకలపై రేడియో సమీక్ష, 10—05 మాణిక్‌వర్మ: ఖయాల్, 10—30 వాతావరణ సూచన; జనగణమన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్ (బి)

60.12 మీటర్లలో మధ్యాహ్నం: 12—00 వీణావంచకం, 3—00 వాతావరణ సూచన, సాయంత్రం : 6—15 గ్రామస్థుల కార్యక్రమం, 7—00 తె. వా. 7—15 స్వాతంత్ర్య దినోత్సవ సందేశం—శ్రీ నీలం సంజీవరెడ్డి (ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి) 7—30 అభ్యుదయ భారతి—రూపకం, రచన: వి. సహజానంద, 9—15 జాతీయగీతాలు, సమర్పణ : ఎస్. బి. రావు, 10—30 వాతావరణ సూచన, జనగణమన, ప్రసార సమాప్తి.

విజయవాడ :

357.1 మీటర్లలో ఉదయం: 6—30 శుభోదయం, 6—35 హైదరాబాద్ వలె, 6—55 ప్రసార తరంగిణి, 7—00 తె. వా. 8—00 ఆం. వా. 8—10 హిం. వా. 8—20 విజయదుందుభి: వాద్యసంగీతం, 8—30 హైదరాబాద్‌వలె, మధ్యాహ్నం: రేడియో సంక్షిప్త శబ్దచిత్రం, 12—30 కార్మికుల కార్యక్రమం, 1—00 మహిళాసమాజం—స్త్రీల కార్యక్రమం (హైదరాబాద్‌నుండి రిలే) 1—30 దేశభక్తి గీతాలు, 1—50 తె. వా. 2—00 హైదరాబాద్ వలె, 3—00 బాలభారతి—పిల్లల స్వాతంత్ర్య దినోత్సవ ప్రత్యేక కార్యక్రమం, 4—00 వాతావరణ సూచన, సాయంత్రం : 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—15 గ్రామస్థుల కార్యక్రమం, 7—00 తె. వా. 7—15 ముఖ్యమంత్రి స్వాతంత్ర్య దినోత్సవ సందేశం, (హైదరాబాద్‌నుండి రిలే) 7—30 హైదరాబాద్ వలె, 8—00 అల్లూరి సీతారామరాజు—నాటిక, 8—30 ఆకాశవాణి వాద్యబృందం, 9—00 ఆం. వా. 9—15 జాతీయ గీతాలు (హైదరాబాద్‌నుండి రిలే) 9—15 స్వాతంత్ర్య దినోత్సవముపై రేడియో సమీక్ష (హైదరాబాద్‌నుండి రిలే) 10—05 ద్వారం వెంకటస్వామినాయుడు: వయొలిన్, ద్వారం మంగతాయారు: వయొలిన్, దండమూడి రామమోహనరావు: మృదంగం, 11—00 వాతావరణ సూచన, జనగణమన, ప్రసారసమాప్తి.

మద్రాసు (ఎ)

416.7 మీటర్లలో ఉదయం: 6—45 వందేమాతరం, మంగళగానం, 6—50 మానిలత్తాయై వణంగువోం, 7—00 వాద్య సంగీతం: వేణువు, వయొలిన్, 8—00 మధుర గీతం, 8—30 నాదస్వరము (తిరుచ్చినుండి రిలే) మధ్యాహ్నం: 12—30 స్వాతంత్ర్య రథము—సంగీత రూపకం, 1—30 గాన మంజరి, 1—40 హిం. వా. 1—50 గీత మంజరి, 2—10 వయొలిన్ యుగళం: నిలయ విద్వాంసులు, 2—30 మణి కృష్ణస్వామి, 4—05 వాతావరణ సూచన, సాయంత్రం : 5—30 నీలా నటరాజన్ : వీణ, 7—40 విరామ సంగీతం, 7—45 చిత్రగానం, 8—00 వేణువు, క్లారినెట్: నిలయ విద్వాంసులు, 9—00 శ్రీరంగం ఆర్. కణ్ణన్, 11—00 వాతావరణ సూచన, జనగణమన, ప్రసారసమాప్తి.

మద్రాసు (బి)

211.3 మీటర్లలో ఉదయం: 7—00 తె. వా. 7—15 వాద్యగోష్ఠి, 8—00 ఆం. వా. 8—10 వీణ: నిలయ విద్వాంసుడు, మధ్యాహ్నం: 10—45 స్వాతంత్ర్య దినోత్సవ కార్యక్రమం, పిల్లలకు (తెలుగు) 1—00 కదంబం, 1—30 ఆం. వా. 1—40 గీత మంజరి, 1—50 తె. వా. 2—00 మధుర గీతం, 3—00 ఎస్. నరసింహులు, సాయంత్రం 5—30 పాశ్చాత్య సంగీతం, 5—50 స్థానిక ప్రకటనలు, వాణిజ్యవార్తలు (ఆంగ్లం) 6—0 ఆం. వా. 6—35 కదంబం, 7—00 తె.వా. 7—15 బృందగానం, 7—30 సంగీతమాల, 7—45 స్వీయకవిత: ఆరుద్ర, 8—00 నాటిక (విజయవాడనుండి రిలే) 9—00 ఆం. వా. 9—25 వాద్యసంగీతం, 9—50 పాశ్చాత్య సంగీతం, 11—00 జనగణమన, ప్రసార సమాప్తి.

మద్రాసు (సి)

193.5 మీటర్లలో వివిధ భారతి (రిలే)

నగరి సమితిలో కరువు పనులు

నగరి, ఆగస్టు 12—నగరి పంచాయతీ సమితి ప్రాంతంలో రోడ్లు వేయడానికి రు. 36 వేలు, త్రాగునీటి బావులు లోతుచేయడానికి రు. 8 వేలు కరువునివారణ పనులక్రింద ప్రారంభించడానికి ఈ పంచాయతీ సమితి సిఫారసు చేసా

టెండరు నోటీసు

ఆంధ్రప్రదేశ్ గవర్నమెంటు
పబ్లిక్ హెల్తు ఇంజనీరింగ్
డిపార్టుమెంటు

ఈ క్రింద నుదహరింపబడిన పనులకు సీల్డు టెండర్లు, రిజిష్టరు కంట్రాక్టర్లనుండియు, రిజిష్టర్లు ఫారములనుండియు కోరబడుతున్నవి.
1. గుంటూరు డ్రయినేజీస్కీము ప్రథమదశ (బ్లాకు—1) కుగాను రెయిన్ ఫోర్సుడు సిమెంటు కాంక్రీటు స్పన్ పైపులను సప్లయి చేయుట, భూమి త్రవ్వకము అందుపై నుదహరింపబడిన పైపులను వేసి జాయింటుచేసి, మరల భూమిని యథావిధిగా నొనర్చి ముస్నగు పనులను చేయుట ధరావతు సొమ్ము రూ. 13,630
టెండరు షెడ్యూలు విలువ 1టికి సేల్సుటాక్సుతో సహా రూ. 18—62
టెండర్లు 10—9—62వ తేది సాయంకాలము 3—00 గం. వరకు తీసుకొనబడును.
టెండరు షెడ్యూల్సు 16—8—62 నుండి 30—8—62 వరకు అమ్మబడును. వలయువారు సదరు షెడ్యూలు విలువను రొఖ్ఖముగా గాని, మనియార్డరుద్వారాగాని, చెల్లించి, పబ్లిక్ హెల్తు ఎగ్జిక్యూటివ్ యింజనీరువారి ఆఫీసు 1వ లైను అరండల్‌పేట, గుంటూరు—2. నుండి పొందవచ్చును.

(సం) వేణుగోపాల్.
ఎగ్జిక్యూటివ్ యింజనీరు,
పబ్లిక్‌హెల్తు, గుంటూరు.

దక్షిణ రైల్వే

విజయవాడ రైల్వేస్టేషన్ వద్ద
సైకిల్ స్టాండు కంట్రాక్టు
టెండరు నోటీసు

విజయవాడ రైల్వేస్టేషనువద్ద 6—9—62 నుంచి 5—9—1964వరకు రెండు సంవత్సరముల పాటు సైకిల్‌స్టాండు కంట్రాక్టుకు సీల్డు టెండర్లు కోరబడుతున్నవి.
టెండర్లు నిర్ణీతఫారములో పంపవలెను. సదరు ఫారములు ఒక్కొక్కటికి రు. 2—వంతున చెల్లించి విజయవాడ, స్టేషన్ సూపరింటెండెంటు నుంచి పొందవచ్చును.
విజయవాడ స్టేషన్ సూపరింటెండెంటు వద్ద ధరావత్తుసొమ్ము క్రింద రూ. 100—చెల్లించి సదరు రశీదు టెండరుతో జతపరచి పంపవలెను.
టెండర్లు ఈ ఆఫీసుకు 25—8—62 మ. 12 గం. లోగా చేరవలెను. 25—8—62 మ. 12 గం. ల తరువాత చేరు టెండర్లు చెల్లవు.
పూర్తి వివరములకు, షరతులకు విజయవాడ స్టేషన్ సూపరింటెండెంటునుగాని విజయవాడ దక్షిణరైల్వే, డివిజనల్ సూపరింటెండెంటును (కమర్షియల్) గాని అడగవచ్చును.

డివిజనల్ సూపరింటెండెంట్,
దక్షిణ రైల్వే, విజయవాడ.
3—8—62, విజయవాడ.

హవార్డ్స్
సెంటులు
స్వభావ సిద్ధమైన వాసనగలవి
హావార్డ్ బ్రదర్స్, మధుర.

ప్రకటన

ఆంధ్రప్రదేశ్ సంక్షేమ నిధి రాఫిల్-1962
డ్రా తేది గమనించండి
ఏ. పి. ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ పర్యవేక్షణక్రింద, ఆంధ్రప్రదేశ్ గవర్నమెంటు ముఖ్యమంత్రి శ్రీ ఎన్. సంజీవరెడ్డి సమక్షమున
హైదరాబాద్, నైజాం కాలేజి పావిలియనులో
2-9-62 ఆదివారం సా. 4-30 గంటలకు
శ్రీమతి నాగరత్నమ్మ సంజీవరెడ్డిచే బహుమతులు డ్రా తీయబడును.

అహా...
ఎంత బాగుగానున్న పరిశుభ్రతయో!

గొప్ప వార్త
Kirloskar
కిర్లోస్కర్
ఆర్ ఎల్ లేతులు
ఇప్పుడు సిద్ధంగా దొరకును.



ఆర్ ఎల్ ఆర్ ఐ 380 ఎం/ఎం దయా-స్వింగ్ - స్టాకువద్ద దొరకును.
ఆర్ ఎల్ ఆర్ 2 445 ఎం/ఎం దయా-స్వింగ్ - 2/3 నెలల్లో డెలివరి.
ఆర్ ఎల్ ఆర్ 3 520 ఎం/ఎం దయా-స్వింగ్ - స్టాకువద్ద దొరకును.
తయారుచేసినవారు:
మైసూర్ కిర్లోస్కర్ లిమిటెడ్,
రిజిస్టర్డు ఆఫీసు: యంత్రపూర్ పోస్టు, హరిహర్ (మైసూరు స్టేట్)
వివరములకు:
బాట్లీబాయ్ అండ్ కంపెనీ,
(ప్రొప్రయిటర్లు: ఖోగిలాల్ లెహర్‌చంద్ ప్రైవేట్ లిమిటెడ్)
12/20 కాన్వెంటు వీధి, విజయవాడ
ఇంకను అహమ్మదాబాద్, బొంబాయి, కలకత్తా, కోయంబత్తూరు, ఢిల్లీ, కాన్‌పూర్, లూధియానా, మద్రాసు, సికింద్రాబాద్,
BATLIBOI

పాండ్స్ డ్రీంఫ్లవర్ టాల్క్ పోటీ ఫలితములు!

మా 'పాండ్స్ డ్రీంఫ్లవర్ గరల్ పేరు' పోటీ లోని ఫలితములను సంతోషపూర్వకముగా ప్రకటిస్తున్నాము. ఈ పోటీలో పాల్గొన్న వారందరికీ మా వందనములు. మొదటి అయిదుగురు విజేతల పేర్లు దిగువ తెలుపబడినవి:

1 వ బహుమతి: మిస్ ఎం. కాంతా, మూర్కత్ హౌస్, కుతినూర్, పాల్‌ఘాట్, కేరళ స్టేట్.
2 వ బహుమతి: శ్రీ ఎం. పి. శర్మ, 77, అజాద్‌గంజ్ విప్రి, ఝాన్సీ (యు. పి)
3 వ బహుమతి: శ్రీ ఎ. ఎన్. శ్రీనివాసన్, 10, కార్నిక్ రోడ్డు, బెంగుళూరు-4.
4 వ బహుమతి: శ్రీ అరవింద్ జే. రంగనేకర్, హెచ్. ఇ. ఎల్. హాస్పిటల్, పిప్లాని, భోపాల్.
5 వ బహుమతి: శ్రీ ఇంజేటి ప్రభాకరరావు, ఎఫ్ పి. బి. సి. ఐ. డి. హైదరాబాద్ దెక్కన్, ఏ. పి.



100 కన్సొలేషన్ బహుమతి విజేతలకు పోస్టుద్వారా తెలియజేయబడును.

చీస్‌బ్రో పాండ్స్ ఇంక్.
(పరిమితమైన బాధ్యతతో అమెరికాలో స్థాపింపబడింది)

JWT.P. 4172

దిగ్విజయమైన 3 వ వారం
విజయవాడ - శ్రీనివాసలో
2 వ వారం ప్రదర్శింపబడుచున్నది
రాజమండ్రి — విజయ

సంతోష్ ప్రొడక్షన్సువారి
కింగ్ కాంగ్
దారాసింగ్, కుంకుం, కింగ్‌కాంగ్,
—పూర్ణా ప్రొడక్షన్స్ విడుదల
Varieties



నాట ఆంధ్రసీమను బహమనీ సుల్తానుల బారినుంచి రక్షించి - జాతిరక్షకునిగా, ధర్మసంస్థాపకునిగా కీర్తిగాంచి - కవిగా, కళాపోషకునిగా వ్యాయరక్షకునిగా ఖ్యాతి పొంది - ఆంధ్రభోజుడని బిరుదు వహించి ఘనతకెక్కిన శ్రీకృష్ణదేవరాయలు - తనను కన్నకొడుకు కన్న మిన్నగా చూచుకునే ఆమహామంత్రి తిమ్మరుసు తన కన్నకొడుకును హత్యచేశాడని - ఆయన కన్నులు తీయించి వెయ్యడానికి ఆజ్ఞయిచ్చాడంటే అది నమ్మదగ్గ విషయమా? కరుణాసముద్రుడూ, కళాపోషకుడూ ఐన కృష్ణరాయలు అంత క్రూరత్వానికి పాల్పడతాడా?? మరి, ఈదుర్ఘటన ఎట్లా సంభవించినది

గౌతమీ వారి
మహామంత్రి
తిమ్మరుసు
చూడండి!!!

హాయైన చిరునవ్వు

కృష్ణా మిఠాయిలను మీ బిడ్డలకు యిచ్చి వారు సంతోషిస్తుంటే మీరు చూచి ఆనందించండి.

Krishna
CHOICE QUALITY
SWEETS
KCP
తయారు చేయువారు:—
కె. సి. పి. లిమిటెడ్.
38, మౌంట్‌రోడ్డు, మద్రాసు - 6.
K.C.V.13-9A

భారతీయ వస్త్రాల మూలంగా ఒక రాజు తన కిరీటాన్నే గోల్పోయాడు!

అది పార్థియను యుద్ధాల కాలంలో జరిగింది. తమ విజయోత్సవాలలో, రోమనులు, ఓడిపోయిన ఆర్మేనియా రాజు టిరిడాటస్‌ను తన కిరీటాన్ని రోమను చక్రవర్తి పాలరాతి విగ్రహపు పాదాల ముందు పెట్టమన్నారు!
ఇంతకీ వస్త్రాలతో దీనికి ఏమి సంబంధం?
అయితే చదవండి!
రోముకూ, భారతదేశానికీ మధ్యగల ప్రధానమైన వర్తక మార్గాలను సంరక్షించేటందుకే, రోమనులు పార్థియను యుద్ధాలు పోరాడారు. భారతదేశపు విలాస వస్తువుల రోమును చేరే–సముద్ర, భూమార్గాల కోసమే ఈ యుద్ధాలు జరిగాయి. ఈ విలాస వస్తువులు అన్నింటిలోనూ రోమనుల హృదయాలను చూరగొన్నవి. భారతదేశపు అతి సున్నితమైన, అత్యంత అందమైన డిజైనుగల మస్లిం! ఈ నాడు కూడా భారతీయ వస్త్రాలకు విదేశాలలో గిరాకీ వుంది. ఈ నాడు సాంప్రదాయ సిద్ధమైన నైపుణ్యాలకు, ఆధునాతన ఉత్పత్తి విధానాలు సాయపడుతున్నాయి. వీటి మూలంగా మన వస్త్రాలు ప్రపంచంలో అత్యుత్తమ వస్త్రాలలో ఒకటిగా పేరు పొందినాయి.

రాజేశ్ టెక్స్‌టైల్ మిల్స్ లి.,
ఫెర్గుసన్ రోడ్డు, బొంబాయి-13
రోహిత్ గ్రూపు పరిశ్రమ

"చైనా పాకిస్తాన్‌లతో యుద్ధం చేయము"

వారే ఎదుర్కొంటే బలప్రయోగం చేస్తామని నెహ్రూ స్పష్టీకరణ

ఢిల్లీ, ఆగస్టు 13—

"చైనా పాకిస్తాన్‌లతో భారతదేశం యుద్ధం కోరడంలేదు. కానీ వారే ఎదుర్కొంటే మాత్రం మా బలాన్నంతా ప్రయోగించి మా సరిహద్దులను మేము సంరక్షించుకొంటాము." అని ప్రధాని శ్రీ నెహ్రూ స్పష్టం చేశారు.

భారత సేవక్ సమాజ్ స్థాపన దినోత్సవంలో మాట్లాడుతూ భారతదేశ విదేశాంగ విధానం పాకిస్తాన్‌ను నాశనం చేసే లక్ష్యంతో రూపొందించారన్న పాకిస్తాన్ అధ్యక్షుడు శ్రీ అయూబ్ ఖాన్ విమర్శను శ్రీ నెహ్రూ ఖండించారు.

ఘనమైన ఆధునిక ఆయుధాలు ఉన్నాయి: ప్రజలకు అభయం

"సర్వవినాశం చేయగల ఆధునిక ఆయుధాలు గల ఈ కాలంలో భారతదేశం పొరుగుదేశాలతో యుద్ధాన్ని కోరదు. ఈ యుద్ధంవల్ల ఏదో ఒక పక్షానికి విజయం కలగడానికి బదులు ఉభయ పక్షాలు సర్వనాశనమవుతాయి. కానీ యుద్ధంలోకి దిగే పరిస్థితిని పొరుగుదేశాలే కల్పిస్తే తప్పనిసరి అయిన పక్షంలో భారతదేశం కూడా బలప్రయోగానికి వెనుదీయదు. అత్యాధునికమైన ఆయుధాలు సర్వసమగ్రమైన యుద్ధ సరంజామా మన సైన్యాలకూ ఉన్నాయి.

"ప్రజలు ఈ విషయంలో భయపడవలసిన పనిలేదు. కృతనిశ్చయులై ధైర్య సాహసాలతో ఎటువంటి ప్రమాద పరిస్థితినైనా ఎదుర్కొనడానికి సంసిద్ధులు కావాలి. దీనితోపాటు దేశ పునర్నిర్మాణానికి ఆర్థికాభివృద్ధికి కూడా కృషి చేయాలి. ప్రతిఒక్కడూ రోజుకు ఒక అణా విలువగల సరుకులను ఉత్పత్తి చేసినా చాలు తృతీయ పంచవర్ష ప్రణాళికకు అవసరమైన ఖర్చులను భరించవచ్చు.

పాకిస్తాన్‌కు ఎట్లా నచ్చచెప్పాలో తెలియదు

"పాకిస్తాన్‌ను నేను ద్వేషిస్తున్నాననీ; నాశనం చేయాలని ప్రయత్నిస్తున్నాననీ శ్రీ అయూబ్ భావిస్తున్నట్లు వారి ప్రకటనవల్ల అర్థమవుతోంది. నాకా ఉద్దేశంలేదని వారికి ఎట్లా నచ్చచెప్పాలో తెలియడంలేదు. పాకిస్తాన్ ఒకప్పుడు భారతదేశంలో అంతర్భాగమే. పాకిస్తానీలు భారతీయుల రక్తం పంచుకు పుట్టినవారే. పాకిస్తాన్‌కు అపకారం చేయడం మనకు మనం అపకారం చేసుకోనడమే.

"ఉత్తరదిశన చైనావారు కూడా మన లడక్‌లోకి దురాక్రమణ జరిపి అది తమ భూభాగమే అని మొండివాదన చేస్తున్నారు.

"పాకిస్తాన్ చైనాల దురాక్రమణ విస్తరించుకోకుండా మనం జాగ్రత్తపడాలి. ఇందుకు బయటి సహాయం వల్ల ప్రయోజనంలేదు. స్వయం సహాయం ద్వారా స్వతంకాళ్లపై నిలబడగల శక్తిని క్రోడీకరించుకోవాలి. ఇందుకు భారత జాతి అంతా కృషిచేయవలసి ఉన్నది.

"ప్రపంచంలో కొత్త పరిణామాలు వస్తున్నాయి. మనం మన పాత పద్ధతులు వదలి కొత్తకు అనుగుణంగా మారాలి. లేని పక్షంలో ప్రమాదాలను ఎదుర్కొనవలసి వస్తుందని గతంలో మనం సంపాదించిన అనుభవంవల్లనే స్పష్టమవుతున్నది. యుద్ధాలవంటి సమస్యలను ఎదుర్కోవలసి వచ్చే ముందుగానే ఆర్థికాభివృద్ధి, ఆహారం తదితర సమస్యలను పరిష్కరించుకోవాలి. జీవన ప్రమాణాల స్థాయి పెంచుకోవాలి. ప్రజలందరి నిరంతర నిర్విరామకృషి వల్లనే ఇది సాధ్యం."

మంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా కూడా మాట్లాడారు. "తిండి, బట్ట, గృహం, విద్య, ఉద్యోగం, ఆరోగ్యం—ఈ అవసరాలు ప్రతి ఒక్కరికీ తీరాలి. ఇందుకు సామ్యవాద సరళి సమాజ స్థాపన ఒక్కటే మార్గం" అని విజ్ఞప్తి చేశారు.

ఉ. ప్రదేశ్ ప్రభుత్వ పన్నుల విధానం

ప్రతిఘటనకు ప్రతిపక్షాల సంకల్పం

లక్నో, ఆగస్టు 12—ఉత్తరప్రదేశ్ ప్రభుత్వ పన్నుల విధానానికి వ్యతిరేకంగా సెప్టెంబరులో అన్ని ప్రతిపక్షాలు ఒక ప్రదర్శనం జరపాలని సంకల్పించినవి.

సెప్టెంబరు 10 తేదీ శాసనసభ భవనం వద్ద అలాంటి ప్రదర్శనం జరిపేందుకు సంప్రదింపులు సాగుతున్నట్లు శాసనసభలోని ప్రజా సోషలిస్టు, కమ్యూనిస్టు నాయకులు వేర్వేరుగా చెప్పారు.

పన్నుల వ్యతిరేక ఉద్యమం ప్రారంభించాలని కూడా ఆలోచిస్తున్నట్లు చెప్పారు. ఈ ఆందోళన శాసనోల్లంఘనం లేదా శాంతియుత ఎత్తా ప్రవాహంగా సాగవచ్చునని తెలియజేశారు.

ప్రణాళికా ఖర్చులకు అదనపు పన్నులు విధించే బదులు పంచదార పరిశ్రమను జాతీయం చేయడం మొదలగు చర్యలు తీసుకోవచ్చునని ఉభయ నాయకులు సూచించారు.

Printed and Published by S. V. Swamy B.A., on behalf of Andhra Prabha Limited and Printed at Andhra Prabha Press and published at Chittoor. Editor Neelamraju Venkataseshaiah.

పాకిస్తాన్ ముస్లింలీగ్ ఎన్నికలు

సెప్టెంబరు 29 న కార్యవర్గం చర్చ

ఢక్కా, ఆగస్టు 12—పాకిస్తాన్ ముస్లిం లీగ్ కార్యవర్గం సెప్టెంబరు 29 వ ఢక్కాలో సమావేశమై కొత్త అధ్యక్షుని, కార్యదర్శిని ఎన్నుకోవటం, ముస్లింలీగ్ మహాసభ ఏర్పాటు చేయడం మొదలైన విషయాలు చర్చించవలసి ఉన్నదని నిన్న యిచట ప్రకటించారు.

నిన్న ప్రొక్షిప్త పాకిస్తాన్ నాయకుల మధ్య సంప్రదింపులు జరిగిన మీదట పై ప్రకటన చేశారు. మాజీ రాష్ట్ర లీగ్ నాయకుడు నూరల్ అమీన్‌ను తిరిగి చేర్చుకోవడం లీగ్ పునరుద్ధరణ కలాపం మొదలైన విషయాలపై జరిగిన చర్చల సారాంశం బైలుపడలేదు. లీగ్ అధ్యక్షుడు అబ్దుల్‌ఖయ్యూంఖాన్ దేశరక్షణ చట్టం క్రింద ప్రస్తుతం డిటెన్షన్‌లో ఉన్నారు. ఆ విషయం కూడా నిన్న తీవ్రంగా చర్చించారట.

అవామీలీగ్ నాయకులు కూడా తూర్పు పాకిస్తాన్‌లో తమవారితో సంప్రదింపులకై ఇచటికి వచ్చారు. ఈ పక్షనాయకుడు మాజీ ప్రధాని సుహ్రావర్ది గత జనవరి మాసాంతం నుండి కరాచీ జైలులో నిర్బంధంలో ఉన్నారు.

భారత ఆఫ్రికా మైత్రీ సంఘ స్థాపన

అపార్థాల నివారణకు ప్రయత్నం

నైరోబి, ఆగస్టు 12—భారత ఆఫ్రికా దేశాల మైత్రీ సంఘ స్థాపనకై ఏర్పడిన అపార్థాలను పోగొట్టే నిమిత్తం తూర్పు ఆఫ్రికాలోని భారత కమీషనర్ శ్రీ కె. ఎఫ్. ఖిల్నాని కెన్యా ఆఫ్రికా ప్రజల ప్రజాస్వామ్య సంఘాధ్యక్షుడు శ్రీ రోనాల్డ్ ఎన్‌గ్లాతో సమావేశానికి అవకాశం కోరారు.

ఇక్కడి భారత దౌత్యవర్గం కెన్యా అంతరంగిక రాజకీయాలలో జోక్యం కలిగించుకుంటున్నట్లు శ్రీ ఎన్‌గ్లా చేసిన ఆరోపణలకు సమాధానం ఇస్తూ శ్రీ ఖిల్నాని ఆయనకు వ్రాసిన లేఖలో పై అభ్యర్థన చేర్కొన్నారు.

శ్రీ ఎన్‌గ్లా లేఖ ధోరణికి దానిలోని వ్యాఖ్యలకు తను బాధపడినట్లు, అపార్థాల వల్ల ఇవి ఏర్పడి ఉండవచ్చునని తను వూహిస్తున్నట్లు శ్రీ ఖిల్నాని చెప్పారు. ఇప్పటికి మిగిలిన అపార్థాలను తొలగించే నిమిత్తం శ్రీ ఎన్‌గ్లాను సంతోషంగా కలుసుకొని మాట్లాడగలనని కూడా చేర్కొన్నారు.

పాకిస్తాన్ పార్టీకి రు.50000 ఇస్తామనలేదు

మాలిక్ ప్రకటనపై లాహోర్ అమెరికా దౌత్యాలయ ఖండన

కరాచీ, ఆగస్టు 13—"పాకిస్తాన్‌లో కొత్తగా ఏర్పడిన—అలీజమీహూర్ పక్షానికి కమ్యూనిజం ప్రతిఘటించటానికి తమకు అవకాశమిస్తే రు. 50000 లు ఇస్తామని అమెరికన్ దౌత్యాధికారులు చెప్పారంటూ పార్టీ కార్యదర్శి జహీద్ మాలిక్ చేసిన ప్రకటనలో నిజం ఎంతమాత్రమూ లేదు. ఇది నిరాధారమైన మాట. కేవలం బాధ్యతా రహితంగా దుర్బుద్ధితో చేసిన ప్రకటన. అమెరికా పాకిస్తాన్‌ల సత్సంబంధాలను చెడగొట్టేందుకు చేస్తున్న శుద్ధ మూర్ఖప్రయత్నం" అని లాహోర్‌లోని అమెరికన్ దౌత్యాలయం నిన్న ఒక ప్రకటన చేసింది.

గత శుక్రవారంనాడు జహీద్ మాలిక్ ఒక బహిరంగ సభలో ప్రసంగిస్తూ పాకిస్తాన్‌లోని ఇద్దరు అమెరికన్ దౌత్యోద్యోగులు తమ పార్టీకి రు. 50000 లు ఇస్తామని ఆశలు చూపినట్లు వారి పేర్లు కూడా చెప్తూ ప్రకటించినమీదట లాహోర్‌లోని అమెరికా దౌత్యాలయం ఈ ఖండన ప్రకటించింది.

(ఈ ఉద్యోగులు పాకిస్తాన్‌లో విచ్ఛిన్నకర కృత్యాలలో పాల్గొంటున్నందున అమెరికా దౌత్యాధికారికి అభ్యంతరం తెలుపవలసిందిగా మాలిక్ పక్ష అధ్యక్షుడు అయూబ్‌ఖాన్‌ను కోరటం కూడా జరిగింది.)

అంతర్జాతీయ నాజీపార్టీ నాయకుడుగా జోర్డాన్

వాషింగ్టన్, ఆగస్టు 12—బ్రిటన్ జాతీయ సామ్యవాదోద్యమం నాయకుడు శ్రీ కోలిన్ జోర్డాన్‌ను "అంతర్జాతీయ నాజీ ఉద్యమం" నాయకుడుగా నియమించినట్లు అమెరికా నాజీ పార్టీ నాయకుడు శ్రీ జార్జి లింకన్ రాక్‌వెల్ చెప్పారు.

బ్రిటన్‌లో తను 13 రోజుల పర్యటన విశేషాలను తెలియజేస్తూ శ్రీ రాక్‌వెల్, ఇకపై శ్రీ జోర్డాన్ ఇచ్చే ఆదేశాలను తాను నిర్నిబంధంగా అనుసరిస్తానని అన్నారు.

అనుమతించిన కాలానికంటే ఎక్కువకాలం బ్రిటన్‌లో నిలిచినందుకు గాను శ్రీ రాక్‌వెల్‌ను గత గురువారంనాడు లండన్‌లో అరెస్టు చేసి, బలవంతాన అమెరికాకు త్రిప్పిపంపారు.

నెల్లూరు, మద్రాసు, వేలూరు, బెంగుళూరు పేట్లు

మద్రాసులో సంప్రతింపు వేళ వివరాలు, వేలూరులో సంప్రతింపు వేళ తేదీల వివరాలు దయచేసి గమనించుడు.

మీ వ్యాధులకు
కవిరాజ్
పండిత్
దుర్గాదత్తశర్మ
వైద్యవాచస్పతిని

దిగువ చోట్లలో సంప్రతించండి.
1. నెల్లూరు ప్రతినెల 14 వ తేదీ (ఉ. 7—30 నుండి మ. 1—30 గం. వరకు) అజంతా హోటలు, ట్రంక్‌రోడ్డు. ఫోను నెం. 100.
2. మద్రాసు ప్రతినెల 14 వ తేదీ (సా. 4 గం. నుండి రా. 7—00 గం. వరకు) 15వ తేదీ (ఉ. 7—30 నుండి మ. 12—30 గం. వరకు,) తిరిగి 28 వ (ఉ. 7—30 నుండి మ. 3—00 వరకు.) ఉడ్‌లాండ్సు హోటలు. ఎడ్వర్డు ఇలియట్సు రోడ్డు, మైలాపూరు, ఫోను నెం. 86461.
3. వేలూరు ప్రతి నెల 15వ తేదీ (సా. 4 గం. నుండి 6-30 గం. వరకు) అజీజ్‌మహల్సు, చునాంబుకార వీధి, ఫోను నెం. 123.
4. బెంగుళూరు ప్రతినెల 16వ తేదీ (ఉ. 7-30 గం. నుండి మ. 12-30 గం. వరకు సా. 4 గం. నుంచి 7. గం. వరకు) మళ్లీ 27 వ తేదీ (ఉ. 10 గం. నుండి మ. 6 గం. వరకు) మద్రాసు ఉడ్‌లాండ్సు హోటలు 5 సంపంగి టాంక్‌రోడ్, ఫోను నెం. 2161.

వీరు వేళకు సరిగా హాజరయ్యేందుకు విమానంలో ప్రయాణం చేస్తారు.

పై షెడ్యూలు గమనించి ఈ దిగువ జబ్బులకు ఆరితేరిన వీరి సలహా పొందండి:

గుండెజబ్బు, నరముల బలహీనత, జీర్ణ సంబంధమైన వ్యాధులు, ఉన్మాదము, అతిమూత్ర వ్యాధి, హిస్టీరియా, ఉబ్బసము, బొల్లి, సైనస్, బోదవ్యాధి, ఫిస్టులా, మూలవ్యాధి, రక్తం విషమెక్కుట తదితర క్లిష్ట వ్యాధులకు.

NAVRATNA-KALPA PHARMACY
Jullundur City, India.
8

తేలిక వాయిదాలు
అదనపు ధర లేకుండా..

● ఈ అవకాశము కొద్ది కాలము వరకే
● అన్ని ఉషా సీలింగ్ ఫ్యానులకు ఇంట కొలతలకు తేయింగులుండి దీర్ఘ జీవితమును నిశ్చితపరచునని జ్ఞాపకముంచుకోండి.
● వరకులకు సమీపములోనున్న ఉషా డీలరును కలవండి.

ఉషా
ఇప్పుడే కొనండి — నీడమ్ములకు అత్యధిక ఆనాదరణీయమైన పంకా
జే ఇంజనీరింగ్ వర్క్సు లిమిటెడ్, కలకత్తా
48-47 TBL

ఏజెంట్లు:— మెసర్స్, ఉషా సేల్సు ప్రైవేట్ లిమిటెడ్, 120, ఆర్మీనియన్ స్ట్రీట్, మద్రాసు—1.

మీ యొక్క లివరును ఉత్సాహపరచుము
బై-కో లేట్సు ను
దినచర్యగ సేవించుము

నూతన టేంపర్-ప్రూఫ్‌తో సీలు చేయబడినది

మార్టిన్ అండ్ హారిస్ (ప్రైవేట్) లిమిటెడ్,
మర్కెంటైల్ బిల్డింగ్సు, లాల్ బజారు, కలకత్తా—1.

ఆహారంలోని క్రొవ్వువల్ల మీ ఆరోగ్యానికి కలిగే ఫలితాలు మీ కేమి తెలుసును?



మీ డాక్టరు చెబుతారు:

● విశేషం గుండె జబ్బులకు సంపూర్ణమైన క్రొవ్వులు కారణమని గట్టిగా నిరూపింపబడక పోయినా, అవి కొంతవరకు దోహదకారులని అంగీకరింప బడింది.
● అసంపూర్ణమైన అనేక క్రొవ్వు ద్రవ్యములు అధికంగా కలిసి ఉన్న నూనెలు, హెచ్చు రక్తపుపోటు జబ్బులను శమనపరచగలవని తోస్తున్నాయి.
● ఇవే నూనెలు, వాటితో అవసరమైన క్రొవ్వు ద్రవ్యములు ఎక్కువగా ఉన్నంత మాత్రాన, గుండె జబ్బులను కలిగించవు.

పవరెన్ మార్కు పరిశుద్ధమైన నూనె మేము గొప్పగా చెప్పుకొనవలసి లేదు. అయితే శరీరంలో కొలెస్టరాల్ అనే ద్రవమును అసంపూర్ణమైన అనేక క్రొవ్వు ద్రవ్యములు విశేషంగా కలిసివుంది ఈనాడు మార్కెటులో అమ్మబడుతున్న నూనెలలో ఇదికూడ ఒకటని మాత్రం చిత్తశుద్ధిగా చెప్పగలము. ఇంతేగాకుండా పవరెన్ మార్కు పరిశుద్ధమైన నూనె నమ్మకమైన వంట పాధనము. అది చాలా రుచిగా ఉంటుంది.

నేడే ఒక డబ్బా కొనండి 4, 2, 1 కిలోగ్రాములలోను, 15.5 కిలోగ్రాములలోను దొరకును.

ఇది OK ఉత్పత్తి
తయారీ:
ది ఈస్ట్ ఏషియాటిక్ కంపెనీ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్, మద్రాసు.
EAZ-1187 TG

Regd. No. A-4 THE LARGEST CIRCULATED TELUGU DAILY ★ ★ ANDHRA PRABHA, CHITTOOR



ఆంధ్రప్రభ

ఎడిటర్: నీలంరాజు వెంకట శేషయ్య 802497

SIMULTANEOUSLY PUBLISHED FROM CHITTOOR & VIJAYAWADA



సంపుటి: 25 — సంచిక: 224 ★ చిత్తూరు: బుధవారం 15-8-1962 ★ 20 పేజీలు — వెల: 15 నయాపైసలు

జాతీయసమైక్యతను భగ్నంచేసేశక్తులు బలీయమవుతున్నాయి

అవినీతి పెరిగిందని గవర్నర్ హెచ్చరిక

ఆర్థిక ప్రగతికి సుపరిపాలన అవసరమని వివరణ

హైదరాబాద్, ఆగస్టు 14—

"ఆర్థిక ప్రగతికి తోడు మన దేశ భవిష్యత్తుకు ప్రమాదాన్ని కలిగించే దుష్ట శక్తులు ఉన్న విషయాన్ని విస్మరించలేము. అవినీతి, బంధుప్రీతి అన్నిచోట్లా అలముకొని ఉ[illegible] మనలో చాలామందికి బాధ్యతలను గురించి తెలియదు. మన వ్యాపారులలో చాలామంది వారు అమ్మే పదార్థాల నాణ్యంతో సంబంధం లేకుండా ఎక్కువలో ఎక్కువ లాభాలను మాత్రమే గణించాలనే దృక్పథం ఉండడం చాలా శోచనీయం. పెద్దపెట్టున బ్లాక్‌మార్కెటింగు, కల్తీలు జరుగుతున్నాయని ఎన్నో ఫిర్యాదులు ఉన్నాయి. మన జాతీయ సమైక్యతకు భంగకరంగా ఉప జాతీయ తత్వాలు బలాన్ని పుంజుకుంటున్నాయి" అని గవర్నరు శ్రీ భీంసేన్ సచార్ స్వాతంత్ర్య దినోత్సవాల సందర్భంగా సందేశం ఇచ్చారు.

[illegible] చెప్పారు: స్వాతంత్ర్యం [illegible] 15 సంవత్సరాలు పూర్తి అయ్యాయి. మన జాతి చరిత్రలోని యీ కొద్ది సంవత్సరాలలోనే మన ఆర్థికాభివృద్ధిలో చెప్పుకోదగిన పురోభివృద్ధిని సాధించాం. ఇందుకు సమర్థవంతుడైన ప్రధాన మంత్రి శక్తివంతమైన నాయకత్వానికి కృతజ్ఞతలు. మన జాతీయ ఆదాయం నిలకడగా పెరుగుతున్నది. మన ప్రజలు, ప్రత్యేకంగా గ్రామీణ ప్రజలు ఆరోగ్యకరమైన ఉత్తమ జీవనానికి ప్రయత్నం చేయడంలోనే సౌభాగ్యవంతమైన ఫలితాలు ప్రతిఫలిస్తున్నాయి. ఇది ఉత్తమమైన మార్గమే. ఐతే కఠినమైన, సుదీర్ఘమైన ప్రయాణం ఇంకా మనం చేయాల్సి ఉంది. ఇది మనకు జటిలమైన సమస్యకాదు. ఎందుకంటే గమనాన్ని చేరుకోడానికి మనం కృతనిశ్చయులమై యున్నాము. శాంతియుత పరి

(మిగతా 2 వ పేజీలో)

త్రిపుర సరిహద్దులో పాక్ సేనల సమీకరణ

అగర్తల, ఆగస్టు 14—త్రిపుర రాష్ట్రంలో భారత సరిహద్దు పట్టణం అయిన బెలోనియాకు ఎదురుగా రాంఘర్ వద్ద విశేషంగా పాకిస్తాన్ సైనికులను కేంద్రీకరించినట్లు నిన్న ఇక్కడ తెలిసింది.

సబ్రూం పరిహద్దు పొడవున తమ సేనలను సమీకరించడమేగాక త్రిపురనుండి తూర్పు పాకిస్తాన్‌లో ప్రవహించే ఫెని నది జలాలను మళ్లించేందుకు పాకిస్తానీలు ఒక కట్ట నిర్మించడం ప్రారంభించినట్లు కూడా తెలుస్తున్నది.

సెలవు

స్వాతంత్ర్య దినోత్సవం నిమిత్తం ఆగస్టు 15 వ తేది బుధవారం సెలవు. కాబట్టి ఆగస్టు 16 వ తేది గురువారం 'ఆంధ్రప్రభ' వెలువడదు. —మేనేజరు.

డా. రాజేంద్రప్రసాద్‌కు అస్వస్థత

హైదరాబాదు, ఆగస్టు 14—మాజీ రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్రప్రసాద్ నిన్నటికంటె కొంత సుస్థిగా ఉన్నారు. మలేరియాజ్వరం అయి ఉంటుందని వైద్యులు అనుమానిస్తున్నారు. నిన్న ఉష్ణం 101 డిగ్రీలు. ఈ దినం 99 డిగ్రీలకు తగ్గింది.

వారి ఆంతరంగిక వైద్యుడు డాక్టర్ శ్రీ వత్సన మరి ఇద్దరు స్థానిక వైద్యులు చికిత్స చేస్తున్నారు. రక్తాన్ని పరీక్షించడానికి పంపారు. ఫలితం ఇంకా అందలేదు. డాక్టర్ ప్రసాద్ ఆరోగ్యాన్ని గురించి ఏమంత గాబరా పడవలసిన అవసరంలేదనీ, నిన్నటికన్నా ఈ దినం కొంత నెమ్మదిగానే ఉన్నారనీ ఆంతరంగిక కార్యదర్శి శ్రీ భాటియా తెలియజేశారు.

డాక్టర్ రాజేంద్రప్రసాద్ హైదరాబాదుకు వచ్చినప్పటినుంచీ కొంత బరువు పెరిగిందనీ, ప్రస్తుతం చాలసలకూ తిరుగుతున్నారనీ, ఇక్కడి వాతావరణం చాల హాయిగా ఉన్నదనీ ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి అన్నారు.

సింహళంలో చైనా రాయబారిగా షేక్ కే సి

కొలంబో, ఆగస్టు 14—సింహళంలో చైనా రాయబారిగా శ్రీ షేక్ కే సిని నియమించినట్లు ప్రకటించారు.

పంచాయతీ రాజ్యంలో ఖర్చుకాక డబ్బు వమ్ము

సుమారు 14 కోట్లు పోయిందట

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

ప్రొద్దుటూరు, ఆగస్టు 14—

"రాష్ట్రం మొత్తంపై సుమారు 6 మొదలు 8 కోట్ల రూపాయలు పంచాయతీ సమితులలో ఖర్చు కాక నిల్చిపోయినవి. అనధికారుల జాప్యంవల్ల కేంద్ర ప్రభుత్వానికి లెఖ్ఖలు సకాలంలో పంపనందున సుమారు 14 కోట్ల రూపాయలు రాకుండా నిల్చిపోయినవి" అని మంత్రి డా॥ చెన్నారెడ్డి తెలియజేశారు.

ప్రణాళికాశాఖ మంత్రి డాక్టర్ ఎం. చెన్నారెడ్డి జమ్మలమడుగు పంచాయతీ సమితి సభ్యుల

(మిగత 2 వ పేజీలో)

ఉత్తర ప్రదేశ్ మంత్రివర్గం

అవిశ్వాస తీర్మానం ఓటమి

లక్నో, ఆగస్టు 14—శ్రీ చంద్రభాను గుప్తా మంత్రివర్గంపై ప్రతిపక్షాలు తెచ్చిన అవిశ్వాస తీర్మానాన్ని రెండురోజుల చర్చ తర్వాత ఉత్తరప్రదేశ్ శాసనసభ నిన్న నిరాకరించింది. తీర్మానానికి వ్యతిరేకంగా 252 వోట్లు, అనుకూలంగా 136 వోట్లు వచ్చినవి.

శాసనసభలోని 6 ప్రతిపక్షాలు, స్వతంత్రులు కలిసి సంయుక్తంగా రూపొందించిన అవిశ్వాస తీర్మానాన్ని ప్రతిపక్ష నాయకుడు శ్రీ యాదవేంద్ర దత్తా గత శుక్రవారం సభలో ప్రతిపాదించారు.

చర్చకు ముఖ్యమంత్రి శ్రీ గుప్తా సమాధానమిస్తూ తన మంత్రివర్గాన్ని సమర్థించారు. కొత్తగా తలపెట్టిన పన్నుల విషయమై ప్రభుత్వాన్ని సమర్థించడం యీ తీర్మానంలోని నిజ ఉద్దేశమని చెప్పారు.

ప్రభుత్వం యింతవరకు కొత్తపన్నుల విషయమై ఏ ప్రకటన చేయలేదని, కాని ప్రతిపక్షాలు పన్నుల విధింపుకు ముందుగా అడ్డు కలిగించినట్లు వివరించారు.

ప్రణాళికల అమలుకు ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉన్నదని అందుకు ద్రవ్యవనరులు అన్వేషించవలసి ఉన్నదని చెప్పారు.

ప్రతిపక్షాలు ఆందోళన చేసే ఎడల శాంతిభద్రతల సమస్యలు ఏర్పడినప్పుడు ప్రభుత్వం శాంతిభద్రతలను కాపాడవలసి ఉంటుందని అన్నారు.

పంచదార పరిశ్రమను జాతీయం చేయడం వంటి విషయాలను కేంద్ర ప్రభుత్వం నిర్ణయిస్తుంది కాబట్టి తన ప్రభుత్వం పంచదార పరిశ్రమను జాతీయం చేయజాలదని చెప్పారు.

పెద్ద జీతాలతో రాష్ట్ర ప్రభుత్వం అంతమంది మంత్రులను నియమించడంలో ఔచిత్యాన్ని గూర్చి పలువురు ప్రతిపక్ష సభ్యులు అడ్డుప్రశ్నలు వేశారు.

రాష్ట్ర పరిమాణాన్నిబట్టి పార్లమెంటరీ కార్యదర్శులు గాక మంత్రుల సంఖ్య హెచ్చుకాదని శ్రీ గుప్తా ఖండించారు.

ప్రతిపక్ష సభ్యులు అదేపనిగా అడ్డుతగులుతుండగా రెవిన్యూ మంత్రి శ్రీ హుకుంసింగ్ మాట్లాడుతూ ప్రభుత్వాన్ని అభిశంసించే నిమిత్తం ఏర్పడిన ప్రతిపక్ష కూటమిని అవహేళన చేశారు. వారి ప్రయత్నం ఎన్నడు నెగ్గదని కూడా చెప్పారు.

అవిశ్వాస తీర్మానంపై వోట్లు తీసుకున్న పిదప సభ యీ నెల 20 తేదీవరకు వాయిదా పడింది.

కొత్త దుత్తలు నేతిని పీల్చేస్తాయి!

చిత్తూరు, ఆగస్టు 14—

"అత్తగారు ఉపయోగించే నేతి దుత్త పాతది అని కోడలు ఆక్షేపించిందట. అందువల్ల కొత్త దుత్త నొకదాన్ని తెచ్చి, దానిలో నెయ్యిపోయగా, ఆ కొత్త దుత్త ఆ నేతిలో కొంత భాగాన్ని పీల్చి వేసిందట. ఇది మంచి దుత్త కాదనుకుని, మరొక కొత్త దుత్తను తెచ్చి దానిలో నెయ్యి పోయగా, అది మరికొంత నేతిని పీల్చివేసిందట. కొత్త దుత్తల వలన నెయ్యి హరించుకుని పోతుంది. కొత్త పార్టీలు మన రాజకీయ సుస్థిరతను హరించి వేస్తాయి. అందువలన పాతదుత్తలాంటిది, అనుభవం గడించుకున్నది అయిన కాంగ్రెసుకే ప్రజలు ఓట్లు వేసి గెల్పించాలి"—చిత్తూరు లోక్ సభ స్థానం ఉపఎన్నికలో ప్రజలకు మైసూరు రెవిన్యూ మంత్రి శ్రీ ఎం. వి. కృష్ణప్ప విజ్ఞప్తి.

చౌ ఎన్‌లైతో ఇప్పట్లో సమావేశావకాశం లేదు

జరిగితే తనకు సంతోషమేనని విలేఖరులగోష్ఠిలో నెహ్రూ వెల్లడి

ఢిల్లీ, ఆగస్టు 14—

"చైనా ప్రధాని చౌ ఎన్‌లైను ఇప్పట్లో నేను కలుసుకొని సంప్రదించే అవకాశం ఏదీ నాకు కన్పడటం లేదు. కాక సమావేశం జరిగే అవకాశమేదైనా ఉంటే నేనూ సంతోషంతో సిద్ధపడతాను. కాని అట్టిదేదీ కనపడదు" అని ప్రధాని నెహ్రూ నేడు విలేఖరుల గోష్ఠిలో తెలిపారు.

"లోక్‌సభలో కొందరు సభ్యులవలె, మరీ అంత ముబ్బరానితనాన్ని అతిగా ఆచరించటం నాకు సహించదు. నేను చైనా రాయబారి వెళ్లిపోతుంటే విందుచేశానని కొన్ని పత్రికలు కూడా ఆక్షేపించ సాగాయి. వీరి భావాలకూ నా భావాలకూ పొంతనలేదని చెప్పటానికి విచారిస్తున్నాను" అని నెహ్రూ అన్నారు.

చైనాతో సరిహద్దు సమస్యపై సంప్రదించటానికి "సరిహద్దున ప్రతిష్టంభన తొలగించే మార్గాలకై సంభాషణలకు సిద్ధమని" మీరు నిన్న లోక్‌సభలో చెప్పినదానికి తేడా ఏమిటో వివరిస్తారా అని ఒక విలేఖరి అడిగిన మీదట "సంభాషణలంటే ఎక్కడైనా జరగవచ్చు. అవకాశాలు ఏమి ఉంటాయో తరచిచూచేందుకు జరిగేదది అందువేత సంభాషణల పరిధి విస్తృతం. అంతకన్నా ఘనిష్ఠమైన విషయాలపై సంప్రదింపులకు తగిన వాతావరణాన్ని ఇవి కల్పిస్తాయి" అని ప్రధాని నెహ్రూ అన్నారు.

(మిగత 2 వ పేజీలో)

రష్యావారు మూడు స్పుత్నిక్‌లు పంపారా?

స్టాక్‌హోం, ఆగస్టు 14—

రోదసీనుంచి మూడు రకాల సంకేతాలు మూడు స్పుత్నిక్‌లనుంచి వస్తున్నట్లు వస్తున్నాయనీ, ప్రస్తుతం 3 స్పుత్నిక్‌లు రోదసీలో పరిభ్రమిస్తూ ఉండి ఉండవచ్చుననీ, స్వీడన్‌లోని ఎంకోపింగ్ పరిశీలక కేంద్రం నిపుణుడు ప్రకటిస్తున్నాడు, మూడో స్పుత్నిక్ మనిషి లేని స్పుత్నిక్ అయివుంటుందని ఊహ. ఈపాటికి నికొలాయేవ్, పొపొవిచ్ దిగివచ్చే ప్రయత్నంలో ఉంటారని గూడా వీరు చెప్తున్నారు.

ది భారత లక్ష్మి బ్యాంకు లిమిటెడ్

స్థాపితం: 1929 — షెడ్యూల్డు: 1946

సెంట్రలు ఆఫీసు: 20, గోవిందప్ప నాయక వీధి, మద్రాసు—1.

రిజిస్టర్డు ఆఫీసు: 22/77, డాక్టర్ పట్టాభి రోడ్డు, మచిలీపట్టణము.

మద్రాసు బ్రాంచి: 6, గోవిందప్ప నాయక వీధి.

బ్రాంచీలు: బొబ్బిలి, గవర్నరుపేట (విజయవాడ), గుడివాడ, గూడూరు, హైదరాబాదు, కాకినాడ, కావలి, కొత్తపేట, మచిలీపట్నం, సర్పవరం, మాజివీడు, రామారావుపేట (కాకినాడ), రాజోలు, విజయవాడ, విశాఖపట్టణం.

అన్ని రకములయిన బ్యాంకింగు వ్యాపారములు చేయబడును.

వివరములకు మద్రాసు బ్రాంచీకిగానీ, ఇతర బ్రాంచీలకుగానీ వ్రాయగోర్తాము.

పి. వి. రాఘవరెడ్డి ఎం. ఎల్. సి., డైరెక్టర్ల బోర్డు అధ్యక్షులు. — వి. వి. రమణయ్య, సెక్రటరీ.





ఆంధ్ర, సీడెడ్: విజయ రిలీజ్ ఈ చిత్రములోని పాటలు కొలంబియా. హెచ్.ఎం.వి రికార్డులలో వినండి. నైజాం, మైసూర్: ఈస్టిండియా రిలీజ్

[illegible]

టి.కే.కే. బనియనులు
ఖినూర్ నిట్టింగ్ కంపెని
పి.బి.నెం. 119, తిరుపూర్.

పండిత నోరి రామశాస్త్రిలవారి సుప్రసిద్ధ శాస్త్రీయాయుర్వేద ఔషధములు.

జీవనవటి
ధాతుపుష్టికి, నరముల పటుత్వమునకు ఎల్లప్పుడు నిరపాయముగా సేవించదగిన టానిక్

క్షురవర్ధని
తల్లిపాలను వృద్ధిచేయును. 50 సం॥ల నుండి తెలుగిల్లు తల్లులచే వాడబడుచున్నది.

వసంతకుసుమాకరము
మధుమేహము, అతిమూత్రము, క్షయలను నిర్మూలించును. అనేకులు దీనిని వాడి ఆశ్చర్యకరమగు ఫలమును పొందిరి.

శ్రీఫలామృతతైలము
శిరోరోగములను; నేత్రరోగములను పోగొట్టి మెదడుకు చలువచేయు తలమానె.

మేహారి
అన్నివిధములగు చర్మవ్యాధులను, ఏ దశలో నున్న నవామేహమునైనను రూపుమాపును.

రక్తోజన్
రక్తవృద్ధిని, నరముల శక్తిని, ఉత్సాహమును కలిగించు టానిక్

మావద్ద సమస్త ఆయుర్వేద ఔషధములు దొరకును. అన్ని వ్యాధులకు మాచే పోస్టుద్వారా కూడా సలహాల నిచ్చి, ప్రత్యేక చికిత్స చేయబడును. కేటలాగు ఉచితం. ప్రతి గ్రామంలో స్టాకిస్టులు కావలెను.

ఆయుర్వేద నిలయము
Post Box 32, Vijayawada-1.

డాల్ఫ్
ఇంట్లో నల్లులన్నింటినీ పూర్తిగా నాశనం చేస్తుంది

డాల్ఫ్ మరింత శక్తివంతమైనది ఉపయోగించడం సులభం. ఒక డాల్ఫ్ సీసాతో అరగేలను కిరసనాయిలు కలుప వచ్చును. అంచాత దీని మూలంగా పొదుపు కూడా,

డాల్ఫ్ మీ ఇంట్లో వున్న నల్లుల నన్నింటినీ పూర్తిగా నాశనం చేస్తుంది. అంతే కాదు డాల్ఫ్ శక్తి మూలంగా నల్లులు చాలా కాలం మీ ఇంటిదరికి రావు.

BAYER
A Bayer Product

అన్ని దుకాణాలలో దొరుకుతుంది.
డిస్ట్రిబ్యూటర్లు:
[illegible] & కం. లిమిటెడ్

అదనపు భూమిశిస్తు
గవర్నరు ఆమోదం

హైదరాబాదు, ఆగస్టు 14—రాష్ట్ర అదనపు భూమిశిస్తు శాసనం పట్ల గవర్నరు తమ ఆమోదాన్ని తెలియజేశారు. ఈ వివాదగ్రస్తమైన శాసనాన్ని ఆగస్టు 4 న శాసనసభ, ఆగస్టు 7 న శాసనమండలి ఆమోదించిన విషయం పాఠకులకు విదితమే. ఉభయ సభలలోనూ ప్రతిపక్ష సభ్యులందరూ నిష్క్రమించారు. ఈ శాసనాన్ని అమలు జరుపటం వల్ల రైతులనుంచీ రు. 5.45 కోట్లవరకూ ప్రభుత్వానికి రాబడి వస్తుంది. ఈ నూతన శాసనాన్నిబట్టి భూమిశిస్తు మెట్టభూములపై ఎకరాకు 50 నయాపైసలనుంచీ 3, 4 రెట్లు హెచ్చుగా పెరుగనున్నది. ఈ శాసనంవల్ల రైతులకు హెచ్చు ఇబ్బంది కల్పించేవట్ల కొన్ని సవరణలు చేస్తామని రాష్ట్ర రివెన్యూ మంత్రి శ్రీ నూకల రామచంద్రారెడ్డి హామీ యిచ్చిన విషయం పాఠకులకు విదితమే.

శుభకృతునామ సంవత్సరం
శ్రావణ పౌర్ణమి
1962 ఆగస్టు 15, బుధవారం
పౌర్ణమి: రా. 1—17 గం వరకు
శ్రవణం: సా. 4—53 గం. వరకు
వర్జ్యం: 37—14 ఘడియలకు పైగా

ఆంధ్రప్రభ
1962 ఆగస్టు 15, బుధవారం

ఆగస్టు 15

ఆగస్టు 15 భారతజాతికి పర్వదినం. భారత ప్రజల పరాధీనత పటాపంచలైన దా నాడు. చరిత్రాత్మకమైన స్వరాజ్య సమరం శుభపరిణామం చెందిన దా నాడు. కారణజన్ముడైన గాంధీ మహాత్ముని తపస్సు ఫలించిన దా నాడు.

స్వతంత్ర భారతావనికి నేటితో పదిహేనేళ్ళు నిండినవి. గత పదిహేను సంవత్సరాలలో జాతీయ, అంతర్జాతీయ రంగాలలో భారత ప్రజలు సాధించిన విజయాలు ఇతరదేశాల అభివృదితో పోల్చిన పక్షంలో గర్వించదగినవే. అందుకు సందేహంలేదు.

జాతి పునర్నిర్మాణానికి సాధనభూతమైన రెండు పంచవర్ష ప్రణాళికలు ముగిసినవి. మూడవ ప్రణాళిక అమలు జరుగుతున్నది. వ్యవసాయాభివృద్ధికి, పరిశ్రమాభ్యుదయానికి, నిరుద్యోగ నిర్మూలనకు, విద్యా సముపార్జనకు ఇతోధికమైన కృషి జరుగుతున్నది. 150 ఏళ్ళ బ్రిటిష్ పాలనలో సాధ్యంకాని బహుముఖాభ్యుదయం 15 ఏళ్ళలో స్వతంత్ర భారత ప్రజలకు లభ్యమైంది.

పైన చెప్పినదంతా వాస్తవమే గానీ, లాంఛనప్రాయం కాదు. అయినా స్వాతంత్ర్యం సిద్ధించి పదిహేనేళ్లు గతించిన పిమ్మట దేశంలో అనేక నూతన సమస్యలు తలెత్తినవి. వానిలో కొన్ని విషమరూపాన్ని దాల్చి జాతి సమైక్యతకే భంగకరంగా పరిణమించే ప్రమాదాన్ని సూచిస్తున్నవి.

స్వతంత్ర సముపార్జన ప్రయత్నంలో భారతదేశంలోని వివిధ రాష్ట్రాలకు, వేర్వేరు భాషలకు చెందిన ప్రజలు ప్రాంతీయ, భాషా విభేదాలను విస్మరించి, అహింసామికతో మాతృదేశ విమోచనానికి సాయపడ్డారు. పదిహేనేళ్ళలోనే అట్టి జాతీయ భావం ప్రజలలో సన్నగిలడం విషాదకరం.

పంచవర్ష ప్రణాళికలవలన ఆర్థికంగా దేశం పురోగమించినా, ఉద్యోగులలో, వర్తకులలో, రాజకీయ నాయకులలో అవినీతి, అక్రమ ప్రవర్తనలు పెరిగిపోవడం అత్యంత శోచనీయం. దేశారాధకులుగా పరిగణించబడిన కాంగ్రెసు వాదులలో కూడా ఇట్టి నైతిక పతనం కనుపించడం కాంగ్రెసు సంస్థకే అవమానకరం.

ఇదివరకటివలె ఈమారు కూడా జనరల్ ఎన్నికలలో కాంగ్రెసు విజయం కాంచిన మాట నిజమే. కానీ, క్రమక్రమంగా కాంగ్రెసు ప్రజలకు దూరమౌతున్నదనీ, స్వాతంత్ర్య సమర యోధులుగా ప్రజల విశ్వాసాన్ని చూరగొన్న కాంగ్రెసు వాదులు ప్రజాదరణను కోల్పోతున్నారనీ గ్రహించకపోయిన పక్షంలో కాంగ్రెసువారిపట్ల అది ఆత్మవంచనమే కాగలదు.

అందుచేత జాతి సమైక్యతను పునరుద్ధరించాలన్నా, అవినీతి, అక్రమ వ్యాపారాలను అరికట్టాలన్నా ప్రభుత్వాధికారాన్ని చేపట్టిన కాంగ్రెసువారే ముందు ఆత్మపరిశోధనకు పూనుకొనడం అవసరం. కాంగ్రెసు మంత్రులు, కాంగ్రెసు శాసనసభ్యులు, కాంగ్రెసు కార్యకర్తలు తమ శీలాన్ని చక్కదిద్దుకొని, ఆదర్శప్రాయంగా తమ బాధ్యతలను నిర్వర్తించిన పక్షంలో ఉద్యోగులలోనూ, తదితర వృత్తులు అవలంబించేవారిలోనూ అక్రమ ప్రవర్తనను అరికట్టడం సులభతరం కాగలదు. తద్ద్వారా కాంగ్రెసు ప్రతిష్ఠ పెంపొంద డమేగాక నైతికంగా కూడా దేశం పురోగమించగలదు.

భారతదేశంపై పాక్ దుష్ప్రచారం
సరిహద్దు వద్ద కందకాల త్రవ్వకం

ఢిల్లీ, ఆగస్టు 14—విదేశాలలో భారత వ్యతిరేక ప్రచారాన్ని పాకిస్తాన్ అధ్యక్షుడు శ్రీ అయూబ్‌ఖాన్ కూడా ప్రారంభించడంతో ఈ దుష్ప్రచారం తీవ్రతరమైనదని విదేశాంగ ఉపమంత్రి శ్రీమతి లక్ష్మీమీనన్ లోక్‌సభలో తెలిపారు. భారతదేశం తీసుకొంటున్న ప్రతి చర్యను వివరించారు.

పశ్చిమ బెంగాల్—పాకిస్తాన్ సరిహద్దుకు చాలా దగ్గరలో (15 గజాల దూరం) పాకిస్తాన్‌వారు కందకాలు త్రవ్విన సమాచారాన్ని శ్రీమతి మీనన్ స్పష్టం చేశారు.

పన్నుల గరిష్ఠస్థాయి! విద్యుదుత్పత్తికి సహాయం

పన్నుల గరిష్ఠ స్థాయిని రాష్ట్ర ప్రభుత్వాలు ఇంతవరకూ చేరలేదని ప్రణాళికల మంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా అన్నారు.

అవసరమయినంతవరకూ మాకూ విద్యుచ్ఛక్తిని ఉత్పత్తి చేసుకోలేని రాష్ట్రాలకు కేంద్రం సహాయం చేసే సదుపాయాలు ఉన్నాయని శ్రీ నందా తెలిపారు.

జపాన్‌లో భారత సాంస్కృతిక ప్రతినిధుల బృందం (350 మంది) లో కొందరిపై ప్రవర్తనపై ఆరోపణలను గురించి అక్కడి భారత దౌత్యకార్యాలయంతో కేంద్ర ప్రభుత్వం సంప్రదింపులు జరుపుతున్నట్లు శ్రీమతి మీనన్ వెల్లడిచేశారు.

పాకిస్తానీ శరణార్థులకు పునరావాసకల్పనకై భారతీయ తేయాకు యజమానుల సంఘానికి ఒప్పందం ఏమీలేకుండా రూ. 2080 వేలు ఇచ్చిన సంఘటనపై దర్యాప్తుకై అంచనాల సంఘ సిఫారసు ప్రకారం ఒక సంఘాన్ని ఏర్పాటు చేయాలని కేంద్రం నిశ్చయించినట్లు వర్క్స్ మంత్రి ప్రకటించారు.

లోక్‌సభలో అణుశక్తి బిల్లు
బ్రిటన్ సేనానుల సభకు భారత సేనాని హాజరు కారుట

ఢిల్లీ, ఆగస్టు 13—అణుశక్తిని భారత ప్రజల సంక్షేమ కార్యక్రమాలకూ, శాంతి ప్రయోజనాలకూ వినియోగించే నిమిత్తం అభివృద్ధి ఆదుపు సదుపాయాలు చేయడానికై ఒక బిల్లును ప్రధాని శ్రీ నెహ్రూ లోక్‌సభలో ప్రవేశ పెట్టారు.

ఈ బిల్లు క్రింద యురేనియం, థోరియం గనుల పరిశోధన కార్యక్రమాలు మరుకుగా జరిపిస్తారు.

1962 జూలై 1 నుంచీ మూడు నెలలపాటు బర్మాషెల్‌కంపెనీచే గరిష్ఠ పరిమితి వరకూ పెట్రోలు సరుకు ఉత్పత్తికి అనుమతిని గురించి లోక్‌సభ చర్చించినది. శ్రీమతి యశోదారెడ్డి ప్రభృతులు పాల్గొన్నారు.

బ్రిటన్ సేనానుల సమ్మేళనానికి భారత సేనాని ఈ సంవత్సరం హాజరు కావడం లేదని శ్రీ ఇంద్రజిత్ గుప్తాకు రక్షణమంత్రి శ్రీ వి. కె. కృష్ణమీనన్ తెలిపారు.

వయోజనవిద్య, పౌరశిక్షణ కార్యక్రమాల క్రింద వీలయినంత తక్కువ పథకాలను అమలు జరుపాలని ప్రభుత్వం నిశ్చయించినట్లు విద్యాశాఖ ఉపమంత్రి శ్రీమతి సౌందరం రామచంద్రన్ వెల్లడి చేశారు.

కాంబోడియాపై థాయ్‌లాండ్ ఆరోపణ
తనపై దురాక్రమణ జరుపుతున్నదని

బాంగ్‌కాక్, ఆగస్టు 14—కాంబోడియా తనపై "ప్రత్యక్ష దురాక్రమణ" చర్యలకు పూనుకున్నదని థాయ్‌లాండ్ ఆరోపించింది.

ఈ రెండు దేశాలకూ గత వారంలో సరిహద్దులవద్ద రెండుసార్లు ఘర్షణలు జరిగాయి. ఒక శిథిల దేవాలయం విషయమై ఈ రెండు దేశాలూ తగవులాడుకొంటున్నాయి. ప్రియ విహియర్ అనే దేవుడున్న ఈ దేవాలయంవద్ద ప్రతి సంవత్సరం డిసెంబరు నెలలో కాంబోడియావారు తిరునాళ జరుపుకుంటారు. ఈ దేవాలయ ప్రారంభం కాంబోడియా వారిదేనని ప్రపంచ న్యాయ స్థానం తీర్పు చెప్పింది. అయినా థాయ్‌లాండ్ ఇప్పటికీ ఆ ప్రాంతం తనదేనని మొండిగా వాదిస్తూ ఉంది.

ఆగస్టు 11 న 12 న ఈ దేవాలయానికి తూర్పున 15 మైళ్ళ దూరంలో ఉభయ దేశాల గస్తీ దళాలకు ఘర్షణలు జరిగాయి.

మైసూరు రాష్ట్రంలో కలరా: 1470 మంది మృతి

బెంగుళూరు, ఆగస్టు 14—మైసూరు రాష్ట్రంలోని ఏడు జిల్లాలలో కలరావ్యాధి వ్యాపించింది. సుమారు 4800 మందికి ఈ వ్యాధి సోకగా 1470 మంది మరణించినట్లు అధికార పూర్వకంగా తెలిసింది.

పంచాయతీరాజ్యంలో డబ్బు వమ్ము

(1 వ పేజీ తరువాయి)

సమావేశంలో ప్రసంగించారు. జమ్మలమడుగు నియోజక శాసనసభ్యుడు శ్రీ టి. నరసింహారెడ్డి అధ్యక్షత వహించారు.

శ్రీ ఎం. గోపాలకృష్ణన్ (జిల్లా కలెక్టర్) శ్రీ పి. వి. పవిత్రన్ (జిల్లా పోలీసు సూపరింటెండెంట్), శ్రీ కె. వెంకటరెడ్డి (రెవిన్యూ డివిజనల్ ఆఫీసర్), శ్రీ బి. శ్రీకాంతరెడ్డి (పోలీసు డిప్యూటీ సూపరింటెండెంట్), శ్రీ పి. రమణారెడ్డి (జిల్లా పరిషత్ ఉపాధ్యక్షుడు) శ్రీ పెణ్యం యర్రమునిరెడ్డి, శ్రీ వై. ఆదినారాయణరెడ్డి, శ్రీ ఎన్. శంభురెడ్డి, శ్రీ బి. నారయ్య (జిల్లా పంచాయతీ అధికారి), శ్రీ ఎం. రామిరెడ్డి (జిల్లా వ్యవసాయశాఖ అధికారి) శ్రీ దొరస్వామిరెడ్డి (జిల్లా పరిషత్ కార్యదర్శి), శ్రీ అబ్దుల్ రషీద్ (తహశీల్‌దారు), శ్రీ రాఘవన్ (పరిషత్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్), శ్రీ డి. రామయ్య (బ్లాక్ డెవలప్‌మెంటు ఆఫీసర్), శ్రీ కుప్పురావు (అసిస్టెంటు కలెక్టర్), శ్రీ టి. పుల్లారెడ్డి (జమ్మలమడుగు పంచాయతీ సమితి అధ్యక్షుడు) శ్రీ ఎం. దిబ్బారెడ్డి (జిల్లా పంచాయతీ సంఘ కార్యదర్శి) తదితర అనధికార, అధికార ప్రముఖులు స్వాగత మిచ్చారు.

సమితి అధ్యక్షుడు శ్రీ పుల్లారెడ్డి మంత్రికి ఇట్లా విజ్ఞప్తి చేశారు: గండికోట ప్రాజెక్టు ఆశ అంతరించిపోయిన దనుకుంటున్నాము. ఇతర ప్రాజెక్టులు లేవు. సమితిలోని గ్రామాలకు విద్యుచ్ఛక్తి సరఫరాచేసి సబ్సిడీ బావులను త్రవ్వుకొటానికి ఒక్కొక్కదానికి రు. 1500 ఇచ్చి, ఈ మొత్తంతో పూర్తికాని బావులకు తక్కువ వడ్డీతో ఋణం మంజూరు చేయించాలి. రెవిన్యూ డివిజన్‌కు కేంద్రమైన జమ్మలమడుగులో వైద్య సౌకర్యం లేకపోవడం మూలంగా తాలూకా ప్రజలు ఇబ్బందుల పాలవుతున్నారు. డిస్పెన్సరీ స్థాయిలో నడుస్తున్నట్టి వైద్యశాలను, సంపూర్ణమైన ఆధునిక సదుపాయాలుగల ఆస్పత్రిగా మార్చాలి. పట్టణంలోగల బాలికల ఉన్నత పాఠశాలను హైయ్యర్ సెకండరీ పాఠశాలగా మార్చి అందుల కవసరమగు భవన నిర్మాణాన్ని మంజూరు చేయాలి. సమితి ప్రాంతంలో అనేక గ్రామాల ప్రజలు మంచినీరు లభించక దురవస్థ పడుతున్నారు. అట్టి గ్రామాలకు పంపింగ్ పథకం ద్వారా మంచినీటి వసతిని కల్పించాలి. అనేక గ్రామాలకు రాకపోకల సౌకర్యాలు లేవు. సమితి నిధులు బొత్తిగా చాలవు. ప్రభుత్వం ప్రత్యేకంగా గ్రాంటు మంజూరు చేయాలి."

పంచాయతీ అధ్యక్షుడు శ్రీ కె. సి. తిరుమల కొండయ్య ఇట్లా విజ్ఞప్తి చేశారు:—జమ్మలమడుగులో సమగ్ర నీటి పథకంకై గత ఐదారు సంవత్సరాలనుంచీ కాగితాలు నడుస్తున్నాయి. ప్రభుత్వ సహాయం అవసరం."

జమ్మలమడుగు సమితి అభివృద్ధి అధికారి శ్రీ డి. రామయ్య మంత్రికి పంచరత్నాలు సమర్పించారు.

అన్నిచోట్లా ఒకే కోర్కె

డాక్టర్ చెన్నారెడ్డి ఇట్లా చెప్పారు: — "రాష్ట్రంలో ఎక్కడికి వెళ్ళినా ఇలాంటి అవసరాలనే చెప్తున్నారు. సహేతుకమైనవే. కాదనడం లేదు. విద్యుచ్ఛక్తికి రాష్ట్ర మంతటా కొరత ఏర్పడింది. మద్రాసు రాష్ట్రంలో ఆంధ్ర ప్రాంతానికీ, హైదరాబాదు ప్రభుత్వంలో తెలంగాణా ప్రాంతానికీ న్యాయం జరగలేదు. మూడవ ప్రణాళికలో మనకు కావలసినంత ధనం లేదు. విద్యుచ్ఛక్తికై రాష్ట్రం మొత్తానికి 9 కోట్లు కేటాయించారు. ఒక్కొక్క గ్రామానికి కనీసం ఒక్క లక్ష రూపాయలైనా కావలసి వుంటుంది. కాబట్టి మూడవ ప్రణాళికా కాలంలో 900 నుండి వెయ్యి గ్రామాలకంటే ఎక్కువగా విద్యుచ్ఛక్తి సరఫరా సాధ్యం కాదు. మీ తాలూకాల్లోనే 59 గ్రామా లున్నవి. కాబట్టి రాష్ట్రంలోని 20 జిల్లా పరిషత్తులలోని గ్రామా లన్నిటికీ సరఫరా ఎట్లా సాధ్యమవుతుంది? అన్ని అంశాలలోనూ ఇలాంటి పరిస్థితులనే మనం ఎదుర్కొనవలసి వుంటున్నది."

"స్వశక్తిపై నిలిచే శక్తిసామర్థ్యాలు సంపాదించుకోవాలి. మన ఆలోచనలు అవసరాలను బట్టి రూపొందాలి. ధనం అప్పు మూలంగానో మరి ఏ విధంగానో సంపాదిస్తాము. ఆర్థిక స్తోమతును సంపాదించటానికి పంచాయతీలు సమితులు నూతన మార్గాలను, స్థానిక పరిస్థితులనుబట్టి అన్వేషించాలి. ఒరిస్సాలో పంచాయతీ సమితులు పరిశ్రమలను చేపట్టినవి. గ్రామ నాయకత్వం వహించేవారు అనుభవం, విజ్ఞానంతో కూడినవారు. మీరు సమిష్టిగా కూర్చొని మీ అవసరా లేమిటో, వాటి పరిష్కార మార్గమేమిటో చర్చించుకొనవచ్చు. ప్రభుత్వం మీకు సహాయం అందజేస్తుంది. గత సంవత్సరం ఈ సమితిలో రెండు బావులకు మరమ్మతుచేసి మరి, రెండు బావులు త్రవ్వినట్లు చెప్తున్నారు. మీకు బావుల అవసరం లేదా? పంపకంలో లోపాలుండవచ్చు. ఇంకా ఏవైనా పొరబాట్లుండవచ్చును. ఈ నాలుగు సంవత్సరాలలో బావుల కొరత తీర్చటానికి కనీసం 20 కోట్లు కావచ్చును. కానీ ఐదారు కోట్ల రూపాయలకంటే ఎక్కువ లభించటం లేదు.. పంచాయతీ సమితులలో అనధికారు లుంటారు. ఎంతసేపూ అది కావాలి—ఇది కావాలంటారు. ఏముందో తెలుసుకొనరు. అనేక ముఖ్య విషయాలలో తంతులిచ్చినా సమాధాన మివ్వరు. ఉద్రేకంతో ఉపన్యాసా లిస్తారు. దెబ్బలాడడానికి హైదరాబాదుకు వస్తారు. కుతూహల ముండటం సంతోషమే కానీ, మీ పరిస్థితులను తెలుసుకొనకపోవడం విచారకరం. పంచాయతీ ఎన్నికలలో ఎన్నో అవకతవకలు జరుగుతున్నవి. ఎన్ని అవకతవకలు జరిగినా, పంచాయతీ పరిపాలన విధానం వుండి తీరుతుంది. పొరపాటుపడితే ప్రమాదం తప్పదు"

శ్రీమతి బాలసరస్వతి అమెరికా పర్యటన

మద్రాసు, ఆగస్టు 12—న్యూయార్కులోని ఆసియా సంఘం, భారత ప్రభుత్వాల సంయుక్త ఆధ్వర్యంలో అమెరికాలో నాలుగున్నర నెలలపాటు పర్యటించే నిమిత్తం ప్రసిద్ధ భరతనాట్యం విద్వాంసురాలు శ్రీమతి టి. బాలసరస్వతి నిన్న ఇక్కడనుంచి బయలుదేరి వెళ్ళారు.

చౌ ఎన్‌లైతో సమావేశం

(1 వ పేజీ తరువాయి)

"సరిహద్దు సమస్యపై రాజకీయంగా భారతదేశం ప్రపంచంలో ఏకాకిగా మిగిలినదనుకోవటం పొరపాటు. రెండు మూడు సంవత్సరాల పూర్వంకన్నా కూడా నేడు ఈ సమస్యపై ప్రపంచ వాతావరణం మనకే ఎక్కువ రాజకీయంగా అనుకూలంగా ఉన్నది" అని నెహ్రూ వివరించారు. ఇందుకు ఉదాహరణగా ఇటీవల భారతదేశంలో అమెరికన్ రాయబారి భారత—అమెరికా సంబంధాల వివరణలో తెల్పిన కారణం చాలా సహేతుకమైనదని నెహ్రూ అన్నారు.

(చైనా—భారత వివాదంపై అమెరికా మౌనం వహించటంలో ముఖ్యకారణం. తమ బహిరంగంగా భారతదేశాన్ని బలపరిస్తే, ప్రచ్ఛన్న యుద్ధం ఈ దేశాలకు కూడా ప్రాకిందని చైనా రూఢిగా అపోహపడవచ్చునన్న అనుమానమేనని అమెరికా రాయబారి ఇటీవల తెలిపారు.

ప్రశ్న: బర్మా, నేపాల్‌లు రెండు సంవత్సరాల క్రితంకన్నా ఈనాడు ఎక్కువగా చైనాకు అభిముఖంగా ఉన్నట్లు కనబడుతున్నాయి.

నెహ్రూ: మీమాట ఎంతవరకు నిజమో నేను చెప్పలేను. ఒకవేళ నిజమైనా దానికీ చైనాతో మన చిక్కులకూ సంబంధంలేదు.

ప్రశ్న: పాకిస్తాన్‌గాని చైనాగాని భారతదేశంపై దాడిచేస్తే, రష్యా మన సహాయానికి వస్తానని అంగీకరించిందా?

నెహ్రూ: అల్లా అడిగినవారూలేరు, చెప్పినవారూలేరు అంగీకారమూ లేదు. అలా జరగాలని ఆశించటమూ లేదు. ఈమాదిరి ఆలోచనలు పనికిరావు.

ప్రశ్న: భారత భూభాగం కొంత వదులుకొని చైనాతో అంగీకారం కుదుర్చుకోటమో, ప్రత్యక్షంగా ఆయుధాలతో యుద్ధానికి దిగటమో తప్ప ఇతరమార్గం ఏదీలేకుంటే మీరేమి చేస్తారు.

నెహ్రూ: మీకు మీరే ప్రశ్నోత్తరాలు రెండూ సమకూర్చుకొన్నట్టుగా ఉంది ఆ ప్రశ్న.

ప్రశ్న: ఆగ్నేయాసియాలో భారత మిత్రులైన కమ్యూనిస్టేతర దేశాలను సమావేశపరచి చైనా దురాక్రమణ విషయం మీరేమైనా సంప్రదించనున్నారా?

నెహ్రూ: అట్టిదేశాల జాబితా ఏమైనా ఉందా! నాకు చూడాలని ఉంది. అంటే ఆ యా రాజ్యాలకు ఎంతబలం మొత్తంగానూ, తమలో తమకుగానూ ఉండాలే, ఉన్నదీ కూడా తెలుసుకోగోర్తాను.

ప్రశ్న: చైనాతో సరిహద్దు వివాదంలో భారత విధానాన్ని భారతీయ మిత్రదేశాలకు తెలుపవలెనని అనుకొంటున్నారా లేక విభేదాలేమిటో పూర్వోక్తని ఉన్నది ఉన్నట్టు ఉండనీలే అని వదిలేస్తారా?

నెహ్రూ: అవతలివారి పక్షాన నేను చెప్పలేను. కాకుంటే మనవాదం అంతా పూర్తిగా సవ్యమని ఇతరులంతా ఒప్పుకొని తీరాలనే మనం భావిస్తున్నట్లున్నది. ఇతరులకు వినిపించినంత మాత్రాన వెంటనే వారు అంతా సవ్యమని అనితీరనక్కరలేదు.

చైనా ఘనతతో నెందుకు విరోధం పెట్టుకొందో నేను సరిగా చెప్పలేను. మొదట్లో బహుశా టిబెట్‌ను చైనాకు ఎదురుతిప్పి, అది మాదనో, లేక బ్రిటిష్ పద్ధతిని వారసులు దాన్ని వశం చేసుకొనేందుకో మనం ప్రయత్నిస్తున్నామని చైనా ఒకవిధంగా భయంలోపడిందేమోనని భావిస్తాను. అందుచేత ఏమీకారణం లేకపోయినా చైనా ఈ అనుమానంతో ఉండి ఉండవచ్చును. ఆ తర్వాత టిబెట్‌లో విప్లవం సంభవించింది. ఇదంతా భారతదేశం రెచ్చగొట్టిందని, వెనుక నుండి నడుపుతోందని చైనా అనుకొంది. ఆ తర్వాత దలైలామా పారిపోయి ఇండియా చేరటంతో తమ అనుమానాలన్నీ రూఢి అయినట్లే వారు భావించి విరోధంతెచ్చుకొన్నారనుకొంటాను. కాని దీనికి యద్విధమైన ఆధారమూ లేదు.

ఇది సరిఅయిన జవాబుకాకపోవచ్చును. కాని నిజమైన కారణము ఏమై ఉంటుందో నాకూ తెలియదు.

ప్రశ్న: చైనాకు అనుకూలమైన విధానం భారతదేశం అవలంబించలేదని చైనా ఆగ్రహమేమేమో.

నెహ్రూ: అల్లా అని చైనావారు ఎల్లా అనుకోగల్గుతారో నాకు అర్థంకాకుండా ఉంది. అసలు అలా ప్రయత్నిస్తే, ఫలితం ఎదురు తిరుగుతుందని కూడా స్పష్టంగా కనిపిస్తూనే ఉంటుందే!

ప్రశ్న: టిబెట్ స్వాతంత్ర్యాన్ని భారతదేశం ముందుగా గుర్తించి ఉంటే చైనాతో ఈ తగాదా రాకపోయేదేమో?

నెహ్రూ: టిబెట్ కొన్ని సంవత్సరాలపాటు స్వతంత్ర దేశంగా వ్యవహరించి ఉండవచ్చును గాని అంతర్జాతీయంగా టిబెట్ స్వాతంత్ర్యాన్ని ఏ దేశమూ గుర్తించలేదు.

ప్రశ్న: బ్రిటిష్ సార్వభౌమత్వం అంతరించగానే, చైనా సార్వభౌమత్వం అంటగట్టకుండా మనం టిబెట్‌ను స్వతంత్రంగా చూచి ఉండవచ్చు.

నెహ్రూ: సాధారణంగా, ప్రత్యక్షంగా ఉన్న యథార్థ పరిస్థితులను స్వీకరిస్తాం. మన చరిత్ర విజ్ఞానంలో చాలా ఖాళీలు ఉన్నవి. టిబెట్ ఒకప్పుడు స్వతంత్రంగా ఉంది. ఒకప్పుడు చైనాలో భాగంగా ఉంది. ఒకప్పుడు చైనా సామ్రాజ్యాధిపత్యం క్రింద సామంతదేశంగాఉంది

బొగ్గుగనుల పరిశ్రమ వేతనాల సంఘం
రాజ్యసభలో ప్రకటన

ఢిల్లీ, ఆగస్టు 13—బొగ్గుగనుల పరిశ్రమ కార్మికులకు వేతనాలు నిర్ణయించడానికై శ్రీ సలీం మర్చెంట్ అధ్యక్షతన ఒక సంఘాన్ని నియమించారు. 'ఉచిత వేతనాల'ను గురించిన ప్రత్యేక సంఘ నివేదికకు అనుగుణంగా ఈ వేతనాల సంఘం సిఫారసులు చేస్తుంది.

పై సమాచారాన్ని గురించిన ఒక ప్రకటన ప్రతిని కార్మికశాఖ సహాయమంత్రి శ్రీ జైసుక్ లాల్ హాథీ రాజ్యసభకు సమర్పించారు.

భారతీయులకు బ్రిటన్ పౌరసత్వం

ఈ సంవత్సరం జూలైలో 436 మంది భారతీయులు బ్రిటన్ పౌరసత్వం పుచ్చుకొన్నారు. మేలో 646 మంది, జూన్‌లో 306 మంది బ్రిటన్ పౌరసత్వం పుచ్చుకొన్నారు—అని శ్రీ బన్సీలాల్‌కు ప్రధాని శ్రీ నెహ్రూ తెలిపారు.

సహ అధికారభాషగా ఇంగ్లీషు కొనసాగింపు
ప్రధాని నెహ్రూ వివరణ

ఢిల్లీ, ఆగస్టు 14— 1965 తర్వాత ఇంగ్లీషు సహ అధికార భాషగా ఉంటుందని, హిందీ మాట్లాడని ప్రాంతాలవారు మార్చుకోరేవరకు ఇంగ్లీషు ఆ విధంగా నిరవధికంగా కొనసాగుతుందని ప్రధాని నెహ్రూ నేడు ఖచ్చితంగా చెప్పారు.

'నా వరకు హిందీ మాట్లాడని ప్రాంతాలవారు దానిని (ఇంగ్లీషును) తీసివేయమని నన్ను అడిగే వరకు నేను దానిని తీసివేయను' అని వివరించారు.

ఇంగ్లీషుకు అధికారభాషహోదా యివ్వబోతున్నారా అని పత్రికా ప్రతినిధుల సమావేశంలో అడిగిన ప్రశ్నకు శ్రీ నెహ్రూ పైవిధంగా జవాబు చెప్పారు.

హిందీ ప్రధాన అధికార భాషగావుండినప్పటికి ఇంగ్లీషు సహభాషగా కొనసాగాలని ప్రభుత్వం కొన్ని ఏండ్ల క్రిందట నిర్ణయించినట్లు ఆ నిర్ణయాన్ని వెల్లడించినట్లు ప్రధాని వివరించారు.

విశ్వవిద్యాలయ స్థాయిలో బోధనాభాష ప్రశ్నను గూర్చి మాట్లాడుతూ కొంతకాలంపాటు 'ద్వంద్వ బోధనాభాష'కు తను సుముఖంగా ఉన్నట్లు చెప్పారు. అలాంటి పద్ధతి ద్వారా చరిత్ర వంటి విషయాలను ప్రాంతీయ భాష ద్వారా బోధించ వచ్చని, సాంకేతిక విజ్ఞాన శాస్త్ర విషయాలను ఆంగ్లభాషలో బోధించవచ్చని అన్నారు.

పాఠశాలల విషయంలో హిందీ లేదా ప్రాంతీయ భాషను బోధనాభాషగా నిర్ణయిస్తూ ఇంగ్లీషుభాషను నిర్బంధ పాఠ్య భాగంగా బోధిస్తున్నారని వివరించారు.

ఇటీవల ఢిల్లీలో జరిగిన అఖిల భారతీయ భాషల మహాసభలో సహ అధికార భాషగా ఇంగ్లీషు కొనసాగింపు పట్ల ప్రకటించిన వ్యతిరేకతపై వ్యాఖ్యానించమని కోరగా, ఆ అభిప్రాయంతో తను ఏకీభావించడం లేదని శ్రీ నెహ్రూ చెప్పారు. హిందీతో సహ భారతీయ భాషల అభివృద్ధికి ఇంగ్లీషు అవసరమని తను విశ్వసిస్తున్నట్లు పేర్కొన్నారు.

ఇంగ్లీషు విదేశీభాష. విదేశీ భాషలు అవసరమైనవి. ఇతర విదేశీ భాషలకన్నా ఇంగ్లీషు ఎక్కువగా తెలిసిన విదేశీభాష. అది మన భాషలకు పుష్టి కలిగిస్తుంది. కాబట్టి అది అవసరం. భావాలు పదాలు కూడా పుష్టి కలిగిస్తాయి. ఇంగ్లీషును సహ అధికార భాషగా కొనసాగించడం దాని బదులు హిందీని ప్రవేశ పెట్టడంలో కొంత ఆలస్యం జరిగే స్వల్ప ప్రమాదం ఉన్నది. అయినప్పటికీ అది చేయతగిన పని. ఎందువల్లనంటే దాని ద్వారా గట్టి పునాదులు పడుతాయి అని శ్రీ నెహ్రూ వివరించారు.

1965 తర్వాత ఇంగ్లీషుభాష హోదాను గూర్చి 2,3 ఏండ్ల క్రితం తాను, ఆనాటి దేశీయాంగ మంత్రి గోవింద వల్లభపంత్ యిచ్చిన హామీలను శ్రీ నెహ్రూ గుర్తుకు తెస్తూ రాష్ట్రపతి ఉత్తర్వులో ఈ హామీలను తిరిగి పేర్కొన్నట్లు చెప్పారు. మనకు సహభాషగా ఇంగ్లీషు ఉండి తీరాలని పార్లమెంటుకు తెలియచేశాము. పార్లమెంటు బహుశా అందుకు అంగీకరించింది. అనేక చోట్ల ప్రత్యేకంగా దక్షిణాదిలో ఈ హామీని హర్షించారు. అంతటితో సరిపోతుందని భావించాము. కాని ఇప్పుడు ఆ హామీని ఒక చట్టంలో పేర్కొనడం మంచిదని భావిస్తున్నాము.

ఇతర కారణాలుగాక, మేము యిచ్చిన వాగ్దానాన్ని భగ్నం చేయలేము. కేవలం మన భాషల అభివృద్ధి దృష్ట్యా విదేశీ భాషలు సారస్వతం భావాలు మొదలగువాటిపట్ల సుముఖంగా ఉండడం చాలా అవసరమని శ్రీ నెహ్రూ పేర్కొన్నారు.

శ్రీ కె. సి. రెడ్డి స్థానే మైసూరుకు ప్రాతినిధ్యం?

బెంగుళూరు, ఆగస్టు 14— కేంద్ర మంత్రిగా పనిచేస్తున్న మైసూరు రాష్ట్ర ప్రతినిధి శ్రీ కె. సి. రెడ్డిని పంజాబ్ రాష్ట్ర గవర్నరుగా నియమించినందున వారి స్థానే మరొక మైసూరు రాష్ట్ర ప్రతినిధికి కేంద్రమంత్రివర్గంలో ప్రాతినిధ్యం ఏర్పాటు చేసే విషయమై తాను ప్రధాని శ్రీ నెహ్రూతో ఏలాటి సంప్రదింపులు జరుపలేదని మైసూరు ముఖ్యమంత్రి శ్రీ యస్. నిజలింగప్ప పత్రికా విలేఖరులతో అన్నారు.

"పరిస్థితి ఏట్లా ఉన్నా మైసూరు రాష్ట్ర భవితవ్యాన్ని ప్రధాని శ్రీ నెహ్రూ ఏవిధంగానూ ఆలక్ష్యం చేయరాదని నేను భావిస్తున్నాను" శ్రీ నిజలింగప్ప అన్నారు.

ప్రస్తుతం కేంద్రంలో దేశీయాంగ శాఖ సహాయ మంత్రి, పార్లమెంటరీ కార్యదర్శి మాత్రము మైసూరు ప్రతినిధులు ఉన్నారు.

సాంకేతికశిక్షణకు రష్యా ఉపకార వేతనాలు

ఢిల్లీ, ఆగస్టు 13—ప్రత్యేక సాంకేతిక విషయాలలో శిక్షణకు రష్యా ప్రభుత్వం ఇచ్చే ఉపకారవేతనాలకుగానూ 1962—63 సంవత్సరానికి 8 మందిని ఎంపుకున్నారు.

కలకత్తాలో నేపాల్ మంత్రి

కలకత్తా, ఆగస్టు 13—నేపాల్ రవాణా మంత్రి శ్రీ లలిత్‌చంద్ నేపాలీ నిన్న ఇక్కడి డమ్ డమ్ విమానాశ్రయంలో కొంతసేపు ఆగి బొంబాయి వెళ్లారు. వీరు రోమ్‌కు వెళ్ళుతూ దారిలో ఇక్కడ దిగారు. వీరితోపాటు అమెరికాలో నేపాల్ రాయబారి శ్రీ ఎం. పి. కోయిరాలా కూడా వచ్చారు. శ్రీ కోయిరాలా వచ్చే బుధవారం వరకూ ఇక్కడే ఉంటారు.

సమితి సర్వసభ్య మండలికి కృశ్చేవ్
వస్తాడనే ప్రవాదాలపై అమెరికావారి ఆసక్తి

వాషింగ్టన్, ఆగస్టు 14— రోదసిలో రష్యా వారు సాధించిన నూతన విజయం, బెర్లిన్ సమస్యల మూలంగా రష్యా ప్రధాని శ్రీ నికితా కృశ్చేవ్ వచ్చే నెలలో జరిగే సమితి సర్వసభ్య మండలి సమావేశానికి వస్తాడని ఇక్కడ విరివిగా ప్రచారంలో ఉన్న ప్రవాదాల విషయంలో అమెరికా ఉద్యోగులు చాలా ఆసక్తిని కనబరుస్తున్నారు.

బెర్లిన్ విషయమై మాస్కో ప్రభుత్వం దౌత్య వర్గాల ద్వారా తన వత్తిడిని పునఃప్రారంభించడం—రోదసిలోనికి ఒకేసారి మానవ సమన్వితమైన రెండు ఉపగ్రహాలను ప్రయోగించడంద్వారా పొందిన ఘనతతో వెలిగిపోతూ ఉండడం అనే రెండు కారణాలను బట్టి చూస్తే శ్రీ కృశ్చేవ్ సమితి సమావేశానికి వచ్చే అవకాశం లేకపోలేదని ఇక్కడి దౌత్య వర్గాల వారు చెబుతున్నారు.

ఇక అమెరికా అధికార వర్గాల వారు రష్యా వారి నూతన చర్య సాధ్యమేనని అంటున్నారు. రోదసిలో ఒక విజయాన్ని సాధించటం, దాని వెంట వత్తిడి తీసుకొని రావడం రష్యాకు అలవాటే నని చెబుతున్నారు.

రెండు సంవత్సరాల క్రితం శ్రీ కృశ్చేవ్ సమితి సమావేశానికి రానున్న సమయంలోనే రష్యా మొదటిసారిగా తన "ల్యూనార్" ఉపగ్రహాన్ని రోదసిలోనికి విజయవంతంగా ప్రయోగించడం జరిగిందనీ, అలాగే గత సంవత్సరం బెర్లిన్‌ను విభజిస్తూ కమ్యూనిస్టులు ఒక గోడను కట్టడానికి వారం రోజులు ముందుగా మేజర్ జెర్మన్ టిటోవ్ 17 సార్లు భూమిని చుట్టి రావడం జరిగిందనీ, పైగా ఇటీవల రష్యాకు వెళ్ళిన అమెరికా యాత్రికులకు ఇద్దరికి శ్రీ కృశ్చేవ్ తాను ఈసారి సమితి సర్వసభ్య మండలి సమావేశంలో రష్యా ప్రతినిధి వర్గం నాయకుడుగా పాల్గొనే విషయమై ఆలోచిస్తున్నానని చెప్పాడనీ, వీటన్నిటినీ బట్టి చూస్తే సమితి సర్వసభ్య మండలి సమావేశం ప్రారంభమైన కొద్దికాలానికి శ్రీ కృశ్చేవ్ న్యూయార్కుకు వచ్చే అవకాశం లేకపోలేదనీ ఈ వర్గాల వారు చెబుతున్నారు.

ఇంతకూ శ్రీ కృశ్చేవ్ సమితి సమావేశానికి వచ్చినా రాకపోయినా, రష్యా శక్తి, దాని రోదసి విజయాలు తటస్థ దేశాలను ఆకర్షించి, రష్యానే బలపరిచేటట్లు చేయగలవని రష్యా వారి ప్రచారం సూచిస్తున్నదని అమెరికా ఉద్యోగులు చెబుతున్నారు.

అయినా బెర్లిన్ విషయంలో పాశ్చాత్యుల ఎంత గట్టి పట్టుదలతో వున్నది శ్రీ కృశ్చేవ్‌కు తెలుసు గనుక, తూర్పు జర్మనీకి సంబంధించిన వ్యవహారాలను చక్కబరిచే అధికారాన్ని మాత్రమే రష్యాకు ఉంచుకొంటూ మిగిలిన పాశ్చాత్య దేశాల హక్కుల విషయంలో ఏలాటి తగాదాకూ దిగకపోవచ్చునని కూడా అమెరికా ఉద్యోగులు వూహిస్తున్నారు.

పశ్చిమ న్యూగినియా సంప్రదింపులు
బుధవారంనాడు లాంఛనప్రాయంగా

సమితి, ఆగస్టు 14— పశ్చిమ న్యూగినియా సమస్య విషయమై డచ్చి ఇండొనీషియాల సంప్రదింపులు రేపు బుధవారంనాడు లాంఛనప్రాయమైన స్థాయిలో కొనసాగుతాయని సమితి ప్రధాన కార్యదర్శి శ్రీ థాంట్ తరపున వారి ఉద్యోగి శ్రీ రాంకిష్‌నషీవ్ ప్రకటించారు. ఇంతకూ ఆదేరోజున ఒక ఒడంబడికే కూడా కుదుర్చుకొనవచ్చునని తెలుస్తోంది.

ఈ సంప్రదింపులు ప్రస్తుతం శ్రీ థాంట్ ఆధ్వర్యం క్రింద జరుగుతున్నాయి.

రేణిగుంటలో 500 మంది విద్యార్థుల సమ్మె
6గురు విద్యార్థులబహిష్కరణ ప్రధాన కారణమట

హైదరాబాదు, ఆగస్టు 14—చిత్తూరు జిల్లా రేణిగుంటలోని పి. యం. హైస్కూలుకు చెందిన 6 గురు విద్యార్థులను పాఠశాల వసతి గృహంనుంచి బహిష్కరించినందుకు నిరసనగా, ఈ పాఠశాలకు సంబంధించిన 7 వందల మంది విద్యార్థులపైకి 5 వందలమంది విద్యార్థులు సమ్మె చేస్తున్నట్లు ఇక్కడికి అందిన వార్తలనుబట్టి తెలుస్తున్నది.

క్రమశిక్షణ చర్యల క్రింద గత శుక్రవారం 6 గురు విద్యార్థులను పాటశాలకు సంబంధించిన విద్యార్థి వసతి గృహంనుంచీ బర్తరఫ్ చేయుటం జరిగింది. ఆ దినమే 30 మంది విద్యార్థులు ఒకటిగాచేరి పై ఆరుగురికి అన్నం పెట్టమని కోరారట. ఇందుకు అధికారులు సమ్మతించనందున వంటశాలలోనికి వెళ్లి వంటలన్నింటినీ పాడుచేసి, బియ్యం ఎత్తుకొని వెళ్లిపోయారట.

ఈ అలజడిచర్యల ఫలితంగా ఆగస్టు 20 వరకు పాఠశాలను మూసివేశారు. ఈ చర్యల ఫలితంగా విద్యార్థులు గ్రామంలో వుంటూ తమ కోర్కెలను అధికారులు మన్నించాలని ఆందోళన చేస్తున్నారు. స్థానిక పోలీసులు అప్పిరకాల సన్నాహాలు చేసుకొంటున్నట్లు వార్తలు వచ్చినవి.

గవర్నరు హెచ్చరిక

(1 వ పేజీ తరువాయి)

స్థితులు నెలకొనిఉంటే ఇంకో పది సంవత్సరాలలో దారిద్ర్యాన్ని విజయవంతంగా నిర్మూలించవచ్చునని మనం ఆశించడంలో తప్పేమీలేదు. అందువల్ల ఆర్థిక ప్రగతిని సాధించడానికి ద్విగుణీకృత ప్రయత్నం అవసరమని నేను వేరుగా చెప్పనవసరంలేదు.

ఈ పరిస్థితుల్లో జాతీయ సమైక్యతా విచ్ఛిత్తికి గల కారణాలను పరిశీలించి, దేశ సమైక్యాన్ని పెంపొందించడానికి వివిధ మార్గాల నన్వేషించడం ద్వారా ప్రస్తుతం దేశం అంతా సమధికోత్సాహంతో సాగిపోతున్నది. ఇది ఎంతో ముదావహం.

మన రాజకీయ, సాంఘిక, సాంస్కృతిక సంస్థలన్నీ కూడా దేశ స్వాతంత్ర్యాన్ని ఎంతటి కష్టనష్టాలకైనా ఓర్చి రక్షించుకోవాలని అంగీకరిస్తున్నాయి. అందుకు జాతీయ సమైక్యత ఎంతో అవసరం.

ఒక దేశ ఐక్యతను మనం పెంపొందిస్తున్నామంటే దేశ శ్రేయస్సుకు, సంక్షేమానికి మన వ్యక్తిగత లాభాన్ని పరిత్యజిస్తున్నామన్నమాట. దేశశ్రేయస్సునుబట్టే మన శ్రేయస్సు కూడా ఆధారపడి ఉంటుంది. ఎవరైనా యీ సత్యాన్ని గుర్తించలేకపోతే వారు మానసికంగా, సాంస్కృతికంగా అభివృద్ధి చెందలేదని అనాలి. వారు క్షుద్రభావాలలో చిక్కుకుని వికాసాన్ని కోల్పోతున్నారన్నమాట.

ఈ వికాస శూన్యత అనేదానికి పాఠశాలలు, కళాశాలలు లేకపోవడానికి సంబంధంలేదు. ఈ విషయంలో ముఖ్యమైన దోషులు విద్యావంతులు, మన రాజకీయవేత్తలు, పరిపాలకులు, విశ్వవిద్యాలయవేత్తలు, పారిశ్రామికవేత్తలు, వర్తకులలోనుంచి జాతీయ విచ్ఛిత్తికర శక్తులను మనం పారద్రోలాలి. ఈ విచ్ఛిత్తికరశక్తుల అట్టడుగున భౌతిక లక్ష్యాలసాధన ఏవిధంగానైనా అధికారం చేపట్టాలనే కాంక్ష ప్రబలి ఉన్నాయి. మరోవిధంగా చెప్పాలంటే మనం ఇతరులతో నిష్పక్షపాతంగా న్యాయసమ్మతంగా ప్రవర్తించవలసిన సుగుణాలను మనం అగౌరవపరుస్తున్నాం అనాలి. ఇటువంటి దుష్పథం మనలో ఉన్నంతకాలం సత్యం, న్యాయం, ఓర్పు అనే మహత్తర సుగుణాలను సాధించలేము. వారు తమ ప్రముఖ పూజనీయ నాయకుల అడుగు జాడలలో నడవాలి. ఇటువంటి పరిస్థితులలో అన్యాయం వికృతరూపం దాలిస్తే మనం పటిష్టమైన, సమైక్య భారతావనిని ఎలా రూపొందించుకుంటాం? కల్తీమందులు, స్థాయికి తక్కువగా వున్న మందులు ఆరోగ్యాన్ని పెంపొందించవు. కాని అవి ఇంకా ఆరోగ్యాన్ని పాడుచేస్తాయి. కల్తీ మందులు, కల్తీ ఆహార పదార్థాలు మన భౌతికారోగ్యాన్ని నాశనం చేసేటట్లే మన అక్రమ ప్రవర్తన, అన్యాయం అనేవి మన మానసికారోగ్యాన్ని నాశనం చేస్తాయి. క్లిష్ట పరిస్థితుల్లో చిక్కుకున్న ప్రపంచానికి మన భారతావని ఒక ఆశాజ్యోతియై తన పాత్రను సక్రమంగా నిర్వహించాలంటే ఇటువంటి అమానుష మార్గాలను అనుసరించడాన్ని మనం త్యజించాలి.

అనేక క్లిష్ట సమస్యలు మనముందు ఉన్నాయి. వీటిని పరిష్కరించడంలో దేశంలోని ప్రతి పౌరుడు బాధ్యత వహించాలి. జాతీయ సమైక్యతను సాధించడాన్ని కేవలం ప్రభుత్వం నాయకులపై విడవలేము. ప్రతి రంగంలో ప్రతి పౌరుడూ తన ప్రవర్తనతో యీ సమస్యను పరిష్కరించడానికి తోడ్పడాలి. దేశంలోని అన్ని మతాల ప్రజలలో సమైక్యతాభావాన్ని కలిగించడానికి అన్ని పార్టీలు, ప్రజలు ఒక ప్రవర్తనా నియమావళిని రూపొందించుకోవడం ఎంతో అవసరం. అంతేగాక మత విభేదాలను గూడా అణగద్రొక్కాలి. పక్షపాతరహితమైన సువరిపాలనద్వారా మన ప్రభుత్వాలు యీ విషయంలో మంచి ఫలితాలను సాధించవచ్చు. మతతత్వాన్ని నిర్మూలించడానికి అవసరమైతే కఠిన చర్యలు తీసుకోవడానికి కూడా మనం వెనుకంజవేయరాదు. కేవలం జాతీయ దృష్టితోనే ప్రతి సమస్యను ఎదుర్కొని జాతీయ సమైక్యతను సాధించాలి గానీ, స్వార్థపరుల ప్రాంతీయ, మత విషయిక హక్కులకు ఏమాత్రం లొంగిపోరాదు.

మనదేశం ద్విగుణీకృతశక్తితో పురోగమిస్తూ నిజమైన మతభావ అతీత దేశంగా రూపొంది, కేవలం ప్రాంతీయ, కుల మత భాష ప్రాతిపదికలకూ పక్షపాతానికి తావులేకుండా పోవుగాక.

ఇండొనీషియా పారాచూట్ సైనికులు
పశ్చిమ న్యూగినియాలో నేడు కొన్ని వందలమంది దిగారట

హాలెండియా, ఆగస్టు 14—డచ్చివారి పరిపాలనలో ఉన్న పశ్చిమ న్యూగినియా ప్రాంతంలో నేడు కొన్ని వందలమంది ఇండొనీషియా పారాచూట్ సైనికులు దిగారని నేడు ఇక్కడ డచ్చి సైనిక కార్యాలయం ప్రకటించింది.

దాదాపు 500 మంది పారాచూట్ సైనికులను దించడం జరిగిఉంటుందనీ, ఇండొనీషియా ఈ ప్రాంతంలో ఇంతకుముందెన్నడూ ఒక్కసారిగా ఇంతమందిని దించి ఉండలేదని హాలెండియాలోని డచ్చి ఉద్యోగులు చెబుతున్నారనీ మెల్‌బోర్న్‌లోని ఒక ఆస్ట్రేలియా రేడియో ప్రసారాల సంస్థ ప్రకటించింది.

మిడతలసంహారానికి విమానాలు

ఢిల్లీ, ఆగస్టు 14—మిడతల సంహారానికి మందులు చల్లడానికై కొన్ని విమానాలను అందజేయవలసిందిగా రక్షణశాఖను కోరినట్లు కేంద్ర వ్యవసాయశాఖలో మంత్రి డాక్టర్ రామ్‌సుభాగ్ సింగ్ తెలియజేశారు.

సస్య సంరక్షణశాఖ అందుబాటులో ఇప్పుడు నాలుగు విమానాలు వున్నాయి. ఇవికాక మిడతల సంహారానికి ప్రత్యేకంగా విమానాలను కోరడం జరిగింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రతినిధుల సమావేశంలో శ్రీ సింగ్ పై విషయం తెలియజేశారు. సమావేశానికి వారు అధ్యక్షత వహించారు.

మిడతల దాడి ప్రమాదాన్ని గురించి ముందుగా ఒక రాష్ట్రం మరొక రాష్ట్రానికి హెచ్చరించే పద్ధతిని అభివృద్ధి చేయాలని సమావేశంలో నిర్ణయించారు.

Lex
మోహన్ షూ కంపెనీ (రిజిష్టర్డు) గాంధీనగరం . విజయవాడ-3

అతిమూత్రవ్యాధి పీడితులకు శుభవార్త:
ఈ వ్యాధికి మంచి చికిత్స:
S. M. QUADRI, Bramin Wadi
Out-side Yakutpura Hyderabad. (A.P.)
సంప్రతించువేళలు: ఉ. 9, 12 గం.
సా. 4, 6 గం.

ఉన్మాద చికిత్స
ఒక రోజు మందు వలన లాభము కలుగును. పది రోజుల మందు వెల రు. 25/— మెంటల్ ఆయిల్ వెల రు. 8/—
రాజవైద్య పం. మనోహర్ లాల్ మిశ్రా
హెల్త్ నిలయం, ఉన్మాద్ చికిత్సాలయం, చౌక్ మైదాన్ ఖాన్, చార్మినార్
హైదరాబాద్ — ఆం. ప్ర.

పంచాయతీరాజ్య అధికార దుర్వినియోగం

ఉపాధ్యాయుల బదిలీలు వగైరాపై మంత్రి విజ్ఞాపన

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

కడప, ఆగస్టు 14— ప్రణాళికల మంత్రి దా॥ మర్రి చెన్నారెడ్డి ఈ జిల్లాలో ఇటీవల పర్యటించినప్పుడు ప్రభుత్వ సహాయాలకై అర్థించటంతో పాటు, సమితుల అధ్యక్షులు, అభివృద్ధి శాఖాధికారులు పెట్టుచున్న చిరాకులను గూడా అనేక విజ్ఞాపనలద్వారా వివరించటం జరిగింది. ఉపాధ్యాయులను ఆకస్మికంగా మూకుమ్మడిగా బదిలీలు చేయటం, సిబ్బందిని చికాకు పెట్టటం వగైరా విశేషాలను గూడా మంత్రి దృష్టికి తెచ్చారు.

మంత్రి జమ్మలమడుగు, ప్రొద్దుటూరు, మైదుకూరు, సిద్దవటం, లక్కిరెడ్డిపల్లె, కడప, రాయచోటి, ఒంటిమిట్ట సమితులలో పర్యటించారు.

పంచాయతీలకు న్యాయనిర్ణయ అధికారాలను గూడా దత్తం చేయాలని ప్రభుత్వం ఆలోచిస్తున్నదనీ, కొందరు వద్దంటున్నా కూడా పంచాయతీరాజ్‌కు అధికారాలు పెంచాలని కూడా సంకల్పించినారనీ, అందువలన దక్షతతో నిజాయితీతో పంచాయతీరాజ్య నిర్వహణను సాగించాలనీ మంత్రి కోరారు. అధికార దుర్వినియోగం వలన చాలామంది అసంతుష్టులవుతారనీ, విమర్శిస్తారనీ, సమితుల, పంచాయతీల అధ్యక్షులను హెచ్చరించారు.

అధికారులు అనధికారులు సరిగా సహకరించటంలేదని కూడా మంత్రి అసంతృప్తిని వెల్లడించారు.

ప్రపంచక్షామానికి నిరసనగా నిరశనవ్రతం

లండన్, ఆగస్టు 12—లండన్‌లో ఆర్గురు బ్రిటిష్ పౌరులు ప్రపంచ క్షామం కల్పిస్తున్న అణ్వస్త్రీకరణ ఖర్చులకు నిరసనగా వారం రోజుల పాటు నిరశనవ్రతాన్ని లండన్‌లో బాంబు స్థావరంవద్ద ప్రారంభించారు. వీరందరూ 24 నుండి 42 సంవత్సరాల లోపువారు.

ఈ నిరశనవ్రతంవల్ల ఆహార ఖర్చులో పొదుపుచేసిన మొత్తాన్ని లక్స్‌ఫర్డ్ క్షామ నివారణ నిధికి పంపుతారట.

బ్రిటిష్ గయానా నూతన రాజ్యాంగం

ఘనా రాజ్యాంగం పోలికలతో

జార్జిటౌన్, ఆగస్టు 13—బ్రిటిష్ గయానా నూతన రాజ్యాంగ ప్రతులను నిన్న బ్రిటిష్ గయానా శాసన సభ్యులకూ, ప్రతిపక్ష నాయకులకూ పంచిపెట్టారనీ, దీని ప్రకారం బ్రిటిష్ గయానా కామన్వెల్తులో సభ్య దేశంగా, ఘనావలె ఒక ప్రజారాజ్యాంగా రూపొందుతుందని అభిజ్ఞవర్గాలవారు నేడిక్కడ తెలియజేశారు.

దీని ప్రకారం బ్రిటిష్ గయానాకు ఒకే శాసనసభ ఉంటుందనీ, ఈ రాజ్యాంగంలో సమితి ప్రణాళిక ప్రకారం మానవ హక్కుల రక్షణకు హామీ ఇవ్వబడిందనీ తెలుస్తోంది.

బ్రిటిష్ గయానా స్వాతంత్ర్యం విషయాన్ని గురించి గానీ, నూతన రాజ్యాంగ ప్రణాళికను గురించి గానీ చర్చించే నిమిత్తం తాను ఇప్పటికీ శాసన సభ్యులనూ, ప్రతిపక్ష నాయకులనూ కలుసుకొనడానికి సిద్ధంగా ఉన్నానని ప్రధాని శ్రీ చెడ్డీ జగన్ నిన్న ఇక్కడ పత్రికా విలేఖరుల సమావేశంలో వెల్లడించారు.

ఇది ఇలా ఉండగా బ్రిటిష్ గయానాలోని జాతీయ ప్రజా కాంగ్రెసుపక్షం నాయకుడు శ్రీ ఫోర్బెస్ బర్న్‌హాం ఒక ప్రకటనచేస్తూ, బ్రిటిష్ గయానా రాజ్యాంగ సమావేశాన్ని లండన్‌లో జరుపకూడదనీ, ఇక్కడే జరపాలనీ కోరారు.

"బ్రిటిష్ గయానా రాజ్యాంగ సమావేశంలో బ్రిటిష్ గయానా స్వాతంత్ర్యానికి సంబంధించిన సమస్యనే పరిష్కరించవలసి ఉన్నది గానీ బ్రిటన్ స్వాతంత్ర్యానికి సంబంధించిన సమస్యను కాదు. అలాగే ఆ సమావేశంలో బ్రిటిష్ గయానా దేశాని కంతటికీ ఆమోదయోగ్యమైన రాజ్యాంగాన్ని రూపొందించవలసి ఉన్నదే గాని బ్రిటన్‌కు ఆమోదయోగ్యమైన రాజ్యాంగాన్ని కాదు. అందువల్ల ఈ సమావేశాన్ని బ్రిటిష్ గయానాలోనే జరపాలి" అని శ్రీ బర్న్‌హాం తమ ప్రకటనలో విశదీకరించారు.

నైజీరియా పట్ల సమితి నిర్లక్ష్యం

చెప్పకుండా ఉద్యోగుల నియామకానికి నిరసన

లాగోస్, ఆగస్టు 13—నైజీరియా ప్రభుత్వానికి తెలియజేయకుండా, దాని అనుమతి పొందకుండా నైజీరియా జాతీయులను సమితి తరపున పనిచేయడానికై నియమించడం సమితికి ఒక అలవాటుగా మారిందనీ, దీనికిగాను నైజీరియా ప్రభుత్వం సమితికి తన నిరసనను తెలియజేసిందని నేడు నైజీరియా రేడియో ప్రకటించింది.

అంతేకాకుండా సమితి తరపున కాంగో రాజ్యాంగాన్ని నిర్మించే నిమిత్తం లియోపాల్డ్‌విలీకి వెళ్ళడానికై నియమించబడిన నలుగురు సభ్యుల అంతర్జాతీయ రాజ్యాంగ నిపుణుల బృందంలో ఒక సభ్యుడుగా ఉన్న శ్రీ చీఫ్ హెచ్. ఓ. డవీస్ నియామకాన్ని సస్పెండ్ చేయాలని కూడా నైజీరియా ప్రభుత్వం సమితి ప్రధాన కార్యదర్శి శ్రీ థాంట్‌ను కోరింది.

కాంగో రాజ్యాంగ నిర్మాణానికి తోడ్పడే నిమిత్తం నియమించే సమితి రాజ్యాంగ నిపుణుల బృందంలో పనిచేయడానికై ఒక రాజ్యాంగ నిపుణుని పంపవలసినదిగా సమితి తనకు లాంఛనప్రాయంగా ఒక అభ్యర్థన చేయాలని కూడా నైజీరియా ప్రభుత్వం శ్రీ థాంట్‌ను కోరింది.

శ్రీ సిద్దయ్యమూర్తికి పితృ వియోగం

పికాల, ఆగస్టు 13—చిత్తూరు జిల్లా స్వతంత్ర పార్టీ కార్యదర్శి శ్రీ సి. వి. సిద్దయ్యమూర్తి తండ్రిగారు శ్రీ చింతమాకుల గంగయ్య మరణించారు.

గిజెంగాను హత్యచేశారు

కాంగో ప్రభుత్వంపై ఆరోపణ

రాబట్, ఆగస్టు 14—లుముంబా అనుకూలుడైన కాంగో నాయకుడు శ్రీ అంటోయినే గిజెంగాను కాంగో అధికారులు గత మేనెలలోనే చంపించారని ప్రస్తుతం అజ్ఞాతవాసంలో ఉన్న లుముంబా అనుకూలుర వార్తాసంస్థ ప్రకటించింది.

లుముంబా కాంగో ప్రధానిగా ఉన్నకాలంలో కాంగో సమాచారశాఖ మంత్రిగా ఉండిన శ్రీ అనిసెట్ కాష్మురా చేతిమీదుగా ఈ ప్రకటన వెలువడింది.

గత జూన్ నెలలో శ్రీ గిజెంగా పత్రికా విలేఖరులతో కలిసిఉన్నట్లు ప్రచురించిన ఫోటోలు కృత్రిమంగా సృష్టించినవేనని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

ఈ హత్యవల్ల సమితినుండీ, కాంగో ప్రజలనుండీ వెంటనే ఏలాటి తీవ్రమైన ప్రతీకార ఫలితాలు ఏర్పడకుండా చేయడానికై కాంగో ప్రభుత్వం ఇప్పుడు ప్రయత్నిస్తున్నదని ఆరోపించారు.

సమితి నిపుణులు

కాంగోకు ఒక ఫెడరల్ రాజ్యాంగాన్ని నిర్మించి పెట్టడంలో సహాయపడే నిమిత్తం సమితి తరపున నియమింపబడిన నలుగురు సభ్యుల అంతర్జాతీయ రాజ్యాంగ నిపుణుల బృందంలోని ముగ్గురు సభ్యులు, భారత జాతీయ బృందంలో ముగ్గురు సభ్యులు, భారత జాతీయుడైన శ్రీ బి. మాలిక్, కెనడా జాతీయుడైన శ్రీ జీన్ బీట్జ్, స్విట్జర్లాండ్ జాతీయుడైన హెర్ డీట్రిక్ స్కిండ్లర్‌లు నేడు లియోపాల్డ్‌విలీకి చేరుకున్నారు. వీరికి కాంగో ప్రధాని శ్రీ సిరిల్ అడౌలా స్వాగతం చెప్పారు.

ఈ బృందంలోని ఇంకొక సభ్యుడైన నైజీరియా జాతీయుడు శ్రీ హెచ్. ఓ. డవీస్ విషయంలో నైజీరియా ప్రభుత్వం రాజ్యాంగ మర్యాదలకు సంబంధించిన అంశంపై సమితికి తన నిరసనను తెలియజేస్తూ, తన అనుమతి లేకుండా శ్రీ డవీస్‌ను ఆ బృందంలో నియమించడం అక్రమమనీ, అందువల్ల ముందుగా సమితి అనుమతికోసం తనను అభ్యర్థించాలనీ తెలియజేసింది.

కటాంగాలోని రాగి గనుల సంస్థ

కటాంగా ప్రభుత్వానికే పన్నులు చెల్లిస్తుందట

న్యూయార్క్, ఆగస్టు 11—కటాంగాలోని రాగిగనుల సంస్థ తాను చెల్లించవలసిన పన్నులనూ సుంకాలనూ కటాంగా ప్రభుత్వానికే ఇవ్వడానికి నిశ్చయించుకున్నదని "న్యూయార్క్ టైమ్స్" పత్రిక ప్రకటించింది.

కటాంగా ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా ప్రవర్తించకుంటే, దానివల్ల ఏర్పడే ఇబ్బందులనుండి తమకు రక్షణ కల్పించే శక్తిసామర్థ్యాలు గల వారెవరూ లేరనీ, అందువల్లనే తాము ఈ నిశ్చయానికి వచ్చామనీ ఆ సంస్థ మానేజింగ్ డైరెక్టర్ శ్రీ రిచ్చర్డ్ టెర్వప్పే తెలియజేశారట.

కటాంగాపై ఆంక్షలను విధించడంవల్ల లియోపాల్డ్‌విలీ ప్రభుత్వం, "పరిస్థితులను మరింత పాడుచేసిందనీ, సంప్రతింపుల విషయంలో కటాంగాకు ఉండిన విశ్వాసాన్ని పోగొట్టిందనీ, ఈ ఆంక్షలవల్ల ఒనగూడే లాభం ఏదీ లేదనీ" కటాంగా విదేశాంగ మంత్రి శ్రీ ఎవారిస్టే కింబా ప్రకటించారు.



బిన్నీవారి గోల్డ్ స్టాండర్డ్
ఎప్పుడూ అందంగా కన్పించే షర్టింగ్
ఈ సున్నితమైన పాప్లిన్ షర్టింగ్ అన్ని సమయాలకు అనువుగా ఉంటుంది. వెల్లారిపోదు - చెక్ మరియు ఫ్యాన్సీ డిజైనులలో లభిస్తుంది.
బెంగుళూరు ఉలెన్, కాటన్ & సిల్క్‌మిల్స్ కంపెనీ లిమిటెడ్
అగ్రహారం రోడ్, బెంగుళూరు - 2
బిన్నీ & కంపెనీ (మద్రాసు) లిమిటెడ్ వారి గా
IWT/BM-GS-1797

అసలు ఛాయను తీర్చి దిద్దగలగడం..
స్పార్టన్
వారి గర్వకారణం..

అడిసన్స్ పెయింట్స్ అండ్ కెమికల్సు లిమిటెడ్
సెంబియం మద్రాసు—11
మెంబరు: ఇండియన్ పెయింట్ అసోసియేషన్
డిస్ట్రిబ్యూటర్సు/స్టాకిస్టులు:
రాధాకృష్ణ జనరల్ స్టోర్సు, కందులవారి వీధి, విజయవాడ.

కుటికురా ఆయింట్‌మెంట్
చర్మరక్షణకు శతాబ్దానికి పైగా పేరుమోసింది.


నూటపది సంవత్సరాలు ! ఇంత కాలంగా ప్రపంచమంతటా కుటికురా ఆయింట్‌మెంట్ ఉపయోగంలో ఉందన్న మాట ! కుటికురా ఆయింట్‌మెంట్ మచ్చలు తెచ్చే క్రిములను నాశనంచేస్తుంది. మూరేమి కాయలూ, మొటిమలూ, గజ్జి మొదలైన వాటిని రూపుమాపి అవి మళ్ళీ రాకుండా చేస్తుంది. దీనిలోగల క్రిమిసంహార నూనెలు, ఒరపును, చమట పొక్కులను, పురుగుల కాట్లనూ నయంచేస్తాయి; కోతలూ, కాల్పులను మాన్పుతాయి.
కుటికురా ఆయింట్‌మెంట్
కుటికురా టాల్కం పౌడరు దర్శి కొనండి — కుటుంబానికి అంతటికీ ఉపయోగపడే ఔషధ విశేషపయోగ టాల్కం పౌడరు
NATIONAL CO

కెనరా స్ప్రింగులు
"He is safe from danger who is on guard even when safe.
(Caret periculo qui etiam tutus cavet")—PUBILILIUS SYRUS
చిరకాలము నాణ్యత నిలిచిఉండే సూత్రాలమీద కెనరా సంప్రదాయం నిలిచివున్నది. ప్రతివిషయంలోను నాణ్యత, ఆధునిక శాస్త్రీయ పద్ధతులకు అన్వయించే పనితనము. వీటివల్ల సంపూర్ణమైన భద్రత చేకూరుతుంది. కెనరా స్ప్రింగులు దీర్ఘకాలం సమర్థంగా పనిచేయడంబట్టి, కెనరాస్ప్రింగుల డిజైనులోను, తయారీలోను ఈ సూత్రాలు తూచా తప్పకుండ అనుసరింపబడుతున్నాయని స్పష్టమవుతున్నది. భారతదేశ రోడ్ల పరిస్థితుల కనుగుణంగా స్ప్రింగులను తయారుచేయడంలో మనూరు 50 సంవత్సరముల అనుభవమునకు ఈ నాడు కెనరా స్ప్రింగులు చిహ్నముగా వున్నవి.



ఈ స్ప్రింగులగురించి జాగ్రత్త తీసుకొనండి—

కెనరా వర్క్‌షాప్స్ లిమిటెడ్
ఫ్యాక్టరీలు: మెంగుళూరు, నాగపూరు

నూతన నియోజకవర్గాల ఏర్పాటు కార్యక్రమం

జనాభా లెక్కలు షెడ్యూలువర్గాల ప్రాతిపదికగా సన్నాహాలు

హైదరాబాదు, ఆగస్టు 14— **దేశంలోని పార్లమెంటు, శాసనసభ నియోజకవర్గాల పునర్వ్యవస్థీకరణకై నూతన జనాభా లెక్కలను ప్రమాణంగా తీసుకొని షెడ్యూలు జాతులు, గిరిజన వర్గాలను ప్రత్యేకంగా లెక్కచేయనున్నామని కేంద్ర ఎన్నికల ఉన్నతాధికార మండలి నిర్వాహకుడు శ్రీ కె. వి. కె. సుందరం పత్రికా ప్రతినిధులకు తెలియజేశారు.**

ఇందుపై ప్రాథమిక సన్నాహాలన్నీ పూర్తి అయిన తర్వాత పార్లమెంటులో ఒక శాసనం కూడా ప్రతిపాదించవలసిన అవసరం ఉన్నదని వీ రన్నారు. నియోజకవర్గాల పునర్వ్యవస్థీకరణకు నూతన జనాభా లెక్కల ఆధారంగా షెడ్యూలు వర్గాలు, జాతులను జిల్లాలవారీగా ప్రత్యేకించి నియోజకవర్గాల సరిహద్దులను ప్రకృతిసిద్ధమైన నదులు, కొండలు, అడవులను ప్రమాణంగా తీసుకొంటున్నామని వీ రన్నారు. ఇందుకు ప్రథమంగా తాలూకాల వారీగా దేశ పటాలు తయారుచేయవలసి ఉందని కూడా శ్రీ సుందరం అన్నారు.

ఎన్నికలకు వోటర్ల జాబితాలు సాలీనా పునర్వ్యవస్థీకరించవలసిన అవసరం లేదనీ, అవసరమని తోచేపట్ల ఎన్నికలకు ముందుగా 2 సంవత్సరాలప్పుడు సమగ్రంగా పునర్వ్యవస్థీకరించి, నూతన జాబితాలు ప్రచురించవచ్చనీ రాష్ట్రాల ఎన్నికోద్యోగుల సమావేశంలో తీర్మానించుకొన్నారు.

వోటర్ల జాబితాను పునర్వ్యవస్థీకరించడానికి ఎవరిని నియమించాలి? పల్లె ప్రాంతాలలో ఇంటినెంబర్ల లోపంవల్ల కల్గుతున్న ఇబ్బందులను గురించి చర్చలు జరిపారు. ఈ కార్యక్రమాన్నంతటినీ స్థానిక ఉద్యోగులచే జరిపించడం ఉచితమని చాలమంది ప్రతినిధులు తమ అభిప్రాయాలను వ్యక్తపరచారు.

దేశంలోని అల్పసంఖ్యాక భాష లన్నింటిలోనూ వోటర్ల జాబితాలు తయారుచేయడానికి హెచ్చు వీల్పు కన్పించడం లేదనీ, కాగితాలు, ముద్రణఖర్చులు హెచ్చుగా ఉన్నవనీ, అల్పసంఖ్యాక వర్గాలకు సంబంధించిన ప్రత్యేక వోటర్ల జాబితాలను తయారుచేసే విషయమై రాష్ట్ర ప్రభుత్వాలు తమ అభిప్రాయాలను తెలియజేయాలనీ తీర్మానించుకొన్నారు.

వోటర్ల జాబితాలలో కొత్తగా పేర్లుంచాలని వస్తున్న దరఖాస్తులవల్ల హెచ్చు ఇబ్బందులు ఎదురవుతున్నవనీ, అభ్యర్థిపత్రాలు దాఖలు చేసే ఆఖరు గడువు తర్వాత అటువంటి దరఖాస్తులను గురించి యోచించడం వీలుకాదనీ, ఎన్నికల అనంతరం అటువంటి దరఖాస్తులను గురించి పరిశీలనలు జరగాలనీ తీర్మానించుకున్నారు.

పట్టభద్రులు, ఉపాధ్యాయ నియోజకవర్గాలకు సంబంధించినంతవరకు నిఖరమైన జాబితాలు ఇంతవరకూ తయారుకాలేదనీ, ఈ లోపం అన్నిరాష్ట్రాలలోనూ ఒకటిగానే ఉన్నదనీ, ఈ వోట్ల లెక్కింపుకు ఇంటింటికి తిరగడం సాధ్యంకాకుండా ఉన్నదనీ, ఈ కార్యక్రమం సాఫీగా జరుగడానికి వోటర్ల జాబితాలు పునర్వ్యవస్థీకరించనున్నప్పుడు హెచ్చుగా ప్రచారం సాగించాలనీ ఏకగ్రీవంగా తీర్మానించుకొన్నారు.

చిత్తూరు ఎన్నికల్లో మంత్రుల పర్యటనలు ఉచితమే

గత ఎన్నికల్లో అధికారవర్గాలు, ఇతర పలుకుబడి కలిగిన వ్యక్తులు వోటర్లను ఆకర్షించడానికి హెచ్చు ప్రయత్నాలు చేసినా, ఎన్నికలు మాత్రం అన్ని ప్రాంతాలలోనూ చాల సాఫీగానూ, సంతృప్తికరంగానూ సాగినవని శ్రీ సుందరం అన్నారు.

చిత్తూరు పార్లమెంటరీ ఉపఎన్నికలకు రాష్ట్రమంత్రులు కాంగ్రెసు నాయకులుగా ఆ ప్రాంతంలో పర్యటించడం అనుచితమేమీ కాదనీ, మంత్రులుగా తమ అధికారాన్ని దుర్వినియోగపరచరాదనీ, అధికారాన్ని దుర్వినియోగపరచనంతవరకూ మంత్రుల పర్యటనలో ఆక్షేపణలు ఏమీ లేవనీ వీ రన్నారు.

ఆంధ్రప్రదేశ్ లాంటి పెద్ద పెద్ద రాష్ట్రాలలో ఒకేరోజున ఎన్నికలు జరిపించడం వీలుకాదనీ, ఎన్నికలు త్వరగా జరిపించేందుకు అవసరమైన ఎన్నికల సిబ్బంది, పోలీసు దళాలు హెచ్చుగా అవసరమనీ శ్రీ సుందరం తెలియజేశారు.

ఎన్నికల దావాలు త్వరలో పరిష్కారానికి యత్నం

శ్రీ సుందరం ఇంకా ఇట్లా అన్నారు:— రాష్ట్రంలోని ఎన్నికల ఫిర్యాదు దరఖాస్తులన్నీ త్వరగా విచారించి పరిష్కరించాలని తీవ్రంగా కృషిచేస్తున్నారు. ఇంతవరకూ న్యాయ విచారణకు ముగ్గురు న్యాయమూర్తులను నియమిస్తుంటిమి. ఇప్పుడు ఆవిధంగా కాకుండా ఒక్కొక్క న్యాయమూర్తిని నియమించడంవల్ల న్యాయ విచారణ త్వరగా పూర్తి కానున్నది.

న్యాయ విచారణ ఉద్యోగులుగా జిల్లా సెషన్సు న్యాయమూర్తులను నియమించినందున, వారిని త్వరపడి బదిలీలు చేయరాదని హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిని, రాష్ట్ర ప్రభుత్వాలను కోరడం జరిగింది. ఎన్నికల దరఖాస్తులు 6 మాసాలలోనే తీర్పుచెప్పాలన్న నిబంధన ఉన్నా, 1 సంవత్సరంలో విచారణ పూర్తి అయినా చాల సంతోషించే వారము. ప్రస్తుతం ఎన్నికల దరఖాస్తు రుసుము రూ. 2 వేలుగా ఉన్నందున విరుటి పర్యాయంకన్నా, ఈ పర్యాయం ఎన్నికల ఫిర్యాదులు చాల తక్కువగా వచ్చినవి.

ఓట్ల లెక్కింపులోనూ, రెండవ పర్యాయం లెక్కించేందుకు ఎన్నికల శాసనాలను కొంత సవరించవలసి ఉంది. ఇందుకు ప్రజాప్రాతినిధ్య చట్టాలను మార్చవలసిన అవసరం లేదు. ప్రభుత్వం కొన్ని సవరణ ఉత్తర్వులను చేయడంద్వారా ఏని సాఫీగా జరిగిపోతుంది. పూర్వపు ఓటింగు పద్ధతికన్నా బ్యాలట్‌పత్రాలపై గుర్తుపెట్టే పద్ధతి చాల లాభదాయకంగా కన్పిస్తున్నది.

గత 3 రోజులుగా జరిగిన చర్చసమావేశాలలో కొన్ని అంశాల పట్ల కేంద్ర ప్రభుత్వ అభిప్రాయాలను తీసుకోవలసి ఉంది.

పాట్నా వైద్యుల సమ్మె విరమణ

పాట్నా, ఆగస్టు 12—పాట్నా, దర్భాంగా వైద్య కళాశాల ఆస్పత్రులలో పని నేర్చుకుంటున్న 152 మంది జూలై 27 వ తేదీనుంచి చేస్తున్న సమ్మెను విరమించాలని బీహార్ యువజన వైద్య పట్టభద్రుల సంఘం నిర్ణయించింది. ఉపకార వేతనాలను ఎక్కువ చేయాలనీ, రాష్ట్ర వైద్యశాఖలో వేతన ప్రమాణాను పెంచాలనీ కోరుతూ వారు సమ్మె చేశారు. ఇప్పుడు ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలదృష్ట్యా సమ్మె విరమించదలచారు.

సింగపూర్ ప్రజావాక్య సేకరణ సమస్య

ప్రతిపక్షాల ప్రతినిధుల పర్యటన ఫలితం

సింగపూర్, ఆగస్టు 13—తమ న్యూయార్కు పర్యటన ఉపయోగకరంగానూ, విజయవంతంగానూ నెరవేరిందని సింగపూర్ ప్రతిపక్షాల తరఫున సమితికి వెళ్ళి, గత శుక్రవారంనాడు ఇక్కడికి తిరిగి వచ్చిన ప్రతినిధి వర్గంలోని ముగ్గురు సభ్యులు నేడు ఒక సంయుక్త ప్రకటన చేశారు.

తమ ఈ పర్యటనను తాను భావించిన దానికంటే చాలా ఎక్కువగా విజయవంతమైనదని తెలియజేశారు. ఈ పర్యటన కాలంలో తాము తమ వాదాన్ని సమితికి సమర్పించడమేగాక, సింగపూర్ రాజ్యాంగ సమస్యనుగురించి వివిధదేశాల ప్రతినిధులతో సంప్రదింపులు జరిపే అవకాశాన్ని కూడా సద్వినియోగం చేసుకున్నామని తెలిపారు.

తమ తిరుగు ప్రయాణంలో తాము భారత దేశంలో దిగి, భారత రక్షణమంత్రి శ్రీ వి. కె. కృష్ణమీనన్, విదేశాంగశాఖ సహాయ మంత్రి శ్రీమతి లక్ష్మీమీనన్‌లతో జరిపిన సంప్రదింపుల ప్రసక్తిని కూడా వీరు తమ సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు.

మలయాసియా రాజ్య నిర్మాణంలో, మలయా తదితర దేశాలతో సింగపూర్‌ను కలిపే విషయమై సింగపూర్‌లో అమలు జరుపనున్న ప్రజావాక్య సేకరణను ఈ ప్రతిపక్షాల వారు వ్యతిరేకిస్తున్నారు. మలయాసియా రాజ్యంతో సింగపూర్‌ను విలీనం చేయడానికి నిశ్చయించి దానికి రెండు రకాలైన స్వరూపాలను ఇస్తూ ఇందులో వీ స్వరూపాన్ని కోరుతారో తెలుపవలసినదిగా సింగపూర్‌లో ప్రజావాక్య సేకరణ జరుపబోతున్నారనీ, అంటే మలయాసియా రాజ్యంలో సింగపూర్‌ను చేర్చడం తమకు ఇష్టమో లేదో తెలియజేసే హక్కు ప్రజలకు లేకుండా పోయిందనీ, అందువల్ల తాము ఈ ప్రజావాక్య సేకరణను వ్యతిరేకిస్తున్నామనీ ప్రతిపక్షాల వారు అంటున్నారు.

మా ఖాతాదారులకు, శ్రేయోభిలాషులకు హృదయపూర్వకమైన స్వాతంత్ర్యదిన అభినందనలు.


THE Royalty IN LAMPS

IMPERIAL ELECTRIC & RADIO MART
BASHEER BAGH, HYDERABAD H.O DELHI
బ్రాంచి: 111 మౌంట్‌రోడ్డు, మద్రాసు-6.
జీవితకాలం పనిచేసే అందమైన బ్యూరర్ లైట్లను మీ ఇండ్లలో అమర్చుకొనండి. మీరిదివర కెన్నడు చూడని అనేక రకాలను మా షాపులో చూడండి.

దీపాలంకరణ నన్న మరియు

ఇవాళ
"ఇక "చిరాగ్" (ప్రమిద) తనవెలుగు ఎంతదూరం వినరగలదు!
ఒకానొక కాలంలో, భారతదేశంలో ప్రతియింటా ప్రమిదలే వెలుగునిచ్చేవి. మట్టిప్రమిద, దానిలో నూనె, నూనెలో తేలేవత్తి—ఇవేవెలుగునిచ్చేవి. అనేక శతాబ్దాల ఈ చిరాగ్ కనచిన్న మంటలో భారతీయ గృహంలో వెలుగు ప్రసరించింది.
ఈ నాడు, మారుమూల గ్రామంలో, మామూలు గృహంలో మరొక రకపు దీపాలంకరణ కనబడుతుంది. పట్టుకొనడానికి వీలయినది, సురక్షితమైనది. ఎప్పుడూ దీనిమీద ఆధారపడవచ్చు...ఏ వేళనైనా కాంతినిస్తుంది, సర్వదా వెలుగునిస్తుంది...టార్చి బేటరీ యొక్క కాంతివంతమైన వెలుగు.
కాంతివంతమైన వెలుగుకూ, చాలా కాలం మన్నికకూ, మంచి సేవకూ, ఎస్ట్రెలా "112" మరియు "113" ఫ్లేష్‌లైట్ బేటరీలు,
మీ టార్చిలో ఎస్ట్రెలా రాత్రిని పగలుగా మార్చి వేస్తుంది.


EB.G.14.TEL.

పసిబిడ్డల కడుపు నొప్పిని పోగొట్టును.
గ్రైప్ మిక్చర్

అజీర్తివల్ల పసిబిడ్డలకు కలిగే కడుపునొప్పి మొదలైన సమస్త ఉదర సంబంధమగు జబ్బులను వెంటనే పోగొట్టు ప్రశమనకరమైన మూలికలు దీనిలోచేర్చబడ్డవి.
బెంగాల్ కెమికల్
కలకత్తా—బొంబాయి—కాన్పూరు
మద్రాసు స్టేట్‌కు డిస్ట్రిబ్యూటర్లు: ఆర్. ఎల్. గౌడర్ అండ్ కంపెనీ
59, బందరు వీధి, మద్రాసు
ఆంధ్ర స్టేట్‌కు డిస్ట్రిబ్యూటర్లు: సత్యనారాయణ ఫార్మసీ
కుమ్మరవీధి, విజయవాడ—1. అండ్ విజయనగరం.

ఎస్కార్ట్స్‌తో అలవాటు... సరైన అలవాటు


మంచి క్షౌరమునకు ఎస్కార్ట్స్ బ్లేడులు
అన్ని స్టోర్సులో దొరకును.
దక్షిణ మండలానికి డిస్ట్రిబ్యూటర్లు: హిందూస్తాన్ జనరల్ ఏజన్సీస్
36, జోషియల్ వీధి, నుంగంబాకం మద్రాసు—34.
5/16 పాత పోస్టాఫీసు రోడ్డు, కోయంబత్తూరు—1.
CPH/HI/259

నెల్లూరు, మద్రాసు, వేలూరు, బెంగుళూరు పిలుపు
మద్రాసులో సంప్రతింపు వేళ మార్పు, వేలూరులో సంప్రతింపు వేళ తేదీల మార్పు దయచేసి గమనింపుడు.
మీ వ్యాధులకు కవిరాజ్ పండిత్ దుర్గాదత్తశర్మ వైద్యవాచస్పతిని

దిగువ చోట్లలో సంప్రతించండి.

1. నెల్లూరు ప్రతినెల 14 వ తేదీ (ఉ. 7—30 నుండి మ. 1—30 గం. వరకు) అజంతా హోటలు, ట్రంక్‌రోడ్డు. ఫోను నెం. 100.
2. మద్రాసు ప్రతినెల 14 వ తేదీ (సా. 4 గం. నుండి రా. 7—00 గం. వరకు) 15వ తేదీ (ఉ. 7—30 నుండి మ. 12—30 గం. వరకు,) తిరిగి 28 వ (ఉ. 7—30 నుంచి మ. 3—00 వరకు.) ఉడ్‌లాండ్సు హోటలు. ఎడ్వర్డు ఇలియట్సు రోడ్డు, మైలాపూరు, ఫోను నెం. 86461.
3. వేలూరు ప్రతి నెల 15వ తేదీ (సా. 4 గం. నుండి 6-30 గం. వరకు) అజీజ్‌మాన్షన్సు, చునాంబుకార వీధి, ఫోను నెం. 123.
4. బెంగుళూరు ప్రతినెల 16వ తేదీ (ఉ. 7-30 గం. నుండి మ. 12-30 గం. వరకు సా. 4 గం. నుంచి 7. గం. వరకు) మళ్లీ 27 వ తేదీ (ఉ. 10 గం, నుండి మ. 6 గం. వరకు) మద్రాసు ఉడ్‌లాండ్సు హోటలు 5 సంపంగి టాంక్‌రోడ్, ఫోను నెం. 2161.

పేరు వేళకు సరిగా హాజరయ్యేందుకు విమానంలో ప్రయాణం చేస్తారు.
పై షెడ్యూలు గమనించి ఈ దిగువ జబ్బులకు ఆరితేరిన వీరి సలహా పొందండి:
గుండెజబ్బు, నరముల బలహీనత, జీర్ణసంబంధమైన వ్యాధులు, ఉన్మాదము, అతిమూత్ర వ్యాధి, హిస్టీరియా, ఉబ్బసము, బొల్లి, సైనస్, బోదవ్యాధి, ఫిమ్ములా, మూలవ్యాధి, రక్తం విషమెక్కుట తదితర క్లిష్ట వ్యాధులకు.
NAVRATNA-KALPA PHARMACY
Jullundur City, India
8

మా ఖాతాదారులకు, శ్రేయోభిలాషులకు హృదయపూర్వకమైన స్వాతంత్ర్యదిన అభినందనలు


స్టాకిస్టులు కావలెను



ఉత్పత్తిదారులు: సుహృద్ గైగి లిమిటెడ్ వాడి వాడి, బరోడా
సోల్ డిస్ట్రిబ్యూటర్లు: సుహృద్ గైగి ట్రేడింగ్ లిమిటెడ్ పోస్ట్ బాక్స్ 965, బొంబాయి-1 బి.ఆర్.
SISTA'S SG 178R

తీపిరి తిరగనీయకుండా బాధించే పొడి
దగ్గుకు
త్వరితమైన, నిశ్చయమైన గృహస్థ నివారిణి
Alembic గ్లైకోడిన్ టెర్ప్ వసాకా

GTV-7318

ఆంధ్రప్రదేశ్‌లో మా ఘనమైన అభిమానులకు, స్టాకిస్టులకు హృదయపూర్వకమైన స్వాతంత్ర్యాభినందనలు


లాభదాయకమైన లఘు పరిశ్రమ ప్రారంభించండి
"ఆధునాతన కుటీర పరిశ్రమలు" (తెలుగు) పుస్తకంలో లాభదాయకమైన వివిధ పరిశ్రమలు వున్నాయి. ఈ పరిశ్రమలలో వున్నవారు చక్కటి లాభాలను ఆర్జిస్తున్నారు. ప్రతి పరిశ్రమను గూర్చి సంక్షిప్తమైన వివరాలు, ముడి పదార్థాలు లభించే చోట్లు, ముడిపదార్థం కొనుగోలుకు, వాయిదాల పద్ధతిన యంత్రాల కొనుగోలుకు ప్రభుత్వం యిచ్చే సహాయం యిందులో వున్నాయి. లఘు పరిశ్రమలు ప్రారంభించ దలచుకున్న వ్యక్తుల సమస్యలకు తగిన పరిష్కార మార్గాలు యిందులో వున్నాయి. పుటలు 878, సుమారు 800 బొమ్మలు, ధర రూ. 6. తపాలా రుసుము రూ. 1—61. ఫోన్: 229835
COTTAGE INDUSTRIES P.B. (NA-72) 1262, Jamuna Road, Delhi-6.

స్వతంత్ర దిన అభినందనలు
ఎల్లప్పుడును బషీరు జూనియర్ బీడీలనే వాడండి

BASHEER BEEDI FACTORY,
16, Bakiyath Street, VELLORE (N.A. Dt.)





పేరొందిన గోయెల్ క్లిప్, హెయిర్ కటింగు కత్తెరలు, కత్తులుతయారుచేసేవారిచే సమర్పింపబడు సర్వశ్రేష్ఠమైన
గోయెల్
హెయిర్‌క్లిప్పింగ్ మెషీనులు
ఏ విదేశి మెషీనుతోనైనా సరి తూగగలది. అయినా ఖరీదు తక్కువ.
GOEL STEEL WORKS, RAILWAY ROAD, MEERUT (U.P.)

రాంతీర్థ బ్రాహ్మి నూనె
(స్పెషల్ నెం. 1) రిజిష్టర్డు

చుండు, వెంట్రుకలు రాలుట మాన్పి, వెంట్రుకలను వట్టువలె మృదువుగాను, కాంతిగాను నల్లగాను చేయు అమూల్యమైన హెయిర్ టానిక్. ఇది మెదడును చల్లబరచి, జ్ఞాపకశక్తిని పెంపొందించి కండ్ల వేడిమి, నిరంతర శిరోబాధ తగ్గించును. హాయిగా నిద్రపట్టించును.
రాంతీర్థ హెయిరాయిల్ పెద్ద సీసా: రు. 4/50, చిన్నసీసా: 2/25.
యోగాసన చార్టు: పవిత్రమైన మా యోగాసన చిత్రపటంలో చూపిన వివిధ యోగాసనముల నిరంతర అభ్యాసము వల్ల ఆరోగ్యకరమైన మంచి శరీరదార్ఢ్యత పొందండి.
పోస్టేజితో ధర రు. 3/— మాత్రమే.
శ్రీ రాంతీర్థ యోగాశ్రమం
దాదర్, బొంబాయి—14.

మీకు నమ్మకమైన
నీలగిరి తైలం
కావాలంటే
కేమిల్ బ్రాండ్ వాడండి
అది కల్తీలేనిది
S d Rao

ఏన్విల్

ఓ క్రిమి సంహారక ఆయింట్‌మెంట్

కోతలకు, రక్కులకు, ఒరుపులకు వాడండి. 'ఏన్విల్' మొటిమలను, కురుపులను, కీటక కాట్లను కూడా మాన్పును.

అట్లాంటిస్ (ఈస్ట్) లిమిటెడ్ (ఇంగ్లండులో స్థాపితం)

JWT-ANV-5312 R TE AN 2

జిల్లా పరిషత్, ఖమ్మం

ఖమ్మం, పంచాయత్ సమితి బ్లాకులలోను, జిల్లా పరిషద్‌లోను, ఈ నోటిఫికేషన్ అనుబంధంలో వివరించిన డిస్ట్రిక్టు కేడర్ ఉద్యోగముల నియామకమునకు దరఖాస్తులు 30—8—62 వరకు కోరబడుచున్నవి. అర్హులైన అభ్యర్థులు తమ స్వంతఖర్చులతో ఇంటర్వ్యూకు హాజరయ్యే నిమిత్తం సంసిద్ధముగా నుండవలెను. దరఖాస్తులు సాదా కాగితంమీద పంపవచ్చును. దానిలో దిగువ వివరములు తెలుపవలెను.

1. దరఖాస్తుదారుని పూర్తి పేరు.
2 తండ్రిపేరు.
3. ప్రస్తుత అడ్రసు.
4. పర్మనెంటు అడ్రసు.
5. పుట్టిన స్థలము, తేది.
6. విద్యార్హతలు.
7. గత అయిదు సంవత్సరములలో ఒక సంవత్సరంకంటె ఎక్కువకాలం అభ్యర్థి నివసించిన అడ్రసు.
8. లోగడ చేసిన ఏవైనా ఉద్యోగముల వివరములు.
9. ఇప్పుడు దరఖాస్తు చేస్తున్న ఉద్యోగం పేరు.

దరఖాస్తులు దిగువ సంతకందారు అడ్రసుకు పంపవలెను. కవరుమీద "———— ఉద్యోగం సెలక్షనుకు దరఖాస్తు" అని సూపర్ స్క్రైబ్ చేయవలెను. గజెటెడ్ ఆఫీసరుచేగాని డిప్యూటి తహశీల్దారు హోదాకు తక్కువకాని ఆఫీసరుచేగాని సక్రమంగా అటెస్టుచేయబడిన యోగ్యతా పత్రముల కాపీలు మాత్రమే దరఖాస్తుతో జతపరిచి పంపవలెను.

డామిసైల్డు తెలంగాణా జిల్లాలకు చెందని అభ్యర్థులుకూడ దరఖాస్తులు పంపవచ్చును. తెలంగాణాలో డామిసైల్డు అభ్యర్థులు తగినంతమంది లభించని పక్షంలో స్టేట్ యితర ప్రాంతములలోని అభ్యర్థుల దరఖాస్తులు పరిశీలింపబడును. వారు సెలక్టు చేసుకొనబడిన పక్షంలో, డామిసైల్డు అభ్యర్థులు లభించినప్పుడు, వారిని నియమించే షరతుకు లోబడి తమకు నియామకము జరుగును.

ఒక్కొక్క దరఖాస్తుదారు రు. 5— రుసుము చెల్లించవలెను.

ఖమ్మం జిల్లాపరిషద్ సెక్రటరీపేర, సదరు మొత్తమునకు ఇండియన్ పోస్టల్ ఆర్డరు అంగీకరింపబడును. షెడ్యూల్డు కులాలకు, షెడ్యూల్డు తెగలకు, వెనుకబడిన తరగతులకు చెందిన అభ్యర్థులు రుసుము చెల్లింప నవసరంలేదు. అయితే వారు ఆవిధంగా డిప్యూటి తహశీల్దారు హోదాకు తక్కువగాని రివిన్యూ ఆఫీసరునుంచి ఒక సర్టిఫికెట్టును దరఖాస్తుతో జతపరిచి పంపవలెను.

పైన తెలిపిన డాక్యుమెంట్లు జతపరచని దరఖాస్తులు పరిశీలింప బడవు.

వరుస నం. 1	ఉద్యోగం పేరు. 2	ఖాళీల సంఖ్య 3	గ్రేడు. 4	అర్హతలు. 5
1.	బి.ఎస్‌సి., బిఇడి.లు	15	రు 90 నుంచి 200	బి. ఎస్‌సి., బి. ఇడి., వయస్సు 1—7—62 తేదీకి 18 నుంచి 30 సం. లు.
2.	బి. ఏ., బి. ఇడి.లు (లెక్కలు)	15	డిటో	బి. ఏ. బి. ఇడి., వయస్సు 1—7—62 తేదీకి 18 నుంచి 30 సం. లు.
3.	తెలుగు పండిట్లు	6	డిటో	బి. ఏ. బి. ఇడి., మెయిన్ తెలుగు లేదా మెట్రిక్యులేషన్ సర్టిఫికెట్టుతో బి. ఓ. ఎల్. వయస్సు 1—7—62 తేదీకి 18 నుంచి 30 సం. లు.
4.	జూనియర్ తెలుగు పండిట్లు	30	50 నుంచి 120	ఉభయభాషా ప్రవీణ లేదా భాషా ప్రవీణ జనరల్ ఎడ్యుకేషనల్ అర్హతలతో లేదా ఆయా భాషలో మెయిన్ సబ్జెక్టుగా ఆంధ్ర, వెంకటేశ్వర లేదా ఉస్మానియా యూనివర్సిటీలచే యివ్వబడిన ఓరియంటల్ టైటిల్. వయస్సు 1—7—62 తేదీకి 18 నుంచి 30 సం. లు.
5.	బి. ఏ., బి. ఇడి.లు (లిటరేచరు)	6	90 నుంచి 120	బి. ఏ., బి. ఇడి., మెయిన్ (ఇంగ్లీషు) వయస్సు 1—7—62 తేదీకి 18 నుంచి 30 సం. లు.
6.	తెలుగుపండిట్ (స్త్రీలు)	1	డిటో	బి. ఏ., బి. ఇడి., మెయిన్ (తెలుగు) లేదా మెట్రిక్యులేషన్ సర్టిఫికెట్టుతో బి. ఓ. ఎల్. వయస్సు 1—7—62 తేదీకి 18 నుంచి 30 సం. లు.
7.	బి. ఎస్. సి. బి. ఇడి., (స్త్రీలు)	2	డిటో	బి. ఎస్. సి., బి. ఇడి., వయస్సు 1—7—62 తేదీకి 18 నుంచి 30 సం. లు.
8.	బి. ఏ., బి. ఇడి. (లెక్కలు) (స్త్రీలు)	1	డిటో	బి. ఏ. బి. ఇడి., వయస్సు 1—7—62 తేదీకి 18 నుంచి 30 సం. లు.
9.	ఫిజికల్ ట్రైనింగు ఇన్‌స్ట్రక్టర్స్.	2	50 నుంచి 120	మెట్రిక్యులేషన్, ఫిజికల్ ట్రెయినింగులో సర్టిఫికెట్టు వయస్సు 1—7—62 తేదీకి 18 నుంచి 30 సం లు.
10.	మెటర్నిటీ అసిస్టెంటులు.	10	రు. 50—ఫిక్సిడ్	మిడ్‌వైఫరీ సర్టిఫికెట్టుతో 3 వ ఫారం వయస్సు 1—7—62 తేదీకి 18 నుంచి 25 సం. లు.
11.	ఫిజికల్ ట్రెయినింగ్ ఇన్‌స్పెక్టర్	1	50 నుంచి 120	వయస్సు 1—7—62 తేదీకి 18 నుంచి 30 సం. లు. ఫిజికల్ ట్రెయినింగులో సర్టిఫికెట్టుతో మెట్రిక్యులేషను.
12.	బి. ఏ. (లెక్కలు)	10	50 నుంచి 120	బి. ఏ., (లెక్కలు) వయస్సు 1—7—62 తేదీకి 18 నుంచి 30 సం. లు.
13.	బి. ఎస్. సి. (సైన్సు)	10	డిటో	బి. ఎస్. సి., వయస్సు డిటో
14.	టైపిస్టులు	5	డిటో	లోయర్ గ్రేడు టైప్‌రైటింగులో ప్యాసు సర్టిఫికెట్టుతో మెట్రిక్యులేషను. వయస్సు 1—7—62 తేదీకి 18 నుంచి 25 సం. లు.

[సం] జె. వెంగళ్‌రావు.
చేర్మన్, జిల్లా పరిషత్, ఖమ్మం.

ఎగువ సీలేరు ప్రాజెక్టు నిర్మాణంపై విచారణ

ప్రత్యేక ఉద్యోగిని నియమించనున్నట్లు ముఖ్యమంత్రి వెల్లడి

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 14— ఎగువసీలేరు ప్రాజెక్టు ఆనకట్టను ఏ స్థలములో నిర్మిస్తే లాభదాయకంగా వుంటుందో పరిశీలించి తెలుసుకోవటానికి కేంద్రం ఒక ప్రత్యేక ఉద్యోగిని నియమించే సూచనలు కనిపిస్తున్నవని ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి అన్నారు.

ముఖ్యమంత్రి ఈ దినం ఉదయం ఢిల్లీనుంచి తిరిగి వచ్చారు. తమ నివాసంలో జరిగిన పత్రికా విలేఖరుల సమావేశంలో ఉపన్యసిస్తూ వారు క్రింది విధంగా అన్నారు:—ఆంధ్ర ఒరిస్సా రాష్ట్రాల ఉమ్మడి ప్రాజెక్టుగావున్న ఎగువ సీలేరు ఆనకట్ట నిర్మాణం ద్వితీయ ప్రణాళికా కాలంలోనే పూర్తి అయివుండవలసింది.

ఈ విషయమై గత జనవరి మాసంలో కేంద్ర జలవిద్యుత్ మండలివారు పరిశీలించి, ఒరిస్సా ప్రాంతమైన బలిమెల కన్నా ఆంధ్ర ప్రాంతమైన గుంటివాడలో చాల చౌకగా ఆనకట్టను నిర్మించవచ్చని తెలియజేశారు. ఈ ప్రాజెక్టు ఆనకట్ట నిర్మాణాన్ని గురించి నేను కేంద్ర ప్రణాళికా మండలి సభ్యుడు శ్రీ సి. ఎం. త్రివేది సమక్షంలో ఒరిస్సా ముఖ్యమంత్రి శ్రీ పట్నాయక్‌తో సంప్రతింపులు జరిపాను. కాని ఏలాటి అంతిమ నిర్ణయాలు జరుగలేదు. సెప్టెంబరు 25న ఒరిస్సా ముఖ్యమంత్రిని హైదరాబాదుకు రమ్మని ఆహ్వానించాను. ఈ సమావేశంలో ఉభయులమధ్య ఒక రాజీ ఏర్పడగలదని ఆశిస్తున్నాను. హైదరాబాదులో జరుగనున్న సమావేశంలో కూడా ఏకాభిప్రాయం కుదురనిపక్షంలో అంతిమ నిర్ణయాలు చేసే విషయమై ఉభయులకు సంబంధంలేని మరొక వ్యక్తికి ఈ వ్యవహారాన్ని అప్పజెప్పనున్నాము.

నియమిత కాలంలో ఈ ప్రాజెక్టు నిర్మాణం పూర్తి కానుందున ఆంధ్రప్రదేశ్‌లో హెచ్చుగా విద్యుచ్ఛక్తి కొరత ఏర్పడినది. దేశం బాగుపడాలంటే ఇటువంటి సమస్యలు విధిగా పరిష్కరింపబడాలి. వేరే గత్యంతరం ఏమిగానీ లేదు. ఉభయులమధ్య రాజీ కుదిరే వీలు కూడా హెచ్చుగా లేకపోలేదు. ఏ రాష్ట్రంవారైనా మనమందరము భారతీయులమే. ఈ సమస్య సత్వర పరిష్కారానికి ఒరిస్సా ముఖ్యమంత్రి కూడా హెచ్చుగా కృషి చేశారు. నేను కూడా ఏకాభిప్రాయానికి రావాలని ప్రయత్నిస్తున్నాను. రాజీ కుదరకపోతే మరొక మూడవ వ్యక్తిని నియమించవలసి వస్తుంది. ఈ సమస్య పరిష్కారంలో అనవసరంగా జాప్యం జరుగుతున్నందుకు విచారిస్తున్నాను.

బలిమెల, గుంటివాడలలో ఎక్కువ చౌకగా ఉండే అక్కడ ఆనకట్ట కట్టడానికి పూనుకోవాలని ఉభయులము ఒప్పుకొంటున్నారు. గుంటివాడవద్ద రూ 2½ కోట్ల ఖర్చుతోనే ఆనకట్ట నిర్మాణం పూర్తికాగలదని కేంద్ర జల విద్యుత్ మండలి సిఫారసు చేసింది. కాని ఒరిస్సా ప్రభుత్వం చెబుతున్న ఆక్షేపణలదృష్ట్యా బలిమెల కూడా లాభదాయకంగానే కన్పిస్తున్నదని ఈ సంఘం మరొక అభిప్రాయాన్ని కూడా వ్యక్తపరచి ఉంది.

ఇందుకు ఆంధ్రప్రదేశ్ వాదం ఈ క్రింది విధంగా ఉన్నది: బలిమెల ఆనకట్ట ప్రాంతం హెచ్చుగా అడవులతో నిండి ఉన్నందున ఎకరాకు రూ. 1000 కన్నా హెచ్చు పరిహారం చెల్లించవలసిన అవసరం లేదు.

ఈ సమస్యా పరిష్కారంలో హెచ్చుగా రాజకీయ ప్రమేయం ఉన్నట్లు నేను భావించడం లేదు. మైసూరు, మహారాష్ట్రలలోని ప్రాజెక్టుల వలె ఆంధ్రలోని పోచంపాడు, శ్రీశైలం ప్రాజెక్టులను త్వరగా మంజూరు చేయాలని నేను కోరాను. ఈ వాదనలపై మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వై. బి. చవన్ కూడా వాదు ఏకీభవించాడు. మైసూరు, మహారాష్ట్ర ప్రభుత్వాలు ప్రాజెక్టులను నిర్మించుకొంటున్నప్పుడు ఆంధ్రప్రదేశ్‌కు ఎందుకు అడ్డుతగులాలని నేను చెప్పాను. రాష్ట్ర ప్రాజెక్టుల నిర్మాణంలో ఇటువంటి ఆక్షేపణలు ఉండరాదని నేను చెప్పాను.

ఇటీవల పార్లమెంటు సభ్యుల సమావేశంలో నేను తెలియజేసిన విషయాలు చాలవరకూ లాభదాయకంగా ఉపకరించాయి.

ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి ఆగస్టు 16 న మద్రాసుకు వెళ్లి అక్కడనుంచి చిత్తూరుకు వెళ్తారు. కాంగ్రెసు పార్టీ ప్రచారానికై వారివెంట మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ కామరాజనాడార్, మద్రాసు ఆర్థికమంత్రి శ్రీ భక్తవత్సలం వస్తారు. చిత్తూరు పార్లమెంటు నియోజకవర్గంలోని కన్నడం మాట్లాడే ప్రాంతాలలో మైసూరు రెవెన్యూమంత్రి శ్రీ ఎం. వి. కృష్ణప్ప ప్రచారం సాగిస్తారు.

రాష్ట్రమంత్రివర్గాన్ని పెంచే విషయమై ఇప్పుడిలాంటి ప్రతిపాదనలేవీ లేవందువ తాను ఈ విషయమై కేంద్ర నాయకులతో సంప్రదింపులు జరుపలేదని ముఖ్యమంత్రి అన్నారు.

మైత్రి కోరబోతే పలకడం లేదు

భారతదేశంపై పాక్ మంత్రి వ్యాఖ్య

కరాచి, ఆగస్టు 13—సూయి గ్యాసను అమ్మి తాను కొంటావా అని పాకిస్తాన్ భారతదేశాన్ని అడిగినప్పటికీ, ఆ విషయమై భారతదేశం ఏమంత ఎక్కువ ఆసక్తిని కనబరుస్తున్నట్లు లేదని పాకిస్తాన్ సహజ సంపదలమంత్రి శ్రీ జడ్. ఎ. బుట్టో చెప్పారు.

భారతదేశంతో మరింత సన్నిహిత సహకారాన్ని ఏర్పరచుకోవాలన్న ఉద్దేశంతో, సౌహార్ద సూచకంగా పాకిస్తాన్ భారతదేశాన్ని ఈ విధంగా పలకరించిందనీ, లేకుంటే పాకిస్తాన్‌లోనే ఈ సూయిగ్యాస్‌కు కావలసినంత అవసరం ఉన్నదని శ్రీ బుట్టో చెప్పారు. భారతదేశం కోరినంత సూయిగ్యాస్‌ను తానూ సరఫరా చేశామనీ, అయితే దీని కొనుగోలు విషయమై భారతదేశం ఏమంత ఆసక్తిని కనబరచడం లేదనీ అన్నారు.

తూర్పు పాకిస్తాన్‌లో ఒక నూనెశుద్ధి కర్మాగారాన్ని నిర్మించే విషయమై చాలా విదేశీ సంస్థలు ముందుకు వచ్చాయనీ, ఈ విషయమై తాము త్వరలోనే ఒక నిర్ణయానికి వస్తామనీ అన్నారు.

ముస్లింలీగ్ పునరుద్ధరణను గురించి ప్రశ్నించగా, దాని పునరుద్ధరణకు తాను అనుకూలుడుగా ఉన్నానన్నారు. పాకిస్తాన్‌లో సైనిక ప్రభుత్వం ఏర్పడకపూర్వం, కొంతమంది వ్యక్తులు దాన్ని తమ అబ్బ సొత్తుగా చేసుకోడానికై చేసిన ప్రయత్నాలవల్లనే అప్పట్లో దాని ప్రాముఖ్యత తగ్గిపోయి ఉండిందని అన్నారు.

లీగ్ సూత్రాలను వ్యతిరేకించకుండా, వ్యక్తిగతమైన కారణాలవల్ల మాత్రమే లీగ్‌నుండి బయటికి వెళ్ళిన దేశభక్తులకు లీగ్‌లో మళ్ళీ ప్రవేశించే అవకాశం ఇవ్వాలని కూడా అన్నారు.

సంగ్రహ ప్రకటనలు

కావలెను

మా 1963 క్యాలెండర్లు, వివిధ ఆకర్షణీయమైన డిజైనులలో అమ్మడానికి ఏజెంట్లు కావలెను. మంచి కమీషన్.
REGENT CALENDAR PVT. LTD., 4, BEADON ST., CALCUTTA-6

ఏజెంట్లు కావలెను

ఆకర్షణీయమైన డిజైనులలో మా ఆఫ్‌సెట్ క్యాలెండర్లకు ఆర్డర్లు బుక్ చేయుటకు ఏజంట్లు కావలెను. మంచి కమీషను. వివరాలకు వ్రాయండి:
AJANTA ART CALENDAR MFG. CO Post Box No. 255, MADRAS-1

ఆఫ్‌సెట్ క్యాలెండర్లకు ఆర్డర్లు బుక్‌చేయుటకు ఏజంట్లు కావలెను. మనోహరమైన డిజైన్లు లాభదాయకమైన కమీషను వ్రాయండి.
ELITE CALENDAR CO. P.B. 1927, MADRAS-1

ప్రకటన

మా 1963 క్యాలెండర్ల ఏజెన్సీ షరతులకు వ్రాయండి. ఉచితము.
Imperial Calendar Co. (A.P.) P. Ltd., 20, Sova Bazar St., Calcutta-5.

EDUCATIONAL

ఇంజనీరింగ్ పుస్తకములు

ప్రిన్సిపాల్సు చేతను, కలకత్తా యింజనీర్సు ఇన్‌స్టిట్యూషను చేతను నిర్ణయింపబడినవి.
Applied Mechanics (Polytechnic 1 Year) Rs. 4.50
Applied Mechanics (B E, A M.I E & Polytechnic II Year) Rs. 6.50
Building Materials Rs. 3 75
Prabha Publications Madras-5.
స్టాకిస్టులు: విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్, విజయవాడ—2.

ప్రకటనలు

ఆంధ్ర విశ్వవిద్యాలయం, వాల్తేరు.

దిగువ తెలిపిన రాబోవు పరీక్షలు ఆయా అయిటములు ఎదుట తెలిపిన తేదీలలో జరుగును. ఈ పరీక్షలకు దరఖాస్తులు పెట్టుకున్న అభ్యర్థులు తాము సెలక్టు చేసుకున్న ఆయా సెంటర్లకు పరీక్షల ప్రారంభమునకు మూడు రోజులు ముందుగా వెళ్ళి, సరైన ఆయిడెంటిఫికేషన్ సర్టిఫికెట్లను చూపించి, ఆయా సెంటర్ల చీఫ్ సూపరింటెండెంటునుంచి స్వయంగా హాలు టిక్కెట్లను తీసుకొనవలెను.

మెట్రిక్యులేషన్, ప్రీయూనివర్సిటీ, ఇంటర్మీడియెట్, బి. ఏ., బి. ఎస్‌సి., బి. కాం, (ఎస్. ఆర్.) అండ్ (ఓ. ఆర్) పరీక్షలు. 10—9—62

ఓరియంటల్ టైటిల్స్ పరీక్ష (ప్రిలిమినరీ.) భాషాప్రవీణకోర్సుకు అడ్మిషన్ టెస్టు 10—9—62

ఓరియంటల్ టైటిల్సు పరీక్ష (ఫైనల్) 15—9—62

(అనుమతిని)

యూనివర్సిటీ ఆఫీసు, వాల్తేరు, 7—8—62. కె. వి. గోపాలస్వామి, రిజిస్ట్రారు.

నిజామాబాద్‌లో 900 మంది విద్యార్థుల నిరసన ప్రదర్శనలు

హైదరాబాదు, ఆగస్టు 14—నిజామాబాద్‌లోని బహుళార్థసాధక పాఠశాలలోని ప్రతి తరగతిలోనూ విద్యార్థుల సంఖ్య హెచ్చుగా ఉన్నందున, అదనంగా ఉపాధ్యాయులను నియమించడానికి పాఠశాల యజమానులు ఇయ్యకొనవందువ 900 మంది విద్యార్థులు సమ్మె చేస్తున్నారు. నిన్న 250 మంది విద్యార్థులు పురవీధులగుండా వినాదాలుచేస్తూ ఊరేగింపు చేశారు.

రేడియో

(గురువారం, ఆగస్టు 16)

తెలుగులో వార్తలు : ఉదయం 7; మధ్యాహ్నం 1-50 సాయంత్రం 7 గం

ఆంగ్లములో వార్తలు : ఉదయం 8; మధ్యాహ్నం 1-30; సాయంత్రం 9 గం.

హైదరాబాద్ (ఎ)

405.4 మీటర్లలో ఉదయం: 6—30 సుప్రభాత్, 6—35 భక్తిరంజని (విజయవాడనుండి రిలే) 6—55 కార్యక్రమ వివరణ, 7—00 తె. వా. 7—15 సంగీత శిక్షణ (విజయవాడనుండి రిలే) 7—30 విజయవాడ వలె, 8—00 ఆం. వా. 8—15 హిం. వా. 8—30 సంగీత పరిచయ కార్యక్రమం, మధ్యాహ్నం: 11—40 మాధ్యమిక పాఠశాలలకు (విజయవాడనుండి రిలే) 12—10 మాధ్యమిక పాఠశాలలకు (ఉర్దూ) 12—30 కార్మికుల కార్యక్రమం, 1—00 స్త్రీల కార్యక్రమం (ఉర్దూ) 1—30 లలిత్ సంగీతం, 1—50 తె.వా. 2—10 ఉ. వా. సాయంత్రం. 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—15 ఉర్దూలో కదంబ కార్యక్రమం, 7—00 తె. వా. 7—15 మరాఠీ శ్రోతలకు, 7—30 దక్షిణ భారత రాజసౌధ నిర్మాణశిల్పము: చంద్రగిరి రాజసౌధము ప్రసంగం, 7—45 శెమ్మంగుడి శ్రీనివాస అయ్యర్, ఎమ్. ఎస్. గోపాలకృష్ణన్: వయొలిన్, ఉమయాళ్పురం కె. శివరామన్: మృదంగం, 8—40 విరామ సంగీతం, 8—45 ప్రభాకాలే : ఖయాల్, 9—00 ఆం. వా. 9—15 ఉ. వా. 10—00 ప్రభాకాలే : ఖయాల్, 10—30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్ (బి)

60.12 మీటర్లలో మధ్యాహ్నం: 12—10 పి. కుప్పుస్వామి: వయొలిన్, 1—00 కర్ణాటక సంగీతం, 2—00 కర్ణాటక గాత్ర సంగీతం, సాయంత్రం 6—15 గ్రామస్థుల కార్యక్రమం, 7—00 తె. వా. 7—15 గ్రామస్థుల కార్యక్రమం, 9—00 ఆం. వా. 9—15 లలిత్ సంగీత్: ఇ. శ్యామసుందరిదేవి, 10—30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ :

357.1 మీటర్లలో ఉదయం: 6—30 శుభోదయం, 6—35 భక్తిరంజని: తూము వరసింహదాసు కీర్తనలు, 6—55 ప్రసార తరంగిణి, 7—00 తె. వా. 7—15 సంగీత శిక్షణ, 7—30 షేక్ ఖాసిం సాహెబ్: నాదస్వరం, 8—00 ఆం. వా. 8—15 హిం. వా. మధ్యాహ్నం: 11-30 రాష్ట్రగానము, 11-40 మాధ్యమిక పాఠశాలలకు 12—10 లలిత సంగీతం: ఎస్. వి. రమణమూర్తి, 12—30 కార్మికుల కార్యక్రమం (హైదరాబాద్‌నుండి రిలే) 1—00 నాదస్వరం, 1—30 గానసుధ, 1—50 తె. వా. 2—00 వాతావరణసూచన, సాయంత్రం: 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయవార్తలు, 6—15 గ్రామస్థుల కార్యక్రమం, 7—00 తె. వా. 7—15 గ్రామస్థుల కార్యక్రమం, 7—30 ప్రసంగం, (హైదరాబాద్‌నుండి రిలే) 7—45 రాగం, తానం, పల్లవి, ఆర్. కె. శ్రీకంఠన్, టి. గురురాజప్ప: వయొలిన్, ఎస్. ఎస్. రామయ్య : మృదంగం, ఎస్. శేషగిరిదాస్: కంజీరా, 8—40 లలిత సంగీతం, 9—00 ఆం. వా. 9—15 ఫిల్మ్ సంగీతం, 10—15 సంగీత రూపకముల నుండి పాటలు, 10—30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మద్రాసు (ఎ)

416.7 మీటర్లలో ఉదయం: 6—45 మంగళగానం, 7—00 వాద్యగోష్ఠి, 7—30 లలితాభామ, 8—00 మధురగీతం, మధ్యాహ్నం: 1—00 మహిళామండలి స్త్రీల కార్యక్రమం, 1—30 గానమంజరి, 1—40 హిం. వా. 1—50 గీతమంజరి, 2—40 వాతావరణ సూచన, సాయంత్రం: 5—30 సి. వి. వెంకటేశన్: నాదస్వరం 7—40 పాడిపయుగునోం—పాట నేర్చుకుందాం, 8—10 గీతమంజరి, 8—40 వాద్యసంగీతం, 8—45 సంగీతమాల, 9—00 చిత్తూర్ గోపాలకృష్ణన్: వయొలిన్, 9—30 సంగీతామృతం, కె. వి. నారాయణస్వామి, 10—30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మద్రాసు (బి)

211.3 మీటర్లలో ఉదయం: 7—00 తె. వా. 7—15 సంగీతమంజరి, 8—00 ఆం. వా. మధ్యాహ్నం: 1—00 కదంబం, 1—30 ఆం. వా. 1—40 గీతమంజరి, 1—50 తె. వా. 2—00 మధురగీతం, సాయంత్రం: 5—30 పాశ్చాత్య సంగీతం, 5—50 స్థానిక ప్రకటనలు, వాణిజ్యవార్తలు (ఆంగ్లం) 6—00 ఆం. వా. 6—20 ఎస్. పద్మ, 7—00 తె. వా. 7—15 వేణువు క్లారినెట్: నిలయ విద్వాంసులు, 7—30 కురవైపటనం: నృత్యనాటిక (తిరుచ్చినుండి రిలే) 8—30 శ్రోతలుకోరిన పాటలు, 9—00 ఆం. వా. 9—25 వాద్యసంగీతం, 10—30 ప్రసార సమాప్తి.

మద్రాసు (సి)

193.5 మీటర్లలో వివిధ భారతి (రిలే)

(శుక్రవారం, ఆగస్టు 17)

హైదరాబాద్ (ఎ)

405.4 మీటర్లలో ఉదయం: 6—30 సుప్రభాత్, 6—35 భక్తిరంజని దేవీ కీర్తనలు, 6—55 కార్యక్రమ వివరణ, 7—00 తె. వా., 7—15 గాంధీమార్గము (విజయవాడ నుండి రిలే), 7—30 కె. శాంత, 8—00 ఆం. వా., 8—15 హిం. వా., 8—30 హిందుస్థానీ సంగీత శిక్షణ: రాగ జైజైవంతి, మధ్యాహ్నం: 11—40 మాధ్యమిక పాఠశాలలకు (విజయవాడ నుండి రిలే), 12—10 మాధ్యమిక పాఠశాలలకు (ఉర్దూ), 12—30 కార్మికుల కార్యక్రమం (విజయవాడ నుండి రిలే), 1—00 స్త్రీ సంసార (హిందీ), 1—30 విఠల్‌రావ్ యెల్లప్పా జాదవ్: క్లారినెట్, 1—50 తె. వా., 2—10 ఉ.వా., 2-30 వాతావరణ సూచన, సాయంత్రం: 1—50 తె. వా., 2—10 ఉ. వా., సాయంకాలం: 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 7—00 తె. వా., 7—15 గాండీవక్ (హిందీ), 7—30 కర్ణాటక సంగీత కచేరీ (మద్రాసు నుండి రిలే), 9—00 ఆం. వా., 9—15 ఉ. వా., 9—30 నాటిక (విజయవాడ నుండి రిలే), 9—45 నాటిక (ఉర్దూ), 10—15 విఠల్‌రావ్ యెల్లప్పా జాదవ్: క్లారినెట్, 10—30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్ (బి)

60.12 మీటర్లలో మధ్యాహ్నం: 12—10 వి. సరస్వతి: వీణ, 1—00 నాదస్వరం, 2—00 వాతావరణ సూచన, కె. శాంత, సాయంకాలం: 6—15 గ్రామస్థుల కార్యక్రమం, 7—00 తె. వా., 7—15 గ్రామస్థుల కార్యక్రమం, 9—00 ఆం. వా., 9—15 భక్తిసంగీతం: త్యాగరాజ దివ్యనామ సంకీర్తనలు, 9—45 పదం, జావళీ, తిల్లానా: నిలయవిద్వాంసులు, 10—30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ :

357.1 మీటర్లలో ఉదయం: 6—30 శుభోదయం, 6—35 భక్తిరంజని (హైదరాబాదు నుండి రిలే), 6—55 ప్రసార తరంగిణి, 7—00 తె. వా., 7—15 గాంధీమార్గము గాంధీ జీవిత గాథలు, 8—00 ఆం. వా., 8—15 హిం. వా., మధ్యాహ్నం: 11—30 రాష్ట్రగానం, 11—40 మాధ్యమిక పాఠశాలలకు, 12—10 వాద్య సంగీతం, 12—30 కార్మికుల కార్యక్రమం, 1—00 ఉప్పులపాటి లక్ష్మీనారాయణ, 1—30 లలిత సంగీతం, 1—50 తె. వా., 2—00 వాతావరణ సూచన, సాయంకాలం: 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—15 గ్రామస్థుల కార్యక్రమం, 7—00 తె. వా., 7—15 గ్రామస్థుల కార్యక్రమం, 7—30 సంగీత కచేరీ (మద్రాసు నుండి రిలే), 9—00 ఆం. వా., 9—15 వయొలిన్‌పై రాగప్రసారం: ఎస్. సిహెచ్. కృష్ణమాచార్యులు వాద్యబృందము సహా, 9—30 అజ్ఞాత యోధులు— అనపుల్లాఖాన్ నాటిక, రచన: ప్రయాగ కోదండరామ శాస్త్రి, 9—45 ఉప్పులపాటి లక్ష్మీనారాయణ, 10—30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మద్రాసు (ఎ)

416.7 మీటర్లలో ఉదయం: 6—45 మంగళగానం, 7—00 వాద్యగోష్ఠి, 7—30 నాదస్వరం (తిరుచ్చి నుండి రిలే), 8—00 మధురగీతం, మధ్యాహ్నం: 12—30 మాధ్యమిక పాఠశాలలకు, 1—00 హిందూస్థానీ సంగీతము పన్నాలాల్ ఘోష్: వేణువు, 1—30 గానమంజరి, 1—40 హిం. వా., 1—50 గీతమంజరి, 2—40 విరామ సంగీతం, 2—45 పాఠశాలలకు (తెలుగు), సాయంకాలము: 5—30 వీణ: నిలయవిద్వాంసులు, 6—00 భజన్, 7—30 తంజావూర్ కె. పి. శివానందం పి. ఆర్. శారద: వీణాద్వయం, టి. కె. మూర్తి: మృదంగం, 9—00 కదంబం, 9—15 వాద్యగోష్ఠి, 9—45 సంగీతామృతం డి. కె. పట్టమ్మాళ్, 10—30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మద్రాసు (బి)

211.3 మీటర్లలో ఉదయం: 7—00 తె. వా., 7—15 సంగీత మంజరి, 7—30 వేంకటేశ గద్యం, పురుషసూక్తం, 8—00 ఆం. వా., మధ్యాహ్నం: 1—30 ఆం. వా., 1—40 గీతమంజరి, 1—50 తె. వా., 2—00 మధురగీతం, సాయంకాలం: 5—30 పాశ్చాత్య సంగీతము, 5—50 స్థానిక ప్రకటనలు వాణిజ్య వార్తలు (ఆంగ్లము), 6—00 ఆం. వా., 6—20 చంగల్‌పట్ రంగనాథన్, 7—00 తె. వా., 7—15 సంగీతమాల, 9—0 ఆం. వా., 9—30 పాశ్చాత్య సంగీతము, 10—30 ప్రసార సమాప్తి.

మద్రాసు (సి)

193.5 మీటర్లలో వివిధభారతి (రిలే).

మహారాష్ట్రకు ఆంధ్రనదుల్లో సగం

రాష్ట్ర నీటిపారుదల మండలి బృహత్తర కార్యక్రమం

బొంబాయి, ఆగస్టు 14—1980 కల్లా మహారాష్ట్రంలోని నదీజలాలలో సగభాగానికి పైగా వ్యవసాయానికి, ఇతర అవసరాలకు సద్వినియోగం చేసుకునే కార్యక్రమంపై రాష్ట్ర నీటిపారుదల మండలి ఒక నివేదికను ప్రచురించింది. ఈ కార్యక్రమం యథావిధిగా అమలు జరుపడం వల్ల, మహారాష్ట్రలోని సాగుబడి విస్తీర్ణం 50 కోట్ల ఎకరాలపైకి అదనంగా 1/5 భాగం నీటిపారుదల వసతులు ఏర్పాటుచేయవచ్చని పై నివేదికలో తెలియజేశారు.

మహారాష్ట్రంలో ప్రస్తుతం 40 లక్షల ఘనపుటడుగుల నీరు అన్ని నదులలోనూ ప్రవహిస్తున్నదనీ, ఇందులో సగ భాగం నీటిని మనా యాసంగా సద్వినియోగం చేయవచ్చనీ తెలియచేయడం జరిగింది.

మహారాష్ట్రకు అత్యంతకామున్న నీటిలో హెచ్చుగా కృష్ణా, గోదావరి నదీ జలాలుగా నిర్ణయించుకొన్నారు. ఈ మండలి ఆధ్యక్షుడుగా ఉన్న ఆర్థికమంత్రి శ్రీ ఎస్. జి. భారేల్ పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ ఈ క్రింది విధంగా అన్నారు. కృష్ణా, గోదావరి నదులు రాష్ట్ర సరిహద్దులు దాటకమునుపే సగ భాగం నీటిని సద్వినియోగం చేసుకునే విషయమై మేమొక కార్యక్రమాన్ని ఏర్పాటు చేసుకున్నాము.

ఈ నదీ జలాలను వాడుకోవటంలో చట్ట సంబంధమైన హక్కులతో మాకు ఏలాటి నిమిత్తం లేదు. రాష్ట్ర అవసరాలనే ప్రత్యేకంగా తీసుకున్నాము.

ఎస్‌బి నూతనమైన 3 నమూనాలు ప్రవేశింపబడుచున్నవి

వీట్లో ఒక్కొక్కటీ నాణ్యత ప్రత్యేకత!



బాలు హారి & రేడియో సర్వీస్
3 & 4. వాసప్ప ముదలి వీధి, మధురై.

ఆథరైజ్డు డీలర్లు

ఏదాకిస్ ఎంటర్‌ప్రైసస్
18 వ క్రాస్ రోడ్-మర్గోసరోడ్
బెంగుళూరు-3.

రేడియో ఇంజనీరింగ్ వర్క్స్
బెంగుళూరు రోడ్,
బళ్లారి.

పామోలీవ్ లవెండర్

హుందాగాను...అందముగాను...
వుండు!మనోహరమగు!సువాసన



ఇవి యిప్పుడు మీకు పామోలీవ్ టాల్కులో లభించును. కొంచెము పామోలీవ్ లవెండర్ మీ చర్మము మీద చల్లుకొన్నచో, ఉత్తేజకరమైన సువాసన మీ చుట్టూ వెదజల్లును. పామోలీవ్‌ను వాడి ఎల్లప్పుడూ తాజాగాను, అహ్లాదముగాను వుండండి.

పామోలీవ్ డీలక్సు-17 విదేశీ సువాసనలుగల మిశ్రమము!

PT. G. 6. TEL

పంచాయతీ సమితి కార్యాలయము, నగరం

టెండరు నోటీసు

1. ఈ దిగువ షెడ్యూలు దాఖలా పనులకు ది. 24—8—62వ తేదీ మధ్యాహ్నం 3—00 గం. వరకు నగరం బ్లాకు డెవలప్‌మెంటు ఆఫీసరుగారిచే నగరం పంచాయితీ సమితిలో రిజిస్టరు కాబడిన కంట్రాక్టర్లవద్దనుండి సీల్డు వేయబడిన టెండర్లు తీసుకొనబడును. సదరు టెండర్లు అదేరోజున గం. 3—30 లకు సమితి ప్రెసిడెంటు గారిచే టెండర్లు దాఖలు చేసినవారి ఎదుట తెరువబడును.
2. షెడ్యూలు దాఖలా ఆయిదవ కాలములో చూపిన ప్రకారం టెండర్లు దాఖలు చేయగోరువారు ఎర్నెస్టు మనీ డిపాజిట్టు చెల్లించి, రశీదు టెండరుతోసహా దాఖలు చేయవలెను. అట్టి ధరావతు నగరం పంచాయితీసమితి కార్యాలయములోకానీ లేక రాజోలు సబ్‌ట్రెజరీలో గానీ, నగరం పంచాయితీ సమితి ఫండుకు చెల్లించవలెను.
3. టెండరు ఫారములో అన్నిపేజీలు టెండరు దాఖలుచేయు కంట్రాక్టరు సంతకము చేయవలెను.
4. షెడ్యూలు దాఖలా నాల్గవ కాలములో చూపిన ఖరీదుకు టెండరు షెడ్యూలు ఫారములు ది. 18—8—62 నుండి ది. 23—8—62 వరకు సమితి పనిచేయు అన్నిదినములలోను ఉదయం గం. 11—00 నుండి సాయంకాలం గం. 5—00 వరకు అమ్మబడును. ది. 24—8—62 తేదీన టెండరు షెడ్యూలు ఫారములు అమ్మబడవు.
5. ఏ టెండరు అయినను కారణము చూపకుండగనే నిరాకరించుటకుగానీ, లేక ఏ పనికైనను టెండర్లు ఆమోదించకుండా ఉండుటకుగాని సమితి అధ్యక్షుడు అధికారము కల్గియుండును.
6. టెండరు దాఖలుచేయు ప్రతి కంట్రాక్టరు ఇన్‌కంటాక్సు క్లియరెన్సు సర్టిఫికెట్టు దాఖలు చేయవలెను.

వరుస సంఖ్య	పనిపేరు	ఏవిధమైన టెండరు	టెండరు షెడ్యూలు ఖరీదు	ఎర్నెస్టుమనీ డిపాజిట్టు.
1.	మాకనపాలెం చానల్ హెడ్డునుండి రెబ్బనపల్లి ఫెర్రీ రోడ్డు ఎం.ఒ./1టుఎం/1 ప్రత్యేక మరమ్మత్తు.	పెరసంటేజి	3—06	392—50
2.	పొన్నమండ ముత్యాలపాలెం వయా కాటేని పాడురోడ్డు ఎం 1/2 టు1/5 ప్రత్యేక మరమ్మత్తు, మరియు 1వ మైలులో రిపేరు చేయుట,	,,	3—06	292—50
3.	మానేపల్లి, పెదపట్నం రోడ్డు ఎం ఒ/3టు 0/6 ప్రత్యేక మరమ్మత్తు,	,,	3—06	350—00

(సం) వి. పరశురామం,
మండల వికాసాధికారి, నగరం.

పాకిస్తాన్ మంత్రివర్గ అత్యవసర చర్చ

సమితికి కాశ్మీర్ సమస్యను సమర్పించే విషయమై

రావల్పిండి, ఆగస్టు 14—పాకిస్తాన్ అధ్యక్షుడు ఫీల్డ్‌మార్షల్ అయూబ్‌ఖాన్ ఆగస్టు 16న పాకిస్తాన్ మంత్రివర్గ అత్యవసర సమావేశాన్ని ఏర్పాటు చేస్తున్నారని, దీనికిగాను మంత్రులందరూ తమ తమ కార్యక్రమాలను కట్టిపెట్టి హుటాహుటిన రావల్పిండికి పరుగెత్తుకొని రావలసి ఉంటుందనీ తెలిసింది.

ఈ సమావేశానికి గల కారణ మేమిటో అధికార వర్గాలద్వారా ఇంకా వెల్లడి కాకపోయినప్పటికీ, కాశ్మీర్ సమస్యను సమితి సర్వసభ్య మండలి సమావేశానికి సమర్పించే విషయమై పరిశీలించడానికే దీన్ని ఏర్పాటు చేసి ఉంటారని తెలుస్తోంది.

ఈ సమస్యను సెప్టెంబరు 18న ప్రారంభం కానున్న సమితి సర్వసభ్య మండలి సమావేశ చర్చనీయాంశాల జాబితాలో చేర్చాలంటే ఆగస్టు 18 లోగా ఈ విషయాన్ని సమితికి తెలియజేయవలసి ఉంటుంది.

చాలా వింత గొలిపే పరిస్థితులలో పాకిస్తాన్ మంత్రివర్గాన్ని అత్యవసరంగా సమావేశపరచడం ఇది రెండవ పర్యాయం. మొదటిసారి కాశ్మీర్‌పై ఐర్లాండ్ ప్రతిపాదించిన తీర్మానాన్ని గత జూన్‌లో రష్యా వీటో చేసిన సందర్భంలో పాకిస్తాన్ జాతీయ శాసనసభ సమావేశాన్ని ప్రారంభమైన కొద్ది క్షణాలకే వాయిదావేసి, మంత్రులందరూ ఇక్కడికి 40 మైళ్ళ దూరంలో ఉన్న ముర్రే ప్రాంతానికి పరుగెత్తుకొని వెళ్లడం జరిగింది.

తిరుపతికి దేవస్థానం సహాయం

సంజీవరెడ్డికి పురపాలకసంఘ జ్ఞాపిక

తిరుపతి, ఆగస్టు 14—పురపాల సంఘ సమావేశం ఉపాధ్యక్షుడు శ్రీ వి. వెంకటమునిచెట్టి అధ్యక్షత క్రింద జరిగినది. శ్రీ టి. వి. నారాయణరెడ్డి ప్రతిపాదించిన ఈ క్రింది తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదించారు.

"ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి సమక్షంలో సగం ఖర్చు భరిస్తామని తిరుమల తిరుపతి దేవస్థానంవారు ఒప్పుకొన్నందువలననే రు. 74 వేలు ఖర్చుపెట్టి తిరుపతి నాలుగుకాళ్ళ మంటపం నుంచి అలిపిరివరకూ పురపాలక సంఘంవారు రోడ్డువేశారు. తిరుమల తిరుపతి దేవస్థానం, చట్ట ప్రకారం ఖర్చుభరించటానికి వీలులేదని తెలిపారు. చట్టవిరుద్ధంగా ఉంటే, అనాడు ఎందుకు ఒప్పుకున్నారో తెలియడంలేదు. ఆ రోడ్డుపై దేవస్థానం వారి బస్సులు, లారీలు తిరుగుతున్నవి. శ్రీ సంజీవరెడ్డి ఈ విషయం జ్ఞాపకం ఉండి వుంటుంది. వారు ఈ విషయంలో పునరాలోచించి దేవస్థానం వారి వాగ్దానం మేరకు ఆ రోడ్డు వేయటానికి ఖర్చుపెట్టిన మొత్తంనుంచి సగం భాగం దేవస్థానం వారి వద్దనుంచి ఇప్పించవలసినదిగా కోరుతున్నాము. ఇదిగాక ఈ పురపాలక సంఘానికి దేవస్థానంవారి వద్దనుండి ప్రతి ఏటా రు. 2 లక్షలు ఇప్పించవలయునని కోరుతున్నాము. జిల్లా పురపాలక సంఘాల చట్టం 156 వ సెక్షన్ ప్రకారం దేవస్థానంవారు ఈ పురపాలక సంఘానికి ఆర్థిక సహాయం తప్పనిసరిగా చేయవలసి ఉన్నది. కాన ప్రభుత్వంవారు దేవస్థానంవద్దనుంచి ఏటా రెండు లక్షల రూపాయలు ఇప్పించవలసినదిగా కోరుతున్నాము." (మ. వి.)

శ్రీ కుంభరాంఆర్య

కాంగ్రెస్ పదవులకు రాజీనామాచేసే సూచన

ఢిల్లీ, ఆగస్టు 14—రాజస్థాన్ తిరుగుబాటు కాంగ్రెస్ నాయకుడు శ్రీ కుంభరాం ఆర్య పట్ల కాంగ్రెస్ అధిష్ఠానవర్గం కఠినవైఖరి తీసుకున్నట్లు అధిష్ఠానవర్గానికి సన్నిహితమైన వర్గాలద్వారా తెలిసింది.

పార్టీకి ద్రోహం చేసినట్లు శ్రీ ఆర్యపై ఆరోపణలు వచ్చినవి.

కాంగ్రెస్ క్రమశిక్షణా సంఘ సలహాప్రకారం శ్రీ ఆర్య ప్రదేశ్‌కాంగ్రెస్ సంఘంలో తన పదవులనుండి రాజీనామా చేయవచ్చునని కూడా ఆ వర్గాలు సూచించినవి. ఆ పదవులనుండి రాజీనామా చేయగలనని సూచిస్తూ శ్రీ ఆర్య ప్రధాని నెహ్రూకు ఒక లేఖ వ్రాసారట. కాని లాంఛనంగా రాజీనామా సమర్పించలేదని తెలుస్తున్నది.

శ్రీ ఆర్య క్రమశిక్షణా సంఘ సలహాకు కట్టుబడని పక్షంలో అతనిపై మరింత కఠిన చర్య తీసుకోవచ్చునని ఆ వర్గాలు పేర్కొన్నవి.

'స్వాతంత్ర్యయోధులకు శ్రద్ధాంజలి'

అంబాలా, ఆగస్టు 12—గత 20 సంవత్సరాల్క్రితం 'క్విట్ ఇండియా' ఉద్యమంలో పాల్గొని ప్రాణాలు త్యాగంచేసిన స్వాతంత్ర్య యోధులకు శ్రద్ధాంజలి సమర్పించే విషయమై స్థానిక యువజన కాంగ్రెసు సంఘంవారు ఒక ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. వారు 2 నిముషాలపాటు భక్తితో, నిశ్శబ్దంగా ప్రార్థనలు చేశారు. రాష్ట్ర గృహ నిర్మాణశాఖ మంత్రి శ్రీ రామకృష్ణన్ ప్రారంభోత్సవం చేశారు.

తడుకుపేట ప్రాంతం పంటలకు తెగుళ్లు

నగరి, ఆగస్టు 9—నగరి పంచాయతీ తడుకుపేట ప్రాంతంలో దాదాపు ఐదువందల ఎకరాలు వేరుశనగపంట వర్షాభావంవల్ల దెబ్బతిన్నది. కొన్నిచోట్ల వేరుశనగ పంటకు ఎర్ర తెగుళ్ళు వస్తున్నదనీ, సజ్జపంట కూడా చెడిందనీ, వంకాయతోటలు ఎండిపోయినవని రైతులు ఆందోళన పడుతున్నారు. (మ. వి)

బెర్లిన్ సరిహద్దున ప్రదర్శనలు

తూర్పు బెర్లిన్‌చే గోడ నిర్మాణానికి నిరసన

బెర్లిన్, ఆగస్టు 14—బెర్లిన్ నగరాన్ని విభజిస్తూ ఒక సంవత్సరం క్రిందట కమ్యూనిస్టులు నిర్మించిన గోడ నిర్మాణం కారాదని నినాదాలు చేస్తూ నిన్న 500 మంది పశ్చిమ బెర్లిన్ పౌరులు ఆ గోడ ప్రక్కగా ప్రదర్శనలు జరిపారు. 50 కార్లు కూడా ఈ ప్రదర్శనలో పాల్గొన్నాయి.

ఒక యువకుడు ముందుగా చెక్కతో తయారు చేసిన ఒక ఏడడుగుల సిలువను ధరించి నడుస్తుండగా ఈ ప్రదర్శన బృందం ఆ వ్యక్తి వెనుకగా కదలి వెళ్లింది. దాదాపు 50 మంది పశ్చిమ బెర్లిన్ పోలీసులు సైరన్లూ, లౌడ్ స్పీకర్లూ అమర్చిన కార్లలోనూ, మోటారు సైకిళ్లమీదా ఎక్కి ఈ ప్రదర్శనదారుల ప్రక్కగానే వెళ్లారు. అయితే జోక్యం కలిగించుకొనలేదు.

తూర్పు జర్మనీ సరిహద్దు గస్తీ దళాలు తుపాకులకు తూటాలు దట్టించి గురిపెట్టి నిలిచి, దూరదర్శిని యంత్రాలతో ఈ ప్రదర్శనను గమనిస్తూ ఉండినారు. అయితే ఇంతవరకూ కాల్పులేవీ జరుగలేదు. ఈ ప్రదర్శనను చూడడానికి వచ్చిన కమ్యూనిస్టు పౌరులను తూర్పు జర్మనీ సరిహద్దు గస్తీ దళాలవారు సరిహద్దుకు చాలాదూరంగా నిలబెట్టారు.

బెర్లిన్ నగరాన్ని విభజిస్తూ కమ్యూనిస్టులు నిర్మించిన గోడకు నిన్నటితో సంవత్సరం నిండింది. ఈ సందర్భంలో జరిపే ఈ నిరసన ప్రదర్శనల మూలంగా అమెరికా విభాగానికి చెందిన క్రూజ్‌బర్గ్ జిల్లావద్ద మాత్రం తూర్పు పశ్చిమ బెర్లిన్ సరిహద్దు గస్తీ పోలీసులు ఒకరిపై ఒకరు బాష్పవాయువు బాంబులను ప్రయోగించుకొనడం జరిగిందని తెలుస్తోంది.

సిలువను ధరించి నిరసన ప్రదర్శన జరుపుతున్న యువకులపై తూర్పు జర్మన్ పోలీసులు కొన్ని బాష్పవాయువు బాంబులను ప్రయోగించారనీ, గోడ అవతలినుండి వారు నీటిని కూడా గొట్టాల ద్వారా ప్రయోగించారనీ పశ్చిమ జర్మనీ పోలీసులు చెప్పారు.

అప్పుడు అవసరార్థం సిద్ధంగా ఉంచబడిన పశ్చిమ జర్మనీ పోలీసు దళాన్ని సహాయంగా పిలువడం జరిగిందనీ, వారు వచ్చి తూర్పు బెర్లిన్ లోనికి 80 బాష్పవాయువు బాంబులను ప్రయోగించారనీ, ఫలితంగా తూర్పు బెర్లిన్ సరిహద్దు గస్తీ దళాలవారు సరిహద్దు ప్రాంతాన్నుండి వెనుకకు వరిగెత్తిపోయారనీ తెలుస్తోంది.

ఆటుపిమ్మట ఈ పశ్చిమ బెర్లిన్ ప్రదర్శకుల బృందం హెన్రిక్—హెయినేస్ట్రాస్ కూడలి వద్దకు కదలివెళ్లి, అక్కడ మళ్లీ తమవద్ద ఉన్న సిలువను ప్రదర్శించారు. అయితే అక్కడున్న తూర్పు జర్మనీ సరిహద్దు గస్తీదళాలవారు దానిని పట్టించుకోలేదు. ఇక్కడినుండి ఈ ప్రదర్శకుల సంఖ్య 500 మం వరకూ పెరిగింది. వీరి వెంట దాదాపు 50 కార్లు నిరంతరం పీకెలను మ్రోగిస్తూ ప్రదర్శనలో పాల్గొన్నాయి.

ఈ నిరసన ప్రదర్శన పశ్చిమ బెర్లిన్ పౌరులలో చాలా ఉద్రేకాన్ని కలిగించింది. కానీ తూర్పు బెర్లిన్‌లోని వారు ఇదేదీ పట్టించుకోకుండా మామూలుగా తమ పనులు చేసుకొనడానికై వెళ్లారు.

పశ్చిమ బెర్లిన్‌లోని వీధులలో ప్రజలు ఏడ్చారు. రాకపోకలు ఆగిపోయాయి. "స్వతంత్రం గంట" మ్రోగింది. మోటార్ల పీకల శబ్దం ప్రతిధ్వనించింది. కోపదారులైన కొందరు ప్రజలు రష్యా సైనికులను నలుగురిని చుట్టుముట్టారు. కాని ఏలాటి హింసాత్మకమైన కృత్యం జరగలేదు.

నిన్న మధ్యాహ్నం పశ్చిమ బెర్లిన్ నగరమంతటా మూడు నిమిషాల నిశ్శబ్దాన్ని అమలు జరపాలని ప్రకటించడం జరిగింది. అందులో మొదటి నిమిషంలో పశ్చిమ బెర్లిన్ మేయర్ రేడియో టెలివిజన్‌ల ద్వారా ప్రసంగిస్తారనీ, మిగిలిన రెండు నిమిషాలూ సంపూర్ణమైన నిశ్శబ్దాన్ని పాటించాలనీ తెలియజేయడం జరిగింది. అయితే మేయర్ ప్రసంగం ముగిసీ ముగియకముందే రోడ్లపై నిలిచిన వేలాదికార్లు ఒక్కపెట్టున హారన్‌లను మ్రోగించడం మొదలుపెట్టాయి. ఈ శబ్దం గోడ అవతల ఉన్న తూర్పు బెర్లిన్‌లోని చాలా ప్రాంతాలకు వినిపించి ఉంటుంది.

ఈ మూడు నిమిషాల కాలంలో తూర్పు జర్మనీ పోలీసులు బ్రిటిష్, అమెరికా విభాగాలతో తమ విభాగం కలిసే పాట్స్ డామర్ ప్రాంతానికి ఒక లౌడ్‌స్పీకర్‌ను తీసుకొనివచ్చి సైనిక సంగీతాన్ని మ్రోగించారు. ఈ మూడు నిమిషాల కాలంలో తూర్పు జర్మనీ యాజమాన్యం క్రింద ఉన్న రైళ్లను రెండిటిని పశ్చిమ బెర్లిన్‌లోని పౌరులు గొలుసులు లాగి ఆపారు. మిగిలినవి మాత్రం యథాప్రకారం వెళ్లాయి.

సరిహద్దులలో తూర్పు బెర్లిన్ పోలీసులు చాలా కట్టుదిట్టమైన ప్రమాద ప్రతిఘటన ఏర్పాట్లను చేశారని తెలుస్తోంది. ఒకచోట తూర్పు జర్మనీ పోలీసులపై పశ్చిమ బెర్లిన్ పౌరులు రాళ్ళు విసిరారని తెలుస్తోంది.

నిన్న అర్ధరాత్రికి బెర్లిన్ నగరంలో అంతటా ప్రశాంత వాతావరణం ఏర్పడిందని పశ్చిమ బెర్లిన్ పోలీసులు చెప్పారు. నిన్న జరిగిన బాష్పవాయువు బాంబుల ప్రయోగ సంఘటనకు కమ్యూనిస్టులే కారకులై ఉండవచ్చునని సందేహిస్తూ, ఆ విషయమై దర్యాప్తు జరిపిస్తున్నారని తెలుస్తోంది.

ఢిల్లీలో మసీదులదర్శనకు పాక్ యాత్రికులకు అనుమతి

కరాచీ, ఆగస్టు 2—ఢిల్లీలోని "హజరత్ ఖ్వాజా భక్తియార్‌కాకే మసీదు" సందర్శనానికి ఆగస్టు 15 నుండి 21 వరకూ పశ్చిమ పాకిస్తాన్ ముస్లిం యాత్రికులు వంద మందికి భారత ప్రభుత్వం ప్రయాణ అనుమతి ఇచ్చినట్లు కరాచీ భారత కమీషనర్ కార్యాలయం ప్రకటించింది.

వీరేకాక మరో రెండు వందల మంది ముస్లిం యాత్రికులు సెప్టెంబరు 15నుండి 23 వరకూ ఢిల్లీలోని "హజరత్‌ఖ్వాజా నిజాముద్దీన్‌ఆలియా మసీదు" సందర్శనానికి కూడా భారత ప్రభుత్వం అనుమతించినట్లు ఈ ప్రకటనలో తెలిపారు.

కార్య నిర్వాహక న్యాయశాఖలు

సెప్టెంబరు నుండి రాజస్థాన్‌లో విభజన

జైపూర్, ఆగస్టు 12—సెప్టెంబరు 1 వ తేది నుండి రాజస్థాన్‌లోని 10 జిల్లాలలో న్యాయపాలన శాఖను పూర్తిగా కార్యనిర్వాహక శాఖనుండి వేరు చేస్తారని రాష్ట్ర వ్యవహారాలు న్యాయశాఖ మంత్రి శ్రీ మథురదాస్ మథూర్ నిన్న పత్రికా ప్రతినిధుల సమావేశంలో వెల్లడించారు.

మిగత 16 జిల్లాల్లో యీ రెండు శాఖలను పాక్షికంగా వేరు చేస్తారని చెప్పారు.

26 జిల్లాలలో మొత్తం 83 ఉప మండలాలు ఉన్నవి. 62 ఉప మండలాలలో యీ రెండు శాఖలను పూర్తిగా వేరు చేస్తారు. మిగతా 21 ఉప మండలాలలో ఏడాదిలోగా వేరు చేస్తారు.

భారత శిక్షాస్మృతి క్రింద నేర విచారణలో నూటికి 75 పాళ్ళు పని సెప్టెంబరు 1 నుండి మునిసిఫ్ న్యాయాధికారులకు లేదా పౌర న్యాయమూర్తులు న్యాయాధికారుల బాధ్యత నిర్వహించేవారికి బదిలీ చేస్తారని వివరించారు. నేరారోపణ శాస్త్రం స్థానిక శాసనాల క్రింది కేసులను మాత్రం ముందులాగా జిల్లా కలెక్టర్లు విచారిస్తారు.

తూర్పు జర్మనీలోని పౌరులంతా ఖైదీలే

డా॥ అడినోవర్ భావం

బాన్, ఆగస్టు 13—తూర్పు జర్మనీలో నివసిస్తున్న 170 లక్షలమంది పౌరులు తన అభిప్రాయం ప్రకారం జైలులో నివశిస్తున్న వారితో సమానమేనని చెబుతూ పశ్చిమజర్మనీ ఛాన్సలర్ డా: కాన్రాడ్ అడినోవర్, "అయినా వారు మళ్లీ విముక్తి పొందగలమనే ఆశను వదలుకొనరాదు" అని అన్నారు.

బెర్లిన్ గోడను తూర్పు జర్మనీ పాలకులు "సిగ్గుపడి కట్టుకున్న గోడ" అని వర్ణించారు.

శ్రీ బాలశౌరిరెడ్డికి సన్మానం

మద్రాసు, ఆగస్టు 13—లయోలా కళాశాల హిందీ అధ్యాపకుడు శ్రీ వెలగా రామకోటయ్యచౌదరి ఇట్లా వ్రాస్తున్నారు:—దాక్షిణాత్యులకే గాక ఔత్తరాహులకు కూడా చిరపరిచితుడు శ్రీ బాలశౌరిరెడ్డి. దక్షిణభారత హిందీ ప్రచారసభలో గత 12 సంవత్సరాలనుంచీ వివిధ శాఖలలో పనిచేస్తూ రచయితగా, కవిగా, వక్తగా పేరు ప్రఖ్యాతులు గాంచిన శ్రీ రెడ్డి, హిందీ, తెలుగు భాషలలో 15 గ్రంథాలు రచించి ఇటు మాతృభాషకు, అటు రాష్ట్రభాషకు ఎంతో సేవచేశారు. వారి హిందీ రచనలు, తెలుగు, కన్నడ, మళయాళం, ఇంగ్లీషు, రష్యన్ భాషలలో అనువదితాలై పాఠకుల మన్ననలను చూరగొన్నవి. మన రాష్ట్రపతినుంచి అనేక గొప్ప పండితులనుంచి ప్రశంసలనందుకొన్నారు. హిందీ రచయితగా కేంద్ర ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వాలచే అనేక బహుమతులు పొందినారు.

వచ్చే వేసవిలో శ్రీ రెడ్డి సన్మానానికి ఏర్పాట్లు జరుగుతున్నవి. ఆ సందర్భంలో పుస్తక ప్రదర్శన ఏర్పాట్లు కూడా జరుగుచున్నవి. రచయితలు, ప్రచురణకర్తలు ఒక్కొక్క రకానికి రెండేసి ప్రతుల చొప్పున పంపగోరెదము. విరాళాలు కూడా పంపప్రార్థన.

ఆకాశవాణి హిందీపై రాజ్యసభలో విమర్శ

ఢిల్లీ, ఆగస్టు 13—ఆకాశవాణి హిందీ కార్యక్రమాల ధోరణిని గురించి నేడు రాజ్యసభ ప్రశ్నోత్తర సమయంలో పలువురు సభ్యులు తీవ్రంగా విమర్శలు చేశారు. సమాచార, ఆకాశవాణి శాఖలమంత్రి డాక్టర్ గోపాలరెడ్డి చెప్పిన సమాధానం వారిని సంతృప్తిపరచలేకపోయినాయి.

ఈ విషయంపై ప్రత్యేకంగా చర్చ ఏర్పాటు చేయాలని జనసంఘం నాయకుడు శ్రీ వాజ్‌పాయీ కోరారు. ఈ కోరికను వ్రాతపూర్వకంగా తెలియజేస్తే, తాను ఏదో ఒక నిర్ణయం తీసుకొనగలనని సభాధ్యక్షుడు డాక్టర్ జకీర్ హుస్సేన్ చెప్పారు.

హిందీ కార్యక్రమాల విషయంలో ఆకాశవాణి కొత్త విధానాన్ని అనుసరించే ముందు సామాన్య ప్రజానీకం అభిప్రాయాన్ని తెలుసుకొంటుందా అని కొందరు ప్రశ్నించారు.

శ్రీ గోపాలరెడ్డి సమాధానం చెబుతూ, తాను ఈ శాఖను స్వీకరించిన తర్వాత ఈ విషయమై కొన్ని రాయబారాలు తనవద్దకు వచ్చాయనీ, తాను దర్యాప్తు చేయగా ఇదివరకటి హిందీ కార్యక్రమాలు సామాన్య ప్రజలకు అర్థమయేవి కాదని ప్రచారశాఖ ఉద్యోగులు తెలియజేశారనీ చెప్పారు.

ఇప్పటి హిందీ వార్తలలో ఉర్దూ పదాలను ఉపయోగించడం లేదనీ, ఉర్దూ వార్తలను తీసివేసే ఉద్దేశం లేదనీ, ఉర్దూ, హిందీ వార్తల ప్రసారాన్ని ఏకకాలంలో చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయనీ వారు చెప్పారు.

పశ్చిమ బెంగాల్‌లో పంచాయతీ రాజ్యం

అక్టోబరు 2 నుంచి ప్రారంభం

కలకత్తా, ఆగస్టు 13—గాంధిజయంతిని పురస్కరించుకుని వచ్చే అక్టోబరు 2 వ తేదీ నుంచి పశ్చిమ బెంగాల్ రాష్ట్రమంతటా పంచాయతీ రాజ్యాన్ని స్థాపించుతారని రాష్ట్ర సమాజాభివృద్ధి శాఖామంత్రి శ్రీ శైలకుమార్‌ముఖర్జీ నిన్న తెలియజేశారు.

రాష్ట్ర సమగ్ర వ్యవసాయ పథకానికి ప్రారంభోత్సవం చేస్తూ వారు పై విషయం తెలియజేశారు. ఈ ఉత్సవానికి ముఖ్యమంత్రి శ్రీ పి. సి. సేన్ అధ్యక్షత వహించారు.

గత రెండేళ్లలో మన సైనికబలం పెరిగినదని నెహ్రూ ప్రకటన

మట్టిలో అయినా కలుస్తాం కానీ భారతదేశాన్ని అప్రతిష్ఠపాలు చేయం అని హామీ

ఢిల్లీ, ఆగస్టు 14—

చైనా అతిక్రమణ చర్యలను ఎదుర్కొనడానికై గత రెండేళ్ళలో భారతదేశం రాజకీయంగా, సైనికంగా కూడా పటిష్ఠమైనది. కానీ చైనా దురాక్రమణను ప్రభుత్వం ఎప్పుడు ఖాళీ చేయించేది చెప్పలేను— అని ప్రధాని శ్రీ నెహ్రూ లోక్‌సభలో ప్రకటించారు.

లడఖ్‌లో పరిస్థితిని గురించి చర్చకు సమాధానం చెప్పుతూ శ్రీ నెహ్రూ హర్షధ్వానాల మధ్య ఇట్లా హామీ ఇచ్చారు: "మన ప్రతిష్ఠకు భంగం కలిగేవిధంగా ఏమీ జరగదు. మట్టిలో కలవడానికైనా అంగీకరిస్తాం కాని భారతదేశానికి అప్రతిష్ఠ తీసుకురాము.

ఇక ముందుకు వస్తే పెద్ద ఘర్షణ తప్పదు

"లడఖ్‌లో చైనావారు ఒకటి రెండు మైళ్ళు, ముందుకు వచ్చినప్పటికీ వారిని మన తనిఖీ క్రింద అక్కడ ఆపివేశాము. ఒక్క అడుగు ముందుకు వేసినా భారీఎత్తున ఘర్షణ తప్పదు.

"అంటే ప్రస్తుత పరిస్థితికి మనం సరిపుచ్చుకొంటున్నామని కాదు. ముందు వారిని ఆపివేయగలిగాము. సైనికంగా ఒక సంవత్సరం క్రితంకంటే ఇప్పుడు మనం బలవంతులమయినాము. అయితే చైనావారిచేత దురాక్రమణ ప్రాంతాన్ని ఎందుకు ఖాళీ చేయించకూడదని అడుగుతారు. అందుకు ఇంకా సన్నాహాలు అవసరం.

ప్రతిపక్షాల వైఖరికి విచారం

"సభ్యుల సూచన అన్నింటినీ శ్రద్ధతో పరిశీలించాను. కానీ ఎక్కువ భాగం ప్రస్తుతానికి ఉపయోగించేవికావు. శ్రీ అంతోనీ ఉపన్యాసం వాస్తవికతకు చాలాదూరంగా ఉన్నది. స్వతంత్ర పక్ష నాయకుడు శ్రీ పి. కె. దేవ్ ఆగ్నేయాసియా దేశాలను సమావేశపరచి సైనిక సహాయాన్ని కోరాలని సూచించి మమ్మల్ని గాయపరిచారు. సైనిక సంబంధాలు కలుపుకోడం మన విధానాలకు వ్యతిరేకం. అదీకాక ఆగ్నేయాసియా దేశాలు తమకు తామే సహాయం చేసుకోలేని స్థితిలో ఉన్నాయి.

"మొత్తంమీద ప్రతిపక్షాలవారు ప్రస్తుతం ఏమి చేయాలన్న విషయానికి ప్రాముఖ్యం ఇవ్వడానికి బదులు పూర్వమే భారత ప్రభుత్వం ఏ జాగ్రత్తలు తీసుకు ఉండి ఉండాలన్న ఆక్షేపణలతోనే కాలాన్ని దుర్వినియోగం చేస్తున్నారు.

చెన్‌యీ ప్రకటనపై వ్యాఖ్య

"65 కోట్ల చైనాపౌరులు భారతీయ దురాక్రమణను సహించరని చైనా విదేశాంగమంత్రి శ్రీ చెన్‌యీ అన్నారు. వారిని చూచి మన ప్రతిపక్షాలవారు కూడా 45 కోట్ల భారతీయులు చైనా దురాక్రమణను సహించరని అంటున్నారు. బాధ్యతగల వ్యక్తులు ఈవిధంగా మాట్లాడరు. 65 కోట్ల చైనావారి సంఖ్య పెద్దదే. వారి బలం ఎక్కువే కావచ్చు. కానీ క్లిష్టతరమైన, తీవ్రమైన విషయాలను గురించి చిన్నపిల్లలులా మాట్లాడి ప్రయోజనంలేదు.

"ఎన్నాళ్లనుంచో బెడద కలిగిస్తున్న ఈ సమస్యను ఒక్కసారిగా పరిష్కరించలేము. క్రమేణా మన సైనికబలం పెంచుకోవాలి. గత రెండేళ్లలో మన సైనికబలం చాలా పటిష్ఠమైనది.

"మరొకరి సహాయం మనకువద్దు. ప్రపంచమంతా మంచిదిగా గుర్తించిన తటస్థ విధానానికి మనం ఉద్వాసం చెప్పకోకూడదు. జెనీవా సమావేశంలో కూడా భారతదేశం చైనాలు ఈ విషయంలో సైనిక సంబంధాలు కలుపుకోకూడదనే సూచించారు."

ఆండీస్ పర్వతశ్రేణిలోని 'చక్రరాజ' - శిఖరారోహణం

లిమా, ఆగస్టు 12—ప్రఖ్యాత ఫ్రెంచి పర్వత శిఖరారోహకుడు లయోనెల్ టెర్రీ నాయకత్వాన పదకొండుమంది అల్పైన్ పర్వతారోహకుల జట్టు ఒకటి, ఆండీస్ (పెరూవియాలోని) పర్వత శ్రేణిలోని 19686 అడుగుల ఎత్తున ఉన్న 'చక్రరాజ్' పర్వత తూర్పు శిఖరం (ఇంతవరకూ ఎవరూ అధిరోహించని దాని) పైవరకూ విజయవంతంగా అధిరోహించగల్గినట్లు వార్త తెలిసింది.

ఈ జట్టులో హిమాలయ పర్వత శిఖరారోహణానుభవంగల క్లాడ్ మెల్లార్డ్ గైడో మాగ్నోన్ అనే ఫ్రెంచి ఆరోహకులు కూడా ఉన్నారు.

సంస్కృత విద్యాసంస్థలకు కేంద్ర ఆర్థికసహాయం

ఢిల్లీ, ఆగస్టు 12—దేశంలో సంస్కృత విద్యాభివృద్ధికి పాటుపడుతున్న అన్ని రకాల స్వచ్ఛంద సంస్థలకు 1962—63 లో కూడా ఆర్థిక సహాయం చేయాలని కేంద్ర ప్రభుత్వం తీర్మానించుకొన్నది. ఈ విషయంపై కేంద్రం ఒక అధికార ప్రకటన కూడా చేసింది.

ఈ విధంగా కేంద్ర ప్రభుత్వం వివిధ సంస్థలకు వ్యవస్థాపక ఖర్చులకు, ప్రత్యేక కార్యాలకు వేరు వేరుగా రెండు రకాల ఆర్థిక మంజూర్లు చేస్తుంది. ఈ ఆర్థిక సహాయానికి వివిధ స్వచ్ఛంద సంస్థలు, నిర్ణీత ఫారాలలో సెప్టెంబరు 10 లోగా రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా దరఖాస్తులు పంపుకోవాలి.

ఇస్కందర్ మీర్జా అబద్ధాలు

'డాన్' పత్రిక తీవ్ర విమర్శ

కరాచీ, ఆగస్టు 13—పాకిస్తాన్ ఆఫ్ఘనిస్తాన్, ఇరాన్‌లను ఒక సమాఖ్యగా చేయటానికి తాను పాకిస్తాన్ అధ్యక్షుడుగా ఉన్నప్పుడే ప్రయత్నం చేశానని మాజీ పాక్ అధ్యక్షుడు మేజర్ జనరల్ ఇస్కందర్ మీర్జా క్రితం రోజున 'జంగ్' దినపత్రిక లండన్ విలేఖరితో గోష్ఠిలో చేసుకొన్న ప్రకటనపై కరాచీ 'డాన్' పత్రిక "అధ్యక్ష భవనంనుంచి అబద్ధాలు" అన్న శీర్షిక క్రింద తీవ్రంగా విమర్శించింది.

"తాను పాకిస్తాన్ అధ్యక్షుడుగా ఉండగా ఇరాన్, ఆఫ్ఘనిస్తాన్‌లు సందర్శించినప్పుడు మూడు దేశాల సమాఖ్యకై ప్రయత్నించినట్లు ఇస్కందర్ మీర్జా ఇప్పుడు చెప్పుతున్నారు.

"ఆ రోజుల్లో 'డాన్' పత్రిక ఇట్టి సంభాషణలు జరుగుతున్నవని ప్రకటించినప్పుడు, అధ్యక్ష భవనంనుండి మహోద్రేకంతో మమ్ము ఖండిస్తూ మీర్జా ప్రకటించారు. ఈనాడు నాలుగు ఏళ్ళ తర్వాత ఆ గొప్పంతా తనదే నన్నట్లు వ్యతిరేక ప్రకటనచేస్తూ, ఆఫ్ఘనిస్తాన్, ఇరాన్‌లను కూడగట్టుకొని రావటానికి తానే మొట్టమొదట ప్రయత్నించినట్లు దంభాలు చెప్పుకొంటున్నారు" అని 'డాన్' పత్రిక సంపాదకీయం విమర్శించింది. ఈ విషయంలో ఈనాడు వడిపోయిఉన్న వ్యక్తితో తాను వాదనకు దిగదలచలేదనీ, ఉన్న నిజం బైలుపెట్టేందుకే వ్రాస్తున్నామనీ 'డాన్' సంపాదకులు వివరించారు.

ఆఫ్ఘన్, ఇరాన్‌లతో సంయుక్త రాజ్యం ఏర్పరచుకోటాన్ని ఇటీవల కూడా 'డాన్' పత్రిక విమర్శించింది. కాని అధ్యక్షుడు అయూబ్‌ఖాన్ "ఆఫ్ఘనిస్తాన్, ఇరాన్‌లతో సన్నిహిత బాంధవ్యం ఏర్పరచుకోటంలో ఫెడరేషన్ గాని, కాన్ ఫెడరేషన్ గాని తన అభిప్రాయం కాదనీ, సాధ్యమయినంత విస్తృతంగా ఎక్కువ రంగాలలో సన్నిహిత సహకార మేర్పరచుకోటమేననీ, పత్రికలు అనవసరంగా అతి అర్థాలు తీశాయనీ" ప్రకటించారు.

మధ్యప్రదేశ్ బొగ్గుగనులు

వినియోగం విషయమై రాష్ట్ర ప్రభుత్వ పరిశీలన

ఢిల్లీ, ఆగస్టు 14—కేంద్ర ప్రభుత్వ సహాయాన్ని అభ్యర్థించేముందు పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం రాష్ట్రంలో బొగ్గుగనులను పూర్తిగ వినియోగించుకొనే అధికారం ఇస్తూ ఇటీవల కుదిరిన ఒప్పందాన్ని మధ్యప్రదేశ్ ప్రభుత్వం పరిశీలిస్తున్నది. మధ్యప్రదేశ్‌లోని బొగ్గుగనుల విషయంలో కూడా ఇదే పద్ధతిని అనుసరించడానికి వీలుంటుందేమోనని పరిశీలిస్తున్నట్టు రాష్ట్రమంత్రి శ్రీ శంభునాధ్‌శుక్ల నిన్న తెలియజేశారు.

పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం తనకు అవసరమైనంత పరిమాణంలో మాత్రమే గనులనుంచి బొగ్గుమ తీసుకోడానికి అనుమతించారా, లేక పూర్తిగా త్రవ్వుకొని అవసరాలకు పోనూ మిగిలిన బొగ్గును అమ్ముకునేందుకు కూడా అనుమతించారా అన్న విషయాన్ని మధ్యప్రదేశ్ ప్రభుత్వం ముందుగా తెలుసుకొనదలచింది.

అహ్మదాబాదులో మద్రాసు దొంగల అరెస్టు

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

అహ్మదాబాద్, ఆగస్టు 13—మద్రాసులో బంగారమూ డబ్బూ దొంగతనంగా ఎత్తుకొని పారిపోయి అహ్మదాబాద్ చేరుకొన్న ఇద్దరు దొంగలను సర్దార్ నగర్ ప్రాంతంలో ఆదివారం ఉదయం అహ్మదాబాద్‌లో పోలీసులు పట్టుకొన్నారు.

ఈ చోరీల దర్యాప్తులో మద్రాసునుంచి ఒక స్పెషల్ పోలీసు ఉద్యోగి ప్రత్యేకంగా వీరివెంట అనుసరిస్తూ అహ్మదాబాద్ వచ్చి, అక్కడి పోలీసుల సహాయంతో వీరిని పట్టివేశారట. ఒకనివద్ద 17 తులాల బంగారు కడ్డీ (విలువ రు. 2300) పట్టుబడింది. రెండవవానివద్ద నూరు రూపాయల కరెన్సీ నోట్లు 46 పట్టుబడ్డాయి.

వీరిద్దరూ మద్రాసు రాష్ట్రంలో "దొంగల కులాలు" అని బ్రిటిష్ ప్రభుత్వం వేసిన జాబితాలో ఉన్న 'చోర' కులాలకు చెందినవారట. వీరిద్దరినీ మద్రాసు తీసుకొనివస్తున్నారు.

ఈ చోరీ నేరాలు రెండూ పూర్వమే మద్రాసు ఫ్లవర్ బజార్, లాకాలేజీ పోలీసు స్టేషనులలో రికార్డు అయిఉన్నవట.

భారతదేశానికి మెక్సికో కొత్తరాయబారి

మెక్సికో సిటీ, ఆగస్టు 14—భారతదేశంలో మెక్సికో రాయబారి పదవి స్వీకరించే నిమిత్తం శ్రీ ఆక్టావియో పాజ్ ఆదివారం ఢిల్లీకి బయలుదేరారు.

శ్రీ పాజ్ లోగడ పారిస్‌లోని మెక్సికో రాయబార కార్యాలయంలో పని చేశారు.

ఢిల్లీకి బయలుదేరే ముందు శ్రీ పాజ్ మాట్లాడుతూ ఉభయ దేశాలమధ్య సాంస్కృతిక సంబంధాలు వృద్ధిచేయవలసిందిగా తనకు ప్రత్యేక ఆదేశాలు యిచ్చినట్లు చెప్పారు.

అయూబ్‌ఖాన్ కపట భీతి

లోక్‌సభలో శ్రీ నెహ్రూ విమర్శ

ఢిల్లీ ఆగస్టు 13—పాకిస్తాన్, ఆఫ్ఘనిస్తాన్, ఇరాన్ ఒకే ఇస్లామ్ సమాఖ్యగా రూపొందకపోతే రష్యా, భారతదేశాలు రెండూ కలిసి కూడబలుక్కొని వాటిని అణగద్రొక్కగలవని అయూబ్‌ఖాన్ అభిప్రాయపడటంలో అర్థంలేదనీ, ఆయన భావం శుద్ధపొరపాటు అని ప్రధాని నెహ్రూ నేడు ఇక్కడ లోక్‌సభలో శ్రీ సి. కె. భట్టాచార్య అడిగిన ప్రశ్నకు సమాధానంగా తెలియజేశారు.

"పాకిస్తాన్‌తో మైత్రిగా వుండాలని భారతదేశం కోరుతున్నదని పదేపదే చెబుతున్నాము ఉభయదేశాల మధ్య రాజకీయమైన అభిప్రాయభేదాలువున్నా అవి భారతదేశపు మైత్రి కాంక్షకు అడ్డురావు" అని శ్రీ నెహ్రూ చెప్పారు. పాకిస్తాన్ దుష్ప్రచారానికి ప్రతిచర్య ఏమి తీసుకోబోతున్నారని ప్రశ్నించగా, అయూబ్‌ఖాన్ చెప్పే దానికి పూర్తిగా విరుద్ధంగా వున్న అసలు సత్యాన్ని స్పష్టంగా ప్రకటించడమే చేయతగినదని అని వారు చెప్పారు.

పాకిస్తాన్, ఆఫ్ఘనిస్తాన్, ఇరాన్‌లు ఒక సమాఖ్యగా రూపొందడానికి ప్రతిపాదన జరిగిందన్న వార్త మ ప్రభుత్వం గమనించిందా అని ప్రశ్నించగా, మనకు చేరిన సమాచారాన్నిబట్టి ఆ ప్రతిపాదనలో పస ఏమీలేదని తెలుస్తున్నదని వారు చెప్పారు.

కేంద్ర ఔషధ సంస్థ

కోటి ఖర్చుతో ఢిల్లీలో స్థాపనకు ప్రయత్నం

ఢిల్లీ, ఆగస్టు 14—కోటి రూపాయల ఖర్చుతో భారత ఔషధ మండలి త్వరలో ఢిల్లీలో కేంద్ర ఔషధ సంస్థ నెలకొల్పుతుంది.

కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి డాక్టర్ సుశీలానయ్యర్ నిన్న పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ కేంద్ర ఔషధ సంస్థ స్థాపనకోసం భారతప్రభుత్వం ఇదివరకే రు. 20 లక్షలు మంజూరుచేసినట్లు చెప్పారు. మిగతా డబ్బును అనధికారవర్గాలనుండి వసూలు చేస్తామని మండలి ప్రతినిధి హామీయిచ్చినట్లు ఆమె వెల్లడించారు.

పట్టభద్రంగా స్థాపించిన భారత ఔషధ మండలి అధ్యక్షుడు డాక్టర్ ఎస్. లోహితి మాట్లాడుతూ సమరించిన కేంద్ర ఔషధసంస్థ పథకాలను గత మార్చి నెలలో ప్రభుత్వానికి సమర్పించినట్లు చెప్పారు. ప్రభుత్వం వెంటనే వాటిని మంజూరు చేసే ఎడల యీ ఏడాది ఆఖరులో కేంద్ర ఔషధ సంస్థ నిర్మాణం ప్రారంభించవచ్చునని అన్నారు.

రష్యా అధ్యక్ష ప్రధానులకు ఆఫ్ఘనిస్తాన్ రాజువిందు

మాస్కో, ఆగస్టు 14—రష్యా ప్రధాని శ్రీ నికితా కృశ్చేవ్, అధ్యక్షుడు శ్రీ లియోనిడ్ బ్రెజ్నేవ్‌లు నిన్న నల్లసముద్ర తీరంలోని యాల్టా ప్రాంతంలో ఆఫ్ఘనిస్తాన్ రాజు శ్రీ మహమ్మద్ జాహిర్ షాను కలుసుకున్నారని "టాస్" ప్రకటించింది.

ఈ ఇద్దరు రష్యా నాయకుల గౌరవార్థం శ్రీ జాహిర్ షా ఒక విందు ఏర్పాటు చేశారు. అంతకుముందు శ్రీ షా ఇటీవల రష్యా రోదసిలోనికి పంపిన మానవ చోదిత ఉపగ్రహాల విషయమై శ్రీ కృశ్చేవ్‌కు తమ అభినందనలను తెలియజేశారు.

వాయల్పాడులో బాలికల మాధ్యమిక పాఠశాల

మదనపల్లి, ఆగస్టు 6—వాయల్పాడు పంచాయతీ సమితి, యువకమండలి సమష్టి ఆధ్వర్యాన వాయల్పాడులో బాలికల మాధ్యమిక పాఠశాలకు శ్రీ ఆర్. నాథమునిరెడ్డి ప్రారంభోత్సవంచేశారు.

సభకు పంచాయతీ అధ్యక్షుడు శ్రీ వి. శ్రీనివాసరెడ్డి అధ్యక్షత వహించి ఈ పాఠశాల స్థాపనలో శ్రీ చంద్రశేఖరరెడ్డి చేసిన సహాయానికి అభినందనలు తెల్పారు.

శ్రీ నాథమునిరెడ్డి వాయల్పాడులో ప్రభుత్వ వైద్యశాలను విస్తరించటానికి, బహుళార్థ సాధక ఉన్నత పాఠశాల నెలకొల్పటానికి తగిన చర్యలు తీసికొంటానని హామీ ఇచ్చారు. జిల్లా పరిషత్ కార్యదర్శి శ్రీ సుబ్బారాయుడు, శ్రీ ఎం. సుబ్బయ్య, శ్రీ సి. నరసింహారెడ్డి, శ్రీ ఎస్. వి. జలీల్ ఉపన్యసించారు. శ్రీ ఎస్. కృష్ణమూర్తి వందన సమర్పణ చేశారు. (మ. వి.)

పాఠశాలల 'ఆయా'లకు వేతనం పెంపు

హైదరాబాదు, ఆగసు 14—పాఠశాలలో బాలికలను పిలుచుకొని రావటానికి నియమిస్తున్న మహిళలకు భవిష్యత్తులో మాసానికి వేతనం రూ. 15, కరువుభత్యం రూ. 30 ఇస్తారు. తెనాలిలోని స్థానిక సంస్థల సిబ్బంది సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ కోటగిరి వీరయ్య ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసుకున్న ఫలితంగా ఈ వేతనాన్ని పెంచారు. పాఠశాలలో నియమించే 'ఆయా'లకు వేతనం పంపుల మాటన వేతనాన్ని నిర్ణయించలేదు

కొండను త్రవ్వి ఎలుకను పట్టినట్లు...

కొండను త్రవ్వి ఎలుకను పట్టినట్లు...

కటక్, ఆగస్టు 14—కటక్‌లోని ఎస్. సి. బి. వైద్య కళాశాలలో ఏడాదిక్రితం సుమారు15 వేల రూపాయలుఖరీదుచేసే ఒక రేడియం సూది కనిపించకుండా పోయింది. అప్పటినుంచి దానికోసం కళాశాల ఆవరణలో శతవిధాల వెతికారు. కాని ప్రయోజనం లేకపోయింది. ఆ సూదిని పుట్టపురుపు వ్యాధి చికిత్సకు వుపయోగిస్తారు. చివరికి వెతికిపెట్టవలసిందిగా అణుశక్తి సంఘం సిబ్బందిని కోరారు. వారు వెతుకుతూ వుండగా నిన్న ఒక అధికారికి ఈ సూది కనుపించింది. అది కళాశాల వెలుపలి ఆవరణలో నేలలో సుమారు 8 అంగుళాల లోతున వుంది.

దేశంలో ఆయుః ప్రమాణం వృద్ధి

అద్భుతమైన పురోగమనం అని శ్రీ నెహ్రూ వివరణ

ఢిల్లీ, ఆగస్టు 14—గత 15 ఏండ్లలో దేశంలో ఆరోగ్యపరంగా అద్భుతమైన పురోగమనం జరిగిందని, ఆయుఃప్రమాణం ఇప్పుడు దాదాపు 50 ఏండ్లు అని ప్రధాని నెహ్రూ నేడు పత్రికాప్రతినిధుల సమావేశంలో చెప్పారు.

స్వాతంత్ర్యసిద్ధి తర్వాత గత 15 ఏండ్లలో సాధించిన ప్రముఖ లాభాలను సమీక్షించవలసిందిగా సమావేశంలో శ్రీ నెహ్రూను కోరారు.

ఆయన సమాధానమిస్తూ స్వాతంత్ర్యసిద్ధికి ముందు 32 ఏండ్లుగా ఉండిన సగటు ఆయుఃప్రమాణం యిప్పుడు దాదాపు 50 ఏండ్లకు పెరగడంవల్ల ప్రజలకు ముందుకన్నా మంచి ఆహారం లభిస్తున్నట్లు వెల్లడి అవుతున్నదని వివరించారు.

పరిశ్రమలు వ్యవసాయం విద్య విషయాలలో సాధించిన పురోగమనం గ్రామీణ ప్రజలలో వస్తున్న మార్పు, చాలవరకు గాడిలో తిరుగుతుండిన దేశంపై ఆధునిక పరిస్థితుల ప్రభావం కొంత కొన్ని విభిన్న ధోరణులను సూచిస్తున్నట్లు చెప్పారు.

ఒక ప్రశ్నకు శ్రీ నెహ్రూ సమాధానమిస్తూ దేశంలో రాజకీయ స్థిరత్వం స్పష్టంగా అభివృద్ధి చెందినట్లు, కాని మనం ఆలోచించినంతగా వృద్ధి చెందిఉండక పోవచ్చునని అన్నారు. ఇతరదేశాల నైపు చూస్తే ఆ విషయం మరి కొంత బోధపడుతుందని చెప్పారు.

పారిశ్రామిక పురోగమనం అద్భుతమైనది అయినప్పటికీ ప్రాథమిక విషయమైన గ్రామీణ ప్రజల పరిణామం తనకు ఆశాజనకమైన సూచనగా కనుపిస్తున్నట్లు చెప్పారు.

పోలీసు సిబ్బందికి రాష్ట్రపతి బహుమతులు

హైదరాబాదు, ఆగస్టు 14—ఆంధ్రప్రదేశ్‌లోని ఈ క్రింది పోలీసు ఉద్యోగులు హెచ్చు ప్రజ్ఞా విశేషాలు ప్రదర్శించి త్యాగం చేయటానికి పూనుకొన్నందున 15 వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా రాష్ట్రపతి బహుమతులు మంజూరు చేశారు. బహుమతులు పొందినవారు:-శ్రీయుతులు యం.ఎల్. థామస్ (అసిస్టెంట్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీసు, హైదరాబాదు), రాచపూడి వెంకటనారాయణ సుబ్బారావు (క్రైం బ్రాంచి అసిస్టెంట్ కమిషనర్—హైదరాబాదు), మహమ్మద్ అలీ (పోలీసు సూపరింటెండెంట్ కృష్ణజిల్లా) పొన్నం లక్ష్మీ నరసింహారావు (అవినీతి నిరోధకశాఖ—కడప) సయ్యద్ ఇజాజ్ అలీ (స్పెషల్ బ్రాంచ్ పోలీసు ఇన్‌స్పెక్టర్ (శ్రీ ఆర్. శేషగిరిరావు (అవినీతి నిరోధకశాఖ—శ్రీకాకుళం) అక్కం సూర్యనారాయణ (విశాఖపట్నం)

బెర్లినగోడ

సహజీవనం పోటీలో రష్యా ఓటమికి చిహ్నం

మినియాపొలిస్, ఆగస్టు 14—బెర్లిన్‌లో కమ్యూనిస్టులు నిర్మించిన గోడ, సహజీవనం పోటీలో వారి ఓటమికి చిహ్నమని అమెరికా ప్రధాన కార్యదర్శి శ్రీ డీన్‌రస్క్ నిన్న ఇక్కడ జాతీయ సైనికుల సభలో చెప్పారు.

విజయవంతమైన సమాజాలు తమ స్వంత ప్రజలకు వ్యతిరేకంగా గోడలూ, ముళ్ళతీగెలూ అడ్డుపెట్టవలసిన అవసరం ఉండదని అన్నారు.

దుమ్రాన్ రైలు ప్రమాదం దర్యాప్తు

పాట్నాకు రాక

పాట్నా, ఆగస్టు 13—జూలై 21 వ తేదీన దుమ్రాన్‌వద్ద జరిగిన రైలు ప్రమాదాన్ని దర్యాప్తు చేయడానికై నియామకమైన త్రిసభ్య సంఘం అధ్యక్షుడు శ్రీ బిషన్ నారాయ నిన్న ఇక్కడకు వచ్చారు. వీరు ఈ రోజు ప్రమాదస్థలాన్ని సందర్శిస్తారు. అగస్టు 25 నుంచి పాట్నాలో సాక్ష్యాల సేకరణ ప్రారంభిస్తారు. నెల రోజుల్లో నివేదిక సమర్పిస్తారు.

కేరళలో రు. 16 వేల స్టాంపుల బంగీ మాయం

తిరువేంద్రం, ఆగస్టు 14—తిరువేంద్రంలోని కేంద్ర స్టాంపుల డిపో నుంచి ఎర్నాకుళంలోని వట్ డిపోకు క్రిందటి జనవరినెల పంపించిన 16 వేల రూపాయల విలువగల దస్తావేజు స్టాంపుల బంగీ కనిపించ కుండా పోయిందని రివిన్యూ మండలి ప్రతినిధి ఒకరు చెప్పారు. బంగీలో ఉన్నవన్నీ ఒక్క రూపాయ స్టాంపులేనట.

తిరుచెంగోడులో డి. యం. కె. పోటీ

ప్రభుత్వ ఔదార్యంపై శ్రీ సంజీవరెడ్డి వివరణ

హైదరాబాదు, ఆగస్టు 14—ద్రావిడ మున్నేట్రకజగంవారు పలురకాల జాతి విరుద్ధమైన చర్యలకు పూనుకుంటున్నా, వారిని తిరుచెంగోడు ఉపఎన్నికలలో పోటీ చేయటానికి ప్రభుత్వం అనుమతించిందనీ, దీన్నిబట్టి దేశంలో ప్రజాస్వామ్యం ఎంత విస్తృతంగా అమలు జరుపుతున్నామో అర్థమవుతుందనీ ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి అన్నారు.

తిరుచెంగోడు ఉపఎన్నికలలో డి. ఎం. కె. అభ్యర్థి స్వల్ప సంఖ్యాబలంతోనే గెలుపొందారనీ, ఏ దేశంలోనైనా, ప్రత్యేకించి అమెరికాలో కూడా డి. యం. కె. సంఘ కార్యకలాపాలను దేశద్రోహ నేరాలక్రింద పరిగణిస్తారనీ, చిత్తూరు ఉప ఎన్నికల్లో కాంగ్రెసు అభ్యర్థి తప్పక గెలుపొందుతారనీ ముఖ్యమంత్రి అన్నారు.

తిరుచెంగోడుఉపఎన్నికపై శ్రీ నెహ్రూ వ్యాఖ్య

ఢిల్లీ, ఆగస్టు 14—ద్రావిడ మున్నేట్రకజగం యిటీవల మద్రాసులో సాగించిన ఆందోళన ప్రతిష్ఠాకరమైన స్థానంగా పరిగణించినమీదట తిరుచెంగోడు లోక్‌సభ ఉప ఎన్నికలో కజగం గెలుపుకు ప్రాధాన్యం యున్నదా అని నేటి పత్రికా ప్రతినిధులు సమావేశంలో ప్రధాని నెహ్రూను ప్రశ్నించారు.

శ్రీ నెహ్రూ సమాధానమిస్తూ కొంత ప్రాధాన్యం యివ్వవలసి ఉంటుందని అన్నారు. దానిని గూర్చి అతిగా బాధపడవలసిన అగత్యం లేదని చెప్పారు.

రూర్కేల కర్మాగార లోపాలు

భారతీయ సిబ్బందే కారకులట

ఢిల్లీ, ఆగస్టు 14—రూర్కేల కర్మాగారంలో పనికి తరుచు భంగం కలగడానికి కారణం యంత్రాలవద్ద హిందూస్తాన్ ఉక్కు కంపెనీ, ఇతర భారతీయ సిబ్బందిలో లోపాలే కారణమని పశ్చిమ జర్మనీ ప్రభుత్వం పంపిన జర్మన్ నిపుణులు అన్నారు.

జర్మన్ నిపుణుల నివేదికను ఉక్కు—భారీ పరిశ్రమల మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం లోక్‌సభకు నిన్న సమర్పించారు. జర్మనీ కంపెనీలు సరఫరా చేసిన పరికరాలన్నీ ఆధునిక సాంకేతిక విజ్ఞానాన్ననుసరించి తయారు చేసినవేననీ వాటిలో ఏమాత్రం లోపమూలేదనీ నివేదికలో పేర్కొన్నారు.

యోగ్యతలేని పనివారిని తొలగించాలనీ నిరంతరంగా సమ్మెలకు కారకమైన వేతనాల వివాదాలను శాశ్వతంగా పరిష్కరించాలనీ జర్మన్ నిపుణులు సూచించారు. యంత్రాలవద్ద ఇంకా ఎక్కువ మంది జర్మన్ నిపుణులు ఉండాలన్నారు.

ఆకాశయాన విజ్ఞానకేంద్రం

ఆకాశయాన సాంకేతిక విజ్ఞానాభివృద్ధికై ఒక కేంద్రాన్ని నెలకొల్పి పరిశోధన, శిక్షణ వసతులు కల్పించాలని రక్షణశాఖ నిశ్చయించినట్లు రక్షణమంత్రి శ్రీ వి. కె. కృష్ణమీనన్ లోక్‌సభలో తెలిపారు.

రక్షణ బలాల వైమానిక విభాగాన్ని దృఢతరం చేయడానికై తీసుకోవలసిన చర్యలను శ్రీ మీనన్ సూచించారు.

అఖిల కేరళ కాథొలిక్ కాంగ్రెసు కోరినట్లు అల్ప సంఖ్యాకుల సమస్యల పరిశీలనకై శాశ్వత సంఘాన్ని నియమించవలసిన అవసరంలేదని కేంద్ర ప్రభుత్వం భావిస్తున్నట్లు దేశీయాంగ శాఖ సహాయ మంత్రి శ్రీ బి. ఎన్. దాతార్ వెల్లడిచేశారు.

చైనాపై ప్రభుత్వవిధానం: లోక్‌సభలో విమర్శ

భారత చైనా సరిహద్దు సమస్యపై భారత ప్రభుత్వ విధానాలు 'బలహీనంగా' ఉన్నాయని లోక్‌సభలో కమ్యూనిస్టేతర ప్రతిపక్షాల సభ్యులు విమర్శించారు.

శ్రీ ద్వివేది (ప. సో.): జూలై 26 వ భారత సందేశం ఆశ్చర్యకరంగా అప్రతిష్ఠాకరంగా ఉన్నది.

శ్రీ పి. కె. దేవ్ (స్వ): సరిహద్దుపై ప్రభుత్వం 'వదప్పు' విధానాలను వదలిపెట్టాలి. ఈ విషయంలో భారతదేశం చాలా తప్పులు చేసినది. చైనా నమ్మకద్రోహం చేసినది.

శ్రీ త్రివేది (జనసంఘ్): దురాక్రమణదార్లపై ఆయుధాలు ప్రయోగించడానికి మనం వెనుకాడకూడదు.

శ్రీ హెచ్. ఎన్. ముఖర్జీ (కమ్యూ): అవసరమైన బలప్రయోగానికి సిద్ధంగా ఉండే శాంతియుత సంప్రదింపులకు ప్రయత్నించాలి.

కాంగ్రెసు సభ్యులు ప్రభుత్వ విధానాన్ని సమర్థించారు.

శ్రీ కె. హనుమంతయ్య (కాం—మైసూరు) ప్రధాని శ్రీ నెహ్రూ ప్రకటన చాల అపార్థాలను తొలగించినది.

శ్రీ బాకర్లి (కాం—ఆంధ్ర): ఉద్యోగుల నివేదిక ప్రాతిపదికగా చర్చలకు చైనా అంగీకరించడమే భారత ప్రభుత్వం ఈ సమస్యపై సాధించిన సత్ఫలితం.

ఇటలీలో భ్రూణ హత్యల పెరుగుదల

వాటికన్‌సిటీ, ఆగస్టు 14—గర్భస్రావం "అమాయకులను నాశనం చేయడం" ఇటలీలో చాలా పెచ్చుపెరిగి పోతున్నదని వాటికన్ నగరమ్మండి వెలువడే ఒక వార్తాపత్రిక ప్రకటించింది.

1956 నుండి 1958 వరకూ ఇట్టి నేరాలు సగటున సంవత్సరానికి 124271 ఉండినాయని అనుపూర్వంగా సేకరించిన లెక్కలు చూపిస్తున్నాయనీ, వైద్యనిపుణుల అంచనాల ప్రకారం సగటున సంవత్సరానికి ఇట్టి నేరాలు 220 వేలు ఉంటాయని తేలిందనీ ప్రకటించారు.

కాంగ్రెస్ సోషలిస్టు బృందం ఏర్పాటు

ప్రధాని నెహ్రూ హర్షం

ఢిల్లీ, ఆగస్టు 14—ప్రజలలో సోషలిస్టు భావాలు వైఖరి వ్యాపింపచేసేందుకు ఒక సాధనంగా సోషలిస్టు చర్చల కాంగ్రెస్ బృందం ఏర్పాటును ప్రధాని నెహ్రూ హర్షించారు.

ఈ బృందం వారి త్రైమాసిక పత్రిక ప్రారంభ సంచికకు శ్రీ నెహ్రూ ఒక సందేశం పంపుతూ ప్రజలలో సోషలిస్టు భావాలు వైఖరి వ్యాపింపచేయడం యీ బృందం ఉద్దేశమని, ఏవవ ప్రజల ఆలోచనలకు వైజ్ఞానిక ఆధారాలు కలిగించే నిమిత్తం సోషలిజంలోని వివిధ విషయాల పరిశీలనకు సహాయకారిగా ఉండడం అంతకన్నా ప్రత్యేకమైన ఉద్దేశం అని వివరించారు. మన ఆలోచనల్లో ఎక్కువ అస్పష్టత ఉన్నందువల్ల యీ ఏర్పాటు హర్షదాయకమైనదని ఆని చెప్పారు.

సోషలిస్టు చర్చల కాంగ్రెస్ బృందం పాక్షిక దృక్పథం పెంపొందించుకోదని కాంగ్రెస్‌లో మితాల ఏర్పాటును ప్రోత్సహించదని ఆశిస్తున్నట్లు శ్రీ నెహ్రూ పేర్కొన్నారు. అలా చేయడం దురదృష్టకరంగా ఉంటుందని అన్నారు. సోషలిజంలో విశ్వాసంగల ఒక వర్గాన్ని లేదా శాగసు విర్మించి దానిని కాంగ్రెస్ అధికార రాజకీయాలకు వినియోగించుకోవాలని మనం కోరడం లేదని చెప్పారు. ఈ బృందం ఏర్పాటు చేసినవారి అది కాదని తనకు తెలుసునని, యీ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని భారతదేశంలో సోషలిస్టు సమాజ వ్యవస్థ నిర్మాణానికి ఉత్తమ మార్గంపై పరిశీలనకు చర్చలకు ప్రధానంగా ప్రోత్సాహం యిస్తారని ఆశిస్తున్నట్లు చెప్పారు. అందుకు కేవలం భావపూరితమైన కోర్కెగాక ఆలోచనా యుక్తమైన వైఖరి అవసరమని పేర్కొన్నారు.

భారత స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా బుధవారంనాడు యీ పత్రిక ప్రారంభ సంచిక వెలువడుతుంది.

ప్రారంభం సంచికలో కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ దామోదరం సంజీవయ్య ప్రణాళికా మంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా గనులు ఇంధనశాఖ మంత్రి శ్రీ కె. సి. మాలవీయా మొదలగువారి వ్యాసాలు ఉంటాయి.

ఢిల్లీనుండి ప్రచురించే యీ పత్రికకు కేంద్ర మాజీ ఉపమంత్రి శ్రీ లలిత నారాయణ్ మిశ్రా సంపాదకుడు.

మెక్సికోలో రష్యా దౌత్య కార్యాలయంపై దాడి

మెక్సికో, ఆగస్టు 14—నిన్న రాత్రి దాదాపు 60 మంది విద్యార్థులు ఇక్కడున్న రష్యా రాయబార కార్యాలయంపై దాడిచేసి, రాళ్ళు, మండుతున్న గుడ్డపేలికలు, దుర్వాసన పదార్థాలు విసిరివేశారనీ, పోలీసులు వచ్చేసరికి వారిలో ఒకరు కూడా ఆ ప్రాంతంలో లేకుండా పారిపోయారని తెలిసింది. అరెస్టులేవీ జరుగలేదు.

ఈ విద్యార్థులు ధరించిన అట్టముక్కల మీద "బెర్లిన్‌ను తాకవద్దు", "సిగ్గుచేటుకరమైన బెర్లిన్ గోడ పడిపోవాలి", "బెర్లిన్‌ను ఒక జైలుగా మారుస్తూ కమ్యూనిస్టులు కట్టిన గోడ పడిపోవాలి" అనే నినాదాలు ముద్రితమై ఉండినాయని తెలుస్తోంది.

ఈ విద్యార్థులు దాడి జరిపిన సందర్భములో ఈ భవనంలో సమావేశమై ఉండిన రష్యా దౌత్యోద్యోగులు, ఈ భవనంపై విద్యార్థులు ఎర్ర రంగును విసిరివేస్తూ ఉండడం చూశారు. విద్యార్థులు చేసిన కమ్యూనిస్టు వ్యతిరేక నినాదాలు విన్నారు.

ప్రస్తుతం ఈ భవనానికి రక్షణనిచ్చేనిమిత్తం మెక్సికో పోలీసులు ఈ భవన ప్రాంగణంలో కావలా కాస్తున్నారు.

బాండుంగ్ సమావేశం

ఈ ఏడాదిలోగా తేదీ నిర్ణయం

కైరో, ఆగస్టు 14—ఆసియా ఆఫ్రికా దేశాలతో మళ్ళీ రెండవసారి బాండుంగ్ సమావేశాన్ని జరుపడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయనీ, దీనికిగాను ఒక సన్నాహాల సంఘాన్ని సమకూర్చే నిమిత్తం ఇండొనేషియా ప్రభుత్వం ప్రాథమికమైన ఏర్పాట్లను తీసుకున్నదనీ కైరోలోని ఇండొనేషియా రాయబారి శ్రీ మహమ్మద్ సెనుస్సి హర్జదినాథ్ నిన్న వెల్లడించారు.

ఈ సంఘం ఈ సంవత్సరాంతంలోగా సమావేశమై రెండవ బాండుంగ్ సమావేశానికి ఒక తేదీని నిర్ణయిస్తుందని కూడా అన్నారు. మొదటి బాండుంగ్ సమావేశం 1954 లో జరిగింది.

1954 వ సంవత్సరంనుండీ చాలా మార్పులు జరిగాయి గనుక రెండవ బాండుంగ్ సమావేశం మొదటి బాండుంగ్ సమావేశాన్ని అనుకరించడంగా ఉండదని అన్నారు. ఈమధ్య కాలంలో చాలా ఆసియా ఆఫ్రికా దేశాలు స్వాతంత్ర్యాన్ని పొందాయనీ, అంతర్జాతీయ సభలో వాటికి యోగ్యమైన స్థానాన్ని పొందాయనీ అన్నారు. వీటికి తోడుగా ఆసియా ఆఫ్రికా దేశాలమధ్య విభిన్నాభిప్రాయాలు కూడా ఏర్పడినాయనీ, ఈ రెండు ఖండాల దేశాలూ ప్రస్తుతం ప్రచ్ఛన్న యుద్ధ ఫలితాలనూ, అణ్వస్త్ర పోటీల ఫలితాలనూ ఎదుర్కొనవలసి ఉన్నదనీ అన్నారు.

అన్నిటికంటే ముఖ్యంగా ఇంకా పారిశ్రామికంగా గానీ, తదితర విధంగా గానీ పూర్తిగా నిలద్రొక్కుకోని దేశాలకు విపత్కరమైన విధంగా పెరిగిపోతున్న వివిధ ఆర్థిక కూటాల సమస్య కూడా ప్రస్తుతం ఆసియా ఆఫ్రికా దేశాలను పట్టి పీడిస్తున్నదని చెప్పారు.

అందువల్ల "రెండవ బాండుంగ్ సమావేశం తన దృష్టినంతటినీ మొదటి బాండుంగ్ సమావేశంనాడు లేనట్టి—ఇప్పుడున్నట్టి నూతనమైన చాలా మన్నితమైన సమస్యలపై కేంద్రీకరించవలసి ఉంటుంది" అని కూడా శ్రీ హర్జదినాథ్ చెప్పారు.

"బాండుంగ్ రాజ్యాల ప్రస్తుత పరిస్థితి కూడా గమనార్హమైనదిగా ఉంది. 1954 లో ఇది స్వాతంత్ర్యంకోసం పోరాడేవారి బృందంగా ఉండింది. నేడు ఈ బాండుంగ్ దేశాలు ఆసియా ఆఫ్రికా ఖండాలలోని అంతరంగిక సమస్యలకు ఎక్కువ శ్రద్ధను చూపవలసి ఉంది" అని కూడా అన్నారు.

ప్రమాణీకరణ నిపుణుడు

భారదేశంలో ఏడాది పనిచేయడానికి వస్తారట

సమితి, ఆగస్టు 14—అమెరికా రేడియో సంస్థకు చెందిన ప్రమాణీకరణ నిపుణుడు శ్రీ మథ్యూ గోఖలే సమితి సాంకేతిక సహాయ కార్యక్రమంక్రింద భారతదేశంలో ఒక ఏడాదిపాటు పని చేయడానికి ఈ నెల 17 వ తేదీన ఢిల్లీకి చేరనున్నారు.

భారత ప్రమాణాల సంస్థ ఆదేశాల ననుసరించి వీరు పని చేస్తారు.

వివాహం

కాళహస్తి, ఆగస్టు 14—చిత్తూరు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో హుజూరు శిరస్తాదారు శ్రీ పి. వరదయ్యశెట్టి ప్రథమ పుత్రుడు శ్రీ పి. విజయశేఖర్‌కు చి: సౌ: అరుణ కుమారి నిచ్చి, తన పుత్రిక చి: సౌ: స్వర్ణలతను డాక్టర్ ఎస్. కృష్ణమూర్తికి ఇచ్చి తిరుమలలో శ్రీ వేంకటేశ్వరస్వామి సన్నిధానంలో వివాహం జరిపారు.

ప్రాంతీయ భాషల్లో ప్రభుత్వ వ్యవహారాలు

అఖిలభారత భాషా విచారణ మహాసభ తీర్మానం

ఢిల్లీ, ఆగస్టు 13—ప్రభుత్వ వ్యవహారాలలో ప్రాంతీయ భాషల వాడకాన్ని పెంపొందించాలని అఖిలభారతి భాషావిచారణ మహాసభ కోరింది. అధికార భాషకు అనుబంధంగా ఇంగ్లీషును ఉంచాలన్న ప్రతిపాదనను మహాసభ ఖండించింది. రాజ్యాంగంలో నిర్ణయించిన 1965 గడువు దాటిన తర్వాత ఇంగ్లీషును అధికారభాషగా ఉంచరాదని కూడా సభ కోరింది.

రాష్ట్రాల మధ్య ఉత్తర ప్రత్యుత్తరాలకు, కేంద్రప్రభుత్వ వ్యవహారాలకు రాజ్యాంగంలో ఉదహరించిన నిబంధనలను పాటించాలని మహాసభ తీర్మానించింది.

ఉద్యోగాలు మొదలైన విషయాలలో హిందీ భాషేతరులకు భద్రత కల్పించాలని మహాసభ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది.

మహాసభ రెండు రోజుల సమావేశం నిన్నటితో ముగిసింది. మహాసభ లక్ష్యాల సాధనకు కృషిచేయడానికి, ప్రజాభిప్రాయాన్ని వీటికి అనుగుణంగా మలచడానికి 21 మంది సభ్యులతో ఒక సంఘాన్ని నియమించాలని సమావేశంలో నిర్ణయం జరిగింది.

తమిళ రచయిత ఆచార్య మహాదేవన్ అధ్యక్షత వహించారు.

అజాద్ కాశ్మీర్‌లో క్రొత్త రాజకీయ పక్షం

అధ్యక్షుడు ఖుర్షీద్‌కు అనుకూలంగా

రావల్పిండి, ఆగస్టు 12—అజాద్ కాశ్మీర్ అధ్యక్షుడు శ్రీ కె. హెచ్. ఖుర్షీద్‌ను బలపరుస్తున్న రాజకీయ కార్యకర్తలు మొన్న ఇక్కడొక సభలో పాల్గొని, "అజాద్‌కాశ్మీర్"లో ఒక నూతన రాజకీయ పక్షాన్ని నెలకొల్పాలని నిశ్చయించారు. ఈ సభకు శ్రీ ఖుర్షీద్ అధ్యక్షత వహించారు.

"అజాద్‌కాశ్మీర్" ప్రభుత్వానికి కేంద్రమైన మొజఫరాబాద్‌లోనే ఈ పార్టీ కేంద్ర కార్యాలయాన్ని స్థాపించి, విముక్తి ఉద్యమం చివరిదశ కార్యక్రమానికి ప్రజలను ఆయత్తపరచడానికి, జమ్మూ కాశ్మీర్ రాష్ట్ర ప్రభుత్వంగానూ, దాని ప్రతినిధిగానూ అజాద్‌కాశ్మీర్ ప్రభుత్వానికి గుర్తింపు లభించేటట్లు చేయడానికై ప్రయత్నిస్తుందట.

ప్రస్తుతం అజాద్‌కాశ్మీర్‌లో "కాశ్మీర్ ముస్లిం సమ్మేళనం" అనే ఒకేఒక రాజకీయ పక్షం ఉంది. శ్రీ చౌదరి గులాం అబ్బాస్ దానికి నాయకుడు. గత సంవత్సరం అజాద్ కాశ్మీర్ అధ్యక్ష పదవికి ఈ పార్టీ ప్రతినిధి ఒకరు శ్రీ ఖుర్షీద్‌తో పోటీచేసి ఓడిపోయాడు. ఈ సమ్మేళనంవారు ఇటీవల కాశ్మీర్ యుద్ధ విరమణ రేఖను ఉల్లంఘించే ఒక ఉద్యమాన్ని ప్రారంభించడానికి నిశ్చయించి, దీనికిగాను ఒక పథకాన్ని రూపొందించే నిమిత్తం ఈ నెలాఖరులోగా ఒక సమావేశాన్ని జరుపాలని తీర్మానించుకుంది. శ్రీ ఖుర్షీద్‌కు ఇబ్బందులు కలిగించడానికే ఈ సమ్మేళనం ఈ ఉద్యమాన్ని తలపెట్టిందని ఇక్కడి పరిశీలకులు భావిస్తున్నారు.

యజమానులు: కార్మికుల సంబంధాలు

జైశుక్‌లాల్ హాథీ విజ్ఞప్తి

అమృతసర్, ఆగస్టు 13—దేశసర్వతోముఖాభివృద్ధికి యజమానులు కార్మికుల మధ్య సత్సంబంధాలు అవసరమని కేంద్ర కార్మికశాఖ సహాయ మంత్రి శ్రీ జైశుక్‌లాల్ హాథీ అఖిల భారత బ్యాంకు ఉద్యోగుల సంఘ తృతీయ వార్షిక సమావేశంలో నిన్న మాట్లాడుతూ అన్నారు.

యజమానులు—కార్మికుల మధ్య వివాదాలను పరిష్కరించుకోవాలని సూచించారు. బ్యాంకు ఉద్యోగులతో సంఘాలు ఏర్పడుతున్నందుకు హర్షం ప్రకటిస్తూ ఈ సంఘాలు తెలివి మంతులు ఉత్తముల నాయకత్వంక్రింద పని చేస్తూ దేశాభివృద్ధికి సహాయపడతాయనే ఆశాభావం వెలిబుచ్చారు.

కెన్యా–ఇజ్రేల్ కార్మిక సమాఖ్యల సహకారం

టెల్‌అవీవ్, ఆగస్టు 13—పరస్పర సహాయ ఒడంబడికను త్వరగా అమలు జరిపే విషయమై కెన్యా కార్మిక సమాఖ్య తరపున కెన్యా కార్మిక మంత్రి శ్రీ టాంఎంబోయా నేడు ఇజ్రేల్ కార్మిక సమాఖ్య "హిస్టాడ్రట్" నుండి అనుకూలమైన జవాబును పొందారని ఇజ్రేల్ కార్మిక సమాఖ్య ఉద్యోగి ఒకరు వెల్లడించారు.

ఒకరోజు పర్యటన కార్యక్రమంపై నిన్న రాత్రి ఇక్కడికి వచ్చిన శ్రీ టాం ఎంబోయా ఇక్కడి ప్రభుత్వ నాయకులతోనూ, కార్మిక సమాఖ్య నాయకులతోనూ సంప్రతింపులు జరిపారు.

రంగూన్ రేవువద్ద బ్రిటిష్‌నావికుని హత్య

రంగూన్, ఆగస్టు 12—"బారింగ్‌టన్ కోర్టు" అనే నౌకలో ఆల్బర్ట్ లెస్లీహార్వే అనే పేరుగల ఒక బ్రిటన్ నావికుడు రొమ్ముపై కత్తిపోటుతో నిహతుడై పడి ఉండినాడని ఆ నౌక కెప్టెన్ నిన్న రంగూన్ రేవులోని పోలీసులకు తెలియజేశారు.

ఆదే నౌకలో పనిచేస్తున్న డి. ఎం. కోవన్ అనే ఇంకొక నావికుడికి నిహతుడైన లెస్లీహార్వేకూ అంతకుముందుగా కొట్లాట జరిగి ఉండిందని కూడా తెలియజేశారు.

రంగూన్ పోలీసులు వెంటనే కోవన్‌కోసం వెదికి ఒక సారాదుకాణంలో ఉండగా పట్టుకొని అతనిపై హత్యానేరాన్ని మోపారు.

దేశభక్తులకు వందన సమర్పణ

శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య సందేశం

చిత్తూరు, ఆగస్టు 14—భారతీయుల కెల్లరకు పండుగరోజు ఆగస్టు 15 తేదీ. శతాబ్దముల తరబడి స్వాతంత్ర్య సంసిద్ధికై, భారతయోధులు సల్పిన వీరసంగ్రామములకు, వివరించిన గాథ. దీక్షకు చేసిన మహాతపస్సునకు ఫలసిద్ధి ఆగస్టు 15 తేదీ. స్వాతంత్ర్యమునకై ప్రాణములను తృణప్రాయముచేసి వీర స్వర్గము నలంకరించిన 1957 ప్రథమ భారత సంగ్రామమును నడిపిన మహావీరులు—నానా సాహెబు, రావు సాహెబు, ఝాన్సీ లక్ష్మీభాయ్, కుమారసింహ, లాంచియా ప్రభృత, అసంఖ్యాక దేశభక్తులకు జోహారు లర్పించవలసిన పుణ్యదినమిది.

కులభేదములను, ప్రాంతీయ భేదములను విస్మరించి భారతీయుల కష్టములను గట్టెక్కించుటకు ఒకే ఒక రాజకీయ సంస్థ అవసరమని భావించి 1885 సం.న అఖిల భారత కాంగ్రెసు సంస్థను స్థాపించి మన కొకదారి చూపిన హ్యూమ్, దాదాభాయినౌరోజీ, తయాబ్జీ, మదనమోహన మాలవ్యా ప్రభృతులకు మనము సాష్టాంగ దండప్రణామముల నందజేయవలసిన పర్వదినమిది. కాంగ్రెసును పటిష్ఠం చేసి, దీనినొక మహాసంస్థగా తీర్చిదిద్దిన ఫిరోజిషా మెహతా, దినా వాచా, రనడే, గోపాలకృష్ణ గోఖలే, సురేంద్రనాథ్ బెనర్జీలకు వందన సమర్పణ చేయవలసిన శుభసమయ మిది.

స్వరాజ్యము నా జన్మహక్కు అను నినాదమిచ్చి ఆసేతుహిమాచల పర్యంతం భారతీయులలో స్వాతంత్ర్య దీక్షను, ఆకాంక్షను రగుల్కొల్పి అనేక కష్టపరంపరలకు గురియై త్యాగముల నొనర్చినగాని ఫలసిద్ధి కలుగదని నిర్దేశించి ప్రబోధించిన లోకమాన్య బాలగంగాధర తిలక్, లాలా లజపతిరాయ్, బిపిన్‌చంద్ర పాల్, అరవింద ఘోష్ ప్రభృతులను భారతీయ రాజకీయ ఆకాశమున ధ్రువతారలుగ నిలిపి ఉపాసించవలసిన పర్వదినమిది. మరొకమారు విస్మయయోగమును భారతజాతికి ఉపదేశించి, భారతీయులను స్థిరప్రజ్ఞులుగా తీర్చిదిద్ద సంకల్పించిన మహాత్యాగమూర్తి లోకమాన్యుడు అస్తమించగా, దిక్కుతోచక అల్లాడే భారతీయులకు నాయకత్వం వహించి, శాంతి, అహింస, సత్య ధర్మముల నాయుధములుగ, రథికుడై, సాత్విక నిరోధన, సహాయ నిరాకరణ శాసనోల్లంఘన, క్విట్‌ఇండియా ఉద్యమములకు మహాసేనానిగా ముప్పది ఆరుకోట్ల ప్రజలను, కులభేదములు, ప్రాంతీయ భేదములు, సిద్ధాంత భేదములు లేకుండా ఒకే త్రాటిపై నడిపి, భారతీయులెల్లరు ఒకటే అను సత్యమును మొట్టమొదటిసారి ఆచరణలో చూపి, ప్రపంచ దృష్టి నాకర్షించి, స్వరాజ్యమో, వీరస్వర్గమో అను నినాదముతో అసంఖ్యాకులను మహాత్యాగమూర్తులుగ తీర్చిదిద్ది, జైళ్లకు యాత్రాస్థలములుగా, లాఠీదెబ్బలకు, తుపాకి కాల్పులకు, ఉరికంబములకు సహితం ఆనందంతో ఇచ్చికంగా స్వీకరించు మనస్తత్వమును త్యాగనిరతిని భారతీయుల కలవరచి అహింసయను అపూర్వాయుధముతో, స్వరాజ్యము సముపార్జించి పెట్టిన మనబాపూజీ గాంధీమహాత్మునకు, ఆయన సహచరులు, శిష్యులు, విఠల్‌భాయి, వల్లభ్‌భాయి, రాజేంద్రప్రసాద్, మోతీలాల్, చిత్తరంజన్‌దాసు, సుభాసుచంద్రబోసు, దేశభక్త, ఆంధ్రకేసరి, దేశోద్ధారక, ఆంధ్రరత్న, డాక్టరు పట్టాభి, పొట్టి శ్రీరాములు, కళా వెంకట్రావు ప్రభృతులను స్మరించి, నమోవాకములు చెల్లించి మన భక్తి తత్పరతను వెల్లడించుట మన కర్తవ్యము. దేశభక్తి ప్రేరితులై స్వరాజ్యసంసిద్ధికై అఖండ త్యాగబుద్ధితో, ప్రాణములను తృణప్రాయముగ సర్పించి ధన్యజీవులై మనకు ఆరాధ్యులైన యువకులు ఖుదీరాంబోస్, భగత్‌సింగ్, జితేన్‌దాసు, మహవీర్ ప్రభృతుల త్యాగభావమును అలవరచుకొని దీక్షాబద్ధులు కావలసిన శుభసమయమిది.

నేటికి పదిహేను సంవత్సరముల క్రితం మనకు సంపూర్ణ స్వాతంత్ర్యం వచ్చినవాడు మన మహాసేనాని పండిత జవహర్‌లాల్ నెహ్రూ ఇక మన యుద్ధము, దారిద్ర్యము, పేదరికముల పైనని ప్రకటించియుండెను.

దీని పరిణామమే సోషలిస్టు సమాజ నిర్మాణము మన ధ్యేయమని ఆవడి కాంగ్రెసు తీర్మానము. తత్ఫలసిద్ధికే పంచవర్ష ప్రణాళికలకై మన అఖండ కృషి, అధికార వికేంద్రీకరణ, పల్లె ప్రాంతములు సర్వ సౌకర్యములలో నుండునట్లు చేయ సంకల్పము.

బ్రిటిషు పాలనలోనే భాషల ననుసరించి రాష్ట్రముల నిర్మాణము అను ఉద్యమమును లేవనెత్తినది మనము. స్వరాజ్యం వచ్చిన తరువాత 1953 అక్టోబరు 1 వ ఆంధ్రరాష్ట్రమును పొంది 1956 నవంబరు 1 తేదీన మూడున్నర కోట్ల ప్రజకు ఒకే ఒక రాష్ట్రముగా ఆంధ్రప్రదేశ్‌ను తీర్చిదిద్దుకొన్నాము.

కోస్తా, రాయలసీమ, తెలంగాణాలను మనో వాక్కాయకర్మల ఏకము చేసుకొన్నాము. క్రీస్తుశకమునకు 300 సంవత్సరముల పూర్వమే ఆంధ్ర పౌరగము, రాజనీతి, ఐకమత్యం సమన్వయించి ఆంధ్ర సామ్రాజ్యపు ప్రతిష్ఠను పలు దిశలు వ్యాపింపజేసుకొని, ఉత్తర హిందూస్థానమున పాటలీపుత్రం రాజధానిగా యేలిన ఆంధ్రుల సంతతి మనము అను చారిత్రక సత్యమును స్మరించి ఆంధ్రప్రదేశ్ అభ్యున్నతికి, అవిరళ కృషికి గడంగుట మనవిధి, ధర్మము అందులకు దీక్ష వహించుట కిది శుభసమయము.

ఆంధ్రప్రదేశ్ ధనవంతమైనదికాదు. మనది మధ్యతరగతి ప్రజానీకము. వ్యవసాయమే ప్రధాన వృత్తి. మనకు జీవనదులు కొన్ని వున్నా, ఆ నదులు పారిన ప్రదేశము ఫలవంతమైనదైనా, రైతాంగము తెలివి తేటలుగలదైనా, దారిద్ర్యము మన ఆంధ్రప్రదేశ్‌లో సుస్థిర నివాస మొనర్చుచున్నది.

అనావృష్టి, అధికవృష్టివల్ల పంటలు దెబ్బతినడం, పెద్దగాలిపాటువల్ల, తెగుళ్లవల్ల పండిన పంట కూడ దక్కకుండా పోవడం, తరచు వచ్చు వరదలవల్ల అపార నష్ట కష్టములకు గురియగుట ప్రతి సంవత్సరం తప్పనిసరి యగుచున్నది. కొన్ని ప్రాజెక్టుల నిర్మాణం జరిగినా ఆవగింజలో అరవై పంతు పూర్తికాలేదనేట్లున్నది. మనము త్వరలో పూర్తిచేయ సంకల్పించిన నాగార్జున సాగర్, తుంగభద్ర యెగువకాల్వలు పూర్తికాలేదు. శ్రీశైలం, సీలేరు, పోచంపాడు ప్రాజెక్టుల నిర్మాణం ఆలోచనలతోను, అడ్డంకులతోను, రాష్ట్రాలమధ్య విభేదాలతోను, భారతీయ ప్రభుత్వ మౌనముద్రతోను తాత్కాలికముగ స్తంభించుట జరిగింది. వీటిని మనము సాధించి కోట్ల ధనముతో పంచవర్ష ప్రణాళికల ద్వారా పూర్తి చేసుకోవాలి.

ప్రాజెక్టుల నిర్మాణములో వరిపంట ఎక్కువ చేయుట మన ధ్యేయముకాదు. పవర్ ప్రాజెక్టుల నిర్మాణము ఆంధ్రప్రదేశ్‌కు ముఖ్యావసరము. కనుక పునరక్షేత్రముగానున్న మెట్ట భూములకు నీరువడినచోట్లనెల్ల బావులను త్రవ్వించి ఎలెక్ట్రిసిటీ ద్వారా ఆహార పంటలకు తోడు వాణిజ్య పంటలను పండించాలి.

వ్యవసాయమునకు తోడు కుటీర, మధ్య తరగతి భారీపరిశ్రమలను మనము నెలకొల్పినగాని మనది ధనవంతమైన ప్రదేశ్ కాజాలదు. అందులకు కావలసిన గనుల సముదాయము ఇనుము, బొగ్గు, సున్నపురాయి, మైకా, మాంగనీసు వగైరా సమృద్ధిగా మనకు గలదు. దీనికి తోడు అపారమైన అడవుల సంపద మనకు సమృద్ధిగా గలదు. ఈ యథార్థ పరిస్థితులను భారత ప్రభుత్వము గుర్తించి మనకు పూర్తి చేయూత నిచ్చునట్లు చేసుకొనవలసిన బాధ్యత మనకు గలదు. ఇందులకు అవిరళ కృషియే చాల అవసరము.

మన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము ఇందులకై ప్రత్యేక శ్రద్ధవహించి కృతనిశ్చయముగుట శుభప్రదము. శాసనసభల సభ్యులు, పార్లమెంటు సభ్యులు రాష్ట్ర ప్రభుత్వ కృషి ఫలసిద్ధి నొందునట్లు వుండుటవలన తమ అవిరళ కృషిద్వారా తోడ్పడ హెచ్చరించుచున్నాము. కేంద్రంలో కూడ మనవారు మంత్రులుగ, ఉప మంత్రులుగ తగినంత పలుకుబడి కలిగియున్నారు. వారు ప్రత్యేకశ్రద్ధ వహించవలసినదిగా నా విజ్ఞప్తి. స్వరాజ్య సంపాదనలో, స్వరాష్ట్ర నిర్మాణంలో దీక్షవహించి త్యాగపథాన కృషిచేసిన కాంగ్రెసు సంఘాలలో ఒకరకమైన అశ్రద్ధాభావం ఏర్పడినట్లు ఒప్పుకొనక తప్పదు. మనదేశ ఉజ్వల భవిష్యత్తును కాంక్షించి మన పెద్దలు మనకై చేసిన త్యాగమును, దాని ఫలితమును స్మరించి మన భావితరాలవారి సౌఖ్యమునకై, సుఖజీవనముకై మన కర్తవ్యమును గుర్తించి కాంగ్రెసు సంస్థలు, క్రమశిక్షణతో కూడిన కార్యకర్తలతో కూడినవిగా శాంతి, అహింస, సత్యవ్రతుడైన మహాత్ముడు ప్రపంచమున కిచ్చి వెళ్ళిన దివ్య సందేశమును మనసే అనుష్ఠింపజేసిన దానిని మనము వ్రతనిష్ఠతో ఆచరించు సంస్కారమును అలవరచుకొనుట మన కర్తవ్యము.

వీ టన్నింటికి ఐకమత్యము మూలాధారము. దేశసేవ ముఖ్యకర్తవ్యము. దేశ సౌభాగ్యమును పెంచుట మన విధి నిర్వహణ. అందులకై ఆగస్టు పదిహేడవ తేదీన ప్రమాణస్వీకారము చేయవలసినదిగా ప్రతి కాంగ్రెసు సభ్యునికి విజ్ఞప్తి చేయుచున్నాను.

దేశంలో కాగితం ఉత్పత్తి

15 ఏళ్లలో 4 రెట్లు పెరుగుదల

ఢిల్లీ, ఆగస్టు 14—స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత భారతదేశంలో కాగితం పరిశ్రమ చాలా అభివృద్ధిని సాధించిందని కేంద్ర పరిశ్రమల శాఖ మంత్రి శ్రీ నిత్యానంద కానుంగో నిన్న తెలియజేశారు.

పునర్వ్యవస్థీకరించిన కాగితం పరిశ్రమాభివృద్ధి మండలి ప్రథమ సమావేశాన్ని ప్రారంభిస్తూ వారు పై విధంగా అన్నారు. గడచిన 15 సంవత్సరాలలో కాగితం ఉత్పత్తి నాలుగు రెట్లు పెరిగిందని వారు చెప్పారు.

1951లో కాగితం ఉత్పత్తి 1,21,915 టన్నులుకాగా 1961లో ఉత్పత్తి 3,54,118 టన్నులని వారు తెలియజేశారు.

బేసిక్ విద్యా సూత్రాలు వస్తుతః మంచివే

జాతీయ బేసిక్ విద్యా మండలి అభిప్రాయం

ఢిల్లీ, ఆగస్టు 12—బేసిక్ విద్యా సూత్రాలు వస్తుతః మంచివేనని జాతీయ బేసిక్ విద్యా మండలి అభిప్రాయం వ్యక్తం చేసింది. మండలి ఇక్కడ రెండు రోజులు సమావేశమయింది.

గాంధీజీ నిర్వచించినట్లు ప్రస్తుత సాంఘిక—ఆర్థిక పరిస్థితులలో దేశంలో బాల బాలికలందరికీ కల్పించగల అత్యుత్తమ ప్రాథమిక విద్య బేసిక్ విద్యయేనని మండలి తన అభిప్రాయాన్ని పునఃప్రకటించింది.

బేసిక్ విద్య ఈ పాత్రను సమర్థవంతంగా నిర్వహించాలంటే దాని అమలును గురించి, పని చేసే తీరును గురించి వివరంగా సమీక్షించాలనీ, ఇంకా మంచి పద్ధతులను ఆలోచించాలని మండలి భావించింది. ప్రస్తుత కార్యక్రమాలలో కొన్ని సవరణలు చేయాలని కూడా మండలి అభిప్రాయపడింది.

విద్యాశాఖకు చెందినవారు, విద్యా ప్రవీణులు, స్వచ్ఛంద కార్యకర్తల సహకారంతో కృషిచేస్తే బేసిక్ విద్య తప్పక అభివృద్ధి సాధించగలదని మండలి విశ్వాసాన్ని వ్యక్తం చేసింది.

శ్రీ హెచ్. వి. కామత్ విడుదల

ప్రభుత్వంచే నేరాలు ఉపసంహరణ

భోపాల్, ఆగస్టు 14—గత గురువారం రాజభవన్‌ముందు పన్నుల వ్యతిరేక ప్రదర్శనలో పాల్గొన్నందుకు అరెస్టుచేసిన ప్రజా సోషలిస్టు పార్లమెంటు సభ్యుడు శ్రీ హెచ్. వి. కామత్, జబల్‌పూర్ న్యాయవాది శ్రీ మంజన్‌లాల్ బిన్ మారియాపై మోపిన నేరాలను ప్రభుత్వం ఉపసంహరించుకున్న మీదట వారు ఇద్దరిని నిన్న విడుదల చేశారు.

తమపై మోపిన నేరాల ఉపసంహరణకు ఇద్దరు ముద్దాయిలు అభ్యంతరం చెప్పారు.

కాని న్యాయాధికారి తన ఉత్తర్వులో నేరాల ఉపసంహరణకు అక్రమ కారణం కాని ఉద్దేశం కాని లేదని పేర్కొన్నారు.

స్వచ్ఛంద సేవకు ప్రజలు పూనుకోవాలి

ప్రణాళికా మంత్రి శ్రీ నందా విజ్ఞప్తి

ఢిల్లీ, ఆగస్టు 12—ప్రజలు తీరిక వేళల్లో స్వచ్ఛంద సేవా కార్యక్రమాలల్లో పాల్గొనాలనీ స్వచ్ఛంద సేవా సంస్థలను పటిష్ఠం చేయడానికి కృషి చేయాలనీ ప్రణాళికా మంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా నిన్న అన్నారు.

భారత్ సేవక్ సమాజ్ స్థాపక దినోత్సవ సందర్భంగా ఆకాశవాణిలో ప్రసంగిస్తూ వారు పై విధంగా అన్నారు. ప్రజలు పరస్పర సహకారంతో, ఉత్సాహ ప్రోత్సాహాలతో సాంఘిక ఆర్థిక రంగాలలో స్వచ్ఛంద సేవా కార్యక్రమాలను అభివృద్ధి చేయడమే ప్రజాస్వామ్య సంప్రదాయాల పరిరక్షణకు మంచి మార్గమని వారు అన్నారు.

భారత్ సేవక్ సమాజ్ తన లక్ష్యాలను, ఆశయాలను మరింత సమర్థవంతంగా సాధించడానికి వీలుగా సంస్థను క్షుణ్ణంగా పునర్వ్యవస్థీకరించడానికి నిర్ణయాలు తీసుకున్నట్లు వారు చెప్పారు.

"నైతిక, సాంఘిక ప్రమాణాలు దిగజారిపోవడం వల్ల అనేక సంఘర్షణలు, క్లిష్టపరిస్థితులు సంభవిస్తున్నాయని, ఆర్థికాభివృద్ధికి తీవ్రమైన అవరోధాలు కలుగుతున్నవనీ, భారత్ సేవక్‌సమాజ్ భావిస్తున్నది. అందుచేత ఈ సంస్థ ఆర్థిక, సాంఘిక కార్యకలాపా లన్నింటికి నైతిక ప్రమాణాలను ప్రాతిపదికగా పెట్టుకున్నది. ఈ సంస్థకు చెందిన సభ్యులు, కార్యకర్తలు అనకట్టలు, వంతెనలు మొదలయినవాటి నిర్మాణంలో పాల్గొంటున్నారు. కోశీ వరద నిరోధక పథకంలో సమాజ్ కార్యకర్తల కృషి ప్రత్యేకంగా ప్రశంసించ తగినది. అలాగే గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కార్యక్రమాలలో కూడా సమాజ్ ప్రముఖపాత్ర నిర్వహిస్తున్నది అని శ్రీ నందా అన్నారు.

అల్జీరియాలో 4 గురు ఫ్రెంచిసైనికుల వధ

అల్జీరియా ప్రభుత్వానికి ఫ్రెంచి రాయబారి నిరసన

అల్జీర్స్, ఆగస్టు 11—ప్రత్యేకంగా అల్జీరియా దక్షిణభాగంలోని లాఘూట్ వద్ద ఉన్న అల్జీరియా విముక్తి సైనికదళంవల్ల ఏర్పడిన ఒక ఘోరమైన సంఘటనలో నలుగురు ఫ్రెంచి సమన్వయకారులు నిహతులయ్యారని అల్జీరియాలోని ఫ్రెంచి సైన్యాల కమాండర్ జనరల్ కార్యాలయం ప్రకటించింది.

అల్జీరియా విముక్తి సైనికదళంవారు ప్రేరేపించిన ఈ సంఘటన ఎవియన్ ఒడంబడికకు విరుద్ధంగా ఉన్నదనీ, ఈ విషయాన్ని సంయుక్త యుద్ధవిరమణ సంఘానికి తెలియజేశారనీ, అల్జీరియా తాత్కాలిక ప్రభుత్వానికి ఫ్రెంచి రాయబారి ఈ విషయమై చాలా ఘాటైన నిరసన తెలియజేశారనీ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

ఒక ఫ్రెంచి సమన్వయకారుల బృందం ఒక ఉద్యోగి నాయకత్వం క్రింద లాఘూట్‌నుండి అక్బార్ ఎల్ హిరాన్ ప్రాంతానికి వెళ్తూ ఉండగా, కొంతమంది అల్జీరియా జాతీయ సైనికులు సాయుధులై వెళ్లి నిరాయుధులైన ఫ్రెంచి ఉద్యోగులను పట్టుకొని కాళ్ళూ చేతులూ కట్టి తమ ట్రక్కులో వేసుకొని ఎక్కడికో వెళ్తూ ఉండగా, ఫ్రెంచి ఉద్యోగులు కట్లు సడలించుకొని పారిపోవడానికి ప్రయత్నించారని, అప్పుడు అల్జీరియా సైనికులు వారిపై కాల్పులు జరుపగా ఉద్యోగితోపాటు ముగ్గురు ఫ్రెంచి సమన్వయకారులు మరణించారనీ, ఇద్దరు తప్పించుకొని వచ్చి ఈ సమాచారాన్ని తెలియజేశారనీ ఆ ప్రకటనలో వివరించారు.

అదే ప్రాంతంలో ఇంతకుముందు కూడా ఫ్రెంచి సైనికులపై అల్జీరియా సైనికులు దాడిజరిపారనీ, అయితే ఇవి అన్నిటికంటే చాలా ఘోరమైన సంఘటనగా ఉన్నదనీ తెలిపారు.

వికలాంగులకు ఉద్యోగ వసతుల కార్యాలయం

హైదరాబాదు, ఆగస్టు 11—వికలాంగుల ఉద్యోగ వసతుల నిమిత్తం ఆంధ్రప్రదేశ్‌లో మొట్టమొదటి కార్యాలయాన్ని యీనెల 16 తేది ప్రారంభిస్తారు. దీనిద్వారా గుడ్డివారికి చెవిటివారికి మూగవారికి అంగ వికలాంగులకు ముఖ్యంగా రాష్ట్రంలోని మాజీ సైనికులలో ఆలాంటి వారికి ఉద్యోగవసతులు కల్పిస్తారు.

ఈ కార్యాలయం అలాంటి వారికి వృత్తి సంబంధమైన సలహాకూడా యిస్తుంది. వారి ప్రత్యేక అవసరాలను వారి ఉద్యోగ అవసరాల వివరాలను కూడా సేకరిస్తుంది.

ఈ కార్యాలయానికి అనుబంధంగా ఒక వైద్యమండలి కూడా ఉంటుంది. అంతేగాక సలహా సంఘం కూడా ఏర్పాటు చేస్తారు.

ఈ కార్యాలయం ప్రారంభోత్సవం ఖైరతాబాద్‌లోని ఉద్యోగ వసతుల కార్యాలయంలో జరుగుతుంది.

హైదరాబాద్‌లో అస్సాం ప్రధాన న్యాయమూర్తి

హైదరాబాదు, ఆగస్టు 11—అస్సాం హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీ గోపాల్జీ మెహ్రోత్రా నిన్న ఇక్కడ హైకోర్టును సందర్శించారు.

తర్వాత న్యాయవాదుల సంఘంలో ప్రసంగిస్తూ సముచిత న్యాయపాలనకు న్యాయవాదులు, న్యాయమూర్తుల మధ్య సహకారం అవసరమని నొక్కిచెప్పారు. యువ న్యాయవాదులను ఉద్దేశించి మాట్లాడుతూ నిజాయితీ, ఓర్పు, గట్టికృషి వారికి ఎక్కువ సహాయకారి అని హితవు చెప్పారు.

శ్రీ మెహ్రోత్రాకు న్యాయవాదుల సంఘాధ్యక్షుడు శ్రీ జి. యం. కృష్ణమూర్తి స్వాగతం చెప్పారు. కార్యదర్శి శ్రీ పప్పు సూర్యనారాయణ వందన సమర్పణ చేశారు. (మ. వి)

మైసూరు మహారాష్ట్ర సరిహద్దు తగాదా

దేశీయాంగ మంత్రితో ముఖ్యమంత్రుల చర్చ

ఢిల్లీ, ఆగస్టు 14—మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వై. వి. చవాన్ మైసూరు ముఖ్యమంత్రి శ్రీ యస్. నిజలింగప్ప నిన్న వేర్వేరుగా దేశీయాంగ మంత్రి శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రిని కలుసుకున్నారు.

ఉభయ రాష్ట్రాలమధ్య సరిహద్దు తగాదాను గూర్చి ముఖ్యమంత్రులు యిరువురు శ్రీ శాస్త్రితో చర్చించి ఉంటారని విశ్వసిస్తున్నారు.

శ్రీ చవాన్ నిన్న ఉదయం శ్రీ శాస్త్రిని కలుసుకున్నారు. శ్రీ నిజలింగప్ప నిన్న రాత్రి పొద్దుపోయినమీదట కలుసుకున్నారు.

ఈ సరిహద్దు తగాదాలో దేశీయాంగమంత్రి జోక్యం కలిగించుకునే దశ యింకా రాలేదని యిక్కడి అభిజ్ఞవర్గాలు చెబుతున్నవి. మొదట ఉభయ ముఖ్యమంత్రులు కలుసుకొని పరిష్కారం కోసం ప్రయత్నించవలసి ఉన్నది. ఆ విధంగా వారు ఎప్పుడు సమావేశం అయ్యేది తెలియడం లేదు.

లావోస్‌లోని విదేశీ సేనల సమస్య

చర్చలకై శ్రీ ఫౌమాకు శాంతిసంఘం పిలుపు

వియంటైన్, ఆగస్టు 14—జెనీవా ఒడంబడిక ప్రకారం లావోస్‌నుండి విదేశీ సైన్యాలను ఉపసంహరించుకొనేటట్లు చేసే విషయమై సంప్రదింపులు జరపడానికి రావలసినదిగా లావోస్‌లోని అంతర్జాతీయ శాంతి సంఘం సభ్యులు నేడు లావోస్ సామరస్య ప్రభుత్వ ప్రధాని శ్రీ సౌవన్నా ఫౌమాను కోరారు.

జెనీవా ఒడంబడిక ప్రకారం శ్రీ సౌవన్నా ఫౌమా ఒక నెలలోగా లావోస్‌లోని విదేశీ సైన్యాలను ఏ వీ మార్గాలగుండా నిష్క్రమింపజేయాలో అంతర్జాతీయ శాంతి సంఘానికి తెలియజేయాలి. అయితే శ్రీ ఫౌమా జెనీవానుండి తిరిగి వచ్చిన తరువాత ఇంతవరకూ ఈ విషయమై తమ సామరస్య మంత్రి వర్గాన్ని సమావేశపరచలేదు.

8 మంది ఖైదీలకు శిక్ష తగ్గింపు

తమకు శిక్ష న్యాయం అని ఒప్పుకున్నందుకు

లక్నో, ఆగస్టు 14—తమకు విధించిన శిక్ష న్యాయమైనదేనని అంగీకరించిన ఎనిమిదిమంది ఖైదీలకు ఉన్నావ్ జిల్లా జైలులో ఒక నెల శిక్షను తగ్గించారు. జైళ్ళ శాఖామంత్రి శ్రీ గోవింద్ సహాయ్ మొన్న ఈ జైలును సందర్శించిన సందర్భంలో ఖైదీలందరినీ ప్రశ్నించగా ఎనిమిదిమంది తాము చేసిన నేరాలకు న్యాయమైన శిక్షనే విధించినట్టు ఒప్పుకున్నారు. మంత్రి వెంటనే ఆ ఎనిమిదిమందికి ఒక్కొక్క నెల చొప్పున శిక్ష తగ్గించమని ఉత్తర్వు చేశారు.

తారాపూరు అణువిద్యుత్ కేంద్ర స్థాపనపై త్వరలో నిర్ణయాలు

పారిస్, ఆగస్టు 9—తారాపూర్‌లో స్థాపించ తలపెట్టిన అణువిద్యుత్ కేంద్ర స్థాపనకు అమెరికా, ఫ్రాన్సు, బ్రిటన్, ఇతర యూరపుదేశాలు టెండర్లు పంపినవట. ఈ టెండర్లపై భారతప్రభుత్వం త్వరలోనే అంతిమనిర్ణయాలు చేయగలవని అభిప్రాయపడటం జరుగుతున్నది. విదేశాల టెండర్లన్నింటిలోనూ అమెరికా చాల చౌకధరలను పొందుపరచింది. ఇందుకు అదనంగా చౌకవడ్డీలకు రుణాలనుకూడా మంజూరు చేస్తామన్నది. ఈ విషయమై వివిధ దేశాలతో సంప్రదింపులు జరపడానికి భారత సాంకేతిక నిపుణులు ప్రస్తుతం విదేశాలలో పర్యటనసాగిస్తున్నారు.

దేవి
బనియనులు
మన్నిక గలవి
దేవి నిట్టింగ్ కంపెనీ,
తిరుప్పూర్ (ద. రైల్వే)
స్టాకిస్టులు కావలెను

ఒక సీసా, అనేక చికిత్సలు!



కీళ్ల వాతము, వాతనొప్పులు కండరవాపులు అందువలన కలిగే బాధకు, స్లోఅన్స్ లినిమెంట్ ఉపయోగించండి. స్లోఅన్స్ మీ నొప్పులను శీఘ్రం దూరంచేస్తుంది.
వార్నర్-లాంబర్ట్ ఫార్మస్యూటికల్ కంపెని
(మిత్రరాజ్యాలలో యు.ఎస్.ఏ.లో స్థాపితము)
TEL.

ఈ క్రింది ప్రత్యక్ష వైరుధ్యాలు
పెన్‌పైన ఎండిపోదు
కాగితంపైన శీఘ్రం ఎండుతుంది
రంగు పక్కా అయినది
సరళంగా ప్రవహిస్తుంది
కాగితంపైన ఎన్నటికీ చెరగదు
కలాన్ని శుభ్రంగా కడగవచ్చు
కలసి సులేఖాసిరా
Sulekha
FOUNTAIN PEN INK
అందువలననే సులేఖ హెచ్చుగా అమ్మకం అవుతున్నది.
SULEKHA WORKS LTD
CALCUTTA • DELHI • BOMBAY • MADRAS

డాక్టర్ వృత్తి చేయ్యండి!
ఇంటిలో విరామంగా కూర్చొని వుండేప్పోస్టల్ ట్యూషన్‌ద్వారా, హోమియోపతి చదవి, గవర్నమెంటు రిజిస్టర్డు కాలేజిద్వారా డిప్లొమా పొందండి. ప్రాస్పెక్టస్ ఉచితము. వివరములకు వెంటనే వ్రాయండి.
INDIAN HOMOEOPATHIC COLLEGE (A.P.), JULLUNDUR CITY

డ్రేటన్
ఆరంస్ట్రాంగ్
ఇబ్బంది పెట్టని స్టీం ట్రాప్స్
ఫ్రిక్షన్ లేని అసమానమైన లీవర్ సిస్టం



★ సర్వీసింగుకు ఖర్చులేదు
★ రెన్యూయల్సు అవసరంలేదు
★ సమర్థత కుంటుపడదు
గ్రీవ్స్ కాటన్ అండ్ కంపెనీ లి.,
బొంబాయి — కలకత్తా — మద్రాసు — న్యూఢిల్లీ
బెంగుళూరు — అహమ్మదాబాద్ — కోయంబత్తూరు
కాన్పూరు — రాంచి — అసన్‌సోల్ — గౌహతి.

ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక

దీపావళి కథల పోటీ

1,200 రూపాయలు బహుమతులు

ప్రతి ఏడాదివలెనే శుభకృతు సంవత్సరంలో కూడా దీపావళి సందర్భంలో ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక కథల పోటీ నిర్వహిస్తున్నదని ప్రకటించడానికి ఆనందిస్తున్నాము.

1961 దీపావళి కథల పోటీకి రు 1,000 ల బహుమతులు ఇచ్చాము. రచయితలు అందజేస్తున్న సహాయ సహకారాలకు కృతజ్ఞతతో, రచయితలకు ఇతోధికమైన ప్రోత్సాహమివ్వడానికి 1962 దీపావళి కథల పోటీకి రు 1,200 ల బహుమతులు ఇవ్వాలని సంకల్పించాము.

తెలుగు రచయితలు ఈ అవకాశం వినియోగించుకొని, పాఠకులకు ఉత్తమమైన కథలు సమర్పించాలనే మా పూనిక విజయవంతంగా నెరవేరడానికి తోడ్పడాలని అర్థిస్తున్నాము.

మొదటి బహుమతి రు500లు: రెండవ బహుమతి రు 300 లు

మూడవ బహుమతి రు 200 లు

రెండు కన్సొలేషన్ బహుమతులు : చెరొక రు 100 లు

దీపావళి కథల పోటీలో పాల్గొనేవారు పాటించవలసిన నిబంధనలు:

1. రచన : రఠావు సైజులో 10–12 పేజీలకు మించరాదు.
2. సిరాతో కాగితానికి ఒక ప్రక్కనే వ్రాయాలి.
3. ఇతివృత్తం ఆంధ్రుల జీవితానికి సంబంధించినదై ఉండాలి.
4. సాంఘిక, చారిత్రిక ఇతివృత్తం ఏదైనా ఎన్నుకోవచ్చు.
5. అనువాదాలు అంగీకరించబడవు. స్వీయరచనలు మాత్రమే పంపాలి.
6. బహుమతి పొందని కథలలో ప్రచురార్హమైనవి ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రికలో ప్రచురించే హక్కు మాకు ఉన్నది.
7. బహుమతి పొందని రచనలలో ప్రచురార్హం కాని వాటిని రచయితలకు త్రిప్పిపంపగలము.
8. పోటీకి రచన పంపేటప్పుడు కవరుమీద 'దీపావళి కథల పోటీకి' అని స్పష్టంగా వ్రాయాలి.

బహుమతి పొందిన కథలను ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక దీపావళి ప్రత్యేక సంచికలో ప్రచురించగలము

దీపావళి కథల పోటీకి రచనలు మాకు చేరవలసిన ఆఖరి తేదీ **1962 సెప్టెంబరు 25**

ఎడిటర్

చర్మ వ్యాధులను పోగొట్టి చర్మమును ఆరోగ్యంగాను, పరిశుద్ధంగాను ఉంచడానికి ఎల్లప్పుడు

చంద్రికా ఆయుర్వేదిక్ టాయిలెట్ సబ్బు

వాడండి. ఇది అసలైన ఆయుర్వేద మూలికలతోను, ఉత్తమమైన శాకాహార నూనెలతోను తయారుచేయబడింది. 'చంద్రిక' శరీర సౌందర్యమును, ముఖవికాసమును పెంపొందించును.

S. V. PRODUCTS,
IRINJALAKUDA (KERALA)

నాణ్యతను చెప్పుకోవలసినప్పుడు...

రామ్ డ్రెసెస్

పేరు మందుంటుంది

ఎందువల్లనంటే
ఉన్నతశ్రేణికి చెందిన శాన్ఫొరైజ్డ్ బట్టలు-100% టెరిలిన్ ఉపయోగించబడుతాయి
రామ్ డ్రెసెస్ వాటఖరీదుకు తగ్గ విలువన యదార్థంగా కలిగినవి
వాటకోసం మీ వూళ్ళో వున్న రెడిమేడ్ దుస్తుల వ్యాపారిని అడగండి.

తయారుచేయునారు:
ఎస్. బి. రామ్ అండ్ కో
21/1 ఇండస్ట్రియల్ ఏరియా, ఆజామాబాద్, హైదరాబాద్.

నమ్మకమైన పనితనమునకు, అందానికి, పొదుపుకు,

AQUA "అక్వా" రేడియోలు

* మోడల్ : SS 366
"శ్రీనివాస్"



5 జర్మన్ వాల్వు, 3 బ్యాండ్లు A.C. అందమయిన వీనీర్‌కొయ్య క్యాబినెట్
రు. 175/-
అమ్మకంపన్ను ఎక్సైజు సుంకం అదనం.

మోడల్ : VJ 999. అలంకార్
6 జర్మన్ వాల్వు 3 బ్యాండ్లు A.C.
మాజిక్ ఐ EMS 4
స్ప్రీమ్ లయిన్‌డు. వీనీర్ కొయ్యక్యాబినెట్
రు. 245/- మాత్రమే
ఎక్సైజు, అమ్మకం పన్ను అదనము.



మోడల్ : J 9 "జనతా"
4 వాల్వు,3బ్యాండ్లు,ఏసి/డిసిఅందమయినకొయ్యక్యాబినెట్ రు. 125/- మాత్రమే
తయారు చేయువారు: అక్వేరియన్ ఎలక్ట్రానిక్ ఇండస్ట్రీస్,
3 వ లైను, అరండల్ పేట, గుంటూరు-2.
ప్రాతినిధ్యములేని తావులలో డీలర్‌షిప్‌కు ఎంక్వయిరీలు కావలెను.

పని రద్దీలో ఉన్నాము

బాలశూలార్క

(గ్రైప్ మిక్చ్యర్)

వినాదపు పోటీలో

ఉత్తమ వినాద నిర్ణయంకోసం, వచ్చిన వినాదాలన్నిటినీ పరిశీలించటంలో నిమగ్నులమై— నిజంగా పని రద్దీలో ఉన్నాము.

వేలాదిమంది వినాదాలు పంపినారు. ఉత్తమ వినాద నిర్ణయం పెద్దపని అయినా. ఫలితాలను వార్తా పత్రికలలో

23 సెప్టెంబరు 1962

నాడు ప్రకటిస్తాము.

జండు ఫార్మసూటికల్ వర్క్స్ లిమిటెడ్
గోఖలేరోడ్డు సౌత్, బొంబాయి-28.

ZBS-P-662

నదీజలాల సమస్యలో గులాతీ ప్రాధాన్యం

తామే పరిష్కరించుకొంటామని ఆంధ్ర మైసూరు ముఖ్యమంత్రుల వాదం

ఆంధ్రప్రభ ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 14—

కృష్ణ గోదావరీ నదీ జలాల పంపిణీ తగాదా పరిష్కారంలో గులాతీసంఘ తీర్పు ఏమంత అవసరంలేదనీ, మహారాష్ట్ర, మైసూరు, ఆంధ్ర ముఖ్యమంత్రులు కలసి పరిష్కరించుకోగలమనీ శ్రీ నిజలింగప్ప, శ్రీ నీలం సంజీవరెడ్డి వేరు వేరుగా ప్రకటనలు చేశారు.

శ్రీ నీలం సంజీవరెడ్డి ఈ క్రిందివిధంగా అన్నారు: నదీజలాల సమస్యపై ముగ్గురు ముఖ్యమంత్రులము కలసి చర్చించుకొని ఏకాభిప్రాయానికి రాగలము. ఈ నదీజలాల తగాదాపై గులాతీ సంఘం ఇంతవరకూ సమగ్రంగా నివేదికను సమర్పించనందున, రాష్ట్ర ప్రభుత్వాలకు దాన్ని గురించి ఏమీగానీ తెలియదు.

మైసూరు ముఖ్యమంత్రి శ్రీ నిజలింగప్ప మాట్లాడుతూ ఈ క్రింది విధంగా అన్నారు. ముగ్గురు ముఖ్యమంత్రులైన మేము ఏకాభిప్రాయానికి రాగలిగితే, గులాతీ సంఘ నిర్ణయాలకై ఎదురుచూడవలసిన అవసరం వుండదు. ఈ సమస్యపై అన్ని రాష్ట్రాల మధ్య భేదాభిప్రాయాలకన్నా, ఏకాభిప్రాయాలే హెచ్చుగా వున్నవి. హెచ్చుమంది ప్రజలకు హెచ్చుగా లాభాలు కలుగటమే అందరి ఆశయం.

జాతీయ సంక్షేమం దృష్ట్యా 1951 ఒడంబడికలో హెచ్చు మార్పులు అవసరమయ్యే పక్షంలో విధిగా చేయవలసిందే. ఈ చర్య ఉచితమా? అనుచితమా? అన్న విషయం జాతీయ సంక్షేమం దృష్ట్యా నిర్ణయించాలి. పాతదంతా చాల పవిత్రమైనదని మాభావంకాదు.

గులాతీ సంఘ నివేదిక అందిన తర్వాత నేను, మహారాష్ట్ర, ఆంధ్ర ముఖ్యమంత్రులు సమష్టిగా చర్చలు జరిపి ఏకాభిప్రాయానికి రావాలని తీర్మానించుకొన్నాము. నదీజలాల పంపిణీలో అంత క్లిష్టమైన సమస్యలేమీ నాకు కన్పించలేదు.

మైసూరు, మహారాష్ట్ర రాష్ట్రాల మధ్య ఇంతవరకూ అపరిష్కృతంగా వున్న సరిహద్దు సమస్యలను గురించి శ్రీ నిజలింగప్ప మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వై. బి. చవన్‌తో చర్చలు జరిపారు. ఈ సమస్యపై 4 గురు సభ్యుల సంఘం ఇదివరకే తమ నివేదికను సమర్పించింది. మహారాష్ట్ర సరిహద్దు సంఘం కూడా ఇదివరకే తమ నివేదికను సమర్పించి వుంది.

శ్రీ నిజలింగప్ప ఢిల్లీనుంచి బెంగళూరుకు వెళ్లుతూ హైదరాబాదులో 2 గంటలకాలం ఆగారు. మైసూరు, మహారాష్ట్ర గ్రామాల మధ్య ఇటు అటు కొన్ని గ్రామాలు సర్దుబాటు కావటంవల్ల ఏర్పే ప్రమాదం ఏదిగానీ లేదని శ్రీ నిజలింగప్ప అన్నారు అతర్వాత వారు ఎయిజీ రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్ర ప్రసాద్‌ను దర్శించి వచ్చారు.

చిత్తూరులో కాంగ్రెసుకు విజయావకాశాలు

శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య ఆశాభావం

హైదరాబాదు, ఆగస్టు 14—చిత్తూరు నుంచి లోక్‌సభకు జరుగుతున్న ఉపఎన్నికలో కాంగ్రెసు అభ్యర్థికి హెచ్చు విజయావకాశాలు ఉన్నట్లు రాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య ఆంధ్రప్రభ ప్రతినిధితో తెలియజేశారు. ఈ నియోజకవర్గంలో ఇటీవల కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ దామోదరం సంజీవయ్య పర్యటించిన ఫలితంగా పరిస్థితులు చాల అనుకూలంగా మారినవనీ, కుప్పం, మదనపల్లి, పలమనేరు, పుంగనూరు, శాసనసభ నియోజక వర్గాలలో కాంగ్రెసుకు అధిక సంఖ్యాబలం రాగలదని, తవణంపల్లిలో ఉభయులు చెరిసగం పంచుకొన్నా, చిత్తూరు, వేపంజేరి నియోజక వర్గాలలో ఇప్పుడిప్పుడే అనుకూల పరిస్థితులు ఏర్పడుతున్నవని వీరన్నారు.

ఈ నియోజకవర్గంలో ఆగస్టు 16 వ మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ కామరాజ్ నాడార్, ఆర్థికమంత్రి శ్రీ భక్తవత్సలం, ఆంధ్ర ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి, రాష్ట్ర భవనాలశాఖ మంత్రి శ్రీ మీర్ అహమద్ ఆలీఖాన్, రవాణాశాఖమంత్రి శ్రీ బి. వి. గురుమూర్తి, సినీనటుడు శ్రీ జగ్గయ్య పర్యటించనున్నట్లు శ్రీ బ్రహ్మయ్య తెలియజేశారు.

ఈ నియోజకవర్గంలో పర్యటించేందుకు శ్రీమతి ఇందిరాగాంధి రాలేకపోయారనీ, కేంద్ర మంత్రి శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి వచ్చే నమ్మకం కన్పించదనీ శ్రీ బ్రహ్మయ్య అన్నారు.

17 రాజ్యాల జెనీవా సమావేశం

అమెరికా పథకానికి తటస్థుల అనుకూలత

జెనీవా, ఆగస్టు 14— 17 రాజ్యాల నిరాయుధీకరణ సమావేశంలో పాల్గొంటున్న తటస్థ దేశాల ప్రతినిధులలో చాలామంది ప్రస్తుతం అణ్వస్త్ర పాటవ పరీక్షల నిషేధం విషయమై అమెరికా ప్రతిపాదించిన నూతన పథకానికి అనుకూలభావంతో ఉన్నారనీ, అమెరికా వైజ్ఞానికులు ఈ పథకంలోని సాంకేతిక అంశాల ప్రాధాన్యాన్ని వీరికి వివరించి చెప్పడమే దీనికి కారణమనీ తెలుస్తోంది.

ఈ రోజు ప్రారంభం కానున్న 17 రాజ్యాల నిరాయుధీకరణ సమావేశానికి సమర్పించనున్న అమెరికా వారి ఈ నూతన పథకం, "బాగా విజ్ఞాన శాస్త్ర ప్రాతిపదికపై ఎంతో నిజాయితీతో తయారు చేయబడినట్లు" కనిపిస్తున్నదని ఒక తటస్థ దేశం ప్రతినిధి చెప్పారు.

ఈ సమావేశంలో పాల్గొంటున్న మొత్తం 8 తటస్థదేశాల ప్రతినిధులలో ఏడుమందిని అమెరికా వైజ్ఞాన శాస్త్రజ్ఞులు కలుసుకున్నారు.

అమెరికా వారి నూతన పథకంలో క్రొత్త ఏమీ లేదని బ్రిటన్, అమెరికా, రష్యాలతో కూడిన ఉపసంఘ సమావేశంలో నాలుగు రోజుల క్రితం రష్యా ప్రతినిధి శ్రీ వలేరియన్ జోరిన్ విమర్శించి దీన్ని నిరాకరించారు.

రస్క్ డోబ్రినిన్ సంప్రదింపులు

ప్రయోజన రహితంగా జరిగాయట

వాషింగ్టన్, ఆగస్టు 14— జర్మనీ,బెర్లిన్ సమస్యల విషయమై నిన్న అమెరికా విదేశాంగ శాఖ ప్రధాన కార్యదర్శి శ్రీ డీన్ రస్క్, అమెరికాలోని రష్యా రాయబారి శ్రీ ఆనటోలీ డోబ్రినిన్ కలుసుకొని సంప్రదింపులు జరిపారనీ, అయితే దీనివల్ల పరిస్థితులలో కించిన్మాత్రమైనా మార్పు రాలేదనీ తెలుస్తోంది.

పాశ్చాత్య చతుష్టయ సమావేశం

వాషింగ్టన్, ఆగస్టు 14— వచ్చే నెలలో సమితి సర్వసభ్య మండలి సమావేశం ప్రారంభం కాకమునుపు జర్మన్, బెర్లిన్ సమస్యలను గురించి చర్చలు జరిపే నిమిత్తం పాశ్చాత్య చతుష్టయ విదేశాంగ మంత్రుల సమావేశాన్ని జరపాలని నిశ్చయిస్తే "అదిపూర్తిగా మామూలు వ్యవహారమే"నని అమెరికా విదేశాంగ శాఖ ప్రకటించింది.

ఇట్టి సమావేశం జరపాలని పశ్చిమ జర్మనీ, ఫ్రాన్స్, బ్రిటన్‌లలో ఎవరో ఒకరు కోరితే గత సంవత్సరంలో జరిగినట్లే ఈసారి కూడా తాము అందులో అతిథేయులుగా పాల్గొనడానికి చాలా సంతోషిస్తామని అమెరికా విదేశాంగ శాఖోద్యోగి శ్రీ. జోసఫ్‌రీవ్ తెలియజేశారు.

రాజధానిలో విద్యుచ్ఛక్తి లోపంపై చర్చ

రాజ్యసభలో అభిశంసన తీర్మానం ఉపసంహరణ

ఢిల్లీ, ఆగస్టు 14—రాజధానిలో విద్యుచ్ఛక్తి సరఫరాలోపాన్ని గురించి రాజ్యసభ నిన్న రెండుగంటలసేపు చర్చించినది. రాజధానిలో ప్రజల దైనందిన జీవనానికి కూడా బెడద కలిగిస్తున్న ఈ సమస్య పరిష్కారానికై ఇంతవరకూ ఏమీ చేయలేకపోయిన ప్రభుత్వంపై ప్రతిపక్షాలవారు ప్రవేశపెట్టిన అభిశంసన తీర్మానాన్ని తిరస్కరించారు.

ప్రభుత్వం తీసుకొంటున్న చర్యలను జలవిద్యుచ్ఛక్తి మంత్రి హఫీజ్ మహమ్మద్ ఇబ్రహీం వివరించి ఇక విద్యుచ్ఛక్తి సరఫరా పరిస్థితి బాగు అవుతుందని అన్నారు.

రాజధానిలో విద్యుచ్ఛక్తి సరఫరా విషయంలో ప్రభుత్వంలో సామర్థ్యం లోపించినదనీ, అశ్రద్ధ ఎక్కువయినదనీ ప్రతిపక్షాలు విమర్శిస్తూ ఈ సంబంధమైన మంత్రి, ఉద్యోగులు రాజీనామాలు ఇవ్వాలని కోరారు.

శ్రీ టి. ఎస్. అవినాశిలింగంశెట్టియార్ కాం (: ఈ విషయంలో ఆందోళన మరీ ఎక్కువ అయినది. అవమానంతో నా తల వాలిపోతున్నది.

ఆకాశవాణి హిందీ వార్తా ప్రసారాలలో తేలిక పదాలను ఉపయోగించాలని సూచనలు రాయబారాలు వచ్చినట్లు సమాచార మంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డి తెలిపారు.

ఈ విషయమై పరిశీలనలు జరపడానికై నియమించిన తాత్కాలిక సంఘం సమావేశమవుతున్నది.

ఢిల్లీ, పంజాబ్ కాంగ్రెసువారి స్వలాభం?

శ్రీ ఎం. పి. భార్గవ (కాం): ట్రాన్స్‌మీటర్లను దిగుమతిచేయించే ఉద్దేశంతో ఉన్న ట్రాన్స్‌మీటర్లను కొందరు కావాలనే పాడు చేయించారని కొన్ని పత్రికలు ప్రకటించాయి. దీనివల్ల ఢిల్లీలోనూ, పంజాబ్‌లోనూ కొందరు కాంగ్రెసువారికి లాభం చేకూరుతుందని కూడా తెలుస్తోంది. ఈ విషయమై సమగ్రమైన దర్యాప్తు జరిపించాలి.

జాతీయాదాయ పంపిణీని గురించి మహలనోబిస్ సంఘం నివేదికను త్వరలోనే ప్రభుత్వానికి సమర్పిస్తుందని శ్రీ ఎ. బి. వాజ్‌పేయికి ప్రణాళికాశాఖ ఉపమంత్రి శ్రీ పట్టాభిరామన్ తెలిపారు.

టిబెట్‌లోని వర్తక సంస్థలో భారతీయ సిబ్బంది

టిబెట్‌లోని యాంగ్, గ్యాన్‌ట్సేలలో వర్తక సంస్థలలోని భారతీయ ఉద్యోగులలో ఒక్కరు తప్ప మిగతావారంతా భారతదేశానికి జూన్ 12 జూలై 4 మధ్య జట్లు జట్లుగా తిరిగి వచ్చేశారని శ్రీ నిరంజన్‌సింగ్‌కు విదేశాంగశాఖ సహాయ మంత్రి శ్రీమతి లక్ష్మీమీనన్ తెలిపారు.

యాతుంగ్‌లోని నాల్గవ తరగతి ఉద్యోగి ఒకరిని భారతీయ పౌరుడుకాడనే నెపంతో చైనా ఉద్యోగులు ఆపివేశారు.

శ్రీ ఎ. ఎం. థోర్గియా : అక్కడ భారతీయ ఆస్తుల భద్రతకు ప్రభుత్వం ఏ చర్యలు తీసుకొన్నది?

శ్రీమతి మీనన్ : వ్యవహారంకోసం సంప్రదింపులు జరుపుతున్నది.

శ్రీ అజయ్‌కుమార్ మిత్రా మృతి : ఆకాశవాణి హిందీ

గత డిసెంబర్‌లో వియన్నాలో భారత దౌత్యోద్యోగి శ్రీ అజయ్‌కుమార్ మిత్రా మృతిని గురించి నిన్న చర్చ జరిగినది.

శ్రీ నెహ్రూ: అన్ని ఆధారాలూ ఆత్మహత్య అనే రుజువు చేస్తున్నాయి. కాని ఆత్మహత్యే అని స్పష్టంగా చెప్పడానికి వీలులేదు. ఈ విషయమై దర్యాప్తు జరుపుతున్న వియన్నా ఉద్యోగులకు అక్కడి భారతీయ దౌత్య కార్యాలయం సర్వవిధాలా సహాయం చేస్తున్నది.

ప్రశ్న : శ్రీ మిత్రాపై ఎవరయినా విషప్రయోగం చేశారేమో?

శ్రీ నెహ్రూ : శ్రీ మిత్రా తన భార్య (భారతీయ యువతి) తో విడాకులు పుచ్చుకొని ఆస్ట్రియా యువతి ఒకామెను వివాహం చేసుకోవాలని ప్రయత్నించినట్లు తెలుస్తున్నది. వారు తీవ్రమైన వత్తిడి చికాకుల మధ్య ఉండి వుండవచ్చు.

Printed and Published by S. V. Swamy B.A., on behalf of Andhra Prabha Limited and Printed at Andhra Prabha Press and published at Chittoor. Editor Neelamraju Venkataseshaiah.

స్వాతంత్ర్య దినము 15—8—62 నుండి
బ్రహ్మాండమైన విడుదల
విజయవాడ – శ్రీ లీలామహల్‌లో

కొలంబియా పిక్చర్సువారి సినిమాస్కోపు కలరు చిత్రం

నవరోన్ ఫిరంగులు



Daily 3 Shows
రోజూ 3 ఆటలు
3 p.m., 6-30 p.m. & 9-45 p.m.
15 వ తేదీ బుధవారము మరియు ప్రతి ఆదివారము ఉదయం 9—30 ఆట గలవు
హెచ్చింపు రేట్లు
రు. 2/-: 1-25 న.పై: 75 న.పై: 37 న.పై.

కలకత్తాలో 25 వ వారం, బొంబాయిలో 18 వ వారం, బెంగుళూర్‌లో 17 వ వారం మరియు మద్రాసులో 8 వ వారం ప్రదర్శింపబడుచున్న అసమాన చిత్రం.

త్వరలో : లీలామహల్, విశాఖపట్టణం, గుంటూరు.



కళింగ పైపు
(గ్యాల్వనైజ్డ్ మరియు బ్లాక్ పైప్ ఫిటింగ్స్)
జి. కె. డబ్లియు. హెక్స్, బోల్ట్స్, నట్స్, వగైరా.
ఈస్టరన్ హెయిర్ – కాటన్ బెల్టింగ్స్
—మీ అవసరాలన్నింటికీ—

ఎం. సి. సుందరరాజన్ అండ్ కో.,
(స్థాపితం — 1931)
దక్షిణ భారతదేశానికి డిస్ట్రిబ్యూటర్లు,
పోస్టుబాక్స్ 182: 290, లింగిచెట్టి స్ట్రీట్, మద్రాసు-1.
ఫోన్: 22841 మరియు 22842. టెలిగ్రాం: VISHNU.
బ్రాంచీలు: కోయంబత్తూరు, విజయవాడ, బెంగుళూరు, సికింద్రాబాదు.



చల్లగను తాజాగనుంచును
ప్రెసిడెంట్
వెజిటబుల్ హెయిరాయిల్
రవిడ ట్రేడింగ్ కంపెని, మద్రాసు-1

మా ఖాతాదారులకు, శ్రేయోభిలాషులకు హృదయపూర్వకమైన

స్వాతంత్ర్య సుభాకాంక్షలు



విజయ ఫౌండరీ
పాపనాయకన్‌పాళెం కోయంబత్తూరు.
GRAMS 'VIJAYAPUMPS' PHONE 2782 & 3932

బ్రాంచి: 9/13-725 రాంగోపాల్ వీధి, విజయవాడ.



పరిశ్రమకు కావలసినవి...
సరియైన, సులభమైన...
పవర్ పరికరములు.

సామర్థ్యముగలవి, నమ్మకమైనవి...వేళను, పనిని శ్రమను, తగ్గించుటకు, పరిశ్రమకు కావలసినది...వుల్ఫ్ ఈపేరే వాటిసామర్థ్యమును వేనోళ్ళ చాటుచున్నది

Wolf
వుల్ఫ్ ప్రపంచంలో అత్యుత్తమ ఎలక్ట్రిక్ పరికరములు

రేర్ వుల్ఫ్ లిమిటెడ్ దేశ భారతదేశంలో నిర్మింపబడినవి.
సోల్ డిస్ట్రిబ్యూటర్లు : రేలీస్ ఇండియా లిమిటెడ్
320, లింగిచెట్టి స్ట్రీట్, మద్రాస్-1
బొంబాయి-కలకత్తా-న్యూఢిల్లీ-కాన్పూర్
భారత దేశమంతటా అధీకృతులయిన వ్యాపారులు గలరు



ఆంధ్రప్రభ

ఎడిటర్: నీలంరాజు వెంకటశేషయ్య

స్వాతంత్ర్యదినోత్సవ సంచిక

సర్వంకషమైన సంస్కృతికి ప్రతిబింబమే సంస్కృత భాష

సంస్కృతభాష జీవభాషకాదు. సంభాషణకు గానీ, శాస్త్రగ్రంధరచనమునకు గాని, ఈ భాష నేడు పనికిరాదు. నవీనయుగమున నభివృద్ధి చెందిన ఈ యఖండశాస్త్రాభివృద్ధిని అందలి సంకేతములను ఎట్లు సంస్కృత పదజాలము యిముడ్చుకొనగలదు ? అది నాగరికత, సంస్కృతి పెంపొందని కాలమున భారతదేశ జనులు మాట్లాడినభాష — ఈ విధమైన అభిప్రాయము నేటి భారతదేశీయులు కొందరిలో మెలగుచున్నది. ఈ మాటలే పలువురినోట వినుచున్నాము.

మీ రా భాషను చదివితిరా యని వారిని ప్రశ్నించినచో లేదనియు, జదువ నవసరము లేదనియు సగర్వముగా నంగీకరింతురు. మరి చదువనప్పుడు దానినిగూర్చి యభిప్రాయమును వెలిబుచ్చు టేల? దీనికి సమాధానములేదు. మనము మాటాడు వివిధభాషలలో ఆసేతు సీతాచలము వ్యవహారములలోనున్న ఆర్య — ద్రావిడ భాషా కుటుంబములకు జెందిన సర్వభాషలలో సంస్కృత పదజాలమే వ్యవహరింపబడు తున్నదే! ఎక్కువ పదములకు డు. ము. వు. లు తొలగించినచో సంస్కృతము సజీవముగనే యున్నట్లు సులభముగనే మనకు గోచరించునే! మరి యందలి పదజాలము సంభాషణాదివ్యవహారమునకు బనికిరాకుండుటెట్లు ? నాకు జ్వరము వచ్చినదని సంస్కృతములో చెప్పినచో వైద్యున కవగతమైనట్లు "జేకి" వచ్చినదని చెప్పినచో దెలియదే ?

ఇక శాస్త్రసంకేతములకు సంస్కృతము పనికిరాదందురా — ప్రాచీనగ్రంథములలో నెట్లు పనికివచ్చినది ? యని ప్రశ్నించినచో ప్రాచీనమున శాస్త్రములున్నవా యనికొందరు ప్రశ్నించిరి. కనుక, లేవనువ్వాటకు మే మెరుగమని యర్థము. ప్రాజ్ఞుడు లే విషయము లైనను వ్యయముగా బరిశీలించి సత్యమును గ్రహింతురు మూర్ఖుడు పరులు చెప్పిన మాటలనే తిరిగి యుచ్చరించుచు సంతసించును. ఈ గొర్రెల దాడిని తట్టుకొనుట కష్టము. ఇది మొదట విదేశీయులవలన తోలబడిన భారతీయుల దాడి ఈ విషయమున భారతదేశము [illegible] స్వాతంత్ర్య

రచన:
శ్రీ ఎక్కిరాల కృష్ణమాచార్య

మహోత్సవమాచరించుటకు మరి కొంతకాలము పట్టును.

అట్లయినచో మా సంస్కృతమున సంస్కృతి కలదా ? మొదలు శాస్త్రములు కలవా ? ఈ సృష్టి పరిణమించినదను పాశ్చాత్యుల ఇవల్యూషను సిద్ధాంత మున్నదా ? అని యొక యక్ష ప్రశ్న. లేదని సమాధానము. కారణ మేమి ? ఏమనగా ఆ సిద్ధాంతము అసత్య మగుటవలన సంస్కృతమున లేదు. నవీనజీవశాస్త్ర తరంగములపై పరిణామము నింకను జెందుచునే యున్నది ఆ సిద్ధాంతము. సంస్కృతములోని పరిణామశాస్త్రము జలచరముకన్నా ముందు, [illegible] వెనుక కూడ జరుగు పరిణామము మను అరటిపండు దొలిచి చేతిలో పెట్టినట్లు చెప్పినది. వేదములు,ఉపనిషత్తులు,పురాణములు, స్మృతులు దానిని విశేషముగా వివరించినవి.

రెండవ ప్రశ్న : ఈ నవీన యుగమునగల ఖగోళశాస్త్ర విజ్ఞానము సంస్కృతమున కలదా ? కలదు గాని, దీనివలె వివాదగ్రస్తమైన [illegible] సిద్ధాంతములు [illegible] కాని,శాస్త్రజ్ఞులూ, బుద్ధిసూక్ష్మత కలవారూ, శ్రమించి శాస్త్రాభ్యాసము చేయువారు [illegible] పాశ్చాత్యులకు [illegible]. వారే కేరో, సెఫెరియులు, ఆల్కోలియో, [illegible] ఖగోళపరిస్థితినిగూర్చి "ఎవ్వరికన్క్లూజన్ యూస్క్యైట్ (స్పెక్యులేటివ్ అండ్ అన్సర్టెన్. వుయ్ ఆర్ నాట్ ఇన్ కాంటాక్ట్ విత్ అల్టిమేట్ రియాలిటీ" అని జేమ్సుజీన్సు మహాశయుడు చెప్పియున్నాడు. నాటినుండి నేటివరకు పెరిగిపెరిగి [illegible] ఈ నాటికి [illegible] దీ శాస్త్రము. [illegible] శతాబ్దములలో గూడ సూర్యుని చుట్టు భూమి తిరుగుచున్నదని చెప్పిన [illegible] శిక్షించుట, చంపుట, అవమానించుట, పాశ్చాత్యశాస్త్రసంస్కృతిలోమెండుగనిపించును. క్రీస్తుకు పూర్వము కనీసము కొన్నివేల సంవత్సరముల [illegible] సంస్కృతములోనిఖగోళశాస్త్ర గ్రంథములన్నిటియందూ ఈ విషయము బాహాటముగా వ్రాయబడియున్నది. నవీనశాస్త్ర [illegible] చంద్రుడు భూమినుండి విడిపోయిన యొక ఉపగ్రహమని నమ్ముచున్నది. మన భూగోళముకన్న ముసలివాడు చంద్రుడని మీ రంగీకరింపరు.

మూడవప్రశ్న: ఈసృష్టి యెంతవయస్సు గలదో సంస్కృతశాస్త్రగ్రంథములు చెప్పగలవా? ఓ — చెప్పగలవు. అంతకుముందు పాశ్చాత్య

(మిగతా 2 వ పేజీలో)

ధ్రువతారలు

ఎవ్వారి రణగాథ లింతవర్ణింప స
త్కవుల కలాలు సార్థకత నందు
ఎవ్వారి జయగీతు లించుక పాడ గా
యకుల కంఠములు ధన్యత గడించు
ఎవ్వారి రూపు లొక్కింత రూపింప శి
ల్పుల కళాకృతి మహోజ్జ్వలత గాంచు
ఎవ్వారి పదధూళి రవ్వంత సోకిన
భూదేవి నిలువెల్ల పులకరించు
నభము మార్మోగు వీరడిండిమలు వారు!
త్యాగధనులైన సత్త్వమూర్తులు వారు!
జాతిరత్నాలు వారు! శాశ్వతులు వారు!
పావనులు వారు! ధన్యజీవనులు వారు!!

వారల వీరకంఠములు వార్ధితరంగములందు నేటికిన్
హోరున మ్రోగు; నిత్య మరుణోదయవేళ తదీయరక్తపుం
ధారలు పొంగులెత్తు; తదుదారకథల్ నవకుంకుమాంకముల్
తీరిచి దిద్దు భారతసతీమణి చక్కదనాల మోముపై.
జపసత్త్వంబులు పచ్చి, రిచ్చపడి, నిశ్చైతన్యమై యున్న మా
సపజాతిన్ దగురీతి మేల్కొలిపి, దైన్యంబూడ్చి, భావంబులన్
నవజీవంబులు నింపు త్యాగమయులన్నా మీరు; మీరూపముల్
ధ్రువతారల్; వెలుగొందు మా మనములందున్ కల్ప
కల్పాంతముల్.

మండెడు స్వరాజ్య సమరాగ్నికుండమందు
భస్మమైన గులాబి పుష్పములు మీరు!
ఎన్ని కల్పాంతములకేని యింకిపోని
భరతమాత ఆనందబాష్పములు మీరు!!

—కరుణశ్రీ

"నా పాతడైరీలోనుంచి" —ఆగస్టు 15

కామించి ప్రేమించింది కావ్యకన్యక [illegible] 'ధళాంకుతక తధిగిణతోం' [illegible] ఏంచింది నటరాజోపాసన. సాధించింది [illegible] రాలూ, వాయించింది వేణువూ. [illegible] సోపానపటంలో పాముకరచిన ప్రతిచోటా, జారిన ప్రతి మెట్టునా, కలిగిన ఆవేదన నా అనుభూతికి ప్రథమ సోపానం; కళాసృష్టికి నాంది; ప్రగతికి ప్రస్తావన. వాద్యబృందంతో స్వరమిళితమై పలికిన వాయులీనమూ విన్నా. అర్ధనగ్న — వయోవృద్ధ — "అమ్మా! ఆక" అని అపస్వరంగా అరచిన జాలిగొంతుకా విన్నా. పంచరంగుల జీవితానుభవాల్తో ప్రస్తుతం బొంబాయిలో తిష్ఠవేసిన ప్రవాసాంధ్రుణ్ణి...

ఇవ్వాళ ఆగస్టు పదిహేను...
నేనూ వుత్సవాల్లో కలుస్తామరి.

ఆగస్టు 15... 19 వందల... ఏదో పాత సంవత్సరం... ఎందరో మహానుభావులు! అందరికీ వందనా లర్పించడం నాతరం కాదేమో! కొందర్నైనా కొలుద్దామని వుంది... ఒకర్నిమాత్రం మరవడ మెలాగ్మీ! ఝట—వాన కుండపోతలా కురిసి వెలిసింది.

లోపల—మనస్సులో పెద్ద వింత యాతన మైనంలా కరిగినట్టు కలలు. ఇప్పటికి యిల్లు వదలి సరిగ్గా సంవత్సరం... అమ్మా, అన్నయ్యా వుత్తరందాస్తే బావుండు... వ్రాయడమెలా! నా అడ్రసు తెలియాలిగా! పోనీ ధైర్యం చేసుకు నేనే రాస్తే... అమ్మో! మర్నాడే బయల్దేరి వచ్చి మరునటిబండికి లాక్కుపోరూ!—

పోస్ట్ మాన్!!!

అరరే! ఆ వుపద్రవం రానేవచ్చిందేమో!

"......మళ్ళీ ఆగస్టు 15 నాటికి వచ్చేస్తా నన్నావ్... ఇవ్వాళ అమ్మ మనసెలా వుంటుందో నువ్వే వూహించుకో... నీవు రాయకపోయినా మీ గురువుగారివల్ల మీ క్షేమసమాచారాలు విని సంతోషమైంది. నీ భావిజీవిత స్వప్నాలన్నీ మా కల్పకి కట్టినప్పుడల్లా, జీవితంలో మళ్ళీ ఆశలు [illegible]రుద్భవిస్తాయి... సాధన మానకు... మీ గురువర్యులే 'అమ్మా' 'అన్నయ్యా' అనుకో..... [illegible] జాగ్రత్త—"

అచ్చయ్య వుత్తరం హఠాత్తుగా నా హృదయాన్ని హత్తుకుపోయింది. కాయితం, కలం పుచ్చుకున్నా.

రచన:
శ్రీ ఏల్చూరి విజయరాఘవరావు

కాలవాహిని పొంగి
గిరుల ముప్పొంగునట!
కాలకంధరుడనై
కదలివస్తున్నాను.

సృష్టిలో అణువునై
సృజియింపబడితినట!
సృష్టికే పునఃసృష్టి
సూత్రాలు వ్రాస్తాను.

మనిషి జన్మించెనా
మరణమిక తథ్యమట!
మృతి కందిరావట్టి
బ్రతుకు నిర్మిస్తాను.

ప్రభువు లంటక, తుప్పు
పెట్టి తంత్రులు దెగిన
ప్రజల హృదయ విపంచి
పలికించివేస్తాను.

ఘన రథ గజ పదాతి
గిరిసి గెలువని పోరు
కలముపోటుల పరి
ష్కార మొనరిస్తాను.

అజ్ఞాన జీమూత
అలముకొన్న జగాన
విజ్ఞాన చంద్రికల
వెదజల్లి పోతాను.

కాలమానం, లోక
గతుల మార్పించునట!
కాలమానమె మార్చ
కదలి వస్తున్నాను.

గీతం రాశాక ఏవిటో ధైర్యంగావుంది.. వోడుపోయిన మల్లె మొక్కొకటి మళ్ళీ జీవం పోసుకున్నట్టనిపించింది....

"గురుర్బ్రహ్మ గురుర్విష్ణు ర్గురుర్దేవో మహేశ్వరః..."

అనుకుంటూ కమ్మగా నిద్రపోయా...
ఇవాల్టికి విశేషాలింతే.

ఆగస్టు 15—1947.
స్వాతంత్ర్య గజారోహణం.
స్వర్ణయుగ ధ్వజారోహణం.
మన వాంఛల
సాఫల్యం,
జనగణమన
జయధ్వాన.
...!...!...!

ఆరోజు సాయంత్రం....

"ఏ. అల్లా వున్నావేం! బయటి కోలాహలం చూడలేదూ! ఢిల్లీలో కూర్చుని కూడా కళ పోయాయా! ఇక మనం బానిసలం కాదోయ్.."

"—"

"అవునవును. పంజరంలో చిలుక బ్రతు

(మిగతా 4 వ పేజీలో)

ప్రారంభమైనది

సౌందర్యవతిగా వుండ యత్నించుచున్నారా? ఈ మధ్యకాలమందు చర్మ సౌందర్యం గురించి అత్యంత శ్రద్ధ నిశ్చయంగా కావాలి.

మీ చర్మ సౌందర్యము కోసం భారత దేశమందుగల, అబ్బురమైన జి-11*తో గూడిన ఒక్కటే సబ్బు లక్షలాది జనులు వాడిచూచి నమ్మినట్టి. సింథాల్ వాడుటకంటె ఇంకా ఎక్కువ శ్రద్ధ ఏమున్నది? చర్మ పొడలను, చెమట దుర్గంధమును గలిగించునట్టి సామాన్యంగా చర్మముపైగల క్రిములను నిర్మూలించుటవల్ల సింథాల్ స్వచ్ఛమైన లోటులేని చర్మ సౌందర్యమును గలిగించును.

సంపూర్ణ రక్షణకోసం, మనోహరమైన సువాసనగల, దుర్గంధమును తొలగించే, శమనకరమైన జి-11తో గూడిన గోద్రెజ్ సింథాల్ టాయిలెట్ పౌడర్ వాడండి.

గోద్రెజ్ తలనూనెలో కూడా జి-11 వున్నది

*జి-11-ఏమిటి?" అనే ఉచిత సచిత్ర పుస్తకముల కోసం, 'గోద్రెజ్ బొంబాయి-12'కు వ్రాయండి.

సొగసు గలిగించే సబ్బు, దుర్గంధము తొలగించును కూడా

Godrej గోద్రెజ్ సబ్బులలో ఉత్తమ నామము

GT 2.7/62. (10"X4) TEL

మా పరిశ్రమను ప్రోత్సహించిన గౌ॥ ప్రభుత యింజనీర్లు, కంట్రాక్టర్లు, ఖాతాదారులకు 16 వ భారత స్వాతంత్ర్య దినోత్సవ సందర్భమున మా హృదయపూర్వక శుభాకాంక్షలు

గ్రాము; "CONCCEMPRO" ఫోన్: 1386

శ్రీ రామా సిమ్మెంటు కాంక్రీట్ ప్రాడక్టు కో,

పోస్టు బాక్సు నెం. 504 : : విజయవాడ-3

(వయా సత్యనారాయణపురం రైల్వే క్వార్టర్సు రోడ్డు)

మెంబర్సు ఇండియన్ స్టాండర్డు యిన్స్టిట్యూషన్
గవర్నమెంటు అప్రూవుడు సప్లయర్సు

స్టాండర్డు స్పెసిఫికేషన్సు ప్రకారం అన్నిరకముల రీ యిన్
ఫోర్సుడు సిమెంటు కాంక్రీట్ స్పన్ పైపు & ప్రొడక్ట్సు
తయారుచేయు పారిశ్రామిక సంస్థ

Ruby Advg.



ఓరియంట్
సీలింగ్ పెడస్టల్ టేబిల్ ఫేన్స్

—: ప్రత్యేక ధరలకు :—

RM. S. & CO.
(PRIVATE) LTD.,
10/75, పార్కు రోడ్డు, విజయవాడ-1
Tel: AREMESCO Phone: 1024

4½ శాతం
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి రుణం 1974

అమ్మకం వెల రూ 99-50 శాతం

1962 ఆగస్టు 27 తేదీన ప్రారంభం

దాదాపు రూ. 10 కోట్లు వసూలు అయిన వెంటనే యిట్టి ప్రకటన చేయకుండానే రుణ స్వీకారాన్ని ఆపుచేయడం జరుగుతుంది. అయితే ఎట్టి పరిస్థితులలోను 1962 సెప్టెంబరు 1 వ తేదీన పనివేళల తర్వాత ఋణస్వీకారం జరుగదు.

అ. బెంగుళూరు, బొంబాయి, కలకత్తా, మద్రాసు, నాగపూర్, క్రొత్త ఢిల్లీలలోని రిజర్వుబ్యాంకు ఆఫ్ ఇండియా కార్యాలయాలలోను, ఆ. పాట్నాలోని స్టేటుబ్యాంకు ఆఫ్ ఇండియా బ్రాంచిలోను, ఇ. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రభుత్వ వ్యవహారాలను నిర్వహిస్తున్న స్టేటుబ్యాంకు ఆఫ్ హైద్రాబాదు బ్రాంచీలలోను, ఈ. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో స్టేటుబ్యాంకు ఆఫ్ హైదరాబాదు శాఖలు లేనిచోట్లలో స్టేటుబ్యాంకు ఆఫ్ ఇండియా శాఖలలోను, ఉ. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో స్టేటుబ్యాంకు ఆఫ్ హైద్రాబాదు, స్టేటుబ్యాంకు ఆఫ్ ఇండియా శాఖలు లేనిచోట్లలో ప్రభుత్వ ట్రెజరీలు, సబ్ ట్రెజరీలలోను దరఖాస్తులు స్వీకరించబడతాయి.

పూర్తి వివరాలను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని పైన పేర్కొన్న కార్యాలయాలలోగానీ, లేదా శాఖలలోగానీ, లేదా ఏదైనా ట్రెజరీలోగానీ, సబ్ ట్రెజరీలోగానీ తెలుసుకొనవచ్చును.

మా ఖాతాదారులకు, అభిమానులకు స్వాతంత్ర్యదిన అభినందనలు.



ఫినోలెక్సు పి వి సి ఇన్సులేటెడ్ కేబిల్సు :
* అగ్నిప్రమాదము నివారించును. వంటయిండ్లలో వాడుటకు తగినవి.
* యాంత్రిక తాకిడికి తట్టుకొనును. రాపిడిని నిరోధించును.
* ఆసిడ్లు, ఆల్కలీన్, కెమికల్ పొగలు వగైరాలకు తట్టుకొనును.

Finolex పి వి సి ఇన్సులేటెడ్ కేబిల్సు ఇంటి వైరింగుకు

డి. జి. ఎస్. అండ్ డి వారి రేటు కంట్రాక్టుమీద ఫినోలెక్సు పి. వి. సి. కేబిల్సు సప్లయి చేయబడుతున్నవి.

తయారు చేసినవారు :
ఇండియన్ కేబిల్ ఇండస్ట్రీస్
బొంబాయి—పూనా రోడ్డు, పింప్రి (పూనా జిల్లా) మహారాష్ట్ర స్టేట్

డిస్ట్రిబ్యూటర్లు :
సౌత్ ఇండియా కార్పొరేషన్ (ఏజన్సీస్) ప్రైవేట్ లిమిటెడ్.
ఎలెక్ట్రికల్ డిపార్టుమెంటు, 6 ఆర్మీనియన్ వీధి, మద్రాసు — 1.
బ్రాంచీలు : కోయంబత్తూరు, మధురై, విజయవాడ, బెంగుళూరు.

ఆనాటి నా 'ఆవలింత'!

రచన : స్థానం

అబ్బో ! ఈ నాటి మాటా ? దాదాపు సంభైయ్యేండ్లు గడిచాయనుకొంటాను. ఆనాటి మా నట శిక్షణానుభవాలను జ్ఞాపకం చేసుకుంటూ వుంటే, ఈ నాటి నా విశ్రాంతిలో అదో వింతగా ఆనందాన్ని స్ఫురింప చేస్తూ వుంటాయి.

తెనాలి శ్రీరామ విలాస నాటక సభలో నేనూ ఒక నటుణ్ణిగా చేరి, నటిస్తూ వుండేవాణ్ణి. మా సభలో అంతా బాగా చదువుకున్నవారే నేను తప్ప. ఏదైనా కొత్త నాటకం ఎన్నుకొనేప్పుడు, అది మా సభ్యుల కళాశక్తి ననుసరించి ఉపకరించేదైతేనే అప్పు, ప్రదర్శనకు తీసుకునే వారు గారు. అలా తీసుకున్న నాటకాన్ని అందులో నిర్ణయింపబడిన నటులంతా ముందుగా చదివేవారు. తరువాత అందరూ తమతమ పోర్షన్లు వ్రాసుకొని, ఆ తరువాత రిహార్సిల్సు హాల్లోగుబురుగా కూర్చుండి, వాటిని చూచుకొంటూ చదివేవారు. ఆ చదవడంలో ముందుగా అలవర్చుకోవలసిన ఉచ్చారణ క్రమమూ దాని అర్థమూ వరవడిలాగా మా కుపకరిస్తూ వుండేవి. ఆ వరవడికి మా కప్పుడూ ఇప్పుడూ గూడా గురువులుగా నిలిచిన శ్రీ త్రిపురారిభొట్ల వీరరాఘవ స్వామిగారు సరిదిద్దుతూ వుండేవారు. వారి అభిప్రాయానుసరణంలో మా కప్పుడు కొంత కష్టమనిపించినా, అది రానురాను మా ప్రదర్శనాల్లో మా నటనకు ఎంతో వన్నె పెడుతూవుండేవి.

మా సభను మరిచి కట్టు బొట్లతో నటిపించడంలో అప్పటా ఆర్థిక పుష్టినీ, కళోత్సాహాన్నీ అందించుటకు కే. శే. భాగవతుల కుమారరాజగోపాలం గారు విశేషబాధ్యతలతో వర్యవేక్షిస్తూ వుండే వారు. వీ రుభయులూ మా సభకు రెండు నేత్రాలుగా వుంటూ, నటనలో మా ముందడుగు వేసుకొనటకు విక్రాంతశక్తిని గూడా కలిగిస్తూ, రసస్ఫూర్తికి దోహదకారులవుతూ వుండేవారు.

దోహదమంటే—అది సామాన్యమైనదికాదు. పాత్రానుగుణ్యమైన వేషధారణలో ఏయే వస్తువులను సేకరించుకోవలసివుంటుందో వాటినన్నిటినీ సమకూర్చి పెట్టేవారు. మాటల్లో గాని, పాటల్లో గాని, పద్యాల్లోగాని ఎంతవరకు గాత్ర శబ్దం పలికించాల్సి అంతవరకే తూచా తప్పకుండా మేమంతా నేర్చుకొని మరల ప్రకటించేంతవరకూ వారు మమ్మలను వదిలేవారు గారు. అంతేగాక ఆంగికాభినయంలో ఏ అవయవం ఎంతవరకు ఏ విధంగా కదలిక నొందాలో అనే దానిలోకూడా వారు అతిశ్రద్ధ వహిస్తూ వుండేది. ఇందులో పొరపొట్లుగాని, విస్మరణగాని మాలో వస్తే వారు సహించేవారు గారు. వాటిని మేము సరిదిద్దుకొనేంతవరకూ మమ్ములను నిద్ర పోనిచ్చేవారు కారు. వీరి జాగ్రత, క్రమశిక్షణానికీ నాలో తరంగాల్లాగా పుట్టుకొచ్చే స్వేచ్ఛాస్వభావాలు గల నన్నే హెచ్చుగా బాధ పెడుతూ వుండేవి. ఖావో ద్రేకంలో ఒక్కొక్కప్పుడు నా పోర్షనే మరచిపోతూ వుండేవాణ్ణి. వాళ్ళు రిహార్సల్సులో నాజ్ఞాపకంలోనూ కంట్రోలులోనూ వుండేట్లుగా నాకు నేర్పుతూ వుండేవారు. అందువల్ల మా కందరికీ ఒక క్రమ పద్ధతి అలవడిపోయింది. ఆ ఉభయులకూ నేనెంతో ఋణపడి యున్నాను. నాకు లభించిన కీర్తి ప్రతిష్ఠలకు వేయ్యోళ్ళ నమస్కరించుకుంటూ వుంటాను.

అలాంటి క్రమపద్ధతివల్ల మా సభ ప్రదర్శిస్తూ వచ్చిన ప్రతాపరుద్రీయమూ, సారంగధర, రోషనార, విషాదసారంగధర నాటకాలు విరివిగా ప్రశంసల్నీ ప్రేక్షకాభిమానాన్నీ అందుకొంటూ వస్తూన్న రోజులవి. ఆ తరువాత కృష్ణ తులాభారం నాటకాన్ని తీసుకొని ప్రదర్శనలోనికి తెచ్చాం. అందులోని నా సత్యభామ పాత్ర రంగస్థలాన విజంగా సత్యభామనుగా మార్చిందా అన్నంత ఆనందాన్నీ, ఆశ్చర్యాన్నీ అప్పుడప్పుడు పొందుతూ వుండేవాణ్ణి.

మా సభలో ఒక నిర్ణయం వుండేది. ప్రతి ప్రదర్శనం అయిన తరువాత మర్రోజున గాని, ఆ తరువాతగాని తెనాల్లో మేమంతా వున్నపుడు, అసాయంత్రం మా సభ్యులంతా సమావేశమయ్యేవారు. గడచిన ప్రదర్శనంలో ఎవరెవరు ఎలాంటి తప్పులనుగాని, పొరపాట్లనుగాని చేశారో, వాటి నన్నింటినీ, విమర్శించి సరిదిద్దుకోవలసినవాటికిసలహాలందుకుంటూవుండేవాళ్లం. ఈ తప్పులన్నీ ఏదో కొద్ది జుల్మానాతో క్షంతవ్యాలవుతూవుండేవి. ఎవరికైనా జుల్మానా పడిందంటే అదినలుగురిలో అవమానంగా భావించి, అలాంటి తప్పులు ముందు రాకుండా మా నటులంతా జాగ్రత్త వహిస్తూ వుండేవారు.

ఒక పర్యాయం ఏమైందంటే—రోషనార నాటకం ప్రదర్శిస్తూన్నాం. అందులో నాయకుడు శివాజీ: ఆ పాత్రమును కీ. శే. మాధవపెద్ది వెంకట్రామయ్య ధరిస్తూ వుండేవాడు. ఆ నాటక ప్రారంభంలోనే శివాజీ రంగస్థలానికి ప్రవేశిస్తాడు. ప్రవేశించి,—

''సమరక్ష్మాస్థలి ఒక్కడేయుతెగనీవ్,
ఖాజ్వల్య ఖనాళి, భీ
త మహాకార్యపరాక్రమము చే
తన్ మించి, వేలొందు మా
న్యమునన్ ఖడ్గముదార్చి, జీవముల యూ
నన్ వీడి పోరాడు వీర
మహారాష్ట్రుల ఖ్యాత కృత్యముల
''వారంగ్జే'' కెరుంగండకో''

అనే పద్యాన్ని చదువుతాడు. ఆ చదవడంలోఆడచిపెట్టబడిన కోపంతో ఆంగికచలనం ఆట్టే చూపకుండా చదవాలి. ఈ విధంగానే గడచిన పదిరోజునారా ప్రదర్శనాల్లో నటించాడు మాధవపెద్ది. కాని ఆరోజున ఎందు చేతనో వెనకటిలాగా నటించ లేదు. చేతులూ కాళ్లూ విలాసంగా 'పూపుకుంటూ', పౌరుష మనేది అంతగా ప్రకటించకుండా చదివాడు. ఆ పద్యాన్ని, ఇందువల్ల, వేషంలో శివాజీ మూర్తి కనిపించాడే కాని, భావ ప్రకటనలో మాధవ పెద్ది మరుగు పడ లేక పోయాడు. ఇది క్షమింపరాని తప్పని తేల్చారు మా డైరెక్టరు శ్రీ స్వామిగారు. ఇది తప్పేనని అంగీకరించి, తన పైన వేసిన జుల్మానాను ఇచ్చుకొన్నాడు మాధవపెద్ది.

''మహానాడు ప్రతాప రుద్రీయం నాటక ప్రదర్శనంలో యుగంధరుడుగా అద్భుతంగా నటించిన కీ. శే. గోవిందరాజుల వెంకట సుబ్బారావు పిచ్చివాడుగా మారినప్పుడు ''ఢిల్లీ సుల్తాన్ పట్టుక పోతాన్'' అనే గేయాన్నిపాడుతూ విపరీతంగా కుప్పి గంతులు వేశాడు. దీన్ని మర్రోజు మా సభా సమావేశంలో విమర్శించారు. అంతటి మేధా సంపన్నుడైన యుగంధరుడు పిచ్చివాడుగా నటించాలిగాని కేవలం పిచ్చివాడై అలాంటి గంతులు వేయ కూడదని నిర్ణయించారు. అదును కూడా ఆయన అప్పుడు అంగీకరించి ఆ జుల్మానాచేదో చెల్లించుకొన్నాడు. ఇలాగే అందరూ తాము చేసిన తప్పులకు జుల్మానాల నిచ్చుకొంటూ, జాగ్రత్తతో నటిస్తూ వచ్చేవారు.

నాకు మాత్రం నా భావికా నటనలో అప్పటివరకూ తప్పనేది రాలేదు. రిహార్సిల్సులోనేర్చుకొన్నట్లు గానే నటిస్తూ వచ్చాను. ఇది మా సభ్యుల్లో కొందరి స్పర్థకు కారణమైంది. నా మీద గూడా ఏదో ఒక తప్పు వేసి జుల్మానా వేయించాలని వాళ్లల్లో ఒక ఆరాటం పుట్టుకొచ్చింది. సమయం కొరకు ఎదురుచూస్తూ వున్నారు. చివరకు ఒక రోజున నావంతూ వచ్చేసింది.

ఆ రోజున ఏమైందంటే, వరసగా మూడు రాత్రుల్లు నాటకాలాడి తెనాలికి వచ్చేశాం. ఆ మూడవ నాటకం కృష్ణ తులాభారం. తెనాలికి వచ్చిన మర్రోజు సాయంత్రం యథాప్రకారంగా సభ్యుల సమావేశం జరిగింది. ఆ సమావేశంలో ఆ నాటక ప్రదర్శనంలో జరిగిన తప్పుల గురించి యథాప్రకారంగా విమర్శనజరిగింది. అందులో నా సత్యభామ పాత్ర నిర్వహణలో నా మీద ఒక తప్పువేశారు. ఆదేమంటే—గడచిన ఆ నాటక ప్రదర్శనంలో నారదమహర్షి సత్యభామకు భర్తృదానవ్రతాన్ని వివరిస్తూ వుండగా, మూడు రాత్రుల్లనుంచీ నాకు వేషధారణజరగడంవల్ల, నిద్రలేనందువల్ల బాగా జడలిక వేసింది. బాగా రెండు మూడు పర్యాయాలు ఆవలింతలొచ్చేశాయి. ''అంతటి మహర్షివచ్చి, తన అభీష్టసిద్ధికి అలాంటి వ్రత విషయం వివరిస్తూంటే, భక్తి శ్రద్ధలతో వినవలసిన సత్యభామకు ఆవలింతలు రావడం అటు నారదుణ్ణీఇటు తనపాత్రపోషణనూ నిర్లక్ష్యం చేసినట్లు గాదా? ఇది క్షమింపరాని తప్పు'' అని నిర్ణయించారు. నా ఆలసట కారణాన్ని చెప్పు కొన్నాను. ''ఏ ఆలసట కారణం ఆనాడుటిక్కెట్లు కొని వచ్చిన ప్రేక్షకులు మన్నిస్తారా? గనుక యిది తప్పే!'' అని జుల్మానా వేశారు. అంగీకరించి వెంటనే చెల్లించు కొన్నాను. ఆ వెంటనే నా కొక వూహ స్ఫురించింది. అయ్యో! నా బొక్క మనవి'' అన్నాను. ఏమంటే కృష్ణతులాభార నాటక లక్ష్యం సత్యభామగర్వభంగం కాదు. దినమునకు నూరు బారువుల బంగారాన్నిచ్చే శ్యమంతకమణిని చెంతనుంచుకొన్న సత్యభామకు, ప్రణయ కోపంతో తన భర్తనే కాలదన్నిన సత్యభామకు కృష్ణుణ్ణి తూచేవస్తు సంభారాల విషయంలో అంత శ్రద్ధగా వినకుండా అలా నిర్లక్ష్యంగాఆవలిస్తే సత్యభామగర్వం మరింత బాగా వ్యక్తం అవుతుందేమో కాస్త ఆలోచించండి'' అన్నాను. సభ్యులంతా ''నో. నో.'' అన్నారు. మా డైరెక్టరు స్వామిగారు మాత్రం కాస్త ఆలోచించి, ''స్థానం! నీవు చెప్పేదిగూడా ఓ విధంగా సమంజసమే అనిపిస్తూంది. ఎందుకొచ్చిందో నీకా ఆవలింత, అలాగే ఆ ఘట్టంలో ఎప్పుడూ ఆవలిస్తూ వుండు. అయితే ఒక్క పర్యాయంకంటే హెచ్చుగామాత్రం ఆవలించవద్దు. అలా ఆవలిస్తే అది నీ బడలికను సూచిస్తుందేగాని నీవనుకొన్నగర్వం అనిపించదు'' అని నిర్ణయించారు. అప్పటినుంచీ, ఆ నాటకంలో ఆ ఘట్టంలో మాత్రమే ఒక్క పర్యాయం ఆవలిస్తూ వచ్చాను. అది నా కలవాటై పోయింది. ఇప్పుడా నాటకమలా దూరమైపోయింది. ఆ ఆవలింతా అంతేఅయిపోయింది. సెలవు.

సంస్కృత భాష...

(1 వ పేజీ తరువాయి)

గ్రంథము లేమి చెప్పగలవో పరిశీలింతము. బైబిలులో ప్రక్షిప్తముల ప్రకారము ఈ సృష్టి యంతయు క్రీస్తుకు పూర్వము 4004 సంవత్సరమున నారంభమైనది. ఇది ప్రక్షిప్తమనుటయట్లుండగా, అంతకుముందే అనగా, క్రీస్తుకు పూర్వము 5508 సంవత్సరమున కాన్స్టాంటినోపిలుపట్టణము కట్టబడినది. సంస్కృతశాస్త్రముల ననుసరించి ఈ సృష్టి యారంభమై 1,95,58,85,062 సంవత్సరములు. పరిశోధనలు చేసిన నవీన శాస్త్రజ్ఞులుకూడ దీనినే ధృవపరచిరి.

నాలుగవ ప్రశ్న : నేటి గణితశాస్త్రము, రేఖాగణితము, బీజగణితము, ప్రాచీన సంస్కృతసంస్కృతిలో నున్నదా ? ఆ, ఉన్నది. ''డాక్టర్ కోల్ బ్రూక్ పండితుడు దానినాంగ్లమున కనువదించినాడు. బ్రహ్మగుప్తుడు ఈ గ్రంథమును రచించినవాడు. అత డఖండమైన భారతీయ గణితశాస్త్రమును గ్రంథరూపమున నిర్మించినవాడు. అందు ఖగోళము, గణితశాస్త్రము, రేఖాబీజగణిత రహస్యములు, త్రిభుజ నిర్మాణము, సమబాహు త్రిభుజాది నిర్మాణ విషయములు, వివరముగా బోధింపబడియున్నవి' 'అనిఎన్ సైక్లోపీడియా బ్రిటానికా 1 వ వాల్యూములో చెప్పబడి యున్నది. వేదమునందే వేదనిర్మాణాది రహస్యములలో నీ శాస్త్రములు చక్కగా వర్ణింపబడియున్నవి. చదువగలిగినవారెల్లరకుతెలియును.

శరీరవ్యాపార నిర్మాణశాస్త్రము సంస్కృతమున నున్నదా ? ఆ ! ఉన్నది. చరక, శుశ్రుతాది వైద్యగ్రంథములందేగాక, వేదమంత్రముల యందు నేటి శరీరశాస్త్రమునకింకను ఎరుకలేని పలు విషయములున్నవి. ''వేదమంత్రములలో పెక్కు జీవశాస్త్ర రహస్యబోధకములు. ... యోగ, తంత్రశాస్త్రగ్రంథములుస్వయంభువు, స్వయం వాహకము వగు నాడీమండలమును, దానిని పై స్వామిత్వము గడించుసాధనలను బోధించును'' —వి. జి. రీలి గారి 'వైదిక దేవతలు' అను గ్రంథమునుండి.

శాస్త్ర పరిశోధనలు శాఖోపశాఖలై వర్ధిల్లి, యుందలి నిర్ణయములు నిర్దుష్టతనందిన తరువాత, సంప్రదాయము లేర్పడినతర్వాత ఈ సంస్కృత శాస్త్ర గ్రంథములు వెలువడినవను విషయమును చదువరులు మూలగ్రంథముల నోపికతో జదివినచో గమనింపగలరు.

ఇక వాఙ్మయము విషయమును జూతమా— జగత్తు నీరాజనముపట్టిన యార్షగ్రంథములు సంస్కృతమున వేలసంవత్సరముల క్రిందట రచింపబడి నేటికిని సంస్కృతిని లోకమునకు వెదజల్లుచున్నవి. వాల్మీకి మనకు ప్రసాదించిన రామాయణమందలి కవిత్వముతో దులతూగు కావ్యము లేదని పాశ్చాత్యపండితులు గ్రహించినారు. వ్యాసుడు గ్రంథనము చేసిన పురాణములు, మహాభారతముగూడ సకలవేద, వేదాంగ, శాస్త్ర సముదాయమునకు గల స్వరూపమును గలియుగములోనివారికి బోధపరచునవియై యున్నవి. బ్రహ్మాండ పిండాండ సమన్వయము, కల్పకల్పాంతముల రహస్యములు మున్నగు సర్వతోముఖమైన యపార విజ్ఞాన వాహిని ఈ గ్రంథముల నుండి నేటికిని ప్రవహించుచునే యున్నది.

జీవితమును ధర్మార్థకామమోక్షముల ద్వారమున జూచు టొక్క సంస్కృతసంస్కృతిలోనే చూడనగును. భక్తి జ్ఞాన కర్మలు, బహువిధోపాసనా విధానములు విందు మొదట వెల్లివిరిసినవి. ఇక గాన్య నాటకాది లలిత కళాకలాపముల విషయమునుగూడ సంస్కృతమే ముందంజవేయు చున్నది. కాళిదాస, భవభూతి ప్రభృతులగు మహాకవుల సందేశము లాచంద్రతారార్కస్థాయులు. ధర్మసంస్థాపకములు. ఈ కవుల యడుగుజాడలలో వెందరెందరు దేశ భాషకవులు బ్రదికి కట్టకట్టి యశము నార్జించిరో యెన్న తరముగాదు.

జననమునకు ముందు, మరణమునకు దరువాతగల జీవియొక్క జీవితము మొట్ట మొదటగా సంస్కృతసంస్కృతిలోనే వర్ణింప బడినది. దీని పైననే యాధారపడి ధర్మశాస్త్రములు, నీతి, రీత్యాది లోకముల రహస్యములు, సంస్కారములు మున్నగు సూక్ష్మవిషయములన్నియు బింపింపబడినవిగదా! ఇన్నిటితో నిండిన, సర్వతోముఖమైన, సర్వంకషమైన సంస్కృతియే సంస్కృతసంస్కృతి. ఇది ప్రాచీనమై నదగుట వలన నితరులు సిగ్గుపడవలసినది లేదు. ఇందలి సత్యముల నంగీకరించుట మనజాతి కాత్మస్తుతి యగునని లజ్జపడవలసిన పనియులేదు. రచించిన వారు మనపూర్వులుగాని మనముకాదుకదా! అత్యాదరముగా దీని గొప్పదనమును దగ్గించుచు గ్రంథములు రచించుకొని, తప్పుచేసినవారివలె బిడియపడను అవసరము లేదు.

ఈ సంస్కృతి యుత్తరఖండమునుండి ఆర్యులతో వలసవచ్చినదనియు సాధారముగా నెవరును విశ్వసింపనక్కరలేదు. ఎక్కడిదైనను విలువగల వస్తువును స్వీకరించుటలో దప్పులేదుకదా! సంస్కృతము, దానిసంస్కృతియు భారతీయమైనను, కాకపోయిననుగూడ దాని విలువలో హెచ్చుతగ్గులు గలుగవు. ఈ సంస్కృతభాష వేని సంస్కృతిలో సామాన్య ధర్మములేవేకొను భాగముకొంత, విశేషజనులకు బోధపడుభాగము కొంతయు గలదు. అందు రెండవభాగములోని యొకటి రెండంశములను బరిశీలింతము. భాష, దాని సంస్కారము సంస్కర్తయు, నతడు భాష నుపయోగించు విధానము ఎట్లుండును? వేదములోని విశిష్టమార్గము, ఈ భాషలోని సంస్కృతి నెట్లు దర్శనము వేయించును. వేద భాషకు, శేకికభాషకు భేదమేమియును విషయమును దొలుత పరిశీలింతము.

సంస్కృతులు సంభాషించుభాష సంస్కృతము. ప్రాకృతులు సంభాషించు భాష ప్రాకృతము. ప్రాచీనకాలమున వాడబడిన సంస్కృత ప్రాకృతశబ్దములు వివిధమైన భాషలను సూచించునోయను విషయము స్థూలముగా దెలియబడిదదిగాని, సూక్ష్మార్థవివేచనము వేడు పండితలోకమునగూడ సునిశ్చితము కాదు. సంస్కరింపబడిన భాష సంస్కృతమనియు, సంస్కారమందక సంభాషింపబడు భాషలు ప్రాకృతములనియు, నొకనిర్వచన మున్నది. ఇందు సంస్కరింపబడుటయనగా వ్యాకరణశాస్త్రమర్యాద ననుసరించుట యని యొక యభిప్రాయము. అంతేకాక శిక్ష మున్నగు నితరశాస్త్ర మర్యాదలుకూడనని వేద సంప్రదాయము. కనుక సంస్కృత మనగా సర్వశాస్త్ర పరిపుష్టమైనది, శబ్దస్వరూపముచే వ్యాకరణమును, ఉచ్చారణలోని స్వరపుష్టిచేత శిక్షా సంప్రదాయమును, అర్థపరిపుష్టిచే పరిపూర్ణతను జేకూర్చుకొనినది, ఆనంద శబ్ద వ్యవహృతమైన బ్రహ్మము(ఉచ్చరించువాడు శేక వినువాడు) ను, ప్రత్యక్ష పరోక్షమార్గముల స్థాపించునదియగు ఛందోమయముగు అపౌరుషేయ వాక్కు అని నిర్వచింపవలయును. అందు వ్యాకరణ నిరుక్తములచే సాహిత్య ధర్మము, శిక్షచే సంగీత ధర్మము సమానముగా సాధించబడును. దీని మర్యాదనెరిగినవాడే సంస్కృతుడు. అతడే సంస్కృతభాషలోమాట్లాడియర్థముచేసికొనుట కర్హుడు. లేనివాడు ప్రాకృతుడు. అతడు భాష వలన సర్వతోముఖమైన స్వస్వరూపస్మృతిని బొందజాలక భాషను దనకన్న భిన్నమైన వస్తువుగా వ్యవహరించును.

అట్టిప్రాకృతునకు భాషలోని శబ్దములు భిన్నములు. అర్థము దానికన్న భిన్నము. తాత్పర్యము మరల భిన్నము. వినువాడు తనకన్న భిన్నుడు. కనుక సృష్టిలో ఖండతయేగాని యఖండానుభూతి సిద్ధింపదు. అట్టిప్రాకృతుడు వాక్కు నుచ్చరించునపుడే దానిని దర్శింపలేడు. శబ్దమును, పదజాలమును, వాక్యజాలమును వినుచునే వాక్కును వినలేడు. అయినను మనకందరకును లోపలనునుభూతిరూపమున నిలిచియుండి యీవాక్కు మనమనస్సున సంకల్పరూపముగా వెడవెడ ప్రత్యక్షమగుచున్నది. ఎడనెడ మనకంఠమున దాను బలుకుచున్నది. ఇట్టిసంస్కృత వాక్కు యొక్క సంస్కృతి యెట్టిదిగా ఋషులు దర్శించిరి?

మన ముచ్చరించిన వాక్యము కంఠధ్వనితో బాహ్యప్రపంచమున నవతరించిన వైఖరి కంది. ఒక వాక్యము నుచ్చరింపకముందు ఆ వాక్యము మనస్సున నిలిచియున్నది. ''నేను'' అను పదము వాక్కు నుచ్చరించినప్పుడు అది మనకు వినబడును. ఉచ్చరింపబోవునపుడు వానిమనస్సులో ''నేను'' అను పదము నిలిచియున్నది. అంతకుముందు ఈ పదము మనలో పుట్టలేదు. ''నేను'' అను పదము చేత దెలియబడు భావ మున్నది. అంతకుముందు ఆభావము పుట్టనిస్థితి యున్నది. ఇట్లు మన ముచ్చరించు ప్రతిపదమునకు, వాక్యమునకు నాలుగు ముఖము లున్నవి. కనుక భాషకు (సరస్వతికి) భర్తయగువానికి నాలుగు ముఖము లున్నవి.

ఈ లోకమంతయు నుచ్చరింపబడిన వాక్కువలె వ్యక్తమైనది. ఇది సృష్టింపబడకముందు ఉచ్చరింపబడబోవుచున్న వాక్కువలె భావమయు జగత్తులో నుండును. అంతకుముందు వ్యక్తావ్యక్తమగు సంకల్పముగా నిమిడియుండును, అంతకుముందు ఆ సంకల్పము పుట్టనిస్థితి యున్నది. ఇట్లు సృష్టియంతయు నొకవాక్కు. తత్కర్త చతుర్ముఖుడు. అతని నాలుగుముఖములనబడు వాక్కులలో నొకభాగమే మనము విను చున్నాము. మనము పలుకుచున్న ప్రతివాక్కు నందును బలుకబడినది నాల్గవభాగముమాత్రమే. దానినే మనమందరమును గ్రహింప గలుగుచున్నాము. మిగిలినమూడుభాగములును గుహలోనిమిడిన వస్తుజాలమువలె ''మన''లో నిమిడియున్నదని వేదము ఘోషించుచున్నది. నాలుగుచన్నులతో గూడిన పుష్కలమైన పాడుగలధేనువే వాక్కు. అదియే కామధేనువు అనియు వేదవాక్కు పలుకుచున్నది.

ఈ దేవవాక్కుయొక్క యుచ్చారణలోని వివరములను దర్శించుటే దేవతలను దర్శించుట. వాక్కునకు మనము పీల్చి వదలు గాలియొక్క గమనమే ప్రాణము. అట్టి వాయువు మనకు ప్రత్యక్ష బ్రహ్మ మగు మొదటి దేవత. ''నిన్నే ప్రత్యక్ష బ్రహ్మగా బలికెదను'' అని మంత్రము. ఇందు నిన్ను గూర్చియే పలికెదనని కాక నిన్నేపలికెదనని తెలిసినవాడే ఋతము, సత్యము పలుకుచున్నాడు.

మన ముచ్చరించు నాలుగు విధములైన వాక్కులు, దానినే నుచ్చరింప బడు వాయువు కూడా మనలో నిస్సంకల్పమున దాగియున్నారు. ఆ నిస్సంకల్పమే సర్వసంకల్పములకు మూలము. అందుండి సంకల్పము లుద్భవించి నటించియందు శమించుచుండును. దానినే ప్రణవమని సంస్కృతభాష చెప్పుచున్నది. ఆ ప్రణవము నిస్సంకల్పముగా మనతోను, సర్వచరాచరజగత్తుతోనూ లీనమై యుండి వెలువడుచుండును. అట్టి ప్రణవస్పందనమునుండియే మన ప్రాణస్పందన మనుష్యజము కలుగుచుండును. దానివలననే మనలోని శ్వాసకు మూలమైన స్పందనము జరుగుచుండును. దానివలననే మనము శ్వాసను బీల్చుచు వదలుచున్నాము. ఈ శ్వాసకు మూలము ప్రాణస్పందనమే సామగానము. ఇందుండియే వెలువడు వాక్కే ఋక్కు. అందుండి వర్తించు కర్మాచరణమే యజుస్సు. ఈ మూడును పురుషములనుండి వెలువడుచున్నవి.

ఉచ్ఛ్వాస నిశ్వాసాత్మకమైన ప్రాణమే ప్రణవమునుండి వెలువడి తన్నుతాను వెనుదిరిగిచూచుకొనినదై హంసరూపము నందినది. గాలిలో తేలిపోవు ఈ హంసరెక్కలపైననే మనువాక్కు ప్రయాణము చేయును. కనుక సరస్వతి హంసవాహన. నాలుగుముఖములు గల బ్రహ్మనుండి యుద్భవించి యీ సరస్వతి వెలువడుచుండుగా ఆ బ్రహ్మ ఆమెను వెంబడించవచ్చుచున్నాడు. ఈకథలన్నియు సంస్కృతునకు దర్శనములు, ప్రాకృతునకు చిట్టికథలు! వాక్కునందు వలెనే సృష్టియందు గూడా దృశ్యమాన జగత్తు సర్వము నొకపాలు, మిగిలిన మూడు పాళ్ళును తరుగని లోకమున నున్నవని యని ఋగ్వాక్కు పలుకుచున్నది.

అందు నాలుగవదియగు వైఖరివాక్కు (ఉచ్చరింప బడినవాక్కు) ను సంస్కృతుకు లెట్లు వివరించిరి? ఈ పలుకుబడిన వాక్కు విశ్వరూపము! అనగా విశ్వమే తన నామరూపాత్మకమైన (శోత్రవాక్కు) స్వరూపమైన వ్యూహము. ఇది యొక ఋషభము (ఋకారముగా కంఠమున స్పందించుచు వెలువడును). అర్థముచేత, శబ్దతరంగముచేత ఈ లోకమును వీర్యవంతము చేయుచున్నది. కనుక ఎద్దుగా దర్శింప బడినది. సూర్యరశ్మి మన భూమిని యెట్లు గిత్తవలె వీర్యవంతము చేయునో యట్లే యీ శబ్దముగా వెలువడు వాక్కు భూలోకమును (వ్యవహార జగత్తును) వీర్యవంతముగా జేయుచున్నదట. ఆయెద్దునకు వ్యాకరణావతారమున నాలుగు కొమ్ములు. అవియే నామములు, ఆఖ్యాతములు, ఉపసర్గములు, నిపాతములున బడునవి. మూడు పాదములు, రెండు శిర్షములు, ఏడు చేతులతో ఆ వృషభము రవము చేయుచు మర్త్యులను ఆవేశించినదట! భూత భవిష్యద్వర్తమానము లను మూడు పాదములతో నది నడచును. నిత్యశబ్దము, కార్యశబ్దము అను రెండును శిర్షములు. ఏడు విభక్తులే హస్తములు. ఈ వృషభము మూడు తావులందు బంధింపబడియున్నదట! మన ఉరస్సునందు, కంఠమునందు, శిరస్సునందును మూడు స్థాయిలుగా బద్ధమై యున్నది. ఇదే మహా దేవుడట! ఈ వాక్కుయొక్క ఒక్కొకరహస్యము ఒక్కొక్క దేవతగా సంస్కృత వాక్కున దర్శింపబడినది. అందు కొందరు దేవతలు పురుషులు, కొందరు స్త్రీలు, కొందరు నదులు, కొందరు మానవులు, కొందరు ఆశ్వముఖులు. వారే వాక్పతి, వాచస్పతి, బృహస్పతి, బ్రహ్మణస్పతి, సరస్వతి, ద్యావి, అశ్వినులు (హయగ్రీవులు) మున్నగువారు.

అందు సరస్వతి యవతారమున నీవాక్కు మూడు పట్టణములలో నివసించును. అవియే ఉదాత్తానుదాత్త స్వరితములకు ఉత్పత్తి స్థానము లగు త్రిపురములు. ఒక్కొక్క పట్టణమున ఏడు గురు బ్రహ్మలు గలది యీ వాక్కు. అనగా వాక్కొక్క స్థాయిలో నేడు స్వరములు చొప్పున నిరువది యొక్క స్వరములు ఈ వాక్కునకు గలవు. ఈ ఏడును అంతర్యామి పురుషునకావరణ లగు ధాతువులనియు, నిరువదియొక్క స్వరములును వాని యజ్ఞమున సమిధలనియు పురుషసూక్తము చెప్పుచున్నది.

ఇంకను ఈవిధమైన బహు లక్షణములుగల ఈపవిత్రమైన సంస్కృత వాక్కు నుచ్చరించి దర్శించుటకు నియమ మావశ్యకము. పవిత్రమైన సాత్వికాహారము, ముఖ్యముగానే యావశ్య

(మిగతా 7 వ పేజీలో)

నికార్సు అయిన
మైకో ఫిల్టర్ ఇన్సర్ట్సు
మాత్రమే
ఉపయోగించండి



అప్పుడే ఫ్యూయెల్ ఇంజక్షన్ ఎక్విప్మెంట్ ఎక్కువకాలం పనిచేస్తుంది



సకల లక్షణములు గల... (slogan)

MICO

మోటార్ ఇండస్ట్రీస్ కం., లిమిటెడ్
బెంగళూరు
బొంబాయి- 2: 41, క్వీన్సు రోడ్
కలకత్తా- 16: 91 ఎ, పార్కుస్ట్రీట్
మద్రాసు- 2: 1/155, మౌంట్ రోడ్
న్యూఢిల్లీ- 1: ఘాజియాబాద్ ఇంజనీరింగ్ కంపెనీ, 44, జనపథ్



దేశముయొక్క
2 అత్యుత్తమ వస్తువులు
ఖచ్చితమైన పనితనము
సరసమైన ధరలు
Ajanta
తయారుచేయువారు:
వారస్‌లాల మెటల్ వర్క్స్, నవ్‌సారి.
వివరములకు: ది లైట్ ట్రేడింగ్ కంపెనీ,
503, రైల్వే రోడ్డుకాంపు, గుర్గాన్ (పంజాబు)

మాల్ షాన్
కుట్టు మెషిన్లు


SHAN
సూయింగ్ మిషన్లు
లక్షలాది ప్రజల ఎన్నికను జ్ఞాపకముంచుకొనడానికి ఉత్తమమైన పేరు.
షాన్ మెషిన్లు ఇండియా గౌరవ ప్రతిష్టలను ఆర్జించడమే కాకుండ విదేశ మారకముకూడ సంపాదిస్తున్నవి.
PANESER MECHANICAL WORKS (PVT.) LTD.
LUDHIANA.

మెత్తగానడచు నార్టన్
సైకిళ్లు త్రొక్కుటకు సులభం!

ఖచ్చితమైన సాంకేతిక విలువతో అమర్చబడిన విడిభాగములతో అవి మీ జీవిత భాగస్వాములుగా నుండగలవు.
శ్రమలేకుండా త్రొక్కుటకు నోర్టన్ సైకిలు ఎక్కండి
యితర ప్రఖ్యాతిగాంచిన బ్రాండులు:
రాయల్ స్టార్ - అడ్మిరల్ మరియు హింద్
ASP/HC-190
మైసూరు, ఆంధ్రప్రదేశ్‌కు సేల్సు ఆర్గనైజర్లు
హిందూస్తాన్ డీలర్సు లిమిటెడ్,
కెంపెగౌడ రోడ్డు, బెంగుళూరు-9.

M G B

M G B
సరసమైన ఛార్జీ మరియు సకాలములో
రవాణాకు
యం. జి. బ్రదర్సు
లారీ సర్వీసు ద్వారా
ఈ క్రింద కనుబరచిన కేంద్రములకు మీ సరుకులు పంపండి.
హైదరాబాదు - విజయవాడ - కర్నూలు - రాయచూరు - బళ్లారి - బెంగుళూరు - సేలం - ఈరోడు - కోయంబత్తూరు - మధురై - తిరుచినాపల్లి - తంజావూరు - మదరాసు మరియు ఈ మధ్యగల యితర 82 ముఖ్యపట్టణములకు
హెడ్డాఫీసు: ఎమ్మిగనూరు
(కర్నూలు జిల్లా)
తమిళనాడులో మా అసోసియేట్సు:
M/s హిందూస్తాన్ ట్రాన్సుపోర్టు
ప్రొప్రయిటర్సు: M/s ఎల్. జి. బాలకృష్ణ అండ్ బ్రదర్సు ప్ర. లి.,
కోయంబత్తూరు.

సతీమణితో శ్రీ ఏ. ఎస్. రామన్

ప్రసిద్ధపాత్రికేయుడు శ్రీ ఏ. ఎస్. రామన్

రచన: 'ప్రజాపతి'

పత్రికలలో, అనేకానేకరంగాలలో ప్రసిద్ధులైన వారి ప్రశంసలే జరుగుతూంటాయిగాని, వారి ప్రశస్తికీ, వారి కృషి సర్వులకూ తెలియడానికీ, చాలావరకు కారకులైన పాత్రికేయులను గూర్చిన ప్రశక్తి రావడం చాలా అరుదు. అట్టిది సంభవించినప్పుడు, ఆ పాత్రికేయుడు కేవలం బేనర్‌హెడ్‌లైనుకి అక్షరాలు లెక్కపెట్టుకొనే వాడేకాక, సంపాదకీయానికి పాలసీలుబేరీజు వేసుకొనే వాడే కాక, తనకు తానుగా ఒకరంగములో కొంతపేరూ, మరికొంత కీర్తిసంపాదించుకున్నవాడై ఉండవలె.

భారత దేశంలోనే కాదు, దాదాపు ప్రాచ్య దేశాలన్నిటిలోనే అనన్య ప్రచారంకలిగి, అటు జిజ్ఞాసువులకూ, ఇటు రైల్వే పఠితలకూ వారం వారం 'విధి' అయిన వార పత్రికకు (ఇల్లస్ట్రేటెడ్‌వీక్లీ ఆఫ్ ఇండియా)సంధై ఏళ్లపిన్న వయస్సులోనే సంపాదకులై, ఎనిమిది దశాబ్దాల ఆ పత్రిక చరిత్రలో అపూర్వమైన సంప్రదాయాలు ఏర్పరచి, అనేకానేక కొత్త శీర్షికలతో (ఆయన స్వయంగా వ్రాసే 'కెయిరాస్క్యురో'—వెలుగూ, నీడ—తో సహా)పఠితలలోత్సుకత రేకెత్తించి, పత్రికతో బాటు తనూ, తనతోబాటు పత్రికనూ పెంచుతూ వచ్చిన శ్రీ అవధానం సీతారామన్‌గారిని గూర్చి వ్రాయవలసి రావడానికి ఇదే కారణం.

విలాయితీ చదువుతో కొత్తగా అబ్బిన భావాల వల్ల ప్రాప్తించిన, మనదైన సర్వస్వాన్నీ తూలనాడేబుద్ధులు, స్వాతంత్ర్యానంతరం సాహిత్యాది ఇతర రంగాలలో నశించి పోయినా, లలిత కళారంగంలో అట్టే తిష్ట వేసుకుని, మనచిత్రకారుల పనితనాన్ని జగత్ ప్రసిద్ధులైన రెంబ్రాంట్, మిషెలాంజెలో, రఫేల్ల విన్నాణంతో పోల్చి, పికాసో, బ్రాక్, గ్రోసల సాధనతో చూచి, మనవారైన అమృతా షేర్‌గిల్, గగనేంద్రనాథటాగూర్, జైమినీరాయ్ వంటి వారి కృషిని కించిన్మాత్రంగా భావించే ఉదాసీనత మనల్ని పీడించే దశలో, వారి వర్ణచిత్రాలలో కనిపించే వైవిధ్యాన్ని, వారి రంగులలో వినిపించే రమణీయరాగాలనూ సాటివారి కోసం, పరాయి వారికోసం రీ డిస్కవర్ చేసి, భారతీయ కళాకారుల కుంచెలలోని కోటి రహస్యాలను వెలికి తీసి, విశ్వకళా విహాయసంలో మన ఆధునికులకు సైతంస్థానం కల్పించడమే జీవిత ధ్యేయంగా పెట్టుకొన్న కళాపిపాసి ఆయన.

ఈ నాడు, వర్తమాన కళాకారులైన కులకర్ణి, హెబ్బార్, చావ్డా, హైదరాజవంటి వారికి విశ్వవిఖ్యాతి లభించడానికేమి, వారి కుంచెలలో, వారి ఉలి మలపులో, విశ్వజనీనమైన అందాలూ, అనుభూతులూ ప్రోవులై, రేఖలై రూపులుదిద్దుకొన్నాయని ప్రపంచ కళా విమర్శకులు భావించడానికేమి శ్రీ రామన్ వంటి పిజ్ఞులు వ్రాసిన వ్యాసాలూ, చేసిన వ్యాఖ్యానాలూ చాలావరకూ కారణమని చెప్పాలి. ఆ బంగారానికి ఈ గోడ చేర్పు! ఆ ఆసరా లేకనే మన కళాకారులు చిన్న బుచ్చుకున్నది. అంతటి మహత్తరమైన కృషిచేశారు కనకనే ఆయన్ను గూర్చి వ్రాయవలసి వచ్చినది.

ప్రొద్దుటూరికి నాలుగు క్రోసుల దూరంలో కల్లూరు. ఆ ఊళ్లో అవధానం వారు సంపన్నులైన శ్రోత్రియుందారులు. తండ్రి కృష్ణముని గారు మహాజ్ఞాని. శ్రీ బాగ్ ఒడంబడిక సందర్భంలో, రాయలసీమ సౌహార్ద సంఘంలో సభ్యులు. రెండో చేతికి తెలియకుండా ఈవి చూపినదాత. ఫలితం—తన బిడ్డలకి పరాయివారు విద్యా బుద్ధులు చెప్పించవలసి వచ్చిన పరిస్థితి. తండ్రి కనుసన్నలలో, కట్టమంచి రామలింగారెడ్డి, గడియారం వేంకటశేషశాస్త్రి, దుర్భాక రాజశేఖర శతావధాని (మేనమామ), పుట్టపర్తి నారాయణాచార్యులు గార్ల శిష్యరికంలో, సాహచర్యంలో భాషా సాహిత్యాలపై అభిరుచి పెంచుకున్నారు. అధికారం సంపాదించుకున్నారు. స్కూల్‌ఫైనల్ చదువుతూన్ననాడే భారతిలో తన రచనలు ప్రచురించేవారు. 1938, 39 సంవత్సరాల నాటికే ఆయన వ్రాసిన రేడియో నాటికలుకొన్ని ప్రసారమయినయ్. తెలుగు భాష, తెలుగు సాహిత్యమూ అంటే ఒక ఆవేశం, ఒక ఉద్వేగం ముంచెత్తేవి. తెలుగు సాహిత్యంలో ఒక ఆధునిక మహా ప్రబంధంగా వెలసిన "సౌందరనందం" చదివారు.

"పండితుడైన బ్రాహ్మణుడు పామరుడైన నిషాదుడున్, ధరా
ఖండలుడున్ తదీయ శిబికావహుడున్, రణధూర్వహుండు, భీ
రుండును, వారు వీరనక రోయక యెల్లరు గూడి మాడి శ్రీ
ల్దండలు పట్టి పోదగిన దారి ప్రజాళికి జూపి చెప్పుచున్"

—చను బుద్ధదేవుని వ్యక్తిత్వం ఏర్చి పద్యములలోని అశేష జనానీకం శిరస్సున దాల్చింది. ఆ ఇతివృత్తాన్ని తమ రెండు కలాలనూ ఒక్కటిగా చేసి, సుందరీ నందుల కథతో జోడించి, అంతటికమనీయ గాథగా చిత్రించిన పింగళి, కాటూరి కవుల మహా కావ్యాన్ని సాహితీ రసికలోకం శిరాన దాల్చి వేసింది. సహజంగా శ్రీరామన్ కూడా కావ్యం చదివి ఉన్మత్తులయ్యారు. ఆ అపూర్వ అనువాదితో ఆయన లేఖిని నుంచి వెలువడిన 'ప్రబుద్ధాత్మ' అనే పన్నెండుపద్యాల ఖండకావ్యాన్ని చూసి, వాల్తేరులో బి. ఏ. ఆనర్సుచదివే రోజులలో శ్రీ పింగళి లక్ష్మీకాంతవర్యులు వెలిబుచ్చిన అభిప్రాయం శ్రీ రామన్‌కి కొండంత బలాన్నిచ్చింది. జ్ఞాపకం ఉన్నంతవరకు ఒక పద్యాన్ని మననం చేసుకున్నారు శ్రీ రామన్: "కాలసర్పము వేరు, పూవులవేరు, జ్వలిత దావాగ్నివేరు, భాస్కరుడు వేరు, యామినులు వేరు, మృత్యువక్త్రములువేరు, మలినకామమ్ము వేరు, ప్రేమమ్ము వేరు." (బుద్ధుడునందునితో) ఆ తర్వాత అనేక సాహితీ చర్చలలో ఈ చిన్ని కావ్యం పెద్దగా ప్రశంసించబడింది. అప్పుడే సౌందరనందాన్ని నాటికగా కూడా వ్రాసి భారతిలో ప్రచురించారు.

శ్రీ కందుకూరి ఈశ్వర దత్తుగారి సంపాదకత్వాన అలహాబాద్‌నుంచి వెలువడే "ట్వెంటియత్ సెంచరి", బందరునుంచి వచ్చే శ్రీరావు కోటేశ్వరరావుగారి 'త్రివేణి' పత్రికల్లో ఆ రోజుల్లోనే ఆంగ్ల వ్యాసాలు వ్రాయడం ఆరంభించారు.

చదువు ముగించుకొన్న తర్వాత ఢిల్లీ చేరుకొని అప్పుడైన శ్రీ నరహరిరావుగారి ప్రోద్బలంతో 1941 డిసెంబరులో విదేశ వ్యవహారాలమంత్రివర్గంలో చేరారు. కాని తన అభిరుచుల కా ఉద్యోగం సరిపడక మర్నాటి విషయం కూడా ఏమీ ఆలోచించకుండా 1943 లో రాజీనామా ఇచ్చి బయటకు నడిచారు. తర్వాత కొన్నాళ్లబాటు 'హిందూస్తాన్ టైమ్సు'పత్రికలో పనిచేశారు.

అయితే ఆయన జీవితాన్ని ఈ విధంగా మలచినది, రోరిక్, శైలేష్ ముఖర్జీవంటి ప్రసిద్ధ చిత్రకారుల సహకారంతో ఢిల్లీలో ఆయన స్థాపించిన 'అవర్ ఇండియా' అనే మాసపత్రిక. ఆ పత్రిక రెండు సంవత్సరాల స్వల్పకాలమే జీవించినా, రాజధానిలో దేశంలో కళా పక్షపాతులపై అది నెరపిన ప్రభావం అనల్పం. మేధావులను సైతం తల పంకింప జేసిన ఖ్యాతి పొందింది ఆ పత్రిక.

ఈ పత్రిక మూలంగా వర్తమాన భారతీయ చిత్రకారులతో ఆయనకి సంబంధం కలిగింది. అది క్రమేణా అవినాభావ బాంధవ్యం అయింది. 'టైమ్సు ఆఫ్ ఇండియా' దిన పత్రికకు ఆర్ట్ క్రిటిక్‌గా, ఆదివారం సంచికలో కాలమిస్టుగా ఆయన కళాకారులకు మరింత సన్నిహితులయినారు.

కవితా కన్యక గుణములు
కవి కన్న రసజ్ఞు డెఱుగు గవియే మెఱుగున్
భువిలోఁ గన్యక గుణములు
ధవు డెఱుగును గాక కన్న తండ్రే మెఱుగున్?

అన్నట్టు కవిత్వపు లోతులను నిశితంగాపరిశీలించి, విదళిత కదళీఫలంలాగా అందించడానికి సాహితీ విమర్శకుల అవసరం ఎంత వున్నదో, అతిసూక్ష్మచిత్రాలలోని అనంతత్వాన్నీ, విస్తారితవైన వర్ణ, కుడ్య చిత్రాలలోని వైశద్యాన్నీ, శిలల్లో మలచిన శిల్పాల అనల్ప సౌందర్యాన్నీ కళాకారుని భావన మేరకు—కొన్నియెడల ఆతని ఊహను మించి—విప్పి చెప్పగల విమర్శకుల అవసరమూ వుంది. చిత్రకారునికి సాహితీ ప్రతిభ, సాహితీ పరునికి చిత్రకళాభిజ్ఞ అకలిగి, రంగులలో కవితలూ మాటలలో చిత్రాలూ మలచ గలిగిన జార్జి ఫెట్ వంటి వారి చిత్రాలలో కూడా మర్మీభూతమై వున్న మాధుర్యాన్ని మనకు చెప్పడానికి కళా విమర్శకుల సాయం అవసరం. వర్తమాన కళాకారుల 'ప్లాస్టిక్ గాన్స్' వివరించి చెప్పి, వారి ప్రజలకి మధ్య వారధి కట్టారు కనుకనే ఆయన కళాకారులకు సారధి, నెచ్చెలి, అనుగు మిత్రుడు. ఆధునిక భారతీయకళారీతులనుగూర్చి పాశ్చాత్యదేశాల పత్రికలలో('స్టూడియో'వంటివి) వ్రాస్తూ, ప్రసిద్ధులైన మన కళాకారుల కృషిని వారికి పరిచయం చేయడమనేది ఇప్పటికీ కొనసాగుతూనే వుంది.

మొదటి జనరల్ ఎన్నికలను సమీక్షిస్తూ, ఒకానొక విదేశ పత్రికలో ఆయన వ్రాసిన వ్యాసంలో కాంగ్రెసు పార్టీకి అంతగా రుచించని అంశాలు కొన్ని ఉన్నందున, అధికారులతో అభిప్రాయ భేదం వచ్చి, సమాచార, ప్రసారమంత్రివర్గం తాలూకు పబ్లికేషన్సు డివిజన్‌లో తమ ఉద్యోగానికి రాజీనామాఇచ్చి, 1953 మార్చిలో, 'ఇల్లస్ట్రేటెడ్ వీక్లీ ఆఫ్ ఇండియా'కి సహాయ సంపాదకునిగా బొంబాయి వెళ్లారు. రెండు నెలల తర్వాత, సంపాదకుడు సి. ఆర్. మాండీ యూరోప్ వెళ్లినందున, తాత్కాలికంగా ఆపదవిని తాను నిర్వహించిన తీరు, సంపాదకునికీ, యాజమాన్యవర్గానికీ ఎంతో సంతృప్తి కలిగించగా మరోసారి అట్టే అవకాశం లభించింది.

అంతకుపూర్వంనుంచీ, శ్రీ రామన్ కృషిపట్ల ఎంతో ఆసక్తి చూపుతూ వచ్చిన సి. ఆర్. మాండీ సంపాదక పీఠం మీద శ్రీ రామన్‌ని తనకు వారసునిగా ఎంచుకొని, తాను పదవినుంచి విరమించడానికి ముందే ఆ బాధ్యతలు ఆయనకు అప్పగించారు. 1959 ఏప్రిల్ నుంచీ శ్రీ రామన్ 'వీక్లీ' కి సంపాదకు లయ్యారు.

అంతకు పూర్వం వరకూ కేవలం పాశ్చాత్య వాసనతో, ఆ తీరులూ, ఆ తరహాలూ వరించిన వారికే ఆ పత్రిక పఠనీయంగా వుండేది. మరి ఇప్పుడు, ఈ కవరు నుంచి ఆ కవరు దాకా భారతీయత వివిధ ప్రాంతాల వారి సంస్కృతి, సాహిత్యం పరిచయం చేస్తూ, పరస్పర సుహృద్భావం, భావ సమైక్యత సాధించడానికి తోడ్పడుతున్నారు. భారతీయ భాషల్లో వస్తూన్న అత్యుత్తమ కథల అను వాదాలను ప్రచురిస్తూండడంవల్ల' ఇతర దేశాలవారికి మన కథానిక వర్తమాన స్థితి తెలుస్తోం'దని ఆయనఅన్నారు. ఇలాటి కొన్ని కథలను అక్కడ ప్రచురించిన కథాసంపుటాలలో చేర్చారని కూడా ఆయన చెప్పారు.

మొదటి భార్య బళ్లారి వాస్తవ్యులు శ్రీ రూపనగుడి నారాయణరావుగారి కుమారై సీతాలక్ష్మి, రూపేచలక్ష్మి, క్షమయాధరిత్రి. శ్రీ రామన్ తలపెట్టిన అనేకానేక కార్యకలాపాలలో కార్యేషుదాసీ, కరణేషు మంత్రిగా ఆయన అండ నిలిచి, 1959 లో ఒక అగ్ని ప్రమాదానికి లోనై అకాల మరణం పొందారు. అవధానం సీతాలక్ష్మిఅనే పేరుతో ఆమెనాటికలు వ్రాసేవారు.

తరువాత, అనేక సందర్భాలలో తమ అమూల్యమైన సలహాలనిచ్చి వాత్సల్యం చూపిన డాక్టర్ రాధాకృష్ణన్ సూచన ప్రకారం తిరిగి వివాహం చేసుకున్నారు. శ్రీమతి జయవాణి ప్రసిద్ధ గాయనీమణి. సుప్రసిద్ధులైన సంగీత విద్వాంసులు ఆలత్తూర్ సోదరుల శిష్యురాలు.

ఇటీవల గ్రంథ రూపంలో వచ్చిన 'టేల్స్ ఫ్రమ్ ఇండియన్ మైథాలజీ' ప్రతిని అందిస్తూ "ఈ పుస్తకాన్నిగూర్చి రాజాజీ ఏమన్నారో

(మిగతా 4 వ పేజీలో)

స్వాతంత్ర్య ప్రభా

ఆంధ్రాణాం ప్రభయా ప్రభావిత మహో
వైరాజ్యలగ్నం మనః
గైర్వాణీ మనుసృత్య సాదరకథా
సంద్రుబ్ధ భద్రాయితం
భూయా ద్వ్యాసురభారతీపదరజః
పూతం విభూత్యాశ్రయం
స్వాతంత్ర్యాదరమేదురం పరదురా
ప్రస్పంది తత్త్వం సదా॥

—శ్రీ మాధవరామశర్మ

హెడన్సా

మూలవ్యాధుల
నుండి
త్వరితగతిని
నిరపాయముగ
నివారణ
కలిగిస్తుంది
హెడన్సాలో స్వర్ణక్షారము పోగొట్టు మందులేవీ లేవు—బట్టలకు మరకకాదు.
DZ-1285 TG

ప్లాస్టిక్
సంచులు
తినుబండారములు, బట్టలు, కెమికల్సు, మెషినరీ వగైరా భద్రపరచుటకు పోలిథిన్ (ప్లాస్టిక్) సంచులనే వాడండి.
ఇవి అన్ని సైజుల్లోనూ తయారుచేయబడుచున్నవి.
★
జనతా ప్లాస్టిక్ ఇండస్ట్రీస్
ప్రొప్రయిటరు:
నాళం రామలింగయ్య, ఫోన్: 221
గాంధి వారి వీధి :: కాకినాడ.

మీరు గీప్ కొంటే నాణ్యమైనది కొంటున్నారు.
గీప్ టార్చీలు
* శ్రేష్ఠమైన ఇత్తడితో తయారైనవి
* ఉత్తమమైన క్రోమియం ఫినిష్
* ఇతర ఏ శ్రేష్ఠమైన దానితోనైనా సమానమైనది

STERLING-GF-10
SHERVANI ENTERPRISE
GEEP TORCH
గీప్ ఫ్లాష్ లైట్ ఇండస్ట్రీస్ లిమిటెడ్, అలహాబాద్.



THE HOUSE OF DYER MEAKIN
ESTD 1855

కోప్ ఫాబ్రిక్సు

చేనేత వస్త్రాలు

నూతన డిజైన్లలో చీరెలు, జాకెట్టు గుడ్డలు, షర్టింగులు, దుప్పట్లు వగైరాలు.

చలువచేసి, క్యాలండరు చేయబడిన మల్లులు, లాంగ్‌క్లాత్, కలరు పాప్లిను, మజిన్లు, చెక్ షర్టింగులు కొత్తగా విడుదలైనవి.

* పక్కా రంగులు * ఎక్కువ మన్నిక
* సరసమైన ధరలు

రూ 1 కి 5 నయాపైసలు రిబేటు ఇవ్వబడును.

ఆంధ్రప్రదేశ్ అంతటాగల మావిక్రయశాలలో లభించును.

ఆంధ్రదేశ చేనేత సహకార సంఘము లిమిటెడ్
విజయవాడ-2

మీరు యదార్థమును తుడిచివేయ జాలరు...

చాలా ఎక్కువ మంది జనులు ఆర్యన్ షేవింగ్ బ్రష్ వాడ మొదలిడుచున్నారు. ఎందుకనగా అది మన్నటి కొరకు నిమిత్తం ఎక్కువ కుదురును గలిగించుచున్నది. అది చాలాకాలం ఉపయుక్తమగుటకు ఎన్నికైన శ్రేష్ఠమగు నైలన్ కుంచెలు దాని నిర్మాణంలో ఉపయోగించబడినవి. అది ఎంతో బిగువైనది మరియు వాడుటకు అనుకూలమైనది.

ఆర్యన్ షేవింగ్ బ్రష్
గుణమునుబట్టి అమ్మకమగుచున్న బ్రష్
మీ ఎన్నికకు తగినట్టి అనేక వివిధ శకములు మరియు సైజులలో లభించుచున్నవి.

Aryan

మీ పళ్లను అతి తెల్లగాను, అతి కాంతిగాను శుభ్రపరచు కొనుటకు ఆర్యన్ టూత్-బ్రష్ వాడండి.

ఆంధ్ర రైతాంగానికి

స్వాతంత్ర్య దినోత్సవ అభినందనలు

మావద్ద అన్నిరకముల రష్యన్ ట్రాక్టర్లు (డి టి-14B; 14 నుంచి 18 హెచ్.పి.) డిటి-28; 28 నుంచి 32 హెచ్ పి MTZ. 5L బైలారస్ 45 హెచ్. పి. అమ్మకమునకు మావద్ద రెడీ స్టాకులో వున్నవని సంతోషముతో ప్రకటించుచున్నాము. ప్రతి ట్రాక్టరుతో ఒక సెట్టు స్పేర్సు మరియు టూల్సు ఉచితముగా ఇవ్వబడును.



ట్రాక్టర్లకు కావలసిన అన్ని రకముల పనిముట్లు, ట్రయిలర్లు సరసమైన ధరలకు సప్లయి చేయబడును.

స్పేరుపార్ట్సుకు, సర్వీసింగుకు గ్యారంటీ గలదు.

వివరాలకు:

నవభారత్ అగ్రికల్చరల్ అండ్ కమర్షియల్ కార్పొరేషన్

Phone: 1199. పోస్టు బాక్సు నెం. 365 Gram: AGRICULT.
ప్రకాశం రోడ్, విజయవాడ-2.
బ్రాంచి: సబేదార్ పేట, నెల్లూరు.
సబ్ డీలర్లు: రైతు అండ్ కో., 1/7/1072 ముషీరాబాద్, మెయిన్ రోడ్, హైదరాబాద్.
మెసర్సు నవోదయ భారత్ కిసాన్ ఇండస్ట్రియల్ సర్వీస్, వల్లభాయ్ వీధి, కాకినాడ.
సర్వీసింగ్ స్టేషన్: శ్రీ దుర్గా ట్రాక్టర్ వర్క్సు, ట్రంకురోడ్, కడప.

తెలుగునాటక పరిణామ చరిత్రలో వినూత్నఘట్టము

ప్రసన్నరాఘవ నాట్య ప్రబంధము

రచన:
శ్రీ బి. రామరాజు

సంస్కృత నాటకములు తొలుదొల్త తెలుగులో నేరీతిగా నవతరించినవో విజ్ఞు లెరుగుదురు. శృంగార శాకుంతలము, ప్రబోధ చంద్రోదయము మున్నగు తెలుగు ప్రబంధములకు సంస్కృత మూలములు నాటకరూపమున గలవు. ఆ నాటకములు తెలుగులోకూడ నాటకములుగా నేల యనువదింపబడలేదో పలువురు విమర్శకులు పలువిధములుగా సమాధానములు చెప్పియున్నారు. ఇదమిత్థమని తేల్చిచెప్పుటకుగల కారణ మింతవరకును తెలియలేదనియే నా నమ్మకము.

ఇది యిట్లుండగా పూర్వకాలపు సంస్కృత నాటకానువాదము మరియొకటి నాకు లభించినది. సంస్కృతమున జయదేవుడు రచించిన ప్రసన్న రాఘవ నాటకమున కిది యాంధ్రానువాదము. అర్వాచీనులగు కొందరు మహాకవులీ సంస్కృత నాటకమును తెలుగులో యథాతథముగా నాటకముగనే యనువదించియున్నారు. కాని నాకు లభించిన యనువాదముమాత్రము అటు ప్రబంధము గాదు, ఇటు నాటకమును గాదు. ఇది మధ్యే మార్గముగా నున్న యనువాదము. మిక్కిలి కవి దీనిని నాట్యప్రబంధ మనినాడు. అనగా దీనిలో అటు నాటకలక్షణములును, ఇటు ప్రబంధలక్షణములును కలియగలుపుగా నున్నవి. మన నాటకపరిణామమున నిది యొక క్రొత్తమెట్టుగా భావించుచున్నాను. ముందుగా కవికాలాదులనుగూర్చి తెలిపి, యటుతరువాత నాట్యప్రబంధమునుగూర్చి మనవిచేయుదును.

ఈ ప్రసన్నరాఘవ నాట్య ప్రబంధమునకు కర్త బొడ్డుచెర్ల చిన తిమ్మయ మంత్రి కుమారుడు. కృతిభర్త నంద్యాల తిమ్మరాజు. శ్రీకృష్ణదేవరాయలవారితో చదరంగమాడుచు వేయార్లు పందెముగొనుచు నుండిన బొడ్డుచెర్ల తిమ్మనయో, ఆతని కుమారుడో ఈ నాట్య ప్రబంధమునకు కర్త. కీ. శే. వేటూరి ప్రభాకర శాస్త్రిగారు సంకలనముచేసిన చాటుపద్యమణి మంజరి (1925) ప్రథమభాగమున నిట్లు కలదు (పుటలు 155—156)

“రాయలకు జదరంగపు కొత్తులువేయు టయందత్యంతాసక్తి యుండెడిదట. బొడ్డుచర్ల చినతిమ్మన యను కొప్పోలుకరణము కవీశ్వర దిగ్దంతి యను ప్రతిష్ఠగలవాడై శ్రీకృష్ణ రాయలతో జదరంగమాడుచుండెడువాడు. శ్రీకృష్ణరాయలపక్షమున నెంద రాలోచించి యెత్తువేయుచున్నను నీతడొక్కడే యెదురెత్తు వేసి యాటగెల్చుచు వేయార్లుపందెము గొనుచుండెడివాడట! ఆతనిశక్తికి సంతోషించి కొప్పోలు గ్రామమునకు కృష్ణరాయపుర మను నామమేర్పరచి రాయలు సర్వాగ్రహారముగా నాతనికి ధారవోసెను” —

పై వాక్యముల తరువాత శ్రీ ప్రభాకర శాస్త్రిగారు రెండు చాటువు లుట్టంకించినారు. అవి యివి:

క. శతసంఖ్య లొక్కటైనను
సతతము శ్రీకృష్ణరాయ జగతీపతితో
జతురంగమాడి గెల్చును
ధృతిమంతుడు బొడ్డుచర్ల తిమ్మన బళిరే.

ఉ. ధీరుడు బొడ్డుచెర్ల చిన
తిమ్మనమంత్రి కుమార డంచితా
కారుడు సత్కళావిదుడు
కౌశికగోత్రుడు పద్మనేత్ర సే
వారతబుద్ధి నందవర
వంశ్యుడు సత్కవిలోకనాథు డా
చార సమగ్ర వర్తనుడు
చారువచస్స్ఫూర్తి నొప్పువా డొగిన్.

పై రెండుపద్యములందలి వ్యక్తు లభిన్నులా? లేక తండ్రికొడుకులా? యనుసందేహమునకెడము గలదు. మొదటి పద్యమున బొడ్డుచెర్ల తిమ్మన యని యుండగా రెండవపద్యమున చినతిమ్మన మంత్రికుమారుడని కలదు. అన్నదమ్ములు, తండ్రికొడుకులు, ఏకనామధేయు లైనపుడు పెద్ద, చిన్న యను గుర్తుతో వారిని చెప్పుట సాధారణము. శ్రీకృష్ణదేవరాయలు, బొడ్డుచెర్ల తిమ్మన, చదరంగములతో సంబంధముగల మొదటి పద్యము చాటుపద్య మగును. రెండవ పద్యము మొదటిదానివంటిది కాదు. కేవలము చిన తిమ్మనకు సంబంధించినది. ఈ పద్యము కొంచె మార్పులతో ప్రసన్న రాఘవ నాట్య ప్రబంధమున నీవిధముగా గలదు:

“ధీరుడు బొడ్డుచెర్ల చిన
తిమ్మయ మంత్రి కుమారు డంచితా
కారుడు సత్కళావిదుడు
కౌశికగోత్రుడు పద్మనేత్ర సే
వారతబుద్ధి నందవర
వంశ్యుడు ప్రాకవిలోకనాథు డా
చార సమగ్ర వర్తనుడు
సారవచోనిధి యున్న వా డొగిన్.” —

ప్రసన్న రాఘవ నాట్యప్రబంధమందలి పద్యమే చాటుపద్యమణిమంజరియం దుండుట మిక్కిలి విచిత్రమైన సంఘటనము. శ్రీ ప్రభాకర శాస్త్రిగారి కిది యెట్లు లభించినదో యెక్కడ లభించినదో తెలియదుకాని, దీనికిని నాట్యప్రబంధమునకును గల సంబంధము, దీనికిని చదరంగమునకును గల సంబంధమునకంటె ప్రకృష్టము మరియు సుచితముగా నున్నది. తిమ్మయ, చినతిమ్మయ వ్యక్తు లభిన్నులో, భిన్నులో చెప్పుట కష్టము. నేను మాత్రము వీరు తండ్రికొడుకులై యుందు రనుకొనుచున్నాను. దీనికి కారణము కృతిభర్త యగు నందేల తిమ్మరాజు శ్రీకృష్ణదేవరాయలకు చాలకాలము తరువాతవా డగుట.

నందేల తిమ్మరాజు ఆరవీటి బుక్కరాజునకు అబ్బలదేవియందు కలిగినవారిలో ఆరవవాడు. కళాపూర్ణోదయ కృతిభర్తయగు కృష్ణరాజును, ప్రసన్నరాఘవ నాట్యప్రబంధ కృతిభర్తయగు మన నందేల తిమ్మరాజును అన్నదమ్ములమనుమలు. కనుక సమకాలీను లగుదురు. కళాపూర్ణోదయమున కృతిభర్త వంశావతార మెట్లు వర్ణింపబడినదో ఈ నాట్యప్రబంధమునగూడ అటులే వర్ణింపబడినది. ఎవరికోవారిగురించి వా రధికముగా పొగడికొనిరేగాని క్రమమున భేద మేమియు లేదు. కనుక కృష్ణదేవరాయలతో చదరంగమాడినవారు బొడ్డుచెర్ల తిమ్మన యనియు, ఆతని కుమారుడు చినతిమ్మన యనియు, నీతడే ప్రసన్నరాఘవము నాంధ్రీకరించినవాడనియు నాయూహ. ఈతడు తిమ్మరాజు నర్ధాసన మలంకరించినట్లుగా చెప్పుకొన్నాడు. పీఠికలోగల విషయములను కృతిభర్త వంశావతారపు వివరములును విస్తరభీతిచే విడుచుచున్నాను. ప్రసన్నరాఘవ నాటకమును రచించిన జయదేవుని కాలమును గూర్చియు వివాదములున్నవి. ఆ వివాదములను తీర్చుటక మన యాంధ్రీకృత నాట్యప్రబంధము మిక్కిలి తోడ్పడును. ఆ విషయము లిట యప్రస్తుత మగుటచే వానిని విడుచుచున్నాను.

సంస్కృతమున ప్రసన్నరాఘవము ఏడంకముల నాటకము. తెలుగులో కూడ ఏడంకముల నాట్య ప్రబంధము. తెలుగులో తక్కిన ప్రబంధముల వలె ఆశ్వాసవిభజనముగాక ఈ నాట్యప్రబంధమున అంకవిభజనమే కలదు. మూలమున పాటింపబడిన అర్థోపక్షేపకాదులనాట్య ప్రబంధమునను పాటింపబడినవి. అటులే పాత్రప్రవేశములును, నిష్క్రమణములును స్వగతములును ఆకాశభాషితములును, నాంది ప్రస్తావనములును ఉన్నవి యున్నట్లుగా నాట్య ప్రబంధమున నిరూపింపబడినవి. కాని మూలమునగల వచనసంభాషణములు గూడ అధికముగా పద్యబద్ధములై పోయినవి. నాట్య ప్రబంధమున వచనభాగములు లేక పోలేదు. వాని సంఖ్య చాల తక్కువ. అధికభాగము పద్యములే అనిన, నావుడు, అనవుడు, ఇట్లనియె—వంటి కవివచనములు లేకున్నచో నిది యచ్చపు నాటకానువాదమై యుండును. ఈ కవి వచనములతో నిది నాట్య ప్రబంధమై పోయినది. అనువాదవిధానముగూడ అటనట కొంతమూలాతిశాయిగా నున్నది. దీనికి కారణము మూలమున గల చిన్న చిన్న వచన సంభాషణము లనువాదమున పద్యములుగాగూర్చ బడినందున గణములు నింపుకొనుటకో, పాద పూరణమునకో మూలాతిశాయి భావములు చేరిపోయినవి. కొలది యుదాహరణములతో నీ విషయమును తేటపరతును.

ఆరంభమున గల మూడుశ్లోకములును మూడు పద్యములుగా ననువదింపబడినవి. కాని [illegible] కృతిభర్త [illegible] నందేల తిమ్మరాజా స్థానము కల్పించు కొన్నాడు.

ప్రథమ శ్లోక మిది.

“చత్వారః [illegible]
రత్నాంగులిశ్రేణయః
శ్రియః శోణసరోజకోశరుచ
స్తే శార్ఙ్గిణః పాణయః
భాలే స్వర్ణభువో లిఖన్తి యుగప
ద్యే పుణ్యవర్ణావలీః
కస్తూరీమకరీః పయోధరయుగే
గణ్డద్వయే చ శ్రియః”

దీని అనువాద మీ తీరుగా నున్నది.

“శ్రీలలనాకపోలకుచ
సీమల కుంకుమరేఖ లబ్జభూ
భాలములం ద్రపుణ్య లిపి
పంక్తుల నొక్కట వ్రాయుచుం బ్రవా
ళాలఘురేఖ నొప్పు హరి
హస్తచతుష్టయ మిచ్చుగాత నం
దేల నృసింహ భూరమణు
తిమ్మ నృపాలున కీప్సితార్థముల్.”

నాందీశ్లోకములతరువాత మూలమునగల—“నాంద్యంతే. సూత్రధారః—పరితో విలోక్య సహర్షమ్” అను కవివచనములకు నాట్యప్రబంధమున “నాంద్యంతంబున సూత్రధారుండు నలుదిక్కులుం గనుంగొని హర్షోత్కర్షంబున” అని కలదు. మూలమున సూత్రధారు డీ పట్టున పలికిన దీర్ఘవచనము నాట్య ప్రబంధమున నొక సీస పద్యముగా చెప్పబడినది. అటుతరువాత పారిషద వర్ణనమును బురస్కరించుకొని నందేల తిమ్మరాజు నాస్థానవైభవము గద్యమున వర్ణింపబడినది. ఆ వచనభాగము చివరన నాట్యప్రబంధ రచయితప్రసక్తి యిట్లున్నది:

“అమ్మార్ధాభిషిక్తు సర్ధాసనంబున” అటుపై
“ధీరుడు బొడ్డుచెర్ల చిన
తిమ్మయు మంత్రికుమారుడు”

అను పద్యమును, దాని తరువాత వచనమును గలవు. ఆ వచన మిట్లున్నది:

“ఏమి వర్ణింపదొడంగినవాడో యని యాకర్ణించునెడ నతం డా రాజచూడారత్నంబునకు జగత్ప్రసిద్ధంబుగా ప్రసన్నరాఘవం బను మహానాటకం బంధ్ర నాట్యప్రబంధంబుగా ననుసంధించి యంకితంబు గావించి తదీయవంశావతారంబు వర్ణింపందొడంగి” యని యింకను కొంత సాగి కృతిభర్త వంశావతారము విపులముగా డెబ్బదిరెండు గద్య పద్యములందు వర్ణింపబడినది. ఇదియంతయు మూలాతిశాయి విషయము. వంశావతారవర్ణనము తరువాత నాటకమందలి సంభాషణములు యథోచితముగా ననువదింపబడినవి. ప్రస్తావన ముగిసిన తరువాత నాట్య ప్రబంధమున “ఇది ప్రస్తావన” యనియును విష్కంభము తరువాత “ఇది విష్కంభము” అనియును పేర్కొనబడినవి. సప్తమాంకము చివరన సీతారామలక్ష్మణులు సుగ్రీవ విభీషణులతో అయోధ్యాపురము ప్రవేశించు సమయమున నయోధ్యాపురవర్ణనము 25 గద్యపద్యములందు గలదు. ఇదియును మూలాతిశాయి వర్ణనమే. ఈ వర్ణనము మన తెలుగు ప్రబంధములందలి పురవర్ణనమును బోలి కవి సమకాలీనపరిస్థితుల ప్రతిబింబముగా నున్నది. ప్రథమాంకమునగల కృతిలోని [illegible] మరియు [illegible] మాంకమునగల అయోధ్యాపురవర్ణనము పూర్తిగా మూలాతిశాయులు. తక్కినచోట్ల కొంచె గానబడు మూలాతిశాయులు చిన్న వచన సంభాషణములను పద్యములందు గూర్చుటవలన కలిగినట్టివి. అవి శృంగార నైషధ మందలి మూలాతిశాయివర్ణన లట్టివి.

మన ప్రబంధములందువలె ఈ నాట్య ప్రబంధమున ఆశ్వాసాంతగద్యములు లేవు. కేవల మొక్క కందపద్యము ప్రతియంకము చివరను గలదు.

క. నందేల తిమ్మరాజ పు
రందరచిప్పె ప్రసన్న రాఘవనాట్యా
మంద ప్రబంధరాజము
నం దేగు నంకమయ్యె నార్యనుతమ్మై.

ఈపద్యమే అంకసంఖ్య మార్పుతో అన్నియంకముల చివరన గలదు.

ఈవిధముగా నాటకలక్షణములును, ప్రబంధలక్షణములును గలిగిన ప్రసన్న రాఘవ నాట్య ప్రబంధము మన తెలుగునాటకపరిణామ చరిత్రలో నొక వినూత్నఘట్టమని మనవిచేయుచున్నాను.

ఈతాళపత్ర గ్రంథము మిక్కిలి శిథిలావస్థలో నున్నది. దీనివయస్సు దాదాపు మూడు నూర్లేండ్లుండును. ఇట్టి యమూల్యకృతు లింకెన్ని కాలగర్భమున గలిసిపోయినవో!

THE ARYA VAIDYA SALA KOTTAKAL

వైద్యరత్నం పి. యస్. వారియర్
ఆర్యవైద్యశాల, కొట్టాకల్
(కేరళ స్టేట్) స్థాపితము: 1902

రిజిష్టర్డు ట్రేడ్‌మార్కు
హెడ్డాఫీసు: కొట్టాకల్—రైల్వేస్టేషను, తిరూర్. ఫోన్: 44 (తిరూర్)

బ్రాంచీలు:

1. కోజికోడ్	ఫోన్ నం. 2155	కల్లయిరోడ్
2. తిరూర్	ఫోన్ నెం. 31	స్టేషన్ రోడ్
3. పాలఘాట్	ఫోన్ నెం. 104	వడకంతార
4. పాలఘాట్	సేల్సుడిపో	బి. బి. రోడ్
5. ఎర్నాకులం	ఫోన్ నెం. 674	మహాత్మాగాంధీరోడ్
6. త్రివేండ్రం	ఫోన్ నం. 3924	స్టాచూరోడ్
7. ఈరోడ్	ఫోన్ నం. 172	మునిసిపలు బస్‌స్టాండ్

ప్రమాణీకరణమైన శుద్ధ ఆయుర్వేద ఔషధములు, వైద్య నిపుణుల సలహా, కొట్టాకల్‌లోని మా హెడ్డాఫీసులందును, బ్రాంచీయందునులభించును. కొట్టాకల్‌లోని మా చీఫ్ ఫిజిషియన్‌చే జాబులద్వారా వైద్యసలహా యివ్వబడును. ప్రత్యేక తైలచికిత్స మొదలైనవి మా చీఫ్ ఫిజిషియన్ ఆజమాయిషీక్రింద దిగువచోట చేయబడును.

గోల్డెన్ జ్యూబిలీ నర్సింగ్ హోం, కొట్టాకల్.
మేనేజింగ్ ట్రస్టీ.

మేము రోడ్డుమీద పెట్టిన దినోత్సవమును జరుపుకుంటున్నాము

1,00,000th

HERO “the better” Bicycle
పండుగ దినము



ఆధునికమైన మా ఫ్యాక్టరీలో విదేశములలో శిక్షణ పొందిన యింజనీర్లు, సాంకేతిక ప్రవీణుల పర్యవేక్షణక్రింద నిర్మింపబడిన హీరో సైకిల్ నిజంగా విశిష్టమైన బైసికిల్.

శ్రీ హీరో సైకిల్ ఇండస్ట్రీస్ లూధియానా

Sole Selling Agents :—
MUNJAL SALES CORPORATION
730, Industrial Area B, Ludhiana

నా పాత డైరీలోనుంచి

(1 వ పేజీ తరువాయి)

కలవడిపోయి, తలుపు తెరిచిననాడూ గిలిగిలా గింజుకుంటున్నావ్!”

“కాదు. విను. రాత్రి టాంగాలో కొంప చేరుకోడం కష్టమైపోయింది. జవాను మీరా సాయిబు నెవరో పొడిచేశార్ట! స్కూలుకు వెళ్ళిన హిందీ మాస్టర్ రామతీర్థులుగా రింతకీ బతికి బైటపడ్డారో లేదో.... మతకలహాలను ప్రత్యక్షంగా చూస్తున్నా. ఎక్కడ చూచినా, “హరహర మహాదేవ్”— “అల్లాహో అక్బర్” — “హిందూస్థాన్”— “పాకిస్థాన్” అరుపులు. గుండె దిగజారింది. కాయితం కలం పుచ్చుకున్నా.

దాహార్తికి మా గుండెల రక్తం
త్రాగిన చల్లనితల్లీ! వీవా,
యుగయుగాల బానిస బంధాలను
తెగనరికిన స్వాతంత్ర్య దేవతవు!

రాకరాక వచ్చిన నీ రాకకు
రణభేరి మ్రోగిన దేమమ్మా!
భారతాంబ పావన శుభదేహం
బ్రద్దలుగా పగిలిన దేమమ్మా!

రాజులేని యీ రణరంగంలో
రథసారథి చేజిక్కని వాజులు,
మతపిశాచి రక్తపు పంజాతో
మతిచెడి చిక్కిన మానవ యూథం!

మానరక్షణకు ప్రాణం, విడిచిన
హైందవ యువతుల 'హాహా' కారం,
ప్రాణరక్షణకు పట్నం విడిచిన
తురుష్క యువతుల దీనాలాపం,

నీ నన్నయలూ, నీ తిక్కనలూ
పాడిన పాటకు పాడె కట్టినవి!
“నమో! నమో! హరహర మహదేవా!”—
“నహీ! నహీ! అల్లాహో అక్బర్!”—

“కాదు. కాదు. కాదు. కాదు. కాదోయ్”!
“అవును. అవును. అవును. అవును.”—
అవునిక

మరతో 'మనిషి'ని మైత్రం చేసే
'మనిషి' మతానికి మరం బొమ్మమరి!

• • •

అగస్టు 15 — 1952. రాజఘాట్‌లో ఇసుకవేస్తే రాలకుండా జనం. గజేంద్ర మోక్షంలా గాంధీ మనదేశా న్నాదుకున్నారు. “ఈశ్వర్ అల్లా తేరేనామ్” మహామంత్రాన్ని మన కొప్పజెప్పిన మహాత్ముడు మనకే దూరమై పోయాడు.

కరినిబట్టిన మకరి
కలకాల ముండునా,
చక్రధరు లెవ్వరో
చించివెండాడరా!

శశిదిన్న రాహు వది
శాశ్వతం కాదోయి.
పూర్ణచంద్రుని ప్రభలు
పునరుజ్జ్వలిస్తాయి.

ఆలయంలో గంట
లెవరు పలికించిరో!
కాళికా విగ్రహం
కదలి మార్మోగింది...
కాని!

ఈ జ్యోతి విరజిమ్మె
నే దీపశిఖ లహో!
తమ్ముతా కాల్చుకుని
తమస్సును మ్రింగినవి!

• • •

అగస్టు 15 — 1960. ఇవ్వాళేమీ రాయబుద్ధేయడంలా. మనస్సులో వుత్తేజం, అగ్గి ఆరిపోయినై. ఎక్కడ చూచినా అశాంతి. నిస్పృహ.

• • •

అగస్టు 15 — 1961. అసమర్థుల జీవితాల్ని ఆదర్శాలు పీడకలల్లా బాధిస్తున్నాయి. డైరీ రాయడం మానేస్తున్నా. మళ్లీ అగస్టు పదిహేనుకి పద్యాలు కూడా రాస్తానో రాయనో...

తేవమ్మా పోయిన మా ధైర్యం.
కావమ్మా! స్వాతంత్ర్యదేవతవు?!
విసిగి విసిగి వేసరిన మా ప్రజల
ముసుగు తెరలు ఛేదించాలమ్మా.
వెలిగి, వెలిగి ఆరిన దీపాలను
వెదకి తిరిగి జీవం పోయమ్మా.
నవభారత దివిలో కుబేరులకు
హాళికులే అప్పివ్వాలమ్మా.
జయభారత శంఖం పూరించిన
జనులే, యింద్రులు కావాలమ్మా.

శ్రీ ఎ. ఎస్. రామన్

(3 వ పేజీ తరువాయి)

చూడండి' 'అన్నారు. “మీరు నా మహాభారతాన్ని నీడలోనికి నెట్టారు” 'అన్నది అక్షరాలా నిజమనిపిస్తుంది' పేజీ తరువాత పేజీ చదువుతూంటే. జార్జికీట్ చిత్రాలూ, డాక్టర్ రాధాకృష్ణన్ ఉపోద్ఘాతం వున్న అందమైన ఈపుస్తకం ముద్రణకి ప్రభుత్వ పురస్కారంకూడాలభించింది.

ప్రపంచమంతటా పర్యటించారు. అయా దేశాలలో తాను కన్నవీ, విన్నవీ కూర్చి అనేక వ్యాసాలు వ్రాశారు. ఈ వ్యాసాలు త్వరలోనే ఒకానొక లండన్ ప్రచురణ సంస్థ ద్వారా, 'రిఫ్లెక్షన్స్ అండ్ రెస్పాన్సెస్' అనే పేరుతో గ్రంథరూపంలో అచ్చు కానున్నాయి.

కళారంగంలో దాదాపు ఒకటిన్నర దశాబ్దంగా పొందిన అనుభవాన్ని, గడించిన అభిజ్ఞతనూ ఊతగా గొని, భారతీయ కళా రీతులను గూర్చి కూలంకషంగా,సచిత్రంగా వ్యాఖ్యానించే గ్రంథాన్ని వ్రాయ బోతున్నానని శ్రీ రామన్ అన్నారు. 'ఏస్పెక్ట్స్ ఆఫ్ ఇండియన్ ఆర్ట్' అనే ఈ ఉద్గ్రంథంలో భారతీయ కళల్లోని వర్తమాన రీతులను గూర్చి, ఆధునిక చిత్రకళను గూర్చి విశేషించి చర్చిస్తారట.

పొట్టిగా, పచ్చగా, హుందాగా, నల్లఫ్రేము కళ్లద్దాలతో, ఒత్తి దువ్విన పక్కపాపిడితో, సూటు బూటుతో, ప్రసన్నవదనంతో, తొణకని నిండుతనంతో నావైపు చూస్తూ “అసలు నాపేరు సీతారాముడు. తెలుగులో రచనలన్నీ ఆ పేరుమీదనే వచ్చినవే. ఇంగ్లీషులో వ్రాయడం మొదలు పెట్టాకనే ఎ. ఎస్.రామన్ అయ్యాను. పేరుని బట్టి నన్ను ఎవరూ తెలుగు వాణ్నని అనుకోక పోవచ్చు. కాని నేను వేయికి వేయి పాళ్ళూ తెలుగు వాణ్నే” 'అన్నారు.

అధిక ఆహారోత్పత్తికి
తెవుళ్లను రూపుమాపండి!

MICO

మికో
పెస్టిసైడ్స్, ఫంగిసైడ్స్ వాడండి.

ఇది డి.డి.టి., బి. హెచ్. సి. లిండేన్, ఎండ్రిన్, క్లోర్‌డేన్, హెప్టాక్లోర్, మాలాతియన్, త్రిథియన్, కాపర్ కాంపౌండ్స్, సల్ఫర్ ప్రక్రియల ప్రాతిపదికమీద తయారుచేయబడినవి.

వరి, తాటి, మొక్కజొన్న, మిరియాలు, ప్రత్తి, చెరకు, పుగాకు పైరుల తెవుళ్లను, చీడ పురుగులను సంహరించ డానికి ప్రశస్తమైనవి.

పొడులు తయారుచేసినవారు:
మైసూరు ఇన్‌సెక్టిసైడ్స్ కంపెనీ,
పోస్టు బాక్సు నం. 363. విజయవాడ-2.

శ్రేష్ఠమైన తయారీ.
సరైన సైజు.
దేవీ బనియనులు
దేవీ నిట్టింగ్ కంపెని
GRAMS: DEVI తిరుప్పూర్ S.Rly. PHONE: 150

భారతీయ సంగీతం: దాని విశిష్టత

సమక్గీతం సంగీతం. మనస్సును ఆహ్లాద పరచేది సంగీతం. బాలలు మొదలుకొని వృద్ధులవరకు సంగీతానికి పరవశులవుతారు. అంటే ఆ మాధుర్యానికి పరవశత్వం చెందుతారు. వారికి దాని శాస్త్రం తెలియకపోయినా వారిని అలరించేది దాని మాధుర్యమే. అంత మాత్రంచేత కేవలం మాధుర్యమే సంగీతం కాదు. దానికి శాస్త్ర పద్ధతులున్నాయి. ఆ శాస్త్రపద్ధతులకులోబడి గానం ఇచ్చే మాధుర్యం అనంతం. అటువంటిశాస్త్రీయ సంగీతం ఒక్క పామరులనేగాక పండితులనుకూడ అతిలోక ఆనందానికి తీసికొని వెళ్ళతుంది.

గర్వించదగ్గ మనవారసత్వ భాగ్యం భారతీయ సంగీతం.అంటే భారతశాస్త్రీయసంగీతం.

స్వరములకు : హజమైన ఈ మనోహరమాధుర్యగుణంచాలదా? అటువంటి సుమధుర స్వరములతో ఒక పాటను కూర్చినపుడు, అది ఎంత దివ్యంగా ఉంటుందో ఎవరికి చెప్పనలవి అవుతుంది? దివ్యాతిదివ్యములైన విషయములన్నిటి వలెనే,ఈ దివ్య మోహనగానంకూడదానికదే సాటిగా నిలుస్తుంది. ఈ ఉదాత్తతకు భంగం కలిగించకూడదు. స్వరమేళనం(ఆర్కెస్ట్రా) ప్రవేశపెట్టకూడదు. రెండుమూడు స్వరవిభాగాలు ఏకకాలమందు కలిసినట్టు స్ఫురింపజెయ్యకూడదు. అటువంటి పద్ధతి సాంప్రదాయ విరుద్ధమైన పురమాయింపు సంగీతానికి దారితీసి, విరసంగాతయారవుతుంది. పురమాయింపు సంగీతమంటే నా ఉద్దేశ్యం అమర్చిపెట్టుకొన్న సంగీతం(సెట్‌మ్యూజిక్).

ఆర్కెస్ట్రా సంగీతం అమర్చిపెట్టుకొన్నసంగీతమే, దానికున్న అవధులు చాలపరిమితమైనవి. అందులో పాల్గొనే ప్రతి ఒక్కరూకూడ తమ

పరాయు సాంప్రదాయంగా దానిని ఉండనివ్వండి. దానిని అట్లాగే ఉంచాలికూడ.

సామవేదంలోంచి పుట్టిందిసంగీతంఅంటారు. సామగానంలో క్రొత్తపోకడలు చొప్పిద్దామనుకోవడం అకృత్యమవుతుందంటే, దానిజన్యమైన గాంధర్వ వేదం విషయంలోకూడ అంతేకదా!

ఒక నిర్వాహకుని అజమాయిషీక్రింద బహువాద్యములను కలిసి వాయించడంఅని 'ఆర్కెస్ట్రా' అనే పదానికి అర్థం. వాద్యములు వాయించేవారు కూర్చుకున్న సంగీతము ఆ నిర్వాహకునిమోల సహాయకరంగా ఉంటుంది. ఈసంగీతపుకూర్పులు వేరు వేరుగా ఉంటాయని ప్రత్యేకంగా చెప్ప నవసరంలేదనుకుంటాను. ఈ వరవడిని భారతీయ సంగీతాన్ని వాద్యసమ్మేళన సంగీతంగా మార్చటానికి వీలుకాదు. సుశ్రావ్యమైన ఏకస్వరగమనం లోనే దానిసొంపువుంది. మన శాస్త్రీయసంగీతం అపారమైనది. దానికి అవధులులేవు. గాయకుని శక్తి సామర్థ్యాలను బట్టి దానిమాధుర్యం అనంతంగాఉంటుంది. గాయకుడు తనగానంలో లీనమై ఆనందంతో తన్మయుడవుతూ శ్రోతలకు కూడ అదేవిధమైన అనుభూతిని కలిగించేదే మన సంగీతం.

ఇదే మనసంగీతంలో ఉన్న విశిష్టత.

శాస్త్రీయ సంగీతపు వాసనలేకుండా, పాశ్చాత్య సంగీతపు ఛాయలతో ఉండే ఫిల్ముసంగీతమొకటి ఇప్పుడు మనదేశంలో రూపొంది నిలిచింది. ఇది కేవలం జనసామాన్యాన్ని ఆనందింపజెయ్యటానికి



ద్వారం.వె.స్వామి

ఏకస్వరగమనం(మెలోడీ)దాని ప్రధానాంశం.శుద్ధ స్వరములను కాకుండా, గమకంతో వాటిని పలికించటమేకద్దు. అప్పుడు ఉత్పత్తి అయ్యే సంగీతం తేనెవాకలను వెదజల్లుతూ మనస్సును ఆనందంతో పులకింపజేస్తుంది. ఈ సొగసు స్వరములకు తెచ్చి పెట్టిన విషయంకాక, వానిలోని అవసరభాగమే లేదా ఐక్యమైయున్న భాగమే అవుతోంది. అదే స్వరమును రెండురాగములలో పలికించడంలోని మెలకువలు నేర్పుతో శృతుల ననుసరించి మార్పుచెయ్యడం జరుగుతోంది. ఉదాహరణకు గౌళలోనిరిషభము, తోడిలోని రిషభము ఒకేస్వర స్థానానికి చెందినా వాటిశృతులు వేరు. పాడినప్పుడు అవిఎంతో వ్యత్యాసంగా కనిపిస్తాయి. పియానోలోను, హార్మోనియంలోను ఉండే సర్దుబాటుచేసిన స్వర విభాగంలోని రిషభము ఆ రెంటికీ సంబంధములేనిదే!

కివ్వబడిన అవధులకులోబడే పోవాలిగాని స్వేచ్ఛగా వెళ్లటానికివీలులేదు. ఇది భారతీయసంగీతాత్మకి వ్యతిరేకమైనది. ఔత్య భంగంకూడ అవుతుంది. దానిశాస్త్రీయ పరిశుద్ధతను చెడగొట్టుతుంది.

పూర్వం మనదేశంలో సంగీతమేళములంటూ ఉండేవి. అవిభజనలు. వాటికికూడఏకస్వరగమనమే (మెలోడీ) ప్రధానాంశం. వాటిని ఆర్కెస్ట్రా క్రింద భావించుకోవటం పొరబాటే అవుతుంది 'రామరామ సీతారామ' అన్న భజనలోని ప్రధానాంశం ఏకస్వరగమనమే.

అయితే సులలితములైన సంగీతస్వరము లవడంచేత, ఒకదానితో ఒకటి సుఖంగా కలసిపోయే స్వరములతో మేళనములుకూర్చటం సాధ్యమే. అయినప్పటికీ, శాస్త్రీయ భారతీయ సాంప్రదాయానికికేవలంబాహ్యమైపూర్తిగావిభిన్నమైన ప్రత్యేక సంగీతంగా, విశేష సాంప్రదాయంగా లేదా

ఉద్దేశించినటువంటిదే.దీనికున్నపరిమితులుకూడా చాల తక్కువ. దీనిని ఒక రకంగాక్షణికానందాన్నిచ్చే చిట్కా సంగీతం అనవచ్చును.

వాద్య సమ్మేళనకోసమని ప్రత్యేకంగా ఒక సంగీతం వృద్ధి చెందడం మంచిదే. అయితే దానిని మనము శాస్త్రీయ కర్ణాటక సంగీతంతో గాని, హిందూస్థానీ సంగీతంతోగాని కలగాపులగం చెయ్యకూడదు. పాఠమప్పజెప్పినట్లుండే సంగీత మొకటి, పరవళ్లు తొక్కే సంగీతమొకటి. పాఠమప్పజెప్పినట్లుండే సంగీతం వాద్యసమ్మేళన సంగీతం. పరవళ్లు తొక్కేది మన శాస్త్రీయ సంగీతం. గాయకుడు శ్రోతనీ, శ్రోత గాయకుణ్ణి కవ్విస్తూంటే ఇరుప్రక్కలా ఆనందం తారస్థాయి నందుకోవడమనేది భారతీయ సంగీత సాంప్రదాయం.

గండపు గడియలు

స్వాతంత్ర్య మ్మనగానే
జబ్బ లుబ్బి పోవిప్పడు
జెండా లల్లాడగనే
గుండె లుబికి రావిప్పడు

శుష్కనినాదమ్ములు మ
స్తిష్కమ్ముల కదలించవు
సభార్భటులు మూగగుండె
సవ్వడులను వినిపించవు

గత పౌరుష గాథలు ర
క్తమును తరగలెత్తించవు
సిద్ధాంతమ్ములు బ్రతుకున
చిగురాకుల మొలిపించవు

పగిలిన అద్దమ్మువంటి
వర్తమానమున, స్వజాతి
నిండు మొగము శతసహస్ర
ఖండాలుగ కనిపించెను

ఇంటా బయటా రహస్య
కంటకాలె ఎదురాయెను
కమ్మని గుండెలకు కత్తి
కౌగిలింత ఫలమాయెను

కన్నులలో దాచి పెంచు
కొన్న పాపురా శిశువును
గ్రద్ద తన్నుకొని పోయెడు
గండపు గడియలు వచ్చెను

పొలిమేరలలో పాముల
పుట్టలు పొడుచుక వచ్చెను
కబంధహస్తాలు కుత్తు
కల మీదికి దిగజొచ్చెను

అష్టగ్రహములు కలిసి వి
షాగ్ని లుమిసినను గానీ
శిరసు వంచకుండ జాతి
చిరునవ్వుచు నిల్చుండెను

ఉగ్గుపాలతో సహనపు
నిగ్గులు జీర్ణించుకొన్న
జాతిగాన; విషజాతుల
ఘాతమ్ముల కెదురొడ్డెను

మన జాతిని బెదరించెడు
శని విరుగుడు కాకపోదు
అమృతములో తడిసిన ది
వ్య ముహూర్తము రాకపోదు

-సి. నారాయణరెడ్డి

ఓరలెక్స్
సర్వ దంతరోగ నివారిణి అండ్ నిరోధిని
ఓరలెక్స్ టూత్ పౌడరు
ప్రతివారు నిత్యము వాడుటకు సాటిలేనిది
అన్ని మందుల షాపులలోను దొరుకును
ఓరలెక్సు లేబరేటరీస్ - కాకినాడ

స్వాతంత్ర్య దినోత్సవ సందర్భమున
ఆంధ్ర ప్రజానీకాని కివే మా శుభాకాంక్షలు.
నమ్మకమైన మందులు — సరసమైన ధరలు
శ్రీ తిరుమలై మెడికల్ హాల్
కెమిస్ట్స్ అండ్ డ్రగ్గిస్టు,
మెయిన్ బజారు :: విజయవాడ-1
గ్రామ్స్ : VEEYARKAY ఫోన్‌నెం: 2355
ప్రొ॥ వూర రాధాకృష్ణమూర్తి.

బొల్లి
చర్మవ్యాధులకు
ప్రత్యేక చికిత్స
కేటలాగు సలహా... ఉచితం.
జి.వి.రెడ్డి & కో రిజి
గోపాలపురం.
తూర్పుగోదావరి జిల్లా.
250 శాస్త్రీయ ఆయుర్వేద ఔషధములు లభించును

నిర్దుష్టంగా పనిచేయడానికి
వాడండి
AMCO
ఆంకో సిల్వర్ కోబాల్టు
బ్యాటరీలు
ఓవర్ చార్జికి 300% అధిక నిరోధకశక్తి, అండర్ చార్జికి 300% అధిక నిరోధకశక్తి కలిగివున్నవి.



"దీర్ఘకాలం సమర్థంగా పనిచేయును"
ఆంకో బ్యాటరీస్ లిమిటెడ్, బెంగుళూరు.
డిస్ట్రిబ్యూటర్లు :
కడప, కర్నూలు, అనంతపూర్ జిల్లాలు మినహా ఆంధ్రప్రదేశ్‌కు
బి. శేషగిరిరావు అండ్ సన్స్, విజయవాడ.

మా కార్యాలయాలు, అభిమానులకు స్వాతంత్ర్యదిన అభినందనలు.

పుష్ప
మెషిన్‌ప్రింటెడ్ చీటీలు
దిపుష్ప ప్రింటింగ్ మిల్సు, ఫోన్:
159, ఈశ్వరన్ కోయిల్‌వీధి, ఈరోడు. మిల్లు-384 ఆఫీసు-294
GRAMS: PUSHPA. P.B.No 81.

స్మరణీయమైన ఈ శుభదినమున మా అభిమానులకు శ్రేయోభిలాషులకు హృదయపూర్వక అభినందనములను అందజేస్తున్నాము.

NMC MOTORS
for PEAK PERFORMANCE
HEAVY DUTY



ఎన్ ఎం సి
మోటార్లు
3 ఫేజ్—1 నుంచి 10 హా. ప.
ప్రాక్షనల్ హెచ్.పి. మోటార్లు
(సింగిల్ అండ్ 3 ఫేజ్)
ఇంకను అన్ని సైజులలో
ఎన్ ఎం సి పంపులు
మావద్ద దొరకును.
PHONE 3980
NAVAMANI & COMPANY
PAPPANAICKENPALAYAM
COIMBATORE-1
సేల్సు ఆఫీసు: 30 తంబుచెట్టి వీధి, మద్రాసు-1

V.S. & Sons
SWEETS
రుచికి
సువాసనకు
సాటిలేనివి
వి.ఎస్.అండ్ సన్సు
పెప్పర్‌మెంట్స్
Manufacturers:
THE SOUTHERN INDIA CONFECTIONERY FACTORY
PROPRS:
V.S. & SONS
KUMBAKONAM
(ESTD. 1925)

కిర్లోస్కర్
మీ శక్తి చిక్కులను
పరిష్కరించును...

వ్యవసాయానికి అత్యుత్తమ పవర్ యూనిట్ ఏది?
కిర్లోస్కర్ 5 హార్స్ పవర్ డీసెల్ ఇంజన్ తీసుకోండి.
చాలా ఖర్చు తక్కువయగునది, మీకు తెలుసు. ఎంతో సులభం.
మీ నేర్పులేని కార్మికుడు దానిని నడపగలడు."
"ఇంకా ఎ.వి. 2, 10 హార్స్ పవర్ మరియు బి- 2, 20 హార్స్ పవర్ డీసెల్ ఇంజన్‌లు గలవు, యంత్రముల నిర్మాణానికి, బియ్యం మరియు పిండి మరలు మొదలైనవాటికి అవి దివ్యమైనవి."
"మీకు ఇంకా ముఖ్యపనుల నిమిత్తం ఎక్కువ పెద్ద నడకగలది కావలయుంటే బి- 4, 40 హార్స్‌పవర్ లేక 210 హార్స్‌పవర్ కిర్లోస్కర్ ఎమ్.ఎ.ఎన్. ఇంజన్ తీసుకోండి. అపారమైన శక్తి నిస్తుంది, తక్కువ ఫ్యూయెల్ ఖర్చు, వాటిని రాత్రింబవళ్లూ నడుపుటకు ఏమాత్రమూ శ్రమయుండదు"
"జ్ఞాపకముంచుకోండి, వీటిలో ప్రతిదీ అగ్రగణ్యమైనది.... సంవత్సరాల తరబడిగా జరిపిన పరిశోధనా ఫలితంగా మీకు లభించునట్టిది, అత్యంత పొదుపు, అత్యల్ప శ్రద్ధ, నడుపుట సులభం, దీర్ఘకాల సేవ.... ఇవన్నియూ కిర్లోస్కర్ డీసెల్ ఇంజన్‌ల వల్ల మీకు లభించును. ఒక్కటి వాడి చూశారంటే దీని తాత్పర్యం ఏమిటో మీకే బోధపడుతుంది.
డీసెల్ ఇంజన్‌లు



బి-2, 20 హార్స్ పవర్
బి-4, 40 హార్స్ పవర్
కిర్లోస్కర్ ఎమ్.ఎ.ఎన్. 10 హార్స్ పవర్
కిర్లోస్కర్ ఆయిల్ ఇంజన్స్ లి.,
కిర్కీ, పూనా-3 (భారత్)



రోజంతా చల్లగా మరియు సువాసన వెదజల్లుతూ ఉండుటకు
పాండ్స్ డ్రీమ్‌ఫ్లవర్ టాల్క్ వాడండి
చుట్టూ శీతోష్ణస్థితి ఎలా వున్నా, రోజంతా సువాసన వెదజల్లుతూ, తాజాగా ఉండుటకు స్నానము చేసిన తరువాత పాండ్స్ డ్రీమ్‌ఫ్లవర్ టాల్క్‌ను ఒళ్లంతా జల్లుకోండి! పేరుదేర్చే యీ పౌడరు ఎంతో మెత్తగా ఉంటుంది, తేలికైన సువాసనను కలిగి ఉంటుంది, బాగుగా చెమటను పీలుస్తుంది! స్నానానంతరపు తాజాదనము రోజంతా పొందుటకు దీనిని వాడుటయే మంచి మార్గము!
చీస్‌బ్రో-పాండ్స్ ఇన్‌కార్పొరేటెడ్ (పరిమితమైన బాధ్యతతో యు. ఎస్. ఎ. లో స్థాపించబడినది)


నాణ్యతలో పేరొందినవి
T.S.N.S
పెడల్ ఆక్సిల్సు
బి. బి. ఆక్సిల్సు
బి. బి. కప్స్ అన్ని సైజులలో
T.S.N.S MECH. WORKS MILLER GANJ. LUDHIANA. (Pb)

ఎందువల్ల బర్క్లీ* సిగిరెట్లు బహు మంచివి?
వరుస క్రమంలో నాలుగవది



సిగిరెట్లకు ముందు టిష్యూ కాగితం, తర్వాత తగరపు రేకులాంటి మెటల్ ఫాయిలొచుట్టి, అటు పిమ్మట అట్ట పెట్టెలో పెట్టడంవల్ల కారణం, కమ్మదనం, సువాసన అలాగే వుండగలవు. ఇంత జాగ్రత్తగా బర్క్లీ సిగిరెట్లను పెట్టెలో పెట్టి మీకు చేరేటట్లు చేయడం జరుగుతున్నందున అవి కమ్మని రుచి కలిగివుండి, ధారాళంగా పొగనిచ్చి, తర్వాత ఉత్సాహం కలిగించగలవు.

కమ్మని రుచి ధారాళమైన పొగ

* ప్రతి బర్క్లీ సిగిరెట్టు పెట్టెమీదవున్న ఈ చిత్రం మార్కు, అవి ప్రఖ్యాతమైన డబ్ల్యు. డి. & హెచ్. ఓ. విల్స్ వారి శ్రేష్ఠత కలిగివున్నట్లు గ్యారంటీ.

మా ఖాతాదారులందరికీ
స్వాతంత్ర్యదిన అభినందనలు
శ్రేష్ఠమైనదానినే కొనండి



చార్మినార్ బ్రాండ్

1. * మైదా — రొట్టెకు కేకులకు బాగా ఉబ్బే పిండి బిస్కట్ పిండి.
2. * సూజి — ఉప్మాకు 3. * రవ్వ — దోశలకు
4. * అట్టా — అట్టా నం. 2 5. * పొట్టు — ముడిగాను ప్లేకులుగాను

శాస్త్రీయంగా పరీక్షచేయబడి, చేతితో తాకకుండ ఆటోమటిక్ ప్రాసెస్‌లో తయారుచేయబడినవి;

తయారుచేసినవారు:

ఆంధ్ర రోలర్ ఫ్లోర్ మిల్సు

ఆంధ్రప్రదేశ్‌లో మిక్కిలి ఆధునికమైన మిల్సు

ఫ్యాక్టరి: బెర్బున్, హైదరాబాద్, ఫోన్: 34804
Telegrams: SAHUFLOUR, Hyderabad.
సేల్సు ఆఫీసు: ముస్తఫా బిల్డింగు, నిజాంషాహి రోడ్డు, హైదరాబాద్, ఫోన్: 834.

దిగువ మా ఏజంట్లవద్ద దొరకును.

చిలంకూరి వెంకట కోటిరత్నం	—	గుంటూరు
కోట శ్రీరాములు	—	గుంటూరు
గణేశ్‌రాం సీతారాం	—	కొత్తగూడెం
చట్‌కొండ బల్లాపురి బాలకృష్ణమూర్తి	—	కర్నూలు.
కొండా తిరుపతయ్య చెట్టి	—	కర్నూలు
కాశేపల్లి వెంకట నారాయణన్	—	మచిలీపట్నం
వంకాయల పురుషోత్తం కూరాల సత్యనారాయణ		పాలకొల్లు
కారుమూరి సత్యం	—	రాజమండ్రి
పా భవర్‌లాలా సగర్‌మల్	—	రాజమండ్రి
ఎస్. నరసింహమూర్తి అండ్ కంపెనీ	—	తాడేపల్లిగూడెం
లక్ష్మీనారాయణ శ్రీకిషన్	—	తాండూరు
గుమ్మడి వెంకయ్య అండ్ సన్స్	—	విజయవాడ
శ్రీనివాస్ అండ్ కంపెనీ	—	విజయవాడ

A.A.

పలుకు పలుకునా తీయదనం
పాటపాటనా తెలుగుదనం:

చావలి బంగారమ్మ గీతాలు

రచన: **శ్రీమతి వాడ్రేవు భానుమతీదేవి**

పలుకు పలుకునా తీయదనం, పాట పాటనా తెలుగుదనం—ఆ తీయదనమూ, ఈ తెలుగుదనమూ చెట్టాపట్టాలువేసుకుని ఒకసారి ఊగుతూ తూగుతూ, మరోసారి, చెంగున ఉత్సాహించి ఎగురుతూ, ఉరిస్తూ, ఉప్పొంగి తిరుగుతున్నట్టు కవనంఅల్లగలిగిన తెలుగు విదుషీమణులలో శ్రీమతి చావలి బంగారమ్మగారొకరు.

ఆమె గత రెండు శతాబ్దాలలో వ్రాసిన—కాదు—ఆలపించుకున్న గీతాలను ఒకచోట కూర్చి విస్సాకోడేరు సుహృత్పరిషత్ అనే సాహితీ రసికుల కూటమి ప్రచురించిన "కాంచనవిపంచి" అనే పుస్తకం ప్రతిని ఆ మధ్య గంగలకుర్రు వెళ్లినప్పుడు మా వారికి శ్రీమతి బంగారమ్మ బహూకరించారు.

అదివరలో ఒకటీ, అరా ఆమెగీతాలు రేడియోలోనో, స్నేహితురండ్రద్వారానో వినడం సంభవించింది. తెలుగుదేశపు రామణీయకాన్నీ, చిన్నారి తెలుగుపడుచుల చిట్టిచిట్టి ఆటలనూ ఒక్కమారు మనస్సులో తళుక్కున మెరపి మురిపింపచేయగల నేర్పూ, చాతుర్యమూ ఆమెగీతాలలో నాకు గోచరించినవి. "కాంచన విపంచి" పుస్తకం చూసేవరకు శ్రీమతి బంగారమ్మ ఇన్ని పాటలు హేలగా పాడుకొన్నారనీ, వాటిల్లో కొన్ని అతిగంభీరమైన ఆధ్యాత్మికవిషయాలను అతిసామాన్యమూ సరళమూ అయిన శైలిలో ఆలపించారనీ నాకు తెలియనే తెలియదు.

శ్రీమతి బంగారమ్మకి మావారంటే చిన్నప్పటి మంచీ ఎంతో అభిమానం. మావారు ఆమె గీతాలు విని ఎంతో మెచ్చుకుంటూ ప్రోత్సాహం యిస్తూ వుండేవారట.

ఎన్నోసార్లు గంగలకుర్రు వెళ్ళినా నేను ఆమెని చూడలేకపోయాను. ఆ పుస్తకం చూసిన తర్వాత ఆమె నోట ఈ పాటలను వినాలనే నాకోరిక యిప్పటికీ తీరలేదు.

ఈ సంపుటికి "వక్తవ్యం" కూర్చిన పూజ్యులు శ్రీ మల్లంపల్లి సోమశేఖరశర్మ అన్నట్లు హృదయాన్ని రంజింపజేయగల రచన గొప్పకవిత్వం అనుకుంటే తెలుగుసారస్వతఉద్యానంలో గొంతెత్తి మధురగీతా లాలపించిన కోకిలసంతతిలో శ్రీమతి బంగారమ్మను కవయిత్రీతిలకంగా పేర్కొనవచ్చు.

"తాటాకు బొమ్మలకు ప్రాణం పోసి" కొబ్బరాకు బూరాలకు తనగొంతు ఎరువిచ్చి బొమ్మల పెళ్లిళ్ళు జరిపిస్తూ గంధంపూయలేదని గయ్యాళిబొమ్మను మందలిస్తూ వెంటనే "స్త్రీయంట తనకేమొ సిగ్గెక్కువంట" అని సరిపుచ్చుకుంటూ, అయినా నూతనదంపతులమధ్య "మనకేమిమనకేమి మనకేమిటంచు" తొంగిపోయి చాటునుంచి "మగువతో మగడేమొ మాటాడినాడు" అని పాటికన్నెలతోటాటు ముసిముసి నవ్వులు నవ్వగల పసిహృదయం, కన్నెమనసు ఆమెకలంలో కనబడుతుంది.

ఒకచోట బొమ్మలపెళ్లిళ్లసందడయితే, మరొకచోట కృష్ణమ్మ పెళ్లి వేడుక. ఆ పెండ్లి ఎంత ఘనంగా జరిగిందనీ! వరుణదేవుడు పెండ్లిపెద్దగా అన్నీపన్నీ అక్కడ నుంచొని చేయించాడు. వాడలన్నీ నింపేలా "కావిళ్ల నీళ్లొంపినాడు." ఇంకా "భత్యాలు తెకనే వాడు, పెళ్లికి బాజాలు వేయించినాడు." ఇంతగొప్ప పెళ్లికి బాణసంచా లేకపోతే వుంటుందా? చక్రాల బడబడలూ, కళ్ళుచెదిరే మెరుపులూ, ఒళ్ళు పరవశమయ్యే దృశ్యం అది! కృష్ణ పెళ్లికూతురు అత్తింటి గడపతొక్కిన ముహూర్తం చాలా గొప్పదట! "కృష్ణ శిరికే వానలమ్మా—పొలములో—కనకాలపండుతాయమ్మా" అంటూ పెళ్లి లక్షణంగా జరిపించివచ్చిన పెద్దముత్తైదువు మనకళ్లకు కట్టేలా ఆ విశేషాలన్నీ చెప్తుతారు.

"ఆకొండ" అనేగీతంలో కొండకి కాళ్లు అతికి రైలుతో పోటీపడేలా పరుగెత్తిస్తారు శ్రీమతి బంగారమ్మ. అంతలో అభిమాన పడుతుంది కొండ, మరుగున పడుతుంది. తరువాత పడిపడిగా లేచి తడబడుతూ నడుస్తుంది. మళ్లీ పరుగిడుతూ వస్తుంది. అంతలోనే భయం, అక్కడే పడిపోతుంది. ఎంతప్రయత్నించినా దారి కడ్డంగా అనేక అవరోధాలు. పూనిక గొప్పది. చలి అంటే జడుపులేదు. పులి అంటే వెరపు లేదు. గురితప్పిపోయిందో, మరి గుణంమార్చుకుందో గాని ఆగిపోయింది. కొండకి కోపంవచ్చిందేమో నని అనుమానిస్తూ నల్లరాయిఅయిపోయిన ఆ కొండ "ఎంత చూచినా చూడదే—ఆకొండ—ఎంతపిల్చిన పల్కదే" అని కవయిత్రి బాధపడతారు. అవును మరి, ఏడుఅడుగులు కలిసివేస్తేనే ఎంతో స్నేహమవుతుందంటారు, రైల్లో వున్న తనని చూడాలని అంతదూరం పరుగెత్తుకుంటూ వచ్చి గుండె రాయిచేసుకున్న ఆ కొండ ఆమెని కదిలించిందంటే ఆశ్చర్యం లేదు.

"పాపాప చెంబులో నీళ్లొలకబోసితే
చెందురుడు జారిపడి చిందులాడేడు
చేయెత్తి మాపాప చెడమొత్తినాది
మరి కొంతసేపటికి మనసు నొచ్చింది
పాపనే యనలేక పారిపోయేడు"

అనే గీతంలో కనబడేది కవయిత్రి వూహకాదు. మనలో ప్రతిఒక్కరూ ఎన్నోసార్లు చూచి అనుభవించిన దృశ్యమిది. కాని ఈదృశ్యాన్ని ఇంతచక్కటి మాటలలో కూర్చగల చేవదేరిన నుడికారం చావలి బంగారమ్మగారి కలం సొత్తు.

ఇక తెలుగు సాహిత్యంలో విశ్వకవి రవీంద్రుని గీతాంజలికి దీటుగాగల వేంకట పార్వతీశ్వరుల "ఏకాంతసేవ" కావ్యాన్ని తలపింపచేసే "నివేదన" అనే ఆరుగీతాలు, మధురభక్తిసాంప్రదాయం ప్రకారం ఈశ్వరుణ్ణి హృదయేశ్వరునిగా తలచి భక్తురాలుఅనుభవించిన విరహవ్యథను ఒక కలలాగ అద్భుతంగా వర్ణిస్తారు.

"అన్నపానీయముల కాశించలేదు
అతని దయ కోసమే ఆశించినాను
మనసులో భావాలు మునిగిపోకుండ
అరచేత దీయుమని అతనితోచెప్పు
మాపులో భావాలు ముక్కిపోకుండ
చూడరమ్మని చెప్పు మూర్తుడా పోయి"

అనిసఖునికివిరహోత్కంఠితయై సందేశ''మంపుతుంది. మర్నాడు, రాయబారమువెళ్లిన మూర్తుడు పని ఎంతవరకూ చేసుకువచ్చాడో గుచ్చి గుచ్చి అడుగుతుంది.

"వేకువనే లేచేవు వేళ కొచ్చావు
వెళ్లివచ్చిన పనులు ఏమి చేశావు?.....
విభుడు చూచితివి ఏమి చెప్పితివి?
వివేవివి విన్నాడు. ఏమనన్నాడు
మరియాడగా నీతో మాటాడినాడా?
మరువకను నామనవి మది నుంచుకొనెనా?
పాటించి నీమాట బాగుగా వినెనా?
బోసినోటీమాట తోసిరా జవెనా?"

మూర్తుడు ఏ మాటా చెప్పకపోయేసరికి నిలదీసి కొంచెం తీవ్రంగానే ప్రశ్నిస్తుంది:

"మగువలకు భయమున్న మరి నమ్మవచ్చు
మగవారి కేలయ్య మాటాడభయము?"

అని మందలిస్తుంది.

తన కోరికని ఎవరూ మన్నించకపోవడంతో ఆఖర్న గౌరీదేవిని వేడుకొంటుంది. ఆవిడకూడా నిస్సాకారం చూపడంతో,

"పతిప్రేమ బడసిన భాగ్యశాలి వనా
పలుమారు పిలిచినా పలుకకున్నావు
పర్వేశ్వరుడు నిన్ను పరసనే యుంచి
పరస యాగంగను శిరము నుంచేడు
తలనున్న గంగకై తపము సేయుచును
పలవించుచున్నాడె పంచాక్షరములు
ఇంతమాత్రమునకే యింత గర్వించి
పంతపింపగలెనె స్వాంతమ్ములోన"

అంటూ ఉక్రోశం వెళ్లబుచ్చుతుంది. ఆ ఉద్రేకంలో ఏమేమి అన్నదో ఏమో, నాథుడు లేనగా ప్రత్యక్షమై లేచి, ఆతని కళ్లల్లోకి చూస్తుంది.

"నేను గాంచినదెల్ల నాథోవ గరిసె
చూచుచుండినదెల్ల శూన్య మనిపించె
నానాథులో నేను లీనమైనానె
అత డొక్కడే నిజం భభిలంబు కల్ల."

అని తన మనసుని చాటుతుంది.

ఈ గీతాలలో కళ్యాణానికి పూర్వం రుక్మిణి పడ్డ విరహము, మనసులో చేసుకున్న తర్కవితర్కాలు గుర్తుకువస్తాయి.

కృష్ణసాన్నిధ్యంకోసం పరిపరివిధాల పరితపించే "రాధ" హృదయాన్ని ఆరుగీతాలలో చిత్రించారు.

"పాసినా తనే కన్నుమూసినా తనే నిజమ్ము
చూడలేకనె నేను నిలువలేకున్నాను
తా నెట్టుపోయినాడోనా హృదయ
తాపంబు మాన్పరాడో!"

అంటూ మథనపడుతుంది రాధ. ఒకోదృశ్యం గీతగోవిందాన్ని గుర్తుకు తెస్తుంది. మరో ఘట్టం కృష్ణలీలాతరంగిణిని తలపింపచేస్తుంది. ఆ రెండు మహాకావ్యాలు కేవలం పండితులకే గ్రాహ్యంకాగలిగితే బంగారమ్మగారి గీతాలు అటు సంస్కృతం తెలిసినవారినీ, ఇటు తెలుగు పలుకుబడికి చెవులుఒగ్గేవారినికూడ అలరింపచేస్తాయి.

ఒక గీతంలో

"చుక్కలన్నీ చూసి చక్కనివి తీసి
ఒక్కదారము తెచ్చి వరుసగా గుచ్చి!
దాయుదాయుని తీసి దండలోగుచ్చి"

మెడలో వేసుకుంటానంటారు.

మరోగీతంలో

"మావూరి చుక్కలకి రెక్కలున్నాయి
మీ వూరు పంపనా? వింటున్న చుక్కా?"

అని మెరుగుడు పురుగులకి వకాలతు పుచ్చుకొని వాటిపక్షాన వాదిస్తారు.

"కార్తికపూర్ణిమ" అనే గీతంలో ప్రకృతి శోభను వర్ణిస్తారు.

"ఆదర్శము"లో ఉదాత్తమైన ఆర్షభావాన్ని అభివర్ణిస్తారు.

'మనకేల' అనే మరోగేయంలో కాకికీ కోవెలకీ కయ్యంపెట్టవద్దు! అంటూ

"కోవెల్ల కూసితే కొసరి వింటారు
కాకమ్మ కూసితే కసరికొడతారు
కోవెల్ల మీ కేమి కోరితెచ్చింది?
కాకమ్మ మీ కేమి కాన్కు తీసేదు"

అని మానవనైజాన్ని మందలిస్తారు.

"పాపమ్మ నీపాట బాగున్నదమ్మా!
నీముందు నేనింక పాడలేనమ్మా"

అంటూ, ఇంకో గీతంలో పాపాయి పాట విని కొమ్మపై కోవెల కూయడం మానివేసిందంటారు.

అభిజ్ఞులకిమాత్రమే అర్థమయ్యే అతిక్లిష్టమైన ఆధ్యాత్మికవిషయాలను 'గురుస్తుతి' అనే గీతంలో ఎంత సరళంగా, సుఖంగా, సున్నితంగా చెప్పారో చూడండి:

"పరమేశ్వరుడుగోర్చి ప్రస్తుతించుట కేను
పది జన్మలెత్తవలెనా?
శే కళని పదిలముగ చూడవలెనా?"

అంటారు.

"జన్మబాయుట పిల కర్మవీడుట వీల
కర్మచే యుడు దాని కాంక్ష విడుచుటచాలు
జన్మ తా బాయువలెనా?
విజమైన కర్మ తా జేయవలెనా"

అంటారు మరొకచోట.

"ఈ ఉరుగాపులేకదా ఇల జీవరాసులు
ఇలువిడివి ఏటుపోవును
ఈశ్వరుడు ఇంటనే ఇమిడి యుండును"

అని ఈ ప్రపంచం ఈశ్వరావాస మని చెబుతారు. పరమేశ్వరుడు సర్వాంతర్యామి అంటూ

"గాలిలో నీటిలో అల గగనతలములో
గలిసియుండెడి శివమై"

అన్ని పాదాలలో పోతనగారి ప్రభావము మన మనసులో ఇట్టే మెరుస్తాయి.

"నీవల్ల వింటిని నారోన గంటు" అనే నాలుగుమాటలలో ఉదాత్తమైన ఊహాన్ని అనాయాసంగా చెప్పారు.

"సంస్కృత, ఇంగ్లీషు కోటరికాలలో ఉడికాయని తెనుగునకు ఈవేయిలుకూరక అలనాటిశిబయని తెనుగుప్రాణవాయువు" అని వైతాళికుల పరిచయంలో శ్రీ ముద్దుకృష్ణగారన్నట్టు తెలుగుపుట్టింటినుడికారం ఈగీతాలలోని ప్రత్యేకమన్నదనం.

శ్రీమతి బంగారమ్మ చిలకాకుపచ్చ బంగారు లంక జరీచీరకట్టి, ముక్కున నత్తితో, నుదుట రూపాయి కాసంత కుంకుమ మెత్తి, రెండు చేతుల బంగారువీణ వహించి ఈ గీతాలు పండితపామరరంజకంగా ఆలపించినట్లు అనిపించింది "కాంచన విపంచి" అనే గ్రంథనామం చూచే సరికి—దానిముఖపత్రంమీద వున్న చిత్రాన్ని పరికించే సరికి.

మహా మేళనం

రావమ్మ రారమ్మ ఓ యేరులార,
పారమ్మలేని యీ వారాశి చేర!
వారాశి అంటేను వారాశి కాదు,
తీరెన భావాలు తెర్లేటి కదలి!!

గంగమ్మ జీలమ్మ కదలి రారమ్మ,
తపతినర్మదలార తరలి రారమ్మ,
బ్రహ్మపుత్రా, శోణ, పరుగెత్తి రారె,
గోదావరి, కృష్ణమ్మ, కావేరి, రారె!!

వరకృష్ణ రాజసాగర తీరమందు
ఘనమైన ఆశలకట్ట లేచింది:
ఆ కట్టకటు నిల్చె అదుగో వారాశి,
ఆకట్టి ఇటు నిల్చె భావవారాశి!!

తూరుపూ పడమరా తోచె నౌకలాగు,
ఉత్తరము దక్షిణము ఒక్కటై సాగు,
కాశ్మీరలోయలో కదలు సెలయేరు
కన్యాకుమారి ముక్కడలిలో చేరు!!

ఈ భావవారాశి నేమి అలలమ్మ,
హిమగిరి శృంగాల కెగిరి పడునమ్మ
భవ్య భారతదేశ పరిధులు దాటి
విశ్వమంతా వెల్లివిరియు నోయమ్మ!!

[జూలై 18, ఆగస్టు 2 తేదీల నడుమ మైసూరు కృష్ణరాజసాగర్‌లో సమావేశమైన రచయితల మకాముముగింపుసభలో రజని పాడినగేయం.]

—బాలాంత్రపు రజనీకాంతరావు

మా అభిమానులందరికీ హృదయపూర్వక స్వాతంత్ర్యదిన అభినందనలు
1947 ఆగస్టు 15 నుంచి అభ్యుదయపథంలో పురోగమిస్తు భారతదేశం పరిశ్రమల రంగంలో ప్రముఖమైన విజయం సాధించింది.



పారా కుట్టు మెషిన్

పారా కుట్టుమెషిన్ కూడ కుట్టు మిషను పరిశ్రమలో విప్లవం కలిగించడానికి యథాశక్తి తోడ్పడినది.

ఇండియా అంతటను 450 మించిన ఏజన్సీలు కలవు.

పారా స్యూయింగ్ మెషిన్ కంపెనీ
కృష్ణా మార్కెట్, పహార్‌గంజ్, న్యూఢిల్లీ-1.

స్టాకిస్టులు: పారా స్యూయింగ్ మెషిన్ ఏజన్సీస్, సరస్వతి టైలరింగ్ స్కూల్, విజయటాకీస్ ఎదుట, విజయవాడ.

మా ఖాతాదారులకు, శ్రేయోభిలాషులకు హృదయపూర్వకమైన స్వాతంత్ర్యదిన అభినందనలు.

ట్యూబ్ ఏజన్సీస్ ప్రైవేట్ లిమిటెడ్
6, ఆర్మీనియన్ వీధి, మద్రాసు-1.
Post Box. 223 Phone: 24840 Grams: 'PANTUB'

గాల్వనైజుడు, నలుపు కళింగ ట్యూబులకు
మద్రాసు, ఆంధ్ర, కర్నాటక, కేరళ, పాండిచేరి స్టేట్సుకు సోల్ ఏజంట్లు (సౌత్ జోన్)

వెంబనాడ్ బ్రాండ్ తెల్ల సిమెంటుకు మద్రాసు, ఆంధ్ర, పాండిచేరి స్టేట్సుకు
డిస్ట్రిబ్యూటర్లు

శానిటరీ సామానులకు, స్పెషల్సుకు గవర్నమెంటు సెరమిక్ సెంటర్, వృద్ధాచలం
సోల్ డిస్ట్రిబ్యూటర్లు

కళింగ ట్యూబులకు ఏకైక డిస్ట్రిబ్యూటర్లు

ఎం. సి. సుందరరాజన్ అండ్ కంపెనీ, 290 లింగిచెట్టి వీధి, మద్రాసు-1. P.B. 182 Phone: 22841

సౌత్ ఇండియా కార్పొరేషన్ (ఏజన్సీస్) ప్రై. లి. 6, ఆర్మీనియన్ వీధి, మద్రాసు-1. P.P. 113. Phone: 22641.

పిల్లల కడుపునొప్పులు త్వరలో నివారించును

గ్రైపానిల్ (గ్రైప్ మిక్చర్)

'ఖపనాల్' వారి ప్రొడక్టు
మార్టిన్ అండ్ హారిస్ (ప్రైవేట్) లిమిటెడ్,
మర్కెంటైల్ బిల్డింగ్స్, లాల్ బజారు, కలకత్తా-1.
బ్రాంచీలు: అహ్మదాబాదు, బెంగుళూరు, బొంబాయి, చండీఘర్, ఎర్నాకుళం, కటక్, గౌహతి, జబల్పూరు, జైపూరు, జమ్ము, కాన్పూరు, మద్రాసు, న్యూ ఢిల్లీ, పాట్నా, విజయవాడ.
G/P/9

అన్నింటిలోనూ అతి ఉత్తమమైనది సౌష్ఠవానికి ... ముత్యం
అన్నింటిలోనూ అతి ఉత్తమమైనది వస్త్రాలలో ... **ఎస్‌ఆర్‌ఎమ్**



ఫుల్ వాయిల్స్ ● ప్రింటెడ్ వాయిల్
పాప్లైనులు ● ధోవతులు ● మల్లులు
లీనోలు ● చేతిగుడ్డలు

శ్రీ రామ్ మిల్స్ లి.
ఫెర్గుసన్ రోడ్, బొంబాయి-13.
SRM-4 TEL


సంతోషంగ
విశ్రాంతి తీసుకోటానికి
మోడల్ హెచ్.ఎ. 65 రు 250
స్థానిక పన్నులు రు 15
Krefft RADIO
క్రెఫ్ట్ రేడియో
బన్సాల్ రేడియో కార్పొరేషన్ ఆఫ్ ఇండియా
30/8, శక్తినగర్, ఢిల్లీ-6.

ఉచితముగా శిక్షణ, సాంకేతిక విషయాలపై సలహాలు
శ్రీ జె.ఎఫ్. ష్నూర్, ఫౌండ్రీ కన్సల్టెంట్ [టి. సి. ఎమ్.]
వారినుండి పొందవచ్చును.
ఏర్పాటు చేసినవారు:
ఉత్పత్తి కేంద్రం, ఏట్టుమానూర్
(భారత ప్రభుత్వము - వాణిజ్య, పరిశ్రమల మంత్రిత్వ శాఖ)

చిన్నతరహా ఫౌండ్రీలలో పనిచేస్తూ, ఆ ఫౌండ్రీల ద్వారా పంపబడిన పనివారలకు ఏట్టుమానూర్ లోని యంత్ర పరికరాల. చేతిపనుల్లు ఉత్పత్తి కేంద్రములో శ్రీ జె. ఎఫ్. ష్నూర్, ఫౌండ్రీ కన్సల్టెంట్, (టి. సి. ఎమ్.) ఆధ్వర్యమున ఏర్పడిన ఫౌండ్రీ విభాగములో ఉచితముగా శిక్షణ ఇవ్వబడును. చిన్నతరహా ఫౌండ్రీలలో పనిచేసే మేనేజర్లకు, పర్యవేక్షక సిబ్బందికి కూడా 3 రోజులపాటు ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహింపబడతాయి. ఆంధ్రప్రదేశ్, మద్రాస్, మైసూర్ కేరళ రాష్ట్రాలలోని చిన్నతరహా ఫౌండ్రీలకు కూడా శ్రీ ష్నూర్ ఉచిత సాంకేతిక సలహాలు లభించగలవు. ఆంధ్రప్రదేశ్, మద్రాస్, మైసూరు రాష్ట్రాలలోని చిన్నతరహా పరిశ్రమదారులు శిక్షణ నిమిత్తం కానీ, ఉచిత సాంకేతిక సలహాల నిమిత్తం కానీ, పెట్టుకునే విన్నపములు ఆ యా రాష్ట్రాల చిన్నతరహా పరిశ్రమల సేవాసంస్థల డైరెక్టర్ల ద్వారా పంపింపవలసి వుంటుంది.

పూర్తి వివరాలకు వీరికి వ్రాయండి
డెప్యూటీ డైరెక్టర్,
ప్రొడక్షన్ సెంటర్, ఏట్టుమానూర్, కేరళ రాష్ట్రం
డి.ఎ: 62/207

మీ బట్టలను చూచి గర్వపడండి

వాటిని డెట్‌తో ఉతకండి
● డెట్‌తో ఉతికిన బట్టలు ప్రకాశవంతముగా నుండును. డెట్ లోగల మురికిని వదల్చే ప్రత్యేక ద్రవ్యములు మీ బట్టలకు క్రొత్త మాదిరిగా. మంచు ప్రకాశవంతమును చేకూర్చును.
● డెట్‌తో ఉతికిన అతి తెల్లగానుండును. డెట్ సంపూర్ణముగా మురికి వదల్చేలాదరు. మీరు డెట్‌తో ఉతికిన బట్టలకు ప్రత్యేకముగా నీలి పెట్ట నవసరములేదు. తెలుపువచ్చుటకు అధికముగా మరేమియూ వాడనవసరము లేదు. ఎందుచేతననగా డెట్‌లో ఆప్టికల్ బ్రైటనర్ కలదు.
● డెట్‌తో ఉతికినవనగా ఆధునిక పద్ధతితో ఉతుకబడిన బట్టలన్నమాట. ఉప్పునీరు మరియు మంచినీటిలో కూడా డెట్ శక్తివంతముగా పనిచేయును. అది సమృద్ధియగు నురుగు నిచ్చును. డెట్ అన్నిరకములైన దుస్తులకు—నూలు, సిల్కు, రేయాన్, ఉన్ని—తెలుపు లేక రంగులు... మంచిది.
డెట్ అతి తెల్లగాను, అతి కాంతిగాను ఉతుకును!
స్వస్తిక్ ఆయిల్ మిల్స్ లి., బొంబాయి
Shilpi S O.M. 29 Tel

విద్యార్థిగా ఆంధ్రరత్న: ఆనాటి నా అనుభవాలు

రచన:
శ్రీ నడింపల్లి వెంకట లక్ష్మీనరసింహారావు

పరస్పరానుబంధం చిత్రవిచిత్రమైనది. అనుబంధం ప్రారంభమవుతున్నప్పుడు దీనినెవ్వరం ఏలాప్పైనో ఆ అనుబంధంగల వ్యక్తులకు సైతం తెలియదు.

నాకు, ఆంధ్రరత్న గోపాలకృష్ణయ్యకు గల అనుబంధం అట్టిది. మా పరస్పర స్నేహం, అభిమానం, ప్రేమ, గౌరవం అనిర్వచనీయమైనవి. అది అనిర్వచనీయమైన ఒకానొక మధురానుభూతి.

అయితే నాకు అతనికి బంధుత్వం లేదు, పోనీ, యిద్దరి అభిప్రాయాలు ఒకటేరీతిన వుండేవా అంటే అదీ లేదు. అయితేనేమి, యిద్దరికీ బంధుత్వంకంటె మిన్న అయిన స్నేహం. ఇది ఎలా పొసగినదీ అంటే—అది దైవచిత్రమనే చెప్పాలి!

ఆంధ్రరత్న జన్మస్థానం రేపల్లె తాలూకా కూచిపూడి. అది ఒక కుగ్రామం. పుట్టగానే గోపాలకృష్ణయ్య తల్లిని గోల్పోయాడు. తండ్రి ద్వితీయవివాహం చేసికొన్నాడు. కాని కొద్దికాలంలోనే దివంగతుడైనాడు. కాగా, ఆంధ్రరత్న తన నాయనమ్మ చేతిచలువవల్ల పెరిగి, పెద్దవాడైనాడు. పిత్రార్జితం స్వల్పం, జీవయాత్రకు చాలీచాలని ఆస్తి. దీనికితోడు, సవతితల్లికి మనోవర్తి యివ్వకోవలసివచ్చింది.

కాని, ఆంధ్రరత్న గోపాలకృష్ణయ్యపినతండ్రి అంతో ఇంతో ఆస్తిపరుడు. ఆయనకు సంతానం లేదు. ఆంధ్రరత్న మీదనే ఆయనకు మమకారం. అందువల్ల అతనికి చిన్నతనంలో తల్లిదండ్రులు లేరనే లోటు తీరింది. బాల్యజీవితం ఒడుదుడుకులు లేక సాఫీగా గడచిపోయింది.

ఆంధ్రరత్న కుటీరం

గోపాలకృష్ణయ్య విద్యాభ్యాసం కోసం, కూచిపూడి కుగ్రామం వదిలిపెట్టి గుంటూరు చేరుకొన్నాడు. గుంటూరులో వారికి చిన్న కుటీరం వుండేది. అది కొంతవరకు ఒరిగి వుండడంవల్ల దానిని అతని స్నేహితులు "లీనింగ్ టవర్ ఆఫ్ పైస్" అనేవారు. ఆ కుటీరంలో ఆంధ్రరత్న, అతని నాయనమ్మ కాపురముండేవారు. పినతండ్రి వచ్చిపోతూ, కావలసిన భోజన సదుపాయాలు అవీ ఏర్పాటుచేస్తూ వుండేవారు.

మిషన్ కళాశాలలో గోపాలకృష్ణయ్య చదువు కొంటూ వుండేవాడు. పదిహేను సంవత్సరాలు వచ్చేవరకు అతను చురుకుగానే చదువుకొనేవాడని చెప్పాలి. కాని పదిహేనవ ఏడు దాటిన పిదప, హుషారుగా యువకులతో కాలం గడుపుతూ చదువుమీద చిరుకన్ను వేశాడు. అంతటితో చదువు వెనుకబడింది. మెట్రిక్యులేషన్ వరకు మెట్లు ఎక్కి, అక్కడ "లంగరు" వేశాడు.

ఆంధ్రరత్నకు చిన్నప్పటినుంచీ సంగీతమంటే ప్రాణం. చక్కగా పాడేవాడు. నిపుణుడనిపించుకొన్నాడు. అంతేకాదు, కబుర్లు చెప్పడమంటే మహాప్రీతి. వాచాలతలో అద్వితీయుడు. గంటలకొద్దీ విసుగూ విరామమూ లేకుండా మాట్లాడే ఓర్పు, శ్రోతలను పరవశులను చేసే నేర్పూ వుండేవి. ఇవి అతనికి వెన్నతోబెట్టిన విద్య. ఇవి దైవదత్తము లనే చెప్పాలి.

ఇలాంటి గోపాలకృష్ణయ్యకు, నాకు గాఢస్నేహం ఎలా కుదిరింది? ఇది నిజంగా ఇప్పటికీ ఆశ్చర్యకరమేమే. మిద్దరం ఒక క్లాసులో చదువుకోలేదు. పోనీ, ఒకచోట నివసించలేదు. సహవాసీ, సహపాఠీ కాని గోపాలకృష్ణయ్యతో స్నేహం విస్మరింపరానిది.

నాచదువు హిందూ స్కూలులో— అతని చదువు మిషన్ స్కూలులో. మా తండ్రిగారు న్యాయవాది. సంపన్నుడు. లక్ష్మీదేవికి గారాబబిడ్డ. నాయకుడు. నేను ఏకైక పుత్రుడను. ఆయన నన్ను గారవముతో పెంచారు. నేను ధనికవర్గానికి చెందినవాడిని. గోపాలకృష్ణయ్య సామాన్యవర్గపు వ్యక్తి. నేను అతనికంటె వయసులో చిన్నవాడిని. ఇలాంటి అంతరువులున్న మా ఇరువురికీ చెలిమిఏర్పడడం అసాధారణం.

నేను 1905 వ సంవత్సరం నాటికి మెట్రిక్యులేషన్ చేరుకొన్నాను. వెంటనే నాకు పితృవియోగం సంభవించింది. నా కప్పుడు ఎవ్వరితోను సహవాసం లేదు. సహపాఠీలచెలిమికూడా అంతంత, లేదనే అనుకోవాలి. పితృవియోగం నన్ను క్రుంగదీస్తున్నది. నా మనః క్లేశాన్ని ఉపశమింపజేసే స్నేహితులు లేరు. వయస్సూ స్వల్పం అనుభవమూ తక్కువ. మీదపడిన వ్యవహారభారమూ మోయలేనిది.

రాత్రించరుల సహవాసం

అట్టిస్థితిలో ఆంధ్రరత్న మాఇంటికి హఠాత్తుగా తనంతట తానే వచ్చి నన్ను ఆశ్చర్యచకితుణ్ణి కావించాడు. రాగానే ఏకవచనసంబోధన ప్రారంభించాడు. రెండుగంటలసేపు లోకవ్యవహారాలను గురించి ముచ్చటించాడు. అతను నాతో సంభాషించడం అదే మొదటిసారైనప్పటికీ, నా కప్పుడు అతను చిరపరిచితునిలా కనిపించాడు. అతని సంభాషణ మధురంగా వుంది. నాకు కొంత దుఃఖోపశమనం కలిగింది. నాటినుంచి ప్రతిరోజు అతను మా ఇంటికి రావడ మారంభించాడు. చెప్పినసంగతి చెప్పకుండా, విసుగూ విరామమూ లేకుండా సంభాషించేవాడు. అతనిసంభాషణాచాతుర్యం ఇంద్రజాలంవలె నన్ను సమ్మోహపరిచేది. అతనికి గంటలతరబడి మాట్లాడడానికీ విసుగు వుండేది కాదు, నాకు చెవు లప్పగించి వినడానికీ చిరాకు వుండేది కాదు. అయితే అతను ప్రతిరోజు నావద్దకు ఎందుకు వస్తున్నట్టు? కొంతకాలం వరకు దీనికి కారణం నాకు బోధపడలేదు. సరే, ఒకరోజున నేను కారణం అడిగాను. "నాతో కలిసి చదవడానికి కుతూహలంగా వుంద"ని అతను సమాధానం చెప్పాడు. కాని అతనికి రాత్రించరుల సహవాసం. అది వదలలేదు. రాత్రి రెండుగంటలకు మాఇంటికి వచ్చేవాడు.

అతను అతని సహచరులు ఒస్తే అంతా తిరిగి తిరిగి భట్టి విక్రమార్కులవలె నగరవ్యవహారాల్ని కనుక్కొంటూ సవావారం ప్రొద్దుపోయేసుకొని, నిశరాత్రి ఇళ్లకు చేరుకొంటూ వుండేవారు. ఈ గస్తీ తిరగడం వాళ్లకి ఒకరు విధించిన డ్యూటీ కాదు. తమకు తామై విధించుకొన్న డ్యూటీ. స్వయం నిర్ణయోద్యోగం. వారిది నారద సంచారం!

బాపట్లకు బదిలీ

గోపాలకృష్ణయ్య రాత్రిళ్లు ఇలా తిరుగుతున్నట్లు అతని పినతండ్రి చెవినిపడిందికాబోలు. ఆయన ఒకరోజున నావద్దకు వచ్చి ఎలాగైనా ఈ నారదసంచారం అతను మానేటట్లు చేయమని నన్ను కోరారు. నేను ఆంధ్రరత్నను "ఈ శుష్క పరిభ్రమణంవల్ల ప్రయోజనం లేదని" తిరగడం కట్టిపెట్టమని చాలసార్లు మందలించాను. కాని లాభం లేకపోయింది. ఆ సంవత్సరం అతనితోపాటు నేనూ ప్రప్రథమంగా పరీక్షలో ఉత్తీర్ణుడను కాలేకపోయాను.

అతని పినతండ్రి యిక ఆంధ్రరత్నను గుంటూరులో వుంచి లాభంలేదనుకొని, అతనిని బాపట్లకు తరలించారు. అక్కడ ఆయనకు కావలసిన బంధువు న్యాయవాది ఒకరున్నారు. ఆంధ్రరత్న మంచి చెడ్డలు చూచే బాధ్యత ఆయనకు అప్పగించబడింది. ఈ మార్పుకు సద్యఃఫలితమో అన్నట్లు ఆ సంవత్సరమే ఆంధ్రరత్న మెట్రిక్యులేషన్ ప్యాసైనాడు. నేనుకూడ ఆ ఏడే మెట్రిక్యులేషన్ మహాసముద్రాన్ని యీది ఒడ్డున పడ్డాను.

నటునిగా, దుగ్గిరాల

అటు పిమ్మట అతని చదువు సాగలేదు. తాలూకా కచేరీలో గుమాస్తాగా కుదురుకొన్నాడు. గుమాస్తాగిరీచేస్తున్నప్పటికీ, ఇతర కార్యక్రమాలు అతను విరమించలేదు. నాటక సమాజములలో చేరి కళోపాసన చేస్తూ అగ్రనటుడుగా ప్రజలను ఆకర్షించి వారి ప్రశంసలకు పాత్రుడయేవాడు.

కొంతకాలం ఇలా గడిపి 1910 లో అతను బాపట్ల వదిలిపెట్టి తిరిగి గుంటూరు చేరుకొన్నాడు. గుంటూరులో మిషన్ కాలేజీలో ఉపాధ్యాయుడుగా నియమించబడ్డాడు. ఉపాధ్యాయ వృత్తి స్వీకరించినా, కళోపాసన కొనసాగుతూనే వుండేది. కళోపాసన నిరాటంకముగా జరగాలి కనుక, అతను యడవల్లి సూర్యనారాయణ ప్రభృతులతో కలసి నాటక సమాజాన్ని ఏర్పాటుచేసి గయోపాఖ్యానము మున్నగునాటకాలు ప్రదర్శించి తన ప్రత్యేకతను ప్రావీణ్యమును చూపించుతూ వుండేవాడు. అయిదు సంవత్సరాలు గడిచిపోయినాయి. నన్ను తమ సమాజమునకు కార్యదర్శిగా నియమించడం వల్ల మళ్లీ మా ఇద్దరికీ పరిచయం మారాకు తొడిగింది.

విదేశాలలో విద్యాభ్యాసం

ఆకాలంలో రాజకీయ సాంఘిక వాతావరణం విప్లవయుతమై వుండేది. లాల్, పాల్, బాలుల సింహగర్జన లొకవైపు, వీరేశలింగము ప్రభృతుల శంఖారావ మింకొక వైపు, దిక్కులను పిక్కటిల్ల చేస్తూ వుండేవి. సమాజం, వారి ప్రబోధాలతో రణ దుందుభినాదాలతో ఘూర్ణిల్లుతూవుండేది.

మాది శ్రోత్రియ కుటుంబము, మా తండ్రిగారు వైదికాచార సంపన్నుడు. మాకు సముద్రయానం ఆచారాలలో నిషేధం. శ్రీ ఉన్నవ లక్ష్మీనారాయణగారు గుంటూరు వాస్తవ్యులు. వారు సంఘ సంస్కర్తలు, సంఘ సంస్కరణోద్యమ నాయకులు. శ్రోత్రియకుటుంబములోని వారిని, ఎంతమందిని తన సంస్కరణోద్యమానికి అభిముఖులుగా చేసుకొంటే అంత మంచిదని ఆయన విశ్వాసం. నాచేత, సముద్రయానము చేయించవలెననే అభిలాష ఆయనకు మిక్కుటముగా వుండేది. కాని వారికి నాతో పరిచయం అంతగా లేదు. అయితే ఆయన పట్టుదల ఆయునది. ఆ పట్టుదలతో ఆంధ్రరత్నను నావద్దకు పంపించారు.

పితృ వియోగమువల్ల మా కుటుంబభారం నామీదపడి నాచదువుకు అంతరాయంకలిగిస్తూ వుండేది కాని సంఘములో పెద్దగా వుండాలనే ఉబలాటం నన్ను బాధిస్తూ వుండేది. ఈ కిటుకు ఆంధ్రరత్న కనిపెట్టి నన్ను తనవైపునకు త్రిప్పుకొనడానికి ప్రయత్నించాడు.

ఇంగ్లండులో విద్యాభ్యాసం చేసేవారియోగ్యత, ఆ తరవాత వారికి పట్టిన అదృష్టం, ఇవన్నీ ముచ్చటించి నేను ఇంగ్లండులో చదువుకొంటే నన్ను వరించబోయే అదృష్టదేవతను గురించి గోరంతలు కొండంతలుగా చేసి చిత్రంగా అభివర్ణించేవాడు. సంఘ సంస్కర్తలు, తనను ఉన్నత విద్య అభ్యసించడానికి ఇంగ్లండు పంపిస్తున్నారని, తనకు కావలసిన ధనం సమాజంవారు సమకూర్చి పెట్టారని, నన్ను తనవెంట ఇంగ్లండుకు తీసుకు వెళ్లడానికి కుతూహలంగా వున్నదని, మాటిమాటికీ చెబుతూ వచ్చాడు. నే నందుకు సరే అన్నాను. అతను ప్యాస్‌పోర్టులు సంపాదించాడు. నావలో స్వయంగా ప్రయాణ సౌకర్యాలు ఏర్పాటు చేశాడు. ముహూర్తం నిశ్చయమైంది. స్నేహితులు వీడ్కోలువిందులు చేయ ప్రారంభించారు. మమ్మిద్దర్నీ సంఘ సంస్కరణకు మార్గదర్శకులుగా పరిగణించి స్నేహితులు మన్నింపసాగారు. ఇక ప్రయాణం చేయుడమే తరవాయి!

షష్ఠ పన్నాహాలు ముగిసిన పిదప ఆంధ్రరత్న మా ఇంటికి వచ్చి కన్నీరు విడువసాగాడు. "ఎందుకలా ... ఏమిటి కారణం" అని అడిగాను. తాను తన విషయమై నాకు ఇన్నాళ్లూ చెప్పినదంతా వట్టి అబద్ధమని, నన్ను ఇంగ్లండు పంపడానికి తానా విధంగా పన్నాగం పన్నానని, ఈ ప్రేరణకు శ్రీ లక్ష్మీనారాయణగారి ప్రోద్బలమే కారణమని, తనను క్షమించవలసి నన్ను వేడుకొన్నాడు.

అది వినగానే నాకు పిడుగు మీదపడినట్లయింది. నేనొక పురోగామివలె యువకులందరి ఎదుట, ఇంగ్లండు వెడతానని చెప్పుకొని, వీడ్కోలు విందులు సైతం అయిన తర్వాత, ఎలాగ తిరోగమించడం! ఈ పరాభవం ఎలా సహించడం! ఇది న్యాయమా కాదా? నేని పరాభవానికి లొంగి మోసపోకూడ దనుకొన్నాను. ఆంధ్రరత్నమీద నాకు కోపం రాలేదు. పైగా జాలి కలిగింది. నా పురోభివృద్ధికి విదేశాలలో విద్యాభ్యాసం తోడ్పడుతుంది. సముద్రయానం నా అభివృద్ధికి సహాయ పడుతుంది. అలాంటప్పుడు నా మిత్రుడికి ఆశాభంగం కలగరాదు. ఈ పట్టుదల నాలో మిక్కుటమైంది. నే నతన్ని ఓదార్చి తనకు కావలసిన డబ్బు నే నిస్తానని నచ్చచెప్పాను. నాతో ఇంగ్లండు రావడానికి అతనిచేత ఒప్పించాను.

విప్లవమూర్తి దుగ్గిరాల

మా పరస్పర స్నేహానుబంధమే, అనురాగమే, మే మెన్నడూ అనుకోని ఈ నిర్ణయానికికారణం. ఇది కేవలం దైవ సంకల్పం. నన్నాతను ప్రోత్సహించకపోతే, నేను విదేశాలకు బయలుదేరేవాడిని కాను. నా ప్రయాణం నిశ్చయం కాకపోతే ఆంధ్రరత్న యింగ్లండు వెళ్లడం కాని, అటుపిమ్మట ఇచ్చటకు తిరిగివచ్చి మహానాయకుడగుటకు కాని వీలు ఏర్పడేది కాదు.

స్వాతంత్ర్య దీప్తి

దేశ స్వాతంత్ర్యదీప్తి కనులార చూడు
వాసికెక్కిన చరిత వేనోళ్లపాడు

అవతార గౌతముని శాంతి రాగాలొప్పి
ఆచార్య శంకరుల స్తోత్ర భాష్యదీప్తి
ఆర్షవిజ్ఞానమే ఆదర్శస్ఫూర్తి

ఆర్య చాణక్యుని అర్థి కావటము
యౌగంధరాయుని బుద్ధిపాటవము
ఆ వర్తనీయమే ఆనాటి పరువము

ఛత్రపతి శివరాజు వీరవృత్తాంతము
విక్రమతి ప్రతాపుని మేలి దృష్టాంతము
ఆ యోధగాథలే కవుల కీతివృత్తము

భక్త మీరాబాయి జ్ఞాన తులసీదాసు
వరత్యాగరాజు గీటుకొచ్చిన కాసు
సాహితీ తరంగ సంగీత రసధుని

నాయకీ నాగమ్మ రాజకీయ ప్రౌఢి
సాహిణీ చాంద్‌బీ రణరంగ రూఢి
ఆ మహోగాథలో కీర్తింపు కూడి

ఆ మహావిజ్ఞానధనము నీ సొమ్ము
ఆ వీరగాథ నీ జాతి పరువమ్ము
నిద్రాణమై మణగి కానీకు వమ్ము

రెండు వందల యేండ్లు పరదాస్యమందు
పండి ఎండిన ముసలి లేడింక నెందు
అండ నిలచిన కండచూపగల కామందు

'శ్వేత జాతా నన్ను అరచేత నొక్కు ?
స్వాతంత్ర్య మన్నది నా జన్మహక్కు'
స్వాదుమూర్తులు తిలక్ దాదాల వాక్కు

రామరాజ్య మ్మనుదు గ్రామగ్రామాన
ఆ మంత్ర మూదగా ప్రజల హృదయాన
బాపుజీ కలిగించె జాగృతి రయాన

స్వర్గమో స్వాతంత్ర్యలబ్ధియో నన్నదే
భారతీయుల వాణి తెల్లదొర విన్నదే
పరువులెత్తిన తీరు మన జాతి కన్నదే

జాతి గత విభవమ్ము మోసులెత్తాలి
వెదజల్లు దేశాల నీ కళల నెత్తావి
వెలయుంగ నీ జాతి క్రొత్త తళుకొత్తాలి
దేశ స్వాతంత్ర్యదీప్తి కనులార చూడు
వాసి కెక్కిన చరిత వేనోళ్లపాడు

—వాడ్రేవు పతంజలి

సంస్కృతభాష...

[2 వ పేజీ తరువాయి]

కము. ఏడు జిహ్వలుగల ఈ యగ్నికి (వెలుగు) ఆజ్యము వసంతము (వసించు నవకాశము తావు). సంవత్సరమునకు వసంతమెట్టిదో అగ్నికి ఆజ్యమట్టిది! ఇట్టి వాక్కును సంస్కృతమైన శరీరము, సంస్కృతమైన మనస్సున భద్రపరచుకొనిన వారి సంస్కృతియే సంస్కృతి. అతనివాక్కే భారతి. అతడే భారతీయుడు, అతడే సారస్వతేయుడు. తత్వదర్శనులైన ఋషులందరు నట్టివారే. వేద మంత్రములను దర్శించి, గానముచేసి తరించిన మహనీయు లందరును ఈ రహస్యమగు శబ్దబ్రహ్మమునుపాసించుటకే తమ జీవితములను ధారపోసిరి. తమ యాహార విహారములు, ఇహపరములు, సుఖదుఃఖములు, సర్వము అపౌరుషేయమైన ఈ అంతర్వాణి యారాధనకే యంకితములైనవి. అగాధమైన ఈ యంతర్వాణి నుండియే వారఖండ కాలమునకు పనికివచ్చు సర్వమంత్ర తంత్రములను, శాస్త్రములను, జ్ఞానమును, మోక్షమును చేదుకొనిరి. వారి అంతర్వాణియే వారి ప్రణవము, వారి జీవితములే శ్రుతివిద్యలు. నిజముగా వారి సంస్కృతిలో సంస్కృతమైన వాక్కు స్వయం వ్యక్తమైనది.

ఓమిత్యేతదక్షరముపాసీత ఓమితిహ్యుద్గాయతి


IOB సేవింగ్స్ బ్యాంక్ నుండి మీ సొమ్మును వారానికి ముమ్మార్లు తీసుకోవచ్చు!
1. సేవింగ్స్ అకౌంటు ప్రారంభించడానికి రూ 5/-లు చాలు.
2. మీ సేవింగ్స్‌మీద మీకు 3% చక్రవడ్డీ లభిస్తుంది.
3. అతిక్షిప్ర వ్యాపారము.
25 SILVER JUBILEE
ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంక్ లిమిటెడ్
సెంట్రల్ ఆఫీసు: 151 మౌంట్‌రోడ్డు, మద్రాసు-2
JWT/IOB-1825

శ్రీ రాధాకృష్ణా రియిన్ ఫోర్స్‌డ్
సిమెంటు పైప్స్ అండ్ ఫెర్రో కాంక్రీట్ వర్క్సు
మేనేజింగ్ పార్టనర్: కే. వి. ఎస్. ఎస్. శంభుప్రసాద్, బి. ఎస్‌సి.,
హెడ్డాఫీసు: పాలకొల్లు ప. గో. జిల్లా, ఆంధ్రప్రదేశ్
టెలిగ్రాం: పైప్స్ టెలిఫోనులు: 112, 22.
ఫ్యాక్టరీలు:
1. నిడదవోలు, (దక్షిణ రైల్వే)
టెలిగ్రాం: పైప్స్ టెలిఫోన్: 45
2. విజయనగరం, (ఆగ్నేయ రైల్వే)
టెలిగ్రాం: పైప్స్ టెలిఫోన్: 292
అన్ని రకముల సైజులలోను, స్వదేశీయ, విదేశీయ ప్రమాణముల ప్రకారము
ఆర్. సి. సి. స్పన్ పైపులు (ప్రెషర్ నాన్ ప్రెషర్)
శానిటరీ పరికరములు, కాంక్రీట్ స్థంభములు
ఫెన్సింగ్ స్థంభములు, బెంచీలు, డిజైనులు వగైరా.
తయారుచేసి నిర్ణీత కాలములో అందజేయగలము.
ఇండియా ప్రభుత్వపు డైరెక్టరేటు జనరల్ ఆఫ్ సప్లయిస్ అండ్ డిస్పోజల్సు,
న్యూఢిల్లీ వారియొక్క రిజిష్టర్డు కంట్రాక్టర్లు

గొప్ప వార్త
Kirloskar
కిర్లోస్కర్
ఆర్ ఎల్ లేతులు
ఇప్పుడు సిద్ధంగా దొరకును.



MK
ఆర్ ఎల్ ఆర్ ఐ 380 ఎం/ఎం డయా-స్వింగ్ - స్టాకువద్ద దొరకును.
ఆర్ ఎల్ ఆర్ 2 445 ఎం/ఎం డయా-స్వింగ్ - 2/3 నెలల్లో డెలివరి.
ఆర్ ఎల్ ఆర్ 3 520 ఎం/ఎం డయా-స్వింగ్ - స్టాకువద్ద దొరకును.
తయారుచేసినవారు:
మైసూర్ కిర్లోస్కర్ లిమిటెడ్,
రిజిష్టర్డు ఆఫీసు: యంత్రపూర్ పోస్టు, హరిహర్ (మైసూరు స్టేట్)
వివరములకు:
బాట్లిబాయ్ అండ్ కంపెనీ,
(ప్రొప్రయిటర్లు: ఫోగిలాల్ లెహర్‌చంద్ ప్రైవేట్ లిమిటెడ్)
12/20 కాన్వెంటు వీధి, విజయవాడ
ఇంకను హైదరాబాద్, బొంబాయి, కలకత్తా, కోయంబత్తూరు, ఢిల్లీ, కాన్‌పూర్, లూధియానా, మద్రాసు, సికింద్రాబాద్.
BATLIBOI

స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు!
ది పూర్ణా పిక్చర్సు (ప్రైవేట్ లిమిటెడ్) విజయవాడ
బ్రాంచీలు: గుంతకల్. సికింద్రాబాద్. మద్రాసు. విశాఖపట్టణం........
త్వరలో విడుదలకానున్న చిత్రాలు!

కౌసల్యా ప్రొడక్షన్సు వారి
నువ్వా_నేనా!

విరల ప్రొడక్షన్సు వారి
మదన కామరాజు కథ

శ్రీ విజయగోపాల్ ప్రొడక్షన్సు వారి
చిట్టి తమ్ముడు

అనుపమ ఫిలిమ్సు వారి
యీడు_జోడు

అరుణా ఫిలిమ్సు వారి
శమంతిని కళ్యాణం

వసంత. వాడియా వారి
సత్యభామా పరిణయం

శ్రీ కృష్ణసాయి ఫిలిమ్సు వారి
మాయామోహిని

హిందూలయా వారి
ఏక్ ముసాఫిర్_ఏక్ హసీనా

D.B.N. ప్రొడక్షన్సు వారి
రెండవ చిత్రం

ఇప్పుడు విజయవంతంగా నడుచున్న చిత్రం
భీష్మ

PP

NAVIN
STUDIO SARMA

స్వాతంత్ర్య దినాభినందనలతో....

వస్తూంది!
R.V.H.H. PRASAD'S SONS & CO
Presents,
రోనా ఫిలిమ్సు వారి
తల్లీబిడ్డలు
బిడ్డలు తెచ్చిన భయంకర తుఫానులో
మాతృజ్యోతికే మహత్తర పరీక్ష...
స్క్రీన్‌ప్లే రచన. నిర్మాణం.
యదవల్లి లక్ష్మీనారాయణ.
ఫోటోగ్రఫీ. K.S. ప్రసాద్.
సంగీతం. B. శంకరరావు.
నృత్యం. వెంపటి చినసత్యం.
దర్శకత్వం.
P.S. శ్రీనివాసరావు B.A.
PAAPS
ఆంధ్ర అండ్ సీడెడ్ — N.A.D.
నైజాం:- శ్రీ నేషనల్ ఆర్ట్ పిక్చర్స్.

అఖిలాంధ్ర ప్రేక్షక మహాశయులకు
స్వాతంత్ర్యదినోత్సవ శుభాకాంక్షలతో
పద్మిని పిక్చర్సు వారు సమర్పించు సముజ్వల సాంఘిక చిత్రం...
పెంపుడు కూతురు
N.T. రామారావు * దేవిక * జానకి * రేలంగి * హరనాద్
రమణారెడ్డి * బాలకృష్ణ * ఎం.వి.రాజమ్మ * రమాదేవి.
నిర్మాత-దర్శకుడు:
బి.ఆర్. పంతులు
విజయ రిలీజ్.
TARAKA

గ్రాము: ఆటో మొబైల్సు ఫో. నెం. 93 ఫో: 811

16 వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు

పయినీర్ ఆటో మొబైల్సు

హెడ్డాఫీసు: ★
సిరస్వతిటాకీస్ రోడ్డు కాంగ్రెసు ఆఫీస్ రోడ్డు
విజయవాడ 1. విజయవాడ

పెట్రోలియం, వెంట, ట్రాక్టర్ల స్పేర్ పార్టులు అన్నిరకముల మైళ్లు, ట్యూబులు, బ్యాటరీలు దొరకును

AJANTHA BANIANS
అడింతా AKM TRADE MARK RECD NO. 181065 బనియనులు
AJANTHA KNITTING MILLS
TEL: AJANTA TIRUPUR PHONE: 281
ఆంధ్రప్రదేశ్ అంతటా దొరకును.

మా ఖాతాదారులకు, అభిమానులకు మనఃపూర్వకమైన
16 వ స్వాతంత్ర్యదిన అభినందనలు.

యంబి సువాసనగల
గణేశ దర్బార్ బత్తి
పుష్పలలా రోస్ దర్బార్ బత్తి
హరినాధ్ దర్బార్ బత్తి
పుష్పలలా అగర్ బత్తి
బ్రాంచి: పి.బి.నెం. 641, బెంగళూరు-2. ది నేషనల్ ఫ్లాగ్ పర్ఫ్యూమరి వర్క్స్ పి.బి.నెం. 4, చింతామణి (మైసూరు స్టేట్)

విజయవాడలో కొబ్బరిపీచుకు కొబ్బరిపీచు ప్రొడక్టులకు
బోర్డు అక్రిడెట్ డీలర్లు
శ్రీ రామా కార్పొరేషన్
ఏలూరురోడ్డు, విజయవాడ-2
ఆవరణలో
కాయిర్ బోర్డు షో రూం సందర్శించండి,
ఆంధ్రప్రదేశ్, చిన్నతరహా పరిశ్రమల మంత్రి
డాక్టర్ లక్ష్మీనరసయ్యాచే
16-8-62 గురువారం 5-30 గం॥లకు
విజయవాడ ఏలూరురోడ్డునందు షోరూముకు
దానికిచేర్చిన సేల్సుడిపోకు ప్రారంభోత్సవము జరిపెదరు
శ్రీ ఏ. వెంకట్రాయుడు
మెంబరు, కాయర్ బోర్డు (అడ్వొకేట్, నరసాపూర్)
అధ్యక్షతవహింతురు.
మీకు కావలసిన కొబ్బరిపీచు, కొబ్బరిపీచు ప్రొడకులు శ్రేష్ఠమైన రకములలో అతి చౌకధరలకు బోర్డు అక్రిడెడ్ డీలరువద్ద దొరకును.
సెక్రటరీ,
కాయర్ బోర్డు.

స్వాతంత్ర్య దినోత్సవ సందర్భమున ఎగ్జిబిటరు మహాశయులకు మా శుభాకాంక్షలు



ఆంధ్రా రాయలసీమకు:
1. జహిరాందాకు
2. సాయా
3. టూఫానీ టార్జాన్
4. ఆగ్ అవుర్ పానీ

రాయలసీమకు:
1. పార్వతి విజయం [తెలుగు]
2. బసంత్
3. దీదీ
4. భాబికి చుడియా
5. ఆరబ్ కా సితారా
6. బట్వారా

డిస్ట్రిబ్యూటర్సు:
మహేశ్వరీ పిక్చర్సు, నంద్యాల్.
ప్రొప్రయిటర్: సేగు సుబ్బరాయచెట్టి

భారతరాష్ట్రాలను పాలిస్తున్న అయిదుగురు ఆంధ్ర గవర్నరులు

శ్రీ నగేశ్

శ్రీ నగేశ్ ఆంధ్రప్రదేశ్ గవర్నరుగా నియమితులైనారు.

జనరల్ శ్రీనగేష్ హైదరాబాద్ రాష్ట్రంలో ప్రఖ్యాత పండిత కుటుంబంలో జన్మించారు. గొప్ప విద్యా సంపన్నులు.

జనరల్ శ్రీ నగేశ్ వయస్సు 66 సంవత్సరాలు. ఇంగ్లండులో కేంబ్రిడ్జి విశ్వవిద్యాలయంలోని ఒక ప్రభుత్వ పాఠశాలలో విద్యాభ్యాసం చేశారు ఆయన. 1923 లో సైన్యంలో ఉద్యోగం స్వీకరించారు. ఆరవ కుమోన్ పటాలంలో చేరారు. వజీరిస్థాన్, అస్సాం, బర్మాలలో పోరాడారు. 1942 లో బర్మాలోని 19వ భారతీయ డివిజన్‌కు బ్రిగేడియర్‌గా నియమితులై స్వాతంత్ర్యం వచ్చేవరకు ఆ పదవిలోనే ఉన్నారు.

జనరల్ శ్రీ నగేశ్ 1945 నవంబరులో జర్మనీ వెళ్ళే భారత సైనిక ప్రతినిధి వర్గానికి ఉపనాయకులుగా ఎన్నుకోబడ్డారు.

1946 లో ఆయన కుమోన్ పటాలపు కేంద్రానికి సంబంధించిన కౌన్సిల్ — కమాండెంట్ లో ఆర్థికసలహాదారుగా పనిచేశారు.

జనరల్ శ్రీనగేష్ 1947 లో 268 వ భారత పదాతిదళానికి అధిపతిగా ఉండి, దానిని నడిపారు. తరువాత మేజరు జనరల్‌గా ఉన్నతపదవికి ప్రమోట్ చేయబడి, 1947 సెప్టెంబరులో మద్రాసు 'జనరల్ ఆఫీసరు కమాండింగు' పదవిలో నియమితులైనారు. 1948 లో సైన్యం ప్రధాన కార్యాలయం 'అడ్జుటెంట్ జనరల్' అయినారు.

1948 సెప్టెంబరులో ఆయన జమ్మూ కాశ్మీరులలో భారతసైన్యాలకు అధిపతిగాఉన్నారు.

పశ్చిమ ప్రాంత, దక్షిణప్రాంత 'జనరల్— ఆఫీసరు—కమాండింగ్—ఇన్ — చీఫ్' పదవిని నిర్వహించారు. 1955 సెప్టెంబరు 2 వ తేదీన వాషింగ్టన్‌లో ఆయనకు 'లీజియన్ ఆఫ్ మెరిట్' 'డిగ్రీ ఆఫ్ కమాండెంట్' బిరుదులు బహూకరింపబడ్డాయి. జనరల్ శ్రీ నగేశ్ 1955 నుండి 1957 వరకు సైనిక యుద్ధతంత్రాధ్యక్షులు (చీఫ్ ఆఫ్ ఆర్మీస్టాఫ్)గా పనిచేశారు.

'అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్' కళాశాల తొలి ప్రిన్సిపాల్‌గా ఉన్నా రాయన.

జనరల్ శ్రీనగేశ్ క్రమశిక్షణకు పెట్టింది పేరు. చాలా సమర్థులైన పరిపాలకులలో ఒకరుగాను, కార్యదక్షులుగాను ప్రఖ్యాతి పొందారు.

స్టాఫ్ కళాశాల ప్రిన్సిపాలుగా ఆయన ఆ సంస్థకు ఎంతో పేరు ప్రతిష్ఠలు తెచ్చిపెట్టారు.

జనరల్ శ్రీ నగేశ్ ఉదార స్వభావులుగాను, గొప్ప నిర్మాతగాను ఖ్యాతిగడించారు. అస్సాంరాష్ట్రం 'నాగా సమస్యను' 'సరిహద్దు చిక్కులను' ఎదుర్కొంటున్న సమయంలో జనరల్ శ్రీ నగేశ్ ఆ రాష్ట్ర గవర్నరుగా నియమితులైనారు.

హైదరాబాదుకు చెందిన ఒక వ్యక్తి, తమ స్వరాష్ట్రానికి గవర్నరుగా నియమితులు కావడం ఇదే మొదటిసారి.



శ్రీ నవాబ్ మెహదీ నవాజ్ జంగ్

గుజరాత్ గవర్నరు శ్రీ నవాబ్ మెహదీ నవాజ్ జంగ్ వయస్సు 68 సంవత్సరాలు. ఆయన హైదరాబాదునుంచి వచ్చినవారు. ప్రసిద్ధమైన 'శిరోనామా' వంశంలో జన్మించా రాయన.

ఆ వంశీయులు చాలా గణ్యత—గౌరవం గడించినవారు. వీరిలో చాలామంది నిజాం ప్రభుత్వం క్రింద అనేక ఉన్నతోద్యోగాలలో ఉన్నారు. శ్రీ నవాబ్ జంగ్ పెత్తండ్రి స్వర్గీయసర్ మెహదీ జంగ్ కొంతకాలంపాటు హైదరాబాదు ప్రధానమంత్రిగా ఉన్నారు. శ్రీ నవాబ్ జంగ్ సన్నిహితబంధువు మరొకాయన — శ్రీ అలీ యావర్‌జంగ్ కయిరో రాయబారిగా ఉన్నారు.

శ్రీ నవాబ్ మెహదీ నవాజ్ జంగ్ చేసిన ... —ఎప్పుడూ ఏదో ఒక ఉన్నతోద్యోగం ... రోజే గడచిపోయింది. నిజాం ప్రభుత్వంలో సివిల్ ఉద్యోగిగా ఎల్లప్పుడూ ఆయన జనరంజకులుగా ఉంటూ, అన్ని వర్గాలలోను బహుళమైన మిత్రబృందం మధ్య మసలుతూ వచ్చారు.

సహకార ఉద్యమపితగా ఆయనపేరు సర్వత్రా సుప్రసిద్ధం. ఆయన పరిపాలనలో సహకార ఉద్యమం మిక్కిలి చైతన్యవంతం అయింది.

నగరంలో 25 లక్షల రూపాయల విలువ చేసే కేన్సర్ ఆసుపత్రి, శ్రీనవాబ్ మెహదీ నవాజ్ జంగ్ సాధించిన విజయానికి శాశ్వతమైన గొప్ప చిహ్నంగా వెలుగొందింది.

ప్రదర్శనశాలలద్వారాను, 'రాఫిల్'ద్వారాను ఈ సంస్థను ఏర్పాటుచేయడం ఏవిధంగా చూచినా స్వల్పకార్యం ఏమీ కాదు. శ్లాఘనీయమైన భక్తి—శ్రద్ధలతోను, ఏకైక లక్ష్యంతోను శ్రీ నవాబ్‌సాహెబ్ తమహృదయాన్ని, ఆత్మను ధారపోసి ఈ సంస్థను నిర్మించారు. నేడీ సంస్థ యావద్భారతదేశంలోను ఒక ప్రశస్తమైన, అన్ని ఆధునికపరికరాలతో కూడిన కేన్సర్‌ఆస్పత్రిగా గణ్యత కెక్కింది.

శ్రీ మెహదీ సాహెబ్ బహుముఖప్రజ్ఞాశాలి. పలువిషయాలలో బుద్ధి కుశలత, చొరవ కల వ్యక్తి. సాంఘికసేవపట్ల ఆయనకు అత్యంత శ్రద్ధ, ఆసక్తి ఉన్నాయి. అఖిల భారత సాంఘిక సేవా సంస్థకు అధ్యక్షులుగాఉండి ఎంతో చక్కగా కృషిచేశారు. ఆ పనిలో తమ సామర్థ్యాన్ని నిరూపించుకున్నారు.

సాహిత్యం, లలితకళల పట్ల ఎంతో అభిరుచి ఆయనకు. ప్రఖ్యాతకవి రవీంద్రనాథ టాగూర్ శాంతినికేతనానికి నిధులు సేకరించే సందర్భంలో హైదరాబాదుకు విచ్చేసినప్పుడు, మొదట ఆయనకు ఆశ్రయం యిచ్చినవారు శ్రీ మెహదీ నవాబ్ జంగ్ అన్న విషయం బహుశా చాలామంది ఎరిగి వుండరు.

శ్రీ మెహదీ సాహెబ్ దయా స్వభావులు. డంబం ఏకోశానా లేదు ఆయనకు. కవిత్వ, నాటక, సంగీత, కళలంటే ఆయనకు అత్యంత ప్రీతి. గొప్ప కళావిమర్శకులాయన. భారత దేశానికి సంబంధించిన అపురూపము, అలభ్యము అయిన కళాసంపదను సేకరించడానికి ఏర్పాటైన సంఘంలో ఆయన సభ్యులు. ఎన్నో కళాఖండాలు వెలుగులోనికి రావడానికి ఆయన కారకులైనారు. ఆయనే ఈ పనిచేసి ఉండకపోతే అవన్నీ ఏనాడో కాలగర్భంలో కలిసిపోయేవి.

పరిపాలకులుగా పనులు చక్కబెట్టడంలో ఆయనకు గొప్ప నేర్పు, చాకచక్యం ఉన్నాయి. ఎవరు ఏ పనికి అర్హులో చూచి—ఎక్కడా పొరపాటు పడకుండా తూచినట్లు నిర్ణయించి, అట్టివారికి ఆయా పనులు అప్పగించటంలో ఆయనకు గల సహజజ్ఞానం సాటిలేనిది.

కుల మత పక్షపాతాలు ఆయనలో కనుపించవు. అన్నివర్గాలవారినీ ఆయనసమదృష్టితో చూస్తారు.

కీర్తి, గౌరవాల కోసం ఎన్నడూ ఆయన ప్రాకులాడలేదు. అయినా ఉన్నతపదవులు వాటంతట అవే, అనుకోకుండా వచ్చి పడేవి.

ఉద్యోగాలనుంచి విరమించినతరవాత ఆయన హైదరాబాదు వ్యవసాయసహకారసంఘ నిర్మాణానికి ఎంతగానో కృషి సలిపారు. హైదరాబాదు రాష్ట్రంలోని వ్యవసాయదారులకు అవసరమైన పరికరాలు, వ్యవసాయపు పనిముట్లు, ఎరువులు, ఉక్కు మున్నగునవి సరఫరా చేయడంలో ఈ సంస్థ అగ్రస్థానం వహించింది. ఎన్నోతాలూకా సంస్థలు ఏర్పాటై, హైదరాబాదు వ్యవసాయ సహకార సంఘం ఆయన సలహా సూచనల క్రింద ఎంతగానో అభివృద్ధి గాంచింది.

శ్రీ నవాబ్ మెహదీ నవాజ్ జంగ్ రాజ్యసభ టిక్కెట్టుపై జూబిలీహిల్సు నియోజకవర్గం నుంచి ఎన్నికలలో పోటీచేశారు. శ్రీ రామకృష్ణారావు మంత్రివర్గంలో మంత్రిగా నియమింపబడ్డారు. శ్రీభగవాన్ ఉన్నారిందా అందుకున్నా రాయన.

ఆంధ్రప్రదేశ్ అవతరించిన అనంతరం కూడా ఆయన శ్రీ సంజీవరెడ్డి మంత్రివర్గంలో పనిచేశారు. కాని శ్రీ డి. సంజీవయ్య పార్టీ నాయకులుగా ఎన్నికోబడినతరవాత ఆయన ఆ మంత్రివర్గంలో లేరు.

గుజరాత్ గవర్నరుగా నియమింపబడడానికి

[మిగతా 10 వ పేజీలో]

సినిమా

గైడ్ అండ్ కో యాజమాన్యాన వార పత్రికగా ప్రతి శుక్రవారం వెలువడ నున్నది. వెడ్రప్రతి 20 నయాపైసలు. గ్లేజుకాగితంపై క్రౌన్‌సైజులో ఆకర్షణీయంగావెలువడుతుంది. ఎడిటర్, మధుమూర్తి. (తొలి సంచిక నుంచి పాఠకుల ప్రశ్నలకు హీరో నాగేశ్వరరావు జవాబు లివ్వటానికి అంగీకరించారు). పాఠకులుతమ ప్రశ్నలను ఈ దిగువ అడ్రసుకు ఆగస్టు 10 వ తేదీలోగా పంపవచ్చు. ప్రతివారం సినీ విహారం, తెరవెనక తారలు, తారల స్కెచ్‌లు ప్రచురించబడు తుంటాయి.

ఏజెంటు తమకు కావలసిన కాపీలకు ఐదు వారాలకు సరిపడ సొమ్ము 25% —కమీషన్ తగ్గించుకొని పంపిన వారికే ఏజన్సీయివ్వబడును. ప్రథమ సంచిక ఆగస్టు 15 న వెలువడును.
గైడ్ అండ్ కో. (ఫోన్: 24424)
19, బ్రాడ్వేవీధి, మద్రాసు—1.



రవీంద్ర స్టీల్ ఫర్నిచర్ వర్క్సు
బందరురోడ్డు,
విజయవాడ-2.
అలమరులు, పెట్టెలు, బీరువాలు, ఫర్నిచరు సరసమైన ధరలకు లభించును.

హావార్డ్స్ సెంటులు
స్వభావ సిద్ధమైన వాసనగలవి
హావార్డ్స్ బ్రదర్స్, మధుర-1.

ప్రకటన
శ్రీ తులసీ మిల్లు స్టోర్సు
ప్రొ: పిల్లా అప్పారావు. : : కాకినాడ.
రబ్బరు బెల్టింగ్సు సిసిల్లా అండ్ నిర్మల్
గవర్నమెంటు టెస్టు హౌసు, ఆలీపూర్, కలకత్తా వారిచే నెం. ఎక్సు బి/56 29 డి. 31—1—57 సం. రం. తేదిని సర్టిఫై కాబడిన నిర్మల్ 34 అవున్సు, హెవీ డ్యూటీ బెల్టింగ్సుకు. మేము డీలర్సు కాము, ఏవావద్ద అన్ని సైజుల బెల్టులు, యూరోబ్రాండు (బొంబాయి) లైనర్ పిస్టన్సు, డీజిల్ యింజను సామాన్లు రైసుమిల్లు విడిభాగములు దొరకును.

మా అభిమానులకు స్వాతంత్ర్యదినోత్సవ అభినందనలు

శః 16 వ స్వాతంత్ర్యదిన శుభసమయమున మన దేశమునకు పారిశ్రామిక, ఆర్థిక అభ్యున్నతి పెంపొందుగాక యని ఆశించుచున్నాము!
సొంపుగ వ్రాయుటకు
కృష్ణవేణి
సిరా

ఏక ఏజంట్లు:
నేషనల్ ప్రాడక్ట్సు సిండికేట్,
మద్రాసు - 21

స్వాతంత్ర్య దినోత్సవ సందర్భమున
మా ఖాతాదారు లందరకు
యివే మా శుభాకాంక్షలు
★
శ్రీ శ్రీనివాస ఆటోమొబైల్సు
కాంగ్రెసు ఆఫీసు రోడ్డు,
విజయవాడ - 2

మా అభిమాను లందరికీ స్వాతంత్ర్యదిన అభినందనలు
మీరు దీనిని వాడితే లాభకరం.
ఎల్లప్పుడు ఈ సబ్బునే వాడండి.

ఆఫీసు: నం. 222 పాత తరుగుపేట, బెంగుళూరు - 2
స్టాకిస్టుల షరతులకు వ్రాయుండి.

బెంగాల్
కాలిఘాట్ పల్లుపొడి



దంతములను శుభ్రపరచి యిగుళ్లను బలపరచును.
యూనివర్సల్ కెమికల్ ఇండస్ట్రీస్, మదరాస్-7

సుభిక్షమైన పంటలకు
LOTUS
BRAND
MF
కమలము
మార్కు
మిశ్రమ ఎరువులు
అది భూమికి బలమునిచ్చి పైరులను ఏపుగా పెంచును.

మైసూర్ ఫెర్టిలైజర్ కంపెనీ.
మద్రాస్-1 విజయవాడ-2
బ్రాంచీలు: కుప్పం, ఈరోడ్డు, కోయంబత్తూరు. కూనూరు, కొచ్చిన్, ఊటీ, పాలఘాట్, మైసూరు, బెంగుళూరు, కడూర్, చిక్ మగలూరు, రదలూరు ఓ. టి.

ఆంధ్ర గవర్నరులు

(9 వ పేజీ తరువాయి)

ముందు ఆయన కొంతకాలం నిజాం ధర్మా వాయసంస్థకు అధ్యక్షులుగా ఉన్నారు.

శ్రీ నవాబ్ మెహదీ నవాజ్ జంగ్ ఎక్కువ ఉన్నాసరే, ప్రసిద్ధమైన తమసంస్కృతిని వెద జల్లుతూ ఉంటారు.

గుజరాత్‌లో కూడా ఆయన పేరుప్రతిష్ఠలు సంపాదించుకున్నారంటే, తమకు ఆప్తమిత్రులు అఖిల భారతసాంఘిక సేవాసంస్థలో కలిసిపనిచేసిన వారు, ప్రసిద్ధవ్యక్తి అగు డాక్టర్ జీవరాజ్ మెహతాతో కలిసి జయప్రదంగా కార్యభారం నిర్వహిస్తున్నారంటే ఆశ్చర్య పడవలసినపని లేదు.

శ్రీ మెహదీ సాహెబ్ ఉర్దూలో బహుముఖ ప్రజ్ఞావంతులైన రచయిత,, కవీను.

శ్రీ వి. వి. గిరి

1956లో కేరళరాష్ట్రావతరణ అనంతరం ఆరాష్ట్రగవర్నర్‌పదవిని నిర్వహించినవారిలో శ్రీ వరాహగిరి వెంకటగిరి రెండవవారు. ఆయన మరిమూడు సంవత్సరాలపాటు ఈ పదవిలో వుంటారు.

డాక్టర్ బి. రామకృష్ణారావు స్థానంలో కేరళకు రాకముందు శ్రీ వి. వి. గిరి ఉత్తరప్రదేశ్ గవర్నర్‌గా వుండేవారు. 1960 జులై ఒకటవ తేదీన, మిశ్రమ మంత్రివర్గంఏర్పడిన నాలుగు మాసాల అనంతరం కేరళ గవర్నర్‌గా పదవి స్వీకారం చేశారు. అప్పటికే కమ్యూనిస్టు ప్రభుత్వానికి వ్యతిరేకంగా సాగిన విమోచనోద్యమం యొక్క సంక్షోభంనుండి కేరళ బయటపడివుంది. అఖిలభారతస్థాయిలో ఒకదానికొకటి వ్యతిరేకంగా పోటాపోటీలుపడుతున్న రెండుపార్టీలు కలిసి రాష్ట్రంలో పనిచేయడానికి పూనుకొన్నాయి. ఈ పరిస్థితులలో శ్రీ వి. వి. గిరి కేరళ రాజధానిలో అడుగుపెట్టగానే "నేను నామమాత్రంగా ఇక్కడ వుండడానికి రాలేదు" అని అన్నారు. త్రివేండ్రమ్‌లోఅడుగుపెట్టగానే ఆయన అన్న మాటలివి. శ్రీ గిరి అప్పటినుండి తాను చెప్పిన విధంగానే ప్రవర్తిస్తూ వచ్చారు.

రెండు సంవత్సరాలలోను శ్రీ గిరి హెలచురుకుగా, దీక్షతో తనపదవిని నిర్వహించారు. ఈ ఆగస్టు నాటికి ఆయనకు 69 సంవత్సరాలు నిండుతాయి. ఈ వయస్సులోకూడా విరామమెరుగక శ్రీ గిరి తనపదవిని సమర్థతతో నిర్వహిస్తున్నారు. కేరళరాష్ట్రంలో ఆయన దాదాపు అన్నిప్రాంతాలను దర్శించారు. కేవలం వట్టి పర్యటనలతోనే శ్రీ గిరి సరిపెట్టుకోవడం లేదు. మిశ్రమ మంత్రివర్గంలో విభేదాలున్నందున శ్రీగిరిసలహాకోసం కేరళ మంత్రులు అనేకసార్లు ఆయన సహాయాన్ని కోరడం జరిగింది. గవర్నర్ గిరి యిచ్చిన సలహా ప్రతిసమయంలోను అద్భుతంగా పనిచేసింది. కార్మిక వ్యవహారంలో, నాలుగుదశాబ్దాలుగా కార్మికోద్యమంలో అనుభవంవున్న వ్యక్తికాబట్టి, శ్రీ గిరి ఎంతో సహాయంచేశారు. ఇతర రంగాలన్నిటికంటె కార్మికవ్యవహారాలలో శ్రీగిరి కేరళకు చేసినసహాయంఎక్కువ. కార్మికులపట్ల న్యాయంగా వ్యవహరించవలసిందని యజమానులకు ఒకవైపు శ్రీ గిరి స్పష్టంగా చెప్పారు. అలాగే తమ కోర్కెల విషయంలో దురుసుతనంతో, ఉద్రేకంతో వ్యవహరించడం తగదని కార్మికులకు సలహాయిచ్చారు. గవర్నర్‌గిరి యిచ్చిన సలహా ఫలితంగా కేరళ పారిశ్రామిక రంగంలో పరిస్థితి చాలా అభివృద్ధిఅయింది. కేరళ రాజకీయ పరిస్థితి అస్తవ్యస్తంగా వున్నంతవరకు ఇతర రాష్ట్రాలనుండి పారిశ్రామికవేత్తలు ఇక్కడ పరిశ్రమలు స్థాపించుటకు ముందుకు వచ్చేవారు కాదు. కాని కార్మికవ్యవహారాలలో శ్రీ గిరి సలహావల్ల ప్రశాంతపరిస్థితులు ఏర్పడి, ఇతర రాష్ట్రాలనుండి పారిశ్రామికవేత్తలు కేరళకు రావడానికి అవకాశం కలిగింది.

శ్రీ వి. వి. గిరి ప్రజలగవర్నర్ అని చెప్పాలి. గవర్నర్ పదవిఅనగానే ప్రజలకు సంబంధంలేకుండా దూరంగావుండేస్థానం అని అనుకోవడం పరిపాటి. శ్రీగిరి విషయంలో ఈ మాట నిజంకాదు. నిజం చెప్పాలంటే మామూలుప్రజలతో కలసి మెలసి వుండడంద్వారా శ్రీ గిరి గవర్నర్ పదవి హోదాను తగ్గిస్తున్నారని ఆరోపణలు వచ్చాయి. ప్రజాస్వామిక కార్యావస్థలో రాష్ట్ర ప్రభుత్వం అధినేతకు ప్రజలకు సన్నిహిత సంబంధం వుండడం అవసరమని అందరూ గుర్తించినప్పటికీ శ్రీ గిరివిషయంలో ఆరోపణలు వచ్చాయి. శ్రీ వి. వి. గిరికి ప్రజలలో పలుకుబడి, ఆదరాభిమానాలు యెక్కువ.

కేరళలోని కమ్యూనిస్టులతోసహా అన్నివర్గాల అభిమానాలను, శ్రీ గిరి చూరగొన్నారు. కేరళ మిశ్రమ మంత్రివర్గంలో ప్రజా సోషలిస్టు ముఖ్యమంత్రి, కాంగ్రెస్ మంత్రుల మధ్య విభేదాలు వున్నప్పటికీ, శ్రీ గిరి గవర్నర్‌గా వుండిపోవాలని వీరందరు ఏకగ్రీవంగా కోరుకున్నారు. కేరళ మంత్రివర్గం ఏకగ్రీవంగా కోరిన ఫలితంగానే శ్రీ గిరి గవర్నర్ పదవీకాలాన్ని పొడిగించడం జరిగింది.

ఒరిస్సాలోని గంజాంజిల్లాకు చెందిన బర్హాంపూర్‌లో 1894 ఆగస్టు 10వ తేదీన శ్రీ వి. వి. గిరి జన్మించారు. శ్రీ గిరి తండ్రిగారు శ్రీ జోగయ్యపంతులు బెర్హాంపూర్‌లో ప్రసిద్ధి పొందిన న్యాయవాది. స్థానిక కాంగ్రెస్ నాయకుడుగా ఆయన పేరుప్రఖ్యాతులు గలవారు. 19 సంవత్సరాల వయస్సులోనే ఉన్నత విద్యాభ్యాసం నిమిత్తం శ్రీ గిరినిఇంగ్లండుకు పంపారు.

ఐర్లండు నేషనల్ యూనివర్సిటీలో ప్రవేశించి న్యాయవాదవృత్తిలో ప్రవేశించడానికి అర్హతను సంపాదించారు. విద్యార్థిగా వున్నప్పుడే ఐరిష్ ప్రజలస్వాతంత్ర్యంనిమిత్తం పోరాటం సాగిస్తున్న సిన్‌ఫిన్ వుద్యమనాయకులతో శ్రీ గిరి సంబంధాలు పెట్టుకొన్నారు. ఆ సమయంలోనే ఐరిష్ నాయకులయిన ఓమన్ డీవెలరా, డెస్మండు ఫిట్జ్ గెరాల్డ్, స్విఫ్టు మక్నీల్, జనరల్ కానల్లీ, కాంటెస్ మార్కొవిచ్ మొదలైనవారి పరిచయాన్ని శ్రీ గిరి సంపాదించారు. దీని ఫలితంగా బ్రిటిష్‌ప్రభుత్వం దేశంనుండి 1916 జులై 1 వ తేదీన బహిష్కరించింది.

దీనితో శ్రీగిరి డిగ్రీ తీసికోడానికి కూడా వీలు లేకపోయింది.

స్వదేశానికి తిరిగిరాగానే శ్రీ గిరి కాంగ్రెస్ హోం రూల్ లీగ్—సంస్థలలో చేరి, స్వాతంత్ర్య సమరంలోవురికారు. 1918 లో గాంధీజీపిలుపు నందుకొనిసత్యాగ్రహ సందర్భంలో ప్రవేశించారు. మూడు సంవత్సరాల తరువాత గాంధీజీ ఆదేశానుసారం,సహాయనిరాకరణోద్యమంలో చేరి, జైలుకు వెళ్ళారు.

1922లో జైలునుండి విడుదలకాగానే శ్రీ గిరి స్వాతంత్ర్యపోరాటాన్ని కొనసాగించుటకు, తన అభిరుచికి తగినవేదికను సంపాదించుకోగలిగారు. ప్రజా సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసికొనిరావడానికి, తనలోవున్న నిర్మాణ దక్షతకు తగిన వేదికను ఆయన ఎన్నుకొన్నారు. అప్పటినుండి కార్మికవర్గంలో కలసిపోయి పనిచేయడం ప్రారంభించారు. భారత కార్మికోద్యమ పితామహులయిన శ్రీ యన్. యమ్. జోషీతో శ్రీ వి.వి. గిరి సహకరించి పనిచేశారు. అఖిలభారత రైల్వే పనివారల సంఘం స్థాపకులలో శ్రీ గిరి ఒకరు. ఈ సంస్థను బలమైన కార్మిక సంఘంగా నిర్మించారు. 1926లోను, 1942లోను భారత ట్రేడ్‌యూనియన్ కాంగ్రెస్ అధ్యక్షుడుగా ఎన్నికయ్యారు. 1927లో జెనీవాలో జరిగిన అంతర్జాతీయ కార్మిక మహాసభకు భారత కార్మికోద్యమ ప్రతినిధిగా వెళ్లారు. 1931లో లండన్‌లోజరిగిన రెండవ రౌండ్ టేబిల్ సమా

(మిగతా 11 వ పేజీలో)

పటిమన్లు కలిసిన ఆదర్శప్రాయమైన ఆహారపానీయము
మిక్కిలి _ఆరోగ్యకరము
_పుష్టికరము
_రుచికరము
_ఆహ్లాద కరము

సిరిటోన్
సిరిస్ వారి ఉత్పత్తి
సిరి ఫార్మా
సిరినగర్ విజయవాడ-7.



వ్యవసాయ సంపదకు
"శ్రీ" పంపులు
వాడండి అవి
★ దీర్ఘకాలం అమోఘంగా పనిచేయడానికి
★ దృఢమైన నిర్మాణమునకు
★ తక్కువ ఖర్చుతో సమర్థంగా పనిచేయడానికి
★ పైరులను ఏపుగా పెంచడానికి
శోభాయమానమైన, సౌభాగ్యవంతమైన నూతన భారత నిర్మాణమునకు తోడ్పడును.
శ్రీ రాం ఇండస్ట్రియల్స్
తుడియాలూర్ పోస్టు కోయంబత్తూరు—11

అవ్వకు జేజేలు
పోయినసారి జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఆమె ఒక సైకిలు మీద పోలింగ్ బూత్‌కు వచ్చింది. అలా రావడానికి మన నాయకులను నిర్ణయించుకోడానికి మనకు గల హక్కే మన ప్రజాస్వామ్యానికి పునాది అని ఆమెకు తెలుసు.
నేడు ఆమెవంటి లక్షలాది ప్రజల ఆశా, అభిలాషలు నెరవేరుటకు సమైక్యతకు మరియు ఐకమత్య ప్రయత్నముల కొరకే ఈ బోధము.
TI
ట్యూబ్ ఇన్వెస్ట్‌మెంట్స్ ఆఫ్ ఇండియా లిమిటెడ్
62/63 జహంగీర్ స్ట్రీటు, మద్రాసు-1
ఈ క్రింది సంస్థలకు స్వంతదార్లు: టి. ఐ. సైకిల్స్ ఆఫ్ ఇండియా — హెర్క్యులిస్, ఫిలిప్స్ సైకిళ్ళు మరియు బ్రాంటన్ సైకిలు భాగాలు తయారుచేయువారు; ట్యూబ్ ప్రాడక్ట్స్ ఆఫ్ ఇండియా — ట్రూ-వెల్ (TRU-WEL) ERW ఉక్కు గొట్టాలు మరియు కోల్డ్‌రోల్డ్ స్టీల్ స్ట్రిప్స్ (cold rolled steel strips) తయారుచేయువారు; ది రైట్ సాడిల్స్ ఆఫ్ ఇండియా — సైకిలు సీట్లు తయారుచేయువారు; టి. ఐ. మెటల్ సెక్షన్ — కోల్డ్‌రోల్ ఫారమ్డ్ సెక్షన్స్ (cold roll formed sections) తయారుచేయువారు.
అనుబంధ సంస్థలు: టి ఐ డైమండ్ చైన్ లిమిటెడ్ — సైకిళ్ళకు, పరిశ్రమలకు అవసరమైన చైన్లను తయారుచేయువారు; టి ఐ మిల్లర్ లిమిటెడ్ — డైనమో లాంప్స్ తయారుచేయువారు.
JWT/TI/1969



ఇదుగో

IS : 434

మీకు నమ్మకమైన శ్రేష్టమగు కేబిల్ !

స్వస్తిక్
రబ్బర్ ప్రోడక్ట్స్
లిమిటెడ్.
కిర్కీ. పూనా

TOM & BAY SRP/TL-4/61

అవధాన విశిష్టత

శ్రీ లక్ష్మీ హయగ్రీవో విజయతేతరాం

శ్లో. శ్రీహయగ్రీవ పాదాబ్జబంభరాయితమానసః
కాశీకృష్ణ కవిర్బ్రూతే ఽవధానస్యవిశిష్టతామ్

'ధా' అనెడు క్రియాపదమునకు (ధాతువునకు) ముందు 'అవ' అనెడు ఉపసర్గను చేర్పగా 'అవధా' అను రూపమేర్పడును. 'ధా' ధాతువునకు ధరించుట, పోషించుట అని అర్థము. ధాతు—క్రియా ఈ రెండు సమానార్థకములు. ''అవధా'' అనుదానికి 'అన' అనెడు ప్రత్యయము చేర్పగా 'అవధానం' అను సంస్కృతపదమేర్పడినది. ''అవధానం'' అను పదమునకు కనినదానినీ, విన్నదానినీ మనస్సులో చెదిరిపోకుండా అంతకాలమువరకుగాని, కొంతకాలమువరకుగాని ధరించి నిల్పుకొనుట అని అర్థము. ఇట్టి ధారణకలవారు వేయింటికి ఒక డుండురేమో ! ఈ ధారణకలవాడు ''అవధాని'' అని పిలువబడును.

పూర్వకాలమున అవధాని శబ్దమును వేదము బాగుగా చదివినవారియందే ముఖ్యవృత్తినే ప్రవర్తించుచుండెడిది. కనుకనే ''సుబ్బావధాన్లు, రామావధాన్లు'' అను పేరుగలవారిని ఇప్పటికిని మనము వినుచుందుము. వేదమునకు 'సంహిత—పదము — క్రమము — జట — ఘన' అనెడు 5 విధముల పాఠము కలదు. ఘనాంతము వేదము జదివినవారిని, రాజసభలో పరీక్షించి 'అవధాని' అను బిరుదము నొసంగి గౌరవించెడివారు. అట్టి అవధానులు సర్వత్రా అగ్రగణ్యులై జనులకు ఐహికాముష్మికసుఖసంపాదనకు మార్గదర్శకులై తాము తరించి యొరుల తరింపచేయుచుండెడివారు. ఆ పరీక్షాక్రమము మెట్టిదనగా—సభలో నెనమండ్రు పృచ్ఛకు లుండెడివారు. వారిలో నొకరు—''అవధానిగారూ ! ఈ వాక్యములకు పదము చెప్పండి—మరి, యొకరు ఈ వాక్యమునకు క్రమము చెప్పండి, ఇటులనే ఈ వాక్యము ఎన్నవ అష్టకములో నున్నది చెప్పండి—అని పృచ్ఛకు లడుగగా, అందరికిని తప్పకుండ సమాధానము లొసంగినయెడల, ఆ యవధానిగారు పరీక్షలో నెగ్గి, అగ్రపూజ నందెడివారు. ఈ పద్ధతినే కేవల సాహితీసంపదగల కవీశ్వరులుకూడ మరొకపద్ధతితో ఇచ్ఛానుసారం పృచ్ఛకులను పెట్టుకుని, పలురకములుగా పరీక్షితులై అష్టావధాని, శతావధాని, శతఘంటకవి అని పేర్కొనబడుతున్నారు. ఇపుడు కవులుగూడ అవధాను లగుచుండిరి.

ఈ ధారణవలన మనస్సును నిశ్చలముగ చేసి, జప తపః ప్రభృతి సర్వవిషయములందును మానవుడు కృతకృత్యుడు కాగలడు.

ఇదియే అవధానవిశిష్టత.

ఆస్థానకవి
శ్రీ కాశీకృష్ణాచార్య

ఆంధ్ర గవర్నరులు

(10 వ పేజీ తరువాయి)

దేశానికి మహాత్మాగాంధీజీతోపాటు, కార్మిక ప్రతినిధిగా శ్రీ గిరి హాజరయ్యారు. ఆ మరుసటి సంవత్సరంలోనే కాంగ్రెస్ వర్కింగ్ కమిటీలో కార్మిక వ్యవహారాల ఉప సంఘానికి శ్రీ గుల్జారీలాల్ నందా, ఆచార్య కృపలానీ, శ్రీ జయరామ్ దౌలత్‌రామ్‌తోపాటు శ్రీ గిరి ఎన్నికయ్యారు.

1932 నాటికి భారత స్వాతంత్ర్యోద్యమం తీవ్రరూపందాల్చింది. శ్రీ గిరి స్వాతంత్ర్య పోరాటంలో అగ్రశ్రేణిలో నిలబడ్డారు. సహాయ నిరాకరణోద్యమంలో ప్రధానపాత్ర నిర్వహించిరి, మైసూరు, బొంబాయి, మద్రాసు రాష్ట్రాలలో అనేకచోట్ల ప్రభుత్వ శాసనాలను, నిబంధనలను శ్రీ గిరి ఉల్లంఘించారు. కాని రైల్వే పనివారలలో ఆయనకున్న పలుకుబడివల్ల, కార్మికుల ప్రియతమనాయకుడయిన శ్రీ గిరిని బ్రిటిష్ ప్రభుత్వం అరెస్టు చేయలేకపోయింది. అరెస్టువల్ల తీవ్ర పరిణామాలు ఏర్పడగలవనే భయంతో బ్రిటిష్ ప్రభుత్వం ఈ పనిచేయలేదు.

1934 లో కేంద్రశాసనమండలికి శ్రీ గిరి ఎన్నికయ్యారు. ఆ సమయంలోకూడా కార్మిక సమస్యలపై నశేంద్రీకరించి పనిచేశారు. 1937లో శ్రీ రాజగోపాలాచారి మద్రాసు రాష్ట్రంలో స్థాపించిన మొదటి మంత్రివర్గంలో పరిశ్రమలు, సహకార, వాణిజ్య, కార్మిక శాఖల మంత్రిగా పనిచేయవలసిందని శ్రీ వి. వి. గిరి ఆహ్వానించారు. ఇన్ని రకాలయిన పరిపాలనాశాఖలను నిర్వహించటం కష్టమయినా, శ్రీ గిరి సమర్థతతో నిర్వహించగలిగారు. 1938 లో కాంగ్రెస్ ఏర్పాటు చేసిన జాతీయప్రణాళికా సంఘం కన్వీనర్‌గా పనిచేశారు. 1939—46 కాలంలో తన కిష్టమైన కార్మికరంగంలో శ్రీ గిరి తిరిగి ప్రవేశించారు.

యునైటెడ్ యూనియన్ కాంగ్రెస్ అధ్యక్షుడుగా రైల్వే పనివారలసమ్మెలో ప్రధాన పాత్ర నిర్వహించినందుకు బ్రిటిష్ ప్రభుత్వం శ్రీ వి. వి. గిరిని అరెస్టుచేసి, దేశంలోని అనేక జైళ్ళలో ఆయనను నిర్బంధించింది.

1945 లో మద్రాసులో; శ్రీ ప్రకాశం రెండవ సారి కాంగ్రెస్ మంత్రివర్గాన్ని ఏర్పరచినప్పుడు పరిశ్రమలు, సహకార, ప్రణాళికా, కార్మిక శాఖల మంత్రిగా పనిచేయుటకు ఆహ్వానం అందినది. 1947 లో రాజీనామాయిచ్చేవరకు శ్రీ గిరి మంత్రిగా పనిచేశారు.

స్వాతంత్ర్యంరాగానే ప్రధాని నెహ్రూ శ్రీ వి.వి. గిరిని సింహళంలో హైకమీషనర్‌గా పంపారు. 1951 వరకు సింహళంలో హైకమీషనరు పదవిని నిర్వహించారు. సింహళనుండి రాగానే కేంద్రమంత్రివర్గంలో కార్మిక శాఖను శ్రీ గిరికి అప్పగించారు. బ్యాంకు అవార్డు అమలు జరపనందుకు నిరసనగా 1954లో రాజీనామాయిచ్చే వరకు శ్రీ గిరి కేంద్రమంత్రివర్గంలో పనిచేశారు.

1957 జూన్ 10వ తేదీన శ్రీ గిరి ఉత్తరప్రదేశ్ గవర్నర్ పదవిని స్వీకరించారు.

కార్మిక సమస్యల తరువాతి శ్రీ గిరి సాంఘిక సంక్షేమ వ్యవహారాలలో ఎక్కువ ఆసక్తిని ప్రదర్శించారు. భారత సాంఘిక సంక్షేమ మహాసభ అధ్యక్షుడుగా శ్రీ గిరి చేసిన సేవ మరువరానిది. భారత దేశంలో గ్రంథాలయోద్యమం అభివృద్ధిపట్ల ఆసక్తిని ప్రదర్శించారు. చదువుకొనే రోజులలోనే శ్రీ గిరి బర్హంపూర్‌లో ఒక గ్రంథాలయాన్ని స్వయంకృషిద్వారా విరాళాలను సేకరించి స్థాపించగలిగారు. 1913 లో ఇంగ్లండుకు వెళ్ళేముందుగానే ఈ గ్రంథాలయానికి చక్కని భవనాన్ని శ్రీ గిరి నిర్మించగలిగారు.

యజమానులు కార్మికుల, సంబంధాల విషయంలో శ్రీ గిరికి ఆసక్తి ఎక్కువ. కార్మికుల న్యాయమైన హక్కుల సాధనకు మొదటినుండి ఆయనగట్టిగా పోరాటంసాగించారు. క్రమశిక్షణతో పోరాటం, రాజీ పద్ధతులు అనుసరించడం పిటపట్ల శ్రీ గిరికి విశ్వాసం ఎక్కువ.

కార్మిక సమస్యలపై 'పారిశ్రామిక సంబంధాలు', 'భారతదేశంలోని పరిశ్రమలలో కార్మిక సమస్యలు' అను శీర్షికలతో రెండు గ్రంథాలను శ్రీ గిరి రచించారు. కార్మిక వ్యవహారాలలో ఈ రెండు గ్రంథాలు చాలముఖ్యమైనవిగా పరిగణిస్తున్నారు.

శ్రీ గిరి గారి సతీమణి శ్రీమతి సరస్వతీబాయ్. ఈ దంపతులకు నలుగురు కుమారులు, ఏడుగురు కూతుర్లు వున్నారు.

శ్రీ ఎమ్. అనంత శయనంఅయ్యంగార్

బీహార్ గవర్నరుగా గత మేనెలలో పదవి స్వీకరించే రకూ శ్రీ మాడభూషి అనంతశయనం అయ్యంగార్ 1956 మార్చి 8 వ తేదీనుంచి లోక్ సభలో స్పీకరుగా పనిచేశారు. ఆయన 1819 వ సంవత్సరం ఫిబ్రవరి 4వ తేదీన చిత్తూరు జిల్లాలోని తిరుచానూరులో జన్మించారు. తిరుపతి దేవస్థానం ఉన్నత పాఠశాలలోను, పచ్చియప్ప కళాశాలలోను (మద్రాసు) ఆయన విద్యాభ్యాసం చేశారు. రాజ్యాంగ పరిషత్తు సభ్యులుగా స్టీరింగ్ కమిటీలో పనిచేశారు.

ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెసు, అఖిల భారత కాంగ్రెసు కమిటీలలో సభ్యులుగా చాలాకాలం వున్నారు.

లోక్‌సభ డిప్యూటీస్పీకరుగా వున్నారు.

నేరస్తజాతుల విచారణ సంఘం అధ్యక్షులుగానూ, హరిజన సేవక సంఘం అధ్యక్షుడుగానూ, చిత్తూరు జిల్లా కాంగ్రెసు కమిటీ అధ్యక్షుడుగానూ ఆయన పని చేశారు.

చిత్తూరు న్యాయవాదుల సంఘం అధ్యక్షుడుగాకూడా వారు కొంత కాలం వున్నారు.

కాన్‌స్టిట్యూషన్ క్లబ్ అధ్యక్షుడుగా కొన్ని సంవత్సరాలు వున్నారు.

అనేకసార్లు భారత స్వాతంత్ర్య పోరాట ఉద్యమంలో శ్రీ అనంత శయనం అయ్యంగార్ జైలుకు వెళ్లారు.

1954 లో బృందావన్ శ్రీ వైష్ణవసిద్ధాంత విశ్వ విద్యాలయంవారు శ్రీ అనంతశయనం అయ్యంగారికి డాక్టర్ ఆఫ్ లిటరేచర్ బిరుదు ఇచ్చారు.

1956లో చైనా వెళ్లిన పార్లమెంటరీ ప్రతినిధివర్గానికి ఆయన నాయకత్వం వహించారు.

1957 లో కామన్వెల్త్ పార్లమెంటరీ అసోసియేషన్‌కు చైర్మన్‌గా ఎన్నికైనారు.

ఆయన 6 వ పార్లమెంటు స్పెషల్ ఇన్ టప్పు, స్టడీ అండ్ ప్రాపగేషన్ ఆఫ్ శాన్‌స్క్రిట్ మొదలైన గ్రంథాలను అనేకం వ్రాశారు. శ్రీ అయ్యంగార్ సంభాషణా చతురుడు, హాస్య ప్రియుడు.

కుమారి పద్మజా నాయుడు

పశ్చిమ బెంగాల్ గవర్నరు — కుమారి పద్మజ నాయుడు విద్యాంసుడుగా, విద్యావేత్తగా, సంస్కర్తగా ప్రఖ్యాతిగాంచిన అఘోరనాథ్ చటోపాధ్యాయ కుటుంబానికి చెందినవారు. ఈమె ఆంధ్రప్రదేశ్‌నుంచి వచ్చారు.

కుమారి పద్మజనాయుడు హైదరాబాద్‌లో జన్మించారు. భారతీయ సంస్కృతి నంతటినీ ఆస్వాదించి అసాధారణ ప్రజ్ఞావంతురాలుగా ప్రసిద్ధి కెక్కారు.

పద్మజనాయుడు తల్లి సరోజినీదేవి. తల్లి బుద్ధి, చాతుర్యాలముందు కుమారి పద్మజ ప్రతిభ దీపముందు దీపం అయింది.

కుమారి పద్మజ అనర్గళంగా మాట్లాడగల వక్త. ఆమె ప్రసంగాలలో ఎక్కడలేని చాతుర్యం, చమత్కారం, సున్నితమైన హాస్యం ఉట్టిపడుతుంటాయి. ఎంతో చురుకైన మనస్సు ఆమెది.

కాంగ్రెసు అగ్రనాయకుల మధ్య మసలే అవకాశం ఆమెకు 1930 లోనే చిక్కింది. పండిత నెహ్రూ కుటుంబంతో ఆమెకుగల సన్నిహిత సంబంధం ఈనాటిది కాదు, ఏనాడు దశాబ్దాల నాటిది.

కుమారి పద్మజ నాయుడు పెద్ద పెద్ద పదవులు వహించి, డిగ్రీలు పుచ్చుకోలేదు. విద్యారంగంలో గొప్ప ఖ్యాతి వహించలేదు అయితేనేం? — ప్రజాజీవితంలో ఆమె ప్రదర్శించిన పాత్ర ప్రముఖంగా ఎన్నదగినది. ''భిన్నత్వంలో ఏకత్వం'' దర్శించా రామె. హిందూ — ముస్లింల మధ్య చెప్పలేనంతగా చీలికలు ఏర్పడినప్పుడు ఆమె హిందూ — ముస్లింల సమైక్యతకు ఎంతగానో శ్రద్ధవహించి కృషిచేశారు.

అటు పైస్థాయిలోను, ఇటు క్రిందిస్థాయిలోను దేశంలో హిందూ — ముస్లిం సమైక్యత సాధించడానికి సరోజినీదేవి సలిపిన కృషికి మూలం, ఆమె కుమార్తె పద్మజనాయుడు కలిగించిన ప్రోత్సాహ, ప్రోద్బల, ప్రభావాలే నన్న విషయం బహుశా చాలామందికి తెలియకపోవచ్చు.

1930 ప్రాంతంలో మహావైభవంతో వెలుగొందిన హైదరాబాద్ సాంస్కృతిక జీవితంలో ఆమెకుగల సన్నిహితసంబంధంవల్లనే, ఒక విలక్షణమైన, సానుభూతితో కూడిన దృష్టిని ఆమె అలవరచుకోగలిగారు.

సంభాషణలలో చక్కటి నేర్పు, చతురత, మానవ ప్రకృతిపట్ల సునిశితమైన దృష్టి, అణగారి — అధఃపతితులై పోతున్న ప్రజల హక్కులు, అధికారాలపట్ల సహజమైన ప్రేమ ఈ గుణగణాలవల్లనే కుమారి పద్మజ, దేశంలో వెనుకబడిన తరగతులవారికి అపారమైన సేవ చేయగలిగారు.

నిజాం నవాబు కుటుంబంతో కుమారి పద్మజకు చాలా చక్కటి సంబంధాలు ఉన్నాయి. ఉదాహరణకు రాష్ట్రంలో స్త్రీజనోద్ధరణకై ఆమె ఎన్నో సంస్కరణలు ప్రవేశపెట్టారు. మొదటి రాకుమారుడు — అజామ్‌జాహ భార్య అగు రాకుమారి దురేష్‌—ఇ—వార్ తోను, రెండవ రాకుమారుడు — మొజాంజాహ భార్య అగు రాకుమారి నిలోఫర్‌తోను, కుమారి పద్మజ చాలా సన్నిహిత సంబంధం నెరపుతూ వచ్చారు.

హైదరాబాద్ నగరంలో ఎన్నో చక్కటి సంస్థలు — ముఖ్యంగా మహిళా సంస్థలు తల ఎత్తాయి.

స్వాతంత్ర్యానికిపూర్వమున్నూ, మీర్‌లాయక్ అలీ, కాశిం రజ్వీల రజాకార్ పరిపాలన రావడానికి ముందున్నూ కుమారి పద్మజనాయుడు నిజాం ఫ్యూడల్ పరిపాలనాపద్ధతికి వ్యతిరేకంగా ఎన్నో పోరాటాలు సాగించారు.

నిజాం ప్రభుత్వం నిరంకుశత్వం వహించి, స్థానిక జాతీయులకున్నపట్ల పక్షపాతవైఖరిని ప్రదర్శిస్తున్న సమయంలో కుమారి పద్మజ ప్రజలపక్షం వహించి వారిహక్కులకోసం పోరాడారు. రాష్ట్రంలో ఉద్యోగాలవిషయంలో అధిక సంఖ్యాక వర్గాలకు జరుగుతున్న అన్యాయాన్ని కుమారి పద్మజ తీవ్రంగా ప్రతిఘటించారు. అర్హులైన విద్యార్థులకు ఉపకారవేతనాలు ఇచ్చే విషయంలో గట్టిగా పోరాడారు. రాష్ట్ర ప్రజల ఉద్యమాన్ని తీవ్రంగా సమర్థిస్తూ పోరాటం కొనసాగించారు.

వ్యక్తులు, సంఘటనలు, వ్యవహారాలు — వీటి విషయంలో కుమారి పద్మజకు చాలా స్పష్టమైన వ్యక్తిగతాభిప్రాయాలు కొన్ని స్వభావసిద్ధంగా పాదుకొని ఉన్నాయి. పార్టీ క్రమశిక్షణకు, పార్టీవిప్‌కు — లోబడి ఉండడానికి ఆమె సుతరామూ అంగీకరించరు. ఎవరు ఎప్పుడు ఏ తప్పుచేసినా, దానిని సహించకుండా కుండబద్దలు కొట్టినట్లు విమర్శించడం తమ స్వభావమని, అందుచేతనే తాము ఏ క్రమశిక్షణలకూ కట్టుబడి ఉండజాలమని ఆమె చెపుతూ ఉంటారు.

ఉద్యోగులంతా పెద్దపెద్ద పదవులు, అధికారాలు చేపట్టి ఘనత, గౌరవం పొందుతున్నప్పుడు, నిజాంనవాబుతో సమానస్థాయిలో సంభాషణలు జరిపే అవకాశం ఒక్క సరోజినీదేవి, కుమారి పద్మజలకే లభించింది.

ఈ సందర్భంలో ఒక ముచ్చటైన కథ చెప్పవలసి ఉంది.

అప్పుడు వైస్రాయిగా ఉన్న లార్డు వేవెల్ హైదరాబాద్ వస్తారన్న వార్త వచ్చింది. రెండవ ప్రపంచసంగ్రామం సాగుతున్న రోజు లవి. ఆయన రాకసందర్భంలో ఎన్నో రక్షణచర్యలు గైకొనబడినవి. ఆయన ఎప్పుడు వచ్చేది, ఏమార్గాన వచ్చేది, అంతా గోప్యంగా తగిన బందోబస్తుతో అట్టిపెట్టి ఉంచారు.

అయితే ఈ రభస—ఈ వ్యవహారం నిజాం నవాబుకు నచ్చలేదు. వైస్రాయి రావడానికి ఒక రోజు ముందు, నిజాం నవాబు హైదరాబాద్ పారిశ్రామిక ప్రదర్శనాన్ని (దీనినే అప్పుడు ముల్కీ ప్రదర్శనమని పేర్కొనేవారు) ఏర్పాటు చేశారు. ఈ ప్రదర్శనానికి సరోజినీదేవి, కుమారి పద్మజ ఇరువురూ కూడా హాజరైనారు.

అల్లంతదూరాన కూచుని ఉన్న సరోజినీదేవిని నిజాం నవాబు గుర్తుపట్టారు. మేఘగర్జన లాంటి తమ సహజ గంభీర స్వరంతో —''హలో సరోజినీ! మన వైస్రాయి లార్డు వేవెల్ రేపు ఉదయం పది న్నర గంటలకు హైదరాబాద్ రానున్నారు. మీకు తెలుసు ననుకుంటాను. మరి విందులో మీరుకూడా నాతోపాటు పాల్గొంటారుకదూ?''— అని అడిగారు.

బ్రిటిష్ రెసిడెంట్ సమక్షంలో — వేలాది అతిథుల సమక్షంలో నిజాం నవాబు ఇలా అడిగేటప్పటికి అందరికీ పై ప్రాణం పైన పోయినట్లు అయింది. ఒక్క నిముషం సేపుఅంతటా భయద నిశ్శబ్దం అలుము కున్నది.

సరోజినీదేవి తమ సహజమృదుమధురకంఠ స్వరంతో తిరిగి సమాధానం చెప్పారు: ''అవును—మహాప్రభో! లార్డు వేవెల్ హైదరాబాద్ వస్తున్నారని నేనూ విన్నాను. కాని నన్ను ఆహ్వానించడం తెలివైన పనిగా భావిస్తున్నారా తమరు?'' ఇలా అని ఆమె సహజ చమత్కార ధోరణిలో పకపక నవ్వసాగారు. ఇంకేం? నిజాంనవాబుకూడా ఆమె వద్దకు వచ్చి ఆశీనులైనారు. ఆతరవాత కుమారి పద్మజ — ''తమ క్రోధాన్ని వెళ్ళగక్కడంలో కూడా నిజాంనవాబుకు ఒక ప్రత్యేకలక్షణం ఉంది. ఇలాంటి రవ్వలు — రగడలు ఆయనకు నచ్చవు'' అని అన్నారు.

కుమారి పద్మజ ఎలాంటి డంబంలేని మనిషి. అయితే బద్ధకం, మాంద్యం — ఇలాంటివి ఆమెకు నచ్చవు. మాచిరెడ్డిపాలెంలో మహిళా పర్యాగ్రహీలపట్ల కొందరు ప్రభుత్వాధికారుల దుర్ప్రవర్తన ఆమెకు పట్టరాని ఆగ్రహాన్ని కలిగించింది. అధికారులప్రవర్తనను తీవ్రంగా విరసిస్తూ, ఈవిషయంలో తక్షణం న్యాయ విచారణ జరపాలని 'డిమాండ్' చేస్తూ ఆమె ఒక ప్రకటన చేశారు. ఆ ప్రకటన ధోరణి చాలా బలంగా, తీవ్రంగా ఉంది. దద్దరిల్లి పోయేటట్లున్న ఆ ప్రకటనకు ప్రభుత్వం కొన్నాళ్లపాటు గజగజ వణకిపోయింది. ప్రభుత్వాధికారులు ఆమెవిమర్శనను అంతతేలికగా త్రోసిపుచ్చలేకపోయారు.

నిశితమైన దృష్టి, అపారమైన గ్రహణ శక్తి ఆమెకు జన్మతః అబ్బినవి.

హైదరాబాద్ రాష్ట్రాన్ని విభజించడానికి ఆమె ఇష్టపడలేదు. ఆమె తమ అభిప్రాయాలను నిర్భయంగా, బాహాటంగా, కుండబద్దలు కొట్టినట్లు ఎంతో తీవ్రంగా వెలిబుచ్చేవారు. వాస్తవానికి ఈవిషయాన్ని గురించి శ్రీ నెహ్రూతో ఆమే చెప్పారు.

హైదరాబాద్‌లో సంప్రదాయసిద్ధమైన ఐక్యతను, సామరస్యాన్ని, సాంస్కృతిక సమన్వయాన్ని నెలకొల్పే విషయంలో ఆమెకు ప్రగాఢమైన విశ్వాసం.

మరొక కథకు వద్దాం. బెంగాల్ గవర్నరును నియమించే విషయంలో స్వర్గీయ డాక్టర్ బి. సి. రాయ్ మాటకు ఎదురులేదు. ఇందుకు శ్రీ నెహ్రూ కుమారి పద్మజపేరు సూచించినప్పుడు డాక్టర్ రాయ్ వెంటనే అంగీకరించారు. అంతే కాదు, ''ఇల్లు విడిచివెళ్లిన బిడ్డ తిరిగి తన ఇంటికి వస్తున్నది!''—అన్నారు డాక్టర్‌రాయ్.

కుమారి పద్మజ గవర్నరుగాఉండడం బెంగాల్ అదృష్టం. తన ఇంటి ఆడపడుచు నిరుపమానమైన శక్తి సామర్థ్యాలతో బెంగాల్ప్రజల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో వహిస్తున్న ప్రముఖపాత్రకు హైదరాబాద్ ఎంతో గర్విస్తున్నది.

కుమారి పద్మజ హైదరాబాద్ సంప్రదాయసిద్ధమైన సాంస్కృతికపతాకాన్ని ఇంకా ఉన్నత పథాలకు తీసుకునిపోతుందనడంలో సందేహంలేదు.

BELL'S
ARROWROOT
For Quality
P.V.ITTOOP
POST BOX 431 MADRAS-6

బెల్స్ ఆరోరూటు
స్టాకిస్టులు కావలెను.

శక్తిని వృద్ధిచేయుటానికి
లార్డ్సు
లాజెన్సులు
టాఫీలు

Lord's
SWEETS



అట్లాస్ సైకిల్ ఇండస్ట్రీస్ లిమిటెడ్, సోనెపట్-ఢిల్లీవద్ద.

స్వాతంత్ర్యదిన అభినందనలు
మీకు కావలసిన అన్నిరకముల
- అల్లిక దుస్తులకు (బనియన్లు
- కాటన్ వెస్టులకు
- పుల్ ఓవర్లకు
- స్లీవ్ ఓవర్లకు

ఎలిగెంట్ ప్రాడక్ట్సు
తిరుప్పూర్
వారిని అడగండి.
ఇవి నమ్మకమైన మేలిరకం సరుకులు.

BED-WETTING	DIABETES INSIPIDUS	DIABETES MELLITUS
నిద్రలో పడకమీద మూత్రము విడచుట	అనేకసార్లు మూత్రము విడచుట	మూత్రములో సుగర్ పోవుట

శ్రీ చన్నా వీర్రాజు (ఎస్.ఇ.)
కల్పతరుఫార్మసీ వ్యవస్థాపకులు

సుగర్ కంప్లయింట్

— లక్షణములు —

తెల్లబెల్లం, కృత్రిమపదార్థములు తినుటవల్ల మూత్రకోశము చెడి వచ్చుచున్న మొండి, దొంగ వ్యాధి. యిందుకు ఋషి సాంప్రదాయమైన సాటిలేని మందులు, ఉపాయములు, ఆచరణ యోగ్యమైన పత్యములు కనిపెట్టి ''అసమాన ఖ్యాతిని గడించిన సంస్థ.'' సుగర్ కంప్లయింటు రాకుండా వుండుటకు, వచ్చినచో చేయవలసిన విధానములు, వగైరా అన్ని విషయములతో ''మధుమేహము సమీక్ష'' అనే పుస్తకం, పోస్టేజి సహా రు. 2-75.

"Treatise on Diabetes" A compendium on the Genesis, Prevention, Treatment and Dietic principles Cost Rs. 3-75 including postage.

ఉబ్బసము, మధుమేహము కుదుర్చుటలో ప్రవీణులు

కల్పతరు ఫార్మసీ [Regd] పప్పులవీధి, రాజమండ్రి

SWASTIK

మీ దైనిక
ఆహారము...

అందులోని
లోటు ఏమి ?

Stayfit
స్టేఫిట్
క్యాప్సుల్స్

60 మరియు 100 మాత్రల సీసాలు

'ఏ' మరియు 'డి'
విటమినులను
ఒసగును.

మీ రెంత తినెదరో కాదు, మీ రేమి తినెదరో అనునదే ముఖ్యము. సాధారణంగా మీ ఆహారములో 'ఏ' మరియు 'డి' విటమినులు లోటు పడును. ప్రతి రోజు నను తర్వాత ఒకటి లేక రెండు స్టేఫిట్ క్యాప్సుల్స్ సేవించిన ఈ విటమినులను కావలసినంత సరఫరా చేయును.

గవర్నమెంటు ఆయిల్ ఫాక్టరీ
కాలికట్.
(కేరళ గవర్నమెంటు సంస్థ)

SISTA'S-GOF-631.T

మేము ఎగుమతి చేయు దేశాలు—3

కెనడా,
జనవరి 62 నుండి జూన్ 62 వరకు
భారత దేశం నుండి బాటా కంపెనీ వారి
396000 జతల జోళ్లను కొన్నది.
Bata

అలంకార్ చిత్ర వారి
బాత్ ఏక్ రాత్ కి
[హిందీ]
Baat Ek Raat Ke
డైరెక్షన్: శంకర్ ముఖర్జి, సంగీతం: S.D.బర్మన్
వాణీ రిలీజ్
REVATHI

త్వరలో!
సి.కె.సి వారి
పతిగౌరవమే సతికానందం
డైరెక్షన్
K.J.మహాదేవన్
సంగీతం
S.రాజేశ్వరరావు
మాటలు, పాటలు
అనిసెట్టి
నిర్మాత
సి.కె.సి
ఆంధ్ర
వాణీ రిలీజ్
REVATHI



పచ్చి ప్రొడక్షన్స్ వారి
హాంగ్ కాంగ్
[హిందీ]
HongKong
EASTMAN COLOUR
ఈస్ట్‌మన్ కలర్.
రచన, నిర్మాణం, దర్శకత్వం: పచ్చి, సంగీతం: ఓ.పి.నయ్యర్
వాణీ రిలీజ్.
REVATHI

త్వరలో!
రాజపుత్ర రాణాల ప్రతాపాలు
మొగల్ పాదుషాల పన్నాగాలు
భారతభూమిని కురుక్షేత్రంగా
ఎలా కల్లోలపరచిందో చూడాలంటే
నాలుగేండ్లుగా లక్షల ఖర్చుతో తయారౌతున్న...
సిందూర్ పిక్చర్స్...
చిత్తూర్ రాణీ
పద్మిని
దర్శకత్వం: చిత్రపు నారాయణమూర్తి • రచన: శ్రీ శ్రీ
రిలీజ్
ఆంధ్ర-నైజాం
వాణీ ఫిలిమ్స్
సీడెడ్
భాస్కర్ పిక్చర్స్
సంగీతం: చంద్రం - సూర్యం • కళ: శేఖర్
REVATHI

త్వరలో!
కళాప్రపూర్ణ థియేటర్స్ వారి..
ఇరుగు పొరుగు
డైరెక్షన్. ఐ.యస్.మూర్తి
ప్రొడ్యూసర్ సి.విజయసారథి
మ్యూజిక్:
మాస్టర్ వేణు
కెమేరా
మహిళియిరాని, ఆదియిరాని
నృత్యం
వాలి + వెంపటి
మాటలు
కొండేపూడి
పాటలు
ఆరుద్ర, కొసరాజు
నాగేశ్వరరావు, చౌదరి
ఎడిటింగ్
యమ్.యస్.మణి
ప్రొడక్షన్ ఎగ్జిక్యూటివ్
జి.వి.కృష్ణారావు
ఆంధ్రప్రదేశ్: వాణీ రిలీజ్
REVATHI

Regd. No. A-4
ANDHRA PRABHA, CHITTOOR.
సంపుటి : 25 సంచిక : 225
6 పేజీలు వెల : 7 నయాపైసలు
చిత్తూరు : శుక్రవారం
17-8-1962

THE LARGEST CIRCULATED TELUGU DAILY

ఎడిటర్: నీలంరాజు వెంకట శేషయ్య
SIMULTANEOUSLY PUBLISHED FROM CHITTOOR & VIJAYAWADA

అమెరికా చెప్పకుండా పంపిన 20 ఉప గ్రహాలు

లండన్, ఆగస్టు 16— 'ఏ ప్రకటనలూ చేయకుండా అమెరికా ఇప్పటికి 20 ఉప గ్రహాలను రోదసీ కక్ష్యలలో త్రిప్పుతున్నద'ని 'ఫ్లైట్' అనే బ్రిటిష్ వైమానిక వారపత్రిక ప్రకటించింది. వీటిలో ఆరు 'సామోస్' రకంవి, ఒక 'మైదాస్' రకం. ఈ రెండు రకాల ఉపగ్రహ పరికరాలూ కలిగినవి పదమూడూ, అమెరికా ప్రకటనలు చేయకుండా రోదసీ కక్ష్యలలోకి పంపినది. ఈ ప్రయోగాలన్నీ సైనికరహస్యాలని తెలుస్తున్నది.

పశ్చిమ ఇరియన్‌పై డచ్-ఇండొనీషియాల వివాద పరిష్కారం

శనివారంనాటికి 2 దేశాల దళాలచే యుద్ధ విరమణ

మే 1 తరువాత హేగ్‌నుంచి జకార్తాకు ఇరియన్ పాలన బదిలీ

సమితి, ఆగస్టు 14—

13 సంవత్సరాలు పశ్చిమ ఇరియన్ విషయమై ఇండొనీషియా, నెదర్‌లాండ్స్ మధ్య మిగిలిపోయిన వివాదం నిన్నటితో పరిష్కారమయింది. రెండుదేశాల ప్రతినిధులు ఒప్పందంపై సంతకాలు చేశారు. మే 1 తరువాత ఆ ప్రాంత పాలన హేగ్‌నుంచి జకార్తాకు సంక్రమిస్తోంది.

ఇండొనీషియా విదేశాంగమంత్రి డాక్టర్ సుబాండ్రియో, డచ్ ప్రతినిధులు శ్రీ వాన్ రోజెన్, శ్రీ షుర్మన్‌లు ఈ ఒప్పందంపై భద్రతామండలి కార్యాలయంలో సంతకాలు చేశారు.

మొదట సాయంత్రం అయిదు గంటలకు సంతకాలుచేసే కార్యక్రమం నిర్ణయమయింది. కాని ఈ ఒప్పందాన్ని డచ్ మంత్రిమండలి పరిశీలించి పూర్తిగా అంగీకరించడానికి కొంత వ్యవధి అవసరమైనందువల్ల కార్యక్రమంలో ఒక గంట ఆలస్యమైంది.

ఈ ఒప్పందాన్ని సమితి సర్వసభ్య సమావేశం అంగీకరించాక సమితి నియమించే తాత్కాలిక పాలకుడు పశ్చిమ ఇరియన్ పాలన ఎప్పుడు చేపట్టాలో నిర్ణయిస్తారు. అయితే సమితి అంగీకరించవలసి ఉన్నదని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి. సెప్టెంబరు 17 వ సర్వసభ్య సమావేశం జరిగేలోగా ఇందుకు సమ్మతి లభించవచ్చునని తెలుస్తోంది.

ఈ ఒప్పందానికి జతచేసిన ఒక అనుబంధంలో ఆగస్టు 18 శనివారంలోగా ఈ ప్రాంతంలోగల డచ్, ఇండొనీషియా దళాల మధ్య యుద్ధవిరమణ జరగాలని అన్నారు.

కొందరు ఇండొనీషియా సైనికులు ఇంకా మారుమూల ప్రాంతాలలో ఉండడం వల్ల ఇండొనీషియా విమానాలు ఈ ఒప్పందం వివరాలుగల కరపత్రాలను అక్కడక్కడ పడవేస్తాయి. ఈ పని జరిగేటప్పుడు విమానాలలో సమితి ఉద్యోగులు కూడా ఉంటారు.

ఈ ఒప్పందం ప్రకారం పశ్చిమ ఇరియన్‌లోని ప్రజలు తమ భవిష్యత్తును స్వేచ్ఛగా నిర్ణయించుకునే హక్కును రక్షిస్తుందని ఇండొనీషియా ప్రతిజ్ఞ చేసింది.

1969 చివరిలోగా స్వయం నిర్ణయ సర్వే పూర్తయిపోతుంది. ఈ పనులన్నీ సమితి సహకారంతో, సలహాతో జరుగుతాయి.

శాంతిభద్రతల సంరక్షణకు ప్రస్తుతం ఉంటున్న పాపువన్ పోలీసు దళాలకు సహాయంగా సమితి ఒక సాయుధ భద్రతాదళాన్ని ఉంచుతుంది. పోలెండు సమితి కార్యదర్శి ఉథాంట్ మధ్యవర్తిత్వంపై వీలయినంత త్వరలో ఇండొనీషియా ఖైదీలను విడుదలచేస్తుంది.

రెండు దేశాలు ఆ ప్రాంతంలోని తమ దళాలను బలపరచడానికి నూతన సైనిక సామగ్రి సరఫరా జరుపవని అంగీకరించాయి.

ఇది రాజకీయ రీత్యా ఉథాంట్‌కు పెద్ద విజయం. దానితో రెండు దేశాలమధ్యగల పెద్ద వివాదం తీరిపోయినట్లే. ఈ సంతకాల కార్యక్రమానికి ఉథాంట్ అధ్యక్షత వహించారు. ఇక్కడి రెండు దేశాలమధ్య తిరిగి దౌత్య సంబంధాలు ఏర్పడుతాయి.

పశ్చిమ ఇరియన్ పాలన బదిలీ అయ్యే మధ్యకాలంలో సమితి ప్రతినిధిగా శ్రీ ఎల్స్‌వర్త్ బంకర్‌ను పాలన సాగించమని కోరవచ్చునని అభిజ్ఞవర్గాలద్వారా మొన్న తెలిసింది.

కాని ఇందుకు ఆయన అంత సుముఖంగా లేరని తెలుస్తున్నా వారిని ఒప్పించవచ్చునని కొన్ని వర్గాలు చెప్తున్నాయి.

ఉథాంట్ త్వరలో ఈ పదవికి ఒక వ్యక్తిని నియమించవలసి ఉన్నది. ఈ మధ్యకాలంలో పాలన నడుపడానికి 150 మంది సమితి పాలకులు, వీరు కాక సైనిక సిబ్బంది అవసరమని తెలుస్తోంది. నెదర్‌లాండ్స్ ఇండొనీషియాలు కలసి ఇందుకు అయ్యే ఖర్చులను భరిస్తాయి.

ఉథాంట్ హర్షం

సంతకాలు జరిగే సందర్భంలో ఉథాంట్ ప్రసంగిస్తూ ఇది చారిత్రకమైన సంఘటన అనీ, శాంతియుత పరిష్కారానికి రెండు దేశాలు అంగీకరించినందుకు తన సంతోషాన్ని వెలిబుచ్చారు. ఇకముందు కూడా ఈ రెండు దేశాలు తనతో పూర్తిగా సహకరించాలని కోరారు.

ఈ ఒప్పందంవల్ల పశ్చిమ ఇరియన్‌లో సఖ్యతా విశ్వాసం పెరుగుతుందని అన్నారు. "ఈ కార్యక్రమంతో రెండు దేశాల మధ్య సఖ్యతా సంబంధాలు తిరిగి ఏర్పడడం శుభ సూచకం. ఇకముందు కూడా ఈ సంబంధాలు ఇట్లా సాగగలవని ఆశిస్తున్నాము" అన్నారు. ఈ సంప్రదింపులకు ఒక ప్రాతిపదికను ఏర్పరి

(మిగతా 5 వ పేజీలో)

మొరెనావద్ద రైలు ప్రమాదం

5 పెట్టెలు పట్టాలుతప్పి 5గురికి గాయాలు

బొంబాయి, ఆగస్టు 16—ఉత్తర ప్రదేశ్ నుండి మద్రాసుకు వస్తూ ఉండిన డీలక్స్ ఎక్స్‌ప్రెస్ నిన్న రాత్రి గం. 9—42 నిమిషాలకు ఆగ్రా—గ్వాలియర్‌ల మధ్యన ఉన్న మొరెనా స్టేషన్‌వద్ద ప్రయాణం చేస్తుండగా, దానికి చెందిన ఇంజన్, అయిదు పెట్టెలు పట్టాతప్పి వెళ్లాయనీ, ఫలితంగా రైల్వే సిబ్బందికి చెందిన ఇద్దరు వ్యక్తులతో సహా మొత్తం అయిదుగురు కొద్దిగా గాయపడ్డారనీ తెలుస్తోంది.

గాయపడినవారికి అదే రైలులో ప్రయాణం చేస్తూ ఉండిన ఒక డాక్టరు సహాయంతో రైల్వే ఉద్యోగులు ప్రథమ చికిత్స చేశారనీ, ఇంజన్ డ్రైవరు శ్రీ పి. కుప్పుస్వామి, ఫైర్‌మన్ శ్రీ పూల్‌చంద్‌లను మొరెనా ఆసుపత్రిలో చేర్పారనీ తెలుస్తోంది.

ఈ ప్రమాదం సంగతి తెలిసిన వెంటనే ఆ రైల్వే విభాగం సూపరింటెండెంటు, వైద్యాధికారి, మెకానికల్ ఇంజనీర్‌లు ప్రమాదం జరిగిన ప్రాంతానికి వెళ్లారు.

ఈ ప్రమాదం విషయమై కేంద్ర రైల్వే విభాగం ముఖ్య కార్యాలయాన్నుండి వెలువడిన ప్రకటన ప్రకారం, ఈ రైలుకు చెందిన ఆరవ పెట్టె మొదటి రెండు చక్రాలు కూడా పట్టాలు తప్పి ఉండినాయని తెలుస్తోంది.

ఈ రైలు ప్రమాదం మూలంగా ఈ మార్గంలో వెళ్లవలసిన పఠాన్‌కోట ఎక్స్‌ప్రెస్, పఠాన్‌కోటనుండి బొంబాయికి వెళ్లవలసిన ఎక్స్‌ప్రెస్, మద్రాసుకు వెళ్లవలసిన గ్రాండ్‌ట్రంక్ ఎక్స్‌ప్రెస్, ఢిల్లీకి వెళ్లవలసిన జి. టి. ఎక్స్‌ప్రెస్‌లను ఆగ్రా కంటోన్మెంట్‌నుండి టుండ్లా, కాన్పూర్, ఝాన్సీమీదుగా వెళ్లే మార్గాలలో పంపించారు.

ఈ ప్రమాదంలో చిక్కుకున్న వారి సహాయార్థం ఝాన్సీ, మొరెనాలనుండి రైళ్లను పంపించడం జరిగిందనీ, గ్వాలియర్, ఝాన్సీలకు చెందిన ప్రయాణీకుల కొరకు రెండు బస్సులను కూడా పంపించారని మొరెనా జిల్లా మేజిస్ట్రేటు శ్రీ రాజ్‌కుమార్ చెప్పారు.

ప్రభుత్వ సంస్థలకు రాష్ట్రపతి బహుమతులు

ప్రభుత్వ రంగం క్రింద 1961 సంవత్సరంలో గణనీయంగా పనిచేసిన ఏడు సంస్థలకు రాష్ట్రపతి బహుమతులను పరిశ్రమల మంత్రి శ్రీ కె. సి. రెడ్డి పంపిపెట్టారు.

ప్రథమ బహుమతి క్రింద బెంగుళూరు హిందూస్థాన్ యంత్ర పరికరాల కర్మాగారానికి వెండి రాగి షీల్డును, యోగ్యతాపత్రాన్ని ఇచ్చారు.

బహుమతులు పొందిన ఇతర సంస్థలు : పశ్చిమ బెంగాల్‌లోని హిందూస్థాన్ తీగెల కర్మాగారం, పింప్రీలోని హిందూస్థాన్ ఔషధాల కర్మాగారం, బెంగుళూరులోని టెలిఫోన్ పరిశ్రమ, ఢిల్లీలోని హిందూస్థాన్ క్రిమి సంహార ఔషధాల కర్మాగారం, విశాఖపట్టణంలోని హిందూస్థాన్ నౌకా నిర్మాణకేంద్రం, సహాన్ ఫౌండ్రీ.

ప్రభుత్వ సంస్థలు చేస్తున్న గణనీయమైన కృషిని ప్రజలు గుర్తించాలని శ్రీ కె. సి. రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఉత్సవానికి మంత్రులు శ్రీయుతులు లాల్‌బహదూర్‌శాస్త్రి, సి. సుబ్రహ్మణ్యం, డా. సుశీలానయ్యర్ ప్రభృతులు హాజరయారు. ప్రధాని శ్రీ నెహ్రూ సందేశాన్ని శ్రీ రెడ్డి చదివారు.

"అధికార దుర్వినియోగం చేయవద్దు"

జిల్లా పరిషత్తుల సిబ్బందికి హెచ్చరిక

నాగపూర్, ఆగస్టు 16—

స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా నాగపూర్ జిల్లా పరిషత్తుకు మహారాష్ట్ర మంత్రి డా॥ భేద్కార్ ప్రారంభోత్సవం చేస్తూ జిల్లా పరిషత్తుల ఉద్యోగులు అధికార దుర్వినియోగం చేయకూడదని హెచ్చరించారు.

అభివృద్ధి పనులను చురుకుగానూ, సమర్థవంతంగానూ కొనసాగించే ఉద్దేశంతో ప్రభుత్వం జిల్లా పరిషత్తులకు ఎక్కువ అధికారాలను ఇచ్చినదని తప్పులుచేసే పరిషత్తులను రద్దు చేయడానికి ప్రభుత్వం ఏమాత్రం వెనకాడదనీ కూడా మంత్రి హెచ్చరిక చేశారు.

మహారాష్ట్ర గవర్నర్ డా. పి. సుబ్బరాయన్ రాష్ట్రంలోని 11 మంది ఉపాధ్యాయులకు బొంబాయి రాజభవన్‌లో జరిగిన ఉత్సవంలో 'ప్రభుత్వ బహుమతు'లను పంచిపెటారు.

మధ్యరకం రాబడిగల 100 మందికి బొంబాయివద్ద ఇళ్ల నిర్మాణ కార్యక్రమానికి మహారాష్ట్ర గృహవసతుల మంత్రి శ్రీ మోహి జె. హెచ్. తలేయార్‌ఖాన్ నిన్న ప్రారంభోత్సవం చేశారు. రాష్ట్ర ప్రభుత్వాలు తృతీయ ప్రణాళిక క్రింద రూ. 2645 లక్షల వ్యయంతో 43 వేల ఇళ్లు నిర్మిస్తున్నట్లు మంత్రి తెలిపారు.

పశ్చిమ బెంగాలులో రాజకీయ ఖైదీల విడుదల

పశ్చిమ బెంగాల్‌లో స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా రాష్ట్రంలోని రాజకీయ ఖైదీలను వదలిపెట్టారు. 25 మంది ఖైదీలలో ఎక్కువమంది పన్నెండు పదమూడు సంవత్సరాల శిక్ష అనుభవించవలసి ఉన్నది. వీరిలో రివల్యూషనరీ కమ్యూనిస్టుపార్టీ నాయకుడు శ్రీ పన్నాలాల్‌దాస్ గుప్తా కూడా ఉన్నారు.

గాంధీఘాట్‌లోని స్మారక చిహ్నంపై గవర్నరు, మంత్రులు, ఇతర సంస్థల తరఫున నిన్న ఉదయం పూలమాలలు ఉంచారు.

కరాచీ, ఆగస్టు 16—ఆచార్య వినోబా భావే అస్సాంనుంచి తూర్పు పాకిస్తాన్‌గుండా పశ్చిమ బెంగాల్‌కు వెళ్లేటప్పుడు వారు (ఆచార్య భావే) 'స్వయంగా తిరిగి క్రోడీకరించి ముద్రించిన కొరాన్' ప్రతిని వెంట తీసుకురాకూడదని పాకిస్తాన్ విదేశాంగ మంత్రి శ్రీ మహమ్మద్ ఆలీ బోగ్రా అన్నారు.

'పాకిస్తాన్ గొప్ప అవకాశం కోల్పోయింది'

కాశ్మీర్‌లో జనవాక్య సేకరణపై మహమ్మదాలీ ప్రకటన

రావల్పిండి, ఆగస్టు 16—

"జనవాక్య సేకరణద్వారా కాశ్మీర్ సమస్యను పరిష్కరించుకొనే మహదవకాశాన్ని 1953 లో పాకిస్తాన్ కోల్పోయింది" అని పాకిస్తాన్ విదేశాంగ మంత్రి మహమ్మద్‌ఆలీ బహావల్పూర్ స్టేషన్‌లో విలేఖరులకు వెల్లడించారు.

1953లో నేను పాకిస్తాన్ ప్రధానిగా ఉంటూ భారత ప్రధాని శ్రీ నెహ్రూలు కలుసుకొన్నప్పుడు ఒక కాలపరిమితి పెట్టి ఆలోగా కాశ్మీర్‌లో జనవాక్య సేకరణకు అధికారి నొకర్ని నియమించడానికి ప్రధాని నెహ్రూ ఒప్పుకొన్నారు. నెహ్రూ ఒక్క షరత్తు మాత్రమే పెట్టారు. ఆ అధికారిగా తటస్థదేశం వారెవరైనా ఉండాలి తప్ప అడ్మిరల్ నిమిట్ మాత్రం ఉండడానికి వీలులేదని మాత్రమే కోరారు. ఆనాడు పాకిస్తాన్‌లో పెద్దలు ఒప్పుకోలేదు. అందుచేత కాశ్మీర్ సమస్యను పరిష్కరించుకోగల ఒక్క మహదవకాశాన్ని పాకిస్తాన్ చేజేతులా జారవిడుచుకొన్నది" అని మహమ్మద్ ఆలీ అన్నారు.

ఆజాద్‌కాశ్మీర్‌ను ఆపే అభిప్రాయం మాకులేదు

ఆజాద్ పాకిస్తాన్ జాతీయ సమావేశ సభ్యులు నిర్యుద్ధరేఖను దాటి వెళ్లడానికి, పాక్ ప్రభుత్వం బలప్రయోగం వల్ల అరికట్టదు. కాశ్మీర్ సమస్యను శాంతంగా పరిష్కరించుకునే అవకాశాలకు భంగం కలిగించకుండా వర్తించమని మాత్రం ఆ నాయకులకు సలహాచెప్పుతున్నది అని మహమ్మద్‌ఆలీ అన్నారు.

దేశ సేవకు రక్షణకు మళ్లీ శపథం చేయాలి

స్వాతంత్ర్య దినోత్సవంలో ప్రజలకు శ్రీ నెహ్రూ ప్రబోధం

ఢిల్లీ, ఆగస్టు 16—

ఏమి జరిగినప్పటికీ భారతదేశ సేవకూ, రక్షణకూ సహకార పద్ధతిలో సోషలిస్టు సమాజనిర్మాణానికి దేశ ప్రజలు మళ్లీ శపథం చేయాలని ప్రధాని నెహ్రూ నిన్న ఉద్వేగ పూరితంగా కోరారు.

15 వ స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా శ్రీ నెహ్రూ ఎర్రకోటమీదనుండి దేశప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ భారతదేశ సమైక్యతను బలహీనపరిచే చర్య, ఆలోచనక్రియ దేశద్రోహంతో సమానమని పేర్కొన్నారు. ప్రజలు కుల, మత ధోరణులను ఇతర విచ్ఛిన్నకర ధోరణులను అణచివేయాలని, వాటికి చోటు ఇవ్వరాదని చెప్పారు.

భారతదేశ సేవ, రక్షణలాంటి విషయాలపై భేదాభిప్రాయాలు ఉండజాలవని అన్నారు.

అంతకుముందు శ్రీ నెహ్రూ ఆచారప్రకారం స్వాతంత్ర్యోదయ చిహ్నంగా ఎర్రకోటపై త్రివర్ణ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సమయంలో ప్రేక్షకులు బ్రహ్మాండంగా కరతాళధ్వనులు చేశారు. శతఘ్నులు పేల్చారు.

శ్రీ నెహ్రూ ఉద్రేకపూరితంగా మాట్లాడుతూ సమైక్యతను పెంపొందించమని, స్వలాభానికి యితరులను పీడించకుండా యావన్మందికి పరస్పర లాభకారి అయిన ధోరణిలో పనిచేయమని, మారుతున్న ప్రపంచంతోబాటు ముందడుగు వేస్తూ సోషలిస్టు సమాజం నిర్మించమని తన ఉపన్యాసంలో ప్రజలను కోరారు.

సరిహద్దుపై ప్రమాదాలను గురించి ముక్తసరిగా ప్రస్తావిస్తూ మన సరిహద్దులపై అనేక చిక్కులు ఉన్నట్లు చెప్పారు. సరిహద్దుకు అవలి వైపులో మనవైపు దుర్మార్గపునావులుచూస్తూ మనపై దాడిచేయదలచినవారు ఉన్నందువల్ల మనం అప్రమత్తులుగా ఉండాలని పేర్కొన్నారు. అలాంటి విషయాలను మనం ఒకేజాతిగా అప్రమత్తతతో, గుండె నిబ్బరంతో ఎదుర్కొని ఎలాంటి దురాక్రమణదారుడిని అయినా అడ్డగించి ఏమి జరిగినాసరే మన స్వాతంత్ర్యాన్ని రక్షించుకోవాలని వివరించారు.

ప్రతి జాతి ప్రజలతో స్నేహం చేసేందుకు మనం శాయశక్తులా ప్రయత్నిస్తున్నప్పటికీ మన సరిహద్దులపై యుద్ధాన్ని గూర్చి కొందరు మాట్లాడడం దురదృష్టమని శ్రీ నెహ్రూ అన్నారు.

అందుకు ఆందోళన చెందకుండా మనం ఆ ప్రమాదాన్ని కృతనిశ్చయంతో ఎదుర్కొనవలసి ఉన్నదని చెప్పారు. మనం అప్రమత్తులుగా ఉండాలి. బలం పెంచుకోవాలి. ఐకమత్యం ద్వారా, కష్టపడి పనిచేయడం ద్వారా, మన శక్తిని వృద్ధి చేసుకొనడం ద్వారా, అన్ని వర్గాలవారు వారి విధులను నిజాయతీతో నెరవేర్చడంద్వారా ఆ పని చేయగలము. ఏ దేశ ప్రజలు ఐకమత్యంతో ఉంటూ ఎలాంటి ప్రమాదం, కష్టం లేదా విపత్తును గుండె నిబ్బరంతో ఎదుర్కొనేందుకు సంసిద్ధంగా ఉంటారో ఆ దేశంపై ఎవ్వరు దాడిచేయలేరు అని శ్రీ నెహ్రూ పేర్కొన్నారు.

రెండువిధాల శుభదినం

"నేడు స్వాతంత్ర్యం సిద్ధించిన రోజు గనుక శుభావహమైన దినం. కాని మరో కారణంవల్ల కూడా శుభావహమైన రోజు—అనగా నేడు రక్షాబంధన్ దినం. ఈ రోజు ప్రజలు రక్ష కట్టుతారు. రక్ష దేనికి చిహ్నం? విధేయతకు పరస్పర సహాయానికి, పరస్పర రక్షణ-సోదరులు, సోదరీమణులను యితరులను రక్షించేందుకు అది చిహ్నం అని వివరించారు.

తర్వాత శ్రీ నెహ్రూ ఉద్రేకంతో మాట్లాడుతూ 'ఈ రోజున మీరు అందరూ మీ హృదయాలలో భారతమాతకు రక్ష కట్టి, ఏమి జరిగినప్పటికీ కూడా భారతదేశానికి సేవచేసి రక్షించగలమని మళ్లీ శపథం చేయాలని కోరుతున్నాను. అని చెప్పగా అక్కడి లక్షలాది ప్రజలు ఆమోద సూచకంగా గొప్పగా హర్షధ్వానాలు చేశారు.

భారతదేశాన్ని రక్షించి కాపాడటం అంటే కేవలం ధైర్య సాహసాలతో ఆ పనిచేయడంకాదని ప్రధాని అన్నారు. సమైక్యంగా జీవిస్తూ స్వలాభంకోసం ఒకరి నొకరు ఉపయోగించుకోమని శపథం చేయడం కూడా దాని అర్థం అని పేర్కొన్నారు. అనగా మనం పరస్పర సహాయం చేసుకుంటూ ఒకరితో ఒకరు సహకరించి మన జాతిని ఎవ్వరు కదపలేనంతగా దృఢతరం చేయడం అని చెప్పారు. కాబట్టి 15 ఏండ్ల క్రిందట స్వాతంత్ర్యసిద్ధితో పునీతమైన యీచోట మనం ఏమి జరిగినప్పటికీ భారతదేశానికి హాని కలిగించే ఏ పని చేయబోమని దేశానికి సేవచేస్తామని శపథం తీసుకోవాలని కోరారు.

ముందు వెనుకల సమీక్ష

శ్రీ నెహ్రూ తన ఉపన్యాసంలో యిట్లా చెప్పారు:

ఇక్కడి ప్రేక్షకులలో అనేకమంది బాలబాలికలు యువజనులు ఉన్నారు. భారత దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిన సమయం వారికి గురుతు ఉండక పోవచ్చు. త్రివర్ణ పతాకావిష్కరణతో స్వాతంత్ర్యానికి తొలి చిహ్నంగా ఏర్పడిన యీ ఎర్రకోటలో మన స్వాతంత్ర్య వార్షికోత్సవం జరుపుకునేందుకు యీ రోజు మనం యిక్కడికి వచ్చాము. గత 15 ఏండ్లలో మనం ఎదుర్కొనవలసి వచ్చిన కష్టాలు అన్నీ యీ రోజు స్ఫురణకు వస్తాయి. ఈ 15 ఏండ్లలో ఏమి జరిగింది, మనం ఏమి చేశాము, ఏమి చేయలేదు, ఏమి చేసిఉండవలసింది—యీ విషయాలను ఆలోచించుకోవాలి. మనం అనేక కష్టాలను సమస్యలను ఎదుర్కొనవలసి వచ్చింది. వాటిని ఎదుర్కొన్నాము. అనేక విషయాలు సాధించాము. చేయవలసిన పనులు యిప్పటికి అనేకం ఉన్నవి. సమైక్యతతో వాటిని నెరవేరుస్తాము.

దేశాన్ని సౌభాగ్యవంతం చేసే లక్ష్యాన్ని సాధించాలి. సోషలిస్టు సమాజాన్ని నిర్మించాలి. అలాంటి సమాజ నిర్మాణ ప్రారంభ దశలో మనం అనేక చిక్కులను ఎదుర్కొనవలసి ఉంటుంది.

దేశ రక్షణకు మనకు సైన్యం ఉన్నది. కాని నేటి ప్రపంచంలో చిట్టచివరకు దేశాన్ని రక్షించేది దేశ ప్రజలు.

పరస్పర అనైక్యత మూలాన విదేశీయులు లాభం పొందిన సందర్భాలు మన చరిత్రలో కోకొల్లలుగా ఉన్నవి. అలాంటివని మళ్లీ జరుగరాదు. అనైక్యతను సృష్టించడం దేశ ద్రోహమని ఎల్లప్పుడు గుర్తుంచుకోవాలి. అనైక్యత ఉన్నఎడల దేశం బలహీనపడుతుంది. స్వాతంత్ర్యానికి ముప్పు కలుగుతుంది.

ఉదాసీనతకు చోటులేదు

నవ భారత నిర్మాణానికి మనం యింకా అధిక బాధ్యతలు వహించాలి. ఒకవేళ సరిహద్దుకు ఆవలివైపునుండి నిజమైన ప్రమాదం ఏర్పడే పక్షంలో మీరు ఎన్నికష్టనష్టాలు అయినా ఎదుర్కొనాలి. అలాంటి ప్రమాదం ఏర్పడదని ఆశిస్తున్నాను. కాని మీరు సంసిద్ధంగా ఉండాలి. ఉదాసీనతకు చోటులేదు.

భారతదేశంలో అనేక మతాలు ఉన్నవి మనం అందరము ఒకేజాతి. ఈ దేశంలో నివసించే ప్రతి ఒక్కరు భారతమాత ప్రియ పుత్రుడు, లేదా పుత్రిక. మనం అందరం ఒక గొప్ప కుటుంబం లోని సభ్యులము. కాబట్టి మనం కులమత వర్గతత్వాలు ఆలోచించకుండా జాగ్రత్తపడాలి.

(మిగతా 5 వ పేజీలో)

రైల్వే స్టేషన్‌పై జనం దాడి

ఘర్షణలో 15 మంది పోలీసులకు గాయాలు

సమస్తిపూర్, ఆగస్టు 16—ఇక్కడికి సమీపంలోగల రోసెరా రైలు స్టేషన్‌లో మొన్న ఉదయం పెక్కుమంది రైలు ప్రయాణీకులు మూక ఉమ్మడిగా స్టేషన్ సిబ్బందిపైనా, పోలీసులపైగా దాడిచేయగా 15 మంది గాయపడ్డారు. వీరితో స్టేషన్‌మాస్టర్ కూడా ఉన్నారు. మిగిలినవారు పోలీసులు.

సంఘర్షణ సందర్భంలో ఒక సబ్‌ఇన్‌స్పెక్టర్ ఆత్మరక్షణ కోసం రివాల్వర్‌తో నాలుగుసార్లు కాల్పులు జరిపాడు. కాని గుంపు చెదరి పోవడానికి బదులు, అల్లరి మరింత చెలరేగింది. చివరకు పోలీసులు స్టేషన్‌నుంచి పారిపోయి దగ్గరలోఉన్న ఒక ఇంటిలో తలదాచుకున్నారు. కాని అల్లరి గుంపు అక్కడకు కూడా తరుముకు వచ్చి ఇంటికి నిప్పు అంటించడానికి ప్రయత్నించారు.

తర్వాత సాయుధ పోలీసులు అక్కడకురాగా గుంపు చెదరిపోయింది. అంతకుముందు సబ్‌ఇన్‌స్పెక్టరు కాల్పులు జరిపినప్పుడు ప్రజలలో ఎవరైనా గాయపడ్డారేమో తెలియదు. అంతకుముందు పోలీసులు లాఠీప్రయోగం చేశారనీ, దానివల్ల ప్రయోజనం లేకపోయిందనీ రోసెరానుంచి చేరిన ఒక అనధికార వార్తవల్ల తెలిసింది.

ప్రయాణీకులు రైలుస్టేషన్ సిబ్బందిపైనా పోలీసులపైనా రాళ్ళు రువ్వారు. సాయుధ పోలీసులు వచ్చిన తర్వాత 12 మందిని అరెస్టు చేశారు.

ఖగారియాకు వెళ్లే ప్యాసెంజరు రైలును సిగ్నలు ఇవ్వకుండానే బయలుదేరదీయవలసిందని కొందరు ప్రయాణీకులు బలవంతంచేయడంతో ఘర్షణ ప్రారంభమైనట్లు తెలిసింది.

"రోసెరా పట్టణంలో సోమవారం సంతకు వచ్చి తిరిగివెళ్తున్న మూడు వేలమంది ప్రయాణీకులు రైలు ఎక్కారు. వీరిలో అధికసంఖ్యాకులు టిక్కెట్లు లేనివారు. దాదాపు వెయ్యిమంది రైలు పైకప్పు ఎక్కి కూర్చున్నారు. ఇంకా కొంతమంది రైలు మెట్లమీదనుంచి వేలాడుతున్నారు.

"జాతీయ సమైక్యతకు అంకితం కావాలి"

భారత ప్రజలకు శ్రీ మీనన్ వినతి

బొంబాయి, ఆగస్టు 16:—

జాతీయ సమైక్యతకోసం, జాతీయ పురోభివృద్ధి, సౌభాగ్యాలకోసం ప్రజలు తమను తాము అంకితం చేసుకోవాలని రక్షణ మంత్రి శ్రీ కృష్ణమీనన్ నిన్న ఇక్కడ స్వాతంత్ర్యదినోత్సవ సందర్భంగా జరిగిన బహిరంగ సభలో విజ్ఞప్తి చేశారు.

పొరుగు దేశాలనుంచి దేశానికి వాటిల్లగల ప్రమాదం గురించి శ్రీ మీనన్ ప్రసంగించారు. దేశరక్షణ సామర్థ్యం ప్రజల సంక్షేమం మీద ఆధారపడి ఉంటుందని, ప్రజల అండదండలు లేనిదే ఎంతశక్తివంతమైన సైన్యమైనా ఏమీ సాధించ జాలదనీ వారు అన్నారు.

మన మంతా ఒకే జాతికి చెందినవారమన్న భావమే శత్రువులనుంచి మనకు రక్షణగా ఉండగలదనీ, ఆర్థిక పురోభివృద్ధివల్లనే ఐక్యతా భావం ఏర్పడగలదనీ, అందుచేత ప్రభుత్వం ఇప్పుడు కృషిచేస్తున్నది ఆర్థిక పురోభివృద్ధి కొరకేననీ శ్రీ మీనన్ చెప్పారు.

గుత్త వ్యాపార ధోరణులను గురించి శ్రీ మీనన్ ఈ సందర్భంలో విమర్శించారు. ఈ గుత్త వ్యాపారం దేశంలో ఆర్థికాభివృద్ధి సమతూకంలో జరగడానికి వీల్లేకుండా చేస్తున్నదనీ, గుత్త వ్యాపారులకు ప్రజల క్షేమంకంటే లాభాలు ముఖ్యమనీ వారు అన్నారు.

దారిద్ర్యం సమస్య సమాజానికి ప్రమాదకరమైనదని వారు అన్నారు. "ప్రపంచం సగం స్వతంత్రంగా, సగం అస్వతంత్రంగా ఉండజాలదు. అల్లాగే దేశం సగం బీదగా, సగం ధనవంతంగా ఉండజాలదు" అని శ్రీ మీనన్ అన్నారు. వారు ఇంకా ఇలా అన్నారు:

"ఆర్థిక వ్యత్యాసాలను తొలగించ రెండు మార్గాలున్నాయి. ఒకటి. ఆహారోత్పత్తిని పెంచడం. రెండు—వ్యవసాయంపై ఆధారపడిఉన్న ప్రజలలో కనీసం సగం మందిని పరిశ్రమలకు తరలించడం. ప్రభుత్వం ఈమార్గంలోనే కృషిచేస్తున్నది.

"స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఈ 15 సంవత్సరాలలో చాలా అభివృద్ధి సాధించాము. ఇదివరకు మనదేశంలో వందలాది మంది క్షామం వల్ల మరణించారు. ఇప్పుడు ఇక క్షామాన్ని దాదాపు పూర్తిగా నిర్మూలించినట్లు నిస్సందేహంగా చెప్పవచ్చు. అలాగే మలేరియా వ్యాధిని కూడా పూర్తిగా తుడిచిపెట్టి వేసినాము. స్వాతంత్ర్యం రాక ముందు రోజులలో మలేరియా వ్యాధి కోట్లకొలది ప్రజలను పీడిస్తూఉండేది.

"ఆహారోత్పత్తి చాలా పెరిగింది. ఇప్పుడు ఏడాదికి 7 కోట్ల టన్నుల ఆహార పదార్థాలను ఉత్పత్తిచేయ కలుగుతున్నాము. అయినా ఇప్పటికీ ఆహారం కొరత తీరలేదు. ఎందుచేతనంటే ప్రజలలో అధికసంఖ్యాకులకు కొనుగోలు శక్తిలేదు."

'చైనాకంటే అధ్వాన్నంగా ప్రవర్తించకూడదు'

స్నేహంగా వుంటూనే చైనా మనకు ద్రోహం పెట్టినంతమాత్రాన మనం అంతకంటే అధ్వాన్నంగా ప్రవర్తించవలసిన పనిలేదని శ్రీ మీనన్ నిన్న ఇక్కడ తన గౌరవార్థం అంతర్జాతీయ మైత్రీ కేంద్రం, పౌర సంక్షేమ సంఘం, మహారాష్ట్ర మైత్రీసంఘం, బొంబాయి పౌరసంఘం సంయుక్తంగా చేసిన విందులో ప్రసంగిస్తూ అన్నారు.

చైనా తన చర్యలవల్ల భారతదేశానికిమాత్రమే కాక, తనకు కూడా తాను చెరుపు చేసుకున్నదనీ, అయితే మన తటస్థ విధానాన్ని వదులుకోవలసిన పరిస్థితి గానీ, సంప్రతింపులు జరిపే ఉద్దేశాన్ని పూర్తిగా వదులుకోవలసిన పరిస్థితిగానీ ఏర్పడలేదనీ వారు అన్నారు.

దేశ గౌరవానికి భంగంరాని విధంగా భారత—చైనా సరిహద్దు సమస్యను పరిష్కరించడానికి తనకు పూర్తిగా స్వేచ్ఛ నివ్వాలని శ్రీ నెహ్రూ చేసిన ప్రకటనను శ్రీ మీనన్ సమర్థించారు. కొన్ని ప్రత్యేకమైన క్లిష్ట సమస్యలు ఇందులో ఇమిడి వున్నందువల్ల శ్రీ నెహ్రూ అసాధారణమైన ఈ పద్ధతిని కోరారని వారు అన్నారు.

సరిహద్దు విషయంలో ఎట్టి పరిస్థితినైనా ఎదుర్కొనడానికి సంసిద్ధంగా వుండాలని వారు హెచ్చరించారు.

నైతికబలం చేకూర్చుకోవాలి

శ్రీ మీనన్ ఇంకా ఇలా ప్రసంగించారు : "దేశం ఇంకా నైతికమైన బలాన్ని చేకూర్చుకోలేదు. ముందు నైతికంగా మనం సన్నద్ధులం కాకపోతే, ఎంత సైన్యం అయినా మన దేశ సార్వభౌమత్వాన్ని కాపాడలేదు.

"మనకు స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఈ పదిహేను సంవత్సరాలూ పాకిస్తాన్ సరిహద్దు పరిస్థితిని తీవ్రంగానే వుంచింది. 1947 అక్టోబరులోనే పాకిస్తాన్ ప్రభుత్వం కాశ్మీర్ వివాదాన్ని లేవనెత్తింది. అది ఇంతవరకు తేలలేదు. అప్పటినుంచి యుద్ధ విరమణ రేఖమీదుగా కాల్పులు జరగకుండా ఒక్కవారం రోజులైనా ప్రశాంతంగా గడిచినది లేదు.

ప్రపంచ శాంతి భగ్నమవుతుందేమోనని భారతదేశం సహనంతో వుండటంవల్లనే పరిస్థితి ఇంతవరకు హీనస్థితికి రాకుండావుంది. అన్ని విషయాలనూ కూలంకషంగా ఆలోచించకుండా యుద్ధానికి దిగలేము. ఎందుచేతనంటే యుద్ధంవస్తే మొట్టమొదటగా నష్టపోయేది ప్రజలే.

త్యాగంకాదు-భీమా

"రాయబారి పదవులో, లేక అటువంటి పెద్ద పదవులేవైనా ఇస్తేస్తే దేశానికి ఎటువంటి త్యాగమైనా చేయడానికి తాము సిద్ధంగా వున్నామని కొందరు వస్తూవుంటారు. ఫలితం బాగుంటుందని హామీ ఇస్తే ఎంత కష్టమైనా సహించి కృషి చేస్తామని కొందరు వస్తూవుంటారు. ఈ వైఖరి చాలా హేయమైనది వారు చేసేది త్యాగంకాదు—భీమా.

"సత్యం, అహింస, సోషలిజంవంటి పెద్ద పెద్ద పదాలను దుబారాగా ఖర్చుచేస్తూ, ఆచరణలోమాత్రం సోమరిగా కూర్చోవడం అవివేకం.

"ప్రజలు తమ క్షేమంకోసమే సత్యం, నిజాయితీ వంటి లక్షణాలను అలవరచుకోవలసిన అవసరం ఎన్నడూలేనంతగా ఈనాడు వున్నది. ఒకటి చెప్పడం, దానికి ఇంకో అర్థం చెప్పడం, చివరికి ఏమీ చేయకపోవడం—ఇది కుదరదు.

"ఆగస్టు 15 అంటే కేవలం ఆనందోత్సాహాలతో గడపవలసిన దినంకాదు. పూర్వం మన చర్యలను సమీక్షించుకోవడం, దేశభవిష్యత్తుపట్ల విశ్వాసాన్ని సుస్థిరం చేసుకోవడం—అదీ ఈ రోజు చేయవలసిన పని."

రష్యా రోదసీ యాత్రికుల తిరిగి రాక

ప్రయాణం సక్రమంగా జరిగినట్లు వెల్లడి

మాస్కో, ఆగస్టు 16—సోవియట్ రోదసీ యాత్రికులు ఆండ్రియన్ నికోలయేవ్, పావెల్ పోపోవిచ్‌లు రోదసీ నౌకలనుంచి క్రిందికి వచ్చాక విశ్రాంతి తీసుకొనడానికి ఉచిత స్థలాలకు తీసుకువెళ్లారు.

దారిపొడుగునా ప్రజలు తండోపతండాలుగా వచ్చి వారి విజయాన్ని హర్షిస్తూ, జయ జయ ధ్వానాలు చేశారు.

వీరిరువురు విజయాన్ని సాధించాక మొట్ట మొదటిసారిగా పత్రికా ప్రతినిధులతో ప్రసంగిస్తూ ఇట్లా అన్నారు :

కల్నల్ పోపొవిచ్: "మా ప్రయాణంలో ముఖ్యమయిన విషయం—అంతా సక్రమంగా జరగడమే. ప్రపంచ చరిత్రలో మొట్టమొదటిసారిగా రోదసీ నౌకలలో ఇద్దరు ఒకేసారి రోదసీ యాత్ర జరిపాము."

మేజర్ నికోలయేవ్ : మాకు నిర్దేశించిన పనిని సక్రమంగా నిర్వర్తించినందుకు గర్వపడుతున్నాను.

కజక్ కొండలలోగల మధ్య కజక్‌స్థాన్‌లోని కరగాండాకు దక్షిణభాగంలో వీరు దిగారు. ఈ ప్రాంతమంతా దాదాపు ఎడారి.

చాలామంది వైద్యులు, స్నేహితులు, పత్రికా ప్రతినిధులు వారిని కలిసి, వారు ఉల్లాసంగా, ఉత్సాహంగా ఉండడాన్ని గమనించారు.

వారిపై వైద్యపరీక్షలు జరుపగా, రోదసీయానానికి వారి దేహాలు తట్టుకోగలిగినవని, ఏమీ మార్పులు జరగలేదని తేలింది. వారు విశ్రాంతి తీసుకున్న తరువాత ఇంకా చాలా పరీక్షలు జరుగుతాయని, చాలారోజుల వరకు వారు బహిరంగ కార్యక్రమాలలో పాల్గొనరని తెలుస్తోంది.

వీరికి మాస్కోలో శ్రీ కృశ్చేవ్ స్వయంగా స్వాగతం చెప్పడమేకాక, ప్రజలు ఘనస్వాగతం చెప్పగలరని ఇందుకు ఏర్పాట్లు జరుగుతాయని అనుకుంటున్నారు.

(మిగత 2 వ పేజీలో)

శ్రీ అన్నాదురైకి 10 వారాలు కఠినశిక్ష

పట్టణంలో తీవ్రమైన పోలీసు గస్తీ

వెల్లూరు, ఆగస్టు 16—ద్రవిడ మున్నేట్ర కజగం నాయకుడు, రాజ్యసభ సభ్యుడు అయిన శ్రీ సి. యన్. అన్నాదురైకు, మరి 11 మంది కార్యకర్తలకు 143, 341 సెక్షన్‌ల క్రింద 10 వారాలు కఠిన శిక్ష విధిస్తూ జిల్లా మేజిస్ట్రేటు తీర్పు చెప్పారు. ఈవిధంగా పై రెండు సెక్షన్‌ల క్రింద వేరు వేరుగా 10 వారాలు కఠినశిక్ష విధించటం జరిగింది. కానీ పై రెండు శిక్షలు ఏకకాలంలో, అమలు జరపటం జరుగుతుంది. చట్టవిరుద్ధమైన మూకగా చేరటం, అక్రమంగా నిర్బంధించటంలాంటి నేరాలు వారిపై ఆరోపించటం జరిగింది.

జులై 19 వ కలెక్టరు కార్యాలయంముందు డి. యం. కె. కార్యకర్తలు జరిపిన పికెటింగు ఫలితంగా పై 12 మందిని అరెస్టు చేశారు. ఈవిధంగా శిక్షింపబడినవారిలో పార్లమెంటు సభ్యుడు శ్రీ ధర్మలింగం, ఇద్దరు శాసన సభ్యులు శ్రీ పి. పడివేలు, శ్రీ ఆర్. సంబంగి కూడా వున్నారు.

ఈ తీర్పు ఫలితంగా పట్టణంలో అలజడి ఏర్పడుతుందన్న భావంతో నేటినుండి తీవ్రమైన పోలీసుల గస్తీ వుంచారు. జిల్లా మేజిస్ట్రేటు శ్రీ కె. వి. సంబంధం తీర్పు చెప్పారు.

శిక్షింపబడిన 8 మంది ముద్దాయిలు:— యం. పి. సారథి, పి. యం. దేవరాజ్, పొన్నువేలు, వెంకటాచలం, బాలసుందరం, రాజగోపాల్ (కంచిపురం) వి. ఎలంజెళియన్.

వివి
బిస్కట్లు, స్వీట్సు
తయారుచేయువారు
వివి బిస్కట్ కంపెని (ప్రయివేట్) లిమిటెడ్, కలకత్తా 4.
డిస్ట్రిబ్యూటర్లు
ది ట్రేడ్ ప్రమోటింగ్ కార్పొరేషన్, విజయవాడ 2.
ఆంధ్రప్రదేశ్ లోని అన్ని చోట్ల స్టాకిస్టులు కావలయును.

ఆరోగ్యము మరియు ఉత్సాహమునకు
హెమో డ్రాక్సో మాల్ట్!
'హెమో-డ్రాక్సో మాల్ట్' జీర్ణశక్తిని హెచ్చించి, ఆకలిని పుట్టించే ఒక టానిక్కు. అది మీ ఆరోగ్యమును బాగుచేసి శారీరకమైన మరియు మానసికమైన అలసటను పోగొట్టును.
'హెమో-డ్రాక్సో మాల్ట్'లో శక్తినిచ్చే అనేక అవయములు కలవు. అవి రక్త వర్ధకమైనవి కనుక నరముల పటుత్వము మను యిస్తాయి. చాల కాలముగా వాడబడుతున్న 'హెమో-డ్రాక్సో మాల్ట్' మిమ్మల్ని శక్తిఉత్సాహములతో ఉండేలా ఉంచుటలో సహాకరిస్తుంది.

అలెంబిక్ ఉత్పత్తి
A 42.472. TEL.

హెచ్చు ఇంజనీరింగు జ్ఞానమువల్ల హెచ్చురకము పంకాలు చేయబడుచున్నవి
అదే ఓరియంట్ విధానము

ఓరియంట్
ఏండ్లతరబడి కంటికింపై పనిచేయుటలో ముందంజ
ఓరియంట్ జనరల్ ఇండస్ట్రీస్ లి., కలకత్తా-11

ప్రకటన

6—8—62 తేదీ రాజమండ్రి తాలూకా మున్సిపల్లి గ్రామమందుండుటకై శ్రీ యం. హను మంతరావుగారి అధ్యక్షతను సమావేశమై శ్రీ ముద్దునూరి వెంకటసుబ్బారావుగారిని ప్రెసిడెంటుగా ఎన్నుకోవడమైనది. బందారుపరశురామన్న.

శుభకృతునామ సంవత్సరం
శ్రావణ బహుళ విదియ
1962 ఆగస్టు 17, శుక్రవారం
విదియ: రా. 9—46 ని. వరకు
శతభిషం: ప. 2—11 ని. వరకు
వర్జ్యం: 36—28 ఘడియలకు పైన

ఆంధ్రప్రభ
1962 ఆగస్టు 17, శుక్రవారం

విజయాలకు స్వాగతం

రోదసీ నౌకలలో భూప్రదక్షిణాలు చెయ్యడానికై మొన్న క్రొత్తగా అంతరిక్షంలోకి పంపబడిన రష్యన్ యాత్రికు లిరువురూ సురక్షితంగా తిరిగి భూమిపై నిర్ణీత స్థలానికి చేరుకోగలిగారన్న వార్తకు సంతోషించని వా రుండరు.

అంతరిక్షయాన విజ్ఞానం ఉరుకులు, పరుగులతో సాగిపోతున్నది. మానవుడు రోదసిలోని కెగిరి భూప్రదక్షిణాలు చేసిరావడం అలవాటు చేసుకుంటున్నాడు. ఈ విషయంలో రష్యన్ వైజ్ఞానికులు సాధిస్తున్న ఘనవిజయాలకు జయగీతాలు పాడక తప్పదు. ఇదరు రోదసీ యాత్రికులను వెంటవెంటనే అంతరిక్షంలోనికి పంపి రెండు మూడు రోజులపాటు భూప్రదక్షిణం చేయించి, తిరిగి సురక్షితంగా భూమిమీదికి రాగలిగేటటు చేయగలిగిన ప్రజ్ఞ ఈ విజ్ఞాన సాధనలో వారు ప్రదర్శించే అద్భుత జవసత్వాలకు ప్రబల నిదర్శనం.

పైన పేర్కొన్న ఇద్దరు రష్యన్ రోదసీ యాత్రికులలో నికొలాయేవ్ అనే అతడు సుమారు 94 గంటలలో 15 లక్షల మైళ్ళు ప్రయాణం చెయ్యగా పోపోవిచ్ అనే రెండవ యాత్రికుడు 71 గంటలలో 12½ లక్షల మైళ్ళు ప్రయాణంచేశాడు. మొదటి యాత్రికుడు పయనంచేసిన దూరం చంద్రమండలానికి రానూ పోనూ మున్నూరు ప్రయాణం చేసిన దానికంటే ఎక్కువయని చెప్పబడుతూ ఉన్నది. భూమి చుటు అతడు ఇంచుమించు 64 సార్లు ప్రదక్షిణంచేశాడట. గత సంవత్సరం రోదసీ యాత్రికుడు టిటోవ్ చేసిన భూప్రదక్షిణాలు 17 మాత్రమే.

వేర్వేరు రోదసీ నౌకలలో అంతరిక్షయానం చేసిన ఈ రష్యన్ యాత్రికులు భూతలానికి అనేక పెక్కు సమాచారాలు అందజేస్తూ ఉండడమేకాక పరస్పరం ఉత్తర ప్రత్యుత్తరాలు కూడా నడుపుకున్నారు. నికొలాయేవ్ ఆ అంతరిక్ష స్థానంనుంచి చంద్రమండలపు ఛాయా చిత్రాలు కూడా తీసుకున్నాడు.

రష్యా సాధించిన ఈ నూతన విజయాల ఫలితంగా మానవుడు చంద్రమండలానికి యాత్రచేసే రోజు మరింత దగ్గర పడిందని వైజ్ఞానికులు విశ్వసిస్తున్నారు. సరాసరి భూమి నుంచి చంద్రలోకానికి యాత్ర చెయ్యడం కాకుండా మొదట భూప్రదక్షిణ పరిధిలో ఒక స్థావరం కల్పించుకుని, అటుపైన అక్కడనుంచి చంద్రలోకానికి ప్రయాణం చెయ్యడం ఎక్కువ సుకరమని సూచించబడుతున్నది.

ఈ అంతరిక్షయానపు పోటీలలో అమెరికాది కొంచెం వెనుకడుగు అవుతున్నమాట వాస్తవమే. కాని, ఏదో ఒక విషయంలో తమది ముందడుగు అనిపించుకోవాలనే ఆరాటం కూడా అమెరికన్లలో స్పష్టంగా కనిపిస్తున్నది. చంద్రలోకానికి మనిషిని పంపడం రష్యన్లకంటె తామే ముందు చేయగలమని చాటుతున్న అమెరికన్ వైజ్ఞానికులు లేకపోలేదు.

తుదకు ఎవరు ముందు సాధించ గలిగినప్పటికీ వైజ్ఞానిక దృష్టిలో మాత్రం ఆ విజయం మానవుని దిగానే లెక్కకు వస్తుంది. రోదసీ నౌకలలో భూప్రదక్షిణాలుచేసే యాత్రికుల సంఖ్య యికమీద క్రమేణా పెరుగక తప్పదు. అటుపిమ్మట చంద్రలోకానికి రాకపోకలు కూడా అదేవిధంగా పరిపాటి అయిపోయే కాలం దగ్గరలోనే ఉన్నది.

ఈశ్వరుని మాయాశక్తి కల్పితమై, అనంతంగా విస్తరించుకొని ఉన్న యీ మహాకాశం గోళంలో, మానవుడు బొందితోనే అంతర్గ్రహ యానాలు చేయగలుగుతాడంటే అతని ప్రజ్ఞాతిశయం నిజంగా అత్యద్భుతమే కాని, ఇంత ప్రజ్ఞాశాలి తన మానసాకాశ వీధులను సంకోచపరచుకొని, ద్వేషాసూయలను అతిక్రమించలేకపోతూ ఉండడాన్ని ఏమనాలో తెలియడంలేదు. రష్యా, అమెరికాలు యీ మానసిక విహాయసంలో సైతం ద్వేష రూపమైన గురుత్వాకర్షణ నతిక్రమించి విహరించ గలిగినప్పుడుగదా లోకం నిండార సంతోషించ గలిగేది.

రష్యా రోదసీ యాత్రికుల తిరిగి రాక

(1 వ పేజీ తరువాయి)

ఇద్దరు రోదసిలో దాదాపు 1250000 మైళ్ళు ప్రయాణం చేశారు. సరిగ్గా నిర్ణయించిన స్థలాలలోనే వారి నౌకలు దిగాయి.

దాదాపు నాలుగు రోజులపైగా రోదసిలో గడిపిన నికొలయేవ్ భారత కాలమానం ప్రకారం 12—25 కు క్రిందకు దిగాడు. పోపోవిచ్ దాదాపు మూడు రోజులు పర్యటించి మరి ఆరు క్షణాల తరువాత దిగివచ్చారు.

నికోలయేవ్ 90 గంటలపైగా రోదసీ నౌకలో ప్రయాణంచేసి 63 లేక 64 సార్లు పరిభ్రమించారు. పరిభ్రమించే సమయంలో రోదసీ యాత్రికులిద్దరూ ఒకరితో ఒకరు చాలా సార్లు మాట్లాడుకొన్నారు.

అమెరికా వేగుల ఉపగ్రహాలు

అమెరికా వేగుల ఉపగ్రహాలు కూడా కాలదోయగలిగినంత నైపుణ్యాన్ని అభివృద్ధి నీరష్యన్లు సాధించారని జోడ్రెల్ బ్యాంకు రేడియో టెలిస్కోపు కేంద్ర డైరెక్టరు సర్ బెర్నార్డ్ లొవెల్ నిన్న అన్నారు.

శాస్త్రీయంగా కాకపోయినా సైనికరంగంలో రష్యన్లకు అందరికన్నా ఆధిపత్యం ఉన్నది" అని సర్ బెర్నార్డ్ రోదసీ యాత్రికులు తిరిగి రాక విషయమై ప్రస్తావిస్తూ అన్నారు.

ఇక చంద్రమండలానికి వెళ్లడం సాధ్యమని నికోలయేవ్ నిరూపించారని సర్ బెర్నార్డ్ అన్నారు.

గ్రహాలకు వెళ్లేరోజు దగ్గర పడింది

సోవియట్ ప్రభుత్వం రష్యా ప్రజలకు, ప్రపంచానికి ఒక సందేశాన్ని ప్రకటిస్తూ ఇట్లా పేర్కొంది: "ఇక పెద్ద పెద్ద రోదసీ నౌకలు గ్రహాలకు ప్రయాణంచేసే సమయం దగ్గర పడింది. భూమిచుట్టూ నాలుగురోజుల పరిభ్రమణం రోదసీ పరిశీలనలో నూతనాధ్యాయాన్ని ప్రారంభించింది. దీనినిబట్టి కమ్యూనిజం క్రమక్రమంగా శాంతికి సంబంధించిన పోటీలో సామ్రాజ్యవాదులపైన విజయం సాధించినదని రుజువయినది."

"అణ్వస్త్ర యుద్ధంనుంచి ప్రజలను కాపాడి భూమిపై శాంతిని వర్ధిల్లజేసే బాధ్యత సమస్త ప్రజలకు ఉన్నది. ఇందుకు ప్రపంచమంతా ఏకమై కృషిచేయగలదని రష్యా ఆశిస్తున్నది" అని ఈ సందేశంలో పేర్కొన్నారు.

అమెరికా శాస్త్రనిపుణుల హర్షం

అమెరికా శాస్త్రజ్ఞులు, సాంకేతిక నిపుణులు రోదసీయాత్రికుల తిరిగి రాకపట్ల తమహర్షాన్ని వెలిబుచ్చారు. ఒక ఉద్యోగి మాట్లాడుతూ ఈ రోదసీయానాలలో వారు సేకరించిన విషయాలను ఇతర ప్రపంచానికి తెలియజేయగలరని ఆశిస్తున్నాము అని అన్నారు.

వాషింగ్టన్‌లోని రోదసీ పరిశీలక సంస్థ ఉన్నతోద్యోగులు రష్యా యాత్రలను పరిశీలించేవరకు ఎవరూ ఈ సంఘటనపై సమీక్షలు జరుపకూడదని ఆదేశాలు జరిగాయి.

అయితే భారరహిత స్థితి మానవ రోదసీ యానానికి అభ్యంతరంకాదని వీరిద్దరూ నిరూపించినందుకు ఈ నిపుణులు సంతోషాన్ని వెలిబుచ్చారు.

భారత కమ్యూనిస్టుపార్టీ హర్షం

భారత కమ్యూనిస్టు పార్టీ జాతీయమండలి ఈ సందర్భంలో రష్యా కమ్యూనిస్టు పార్టీకి ఇటీవలి విజయంపై ప్రశంసలను అందజేసింది. "మరొకసారి సోవియట్ శాస్త్రజ్ఞుల మేధాసంపత్తి, సోవియట్ రోదసీ యాత్రికుల ధైర్యసాహసాలు ప్రపంచానికి అవగతమయినాయి. సోషలిస్టు మనవాళివన్ల అయిన రష్యావేపు ప్రపంచ దృష్టి మరొక్కసారి కేంద్రీకృతమయిందని ప్రజలంతా మీ విజయాలకు సంతోషించి, గర్విపడుతున్నారు."

నాగార్జున సాగర్‌కు విమాన సర్వీసు

మద్రాసు, విజయవాడలమధ్య ఆర్థిక అంశాల పరిశీలన

హైదరాబాదు, ఆగస్టు 16—ప్రస్తుతం హైదరాబాదు నుంచి విజయవాడ, విశాఖపట్నాలకు వారానికి రెండు పర్యాయములు నడిపే విమాన సర్వీసును రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సహాయం చేస్తేనుంచి వారికి యిచ్చేపక్షంలో నాగార్జునసాగర్ మీదుగా నడిపించడానికి ఏలాటి అభ్యంతరాలు ఉండవని భారత విమాన రవాణామండలి జనరల్ మేనేజరు శ్రీ పి. సి. లాల్ పత్రికా ప్రతినిధులకు తెలియజేశారు.

శ్రీ లాల్ ఈ క్రింది విధంగా అన్నారు: హైదరాబాదు—విజయవాడ—విశాఖపట్నాల మధ్య ప్రయాణీకుల రద్దీ హెచ్చైనట్ల వారానికి రెండు పర్యాయాలకన్నా హెచ్చుగా నడిపించడానికి కూడా యోచిస్తాము. విజయవాడ వెళ్లదలచే ప్రభుత్వ ఉద్యోగులందరూ విమానంలోనే ప్రయాణం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఒక తాఖీదును జారీచేసి ఉంది. దీనివల్ల హెచ్చునష్టాలు రాకుండా భరించడం జరుగుతున్నది.

ఈ సర్వీసును విజయవాడనుంచి మద్రాసు మార్గంగా తరలించడం లంటే లాభదాయకంగా ఉండదని మేము ఆశిస్తున్నాము. కానీ మద్రాసు—విజయవాడ—విశాఖపట్నం—హైదరాబాదుల మధ్య విమానాన్ని నడిపించే విషయమై పరిశీలనలు జరుగుతున్నవి. ప్రతి విమాన సర్వీసుకు కనీసం 16 మంది ప్రయాణికులు విధిగా ఉండాలి. డకోటా విమానం ఒక పర్యాయం ప్రయాణం చేయడానికి ప్రతి గంటకు రూ. 800 ఖర్చు కాగలదు. ఈ విధంగా ప్రస్తుత హైదరాబాదు—విశాఖపట్నం సర్వీసుకు సాలీనా రూ. 67 లక్షలు నష్టం వస్తున్నది. దేశం మొత్తంపైన హెచ్చుగా డకోటా విమానాలను వడపకుండా అస్సాం, కాశ్మీర్ ప్రాంతాలలోనూ మాత్రం ఈ సర్వీసును అవసర సమయాలకై వాడుచున్నారు.

క్యారవెల్లీ సర్వీసు

1963 అక్టోబరు నుంచి చాల త్వరగా ప్రయాణం చేసే 'క్యారవెల్లీ' ఫ్రెంచి విమానాలు నడపడానికి ప్రయత్నిస్తున్నారు. దీనివల్ల విమాన రవాణాలో హెచ్చుకాలం వృధా కాకుండా నివారించడానికి వీలుస్తుది. ఈ విమానాలలో 80 మంది ప్రయాణం చేయవచ్చు. మద్రాసు—ఢిల్లీ, బొంబాయి—ఢిల్లీ, కలకత్తా—బొంబాయి 2½ గంటలో) ఢిల్లీ—కలకత్తా 2 గంటల్లో ప్రయాణం చేయవచ్చు.

ఈ కార్యక్రమ పథకం ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వ పరిశీలనలో ఉన్నది. అనుమతి లభ్యం కాగానే ఈ విమానాలను కొనాలని అభిప్రాయ పడుతున్నారు. ఈ విమానాలు నడుపటంలో ప్రయాణ ఖర్చులు కూడా చాలవరకూ ఆదా చేయవచ్చు.

రాత్రిపూట ప్రయాణం చేస్తున్న విమానాలు హైదరాబాదు మీదుగా నడపటం అంత లాభదాయకంగా ఉండనందువ విరమించుకొన్నారు. విమానరవాణామండలి ఒక వాణిజ్య సంస్థగా ఆర్థికంగా స్వయంసమృద్ధి చెందడం అందరూ గుర్తించాలి.

సినీసాంకేతిక నిపుణుల సంఘ కొత్తకార్యవర్గం

మద్రాసు, ఆగస్టు 16—దక్షిణ భారత చలనచిత్ర సాంకేతిక నిపుణుల సంఘ సర్వ సభ్య సమావేశం ఈ నెల 5 వ తేదీన ఇక్కడ తేనాంపేటలో జరిగింది. శ్రీ ఎస్. కృష్ణస్వామి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంలో ఈ క్రిందివారితో కార్యవర్గం ఎన్నికయింది.

అధ్యక్షుడు: శ్రీ ఎస్. బాలచందర్, ఉపాధ్యక్షులు: శ్రీ ఎ. కృష్ణన్, శ్రీ టి. జానకిరావ్, గౌరవ కోశాధికారి: శ్రీ ఎస్. శేషాద్రి, గౌరవ కార్యదర్శులు: శ్రీ రజనీకాంత్, శ్రీ ఎం. లింగమూర్తి. సభ్యులు: శ్రీయుతులు ఎస్. కృష్ణస్వామి, పి. పి. జంబులింగం, పి. జి. మోహన్, కె. జె. మోహన్, వి. బాలకృష్ణన్, ఎం. బి. బుల్ బులే, జి. ఎస్. బిందు మాధవన్, కె. కృష్ణమూర్తి, జి. వి. రమణి.

విజయా—వాహినీ స్టూడియోల మూసివేత పట్ల విచారాన్ని వ్యక్తంచేస్తూ సమావేశం ఒక తీర్మానాన్ని ఆమోదించింది.

శ్రీ ఎస్. కృష్ణస్వామి సభ్యులకు స్వాగతం చెబుతూ ఈనాడు చలనచిత్ర పరిశ్రమ ఎదుర్కొంటున్న వివిధ క్లిష్ట సమస్యలను వివరించారు. గౌరవ కార్యదర్శి శ్రీ రజనీకాంత్ వార్షిక నివేదికను సమర్పించారు.

తర్వాత కొత్తగా అధ్యక్షుడుగా ఎన్నికైన శ్రీ బాలచందర్ ప్రసంగించారు. శ్రీ ఎం. లింగమూర్తి వందన సమర్పణ చేశారు.

హుస్సేన్‌సాగర్ జంక్షన్ వద్ద రైలు ప్రమాదం

హైదరాబాదు, ఆగస్టు 16— నిన్న ఉదయం హుస్సేన్ సాగర్ జంక్షన్, సికింద్రాబాదు స్టేషన్‌ల మధ్యగల ఒక లెవల్ క్రాసింగ్ వద్ద ఒక లారీ గూడ్సు బండికి ఢీకొని ప్రమాదం సంభవించింది. లారీ డ్రైవరుకు తీవ్రమైన గాయాలు తగిలినవి. చికిత్సకై సికింద్రాబాదు ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించారు. రైలు బండి డ్రైవరుకు కూడా స్వల్ప గాయాలు తగిలినవి. ఈ ప్రమాద ఫలితంగా రైలు ఇంజను వెనుక చక్రాలు పట్టాలు తప్పినవి. 1 గంట కాలం రాకపోకలకు అవరోధం కలిగింది.

బళ్లారి వైద్యకళాశాల విద్యార్థి సంఘం

బళ్లారి, ఆగస్టు 16—తారానాద్ దేశీయ వైద్య కళాశాల విద్యార్థి సంఘం కార్యవర్గానికి ఈ క్రిందివారు ఎన్నికైనారు. ప్రిన్సిపాల్ డా వి. శౌనా ఎన్నికలు నిర్వహించినారు:— అధ్యక్షుడు: శ్రీ ఎ. శీరాములు, ప్రధాన కార్యదర్శి: శ్రీ బి. భుజంగరావు, క్రీడా కార్యదర్శి: శ్రీ ఎం. నారాయణ సాంస్కృతిక కార్యదర్శి శ్రీ జి. రాచన్న సభ్యులు: శ్రీయుతులు ఎం. వెంకటరమణారెడ్డి, కె. నారాయణప్ప, పి. రామాంజనేయులు, బి. బుడ్డప్ప, కుమారి ఎస్. ఎస్. మార్టిన్.

దేశమంతటా స్వాతంత్ర్య దినోత్సవాలు

ఢిల్లీలో ప్రధానిచే పతాకోత్సవం

న్యూఢిల్లీ, ఆగస్టు 15—భారతదేశం 15 వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఉత్సాహంతో జరిపింది.

భారత ముఖ్యపట్నంలో ప్రధాని నెహ్రూ ఎర్రకోటపై నుండి అసంఖ్యాక ప్రజల సమక్షంలో మాట్లాడుతూ ప్రజలు దేశసేవ దేశరక్షణ-యందు దాసక్తి కలిగి అందరి మేలు కొరకు సహకారభావంతో అభ్యుదయాన్ని సాధించటానికి కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేయాలని కోరారు. భారత సమైక్యతకు మనోవాక్కాయ కర్మల ద్వారా భంగపాటు కలుగజేసే పనులు దేశద్రోహం అవుతుందనీ, ప్రజలు కుల మత విభేదాలకు ఎంత మాత్రం లోను కారాదనీ ఉద్బోధించారు.

ప్రారంభంలో ప్రధాని పిరంగులు ప్రేలుడు ధ్వని హర్షధ్వానాల మధ్య త్రివర్ణ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు.

గోవా డయ్యూ డామన్‌లకు స్వాతంత్ర్యం సిద్ధించాక ప్రథమ పర్యాయంగా భారత స్వాతంత్ర్యోత్సవాన్ని యితర ప్రాంతాలతో పాటు జరుపుకుంది. పాంజిం‌లో గోవా, డామన్, డయ్యూల లెఫ్టినెంట్ గవర్నరు శ్రీ టి. శివశంకర్ ప్రభుత్వ భవనంపైన జాతీయ పతాకాన్ని ప్రతిష్ఠింపచేశారు. ఈ పతాకోత్సవాన్ని అసంఖ్యాకమైన ప్రజలు ఆనందంతో తిలకించారు.

దుర్గాపూర్‌లో స్వాతంత్ర్య దినోత్సవం ఒక పాఠశాల ప్రారంభోత్సవంతో జరిపింది.

మద్రాసులో కామరాజ్ ఉద్బోధ

మద్రాసు, ఆగస్టు 15—మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ కామరాజ్, మద్రాసు స్వాతంత్ర్య దినోత్సవాల కడపటి కార్యక్రమంగా మెరీనాలో ఏర్పాటైన బహిరంగ సభలో ఉపన్యసిస్తూ, దక్షిణదేశ ప్రజలు భారత సమైక్యతకు భంగపాటు కలుగజేసే ఏ పనులూ చేయకూడదనీ, అట్టి పనులవల్ల దేశంలో కలతలు పెచ్చుపెరిగి పోకుండా చూచుకోవలసిన బాధ్యత తమపై మరీ ఉన్నదని హెచ్చరించారు.

పాండిచేరి విముక్తిదినం

పాండిచేరి ఫ్రెంచినుండి వీడిపోయిన అంతును ధృవపరుస్తూ ఫ్రెంచి భారత దేశాల మధ్య ఒక ఒప్పందం రేపు సంతకం అయ్యేరోజు సెలవు దినంగా పాండిచేరి ప్రభుత్వం ప్రకటించింది. ఈ సంగతిని పాండిచేరి చీఫ్ కమిషనర్ శ్రీ ఎస్. కే. దత్తా నేడు ప్రకటించారు. ఈ ఉత్సవాన్ని సంభ్రమంగా జరిపేందుకు పాండిచేరి పురపాలక సంఘం తగు ఏర్పాట్లు చేసింది.

డామన్‌లో స్వాతంత్ర్యదినోత్సవాలు డామన్ కలెక్టరు శ్రీ కే. జి. బౌలానిచే పతాక ఆవిష్కరణతో ప్రారంభమైనాయి.

రాష్ట్రపతి విందు

న్యూఢిల్లీలో డా. రాధాకృష్ణన్ మొగల్ తోటల్లో స్వాతంత్ర్య దినోత్సవం సందర్భాన ఆల్పాహార విందు చేశారు. ప్రధాని నెహ్రూ, కేంద్రమంత్రులు, పార్లమెంటు సభ్యులు, విదేశీ రాయబార ఉద్యోగులు, పురప్రముఖులు హాజరైనారు.

అన్ని ప్రాంతాలలో యీ ఉత్సవాలు ఆయా రాష్ట్రాల ప్రధాన అధికారులు ముఖ్యమంత్రుల ఆధిపత్యాన జరిగాయి. ప్రతిచోట ప్రభాత భేరీలు, పోలీసులు, బడిపిల్లల కవాతులు, పతాకోత్సవాలు జరిగాయి.

శ్రీనగర్‌లో జరిగిన యీ పతాకోత్సవాల సందర్భాన దేశరక్షణకు ప్రజలు పాటుపడటానికి ప్రతిజ్ఞ చేయడం జరిగింది.

సదర్ యి రియాసత్ సైనిక వందనం స్వీకరించారు. కాశ్మీర్ ప్రధాని బక్షీ గులాం మహ్మద్ కాశ్మీర్ ఉత్సవాలను ప్రారంభించారు.

పశ్చిమ బెంగాల్‌లో రాజకీయ ఖైదీల విడుదల

పశ్చిమ బెంగాలులో దీర్ఘకాల శిక్షలు పడ్డ రాజకీయ ఖైదీలను 25 మందిని యీ దినోత్సవం సందర్భంలో విడుదల చేశారు. వీరిలో పలువురు 12 నుండి 13 ఏండ్ల శిక్షలు అనుభవిస్తూ ఉండినారు.

ఉత్తరప్రదేశ్‌లో అధికార కార్యక్రమంకాక గవర్నరు శ్రీ విశ్వనాథదాస్, బడిపిల్లల మధ్యాహ్న భోజనం పనికి ప్రారంభోత్సవం జరిపారు.

కేరళలో మద్యనిషేధం మరీ కఠినంగా అమలు

తిరువేంద్రం, ఆగస్టు 15—కేరళలో మద్య నిషేధం మరి కఠినంగా అమలుపరుస్తూ, ఎక్సైజు పోలీసు అధికారులకు సోదాలుచేసే అధికారాన్ని సంక్రమింపజేసిన కొత్త చట్టం యీ స్వాతంత్ర్య దినోత్సవంనాడు అమలుకు వచ్చింది.

రాష్ట్రం ప్రధాన నగరంలోను,జిల్లా కేంద్రాలలోను స్వాతంత్ర్య దినోత్సవాల కవాతులు జరిగాయి.

క్యాలికట్టు పెరేడ్‌లో గవర్నరు శ్రీ వి. వి. గిరి ప్రసంగిస్తూ ప్రజలు దేశసేవాపరులు కావటానికి ప్రతిజ్ఞ బూనాలని కోరారు.

తిరువనంతపురంలో సైనిక, పోలీసు, ఎస్. సి. సి. సంయుక్త కవాతు ప్రదర్శనంలో ముఖ్యమంత్రి శ్రీ పట్టంతాణుపిళ్లై వందన స్వీకారం చేశారు.

అస్సాంలో గవర్నరు శ్రీ నగేశ్ పతాకోత్సవం జరిపి వందనస్వీకారం చేశారు.

చైనాతో చాంగ్‌కైషేక్ ఒప్పందం చేసుకోలేదట

తాయ్‌పే, ఆగస్టు 16—ఫార్మోజా విషయమై కమ్యూనిస్టు చైనాతో తాను ఒక రహస్య ఒడంబడికను కుదుర్చుకొనినట్లు బయలుదేరిన వార్తలు నిజం కాదని కొమింటాంగ్ చైనా పరిపాలకుడు జనరల్ చియాంగ్ కై షేక్ తెలియజేశారు.

హైదరాబాదులో స్వాతంత్ర్యోత్సవాలు

హైదరాబాదు, ఆగస్టు 16—ఆంధ్రప్రదేశ్ ముఖ్య పట్టణమైన జంటనగరాలలో నిన్న స్వాతంత్ర్య దినోత్సవాలు అతివైభవంగా జరిగాయి. నగర వీధులలోని ప్రధాన కేంద్రాలన్నింటిలోనూ పెద్ద పెద్ద పందిర్లు వేశారు. ప్రధాన భవనాలన్నింటిపైనా 3 రంగుల జండాలను ఎగుర వేశారు.

ఉదయం సికింద్రాబాదులో జరిగిన సైనిక విన్యాసాలను వేలకొద్ది ప్రజలు తిలకించారు. ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి సైనిక వందనాన్ని స్వీకరించారు. ఈ ఉత్సవాలకు చాల మంది పురప్రముఖులు, హైకోర్టు న్యాయమూర్తులు, ఉన్నతోద్యోగులు హాజరైనారు.

రాష్ట్ర కాంగ్రెసు కార్యాలయంపై అధ్యక్షుడు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య జాతీయ పతాకాన్ని ఎగుర వేశారు. చైనా దురాక్రమణ చర్య దృష్ట్యా ప్రజలందరూ ఐకమత్యంకలిగి ప్రవర్తించాలని వీరు హితవు చెప్పారు. సాయంకాలం జంటనగరాలలోని వివిధ స్థానిక సంస్థలు బహిరంగ సభలను ఏర్పాటు చేసినవి. రాత్రిపూట ప్రభుత్వ భవనాలన్నింటినీ విద్యుత్ దీపాలతో అలంకరించారు. బాణసంచా కూడా అతివైభవంగా జరిపారు.

సికింద్రాబాదులో జరిగిన సైనిక విన్యాసాలలో అన్నిరకాల పోలీసు విభాగాలకు సంబంధించిన ఉద్యోగులు, జాతీయ వివిధ సైనిక దళాలు, అగ్నిమాపకదళం పాల్గొన్నాయి.

ముఖ్యమంత్రికి స్పెషల్ బ్రిగేడియర్ శ్రీ సయ్యద్ స్వాగతం చెప్పారు. ముఖ్యమంత్రి ఈ క్రింది విధంగా అన్నారు:— గత 15 సంవత్సరాలుగా జాతీయ సైనికదళాలలో గర్వించతగిన అభివృద్ధిని సాధించ కలిగాము. భారతదేశం సాయుధబలాలతో అన్నివిధాలా అభివృద్ధి చెందినది. ఆర్థిక, వ్యవసాయ, పారిశ్రామిక రంగాలలోకూడా మనం ఈ విధమైన అభివృద్ధిని హెచ్చుగా స్థాపించవలసి ఉంది. జాతీయాభివృద్ధి కార్యక్రమాలన్నింటిలోనూ హెచ్చుగా సహకారం అవసరమై ఉన్నది. ఆంధ్రప్రదేశ్ అన్నిరంగాలలోనూ అభివృద్ధి సాధిస్తూ ఉంది.

ఈ క్రింది పోలీసు ఉద్యోగులకు ముఖ్యమంత్రి బహుమతులు పంచిపెట్టారు:— శ్రీ సి. కొండలరావు (పోలీసు ఇనామ్—శ్రీకాకుళం జిల్లా—12 ఏండ్ల బాలుని బావిలోమునిగి పోతుండగా రక్షించాడు), శ్రీ వి. ఎస్. రామమూర్తి (పోలీసుశాఖ అసిస్టెంటు ఇన్‌స్పెక్టర్ జనరల్), శ్రీ కె. రామచంద్రారెడ్డి (అవినీతి నిరోధకశాఖ జాయింట్ డైరెక్టర్), శ్రీ డి. నాగదస్తగిరిరెడ్డి (విజయనగరం పోలీసు పాఠశాల ప్రిన్సిపాలు), శ్రీ టి.డి. అంబాజీరావు (పోలీసుశాఖ డిప్యూటీ సూపరింటెండెంటు), శ్రీ బి. పుల్లయ్య (పోలీసుశాఖ డిప్యూటీ సూపరింటెండెంటు), శ్రీ సి. శ్రీనివాసులునాయుడు, స్పెషల్ బ్రాంచి పోలీసు ఇన్‌స్పెక్టరు), ఎస్. రామారావు (స్పెషల్ బ్రాంచి పోలీసు ఇన్‌స్పెక్టరు), బి. ఉమామహేశ్వరరావు (స్పెషల్ బ్రాంచి పోలీసు ఇన్‌స్పెక్టరు.)

ఈ సైనిక విన్యాసాలను తిలకించడానికి ఆర్థికమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి, ఆటవీశాఖమంత్రి శ్రీ పెద్దిరాజు, విద్యాశాఖ మంత్రి శ్రీ పి. వి. జి. రాజు, రెవెన్యూశాఖ మంత్రి శ్రీ సూకల రామచంద్రారెడ్డి, శాసనమండలి అధ్యక్షుడు శ్రీ ఎం. హనుమంతరావు, లఘుపరిశ్రమల మంత్రి డాక్టర్ ఎం. ఎన్. లక్ష్మీనరసయ్య, శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య, సభాపతి శ్రీ బి. వి. సుబ్బారెడ్డి, ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం. పి. పాయ్ వచ్చారు.

గవర్నరు సందేశం

స్వాతంత్ర్యదినోత్సవాల సందర్భంగా రాష్ట్ర గవర్నర్ శ్రీ భీమసేన సచార్ ఈ క్రిందివిధంగా తమ సందేశాన్ని తెలియజేశారు:—ఆర్థికరంగంలో గత 15 సంవత్సరాలుగా దేశం గర్వించతగిన అభివృద్ధిని సాధించింది. జాతీయ ఆదాయం పెరిగింది. కష్టించి పనిచేసి, అందరూ సుఖంగా జీవించాలన్న అభిప్రాయం ప్రజలలో కలిగింది. దేశీయ ఆర్థిక భాగాన్ని పెంపొందించడానికి ప్రజలందరూ ఇంకా హెచ్చుగా కృషిచేయవలసి ఉంది.

దేశీయ ప్రజలలో ఐక్యత సాధించేందుకు అన్నివిధాలా కృషిచేయవలసి ఉంది. దేశీయ సౌభాగ్యం వ్యక్తిగత స్వార్థంతో ముడిపెట్టరాదు.

ముస్లింలీగ్‌లో చేరికకు మహమ్మదాలీ సంసిద్ధత

ఢక్కా, ఆగస్టు 16—పాకిస్తాన్ విదేశాంగ మంత్రి మహమ్మద్ ఆలీ, (జాతీయఅసెంబ్లీలో ప్రజాస్వామ్య పక్షనాయకుడు కూడ) ముస్లింలీగు ఒక వేళ పునరుత్తేజితం కాకపోయినా తాను తప్పక ముస్లింలీగులో చేరనున్నట్లు 11 న ప్రకటించారు. విలేఖరులతో "ముస్లింలీగ్ పునరుత్తేజితం కావాలనీ, అందులోనూ నైపైన నాయకత్వంతో ప్రారంభించి క్రిందికి నడ్చుకొని రావడం మాత్రమే కాక కూకటి వ్రేళ్లనుండి పునరుద్ధరణ మొనర్చుకొని రావాలనే నేను కోరుతున్నాను. నేను ఎప్పుడూ ముస్లింలీగ్ సభ్యుడనే" అని మహమ్మదాలీ అన్నారు.

ప్రజాస్వామ్య విధానంలో అధిక సంఖ్యాకుల తీర్పులకు కట్టుబడి ఉండటం ధర్మమనీ తాను అలా కట్టుబడి ఉండేందుకు సిద్ధంగా ఉన్నాననీ మహమ్మదాలీ చెప్పారు. తన ప్రజాస్వామ్య పక్ష లక్ష్యం కూడా అదేనన్నారు.

కేంద్రం అప్పుకోసం ఒరిస్సా అభ్యర్థన

భువనేశ్వర్, ఆగస్టు 17—ఒరిస్సాలో మరి 14 పట్టణాలను అభివృద్ధిచేయడానికై రూ. 15 లక్షలు సహాయం చేయవలసినదిగా కేంద్ర ప్రభుత్వాన్ని ప్రదేశ్ ప్రభుత్వం కోరినది.

అమెరికాలో పన్నులు తగ్గించేది లేదు

అథవా జనవరిలోగా లేదని కెన్నడీ ప్రకటన

వాషింగ్టన్, ఆగస్టు 14—అమెరికా ఆర్థిక వ్యవస్థను ఉత్తేజపరచాలన్న ఉద్దేశంతో జనవరి (1963) లోగా పన్నులను తగ్గించబోయేది లేదని, నిన్నటి టెలివిజన్ ప్రసంగంలో కెన్నెడీ అమెరికా పౌరులకు స్పష్టంగా చెప్పివేశారు.

కెన్నెడీ తన ముందర ప్రభుత్వం లెక్కలను పెట్టుకొని వాటినుంచి ఉటంకిస్తూ, తన అధ్యక్ష పదవిలోకి వచ్చిననాటికీ ఈ నాటికీ దేశంలో ఉత్పత్తి మాటికి ఏదిపాళ్ళు పెరిగినదనీ 5000 కోట్ల డాలర్లకు పై చిల్లు ఉత్పత్తి అదనంగా సాధించామని తెలిపారు.

జీతాలు భత్యాలూ, వ్యాపార లాభాలు కూడా పెరిగినట్లు లెక్కలు ఇచ్చారు. దేశంలో కొరవంతగా అభివృద్ధి సాధింపకపోయినా, విషమ పరిస్థితు లేవీ లేవని వివరించారు.

బ్రెజిల్‌లో అంతర్జాతీయ సమాజాభివృద్ధి మహాసభ

భారత కార్యక్రమాలపై ప్రధానంగా చర్చిస్తారట

ఢిల్లీ, ఆగస్టు 16—సమాజాభివృద్ధిపై బ్రెజిల్‌లో జరిగే అంతర్జాతీయ మహాసభలో భారతదేశంలో సమాజాభివృద్ధి కృషిని గురించి ప్రత్యేకంగా చర్చిస్తారు. ఈ మహాసభలో పాల్గొనే భారత ప్రతినిధివర్గానికి కేంద్ర సమాజాభివృద్ధి శాఖ ఉపమంత్రి శ్రీ బి.ఎస్.మూర్తి నాయకత్వం వహిస్తారు. సమితి అంచనాల నివేదిక దృష్ట్యా భారతదేశంలోని సమాజాభివృద్ధి కృషిని గురించి చర్చించాలని మహాసభ చాలా కుతూహలపడుతున్నట్టు శ్రీ మూర్తి తెలియజేశారు.

భారతదేశం సాగించినంత భారీ ఎత్తున ప్రపంచంలో మరి యే దేశం సమాజాభివృద్ధి కార్యక్రమాలను అమలు జరపలేదని సమితి అంచనాల నివేదిక పేర్కొన్నది.

బ్రెజిల్‌లో మహాసభ ఆగస్టు 19 నుంచి 25 వరకు జరుగుతుంది. పెక్కు దేశాలు పాల్గొంటున్నాయి. భారత ప్రతినిధివర్గం రేపు (15 వ తేదీ) బయలుదేరి వెడుతుంది.

మహాసభ ముగిసిన తర్వాత శ్రీ మూర్తి యువజన, మహిళా, శిశుసంక్షేమ కార్యక్రమాలను పరిశీలించే నిమిత్తం అమెరికాకు వెళ్తారు. భారతదేశానికి తిరిగివస్తూ మనీలా, టోకియో, హాంకాంగ్ సందర్శిస్తారు.

ఖిలాయ్‌లో పని తృప్తికరంగా వుంది

భారత రష్యా ప్రభుత్వాల సంయుక్త ప్రకటన

ఢిల్లీ, ఆగస్టు 16—భిలాయ్ ఉక్కు కర్మాగారం కృషిపట్ల భారత, రష్యా ప్రభుత్వాలు సంతృప్తి ప్రకటించాయి.

ఉభయదేశాల పరస్పర సహకారంవల్ల, భారత రష్యా ప్రవీణుల కృషివల్ల ఈ కర్మాగారం అభివృద్ధిని సాధించ కలిగిందని నిన్న ఇక్కడ వెలువడిన ఒక సంయుక్త ప్రకటన పేర్కొన్నది.

కర్మాగారం ఉత్పాదక శక్తిని ఏడాదికి 25 లక్షల టన్నులకు పెంచడానికి అవసరమైన విస్తరణ పనులు సాగుతున్నాయి అని ప్రకటన తెలియజేసింది.

భారత చేతివృత్తుల మండలి పునర్వ్యవస్థీకరణ

విదేశమారక ద్రవ్యానికై చేతిసంచుల ఎగుమతి

ఢిల్లీ, ఆగస్టు 16—భారత చేతివృత్తుల అభివృద్ధి మండలిని పునర్వ్యవస్థీకరించాలని కేంద్ర ప్రభుత్వం తీర్మానించుకొన్నది. ఈ మండలి అధ్యక్షురాలుగా శ్రీమతి కమలాదేవి చటోపాధ్యాయ యథావిధిగా వుంటారు. ఉపాధ్యక్షులుగా శ్రీ కిట్టి శివరావు, పార్లమెంటు సభ్యుడు శ్రీ యు. యస్. మల్లయ్యను నియమించనున్నారు. శ్రీమతులు వినాదాస్, కమలాదోన్‌గాడ్‌కర్, మంజుభాషిణి, పి. వి. ఆర్. రావు, విమలరైనా, ప్రభనోయాదేవి, ప్రభుష, డాక్టర్ ధర్మకుమార్, జి. వెంకటాచలం, కె. వెంకటస్వామి నాయుడు, ఎస్. సి. జైన్. ఈ సందర్భంలో భారత చేతివృత్తుల ఎగుమతి అభివృద్ధి మండలి అధ్యక్షుడు, ప్రధాన నిర్వాహకోద్యోగి అధికార నియుక్త సభ్యులుగా వుంటారు.

కేంద్ర వాణిజ్య, పారిశ్రామిక, ఆర్థికశాఖల ప్రతినిధులు ముగ్గురు, వివిధ రాష్ట్రాల ప్రత్యేక ప్రతినిధులు వుంటారు. ఈ నూతన సంఘ కాలపరిమితి 1962 ఆగస్టు 1 నుంచి 2 ఏండ్లుగా నిర్ణయించారు. ఈ మండలి కార్యదర్శిగా శ్రీ యల్. సి. జైన్ పనిచేస్తారు.

చేతివృత్తుల ద్వారా విదేశీ మారకద్రవ్యాన్ని సంపాదించటానికి స్త్రీలు ఉపయోగించే చేతిసంచులు, ఇతర నాణ్యమైన సరకులను విదేశాలకు ఎగుమతి చేయనున్నారు.

చేతి సంచులను ఉత్పత్తి చేయటానికి ఢిల్లీలో ప్రత్యేకంగా ఒక విభాగాన్ని ఇటీవల స్థాపించారు. ఇక్కడ స్వదేశీ కార్మికులకు ఇద్దరు ఫ్రెంచి నిపుణులు శిక్షణ ఇస్తున్నారు. రాబోవు 6 మాసాల లోపుల హెచ్చుగా చేతి సంచులు ఉత్పత్తి కాగలవని లఘు పరిశ్రమల మండలి అధ్యక్షుడు శ్రీ ఆర్. సుందరం తెలియజేశారు. ఫోర్డు సంస్థ సహకారంతో ఢిల్లీలోని పారిశ్రామిక వాడలో చేతి సంచులు ఉత్పత్తి కానున్నవని చెప్పారు.

కీ॥ శే॥ శ్రీమతి తాయారమ్మ

కాళహస్తి, తహసీల్దారు శ్రీ దామోదరం నాయుడు తల్లిగారు శ్రీమతి తాయారమ్మ (68 ఏళ్ళు) 8 వ తేదీన రేణిగుంట ఆస్పత్రిలో మరణించారు. ఆమెకు ఒక కుమారుడు, నలుగురు కుమార్తెలు. (ప్ర.ని.)

మా ర్కెట్ ధరలు

వెండి బంగారు

మద్రాసు

మద్రాసు, ఆగస్టు 16—

సవరన్ 8 గ్రాములు	99—00
పేటా బంగారు	
10 గ్రాములు	129—00
మూసా బంగారు	
10 గ్రాములు	127—00
వెండి కడ్డీ రెడీ	
1 కిలోగ్రాము	218—00
చిల్లర ధర	
10 గ్రాములు	2—25

నూనె ధరలు

వేరుసెనగ (80 కిలో గ్రాముల బస్తా)	
కోరమాండల్	వేలురకం రు. 80—00
	మేలిపసంటు. రు. 77—00
	78—00
వేరుసెనగ నూనె, 100 కిలో గ్రాములు మద్రాసువద్ద (డబ్బంతో సహా) రెడీ	రు. 190—00
సెప్టెంబరు	191—00
63 జనవరి	183—00
ఆముదం (100 కిలోగ్రాములు కాండీ లిరు పత్తూరు సరకు, మద్రాసువద్ద)రు.	148—00
కొబ్బరినూనె (16—6 కిలోగ్రాముల డబ్బా పన్నుతో సహా) యమ్.ఎస్. క్వీలన్‌రు.	49—00
ఆరోన్ —	రు. 48—00
సెనగపట్టు (72—06 కిలో గ్రాముల బస్తా) ఎక్స్‌పెల్లర్ రకం	రు. 30—50
చక్కెర 100 కిలోగ్రాములు టోకు ధర రు. 110—56 నుండి	రు. 111—00

బొంబాయి

బొంబాయి, ఆగస్టు 16—

వెండి	215—00
వాయిదా రెడీ	215—10
బంగారం రెడీ	126—40
వాయిదా	125—90
నవరను	97—75
వేరుశనగ	239—50
ఆగస్టు వాయిదా	227—39
వేరుశనగ నూనె	31—45
వేరుసెనగ రెడీ	48—25
అవిశనూనె రెడీ	18—10
ఆముదాలు రెడీ	33—87
ఆముదాలు సెప్టెంబరు	169—75
అవిశగింజలు	41—00
	39—69
అవిశగింజలు రెడీ	41—25
వేరుశనగగింజలు	49—37
వేరుసెనగనూనె	19—65
శ్రీ. సి. పి జరిలా (ప్రతి మార్చి)	736—00
ప్రత్తిగింజలు సెప్టెంబరు	103—00
వేరుశనగ ఎక్స్‌పెల్లర్	415—00

కందూరు విద్యార్థులకు సుందరాచారి హితవు

కందూరు, ఆగస్టు 16—కందూరు జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల సారస్వత సంఘ ప్రారంభోత్సవం ప్రధానోపాధ్యాయుడు శ్రీ వి. రంగస్వామి అధ్యక్షతను జరిగినది. తెలుగు పండితుడు శ్రీ జి. మునిరత్నం నాయుడు కవిని పరిచయం చేసినారు.

ప్రసన్నకవి సుందరాచారి ప్రారంభోత్సవం చేస్తూ, తెలుగువారు రసుకొనే విద్యార్థులు చక్కని చిక్కని తెలుగు బాసను, పలుక, వ్రాయ, చదువ నేర్చి తెలుగుందన వలు పరచుకొని తెలుసువారుగా తీరవలయు నన్నారు. భాషాభ్యాసమునకు సారస్వత సంఘములే చక్కని యుద్దికపట్లనీ, ప్రజల బాగోగులను బల్లగుద్ది ప్రభుత్వమునకు వివరించగల భావి శాసనసభాసభ్యులను రూపొందచేయు నవియే సాధనములని వివరిస్తూ వారు, కవితను చదివి, అర్థం చేసికొని, ఆనందించ దగిన రీతులను విదితంగా చెప్పి, తన రచనలనుండి కొన్ని పద్యములను చదివి వివరించిరి.

సహాయోపాధ్యాయుడు శ్రీ వి. సి. గోపాలరెడ్డి, కవిని, వారికైతను భాషాసేవను ప్రశంసిస్తూ వందన సమర్పణం చేశారు.

పంచాయతీరాజ్య సంస్థలపై రెవిన్యూబోర్డు ఆధిపత్యం

హైదరాబాదు, ఆగస్టు 16—రాష్ట్ర పంచాయతీ రాజ్య కమీషనర్ స్థానం రద్దు అయిన ఫలితంగా రాష్ట్రంలోని పంచాయతీ రాజ్య సంస్థలన్నిటిపైన రెవిన్యూబోర్డు ఆధిపత్యం జరిపించాలని రాష్ట్రప్రభుత్వం ఒక ఉత్తర్వు చేసింది. ఇటీవల రెవిన్యూ బోర్డు సమావేశమై పంచాయతీ రాజ్య వ్యవస్థను పునర్వ్యవస్థీకరించే విషయమై రాష్ట్ర ప్రభుత్వానికి ఒక నివేదికను సమర్పించటం జరిగింది.

రాష్ట్రసాంఘిక సంక్షేమశాఖ కార్యదర్శిస్థానం రద్దు

హైదరాబాదు, ఆగస్టు 16—రాష్ట్ర ప్రభుత్వ ఖర్చులను అదుపుచేసే చర్యలలో ప్రథమంగా రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ కార్యదర్శి స్థానాన్ని రద్దుచేసి, ఈ కార్యక్రమాలన్నింటినీ విద్యాశాఖ కార్యదర్శి శ్రీ యల్. యస్. గుప్తకు అప్పజెప్పారు. సంక్షేమశాఖ కార్యదర్శి పదవిని నిర్వహిస్తుండిన శ్రీ సయ్యద్ అజర్ హుస్సేన్ రాష్ట్ర రవాణాశాఖ కమీషనరుగా పదవిని స్వీకరించారు.

'ఆట పాటలు'

శ్రీ టి. సుబ్బరామయ్య సంపాదకత్వాన వెలువడుతున్న సచిత్ర క్రీడా మాసపత్రిక 'ఆట పాటలు' పంచమవార్షిక సంచిక మా కార్యాలయానికి అందినది. ఈ పత్రిక ప్రస్తుతం గగన్‌మహల్‌రోడ్డు, హైదరాబాదునుంచి వెలువడుతున్నది. వెల రూ. 1.

వేలం నోటీసు
చిత్తూరు సబ్ కోర్టు

E.P. 138|61 O.S. 50|59

ఋన్. కన్నారెడ్డి — వాది
వి. సుబ్రమణ్యారెడ్డి వగైరాలు — ప్రతివాదులు

మధ్యవ్యాజ్యంలో వేలం ప్రచురణ నోటీసు

1 వ ప్రతివాదికి బాధ్యుడైన క్రింద వివరించు సొత్తులు. 20—8—62 తేదీన ఈ కోర్టువారి యెదుట 11 గంటలకు బహిరంగ వేలంజరుపబడును. కోరువారు వచ్చి వేలం షరతులు కోర్టులో తెలుసుకోవచ్చును. షెడ్యూలు

చిత్తూరు డిస్ట్రిక్టు, చిత్తూరు సబ్ డిస్ట్రిక్టు, చిత్తూరు తాలూకా బసవాపల్లె గ్రామంలో

వరుస నెం.	పైమాషి నెం.	సర్వేనెం.	సర్కారు	నంజ	యె.సెం.	తడి
1. 246	329—2	,,		నంజ	1—79	13— 9—0
2. ,,	305—1	,,		పుంజ	1—25	2— 8—0
3. ,,	306—1	,,		,,	2—40	4—13—0
4. ,,	329—1	,,		,,	0—67	1— 5—0
,, ,,	337—2	ఇనాం		,,	1—82	3—10—0

చిత్తూరు, 9—8—62.

వి. కె. వరదాచారి, వాది అడ్వొకేట్.



జాలీ రేడియో

చక్కని శ్రావ్యమైన మధుర సంగీతమునకు సాటిలేని వనితనమునకు పేరుగాంచినది.

మోడల్ నెం: నిక్కీ
6 వాల్వులు, 3 బాండులు బిల్ట్ ఇన్ ఏరియల్ తో

ఖరీదు రు. 250.00
ఎక్సైజ్ డ్యూటీ రు 15.00
స్థానిక పన్నులు అధికము.

మీ "జాలీ" రేడియో డీలరువద్ద డిమాన్‌స్ట్రేషన్ చూడండి

ఆంధ్రప్రదేశ్ డిస్ట్రిబ్యూటర్లు:

Grams: BAUXITE Phone: 1030

ఆంధ్రా ఎలక్ట్రికల్ హవుస్
పార్కు రోడ్ : విజయవాడ-1.
షోరూమ్ : ఏలూరు రోడ్ సెంటర్, విజయవాడ-2.

భారతదేశం వాగ్దానాలు తప్పుతున్నది

నెహ్రూ ప్రకటనపై అయూబ్ విమర్శ

కరాచీ, ఆగస్టు 16

పాకిస్థాన్‌కు అపకారం చేసే ఉద్దేశాలు ఏవీ భారతదేశానికి లేవన్న భారతప్రధాని శ్రీ నెహ్రూ ప్రకటనపై అధ్యక్షుడు శ్రీ అయూబ్‌ఖాన్ వ్యాఖ్యానంచేస్తూ అది 'ఔదార్యమైన చర్య' అని అన్నారు. 'కానీ భారతప్రభుత్వం గతంలో ఇటువంటి వాగ్దానాలను ఎప్పుడూ పాటించలేదు. ఇప్పుడూ నమ్మికలేదు '- అని విమర్శించారు.

శ్రీ అయూబ్ ఇంకా ఇట్లా అన్నారు: "పొరుగు రాజ్యాలతో మేము యుద్ధాన్ని కోరడం లేదు. శాంతియుత సహజీవనాన్నే వాంఛిస్తున్నాము కానీ ఉభయదేశాల మధ్య మధ్యవర్తిత్వం నెరిపి 'కాశ్మీర్'పై వివాదాన్ని పరిష్కరించడానికి ఉభయ దేశాల శ్రేయోభిలాషులు అన్నివిధాలా ప్రయత్నించి విఫలులు అయారు.

ఎన్నికల ప్రచారంక్రింద పాక్ పెదూషణ!

"భారతదేశంలో రాజకీయ పక్షాలు ఎన్నికల ప్రచారం క్రింద పాకిస్థాన్‌ను దూషిస్తున్నాయి. దేశానికి 'మొట్టమొదటి విరోధి'గా చిత్రిస్తున్నాయి. భారతీయ నాయకులు ఔచిత్యం లేకుండా, రుజువులేకుండా పాకిస్థాన్‌మీద వ్యతిరేక ప్రచారం చేస్తున్నారు. ఇటువంటి సంఘటనలే భారత పాకిస్థాన్ సంబంధాలను విషమ పరిచాయి. ఉద్రేకాలను మరింత రగుల్కుతున్నాయి.

ఫరాకా వంతెన నిర్మాణంపై ఆక్షేపణ

"తమ చేతుల్లోనే ఉన్నదనే భావంతోనే తూర్పు పాకిస్థాన్ అవసరాలను ఏమాత్రం లెక్కచేయకుండా భారత ప్రభుత్వం ఫరాకా వంతెన నిర్మాణాన్ని ప్రారంభించినది. భారతదేశం పని ప్రారంభించినప్పటికీ నెమ్మదిమీద సుహృద్భావాలు వెల్లివిరుస్తాయనే ఆశిస్తున్నాను.

ప్రశ్న: గంగానదీ జలాల పంపిణీని గురించి మంత్రులస్థాయిన సమావేశం ఏదయినా జరిగే అవకాశాలు ఉన్నాయా?

శ్రీ అయూబ్: మొదట కొంత సమాచారాన్ని గురించి ఒకరి ఉద్దేశాలు ఒకరు తెలుసుకోవలసి ఉన్నది. ఉద్యోగుల స్థాయిన ఇప్పటికి మూడు సమావేశాలు జరిగాయి.

పాకిస్థానీల అక్రమ ప్రవేశాలు

తగ్గిపోయాయని భారత దేశీయాంగ మంత్రి వెల్లడి

ఢిల్లీ, ఆగస్టు 16—అక్రమ ప్రవేశాలకు వ్యతిరేకంగా భారతప్రభుత్వం తీసుకున్న చర్యల వల్ల, పాకిస్థాన్‌నుండి అస్సాం తదితర భారత సరిహద్దుల ప్రాంతాలలోనికి పాకిస్థాన్ జాతీయుల అక్రమ ప్రవేశాలు తగ్గిపోయాయని భారత దేశీయాంగమంత్రి శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి మొన్న పార్లమెంటులోని దేశీయాంగ శాఖ వ్యవహారాల సలహాసంఘానికి తెలియచేశారు.

ఈ విషయమై తాను సరిహద్దు రాష్ట్రాల ముఖ్య మంత్రులతో చర్చలు జరిపి, అక్రమ ప్రవేశాలకు నిరోధించడానికై చర్యలు తీసుకోవడం జరిగిందని అన్నారు.

అస్సాం కొండప్రాంతాలకు సంబంధించిన భాషా సమస్య పరిష్కారంలోని అనిశితుల విషయమై కూడా శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి పార్లమెంటు సభ్యులతో చర్చలు జరిపారు.

సరిహద్దులోని అక్రమాల నిర్మూలనకై ఆచరణయోగ్యమైన చర్యలను సిఫారసుచేసే నిమిత్తం ఉద్యోగులతోనూ, పార్లమెంటు సభ్యులతోనూ కూడిన ఒక సంఘాన్ని 15 రోజులలోగా తాను ప్రకటిస్తానని శ్రీ శాస్త్రి తెలియజేశారు. ఒక మధ్యంతర నివేదికను సమర్పించవలసిందిగా ఈ సంఘాన్ని కోరడం జరుగుతుందనీ, ఈ నివేదికను ఆధారంగా ఉంచుకొని దేశీయాంగశాఖ, తదితర శాఖలు తక్షణం కొన్ని చర్యలు తీసుకొంటాయనీ అన్నారు.

అస్సాం కొండజాతివారికి ప్రత్యేక విశ్వవిద్యాలయం

భాషా సమస్యపై చర్చలు జరిగే సందర్భంలో శ్రీ శాస్త్రి, నాగాలతో సహా అస్సాంలోని కొండజాతి వారికందరికీ కలిపి ఒక విశ్వవిద్యాలయాన్ని స్థాపించాలని ఒక పార్లమెంటు సభ్యుడు చేసిన సూచన పరిశీలనార్హమైనదిగానే ఉన్నదని అన్నారు.

కాబూల్‌కు భారత సాంస్కృతిక బృందం

మంత్రి శ్రీ పి. వి. జి. రాజు నాయకత్వం

హైదరాబాద్, ఆగస్టు 16—ఆఫ్ఘనిస్థాన్‌లో జరుగనున్న స్వాతంత్ర్య దినోత్సవాల సందర్భంలో 31 మందిగల భారత సాంస్కృతిక బృందం కాబూల్‌కు వెళ్ళనున్నది. ఈ బృందానికి రాష్ట్ర విద్యాశాఖ మంత్రి శ్రీ పి. వి. జి. రాజు నాయకత్వం వహిస్తారు. ఈ బృందంలో ప్రముఖ ఆటగాండ్రు, సంగీత విద్వాంసులు వున్నారు. ఈ బృందం ఆగస్టు 22 న ఢిల్లీకి వెళ్ళి, కాబూల్‌ను దర్శించి సెప్టెంబరు 2 న తిరిగి హైదరాబాదు చేరుకుంటుంది.

పాకిస్థానీల బహిష్కరణ

ఆపుచేయడానికి కారణాలు

ఢిల్లీ, ఆగస్టు 14—సరిహద్దువద్ద ఉద్రేకాలను సడలించడానికీ, మానవత్వానికి సంబంధించిన కారణాలవల్ల త్రిపురనుంచీ అక్రమ పాకిస్థాన్ పౌరుల బహిష్కరణను ఆపుచేసినట్లు దేశీయాంగ శాఖ మంత్రి శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి రాజ్యసభలో తెలిపారు.

13 విశ్వవిద్యాలయాలు ప్రాంతీయ భాషలలో బోధనకు అనుమతి ఇచ్చామని విద్యామంత్రి డా. శ్రీమాలి ప్రకటించారు.

వయఃపరిమితి నిబంధన విషయంలో ప్రత్యేక అనుమతి పొంది ఐ. ఎ. ఎస్. పరీక్షలో ఉత్తీర్ణులయిన కేంద్ర సచివాలయోద్యోగులు కొందరికి మొదటి తరగతిలోకి ఎందుకు ప్రమోషన్ ఇవ్వలేదని కొందరు సభ్యులు ప్రశ్నించారు.

అస్సాం మానెపై పజరానా విషయమై కేంద్రం—అస్సాం ప్రభుత్వాలమధ్య వివాదాన్ని సుప్రీంకోర్టులో నివేదించే ఉద్దేశం ఏమీలేదని మానెలు—ఇంధనాల మంత్రి శ్రీ కె. డి. మాలవీయ తెలిపారు.

చైనా దురాక్రమణ: ప్రజల కర్తవ్యం

శ్రీ జైప్రకాశ్ హితవు

బొంబాయి, ఆగస్టు 14—చైనావారి పట్ల అతిగా నిరసన ప్రకటించడం ఏదో ఒక నాయకుడిని నిందించడానికి పంసిద్ధంకావడం కాదు భారత భూభాగంపై చైనా దురాక్రమణను ఖాళీ చేయించేందుకు సహాయకారిగా దేశ ప్రజలు కష్టపడి పనిచేసి త్యాగాలు చేయాలని సర్వోదయ నాయకుడు శ్రీ జైప్రకాశ్ నారాయణ్ కోరారు.

తూర్పు జర్మనీ ప్రభుత్వం ఏడాదిక్రితం 'బెర్లిన్ గోడ' ఏర్పాటుచేసినందుకు అసమ్మతి ప్రకటించే నిమిత్తం సాంస్కృతిక స్వాతంత్ర్య భారతీయ సంఘం ఏర్పాటుచేసిన బహిరంగ సభకు అధ్యక్షత వహించిన శ్రీ జైప్రకాశ్ ఉపన్యాసకులు శ్రీ అశోక్‌మెహతా శ్రీ మసాని ప్రభృతులు బెర్లిన్ నగరాన్ని విభజిస్తున్న గోడను మానవజాతి పట్ల పౌరుల ప్రాథమిక హక్కుల పట్ల నేరంగా వర్ణించారు.

శ్రీ నారాయణ్ తన ప్రసంగంలో భారతదేశంలోని విభజనను ప్రపంచంలోని యితర ప్రాంతాలలో ముఖ్యంగా దక్షిణాఫ్రికా అంగోలా ఉత్తర రొడీషియాలలో మానవజాతిపట్ల జరుగుతున్న నేరాలను యీ సందర్భంలో గుర్తుంచుకోవలసిందిగా కోరారు.

సామాన్యప్రజలు మహాత్మాగాంధీ చూపిన ఉత్తమరకం ధైర్యాన్ని అవలంబించే యెడం యీ నేరాలను సరిదిద్దడానికి నిజమైన శక్తి వారి చేతుల్లో ఉన్నదని అన్నారు.

ఈ సందర్భంలో చైనా దురాక్రమణ ప్రసక్తి తెచ్చి మన భూభాగంపై చైనా దురాక్రమణ జరిగిన యిలాంటి సమయంలో మన పౌరులలో ఎంతమంది వారి బాధ్యతలను గుర్తించారు అని ప్రశ్నించారు.

ఢిల్లీప్రభుత్వం బలహీనత ఉన్నదని శ్రీ నారాయణ్ పేర్కొన్నారు. మంత్రివర్గం సరిహద్దు పరిస్థితిని పూర్తిగా ఎదుర్కొనలేదని అన్నారు.

పన్నుల వ్యతిరేక ఆందోళనల తీరు

శాంతిభద్రతల సమస్య కావచ్చు: శ్రీ నెహ్రూ సూచన

ఢిల్లీ, ఆగస్టు 14—కొన్నిచోట్ల పన్నుల వ్యతిరేక ఆందోళనలు సాగుతున్న తీరునుబట్టిం రాష్ట్ర ప్రభుత్వాలు వాటిని శాంతి భద్రతల సమస్యగా పరిగణించి చర్యలు తీసుకోవలసిరావచ్చునని ప్రధాని నెహ్రూ నేడు పత్రికా ప్రతినిధుల సమావేశంలో చెప్పారు.

ప్రశ్నలకు ఆయన సమాధానమిస్తూ పంచవర్ష ప్రణాళికలకోసం ద్రవ్య సేకరణ అత్యవసరం అయినట్లు పేర్కొన్నారు. అలా సేకరించే ద్రవ్యంలో ఎక్కువ భాగం అభివృద్ధి కార్యక్రమాలకోసం తిరిగి గ్రామ పంచాయతీలకు పోతున్నదని అన్నారు.

అధిక ధరల ఆర్థిక సమస్య అని దాని విషయంలో చర్య తీసుకోవాలని చెప్పారు.

ఈ ప్రశ్నపై కొన్ని రాష్ట్రాలలో ప్రారంభించిన ఆందోళనలు రాజకీయ స్వభావం కలిగినవని ఒక విలేఖరి చెప్పిన విషయంతో శ్రీ నెహ్రూ ఏకీభవించారు.

పంజాబ్‌లో కొత్త పన్ను ద్వారా లభించే రాబడిని హరిజనులు వెనుకబడిన తరగతుల సంక్షేమానికి వినియోగిస్తారని చెప్పారు. ఉత్తరప్రదేశ్‌లో కొత్త పన్నుల ద్వారా వచ్చే రాబడి నిర్మాణాత్మకమైన కార్యక్రమాలకోసం పంచాయతీ సమితులకు పోతుందని తను భావిస్తున్నట్లు పేర్కొన్నారు.

ఒక విలేఖరి ఆర్థిక తేడాలు పెరుగుదలకు సంబంధించిన సాక్ష్యాన్ని ప్రస్తావిస్తూ అనేక చోట్ల పెరిగిపోతున్న అసంతృప్తి నివారణకు ఏట్టి చర్యలు తీసుకుంటున్నారని ప్రశ్నించారు.

శ్రీ నెహ్రూ జవాబు చెబుతూ యిలా అన్నారు: ఆర్థిక శాస్త్రవేత్తలతో కూడిన మహలనోబిస్ సంఘం యీ చిక్కు సమస్యను పరిశీలిస్తున్నది. వారి నివేదికకోసం వివరాల సేకరణకు ప్రభుత్వం తగినంత వ్యవధి యిచ్చేందుకు సమ్మతించింది. ఆ నివేదికకోసం కనిపెట్టుకుని ఉండాలి. కాని కొంతవరకు ఎల్లప్పుడు తేడాలకు అనుకూల ధోరణి ఉంటుంది. అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థలో పనిచేసే కొందరు వ్యక్తులు కొంత ఎక్కువగా లాభపడవచ్చు.

225 వేల మెట్రిక్ టన్నుల చక్కెర

ఢిల్లీ, ఆగస్టు 16—భారత ప్రభుత్వం ఈ నెలలో అమ్మకానికి గాను ఫ్యాక్టరీల నుండి 225 వేల మెట్రిక్ టన్నుల చక్కెరను విడుదల చేసిందని ఆహార వ్యవసాయ శాఖ ప్రకటించింది.

పశువుల వేలం నోటీసు

మహానందిలో వున్న గవర్నమెంట్ లైవ్ స్టాక్ ఫారంనకు చెందిన పశువులు అనగా ఒంగోలు ఆవులు, ఎద్దులు, పెడ్డలు, ముర్రా జాతి గేదెలు డూ పాడ్ ఆవులు మొదలైనవి 2—9—62 తేదీ ఉదయం 10—30 గంటలమండి ఫారం ఆవరణలో బహిరంగ వేలము వేయబడును. వేలములో పాల్గొన దలచినవారు ఆ రోజు పాటకు ముందు రు. 200—లు ధరావత్తు చెల్లించి వేలము పాటలో పాల్గొనవచ్చును. మిగిలిన వివరములు ఫారం సూపరింటెండెంటుగారివద్దనుండి తెలిసికొనవచ్చును. ధరావత్తు రొక్కము వేలములో గెలుపొందని వారికి వేలము ముగిసిన వెంటనే యివ్వబడును.

సూపరింటెండెంట్,
గవర్నమెంట్ లైవ్ స్టాక్ ఫారం,
మహానంది, కర్నూలు జిల్లా.

సి. పి. డబ్ల్యు. డి. హైదరాబాద్

వరంగల్లులో సెంట్రల్ వేర్‌హౌస్, ఆఫీసు బిల్డింగుల ఏర్పాటు, ఎస్. హెచ్. ఆఫీసు బిల్డింగ్, చౌకీదార్ క్వార్టర్సు, లావేటరి బ్లాకు నిర్మించే నిమిత్తం పర్సెంటేజి రేటు టెండర్లు హైదరాబాద్, సుల్తాన్‌బజార్ సి. పి. డబ్ల్యు. డి., పి. అండ్ టి డివిజన్ హైదరాబాద్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీరుచే ఇండియా ప్రెసిడెంట్ తరఫున సి. పి. డబ్ల్యు. డి. అప్రూవుడు ఎలిజిబుల్ కంట్రాక్టర్లనుండి, ఎం. ఇ. ఎస్., రైల్వే, స్టేట్ పబ్లిక్‌వర్క్సు డిపార్టుమెంట్ అప్రూవుడు యేటు జాబితాలోని కంట్రాక్టర్ల నుండి 30—8—62 సా. 3 గం. వరకు కోరబడుచున్నవి. ఎస్టిమేటు ఖరీదు రు. 23,460. ధరావతు సొమ్ము రు. 587.

టెండర్లు అదేరోజు సా. 3—30 గం. కు తెరువబడును. ధరావతు సొమ్ము స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో చెల్లించి, సదరు చలాను టెండర్లతో జతపరచవలెను. లేదా, షెడ్యూల్డ్ బ్యాంకుల కాల్ రసీదుమీద డిపాజిట్టు రూపములో డిపాజిట్టు చేయవలెను. షరతులు, టెండరు ఫారములు ఆయన ఆఫీసునుండి ఆఫీసు రోజులలో ఉ. 11 గం. నుండి సా. 4 గం. వరకు 29—8—62 వరకు రు. 5 లు చెల్లించి (వాపసు చేయబడదు) ఇక్‌కంటాక్సు క్లియరెన్సు సర్టిఫికెట్టు, ఎన్‌లిస్టుమెంట్ సర్టిఫికెట్టు చూపించిన మీదట పొందవచ్చును. పైన తెలిపిన ప్రకారం ధరావతు సొమ్ము డిపాజిట్టు చేయకుండా పంపే టెండర్లు వెంటనే విరాకరించబడును.

డి. ఎ. 969 (15) 62.

★ స్వాతంత్ర్య దిన మహోత్సవమునకు ప్రత్యేక కానుక ★

నేడే విడుదల! రాజమండ్రి - శ్యామలలో

గాంధీమహాత్ముని పవిత్ర సందేశం చాటే సంగీత హాస్య చిత్రం

రాజన్ ఫిల్ము వారి

తేల్ మాలిష్ - బూట్ పాలిష్

తారాగణం: షేక్‌ముక్తార్, చంద్రశేఖర్, కుంకుం, ఆగా, నజ్రీస్ వగైరా. సంగీతం: చిత్రగుప్త.

ఇప్పుడు విజయవంతంగా విజయవాడ - శేష్ మహల్‌లో నడచుచున్నది.

మాతదుపరిచిత్రం టవర్ హౌస్ విడుదల తేదీకై ఎదురుచూడండి! —నియోలైటు రిలీజు

Navin.

నొప్పులను పోగొట్టుకొనుటకు

సారిడన్ 'రోష్' వేసుకోండి!



ఒకే ఒక బిళ్ల చాలును

ఒక బిళ్ళ ఖరీదు 13 నయా పైసలు

సారిడన్ నొప్పులకు వెంటనే ఉపశమనము కలిగిస్తుంది. అది మూడు విధములుగా పని చేస్తుంది—నొప్పిని పోగొట్టుతుంది, వేదనను నుండి మరియు నవోత్సాహము కలిగిస్తుంది. తలనొప్పి, ఒళ్ళునొప్పి, పంటినొప్పి, జ్వరముగా ఉండుట, మామూలు అస్వస్థతల మొ॥ వాటికి సారిడన్ వేసుకోండి. అది త్వరితముగా, నిశ్చయముగా మరియు నిరపాయముగా ఉపశమనము యిస్తుంది. ఒక సారిడన్ బిళ్ళ పెద్దవారికి పూర్తి మోతాదు. పిల్లలకు ½ నుండి ½ బిళ్ళ వరకు చాలును.

"రోష్" తయారు ఏకైక డిస్ట్రిబ్యూటర్లు: వాల్టాస్ లిమిటెడ్

JWT/VT-3522

అహా...

ఎంత బాగుగా నున్న పరిశుభ్రతయో కోలినోస్ సురక్షకమైన నురగు వల్లనే!

చురుకైన జీవితమును గడిపే జనులు కోలినోస్ సూపర్ వైట్ ఎన్నుకుంటారు...ఎందుకనగా, కోలినోస్ యందుగల నురుగును గలిగించే చర్య మాత్రమే దంత క్షయం మరియు నోటి దుర్గంధం బారినుండి సర్వదా సంరక్షించును. కనుక కోలినోస్ సూపర్‌వైట్‌నే మీ టూత్‌పేస్టుగా వాడుచూ దృఢమైన నమ్మికతో నిబ్బరంగా వుండండి.

కోలినోస్‌తో చిరునవ్వులు-నమ్మికైన చిరునవ్వులు

లేక, చురుకైన క్లోరోఫిల్ యొక్క జలదరించే పరిశుభ్రత మీకు కావలెనంటే ఇట్లు అడగండి, కోలినోస్ క్లోరోఫిల్.

దంతక్షయమును అరికట్టును మీ శ్వాసను దుర్గంధరహిత మొనర్చును. మీ పళ్లను తెల్లగాజేయును.

Registered User: GEOFFREY MANNERS & CO. LIMITED

అమూల్ పాల ఆహారములో

ఏడు విటమినులు ఉన్నవి



అత్యధిక పదార్థముతో గూడియున్న అమూల్ పాల ఆహారములో ఎ,బి1,బి2, బి6,సి,డి, విటమినులు మరియు నయసినమైడ్ వున్నవి. ఈ విటమినులు ఎదిగే పెంపును పూర్తిగా వృద్ధిపొందించి మీ శిశువును వ్యాధుల బారిబడకుండా, కాపాడును.

ఉత్పత్తిదారులు: ఖైరా డిస్ట్రిక్ట్ కో.ఆపరేటివ్ మిల్క్ ప్రొడ్యూసర్స్ యూనియన్ లిమిటెడ్
భారతదేశంలో ఏకైక డిస్ట్రిబ్యూటర్లు: VOLTAS వోల్టాస్ లిమిటెడ్

ASP/AGF-24 TEL

28 సం॥ల అనుభవం

అనేకవేల మందికి బాగుచేసినాము

వరిబీజము(బుడ్డ) బోదబుడ్డవ్యాధులకు ఆపరేషన్ లేకుండా బాగు చెయబడును.

వివరములకు:

శే అండ్ కొ (రిజస్టర్డు)

ఆసుపత్రి, నయాబస్ డిపో వద్ద, గౌలిగుడా హైద్రాబాదు. ఫోను: 5870.

KGS

16వ స్వాతంత్ర్యదినోత్సవ సందర్భమున మా అభిమానులకు అభినందనలు

కుటుంబ ఆరోగ్యానికి తల్లి వాడేది రవి వనస్పతి!



తల్లి వండిన వంటకాలన్నీ ఎంతో రుచిగా ఉండుటయేగాక పుష్టినిస్తుంది!
.....కారణం? A&D విటమినులు చేర్చబడినవి!
*నవరుచులతో నోరూరించే ప్రియమైన పిండివంటలకు...
రవి వనస్పతి
అన్ని షాపులలోను దొరకును...
తయారు:- రవి వెజిటబుల్ ఆయిల్ ఇండస్ట్రీస్ * దావనగిరి.

శ్వాలహరిణి

...లేక దగ్గు ... లకు ప్రసిద్ధి గాంచిన దివ్యౌషధము. ప్రస్తుత ఎన్ని సంవత్సరముల నుంచి యున్నను, ఎంత సొమ్ములు సేవించి యున్నను, ఏ వయస్సులో యున్నను వాడి వేయబడును. ఆపరేషన్ అవసరము లేదు.
15 రోజుల మందు ఖరీదు రు. 20/— ముందుగా రు. 5/— అడ్వాన్సు పంపాలి.
అనుభవ వైద్యశాల
హెడ్ ఆఫీసు: నెల్లూరు—2.
బ్రాంచి
177, గోవిందప్పనాయకన్ వీధి, మద్రాసు-1
SWASTIK

కమలాల ఉంగరం

బాపాలాల్ & కో
రత్నాల బజార్, మద్రాసు 1

రూపవాణి

చిత్రసమీక్ష :

స్వర్ణమంజరి

నిర్మాణం: అంజలీ పిక్చర్స్.
నిర్మాత, సంగీతదర్శకుడు: ఆదినారాయణ రావ్.
దర్శకుడు: వేదాంతం.
కథ: ఆదిత్య, రామకృష్ణ శాస్త్రి.
మాటలు: మల్లాది రామకృష్ణశాస్త్రి
పాటలు: సముద్రాల రాఘవాచార్య.
ఛాయాగ్రహణం: ఆది ఇరాని, మెహ్లీ ఇరాని.
శబ్దగ్రహణం: జె. సూర్యనారాయణ.
నటీనటులు: ఎన్. టి. రామారావు, అంజలీదేవి, రాజనాల, కన్నాంబ, నాగయ్య, జయంతి, పద్మనాభం, మీనాకుమారి, పేకేటి, అల్లురామలింగయ్య — ఇవి కాక పెద్రో, శివా, టిప్పు —

జానపద చలన చిత్రాలు అరేబియన్ నైట్స్, కాశీమజిలీలవలె జనసామాన్యాన్ని సులభంగా ఆకర్షిస్తాయి. అంజలీవారి లేటెస్ట్ చిత్రం 'స్వర్ణమంజరి' అక్షరాలా జానపదచిత్రం.

సంగ్రహంగా చిత్రంకథ యిది: స్వర్ణమంజరి (అంజలీదేవి) సౌందర్యరాశి. అంతేకాదు. ఆమె నర్తకికూడా. అనగా అనగా ఓరాజ్యానికి యువరాజైన చంద్రభాను (ఎన్. టి. రామారావు) జన్మదినోత్సవంనాడు స్వర్ణమంజరి నాట్యంచేస్తుంది. అతడు ఆమెను ఆమె అతణ్ణి ప్రేమించుకొంటారు కథోచితంగా. రాజగురువు మహేంద్రశక్తి (రాజనాల) సహించలేకపోయినాడు. ఆమెను తన రహస్య గృహానికి రప్పించి బంధించబోగా ఉపాయంతో అపాయంలేకుండా బయటపడుతుంది.

శిలగా మిత్రుడైన శ్రీముఖునితో (పద్మనాభం) లోకసంచారానికి వెళ్ళిన యువరాజును సంగీతవృక్షం రాకెట్ లా అంతరిక్షమార్గాన గొనిపోయి ఒకసరోవరం దగ్గర పడవేస్తే ఆసరోవరంలోని యామిని అనే మత్స్యకన్య (జయంతి) తన లోకానికి లాక్కుపోయి ప్రలోభ పెడుతుంది. స్వర్ణకూడా అక్కడికివచ్చి శ్రీముఖుని సాయంతో యువరాజును రక్షించడానికి పూనుకొంటుంది. జలకంఠేశ్వరుని సేవించి మూడురత్నాలు పొంది యువరాజును తప్పించింది. కాని యామిని

'స్వర్ణమంజరి' చిత్రంలో ఎన్. టి. రామారావు, అంజలి

''క్రిస్టల్'' లో యువరాజును స్వర్ణను చూసి తరిమింది. స్వర్ణ శిరస్సు, హస్తాలు ఖండించింది. చేతులు లేని స్వర్ణను యువరాజా పెళ్ళిచేసుకుని బిడ్డను కంటాడు.

రాజగురువు అప్పటికే ఆమెపై పగసాధించాలని ఫోర్జరీ ఉత్తరంతో రాజ్యంనుంచి వెళ్ళగొట్టిస్తాడు. ఆమెఅడవులపాలై పోతుంది. యువరాజు మత్స్యకన్య శాపవిముక్తి కోసం సింహంతో పోరాడుతాడు. డ్రేగన్ను చంపుతాడు. ఇలాగే కొన్ని ఫీట్స్ చేస్తాడు సాహసోపేతంగా.

చివరికి స్వర్ణను తిరిగి కలుసుకోగలుగుతాడా? రాజగురువు ఏమవుతాడు వగైరా ప్రశ్నలు ప్రేక్షకుల మనస్సులో ఉత్పన్నం కాకమానవు. వాటికి సమాధానం తెరమీదనే కనిపిస్తుంది.

ఈజానపద చిత్రంలో వీరకరుణ శృంగార రౌద్ర బీభత్సాది నవరసాలకు తావుంటుంది. అవి అన్నీ చిత్రంలో మేళవించి బడ్డాయి. చంద్రభానుగా శ్రీ ఎన్. టి. రామారావు నటన బాగుంది. స్వర్ణగా శ్రీమతి అంజలి నాట్యాభినయాలు అమోఘంగా వున్నాయి. రాజగురువుగా రాజనాల మూర్తీభవించిన 'విలన్'గా ప్రతిభావంతంగా నటించారు. వర్మగా శ్రీ నాగయ్య, యామినిగా జయంతి, శ్రీముఖుడుగా పద్మనాభం, రాజమాతగా శ్రీమతి కన్నాంబ, పేకేటి, అల్లురామలింగయ్య, మీనాకుమారి తమ పాత్రలను చక్కగా పోషించారు.

ఆదిత్య, రామకృష్ణశాస్త్రిగారు కథకులు. శ్రీ మల్లాది వారి మాటలు పసందుగా వున్నాయి. శ్రీ సముద్రాల వారి పాటలు కూడా రసభరితంగా వున్నాయి. ఛాయాగ్రాహకుని తాంత్రిక ఛాయాగ్రహణ కౌశలం చిత్రానికి జీవం పోసింది. శ్రీ ఆదినారాయణ రావు (నిర్మాత) సమకూర్చిన సంగీతం ఆహ్లాదకరంగా వుంది.

పెడ్రో జూనియర్ (చంపాంజీ) శివా (ఏనుగు) టిప్పు (సింహం)ల చర్యలు ప్రేక్షకులను ఆకర్షిస్తాయి.

ప్రీవ్యూ ఇచ్చిన రోజున శ్రీమతి అంజలీదేవి, శ్రీ ఆదినారాయణరావ్ శిలామహల్ కు వచ్చారు. పత్రికా ప్రతినిధులకు వారిని పరిచయం చేసి వుండవలసింది.

'సువర్ణ సుందరివలె' ప్రజలను రంజింపచేయగల మరొక చక్కని చిత్రాన్ని అందజేసిన నిర్మాత శ్రీ ఆదినారాయణరావు దర్శకుడు శ్రీ వేదాంతం రాఘవయ్య అభినందనీయులు.

ప్రమియావారు విడుదల చేసిన ఈ చిత్రం యిపుడు విజయవాడ సరస్వతీ టాకీస్లో ప్రదర్శించబడుతూవుంది.

రేడియో

(శనివారం, ఆగస్టు 18)

తెలుగులో వార్తలు : ఉదయం 7; మధ్యాహ్నం 1-50 సాయంత్రం 7 గం

ఆంగ్లములో వార్తలు : ఉదయం 8; మధ్యాహ్నం 1-30; సాయంత్రం 9 గం.

హైదరాబాద్ (ఎ)

405.4 మీటర్లలో ఉదయం: 6—30 సుప్రభాత్, 6—35 భక్తిరంజని (విజయవాడ నుండి రిలే), 6—55 కార్యక్రమ వివరణ, 7—00 తె. వా., 7—15 సంగీత శిక్షణ (విజయవాడ నుండి రిలే), 7—30 విజయవాడ వలె, 8—00 ఆం. వా., 8—15 హిం. వా., 8—30 బృందగానం, మధ్యాహ్నం: 11—40 మాధ్యమిక పాఠశాలలకు (విజయవాడ నుండి రిలే), 12—10 మాధ్యమిక పాఠశాలలకు (ఉర్దూ), 12—30 కార్మికుల కార్యక్రమం, 1—00 వనితావాణి (విజయవాడ నుండి రిలే), 1—30 రేడియో కళాశాల (విజయవాడ నుండి రిలే), 1—50 తె. వా., 2—10 ఉ. వా., 2—30 బాలానందం పిల్లల కార్యక్రమం, సాయంకాలం: 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—15 నవరస ఉర్దూలో కార్యక్రమము, 7—00 తె. వా., 7—15 నాట్, ఖవ్వాలి, 7—25 శ్రోతల ఉత్తరాలకు జవాబులు (ఉర్దూ), 7—30 ప్రసంగము (విజయవాడ నుండి రిలే), 7—40 ప్రాదేశిక్ సుగం సంగీత్, 8—00 ప్రసంగము (ఉర్దూ), 8—10 విరామ సంగీతం, 8—25 విరామ సంగీతం, 8—45 చెప్పుకోతగ్గ వార్తలు వార్తాసమీక్ష, 9—00 ఆం. వా., 9—15 ఉ. వా., 9—30 అఖిల భారత సంగీత కార్యక్రమం, ఈమని శంకరశాస్త్రి: వీణ (ఢిల్లీ నుండి రిలే), 11—00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్ (బి)

60.12 మీటర్లలో మధ్యాహ్నం: 12—10 వాద్యస్వరం, 2—00 వాతావరణ సూచన, సంగీతమాల, సాయంకాలం: 6—15 గ్రామస్థుల కార్యక్రమం, 7—00 తె. వా., 7—15 గ్రామస్థుల కార్యక్రమం, 8—00 వీణ ధనమ్మాళ్, 9—15 సంసారి సుఖి నాటిక రచన: పి. ఎస్. పి. దీక్షితులు 'ఉష్మశ్రీ', 11—00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ :

357.1 మీటర్లలో ఉదయం: 6—30 శుభోదయం, 6—35 భక్తిరంజని: తరంగాలు, 6—55 ప్రసార తరంగిణి, 7—00 తె. వా., 7—15 సంగీత శిక్షణ, 7—30 సాత్తూర్ ఎ. జి. సుబ్రహ్మణ్యం, 8—00 ఆం. వా., 8—15 హిం. వా., మధ్యాహ్నం: 11—30 రాష్ట్రగానం, 11—40 మాధ్యమిక పాఠశాలలకు, 12—10 గానసుధ, 12—30 కార్మికుల కార్యక్రమం (హైదరాబాదు నుండి రిలే), 1—00 వనితావాణి స్త్రీల కార్యక్రమం, 1—30 రేడియో కళాశాల విశ్వవిద్యాలయాలకు, 1—50 తె. వా., 2—00 బొమ్మరిల్లు పిల్లల కార్యక్రమం, 3—00 వాతావరణ సూచన, సాయంకాలం: 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—15 గ్రామస్థుల కార్యక్రమం, 7—00 తె. వా., 7—15 గ్రామస్థుల కార్యక్రమం, 7—30 మైక్రోఫోన్ ముందు మనవరకు రూపకం రచన: కె. హనుమంత రావు, 7—40 ఫిల్మ్ సంగీతము, 8—00 సాత్తూర్ ఎ. జి. సుబ్రహ్మణ్యం, 8—40 విరామ సంగీతము, 8—45 హైదరాబాదు వలె, 9—00 ఆం. వా., 9—15 వాటిక (హైదరాబాదు నుండి రిలే), 9—30 అఖిల భారత సంగీత కార్యక్రమం ఈమని శంకరశాస్త్రి: వీణ, (ఢిల్లీ నుండి రిలే), 11—00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మద్రాసు (ఎ)

416.7 మీటర్లలో ఉదయం: 6—45 మంగళగానము, 7—00 వాద్యగోష్ఠి, 7—30 ఎమ్. డి. రామనాథన్, 8—00 మధురగీతం, మధ్యాహ్నం: 1—00 శదంబం, 1—30 గానమంజరి, 1—40 హిం. వా., 1—50 గీతమంజరి, 2—10 వయొలిన్ యుగళం: నిలయవిద్వాంసులు, 2—30 టి. ఆర్. సరోజ, 3—00 వాతావరణ సూచన, సాయంకాలం: 5—30 బి. ఆర్. సి. అయ్యంగార్, 7—30 ఆర్. శకుంతల, 8—00 చిట్టిబాబు: వీణ, 8—40 వాద్య సంగీతము, 8—45 వాద్యగోష్ఠి, 9—00 టి. కె. రంగాచారి, 9—15 మధురగీతం, 9—30 అఖిల భారత సంగీత కార్యక్రమం ఈమని శంకరశాస్త్రి: వీణ, (ఢిల్లీ నుండి రిలే), 11—00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మద్రాసు (బి)

211.3 మీటర్లలో ఉదయం: 7—00 తె. వా., 7—15 సుప్రభాత్ సంస్కృత కార్యక్రమము, 8—00 ఆం. వా., మధ్యాహ్నం: 1—30 ఆం. వా., 1—40 గీతమంజరి, 1—50 తె. వా., 2—00 మధురగీతం, సాయంకాలం: 5—30 పాశ్చాత్య సంగీతము, 5—50 స్థానిక ప్రకటనలు, వాణిజ్య వార్తలు (ఆంగ్లము), 6—00 ఆం. వా., 6—20 కె. ఆర్. గణపతి: వేణువు, 7—00 తె. వా., 7—15 సంగీతమాల, 7—30 తంబి నాటిక రచన: ఎస్. భూమినాథన్ (తిరుచ్చి నుండి రిలే), 8—30 మయూరం ఎస్. కృష్ణమూర్తి భాగవతర్, 9—00 ఆం. వా., 9—25 వాద్య సంగీతము, 9—30 పాశ్చాత్య సంగీతము, 11—00 ప్రసార సమాప్తి.

మద్రాసు (సి)

193.5 మీటర్లలో వివిధభారతి (రిలే).

వరలక్ష్మీవ్రతం

చిత్తూరు, ఆగస్టు 14—చిత్తూరు గ్రిండ్ పేటలో వరలక్ష్మీపూజ ఆగస్టు 15 నుంచి 19 వరకూ, శ్రీ వేణుగోపాలదాసు ఆధ్వర్యాన జరుగుతుంది. సంగీతం వగైరా కాలక్షేపాలు జరుగుతాయి.



గీతకు, మీతకి నాకు !
నాయనకు, అమ్మకు
కుటుంబములో ప్రతివారికి ఒక, డాక్టర్ వెస్టు టూత్ బ్రష్ గలదు.
• పిల్లలకోసం ప్రత్యేక సైజు
• శుభ్రమైన నైలన్ కుచ్చు
• వైజ్ఞానికంగా — రూపొందించబడిన పిడి.
• ఎన్నుకోదగిన 6 స్వచ్ఛందమైన రంగులలో గలవు.
• చాలాకాలం — మన్నును.
డాక్టర్ వెస్టుస
అత్యుత్తమ గృహములకు

నాణ్యతలో నిర్దుష్టత
నిర్వహణలో తక్కువ ఖర్చు



గణేశ్ డిలైట్ ఫానులు
తయారుచేసినవారు:
గణేశ్ ఫ్లోర్ మిల్సు కంపెనీ లిమిటెడ్
64—65 నజఫ్ గర్ రోడ్డు, న్యూఢిల్లీ (ఫోన్: 54180)
పేర్లు డిపోలు:
మద్రాసు: నం 2, తంబుచెట్టివీధి, ఫోన్ నం: 21680.
విజయవాడ: పామర్ రంగం చౌక్.
విజయవాడకు సోల్ ఏజంట్లు:
సన్ రైజ్ ఎలెక్ట్రికల్సు, కాన్వెంట్ వీధి.
J.W.T.G.F. 2448.



పెప్స్ గొంతు మరియు గుండె బిళ్లలను మీరు సేవించేయెడల మీ దగ్గు త్వరితంగాపోవును
ఒక పెప్సును చప్పరించి, అందలి ఔషధ ఆవిరులను ఆస్వాదించండి. అవి గొంతునొప్పిని, రొమ్ము పడిశెమును, దగ్గు లేక జలుబు కలిగించే క్రిములను చంపును. పెప్స్ శ్వాసకోశములను ... గటికేంచును.



పెప్స్—టిన్లో ఔషధ ఓపదుల లేదు, పిల్లలకు సురక్షితంగా ఇవ్వవచ్చును,
రొమ్ము పడిశెములు, గొంతు నొప్పి, పడిశెము, అధిక కఫము జలుబులు, దగ్గులను త్వరితంగా నివారించును.
మందుల వ్యాపారులందరివద్ద అమ్మబడుచున్నవి.
సి. జె. ఫుల్ ఫోర్డ్ (ఇండియా) ప్రైవేట్ లి.
EPT-34 TEL
సోల్ ఏజంట్లు: దాదా అండ్ కంపెనీ, 86, నైనియప్పనాయిక్ స్ట్రీట్, మద్రాసు—3.

త్వరితముగా, నున్నగా గడ్డముచేసుకోగలరు —ఎంతో తక్కువ ధరలో కూడ!
వీటితో సమృద్ధిగా నురుగు వచ్చును



పామాలివ్ షేవ్ స్టిక్
పామాలివ్ షేవింగ్ బ్రష్
పామాలివ్ షేవ్ స్టిక్ ఎంతో తక్కువ ధరలో లభించును. దానితో గడ్డము బిరుసుకాకుండా ఉంచే నురుగు సమృద్ధిగా వచ్చును. ఒక స్టిక్ లో మీరు మృదువుగా ఉండేలా త్వరితముగా చాల వారములు గడ్డము చేసుకోగలరు!
పామాలివ్ షేవింగ్ బ్రష్— స్టాండర్డ్ లేక డీలక్స్ కుచ్చుతో. నురుగును బాగుగా వర్తించే బ్రష్!

చిత్రసమీక్ష :

బేజుబాన్

నిర్మాణం: గోప్ ప్రొడక్షన్స్.
నిర్మాత, దర్శకుడు: రామ్ కమలానీ.
కథ, స్క్రీన్ ప్లే: మహేష్ కౌల్
మాటలు: సి. ఎల్. కవిష్
పాటలు: ప్రేమ్ ధవన్.
సంగీతం: చిత్రగుప్త
ఫొటోగ్రఫీ: హరెన్ భట్.
శబ్దగ్రహణం: కె. వి. షా, హరి, శంకర రావ్.
నటీనటులు: అశోక్ కుమార్, నిరుపరాయ్, డేవిడ్, హెలెన్, విశ్వమెహరా, షమ్మా ఎట్సెట్రా.

ధర్మదాసు (అశోక్కుమార్), భార్య అచల (నిరుపరాయ్) బిడ్డ రాజా (బాబ్లూ) లతో నగరంలో నిరుద్యోగిగా బాధపడుతూ గత్యంతరం లేక పాతస్నేహితుడైన మనోహర్ ప్రోత్సాహాన ఒక జూదగృహం మేనేజర్గిరికి అంగీకరిస్తాడు. అతడు త్వరగా లక్షలు సంపాదించడం చూసి అది అన్యాయార్జిత విత్తంగా గ్రహించిన భార్య అచల తన బిడ్డ రాజాను కుమార్తె లక్ష్మిని తీసుకుని పోయి ఒక కుగ్రామంలో నివసిస్తుంది. రాజా పెద్దవాడై చెల్లెలికి కట్నమిచ్చి పెళ్ళి చెయ్యడం కోసం ఉద్యోగానికి నగరంవెళ్ళి తండ్రిఅని తెలియక ధర్మదాస్ వద్దనే ఉద్యోగానికి చేరుతాడు.

కొడుకు ఐశ్వర్యంచూసిన అచల అనుమానించి ధర్మదాసును చూడవచ్చి అతని అన్యాయార్జనను గురించి కుమారునకు వెల్లడిస్తుంది. కుమారుడు తండ్రి అడుగుజాడలనే అనుసరించ గోరుతాడు. అయితే ఆచల తన ఋజువర్తన సిద్ధాంతాలకు కట్టుబడుతుందా? లేక భర్తతో సామరస్యానికి సిద్ధాంతాలను వదులుకొంటుందా?

అది పతాక సన్నివేశంలోనే చూడాలి.

ధర్మదాస్గా అశోక్కుమార్, అచలగా నిరుపరాయ్, చక్కగానటించారు. రాజాగా అశోక్కుమార్ కుమారుడు అరూప్కుమార్ నటనకూడా బాగుంది. చిత్రగుప్త సంగీతం బాగుంది. ఈ చిత్రాన్ని వెరైటీ పిక్చర్స్ వారు విడుదల చేస్తున్నారు.

నాగదేవత

ఇటీవల నాలుగు రోజుల షూటింగుతో ''నాగదేవత'' హిందీచిత్రం సగానికి పైగా పూర్తిఅయింది. మహిపాల్, అనితాగుహ, సుందర్ ఇందిర, మున్నగువారు ఈ చిత్రంలో ప్రముఖ భూమికలు నిర్వహిస్తున్నారు.

చిత్రసమీక్ష :

తేల్ మాలిష్ బూట్ పాలిష్

రాజన్ పిక్చర్స్ (బొంబాయి) వారి హిందీ చిత్రం 'తేల్ మాలిష్ బూట్ పాలిష్' విజయవాడలోని శేష్మహల్లో యిప్పుడు ప్రదర్శించబడుతూవుంది. ఈచిత్రం విడుదలకుముందు గతవారం పత్రికా ప్రతినిధులకు ప్రత్యేకంగా ప్రదర్శించబడింది.

సంతా (షేక్ముఖ్తార్) కడజాతివాడు. బూట్ పాలిషింగ్ జీవనోపాధి. చిన్నతమ్ముడు రాజును (చంద్రశేఖర్) పెద్ద చదువు చదివించాలనుకుంటాడు. కాని రాజుకూడా బూట్ పాలిషింగ్కు పూనుకుంటాడు.

అయితే శేట్ పాండేజీ కూతురు శీలా (కుంకుం) కార్యదర్శినిద్వారా గారేజీలో రాజుఉద్యోగం సంపాదిస్తాడు. విదేశాలనుంచి వచ్చిన గిర్ధారి గారేజి మానేజర్గా వుంటూ శీల, రాజు ప్రేమించుకొనడం గ్రహించి రాజును పనినుంచి తొలగిస్తాడు. కాని రాజు ఉదరపోషణకు ప్రేమను త్యాగంచేసి తిరిగి గిరిధారినే ఆశ్రయిస్తాడు. శీల అతణ్ణి వదలదు. గిరిధారి పాండేజీకి విషం యిస్తాడు. అందరూ వదిలివెళ్ళిన సమయంలో సంతావచ్చి దాహంతో బాధపడుతున్నపాండేజీకి త్రాగడానికి నీరుయిస్తాడు.

కడజాతివాడని జంకినా పాండేజీ గాంధీజీ ఆశయం గుర్తుకు తెచ్చుకుని అనీరు త్రాగడమేగాక శీలను రాజు కిచ్చి పెళ్ళిచేస్తాడు.

రోష్ని జే దర్శకత్వంలో షేకముక్తార్, చంద్రశేఖర్, కుంకుం తమ పాత్రలను చక్కగా పోషించారు. చిత్రగుప్త సంగీతం ఆహ్లాదాన్నిస్తుంది. నియోనైట్ పిక్చర్స్ వారు విడుదల చేశారు.

సైన్ ఆఫ్ ది గ్లాడియేటర్

అమెరికన్ ఇంటర్నేషనల్ పిక్చర్స్ వారి 'సైన్ ఆఫ్ ది గ్లాడియేటర్' ఇంగ్లీష్చిత్రం ఆగస్టు 4 నుంచి విజయవాడ అలంకార్ టాకీస్లో కొన్ని రోజులు ప్రదర్శించబడింది. శ్రీ ఫిలిప్స్వారు విడుదలచేసిన ఈ కలర్ స్కోప్ చిత్రంలో అనితాఎక్బర్గ్, జార్జి మార్షల్, జాక్సాసెర్నాస్ మున్నగువారు నటించారు. సామ్రాజ్య విచ్ఛిత్తికి జరిగిన కుట్రలు వివరించే ఈ చిత్రంలో బానిసలరాణి జినోబియాగా అనితా ఎక్బర్గ్ నటన మరువలేము. అనేక సాహసాలతో భారీ ఎత్తున నిర్మించబడిన ఈచిత్రం తప్పక చూడవలసిందే.

జాతీయ అభ్యుదయం

అనుకూలమైన వ్యాపార విలువలమీద అనగా తక్కువ దిగుమతులు ఎక్కువ ఎగుమతులమీద విశేషంగా మన జాతీయ అభ్యుదయం ఆధారపడివుందనటానికి ఏమీ సందేహంలేదు.

మేము ప్రత్యేక కోల్డ్ రోల్డ్ ప్రాసెస్ ద్వారా శ్రేష్ఠమైన ఉక్కుతో పేరొందిన జెం బైసికిల్ ఫ్రీవీల్సు తయారు చేస్తున్నాము. ఇవి నాటిదృఢమైన నిర్మాణంతోను, నిర్దుష్టమైన గెయిన్సుతోను, మెయిన్ బాడీకి బలమునిచ్చి, స్టీల్ బాల్సు, స్ప్రెడర్స్ సాఫీగా పనిచేసేట్లు గావించును. మా నూతన ప్రాసెస్ తో కలరింగ్, హార్డెనింగ్ మూలంగా ఫ్రీవీల్ ప్రతిభాగంమీద ఆయిల్ లేయర్ కల్పించి, అది పనిచేసినంతకాలం నీటికి, శీతోష్ణస్థితికి, చెడిపోకుండాను త్రుప్పుపట్టకుండానువుండేట్లు చేయును.

జెం ఫ్రీవీల్ ఒరిజినల్ ఎక్విప్మెంటుగా బైసికిల్ మాన్యుఫాక్చరర్లచే అంగీకరింపబడింది.

ఈ విధంగా, ఇదివరకు విదేశాలనుంచి ఫ్రీవీల్సు దిగుమతి చేస్తున్నందుకు ఖర్చుపెడుతున్న లక్షలాది రూపాయల విదేశ మారకమును ఆదాచేసి, జాతీయ అభ్యుదయమునకు మేము తోడ్పడుతున్నాము.

ఫ్రీవీల్సు (ఇండియా) లిమిటెడ్
జెకొస్లొవేకియా మెకో ఎక్స్పోర్టువారి సాంకేతిక సహకార సహాయముతో
హెడ్డాఫీసు: 4/9 ఆసఫ్ అలీ రోడ్డు, న్యూఢిల్లీ - 1
ఫ్యాక్టరీ: 57 ఇండస్ట్రియల్ ఏరియా ఫరీదాబాద్ టౌన్షిప్.
గుజరాత్, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్, మైసూరు, మద్రాసు, కేరళకు సోల్ సెల్లింగ్ ఏజంట్లు
వడిలాల్ ఆర్ షా
లాల్జిమాన్సింగ్ బిల్డింగ్, లోహర్ చాల్, బొంబాయి - 2

పిల్లలకుల్లో అసక్తి కొందరికి .....



కాని, ప్రతీవారికి ఆసక్తి



Parry's ప్యారీ మిఠాయిల్లోనే
ఎందుకంటే అవి రుచికరమైనవి, ఆరోగ్యకరమైనవి
రుచి చూచారా
• లాక్టో బాన్ బాన్స్
• ఫిల్డ్ ఫ్రూట్ బాన్ బాన్స్
• మిల్కు టాఫీ
గమనించండి: ప్యారీస్ బొమ్మ, కాదో (రేపరుమీద ఈ పేరుంటుంది)
తయారుచేయువారు: ప్యారీస్ కన్ఫెక్షనరీ లిమిటెడ్, మద్రాసు.

తపాలా బండిపై బందిపోటు దాడి

20 లక్షల డాలర్ల అపహరణ

మసాచ్యుసెట్స్, ఆగస్టు 16—ఉత్తర అమెరికా ఈశాన్యప్రాంతం మసాచ్యుసెట్ రాష్ట్రం రాండాల్ఫ్ నగరంలో నిన్న ఎనిమిది మంది బందిపోటులు పోస్టు ఆఫీసు వ్యాన్‌పై ఎట—మిషిన్ గన్నులతో దాడిచేసి, డబ్బు సంచులు కాజేసి, ఎత్తాకుండా పారిపోయారట. ఈ ముఠాలో ఒకరు పోలీసు దుస్తులతో కూడా ఉన్నారు. నాలు అంచెలలో తపాలావాన్‌డబ్బును ఇతరకర్తా కాజేశారు.

బందిపోటులకు చిక్కిన సొమ్ము 20 లక్షల డాలర్లవరకూ ఉండవచ్చునని అంచనావేస్తున్నారు. ఇంత పెద్ద బందిపోటు దొంగతనం ఇంతవరకూ ఎప్పుడూ అమెరికాలోనే జరుగలేదట.

పరిపాలనలో హిందీ వాడకం

దేశీయాంగ శాఖ కార్యక్రమంపై వివరణ

ఢిల్లీ, ఆగస్టు 16— హిందీని అధికార భాషగా ఆచరించిని రాష్ట్రాలతో మామూలు ఉత్తర ప్రత్యుత్తరాలకు ఇంగ్లీషుతోబాటు హిందీ వాడకం నిమిత్తం 1963—64 ఏడాది ఆఖరుకు అన్ని కేంద్ర ప్రభుత్వ శాఖలు ఏర్పాట్లు చేయాలని నిర్ణయిస్తూ దేశీయాంగ శాఖ హిందీని క్రమాముగతింగా వాడేందుకు ఒక కార్యక్రమం తయారు చేసింది, సమాచార ఆకాశవాణిశాఖ ఉపమంత్రి శ్రీ శాంనాష్ రాజ్య సభ సభ్యుడు శ్రీ నవాబ్ సింగ్ చౌహాన్‌కు వ్రాతమూలకంగా సమాధానం చెపారు.

టెండరు నోటీసు

పులిచెర్ల పంచాయతీ సమితి, పులిచెర్ల

చంద్రగిరి తాలూకా పులిచెర్ల పంచాయతీ సమితి ఏరియాలో ఈ క్రింద వివరించిన పనులకు పూర్తిచేయుటకు సీలువేసిన టెండర్లు ఈ దిగువ సంతకము చేసినవారిచే 23—8—62 సాయంత్రం 4 గంటల వరకు తీసుకొనబడి ఆదేరోజు సాయంత్రం 4—30 గంటలకు టెండరుదార్ల సమక్షమున తెరువబడును. ధరావత్తులేని టెండర్లు అంగీకరించబడవు. ఈ సమితిలో రిజిష్టరైన కంట్రాక్టరులే టెండరు వేయువలయును. ఈ సమితిలో రిజిష్టరు చేసికొనగోరు కంట్రాక్టరులు రు. 25— లు "పులిచెర్ల పంచాయతీ సద్దు"కు కట్టి టెండరు వేయుటకు ముసుపే రిజిష్టరు చేసికొనవలయును. మిగత వివరములు ఈ ఆఫీసు పనిచేయు వేళలందు తెలిసికొనవచ్చును.

Name of work. పనిపేరు	ఎస్టిమేటు మొత్తం	Nature of Contract.	Cost of Tender Form.	E.M.D. డిపాజిట్టు	S.D.	పనిపూర్తి చేయు వలసినకాలం
1 2	3	4	5	6	7	8
1. Maintenance Penumoor Nendragunta Road from 13/0 to 17/1.	8900/-	Percentage Basis	2-04	223/-	223/-	31-3-63
2. -do- Pakala Kothakota Road 0/0 to 2/0.	4400/-	,,	,,	110/-	110/-	,,
3. -do- Rangampet Bheemavaram Road 1/0 to 3/2.	3150/-	,,	,,	79/-	79/-	,,
4. -do- Damalcheruvu Pulicherla Road 0/0 to 5/0.	3880/-	,,	,,	97/-	97/-	,,
5. -do- 5/0 to 9/0.	3800/-	,,	,,	95/-	95/-	,,
6. -do- 9/0 to 13/0.	3950/-	,,	,,	99/-	99/-	,,
7. Construction of Quarters for E.o. (Edu.) Pulicherla.	7850/-	,,	,,	197/-	197/-	,,

(Sd.) C. VARADA REDDY,
Block Development Officer,
Pulicherla.

సంగ్రహ ప్రకటనలు

జ్యోతిషము

ఒక్క సం. రానికి మాసఫలములు రు. 5— మూడు ప్రశ్నలకు రు. 3. పోస్టేజి అదనం. జాతకంలేక ప్రశ్న చైశ్రీ పంపండి.
శ్రీ శారదా విద్యాపీఠం— ఏలూరు.

టెండరు

ఆంధ్ర విశ్వవిద్యాలయం, వాల్తేరు

ఎలెక్ట్రిక్ కాలేజి నేలంతస్తు జూలజీ భాగం రిపేరింగు చేయడానికి సీల్డు టెండర్లు 24—8—62 సా. 4 గం. వరకు ఆంధ్ర యూనివర్శిటీలోని రిజిస్ట్రారుచే కోరబడుచున్నవి. షెడ్యూల్సు స్పెసిఫికేషనులు, వాటి ఖరీదు క్రింద రు. 6 చెల్లించి దరఖాస్తు మీద రిజిస్ట్రారు నుండి పొందవచ్చును.

జి. వి. ఎస్. ఎల్. నరసింహం,
అసిస్టెంటు రిజిస్ట్రారు (అకౌంట్సు),
యూనివర్శిటీ ఆఫీసు, వాల్తేరు.

కావలెను

సి. బి. ఎం. హైస్కూలులో పనిచేయుటకు గ్రేడు 2 తెలుగు పండితులు ఇద్దరు కావలెను. పోస్టులు పర్మనెంటు అయినవి. గవర్నమెంటు నిర్ణయించిన ప్రకారము జీతము, ఎలవెన్సులు ఈయబడును. పలయువారు ఈ దిగువ విలాసమునకు అప్లికేషనులు పంపుకొనవలెను:
మేనేజర్ అండ్ కరస్పాండెంట్,
సి. బి. యం. హైస్కూలు, విశాఖపట్నం—1.

టెండరు నోటీసు

రోడ్డు పనులు, సంతమార్కెట్ కొట్లపనులు మొదలైనవి రు. 64,450 విలువగల పనులకు 29—8—1962 వ తేదీ సాయంకాలం 4 గంటల వరకూ రిజిష్టర్డు మునిసిపల్ కంట్రాక్టర్ల వద్దనుండి సీలువేసిన టెండర్లు కమీషనరు, మరియు స్పెషల్ ఆఫీసరు గారిచే తీసికొనబడును. టెండరు షెడ్యూలు వగైరాలకు ఒక్కొక్క పనికి రు. 1 చొప్పున యీ మునిసిపల్ ట్రెజరీలో చెల్లించి, మునిసిపల్ ఇంజనీరు గారివద్దనుండి పొందవచ్చును.

భీమవరం, సి. వి. శంకరరావు, కమీషనర్,
9—8—1962. మరియు స్పెషల్ ఆఫీసర్.

హెచ్చరిక

కారు కొనవద్దు

ఇందుమూలమున అందరకు తెలియజేయడమేమనగా బి. యం. యల్. 8162 నంబరుగల లాండ్‌మాస్టరు కారు గుంటూరు సబ్ కోర్టు ఫైలు ఓ. ఎస్. 60/62 నంబరు దావాలో జప్తు ఆర్డరులో వుండగా, తప్పించి విక్రయమునకు హైదరాబాద్‌కు తేబడినది. సదరు కారు ఖరీదు చేయువారు నష్టపడగలరని ఇందుమూలముగా తెలియజేయడమైనది.
బ్రహ్మాండం జయలక్ష్మమ్మ, వాది.

టెండరు నోటీసు

విజయవాడ మునిసిపాలిటీ

రోడ్డుపనులు, పబ్లిక్ హెల్త్ పనులు, కాపిటల్ మరియు మెయింటెనెన్సు పనులకు నిర్ణీత ఫారములో సీల్డు టెండర్లు 22—8—62 సా. 3 గం. వరకు కమీషనర్ అండ్ స్పెషలాఫీసర్‌కు చేరులాగున కోరబడుతున్నవి.

మమారు ఎస్టిమేటు రు. 5,02,560. టెండర్లు ఆదేరోజు సా. 4 గం.కు తెరువబడును. టెండరు ఫారములు కంట్రాక్టు డాక్యుమెంట్లు పని వివరములు ఎస్టిమేటు మొత్తం టెండరు డిపాజిటు వగైరా వివరములు 21—8—62 సా. 3 గం. వరకు ఆఫీసు వేళలో విజయవాడ మునిసిపల్ ఇంజనీరింగ్ ఆఫీసులో పొందవచ్చును.

(సం.) మహమ్మద్ జర్ అష్మద్,
కమీషనర్ అండ్ స్పెషల్ ఆఫీసరు.

ఏజెంట్లు కావలెను

ఆఫ్‌సెట్ క్యాలెండర్లకు ఆర్డర్లు బుక్‌చేయుటకు ఏజంట్లు కావలెను. మనోహరమైన డిజైన్లు లాభదాయకమైన కమీషను వ్రాయండి.

ELITE CALENDAR CO.
P.B. 1927, MADRAS-1

నోటీసు

రాజమండ్రి డి॥ మునసబు కోర్టులో
ఓ. ఎస్. నం. 18 ఆఫ్ 1962
వాదులు: ద్వారంపూడి వీరరాఘవరెడ్డి వగైరా, గా.
Next friend ద్వారంపూడి పార్వతమ్మ గారు.
ప్రతివాదులు: ద్వారంపూడి వెంకటరెడ్డి వగైరా

పై నంబరు దావాలో 2 వ ప్రతివాది ద్వారంపూడి సుబ్బారెడ్డి దావా సమములు ఆమలు నిమిత్తం 27—8—62 కి వాయిదా అయి వున్నందున ఆక్షేపణ ఉన్నయెడల సదరు తేదీ ఉదయం 10 గంటలకు పై కోర్టు వారి యెదుట హాజరై తెలియపరచుకోవలెను.
గండికోట కామేశ్వరరావు, వాది త. అడ్వొకేటు.

కావలెను

అనిమల్ పీల్, ఎముకలపొడి, చేపలపొట్టు, జిప్సం, గిట్టలపొడి, కొమ్ముపొడి, చర్మంపొట్టు, సల్లమన్నం వగైరాలు అమ్మదలచినా, కొనదలచినా మమ్ము సంప్రదించండి.

A. M, S. G. Dastagiri, Bank House, Konavaikalpalayam, Podanur, P.O. (Via) Coimbatore.

పోయినది

29—7—62వ రాత్రి 1—30 గంటలకు తెనాలి రైల్వేస్టేషనులో రిజిష్టరుతో కూడిన నంచి పోయినది. (రి.నెం. 75515 సి) దొరికినవారు ఈ దిగువ అడ్రసుకు పంప ప్రార్థన.
బండి నారాయణరావు, పెద్దవరంపోస్టు,
కునాల (వయా) గుంటూరుజిల్లా.

పార్లమెంటరీ వ్యవస్థలో సమ్మెలు సత్యాగ్రహాలు

అంతర్భాగంగా కమ్యూనిస్టుల గుర్తింపు: నంబూద్రిపాద్ వెల్లడి

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 16—పార్లమెంటుకు ప్రజాస్వామ్య వ్యవస్థలో అంతర్భాగంగా సమ్మెలు, సత్యాగ్రహాలు, ప్రత్యక్ష చర్యలను కమ్యూనిస్టుపార్టీ గుర్తిస్తున్నదని కేంద్ర కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ ఇ. యం. యస్. నంబూద్రిపాద్ పత్రికా విలేఖరులతో అన్నారు.

శ్రీ నంబూద్రిపాద్ ఈ క్రింది విధంగా అన్నారు:—రష్యాలో జరిగిన 22వ కమ్యూనిస్టు పార్టీ మహాసభ తీర్మానాలను పార్టీ నిర్మాణాత్మక కార్యక్రమాలను గురించి కేంద్ర కమ్యూనిస్టుమండలి చర్చలు జరిపింది. తృతీయ జాతీయ ఎన్నికల ఫలితాలు, భారత చైనా సరిహద్దు సమస్య, వివిధరాష్ట్రాలలో సమ్మెలు ధరల స్థిరీకరణ, శాంతి, నిరాయుధీకరణ భారత దేశంలో ప్రాప్తు మాజీ వలస ప్రాంతాల భవిష్యం, మొదలగు అంశాలపై సుదీర్ఘమైన చర్చలు జరుగనున్నవి.

ఇంతవరకూ జరుగుతూవచ్చిన చర్చలు అన్నింటిలోనూ 109 మంది సభ్యులపైకి 88 మంది సభ్యులు పాల్గొన్నారు. సమావేశాలకు శ్రీ ఎస్. ఏ. డాంగే అధ్యక్షత వహించారు.

గినానాంతర యానంలో రష్యా సాధించిన సాంకేతిక విజయాల పట్ల తమ అభినందనలు తెలియజేస్తూ కేంద్ర కమ్యూనిస్టుమండలి ఒక తీర్మానం చేసింది. "ఈ విజయాలకు తోడ్పడిన వారందరికీ మా అభినందనలు తెలియజేస్తున్నాము" అని ఆ తీర్మానంలో పేర్కొన్నారు.

కేరళ రాష్ట్రంలో కాంగ్రెసు, పి. ఎస్. పి. పార్టీల పొత్తు యథావిధిగా కొనసాగించడం వల్ల ఉభయ పక్షాలలోని అనైకతవాదులు త్వరగా బయటపడే సూచనలున్నవి. ఇక్కడ కాంగ్రెసు పార్టీ పూనుకొన్నట్లుగా ఏలాటి విముక్త ఉద్యమాలను కమ్యూనిస్టు పార్టీ తలపెట్టడం లేదు. కాంగ్రెసు, పి. ఎస్. పి. పార్టీల పొత్తును విచ్ఛిన్నం చేయడానికి మేము కృషిచేయడం లేదు. కమ్యూనిస్టుపార్టీ పొత్తు పార్లమెంటరీ విధానాలను అనుసరిస్తూ, చివరంగా 3 సంవత్సరాల వరకూ ఉంటుంది. ఆ తర్వాత ప్రజలే భవిష్యత్తు రాజకీయాల నాయకత్వాన్ని గురించి తీర్పు చెప్పగలరని ఆశిస్తున్నాను.

కేరళ రాష్ట్ర పార్టీల పొత్తు యథావిధిగా కొనసాగడానికి కేంద్ర మంత్రి శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి ఒక త్రిసూత్ర ప్రణాళికను సూచించారు. పైరెండు పార్టీల విభేదాలు ఘర్షణల నివారణకు త్రిసూత్ర ప్రణాళిక ఆఖరు చర్య మాత్రమే. భవిష్యత్తులో కేరళ కాంగ్రెసు ఏమి కానున్నదో వేచిచూడవలసిందే.

ధరల స్థిరీకరణకు డి. ఎం. కె. మద్రాసు రాష్ట్రంలో ఉద్యమాన్ని ప్రారంభించడం సమంజసంగానే ఉన్నది. ప్రజల నిత్యజీవిత సమస్యల పట్ల కమ్యూనిస్టు పార్టీ తమ సానుభూతి తెలియజేస్తున్నది. కాని ప్రత్యేక రాష్ట్రాన్ని ఏర్పాటు చేసుకోవాలని డి. ఎం. కె. పార్టీ చేస్తున్న వాదాలను కాంగ్రెసుపార్టీ ఏవిధంగానూ బలపరుచలేదు. ప్రత్యేకంగా ఒక రాష్ట్రం కావాలని డి. ఎం. కె. సంఘం కోరడం అవివేకంగా ఉంటున్నది తన సంఘ ఆశయాలను ప్రచారం చేసుకోడానికే డి. ఎం. కె. సంఘం అటువంటి ఉద్యమాలకు పూనుకొన్నది.

హైదరాబాదులోని కమ్యూనిస్టుపార్టీ కార్యాలయంలో నిన్న శ్రీ నంబూద్రిపాద్ జాతీయ పతాకాన్ని ఎగుర వేశారు. "సామ్యవాద ప్రభుత్వాన్ని స్థాపించుకొని శ్రామిక శక్తులకు మేలు చేకూర్చుటమే మన ప్రధాన విధి" అని అన్నారు.

కమ్యూనిస్టుపార్టీ ప్రముఖ సభ్యుడు పండితుడైన శ్రీ కె. యం. అష్రఫ్ మృతికి కేంద్ర కమ్యూనిస్టుమండలి తమ సంతాపాన్ని తెలియజేసింది.

చిత్తూరు పార్లమెంటు నియోజకవర్గంలో ప్రస్తుతం జరుగుతున్న ఉపఎన్నికలలో ప్రజలందరూ స్వతంత్రపార్టీకి విరుద్ధంగా వోటు వేయగలరని, ఇటీవల చిత్తూరు ప్రాంతంలో పర్యటించి వచ్చిన రాష్ట్ర కమ్యూనిస్టుపార్టీ ఉపనాయకుడు శ్రీ తరిమెల నాగిరెడ్డి అన్నారు. ఈ ప్రాంతంలో జరిగిన 5 బహిరంగ సభలలోను కమ్యూనిస్టుపార్టీ సానుభూతిపరుల సమావేశాలలోను శ్రీ నాగిరెడ్డి ఉపన్యసించారు.

ఈ నియోజకవర్గంలో కాంగ్రెసుపార్టీ అభ్యర్థికి అనుకూలంగా శ్రీ పి. సుందరయ్య శ్రీ మగ్దూం మొహిద్దీన్, శ్రీ నీలం రాజశేఖరరెడ్డి, శ్రీ ఎన్. సత్యనారాయణరెడ్డి ప్రచారం చేయగలరని శ్రీ నాగిరెడ్డి అన్నారు.

అధికారిచే భార్యాపహరణం

కరాచీ, ఆగస్టు 16—సయ్యద్ ఆలీనవాజ్ గార్డేజీ అను పాక్ వ్యాపారి భార్యను క్వెట్టా కమిషనర్ కర్నల్ ముహమ్మద్ యూసఫ్ అనే పాక్ ఉన్నతాధికారి అపహరించుకొనిపోయి ఆమెతో వ్యభిచరిస్తున్నట్లు, గార్డేజీ పశ్చిమ పాకిస్తాన్ హైకోర్టులో నేరారోపణ చేయగా, గత ఏప్రిల్‌లో హైకోర్టువారు కర్నల్ యూసఫ్‌కు జుల్మానా, ఖైదు శిక్షలు విధించారు. దానిపై అప్పీలులో గత మాసం ఫుల్‌బెంచి యూసఫ్ పక్షాన తీర్పు ఇచ్చింది. తిరిగి నిన్న పాకిస్తాన్ సుప్రీంకోర్టు గార్డేజీకి హైకోర్టు తీర్పుపై అప్పీలుకు అనుమతి ఇచ్చింది.

డచ్-ఇండొనీషియాల వివాద పరిష్కారం

(1 వ పేజీ తరువాయి)

చిన సమితి ప్రతినిధి శ్రీ ఎల్స్‌వర్త్ బంకర్‌కు కూడా ఉథాంట్ కృతజ్ఞతను తెలిపారు.

పాపువన్ల శ్రేయస్సు దృష్ట్యా జరిగింది

ఈ ఒప్పందంపై నెదర్లాండ్స్ ప్రధాని శ్రీ జాన్ డీక్వే నిస్సర్ రేడియో ప్రసంగం జరుపుతూ పాపువన్ల శ్రేయస్సు దృష్ట్యా, మరొక యుద్ధం జరగకుండా చూడడానికి డచ్ ప్రభుత్వం ఒప్పందానికి సిద్ధపడింది" అని అన్నారు.

ఒప్పందం సరిగా ఆచరణ జరుపడానికి సహకరింపుమని శ్రీ డీక్వే డచ్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

పాపువన్లను ఉద్దేశించి ప్రసంగిస్తూ తాము వారి అభివృద్ధికై ప్రారంభించిన కార్యక్రమం పూర్తికానందుకు విచారాన్ని ప్రకటించారు. అయినా విశ్వాసంతో పురోగమించమని, ఇందుకు సమితి సహకరించగలదని ప్రోత్సహించారు.

మళ్లీ ఐకమత్యానికి నాంది

ఇండొనేషియా ఐక్యతకు మళ్లీ ఈ ఒప్పందం రూపేణా నాంది జరిగిందని సంతకాల కార్యక్రమానికి ముందు డాక్టర్ సుబాండ్రియో ప్రసంగిస్తూ అన్నారు. సంప్రదింపులలో శ్రీ ఎల్స్‌వర్త్ బంకర్ శారీరకంగా, ఇతరత్రా శ్రమకు వోర్చి ఇబ్బందులను తట్టుకొని, చిత్తశుద్ధితో సహకరించారని అన్నారు.

"ఇండొనేషియా ప్రజలకు ఈక్షణం చాలా ముఖ్యమైన జాతీయ పర్వదినం. ఎందువల్లనంటే ఈ సంతకాలతో ఇండొనేషియా ఐక్యత మరింత పటిష్టమవుతుంది. సమితి కార్యదర్శి కూడా ప్రత్యేక శ్రద్ధతో ఈ కార్యక్రమ సాఫల్యానికి పనిచేశారు. వారికి మా 'కృతజ్ఞతలు'" అని చెప్పారు.

అమెరికా ఉద్యోగుల హర్షం

షష్టిను ఇరియన్‌పై డచ్-ఇండొనేసియా ఒప్పందం ఆగ్నేయ ఆసియాలో శాంతి స్థాపనకు ప్రథమసోపానం కాగలదని అమెరికా ఉద్యోగులు నిన్న సంతోషాన్ని వెలిబుచ్చారు.

అంతర్జాతీయ శాంతిని స్థాపించడానికి సమితి చేస్తున్న కృషికి కూడా ఇది గుర్తింపుగా వారు భావిస్తున్నారు.

భిలాయ్ కర్మాగార విస్తరణపని ప్రారంభం

భోపాల్, ఆగస్టు 16—భిలాయ్ ఉక్కు కర్మాగార అభివృద్ధి కార్యక్రమం క్రింద నిర్మాణపు పనులు ప్రారంభమైనవి. సాలీనా ఉక్కు ఉత్పత్తిని 10 లక్షల టన్నులనుంచి 25 లక్షల టన్నులకు పెంచాలని ప్రయత్నం. విస్తరణకు మొత్తం నాలుగేళ్లు పట్టుతుంది.

సమైక్య ప్రయోజనాత్మక సమాజ నిర్మాణం

ప్రజల ముఖ్య కర్తవ్యమని స్వాతంత్ర్య దిన సందేశంలో రాష్ట్రపతి హితవు

ఢిల్లీ, ఆగస్టు 14—ఐకమత్యం, స్వాతంత్ర్యం, న్యాయం, సహకారం అనే సూత్రాలపైన "సమైక్యమైన, ప్రయోజనాత్మకమైన సమాజాన్ని" నిర్మించుకొనడానికై త్యాగ నిరతితో కృషి చేయవలసినదిగా రాష్ట్రపతి డా॥ సర్వేపల్లి రాధాకృష్ణన్ నిన్న భారత స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంలో భారతదేశంలోని ప్రజలకందరికీ ఉద్బోధించారు.

డాక్టర్ రాధాకృష్ణన్ సందేశాన్ని దేశంలోని అన్ని రేడియో ప్రసారకేంద్రాల నుండి రిలే చేశారు.

"అన్నం, వస్త్రం, గృహం అనేవి మూడూ మన ప్రజల ప్రాథమిక అవసరాలు. మన ప్రజల అవసరాలను తీర్చడానికై మనం ప్రణాళికాబద్ధమైన ఆర్థికాభివృద్ధి కార్యక్రమాన్నిచేపట్టి, వ్యవసాయోత్పత్తులనూ, పరిశ్రమలనూ, ఎగుమతులనూ అభివృద్ధి చేయడానికై కృషి చేస్తున్నాము. మన ప్రజలకు సరసమైన ధరలకు వస్త్రాలను సరఫరా చేయగల పరిశ్రమలను ప్రోత్సహిస్తున్నాము. తక్కువ ఆదాయం కలవారికి వసతి సౌకర్యం చేకూర్చడానికై గృహనిర్మాణ కార్యక్రమాలను అమలు జరుపుతున్నాము" అని అన్నారు.

చైనా పాకిస్తాన్‌లతో భారతదేశానికి గల సంబంధాలను గురించి ప్రసంగిస్తూ డా. రాధాకృష్ణన్ ఇలా అన్నారు: "చైనా, పాకిస్తాన్‌లు మనకు చాలా దగ్గరగా ఉన్న ఇరుగుపొరుగు దేశాలు. అందువల్ల వాటితో చాలా సన్నిహితమైన స్నేహ సంబంధాలు కలిగిఉండాలని మనం ఎంతగానో కోరుకొంటున్నాము. వాటితో మనకు ఎటువంటి వివాదాలు ఉన్నా, వాటిని శాంతియుతమైన మార్గంలో పరిష్కరించుకొనడానికై మనం శాయశక్తులా ప్రయత్నిస్తాము. శాంతియుత సంప్రదింపులంటే మన న్యాయమైన హక్కులను వదలుకొనడం కాదు."

ప్రపంచ సమైక్యతను గురించి నొక్కి చెబుతూ రాష్ట్రపతి డా. రాధాకృష్ణన్ యిలా అన్నారు: "మనమందరం ఒకే ప్రపంచానికి చెందినవారం అనే భావంతో నడుచుకొనవలసినదిగా పరిస్థితులు మనలను వత్తిడిచేస్తున్నాయి. అంతర్జాతీయ ప్రపంచంలో విభేదాలను తెగటార్చి వైషమ్యాలను ఉపశమింపజేసి, ప్రపంచ సమైక్యతను నెలకొల్పడమే మన ప్రయత్నాలకు లక్ష్యం."

అటుపిమ్మట పంచవర్ష ప్రణాళికను గురించి ప్రసంగిస్తూ, ఈ గొప్ప జాతీయ కార్యక్రమంలో పాల్గొంటున్న సిబ్బంది, నిర్వాహకులు, అనుచరులలో చిత్తశుద్ధి తక్కువగా ఉన్నందువల్ల, ఈ ప్రణాళికల నిర్వహణ కొంతవరకు సంతృప్తికరంగా కొనసాగడం లేదని అన్నారు.

ప్రభుత్వోద్యోగులు తాము చేసే సేవకు గర్వపడాలనీ, దేశంలోని 44 కోట్ల ప్రజల జీవనస్థాయినీ, నైతికస్థాయినీ పెంచడానికై జరుపుతున్న అహింసాత్మకమైన విప్లవంలో తాము కృషిచేస్తున్నామని వారు భావించాలని డా. రాధాకృష్ణన్ చెప్పారు.

దేశంలో కుల మత భేదాలను రూపుమాపి సమైక్యతను సాధించాలనీ, ఇటీవలి జాతీయ ఎన్నికలలో కులాల ప్రసక్తి రావడం విచారకరమనీ అన్నారు. వెనుకబడిన వర్గాలను కుల ప్రాతిపదికల మీద కాకుండా ఆర్థిక స్థాయిని ఆధారంగా పెట్టుకొని నిర్ణయించి, అట్టి వారికి సహాయం చేయాలని అన్నారు.

నెహ్రూ ప్రబోధం

(1 వ పేజీ తరువాయి)

రష్యా రోదసీ ప్రయాణీకులు భూప్రదక్షిణం చేస్తున్నారు. లోగడ అమెరికా వారు కూడా అదేపని చేశారు. గొప్ప మార్పులు వస్తున్న ప్రపంచంలో మనం జీవిస్తున్నాము. యావత్ ప్రపంచం మారిపోతున్నది. కొత్త కొత్త శక్తి ఆవిర్భవిస్తున్నది. మనం యీ కొత్త శక్తిని గ్రహించి మన లాభంకోసం ప్రపంచ క్షేమం కోసం దానిని వినియోగించని ఎడల మనం వెనుకపడిపోతాము. మనం కేవలం గొప్పమాటలు చెబుతూ మారుతున్న కాలంతోబాటు ముందంజ వేయని పక్షంలో ప్రపంచం ముందుకు పోతుంది. మనం వెనుక ఉండిపోతాము. శాస్త్ర విజ్ఞానం ద్వారా కష్టపడి పనిచేయడంద్వారా మన పరిశ్రమలు వ్యవసాయం అభివృద్ధికి కొత్త మార్గాలు కనిపెట్టడం ద్వారా మనం మారాలి. అలాంటి మార్పు తీసుకొని రావడమే పంచాయతీ రాజ్ ఉద్దేశం.

గ్రామాలలో కూడా విద్య వ్యాపిస్తున్నది. భారతదేశంలో ప్రతి బాలబాలిక కూడా విద్య నేర్చిన రోజు వస్తుంది.

స్వాతంత్ర్యసిద్ధికి పూర్వం 30 ఏండ్లుగా ఉండిన సగటు ఆయుః ప్రమాణం యిప్పుడు 50 ఏండ్లకు పెరిగింది. అనగా ప్రజల ఆరోగ్యం ఆహారంలో అభివృద్ధి కలిగినట్లు బోధపడుతుంది.

గాంధీజీ ప్రజల్లో సృష్టించిన సైనిక క్రమశిక్షణాభావం పెంపొందించుకోవాలి. ప్రతి భారతీయుడు దేశ సేవలో ఒక సైనికుడు. మన సైనికుల లాగా మనం కలిసి మెలసి జీవించడం నేర్చుకోవాలి.

మీరు పనిచేస్తున్న రంగాలలో మీ విధులను నిర్వర్తించేందుకు మీరు గట్టి శపథం తీసుకోవాలి. మనలో ప్రతి ఒక్కరు చేసే స్వల్ప క్రియ దేశ పురోగమనానికి దేశరక్షణకు కొండగా ఏర్పడుతుంది—అని శ్రీ నెహ్రూ చెప్పగా ప్రజలు హర్షధ్వానాలు చేశారు.

తర్వాత శ్రీ నెహ్రూ కోరిన ప్రకారం ప్రేక్షకులు మూడుసార్లు 'జై హింద్' వినాదం పల్కించారు.

'జనగణమన' ఆలాపనతో కార్యక్రమం సమాప్తం అయింది.

విదేశాలలో భారత స్వాతంత్ర్య దినం

సైగాన్, ఆగస్టు 15— ఇక్కడి భారతీయులు 15 వ భారత స్వాతంత్ర్య దినోత్సవాన్ని నేడు జరిపారు.

ఈ దినం స్మారకంగా మహాత్మా గాంధి స్మారక సంఘాధ్యక్షుడు శ్రీ యల్. ఏ. యం. మైదీన్ యిచ్చటి భారతీయుల పేర 150000 పియాస్టర్సు (సైగాన్ నాణెం) దక్షిణవియత్నాం సంఘ సేవానిధికి కానుకగా బహూకరించారు.

భారత రాయబార ఉద్యోగి శ్రీ టి. యన్. రామమూర్తి యీ సందర్భాన మాట్లాడుతూ ప్రపంచంలో యింకా కొన్నిదేశాలు అస్వాతంత్ర్యంగా ఉండేవరకు భారత స్వాతంత్ర్యం అసంపూర్తి అనే భావించాలన్నారు.

ఢక్కాలో భారత డిప్యూటీ హైకమీషనరు శ్రీ యస్. కె. చౌదురీ భారత స్వాతంత్ర్యదినం సందర్భంగా యీ సాయంత్రం ఒక విందు చేశారు.

ఫ్రాన్సులో భారత రాయబారి నవాబ్ ఆలీ యార్‌జంగ్ అధ్యక్షతను నిన్న రాత్రి డియోవిల్లి కాసినో థియేటరులో విందు జరిగింది. నవాబ్ ఆలీయార్‌జంగ్, ఆయన సతి, కుమార్తె యీ ఉత్సవాల కార్యక్రమంలో భాగమైన సంగీత నృత్య ప్రదర్శనాలను దర్శించారు.

బ్రహ్మపుత్ర నీటిమట్టం తగ్గుదల

గౌహతి, ఆగస్టు 16—బ్రహ్మపుత్రానది నీటిమట్టం నిన్నటినుంచి క్రమేణా తగ్గుతున్నది. గత సోమవారం నీరు ప్రమాద మట్టాన్ని దాటినది.

క్రీడాలోకం

ఎమర్సన్‌కు సింగిల్సు బిరుదు

ఇటాలియన్ టెన్నిస్ పోటీలు

వియారెగ్గియో, ఆగస్టు 15—ఇక్కడ ఇటలీ అంతర్జాతీయ టెన్నిస్ సింగల్సు కడపటి పోటీలో ఆస్ట్రేలియా ఆటకాడు రాయ్ ఎమర్సన్ ఆర్మాండో సిరోలాను 7—5, 6—3, 6—2తో వోడించి బిరుదును గెలుచుకున్నాడు.

పురుషుల డబుల్సు కడపటి ఆటలో ఎమర్సన్ నీల్‌ఫ్రేజర్ కలసి, జాన్ ఫ్రేజర్, వారెన్ ఉడ్‌కాక్‌లను 7—5, 6—2, 8—6తో వోడించి బిరుదును గెలిచారు.

ఇంటర్ అసోయేషన్ చదరంగం

మద్రాసు, ఆగస్టు 16—ద్వితీయ ఇంటర్ అసోసియేషన్ చదరంగ పోటీలు యీ సంవత్సరం డిసెంబరులో భువనేశ్వర్‌లో జరుగుతుందని అఖిలభారత చదరంగం సమాఖ్య కార్యదర్శి శ్రీ ఎస్. కె. నరసింహన్ ప్రకటించారు.

రాబోవు సెప్టెంబరు 15 నుండి అక్టోబర్ 10 వరకూ బర్నా (బల్గేరియా)లో జరిగే 15 వ ప్రపంచ చదరంగం పోటీలలో పాల్గొనేందుకు సయ్యద్ నవాబ్‌ఆలీ (బొంబాయి) కే. కే. శుక్లా (ఉత్తరప్రదేశ్)లను రిజర్వు ఆటగాళ్లుగా పంపనున్నట్లు కూడా ఆయన అన్నారు.

భారత చదరంగం జట్టులో మాన్యూల్ ఆరాన్ (మద్రాసు) ఎస్. డి. సఖాల్కర్, ఫరూక్ అలి, (బొంబాయి) మహమ్మద్ హుసేన్ (హైదరాబాదు) ఉన్నారు.

ఆసియా క్రీడల హాకీ

జకార్తా, ఆగస్టు 15—జకార్తాలో జరిగే ఆసియా క్రీడల హాకీ నిమిత్తం ప్రపంచ ఛాంపియనులు పాకిస్తాన్ జట్టు నేడిక్కడికి వచ్చారు.

సరిహద్దు సమస్యపై తనకు పూర్తిస్వేచ్ఛ

అవసరమని నెహ్రూ వివరణ

ఢిల్లీ, ఆగస్టు 16—సరిహద్దు తగాదాను గురించి చైనాతో వ్యవహరించే విషయమై తనకు సంపూర్ణమైన స్వేచ్ఛను ఇవ్వాలని ప్రధాని నెహ్రూ మంగళవారం లోక్‌సభలో చర్చకు సమాధానంగా తెలియజేశారు.

చైనా భారత భూభాగంపై చేసిన దురాక్రమణను ఉపసంహరించుకునే వరకూ వారితో మాట్లాడకూడదని కొందరు సభ్యులు కోరగా ప్రధాని శ్రీ నెహ్రూ అందుకు నిరాకరించారు. అలా మాట్లాడకుండా భీష్మించుకొనడం పిల్లతరహాగా ఉంటుందని చెప్పారు.

సరిహద్దులోని ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా చైనావారితో తీవ్రమైన సంప్రదింపులేవీ జరుపడానికి వీలులేదనీ, అయినా వారు సంభాషణలపట్ల ఆసక్తి కనపరుస్తే దానికి తగిన వాతావరణాన్ని సృష్టించడం జరుగుతుందని వారికి చెప్పడానికి తాను సిద్ధంగా ఉన్నాననీ శ్రీ నెహ్రూ చెప్పారు.

"అయితే అట్టి వాతావరణాన్ని కల్పించడానికి ఏమేమి అవసరమో మనం చర్చించాలి. అటుపిమ్మట అధికారుల నివేదికలను ఆధారంగా పెట్టుకొని చర్చలు జరిపే పద్ధతిని తీసుకోవాలి. దానితో ఈ సమస్యపై సంభాషణలు జరుపడానికి తగిన వాతావరణం ఏర్పరచడానికి వీలు కలుగుతుంది" అని అన్నారు.

మద్రాసులో శ్రీ ఢేబర్

మద్రాసు, ఆగస్టు 6—తిరువేంద్రంనుంచి ఢిల్లీకి వెళ్ళుతున్న కాంగ్రెసు మాజీ అధ్యక్షుడు శ్రీ యు. ఎన్. ఢేబర్ నిన్న సాయంత్రం ఇక్కడ కొంతసేపు ఆగారు. శ్రీ సి. రాజగోపాలాచారినీ, మద్రాసు వ్యవసాయ మంత్రి శ్రీ పి. కక్కన్‌నూ కలుసుకొన్నారు. నిన్న సాయంత్రమే ఢిల్లీకి వెళ్లిపోయారు.

ఆంధ్రప్రదేశ్ ఫైర్ సర్వీసు వేలం నోటీసు

ఫైర్‌సర్వీసు మోటారుబండి ఎ. పి. క్యూ 765 చెవర్లెట్ 1940, కర్నూల్ ఫైర్‌స్టేషను ఆవరణలో 22—8—62 వ తేది 10—00 గంటలకు బహిరంగముగా వేలము వేయబడును. వేలము పరతులకు బండిని చూచుటకు కర్నూలు ఫైర్ ఆఫీసరుగారిని విచారించవచ్చును.

ఏ. ఆర్. మూర్తి,
రీజనల్ ఫైర్ ఆఫీసర్,
సదరన్ రీజియన్, అనంతపురం.

స్వాతంత్ర్యదిన అభినందనలు
పి. ఏ. రాజన్ & కో.
శ్రీకృష్ణ మైన మద్రాసు నశ్యం అండ్ ఆర్. ఎస్. సుగంధ ముక్కుపొడి తయారు చేయువారు.
REGD TRADE MARK
అరకోణం (N.A.Dt.) ఉమద్రాసు-1
SWASTIK.

మీకు నమ్మకమైన కాఫీపొడి కావాలంటే
పి.యస్.ఆర్. బ్రాండు కాఫీపొడినే ఎల్లప్పుడు వాడండి
పి.యస్.ఆర్. కాఫీ & వక్కపొడి MFG Co
పోస్టుబాక్సు నెం 173. విజయవాడ-1

ఏ ఆఫీసుకైనా, డ్రాయింగ్ రూముకైనా అందచందాలు చేకూర్చే ఫర్నిచర్
★
శ్రేష్ఠమైన సామగ్రి
అమోఘమైన పనితనం
అద్భుతమైన డిజైనులు
★
తయారు చేసినవారు:
చామరాజేంద్ర టెక్నికల్ ఇన్‌స్టిట్యూట్
మైసూరు



ఎంతో రుచిగా ఉంటుంది లాక్టవిటా
లాక్టవిటా ఎంతో రుచిగావుండే ఆదర్శమైన ఆహార పానీయం. ఇది పుష్టికరమైనదే కాక, ఆరోగ్యమును పెంపొందించి, హాయిగా నిద్రపట్టేంచును.
విటలోన్ రీసర్చి ఇన్‌స్టిట్యూట్ ప్రైవేట్ లిమిటెడ్, మద్రాసు - 21

'అనాసిన్'
అందలి నాలుగు మందులతో
నొప్పిని నివారించును
నరములను శమనపరచును
నీరసమును పోగొట్టును
జ్వరమును తగ్గించును

'అనాసిన్' వైద్యుని సురక్షితమైన ఔషధ నిర్ణయమునకు అనుగుణంగా కూర్చబడిన అందలి నాలుగు మందులతో నొప్పిని అతి వేగముగాను, పూర్తిగాను నివారించును. అనాసిన్ (1) తల నొప్పి, జలుబు, జ్వరము, పన్ను నొప్పి, ఒళ్లు నొప్పులను అతి వేగముగా నివారించును.
(2) నరముల పోటులను శమనపరచి — మీకు సౌఖ్యంగా విశ్రాంతి నిచ్చును.
(3) నీరసమును పోగొట్టును (4) జ్వరమును తగ్గించును. అనాసిన్ అందలి నాలుగు మందులతో నొప్పి నివారణకు చాలా మేలైనది.
'అనాసిన్'ను ఎల్లప్పుడూ ఇంట్లో వుంచుకోండి

* ఆరోగ్యకరంగా సీలుచేయబడినట్టి సిసాలో పేస్ పేకెట్లలో లభించును 2 బిళ్ళలు 13 న. పై. మాత్రమే





'అనాసిన్' చాలా మంచిది

Registered User: GEOFFREY MANNERS & CO. LIMITED



Printed and Published by S. V. Swamy B.A., on behalf of Andhra Prabha Limited and Printed at Andhra Prabha Press and published at Chittoor. Editor Neelamraju Venkataseshaiah.

Regd. No. A-4
ANDHRA PRABHA, CHITTOOR.
సంపుటి : 25 — సంచిక : 226
4 పేజీలు వెల : 7 నయాపైసలు
చిత్తూరు : శనివారం
18-8-1962

THE LARGEST CIRCULATED TELUGU DAILY ★ ★

ఆంధ్రప్రభ

ఎడిటర్: నీలంరాజు వెంకట శేషయ్య 802499
SIMULTANEOUSLY PUBLISHED FROM CHITTOOR & VIJAYAWADA

దాచుకోటానికి వీలుగాని ధనం

రాయపూర్, ఆగస్టు 17— బిలాస్‌పూర్ జిల్లాలోని ఒక్క కమ్మరి కుండలో 3000 రూపాయల కరెన్సీ నోట్లను ఉంచి భూమిలో పాతిపెట్టాడు. జీవితమంతా కష్టించి ఆయన కూడబెట్టిన ధన మది. అయితే చెదపురుగులు డబ్బు రుచిని కనిపెట్టాయి. గతవారం అతడు కుండను బయటికి తీసి చూడగా నోట్లన్నింటినీ చెదపురుగులు తినివేశాయి.

ప్రయోజనకరమని తోస్తే రైల్వే మండలాల పెంపకం

రైలుప్రమాదాలపై చర్చలో లోక్‌సభలో మంత్రి వెల్లడి

అలసిఉన్న డ్రైవర్లచే రైళ్లు నడిపించేది లేదని ప్రకటన

ఢిల్లీ, ఆగస్టు 17—

వివిధ రైల్వే మండలాలలో (జోన్‌లలో) రైల్వే సిబ్బందికి పని తొందరల హెచ్చుతగ్గులు ప్రస్తుతం పరిశీలనలో ఉన్నవనీ, రైల్వే అధికారులు పనులు సమర్థంగా సాగేందుకు అవసరమని తోస్తే ప్రస్తుతం ఉన్న రైల్వే మండలాలను పునర్వ్యవస్థీకరించి ఎక్కువ మండలాలుగా విభజించ వచ్చుననీ, రైల్వే మంత్రి శ్రీ స్వరణ్‌సింగ్ నేడు లోక్‌సభలో రైలు ప్రమాదాలపై చర్చకు సమాధానం ఇస్తూ తెలిపారు.

డ్రైవర్లవంటి రైలు నడిపే పనివారలు ఏమాత్రం అలసి వున్నా ఇక వారిచే అప్పుడు పని చేయించరాదని రైల్వే అధికారులందరికీ ఉత్తర్వులు పంపినట్లు శ్రీ స్వరణ్‌సింగ్ వెల్లడించారు.

ఇటీవల అధికంగా జరుగుతున్న రైల్వే ప్రమాదాలపై చర్చకు సమాధానం చెప్తూ శ్రీ స్వరణ్‌సింగ్, రైలు ప్రమాదాలకు డ్రైవర్లు మొదలైన వారు అలసి ఉండటమే కారణమేకాదని ప్రమాదాలకూ దీనికీ సంబంధమే లేదని పరిశీలనలవల్ల విదితమైందని సమాధానమిచ్చారు.

అయినా రైలు నడకతో సంబంధించిన ఇంజను డ్రైవర్లు మొదలైన వారు అలసివుంటే మధ్య స్టేషన్‌లలో నైనా వెంటనే వారిని మార్చి విశ్రాంతి నిచ్చి కొత్తవారిని అక్కడినుంచి పనిలో పెట్టవలసిందిగా ఉత్తర్వులిచ్చినట్లు రైల్వే మంత్రి తెలిపారు.

ప్రమాదాలు జరగటం విషయంలో ప్రభుత్వం కూడా తీవ్రమైన ఆందోళనతోనే ఉన్నదనీ, తమ శాఖ తమ బాధ్యతను ఏమాత్రమూ తప్పించుకోకుండా ప్రమాదాల నివారణకు కావలసిన చర్యలన్నీ తీసుకొంటుందనీ రైల్వే మంత్రి హామీ యిచ్చారు.

అదనపు పనిగంటలకు అదనంగా అలవెన్సు లిచ్చే పద్ధతిని రైల్వే శాఖ యిప్పుడు పునః పరిశీలన చేస్తున్నదని, డ్రైవర్లు కొంత అదనపు సొమ్ము సంపాదించే ఆశతో రైళ్లను ఆలస్యంగా నడిపే విధానంలో పడకుండా, అదనపు అలవెన్సులు రైలు నడిచిన గంటలనుబట్టి కాక, రైలుపోయిన దూరాలనుబట్టి లెక్కవేసే విధానం ఆలోచిస్తున్నారనీ మంత్రి వెల్లడించారు.

రైల్వే మండలాలలో పని సౌకర్యాలకోసం రైల్వే సిబ్బంది యింకా సమర్థనీయంగా పని చేయటంకోసం రైల్వే మండలాలను పునర్వ్యవస్థీకరించ వలసిఉంటే అందుకు తప్పక ఆలోచించ గలమన్నట్లు మంత్రి హామీ యిచ్చారు.

హిందూస్తాన్ టైమ్సు విలేఖరి నిర్బంధం

రంగూన్ అధికారులచర్య

రంగూన్, ఆగస్టు 17—ఢిల్లీలోని "హిందూస్తాన్ టైమ్సు" పత్రిక విలేఖరి శ్రీ జి. ఎస్. భార్గవను రంగూన్‌లో అధికారులు మొన్న రాత్రినుంచి నిర్బంధంలో ఉంచారు. "భద్రత కారణాల" దృష్ట్యా వీరిని నిర్బంధంలో ఉంచినట్లు అధికారులు తెలియజేశారు.

ఉత్తర బర్మాలో పర్యటించి శ్రీ భార్గవ మొన్నరాత్రి ఇక్కడకు వచ్చారు.

హెచ్చరికలను పాటించకుండా శ్రీ భార్గవ బర్మా సరిహద్దు ప్రాంతాలకు వెళ్లి, అక్కడి విప్లవ ప్రభుత్వ వ్యతిరేకులైనవారితో రహస్యంగా మాట్లాడినట్టు, అందుచేత ఆతనిపై విచారణ జరిపేందుకు పోలీసులు నిర్బంధంలోకి తీసుకున్నట్టు విప్లవ ప్రభుత్వం ఒక ప్రకటన చేసింది. వీరిని నేటిఉదయం విడుదల చేశారు.

లారీ ప్రమాదంలో ముగ్గురి మృతి

ధన్‌బాద్, ఆగస్టు 17—క్రిందటి మంగళవారంనాడు గోవిందపూర్—ధన్‌బాద్ రోడ్డుపై ఒక లారీ ఒక చెట్టును ఢీకొన్న సందర్భంలో ముగ్గురు వ్యక్తులు మరణించారు.

కెయిరో, ఆగస్టు 17—అల్జీరియా నిన్న అరబ్‌లీగ్‌లో సంపూర్ణ సభ్యత్వాన్ని పొందింది. ఇరాక్ మాత్రం ఈ సందర్భంలో జరిగిన వోటింగ్‌కు రాలేదు. మిగతా అన్ని దేశాలు ఈ సభ్యత్వాన్ని అంగీకరించాయి.

ఖురాన్ గ్రంథాన్ని సంస్కరించడం తప్పు

ఆచార్య వినోబాభావేపై పాక్ పత్రికల దూషణ

కరాచీ, ఆగస్టు 17— పాకిస్తాన్ మీదుగా ఆచార్య వినోబాభావే జరుపనున్న పాదయాత్ర కార్యక్రమాన్ని క్రితంలో పాకిస్తాన్‌లోని నానా వార్తాసంస్థలు రాజకీయమైన అభ్యంతరాలు చూపుతూ వ్యతిరేకిస్తూ వచ్చి ప్రస్తుతం మతానికి సంబంధించిన అభ్యంతరాన్ని కూడా జోడిస్తున్నవి.

ఆచార్య వినోబా భావే పాకిస్తాన్‌లో తమ పాదయాత్ర కార్యక్రమంలో తమ వెంట "స్వయంగా సంస్కరించి, పునర్వ్యవస్థీకరించిన" పవిత్ర ఖురాన్ గ్రంథ ప్రతులను తీసుకొని రావటానికి ఉద్దేశించినారని పాకిస్తాన్ ప్రచురణా సంస్థ ఒకటి ప్రకటించిన వార్తను ఆధారంగా చేసుకొని పాకిస్తాన్‌లోని వార్తా సంస్థలు ఆచార్య వినోబా భావే పాదయాత్ర కార్యక్రమానికి మతానికి సంబంధించిన అభ్యంతరాలను తెలుపుతున్నారు.

ఈ విషయమై కరాచీ దిన పత్రిక ఒకటి పాకిస్తాన్ విదేశాంగ మంత్రి ఈ విధంగా చెప్పినట్లు వ్రాసింది. "స్వయంగా సంస్కరించిన, పవిత్ర ఖురాన్ గ్రంథాన్ని ఆచార్య వినోబా భావే తమ వెంట తీసుకొని రావాలనడం పూర్తిగా పొరపాటు. వారు అలా చేయకుండా చూడ వలసినదిగా పాకిస్తాన్ ప్రభుత్వం భారత ప్రభుత్వాన్ని కోరుతుంది."

పవిత్ర ఖురాన్ గ్రంథాన్ని సంస్కరించడం ఇస్లాం మతానికి ద్రోహం చేసినట్లేనని ఈ పత్రిక తన అభిప్రాయాన్ని వ్యక్తం చేసింది.

రోదసీ యాత్రికులకు నెహ్రూ శుభాకాంక్షలు

శాంతికి ఈ అభివృద్ధి దోహదంచేయాలని ఆకాంక్ష

ఢిల్లీ, ఆగస్టు 17— రష్యా రోదసీయాత్రికులకు ప్రధాని నెహ్రూ తన శుభా కాంక్షలను తెలిపారు. ఈ అభివృద్ధి శాంతి సాధనకే వినియోగం కావాలని కాంక్షిస్తూ, ఈ పరిస్థితులలో యుద్ధాలకు [illegible] అసందర్భమైనది కాగలదని అన్నారు.

మాస్కో రేడియో విజ్ఞప్తిపై ఈ సందేశాన్ని పంపుతూ "ఇద్దరు రోదసీ యాత్రికుల యానం అద్భుతమైనది. రోదసీయానంలో గొప్ప అభివృద్ధికి ఈ సంఘటన చిహ్నం. దీనిని బట్టి రోదసీయాత్రికులకే కాక, రష్యాలో శాస్త్రీయ విజ్ఞానం ఎంత అభివృద్ధి చెందినదో అర్థమవుతుంది" అని అన్నారు.

స్టాంపుల ముద్రణ

నికొలాయ్—పొపోవిచ్‌లు విజయవంతంగా రోదసీయానం ముగించిన సందర్భంలో వారి గౌరవార్థం కొన్ని స్టాంపులను రష్యా నిన్న విడుదల చేసింది.

ఉత్తరప్రదేశ్ శాసనసభ కాంగ్రెసు సభ్యులు

ఆరుగురిపై అభిశంసన

లక్నో, ఆగస్టు 17—ఈ నెల 13 వ తేదీన గుప్తా మంత్రివర్గంపై అవిశ్వాస తీర్మానాన్ని వోటుకు పెట్టినప్పుడు శాసన సభకు హాజరు కాని ఆరుగురు కాంగ్రెసు సభ్యులను సంజాయిషీ అడుగుతారని పార్టీ వర్గాల ద్వారా తెలిసింది.

ఆ రోజు అసలు తొమ్మిదిమంది కాంగ్రెసు సభ్యులు హాజరు కాలేదు. వారిలో సభాపతిని మినహాయించారు. ఆర్థికమంత్రి శ్రీ కమలాపతి త్రిపాఠీ సోదరుడు మరణించడం వల్ల రాలేక పోయారు. ఒక సభ్యురాలు కాన్పుకొరకై ఆస్పత్రిలో చేరినందున రాలేకపోయారు. మిగిలిన ఆరుగురిని సంజాయిషీ కోరుతారు.

జీవితభీమా సంస్థ విభజన కూడదు

లోక్‌సభలో శ్రీ భగత్ వివరణ

ఢిల్లీ, ఆగస్టు 17—

జీవిత భీమా సంస్థను వివిధ ప్రాంతాలకు చెందిన 4,5 సంస్థలుగా చీలదీయాలనే కోర్కెను ఆర్థికశాఖ ఉపమంత్రి శ్రీ బి. ఆర్. భగత్ నిన్న రాజ్యసభలో నిరాకరించారు.

జీవిత భీమా సంస్థ సమర్థవంతంగా లాభదాయకంగా పనిచేసేందుకు అలాంటి చర్య సహాయకారి కాదని అన్నారు.

1960 సంవత్సరానికి జీవిత భీమాసంస్థ నివేదికపై సభలో 2 గంటలసేపు జరిగిన చర్చ సందర్భంగా శ్రీ భగత్ అడ్డుతచ్చి మాట్లాడుతూ ప్రస్తుత ఏర్పాటు కొనసాగాలని ప్రభుత్వం నిర్ణయించడంలో సిద్ధాంత సంబంధమైన ఆలోచనలకన్నా కేవలం ఆచరణసంబంధమైన పరిస్థితుల ప్రకారం వ్యవహరించారని విశదీకరించారు.

అయినప్పటికి పోల్చితగిన ప్రమాణాలను బట్టి భీమాసంస్థ క్రింద వివిధ శాఖల కృషిలోని గుణదోషాలను నిర్ణయించే నిమిత్తం వాటిమధ్య పత్స్పర్ధ పోటీ పెంపొందించడం అవసరమని శ్రీ భగత్ అంగీకరించారు. ఇందు నిమిత్తం భీమా సంస్థ విధులను వికేంద్రీకరించి రోజువారీ వ్యవహారాలలో శాఖలకు ఎక్కువ అధికారాలు యిచ్చేందుకు చర్యలు తీసుకొంటున్నట్లు చెప్పారు. వ్యాపారరంగంలోని పోటీలాంటి పోటీ జీవిత భీమా వ్యాపారాన్ని జాతీయం చేయడంలోగల ఉద్దేశ్యాన్ని సాధించేందుకు తోడ్పడదని పేర్కొన్నారు. పోగా అవరోధంగా ఉండవచ్చునని అన్నారు.

చర్చ వివరాలు

శ్రీ వి. కె. ధోర్దియా (జనసంఘం) చర్చ ప్రారంభిస్తూ బూటకపు భీమా వ్యాపారం పాలసీలు గడువులోగా రద్దుకావడం ఎక్కువ అవుతున్నట్లు, పాలసీ దార్లకు డబ్బు చెల్లించడంలో అతి జాగు జరుగుతున్నదని విమర్శించారు.

శ్రీ ఎం. ఎస్. గురుపాదస్వామి (ప్రజాసోషలిస్టు) జీవిత భీమా సంస్థను 4, 5 స్వతంత్ర సంస్థలుగా చీలదీయాలని లేదా కొంత స్వాతంత్ర్యంతో కూడిన సంస్థలతో సమాఖ్యవంటి సంస్థగా రూపొందించాలని కోరారు. జీవిత భీమా సంస్థ కొత్త వ్యాపారంలో నూటికి 46 పాళ్ళు గ్రామీణ ప్రాంతాలకు చెందినదనే అంశంపై ఆయన సందేహం ప్రకటించారు. శ్రీ బి. ఎస్. భార్గవ (కాం) గ్రామీణ ప్రాంతాలలో జీవిత భీమా వ్యాపార ప్రగతి సంతృప్తికరంగా లేదని అన్నారు.

శ్రీ పి. ఎ. సాలమన్ (కమ్యూ) జీవిత భీమా సంస్థ తనఖా బుణపథకాలను గ్రామీణ ప్రాంతాలతో సహా యావత్ దేశానికి వర్తింపచేయాలని అన్నారు. సాధారణ భీమా వ్యాపారం కూడా జాతీయం చేయాలని కోరారు.

పలువురు సభ్యులు భీమాసంస్థ పెట్టుబడుల విధానాన్ని తనఖా విధానాన్ని విమర్శించారు. మరి కొందరు మితిలేని ఖర్చు వల్ల ఖర్చులు పెరిగిపోతున్నట్లు భావించారు.

పార్లమెంటు పరిశీలన

జీవిత భీమా సంస్థ కార్యకలాపాలపై పార్లమెంటు పరిశీలనకు అవకాశాలు విస్తృతం చేయాలనే కోర్కెకు శ్రీ భగత్ సమాధానమిస్తూ సముచిత స్థాయిలో యీ విషయాన్ని అతి జాగ్రత్తగా పరిశీలించినట్లు చెప్పారు. ప్రభుత్వ సంస్థలపై పార్లమెంటు పరిశీలన అవకాశాలను పరిశీలించేందుకు త్వరలో పార్లమెంటు సభ్యులతో ఒక సంఘం నియమించ దలచినట్లు వెల్లడించారు.

భీమాసంస్థ ఖర్చులు చాలవరకు తగ్గిపోయినట్లు వివరించారు. మరికొంత తగ్గించాలని ప్రభుత్వం కోరుతున్నట్లు చెప్పారు.

హిందూస్థాన్ సూపర్సోనిక్ విమానాలకు రష్యన్ ఇంజన్లు

ఒడంబడిక కుదిరినట్లు లోక్‌సభలో రక్షణ మంత్రి వెల్లడి

ఢిల్లీ, ఆగస్టు 17—బెంగళూరు హిందూస్థాన్ ఎయిర్‌క్రాఫ్ట్ కర్మాగారం తయారుచేసే సూపర్ సానిక్ (శబ్దాన్ని మించిన వేగంతో పోయేవి) విమానాలకు ఆ విమానాలపై ఇంజన్లు తయారుచేసి ఇచ్చేందుకు సోవియట్ ప్రభుత్వంతో ఒడంబడిక కుదుర్చుకొన్నట్లు రక్షణ మంత్రి శ్రీ వి. కె. కృష్ణమీనన్ నేడు లోక్‌సభలో శ్రీ డి. సి. శర్మ ప్రశ్నకు సమాధానంలో తెలిపారు.

హిందూస్థాన్ మార్కు 2 యుద్ధ విమానాలకు ఈ ఇంజన్లు అమరుస్తారని శ్రీ మీనన్ వివరించారు. వీటి నిర్మాణం 1963 లో ప్రారంభం కాగలదన్నారు.

బ్రిటిష్ సంస్థ ఇంజనులు సరఫరా చేయ్యటానికి నిరాకరించినందువల్ల బెంగుళూరులో సూపర్ సానిక్ విమానాల తయారీలో జాప్యం ఉంటుందా అన్న ప్రశ్నకు "పెద్ద ఆలస్యం ఏమీ ఉండదు. అని మార్కు 2 విమానాలకు అమర్చేవి. ఈలోగా మనం మార్కు 1 విమానాల దశ దాటవలసి ఉంటుంది" అని మీనన్ జవాబు చెప్పారు. బ్రిటిష్ కంపెనీతో బేరం చెడిందనీ అందువల్ల కొంచెం కష్టం కలిగినమాట నిజమేననీ మీనన్ అంతకుముందు తెలిపారు.

పాకిస్తాన్ సైనికులు తిరిగి స్వదేశం పోవటాన్ని పాకిస్తాన్ సైన్యాలు నిరోధిస్తున్నవా అన్న ప్రశ్నకు, "పాకిస్తాన్ ఎందుకలా చేస్తున్నదో తెలియదు గాని సరిహద్దు ఒడంబడికను ఉల్లంఘించినదన్న మాట వాస్తవం. ఈ విషయంలో పాకిస్తాన్‌కు అభ్యంతరం తెలిపిఉన్నాం" అని చెప్పారు.

అస్సాం సహాయ మంత్రిగా శ్రీ మాన్సింగ్ సంగ్మా

షిల్లాంగ్, ఆగస్టు 17— అస్సాం మంత్రివర్గంలో సహాయ మంత్రిగా శ్రీ మాన్సింగ్ సంగ్మా నిన్న ఇక్కడ రాజ్యభవన్ వద్ద ప్రమాణ స్వీకారం చేశారు.

దీనితో చాలిహా నాయకత్వం క్రింద ఉన్న అస్సాం మంత్రి వర్గంలో మొత్తం 10 మంది మంత్రులూ, ముగ్గురు సహాయ మంత్రులూ, ముగ్గురు ఉపమంత్రులూ, ఒక పార్లమెంటరీ కార్యదర్శి ఉన్నట్లయింది.

వరద బాధితులకు రష్యా రెడ్‌క్రాస్ విరాళం

ఢిల్లీ, ఆగస్టు 17—అస్సాం, బీహారు రాష్ట్రాల వరదబాధితుల సహాయార్థం రష్యా రెడ్‌క్రాస్ సంఘం నేడు ఇక్కడ భారత రెడ్‌క్రాస్ సంఘం అధ్యక్షురాలు శ్రీమతి రాజకుమారి అమృత్ కౌర్‌కు 10 వేల రూపాయల చెక్కును సమర్పించింది.

ఎరువుల సమృద్ధి

మూడవ ప్రణాళికలో ఎరువుల ఉత్పత్తిలో లక్ష్యం సాధించగలమనే తోస్తున్నదని భారీ పరిశ్రమల మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం శ్రీ కె. దేవ్ తదితరుల ప్రశ్నలకు సమాధానంగా తెలిపారు. ప్రణాళికలో 8 లక్షల టన్నుల నత్రజని ఎరువులూ 4 లక్షల టన్నుల భాస్వరం ఎరువుల ఉత్పత్తి లక్ష్యంగా పెట్టుకొన్నట్లు వివరిస్తూ ప్రభుత్వ రంగంలో ఒక్కటి మినహా తక్కిన ఎరువుల కర్మాగారాలన్నింటికీ విదేశీ మారకద్రవ్యం లభించినదనీ, ప్రైవేటు వ్యాపారస్థులు కూడ విదేశాలతో చేసుకొంటున్న బేరాలు మరో ఆరునెలల్లో ఫలప్రదం కావచ్చుననీ మంత్రి తెలిపారు. ప్రభుత్వ రంగంలో ఎరువుల కర్మాగారాలకు బ్రిటన్, జపాన్, అమెరికా, పశ్చిమ జర్మనీలు ఇచ్చే బుణాలు వినియోగిస్తున్నామని, ప్రైవేటు వ్యాపారుల బేరాలకు అమెరికా, కెనడా, హాలండ్‌ల మారకద్రవ్యాలు వాడగలమని శ్రీ సుబ్రహ్మణ్యం తెలిపారు.

ప్రభుత్వోద్యోగులకు ఐ. ఎ. యస్. పరీక్షలు

ఆయా ప్రభుత్వ శాఖలలో పనిచేస్తున్న క్రింది ఉద్యోగులను కూడా ఐ. ఎ. యస్. ఉద్యోగాల ఎన్నికకు, పరిమితంగా పోటీపెట్టి తీసుకోగలందుకై, ఒక పరీక్ష ఏర్పరిచే అవకాశాన్ని ప్రభుత్వం ఆలోచిస్తున్నట్లు, హోం మంత్రి శ్రీ లాల్ బహదూర్ నేడు లోక్‌సభలో శ్రీయుతులు సురేంద్ర పాల్‌సింగ్, భక్తదర్శన్‌ల ప్రశ్నలకు సమాధానంగా తెలిపారు.

ఈ పథకం దాదాపు కేంద్ర వేతన సంఘం చేసిన సిఫార్సులకు అనుగుణంగానే అమలు జరుగగలదని మంత్రి వివరించారు.

ఇప్పుడు ఐ. ఎ. యస్. పోటీ పరీక్షలు, అఖిల భారత స్థాయిని, యూనియన్ పబ్లిక్ సర్వీసు కమిషన్ ఆధ్వర్యాన జరుగుతున్నవి. ప్రభుత్వం సంకల్పించిన పరీక్షలు కూడా యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహిస్తుంది గాని, కేవలం ఆయా శాఖలలో ప్రభుత్వ ఉద్యోగాలలో ఉన్నవారికి మాత్రమే వీటిని పరిమితం చేస్తారు. ఈ రీత్యా ఆయా శాఖలలో పనిచేస్తున్నవారికి ఐ. ఎ. యస్. ఉద్యోగాలలోకి ప్రమోషన్ అవకాశం లభిస్తుంది.

పాక్ విమానాలచే సరిహద్దు అతిక్రమణ

గత మూడు మాసాలలో పాకిస్తాన్ విమానాలు ఏడుసార్లు భారత సరిహద్దును అతిక్రమించి మన భూభాగంలోకి ఎగిరినట్లు రక్షణ మంత్రి శ్రీ వి. కె. కృష్ణమీనన్ తెలిపారు. వీటిలో మూడు కాశ్మీర్ యుద్ధవిరమణ రేఖ ప్రాంతంలోనూ మరి నాల్గు ఇతర దేశాలలోనూ జరిగినవని చెప్పి వీటి విషయంలో పాకిస్తాన్ ప్రభుత్వానికి అభ్యంతరం తెలిపామన్నారు.

త్రిపుర సరిహద్దున సైనిక అధికారం

త్రిపుర సరిహద్దున పాకిస్తాన్ తన సైన్యాలను అధికంగా మోహరించ ప్రారంభించిన మీదట సరిహద్దున సర్వాధికారం సైన్యాలకు అప్పచెప్పామనీ, అయితే భారత సైన్యాలు ఇంకా అక్కడికి చేరలేదనీ ఈలోగా అస్సాం రైఫిల్ దళాలనే వృద్ధిచేసి సరిహద్దున చేర్చామనీ, రక్షణ మంత్రి శ్రీ మీనన్ నేడు లోక్‌సభలో శ్రీ భక్తదర్శన్ ప్రశ్నకు సమాధానమిచ్చారు.

త్రిపురాలో అక్రమంగా ప్రవేశించిన పాకి

కటాంగాకు సమితి హెచ్చరిక

కటాంగాదళాల దాడి ఆపనిచో సమితి జోక్యం తప్పదని

ఎలిజబెత్‌విల్లీ, ఆగస్టు 17—కటాంగాలోని ఉత్తరభాగంలో కటాంగా దళాల దాడిని వెంటనే ఆపుజేయాలని, అట్లా ఆపని పక్షంలో సమితి తనకు గల అవకాశాలన్నింటినీ ఉపయోగించి జోక్యం చేసుకొంటుందని సమితి నేడు కటాంగా ప్రభుత్వానికి హెచ్చరిక చేసింది.

కటాంగా విదేశమంత్రి, తాత్కాలిక అధ్యక్షుడు శ్రీ ఇవారిస్ట్ కింబాకు ఒకలేఖను పంపుతూ, కటాంగా దళాల దాడివల్ల మ్యుకాతో క్యాయో ప్రాంతంలో దౌర్జన్యాలు చెలరేగినవని అన్నారు. ఈ ప్రాంతం ఆల్బర్ట్‌విలీ, బాదోయిన్‌విలీల మధ్య ఉన్నది.

గత సెప్టెంబరు వరకు ఆల్బర్ట్‌విలీ కాంగో ప్రభుత్వ ఆధీనంలో ఉండేది. బాదోయిన్‌విలీ కటాంగా ప్రభుత్వ పాలనలో ఉంది.

ఈ సమితి లేఖపై సమితి కాంగో వ్యవహారాల ఉద్యోగి శ్రీ రాబర్ట్ గార్డనర్ సంతకం చేశారు.

బెంగాల్లో ఆగస్టు 15 న [illegible]ల ఖైదీల విడుదల

కలకత్తా, ఆగస్టు 17— భారత స్వాతంత్ర్యోత్సవదినం సందర్భంలో పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం ప్రసాదించిన శిక్షల తగ్గింపు మూలంగా రాష్ట్రంలోని వివిధ కారాగార వాసాల నుండి మొత్తం రెండు వేల మంది సాధారణ ఖైదీలు విడుదల పొందారు.

వీరు కాకుండా ఆలీపూర్ జైలు నుండి 25 మంది రాజకీయ ఖైదీలను కూడా విడుదల చేశారని ఒక ఉద్యోగి చెప్పారు. ఈ శిక్షల తగ్గిం[illegible]దీలు లాభపడ్డారు.

గత దశాబ్దం[illegible] శాతం అక్షరాస్యుల సంఖ్య వృద్ధి

తృతీయ ప్రణాళికలో 91 వేల ప్రాథమిక మాధ్యమిక పాఠశాలల స్థాపన

మద్రాసు, ఆగస్టు 17—

1951 నుండి 61 వరకు దేశంలోని అక్షరాస్యుల సంఖ్య 17 శాతంనుండి 24 శాతం వరకు పెరిగిందని ప్రణాళికా సంఘంలోని విద్యా వ్యవహారాల సభ్యుడు డా॥ ఎ. ఎస్. ఖోస్లా వెల్లడించారు.

నేడిక్కడ రాజాజీ భవనంలో, "ప్రాథమిక సాంఘిక విద్యలకు ప్రజా సహకారం" అనే అంశంపై ప్రారంభించిన ఏడు రోజుల జాతీయ సమ్మేళనానికి ప్రారంభోత్సవం చేస్తూ శ్రీ ఖోస్లా, తృతీయ ప్రణాళిక కాలంలో దేశం మొత్తంమీద ఇంకా 91 వేల ప్రాథమిక మాధ్యమిక పాఠశాలలను స్థాపించవలసి ఉన్నదని, 190 లక్షలమంది విద్యార్థులను ఎక్కువగా చేర్చుకోవలసి ఉన్నదనీ, దీనికిగాను 4 లక్షలమంది ప్రాథమిక మాధ్యమిక పాఠశాలల అధ్యాపకులు కావలసి ఉంటుందనీ అన్నారు.

పాఠశాలలకు వచ్చే బాలుర సంఖ్య కంటే బాలికల సంఖ్య ముఖ్యంగా ఆరునుండి పద్నాలుగు సంవత్సరాలమధ్య వయస్సుకు చెందిన వారిలో చాలా తక్కువగా ఉన్నదని అన్నారు. పిల్లల్లోనూ ఆరునుండి 11 సంవత్సరాల మధ్య వయస్సు బాలబాలికలకు విద్యాభ్యాసఅవకాశాలను కల్పించే విషయంలో అన్నికన్నా లోటు ఏదీ రాకుండా చూస్తారని తృతీయ ప్రణాళిక నివేదికలో హామీ నిచ్చారని అన్నారు.

బాలికలను పాఠశాలల్లో చేర్చే కార్యక్రమాన్ని విస్తృతం చేయాలనీ, అందుకు తల్లిదండ్రులు తోడ్పడాలనీ, అధ్యాపకుల సంఖ్యను ముఖ్యంగా ఉపాధ్యాయినుల సంఖ్యను ఎక్కువ చేయడానికి ప్రయత్నించాలనీ, మహిళలను ఈ అధ్యాపక వృత్తికి ఆకర్షించే పరిస్థితులను సృష్టించాలనీ అన్నారు.

విద్యార్థులను పాఠశాలల్లో నేర్పించే కార్యక్రమం, పాఠశాలాభవనాల నిర్మాణం, పేద విద్యార్థులకు మధ్యాహ్నభోజనం, పుస్తకాలు సహాయం చేయడం మొదలైన విద్యాభివృద్ధి కార్యక్రమాలను అమలు జరుపుటంలో సమాజం చేయవలసిన సహాయం చాల ఎక్కువగా ఉండటం అవసరమని కూడా శ్రీ ఖోస్లా నొక్కి చెప్పారు.

విద్యా పథకాల అమలుకై సమాజ సహాయాన్ని పొందడానికి చేసిన ప్రయత్నాల ఫలితాలు గత అయిదు సంవత్సరాలుగా ఎలా ఉన్నదీ ఈ సమ్మేళనంలో పర్యాలోకించి, విద్యాభివృద్ధి లక్ష్య సాధనకై చేసిన విద్యావకాశం విస్తృతీకరణపై దీని ప్రభావం మొత్తంమీద ఏవిధంగా ఉన్నదీ తెలుసుకోవాలని శ్రీ ఖోస్లా కోరారు.

నాగాలాండ్‌తో సహా దేశంలోని అన్ని ప్రాంతాలనుండి ఈ సమ్మేళనానికి మొత్తం 72 మంది ప్రతినిధులు వచ్చారు. ఈ సమ్మేళనంలో చర్చించే ముఖ్యాంశాలలో:—"పాఠశాలలకు సమాజం తోడ్పాటు, విద్యార్థులకు సమాజం తోడ్పాటు, సాంఘిక విద్యకు సమాజం తోడ్పాటు, సమాజం తోడ్పాటుకు సంబంధించిన వ్యవస్థాత్మకమైన అంశాలు" అనేవి ఉన్నాయి.

శ్రీ ఖోస్లా ప్రసంగిస్తూ, వృత్తివిద్యకు ప్రాముఖ్యాన్నివ్వనిచో దేశంలో నిరుద్యోగం ప్రబలుతుందనీ, ముఖ్యంగా 11 నుండి 14 సంవత్సరాల వయస్సులో ఉన్న విద్యార్థులకు మాధ్యమిక పాఠశాల విద్యతో విద్యాభ్యాసాన్ని ముగించుకొని తమ తమ వృత్తులలో ప్రవేశించ దలచుకున్నవారికి, వారివిద్యలో ఒక భాగంగా వారు అవలంబించబోయే వృత్తిలో కొంత నైపుణ్యాన్ని అలవడజేసి ఉన్నట్లయితే, వారికి అయిదేమ్మిదీ ఏదో ఒక స్వల్పకాలపు శిక్షణను ఇవ్వడం ద్వారా వారిని వారి వృత్తిలో ప్రవేశించడానికి అర్హులుగాచేసే అవకాశం ఉంటుందని అన్నారు.

జామ్‌నగర్, ఆగస్టు 17—నిన్న ఇక్కడ ఒక రంగస్థల నిర్మాణంలో గోడ కూలిపడిన ఫలితంగా 35 మంది కార్మికులు గాయపడ్డారు. వీరిలో 17 మందిని ఆస్పత్రిలో చేర్చారు. మిగిలిన వారికి చికిత్సచేసి పంపివేశారు.

అమ్మకంపన్ను విధింపు పునర్వ్యవస్థీకరణ

ప్రజాభిప్రాయ సేకరణకు డాక్టర్ లోకనాథం పర్యటన

(ఆంధ్రప్రభ ప్రతినిధి) హైదరాబాదు, ఆగస్టు 17:—

ఆంధ్రప్రదేశ్‌లో విధిస్తున్న అమ్మకంపన్ను విధానంలోని లోటుపాట్లను తెలుసుకొని భవిష్యత్తులో నూతన మార్పులు తీసుకురావటానికి జాతీయ ఆర్థిక పరిశీలకమండలి డైరెక్టర్ డాక్టర్ పి. యస్. లోకనాథం ఒక ప్రశ్నావళి పత్రాన్ని ప్రచురించారు. వారు జిల్లాలలోని వివిధ ప్రధాన కేంద్రాలలో పర్యటించనున్నారు.

పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ డాక్టర్ లోకనాథం ఈ క్రింది విధంగా అన్నారు: ఆంధ్రప్రదేశ్‌లో ప్రస్తుతం అమలులో ఉన్న అమ్మకంపన్ను విధానం అవిభక్త మద్రాసురాష్ట్ర చట్టాలు, అమ్మకంపన్ను విచారణ మండలి సిఫార్సులు (1956)ను పోలి ఉన్నవి. ఆంధ్రప్రదేశ్‌లో వ్యవసాయం ప్రధాన పరిశ్రమగా ఉన్నందున హెచ్చు పర్యాయములు విధించే అమ్మకం పన్నును ప్రవేశ పెట్టడం జరిగింది. నిర్దిష్టమైన మారకాలు గల సరకులపై ఆ తర్వాత అమ్మకంపన్ను విచారణ మండలి సిఫార్సుల ఫలితంగా ఒకే పర్యాయం విధించే అమ్మకంపన్నును ప్రవేశ పెట్టారు.

రాష్ట్ర అమ్మకంపన్ను చట్టం విధానాలను బట్టి చూస్తే ప్రభుత్వం అన్నిరకాల సన్నవ్యాపారులకు పూనుకున్న సన్నకారు వ్యాపారులనుంచి హెచ్చుగా రాబడి ప్రభుత్వానికి అందడం లేదు. ఒకే పర్యాయం విధించే అమ్మకంపన్నును ప్రవేశపెట్టినందున హెచ్చుగా పన్నులు ఎగవేతకు ఆస్కారం కల్గింది. పన్ను చెల్లించిన సరకు, చెల్లించని సరకును వేరు వేరుగా లెక్కచేయడానికి వీలులేక పోతున్నది.

అమ్మకంపన్నువల్ల రాబడి, పన్నుచెల్లింపు సౌలభ్యం, పరిపాలనా సౌలభ్యం, పన్నుల ఎగవేత నివారణ మొదలగు అంశాలపై సమగ్రమైన పరిశీలన జరుగవలసి ఉంది.

డాక్టర్ లోకనాథం సెప్టెంబరు 2 వ వారంలో విశాఖపట్నం, రాజమండ్రి, ఏలూరు, విజయవాడ, గుంటూరు, నెల్లూరు ప్రాంతాలలో పర్యటిస్తారు. అక్టోబరు 15 లోగా హైదరాబాదు, నిజామాబాదు, వరంగల్లు, కర్నూలు, ఆదోని ప్రాంతాలు దర్శిస్తారు.

అమ్మకంపన్నును పునర్వ్యవస్థీకరించబోయే ముందు వ్యాపారుల సలహాలను తీసుకోవటం జరుగుతుందని డాక్టర్ లోకనాథం హామీ యిచ్చారు.

కటాంగాపై ఆర్థిక ఆంక్షలు

సమస్యలు తీరవని త్షోంబే ప్రకటన

నైస్, ఆగస్టు 17—కటాంగాపై సమితి ఆర్థికమైన ఆంక్షలను విధించడంవల్ల కాంగో సమస్య ఎప్పటికీ పరిష్కారం కాదని కటాంగా అధ్యక్షుడు శ్రీ త్షోంబే అన్నారు.

అటువంటి చర్యలు కటాంగా జాతీయతను బలపరచడానికే ఉపకరిస్తాయి. కటాంగాలో ఉంటున్న యూరోపియన్లకు ఈ ఆంక్షలవల్ల ఇబ్బందులు కలుగుతాయి కనుక పరిస్థితి మరింత కష్టతరమవుతుందని అన్నారు.

జెనీవానుంచి యిక్కడికి వచ్చినప్పుడు ఒక విలేఖరితో శ్రీ త్షోంబే పై విధంగా చెప్పారు.

కాంగో సమస్యపై అమెరికా దృక్పథాన్ని వివరిస్తూ "తనకే ప్రయోజనం లేని ఒక ఆటను అమెరికా ఆడుతున్నది" అని అన్నారు.

"ప్రస్తుతం కాంగో ప్రధాని శ్రీ అదోలా ప్రతిపాదించినట్టు కాంగోకు ఫెడరల్ రాజ్యాంగం ఉండాలన్న విధానాన్ని కటాంగా ఎప్పుడూ సమర్థిస్తున్నది. క్లిష్టతను పరిష్కరించడానికి ఇదొక్కటే మార్గం."

"అన్ని రాజకీయ పక్షాలూ కలిసి ఈ పద్ధతిపై కాంగోకు ఒక రాజ్యాంగాన్ని ఏర్పరచడానికి శ్రీ అదోలా అంగీకరించినట్లయితే కాంగో సమస్య దాదాపు పరిష్కృతమయినట్టే."

"నేను జెనీవాలో రాజ్యాంగ విషయాలలో ఒక అంతర్జాతీయ నిపుణుని కలిసి వచ్చాను. కాంగో ఫెడరల్ రాజ్యాంగం చిత్తు ఏర్పరచ దలచినట్టు ఆరోపణలు జరిగిన సంఘంలో కటాంగా తరఫున వీరు మాట్లాడడానికి అంగీకరించారు" అని అన్నారు.

శ్రీ ఎన్‌క్రుమా విజ్ఞప్తి

కాంగోకు ఫెడరల్ రాజ్యాంగ విధానాన్ని తీవ్రంగా ఎదిరించమని శ్రీ అదోలాకు ఘనా అధ్యక్షుడు శ్రీ ఎన్‌క్రుమా ఒక విజ్ఞప్తిని పంపాడు.

సామ్రాజ్యవాదంవల్ల దెబ్బతిన్న ఆఫ్రికా దేశాలు తిరిగి కోలుకొనడానికి ఏకైక ప్రభుత్వాలు బలంగా నిలవాలని శ్రీ ఎన్‌క్రుమా అన్నారు.

"కాంగో ఐక్యతకు ఈ ఫెడరల్ రాజ్యాంగం పెద్ద అడ్డంకుగా నిలుస్తుంది. దేశ అభివృద్ధికి ఆటంకమవుతుంది" అని అన్నారు.

ఆంధ్రప్రదేశ్‌కు విద్యుత్ యంత్రాలు

కోటి రూపాయలు విదేశీమారకం విడుదల

ఢిల్లీ, ఆగస్టు 16— ఆంధ్రప్రదేశ్‌లో రెండు విద్యుచ్ఛక్తి యంత్రాగారాలు నెలకొల్పే నిమిత్తం దాదాపు కోటి రూపాయల వరకు విదేశీమారక ద్రవ్యం విడుదలచేసినట్లు నీటిపారుదల విద్యుచ్ఛక్తి శాఖ సహాయ మంత్రి శ్రీ ఓ. వి. అలగేశన్ నేడు లోక్‌సభలో శ్రీ జి. ఎల్లమందారెడ్డి ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

ఈ యంత్రాగారాల్ని స్థాపనవల్ల అదనంగా 20 మెగావాట్ల విద్యుచ్ఛక్తి లభ్యం అవుతుందని వివరించారు.

మైసూరు ప్రభుత్వ అభ్యర్థనపై ఆ రాష్ట్రానికి కూడా రెండు విద్యుత్ యంత్రాగారాలు మంజూరు చేసినట్లు శ్రీ అలగేశన్ ప్రకటించారు.

శ్రీ సంజీవరెడ్డి శ్రీ కామరాజు

చిత్తూరు ఆంధ్రప్రభ కార్యాలయ సందర్శన

చిత్తూరు, ఆగస్టు 17—ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి, మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ కామరాజు ఈ ఉదయం ఆంధ్రప్రభ కార్యాలయాన్ని సందర్శించారు. సంస్థ యజమానులు శ్రీ భగవాన్‌దాసు గోయెంకా అతిథులకు స్వాగతం చెప్పి, వారికి ముద్రణాలయం అంతాచూపి, వారి గౌరవార్థం అల్పాహార విందు చేశారు.

4 వేల తులాల దొంగ బంగారం స్వాధీనం

బొంబాయి నౌకాశ్రయంలో

బొంబాయి, ఆగస్టు 17—బొంబాయి నౌకాశ్రయంలో కస్టమ్స్ అధికారులు క్రిందటి మంగళవారం నాడు "ద్వారక" అనే స్టీమరు నుంచి 4 వేల తులాల దొంగ బంగారం స్వాధీనం చేసుకున్నారు. ఈ బంగారం ఎవరిదో తెలియదు. పర్షియన్ సింధు శాఖ రేవులనుంచి ఈ స్టీమరు వచ్చింది.

జమ్మలమడుగులో ముగ్గురి హత్య

ఒకరికి తీవ్రమైన గాయాలు

హైదరాబాద్, ఆగస్టు 17—

కడప జిల్లా జమ్మలమడుగులో జరిగిన గ్రామకలహాల మూలంగా ముగ్గురు మరణించారు. ఒకరికి తీవ్రమైన గాయాలు సంభవించాయని ఇక్కడికి వచ్చిన వార్తలవల్ల తెలుస్తున్నది. కలత జరిగిన స్థలంలోనే ఇద్దరు మరణించారు. మరొకరు ఆస్పత్రిలో మరణించినట్లు తెలుస్తున్నది. ఈ కొట్లాటలో ప్రేలుడు ఆయుధాలను కూడా ఉపయోగించినట్లు తెలుస్తున్నది. తీవ్రంగా గాయాలు తగిలిన నాల్గవ వ్యక్తి ప్రస్తుతం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. కలత కారణాలు ఇంకా తెలియలేదు. దర్యాప్తు జరుగుతూ ఉంది.

మొజాంబిక్‌లోని భారతీయులు

ఎప్పుడుపొమ్మంటే అప్పుడు దేశం విడిచిపోవాలట

లిస్బన్, ఆగస్టు 17— మొజాంబిక్‌లో నివసిస్తున్న భారతీయులందరూ స్థానిక అధికారులు ఎప్పుడు వెళ్ళిపొమ్మంటే అప్పుడు దేశం విడిచి పోవడానికి సిద్ధంగా వుండాలని నిన్న ప్రభుత్వం ఉత్తర్వు జారీచేసింది. భారతీయుల ఆస్తిపాస్తులను గురించి తెలుసుకొనేందుకు ఒక సంఘాన్ని నియమించారు.



సంగ్రహ ప్రకటనలు

నోటీసు

కర్నూలు డి. గిద్దలూరు తాలూకా, దద్దవాడ మజారా గుంద్రెడ్డిపల్లెలో వుండే కాల్వ రెడ్డి చిన్న కోటారెడ్డి కొడుకు రామక్రిష్ణారెడ్డికి యిటీవల సుమారు 6 నెలలనుంచి పిచ్చియెత్తి మనస్సు స్తిమితంలేక తానుచేయు పని తెలియని స్థితిలో తిరుగుచున్నాడు. అతనికి గొప్ప వెలచేయు స్థిర చరాస్తులు వున్నవి. అతనితో ఎవరైనా అప్పులు యిచ్చినచో యిచ్చినట్లు, పాత తేదీలు వేసి ప్రోనోట్లు వ్రాయించుకొన్నను. అతనితో స్థిరాస్తులు యేదైనా అన్యాక్రాంతంగా రిజిస్టరు దస్తావేజులు వ్రాయించుకొన్నను చెల్లవు. అతనికి ఒక కొడుకు, ఇద్దరు బిడ్డలు, భార్య వున్నారు. వీరి అనుమతి లేంది ఎవరున్ను వ్రాయించుకొనరాదు.

కర్నూలు, 6—8—62. కె. వెంకట్రమణ, అడ్వకేటు.

టెండరు నోటీసు

పి. నెం. 559 కోవెలకుంట్ల కో ఆపరేటివ్ మార్కెటింగు సొసైటీ లిమిటెడ్ వారి గోడౌను నిర్మించుటకు 22—8—62వతేది సాయంత్రం 3 గంటల వరకు సదరు ఆఫీసునందు రిజిస్టరైన కంట్రాక్టర్ల ద్వారా సీలువేసిన టెండర్లు ఆహ్వానించబడును. ఇతర వివరములు ఆఫీసునందు తెలుసుకొనవచ్చును. ఆదేరోజున హాజరుగానుండు కంట్రాక్టర్ల యెదుట టెండర్లు తెరువబడును. ఎస్టిమేటు మొత్తము రు. 23,276/—డిపాజిట్టు. మొత్తము రు. 1164/— డిపాజిట్టు మొత్తము మానేజరు గారికి చెల్లించి రశీదు పొందవలెను. టెండరు తోంట రశీదు జతపరచవలెను. సంఘము టెండర్లు అంగీకరించుటకు గాని, నిరాకరించుటకు గాని హక్కు కలిగియున్నది.

పాలకవర్గమువారి అనుమతిని
కోవెలకుంట్ల, 10—8—62. ఓ. రామసుబ్బారెడ్డి, ప్రెసిడెంటు.

టెండరు నోటీసు

కణేకల్లు పంచాయతీ

అనంతపురము జిల్లా, రాయదుర్గము తాలూకా, కణేకల్లు పంచాయతీ ఏరియాలోని నేసేపేటయందు వుండు స్త్రీల పబ్లిక్ పాయిఖానాను రిపేరిచేయుటకు 27—8—62 వ తేదీ సోమవారము 4 గంటలవరకు యీ పనుల నతకము చేసేవారిచే సీలువేసిన టెండర్లు కోరుకొనబడును. ఆదేరోజున సదరు టెండరు, సా. 4—30 గం.కు తెరువబడును. మిగతా వివరములు ఆఫీసు పనిచేయు కాలములో తెలుసుకొనవలయును.

పని వివరము:
1. నేసేపేట యందలి స్త్రీల పబ్లిక్ పాయిఖానా రిపేరి చేయుట.
2. ఎస్టిమేటు మొత్తము రు. 2190/—
3. ధరావత్తు కట్టవలసినమొత్తము రు. 110/-

కణేకల్లు, 13—8—62. ఎం. తిప్పయ్యనాయుడు, ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు, కణేకల్లు పంచాయతీ.

ప్రకటన

మేము శ్రీ కళ్యాణీ ఫిలింసు, రాజమండ్రి వారితో "గరల్స్ హాస్టల్" "మే హిందీలిగ్‌మేరే ఖోత్" అను రెండు హిందీ చిత్రములను సీడెడ్ ఏరియాలో డిస్ట్రిబ్యూషన్, ఎక్స్‌ప్లాయిటేషన్ మరియు ఎక్సిబిషన్ చేసికొనే హక్కులను పొంది వరుసగా 5 వ తేది ఫిబ్రవరి, 25 వ తేది ఏప్రిల్ 1962 తేదీలలో క్రమమయిన అగ్రిమెంటు వ్రాసుకొని యున్నాము. శ్రీ కల్యాణి ఫిలింసు వారివద్దనుండి గాని లేక వారి అనుమతిపొందిన లేక వారి రైట్సు ఇతరులకు అగ్రిమెంట్లు వ్రాసి ఇచ్చిన వారి వద్ద నుండి గాని సీడెడ్ ఏరియాకు ఎవరైనను రైట్సు కొనుటగాని, లేక డిస్ట్రిబ్యూషన్ చేయుటగాని, లేక ఎక్స్‌ప్లాయిటేషన్, ఎక్సిబిషన్ చేయకూడదు. అట్లు ఎవరైనను చేసిన ఎడల అట్టి వారిపైన మేము చేయబోవు సివిల్ మరియు క్రిమినల్ చర్యకు బాధ్యులగుదురు.

ఇందిరా ఫిలింస్ — కడప.

కావలెను

తిరుపతి మునిసిపాలిటీ

మునిసిపల్ హైస్కూలులో ఈ క్రింది ఉద్యోగములకు దరఖాస్తులు కోరబడుచున్నవి.
బి. ఏ., బి.టి. లేక బి.ఇడి. టీచర్లు.
జీతము—స్కేలు: 130—5—155—½—200—10—250. రు. 145/— జీతంపైన ప్రారంభింపబడును. అనగా అడ్వాన్సుగా 3 ఇంక్రిమెంట్లు ఇవ్వబడును. మరియు ఇతర అలవెన్సులు.
మీ దరఖాస్తుతోబాటు మీ సర్టిఫికేట్లను, ఇటీవల పొందిన 3 యోగ్యతా పత్రములు కూడ జతపరచి దిగువ సంతకందారుకు 25—8—62 లోపల చేరులాగున పంపవలెను. దరఖాస్తుదారు తన స్వంత ఖర్చుమీద ఇంటర్వ్యూకి పిలిచిన హాజరు కావలెను.

(సం.) బి. దేవపాలన, కమీషనర్,
మునిసిపల్ ఆఫీసు, తిరుపతి, 11—8—62.

శుభకృతునామ సంవత్సరం
శ్రావణ బహుళ విదియ
1962 ఆగస్టు 18, శనివారం
సూర్యోదయం: ఉ. 6—50 ని.లకు
పూర్వాభాద్ర: సా. 12—34 ని.లకు
వర్జ్యం: 40—26 ఘడియలకు పైగా

ఆంధ్రప్రభ
1962 ఆగస్టు 18, శనివారం

సరిహద్దు రక్షణ

ఉత్తర సరిహద్దు సమస్యపై జరిగిన లోక్‌సభ చర్చలో ప్రధాని నెహ్రూ ప్రతిపక్షాల అనుమానాలను పూర్తిగా విచ్ఛేదం చెయ్యగలిగారు. చైనాతో సంప్రతింపుల పేరట దేశగౌరవానికి భంగం కలిగించే పని యేదీ తాను చెయ్యబోనని ఆయన యిచ్చిన హామీ ఎల్లరికీ సంతృప్తి కలిగించింది. కాలి బూడిదైపోవడానికైనా ఒప్పుకుంటాము గాని, ఏ విధమైన అగౌరవానికి తల యొగ్గబోము—అని ఆయన కంఠోక్తిగా చాటి ప్రతిపక్షాల ఆదరాభిమానాలను చూరగొన్నారు.

ఈ సరిహద్దు సమస్య కేవల నెహ్రూ ప్రభుత్వ సమస్యకాదు. ప్రభుత్వ పక్షమైన కాంగ్రెస్ పార్టీకి మాత్రమే సంబంధించినది అంతకంటే కాదు. ఇది పార్టీ విభేదాల కతీతమైన జాతీయ సమస్య. ప్రభుత్వపక్షం ప్రతిపక్షాలు, అందరూ ఏకీభావంతో ఒక్కటిగా నిలిచి దేశసమైక్యాన్నీ ప్రతిఘటన శక్తినీ చాటవలసిన సమస్య లోక్‌సభ చర్చ పర్యవసానం ఈ శుభ పరిణామాన్నే సుస్పష్టం చేసింది.

ఉభయదేశాలమధ్య రాజీ సంప్రతింపులు కొనసాగడానికి వలసిన అనుకూల వాతావరణం సృష్టించే నిమిత్తం యిరువైపులా సైనికోపసంహరణం జరగాలని ప్రధాని నెహ్రూ పదే పదే చేస్తూ వచ్చిన సూచనను మరల తృణీకార భావంతో త్రోసి పుచ్చుతనే ఉభయదేశాల ప్రభుత్వోద్యోగులు తయారుచేసిన నివేదిక ప్రాతిపదికపై చర్చలు జరగాలని చేసిన ప్రతిపాదనకు మోసపోయే వారు యిక్కడ ఎవరూ లేరు. ఏలనంటే ఆ నివేదిక వాస్తవానికి రెండు నివేదికలు గాని ఒక్కటి కాదు. కేవలం విభిన్న దృక్పథాలతో ఎక్కడా పొంతన లేకుండా ఎవరికి వారు వేర్వేరుగా తయారుచేసిన ఆ నివేదికలు రాజీ సంప్రతింపులకు ప్రాతిపదికలు ఎలా కాగలుగుతాయి?

సైనికోపసంహరణ ప్రతిపాదనను చైనా ఆమోదించనంతవరకు ఏ రాజీ సంప్రతింపుల ప్రతిపాదనకు భారతదేశం సమ్మతించనేరదు. సమ్మతించి నందువల్ల ప్రయోజనం కూడా ఉండబోదు. చైనాను తృప్తిపరచడం కోసమని వేడుక సంప్రతింపులు జరిపి వృధాకాలయాపన చెయ్యడానికి భారతదేశం సిద్ధంగా లేదు.

మరి చైనా వారి దురాక్రమణతో ప్రస్తుతం ఉన్న మన భారత భూభాగాన్ని తిరిగి రాబట్టుకోడం ఎలాగా అనే ప్రశ్నకు సమాధానం కుదరవలసిఉన్న మాటనిజం. కాని ప్రధాని నెహ్రూ చెప్పినట్లు యిది చిటికెలమీద పరిష్కారమయ్యే విషయంకాదు. సరిహద్దులో మన బలాధిక్యతను క్రమేణా వృద్ధి చేసుకుంటూ సాధించవలసినది. ఆ పని భారత ప్రభుత్వం అప్రమత్తతతో చేస్తూనే ఉన్న దనడానికి సందేహంలేదు.

లడఖ్‌లో యింతకాలం మనం చేసిన సైనిక సన్నాహాల ఫలితంగా చైనా దురాక్రమణ విస్తృతి అరికట్టబడింది. కాలం గడిచిన కొద్దీ సరిహద్దులో మన రక్షణశ్రేణి మరింత బలపడక తప్పదు. ఈవిషయంలో ఎలాంటి ప్రమత్తతకూ తావియ్యకుండా తగిన చర్యలు భారత ప్రభుత్వం తీసుకుంటూ ఉండగలదని నెహ్రూ స్పష్టం చేశారు. సరిహద్దులో చైనా దురాక్రమణ ఉపసంహృతమయ్యే రోజు వచ్చే పర్యంతం యీ సన్నాహం యిలా అవ్యాహతంగా సాగిపోవలసినదే.

అయితే, ఈ లక్ష్యసిద్ధికి కొంత దీర్ఘకాలమే పట్టవచ్చు. ఎంతకాలంలో యీ కార్యం సాధించ గలిగామనికాదు ప్రశ్న. కార్యసిద్ధి పర్యంతం యేమరుపాటు లేకుండా తీవ్రప్రయత్నం కొనసాగించడమే కావలసినది. ఈ విషయంలో ఇకమీద ఎటి లోపం జరగబోదనే విశ్వసించవచ్చు.

జాతీయ పతాకకు మూల పురుషుడు

స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా దేశమంతటా మొన్న జాతీయ పతాకోత్సవాలు జరిగాయి. ఢిల్లీ మొదలుకొని పల్లెటూరి వరకు ఆబాల గోపాలం భారత ప్రజలు నూతన పతాక వందనోత్సవాలలో పాల్గొన్నారు.

జాతీయ పతాక దేశ స్వాతంత్ర్య చిహ్నమనీ, పతాక ప్రతిష్ఠను కాపాడడం ప్రతి భారతీయుని ధర్మమనీ, లక్షలాది దేశభక్తులు పతాక రక్షణకై అసమాన త్యాగాలు చేశారనీ మొన్నటి సభలో అందరూ విని ఉంటారు.

అయితే, జాతీయ పతాకగా నేడు యావద్భారత ప్రజల భక్తి శ్రద్ధలకు పాత్రమైన భారత జెండాకు మాతృకను సమకూర్చిన మూలపురుషు డొక ఆంధ్ర పుత్రుడనీ, అయనపేరు శ్రీ పింగళి [illegible] అదృష్ట వశాత్తూ [illegible] సమక్షంలోనే ఉన్నారని తెలిసినవా రెందరో ఉండరు.

90 వ పడిలో శ్రీ వెంకయ్యగారింకా సజీవులై మన కళ్ల ఎదుట ఉండడం నిజంగా ఆంధ్రుల అదృష్టమే. కాని, నిన్న విజయవాడలో పతాక వందనోత్సవ సందర్భంగా స్థానిక కాంగ్రెస్ నాయకులు శ్రీ తెన్నేటి చలపతి రావుగారు నుడివినట్లు వార్ధక్యంతో పాటు ఆ యోధాగ్రేసరుడు కఠోరమైన దారిద్ర్య బాధలను కూడా ఎదుర్కొంటున్నాడని విని కంట తడిబెట్టనివారు లేరు.

భారత పతాకను రూపొందించిన మూలపురుషుడు కొంత కాలం బందర్ జాతీయ కళాశాలలో అధ్యాపకుడు. భూగర్భ పరిశోధనలచే ఆంధ్రదేశ ఖనిజ సంపదకు సాయపడినవాడు. ఎన్నో విధాల దేశసేవకు తన జీవితాన్ని అంకితం చేసిన ఇట్టి బహుముఖ ప్రజ్ఞాశాలికి యితర దేశాలలో ప్రజలూ ప్రభుత్వం కూడా బ్రహ్మరథం పట్టేవారు.

ఇట్టి విశిష్ట వ్యక్తిని ఆకటి బాధకు గురికాకుండా కాపాడుకోగల ఔదార్యం ఆంధ్రులలో లేదా? అధికారంలో వున్న కాంగ్రెస్ ప్రభుత్వమైనా ఆ మాత్రం తన కర్తవ్యాన్ని గుర్తించదా? గతించిన దేశభక్తులకు గౌరవ చిహ్నాలను నెలకొల్పడం కంటే, బ్రతికి ఉన్నవారికి అన్నోదకాలకు లోటులేకుండా చూడడం మరింత మంచిది. ఇది మన పతాకే చిహ్నం.

మధ్య లావోస్‌లో అమెరికా జెట్ కాల్పులు

వియంటైన్, ఆగస్టు 17—గత మంగళవారంనాడు మధ్య లావోస్ ఉత్తర భాగంలో అమెరికా వైమానిక శాఖ ఎఫ్—101 జెట్ యుద్ధ విమానం కాల్పులు జరిపినట్లు జరిగిన ఆరోపణలపై అమెరికా రాయబార కార్యాలయం సైనికదళాలు పరిశీలనలు జరుపుతున్నాయి. జార్ పీఠభూమిలోని ఖాంగ్‌కే కార్యాలయంవద్ద ఈ జెట్‌ను తమ దళాలు కూల్చివేసినట్లు తటస్థ సైనిక నాయకులు చెప్పారు.

గర్భనిరోధక చికిత్సకు న్యాయశాస్త్ర అడ్డంకులు

కేంద్ర ప్రభుత్వ వైఖరిపై లోక్‌సభలో వివరణ

(ఎక్స్‌ప్రెస్ వార్తాసంస్థ)

ఢిల్లీ, ఆగస్టు 16—భారత ప్రభుత్వం ప్రారంభించిన గర్భ నిరోధక కార్యక్రమానికి ఎదురయ్యే న్యాయశాస్త్ర చిక్కులను గూర్చి ప్రభుత్వం తీవ్రంగా ఆలోచిస్తున్నది. కాని న్యాయశాస్త్ర సంబంధమైన అడ్డంకులతో నిమిత్తం లేకుండా రాష్ట్ర ప్రభుత్వాలు కుటుంబ నియంత్రణ మండలులు వాటి కార్యక్రమం కొనసాగించాలని భారత ప్రభుత్వం కోరింది.

సాంఘిక ఆర్థిక కారణాలకోసం గర్భ నిరోధక చికిత్స భారత శిక్షాస్మృతి క్రింద ఖచ్చితంగా న్యాయశాస్త్ర సమ్మతం కాదని పశ్చిమ బెంగాలు న్యాయశాస్త్ర సలహాదారుడు అభిప్రాయం ప్రకటించడంతో చిక్కు ఏర్పడినట్లు నేడు లోక్‌సభలో వెల్లడించారు.

ఈ విషయమై యితర సభ్యులతోబాటు స్వామి రామానందకూడా ఉప ప్రశ్నలు అడగడంవల్ల పరిస్థితి హుషారుగా ఏర్పడింది. స్వామి రామానంద ఉప ప్రశ్న అడిగేందుకు లేవగా గర్భ నిరోధక కార్యక్రమంలో స్వామి ఆసక్తి ఏమిటని ప్రశ్నించారు.

ఉప ప్రశ్నలకు ఆరోగ్యశాఖ ఉపమంత్రి డాక్టర్ రాజు సమాధానం చెబుతూ భారత శిక్షాస్మృతిలోని వి—29 సెక్షన్ ప్రకారం సిద్ధాంత సంబంధమైన లక్ష్యాలకోసం చేసే గర్భనిరోధక శస్త్రచికిత్స న్యాయశాస్త్ర విరుద్ధం కాదని అన్నారు. కాని 88—వ సెక్షన్ ప్రకారం రోగి లాభంకోసం అలాంటి శస్త్ర చికిత్సచేయడం న్యాయశాస్త్ర సమ్మతమేకాని సాంఘిక ఆర్థిక కారణాలకోసం అలాచేయడం న్యాయశాస్త్ర విరుద్ధం అని వివరించారు.

గర్భ నిరోధక కార్యక్రమాలు కొనసాగించవలసిందిగా కేంద్రం రాష్ట్ర ప్రభుత్వాలకు సలహా యివ్వడంలో యీ సమస్యను అవసరమైన ఎడల న్యాయస్థానాలలో తేల్చుకోవచ్చుననే నిర్ణయానికి వచ్చినట్లు డాక్టర్ యల్. యం. సింఘ్వీ ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

ప్రజలు అవసరమైనంత మంది పిల్లలకు మాత్రం కని తర్వాత బ్రహ్మచర్యం అవలంబించాలని స్వామీ రామానంద చెప్పగా సభ్యులు విరగబడి నవ్వారు.

బీహార్‌లో గండక్ నది వరద

35 గ్రామాలకు తీవ్రమైన దెబ్బ

పాట్నా, ఆగస్టు 16— బూర్హిగండక్ నదిలోని నీటిమట్టం ఇటీవలికాలంలో ఎప్పుడూ లేనంతగా ప్రమాదాన్ని సూచించే నీటిమట్టానికి పైన ఆరు అడుగుల ఎత్తుకు పొంగి, అప్పుడే సమస్తిపూర్ సబ్ డివిజన్‌పైన పడడం ప్రారంభించిందని మొన్న ఇక్కడికి అందిన వార్తలు తెలియజేశాయి.

దర్భాంగ్ జిల్లాలోని సమస్తిపూర్ తాలూకాలో, బిభూతిపూర్ ఫిర్కాలో ఉన్న మహతి గ్రామంవద్ద ఈ నది కట్టలు తెంచుకున్నదని కూడా తెలిసింది. ఇలా కట్టలు తెంచుకొని పారిన నీరు సమీపంలోని పంట పొలాలతో సహా చాలా ప్రాంతాన్ని వరదమయంగా చేసిందనీ, ఈ నీరు కొన్ని కొట్టాలలోనికి కూడా ప్రవేశించడంవల్ల దాదాపు 300 మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించవలసి వచ్చిందనీ తెలుస్తోంది.

దర్భాంగ్ జిల్లా అదనపు మాజిస్ట్రేటు శ్రీ ఎ. హబిబ్ వెంటనే మహతి గ్రామానికి వెళ్లి, బాధితుల సహాయ, రక్షణ కార్యక్రమాలను పర్యవేక్షణ చేస్తున్నారనీ, ఇంతవరకూ వరద బాధితులకు 500 మణుగుల ఆహారధాన్యాలను పంచిపెట్టారనీ తెలుస్తోంది.

సత్మల్‌పూర్, కిషన్‌పూర్, సాపున్నా, బుచౌలి గ్రామాలవద్ద ఈ నది కట్టలను వరదకు తట్టుకొని నిలిచేవిధంగా గట్టిపరిచారని తెలుస్తోంది.

ఒక దశాబ్దంగా ఏనాడూ రానంత పెద్ద పెట్టున ఏర్పడిన ఈ వరదల మూలంగా రోసెరా, హసన్‌పూర్ సమస్తిపూర్ తాలూకాలలోని 35 గ్రామాలు తీవ్రంగా దెబ్బతిన్నాయనీ, అధికారులు ఈ ప్రాంతాలలోని వరద బాధితులకు సహాయపడుతున్నారనీ తెలుస్తోంది.

రాజస్థాన్ కాంగ్రెసు సభ్యుల నేర విచారణ

మళ్లీ కొత్తగా జరిపించే సూచనలు

ఢిల్లీ, ఆగస్టు 16—రాజస్థాన్ కాంగ్రెసు శాసనసభలోని కొందరు సభ్యులు పార్టీకి వ్యతిరేకంగా పనిచేశారనే ఆరోపణలను గురించి శ్రీ ఖండూభాయ్ దేశాయ్ విచారించి సమర్పించిన నివేదికను ఆధారంగా పెట్టుకొని కొత్తగా మళ్లీ విచారణ జరుపడానికిగాను కాంగ్రెసు అధిష్ఠాన వర్గం ఒక విచారణ సంఘాన్ని నియమించవచ్చునని తెలుస్తోంది.

శ్రీ దేశాయ్ నివేదికలో క్రమశిక్షణా రహితంగా ప్రవర్తించినట్లు ఆరోపించబడిన తిరుగుబాటు కాంగ్రెసు నాయకుడు శ్రీ కుంభారాం ఆర్యా ఏడుగురు సభ్యుల క్రమశిక్షణా సంఘం సహా మేరకు పార్టీలోని తన ఉద్యోగాలకు రాజీనామాను పంపించారని తెలుస్తోంది.

శ్రీ కుంభారాం ఆర్యాకు వ్యతిరేకంగా చేయబడిన ఆరోపణల పునర్విచారణకు గాను మళ్లీ క్రొత్తగా విచారణ జరిపించాలని రాజస్థాన్‌లోని ఒక భాగం కాంగ్రెసు నాయకులు కోరారు.

గత రాజకీయ ఎన్నికలలో పార్టీ వ్యతిరేక కార్యక్రమాలలో పాల్గొన్నట్టు స్పష్టంగా అంగీకరిస్తున్న మాజీ ముఖ్యమంత్రి శ్రీ జైనారాయణ్ వ్యాస్‌పై అధిష్ఠాన వర్గం వారు ఏ చర్య తీసుకున్నదీ అధికారరీత్యా వెల్లడించడానికి అఖిల భారత కాంగ్రెసు సంఘం గానీ, అధిష్ఠాన వర్గం గానీ నిన్న అంగీకరించలేదు.

శ్రీ వ్యాస్‌ను ఆరుసంవత్సరాల కాలం కాంగ్రెస్ నుండి బహిష్కరించడానికి నిశ్చయించారని ఒక వార్తాసంస్థ వార్తను ఖచ్చితంగా తెల్పి చెప్పడానికి కూడా ఈ వర్గాల వారు నిరాకరించారు. ఈ విషయమై అధిష్ఠాన వర్గం నుండి తనకు ఎలాటి సందేశం అందలేదని శ్రీ వ్యాస్ చెప్పారు.

ఇంతకూ మళ్లీ క్రొత్తగా విచారణ జరుపాలన్న ప్రతిపాదన విషయమై ఒక నిశ్చయానికి వచ్చిన పెక్కుల అధిష్ఠానవర్గం శ్రీ వ్యాస్‌కు వ్యతిరేకంగా తీసుకొనవలసిన చర్యను నిర్ణయిస్తుందని విశ్వసనీయులు చెబుతున్నారు.

శ్రీ వ్యాస్‌పై తీసుకునే చర్య ఏమున్నటికైనా అది "అందరికీ ఒకే న్యాయం" అనే సూత్రాన్ని ఆధారంగా పెట్టుకొని ఉంటుందని అధిష్ఠాన వర్గం వారు చెప్పారు.

గోవా హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా శ్రీ దియాస్

పాంజిం, ఆగస్టు 16—గత ఫిబ్రవరి నెలలో గోవా హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తిగా నియమింపబడిన డా. అల్వారో దియాస్ మొన్న ఇక్కడి ప్రభుత్వ కార్యాలయం వద్ద గోవా గవర్నరు శ్రీ టి. శివశంకర్ ఎదుట గోవా హైకోర్టు శాశ్వత ప్రధాన న్యాయమూర్తిగా ప్రమాణస్వీకారం చేశారు.

అప్పరాజుపేట పంచాయతీ అధ్యక్షుని తొలగింపు

హైదరాబాదు, ఆగస్టు 17—కడపజిల్లా రాజంపేట తాలూకాలోని అప్పరాజుపేట పంచాయతీ అధ్యక్షుడు శ్రీ షేక్ షమీర్ బాషాను ఆగస్టు 20 నుంచీ ఆ పదవినుండి తొలగించాలని కర్నూలులోని పంచాయతీ రాజ్య డిప్యూటీ కమీషనరు ఆదేశించారు.

భారతదేశంలో రోదసీ పరిశోధన

2 భారీ పథకాలు పరిశీలనలో ఉన్నట్లు శ్రీ నెహ్రూ వెల్లడి

ఢిల్లీ, ఆగస్టు 16—భారతదేశంలో రోదసీ పరిశోధనకు రెండు భారీ పథకాలు పరిశీలనలో ఉన్నట్లు ప్రధాని నెహ్రూ రాజ్యసభలో శ్రీ ఛాబిల్‌సింగ్ చౌహాన్ ప్రశ్నకు ప్రాతినిధ్యంగా సమాధానం యిచ్చారు.

వీటిలో ఒకటి సమితి యాజమాన్యం క్రింద భారతదేశంలో భూ మధ్యరేఖ ప్రాంతీయ రాకెట్ల ప్రయోగాసౌకర్యాల స్థాపనకు సంబంధించినది. రెండోది అమెరికా జాతీయ విమాన యాన శాస్త్ర రోదసీ వ్యవహారాల సంస్థ సహకారంతో ఉపగ్రహాల ద్వారా వార్తాప్రసారాలకు ఒక పద్ధతిని వృద్ధిచేయడానికి సంబంధించినది.

అమెరికా సంస్థ సహాయంతో గ్రామ కిరణాల ఉపగ్రహం నుండి సాంకేతిక ధ్వనులు వినేందుకు అహమ్మదాబాద్‌లో ఒక పథకం నెలకొల్పినట్లు చెప్పారు.

ఇంతవరకు అంతర్జాతీయ రోదసీ పరిశోధక సంఘం నుండి సాంకేతిక సహాయం కాని ద్రవ్య సహాయంకాని లభించలేదని ప్రశ్నకు అలాంటి సహాయం కోరే ప్రతిపాదన కూడా లేదని శ్రీ నెహ్రూ చెప్పారు.

అదే సభ్యుడి ప్రశ్నకు విదేశాంగ శాఖ ఉపమంత్రి శ్రీ దినేశ్‌సింగ్ సమాధానం చెబుతూ ఉపగ్రహాలద్వారా వార్తాప్రసారం పద్ధతికి ఉద్దేశించిన ఒక పథకంలో పాల్గొనే ప్రతిపాదనను భారత ప్రభుత్వం పరిశీలిస్తున్నట్లు తెలియజేశారు.

కొరియా సమీపంలో తుపాను

16 మంది మాయం

సియోల్, ఆగస్టు 16—దాదాపు 165 మంది జాలరులు—దాదాపు 22 నావలను నడిపేవారు—ఒక వారం క్రితం సముద్రంలో లేచిన తుపానులో ఎక్కడికో కొట్టుకుపోయారని, కనిపించలేదని తెలుస్తోంది. వారంతా చనిపోయివుంటారని అనుకుంటున్నారు. సమాచార సంబంధాలు సరిగా లేనందువల్ల ఈ విషాదవార్త తెలియలేదు.

నాలుగు జెట్ విమానాలు ఒకేసారి కూలిపోయినవి

మెల్‌బోర్న్, ఆగస్టు 16—ఆరుగురు రాయల్ ఆస్ట్రేలియా విమానాల వైమానికులు నిన్న జరిగిన నాలుగు జెట్ విమానాల ప్రమాదాలలో మరణించారు. ఈ నాలుగు ఒక్క వరుసన ఆకాశయానం చేస్తుండగా ఈ ప్రమాదం జరిగింది.

సెప్టెంబరులో జరుగునున్న వైమానికశాఖ వారోత్సవాలలో ఒక వరుసలో పర్యటించే విన్యాసాలకు సిద్ధపడుతూండగా ఈ ప్రమాదం జరిగింది.

లండన్‌లో పట్టపగలు బందిపోటు

లండన్, ఆగస్టు 16—నిన్న లండన్ నగర మధ్యంలో పట్టపగలే దొంగలు ఒకనగలకొట్టును మెరుపుదాడిగా దోచుకుని 23,000 పౌనుల విలువగల రత్నాలను ఎత్తుకొని పోయారట.

ట్రంక్ టెలిఫోన్ కొత్త ఛార్జీలు

ఢిల్లీ, ఆగస్టు 16—ట్రంక్ టెలిఫోన్ కొత్త ఛార్జీలను రవాణా మంత్రి శ్రీ జగ్జీవన్‌రామ్ లోక్‌సభకు సమర్పించారు.

		రు. పై.
20 కిలోమీటర్లవరకూ		0—30
20 కి.మీ.	40 కి.మీ. వరకు	0—60
20	60	0—90
60	80	1—20
80	150	2—00
150	300	3—00
300	400	4—00
400	500	5—00
500	700	7—00
700	900	8—00
900	1100	9—00
1100		12—00

మా పేరుకూడా త్వరలో వినవస్తుంది

రష్యా రోదసీ విజయాలపై కెన్నెడీ వ్యాఖ్య

వాషింగ్టన్, ఆగస్టు 16—"రష్యా రోదసీ యాత్రలలో అద్భుత విజయాలు సాధించింది. ఈ దేశం ఆస్యంగా ప్రారంభించింది. మేము వెనుకబడ్డాం. మరికొంత కాలంవరకూ వారి కన్నా వెనుకబడే ఉంటాం. కాని, మేమూ ఒక మహాప్రయత్నంలో ఉన్నాం. త్వరలోనే అన్ని రంగాలతోపాటు రోదసీ రంగంనుండి కూడా మా పలుకుబడి వినబడుతుంది" అని అమెరికా అధ్యక్షుడు కెన్నెడీ, రష్యా ఇద్దరు మానవులను రెండు రోదసీ నౌకలలో అంతరిక్షంలోకి ఒకేసారి పంపటంపై అభినందిస్తూ వ్యాఖ్యానించారు.

అమెరికా విద్యల విధానం ఆర్థిక పరిస్థితులపై నిన్న టెలివిజన్ గోష్ఠిలో ప్రసంగిస్తూ అధ్యక్షుడు కెన్నెడీ పై మాటలు చెప్పారు.

ఫామోహానిలో హైందవుల వధ

మతానికి సంబంధంలేదని పాక్ ప్రభుత్వ ప్రకటన

ఢక్కా, ఆగస్టు 16—45 రోజుల క్రితం ఫామోహాని ప్రాంతంలో మారణాయుధాలు ధరించిన కొందరు అజ్ఞాత వ్యక్తులవల్ల అల్ప సంఖ్యాక వర్గానికి చెందిన నలుగురు సభ్యులు గాయపడి, తరువాత కొద్ది కాలానికే మరణించారనే వార్తను తూర్పు పాకిస్తాన్ ప్రభుత్వం నిన్న రాత్రి ఒక ప్రకటనద్వారా ధృవపరిచింది.

ఈ సంఘటన యావత్తూ గూండా చర్య యేననీ, దీనికి ఏ విధమైన మత విభేదం కారణం కాదనీ ఆ ప్రకటనలో తెలిపారు.

ఢిల్లీలో నాటుబాంబు ప్రేలుళ్ళు

కొందరిని అరెస్టుచేసినట్లు హోంశాఖ మంత్రి వెల్లడి

ఢిల్లీ, ఆగస్టు 16— దొంగచాటుగా నాటు బాంబులు తయారుచేయ పూనుకొన్న కొందరు వ్యక్తులను ఢిల్లీ పోలీసులు అరెస్టు చేశారని దేశీయాంగ శాఖ మంత్రి శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి నేడు లోక్‌సభలో తెలియజేశారు.

ఈ అరెస్టులూ, ఆగస్టు 14వ ఢిల్లీ నగరంలో జరిగిన ప్రేలుడు సంఘటనల విషయమై జరిగిన అరెస్టులూ పరస్పరంగా ఈ ప్రేలుడుల పరంపరకు కారకులెవరో, వారి ఉద్దేశమేమిటో తెలుసుకొనడానికి కొంత దాకా తోడ్పడవచ్చునని కూడా శ్రీ శాస్త్రి చెప్పారు.

ఇటీవల జరిగిన ప్రేలుడు సంఘటనలో విషయమై ఏడుగురు వ్యక్తులను అరెస్టు చేశారనీ, ఇందులో మువురినీ, ప్రేలుడు జరిగిన సందర్భంలో వారి ప్రవర్తన సందేహాస్పదంగా ఉండిన కారణంచేత లాంఛనప్రాయమైన నిర్బంధంలోనికి తీసుకొనడం జరిగిందనీ, వారి నివాసాలను కూడా సోదా చేశారనీ శ్రీ శాస్త్రి తెలిపారు.

అరెస్టు చేసిన ఈ వ్యక్తులపై పోలీసులు భారత ప్రేలుడు పదార్థాల చట్టంలోని అరవ అధికరణం క్రింద అభియోగాన్ని దాఖలు చేశారనీ, ప్రేలుడు సంఘటనను దర్యాప్తు చేసే నిమిత్తం ఇటీవల నియమించిన ప్రత్యేక సిబ్బందికి, మొన్న జరిగిన కొత్త ప్రేలుడు సంఘటనను దర్యాప్తు చేసే కార్యక్రమం కూడా అప్పజెప్పబడిందనీ, ఆగస్టు 14వ జరిగిన ప్రేలుడు వల్ల లభించిన అవశేషాలను పరిశీలించి, అభిప్రాయం తెలియజేసే నిమిత్తం ఆగ్రా నుండి ప్రేలుడు పదార్థాల ఇన్‌స్పెక్టర్‌ను ఢిల్లీకి పిలిపించారనీ శ్రీ శాస్త్రి వెల్లడించారు.

ఈ ప్రేలుడు సంఘటనలకు పోలీసులలోనే కొందరు కారకులై ఉండకూడదా? అని శ్రీ ప్రకాశ్‌వీర్ శాస్త్రి అడిగిన ప్రశ్నకు జవాబిస్తూ శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి తాము ఆ విధంగా భావించడం లేదని అన్నారు. నేరస్థులను కనుగొనడానికై పోలీసులు శాయశక్తులా కృషి చేస్తున్నారనీ, ఈ నేరాలకు ప్రభుత్వ వ్యతిరేకులైన మతోన్మాదులెవరో కారకులై ఉంటారనీ శ్రీ శాస్త్రి చెప్పారు.

పాక్షిక అణ్వస్త్ర విరమణ ఒడంబడిక

జనీవా సభలో ఇటలీ ప్రతిపాదన

జనీవా, ఆగస్టు 16—భూగర్భ పరీక్షలను మినహాయించి ఒక పాక్షికమైన అణ్వస్త్ర విరమణ ఒడంబడిక [illegible] జనీవా నిరాయుధీకరణ సభకు ప్రతిపాదించినది. భూగర్భ పరీక్షలకు సంబంధించిన సాంకేతిక, తదితర సమస్యల పరిష్కారం జరిగే లోపుగానే ఈ ఒప్పందం జరగాలని ఇటలీ సూచించింది.

రష్యా పంపిన రోదసీ నౌకలు ఆకాశంలో తిరుగుతున్నంతసేపూ క్రియాత్మకంగా అణ్వస్త్ర పరీక్షలను వాయిదా వేయాలని యునైటెడ్ అరబ్ రిపబ్లిక్ నిన్నటి సభలో కోరింది.

రష్యా, అమెరికా ప్రతినిధులు వెంటనే ఈ ప్రతిపాదనలపై ఏ సమీక్ష జరుపలేదు.

మాజీ ఫ్రెంచివలసల అప్పగింత పత్రాలు

లాంఛనప్రాయంగా సమర్పణ

ఢిల్లీ, ఆగస్టు 16— భారతదేశంలోని మాజీ ఫ్రెంచి పాలిత ప్రాంతాలఅప్పగింతకు సంబంధించిన పత్రాలను ప్రధాని నెహ్రూ, ఫ్రాన్స్ రాయబారి శ్రీ జీన్‌పాల్ గార్నీర్ నిన్న పరస్పరం ఇచ్చిపుచ్చుకున్నారు.

మాజీ ఫ్రెంచి పాలిత ప్రాంతాల అప్పగింత ఒప్పందంపై 1956 మే 28వ తేదీన ఢిల్లీలో సంతకాలు జరిగాయి.

లడఖ్ ద్వారా చైనా నూనె గొట్టాలు

భారతప్రభుత్వానికితెలియదని రాజ్యసభలో ప్రకటన

ఢిల్లీ, ఆగస్టు 16—భారత భూభాగమైన లడఖ్ ద్వారా చైనా వారు సింకియాంగ్ నుండి పశ్చిమ టిబెట్‌కు నూనెగొట్టాలు ఏర్పాటుచేసిన సంగతి భారత ప్రభుత్వానికి ఏమీతెలియదని విదేశాంగ శాఖ సహాయ మంత్రి శ్రీమతి లక్ష్మీ మీనన్ నేడు రాజసభలో శ్రీ యం. యస్. గురుపాదస్వామి ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

పాక్‌ను బలహీనపరచడమే భారతదేశ లక్ష్యం?

యుద్ధం చేస్తామని శ్రీ అయూబ్‌ఖాన్ ప్రకటన

కరాచీ, ఆగస్టు 16—ఏదోవిధంగా పాకిస్తాన్‌ను బలహీన పరచడమే భారతదేశ ప్రధాన లక్ష్యంగా కనుపిస్తున్నదని అధ్యక్షుడు శ్రీ అయూబ్‌ఖాన్ లాహోరులో ఒక బహిరంగ సభలో మాట్లాడుతూ అన్నారు.

భారతదేశ సైన్యాలు చాలాభాగం సరిహద్దు వద్దనే కేంద్రీకరించి ఉంచారని ప్రకటిస్తూ "మనపట్ల దుశ్చర్య తలపెట్టేదేశం చాలా కష్టనష్టాలను ఎదుర్కొనవలసి వస్తుంది. ప్రపంచ చరిత్రలో ఇంతవరకూ ఎప్పుడూ జరగని విధంగా మనం యుద్ధం చేస్తాము"—అని శ్రీ అయూబ్ హామీ యిచ్చారు.

కాశ్మీర్ సమస్య న్యాయబద్ధంగా పరిష్కారమయితేనే కాని భారత—పాకిస్తాన్ సంబంధాలు మెరుగు కావని శ్రీ అయూబ్ అన్నారు.

జుట్టుకి కంకరరాళ్ళు కట్టేస్తారు....

"సెంటిమెంటు" — ఎప్పుడొచ్చి పులిలాగా మీదకు ఉరుకుతుందోనన్న భయంవల్లగాని, లేకపోతే ఈ పాటికి సగం నరజాతి వానరజాతిగామారిపోయేది. ప్రజలు నివసించే ప్రాంతాలలో సగం రిజర్వు ఫారెస్టు క్రింద కేటాయించ వలసివచ్చేది అన్నా డొకాయన.

ఆయన మాటలో సత్యం లేకపోలేదు. కాని, సరిగ్గా అంచనా వేస్తే ఇప్పటికి సగం కాకపోయినా అందులో సగమైనా పావువంతైనా సెంటిమెంటును దిక్కరించే జనాభా బయలుదేరింది. కాకపోతే, పట్టణాల్లో నగరాల్లో ఈ విషయాలను పట్టించుకునే వారు తక్కువ గనుక, చిక్కులేదు. పల్లెల్లో ఏ కొంచెమైనా ఉంటే మాత్రమేం!

బస్సు దగ్గర నిలబడే జనంలో సగంమంది పైగా చిలుకు స్త్రీలుండవచ్చు. బస్సురాగానే అంతా ఒకే రీతిగా సీటుకోసం తాపత్రయపడుతూ ఎగబడవచ్చు. ...అది నిత్యసత్యం క్రిందే మారిపోతుంది. అదే ఏరోజోసం....ఒక స్త్రీ, ఒక పురుషుడూ దగ్గరగా నిలిచినా, నిలిచినా, పలుకరించినా శాస్త్ర సమ్మతంకానిపనిచేసినట్లే అవుతుంది. దానికిపైన ఎంతో చర్చ జరుగుతుంది.... చనుత్కారాలు దుగాడుకుపడ్తాయి. వెంటనే అనేస్తారు "సెంటిమెంటుకు విరుద్ధం...ఇలా అయితే సంఘం బాగుపడటం అబద్ధం" అని.

ఈ సెంటిమెంటుకూడా చాల విచిత్రంగా నడుస్తూ ఉంటుంది. ఒప్పుడు చదరంగంలో శకటపుదడక, ఒకప్పుడు సర్పపు నడక! ఒక స్త్రీ పట్నంతో ఎంతసేపు మాట్లాడినా ఫరవాలేదు అంటారు. బంధువుకాని ఆయన్ని పలుకరిస్తే యీంటి సెంటిమెంటు క్రింద జమకట్టి జట్టుకు కంకరరాళ్ళు వేలాడ కట్టడానికి ప్రయత్నిస్తారు. అయితే, జడల వ్యాతంగినా మార్చేస్తారు కాసేపట్లో.

జీవితంలో తప్పనిసరి అయిన విషయాలు వచ్చినప్పుడు సెంటిమెంట్లు తప్పుకుంటున్నాయి. ... ముప్పనాటి తినానికీ, సెంటిమెంటుకీ భేదం తేల్చి చెప్పడాని నాలా కష్టం! ముప్పనాడు అందరూ ప్రతివిషయాన్నీ సెంటిమెంటు క్రింద కులాగి, అక్కరలేని హడావుడి చేస్తూ వుంటారు.—

ఉంటే వరండాలో....

లేదా కిటికీలో....

స్త్రీలు పర పురుషునితో మాట్లాడ వలసి వస్తే తలుపు చాటుగానో, గోడచాటుగానో నిలిచి, మాట్లాడేవారు. ఒక్కొక్కప్పుడు ఏ అప్పల వాళ్ళో వచ్చి పిలిస్తే మగవాళ్ళే తలుపు చాటు నుంచి ఆడగొంతుకపెట్టి "వారింట్లో లేరు" అని చెప్పి పంపించివెయ్యండి కూడా జరుగుతూ ఉంటుంది—

ఈ రోజుల్లో అలాంటి భయాలేం లేవు. ఏ వంట చేసేటప్పుడో తప్ప తక్కిన సమయాల్లో ఆడవాళ్ళు చాలా మంది ఉంటే అరుగులమీద, లేదా వరండాల్లో, రెండూ లేకపోతే కిటికీల్లో ప్రత్యక్ష మవుతూ వుంటారు. ఎవరైనా వచ్చి "మీవారున్నారా?" అని చెపితే... లేరని చెప్ప తప్పుకోకుండా.........

ఇంటర్వ్యూకోసం వచ్చిన విలేఖరితో మాట్లాడినట్లు, వాడి పుట్టుపూర్వోత్తరాలన్నీ ఆరా తీసుకొని తమ ఆరాలన్నీ అతడికి చెప్పి.. అప్పుడు గాని "వెళ్ళిరండి" అనరు... ఆ తర్వాత అతనా డాగృహస్తుని కలుసుకొన్నప్పుడు "మొన్న మీయింటికి వచ్చాను.... మీ ఆవిడ మాట్లాడింది. నీకో ఆరురోజుల క్రింద అర్ధరాత్రి వేళ నుస్తీ చేసిందిటగా, అవిడే డాక్టరు వద్దకు వెళ్ళి మందు తెచ్చిందిటగా?" అంటాడు.

"తనలో భార్యలోగల చాకచక్యం, స్నేహ భావం, మిత్రుడికూడా తెలిసిందిగా అని ఆయనగారు ఎంతో సంతోషపడుతాడు గానీ, ఎవ్వరికంగా మాత్రం భావించడు. ఇంటికి వచ్చి 'ఎందుకిలా మాట్లాడావని' ఆవిణ్ణి మందలించడు.

సాల్టుకొటార్లల్లో ఉప్పులాగా సెంటిమెంటు పంట....

నాగరికత ఎంత ముందుకు పోతున్నా, 'సెంటిమెంటు'కోసం తాపత్రయపడేవారు కొందరున్నారింకా!...ముఖ్యంగా ఫిలిం పరిశ్రమలో 'సెంటిమెంటు' కోసం ఆరాటపడుతూ ఉంటారు. 'కథకోసం వెతుకుతూ, "రవంత సెంటిమెంటు లేదు మనకేం పనికి వస్తుంది" అని పుస్తకం అవతల పారేస్తూ ఉంటారు.

సెంటిమెంటు ఉంది గనుక, ఆ పిక్చరలా పోయింది .. ఎలా అయినా మన మామూలు సోషల్ పిక్చర్సు పనికిరావు.... ప్రతి వెయ్యి అడుగులకూ ఒకసారి సెంటిమెంటల్ టచ్ 'కావలి' అంటూ వుంటారు.

భర్త భార్యను తన్నటం, ఆమె పడిపోవటం, వచ్చి వెంటనే దుఃఖిస్తూ లేచి, ఆయన పాదాలు గట్టిగా పట్టుకొని "మీరు తన్నారని నా కేం కోపం లేదు.... తన్నినా, కొట్టినా నాకిష్టమే. నా క్కావలసిందల్లా మీ పాదాలు. (బూట్లతోసహా) వాటిని పూజించుకొనే అవకాశం నాకివ్వండి అంతేచాలు" అని విలవిలలాడిపోతారు. బయలుదేరి వెళ్లేవాడి పాదాలు పట్టుకు వదలరు...

"ఒక్కొక్క సందర్భంలో ఆ పాదాలు మాత్రం వేరుచేసి, అక్కడ పారేసిపోతే బాగుండును" అనిపిస్తూ ఉంటుంది. భర్త పిచ్చిపోయో, బలాదూర్లకు అలవాటుపడో కొంపకురాని సమయాల్లో ఆయన పాత చెప్పుల్ని పూజించే సాధు శీలులు కూడా చాలా మంది ఉంటారు.

ఇలాంటి ఘట్టాలు ఫిలిములలో "బాక్సు ఆఫీసుకు" వలలు.

ఎంత చెప్పినా వినకుండా కొట్టి పారిపోతుంటే.... ఒకప్పుడు వెనక నుంచి బ్యాక్ గ్రౌండు పాట వినిపిస్తుంది.

"అబలా! సాధుశీలా!....
ఎలాకన్నీరు?...
నీకేలా కన్నీరు?...
పతియే దైవము భారతనారికి!
గతిలేదమ్మ వేరెచటా!
కొట్టిన తిట్టిన
తలపై మొట్టిన....
మనసున మంటలు పెట్టిన
పతియే దైవము తల్లీ!....
బాధచెందకుము తల్లీ!
సహనమె సౌభాగ్యమునారికి
"ఆహా" యనవమ్మా
అప్పుడే లోకము.,..
అబలా! సాధుశీలా!
ఎలా కన్నీరు
నీ కేలా కన్నీరు......

ఇలా నడుస్తుందాపాట. ఇలాంటి స్థానాల్లో సాల్టుకొటార్లలో ఉప్పు పండినట్లు పండుతుంది సెంటిమెంటు..... అదే ప్రొడ్యూసర్లకు పంట....

సెంటిమెంట్లను అంట్లగిన్నెల్లాగా....

ఒకాయన ఎప్పుడు పిల్లల్ని ఎత్తుకు తిరుగుతూ ఉండేవాడు. భార్య హాయిగా రెస్టు తీసుకుంటూ ఉండేది. "ఏమండీ! ఎప్పుడూ మీరే పిల్లల్ని ఎత్తుకు తిరుగుతూ వుంటారేం" అంటే

ఏమిటోనండీ! వాళ్ళలో చెప్పలేనంత సెంటిమెంటు కనిపిస్తుంది నాకు! అందువల్ల వాళ్ళను వదల బుద్ధిపుట్టదు... పిల్లల్ని ఎత్తుకున్నప్పుడు మనం కూడా ఆటోమాటిక్‌గా సెంటిమెంటల్ బాడీస్‌గా మారిపోతాం" అంటారు.

అవివేకత్వంచేతో, అసమర్థతవల్లో, కొన్ని కొన్ని అవసరపు పనులు చేస్తూ కూడా వాటిని 'సెంటిమెంట్లు'అంటూ వుంటారు. ఆ సెంటిమెంట్లను ప్రతినిత్యం అంటగిన్నెలలాగా తోమి తొలిచి ఒక ప్రక్క పెడుతూ వుంటారు.

—రాపూరు.

రేడియో

(ఆదివారం, ఆగస్టు 19)
తెలుగులో వార్తలు :
ఉదయం 7; మధ్యాహ్నం 1-50
సాయంత్రం 7 గం
ఆంగ్లములో వార్తలు :
ఉదయం 8; మధ్యాహ్నం 1-30;
సాయంత్రం 9 గం.

హైదరాబాద్ (ఎ)

405.4 మీటర్లలో ఉదయం: 6—30 సుప్రభాత్, 6—35 భక్తిరంజని (విజయవాడనుండి రిలే), 6—55 కార్యక్రమ వివరణ, 7—00 తె. వా, 7—15 సంగీత శిక్షణ (విజయవాడనుండి రిలే), 7—30 అమరవాణి సంస్కృత కార్యక్రమం, 7—45 ప్రభావతి ముషీర్‌ఖయాల్, 8—00 ఆం. వా, 8—15 హిం. వా, 8—30 ఇండియన్ మార్చ్‌ట్యూన్స్, 8—35 సుబ్బ సంగీతము, 8—45 పిల్లలకు పాటలు, 9—00 ఐచ్ఛిక కేళియ, మధ్యాహ్నం: 12—30 చిత్రజనక్, 1—00 రంజిల్లి స్త్రీల కార్యక్రమం, 1—50 తె. వా, 2—00 వాతావరణ సూచన, ప్రాదేశిక్ సుగమ్ సంగీత్, 2—10 ఉర్దూలో వార్తలు, 2—20 బాలవినోదం పిల్లల కార్యక్రమం, 3—00 అభిమానం రేడియో సంక్షిప్త శబ్ద చిత్రం, సాయంత్రం: 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—15 నగరవాణి కార్యక్రమం, 7—00 తె. వా, 7—15 కలం—కూ—తాజ్ స్వీయకవిత (ఉర్దూ), 7—30 వాద్య బృందం, 8—00 చిత్రతీను, 8—30 ప్రభావతి ముషీర్‌ఖయాల్, 8—45 ఆంథోనీ మాథ్యూస్: వయొలిన్, 9—00 ఆం. వా, 9—15 ఉర్దూలో వార్తలు, 9—45 సుగమ్ సంగీత్: యుగళ్‌గాన్, 10—00 ప్రభావతి ముషీర్: ఖయాల్, 10—30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్ (బి)

60.12 మీటర్లలో ఉదయం: 8—30 షేక్ హుస్సేన్ సాహెబ్: క్లారినెట్ ఎస్. ఎల్. ఎస్. శాస్త్రి: వయొలిన్, పువ్వా సుబ్బారావు: మృదంగం, మధ్యాహ్నం: 2—10 శాస్త్రీయ సంగీతం టి. ఆర్. మహాలింగం: వేణువు, సాయంత్రం: 6—15 గ్రామస్థుల కార్యక్రమం, 7—00 తె. వా, 7—15 గ్రామస్థుల కార్యక్రమం, 9—15 ఆగస్టు ఈ: ఏలికాంతి ఉదాహరణాత్మక ప్రసంగం, విశ్వమూర్తి వరదరాజ అయ్యంగార్, 10—30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ :

357.1 మీటర్లలో ఉదయం: 6—30 శుభోదయం, 6—35 భక్తిరంజని: శివపంచాక్షరీ వక్షమాల, 6—55 ప్రసార తరంగిణి, 7—00 తె. వా, 7—15 సంగీత శిక్షణ, 7—30 అమరవాణి సంస్కృత కార్యక్రమం (హైదరాబాద్‌నుండి రిలే), 7—45 త్యాగరాజకృతినమూహ్నాయం ఎమ్. బాలమురళీకృష్ణ, 8—00 ఆం. వా, 8—15 హిం. వా, 8—30 పిల్లల కార్యక్రమం, మధ్యాహ్నం: 12—30 వయొలిన్ యుగళం, 1—00 లక్ష్మీశంకర్, 1—30 లలిత సంగీతం: ఎస్. పి. వరదరాజు, 1—50 తె. వా, 2—00 వాతావరణ సూచన, 3—00 రేడియో సంక్షిప్త శబ్ద చిత్రం (హైదరాబాద్‌నుండి రిలే), 4—00 వాతావరణ సూచన, సాయంత్రం: 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—15 గ్రామస్థుల కార్యక్రమం, 7—00 తె. వా, 7—15 గ్రామస్థుల కార్యక్రమం, 7—30 కల్పతరు: త్రిశూలం కోదిన పాటలు, 8—00 వేంకటేశ్వర్లు, లాల్‌గుడి జి. జయరామన్: వయొలిన్, కమలాకరరావు: మృదంగం (ఆదివారం విజయవాడలో జరిగిన కచేరీనుంచి కొన్ని భాగాలు), 9—00 ఆం. వా, 9—15 లలిత సంగీతం ఎస్. పి. వరదరాజు, 10—15 ప్రసంగం, 10—30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మద్రాసు (ఎ)

416.7 మీటర్లలో ఉదయం: 6—45 మంగళగానం, 7—00 వాద్యగోష్ఠి, 7—30 ఎమ్. ఎస్. సదాశివం, 8—00 మధురగీతం, మధ్యాహ్నం: 12—30 కీర్తనమాల, 1—00 హిందూస్థానీ సంగీతం, 1—30 గానమంజరి, 1—40 హిం. వా, 1—50 గీతమంజరి, 2—10 గోటువాద్యం, క్లారినెట్: నిలయ విద్వాంసులు, 2—30 రాజేశ్వర రఘురామన్, 4—00 వాతావరణ సూచన, సాయంత్రం: 5—30 ఎమ్. బాలసుబ్రహ్మణ్యం, 7—30 కె. హరిహర అయ్యర్: వీణ, 8—00 విమలా కృష్ణమూర్తి, 8—30 టి. ఆర్. పాపా: వయొలిన్, 9—00 కె. ఎం. గోవిందరాజపిళ్లై, 9—30 తమిళదేశపు జానపద గేయాలు, 9—50 మధురగీతం, 10—30 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

మద్రాసు (బి)

211—3 మీటర్లలో ఉదయం: 7—00 తె. వా, 7—15 సంగీతమంజరి, 8—00 ఆం. వా, మధ్యాహ్నం: 10—45 ఆటవిడుపు పిల్లల కార్యక్రమం, 1—00 వాద్యగోష్ఠి, 1—30 ఆం. వా, 1—50 తె. వా, 2—00 మధురగీతం, 2—10 పాపనాశర్ పిళ్లై కార్యక్రమం, 3—00 తేదియూర్ నారాయణస్వామి పి. ఎల్. వేదగిరి: వయొలిన్, రామ్యాడ్ రాఘవన్: మృదంగం, సాయంత్రం: 5—30 పాశ్చాత్య సంగీతం, 5—55 స్థానిక ప్రకటనలు (ఆంగ్లం), 6—00 ఆం. వా, 6—20 కదంబం, 7—00 తె. వా, 7—15 వాద్యగోష్ఠి, 7—40 వాద్య సంగీతం, 9—00 ఆం. వా, 9—45 పాశ్చాత్య సంగీతం, 10—30 ప్రసారసమాప్తి.

మద్రాసు (సి)

193.5 మీటర్లలో వివిధభారతి (రిలే)

60 శాతం విద్యార్థులు ఉత్తీర్ణులైన పాఠశాలలు

ప్రధానోపాధ్యాయులకు అదనంగా ఇంక్రిమెంట్లు

ఏలూరు, ఆగస్టు 17—పశ్చిమ గోదావరి జిల్లా పరిషత్తుకు సంబంధించిన పాఠశాలలో ఎస్. ఎస్. ఎల్. సి. పరీక్షలందు 60 శాతానికి పైగా విద్యార్థులు ఉత్తీర్ణులైన పాఠశాల ప్రధానోపాధ్యాయులకు అదనంగా ఒక ఇంక్రిమెంటు మంజూరు చేయాలని జిల్లా పరిషత్తు తీర్మానించింది.

ఉన్నతంగా ఉత్తీర్ణులైన విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు పంచి పెట్టాలని, పాఠశాలకు ఒక రోలింగ్ కప్పును కూడా ఏర్పాటు చేయాలని తీర్మానించుకొన్నారు.

ఈ ఏడు పశ్చిమ గోదావరిజిల్లా పరిషత్తువారు 8 ప్రాంతాలలో నూతనంగా మాధ్యమిక పాఠశాలను ఏర్పాటుచేశారు. 9 ప్రాంతాలలోని మాధ్యమిక పాఠశాలను ఉన్నత పాఠశాలలుగా అభివృద్ధి చేశారు.

స్వేచ్ఛా వ్యాపార మండల సమస్య

పరిశీలనలో ఉన్నట్లు రాజ్యసభలో వివరణ

ఢిల్లీ, ఆగస్టు 17—ప్రస్తుత ఆర్థిక పరిస్థితుల సందర్భంగా దేశంలో ఎక్కడ అయినా స్వేచ్ఛా వ్యాపార మండలం సృష్టించడం లాభదాయకంగా ఉంటుందా అనే విషయాన్ని వ్యాపార మండలి పరిశీలిస్తున్నట్లు అంతర్జాతీయ వ్యాపార శాఖ మంత్రి శ్రీ మనూభాయ్ షా నిన్న రాజ్యసభలో చెప్పారు.

శ్రీ బైరాగీ ద్వివేది ప్రశ్నకు శ్రీ షా సమాధానమిస్తూ రెండు నెలలలోగా కాండ్లా పథకంపై ప్రభుత్వ నిర్ణయం వెల్లడిస్తారని అన్నారు.

విషకలుషితమైన ఆస్ట్రేలియా గోధుమ

లోక్ సభలో మంత్రి వివరణ

ఢిల్లీ, ఆగస్టు 17—ఒక ఓడలో ఆస్ట్రేలియా గోధుమతోబాటు తీసుకొని వచ్చిన విషపూరిత ద్రవపదార్థం డబ్బా కారడంవల్ల 1108 టన్నుల గోధుమ విషకలుషితమైనట్లు ఆహార వ్యవసాయశాఖ ఉపమంత్రి శ్రీ ఎ. యం. థామస్ నిన్న లోక్‌సభలో ముగ్గురు సభ్యులు అడిగిన ప్రశ్నకు వ్రాతమూలకంగా సమాధానం చెప్పారు.

ప్రజాఋణం—480 పథకం క్రింద లభించే అమెరికా గోధుమ విషకలుషితం కాలేదని అన్నారు.

పెన్సిల్వేనియాలో రైలు ప్రమాదం: ఇద్దరి మృతి

కోట్స్‌విల్, ఆగస్టు 16—రేడియో ధార్మిక శక్తికి సంబంధించిన సామగ్రిని తీసుకుపోతున్న సరకుల రైలుకు ప్రయాణీకుల రైలు 14 వ తేదీన ఢీకొనడంవల్ల ఒక ఇంజను డ్రైవరు, ఫైర్‌మన్ చనిపోయారు.

రేడియో ధార్మిక సామగ్రిని మూడు పెట్టెలకు నిప్పంటుకొని భస్మమయిపోయాయి. కాని రేడియో ధార్మిక శక్తి మాత్రం ఉత్పన్నంకాలేదు.

విషపూరితమైన ఆహారం భుజించి 6 గురు మృతి

ఆల్కోనా, ఆగస్టు 16—నిన్న దాదోరి గ్రామానికి సంబంధించిన ఒక గ్రామంలో విషం కలిసిన ఆహారం భుజించి ఒక కుటుంబంలోని ఆరుగురు వ్యక్తులు మరణించినట్లు ఇక్కడికి వచ్చిన వార్తలనుబట్టి తెలుస్తున్నది. వారందరూ నిన్న రాత్రి పుట్టగొడుగులతో వండిన కూర, అన్నం భుజించి నిద్రపోయారు. ఉదయం అందరూ ప్రాణం పోయి, పడకలపై పడి ఉన్నారు.

న్యూగినియాలో 27 మందికి ఉరిశిక్ష

మోర్స్బీరేవు, ఆగస్టు 16—దాదాపు 20 మందిని చిత్రవధ చేసిన నేరానికిగాను నిన్న 27 మందికి ఇక్కడి న్యాయస్థానం ఉరిశిక్షలను విధించింది. మరి ఐదుగురుని నిర్దోషులని విడిచి పెట్టారు. 1961 జూన్‌లో గిరిజన ప్రాంతంలో (పాపువా ఆజాతం వద్ద) ఈ చిత్రవధ జరిగింది. దాడిచేసిన వారు, గ్రామీణులూ అంతా గిరిజనులే. వారిని 'కుకుకుకూలు' అని అంటారు.

హవార్న్స్ సెంటులు
స్వభావ సిద్ధమైన వాసనగంధి
హవార్న్స్, ప్రెడరిక్, మధుర-1.

ఇంక్ అనకండి...
క్వింక్
అని అడగండి!
చెల్‌పార్క్ కంపెనీ లిమిటెడ్
మద్రాసు 32.


రేణుకా పైపులు
* దీర్ఘకాల మన్నిక
* తేలిక మెకానిజం
* గ్యారంటీ ఇవ్వబడింది
* తక్కువ ధర
శ్రీ రేణుకా ఫౌండ్రి
గణపతి పోస్టు, కోయంబత్తూరు - 6

మీకు అవశ్యకం
ఫెన్సిక్
సురక్షిత బాధ నివారిణి
PHENSIC THE SAFE PAIN REMEDY
acts faster
తలనొప్పికి
బాధకు
జ్వరమునకు
ఫెన్సిక్ అతి వేగంగా పనిచేయును

28 సం॥ల అనుభవం
అనేకవేల మందికి బాగుచేసినాము
వరిబీజము (బుడ్డ) బోదబుడ్డవ్యాధులకు
ఆపరేషన్ లేకుండా బాగు చేయబడును.
వివరములకు:
రే అండ్ కొ (రిజిస్టర్డు)
ఆసుపత్రి, నయాబస్ డిపో వద్ద,
గౌలిగుడా హైదరాబాదు. ఫోను: 5870.


Edison
CHOKES * NIGHT LAMPS
BELLS * TRANSFORMERS
INDICATORS*IRONS
HOT PLATES*WATER HEATERS
GEYSERS * ETC.
NIGHT LAMPS
Designed to serve you for years
"ఎడిసన్" ఎలెక్ట్రికల్ అపయన్సెస్ ఖరీదు ఎక్కువైనా దీర్ఘ కాలం పనిచేయును. దేశమంతటా అమ్మబడుతున్నవి.
ఆంధ్రప్రదేశ్‌కు సోల్ రిప్రజెంటేటివ్లు
సెంట్రల్ ట్రేడింగ్ కంపెనీ,
3120, రాష్ట్రపతి రోడ్డు, సికింద్రాబాద్ (ఎ. పి.)

భారత ప్రభుత్వము
5 సంవత్సరాల - వడ్డీలేని బహుమతి పత్రాలు 1965
తీసుకోని బహుమతులు

1962 మార్చి 1వ తేదీన జరిగిన 7వ క్వార్టర్లీ డ్రాలో బహుమతిపొందిన, ఈ క్రింది నంబర్ల బహుమతి పత్రాలు కలవారు 1962 జూలై 20 వ తేదీవరకూ తమ బహుమతులను తీసుకోలేదు. అలాంటివారు ఏ ప్రధాన తపాలా కార్యాలయం (హెడ్ పోస్టాఫీసు)లో కాని, బహుమతిపత్రాలను విక్రయించే కార్యాలయంలోకాని తమకు బహుమతి రావలసివున్నదనే విషయాన్ని వ్రాతమూలముగా సమాచారం తెలుపవచ్చును.

విలువ రు 100

SERIES A
Prize Rs. 5,000/-
502910
Prize Rs. 1,000/-
009488 056730
Prize Rs. 500/-
017069 057183 058350 059149 062822
063129

SERIES B
Prize Rs. 5,000/-
019710 076167
Prize Rs. 1,000/-
021784 036479 045449 058713 073306
Prize Rs. 500/-
023035 044542 058451 068734 071009
071600 087595 090090

SERIES C
Prize Rs. 5,000/-
040117 050079
Prize Rs. 1,000/-
034967 047479
Prize Rs. 500/-
000196 061478 071868

SERIES E
Prize Rs. 10,000/-
038115
Prize Rs. 1,000/-
024770
Prize Rs. 500/-
028338

SERIES F
Prize Rs. 25,000/-
087307
Prize Rs. 10,000/-
066004
Prize Rs. 1,000/-
053104 083018
Prize Rs. 500/-
040018 087611

SERIES G
Prize Rs. 1,000/-
073775 076336
Prize Rs. 500/-
039477 040722

SERIES H
Prize Rs. 10,000/-
048155
Prize Rs. 5,000/-
028816
Prize Rs. 1,000/-
079014 098263
Prize Rs. 500/-
027312 042749 081088

SERIES J
Prize Rs. 5,000/-
008930 047042
Prize Rs. 1,000/-
048990
Prize Rs. 500/-
002905 011130 022882 048683

SERIES K
Prize Rs. 500/-
010283 025027

SERIES L
Prize Rs. 1,000/-
048351

SERIES M
Prize Rs. 1,000/-
087159 098334
Prize Rs. 500/-
003246 000714

SERIES N
Prize Rs. 500/-
064908

SERIES V
Prize Rs. 1,000/-
047976

SERIES W
Prize Rs. 500/-
032597 035831

విలువ రు 5

SERIES AA
Prize Rs. 500/-
220374 388233 398749 600839 713921
948787 890184 928966
Prize Rs. 100/-
437710 840456 548582 658279 701731
858735 962316
Prize Rs. 50/-
001272 013770 019951 033844 050833
052682 065923 073101 084098 091806
102295 123411 124078 136698 159663
162398 242934 252878 276061 293469
300594 302392 309810 319026 320696
353203 397991 414440 421249 434651
437036 440840 517808 545047 568464
571896 590236 590371 594015 608945
609222 609402 640432 651183 652304
653107 670352 684330 690325 701173
703793 722267 736615 765398 771237
791010 794176 809206 811397 813923
817873 837045 841501 843026 870639
894839 924307 924823 931129 937312
937635 940118 951579 952976 954834
981132 975054 983881 991231

SERIES AB
Prize Rs. 1,000/-
330580 565922 878916 913006
Prize Rs. 500/-
304970 457957 716992 815219 936111
Prize Rs. 100/-
806428 139375 211379 340785 359033

412428 723246 779515 731452 868203
Prize Rs. 50/-
012574 022843 022847 050279 098848
102505 115834 144846 158269 161139
185760 191728 213381 233309 251605
254032 254997 280173 265608 277145
292718 297029 306541 309713 313249
322149 332917 333835 367826 368050
370104 381191 382087 386127 411705
422308 436858 452778 434847 492986
493009 499170 517768 523278 527816
561832 562064 579825 592364 611501
611968 631900 671179 686891 695979
706074 714648 715032 742574 751887
754514 765003 777112 784264 820987
825131 845067 897304 900038 909791
918851 919127 934121 957752 988135
990240 905696

SERIES AC
Prize Rs. 7,500/-
833149
Prize Rs. 1,000/-
052801 323732 446493
Prize Rs. 500/-
064263 432797 471573 848628
Prize Rs. 100/-
117168 234217 372127 372380 474291
526548
Prize Rs. 50/-
023959 030800 039011 043522 043694
032873 061813 088002 098793 107852
130067 139532 146620 162079 207229
209499 241443 253091 264870 272286
285329 303113 362274 376164 378457
378487 411069 419435 419965 428399
431690 494450 500329 508484 514012
529833 545602 547645 598892 615525
613443 629733 646788 659924 673003
693686 705849 735092 759692 785884
794798 795241 818823 820520 857048
874555 885466 892354 893016 904320
910854 914049 931544 952677 953160
958502 970476

SERIES AD
Prize Rs. 2,500/-
841950
Prize Rs. 1,000/-
845822
Prize Rs. 500/-
106553 303557 418004 487829 551688
855675 965613
Prize Rs. 100/-
061492 148479 286143 343011 452491
454014 606195 681546 677780 897732
933912
Prize Rs. 50/-
018856 032443 041247 049812 062204
073157 073452 084391 089418 094267
115935 129095 145692 162029 172141
193233 205048 208382 222576 247141
260916 277631 283708 312707 322124
332726 344456 344871 345682 357644
361822 363341 384185 386037 387168
397572 419089 442685 459144 465617
472658 482596 505591 530719 557762
558162 559020 566692 573302 575918
530295 619013 621909 626290 663947
669344 688475 690934 694153 699903
741070 744620 756810 776017 779273
785559 786497 789591 789999 791983
802293 808452 811080 812290 813660
825234 832428 844821 860411 887423
900979 901381 902213 902606 902807
909575 914138 915390 921545 931193
972114 974737 988002

SERIES AE
Prize Rs. 2,500/-
801064
Prize Rs. 1,000/-
002577 338642
Prize Rs. 500/-
067123 109274 227008 580019 827343
Prize Rs. 100/-
081778 252983 293967 309131 346645
502500 585485 672029 698759 698998
715129 873225 879990 928333 988927
Prize Rs. 50/-
013191 021582 036966 041385 053572
061514 080806 115838 127065 146162
155395 168869 177005 196345 203808
209873 210422 232168 251694 252000
253019 256096 266047 270637 288131
308080 321534 339363 343392 359565
388354 397238 410052 413569 431453
441139 452300 479285 484014 497563
515259 547507 580532 589086 597320
629723 642892 680852 683919 699421
748731 761158 764490 797390 804550
814249 818973 858944 860046 862941
865091 879031 885653 886213 898576
901833 920548 927422 934167 947217
974660

SERIES AF
Prize Rs. 2,500/-
650672
Prize Rs. 1,000/-
609093 365641 555661
Prize Rs. 500/-
341639 442553 491392
Prize Rs. 100/-
015933 019890 087697 223443 334006
371570 472100 628258 919878
Prize Rs. 50/-
044469 091191 092456 095269 101392
113396 120660 167148 195988 200803
224033 235734 249495 250759 257139
301276 332473 346444 349257 395732
398242 400014 418054 421052 438083
448244 452118 458234 466357 478961
482366 485777 492305 492561 533986
546221 569742 572982 587104 596191
[illegible] 561452 539625 643116 [illegible]
692674 658131 660633 663413 670440

685596 700370 709105 714946 739474
780043 788636 782792 792868 795729
824399 833335 865684 876983 887919
898398 900913 930707 931907 952321
974272 984950

SERIES AG
Prize Rs. 1,000/-
040499 117566
Prize Rs. 500/-
208506 306214 607986 967724
Prize Rs. 100/-
036287 285068 358568 368976 469311
607867 644858 700453 733448 833417
909001 926083 949020
Prize Rs. 50/-
017283 027971 040570 061608 070128
071190 080665 086433 093935 114184
120421 122356 136876 146711 158390
160133 163825 172037 213829 215298
222365 231699 243653 292504 294444
343421 347580 362633 368206 386742
417899 433072 440508 448691 476656
497764 509113 509430 516854 557516
561063 539696 575100 612302 614236
642243 651865 658209 658323 659221
664258 694354 733665 746846 751688
786949 812643 820103 829569 830430
872113 884524 903630 906707 916260
935083 940596 953091 956846 970938
977932 994826

SERIES AH
Prize Rs. 1,000/-
849528
Prize Rs. 500/-
230715 249325 534804 757564 806257
837957
Prize Rs. 100/-
061077 268642 433763 473189 801055
680651 759239 763005
Prize Rs. 50/-
011797 011888 020072 099290 099461
128085 129401 147397 166802 187345
188147 198205 207905 227652 270636
272138 292355 298894 299471 315970
321712 329332 349005 371176 371309
379372 396294 397210 405614 421522
428698 435384 435524 442886 448008
456873 463899 479768 493292 506860
530170 532200 552970 557817 565226
567953 589875 593378 593510 603743
605174 614534 616524 620431 648908
659424 670229 693414 727898 729812
739909 748622 757837 770927 778792
780466 786477 787035 800602 852034
861467 870189 880546 912433 921340
930248 937049

SERIES AJ
Prize Rs. 1,000/-
267906 838654
Prize Rs. 500/-
632087 665287
Prize Rs. 100/-
038061 060115 092140 338980 446401
501108 780663
Prize Rs. 50/-
012727 034976 038949 043179 044468
044583 054380 070910 096446 098286
115226 143098 161064 182311 192506
202430 202445 231906 250921 270325
317403 321253 327188 346708 363822
364978 368733 377696 382121 387578
392421 445519 451145 460500 465789
465792 479557 481007 482463 512769
540415 593682 605440 624526 655857
662807 664576 673625 677501 692048
736752 738998 738963 740569 789131
840350 840353 852125 861127 882147
887783 892989 896760 932429 975853

SERIES AK
Prize Rs. 1,000/-
038077 086410 415051 712200
Prize Rs. 500/-
286586 308140 320357 600190 818812
849893 861485
Prize Rs. 100/-
058615 154509 207832 226194 245002
294902 563001 721150 771853 796858
817077 926402
Prize Rs. 50/-
000589 006063 011103 052372 054082
081461 089419 104398 107330 149809
163370 185988 172259 181141 191416
193885 208162 218440 226181 240748
241685 256652 314499 343246 348778
365723 378791 382870 384969 393418
419362 422040 442766 457623 467207
470136 493120 493877 497731 510777
528363 557196 558131 576339 582048
589302 620995 627021 641233 641369
647902 652013 670689 681926 685730
711706 719338 721722 735724 758645
804852 807966 808124 811262 811931
835492 839911 844231 847844 885113
922570 928676 937331 940112 965392
965797 969110 975781

SERIES AL
Prize Rs. 500/-
228936 331714 567953
Prize Rs. 100/-
004089 140958 185613 403630 496051
683051 840867 949707
Prize Rs. 50/-
007055 007168 039281 043330 045357
046281 060215 093022 124249 183527
188026 194270 212703 254864 288901
289379 292596 323081 328663 344290
354073 357022 364754 371464 383567
392707 395266 412039 417902 425453
430059 436141 467318 485303 499642
519392 553039 535735 544591 548933
564813 571377 580485 618365 625152
670122 670387 701261 719014 729077
729505 751272 757005 758097 761943

765893 783073 801619 823870 849539
860216 893888 894353 902180 909729
916822 929334 933095 933330 934262
964680 977049

SERIES AM
Prize Rs. 1,000/-
482154
Prize Rs. 500/-
038766 205510 269495 793363 808092
913792
Prize Rs. 100/-
364808 473577 475301 707147 715303
Prize Rs. 50/-
007022 028997 053639 050150 063937
[illegible] 163035
[illegible] 224941 252052
[illegible] 276624 281601
[illegible] 347535 350901
[illegible] 399188 399685
[illegible] 438117 429226 434937
464603 484995 489412 479278 526447
527187 554341 557674 587576 588172
594350 597818 600822 632286 663722
666363 703525 723257 729195 734821
736050 758939 759345 774164 783387
838075 843395 845218 845822 867461
903206 983145 990396

SERIES AN
Prize Rs. 1,000/-
536504
Prize Rs. 500/-
533858 614818
Prize Rs. 100/-
012023 650000
Prize Rs. 50/-
005631 033406 050951 050990 203638
224050 224160 232264 237330 259237
267314 274011 309569 312850 318265
319076 346281 350698 366855 375232
401706 403947 405035 421314 479955
495040 498814 506421 514004 528789
540331 547295 557410 558124 564740
566427 572230 581722 605083 607591
612882 641047 692948 698550 702945
705049 725709 830585 866812 867627
872744 875980 882845 891483 897110
898872 964039

SERIES AP
Prize Rs. 2,500/-
242312
Prize Rs. 1,000/-
185897 479237
Prize Rs. 500/-
107635 310197 403657 650683
Prize Rs. 100/-
006770 089440 502371 514034 610135
778687 792394
Prize Rs. 50/-
004174 014382 032504 034204 047765
091054 093322 109233 145543 149293
162136 179685 179955 194558 291039
293466 316065 337732 345499 346714
377191 379125 401611 406953 418883
444537 456184 467121 479029 509876
531832 563799 583578 589801 600496
609560 611789 625168 633681 640670
641933 651864 655202 661213 684930
697190 745368 769781 773329 783662
786142 787717 790718 792083 836825
885913 890270 895737

SERIES AQ
Prize Rs. 1,000/-
528302 930694
Prize Rs. 500/-
200372 244316 354126 868677
Prize Rs. 100/-
012613 087200 402018 625257 753772
857822 907375
Prize Rs. 50/-
011351 084276 093234 094498 185586
187640 215673 216829 234232 274421
278660 281191 285470 306743 314562
324669 358878 364231 375638 377404
392274 392935 439568 468843 474638
437367 491016 494102 502633 520366
520434 550440 565104 568362 592732
621217 621639 629093 663472 670281
675331 680465 680786 688005 701876
737116 747144 752620 791901 831190
874976 887198 922438 926031 927597
931001 948798

SERIES AR
Prize Rs. 7,500/-
364072
Prize Rs. 1,000/-
280668 611362
Prize Rs. 500/-
098980 142516 846034 947042
Prize Rs. 100/-
045471 213919 784995 794429
Prize Rs. 50/-
031752 072240 110930 116216 128756
131602 135571 136768 141341 160135
167329 198690 209505 230283 288907
319046 324824 352240 359851 376953
393651 568004 595948 600027 600617
614949 617522 635931 639572 668034
669782 680314 684085 699148 734222
767437 790637 793919 800926 801815
815523 818412 819226 819406 839725
849870 864454 864989 868287 878588
898013 931722

SERIES AS
Prize Rs. 500/-
688684
Prize Rs. 100/-
067676 155575 272446 363039 462888
708451
Prize Rs. 50/-
009099 025265 033952 053076 058378
002243 090312 143806 154612 156653
191833 200774 223784 224379 242309
261489 334053 342757 377346 377416

397018 401643 405480 [illegible] 422126
500811 517501 525229 623196 [illegible]
650836 726476

SERIES AT
Prize Rs. 1,000/-
506717 597758
Prize Rs. 500/-
215915
Prize Rs. 100/-
245453 402100
Prize Rs. 50/-
213691 252331 294693 299643 306201
348793 355279 358821 362032 363720
367297 370269 390545 398950 429308
444532 447410 454885 457825 514495
562820 569329 592603 628483 629297
674717 676977 921009 941137 944147
971916 991567

SERIES AU
Prize Rs. 1,000/-
415340
Prize Rs. 100/-
044671 282066 317955 354117 416602
582943 891090
Prize Rs. 50/-
006258 013400 017654 039212 039220
039303 052541 103802 115382 168257
180454 189082 193044 201819 229028
230630 261135 292047 351231 359024
365996 367956 375425 383562 392728
392886 436474 445180 452578 495095
559486 575927 584128 671479 674220
791181 814645 821278 848228 903000
909006

SERIES AV
Prize Rs. 1,000/-
020302 022908 026145 089925 258861
330549 588947 698855
Prize Rs. 500/-
046244 060932 070297 084396 115227
253747 287227 318216 358474 478217
659504 953331
Prize Rs. 100/-
095599 112309 128281 180830 315425
412524 464870 596965 653775 774066
874305 898206 933305 950488
Prize Rs. 50/-
009882 010164 012257 018159 021643
031438 032181 033028 036125 034118
086088 087020 089876 092131 102856
107006 111335 129299 129792 133544
138489 138716 140889 155825 156966
166193 173682 177071 178469 195919
197812 202880 205865 209509 218053
219470 230287 233166 239718 246787
247627 248128 250821 251151 258914
261084 261663 267703 272635 274060
274431 274877 278700 280104 286844
294744 279002 299337 302529 308587
319325 319398 349086 354343 355702
361712 378322 380343 386192 395216
397382 433389 436388 442785 453789
456143 457094 461364 481621 483381
496279 497626 501344 504757 507486
509845 513560 518222 545319 549022
549081 554938 555230 583933 614642
625351 630437 630443 636301 646071
647142 649503 681555 684972 690574
695798 697609 705455 718106 720565
730451 735223 736113 745990 752164
795701 791618 807681 813107 821742
823074 829949 842912 844496 846804
856223 862540 836305 871559 877233
887243 908756 932440 935682 936958
954941 956451 959272 968943 969025
969192

SERIES AW
Prize Rs. 2,500/-
041898
Prize Rs. 1,000/-
253738 291127 434963 702634 819766
Prize Rs. 500/-
162000 309305 323497 378204 390941
419826 433786 503937 515088 737679
839353 855703 899350 945475
Prize Rs. 100/-
119599 146703 171644 201807 208536
346359 359643 393992 424497 522960
680892 673763 675101 763946 765504
853617 898391
Prize Rs. 50/-
001977 002978 016257 018615 021468
022977 029078 034276 036058 044057
062533 065432 079075 079168 079880
069157 099689 102663 108796 157047
168787 169225 181762 186655 198490
199546 211724 240538 246788 251232
257132 270888 276499 276692 [illegible]
285788 319372 319620 335457 343825
354621 363252 364490 364527 369043
369808 374600 387751 390270 396464
401816 427247 428625 429338 437454
442489 444613 451932 467596 471941
474188 491427 497061 501391 517950
523666 546822 548140 562102 562439
565174 566121 576855 577442 580515
606874 618066 621524 623900 633668
640666 646216 654501 669818 674105
674777 677053 679047 683606 704821
708455 710585 712180 730164 731252
737540 737827 749551 755971 757325
780764 761381 768903 792844 798360
798856 807078 807252 812905 813588
816076 824625 832834 841537 841543
842825 843428 844058 844887 849971
850947 856890 860090 880389 863539
863981 875203 879503 880470 891253
905494 910855 914295 919770 922413
931049 935129 935389 940656 986014
972763 977177 988002 988479 992753
993253 998593

SERIES AX
Prize Rs. 1,000/-

047544 120333 185967 342808 668987
421862
Prize Rs. 500/-
[illegible] 119077 [illegible] 297216 338042
363765 398154 [illegible] 469680 718513
784914 975579
Prize Rs. 100/-
010684 115566 180308 187546 214547
290183 326958 334336 380777 445613
517143 579705 645094 700608 806927
837927 880296 890329 977073
Prize Rs. 50/-
000591 000759 011953 025619 031433
032061 033848 036768 042497 [illegible]
048977 050406 054047 060552 [illegible]
075580 088355 093448 107959 122581
132028 143421 146691 147514 149963
161472 162098 174669 175251 179088
191904 201451 223241 224071 [illegible]
228653 242554 243366 249292 249700
252504 266776 273193 275352 277255
285078 286775 286960 288300 290057
290822 297774 298226 321871 321663
325219 353278 368151 380941 383832
385674 388892 390997 392987 [illegible]
403462 408758 409553 420632 [illegible]
428707 430895 432481 438239 [illegible]
477247 477654 480521 490655 492268
492530 493926 498545 512753 [illegible]
518871 534622 540794 543242 [illegible]
544875 554372 560929 568416 [illegible]
583627 588946 595908 596113 [illegible]
609626 623157 634499 639240 [illegible]
640926 644019 647568 650882 664049
675523 676390 679497 681373 [illegible]
697204 697825 723657 723954 [illegible]
764649 795106 802426 825306 [illegible]
829684 831615 837607 850940 [illegible]
865615 897980 917891 924760 [illegible]
940329 967355 970229 976764 981374
981871 994427

SERIES AY
Prize Rs. 2,500/-
592164
Prize Rs. 1,000/-
872068 931564
Prize Rs. 500/-
014385 061799 192285 216046 303667
533230 428130 430948 496103 562773
698202 702076 852246 883430 914460
949625
Prize Rs. 100/-
127678 168682 189655 222242 270309
384431 452236 456361 491583 640535
672355 751362 861656 897338 939143
Prize Rs. 50/-
000902 013087 015457 036138 029454
041594 064739 065865 081281 083883
094112 097877 098598 100708 107166
113364 114554 127637 149779 157811
175909 190379 215743 229286 230517
232107 232657 235435 241077 243241
245197 248634 249314 252208 258575
268143 283093 287079 300028 302362
305935 309099 314340 319671 322023
331344 340549 343801 354167 357640
357945 358865 365487 378891 379169
382110 387065 402772 409846 411000
417017 418287 420219 431810 434381
443547 447880 458774 458973 461420
476795 484614 486909 487287 491153
492136 499916 503161 508901 513203
514988 516642 530109 530335 532591
534974 535164 538519 553369 555947
561437 562900 566498 589147 590126
603531 603614 618112 635507 637590
644665 650261 652369 660553 675407
678699 685708 691693 699023 708913
709713 710137 710582 720892 731891
747460 750620 754158 760727 763960
792128 793577 799561 802147 814202
820922 828604 858443 860075 868376
868465 869928 875563 881464 882625
890016 901286 903983 908336 939303
937941 946817 960510 964531 975408
979103 982816 989548

SERIES AZ
Prize Rs. 1,000/-
013641 037841 731543
Prize Rs. 500/-
002697 036375 072294 288588 806329
563108 640913 852803 902643 922965
Prize Rs. 100/-
033256 200346 207713 230514 298912
335367 415926 556326 691047 793622
883757 891029 926751 930216 982749
Prize Rs. 50/-
001122 004056 006720 016378 [illegible]
023530 027540 035814 051771 [illegible]
054327 059602 062403 064688 [illegible]
073128 075003 079341 079937 [illegible]
087630 119106 119107 123157 [illegible]
130986 152847 161167 169129 [illegible]
176013 178011 180931 193291 [illegible]
206260 209138 218170 218721 [illegible]
231855 231938 233169 235594 [illegible]
248352 260024 263136 264541 [illegible]
277192 286377 299244 301947 [illegible]
304110 317346 331227 341840 [illegible]
356311 389576 393945 400916 [illegible]
426097 428206 457848 458065 [illegible]
492439 509062 522509 528473 529393
535512 539903 548477 548927 [illegible]
565126 565565 567234 569205 [illegible]
572477 578449 580213 585928 [illegible]
643112 644147 657787 661585 662152
662404 663455 666355 669059 [illegible]
679339 681754 683293 685930 [illegible]
705716 708510 711021 732157 [illegible]
739651 741206 745452 768738 [illegible]
776495 788643 788861 792629 796470
805133 805858 807837 810755 [illegible]
818055 824023 826354 828071 831024
831762 858429 860057 904485 915188
921651 925828 933841 936263 938468
940754 948696 966214 971676 976172
980284 984943 985147

WHY SUN IS SUPERIOR

అందమైన డిజైను

త్రుప్పు పట్టని అనోడైజ్డు పోర్జ్డు అల్యూమినియం అలాయ్‌లో దృఢమైన నిర్మాణం.

సొటికేని ధర్మాస్ ఫ్లాస్కు

నిర్మలమైన స్టీల్ గ్లాస్ రీఫిల్

స్పైకర్ అరెస్టర్‌తో 3 కప్పులు కలది

మన్నిక గల హాంస్పిన్ బెల్టుతో యివ్వబడును.

ఇండియాలో ఈ రకంలో దొరకు ఫ్లాస్కులలో శ్రేష్ఠమైనది.

కెపాసిటీ: ఒక లీటర్ (1000 సిసి 2 పింట్లు కంటె ఎక్కువ.

ఇంకా అనేక లక్షణములు కలవు.

VICTORY FLASK CO. PRIVATE LTD.
BOMBAY • CALCUTTA • DELHI • MADRAS

రాష్ట్రంలో నూతన పరిశ్రమల స్థాపనకు అన్నిప్రాంతాలవారికి ప్రాతినిధ్యం

అవసర సదుపాయాలు ఏర్పాటుచేస్తామని ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి హామీ

(ఆంధ్రప్రభ ప్రతినిధి) హైదరాబాద్, ఆగస్టు 17—

ఆంధ్రప్రదేశ్‌లో నూతన పరిశ్రమలను స్థాపించేందుకు ముందుకు రాగల దేశంలోని అన్ని ప్రాంతాల వ్యాపారులను ప్రభుత్వం ప్రోత్సహించి అన్నిరకాల సదుపాయాలు ఏర్పాటు చేస్తామని ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి హామీ యిచ్చారు.

హైదరాబాదు ఆకాశవాణి కేంద్రంద్వారా ఉపన్యసిస్తూ శ్రీ సంజీవరెడ్డి ఈ క్రిందివిధంగా అన్నారు : రాష్ట్రంలోని ఖనిజ సంపదనంతటినీ సద్వినియోగం చేసుకోవటానికి నూతనంగా పరిశ్రమలను స్థాపించుకోవలసిన అవసరం వున్నది. కానీ నూతన పరిశ్రమల స్థాపనకు ధనికులు ముందుకు రావటంలేదు. అన్ని పరిశ్రమలను ప్రభుత్వము స్థాపించేందుకు వీలులేదు. ప్రభుత్వము, ప్రజలు సహకరించి పనిచేస్తేనే నూతన పరిశ్రమలను హెచ్చుగా స్థాపించుకోవచ్చు.

రాష్ట్రంలో ఒక్క సింగరేణి గనులు తప్ప భారీ పరిశ్రమలు ఏవిగానీ లేవు. కానీ ఈ గనుల ఉత్పత్తి కూడా ఎక్కువ కాలేదు. ఈ గనుల యాజమాన్యాన్ని కేంద్రానికి అప్పగించే ఒక ప్రతిపాదన కూడా ప్రస్తుతం ప్రభుత్వ పరిశీలనలో వుంది. ఈ గనులను అభివృద్ధి చేయటానికి మనకు స్తోమతు చాలకపోయినా ఈ గనుల నిర్వహణలో మనం ఎక్కడానీ లోపం చేయలేదు. ఈ అభిప్రాయంతో రాష్ట్ర ప్రజలు నాతో ఏకీభవిస్తారని భావిస్తున్నాను.

కృష్ణా జిల్లాలోని నూజివీడు ప్రాంతంలో బొగ్గు లభ్యం కాగలదని తెలుస్తున్నది. ఈ బొగ్గును సద్వినియోగం చేసుకోవటానికి ప్రభుత్వం ప్రయత్నిస్తున్నది.

వెనుకబడిన తరగతుల భవితవ్యం

పురాతనంగా మన దేశంలోని కొన్నివర్గాల ప్రజలు అన్నివిధాల వెనుకబడుతూనే వున్నారు. అటువంటివారి సాంఘిక, ఆర్థిక పరిస్థితులను అభివృద్ధి చేయటానికి ప్రభుత్వం తీవ్రంగా కృషిచేస్తున్నది. వీరిని వెనుకబడిన తరగతులని మనం పిలుస్తున్నాము.

జాతీయ సమైక్యతను గురించి మనం హెచ్చుగా ఉపన్యాసాలు చేస్తూ, ఒక్కొక్క వర్గానికి చెందిన ప్రత్యేక కులాల [illegible] చేయాలని ప్రయత్ని[illegible] వుంటుందా? లేదా[illegible] పిస్తూ వుంటుంది.

అస్పృశ్యతను నివారించవలెనని కుంటున్నప్పుడు హరిజనులకు ప్రత్యే[illegible]లను నిర్మించడం ఎందుకు చేయాలి? అవసరమైతే మన మూలసిద్ధాంతాలను మార్చుకోవటానికి వెనుకంజ వేయరాదు. దేశంలో ఆర్థికంగా వెనుకబడినవారందరికీ సహాయం చేయటానికి వీలుండదు. ప్రభుత్వ సహాయానికి కేవలం ఆర్థిక అంశాలను ప్రమాణంగా తీసుకోవాలా? గత 10, 12 ఏండ్ల అనుభవాలను బట్టి చూస్తే సామ్యవాద సిద్ధాంతాల దృష్ట్యా మన మూలసిద్ధాంతాలను మార్చుకోవలసిన అవసరం ఏర్పడినట్లు తెలుస్తున్నది.

ప్రస్తుతం మనదేశం హెచ్చు తీవ్రమైన సమస్యలను ఎదుర్కొనవలసి వస్తున్నది. మన రాష్ట్రానికి సంబంధించినంతవరకూ నదీజలాల సమస్య చాల తీవ్రమైనదిగా గుర్తించాలి. ఈ విషయంలో పొరుగు రాష్ట్రాలతో మనకు కొన్ని భేదాభిప్రాయాలు వున్నవి. ఈ సమస్యల పరిష్కారానికి మన విధానాలలోనే కొంత మార్పు రావాలి. మన ప్రాథమిక అవసరాలను గురించి ప్రజలకు నచ్చచెప్పాలి.

రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించిన కొన్ని శాఖలలో ప్రస్తుతం కాలూసా స్థాయిలో తెలుగు భాషలో వ్యవహారాలన్నీ జరిపించటం జరుగుతున్నది. జాతీయ సమైక్యతా సాధనకు ప్రస్తుతం మనమందరమూ కృషిచేయాలి. గ్రామాలలో ఈ నాటికీ కుల, మత, ప్రాంతీయ విభేదాలు వున్నవి. ఈ చర్యలన్నీ నివారణ కావటానికి మనం కృషి చేయాలి.

జాతీయాభివృద్ధికి యువకుల తోడ్పాటు

ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి హితవు

హైదరాబాదు, ఆగస్టు 16— జాతీయ అభివృద్ధి కృషిలో యువకులందరూ ప్రభుత్వంతో సహకరించి కృషిచేయాలని ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవాల సందర్భంలో నల్లకుంటలో జరిగిన ఒక బహిరంగ సభలో ఉపన్యసిస్తూ శ్రీ సంజీవరెడ్డి ఈ క్రింది విధంగా అన్నారు: గత 15 సంవత్సరాల అభివృద్ధిని పరిశీలించి చూస్తే ప్రభుత్వ ప్రణాళికా ప్రాముఖ్యం అర్థంకాగలదు. ప్రజల ఆర్థిక విధానంలో హెచ్చుగా మార్పులు వచ్చినవి. గత 2 ప్రణాళికలలోనూ మనం గర్వించదగిన అభివృద్ధిని సాధించాము. యువకులందరూ క్రమశిక్షణ కలిగి, ఆత్మవిశ్వాసంతో వ్యవహరించాలని కోరుతున్నాను.

ముఖ్యమంత్రి జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. పురపాలక సంఘ సభ్యుడు శ్రీ యస్. యాదగిరి, శాసనసభ్యుడు శ్రీ డి. అంజయ్య ఉపన్యసించారు.

లోక్‌సభ స్థానానికి లోహియా పోటీ

అంహోర్ నియోజకవర్గం ఉపఎన్నికలో

అలహాబాద్, ఆగస్టు 17— ఉత్తర ప్రదేశ్‌లోని అంహోర్ లోక్‌సభ నియోజక వర్గానికి జరిగే ఉప ఎన్నికలలో సోషలిస్టు నాయకుడు డా. రాం మనోహర్‌లోహియా పోటీ చేస్తారని ప్రాంతీయ సోషలిస్టు నాయకుడు శ్రీధరం వీర్‌గోస్వామి తెలియజేశారు.

ఈ నియోజక వర్గం నుండి లోక్ సభకు ఎన్నికైన శ్రీ మౌలానా హిఫ్జుర్ రహమాన్ ఇటీవల దివంగతులైన సందున ఉప ఎన్నికలు జరుపవలసి వచ్చింది.

గత జాతీయ ఎన్నికలలో ఫూల్పూర్ లోక్ సభ నియోజక వర్గం నుండి ప్రధాని నెహ్రూతో పోటీచేసి డా. రాం మనోహర్ లోహియా ఓడిపోయారు.

పడవ ప్రమాదంలో 17 మంది మరణం

మొకామే, ఆగస్టు 16— మొకామే సమీపంలో గంగానదిలో సోమవారంనాడు ఒక పడవ మునిగిపోయింది. పడవలో 28 మంది వున్నారు. వీరిలో 17 మంది మరణించినట్లు భావిస్తున్నారు. ఒక శవం మాత్రం దొరికింది. శవాల కోసం వెతుకుతున్నారు.

బొగోటా బస్సు ప్రమాదం: 25 మంది మృతి

బొగోటా, ఆగస్టు 16—ఇక్కడికి 170 కిలోమీటర్ల దూరంలో ఒక ప్రయాణీకుల బస్సులో ప్రేలుడు జరిగి 25 మంది మరణించారు. దాదాపు 10 మంది తీవ్రంగా గాయపడ్డారు. ఎవరో ఒక వ్యక్తి చేతిబాంబును బస్సులోనికి విసరడం వల్ల ఈ ప్రేలుడు జరిగినట్లు తెలుస్తోంది. బస్సు ముక్కలు ముక్కలయింది.

మార్కెట్ ధరలు

వెండి బంగారు

మద్రాసు

మద్రాసు, ఆగస్టు 17—

సవరన్ 8 గ్రాములు	99—00
మేలా బంగారు 10 గ్రాములు	128—75
మూసా బంగారు 10 గ్రాములు	126—75
వెండి కడ్డీ రెడీ 1 కిలోగ్రాము	219—00
చిల్లర ధర 10 గ్రాములు	2—25

నూనె ధరలు

వేరుసెనగ (80 కిలోగ్రాముల బస్తా) కోరమాండల్ వేలురకం రు. 81—00; వేసవిపంట. రు. 78—00

వేరుసెనగ నూనె, 100 కిలోగ్రాములు మద్రాసువద్ద (సుంకంతో సహా) రెడీ

	రు. 190—50
సెప్టెంబరు	191—00
63 జనవరి	183—00

ఆముదం (100 కిలోగ్రాములు కాండీ తిరుపత్తూరు సరకు, మద్రాసువద్ద) రు.148—00

కొబ్బరినూనె(16—6 కిలోగ్రాముల డబ్బా పన్నుతో సహా) యమ్.ఎస్. క్విలన్ రు. 49—00

ఆకోన్ రు. 48—00

సెనగపిట్టు (72—06 కిలోగ్రాముల బస్తా) ఎక్స్‌పెల్లర్ రకం రు. 30—50

చక్కెర 100 కిలోగ్రాములు టోకు ధర రు. 110—56 నుండి రు. 111—00

బొంబాయి

బొంబాయి, ఆగస్టు 17—

వెండి	215—15
వాయిదా రెడీ	216—40
బంగారం రెడీ	126—50
వాయిదా	126—10
సవరను	97—75
వేరుశనగ	241—00
ఆగస్టు వాయిదా	229—12
వేరుశనగ నూనె	31—45
వేరుసెనగ రెడీ	48—50
అవిశనూనె రెడీ	17—95
ఆముదాలు రెడీ	33—75
ఆముదాలు సెప్టంబరు	168—75
	168—50
అవిశగింజలు	41—06
	40—06
అవిశగింజలు రెడీ	40—62
వేరుశనగగింజలు	49—37
వేరుసెనగనూనె	19—70
బి. సి. సి జరిలా ప్రత్తి మార్చి	739—00
ప్రత్తి గింజలు సెప్టెంబరు	
వేరుశెనగ ఎక్స్‌పెల్లర్	408—00

న్యూయార్కు ప్రత్తిధర

న్యూయార్కు, ఆగస్టు 16—

ప్రారంభ ధర	33—85
నేటి ముగింపు ధర	33—85

కొండ విరిగిపడి 10 మంది మృతి

బొగోటా, ఆగస్టు 16—ఈక్వేడార్ సరిహద్దుకు సమీపంలోని కొలొంబియా వద్ద ఉన్న ప్రఖ్యాత "లాస్ లాజాస్" దేవాలయంప్రాంతంలో 50 మీటర్ల ఎత్తు నుండి ఒక భూఖండం విరిగి యాత్రికులపై పడగా 10 మంది మరణించారనీ ముగ్గురు గాయపడ్డారనీ తెలుస్తోంది.

రైలు ప్రమాదాలపై లోక్ సభలో చర్చ

సభ్యుల నిశిత విమర్శలు: కంగారు వద్దని మంత్రి హితవు

ఢిల్లీ, ఆగస్టు 17— **ఇటీవల రైలు ప్రమాదాలపై నిన్న లోక్‌సభలో అసంపూర్ణ చర్చ జరిగినప్పుడు సభ్యులు రైల్వేల నిర్వహణను గూర్చి అతి సూక్ష్మ పరిశీలన జరపాలని కోరారు.**

చర్చ సందర్భంలో రైల్వే పరిపాలనను గూర్చి నిశితమైన విమర్శలు చేశారు. రైల్వే ప్రయాణాన్ని మరింత సురక్షితం చేయాలని సభ్యులు కోరారు.

అంతకుముందు రైల్వేల మంత్రి సర్దార్ స్వరణ్‌సింగ్ చర్చ ప్రారంభిస్తూ ప్రమాదాల నివారణకు ఇంకా ఎంతో చేయవలసి ఉన్నదని తనకుతానే భావిస్తున్నట్టు చెప్పారు. కాని ప్రమాదాలు పెరిగిపోతున్నవనే అపోహతో చర్చ సాగించడం న్యాయంగా ఉండదని అన్నారు.

ప్రమాదాల నివారణకు రైల్వేలు తీసుకుంటున్న చర్యలను వివరిస్తూ రైలుమార్గం ఇంజన్లు పెట్టెలను భద్రంగా ఉంచే విషయంలో ఎక్కువ ప్రాధాన్యం ఇస్తున్నట్టు తెలియజేశారు. మానవ సంబంధమైన లోపాల వల్ల కలిగే ప్రమాదాలనుండి రక్షణకు సాంకేతిక సహాయం ఏర్పాటు, సిబ్బంది రైల్వేల భద్రతను మరింత ఎక్కువగా గుర్తించేటట్లు చేసేందుకోసం వారికి బోధన చేసేట్టినట్లు చెప్పారు. భద్రతకు అతి ఉత్తమ సాధనం జాగరూకత కలిగిన వ్యక్తి కాబట్టి సిబ్బందికి బోధన విషయం అతిముఖ్యమైనదని పేర్కొన్నారు.

రైలు ప్రమాదాల ప్రశ్నపై విచారణ నిమిత్తం క్రిందటి ఏడాదిలో నియమించిన కుంజ్రూ సంఘం తాత్కాలిక నివేదికను సమర్పిస్తుందని ఆశిస్తున్నట్లు చెప్పారు.

విధులను పూర్తిగా నిర్లక్ష్యం, చేసినట్లు రుజువులయిన సందర్భాలలో ఆ సిబ్బందిపై శిక్షగా చర్య తీసుకున్నట్లు తెలియజేశారు. 1961—1962 లో 1648 మందిపై క్రమశిక్షణ చర్య తీసుకొన్నట్లు, వారిలో 42 మంది ఉద్యోగాలనుండి తొలగించినట్లు వివరించారు.

వివిధ నివేదికలలో పేర్కొన్న రైలు ప్రమాదాల సంఖ్యను శ్రీ స్వరణ్‌సింగ్ వివరిస్తూ రైల్వే పరిభాషలో ప్రమాదానికిగల నిర్వచనం అతి విస్తృతమైనదని అటు ఇటు తిరిగే పశువులు రైలుకిందపడి చనిపోవటం యింజన్ల వేగం తగ్గిపోవడం కూడా ప్రమాదాల క్రింద జమకట్టుతారని విశదీకరించారు. బడ్జెట్‌తోబాటు పంచిపెట్టిన పత్రాలవల్ల గత సంవత్సరం దాదాపు 9 వేల ప్రమాదాలు జరిగినట్లు వెల్లడి అయిందనీ, కాని వాటిలో నూటికి 70 కి పైగా భారీ రకం ప్రమాదాలు కాదని అన్నారు.

దురదృష్టవశాత్తు ప్రమాదాల స్వభావంలో లేదా వాటి సంఖ్యలో ఆందోళనకరమైన పెరుగుదల ఉన్నట్లు భయోత్పాతం సృష్టించేందుకు ప్రయత్నం జరుగుతున్నదని మంత్రి చెప్పారు. ప్రతి ప్రమాదం కూడా చెడ్డది. అయినప్పటికీ సముచిత దృక్పథంతో దానిని పరిశీలించాలి కాని అనుచితమైన ఆందోళనకర వైఖరి వహించరాదని చెప్పారు.

సభ్యుల సూచనలు

శ్రీ దినేశ్‌భట్టాచార్య (కమ్యూ—పశ్చిమ బెంగాలు) చర్చలో పాల్గొంటూ రైలు ప్రయాణాలను గూర్చి యావత్ దేశం ఖంగారు పడుతున్నదని, రైల్వేల భద్రత అభివృద్ధికి తక్షణం ఏదో ఒకటి చేయాలని అన్నారు.

శ్రీ హెచ్. సి. మథుర్ (కాం—రాజస్థాన్) మాట్లాడుతూ ఏర్పాట్లు చక్కగా లేకపోవడం వస్తుపరికరాల లోటు అత్యధిక ప్రమాదాలకు కారణం అని చెప్పారు.

శ్రీమతి బసంత కుమారి (స్వతంత్రపార్టీ—బీహార్) ప్రమాదాలకు పరిపాలకుల అశ్రద్ధ కారణం అని, రైల్వేల మంత్రి రాజీనామా యివ్వాలని చెప్పారు.

శ్రీ కె. హనుమంతయ్య (కాం—మైసూరు) రైలు ప్రమాదాలకు బాధ్యులైన వారికి మరణ శిక్ష విధించాలని సూచించారు.

శ్రీ ఎ. పి. జైన్ (కాం—మైసూరు) రైల్వేల నిర్వహణపై సమగ్ర విచారణ జరిపించాలని కోరారు.

శ్రీ హేంబారువా (ప్రజాసోషలిస్టు—అస్సాం) రైల్వే సిబ్బంది పనిచేస్తున్న పరిస్థితులను మెరుగుపరచడం పట్ల శ్రద్ధ చూపాలని చెప్పారు.

శ్రీ కె. ఎల్. రావు (కాం—ఆంధ్ర) భద్రతా చర్యల కోసం ప్రత్యేక విభాగం నెలకొల్పాలని, వారు సురక్షిత ప్రయాణానికి అవసరమైన అన్ని విషయాలను పరిశీలించాలని చెప్పారు.

శ్రీ ఎస్. యం. బెనర్జీ (స్వతంత్ర—ఉత్తర ప్రదేశ్) ప్రమాదాలలో మరణించే రైలుసిబ్బంది కుటుంబాలను సముచితంగా పింఛను చెల్లించాలని కోరారు.

విజయవంతమైన 2 వ వారం
గుంటూరు
శ్రీసరస్వతి పిక్చరుప్యాలెస్‌లో
మెట్రోవారి
బెన్హార్
(టెక్నికలర్‌లో)
రోజు 2 ఆటలు సా. 5-30 రా. 9-30
ఆదివారములు ఉ. 9-30 ఆటకలదు.
రేట్లు: 2-25; 1-50; 1-00; 0-62 న.పై.
అన్నిరకముల ఫ్రీ ప్యాసులు చెల్లనేరవు.

ఈ సామ్మునకు మేలైన విలువ


మీరు కొనుటకు వెచ్చించిన సొమ్ములోని ప్రతి రూపాయికి ప్రతిఫలముగా మీకు వెలంకు తరబడి శ్రమపడియక, అధికకాలం పనిచేసే బ్యాటరీయే సరసమైన ధరగల బ్యాటరీ. ఈ పనినే నమ్మకంగా చేసేది 'సిల్వర్ ఎక్‌సైడ్ బ్యాటరీ' తయారీలో నిశితమైన పరీక్షలకు గురిచేయబడినది. గాన, ఎక్కువ శక్తి నిల్వచేసి, శక్తివంతంగా పని చేయునట్లు నిర్మింపబడినది.

- అధికకాలం మనగల సిబి 95 అలాయిప్లేటు
- సామాన్యంగా చెడిపోని పోర్యెక్ సెపరేటర్లు
- తాకిడికితటుకొనగలగట్టి రబ్బరు కంటెయినర్లు

సిల్వర్ ఎక్‌సైడ్
ఇతర బ్యాటరీలు విర్చినా ఫది మాత్రం ఇంకా పనిచేస్తుంది.

క్లోరైడ్ అండ్ ఎక్‌సైడ్ బ్యాటరీస్ (ఈస్టర్న్) ప్రైవేట్ లిమిటెడ్.
మద్రాసు, ఆంధ్ర, కేరళ, మైసూరు రాష్ట్రములకు ప్రధాన ఏజంట్లు : జనరల్ ఎలక్ట్రిక్ కంపెనీ ఆఫ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, మద్రాసు — 2.
బ్రాంచిలు : కోయంబత్తూరు, బెంగుళూరు, సికిందరాబాదు.
EBSC—21

వాటర్‌బరీస్ విటమిన్ కాంపౌండు


ఆరోగ్యానికి శక్తికి
దీనిని ఎంచుకొనడానికిగల నాలుగు కారణాలు...
1. సంవత్సరమంతా, అన్ని ఋతువులలోను, వాతావరణాలలోను పిల్లలకూ, పెద్దలకూ ఆనందదాయకమైన, రుచికరమైన టానిక్కు.
2. రక్తాన్ని బలపరుస్తుంది, నరాలకు సత్తువ నిస్తుంది.
3. ఆకలి పుట్టించడానికి, జబ్బునుంచి తేరుకొనేవారికి, ఇదిమంచిది. ఆహార లోపాన్ని ఇది పూర్తి చేస్తుంది.
4. కోల్పోయిన ఆరోగ్యాన్ని తిరిగి సమకూర్చుకొనటందుకు ఇది పాటించినది. అనారోగ్యం, ఆకలిలోపం, అలసట, ఇవిజలోపం, శారీరక, మానసిక అలసట- వీటిని దూరం చేస్తుంది.
వాటర్‌బరీస్ విటమిన్ కాంపౌండు
వార్నర్-లాంబర్ట్ ఫర్మాస్యూటికల్ కంపెనీ
(ప్రమిత బాధ్యతలతో యు.ఎస్.ఎ.లో స్థాపితము)

షోర్‌హన్స్ హాలీడె కాంటెస్ట్

గెలుపు దారులు

1 వ బహుమానం విలువ రు. 5000
మిస్టర్. డామినిక్ డి.సా.,
బాంద్రా, బొంబాయి.
2 వ బహుమానం విలువ రు. 2000
మిస్టర్. మురలి రామ్ చందాని,
పత్రె దుర్‌శైగంజ్, లక్నో.
3 వ బహుమానం విలువ రు. 1000
మిస్. బి.ఎ. దేవ్‌నేశన్,
గవర్నమెంట్ హాస్పిటల్, మధురై 2.
20 ప్రోత్సాహక బహుమతులు, ఒక్కొక్కటి రు. 100.

కోలానాల్ ఘోష్, శిల్‌గోరా, దస్ బాద్, సిరిల్ పెర్నాండెస్, బాంద్రా, బొంబాయి; ప్రకాష్ రాతి, అమరావతి; కె. ఆర్. సుందర్, పూనా; జె. స్వరూప్, ఢిల్లీ; వి.ఎస్. కామత్, దూలియా; ఎ. ఉబయదుల్లా, బెంగుళూర్; బి.ఎన్. చతుర్వేది, ఢిల్లీ; ఎ.టి. వాసి, బొంబాయి; పరేష్ నాథ్ సర్కార్, నాగపూర్; హెచ్.ఎన్. త్రివేది, బొంబాయి; నిర్మల శర్మ, ఫ్రేలాండ్ గంజ్; పి. పి. సింగ్, కాన్పూర్; సుప్రీతి భట్టర్జీ, జమ్‌షెడ్‌పూర్; రోహిణి రాడ్రిగ్స్, బొంబాయి; పి.పి. శర్మ, గ్వాలియర్; ఎస్.డి. అరోర, న్యూ ఢిల్లీ; పి. తంగయ్య, బెంగుళూర్; ఎస్.బి. దాస్, నాదియా (పశ్చిమ.బె.), ఎమ్. హిమ్మత్, పూనా.

మెరిసే తెల్లని పళ్లు మరియు ఆరోగ్యవంతమైన గట్టి పనుచిగుళ్లు కోసం సదా వాడండి.
షోర్‌హన్స్
ఒక దంతవైద్యునిచే తయారు చేయబడిన టూత్ పేస్టు


GEOFFREY MANNERS & CO. LTD



కామెట్ హైడ్రో ఎక్స్‌ట్రాక్టరు
లాండ్రీలకు, బట్టల మిల్లులకు, ఔషధ రసాయనిక పరిశ్రమలకు ఆదర్శప్రాయమైనవి.
ఈ యంత్రాలకుగల ప్రత్యేక సదుపాయాలు:
నడపడం సులభం ★
కంపన వుండదు ★
పవర్ ఫుల్ బ్రేకింగ్ ★
ఇంటర్ లాక్ సేఫ్టీ కవర్ ★
ఉత్పత్తిదార్లు: డి. సొరిక్ ఇంజనీరింగువర్క్సు, బొంబాయి.
సప్లయిదారులు:
బాటిలిబోయ్ అండ్ కంపెనీ
(ప్రొప్రయిటర్సు: భోగిలాల్ లెహర్‌చంద్ (ప్రై.లి.), ఫోర్బ్స్ స్ట్రీట్, ఫోర్టు, బొంబాయి—1.
5/355 ఒవనాశిరోడ్డు, కోయంబత్తూరు.
87, రాష్ట్రపతిరోడ్డు, సికింద్రాబాదు.
12/20 కాన్వెంటుస్ట్రీట్, విజయవాడ.
... participants in planned progress

సావ్లాన్ కొనండి భద్రతను కొనండి


సావ్లాన్
అంటిసెప్టిక్ ద్రావకం
క్రిములను త్వరితంగా సంహరించుతుంది
అతి శక్తివంతమైన క్రిమి సంహారక వర్గాలని వైద్యులందరి ఆమోదం పొందిన "హిబిటేన్", "సెటావ్లన్" లతో కలిపి తయారుచేయబడిన సావ్లాన్ ద్రావకం అంటిసెప్టిక్‌లలో సాటిలేనిది. ఇతర అంటిసెప్టిక్ ఏదీకూడా సావ్లాన్ అంతటి అధికంగా అనేక రకములైన క్రిములను సంహరించలేదు. ముందే జాగ్రత్త పడండి. అడుగున వర్దలుం నవలంబించండి.
అత్యుద్భుతమైన అంటిసెప్టిక్ నే-కోరండి.
కొనండి సావ్లాన్. అది ఉపశమనం కల్గించటమేకాక మాన్పగలదని కూడా గుర్తుంచుకోండి.
ఇంపీరియల్ కెమికల్ ఇండస్ట్రీస్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్
కలకత్తా బొంబాయి మద్రాసు న్యూఢిల్లీ

Printed and Published by S. V. Swamy B.A., on behalf of Andhra Prabha Limited and Printed at Andhra Prabha Press and published at Chittoor. Editor Neelamraju Venkataseshaiah.

ఎస్. వి. ఎల్. వారి
పేటెంట్ గల
సెంట్ ఫ్యామ్
మైసూర్ మల్లిక్
జాస్మిన్
గులాబ్ కుసుమ్
రోజ్
నాగ్ చంపక్
చంపక్
ది సద్వైద్యశాల
ప్రైవేట్ లిమిటెడ్
నన్‌జన్ గూడ్.

THE LARGEST CIRCULATED TELUGU DAILY

ఆంధ్రప్రభ

ఎడిటర్: నీలంరాజు వెంకట శేషయ్య

ఆదివారం

SIMULTANEOUSLY PUBLISHED FROM CHITTOOR & VIJAYAWADA

Regd. No. A-4
ANDHRA PRABHA, CHITTOOR.
సంపుటి : 25 — సంచిక : 227
10 పేజీలు వెల : 13 నయాపైసలు
చిత్తూరు : ఆదివారం
19-8-1962

రైల్వేల అభివృద్ధికి కొత్తగా రు. 115 కోట్లు

రవాణా పరిస్థితిని మెరుగుచేసే ఉద్దేశం

ప్రణాళికా సంఘ ఆమోదం

ఢిల్లీ, ఆగస్టు 18—

రు. 115 కోట్లు ఖర్చుతో రైల్వేల అభివృద్ధికి సంబంధించిన కొన్ని కొత్త కార్యక్రమాలను ప్రణాళికా సంఘం నిన్న సూత్రప్రాయంగా ఆమోదించినట్లు తెలుస్తున్నది.

రైల్వేశాఖ చేసిన ఈ ప్రతిపాదనలు నిన్న ప్రణాళికా సంఘంలో ఉన్నత స్థాయి సమావేశంలో చర్చించినట్లు తెలిసింది.

సమావేశానికి శ్రీ గుల్జారీలాల్ నందా అధ్యక్షత వహించారు. ఆర్థికమంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్, శాఖలేని మంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి ప్రణాళికా సంఘంలోని ఇతర సభ్యులు, ఉద్యోగులు రైల్వేశాఖ ఆర్థికశాఖ ఆర్థిక సమన్వయ విభాగాలకు చెందిన ఉద్యోగులు హాజరైనారు.

వర్షాకాలం ఎక్కువ సామగ్రి రవాణా అవ్వాల్సిన కోటి టన్నులమేర పెంచేందుకు బొగ్గు రవాణా కొరకు అదనపు రాకపోకల వీలు కలిగించేందుకు రైల్వేశాఖ యిప్పుడు కొత్త కార్యక్రమం ప్రతిపాదించినట్లు తెలుస్తున్నది. లోగడ ప్రణాళికా సంఘం ఆమోదించిన రు. 120 కోట్ల అదనపు కార్యక్రమంగాక యీ కొత్త కార్యక్రమం ప్రతిపాదించారు.

రైల్వేశాఖ కొత్త ప్రతిపాదనలు ప్రణాళికా సంఘం సూత్రప్రాయంగా ఆమోదించి ప్రాథమిక సన్నాహాలు చేయవలసిందిగా కోరినట్లు తెలుస్తున్నది. కాని కొత్త కార్యక్రమంలోని ఆర్థిక అంశాలను ప్రణాళికాసంఘం తర్వాత సవివరంగా పరిశీలిస్తుంది.

చర్చల సందర్భంగా రైల్వేలు రాకపోకల పనితనంలో సర్దుబాట్లుచేసి ఖర్చు తగ్గించే నిమిత్తం పొదుపు చేయాలని సూచించినట్లు తెలుస్తున్నది.

కోటి టన్నుల సరుకు రవాణాకు వ్యాగన్ల ఉత్పత్తి కార్యక్రమాన్ని కూడా ప్రణాళికా సంఘం ఆమోదించినట్లు తెలుస్తున్నది. డీసెల్ రైలు యింజన్ల సరఫరా విషయాన్ని పరిశీలించాలని కూడా రైల్వే శాఖను కోరారు.

కొత్త కార్యక్రమానికి రు. 115 కోట్లు

మూడో ప్రణాళికలో రైల్వేల అభివృద్ధికి మరో రు. 115 కోట్లు ఖర్చు చేసేందుకు ప్రణాళికా సంఘం అంగీకరించినట్లు ఎక్స్‌ప్రెస్ వార్తా సంస్థ తెలియజేస్తున్నది. లోగడ ఆమోదించిన అదనపు ఖర్చుతో కలుపుకొని రైల్వేల అభివృద్ధికి కేటాయించిన సొమ్ము మొత్తం రు. 1560 కోట్లకు పెరిగింది. మూడో ప్రణాళిక ఖరారు ముసాయిదాలో రు. 1825 కోట్లు ఖర్చు పెట్టాలని పేర్కొన్నారు.

రష్యాచే మరొక రోదసీ నౌక

మాస్కో, ఆగస్టు 19—

రష్యా నేడు మరొక రోదసీ నౌకను పంపినట్లు అధికార వార్తా సంస్థ టాస్ నేడు ప్రకటించింది. ఈ నౌకలో శాస్త్రీయ పరికరాలున్నాయని మాత్రం ప్రకటనలో పేర్కొన్నారు. కాని మానవుడు ఉన్న విషయం చెప్పలేదు.

మాస్కోలో ఒక ప్రక్క రోదసీయాత్రికుల జంట—పోపొవిచ్, నికొలయేవ్‌లకు ఘనస్వాగతం ఇవ్వడానికి ఏర్పాట్లు జరుగుతున్న సమయంలో ఈ రోదసీ నౌక 'కాస్మాస్ 8'ని ప్రయోగించారు.

వోల్గాలోని ఒకే ప్రాంతంనుంచి ఇరువురు రోదసీయాత్రికులు నేడు మాస్కోకు చేరారు.

బ్రిటన్‌నుండి ఇండియాకు విమాన సామగ్రి దిగుమతి

రు. 1,02,20,000 మేరకు 5 నెలల్లో కొనుగోలు

ఢిల్లీ, ఆగస్టు 18—విమానాల ఇంజన్లు, తదితర భాగాలు మొదలైనవి, 1962 జనవరి నుండి మే వరకు ఒక కోటి, రెండులక్షల 20 వేల రూపాయల సామాను బ్రిటన్‌నుండి భారత దేశం దిగుమతి చేసుకొన్నట్లు అంతర్జాతీయ వాణిజ్య మంత్రి శ్రీ మనూభాయ్ షా నేడు లోక్‌సభలో వెల్లడించారు.

గత సంవత్సరం ఇదేకాలంలో రూపాయలు 1,05,30,000 మేరకు బ్రిటన్‌నుండి ఇక్కడి యంత్రశాలలు దిగుమతి అయినట్లు మంత్రి తెలిపారు.

ప. ఇరియన్‌కు బ్రిగేడియర్ రిఖీ

భారతదేశానికి ఉథాంట్ విజ్ఞప్తి

సమితి, ఆగస్టు 18—పశ్చిమ ఇరియన్‌లో యుద్ధ విరమణను పర్యవేక్షించడానికి గాను వెళ్ళవలసిన భారత బ్రిగేడియర్ ఐ. జె. రిఖీకు సమితి కార్యదర్శి ఉథాంట్ ఉత్తరువు చేశారు.

యుద్ధ విరమణ ఒడంబడిక భగ్నం కాకుండా చూసే సమితి బృందాన్ని కూడా బ్రిగేడియర్ రిఖే వచ్చేవారంలో అక్కడ సిద్ధం చేస్తారు.

సమితి భద్రతాదళం ఏర్పాటు విషయమై ప్రయత్నాలను కూడా చేస్తారు. ఈ దళం అక్టోబర్ 1 నుంచి హాలెండియాలో ఉంటుంది.

ఈలోగా భారత ప్రభుత్వానికి సమితి కార్యాలయంనుంచి అందిన లేఖలో పశ్చిమ ఇరియన్‌లో సమితి ఆధ్వర్యాన జరిగే పాలనకుగాను ఆరుగురు ఉద్యోగులు కావాలని సమితి విజ్ఞప్తి చేసింది.

"సమితిలో భారత శాశ్వత ప్రతినిధిద్వారా ఈ విజ్ఞప్తి చేరినదని, దానిపై విదేశాంగశాఖ పరిశీలన జరుపుతున్నదని విదేశాంగ ప్రతినిధి చెప్పారు.

ఐరిష్ ప్రభుత్వ సమ్మతి

సైనిక పరిశీలకులను ఇద్దరిని పంపడానికి ఐరిష్ ప్రభుత్వం అంగీకరించింది. కాంగోలోని సమితి ఐరిష్ దేశాలలోగల ఇద్దరు ఉద్యోగులను ఈ పనికి ఎన్నుకొంటారు.

పశ్చిమ ఇరియన్‌లో యుద్ధ విరమణ పరిశీలక బృందానికి ఆరుగురు స్వీడిష్ ఉద్యోగులను పంపుతున్నట్టు స్వీడన్ సైనికశాఖ ప్రకటించింది. కాంగోలోని సమితి స్వీడన్ దళంలో ప్రస్తుతం సలుగురు ఉన్నారు. మిగతా ఇద్దరు సమితి ఆధ్వర్యాన గాజా ప్రాంతంలో పని చేస్తున్నారు.

జంటనగరాలలో ఆస్తిపన్ను విధింపులో అక్రమాలు

భారమంతా సన్నకారుపై పడిందని విమర్శ: సవరణ తీర్మానం వాయిదా

హైదరాబాదు, ఆగస్టు 17—

జంట నగరాలలో ఇళ్ళ పన్నులు మొదలైన ఆస్తి పన్నుల నన్నింటినీ తిరిగి సక్రమంగా అంచనా వేసేందుకు కొత్త ఉద్యోగులను నియమించాలని కార్పొరేషన్ స్థాయీ సంఘం సూచించిన తీర్మానంపై నిన్నటి సమావేశంలో చర్చ అసమగ్రంగా జరిగి వాయిదా వేశారు.

చర్చలో పాల్గొన్న కాంగ్రెసు, ప్రతిపక్షాల సభ్యులు ఉభయ వరాల వారూ కూడా, కార్పొరేషన్ అధికారులు పన్నులు పూర్తిగా వసూలు చేయటంలో చాల మందకొడిగా ఉన్నారనీ, చాల చోట్ల డబ్బు, పలుకుబడీ కలవారి వద్ద పన్నుల వసూళ్ళు వదిలివేస్తూ పక్షపాత బుద్ధితో వ్యవహరిస్తున్నారనీ, ఈ పన్నుల భారం అంతా కేవలం బీదజనం, మధ్యతరగతి జనం మాత్రమే భరించాల్సి వస్తున్నదనీ తీవ్రంగా విమర్శించారు.

అందుచేత పన్నులు తిరిగి సంస్కరించే పని పెట్టినా, ఉద్యోగులు నిజాయితీగా, పెద్ద, చిన్న భేదం చూడకుండా అందరివద్దనుంచీ, పూర్తి వసూలు చేస్తే తప్ప, ఎన్నిచేసినా లాభంలేదని విమర్శించారు.

శ్రీయుతులు జగ్జీవన్‌ప్రసాద్ (యు.సి.సి.) నాసిరుద్దీన్ (యు.సి.సి.) దేవేంద్రపురి గోస్వామి (సోషలిస్టు) యిప్పుడు వేసిఉన్న పన్నులు సరిగ్గా వసూలు చేసేందుకు తీవ్రంగా కృషిచేస్తే వేరే సంస్కరణలేవీ అక్కరలేదని వాదించారు.

శ్రీ గోస్వామి తీర్మానం చర్చించటానికి, తీర్మానంలో కొన్ని విషయాలు సందిగ్ధంగా ఉన్నందున అవి విమర్శి చెప్పవలసిఉన్నదనీ, అందుచేత కమిషనర్ పరోక్షంలో చర్చ జరుప వీలులేదని అభ్యంతరం తెలిపారు. హైదరాబాదు మునిసిపల్ కార్పొరేషన్ చట్టం ప్రకారం, జనరల్‌బాడీ సమావేశాలన్నింటికీ కమిషనర్ తప్పక హాజరవలసి ఉన్నదని వాదించారు.

ఈ సమావేశానికి అధ్యక్షత వహించినడిప్యూటీ మేయర్ ఈ విషయంపై చర్చ మరో సమావేశంలో జరుగవలెనని వాయిదా వేశారు.

శ్రీయుతులు వేదప్రకాశ్ దుసాజ్, కె. ఆర్. అబ్బాస్, కె. ఆర్. అయ్యర్, డి. గోస్వామి సభ్యులుగా ఏర్పడిన పరిశీలక సంఘం, "తక్కువ ఆదాయాల వారికై కట్టిన యిండ్లను సికింద్రాబాద్‌లో మ్యునిసిపల్ కౌన్సిలర్‌లకు యివ్వటం" పై సమర్పించిన నివేదికను రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పించాలని తీర్మానించారు.

కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ దామోదరం సంజీవయ్యకు కార్పొరేషన్ యిచ్చిన స్వాగత సంరంభంలో అయిన ఖర్చులను సమావేశంలో ఆమోదించారు.

ప్రతిపక్ష నాయకులు, రాజకీయ పక్షాల అగ్రనాయకులకు కార్పొరేషన్‌లు స్వాగతాల క్రింద ఖర్చులు చేయరాదనీ, అలా చేసే పక్షంలో నిష్పక్షపాతంగా అన్ని రాజకీయ పక్షాల విషయంలోనూ సమంగా ప్రవర్తించి ఇతర నాయకులకు కూడా స్వాగతం యివ్వవలసి ఉంటుందనీ వాదించారు.

నిజాం కళాశాలలో రాష్ట్రపతి డా. రాధాకృష్ణన్‌కు పౌర సన్మానం జరిగిన సభలో కార్పొరేషన్ సభ్యులకు కొందరికి తగిన గౌరవం జరగక పోవటాన్ని విమర్శించి, ప్రజాపరంగా జరిగే ఉత్సవాదికాలలో కార్పొరేషన్ సభ్యులకు తగిన గౌరవం అందేలాగ, అమర్యాద జరగకుండా చూడాలని, ఉభయవర్గాల సభ్యులూ కూడా విన్నవించారు.

'టెలిస్టార్' చే చిత్రాల ప్రసారం

న్యూయార్కు, ఆగస్టు 18— కృత్రిమ సమాచార ఉపగ్రహం 'టెలిస్టార్' నిన్న ఒక పత్రిక ఏడు పేజీల చిత్రాన్ని 10 వేలనుంచి 18 వేల కిలోమీటర్ల దూరంనుంచి ప్రసారం చేసిందని తెలిపింది. 12 నిమిషాలలో ఈ ప్రయోగాన్ని విజయవంతంగా వెస్టెక్స్ కంపెనీ ఇంజనీర్లు జరిపారు.

పోటీ అకాలీ పక్షాల నాయకుల అరెస్టు

ఉభయవర్గాలమధ్య ఘర్షణ నివారణకు ప్రభుత్వ చర్య

అమృతసర్, ఆగస్టు 18—స్వర్ణ దేవాలయ ప్రాంగణంలో మాస్టర్ తారాసింగ్ వర్గీయులు, సంత్ ఫతేసింగ్ వర్గీయులమధ్య ఘర్షణ ప్రమాదం నివారించే నిమిత్తం పోలీసులు నేటి ఉదయం ఉభయ వర్గాలకు చెందిన 87 మంది అకాలీలను అరెస్టు చేశారు.

మాస్టర్ తారాసింగ్‌ను నిన్న రాత్రి 1—15 గంటలకు యిక్కడ అరెస్టు చేశారు.

సంత్ ఫతేసింగ్ అమృతసర్‌కు వస్తుండగా దోవలో జాండియాలవద్ద నేడు అరెస్టు చేశారు.

అరెస్టు చేసిన ఇతర అకాలీలలో యిటీవల అకాలీ దళ్‌నుండి బహిష్కరించిన శ్రీ లక్ష్మణ్‌సింగ్ గిల్, జాతేదార్ జీవన్‌సింగ్ ఉమ్రానంగల్ ఉన్నారు.

మాస్టర్ తారాసింగ్ ఆయన అనుచరులు వ్యతిరేకతను కాదని సంత్ ఫతేసింగ్ వర్గం నేడు స్వర్ణ దేవాలయంలోని గురురాందాస్ సరాయ్‌లో ఒక సభ జరుపవలసి ఉండినది.

మాస్టర్ తారాసింగ్‌ను నేటి ఉదయం ధర్మశాల జైలుకు తీసుకొనిపోయారు.

పోటీ అకాలీ వర్గాలమధ్య కొట్లాటలు శాంతికి విఘాతం నివారించే నిమిత్తం పోలీసు జట్లు అమృతసర్ నగరంలో, అమృతసర్ జిల్లా అంతటా విస్తరించినట్లు సైతం తరగతి పోలీసు సూపరింటెండెంట్ చెప్పారు.

నగర పోలీసుదళం ఒకటి, పోలీసు ఉన్నతోద్యోగులు నేటి ఉదయం గురురాందాస్ సరాయ్ గురుద్వార ప్రబంధక్ సంఘ కార్యాలయం అకాలీ దళ్ కేంద్ర కార్యాలయంలో ప్రవేశించి ఉభయ వర్గాల అకాలీలను అరెస్టు చేశారు.

శాంతికి భంగం కలుగుతుందనే అనుమానం క్రింద వారిని అరెస్టు చేశారు.

నిన్న రాత్రి మాస్టర్ తారాసింగ్‌తోబాటు శిరోమణి గురుద్వార ప్రబంధక్ సంఘాధ్యక్షుడు శ్రీ కిర్పాల్ సింగ్ షేర్వాలా, అకాలీదళ్ ప్రధాన కార్యదర్శి శ్రీ ఆత్మసింగ్, అకాలీదళ్ కార్యాలయ కార్యదర్శి గియాని అజ్మీర్ సింగ్‌ను కూడా అరెస్టు చేశారు.

స్వర్ణ దేవాలయ ప్రాంగణంలో సంత్ ఫతేసింగ్ వర్గీయులు ఏర్పాటుచేసిన సమావేశంలో శాంతికి భంగం కలుగుతుందని తెలియడంవల్ల

(మిగత 2 వ పేజీలో)

ఆంధ్ర ఒరిస్సా ముఖ్య మంత్రుల సమావేశం

ఎగువసీలేరు ప్రాజెక్టు నిమిత్తం

ఢిల్లీ, ఆగస్టు 18—ఎగువ సీలేరు ప్రాజెక్టు నిర్మాణానికి స్థలాన్ని నిర్ణయించే విషయమై ఏర్పడిన అభిప్రాయ భేదాలను పరిష్కరించుకొనే ప్రయత్నంలో భాగంగా ఆంధ్రప్రదేశ్, ఒరిస్సాల ముఖ్యమంత్రులు మళ్ళీ సెప్టెంబరు నెలలో సమావేశం కాబోతున్నారని కేంద్ర నీటిపారుదల, విద్యుచ్ఛక్తిశాఖల సహాయమంత్రి శ్రీ హో. వి. అళగేశన్ నిన్న రాజ్యసభలో శ్రీ ఎ. డి. మణికి తెలియజేశారు.

ఈ విషయంలో ఉభయ రాష్ట్రాల ముఖ్యమంత్రులూ శ్రీ సి. ఎం. త్రివేది సలహాను కోరి ఉన్నందున, వీరి సమావేశానికి సంబంధించిన సమాచారాన్ని ప్రణాళికా సంఘం సభ్యుడైన శ్రీ సి. ఎం. త్రివేదికి తెలియజేయడం జరిగిందని అన్నారు.

మహబూబ్‌నగర్ జిల్లాలో 'రేడియం' ఖనిజాలు

ఖనిజాన్వేషణలో బహిర్గతం: ప్రధాని నెహ్రూ వెల్లడి

ఢిల్లీ, ఆగస్టు 18—

ఆంధ్ర రాష్ట్రం మహబూబ్‌నగర్ జిల్లాలో సాగించిన భూగర్భ పరిశోధనలలో, (లోతుగా గొటపు నూతులు త్రవ్వి పరిశీలనలు) 'రేడియో ఆక్టివ్' ఖనిజాలు ఇక్కడ ఉన్నట్లు ద్యోతకమయిందని ప్రధాని నెహ్రూ నేడు లోక్‌సభలో తెలిపారు.

దేశమంతటా భూగర్భ పరిశోధనలకై గొట్టాల బావుల త్రవ్వకాలు జరుగుతున్నవనీ, బీహార్‌లో సింగ్‌భూమ్ రాగి గనుల మండలంలోనూ, రాజస్థాన్‌లో ఉదయపూర్ జయపూర్, ఝుంఝునూ జిల్లాలలోనూ, ఆంధ్రలో మహబూబ్‌నగర్ జిల్లాలలోనూ అణుశక్తి పరిశోధనలకు కావలసిన "రేడియోధార్మిక ఖనిజాలు" లభించే సూచనలున్నవని తెలిపారు.

శ్రీయుతులు సుబోధ్ హంసదా, సామంత ప్రశ్నలకు ఇంకా వివరంగా పరిశోధనలు జరిగితే తప్ప, ఈ ఖనిజాల త్రవ్వకం వ్యాపార రీత్యా లాభకరమయేదీ లేనిదీ చెప్పలేమని ప్రధాని నెహ్రూ అన్నారు.

శాఖలేనిమంత్రి అన్ని శాఖలూ చూడవచ్చు

లోక్‌సభలో శ్రీ కృష్ణమాచారి సాధికార ప్రకటన

ఢిల్లీ, ఆగస్టు 18—

నేడు లోక్‌సభలో ప్రత్యేక శాఖలేని మంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి ఆర్థిక సమన్వయాని కేర్పడిన నూతన శాఖ అధిపతిగా తాను స్వయంగా ఏ శాఖ పనైనా చూడవచ్చునని తన హక్కును ప్రకటించుకొన్నారు.

కేంద్ర మంత్రిగా నియమితులైన తర్వాత శ్రీ టి. టి. కృష్ణమాచారి తొలిసారిగా ఒక ప్రశ్నకు సమాధానం ఇయ్యటానికి నిల్చోగానే సభ్యులు హర్షధ్వానాలు చేశారు.

తన ప్రశ్నకు సమాధానం ఇచ్చేందుకు మంత్రి టి. టి. కృష్ణమాచారి నిల్చోగానే ప్రశ్న అడిగిన శ్రీ హెచ్. సి. మాథుర్ "మీకు ప్రత్యేకంగా ఒక పని అంటూ ఏదైనా ఇచ్చారా? లేక ఏ పనైనా మీరే స్వయంగా కల్పించుకొని చేయునవచ్చునా? మీ కిచ్చిన శాఖలో పని స్వరూపస్వభావాలు ఏమిటి?" అని అద్భుతగులుతూ అడిగారు.

దానిపై శ్రీ టి. టి. కృష్ణమాచారి, ప్రధాని తనకు పని అప్పజెప్పటంలో చాలా విస్తృత రంగాలలో పని అప్పజెప్పారనీ, జలవిద్యుచ్ఛక్తి, రైల్వే రవాణా, బొగ్గు ఉత్పత్తి, బొగ్గు రవాణా ఇత్యాది అనేక విషయాలు ఆర్థిక సమన్వయ శాఖ చూడవలసి ఉన్నదనీ, వివరించారు. "అసలు నేను ఏ పని కావలసివస్తే ఆ శాఖ పని స్వయంగా కల్పించుకొని చూడవచ్చును" అని కూడా అన్నారు.

ప్రధాని నెహ్రూ మధ్యలో కల్పించుకొని, శ్రీ కృష్ణమాచారి విద్యుచ్ఛక్తి, రవాణా, ఇంధనాల పనులు చూడగలరనీ, ఆయన కావాలనుకొంటే మరే పనైనా కూడా చూడవచ్చుననీ వివరించారు.

శ్రీ మాథుర్ "ఏ శాఖలేని మంత్రిగారికిచ్చిన పని ఆయనకూ ఆయన శాఖకూ చాలి ఉంటుందా" అని శ్రీ మాథుర్ అడిగిన ప్రశ్న భాగాన్ని సభాపతి హుకుంసింగ్ ప్రథమంలో నిరాకరించారు.

ఏ శాఖలో అయినా మంత్రులకూ సిబ్బందికీ కావలసినంత పని ఉన్నదీ లేనిదీ నిర్ణయించుకోవలసింది ప్రధాన మంత్రేననీ, ఈ విషయం సభవారు చర్చించేందుకు వీలులేదనీ, సభాపతి

(మిగతా 2 వ పేజీలో)

ఆల్జీరియా మాజీ గవర్నర్ అరెస్టు

మిలాన్, ఆగస్టు 18—ఆల్జీరియా మాజీ గవర్నర్, డిగాల్ వ్యతిరేక నాయకుడు జాక్వెస్ సూస్టెల్‌ను నగర పోలీసులు నిన్న అరెస్టు చేశారు. అతడికి ఇష్టమైన దేశానికి అతడిని బహిష్కరించ నున్నట్లు తెలిపారు.

డిగాల్ ప్రభుత్వంలో సూస్టెల్ మంత్రిగా కూడా పని చేశారు. తరవాత రాజీనామా ఇచ్చి ఇచ్చి ఆల్జీరియాకు స్వయంనిర్ణయాధికార వ్యతిరేక పక్షానికి నాయకుడు అయినాడు. ఇతడు మారు పేరుతో ఫ్రెంచి పాస్‌పోర్ట్‌తో ప్రయాణం చేస్తున్నాడట.

కేప్ కానెవెరాల్, ఆగస్టు 18—ఒక పోలారిస్ రాకెట్ నిన్న ప్రయోగించిన కొద్ది క్షణాలకే పేలిపోయింది. పెద్దనా మంటలు వచ్చాయి. ప్రయోగస్థావరంవద్ద ఎవరికీఅపాయం జరగలేదు.

చంద్రమండల యానంవల్ల క్రిముల బెడద?

భూమికి రావచ్చునని అమెరికా శాస్త్రజ్ఞుని సిద్ధాంతం

బ్లాక్స్‌బర్గ్, ఆగస్టు 18— చంద్రమండలానికి వెళ్ళివచ్చే రోదసీ యాత్రికులు అక్కడ నుంచి వారితో సూక్ష్మక్రిములను భూమికి తీసుకురాగల ప్రమాద మున్నదని, ఆ క్రిములవల్ల భూమండలమంతా కలుషితం కావచ్చునని అమెరికా ఖగోళ శాస్త్రజ్ఞుడు డాక్టర్ కారల్ సాగన్ నిన్న రాత్రి అన్నారు.

చంద్రమండల యాత్రపై ఒక సమావేశంలో ప్రసంగిస్తూ అన్ని ప్రాంతాలకు చంద్రమండలం చాలా ప్రమాదకరమైనదని, అక్కడ ఉష్ణం తక్కువగా ఉండడం, ఆ మండలంపై అల్ట్రా వయొలెట్ కిరణాలు ప్రసారితం కావడం ఇందుకు కారణమని అన్నారు.

ఉపరితలాన క్రిములు ఉండకపోవచ్చునని, కాని చంద్రునిపై ఏర్పడే కృత్రిమమయిన పొరలో క్రిములు ఉండే అవకాశం ఉన్నదని అందువల్ల మన రోదసీ నౌకలద్వారా భూమిపైగల క్రిములు చంద్రునివద్దకు చేరవచ్చునని, అవి అక్కడ అభివృద్ధి చెందవచ్చునని అన్నారు. ఇందుకు బదులు చంద్రమండలంనుంచి మైక్రోబులు, ఇంకా మనకు తెలియని కొత్త క్రిములు అక్కడినుంచి రావచ్చునని అన్నారు.

ఇది భూమికి చాలా హాని చేయవచ్చునని చెప్పారు.

కాల్గేట్‌తో నోటినించి దుర్వాసన రాకుండా చేసుకోండి
రోజంతా దంతక్షయం రాకుండాకూడా కాపాడుకోండి!

ఎందుకంటె : ఒక్క సారి తోముకొంటేనే కాల్గేట్ డెంటల్ క్రీమ్ నోటిలో దుర్వాసన మరియు దంతక్షయమునకు కారణమైన సూక్ష్మక్రిములను 85% వరకు తొలగించును. కాల్గేట్ 10 మందిలో 7 గురికి నోటి దుర్గంధమును వెంటనే అపుతుందని మరియు భోజనము అవగానే కాల్గేట్ పద్ధతిలో పళ్ల తోముకొనుట ద్వారా ఎక్కువ మందికి ఎక్కువ దంతక్షయము అరికట్టిదని దంతశాస్త్ర చరిత్రలో పూర్వము ఎన్నడూ తెలియచేయనంతటా శాస్త్ర పరిశోధనల ఫలితముగా నిరూపించబడినది! ఉదికే నోటిలో నీళ్లు పోసుకొని పుక్కిలించుట చాలదు. భోజనము అయిన వెంటనే క్రమంతప్పకుండా కాల్గేట్‌తో పళ్లు తోముకోండి. దాని చురుకైన నురుగు పళ్ల మధ్య కనపడకుండా ఉండే సందులలోనికి వెళ్లి నోటి దుర్వాసనకు మరియు దంతక్షయమునకు కారణమైన కుళ్లి పోతున్న ఆహారపు తునకలను తీసివేస్తుంది! పిల్లలు కాల్గేట్‌తో పళ్లు తోముకొనుటకు యిష్టపడతారు. ఎందుకంటె చాల సేపు ఉండే దాని పిప్పరమెంటు వంటి రుచి అంటే వారికి ప్రీతి!

మీకు పొడరు కావాలంటే, ఈ లాభ మంతయిని మీకు కాల్గేట్ టూత్ పౌడరు ద్వారాపొందగలరు ...ఒక డబ్బా నిండా వస్తుంది!

కాల్గేట్‌తో క్రమం తప్పకుండా పళ్లు తోముకొంటే
✓ నోటి దుర్వాసనను పోగొట్టును
✓ దంతక్షయమును నిరోధించును
✓ పళ్లను మెరుస్తూ ఉండేలా ఉంచును



కొత ఎక్కువ శుభ్రముగా, తాజాగా ఉండుటకు మరియు పళ్లు ఎక్కువ తెల్లగా ఉండుటకు ప్రపంచములో ఏ యితర పళ్ల తోముకొనే క్రీమ్ కన్న కాల్గేట్‌నే ఎక్కువ మంది వాడుతున్నారు

12-9-1962 నిడదవోలునుండి
21—వ పర్యాయం. సంపూర్ణ దక్షిణదేశ యాత్రలు 38—రోజులు.
శ్రీ రామా యాత్రా సర్వీస్
విజయదశమీ మహోత్సవమునకు మైసూరు, కార్తీక మాసమున కావేరినది స్నానం, వినయ విధేయతతో యాత్రలు చేయించుటయు, యాత్రికులను ఆదరాభిమానములతో చూచుటయు, పుష్టి, తృప్తికరమైన భోజన ఏర్పాట్లు చేయించుటే మా విశిష్టత. రేటు: రు. 210 లు. వివరములకు:
పిన్నమరాజు వెంకట సుబ్బరాజు,
పోడూరు, (వయా) మార్టేరు. ప. గో. జిల్లా.

ది చోడవరం కో-ఆపరేటివ్ అగ్రికల్చరల్ అండ్ ఇండస్ట్రియల్ సొసైటీ లిమిటెడ్ నెం. బి. 1109 రు

(చోడవరం సహకార పంచదార ఫ్యాక్టరీ)

గోవాడ, [చోడవరం తాలూకా] విశాఖపట్నం జిల్లా

ప్రకటన

ఇందుమూలముగా తెలియజేయునదేమనగా విశాఖపట్నం జిల్లా, చోడవరం తాలూకా గోవాడ గ్రామంలో సహకార పద్ధతిని ఏర్పాటుచేయ నుద్దేశింపబడిన పంచదార ఫేక్టరీ నిర్మాణము పూర్తికాబడి, ప్రస్తుతము 1962 నవంబరు మాసాంతములో ప్రారంభమగు చెఱకుపంట సీజనులో పంచదార తయారుచేయుటకు సిద్ధముగాయున్నది. సభ్యులవద్దనుండి తీసుకొనవలసిన అగ్రిమెంటు ఫారములు మొదలగునవి త్వరలో తయారుచేయబడి, సభ్యులవద్దనుండి వ్రాయించుకొనబడును. గనుక, సభ్యులెల్లరు ఫేక్టరీకి చెఱకు సప్లయిచేయుటకు సిద్ధముగా వుండవలసినదిగా కోరడమయినది. ఇంకను కొద్ది షేర్లే వున్నవిగనుక షేర్లు కావలసినవారు త్వరలో తీసుకోవలయునని తెలుపడమైనది.

గోవాడ,
తే 18-8-1962 దీ.

జనరల్ మేనేజరు.

తన తండ్రికే పుత్రశోకమని తెలిసి కూడా వృద్ధశాయం పరాత్ర మాత్రీ గుణగణాలనుపోషించి అన్నపూర్ణ ఆతనును వరించింది —

వైవాహిక ప్రాప్తిని వల్ల ఆయుష్షు క్షీణించి — ఆలాటి వివాహం చేసుకున్నది తాను. వివాహం జరిగిన అంత్రీ, భర్తను హత్య చెయ్యుమని ఆమె తండ్రి ఆదేశించాడు! భర్త్రుపత్నీ శీలవతీ, పతివ్రతాశిరోమణి అయిన ఆ పుణ్యసాధ్వి — ప్రత్యక్ష దైవమైన తన భర్తను హత్య చేస్తుంది? — చిత్రతపనుంచి మెంతోషించేసిన వైవస్వాతుడు — తన తండ్రి ఆజ్ఞను తృణీకరిస్తుందా??

ఈ విషమ ఘట్టంనుంచి ఆమె ఎట్లా బయటపడింది?

గౌతమీవారి మహామంత్రి తిమ్మరుసు చూడండి!!!

మీ వెండ్రుకలకు నిగనిగ, అందము చేకూర్చుకొనండి.

బెంగాల్ కెమికల్స్ కాంతరిడైన్ హేరాయిల్ వాడండి

ఇతర మాదిరీలు తక్కువ ఖరీదే కావచ్చును. శీఘ్రతని మిలువిగానే కనబడవచ్చును. అవి ఒరిజినల్ బి. సి. పి. డబ్లియు. ప్రొడక్ట్సుతో తుల్యం దూగలేవు.

బెంగాల్ కెమికల్

కలకత్తా, బొంబాయి, కాన్పూరు,

మద్రాసు స్టేటుకు డిస్ట్రిబ్యూటర్లు

ఆర్. ఎల్. గౌడర్ అండ్ కంపెనీ

59 బందరువీధి, మద్రాసు.

ఆంధ్రస్టేటుక్కు డిస్ట్రిబ్యూటర్లు:

సత్యనారాయణ ఫార్మశీ,

కుమ్మరివీధి, విజయవాడ—1.

అండ్ విజయనగరం.

మనస్సు

పాదులో మంచి తప్పితే

ఉన్మాదం అవుతుంది

* వింతవేషం, వింత అలవాట్లు.
* పిచ్చిగా చూడడం.
* చింత, విచారం.
* జ్ఞాపకశక్తి నశించుట.
* అదోమయపు ఆరోపణ.
* ఆత్మనిగ్రహ రాహిత్యం.
* విభ్రాంతి, మతి విభ్రమం.

ఇవన్నీ ఉన్మాద లక్షణాలు

వాటిని ప్రారంభంలోనే

అంతమొందించండి

వీరిని సంప్రదించండి.

కవిరాజ్ పండిత్



దుర్గాదత్తశర్మ

వైద్యవాచస్పతి

NAVRATNA-KALPA PHARMACY
Jullundur City (India).

68

సి. పి. డబ్ల్యు. డి. మద్రాసు

దిగువ పనులకు 31—8—62 సా. 3 గం. వరకు సీల్డు టెండర్లు మద్రాసు—10, సి. పి. డబ్ల్యు. డి. ఫుడ్‌స్టోరేజి డివిజన్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీరుగారిచే కోరబడుతున్నవి.

విశాఖపట్నములో అదనంగా ఒక ఆహార ధాన్యముల గిడ్డంగి నిర్మాణం—ఫేజు 2 క్రింద 2 చౌకీదార్లు క్వార్టర్లు ఎస్. హెచ్. నిర్మాణం, ఫేజు 3 (బి) క్రింద 2 చౌకీదార్లు క్వార్టర్లు నిర్మాణం ఎస్టిమేటు ఖరీదు రు. 38,015 ధరావతు సొమ్ము రు. 951.

2. హైదరాబాదు — అయితే ఫేజు 3 (ఏ) క్రింద బసాలేషన్ షెడ్ ఎస్. హెచ్. నిర్మాణం ఎస్టిమేటు ఖరీదు రు. 35,023. ధరావతు సొమ్ము రు. 926—మిగతా వివరములు 18—8—62 ఇండియన్ ట్రేడ్ జర్నల్ చూడండి.

డి ఎ—933 (4) 62.

శుభకృతునామ సంవత్సరం

శ్రావణ బహుళ పవిత్ర

1962 ఆగస్టు 19, ఆదివారం

రాహుకాలం: సా. 4—9 గం. వరకు

ఉత్తరాభాద్ర: ఉ. 10—40 గం. వరకు

వర్జ్యం: 41—39 ఘడియలకు పైగా

ఆంధ్రప్రభ

1962 ఆగస్టు 19, ఆదివారం

రాష్ట్రాభ్యుదయ సాధన

ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డిగారు మొన్న హైదరాబాదు రేడియోనుంచి ప్రసంగం చేస్తూ రాష్ట్రంలో పరిశ్రమలు నెలకొల్పడానికి ముందుకు రావలసిందిగా వర్తకులకు, వ్యాపారస్థులకు విజ్ఞప్తి చేశారు. ఆంధ్ర ప్రభుత్వం అట్టివారికి తగిన సౌకర్యాలు, ప్రోత్సాహం కల్పించడానికి సిద్ధంగా ఉన్నదని ఆయన హామీ.

ఆంధ్రప్రదేశం పారిశ్రామికంగా చాల వెనుకబడి ఉన్నదన్న సంగతి అందరికి తెలిసిందే. పరిశ్రమల స్థాపనకు కావలసిన ఖనిజ సంపత్తికి కొదువలేకపోయినా, పరిశ్రమలకై పెట్టుబడులు పెట్టడానికి ధనికులు ఉత్సాహం చూపడం లేదు. పోనీ ప్రభుత్వమే పరిశ్రమలు స్థాపించుదామంటే అందుకు అవసరమయ్యే డబ్బు, సాంకేతిక సిబ్బంది రాష్ట్ర ప్రభుత్వానికి మాత్రం పుష్కలంగా ఉండవద్దా?

అందుచేతనే శ్రీ సంజీవరెడ్డిగారు చెప్పినట్లు, రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధి ప్రైవేట్, పబ్లిక్ రంగాలు పరస్పర సహకారంతో కొనసాగించవలసిన అవసరం ఉంది. ప్రైవేట్ పారిశ్రామికులకు అనేక విధాల తోడ్పటానికి రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉన్నప్పుడు, దానిని సద్వినియోగపరచుకొని రాష్ట్ర పారిశ్రామికాభివృద్ధికి కృషి చెయ్యడం ప్రైవేట్ పారిశ్రామికుల విధ్యుక్తధర్మం.

పరిశ్రమలు నెలకొల్పే ప్రైవేట్ పారిశ్రామికులకు, ప్రోత్సాహం కల్పించే సంకల్పం రాష్ట్ర ప్రభుత్వానికి చిరకాలం నుంచి ఉన్నా, శ్రీ సంజీవరెడ్డిగారి హయాములో అది తీవ్ర రూపం దాల్చి నున్నదని చెప్పవచ్చు. ఏ భయసంకోచాలవలన పరిశ్రమలు నెల కొల్పడానికి వ్యాపారస్థులు వెనుకాడుతున్నారో, అట్టి వాటిని తొలగించడానికి ముఖ్యమంత్రి తన యావచ్ఛక్తినీ వినియోగించగలరన డానికి సందేహం లేదు.

ఉచితంగా భూమి, నీటి సౌకర్యాలు, విద్యుచ్ఛక్తి సౌకర్యాలు, అవసరమైతే పన్నుల తగ్గింపు సదుపాయాలు పరిశ్రమలు స్థాపించే వ్యాపారస్థులకు కల్పించడానికి రాష్ట్రప్రభుత్వం సిద్ధంగా ఉన్నదని తెలుస్తుంది. పారిశ్రామికుల నుత్సాహపరిచే కొన్ని ప్రత్యేక పథకాలను రూపొందించి అందివ్వడానికి కూడా తగు ఏర్పాటులు చేయబడుతున్నాయి.

ఈ ప్రయత్నంలో రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంతో పోరాడి సాధించవలసినది ఎంతో ఉన్నది. ఉదాహరణకు రాష్ట్రంలో పారిశ్రామికులకు విద్యుచ్ఛక్తి సౌకర్యాలు పుష్కలంగా కల్పించాలంటే, విద్యుదుత్పత్తి పథకాలు అనుకున్నవి అనుకున్నట్టు నిర్విఘ్నంగా కొనసాగవలసిన అవసరం ఉంది. ఇందుకు విదేశాలనుంచి దిగుమతి చేసుకోవలసిన యంత్ర సామగ్రిని, విదేశీ మారక ద్రవ్యాన్ని కేంద్ర ప్రభుత్వం సకాలంలో సమకూర్చకపోతే ఆ పథకాలు ఎలా కార్యరూపం దాల్చగలుగుతాయి?

కాంగ్రెస్ అధ్యక్షుడుగా కొంత కాలం పనిచేసి విశాల దృష్టితో సర్వరాష్ట్ర వ్యవహారాలను చూడనేర్చిన శ్రీ సంజీవరెడ్డిగారికి కూడా ఆంధ్రప్రదేశ్ పారిశ్రామికాభివృద్ధి విషయంలో కేంద్ర ప్రభుత్వానికి సవతితల్లి ప్రేమ అనేది స్పష్టపడిపోయింది. ఈ అభియోగాన్ని ఏవో సాకులు చెప్పి త్రోసిపుచ్చడానికి కేంద్ర ప్రభుత్వానికి ఇప్పుడు ఎంత మాత్రం అవకాశం లేదు. ఈ పరిసితిలో ఆంధ్రప్రదేశానికి జరుగుతున్న అన్యాయాన్ని సవరించడానికి అది ఎంతవరకు సంసిద్ధం కాగలదో చూడవలసి ఉంది.

ఇతర రాష్ట్ర ప్రభుత్వాల మాట అలా ఉంచి, దేశంలోని ప్రైవేట్ పారిశ్రామికు లెందరో స్వతంత్రంగా ప్రయత్నించి కేంద్ర ప్రభుత్వం ద్వారా తమకు కావలసిన విదేశీ మారక ద్రవ్యాన్ని సంపాదించుకో గలుగుతున్నారు. కాని, మన ఆంధ్రప్రభుత్వం మాత్రం ఈ విదేశీ మారక ద్రవ్యం కోసం జోలె కట్టుకొని తిరుగవలసిన దుస్థితి ఏర్పడింది. ఈ పరిస్థితులు మారకపోతే రాష్ట్రానికి ఉజ్జ్వల భవిష్యత్తు లేదు. శ్రీ సంజీవరెడ్డిగారి ప్రయత్న ఫలితంగానైనా ఇవి మారగలవని ఆశించవచ్చునా?

రాష్ట్రాభ్యుదయం కోరి శ్రీ సంజీవరెడ్డిగారు మరొక ముఖ్యమైన కార్యసాధనకు కూడా పూనుకొన్నారు. అది లోగడనే అనేక ప్రయత్నాలుచేసి ప్రయోజనం లేదని నిరాశ చెంది ఊరుకోవలసి వచ్చిన కార్యం. నాగార్జునసాగరం ప్రాజెక్టును కేంద్రప్రభుత్వం స్వయంగాచేపట్టేటట్లు చేసే కార్యమది. నిండైన ఆశాభావంతో శ్రీ రెడ్డిగారు ఈ ప్రయత్నానికి పూనుకోడం చూస్తే కేంద్ర ప్రభుత్వపు రథచక్రాలు పాత రస్తావదలి క్రొత్త దారి పట్టగలవని ఆశ జనిస్తూ ఉన్నది.

ఇరవై లక్షల టన్నులు అదనపు పంట పండించి భారత దేశానికంతకూ ఉపయోగపడగల ఈ బృహత్పథకాన్ని కేంద్రప్రభుత్వం చేపట్టడమే ఎంతో సముచితంగా ఉంటుంది. తద్వారా అది తనకు విహితమైన ఒక కార్యాన్ని నిర్వహించడమేకాక, దానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రస్తుతం వినియోగించవలసివచ్చిన కోట్లకొలది ధనాన్ని ఇతరమైన రాష్ట్రాభ్యుదయ ప్రణాళికలకు వినియోగింప నిచ్చినది కూడా అవుతుంది. కేంద్రప్రభుత్వంచేత ఎలాగైనా ఈ న్యాయం గుర్తింప చెయ్యడమే ఇప్పుడు అత్యవసరంగా జరగవలసిన కార్యక్రమం.

కెన్యాటా రాజీనామా ఇవ్వాలని ఆందోళన

తానూ అధ్యక్షునిపై ఆరోపణల ఖండన

నైరోబీ, ఆగస్టు 18—కెన్యా ఆఫ్రికన్ నేషనల్ యూనియన్ (కాను) యువజనశాఖలోని 25 ఉపశాఖలకు చెందిన 170 మంది ప్రతినిధులు పార్టీ అధ్యక్షుడు డాః జోమో కెన్యాటా రాజీనామా ఇచ్చి ఆ పదవిని మాజీ అధ్యక్షుడు జేమ్స్ గిచూరూకు అప్పచెప్పాలని కోరారు.

డాః కెన్యాటా విడుదల అయి రాగానే పార్టీ అధ్యక్షపదవినుంచీ శ్రీ గిచూరూ విరమించుకొన్నారు. ప్రస్తుతం మిశ్రమ ప్రభుత్వంలో ఆర్థికమంత్రిగా వ్యవహరిస్తున్నారు.

విదేశాలనుంచి పెట్టుబడి ధన సహాయానికి తను వ్యతిరేకనన్న ఆరోపణను డాః కెన్యాటా ఖండించారు. ప్రజలనూ నాయకులనూ అవినీతి మంతులనుచేసే ఉద్దేశంతో కొన్ని విదేశాలకు వ్యక్తులకు ఇచ్చే ధనం విషయంలో మాత్రమే తను అభ్యంతరం చెప్పినట్లు స్పష్టం చేశారు.

గ్రామసేవకులలో ఉత్తమ బహుమతి

ఉత్తరప్రదేశ్‌లోని శ్రీ నియాజ్ అలీకి

ఢిల్లీ, ఆగస్టు 16— దేశ వ్యాప్తంగా జరిగిన పోటీలో భారత దేశంలో అందరికంటె ఉత్తముడైన గ్రామ సేవకుడుగా ఉత్తర ప్రదేశ్‌లోని జాన్‌పూర్ జిల్లాలో షాహ్ గంజ్ ప్రాంతానికి చెందిన శ్రీ నియాజ్ అలీ గెలుపొందారు. మొదటి బహుమతిగా వీరికి రూ. 2500 ఇచ్చారు.

రెండవ బహుమతి బీహార్ రాష్ట్రంలోని భగల్పూర్ జిల్లాలో షాహాకుండ్ ప్రాంతీయుడైన శ్రీ శుక్‌దేవ్ మండల్‌కు లభించింది. వీరికి రూ. 1500 ఇచ్చారు.

మొన్న సాయంత్రం ఇక్కడ జరిగిన ఒక సభలో ఈ బహుమతులను పంచిపెడుతూ కేంద్ర సమాజ వికాస, పంచాయతీ రాజ్య, సహకార శాఖల మంత్రి శ్రీ ఎస్. కె. డే, వ్యవసాయాభివృద్ధికి గ్రామ సేవకులు మార్గదర్శకులవంటి వారని అన్నారు.

పంచాయతీ రాజ్య శాఖలో కూడా త్వరలోనే ఇటువంటి బహుమతుల పథకాన్ని ప్రవేశపెట్టాలని ప్రతిపాదించడం జరిగిందని అన్నారు.

తూర్పు పశ్చిమ జర్మనీల వాణిజ్యం

బాన్, ఆగస్టు 18—తూర్పు జర్మనీ పశ్చిమజర్మనీల ఇరువ వాణిజ్య సంబంధాన్నైన మారకాలను అభివృద్ధి చేసుకొనడానికై ప్రారంభ చర్యలు తీసుకొన్నట్లు, పశ్చిమ జర్మనీ ప్రభుత్వ కార్యదర్శి తెలిపారు. కానీ అప్పులమంజూరు మాత్రం రాజకీయ విషయమనీ ఆర్థిక సంప్రదింపుల క్రింద చర్చించుకొనడానికి వీలులేదనీ కార్యదర్శి అన్నారు.

85 మంది కమ్యూనిస్టు గెరిల్లాల వధ

71 మంది అరెస్టు: ద. వియత్నాంలో దాడులు

సైగాన్, ఆగస్టు 18—మొన్న సాయంత్రం నుంచి నేటివరకు దక్షిణ వియత్నాం సైనికులు క్యూయెన్ రాష్ట్రంలో జరిపిన దాడులలో మొత్తం 85 మంది కమ్యూనిస్టు గెరిల్లాలను వధించారు. మరొక 71 మందిని నిర్బంధంలోకి తీసుకొన్నారు. బుధవారంనాడు దాడులు ప్రారంభించారు. ఇప్పటివరకు ప్రభుత్వ సైనికులు పది టన్నుల తుపాకి మందును పెక్కు ఆయుధాలను స్వాధీనం చేసుకొన్నారు. మరొక రెండు టన్నుల మందును ధ్వంసం చేశారు.

ద్రవిడ మున్నేట్ర కజగం నాయకునికి జైలుశిక్ష

తిరుచునాపల్లి, ఆగస్టు 16— జూలై 19వ తేదీన లాల్‌గుడి తాలూకా కార్యాలయం ముందు ప్రదర్శనలు జరిపారన్న ఆరోపణపై శాసన సభ్యుడు జిల్లా ద్రవిడ మున్నేట్రకజగం కార్యదర్శి అయిన శ్రీ అంబిల్ ధర్మలింగంకు మూడు నెలల కఠిన కారాగార శిక్ష విధించారు. మరొక 9 మందికి రెండేసి నెలలు కఠిన కారాగార శిక్ష విధించారు.

కటాంగా తెల్ల సైనికులు ఇద్దరిపై నేరం

చింగోలా, ఉత్తర రొడీషియా, ఆగస్టు 18:- అక్రమంగా తుపాకి గుళ్ళుదాచి ఉంచుకొన్నారన్న నేరంపై నిర్బంధించిన కటాంగా తెల్ల సైనికులు ఇద్దరు నిర్దోషులమని వాదించారు. వీరు 15 రోజులుగా సెలవుపై ఉన్నారు. ఒకరు రొడీషియా పౌరుడు. మరొకడు దక్షిణాఫ్రికా పౌరుడు. గత బుధవారంరాత్రి వీరిని పొదాచేసి అరెస్టు చేశారు. ఆగస్టు 30 వరకూ వీరిని నిర్బంధంలో ఉంచి విచారణ జరుపుతారు.

డా. రాజేంద్రప్రసాద్

హైదరాబాదు, ఆగస్టు 16— మాజీ రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్రప్రసాద్ గత సోమవారం నుంచి కొంత సుస్తీగా వుంటూ నిన్నటి నుండి ఆరోగ్యం పూర్తిగా కుదుట పడి కులాసాగా వుంటున్నారనీ, ఉష్ణంకూడా సరియైన దశలోనే ఉన్నదనీ రాష్ట్రపతి అంతరంగిక వైద్యుడు డాక్టర్ శ్రీ వత్స తెలియజేశారు. నిన్న డాక్టర్ ప్రసాద్‌ను, డాక్టర్ బి. కె. నాయక్, డాక్టర్ ఎన్. రామచంద్ర రావు, పరీక్షించారు. ఆరోగ్యం పూర్తిగా కోలుకొన్నారనీ, తమ పనులన్నీ యథావిధిగా తానే చూచుకొంటున్నారని వైద్యులు తెలియజేశారు.

లోక్‌సభలో రాజ్యాంగ సవరణ బిల్లులు

అనధికార సభ్యులచే ప్రతిపాదన

ఢిల్లీ, ఆగస్టు 18—సుప్రీంకోర్టు, హైకోర్టు న్యాయమూర్తుల పదవీ విరమణ వయో పరిమితిని వరుసగా 70—65 సంవత్సరాలకు పెంచాలని కోరుతూ అనధికార సభ్యుడు శ్రీ కె. సి. శర్మ నిన్న లోక్‌సభలో ఒక రాజ్యాంగ సవరణ బిల్లును ప్రతిపాదించారు.

పార్లమెంటులోని ఉభయ సభలకూ, రాష్ట్ర శాసన సభలకూ సంబంధించిన కోరం (అంటే సమావేశాన్ని కొనసాగించడానికి కావలసిన సభ్యుల కనీస సంఖ్య) విషయమై రాజ్యాంగంలో పొందుపరచిన "కఠినమైన సవివరమైన నిబంధనను" కొంత సవరించే ఉద్దేశంతో కూడిన ఇంకొక రాజ్యాంగ సవరణ బిల్లును శ్రీ ఎం. ఎల్. ద్వివేది ప్రతిపాదించారు.

భారతదేశం ఒకే సంఘీకృతమైన భాగంగా, సంపూర్ణమైన నిర్విభాజ్యమైన సార్వభౌమాధికారంతో, పరిపాలనలోని అన్ని విభాగాలలోనూ అప్రతిహతమైన అధికారాలుగల ప్రభుత్వాన్ని కలిగి ఉండాలని శ్రీ ప్రకాశ్‌వీర్ శాస్త్రి ప్రతిపాదించబోయిన రాజ్యాంగ సవరణ బిల్లును సభ వ్యతిరేకించింది. దీనికి వ్యతిరేకంగా 41 ఓట్లు పడగా అనుకూలంగా 21 ఓట్లు మాత్రం వచ్చాయి.

పర్సార్ రామ్‌పై దౌర్జన్యం

విచారణకు భారత ప్రభుత్వ చర్య

ఢిల్లీ, ఆగస్టు 17—ఇక్కడ నేషనల్ స్టేడియంలో ఆగస్టు 6 వ తేదీన ఇండియన్ ఎక్స్‌ప్రెస్ క్రీడారంగం విలేఖరి శ్రీ పర్సార్‌రామ్‌పై మిల్ఖాసింగ్ అతని అనుచరులు దౌర్జన్యంగా కొట్టిన సంఘటన గురించి భారత ఒలింపిక్ సంఘంవారు నిష్పక్షిక విచారణ జరిపించుమని భారత ప్రభుత్వం కోరినట్లు, కేంద్ర విద్యామంత్రి డా. కె. యల్. శ్రీమాలి నేడు లోక్‌సభలో ప్రకటించారు.

ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుల సమావేశం

సెప్టెంబరు 18,19 తేదీలలో

ఢిల్లీ, ఆగస్టు 17—ప్రదేశ్ కాంగ్రెసు సంఘాల అధ్యక్షుల సమావేశం వచ్చే సెప్టెంబరు 18, 19 తేదీలలో ఎర్నాకుళంలో గానీ, తిరువేంద్రంలో గానీ జరుగుతుంది. మొన్నటి ఎన్నికలలో కాంగ్రెసు ఓడిపోయిన నియోజకవర్గాల నుంచి 1967 ఎన్నికలకోసం అభ్యర్థులను ఎంచుకొనే విషయాన్ని ఈ సమావేశంలో చర్చిస్తారు. దేశ ఆర్థిక పరిస్థితిని గురించి జాతీయ సమైక్యతను గురించి కూడా చర్చిస్తారు.

ఏడెన్ భవిష్యత్తు: బ్రిటన్ స్వార్థం

ఏడెన్ పీపుల్స్ సోషలిస్టుపార్టీ విమర్శ

ఏడెన్, ఆగస్టు 18—ఏడెన్ భవిష్యత్తు విషయమై బ్రిటిష్ ప్రభుత్వానికి, ఏడెన్ ప్రతినిధివర్గానికి మధ్య లండన్‌లో కుదిరిన ఒప్పందం కేవలం బ్రిటన్ సైనిక, వాణిజ్య ప్రయోజనాల కోసం వినియోగపడేదిగా ఉన్నదని కొత్తగా రూపొందిన ఏడెన్ పీపుల్స్ సోషలిస్టు పార్టీ విమర్శించింది. ఈ పార్టీ ఏడెన్ ట్రేడ్‌యూనియన్ కాంగ్రెసుకు ప్రాతినిధ్యం వహిస్తుంది. ఏడెన్‌ను సౌదీఅరేబియా సమాఖ్యలో కలిపే ప్రతిపాదనలపై కుదిరిన ఒప్పందంపై వ్యాఖ్యానిస్తూ పార్టీ పైవిధంగా పేర్కొన్నది.

పైవారం ప. ఇరియన్‌లో సమితి పరిశీలకులు

డిసెంబరు 31న ఇండొనీషియా పతాకా విష్కరణ

సమితి, ఆగస్టు 17—పశ్చిమ ఇరియన్ డచ్—ఇండొనీషియా దళాల మధ్య యుద్ధ విరమణ సరిగా జరిగేటట్లు చూడడానికి సమితి పరిశీలకులు వచ్చే వారం అక్కడికి వెళ్తున్నారు.

నేటి అర్ధరాత్రి మంచి ఈ యుద్ధ విరమణ ఒడంబడిక అమలులోనికి వస్తోంది. ఇందుకు గాను ఉద్యోగులను పంపమని సమితి కార్యదర్శి ఉథాంట్ అత్యవసరంగా కొన్ని దేశాలకు విజ్ఞప్తులను పంపారు. ఇప్పటికే కాంగోలోనూ, గాజాలోనూ చాలా దేశాల దళాలు ఉన్నాయి.

కాంగోనుంచి పశ్చిమ ఇరియన్‌కు ఈ పరిశీలక ఉద్యోగులను పంపడానికిగాను విమానాలను ఏర్పాటుచేయడానికి అమెరికా ప్రభుత్వం అంగీకరించింది.

అక్టోబరు 1 నుంచి పశ్చిమ ఇరియన్‌సమితి ఆధ్వర్యంలోనికి వచ్చిన తరువాత అక్కడ రక్షణ దళం ఏర్పరచడానికి గాను ఉథాంట్ ఒకటి రెండు ఆసియా ప్రభుత్వాలతో సంప్రదింపులు ప్రారంభించారు. వీరి సహాయంతో సమితి పాలన జరిగే కాలంలో స్థానిక పోలీసుదళాలు శాంతి భద్రతలను కాపాడుతారు. ఈమధ్యకాలంలో పాలన సక్రమంగా జరుగడానికి సమితి, హాలెండ్ ఇండొనీషియాలనుంచి ముగ్గురుచొప్పున ఉద్యోగుల సంఘం ఒకటి ఏర్పడి, పశ్చిమ ఇరియన్ రాజధాని హాలండియా నుంచి వ్యవహారాలన్నింటిని చూస్తుంది.

డిసెంబరు 31న పశ్చిమ ఇరియన్‌లో డచ్ పతాకాన్ని క్రిందకుదించి, సమితి ఇండొనీషియా పతాకాలను ఎగురవేస్తారని సమితి కార్యదర్శి ఉథాంట్ నిన్న చెప్పారు.

ప. ఇరియన్‌పై అమెరికా ప్రభావం?

ఇండొనీషియాను రష్యా ప్రభావం నుంచి తప్పించడానికై పశ్చిమ ఇరియన్ అభివృద్ధికి ఇండొనీషియా కోరే సహాయాన్ని చేయడానికి అమెరికా సిద్ధపడుతున్నట్టని డచ్ విదేశీమంత్రి డాక్టర్ జోసెఫ్ లన్స్ ఆరోపించారు.

అందువల్లనే అమెరికా విధానాలలో గత ఏప్రిల్‌లో అన్ని లవకతవకలు సంప్రాప్తించినవని డాక్టర్ లన్స్ ఒక టెలివిజన్ కార్యక్రమంలో అన్నారు.

నేపాల్ రాయబారి థాపా అంత్యక్రియలు

ఖాట్మాండూ, ఆగస్టు 18—ఆగస్టు 1 వ తేదీన నేపాల్ విమాన ప్రమాదంలో మరణించిన భారతదేశంలోని నేపాల్ రాయబారి శ్రీ నరప్రతాప్ థాపాకు నిన్న రాత్రి ఇక్కడ సైనిక మర్యాదలతో అంత్యక్రియలు జరిగాయి. వారి దేహంతోపాటు ప్రమాదంలో మరణించిన మరి నలుగురి దేహాలను కూడా స్విట్జర్లాండు నుంచి నిన్న సాయంత్రం ఇక్కడకు తీసుకొనివచ్చారు.

నైరుతీ ఆఫ్రికాపై సమితి చర్చకు అభ్యంతరం

సమితి, ఆగస్టు 18—నైరుతీ ఆఫ్రికాలో దక్షిణాఫ్రికా విధానాన్ని నిరసిస్తూ ఆక్షేపణ తెలిపే తీర్మానాన్ని గురించి ఐక్యరాజ్యసమితి చర్చించడానికి మంగళవారంవరకూ నైరుతీ ఆఫ్రికా ప్రత్యేక సంఘం అభ్యంతరం తెలిపినది.

అకాలీ నాయకుల అరెస్టు

(1 వ పేజీ తరువాయి)

వారిని అరెస్టు చేశారు.

ఉభయ వర్గాలమధ్య ఘర్షణ జరుగకుండా నివారించే ప్రయత్నంలో డిప్యూటీ కమీషనర్ శ్రీ సుందర్‌సింగ్ సంప్రదింపులకోసం తారాసింగ్‌ను మినహా ముగ్గురు నాయకులను ఏడిపిస్పాసికి పిలిపించి అరెస్టు చేశారు.

మంత్రి వివరణ

పంజాబ్ ఆంతరంగిక వ్యవహారాల మంత్రి శ్రీ మోహన్‌లాల్ చండీఘర్‌లో మాట్లాడుతూ అవసరమైనంత కాలానికి ఎక్కువగా తారాసింగ్‌ను నిర్బంధంలో ఉంచరని చెప్పారు.

స్వర్ణ దేవాలయంలో వెలుపల పరిస్థితి అదుపులో ఉన్నటని, సాయుధ పోలీసులు దేవాలయ ప్రాంగణంలో గస్తీ తిరుగుతున్నారని కూడా చెప్పారు.

స్వర్ణ దేవాలయ ప్రాంగణంలో తారాసింగ్ వర్గీయులు ఫతేసింగ్ వర్గీయులు వేర్వేరుగా సమావేశాలు ఏర్పాటు చేయడంవల్ల వారిమధ్య ఘర్షణలు జరుగకుండా నివారించేందుకు తీసుకోవలసిన చర్యలనుగూర్చి పంజాబ్ ముఖ్యమంత్రి సర్దార్ ప్రతాప్‌సింగ్ కైరాన్, రాష్ట్ర ఆంతరంగిక వ్యవహారాలమంత్రి శ్రీ మోహన్‌లాల్ నిన్న చండీఘర్‌లో ఉన్నత స్థాయి ప్రభుత్వోద్యోగులతో సంప్రదింపులు జరిపారు.

ఫతేసింగ్ స్వర్ణ దేవాలయంలో సభ ఏర్పాటు చేయడంవల్ల శాంతికి భంగం కలుగవచ్చునని శిరోమణి గురుద్వారా ప్రబంధక్ సంఘాధ్యక్షుడు శ్రీ కిపాల్‌సింగ్ షెర్వాలా ప్రభుత్వానికి ఒక సందేశం పంపిన ఫలితంగా ఈ సంప్రదింపులు జరిగినవి.

ఫతేసింగ్ వర్గీయులు స్వర్ణ దేవాలయంలో సభ జరుపుకోడానికి అనుమతించమని శ్రీ షెర్వాలా నిన్న ప్రకటించారు. శ్రీ జీవన్‌సింగ్ ఉమ్రానంగల్ ఈ ఆంక్షను ఖండిస్తూ దానిని శాంతియుతంగా ప్రతిఘటిస్తామని అన్నారు.

శాంతికోసం స్వర్ణ దేవాలయ పవిత్రతను కాపాడే నిమిత్తం ఉభయ అకాలీవర్గాలు తలపెట్టిన సమావేశాలు రద్దు చేసుకోవలసిందిగా నిన్న శ్రీ మోహన్‌లాల్ విజ్ఞప్తి చేశారు.

శ్రీ కృష్ణమాచారి ప్రకటన

(1 వ పేజీ తరువాయి)

తీర్పు చెప్పారు.

శ్రీ మాథుర్ తన ప్రశ్నను ప్రధాని నుద్దేశించే అడిగారనీ, అప్పుడా ప్రశ్నకు ప్రత్యేక శాఖలేని మంత్రి సమాధానమిస్తారని గుర్తింపబడి ఉన్నదనీ వివరించారు.

"అంటే, మొత్తంమీద సమన్వయం పని అంతకీ ప్రధానియే బాధ్యులనీ, ఈ సమన్వయ శాఖ నివేదికలన్నీ ప్రధానికీ, ఆ యా మంత్రులకూ నివేదించుకోవాలని నేను భావించటం సరియేనా తెలుసుకో గోరుతున్నాను" అని శ్రీ మాథుర్ అడిగారు.

శ్రీ మాథుర్ ప్రశ్నకు శ్రీ కృష్ణమాచారి ఇలా సమాధాన మిచ్చారు.

"అన్ని శాఖలను నిజంగా సమన్వయం చేసేవారు ప్రధాని ఒక్కరే. ప్రధాని ఈ పని పెట్టిన మీదట మంత్రి ఎవరైనా ఆ శాఖను స్వీకరించినప్పుడు ఆ శాఖ బాధ్యతను ప్రధాని ఆ మంత్రికి అప్పజెప్పినప్పుడు విషయాలను ప్రధానికీ మంత్రి మండలికీ ఆ మంత్రి నివేదించటం అవసరమే. అయితే ఒక్కొక్కప్పుడు ఈ అవసరం ఉండనక్కరలేదు. ఇతర మంత్రులతో స్నేహపూర్వకమైన సంప్రదింపులవల్లను, వారికి తనయందుగల మైత్రి భావంవల్లను, వారికి నచ్చచెప్పగల సామర్థ్యముండటంవల్లనూ, అట్టిమంత్రి ఎవరైనా ఆయా శాఖల సమస్యల పరిష్కారంలో వారికి సహాయం చేయవచ్చును. అలా పరిష్కరించుకొన్న విషయాలపై ప్రధానికి నివేదించుకోవలసిన పనిలేదు. అయితే ప్రధానీ, మంత్రి మండలీ ఆ విషయం పరిశీలించవలసి ఉంటే వారికి నివేదించాలి" అన్నారు.

శ్రీ శ్యామలాల్, శ్రీ వి. సి. శుక్లాలు అడిగిన అనుబంధ ప్రశ్నలకు సమాధాన మిస్తూ, "ప్రధాని ఈ పద్ధతి అవలంబించటంలో ఉద్దేశం, ప్రభుత్వంలోని వివిధ శాఖల ఆర్థిక వ్యవహారాలపై పరిశీలన అజ్మాయిషీ, సమన్వయం మూడూ ఉంటూ, ఇప్పటికన్నా వివిధ శాఖలలో సమన్వయాన్ని పెంపొందించి, పొదుపు చేయటమే అని శ్రీ కృష్ణమాచారి తెలిపారు. తనకు ప్రత్యేక సచివాలయ శాఖలేదనీ, సమన్వయ విధానానికి ప్రభుత్వం నిబంధనలూ, విధానమూ ఏర్పరచే ఉన్నదనీ ఆయన వివరించారు.

తన శాఖ వివిధ శాఖల సమన్వయ శాఖగా ఉద్దేశించినది కాబట్టి, ఈ శాఖ సాధించామని చెప్పుకోటానికి ఏమీ ఉండదనీ, అయితే సమన్వయశాఖ సాధించామని చెప్పుకోకుండా ఉండటమే గౌరవప్రదమనీ శ్రీ కృష్ణమాచారి అంతకు ముందు అన్నారు.

బెర్లిన్ ఎల్లలలో పోలీసు దౌర్జన్యాలు

బెర్లిన్, ఆగస్టు 18—సరిహద్దు గోడదాటి అమెరికా ప్రాంతంలోనికి పారిపోదలచిన ఒక కాందిశీకుని నిన్న తూర్పు జర్మన్ పోలీసులు కాల్చివేశారు. అతను క్రిందపడి తన రక్తంలో తానే కొట్టుకొంటూండగా అంబులెన్స్ వచ్చే వరకు అతనినట్లాగే 80 నిముషాలసేపు వదలివేశారు. అతడు ఆసుపత్రిలో మరణించాడు. ఈ విషయాన్ని పశ్చిమ జర్మన్ పోలీసులు చెప్పారు.

అతనితో ఉన్న మరొక వ్యక్తి క్షేమంగా పశ్చిమ బెర్లిన్ చేరగలిగాడు. తూర్పు జర్మన్ వార్తాసంస్థ ఈ విషయమై ప్రకటనచేస్తూ చాలాసార్లు ఆ వ్యక్తిని హెచ్చరించడం జరిగిందని, అతను చెవిపెట్టని కారణాన కాల్పులు జరిపారని చెప్పారు.

పశ్చిమ బెర్లిన్‌వేపు కొందరు ఈ అకృత్యాన్ని నిరూపిస్తూ కేకలు వేయగా వారిపై తూర్పు జర్మన్ పోలీసులు బాష్పవాయు ప్రయోగం చేశారు. అందుకు మారుగా పశ్చిమ బెర్లిన్ పోలీసులు బాష్పవాయు బాంబులను ప్రయోగించారు.

ఏడవ శతాబ్దంనాటి కర్ణసువర్ణనగరం

బెర్హాంపూర్ వద్ద ఉన్నదని డా॥ దాస్ ప్రకటన

కలకత్తా, ఆగస్టు 16—ఏడవ శతాబ్దంలో శశాంకుడనే రాజుకు రాజధానిగానుండి, చైనా యాత్రికుడైన హ్యూయెన్‌సాంగ్‌చే దర్శింపబడిన కర్ణ సువర్ణ నగరాన్ని తాను కనుగొన్నానని కలకత్తా విశ్వవిద్యాలయంలోని చారిత్రక పరిశోధన శాఖ ఆచార్యుడు డా. ఎస్. ఆర్. దాస్ చెప్పారు.

ఈ కర్ణ సువర్ణ నగరం పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో, ముర్షిదాబాద్‌జిల్లాలో బెర్హాంపూర్ సమీపంలో చిరుతి అనేగ్రామం వద్ద ఉన్నదని తెలియజేశారు.

ఎన్నో హైందవ దేవాలయాలకూ, బౌద్ధారామాలకూ నిలయమైన ఈ కర్ణ సువర్ణ నగరం ఏ ప్రాంతంలో (బీహార్‌లోనా? బెంగాల్‌లోనా?) నెక్కడఉన్నదనే విషయమై చాలా కాలంగా ప్రముఖ చరిత్రకారులూ, చారిత్రక పరిశోధకులూ అయిన సెయింట్ మార్టిన్, ఫెర్గ్యూసన్, కన్నింగ్‌హాం, బేవర్డ్జ్ వంటి వారు వివాద పడుతూ వచ్చారు.

డా. దాస్ బృందం జరిపిన పరిశోధనలలో, వారికి కొన్ని పెంకుబిళ్ళలూ, తాయెతులూ పూర్వకాలపు లిపితో కూడినవి లభించాయనీ, వీటి ఆధారంతో డా. దాస్, కర్ణసువర్ణ నగరం ఉనికి విషయమై తమకు ఏదురులేని చారిత్రక నిరూపణలు లభించాయని చెబుతున్నారని తెలుస్తోంది.

ఈ ప్రాంతంలో వచ్చే సంవత్సరం శీతాకాలంలో మళ్ళీ పరిశోధనలను కొనసాగిస్తారు.

బెంగాలులో కాందిశీకుల పునరావాసం

విఘాతం ఉండదని లోక్‌సభలో ఖన్నా హామీ

ఢిల్లీ, ఆగస్టు 16—కలకత్తాలోని పునరావాసశాఖ కార్యాలయాన్ని మూసివేయడం మూలాన పశ్చిమబెంగాలులో కొంతవరకు పునరావాస సౌకర్యాలు పొందిన కాందిశీకుల పునరావాసవిధాన కార్యక్రమాలకు ఏలాంటి నష్టం ఉండదని నిర్మాణాలు గృహవసతులు పునరావాసశాఖ మంత్రి శ్రీ మెహర్‌చంద్‌ఖన్నా నేడు లోక్‌సభలో హామీ యిచ్చారు.

శ్రీ దినేష్‌భట్టాచార్య, శ్రీ హెచ్. సి. చటర్జీ కొన్ని విషయాలను ప్రభుత్వ దృష్టికి తెస్తూ ప్రతిపాదించిన తీర్మానానికి శ్రీ ఖన్నా జవాబు చెబుతూ, పశ్చిమ బెంగాలులో మిగిలిపోయిన కాందిశీకుల పునరావాస విషయంలో ఎలాంటి విఘాతం ఉండదని ఆ రాష్ట్ర ముఖ్యమంత్రికి హామీ యిచ్చినట్లు వివరించారు.

పునరావాసశాఖ రద్దు కారణంగా కలకత్తాలోని పునరావాసశాఖ కార్యాలయాన్ని మూసివేయడం జరిగినట్లు చెప్పారు.

తూర్పు జర్మనీ ఆక్షేపణపై పశ్చిమ జర్మనీ నిర్లిప్తత

సమాధానం లేకుండా ఆక్షేపణ పత్రం త్రిప్పివేత

బాన్, ఆగస్టు 18—థురింగియాలో సరిహద్దుపై ఆగస్టు 14 వ తేదీన జరిగిన కాల్పుల సంఘటనపై ఆక్షేపణలు తెలియజేస్తూ తూర్పు జర్మనీ పంపిన పత్రాన్ని పశ్చిమ జర్మనీ విదేశాంగ శాఖ ఎటువంటి సమాధానం లేకుండా త్రిప్పికొట్టింది. తూర్పు జర్మనీ పత్రాలను ఈ విధంగా త్రిప్పికొట్టడం పశ్చిమ జర్మనీకి మామూలే. ఎందుకంటే తూర్పుజర్మనీ ప్రభుత్వం స్వేచ్ఛాయుతమైన ఎన్నికలవల్ల న్యాయంగా ఏర్పడిన ప్రభుత్వం కాదనీ, అందుచేత దానిని గుర్తించనక్కరలేదనీ పశ్చిమ జర్మనీ భావం.

సైనికుని కాల్పులలో గజదొంగ మృతి

విజయవాడ, ఆగస్టు 18—రైల్వే రక్షణ దళ సైనికుడు లోకరు నిన్న రాత్రి ఇచటి రైల్వే గుడ్సు షెడ్ ప్రాంతంనుండి బయలుదేరనున్న ఒక గుడ్సుబండిలోకి ఎక్కటానికి ప్రయత్నిస్తున్న ఒక దొంగలముఠాను పట్టివేసే ప్రయత్నంలో ఆత్మరక్షణకై కాల్పులు సాగించగా, ఈ ప్రాంతాల పేరుపొందిన ఒక గజదొంగ కాల్పులకు గురియై చనిపోయినట్లు తెలిసింది.

గత రాత్రి 11 గంటలకు ఒక దొంగల ముఠా గుడ్సుబండిలోకి దూరపోతుండగా రైల్వే పోలీసులు వారిని అటకాయించారు. వెంటనే దొంగలు కలబడి కత్తిపోటులతో ఒక సైనికుని గాయపరిచారు. మరొక సైనికుని పైకి గూడా దొంగలు రాగా అతడు తుపాకి ప్రేల్చాడు. ఒక దొంగ చనిపోయాడు, తక్కినవారు కాలికి బుద్ధిచెప్పి పారిపోయారు.

రాంచి భారీయంత్ర నిర్మాణ కర్మాగారం

ఢిల్లీ, ఆగస్టు 18—రాంచివద్ద నిర్మిస్తున్న భారీయంత్ర నిర్మాణ కర్మాగార కార్యక్రమం నిర్ణీత పథకం ప్రకారం కొనసాగుతున్నదని కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం నిన్న లోకసభలో తెలియజేశారు.

ఈ కర్మాగారం ప్రాథమిక దశలో, భారీపోత పనులకు కావలసిన వస్తువులు దేశీయంగా లభించే నాటికంటే మరింత మితిమీరకుండా ఉండేటట్లు కార్యక్రమాన్ని తయారు చేసుకోవాలని ప్రతిపాదించడం జరిగిందని కూడా శ్రీ సుబ్రహ్మణ్యం చెప్పారు. అటుపిమ్మట ప్రారంభదశలలో తాత్కాలిక చర్యగా వేరేకంపెనీ ఉత్పత్తి విధానాన్ని అవలంబించడం ద్వారా భారీ పోత పనులకు మారుగా నిర్మాణ విధానాన్ని అమలు జరుపుతారని అన్నారు. ఎలా చేసినా జెకోస్లోవేకియా సహాయంతో అక్కడ నిర్మించే యంత్రాల పోత పథకం పూర్తి అయ్యేవరకూ భారీపోత పనులకుగాను విదేశీ సరఫరాలపై కొంతవరకు ఆధారపడక తప్పదని అన్నారు.

రైలుతో కారుఢీ: ముగ్గురికి గాయాలు

కోడంబాకం లెవెల్ క్రాసింగ్ వద్ద

మద్రాసు, ఆగస్టు 17—కోడంబాకం, మాంబళం స్టేషన్ల మధ్య లెవెల్ క్రాసింగ్ వద్ద నిన్న సాయంత్రం ఒక టాక్సీకారు రైలుతో ఢీకొన్న సంఘటనలో కారులో ఉన్న ఇద్దరు బాలురకి తీవ్రంగా గాయాలు తగిలాయి. ఒక ఎలెక్ట్రిక్ రైలు వెళ్ళిపోగానే గేటు తెరిచారు. అటూ ఇటూ నిలిచి ఉన్న కార్లు, ఇతర వాహనాలు పట్టాలను దాటకముందే రెండోరైలు రావడానికి సిగ్నల్ ఇచ్చారు. రైలు టాక్సీని ఢీకొనగానే ఆ వేగానికి కారు దూరంగా వెళ్ళిపడింది. డ్రైవరు, కారులో ఉన్న ఇద్దరు బాలురు గాయపడ్డారు. వీరిని ఆసుపత్రిలో చేర్చారు.

బాలురి పేర్లు గోపాల్ (13), వరదన్ (15) వీరు మాంబళం నివాసి శ్రీ ఆర్. పార్థసారథి కుమారులు. డ్రైవరు పేరు షరీఫ్ (24).

ఢిల్లీలో అఖిల భారత కాంగ్రెసు సమావేశం

నవంబరులో జరిగేసూచన

ఢిల్లీ, ఆగస్టు 16—అఖిల భారత కాంగ్రెసు సంఘం ప్రత్యేక సమావేశం నవంబరులో ఇక్కడ జరగగలదని తెలుస్తున్నది. ఆర్థిక విధానంపై సప్త సభ్య సంఘం సమర్పించిన నివేదికను సమావేశంలో ప్రధానంగా చర్చిస్తారు.

ఆర్థిక సంఘ సమావేశం గురువారం అర్థికదినం. మంత్రి శ్రీ మొరార్జీదేశాయ్ గృహంలో జరిగిం ఆర్థిక విధానం విషయంలో సంఘం సభ్యులలో భేదాభిప్రాయాలు వచ్చినట్టు తెలిసింది. ప్రణాళికా సంఘం సమర్పించిన పత్రంపైనా, కాంగ్రెసు పార్లమెంటరీపార్టీ ఉపనాయకుడు శ్రీ హరేకృష్ణ మెహతాబ్ సమర్పించిన పత్రంపైనా చర్చ జరిగింది.

దేశంలో ఆర్థిక వ్యత్యాసాలను తగ్గించడానికి గడిచిన రెండు ప్రణాళికలు ఎంతవరకు ఉపకరించాయి అన్న విషయం, ప్రణాళికలు మరింత ఎక్కువమంది ప్రజలను బ్రతుకు తెరువు స్థాయికి తీసుకు రాగలిగాయా అన్న విషయం ప్రస్తావనకు వచ్చాయి.

సోషలిస్టు సమాజలక్ష్య సాధనకు ప్రణాళికలు తోడ్పడలేదని శ్రీ హరేకృష్ణ మెహతాబ్ తన వివరణ పత్రంలో పేర్కొన్నట్లు తెలిసింది. అయితే ప్రణాళికా సంఘం సమర్పించిన పత్రం దీనిని ఖండించింది.

మనుష్యులఅజ్మాయిషీలేని లెవల్ క్రాసింగులు

ప్రమాదాల నివారణకు రైల్వేశాఖ సంకల్పం

ఢిల్లీ, ఆగస్టు 16—మనుష్యుల అజ్మాయిషీ లేని లెవల్ క్రాసింగులవద్ద రైళ్ళు, రహదారి శకటాలు ఢీకొట్టకుండా నివారించే నిమిత్తం, అలాంటిచోట్ల హెచ్చరిక సూచికలకు బదులు రహదారి శకటాలు పూర్తిగా ఆగిపోవాలనే సూచికలు ఏర్పాటు చేయాలని రైల్వేశాఖ రాష్ట్ర ప్రభుత్వాలకు సూచించదలచినట్లు రైల్వేల ఉపమంత్రి శ్రీ యస్. వి. రామస్వామి నేడు లోక్‌సభలో వెల్లడించారు.

మనుష్యుల అజ్మాయిషీ లేని లెవల్ క్రాసింగులవద్ద రైలు వస్తున్నప్పటికి లేనప్పటికి కూడా రహదారి శకటాలు పూర్తిగా ఆగిపోవాలని అమెరికాలో యితర పాశ్చాత్యదేశాలలో అమల్లో ఉన్న పద్ధతిని భారతదేశంలో ఎందుకు అవలంబించరాదని సభాపతి శ్రీ హుకుంసింగ్ అడగ్గా శ్రీ రామస్వామి పైవిధంగా చెప్పారు.

అలాంటి లెవల్ క్రాసింగులవద్ద ప్రమాదాల నివారణ సమస్యను గూర్చి శ్రీ రామస్వామి ఉప ప్రశ్నలకు జవాబు చెబుతుండగా సభాపతి పై సూచన చేశారు.

పశువులకోసం ఏర్పాటుచేసిన లెవల్ క్రాసింగులు గాక భారత రైలుమార్గాలపై మనుష్యుల అజ్మాయిషీ లేని లెవల్ క్రాసింగులు 19 వేలు ఉన్నట్లు శ్రీ రామస్వామి చెప్పారు. ఈ 19 వేల లెవల్ క్రాసింగులవద్ద అజ్మాయిషీకి సిబ్బందిని నియమించడం ఆచరణ సాధ్యంకాదని, విధిగా సిబ్బందిని నియమించవలసిన బాధ్యతలేదని కూడా ఆయన చెప్పారు.

మహారాజా రంజిత్‌సింగ్‌పై ప్రత్యేక సంచిక

రాష్ట్రపతికి సమర్పణం

ఢిల్లీ, ఆగస్టు 17—మహారాజా రంజిత్ సింగ్‌పై ప్రచురించిన ప్రత్యేక సంచికను అఖిల భారత సిక్కు సమాఖ్య ప్రతినిధివర్గం నిన్న రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్‌కు సమర్పించింది. సర్దార్ లాల్‌సింగ్‌నారంగ్ ఈ ప్రతినిధివర్గానికి నాయకత్వం వహించారు.

కెన్యారాజ్యాంగ నిర్మాణానికి సహకారం

నైరోబీ, ఆగస్టు 18—కెన్యా రాజ్యాంగ నిర్మాణానికై జరుగుతున్న సమ్మేళనంలో గవర్నర్ సర్ ప్యాట్రిక్ రెనిసన్ మాట్లాడుతూ రాజ్యాంగ నిబంధనావళిని రూపొందించడంలో ప్రభుత్వ సహకారం పట్ల సంతృప్తిని ప్రకటించారు. చర్చ నిర్ణయాలు ఔచిత్య విరుద్ధంకాకుండా జరుగుతున్నాయని అన్నారు.

క్యూబాక్రీడల డైరెక్టర్‌కు జమైకాలో ఆశ్రయం

జమైకా, ఆగస్టు 18—క్యూబా బాస్కెట్ బాల్ ఆట సాంకేతిక డైరెక్టరు జోస్‌హరాసా నిన్న జమైకా ప్రభుత్వాన్ని రాజకీయమైన ఆశ్రయం కావాలని కోరారు. క్యూబా ప్రతినిధి వర్గంలో ఇట్లా ఆశ్రయాన్ని కోరిన వ్యక్తులలో ఈయన ఆరవ వ్యక్తి.

ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక
దీపావళి కథల పోటీ

1,200 రూపాయలు బహుమతులు

ప్రతి ఏడాదివలెనే శుభకృతు సంవత్సరంలో కూడా దీపావళి సందర్భంలో ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక కథల పోటీ నిర్వహిస్తున్నదని ప్రకటించడానికి ఆనందిస్తున్నాము.

1961 దీపావళి కథల పోటీకి రు 1,000 ల బహుమతులు ఇచ్చాము. రచయితలు అందజేస్తున్న సహాయ సహకారాలకు కృతజ్ఞతతో, రచయితలకు ఇతోధికమైన ప్రోత్సాహమివ్వడానికి 1962 దీపావళి కథల పోటీకి రు 1,200 ల బహుమతులు ఇవ్వాలని సంకల్పించాము.

తెలుగు రచయితలు ఈ అవకాశం వినియోగించుకొని, పాఠకులకు ఉత్తమమైన కథలు సమర్పించాలనే మా పూనిక విజయవంతంగా నెరవేరడానికి తోడ్పడాలని అర్థిస్తున్నాము.

మొదటి బహుమతి రు500లు: రెండవ బహుమతి రు 300 లు
మూడవ బహుమతి రు 200 లు

రెండు కన్సొలేషన్ బహుమతులు : చెరొక రు 100 లు

దీపావళి కథల పోటీలో పాల్గొనేవారు పాటించవలసిన నిబంధనలు:

1. రచన తెల్లకాగితం పై జులో 10–12 పేజీలకు మించరాదు.
2. సిరాతో కాగితానికి ఒక ప్రక్కనే వ్రాయాలి.
3. ఇతివృత్తం ఆంధ్రుల జీవితానికి సంబంధించినదై ఉండాలి.
4. సాంఘిక, చారిత్రిక ఇతివృత్తం ఏదైనా ఎన్నుకొనవచ్చు.
5. అనువాదాలు అంగీకరించబడవు. స్వీయరచనలు మాత్రమే పంపాలి.
6. బహుమతి పొందని కథలలో ప్రచురణార్హమైనవి ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రికలో ప్రచురించే హక్కు మాకు ఉన్నది.
7. బహుమతి పొందని రచనలలో ప్రచురణార్హం కాని వాటిని రచయితలకు త్రిప్పిపంపగలము.
8. పోటీకి రచన పంపేటప్పుడు కవరు మీద 'దీపావళి కథల పోటీకి' అని స్పష్టంగా వ్రాయాలి.

బహుమతి పొందిన కథలను ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక దీపావళి ప్రత్యేక సంచికలో ప్రచురించగలము

దీపావళి కథల పోటీకి రచనలు మాకు చేరవలసిన ఆఖరి తేది	1962 సెప్టెంబరు 25

ఎడిటర్

సింహళం ఆర్థికమంత్రి రాజీనామా

పత్రికావార్తపై మంత్రి మౌనం

కొలంబో, ఆగస్టు 16—సింహళం ఆర్థిక మంత్రి శ్రీ ఫెలిక్స్ ఆర్. డియాస్ బండారనాయకే తన మంత్రి పదవికి రాజీనామా ఇచ్చినట్లు స్థానిక సింహళీ భాషా పత్రిక "దావసా" నిన్న రాత్రి ప్రత్యేక సంచికలో ప్రచురించింది. అయితే ఈ వార్త ధ్రువపడలేదు.

బియ్యం రేషన్ కోతపై చర్చించే నిమిత్తం నిన్న ఉదయం జరగవలసిన మంత్రివర్గ సమావేశం హఠాత్తుగా వాయిదా పడింది. ఆర్థిక మంత్రి జూలై 26 వ తేదీన బడ్జెట్‌పై ప్రసంగించినప్పుడు బియ్యం రేషన్‌పై కోతను ప్రకటించారు. దీనిపై ప్రభుత్వ పక్షంలోనూ, ప్రతిపక్షంలోనూ కూడా తీవ్ర విమర్శలు చెలరేగాయి. రేషన్‌పై కోతను ఆరునెలలు మాత్రమే అమలులో వుంచవచ్చునని ఆర్థిక మంత్రి తన ప్రతిపాదనను సవరించుకొన్నారు.

రాజీనామాను గురించి పత్రికలో వెలువడిన వార్తపై వారు ఏమీ వ్యాఖ్యానించలేదు. పత్రికా విలేఖరులు వచ్చి సదరు పత్రికలో ఈ వార్త వచ్చింది నిజమేనా అని ప్రశ్నించగా ఆ పత్రిక వారినే అడగమని ఆయన చెప్పారు.

'ప్రాక్పశ్చిమ ప్రపంచాల ప్రతినిధి— నెహ్రూ'

అత్యుత్తమ టెలివిజన్ చిత్రంగా ఎన్నిక

అలెగ్జాండ్రియా, ఆగస్టు 17—ఇక్కడ జరిగిన టెలివిజన్ చిత్రోత్సవంలో "ప్రాక్పశ్చిమ ప్రపంచాల ప్రతినిధి—నెహ్రూ" అనే చిత్రం అత్యుత్తమ డాక్యుమెంటరీ చిత్రంగా ఎన్నిక అయింది. బ్రిటన్ తరఫున ఈ చిత్రాన్ని బ్రిటిష్ బ్రాడ్‌కాస్టింగ్ కార్పొరేషన్ పంపింది. జపాన్ నిర్మించిన "సారో" (విషాదం) అనే చిత్రానికి డాక్యుమెంటరీల విభాగంలో తృతీయ బహుమతి వచ్చింది. అమెరికా నిర్మించిన "ఫ్రెండ్‌షిప్ సెవెన్" చిత్రానికి రెండవ బహుమతి వచ్చింది. ఇది రోదసీయాత్రలను గురించిన చిత్రం.

టెలివిజన్ నాటకాల విభాగంలో ఇంగ్లీషు నాటకం "స్పైడర్స్ వెబ్స్" (ఏంగ్లియా)కు ప్రథమ బహుమతి వచ్చింది.

4½% స్టేట్ గవర్నమెంటు ఋణములు 1974

	స్టేటు	మొత్తం (కోట్ల రూపాయలలో)	నూటికి ఇష్యూ ధర
1	ఆంధ్రప్రదేశ్	10	99-50
2	అస్సాం	3	99-50
3	బీహార్	4	99-50
4	గుజరాత్	6	100-00
5	కేరళ	4	99-50
6	మధ్యప్రదేశ్	5	99-50
7	మద్రాసు	12	99-75
8	మహారాష్ట్ర	12½	100-00
9	మైసూరు	6	99-75
10	ఒరిస్సా	7	99-50
11	పంజాబ్	3½	99-50
12	రాజస్థాన్	4½	99-50
13	ఉత్తరప్రదేశ్	9	99-75
14	పశ్చిమ బెంగాల్	7	99-75

అదనంగా చేరినవాటిలో పైన తెలిపిన మొత్తంకంటె అదనంగా నూటికి పదివంతులు వరకు ఉంచుకొనుటకు ఆయా స్టేటు గవర్నమెంటులకు హక్కు కలదు.

పై అన్ని ఋణములు 27—8—1974 తేదినాటికి సరిసరి తీర్చివేయబడును.

ఋణములు 27-8-62 సోమవారం చందాలకు తెరవబడి, 1-9-62 శనివారంగాని, ఒక్కొక్క ఇష్యూకు రమారమి కావలసిన మొత్తమునకు సరిపోవు చందాలు చేరినచో యీలోపుగా తిరిగి తెలియపరచకుండాగాని ముగింపబడును.

అన్ని ఋణములకు 27—8—62 నుంచి వడ్డీ ఇవ్వబడును.

చందాలు నగదుగాగాని చెక్కులద్వారాగాని అన్ని ఋణములకు ఇవ్వవచ్చును.

3% బొంబే ప్రావిన్షియల్ డెవలప్‌మెంటు ఋణము 1962 సెక్యూరిటీలు, 3½% బొంబే స్టేట్ డెవలప్‌మెంటు ఋణము 1962 సెక్యూరిటీలు, మహారాష్ట్ర గవర్నమెంటు కొత్త ఋణమునకు మార్పిడి నిమిత్తం సరిసరి అంగీకరింపబడును. 3½% మధ్యప్రదేశ్ ఋణము 1962 సెక్యూరిటీలు, మద్రాసు గవర్నమెంటు 3½% ఋణము 1962 సెక్యూరిటీలు, 3½% ఉత్తరప్రదేశ్ ఋణము 1962 సెక్యూరిటీలు, 3½% పశ్చిమబెంగాల్ ఋణము 1962 సెక్యూరిటీలుకూడ, ఆ యా స్టేట్ గవర్నమెంటుల కొత్త ఋణములకు మార్పిడి నిమిత్తం సరిసరి అంగీకరింపబడును.

మార్పిడికి ఇవ్వబడిన 3% బొంబే ప్రావిన్షియల్ డెవలప్‌మెంటు ఋణము 1962 సెక్యూరిటీలమీద వడ్డీ 31—7—62 కలుపుకుని అప్పటివరకు సాలుకు 3% వంతునయున్న, 1962 ఆగస్టు 1 నుంచి 26 వరకు ఆరోజుతో సహా సాలుకు 4½% వంతునయున్న వడ్డీ ఇవ్వబడును. మార్పిడికి ఇవ్వబడిన యితర సెక్యూరిటీలమీద వడ్డీ 26—8—62 కలుపుకుని అప్పటివరకు సాలుకు 3½% వంతున ఇవ్వబడును.

అన్ని ఋణములకు దరఖాస్తులు బెంగుళూరు, బొంబాయి, కలకత్తా, మద్రాసు, నాగపూరు, న్యూఢిల్లీలలోని రిజర్వుబ్యాంకు ఆఫ్ ఇండియా ఆఫీసులలోను, పాట్నాలో స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా బ్రాంచిలోను, హైదరాబాదులో స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాదు బ్రాంచిలోను తీసుకొనబడును.

దరఖాస్తులు ఆ యా స్టేట్లులో యితర చోట్లకూడ దిగువ తెలిపిన ప్రకారం తీసుకొనబడును:—

1. గవర్నమెంటు పనిచేస్తున్న స్టేట్‌బ్యాంక్ ఆఫ్ బికనీర్ బ్రాంచీలు, స్టేట్‌బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండోర్, స్టేట్‌బ్యాంక్ ఆఫ్ జైపూర్, స్టేట్‌బ్యాంక్ ఆఫ్ మైసూరు, స్టేట్ బ్యాంక్ ఆఫ్ పాటియాలా, స్టేట్ బ్యాంక్ ఆఫ్ సౌరాష్ట్ర.
2. గవర్నమెంటు పనిచేస్తున్న దాని సబ్సిడియరీ బ్యాంకుల బ్రాంచి లేనిచోట్ల స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచిలు.
3. పై బ్యాంకులు లేనిచోట్ల ట్రెజరీలలోను, సబ్ ట్రెజరీలలోను (అస్సాం, పశ్చిమబెంగాల్ స్టేట్లులోతప్ప.)

నోటిఫికేషన్ కాపీలు, దరఖాస్తు ఫారములు ఏ రిసీవింగు ఆఫీసునుంచి అయినా పొందవచ్చును.

బెంగుళూరు, బొంబాయి, కలకత్తా, మద్రాస్, నాగపూరు, న్యూఢిల్లీలోని రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆఫీసులలో దరఖాస్తులను ఇవ్వదలచిన దరఖాస్తుదార్లు, దరఖాస్తు చేసిన మొత్తంకంటె అధికంగా చందాలు చేరినపరిస్థితులలో తమ నగదు వాపసులను, యింకను చందాలు తక్కువైన ఏ యితర స్టేటు గవర్నమెంటు ఋణమునకైనా ట్రాన్స్ఫరు చేసుకొనవచ్చును. ఈ సౌకర్యం వినియోగించుకొనటానికి, దరఖాస్తుదారులు, "స్పెషల్ ఆప్షన్ ఫారము" పూర్తిచేసి ఇవ్వవలెను. సదరు ఫారములు, పైనతెలిపిన రిజర్వుబ్యాంక్ ఆఫ్ ఇండియా శాఖలకు ఏ ఆఫీసులో నైనా లభించును.

ఇంకొకరి హక్కులకై పోరాడటమే సాహసం

న్యాయవాదులకు రాజాజీ సలహా

చిత్తూరు, ఆగస్టు 18—

"ఎవరి హక్కులకోసం వారు పోరాడుకొనటం సర్వ సామాన్యమే. పిల్లికూడా ఆత్మ రక్షణకోసం పోరాడుతుంది. కానీ ఇంకొకరి హక్కులు నిలబెట్టటానికోసం పోరాడటానికి సాహసం కావాలి. న్యాయవాదులకు అటువంటి సాహసం ఉండాలి" అని స్వతంత్రపార్టీ నాయకుడు రాజాజీ చిత్తూరు న్యాయవాద సంఘంలో ప్రసంగిస్తూ హితవు చెప్పారు.

సంఘ అధ్యక్షుడు శ్రీ వెంకట రమణయ్యర్ శ్రీ రాజగోపాలాచారికి స్వాగతం యిచ్చి, లోగడ రాజాజీ చిత్తూరుకు వచ్చిన సంఘటనలను పేర్కొన్నారు.

రాజాజీ న్యాయవాద సంఘానికి కృతజ్ఞత చెప్తూ ఇట్లా అన్నారు:—"మీ అధ్యక్షుడు పెద్ద గొంతుకతో మాట్లాడారు. నాకు అంత గొంతు లేదు. నేను ఈ మైక్రోఫోన్‌ను ఆశ్రయించుకుని మాట్లాడాలి. న్యాయవాదులు పెద్దగా మాట్లాడటం అవసరం. ఎంత పెద్దగా మాట్లాడినా, న్యాయమూర్తికి వినపడకపోవచ్చు! నేను చిత్తూరుకు వచ్చిన సంగతిని గురించి మీ అధ్యక్షుడు పేర్కొన్నారు. అప్పుడు సెలవుదినాలు—సేలం కోర్టులను మూసివేశారు. అందువలన ఈ పూరి కోర్టులో న్యాయవాదిగా నమోదయినాను. అప్పుడు చిత్తూరు అంటే కొన్ని చిన్న చిన్న గ్రామాలు. విశాలంగా ఉండేది. ఇప్పుడు ఖాళీలన్నీ పూడినాయి. ఆ తర్వాత నేను వచ్చినది, ఒక ప్రధానమైన దావాలో ముద్దాయి తరఫున వాదించటానికి. ఆనాడూ నేటివలెనే ప్రధాన విషయమై వచ్చాను (హర్షం). ముద్దాయి ఒక పంచముడు. భక్తుడు, ఒక పండుగనాడు తిరుచానూరు దేవాలయంలోకి వెళ్లాడు. భక్తి ఉత్సాహంలో తాను పంచముడననే సంగతి మరచి గుడిలోకి వెళ్లాడు. బయటకు వచ్చేసరికి ఒక దుకాణదారు ఎవ్వరో అతనిని చూసి పోలీసులకు అప్పగించారు. అతడిని అరెస్టుచేశారు. అతడిని విడిపించటానికి నేను వాదించాను. నేను అప్పటికే సహాయ నిరాకరణ ఉద్యమంలో పాల్గొని, న్యాయవాద వృత్తిని వదలివేసుకున్నాను. ఇప్పటివలెనే అప్పుడు కూడా కేవలం న్యాయవాదిగా కాక, స్నేహితుడు లాగా కోర్టుతో చెప్పుకొనటానికి వచ్చాను. అప్పుడు ముఖ్యమంత్రి మునిస్వామి నాయుడు. నా దగ్గర పనిచేసిన వ్యక్తి. నేను వచ్చి వాదించటానికి ఆమోదించాడు. మత స్థలాలను అపవిత్రంచేసేవారి విషయం తీవ్రమైనదని న్యాయమూర్తి ముత్తుస్వామి అయ్యర్ ఇచ్చిన తీర్పు ఒకటి అప్పటికే ఉన్నది. నా వాద్యంతో ఈ హరిజన భక్తుడు చేయాలని తప్పు చేయలేదని, భక్తితో అవశుడై ఆలయంలోకి వెళ్లినాడని వాదించాను. ఆ పంచముని విడుదల చేశారు. ప్రభుత్వం కూడా అప్పీలు చేయలేదు! అసలు ఆ హరిజనుడు తన హక్కులకై పోరాడిన వాడు కూడా కాదు!"

హక్కులు నిలవవు

"నేను ఇప్పుడు రంగాజీ ఎన్నిక విజయం కోసం వచ్చిన వాడిని. ప్రజాస్వామ్యంలో కూడా మనం మన హక్కులకోసం నిలిచి పోరాడకపోతే, ఆ హక్కులు నిలవవు. ఇది మన ప్రజాస్వామ్యమే. తప్పులు మనవే అయినా, వాటివల్ల పోయేది కూడా మన హక్కులే. మనం సాహసంతో నిలవగలుగుతే, ఎవ్వరూ మన హక్కులను హరించలేరు. ఒక పర్మిట్ తెచ్చుకుని, ఏ వ్యాపారమూ చేయకుండగానే, దానితో ఎవరికో సహాయం చేస్తానని చెప్పి, భాగ్యవంతుడు కావటం నేడు జరుగుతున్నది. ఇట్లా భాగ్యవంతులైన వారిని చూపి, 'చూడండి—వీరందరూ మన వలననే భాగ్యవంతులైనారు' అని కాంగ్రెసువారు అంటున్నారు. ఆ మాట కూడా నమ్మేవారు మనలో ఉన్నారు. ఇటువంటి వ్యాపారం మనకు క్షేమం కాదు. ఇటువంటి చర్యను అరికట్టటానికి న్యాయవాద సంఘాలు తోడ్పడాలి. నేను చెప్పే ఈ మాటను ఉత్తమ న్యాయశాస్త్ర గ్రంథాలన్నీసమర్థిస్తాయి. న్యాయవాద సంఘానికి రాజకీయాలతో నిమిత్తం లేదు. రాజకీయాలు వ్యక్తులకు సంబంధించినవి. ఇప్పుడు న్యాయవాదులను నేను రాజకీయ ఉపన్యాసంతో విసిగించను."

ధైర్యం నశించింది

"నేను సేలం వద్దరాచోట్ల ప్రాక్టీసు చేసుకుండేవాడిని. అక్కడ డబ్బు వస్తుంది. ఇక్కడకంటె డబ్బు బాగా ఇస్తారు. అప్పుడు, నేను ప్రాక్టీసుచేసే రోజులలో, హత్యచేస్తూ గూడా పట్టుబడినవాడిని న్యాయవాదిగా నియమించుకొని, కోర్టులో నెగ్గుతాము అని చెప్పుకునే వారు. ఇప్పుడు పరు మణిగింది. మంచిదే. కానీ చెడు గూడా ఉంది. ప్రజలకు ధైర్యం నశించింది. నేను వచ్చి, రంగాజీ మంచివాడు అంటే, రంగాజీకే వోట్లేస్తామంటారు. మర్నాడు ముఖ్యమంత్రి వచ్చి, వాళ్లకు వోట్లేస్తామంటే, అట్లాగే చేస్తామంటారు. వెనక అట్లా చేసేవారు కారు. తిరువెంగోడులో ఎన్నిక జరిగింది. ఎట్లా జరిగిందో ఏమయిందో మీకు తెలుసు. ఎన్నిక జరిగేదాకా మంత్రులందరూ అక్కడే ఉన్నారు. లెక్కపెట్టే దాకా లేరు! (నవ్వులు).

తిరా తేడా 720 మాత్రమే కదా అని అంటున్నారు. దీని అర్థం ఏమిటి? అంటే సగంవోట్లు వచ్చి, ఆ పైన 720 వోట్లు కూడా వచ్చినాయి. అదీ కాంగ్రెసువారు సంపాదించుకున్న ఖ్యాతి. చిత్తూరులో కూడా కాంగ్రెసు వారు అంతే అపఖ్యాతి సంపాదించుకున్నా రనుకుంటాను! (నవ్వులు). న్యాయవాదులు ధైర్యంగాఉండాలి. నా గురువు ఇట్లా చెప్పారు—అది ఎంత బాగా తెలిసిన సెక్షన్ అయినా, ప్రతిఋడవా. దానిని మళ్లీ బాగా చదవాలి. ఆ సెక్షన్‌లో ప్రతి మాటా ముఖ్యమే. ఒక్కొక్క దావాకు ఒక్కొక్క మాటు ముఖ్యం. అటువంటి సెక్షన్‌లను హింసలోకి అనువదిస్తారట. అప్పుడు ఏం చేస్తారో తెలియదు! మీరు ఆ అనువాదం చదువుకోవాలి! అటువంటి పరిస్థితిని చూడటానికి నేను బతికి ఉండను! ప్రధాన మంత్రి ఇంగ్లీషును ఉంచాలనే చూస్తున్నాడు. కానీ వారి మనుష్యులు మాత్రం ఇంగ్లీషును వెళ్లగొట్ట జూస్తున్నారు. అనువాదాలలో అర్థం సరిగా తీసుకురాలేరు. పూర్వం సంస్కృతంలాగా, నేడు ఇంగ్లీషు ప్రధానం. శంకరాచార్యులు కాశ్మీరు వరకూ సంస్కృతంలోనే ప్రచారం చేశారు. అట్లాగే నేడు ఇంగ్లీషు ప్రధానం. కుర్రవాళ్లకు, 'మీకు మీ భాష తెలికరా, ఇంగ్లీషు వద్దురా' అని చెప్తూ ఉంటారు. ఇది ఎట్లా ఉన్నదంటే, "దొంగ నోట్లు చవకరా—వీటిని తీసుకోరా" అన్నట్లుంది. నిర్లక్ష్యం వద్దు. ఇంగ్లీషును ఉంచండి. మీరు మీ హక్కులను కాపాడుకొనటం సర్వ సామాన్య విషయమే. కానీ మీరు ఇంకొకరి హక్కులను కాపాడ ప్రయత్నించాలి. దానికి ధైర్యం కావాలి. పరులను రక్షించటం గొప్ప విషయం. బెంగాలు న్యాయవాదులు ఇంగ్లీషు విషయంలో ధైర్యం వహించారు. కానీ ప్రధాన మంత్రికి భయం. వారి ఖ్యాతి వారికి భయం తెచ్చిపెడ్తుంది. మీ అధ్యక్షుడు నా ఎన్నికల కృషికి పూర్తిగా ఒక్క మాట కూడా అనలేదు! అయినా ప్రజలందరూ మీరు ఆ మాట చెప్పారనే అనుకుంటారు! (నవ్వులు)."

రోదసీ యాత్రికులు భూమికి దిగిన వివరాలు

మాస్కో, ఆగస్టు 17—

రోదసీయాత్రికులు క్రిందికి దిగిరాగానే కలిసి, ఒక గీతాన్ని ఆలా గించి, వేడి వేడిటీని సేవించారు. ఘాటైన సువాసనగల పూలను ఆఘ్రాణించి " జీవితంలోని సంతోషమంతా గీతాలాపనతో పరాకాష్ఠ చెందుతుంది అన్న కవి వాక్యం నిజమే"అనే గీతాన్ని పాడారు—అని ఒక పత్రిక వ్రాసింది. ప్రావ్దా ప్రత్యేక విలేఖరి రోదసీయాత్రికులు క్రిందికి దిగిరావడాన్ని వివరిస్తూ నికొలయేవ్ ఒక కొండ ప్రాంతంలో దిగారని అన్నారు. అతనిని భూమిపై మొట్ట మొదట కలిసిన వారిలో హెర్‌మన్‌తితోవ్ ఉన్నారు. ఆయన ఆండ్రియన్‌ను ఆలింగనం చేసుకున్నారు. ఇద్దరూ ఒకరినొకరు ముద్దు పెట్టుకొన్నారు.

మరి ఆరు నిమిషాలు తర్వాత అదే జిల్లాలో పావెల్‌పొపోవిచ్ దిగారు. ఈయన దిగగానే వేసిన మొదటి ప్రశ్న "ఆండ్రియన్ క్షేమంగా క్రిందికి దిగారా?"

భూమిమీద రోదసీ యాత్రికుల మొదటి విశ్రాంతి దినం చాలా ఇబ్బందిని కలిగించే వాతావరణంలో ఉన్నదని "టాస్" వార్తా సంస్థ విలేఖరి అన్నారు. పత్రికా విలేఖరులు, ఫొటోగ్రాఫర్లు, రేడియో ప్రతినిధులు, వందలాది ప్రశ్నలు వేశారట. అయితే నికొలయేవ్, పొపొవిచ్‌లు కూడా విసుగుదల లేక ఓర్పుతో ఉత్సాహంతో సమాధానాలు చెప్పారట.

వారిద్దరినీ పరీక్షచేసిన వైద్యుడు ఇట్లా అన్నారు:—"ఆండ్రియన్ నికొలయేవ్ నిగ్రహం నాకు చాలా ఆశ్చర్యాన్ని కలిగించింది. ఆయన చాలా ఉత్సాహంగా, చిరునవ్వుతో కనిపించారు. అసలు రోదసీలోనికి వెళ్లనట్లే చలనం లేకుండా ఉన్నారు. ఆయన భౌతిక స్థితి అద్భుతంగా ఉన్నది."

నలుగురు రోదసీ యాత్రికులు—గగారిన్, తితోవ్, పొపొవిచ్, నికొలయేవ్‌లు నలుగురు కలిసినప్పుడు కావలింతలూ, ముద్దులూ ఎక్కువయి పోయాయని ఒక పత్రికా ప్రతినిధి అన్నారు.

టర్కీ ప్రాంతంలో ఇరాక్ విమానాలబాంబులు

సరిహద్దు గ్రామాలదగ్ధం

ఇస్తాంబూల్, ఆగస్టు 16—ఇరాక్ విమానాలు ఒక పోలీసు స్థావరంపై కాల్పులు జరిపి సరిహద్దు గ్రామాన్ని దగ్ధంచేసినవని టర్కీ రక్షణశాఖ నిన్న రాత్రి ప్రకటించింది.

ఇప్పుడు సరిహద్దు వద్ద టర్కీ జెట్ విమానాలు గస్తీ తిరుగుతున్నాయి. బజారక్ పోలీసు స్థావరంపై రెండు ఉత్తర ఇరాక్ మిగ్ విమానాలు మర తుపాకులు పేల్చి ఒకరిని చంపారని, ఇద్దరిని గాయపరచారని తెలిసింది.

బిస్కాన్ గ్రామం వద్ద జరిగిన దాడిలో 50 గొర్రెలు చనిపోయిన వట. అయితే మనుషులెవరూ చనిపోలేదు.

ఈ దాడి జరిగాక టర్కీ సైన్యాధిపతి జనరల్ సూనే సైనిక శాఖల అధిపతులతో నిన్న చర్చలు జరిపారు.

టర్కీ జెట్ విమానాలు తిరిగి ఇరాక్ విమానాలపై కాల్పులు జరిపినవి. ఒక ఇరాక్ విమానాన్ని బలవంతంగా క్రిందకు దింపారు.

తీవ్రనిరసన

టర్కీ ఈ ఆకాశ దురాక్రమణలకు నేడు తీవ్రంగా నిరసన తెలిపింది. బిస్కాన్‌లో సరిహద్దు గ్రామంపై కాల్పులను కూడా టర్కీ ప్రభుత్వం ఈ లేఖలో పేర్కొన్నది.

ఇటీవలి వార్తలవల్ల బుజారన్ స్థావరంపై కాల్పులలో ఇద్దరు మరణించారని, ఒకరు గాయపడ్డారని తెలిసింది.

క్యూబాలో కాస్ట్రో వ్యతిరేకులు నలుగురి ఉరితీత

హవానా, ఆగస్టు 18—తూర్పు క్యూబాలోని కమాగ్వేపట్టణంలో సాయుధదళాలు ఫిడెల్‌కాస్ట్రో ప్రభుత్వానికి వ్యతిరేకంగా జరిగిన తిరుగుబాటులో పాల్గొన్న నలుగురు వ్యక్తులను ఉరితీశారు.

కేంద్రంఆధ్వర్యంక్రింద గోవా పరిపాలన

ఇంకా కొంతకాలం ఉండాలని కాంగ్రెసు ప్రతినిధుల సూచన

పాంజిం, ఆగస్టు 17—ఈ మార్పిడి కాలంలో గోవా కేంద్ర ప్రభుత్వ పాలన క్రింద ఉండడంవల్ల గోవా ప్రజలకు ఎక్కువ ఆర్థిక లాభాలు ఉంటాయనీ, అందువల్ల గోవా ప్రజలు కొంత ఓర్పుతో ఉండడం అవసరమనీ ఆరుగురు సభ్యుల కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ ప్రతినిధివర్గం నాయకుడుగా ప్రస్తుతం గోవాలో పర్యటిస్తున్న శ్రీ పి. టి. పాటిల్ నిన్న ఇక్కడ సలహా ఇచ్చారు.

నిన్న ఇక్కడ ఒక బహిరంగ సభలో ప్రసంగిస్తూ శ్రీ పాటిల్, ఈ మార్పిడికాలంలో ప్రజలు ఎన్నో సమస్యలను ఎదుర్కొనవలసి ఉంటుందనీ, అయితే కాలగమనంలో వీటిలో చాలాభాగం పరిష్కరించబడుతాయనీ, అందువల్ల ఈ విషయమై ప్రజలు ఏమంతగా బాధపడవలసిన అవసరంలేదనీ అన్నారు.

గోవాలో తాత్కాలిక కాంగ్రెసు సంఘాన్ని ఏర్పాటు చేసిన వారిలో ఒకరైన శ్రీ పి. కరోద్కర్ ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు.

శ్రీ పాటిల్ ప్రసంగిస్తూ, అన్నిరకాల పనుల లోనూ గోవా ప్రజలు చూపుతున్న ఉత్సాహం తమ ప్రతినిధివర్గాన్ని ఎంతగానో ఆకర్షించిందనీ, ఇక్కడి ప్రజల కష్టాలను తాము కాంగ్రెసు సంస్థకు తెలియజేయగలమనీ అన్నారు.

కొంతకాలంవరకూ గోవా భవిష్యత్తును గురించిన ఆలోచనలను వదిలిపెట్టి, ఈ ప్రాంతంలో అంతటా బహుముఖంగా అభ్యుదయ శ్రమలను ప్రారంభించడానికై గోవా ప్రజలు కృషి చేయాలనీ, ఇదే వారి ప్రస్తుత ముఖ్య కర్తవ్యమనీ అన్నారు.

అంతకుముందు ఒక పత్రికా విలేఖరుల గోష్ఠిలో ప్రసంగిస్తూ శ్రీ పాటిల్, గోవా ఆర్థికంగా మంచి పరిస్థితిలో ప్రవేశించేవరకూ గోవాను భాషా సమస్యలో ఇరికించకూడదని తాము అభిప్రాయపడుతున్నట్లు చెప్పారు. ఈ విషయంలో చివరకు గోవా ప్రజల అభిప్రాయం తెలుసుకొని, దాన్ని మన్నించడం జరుగుతుందని అన్నారు.

పాక్ ముస్లింలీగ పునరుద్ధరణ

మంత్రివర్గ సభ్యుల సమావేశ నిర్ణయం

రావల్పిండి, ఆగస్టు 17—పాకిస్తాన్ కేంద్ర ప్రభుత్వంలోని ఇద్దరు మంత్రులూ, రెండు రాష్ట్ర ప్రభుత్వాలకు చెందిన మరికొంత మంది మంత్రులూ నిన్న ఇక్కడ సమావేశమై అఖిల పాకిస్తాన్ ముస్లింలీగును పునరుద్ధరించాలని నిశ్చయించారు.

ఈ సమావేశానికి పాక్ అధ్యక్షుడు శ్రీ ఆయూబ్‌ఖాన్ కూడా కొద్దికాలం హాజరయ్యారని తెలుస్తోంది. ముస్లింలీగ్ పునరుద్ధరణకు ఒక కార్యక్రమాన్ని తయారు చేసే ఈ సమావేశంలో పాల్గొన్న వారికి ఈ రోజులోగా సమర్పించే నిమిత్తం అయిదుగురు సభ్యులతో కూడిన ఒక సంఘాన్ని ఈ సమావేశంలో ఏర్పాటు చేశారు.

ఈ సమావేశం ప్రారంభం కాకపూర్వమే ఇది కాశ్మీర సమస్య విషయమై జరుగనున్న మంత్రివర్గ సమావేశంగా భావించడం జరిగింది.

హెల్సింకిలో ప్రపంచ యువజనోత్సవం

భారతదేశానికి స్వర్ణ, రజత పతకాలు

ఢిల్లీ, ఆగస్టు 17—ఇటీవల హెల్సింకిలో జరిగిన ప్రపంచ యువజనోత్సవంలో భారత దేశానికి మూడు సువర్ణ పతకాలు, రెండు రజత పతకాలు, ఒక ప్రశంసా పత్రం లభించాయి. భారతదేశం తరఫున పాల్గొన్న సంస్థలలో సచిన్ శంకర్ నృత్యబృందం ఒకటి. ఈ సంస్థకు రెండు సువర్ణపతకాలు, రెండు రజత పతకాలు, ఒక ప్రశంసాపత్రం వచ్చాయి. అంతర్జాతీయ నృత్య ప్రదర్శన పోటీలో ఈ సంస్థకు ద్వితీయ బహుమతి వచ్చింది. భారతదేశం తరఫున మొత్తం 80 మంది ఈ ఉత్సవంలో పాల్గొన్నారు. వీరికి శ్రీ వాసుదేవన్ నాయర్ నాయకత్వం వహించారు.

తూర్పు పాకిస్తాన్‌లో విద్యార్థుల సమ్మె

ఢక్కా, ఆగస్టు 18—విద్యామండలి నివేదిక పట్ల నిరసనగా సమ్మె చేయవలసిందని ఢక్కా విద్యార్థి నాయకులు చేసిన ఆదేశాలను పురస్కరించుకుని తూర్పు పాకిస్తాన్ సరిహద్దు జిల్లాలలోని విద్యార్థులందరూ సమ్మె ప్రారంభించినట్లు ఇక్కడకు వార్తలు చేరాయి.

విద్యార్థులు, విద్యార్థినులు పాఠశాలలనుంచి బయటకు వచ్చివేసి, వీధులలో నినాదాలు చేస్తూ, ఊరేగింపులు జరిపారు. 11, 12 తరగతులకు రద్దు చేయాలనీ, మూడేళ్ల డిగ్రీకోర్సును తొలగించాలనీ, బోధనా రుసుమును, పరీక్ష రుసుమును యథాపూర్వంగా తగ్గించాలనీ వారు నినాదాలు చేశారు.

కొత్త బట్టల మిల్లులకు సలహా

ఢిల్లీ, ఆగస్టు 17—వస్త్ర పరిశ్రమ కేంద్ర వేతనసంఘ తీర్పు ప్రకటించిన మీదట కొత్తగా నెలకొల్పిన బట్టలమిల్లుల నిర్వాహకులు తమసిబ్బందికి వేతనాలు భత్యాలు నిర్ణయించడంలో వేతన సంఘ సిఫార్సులను దృష్టిలో పెట్టుకోవలసిందిగా సలహా యివ్వవలసిందని కేంద్రం రాష్ట్ర ప్రభుత్వాలను కోరింది.

కార్మిక వ్యవహారాలు ఉద్యోగ వసతుల సహాయమంత్రి శ్రీ హాథీ నిన్న రాజ్య సభలో ఒక ప్రశ్నకు వ్రాతమూలకంగా సమాధానమిస్తూ యీ విషయం తెలియజేశారు.

పిల్లల ప్రపంచంలో న్యూట్రైన్ ఎప్పుడూ వాళ్ల నోట్లో నానుతుంటుంది.

Nutrine Sweets

న్యూట్రైన్ కన్ఫెక్షనరీ కంపెని ప్రైవేట్ లిమిటెడ్, చిత్తూరు, ఆంధ్రప్రదేశ్.

పశ్చిమ గోదావరి జిల్లా, తణుకు తాలూకా, మంచిలి పంచాయతీ
టెండరు నోటీసు

ఈ క్రింది సమోదైన పనులకు సీలుచేసిన టెండర్లు డి. 25—8—62 నం. సాయంకాలము గం. 3 వరకు మంచిలి పంచాయితీ ఆఫీసు నందు పుచ్చుకొనబడును. నిర్ణీతమైన డిపాజిట్టు ఆఫీసులో చెల్లించి రసీదుపొంది టెండరుపాలను ఒకునవ పంపవలెను. అదేతేదీని టెండరుదార్ల సమక్షములో గం. 4 లకు టెండర్లు తెరువబడును. యితర విషయములు ఆఫీసు పనివేళ కాలములో తెలుసుకోవచ్చును.

వరుస నెం.	పని పేరు.	ఎస్టిమేటు	కట్టవలసిన డిపాజిట్టు
		రూ.	రూ.
1.	సెట్టిబలిజ రామాలయం నుండి కే. యన్. రోడ్డు వరకు మెటలు రోడ్డు వేయుటకు.	1520—	76—
2.	సెట్టిబలిజ రామాలయం నుండి స్మశానమునకు పెద్ద వరకు పక్కా సైడుకాలువ కట్టుట.	1900—	95—
3.	పెద్దవీధి గ్రావెలు మెటలు రోడ్డు వేయుటకు.	4650—	233—
4.	శివాలయం నుండి రైల్వే గేటువరకు మెటలురోడ్డు వేయుటకు.	720—	36—

(సం) మంతెన భావరాజు,
ప్రెసిడెంటు.

బెండింగ్ రోల్సు
త్రిపుల్ రోల్ బెండింగ్ మెషిన్స్
3 మీటర్లవరకు (10 అ.) సైజు
WESTERWORK



THE WESTERN MANUFACTURING CO. (DELHI) PRIVATE LTD.
8, D. B. GUPTA ROAD, NEW DELHI-1

PRATAP

హెవీ ఎలక్ట్రికల్సు [ఇండియా] లిమిటెడ్
(ఇండియా గవర్నమెంటు సంస్థ)
హెవీ పవర్ ఎక్విప్‌మెంటు ప్లాంటు, హైదరాబాద్ [దక్కన్]

టెండరు నోటీసు నెం. 15

హైదరాబాద్ దక్కను సమీపమున రామచంద్రపురం వద్ద హెవీ పవర్ ఎక్విప్‌మెంటు ప్లాంటుకు సంబంధించి, దిగువ పనులు చేయడానికి ఇండియా గవర్నమెంటు, ఆంధ్రప్రదేశ్ గవర్నమెంటు, రైల్వేలు, మిలిటరీ యింజనీరింగు సర్వీసుల రిజిష్టర్డు కంట్రాక్టరులనుండి ప్రాజెక్టు యింజనీరుచే సీల్డు టెండర్లు కోరబడుతున్నవి. టెండరు డాక్యుమెంట్లు (ఒకరిని మరియొకరికి మార్చుకొనరాదు.) దిగువ తెలిపిన ఖరీదు నగదుగాగానీ, మనీయార్డరుద్వారా గానీ, చెల్లించి (ఈ సొమ్ము ఏ పరిస్థితులలోను వాపసు చేయబడదు.) హైదరాబాద్ 4 (ఎ. పి.) నం. 6-1—174 సతేమైదాన్ రోడ్డు, ప్రాజెక్టు యింజనీరు ఆఫీసునుండి పొందవచ్చును. టెండరు డాక్యుమెంట్లు 25—8—62 నుంచి 31—8—62 వరకు ఆఫీసు వేళలలో అమ్మబడును. టెండర్లు ప్రాజెక్టు యింజనీరుచే ఆయన ఆఫీసులో 5—9—62 మ. 3 గం. వరకు తీసుకొనబడును. టెండర్లు ప్రాజెక్టు యింజనీరు ఆఫీసులో అదేరోజు సా. 3—5 గం. కు తెరువబడును.

పని పేరు.	సుమారు మొత్తం.	ధరావతు సొమ్ము.	పనిపూర్తి చేయవలసిన కాలం.	టెండరు డాక్యుమెంట్ల ఖరీదు.
	రు.	రు.		రు.
హైదరాబాద్ ఏ. పి. రామచంద్రపురంలో హెచ్. పి. ఇ. పి. కి సిబ్బంది నివాస గృహముల నిర్మాణం.				
1. టైపు 1: 50 (12½ బ్లాకులు ఒక్కొక్కటి 4)	2-16లక్షలు	2,700	6నెలలు	10—00
2. టైపు 2—100. (25 బ్లాకులు ఒక్కొక్కటి 4)	5 లక్షలు	6,250	8నెలలు	10—00

ప్రాజెక్టు ఇంజనీరు

సింకారా

పుష్టికరమైన, విటమినులు చేర్చబడిన టానిక్. చిరకాలము నుంచి వాటి ఔషధ విలువ ప్రసిద్ధయివున్న వివిధ మూలికలతో గూడియున్నది. కోల్పోయిన శక్తిని త్వరలో మరల సమకూర్చును.



బ్రిటన్ కర్మాగారంలో భారత కార్మికులసమ్మె

లూటన్, (ఇంగ్లండ్), ఆగస్టు 16—ఇక్కడ ఒక ప్లాస్టిక్ వస్తువుల కర్మాగారంలో సుమారు 40 మంది భారత పాకిస్తాన్ కార్మికులు సమ్మెచేస్తున్నారు. కార్మికుల ఏనికాలం వేతనాల నిర్ణయంలో జాతి వివక్షత పాటిస్తున్నారని కార్మికులు ఫిర్యాదు చేస్తున్నారు. రంగు వివక్షత ఏమీ పాటించడం లేదని సంస్థ ప్రతినిధి చెప్పారు.

ప్రెస్ ఇన్‌ఫర్మేషన్ బ్యూరో
ఇండియా గవర్నమెంటు
సవరణ

అసిస్టెంటు జర్నలిస్టుల ఉద్యోగం గురించి ఈ పత్రికలో 3—7—62 తేదీన ప్రకటింపబడిన ఎడ్వర్టయిజుమెంటు నం. డిపి 642(9)62 సంబంధించి.

నియామకపు తేదీనాటికి 25 సం.ల గరిష్ట వయఃపరిమితి దిగువ తెలిపిన ప్రకారం సడలింపబడును.

(1) షెడ్యూల్డు కులాలకు, తెగలకు 5 సం. వరకు, (2) పాకిస్తాన్ నుంచి వచ్చిన నిర్వాసులకు ఆక్రమిత జమ్ము కాశ్మీరు ప్రాంతముల నుంచి వచ్చిన నిర్వాసులకు 3 సం. వరకు (3) పాకిస్తాన్ లేదా ఆక్రమిత జమ్ము కాశ్మీర్ ప్రాంతములనుంచి వచ్చిన నిర్వాసులైన షెడ్యూల్డు కులాలకు, తెగలకు 8 సం. వరకున్ను, (4) ఇప్పుడు ఇండియాలో ఒకభాగంగా విలీనమైన మాజీ ఫ్రెంచి సెటిల్‌మెంట్సు నివాసులై ఫ్రెంచి బోధనాభాషలో విద్య నేర్చుకొనుచున్నవారికి 3 సంవత్సరముల వరకున్ను, (5) అండమాన్, నికోబార్ దీవుల నివాసులకు 4 సం.ల వరకున్ను సడలింపబడును.

అన్యథా అర్హులైన గవర్నమెంటు ఉద్యోగులకు కూడా గవర్నమెంటు యిష్టానుసారం గరిష్ట వయఃపరిమితి సడలింపబడును. వయోసౌకర్యముల క్రింద దరఖాస్తులు పెట్టుకొను అభ్యర్థులు, అందుకుగాను తమ దరఖాస్తులతో తగినంత డాక్యుమెంటరీ సాక్ష్యాధారము చూపించవలెను. గవర్నమెంటు ఉద్యోగులు తమ తమ అధికారుల ద్వారా దరఖాస్తులు పెట్టుకొనవలెను. దరఖాస్తులు తీసుకొను కడపటి తేది 1962 ఆగస్టు 31 వ తేదీవరకు పొడిగింపబడింది. ఇతర షరతులు మామూలుగానే వుండును. డి.పి. 642(10)62

సిరియా-ఈజిప్టు సంబంధాల పునరుద్ధరణ అసాధ్యం

అరబ్ దేశాల మధ్య ఆర్థిక రాజకీయ వ్యత్యాసాలు తొలగాలని డా॥ ఆజ్మీ భావం

డమాస్కస్, ఆగస్టు 18—

సిరియా, ఈజిప్టు దేశాల మధ్య రాజకీయ, సాంఘిక, ఆర్థిక సారూప్యాలు ఏవీ లేకపోవడంవల్ల ఈ రెండు దేశాలు తిరిగి పొత్తు కలవడం అసాధ్యమని సిరియా ప్రధాని డా॥ బషీర్ ఆజ్మీ అన్నారు.

డా. ఆజ్మీ ఇంకా ఇట్లా అన్నారు: "అరబ్ దేశాల మధ్య ప్రస్తుత రాజకీయ, ఆర్థిక, సాంఘిక వ్యత్యాసాలు తొలుగుతేనే కానీ అరబ్ రాజ్యాల మధ్య ఐక్యత కుదరదు.

"ఈజిప్టులో ప్రజాస్వామ్య సంస్థలు లేకపోవడంవల్ల, ఆర్థిక స్వాతంత్ర్యం తొలగించడం వల్ల ఆ దేశానికీ, సిరియాకూ మధ్య అగాధాలు ఏర్పడినాయి. ఇప్పుడు ఈ దేశాల మధ్య సంబంధాలను పునరుద్ధరించుకొనడం చాలా కష్టం. అన్ని అరబ్ దేశాలు ఐక్యతను కోరుతూనే ఉన్నాయి. ఈ ప్రయత్నాలను భగ్నం చేసేది నాసర్‌తత్వం.

"సిరియా గుడ్డిగా ఎందులో పడితే అందులో త్వరపడి దూకదు. అరబ్ దేశాల మధ్య ముందుగా సుహృద్భావాలు మెరుగుకావలసి ఉన్నది.

"సిరియాలో కమ్యూనిజంవల్ల ప్రమాదాలు ఉన్నాయంటే నమ్మను. సామ్రాజ్యవాద దేశాలే ఈ ప్రమాదాలను గురించి అసంబద్ధపు ప్రచారం చేస్తున్నాయి. ప్రజాస్వామ్యంలో సత్ఫలితాలను సాధిస్తున్న భారతదేశం మాకు ఆదర్శం. మా పట్ల దుశ్చర్య తలపెట్టేవారిని మా ప్రజలు కృతనిశ్చయంతో, ధైర్యంతో ఎదుర్కొనగలరు."

చిట్టగాంగ్‌లో భూకంపం

ఢక్కా, ఆగస్టు 18—నిన్న ఉదయం చిట్టగాంగ్‌లో స్వల్పంగా భూమికంపించింది. ప్రాణనష్టంగాని, ఆస్తినష్టంగాని జరిగినట్లు ఇంతవరకు తెలియలేదు.

బీహార్‌లో వరదల బాధ

ఖగరియా ప్రాంతానికి ఎడతెరపిలేని దెబ్బ

పాట్నా, ఆగస్టు 17— మోంఘీర్ జిల్లాలోని ఖగరియా సబ్‌డివిజన్‌లో సోన్‌బర్సా—పాయింకట్ గ్రామాల మధ్యన కోసీ నది కట్టలు తెంచుకొని ప్రవహించడం వల్ల 30 వేల ఎకరాల పంట పొలాలు వరదలలో మునిగిపోయాయి.

దీని మూలంగా ఒకపక్షం రోజులలో కోతకు రానుండిన పంటలు కొట్టుకొనిపోయాయనీ, ఈ నీరు పశ్చిమాన మాన్సి మండి తూర్పున నారాయణపూర్ వరకూ మొత్తం ఒక పెద్ద వరదవు మైళ్ళ ప్రాంతానికి ఆవరించిందని తెలుస్తోంది.

సోన్‌బర్సా—పాయింకట్ గ్రామాల మధ్యన కోసీ నదికి 1960లో 50 వేల ఎకరాల పంట పొలాలకు వరదల బాధ లేకుండా చేసే నిమిత్తం కట్టను నిర్మించారు. నీటి పారుదల శాఖ వారు నిర్మించిన ఈ కట్ట గత సంవత్సరం అక్టోబరులో తెగిపోవడం వల్ల రూ. 35 వేలు నష్టం వచ్చింది. ప్రస్తుతం ఈ కట్టకు గత సంవత్సరం మరామత్తు చేసిన ప్రాంతానికి 300 గజాలు ఎగువన 50 అడుగుల గండి పడింది.

ఈ వరదల వల్ల మోంఘీర్ జిల్లా అలౌలి ఫిర్కాలోని బంఢేర్ గ్రామం వద్ద ఉన్న ఒక హరిజన వాడ సంరక్షణకై నిర్మించిన కైవారం కట్టకూలి మునిగిపోయిందనీ, వరదనీరు గ్రామంలోని చాలా గృహాలలోనికి కూడా ప్రవేశించిందనీ, 22 హరిజన కుటుంబాలను సురక్షిత ప్రాంతాలకు చేరవేశారనీ తెలుస్తోంది.

సైద్‌పూర్ గ్రామం వద్ద భగ్మతి నదికి నిర్మించిన కైవారం కట్ట కూడా రెండుచోట్ల తెగిందనీ, వరద నీరు ఆ ప్రాంతంలోని పంటలను పూడ్చివేశాయనీ తెలుస్తోంది.

రాజాజన్ షరీఫ్‌వాకిరవద్ద కూడా భగ్మతీ నది పురాతన కాలంలో నిర్మించిన కట్టలను తెంచుకొని ప్రవహించే ప్రమాద పరిస్థితి ఏర్పడిందనీ, ఆ ప్రాంతంలో నమ్ముగా ఉన్న కట్టలకు కొత్త మట్టిని తెచ్చిపోసి గట్టిపరిచే కార్యక్రమంలో 600 మంది రైతులు ప్రస్తుతం నిర్విరామంగా కృషి చేస్తున్నారనీ తెలుస్తోంది.

ఖగరియా సబ్‌డివిజన్‌లోని గంగా, బూర్హీ గండక్ నదుల వరదలు మాత్రం ఎట్టకేలకు తగ్గుమొగం పట్టినాయనీ, ఖగరియా తాలూకాలోని దక్షిణంవైపు ప్రాంతాలకు ప్రస్తుతం వరదల పీడ విరగడైపోయిందనీ తెలుస్తోంది.

కాశ్మీర్‌లో విధ్వంసక చర్యలు

పాకిస్తాన్‌లో శిక్షణపై శ్రీ నెహ్రూ వివరణ

(ఎక్స్‌ప్రెస్ వార్తాసంస్థ)

ఢిల్లీ, ఆగస్టు 16—కాశ్మీర్‌లో విధ్వంసక చర్యలు సాగించే నిమిత్తం పాకిస్తాన్‌లో వ్యక్తులకు శిక్షణ యిచ్చిన మాట అందరికీ తెలిసిన విషయమని ప్రధాని నెహ్రూ నేడు రాజ్యసభలో ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

ఇటీవల కాశ్మీర్ భూభాగంలో అరెస్టుచేసిన కొందరు వ్యక్తులు యీ విషయం ఒప్పుకున్నట్లు చెప్పారు. కాని భారత పాకిస్తాన్ సరిహద్దులో విధ్వంసక చర్యల శిక్షణ పాఠశాలలు ఎన్ని నెలకొల్పిందీ తను చెప్పలేమని శ్రీ నెహ్రూ పేర్కొన్నారు.

సరిహద్దులో పాకిస్తాన్ అలాంటి పాఠశాలలు 500 నెలకొల్పిన మాట నిజమేనా అని శ్రీ ఎ. యం. తారిక్ అడిగిన ప్రశ్నకు శ్రీ నెహ్రూ పై విధంగా, జవాబు యిచ్చారు.

అంతకు ముందు విదేశాంగ శాఖ సహాయ మంత్రి శ్రీమతి లక్ష్మీ మీనన్ మాట్లాడుతూ యీ నెల 9 తేది పాకిస్తాన్ సైనికులు జమ్ము జిల్లాలో పౌరుల మీద సరిహద్దు పోలీసులమీద కాల్పులు చేసిన మాట నిజమేనని ధృవపరిచారు. ఈ రెండు సందర్భాలలో కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించినట్లు సమితి పరిశీలకులకు ఫిర్యాదుచేసినట్లు కూడా తెలియచేశారు.

కాశ్మీర్ విషయమై పాకిస్తాన్‌తో ఉభయ పక్ష సంప్రదింపులకు ప్రస్తుతం ప్రతిపాదన ఏదీ లేదని విదేశాంగశాఖ ఉపమంత్రి శ్రీ దినేశ్‌సింగ్ వ్రాతమూలకంగా యిచ్చిన సమాధానంలో చెప్పారు.

మరొక ప్రశ్నకు శ్రీ దినేశ్‌సింగ్ సమాధానం చెబుతూ 1961 ఫిబ్రవరి 25 తేది పాకిస్తాని ప్రదర్శకుల వల్ల కారాచీలోని భారత హైకమీషనర్ కార్యాలయ భవనానికి కలిగిన నష్టానికి పరిహారం క్రింద పాకిస్తాన్ రు. 8428—81న.పై చెల్లించినట్లు చెప్పారు.

లాసాకు భారత తపా సౌకర్యం

అంచెలపై జరుగుతున్నట్లు రాజ్యసభలో వివరణ

ఢిల్లీ, ఆగస్టు 16—లాసాలోని భారతీయ వైర్లెస్ కేంద్రాన్ని (విస్మంత్రి వార్తాకేంద్రం) చైనావారు పూర్తిగా ఏకపక్ష ధోరణిలో మూసివేసినప్పటికీ దౌత్య లేఖలను అంచె టపా పద్ధతిలో లాసాకు పంపుతున్నట్లు, అక్కడి భారత ప్రతినిధికి పంపే వర్తమానాలను సెన్సార్ చేసే ప్రశ్నలేదని విదేశాంగ వ్యవహారాల ఉపమంత్రి శ్రీ దినేశ్‌సింగ్ చెప్పారు. లాసాకు సమాచారం పంపేందుకు మామూల తంతి వార్తా మార్గాలను కూడా ఉపయోగించుకుంటున్నట్లు తెలియచేశారు.

రాజ్యసభలో శ్రీ నవాబ్ చౌహాన్ అడిగిన ప్రశ్నకు శ్రీ దినేశ్‌సింగ్ సమాధానమిస్తూ యీ విషయాలు ప్రకటించారు.

టిబెట్‌లోని భారత ప్రతినిధి కార్యాలయ సిబ్బందిపై విధించిన ఆంక్షలలాంటి ఆంక్షలను ప్రభుత్వం చైనా దౌత్యసిబ్బందిపై విధిస్తుందా అని ప్రశ్నించగా ఉపమంత్రి 'విధించరు' అని జవాబు చెప్పారు.

చైనా అధికారులు విధించిన ఆంక్షలు లాసాలోని అన్ని దౌత్య ప్రతినిధివర్గాలకు వర్తిస్తున్నట్లు శ్రీ దినేశ్‌సింగ్ మరొక సభ్యుడి ప్రశ్నకు జవాబు చెప్పారు.

లాసాలో ఏ యితర దేశాల దౌత్య ప్రతినిధి వర్గాలు ఉన్నవి అని ప్రశ్నించగా, ప్రధానినెహ్రూ సమాధానమిస్తూ మనకు తెలిసినంతవరకు నేపాల్‌కు తప్ప మరే దేశానికి అక్కడ దౌత్యప్రతినిధులు లేరని చెప్పారు.

నేపాల్ ప్రతినిధివర్గానికి కూడా ఆంక్షలు వర్తిస్తాయా అని శ్రీ ఎ. బి. వాజ్‌పాయ్ ప్రశ్నించారు.

అవునని శ్రీ దినేశ్‌సింగ్ జవాబు చెప్పారు. నేపాల్ ప్రతినిధి కార్యాలయంలోని విస్మంత్రి వార్తాయంత్రాన్ని కూడా చైనావారు స్వాధీనం చేసుకున్నారా అని ప్రశ్నించగా, నేపాల్ ప్రతినిధి కార్యాలయానికి విస్మంత్రి వార్తా యంత్రం ఉన్నది లేనిది తనకు ఖచ్చితంగా తెలియదని శ్రీ దినేశ్‌సింగ్ సమాధానం యిచ్చారు.

మార్కెట్ ధరలు

వెండి బంగారు

మద్రాసు

మద్రాసు, ఆగస్టు 18—

సవరన్ 8 గ్రాములు	99—50
పాట్నా బంగారు	
10 గ్రాములు	129—00
మూసా బంగారు	
10 గ్రాములు	128—00
వెండి కడ్డీ రెడీ	
1 కిలోగ్రాము	219—00
చిల్లర ధర	
10 గ్రాములు	2—25

నూనె ధరలు

వేరుసెనగ (80 కిలోగ్రాముల బస్తా)	
కోరమాండల్ వేరురకం	రు. 80—00
	రు. 82—00
మేదిపంట.	రు. 78—00
	రు. 78—50
వేరుసెనగ నూనె, 100 కిలోగ్రాములు మద్రాసువద్ద (పంకంతో సహా) రెడీ	రు. 191—00
సెప్టెంబరు	192—00
63 జనవరి	182—50
ఆముదం (100 కిలోగ్రాములు కాండి తిరువత్తూరు వరకు, మద్రాసువద్ద)	రు.160—00
కొబ్బరినూనె(16—6 కిలోగ్రాముల డబ్బా వన్నుతో సహా) యువ్.ఎస్. క్వెలిన్	రు. 49—00
ఆకోస్	రు. 48—00
సెనగపిట్టు (72—06 కిలోగ్రాముల బస్తా) ఎక్స్‌పెల్లర్ రకం	రు. 30—50
చక్కెర 100 కిలోగ్రాములు టోకు ధర	రు. 111—00 నుండి రు. 111—25

బొంబాయి

బొంబాయి, ఆగస్టు 18—

వెండి	215—40
వాయిదా రెడీ	216—40
బంగారం రెడీ	126—75
వాయిదా	127—25
సవరను	97—75
వేరుశనగ	243—50
ఆగస్టు వాయిదా	228—50
వేరుశనగ నూనె	31—50
వేరుసెనగ రెడీ	48—75
అవిశనూనె రెడీ	17—85
ఆముదాలు రెడీ	33—75
ఆముదాలు సెప్టెంబరు	167—75
	168—50
అవిశగింజలు	41—37
	40—62
అవిశగింజలు రెడీ	40—75
వేరుశనగగింజలు	49—37
వేరుశనగనూనె	19—75
ఐ.పి.సి జరిలా ప్రత్తి మార్చి	739—25
ప్రత్తిగింజలు సెప్టెంబరు	105—00
వేరుశనగ ఎక్స్‌పెల్లర్	408—00

న్యూయార్కు ప్రత్తిధర

(అక్టోబరు)

న్యూయార్కు, ఆగస్టు 17—

ప్రారంభ ధర	33—83
నేటి ముగింపు ధర	33—78

పసిఫిక్‌సముద్రం దాటిన యువకుడు

జపాన్ పార్లమెంటు అభిప్రాయం మార్పుదల

టోకియో, ఆగస్టు 17—ఒక చిన్న పడవలో పసిఫిక్ మహాసముద్రం దాటి వెళ్లిన ఒక యువకుని పై శిక్ష విధించాలో జపాన్ ప్రభుత్వం నిన్న చర్చజరిపింది. అక్రమంగా సముద్రం దాటి వెళ్లినందుకు శిక్షించాలని కొందరన్నారు. కాని చివరికి అతను తిరిగి రావడానికి ధనాన్ని సేకరించాలని నిశ్చయించారు.

మే 12 వ నైరుతి జపాన్‌లోని ఒసాకానుంచి శ్రీ కెనిఛిహోరి (23) బయలుదేరి 19 అడుగుల చిన్న పడవలో గత ఆదివారం శాన్‌ఫ్రాన్సిస్కోకు వచ్చారు.

అనుమతి లేకుండా వెళ్లినందుకు అతని పై చర్యతీసుకుంటామని మొదట జపాన్ ప్రభుత్వం అన్నది. కాని అమెరికాలో అతనికి లభించిన ఘనస్వాగతాన్ని విన్నాక తాము కూడా శుభాకాంక్షలను పలికారు.

చైనా దురాక్రమణక్రింది విస్తీర్ణం

లడక్‌లో దాదాపు 10 నుండి 12 వేల చదరపు మైళ్ల ప్రాంతం చైనా అక్రమ ఆక్రమణ క్రింద ఉన్నదని ప్రధాని నెహ్రూ రాజ్యసభలో శ్రీ పి. యం. బోర్డియా ప్రశ్నకు వ్రాతమూలకంగా సమాధానం యిచ్చారు.

కాని ఆ ప్రాంతం నైసర్గిక స్వరూపం యితర కారణాలవల్ల చైనా ఆక్రమించిన విస్తీర్ణాన్ని ఖచ్చితంగా అంచనావేసి చెప్పడం కష్టం అని తెలియచేశారు.

భారత భూభాగంపై చైనా కొత్త దురాక్రమణల నిరోధానికి చర్యలు తీసుకున్నట్లు శ్రీ నెహ్రూ చెప్పారు. కాని యిదివరకు ఆక్రమించిన స్థావరాలనుండి చైనా ఉపసంహరించుకోలేదని పేర్కొన్నారు. గత 3 ఏండ్లలో చైనా వారు 800 నుండి 1000 చదరపు మైళ్ళ విస్తీర్ణంలో అదనంగా సైనిక కేంద్రాలు నెలకొల్పినట్లు, కాని ఆ ప్రాంతంలో భారతదేశానికి కూడా స్థావరాలు కలవని అందువల్ల ప్రతి సైనిక స్థావరం దగ్గర పరిమిత ప్రాంతం తప్ప వాస్తవంగా ఎక్కువ విస్తీర్ణం ఆక్రమించలేదని శ్రీ నెహ్రూ వివరించారు.

నేపాల్-చైనా సరిహద్దు ఒప్పందం

సరిహద్దు భూములలో వ్యవసాయంపై నిషేధం

ఖాట్మండు, ఆగస్టు 17—ఇంతవరకూ నేపాల్—చైనాల సరిహద్దు ప్రాంతాలలో అక్కడ నివసించేవారు సంప్రదాయసిద్ధంగా స్వేచ్ఛగా చేసుకొంటూ ఉండిన వ్యవసాయం పచ్చిక భూములలో పశువులు మేపడం వంటి కార్యక్రమాలను నిషేధిస్తూ నేపాల్—చైనా ప్రభుత్వాలు ఆగస్టు 14 వ ఒక అంగీకారం కుదుర్చుకున్నాయి.

"పరస్పర అధికారాలనూ, ప్రాదేశిక అఖండత్వాలనూ" గౌరవించుకోవాలనే సూత్రానికి అనుగుణంగా ఈ ఒడంబడికను కుదుర్చుకొన్నట్లు తెలియజేశారు. ఉభయ దేశాల సరిహద్దు ప్రాంతీయులలో స్నేహపూర్వకమైన అనుకూల సంబంధాలను ప్రోత్సహించడం కూడా ఈ ఒడంబడిక ఉద్దేశమని తెలియజేశారు.

ఈ ఒడంబడికలోని నిబంధనలను వెంటనే అమలుజరపడానికి వీలుకాని పక్షంలో కనీసం అయిదేండ్ల లోపుగానైనా అమలుజరిపి తీరాలనే షరతును కూడా ఈ ఒడంబడికకు జోడించారు.

భారత బ్రిటన్ దేశాల మధ్య వ్యాపారం

భారతీయ నౌకల వాటా హెచ్చింపు అంగీకారం

ఢిల్లీ, ఆగస్టు 17—భారతదేశం బ్రిటన్ మధ్య వ్యాపారంలో భారతీయ నౌకల వాటాను తత్సంబంధమైన కొన్ని ప్రశ్నల సంతృప్తికర పరిష్కారంపై ఆధారపడి వచ్చే సెప్టెంబరు 1 తేది నుండి 39.475 శాతానికి పెంచుతారని నౌకాయాన వ్యవహారాలమంత్రి శ్రీ రాజ్‌బహదూర్ నిన్న లోక్‌సభలో చెప్పారు.

ప్రస్తుతం భారత నౌకల వాటా 30.25 శాతం.

శ్రీ రఘునాథ్‌సింగ్ ప్రశ్నకు మంత్రి సమాధానమిస్తూ 1963 జనవరి 1 తేదీనుండి యీవాటాను 40.475 శాతానికి, ఆతర్వాత ఏడాదికి మాటికి ఒకసారి చొప్పున 1971 జనవరినాటికి 48.475 శాతానికి పెంచుతారని వివరించారు. అప్పుడు ఉభయదేశాల నౌకాయానమానుల మధ్య సంపూర్ణమైన సమత్వం ఏర్పడుతుంది.

ఇటీవల భారత బ్రిటన్ నౌకాయాన సంస్థల మధ్య చర్చల ఫలితంగా యీ అంగీకారం కుదిరినట్లు శ్రీ రాజబహదూర్ పేర్కొన్నారు. త్వరలో ఉభయ పక్షాల మధ్య లాంఛనమైన అంగీకారంపై సంతకాలు చేస్తారని అన్నారు.

ఢిల్లీ విద్యుచ్ఛక్తి సరఫరా లోటు

జమునానదిలో నీటిమట్టం తగ్గిపోయిన ఫలితంగా

ఢిల్లీ, ఆగస్టు 17—జులై 26 వ రెండు విద్యుదుత్పాదక యంత్రాలు పనికిరాకుండా చెడిపోవడంవల్ల ఢిల్లీ నగరానికి ఏర్పడిన విద్యుచ్ఛక్తి సరఫరా కొరతను తీర్చడానికై చేస్తున్న ప్రయత్నాలకు నేడు జమునా నదిలోని నీటిమట్టం తగ్గిపోయి, నదీతీరంలోని విద్యుదుత్పత్తి కేంద్రానికి నీటిసరఫరా తగ్గడంవల్ల పెద్ద ఆటంకం ఏర్పడింది.

వజీరాబాద్ పంపింగ్ కేంద్రంవద్ద నుండి వదిలే నీరు చాలా తక్కువగా ఉన్నట్లు పంజాబ్ నుండి తనకు టెలిఫోన్ సందేశం వచ్చిందనీ, ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం కూడా ప్రస్తుతం విడుస్తున్నంత నీటిని ఇకముందు విడువలేదనీ ఢిల్లీ నగరం విద్యుచ్ఛక్తి సరఫరా సంస్థ అధ్యక్షుడు శ్రీ బావా బచిత్తార్ సింగ్ ఢిల్లీ నగర పాలక సంస్థకు తెలియజేయడంతో, వెంటనే ఈ విషయమై చర్చించడానికిగాను కేంద్ర జలవిద్యుచ్ఛక్తుల మంత్రి శ్రీ హాఫీజ్ మహమ్మద్ ఇబ్రహీం, కేంద్ర జలవిద్యుచ్ఛక్తి సంఘం అధ్యక్షుడూ శ్రీ బావా బచిత్తార్ సింగ్, ఇంజనీర్లూ, తదితర నిపుణులూ అత్యవసరంగా సమావేశమయ్యారు.

సమావేశానంతరం ఒక ప్రకటన చేస్తూ, ఢిల్లీకి చాలినంత సరఫరాలను అందజేస్తూ ఉండడానికి ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం అంగీకరించిందనీ తాజేవాలానుండి ప్రస్తుతం 16 వేల క్యూసెక్కుల నీరు లభిస్తున్నదనీ అందువల్ల విద్యుచ్ఛక్తి కేంద్రానికి కావలసిన నీటి సరఫరాకు తక్షణ ప్రమాదమేదీ లేదనీ తెలిపారు.

ఆటుపిమ్మట జమునా నదినుండి విద్యుచ్ఛక్తి కేంద్రానికి ఎక్కువ నీటిని సరఫరాచేసే నిమిత్తం సరఫరా కాలువను ఇంకా లోతుచేయడానికై 200 మంది కూలీలు పని చేస్తున్నారనీ, రేపు ఇంకా ఎక్కువమందిని ఈ పనికి నియోగిస్తామనీ శ్రీ బావా బచిత్తార్ సింగ్ చెప్పారు.

త్వరలోనే విద్యుచ్ఛక్తి సరఫరా మళ్లీ మామూలు దశకు చేరుకొనగలదని తెలుస్తోంది.

నాగపూర్‌లో కల్తీ సూది మందులు

కలకత్తానుండి వచ్చినవి చాలా పట్టు బడ్డాయట

నాగపూర్, ఆగస్టు 17—కలకత్తాలోని ఒక సంస్థ దొంగతనంగా తయారు చేసిన చాలా కల్తీ సూదిమందులను నాగపూర్ పోలీసులు ఇటీవల ఇక్కడ ఔషధాల అదుపు శాఖ ఉద్యోగుల సహాయంతో పట్టుకున్నారని తెలిసింది.

పెథిడైన్ హైడ్రోక్లోరైడ్ అనే పేరుగల ఈ కల్తీ సూదిమందులో పెథిడైన్‌కు మారుగా మార్ఫిన్ అనే మత్తుమందును కలిపినట్లు పరిశోధనవల్ల తేలింది.

ఔషధాల అదుపు శాఖ ఉద్యోగులూ, పోలీసు ఉద్యోగులూ పూనా, నాగపూర్‌లనుండి కలకత్తాకు వెళ్లి గత రెండు వారాలుగా కల్తీ మందులను తయారు చేస్తున్నట్లు తెలిసిన ఏడు సంస్థల కోసం గాలించారనీ, ఇందులో రెండు తప్ప మిగిలిన వాటిని అయిదింటినీ వీరు కనుగొన్నారనీ అధికారవర్గాలద్వారా తెలిసింది.



ప. ఇరియన్ మరొక 'కాంగో' కానీయం

సుకర్నో హామీ

జకార్తా, ఆగస్టు 17—పశ్చిమ ఇరియన్‌లో పరిస్థితి కాంగోవలె తయారుకాకుండా జాగ్రత్తపడగలరని ఇండొనీషియా అధ్యక్షుడు శ్రీ సుకర్నో అన్నారు.

ఇండొనీషియా 17వ స్వాతంత్ర్య దినోత్సవంలో ప్రసంగిస్తూ పశ్చిమ ఇరియన్ భద్రతను కాపాడడానికి ఇండొనీషియా దళాలు సిద్ధంగా ఉన్నాయి. అందువల్ల కాంగో వంటి పరిస్థితి ఏర్పడుతుందని ప్రపంచం భయపడనక్కరలేదు —అని అన్నారు.

మలయా దళాలు

పశ్చిమ ఇరియన్ సమితి పాలనలో ఉండే సమయంలో భద్రతను కాపాడడానికి సమితి తరపున మలయా దళాలు పనిచేయవచ్చునని ఒక అధికార వర్గం నేడు తెలియపింది. చాలా దేశాలకు సమితి కార్యదర్శి విజ్ఞప్తి పంపారు. మలయా, పాకిస్తాన్‌లు దళాలను పంపవచ్చునని తెలుస్తోంది. మలయా వద్ద మంచేపూర్తిగా 1000 దళాలను తీసుకొనడానికి ఉథాంట్ ఆ ప్రభుత్వంతో సంప్రతింపులు జరుపుతున్నారు.

రాకుమారుని ప్రయాణానుమతి రద్దు

బీరుట్, ఆగస్టు 17—సౌది అరేబియా రాకుమారుడు తలాల్ ప్రయాణ అనుమతిని సౌదీ అరేబియా ప్రభుత్వం ఉత్తరువుపై రద్దు చేసినట్లు రాకుమారుని సమీప వర్గాలు చెప్పాయి. అనుమతిని ప్రభుత్వం తిరిగి యివ్వమని కోరినదని రాకుమారుని సౌదీ అరేబియా దౌత్య ఉద్యోగి కోరగా రాకుమారుడు తన అనుమతిని యిచ్చివేశారు. నిన్నటి పత్రికా ప్రతినిధుల సభలో రాకుమారుడు తలాల్ సౌదీఅరేబియా విధానాలపై విమర్శ పట్ల లెబనాన్ ప్రభుత్వం ఆశ్చర్యాన్ని ప్రకటించింది.

కాంగ్రెసు విజయావకాశం

చిత్తూరు, ఆగస్టు 16—కడపజిల్లా కాంగ్రెసు సభ్యులు శ్రీ పి. వి. సుబ్బయ్య, శ్రీ సి. వి. క్రిష్ణారెడ్డి చిత్తూరులో కాంగ్రెసు ఎన్నికల ప్రచారంలో తము చూచినంతవరకూ కాంగ్రెసు అభ్యర్థి శ్రీ విశ్వనాథరెడ్డికే ఎక్కువ అవకాశములున్నట్లు తెలుపుతున్నారు. వీరు కడపనుండి ఎన్నికలలో పనిచేయుటకై ప్రత్యేకంగా చిత్తూరు వచ్చారు.

భూకంపం

బ్యూనస్ ఎయిర్స్, ఆగస్టు 18—మెండోజాకు ఉత్తరాన 300 కిలోమీటర్ల దూరంలో నిన్న స్థానిక కాలమానం ప్రకారం రాత్రి 12.25 గంటలకు భూమి తీవ్రంగా కంపించింది. ఈ ప్రాంతంలో ప్రజలు ఎవరూ నివసించడం లేదు. భూమి బాగా బీటలు పడింది.

భారత విమానదళ ఉద్యోగి శ్రీ షోరిమృతి

ఢిల్లీ, ఆగస్టు 16— భారత వైమానిక దళానికి చెందిన శ్రీ ఎస్. బి. షోరీ మొన్న సాఫ్దర్‌గంజ్ ఆస్పత్రిలో మరణించారు. శవపరీక్ష జరిగిన తర్వాత వీరి దేహాన్ని నిన్న వారి తల్లిదండ్రులుకు అప్పగించారు.

జులై 31వ తేదీన శ్రీ షోరీ తన భార్యను కత్తితో పొడిచి చంపారు. ఆ మరునాడు ఆయన తన మెడను పిసికి వేసుకొని ఆత్మహత్య చేసుకోడానికి ప్రయత్నించారు. ఆరోజే వారిని ఆస్పత్రిలో చేర్చారు.

మధ్యప్రదేశ్ కాంగ్రెసుకు ప్రత్యామ్నాయ సంఘం

శ్రీ సంజీవయ్య ప్రకటిస్తారట

ఢిల్లీ, ఆగస్టు 17—కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ సంజీవయ్య ఈ వారాంతంలో మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ బి. ఆర్. మండ్లోయ్‌తో సంప్రతింపులు జరిపిన పిమ్మట ప్రదేశ్‌కాంగ్రెసు సంఘానికి ప్రత్యామ్నాయ సంఘాన్ని ప్రకటించగలరని తెలుస్తున్నది. అధిష్ఠానవర్గంతో చర్చలకై శ్రీ మండ్లోయ్ రెండు మూడు రోజుల్లో ఇక్కడకు వస్తారు.

ఆంధ్రప్రభ కళా సాహిత్య విజ్ఞాన వేదిక

కాకతీయులు ఆదరించిన మతం జైనమూ కాదు, వీరశైవమూ కాదు

ఆంధ్రదేశంలో ఉన్న వెనుకటి చరిత్రం చిత్రించడానికిపూర్వకాలంలో కర్ణాకర్ణిగా వినవచ్చే కథలే ఆధారాలు. పాశ్చాత్యులు మనదేశం పాలించడానికి వచ్చాక తయారుచేస్తూ వచ్చిన చరిత్రల కాధారాలు వారు వినిపించుకున్న కథలు; దొరికిన శాసనాలు, వాటిని బట్టి ఊహించు సిద్ధాంతాలూను. పాశ్చాత్య చరిత్రకారులు మన దేశ చరిత్ర వ్రాయడం మొదలుపెట్టి తమ పరిపాలనపద్ధతికి అనుకూలంగా ఉండే కొన్ని విషయాలు వ్రాసిపెట్టారు. మన విమర్శకులలో కొందరు వారు చేసిన సిద్ధాంతాలను బలపరుస్తూ వారి అడుగుజాడల్లో మెలుగుతూ మన దేశ చరిత్ర వ్రాస్తూ వచ్చారు. మతములను పురస్కరించుకొని రాజ్యవిప్లవాలు పాశ్చాత్యదేశాల్లోనే గాని, ఆంధ్రదేశంలో 10 మొదలు 13 శతాబ్దిచివరివరకు ఉన్నాయనడానికి సరియైన

రచన:
శ్రీ చిలుకూరి పాపయ్యశాస్త్రి

చారిత్రక ఆధారాలేమీ కనబడవు. మన కిప్పుడు అన్ని విషయాల్లోనూ స్వాతంత్ర్యం లభించింది. కనుక వెనుకటివారు చెప్పిన పద్ధతులలోనే పోక, కొంచెం క్రొత్తపద్ధతిలో ఊహ చేసిచూద్దాం.

తెలుగుదేశం పడిగద్దమీద సామ్రాజ్యం స్థాపించి, క్రమంగా దేశం నాలుగుమూలలా విజృంభించి ఉండువిధంగా, రెండువందల యేండ్లు త్రిలింగ సామ్రాజ్యపాలకులుగా పేరు పొందిన కాకతీయప్రభువులకు, ఒకప్పుడు జైనమతం, ఇంకొకప్పుడు వీరశైవం ఇప్పించి చరిత్రనిర్మాణం కొందరు సాగిస్తున్నారు. ఈ మధ్య కొందరు వ్రాసే వ్రాతల్లోనూ చేసే ఉపన్యాసాల్లోనూ, ఈ విషయాలు వినిపిస్తున్నాయి. అవి ఎంతవరకు సరిపడతాయో కొంచెం విచారణ చేద్దాము.

కాకతీయప్రభువులలో మొదటివాడు, మొదటి ప్రోలుడు, రెండవ బేతడు వరకు, వారు జైనమతం అవలంబించియున్నారని, రెండవప్రోలుడు మొదలుకొని వీరశైవం వచ్చి అచట ఉండే జైనమతాన్ని ఉపాసించారని కొందరన్నారు. మరికొందరు మొదటిరుద్రుడువరకు జైనం, అతనినుండి వీరశైవం వచ్చిందని, అంతేగాక మొదటిరుద్రుడు మదిరిపోయిన వీరశైవంతో జైనమతాన్ని ధ్వంసంచేసినాడని అంటున్నారు. కాకతీయులలో మొదటివారలవారు జైనమతం అవలంబించియున్నారనడానికి మూలాధారం, రెండవబేతనికి, రెండవప్రోలునికి మంత్రిగా ఉన్న వైజదండనాథుని భార్య 'మైలమ' హనుమకొండ కోటలో 'కడలాలయబసది' అనే జైనదేవాలయం కట్టించడం, దాని పూజాపురస్కారాలకు ఆ ప్రాంతంలో భూమి ఇవ్వడం, అది ప్రోలుని సమయంలో జరగడమూను. రాజుగారి అనుమతిలేకుండా కోటలోపలనే గుడి కట్టించడం, భూము లివ్వడం జరుగదుగనుక అంతవరకు కాకతీయులలో జైనమతం ఉన్నదని ఊహచేశారు. ఈ ఊహకు కాకతి జైనదేవత అను కోడం కొంత దోహదంచేసింది.

కాకతి జైనదేవతకాదని, అమె దుర్గాపరమేశ్వరియే అని 1–2–62 ఆంధ్రప్రభలో వ్రాసుకున్నఊహలు తెలిపియున్నాను. ఇక హనుమకొండ కోటలో ఉన్న కడలాలయబసదికి (ఇప్పటి పద్మాక్షిగుడికి) ఎదురుగా ఉన్న ఆశాసనంలోనే, కాకతిబేతడు (రెండవబేతడు) పరమ మాహేశ్వరుడని యున్నది. ఆ శాసనంలో ఉన్న కొటలివి: "అనుమకొండ పురవరేశ్వరం పరమమాహేశ్వరం, పరహిత చరితం, వినయ విభూషణం, శ్రీమన్మహమండలేశ్వరం, కాకతి బేతభూపాలకుల క్రమాగతం" ఇనికాకతీయరాజులలో మొదటి బేతనికాలమునాడు రాజధాని హనుమకొండ. అది యీనాడు 'ఇథగ్గడ' అనిపిలవబడే చోటు. ఆనాడది కొరవిమండలములోనిది. వానితరువాత ప్రోలుడు త్రైలోక్యమల్ల బిరుదాంచితుడు పశ్చిమచాళుక్యప్రభువువలన అనుమకొండవిషయమును శాసనబద్ధముగా పొందినట్లు ఖాజీపేట శాసనమునుబట్టి తెలియవస్తున్నది. అప్పటి నుండి వారికి అనుమకొండ రాజధాని అయింది. మొదటి ప్రోలునికొడుకు రెండవ బేతడు, మంత్రియైన వైజదండనాథుని సహాయముతో, పశ్చిమ చాళుక్య చక్రవర్తి నర్థించి, అతని అనుగ్రహమువల్ల అనుమకొండకు తూర్పుగా వున్న 'సబ్బిసాయిర' మండలమును (నేటి కరీంనగర్ జిల్లాను) పొందినట్లు ఈ కడలాలయబసది శాసనమునుబట్టే తెలియవస్తున్నది ఈ రెండవబేతడు అనుమకొండలోనే తన పేర బేతేశ్వరుని, తన తండ్రిపేర ప్రోలేశ్వరుని ప్రతిష్ఠచేసి దానములు చేసినట్లు అక్కడి శాసనాలు స్పష్టంగా చెబుతున్నాయి. దీన్నిబట్టి వారందరు విశుద్ధమైన శివభక్తికలవారుగానే తెలియవస్తారు. అంతేకాని వారెవ్వరు జైనమతాన్ని అవలంబించినట్లు ఏమీ సూచన ఆ శాసనాల్లో కనపడదు.

రెండోబేతని తరువాత అనుమకొండ రాజధానిగా ఏలినవాడు రెండోప్రోలుడు. ఇతనికి, కులశేఖరాగమసిద్ధాంతవేత్త ధర్మప్రబోధకుడు [illegible] అయిన రామేశ్వరదీక్షితుడు గురువుగా ఉన్నట్లు మాదిరెడ్డి కుంట శాసనం చెబుతోంది. ఈ రామేశ్వరదీక్షితుడు విశుద్ధ శైవ మతాచార్యుడైన [illegible] తెలియవస్తున్నాడు. ఈ రామేశ్వరదీక్షితుని కొడుకు అచింతేంద్ర యతి, ప్రోలునికొడుకైన మొదటి రుద్రుని కాలంలో శాసన కావ్య రచయితగా కనబడతాడు. బహుశః అతడే గురువుకూడ అయివుంటాడు.

ఈ రుద్రునితరువాత రాజ్యానికి వచ్చిన కాకతిగణపతిదేవునకు, గోళకి మఠాధిపతియైన విశ్వేశ్వరదేశికుడు గురువై యున్నట్లు మల్కాపుర శాసనాన్నిబట్టి తెలియవస్తుంది విశ్వేశ్వరదేశికుడు కూడ వైదిక సంప్రదాయానికి చెందిన శివభక్తి తత్పరుడుగా ఉన్నాడు. వీటన్నిటినీ బట్టిచూస్తే, కాకతీయులందరూ అవలంబించినదీ, ఆదరించినదీ విశుద్ధశైవమేకాని 'వీరశైవం', అనగా ఆరాధ్య శైవంగాని, బసవేశ్వరశైవంగాని, కాదనే స్పష్టమవుతుంది. కడలాలయబసది శాసనవిషయాన్ని బట్టి ఆలోచిస్తే, కాకతీయులు తాము శివభక్తి తత్పరులైనా, తమ ఆశ్రయములో ఉన్నవారు ఏ మతానికి చెందినవారైనా మత వైషమ్యం పాటించకుండా సహకరించేవారని తెలియవస్తుంది.

ఈ రెండవబేతనికాలంలోను, రెండవ ప్రోలునికాలంలోను అనుమకొండ మండలానికి జేరియున్న కొలనుపాక మండలానికి పాలకుడుగా ఉండి, పశ్చిమచాళుక్యులకు సామంత మాండలికుడుగా ఉండిన స్వామి దండాధినాథుడు, కుమార సోమేశ్వరుని అనుమతితో గుముడూరులో ఉన్న మల్లేశ్వరునకు బమ్మెర (పోతరాజుగారినివాసము) గ్రామమును, కొలనుపాకలో ఉన్న అంబిక అనే జైనదేవతకు పానుపురమనే గ్రామమును దానమిప్పించినట్లు గూడూరు కొలనుపాకశాసనాలు చెప్తున్నాయి. ఈ శాసనస్తంభాలు చాళుక్య విక్రమశకం49,50— క్రీ. శ. 1124, 1125 నాటివి. స్వామి దండాధినాథుని ప్రశస్తి కొలనుపాక శాసనంలో ఈవిధంగా పేర్కొబడింది.

హరిహర జినబుద్ధపదాం
బురుహమధువ్రతమరనొప్పిదం సకళసమ
స్తధరగె చతుస్సమయసము
ద్ధరణం శ్రీ స్వామి దేవదండాధీశం.

అంటే స్వామి దండాధినాథుడు శివకేశవ జిన బుద్ధ పాదపద్మారాధకుడనీ, శైవ వైష్ణవ జైన బౌద్ధ సిద్ధాంతముల నుద్ధరించువాడని ఈ పద్యాన్నిబట్టి తెలుస్తోంది. పశ్చిమ చాళుక్య ప్రభువైన కుమార సోమేశ్వరుడు పరమమాహేశ్వరుడైనా, తమ సామంతులలో ఎవరేమతాన్ని అవలంబించినా, వారందరికీ సహకరించేవాడని యీ గూడూరు కొలనుపాక దాన శాసనాలనుబట్టి తెలుస్తోంది. కొలనుపాకలో అప్పుడూ ఇప్పుడూ కూడా అన్ని మతాలకూ సామరస్యం ఉన్నట్లే కనిపిస్తుంది. ఆ ప్రాంతాని కది కాశీక్షేత్రమంటారు. అక్కడ ఇప్పటికీ అన్ని దేవాలయాలూ ఉన్నాయి. దానికి పరిసరంలో ఉన్న అనుమకొండలో కూడా అప్పటి జైన విగ్రహాలు సుమారు వేయియేళ్లు గడిచిపోయినా చెక్కుచెదరకుండా ఉన్నాయి. దీన్ని బట్టి అనుమకొండ రాజధానిగా పరిపాలించిన కాకతీయ ప్రభువుల్లో కూడా ఈ సర్వమత సామరస్యభావం ఉన్నదనే చెప్పవచ్చు. అంతేకాని వీరశైవం అవలంబించారని చెప్పడం సరిపడదనే నా వూహ.

ఇక రుద్రుడు అనుమకొండలో వేయిస్తంభాల గుడి కట్టించి తన పేర రుద్రేశ్వరుని ఆ గుడిలో స్థాపించాడు గనుక వానికి వీరశైవ మతము నిప్పించి, పాల్కురికి సోమనాథుని గూడ ఆ సమయానికి అవతరింపజేసి, కాకతీయులను బసవేశ్వర శైవ సంవర్ధకులనుగా, ద్విపద వాఙ్మయ సముద్ధారకులనుగా నిరూపించి పెట్టారు. ఈ రుద్రుని వీరశైవ మతావలంబకునిగా చేయడం అసలే సరిపడని విషయము. ఏమందురా? అతడా వేయిస్తంభాల గుడిలో తనపేర రుద్రేశ్వరునేగాక, వాసుదేవరను (విష్ణుమూర్తిని) సూర్యదేవరనుగూడ ప్రతిష్ఠచేసినట్లు, ఆ దేవాలయ ప్రాకారములోనుండిన శిలాశాసనస్తంభమే చెపులోంది. అతడు వీరశైవమతంపుచ్చుకుంటే, తాను కట్టించిన గుడిలోనే వాసుదేవరనుకూడా స్థాపించడ మేలా నడుతుంది. ఆకారణంచేతనే ఆతనికికూడ సర్వమతసమన్వయభావమే ఉందని, ఆ శాసనాన్ని బట్టే మన మూహించవచ్చును. ఆతనిది కూడ విశుద్ధశైవమనియే చెప్పవచ్చును.

చరిత్రకు శాసనవాక్యాలు పరమప్రమాణాలని చరిత్రకారులందరు అంగీకరించే విషయము. రుద్రుని పరిపాలనసమయంలో మంత్రిగా ఉండే చెల్లకి గంగాధరుడు, వేయించిన కరీంనగర శాసనంలోని పద్యాలను బట్టిచూస్తే, ఆనాడు ఆప్రాంతంలో శివభక్తిప్రధానంగా ఉండి సర్వమతసహనముండేదని తెలియవస్తుంది. అనుమకొండ పురవరాధీశ్వరుడై, సకల సద్గుణ సంపన్నుడైన రుద్రుని సహకారంతో చెల్లకి గంగాధర మంత్రి అనుమకొండలో ఎన్నో దేవాలయాలు కట్టించి, వివిధ దేవతామూర్తులను ప్రతిష్ఠచేసినట్లు ఆ శాసనంలో ఉన్న తెలుగు పద్యాలు తెల్లము చేస్తున్నాయి. ఆ పద్యాలివి:

"శ్రీ విభుం బ్రసన్నకేశవ
దేవుం బురమధ్యమున నతిస్థిరముగ ప
ద్మావన నా రుద్రేశ్వర
దేవు సమీపమున నిల్పితిం గడుభక్తిని.
పున్నేశ్వర దేవాలయ
సాన్నిధ్యమునందు కడు బ్రసన్నుతముగ న
పన్నగభూషణనకు న
త్యున్నతి గుడి నిల్పితిని మహోత్సవమునను.
పూర్వనిధి పురుషరత్నము
పుర్వోత్తమమూర్తి యనుచుం బొగడంజనులు
త్కర్షమతి నెలయంగం బ్రై
పుర్షులం జేసితి బలిష్ఠ పూజార్హముగాన్
అంబుధివేష్టితావనికి
నాభరణం బగు నాహిడింబతీ
ర్థంబున బాంధవోత్తములు
దాత్తమతుల్ మును భీమనాథ గే
హంబు మొదల్గం బెక్కు దివి
జాలయములు సృజియించి రేను భ
క్తిం బురుషోత్తమును హరిం బ్ర
తిష్ఠతుభి జేసితి వాని సన్నిధిన్.
వరమేశుండు హరి బుద్ధ
స్వరూపుండై యప్పురవరుల నవించు జినో
హరి యనియె పట్టశాలం
జిరముగ బుద్ధప్రతిష్ఠ సేసితి భక్తిన్''

పై పద్యాలలోచెప్పిన విషయాన్నిబట్టిచూస్తే రుద్రుని పరిపాలనసమయంలో సర్వమత సహనం ప్రభువులలోను, మంత్రులలోను, సామంతులలోను ముఖ్యంగా ఉన్నట్లు స్పష్టమవుతోంది. ఇంతేకాకుండా, అప్పడా ప్రాంతాలలో ఉండే జనులు బుద్ధుని జినుని కూడ విష్ణుస్వరూపునిగానే భావించి కొలిచేవారని కూడా తెలియవస్తోంది. తెలంగాణా శాసన సంపుటము — మొదటి భాగంలో ఆ శాసనమిది. ఈలాగే, తెలంగాణా శాసన సంపుటము— రెండవ భాగము — ఇతర శాసనాల్లో బెక్కల్లు శాసనం ఉంది. దానిలో ఉన్న వాక్యాల్నిబట్టి చూస్తే, ఆ శాసనకాలంనాటికి, జైనము తగ్గి శైవము వ్యాపిస్తున్నట్లు తెలియవస్తుంది.

(మిగతా 7 వ పేజీలో)



అమరావతిలోని ఒక చైత్యఫలకము

నాల్గవ విశ్వకళాపరిషత్తుగా నాగార్జున విశ్వవిద్యాలయం

ఆంధ్రప్రదేశ్‌లో నాల్గవ విశ్వకళాపరిషత్తు తృతీయ పంచవర్ష ప్రణాళికలో (పుట 197) ఉదహరించబడింది. ఇది 1965–66లో యేర్పాటు చేయబడునని కూడా తెలియజేయబడింది. బడ్జెటు ప్రసంగ సందర్భంలో కౌన్సిలులో మాట్లాడుతూ ఆర్థికమంత్రి గుంటూరు, నల్లగొండ, ఖమ్మం జిల్లాల కుపయోగపడేటట్లుగా యేర్పాటు చేయబడుతుం దన్నారు. ముఖ్యమంత్రి నాల్గవ విశ్వకళా పరిషత్తు నాగార్జునుని పేర నాగార్జున సాగర్‌వద్ద యేర్పాటుచేయ సంకల్పించా మన్నారు.

మూడవ ప్రణాళికలో భారతదేశం మొత్తంలో 12 విశ్వకళా పరిషత్తులు నిర్మించ దలచినట్లున్నా అవి యెక్కడెక్కడ పెట్టాలెననే విషయం పరిశీలన చేయటానికి యూనివర్సిటీ గ్రాంట్సు కమీషను నియమించిన ఉపసంఘం తాత్కాలిక నివేదికను సమర్పించుతూ ఫెడరల్ లేక యూనిటరీ విశ్వకళా పరిషత్తుల నేర్పరచ వలసినదని మధ్యప్రదేశ్‌లో ఇండోరులోను, రాజస్థాన్‌లో జోధ్‌పూర్‌లోను యేర్పరచవలె నన్నారు. జయపూరు విశ్వకళాపరిషత్తును ఫెడరల్ యూనివర్సిటీగా చేసి జోధ్‌పూర్‌లో అనుబంధిత విశ్వకళా పరిషత్తును నిర్మించాలె నన్నారు. బెంగుళూరులో కూడా ఫెడరల్ విశ్వవిద్యాలయం నిర్మించాలె నన్నారు. అట్లే పూనాలో ఇపుడున్న అనుబంధ విశ్వవిద్యాలయాన్ని ఫెడరల్ విశ్వవిద్యాలయం చేయాలె నన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ఉస్మానియా విశ్వవిద్యాలయాన్ని ఫెడరల్ యూనివర్సిటీ చేయాలె నన్నారు. మద్రాసు రాష్ట్రంలో మద్రాసులోగాని, మధురలోగాని ఫెడరల్ యూనివర్సిటీ ప్రారంభించాలె నన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో మరొక విశ్వవిద్యాలయం యేర్పరచ వలసివస్తే ప్రథమముగా గుంటూరు అందుకు అర్హమైనదని యూనివర్సిటీ గ్రాంట్సు కమీష

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య

నుకు అధ్యక్షులుగా వుండిన శ్రీ సి. డి. దేశముఖ్, డాక్టరు వి. యస్. కృష్ణలు సెలవిచ్చియున్నారు. ఉస్మానియా విశ్వకళా పరిషత్తును ఫెడరల్ యూనివర్సిటీ చేయవలెననే పై సూచనలో తెలంగాణాలో వరంగల్‌లో అనుబంధ విశ్వకళా పరిషత్తు నేర్పరచవలెననే ఆలోచనలు బయలు దేరడం సంతోషించ దగినదే.

ఈ పై కమిటీ ప్రతి రాష్ట్రానికి అదనంగా ఒక విశ్వ విద్యాలయం యేర్పరచవలెనని, కనీసం రాష్ట్రంలో ఒక ఫెడరల్ విశ్వవిద్యాలయా నైనా రాష్ట్రాని కొకటి వంతున యేర్పరచాలె నని — లేక యూనిటరీ విశ్వవిద్యాలయం అయినా వుండవలెనని సూచించింది.

విశ్వవిద్యాలయాలు నాలుగు రకాలు. (1) విశ్వకళా పరిషత్తుచే నిర్వహింపబడే కళాశాల లంటూ లేకుండా పరీక్షలు మాత్రమే నిర్వహించేవి. (2) తమచే కళాశాలలు విశ్వకళాపరిషత్తు ప్రాంగణంలో నిర్వహిస్తూ తామే పరీక్షలు నిర్వహించుకొనేవి. సాశ్రమ విశ్వవిద్యాలయాలు. (3) తాము కళాశాలలు నిర్వహిస్తూ తమ యూనివర్సిటీ ప్రాంతం (ప్రాంగణం కాదు) లోనున్న కళాశాలలను అనుబంధించుకొంటూ అన్నింటికి పరీక్షలు నిర్వహించేవి. (4) తమకు కళాశాలలంటూ లేకుండా ఒక నగరంలోనున్న అన్ని కళాశాలలను సమన్వయ పరుస్తూ పరీక్షలు పరిశోధనలు నిర్వహించేవి — వీటినే ఫెడరల్ విశ్వకళాపరిషత్తు అనేది. అయితే యింకొకరకం కూడా వున్నవి. అవి తమ నగర పరిసరంలోని కళాశాలలను సమన్వయం చేసుకుంటూ కళాశాలానంతర ఉన్నత కళాశాలలను, పరిశోధనలు తాముకూడా నిర్వహించడం, ఈ ఫెడరల్ విశ్వవిద్యాలయాల పరిధిలోనే వున్నవి.

శ్రీ రాధాకృష్ణ కమీషను ఈవిధంగా చెప్పారు. వైద్యం, ఇంజనీరింగు కళాశాలలు తమతమ విద్యార్థులను ప్రత్యేక వసతిగృహాలు నిర్వహించడంద్వారా ఫెడరల్ పద్ధతి ఇండియా విశ్వవిద్యాలయాలలో అవలంబించ బడుతున్నది. దీనిని ప్రత్యేక కళాశాలల పద్ధతి అని అమెరికాలో అంటారు. 'వృత్తులకు ప్రత్యేక కళాశాలలు' అనే పద్ధతిని త్రోసివేయకుండానే వివిధ విషయాలకు చెందిన విద్యార్థులు ఒకే కళాశాలా విద్యార్థులుగా వుంటూ, ఒక్కొక్క కళాశాల బహు విషయాలు బోధించుతూ, విశ్వకళా పరిషత్తులో భాగస్వామిగా నిర్వహించే ఆక్స్ఫర్డు లేక కేంబ్రిడ్జి విధానాన్నవలంబించడమే తమ సూచన అన్నారు. మొదటి కళాశాల అంటే బి. ఏ. బి. యస్. లకు సంబంధించి నంతవరకు కళలు కానీయండి, విజ్ఞానం కానీయండి, తమ విద్యార్థులకు ఆయా కళాశాలలే బోధించుతూంటవి. అరుదుగావుండే హంశాలపై (ఆయా కళాశాలల పరస్పరాంగీకారంతో) అటు కళాశాలలచేగాని, లేక విశ్వవిద్యాలయంచేగాని ఇతర కళాశాలా విద్యార్థులకు కూడా బోధిస్తారు. ఫెడరల్ విశ్వకళాశాలలోని ప్రధాన విషయం అధ్యాపకులు ఒకే కళాశాలకు కట్టుబడిన వర్గంగా వుండరు. వీరందరు విశ్వకళా పరిషత్తుయొక్క అధ్యాపకులుగా ఆటు ఆక్సుఫర్డు లేక కేంబ్రిడ్జిలలోవలె వుంటారు. విశ్వవిద్యాలయ శాఖకు చెందిన ప్రత్యేక సిబ్బంది (1) విశ్వవిద్యాలయ తరగతులకు చెందియున్న ప్రొఫెసరులు లేక రీడర్లుగానూ (2) విశ్వవిద్యాలయానికి, కళాశాలకు రెండింటికి అధ్యాపకులుగానూ వుంటారు. కొన్ని విశ్వవిద్యాలయాలల్లో పరిశోధనా శాఖలో పూర్తికాలం ఉద్యోగంలో వున్న సిబ్బందిని కలిగి కూడా వుంటుంది. మొదటి కళాశాల (బి. ఏ., బియస్. బి. కాం.) పట్టభద్రులకు పై చదువులు చదివే స్థాయికి చెందినవారికి విశ్వకళాపరిషత్తు శాఖల వారివలననే బోధింపబడును. కళాశాలలలో విశ్వకళాపరిషత్తు అధ్యాపకుల హోదాలో ఉన్నత విద్యాబోధలో పాల్గొంటారు.

కళాశాలలు, విశ్వకళాశాల రెంటికి విభిన్నత లేకుండా ఒకటిగానే వుండడంవల్ల కళాశాల అధ్యాపకులకు, విశ్వకళాశాల అధ్యాపకులకు స్థాయిలలో తేడాగాని, వివాదాలుకాని రావడానికి అవకాశం వుండదు. "కొంతకాలం పనిచేసే విశ్వకళాపరిషత్తు అధ్యాపకులకు, కళాశాలలో కొంతకాలం పనిచేసే అధ్యాపకులకు ఆయా జీతాలు కొంత కళాశాల, మిగిలినది విశ్వకళా పరిషత్తు వల్ల వారు పనిచేసిన పనినిబట్టి దామాషాగా చెల్లించుతారు. ఆక్సుఫర్డులోవలె కొంత చిక్కులతో వున్నా తప్పదు. డరహాంలో విశ్వకళాశాల, కళాశాలలు ఒకేఒకరి అంత్యాధికారం క్రింద అజమాయిషీ క్రింద వుండడంవల్ల 'అధ్యాపకుడు — ట్యూటరు' ఒకేచోటినుండి మొత్తం జీతం తీసుకుంటున్నందువల్ల ఈ సందర్భంలో చాలా తేలిక అయింది." (పుట 413—414)

ఈ రాధాకృష్ణ కమీషనుముందు సాక్ష్యం యిస్తూ శ్రీ పి. కె. ఘోష్ భారతదేశాని కంతటికీ ఒకరకం విశ్వకళాపరిషత్తులు పనికిరావని, పట్టణసీమలకు, పారిశ్రామిక కేంద్రాలకు అనుబంధ లేక ఫెడరల్ విశ్వకళాశాలలు కావాలెనని, మిగతావి సాశ్రమంగా వుండాలెనని అన్నారు. డాక్టరు కె. యన్. కినీ తన సాక్ష్యంలో ఫెడరల్ విశ్వకళాశాలలు పదార్థ విజ్ఞానశాస్త్రం, రసాయన, సాంకేతిక, శాఖలు నిర్వహించాలెనన్నారు. పండిత గోవింద మాలవ్యా తన సాక్ష్యంలో చదివే వారి సంఖ్య పెరిగిపోతున్న ఈ కాలంలో సాశ్రమ విశ్వవిద్యాలయాలతో సంతృప్తి పడజాలమని అనుబంధ, ఫెడరల్ విశ్వవిద్యాలయాలు అధికం చేయాలెనని అనుబంధిత కళాశాలలకు ఎక్కువ స్వాతంత్ర్యం యిచ్చి పరీక్షలను మాత్రమే విశ్వవిద్యాలయం నిర్వహించాలెనని అన్నారు. శ్రీ యస్. జి. మనవాల రామానుజం తన సాక్ష్యంలో ఆర్థిక కారణాలవల్ల ఫెడరల్ విశ్వకళాశాలలను అభిమానించడం లేదని, ఒకే బస్తీలోగాని, నగరంలోగాని అనేక కళాశాలలు వుంటే ఫెడరల్ విశ్వవిద్యాలయం ప్రారంభించడం వాంఛనీయం అన్నారు.

నేడు భారతదేశంలో 52 విశ్వకళాపరిషత్తులున్నవి. ఇంకా మూడవ ప్రణాళికలో మరి 12 ప్రారంభించాలెనని ఆశిస్తున్నారు. వివిధ దేశాలతో పోల్చుకుంటే మనదేశంలోని వివిధ విశ్వవిద్యాలయాల్లోని కళాశాలల్లో చదువుతున్న విద్యార్థుల సంఖ్య పరికిస్తే మనం ఎక్కడున్నామో తెలుస్తుంది.

(మిగతా 6 వ పేజీలో)

కుర్చీలో కూనిరాగం

పురాణాలు - పుక్కిటిపురాణాలు

'పొగతాగనివాడు దున్నపోతై పుట్టున్' అనే స్వకపోల కల్పితసిద్ధాంతాన్ని గిరీశం బృహన్నారదీయ మనే పురాణానికి అంటగట్టాడు. మన దేశంలో ఎవరేది చెప్పినా, దానికి పురాణాలే ఆధారమని ప్రమాణించేస్తే గుడ్డిగా నమ్మేస్తారు. అందుకే గిరీశం అలస్సి వేశాడు. పురాణాలపైన ఉండే గౌరవాన్ని వాటిని దుర్వినియోగం చేసేవాడప్పైనకూడా కనబరుస్తారు.

పురాణాలంటే ఏమిటి? అవెన్ని? ఎలా పుట్టాయి? ఎలామారుతూ వచ్చాయి? మొదలైన ప్రశ్నలువేసుకొని ఆధునిక విజ్ఞానంతో వాటిని అర్థంచేసుకోవడం చాలా అవసరం. ఇటీవలనే సూర్యనారాయణగారు సంస్కృత వాఙ్మయ చరిత్రను రెండుభాగాలుగా పూర్వం విరచించారు. ద్వితీయ సంపుటంలో పురాణాలగురించి కొంత చర్చించారు. మన పురాణేతిహాసాలపైన పరిశోధనలు చేసిన శ్రీ ఎ. డి. పుసల్కర్ గారి పుస్తకాన్ని భారతీయ విద్యాభవనంవారు ప్రచురించారు. ఆ ఇంగ్లీషు పుస్తకంలో పురాణాలగురించి విపులమైన చర్చ ఉంది. ఇటువంటి పుస్తకాలసహాయంతో మన పురాణాల గురించి ప్రాథమిక విజ్ఞానాన్ని సంపాదించుకోవచ్చును.

"పురాణం" అన్న మాటలోనే అది ప్రాచీనమనే అర్థముంది. అయితే మన పురాణాలన్నీ ఏమంత ప్రాచీనాలైనవి కావు. వాటి వయస్సుని నిర్ణయింగడంలో పండితులు ఏకాభిప్రాయానికి రాలేదు. కాని వివిధవాదాలను బాగా పరిశీలించిన మల్లాదివారు ఇలా అంటున్నారు:"...ఇవి భారతాదులకు పూర్వములనుటకు వీలులేదు.... ఇవి క్రీస్తుశకారంభమున కీవలివని చెప్పుట కవకాశమునకనబడదు...... యివి హరివంశమునకును గ్రీస్తుశకారంభమునకును మధ్యకాలమున నుదయించియుండునని తోచుచున్నది.'' ఈ విధంగా నిర్ణయించినా మల్లాదివారు "ఈవిషయమింకను పాఠకలోకము పరిశీలించుగాక'' అని హెచ్చరించారు.

క్రీస్తుశకం అయిదవ శతాబ్దిలో ఉండే అమరసింహుడు పురాణానికి ఒక నిర్వచనమిచ్చాడు. అత డిచ్చిన నిర్వచనమే కొన్ని పురాణాలలోకూడ కనబడుతుంది. దానిని పంచలక్షణ మంటారు. "సర్గశ్చ, ప్రతిసర్గశ్చ, వంశో, మన్వంతరాణిచ, వంశ్యానుచరితం చైవ పురాణం పంచలక్షణం'' అన్నదే నిర్వచనం.

ఈలక్షణానికి తగినట్లుగా ప్రతిపురాణం

"ఆరుద్ర"

లోనూ పూర్వ సృష్టిస్థితి లయములూ, పునస్సృష్టీ, దేవతావంశక్రమమూ, బ్రహ్మర్షి రాజర్షి గోత్రక్రమములూ, మన్వంతరాలూ, సూర్యచంద్ర వంశ రాజుల చరిత్రలు ఉండాలి. అయితే ఇప్పుడున్న పురాణాలలో ఏ ఒక్కటే ఈలక్షణానికి కట్టుబడినట్లు కనబడలేదు. కొన్ని పురాణాలలో ఈ అయిదింటి ప్రసక్తే కనబడక తదితర విషయాల ముచ్చట లుంటాయట. దానాలూ, ధర్మాలూ, వ్రతాలూ, తీర్థాలూ, శ్రాద్ధాలూ మొదలైనవాటి గురించి విపులమైన బోధన లుంటాయి.

పంచలక్షణాలు ఉపపురాణాలకేగాని, మహాపురాణాలకు వర్తించవు. ముఖ్య పురాణాలు చాలా విషయాలు విశదం చేయాలి. వాటికి దశలక్షణం అవసరమని కొన్ని పురాణాలుచెప్తాయి. "సర్గోస్యాథ విసర్గశ్చ వృత్తీ రక్షాంతరాణిచ వంశో వంశ్యానుచరితం సంస్థాహేతురపాశ్రయః దశభిర్లక్షణైర్యుక్తం పురాణం తద్విదో విదుః అని భాగవతపురాణంలోనే ఉన్నదట. తనకాలంనాటికి దశలక్షణ మున్నదే ప్రచారంలో ఉంటే అమరసింహుడు 'పంచలక్షణ' మన్నట్టు అయిదే ఎందుకు చెప్పాడు. అందుచేత ఇది తరవాత వాళ్ళ కల్పన అనుకోవాలి. పురాణాల కాలనిర్ణయానికి అమరసింహుని నిర్వచనం ఒక పరిహద్దులాంటిదని పండితులు భావిస్తారు.

సంప్రదాయానుసారం మనకి పద్దెనిమిది మహాపురాణాలూ, యింకో పద్దెనిమిది ఉప పురాణాలూ ఉన్నట్టు అంతా చెప్పుకుంటారు. తీరా లెక్కపెట్టడానికి బయలుదేరితే ఇరవై రెండు మహాపురాణాలూ, నూటికి పైచిలుకు ఉపపురాణాలూ కనబడతాయి. (ఇవాళ కేంద్ర, ప్రాదేశిక ప్రభుత్వాలలో కాబినెట్ మంత్రులూ, స్టేట్ మంత్రులు, డిప్యూటీ మంత్రులు, పార్లమెంటరీ కార్యదర్శులూ మొదలైనవాళ్ళ లెక్కలాగ ఈ పురాణాలను బేరీజు వేయడం చాలా కష్టం.)

ఏది మహాపురాణం, ఏది ఉపపురాణం. అని నిర్ణయించడానికి వివిధ పురాణాలలో ఇచ్చిన జాబితాలే ఆధారం. కొన్ని పురాణాలు వాయువ్య, బ్రహ్మవైవర్త, దేవీభాగవతాలను మహాపురాణాలంటాయి. మరికొన్ని ఆ చోట్లలో నారదీయ బ్రహ్మకైవర్త వామన పురాణాలను కూర్మో పెడతాయి. నారదీయ, బృహన్నారదీయ పురాణాలను అందరూ ఉప పురాణాలలో పేర్కొంటారు. మొత్తంమీద ఉపపురాణాలన్నీ అర్వాచీనములే అని అందరూ ఒప్పుకుంటారు. స్థలపురాణాలు కూడా పురాణాలకింద చెలామణి అయి పెద్ద పీటలు వేసుకొని కూర్చోడంవల్లనే ఉప పురాణాలసంఖ్య వందకుపైగా దేకింది.

(శ్రీ హరప్రసాద్‌శాస్త్రిగారు పురాణాలన్నిం

(మిగతా 7 వ పేజీలో)

మన వర్ణమాల: దాని స్వరూపం

అకారం మొదలు క్షకారం దాకా ఉండే అక్షరముల మాలకు 'మాతృక' అనిపేరు. అట్టి యక్షరములకు ఏర్పడి ఉన్న వరుస—వాని లిపి— విశేషించి తెలుగులిపి యేర్పడిన పద్ధతి చాలా గంభీరమైనది. ఆ వివేకంవల్ల కూడా జీవుడు తత్త్వావబోధ పొంది ముక్తుడు కాగలడు. అట్టి పరమ ప్రయోజనము నుద్దేశించి యీ వ్యాసము రచించి ప్రచురించడం జరుగుతూ ఉన్నది.

భేరీ ప్రముఖ వాద్యములు వాయించునపుడు వచ్చే ధ్వనినిగూడా శబ్దమని వాడుతుంటాము. కాని యీ వ్యాసంలో 'శబ్దము' అనేపదం మనుష్యులు పైకి ఉచ్చరించే వైఖరి అనే వాక్కునే చెపుతూ ఉంటుంది. శాస్త్రం 'పరా—పశ్యంతీ—మధ్యమా—వైఖరి' అని నాల్గువిధాలుగా వాక్కును

విద్వాన్
కల్లూరి వెంకట
సుబ్రహ్మణ్య దీక్షితులు

నిర్దేశించింది. 'వైఖరి అనే వాక్కును పశువు లుచ్చరింతురు' అని శ్రుతి చెప్పినది. 'దైవీం వాచమజనయంత దేవాస్తాం విశ్వరూపాః పశవో వదంతి'...'తురీయం వాచో మనుష్యా వదంతి' అని ఈ శ్రుతి పేర్కొన్న పశుశబ్దం మనుష్యులనే తెల్పును. కర్మపాశబద్ధులయినవారు కాన పశువు లని దాని భావం. ఈ వైఖరివాక్కునకు మూలము అయినమాతృక (అక్షరమాల) పాంక్తము, సౌత్రము అని రెండువిధములయి యున్నది. 'పాంక్తము' అనగా నారాయణీయాక్షరమాలఅనగా ''అ ఆ ఇ ఈ ఉ ఊ ఋ ౠ ఌ ౡ ఏ ఐ ఓ ఔ అం అః—కఖగఘఙ—చఛజఝఞ—టఠడఢణ—తథదధన — పఫబభమ — యరలవశషసహళక్ష.''

'సౌత్రము' అనగా నటరాజగు పరమశివుడు ప్రదోషసమయంలో నాట్యంచేయగా, ఆ నాట్యం చివర పదునాల్గు సూత్రాలు ఆయన ఢక్కానాదం వినిపించినది. 'అ ఇ ఉ ణ్' ఇత్యాది సూత్రాలు. అవే సంస్కృతవ్యాకరణానికి మూల సూత్రాలు. పాంక్తమనబడే నారాయణీయాక్షరమాల అకారాది క్షకారాంతంగా ఉండడంవల్ల అందలి మాతృకలకు ''అక్షరములు'' అనే పేరు రూఢమైంది (అనగా మొదటి అకారం చివరి క్షకారం కలిపి యేర్పడిన'అక్ష' అనే గుర్తు అకారాది క్షకారాంత మాతృకలను ప్రత్యాహారంచేసి చెప్పడంవల్ల 'అక్షర' అనే శబ్దం ఏర్పడింది.) 'అఇఉణ్' ఇత్యాదిసూత్రాలచే చెప్పబడిన మాతృకలకు 'వర్ణములు' అనే వ్యవహారం న్యాయమై ఉన్నది.

నారాయణీయ మాతృకయందు 'క్ష' అను నక్షరము క కార ష కారముల కలయికచే యేర్పడినది (సంయుక్త వర్ణము) కాదు. శాక్తము అనబడే మంత్రశాస్త్రంలో అది ప్రత్యేకవర్ణంగా నిర్దేశించబడింది. అందుచేతనే అకారాది క్షకారాంతములయిన వర్ణముల సంఖ్యనుబట్టి జపసంఖ్యకు వీలుగా కల్పింపబడిన జపమాలకు ''అక్షమాల'' అనే పేరు రూఢంగా ఏర్పడివుంది. ఇందులో అకారాది క్షకారాంతములయినవర్ణములు ఏబదికి క్షకారము మేరువుపూసగా ఉంటున్నది. అక్షమాలోపనిషత్తులో నీక్షకారము ప్రత్యేకాక్షరముగా పేర్కొనబడిన విశేషం చూడవచ్చు.

అక్షరక్రమమునకు కారణాలు

మహేశ్వరసూత్రములలో "హయవరట్'' "లణ్'' అనే సూత్రాలు రెండున్నవి. ఇందు హ కారము ఆకాశబీజం. యకారము వాయుబీజం. వకార అమృత(జల)బీజం. రేఫ అగ్నిబీజం. లకారం భూబీజం. పంచభూతములకు "ఆకాశాద్వాయుః— వాయో రగ్నిః—అగ్నే రాపః— అద్భ్యః పృథివీ''—అని శ్రుతి ఉత్పత్తిక్రమం చెప్పియున్నది. దానినిబట్టి చూస్తే "హయరవట్'' అని ఉండవలసివస్తుంది. కాని శివఢక్కానాదంలో 'హయవరట్' అనే వినిపించింది. ఈ మార్పు ఎందులకు వచ్చింది? అనేది చక్కని ప్రశ్న. శ్రుతి యీలా ఉండగా, నారాయణీయ మాతృకలో భూబీజమయిన వ కారము అగ్నిబీజమయిన రేఫ తరువాత ఉంచబడింది. దీనికి ఉపపత్తి కుదుర్చుకోవలసిఉంది.

నారాయణీ యాక్షరమాలకు 'పాంక్తము' అనగా పంక్తికి సంబంధించి యేర్పడినదన్నమాట. ఇక్కడ పంక్తి అంటే వరుస. దేని వరుస? అయిదక్షరముల వరుస. "పంచాక్షరా పంక్తిః'' అని శ్రుతియే చెప్పుచున్నది. ఈలాగే "పృథివ్యంతరిక్షం ద్యౌ'' రిత్యాదిశ్రుతి, భూమి యిత్యాది లోకాలకు పాంక్తత్వమును నిర్దేశించింది. ఆలాగే ఆకాశాది పంచభూతాలు 'పాంక్తములని' బడినాయి. జ్యోతిస్సులు —వాయువులు—ఇంద్రియములు, ధాతువులు (6) ఇవన్నీపాంక్తశబ్దంచేత వేదములో వ్యవహరింపబడ్డాయి. "పాంక్తేన వై పాంక్తగం స్పృణోతి'' అనే శ్రుతివల్ల యీపంక్తిలో చేరిన పదార్థాల పరస్పరానుప్రవేశంవల్ల పరస్పర ధారణ పోషణములు జరుగుతూ, తద్ద్వారా జగత్తు సృష్టిఅయినతరువాత స్థితినిపొందుతూ ఉంటుంది. ఈ పాంక్తత్వనిర్ధారణవల్ల ప్రకృతము క కారాది మకారాంతములయిన హల్లులు అయిదు వర్గములయినవి ఆవి క్రమంగా 'కంఠ—తాలు — మూర్ధ — దంత — ఓష్ఠము'ల వలన పుట్టినవిగా సూచింపబడుతూ ఉన్నాయి. అనగా—

కఖగఘఙ	కంఠ్యములు
చఛజఝఞ	తాలవ్యములు
టఠడఢణ	మూర్ధన్యములు
తథదధన	దంత్యములు
పఫబభమ	ఓష్ఠ్యములు

అవుతూ క్రమంగా ఆకాశ — వాయు — అగ్ని — పృథివి — జలములు అయిదు భూతములకు ప్రతీకము లయినాయి. ఇక 'అంతస్థ' అనబడే య—ర—ల—వ లకు పాంక్తత్వము సిద్ధించడంకోసం (పంచసంఖ్య రావాలని) శాక్తేయులు 'శ' కారాన్ని దానివరుసలో చేర్చి, క కారం చివర శ కారం కలిపి కళ్రప్రత్యాహారంచేసినారు. ఇక ఊష్మములయిన శషసహలకు పాంక్తత్వసిద్ధి కావడంకోసం 'క్ష' కారాన్ని వానివరుసలో చేర్చినారు.

ఛాందసుల (వైదికుల) దృష్టిలోనూ, వైయాకరణుల దృష్టిలోనూ క కార ష కారముల సంయోగం వర్ణంగా గణింపబడిన యీ 'క్ష' కారం శాక్తేయుల (మంత్రశాస్త్రవేత్తల) దృష్టిలో ప్రత్యేకవర్ణంగా ఉంటూవున్నది. ఇటు రెండు ధర్మాలచేత క్షకారం అక్షరాలకు వెలుపలగానూ, లోపలగానూకూడా ఉంటున్నది. ఈ ఉభయ ధర్మవ్యక్తికోసమే యిది అక్షమాలలో మేరువుగా ఉండడం తటస్థించింది. ఈవిధంగా అ కారాది క్ష కారాంత వర్ణసముదాయము పరాశక్తియొక్క త్రిఖండాత్మకదేహంగా ఉన్న దని తెలియవస్తున్నది. అనగా అచ్చులు ఒకఖండం, కళ్ర ప్రత్యాహృతమయిన భాగము రెండవ ఖండం, క్షకారం మాత్రం మూడవఖండం అయియున్నది. అకారాది క్షకారాంత మాతృక పరాశక్తిరూపం అనడానికి మూకపంచశతిలోని యీ శ్లోకం స్పష్టమైన ప్రమాణంగా ఉన్నది:

"ఆది క్షన్మమ గురురా
డాది క్షాంతాత్మికాం విద్యాం
స్వాదిష్ఠ చాపదండాం
నేదిష్ఠామేవ కామపీఠగతామ్.''

స్వర వర్గీకరణము
(అచ్చుల విభాగము)

అచ్చులు అనగా ప్రాణములు. అందులో హ్రస్వస్వరాలు:

అ. ఇ. ఉ. ఋ. ఌ— (అక్ ప్రత్యాహార వర్ణాలు) వీనికి, "అకస్సవర్ణే దీర్ఘః'' అనే పాణిని సూత్రంచేత లభించిన దీర్ఘాలకున్నూ పాంక్తత్వం సిద్ధించింది. ఆటుమీద గుణస్వరాలు అయిన "ఏ—ఓ'' లకు వృద్ధిస్వరాలు అయిన 'ఐ—ఔ' లు విష్ణుస్వరూపమున్నూ, స్థితిప్రతీకమున్నూ అయిన విసర్గతోకూడి పాంక్తత్వసిద్ధిని గడించుకొన్నవి (విసర్గ అనంతపదవాచ్యము. విష్ణు ప్రతీకం). విసర్గ బిందుజాతిలో చేరినది కాన స్వరములలో చేరినది.

మహేశ్వర సూత్రాలలో బిందు విసర్గలు స్మరింపబడకపోయినామహాభాష్యంలో ప్రత్యేకంగా ఇవి పేర్కొనబడినవి. మహేశ్వర సూత్రాలలో కూడాయివిఅవ్యక్తంగావినబడినవి.'ఞమఙణనమ్' అన్న సూత్రంతో చివర ఒక మకారం స్పష్టంగా ఉంటూ, చివర మ ధాతువుగా ప్రత్యేకంగాకూడ ఉండడంవల్ల అది బిందుస్థానీయమై వచ్చిద నందాత్మకమైన ఆత్మకు ప్రతీకమవుతూ అస్తి

(మిగతా 7 వ పేజీలో)



పాపికొండలు

(గత ఆదివారం సంచిక తరువాయి)

17

విపరీత పరంపర వచ్చినప్పుడే మానవ తత్వాలు బయటపడుతవి. కొందరిలో బుద్ధి వికసితంగా పనిచేస్తుంది. అటు తత్వశాస్త్రమో ఇటు విజ్ఞానశాస్త్రమో లోతుపాతులు సంపాదించు కొంటుంది. కొందరిలో కార్యశూరత తలెత్తిస్తుంది. మున్నెన్నడూలేని పట్టుదలతో కర్మకాండసాగుతుంది. కొందరిలో విష్ణుత్వం, భయంచెలరేగుతవి. ఆత్మవిశ్వాసం అంతరిస్తుంది. భగవంతుడు జ్ఞప్తికి వస్తాడు. ముడుపులు కడతారు. తలనీలా లిస్తామంటారు. సిలువబొప్పు లర్పిస్తామంటారు. పురుషకారానికి స్వస్తిచెబుతారు. కొందరు నీతి నియమాతీతంగా ప్రవర్తిస్తారు. ఇలా భిన్నభిన్న ప్రవర్తనలు అనంత అవాంతర భేదాలతో ఏర్పడుతవి.

ధర్మారావుకు స్కూలు వ్యవహారాలలో వచ్చిన ఆటంకాలు అలా ఉండగా డాక్టరును కలుసుకొని ఏదో మాటాడుదామని వచ్చాడు. అనుకోకుండా ఎవర్తన్నీ ఏర్పడి అతడు మాటాడ కుండానే వెళ్లిపోయాడు. పోనీ శారద తటస్థపడిందిగదా, ఆమెతో కులాసాగ కబుర్లు చెప్పుకొంటూ సహచర్య సౌఖ్యం అనభవింతామంటే, ఆమె అవకాశం ఇవ్వకుండా దర్శనాంతర సౌందర్యంవలె అనుభవానికి అందక ఏదోసాకుచెప్పి తప్పించుకొని పోయింది. దానితో అతనిలో చిరాకుబయలు దేరింది. ఆ చిరాకును విగ్రహించుకోటానికి ప్రయత్నించగానే ఆలోచన బయలుదేరింది. దానితో గతమంతా ఒక్కసారి కదలింది.

అతడు విద్యార్థుల సమావేశంలో వేరు జారాడు. గురుమూర్తిగారి సస్పెన్షన్ ఆర్డరు రద్దుచేయిస్తా నన్నాడు. తీరా మాట యిచ్చిం తరువాత ఎలా తప్పుకొంటాడు? ముందు ఆ ఆర్డరు రద్దుచేయించాలి. అంతటితో కర్తవ్యం తీరిపోతుందా? కొండి ఉన్నంతవరకూ తేలు ఆడిస్తూనే ఉంటుంది. కనుగలిగి ఎప్పటికప్పుడు తప్పుకోవాలి. ఎంతజాగ్రత్తపడినా ఎప్పుడో ఒకప్పుడు ఏమరుపాటు కలుగకపోదు. కాబట్టి కొండి తీసివేయటంమేలు.

అధికారం ఉన్నంతవరకు సీతారామయ్య స్కూలునుంచి తనమీదకు దండెత్తక మానడు. అతనివల్ల ప్రమాదం లేకుండా చేసుకోవాలంటే అతన్నీ అధికారంనుంచి తొలగించాలి. దానికి మార్గం?

అతని అనుయాయులను చీలదీయాలి. బ్యాంకులోను, పురపాలక సంఘంలోను అధికారం దొబ్బాలి. ఈ పనిమాటలా? మాటలతో అయ్యేపనులైతే తానుదేనికి? ఏపిల్లవాడైనా చాలు.

ధర్మారావుకు కృత్యాకృత్యవస్త ఏర్పడ్డది. అతడివరకే శారదను హెచ్చరించాడు. శ్యామలను ప్రోత్సహించి ఆమెతండ్రిచేత గురుమూర్తిగారి సస్పెన్షన్ ఆర్డరు రద్దుచేయించమని సూచించాడు. శారద యీపాటికే శ్యామలతో ఈ విషయం కదిలించి ఉంటుంది. ఇంతకూ తానుచేసిన పని మంచిదేనా? శారద తన్ను అసమర్థుని క్రింద జమకట్టదా? పొరపాటు చేశాడేమో? లేదు ఆమెకు తానంటే గౌరవానురాగా లున్నవి. నిజానికి ఆమెను పూర్తిగా అర్థంచేసుకోటానికి ఇదేమంచి అవకాశం. తనయందు ఏమాత్రం అనురాగం ఉన్నా ఈపనిచేయకపోదు. అసలుచేస్తుంది.

ఈ పనిచేసిందేపో, అంతమాత్రాన కార్యసిద్ధి కలుగుతుందా? శ్యామలకూడ నిజంగా తన తండ్రికి చెప్పాలిగదా? ఆమెకు గురుమూర్తిగారి యందు భక్తి తాత్పర్యాలుండాలి. ఆయనవద్ద చదువుకొన్నది. సాహిత్యంలో గాఢాభిరుచి ఉన్నది. ఆయనకు అపకారం జరుగుతుంటే చూస్తూ పూరుకొంటుందా ? తప్పక తండ్రికి చెబుతుంది. తండ్రి కూతురుమాట తీసివేస్తాడా? తీసివేయటానికి అవకాశంలేదు. ఈ అనర్థానికి అంతకూ మూలం సీతారామయ్యేనని తెలిసిఉంటే అవుపే ఎత్తడు. కాని తెలియదు. తెలియట కికి అవకాశమేది? ఇలాంటి దౌర్భాగ్యపు పనిచేశానని సీతారామయ్య మాత్రం ఎలాచెప్పుకొంటాడు? చెప్పుకోడు. చెప్పుకోలేడు. కాగా కూతుర్ని కాదనలేక సస్పెన్షన్ ఆర్డరు ఎలాగైనా రద్దు చేయించమని శోభనాద్రి సీతారామయ్యను కోరక మానడు. సీతారామయ్య తన బొందిలో ప్రాణం ఉండగా అపనిచెయ్యడు. ఏదోసాకుచెప్పి తప్పించుకొంటాడు.

మరి శోభనాద్రి నోటితో వ్రేలుపెడితే కొరక లేని అర్భకుడుకాడు. అడగకఅడగక మొదటిసారిగా ఈ కొస్తపని చేసిపెట్టమని అడుగుతాడు. నిజానికి మొదటిసారిగా అతన్ని అడుగుతున్నది ఇదేగా. అతడు ఆసపిల్లవాడన్నా, తాత్సారంచేసినా శోభనాద్రి ఏమ్మరతాడా? ఇంతకంతనుంచి అతడు కోరినప్పుడల్లా అంగబలం, అర్థబలం సమకూర్చి పెడుతున్నాడు. ఓరాయిపుడు తన్ను త్రోసివేస్తే శోభనాద్రి మనస్సు విరిగిపోతుంది. కోపం మెరమెరలు పుడతాయి. కక్ష కాలుద్రవ్వుతుంది. అవకాశంకోసం శోభనాద్రి కనిపెట్టుకొని ఉంటాడు.

ఇంతవరకూ బాగానే ఉన్నది. కాని శోభనాద్రి సీతారామయ్యపై విరక్తి కలిగినంత మాత్రాన పరిపోతుందా? శోభనాద్రిని తనవైపు ఆకర్షించుకోవాలి. దానికి రెండేమార్గాలు కనిపిస్తున్నవి. ఒకటి డబ్బు. రెండవది శ్యామలం. డబ్బు సంపాదించే మార్గాలు అతనికి తానేమి చూపగలడు. ధర్మారావు ఆలోచించాడు.

మోహనరావు మనస్సులో మెదిలాడు. అన్నేళ్ల నుంచి అతడు అమెరికాలో ఉంటున్నాడు. ఇంజనీరింగ్లో డాక్టరేట్ పొంది చాల కాలంనుంచి పరిశోధనలు చేస్తున్నాడు. అతని సహాయంతో ఏ పరిశ్రమనైనా ప్రారంభించవచ్చును? ప్రభుత్వ సహాయం పొందవచ్చును. వెనుకబడ్డ రాష్ట్రాన్ని పారిశ్రామికంగాఅగ్రగామిని చేయవచ్చును.అన్నిటి కంటె ముఖ్యమైన ప్రయోజనం ఒకటి సిద్ధిస్తుంది. శోభనాద్రిని భాగస్వామిగా తనతో చేర్చుకోవచ్చును. పైగా కొన్నివందలమంది తన చెప్పుచేతుల్లో ఉంటారు. గట్టిగా లాభాలు వస్తువనితోస్తే శోభనాద్రి సందేహించడు. శ్యామలకుకూడ కాన్పుకీయిస్తే మరేది అడ్డు పడదు.

ఇంతకూ మోహన్తో సంప్రదించటం అవశ్యం. అది ఎలాసాధ్యపడుతుంది? అమెరికాకు పోయి అతనితో సంప్రదించాలంటే ఎన్నో వ్యయప్రయాసలు. వాటిని అలా ఉంచి అగంతుకంగా వచ్చిపడ్డ కార్యభారం ఎవరికెత్తేటట్లు? అన్నట్లు మాధవరావుగారిచేత అతనికి ఉత్తరం వ్రాయిస్తేనో? తిరుగుటపాలో సమాధానం వచ్చినట్లుగా ఇక్కడకువస్తే? ఇంతకూ మాధవరావుగారు కాదంటారా? తన స్కూలులో పని చేస్తూ ఆమాత్రం తనమాట పాటించరా? పైగా కొడుకును చూచుకొని ఎంతో కాలమయింది. ఏ తండ్రి తనకొడుకును చూచుకోటానికి తహతహలాడదు? తానుచెబితే ఆయన ఉత్తరం తప్పక వ్రాస్తాడు. మోహన్ రెక్కలు గట్టుకొని వచ్చి వ్రాలుతాడు. అప్పటి విషయాలు అప్పటికిఆలోచించుకోవచ్చును. ఇంతకూ రమ్మని మోహన్కు మాధవరావుగారిచేత ఉత్తరం వ్రాయించాలి.

ఇంటిలో టప్పుమన్నచప్పుడు వినిపించింది. అతడు ప్రక్కకుచూచాడు. బురదగుంటలో అప్పుడేపడిన ముదిచిలుక బొందువు కనిపించింది. చూపుపైకి సారించాడు. శరవేగంతోపోతున్న గ్రద్ద గోచరించింది. దాని గోళ్లనుంచే అదిజారి ఉండాలి. బొందువువంక మరొకసారి చూచాడు.

శ్రీ జి. వి. కృష్ణరావు

వూపిరి ఉన్నలక్షణాలు పొడకట్టలేదు. అతనికి ఎందుకో జాలికలిగింది. కలిగిప్రయోజనమేమిటి? చచ్చిపోయింది. విర్వేదంతో నిట్టూర్చాడు. ఏమిస్ఫురించిందో తన దుస్తులవంక చూచుకొన్నాడు. కుడిప్రక్కన పాదాలనుంచి చెంపలవరకు రక్తపు మరకలున్నట్లు ప్రక్కగుంటలోని ఎర్రబురదనీళ్లు కొట్టుకొన్నవి. అతడు కంపించిపోయాడు.

ఏమిటి యీదారుణం? తానుహత్యచేయబోతున్నాడా? కాక ఎవరైనా దీనిని తనకాపాదించబోతున్నారా? అతని మనస్సు వెంటనే తిరుగబడింది. లేనిపోని అశుభం తానుశంకిస్తున్నాడు. అంతేగాని ప్రకృతి సంఘటనకూ భవితవ్యానికీ సంబంధమేమిటి?

ధర్మారావు తన దౌర్బల్యాన్ని చూచి తానే నవ్వుకొన్నాడు. అంతలోనే మరొక ఆలోచన వచ్చింది.

ఇంత జాగ్రత్తగా ఆలోచిస్తున్నాడే, తన మీద బురదనీళ్లు ఎలాపడ్డాయి? ఎందుకు పడ్డాయి? తనమీదనే ఎందుకుపడాలి? తన ముందువెనుకజాల్లో ఆ అబ్బాయి నడుస్తున్నాడు. అయిదారుగజాల వెనుక ముసలమ్మ వస్తున్నది. వాళ్లమీద ఎందుకు పడలేదు ? ఈ జరిగినదంతా నిర్లక్ష్యతుకమా? కాదు. తాను జాగ్రత్తపడి ఉంటే యీ దుస్సంఘటన నుంచి తప్పించుకొనే వని. ఇంతకూ తాను ఎంత జాగ్రత్తగా ఆలోచిస్తున్నామూర్ఖాక్సడుకాకపోటంవల్ల గ్రద్దను చూడలేకపోయాడు. పక్షులనేవి ఆకాశాన ఎగురుతుంటవన్న సంగతికూడ విస్మరించాడు కాబట్టి తేలుతున్న వర్యవసానమేమిటి? మానవుడు ఎంత జాగ్రత్తగా లెక్కలుకట్టి ప్రవర్తిస్తున్నా ఆ లెక్కకురాని పద్దులుండ వచ్చును. నిజమే. అంతమాత్రాన అదృష్టాన్నిమాత్రమేనమ్మి పురుషకారానికి స్వస్తిచెప్పటంలో అర్థంలేదు. ఇప్పుడు తన నిర్ణయం పరిష్కరించుకోవలసిన అవసరం లేదు.

ఇంతకూ పులివేషంతో బజారున బయలుదేరి ఇంటికి ఎలాచేరటం?

అతడు ముందువెనుకలు చూచాడు. చూపుమేరలో రిక్షా అన్నవదార్థం కనిపించలేదు. గత్యంతరంలేక అలానే పదడుగులు ముందుకువేశాడు. పైమలుపులోంచి శోభనాద్రి ఎదురుపడి అతనివాలకం చూచాడు.

“ఏమిరా అబ్బాయి! నీవుకూడ ఏదోవేషం వేస్తున్నట్లున్నావే?”

“వేషంకాదు, పాడూగాదు మామయ్యా! పురపాలక సంఘంవారు సమర్పించిన సత్కారాలు. కాదంటే నీవెక్కడ కొప్పడుతావోనని అలాగే పెట్టుకొన్నాను”

“అస్తాదీయ, దబ్బకొట్టావురా! వెంకన్నగారి అబ్బాయివిగదూ, ఏడకుపోతుంది శౌరి? రా, వెళ్దాము.” ఆప్యాయతతో అగి శోభనాద్రి ఆహ్వానించాడు.

“ఎక్కడికి?” విస్మయంతో ప్రశ్నించాడు.

“ఎక్కడికేమిటి, అర్థంలేనిప్రశ్న. ఈ వేషంతో ఇంటికి ఎలావెళ్తావు? మా యింటికి పోదాము, రా! ఇక్కడేగా! స్నానంచేదువుగాని. ఇంతలో మా పనిమనిషి మా యింటికిపోయి గుడ్డలు పట్టుకు వస్తుంది.”

“ఇంతకూ నాగుడ్డలు నాకుకట్టకొట్టి పంపుతా వంటావా?” ధర్మారావు నవ్వాడు.

“మాయను గోలచెయ్యాలని కాకపోతే ఏమిటిరా ఓట్టిమాటలు? నీవు కావాలనుకోవాలేకాని, నా ఆస్తి అంతా నీదికాదూ?రా, రావెళ్దాము.”

శోభనాద్రి ఇంటికి దారి తీశాడు. అతన్ని ధర్మారావు వెంబడించాడు. గేటువద్దకు వచ్చి తండ్రి కేకపెట్టగానే శ్యామల గబగబ వచ్చి తలుపుతీసి ధర్మారావు గుడ్డలుచూచి వస్తున్న నవ్వు ఆపుకొని “ఏమిటిది” అని ప్రశ్నించింది.

“వస్తుంటే నీళ్లు చిందాయి. మన లక్ష్మిని అన్నపూర్ణమ్మగా రింటికి పంపి గుడ్డలుతెప్పించు. నీవుపోయి వెంటనే స్నానానికి నీళ్లుతోడు.”

శోభనాద్రి ధర్మారావును హాలులోకి తీసుకువచ్చాడు. ధర్మారావు ఉయ్యాలబల్లమీద కూర్చున్నాడు.

“అక్కడదేనికి? సోఫాలో కూర్చోకపోయావా?”

“ఈ బురదంతా దానికెక్కడ పూసేదిలే.”

“సరేగాని ధర్మారావు! ఈమధ్య కృష్ణమూర్తి ఎప్పుడైనా కనిపించాడా?”

“ఎన్నికయిన తరువాత ఈమధ్య కనిపించలేదు. మీకెక్కడైనా తగిలాడా?” ధర్మారావు ఆసక్తితో శోభనాద్రివంక చూచాడు

“నాకా? వాడికి దమ్ములెక్కడివి? కనిపించడు. అసలు నీవు కార్యదర్శివి కావటానికి వేరే కారణమని గొంతువరకూ ఉన్నది. ఏదైతే ఏనాడో పనిలేసి ఉండేవాడు.

“ఇంతకూ పంటిక్రింద పలుగురాయి వత్యూఖంటావు?

“కాకపోతే బ్రతుకనిచ్చేవాడా? తన సుఖమెవ్వో తానేమోనాని రెండోవాడు వచ్చుగా ఉంటే కళ్లార చూడలేడు. చల్లనివేళ వాడిసంగతి దేనికి గాని ఒకసంగతి విన్నాను. నిజమెంతో నీ నోటి మీదుగా వింటేగాని నమ్మదలచుకోలేదు.”

“ఏమిటది?”

“అపార్థంచేసుకోవని అడుగుతున్నానురా అబ్బాయి. అయినా నాకెందుకు? నువ్వైనా అంత తెలివి తక్కువ వాడివా?”

“అదిగాదు మామయ్యా! నీవుపెద్దవాడివి. నేను చిన్నవాణ్ణి. ఏదైనా పొరపాటు జరిగితే నీవు చివాట్లు పెట్టనూవచ్చు నేను దిద్దుకోనూ వచ్చు. ఆమాత్రం చనవులేకపోలేదుగా? ఇందాకా వచ్చి ఎందుకుదాస్తావ్?”

“పోనీలేరా! ఎందుకు వచ్చిన గొడవ?”

“నిజంగా నామేలు కోరేవాడివైతే చెప్పాలి. చెప్పకపోయావంటే. . . ఎందుకులే.”

“అదికాదురా అబ్బాయి! పుష్పాలచేత కొట్టించి హెడ్మాష్టరు నరసయ్యచేత దేనిమీదనో సంతకం పెట్టించుకున్నాడటగా?”

“ఎవరుచెప్పారు? నరసయ్యా?”

“వాడెవడో నాకింతవరకూ తెలియదు.”

“మరి హెడ్మాష్టరు తెలునుగదా?”

“తెలవక పోవటమేమిటి? కోపతాపాలులేని మనిషి. చిరాకు పడ్డట్టుగాగూడ నేనెన్నడూ వినలేదు.”

“అలాంటివాడు నరసయ్యను కొట్టించాడంటే నమ్మారా?”

“నమ్మలేకే గదా విన్నదడుగుతున్నది?”

“పోనీ, మీరు విన్నంత జరిగిందనుకొందాము వేనైనా మాటంగువేసి చెప్పకపోతానా? మీ సలహా తీసుకోకుండానే వ్యవహరిస్తానా? వీరంతా కావాలనుకొంటేనేగదా కార్యదర్శి నయింది?”

“నిజమే. నాకు ఆలోచన అంత దూరం పోలా. విన్న మాటేదో అడిగివేశాను. చూడగా చూడగా దీనికి అంతకూ మూలం ఆ మూర్తిగాడేమోననిపిస్తున్నది. అన్నట్లు అతగాడెవ్వైనా నరసయ్యకు ఉద్యోగం ఇచ్చాడా?”

“అవును. అతని హయాములోనే వేశాడు.”

“అలాచెప్పు! వాణ్ణి అడ్డంపెట్టుకొని అతగాడే ఏదో ఆడాలని చూస్తున్నాడు. అరే అబ్బాయి కాస్త జాగ్రత్తగా ఉండు! వాడంతు తేల్చుకొందాము.”

“నాలుగురోజులాగితే పికవడితే నేనేతేలుస్తాలే.”

“నువ్వేమాత్రం జంకకు.నేమంతా ఉన్నాము.”

“ఆ నమ్మకం నాకుమొదటినుంచి ఉంది. లేకపోతే ఈ బరువు నేనెందుకు తలకెత్తుకొంటాను? సరే కాని మామయ్యా! మనతో ముఖ్యమైన వాళ్లమంతా కలిసి, కొత్త వ్యాపారం ఒకటి పెట్టాలని ఉన్నది. ఏమంటా?”

“అనటాని కేమున్నది! నీకువచ్చితే నీతో పాటే నాకూ నాటాయువ్వు. అయితే అనుపానుల తెలుసుకోక తలదూర్చేవునుమా!”

శ్యామలవచ్చి స్నానానికి నీళ్లుపెట్టానని హెచ్చరించింది.

“ఇక నువ్వులే, నేను పొలువద్దకు వెళ్లిరావాలి. చిన్నచిన్న మరామత్తులేవో ఉన్నాయి. పనివాళ్లకు పురమాయించి ఇప్పుడేవస్తా. అమ్మాయీ స్నానంకాగానే భోజనం వడ్డించు.” శోభనాద్రి బయలుదేరాడు.

“మామయ్యా ఇవాళ భోజనం కుదరదులే. అమ్మ నాకోసం అలాగే కనిపెట్టుకొని ఉంటుంది”

“ఇదిగో ఇప్పుడే వస్తాగా!” శోభనాద్రి వెళ్లిపోయాడు.

“స్నానానికి లేవండి! అన్నట్లు గురుమూర్తిగారికి సస్పెన్షన్ ఆర్డరు వచ్చిందటగా?” శ్యామల పసిడికంబంలాగా ప్రక్కన నిలబడింది.

“ఎవరన్నారు? మీనాన్నకూ, నీకూ సి. ఐ. డి. లున్నట్లున్నారే?” ధర్మారావు నవ్వాడు.

“ఇంతకూ నిజమేనంటారు?”

“మరి నీప్రశ్న అలాగే ఉన్నది.”

“శారద చెప్పింది. ఆమె అబద్ధం ఎందుకు చెబుతుంది. వాళ్లనాన్నగారు ఇంట్లో అని ఉంటారు. ఆమె చాల బాధపడుతున్నది.”

“దేనికో?”

“అవున్లే, అధికారం రాగానే మంచిచెడుగులు మరుపున పడుతాయి!”

“అడుదానివనిపించావు!” ధర్మారావు వకాలు మన్నాడు.

“రచ్చగొట్టే తమాషా చూడాలని ఉన్నది కాబోలు. ఇక్కడ కుందేళ్లు లేవులే. కాని గురుమూర్తివంటి వారికి ఇలాంటి ఆర్డరు రావటం అన్యాయంకాదూ? మీరెలా పూరుకొన్నారు?” ఆమె కటకటపడుతూ అడిగింది.

“ఇందాకనే చెప్పానుగా: అధికారం రాగానే మంచిచెడ్డలు మరుగునపడ్డాయి.”

“వేళాకోళందేనికి గాని నిజంచెప్పండి. ఆ ఆర్డరు రద్దు చేయించే మార్గంలేదూ?”

“ఎటుతిరిగి వయసు మళ్లింది కదా. ఇవాళ కాకపోతే రేపైనా రిటైరయ్యేవాడే. ఇంతలో ఏమిముంచుకు పోయింది? అది అలా ఉంచి నారాయణరావుకు ప్రమోషన్ వస్తుంది. అతడుగూడ గట్టివాడనీ, యోగ్యుడనీ వింటున్నాను” ధర్మారావు శ్యామల ముఖంలోకి చూచాడు.

నారాయణరావు ప్రస్తావన రాగానే శ్యామలకు లోకమంతా గిర్రున తిరిగిపోయింది. అతడు నారాయణరావు సంగతి ఎందుకు ఎత్తినట్లు? ప్రతిజ్ఞా వాణక్యం ఆతడేవ్రాసి తనపేర పెట్టాడని తెలిసిందా? లేక తమ ఇరువురికీ ఉన్న అనుబంధాలు పొక్కాయా? అయినా ఇవి బయట బడటానికి అవకాశమేది? నారాయణరావు ఎందుకు బయటపెడతాడు? పెడితే తన గొంతు మీదికే వస్తుందని తెలియదా? మరి ఎలాతెలిసింది? ఎంతవరకు తెలిసింది? . . . తన సమ్మానం సంగతి అతడు హెడ్మాష్టరుతో ప్రస్తావించి ఉంటాడు. ఆయన ధర్మారావుకు చెప్పి ఉంటాడు. అంతమాత్రాన ఏమితెలుస్తుంది? కాకపోతే నారాయణరావు తనకు ఇష్టుడని అనుమానిస్తే అనుమానించ వచ్చును. లేదా ఆంతర్యం కనుక్కొందామని ఇప్పుడిలా అడుగుతుండ వచ్చును. గుమ్మడికాయ దొంగ అనగానే బుజాలు తడుముకోవలసిన పనేముంది?

ఏదోపైకి ఎరగనట్లు కనిపిస్తాడే కాని ఇతడూ సామాన్యుడు కాడు.

శ్యామల చిడిముడిపాటు తెచ్చుకొన్నది.

“బాగుంది వాదన! ఎప్పుడో ఒకప్పుడు చావు తప్పదు కనక ఇవాళ చస్తే తీరి పోతుందంటారు? నారాయణరావుగారు గట్టివాడవునా కాదా, యోగ్యుడవునా కాదా అన్నది అప్రస్తుతం. గురుమూర్తిగారి సంగతి మీకు తెలియనిదికాదు. అలాంటి విద్వత్తు, ఉత్తమప్రకృతి ఈరోజుల్లో కనిపించటం అరుదు. అలాంటి వాళ్ళే జారవిడుచుకోటం మాత్రం మంచిదికాదు. ఆ గుణగణాలు అలా ఉంచండి. అన్నెంపున్నెం తెలియని నిరపరాధికి ఇలాంటి అన్యాయం జరుగుతున్నప్పుడు శాయశక్తుల వారించటం ధర్మం. మీ పేరుకూడ అలాగే పెట్టుకొన్నారు. దాన్నికాస్త సార్థకం చేసుకోండి!”

“బాగుంది. ఇంతకూ ప్రతిజ్ఞా వాణక్యంలో ఏ పాత్రచేతనైన అనిపించిన ముక్కలు అప్పగిస్తున్నావా ఏమిటి? మా అమ్మా నాన్నా ముద్దుగా ఏదోపేరుపెట్టుకొంటే నన్ను సివాలు వేయమంటావా? లోకంలో ఎన్నో అన్యాయాలు జరుగుతున్నవి. జరిపిస్తున్నారు వాటి నన్నిటిని నేనెక్కడ వారించేది? నేనేమీ అవతార పురుషుణ్ణికాను” ధర్మారావు వెకిలి నవ్వునవ్వాడు.

శ్యామల ముఖం చిన్నబుచ్చుకొన్నది. అదే మొదగ్గరున్న దుర్గుణం. అప్పట్నుంచేనా పరిహాసమేనా?

“కోపం వచ్చినట్లుందే? ఏదీ, ఇటుచూడు!” ధర్మారావు ఉయ్యాల బల్లమీదనుంచి లేచి వెళ్లి గండమండలివిన్యస్త హస్తుడై ఆముఖం తనవైపు తిప్పుకొన్నాడు. ఆ కన్నులలో భయసంభ్రమాలు పెల్లుబికాయి. ఆమూపులు సింహద్వారంవైపు ప్రసరించాయి.

“లక్ష్మి!”

“ఇంతకూ గుడ్డలు పట్టుకురాదా యేమిటి?” అతడు మృదువుగా నవ్వాడు.

“వాల్చాలు, పిడిబడి పంతులవని ఎన్నాళ్ల నుంచి?” శ్యామల తప్పించుకొని కందిన చెక్కిళ్లు సవరించుకొంటూ సిగ్గులొలక బోసింది.

“వేదావని ఉన్నది. కాని ఇచ్చిన వాళ్లేలేరు” అతడునిట్టూర్చాడు.

“దానికేంతైనా సమర్థులే. దయచేసి స్నానానికి నడవండి”.

“ఎటు?”

“గో స్ట్రెయిట్, టరన్ టు ది లెఫ్ట్. నేరుగా బాత్రూములో ఉంటారు. వేణ్ణీళ్లు, చన్నీళ్లు, టవల్సు,సోప్సు అన్నీ అక్కడే ఉన్నాయి”.

“నాకునున్నిపిండి కావాలి.”

“సనుపుగూడ అక్కడే ఉన్నది”

“డామ్ ఇన్సల్ట్ లక్ష్మి, లక్ష్మి!” అతడు పెద్దగా పిల్చాడు. అపిలుపే ప్రత్యుత్తరంగా వినిపించింది.

శ్యామలకేదో మహాప్రవాహంలో కొట్టుకొని పోతున్నట్లయింది. అప్రయత్నంగా ఆమెచేతులు అతని కంఠాన లంబనం పొందాయి. తెలివంది చూచుకొనే టప్పటికి అలాట తిలకం రక్తముక్తాయితమై నాసాగ్రాన వ్రేలుతున్నది.

“లక్ష్మి రాలా?” ఆమె అతనిచేతులనుంచి తప్పుకొంటూ అలసంగా అడిగింది.

“వచ్చిందా?

“బాగుంది! ఈ యింటి కాయిల్సు ఎదురేవే! ఆమె నవ్వుతూవెళ్లి సోఫాలో కూర్చున్నది.

ధర్మారావు ఉయ్యాలబల్లమీద చదికిలబడి కర్చీఫ్తో ముఖం తుడుచుకోసాగాడు.

“ఇంతకూ గురుమూర్తిగారి సంగతి ఏమి తేల్చినట్లు?

“ఏమితేల్చినా మీనాన్నవాళ్ళు తేల్చాలి. నా చేతిలో ఏమున్నది?

“వెక్కిరింపా, వెటకారమా?”

“నిజంచెబుతున్నా నమ్మలేవా? సస్పెన్షన్ ఆర్డరు పైనుంచి వచ్చిందికాని నేను జారీచేసింది కాదు. అది రద్దుకావాలంటే పై అధికారులే చేయాలి. అక్కడ కాస్త కూస్త పలుకుబడి ఎవరికైనా ఉన్నదా అంటే మీనాన్నకే ఉందాలి.

లక్ష్మి అప్పుడే వచ్చింది.

“బట్టలుకూడ వచ్చాయి. లేచి స్నానం చేయండి. లక్ష్మి, వారికి స్నానాలగది చూపు!” శ్యామల శాసించింది.

(సశేషం)

నాల్గవ విశ్వకళాపరిషత్తుగా...

(5 వ పేజీ తరువాయి)

దేశం	విద్యార్థులు	కళలు (శాతం)	సమాజశాస్త్రం (శాతం)	సహజశాస్త్రం (శాతం)	ఇంజనీరింగు (శాతం)	న్యాయం (శాతం)	వ్యవసాయం (శాతం.)	వైద్యం(విద్యార్థులు) వ్యవసాయం
కెనడా.	92560	36.1	9.4	13.0	16.0	2.9	3.0	8941
అమెరికా.	3236414	—	—	—	8.9	—	—	—
జపాను.	636232	15.0	34.3	4.2	13.1	10.2	4.4	38225
ఫిలిప్పైను.	24953	0.2	48.0	0.6	15.4	4.9	4.2	24940
ఫ్రాన్సు.	226173	25.3	1.3	27.3	7.0	15.1	1.0	41182
జర్మనీ.	164015	23.0	12.3	14.2	18.9	11.6	2.0	23797
ఇటలీ.	163943	17.2	21.3	11.1	12.3	20.1	1.7	22354
ఇంగ్లాండు.	111437	30.7	5.9	21.7	9.6	3.6	2.1	17374
ఆస్ట్రేలియా.	72564	17.5	7.9	9.4	12.9	2.9	3.2	15962
రష్యా.	2260400	—	6.4	—	33.8	6.8	11.5	184600
న్యూజిలాండు.	16333	26.0	11.9	10.1	6.0	5.7	5.0	1094
స్పెయిను.	111192	5.6	4.6	8.8	6.1	15.7	1.9	24798
చకోస్లోవేకియా.	75306	1.6	10.1	2.2	36.9	2.4	9.0	8744
యుగోస్లోవియా	97323	15.3	18.6	4.5	15.7	13.0	7.3	11396
ఇండియా.	833450	51.8	7.6	26.2	3.4	2.7	1.2	334771
ఇరాన్.	8374	11.6	26.6	12.1	9.4	15.3	5.0	1308
అర్జెంటైనా.	155631	4.0	17.0	4.0	9.0	27.0	2.0	43577
ఈజిప్టు.	96785	24.6	21.0	3.7	8.6	14.9	6.8	9234

ప్రపంచంలో కొన్ని దేశాలతో పోల్చుకుంటే మన అంకెలు బోధపడ్డవి. ఇందులో శాతాలు చూస్తే మనం కళలు —(చిత్రకళలు కాదు) అభ్యసించేవారి సంఖ్యలో అన్ని దేశాలకన్న అగ్రస్థానంలో 51.8 శాతం వున్నాం. సాంకేతిక విద్యలో వెనుకపడివున్నాం. న్యాయవాదులు మన దేశంలో అధికం అని తలంచుచున్నాం కాని అంకెలుచూస్తే ఇటలీలో, చెకోస్లోవేకియా, ఇరాన్లలో 15 శాతం వుంటే మన దేశంలో 1.2 శాతం మాత్రమే వున్నారు. అందరికన్నా అర్జెంటైనాలో 27 శాతం వుండడం ప్రత్యేకతే. ముఖ్యంగా మనం శాస్త్ర పరిశోధనలో వెనుక వున్నాం అని ఉత్త ఉద్యోగాలు, గుమాస్తాలకు తప్ప పనికిరాని చదువులు 51 శాతంలో వున్నాం అని తెలుస్తున్నది.

ఇక మన ఆంధ్రప్రదేశ పరిస్థితి పరిశీలించితే ఇప్పటికి ఆంధ్ర, శ్రీ వెంకటేశ్వర, ఉస్మానియా విశ్వవిద్యాలయాలు మూడువున్నవి. గుంటూరుతో నాగార్జున విశ్వవిద్యాలయం, వరంగల్లులో కాకతీయ విశ్వవిద్యాలయం కావాలని విద్యాధికులు కోరుతున్నారు. ఈ విశ్వవిద్యాలయాల సంగతి అటుండగా ప్రభుత్వం గ్రామీణ విశ్వవిద్యాలయం నిర్మించాలనని తలంచడం, మానుకొనడం, మరల బిల్లు ప్రకటించడం జరిగింది. దీనిసంగతి అసల్లు విశ్వవిద్యాలయాల సమీక్షలో కాకుండా ప్రత్యేకంగా పరికించడంవల్ల మనంకూడా ఈ క్రొత్తగా భారతదేశంలో యేర్పడవలెనని తలంచబడుతున్న పంద్రెండు విశ్వవిద్యాలయాలల్లోనూ, అట్లే ఆంధ్రప్రదేశ్లో తలంచబడుచున్న అదనపు విశ్వవిద్యాలయంలోను దీనివిషయం పరిశీలన చేయవలసిన పనిలేదు.

భారతదేశంలో మొత్తం విద్యార్థులు కళాశాలల్లో 833450 మంది వుంటే ఆంధ్రప్రదేశ్ మూడు విశ్వవిద్యాలయాల్లోను 30783 మంది మాత్రం వున్నారు. ఇందుకు సంబంధించిన వివరాలు 1—8—61 న ఈ విధంగా వున్నవి.

విశ్వవిద్యాలయాలు

	ఆంధ్ర	ఉస్మానియా	వెంకటేశ్వర
కళాశాలలు.	43	44	17
విద్యార్థులు			
పురుషులు	24942	16867	8076
స్త్రీలు	3254	3720	893
మొత్తం విద్యార్థులు	28196	20587	8969

ఇందులో ఆంధ్ర విశ్వవిద్యాలయంలోని కళాశాలలో ఈ విధంగా విద్యార్థులు 58—59 లో 1960—61 లో వున్నారు.

ఆంధ్ర విశ్వవిద్యాలయం

కళాశాలలు.	విద్యార్థులు. 1958—59	60—61	కళాశాలలు	విద్యార్థులు 1958—59	60—61
(1) వృత్తి కళాశాలలు.			(2) అనుబంధ కళాశాలలు.		
1. వ్యవసాయ కళాశాల, బాపట్ల.	369	420	10. హిందూ కళాశాల, గుంటూరు	1607	1625
2. ఇంజనీరింగు కళాశాల, కాకినాడ.	649	706	11. పి. ఆర్. కళాశాల, కాకినాడ	1243	1391
3. జోసెఫ్ స్త్రీల ట్రైనింగు కళాశాల,			12. జాతీయ కళాశాల, మచిలీపట్నం	288	557
గుంటూరు.	68	98	13. హిందూ కళాశాల, బందరు	1305	1223
4. వైద్యకళాశాల, గుంటూరు.	415	721	14. నరసారావుపేట	696	958
5. వైద్యకళాశాల, కాకినాడ.	110	424	15. నరసాపురం	391	484
6. ట్రైనింగు కళాశాల, రాజమహేంద్రం.	111	127	16. నిడుబ్రోలు	156	300
7. వైద్యకళాశాల, విశాఖపట్నం.	662	687	17. ఒంగోలు	237	422
8. ఎ. సి. కాలేజి (ట్రైనింగు) గుంటూరు.	101	107	18. గవర్నమెంటు ఆర్ట్సు కాలేజి, రాజమహేంద్రవరం	1228	1405
9. యం. ఆర్. కాలేజి (ట్రైనింగు) విజయనగరం	94	99	19. శ్రీకాకుళం	262	338
(2) అనుబంధ కళాశాలలు			20. తెనాలి	391	568
1. అమలాపురం.	778	826	21. లయోలా కాలేజి, విజయవాడ	1332	1345
2. అనకాపల్లి	418	392	22. గవర్నమెంటు కాలేజి, విజయవాడ	1241	1240
3. భీమవరం	1380	1398	23. ఎ. వి. యన్. కాలేజి, విశాఖపట్నం	1085	1107
4. చీరాల	628	879	24. యం. ఆర్. కాలేజి, విజయనగరం	1030	952
5. ఏలూరు	1056	1047	25. స్త్రీల కళాశాల, విజయవాడ	—	—
6. స్త్రీల కళాశాల, ఏలూరు	.97	229	26. జోసెఫ్ గరల్సు కాలేజి, విశాఖపట్నం	—	124
7. గుడివాడ	592	631			
8. ప్రభుత్వ స్త్రీల కళాశాల, గుంటూరు	419	481	మొత్తం	21796	24683
9. ఎ. సి. కాలేజి, గుంటూరు	1327	1372			

అప్పంగా విశ్వవిద్యాలయ కళాశాలల్లో 1959—60 లో 2327 మంది వున్నారు. మొత్తం దాదాపు 27000 మంది విద్యార్థులు వుంటున్నారు. వీరుకాక ప్రాచ్యకళాశాలలోని విద్యార్థుల సంఖ్య ఈవిధంగా వుంది.

సంస్కృత కళాశాలలు

	విద్యార్థులు.
1. ఆకిరిపల్లి (కృష్ణా)	26
2. గుడివాడ (కృష్ణా)	18
3. భీమవరం (ప. గో.)	25
4. గుంటూరు	24
5. శారదా నికేతనం	11
6. కొవ్వూరు (ప. గో.)	25
7. చిట్టిగూడూరు (కృష్ణా)	21
8. వోడకుర్రు (తూ. గో.)	27
9. పొన్నూరు	32
10. స్త్రీల కళాశాల, రాజమహేంద్రవరం	21
11. గౌతమీ విద్యాపీఠం, రాజమహేంద్రవరం	28
13. తెనాలి	22
14. విజయనగరం	28
15. విజయవాడ	13
16. సంగీత కళాశాల, విజయనగరం	13
మొత్తం	344

ఈ కళాశాల విద్యార్థులు మొత్తం 344 అంతా కలిసిమొద్దు అంకెలో ముప్పది వేలుంటారు.

ఈనాడు ఫెడరల్ విశ్వవిద్యాలయాలు యేర్పరచవలెననే అభిప్రాయంతోపాటు అంతకు ముందున్న సాశ్రమ విశ్వవిద్యాలయాల విషయం ఆలోచించుదాం. దక్షిణాది అన్నమలై విశ్వవిద్యాలయం, ఉత్తరాది అలిఘర్, కాశీ విశ్వవిద్యాలయాలు ముఖ్యంగా సాశ్రమ విశ్వవిద్యాలయాలు. అట్లే, ఆంధ్రప్రదేశ్లో కూడా ఆంధ్ర, వెంకటేశ్వర, ఉస్మానియా విశ్వవిద్యాలయాలు సాశ్రమ విశ్వవిద్యాలయాలు అనవచ్చు కాని, అనుబంధ కళాశాలలు కూడా వున్నవి. ఉస్మానియా విశ్వవిద్యాలయ యాజమాన్యాన ఆంధ్ర, శ్రీ వెంకటేశ్వర మాదిరి కాకుండా అచ్చం విశ్వవిద్యాలయం ప్రాంగణంలోనే కాక హైదరాబాద్ నగరంతోపాటు జిల్లాలల్లో కూడా కళాశాలలు వున్నవి. ఈనాడు యూనివర్సిటీ గ్రాంట్సు కమీషను వారి సూచన మేర ఉస్మానియాను ఫెడరల్ విశ్వవిద్యాలయం చేయడం అంటే ఉస్మానియా విశ్వవిద్యాలయ ప్రాంగణం, దానితోబాటు హైదరాబాదు నగరంలో వున్న కళాశాలలు కలిపి చేయవలసి వుంటుంది. అపుడు దాని యాజమాన్యాన నడుస్తున్న కళాశాలలు, అట్లే తెలంగాణాలోనున్న అనుబంధ కళాశాలలను కలిపి ప్రత్యేకంగా కళాశాలలు లేకుండా పరీక్షలు నిర్వహించే విశ్వవిద్యాలయం ఒకటి యేర్పరచనన్నా యేర్పరచాలి, లేక వరంగల్లు కేంద్రంగా స్వయం కళాశాలలు, పరీక్షలు నిర్వహించే విశ్వవిద్యాలయంగానైనా చేయాలి. మరి యూనివర్సిటీ గ్రాంట్సు కమీషనువారి ఉపసంఘం ఆలోచనలేమో తెలియదు.

నిజంగా ఫెడరల్ విద్యాలయం అమలు జరుపవలెనంటే, గుంటూరు కన్నా మరొక స్థలం విశ్వవిద్యాలయం లేకుండా వున్న నగరం అర్హతగలిగింది లేదు. గుంటూరు పట్టణంలో ప్రత్యేకంగా ట్రైనింగు తరగతులు నిర్వహించే రెండు కళాశాలలు, కళలు (ఆర్ట్సు), విజ్ఞానం (సైన్సు) నిర్వహించే మూడు (ఎ. సి. కాలేజీ, హిందూ కాలేజి (స్త్రీల కాలేజి) కళాశాలలున్నవి.

ఈమూడింటి విద్యార్థులసంఖ్య మూడువేలుంది. వైద్య కళాశాల వుంది. దాని విద్యార్థుల సంఖ్య 720 మంది. నిరుడు ప్రారంభం అయిన పాలిటెక్నిక్ వుంది. దానిని ఇంజనీరింగు కళాశాలగా పరిణతి చెందించవచ్చు. అయిదు మైళ్లలో వున్న లాంలో వ్యవసాయ, పశువైద్య సౌకర్యాలను, స్థలాన్ని పురస్కరించుకొని వ్యవసాయక కళాశాల, పశువైద్య కళాశాల ప్రారంభించవచ్చు. రెండు సంస్కృత కళాశాలలు వున్నవి. ఏ. సి. కాలేజీ, హిందూ కాలేజి, స్త్రీల కాలేజీలలో విజ్ఞానశాఖ (సైన్సు)కు సంబంధించిన పరికరాలు సమృద్ధిగనే వున్నవి.

ఈ కళాశాలలు పట్టభద్రులను తయారు చేసే విషయంలో సమన్వయం చేసుకుంటూ ఫెడరల్ విశ్వవిద్యాలయం ప్రారంభించి పట్టభద్రులు అయిన తర్వాత మాస్టరేటు డిగ్రీ, డాక్టరేటు డిగ్రీకి ప్రత్యేకంగా తరగతులు విశ్వవిద్యాలయం నిర్వహించితే, ప్రాథమిక కళాశాల నిర్వహించి వ్యయం చేయవలసిన అవసరం లేకుండాపోతుంది. సర్వగుణ సంపన్నం చేసేంతవరకు ఈ అయిదు కళాశాలలలోని పరికరాలను, పరిశోధనా కేంద్రాలను, అధ్యాపకులను ఉపయోగించుకోవచ్చు. వీరికి అదనంగా అవసరమైన డాక్టరేటు పట్టం పొందినవారిని కొద్దిమందిని వేసుకొని తక్కువ ఖర్చుతో పరీక్షలవల్ల వచ్చే ఆదాయంలో పరీక్షలు ఉన్న సౌకర్యంతో పట్టభద్రత అనంతరం (పోస్టు గ్రాడ్యుయేటు) విద్య — అది ఆర్ట్సు కానీయుండి — సైన్సు కానీయుండి సాగించవచ్చు. ఈ విశ్వవిద్యాలయానికి అందించుటకు ప్రతి యేటా దాదాపు 15000 మంది విద్యార్థుల సంఖ్య కలిగిన ఉన్నత పాఠశాలలు ఒక్క గుంటూరు పట్టణంలోనే వున్నవి. మరి 30,000 మంది విద్యార్థులలో దాదాపు 150 హైస్కూళ్ళు జిల్లాలోవున్నవి. అందుబాటు చేసుకొని ముప్పయిమైళ్ళలో నున్న కళాశాలలను అనుబంధించుకోవచ్చునని తలుస్తే నర్సారావుపేట, విజయవాడ, తెనాలి, నిడుబ్రోలు, బాపట్ల లోని 5,700 మంది కళాశాలల విద్యార్థులు అందుబాటులోకి వస్తారు. అంటే 30 మైళ్లలో పదివేలు(10,000)మంది కళాశాల విద్యార్థులు ఈ గుంటూరు ఫెడరల్ విశ్వవిద్యాలయానికి అందుబాటు అవుతారు. ఈ అందరు విద్యార్థులకు పరస్పర సమన్వయంతో పట్టభద్రుల మాస్టరేట్, లేక డాక్టరేటు పరీక్షలు—కళల్లోగాని, శాస్త్రంలోగాని అవకాశం కలిగించవచ్చు. అది తక్కువ అర్బుతో విజంగా ఆలోచించితే మద్రాసులో ఇదివరలో జార్జి టౌనులోని క్రిస్టియన్ కాలేజీ తాంబ్రం తొలగించితే, అట్లే పచ్చయప్ప కళాశాలను చేపాకు తొలగించితే ఉన్నంతదూరం కన్నా ఈ కళాశాలలు దూరంగా వుండబోవు.

వీటికి తోడు గుంటూరు, విజయవాడ, తెనాలిలో సాయంకాలం కళాశాలలు ప్రారంభించితే ఆ విద్యార్థుల సంఖ్య దాదాపు రెండువేలకు తగ్గకుండా ఏర్పడుతుంది. గుంటూరులో హిందూ కళాశాల, న్యాయకళాశాల పెట్టుటకు ఎన్నాళ్ళనుంచో ఆంధ్ర విశ్వవిద్యాలయాన్ని అభ్యర్థించుచున్నారు. అనుమతి యిస్తే వెంటనే పెట్టడానికి సంసిద్ధంగా వున్నారు. న్యాయ కళాశాల ప్రారంభించితే 500మంది విద్యార్థులు వెంటనే చేరుతారనే దానిలో అనుమానంలేదు. మన రాష్ట్రంలో ఇంతవరకు వున్నవి రెండే రెండు న్యాయకళాశాలలు, ఒకటి హైద్రాబాద్, రెండూ విశాఖపట్నంలో. అదనంగా వ్యయప్రయాసలు అధికం అవసరంలేకుండానే, ఉన్న అవకాశాలతో, ఈనాడు యూనివర్సిటీ గ్రాంట్సు కమీషను వారి అభిప్రాయ ప్రకారం అమలు జరుపుటకు అవకాశం వున్నప్పుడు కార్యాచరణను ముందడుగు వేయడమే కర్తవ్యం. ఆంధ్రజాతికి చరిత్రలో ఉత్తేజాన్ని అభ్యున్నతిని కలిగించిన నాగార్జునుని పేర ఈ విశ్వవిద్యాలయం గుంటూరులో ప్రారంభించడం సమంజసం, అవసరం, న్యాయం. అందుకు తగు పూనిక వహిస్తారని ఉత్తరప్రదేశ్లో (వ్యవసాయ శాఖ) అయిదు, మధ్యప్రదేశ్లో అయిదు, మహారాష్ట్రలో అయిదు విశ్వవిద్యాలయాలు ఉన్నప్పుడు, పది పదిహేనువేలమంది విద్యాభివృద్ధికి దోహదం కలిగించగలిగినపుడు ఆంధ్ర ప్రజలు ఈ విశ్వవిద్యాలయ సాధనలో ముందడుగు వేస్తారని ఆశిస్తున్నా.

గృహిణిగా మహిళ

శ్రీమతి కె. రామలక్ష్మి

వధువు సంపాదనమీద దృష్టి వుంచుకొని పెళ్లికి సిద్ధమవుతూన్న ప్రబుద్ధులున్న యీనాటి దేశపరిస్థితులలో స్త్రీలు ఉద్యోగాలు చేయూని ఉబలాటపడడం అవివేకంగా తోస్తుంది. ఆర్థికంగా కుంటుపడ్డ సంసారాలకు చేయూతనీయడానికి అమ్మాయి వుద్యోగం చేయవచ్చు. భర్త సంపాదన చాలదు సరదాలకీ, షోకులకీ. అంచేత ఉద్యోగం చేసే స్త్రీ మతు ఉన్నది కనుక అమ్మాయి ఉద్యోగం చేయాలని తలపోయడం అత్యాశ కాదు. కాని వైవాహికబంధానికి యీ ఉద్యోగం చేయాలన్నది ఒక షరతూ, ఒక నిబంధనగా ఉన్నటువంటి పరిస్థితిలో అమ్మాయి జీవితంలో పెళ్లిచేసుకోవడం దేనికి? ఉన్నన్నాళ్లూ పుట్టినింట ఉద్యోగంచేసి కాలక్షేపం చేసింది. తరువాయి అత్తవారింటిలో కూడా యీ గానుగెద్దు జీవితమేనా కోరుకునేది!

పుట్టినింట ఉద్యోగంచేసే రోజులలో ఒక్క ఉద్యోగబాధ్యతే కాని, సంసారపు బాధ్యతలు ఉండవు. కాని, పెళ్లిఅయాక పరిస్థితి వేరు కదా! అత్తవారింటిలో అందరినీ మెప్పిస్తూ ఆఫీసుపనికి తయారుకావడం కొంచెం కష్టమైనదే. ఇది అనుభవంపైనకాని తెలిసిరాదు. ఉద్యోగాలుచేస్తున్నవారు మొహర్నానికి ‘యింతటి సుఖం కవరాదు’ అని చెప్పవచ్చు. ‘‘తమ్ముయ్య అనుమానం తలతిక్క’’ చేసిచూస్తేకాని వదలదు కొందరికి. అందుకే ఉద్యోగం అంటూ ఆత్రుతపడిపోతారు. వెనకటికి ఓ తమ్మయ్య ఉండేవాడుట. వాళ్ల పెరట్లో ఒక పొట్టేలు కట్టేసి వుండేదట. తమ్మయ్యకి దాన్ని చూస్తేచాలు—‘ఆ కొమ్ములమధ్య ఎక్కి కూర్చుంటే ఎలాగ ఉంటుందో!’ అనిపించేదట. ఆ పొట్టేలుకి యీ తమ్మయ్య ఎలాగైనా కొమ్ములతో ఎత్తిపారేస్తే బాగుండునని తిక్కగా వుండేదట. ఓ రోజు మధ్యాహ్నం ఎవరూ లేకుండా చూసి తమ్మయ్య పొట్టేలుని సమీపించాడట. అతనుదగ్గరికి రావడమే తడవుగా పొట్టేలుకొమ్ములతో అతన్నికాస్తా ఎత్తిపారేసిందట. ఆ దెబ్బతో తమ్మయ్య అనుమానం, పొట్టేలు తలతిక్క కూడ వదిలిపోయిందట. ఉద్యోగంకోసం (అందులోనూ పెళ్లి అయాక) వెతికే అమ్మాయి ఆయోమయపరిస్థితి యిలాగేవుంటూవుంది. ఉద్యోగంలో ప్రవేశించేదాకా, చేస్తే ఎలా వుంటుందోనన్న ఆదుర్దా, తీరా పనిలో చేరి అది మోజుమొత్తు తేవడులు కొందుకు స్వాతంత్ర్యంలేని పరిస్థితి. దురవస్థ! అవును మరి! ఉద్యోగంలో ప్రవేశించేదాకనే అమ్మాయి యిష్టం—తరువాత నిర్ణయాలు చేసేది—ఇటు తండ్రి, అటు భర్త—యీ ఇద్దరిలోనూ ఏ ఒక్కరూ ఆమె స్వార్థాన్ని కాదని అమ్మాయిసౌఖ్యం చూడరు. ఇది కాదనగలరా?

ఈ రోజులలో పెళ్లిసంబంధం కుదిరేదాకా అంటూ అమ్మాయిని ఉద్యోగంలో ప్రవేశపెడుతున్నారు. తీరా అమ్మాయిసంపాదన బాగా ఉంది, అంతా సవ్యంగా కాలంగడిచిపోతూన్నట్లు తోచే సరికి, పెళ్లిసంబంధం సంగతే—మరిచిపోతున్నారు. ఆ సంగతికి జ్ఞాపకం తెచ్చుకోవడంలేదుకూడా. ఎవరేనా అడిగితే—ఆరోపిస్తే, అదే జరుగుతుందని మెట్టవేదాంతం మాట్లాడుతున్నారు. పెద్దలకి తమ పిల్లలమీద యింతటి నిర్లక్ష్యం వుంటుందా అని విస్తుంది కొందరిని చూస్తూవుంటే. కాని కళ్లకుకనిపిస్తూన్న పరిస్థితులను కాదనడం—సత్యాన్ని ఎదుర్కోడానికి భయపడడంలాంటిదే. ఈనాటి సాహిత్యంలో కూడ యీ భయంకర పరిస్థితి కనిపిస్తూనే వుంది. అక్క సర్వస్వాన్ని త్యజించి సన్యాసిలా జీవిస్తూ తమ్ముడికి జల్సాజీవితం ప్రసాదించడం, చెల్లెలిని వన్నెల విసనకర్రగా తయారుచేయడం, ఇది కాకుండా తల్లితండ్రిని ఆరాధించుకుంటూ, (తమ్ముళ్లూ అన్నలూ సంసారాలుచేసుకుంటూకష్టపడిపోతూ వుంటే) తనజీవితాన్నే వారికోసం త్యాగంచేసే వీరనారి, లేకుంటే, ‘పెళ్లిచేసుకుంటాను నాన్నా’ అంటే‘నాకేంపెళ్లే!మీగ తేంకావు?’అని ఎదురు ప్రశ్నలువేసేపెద్దలు,వారందరినీ మీరు గుర్తించలేదా? మీపరిసరాలలో యిలాంటివ్యక్తులు మీకు తారసపడ్డం లేదా? దీని కంతకీ కారణం ఏమిటి? అని ఒక్క ప్రశ్న వేస్తే చాలు—తీగ కదిపితే డొంకంతా కదిలినట్టు—నేటి నిస్సారమూ నిస్తేజమూ అయిన నేటి యువతరపుపోకడలు, అలా వారిని రూపొందిస్తున్న సాంఘికపరిస్థితులు.

ఇది సంధి కాలం, పూర్తిగా ఆధునికం కాదు—పూర్తిగా ప్రాచీనంకాదు. అందుకే యిలాంటి విషమ పరిస్థితులలోపడి కొట్టుకుంటుంది. యువతరం—అని సద్ది చెప్పాలని చూస్తారు. కాని ఏనాటికైనా పరిస్థితులు చక్కబడాలంటే ముందడుగు వేయవలసింది యువతరమేకదా, ఎవరేనా తెగించి యిందుకు వస్తే కదా—దారి ఏర్పడేది. కాని నేటి యువతరం అంత ఉత్సాహం కనబరచడం లేదు. ఎందుచేత? కష్టపడ్డం యిష్టం లేక ఏదో సులభమార్గం, నలుగురు నడిచి కంటకదూరం అని నిరూపితమైనది, కళ్లఎదుటకనబడితే యింకోదారి ఎందుకు కష్టపడి వెతకడం? అన్న దృక్పథం యీ నీరసమే—వారుకట్నాలుగొంతెమ్మకోరికలవాహివాలెక్కిడిగిపోవడానికి కారణం, ఎంత చదువేనా చదవడానికి సిద్ధంగాని, చదివిన దాన్ని ఓమార్గానపెట్టి—ఏదో ఒక ఉద్యోగప్రయత్నం, తద్వారా సంపాదన, సంసారపోషణాలన్న దృష్టి లేకపోవడానికి కారణం, ఎంతచదివినా, తండ్రి ఆభరువు కట్నంగా రాబడుతూ దన్న ధైర్యం యింత వెన్నెముకలేని కుర్రకారు, ఏదో సాంఘిక ఉద్యమాలు లేవదీసి వాటికి సారథ్యం వహిస్తారని మన స్త్రీలోకం ఎదురుచూడ్డం కూడా దండగే! అందుకే మన దారి మనం జాగ్రత్తగా చూసుకుంటూ ముందుకు పోవాలి. అందుకనుగుణంగా మన చదువునీ, పరిస్థితులనీ, సరిదిద్దుకోవాలి. నైతికధైర్యాన్ని ఒంట బట్టించుకుని, కొన్ని ఆదర్శాలు పెట్టుకొని వాటికోసం కనీసం అమ్మాయిలైనా పాటుపడకపోతే యీ ఉజ్వల్లత, యీ చీకటి నైరాశ్యంలో దారి లేదు.

సంసారజీవితం తొలి సంవత్సరాలలోనే పటిష్టమైన పునాదిపైరావాలి. అప్పుడే అది ఒడుదుడుకులకి నిలబడగలుగుతుంది. కాని యీ తొలి మజిలీలోనే ఆటుఉద్యోగం, యిటు సంసారం సవ్యసాచిలా చేబడదాం అనుకోవడం అవివేకమే. ఇద్దరు పిల్లలు కల్గాక యిక సంతానం వద్దనుకున్న పక్షంలో—అప్పుడే యీ లేట్ కాదు కనుక అప్పుడు చూసుకోవచ్చు ఉద్యోగాలు. అప్పటికి మానసికం అయిన విశ్రాంతి చిక్కుతుంది. అప్పటికి చేతినిండా పని వుండదు. అప్పుడు కావలిస్తే ఏదో కాలక్షేపానికి పనిలో చేరవచ్చు—ఈ నాడు సంఘంలో ఒక్క సంపాదనా పరులకే గౌరవం వుంటుందిఅన్న భ్రమ కూడ వుంది. అవును. అన్నిరంగాలలోనూ డబ్బే ప్రధానంగా వున్న రోజులలో సంపాదన లేనివారు చేతకానివారుగా లెక్కకి వస్తారు. ఈ సరదా కూడా తీర్చడానికి సంక్షేమ సంఘాలు పూనుకోవాలి. ఇల్లాలికి తగిన వృత్తులు వారు పరిశోధించి కల్పించి చూపించకల్గాలి. అప్పుడే యీ సంక్షేమాలు నిజం అవుతాయి. అధునాతన పరిస్థితుల కనుగుణంగా స్త్రీలలో మలచి సహాయంచేయ కల్గుతాయి. అది నిజమైన పుణ్యం. పురుషార్థంకూడా.



తారాబలం-చంద్రబలం

19—8—1962 మొదలు 25—8—1962వరకు

గ్రహస్థితి

మిథునంలో కుజుడు. కర్కాటకంలో రాహువు. సింహంలో సూర్యుడు. సింహ, కన్యలలో బుధుడు. కన్యలో శుక్రుడు. మకరంలో శని కేతువులు. కుంభంలో గురుడు. మీన మేష వృషభ మిథునాలలో చంద్రుడు.

వ్యాపార భవిష్యత్తు:

బంగారము : తేజీ, వెండి : తేజీ, ప్రత్తి, నూలు వస్త్రములు : తేజీ, నూనె విత్తనములు : మందీ, పసుపు : మందీ.

మేషం

(అశ్వని, భరణి, కృత్తిక 1 పా.)

కలసి రాగల కాలం. ప్రయత్నం వృథాకాదు. మిత్రులు ప్రోత్సహించే కార్యాలలో ఫలితం అంతగా కనిపించదు. అనాలోచితంగా కార్యరంగంలోనికి దిగకండి. వ్యాపారాలలో ఫలితం బావుంటుంది. కాని ధనసంబంధంగా ఇతరులతో పేచీలు వస్తాయి. ఉద్యోగానుకూలత, అధికారుల ఆదరణ లభిస్తుంది. రాబడిలో మార్పు కనిపించదు. అవసరములకు లోటు వుండదు. బంధుమిత్రులతో కలసి శుభకార్యాలలో పాల్గొంటారు. సంతతివలన సుఖసంతోషాలు లభిస్తాయి. 23, 24 లలో కార్యసిద్ధి—ధనలాభము.

వృషభం

(కృత్తి.2,3,4 పా., రోహి. మృగ.1,2పా.)

మనశ్శాంతి లేక తలపెట్టిన కార్యాలను సకాలంలో నిర్వహించలేకపోతారు. స్వల్ప అనారోగ్యత యును అందుకు కారణమవుతుంటుంది. సామాజికంగా మర్యాదమన్ననలకు లోటుండదు. సాహితీమార్గంలో అపూర్వ ధనలాభములు సమకూరు చుంటాయి. ఉద్యోగ—వ్యాపారాలలో చెప్పుకోతగ్గ మార్పులు కనుపించవు. కుటుంబ, ఆర్థిక రంగాలలో సామాన్యయిబ్బందులు తప్పవు. 23, 24 లలో యత్నకార్యానుకూలత. బంధుమిత్రుల శుభసంతోషాల కార్యాలలో పాల్గొంటారు.

మిథునం

(మృగ. 3, 4 పా., ఆరు. పున. 1,2,3 పా.)

మాటలలో, వ్రాతలలో, జాగ్రత్త చూపాలి. ఉద్రేకం పెంచే సంఘటనలు కొన్ని జరుగుతవి. నిగ్రహంతో మీ కార్యాలను సాధించుకోవాలి. వంచకులు వస్తే వలలో తగుల్కోవద్దు. ఆరోగ్యం అంత బావుండదు. అశ్రద్ధ తగదు. ఆస్తిని గురించిన వ్యవహారములలో నూతన సమస్యలు నెదుర్కోవలసి వస్తుంది. సమయంలో గొప్పవారి తోడ్పాటు లభించి చిక్కులు తీరుచుంటాయి. ఆలోచన ఉందివచ్చి ఆర్థిక యిబ్బందులు తీరుతవి. ఉద్యోగ వ్యాపారములలో ఇంతకుముందు కనుపిస్తున్న ఆందోళన తొలగి స్పష్టత చిక్కుతుంది. అనుకూలవార్త అంది, లాభదాయకంగా ప్రయాణాలు సాగుతవి.

కర్కాటకం

(పున. 4 పా., పుష్యమి, ఆశ్లే.)

గ్రహానుకూలత ఓ తక్కువ. ఏవిధంగానూ సుఖం కనుపించదు. వ్యావహారిక, రాజకీయరంగాలలో పేచీలధికం. తరచు తగాదాలు రాగల సమయం. మీ అంతరంగిక విషయాలలో మరొకరికి స్థానం యివ్వకండి. ఎవ్వరినీ నమ్మతగ్గ సమయంకాదు. ఆరోగ్యం అంతగా బావుండదు. ఉద్యోగ వ్యాపారాలలో మీ ప్రత్యేక శ్రద్ధవల్ల ప్రయోజనం కనుపించదు. తలవని తలంపుగా ద్రవ్యము లభించి యిబ్బందులు తీరుతవి. బంధు వర్గంలో అనుకూలత తక్కువ. కుటుంబంలో ప్రశాంతత కనుపించదు. పిల్లల ఆరోగ్యం అంత బావుండదు.

సింహం

(మఖ, పుబ్బ, ఉ. ఫ.1 పా.)

యోగ్యప్రదమైన కాలం. ఏ పని తలపెట్టినా ఎదురులేకుండా సాగిపోతుంది. కార్యరంగంలో మీ గొప్పతనం వ్యక్తమగుటచే పదిమందిలో గౌరవం లభిస్తుంది. కొందరు మిత్రులు విలాస వినోద మార్గాలకు దారితీస్తుంటారు. భ్రాంతికి లోనై మోసాలకు గురి కావద్దు. సంగీతసాహిత్యములలో సమర్థతకు తగిన అవకాశములు లభిస్తాయి. ఉద్యోగ వ్యాపారములలో అనుకూలత అభివృద్ధి కనుపిస్తుంది. నూతన నిర్మాణాది శుభకార్యములు సుముఖంగా సాగుతవి. కుటుంబ విషయాలు సుఖప్రదంగా సాగిపోతవి.

కన్య

(ఉ.ఫ. 2, 3, 4 పా., హస్త, చిత్త 1,2 పా.)

ఏదో రూపంలో మిమ్ములను వినియోగించుకొనుజూచువారేకాని, మీకు ఉపయోగపడేవాళ్ళెవ్వరూ కనుపించరు. పరుల కొరకు మీ రెంత శ్రమపడినా తుదకు ఏదో రూపంలో విమర్శలు వస్తూనే వుంటాయి. మోహ మాటములకు పోయిలేనిపోని శ్రమను నెత్తికి తెచ్చుకోవద్దు. ఇంతకుముందు కనుపిస్తున్న చిక్కులు తొలగి ఉద్యోగవ్యాపారములలో స్పష్టత చిక్కుతుంది. మీ ఆలోచన అందివచ్చి ఆర్థిక సమస్యలు తీరుతవి. సాహిత్యమున ముందుకుపోగలుగుతారు. శుభ పుణ్య కార్యాలను గూర్చి విశేషంగా ధనవ్యయమవుతుంది.

తుల

(చిత్త 3,4 పా., స్వాతి, విశా.1,2,3 పా.)

గ్రహస్థితి కొంతవరకు అనుకూలంగానే ఉంటుంది. వ్యావహారిక, ఆర్థిక రంగాలలో ఏర్పడిన చిక్కులు చాలవరకు తీరుతవి. మాతన మార్గాలలో మీ పనులను సాధించుకొని బాధ్యతలనుండి బయటపడుతారు. అన్నివిధాల తోడ్పడగల స్నేహాలు లభిస్తాయి. ఉద్యోగ వ్యాపారాలలో మీ శ్రమకు తగిన ఉపయోగం కనుపిస్తుంది. ధనలాభమున కుపకరించే పనులు సులభంగా కలిసివస్తాయి. వస్తు వాహన సంపద లేర్పడే సమయం. కుటుంబములో శుభ పుణ్య కార్యాలు నెరవేరుతవి. సుఖశాంతులు లభిస్తాయి.

వృశ్చికం

(విశా. 4 పా., అనూరాధ, జ్యేష్ఠ)

మీరు ఏ పని చేస్తున్నా విమర్శించేవారు అనవసర ప్రస్తావనలతో మీ ఉద్రేకం పెంచేవారు కొందరు తటస్థపడతారు. కాని తొందరపడక ఓర్పుతో మీ పనులను సాధించుకోవాలి. ఇంతకుముందు కనుపిస్తున్న అంతరాయములు తొలగి ఉద్యోగవ్యాపారములలో అనుకూలత లభిస్తుంది. తలవని తలంపుగా ద్రవ్యము సమకూరి తొందరలు తీరుతాయి. విజ్ఞానాత్మక విషయాలలో సమర్థతకు తగిన స్థానము, గౌరవము లభిస్తుంది. శుభములు కూడివచ్చి కుటుంబములో సుఖసంతోషాలు లభిస్తాయి.

ధనుస్సు

(మూల, పూషా., ఉషా. 1 పా.)

మీ పనులు మీరు నెరవేర్చుకుంటున్నా, సాటివారిలో అసహనం అధికమవుతుంది. ఏదో రూపంలో మీ అభివృద్ధిమార్గాలకు అవరోధములు కల్పించచూస్తారు. అంతకన్నా వారు చేయు గర్హింది, అందువల్ల జరిగేహాని కనుపించదు. ప్రస్తుతం వారలకు దిగేసమయం కాదు. ఉద్యోగ వ్యాపారాలలో సంబంధములేని కార్యక్రమాలు పైబడుచూ శ్రమ అధికంగా తోస్తుంది. దైవికంగా జరిగే మార్పులు ముందుముందు అనుకూలతకుమార్గములవుచుంటవి. వ్యక్తిత్తో ధనసంబంధమైన చిక్కులను తొలగించుకో గలుగుతారు. పిల్లలకు స్వల్పఅనారోగ్యం సూచిస్తుంది.

మకరం

(ఉషా. 2, 3, 4 పా., శ్రవ., ధని 1, 2 పా.)

ఏ సమస్యా తెగదు, ముడిపడదు. విరామం తప్పదు. కాని మీ శ్రమకు, ఓర్పుకు తగిన ఉపయోగం కనుపిస్తుంది. ముందుముందు అనుకూలతకు మార్గం అవుతుంది. సాహిత్యమున గౌరవంతో బాటు ఆదాయం సమకూరుతుంది. ఉద్యోగ వ్యాపారములలో ప్రస్తుతం చెప్పుకోతగ్గ మార్పు కనుపించదు. ఇతరులను నమ్మి మీ బాధ్యతలను మరువకండి. మిత్రులవలన కార్యసిద్ధి, ధనలాభము, పిత్రార్జితము నష్టపడే యోగం కొందరికి సంభవిస్తుంది. కుటుంబంలోనివారి ఆరోగ్యం అంత బావుండదు. బంధుమిత్రులతో కలసి శుభకార్యాలలో పాల్గొంటారు.

కుంభం

(ధని. 3, 4 పా., శత, పూభా, 1,2,3 పా.)

మీ ఓర్పు,న్యాయబుద్ధి అన్నివిధాలా తోడ్పడి ముందుకు నడిపిస్తుంది. మీ శ్రేయోభివృద్ధికి తోడ్పడగల స్నేహాలు లభిస్తాయి.మధ్యవర్తుల ద్వారా మీ వ్యావహారిక సమస్యలు ఒక దారికి వచ్చి మనశ్శాంతి లభిస్తుంది. ఇతరుల వద్ద నిలిచిపోయిన డబ్బు చేతి కందుతుంది. ఆధ్యాత్మికచింతనతో పుణ్యకార్యాలు చేస్తారు. ఉద్యోగములలో అధికారుల ఆదరణ లభిస్తుంది. ఇతరప్రదేశాలలో మీ వ్యాపారం లాభదాయకంగా కలిసివస్తుంది. కుటుంబములో శుభ సంతోష కార్యాలు నెరవేరుతాయి.

మీనం

(పూభా. 4 పా., ఉభా., రేవతి)

మీ బుద్ధిబలంతో అన్ని రంగాలలోనూ విజయం సాధిస్తారు. వ్యవహారాలలో పరిష్కారం కుదరడంవల్ల మీ కార్యక్రమాలు మరుకుగా కొనసాగుతవి. ధనసంబంధమైన చిక్కులను కొంతవరకు సర్దుబాటుచేసుకోగలుగుతారు. ఉద్యోగవ్యాపారాలలో గౌరవంతో బాటు ఆదాయం వృద్ధి చెందుతుంది. నూతన ప్రయత్నములు అనుకూలిస్తాయి. మిత్రులను గూర్చి తప్పనిసరిగా రాజకీయాలలో పాల్గొనడం, ఆ రూపేణా కొంతశత్రుత్వాన్ని ఎదుర్కోనడం సంభవిస్తుంది. కుటుంబవిషయాలు సుఖప్రదంగా జరిగి పోతుంటాయి. శుభసంతోష కార్యాలు నెరవేరుతాయి.

చర్మ వ్యాధులను పోగొట్టి చర్మమును ఆరోగ్యంగాను, పరిశుద్ధంగాను ఉంచడానికి ఎల్లప్పుడు

చంద్రికా ఆయుర్వేదిక్ టాయిలెట్ సబ్బు

వాడండి. ఇది అసలైన ఆయుర్వేద మూలికలతోను, ఉత్తమమైన శాకాహార నూనెలతోను తయారుచేయబడింది. 'చంద్రిక' శరీర సౌందర్యమును, ముఖవికాసమును పెంపొందించును.

S. V. PRODUCTS,
IRINJALAKUDA (KERALA)

కుర్చీలో కూనిరాగం

(5 వ పేజీ తరువాయి)

టిని కూలంకషంగా పఠించి వాటిలోని విషయానుబట్టి అన్నింటిని ఆరుతరగతులుగా విభజించారు. ఆ విభాగాలను వివరిస్తాను:

(1) మొదటి విభాగంలో గరుడ, అగ్ని నారద పురాణాలుంటాయి. ఇవి ఇంచుమించుగా విజ్ఞాన సర్వస్వాలని చెప్పవచ్చును. సంస్కృత వాఙ్మయంలో లలితకళల గురించి, శాస్త్రాల గురించి బయలుదేరిన ఉద్గ్రంథా లన్నింటిలోంచి ఉదాహరణలు ఈ పురాణాలలో ఉంటాయి. సర్వసాధారణంగా ఉండే పౌరాణికవిషయాలనుగురించి మాత్రమే కాక ఇవి వైద్యం,వ్యాకరణం,నాటకాలంకారం, సంగీతం, జ్యోతిష్యం మొదలైన వాటిగురించి కూడావివిధ విషయాలను చెప్తాయి.

(2) రెండవవర్గంలో పద్మ,స్కంద, భవిష్య పురాణాలున్నాయి. ఇవి ముఖ్యంగా పుణ్యతీర్థాల గురించి, వ్రతాలగురించి చెప్తాయి. ఈ పురాణాలలో మొట్టమొదట ఉండే విషయం గుర్తించ లేనంతగా మారిపోయిందట. సమూలంగా మార్పులు చేసే వివిధ సంస్కర్తలు ఈ పుణ్యం కట్టుకున్నారట.

(3) రెండుసార్లు మార్పు పొందినట్టు — స్పష్టంగా కనిపించే బ్రహ్మపురాణం, భాగవత పురాణం, బ్రహ్మవైవర్త పురాణం ఈ మూడవ వర్గంలో ఉంటాయి. వాటిలోని ముఖ్యాంశం మధ్యన ఉంటుంది. దానికి ముందూ, వెనుకా ఆర్యాచీనులు వాళ్ళచిత్తమొచ్చినవి కలిపారు.

(4) నాలుగవ వర్గంలో చారిత్రక విషయాలను చెప్పే బ్రహ్మాండవాయుఃపురాణాలుంటాయి. వాయుపురాణంలో చాలాభాగం నష్టమైపోయిందట.

(5) పాక్షికదృక్పథంలో ఉండే లింగ,వామన, మార్కండేయ పురాణాలు అయిదవ వర్గంలో చేరుతాయి. "లింగ పురాణం లింగ పూజ గురించి ప్రబోధిస్తుంది. శైవశాఖల సూత్రాలను వామన పురాణం చెప్తుంది, మార్కండేయ పురాణం దేవీమహాత్మ్యాన్ని విశదం చేస్తుంది అని హరప్రసాద్‌శాస్త్రిగారి వివరణ.

(6) కట్టకడపటి వర్గంలో మొట్టమొదట ప్రాచీన పురాణాలు మూడూ చేరుతాయి. ఇవి కూడా తిరగవ్రాయబడినవే. అసలు స్వరూపం అవగాహనచేసుకొనడానికి కష్టపడాలి. ఇవి వరాహ, కూర్మ, మత్స్య పురాణాలు. ఇవి దశావతారాలలోని మూడు అవతారాల గురించి చెప్తాయనుకుంటాం, గాని, ఆ పురాణాలు వాటికే పరిమితమైనవి కావు.

ఈ వర్గీకరణ ప్రకారం ఏ పురాణంలో ఏది ఎక్కువగా ఉంటుందో సులభంగా తెలుస్తుంది. పురాణాల నన్నింటినీ వ్యాసులవారే వ్రాసి తమ శిష్యుడు సూతుడికి చెప్పారని ప్రతీతి. ఇవాళ మనం ఏ తెలుగు ప్రాచీన పద్యకావ్యం తీసినా అందులోని కథను సూతుడు శౌనకాది మహామునులకు చెప్పినట్లే కనబడుతుంది. ధర్మశాస్త్రం ప్రకారం సూతుడనేవాడు బ్రాహ్మణ కాంతకు క్షత్రియుడివల్ల జన్మించిన పుత్రుడనే అర్థమవుతుంది. ప్రతిలోమవివాహంవలన పుట్టినవాడు పవిత్రుడు కాడనీ, అటువంటివాడు పురాణాలు చెప్పడానికి అర్హుడు కాడనీ సూతజన్మం గురించి పురాణాలే ఒక కల్పన చేశాయి. ఆది మాతుడు ప్రథమహోమాగ్నిలోంచి ప్రభవించాడట. సంప్రదాయాన్ని సంరక్షించవని అతడి మీద బాధ్యత పెట్టారు. శ్రీ పుసాల్కర్‌గారు సూతుడు పవిత్రుడైన బ్రాహ్మణుడేగాని బ్రాహ్మణేతరుడు కాదంటారు. అయినా ఇతరులెందరో సూతుణ్ణి ప్రతిలోమవివాహంవల్ల పుట్టినవాడే అని భావిస్తారు.

పురాణాలు పుట్టడానికి కారణాన్ని మన పూర్వులిలా కవితాత్మకంగా చెప్పారు. వేదాలు మొదలైన గొప్పగొప్పవాటిని స్త్రీలు, శూద్రులూ నేర్చుకోకూడదు, వినకూడదు కాబట్టి వాటిలోని విషయాలను సంగ్రహించి పామరులకోసం పురాణాలను రచించారట. అయితే, పురాణాలన్నీ కాంతా సమ్మితాలు కావు. కొన్ని పురాణగాథలు ఈనాటి వాళ్ళకు బూతులబంగలుగా కన్పిస్తాయి. మనం ఎంతో గౌరవంగా ఆరాధించే దేవతలు నీచాతినీచంగా చరించడం, కామోద్రేకులై చెలరేగడం, రాక్షసు లన్న నెపంమీద పుణ్యపురుషులను వంచించడం, ఎక్కువగా పురాణాలలో కనబడతాయి. సాంఘికశాస్త్రదృష్ట్యా సరిగ్గా అర్థం చేసుకోకపోతే పురాణాలు జుగుప్స కూడా కలిగిస్తాయి.

పంచలక్షణాన్ని అనుసరించి ప్రతిపురాణం లోనూ మొదట సర్గ ఉండాలి. అంటే సృష్టిక్రమాన్ని వివరించాలి. మన పూర్వులు 'ఈ ప్రపంచం ఎలా జన్మించింది ?' అని వితర్కించుకొని రకరకాలుగా పూహాగానం చేశారు. కొన్ని సిద్ధాంతాలు ఈనాటి ఆధునిక వైజ్ఞానిక విషయాలకి దగ్గర్లో ఉన్నాయి. కొన్నిమాత్రం విడ్డూరమైన పూహాగానాలే.

సృష్టిక్రమం గురించి మనపూర్వుల జిజ్ఞాస మొదటిసారిగా మనకు ఋగ్వేదంలో కనబడుతుంది. అది పదవమండలంలోనున్న ఏడవ అనువాకంలోని ఆరవ సూక్తమే ,ఇదే పురుషసూక్తమని సుప్రసిద్ధమైనది. దీనిని మన సాహిత్యం బ్రాహ్మణులందరూ 'పెడుక్కో బియ్యానికి ఒకటే మంత్రం' అన్నట్టు తక్కిన మంత్రాలతో కలిపి యాకరువు పెడతారు. ఎవరూ అర్థమడుగరు. అడిగినా పురోహితులు చెప్పరనుకోను.

ఆ సూక్తం ఎంతో గంభీరమైనది. మానవుడి గొప్పతనం, మానవుడిచేతిలో మాధవుడే బలిపశువుగా మారడం అందులో స్పష్టంగా కనబడుతుంది. మనం మానవుడిగా అర్థం చెప్పుకోతగిన విరాట్పురుషుణ్ణి ఈ పురుషసూక్తం వర్ణిస్తుంది. హిందువుల చాతుర్వర్ణాలను ఈ సూక్తమే వివరిస్తుంది. విరాట్పురుషుడి ముఖంలోంచి బ్రాహ్మణుడు, భుజాలనుండి క్షత్రియుడు తొడలనుండి వైశ్యుడు, పాదాలనుంచి శూద్రుడూ జన్మించినట్టు ఈ సూక్తమే చెప్తుంది. దీనినే తరువాతవాళ్ళు ఉపయోగించుకొని వర్ణవ్యవస్థని మేకు బందీ చేసి ఆవేశానే శిలకు దారితీశారు.

ఋగ్వేదంలోని ఈ విరాట్పురుషుడే తరువాత ఇంకో సూక్తంలో విశ్వకర్మగా రూపాంతరం పొందాడు. ఋగ్వేదంలో ఆతడు పురాణాలలో మహత్తర శక్తిస్వరూపుడు. తరువాత పురాణాలలో దేవశిల్పిగా మారిపోయాడు. సృష్టికి మూలకారణమైన ప్రజాపతి కూడా ఋగ్వేదంలో కీర్తి శిక్కినవాడే. అతడు హిరణ్యగర్భుడనే భావం ముందు జనించి క్రమంగా బ్రహ్మాండ మనే దొక

కాకతీయులు...

(5 వ పేజీ తరువాయి)

శ్రీ మద్రేక్కంటి పురవరేశ్వరుండు మల్లిరెడ్డి పరమ సార్వ పురుషోత్తముండై తాంగుల దీపకుండగుటంజేసి తన కులము నిరుపదియొక్క తలవారికి నిరుపదియొక్క గుడ్లెత్తించి త్రికూటంబును దక్షిణ గుడ్లునందున కిహపరార్థప్రదంబులుగా నెత్తించి దేవభోగమునకు దత్తి విడిచి యాచంద్రార్కతారకంబుగా శాసనా రూఢస్తంభంబు నిల్పి అభినవమల్లికార్జునంబు పుణ్యస్థానంబు గావించి పుణ్యశ్లోకుండై పరమ ధర్మపరిపాలనంబు సేసెం. దమయాన్వయంబనాది సిద్ధంబైన జినజైన ధర్మంబునం బ్రిత్తిల్లుచునికింజేసి విమలజ్ఞానంబున నూహించి వివేకవిద్యాధరుండై

"వృ. అమరంగ శైవ వైష్ణవ నిజ(జినా?) రుహ బౌద్ధముల్మైన యుప్పుదు ప్పమయములంబిదగ్గతము వంశయ హేతువు దైవమెల్లనే కనుయని యైక్య భావమున గల్మషదూరుండు మల్లిరెడ్డియ త్యమిత గుణాఢ్యుండియుతులి తాయతనంబులు నిల్పెం బ్రీతితోన్."

ఈ మల్లిరెడ్డి దేసటిరెడ్ల శాఖకు చెందినవాడనీ, మొదటిరుద్రునికాలంలోని వాడే కావచ్చునని యితరశాసనాల్నిబట్టి తెలుస్తోంది. ఈ శాసన వాక్యాల్నిబట్టి చూస్తే, ఆ కాలంలో పాలకులుగా ఉండేవారికి సర్వమత సమన్వయ దృష్టి ఉండేదని స్పష్టంగా తెలియవస్తోంది.

కాకతి గణపతిదేవుడుకూడ మతముల నాదరించడంలో రుద్రుని అడుగుజాడల్లోనే మెలగాడని చెప్పవచ్చు. రుద్రునికాలంలోనే అనుమకొండ రాజధానికి, ఓరుగల్లు శాఖానగరంగా అవతరించినట్లు, రుద్రుడు కూడ స్వయంభూపాద పద్మారాధకుడుగా ఉన్నట్లు అతనిశాసనాన్నిబట్టే తెలుస్తోంది. ఓరుగల్లులో కోటకట్టించడం, స్వయంభూ దేవాలయం కట్టించడం, తనపేర లింగం స్థాపించి ఆలయం నిర్మించడం, గణపతిదేవుడు చేసినట్లు గణపతిదేవుని శాసనాల్నిబట్టి, విద్యానాథుని ప్రతాప రుద్రీయంలోని వాక్యాల్నిబట్టి స్పష్టముగా తెలుస్తోంది. ఇంతేకాదు, ఓరుగల్లు కోటలో విగ్రహాలు పోయినా మిగిలియున్న ఆలయాలన్నీ గణపతిదేవుడు కట్టించినవే. ఆతనితరువాత త్రిలింగ సామ్రాజ్యపాలకులుగా వచ్చిన రుద్రమదేవిగాని, ప్రతాపరుద్రుడు కాని, ఆకోటలో ఏ దేవాలయము కట్టించినట్లు కనబడదు. వినబడదుకూడ. గణపతిదేవుడు నెలకొల్పిన దేవతామూర్తులను ఆరాధిస్తూ పరిపాలనము సాగించినవారే రుద్రమదేవి, ప్రతాపరుద్రుడుకూడ.

గణపతిదేవుడు సామ్రాజ్యాన్ని పెంచడానికి, వివిధజాతులకు మతములకు చెందిన యుద్ధవీరుల నెందరినో పోగుచేసి, వారిని కోటలోనే ఉంచి, వారు వారు కొలిచే దేవతామూర్తులను స్థాపించి ఆలయాలు కట్టించి, తానువిశుద్ధశివభక్తితో స్వయంభూదేవుణ్ణే ఆరాధిస్తూ ఉండేవాడు. రుద్రమదేవి, ప్రతాపరుద్రుడూ కూడ ఆ స్వయంభూదేవుణ్ణే విశేషంగా ఆరాధించేవారని ప్రతాపరుద్రీయం చెబుతోంది.

మన వర్ణమాల...

[5 వ పేజీ తరువాయి]

త్వమాత్ర లక్షణం కలదై గోచరిస్తూ ఉన్నది. బిందువులేకుండా బీజనిష్పత్తి లేదని మంత్రశాస్త్రం చెపుతూవున్నది. బీజమంటే—'బ్రంభిష్యమాణ కార్యస్య గుప్తపూర్వరూపాశ్రయత్వం.' వి జృంభింప బోవు వృక్షాది రూపమయిన కార్యమునకు ముందు గుప్తమయిన రూపంకల పదార్థమన్నమాట (మరిచెట్టునకు విత్తనం వలె అన్నమాట). ఈ మకారమే ప్రాక్ప్రవృత్తికి వచ్చినపుడు అనగా సర్గోన్ముఖమైనపుడు(సృష్టికున్ముఖమైనపుడు)విసర్గగా ఏర్పడుతుంది. ఇందులో సర్గ శబ్దము సృష్టివాచకము. చిత్తు అంటే చైతన్యం—ప్రాణం. అకారాది స్వరాలు కకారాదివ్యంజనాలకు ప్రాణమువోసేవి అందుచేత సర్వప్రాణభూతమయిన బిందువునకు సజాతీయములయిన స్వరాలు అన్నీ ప్రాణములని వాడబడుతూబిందువుసుతములో కలుపుకొన్నాయి. హల్లులకు ప్రాణాలు అనేపేరు ప్రసిద్ధమే.

అయితే యీబిందువును గూడా స్వరాలలో చేర్చుకొంటే స్వరాలకు సాంకర్యం పోతుంది అనే ఆశంక వస్తున్నది. కాని "ఋ—ఌవర్ణయోర్మిథ స్సావర్ణ్యం వాచ్యమ్" అనేవార్తికంచేత, ఋ—ఌకారాలు రెండూ ఒకటై పోవడంవల్ల హ్రస్వస్వరాలలో బిందువుచేరి సాంకర్యమును సిద్ధింపచేస్తున్నది. అట్లైతేబిందువును ఋ,ఌ వర్ణముల తరవాత ఎందుకు పెట్టలేదు?అన్నచో బిందువు సర్వాధికము అని సూచించుటకు వ్యంజనాలలో హకారమును చివర ఉంచినట్లే అచ్చులలో బిందువును చివరఉంచినారు. ఆ పక్షంలో ఉభయ బిందురూపకమయిన విసర్గకు ముందుగా నేల ఉంచినారు? అనే ఆశంక రాగా హ్రస్వస్వరపంక్తి మొదటి దగుటవల్ల ఏకబిందుమాత్రమయిన యీ మాతృకను ద్విబింద్వాత్మకవిసర్గకు ముందుంచుట న్యాయమే అయినది.

ఆ ఈ అ వలె ప్లుతాలను అక్షరమాలలో చేర్చక పోవడానికి కారణమేమి? అన్న, హ్రస్వస్వరాలు అయిదింటికే సాంకర్యంరాగా వానికి అన్నాది ఫలహేతువైన విరాట్ భావం సిద్ధించాలి అకారాది దీర్ఘాలను పంక్తిలో ప్రహించడం జరిగింది. దానివల్ల అక్షరాలు (దశ) పది యేర్పడినవి. "దశాక్షరా విరాట్, విరాట్యైవాన్నాద్యే ప్రతిష్ఠతి" అనే శ్రుతి యీవిషయాన్ని స్పష్టపరుస్తుంది.

అదిగాక ప్లుతములు చేర్చినచో 15 సంఖ్య యేర్పడి ఆసురీగాయత్రి ఛందస్సు అవుతుంది. దాని ఫలితం అపేక్షితంకాదుకనుక దానిని గ్రహించలేదు.

ఇట్లు నారాయణి యక్షరమాలయొక్క వర్గీకరణం జరిగింది.

దీన్నంతనిబట్టి చూస్తే, కాకతీయప్రభువు లందరికీ విశుద్ధమైన శివభక్తి ఉన్నదనీ, సర్వమతసమన్వయదృష్టి ఉన్నదనీ తెలియవస్తుంది. కాని, వా రొకప్పుడు జైనమతం అవలంబించారని కాని, తరువాత వీరశైవం అవలంబించారని కాని అనడం సరిపడని విషయమని ఆంధ్ర పాఠకులకు మనవిచేస్తున్నాను. నా మాటలు ఎంతవరకు పరిపడతాయో కొంచెం సౌహార్దముతో చూడమని ప్రార్థన.

చదరంగం

'డచ్' రక్షణ

1 బ—మ 4 తర్వాత బ—రాశ 4 తో నల్లబలము ప్రారంభించు రక్షణ క్రమాలను 'డచ్' రక్షణపద్ధతి అందురు. శాస్త్రీయంగా, ఇది అంత మంచి పద్ధతి కాదని పలువురి అభిప్రాయం. తన కన్న ప్రత్యర్థి తక్కువవాడనో,లేక నిదానంగా ఆడేవాడని అభిప్రాయం ఉంటే తప్ప, ఈరక్షణ అవలంబించుటం అంతమంచిది కాదేమో. సమబలుంపిద నల్లబలము ఆట ఇరుకులో పడే అవకాశం ఎక్కువ. కాని ఆట గెల్వాల్సిన అవుసరం ఉన్న, ఈరక్షణ ఎంతో ఉపయోగకారి. గడబిడచేసి, రాజువైపు దాడిచేయవచ్చును. సాగినా గెల్వడం లేదా ఓడిపోవడం తథ్యం.

1.	బ—మ 4	బ—రాశ 4
2.	బ—మశ 4	బ—రా 3

ఈ రక్షణలో వచ్చు మొదటి రెండు ఎత్తులు.

ఇప్పుట తెల్లబలము తన క్రమము మార్చవచ్చు. ఈరక్షణను ప్రతిఘటించుటకు, తెల్లబలము మూల శకటు ఏర్పాటు చేయడం మంచిదని చాలామంది అభిప్రాయం. ఆ క్రమాలను వివరిస్తాను:

3.	బ—రాగు 3	గు—రాశ 3
4.	శ—గు 2	శ—గు 5షి
5.	శ—మ 2	శ—రా 2
6.	గు—మశ 3	0—0
7.	గు—శ 3	బ—టు3
8.	0—0	మ—రా 1
9.	మ—శ 2	మ—రా ఏ 4
10.	బ—రా 4	బ—రా 4
11.	మబ×బ	మబ×బ
12.	గు—మ 5	గు×గు
13.	రాబ×గు	శ—శ 3
14.	శ—శ 3	

ఈ క్రమంలో ఆట సమస్థాయిలో నిదానంగా సాగుతుంది. 4. .....శ—గు 5 షి, 5. గు—మ 2 అయిన, తెల్లబలము ఆటలో వెనుకపడును. కావున శ—మ 2 తప్పదు. ఇది ముఖ్యంగా గమనించాల్సి ఉంది.

పై క్రమంలో 6 వ ఎత్తువద్దనుంచి తెల్లబలము తన క్రమము మార్చవచ్చు.

6. మ—గు 3 ......

ఇది గు—మశ 3 కన్న మెరుగని పలువురు అభిప్రాయం.

	......	6. బ—మ 4
7.	గు—రాశ 3	బ—మశ 3
8.	0—0	0—0
9.	శ—గు 4	

ఈ ఎత్తుతో నల్లబలము నల్లశకటును చంపి, నల్లగడులమీద ఆధిక్యత సంపాదించుటకు ప్రయత్నం.

	.....	9. బ—మపి 4
10.	శ×శ	మ×శ
11.	గు—మశ 3	మగు—మ2
12.	మపి—శ 1	

ఈ క్రమంలో కూడా ఆట నిదానంగా జరుగును. కాని తెల్లబలానికి స్వల్పాధిక్యత గలదు.

క్రింద ఇవ్వబడిన ఆటలో ....6. బ—శ 3 తో వచ్చు క్రమం సూచించబడింది.

గేము నెంబరు : 52

1.	బ—మశ 4	బ—రాశ 4
2.	గు—రాశ 3	గు—రాశ 3
3.	బ—రాగు 3	బ—రా 3
4.	శ—గు 2	శ—రా 2
5.	0—0	0—0
6.	గు—మశ 3	బ—శ 3
7.	బ—మ 3	బ—మ 3
8.	బ—రా 4	బ×బ
9.	బ×బ	బ—రా 4
10.	బ—శ 5 (అ)	గు—ఏ 3
11.	బ×బ	శ×బ
12.	శ—రా 3	రా—ఏ 1
13.	మ—ఏ 2	శ—గు 5
14.	బ—రాఏ 3	శ—ఏ 4
15.	రాఏ—మ 1	మ—రా 2
16.	బ—రాగు 4	శ—రాశ 2
17.	గు—ఏ 4	శ—శ 4
18.	గు—శ 5	మ—శ 2
19.	శ—రాశ 1 (ఆ)	బ—రాగు 3
20.	గు—రాగు 3	శ—రా 3
21.	మపి—శ 1	మ—రా 2
22.	శ×శ	గు×శ
23.	బ—గు 4	మగు—మ 2
24.	మ—మ 2	మ—శ 2
25.	ఏ—శ 2	బ—మపి 3
26.	మ—గు 5	మపి—రా 1
27.	మపి—మ 2	ఏ—రా 2
28.	మ—రా 3	ఏ—ఏ1 (ఇ)
29.	గు—ఏ 4	ఏ—రాశ 1
30.	గు—మశ 5 (ఉ)	గు×గు
31.	మ×గు	గు—మ 2
32.	మ—శ 2 (క)	బ—ఏరా 4
33.	బ×బ	బ×బ
34.	గు—శ 5 (చ)	శ×గు
35.	బ×శ	ఏ—గు 1 షి
36.	శ—గు 2	మ—గు 2
37.	బ—శ 3	గు—శ 3
38.	ఏ—మ 8	గు—మ 4
39.	ఏ×ఏషి	మ×ఏ
40.	మ—మ 2	గు—శ 5
41.	రా—ఏ 2	ఏ—రా 2

తెల్లబలము ఓటమి అంగీకరించెను (ట)

నోట్సు

(అ). బ—మశ 4 వేసి, గు—మ శ3 ద్వారా గు—మ5 వల్లబలము వేయకుండా చేయ నానికి ఇది వేయబడింది.

(ఆ). ఇప్పుట వరకు రెండు బలాలు ఒక సమానా క్రమంగా ఆడారు. ఇప్పుట మపి—శ1 వేయాలి. ఈఎత్తు మొదటి పొరపాటు.

(ఇ). లేనిచో సు—ఏ 7 వల్ల తెల్లబలం మంత్రి రంగంలో ఆధిక్యత సంపాదించ గలదు.

(ఉ). శ×ఏబ అయిన 30 బ—రాగు 5,గు—రా1, 31. ఏ—మ 7, ఏ×ఏ, 32. ఏ×ఏ, మ×ఏ 34. గు—గు 6, మ—మ1, 35. గు×ఏ, మ×గు, 36. మ—శ 5, వల్ల తెల్లబలానికి లాభం.

(క). పైచెప్పినట్లు ఇప్పుట మ—ఏ 7 వేయాల్సి ఉంది. ఆటలో ఎత్తు 2 వ పొరపాటు.

(గ). మ—మ 6 వేయాల్సింది. అప్పుడు శ×ఏబ అయిన 33. ఏ×శ, మ×ఏ, 34. మ×ఏ, మ×బషి35. రా—రా1, మ—శ 3షి కన్న మించిలేదు.

(చ). ముందర శ—గు 2 ఎంతో అవసరం. అప్పుడు బ—ఏ 5 అయిన గు—శ 5 వేయాల్సి ఉంది. ఇప్పుడు తెల్ల బలానికి ముఖ్యమైన సెంపో తల్చి వచ్చింది.

(ట). మ—గు 2 తర్వాత ....ఏ×ఏ, 43.మ× బషి, రా—ఏ2, 44. మ×గు, మ—మ, 44. మ—గు 3,మ—మ 3, 44.బ—శ4, ఏ—మ 5 తర్వాత ఆటపోతున్నాడు.

— పి. ఆర్. శాస్త్రి

బాలవిహారం

మనదేశమ్మున కొక జెండా!

(జనగణమనగీతాలాపనలో వాద్యం)

బృంద: మన దేశమ్మున కొక జండా
మన కన్నుల వెన్నెల పండా
మన నేతల డెండముపింగా
మన జీవనమున వెలుగులు నిండా.
శిరులు కురియ జలతారు బాటలా
వరులు మెచ్చనయమ్మైన పథాలా
ధరణివెలుగులో పులకరింపగా
గగనమ్మున విహరించెనల్లదే.
ధర్మబోధలను ధర్మపథమ్ముల
బోధించే రాగోజ్వల నవ
సమీరవిలాసిని సుమనోవర్తిని
సాగెనదే మిన్నంటి వేగముగ.
కాషాయము తెలుపు ఆకుపచ్చయూ
ఆశీస్సులతో మమ్ముల పెంచి
రోషాలా ద్వేషాలా శోకనే
విశాల భావము బోధ సేయుగా.
(మధుర సంగీతం)

యువతి: అదుగో అల్లదిగో
అటు చూడ రాగదే.
వెన్నెల తరగల ఏంచిన
చల్లని నవ్వుల జల్లులు.
కన్నులు కరుణావహములు
మేని కాంతి పూరితమ్ము
మానవమే వేదమ్మై
మనకువెల్గు చూపుచుండే.
జీవితమును కావ్యమ్ముల
వయుగీతుల పల్లవించి
సత్యధర్మ శాంతి త్యాగ
రూపమ్మై వెలుగొందెను.
మంచి మనసు మన కోసం
పెంచెనదే స్వాతంత్ర్యం
వంచకులను పారద్రోలి
వంచనకూ బలిఅయ్యెను.
(విషాదంగా సారంగినాదం)

కవి: భారతి కన్ను నన్నుల విభాసిత
కాంతులు మాసిపోయెనే
ఆరెను భారతీయ ఘన పౌరతి
జ్యోత్స్నలు జారిపోయెనే
జారెను ఆరలేని కటిక్షయలు
భారతి డెందమందునే
పారెను నేల యెండ్లు చింతన
తోడ స్వతంత్ర్య వీక్షై

బృంద: శిరి సంపదలు కలది మా కన్నతల్లి
ధరణిలో మానవులకు మా కల్పవల్లి
కరుణా రసస్నిగ్ధ మా హృదయ సీమ
మరులతో నిండినా మాతృత్వ దేవతా
తన శ్రీలు తనయులకు పాలతో నిచ్చి
తన మాతృ మధురిమలలోన తాపెంచి
మనసులో మంచిని పెంచుకొమ్మనెడి
జనయిత్రి మా తల్లి భారతి యావని.
ధర్మమ్ము సత్యమ్ము సదాశయముల
నిర్మలత్వము శాంతి అహింసా పథము
సద్ధర్మ భావమ్ము విరి పూచినట్టి
వందనమ్మై అలరె మా కన్నతల్లీ.
శిరాణికోన్నత పుణ్యమా జననీ
పాదాల పారణి శరణమ్ము అనిన
పాందులా పాప ప్రభావమ్ములోడా
పరహస్తగత మయా పరితాప మొందె.

కవి: కొందరు పాప చింతనులు
కోరలు సాచిరి విచ్ఛావులై
సుందర పూలతీగెలను
సౌరభముం చిలికించు పూవులన్
అందము చిందు తేవలను
ఆర్యులు సాచిరి చూచినారు ఆ

చందము నేడు నేల పది
జారెనుమిన్నుల వెన్నెలారగా;

వక్త: గడచిన శ్రీ విభవగాథ ఒక మధురామృభూతిగా నెంచి మది పొంగుచూ —
ప్రస్తుత దుర్భర పరపీడిత పరిపాలనా వేదనాపూరిత మానసమ్ముల జారిన ఛీకటితెరలు
మటుమాయమవగ స్ఫజలపూరిత నయనమ్ముల
తోగాద్గదికమ్మైన ఎలుగుతోడ వెలుగుతొన్నుల కొరకుసేసారెడి భారతీయుల నాక్కు
దివ్యవాణి కర్తవ్యముఖులుగా చేసినది.అదిగో
ఆ దివ్యవాణి, భవ్య భారతికి దివ్య నీరాజనపూరిత స్వాతంత్ర్యగీతి సమర్పిస్తున్నది.

బృంద : రండి రారండోయ్ రండి
లెండి లేలెండోయ్ లెండి
డెంపములు . విలిక్కిళ్లునా
వేదనలే మటుమాయమ్ముగా...
పరపీడిత పరిపాలనలో
వరదాయని భారత జనని
పరితపించె దుర్భర నరకం
తిరువెరుగక వేదనచెందే...
కన్నకన్నని కావరంబునా
పాలించే కఠిన రక్కసి
విన్న లేని శ్వేతజాతిమరి
విన్ను వేదనలపాల్జేసే..
నీ రక్తమ్ము సమర్పణ మొనర్
నిరంతరము శాంతినికోరి
దురంతాలు తుదముట్టింపగ
కరంచందు పీడను పదపోరు...
సత్యమయిన ఆగ్రహా మెంచి
నిత్యమైన ధర్మము పెంచి
పుణ్యశాలి నీ జనయిత్రికి
దాస్యమోచనము కలిగించండోయి..

కవి : పిలుపు నీలోన రగిలించె శావవీధి
భావికాలపు మహోజ్వల భాగ్యగీతి
పాడి పులకించవోయ్ భారతీయ
సాగి సాధించవోయి సత్యాంతి పథము

వక్త: వెచ్చనిరక్తం మారని ధర్మం నిర్మల భావం అహింసాపూరం — శాంతి పథానుగమనం — 'రవి అస్తమించని సామ్రాజ్యాలను సాగనంపటం' దాటించి స్వాతంత్ర్యంసాధించాయి. 1947 ఆగస్టు 15 వ తేదీ మల్లెలను మించే చల్లని నవ్వుతెమ్మెరలతో పులకరించిన పూలవానసలో మురిసి పోయే స్వతంత్రావనిని చూసి భారతీయులు ఉత్సవం చేసికొన్నారు. ఆ ఉత్సవం ఒక్కరిదికాదు. ఒకనాటిది కాదు. అందరి యెదదల్లో స్థిరమై నిలిచే మధురానుభూతి.

బృంద : ఉత్సవం మహోత్సవం
స్వతంత్ర దినోత్సవం
సర్వభారతీయుల యెదను
పులకింతలు మొలకెత్తగ...
సిరితెరల విశ్రాంతి
సిరికడలిలోన సాగ
తెలివెన్నెల మరుమల్లెల
మిన్నుల విరి కాయగా...
ముచ్చటయిన మెచ్చుతగిన
మువ్వన్నెపతాక మదె
గగనవీధి గరువమ్ముగా
ఎగురుచుండె దీప్తితో...
ప్రజాహృదయావాసుడు
పూజనీయుడౌ మహర్షి
రాజఘట్ట మందు తాను
నిదురపోయె శాంతిగా...
పంచశీల సూత్రమ్ములు
ఆచరించెదమూ యిలను
వంచనభావమ్ములకూ
పంచనొసంగము నిజమ్ము."
—మధుర సంగీతం —

— వింజమూరి రామమూర్తి
తాడేపల్లివారివీధి, సూర్యారావుపేట,
విజయవాడ -2.

తెనాలిలో బాలవిహారం సభ్యుల సమావేశం

తెనాలి శాలాకాలోని బాలవిహార సభ్యులందరితోను తెనాలిలో సమావేశం జరిపించడానికి సంకల్పించుకొన్నాను. తెనాలి శాలాకాలోని సభ్యులందరు సెప్టెంబర్ రెండవ వారంలో జరుగబోయే ఈసమావేశంలో పాల్గొనగోరుతాను. వివరాలకు "పులిపాటిశాయి" పులిపాటివారి వీధి, రామలింగేశ్వరపేట—తెనాలికి వ్రాసి లేదా కలుసుకొని తెలిసికొనవచ్చు.

సమావేశం సెప్టెంబర్ 9 ఆదివారం జరగవచ్చు.

ఆగస్టు 15న బాలవిహారం అన్నయ్య ఇంటిలో జరిగిన సమావేశంలో ఎన్నికైన స్థానికశాఖపాలకవర్గం ఈ నెల 19వ తేదీ ఆదివారం ఉదయం 9 గంటలకు బాలవిహారం అన్నయ్య ఇంటిలోనే సమావేశమై కార్యక్రమాన్ని చర్చిస్తుంది కనక పాలకవర్గం సభ్యులు సరిగా 9 గంటలకే హాజరు కావాలని స్థానికశాఖ అధ్యక్షురాలు కోరుతున్నది.

ఆగస్టు 15

బాలలూ!ఆగస్టు 15వ తేదీ (బుధవారం)మనకు 15 వ స్వాతంత్ర్య వారి కోత్సవ దినం. ప్రభుత్వ భవనాలేమి, వీధులేమి, శ్లోకాలు బాలలజాతీయ పతాకాలతో, పూలతో, విద్యుద్దీపాలతో మనోహరంగా అలంకరించబడ్డాయి. దేశంలోని ప్రతినగరంలోనూ, పల్లెలోనూ ఏవిధా జాతిమత వర్ణ విచక్షణ లేకుండా ఉదయం ప్రభాతభేరిలు, పతాక ప్రతిష్ఠోత్సవాలు, సభలు, సమావేశాలు జరిగాయి.

వీటన్నింటికి ఒకలక్ష్యముంది. మనదేశం 15 సంవత్సరాలక్రితం—1947 ఆగస్టు 15 న స్వాతంత్ర్యం పొందింది. ఈస్వాతంత్ర్యంకోసం రెండు శతాబ్దాలుగా మనం బ్రిటిష్‌వారితో అహింసాత్మక సమరం సాగించాం. ఎందరెందరికో మనకు అనంతమైన ప్రేమాభిమానాలున్నవి. స్వాతంత్ర్యం మనలో క్రొత్త చైతన్యాన్ని ఉత్తేజాన్ని, స్వతంత్రపౌరులమనే గర్వాన్నీ కలిగించింది. ఈ స్వాతంత్ర్యాన్ని మనకు లభ్యం చెయ్యడానికి కొన్ని వేలమంది తమ అసువులను త్యాగం చేశారు. ఎన్నో తరబడిని కారాగారాలలో క్రుంగి పోయారు. లాఠీ దెబ్బలు తిన్నారు. తమ సర్వస్వాన్ని అర్పించారు. వారికి మనం అపారంగా ఋణపడివున్నామనేవిషయాన్ని ఆగస్టు 15న జ్ఞాపకం చేసికొన్నాం.

ఈసందర్భంలో మనకు బాపూజీ, ప్రధాని శ్రీ నెహ్రూలు గుర్తుకు రావడం సహజం. వీరు మన స్వాతంత్ర్య లబ్ధికి కృషిచేసిన నాయకులు. వీరేకాదు, ఇంకా ఎక్కుమందిని మనం ఈసమయంలో స్మరించాము. లోకమాన్య బాలబాలగంగాధర తిలక్, గోపాలకృష్ణ గోఖలే, దాదాభాయ్‌నౌరోజీ, లాలాలజపతిరాయ్, మోతీలాల్ నెహ్రూ, పండిట్ మాలవ్యా మున్నగువారుకూడా స్వాతంత్ర్యరణాంగణంలో పోరిన యోధులే.

భారత సంస్కృతి వైభవ ప్రాభవాలను ప్రపంచానికి చాటిన గురుదేవుడు టాగూర్‌ను, భారతీయాధ్యాత్మిక ఆదర్శాలపట్ల పాశ్చాత్యులలో చైతన్యాభిమానాలను రేపిన వివేకానందస్వామిని మనం ఆనాడు జోహారు లర్పించాము.

నేటి బాలలు రేపటి భారత పౌరులై ఇంజనీర్లుగా, వైద్యులుగా, విద్యావేత్తలుగా దేశసేవ చెయ్యవచ్చు. అనేక వృత్తులలో తమ మాతృభూమికి సేవచెయ్యడమే మీ ఏకైకలక్ష్యం. తోటి బాలలతో భ్రాతృత్వాన్ని పెంపొందించుకొని విశ్వమానవ సౌభాగ్యానికి కృషి చెయ్యడమే మీ కర్తవ్యం. ఉన్నని మీరు విస్మరించరనే నావిశ్వాసం. —అన్నయ్య

పీపుల్స్ అసోసియేషన్‌లో స్వాతంత్ర్య దినోత్సవం

ఆగస్టు 15 వ విజయవాడ పీపుల్స్ అసోసియేషన్ వద్ద జరిగిన స్వాతంత్ర్యదినోత్సవానికి బాలవిహారం రాష్ట్ర కార్యదర్శి ముళ్ళపూడి సత్యనారాయణ అధ్యక్షతవహించి పతాక వందనం చేసి జాతీయ స్వాతంత్ర్యాన్ని కాపాడుకోవాలని ఉద్బోధించారు. అల్పాహారవిందు జరిగింది.

FREE INDIA WATCH Co.
POST BOX No. 6765 CAL-7.

"కాశ్మీర్ బ్యూటీ" చేనేత చీర రు 8/—లకే పొందండి. రెండు చీరలు రు. 15/— మూడు చీరలు రు 21/— పోస్టేజి ఉచితం. 3 చీరలు కొన్న వారికి ఒక బ్లవ్‌పీస్, ఒక పాకెట్ డైరీ ఉచితంగా యివ్వబడును.

SATISH & CO.
(A.P.V.) Urdu Bazar,
DELHI-6.

బొల్లి చర్మవ్యాధులకు
ప్రత్యేక చికిత్స
కేటలాగు సలహా... ఉచితం.
జి.వి. రెడ్డి & కో రిజి
గోపాలపురం.
తూర్పుగోదావరి జిల్లా.
250 శాస్త్రీయ ఆయుర్వేద ఔషధములు లభించును

28 సం॥ల అనుభవం
అనేకవేల మందికి బాగుచేసినాము
వరి బీజము(బుడ్డ) బోదబుడ్డవ్యాధులకు
ఆపరేషన్ లేకుండా బాగు చెయబడును.
వివరములకు:-
శే అండ్ కో
ఆసుపత్రి, నయాబస్ డిపో వద్ద,
గౌలిగుడా హైద్రాబాదు. ఫోను: 5870.

ఆకర్షణీయమైన
మరొక
సేవింగ్స్ స్కీము
రికరింగ్ డిపాజిట్ స్కీము
ప్రత్యేక లాభములు
★ ప్రతి నెల రు. 5/- లు మొదలు రు 500/ వరకు చెల్లించి మీరు ఒక రికరింగ్ డిపాజిట్ ప్రారంభించవచ్చును
★ ఆటి డిపాజిట్లకు కాల పరిమితులు 12 24, 36 48, 60 నెలలు
★ వాయిదాలు ఆలస్యం అయితే అపరాధం లేదు.
★ చక్రవడ్డీ సౌలభ్యం 4%.
వెంటనే మీ ఖాతా ప్రారంభించి క్రమంతప్పకుండ డబ్బు నిలవచేయండి
వివరములకు మీ సమీపమునగల బ్రాంచీలో విచారించండి
CANARA BANK LIMITED
కెనరా బ్యాంక్ లిమిటెడ్
(స్థాపితము: 1906)
సమగ్రమైన సర్వీసు - [illegible]

పశ్చిమ గోదావరి జిల్లా, నిడదవోలు పంచాయతీ
టెండరు నోటీసు

తే 30—8—1962 తేది సాయంకాలం 4 గంటలవరకు నిడదవోలు పంచాయతీ ఆఫీసు వద్ద పంచాయతీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుగారిచేగాని వారి అధికారము పొందిన ఇతర అధికారిచేగాని యీ క్రింద నుదహరించిన షెడ్యూలులోని (ఏ) పనులు చేయుటకున్నూ (బి) సామాగ్రి సప్లయి చేయుటకున్నూ సీలువేయబడిన టెండర్లు పిలువబడుచున్నవి టెండరు విషయముల యొక్క వివరములు పంచాయతీ ఆఫీసు పనివేళల కాలమందు తెలుసుకొనవచ్చును

నం	పని వివరం	ఎస్టిమేటు మొత్తం	కట్టవలసిన ధరావతు
	ఏ	రూ	రూ
1	1 వ వార్డు హరిదాస్ ఇంటివద్దనుండి రజక వీధివరకు సిమెంటు రోడ్డు	5000—	250—
2	9 వ వార్డు అడ్డగర్లవారి ఇంటివద్దనుండి అయివిల్లివారి యింటివర్కు సిమెంటు రోడ్డు	3800—	190—
3	వారపు మార్కెట్టులో బట్టల షెడ్డు రిపేరు	2000—	100—
4	2 వ వార్డు నెమ్మాళ వారి వీధికి రిట్టైనింగ్ గోడలు	5000—	250—
5	అయివిల్లివారి యింటివద్దనుండి తూరుగోపువారి ఇంటి వర్కు సిమెంటు రోడ్డు	3800—	190—
6	హరిజన పేటలోని రేడియో రూము రిపేరు	2400—	120—
7	2 వ వార్డు సోచిరాజువారి వీధికి మార్గమనుబంధ పోషణ	360—	20—
8	7 వ వార్డు మాతిక రిపేరు	310—	15—
9	1 వ వార్డు జయా టూరింగ్ టాకీస్ రోడ్డు సిమెంటు రోడ్డు	3200—	160—
0	9 వ వార్డు క్రిష్ణయసోపేట రోడ్డు సిమెంటురోడ్డు	5000—	250—
11	10 వ వార్డు వహబ్ సాహెబ్ రోడ్డుకు డ్రయిను	2440—	125—
12	కలాలీం వీధినుండి కె తాతయ్యఇంటివరకు సిమెంటురోడ్డు	4450—	230—
13	2 వ వార్డు కందుకూరి వారి వీధి మెంటలెవెన్సు	7250—	365—
14	మబ్బరాజు పేటలో పబ్లిక్ గ్రవుండు వీధి గ్రావెలింగు	1200—	60—
15	మబ్బరాజు పేటలో కొప్పులవారి వీధి గ్రావెలింగు	820—	40—
16	మబ్బరాజు పేటలో పేర్లివార వీధి గ్రావెలింగు	1100—	55—
17	మబ్బరాజు పేటలో మురపాటివారి వీధి గ్రావెలింగు	790—	40—
18	మబ్బరాజు పేటలో కోవరం వారి వీధి గ్రావెలింగు	760—	40—
19	పంచాయతీ సిబ్బంది తాలూకు స్థలంలో మట్టిరోడ్డు వేయుట	600—	20—
	(బి)	కావలసినసంఖ్య	
1	ఈత యూనకట్టలు 1'—6" డయామీటరు	100	5—
2	కొబ్బరి యీనెలు చీపుళ్ళకు	3మణుగులు	5—
3	దేవదారు పెట్టెల మూతలు 0—9"×0—6"×0—6"	50	10—
4	8 కొమ్ముల గాజు పీపాలు కార్కులతో సహా	1 గ్రోసు	20—
	4 కొమ్ముల గాజు పీపాలు కార్కులతోసహా	1 గ్రోసు	
	8 కొమ్ముల వెడల్పు మూతగల గాజుసీసాలు కార్కులతోసహా	1 గ్రోసు	
	4 కొమ్ముల వెడల్పు మూతగల గాజుసీసాలు కార్కులతోసహా	1 గ్రోసు	
5	నైట్ సాయిలు బిన్ను 1'—3" డయామీటరు 1'—6" ఎత్తు లోపలకు ఎయిర్ టైట్ మూత మట్టుకు సాటర్ అంగుళం యాంగ్‌లర్ ఇరుప్రక్కలా రెండుహుక్కులు 18 గేజి ఇనుప రేకు లోపల వెలుపల ఎరుపు పాల్సిషురంగు	36	50—
6	బకెట్లు —3 గేలన్లు 22 గేజి	36	10—

(సం) యమ్ పుల్లంరాజు,
ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్

అత్తిలి పంచాయతీ
టెండరు నోటీసు

ఈ దిగువ వుదహరించిన అయిటములకుగాను సీలువేయబడిన టెండర్లు తే 25—8—62 తేదీ సాయంత్రం గం 4—00 వరకు అత్తిలి పంచాయతీ ఎగ్జిక్యూటివు ఆఫీసరుగారిచే పంచాయతీ ఆఫీసులో తీసుకొనబడును టెండరుదార్లు నిర్ణీతమైన డిపాజిట్టు చెల్లించి టెండర్లు దాఖలు చేయవలెను వివరములు పంచాయతీ ఆఫీసునుండి తెలుసుకొనవలెను

	పని వివరం	ఎస్టిమేటు	టెండరు డిపాజిట్టు
		రూ	రూ
1	సబ్ రిజిస్ట్రారు ఆఫీసు రోడ్డు స్పెషల్ రిపేర్లు	5000—	250—
2	రామన్నపేటలో కె యన్ రోడ్డు ఆగాయటు లాకూయిత వరకు క్వారీ రబ్బీను రోడ్డు వేయుట	1400—	70—
3	పంచాయతీకి కావలసిన వంటెద్దు చెత్తబండి పెకువుగ్రాతో తయారు చేసి సప్లయిచేయుట.		20—

(సం) వి డి గజపతిరావు
కార్యనిర్వాహక అధికారి

చిత్తూరు ఓటర్లకు శ్రీబ్రహ్మయ్య విజ్ఞాపన
పేదతనంపై యుద్ధం కాంగ్రెసు కర్తవ్యం

చిత్తూరు, ఆగస్టు 17— ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు కార్యవర్గం ఇక్కడ సమావేశమై రాష్ట్ర పరిస్థితులను సమీక్షించినది అధ్యక్షుడు శ్రీ గోటిపాటి బ్రహ్మయ్య సమావేశానంతరం ఈ క్రింది ప్రకటన చేశారు 1947 ఆగస్టు 15న మన దేశానికి సంపూర్ణ స్వాతంత్ర్యం సిద్ధించిన నాడే భవిష్యత్కర్తవ్యం బీదతనంపైన యుద్ధాన్ని చేయుటమేనని మన నాయకుడు శ్రీ జవహర్‌లాల్ నెహ్రూ ప్రకటించారు

ఆ భావాన్నే, ఆవడి కాంగ్రెసు మహాసభలో సామ్యవాద ప్రగతి సమాజ నిర్మాణమే మన లక్ష్యం అని పేర్కొంటూ తీర్మానించారు ఆ విధంగా మనం ఇన్నాళ్ళుగా ఆచరించుతూ ఉన్నాము ఎన్నికల ప్రణాళికలో ఇదే అంశాన్ని పొందుపరిచాము ప్రజలు ఈ లక్ష్యాన్ని మెచ్చి కాంగ్రెసును ఎన్నుకున్నారు ప్రజలు స్వతంత్ర పార్టీని ఎన్నుకోలేదు— అది ఓడిపోయినది

స్వతంత్ర పార్టీ అనుచిత అసత్య ప్రచారాలను వక్రమార్గాన్ని ప్రజలు గర్హించి కాంగ్రెసును ఎన్నుకోవాలని విద్యావంతుడు సౌమ్యుడు అయిన శ్రీ టి ఎన్ విశ్వనాథరెడ్డికే ఓట్లివ్వాలని, పేదరికం మహామారిని పారద్రోలటంలో సహకరించాలనీ కోరుతున్నాను

చిత్తూరు తపాలా ఉద్యోగుల సంఘం
ప్రాంతీయ సమావేశాలు

చిత్తూరు, ఆగస్టు 17—పీలేరు పోస్టాఫీసు ఆవరణలో అఖిలభారత తపాలోద్యోగుల సంఘం చిత్తూరు ప్రాంతీయ సమావేశం పీలేరు హెడ్‌పోస్టుమాస్టర్ శ్రీ చెన్నరాయులు అధ్యక్షతన జరిగినది డివిజనల్ ఆర్గనైజింగ్ కార్యదర్శి శ్రీ సి గంగయ్య హాజరయి ఇ డి ఉద్యోగులకు మూడవ తరగతి ఉద్యోగులకు సంఘ కార్యకలాపాలను వివరించి చెప్పారు అదే రోజు పెనుమూరు పోస్టాఫీసు ఆవరణలో ప్రాంతీయ సంఘం పెనుమూరు పోస్టుమాస్టరు అధ్యక్షతన సమావేశం అయినది చిత్తూరు డివిజనల్ కార్యదర్శి శ్రీ వై వెంకటప్పనాయుడు ఆర్గనైజింగ్ కార్యదర్శి శ్రీ చిన్నసామినాయుడు, కార్యవర్గ సభ్యులు శ్రీ కృష్ణారెడ్డి మొదలగు వారు ప్రసంగించారు ఈ సమావేశానికి ఇ. డి ఉద్యోగులు ఎక్కువగా హాజరయ్యారు

సంఘ కార్యకలాపాలు ఇట్లా సమీక్షించారు: చిత్తూరు జిల్లాలో తపాలోద్యోగుల (మూడవ తరగతి) సంఘం 1960 జూలైలో జరిగిన సమ్మె అనంతరం మరూరు 1961 అక్టోబరు వరకు, సంఘం యొక్క గుర్తింపును ప్రభుత్వం తొలగించిన కారణాన విచ్ఛిన్నంగా ఉండిపోవడం జరిగింది అటుపైన సంఘాలను ప్రభుత్వం గుర్తించిన అనంతరం సంఘం మరల పునర్నిర్మాణం కావడం ప్రారంభించినది మూడవ తరగతి ఉద్యోగులు, ఇ. డి బ్రాంచి పోస్టుమాస్టర్లు డెలివరీ ఏజంట్లు మెయిల్‌క్యారియర్లు రన్నర్లు మొదలగువారు సంఘంలో సభ్యులుగా చేరడం జరుగుతున్నది మార్చిలో రాష్ట్ర కార్యదర్శి శ్రీ టి జయంత్ చిత్తూరుకు వచ్చి సంఘ కార్యక్రమాలు సవివరంగా తెలియజేసినప్పటినుంచీ మామూలు పరిస్థితికి తెచ్చేందుకు కృషి జరిగింది సాధారణంగా సంఘం యొక్క కార్యకలాపాలలో ముఖ్యమైన ఘట్టం ఏమిటంటే కార్యనిర్వాహక సభ్యుల సమస్యల నెరిగి, వాటిని అధికారులు, డివిజన్ స్థాయిలో సూపరింటెండెంటు, రాష్ట్రస్థాయిలో పోస్టుమాస్టర్ జనరల్ అఖిలభారత స్థాయిలో డైరెక్టర్ జనరల్ దృష్టికి తెచ్చి వాటిని పరిష్కరించేందుకు కృషి జరగాలి చిత్తూరుకి డైరెక్టర్ వచ్చినప్పుడు అప్పటి కార్యనిర్వాహకవర్గం వారిని కలుసుకొని సభ్యుల సమస్యలను వారి దృష్టికి తెచ్చినది అటుపైన కార్యనిర్వాహక వర్గం రెండుసార్లు సూపరింటెండెంటుతో నెలసరి సమావేశాలు జరిపారు అచ్చట పరిష్కారంకాని సమస్యలను కొన్నింటిని పోస్టుమాస్టర్ జనరల్ దృష్టికి రాష్ట్ర కార్యదర్శి ద్వారాను, డైరెక్టర్ జనరల్ దృష్టికి తెచ్చేందుకు ప్రయత్నాలు జరుగుతున్నవి

సంఘ నిర్మాణానికి ముఖ్యమైన పరోక్ష విషయం, ఉద్యోగులందరూ సంఘంలో సభ్యులు కావడం ఈ విషయంలో సంఘం కొంచెం వెనుకబడి ఉన్నదని చెప్పక తప్పదు మూడవ తరగతి ఉద్యోగలలో ఇంకా సగభాగం, ఇ డి ఉద్యోగులలో ఇంకా పదింట తొమ్మిది భాగాలు సభ్యులుగా చేరవలసి ఉన్నది అందరిని సభ్యులుగా చేర్పించే నిమిత్తం ప్రయత్నం జరుపుతున్నారు తిరుపతి, కాళహస్తి పుత్తూరు, నగరి గంగాధరనెల్లూరు, పలమనేరు వ[illegible]పల్లి పీలేరు పెనుమూరులలో ఆదివారాలలో సమావేశాలు జరిపి ప్రతి మూడవ తరగతి ఉద్యోగి ఇ డి ఉద్యోగి సంఘంలో సభ్యులుగా చేరవలసిన అవసరాన్ని గురించి సవివరంగా తెలుపడం జరిగింది ఈలాంటి సమావేశాలు ఇంకా మిగత ప్రాంతాలలో జరుగ గలవు చిత్తూరు హెడ్డాఫీసులో సర్వసభ్య సమావేశం జరిపి కొన్ని సమస్యలపై తీర్మానాలు జరిపి అధికారులకు పంపడం జరిగినది

'హైదరాబాదులో చౌక దుకాణాలు మూసివేయరాదు

హైదరాబాదు, ఆగస్టు 16—హైదరాబాదులోని చౌకదుకాణాలను మూసివేయాలని కార్పొరేషన్ స్థాయీ సంఘంవారు తీర్మానించిన ఫలితంగా పట్టణకాంగ్రెసు సంఘం శ్రీ పి రామదేవ్ నాయకత్వాన సమావేశమై తమ ఆందోళనను వ్యక్తపరచింది పట్టణంలోని చౌకదుకాణాలను మూసివేయడం వల్ల భవిష్యత్తులో హెచ్చుఇబ్బందులను ఎదుర్కొనాలని ఆహారధాన్యాల ధరలు విపరీతంగా పెరిగిపోతవని కార్పొరేషన్ స్థాయీసంఘం తీర్మానాలపై తిరిగి పరిశీలన అవసరమని తీర్మానాలు చేశారు

రాయలసీమ అభివృద్ధికి అడ్డుతగిలే పక్షం
స్వతంత్రపార్టీకి ఓట్లు ఇవ్వరాదని శ్రీ సంజీవరెడ్డి విజ్ఞప్తి

ఆంధ్రప్రభ ప్రత్యేక ప్రతినిధి చిత్తూరు, ఆగస్టు 18—

రాయలసీమ అభివృద్ధికి సంబంధించిన తిరుపతి విశ్వవిద్యాలయం, కర్నూలులో రాజధాని ఏర్పాటు మొదలగు ప్రతిపాదనలకు అడుగడుగునా అడ్డుతగులుతూ ప్రకాశం ప్రభుత్వంపై కక్షబూని పడగొట్టడానికి పూనుకొన్న ఆచార్య రంగా వారి పార్టీకి ఓట్లు ఇవ్వరాదని ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి ఒక విజ్ఞప్తి చేశారు

చిత్తూరు పార్లమెంటు నియోజకవర్గంలోని ఉపఎన్నికకై కాంగ్రెసు ప్రచార నిమిత్తం మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ కామరాజనాడారు ఆంధ్ర ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి పలమనేరు, వి కోట కుప్పంలలో జరిగిన బహిరంగసభలలో ఉపన్యసించారు

పలమనేరులో జరిగిన బహిరంగ సభకు శాసన సభ సభ్యుడు శ్రీ కె నంజప్ప అధ్యక్షత వహించారు తాలూకా కాంగ్రెసు ప్రతినిధి శ్రీ యం యం రత్నం ముఖ్యమంత్రులకు స్వాగతం చెప్పారు ఈ సభకు రాష్ట్ర కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ విజయభాస్కరరెడ్డి, మాజీ శాసన సభ్యుడు శ్రీ రత్నసభాపతి జిల్లాపరిషత్తు సభ్యుడు శ్రీ ఆర్ నాదమునిరెడ్డి, శ్రీ నెల్లిపట్ల సుబ్రహ్మణ్యం తదితరులు వచ్చారు

గాంధీజీ ఆశయసిద్ధికై ప్రణాళికలు అనివార్యం

శ్రీ కామరాజనాడార్ ఈ క్రింది విధంగా హితవు చెప్పారు— ఈ పార్లమెంటు ఉపఎన్నికలో కాంగ్రెసు పార్టీకి ఓట్లు ఇవ్వమని అడగటానికి ఇక్కడికి వచ్చాము మనదేశం చాల విశాలమైనది. స్వాతంత్ర్యం తర్వాత కోట్లాది ప్రజానీకపు సంక్షేమాన్ని గురించి మనమే కృషి చేసుకోవలసి వస్తున్నది చాలకాలంగా మనం బానిసత్వంలో వున్నందుకు హెచ్చు ఇబ్బందులు అనుభవిస్తూ వచ్చాము ఇందుకే స్వాతంత్ర్యం కావాలని గాంధీజీ కోరారు గాంధీజీ మునుపు కూడా కాంగ్రెసు సంస్థ దేశస్వాతంత్ర్యానికి పాటుపడుతూ వచ్చింది కానీ అప్పటి నాయకులు ప్రభుత్వంలో కొంత ప్రాధాన్యం కలిగించటంతోటే సంతృప్తి చెందుతూ వచ్చారు అప్పట్లో కాంగ్రెసు సంస్థ దేశ సంక్షేమాన్ని గురించి హెచ్చుగా తీర్మానాలు చేస్తూవుండేది కానీ అవన్నీ ప్రజలకు తెలిసేవి కావు గాంధీజీ కృషి ఫలితంగా కాంగ్రెసు ఆశయాలన్నీ ప్రజలకు అర్థం కాగలిగాయి వారిపై మనం సంపూర్ణ విశ్వాసంవుంచి [illegible] నడవగలిగినందున స్వాతంత్ర్యం సంపాదించగలిగాము ప్రభుత్వంలో ప్రాతినిధ్యంకన్నా సగౌరవమైన స్వాతంత్ర్యం కావాలని గాంధీజీ కోరారు

దేశం బాగుపడి బీదలందరూ సుఖంగా జీవించేందుకు ఆర్థిక, సాంఘిక వైజ్ఞానిక రంగాలలో హెచ్చు అభివృద్ధి సాధించాలి వ్యవసాయం హెచ్చుగా అభివృద్ధి చెందాలి ప్రజలందరికీ అన్ని రకాల సమానవసతులు ఏర్పాటు చేసుకోవాలి ఈ ఆశయ సాధనకే మనం ప్రణాళికలను రూపొందించుకొని అభివృద్ధిపనులు జరిపించుకొంటున్నాము గ్రామాలలో అన్నిరకాల అభివృద్ధిపనులు విరివిగా సాగుతున్నవి నిరుద్యోగ నివారణకు ప్రధానంగా కృషి జరుగుతూ వుంది

దేశంలోని ఖనిజాలన్నీ సద్వినియోగం చేసుకోవటానికి హెచ్చుగా పరిశ్రమలను స్థాపించాలి ఇందుకు కోట్లాది ధనం ఖర్చు చేస్తున్నాము గత 2 ప్రణాళికలలో సాలీనా రూ 1000 కోట్లు ఖర్చుచేశాము ఈ ప్రణాళికలో సాలీనా రూ 2000 కోట్లు ఖర్చు చేస్తున్నాము ఈ డబ్బు అంతా బీదల సంక్షేమానికే ఖర్చు చేయుట జరుగుతూవుంది ఇటువంటి అభివృద్ధి కార్యక్రమాలు స్వతంత్ర పార్టీవారికి గిట్టక కాంగ్రెసు నుంచి కోపంతో బయటికి వెళ్లిపోయారు అభివృద్ధి కార్యక్రమాలపై పన్నులు విధించటం వారికి గిట్టదు స్వరాజ్యం వచ్చింది అంతటితో మౌనంగా వుంటే స్వరాజ్యం సురాజ్యం కాజాలదు పన్నులువేయాలి అభివృద్ధి పనులు జరిపించాలి బీదల సంక్షేమాన్ని గురించి ఇంత బ్రహ్మాండంగా కృషి జరుగుతూంటే పన్నులు విధిస్తున్నామనీ ఎర్రిట్ల రాజ్యమనీ స్వతంత్ర పార్టీవారు దుష్ప్రచారం చేస్తున్నారు బీదలను గురించి ఇంత హంగామా ఎందుకు బీదలు వారంతట వారే బాగుపడగలరు" అని స్వతంత్ర పార్టీ వారు అంటున్నారు "విద్య, డబ్బు నేల" వాటిలో ఏదో ఒకటి అవసరం ఈ మూడింటిలో ఏదో ఒకటి లేనిదే సుఖంగా జీవించలేము ఇందుకే పెద్ద పెద్ద ఆనకట్టలు కట్టిస్తున్నాము బీద అందరూ చదువుకోవటానికి విద్యావసతులు ఏర్పాటు చేశాము రైతు కూలీలందరికీ భూమి లభ్యంకావటానికి భూ సంస్కరణలు ప్రవేశపెట్టాము ఇటువంటి అభివృద్ధి పనులకు స్వతంత్ర పార్టీ వ్యతిరేకిస్తున్నది

దేశంలో అవినీతి పెరిగిందని వీరు అతిశయోక్తులు చెప్పుతున్నారు పాండవులు అక్బర్ అశోకుని కాలంలో కూడా అవినీతి అక్కడక్కడా వుండేది మనదేశం చాలవిశాలమైనదిగా వున్నందున అక్కడొక్కడ అవినీతిపరులు వుండటం సహజమే దానికంతటికీ కాంగ్రెసు ప్రభుత్వం కారణమని ప్రచారం చేయటం ప్రజలను మభ్యపెట్టడానికే వీరు కాంగ్రెసును ఓడించి వేస్తామని కూడా బడాయి చెప్పుకుంటున్నారు ప్రజల ఆర్థిక స్తోమతుకు తగట్టుగానే ప్రభుత్వం పన్నులు విధిస్తున్నది స్వతంత్ర పార్టీ బూటకపు ప్రచారాలకు లోనుకాకుండా కాంగ్రెసు అభ్యర్థిని గెలిపించాలని కోరుతున్నాను

శ్రీ రంగాకు రాయలసీమ ఇబ్బందులు తెలియవు

మద్రాసు ఆంధ్ర ముఖ్యమంత్రులు పలమనేరు గ్రామానికి వచ్చినపుడు తాలూకా కాంగ్రెసు పార్టీ ఆధ్వర్యంలో ఉభయనాయకులను పురవీధులగుండా బ్యాండు, తాళవాయిద్యాలతో పల్లకీలో ఊరేగించారు పలమనేరు సమావేశానికి చుట్టుప్రక్కల గ్రామాలనుంచి ప్రజలు తండోపతండాలుగా వచ్చారు

ఆంధ్ర ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి మాట్లాడుతూ ఈ క్రింది విధంగా అన్నారు —రాయలసీమ అభివృద్ధిని గురించి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతూ వుంది కృష్ణానదిపై కట్టుతున్న నాగార్జునసాగర్ ఆనకట్ట ప్రథమ దశకు రూ 150 కోట్లు ఖర్చు చేశాము ద్వితీయ దశ పనులకు రూ 250 కోట్లు ఖర్చు చేయవలసి వుంది ఈ విధంగా ప్రభుత్వం రాష్ట్ర మొత్తంపైన హెచ్చుగా అభివృద్ధి కార్యక్రమాలు అమలు జరుపటంవల్ల రూ 100 విలువ చేయని భూముల ధరలు రూ 5 వేలవరకూ పెరిగినవి 1 శేరు గింజలు పండని భూములన్నీ సస్యశ్యామలమైనవి చిత్తూరుజిల్లా ప్రాంతం చాల మెట్ట ప్రాంతంగా వున్నందున నదీజలాలు తరలించి, ప్రాజెక్టు కట్టించి వసతులు మృగ్యమై వున్నవి ఈ కారణంగా ప్రతి రైతుకు ఒక బావి వుండాలనీ, ఇతరులపై ఆధారపడకుండా స్వతంత్రించి జీవించే ఆర్థిక స్తోమతు కల్గించాలని ప్రభుత్వ ఆశయం ఈ ఆశయ సిద్ధికై మేము నిరంతరం కృషి చేస్తున్నాము ఈ అభివృద్ధి కృషి యథావిధిగా కొనసాగటానికి పన్నులు వేయాలి దేశంలో పేదరికం నిర్మూలించటానికి ఈ పన్నులన్నీ ధనికులపై వేస్తున్నాము భూమిశిస్తు పెంపు కూడా హెచ్చుగా డెల్టా ప్రాంతం ప్రాజెక్టు ఆయకట్టుదార్లు మాత్రమే చెల్లించవలసి వుంటుంది ఈ మెట్ట ప్రాంతంలోని సన్నకారు రైతులపై శిస్తులు పెంచము ఆచార్య రంగా, వారి పార్టీ, ప్రభుత్వంపై దుష్ప్రచారానికి పూనుకున్నది వేలాది ఎకరాలు కలిగి వీలాటి వ్యయప్రయాసలు లేక, నిరంతరం నీటి పారుదలగల భూములపైన మాత్రమే భూమి శిస్తు పెంచాము రాయలసీమలోని రైతులు అమాయకులనీ వారిని ఏదో విధంగా మభ్యపెట్టవచ్చునీ ఆచార్య రంగాగారు ఇక్కడ పోటీ చేయటానికి తలపెట్టారు ఉదాహరణకు చూడండి చెరకుతోటపై ఎకరానికి రూ 1, చెరకు పంటపై రూ 5 అదనపు శిస్తు మాఫీ చేశాము ఇతర పంటలకు కూడా 8 అణాల నుంచి 6 అణాలకు తగ్గించాము వీలాటి ఖర్చులు లేక ఒక పంట పండే పల్లపు భూములపై రూ 20 శిస్తు విధించాము 2 వ పంట పండితే అదనంగా రూ. 10 చెల్లించమని అంటున్నాము

రైతులపై పన్నులు వేస్తున్నామని రంగాగారు గుంటూరునుంచి ఇక్కడికి వచ్చి ప్రచారం చేయవలసిన అవసరంలేదు. నేను రాయలసీమలోనే పుట్టాను ఇక్కడ సమస్యలన్నీ నాకు బాగా తెలుసు రాయలసీమ రాష్ట్రసీమగా ఉన్నదన్న విషయం రంగాగారు జెప్పనక్కరలేదు వారు డెల్టా ప్రాంతమైన గుంటూరు జిల్లాలో పుట్టారు ఇక్కడ రైతుల స్థితిగతులు వారికి సరిగా తెలియవు బాగా ఎన్నికలకోసం ఇట్లా ఉపన్యాసాలు చేస్తున్నారు భూమిశిస్తు పెంచితే డెల్టా ప్రాంతంవారికే హెచ్చుగా దెబ్బ తగులుతున్నది ఈ కారణంగానే వారి పార్టీ భూమిశిస్తు పెంపుకు వ్యతిరేకిస్తున్నది అక్కడి ప్రాంతం వారిపై పన్నులు విధించి మెట్ట ప్రాంతమైన రాయలసీమకు మేలుచేయు దలపెట్టాము ఈ చర్యలు రంగాకు గిట్టవు "ధనికులపై పన్నులు వేస్తేనేగా బీదల సంక్షేమం?"

ఆచార్య రంగా, వారి పార్టీ రాయలసీమ అభివృద్ధికి అడ్డుతగులుతూనే వస్తూవుంది రాయలసీమలోని ఇబ్బందులను రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలవారికీ ఎరుక చేయుటానికి రాయలసీమలో ఏదో ఒక ప్రాంతంలో రాజధాని ముఖ్య పట్టణాన్ని ఏర్పాటు చేసుకోవాలని మేము చెప్పాము ఈ ప్రాంతం కరువు కాటకాలతో దుర్భరమై వున్నందున, అన్ని ప్రాంతాలవారి దృష్టిని ఆకర్షించి హెచ్చుగా అభివృద్ధి చేసుకోవాలని కృషి చేశారు కీ శే టంగుటూరి ప్రకాశం పంతులు కూడా ఇందుకు ప్రధానంగా కృషి చేశారు ఈ తీర్మానాలను రంగాగారు అతని పార్టీ అడుగడుగునా వ్యతిరేకిస్తూ వచ్చింది

తిరుపతిలో విశ్వవిద్యాలయం పెడితే, రాయలసీమ వాసులందరికీ హెచ్చు విద్యాభివృద్ధి వసతులు కల్పించుకోవచ్చని మా సంకల్పం ప్రస్తుతం తిరుపతిలో అన్నిరకాల కళాశాలలు స్థాపించుకోగలిగాము ఇదొక పెద్ద విద్యాపీఠంగా అభివృద్ధి చెందింది రాయలసీమలో అభివృద్ధిని కాంక్షించే ఈ కృషికి పూనుకున్నాము ఇందుకు ప్రకాశం ప్రభుత్వం శక్తివంచనలేకుండా కృషిచేసి తిరుపతిలో విశ్వవిద్యాలయాన్ని స్థాపించగలిగింది ఈ కార్యక్రమాన్ని కూడా శ్రీ రంగా పార్టీ వ్యతిరేకిస్తూనే వచ్చింది ఏ మంచి పని చేయాలన్నా రంగా వర్గం వ్యతిరేకిస్తూనే వస్తూవుంది ఈ పరిస్థితుల దృష్ట్యా ఆచార్య రంగా రాయలసీమ రైతు నాయకుడనటం అవహాస్యంగా వుంది

స్వతంత్రపార్టీ సర్కారు ప్రాంతంలో చిత్తుచిత్తుగా ఓడిపోయింది స్వతంత్ర పార్టీలోని లోపాలు వారికి బాగా తెలుసు రాయలసీమవాసులు అమాయకులని, డబ్బిచ్చి ఓట్లు కొనవచ్చని రంగాగారు ఇక్కడ పోటీ చేయటానికి తలపెట్టారు రాయలసీమ వాసుల్లో కూడా రాజకీయ చైతన్యం వున్నదని వారు ఓట్లతో సమాధానం చెప్పాలి ఈ ప్రాంతంలో హెచ్చుగా బావులు త్రవ్వించటమే కాకుండా చౌకగా విద్యుచ్ఛక్తి లభ్యం కావటానికి గత 10 సంవత్సరాలుగా తీవ్రంగా కృషి చేస్తున్నాము బీద రైతాంగం బాగుపడాలంటే ధనికులపై కొంత పన్నుల భారం మోపాలి

ఇంతవరకూ కమ్యూనిస్టులు కాంగ్రెసును వ్యతిరేకిస్తూనే వస్తున్నారు కానీ వారు స్వతంత్రపార్టీ లోపాలను గుర్తించి ఇప్పుడు కాంగ్రెసును బలపరుస్తున్నారు స్వతంత్రపార్టీ అధికారంలోనికి వస్తే బీదలందరూ నాశనమౌతారని వారికి తెలుసు ఇంతకన్నా కాంగ్రెసుపై కమ్యూనిస్టులకు వీలాటి ప్రేమ అభిమానం ఏమీగానీ కొత్తగా పుట్టుకరాలేదు

కంట్రోళ్ళు తీసివేయాలని, వ్యక్తి స్వేచ్ఛ కావాలనీ స్వతంత్రపార్టీ అంటున్నది ధనికులు మరీ ధనికులు కావటానికే వారు ఈ విధమైన వాదనలు చేస్తున్నారు. బీదలను బీదలుగానే వుంచి, ధనికులు మరీ ధనికులుగా వుండిపోయే లాగు చేయుటమే ఈ వ్యక్తి స్వేచ్ఛలోని పరమార్థం శ్రీ రంగాగారు ప్రతి ఎన్నికలకు ఒక కొత్తపార్టీ పెట్టుతున్నారు. ఈ విధంగా ఎన్ని పార్టీలు మార్చినా ప్రయోజనం లేకున్నది

కుప్పంలో బహిరంగసభ

కుప్పంలోని మురుగన్ టాకీస్‌లో తాలూకా కాంగ్రెసు సంఘంవారు బహిరంగ సభను ఏర్పాటు చేశారు ఈ సమావేశానికి రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి శ్రీ అద్దూరి బలరామిరెడ్డి కూడా వచ్చారు ముఖ్యమంత్రు లిరువురికీ ఇతర నాయకులకు కుప్పం పంచాయతీ అధ్యక్షుడు శ్రీ ఆర్ వి మనెప్ప, సమితి అధ్యక్షుడు శ్రీ డి వెంకటేశం పూలమాలలు సమర్పించారు మాజీ శాసనసభ్యుడు శ్రీ డి రామబ్రహ్మం స్వాగతం చెప్పారు ఈ ప్రాంత ప్రజలకు కాంగ్రెసుపార్టీ పట్ల హెచ్చు అభిమానంవున్నా ఇటీవల సెటిల్మెంటు ఉద్యోగులు కొన్ని అక్రమాలకు పూనుకొన్నారనీ, 50 సంవత్సరాల అనుభవంగల భూములను కూడా అనాధీనంగా మార్చారనీ, ఈ విషయమై ఈ అక్రమాల విచారణకు ఒక సీనియర్ తహసీల్దారును నియమించాలని మద్రాసు, ఆంధ్ర ప్రాంత రస్తాగావున్న పట్టాపారు రోడ్డును పూర్తి చేయించాలని కోరారు

సెటిల్‌మెంటు అవకతవకలను గురించి జిల్లా కలెక్టరు దృష్టికి తీసుకొనివచ్చి తగు విధంగా న్యాయం కలుగజేస్తానని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు శ్రీ డి రామబ్రహ్మం వందన సమర్పణ చేశారు.

ఆకాశవాణి ఆకస్మిక ప్రకటన
ప్రజల వితరణ

బొంబాయి ఆగస్టు 18—ఆకాశవాణి చరిత్రలో మొట మొదటిసారిగా ఒక యువకుని ప్రాణాలను రక్షించడానికి రక్తదానం చేయుమని ఒక విజ్ఞప్తి జరిగింది దీని ప్రభావం వెంటనే కనిపించింది దాదాపు 60 మంది సెంట్ జార్జి ఆసుపత్రిలో రక్తదానాన్ని గ్రహించే విభాగానికి పరుగెత్తారు వీరిలో పదహారేళ్ల అందుడు కూడా ఉన్నారు ఆకాశవాణి విజ్ఞప్తి వినగానే రక్తదానం చేయడానికి ఇలను ఆతృతగా పరిగెత్తారు ఒక అమ్మాయి గుండెచికిత్సకు దాదాపు 300 ఘన సెంటీమీటర్ల రక్తం కావాలి రేపు చికిత్స జరగవలసి ఉంది రక్తదాతలను వెంటనే కలవడం సాధ్యపడక ఆసుపత్రి అధికారులు ప్రకటనకై ఆకాశవాణిని అర్థించగా, ఆకాశవాణి అధికారులు వెంటనే అంగీకరించారు

విజయవాడ నుండి వివిధ భారతి
రేడియో కార్యక్రమాలు పలుకేంద్రాలకు విస్తరణ

విజయవాడ, ఆగస్టు 17— ప్రజాదరణ చూరగొన్న వివిధ భారతి కార్యక్రమాలు విజయవాడ, బెంగుళూరులనుండి ఆదివారం మొదలు మీడియంవేవ్ ద్వారా ప్రసారములు సాగిస్తారు అఖిల భారతి రేడియో విస్తృత కార్యక్రమాలు అనుసరించి యీ రెండు స్టేషన్లలోగాక వివిధ భారతి కార్యక్రమాలు కటకం, ఇండోరు, జయపూరు కలకత్తా స్టేషన్లనుండి కూడా ప్రసారం చేస్తారు

వివిధ భారతి కార్యక్రమం 1957 అక్టోబరులో మొదట ప్రారంభించారు ఇంతవరకు ఢిల్లీ బొంబాయి, మద్రాసులనుండి మాత్రమే యీ కార్యక్రమం ప్రసారం అవుతూ వచ్చింది

తొలుత విజయవాడ స్టేషను యీ కార్యక్రమాన్ని అన్ని పని రోజుల్లో ఉదయం 7 నుండి 9 గం 11 నుండి 12 గం మధ్యాహ్నం 2 నుండి 3 గం ఆదివారాలు యింకా ముఖ్య పండుగ రోజుల్లో ఉదయం 7 నుండి 9 10—15 నుండి 12 గం మధ్యాహ్నం 3 నుండి 3—30 గం వరకు ప్రసారం చేస్తుంది

కేంద్ర ప్రచార ప్రసార శాఖామంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డి ఆగస్టు 19 వ తేదీ ఉదయం 9 గం ఏ. ఐ ఆర్ భవనంలో యీ ప్రసార ప్రారంభోత్సవం జరుపుతారు

రాజ్యసభలో సరిహద్దు చర్చ

ఢిల్లీ, ఆగస్టు 17—ప్రత్యేకంగా లడక్ పరిస్థితిని దృష్టిలో పెట్టుకొని రాజసభలో యీ నెల 22 తేదీ చైనా భారత సరిహద్దు తగాదాపై చర్చ జరుగుతుందని తెలుస్తున్నది ప్రధాని నెహ్రూ ప్రతిపాదనపై యీ చర్చ జరుగుతుంటది

గోదావరి నీటిమట్టం పెంపు

రాజమండ్రి ఆగస్టు 17—గత 24 గంటలలో గోదావరి నది నీటిమట్టం వరదలవల్ల 1 అడుగు పెరిగింది ధవళేశ్వరం ఆనకట్టవద్ద నీటిమట్టం 14.5 అడుగులుగా వున్నది ఈ రైల్వే వంతెనపై రైలు బండ్లు 10 మైళ్లకన్నా హెచ్చువేగంగా పోరాదని ఆంక్షలు విధించటం జరిగింది ఏదిలో 25 పశువులు కొట్టుకొనిపోతుండగా రక్షణ నావలో వెళ్లి గట్టుకు తీసుకువచ్చారని ఇక్కడికి వచ్చిన వార్తలబట్టి తెలుస్తున్నది

రేడియో

(సోమవారం, ఆగస్టు 20)

తెలుగులో వార్తలు: ఉదయం 7 మధ్యాహ్నం 1-50 సాయంత్రం 7 గం

ఆంగ్లములో వార్తలు: ఉదయం 8 మధ్యాహ్నం 1-30 సాయంత్రం 9 గం

హైదరాబాద్ (ఎ)

405.4 మీటర్లలో ఉదయం: 6—30 సుప్రభాత్, 6—35 భక్తిరంజని శివస్తోత్రం చంద్రశేఖరాష్టకం 6—55 కార్యక్రమ వివరణ, 7—00 తె వా 7—15 సంగీత శిక్షణ (విజయవాడనుండి రిలే) 7—30 శ్యామలాదేవి ఖయాల్, 8—00 ఆం వా 8—15 హిం వా, 8—30 హిందూస్థానీ సంగీత శిక్షణ రాగ జైజైవంతి మధ్యాహ్నం 11—40 మాధ్యమిక పాఠశాలలకు) విజయవాడనుండి రిలే) 12—10 మాధ్యమిక పాఠశాలలకు (ఉర్దూ), 12—30 కార్మికుల కార్యక్రమం (విజయవాడనుండి రిలే), 1—00 ఇందిరామణి 1—30 లయవిత్రం, 1—50 తె వా 2—10 ఉర్దూలో వార్తలు, సాయంత్రం 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు 6—15 హిందీలో కదంబ కార్యక్రమం 7—00 తె వా, 7—15 సాజ్—ఒ—సాజ్ శె ఎమ్ బేగ్, 7—30 విజయవాడ వలె 9—00 ఆం వా 9—15 ఉర్దూలో వార్తలు, 9—30 భగ్నహృదయం 'అంబ' నాటిక (విజయవాడనుండి రిలే) 10—30వాతావరణ సూచన, ప్రసారసమాప్తి

హైదరాబాద్ (బి)

60.12 మీటర్లలో మధ్యాహ్నం 12—10 శ్లోకాలు చెంబై వైద్యనాథ భాగవతర్, 2—00 వాతావరణ సూచన ఇందిరామణి, సాయంత్రం 6—15 గ్రామస్థుల కార్యక్రమం, 7—00 తె వా 7—15 గ్రామస్థుల కార్యక్రమం 9—15 రవీంద్ర సంగీత్ 10—30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి

విజయవాడ

357.1 మీటర్లలో ఉదయం 6—30 శుభోదయం, 6—35 భక్తిరంజని (హైదరాబాద్‌నుండి రిలే), 6—55 ప్రసార తరంగిణి 7—00 తె వా, 7—15 సంగీత శిక్షణ, 7—30 హైదరాబాద్‌వలె, 8—00 ఆం వా, 8—15 హిం వా, మధ్యాహ్నం: 11—30 రాష్ట్రగానం, 12—10 లలిత సంగీతం 12—30 కార్మికుల కార్యక్రమం 1—00 మంచిరాజు సత్యనారాయణమూర్తి 1—30 భజన్ 1—50 తె వా, 2—00 వాతావరణ సూచన సాయంత్రం 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—15 గ్రామస్థుల కార్యక్రమం, 7—00 తె వా, 7—15 గ్రామస్థుల కార్యక్రమం 7—30 అయ్యగారి సోమేశ్వరరావు వీణ యెల్లా సోమన్న మృదంగం, 9—00 ఆం వా 9—25 విరామ సంగీతం, 9—30 భగ్నహృదయం 'అంబ' నాటిక నిర్వహణ బందా కనకలింగేశ్వరరావు, 10—30 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి

మద్రాసు (ఎ)

416.7 మీటర్లలో ఉదయం 6—45 మంగళగానం, 7—00 వాద్య సంగీతం 7—30 కోయంబత్తూర్ ఎస్ రాజలక్ష్మి 8—00 మధురగీతం మధ్యాహ్నం 12—30 మాధ్యమిక పాఠశాలలకు, 1—30 గానమంజరి, 1—40 హిం వా 1—50 గీతమంజరి 2—40 వాతావరణ సూచన సాయంత్రం 5—30 పునీతాంబాళ్ మందరరాజన్: వీణ 7—30 విశ్వవిద్యాలయాలకు)తిరుచ్చినుండి రిలే) 8—00 మన్నార్‌గుడి ఎస్ నాగరాజన్ 8—30 వి వేదనాయకి, 9—00 కదంబం 9—15 కుచ్‌యహాస్ కుచ్‌వహాస్ మాగజైన్ కార్యక్రమం (హిందీ), 9—30 దేవకోట ఎ నారాయణ అయ్యంగార్ వీణ, దేవకోట ఎస్ వేదవల్లి వీణ కుంభకోణం కృష్ణన్ మృదంగం, 10—30 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి

మద్రాసు (బి)

211.3 మీటర్లలో ఉదయం 7—00 తె వా 7—15 వాద్య గోష్ఠి, 8—00 ఆం వా మధ్యాహ్నం: 1—00 కదంబం 1—30 ఆం వా, 1—40 గీతమంజరి 1—50 తె వా, 2—00 మధురగీతం సాయంత్రం: 5—30 పాశ్చాత్య సంగీతం, 5—50 స్థానిక ప్రకటనలు వాణిజ్యవార్తలు (ఆంగ్లం), 6—00 ఆం వా, 6—35 ఎస్ వి కృష్ణమూర్తి, 7—00 తె వా, 7—15 కలాధార్ కృతులు శె ఎస్ వెంకటరామన్ 8 00 శ్రోతలు కోరినపాటలు, 9 00 ఆం వా 9—15 రేడియో నాటక గీతాలు 9—30 భగ్నహృదయం 'అంబ నాటిక (విజయవాడనుండి రిలే) 10—30 ప్రసార సమాప్తి

మద్రాసు (సి)

193.5 మీటర్లలో వివిధభారతి (రిలే)

హరిజన గిరిజనులకు హామీలు
శ్రీ దాతార్ వివరణ

ఢిల్లీ ఆగస్టు 17—దేశీయాంగ శాఖ సహాయమంత్రి శ్రీ బి యన్ దాతార్ నిన్న లోక్‌సభలో హరిజన గిరిజనులకు రాజ్యాంగ పూర్వకంగా యిచ్చిన హామీలను సమర్థిస్తూ అవి ఎప్పుడు రద్దు అయ్యేది చెప్పడం సాధ్యంకాదని అన్నారు

1960—61 సంవత్సరానికి కేంద్రప్రభుత్వ సిబ్బంది ఎన్నిక సంఘ నివేదికపై చర్చకు శ్రీ దాతార్ సమాధానమిస్తూ వెనుకబడినవర్గాల వారికి ప్రభుత్వోద్యోగాలలో కేటాయింపులు ఇతర సౌకర్యాలు చాల ఉపయోగకరమైనవని చెప్పారు

అంతకుముందు కాంగ్రెస్ సభ్యుడు శ్రీ హెచ్ సి మాథూర్ మాట్లాడుతూ రాష్ట్రపతి ఉపరాష్ట్రపతి సిబ్బందిని కూడా కేంద్ర ప్రభుత్వ సిబ్బంది ఎన్నిక సంఘం ద్వారా నియమించాలని కోరారు.

కావలెను
"GIRNARSON SHAWLS కు ఏజంట్లు కావలెను ప్రీటరీవరకు వ్రాయండి జాబులు ఇంగ్లీషులో వ్రాయవలెను
GIRNARSON KNITTING WORKS
Ludhiana

ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమీషన్

అడ్వర్టైజ్‌మెంటు నం (8)

1962—63

APPOINTMENT TO THE POSTS IN THE MINISTERIAL SERVICE IN THE OFFICES OF THE AGENCY TRACTS IN THE EAST GODAVARI WEST GODAVARI SRIKAKULAM, VISAKHAPATNAM ADILABAD KARIMNAGAR KHAMMAM MAHBOOBNAGAR NALGONDA AND WARANGAL DISTRICTS OF CANDIDATES BELONGING TO ABORIGINAL TRIBES IN THE ANDHRA AND SCHEDULED TRIBES IN TELANGANA AREAS

ఆంధ్ర డిస్ట్రిక్ట్సు ఏజన్సీ ప్రాంతాలలోని ఆదిమ తెగలనుండి తెలంగాణా డిస్ట్రిక్ట్సు ఏజన్సీ ప్రాంతాలలోని షెడ్యూల్డు తెగలనుండి పైన తెలిపిన ప్రకారం, దరఖాస్తులు కోరబడుచున్నవి వ్రాత పరీక్షగాని, నోటి పరీక్షగాని లేకుండ రిక్రూటుమెంటు జరుగును

2 స్త్రీలు కూడ దరఖాస్తులు పెట్టుకొనవచ్చును

3 వయస్సు 1—7—62 నాటికి, అభ్యర్థులు 18 సం లు దాటి వుండవలెను అనగా 1—7—44 ముందు జన్మించి వుండవలెను

(2) (ఏ) ముల్కీసర్టిఫికెట్టు లేని పక్షంలో 1—7—62 నాటికి వయస్సు 30 సం మించి వుండకూడదు అనగా 2—7—32 గాని, తరువాతగాని జన్మించి వుండవలెను

(బి) ముల్కీసర్టిఫికెట్టు కలిగివున్న పక్షంలో 35 సం లు దాటి వుండకూడదు అనగా 2—7—1927 గాని, తరువాతగాని జన్మించి వుండవలెను

నోటు 1 కనీస సర్వసాధారణ విద్యార్హత కంటె హెచ్చుగా సర్వసాధారణ విద్యార్హత కలిగి వుండి, నియామకమునకు అన్యథా అర్హత కలిగి వున్నయెడల, నియామకమునకు విఘ్నయింత బడినపై వయ పరిమితి వర్తించదు

(2) రెగ్యులర్‌గా స్టేట్ గవర్నమెంటు సర్వీసులో యిదివరకే నియమింపబడివున్న యెడల, స్టేటు గవర్నమెంటులో రెగ్యులర్ సర్వీసు చేసినంత కాలము గరిష్ఠ వయ పరిమితి నిర్ణయము నిమిత్తం గరిష్ఠప్రమాణం మూడు సంవత్సరముల వరకు తమ వయస్సులో నుంచి మినహాయింపబడవచ్చును.

4 విద్యార్హత

(ఏ) క్లార్కుగా నియామకమునకు, ఎస్ ఎస్ ఎల్ సి గాని హెచ్ ఎస్ సి గాని హెచ్ ఎస్ ఎల్ సి పబ్లిక్ పరీక్షగాని లేదా హైయ్యర్ సెకండరీ, మల్టిపర్పస్ స్కూలులో 11 వ తరగతిగాని లేదా పై పరీక్షలకు సమానమైన ఏపరీక్షగాని ప్యాసై ఒక్కొక్కసబ్జక్టుకు లో20% కంటె తక్కువ మార్కులు సంపాదించి వుండకూడదు ఈ అర్హతలతోపాటు సెక్యూరిటీ డిపాజిట్టు చేయవలసిన ఉద్యోగమునకు దరఖాస్తు పెట్టుకొనువారు తగినంత సెక్యూరిటీ సొమ్ము డిపాజిట్టు చేయగలిగి వుండవలెను

(బి) టైపిస్టులుగా నియామకమునకు: పై (ఏ) క్లాజులో తెలిపిన విద్యార్హతతోపాటు టైపురైటింగులో గవర్నమెంటు టెక్నికల్ పరీక్షలో హైయ్యర్‌గ్రేడు ప్యాసై వుండవలెను. పై (ఏ) లో తెలిపిన విద్యార్హత లేనివారు కూడ అర్హులే హైయ్యర్‌గ్రేడు అర్హతలుగల అభ్యర్థులు లభ్యముకానిచో, 1—1—1933 తరువాత జరిగిన పరీక్షలో లోయర్‌గ్రేడు ప్యాసైన అభ్యర్థులు రిక్రూటు చేసుకొనబడుదురు

5 యుద్ధం సర్వీసు అభ్యర్థులు (ఐ ఎన్ ఏ వారుకూడ) మాజీ బర్మా గవర్నమెంటు ఉద్యోగులు రక్షణశాఖ నుంచి డిశ్చార్జి అయిన సివిలియన్ ఉద్యోగులు పైన తెలిపిన ఆదిమతెగలకు, షెడ్యూల్డు తెగలకు చెందినవారైనచో వారికి వయస్సులో కొంత సౌకర్యం చూపబడును. ఆర్మీ, నేవీ ఎయిర్‌ఫోర్సు నుండి డీమోబిలైజ్ చేయబడి పై ఆదిమతెగలకు, షెడ్యూల్డు తెగలకు చెందిన వారికి విద్యార్హతలోను, వయః పరిమితిలోను కొంత సౌకర్యము చూపబడును

6 దరఖాస్తులు కమీషన్ ఆఫీసులో 17—9—62 వరకు తీసుకొనబడును

పూర్తి వివరములు, దరఖాస్తు ఫారము 'హైదరాబాద్—దక్కన్, ఆంధ్రప్రదేశ్ పబ్లిక్‌సర్వీస్ కమిషన్ సెక్రటరీ' నుంచి పొందవచ్చును ఇందుకుగాను ఉద్యోగంపేరు తెలుపుతూ, లిఖితపూర్వకముగా రిక్విజిషన్ పంపి స్వంత అడ్రసు వ్రాసి, తగినంత పోస్టేజి అంటించిన కవరున్ను, ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ సెక్రటరీకి చెల్లింపబడేటట్టు 50 న పైసలకు ట్రెజరీ రసీదున్నా లేదా క్రాసుచేసిన ఇండియన్‌పోస్టల్ ఆర్డరున్నా జతపరచి పంపవలెను. ట్రెజరీ రసీదు విషయంలో సదరు సొమ్ము గవర్నమెంటు ట్రెజరీలోగాని, రిజర్వుబ్యాంక్ ఆఫ్ ఇండియాలోగాని, ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్ జమలో XXI Miscellaneous Departments-(a) Fee for Application form-Andhra Pradesh Public Service Commission హెడ్ క్రింద చెల్లించవలెను

ఆంధ్రప్రదేశ్ స్టేట్ వెలుపల నీ ట్రెజరీలో అయినా సొమ్ము చెల్లించినచో చలాను పై భాగము కుడిమూల బాగా కనపడేటట్టు ఎర్ర సిరాలో 'ఆంధ్రప్రదేశ్ స్టేట్" అనే మాటలు వ్రాయవలెను

షరా —పోస్టలుఆర్డర్లు లేదా ట్రెజరీరసీదుల బదులు కమీషన్ ఆఫీసులో మనీ ఆర్డర్లుగాని, నగదుగాని అంగీకరింపబడవు స్టాంపు అంటించిన కవరున్ను ట్రెజరీ రసీదున్నా లేదా పోస్టల్ ఆర్డరున్నా జతపరచకుండా పంపే రిక్విజిషను గమనింపబడదు

భారత్ సేవక్ సమాజ్

ప్రజలు సహకరించాలి అని శ్రీ సుబ్బారావు విజ్ఞప్తి

హిందూపురం, ఆగస్టు 14—రాయలసీమ భారత సేవక్ సమాజ్ సమావేశకర్త శ్రీ కల్లూరి సుబ్బారావు ఇట్లా వ్రాస్తున్నారు:—నిద్రాణమై యున్న ప్రజల చైతన్యశక్తిని ప్రజ్వరింపజేసి దేశమును సర్వతోముఖాభివృద్ధిని చెందునట్లు సహాయ, సహకారముల కెక్కువ యవకాశము లను కల్పించి, ప్రజలయందు, శాంతియుయ, సహజీవన సిద్ధాంత భావములను పెంపొంద జేయుటకుగాను దేశ రాజకీయ స్వాతంత్ర్యానంతరము లోక సేవా సంస్థవంటి సంస్థను నిర్మించవలెనని మహాత్మా గాంధీ తలపెట్టినారు. వారి మరణానంతరము వారి రాజకీయ వారసులగు శ్రీ జవాహర్‌లాల్ నెహ్రూ అధ్యక్షతన 12 ఆగస్టు 1952 న భారత్ సేవక్ సమాజ్ సంస్థ వెలసింది.

ఏ ప్రజోపయోగ యుద్యమములైనను ప్రజల సహాయ సహకార సానుభూతులను సంపూర్ణముగ చూరగొనకున్నచో ప్రభుత్వము ఎంతటి యొత్తిడిని ప్రజలపై దెచ్చినను ఆట్టి యుద్యమము విజయవంతముగాక యనుకొన్నంత మేలు ప్రజలకు చేకూర్చ జాలదను సత్యసత్యము యను భవ పూర్వకముగ తెలియవచ్చినది. అదియునుగాక ప్రజలు తమ శక్తిసామర్థ్యములను సంఘటితపరచుకొని అన్నిటికిని ప్రభుత్వముపై ఆధారపడక తమ తమ ప్రాంతము ల ప్రజాభివృద్ధికరము లగు ఉమ్మడి కార్యములను ఐచ్ఛికముగ తా మెంతవరకు నెరవేర్చుటకు వీలగునో అంతవరకు నెరవేర్చి మిగులు దానికి ప్రభుత్వము వారి సాయము వర్థించుట ప్రజా ప్రభుత్వముపందలి ప్రజల కనీస ధర్మమనుట యందు వెరెగిన విషయమే. ఆటుగాక చీటికి మాటికి, చేతనైన దానికి, చేతగాని దానికి కూడ ప్రభుత్వముపై నాధారపడుట ప్రజలు తమ స్వశక్తిని తామే కించపరచుకొనుటయగును. ప్రజల సంపూర్ణ సహకార సానుభూతులు లేని ఎడల ఎన్ని కార్యక్రమములను మాత్రము ప్రభుత్వము సక్రమముగ నెరవేర్చగలదు?

ప్రజలను నిరాశజన పరిస్థితిమండి తొలగించి తమ వ్యక్తిని గుర్తించునట్లుచేసి జీవిత మందలి యన్ని రంగములలోను యితరుల ప్రసక్తి లేకనే తమ యుమ్మడి కార్యక్రమములను తా మెంతవరకు నెరవేర్చుకొనగలుగుటకు వీలగునో యట్టి విజ్ఞానమును జనబాహుళ్యమునందు ప్రచార మొనర్చి, ప్రజలను నీతిమంతులుగను, పరోపకారులుగను, స్వశక్తిపై నాధారపడువారుగను, దైవభక్తి పరులుగను నొనర్చునట్టి ముఖ్యోద్దేశము చేతనే భారత్ సేవక్ సమాజము స్థాపింపబడినది. ఈ సేవా సమాజ అనుబంధ సంఘము లకు ప్రభుత్వోద్యోగులు మనఃపూర్వకముగ తమ శక్తికి మీరిన సహకార మొనర్చ నెడల దేశాభివృద్ధి సులభతరమగు ననుట సత్యదూరము కాదు.

భారత్ సేవక్ సమాజము, ప్రజలు స్వయం సహాయ మొనర్చుకొనుచు నవభారత నిర్మాణము కొరకు ప్రభుత్వము చేయుచుండు సకల కార్యములకు ఐచ్ఛికముగ తమ తోడ్పాటు నందజేయు వట్టి యొక గొప్ప ప్రజోద్యమము. ఈ సంస్థ యొక్క ఉద్దేశములు, తత్త్వము ఏమనగా:

ఉద్దేశములు: (1) భారత ప్రజానీకానికి స్వచ్ఛందసేవ చేయుటకు అవకాశము కల్పించుట. (2) దేశముయొక్క ఆర్థిక స్థితిని అభివృద్ధిపరచుటకు అన్ని విధముల కృషిచేయుట. (3) ఆధునికతులైన ప్రజానీకముయొక్క సాంఘిక వ్యవస్థను బాగుపరచి వారి కష్టములను నివారించుట. (4) ప్రజల విరామ సమయమును మరియు శక్తిని, ఆర్థిక, సాంఘిక అభివృద్ధి కార్యములందు వినియోగించుట.

తత్త్వము: (1) ఏ జాతి, మత, రాజకీయ పక్షములకు చెందినవారైనను, దేశ సేవా కార్యములయందు అందరూ ఒకే సంస్థలో చేరి పని చేయుటకు అవకాశము కల్పించబడును.

(2) ఈ సమాజముయొక్క కార్యకలాపము లను రాజకీయ మరియు మతమునకు సంబంధించిన ఉద్దేశముల సాధన కుపయోగించుట నిషేధింపబడును.

(3) ఈ సమాజపు అనుబంధ సంస్థల కార్య నిర్వహణములో వికేంద్రీకరణ సూత్రము సాధ్యమైనంతవరకు అనుసరించబడును.

(4) ఒకే క్షేత్రములో పనిచేయు ఇతర అధికార, అనధికార సంస్థలతో సంబంధము పెట్టుకొని సహకరించుటకు ప్రయత్నించబడును.

(5) ఈ సమాజపు కార్యకలాపములకు వలయు నిధిని సాధ్యమైనంతవరకు ఆయా ప్రదేశములలోనే సేకరించబడును.

(6) మరియు స్వయం సహాయము, సహకార సూత్రములు సాధ్యమైనంతవరకు వర్తింపచేయుచు అభివృద్ధి చేయబడును.

ఈ 10 సంవత్సరములలో ఈ సంస్థ యొక్క శాఖలు దేశమునందు నలుమూలల ప్రాకి ఎన్నియో ప్రజోపయోగ కార్యక్రమములు నెరవేర్చుచున్నవి. ఇప్పటికి 10 లక్షల సామాన్య సభ్యులు, 50,000 మంది కార్యనిర్వాహక సభ్యులు ఈ సంస్థయందు గలరు. ముఖ్యముగా ఆంధ్రరాష్ట్రమునందు నాగార్జునసాగర నిర్మాణ కార్యక్రమములను స్వీకరించి ప్రజా ద్రవ్యమును వృథాపోనీక సక్రమమైన పనిని నిర్వహించుచున్నది. రాయలసీమలోని 4 జిల్లాలలోను తెలంగాణా ప్రాంతమునందు కూడ భారత్ సేవక్ సమాజ గ్రామ సంస్థలు నెలకొల్పి అన్ని ప్రజోపయోగ కార్యక్రమములందుమా పాల్గొని ప్రజల మన్ననలను పొందుచున్నది. ప్రజల సహకారమును పూర్తిగా పొంది పంచవర్ష ప్రణాళికను సఫలీకృతము చేయ నుద్దేశించి ప్రణాళికా సంఘమువారిచే భారత్ సేవక్ సమాజము ద్వారా దేశములో సుమారు 150 లోక కార్య క్షేత్రములు ఇప్పటివరకు నెలకొల్పబడినవి. ఈ క్షేత్రములు పంచవర్ష ప్రణాళికా విజయమునకు ప్రజలయొక్క ఐచ్ఛిక సేవను సహకారమును సంఘటితపరచి ప్రజలు సాంఘికముగ, నైతికముగ, ఆర్థికముగ సాంస్కృతికముగ సర్వతోముఖాభివృద్ధిని చెంది సహజీవన సిద్ధాంతముపై శాంతి ప్రియులై జీవింప పాటుపడునట్లు చేయుచున్నది. ఇట్టి సంస్థయందు ప్రజలు ఎక్కువగా చేరి ఇంకనూ అన్ని విధముల తోడ్పడి ఇదా ప్రజాసేవ చేయు నవకాశము కల్పించుకొందురుగాక.

క్రీడా లోకం:

వెంకటగిరి టేబిల్ టెన్నిస్

సూర్యనారాయణకు సింగల్సు బిరుదు

వెంకటగిరి, ఆగస్టు 17—ఆంధ్ర టేబుల్ టెన్నిస్ సంఘానికి అనుబంధితమైన వెంకటగిరి టేబిల్ టెన్నిస్ పోటీ యీ పూరిలో వెంకటగిరి సంస్థానం క్రికెట్ క్లబ్‌చే 3—8—62 నుండి 5—8—62 వరకు జరుపబడ్డాయి. ఆంధ్ర నుండి ప్రముఖ ఆటగాళ్లు మద్రాసునుండి జయసీలన్ యీ పోటీలలో పాల్గొన్నారు. బయట పూర్లనుండి 32 మంది ఆటగాళ్లు 20 మంది స్థానికులు వీటిలో పాల్గొన్నారు.

శ్రీ రాజా వి. నవనీతకృష్ణ యాచేంద్ర విజేతలకు రజతపాత్రల బహుమతులు పంచిపెట్టారు. వెంకటగిరి సంస్థానం క్రికెట్ క్లబ్ కార్యదర్శి శ్రీ జే. వి. యస్. ధర్మారావు సంఘ నివేదికను చదివి సమర్పింపగా శ్రీ యం. లక్ష్మణరావు వందన సమర్పణ చేశారు. బాలుర పోటీలలో ఉత్తమ ప్రదర్శనం యిచ్చిన ఆర్. వి. యం. హైస్కూలు విద్యార్థి వి. సాయిరామ్ యాచేంద్రకు ప్రత్యేక బహుమతిని బహూకరించారు.

ఆంధ్రలో నెం. 6 ఆటగాడు కే. సూర్యనారాయణరావు మద్రాసులో యిటీవల పలు పందాలలో విజయాలను సాధించి జయసీలన్‌ను సెమిఫైనల్సులో 3—1 గేములతో 22—20, 21—13, 10—21, 21—15తో వోడించి తరువాత ఫైనల్సులో నహ్ మురళికృష్ణను గెలిచి బిరుదును బడశాడు. కే. సూర్యనారాయణరావు కడు నేర్పుతో ఆడి సెమిఫైనల్సును గెలిచాడు. వి. జయసీలన్ సూర్యనారాయణరావు రక్షణ బలాన్ని బేదించలేకపోయాడు. సూర్యనారాయణరావు క్వార్టరు ఫైనల్సులో యం. జి. గాస్ (ఆంధ్ర నెం. 4) ను 3—1 గేములతో వోడించాడు.

ఫలితాలు

సెమిఫైనల్సు: పురుషుల సింగిల్సు:—ఇ. మురళికృష్ణ హుసేన్ మహమ్మద్‌ను 3—0 21—18, 21—10, 22—20) తో వోడించాడు. కే. సూర్యనారాయణరావు వి. జయసీలన్‌ను 3—1 (22—10, 21—13, 10—21, 21—15) తో గెలిచాడు.

ఫైనల్సు: కే. సూర్యనారాయణరావు ఇ. మురళికృష్ణను 3—1 (21—18, 21—7, 18—21, 21—6) తో వోడించాడు.

పురుషుల డబుల్సు సెమిఫైనల్సు:—వి. రాజగోపాల్ కే. సూర్యనారాయణరావులు పి. యస్. రామచంద్రన్, ఇ. యస్. రామచంద్రన్ జట్టును 3—0 (21—9, 21—15 21—18) తో వోడించారు.

విజయసీలన్, హుసేన్ మహ్మద్ జట్టు జయరామ్, విన్సెంట్ జట్టును 3—1 (22-20, 21—10, 19—21, 21—9) తో వోడించారు.

డబుల్సు ఫైనలు: విజయసీలన్, హుసేన్ మహమ్మద్, వి. రాజగోపాల్, కే. సూర్యనారాయణరావులను 3—1 (21—15, 16—21 21—5, 21—12) తో వోడించారు.

వాన్ మెడలిస్టు సింగిల్సు ఫైనలులో ఇ. యస్. రామచంద్రన్ పురుషోత్తంను 3—0 (21—16, 21—11, 21—12) తో గెలిచాడు. డబుల్సు ఫైనల్సు: హుసేన్ మహ్మద్, ఇ. యస్. రామచంద్రన్‌లు, డి. రామమోహనరావు, సి. హెచ్. రామలింగేశ్వరరావులను 3—0 (21—12, 21—16, 21—10) తో వోడించారు.

బాలుర సింగిల్సు ఫైనల్సు: డి. వి. యస్. సత్యనారాయణరావు, వి. రామప్రసాద్ యాచేంద్రను 3—0 (21—16, 21—16 21—17) తో వోడించాడు.

పాకిస్తాన్ 6 వికెట్లకు 175

లార్టర్ అద్భుత బౌలింగ్

లండన్, ఆగస్టు 17—ఇంగ్లాండు పాకిస్తాన్‌ల మధ్య సాగుతున్న 5 వ టెస్టు పోటీలో ఇంగ్లాండు జట్టు 5 వికెట్ల నష్టానికి 480 పరుగులు గావించి తొలి ఇన్నింగు మానుకోగా రెండవరోజు సాయంత్రానికి పాకిస్తాన్ జట్టు తమ తొలి ఇన్నింగులో 6 వికెట్ల నష్టానికి 175 పరుగులుమాత్రమే సాధించగల్గింది. పాకిస్తాన్ ఆటగాళ్ళు ముస్తాక్ మహ్మద్ 43, ఇంతియాజ్ అహ్మద్ 49, హనీఫ్ మహ్మద్ 46 (అవుటుకాకుండా) సాధించారు.

రైల్వే ఫుట్‌బాల్‌లో మైసూరుకు గెలుపు

మద్రాసు, ఆగస్టు 16—దక్షిణ రైల్వే ఇంటర్ డివిజన్ ఫుట్‌బాల్ కడపటి పోటీలో మైసూరు జట్టు మధురై జట్టును 2—1 గోలులతో నిన్న యిక్కడ వోడించింది. విరామ సమయానికి మైసూరు జట్టు 2 గోలులతో పైచేయిగా ఉండింది. ఈ గోలులను లయనల్ క్లార్కు, వెంకట్రామడు (జూనియర్) గావించారు. ఉత్తరార్థంలో మధురై జట్టు రాజేంద్రన్ ద్వారా ఒక గోలువేసి వ్యత్యాసాన్ని తగ్గించింది.

దక్షిణ రైల్వే చీఫ్ మెకానికల్ ఇంజనీర్ శ్రీ డి. వి. రెడ్డి బహుమతులు పంచిపెట్టారు.

ఇంగ్లాండు జట్టు 2 వికెట్లకు 406

పాకిస్తాన్‌తో కడపటి టెస్టు పోటీ

లండన్, ఆగస్టు 16—ఇంగ్లాండు పాకిస్తాన్ జట్ల మధ్య నేడిక్కడ ప్రారంభమైన 5 వ టెస్టు పోటీలో ఇంగ్లాండు ఆటగాళ్ళు కాలిన్ కౌడ్రె, టెడ్ డెక్స్టర్‌లు కలిసి అత్యద్భుత ప్రజ్ఞతో 165 నిమిషాలలో 248 పరుగులు సాధించటంవల్ల తొలి ఇన్నింగుమొత్తం మొదటిరోజు సాయంత్రానికి 2 వికెట్లకు 406 పరుగులునాకా అయింది.

అంతకుపూర్వం 32 పరుగులు సంపాదించటానికి రెండుగంటలసేపు శ్రమపడ్డ కౌడ్రె మధ్యాహ్నం తన సహజ నైపుణ్యాన్ని అందుకొని మరి 75 నిమిషాలలో తన 11 వ టెస్టు సెంచరీని పూర్తిచేయగలిగాడు. ఆ తరువాత కూడా ఆయన నిలుకడగా ఆడుతూ టెస్టు క్రికెట్‌లో తన అత్యధిక మొత్తమైన 182 పరుగులు గావించి వెంగిపోయాడు. ఈయన 5 గంటలు 25 నిమిషాలసేపు ఆడి ఒక సిక్సరు 23 బౌండరీలు కొట్టాడు. తొలి వికెటు పడ్డాక వచ్చిన డెక్స్టర్ 2 గంటలు 20 నిమిషాలు ఆడి సెంచరీ పూర్తిచేయడమేగాక 3 గంటలు 25 నిమిషాల వరకు ఆడుతూ 144 పరుగులతో ఆవుటుగాక ఉన్నాడు. షెప్పర్డు 57 పరుగులు గానించి వెంగిపోయాడు.

భారతజట్టు సింగపూరుతో డ్రా

ఆసియాక్రీడల ఫుట్‌బాల్

సింగపూరు, ఆగస్టు 16—భారత ఫుట్‌బాల్ జట్టు నేడిక్కడ ఆసియా క్రీడలలో సింగపూరు జట్టుతో జరిగిన పోటీని డ్రా చేసుకుంది. ఉభయపక్షాలు చెరి 2 గోలులు గావించాయి. ఈ పోటీని 5000 మంది ప్రేక్షకులు చూశారు.

పోటీలో ఆటస్థాయి సామాన్యంగా ఉండింది. భారత ఫార్వర్డులు బంతిని బలహీనంగా కొట్టుతూ ఆడారు. భారత జట్టు విరామ సమయానికి 1—0 గోలు పైచేయిగా ఉండినారు. తొలి గోలును పి. కే. బానర్జి సాధించాడు. ఎనిమిది ఒలింపిక్ ఆటగాళ్ళు గల భారత జట్టు ఉత్తరార్థంలో సెంటర్ ఫార్వర్డు అప్జల్ ద్వారా రెండవ గోలు సాధించింది.

సింగపూరు జట్టు సెంటర్ ఫార్వర్డు లాంగ్ మూలాన తొలి గోలు గావించి వ్యత్యాసాన్ని తగ్గించగా ఆట ముగియటానికి కొద్ది నిమిషాలు ముందుగా రెట్‌వింగ్ గురునాథన్ రెండవ గోలువేసి సమానమైంది.

భారత జట్టు గోలు రక్షకుడు తంగరాజ్ అద్భుత ప్రజ్ఞను ప్రదర్శించి భారత జట్టుకు వోటమి లేకుండా తప్పించాడు.

ఆసియా హాకీ పోటీలు

మొదట మలయాతో భారతజట్టు పోటీ

జకార్తా, ఆగస్టు 16—ఇక్కడ ఆగస్టు 25 నుండి ప్రారంభం కాగల ఆసియా పోటీలలో నిరుటి విజేతలు భారత జట్టుకు ఒలింపిక్ చాంపియనులు పాకిస్తాన్ జట్టుకు ఆధిక్యత యివ్వబడి ఉంది.

ఈ పోటీలకు మొత్తం 9 జట్లు పోటీచేస్తున్నవి. వాటిని రెండు విభాగాలుగా విభజించి ఉన్నారు.

1 వ విభాగంలో భారత్, మలయా, దక్షిణ కొరియా, హాంగ్‌కాంగ్‌లు ఉన్నాయి.

2 వ విభాగంలో పాకిస్తాన్, జపాన్, ఇండొనీసియా, సిలన్, జపాన్‌లు ఉన్నాయి.

పోటీల తేదీలు: ఆగస్టు 25 ఇండొనీసియా సింహళం జట్ల మధ్య, పాకిస్తాన్ జపాన్‌ల జట్ల మధ్య పోటీలు.

ఆగస్టు 26. భారత్ మలయాలకు, జపాన్ సింగపూర్ జట్లకు, దక్షిణకొరియా హాంగ్‌కాంగ్ జట్లకు పోటీలు.

ఆగస్టు 27. సింహళం పాకిస్తాన్ జట్లకు, ఇండొనీసియా సింగపూర్ జట్లకు పోటీలు.

ఆగస్టు 28. మలయా దక్షిణ కొరియాలకు, భారత్ హాంగ్‌కాంగ్ జట్లకు పోటీలు.

ఆగస్టు 29. పాకిస్తాన్ సింగపూర్ జట్లకు, సింహళం జపాన్ జట్లకు పోటీలు.

ఆగసు 30. భారత్ దక్షిణకొరియాలకు, ఇండొనీసియా పాకిస్తాన్‌లకు, మలయా హాంగ్‌కాంగ్ జట్లకు పోటీలు.

ఆగస్టు 31. సింహళం సింగపూర్ జట్లకు, జపాన్ ఇండొనీసియాలకు పోటీలు.

సెమిఫైనలు సెప్టెంబరు 2. ఫైనల్సు సెప్టెంబరు 3.

ఇంటర్‌క్లబ్ బాడ్మింటన్

హైదరాబాదు, ఆగసు 16—ఆంధ్రప్రదేశ్ బాడ్మింటన్ అసోసియేషన్‌వారు యీ నెల కడపటివారంలో 7 వ ఇంటర్ క్లబ్ బాడ్మింటన్ పోటీలను జరుపుతారు. ఈ పోటీలు ఎగ్జిబిషన్ క్లబ్‌లో జరుగుతాయి. ప్రతి క్లబ్ బాలుర సింగిల్సేగాక రెండు సింగిల్సు రెండు డబుల్సు పోటీలలో పాల్గొనవచ్చు. స్త్రీలు రెండు సింగిల్సు రెండు డబుల్సులో పోటీ చేయవచ్చును. దరఖాస్తులు అందజేయటానికి ఆఖరు తేదీ ఆగస్టు 18.

హైదరాబాద్‌లో "భాషా కుటీరం"

శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్యచే ప్రారంభోత్సవం

హైదరాబాదు, ఆగస్టు 17—ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు సంఘం అధ్యక్షుడు శ్రీ జి. బ్రహ్మయ్య మొన్న ఇక్కడ చిక్కడపల్లిలో "భాషాకుటీరం" అనే సాహితీ సంస్థకు ప్రారంభోత్సవం చేశారు. ప్రముఖ రచయితలను కళాకారులను గౌరవించడం ఈ సంస్థ ఆశయం. శ్రీయుతులు స్థానం నరసింహారావు, పండితారాధ్యుల నాగేశ్వరరావు, పి. మాధవశర్మ, రామాచార్య, ఉషశ్రీ, శ్రీమతి సీతాకుమారి ప్రారంభోత్సవంలో ప్రసంగించారు.

మైదుకూరు సమితి పరిపాలన

డాక్టరు చెన్నారెడ్డి సలహా

ప్రొద్దుటూరు, ఆగస్టు 14—ప్రణాళికా శాఖ మంత్రి డాక్టరు చెన్నారెడ్డి మైదుకూరు పంచాయతీ సమితి సభ్యుల సమావేశంలో ప్రసంగిస్తూ, విమర్శలు రాకుండా పరిపాలన కొనసాగించుకొని పోవాలని హితవు చెప్పారు.

సమితి అధ్యక్షుడు శ్రీ ఎస్. పి. నాగిరెడ్డి, బ్లాక్‌డెవలప్‌మెంటు ఆఫీసర్ శ్రీ కె. సాంబశివరావు ఇతర అధికార, అనధికార ప్రముఖులు మంత్రికి స్వాగత మిచ్చారు.

శ్రీ నాగిరెడ్డి ఇట్లా విజ్ఞాపన చేశారు:—వైద్య సదుపాయాలు తక్కువగా ఉన్నాయి. ప్రభుత్వ సిబ్బందికి కార్యాలయాలు, భవనాలు నిర్మించటానికి ఋణాలు గ్రాంటునా ముందటిరీతి ద్వారాలకు వర్తించేటట్లు చేయాలి. కర్నూలు కడప కాలువకు నీటి సరఫరా సమృద్ధిగా చేయాలి. ప్రస్తుతం సిబ్బంది జీతాలకై ఇచ్చే గ్రాంటు చాలకపోవడం మూలాన సమితి నిధి నుండి కొంతభాగం భర్తీ చేయడంవలన అభివృద్ధి కార్యక్రమాలకు ఆటంకం కలుగుతున్నది. సిబ్బంది జీత బత్తెముల మొత్తాన్ని మంజూరుచేసి అభివృద్ధి కార్యక్రమాలకు తోడ్పడాలి".

మైదుకూరు పంచాయితీ అధ్యక్షుడు మరియొక వినతి పత్రం అందజేస్తూ, మైదుకూరులో బస్సుస్టాండు సౌకర్యము కలిగించి పంచాయతీ ఆదాయాన్ని అభివృద్ధి చేసుకోడానికి గాను ప్రభుత్వ భూమిని కొంతభాగం పంచాయతీ ఉపయోగానికై ఇవ్వాలనీ, మురుగునీటి కాలువల నిర్మాణానికై సగం ధనం మంజూరు చేయాలనీ విన్నవించుకున్నారు.

మైదుకూరు సమితిలో పనిచేస్తున్న సిబ్బంది సమావేశపరచి వారు నిర్వహిస్తున్న కార్యక్రమాలను గురించి ప్రశ్నించి, సిబ్బంది సమాధానాలు నిరాశాజనకంగా ఉన్నందున, ఏమి జరుగుతున్నదో అన్న విషయం తెలియకనే పనిచేస్తున్నారనీ, వారికెంతమాత్రము శ్రద్ధాసక్తులులేవనీ అభిప్రాయాన్ని మంత్రి వెల్లడించారు.

ప్రభుత్వం గ్రాంటునిస్తూ, సమితులు రోడ్లను మంజూరు చేస్తున్నప్పటికీ, కంట్రాక్టర్ల బురాశవల్ల అధికారుల నిర్లక్ష్యంవల్ల అనుకున్నంత చక్కగా పనులు నెరవేరడం లేదనీ, ఇట్లా అందరూ అనుకొంటున్నారనీ సమితి సభ్యుడు శ్రీ కమాల్‌సాహెబ్ (వనిపెంట) మంత్రికి తెలియజేశారు.

ప్రజాభిప్రాయం నిజం కావచ్చు కాకపోవచ్చుననీ పద్దునీ, బాధ్యతగల వ్యక్తులు ఇట్లా మాట్లాడటం సబబుకాదనీ, సమితి ప్రాంతంలో ఏదైనా అపకతవక జరిగిన పక్షంలో నిర్దుష్టంగా తెలియజేస్తే తగుచర్యలు తీసుకొంటాననీ, అందుకు సంబంధించిన అధికారులను వెంటనే బర్తరఫ్ చేస్తాననీ మంత్రి అన్నారు.

అప్పటికి కూడా సభ్యుడు తన ధోరణిలోనే ఉపన్యాసం కొనసాగించగా మంత్రి ఆ అభియోగాన్ని బుజువుచేయాలని పట్టుపట్టారు. అభియోగం బుజువు చేయాలనీ ఏదైనా సంఘటన జరిగితే చెప్పే ధైర్యం లేని ఎడల అనవసరంగా ప్రజాభిప్రాయమని అనటం సమంజసం కాదనిన రుజువుచేసే వరకూ కసభ్యుని వదలనని మంత్రి ఆవేశంతో అన్నారు.

తరువాత ఆ సభ్యుడు ఎందుకో మంత్రికి క్షమాపణ చెప్పుకొన్న పిమ్మట మంత్రి సభ్యులతో తమ చర్చలను ప్రారంభించుచున్నారు.

జిల్లా పరిషత్తుకు సంబంధించిన ఇంజనీరింగు శాఖోద్యోగి సమితి సమావేశాలకు ఎన్నడూ హాజరుకాలేదని తెలియవచ్చిన పిమ్మట మంత్రి ఆ ఉద్యోగిని మందలిస్తూ, అధికారులు సమితి సమావేశాలకు హాజరుకావడం తమ హోదాకు, గౌరవానికి లోటని భావించడం పొరపాటని, అధికారులు అనధికారులకు పలహాలను అందజేసి సహకారం చూపెట్టినప్పుడే పంచాయతి సమితి పరిపాలన సక్రమంగా నెరవేరగలదని అన్నారు.

అభివృద్ధి కార్యక్రమాలకు ప్రజలనుండి రావలసిన విరాళాలను అప్పటికప్పుడు వసూలు చేయడం వల్ల దుర్వినియోజాగాలకు అవకాశం ఉంటుందనీ, ఒక సమయంలో నీతి నిజాయితీతో వ్యవహరించినా విమర్శలకు పాత్రులవుతారు. కాబట్టి సెస్సుపై మాటికి 25 భాగం అదనంగా వసూలు చేయడానికి సమితి తీర్మానం చేసి ప్రభుత్వ ఆమోదంతో వసూలుచేసి, ఆ ధనాన్ని అభివృద్ధి కార్యక్రమాలకు వినియోగించుకొనగలుగునని మంత్రి సలహా ఇచ్చారు.

పుల్లంపేట పాఠశాలలో స్వాతంత్ర్యదినోత్సవం

పుల్లంపేట, ఆగస్టు 16—పంచాయతీ సమితి ఎలిమెంటరీ స్కూలు పుల్లంపేటయందు స్వాతంత్ర్య దినోత్సవము జయప్రదముగా జరుపబడెను. ఉదయం 6 గం. లకు ప్రభాత భేరీతో కార్యక్రమము ప్రారంభించబడెను. తరువాత ఎలిమెంటరీ స్కూలు ఆవరణయందు శ్రీ ఎన్. ఎన్. వేంకటసుబ్బయ్య జాతీయ పతాకమును ఎగురవేసిరి. సభకు పుల్లంపేట పంచాయతీ అధ్యక్షులు శ్రీ బి. వేంకటసుబ్బయ్య అధ్యక్షత వహించిరి. సభకు శ్రీ ఎన్. చిన్నయ్య, శ్రీ చొప్పా శేషయ్య, శ్రీ సుబ్బరామరాజు, శ్రీ ఎ. వి. సుబ్బయ్య మొదలగు పురప్రముఖులు హాజరైరి. స్వాతంత్ర్యదిన ప్రాముఖ్యతను గూర్చి పలువురు ఉపన్యసించిరి. పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలబాలికల తలిదండ్రుల యొద్దనుండి వసూలు చేసిన విరాళములనుండి బీదవిద్యార్థులకు పలకలు, పుస్తకములు పంచిపెట్టిరి. అధ్యక్షులు తమ అంత్యోపన్యాసంలో పాఠశాలఅభివృద్ధిని కోరుచూ పాఠశాలకు కావలసిన వస్తుసామగ్రి కొరకు సాధ్యమైనంతవరకు తను శక్తివంచనలేక పాటుపడెదనని చెప్పిరి. ప్రధానోపాధ్యాయుల వందన సమర్పణానంతరం బాలబాలికలకు మిఠాయి పంచిపెట్టటంతో కార్యక్రమం ముగిసెను.

రాంచీ విశ్వవిద్యాలయం నూతన ఉపాధ్యక్షుడు

రాంచీ, ఆగస్టు 17—పాట్నా విశ్వ విద్యాలయం మాజీ ఉపాధ్యక్షుడు శ్రీ సారంగధర్ సిన్హా నిన్న రాంచీ విశ్వవిద్యాలయ ఉపాధ్యక్ష పదవిని స్వీకరించారు. ఈ విశ్వవిద్యాలయం అనుబంధ కళాశాలలుగా చైబాసాలోని టాటా కళాశాలను, రాంచీలోని మహిళా కళాశాలను చేర్చుకున్నారు.

కాంగ్రెస్ 'పులి'ని మరో దెబ్బకొట్టడం అవసరం

చిత్తూరు బహిరంగసభలో శ్రీ రాజగోపాలాచారి ప్రబోధం

(ఆంధ్రప్రభ ప్రతినిధి) చిత్తూరు, ఆగస్టు 18—తిరుచెంగోడు ఉపఎన్నికలో కాంగ్రెస్ 'పులి' దెబ్బతిని బాగా గాయపడింది. కాని దానిని అలా వదలిపెట్టితే మరింత కోపం తెచ్చుకొని ఎక్కువగా గాండ్రిస్తుంది. కాబట్టి మనం రెండో 'దెబ్బ' కొట్టడానికి త్వరపడాలి. ఈ నెల 25 తేది మీరు రెండోదెబ్బ కొట్టవలసి ఉన్నది.

ఆ నాడు చక్కగా గురిచూచి కొట్టండి' అని స్వతంత్రపార్టీ నాయకుడు శ్రీ చక్రవర్తుల రాజగోపాలాచారి శుక్రవారం రాత్రి యిక్కడ జరిగిన బ్రహ్మాండమైన బహిరంగసభలో ఓటర్లకు హితవు చెప్పారు.

మీరు శ్రీ రంగాను పార్లమెంటుకు గెలిపించే ఎడల చిత్తూరు పేరు ప్రతిష్టలు తుడిచివేయ డానికి వీలులేనంతగా ప్రపంచం అంతటా వ్యాపిస్తాయి అని కూడా పేర్కొన్నారు.

చిత్తూరు లోకసభ ఉప ఎన్నిక సందర్భంగా స్వతంత్ర పార్టీ ఎన్నికల ప్రచార బహిరంగ సభలో శ్రీ రాజగోపాలాచారి ప్రసంగించారు. శ్రీ గౌతులచ్చన్న ఆయన ఇంగ్లీషు ఉపన్యాసాన్ని తెలుగులోకి తర్జుమా చేశారు. స్వతంత్ర పార్టీ అభ్యర్థి ఆచార్య రంగా కూడా సభకు హాజరైనారు.

శ్రీ రాజగోపాలాచారి తన ప్రసంగంలో యిట్లా చెప్పారు:

పులికి ఒక గుండుదెబ్బ తగిలింది. రెండో దెబ్బ కొట్టడం అవసరం. లేకపోతే దానికి మరింత కోపంవచ్చి ఎక్కువగా గాండ్రిస్తుంది. దెబ్బతిన్న 'పులి' చిత్తూరులో అలాగే చేస్తున్నట్లు నాకు తెలిసింది. కాబట్టి రెండో గుండుదెబ్బ కొట్టడానికి మనం త్వరపడాలి. మరీ మరీ ఎక్కువగా గాండ్రించడంలో పులికి వచ్చినకోపం వెల్లడి అవుతుంది. కాని ఆ గాండ్రింపులకు విలువలేదు.

తిరుచెంగోడులో కాంగ్రెసు 'పులి' చావు దెబ్బతిని బాగా గాయపడింది. ఈ నెల 25 తేది మీరు రెండోదెబ్బ కొట్టవలసి ఉన్నది—చక్కగా గురిచూచి కొట్టండి.

ఆంధ్రదేశానికి శ్రీ రంగా గొప్పనాయకుడు. అఖిల భారత రైతు నాయకుడు కూడా. 25 ఏండ్లుగా ఆయన రైతులకు సేవ చేస్తున్నారు. ఎందువల్లనంటే రైతు సౌభాగ్యానికి వ్యవసాయం పునాది కాబట్టి.

వ్యవసాయదారులు తల్లి వంటివారు

భూమిశిస్తు రద్దు చేయమని నేను ప్రభుత్వాన్ని కోరాను. వ్యవసాయదారులు మన తల్లి వంటివారు. వారు మనకు అన్నంపెట్టేవారు—తల్లిపై పన్ను విధించడానికి హక్కులేదు.

ప్రభుత్వం నా సలహాను పాటించడం బదులు అదనపు పన్ను విధించారు. నా సలహావింటే స్వతంత్ర పార్టీ పలుకుబడి పెరిగిపోతుందని భావించి ఉండవచ్చు. కాబట్టి వారు ఎక్కువ శక్తివంతులని వెల్లడించే నిమిత్తం పన్నులు పెంచుతున్నారు.

భూమిపన్ను రద్దు చేయకపోతే పోనివ్వండి—కనీసం బీదరైతులపై ఆ పన్ను పెంచవద్దని చెప్పాను. అంతేకాదు. అలా చేయడంలో వచ్చే మంచిపేరుకు శ్రీ నెహ్రూగారే కారణమని కూడా చెబుతానని అన్నాను.

చెప్పిన సలహాను పిల్లలు వినకపోతే గట్టి సలహా యివ్వాలి. శ్రీ నెహ్రూ, కాంగ్రెస్ మంచి సలహాలను చెవిని పెట్టరు. ఓట్ల ద్వారా వినేటట్లు చేయాలి. తిరుచెంగోడు ఉప ఎన్నిక కొంతపాఠం నేర్పింది. కాని మరికొంత అవసరం.

నేను 50 ఏండ్లుగా కాంగ్రెసు వాదిని. కాని నేటి కాంగ్రెస్‌వాదులు గాంధీజీ సలహాలకు విరుద్ధంగా వ్యవహరించడంవల్ల నేను కాంగ్రెస్‌ను వదలిపెట్టాను.

భూమి శిస్తు విషయంలో గాంధీజీ చెప్పిన సలహానే నేను చెప్పాను.

ప్రభుత్వం ఒక్క భూమి శిస్తును మాత్రమే హెచ్చించలేదు. అనేక పరోక్షపు పన్నులు కూడా విధిస్తున్నది. పన్నుల ద్వారా దేశం పురోగమిస్తున్నట్లు కాంగ్రెస్ కలలు కంటున్నది. కాని దేశం మరింత దారిద్ర్యంపాలు అవుతున్నట్లు నేను భావిస్తున్నాను.

అంతకన్నా మోసం, అవినీతి పెరిగిపోతున్నది. ప్రతి ఒక్కరు అవినీతిగా వ్యవహరిస్తున్నట్లు దేశం అంత ఫిర్యాదులు చేస్తున్నారు. పూర్వపు రోజుల్లో కొందరు భయపడుతూ లంచం తీసుకునేవారు. ఇప్పుడు ఆ భయంపోయింది. సర్వత్రా స్వార్థచింత అవినీతి సృష్టికి బాధ్యత ప్రభుత్వానిదే.

కాంగ్రెస్‌వాదులలో అవినీతిని గూర్చి వారిలో వారు చర్చించుకుంటారు. వారిలో అంత ఎక్కువ అవినీతిలేదని శ్రీ నెహ్రూ ప్రకటించవలసి వచ్చింది. కాంగ్రెస్ గుణశీలం చెడినందువల్ల పాలించే యోగ్యత కోల్పోయింది.

నిరుద్యోగ వ్యాప్తి

ప్రణాళిక పేరిట విదేశాలనుండి ఋణాలు తెస్తున్నారు — ప్రజలపై పన్నులు విధిస్తున్నారు. ఇవంతా చూస్తే దేనికైనా హద్దు ఉండాలని కోరినట్లు ఉన్నది.

మన ప్రజలు వట్టి అమాయకులు. ప్రణాళిక అంటే మంచిదని అనుకున్నారు. కాని తీరా పన్నులు ఎదురు అయ్యేటప్పటికి ఫిర్యాదు చేస్తున్నారు.

దేశంలో 40 కోట్లమంది 80 కోట్ల చేతులతో పనిచేయవలసి ఉండగా ప్రభుత్వం సేకరించిన డబ్బును యంత్రాలపై ఖర్చు చేస్తున్నది. అవిధంగా నిరుద్యోగం సృష్టిస్తున్నారు.

శ్రీ రంగాను వ్యతిరేకించడానికి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి సరిపోక మద్రాసు ముఖ్యమంత్రిని కూడా తీసుకొని వచ్చారు.

ప్రణాళికను వ్యతిరేకిస్తే నిరుద్యోగం ఏర్పడుతుందని శ్రీ కామరాజ్ అన్నారు. కొన్నిచోట్ల కర్మాగారాలు నెలకొల్పి జర్మన్లను, రష్యావారిని తెచ్చారు. అంతటిలో మీ నిరుద్యోగం తీరిపోయిందా?

కొన్ని కోట్ల రూపాయల ఖర్చుతో గ్రామాలలో ఇండ్లు నిర్మించే పనిచేపట్టి ఉంటే ఎంత మందికి పని లభించి ఉండేది?

ప్రత్యామ్నాయ ప్రణాళిక ఏమిటని కాంగ్రెస్ వారు స్వతంత్ర పార్టీని అడుగుతున్నారు. ప్రతిపక్షానికి ప్రణాళిక ఉండదు. ఆ ప్రతిపక్షం ప్రభుత్వంలోకి వచ్చినప్పుడు ప్రణాళికను రూపొందిస్తారు. స్వాతంత్ర్య పోరాట సమయంలో గాంధీ నెహ్రూలవద్ద ప్రణాళిక లేదు. ముందు స్వాతంత్ర్యం కావాలని కోరారు. స్వరాజ్యానికి గాంధీజీ ఆనాడు నిర్వచనం కూడా చెప్పలేదు.

గాంధీజీ తెచ్చిన స్వరాజ్యం నేటి లైసెన్సులు, పర్మిట్ల కోటాలవల్ల పోయింది. మళ్లీ స్వరాజ్యం సంపాదించుకోవాలి. నేటి ప్రభుత్వం క్రింద బహుకొద్దిమంది ధనికులుమాత్రం లాభపడుతున్నారు. ముందు పోగొట్టుకున్న స్వరాజ్యం తిరిగి సంపాదించాలి. అప్పుడు మనకు మన ప్రణాళిక తప్పకుండా ఏర్పాటు చేసుకుంటాము.

తిరుచెంగోడులో వోటమి తర్వాత కాంగ్రెస్ వారు తమ బాధను కప్పిపెట్టుకుంటున్నారు. చిత్తూరులో కూడా వోడిస్తే జాతీయ ఎన్నికలలో కాంగ్రెస్‌ను నోడించినంత ప్రభావం కలుగుతుంది. కాబట్టి రక్తనిహీనమై క్షయరోగిలాగ ఉన్న పార్లమెంటుకు శ్రీ రంగాను ఎన్నుకొనండి. మీరు శ్రీ రంగాను గెలిపించే ఎడల చిత్తూరు పేరు ప్రఖ్యాతులు తుడిచివేసేందుకు వీలు లేనంతగా ప్రపంచం అంతటా వ్యాపిస్తాయి.

ఒరిస్సాలో విరివిగా ఇనుప ఖనిజం

గంధమర్దన్ కొండల్లో లభించగలదని అంచనా

భువనేశ్వర్, ఆగస్టు 16— ఒరిస్సాలోని సంబల్‌పూర్ సమీపంలో గల గంధమర్దన్ కొండల్లో మేలురకం ఇనుప ఖనిజం విరివిగా లభించ గలదని ప్రాథమిక పరిశీలనలవల్ల తెలిసిందని ఒరిస్సా ప్రభుత్వం ప్రకటించింది.

ప్రదీప్ రేవు మంచి దైతారికి ఇంకా వాయవ్యంగా రహదారిని పొడిగించే విషయాన్ని శ్రద్ధగా పరిశీలిస్తున్నట్లు ప్రకటన పేర్కొన్నది. ఒరిస్సా గనుల సంస్థ, కేంద్ర గనుల సంస్థ కలిసి కటక్ జిల్లాలోని సుకిండలోగల దైతారి ఇనుప ఖనిజం ప్రాంతంలో ఇంకా భారీ ఎత్తున అన్వేషణ జరుపుతున్నాయి.

ప్రొద్దుటూరు సమితి ఎన్నికలు

ప్రొద్దుటూరు, ఆగస్టు 17—ప్రొద్దుటూరు సమితిలోని పంచాయతీ అధ్యక్షులు 28 మంది డిప్యూటీ కలెక్టరు శ్రీ కె. వెంకటరెడ్డి అధ్యక్షతన సమావేశమై ఈ క్రిందివారిని కోఆప్ట్ చేసుకున్నారు:—శ్రీమతి గోపిరెడ్డి సుబ్బమ్మ, శ్రీమతి పోచన సుబ్బలక్ష్మమ్మ (స్త్రీలస్థానాలు) శ్రీ మడూరు గురయ్య, శ్రీ గుడిసెలపల్లి రామన్న (హరిజనులు) శ్రీ గూడా నారాయణరెడ్డి (పరిపాలనా విభాగం) శ్రీ కె. వెంకటరామయ్య (సహకార సంస్థలు)

ప్రతి సభ్యుని ఎన్నికలో ఓట్లు సమంగా వచ్చినందున లాటరీ వేసి తేల్చారు.

ఇరుపక్షాలూ దాదాపు సమబలంతో ఉన్నాయి. పరిస్థితి ఉద్రేకించే సూచనలున్నందున, పోలీసు బందోబస్తు చేశారు. శ్రీ గూడా నారాయణరెడ్డికి, శ్రీ ఎం. సుదర్శనరెడ్డికీ అధ్యక్షపదవికి పోటీ జరుగుతుందంటున్నారు. అధ్యక్ష, ఉపాధ్యక్షుల ఎన్నిక ఆగస్టు 30 న జరుగుతుంది.

(మ. వి.)

విజయవాడలో కాంగ్రెసు అభ్యర్థులను గెలిపించాలి

మంత్రి ఆలపాటి విజ్ఞప్తి

విజయవాడ, ఆగస్టు 16—విజయవాడ పురపాలక సంఘ ఎన్నికల్లో ప్రజలందరూ కాంగ్రెసు అభ్యర్థులనే గెలిపించాలనీ, స్థానిక కాంగ్రెసు కార్యకర్తల పరస్పర విబేధాలను మాని సంస్థ శ్రేయస్సుకై కృషిచేయాలనీ, రాష్ట్ర పట్టణ పాలకశాఖ మంత్రి శ్రీ ఆలపాటి వెంకట్రామయ్య ఒక విజ్ఞప్తి చేశారు.

విజయవాడలో ఆగస్టు 25 న పురపాలక సంఘ ఎన్నికలు జరుగనున్నవి. ఈ ఎన్నికల ప్రచారార్థం కాంగ్రెసు సంఘంవారు ఏర్పాటు చేసుకొన్న కేంద్ర ఎన్నికల ప్రచార కార్యాలయానికి మంత్రి శ్రీ ఆలపాటి ప్రారంభోత్సవం చేశారు. విజయవాడలో ప్రథమంగా కాంగ్రెసు అభ్యర్థులు గెలుపొందేటట్లు, రాష్ట్రంలో జరుగనున్న రాబోవు పురపాలక సంఘ ఎన్నిక లన్నింటిలోనూ కాంగ్రెసు అభ్యర్థులకు విజయావకాశాలుంటవని మంత్రి అన్నారు.

సంగ్రహ ప్రకటనలు

వేలం ప్రకటన

కొర్లిమర్ల పంచాయతీ

బొబ్బిలి తాలూకా, కొర్లిమర్ల పంచాయతీకి చెందిన యీ క్రింది వివరములు గల షెల్టర్ మార్కులెట్లు సదరు పంచాయతీ ఆఫీసువద్ద ప్రెసిడెంటుగారిచే 30—8—62 తేదీ మధ్యాహ్నం 2—30 గం.నుండి సాయంత్రం 5—00 గంటల వరకు బహిరంగ వేలముద్వారా అమ్మివేయబడును. ఆఫీసు పనిచేయు కాలములో సదరు వస్తువులను చూచుకొని, వేలంపాట షరతులను ప్రెసిడెంటుగారినుండి తెలుసుకొనవచ్చును.

1. హాంగింగ్ స్ట్రెచ్‌మార్కుల్లాంపులు "ఒరిజినలు" 250 సి. పి. జర్మను మేడు 6 (పాతవి).

ప్రెసిడెంటు.

టెండరు

పార్వతీపురం మునిసిపాలిటి

దిగువ పనులకు సీల్డు టెండర్లు పార్వతీపురం మునిసిపాలిటీ కమీషనరుచే మునిసిపల్ ఆఫీసులో 22—8—62 సా. 4 గం॥ వరకు తీసుకొనబడి అదేరోజు సా. 4—30 గం.కు అవట హాజరైన టెండరుదారుల సమక్షమున తెరువబడును.

1. మార్కెటు బిల్డింగు సౌత్‌బ్లాకుకు ఇంప్రూమెంట్లు.
ఫారం—కే—2.
ఎస్టిమేటు మొత్తం రు. 24,750/—
డిపాజిట్టు రు. 1240/—
పూర్తిచేయవలసిన కాలం 6 నెలలు.
2. మార్కెట్ బిల్డింగ్ నార్త్‌బ్లాకుకు ఇంప్రూమెంట్లు.
ఫారం—కే—2.
ఎస్టిమేటు మొత్తం రు. 34,250/—
డిపాజిట్టు రు. 1710/—
పూర్తిచేయవలసిన కాలం 6 నెలలు.

ఒక్కొక్క టెండరుతో ఆయా అయిటముకు యెదుట తెలిపిన టెండరు డిపాజిట్టు జతపరిచి పంపవలెను. సీల్డుకవర్లు పార్వతీపురం మునిసిపాలిటీ కమీషనరు, అడ్రెసుకు పంపవలెను. సీల్డు కవరుమీద టెండరుదారుని పేరు, పనిపేరు వ్రాయవలెను.

టెండరు షెడ్యూల్సు ఒక్కొక్కదానికి రు. 10/— చెల్లించి పొందవచ్చును. షరతులు, ఇతర వివరములు ఆఫీసువేళలలో మునిసిపల్ ఆఫీసులో తెలుసుకొనవచ్చును.

(సం.) ఆర్. జే. పీటర్, కమీషనరు.

టెండరు నోటీసు

అమరావతి పంచాయతీ

గుంటూరు జిల్లా, అమరావతి పంచాయతీ ఆఫీసులో ఈ దిగువ వ్యవహరించిన పనులకున్నూ, స్టేషనరీ సామాన్లు సప్లయి జేయుటకు 22—8—62 తేదిన సాయంత్రం 3 గం. లకు యీ పంచాయతీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుగారిచే సీల్డు టెండర్లు అందుకోబడి ఆదేరోజు సాయంత్రం 4—00 గంటలకు హాజరు అయిన టెండరుదార్ల సమక్షములో తెరువబడును. వివరము ఆఫీసు పనిచేయు కాలంలో తెలుసుకోవచ్చును.

1. 21 వ మైలునుండి అమరేశ్వరస్వామి గుడి వరకు మెటలురోడ్డు వేయుట. (రు.2000 లో రు. 700 లు పని జరిపించియుండిరి.)
ఎస్టిమేటు విలువ రూ. 1300—00.
చెల్లించవలసిన డిపాజిట్టు రూ. 65—00
2. మమూరు 8 బజార్లకు గ్రావెలుతో మెయిన్‌టెనెన్సు చేయుట.
ఎస్టిమేటు విలువ రూ. 3000—00.
చెల్లించవలసిన డిపాజిట్టు రూ.150—00.
3. 1962—63 సం.కు కావలసిన స్టేషనరీ సప్లయి చేయుట.
చెల్లించవలసిన డిపాజిట్టు రూ. 25—00.
4. వీధిదీపములకు కావలసిన స్తంభములు, షేరు వుడ్ బర్నర్లు ఓగేలు గ్లాసులు సప్లయి చేయుట.
చెల్లించవలసిన ధరావతు రూ. 20—00

(సం.) యం. ఆదినారాయణ,
కార్యనిర్వాహకోద్యోగి, అమరావతి పంచాయతీ.

ప్రకటన

మా 1963 క్యాలెండర్ల ఏజెన్సీ షరతులకు వ్రాయండి. ఉచితము.

Imperial Calendar Co. (A.P.) P. Ltd., 20, Sova Bazar St., Calcutta-5.

జ్యోతిషము

ఒక సం. రానికి మాసఫలములు రు. 5—
మూడు ప్రశ్నలకు రు. 3. పోస్టేజి అదనం. జాతకం లేక ప్రశ్న టైం పంపండి.
శ్రీ శారదా విద్యాపీఠం:—ఏలూరు.

అమ్మకము

స్టాండర్డు వాన్‌గార్డు 1951 మోడల్ రిజిష్టర్డు 1952, ఇంతవరకు 50,400 మైళ్లు నడిచింది. మంచి స్థితిలో ఉన్నది, అమ్మబడును. వివరములకు:

J. & J. DeChane, Next to Sagar Talkies, Troop Bazar, Hyderabad—Phone No. 5298.

కావలెను

ఆకర్షణీయమైన డిజైనులలో మా ఫోటో 'ఆఫ్‌సెట్ క్యాలెండర్లకు' ఆర్డర్లు సంపాదించే నిమిత్తం సమర్థులైన ఏజంట్లు కావలెను.

Sri Ambal Offset Printers, P.B. No. 85, Sivakasi.

మా 1963 క్యాలెండర్లు, వివిధ ఆకర్షణీయమైన డిజైనులలో అమ్మడానికి ఏజెంట్లు కావలెను. మంచి కమీషన్.

REGENT CALENDAR PVT. LTD., 4, BEADON ST., CALCUTTA-6

కనబడుటలేదు

నా భార్య పుత్తిక్షీమిరుంలేక రు... 3 సం.ల వయస్సుగల పిల్లవానితో (చామన ఛాయ, బ్లూ కలరు చొక్కా తొడిగియున్నాడు) శుక్రవారం 10—8—62 నాడు ఇల్లు విడిచి వెళ్లిపోయింది. ఆచూకి తెలిపినవారికి రు. 116లు బహుమానం యివ్వగలవాడను.

ఎల్లారి ఆదినారాయణ, శివరామపురం పోస్టు, వయా మేదరమెట్ల, ఒంగోలు తాలూకా.

పుస్తకములు

శ్రీ సాయి భక్తులకు

శ్రీ పేరూరు శర్మగారి ప్రసిద్ధ రచనలు (1) శ్రీ సాయిప్రభ అను సాయి సచ్చరిత్ర (నిత్యపారాయణగ్రంథం) (2) వేదోక్త పూజా ప్రతకల్పం. కొద్ది ప్రతులే ఉన్నాయి. పోస్టేజితో రు. 5—50 న. పై. త్వరపడండి.

శ్రీ సాయీ రిలీఫ్ సర్వీసు, కాకినాడ—1.

వేలము ప్రకటన

శ్రీశైల దేవస్థానము తాలూకు శ్రీశైలములో యుండే దేవస్థానము క్యాంటిను ప్రసంవేటుగా నడుపుకొనుటకు 1372వ ఫసలీకి వచ్చు మాసములకు. ది. 1—9—62 నుండి 30—6—63వరకు నడుపుకొను హక్కును దేవస్థానము ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు గారిచే ది 27—8—62న మధ్యాహ్నము మూడు గంటలకు బహిరంగ వేలము వేయబడును. సదరు క్యాంటీనుకు సంబంధించిన దేవస్థానముపారు కట్టించియుండు బిల్డింగు అందులోయుండు కుర్చీలు, బల్లలతో కూడ (పాత్రసామానులు వగైరాలు తప్ప). వేలము వేయబడును.

వేలము షరతులు, మరియు ఇతర వివరములు కావలసియుండిన ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు శ్రీ భ్రమరాంబ మల్లికార్జునస్వామి దేవస్థానము శ్రీశైలము కర్నూలు జిల్లా అని వ్రాసికాని, స్వయముగా వచ్చికాని తెలుసుకొనవచ్చును.

ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.

టెండరు నోటీసు

తిరుమల-తిరుపతి దేవస్థానములు, తిరుపతి.

తిరుమలనుండి తిరుపతికి వెదుర్లు 6 నెలల కాలము చేరవేయటానికి ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ టి. టి. దేవస్థానము, తిరుపతివారిచే సీలువేసిన టెండర్లు కోరబడుచున్నవి.

ఈ టెండరుకు సంబంధించిన వివరములు సివిల్ ఇంజనీరు, తిరుపతి లేక తిరుమల వారివద్ద నుండి పొందవచ్చును. టెండర్లు స్వీకరించుటకు కడపటి తేది 3—9—1962.

టి.టి. దేవస్థానములు, (సం.) సి. అన్నారావు,
తిరుపతి. ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్.

వరుడు కావలెను

గొప్ప వంశానికి చెందిన చాలా అందమైన పట్టభద్రురాలు ప్రజ్ఞాశాలి, మంచి ఉదార మనోభావంగల, భరతనాట్యంలో మంచి ప్రావీణ్యం కలిగి సన్నగా, పొడుగా చక్కగా ఉన్న 21 సంవత్సరాల యువతి ఒక గొప్ప వ్యాపారిని, లేదా ధనవంతుడైన భూస్వామిని లేదా డాక్టరును లేదా ఇంజనీరును లేదా ఉన్నతోద్యోగిని వివాహమాడదలచి ఉంది. కుల మత వర్గ విభేదాలతో నిమిత్తం లేదు. బాక్సు నెం. 239 యం. ఆంధ్రప్రభ, మద్రాసు—2.

ఏజెంట్లు కావలెను

కమీషను పద్ధతిపై మా ఆకర్షణీయమైన కేలండర్లకు—డైరీలకు ఆర్డర్లు సేకరించుటకు ఏజెంటు కావలెను.

DIPTI PRINTING CO., 66, College Street, Calcutta-12.

ఆకర్షణీయమైన డిజైనులలో మా ఆఫ్‌సెట్ క్యాలండర్లకు ఆర్డర్లు బుక్ చేయుటకు ఏజంట్లు కావలెను. మంచి కమీషను. వివరాలకు వ్రాయండి:

AJANTA ART CALENDAR MFG. CO Post Box No. 255, MADRAS-1

ఆఫ్‌సెట్ క్యాలెండర్లకు ఆర్డర్లు బుక్‌చేయుటకు ఏజంట్లు కావలెను. మనోహరమైన డిజైన్లు లాభదాయకమైన కమీషను వ్రాయండి.

ELITE CALENDAR CO. P.B. 1927, MADRAS-1

టెండరు

హిందూపురం మునిసిపాలిటి

క్రొత్త టెంపి లారీకి, బాడీ నిర్మించుటకుగాను సీలువేసిన టెండర్లు 22—8—62 సాయంత్రం నాలుగు గంటలవరకు మునిసిపల్ కమీషనరుగారిచే మునిసిపల్ ఆఫీసునందు తీసుకొనబడును. టెండరు పెట్టబోవువారు టెండరు కండిషన్లు యితర వివరములు మునిసిపల్ ఆఫీసునందు రూ. 1— చెల్లించి పొందవచ్చును.

ఎన్. రంగారావు, కమీషనరు.

అమ్మకము

టెలిఫంకెన్ రేడియో వాల్వు శ్రీ. సి. హెచ్. 42 సీరిస్ 100 సెట్లు — ఒక్కొక్కటి వాల్వు—అమ్మబడును. నారాయణరావు, 4—5—433 సుల్తాన్‌బజార్, హైద్రాబాదు.

పిడుగుపాటుకు ఇద్దరు శిఖరారోహకుల మృతి

రోంటో, ఆగస్టు 18—మార్మలాడా శిఖరాన్ని అధిరోహిస్తున్న ఇద్దరు జర్మన్ వ్యక్తులు నిన్న పిడుగుపాటుకు మరణించారు. 11,140 అడుగుల ఎత్తుగల ఈ శిఖరం ఉత్తర ఇటలీలో ఉంది.

లాభదాయకమైన లఘు పరిశ్రమ ప్రారంభించండి

"అధునాతన కుటీర పరిశ్రమలు" (తెలుగు) పుస్తకంలో లాభదాయకమైన వివిధ పరిశ్రమలు వున్నాయి. ఈ పరిశ్రమలలో వున్నవారు చక్కటి లాభాలను ఆర్జిస్తున్నారు. ప్రతి పరిశ్రమను గూర్చి సంక్షిప్తమైన వివరాలు, ముడి పదార్థాలు లభించే చోట్లు, ముడిపదార్థం కొనుగోలుకు, వాయిదాల పద్ధతిన యంత్రాల కొనుగోలుకు ప్రభుత్వం ఇచ్చే సహాయం ఇందులో వున్నాయి. లఘు పరిశ్రమలు ప్రారంభించ దలచుకున్న వ్యక్తుల సమస్యలకు తగిన పరిష్కార మార్గాలు ఇందులో వున్నాయి. పుటలు 878, సుమారు 800 బొమ్మలు, ధర రూ. 13. తపాలా రుసుము రూ. 1—61. ఫోన్: 229835

COTTAGE INDUSTRIES P.B. (NA-73) 1262, Jamuna Road, Delhi-6.

అయూబ్ ఖాన్ పర్యటనలు

కెన్నెడీ, డీగాల్ లతో చర్చలు జరుపుతారట

కరాచీ, ఆగస్టు 18—అధ్యక్షుడు అయూబ్ ఖాన్ కామన్వెల్తు ప్రధానుల సమావేశానికి హాజరైన తర్వాత కెనడా పర్యటనకు వెళ్తారు. ఆతర్వాత వాషింగ్టన్ వెళ్ళి, అధ్యక్షుడు కెన్నెడీతో సంభాషణలు జరుపుతారు. పాకిస్తాన్‌కు తిరిగి వచ్చేటప్పుడు శ్రీ అయూబ్ పారిస్‌కు వెళ్ళి అధ్యక్షుడు డీగాల్‌తో యూరప్ సమష్టి విపణి విషయాలు మాట్లాడుతారు.

నేడే చూడండి!
విజయవాడ—అలంకార్ లో
మ్యాట్నీతో ప్రారంభం
బహార్ ఫిలింస్
"షాదీ"
(హిందీ)
అందాలరాణి సైరాబాను
నటించిన చిత్రం
—నవయుగ

బియ్యానికి కనీస ధరల నిర్ణయం

ప్రభుత్వం పరిశీలిస్తున్నట్లు: శ్రీ ఎస్. కె. పాటిల్ వెల్లడి

ఢిల్లీ, ఆగస్టు 18—బియ్యానికి కనీస ధరలను నిర్ణయించాలనే ప్రతిపాదన ప్రస్తుతం పరిశీలనలో ఉన్నదని కేంద్ర ఆహార వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్ నిన్న పార్లమెంటులోని ఆహార వ్యవసాయశాఖల లాంఛనప్రాయమైన సలహా సంఘానికి తెలియజేశారు.

దేశంలోని ఆహార పదార్థాల పరిస్థితిని గురించి ప్రసంగిస్తూ శ్రీ పాటిల్, కేంద్ర ప్రభుత్వం తన కేంద్ర నిల్వలలో చాలినంత ఆహార ధాన్యాల నిల్వలను పొందుపరచి ఉన్నదనీ, దీనికి తోడుగా ఒక గణించదగిన దిగుమతుల కార్యక్రమాన్ని కూడా అమలు జరిపిందనీ, వీటిమూలంగా ప్రభుత్వం ఎటువంటి అత్యవసర పరిస్థితినైనా ఎదుర్కొనగల విధంగా ఉన్నదనీ చెప్పారు.

ఈ దిగుమతుల పథకం రెండు సంవత్సరాల క్రితం నిశ్చయించినదానికంటే ఎక్కువైనది కాదనీ, ఇది 50 లక్షల టన్నుల అవసర నిల్వల కోసం ఉద్దేశించినది మాత్రమేననీ అన్నారు.

ప్రస్తుత ప్రణాళికకు సంబంధించిన మొదటి సంవత్సరంలో ప్రత్తిపంట ఉత్పత్తులు తగ్గిపోయిన విషయమై ప్రసంగిస్తూ శ్రీ పాటిల్, భాక్రానంగల్, రాజస్థాన్ కాలువ, చంబల్, హిరాకుడ్, నాగార్జునసాగర్, తుంగభద్ర, దిగువ భవాని ప్రాజెక్టుల క్రింద తరి భూములుగా మారనున్న నూతన భూములమూలంగా ప్రత్తిపంట అభివృద్ధికి చాలా మంచి భవితవ్యం కనిపిస్తున్నదని అన్నారు. ఈ ప్రాజెక్టులను నిర్వహిస్తున్న రాష్ట్ర ప్రభుత్వాలు, ఈ ప్రాంతాలలో ప్రత్తిపంట సాగు విషయమై ప్రత్యేక పథకాలను రూపొందించాలనీ, ఈ ప్రాంతాలలో చెరకుపంటను పెంపకుండా నిరుత్సాహపరచాలనీ నిశ్చయించబడిందని కూడా చెప్పారు.

వ్యవసాయదారుల ఉత్పత్తులు మార్కెట్టులోనికి రాకపూర్వమే ఆహార ధాన్యాల ధరల నిర్ణయం విషయమై ఎటువంటి చర్యలు తీసుకొన్నారో తెలుపవలసినదిగా ఒక సభ్యుడు అడిగిన ప్రశ్నకు జవాబిస్తూ శ్రీ పాటిల్, వ్యవసాయోత్పత్తుల అభివృద్ధికై వ్యవసాయదారులను ప్రోత్సహించే నిమిత్తం వారి కృషికి కనీస పరిహార ధరలను హామీ నివ్వవలసిన ఆవశ్యకతను గురించి తృతీయ ప్రణాళిక నొక్కి చెబుతున్నదనీ, దాని ప్రకారం మామూలురకం తెల్ల గోధుమలకు ప్రభుత్వం అప్పుడే కనీస ధరలను నిర్ణయించిందనీ, దాని ప్రకారం 1961—62 వ సంవత్సరానికి చెందిన గోధుమలు మణుగు ఒకటికి రూ. 13 ల చొప్పున అమ్మవలసి ఉంటుందనీ, ఎక్కడైనా ఈ గోధుమల ధరలు ఇంతకంటే తక్కువగా ఉంటే కేంద్ర ఆహారశాఖ వెంటనే అక్కడకు వెళ్లి మణుగు రూ. 13 ల చొప్పున అక్కడి గోధుమలను కొనడం ద్వారా రైతులకు కనీస ధరలు లభించేటట్లు చూస్తుందనీ అన్నారు.

ప్రస్తుతం బియ్యానికి కూడా ఇలాగే కనీస ధరలను నిర్ణయించే విషయమై పరిశీలిస్తున్నట్లు వెల్లడించారు.

ఆహార ధాన్యాలకు కొరతగా ఉన్న ప్రాంతాలకూ, దేశంలోని బీద ప్రజలకూ వారి అవసరాలను తీర్చే నిమిత్తం ప్రభుత్వ నిల్వలనుండి ఆహార ధాన్యాలను సమంజసమైన ధరలకు సరఫరా చేయడం జరుగుతున్నదనీ, దేశం మొత్తంమీద ప్రస్తుతం 46 వేల చౌక దుకాణాలు పని చేస్తున్నాయనీ అన్నారు.

తృతీయ ప్రణాళికాకాలంలో ప్రత్తిపంట ఉత్పత్తిని 70 లక్షల బేళ్లకు పెంచాలన్న లక్ష్యాన్ని సిద్ధింపజేసుకొనే నిమిత్తం దేశంలోని కొన్ని రాష్ట్రాలలో ముఖ్యంగా రాజస్థాన్, ఉత్తర ప్రదేశ్, మహారాష్ట్ర, పంజాబ్, బీహార్, మైసూర్, ఆంధ్రప్రదేశ్‌లలో ప్రత్తి పంటను సాగుచేసే భూపరిమితిని ఎక్కువ చేయాలని ప్రభుత్వం ప్రతిపాదించిందనీ, ఈ విషయంలో ఆధునిక వ్యవసాయ విధానాలను అమలు జరపాలని కూడా ప్రతిపాదించిందనీ వ్యవసాయశాఖ సహాయ మంత్రి డా. రాంసుభాగ్‌సింగ్ తెలియజేశారు.

వ్యవసాయ పంటల అభివృద్ధి

రాజ్యసభలో బిల్లుపై చర్చ

ఢిల్లీ, ఆగస్టు 17—సహకార సూత్రాలపై వ్యవసాయ పంటలు మరికొన్ని యితర వస్తువుల ఉత్పత్తి అభివృద్ధి నిమిత్తం ఒక సంస్థ స్థాపన నిర్వహణకు ఉద్దేశించిన బిల్లుపై రాజ్యసభలో నిన్న మరికొంత అసంపూర్ణ చర్చ జరిగింది.

స్వతంత్ర సభ్యులు ముగ్గురు యీ బిల్లును పరిశీలక సంఘానికి పంపాలని కోరారు.

కాంగ్రెస్ సభ్యులు శ్రీ దేవకీనందన్ నారాయణ్, శ్రీ శీలభద్రయాజీ బిల్లును హర్షిస్తూ, సహకారోద్యమాన్ని సుస్థిరమైన పునాదులపై ఏర్పాటు చేయాలని కోరారు.

ముడిచక్కెర ఎగుమతి

ఢిల్లీ, ఆగస్టు 17—అమెరికా దేశాలకు పశ్చిమ యిరోపా జపాన్ కొరియా వియత్నాం కొన్ని ఆఫ్రికా దేశాలకు దాదాపు 2 లక్షల ముడి చక్కెర ఎగుమతికి ఆలోచిస్తున్నట్లు అంతర్జాతీయ వ్యాపార శాఖ మంత్రి శ్రీ మనుభాయ్ షా నిన్న రాజ్యసభలో చెప్పారు.

శ్రీ బాబుభాయ్ చినాయ్ ప్రశ్నకు మంత్రి జవాబిస్తూ ఎగుమతులకోసం ముడి చక్కెర సరఫరా చేసేందుకు భారతదేశంలోని 25 కార్ఖానాలు ముందుకు వచ్చినట్లు తెలియచేశారు. తెల్ల చక్కెర ఉత్పత్తి ధరకన్నా ముడి చక్కెర ఉత్పత్తి ధర టన్నుకు రు. 30 తక్కువ అని అంచనా వేసినట్లు వివరించారు.

Printed and Published by S. V. Swamy B.A., on behalf of Andhra Prabha Limited and Printed at Andhra Prabha Press and published at Chittoor. Editor Neelamraju Venkataseshaiah.

తూర్పు పాకిస్తాన్‌లో టాగూర్ పూర్వీకుల ఇల్లు

పాక్ ప్రభుత్వంచే కొనుగోలు

కరాచీ, ఆగస్టు 18—తూర్పు పాకిస్తాన్‌లోని కుష్తియా జిల్లాలోగల విశ్వకవి రవీంద్రుని పూర్వీకుల గృహాన్ని పాకిస్తాన్ పురావస్తు పరిశోధనశాఖ కొన్నది. ఈ గృహంలో ఒక గ్రంథాలయాన్ని వస్తు ప్రదర్శనశాలను నెలకొల్పదలచారు.

నేడే చూడండి
రాజమండ్రి — శ్యామలాలో
పత్రికలు, ప్రముఖులు ప్రశంసిస్తున్న
దిగ్విజయమయిన 2 వ వారం
విజయవాడ — శేష్ మహల్ లో
రాజన్ ఫిలిమ్సు వారి
తేల్ మాలిష్ బూట్ పాలిష్
తారాగణం: షేక్ ముఖ్తార్, చంద్రశేఖర్, కుంకుం, ఆగా, ము.
డైరెక్షన్: రోమ్ నేదేవ్ సంగీతం: చిత్రగుప్త
—నియోలైట్ రిలీజ్
సీడెడ్ — శ్రీ శ్రీనివాస పిక్చర్సు.
NAVIN

4 వ వారం విజయవాడ శ్రీనివాసలో
3 వ వారం రాజమండ్రి శ్రీవిజయాలో
కింగ్‌కాంగ్
త్వరలో: సరస్వతి పిక్చర్ ప్యాలెస్ — గుంటూరు
కేసరి పిక్చర్ ప్యాలెస్ — ఏలూరు



Regd. No. A-4
ANDHRA PRABHA, CHITTOOR.
సంపుటి : 25 — సంచిక : 228
4 పేజీలు వెల : 7 నయాపైసలు
చిత్తూరు : సోమవారం
20-8-1962

THE LARGEST CIRCULATED TELUGU DAILY ★ ★
ఆంధ్రప్రభ
ఎడిటర్: నీలంరాజు వెంకట శేషయ్య
SIMULTANEOUSLY PUBLISHED FROM CHITTOOR & VIJAYAWADA

తల్లినీ వైద్యుని చంపిన పిచ్చివాడు

మంగుళూరు, ఆగస్టు 19— ఉడిపీలో మతి భ్రమించిన యువకుడు ఒకడు పదునుగల ఒక పరికరంతో మొన్న సాయంత్రం తన తల్లినీ, వైద్యుని కుత్తుకలు కోసి చంపివేశాడు. ఆ సమయంలో హతులు ఇద్దరూ నిద్రపోతున్నారని పోలీసు సూపరింటెండెంట్ శ్రీ అబ్రహాం తెలిపారు. పోలీసులు ఆ పిచ్చి యువకుని నిర్బంధంలోకి తీసుకొన్నారు.

చిత్తూరు లోక్‌సభ ఉపఎన్నిక ప్రచారంలో సర్వపక్ష సంరంభం

పోటీ చాలా తీవ్రంగా ఉండే సూచనలు

వివిధ ప్రాంతాలనుంచి అన్నిరకాల హంగులూ రాక

చిత్తూరు, ఆగస్టు 19—

శ్రీ మాడభూషి అనంతశయనం అయ్యంగారి రాజీనామా వలన ఖాళీ అయిన చిత్తూరు లోక్‌సభ స్థానానికి, రాజంపేట నియోజక వర్గంలో లోగడ ఓడిపోయిన కాంగ్రెసు అభ్యర్థి శ్రీ టి. యన్. విశ్వనాథరెడ్డి, తెనాలి లోక్‌సభ నియోజక వర్గంలో ఓడిపోయిన స్వతంత్ర పార్టీ అభ్యర్థి శ్రీ యన్. జి. రంగా పోటీ చేస్తున్నారు. ఆగస్టు 25 న ఎన్నిక ప్రచారం ఇరువైపులా ముమ్మరంగా సాగుతున్నది. కాంగ్రెసు కమ్యూనిస్టు, స్వతంత్ర పార్టీ, ద్రవిడ మున్నేట్ర క[illegible] పార్టీ నాయకులు ఈ ప్రచారంలో పాల్గొంటున్నారు.

కాంగ్రెసు తరఫున ప్రచారం చేయటానికి వచ్చినవారిలో ఈ క్రింది వారున్నారు—ఇద్దరు మంత్రులుతప్ప, మిగిలిన మంత్రులందరూ, ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్ష, కార్యదర్శులు, [illegible] బి. రాజా, కొత్తపలి పున్నయ్య, పంజారి శ్రీనివాసరావు, శ్రీమతి మోతే వేదకుమారి ప్రభృతులు. కొన్ని తెలుగు జిల్లాలనుంచి, కొన్ని తమిళ జిల్లాలనుంచి ప్రచారకులు, వారి వారి జీపులు, వ్యానులు, కార్లు వగైరాలు.

ఇక కాంగ్రెసువారికి ఆసరాగా ప్రచారం చేస్తున్నవారు కమ్యూనిస్టులు—శ్రీ మఖ్దూం మొహియుద్దీన్ నాయకత్వాన ప్రచారకులు అనేకులు వచ్చి పని చేస్తున్నారు. శ్రీ రంగాను కాంగ్రెసు అభ్యర్థిని తెనాలిలో 2 డించిన శ్రీ కొల్లా వెంకయ్య గూడా ప్రచారం చేస్తున్నారు. మిగతా నాయకులు కూడా వచ్చి ప్రచారంచేసి వెళ్తున్నారు.

స్వతంత్రపార్టీ తరఫున లోగడ రాజంపేటలో కాంగ్రెసు అభ్యర్థిని 2డించిన శ్రీ సి. ఎల్. నరసింహారెడ్డి, శ్రీయుతులు వారు రంగారెడ్డి, వాయుకంటి శంకరరెడ్డి, గౌతు లచ్చన్న ప్రభృతులు పని చేస్తున్నారు.

మద్రాసు కాంగ్రెసు నాయకులు ఇక్కడ ప్రచారానికి వస్తారని ప్రకటించిన తర్వాత ద్రవిడ మున్నేట్ర కజగంవారుగూడా ప్రచార రంగంలోకి ప్రవేశించారు. వీరుగాక స్వతంత్ర పార్టీకి ప్రజా పార్టీవారు గూడా పని చేస్తున్నారు.

ఆనా ఇద్దరు అభ్యర్థులకోసం, మొత్తం ఐదు రాజకీయ పక్షాలు పని చేస్తున్నాయి.

స్థానికు లనేకులు ఈ ప్రచారంలో పని చేస్తున్నారు—కాంగ్రెసువారు శ్రీయుతులు ఎన్. సి. చెంగల్రాయ నాయుడు, వాదమునిరెడ్డి, ఆదికేశవులు నాయుడు, మాతి రాధాకృష్ణయ్య, సైపుల్లాబేగ్, టి. కె. టి. ఎస్. ఆర్. తాతాచారి, విశ్వనాథం, పంజప్ప, ఆంజనేయులు నాయుడు ప్రభృతులు. కమ్యూనిస్టులలో—శ్రీయుతులు రామయ్యపిళ్ళై, బాలకృష్ణారెడ్డి, వజ్రవేలుచెట్టి, సి. కె. నారాయణయణరెడ్డి, డి. సీతారామయ్య ప్రభృతులు.

స్వతంత్రపార్టీ తరఫువారు— శ్రీయుతులు వెంకటకృష్ణయ్య నాయుడు, పి. రాజగోపాల నాయుడు, సి. డి. నాయుడు, శ్రీనివాసులు నాయుడు, కలిచెర్ల నరసింహారెడ్డి, వెంకటరెడ్డి ప్రభృతులు.

స్వతంత్రపార్టీవారు కాంగ్రెసువారికంటే ముందుగానే ఇంటింటికీ వెళ్ళి ప్రచారం ప్రారంభించారు. ప్రచారం ముగిసిన గత వారం రోజులలో జీపులు కార్లు, ప్రచారకులు ఇరుపక్షాలలోనూ విపరీతంగా పెరిగిపోయినారు. బుర్రకథలు, మైక్రోఫోన్లలో నినాదాలు పెరిగిపోయినాయి. బజార్లలో కాంగ్రెసు జండాల తోరణాలు, స్వతంత్రపార్టీ జండాల తోరణాలు, ఇంత అలజడిలోనూ కొంత సొంపును సమకూర్చినాయి.

పోలీసులు చాలా జాగ్రత్త వహించుతున్నారు.

గత ఎన్నికలలో ముగ్గురు అభ్యర్థులు పోటీ చేశారు. వారి కిట్లా ఓట్లు వచ్చినాయి—

శ్రీ అనంతశయనం		130026
శ్రీ సి. వి. ఎల్. నారాయణ	(ప్ర. పా)	10606
శ్రీ సిద్ధయ్య నాయుడు	(స్వ)	52126
మొత్తం ఓటర్లు		437865

అప్పుడు దాదాపు సగం ఓట్లు పడినాయి.

(మిగత 3 వ పేజీలో)

కాంగ్రెస్ పదవులకు కుంభరాం రాజీనామా

కార్యవర్గం ఆమోదం

ఢిల్లీ, ఆగస్టు 19—రాజస్థాన్ ప్రదేశ్ కాంగ్రెస్ కార్యవర్గ సభ్యత్వానికి, ప్రదేశ్ కాంగ్రెస్ ఎన్నికల సభ్యత్వానికి శ్రీ కుంభరాం ఆర్య రాజీనామా[illegible] కార్యవర్గం ఆమోదించినట్లు [illegible] శ్రీ కె. కె. [illegible] నిన్న వెల్లడించారు.

కాంగ్రెస్ [illegible] సిఫారసుల ఫలితంగా శ్రీ ఆర్య [illegible] పదవులకు రాజీనామా ఇచ్చారు. క్రిందటి జాతీయ ఎన్నికలలో పార్టీకి వ్యతిరేకమైన కార్యకలాపాలు సాగించినట్లు క్రమశిక్షణా సంఘం శ్రీ ఆర్యపై ఆరోపణలు చేసింది.

రాజస్థాన్ కాంగ్రెస్‌లో క్రమశిక్షణను అమలు జరిపేందుకు, అవసరమైన ఎడల మరికొన్ని చర్యలు తీసుకోడానికి కూడా కార్యవర్గం క్రమశిక్షణా సంఘానికి అధికారం ఇచ్చినట్లు అధికారపూర్వకంగా ప్రకటించారు.

కాని క్రిందటి ఎన్నికలలో పార్టీకి అపకారం చేసినట్లు అంగీకరించారని పేర్కొంటున్న రాజస్థాన్ మాజీ ముఖ్యమంత్రి శ్రీ జై నారాయణ్ వ్యాస్‌పై చర్య తీసుకోవాలని కాంగ్రెస్ అధిష్ఠానవర్గం నిశ్చయించినదీ లేనిదీ శ్రీ షా సూచించలేదు.

ఈ నెల 22 తేదీ ఢిల్లీలో సమావేశం అవుతున్న కాంగ్రెస్ పార్లమెంటరీ సంఘం రాజస్థాన్ పరిస్థితిని గూర్చి చర్చిస్తారని తెలుస్తున్నది.

రాజస్థాన్ శాసనసభ కాంగ్రెస్ పక్షంనుండి విశ్వాస ప్రకటన పొందాలని పార్లమెంటరీ సంఘం ముఖ్యమంత్రి శ్రీ మోహన్‌లాల్ సుఖాడియాను కోరవచ్చునని అభిజ్ఞవర్గాల ద్వారా తెలుస్తున్నది.

పంజాబ్ ముఖ్యమంత్రి సర్దార్ ప్రతాప్‌సింగ్ కైరాన్ ప్రదేశ్ కాం[illegible] అధ్యక్షుడు, మంత్రి అయిన శ్రీ దర్బారా సింగ్ మధ్య కలతల దృష్ట్యా పంజాబ్ పరిస్థితిని కూడా పార్లమెంటరీ సంఘం పరిశీలించవచ్చునని తెలుస్తున్నది.

పంజాబ్ కాంగ్రెస్‌లో విభేదాల పరిష్కారానికి అధిష్ఠానవర్గం ప్రయత్నిస్తున్నట్లు శ్రీ కైరాన్, శ్రీ దర్బారాసింగ్ మధ్య సామరస్యం కుదరడం సాధ్యమని ఆశిస్తున్నట్లు అఖిల భారత కాంగ్రెస్ ప్రతినిధి ఒకరు చెప్పారు.

దిబ్రూఘర్‌లోకి వరదనీరు ప్రవేశం

దిబ్రూఘర్, ఆగస్టు 19— బ్రహ్మపుత్ర వరద నీరు దిబ్రూఘర్ పట్టణంలో ప్రవేశించింది. పట్టణంలోని రహదారులు అన్నీ అడుగున్నరనుండి 5 అడుగుల వరద నీటిలో [illegible] పోయినవి.

వరదనీరు ఎడతెరిపిలేని వానవల్ల పట్టణ జీవితానికి అంతరాయం ఏర్పడింది.

నేటి ఉదయం బ్రహ్మపుత్ర వరద నీటి మట్టం 345.3 అడుగులు.

బర్మాచే నాగానేరస్తుల [illegible]

కలకత్తా, ఆగస్టు 19—కోహిమాతో నేరంతో సంబంధం ఉన్న ముగ్గురు నాగాలను బర్మా ఉద్యోగులు రంగూన్‌లోని భారత దౌత్య కార్యాలయానికి అప్పజెప్పారు.

ఈ నాగాలను ఈ ఉదయం ఇక్కడికి విమానంలో తీసుకువచ్చారు. వారు డమ్ డమ్ విమానాశ్రయంలో దిగగానే పోలీసులు నిర్బంధంలోకి తీసుకొన్నారు.

భారతదేశంలో ఫ్రెంచి రాయబారి శ్రీ జీన్‌పాల్ గార్నియర్ ఆగస్టు 16 న ఢిల్లీలో, ప్రధాని నెహ్రూకు మాజీ ఫ్రెంచి వలసలపై ఒడంబడికలను లాంఛన ప్రాయంగా అందిస్తున్నారు

మధ్యప్రదేశ్ మంత్రివర్గ విస్తరణ

ఇండోరు, ఆగస్టు 19— మధ్యప్రదేశ్ మంత్రి మండలిని విస్తరించాలని నిశ్చయించినట్లు ముఖ్య మంత్రి శ్రీ బి. ఎ. మండ్లాయ్ మొన్న రాత్రి ప్రకటించారు.

మంత్రి మండలిలో ప్రస్తుతం 15 మంది మంత్రులు ఉన్నారు. శాసనసభ వచ్చే సమావేశంలోగా విస్తరించాలని ప్రయత్నం. శాసనసభ కాంగ్రెసు నాయకుడుగా తాను ఇటీవల తిరిగి ఎన్నిక కావడంతో ప్రదేశ్ రాజకీయాలు ఇక సుస్థిరం కాగలవని శ్రీ మండ్లాయ్ ఆశాభావం ప్రకటించారు.

చిత్తూరు జిల్లా బలిజ సంఘం

చిత్తూరు, ఆగస్టు 19—చిత్తూరులోని గురుభవన్‌లో ఈ దినం జిల్లా బలిజ సంఘ సమావేశం జరిగింది. ఎమ్మెల్యే శ్రీ కె. సిద్ధయ్య నాయుడు స్వాగతం చెప్పారు. ఈ సభకు ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి, రాష్ట్ర పరిశ్రమలమంత్రి డాక్టర్ వి. లక్ష్మి నరసయ్య, దేవాదాయమంత్రిణి శ్రీమతి టి. ఎన్. సదాలక్ష్మి, మాజీమంత్రి శ్రీ పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి, మాజీ శాసన సభ్యుడు శ్రీ మేడూరి నాగేశ్వరరావు, రాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య, కాంగ్రెసు అభ్యర్థి శ్రీ టి. ఎన్. విశ్వనాథరెడ్డి వచ్చారు. మాజీ శాసన సభ్యుడు శ్రీ బి. రత్నసభాపతి అధ్యక్షత వహించారు. శ్రీ గల్లా రామచంద్రనాయుడు, యం. యం. రత్నం, శ్రీ కొత్తపు చంగయ్యశెట్టి, తదితరులు కార్యక్రమాల నిర్వహణలో పాల్గొన్నారు. జిల్లా బలిజ సంఘ అధ్యక్షుడు శ్రీ ఇంటి మునుస్వామి నాయుడు ముఖ్యమంత్రికి సన్మాన పత్రాన్ని సమర్పించారు. దేశంలో పేదరికం పోవటానికి అందరూ కృషి చేయాలని ముఖ్యమంత్రి పిలుపు చెప్పారు.

వాషింగ్టన్, ఆగస్టు 18—పెరూతో దౌత్య సంబంధాలను అమెరికా నిన్న పునరుద్ధరించుకొన్నది. పెరూలో రాజ్యాంగ బద్ధమైన ప్రభుత్వ స్థాపనకై కొత్త సైనిక ప్రభుత్వం ముఖ్యమైన కొన్ని చర్యలు తీసుకొన్నదట.

పార్లమెంటరీ హక్కులేవో వెంటనే తేల్చుకోవాలి

పత్రికలకు ప్రజలకు ఆచార్య హీరేన్ ముఖర్జీ హెచ్చరిక

హైదరాబాదు, ఆగస్టు 19:— పార్లమెంటు ప్రత్యేకహక్కులు (ప్రివిలేజస్) ఏవి అన్న సమస్యను ఇంక జాప్యం కానీయకుండా వెంటనే తేల్చుకోటం అవసరమని పార్లమెంటు సభ్యుడు ఆచార్య హీరేన్ ముఖర్జీ నిన్న ఇక్కడ ఆంధ్రప్రదేశ్ పాత్రికేయుల సమావేశంలో హెచ్చరించారు.

ఈ విషయంలో, పత్రికలూ ప్రజలూ కూడా తగు శ్రద్ధ తీసికొని, పార్లమెంటుల ప్రత్యేక హక్కుల విషయం క్రోడీకరింపు కొంటేనే పత్రికలు తమ విధ్యుక్త ధర్మాలను సరిగా నిర్వహించటం గలుగుతవని అన్నారు.

ఆచార్య హీరేన్ ముఖర్జీ, కమ్యూనిస్టుపార్టీ సమావేశాలకై ఇదివరకే వచ్చిన సందర్భంలో నిన్న ఉస్మానియా విశ్వవిద్యాలయంలో పత్రికా రచనా శాఖాధిపతి శ్రీ యస్. వి. గోవిందరాజన్ అధ్యక్షతన ఆంధ్రరాష్ట్ర పత్రికా రచయితల సంఘం ఈ సభ ఏర్పాటు చేసింది.

పార్లమెంటు ఇంతవరకు తాను అనుసరిస్తున్న కార్యక్రమ విధానాల నిబంధనలకే ఇంతవరకూ ఆమోదంతెలిపి ఉండలేదని శ్రీ ముఖర్జీ విమర్శించారు.

"పార్లమెంటు అనుసరిస్తున్న నిబంధనలు సాంప్రదాయాలు కూడా అనుభవం వల్ల గడించుకొంటూ వచ్చినవే సాగిపోతున్నవి. అందుచేత పార్లమెంటుకు కల ప్రత్యేక హక్కుల సమస్య మరింత క్లిష్టంగా తయారయింది.

బ్రిటిష్ పార్లమెంటులోని నిబంధనలు సాంప్రదాయాలు మొదలైన వాటి అధికారం బ్రిటన్ భారతీయులకు అప్పగింపగానే భారత పార్లమెంటు తాత్కాలికానుసరణను తానూ అవలంబించుకొన్నది. కాని ఆ తర్వాత భారత పార్లమెంటు ఇన్ని సంవత్సరాలుగా సాగివచ్చాక కూడా స్వంతంగా ఈ నిబంధనలను క్రోడీకరించుకొని మార్చుకోవడం జరగనే లేదు. ఇప్పటికీ బ్రిటిష్ పార్లమెంటు నిబంధనలనే ఉటంకించుకొని మన కలాపం సాగించుకొంటున్నాము. ఇలా పరాయివారిపై ఇంకా ఆధారపడి ఉండటంవల్లనే మన నిబంధనలను మనం సంస్కరించుకొని ఏర్పరుచుకోలేకుండా ఉన్నాము.

రాజ్యాంగంలో, పార్లమెంటరీ ప్రత్యేక హక్కులను క్రోడీకరించాలని స్పష్టంగా సూచించి ఉన్నా ఇంతవరకు ఈ క్రోడీకరణ జరగలేదు.

పత్రికలు చాల ముఖ్యమైన విధులను కొన్నిటిని నిర్వహించవలసి ఉన్నది. వీటిలో పార్లమెంటు జోక్యం కల్పించుకోరాదు. పత్రికా స్వాతంత్ర్యం సమస్య ఉన్నది. విమర్శలకు అవసరమూ కూడా ఉన్నది. ఇక పత్రికలు స్వేచ్ఛగా విమర్శించటానికి సమర్థులేరు?" అని శ్రీ ముఖర్జీ ప్రశ్నించారు.

"ఇటీవల బ్లిట్జ్ పత్రిక విషయంలో రేగిన పార్లమెంటరీ హక్కుల సమస్యను, అతిస్వల్ప విషయంగా నవ్వులాటగా త్రోసివేసికొని ఉండవచ్చును. ఆచార్య కృపలానీ పై బ్లిట్జ్ వ్రాతలను నాకు నేను కూడా చాలా అసహ్యించుకొన్నాను. కాని అంత హంగామా చేసుకోవలసిన అవసరంమాత్రం లేదనిపిస్తుంది. పార్లమెంటులో అమాత్రం రసికత్వం లేదే అనిపించింది.

నేటి పత్రికా రచన

"ఈనాడు పత్రికా రచన ఒకవృత్తి మాత్రమే తప్ప పూర్వంవలె ఒక ఆశయ కృషికాదు అనే చౌకబారు విమర్శలు కొందరు చేశారు.

దేశం అస్వతంత్రమై ఉన్న రోజుల్లో సహజంగానే మన రాజకీయ నాయకులంతా పత్రికలు బలమైన ఆయుధాలు కాబట్టి పత్రికలు చేపట్టారు.

ఈనాడు పత్రికలు బృహత్తర సంస్థలుగా తయారయినాయి. యాంత్రికంగానూ సాంకేతికంగానూ కూడా పత్రికలలో ఎంతో అభివృద్ధి పురోగమనమూ వచ్చాయి. అందుచేత ఈ నాటి పత్రికారచయితలు నేను పూర్తిగా మారిపోయిన నూతన పరిస్థితులలో తాము పనిచేయవలసి వచ్చింది.

ఈ నాటికీ నిస్వార్థంగా వ్రాసే పత్రికా రచయితలు చాలమంది ఉన్నారు.

లేకుంటే మా పార్టీకి ఏమాత్రమూ పత్రికా ప్రచారమే లేకుండా పోయి ఉండేది. మొత్తం మీద చూచుకొంటే పత్రికా రచయితలు, కొంత తమ వృత్తి ధర్మాన్ననుసరించుకోవలసి ఉంటుంది" అని హీరేన్ ముఖర్జీ అన్నారు.

రామచంద్రపురం భారీ విద్యుత్కర్మాగారం

1965 నాటికి పని మొదలు కావచ్చునని శ్రీ మాథుర్ ఆశ

హైదరాబాద్, ఆగస్టు 19— హైదరాబాద్‌కు 18 మైళ్ల దూరంలో ఉన్న రామచంద్రపురంలో భారీ విద్యుచ్ఛక్తి కర్మాగారం 1965 నాటికి పని ప్రారంభించవచ్చుననీ, నిర్మాణానికి ప్లానులు మొదలైనవన్నీ నెల రోజులలోగా సిద్ధపూర్ణం కావచ్చుననీ, హెవీ ఎలెక్ట్రికల్స్ సంస్థ అధ్యక్షుడు శ్రీ కె. బి. మాథుర్ నిన్న విలేఖరులకు వెల్లడించారు.

జెకోస్లొవేకియా సహకారంతో నిర్మితం కానున్న ఈ పథకం అంతిమ స్వరూపం నిర్ణయించుకొనేందుకు ముగ్గురు భారతీయ ఇంజనీర్లు జెకోస్లొవేకియా వెళ్ళినట్లూ, నెల రోజులలో వారు ప్లానులన్నీ సిద్ధంచేసుకొని రానున్నట్లూ శ్రీ మాథుర్ తెలిపారు.

రాష్ట్ర ప్రభుత్వం కర్మాగార విస్తరణ స్థలాన్నంతనూ కర్మాగార సంస్థ అధికారులకు అప్పజెప్పివేసిందనీ, స్థలం అంతా చదును చేసి బాగుచేసే పని పూర్తయిందనీ ఇంక ఫ్యాక్టరీ నిర్మాణానికి కావలసిన తొలి పనులన్నీ డిసెంబరు నాటికి పూర్తి చేసుకొని ముఖ్య కర్మాగార నిర్మాణం అప్పటినుంచి ప్రారంభం కాగలదనీ, ఫ్యాక్టరీలో ఉత్పత్తి 1965 నుంచీ సాగగలదనీ శ్రీ మాథుర్ చెప్పారు. ఫ్యాక్టరీ తయారయే నాటికి కావలసిన ఇంజనీర్లను సాంకేతిక నిపుణులను తయారు చేసుకొనేందుకు కృషి జరుగుతున్నట్లు వెల్లడించారు.

కర్మాగారం పూర్తి అవగానే దాదాపు 20000 మంది పనివారలకు ఇక్కడ ఉద్యోగాలుండే అవకాశం ఉందనీ శ్రీ మాథుర్ తెలిపారు.

(మిగతా 3 వ పేజీలో)

బీహార్ అస్సాంలలో తిరిగి వరదలు

పాట్నా, ఆగస్టు 19—మొన్న విపరీతమైన వర్షాలవల్ల గండక్, భాగ్మతీ, కోశి మొదలయిన నదులు ఉపనదులు పొంగి దర్భాంగా, ముజఫర్‌పూర్ జిల్లాలలో 200 గ్రామాలలోకి వరదనీరు ప్రవహించినది. గత 45 రోజులలో ఈ నదులు నాలుగుసార్లు పొంగినవి. ఉత్తర బీహార్‌లో పెక్కు పైర్లు దెబ్బతిన్నాయి.

బైరాగ్నియా సమీపంలోని పల్లపు ప్రాంతాలలో 12 వేలమంది వరద బాధితులను ఎత్తు ప్రాంతాలకు చేర్చారు. విద్యుచ్ఛక్తి పోయినది. బైరాగ్నియాలోని బ్లాకు అభివృద్ధి కార్యాలయాన్ని బదిలీ చేయవలసి వచ్చినది.

అస్సాంలో వర్షాలవల్ల బ్రహ్మపుత్రానది పొంగి దిబ్రూఘర్ ప్రాంతంలో నాలుగువేల మందికి బెడద కలిగించినది. ఒక రహదారి రెండున్నర అడుగుల ఎత్తున నీటిక్రింద మునిగిపోయినది. ఈ ప్రాంతంలో ఈ సంవత్సరం అప్పుడే నాలుగు దఫాలు వరదలు వచ్చాయి.

మాస్కోలో రోదసీ కవలలకు స్వాగతం

మాస్కో, ఆగస్టు 19—రోదసీయాత్ర చేసి వచ్చిన అంద్రియన్ నికొలాయేవ్, పావెల్ పొపొవిచ్‌లను కౌగిలింతలతో పూలమాలలతో, ముద్దులతో మాస్కో ప్రజలు స్వాగతమిచ్చారు. శ్రీ క్రుశ్చేవ్ వారికి స్వాగతమిచ్చి, "వారిని ఉన్నతాధికారులందరికీ పరిచయం చేశారు. పొపొవిచ్ కుమార్తె నటాషా (6 ఏళ్ళు) ను శ్రీ క్రుశ్చేవ్ చేతితో పట్టుకుని తిరిగాడు. రోదసీ యాత్రికులు తమ కుటుంబంవారితో పరిచయం కలిపారు. రోదసీలో ఒక సమష్టి కృషి చేయటానికి అవకాశం ఇచ్చినందుకు, శ్రీ క్రుశ్చేవ్‌కు కృతజ్ఞత చెప్పుకున్నారు.

పది లక్షలమంది ప్రజలు విమానాశ్రయం దగ్గరచేరి హర్షధ్వానాలు చేశారు. రష్యా ప్రభుత్వం, వారికి దేశంలోకల్లా పెద్ద బిరుదునిచ్చి సత్కరించింది. ఈ రోదసీ కవలలను, ప్రథమ ద్వితీయ రోదసీ యాత్రికులు గగారిన్, తితోవ్ కలసికొని కౌగిలించుకున్నారు.

"శ్రీ క్రుశ్చేవ్ మాట్లాడుతూ, తూర్పు జర్మనీతో శాంతి సంధి చేసుకున్న తర్వాత, పశ్చిమ జర్మనీకి కొన్ని హామీలను ఇవ్వటం సాధ్యమవుతుందనీ, అక్కడ ఇంకా విదేశీ సేనలు ఉండటం అవసరమనుకుంటే, సమితి సేనలను ఉంచవచ్చుననీ అన్నారు. ముందుగా ద్వితీయ సంగ్రామ చిహ్నాలు లేకుండా తుడిచిపెట్టాలనీ, దానికోసం శాంతి సంధి అవసరమనీ అన్నారు.

జర్మనీలో సమితి సేనలను ఉంచినా, అవి అట్లాంటిక్ కూటమి రాజ్యాల సైన్యం కారాదన్నారు.

జాతీయ పారిశ్రామిక అభివృద్ధి సంస్థ నిర్వహణ

సభలో విమర్శలకు శ్రీ నిత్యానంద కనుంగో జవాబు

ఢిల్లీ, ఆగస్టు 19—

జాతీయ పారిశ్రామికాభివృద్ధి సంస్థ దాని డైరెక్టర్లపట్ల ఆశ్రిత పక్షపాతం చూపి ప్రత్యేక లాభాలు సమకూరుస్తూ కుట్ర సంఘంగా తయారు అయిందనే విమర్శను పరిశ్రమల మంత్రి శ్రీ నిత్యానంద కనుంగో నిన్న లోక్‌సభలో గట్టిగా ఖండించారు.

ప్రభుత్వ అప్పులన్నీ అంగీకరించి డబ్బు లేకుండా తన కాలాన్ని, శక్తిని వినియోగిస్తున్న పెద్దలకు ఉద్దేశాలు అంటగట్టడం అన్యాయమని శ్రీ కానుంగో పేర్కొన్నారు.

జాతీయ పారిశ్రామికాభివృద్ధి సంస్థ వార్షిక నివేదికలు, 1958 నుండి 1961 వరకు తనిఖీ చేసిన జమా ఖర్చుల లెక్కలపై లోక్‌సభలో 2 గంటల చర్చ సందర్భంగా శ్రీ కానుంగో జోక్యం కలిగించుకొని పై విధంగా చెప్పారు.

శ్రీ వారంకర్ గుప్తా (కాం) ప్రారంభించిన యీ చర్చలో కాంగ్రెస్ సభ్యులు, ప్రతిపక్ష సభ్యులు అభివృద్ధి సంస్థ పనిని ఘాటుగా విమర్శించారు.

ఏ ఉద్దేశాలతో యీ సంస్థను సృష్టించారో వాటిని నెరవేర్చడంలో అది ఘోరంగా విఫలం అయినట్లు శ్రీ గుప్తా చెప్పారు.

మరొక కాంగ్రెస్ సభ్యుడు శ్రీ డి. సి. శర్మ మాట్లాడుతూ యీ సంస్థ వ్యవహారాలను బాగుపరచలేని ఎడల దానిని మూసివేసి దాని విధులను మరొక సంస్థను అప్పగించాలని సూచించారు.

శ్రీ జస్వంత్ మెహతా (ప్రజాసోషలిస్టు) ప్రసంగిస్తూ వెనుకబడిన ప్రాంతాల పారిశ్రామికాభివృద్ధిని యీ సంస్థ నిర్లక్ష్యం చేసినట్లు పేర్కొన్నారు.

శ్రీ హోమి దాజీ (కమ్యూనిస్టు) యీ సంస్థ ఋణాలు మంజూరు చేస్తున్న తీరును తీవ్రంగా ఆక్షేపించారు.

శ్రీ కానుంగో ప్రసంగంలోని మరికొన్ని వివరాలు యివి: జాతీయ పారిశ్రామికాభివృద్ధి సంస్థ డైరెక్టర్లు యీ సంస్థవద్ద ఋణం తీసుకునే కొన్ని కంపెనీలలో డైరెక్టర్లుగా ఉంటున్నప్పటికీ వాటిలో వారికిగల ఆసక్తి, శ్రద్ధ బహు స్వల్పమైనది. కంపెనీ చట్టం అతి కఠినమైనది. దాని ప్రకారం కంపెనీ డైరెక్టర్లు ఇతర కంపెనీలలో వారికిగల శ్రద్ధాసక్తులను వెల్లడించవలసి ఉన్నది. ఋణాలు తీసుకునే కంపెనీలలో యీ డైరక్టర్లకు ప్రముఖమైన శ్రద్ధాసక్తులు లేవు. ఈ సంస్థ చేసిన పనిని సమర్థించవలసి ఉన్నది. ఈ సంస్థ సహాయంవల్లనే అనేక జనపనార మిల్లులను ఆధునిక యంత్రాగారాలుగా మార్చకలిగారు. ఈ సంస్థ నిర్వహణను మరింత బాగుపరిచే నిమిత్తం అంతనాం సంఘ సిఫారసులు అన్నింటిని ప్రభుత్వం ఆమోదిస్తున్నది.

వందమంది అకాలీలు అరెస్టు

పార్లమెంటు సభ్యులు ముగ్గురి నిరసన

ఢిల్లీ, ఆగస్టు 19—అమృతసర్‌లోని స్వర్ణ దేవాలయ ప్రాంగణంలో అకాలీ నాయకులు మాస్టర్ తారాసింగ్, సంత్ ఫతేసింగ్‌లతోసహా మొత్తం 100 మంది అకాలీలను పోలీసులు అరెస్టు చేశారు.

డిప్యూటీ కమీషనర్ శ్రీ సుందర్‌సింగ్ ఒక పత్రికా ప్రకటన చేస్తూ ఇట్లా వివరించారు: "మాస్టర్ తారాసింగ్ వర్గంవారు ఎక్కువగా తిరిగే శ్రీ గురురామ్‌దాస్ శారియాలో ఒక సమావేశం జరపాలని సంత్ ఫతేసింగ్ నిశ్చయించినట్లు సమాచారం అందినది. ఈ సమావేశం ఎట్లా అయినా జరుగకుండా చూడాలని మాస్టర్ తారాసింగ్ వర్గంవారు కృతనిశ్చయులయినారు. సంత్ ఫతేసింగ్ సమావేశానికి తమ అంగీకరించేది లేదని గురుద్వార ప్రబంధక్ సంఘాధ్యక్షుడు సర్దార్ కృపాల్‌సింగ్ ప్రకటించారు. శాంతి భద్రతలు భగ్నం కావచ్చునే అనుమానాన్ని వెలిబుచ్చారు. ఈ విషమ పరిస్థితిలో శాంతి భద్రతల రక్షణ దృష్ట్యా అకాలీలను అరెస్టు చేయవలసి వచ్చినది."

అకాలీలను పోలీసులు అరెస్టు చేసినందుకు పార్లమెంటు సభ్యులు సర్దార్ కపూర్‌సింగ్, సర్దార్ ధనిసింగ్ గుల్షాన్, సర్దార్ బూటాసింగ్ తీవ్రమైన ఆక్షేపణ తెలుపుతూ ఒక ప్రకటన చేశారు. వీరి అరెస్టుకు పంజాబ్ ప్రభుత్వం చూపిన సాకు (శాంతి భద్రతల రక్షణ) పూర్తిగా అనుచితమైనదని పేర్కొన్నారు.

మొత్తం 80 మంది అకాలీలు సంత్ ఫతేసింగ్ నాయకత్వంపై పూర్తి విశ్వాసాన్ని ప్రకటిస్తూ ఒక తీర్మానం చేశారు.

అకాలీదళ్ ప్రతిపక్షానికి చెందిన వీరు స్వర్ణ దేవాలయ ప్రాంగణంలోని అకాలీ తాఖత్‌ముందు సమావేశమైనారు. మాస్టర్ తారాసింగ్, శ్రీ కృపాల్‌సింగ్ పెద్దలాలు రాజీనామాలు ఇవ్వాలని కోరారు.

మాస్టర్ తారాసింగ్ నాయకత్వంలో అవిశ్వాసాన్ని ప్రకటిస్తూ మరొక తీర్మానం చేశారు.

గురురామ్‌దాస్ శారియాలోకి పోలీసులు ప్రవేశించినందుకు నిరసన తెలుపుతూ సమావేశానికి హాజరయిన ఐదుగురు సభ్యులు ప్రదర్శనలు జరిపారు. తమంతట తాము అరెస్టు కావడానికి ప్రయత్నించారు.

చిత్తూరు 'ఆంధ్రప్రభ' కార్యాలయాన్ని ఆంధ్ర, మద్రాసు ముఖ్యమంత్రులు శ్రీ సంజీవరెడ్డి, శ్రీ కామరాజ నాడార్లు సందర్శించినప్పుడు ఆంధ్రప్రభ డైరెక్టర్ శ్రీ భగవాన్‌దాస్ గోయంకా వారికి వివిధ శాఖలలో పనులను వివరించారు. సర్క్యులేషన్ శాఖలో చిరునామా ముద్రణ యంత్రంతో ప్లేట్లను చూపిస్తున్నారు.

సంగ్రహ ప్రకటనలు

కావలెను

హిందూ కాలేజి హైయ్యర్ సెకండరీ స్కూలు, మచిలీపట్టణం

ఒక మాథమాటిక్సు బి. ఇడి., అసిస్టెంటు ఉద్యోగమునకు పూర్తి వివరములతో దరఖాస్తులు 22—8—'62 లోగా హెడ్మాస్టరుకు చేరే లాగున కోరబడుచున్నవి. దరఖాస్తు కాపీ డి.ఇ.ఓ. కృష్ణా ఈస్టు, చిలకలపూడికి పంపవలెను. సెలెక్టు అయిన అభ్యర్థి వెంటనే ఉద్యోగములో చేరవలెను.

ఎం. వీరభద్రరావు, హెడ్మాస్టరు.

కావలెను

లూథరన్ హైస్కూలు. ఎడ్లపాడు, గుంటూరు జిల్లా.

పూర్తి అర్హతలుగల జూనియర్ తెలుగు పండిట్ 21—8—62 లోపుగా చేరునట్లు అర్జీని కరస్పాండెంటుకు పంపుతూ, ఒక కాపీని నర్సారావుపేట డి. ఇ. ఓ. గార్కి పంపవలెను. గవర్నమెంటువారు నిర్ణయించిన వేతనము ఇవ్వబడును.

పి. జ్ఞానానందము, కరస్పాండెంటు.

టెండరు నోటీసు

తుని మునిసిపాలిటీ

తుని మున్సిపల్ కమీషనరుగారిచే 27—8—'62 తేదీ సాయంత్రం 4—0 గం. వరకు సుమారు 58,220—లు విలువగల తారు, సిమ్మెంటు, మెటల్ రోడ్డు వగైరా పనులు చేయుటకుగాను సీలువేసిన టెండర్లు తీసుకొనబడును. టెండరు ఫారములు మొదలగునవి మున్సిపల్ ఆఫీసులో ఫీజు చెల్లించి పొందవచ్చును. ఇదితర విషయములు ఆఫీసు పనివేయు వేళలలో పొందవచ్చును.

(సం.) ఎస్. జె. సుందరరావు, కమీషనరు మరియు స్పెషల్ ఆఫీసరు.

కావలెను

చీరాల కో-ఆపరేటివ్ స్పిన్నింగ్ మిల్లు లిమిటెడ్, చీరాల, గుంటూరుజిల్లా (ఆంధ్రప్రదేశ్).

బ్లోరూం కం కార్డింగ్ ఫిట్టర్, స్పీడ్ ఫ్రేం ఫిట్టర్, రింగ్‌ఫ్రేం ఫిట్టర్, మేస్త్రీలు, టెంటర్లు, సైడర్లు ఉద్యోగములకు దరఖాస్తులు కోరబడుతున్నవి. ఫిటర్లు, మేస్త్రీల ఉద్యోగములకు అభ్యర్థులు ఫైన్‌కౌంటు స్పిన్నింగ్ మిల్లులో కనీసము 10 సం.ల అనుభవము, సైడర్లు, టెంటర్లు కనీసము 3 సం.ల అనుభవము కలిగి వుండవలెను. వయస్సు, అర్హతలు, అనుభవము ... యోగ్యతాపత్రములు కాపీలతో దరఖాస్తులు దిగువ సంతకందారుకు 15—9—'62 లోగా చేరునట్లు పంపవలెను. అభ్యర్థులు పిలిచినప్పుడు ఇంటర్వ్యూ నిమిత్తం తమ స్వంత ఖర్చులతో హాజరయ్యేందుకు సిద్ధంగా వుండవలెను.

జనరల్ మేనేజరు.

నోటీసు

తెనాలి డి|| మునసబు కోర్టు

Os. 75|55 I.A. 426|1961

పిటీషనర్లు—షేకు దావూద్ వగైరాలు

రెస్పాండెంట్లు—మహమ్మద్ అబ్దుల్ హమీద్ వగైరాలు.

పిటీషనర్ల తరపున దాఖలుచేసిన షెడ్యూల్లు తెనాలి మెయిన్ బజారులో యున్న (1) కాశ్మీరు సిల్కు ప్యాలెస్ వున్నటువంటి పెంకుటికొట్టున్నూ (2) అజంతా మిలిటరీ భోజన హోటల్ వున్న కొట్టున్నూ, (3) సిల్కు హవుస్ అను పేరుతో ఉన్న పెంకుటి కొట్టున్నూ సదరు మూడు అంటుములు యేక ఖండముగా యున్న యీ దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తిని. 24-9-62 తేదీ పగలు 11 గంటల నుంచి పై కోర్టు వారిచే బహిరంగముగా వేలం వేయబడునని ఇందుమూలముగా తెలియచేయడమైనది.

షెడ్యూలు

గుంటూరు డి. తెనాలి సబ్ డి. తెనాలి మున్సిపల్ 5వ వార్డు డి. నెం. 49రు. యి. 0—01 డి.నెం. 50 రు యి. 0—01డి, నెం 51రు యి. 0—08 సెంట్లు ఏక ఖండముకు హద్దులు.

తూ. జక్కా కృష్ణమూర్తి వగైరాలు, ద. సంకా నరసింహమూర్తి వగైరాలు, ప. ఇమ్మడి వెంకటసుబ్బారావు, ఉ. సర్కారు రోడ్డు వగైరాలు. ఈ హద్దుల మధ్య చ. గ. 463—43లు.

సర్కారు పాట రు. 1 లక్ష 50 వేలు.

యల్. రామపాదరావు, పిటీషనర్ల తరపు అడ్వొకేట్.

2 వ రువెజ్జు నోటిఫికేషన్

ఫార్మసీ కోర్సులో (కొత్త రెగ్యులేషన్సు) డిప్లమో కు దరఖాస్తులు జారీచేయుటకు తీసుకొనుటకు కడపటి తేదీలు దిగువ తెలిపిన ప్రకారం పొడిగించబడినవి.

దరఖాస్తు ఫారముకు, ప్రాస్పెక్టసుకు, రిక్వీజిషను తీసుకొను తేది: 31—8—'62. పూర్తిచేసిన దరఖాస్తులు ఆంధ్ర మెడికల్ కాలేజి ప్రిన్సిపల్ ఆఫీసులో తీసుకొనబడు తేదీ 10—9—'62.

ప్రిన్సిపాల్.

ఆంధ్ర మెడికల్ కాలేజి విశాఖపట్నం.

డాక్టర్ వృత్తి చేయండి!

ఇంటిలో ఏకాంతంగా కూర్చుని వుండేప్పుడు పోస్టల్ ... ద్వారా, హోమియోపతి చదువుకొని, ... కాలేజిద్వారా ... ఉచితము. వివరములకు వెంటనే వ్రాయండి.

INDIAN HOMOEOPATHIC COLLEGE (A.P.), JULLUNDUR CITY.

చక్కెర లాభాన్నిబట్టి చెరకుధర నిర్ణయం

1962 నవంబరు నుండి అమలు

బెంగుళూరు, ఆగస్టు 18—చెరకునుండి లభించే చక్కెరనుబట్టి చెరుకు ధరను నిర్ణయించాలన్న భారత ప్రభుత్వ నిర్ణయం ఈ సంవత్సరం నవంబరు నెలనుండి అమలులోనికి వస్తుందని కేంద్ర చక్కెర అభివృద్ధి మండలి అధ్యక్షుడు శ్రీ ఎల్. జి. రాజ్వాదీ నిన్న హోస్పేటలో విలేఖరులకు తెలియజేశారు.

ఇక్కడున్న చక్కెర అభివృద్ధి మండలిలో ప్రసంగిస్తూ శ్రీ రాజ్వాదీ, ఈ ఋతువులో లభించే చక్కెర ప్రతిఫలాన్ని బట్టి 1962—63 లో చెరకు ధరలను నిర్ణయిస్తారని అన్నారు. 63 లో చెరకు ధరలను నిర్ణయిస్తారని అన్నారు. ఈ ధరలకు కొంతకాలాన్ని కూడా నిర్ణయిస్తారని అన్నారు. ఆ కాలంలో ఆ ప్రాంతంలోని చక్కెర మామూలుగా పని చేస్తూఉంటుందనీ, అయితే కనీస ధరలపై కొంత మినహాయింపును నానీ, సుంకంలో రిబేట్‌ను నానీ అనుమతించే నెల రోజులను మాత్రం ఈ ధరలకు నిర్ణయించే కాలపరిమితిలో చేర్చరని అన్నారు.

1962—63 లో బయాశా చక్కెర ఉత్పత్తులపై పరిమితుల నిర్ణయం ఏదీ ఉండకపోవచ్చునని అన్నారు. సెప్టెంబరు—అక్టోబరు నెలల్లో పరిస్థితి స్పష్టమవుతుందనీ, చెరకు ఉత్పత్తి, చెరకుపంట పండించే భూమి ... ధించిన లెక్కలు అప్పటికి అన్నారు.

దేశంలో చక్కెర వాడకం పెరిగిపోతున్నదనీ, 1962 లో ఒక పెద్ద ఎగుమతి కార్యక్రమం కూడా ఉండేదనీ, మొదట భావించినట్లు 250 వేల టన్నులే కాకుండా 350 వేల టన్నుల చక్కెరను కేటాయించవలసి వచ్చేటట్లు ఉన్నదని అన్నారు.

ఈ ఎగుమతుల పద్ధతి కూడా కొన్ని మంచి సంగతులను బయటపెట్టిందనీ, జపాన్, కెనడాల నుండీ, పరిసర దేశాలలోని చక్కెర శుద్ధి కేంద్రాలనుండి భారతదేశం చక్కెరకు గిరాకీ ఎక్కువగా ఉన్నదని అన్నారు. మనదేశంలో మంచి రకానికి చెందిన ముడి చక్కెరను ఉత్పత్తి చేయడం మంచి దన్నారు.

చెత్తలో బయల్పడిన 'రేడియం' పతకం

రూ. 16000 విలువచేసేది 3 ఏళ్లు మట్టిలో పడిఉండట

కటక్, ఆగస్టు 18—ఇక్కడి యస్. సి. బి. మెడికల్ కాలేజీ హాస్పిటల్ శస్త్ర చికిత్సకాలంలో మూడు సంవత్సరాలనాడు కనపడకుండా పోయిన ఒక 'రేడియం' పతకాన్ని శస్త్రశాల వార్డు వెలుపల చెత్తకుప్పలోనే నేలలో ఆరడుగుల లోతున పాతబడిపోయి ఉండగా, నిన్న అణుశక్తి సంఘ ఉద్యోగి ఒకరు, రేడియో ఆక్టివ్ శోధక యంత్రంతో కనిపెట్టి త్రవ్వి తీశారు. దీని విలువ రు. 16000 లు.

ఏడాది క్రిందట ఈ ఆస్పత్రిలోనే మరొక కాలంలో ఇల్లాగే పోయిన మరొక రేడియం సూదిని కూడా గత ఆదివారం ఈయన ఇలాగే పరిశోధించి వెలికి తీయగలిగారు.

ఈ 'రేడియం' పతకాన్ని, పుట్టకురుపు చికిత్సలో వాడుతారు.

దక్షిణాఫ్రికాలో సమహక్కులు

అధికారపక్షంచే ఆమోదం

బ్లోయెమ్‌ఫొంటేన్, ఆగస్టు 18—ప్రపంచ మంతా ఏకీభవించిన విషయాలను ఎదుర్కొనడం సాధ్యం కాదని, దక్షిణాఫ్రికాలో గుర్తించినదనీ, దేశంలో సమహక్కుల సిద్ధాంతాన్ని అధికార జాతీయపక్షం ఆమోదించినదనీ రక్షణమంత్రి మొన్న రాత్రి ఇక్కడ తెలిపారు.

కానీ సమహక్కులను జాతుల ఐక్యత ప్రాతిపదికనా మాత్రం ఇచ్చేది లేదనీ జాతి వివక్షణ సాంప్రదాయకంగా వస్తున్న ప్రభుత్వ విధానమనీ మంత్రి అన్నారు.

రాజస్థాన్ మంత్రివర్గ విస్తరణ సూచన

(ఎక్స్‌ప్రెస్ వార్తాసంస్థ)

జైపూర్, ఆగస్టు 19—మళ్లీ రాజస్థాన్ మంత్రివర్గ విస్తరణ జరుగుతుందని ముఖ్యమంత్రి శ్రీ మోహన్‌లాల్ సుఖాడియాకు సన్నిహితమైన వర్గాల ద్వారా తెలుస్తున్నది.

మంత్రివర్గ సభ్యులలో కొన్ని మార్పులు ప్రాతినిధ్యం లేని ప్రాంతాలనుండి కొత్తవారి నియామకం ముఖ్యశాఖల పునర్విభజనరూపంలో యీ విస్తరణ జరుగవచ్చునని భావిస్తున్నారు.

ఈ మార్పులకు ముందు శ్రీ సుఖాడియా శాసన సభా కాంగ్రెస్ పక్షం నుండి తనపట్ల విశ్వాస ప్రకటన కోరవచ్చునని తెలుస్తున్నది.

గోవాలో విదేశీయుల నమోదు

ఢిల్లీ, ఆగస్టు 17—గోవాలో 1015 మంది వ్యక్తులు తాము విదేశీయులుగా నమోదు చేసుకున్నట్లు ప్రధాని శ్రీ నెహ్రూ నిన్న రాజ్యసభలో శ్రీ ఐ.కె.సింగ్‌చౌహాన్ ప్రశ్నకు వ్రాత మూలకంగా సమాధానం యిచ్చారు.

వారిలో 807 మంది పోర్చుగల్ దేశీయులు, 112 మంది పాకిస్తానీయులు, 31 మంది జర్మనీ దేశస్థులు, 21 మంది ఇటలీవారు. మిగతవారు తాము స్విట్జర్లాండ్ డచ్ ఫ్రాన్సు అమెరికా జపాన్ హంగరీ గ్రీస్ ఆస్ట్రియా ఐర్లాండ్ పోలెండ్ దేశీయులుగా నమోదు చేసుకున్నారు.

భూమికిరాగానే రోదసీ యాత్రికుల భావాలు

సంతోషంతో భోరున ఏడవాలనిపించిందట

మాస్కో, ఆగస్టు 18—"భూమిని నాకాళ్లు తాకిన మొదటి క్షణంలో 'ఇప్పటికి మా కృషి సఫలమయింది' అనుకొన్నాను. సంతోషంతో దుఃఖం ముంచుకువచ్చింది. చివరికి క్రిందికి వచ్చాం అనుకొన్నాను" అని రోదసీ యాత్రికుడు పోపోవిచ్ అన్నారు.

"అవును పావెల్ చెప్పింది నిజం. సంతోషంతో మా హృదయాలు ఉప్పొంగిపోయాయి. ప్రపంచాన్ని ఒకసారిగా ఆలింగనం చేసుకొన్నట్లనిపించింది నాకు" అని నికోలయేవ్ అన్నారు.

వీరిద్దరు పత్రికా ప్రతినిధులకు తమ రోదసీ అనుభవాలను వివరించారు. నికోలయేవ్ భారరహిత స్థితిని వివరిస్తూ "మెల్లగా గోడవద్దనుంచి కదలడానికి ప్రయత్నిస్తే ప్రయత్నం లేకుండానే మనం మెల్లగా దూరంగా జరిగిపోతాం. అయితే కాళ్లూ, చేతులూ మనం చెప్పినట్లు వింటాయి" అని అన్నారు.

ఉప్పుపంపిణీకి సహకార సంఘాలు

కేంద్ర సమాజాభివృద్ధి శాఖ యోచన

ఢిల్లీ, ఆగస్టు 19—ఉప్పు ఉత్పత్తి, పంపిణీలకు కేంద్ర మార్కెటింగ్ సంఘాలనుగానీ, లేక ఇతర సహకార సంఘాలనుగానీ ఎంచుకోవడం బాగుంటుందేమో ఆలోచించవలసిందని కేంద్ర సమాజాభివృద్ధి, పంచాయతీ రాజ్యం, సహకార వ్యవహారాల శాఖ రాష్ట్రాలనుకోరింది. హిమాచల్ ప్రదేశ్, పంజాబ్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాలు ఇంతకుముందే కొన్ని సహకార సంఘాలను ఎన్నిక చేశాయి. ఉప్పువంటి నిత్యావసర వస్తువుల పంపిణీని సహకార సంఘాలకు అప్పగించడం మంచిదని సహకార శాఖ అభిప్రాయపడుతున్నది.

నీపా కాగితం ధర

రెండింతలు పెరుగుదలపై రాజ్యసభలో వివరణ

ఢిల్లీ, ఆగస్టు 19—నీపా కాగితం కర్మాగారంలో పత్రికల కాగితం ఉత్పత్తి ధర నేడు మొదట అంచనా వేసిన దానికన్నా దాదాపు రెండింతలుగా ఉన్నదని పరిశ్రమల మంత్రి శ్రీ కనుంగో నిన్న రాజ్య సభలో ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

టన్నుకు రు. 106 చొప్పున తరుగు రుసుం పత్రికల కాగితం ధరలో చేర్చడం ముడిపదార్థాల ధర పెరుగుదల యిందుకు కారణమని అన్నారు.

మొదట అనుకున్న ప్రకారం టన్ను కాగితం ధర (తరుగు రుసుం మినహా) రు. 478. ప్రస్తుత ధర రు. 870—62 న. పైసలు.

ఈ కొత్త కర్మాగారంలోని ఉత్పత్తి, ఉత్పత్తి లక్ష్యాలమధ్య తేడా చాలవరకు తగ్గిపోయినట్లు తెలియచేశారు.

మొజాంబిక్ ఇండియన్లపై ఆంక్షల సడలింపు

ఢిల్లీ, ఆగస్టు 18—మొజాంబిక్‌లోని భారత జాతీయులను అక్కడినుండి వెళ్లగొట్టడం, వారి ఆస్తులను స్వాధీనం చేసుకొనడంవంటి కార్యక్రమాలను పోర్చుగీసు ప్రభుత్వం భారత ప్రభుత్వ విజ్ఞప్తిని అంగీకరిస్తూ వాయిదా వేసిందని తెలుస్తోంది.

లిస్బన్‌లోని అరబ్ రిపబ్లిక్ రాయబారి భారత ప్రభుత్వ విజ్ఞప్తి మేరకు మొజాంబిక్‌కు వెళ్లి అక్కడి భారతీయుల పరిస్థితిని పరిశీలించి వచ్చిన అనంతరం ఈ సమాచారాన్ని భారత ప్రభుత్వానికి తెలియజేశారని భారత విదేశాంగ శాఖోద్యోగి ఒకరు నిన్న ఇక్కడ తెలియజేశారు.

మొజాంబిక్‌లో ప్రస్తుతం 20 నుండి 25 వేలమంది భారత జాతీయులు ఉన్నారని, వారిలో 2394 మంది భారతదేశం పాస్‌పోర్టులు కలిగి ఉన్నవారున్నారని ఆ ఉద్యోగి చెప్పారు.

భారత పోర్చుగల్ దేశాలు కుదుర్చుకున్న ఒడంబడికకు విరుద్ధంగా పోర్చుగీసు ప్రభుత్వం ఇటీవల మొజాంబిక్‌లోని భారతీయులపై వారి ఆస్తిపాస్తుల అమ్మకానికి సంబంధించిన విషయంలో కొన్ని ఆంక్షలను విధించిందని తెలియజేశారు.

దీనివల్ల 400 మంది భారతీయులు అక్కడి నుండి అప్పుడే భారతదేశానికి తిరిగి వచ్చారనీ, ఇంకా 200 మంది వస్తున్నారనీ అన్నారు.

గ్రంథ ప్రకాశకులకు హెచ్చరిక

తప్పుడు సరిహద్దు ప్రచురణలపై నిషేధం

లక్నో, ఆగస్టు 19—భారత సరిహద్దులలో దేశ సార్వభౌమాధికారాన్ని శంకించేవిధంగా వార్తలను ప్రచురించరాదనీ, ఆ విధంగా ప్రచురిస్తే 1961 నేరాల చట్టం క్రింద శిక్షాపాత్రు లవుతారనీ ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం ప్రచురణ కర్తలను హెచ్చరించింది. పత్రికలలోగానీ, పుస్తకాలలోగానీ, దేశపటాలను ప్రచురించేటప్పుడు సరిహద్దులను గురించి శ్రద్ధతీసుకోవాలని కూడా ప్రభుత్వం హెచ్చరించింది.

సైప్రస్ ఉపాధ్యక్షునికి భారత ఆహ్వానం

నికోసియా, ఆగస్టు 18—భారతదేశ పర్యటనకు ప్రభుత్వం పంపిన ఆహ్వానాన్ని సైప్రస్ ఉపాధ్యక్షుడు డాక్టర్ ఫజిల్ కుచుక్ అంగీకరించినట్లు నిన్న ఒక అభిజ్ఞవర్గంద్వారా తెలిసింది. వచ్చే సంవత్సరం ఫిబ్రవరిలో డాక్టర్ కుచుక్ ఢిల్లీకి రావచ్చునని తెలుస్తోంది.

ఆర్చిబిషప్ మకారియోస్ అక్టోబరు 31 నుంచి 12 రోజులు భారతదేశంలో పర్యటిస్తారు.

'వినా దైన్యేన జీవనం'

విజయవాడ, ఆగస్టు 16:—"నేను వార్ధక్యంలో వగ్గునైన మాటనిజం. అయినా ఆశ్రయానికి నేను ఎవ్వరూ జానను. వైయక్తిక మూల్యానికి నేను పాత్రుడను కాకుంటే నాకే ఉపకారవేతనా లెందుకు? జ్ఞానంతో క్షేమం నిలుపుకుంటూ నామనుగడ సాగింది. ఈ నాజీవితసంధ్యలో అదే నాకుదక్కిన ధనం." అని జాతీయ పతాక శిల్పి శ్రీ పింగళి వెంకయ్య నేడు "ఆంధ్రప్రభ" విలేఖరితో అన్నారు.

ముదిముదిమి ముప్పిడిగొన్నా ఉత్తేజకం ఆయన జీవితం. పండుపండిన ఆయన పాండితీ ప్రత్యక్షర ప్రత్యక్షం. 'వినా దైన్యేన జీవనం' ఆయన జీవితం.

భారతదేశంపై చైనాపత్రిక ప్రచారం

ఎదుర్కొనడంలో చిక్కులు ఉన్నట్లు రాజ్యసభలో ప్రకటన

ఢిల్లీ, ఆగస్టు 17—పెకింగ్‌లోని 'పీపుల్స్ డైలీ' పత్రిక భారతదేశంపై సాగిస్తున్న ప్రచారాన్ని కొన్ని చిక్కుల మూలంగా ఎదుర్కొనడం సాధ్యంకాదని విదేశాంగ వ్యవహారాల సహాయ మంత్రి శ్రీమతి లక్ష్మీమీనన్ నిన్న రాజ్యసభలో ప్రశ్నోత్తరాల సందర్భంలో చెప్పారు.

చైనావారికి ఉద్దేశించిన సమాచారాన్ని చైనా విదేశాంగ శాఖకు యివ్వవలసి ఉన్నదని ఆ సమాచారం చేరవలసిన వారికి ఎప్పటికైనా చేరుతుందా అనే విషయం తెలియదని శ్రీమతి మీనన్ చెప్పారు. ఆకాశవాణి చైనా భాషలో సాగిస్తున్న వార్తా ప్రసారాలను ఎందరు చైనా ప్రజలు వింటున్నదీ కూడా తెలియదని పేర్కొన్నారు.

భారతదేశం చైనాకు పంపే అధికార పత్రాలలోని విషయాలను పెకింగ్‌లోని భారత రాయబారి కార్యాలయం ప్రచురించే 'భారతదేశ వార్తలు' అనే పత్రికలో యథాతథంగా ప్రచురిస్తున్నట్లు తెలియచేశారు.

భారతదేశంలో 'పీపుల్స్ డైలీ' పంపకంపై నిర్బంధం ఏదీ ఉన్నట్లు తను భావించడంలేదని శ్రీమతి మీనన్ చెప్పారు.

తుంగభద్ర ఎగువకాలువ

అదనంగా రూ. 40 లక్షలు కేటాయింపు

హైదరాబాదు, ఆగస్టు 19—తుంగభద్ర ఎగువ కాలువ నిర్మాణానికి ఈ ఏడాది అదనంగా రూ. 40 లక్షలు కేటాయించాలని ప్రభుత్వం ఆలోచిస్తున్నది.

తృతీయ ప్రణాళికా ప్రగతి లక్ష్యాల దిగువ సడలకుండా ఉండేందుకు అదనపు కేటాయింపు తలపెట్టినట్లు ప్రభుత్వ ప్రతినిధి చెప్పారు.

క్రిందటి నెలలో శాసనసభ ఆమోదించిన బడ్జెట్‌లో యీ పథకానికి రు. 110 లక్షలు మాత్రం కేటాయించినట్లు చెప్పారు. మూడో ప్రణాళిక మొత్తంమీద రు. 742 లక్షలు కేటాయించగా 1962 ప్రారంభానికి రు. 149.34 లక్షలు ఖర్చు అయింది. ప్రస్తుత సంవత్సరానికి చేసిన కేటాయింపు సరిపోదని తెలియడంవల్ల రు. 40 లక్షలు ఎక్కువగా కేటాయించాలని ఆలోచిస్తున్నట్లు చెప్పారు.

అదనపు ఖర్చుల పద్దుల క్రింద యీ హెచ్చు కేటాయింపును సర్దుబాటు చేస్తారని కూడా తెలియచేశారు.

అల్జీర్స్ ఎన్నికలలో సభలపై నిషేధం

అల్జీర్స్, ఆగస్టు 18—సెప్టెంబరు 2 న జరిగే జాతీయ శాసనసభ ఎన్నికలలో ప్రచారానికిగాను ఆరు బయలులో బహిరంగ సభలను జరపడాన్ని అల్జీరియా తాత్కాలిక పాలకవర్గం నిషేధించింది.

అయితే 24 గంటల ముందుగా అనుమతిని తీసుకున్నట్లయితే అనుమతి లభిస్తుందని ఈ ఉత్తరువులో ఉంది. కాని ఆ సమావేశం కూడా ప్రశాంతతను భగ్నం చేయగలదని తోస్తే ఇట్లా నమోదు అయిన సమావేశం కూడా రద్దు కావచ్చును.

ఎర్రకోటవద్ద మందుగుండు ప్రేల్చినవారి అరెస్టు

ఢిల్లీ, ఆగస్టు 17—ఎర్రకోట సమీపంలో మందుగుండు వస్తువులను ప్రేల్చిన ఏడుగురిలోనూ ముగ్గురిని మేజిస్ట్రేట్ ఎదుట హాజరుపరిచారు. దర్యాప్తు ముగిసేవరకు 14 రోజుల పాటు నిర్బంధంలో వుంచవలసిందని మేజిస్ట్రేట్ ఉత్తర్వు చేశారు. ప్రేల్చుడువల్ల ఐదుగురికి స్వల్పగాయాలు తగిలాయి.

"విశ్వమంగళ్" జల ప్రవేశం

విశాఖపట్నం రేవులో

విశాఖపట్నం, ఆగస్టు 18—12300 టన్నుల బరువుగల వస్తువులను రవాణా చేయగల "విశ్వమంగళ్" అనే నౌకను, హిందూస్థాన్ నౌకా నిర్మాణ కేంద్రంలో తయారుచేసిన దానికి నిన్న ఉదయం భారతనౌకాసంస్థ మానేజింగ్ డైరక్టర్ శ్రీ సి. పి. శ్రీవాస్తవ సతీమణి ప్రారంభోత్సవం చేశారు.

హిందూస్థాన్ నౌకానిర్మాణ కేంద్రంలో ఇంతవరకూ తయారుచేసిన నౌకలలో ఈ 'విశ్వమంగళ్' 37వది. ఈ కేంద్రంలో నిర్మించిన 12300 టన్నుల భారాన్ని కొనిపోయే నౌకలలో ఇది ఆరవది.

ఈనౌకను జలప్రవేశం చేయించే సందర్భంలో ప్రసంగిస్తూ శ్రీ శ్రీవాత్సవ ప్రస్తుతం భారత నౌకాసంస్థకు 21 నౌకలు ఉన్నాయనీ వీటి మొత్తం బరువు 154514 టన్నులు ఉన్నదనీ, ఇందులో ఆరునౌకలు హిందూస్థాన్ నౌకా నిర్మాణ కేంద్రంలో తయారైనవేననీ అన్నారు.

పది ఆధునిక రవాణా నౌకలను నిర్మించి ఇవ్వవలసినదిగా భారత నౌకా సంస్థ హిందూస్థాన్ నౌకా నిర్మాణ కేంద్రాన్ని కోరిందనీ, అందులో నాలుగు ప్రస్తుతం నిర్మాణంలో వివిధ దశలలో ఉన్నాయనీ, ఇవి 1963వ సంవత్సరం మధ్యభాగంలో పూర్తిగా నిర్మింపబడి భారత నౌకా సంస్థకు అందజేయబడుతాయనీ చెప్పారు. మొత్తం ఈ 10 ఆధునిక రవాణా నౌకలలో ఆరు నౌకలను ఆధునిక జపాన్ నౌకల విధానంలో తయారుచేస్తారని చెప్పారు.

ప్రస్తుతం పెట్టుబడి పెట్టిన రూ.2345 లక్షల రూపాయలనే కాకుండా భారత నౌకాసంస్థ తృతీయ పంచవర్ష ప్రణాళికా కాలంలో ఇంకా 15 నుండి 20 కోట్ల రూపాయల అదనపు పెట్టుబడిని పెట్టవచ్చుననీ, ఈ సంస్థ 30 వేల టన్నుల సూపర్‌టాంకర్‌ను ఒకదానిని నిర్మించి కాల్టెక్సువారి శుద్ధి కేంద్రంనుండి మానెను రవాణాచేసే నిమిత్తం దీనిని విశాఖపట్నం రేవులో ఉంచాలని నిశ్చయించుకున్నదనీ తెలియజేశారు.

భారత సముద్రతీర ప్రాంతాల వ్యాపారంలో కూడా ప్రవేశించాలని భారత నౌకాసంస్థ నిశ్చయించుకున్నదనీ, దీనికోసం తృతీయ ప్రణాళికా కాలంలోగా 10 వేల టన్నుల బరువును మోయగల ఆరునౌకలను నిర్మించడానికై ఈ సంస్థ భారత ప్రభుత్వం అనుమతిని కోరిందని శ్రీ శ్రీవాత్సవ తెలియజేశారు. తృతీయ ప్రణాళికాంతానికి ఈ సంస్థకు ఉండే మొత్తం నౌకల బరువు మూడు లక్షల టన్నులకు పెరుగుతుందని అన్నారు. హిందూస్థాన్ నౌకా నిర్మాణ కేంద్రం కృషిని వీరు ప్రశంసించారు.

అంతకుముందు హిందూస్థాన్ నౌకానిర్మాణ కేంద్రం మానేజింగ్ డైరక్టర్ కమోడోర్ బి. ఎస్. లిలీ శ్రీయుతులైన శ్రీ వాత్సవ దంపతులకు స్వాగతం చెబుతూ, ప్రస్తుతం హిందూస్థాన్ నౌకానిర్మాణ కేంద్రం వారు ఆధునిక జపాన్ నౌకల విధానంలో మొత్తం తొమ్మిది నౌకలను నిర్మిస్తున్నారనీ, ఇందులో ఆరు భారత నౌకా సంస్థకూ, మిగిలినవి మూడూ స్కిండియా నౌకా రవాణా కంపెనీకి చెందినవనీ అన్నారు. ఈ నౌకా నిర్మాణ కేంద్రానికి మూడు రోజుల క్రితమే రాష్ట్రపతి యోగ్యతాపత్రం లభించిందని అన్నారు.

ప్రభుత్వ సంస్థల అజమాయిషీకి ప్రత్యేకసంఘం కావాలి

హైదరాబాద్, ఆగస్టు 19—ప్రభుత్వ పెట్టుబడి సంస్థలపై అజమాయిషీ జరిపించటానికి అంచనాల సంఘంస్థానే మరొక ప్రత్యేక సంఘాన్ని ఏర్పాటుచేసుకోవాలని ఉస్మానియా విశ్వవిద్యాలయ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ శాఖ ప్రతినిధి శ్రీ జి. రామిరెడ్డి సూచించారు. ఉస్మానియా విశ్వ విద్యాలయ ఆర్థిక శాస్త్ర సదస్సు సందర్భంలో శ్రీ రామిరెడ్డి ఒక నివేదికను సమర్పించారు. అంచనాల సంఘానికి ప్రభుత్వ శాఖల పైన అజమాయిషీ జరిపించటానికే ప్రస్తుతం హెచ్చు వ్యవధి లేదనీ, ఈ కారణంగా ప్రభుత్వ పెట్టుబడి సంస్థ వల్ల అజమాయిషీ జరిపించటానికి వీలులేకున్నదనీ వీరన్నారు.

ప్రభుత్వ పెట్టుబడుల సంస్థల అజమాయిషీకి ఒక ప్రత్యేక సంఘం కావాలని ఇటీవల ఒక పార్లమెంటు సభ్యుడు కూడా సూచించారనీ, ఈ సంఘంలో ప్రముఖులు, వాణిజ్య వేత్తలు సభ్యులుగా వుండాలని శ్రీ రెడ్డి అన్నారు.

ఈ సదస్సుకు పబ్లిక్ అడ్మినిస్ట్రేటివ్ శాఖాధిపతి శ్రీ జాయుద్దీన్‌ఖాన్ అధ్యక్షత వహించారు. శ్రీయుతులు ఎ. యస్. జగన్నాథరావు, బి. పి. రావు, టి. ఆర్. చంద్రా, వి. రామకృష్ణయ్య, ఎం. డి. గోపాల్, వి. ఎ. కృష్ణమూర్తి, యం. గోపాలకృష్ణమూర్తి, డాక్టర్ కె. టి. రామకృష్ణ, అంబాబా, గోపాలకృష్ణ, శ్రీమతి శారద, తదితరులు ఉపన్యసించారు.

తూర్పు పాకిస్తాన్‌లో ఆచార్య వినోబాభావే

సెప్టెంబరు 5 న అడుగు పెడతారట

గౌహతి, ఆగస్టు 18—ఆచార్య వినోబాభావే సెప్టెంబరు 5న తూర్పు పాకిస్థాన్‌లో ప్రవేశించడానికి నిశ్చయించుకున్నారని నిన్న ఇక్కడ వెలువడిన ఒక సర్వోదయ ప్రకటన తెలియజేసింది.

అయితే వీరి పాదయాత్రా కార్యక్రమాన్ని ఇంకా ఇదమిత్థంగా తయారుచేయలేదని తెలుస్తోంది.

కాంబోడియాలో థాయ్ సైనికుల మకాం

పెన్ (కాంబోడియా), ఆగస్టు 18—సుమారు 400 మంది థాయ్‌లాండ్ సైనికులు పదిమంది అమెరికా సైనిక సిబ్బందిని వెంటబెట్టుకుని కాంబోడియా భూభాగంలోని సయామా—సింధుశాఖ కోస్తాపై దిగినట్లు కాంబోడియా సమాచార శాఖ ఆరోపించింది. థాయ్ సైనికులు క్రిందటి బుధవారం దిగినట్లు కాంబోడియా వార్తా సంస్థ పేర్కొన్నది.

భారత-పాక్ సైనికుల మధ్య కాల్పులు

పూంచ్ ప్రాంతంలో వారంరోజుల నుంచి

జమ్మూ, ఆగస్టు 18—ఇక్కడకు 130 మైళ్ల దూరంలో పూంచ్ ప్రాంతంలో సబ్జకోట్ వద్ద వారం రోజులనుంచి పాకిస్థాన్ సైనికులు ఆపకుండా భారత సరిహద్దు పోలీసులపై కాల్పులు జరుపుతున్నట్లు ఇక్కడకు ఒక వార్త చేరింది. భారత సరిహద్దు పోలీసులు తిరిగి కాల్పులు జరుపక తప్పడంలేదనీ, కాల్పులు ఇంకా కొనసాగుతూనే ఉన్నాయనీ వార్త పేర్కొన్నది.

అక్రమ వ్యాపారాన్ని నిరోధించడానికి, శాంతిభద్రతలను కాపాడడానికి రాష్ట్ర ప్రభుత్వం బలాకోట్ సమీపంలో ఒక పోలీసు కేంద్రాన్ని స్థాపించింది. దీనిపట్ల అభ్యంతరంచెబుతూ పాక్ సైనికులు కాల్పులు జరుపుతున్నారు. ఒక సంవత్సరం రోజులనుంచి ఈ ప్రాంతంపై పాకిస్థాన్ సైనికులు పెక్కు పర్యాయాలు కాల్పులు జరిపారు.

రాష్ట్రంలో బస్సుల జాతీయాకరణ

1967 కు పూర్తికాగలదని శ్రీ గురుపెర్షాద్ ప్రకటన

హైదరాబాద్, ఆగస్టు 19—నాల్గవ ప్రణాళిక రెండవ సంవత్సరానికల్లా రాష్ట్ర మొత్తం పైన బస్సు మార్గాల జాతీయం పూర్తి కాగలదని రాష్ట్ర రవాణామండలి ప్రధాన నిర్వాహకోద్యోగి శ్రీ గురుపెర్షాద్ తెలియజేశారు. తృతీయ ప్రణాళికలో బస్సుల జాతీయ కార్యక్రమం అనంతపురం, కడప, కర్నూలు, నెల్లూరు జిల్లాలవరకూ విస్తరింపజేయనున్నాయనీ, రాష్ట్ర మొత్తానికి బస్సుల జాతీయ కార్యక్రమం క్రింద రూ. 30 కోట్లు ఖర్చు కాగలదనీ, ఇందులో ప్రతి జిల్లాకు రూ. $1\frac{1}{2}$ కోట్లు ఖర్చు కాగలవని శ్రీ గురుపెర్షాద్ తెలియజేశారు.

కర్నూలు జిల్లాలో భవనాలు, మరామతు శాఖను ఏర్పాటు జరిగిన తర్వాత రాబోవుమార్చి మాసంలో బస్సుల జాతీయం ప్రారంభించనున్నామనీ, ప్రస్తుతం రాష్ట్ర రవాణా మండలికి 1700 బస్సులు వున్నవని, రాష్ట్రం మొత్తం పైన బసు మార్గాల జాతీయానికి 7 వేల బస్సులు అవసరమనీ వీ రన్నారు.

హైదరాబాదులో ఆక్ట్రాయ్ సుంకాల పునర్వ్యవస్థీకరణ

హైదరాబాదు, ఆగస్టు 18—హైదరాబాద్ పట్టణ పాలక సంఘ అధికస్థాయితో పెరుగడానికి ఆక్ట్రాయ్ సుంకాలను పునర్వ్యవస్థీకరిస్తూ, ఇతర జాబితాను ప్రచురించాలని కమీషనర్ శ్రీ ఎం. లోకనాథం సూచించారు. ఆక్ట్రాయ సుంకాలవల్ల ప్రస్తుతం రూ. 30 లక్షలు రాబడి వస్తున్నదనీ, ఈ సుంకాలను పునర్వ్యవస్థీకరించడం వల్ల రాబడి $1\frac{1}{2}$ కోట్లకు పెరుగగలదనీ, ఇతర కార్పొరేషన్ల కన్నా హైదరాబాదులో కార్పొరేషన్ పన్నులు చాల తక్కువగా ఉన్నవనీ, జంటనగరాలలో ఆస్తి పన్నులను కూడా పెంచవలసిన అవసరం హెచ్చుగా ఉన్నదనీ, దానివల్ల రాబడి రూ. 55 లక్షలనుంచీ రూ. 1 కోటివరకూ పెరుగుగలదనీ, ఆస్తుల విలువ తేల్చడానికి కార్పొరేషన్ అదనంగా సిబ్బందిని నియమించిందని శ్రీ లోకనాథం తెలియజేశారు.

నగరపాలక సంఘాలకు హెచ్చు అధికారాలు కావాలి

నగర పాలక సంఘాల తీర్మానాలు యథావిధిగా అమలు జరుగడానికి, ఈ సంస్థలకు హెచ్చు అధికారాలు అప్పజెప్పాలని, అధికారంలేని ఎంత ఉన్నత పదవి అయినా ప్రయోజనంలేదని హైదరాబాదు మేయరు శ్రీ రామమూర్తి నాయుడు అన్నారు.

మేయరు కాలపరిమితి ఈ మాసాంతంతో ముగియనున్నది. కార్పొరేషన్‌లో మేయరు అధిపతిగానూ, కమీషనరు కార్యదర్శిగానూ ఉండేలాగు శాసనాలను సవరించాలని ఈ విధంగా చేయడంవల్ల కార్పొరేషన్ పరిపాలన సాఫీగా జరుగగలదని వా రన్నారు.

భారత సైనికోద్యోగుల కొరకు సమితి విజ్ఞప్తి

పశ్చిమ ఇరియన్‌లో పనిచేయడానికిగాను

ఢిల్లీ, ఆగస్టు 18—పశ్చిమ ఇరియన్ ప్రాంతంలో పనిచేయడానికై ఆరుగురు సైనికోద్యోగులను పంపవలసినదిగా సమితి నుండి భారత ప్రభుత్వానికి ఒక విజ్ఞప్తి వచ్చిందని భారత విదేశాంగ శాఖోద్యోగి ఒకరు నిన్న తెలియజేశారు.

డచ్చి వారి పరిపాలనలోని పశ్చిమ ఇరియన్ ప్రాంతాన్ని ఇండొనేసియాకు అప్పజెప్పడానికి వీలు కలిగిస్తూ సమితి మూడవ పక్షంగా అక్కడ పనిచేయవలసి ఉంది. ఈ మార్పిడి కాలంలో ఆ ప్రాంతంలోని న్యాయ భద్రతల రక్షణ బాధ్యత సమితిపై ఉంటుంది.

నారకు బదులు మాంగనీసు ఎగుమతి

ఢిల్లీ, ఆగస్టు 17—కృత్రిమ నారపీచుకు బదులుగా ముడి మాంగనీసు ఖనిజం ఎగుమతి ఒప్పందానికి ఏ శాఖలేని మంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి అభ్యంతరం చెప్పారనడం నిజం కాదని అంతర్జాతీయ వ్యాపార శాఖ మంత్రి శ్రీ మనూభాయ్ షా నిన్న లోక్‌సభలో ఖండించారు.

శ్రీ ఎ. డి. మణి ప్రశ్నకు మంత్రి సమాధానమిస్తూ, ఆ ఒప్పందం క్రింద 750 వేల పౌన్లు విలువచేసే లక్ష టన్నుల ముడి మాంగనీసు ఖనిజం ఎగుమతి చేయవలసి ఉంటుందనీ, కృత్రిమ నారపీచు దిగుమతివల్ల రు. 97 లక్షల విలువచేసే ముడి ఉన్ని దిగుమతుల అవసరం ఉండదనీ చెప్పారు. ప్రభుత్వ వ్యాపార సంస్థ ద్వారా యీ మార్పిడి వ్యాపారం జరుగుతుందని అన్నారు.

సంపాదకునకు లేఖలు

రాజంపేట కరువు ప్రాంతంగా ప్రకటన

అయ్యా,

రాజంపేట తాలూకాలో చిన్నవి, పెద్దవి చెరువులు 80 వరకు వున్నవి. అందులో ఒక చెరువులో కూడ నీరులేదు. వ్యవసాయము చేయుటకు కూడ బావులలో నీరులేదు. బీద ప్రజలు వ్యవసాయము చేయుటకు నీరులేక వరాధారము వస్తుందని రైతులందరు నారు పోయగా నీరులేక నారు కూడ దెబ్బతినినది. రాజంపేట తాలూకాలో సద్దపైరు కూడ దెబ్బ తినినది. బీద ప్రజలు పనులు లేక రైల్వే పనులకు తమ స్వంత తాలూకాను విడిచి ఇతర జిల్లాలకు పోవుచున్నారు. రాజంపేట తాలూకాలో 3 లక్షల ప్రజానీకానికి పనికివచ్చు రోసురుపేట ప్రాజెక్టును సత్వరము ప్రభుత్వము 10 లక్షలు స్పెషలు గ్రాంటుచేసి బీద ప్రజానీకము బ్రతుకుటకు వెంటనే కరువు పనులు ప్రారంభించవలసినదిగా ప్రభుత్వమును కోరిరి.

రోడ్ల పరిస్థితి

ఈ తాలూకాలో రాజంపేటనుండి రెడ్డివళ్లి వరకు రోడ్లు మరీ అధ్వాన్నముగా నున్నవి. రోడ్లు ప్రక్కల రోడ్డుకు అడ్డముగాను రాళ్ళ మెటలు పోసి సుమారు 10 మాసములైనప్పటికి యింతవరకు రోడ్లపైన కంకరను వేయనందున బస్సు ట్రాఫిక్ నడపుటకు చాలా యిబ్బందిగా నున్నది. సదరు రోడ్లుపని కంట్రాక్టర్లను వెంటనే పిలిపించి రోడ్లుపని రిపేరు వెంటనే చేయునియెడల సదరు కంట్రాక్టును రద్దుచేయవలసినదిగా ప్రభుత్వము కోరిరి. రాజంపేట తాలూకాలో 10 లక్షలు వివ్యపుక్కితోగాను గ్రాంటుచేసి పుల్లంపేటనుండి, వత్తలూరుకు, పుల్లంపేటనుండి కోడూరుకు మధ్యలో ఉన్న ఓరంపాడు, ఎర్రగుంట్లకోట గ్రామాదులకు వెంటనే మంజూరుచేసి రైతాంగమునకు సహాయము చేసి బీద ప్రజానీకమును కాపాడవలసినదిగా కోరిరి. రాజంపేట తాలూకాలో వర్షము లేనిదానివలనను, రూపాయికి రెండు అణాలు పంట లేనిదానివలన గవర్నమెంటు శిస్తు రద్దు చేస్తూ బకాయీలను 1 సంవత్సరము వరకు వాయిదా వేయవలసినదిగా ప్రభుత్వమునకు విజ్ఞప్తిచేసిరి. రాజంపేటనుండి తిరుపతికి తిరుపతి దేవస్థానము బస్సు ఒకటి నడుపవలసినదిగా కోరిరి.

ఇట్లు,

ఎ. వి. సుబ్బయ్య,

కడప జి. కాం. క. సభ్యుడు.

చిత్తూరుజిల్లా సర్వేలో లోపాలు

సరిదిద్దుతారని రివిన్యూమంత్రి హామీ

...రు, ఆగస్టు 18—రెవిన్యూ మంత్రి శ్రీ ... రామచంద్రారెడ్డి, ఇట్లా ప్రవచించారు:—చిత్తూరు జిల్లాలో జరిగిన సర్వే—సెటిల్మెంటులో చాలా లోపాలు జరిగాయని ప్రభుత్వానికి అనేక విజ్ఞాపనలు చేరినాయి. నివేదికలు చిత్తు దశలో ఉన్నప్పుడు పట్టాదార్లు అభ్యంతరాలు తెలియజేయనందున లోపాలు సరిగాకుండా ఉండిపోయినాయి. ఈ లోపాలవలన రైతులకు అనేక చిక్కులు కలగవచ్చు కాబట్టి, ఈ విషయమై ప్రభుత్వం ఔదార్యం వహించి, చిక్కులు కలిగిన రైతులనుంచి అర్జీలు తీసుకొనవలసిందిగా అసిస్టెంట్ సెటిల్మెంటు ఆఫీసర్లను ఆదేశించాలని ఆలోచిస్తున్నారు. అటువంటి అర్జీలు వచ్చిన తర్వాత, చేయవలసిన పనిని నిర్ణయించి, లోపాలు ఏవైనా ఉంటే వాటిని సరిదిద్దటానికి ఉద్యోగుల బృందాలను పంపుతారు.

మహారాష్ట్రలో వజ్రాల గనుల అన్వేషణ

వజ్రేశ్వరి, ఆర్మోరి ప్రాంతాలలో

నాగపూర్, ఆగస్టు 18—బొంబాయిలోని వజ్రేశ్వరి ప్రాంతం సమీపంలో వజ్రాల గనులను కనుగొనడం సాధ్యమేనేమో పరిశీలించే నిమిత్తం మహారాష్ట్ర ప్రభుత్వానికి చెందిన భూగర్భ పరిశీలక శాఖ అన్వేషణను ప్రారంభించాలని నిశ్చయించింది.

ఈ ప్రాంతంలో పరిశీలనకు అనువైన ఋతువులో సర్వే పనిని ప్రారంభిస్తారని నిన్న అధికారరీత్యా ప్రకటించారు. అంతేకాకుండా చాందాజిల్లాలోని గడ్చిరోలి తాలూకాలో ఉన్న ఆర్మోరి ప్రాంతం వద్ద వజ్రాల గనులకోసం మళ్లీ అన్వేషణను ప్రారంభించాలని ఈ భూగర్భ పరిశీలక శాఖ ప్రతిపాదించిందని తెలుస్తోంది.

బ్రహ్మపుత్ర వరద పెరుగుదల

గౌహతి, ఆగస్టు 18—గత సోమవారం గౌహాతివద్ద ప్రమాద స్థాయి దాటిపోయిన బ్రహ్మపుత్రానది వరద నిన్నటినుంచి మరో అడుగు పెరిగినట్లు అధికారపూర్వకంగా తెలిసింది. ఆనాడు నేడు నీటిమట్టం 163.76 అడుగులు.

డిబ్రూగార్ వద్ద వరద మట్టం మరో 16 అంగుళాలు పెరిగింది. వరద వల్ల అనేక గ్రామాలలో విస్తారమైన నష్టం కలిగింది.

దరాంగ్ మొదలగు ఈశాన్య సరిహద్దు ప్రాంతాలలో కుండపోతగా వర్షం కురవడం వల్ల బ్రహ్మపుత్రతోపాటు అస్సాంలో అనేక నదులు పొంగినవి.

పశ్చిమ బెంగాలులో రెండు నదులు పొంగినట్లు కలకత్తా వార్త.

అల్జీరియాలో పాఠశాలల ప్రారంభం

అల్జీర్స్, ఆగస్టు 19—అల్జీరియా జాతీయ విమోచన సంస్థ రాజకీయ సంఘ నాయకుడు అక్టోబరులో తిరిగి దేశంలోని పాఠశాలలన్నింటినీ తెరవాలని నిశ్చయించారు.

ఆంధ్రప్రదేశ్ గవర్నమెంటు

అబ్‌స్ట్రాక్టు.

ధర్మాదాయములు—పశ్చిమ గోదావరిజిల్లా, ఏలూరు తాలూకా, భీమడోలు గ్రామం — శ్రీ దేవులపల్లి మృత్యుంజయుడు ధర్మసత్రం అవకతవక మేనేజిమెంటు—1951 హిందూ దేవాదాయ ధర్మాదాయముల చట్టం నిబంధనలను వర్తింపజేయుట—ప్రెలిమినరీ నోటిఫికేషన్—జారీ చేయబడింది.

హోం (ఎండోమెంట్సు I) డిపార్టుమెంటు

జి. ఓ. మిస్‌లేనియస్ నం. 1357 తేది 25—7—62.

క్రింద తెలిపినవి చదవడమైనది.

(1) డిప్యూటీ కమీషనరు, హిందూ దేవాదాయ ధర్మాదాయముల (అడ్మినిస్ట్రేషన్) డిపార్టుమెంటు, కాకినాడనుండి జాబు నం. డి. సి. 1/90/61 తేది 1—1—62.

(2) కమీషనరు, హిందూ దేవాదాయ ధర్మాదాయముల (అడ్మినిస్ట్రేషన్) డిపార్టుమెంటు నుంచి జాబు నెం. ఏ 1/2323/61/2 తేది 25—4—62.

(3) రెవిన్యూబోర్డు నుంచి జాబు నం. బి. ఎ. ఆర్. టి. 1526/62 తేది 21—5—62.

ఉత్తరువు:

ఆంధ్రప్రదేశ్ గెజెట్టులో దిగువ నోటిఫికేషన్ ప్రచురించబడును.

నోటిఫికేషన్

దిగువ షెడ్యూలులో నిర్దేశించిన ప్రకారము పశ్చిమ గోదావరిజిల్లా, ఏలూరు తాలూకా, భీమడోలు గ్రామం శ్రీ దేవులపల్లి మృత్యుంజయుడు ధర్మసత్రం అనే పేరుతో వ్యవహరింపబడే ధర్మాదాయము మేనేజిమెంటులో అవకతవక లున్నవని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వమునకు తెలియజేయబడినందువల్లను,

సదరు ధర్మాదాయము అవకతవకగా నిర్వహింపబడుతున్నదని ప్రభుత్వం నమ్ముటకు కారణ ముండుటచేతను,

సదరు ధర్మాదాయం శ్రేయస్సు దృష్ట్యా దానికి 1951 ఆంధ్రప్రదేశ్ (ఆంధ్రఏరియా) హిందూ దేవాదాయ ధర్మాదాయముల చట్టం (ఆక్టు 19 ఆఫ్ 1951) అన్ని నిబంధనలను దాని క్రిందచేయబడిన రూల్సును వర్తింపజేయడం అవసరమని ప్రభుత్వం తృప్తిచెందినందువల్లను,

సదరు ఆక్టు, 3 వ సెక్షన్ (1) వ సబ్ సెక్షన్ ద్వారా సంక్రమింపజేయబడిన అధికారం అనుసరించి, పైన తెలిపిన ధర్మాదాయమునకు సదరు ఆక్టు నిబంధనలను, దాని క్రింద చేయబడిన రూల్సును వర్తింపజేయడానికి ఆంధ్రప్రదేశ్ గవర్నరు ఉద్దేశించి యున్నందువల్లను,

సదరు (1) సబ్ సెక్షన్ నిబంధనల ప్రకారం యిందుమూలముగ తెలియపరచడమేమనగా సదరు చట్టం నిబంధనలను, దాని క్రింద చేయబడిన రూల్సును పై ధర్మాదాయమునకు వర్తింపజేయుటకు తలపెట్టిన నోటిఫికేషన్ ఎందుకు జారీచేయగూడదో సదరు ధర్మాదాయములో ఆసక్తిగలవారు 27—10—62 లోగా కారణములను తెలియజేయవలెను.

హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ గవర్నమెంటు హోం (ఎండోమెంట్సు) డిపార్టుమెంటు, సెక్రటరీకి పై తేదీలోగా చేరు ఏ మనవి అయిననూ ఆంధ్రప్రదేశ్ గవర్నమెంటుచే సక్రమముగా విచారింపబడును.

షెడ్యూలు

(1) ద్వారకా తిరుమలై సందర్శించే హిందూ యాత్రికుల సౌకర్యార్థం భోజన నివాస సౌకర్యములు కల్పించే ఉద్దేశ్యముతో పశ్చిమ గోదావరి జిల్లా, ఏలూరు తాలూకా, భీమడోలునందు దేవులపల్లి మృత్యుంజయుడు సత్రం అనేపేరుతో శ్రీ దేవులపల్లి మృత్యుంజయుడు ఒక సత్రాన్ని ఏర్పాటు చేశాడు. సత్రం సంస్థాపకుని మరణానంతరం ఈ ట్రస్టు పూర్తిగా ఉపేక్షింపబడి, బిల్డింగు శిథిలావస్థలోనికి తేబడింది. ఈ విధంగా దాత సంకల్పం విఫలమైంది.

2. మంచి సారవంతమైన య 18—79 సెంట్లు మాగాని భూమిమీద వచ్చే ఆయివేజుకు ట్రస్టీలు లెక్క చూపలేకపోయారు. సాలీనా ఆదాయము సుమారు రు. 5000— నుంచి రు. 6000 —దాకా వున్నది. ఈ పెద్ద మొత్తాన్ని ట్రస్టీలు దుర్వినియోగపరచి సదరు భూమిమీద నుంచి వచ్చే ఆదాయం ధర్మాదాయమునకు ప్రయోజనం లేకుండా చేశారు.

(3) సత్రానికి అనుకొనివున్న భాగాలు కూడా యాత్రికుల నివాస వసతులకోసం కేటాయించకుండా షాపులకు అద్దెల కివ్వబడ్డాయి. ఈ షాపులమీద వచ్చే ఆదాయానికి కూడా లెక్కా డొక్కా లేకుండా దుర్వినియోగం చేయబడింది.

(4) దాత చనిపోయిన తేదీ మొదలు ధర్మాదాయం జమా ఖర్చులను ట్రస్టీలు చూపలేదు. ఈ మొత్తాలకు ట్రస్టీలు బాధ్యులై వున్నారు.

ఆంధ్రప్రదేశ్ గవర్నరు ఉత్తరువుతోను, పేరును

జి. వి. బట్.

గవర్నమెంటు డిప్యూటీ సెక్రటరీ.

ప్రకటన

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

ప్రాజెక్టు డిపార్టుమెంటు

నాగార్జునసాగర్ ప్రాజెక్టు

1. ఎ. నాగార్జునసాగర్ కుడికాల్వ త్రవ్వకము. మై 121—6—613 నుండి మై 122—1—613.
1. బి. మై 122—1—613 నుండి మై 122—5—283.
2. ఎ. మై 122—5—283 నుండి మై 123—3—283.
2. బి. మై 123—3—283 నుండి మై 123—7—283.

ఏప్రిల్ నెలలో ప్రచురింపబడిన నోటీసు. పై సుదహరించిన పనులకు టెండర్లు తీసుకొనుటకు కాలపరిమితి 18—9—'62 సాయంత్రం 4 గం. వరకు పొడిగించడమైనది. టెండరు ఫారములకు దరఖాస్తులు తీసుకొను కాలపరిమితి కూడ 3—9—'62 వరకు పొడిగించడమైనది. టెండరు ఫారములు 3—9—'62 తరువాత పొందవచ్చును.

(సం) వి. సూర్యనారాయణ.

సూపరింటెండింగ్ యింజనీరు, యన్. యస్. కెనాల్స్ సర్కిల్, గుంటూరు —4.

చెవిటివారికి శుభవార్త

రూ. 200 లోపుధరకు చౌకగా మా 'హియరింగ్ ఎయిడ్స్' లభిస్తాయి

శాస్త్రీయమైన పరికరాల సహాయంతో మీ శ్రవణలోపాలను సరి చేసుకోండి.

ఆధునికమైన, చెవి వెనుక అమరే యంత్రాలతో, ఇతర ట్రాన్సిస్టర్ మోడళ్లతో మీ శ్రవణ సమస్యలను అధిగమించండి. ఈ క్రింది కార్యక్రమం ప్రకారం మా శ్రవణ ఉపకరణాల నిపుణుడు శ్రీ జె. శ్రీనివాసన్ పర్యటిస్తారు. మీ వినికిడి శక్తిలోపాలను పరీక్షింపటానికి వారివద్ద ఆడియోమీటర్ ఉన్నది. వివిధ రకాల శ్రవణఉపకరణాలను మీకు ప్రదర్శించగలరు. మీకు సహాయకరమైన సరియైన సలహా ఇవ్వగలరు.

కడప: మణీస్ హోటల్, బోర్డింగ్—లాడ్జింగ్. 21, 22, 23 ఆగస్టు 62.

అనంతపురం: రాయల్ రిఫ్రెషింగ్ రూమ్స్, మెయిన్ రోడ్డు, 24, 25, 26, ఆగస్టు 62.

మోడరన్ రేడియో కంపెనీ,

మద్రాసు—10.

వేకో విరోచన చాక్లెట్

కడుపులో మెలిపెట్టదు,

తియ్యగా వుండును. అన్ని షాపులలో దొరకును

ఇండియన్ డ్రగ్ కంపెనీ, విజయవాడ-2.

BOILER TUBES

బాయిలర్ ట్యూబులు

స్టీల్ ఫ్లాంజెస్ సి.ఐ. అండ్ ఎం. ఎస్. పైపులు

M. J. PATEL & CO.,
177, Nagdevi St., Bombay-3.
Phone: 39183.

టెక్ **O.S.E.** మార్కు

ఏ. సి. ఇండక్షన్ మోటార్లు

½ హా. ప. నుంచి 10 హా. ప.

అన్ని సైజులు

- బాగా పనిచేయును.
- దృఢమైన నిర్మాణం.
- తక్కువ ఖర్చు.

ఇండియా అంతటా అనుభవంగల సెల్లింగ్ ఏజంట్లు కావలెను.

తయారుచేసినవారు:

ఓంశక్తి ఇంజనీరింగ్ వర్క్స్,

10—187 జైల్ రోడ్డు,

కోయంబత్తూరు—1.

కమ్యూనిస్టుల విధానం

రష్యాపద్ధతిని అనుసరిస్తారట

హైదరాబాద్, ఆగస్టు 18—అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమంలోనూ, వ్యక్తి ఆరాధన విషయంలోనూ, రష్యా కమ్యూనిస్టుపార్టీ పద్ధతిని అనుసరించాలని, భారత కమ్యూనిస్టు పార్టీ జాతీయ సమండలి నిర్ణయించింది. సహజీవనం ఈ మారుతున్న ప్రపంచంలో సాధ్యమేననీ, ఒక పద్ధతినుంచి మరొక పద్ధతి ఎర్పడటానికి శాంతియుత మార్గం ప్రస్తుతం సాధ్యమవుతున్నదనీ సిద్ధాంతం నిర్ణయించారు. అల్బేనియా పార్టీ పద్ధతి ఎట్ల అయుక్తం అని వెల్లడించారు.

స్వాతంత్ర్యానికి రష్యా సహాయం

కొత్తగా స్వాతంత్ర్యమందుకొన్న భారతదేశం వంటి దేశాలకు నిత్య ప్రవర్ధమానంగా నిస్వార్థంగా ఆర్థిక సాంకేతిక తదితర సహాయాలు అందిస్తూ ఆయా దేశాల స్వాతంత్ర్యాలు స్థిరపడేటట్లు చేయటానికి రష్యా కృషి చేస్తున్నదని వివరిస్తూ, సోవియట్ యూనియన్ 22వ కమ్యూనిస్టు పార్టీ మహాసభ తీర్మానాలను భారత కమ్యూనిస్టు పార్టీ తీర్మానంలో ఆమోదించారు. అయితే, ఏ దేశ కమ్యూనిస్టు పక్షమూ కూడా కేవలం యథాతథంగా సోవియట్ కమ్యూనిజం అనుభవాలనూ ఆచరణలను అర్థ రహితంగా తనదేశంలో అమలుపరచ ప్రయత్నించరాదనీ, ఏ దేశం కమ్యూనిస్టు పార్టీ ఆదేశీయ పరిస్థితులకు అనుగుణంగా జాతీయ స్వభావంతో పరిణతి చెందాలని తీర్మానంలో తెలిపారు.

అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమంలో బహిరంగంగా విభేదాలు రావటానికి ప్రధానం వెలిబుచ్చుతూ వాటి అన్నిటిని 1960 మాస్కో కాంగ్రెసు తీర్మానాల ననుసరించి సరిదిద్దుకో చూడాలన్నారు.

అమెరికా రవాణా నౌకకు అగ్నిప్రమాదం

కలకత్తా, ఆగస్టు 18—అమెరికాకు చెందిన "ఎక్స్‌ప్రెస్" అనే ఒక నౌక కలకత్తా నుండి జనుము తదితర వస్తువులతో అమెరికాకు తిరుగు ప్రయాణమై వెళ్తూ, నిన్న ఉదయం మద్రాసు రేవులో ప్రవేశించనున్న సమయంలో దానికి అగ్ని ప్రమాదం ఏర్పడిందనీ, అయితే వెంటనే అందులోని వారు దాన్ని ఆర్పివేశారనీ, ఏమంత పెద్ద నష్టం వాటిల్లలేదనీ తెలుస్తోంది.

ప్లిమత్ (సవాయ్)

1957 మోడలు. అమ్మకానికి సిద్ధం. తక్కువ మైళ్ళు తిరుగుతున్నది. మంచి కండిషన్, సరికొత్త టైర్లు, రేడియో సెట్టింగుతో వివరాలకు: ఆర్. జి. సి. పిళ్లై, 19 బి, శ్రీరంగనగర్ వారు, ఆళ్వార్‌పేట, మదరాసు—18.

సంప్రదింపు వేళలు ఉ. 8 నుండి మ. 1 వరకు.

వరకంగా ప్రవహించే కాంతివంతమైన

ఐరిస్ సిరాలు

రిసర్చి కెమికల్ లాబొరేటరీస్

బెంగుళూరు—12 మద్రాసు—20

మైసూరు ఫారెస్టు డిపార్టుమెంటు

దక్షిణ కూర్గు డివిజన్, హున్సూరు, 1962 జులై 23 వ తేదీ

ఈ ప్రకటన ద్వారా అందరి యెరుక నిమిత్తము తెలియపర్చున్న దేమనగా యీ క్రింద పేర్కొనబడిన డిపోలలో కలపజాతులు, పరిమాణములు, డివిజను ఫారెస్టు ఆఫీసర్, దక్షిణ కూర్గు డివిజన్, హున్సూరు వారిచేగాని, లేక వారిచే నియమించబడు మరే ఇతర అధికారిచే గాని బహిరంగ వేలంలో విక్రయించబడును.

డిపో వుండు స్థలము	అమ్మకపు తేదీ కాలము	అమ్మకమునకు గల పరిమాణం
కూర్గు టింబరు డిపో, హున్సూరు	1962 ఆగస్టు నెల 27 వ తేదీ సోమవారం, 28 వ తేదీ మంగళవారం, 29 వ తేదీ బుధవారం ఉ. 10 గంటలకు	సుమారు 1,00,000 ఘ. అ. టేకు, బీటి (షిప్‌మెంటు రకము) హోన్ని, నంది, మద్ది, అదవికలప, మరియు సుమారు 10,000 టేకు గడలు, సుమారు 5,000 ఘ. అ. రంపపు మిల్లు కోత కలప
తిత్తిగాడె సెంట్రల్ డిపో, తిత్తిమతి రేంజి	1962 ఆగస్టు 30 వ తేదీ గురువారం ఉ. 11 గంటలకు	సుమారు 38,000 ఘ. అ. అడవి కలప జాతులు.
కొలంగేరె సెంట్రల్ డిపో, కల్లాల్లా రేంజి	1962 ఆగస్టు 31 వ తేదీ శుక్రవారం ఉ. 11 గంటలకు	సుమారు 50,000 ఘ.అ. అడవి కలప జాతులు

వేలము షరతులకు, డివిజనులు ఫారెస్టు ఆఫీసరు, దక్షిణ కూర్గు డివిజను, హున్సూరు వారికి వ్రాసి తెలుసుకొనవచ్చును. షిప్‌మెంటు రకములైన రోజ్‌వుడ్ మొద్దులు 1962 ఆగస్టు 27 వ తేదీ సోమవారం ఉ॥ 10 గంటలకు విక్రయింపబడును.

దక్షిణ కూర్గు. (సం) వి. పి. నాగమల్లప్ప, డివిజనల్ ఫారెస్టు ఆఫీసర్.

★ అందానికి, ★ ఆనందానికి, ★ నాణ్యానికి



మోహన్ రేడియోలు

అంప్లిఫయర్లు

అద్వితీయం

మాన్యుఫాక్చరర్స్:

మోహన్ రేడియో అండ్ ఎలక్ట్రానిక్స్ మాన్యుఫాక్చరింగ్ కంపెనీ,

ఇండస్ట్రియల్ ఎస్టేట్, సామర్లకోట, తూర్పుగోదావరి జిల్లా.

హెడ్డాఫీసు: హమామ్ హౌస్, హమామ్ స్ట్రీట్, బొంబాయి-1.

ఆంధ్రదేశానికి సోల్ ఏజెంట్లు: మెస్సర్స్ ట్రేడ్ ప్రమోటర్స్,

పోస్టు బాక్సు నెం. 530, గాంధీనగరం, విజయవాడ—3.

రేడియో

(మంగళవారం, ఆగస్టు 21)

తెలుగులో వార్తలు :

ఉదయం 7; మధ్యాహ్నం 1-50

సాయంత్రం 7 గం

ఆంగ్లములో వార్తలు :

ఉదయం 8, మధ్యాహ్నం 1-30;

సాయంత్రం 9 గం.

హైదరాబాద్ (ఎ)

404.4 మీటర్లలో ఉదయం: 6—30 సుప్రభాత్, 6—35 భక్తిరంజని (విజయవాడ నుండి రిలే), 6—55 కార్యక్రమ వివరణ, 7—00 తె. వా., 7—15 సంగీత శిక్షణ (విజయవాడ నుండి రిలే), 7—30 విజయవాడ వలె, 8—00 ఆం. వా., 8—15 హిం వా., 8—30 పాండురంగ పరాట్: సితార్, మధ్యాహ్నం: 11—40 ఉన్నత పాఠశాలలు., 12—10 ఉన్నత పాఠశాలలకు (ఉర్దూ), 12—30 కార్మికుల కార్యక్రమం, 1—00 సుగమ్ సంగీత్: వి. వసంత, బి ఎల్ థరప్, 1—15 వి. ఆర్. బేడ్‌కర్: ఖయాల్, 1—30 వాద్యగోష్ఠి, 1—50 తె. వా., 2—10 ఉ. వా., సాయంకాలం: 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—15 సాహిత్య నందిని: సాహిత్య కార్యక్రమం, 6—30 నగరవాణి కార్యక్రమం, 7—00 తె. వా., 7—15 కన్నడ శ్రోతలకు, 7—30 సుగమ్ సంగీత్, 7—45 రేడియో వార్తావాహిని, 8—00 ఖడీబోలీ హిందీకే ప్రముఖ్ నాటక్‌కార్: లక్ష్మీ నారాయణమిశ్రా ప్రసంగం (హిందీ), డా. విష్ణుస్వరూప్, 8—10 విరామ సంగీతం, 8—15 పరిచయపత్రం: శ్రోతల ఉత్తరాలకు జవాబులు, 8—30 వి. లక్ష్మి, 9—00 ఆం. వా., 9—15 ఉ. వా., 9—30 విశ్వవిద్యాలయాలకు (విజయవాడ నుండి రిలే), 10—00 పాండురంగ పరాట్: ఖయాల్, 10—15 వి. ఆర్. బేడ్‌కర్: ఖయాల్, 10—30 శ్రద్ధాంజలి: విష్ణుదిగంబర్ పలూస్కర్ వర్ధంతి కార్యక్రమం, 11—00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్ (బి)

60.12 మీటర్లలో మధ్యాహ్నం: 12—1 పి. కుప్పుస్వామి: వయొలిన్, 2—00 వాతావరణ సూచన వి. లక్ష్మి, సాయంకాలం: 6—30 గ్రామస్థుల కార్యక్రమం, 7—00 తె. వా., 7—15 గ్రామస్థుల రేడియో గోష్ఠి, 8—00 పదం, జావళి: పాకాల సావిత్రీదేవి, 9—15 శాస్త్రీయ సంగీతం, 10—00 క్షేత్రయ్య సాహిత్యంపై అల్లూరి వెంకటాద్రిస్వామి జీవితమును చిత్రించు సంగీత రూపకం రచన: సంగీతం: వింజమూరి వరదరాజ అయ్యంగార్, 11—00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ :

357.1 మీటర్లలో ఉదయం: 6—30 శుభోదయం, 6—35 భక్తిరంజని: ప్రాతస్మరణ ఎన్. సి. వి. జగన్నాథాచార్యులు, ఓలేటి వేంకటేశ్వర్లు దుర్గాస్తవం: ముకుకుట్ల సదాశివశాస్త్రి, 6—55 ప్రసార తరంగిణి, 7—00 తె. వా., 7—15 సంగీత శిక్షణ, 7—30 వింజమూరి లక్ష్మి, 8—00 ఆం. వా, 8—15 హిం. వా., మధ్యాహ్నం: 11—30 శాస్త్రీయగానం, 11—40 ఉన్నత పాఠశాలలకు (హైదరాబాదు నుండి రిలే), 12—10 గీతమంజరి, 12—30 కార్మికుల కార్యక్రమం (హైదరాబాదు నుండి రిలే), 1—00 పేరంటం స్త్రీల కార్యక్రమం, 1—30 వాద్యసంగీతం, 1—50 తె. వా., 2—00 వాతావరణ సూచన, సాయంకాలం: 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—15 సాహిత్య నందిని (హైదరాబాదు నుండి రిలే), 6—30 గ్రామస్థుల కార్యక్రమం, 7—00 తె. వా., 7—15 గ్రామస్థుల కార్యక్రమం, 7—45 రేడియో వార్తావాహిని (హైదరాబాదు నుండి రిలే), 8—00 ఇంద్రధనస్సు— మార్గనంది నాటిక రచన: గోరా శాస్త్రి, 8—30 ఉభయకుశలోపరి—శ్రోతల ఉత్తరాలకు జవాబులు, 8—45 ఫిల్మ్ సంగీతము, 9—00 ఆం. వా., 9—15 వింజమూరి లక్ష్మి, 9—30 విశ్వవిద్యాలయాలకు, 10—00 హైదరాబాదు వలె, 11—00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మద్రాసు (ఎ)

416.7 మీటర్లలో ఉదయం: 6—45 మంగళగానం, 7—00 వాద్యగోష్ఠి, 7—30 ఎ. సుబ్బయ్య: వయొలిన్, 8—00 మధుర గీతం, మధ్యాహ్నం: 1—00 కదంబం, 1—15 వాద్యగోష్ఠి, 1—30 గానమంజరి, 1—40 హిం. వా., 1—50 గీతమంజరి, 2—10 ఉన్నత పాఠశాలలకు, సాయంకాలం: 5—30 రాజలక్ష్మి నరసింహన్, 7—30 చిత్రగానం, 9—00 సంగీతమాల, 9—15 నయాపురానా నాటిక రచన: వంజనాన్, 9—50 ప్రసంగం తిరుచ్చి నుండి రిలే), 10—00 సంగీతావ్యూరం: అరియక్కుడి రామానుజ అయ్యంగార్, 10—30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మద్రాసు (బి)

211.3 మీటర్లలో ఉదయం: 7—00 తె. వా., 7—15 సంగీతమంజరి, 8—00 ఆం. వా, మధ్యాహ్నం: 1—30 ఆం వా., 1—40 గీతమంజరి, 1—50 తె. వా., 2—00 మధురగీతం, సాయంకాలం: 5—30 పాశ్చాత్య సంగీతం, 5—40 హాండెల్ మాన్యుయెల్: పియానో, 5—50 స్థానిక ప్రకటనలు, వాణిజ్యవార్తలు (ఆంగ్లము), 6—00 ఆం. వా., 6—20 ఆర్. పిటుమల్లై, 7—00 తె. వా., 7—15 గోటువాద్యం, నిలయవిద్వాంసుడు, 10—30 ప్రసార సమాప్తి.

మద్రాసు (సి)

193.5 మీటర్లలో వివిధభారతి (రిలే).

కేంద్రంలో సమన్వయ సాధన శాఖ

శ్రీ కృష్ణమాచారి వివరణ

ఢిల్లీ, ఆగస్టు 19— నిన్న లోక్‌సభలో ప్రస్తుత సంవత్సరానికి కేంద్ర ప్రభుత్వ ఆదనపు ఖర్చు పద్దులపై చర్చ జరిగిన సందర్భంగా ప్రత్యేక ఆర్థిక సమన్వయం సాధనకోసం మంత్రి వర్గ కార్యాలయంలో ఒక డిపార్టుమెంటు ఏర్పాటుచేసిన సంగతి ఎక్కువగా ప్రస్తావనకు వచ్చింది.

మొత్తం రు. 842 లక్షల ఆదనపు ఖర్చు పద్దులకు మంజూరు కోరుతూ కొత్త డిపార్టుమెంటు కోసం రు. 387 వేలు మాత్రం మంజూరు చేయమని కోరారు. అంతేప్పటికి చర్చలో పాల్గొన్న సభ్యులలో అత్యధికులు ఈ పద్దులపై మాట్లాడారు. కొందరు ఈ డిపార్టుమెంటును రద్దుచేయాలని విజ్ఞప్తి చేశారు.

ఏ శాఖలేని మంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి కొత్త డిపార్టుమెంటు విధులను వివరిస్తూ, తనకు చోటు ఇవ్వడంకోసం దానిని నెలకొల్పలేదని అన్నారు. తను ఈ డిపార్టుమెంటుకు అధినేత కావడం సందర్భవశాత్తు జరిగిన పని అని పేర్కొన్నారు. ముందు ముందు ఈ డిపార్టుమెంటు ఉపయోగకరంగా కొనసాగుతుందని, ప్రణాళికల పరిమాణం పెరగడం వల్ల సమన్వయ సాధన అవసరం ఎక్కువ అవుతుందని వివరించారు.

కొత్త డిపార్టుమెంటుపై అధికారం స్వీకరించినమీదట శ్రీ కృష్ణమాచారి తొలిసారిగా నిన్న లోక్‌సభలో ప్రసంగిస్తూ, కొత్త డిపార్టుమెంటు పూరుపేరు లేని విధంగా ఏలాంటి ప్రచారం లేకుండా పని చేస్తుందని చెప్పారు. ప్రభుత్వంలో ఎక్కడైనా ఏ పొరబాటు జరిగినప్పటికి 'ఏ్రదీపం' చూపేందుకు ఈ డిపార్టుమెంటు అజ్ఞాతంగా ఉంటుందని అన్నారు. కాని వాస్తవిక సమన్వయ సాధన ప్రధాన మంత్రి ద్వారా జరుగుతుందని చెప్పారు.

శ్రీ హెచ్. సి. మధూర్ ప్రశ్నకు శ్రీ కృష్ణమాచారి జవాబుచెబుతూ ఈ డిపార్టుమెంటు తీసుకొనే చర్యలను ప్రస్తుతం వెల్లడించ దానికి వీలులేదని అన్నారు.

ఇతర ప్రశ్నలకు ఆయన సమాధానమిస్తూ 'ఏ్రదీపం' చూపెట్టడమే తనపని అని 'ఆటు పచ్చదీపం' చూపడం ఆయాశాఖల బాధ్యత అని వివరించారు.

అవగా ఆయా శాఖలు క్రియాపూర్వకమైన చర్యలు తీసుకోవలసి ఉంటుందని అన్నారు.

మరొక ప్రశ్నకు సమాధానమిస్తూ తన సహచరులలో ఏ ఒక్కరుకూడా తనతో సహకరించడానికి ఋష్టపడక పోయిన సందర్భం లేదని పేర్కొన్నారు. తనకు చిక్కు ఏమీ లేదని చెప్పారు.

కొత్త డిపార్టుమెంటుకు సమాచార ఉద్యోగి అవసరం లేదని తను చెప్పినట్లు, దాని కార్యకలాపాలను ప్రకటించిన ఎడల వాటి పటిష్టత పోతుందని అన్నారు.

చర్చలో పాల్గొన్న కాంగ్రెసు సభ్యుడు శ్రీ హెచ్. సి. మధూర్ ఉప ప్రధాని పదవిని మళ్ళీ ఏర్పాటు చేయడం అవసరమని ప్రభుత్వంతో సమన్వయ సాధనకు ఉపప్రధాని బాధ్యత వహించాలని చెప్పారు. సమన్వయ సాధన అంటే అజ్ఞాతమైన ఆదుపు సలహా ఇవ్వడం అని చెబుతూ ఏ శాఖలేని మంత్రి నిజంగా ఆ పని చేయలేరని పేర్కొన్నారు.

చివరన ఆదనపు ఖర్చు పద్దులను సభవారు ఆమోదించారు.

కాశ్మీర్ ప్రత్యేక ప్రతిపత్తి

రద్దు చేయాలని ప్రధానికి శ్రీ డోగ్రా అభ్యర్థన

ఢిల్లీ, ఆగస్టు 19—కాశ్మీర్ ప్రజా పరిషత్ తరపున 5 గురు సభ్యులతో ఢిల్లీకి వచ్చిన ప్రతినిధి వర్గ నాయకుడు శ్రీ ప్రేంనాథ్ డోగ్రా నిన్న ప్రధాని నెహ్రూను కలుసుకున్నారు.

కాశ్మీర్‌ను భారత సమాఖ్యలోని యితర రాష్ట్రాల స్థాయికి తీసుకొనివచ్చే నిమిత్తం, ప్రస్తుతం కాశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తి ఇస్తున్న భారత రాజ్యాంగంలోని 370 వ సూత్రం క్రింది తాత్కాలిక ఏర్పాట్లను రద్దు చేయాలని శ్రీ డోగ్రా యీ సందర్భంలో శ్రీ నెహ్రూను కోరినట్లు తెలుస్తున్నది.

ప్రతినిధివర్గ సభ్యులు యిదివరకే రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్, దేశీయాంగ మంత్రి శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి, రక్షణమంత్రి శ్రీ కృష్ణమీనన్, ఆర్థికమంత్రి మొరార్జీ దేశాయ్‌ని కలుసుకొని కాశ్మీర్ ప్రతిపత్తి విషయం చర్చించారు.

రష్యా—టర్కీ ఎల్లలవద్ద కాల్పులపై పరిశీలన

ఇస్తాంబుల్, ఆగస్టు 18—గత మంగళవారం సరిహద్దు గ్రామం బాగాదేరవద్దగల స్థావరం సమీపానంలో రష్యా, టర్కీ సరిహద్దు రక్షక దళాల మధ్య జరిగిన కాల్పులపై రెండు దేశాల అధికారులు పరిశీలనలు ప్రారంభించారు. ఒక పరిచిన ఈ సంఘటనలో కూలింది. కాని ప్రాణ నష్టమేమీ జరగలేదు.

సౌదీ అరేబియా రాకుమారుని ప్రయాణ అనుమతి పత్రం

బీరట్, ఆగస్టు 18—సౌదీ అరేబియా రాకుమారుడు తలాల్ ప్రయాణ అనుమతి పత్రాన్ని ప్రభుత్వం తీసుకొన్నందుకు సౌదీ అరేబియా రాకుమారులు నిన్న లెబనాన్‌లోని సౌదీ రాయబార కార్యాలయానికి తమ పత్రాలను సమర్పించివేశారు. వారు ముగ్గురు తలాల్ సోదరులు.

విద్యుత్కర్మాగారం

(1 వ పేజీ తరువాయి)

ఈ ఫ్యాక్టరీ నిర్మాణానికై ఈ ప్రాంతాల నుండి తరలగొట్టే నిర్వాసుల చేసేవారికే ఉద్యోగాలివ్వటంలో ప్రథమ అవకాశం కల్పిస్తారని వివరించారు, మన్నోలు మరి నాల్గు, మొత్తం ఐదు గ్రామాల ప్రజలు 500 మందిని ఈ ఫ్యాక్టరీ నిర్మాణంకోసం ఇవటినుండి వెలుపలికి పంపించివేయవలసి వచ్చిందట. కార్మికులలో చాలమంది స్థానిక ప్రజలనుండే తీసుకొంటారట. ఇంజనీర్లు మొదలైన పై ఉద్యోగస్థులు మాత్రమే అఖిల భారత స్థాయినే ఎన్నుకొని నియమిస్తారు.

ఇక్కడ సాంకేతిక నిపుణుల శిక్షణ కళాశాల వసతి గృహం, ఉద్యోగులకు ఇళ్ళు, స్టోర్సు గిడ్డంగులూ, బజార్లు, ఇక్కడికి రైల్వే రవాణా సౌకర్యాలు కూడా ఏర్పరుస్తారని అధ్యక్షులు తెలిపారు.

వచ్చే జూలై నాటికి సాంకేతిక కళాశాల ప్రారంభమౌతుందనీ, 800 మంది విద్యార్థులను చేర్చుకొని రెండు షిఫ్టులలో శిక్షణ సాగించగలరనీ, ఇంకా ఎక్కువ మంది విద్యార్థులు రద్దీగా వచ్చినట్లయితే మరో 400 మందిని చేర్చుకొని మూడు షిఫ్టులు కూడా పెట్టి శిక్షణ ఇవ్వగలరనీ శ్రీ మాధుర్ తెలిపారు. ఇప్పుడు చేరిన విద్యార్థులు 1965 నాటికి పూర్తిగా శిక్షణ పొందగల్గుతారు.

కర్మాగార నిర్మాణానికి కావలసిన మేలి ఇటుకల తయారీకి సంస్థవారే ఇటుకల కర్మాగారం కూడా కట్టుకొని ఏటా ఆరు లక్షల ఇటుకల ఉత్పత్తితో ప్రారంభించి రెండు కోట్ల ఇటుకల వరకు తీసే పరిమితి వరకు కర్మాగారం అభివృద్ధి చేస్తారట. సిమెంటు ఇత్యాదులన్నీ ముందే బజానాలు ఇమ్ముకొని ఉన్నారు కాన ఆ విధమైన ఆటంకాలు ఏవీరావని శ్రీ మాధుర్ అన్నారు.

ఇక్కడికి కావలసిన యంత్రాలలో ఏవో ఐదోవంతు తక్కినవన్నీ స్వదేశంలోనే తయారు చేసుకొంటామని శ్రీ మాధుర్ తెలిపారు.

రాష్ట్ర పరిశ్రమల శాఖ ఉపకార్యదర్శి శ్రీ యన్. కె. సేత్ కూడా అక్కడే ఉన్నారు. ఆయన విలేఖరులతో మాట్లాడుతూ, భారీ విద్యుత్కర్మాగార స్థాపనవలన సమీపంలో ఉన్న పట్టంచెరువు (మెదక్ జిల్లా) పారిశ్రామిక వాడలో అనుబంధ పరిశ్రమలు వృద్ధి పొందేందుకు చాలా అవకాశం ఉంటుందని ఆశ వెలిబుచ్చారు. ఇప్పుడు ప్రభుత్వం ఆక్రమించుకున్న స్థలంలో చాలభాగం భారీ విద్యుత్కర్మాగారానికే ఇవ్వారనీ, మిగిలిన మరికొన్ని ఎకరాలు కూడా స్వాధీనం కాగానే ఇచ్చివేయగలరనీ, భూములను స్వాధీనం చేసుకునే పనిపై ఒక ఉద్యోగిని నియమించారనీ తెలిపారు. ఇక్కడికి కావలసిన విద్యుచ్ఛక్తిని కూడా రాష్ట్ర ప్రభుత్వం సరఫరా చేయగలదన్నారు.

శ్రీ మాధుర్ కర్మాగారస్థలం పరిశీలించి శ్రీ కోస్లాతో కలిసి తిరిగి ఢిల్లీ వెళ్ళారు.

చిత్తూరు లోక్‌సభ ఉపఎన్నిక

(1 వ పేజీ తరువాయి)

ఇప్పుడు ఎవరు బాగా ఓటు వేయించుకోగలుగుతారో చూడవలసి ఉన్నది.

ఇరు పక్షాలకూ ఈ ఎన్నిక ప్రధానమైనది. స్వతంత్రపార్టీ అధ్యక్షుడు ఎన్నిక కావటం స్వతంత్రపార్టీకి ప్రధానం. స్వతంత్రపార్టీ అధ్యక్షుని ఓడించిన ఖ్యాతి రావటం కాంగ్రెసుకు ప్రధానం.

కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ సంజీవయ్య పర్యటించిన నాటినుంచీ హరిజన ఓటర్లలో కొంత పరివర్తనం కలిగిందని కాంగ్రెసువారి విశ్వాసం. చిత్తూరు తాలూకా హరిజనులలో సగంమంది తమిళ హరిజనులు. గత ఎన్నికలో చిత్తూరు తాలూకా మొత్తంమీద ఒక్క కాంగ్రెసు అభ్యర్థి సూడా ఎన్నిక కాలేదు. అనాటి కుల తత్వాలు ఎంత తగ్గినవో ఏ నాయకుడూ చెప్పటంలేదు. ఇద్దరు అభ్యర్థుల తరఫునా, అన్ని పక్షాలవారూ చిత్తూరు తాలూకాలో హెచ్చుగా ప్రచారాన్ని కేంద్రీకరించారు. వేపంజేరి నియోజకవర్గంలో కాంగ్రెసు అభ్యర్థి శ్రీ వెంగళ్రాయ నాయుడును ఓడించిన స్వతంత్ర అభ్యర్థి శ్రీ పట్టాభిరెడ్డి సూడా కాంగ్రెసువైపు మొగ్గినట్లు చెప్పుకుంటున్నారు.

కాంగ్రెసువారు లోగడ గెల్చిన నియోజకవర్గాలు పుంగనూరు, పలమనేరు. కమ్యూనిస్టులు గెల్చినవి మదనపల్లె, కుప్పం. స్వతంత్ర అభ్యర్థి గెల్చిన నియోజకవర్గం వేపంజేరి. ఇప్పుడు ఈ ఐదు నియోజకవర్గాలలో ప్రచార రీత్యా కాంగ్రెసుపట్ల అనుకూల్యం కనపడుతున్నదని చెప్పున్నారు. శ్రీ సంజీవరెడ్డి, ఐదు నియోజకవర్గాల 'బలంతో' కాంగ్రెసు గెలుపు ఖాయం అంటున్నారు.

స్వతంత్రపార్టీ లోగడ గెల్చిన నియోజకవర్గాలు చిత్తూరు, తవణంపల్లె. అయితే వారు గూడా అన్ని నియోజకవర్గాలలో తమకు బలం ఉన్నదంటున్నారు.

ఏమైనప్పటికీ, ఓట్లు పోలవరకూ రెడ్డి, నాయుడు తత్వాలనుబట్టే నిమోదయ్యే అవకాశం ఉన్నట్లు గత ఎన్నికలలో తేలినది కాబట్టి, రాజ్యకీయ ప్రచారాల రీత్యాగానీ, రాజకీయాల దృష్ట్యా గానీ ప్రజల అభిమతాన్ని తేల్చి చెప్పటం అసాధ్యం. ప్రచారాలలో కొందరు వ్యక్తిగతమైన విమర్శలు చేస్తున్నా, కాంగ్రెసువారు దేశాభివృద్ధి విషయాలను గురించీ, స్వతంత్రపార్టీవారు పరిపాలనలో లోపాలను గురించీ ముఖ్యంగా చెప్పున్న అంశాలు.

మైసూరు మంత్రి శ్రీ ఎం. వి. కృష్ణప్ప ఈ సరళి ప్రచారాలను, ప్రజలకు రాజకీయ విద్య నేర్పటం వంటిదని చెప్పారు.

శుభకృతునామ సంవత్సరం

శ్రావణ బహుళ పంచమి

1962 ఆగస్టు 20, సోమవారం

బహుళ పంచమి: మ. 1—34 గం. వరకు

రేవతి: ఉ. 9—11 గం. వరకు

వర్జ్యం: 57—57 ఘడియలకు పైగా

ఫిజో అమెరికా వెళ్లారా?

లోక్‌సభలో ప్రస్తావన

ఢిల్లీ, ఆగస్టు 18—నాగా విద్రోహుల నాయకుడు ఫిజో అమెరికాకు బయలుదేరినట్లు ప్రభుత్వానికి సమాచారం అందినదని విదేశాంగశాఖ పార్లమెంటరీ కార్యదర్శి శ్రీ ఎస్. సి. జమీర్ ప్రకటించారు.

ఫిజో అమెరికా వెళ్ళడానికి బ్రిటన్‌లోని అమెరికా దౌత్య కార్యాలయం జూన్ 25 న అనుమతి పత్రం ఇచ్చినదని శ్రీ ఎస్. ఎం. బెనర్జీ ప్రశ్నకు కార్యదర్శి తెలిపారు.

ఫిజోను భారతదేశానికి అప్పగించవలసినదిగా అమెరికాను అడిగే ఉద్దేశం ఏమీలేదని శ్రీ నెహ్రూ ప్రకటించారు.

ప్రశ్న: నాగాలను గురించి విదేశాలలో ఇతడు మాట్లాడేది ఏమిటి?

కార్యదర్శి: ఇతడు బ్రిటన్ పౌరుడు. భారతదేశంలోని నాగాలను గురించి మాట్లాడే అధికారం లేదు.

భారతదేశంనుంచీ నేపాళీ తిరుగుబాటుదార్లను బహిష్కరించవలసినదిగా భారత ప్రభుత్వాన్ని నేపాల్ ప్రభుత్వం అభ్యర్థించలేదని శ్రీ రఘునాథ సింగ్‌కు విదేశాంగశాఖ ఉపమంత్రి శ్రీ దినేశ్‌సింగ్ జవాబిచ్చారు.

టిబెట్‌లో భారతీయ వర్తకుల ఇబ్బందులు

టిబెట్‌లో భారతీయ వర్తకుల ఇబ్బందులను గురించి చర్చ జరిగినది. మన వర్తకులకు అన్యాయం జరిగినమాట వాస్తవమే కానీ వారిని చైనావారు ధనహీనుల చేశారంటే అంగీకరించనని, పూర్వం వర్తకం లాభసాటిగా ఉండటం వల్లనే ఎటువంటి ఇబ్బందుల నయినా ఎదుర్కొనడానికి సిద్ధమై మన వర్తకులు టిబెట్ వెళ్ళారని శ్రీ నెహ్రూ తెలిపారు.

శ్రీ కామత్: మన వర్తకులను చైనావారు 'తంతున్నప్పటికీ' ఇలా సరిపుచ్చుకొని సహించడమే భారతదేశ విధానమా?

శ్రీ నెహ్రూ: ఏ వర్తకులను గురించి మీరనేది.

శ్రీ కామత్: ఇంత ఘోరమైన కష్టనష్టాలను ఎదుర్కొన్న వర్తకులు బెంగాల్‌లోనూ, సిల్లాంగ్‌లోనూ, కాలింపాంగ్‌లోనూ ఎందరికోలది ఉన్నారు.

శ్రీ నెహ్రూ: ప్రత్యేకమైన సంఘటనలను ఉదహరించాలి.

భారతీయ వర్తకుల ఆస్తుల బదిలీని గురించి చైనాతో భారత ప్రభుత్వ సంప్రదింపులు జరుపుతున్నట్లు శ్రీ నెహ్రూ తెలిపారు.

భారతదేశంలో దలైలామా నివాసం

దలైలామా భారతదేశంలో ఎక్కడో ఒక చోట స్థిరనివాసం ఏర్పరచుకోవాలని భావిస్తున్నట్లు శ్రీ నెహ్రూ వెల్లడించేశారు.

కల్నల్ భట్టాచార్య విడుదలకై పాకిస్తాన్ ప్రభుత్వాన్ని వత్తిడిచేసే ఉద్దేశమేమీ భారత ప్రభుత్వానికి ఇప్పుడు లేదని శ్రీ ఇంద్రజిత్ గుప్తాకు విదేశాంగశాఖ సహాయమంత్రి శ్రీమతి లక్ష్మీమీనన్ తెలిపారు.

నవండల కేంద్రీకరణపై మహలనోబిస్ సంఘం నివేదిక సమర్పణలో ఆలస్యాన్ని సభ్యులు విమర్శిస్తూ, వారు నివేదికను సిద్ధంచేసేనాటికి వారి సూచనలన్నీ పాతకాలపువి అయిపోవచ్చునని అన్నారు.

సంఘం వెంటవెంటనే సమావేశమవుతున్నదని ప్రణాళికలశాఖ ఉపమంత్రి శ్రీ సి. ఆర్. పట్టాభిరామన్ జవాబిచ్చారు.

బాండుంగ్ సభపై భారత్‌కు ఆసక్తిలేదు

బాండుంగ్ సమావేశంపై భారతదేశానికి ఆసక్తి లేదనీ సమావేశం జరపాలా లేదా అన్న సమస్య పరిశీలనకై ప్రారంభ సమావేశం ఏదైనా జరిపే పక్షంలో భారతదేశం కూడా ఒక ప్రతినిధిని పంపుతుందనీ శ్రీ హేంబారువాకు శ్రీ నెహ్రూ తెలిపారు.

సింహళ పౌరసత్వమూ లేక, భారత పౌరసత్వమూ లేకుండా సింహళంలో మొత్తం 702016 మంది భారతీయులు ఉన్నారని శ్రీ నెహ్రూ ప్రకటించారు.

గోవాలోని మాండోవిపై రూ. 125 లక్షల వ్యయంతో ఒక వంతెన నిర్మించడానికై ప్రభుత్వం పథకాన్ని తయారు చేయించినట్లు శ్రీ నాధ్‌పాయ్‌కి శ్రీ నెహ్రూ జవాబిచ్చారు.

4వ ప్రణాళిక ప్రాజెక్టులు

ప్రణాళికా సంఘం కేంద్ర శాఖలతో సంప్రదిస్తూ, చతుర్థ పంచవర్ష ప్రణాళికలో అమలు జరుపవలసిన ప్రాజెక్టుల తయారీని ప్రారంభించినట్లు, ఉక్కు, బొగ్గు, విద్యుచ్ఛక్తి, హెవీ ఇంజనీరింగ్, మౌల రసాయనాలు, ఎరువులు రవాణా, సాంకేతిక విద్య కార్యక్రమాలను రూపొందించడానికై ప్రత్యేక నిపుణుల బృందాలను ఏర్పాటు చేయాలని నిశ్చయం జరిగినదనీ ప్రణాళికల మంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా తెలిపారు.

రూ. 17 లక్షలమేరకు రైల్వేశాఖ ఆదనపు పద్దులను లోక్‌సభ ఆమోదించింది.

రష్యా, జెక్ ఫ్యాక్టరీలకు అమెరికా పరికరాలు

వాషింగ్టన్, ఆగస్టు 18—రష్యా, జెకోస్లవేకియా ఫ్యాక్టరీలకు 430 లక్షల డాలర్ల యంత్రపరికరాలు సరఫరా చేయడానికి అమెరికా కంపెనీలు కోరిన అనుమతిని ప్రభుత్వ వాణిజ్యశాఖ తిరస్కరించింది.

ఇటువంటి సరఫరాలవల్ల రష్యా సైనిక శక్తి పెరిగే సూచన ఉన్నదని ఈ శాఖ పేర్కొంది.

తెలుసుకొని బాగుపడండి!

గాంపత్యసుఖాలు అనుభవించుచునే కూడ, అవసరం లేకుండా పిల్లలు పుట్టకుండా చేసుకోడానికి ప్రపంచంలోని పెద్ద డాక్టర్లు కనిపెట్టిన, నవనమైన 60 మార్గాలు "సంతానము" అనే తెలుగు పుస్తకంలో వున్నాయి. అవసరం లేనపుడు గర్భం రాకుండా చేసే మార్గాలు, ప్రమాదాలు లేకుండా, సుఖప్రసవానికి గర్భిణీ స్త్రీలు ముందుగా తీసుకోవలసిన జాగ్రత్తలు, పసిపిల్లలను రోగాలులేకుండా, పుష్టిగా ఆరోగ్యంగాను, తక్కువ ఖర్చు లేకుండా పెంచేమార్గాలు, అవసరమైన చోట్ల బొమ్మలతో డా. పి.ఎస్. మూర్తి, ఎం.బి. గారు "సంతానము" అనే తెలుగుపుస్తకంలో వ్రాశారు. అనేక సంసార సుఖాలను తెల్పగల అపూర్వగ్రంథం. మీరు చదివితీరవలసిన పుస్తకం. వెల రూ. 3.50 పోస్టు ఖర్చులు ఉచితం. దేశసేవప్రచురణలు, అశోకనగరు, ఏలూరు, ఆంధ్ర కు ఉత్తరం వ్రాస్తే మీకు కూడ ఒకపుస్తకం వెంటనే వి.పి. పోస్టు ద్వారా పంపబడును.

మిల్క్ ఆఫ్ మెగ్నీసియా అంటే ఏమిటి?

అది మెగ్నీసియం హైడ్రాక్సైడ్ యొక్క ఎమల్షన్—పిత్తమును అరికట్టి, విరోచనకారిగా పనిచేసి, సకల విధములుగు గ్యాస్ట్రిక్ పరిస్థితులను మాన్పుటకు విరివిగా వాడబడుచున్న పదార్థము.

మిల్క్ ఆఫ్ మెగ్నీసియాకు మెగ్నీసియం హైడ్రాక్సైడ్ మిక్చరు బి. పి., మెగ్నీసియా మాగ్మా యూ. ఎస్. పి., క్రీం ఆఫ్ మెగ్నీసియా బి. పి., మొదలగు పేర్లు గూడ ఉపయోగిస్తారు. వానికి ఏపేరు పెట్టినా, అసలు పదార్థము ఒక్కటే. ఎల్లరు అంగీకరించే ఫార్మాకోపియాలో విధించిన కఠిన సూత్రాలను, ప్రమాణాలను అనుసరించియే ఇది తయారుచేయబడుతుంది. వ్యాపార సరళి కొరకు ఒక పేరు పెట్టి మిల్క్ ఆఫ్ మెగ్నీసియాను అమ్మినప్పటికీ, ఆ వస్తువు నాణ్యత ఎంతమాత్రము తగ్గుట గాని, హెచ్చుటగాని జరుగదు. దానిని తయారుచేయువారి గుర్తించుటకు మాత్రమే ఆ పేరు పనికొస్తుంది

కాని, వాడుకదారుని మనస్తత్వము ప్రకారము ఈ వ్యాపార నామము నకు ముఖ్యత ఏర్పడుతుంది. ఏమంటే, ఎల్లరు మంచిదిగా ఎరిగిన పేరు దానిని తయారుచేయువారి నిజాయితీని గూర్చి వాడుకదారునికి వలసిన హామీ ఇస్తుంది. అందువలననే లెక్కకు మిక్కుటమగు వాడుకదార్లు ప్రతిరోజు MandH మిల్క్ ఆఫ్ మెగ్నీసియాను కొంటున్నారు. అది యునైటెడ్ స్టేట్స్ ఫార్మాకోపియాలోని సూత్రాల ననుసరించి తయారుచేయబడి, ఉత్పత్తివిధానంలో ప్రతిమెట్టు వద్ద దాని నాణ్యత కొరతపడకుంత పరీక్షింపబడి, స్వచ్ఛతలోను, పనితనములోను సంపూర్ణ దోషరహితముగ నుండుటయేకాక, అన్నిటి కన్న మిన్నగ, తదితర MandH ఫార్మాస్యూటికల్ వస్తువులవలె ఔషధ క్షేత్రంలో ఏభై ఏండ్లకు పైగా గడించిన అనుభవము దీని వెంటియుండుట తటస్థించినది.

మార్టిన్ అండ్ హారిస్ ప్రైవేట్ లిమిటెడ్,

మర్కెంటైల్ బిల్డింగ్స్, లాల్ బజారు, కలకత్తా-1

4½ శాతం

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి ఋణము

1974 సమదయచేసే పెట్టుబడి పెట్టండి

ఋణం మొత్తం రూ. 10 కోట్లు

అమ్మకం వెల రూ. 99-50 శాతం

ప్రారంభ దినం 1962 ఆగస్టు 27 వ తేదీ

ఎల్. జి.

మిశ్ర ఇంగువ

ఇప్పుడూ ఎప్పటివలెనే

కొనుగోలుదారుని ప్రథమ

అత్యవసరమైన వస్తువుగా పరిగణింపబడుతున్నది.

అన్ని స్టోర్సులలోను, దినుసు దుకాణాలలోను దొరకును.

లాల్‌జీ గోధా అండ్ కంపెని

8, పెరుమాళ్ మొదలివీధి, సావుకారుపేట, మద్రాసు—1. హెడ్డాఫీసు: బొంబాయి.

మీ ఇంపోర్టు లైసెన్సుమీద ఆర్డరు బుక్‌చేయగలము

స్పానిష్ ఆరిజిన్

అక్రిలిక్ ప్లాస్టిక్ షీట్లు

ఎం. ఓ. పి. అండ్ సటిన్ ఫినిష్

ఇంపోర్టు లైసెన్సు హోల్డర్లు దయచేసి వ్రాయుండి.

నోబుల్ ప్లాస్టిక్ వర్క్స్

22, మంగేష్ షెనాయ్ వీధి, ఫోర్టు, బొంబాయి-1.

ఫోన్ 261172

శాస్త్రీయమైన ప్యాకింగ్ పద్ధతులలో తర్ఫీదుకి దరఖాస్తులు కోరబడుతూన్నవి

ఆల్ ఇండియా హాండీక్రాఫ్ట్స్ బోర్డు క్రింద పనిచేస్తూన్న మైసూరులోని ప్యాకింగ్ పద్ధతులలో తర్ఫీదునిచ్చే పైలట్ కేంద్రం శాస్త్రీయమైన ప్యాకింగ్ పద్ధతులలో ఆరు నెలలపాటు తర్ఫీదు ఇస్తుంది. ప్యాకింగ్ పద్ధతులలో జపాన్‌లో తర్ఫీదుపొందిన అనుభవజ్ఞుడైన ఒక ఉద్యోగి పర్యవేక్షణ క్రింద ఈ తర్ఫీదు ఇవ్వబడుతుంది. రాబోయే శిక్షణ తరగతులు 1962 సెప్టెంబరు నెలలో ప్రారంభమవుతాయి. ఇది 'ఫుల్ టైమ్' కోర్సు.

పంపించవలసిన వస్తువులు పగిలిపోవడం, చెడిపోవడం మొదలైన ప్రమాదాలను సాధ్యమైనంతవరకూ తగ్గించి, ప్యాకింగ్ ప్రమాణాలను అభివృద్ధి చేయడానికి ఈ తర్ఫీదు ఉద్దేశింపబడింది. ఆయా వాణిజ్య సంస్థల, విక్రయశాలల నుండి వచ్చిన అభ్యర్థులు ఈ తర్ఫీదు ద్వారా పూర్తి ప్రయోజనాన్ని పొందగలుగుతా రనే ఉద్దేశ్యముతో వారికి ప్రాధాన్యం ఇవ్వబడుతుంది.

శిక్షణ పొందడానికి వచ్చిన ప్రతి ఒక్కరికీ పై ప్రాంతాలనుండి వచ్చిన అభ్యర్థులకు నెల 1కి 50 రూపాయలు, స్థానిక అభ్యర్థులకు నెల 1 కి 30 రూపాయలు స్టైపెండ్ ఇస్తారు.

దరఖాస్తులు మైసూరులోని ఈ కేంద్రమునకు 1962 ఆగస్టు 28 వాడు కాని, అంతకులోపుగా కాని చేరాలి. ప్రాస్పెక్టస్సు, దరఖాస్తు ఫారములు ఈ క్రిందివారినుండి పొందవచ్చును.

ఆఫీసర్—ఇన్—ఛార్జీ

పైలట్ సెంటర్ ఫార్ ప్యాకింగ్ టెక్నిక్,

వి. వి. మొహల్లా, మైసూరు—2.

DA-62/313

NATIONAL HOMOEO LABORATORY

ఇండియాలో సుప్రసిద్ధ హోమియోపతిక్ ఎస్టాబ్లిష్మెంటు

మా స్వంత లేబరేటరీలో అనుభవంకల కెమిస్ట్సుల పరిశీలన క్రింద ఔషధములు తయారుచేయబడును. శుద్ధమైన హోమియోపతిక్, బయోకెమిక్ ఔషధములు, పేటెంటు మందులు, పుస్తకములు వగైరా సరసమైన ధరలకు దొరకును. కోరిన వారికి ధరల జాబితా ఉచితం.

110 ACHARYA JAGADISH BOSE ROAD CALCUTTA 14

ఉస్మానియా గ్రాడ్యుయేట్సు అసోసియేషన్ రాఫిల్

గడువు పొడిగింపు

ముగింపు తేది : 30—6—1963

డ్రాయింగు తేది : 15—8—1963

ఒక టిక్కెట్టుకొని ఉస్మానియా యూనివర్సిటీ ఎండోమెంటుఫండ్ వగైరాలకు తోడ్పడండి.

రు. 25,000/— రు. 10,000/— రు. 5,000/—

185 ఇతర విలువ బహుమతులు కలవు.

టిక్కెట్లు హైదరాబాద్ ఎగ్జిబిషన్ గ్రౌండ్సులోను, కాలేజీలలోను దొరకును

ఎందువల్ల బర్క్లీ సిగిరెట్లు బహు మంచివి?

వరుస క్రమంలో జవాబు.



బిస్కట్లు, ఫాయిల్ మున్నగు వాటితోను కొంత అందంగా పెట్టెలలోను పెట్టి బర్క్లీ సిగిరెట్లు ఏమాత్రం చెడిపోకుండా పంపబడుతున్నవి. బర్క్లీ సిగిరెట్లు మీ వద్దకు తేరుస్తారు. ఆ పెట్టె మీరు తీసి దానిని కాల్చడం మొదలు పెట్టేవరకు ప్రతి సిగిరెట్టు మంచి రుచిగా వుండి, బాగా పొగ వచ్చేటట్లుగా ఈ లక్షణాలు తీసుకోబడుతున్నవి.

కమ్మని రుచి ధారాళమైన పొగ

✲ప్రతి బర్క్లీ సిగిరెట్లు పెట్టెమీదవున్న నక్షత్రం మార్కు, ప్రఖ్యాతమైన డబ్ల్యు. డి. & హెచ్. ఒ. విల్స్ నాణ్యత కలిగివున్న వనడానికి గ్యారంటీ.

అయొడెక్స్ మర్దనా చేయును

IODEX

'Iodex' is a trademark X: PA 22 Tel

స్వాతంత్ర్య దినంనాడు అవార్డు పొందిన శ్రీ యం. యల్. థామస్, ఆంధ్ర పోలీసు ఏ. ఐ. జి. హైదరాబాద్

భారత సరిహద్దులు

పార్లమెంటు కాంగ్రెస్ పక్ష స్థాయీసంఘంలో చర్చ

ఢిల్లీ, ఆగస్టు 19—విదేశ వ్యవహారాలపై పార్లమెంటు కాంగ్రెస్ పక్షం స్థాయీ సంఘ సమావేశం నిన్న చైనా భారత సరిహద్దును గూర్చి భారత పాకిస్తాన్ సరిహద్దును గూర్చి చర్చించారు.

విదేశాంగ శాఖ సహాయ మంత్రి శ్రీమతి లక్ష్మీమీనన్ భూగోళపటాల సహాయంతో చైనా తన ప్రాంతమని వాదిస్తున్న భారత భూభాగ హద్దులను వారు ఆక్రమించిన ప్రాంతాలను సభ్యులకు వివరించారు. పాకిస్తాన్ దురాక్రమణ క్రింద కాశ్మీర్ భూభాగంలో చైనా 3700 చదరపుమైళ్ళ ప్రాంతం తమదని వాదిస్తున్నట్లు ఉన్నదని శ్రీమతి మీనన్ వెల్లడించారని తెలుస్తున్నది. ఈ ప్రాంతంలో పాకిస్తాన్ సూచిస్తున్న సరిహద్దు విభిన్నంగా సంప్రదాయ సిద్ధమైన సరిహద్దుకు దక్షిణంగా ఉన్నట్లు పేర్కొన్నారు.

భారతదేశం నెలకొల్పిన అనేక కేంద్రాల పరిస్థితి కూడా ఆమె సూచించారు. కాని అక్కడి సైనిక పరిస్థితినిగూర్చి మాత్రం చర్చించలేదు.

భారత పాకిస్తాన్ సరిహద్దు విషయమై రాజస్థాన్—పశ్చిమ పాకిస్తాన్ సరిహద్దులు అక్కడక్కడ కొన్ని చోట్ల తప్ప దాదాపు 1272 మైళ్ళ పొడవున మిగతా సరిహద్దు నుపూర్తిగా నిర్ణయించినట్లు చెప్పారని తెలుస్తున్నది.

పశ్చిమ బెంగాలు తూర్పు పాకిస్తాన్ సరిహద్దు 1349 మైళ్ళలో 1064 మైళ్ళ పొడవున సరిహద్దు స్తంభాలు నాటినట్లు చెప్పారు. మరో 97 మైళ్ళు సిదులను బట్టి నిర్ణయిస్తారు. బెరుబారి ప్రాంతంలో సరిహద్దు నిర్ణయం త్వరలో చేపట్టవచ్చునని అన్నారు.

విమాన పరిచారిక అపహరణ కేసు

ముద్దాయిల నిర్బంధానికి ఉత్తర్వు

ఢిల్లీ, ఆగస్టు 19—విమాన పరిచారిక ప్రమీలాకపూర్‌ను సఫ్దర్‌జంగ్ విమానాశ్రయం వెలుపల అపహరించి తీసుకొని పోయిన సందర్భంలో అరెస్టు చేసిన 6 గురిని యీ నెల 22 తేదివరకు న్యాయశాఖ నిర్బంధంలో ఉంచవలసిందిగా న్యాయాధికారి నిన్న ఉత్తర్వు చేశారు.

సాక్ష్యుల మనసులు మార్చేందుకు ప్రయత్నిస్తున్నారనే కారణంపైన జామీను రద్దు చేసిన యిద్దరు ముద్దాయిలు—ఇసాక్ బలదేవ్ న్యాయాధికారివద్ద హాజరైనారు.

మిగత ముద్దాయిల జామీను దరఖాస్తులను న్యాయాధికారి నిరాకరించారు.

విమాన పరిచారిక అపహరణకు ఉపయోగించినట్లు పేర్కొంటున్న కారును తిరిగి యిచ్చి వేయాలని ముద్దాయిల తరపున న్యాయవాది చేసిన అభ్యర్థనను న్యాయాధికారి నిరాకరించారు.

ముద్దాయిలలో యిద్దరు జిల్లా న్యాయమూర్తి వద్ద దాఖలు చేసుకున్న జామీను దరఖాస్తులను కూడా కొట్టివేశారు.

ఏకేటి ప్రయాణ అనుమతి పత్రాల కేసు సందర్భంగా గత గురువారం అరెస్టు చేసిన ఓం ప్రకాశ్‌ను యీ నెల 24 తేదివరకు పోలీసు నిర్బంధంలో ఉంచమని ఉత్తర్వు చేశారు.

అతనితో కలుపుకొని మొత్తం 4 గురిని పోలీసులు అరెస్టు చేశారు. మిగత ముగ్గురిని 1961 జూలైలో అరెస్టు చేశారు.

ఫ్లారిడాలో 17 మంది బాలల మునక

కీస్ (ఫ్లారిడా) ఆగస్టు 19—నిన్న టార్సన్ సరస్సులో ఒక పడవలో విహారానికి వెళ్ళిన 18 మంది బాలిక(6 నుంచి 10 సంవత్సరాలు), వారి ఉపాధ్యాయుడూ, పడవ తల్లక్రిందులై మునిగిపోయారు. ఒక్క బాలుని మాత్రం రక్షించగలిగారట. ఒడ్డుకు 12 గజాల దూరంలో ఈ విపత్తు కలిగింది.

గిజెంగా నిరశనం

లియోపాల్డ్‌విల్, ఆగస్టు 19—కాంగో మాజీ ప్రధాని శ్రీ అంటోయిన్ గిజెంగా గత మంగళవారం నుంచి నిరశనం చేస్తున్నారట. పెరు 8 నెలలుగా ఒక ద్వీపంలోని ఖైదులో ఉంటున్నారు. వారి తల్లి వెళ్ళి ఆహారం తినిపించాలని చేసిన ప్రయత్నం సఫలం కాలేదని, ఈ నిరశనవల్ల వారి ప్రాణానికి మోసం కలుగవచ్చునని, వారి అనుయాయులు చెప్పున్నారు. దేశీయాంగ మంత్రి శ్రీ క్లియోఫస్ కామిటాటూ, ఈ నిరశనం సంగతిని వెల్లడిస్తూ, అవసరమైతే శ్రీ గిజెంగాను ఆసుపత్రికి మార్చుతారని చెప్పారు.

Printed and Published by S. V. Swamy B.A., on behalf of Andhra Prabha Limited and Printed at Andhra Prabha Press and published at Chittoor. Editor Neelamraju Venkataseshaiah.

మంచి రహస్యం

గ్లోరియా ద్రవాన్ని మీ ముఖానికి రుద్ది తుడిచినంతలో అద్భుతమైన కాంతిని, మంచి అందాన్ని వెంటనే తెచ్చును, ముఖంలో ముదిరూపును పోగొట్టి చక్కని లేతదనాన్ని తెచ్చును ఎండకువచ్చే నలుపును, మొటిమలను నమ్మకంగా పోగొట్టును. వెల రూ 1-75. అన్ని షాపుల్లో దొరుకును. JANITA PRODUCTS, ELURU. A.P.

హవార్డ్స్ సెంటులు. స్వభావ సిద్ధమైన వాసనగంధి

హావార్డ్స్ బ్రదర్స్, మధుర-1.

మీకు నమ్మకమైన నీలగిరి తైలం కావాలంటే కేమిల్ బ్రాండ్ వాడండి అది కల్తీలేనిది

S.d.Rao

నేడే చూడండి

విజయవాడ - శేషమహలులో (2వవారం)

రాజమండ్రి - శ్యామలలో

నవరస భరితమైన

తేల్ మాలిష్ బూట్‌పాలిష్

షేక్ ముక్తార్, చంద్రశేఖర్, కుంకుమ, ఆగా, నజరీన్.

మ్యూజిక్: చిత్రగుప్త. నియోకైల్ రిలీజ్.

నాకాస్

చేటినుండి ఉబ్బసపు వ్యాధితో బాధపడనవసరంలేదు. ఈవ్యాధి నిర్మూలనకుగాను 30 సం.ల పరిశోధనా ఫలితముగా అభ్యసరచుకొనబడి వరమ హంస క్రియలగు మూలికలతో తయారైన ఆయుర్వేదవుషధం. ఎంత మొండివ్యాధికైనను తక్షణమే బాధ నివారింపజేయుటయే గాక కొంత కాలము సేవించిన తిరిగి చూపెట్టదు.

8 ఔ. సీసా రు. 3—75. పోస్టేజి ప్రత్యేకము

ఇండియన్ మెడిసన్ హౌస్, విజయవాడ—2.

30 సంవత్సరములు పైగా పేరొందినవి

ATLAS WEIGHING MACHINES



ఇండియాలో వెయింగు మిషనుల తయారీలో ఇండియామెషినరి పెద్ద, అగ్రగణ్యమైన ఫాక్టరర్లు. వివిధ స్పెషాలిటీలను, కెపాసిటీలను, మెషినులు వాని ముసంఘటితమయిన ఫ్యాక్టరీలో 1 కిలోగ్రాములనుండి 400 మెట్రిక్ టన్నుల వరకు తూయుటానికి తయారుచేయబడును.

అట్లాస్ ప్రొడక్టుల రకాలు: క్రేన్ వెయి బ్రిడ్జిలు, కార్ట్‌వెయ్ బ్రిడ్జిలు, ఇంకను లారీ వెయి బ్రిడ్జిలు, ప్లాట్‌ఫారం మెషినులు, డయల్ స్కేల్సు, వగైరా.

ఇండియా మెషినరి కంపెని లిమిటెడ్

దాస్‌నగర్ • హౌరా

నేడే ప్రారంభము

ఆటోమోబైల్సుకు, వ్యవసాయ మెషనరీకి నూతనముగా నిర్మింపబడిన షోరూములు, సర్వీస్ సెంటర్



శ్రీ పట్టాభిరాం కమర్షియల్ సిండికేట్,

కాకినాడ

వారి బ్రాంచి విశాఖపట్టణం, బౌడార రోడ్డు నందు

ఆంధ్రప్రదేశ్ అటవీ, మత్స్య పశుగణాభివృద్ధి శాఖమంత్రి

శ్రీ ఎం. పళ్ళంరాజుచే

ప్రారంభింపబడును.

తూర్పుగోదావరి, విశాఖపట్టణం, శ్రీకాకుళం జిల్లాలకు

మెయిన్ డీలర్సు: మాసే ఫెర్గూసన్ ట్రాక్టర్లు, ఫారం మెషినరీకి

సబ్ డీలర్సు: ఫార్గో ట్రక్కులు, స్టాండర్డు కారులకు

వ్యోమయానులము

కాక పోయినా

ఏడాదికి ఇనుమారు

చుట్టగలుగు తున్నాము

బిన్నీ మిల్లుల సంఘము స్థాపింపబడిన నాటినుండి తప్పని సరిగా ఉత్తమ రకపు సరకుల ఉత్పత్తికే పూనుకుంది. అందుచేతే దేశంలో మారుమూలల కూడా బిన్నీ అంటే విశిష్టతకు, మన్నికకు పర్యాయ పదమైంది. మద్రాసు, బెంగుళూరు మిల్లుల ఉత్పత్తి దినసరి రమారమి 170 మైళ్ల పొడవు అంటే 2,99,200 గజములు అనేదే బిన్నీ బట్టల ప్రసిద్ధికి ప్రమాణము. ఒక్క భారత దేశంలోనేగాక విదేశాలలో కూడా చాలామంది మెప్పులను పొందగలిగాయి అంటే బట్టలలో బిన్నీ ప్రపంచంలో ఉత్తమమైన వాటికి సమానమనివేరే చెప్పనక్కరలేదు.

బిన్నీ - బట్టలకు పెట్టినది పేరు

బకింగ్‌హామ్ & కర్ణాటిక్ కంపెని లిమిటెడ్

బెంగుళూర్ ఉలెన్, కాటన్ & సిల్క్ మిల్స్ కంపెని లిమిటెడ్

బిన్నీ & కంపెని (మద్రాసు) లిమిటెడ్ వారి శాఖలు

QUALITY FABRICS

BINNY & CO. (MADRAS) LTD.

మీకు కావలసినన్ని బిన్నీవారి గుడ్డలను కంట్రోలు ధరలకే ఈ సైనుబోర్డుగల బిన్నీ వ్యాపారస్థుల వద్దనే కొనండి.

BMS 17/AB/1/1963

THE LARGEST CIRCULATED TELUGU DAILY ★ ★

ఆంధ్రప్రభ

ఎడిటర్: నీలంరాజు వెంకట శేషయ్య

SIMULTANEOUSLY PUBLISHED FROM CHITTOOR & VIJAYAWADA

Regd. No. A-4
ANDHRA PRABHA, CHITTOOR.
సంపుటి : 25 — సంచిక : 229
6 పేజీలు వెల : 7 నయాపైసలు
చిత్తూరు : మంగళవారం
21-8-1962

సింగరేణిగనుల అభివృద్ధికి పూర్తిగా కేంద్ర ఆర్థికసహాయం

రాష్ట్రప్రభుత్వంతో సంప్రదిస్తున్నట్లు వెల్లడి

కొంత వాటా ధనంగానూ కొంత అప్పుగానూ ఇస్తారట

ఢిల్లీ, ఆగస్టు 20—

సింగరేణి గనుల అభివృద్ధికి తృతీయ ప్రణాళికలో అయ్యే ఖర్చు నంతా భరించడానికి కేంద్ర ప్రభుత్వం ఒప్పుకున్నది. కేంద్ర సహాయం ఎట్లా సాగాలో రాష్ట్ర ప్రభుత్వంతో సంప్రదించి నిర్ణయిస్తారట. కొంత భాగాన్ని వాటా ధనంగా ఇవ్వటానికీ, కొంత అప్పుగా ఇవ్వటానికీ బడ్జెట్‌లో ఏర్పాట్లుచేశారు.

ఈ గనుల అభివృద్ధిని తాము చేయలేమని రాష్ట్ర ప్రభుత్వం చెప్పుకున్నది. కేంద్ర ప్రభుత్వం, భవిష్యత్తులో చేయదగు సహాయ స్వరూపాన్ని నిర్ణయించేలోగా, రూ. 250 లక్షల అప్పును ఇచ్చినది ఇదిగాక రూ. 325 లక్షలు వాటాధనం గానూ, రూ. 225 లక్షలు అప్పుగానూ ఇవ్వటానికి ఈ ఏడాది బడ్జెట్‌లో అవకాశం కలిగించారు.

కొత్తగూడెంలో రెండు విద్యుదుత్పత్తి కేంద్రాలు నెలకొల్పి 60 మెగావాట్ల శక్తిని ఉత్పత్తి చేయటానికోసం బొగ్గు ఉత్పత్తిని వృద్ధి చేయాలని బొగ్గు కంపెనీ నిర్ణయించింది 1961 లో 350 వేల టన్నుల బొగ్గు ఉత్పత్తి తగ్గినా, లాభాలు రూ. 1491 వేలు పెరిగినాయి. మొత్తం లాభం రు 5636 లక్షలు. 1960 లో రూ. 4144 లక్షలు. 1960 లో డివిడెండు 7 శాతం

తృతీయ ప్రణాళికలో ఉత్పత్తి లక్ష్యం 5650 వేల టన్నులు కానీ విద్యుత్తులోపం, సివిలివారి అలజడివల్ల ఉత్పత్తి బాగా పెరగలేదు ఈ ఏడాది ఉత్పత్తి 3200 వేల టన్నులు లక్ష్యం. కొత్తగూడెం, బెల్లంపల్లి, మందమర్రి, రామగుండం ప్రాంతాలలో కొత్తగనులు అభివృద్ధి చేశారు

1961—62 లో రూ. 13150 వేల విదేశీద్రవ్యం కేటాయించారు. గనులు కోరిన ద్రవ్యం రూ 14500 వేలు. మొత్తం తృతీయప్రణాళికలో రూ. 20కోట్లు వెచ్చిస్తారు. దీనిలో రూ. 8 కోట్లు బాగా లోతుగనుల నుంచి బొగ్గును తీయడానికి వినియోగిస్తారు.

గ్రామాలలో మంత్రి మండలి సమావేశాలు

కలకత్తా, ఆగస్టు 20—

రాష్ట్ర మంత్రివర్గ సమావేశాలను అడపాతడపా గ్రామాలలో జరపాలని పశ్చిమ బెంగాలు ముఖ్య మంత్రి శ్రీ పి. సి. సేన్ నిర్ణయించారు. అప్పుడు ప్రజలతో సన్నిహితత్వం ఏర్పడుతుందన్నారు. మొదటి సమావేశం 24 పరగణాల లోని టాకీ అనే గ్రామంలో, దసరా తర్వాత జరుపుతారు.

బ్రహ్మపుత్ర వరదలు

గౌహతి, ఆగస్టు 20—వర్షాలకు బ్రహ్మపుత్రానదీ, ఆ నది ఉపనదులన్నీ కూడా ఉధృతమైన వరదలతో పొంగివచ్చి, అస్సాంరాష్ట్రంలో, లక్ష్మీపురం, శివసాగర్, దర్రాంగ్, కామ్‌రూప్, గోవల్‌పారా జిల్లాలలో విస్తృత ప్రాంతాలను వరదనీటిలో ముంచెత్తివేశాయి.

దిబ్రుఘర్‌లో వరదనీటిమట్టం, 1995 లో ప్రమాద సూచికిమించి మరి ఒక అడుగువరకూ ముంచెత్తి ఉన్నాయి. దిబ్రుఘర్ నగర భాగాలూ పరిసరాలూ కూడా నీటిలో మునిగి ఉన్నాయి.

లక్ష్మీపురా ఉత్తర ప్రాంతాలలో 28 గ్రామాలు వరద దెబ్బతిన్నవి.

బొకారా దిబ్రుఘర్‌ల మధ్య అస్సాం రాజబాట వరదలో మునిగి ఉన్నది. బండ్ల రాకపోకలు నిలిపివేశారు.

శనివారం దిబ్రుఘర్‌లో "మోరాజన్" అనే చిన్న సెలఏరు దాటుతోంటే ఆర్గురు వ్యక్తులు వరదలో కొట్టుకొనిపోయారు. అందులో ఇద్దరి శవాలు కన్పించినవి.

జోర్హాట్‌లో మజాకీ పోలీసు స్టేషన్ చుట్టుపట్ల అంతా నీటిలో మునిగిపోయింది.

కామ్‌రూప్ జిల్లాలోనూ కొన్ని కొన్ని రోడ్లు వరదలో మునిగి ఉన్నాయి.

గౌహతిలో వర్షాలు [illegible] కురుస్తూనే ఉన్నవి.

సైకోమట్టం దగ్గిర నది ఒడ్డు గండి పడింది. సైఖాన్‌వద్ద బ్రహ్మపుత్ర నీటిమట్టం ఇంకా పెరుగుతూనే ఉన్నది. నదులపై ప్రయాణాలన్నీ బంద్ చేసివేశారు.

బీహార్ వరదలు

బుర్హీ, గండాక్, బాగ్మతి నదుల వరదలలో 584 గ్రామాలు (481 చదరపు మైళ్ల విస్తీర్ణం) అంతా ముంపు దెబ్బతిన్నాయని పాట్నా అధికారులు తెలిపారు. 5 లక్షల 50 వేలజనం వరద దెబ్బకు గురి అయారు.



గత బుధవారం ఢిల్లీలో స్వాతంత్ర్య దినోత్సవ సందర్భాన ప్రధాని నెహ్రూ ఎర్రకోటపై జండా ఎగురవేస్తూ, అశేష జనానీకానికి స్వాతంత్ర్య దిన సందేశం ఇస్తున్నారు

భారత చైనా సరిహద్దు సమస్య పరిష్కారం

శ్రీ నెహ్రూ వైఖరిని బలపరుస్తూ కమ్యూనిస్టుపార్టీ తీర్మానాలు

హైదరాబాదు, ఆగస్టు 20—

భారత చైనా సరిహద్దు సమస్య పరిష్కారంలో ప్రధాని శ్రీ నెహ్రూ వైఖరిని బలపరుస్తూ, శాంతియుత సంప్రతింపులద్వారా ఈ సమస్య పరిష్కారం కాగలదని ఆశాభావాన్ని వ్యక్తపరుస్తూ కేంద్ర కమ్యూనిస్టు జాతీయ మండలి తీర్మానాలు చేసింది.

భారత కమ్యూనిస్టు పార్టీ జాతీయమండలి సమావేశాలు ఆగస్టు 14 మంచి జరుగుతున్నవి. భారత, చైనా సరిహద్దుల్లోని పరిస్థితులు, లడక్‌లో ఇటీవల జరిగిన సంఘటనలు భారత ప్రజలను కలవరపెట్టినవనీ, ఈ పరిస్థితులు మరీ విషమించకుండా భారత ప్రభుత్వం సంతృప్తికరమైన చర్యలను తీసుకొంటున్నదనీ తీర్మానాలు చేశారు. ఉభయదేశాల మధ్య సామరస్య సాధనకు ఈ చర్యలు అనుకూల వాతావరణాన్ని [illegible] ఈ సమస్యను యుద్ధంతో కాకుండా శాంతియుత సంప్రతింపుల ద్వారా పరిష్కరించుకోవాలన్న ప్రతిపాదనను కమ్యూనిస్టు పార్టీ బలపరుస్తున్నదనీ, చైనా ప్రభుత్వం కూడా శాంతియుత సంప్రతింపులకు అనుకూలంగా వున్నందున త్వరలో పరిష్కారం సాధ్యమనీ తీర్మానాలు చేశారు.

సరిహద్దుల్లో చాల సన్నిహితంగా ఉభయ దేశాల సాయుధ దళాలను వుంచటం చాల ప్రమాదకరమనీ, ఏదో ఒకప్పుడు ఉద్రేకాలు పెరిగి, ఉభయులు కలబడి ఘర్షణ జరుగవచ్చనీ ఇక్కడ తీవ్రపరిస్థితులను చాలవరకూ తగ్గించటానికి భారత ప్రభుత్వం కృషి చేయాలనీ మరొక తీర్మానం చేశారు.

శాంతియుత సంప్రతింపులకు భారత ప్రభుత్వం పూనుకొంటే, చైనా కూడా సహకరిస్తుందని వారన్నారు. ఈ సమస్య పట్ల దేశభక్తిగల పౌరులందరూ భారత ప్రభుత్వ వైఖరిని బలపరుచాలని కూడా తీర్మానాలు చేశారు.

భారతదేశంలోని ఏ భూభాగం కానీ చైనాలో కలిపివేయాలని కమ్యూనిస్టు పార్టీ అభిమతం కాదనీ, ఈ ఉభయదేశాల మధ్య యుద్ధంవస్తే ప్రపంచమూ నాశనం కాగలదనీ, ఉభయదేశాల జనాభా 100 కోట్లుగా వుండటం గమనించ దగిన విషయమనీ అధ్యక్షుడు శ్రీ యస్. ఎ. డాంగే అన్నారు.

అజయ్‌ఘోష్ స్మారక మండలం

కేంద్ర కమ్యూనిస్టు పార్టీ మాజీ ప్రధాన కార్యదర్శిగా పనిచేసిన శ్రీ అజయ్‌ఘోష్ స్మారకార్థం కేంద్ర కమ్యూనిస్టు పార్టీ కార్యాలయ భవనాలను కొత్తగా నిర్మించాలని మరొకతీర్మానం చేశారు. ఇందుకుగు రూ. 5 లక్షలు నిధిని సేకరించడానికి దేశం మొత్తంపైన ఉద్యమాన్ని ప్రారంభించి విరాళాలు సేకరించాలని తీర్మానించుకొన్నారు.

కాంగో నాయకుడు శ్రీ గిజెంగాను రక్షించడానికి సమితి ప్రధాన కార్యదర్శి శ్రీ యు. థాంట్ కృషిచేయాలనీ, ఈ విషయంపై భారత ప్రభుత్వం కూడా తగువిధంగా చర్యలు తీసుకోవాలనీ భారత ప్రభుత్వం పెట్టుబడిదేశాల చర్యల పట్ల మౌనంగా వుండరాదనీ మరొక తీర్మానం చేశారు.

చలనచిత్ర పరిశ్రమకు కేంద్ర సలహా మండలి

పరిశీలిస్తారని శ్రీ గోపాలరెడ్డి హామీ

విజయవాడ, ఆగస్టు 20—చలన చిత్ర పరిశ్రమకు సంబంధించిన అస్థిరకాల సమస్యల లోనూ సలహాలు ఇవ్వటానికి కేంద్ర చలనచిత్ర సలహామండలిని ఒకదానిని ఏర్పాటుచేసే విషయమై ప్రభుత్వం పరిశీలిస్తున్నదని కేంద్ర సమాచారశాఖ మంత్రి డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డి అన్నారు.

ఆంధ్ర చలనచిత్ర వాణిజ్య మండలివారు సమర్పించిన విజ్ఞప్తి పత్రానికి సమాధానం చెబుతూ డాక్టర్ రెడ్డి ఈ క్రింది విధంగా అన్నారు:—నేను కేంద్ర సమాచారశాఖ మంత్రి పదవిని స్వీకరించి 4 మాసాలు మాత్రమే అయినది చలనచిత్రాలు, పత్రికలు, ఆకాశవాణి పరిశ్రమలకు సంబంధించిన సమస్య లన్నింటినీ ఇప్పుడిప్పుడే అర్థం చేసుకోగలుగుతున్నాను. ప్రభుత్వ రాబడికి దెబ్బతీయకుండా ఉంటే ఏలాటి సూచనలనైనా పరిశీలించి అమలు జరుపటానికి ఏలాటి ఆక్షేపణ వుండదు. చలన చిత్ర ప్రదర్శనశాలలలో ఆంధ్రప్రదేశ్, దక్షిణ రాష్ట్రాలన్నింటికన్నా హెచ్చుగా కలిగివున్నదని తెలుసుకోవటానికి చాల సంతోషిస్తున్నాను. చిత్రాలను తయింలో కూడా నైతికస్థాయి అభివృద్ధి చెందేలాగు చూడాలి. తెలుగులో ఉన్నతమైన చలన చిత్రాలు తయారు అవుతున్నా, అంతర్జాతీయ చలనచిత్ర ఉత్సవాలలో పాల్గొనటానికి విదేశీయులను ఆకర్షించే విధంగా చిత్రాలను రూపొందించాలి. హెచ్చుమందికి అర్థంకాగల భాషలో చలన చిత్రాలు తీస్తేనే చాలా ఉపయోగకరంగా వుంటుంది. ఈ కారణంగానే శ్రీ అశోక్‌కుమార్‌కు 'పద్మశ్రీ' బిరుదాన్ని ఇవ్వాలని కేంద్ర సమాచారశాఖ సిఫార్సు చేసింది.

ప్రణాళికాబద్ధంగా దేశాభివృద్ధి

రాజాజీ విమర్శలకు శ్రీ భక్తవత్సలం సమాధానం

చిత్తూరు, ఆగస్టు 20—స్వాతంత్ర్యం సిద్ధించకపూర్వం కూడా దేశ అభివృద్ధిని గురించి చిత్తు ప్రణాళికలు వుండేవని మద్రాసు ఆర్థిక మంత్రి శ్రీ యం. భక్తవత్సలం తెలియజేశారు. చిత్తూరు ఉప ఎన్నికల సందర్భంలో ఏర్పాటైన ఒక బహిరంగసభలో ఉపన్యసిస్తూ వారీ క్రిందివిధంగా అన్నారు: స్వాతంత్ర్యానికి పూర్వం కాంగ్రెసుకు ప్రణాళికలు లేవని రాజాజీ అన్నారు. స్వాతంత్ర్యం సిద్ధించిన తర్వాతనే ప్రణాళికలను రూపొందించుకొన్నామని వారనటం పొరపాటు.

భారతదేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిన తర్వాత దేశాన్ని ఏవిధంగా అభివృద్ధిచేయాలో నిర్ణయించుకొని ఒక ప్రణాళికను రూపొందించే సంఘంలో రాజాజీ, ప్రస్తుత కేరళ గవర్నరు శ్రీ వి. వి. గిరి, ప్రధాని శ్రీ నెహ్రూ సభ్యులుగా వుండిరి.

స్వతంత్రపార్టీ వ్యక్తి స్వాతంత్ర్యం కావాలని అంటున్నది. 'బలం కలవారిదే రాజ్యం' అనటం తప్ప ఇందులో వేరే పరమార్థం కన్పించదు. ఇందుకే స్వతంత్రపార్టీవారు కాంగ్రెసు సామ్యవాద సిద్ధాంతాలను, ప్రణాళికలను వ్యతిరేకిస్తున్నారు.

కలియుగ విశ్వామిత్రుడు

రాజాజీ కలియుగ విశ్వామిత్రుడు. ధర్మ సంస్థాపనకు పూనుకొన్న రాజర్షి ఆయినా ఒక చిన్న పొరపాటు చేశారు. ధర్మ విరుద్ధంగా హరిశ్చంద్రునివద్ద అబద్ధమాడించటానికి పూనుకొని విఫలులైనారు. అదేవిధంగానే నాకు (మంత్రికి) ప్రత్యేక గౌరవం, విశ్వాసం గల రాజాజీ కాంగ్రెసు నుండి విడిపోవటం ఒక పొరపాటు. తాను ఒకప్పుడు నాయకుడుగా వున్న సంస్థ ప్రతిష్ఠను అగౌరవపరచటానికి చూస్తున్నారు. విశ్వామిత్రునివలె రాజాజీ ప్రయత్నం ఇక్కడ విఫలం కాగలదని ఆశిస్తున్నాను.

తిరుచెంగోడులో కాంగ్రెసువారు ఐకమత్యంతో కలిసి పనిచేయనందున కాంగ్రెసు ఓడిపోయిందే కానీ, ఇందులో ప్రతిపక్షాల గొప్పతనం ఏమిగానీ లేదు. ఇక్కడ ప్రజలందరూ కాంగ్రెసును బలపరచాలని కోరుతున్నాను. ఈ సభకు ఉత్తర ఆర్కాడు జిల్లా కాంగ్రెసు సంఘ అధ్యక్షుడు, శాసన సభ్యుడు అయిన శ్రీ జీవరత్నమొదలియార్ అధ్యక్షత వహించారు. శ్రీ శ్రీనివాసరావు, శ్రీమతి కమలా చౌదరి కూడా ఉపన్యసించారు.

25 మంది చైనావారి బహిష్కరణ

విమానాల అతిక్రమణపై భారత విధానం వివరణ

ఢిల్లీ, ఆగస్టు 20—మొత్తం 31 మంది చైనా పౌరులను ఈ సంవత్సరమే 1 మొదలు జూలై 31 వరకూ భారత దేశంనుంచి బహిష్కరించినట్లు దేశీయాంగ శాఖలో మంత్రి శ్రీ బి. ఎన్. దాతార్ రాజ్యసభలో ప్రకటించారు.

కాలింపాంగ్‌లో చైనావారి కార్యకలాపాల తనిఖీకి భారత ప్రభుత్వం తగు చర్యలు తీసుకొన్నట్టు శ్రీ దాతార్ తెలిపారు.

భారతదేశంపై ఆకాశంలోకి అతిక్రమించిన విమానాలపై చర్యలు తీసుకోవడం భారత ప్రభుత్వ విధానం కాదని రక్షణ మంత్రి శ్రీ మీనన్ ప్రకటించారు. దౌత్య కార్యాలయాల ద్వారా నిరసన తెలియ జేయడం మామూలు విధానమని అన్నారు.

శ్రీ పి. డి. పాండే: అతిక్రమిస్తున్న ఈ చైనా విమానాలు మిగ్ విమానాలు!

మంత్రి: ఈ విషయంలో చాలా ఎత్తులో ఎగురుతున్నాయి ఏరకమైనవో గుర్తుపట్టడం కష్టం.

శ్రీ వాజపేయి: విమానమైతే పేల్చివేయవచ్చు చైనా ప్రభుత్వం చెప్పిందిగా.

మంత్రి: అది లడక్‌లో విషయమే.

రష్యా జెట్ లబేరం

జెట్ విమానాలను కొనేందుకు మాస్కో వెళ్లిన భారత ప్రతినిధుల బృందం నుంచి తాత్కాలిక నివేదిక ఏదీ ఇంతవరకూ రాలేదని శ్రీ మీనన్ తెలిపారు. రష్యా వెళ్ళిన ప్రతినిధులు బ్రిటన్ వెళ్లిన ప్రతినిధుల నుంచీ కూడా నివేదికలు వచ్చిన తరువాత తగు సమయంలో భారత ప్రభుత్వం ఒక నిర్ణయానికి వస్తుందని మంత్రి ప్రకటించారు. బ్రిటన్ నుంచి ప్రారంభ నివేదిక వచ్చిందన్నారు. తుది నిర్ణయాలు జరిగిన తరవాత ఈ విషయమై పూర్తిగా వివరిస్తానని హామీ ఇచ్చారు.

అకాలీల విడుదల

చండీఘర్, ఆగస్టు 20—

ఉభయ అకాలీ పక్షాల నాయకులు మాస్టర్ తారాసింగ్, సంత్ ఫతేసింగ్‌లనూ, గత రెండు రోజులుగా ఖైదు చేసిన అకాలీల నందరినీ కూడా నేడు విడుదల చేసివేశారు.

హంగేరీ కమ్యూనిస్టు పార్టీ సభ్యుని వెలి

మాస్కో, ఆగస్టు 20—హంగెరీ కమ్యూనిస్టు పార్టీ కేంద్రమండలి మాజీ పార్టీ నాయకుడు మాత్యాస్ రాకోసీని, మాజీ దేశీయాంగ మంత్రి శ్రీ ఎర్నోగెరోను పార్టీనుంచి తొలగించింది. గత మూడు సంవత్సరాలలో పదవుల కోసం వీరు అక్రమ చర్యలకు పాల్పడ్డారని ఆరోపణ జరిగినట్టు బుడాపెస్ట్ పత్రిక ప్రకటించింది.

బియ్యం రవాణాపై ఆంక్ష తొలగించేదశ రాలేదు

స్వయంసమృద్ధిని ఇంకా సాధించలేదని మంత్రి వెల్లడి

ఢిల్లీ, ఆగస్టు 20—

బియ్యం రవాణాపై ఆంక్షలు తొలగించే సమయం ఇంకా రాలేదని ఆహార మంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్ లోక్ సభలో తెలిపారు.

శ్రీ ఎస్. ఎం. బెనర్జీ : బియ్యంలో ఇప్పుడు స్వయంసమృద్ధి సాధించాముగా?

మంత్రి : ఇంకాలేదు.

ఉపమంత్రి శ్రీ ఎ. ఎం. థామస్ : ఈ సంవత్సరం 48 వేల టన్నుల బియ్యం ఉత్పత్తి తగ్గినది. బియ్యం ఉత్పత్తి గత సంవత్సరంతో సమానంగా (336 లక్షల టన్నులు) ఈ ఏడు ఉంటే రవాణాపై ప్రాంతీయ నిబంధనలను తొలగించేవారే.

ప్రశ్న : తూర్పు మండలంలో ఈ ఆంక్షల వల్లనే పశ్చిమ బెంగాల్‌లో బియ్యం ధరలు పెరిగినట్టు ప్రభుత్వానికి తెలుసా?

శ్రీ థామస్ : తూర్పు మండలం ఏర్పాటు చేసిన తరువాతనే పశ్చిమ బెంగాల్‌లో బియ్యం ధరలు సంతృప్తికరంగా ఉన్నాయి.

వాగన్ల కొరతవల్ల కూడా ఈ ఆంక్షలను తొలగించలేదనీ, ముఖ్యంగా ఆంధ్రలో ఈ సమస్య మరీ జటిలమైనదనీ శ్రీ తిరుమలరావుకు మంత్రి తెలిపారు.

వ్యవసాయోత్పత్తిలో తృతీయ ప్రణాళిక లక్ష్యాన్ని (10 కోట్ల టన్నులు) సాధించడం సాధ్యమేనని మంత్రి ప్రకటించారు.

అణుశక్తి వృద్ధిపై ప్రధాని ఆశాభావం

అణుశక్తి ఉపయోగంపై అదుపు—శాంతి ప్రయోజనాలకు వాడకాన్ని గురించిన బిల్లును ప్రతిపాదిస్తూ అణుశక్తి అభివృద్ధిలో భారత దేశం గణనీయమైన అభివృద్ధినే సాధించినదనీ, భవిష్యత్తులో ఇంకా అభివృద్ధిని సాధించవచ్చుననీ ప్రధాని శ్రీ నెహ్రూ ఆశాభావం వెలిబుచ్చారు.

ఈ బిల్లును పరిశీలక సంఘానికి నివేదించాలనీ, దీనిపై ప్రజాభిప్రాయాన్ని సేకరించాలని కొందరు సభ్యులు చేసిన సూచనలను శ్రీ

(మిగతా 2 వ పేజీలో)

హైదరాబాదు మేయరు నిర్ణయం బ్రహ్మయ్యచేస్తారట

హైదరాబాదు, ఆగస్టు 20—హైదరాబాదు నగర పాలక సంఘ నూతన మేయరు నియామకాన్ని గురించి రాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య అంతిమ నిర్ణయాలు చేయాలని కోరుతూ హైదరాబాదు నగర పాలక సంఘ కాంగ్రెసువారు ఒక తీర్మానం చేశారు. ప్రస్తుత మేయరు శ్రీ ఎ. రామమూర్తినాయుడు పదవీకాలపరిమితి ఆగస్టు 31 తో ముగియనున్నది. ఆ తర్వాత మేయరు ఎన్నికలు జరుగవలసి వుంది. కాంగ్రెసు పక్షం నాయకుడు శ్రీ అయ్యాచార్యకు, శ్రీమతి కుముదినీదేవికి అధిక సంఖ్యాకబలం వున్నందున వీరిరువురు మేయరు, డిప్యూటీ మేయరుగా ఎన్నిక కావచ్చునని భావించటం జరుగుతున్నది.

ఫ్రాన్సు సమీపంలో రైలుపై దాడి

లావోస్, ఆగస్టు 20—ఇక్కడికి సమీపాన గల రైలు స్టేషన్‌వద్ద గల రైలులోనికి గతరాత్రి సాయుధ దుండగులు ప్రవేశించి మందుగుండు సామగ్రి, ఆయుధాలను దోచుకుపోయారు. ఈ దుండగులు రహస్య సైనిక సంస్థకు చెందిన వారని అనుకొంటున్నారు.

బెర్లిన్ ఎల్లలవద్ద అలజడులు

కాందిశీకుని తూ. జర్మన్‌లు కాల్చిచంపిన ఫలితం

బెర్లిన్, ఆగస్టు 20—దాదాపు 1000 మంది పశ్చిమ బెర్లిన్‌వాసులు బ్రిటన్ ప్రాంతంలో గల రష్యా యుద్ధ స్మారక చిహ్నానికి రష్యా రక్షక భటులను తీసుకువెళ్ళే బస్సుపై రాళ్ళను, పగిలిన సీసాలను రువ్వారు. తూర్పు, పశ్చిమ బెర్లిన్‌ల రాకపోకల కూడలి స్థలంవద్ద ఈ గుంపు బస్సు కోసం వేచి ఉన్నది.

మొన్న రాళ్ళు రువ్విన సంఘటన తరువాత ఈ రష్యా బస్సుకు తోడుగా పశ్చిమ బెర్లిన్ పోలీసు కారు వచ్చింది. నిన్న కూడా బస్సు పోలీసు కారుకు ఎదురుచూస్తూ నిలబడింది. కాని 1000 మంది పశ్చిమ బెర్లిన్ దేశీయులు పోలీసుల రక్షణనుంచి తప్పించుకొని బస్సుమీద పడ్డారు. బస్సు కిటికీలను పగులగొట్టారు. అయితే లోపల ఉన్నవారెవరూ గాయపడలేదు. బస్సు డ్రైవరు బస్సును గుంపులోనికి నడిపించబోయాడు. కొంతసేపటికి అందరినీ తప్పించుకొని బస్సు పూర్తివేగంతో దూసుకుపోయింది. దానివెనక వందలాదిమంది అరుస్తూ పరుగెత్తారు.

నిన్న తూర్పు బెర్లిన్‌నుంచి పశ్చిమ బెర్లిన్‌లోనికి రావడానికి ప్రయత్నిస్తున్న ఒక కాందిశీకుని కాల్చివేసి అతనిని తీసుకుపోయేవరకు గంటసేపైగా రక్తంలో వదిలివేయడంతో ఈ అలజడి మరీ ఎక్కువయింది.

ఒక సోవియట్ దేశస్థుడు వీరు విసిరిన ఒక రాయిని పట్టుకొని "మాగోడ అందంగా ఉన్నది" అనగానే వందలాదిమంది అతనిని కిందికి ఈడ్చి చావబాదారు. వారినుంచి తప్పించి, అతనిని తీసుకుపోదలచిన పశ్చిమ జర్మన్ పోలీసుకారును తిరగ్గొద్దోయాలని ప్రయత్నించారు.

పశ్చిమ బెర్లిన్ మేయర్ విల్లీబ్రాంట్ నిన్న ఒక ప్రసారంలో ప్రసంగిస్తూ దారుణంగా మరణించిన కాందిశీకుని పట్ల సానుభూతిని తెలిపారు. మరికొద్ది రోజులలో అటువంటి సంఘటనలు జరగకుండాచర్యలు తీసుకుంటారట.

ఈ విషయమై తీవ్రమైన నిరసనను బెర్లిన్‌లోని అమెరికా దళాల అధిపతి ఆల్బర్ట్ వాట్సన్ తూర్పు బెర్లిన్‌లోని రష్యా కార్యాలయానికి పంపారని చెప్పారు.

కాశ్మీరుపై దాడికి పాకిస్తాన్ సన్నాహాలు

జమ్ము, ఆగస్టు 20—

కాశ్మీర్ విమోచన ఉద్యమంలో పాల్గొనడానికి వాలంటీర్లను సిద్ధం చేస్తున్నట్టు సరిహద్దు ప్రాంతాలనుంచి వార్తలు తెలిశాయి. వీరికి గెరిల్లా యుద్ధంలో తర్ఫీదు యివ్వడానికి సియాల్‌కోట జిల్లాలో 8 కేంద్రాలను స్థాపించారట. జమ్ము సరిహద్దుకు ప్రక్కనే సియాల్‌కోట జిల్లా ఉన్నది. ఈ వాలంటీర్లకు సైనికోద్యోగులు శిక్షణ యిస్తారు.

1972 నాటికి విదేశీ ఋణాలకు స్వస్తి

ఎగుమతులు రెట్టింపు కావాలి అని మొరార్జీ విజ్ఞప్తి

బొంబాయి, ఆగస్టు 20—

మన దేశం 1972 వ సంవత్సరం నాటికి విదేశాలనుండి అప్పు తీసుకొనడం చాలించడానికి వీలుగా దేశంలోని వ్యాపారులూ, పారిశ్రామికవేత్తలూ వారి ఎగుమతులను పదేండ్లలో రెండింతలు చేయాలని కేంద్ర ఆర్థిక శాఖామాత్యులు శ్రీ మొరార్జీదేశాయ్ కోరారు.

ఏది పన్నెండేళ్లకు గాని ఇలా చేయడం సాధ్యపడకపోవచ్చుననీ, అయితే ఈ విషయంలో ఆలస్యం జరగడం తాను సహింపజాలననీ, ఇక 10 ఏండ్లలో మనదేశం విదేశీ ఋణాలకోసం ఎదురుచూసే అవస్థనుండి బయటపడాలని తాను ఆకాంక్షిస్తున్నాననీ శ్రీ దేశాయ్ చెప్పారు.

భారత వ్యాపారుల సంస్థ ఏర్పాటుచేసిన ఒక "లాంఛనప్రాయమైన చర్చలలో" వ్యాపారులు అడిగిన ప్రశ్నలకు జవాబులిస్తూ శ్రీ దేశాయ్, దేశం ప్రమాదకరమైన పరిస్థితిలో పడకుండా తప్పించడానికి అనుగుణంగా పారిశ్రామికవేత్తలు సకాలంలో వారి విధానాలను మార్చుకొనడానికి అంగీకరించడం లేదన్న కారణంతో వారిపై సూటి పోటు మాటలను విసిరారు.

మొదట శ్రీ దేశాయ్ వాగ్బాణాలు భారత వ్యాపారుల సంస్థ అధ్యక్షుడైన శ్రీ ప్రవీణ్‌చంద్ర గాంధిపైనే పడ్డాయి. శ్రీ ప్రవీణ్‌చంద్ర "లాంఛనప్రాయమైన చర్చలను" ప్రారం

(మిగతా 2 వ పేజీలో)

అల్జీరియా జాతీయ ఎన్నికలు

అభ్యర్థుల జాబితాల సమర్పణ

అల్జీరియా, ఆగస్టు 20—సెప్టెంబరులో జరిగే జాతీయ ఎన్నికలలో అల్జీర్స్ ప్రాంతం నుంచి పోటీచేసే అభ్యర్థుల జాబితాలను నిన్న అల్జీర్స్ పాలక ప్రధాన కార్యాలయానికి సమర్పించినట్టు నిన్న అధికార ప్రకటన జరిగింది జాబితాలోఉన్న 23 మంది అభ్యర్థుల పేర్లలో అల్జీరియా తాత్కాలిక ప్రధాని శ్రీ బెన్‌ఖెడ్డా పేరు ఉంది.

ముగ్గురు అభ్యర్థులు యూరోపియన్లు ఒక స్త్రీ ఎలిన్‌పాల్ లావెల్లే యూనియన్ నాయకుడు శ్రీ బొలెట్, పాల్‌రామాడ్ (న్యాయవాది) ఉన్నారు.

అల్జీర్స్‌లోని మిగతా జిల్లాలనుంచి బెన్‌బెల్లా, మాజీ ప్రధాని శ్రీ ఫెర్హాట్ అబ్బాస్, రాజకీయ సంఘ సభ్యుడు శ్రీ మహమ్మద్ చోరియాన్, కల్నల్ ఖతీబ్ యూసెఫ్, అల్జీర్స్ స్వయంపాలక సైనిక మండలి మాజీ నాయకుడు మహమ్మద్ బెంసెట్టిఫా, మరొక స్త్రీ జమీలా బౌహిరెడ్ ఉన్నారు.

పాతన అల్జీరియా జాతీయ శాసనసభలో 196 స్థానాలు ఉంటాయి. 16 స్థానాలను యూరోపియన్లకు ప్రత్యేకించారు.

తాత్కాలిక పాలకవర్గంలోని ముగ్గురు యూరోపియన్ సభ్యులు తమ పేర్లను కూడా అభ్యర్థుల జాబితాను యిచ్చారు.

విమాన చోదకుడు శ్రీ రాజాధ్యక్ష మృతి

ఢిల్లీ, ఆగస్టు 20—నిన్న హైదరాబాదులో సంభవించిన ఒక విమాన ప్రమాదంలో భారత వైమానికదళ ఉద్యోగి శ్రీ ఆర్. ఎ. రాజాధ్యక్ష మరణించారు. ఈ మృతిని గురించి శ్రీ రాజాధ్యక్ష బంధువులకు ఎరుకపరచటం జరిగిందనీ, ప్రమాద కారణాలను తెలుసుకోవటానికి న్యాయ విచారణ జరిపించనున్నామనీ రక్షణశాఖ ఒక పత్రికా ప్రకటన చేసింది.

నిన్న సాయంకాలం పూనాలో రాజాధ్యక్ష మృతదేహానికి సైనిక మర్యాదలతో అంత్యక్రియలు చేశారు. వీరి దేహాన్ని హైదరాబాదు నుంచి ప్రత్యేక విమానంలో పూనాకు తీసుకువచ్చారు. అంత్యక్రియలలో ప్రముఖ పౌరులు, రక్షణశాఖ ఉద్యోగులందరూ పాల్గొన్నారు. మృతి చెందిన వైమానిక ఉద్యోగి మహారాష్ట్ర పోలీసుశాఖ డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్ శ్రీ ఎ. ఆ. రాజాధ్యక్ష ఏకైక పుత్రుడు.

త్వరలో భయంకర డిటెక్టివ్ చలనచిత్రం
★ టవర్ హౌస్ ★
షకీలా, అజిత్, అన్సారి, ఛ.వాన్, నిలోఫర్,
డైరెక్షన్ అన్సారి — మ్యూజిక్ రవి
—నియోలైట్ రిలీజ్.

డాల్ఫ
ఇంట్లో నల్లులన్నింటినీ పూర్తిగా నాశనం చేస్తుంది

డాల్ఫ మరింత శక్తివంతమైనది ఉపయోగించడం సులభం. ఒక డాల్ఫ సీసాతో అరగేలను కిరసనాయిలు కలుపవచ్చును. అందువల్ల దీని మూలంగా పొదుపు కూడా.
డాల్ఫ మీ ఇంట్లో వున్న నల్లుల నన్నింటినీ పూర్తిగా నాశనం చేస్తుంది. అంతే కాదు డాల్ఫ శక్తి మూలంగా నల్లులు చాలా కాలం మీ ఇంటిదరికి రావు.
BAYER
A Bayer Product
అన్ని దుకాణాలలో దొరుకుతుంది.
డిస్ట్రిబ్యూటర్లు:
ఇంఫ్రీ పేనక్స్ & కం. లిమిటెడ్

బహిరంగ వేలము ప్రకటన

అసిస్టెంటు డైరెక్టర్ ఆఫ్ ఫిషరీస్
విజయవాడ-3

1949 మోడలు లాండ్ రోవర్‌ను బహిరంగముగా అసిస్టెంటు డైరెక్టరు ఆఫ్ ఫిషరీస్ ఆఫీసువద్ద 10—9—62 తేదీన వేలము వేయబడును. పాటదారులు ఆఫీసు పనిచేయు వేళలో ఏరోజునైనను లాండ్ రోవర్ తనిఖీ చేసుకొనవచ్చును.

మిగతా వివరములు అసిస్టెంటు డైరెక్టర్ ఆఫ్ ఫిషరీస్ ఆఫీసు, శిఖన్నపేట, విజయవాడ-3 వారి నుండి పొందవచ్చును.

(సం) బి. ఆర్. వి. చలపతి,
అసిస్టెంటు డైరెక్టర్ ఆఫ్ ఫిషరీస్
విజయవాడ.

భారత ప్రభుత్వము

వర్క్స్ హౌసింగ్, సప్లయి
మంత్రిత్వ శాఖ
(పునరావాస శాఖ)
డిపాజిట్ల కస్టోడియన్ ఆఫీసు,
6 జైసాల్మర్ హౌస్ హట్‌మెంట్సు,
మాన్సింగ్ రోడ్డు, న్యూఢిల్లీ-11

పశ్చిమ పాకిస్తాన్ సివిల్, రెవిన్యూ కోర్టులలో నిర్వాసితులు వదలిపెట్టి వచ్చిన దిగువ కోర్టు డిపాజిట్లు న్యూఢిల్లీలోని డిపాజిట్ల కస్టోడియన్ ఆఫీసుకు చేరినవి. వాటిని ఇండియాలో లభ్యమైన క్లెయిమెంట్లకు యిచ్చివేయడానికి ఉద్దేశింపబడింది. ఈ డిపాజిట్లలో హక్కుగాని, ఇంటరెస్టుగాని వున్న వ్యక్తులు న్యూఢిల్లీ డిపాజిట్ల కస్టోడియన్‌కు, సదరు ఆఫీసులో లభించు ప్రొఫార్మాలో, తమ క్లెయిములను, అట్టి క్లెయిములకు ఆధారంగా క్రమమైన డాక్యుమెంటరీ సాక్ష్యాధారములతో, (అనగా కోర్టు ఆర్డర్లు, సక్సెషన్ సర్టిఫికెట్లు, మెజారిటీ సర్టిఫికెట్లు (వగైరా) రిజిస్టర్డు పోస్టుద్వారా 17—9—'62లోగా దాఖలు చేయవలెను. సదరు తేదీ తరువాత చేరు క్లెయిములు పరిశీలింపబడవు. దిగువ తెలిపిన వ్యక్తులకుగాని, వారి లీగల్ వారసులకుగాని, అసైనులు వగైరాలకుగాని డిపాజిట్లు చెల్లింపబడుటకు ఎవరికైనా ఆక్షేపణలున్న యెడల, తమ ఆక్షేపణలను సదరు ఆక్షేపణలకు ఆధారంగా తగినంత సాక్ష్యాధారములతో న్యూఢిల్లీ, మాన్‌సింగ్ రోడ్డు, జైసాల్మర్‌హవుస్, డిపాజిట్ల కస్టోడియన్‌కు రిజిస్టర్డు పోస్టుద్వారా 17—9—'62లోగా దాఖలు చేయవలెను. సదరు గడువు తేదీ తరువాత ఆక్షేపణలు పరిశీలింపబడవు.

పశ్చిమ పాకిస్తాన్ హైకోర్టు, కరాచి.
1. రాధాకృష్ణన్‌దాస్.
2. మలాన్ బాయ్.

డిస్ట్రిక్టు జడ్జి, హైదరాబాద్ (సింధ్)
1. కిషన్ చంద్.
2. భామాన్‌జీ (చేటోరి బాయ్, మూర్తి భార్య)
3. పీర్‌చంద్.
3. చందూర్.
5. ఫతూమల్.
6. ఈశ్వర్ తదితరులు (మైనర్లు)

సీనియర్ సబ్ జడ్జి, కోహాట్,
1. చరంజిత్, బాల్‌ముకుంద్

గార్రియన్ జడ్జి, గుజరాన్‌వాల,
1. మోహిన్‌దర్‌సింగ్.
2. ఇందర్‌జిత్‌సింగ్.

డి. ఎ. 976 (5) 62

శుభకృతునామ సంవత్సరం
శ్రావణ బహుళ షష్ఠి
1962 ఆగస్టు 21, మంగళవారం
బహుళషష్ఠి ఉ 10—29 గం వరకు
అశ్వి. ఉ. 7—18 గం వరకు
వర్జ్యం 27—16 ఘడియలకు పైగా

ఆంధ్రప్రభ
1962 ఆగస్టు 21, మంగళవారం

అకాలీ రాజకీయాలు

అకాలీ శిక్కుల వ్యవహారాలు కొత్తగా అయోమయ స్థితిలో పడ్డాయి. ముఖ్యంగా ఇది నాయకత్వానికి సంబంధించిన సమస్య అనక తప్పదు. మాస్టర్ తారాసింగ్‌కూ, సంత్ ఫతేసింగ్‌కూ తీవ్రమైన స్పర్థ ఏర్పడింది. ఉభయుల మధ్య రాజీ కుదిరే అవకాశాలు అంతరించాయి.

వచ్చే నవంబరులో శిరోమణి గురుద్వార్ ప్రబంధక కమిటీ కార్యవర్గపు ఎన్నికలు జరగవలసి ఉన్నాయి. మాస్టర్ తారాసింగ్ వర్గాన్ని ఓడించి సంత్ ఫతేసింగ్ వర్గం ఈ కార్యవర్గంపై పెత్తనం సాధించాలని ప్రయత్నం. ఎలాగైనా ఇది కొనసాగకుండా చెయ్యాలని తంటాలుపడుతున్నది మాస్టర్ తారాసింగ్ వర్గం.

వాస్తవానికి ఈ రెండూ కూడా సంకుచిత దృష్టితో పంజాబీ సుబా కావాలని కోరేవే. కానీ, అది సిద్ధించకపోవడం వీరి స్పర్థలకు ఒక సాధనంగా తయారయింది. పంజాబీసుబా సిద్ధించకపోవడానికి మీరు కారణమంటే మీరు కారణమని ఒకరినొకరు నిందించుకొన్నారు. ఏమైతేనేమి, ఇరువర్గాల మధ్య ఐకమత్యం మాత్రం పూర్తిగా నశించింది.

పంజాబ్‌లోని హిందువులను, హరిజనులను కూడగట్టుకొని పంజాబీసుబా సాధించాలంటాడు సంత్ ఫతేసింగ్. అది సాధ్యపడదనీ, అనవసరమనీ అంటాడు మాస్టర్ తారాసింగ్. సంత్ ఫతేసింగ్ వాదంలో కొంత విశాలదృష్టి ఉన్నట్లు కనిపించిన కారణంచేత ఇటీవల శిక్కులలో అతనికి కొంచెం బలం పెరిగింది. దీని నింకా పెంచుకొని శిరోమణి గురుద్వారా ప్రబంధక కమిటీ కోటలో పాగావేసే పర్యంతం కార్యసాధనకు అతడు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నాడు.

ఈ కక్షలు శిక్కుల స్వర్ణదేవాలయ ఆవరణలోనికి కూడా ప్రాకాయి. సంత్ ఫతేసింగ్ వర్గం ఆ ఆవరణలో ఒక సమావేశం ఏర్పాటు చేసింది. మాస్టర్ తారాసింగ్ వర్గం ఆ సమావేశాన్ని జరగనీయకుండా చెయ్యాలని పట్టుపట్టింది. సమావేశం జరిగితే ఇరు వర్గాలకూ సంఘర్షణ తీవ్రరూపందాల్చి, శాంతికి భంగం కలుగుతుంది కనుక ఇది నివారించాలని శిరోమణి గురుద్వారా ప్రబంధక కమిటీ అధ్యక్షుడే పంజాబీ ప్రభుత్వాన్ని అర్థించాడు. చరిత్రలో ఇది అపూర్వ పరిణామం. శిక్కుల స్వర్ణదేవాలయం ప్రభుత్వానికి సైతం చొరవరానిదై ఇంతకాలం శిక్కుల ఉద్యమాలకు రక్షణ దుర్గంలాగా ఉంటూ వచ్చింది. ఇప్పుడు శిక్కులకే పొడమిన స్పర్థల ఫలితంగా శిక్కులే ప్రభుత్వాన్ని తమ స్వర్ణ ద్వారాలయంలోకి ఆహ్వానించినట్లుంది. శాంతికి భంగం కలుగగలదనే కారణంతో ప్రభుత్వం మాస్టర్ తారాసింగ్, సంత్ ఫతేసింగ్‌లతో సహా ఉభయ వర్గాలలోని ప్రముఖులను అరెస్టు చేసి తాత్కాలికంగా ఈ సంఘర్షణలను నివారించింది.

ఇంతమాత్రాన సమస్య పరిష్కారం జరిగినట్లు కానేరదు కదా. శిరోమణి గురుద్వారా ప్రబంధక సమితి కార్యవర్గపు ఎన్నికలు జరిగి బలాబలాలు తేలే పర్యంతం ఇది ఇలా సాగిపోవలసిందే. కాని, యీలోపున ఇంకెట్టి విపరిణామాలకు యీ స్పర్థలు త్రోవ తీస్తాయో చెప్పలేము.

శిరోమణి గురుద్వారా ప్రబంధక కమిటీ సాలీనా ఆదాయం దాదాపు 25 లక్షలని చెప్పబడుతున్నది. కనుకనే దీని ఎన్నికలకు, దీనిపై ఆధిపత్యం సంపాదించడానికి ఇంతటి ప్రాముఖ్యం. ఎన్నికలలో విజయం సాధించడానికి మాస్టర్ తారాసింగ్ వర్గం బూటకపు సభ్యత్వాలను కూడా విరివిగా సృష్టించిందని సంత్ ఫతేసింగ్ వర్గం ఆరోపిస్తున్నది. పరిస్థితులన్నీ శిక్కు జాతికి ఇప్పటికైనా కనువిప్పు కల్గించడం అత్యంతావశ్యకం.

శిక్కులు భారత రాజ్యాంగ వ్యవస్థలో వివిధ రంగాలయందు అగ్రశ్రేణిలో ప్రముఖపాత్ర నిర్వహిస్తున్నవారు. సంకుచిత మత దృష్టితో యీ పురోగతికి సంకోచం కల్పించడం వారికి ఎంతమాత్రం శ్రేయస్కరం కాదు. పూర్వం మత విద్వేష పూర్వకమైన ఔరంగజేబు పాదుషా నిరంకుశ పరిపాలనలో శిక్కు సంఘం మత ప్రధానమైన క్షేత్రవ్యవస్థగా పనిచేసి ఉండడంలో అర్థమున్నది. కానీ, మతమూలకాతీతమైన నేటి భారత రాజ్యాంగ వ్యవస్థలో అదేవిధమైన ప్రవృత్తికి ఎంత మాత్రం తావులేదు.

కానీ, మాస్టర్ తారాసింగ్ రాజకీయాలు యిప్పటికీ ఈ పాత రస్తాలోనే నడుస్తూ ఉన్నవి. సంత్ ఫతేసింగ్ అయినా అకాలీ వ్యవస్థను ఈ సుడిగుండంలో నుంచి ఎంతవరకు బయట పడవేయగల్గుతాడో చెప్పలేము. ఆత్మహత్యా సదృశమైన మతోన్మాదాన్ని గాక, తోటి భారతీయులెవ్వరికీ తీసిపోని దేశభక్తిని శిక్కులలో ఉద్దరింప చేయగల నాయకత్వం అకాలీ వ్యవస్థకు ఇప్పుడు అత్యంతావశ్యకం.

బ్రిటన్‌లో ఉండే అమెరికా విమానాలు

రష్యా హెచ్చరిక

లండన్, ఆగస్టు 20— బ్రిటన్‌లోని అమెరికా స్థావరాలలో ఉండే యు—2 విమానాలు తమ ప్రయాణాలకు రష్యా మీదుగా కాక మరికొన్ని మార్గములను ప్రాంతాలను చూసుకోవడం మంచిదని మాస్కో రేడియో నిన్న ప్రకటించింది.

ఖగోళ పరిశీలనకు గాను ఈ విమానాలు ఉపయోగపడతాయని బ్రిటన్ వైమానికశాఖ చేసిన ప్రకటనను ప్రస్తావనకు తెస్తూ "ఇది ఎంతవరకూ నిజమో ఇప్పట్లో చెప్పడం కష్టం" అని రేడియోలో పేర్కొన్నారు.

"అయితే గారీపవర్స్‌కు కలిగిన ఇక్కట్లును దృష్టిలో ఉంచుకొని అయినా యు—2 విమాన ప్రయాణాలు చేసేవారికి ఈ సలహా మంచిదని ఇస్తున్నాము. ఇంకా మారుమూల ప్రాంతాలనుంచి ఈ విమానాలు ప్రయాణాలు చేయడం మంచిది" అని మాస్కో రేడియో అన్నది.

భూమిచుట్టూ నూతన అణు ప్రభావమండలం

అమెరికా అణ్వస్త్ర పరీక్షల ఫలితం

బౌల్డర్ కొలొరాడో, ఆగస్టు 20—జూలై 9 న అమెరికా ఆకాశంలో ఎత్తున పరీక్షలు జరపడంవల్ల భూమి చుట్టూ ఎత్తున నూతనంగా అణుప్రభావ మండలం ఏర్పడినదని ఇక్కడి పరిశోధనాలయానికి చెందిన డాక్టర్ జేమ్స్ వార్‌లిక్ అన్నారు.

కిరణ విభాసపు శక్తివల్ల తాత్కాలికమైన మండలం ఏర్పడినదని ఇది కొన్ని నెలలు గాని, కొన్ని సంవత్సరాలు గాని ఉండవచ్చునని అన్నారు.

ఈ నూతన మండలం దాదాపు 250 మైళ్ళనుంచి 1000 మైళ్ళవరకు ఉన్నదని అన్నారు. వాన్ అలాన్ మండలం 400 మైళ్ళ నుంచి 40వేలమైళ్ళవరకు వ్యాపించిఉంది.

మణిలా సెనెట్ అధ్యక్షునిపై విచారణకు అనుమతి

మణిలా, ఆగస్టు 20—ఫిలిప్పైన్స్ అధ్యక్షుడు శ్రీ దియోస్ దాదో తాత్కాలిక సెనెట్ అధ్యక్షుడు ఫెర్నాండో లూపెజ్, అతని సోదరుడు యూజినియోలపై విచారణ జరపడానికి అనుమతిని యిచ్చారు. యూజినియో 'మణిలా క్రానికల్' ప్రచురణ కర్త. రాజ్యాంగ విరుద్ధంగా వీరు ప్రవర్తించారని విచారణ జరుగనున్నది.

బాహ్య సుఖాలకై ప్రాకులాడవద్దు

శ్రీ సత్యసాయిబాబా హితవు

ప్రొద్దుటూరు, ఆగస్టు 20— భోగలాలస జీవితం దుఃఖ హేతువనీ బాహ్య సుఖాలకై ప్రాకులాడడం కంటే, ఆత్మానందంకోసం ప్రత్యక్తి కృషి చేయాలనీ శ్రీ సత్యసాయిబాబా హితవు చెప్పారు.

శ్రీ సత్యబాబా, శ్రీ అఖేదానందస్వాములు స్థానిక డిప్యూటీ కమర్షియల్‌టాక్సు ఆఫీసరు శ్రీ డి. గోపాలరావులతో పుట్టపర్తినుంచి రాగానే, పూర్ణ కుంభంతో స్వాగత మిచ్చారు. శ్రీ షడ్దర్శనం వెంకట సుబ్బావధానులు, శ్రీ షడ్దర్శనం సోమ సుందర శర్మ, శ్రీ కొరటి మద్ది సుబ్బరామయ్య వేదగానం చేశారు.

సుమారు పదివేల మంది స్త్రీ పురుషులు సభకు వచ్చారు. శ్రీ సాయి కుబేర భక్త బృందం పక్షాన కవి సుధాకర శ్రీ ఎస్. రాజప్ప పంచరత్నాలు సమర్పించారు.

స్వామిజీ సభలో ప్రసంగిస్తూ, అనిత్య భౌతికానందంపట్ల మానవుడు శ్రద్ధాసక్తులు చూపెట్టుతూ గమ్యానికి దూరమై పోతున్నాడనీ, తాను ఎవరు— ఎందుకు ఎక్కడనుంచి వచ్చినాడన్న విషయాన్ని విచారించుకొనవలయుననీ అన్నారు. పోస్టుద్వారా పంపే ఉత్తరాలకు సరియైన చిరునామా వ్రాసి పంపితే బట్వాడా అవుతాయి. చిరునామా దారుడు లేనిపక్షంలో చిరునామాదారుడు లేకపోతే పంపిన వారికైనా వాపసు చేస్తారు. చిరునామా గాని, పంపిన వారి చిరునామాగాని లేకపోతే వస్తు పత్రాల కార్యాలయానికి పంపుతారు. అట్లాగే మానవుడు తన ముందు వెనుకలను ఆలోచించక ప్రవర్తించినట్లయితే దుఃఖభాజనుడవుతాడన్నారు. మానవుడు అహర్నిశలు భగవన్నామ స్మరణ చేయాలన్నారు.

శ్రీ కృష్ణ గీతాశ్రమంలో భక్తి జ్ఞాన వైరాగ్యాలను గురించి ఉపన్యసించారు. వసంతపేటలోని సాయిబాబా మందిరం దర్శించారు.

పోలీసుపై ఇద్దరు వ్యక్తుల దాడి

పోలీసుకు గాయాలు

ఆగ్రా, ఆగస్టు 17—మంగళవారంనాడు ఆగ్రాకు రైలులో వస్తున్న ఒక పోలీసుపై ఇద్దరు వ్యక్తులు దాడిచేసి కత్తితోనూ, పిస్తోలుతోనూ గాయపరిచారు. పోలీసువెంట అతని కుమార్తె కూడా వుంది. వారు మూడవతరగతి పెట్టెలో ప్రయాణం చేస్తున్నారు. ఆపెట్టెలో ఇంకెవ్వరూ లేరు. ఇద్దరు వ్యక్తులు లోపలికి వచ్చి కుమార్తె నగలు ఇవ్వవలసిందిగా బలవంతం చేశారు. పోలీసు అందుకు ఒప్పుకోనకపోవడంతో వారు ఆయుధాలతో అతనిని గాయపరిచారు. కాని పోలీసు వారితో పోరాడి వారిలో ఒకనిని పెట్టెలోనుంచి బయటకు త్రోసివేశాడు. మరొక వ్యక్తి దూకి పారిపోయాడు. పోలీసును ఆస్పత్రిలో చేర్చారు.

న్యాయవాదిగా శ్రీమతి దుర్గాబాయ్ దేశ్‌ముఖ్

హైదరాబాదు, ఆగస్టు 18— కేంద్ర సాంఘిక సంక్షేమ మండలి అధ్యక్షురాలుగా పనిచేస్తుండిన శ్రీమతి దుర్గాబాయ్ దేశ్‌ముఖ్ ఆగస్టు 13న తమ పదవినుంచి విరమించుకొన్నారు. వీరు తిరిగి సుప్రీంకోర్టు న్యాయవాదిగా పనిచేస్తారని తెలుస్తున్నది.

స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా ఆంధ్ర మహిళాసభ కార్యాలయంలో శ్రీమతి దుర్గాబాయ్ దేశ్‌ముఖ్ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. జాతీయ అభివృద్ధి కార్యక్రమాలన్నింటిలోనూ మహిళలు హెచ్చుగా పాల్గొనాలని దేశంలో హెచ్చుగా నిరుద్యోగం, ఆర్థిక, సాంఘిక ఒడుదుడుకులలో వున్నందున ప్రజలందరూ హెచ్చుగా త్యాగం చేయాలని హితవు చెప్పారు.

వేమన పద్యాల సంస్కృత తమిళ అనువాదాలు

మద్రాసు, ఆగస్టు 20—దక్షిణ భారత సంస్కృత మండలి ఆధ్వర్యాన వేమన పద్యాల సంస్కృత తమిళ అనువాదాలు (శ్రీ ఎస్. ఎన్. దేశికన్ రచించినవి), మంత్రి శ్రీ ఎం. భక్తవత్సలం ఆగస్టు 23 గురువారం సాయంత్రం 6 గంటలకు పి. ఎస్. హైస్కూలు (మైలాపూరు) లో ఆవిష్కరిస్తారు. కేరళ గవర్నరు శ్రీ వి. వి. గిరి అధ్యక్షత వహిస్తారు.

ఉజ్జయినిలో కాళిదాస సమారోహ సమ్మేళన

నవంబరు 10 న ఉజ్జయినీలో జరుగనున్న కాళిదాస సమారోహ సమ్మేళనంలో హైదరాబాదులోని నృత్య నికేతన్‌వారు, 'కుమార సంభవం' నృత్య నాటకాన్ని ప్రదర్శిస్తారు. ఈ ప్రదర్శనలను రాష్ట్ర సంగీత నాటక అకాడమీవారిచే నిర్వహింపబడుతున్నవి. ఈ నృత్యాలను కర్నాటక, భగవతి సంగీతంలో వినిపిస్తారని నృత్య నికేతన్ డైరెక్టర్ శ్రీ నటరాజ రామకృష్ణ అన్నారు.

శ్రీ సుహ్రావర్ది విడుదల

కరాచీ, ఆగస్టు 20—పాకిస్తాన్ మాజీ ప్రధాని శ్రీ హెచ్. ఎస్. సుహ్రావర్ది (వయస్సు 69) ని ఇక్కడి కేంద్ర కారాగారంనుంచి నిన్న సాయంత్రం విడుదల చేశారు.

శ్రీ సుహ్రావర్ది ఒక 'జాతీయ విచ్ఛిన్నకర కార్యకలాపాల'లో పాల్గొనరని నమ్ముతున్నట్లు ప్రభుత్వం ఒక ప్రకటన చేసినది. పాకిస్తాన్ భద్రతా చట్టంక్రింద శ్రీ సుహ్రావర్దీని జనవరి 30 న అరెస్టు చేసినట్లు పేర్కొన్నది.

జాతీయ శాసనసభలో రాజకీయపార్టీలచట్టాన్ని ఆమోదించడంతో శ్రీ సుహ్రావర్దీని విడుదల చేయవలసినదిగా కేంద్ర ప్రభుత్వం ఉత్తరువులు జారీచేసినది.

శ్రీ సుహ్రావర్ది 1956—57 లో పాకిస్తాన్ ప్రధాని దుష్ప్రవర్తన, స్వజన పక్షపాతం, అధికారం, ప్రజాధన దుర్వినియోగ నేరాలపై వీరిని అరెస్టు చేస్తున్నట్లు జనవరి 30 న ప్రభుత్వ ప్రకటనలో పేర్కొన్నారు. శ్రీ సుహ్రావర్ది ఏ రాజకీయ పక్షంతోనూ సంబంధం పెట్టుకోకుండా ఆంక్ష విధించారు.

తనను బేషరతుగానే విడుదల చేశారని శ్రీ సుహ్రావర్ది తెలిపారు. తన విడుదలకు కృషిచేసిన తూర్పు పాకిస్తాన్ విద్యార్థులకు కృతజ్ఞత తెలిపారు.

'చైనా దురాక్రమణ'పై కమ్యూనిస్టుల మౌనం

వ్యాఖ్యానించటానికి శ్రీ నంబూద్రిపాద్ నిరాకరణ

హైదరాబాదు, ఆగస్టు 20—భారత, చైనా సరిహద్దు చాల ఆలజడి సంఘటనలు, అక్రమాలు జరిగినమాట వాస్తవమేననీ, ఈ విషయమై అనవసరంగా, బహిరంగ చర్చలకు పూనుకోవటం ఉభయ ప్రభుత్వాల మధ్య జరుగనున్న శాంతియుత సంప్రతింపులకు విరుద్ధమనీ కమ్యూనిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ నంబూద్రిపాద్ అన్నారు. ఈ సమస్య పరిష్కారానికి శాంతియుత సంప్రతింపులు జరిగేందుకు అందరూ కృషిచేయాలనీ, కమ్యూనిస్టు పార్టీ కూడా ఇందుకు బలపరుస్తున్నదనీ, ప్రధాని శ్రీ నెహ్రూను ఒక గొప్పవ్యక్తిగా కమ్యూనిస్టు పార్టీ గుర్తించిందనీ, ఈ కారణంగానే చైనా సమస్యల విషయంలో ప్రభుత్వ వైఖరిని కమ్యూనిస్టు పార్టీ బలపరుస్తున్నదనీ, మన పొరుగు దేశాలలో విభిన్న రాజకీయ దృక్పథాలు కలిగిఉన్నా, రాజీ సంప్రదింపులు అసాధ్యమని భావించనవసరం లేదని శ్రీ నంబూద్రిపాద్ అన్నారు.

గోవాను, చైనాతో, పాకిస్తాన్‌తో పోల్చి చూడవలసిన అవసరంలేదనీ, గోవాలో పరాయి పాలన వున్నందున, ఆ విధానాన్ని ప్రపంచంలోని ఏదేశంకానీ సహించదనీ, లడక్ సరిహద్దులు ప్రస్తుత పరిస్థితులు చాల తీవ్రంగా విషమించినా, శాంతి సంప్రతింపుల ద్వారా పరిష్కరించి, పరిస్థితులు చాలవరకూ కుదుటపడగలవని తాను భావిస్తున్నానని శ్రీ నంబూద్రిపాద్ అన్నారు.

ఉ. కటాంగాలో ప్రభుత్వదళాల దాడులు

నిలిచిపోయినట్టు వార్త

లియోపోల్డ్‌విల్లీ, ఆగస్టు 20—ఉత్తర కటాంగాలో కటాంగాదళాల దాడులు నిలిచిపోయినట్టు, జాతీయదళ అధిపతి జనరల్ మొబుటూ అక్కడినుంచి వచ్చివేసినట్టు కాంగో సైనిక ప్రధాన కార్యాలయంనుంచి వార్త అందింది. చాలారోజుల క్రిందట ఆల్బర్ట్‌విల్లీ వెళ్ళిన జనరల్ మొబుటూ మొన్న రాత్రి రాజధానికి తిరిగివచ్చినట్టు ఈ వర్గాలు చెప్పాయి.

కొత్తగా ఏర్పడిన ఉత్తర కటాంగా రాష్ట్ర పాలనను ఆల్బర్ట్‌విల్లీనుంచి ప్రభుత్వ కమీషనర్ నడుపుతున్నారు.

ఈ దాడులు ప్రారంభమయినప్పటినుండి ఉత్తర కటాంగాలోని కిటెంగే కటాంగా దళాలకు చిక్కినట్టు సమితి ప్రకటన వెల్లడించింది.

ఇండొనీషియా పాలన గిట్టని ఇరియన్ పౌరులు

ఆస్ట్రేలియా పాలనలో వున్న న్యూగినియాకు వెళ్తారట

హేగ్, ఆగస్టు 18—పశ్చిమ ఇరియన్‌లో నివసించే 8 వేలమంది తమకు ఇండొనీషియా పరిపాలన క్రింద వుండటం ఇష్టంలేదనీ, అందుచేత ఆస్ట్రేలియా పాలన క్రింద వున్న న్యూగినియాకు వలస పోవడానికి అనుమతించవలసిందనీ ఆస్ట్రేలియా ప్రభుత్వాన్ని కోరారని డచ్ వార్తా సంస్థ ప్రత్యేక విలేఖరి తెలియజేశారు.

అణ్వస్త్ర వ్యతిరేకుల నౌకాయానం

మారోక్‌రేవు, ఆగస్టు 17—బ్రిటన్, అమెరికాలలోని అణ్వస్త్ర వ్యతిరేకుల శాంతిసంస్థల ఆధ్వర్యంలో 'ఎవెరిమాన్ త్రీ' అనే నౌక బాల్టిక్ సముద్రంలో లెనిన్‌గ్రాడ్‌రేవు నిన్న ప్రయాణాన్ని ప్రారంభించింది. రష్యా అణ్వస్త్ర పరీక్షలకు నిరసన తెలుపడానికి ఈ నౌక వెళ్తున్నది. ఇందులో ఇద్దరు బ్రిటన్ దేశీయులు, ఒక ఆస్ట్రేలియన్, ఒక అమెరికన్ ఉన్నారు.

డాక్టర్ లక్ష్మణస్వామి మొదలియార్

ఆక్‌లాండ్, ఆగస్టు 18—మద్రాసు విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షుడు డాక్టర్ లక్ష్మణస్వామి మొదలియార్ నిన్న ఆక్‌లాండ్ ఆసుపత్రినుంచి వచ్చిన వెంటనే భారతదేశానికి బయలుదేరారు. ఆగస్టు 7 న ఆయన ఇన్‌ఫ్లూయంజాతో ఆసుపత్రిలో చేరారు. బ్రిటన్ కామన్వెల్తు విశ్వవిద్యాలయ సంఘ కార్యవర్గ సమావేశంలో పాల్గొనడానికి వెళ్లారు.

శ్రీ మొరార్జీ విజ్ఞప్తి

(1వ పేజీ తరువాయి)

ధిపతులూ, వ్యాపారులూ, పారిశ్రామికవేత్తలకూ సంబంధించిన సమస్యల జాబితాతో కూడిన 15 పుటల ఉపన్యాసాన్ని చదివారు. దీనికిగాను శ్రీ దేశాయ్ ఒక సున్నితమైన సూటిపోటు మాటను శ్రీ ప్రవీణ్ చంద్రపై విసిరారు. ఆటుపిమ్మట శ్రీ దేశాయ్ ఆ చర్చలో పాల్గొన్న వ్యాపారులను జాతీయ ఆర్థిక, సంక్షేమ కార్యక్రమాలకు సంబంధించిన వివిధ ముఖ్యాంశాల విషయంలో వారు అవలంబిస్తున్న విధానానికి గాను ఏలాటి వ్యాజనిందలూ, తిరుగుమళ్ళు మాటలూ లేకుండా సూటిగా, ఘాటుగా చీవాట్లు పెట్టారు.

"మా ఫ్యాక్టరీలు పనిచేస్తూ ఉండడానికై షరతులతో కూడిన ఋణాలను సంతృప్తికరంగా ఉపయోగించుకోవడం సాధ్యం కాదని వ్యాపారులు భావిస్తున్నారు" అని టాటా సంస్థ డైరెక్టర్ శ్రీ సి. హెచ్. భాభా చేసిన సూచనకు జవాబిస్తూ శ్రీ దేశాయ్ ఇలా అన్నారు: "చుట్టూ వ్యతిరేక పక్షాలవారిని పెట్టుకొని దేశంకోసం పెద్ద పెద్ద ఋణాలను పెంచుకొంటూ ఉండడం ప్రభుత్వానికి చాలా కష్టం. పైగా మనం ఎక్కడినుండి తెచ్చి ఈ ఋణాలను తీర్చుకోవాలి? ఈ ఫ్యాక్టరీలన్నీ మీ పరిశ్రమలను నడవడానికే ఉపయోగించుకొనబడుతూ ఉంటే, మేము ఈ ఋణాలను తీర్చడానికి ఎక్కడినుండి డబ్బు తీసుకొని రావాలి? అందువల్ల, ముఖ్యంగా మీరు పట్టుపట్టడంవల్ల, మనం ఎగుమతులను ఎక్కువ చేయలేకపోయాం గనుక, పరస్పర ఋణాలను తెచ్చుకోవడమే ఈ పరిస్థితిలో యుక్తమని నేను భావిస్తూ వచ్చాను. కానీ షరతులతోకూడిన ఋణాలను పొందడమే మేలు. ఇందులో మనం ఏ కొంచెం ఎదురు తిరిగినా ఆటుపిమ్మట మనం మరింత పెద్ద సమస్యలను సృష్టించిన వారమవుతాం."

మనం మనదేశాన్ని దాని స్వంత బలంమీదనే నడపాలి గానీ, బాకీలు తెచ్చికాదు. ఏదో కొంతకాలానికి స్వంతంగా కావలసిన ఆర్థిక స్తోమతును సమకూర్చుకొనగలమన్న ఉద్దేశంతోనే ప్రస్తుతానికి మనం అప్పులు చేస్తున్నాము. అందువల్ల మనం మన పరిశ్రమలను విదేశీమారక ద్రవ్యాన్ని ఆర్జించుకొనడం ద్వారా నడపవలసి ఉంది. అయితే మీరు ఇంకా పాతకాలం పద్ధతిలోనే ఆలోచిస్తూ కూర్చున్నారేమోనని నేను భావిస్తున్నాను. అదే నిజమైతే ఈ దేశానికి ఏమాత్రం మేలు చేకూర్చదు" అని కూడా శ్రీ దేశాయ్ విశదం చేశారు.

ఆటుపిమ్మట శ్రీ దేశాయ్, భారతదేశం విదేశాలనుండి తెచ్చుకున్న ఋణాలను తీర్చాలన్న ఉద్దేశంతోనే ఉన్నదనీ, అందులో ఏమాత్రం అబద్ధం లేదనీ అన్నారు. భారతదేశం తెచ్చుకున్న బాకీలను తీర్చదనే భావం ఏర్పడితే ఏ దేశం కూడా భారతదేశానికి ఇక ఏమాత్రం సహాయం చేయదని అన్నారు. "ఎందుకు చేస్తారు? వాళ్ళేం సర్వమానవ సేవకు అంకితమైనవాళ్ళు కాదు. ఏదో ఈ ప్రపంచంలో మనకు తగిన స్థానాన్ని మనం పొందడానికి గాను వారు సహాయపడుతున్నారు. అయినా భారతదేశం తన ఆత్మగౌరవాన్ని పోగొట్టుకొనడం మనకు ఇష్టంలేదు. చెమటోడ్చి, కష్టపడి పనిచేసి మనం సౌభాగ్యవంతమైన స్వతంత్రమైన జీవితాన్ని పొందాలని కోరుకొంటున్నాం" అని కూడా అన్నారు.

భారతదేశానికి సహాయపడే మిత్రదేశాలూ, కొన్ని సంస్థలూ భారతదేశాన్ని చాలా బాగా అర్థం చేసుకున్నాయనీ, అందువల్లనే అవి భారతదేశానికి పెద్ద మొత్తాలను అప్పుగా ఇచ్చినప్పటికీ వాటిని తిరిగి పొందాలని కోరుకొనడం లేదనీ చెబుతూ శ్రీ దేశాయ్, ఈ సందర్భంలో అంతర్జాతీయ శిశు సంరక్షణ సంస్థ కొన్ని లక్షల రూపాయల ఖర్చుతో భారతదేశంలో కొన్ని ఫ్యాక్టరీలను స్థాపించి, దానికి అయిన ఖర్చును తిరిగి చెల్లించే సమస్య వచ్చినప్పుడు, ఆ డబ్బును "పిల్లలకు పనికివచ్చే పాల రూపంలో" చెల్లించవలసినదిగా కోరిందనీ, దానివల్ల దేశంలోని పిల్లలకు పాలు ఉచితంగా సరఫరా చేయబడినాయనీ అన్నారు.

ఆటుపిమ్మట పరస్పర ఋణాల విషయమై ప్రసంగిస్తూ, వాటిని గురించి ఆలోచించవలసిందని వ్యాపారులను కోరారు. వ్యాపారులు ఎగుమతులను ఎక్కువచేసే విషయమై వారి దృష్టిని కేంద్రీకరించాలనీ, విడిభాగాల ఉత్పత్తిని ఎక్కువ చేయాలనీ అన్నారు. చేయకుంటే దేశంలో స్వయంసమృద్ధమైన ఆర్థిక వ్యవస్థ ఏర్పడదని అన్నారు. మనం సాధ్యమైనంత త్వరగా అభివృద్ధి చెందడానికి ప్రయత్నించాలనీ, అయితే త్వరగా అభివృద్ధి చెందాలన్న ఉద్దేశంతో దుముకుడుకు తనానికి వెళ్ళి కష్టనష్టాలను తెచ్చిపెట్టుకొనకూడదనీ అన్నారు.

ఇంతకూ ఈ ఎగుమతుల విధానం చాలా విదానితో కూడినదే అయినప్పటికీ, అది శాశ్వతమైనదనీ, చివరకు మనం ఇతరు లిచ్చే బాకీల మీద కాకుండా, మన స్వంత ఎగుమతులపైననే ఆధారపడి జీవించవలసి ఉంటుంది గనుక ఇదే మనకు లాభదాయకమైన సక్రమ మార్గమనీ అన్నారు. పదేండ్లలో మనం విదేశీ ఋణాలను తీసుకొనకుండా ఆపివేయడానికి వీలుగా మన ఎగుమతులను రెండింతలు చేసుకొనవలసి ఉన్నదని అన్నారు.

ఆటుపిమ్మట శ్రీ దేశాయ్, తమకు ప్రోత్సాహాలు అవసరమని వ్యాపారులు చేసిన సూచనను గురించి ప్రసంగిస్తూ ఇలా అన్నారు: "మీకు ప్రోత్సాహాలు కావాలంటున్నారు. సరే, బాగానే ఉంది. అయితే ఏ ప్రోత్సాహాలో, ఎటువంటి ప్రోత్సాహాలు కావాలో? అవి ఎప్పటికీ డబ్బు రూపంలోనే, ఒకే వర్గానికి ఇచ్చేవిగానే ఉండాలా?" అని ప్రశ్నించారు.

"మేము 40 కోట్ల ప్రజల శక్తిని అభివృద్ధి చేయవలసి ఉంది. వాళ్ళందరికీ మేము ఏ ప్రోత్సాహాలు సమకూర్చాలో? సుఖంగా జీవిస్తూ ఉండినవారు నేడు మరింత సుఖంగా ఉంటున్నారు. ఇక పోతే మిగిలినవారి సంగతి ఏమిటి? వారికి నేను ఏమని చెప్పాలి? పోని ఏం చెప్పాలో మీరే చెప్పండి" అని కూడా శ్రీ మొరార్జీ దేశాయ్ అడిగారు.

చర్చలు ఈ దశకు చేరుకొనే సమయానికి శ్రీ దేశాయ్ మానసికంగా చాలా రెచ్చిపోయి ఉండినారు. ఆ సందర్భంలో ఒక ప్రముఖ వ్యాపారి శ్రీ ఎం. ఏ. మాస్టర్ ఆర్థికమంత్రిని ఒక ప్రశ్న అడుగుతూ, కొన్ని వ్యాపార విషయాలలో ప్రభుత్వం వ్యక్తిగత వ్యాపారుల సలహాలను ఎందుకు పొందలేదో తెలుపవలసినదిగా కోరారు. దానికి సమాధానంగా శ్రీ దేశాయ్ మునిసిత్మైన వ్యాఖ్యాలను ఆ వ్యాపారిపై కురిపిస్తూ ఇలా అన్నారు: "మీతో కొట్లాడాలని నేను చాలా కాలంనుండి వేచిఉన్నాను. నీవు ప్రభుత్వాన్ని విమర్శించేవారిలో అందరికంటే చాలా గొప్ప విమర్శకుడుగా ఉంటూ, ప్రజలను అపమార్గాలు పట్టించే అభిప్రాయాలు కలిగినవాడివై ఉండడమే దీనికి కారణం. ఇంతకూ నేను ఉపయోగిస్తున్న "విమర్శక" శబ్దానికి అర్థం ఏమిటో నీకు తెలుసునా? ఒక ఉత్పత్తిదారుడు కావాలన్న ఉత్సాహం ఉండి, చేతకానితనంతో అలా కాలేనివాడే విమర్శకుడు. స్వంతంగా వ్రాసిన పుస్తకాలద్వారా విజయాన్ని పొందలేని రచయిత, ఇతరులు వ్రాసిన పుస్తకాలను సమీక్షించడం ప్రారంభిస్తాడు. విమర్శకులు కూడా అంతే."

"అయినా వ్యక్తిగత వ్యాపారులు వారెంత తెలివితేటలు గలవారైనా, వారితో మేము ఎలా సంప్రదింపులు జరుపగలుగుతాము? అలా కాదని చేస్తే, వెంటనే మేము మా స్నేహితులతో మాత్రమే సంప్రదింపులు జరుపుతామనే విమర్శలు బయలుదేరుతాయి. ఇంతకూ ఈ వ్యక్తిగత వ్యాపారులు సభ్యులుగా గల సమాఖ్యలూ, సంస్థలూ ఉండగా, ప్రత్యేకంగా వ్యక్తులను సంప్రదించి ఏనాడైనా ఏ పథకాన్నైనా తయారు చేశామా? అది అలా ఉండనీ. ఎప్పుడైనా ఏ వ్యాపార సంస్థఅయినా దాని భాగస్వాములు అందరితో సంప్రదింపులు జరుపుతుందా? అలా జరపకపోగా అప్పుడప్పుడు, ఖచ్చితంగా చెప్పాలంటే, అది వారిని మోసం కూడా చేస్తుంది" అని శ్రీ దేశాయ్ అన్నారు.

ప్రభుత్వం ప్రజలకు కొన్ని స్థాయీసంఘాలను ఏర్పాటు చేయాలని ఒక సభ్యుడు చేసిన సూచనకు సమాధానంగా శ్రీ దేశాయ్, ప్రజలంటే ప్రభుత్వమే సుమీ, ప్రజాస్వామ్యంలో ప్రజలు తమకు ఇష్టమైన ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకుంటారని ఆ సభ్యునికి జ్ఞాపకం చేశారు. అయినా విధ్వంసక ప్రవృత్తితో కూడిన విమర్శలకు అర్థం ఏమంత గొప్పగా ఉండదని, కొందరు "మా ప్రభుత్వం" అని అనడం తాను విన్నాననీ, ఇంతకూ వారు ఎక్కడినుండి వచ్చారో తెలుసుకోవాలని తాను కోరుతున్నానని అన్నారు.

ఇంకొక సభ్యుడు ఎవరో అన్నట్లు, "జాతీయ ప్రభుత్వంతో సహకరించడం కంటనీరు పెట్టుకొని చేస్తున్న పని" అనే మాటను మంత్రి దృష్టికి తీసుకొనిరాగా శ్రీ దేశాయ్ ఆ మాటను త్రిప్పికొడుతూ ఇలా అన్నారు: "మీరు కంటనీరు పెట్టుకోవలసిన అవసరం ఏమి వచ్చింది? దేశంలోని ప్రజలలో అందరికంటే చిట్టచివర కంటనీరు పెట్టుకొనవలసిన వర్గానికి చెందిన వారు మీరు. మిగిలిన ప్రజలందరూ ఏం చేస్తున్నారు? వారు వారి కండ్లలో నీరు పెట్టుకొని మాత్రమే కాకుండా వారి శరీరాలపై వాతలు ఏర్పడినా నాతో సహకరించి పని చేస్తున్నారు. కంటనీరు పెట్టుకొని నాతో సహకరించడానికి సిద్ధంగా ఉన్నామని మీరు నాతో చెప్పేటట్లయితే, నేను నా శరీరంపై గాయాలు పడినా మీతో సహకరించి పని చేయడానికి సిద్ధంగా ఉన్నాను. మీరు నా శరీరంపై ఏర్పడే గాయాలను ముట్టుకోవలసిన అవసరం కూడా ఉండదు."

"మన అభిప్రాయభేదాలు ఎలా ఉన్నా, మనం సహకరించి పని చేయకుంటే సౌభాగ్యం మాట ఎలా ఉన్నా, మనం మరింత తీవ్రమైన ప్రమాదంలో పడిపోయేది మాత్రం ఖాయం" అని కూడా శ్రీ దేశాయ్ హెచ్చరించారు.

ఆటుపిమ్మట శ్రీ దేశాయ్ కార్మికుల పరిస్థితిని గురించి ప్రసంగిస్తూ, "మీరు అంటున్నంత అక్రమంగా కార్మికులు ప్రవర్తించడం లేదు." అని అన్నారు. "మీరేమో ఎముకలు విరిగేటట్లు పని చేయాలంటారు. పైగా కార్మికునికి మీరు బుధవారంనాడు సెలవు ఇవ్వాలని ఇష్టపడతారు. ఆ రోజున ఆ కార్మికుడు ఎవరితో కలిసి ఆ సెలవును సుఖంగా గడపాలి? పైగా అంతన్నులో మీరేమో ఏరోజైనా సెలవు దినాన్ని సుఖంగా గడపవచ్చునా? అందరి కోరికలు అటువంటివి కావా?" అన్నారు.

బియ్యం రవాణాపై ఆంక్ష

(1వ పేజీ తరువాయి)

నెహ్రూ ఆమోదించారు. రేడియో ధార్మిక పదార్థాలను ఉపయోగించడంలో నిబంధనలను రూపొందించడానికై అణుశక్తి సంస్థకు ఈ బిల్లు అనుమతి ఇస్తుందని తెలిపారు.

సభలో కార్యకలాపాలకు సంబంధించిన 69వ నిబంధనకు విరుద్ధం కాబట్టి ఈ బిల్లుపై చర్చ ఆపివేయాలన్న వాదాన్ని సభాపతి శ్రీ హుకుంసింగ్ తిరస్కరించారు.

రాజస్థాన్‌లోని ప్రతాపసాగర్‌లో 200 మెగావాట్ అణువిద్యుదుత్పత్తి కేంద్రాన్ని నెలకొల్పాలని ప్రభుత్వం నిశ్చయించినట్లు వ్యయశాఖ మంత్రి శ్రీ అశోక్‌సేన్ తెలిపారు.

రైల్వే ప్రమాదాల నివేదిక సమర్పణలో జాగు

రైల్వే ప్రమాదాల దర్యాప్తు సంఘ నివేదిక సమర్పణలో ఆలస్యాన్ని సభ్యులు విమర్శించారు. సంఘం నివేదికను ఎప్పుడు సమర్పించేది చెప్పలేనని రైల్వే ఉపమంత్రి శ్రీ షానవాజ్‌ఖాన్ అన్నారు.

అమెరికా సరఫరా చేసిన ఆరు డీసెల్ ఇంజన్లనూ ఈ మాసాంతంలో సరాయ్—రోహా మధ్య సామాన్ల రైలుకు తగిలించి పరీక్ష చేసి తరవాత ఉపయోగిస్తారని శ్రీ షానవాజ్‌ఖాన్ తెలిపారు.

వర్తక సంస్థలు విరాళాలను నిర్వహించడానికి నిబంధనలను గురించి ప్రభుత్వం పరిశీలిస్తున్నట్లు శ్రీ భగవతికి రవాణాశాఖ ఉపమంత్రి శ్రీ బి. భగవతి జవాబిచ్చారు.

గ్రామ ప్రాంతాలకు మంచినీటి సరఫరా

గ్రామ ప్రాంతాలకు గొట్టపు బావులద్వారా మంచినీరు సరఫరా చేసే అవకాశాలను గురించి ప్రభుత్వం పరిశీలనలు జరుపుతున్నట్లు ఆరోగ్య మంత్రి డా. సుశీలానయ్యర్ ప్రకటించారు. రాష్ట్రాలలో ప్రత్యేక పరిశోధక శాఖలను ఏర్పాటు చేసే నిర్ణయం జరిగినట్లు కూడా తెలిపారు.

ఆరోగ్యశాఖ క్రింద స్వతంత్రాధికారాలు గల మంచినీటి వ్యవహారాల మండలిని ఏర్పాటు చేయాలన్న సూచనను కూడా ప్రభుత్వం పరిశీలిస్తున్నట్లు అన్నారు.

కమ్యూనిస్టు పార్టీ అధ్యక్షుని స్థాయి

హైదరాబాదు, ఆగస్టు 20— కాంగ్రెసుపార్టీ అధ్యక్షునివలె కమ్యూనిస్టు పార్టీ అధ్యక్షునికి కార్యనిర్వాహక సమలేవిగాని వుండవని కమ్యూనిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ నంబూద్రిపాద్ తెలియజేశారు. పార్టీ నిర్మాణ కార్యక్రమాలన్నీ కేంద్ర కార్యవర్గమే చూస్తూ ఉంటుందనీ, ఇందులోని ప్రతి సభ్యునికి ప్రత్యేకంగా కొన్ని పనులు అప్పజెప్పటం జరుగుతుందనీ వా రన్నారు. కార్యవర్గం పార్టీపై అధికారం కలిగి వుంటుందని వా రన్నారు. జాతీయ కార్యవర్గ మండలి సమావేశాలకు పార్టీ అధ్యక్షుడే అధ్యక్షత వహించాడని కూడా వా రన్నారు.

ప్రభుత్వ సంస్థల్లో కరువు భత్యం పెంపు

మంత్రి శ్రీ మీనన్ ప్రకటన

బెంగుళూరు, ఆగస్టు 20—రక్షణ శాఖ క్రింద ప్రభుత్వరంగంలో పనిచేస్తున్న భారత్ విద్యుత్పరికరాల కర్మాగారం, హిందూస్తాన్ విమానాల కర్మాగారాలలోని ఉద్యోగులు 15 వేల మందికి కరువు భత్యం 50 శాతం పెంచనున్నారని రక్షణ మంత్రి శ్రీ వి. కె. కృష్ణ మీనన్ నిన్న ప్రకటించారు.

గత సంవత్సరం నవంబరు 1 నుంచి ఈ పెరుగుదల వర్తిస్తుంది. భారత్ విద్యుత్పరికరాల కర్మాగారం ఉద్యోగులకు ఈ సంవత్సరం నుంచి రూ. 60 బోనస్ కూడా ఇస్తారని మంత్రి తెలిపారు.

శ్రీ మీనన్ ప్రత్యేక విమానంలో నిన్న ఇక్కడకు వచ్చి రెండు సంస్థలనూ సందర్శించారు. భారత్ కర్మాగారానికి ఈ సంవత్సరం రూ. 20 లక్షలు లాభం వచ్చినట్లు తెలుసుకొని హర్షం వెలిబుచ్చారు. కార్మికుల, ఉద్యోగుల సమావేశంలో మాట్లాడుతూ మేలురకం పరికరాలు తయారుచేయాలని ఉద్యోగులకు విజ్ఞప్తి చేశారు.

మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ బాలిగా, కార్మిక ప్రతినిధి శ్రీ ఎం. ఎస్. కృష్ణన్, శిక్షణ సంస్థ ప్రిన్సిపాల్ శ్రీ దయాళు సమావేశంలో పాల్గొన్నారు.

గాయకుడు శ్రీ రామారావు

తిరుపతిలో సన్మానం

తిరుపతి, ఆగస్టు 20—సినిమా నేపథ్య గాయకుడు శ్రీ ఎం. ఎస్. రామారావుకు శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం రిజిస్ట్రారు శ్రీ ఎం. రామానుజరావునాయుడు అధ్యక్షతన సన్మానం చేశారు.

శ్రీ రామానుజరావు ఇలా మాట్లాడారు: "సంగీత కళను రెండు విధాలుగా విభజించవచ్చును. ఒకటి శాస్త్రీయ సంగీతం—మరొకటి ప్రజాహిత సంగీతం. ఈ రెండిటినీ ప్రజలు ఆదరిస్తూనే ఉన్నారు. అందువల్ల శ్రీ రామారావుకు గౌరవించడం సంతోషించదగినది."

ఆంధ్ర పశు వైద్యకళాశాల అధ్యాపకుడు డాక్టర్ జి. వెంకటరత్నం ఇలా ప్రసంగించారు: శ్రీ రామారావు లలిత సంగీతానికి పితామహుడు. నిజంగా విజయవాడరేడియోవల్ల శ్రీ రామారావు ప్రతిభ పొందారోలేక శ్రీ రామారావువల్ల విజయవాడ రేడియో ప్రతిభ సంపాదించిందో చెప్పలేము. వారు వచన వాక్యాలను కూడా చక్కని సంగీతంతో పలికి శ్రోతలను ఆనందింపజేస్తున్నారు. శ్రీ రామానుజరావు మద్రాసులో ఉన్నంతకాలం ఆంధ్ర సాహిత్యానికి, కళలకూ, సంస్కృతికీ దోహదమిచ్చారు. వారు మద్రాసును వదలినారు—మన సాహిత్యం, సంస్కృతి కళలు మద్రాసును వదలినవనే చెప్పవచ్చును. కాని శ్రీ రామానుజరావు వాటిని తిరుపతిలో ప్రవర్తింపజేస్తే బాగుంటుంది. ఈ సన్మాన సభను విద్యార్థులే ఏర్పాటు చేశారు. సినిమా నటి కుమారి వాసంతి ఈ సమావేశంలో పాల్గొన్నారు. సంతోషం. ఆమె మద్రాసు విశ్వవిద్యాలయం పట్టభద్రురాలు. విద్యావంతులు సినిమాలో చేరుతే సినిమా గౌరవం పెరుగుతుంది. విద్యావంతులు చేరితే ప్రయోజనకరంగానూ ఉంటుంది."

విద్యార్థులు రు. 1116 వసూలు చేశారు. ఈ ధనాన్ని కుమారి వాసంతి శ్రీ రామారావుకు అందచేశారు.

కుమారి వాసంతి ఇలా ప్రసంగించారు: మీరు నా పట్ల చూపిన అభిమానానికి ఉక్కిరిబిక్కిరి అయిపోయాను. నేను స్వామివారి దర్శనానికి వచ్చాను. స్వామి దయవల్ల మీ ఆశీర్వాదాలవల్ల మీ ఆదర అభిమానాలను పెంపొందించుకొనటానికి ప్రయత్నిస్తాను. ఈ సన్మానం మీ కళాహృదయానికి ఉదాహరణం. కళ ఒక్కరి సొత్తు కాదు. అందరూ ఆరాధించవచ్చు."

సన్మానానికి కృతజ్ఞత తెల్పుతూ శ్రీ రామారావు ఇలా అన్నారు: "ప్రస్తుతం సినిమాలలో రావణుడు, రాముడు అందరికీ ఒక్కటే గొంతు (పాటలు) వినరావటం దౌర్భాగ్యం. ఎందరో గాయకులున్నారు. కాని మనవారు త్వరత్వరగా సినిమాలను తీయడంవల్ల తీరికలేదు దాన్ని గూర్చి ఆలోచించడానికి."

పిమ్మట కుమారి రాణి, రామారావు బృందం లలితగానంచేశారు. (మ. వి.)

చెన్నపురి ఆంధ్ర విద్యార్థి విజ్ఞాన సమితి

మద్రాసు, ఆగస్టు 20—ఆంధ్ర విద్యార్థి విజ్ఞాన సమితి శ్రీ ఏ. సాయిబాబా అధ్యక్షతన సమావేశమై నూతన కార్యవర్గానికి ఈ క్రింది వారిని ఎన్నుకున్నారు. (మద్రాసులోని 24 కళాశాలల ఆంధ్ర విద్యార్థులు పాల్గొన్నారు.)

అధ్యక్షుడు: శ్రీ —యం. నారాయణరెడ్డి, కార్యదర్శి: శ్రీ జె. శేషారెడ్డి, ఉపాధ్యక్షుడు: శ్రీ ఎస్. శివశంకరనాయుడు, సంయుక్త కార్యదర్శి: శ్రీ జి. ఆర్. ప్రేమకుమార్, లలిత కళా కార్యదర్శి: శ్రీ కె. సి. గుప్త, కోశాధికారి: శ్రీ కె. సుబ్బరామారెడ్డి, సాహితీ విభాగ కార్యదర్శి శ్రీ బి. చౌదయ్య.

గాంధీ ఆశయాల సిద్ధికి స్వతంత్రపార్టీ అవతరణ

కాంగ్రెసు లోపాల నివారణకు రంగా గెలుపు: రాజాజీ హితవు

ఆంధ్రపత్రిక ప్రత్యేక ప్రతినిధి

చిత్తూరు, ఆగస్టు 19—

"గాంధీజీ ఆశయాలకు విరుద్ధంగా ప్రస్తుత కాంగ్రెసు ప్రభుత్వాలు గ్రామీణ ప్రజల అభివృద్ధిని విస్మరిస్తూ వ్యవహరిస్తున్నవి. ఈ లోపాల నివారణకే స్వతంత్ర పార్టీ అవతరించింది. కాంగ్రెసులోని లోపాలను నివారించటానికి ఆచార్య రంగాను గెలిపించవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను" అని స్వతంత్ర పార్టీ వ్యవస్థాపకుడు రాజాజీ హితవు చెప్పారు.

చిత్తూరు పార్లమెంటు ఉప ఎన్నికల సందర్భంగా రాజాజీ నిన్న పలమనేరు, పుంగనూరులలో జరిగిన బహిరంగ సభలలో ఉపన్యసించారు. ఈ సమావేశాలకు మాజీ మంత్రులు శ్రీ నాయుకంట శంకరరెడ్డి, శ్రీ నారు రంగారెడ్డి, శ్రీబట్నం దొడ్డి వెంకటరెడ్డి, పార్లమెంటు సభ్యుడు శ్రీ పి. ఎల్. వరసింహారెడ్డి, రాష్ట్ర స్వతంత్ర పార్టీ నాయకుడు సర్దార్ గౌతు లచ్చన్న, శాసన మండలి సభ్యుడు శ్రీ కుందా రామయ్య, న్యాయవాది శ్రీరాజశేఖరరెడ్డి, రాష్ట్ర ప్రజాపార్టీ నాయకుడు శ్రీ తెన్నేటి విశ్వనాథం, ఆంధ్ర ప్రజాపార్టీ కార్యదర్శి శ్రీ భవాని ప్రసాద్ అనంతపురం జిల్లా స్వతంత్రపార్టీ అధ్యక్షుడు శ్రీ అశ్వర్థప్ప తమిళనాడు (స్వ. పా.) ఉపాధ్యక్షుడు శ్రీ జి కె. సుందరం ఆదితర నాయకులు వచ్చారు.

పలమనేరులో జరిగిన బహిరంగ సభకు శ్రీ నారు రంగారెడ్డి అధ్యక్షత వహించారు. గ్రామ పంచాయితీ అధ్యక్షుడు శ్రీ రాధాకృష్ణగుప్త, స్వతంత్రపార్టీ కార్యదర్శి శ్రీ టి. సి. రాజన్ తదితరులు స్వాగతం చెప్పారు.

కమ్యూనిస్టులకు చిత్తశుద్ధిలేదు

శ్రీ రంగారెడ్డి ఈ క్రింది విధంగా అన్నారు: ఆచార్య రంగాను మీకు పరిచయం చేయవలసిన అవసరం లేదు. ఈ ఎన్నికలలో స్వతంత్రపార్టీని గెలిపించమని కోరటానికి ఇక్కడికి వచ్చాము. ఈ ఎన్నికలలో కమ్యూనిస్టులు కాంగ్రెసును బలపరుస్తుండటం చాలా విచిత్రంగా ఉంది. రాజకీయంగా అధికారాన్ని చేపట్టి రాజ్యం కావాలని కమ్యూనిస్టులు ఇదివరలో ఆశించారు. కాని వారి ఆశలు సఫలీకృతం కావని తెలుసుకొన్నారు. ఇప్పుడు మేము ప్రతిపక్షం అంటున్నారు. ఇంతవరకూ కాంగ్రెసును దుయ్యబట్టుతూ వచ్చారు. ఈ ఎన్నికలో కాంగ్రెసు, కమ్యూనిస్టులు "భాయి, భాయి" అనుకొంటున్నారు. ఇటీవల అదనపుభూమి శిస్తుకు నిరసనగా శాసనసభలోనూ, బయటకూడా ఉపన్యాసాలు, ప్రదర్శనలు చేశారు. శిస్తును తగ్గించాలని కోరుతూనే కాంగ్రెసు బలపరచమని కోరుతున్నారు. వారు చెప్పే మాటల్లో ఏమంత సమంజసంగా లేవు. కమ్యూనిస్టుల వ్యవహారం చిత్తశుద్ధితో కూడుకొన్నట్లు కన్పించదు. ఇందుకు చిత్తూరు ఉప ఎన్నికలే ప్రథమ నిదర్శనం. శిస్తును తగ్గించాలని కోరుతున్న కమ్యూనిస్టులు శ్రీ విశ్వనాథరెడ్డిని గెలిపించేటట్లు శిస్తును తగ్గిస్తారా! మీరే యోచించండి.

శ్రీ జి. కె. సుందరం మాట్లాడుతూ తిరుచెంగోడులో ప్రజలందరూ అధిక పన్నులకు నిరసనగా కాంగ్రెసును ఓడించారనీ, తిరుచెంగోడువలె ఇక్కడ కూడా ముఖాముఖీ పోటీ వున్నందున కాంగ్రెసు తప్పక ఓడిపోతుందని ప్రతి ఎన్నికలోనూ ఏదో విధమైన కల్లబొల్లి మాటలు చెప్పి కాంగ్రెసు ఓట్లను కాజేయటానికి చూస్తున్నదనీ ఎల్లకాలం ఈ మోసం కొనసాగదనీ అన్నారు.

ముఖ్యమంత్రి దుష్ప్రచారం

ఆచార్య రంగా ఉపన్యసిస్తూ ఈ క్రింది విధంగా విజ్ఞప్తి చేశారు:—ఇటీవల ఇక్కడికి ఇద్దరు ముఖ్యమంత్రులు వచ్చి వ్యక్తిగత దూషణలకు పూనుకొన్నారని విన్నాను. కాంగ్రెసు కార్యదర్శులుగా ఇటీవల ఇక్కడికి కొందరు వచ్చారు. వారు బాధ్యతా యుతంగానే మాట్లాడి వెళ్ళారు. కానీ ముఖ్యమంత్రి హోదాలో వచ్చిన వ్యక్తులు బాధ్యతా రహితంగా ఉపన్యాసాలు చేయుటం అనుచితంగా వుంటుంది. వీరు చెప్పినదల్లా వాస్తవం కాదు.

బీదలు బీదలుగా వుండాలనీ, ధనికులు ధనికులుగా అభివృద్ధి చెందాలనటం స్వతంత్ర పార్టీ ఆశయంగా వారంటున్నారు. భాగ్యవంతులు మరీ భాగ్యవంతులు కావటానికి కాంగ్రెసు ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలే ప్రధాన కారణమని ప్రధాని శ్రీ నెహ్రూ నియమించిన ఆర్థిక విచారణ మండలి తమ నివేదనలో పేర్కొన్నది. బీదలు మరీ బీదలౌతున్నారు. దాని కారణమే తెలుసుకోవాలని ప్రధాని శ్రీ నెహ్రూ ఒక ప్రధాన సంఘాన్ని నియమించి అసలు కారణాలను బయటపెట్టారు. దానికంతటికీ ద్రవ్యోల్బణ ప్రధాన కారణమని తేలిపోయింది. మనం నోట్లను ముద్రిస్తే దొంగతనం అంటారు. ఇప్పుడు ప్రభుత్వము ప్రణాళికల పేరుతో దొంగనోట్ల ముద్రణకు పూనుకొన్నది. రూపాయి విలువ 4 అణాలకు పడిపోయిందని కాంగ్రెసు ప్రభుత్వమే చెప్పుతూ వుంది. ఇదంతా కాంగ్రెసు ప్రభుత్వ ప్రభావమని వేరే చెప్పనక్కర లేదు.

నేను రాయలసీమ వాసిని కాదని మరొక విధంగా దుష్ప్రచారం చేస్తున్నారు. ఈ ముఖ్యమంత్రి రాజకీయాలలో పుట్టకముందే నేను రాయలసీమలో హెచ్చుగా రాజకీయసంఘాలు పెట్టి, ఉద్యమాలు నడిపించాను. ఈవిధంగా ముఖ్యమంత్రి చెప్పడం అధికార మదాంధకారమే ప్రధాన కారణం. నేను రాయలసీమ వాసి కాకపోయినా ఆంధ్రుణ్ణి. ఇదే ముఖ్యమంత్రి కాంగ్రెస్ అధ్యక్షుడుగా వున్నప్పుడు లక్నోనుంచి శ్రీ ఏ. పి. జైన్‌ను పిలుచుకొనివచ్చి మైసూరు రాష్ట్రమైన తుంకూరునుంచి ఎన్నిక చేయించారు తాసీ విధంగా చేయగలిగినందుకు గొప్పగా బడాయి చెప్పుకున్నారు.

తిరుపతిలో విశ్వవిద్యాలయ స్థాపన విషయమై నేను ఎప్పుడుగానీ వ్యతిరేకించలేదు వారి కేవో ఆధారాలు వున్నట్లు చెప్పుతున్నారు, అటువంటి ప్రకటన లేమైనా వుంటే చూపమని సవాలు చేస్తున్నాను.

కర్నూలులో రాజధాని స్థాపనకన్నా తిరుపతిలో ఏర్పాటు చేయటం లాభదాయకంగా వుంటుందని చెప్పాను. తిరుపతి రాజధాని కావాలని కోరటం చిత్తూరుజిల్లా ప్రజల సంక్షేమం దృష్ట్యా జరిగింది. రాయలసీమ అభివృద్ధికి అడ్డుతగులుతూ వచ్చాననటం సత్యదూరం. కర్నూలును రాజధానిగా అభివృద్ధి చేయటానికి రూ. 5 కోట్లు ఖర్చు అయినవి. ఇప్పుడా ఖర్చు అంతా నిరుపయోగమైనది. తిరుపతిలో ఖర్చు చేసివుంటే అందరికీ లాభదాయకంగా ఉపయోగపడేది.

నేనెప్పుడూ ఈ ప్రాంత అభివృద్ధిని కాంక్షిస్తూనే వచ్చాను. స్థానిక జిల్లా పరిషత్తు అధ్యక్షుడు, స్థానికసంస్థలను సంతృప్తిపరచటానికి చిత్తూరునుంచి జిల్లా కేంద్రం తిరుపతికి మార్చాలని ముఖ్యమంత్రి ప్రయత్నిస్తున్నారు. దానివల్ల చిత్తూరు, కుప్పం, పలమనేరు, మదనపల్లి, పుంగనూరు ప్రాంతాలవారు హెచ్చు ఇబ్బందిపడవలసివస్తుందన్న విషయం మీకు తెలుసు. ఇటువంటి కుట్రలు చేస్తున్నవారందరూ ప్రస్తుతం ముఖ్యమంత్రి వెంట పొంచి తిరుగుతున్నారు.

రాయలసీమలో క్షామం సంభవించినప్పుడు నేను, నా సతి భారతీదేవి లక్షలాది ధనం, ఆహార ధాన్యాలు, పశుగ్రాసం వసూలుచేసి, రామకృష్ణమఠం ద్వారా బీదలకు పంపిణీచేసిన విషయం మీ కందరికీ విదితమే. కానీ ఈనాడు కాంగ్రెసు వారని తిరుగుతున్నవారందరూ అమెరికా పాలపొడిని, ప్రభుత్వ సబ్సిడీలను, హోస్టళ్లకు ఇస్తున్న ప్రభుత్వ సహాయాన్ని కంట్రాక్టుల పేర లాభాలను నిలువునా దిగమింగుతున్నవారే ఇటువంటి చర్యలు రాజాజీకి నచ్చలేదు ఖద్దరు ధరించిన కాంగ్రెసువారు ఎవరుగానీ కలెక్టర్లను బెదిరించటానికి ప్రయత్నించరాదని రాజాజీ ముఖ్యమంత్రిగా వున్నప్పుడు ఒక ఉత్తర్వు కూడా చేశారు. ఇప్పుడు కలెక్టర్లందరూ కాంగ్రెసు సభ్యులను చూచి హడలెత్తిపోతున్నారు. ప్రజాస్వామ్యంలో బాధ్యతాయుతమైన ప్రతిపక్షాన్ని ఏర్పాటు చేయుటానికి నా అభ్యర్థిత్వాన్ని బలపరచాలని కోరుతున్నాను.

జాతీయ నాయకత్వంలో ప్రత్యామ్నాయ నాయకత్వపు వసతులు కల్గించటానికే రాజాజీ స్వతంత్రపార్టీని ఏర్పాటు చేశారు. అదనపు భూమిశిస్తు రాయలసీమకు వర్తించదన్న విషయంసర్వ అబద్ధం. ఇక్కడి చెర్వు ఆయకట్టు భూములపై కూడా శిస్తు పెంచారు. డెల్టా భూములపైన మాత్రమే అదనపు శిస్తు విధించామని చెప్పడం సరికాదు. నాకు వోట్లు ఇస్తే ఈ శిస్తును మాఫీ చేస్తారా? అని మీరు అడగవచ్చు. 1939 లో అదనపు శిస్తులకు నిరసనగా నేను ఉభయ గోదావరి జిల్లాలు, శ్రీకాకుళం ప్రాంతాలలో శిస్తు నిరాకరణ ఉద్యమాలను నడిపాను. అప్పటి బ్రిటిష్ ప్రభుత్వం నన్ను జైలుకు పంపినది. ఆ తర్వాత కూడా ఉద్యమాన్ని యథావిధిగా కొనసాగించాను. అప్పటి బ్రిటిష్ ప్రభుత్వానికి బుద్ధికలిగి అదనపు శిస్తును రద్దు చేసింది. ఇప్పటి కాంగ్రెసు ప్రభుత్వం బుద్ధిలేక వ్యవహరిస్తే నేనేమి చేసేది?

ప్రస్తుతం మనం నెహ్రూ విధానాలను అనుసరిస్తే అంతా కమ్యూనిస్టు ప్రభుత్వం అవుతుంది. వంశపారంపర్య హక్కులను తీసివేసి, వ్యక్తి స్వాతంత్ర్యాన్ని కాలదన్నటానికి కూడా ప్రభుత్వం కృషి చేస్తున్నది. శాశ్వత పట్టాలను తీసివేయాలని చూస్తున్నారు. భవిష్యత్తులో స్వంత దుకాణాలు కూడా వుండవు. శాశ్వత పట్టాలు కూడా వుండవు. ఇటువంటి రావణాసుర ప్రభుత్వాన్ని నివారించటానికే స్వతంత్రపార్టీ అవతరించింది. అదనపు శిస్తు రాయలసీమకు వర్తించదని చెప్పే మంత్రులకు రెవిన్యూ జ్ఞానం లేదని చెప్పాలి. తప్పులు చేసినవారిని ప్రభుత్వం శిక్షిస్తుంది. కాని తప్పులుచేసే ప్రభుత్వానికి ఓటెయ్యవద్దని కోరుతున్నాను.

విశ్వనాథరెడ్డి అభ్యర్థిత్వం శ్రీ నెహ్రూకు అవసరం

రాజాజీ ఈ క్రింది విధంగా హితవు చెప్పారు: ఇప్పుడు జరుగుతున్న ఎన్నికలు హైదరాబాదులోని శాసనసభకు కాదు. ఢిల్లీలోని నెహ్రూ ప్రభుత్వ లోటుపాట్లను చక్కదిద్దటానికి మన మిక్కడినుంచీ ఒక అభ్యర్థిని ఎన్నుకోవలసివుంది. అక్కడి ప్రభుత్వం ఏమి చెబుతున్నది? ఏమి చేస్తున్నది? అన్న విషయాలు సంపూర్ణంగా పరిశీలించి, లోపాలను నిర్ణయంగా ఎత్తి చూపగల వ్యక్తులనే మనం ఎన్నుకోవాలి. పార్లమెంటులో 500 మంది సభ్యులున్నారు. ఈ కార్యభారాన్ని ఆచార్య రంగా నిర్వహించగలరా? లేక శ్రీ విశ్వనాథరెడ్డి నిర్వహిస్తారా? అన్న విషయమే మన మిప్పుడు నిర్ణయించుకోవాలి. శ్రీ విశ్వనాథరెడ్డిని పార్లమెంటుకు అంపడం సముద్రంలో 3 నయాపైసలు ఇంగువ వేసినట్లే కాగలదు. మీరా విధంగా ఓట్లను దుర్వినియోగపరుచుకోగలిగితే శ్రీ రెడ్డికే ఓటు ఇయ్యండి. సద్వినియోగం కావాలని భావించేవట్ల రంగా అభ్యర్థిత్వాన్ని బలపరచండి. వ్యాపారులందరూ ఇంగువ చాల ప్రశస్తమైనదని చెప్పడం సహజమే. మా కటువంటి ప్రచారం ఇప్పుడు అనవసరం. నెహ్రూ ప్రభుత్వం చాల బాగుందని చెప్పేలా గుంటే అసలు ఈ ఎన్నికలే అనవసరం. శ్రీ విశ్వనాథరెడ్డి పార్లమెంటులో లేరని శ్రీ నెహ్రూ విచారపడటం లేదు. అక్కడ కాంగ్రెసుకు కావలసినంత సంఖ్యాబలం వున్నది. ఇప్పుడు నెహ్రూ ప్రభుత్వంలోని లోపాలను సవరించగలిగిన దిట్ట మాత్రమే మనకు కావాలి.

మనుష్యులకు పండ్లు వూడిపోతే, దంత వైద్యునివద్దకు వెళ్ళి కృత్రిమ పండ్లు కట్టించుకొంటారు. కానీ చెప్పులు తొడుక్కోవటానికి ప్రయత్నించరు. పార్లమెంటులో ప్రస్తుతం కావలసినన్ని చెప్పులు వున్నవి. కొత్తగా ఇక్కడి నుంచీ చెప్పులు పంపవలసిన అవసరంలేదు.

రంగాగారు మానధనులు, విజ్ఞానధనులు. శ్రీ విశ్వనాథరెడ్డి కేవలం ధనికులు మాత్రమే. రంగాకు ఎదురుగా పోటీ నిలిచేవారికి ఏదో ఒక విషయంలో సమానంగా వుండాలి. సమాన ప్రతిభ కలిగివుండాలి. ఈ ఎన్నికలు భారతదేశానికి సంబంధించిన సమస్య. గత 20 సంవత్సరాలుగా రంగాగారు పార్లమెంటులో వుండి, నెహ్రూ ప్రభుత్వంలోని లోటుపాట్లను విమర్శిస్తూ వున్నారు. ప్రస్తుతం పార్లమెంటులో అటువంటి ప్రజ్ఞా విశేషాలు గలవారు ఎవరుగానీ లేరు. అందుకే రంగాకు పోటీ పెట్టాము ఇక్కడ అధిక సంఖ్యాబలంతో స్వతంత్రపార్టీ గెలుపొందితే నెహ్రూ ప్రభుత్వం హడలెత్తిపోతుంది.

మంత్రులు గొప్ప గొప్ప పనులు చేశామని బడాయిలు చెప్పుకొంటున్నారు. ఇదంతా ప్రజల ధనంతోనే జరుగుతూ వుందని గుర్తించాలి. నిజాయితీగల ప్రభుత్వం ప్రజల ధనాన్ని దుర్వినియోగపరుచకుండా సద్వినియోగం చేయటమే దాని విధి ఈ ఆశయాన్ని కాంగ్రెసు ప్రభుత్వం ఎంతవరకు పాటిస్తున్నదో యోచించండి. నిరుపేదల డబ్బు వారు ఎంతవరకూ సద్వినియోగం చేస్తున్నారో మీరే ఆలోచించండి.

మనం కొనే ప్రతి వస్తువుపైన కాంగ్రెసు ప్రభుత్వం పన్ను వేసింది. అన్నీ మేమే చేశామని వారంటున్నారు. ఇది చాల పొరపాటు. పేదలను రక్షించటానికే మేము ఇక్కడికి వచ్చామని అంటున్నారు. కానీ వారు ప్రథమంగా చేసింది ఏమంటే బీదలపై పన్నులు వేయటమే. భూమిశిస్తును కూడా పెంచారు. ఈ ప్రాంతం వారిని మినహాయించి డెల్టా ప్రాంతంవారిపై పన్నులు వేశామని అంటున్నారు. ఇది దుష్ప్రచారం మాత్రమే. పూర్వకాలంలో దోపిడీ దొంగలు వుండేవారు. వారు మన ఇంటికివచ్చి పొరుగువారిని దోచుతామని చెబుతే అందుకు మనం సమ్మతిస్తామా. ఇప్పుడు కాంగ్రెసు ప్రభుత్వం అదే చేస్తూ వుంది.

ప్రస్తుతం రూపాయి విలువ పూర్తిగా పడిపోయింది. పూర్వం ఒక రూపాయి ఇస్తే 1 తులం వెండి వచ్చేది. ఇప్పుడు 1 తులం ఇత్తడి కూడా రాదు. మన తాతలు, ముత్తాతలు సంపాదించిన రూపాయలకు ఏ గతి పట్టిందో చూడండి. ఈ రూపాయి పావలా దశకు దిగింది. కావున ఈ ఎన్నికలలో కనీసం ఒక మంచివాణ్ణి అయినా ఢిల్లీకి పంపాలని కోరుతున్నాను. స్వతంత్రపార్టీలో రాజులు మహారాజులు లేరు. చాలమంది ధనికులు, కోటీశ్వరులు కాంగ్రెసుపార్టీకి ఎన్నికల విరాళాలు ఇస్తున్నారు.

ముఖ్యమంత్రి జోస్యం

ఇటీవల ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి మద్రాసు మార్గంగా వెళ్ళుతూ వుండి తిరుచెంగోడు, చిత్తూరులలో కాంగ్రెసు గెలుస్తుందని జోస్యం చెప్పారు. కానీ వారి జోస్యంలో సగభాగం నిజం కాదని నిన్న మొన్ననే తేలిపోయింది. మిగత సగభాగం జోస్యం కూడా నిజం కాదని మీరే ఒక వారం రోజుల్లో తేల్చి వేస్తారు. ఇక్కడవలె అక్కడ కూడా మద్రాసు ముఖ్యమంత్రి చాలకాలం తిష్టవేసి కూర్చున్నారు. తిరుచెంగోడువలె ఇక్కడ కూడా ప్రజలందరూ ధైర్యం చూపి కాంగ్రెసును ఓడించండి. తిరుచెంగోడులో కాంగ్రెసు పులి దెబ్బతిని చిత్తూరులో గాండ్రిస్తూ వుంది. ఇక్కడ ఒక దెబ్బకొడితేనే గానీ పూర్తిగా చావదు.

పులిని చంపడానికి తుపాకి పట్టగల వీరుణ్ణి పంపాలి. పులిలాగ సతత్పించగల వ్యక్తిని పంపితే లాభం లేదు.

ఎన్నికల ముందు భూమిశిస్తును పూర్తిగా రద్దు చేయాలని అన్నారు. ఈ విషయం తామెప్పుడో అనుకున్నామని కేంద్రమంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి అన్నారు. కానీ ఎన్నికలు ముగిసిన తర్వాత భూమిశిస్తును హెచ్చుగా పెంచారు. పరదేశాల్లో అప్పులు పుట్టనందున ప్రజలపై పన్నులు వేయటానికి పూనుకున్నారు. అదనపు పన్నులకు ఇక్కడి మంత్రులను దూషించి లాభంలేదు. ఈ విధంగా చేయమని ఢిల్లీలోని పులులు ఘర్జిస్తున్నవి. ఇక్కడి మంత్రులు పిల్లులవలె వాటిని పాటిస్తున్నారు. వారికి వేరే గత్యంతరంలేదు.

రైతులు అమ్మే సరకుకు ధరలు పెరుగటం లేదు. రైతు కొనే ప్రతి సరకు ధర విపరీతంగా పెరిగిపోతున్నది. కాంగ్రెసుచేసిన అభివృద్ధి ఇంత మాత్రమే. కావున రంగాను గెలిపించవలసిన అవసరం హెచ్చుగా వుంది.

ప్రజాస్వామ్యాన్ని మంట కలుపటానికి పూనుకోరాదు

రాష్ట్ర ప్రజాపార్టీ నాయకుడు శ్రీ తెన్నేటి విశ్వనాథం మాట్లాడుతూ ఈ క్రింది విధంగా అన్నారు:—రంగాగారు రాజకీయాల్లో ఈనాటి వారు కారు. వారిని ఓడించటానికి మైసూరు, మద్రాసు, ఆంధ్ర మంత్రులందరూ ఈ ప్రాంతంలో పర్యటిస్తున్నారు. కాంగ్రెసుకు ఇప్పుడు తగిన సంఖ్యాబలం వున్నది. ప్రతిపక్షంలో ఒక్కరైనా వుండరాదని వారి భావం. ఈ విధంగా చేయుటం ప్రజాస్వామ్యాన్ని పూర్తిగా నాశనం చేయుటమే. ప్రతిపక్షం లేకుంటే ప్రజల భావాలకు, ఆశయాలకు స్వేచ్ఛ నశిస్తుంది. దేశీయ స్వాతంత్ర్య పోరాటంలో ఇక్కడవున్న వారందరూ ప్రముఖ పాత్ర వహించినవారే. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఫలం పంచుకోవటానికి వచ్చినవారు కారు. ఎన్నికలముందు పన్నులను గురించి ప్రభుత్వం ప్రస్తావించకుండా రహస్యంగా విషయాన్ని దాచింది. ఇప్పుడు భూమిశిస్తు 2, 3 రెట్లు పెంచారు. డెల్టా ప్రాంతం వారిపై మాత్రమే భూమిశిస్తు విధించుతామని మంత్రులు అంటున్నారు. అందరిపైన సమానంగానే ఈ పన్ను భారం పడింది. మెజారిటీ వున్నదని వారు ఏమైనా చేస్తారు. ఇందులో ఒక చిన్న క్లాజు వుంచారు. కలెక్టరు అవసరమని అనుకుంటే కొన్ని బలాధారాలను జాబితానుంచి తొలగించవచ్చు. ఇది కేవలం వారి స్వార్థానికి ఉపయోగించుకోటానికే చేసుకున్నారు. అన్ని భూములపైన శిస్తును పెంచుతూ సర్వసామ్య పద్ధతి అన్నారు. ప్రకృతి పరిస్థితులను మార్చటానికి మనతరమా? కాంగ్రెసువారు సృష్టికి ప్రతి సృష్టి చేశామని బడాయిలు చెప్పుకొంటున్నారు. ఇటువంటి బూటకపు మాటలకు మోసపోరాదని హితవు చేస్తున్నారు.

తిరుపతి శ్రీ వెంకటేశ్వర నాట్యకళా పరిషత్తు నిర్వహించిన పౌరాణిక చారిత్రిక నాటక పోటీలలో రెండవ బహుమతి పొందిన బైటకోడియంబేడు భారతీయ నాట్య మండలివారు హరిశ్చంద్ర నాటకం ప్రదర్శించారు. నిలిచినవారు ఎడమనుంచి యస్. వెంగయ్య మున్నార్ ఏ. మునిరత్నం, బాలసుబ్రహ్మణ్యం, సుబ్బులు, ఆదికేశవులు. కూర్చున్నవారు: వి. లక్ష్మయ్య, టి. రామచంద్రారెడ్డి, ఎం. మునిరత్నం, ఎస్. రామమూర్తి, ఎ. సి. మునస్వామయ్య, పి. జానకిరాం. క్రింద కూర్చున్నవారు మాస్టర్ చంద్రం

ఉపాధ్యాయుల జాతీయ నిధి

స్థాపించాలని కేంద్ర విద్యాశాఖ సంకల్పం

అహమ్మదాబాద్, ఆగస్టు 19—ఉపాధ్యాయుల సంక్షేమం కొరకై "జాతీయ ఉపాధ్యాయుల సంక్షేమ నిధి" స్థాపించాలని కేంద్ర విద్యాశాఖ ఒక పథకాన్ని తలపెట్టింది.

రాష్ట్రపతి జన్మదినోత్సవం సందర్భంగా సెప్టెంబరు 5 వ తేదీని ఉపాధ్యాయుల దినోత్సవంగా గుర్తించాలని కూడా నిర్ణయించారు.

నెల్లూరు స్వాతంత్ర్య దినోత్సవాలు

నెల్లూరు, ఆగస్టు 16—నిన్న నెల్లూరు పట్టణంలో స్వాతంత్ర్య దినోత్సవాలు చాల వైభవంగా జరిగాయి. జిల్లాకలెక్టరు శ్రీ ఎం. వి. రాజగోపాలు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. పాఠశాలలు, ఆసుపత్రులలో మిఠాయిలు పంచి పెట్టారు. నెల్లూరు తాలూకా ఆఫీసు కార్యాలయం ఆవరణలో సుమారు 1000 మంది బీదలకు ఉచితంగా భోజనం పెట్టారు.

బుచ్చిరెడ్డిపాలెం సమితి కార్యాలయంలో రాష్ట్ర స్వతంత్రపార్టీ అధ్యక్షుడు శ్రీ బెజవాడ రామచంద్రారెడ్డి మహాత్మాగాంధీ, రాష్ట్రపతి రాధాకృష్ణన్, ప్రధాని శ్రీ నెహ్రూ చిత్రపటాలను ఆవిష్కరించారు.

నల్లగొండలో జిల్లాకలెక్టరు శ్రీ అల్లాయార్‌ఖాన్ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. జిల్లా పోలీసు మైదానంలో జరిగిన సైనిక విన్యాసాలకు కలెక్టరు అధ్యక్షత వహించారు. జాతీయ అభివృద్ధి ప్రణాళికలు అమలు జరువటంలోనూ, జాతీయ సమైక్యతను సాధించటంలోనూ ప్రజలు ప్రభుత్వంతో సహకరించాలని శ్రీ ఖాన్ హితవు చెప్పారు.

పంచాయితీ రాజ్య విధానాలు సఫలీకృతం కావడానికి ప్రజల సహకారం హెచ్చుగా అవసరమని జిల్లాపరిషత్తు అధ్యక్షుడు శ్రీ జి. ఎస్. రెడ్డి అన్నారు. సంగీతం, బాలలకు అన్నదానం విద్యాసంస్థలలో వాగాటి పోటీలు జరిగినవి.

కాంగ్రెసు లోపాలే స్వతంత్రపార్టీ లక్ష్యాలు

మద్రాసు న్యాయవాది వాదన

చిత్తూరు, ఆగస్టు 19—చిత్తూరు పార్లమెంటు ఉప ఎన్నిక సందర్భంగా స్థానిక కమ్యూనిస్టు కార్యకర్తలు ప్రతాప్‌టాకీసులో ఒక బహిరంగసభను ఏర్పాటు చేశారు. స్థానిక న్యాయవాది శ్రీ టి. కుమారస్వామి అధ్యక్షత వహించారు. తమిళనాడు కమ్యూనిస్టు పార్టీ నాయకుడు, ప్రముఖ న్యాయవాది అయిన శ్రీ మోహన్ కుమారమంగళం మాట్లాడుతూ ఈ క్రింది విధంగా అన్నారు: బ్రిటిష్‌కాలంలో స్వాతంత్ర్యాన్ని సాధించటమే ప్రధాన లక్ష్యంగా పెట్టుకొంది. ఈ స్వాతంత్ర్యం సామ్యవాద పద్ధతుల ద్వారా ఆర్థికస్వేచ్ఛ, స్వయంసమృద్ధి చెందటమే మన ప్రధాన లక్ష్యమై వున్నది. చిత్తూరు ఉపఎన్నికలో మనం ఎవరిని బలపరచాలన్నది ఒక పెద్ద సమస్యగా పరిణమించింది. కాంగ్రెసు చాలాకాలంగా దేశాన్ని పాలిస్తున్నది రంగాకు మనం ఎందుకు ఓటువేయరాదు? భూమిశిస్తు పెంపును అందరూ వ్యతిరేకిస్తున్నారు. ఈ అంశాల దృష్ట్యా చూస్తే ఈ ఉపఎన్నికను గురించి ఏకాభిప్రాయం కుదరదు. ఈ విషయాలన్నీ చర్చించటానికే నేను ఇక్కడికి వచ్చాను. స్వాతంత్ర్యం సంక్రమించి 15 సంవత్సరాలు అయినా, సామాన్య ప్రజల పరిస్థితులలో ఏలాటి గొప్పమార్పులు రాలేదు. కానీ ప్రజలే తమ జీవితగమ్యాలను తీర్చిదిద్దుకోవటానికి తగు స్వయంశక్తి కల్పించటానికి ఇంతవరకూ పునాదులు వేయటం జరిగింది.

దేశంలో దారిద్ర్యాన్ని పారదోలటానికే స్వాతంత్ర్యపోరాటానికి పూనుకొన్నాము. స్వాతంత్ర్యం తర్వాత ఈ ఆశయసిద్ధికి జాతీయ ప్రణాళికా మండలిద్వారా చాలవరకూ కృషి సాగుతూ వుంది. బ్రిటిష్ పాలన ఫలితంగా దేశంలో దారిద్ర్యం పెరిగింది. తిరిగి జాతీయ ఆర్థిక వ్యవస్థను పటిష్ఠం చేసుకోవటానికే ప్రధాన కృషి జరగాలి. ఈ కృషిలో కాంగ్రెసు ప్రభుత్వం ఎంతవరకూ తమ విధ్యుక్తధర్మాన్ని నెరవేర్చగలుగుతున్నదో పరిశీలించాలి. రష్యాదేశంలోని ప్రజలు హెచ్చుగా త్యాగాలకు పూనుకున్నారు కావున ఆ దేశం త్వరగా అభివృద్ధి చెందగలిగింది. మనదేశంలో కూడా అటువంటి అభివృద్ధి సాధించటానికి హెచ్చుగా ధనికవర్గం త్యాగాలు చేయాలి. కానీ కాంగ్రెసు పాలనలో ధనికుల త్యాగాలకు హెచ్చుగా ఆస్కారం కన్పించదు. ప్రైవేటు పెట్టుబడులు రాను రాను పెరుగుతున్నవేగానీ, తరగటంలేదు. శ్రామికవర్గాల వేతనాలు కూడా కొంత పెరిగాయని అంటున్నారేగానీ, అంతకు రెండు రెట్లు ధరలన్నీ పెరిగిన విషయం మరువరాదు.

భూసంస్కరణలను ప్రవేశపెట్టాలని చెబుతున్నారు. ఈ సంస్కరణల మూలాశయం అంటూ ఇంతవరకు సిద్ధించలేదు. దున్నేవానికే భూమి కావాలని మేము అంటున్నాము. ఈ ఆశయం ఇంతవరకూ ఫలించలేదు. దేశంలోని ఫ్యూడల్ వ్యవస్థలో ఏలాటి మార్పులు లేవు. సామాన్య ప్రజలలో మార్పేమీ కన్పించలేదు. ఇదంతా కాంగ్రెసు ప్రభుత్వం పెట్టుబడిదార్లకు మద్దతుగా వున్నందుననే జరుగుతున్నది. ఇటువంటి చర్యలను కమ్యూనిస్టు పార్టీ వ్యతిరేకిస్తూనే వుంది. కానీ స్వతంత్ర పార్టీ వారి ఆశయాలు ఈ లోపాలకు సమర్థనీయమైనవిగా వున్నవి. ధనికవర్గం యథావిధిగా అభివృద్ధి చెందటానికి అవసరమైన వసతులన్నీ ఏర్పాటు చేసుకోవాలని ఈ పార్టీ ప్రధాన ఆశయం. దేశీయ అభివృద్ధికి ధనికవర్గంవారు హెచ్చుగా త్యాగాలకు పూనుకోలేదు. కావున మన ఆర్థిక వ్యవస్థ త్వరగా అభివృద్ధి చెందలేకున్నది. దేశంలోని బీదలందరూ స్వేచ్ఛగా జీవించేందుకు సమాన వసతులు ఏర్పాటు కావాలి. దేశంలోని పెట్టుబడులన్నీ ప్రభుత్వ పరం కావటంవల్ల మన ఆర్థిక వ్యవస్థ త్వరగా అభివృద్ధి చెందగలదని ఆశిస్తున్నాము. కానీ స్వతంత్ర పార్టీ ఇందుకు వ్యతిరేకిస్తున్నది.

కాంగ్రెసు పాలనలో పరిశ్రమలు, ఇతర రంగాలలో కొంతవరకూ అభివృద్ధి, కృషిజరుగుతూ వుంది. సాంఘిక సంక్షేమ కార్యాలు కూడా యథావిధిగా సాగుతున్నది. ఇవన్నీ మంచి పనులని చెప్పకతప్పదు. కానీ కాంగ్రెసులోని లోపాలను ఆధారంగా చేసుకొని ధనికుల సంక్షేమం కోరుతూ స్వతంత్ర పార్టీ కృషిచేస్తున్నది. కాంగ్రెసు పార్టీలోని లోపాలే తమ ప్రధాన ఆశయాలుగా స్వతంత్రపార్టీ అవతరించింది. స్వాతంత్ర్యపోరాటాన్ని వ్యతిరేకించి, భారతదేశం బానిసత్వంలోనే వుండాలని ఆశించిన పెద్ద పెద్ద రాజులు, సంస్థానాధీశులు, ఈనాడు స్వతంత్రపార్టీలో చేరారు ఈ పార్టీలోని మసానీ, మున్షీలాంటి వా రందరూ పెట్టుబడిదార్ల ప్రతినిధులుగా వున్నవారే. ధనికులపై పన్నులు వేయటం వారందరికీ గిట్టదు బీదల సంక్షేమంతో వారికి సంబంధంలేదు ధనికుల శ్రేయస్సే వారి ఆశయం. దేశంలో కంట్రోళ్లు, లైసెన్సులు పెట్టరాదని వాదిస్తున్నారు. ధనికులు మరీ ధనికులు కాకుండా, అక్రమ లాభాలకు పూనుకోకుండా అరికట్టడానికే ప్రభుత్వం ఈవిధంగా చేస్తూ వుంది. కాంగ్రెసులోని మంచిని కమ్యూనిస్టులు బలపరుస్తున్నారు. లోపాల నన్నింటినీ నివారించటానికి కృషి చేస్తున్నాము. రంగాగారిని గెలిపిస్తే ప్రభుత్వంలోని మంచిని ఎదిరించటానికే వారు ఢిల్లీకి వెళ్లుతారు. శ్రీ విశ్వనాథరెడ్డిని గెలిపిస్తే గొప్పగా మేలు జరుగకపోయినా, ప్రభుత్వంలోని మంచిని సమర్థించగలరు. కావున మంచిని వ్యతిరేకించే రంగాను మనం ఎందుకు ఎన్నుకోవాలి? రంగాగారు గెలిస్తే దేశంలోని పెట్టుబడిదార్లందరూ సంతోషిస్తారు. సామాన్య ప్రజానీకానికి వారి గెలుపుతో ఏలాటి సంబంధంలేదు. ప్రతిపక్షం పేరుతో శ్రీ రంగాగారు ఇక్కడ పోటీచేస్తున్నారు. ప్రభుత్వంలోని లోపాలను నివారించటానికే ప్రతిపక్షం కావాలి. ప్రభుత్వంలోని లోపాలను సమర్థిస్తూ, మంచిని వ్యతిరేకించటం ప్రతిపక్ష లక్ష్యం కానేరదు.

అభివృద్ధి నిరోధక శక్తుల సమీకరణ

తిరుచెంగోడులో కాంగ్రెసు ఓడినమాట వాస్తవం. ఈ నియోజకవర్గంలో అభివృద్ధి నిరోధక శక్తులుగా వున్న ముస్లింలీగు, స్వతంత్ర పార్టీ డి. యం. కె. తో కలిసి కాంగ్రెసును ఓడించినవి. డి. యం. కె. చరిత్రనుబట్టి చూస్తే, ఆ పార్టీలో జస్టిస్ పార్టీ వారందరూ వున్నారు. స్వాతంత్ర్య పోరాటాన్ని వ్యతిరేకించారు. ముస్లింలీగు కులంపేర దేశీయ విభజనకు పూనుకొన్నది. దేశీయ ప్రజానీకాన్ని రెండుగా విభజించింది ఈ పార్టీ ఎప్పుడూ దేశీయ సమైక్యతను విచ్ఛిన్నం చేస్తున్నది. అభివృద్ధి విరోధకవాదమే ఈ పార్టీ ప్రధాన లక్ష్యం. పై మూడు పార్టీలు కలిసి తిరుచెంగోడులో కాంగ్రెసును ఓడించాయి.

దేశీయ వాణిజ్య రంగంలో ప్రభుత్వ జోక్యం హెచ్చుగా అవసరం వున్నది. ఈ చర్యలను స్వతంత్ర పార్టీ వ్యతిరేకిస్తూ వ్యక్తిస్వేచ్ఛ పేర ప్రజలను మభ్యపెట్టడానికి చూస్తున్నది. కావున ఇటువంటి అభివృద్ధి నిరోధక శక్తులను ఢిల్లీకి పంపకుండా నిరోధించటమే కమ్యూనిస్టు పార్టీ ప్రధాన కార్యక్రమంగా తీర్మానించుకొన్నది. ఈ కారణంగా మేము కాంగ్రెసును బలపరుస్తున్నాము. అదనపు భూమి శిస్తు ఫలితంగా బీదలందరూ ఇబ్బంది పడవలసిన విషయం వాస్తవమే. ఈ చర్యలను మేము వ్యతిరేకిస్తూనే వున్నాము.

స్థానిక న్యాయవాది శ్రీ టి. బాలకృష్ణారెడ్డి వందన సమర్పణ చేశారు.

మార్కెట్ ధరలు

వెండి బంగారు

మద్రాసు

మద్రాసు, ఆగస్టు 20—

సవరన్ 8 గ్రాములు	99—50
పాటా బంగారు 10 గ్రాములు	130—00
మూసా బంగారు 10 గ్రాములు	128—00
వెండి కడ్డీ రెడీ 1 కిలోగ్రాము	220—00
చిల్లర ధర 10 గ్రాములు	2—25

నూనె ధరలు

వేరుసెనగ (80 కిలో గ్రాముల బస్తా)

కోరమాండల్ వేలురకం	రు. 80—00
వేసవినంట.	రు 77—00
	రు. 78—50
వేరుసెనగ నూనె, 100 కిలో గ్రాములు మద్రాసువద్ద (సుంకంతో సహా) రెడీ	రు. 191—00
63 జనవరి	183—00
ఆముదం (100 కిలోగ్రాములు కాండీ తిరువత్తూరు సరకు, మద్రాసువద్ద)	రు.160—00
కొబ్బరినూనె (16—6 కిలోగ్రాముల డబ్బా పన్నుతో సహా) యమ్.ఎమ్. క్వీలన్	రు. 49—00
ఆరోన్	రు. 48—00
సెనగపిట్టు (72—06 కిలో గ్రాముల బస్తా) ఎక్స్‌పెల్లర్ రకం	రు. 30—50

చక్కెర 100 కిలోగ్రాములు టోకు ధర రు. 111—31 నుండి రు. 111—56

బొంబాయి

బొంబాయి, ఆగస్టు 20—

వెండి	216—05
వాయిదా రెడీ	217—30
బంగారం రెడీ	126—70
వాయిదా	127—50
సవరను	97—75
వేరుశనగ	244—00
ఆగస్టు వాయిదా	228—75
వేరుశనగ నూనె	31—50
వేరుసెనగ రెడీ	48—75
అవిశనూనె రెడీ	17—85
ఆముదాలు రెడీ	33—62
అవిశగింజలు	40—50
వేరుశనగనూనె	19—75


ఎల్లోరా
ఈ రంగమందు అత్యంత విశిష్టమైన ఉపకరణములు అత్యుత్తమంగా పనిచేయునవి, మన్నికైనవి, మెరుగింపుగలవి
ఎల్లోరా ఆర్ట్ ఇండస్ట్రీస్
phone: 34270 grams: Ellorart


కాల్గేట్ టూత్ బ్రష్
మీ దంతములను ఎక్కువ శుభ్రపరుచునట్లుగా శక్తివంతముగా తయారైనది!
4 సైజులు: ★ పెద్దలకు ★ చిన్నవారికి ★ పిల్లలకు ★ పసిపిల్లలకు
★ గట్టివి ★ ఓమాదిరివి ★ మెత్తనివి
అంతేగాక డీలక్స్ ఆరోగ్యదాయకమైన ప్లాస్టిక్ పెట్టెలోగూడా లభించును!
శాస్త్రమైన శుద్ధిచేసిన నైలాన్ కుచ్చు వంకది బాగా మన్నుతుంది!
COLGATE nylon TOOTH BRUSH
TB/G/13 T

murphy radio


హాయైన చిరునవ్వు
కృష్ణా మిఠాయాలను మీ బిడ్డలకు యిచ్చి వారు సంతోషిస్తుంటే మీరు చూచి ఆనందించండి.
Krishna
CHOICE QUALITY SWEETS
KCP
తయారు చేయువారు:—
కే సి పి లిమిటెడ్
38, మౌంట్‌రోడ్డు, మద్రాసు - 6.

పార్లేవారి గ్లూకో బిస్కట్లు

21 ఏళ్లను మించి కుటుంబ ప్రియమైనవి
REGD. T M 8184
Parle's Gluco BISCUITS OVEN FRESH
ENRICHED WITH VITAMINS
TO OPEN CUT ALONG THIS LINE
★ రుచిమైనవి, పుష్టికరమైనవి, శక్తిదాయకమైనవి
★ సహజముగా పండిన గోధుమ, శుద్ధ చక్కెర, పోషకమైన పాలనుండి తయారు చేయబడినవి
★ అప్పుడే పొయ్యినుంచి తీసినట్లు కరకరలాడే నిమిత్తం గాలి దొరకకుండా ప్యాక్ చేయబడినవి
★ భారతదేశమందు ఇట్టిరకపు ఒక్కటేగుర్తుగల ఏ బిస్కట్లకంటె అత్యధికంగా అమ్మకమగుచున్నవి
PP. 673 - TEL EVEREST

చార్మిస్ మీ ముఖవర్చస్సును మనోహరముగా చేస్తుంది!

ఉత్సాహవంతులుకండి... లాలిత్యం పొందండి... రోజంతా శోభచేకూర్చుకోండి!

కళ్లని, పేరుకొన్న చార్మిస్ పౌడరు రోజంతా శోభచేకూర్చుటలో సహాయపడుతుంది. చార్మిస్‌యొక్క ఆనందప్రదమైన వాసన మిమ్మల్ని పేరుకొల్పుటలో యుక్తకాలముగా ధనిష్టమైంది— మిమ్మల్ని ఉత్సాహవంతులుగా చేసుంది... మిమ్మల్ని అందముగా మనోహరముగా కనపడేలా చేయుటలో సహాయపడుతుంది.

చార్మిస్

టాల్కమ్ పౌడర్ ఆనందప్రదమైన వాసన కలిగి వున్నది

CHTP.G.12.TEL

అంతర్జాతీయ బాలల చలన చిత్రోత్సవాలు

సెప్టెంబరు 1 నుండి పశ్చిమ బెంగాల్‌లో

కలకత్తా, ఆగస్టు 18— సెప్టెంబరు 1 నుండి పశ్చిమ బెంగాల్‌లో ప్రారంభిస్తున్న నాలుగవ అంతర్జాతీయ బాలల చలన చిత్రోత్సవాలలో భారతదేశంతో సహా మొత్తం 30 దేశాలు పాల్గొంటున్నాయి. ఇందులో ప్రఖ్యాతి గాంచిన 200 బాలల చిత్రాలు ప్రదర్శిస్తారు.

ఈ ఉత్సవాలకు మొత్తం 23 దేశాల నుండి బాలల ప్రతినిధులు వస్తారని ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన సంఘంలోని ప్రచార సంఘం అధ్యక్షుడు శ్రీ ఆశాజీకుమార్ సర్కార్ చెప్పారు. కలకత్తాలో ప్రారంభోత్సవం చేసే ఈ ఉత్సవం ఒక నెల రోజులు ఉంటుందని, ఈ చలన చిత్రాలు మొత్తం 181 చలన చిత్రశాలల్లో ప్రదర్శిస్తారని, పశ్చిమ బెంగాల్‌లోని అన్ని పాఠశాలల్లోనూ, బాలల వైద్యశాలల్లోనూ ప్రదర్శిస్తారని చెప్పారు.

తాండవ రిజర్వాయర్ పని ఆపుదల

లోక్‌సభలో మంత్రిచే కారణాల వివరణ

ఢిల్లీ, ఆగస్టు 18— విశాఖపట్నం జిల్లాలో తాండవ రిజర్వాయర్ పని ఆపు జేయ వలసిందిగా కేంద్ర ప్రభుత్వమే ఆంధ్ర ప్రభుత్వాన్ని ఆదేశించినట్లు, శ్రీ యల్లమందారెడ్డి ప్రశ్నకు సమాధానంలో మంత్రి శ్రీ ఆలగేశన్ చెప్పారు. లోక్‌సభలో వివరించారు.

ఏ ప్రాజెక్టు పని ఆయినా, కేంద్ర జల విద్యుత్సంఘం పరిశీలించే, జలవిద్యుత్ప్రాజెక్టుల వరద నిరోధకాల సలహా సంఘం సలహాపై ప్రణాళికా సంఘం ఆమోదించిన మీదట తప్ప పని ప్రారంభించే వీలులేదని, కేంద్ర జల విద్యుత్సంఘానికి ఈ ప్రాజెక్టు విషయాన్ని 1962 ఫిబ్రవరిలో రాష్ట్ర ప్రభుత్వం తెలిపింది. ఇంత వరకూ వారి నివేదిక రాలేదని మంత్రి శ్రీ ఆలగేశన్ వివరించారు.

Firestone

ఫైర్‌స్టోన్

తెలిసిన మోటారిస్టులు

న్యూడిలక్స్ ఛాంపియన్ టైర్లను

ఎందుకు సర్వదా ఎన్నుకుంటున్నారో ఇది మరియొక కారణం



అతి త్వరితంగా మరియు అతి సురక్షితంగా ఆగును

ఈ క్రిందనున్నట్టి ప్రత్యేకమైన ఫైర్‌స్టోన్ ట్రేడ్ నమూనాలో గల వేలకొలది కోణములు ఏ విధంగా ఉపయుక్తమైనదో మీరు ఎప్పుడైనా బాగా నిదానించి ఆలోచించారా? తెలిసినవారు దిగువ విషయములను ఎరుగుదురు: ఏళ్ల తరబడిగా సాంకేతిక పరిశోధన మూలకంగా రూపొందించబడిన ఈ జారు—నిరోధక కోణములు, చాలా వంకరలు తిరిగియున్న ఒంపుల యందు సహితము మూల మూలా బాగుగా పట్టుట, అదిరి జారకుండా చేయుట, మరియు అత్యంత కచ్చితంగా బ్రేక్‌వేసి పూర్తిగా నిలుపుట ఈ సౌకర్యములను కలిగించును.

మా శ్రేష్ఠతా గుర్తు

FT 43



ఉష్ణమును మరియు శబ్దమును నిరోధించుటలో, విలువలో మరియు ఉపయోగములో ఆధునిక జీవనమును సాధ్యముచేసే ప్రతి విషయములో జాలీ ఇన్సులెక్స్ సాటి లేనిది. ☐ జాలీ ఇన్సులెక్స్ ప్రింటెడ్ సీలింగ్ టైల్స్‌తో మరియు వాల్ పేనల్స్‌తో గృహముల లోపలి భాగమును ఆధునికముగా అలంకరించుకొనుట యిప్పుడు రివాజు అయిపోయింది. ఈ టైల్స్ మరియు పేనల్స్ గృహములలో క్రొత్త మార్పులకు లేక క్రొత్త నిర్మాణములకు దివ్యమైనవి. ఎందుకంటె వాటిని సులభముగా అతికించవచ్చును. జాలీ అకాస్టిక్ టైల్స్ రెండు ఆకర్షణీయమైన డిజైనులలో లభిస్తున్నాయి — క్రమముగా లేక అక్కడక్కడ రంధ్రములు చేయబడినవి ☐ దీనిని కొని దీనితో నిర్మాణపు పనులు చేస్తే గర్వముగా ఉంటుంది ☐ వీటి అంచులు 2 రకములవి లభిస్తున్నాయి – టంగ్ మరియు గ్రూవ్ అండ్ బెవెల్డ్. ☐ టైల్స్ సైజులు 12"×12", 12"×24", 24"×24", పేనల్స్ 16'×12 అ॥ వరకు.

జాలీ ఇన్సులెక్స్

నిజమైన ఇన్సులేషన్ బల్ల

తయారు చేయువారు:

అనిల్ హార్డ్‌బోర్డ్స్ లిమిటెడ్, లక్ష్మి ఇన్సూరెన్స్ బిల్డింగ్, సర్ ఫిరోజ్‌షా మెహతా రోడ్, బొంబాయి.

TBI SISTA'S AHL 35

ప్రాథమిక సాంఘిక విద్య: పరిషత్తులు సమితుల బాధ్యత

మద్రాసు జాతీయ సదస్సులో నాల్గు విభాగాలుగా చర్చలు

మద్రాసు, ఆగస్టు 20—ప్రాథమిక విద్య, సాంఘిక విద్యా ప్రచారాలలో 'ప్రజా సహకారం' టాపిక్ చర్చించడానికి మద్రాసులో సమావేశమైన జాతీయ సదస్సు, నిన్న నాల్గు విభాగాలుగా ఏర్పడి జరిపిన చర్చలలో విద్యారంగంలో సంఘం మొత్తంగా తీసుకోవలసిన శ్రద్ధతోపాటు పంచాయతీ సమితులు, జిల్లా పరిషత్తులు ప్రజల సహకారాన్ని గట్టిగా సంపాదించి సుస్థిరం చేసే మార్గాలపై పనిచేసి ప్రయోజనాలు సాధించాలని ఏకాభిప్రాయం వెలిబుచ్చారు.

పాఠశాలలకు సంఘంనుండి సహకారాన్ని కోవలసిన సహాయం విషయం చర్చించిన సదస్సుశాఖ, పాఠశాలలకు కావలసిన కనీస స్థల విస్తీర్ణాలు (పాఠశాల భోజనంతోసహా) ఉపాధ్యాయులకు వసతి గృహాలు, పిల్లల ఉటన్సిలము, పాఠశాల సంబంధిక క్షేత్రాలు, ఇత్యాది విషయాలన్నీ చర్చించారు. వీరు చేసిన సూచనలలో విద్యాభివృద్ధికి ఒక నిధి ఏర్పరిచి ప్రజలనుండి డబ్బు, ఇతర రూపాలలో చందా, శ్రమదానం మొదలైనవన్నీ సేకరించి పాఠశాల భవనాలను అభివృద్ధిపరచేందుకు, నిత్య మరమ్మతులకు ఇత్యాది ఖర్చులకు నిధిని ఉపయోగించాలన్నది ముఖ్యమైనది.

సదస్సులో రెండవశాఖ బాలురకు గ్రామీణులు చేయవలసిన సహాయాలను గురించి చర్చించారు. పిల్లలను అధికంగా బడులలో చేర్పించటంలోనూ, నిత్యం వారు పాఠశాలకు హాజరయేటట్లు చూడటంలోనూ, వృత్తి విద్యలు, తదితర విద్యానుబంధ కార్యకలాపాలు విద్యార్థులలో వృద్ధిపొందించటంలోనూ ఉచితంగా పుస్తకాలు, కాగితాలు మొదలైనవి విద్యార్థులకు సరఫరా చేయటంలోనూ, ప్రజల సహకారం ఎంతెంతగా ఎలా సేకరించవలెనన్న విషయాలను వీరు పరిశీలించారు.

సాంఘిక విద్యా ప్రచారంలో ప్రజల సహకారాన్ని పరిశీలించిన సదస్సుశాఖ, నిరక్షరాస్యతా నిర్మూలన పథకాల నిర్వహణలో ప్రజల సహకారం, ధనమూ కూడా చాల అవసరమని అభిప్రాయం తెలిపారు. అయితే నిరక్షరాస్యత నిర్మూలన కార్యకలాపాలకు కావలసిన డబ్బు మొత్తంలో సగానికి సగం పంచాయతీలు, పంచాయతీ సమితులు కేటాయించిన దానినుండి, స్థానికంగా జనంనుండి చందాలుగా సేకరించిన మొత్తాలనుండి భరించాలనీ, మిగిలిన సగం, ప్రభుత్వ విద్యా సాంఘికాభివృద్ధి శాఖల మంజూర్ల నుండి వినియోగించుకోవాలనీ సూచించారు.

సదస్సు నాల్గవ విభాగం నిర్వాహక విధానాలూ, సమస్యలపై చర్చ జరిపింది. ప్రజల సహకారం అంటే కేవలం డబ్బు చందాల సేకరణ అని కాక ఇంకా విస్తృతార్థంలో అవగాహన చేసుకోవాలనీ, నిరంతరం ప్రజలు ఈ పథకానికి తోడ్పడే కృషికీ, పిల్లలను బడులలో చేర్పించటంలో నిత్యం బడికి వెళ్ళేటట్లు చూడటంలో పిల్లలకు పాఠశాల భవనాలు మధ్యాహ్న భోజనాలు, పుస్తకాలు కాగితాలు మొదలైనవి ఉచితంగా సరఫరా ఇవ్వాలని అన్నిటిలో ప్రజలు నిత్యం శ్రద్ధవహించి సహకరించేటట్లు చూడవలసి ఉంటుందని సూచించారు.

సదస్సు సర్వసభ గురువారంనాడు జరుగుతుంది. ఈ నాల్గు సంఘాల నివేదికలను ఆనాటి సభలో సదస్సు ఆమోదిస్తుంది.

ప్రజాభిప్రాయం మేరకే ప్రభుత్వ నిర్ణయం

బోధనా విషయమై శ్రీ రాజు ప్రకటన

తిరుపతి, ఆగస్టు 19— శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయము నిర్మించిన విద్యార్థుల వసతి గృహానికి ప్రవేశోత్సవం చేస్తూ విద్యామంత్రి శ్రీ పి. వి. జి. రాజు విశ్వవిద్యాలయాల బోధనా విషయమై సిండికేటు అకాడమిక్ కౌన్సిల్ వీ అభిప్రాయాన్ని వెల్లడించినా ప్రజల అభిప్రాయానుసారంగానే ప్రభుత్వం నిర్ణయం చేయగలదని అన్నారు.

ఉపాధ్యక్షుడు శ్రీ గోవిందరాజులు నాయుడు ఇట్లా అన్నారు: "ఈ వసతి గృహం ఏడవది. ఏడుకొండల పేరునే ఈ వసతి గృహాలకు పెట్టాము. విశ్వవిద్యాలయాన్ని ప్రారంభించేటప్పుడు దేవస్థానంవారే రెండు వసతి గృహ భవనాలు ఇచ్చారు. వాటిపేరు అంజనాద్రి, వృషభాద్రి. విశ్వవిద్యాలయం ఏర్పడిన పిమ్మట నీలాద్రినీ, శేషాద్రినీ నిర్మించుకున్నాము. మంత్రి ప్రారంభోత్సవం చేస్తున్న వసతి గృహముపేరు 'గరుడాద్రి'. మరొకటి కొద్ది కాలంలో ప్రారంభిస్తున్నాము. దానిపేరు 'నారాయణాద్రి'. మూడవ ప్రణాళికా కాలంలో మరొక వసతి గృహం నిర్మించనున్నాము. దానికి 'వెంకటాద్రి' అని పేరు పెట్ట దలచాము. పేరుకు తగినట్లుండటానికి దేవస్థానంవారు కొంత ఆర్థిక సహాయం చేస్తే సార్థకం అవుతుంది. మూడవ ప్రణాళికలో స్త్రీలకు కూడా ఒక ప్రత్యేక వసతి గృహం ఏర్పాటు చేయనున్నారు. ఈ వసతి గృహాల నిర్మాణానికి విశ్వవిద్యాలయాల ఆర్థిక సహాయ సంఘం వారు సహాయం ఇచ్చారు. మూడవ ప్రణాళికా కాలంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారు ప్రతి విశ్వవిద్యాలయానికీ రూ. 15 లక్షలే కేటాయించారు. కాని ప్రక్కనున్న మైసూరు ప్రభుత్వం వారు రు. 60 లక్షలు కేటాయించారు. అందువల్ల కేంద్ర ప్రభుత్వం చేసే సహాయం మనం సరిగా అందుకోలేక పోవచ్చును. కేంద్ర సహాయం మనం ఇక్కడ లభింపజేసుకునే ధనంపైన ఆధారపడి ఉంటుంది."

శ్రీ రాజు ఇట్లా ప్రసంగించారు: "ఈ విశ్వవిద్యాలయంలో భవన నిర్మాణానికిగాను ఇంత వరకు రు. 70 లక్షలు ఖర్చు పెట్టినాము. ఇంకా రు. 80 లక్షలు ఖర్చుకాగలదని చెప్పినారు. ఇంత బ్రహ్మాండమైన వ్యయం చేయడం అభివృద్ధికి సూచనకే. అభివృద్ధికి నిదర్శనం ఖర్చు. మనం అభివృద్ధి చెందుతున్నాము. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రాథమిక, సెకండరీ విద్యకు అధికంగా కేటాయించారు. అందువల్ల కొన్ని సంవత్సరాలయిన తర్వాత ప్రస్తుతం ప్రాథమిక, సెకండరీ విద్య అభ్యసించిన బాలబాలికలు విశ్వవిద్యాలయాలకు వెళ్ళినప్పుడు ప్రభుత్వం తప్పక విశ్వవిద్యాలయ విద్యకుగాను అధికంగా ఖర్చుపెట్టే ఆగత్యం ఏర్పడుతుంది. అందువల్ల వివరాలపడవక్కరలేదు."

డాక్టర్ టి. పి. పురుషోత్తం వందనలు సమర్పించారు. (మ. వి.)

ఎన్నూర్ ఎరువుల ఫ్యాక్టరీ

అక్టోబరు నుండి ఉత్పత్తి ప్రారంభం

మద్రాసు, ఆగస్టు 18—ఆయిదు కోట్ల రూపాయల పెట్టుబడితో ఇక్కడికి సమీపంలోని ఎన్నూర్ వద్ద వ్యక్తిస్వామిక రంగంలో నెలకొల్పిన రసాయనిక ఎరువుల కర్మాగారం ఈ సంవత్సరం అక్టోబరునెల మధ్య భాగంలో ఉత్పత్తిని ప్రారంభిస్తుంది.

సాలుసరి 52 వేల టన్నుల అమోనియం ఫాస్ఫేటును ఉత్పత్తిచేసే ఉద్దేశ్యంతో ఈ కర్మాగారాన్ని నిర్మించారు. అంతే కాకుండా త్వరగా కరుగని గట్టి మంచు మొదలైన ఉప ఉత్పత్తులనుకూడా చాలా వాటిని ఈ కర్మాగారంలో ఉత్పత్తి చేస్తారు. ఈ కర్మాగారంలో గంధకం, భాస్వరంరాయి, కర్పూరాలను ముడిక పదార్థాలుగా ఉపయోగిస్తారు.

ఈ కర్మాగారాన్ని ఇంకా అభివృద్ధి చేయడానికి అవకాశాలు కల్పించబడి ఉన్నాయనీ ప్రస్తుతం ఇందులో తయారుచేసే 52 వేల టన్నుల అమోనియం ఫాస్ఫేటువల్ల భారత దేశానికి సాలుసరి రూ 250 లక్షల విదేశీమారక ద్రవ్యం మిగుతుందనీ ఈ కర్మాగారం నిర్వాహకులు చెప్పారు.

విషభోజనం తిని ముగ్గురి మరణం

కారుకొండపల్లిలో

హోసూరు, ఆగస్టు 20—ఇక్కడికి 7 మైళ్ల దూరంలోని కారుకొండపల్లి గ్రామంలో భోజనంచేసి వాంతి జేసుకుని ముగ్గురు సోదరులు ప్రాణం విడిచారు. భోజనంలో విషం కలిసి ఉన్నదేమోనని సందేహిస్తున్నారు.

కన్నతల్లి వండిపెట్టిన భోజనం తిన్న మునివెంకటప్ప (28 ఏళ్లు) వెంకటప్ప (26 ఏళ్లు) మునిస్వామి (16 ఏళ్లు అనే) ముగ్గురు మరణించారు. తన సోదరుల జతలో భోజనం చేయని గంతివాడు అనే రాముడు ఈ విషయం గ్రామాధికారికి ఫిర్యాదుచేసినాడు.

కెలమంగలం పోలీసు సబ్ ఇన్‌స్పెక్టరు శ్రీ కె. శ్రీనివాసన్ దర్యాప్తు చేసి శవాలను పరీక్షకు హోసూరుకు పంపినారు. (మ. వి.)

అణ్వస్త్ర విసర్జన: 21 దేశాల హామీ

ఢిల్లీ, ఆగస్టు 18—ఐక్యరాజ్య సమితి సభ్య దేశాలలో ఇంతవరకూ అణ్వాయుధాలు లేని 21 దేశాలు అణ్వస్త్రాలను నిర్మించడానికి కానీ ఇతరదేశాలనుంచి తెప్పించుకొనడానికి కానీ పూనుకొనము—అని హామీ ఇచ్చాయి. అంటే సంపూర్ణ నిరాయుధీకరణకు అంగీకరించాయి. ఈ విషయమై పరిశీలించడానికి మరి 13 దేశాలు అంగీకరించాయి.

నిరాయుధీకరణపై సమితి కార్యదర్శి ఉథాంట్ వివిధ దేశాలతో ప్రస్తావించగా పై విధమైన జవాబులు వచ్చాయని విదేశాంగశాఖ సహాయ మంత్రి శ్రీమతి లక్ష్మీమీనన్ లోక్‌సభలో తెలిపారు.

సమితి వైజ్ఞానిక సంఘ సహకార సభ్యులు

ఢిల్లీ, ఆగస్టు 20—కేంద్ర విద్యామంత్రి డా. కె. యల్. శ్రీమాలి, విద్యాశాఖ కార్యదర్శి శ్రీ పి. యన్. కృపాల్, ఐక్యరాజ్య సమితి వైజ్ఞానిక సంఘంతో సహకరించే భారత జాతీయ సంఘానికి అధ్యక్ష కార్యదర్శులుగా ఉంటారని నిన్న అధికార రీత్యా ప్రకటించారు. ఈ సంఘం ఇంకా విపులావకాశంతో సమర్థనీయంగా పనిచేయగలందుకు సంఘాన్ని పునర్వ్యవస్థీకరిస్తూ సంఘ సభ్యుల పేర్లు ప్రకటించారు.

సమితి వైజ్ఞానిక సంఘం ఆదర్శాలను, కృషిని భారతదేశంలో ఈ సంఘం ప్రచారం చేస్తుంది.

సమితి వైజ్ఞానిక సంఘానికి భారత రిపబ్లిక్ మధ్య బాంధవ్యసంస్థగా వ్యవహరిస్తుంది.

సమితి వైజ్ఞానిక సంఘ వ్యవహారాల సందర్భాలలో భారత ప్రభుత్వానికి సలహాదారుగా వ్యవహరిస్తుంది.

సంఘ ఉపసంఘాల సంఖ్య మూడునుంచి ఐదువరకూ పెంచారు. విద్య, ప్రకృతి శాస్త్రాలు, సాంఘికశాస్త్రాలు, సాంస్కృతిక కలాపం, మానవ మానవసమూహ సంప్రచారం అన్న ఐదు ఉపసంఘాల క్రింద దీనిని విభజించారు.

అమృతసర్‌లో కల్లోల స్థితి

రెండు రోజుల్లో 132 మంది అరెస్టు

అమృతసర్, ఆగస్టు 20—శాంతిభద్రతల సంరక్షణకోసం ముందు జాగ్రత్త చర్యగా అకాలీదళానికి చెందిన రెండు విభిన్నవర్గాల కార్యకర్తలనూ మళ్లీ 32 మందిని నిన్న అరెస్టు చేశారు. దీనితో మొన్నటిమండి మొత్తం 132 మందిని అరెస్టు చేసినట్లయింది.

నిన్న అరెస్టు చేసిన 30 మందిలో మాస్టర్ తారాసింగ్‌కు అనుకూలమైన నినాదాలుచేస్తూ పోలీసుల కాపలా క్రింద ఉన్న అకాలీదళం కార్యాలయంలో ప్రవేశించడానికి ప్రయత్నించిన ఎనిమిదిమంది సభ్యులుగల ఒక ప్రదర్శన బృందం కూడా ఉన్నదని తెలుస్తోంది.

ఈ ప్రదర్శన బృందంలోని సభ్యులు రాష్ట్రంలోని వివిధ జిల్లాలకు చెందినవారనీ, వీరు అకాలీ కార్యాలయంలో బలవంతాన ప్రవేశించే ప్రయత్నం చేయడానికి పూర్వం స్వర్ణదేవాలయంలోని "హర్‌కర్మ" చుట్టూ ప్రదక్షిణం చేశారనీ, ఆ వెంట వీరితో వీరివెంట ఒక పెద్దగుంపు కూడా ఉండిందని తెలుస్తోంది.

అరెస్టుకాకుండా తప్పించుకొనడానికై ఇరువర్గాల అకాలీ కార్యకర్తలూ స్వర్ణదేవాలయం ఆవరణలోనికి జొరబడి దాక్కుంటున్నారని తెలిసినందున స్వర్ణదేవాలయ ద్వారాల వద్ద పోలీసులు మరింత అప్రమత్తంగా కాపలా కాస్తున్నారు. పట్టణంలో కూడా పోలీసులు గస్తీని చాలా కట్టుదిట్టం చేశారు. ప్రస్తుతం స్వర్ణదేవాలయంలోనికి వెళ్ళే భక్తుల సంఖ్య మామూలుకంటే చాలా తగ్గిందని తెలుస్తోంది.

తారాసింగ్ అనుకూలుర సర్వసభ్య సమావేశం

మాస్టర్ తారాసింగ్ అనుకూల పక్షానికి చెందిన అకాలీదళ సర్వసభ్య సమావేశం నిన్న స్వర్ణదేవాలయ ప్రాంగణంలోని అకాల్ తఖ్ ఎదుట జరిగింది. ఈ సమావేశంలో, గురురామదాస్‌రాయ్ ఆవరణలోనికి పోలీసులు ప్రవేశించినందుకూ, అకాలీదళ కార్యవర్గం సభ్యులను అరెస్టు చేసినందుకూ ప్రభుత్వాన్ని నిందిస్తూ తీర్మానాలు చేశారు. అకాలీదళ కార్యాలయాన్ని పోలీసులు "బలవంతాన స్వాధీనం" చేసుకున్నారని కూడా ఈ సమావేశంలో ప్రభుత్వాన్ని నిందించారు.

న్యాయబద్ధమైన సంస్థల న్యాయసమ్మతమైన సమావేశాలకు తోడ్పడవలసిన తన బాధ్యతను నిర్వర్తించక ప్రభుత్వం, దానికి మారుగా ఈ సమావేశాన్ని ఏర్పాటు చేసినవారిని, వారి ప్రాథమిక హక్కులకు భంగం కలిగిస్తూ అరెస్టు చేసి, అన్యాయంగా వారి కార్యాలయాన్ని స్వాధీనపరచుకొని సమావేశాన్ని జరగకుండా చేసిందని ఈ సమావేశంలో ఆరోపించారు.

ఈ సమావేశం ఇంకొక తీర్మానాన్ని చేస్తూ, శ్రీ జాతేదార్ జీవన్‌సింగ్ ఉమ్రానంగల్, శ్రీ లక్ష్మణ్‌సింగ్ గిల్‌లను అకాలీదళమునుండి బహిష్కరిస్తూ, సంత్ ఫతేసింగ్‌ను అకాలీదళ సభ్యత్వమునుండి సస్పెండ్ చేస్తూ మాస్టర్ తారాసింగ్ తీసుకున్న చర్యలను ఏకగ్రీవంగా ఆమోదించింది. మాస్టర్ తారాసింగ్‌పై తమ సంపూర్ణ విశ్వాసాన్ని ప్రకటించారు.

సంత్ ఫతేసింగ్ అనుకూలుర సమావేశం

మొన్న ఇక్కడ పోలీసులు అరెస్టు చేసిన దాదాపు 40 మంది అకాలీ సభ్యులు నిన్న ఇక్కడున్న జిల్లా జైలులో ఒక సమావేశం జరిపి, సంత్ ఫతేసింగ్ నాయకత్వంపై తమ అచంచల విశ్వాసాన్ని ప్రకటించారు.

స్వర్ణదేవాలయం ఆవరణలో పోలీసుల సహాయాన్ని కోరినందుకుగాను అకాలీదళం అధ్యక్షుడు మాస్టర్ తారాసింగ్‌నూ, శిరోమణి గురుద్వార్ ప్రబంధక్ సంఘం అధ్యక్షుడు శ్రీ కృపాల్‌సింగ్ చాక్‌వాలానూ నిందించి, వారు వెంటనే వారి పదవులకు రాజీనామా లివ్వాలని కోరారు.

అకాలీదళం అధ్యక్షుడుగా సంత్‌ఫతేసింగ్‌ను పేర్కొంటూ, వారు వెంటనే ఒక కార్యవర్గాన్ని తదితర ఉద్యోగులనూ నియమించాలని కోరారు.

అకాలీదళంవారు క్రితంలో జరిపిన వివిధ ప్రదర్శనలలో చాలా గట్టిగా పనిచేస్తూ వచ్చిన అఖిల భారత సిక్కు విద్యార్థుల సమాఖ్య నిన్న సమావేశమై సంత్ ఫతేసింగ్ నాయకత్వంపై తమ విశ్వాసాన్ని ప్రకటిస్తూ, మాస్టర్ తారాసింగ్ విధానాన్ని ఖండించింది.

ఆటవిక శాసనం

"ఇంతవరకూ శాసన రాహిత్యానికి పంజాబ్ పేరెన్నికగన్నదిగా ఉండింది. అయితే ఇప్పుడు ఇక్కడ ఆటవిక శాసనం అమలులోనికి వచ్చి, ప్రజాస్వామ్యాన్ని నిర్మూలించేటట్లు ఉంది" అని పంజాబ్ విధాన్ సభలోని అకాలీపార్టీ నాయకుడు శ్రీ గుర్నాంసింగ్ అమృతసర్‌లోని పరిస్థితి విషయమై ప్రభుత్వాన్ని విమర్శించారు.

అకాలీదళంలోని రెండు విభిన్న వర్గాల మధ్య ఏర్పడిన ప్రస్తుత కలహాన్ని ప్రభుత్వం తన స్వప్రయోజనానికి వాడుకుంటున్నదని శ్రీ గుర్నాంసింగ్ ఆరోపించారు.

స్వర్ణదేవాలయంలోనికి పోలీసుల ప్రవేశం ఇంతవరకూ ఏనాడూ కనీవినీ ఎరుగనిదనీ, ప్రస్తుతం ప్రభుత్వం అక్కడ "ఒక ఆందోళనకరమైన పరిస్థితిని" సృష్టించిందనీ అన్నారు. ఆయినా అకాలీలు ప్రస్తుతం ఆందోళనను లేవదీయడానికై ఏలాటి పథకాన్నీ వేసుకోలేదని కూడా చెప్పారు.

విద్యుత్ రైలింజన్ల కొనుగోలు

టోకియోవార్త ఖండన

కలకత్తా, ఆగస్టు 19—18 విద్యుత్ రైలు యింజన్లు సరఫరా చేయవలసిందిగా భారత రైల్వేలు జపాన్‌లోని మూడు కంపెనీలను కోరినట్లు గత బుధవారం టోకియో నుండి వెలువడిన వార్త నిజంకాదని యిక్కడి విద్యుత్ రైల్వే వ్యవహారాల కార్యాలయం పేర్కొన్నది.

18 విద్యుత్ ఇంజన్లకోసం ప్రపంచం అంతటినుండి వచ్చిన టెండర్లు పరిశీలనలో ఉన్నట్లు రైల్వేల నిర్వహణ మండలి యింకా ఒక నిర్ణయానికి రాలేదని కార్యాలయం వారు ఒక ప్రకటనలో వివరించారు.

పాట్నాలో ఆదివజాతి సంఘ సమ్మేళనం

హైదరాబాదు, ఆగస్టు 20—రాబోవు నవంబరు మాసంలో పాట్నాలో భారతీయ ఆదివజాతి సంఘ సమ్మేళనాన్ని ఏర్పాటు చేయాలని నిన్న ఇక్కడ సమావేశమైన అఖిల భారత ఆదివజాతి సేవక్ సంఘ సమావేశంలో తీర్మానించుకున్నారు. ఈ సమావేశంలో గిరిజన జాతుల విచారణ మండలి నివేదికలోని సిఫార్సులను అమలుజరిపే విషయమై చర్చలు జరుపుతారు. నిన్నజరిగిన సమావేశానికి ఈ సంఘ అధ్యక్షుడు, మాజీ రాష్ట్రపతి అయిన డాక్టర్ రాజేంద్రప్రసాద్ అధ్యక్షత వహించారు.

ఈ సంస్థలో ప్రస్తుతం శాశ్వత సభ్యులుగా 18 మంది మాత్రమే వున్నారనీ, ఇంకా హెచ్చు మందిని చేర్పించే కార్యక్రమం త్వరలోనే ప్రారంభిస్తామనీ శ్రీ యు. యన్. ఢేబర్ అన్నారు. గిరిజన, ఆదివ జాతుల స్థితిగతులు, చరిత్ర తెలిసినవారు, ఈ జాతుల సంక్షేమంపట్ల ఆసక్తి గలవారందరూ శాశ్వత సభ్యులుగా చేరవచ్చునని శ్రీ ఢేబర్ అన్నారు.

కామన్వెల్తు ప్రధానుల సభకు సిరిమావో వెళ్లరు

కొలంబో, ఆగస్టు 19—లండన్‌లో వచ్చే నెల జరగబోయే కామన్వెల్తు ప్రధానుల సమావేశానికి సింహళ ప్రధాని శ్రీమతి సిరిమావో బండార నాయకే తాను హాజరు కావటంలేదని చెప్పారు. "నేను లేకున్నా కామన్వెల్తు ప్రధానుల సభ జరుగుతుంది—కాని నా ప్రజలకు నా ఉనికి ఇక్కడ అవసరం" అని వారు అన్నారు.

రూ 16 వేల దస్తావేజు పత్రాల మాయం

తిరువేంద్రంలో ఇద్దరి ఉద్యోగుల సస్పెన్షన్

తిరువేంద్రం, ఆగస్టు 18— గత జనవరి నెలలో రూ. 16 వేల విలువగల దస్తావేజు పత్రాలు (ఒక్కొక్కటీ ఒక రూపాయ చేసేవి) మాయమయినందున తిరువేంద్రంలోని కేంద్ర స్టాంప్‌డిపోకు చెందిన ఇద్దరు ఉద్యోగులను పరిశీలకోద్యోగి, స్టోరుకీపర్‌లను నిన్న మధ్యాహ్నం నుండి సస్పెండ్ చేస్తున్నట్లు కేరళ రెవిన్యూశాఖ ప్రకటించింది.

ఈ దస్తావేజు పత్రాలు మాయమైన కాలంలో ఈ డిపో ఆర్థిక శాఖ క్రింద ఉండిందనీ, గతమార్చిలో దీన్ని రెవిన్యూ శాఖ క్రిందికి మార్చారనీ, ప్రస్తుతం ఈ నేరాన్ని నేర పరిశోధక శాఖవారు దర్యాప్తు చేస్తున్నారనీ ఒక ఉద్యోగి చెప్పారు.

పడవ ప్రమాదంలో ముగ్గురి మున్క

గోరఖ్‌పూర్, ఆగస్టు 19—హోటేగండక్ ఉపనది శేఖావల్‌లో ఆగస్టు 15 వ ఒక పడవకు ప్రమాదం సంభవించగా ముగ్గురు మునిగిపోయారు. పడవలో మొత్తం 13 మంది ఉన్నారు. 10 మంది ఒడ్డుకు ఈదుకు రాగలిగారు.

యల్లమంచిలిలో 2 వేల మందికి ఉచితభోజనం

హైదరాబాదు, ఆగస్టు 16—యల్లమంచిలి గ్రామంలో స్వాతంత్ర్యదినోత్సవాల సందర్భంగా, తాలూకా ఆఫీసు ఆవరణంలో 2 వేలమందికి ఉచితంగా భోజనంపెట్టారు. ఈ కార్యక్రమానికు తహసిల్‌దారు శ్రీ పి. కేశవమూర్తి ఆధ్వర్యం వహించారు. ఈ సందర్భంలో తాలూకా ఆఫీసు ఆవరణంలో ఏర్పాటుచేసిన 'రత్నం షార్ప్స్'కు న్యాయవాది శ్రీ జి. శ్రీహరి ప్రారంభోత్సవం చేశారు. ఉదయం స్థానిక పాఠశాలల బాలబాలికలు జాతీయ పతాకాన్ని పురవీధులగుండా ఊరేగించారు.

చక్కెర రకాల నిర్ణయానికి అనుమతిఉన్న నిపుణులు

హాస్‌పేట్, ఆగస్టు 19—చక్కెర రకాలను నిర్ణయించడానికి ప్రభుత్వ అనుమతి ఉన్న నిపుణులను చక్కెర ఫ్యాక్టరీలలో నియమించాలని చక్కెర పరిశ్రమ అభివృద్ధి మండలి సిఫారసు చేసినది.

ఈ మండలి 14 వ సమావేశం నిన్న ఇక్కడ జరిగినది. చక్కెర పరిశ్రమ అభివృద్ధిని సమీక్షించారు. చెరుకులో చక్కెర పాలును పెంచడానికై పరిశోధనలు జరపాలని సూచించారు.

వివాహం

శ్రీ కాటూరి జగన్ మోహన్ కుమారుడు చిరంజీవి ప్రభాకర్‌కూ, శ్రీ వెంట్రప్రగడ వెంకటరామశర్మ కుమార్తె చి: సౌ: కనకదుర్గకూ ఆళ్వారు పేట (మద్రాసు) లో సోమవారం నాడు వివాహం జరిగింది.

* * * *

చిత్తూరు భాస్కరా ఎలెక్ట్రికల్స్ యజమాని శ్రీ కృష్ణమూర్తి చెట్టి సోదరుడు చి: రాఘవేంద్రకూ, కుంభకోణం శ్రీ టి. ఎస్. ముత్తుశామస్వామి చెట్టి కుమార్తె చి: సౌ: విమలకూ, కుంభకోణంలో సోమవారంనాడు వివాహం జరిగింది.

పాకిస్తాన్ విద్యాశాఖామంత్రి

రావల్పిండి, ఆగస్టు 18—అధ్యక్షుడు ఆయూబ్‌ఖాన్ విద్యా, ప్రచారశాఖలను ఆహార, వ్యవసాయశాఖమంత్రి శ్రీ అబ్దుల్‌ఖాదిర్ చౌదరికి అప్పగించారు. మంత్రివర్గంలోనికి 10 వ వ్యక్తిని చేర్చుకునే ఉద్దేశ్యంతో ఈశాఖను ఇంత వరకూ ఎవరికీ అప్పగించ లేదు. ఇంకా కొద్దికాలంవరకు కొత్తమంత్రిని ఎవరినీ చేర్చుకో కూడదని అధ్యక్షుడు భావించారు.

గుజరాత్‌లో గవర్నర్ సచార్ పర్యటన

జామ్‌నగర్, ఆగస్టు 19—గుజరాత్‌లో పర్యటిస్తున్న ఆంధ్రప్రదేశ్ గవర్నర్ శ్రీ భీమసేన్ సచార్ నిన్న ఇక్కడకు వచ్చారు. పశ్చిమ తీరంలో ప్రముఖ యాత్రాస్థలం ద్వారక్‌కు రైలులో నిన్ననే వెళ్ళారు. అక్కడినుంచి సోమనాథ్ దేవాలయానికీ, అహమ్మదాబాద్‌కూ, బరోడాకూ వెళ్తారు.

ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమీషన్

అడ్వర్‌టైజ్‌మెంటు నం. (8)

1962—63

APPOINTMENT TO THE POSTS IN THE MINISTERIAL SERVICE IN THE OFFICES OF THE AGENCY TRACTS IN THE EAST GODAVARI, WEST GODAVARI, SRIKAKULAM, VISAKHAPATNAM, ADILABAD, KARIMNAGAR, KHAMMAM, MAHBOOBNAGAR, NALGONDA AND WARANGAL DISTRICTS OF CANDIDATES BELONGING TO ABORIGINAL TRIBES IN THE ANDHRA AND SCHEDULED TRIBES IN TELANGANA AREAS.

ఆంధ్ర డిస్ట్రిక్టు ఏజన్సీ ప్రాంతాలలోని ఆదిమ తెగలనుండి, తెలంగాణా డిస్ట్రిక్టు ఏజన్సీ ప్రాంతాలలోని షెడ్యూల్డు తెగలనుండి పైన తెలిపిన ప్రకారం, దరఖాస్తులు కోరబడుతున్నవి. వ్రాత పరీక్షగాని, నోటి పరీక్షగాని లేకుండ రిక్రూటుమెంటు జరుగును.

2. స్త్రీలు కూడ దరఖాస్తులు పెట్టుకొనవచ్చును.

3. వయస్సు: 1—7—62 నాటికి, అభ్యర్థులు 18 సం. లు దాటి వుండవలెను అనగా 1—7—44 ముందు జన్మించి వుండవలెను.

(2) (ఏ) ముల్కీసర్టిఫికెట్టు లేని పక్షంలో 1—7—62 నాటికి వయస్సు 30 సం. మించి వుండకూడదు. అనగా 2—7—32 గాని, తరువాతగాని జన్మించి వుండవలెను.

(బి) ముల్కీసర్టిఫికెట్టు కలిగివున్న పక్షంలో 35 సం.లు దాటి వుండకూడదు. అనగా 2—7—1927 గాని, తరువాతగాని జన్మించి వుండవలెను.

నోటు: 1. కనీస సర్వసాధారణ విద్యార్హత కంటె హెచ్చుగా సర్వసాధారణ విద్యార్హత కలిగి వుండి, నియామకమునకు అన్యథా అర్హత కలిగి వున్నయెడల, నియామకమునకు నిర్ణయింపబడిన పై వయఃపరిమితి వర్తించదు.

(2) రెగ్యులర్‌గా స్టేట్ గవర్నమెంటు సర్వీసులో యిదివరకే నియమింపబడివున్న యెడల, స్టేటు గవర్నమెంటులో రెగ్యులర్ సర్వీసు చేసినంత కాలము, గరిష్ఠ వయఃపరిమితి నిర్ణయం నిమిత్తం, గరిష్ఠప్రమాణం మూడు సంవత్సరముల వరకు తమ వయస్సులో నుంచి మినహాయింపబడవచ్చును.

4. విద్యార్హత:

(ఏ) క్లార్కుగా నియామకమునకు, ఎస్. ఎస్. ఎల్. సి. గాని హెచ్. ఎస్. సి. గాని హెచ్. ఎస్. ఎల్. సి. పబ్లిక్ పరీక్షగాని లేదా హైయ్యర్ సెకండరీ, మల్టిపర్పస్ స్కూలులో 11 వ తరగతిగాని లేదా పై పరీక్షలకు సమానమైన పరీక్షగాని ప్యాసై ఒక్కొక్క సబ్జెక్టులో 20% కంటె తక్కువ మార్కులు సంపాదించి వుండకూడదు. ఈ అర్హతతోపాటు సెక్యూరిటీ డిపాజిట్టు చేయవలసిన ఉద్యోగమునకు దరఖాస్తు పెట్టుకొనువారు తగినంత సెక్యూరిటీ సొమ్ము డిపాజిట్టు చేయగలిగి వుండవలెను.

(బి) టైపిస్టులుగా నియామకమునకు: పై (ఏ) క్లాజులో తెలిపిన విద్యార్హతతోపాటు టైప్‌రైటింగులో గవర్నమెంటు టెక్నికల్ పరీక్షలో హైయ్యర్‌గ్రేడు ప్యాసై వుండవలెను. పై (ఏ) లో తెలిపిన విద్యార్హత లేనివారు కూడ అర్హులే. హైయ్యర్‌గ్రేడు అర్హతలుగల అభ్యర్థులు లభ్యముకానిచో, 1—1—1933 తరువాత జరిగిన పరీక్షలో లోయర్‌గ్రేడు ప్యాసైన అభ్యర్థులు రిక్రూటు చేసుకొనబడుదురు.

5. యుద్ధం సర్వీసు అభ్యర్థులు (ఐ.ఎన్.ఏ. వారుకూడ) మాజీ బర్మా గవర్నమెంటు ఉద్యోగులు, రక్షణశాఖ నుంచి డిశ్చార్జి అయిన సివిలియన్ ఉద్యోగులు, పైన తెలిపిన ఆదిమతెగలకు, షెడ్యూల్డు తెగలకు చెందినవారైనచో వారికి వయస్సులో కొంత సౌకర్యం చూపబడును. ఆర్మీ, నేవీ, ఎయిర్‌ఫోర్స్ నుండి డిమోబిలైజు చేయబడి పై ఆదిమతెగలకు, షెడ్యూల్డు తెగలకు చెందిన వారికి విద్యార్హతలోను, వయఃపరిమితిలోను కొంత సౌకర్యము చూపబడును.

6. దరఖాస్తులు కమీషన్ ఆఫీసులో 17—9—62 వరకు తీసుకొనబడును.

పూర్తివివరములు, దరఖాస్తుఫారము 'హైదరాబాద్—దక్కన్, ఆంధ్రప్రదేశ్ పబ్లిక్‌సర్వీస్ కమిషన్, సెక్రటరీ' నుంచి పొందవచ్చును. ఇందుకుగాను ఉద్యోగంపేరు తెలుపుతూ, లిఖితపూర్వకముగా రిక్వెజిషన్ పంపి, స్వంత అడ్రసు వ్రాసి, తగినంత పోస్టేజి అంటించిన కవరున్ను, ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమీషన్ సెక్రటరీకి చెల్లింపబడేటట్టు 50 న. పైసలకు ట్రెజరీ రశీదున్నూ, లేదా క్రాసుచేసిన ఇండియన్‌పోస్టల్ ఆర్డరున్నూ జతపరచి పంపవలెను. ట్రెజరీ రశీదు విషయంలో సదరు సొమ్ము గవర్నమెంటు ట్రెజరీలోగాని, రిజర్వుబ్యాంక్ ఆఫ్ ఇండియాలోగాని, ఆంధ్రప్రదేశ్‌గవర్నమెంట్ జమలో "XXI-Miscellaneous Departments-(a) Fee for Application form-Andhra Pradesh Public Service Commission." హెడ్ క్రింద చెల్లించవలెను.

ఆంధ్రప్రదేశ్ స్టేట్ వెలుపల ఏ ట్రెజరీలో అయినా సొమ్ము చెల్లించినచో చలాను పై భాగాను కుడిమూల బాగా కనపడేటట్టు ఎర్రసిరాతో "ఆంధ్రప్రదేశ్ స్టేట్" అనే మాటలు వ్రాయవలెను.

షరా:—పోస్టలుఆర్డర్లు లేదా ట్రెజరీరశీదుల బదులు కమీషన్ ఆఫీసులో మనీ ఆర్డర్లుగాని, నగదుగాని అంగీకరింపబడవు. స్టాంపు అంటించిన కవరున్ను, ట్రెజరీ రశీదున్నూ లేదా పోస్టల్ ఆర్డరున్నూ జతపరచకుండా పంపే రిక్వెజిషను గమనింపబడదు.

రేడియో

(బుధవారం, ఆగస్టు 22)

తెలుగులో వార్తలు:
ఉదయం 7; మధ్యాహ్నం 1-50
సాయంత్రం 7 గం

ఇంగ్లీషులో వార్తలు:
ఉదయం 8; మధ్యాహ్నం 1-30;
సాయంత్రం 9 గం.

హైదరాబాద్ (ఎ)

405.4 మీటర్లలో ఉదయం: 6—30 సుప్రభాత్, 6—35 భక్తిరంజని: కృష్ణలీలా తరంగిణి, 6—55 కార్యక్రమ వివరణ, 7—0 తె. వా., 7—15 సంగీత శిక్షణ, 7—30 లాల్‌గుడి జి. జయరామన్: వయొలిన్ పాల్ఘాట్ రఘు: మృదంగం, 8—00 ఆం. వా., 8—15 హిం. వా., 8—30 హిందూస్థానీ సంగీత శిక్షణ, మధ్యాహ్నం: 11—40 ఉన్నత పాఠశాలలకు, 12—10 ఉన్నత పాఠశాలలకు (ఉర్దూ), 12—30 కార్మికుల కార్యక్రమం, (విజయవాడ నుండి రిలే), 1—00 మహిళా సమాజం (స్త్రీల కార్యక్రమం), 1—30 డి. వి. పలుస్కర్: ఖయాల్, 1—50 తె. వా., 2—10 ఉ. వా., సాయంకాలం: 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 7—00 తె. వా., 7—15 ఆదాన్ ప్రదాన్ లీలాశుక కృత్ కృష్ణ కర్ణామృత్ ఉదాహరణాత్మక ప్రసంగము (హిందీ), 7—30 శ్రోతలు కోరిన పాటలు, 8—00 వెదకబోయిన తీగ నాటికారచన: తోట వెంకటాద్రి, 8—40 రాగరంజని: హిందోళం, సమర్పణ: పి. కుప్పుస్వామి, 9—00 ఆం. వా., 9—15 ఉ. వా., 9—45 సంగీత ప్రత్యేక కార్యక్రమం, (ఢిల్లీ నుండి రిలే), 11—15 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్ (బి)

60.12 మీటర్లలో మధ్యాహ్నం: 12—10 వి. సరస్వతి: వీణ, 2—00 ఎస్. ఎస్. శ్రీనివాసన్: వేణువు, సాయంకాలం: 6—15 గ్రామస్థుల కార్యక్రమం, 7—00 తె. వా, 7—15 గ్రామస్థుల కార్యక్రమం, 9—15 భక్తిసంగీతము, 11—15 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ:

357.1 మీటర్లలో ఉదయం: 6—30 శుభోదయం, 6—35 భక్తిరంజని (హైదరాబాదు నుండి రిలే), 6—55 ప్రసార తరంగిణి, 7—00 తె. వా., 7—15 సంగీత శిక్షణ, 7—30 హైదరాబాదు వలె, 8—00 ఆం. వా., 8—15 హిం. వా., మధ్యాహ్నం: 11—30 శాస్త్రీయగానము, 11—40 ఉన్నత పాఠశాలలకు (హైదరాబాదు నుండి రిలే), 12—10 వాద్య సంగీతము, 12—30 కార్మికుల కార్యక్రమం, 1—00 మహిళా సమాజం (హైదరాబాదు నుండి రిలే), 1—30 మణిమాల ఇతర ప్రాంత సంగీతం (ఒరిస్సా), 1—50 తె. వా, 2—00 వాతావరణ సూచన, సాయంకాలం: 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—15 గ్రామస్థుల కార్యక్రమం, 7—00 తె. వా., 7—15 గ్రామస్థుల కార్యక్రమం, 7—30 బొమ్మరిల్లు పాటలు వింజమూరి శివరామరావుగారి బాలగేయాలు, 7—40 విరామ సంగీతము, 7—45 లలిత సంగీతము పి. బి. శ్రీనివాస్ శాస్త్రి, 8—00 నాటిక (హైదరాబాదు నుండి రిలే), 8—30 ఎ. ఐ. ఆర్ వాద్యబృందము, 9—00 ఆం. వా, 9—15 లలిత సంగీతము. ఆర్. బాలసరస్వతి, 9—45 ఢిల్లీ నుండి రిలే, 11—15 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మద్రాసు (ఎ)

416.7 మీటర్లలో ఉదయం 6—45 మంగళగానం, 7—00 వాద్యసంగీతం 7—30 కె. ఎస్. నారాయణస్వామి వీణ, 8—00 మధురగీతం, మధ్యాహ్నం 1—30 గానమంజరి, 1—40 హిం వా, 1—50 వాతావరణ సూచన, గీతమంజరి, 2—10 ఉన్నత పాఠశాలలకు, సాయంకాలం 5—30 ఎ. ముత్తయ్య. వీణ, 7—45 వేణ్ణయల్ అముదం సంగీత రూపకము (తిరుచ్చి నుండి రిలే), 8—00 రుక్మిణీ కల్యాణం సంగీత రూపకము నిర్వహణ ఎస్ శ్రీనివాసరావు, 9—00 చిదంబరం ఎస్. రాజారామన్, 9—30 క్షేత్రయ్య పదాలు: టి బృంద, టి. ముక్త, 9—45 సంగీత ప్రత్యేక కార్యక్రమం, 11—15 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మద్రాసు (బి)

211.3 మీటర్లలో ఉదయం: 7—00 తె. వా., 7—15 వాద్యగోష్ఠి, 8—00 ఆం. వా., మధ్యాహ్నం: 1—00 కదంబం, 1—30 ఆం. వా., 1—40 గీతమంజరి, 1—50 తె. వా., 2—00 మధురగీతం, సాయంకాలం: 5—30 పాశ్చాత్య సంగీతం, 5—50 స్థానిక ప్రకటనలు, వాణిజ్య వార్తలు (ఆంగ్లము), 6—00 ఆం. వా., 6—20 కదంబం, 7—00 తె. వా., 7—15 బృందగానం, 7—30 సైంధవి: రాగవిళక్కం: ఎస్. రామనాథన్, 7—45 మన ప్రణాళికా సమస్యలు: ఎగుమతి వ్యాపారం ప్రసంగము, జె. వి. సోమయాజులు, 8—00 వెదకబోయిన తీగ నాటిక (హైదరాబాదు నుండి రిలే), 8—30 నేదునూరి కృష్ణమూర్తి, 9—00 ఆం. వా., 9—25 వాద్యసంగీతం, 9—45 పాశ్చాత్య సంగీతము, 10—30 ప్రసార సమాప్తి.

మద్రాసు (సి)

193.5 మీటర్లలో వివిధభారతి (రిలే).

లండన్ ఆసుపత్రిలో 'విజ్జీ'కి శస్త్రచికిత్స

లండన్, ఆగస్టు 19— వైద్యం కోసం ఇక్కడకు వచ్చిన పార్లమెంటు సభ్యుడు, క్రికెట్ ఆటగాడు విజయనగరం మహరాజ్ కుమార్ విజయ ('విజ్జీ') నిన్న ఆసుపత్రిలో చేరారు. శస్త్ర చికిత్స జరుగవచ్చును.

మాస్కోలో యువకులు ఆండ్రియన్ నికొలయేవ్, పావెల్ పొపొవిచ్‌లు రోదసీ యాత్రలు ముగించుకొని వచ్చారని వినగానే గత బుధవారం కోలాహలంగా వారి ఫొటోలను ఊరేగిస్తూ ఉత్సవం జరిపారు

సోవియట్ రోదసీయాత్రికులు, మేజర్ ఆండ్రియన్ నికొలయేవ్, లెఫ్టినెంటు కర్నల్ పావెల్ పొపొవిచ్, మేజర్ యూరి గగారిన్, మేజర్ ఘెర్మన్ తితోవ్ గాలిగుమ్మటాలలో ఉరకటానికి సిద్ధంగా శిక్షణ పొందుతున్న దృశ్యం

దేశంలో వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి

కేంద్ర పథకాల ద్వారా రు. 264 కోట్లు కేటాయింపు

ఢిల్లీ, ఆగస్టు 19—దేశంలోని వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి కేంద్రం ప్రతిపాదించిన అనేక పథకాల ద్వారా ప్రణాళికా సంఘం మొత్తం రు. 264 కోట్లు కేటాయించినట్లు కొత్తగా ఇప్పుడు లభ్యమైన వివరాల ద్వారా తెలుస్తున్నది.

కేంద్రం ప్రతిపాదించిన పథకాలు, గిరిజన ప్రాంతాలతో సహా వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వాలు స్వయంగా సాగించే కృషికి అనుబంధంగా ఉంటాయని వివరించారు. ఈ అదనపు కేటాయింపులు రాష్ట్ర ప్రణాళికలోని పరిమితులపై అదనంగా లభించేవి.

వెనుకబడిన ప్రాంతాలకు లాభదాయకంగా కేంద్రం ప్రతిపాదించిన కొత్త పథకం చిన్నచిన్న నీటి పారుదల వసతులు భూసార రక్షణకు సంబంధించినది. ఇందు నిమిత్తం రాష్ట్రాలకు అదనంగా రు. 50 కోట్లు యివ్వడానికి కేంద్ర ఆహారవ్యవసాయశాఖ ప్రణాళికా సంఘం అంగీకరించినట్లు తెలుస్తున్నది.

వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి కేంద్రం ప్రతిపాదించిన ముఖ్య పథకం వివరాలను ప్రణాళికా సంఘ సభ్యుడు శ్రీ శ్రీమన్నారాయణ్ 'యోజన' పత్రిక యిటీవల సంచికలో వివరించారు.

వాటిలో కొన్ని ముఖ్య అంశాలు యివి: మూడో ప్రణాళిక ఆఖరుకు గ్రామీణ నిర్మాణ ప్రయోగాత్మక పథకాల సంఖ్య 3 వేలకు పెరగవచ్చు. ఇందునిమిత్తం రు. 150 కోట్లు ప్రత్యేకించారు. గ్రామీణ పరిశ్రమల అభివృద్ధికి ప్రణాళికా సంఘం వరుసగా 46 పథకాలను సూచిస్తూ వాటి స్థాపనకు ప్రతి రాష్ట్రం 2 నుండి 4 ప్రాంతాలు ఎన్నుకోవాలని కోరారు. కొన్ని ప్రాంతాలు గిరిజనాభివృద్ధి బ్లాకులకు చెంది ఉండాలని కూడా చెప్పారు. ఈ పథకాలకు రు. 15 కోట్లు కేటాయించినట్లు తెలుస్తున్నది.

గ్రామాలలో మంచినీటి వసతులకోసం కేంద్రంలో రు. 35 కోట్లు ప్రత్యేకించి ఉంచారు. మంచినీటి వసతులు అవసరమైన ప్రాంతాలను సర్వే చేయవలసిందిగా రాష్ట్రాలను కోరారు. తర్వాత అవసరాలను బట్టి డబ్బు పంపకం చేస్తారు.

భూ వసతిలేని కార్మికుల సహాయం కోసం రు. 8 కోట్లు ప్రత్యేకించారు. ప్రయోగాత్మక పథకాల క్రింది ప్రాంతాలు గాక యితరచోట్ల సహకార వ్యవసాయ క్షేత్రాల నిమిత్తం రు. 6 కోట్లు లభిస్తుంది.

వియన్నా, ఆగస్టు 20—హంగేరి కమ్యూనిస్టుపార్టీ కేంద్ర సంఘం కారోలీ కిస్‌ను పార్టీ అధిష్ఠానవర్గం నుంచి తొలగించింది. 1956లో హంగేరి విప్లవంలో అక్రమ ప్రవర్తనకు బాధ్యతను శ్రీ కిస్ అంగీకరించారనే కారణాన ఈ చర్య తీసుకొన్నట్లు ప్రకటన జరిగింది.

ముడిఇనుము ఎగుమతులు

పెంచడానికి వ్యాపారమండలి సిఫారసు

ఢిల్లీ, ఆగస్టు 19—ప్రస్తుతం ఏటా 100 నుండి 110 లక్షల టన్నులవరకు ఎగుమతి చేస్తున్న ముడి ఇనుము ఖనిజాన్ని వచ్చే కొన్ని ఏండ్లలో 250 లక్షల టన్నులకు హెచ్చించే నిమిత్తం వ్యాపార మండలి నిన్న అనేక చర్యలు సిఫారసు చేసింది. ఆధునిక పద్ధతులలో గనుల త్రవ్వకం, రేవులు రవాణా సౌకర్యాల అభివృద్ధి ఈ సిఫారసులలో ముఖ్యమైనవి.

భారతదేశంలో ముడి ఇనుము ఖనిజం పుష్కలంగా లభించడంవల్ల ఆ ఖనిజాన్ని ఎక్కువగా ఎగుమతి చేయడం ద్వారా విలువ అయిన విదేశీ మారక ద్రవ్యం సంపాదించవచ్చు.

వ్యాపార మండలి మూడో సమావేశం నిన్న అంతర్జాతీయ వ్యాపార శాఖ మంత్రి శ్రీ మనూభాయ్‌షా అధ్యక్షత క్రింద జరిగింది.

వ్యాపార వ్యవహారాలు ప్రదర్శనల భారతీయ మండలి పేరిట ఒక లాంఛనప్రాయ సంస్థను నెలకొల్పడానికి, 4 లేదా 5 ప్రాంతీయ విదేశీ వ్యాపార కార్యాలయాలు నెలకొల్పడానికి యీ సమావేశంలో ఆమోదించారు.

ముడి ఖనిజాల ఎగుమతి హెచ్చింపు కోసం మద్రాసు మంగుళూరు, విశాఖపట్నం, మార్మగోవా ప్రదీప్ రేవుల అభివృద్ధి చేయాలని సూచించారు.

ముడి ఇనుము ఖనిజంతోపాటు దుక్క ఇనుము, ఉక్కు, ఉక్కు వస్తువులు మొదలగు వాటి ఎగుమతికి కూడా చర్యలు తీసుకోవాలని మండలి భావించింది

అఖిల భారత స్థాయిలో రాష్ట్రాలలో ఎగుమతి దారుల ప్రత్యేక సంఘాలు ఉండాలని కూడా అభిప్రాయ పడినారు.

దేశరక్షణకు ప్రజల సహకారం

నౌకా దళాధిపతి విజ్ఞప్తి

కలకత్తా, ఆగస్టు 19—దేశ రక్షణ భారం సాయుధ దళాలకు మాత్రమే పరిమితం కాదని ప్రతి పౌరుడూ కూడా సహకరించవలసి ఉన్నదని నౌకా దళాధిపతి వైస్ ఎడ్మిరల్ బి. ఎస్. సోమన్ అన్నారు.

రోటరీ క్లబ్‌లోని విందు సమావేశంలో మాట్లాడుతూ రక్షణశాఖకు అవసరమైన సరంజామాను వర్తక రంగంలో కూడా తయారుచేసే అవకాశాలు ఉన్నాయని శ్రీ సోమన్ తెలిపారు. ఈ ఆధునిక కాలంలో రక్షణశాఖ పరిస్థితులను వివరిస్తూ, భారతదేశం ఒక సంవత్సరపు బడ్జెట్ అంత ధనాన్ని అమెరికా కేవలం రక్షణ ఏర్పాట్లకు ఖర్చు చేసినదని తెలిపారు.

19 మంది నాగాదుండగుల అరెస్టు

షిల్లాంగ్, ఆగస్టు 18—ఈ నెల మొదటి వారంలో కోహిమావద్ద ఇద్దరు నాగా దుండగుల నాయకులు స్వాధీన మయ్యారని అధికార వర్గాల ద్వారా తెలిసింది.

ఒంకేస్ రంగ్మా, కువారి లోనియోరంగ్మా అనే పేర్లు గల వీరు చోసిన్యో అనే గ్రామంలో అధ్యక్షులుగా చెలామణి అవుతూ ఉండినారని తెలుస్తోంది. వీరేకాకుండా ఈ నెల మొదటి వారంలో నాగా ప్రాంతంలోని వివిధ ప్రదేశాలలో మొత్తం 17 మంది నాగా దుండగులు అరెస్టు అయ్యారనీ, కొన్ని ఆయుధాలూ, కొంత మందుగుండు సామగ్రి కూడా స్వాధీనమయిందనీ తెలుస్తోంది.

విద్యా కార్యక్రమాలకు ప్రజాసంస్థల డబ్బు

శ్రీ ఖోస్లా వివరణ

మద్రాసు, ఆగస్టు 18—ప్రజాహిత సంస్థల ఆధీనం క్రింది నిధులను విద్యా కార్యక్రమాల అమలుకోసం మళ్లించేందుకుగల అవకాశాలను అంచనా వేసే నిమిత్తం దర్యాప్తు సాగుతున్నట్లు ప్రణాళికా సంఘంలో విద్యా వ్యవహారాలకు సంబంధించిన సభ్యుడు శ్రీ ఎ. యన్. ఖోస్లా నేడు యిక్కడ చెప్పారు.

ఈ విషయంలో బ్రహ్మాండమైన అవకాశాలు ఉన్నట్లు శ్రీ ఖోస్లా పత్రికా ప్రతినిధుల సమావేశంలో చెప్పారు.

మూడో ప్రణాళికలో విద్యా రంగానికి నిర్ణయించిన రు. 520 కోట్ల కార్యక్రమాన్ని సాధించగలమని విశ్వసిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమానికి ప్రథమంగా రు. 400 కోట్లకు కొంత ఎక్కువగా కేటాయించారు.

ప్రతి ఏ కొత్త మార్గాలలో లేదా యితర రంగాలలో నిధులు ద్వారా విద్యా కార్యక్రమాలకు సరిపోయే డబ్బు సమకూర్చగలమని ఆశిస్తున్నట్లు చెప్పారు. బహుకొద్ది రాష్ట్రాలలో తప్ప విద్యా విషయమై లక్ష్య సాధనలో లోపాలు లేవని అన్నారు.

ఏ రాష్ట్రం అయినా త్వరితంగా కార్యక్రమాలు అమలు జరుపదలచినప్పుడు స్వయంగా డబ్బు వసతులు సమకూర్చుకో గలిగే ఎడల కేంద్రం అడ్డు రాదని, వసతులను బట్టి వీలున్న ఎడల సహాయం కూడా చేస్తుందని వివరించారు. ఉపాధ్యాయుల జీతాల హెచ్చింపుకు నాటికి 50 పాళ్ళు ఖర్చు భరించేందుకు కేంద్రంసహాయం చేస్తున్నట్లు యీ సందర్భంలో పేర్కొన్నారు.

విద్యార్థులలో కాయకష్టం పట్ల గౌరవం సృష్టించవలసిన అవసరాన్ని గూర్చి నొక్కిచెబుతూ అన్నిదశల విద్యలో క్రమక్రమంగా శ్రమ కాయకష్టం భాగాలుగా ప్రవేశపెట్టుతున్నట్లు చెప్పారు.

వస్తువుల ధరల్లో ఒకనయాపైసా వృద్ధి

సిర్సిపట్టణం హోటళ్ల మూసివేతకు దారితీసింది

సిర్సి, ఆగస్టు 18—ఉత్తర కెనరా జిల్లాలోని సిర్సి పట్టణంలోని హోటళ్లలో సరఫరాచేసే వస్తువులపై ఒక నయాపైసా పెంచడం వల్ల ఒక వ్యతిరేకోద్యమం బయలుదేరి, పట్టణంలోని హోటళ్లన్నిటినీ మూసివేయవలసి వచ్చింది.

ఆందోళనా కారుల నుండి ఇక్కట్లు వస్తాయన్న భయంతో మూడు రోజుల క్రితం మూసివేసిన హోటళ్లను నిన్న కూడా తెరవలేదు.

భావే పరిష్కరించిన ఖురాన్‌పై నిషేధం

తూర్పు పాకిస్తాన్ ప్రభుత్వం ప్రకటన

కరాచీ, ఆగస్టు 18—ఆచార్య వినోబా భావే పరిష్కరించిన ఖురాన్ ప్రతులను తూర్పు పాకిస్తాన్‌లో ఎవరైనా అమ్మినా, ప్రచారం చేసినా రాష్ట్ర ప్రభుత్వం చర్య తీసుకొంటుందని పశ్చిమ పాకిస్తాన్ గవర్నర్ మాలిక్ అమీర్ మహమ్మద్ ఖాన్ నిన్న ఇక్కడ చెప్పారు. గవర్నర్ లాహోర్ నుంచి నిన్న ఇక్కడకు తిరిగివచ్చారు. ఆచార్య భావే తూర్పు పాకిస్తాన్‌లో పర్యటించడం కేంద్ర ప్రభుత్వానికి, తూర్పు పాకిస్తాన్ ప్రభుత్వానికి సంబంధించిన విషయమని వారు చెప్పారు. పశ్చిమ పాకిస్తాన్‌లో "అభ్యంతరకరమైన పుస్తకాల" ప్రచారం జరగకుండా నిరోధించడానికై సరిహద్దులవద్ద గట్టి చర్యలు తీసుకోవాలని తాను కేంద్రానికి సూచించనున్నానని వారు చెప్పారు.

ఆచార్య భావే తూర్పు పాకిస్తాన్‌లో పర్యటించడంపట్ల పాకిస్తాన్ పెక్కు పత్రికలు, వ్యక్తులు అభ్యంతరం చెబుతున్నారు. వారి పాదయాత్ర పాకిస్తాన్ ముస్లిములను రెచ్చగొట్టగలదని వారు ఆక్షేపిస్తున్నారు.

జాతీయసమైక్యత

అనధికార స్థాయిలో కాంగ్రెస్ కార్యక్రమం

ఢిల్లీ, ఆగస్టు 19—జాతీయ సమైక్యతపై ప్రభుత్వ పథకానికి మద్దతుగా అనధికార స్థాయిలో అమలు జరిపేనిమిత్తం కాంగ్రెస్ జాతీయ సమైక్యతా సంఘం నిన్న 5 అంశాల కార్యక్రమాన్ని ఆమోదించింది.

శ్రీమతి ఇందిరా గాంధి యీ సంఘానికి అధ్యక్షురాలు.

ఆ కార్యక్రమంలోని ప్రధాన అంశాలు యివి: అంతర్రాష్ట్రీయ సంగీత నృత్య నాటక ఉత్సవాల ఏర్పాటు, ఉత్తర భారతదేశంలో తమిళ భాషా బోధనకు అవసరమైన ఎడల యితర దక్షిణాది భాషల బోధనకు తరగతుల ఏర్పాటు, పిల్లలకోసం చౌక ధరలకు చిన్న చిన్న కథల ప్రచురణ, జాతీయ చరిత్ర ముఖ్యంగా స్వాతంత్ర్య పోరాటంపై గ్రంథాల ప్రచురణ, సమైక్యతా సంఘ కృషి నిమిత్తం కాంగ్రెస్‌చే రాష్ట్రాలలో శాఖలు ఢిల్లీలో ప్రత్యేక కార్యాలయం ఏర్పాటు, సామూహిక స్థాయిలో జాతీయ సమైక్యతా శపథ ఉద్యమ నిర్వహణ, యీ ఉద్యమాన్ని అంగీకరింపవలసిందిగా ప్రభుత్వ శాఖలకు నచ్చ చెప్పడం.

కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ కె. కె. షా సమావేశం చివర విలేఖరులతో మాట్లాడుతూ యీ కార్యక్రమంక్రింద అఖిల భారత కాంగ్రెస్ సంఘం పుస్తక ప్రచురణను చేపట్టి అర్హులైన రచయితలకు తగినంత ప్రతిఫలం యిస్తుందని చెప్పారు.

విదేశాలలో అమెరికా కరెన్సీ

బంగారం హామీ మారకం హామీలు ఉండవట

వాషింగ్టన్, ఆగస్టు 18—విదేశాలలో అమెరికా కరెన్సీ (డాలర్లు) నిలువలకు బంగారం హామీ కానీ, మారకం రేటు హామీకానీ ఉండే అవకాశాలు లేవని అమెరికా కోశాగార మంత్రి శ్రీ డగ్లస్ డిలన్ స్పష్టం చేశారు.

అమెరికా కరెన్సీపై వట్టా వ్యాపారంచేసే వారివల్ల బెడద లేకుండా యూరప్ నిపుణులు కొందరు ఈ సూచన చేశారు. ఈ కారణం వల్లనే బ్రిటన్ కూడా పౌన్లకు బంగారం హామీని ఇవ్వడం లేదని మంత్రి తెలిపారు.

అమెరికానుండి వచ్చే గోధుమపిండిలో విషం

ఉన్నదని ప్రజలకు అస్సాం ప్రభుత్వం హెచ్చరిక

షిల్లాంగ్, ఆగస్టు 18—అమెరికా వారు విరాళంగా పంపిన గోధుమపిండిని, ఉచితంగా లభించినా, మార్కెట్టులో ధరకు విక్కినా దానిని రసాయనికమైన పరీక్షకు పెట్టనిదే ఉపయోగించుకొనవద్దని అస్సాం ప్రభుత్వం నిన్న ఒక ప్రకటన ద్వారా అస్సాం ప్రజలను కోరింది.

క్రితంలో ఒక క్రైస్తవ పాఠశాలకు చెందిన 193 మంది విద్యార్థులలో 13 మంది ఈ గోధుమ పిండిని తినడం వల్ల మరణించారు. అప్పుడు ఈ పిండిని పరీక్షచేయగా ఇందులో విషప్రాయమైన పదార్థం ఏదో కలిసి ఉన్నట్లు తేలింది.

గ్రీసుదేశానికి భారత పురాతత్వ శాఖోద్యోగులు

ఢిల్లీ, ఆగస్టు 18— అయిదు నెలలకాలం గ్రీసులో పురావస్తు పరిశోధనలకుగాను గ్రీసు ప్రభుత్వానికి సహాయపడే నిమిత్తం ఇద్దరు భారతీయులు అక్కడికి వెళ్ళనున్నారు.

భారత పురావస్తు పరిశోధన శాఖలో సహాయ పురావస్తు పరిశోధనోద్యోగులుగా ఉన్న శ్రీ ఎం. కె. ధవళికర్, శ్రీ బి. ఏ. టాండన్‌లు గ్రీసులో ఉండగా ఏథెన్స్ నగరంలోని పురాతన వస్తువులను కూడా పరిశీలిస్తారు. వీరిద్దరిని భారత ప్రభుత్వం గ్రీసు ప్రభుత్వానికి అయిదు నెలల కాలం అప్పుగా పంపిస్తున్నది.

పారిస్‌లో అమెరికా రాయబారి సమస్య

వాషింగ్టన్, ఆగస్టు 18—పారిస్‌లో అమెరికా రాయబారిగా శ్రీ ఛార్లెస్ బొహ్లెన్‌ను నియమించడానికి సెనేట్ ఏకగ్రీవంగా ఆమోదించాలన్న ప్రతిపాదన సెనేట్ సభ్యుడు స్ట్రామ్ థర్మొండ్ (డెమొక్రాట్) అభ్యంతరంవల్ల వీగిపోయినది.

నాగా నాయకునిపై బ్రిటన్‌లో ప్రవేశానికి ఆంక్ష

లండన్, ఆగస్టు 20—నాగా నాయకుడు ఫిజో, మరి పలుగురు నాగాలతో బ్రిటన్‌లోనికి ప్రవేశించబోగా దేశీయాంగశాఖ అధికారులు నిన్న అభ్యంతరపరిచారు. అవసరమయిన పత్రాలు వారి వద్ద లేకపోవడమే కారణమని వారు చెప్పారు.

ఈ పలుగురు నాగాలూ పాకిస్తాన్‌లో ఉంటున్నారు. త్వరలో న్యూయార్కు వెళ్లబోతున్న శ్రీ ఫిజోను కలుసుకోవడానికి వీరు బయలుదేరారు.

వారిని బ్రిటన్‌లోనికి రానివ్వడానికి అనుమతి పత్రాలను సిద్ధంచేయుడానికి మాజీ బ్రిటన్ మిషనరీ శ్రీ జార్జి పాటర్‌సన్ ప్రయత్నాలు విఫలమయాయి. అయితే వారు బ్రిటన్ పౌరులనిగాని, ఇదివరకటి బ్రిటన్ పాలిత ప్రాంతాల పౌరులని గాని నిరూపించుకొని, పాకిస్తాన్‌కు తిరిగి చేరే అనుమతి పత్రాలను కూడా చూపినప్పుడే వారిని బ్రిటన్‌లోనికి రానివ్వగలరని ఉద్యోగులు చెప్పారట.

ఈ అభ్యంతరం వినగానే వారి అనుకూలురు బ్రిటిష్ ఎటార్నీ జనరల్‌పైన ఈ నాగాల తరపున దావా వేశారు. వారు భారతీయ పౌరులని, లేదా పౌరసత్వం లేని బ్రిటన్ పౌరులని తెలుపుతూ ప్రకటన జరగాలని వీరు ఈ దావా దరఖాస్తులో చెప్పారు. వారు పై రెంటికీ సంబంధించినవారని అంగీకరిస్తే బ్రిటన్‌లోనికి వారిని తప్పక రానివ్వాలని కూడా పేర్కొన్నారు.

ఉత్తర కటాంగాలో కటాంగా దళాలసంఖ్య

నానాటికి పెరుగుతున్నట్లు సమితి ప్రతినిధి ప్రకటన

లియోపోల్డ్‌విల్, ఆగస్టు 20— ఉత్తర కటాంగాలో కటాంగా కేంద్ర కాంగో ప్రభుత్వ దళాల మధ్య యుద్ధం జరిగే ప్రాంతానికి కటాంగా దళాలు ఇంకా వచ్చి చేరినట్లు సమితి ప్రతినిధి నిన్న చెప్పారు.

ఆగస్టు 12, 15 తేదీల మధ్య మూడు రైళ్లలో కటాంగా దళాలు సామగ్రి నైరుతి కటాంగలోనికి కొంగోనుంచి కామినాకు వెళ్లినట్లు, వాటిని త్వరలోనే దళాలు యుద్ధంలో స్వాధీనం చేసుకొన్నట్లు సమితి ప్రతినిధి చెప్పారు.

ఆగస్టు 15 న పోలీసుల దళాలు వచ్చి పశ్చిమ ప్రాంతంలో 150 మైళ్ల మేరకు వ్యాపించి నిలబడ్డారు. అయితే రెండూ దళాలు చాలా సైనిక సామగ్రి నష్టపోయాయి.

ఈలోగా కాంగో దళాల అధిపతి జనరల్ మొబుటో యుద్ధం జరిగే ప్రాంతాన్ని పరిశీలించి ఇక్కడికి తిరిగి వచ్చారు. కటాంగా దాడులు ఆగిపోయినట్లు ఆయన చెప్పారు.

సంగ్రహ ప్రకటనలు

ఏజెంట్లు కావలెను

ఆకర్షణీయమైన డిజైనులలో మా ఆఫ్‌సెట్ క్యాలండర్లకు ఆర్డర్లు బుక్ చేయుటకు ఏజంట్లు కావలెను. మంచి కమీషను. వివరాలకు వ్రాయండి:
AJANTA ART CALENDAR MFG. CO
Post Box No. 255, MADRAS-1

వేలము ప్రకటన

బెడ్‌ఫోర్డు 5 టన్నుల లారీ 1960 మోడలు పెర్కిన్స్ డీసెల్ ఇంజన్‌తోసహా మంచి కండిషన్‌లో గలది. 26—8—62 పగలు 10—15 గంటలకు 3/18, ఘౌంటురోడ్డు—ముర్రేన్—మద్రాసు—1

టెండరు

ఒకసారి వాడిన పంచదార గోనె సంచులు ("ఏ" ట్విల్స్) 1,38,732 కొనుటకు సీల్డు టెండర్లు ప్యారీ అండ్ కంపెనీ లిమిటెడ్ విశాఖపట్నం వారికి 31—8—1962 తేదీలోగా చేరవలెను

టెండర్లు పూర్తి మొత్తం గ్రాస్లలు కొనుటకు టెండర్లు ఎంపికచేయవచ్చును. కానీ 50,000 బస్తాలకు తక్కువ టెండరు అంగీకరించబడదు

టెండర్లు 100 బస్తాల చొప్పున రేటు తెలియపరుస్తూ రు 1000—0—0 లు ధరావత్తు నిమిత్తం విశాఖపట్నం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మీద, ప్యారీ అండ్ కంపెనీ లిమిటెడ్ విశాఖపట్నం వారిపేర డ్రాఫ్టులో పంపవలెను

ఖాయమైన టెండరుదారు, ఖాయమైన 48 గంటలలోగా పూర్తి ఖరీదు చెల్లించి, సదరు గోనె సంచులు 7 రోజులలోగా మా గోడవునుల వద్ద డెలివరీ తీసుకొనవలెను. కట్టిన ధరావతు సొమ్ము అటుపైని ఇవ్వబడును.

ఖాయమైన టెండరుదారు పూర్తి సొమ్ము చెల్లించునపుడు అదనముగా 3 శాతం సేల్సు టాక్సు కూడా చెల్లించి, సదరు సంచులు డెలివరీ తీసుకొనవలెను.

పై విధముగా సొమ్ము చెల్లించి, నిర్ణీతకాలములోగా సంచులు డెలివరీ తీసుకొనని యెడల, లేక 10-9-1962 తేదీలోగా ఖాయమైన టెండరుదారు తన టెండరు ఉపసంహరించుకొనని ఎడల ధరావతు సొమ్ము "వర్‌ఫీట్" చేయబడును. సొమ్ము ఎంతమాత్రము వాపసు ఇవ్వబడదు.

గోనెసంచుల కండిషను గురించి ఏ విధమైన కంప్లైంటు అంగీకరించబడదు.

ఏ విధమైన కారణము చూపకయే కంపెనీ వారు టెండర్లు అంగీకరించుటకు లేక అంగీకరించక పోవుటయొక్క హక్కు కలిగియున్నారు.

ప్యారీ అండ్ కంపెనీ లిమిటెడ్,
విశాఖపట్నం.

టెండరు నోటీసు

గుంటూరుజిల్లా, బాపట్ల తాలూకా జాగర్లమూడి గ్రామములో వేంచేసియుండే శ్రీ వీరభద్రస్వామి, శ్రీ వేణుగోపాలస్వామి, శ్రీ చెన్నకేశవస్వామివార్ల దేవస్థానములలో ఇత్తడి భృంగి, గరుత్మంత, ఆంజనేయ వాహనములు పంచలోహపు చండీశ్వర, చక్రపెరుమాళ్ళ విగ్రహములు పై మూడు వాహనములకు ఆడుగుబల్లలు తయారుచేయుటకు టెండర్లు 1—9—62 తేదీలోగా తీసుకొని అదేరోజున సాయంత్రము గం. 4 లకు ధర్మకర్తల సమక్షములో తెరువబడును. పూర్తి వివరములు దేవస్థానముల ఆఫీసుకు వ్రాసి తెలుసుకొనవచ్చును.

బి. వెంకటేశ్వర్లు,
ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, జాగర్లమూడి.

పుస్తకములు

How to speak & write correctly. 240 పేజీలు (ఇంగ్లీషు) రు. 2—50. పోస్టు ద్వారా రు. 3—30 A. S. MONEY, & CO. (P) 14, Sambier St. Madras-1.

కావలెను

బెజవాడలో ఒక సంస్థను నిర్వహించటానికి ఒక రేడియో ఎలెక్ట్రీషియన్ కావలెను. వ్యక్తిత్వం, సాంకేతిక సామర్థ్యం అవసరం. వ్రాయండి—బాక్సు 240 ఎం. ఆంధ్రప్రభ, మద్రాసు —2.

ఆస్తి వేలం

విలువైన పెద్ద ఉక్కు కట్టడం, కర్మాగార భవనాలు, బొటహౌస్‌లు, బావి, ఎలెక్ట్రిక్ పవర్ హౌస్, నాలుగు ఎకరాల స్థలం, చిత్తూరు బయట బెంగుళూరు రోడ్డులో, మోటార్‌వర్క్ షాప్సుకు అనువు. సినిమా థియేటర్, పెట్రోల్‌పంప్, ఫ్యాక్టరీ, వ్యాపారం 2 లక్షల విలువ— ఇందిరా కంపెనీ (హైకోర్టు ఆక్షనర్స్), మద్రాసు—3 వారు స్థలం వద్దనే ఆదివారం 26 ఉదయం 11 గంటలకు వేలం వేస్తారు.

అద్దెకు

ఆయిలు మిల్లు అద్దెకు

తణుకు — తాడేపల్లిగూడెం మెయిన్ రోడ్డుచేరి పైదుర్రు రోడ్డువద్ద వుండి, కాలువకు, రైలు స్టేషనుకు చేరియున్న మా తాలూకా శ్రీ వెంకటరామలింగేశ్వర ఆయిల్ మిల్లు 1 అక్టోబరు 1962 నుండి అద్దెకు యివ్వబడును. డీసెంట్రిగేటరు, డీకార్టికేటరు, గోడౌన్సు కలవు.

దేవరకొండ చిన అన్నప్ప,
తణుకు, ఆంధ్రప్రదేశ్.

కావలెను

పేరొందిన మా భవానీ జంపకానాలకు, దుప్పట్లకు ఆర్డర్లు సంపాదించే నిమిత్తం కమీషన్ ఏజెంట్లు కావలెను. వివరములకు:
Sree Madhayya Carpet Works,
Bhavani P.O., (via) Erode.

అమ్మకము

స్టాండర్డు వాన్‌గార్డు 1951 మోడల్ రిజిష్టర్డు 1952, ఇంతవరకు 50,400 మైళ్ళు నడిచింది. మంచి స్థితిలో ఉన్నది, అమ్మబడును. వివరములకు:
J. & J. DeChane, Next to Sagar Talkies, Troop Bazar, Hyderabad—Phone No. 5298.

కావలెను

చీరాల కో-ఆపరేటివ్ స్పిన్నింగ్ మిల్సు లిమిటెడ్, చీరాల, గుంటూరుజిల్లా (ఆంధ్రప్రదేశ్).

బ్లోరూం కం కార్డింగ్ ఫిట్టర్, స్పీడ్ ఫ్రేం ఫిట్టర్, రింగ్‌ఫ్రేం ఫిటర్, మేస్త్రీలు, టెంటర్లు, సైడర్లు ఉద్యోగములకు దరఖాస్తులు కోరబడుచున్నవి. ఫిటర్లు, మేస్త్రీల ఉద్యోగములకు అభ్యర్థులు పైన్‌కౌంటు స్పిన్నింగ్ మిల్లులో కనీసము 10 సం.ల అనుభవము, సైడర్లు, టెంటర్లు కనీసము 3 సం.ల అనుభవము కలిగి వుండవలెను. వయస్సు, అర్హతలు, అనుభవము కావలసిన కనీస జీతం తెలుపుతూ యోగ్యతాపత్రముల కాపీలతో దరఖాస్తులు దిగువ సంతకందారుకు 15—9—'62 లోగా చేరునట్లు పంపవలెను. అభ్యర్థులు పిలిచినప్పుడు ఇంటర్వ్యూ నిమిత్తం తమ స్వంత ఖర్చులతో హాజరయ్యేందుకు సిద్ధంగా వుండవలెను.

జనరల్ మేనేజరు.



మార్టిన్ అండ్ హారిస్ (ప్రైవేట్) లిమిటెడ్,
మర్కెంటైల్ బిల్డింగ్స్, లాల్ బజారు, కలకత్తా-1

MH/P/207




చిత్తూరు లోక్‌సభ ఉపఎన్నికలో కాంగ్రెసు అభ్యర్థి శ్రీ టి. ఎన్. విశ్వనాథరెడ్డికి ఓటివ్వాలని ప్రజలకు చెప్తున్న మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ కామరాజు — పలమనేరు బహిరంగ సభలో — శ్రీయుతులు సంజీవరెడ్డి, విజయ భాస్కరరెడ్డి, కామరాజు

—వాసన్ స్టూడియో, పలమనేరు

ఫ్లారెన్సియాకు వరద ప్రమాదం

100 మంది మృతి

బొగోటా, ఆగస్టు 19—దక్షిణ కొలంబియాలో ఫ్లారెన్సియావద్ద వరద ప్రమాదంలో దాదాపు 100 మంది మరణించినట్లు, బిడ్డలతోసహా అనేకులు గాయపడినట్లు భావిస్తున్నారు.

ఆ ప్రాంతంపై విమానంలో తిరిగివచ్చిన అమెరికా సైనికదళ సభుల ద్వారా యీ విషయం తెలిసింది.

ఫ్లారెన్సియా పట్టణంలో నాలుగోవంతు, వరద నీటిలో మునిగిపోతున్నట్లు తెలుస్తున్నది

రూర్కీ, ఆగస్టు 20—ఇచట ఒక బస్సు స్టాండువద్ద నిన్న ఒక ప్రైవేటు బస్‌తో ఒక లారీ ఢీకొని, పేవ్‌మెంటుమీదికి విసురుగా పోవటంలో ఇద్దరు చనిపోయారు. మరి పదకొండు మందికి గాయాలు తగిలాయి.

ఫొయెనిక్స్ ఆశ్రమంలో గాంధీ స్మారకచిహ్నం

బొంబాయి, ఆగస్టు 19—డర్బాన్‌లోని ఫొయెనిక్స్ ఆశ్రమంలో గాంధీజీ శత జయంత్యుత్సవాలనాటికి (1969) ఒక స్మారక చిహ్నాన్ని నిర్మించాలని ఆశ్రమ ధర్మకర్తలు నిశ్చయించారు. ఈ ఆశ్రమాన్ని గాంధీజీ 1903 లో స్థాపించారు. స్మారక చిహ్నంక్రింద అన్ని జాతులవారికీ ఉపయోగించే ఆసుపత్రి, ప్రసూతి నిలయం, పార్కు, వస్తు ప్రదర్శనశాల ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. 50 వేల పౌన్ల నిధిని ప్రోగు చేయనున్నారు.

ఏన్విల్
క్రిమి సంహారక ఆయింట్‌మెంట్
మొటిమలను, కురుపులను 'ఏన్విల్' మాన్పును.
'ఏన్విల్' కోతలకు, ఒరుపులకు రక్షణ కూడా అమోఘంగా పనిచేయును
అట్లాంటిస్ (ఈస్ట్) లిమిటెడ్
(ఇంగ్లండులో స్థాపితం)
JWT ANV 5313 RTE
AN 3

జల్లుకొనిన ప్రతిసారి ఈ టాల్కం పౌడరు
మీ చర్మానికి రెట్టింపు రక్షణ సమకూరుస్తుంది

కుటికురా టాల్కం పౌడరు మూలంగా మీకు చేకూరే లాభం యిదే. మీ చర్మానికి ఇది రక్షణ కల్పించిన విధంగా మరే పౌడరూ కలిగించదు. దీనికి కారణం కుటికురాలో తగుమాత్రం ఔషధాలు కలియడమే.
కుటికురా చర్మాన్ని కాంతివంతం చేస్తుంది. వాడనప్పుడింపే చమటను పీల్చి, మిమ్ము రోజంతా పూవులా సువాసనగా వుంచుతుంది. దీనికి చేర్చిన ఒక ప్రత్యేకమైన సువాసన మీకెంతో ఉత్సాహాన్ని కలిగిస్తుంది. ఈ నాడే ఒక కుటికురా డబ్బా కొనండి ఈ టాల్కం పౌడరుకు 110 సంవత్సరాల సాంప్రదాయముంది
కుటికురా
ముఖానికే అంతటికీ పనికివచ్చే బహుళ వినియోగకరమైన టాల్కం పౌడరు
కుటికురా ఆయింట్‌మెంట్, పుండ్లను మాన్పుతుంది వంటి పొకనూ, చర్మచురదనూ మాన్పి చర్మారోగ్యాన్ని కాపాడుతుంది
NATIONAL C 30162A



“కర్నూలు హిందీ ప్రేమీ మండలి చతుర్థ వార్షికోత్సవంలో — పట్టణ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ పాలాది రామయ్య ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డికి స్వాగతపత్రం సమర్పిస్తున్నారు. (ఎడమనుండి) శ్రీ ఇ. అయ్యపురెడ్డి, శ్రీ సంజీవరెడ్డి, జిల్లా పరిషత్తు అధ్యక్షుడు శ్రీ మద్దూరు సుబ్బారెడ్డి, జిల్లా కలెక్టరు సతీమణి శ్రీమతి సరస్వతి గురుదాసు, శ్రీమతి రమేష్ పాయ్

వైజ్ఞానిక సాంకేతిక నాగరకతాభివృద్ధి

పరిశ్రమలలో సుశిక్షితులయిన సిబ్బంది అవశ్యకత: నెహ్రూ వివరణ

బొంబాయి, ఆగస్టు 20—

భారత దేశంలో తప్పని సరిగా పారిశ్రామికాభివృద్ధి అవసరమనీ, ఆధునిక వైజ్ఞానిక సాంకేతి నాగరికతను అలవరచుకోవాలనీ ప్రధాని శ్రీ నెహ్రూ నిన్న ఇక్కడ ప్రకటించారు.

ఈ లక్ష్యసాధన మూడు మార్గాల ద్వారా సాధ్యం. యంత్రాలను తయారు చేసుకోవాలి. వాటిని నడపడానికై సుశిక్షితులయిన నిపుణులను నియమించాలి. సమృద్ధిగా విద్యుచ్ఛక్తిని ఉత్పత్తి చేసుకోవాలి. ప్రకృతి సంపదలు మనకు సమృద్ధిగానే ఉన్నాయి— అని శ్రీ నెహ్రూ వివరించారు.

భారతీయ విద్యాభవన్ ఏర్పాటు చేసిన సర్దార్ పటేల్ కళాశాలకు ప్రారంభోత్సవం చేస్తూ భావి భారత నిర్మాతలకు ఈ కళాశాల సర్వ సమగ్రమైన శిక్షణ కేంద్ర మౌతుందనే ఆశాభావం, వెలిబుచ్చారు. నవభారత నిర్మాణానికి గణనీయమైన కృషి చేసిన సర్దార్ పటేల్‌కు ఈ కళాశాల సముచితమైన స్మారక చిహ్నమని అన్నారు.

డబ్బుకు ప్రాముఖ్యం లేదు

“ధనానికి నేను ఏమంత ప్రాముఖ్యం ఇవ్వను జీవితంలో డబ్బు అత్యవసరమయినది కాదు. డబ్బు అవసరమే. కానీ డబ్బును ఆరాధించే అవివేకితనమాత్రం తగ్గాలి. అని శ్రీ నెహ్రూ విజ్ఞప్తి చేయటంతో సభికులు గొల్లుమన్నారు.”

“డబ్బు పరిశ్రమలకు అవసరమే అయినా అంతకంటె ముఖ్యం యంత్రాలు, సుశిక్షితులయిన సిబ్బంది, విద్యుచ్ఛక్తి అని, నిపుణులయిన సిబ్బంది వల్లనే పరిశ్రమ జర్మనీ, రష్యా, జపాన్‌వంటి దేశాలలో వేరే రాజకీయ వ్యవస్థ నెలకొని ఉన్నప్పటికీ పరిశ్రమలు బాగా అభివృద్ధి చెందాయని శ్రీ నెహ్రూ తెలిపారు. వెంటనే ప్రత్యేక శిక్షణ పథకాలు కల్పించి తృతీయ ప్రణాళిక కాలపు భవితవ్యంతో ముందు ప్రణాళికలకు కూడా అవసరమైనంత సిబ్బందికి శిక్షణ ఇవ్వాలని అన్నారు.

మన పరిశ్రమలు వ్యవసాయంపై ఆధారం

భారతదేశంలో పారిశ్రామికాభివృద్ధి వ్యవసాయాభివృద్ధి పైన ఆధారపడి ఉన్నది. వ్యవసాయ విధానాలలో ఇంకా పాత పోకడలను వదలి పెట్టక పోవడం వల్లనే భారతదేశం వెనుకబడి ఉన్నది. అదీకాక మనదేశంలో ఎక్కువ మంది ప్రజలు వ్యవసాయంపైననే ఆధారపడి ఉన్నారు. ఆధునిక పరికరాలతో భూమిని సాగుచేయడానికి రైతులకు తగిన శిక్షణ ఇవ్వాలి. ఆదే భారతదేశంలో గొప్ప ఆర్థిక విప్లవాన్ని తీసుకరాగలదు”.

శ్రీ నెహ్రూ విద్యాభవన్ అధ్యక్షుడు శ్రీ కె. ఎం. మున్షీ స్వాగతం చెప్తూ 30 సంవత్సరాల కాలం శ్రీ నెహ్రూ, కే. శే. పటేల్ మధ్య మైత్రి, స్వాతంత్ర్య సముపార్జన, ఆ తరువాత సుస్థిర ప్రభుత్వ స్థాపనకై వారి కృషినీ వివరించారు.

బస్సు ట్రాం ఢీకొని 19 మందికి గాయాలు

కలకత్తా, ఆగస్టు 20—నిన్న కలకత్తా నగర మధ్యంలో ఒక ట్రాం కార్‌తో ప్రభుత్వ సర్వీసు బస్ ఢీకొని 19 మంది గాయపడ్డారు. వీరిలో ఇద్దరు ప్రమాద స్థితిలో ఉన్నారు. బస్సూ, ట్రాం కూడా ఎదురు బదురుగా వస్తున్నది. బస్సు, ట్రాం డ్రైవర్లు ఇద్దరూ తక్కిన గాయపడినవారూ ఆస్పత్రిలో ప్రథమ చికిత్స పొంది వెళ్ళారు. ప్రమాద స్థితిలో ఉన్న యిద్దర్నీ ఆస్పత్రిలోనే ఉంచి చికిత్స చేస్తున్నారు.


దైవం ఎట్లా శిక్షించినదో—
గౌతమి వారి
మహామంత్రి
తిమ్మరుసు
చూడండి!

ఆహారంలోని క్రొవ్వువల్ల మీ ఆరోగ్యానికి కలిగె ఫలితాలు మీ కేమి తెలుసును?

మీ డాక్టరు చెబుతారు:

● విశేషం గుండె జబ్బులకు సంపూర్ణమైన క్రొవ్వులు కారణమని గట్టిగా నిరూపించబడక పోయినా, అవి కొంత దోహదకారులని అంగీకరింప బడింది
● అసంపూర్ణమైన అనేక క్రొవ్వు ద్రవ్యములు అధికంగా కలిసి ఉన్న నూనెలు, హెచ్చు రక్తపుపోటు జబ్బులను కలుగజేయడానికి తోడ్పడుతాయి.
● ఇవే నూనెలు. వాటిలో అవసరమైన క్రొవ్వు ద్రవ్యములు ఎక్కువగా ఉన్నంత మాత్రాన, గుండె జబ్బులను కలిగించవు.
సవరిన్ మార్కు పరిశుద్ధమైన నూనె మేము గొప్పగా చెప్పుకోవడం లేదు. అయితే శరీరంలో కొలెస్టరాల్ అనే ద్రవము అసంపూర్ణమైన అనేక క్రొవ్వు ద్రవ్యములు విశేషంగా కలిసి వుండి ఉనాయి. మార్కెటులో అమ్ముబడుతున్న నూనెలలో ఇదికూడా ఒకటని మాత్రం చిత్తశుద్ధిగా చెప్పగలము. ఇంతేగాకుండా సవరిన్ మార్కు పరిశుద్ధమైన నూనె నమ్మకమైన వంట పాత్రము. అది చాలా రుచిగా ఉంటుంది.
నేడే ఒక డబ్బా కొనండి 4, 2, 1 కిలోగ్రాములలోను, 18.5 కిలోగ్రాములలోను దొరకును.
ఇది OK ఉత్పత్తి.
తయారీ:
ది ఈస్ట్ ఏషియాటిక్ కంపెనీ
(ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్,
మద్రాసు.
SAZ-1187 TG

ప్రపంచంతోపాటు పురోగమనానికి ఆంగ్లభాషాభ్యసన అవసరం

భారతీయ భాషాభివృద్ధికికూడా తోడ్పడుతుంది: నెహ్రూహితవు

బొంబాయి, ఆగస్టు 20—

“నిరంతరంగా అభివృద్ధి చెందుతున్న శాస్త్ర, సాంకేతిక విజ్ఞానంతో కూడుకున్న ప్రపంచంతో సమంగా మనమూ పురోగమించాలంటే ఆంగ్ల భాషను అభ్యసించాలి. ప్రపంచాన్ని తెలుసుకొనేందుకు ఆంగ్ల భాష గవాక్షం వంటిది”— అని ప్రధాని శ్రీ నెహ్రూ నిన్న ఇక్కడ అన్నారు.

భారతీయ విద్యా భవన్ ఏర్పాటుచేసిన సర్దార్ పటేల్ ఇంజినీరింగ్ కళాశాలకు శ్రీ నెహ్రూ నిన్న ప్రారంభోత్సవం చేశారు. బొంబాయిలోని అంధేరీలో 'విశ్వవిద్యాలయ గ్రంథ ప్రచురణలు' 100 వ సంపుటాన్ని ఆవిష్కరించారు.

భారతీయ భాషలు అభివృద్ధికి మార్గం

శ్రీ నెహ్రూ ఇంకా ఇట్లా అన్నారు: “భారతీయ భాషలు చురుకుగా అభివృద్ధి చెందాలంటే ఆ భాషలు మాట్లాడేవారి సంబంధాలు పెంచుకోవడం అవసరం. విదేశీ భాషలతోకూడా—ముఖ్యంగా ఆంగ్లభాషతో సంబంధం పెట్టుకోవాలి. ఏ సంబంధంలేని ఏకాకితనంవల్ల భాషల అభివృద్ధి అసాధ్యం.

“వార్తా పత్రికలు ఇతర పత్రికలవలెనే పుస్తకాలను కూడా సరళమైన, తేలిక శైలిలో రచించి ముద్రించి చౌకగా సరఫరాచేస్తే వాటికి భారతదేశంలో మంచి భవితవ్యం ఉంటుంది. భారతీయ విద్యాభవన్, సాహిత్య అకాడమీ తదితర సంస్థలు ఈ విషయంలో కృషి చేయడం హర్షనీయం. భారతదేశ మార్కెట్ విస్తృతమైనది. ఎవరు ఏది ఉత్పత్తిచేసినా అమ్ముడుపోతుంది. ప్రజలు కూడా ప్రభుత్వ గ్రంథాలయాలను ఉపయోగించుకోటూనే క్రమేణా 'స్వతంత్ర గ్రంథాలయాలను ఏర్పాటు చేసుకోవాలి.

గ్రంథాలయ అనువాదం అసాధ్యం

“సాహిత్య అకాడమీ భారతీయ భాష లన్నింటికీ సేవ చేయడం ప్రశంసనీయం. విదేశ విజ్ఞానాన్ని భారతదేశానికి అందివ్వడానికి, భారతదేశంలో ఒక ప్రాంత విజ్ఞానాన్ని ఇతర ప్రాంతాలకు అందివ్వడానికీ అకాడమీవారు ఆంగ్ల భాషలో గ్రంథాలను భారతీయ భాషలలోకీ, దేశంలో ఒక ప్రాంతీయ భాషలో గ్రంథాలను ఇతర ప్రాంతీయ భాషలలోకి అనువదించే ప్రయత్నాలు కూడా చేస్తున్నారు. ఇతర భాషలలో విజ్ఞానాన్ని కరతలామలకం చేసుకొనడానికి ఆ భాషలకు అన్యాయం చేయకుండా ఆ భాషలను కొంతవరకూ నేర్చుకొనడానికి ప్రయత్నించాలి. ఇతర భాషలను నేర్చుకొనడానికై మన ప్రజలు ఎందుకు శ్రద్ధ వహించరో తెలియదు.

“ముఖ్యంగా సైన్సు, సాంకేతిక విజ్ఞానం విపరీతంగా పెరిగిన ఈ రోజులలో ఆ సంబంధమైన ఇంగ్లీషు గ్రంథాలను ఇతర భాషలలోకి అనువదించడం అసాధ్యం. భారతీయులు వెనుకబడకుండా ఆ విజ్ఞానాన్ని సంపాదించి, ప్రపంచమంతటితో సమంగా పురోగమించాలంటే ఇంగ్లీషు భాషను కూడా అభ్యసించాలి. జాతీయ గ్రంథాలయాలు ప్రపంచం నాలుగు చరగుల నుంచి సైన్సు, సాంకేతిక విజ్ఞాన గ్రంథాలు, పత్రికలు పెక్కింటిని తెప్పిస్తున్నాయి.

“ఇతర దేశాలతో పోల్చి చూసుకుంటే భారతదేశంలోని ప్రాంతీయ భాషలలో—ముఖ్యంగా హిందీలో గ్రంథాలు చాలా తక్కువ అమ్ముడుపోతున్నాయి. గ్రంథాలను చౌకగా సరఫరా చేయడానికి ప్రచురణకర్తలు ప్రయత్నించాలి.

కేరళ కాంగ్రెసు ఐకమత్య తీర్మానం

తగాదాలు తీర్చేందుకు 5 గురు సభ్యుల సంఘం

ఎర్నాకులం: ఆగస్టు 17—కేరళ ప్రదేశ్ కాంగ్రెసు సంఘం, కాంగ్రెసు వారంతా ఐకమత్యంతో ఒక త్రాటిమీదుగా నడుస్తూ పని చేయాలని తీర్మానించింది.

కాంగ్రెసు సంస్థకు చెందినవారూ, శాసన సభలలో ఉన్నవారూ ఎవరైనా కూడా, తమలో తమకు ఉన్న విభేదాలన్నింటినీ, ఆయా కార్యవర్గ సభ్యుల ద్వారా, జిల్లా, రాష్ట్ర స్థాయిలలో తీర్చుకొంటూ, తగాదాలు, ఇతర ప్రాంతాలకు విస్తరించకుండా కృషి చేయవలసి ఉందని తీర్మానంలో ఆదేశించారు.

ఒకవేళ ఏ తగాదా అయినా ఇల్లా తీరక పోయేటట్లయితే, ఐదుగురు సభ్యులతో ఏర్పరిచిన ఉన్నతాధికార సంఘానికి నివేదించుకొని వారి తీర్పులకు బద్ధులై సంచరించవలసిందని కేరళ కాంగ్రెసు వారినందరినీ తీర్మానంలో ఆదేశించారు.

ఐదుగురు సభ్యుల ఉన్నతాధికార సంఘంలో రాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ సి. కె. గోవిందన్ నాయర్, (కన్వీనర్) ఉప ముఖ్యమంత్రి శ్రీ ఆర్. శంకర్, అంతరింగిక మంత్రి శ్రీ పి. టి. చాకో, పరిశ్రమల మంత్రి శ్రీ దామోదర మీనన్, శ్రీ కె. పి. మాధవన్ నాయర్ లు ఉన్నారు.

కేరళ కాంగ్రెసులో ముఠాలు తొలగిపోవాలని కాంగ్రెసు సంస్థ విషయంలో గాని, రాష్ట్ర పరిపాలన విషయంలో గాని, కాంగ్రెసు వారిలో అభిప్రాయ భేదాలుండి, అవి పార్టీలో చర్చల మూలాన పరిష్కారం చేసుకోవాలని, ప్రదేశ కాంగ్రెసు కార్యకర్తల సంఘ సమావేశంలో అధ్యక్షుడు శ్రీ సి. కె. గోవిందన్ నాయర్ హెచ్చరించారు.

తీర్మానం అవసరాన్ని వివరిస్తూ, శ్రీ కల్లైతల్ వేలాయుధన్ నాయర్, కేరళ కాంగ్రెసులో విభేదాలు ఉండటం మూలాన్నే ప్రజలలో కాంగ్రెసు పలుకుబడి తగ్గిందన్న విషయం ఆమూలాగ్రంగా నిజమన్నవిషయం దాచి ప్రయోజనం లేదనీ, ప్రస్తుత విభేదాలను అంతమొనరించుకొని కేరళ కాంగ్రెసు వారంతా ఐకమత్యతతో ఉండి, వివాదాలు సమసి పోయి, కాంగ్రెసు సంస్థను బలీయం మొనర్చుకొని, రాజకీయంగా బలం చేకూర్చు కోటానికి కృషి చేయటం అవసరమని ప్రబోధించారు.

అణ్వాస్త్రపరీక్షలవిరమణపై ప్రాథమిక ఒప్పందం

అమెరికా విధానాలలో సవరణలు సాధ్యమట

వాషింగ్టన్, ఆగస్టు 20—వాతావరణంలో పరీక్షలను వెంటనే ఆపడానికి వీలుగా అమెరికా తన అణ్వాస్త్ర పరీక్ష రద్దు విధానంలో కొన్ని సవరణలు చేసుకొని ఒక ప్రాథమిక ఒడంబడికకు సిద్ధపడవచ్చునని నిన్న ప్రభుత్వ శాఖ ఉద్యోగులు చెప్పారు.

అయితే వాతావరణం, భూగర్భ, జలాంతర పరీక్షలను కూడా నిలుపుతూ ఒక ఒప్పందానికి రావడం అమెరికా అంతిమ లక్ష్యమని వీరన్నారు.

అయితే వాతావరణ పరీక్షల బహిష్కరణకు ఒప్పందం చేసుకోవడంద్వారా ఒకఅడుగుముందుకు వేయదలచినట్లు వీరు చెప్పారు.

అయిదుసార్లు బోల్తాపడిన కారులో చిరంజీవులు

పాక్ హైకమీషనర్ కుటుంబానికి సిడ్నీలో ప్రమాదం

సిడ్నీ, ఆగస్టు 20—ఆస్ట్రేలియాలో పాక్ హై కమీషనర్ శ్రీ సయ్యద్ హైదర్ తన భార్య ముగ్గురు పుత్రులతో కారులో వెళ్తూండగా ఇక్కడికి ఉత్తరాన 300 మైళ్ళ దూరంలో గల టిస్మోర్‌వద్ద ప్రమాదం జరిగి కారు అయిదుసార్లు బోల్తాపడింది. కారులోని వారంతా గాయాలతో చావు తప్పించుకొనగలిగారు.

కారు కిటికీలోంచి బయటపడిన అయిదేళ్ల అమీర్‌కు తుంటియెముక విరిగింది. మిగతావారు కూడా ఆసుపత్రిలో చేరారు. శ్రీ హైదర్ కాన్‌బెరానుంచి బ్రిస్‌బేన్‌కు వెళ్తూండగా ఈ ప్రమాదం జరిగింది.

జనరల్ ఫ్రాంకో గృహంవద్ద బాంబు

శాన్‌సబాస్టియన్, ఆగస్టు 20—జనరల్ ఫ్రాంకో వేసవి విడిది ఆవరణ గోడవద్ద నిన్న ఒక ప్లాస్టిక్ బాంబు ప్రేలుడు జరిగిందని అభిజ్ఞవర్గాలద్వారా తెలిసింది.

జనరల్ ఫ్రాంకో గృహంలో లేరు. కాని ఆయన భార్య కార్మెన్ ఫ్రాంకో శుక్రవారమే ఇక్కడికి వచ్చారు.

భవనానికి ఏ ప్రమాదమూ జరగలేదనీ, కాని ప్రేలుడుకి సమీపంలో గల రెండు ఇళ్ళ కిటికీ తలుపులు మాత్రం పగిలినవని తెలిసింది. ఎవరూ గాయపడలేదు.

అంధురాలికి తిరిగి దృష్టి

వోల్వర్‌హాంప్టన్, ఆగస్టు 20—శ్రీమతి జోన్ స్టాంటన్ (40) 21 సంవత్సరాలు అంధురాలుగా బ్రతికిన తరువాత మొన్నటి వారాంతంలో తన భర్తను, ఆరుగురు పిల్లలను కళ్ళారా చూడగలిగింది. 19 వ ఏట ఆమెకుకళ్లు పోయాయి. ఇటీవల వోల్వర్ హాంప్టన్‌కు ఆసుపత్రిలో చికిత్స జరిగాక కళ్ళు తిరిగి వచ్చాయి. ఆరుగురు పిల్లలనూ చూసుకుని “నేను వూహించినదానికంటె అందంగా ఉన్నారు నా పిల్లలు” అని సంతోషించిందామె. ఆమెకు 16 నెలల నుంచి 17 సంవత్సరాల వరకు వయస్సుగల పిల్లలున్నారు. “నే ననుకొన్నట్టు నా భర్త లేనేలేరు. కాని నేనెట్లా వూహించానో చెప్పలేను. ఆయన చాలా మంచిగా ఉండేవారని నాకు తెలుసు. ఇప్పుడూ అలాగే ఉంటున్నారు” అన్నదామె.

అయూబ్ కెనడా పర్యటన

కరాచీ, ఆగస్టు 20—పాక్ అధ్యక్షుడు శ్రీ అయూబ్‌ఖాన్ సెప్టెంబరులో లండన్‌లోని కామన్వెల్తు సమావేశానికి హాజరయిన తరువాత కెనడా పర్యటనకు వెళ్తారని నిన్న అధికార ప్రకటన జరిగింది. కెనడా గవర్నరు జనరల్ అతిథిగా కెనడాలో శ్రీ అయూబ్ ఉంటారు.

కేశ శృంగారమునకు తగిన హేర్ ఆయిల్
మన దేశ వనితలు చిన్నప్పటినుండియే కేశ శృంగార నిమిత్తం శిరోజాలకు నూనె రాసుకొని తలదువ్వుకొనుటలో బాగా తరిఫీదై యుంటారు. హేర్ ఆయిల్ ను శిరోజాల కుదుళ్లంటా రుద్దుట వల్లనే శిరోజాలు సుందరంగా వుంటాయి. అందుచేతనే పుష్టియుంత గల సహజ నూనెలను హెచ్చించే హేర్ ఆయిల్ ను బహు జాగ్రత్తగా ఎన్నుకోవాలి.
టాటావారి హేర్ ఆయిల్స్‌లో ఆరోగ్యవంతమైన శిరోజాలను వొత్తుగా పెంచే శుద్ధమైన, సులభంగా ఇనికిపోయే పోషక సారములు వున్నవి.
టాటావారి కోకొనట్ మరియు కేస్టర్ హేర్ ఆయిల్స్ మనోహరమైన పరిమళం గలవి. మూడు సైజులలో లభించు చున్నవి.
టాటావారి హేర్ ఆయిల్స్

9H87-10 TEL

Printed and Published by S. V. Swamy B.A., on behalf of Andhra Prabha Limited and Printed at Andhra Prabha Press and published at Chittoor. Editor Neelamraju Venkataseshaiah.

Regd. No. A-4
ANDHRA PRABHA, CHITTOOR.
సంపుటి : 25 — సంచిక : 230
4 పేజీలు వెల : 7 నయాపైసలు
చిత్తూరు : బుధవారం
22-8-1962

THE LARGEST CIRCULATED TELUGU DAILY ★ ★

ఆంధ్రప్రభ

ఎడిటర్: నీలంరాజు వెంకటశేషయ్య

802503

SIMULTANEOUSLY PUBLISHED FROM CHITTOOR & VIJAYAWADA

ఒంగోలు గిత్త వెల రు. 20 వేలు

తెనాలి, ఆగస్టు 20— యడ్లపల్లి పంచాయతీ అధ్యక్షులు శ్రీ మన్నె సత్యనారాయణ ఒంగోలు గిత్తను, రు. 20,000 కు బ్రాజిల్ దేశానికి చెందిన శ్రీ జె. పి. వి. కునా కొన్నారు.

60,000 ఎకరాల భూమి తమకు ఉందనీ, చక్కని గిత్తలను తయారు చేస్తుందనీ శ్రీ కునా అన్నారు. అక్కడ ఇప్పుడు ఒంగోలు జాతిగిత్తలు 6000, ఇతర జాతులు 4,000 వున్నాయని కూడా వారు అన్నారు. ఒంగోలుజాతిని బాగా అక్కడ అభివృద్ధిచేయాలని చూస్తున్నారు.

నాగరాష్ట్ర అవతరణకు లోక్‌సభలో ప్రధాని నెహ్రూచే ప్రతిపాదన

రాజ్యాంగ చట్టం సవరిస్తూ రెండు బిల్లుల ప్రవేశం

ట్యుయెన్‌సాంగ్ మొకొక్చుంగ్ కోహిమా జిల్లాలుగా విభజన

ఢిల్లీ, ఆగస్టు 21—

నాగరాష్ట్ర అవతరణకు అవసరమైన రెండు బిల్లులను - ఒకటి రాజ్యాంగాన్ని అనుకూలంగా సవరిస్తూ, మరొకటి నాగరాష్ట్ర నిర్మాణాన్ని ప్రతిపాదిస్తూ - రెండు బిల్లులను నేడు లోక్‌సభలో ప్రధాని నెహ్రూ ప్రవేశపెట్టారు.

కొత్తగా ఏర్పడే ఈ రాష్ట్రంలో మూడు జిల్లాలు—కోహిమా, మొకొక్చుంగ్, ట్యుయెన్‌సాంగ్ జిల్లాలుగా ఉంటవని బిల్లులో వివరించారు.

ప్రస్తుతం అస్సాం రాష్ట్రంలోని నాగా పర్వత శ్రేణి ట్యుయెన్‌సాంగ్ మండలాలతో ఈ రాష్ట్రం ఏర్పడుతున్నది.

ప్రధాని నెహ్రూ 13వ రాజ్యాంగ సవరణ బిల్లును లోక్ సభలో ప్రతిపాదించగానే, పి యస్ పి. సభ్యులు శ్రీ హెచ్ వి కామత్ రాజ్యాంగ చట్టం 66వ నిబంధన క్రింద ఈ సవరణ ప్రతిపాదించటానికి అవకాశం లేదని అభ్యంతరం (పాయింట్ ఆఫ్ ఆర్డర్) సభలో పేర్కొన్నారు. 66వ నిబంధన ప్రకారం ఏ బిల్లు అయినా పాక్షికంగా గాని మొత్తంగా గాని మరో బిల్లుపై ఆధారపడి ఉండరాదు, ఆ ప్రాతిపదిక బిల్లు ఆమోదించబడేటట్లయితేనే ప్రవేశపెట్టే అవకాశమున్నదని తెల్పుతున్నది.

రాజ్యాంగ సవరణ బిల్లు నాగా రాష్ట్ర నిర్మాణ బిల్లుపై ఆధారపడిఉన్నదనీ, ఆ బిల్లు ఇంతవరకూ ప్రవేశపెట్టడం జరుగలేదు కనుక ఇది ప్రవేశపెట్ట వీలులేదని శ్రీ కామత్ వాదించారు.

నాగారాష్ట్ర అవతరణ బిల్లు కేంద్రప్రభుత్వం నాగా ప్రజా మహాసభతో చేసుకున్న ఒప్పందాన్ని అనుసరించి ఏర్పరుస్తున్నట్లు బిల్లులో తెలిపారు.

నాగారాష్ట్రం అవతరించగానే, నాగాప్రాంత పరిపాలనకై రాష్ట్రపతి ప్రకటించిన శాసనంలో తాత్కాలిక పద్ధతుల్లుగా ఏర్పరిచిన పరిపాలనా విధానాలు అంతరించి నూతన రాష్ట్రం సాధికారంగా వ్యవహరించగలదని బిల్లులో తెలిపారు.

భారత రాష్ట్రంలో పదహారవ రాష్ట్రంగా అవతరిస్తున్న నాగా రాష్ట్ర శాసన సభలో ప్రారంభంలో 46 మంది సభ్యులుంటారు. ఆ తర్వాత ఈ సంఖ్యను 60 వరకు పెంచుతారు. ఈ ప్రాంతాల నుండి వచ్చిన లోక్ సభ సభ్యులు తిరిగి ఎన్నికలు జరిగే వరకు లోక్ సభ సభ్యులుగా ఉంటారు. రాజ్యసభ సభ్యులు 2 ఏప్రిల్ 1968 వరకు సభ్యత్వం కల్గిఉంటారు.

రాజ్యాంగ సవరణ బిల్లులో, రాష్ట్రం ఏర్పడినప్పటినుంచీ పది సంవత్సరాల వరకూ, లేదా శాసన సభ సలహాపై నాగా రాష్ట్ర గవర్నరు సిఫార్సు చేసేవప్పటివరకూ శాసన సభ సభ్యుల సంఖ్య 46 ఉంటుందని తెలిపారు. వీటిలో ఆరు స్థానాలు ట్యుయెన్‌సాంగ్ జిల్లా వారికి కేటాయించి, అచటి మాండలిక సభ సభ్యులనే వారిని పేర్కొన మంటారు. మిగిలిన 40 స్థానాలు నాగా రాష్ట్రం తక్కిన ప్రాంతమంతటా నియోజకవర్గాల నుండి ఎన్నిక ద్వారా భర్తీ కావలసి ఉన్నది. రాష్ట్రం ఏర్పడేలోగా, భారతఅధ్యక్షుడు, నూతన రాష్ట్రం ఖర్చులను తనకు అవసరమని తోచిన విధంగా ఆరేసి నెలలలోపు కాలపరిమితి వరకు మంజూరు చేస్తూ, రావచ్చునని బిల్లులో తెలిపారు.

అలాగే కేంద్రం నుండి రాష్ట్రం రాబడులు విభాగాన్ని కేంద్రానికి రాష్ట్రం చెల్లించుకొనవలసిన భాగాన్ని కూడా (ఎక్సైజు, ఎస్టేటు, ఇత్యాది పన్నుల ద్వారా) రాష్ట్రపతి నియమించే అధికారం ఉంటుంది.

రియోడిజనీరో విమాన ప్రమాదం

రియోడిజనీరో, ఆగస్టు 21— బ్రాజిల్ డిసి—8 జెట్ విమానం నిన్న రాత్రి గువానాబారా అఖాతంలో కూలిపోయింది. దీనిలో 99 మంది ఉన్నారు. దాదాపు ఆరుగురు మరణించి ఉంటారని విమాన ఉద్యోగి చెప్పారు.

ఈ విమానంలో ఆరుగురు పిల్లలు ఉన్నారట. తొమ్మిదిమంది విమాన సిబ్బంది.

ఇప్పటికీ చనిపోయినవారిలో బ్రాజిల్ విమాన పరిచారిక, రెండు నెలల పసిపాప ఉన్నట్లు తెలిసింది. ప్రయాణీకులలో ఈ పసిపాప తాతయ్య, జెనీవా నిరాయుధీకరణ సమావేశానికి వెళ్తున్న బ్రాజిల్ రాయబారి డాక్టర్ జోసూడికాస్ట్రో ఉన్నారు. కొన్నిడజన్లమంది విమానరెక్కలపై కూచుని రక్షణకోసం ఎదురుచూస్తున్నారని చూసినవారు చెప్పారు. ఈ విమానంలో వైద్య మహాసభకు హాజరవుతున్న రష్యా ప్రతినిధులు కూడా ఉన్నారు.

వాణిజ్యపరిశ్రమల అభివృద్ధి శాఖ

దర్యాప్తుకు ప్రభుత్వ నిర్ణయం

(ఎక్స్‌ప్రెస్ వార్తా సంస్థ)

ఢిల్లీ, ఆగస్టు 21—ప్రణాళికా బద్ధమైన పారిశ్రామికాభ్యుదయ సందర్భంగా వాణిజ్య పరిశ్రమాలశాఖలోని అభివృద్ధి విభాగం శక్తి సామర్థ్యాలను హెచ్చించే నిమిత్తం ప్రభుత్వం దాని నిర్వహణను గూర్చి ముగ్గురు సభ్యుల సంఘం ద్వారా దర్యాప్తు ఏర్పాటు చేయబోతున్నది.

ఆర్థికశాఖలోని ఖర్చుల విభాగం కార్యదర్శి శ్రీ భూతలింగం విచారణ సంఘానికి అధ్యక్షుడుగా ఉంటారు. ప్రణాళికా సంఘ సలహాదారుడు శ్రీ శ్రీవాత్సవ, కేంద్ర జల విద్యుత్ మండలి మాజీ అధ్యక్షుడు శ్రీ యస్. యస్. కుమార్ సభ్యులు. ఖర్చుల విభాగం ఉప కార్యదర్శి శ్రీ జి. రామనాథం విచారణ సంఘానికి కార్యదర్శిగా పని చేస్తారు.

ప్రధాని శ్రీ నెహ్రూ నైజీరియా పర్యటన

లాగోస్, ఆగస్టు 20— భారత ప్రధాని శ్రీ నెహ్రూ సెప్టెంబరు 23 మంచి సెప్టెంబరు 26 వరకూ నైజీరియాలో పర్యటిస్తారని విదేశాంగ మంత్రి శ్రీ జాజావచూకూ ప్రకటించారు.

నైజీరియా మిత్రదేశం కాబట్టి శ్రీ నెహ్రూ ఇక్కడకు రావాలను కొంటున్నారు అని మంత్రి తెలిపారు. వివరాలు విశదీకరించలేదు.

శ్రీమతి రాజబన్సీదేవి అనారోగ్యం

హైదరాబాదు, ఆగస్టు 21—మాజీ రాష్ట్రపతి డా. రాజేంద్రప్రసాద్ సతీమణి శ్రీమతి రాజబన్సీదేవికి గత కొద్దికాలంగా ఏర్పడిన అనారోగ్యం ప్రస్తుతం చాలా ప్రమాదకరమైన పరిస్థితికి దారితీసిందనీ, ఆమె ప్రస్తుతం స్పృహలేని స్థితిలో ఉన్నారనీ వారి కుమారుడు శ్రీ మృత్యుంజయ తెలియజేశారు.

డా. రాజేంద్రప్రసాద్ స్వంత వైద్యుడైన డా. శ్రీవాత్సవ, ఇక్కడి ప్రముఖ వైద్యులైన డా. నాయక్, డా. రామచంద్రరావు ప్రస్తుతం ఆమెకు చికిత్స చేస్తున్నారు.

ఉ. ప్రదేశ్ శాసనసభలోకి పోలీసుల ప్రవేశం

ఇద్దరు సోషలిస్టు సభ్యుల బహిష్కరణతో రచ్చ

లక్నో, ఆగస్టు 21—సభాపతి ఇద్దరు సోషలిస్టు సభ్యులను సభనుండి తాత్కాలికంగా బహిష్కరించడంతో నిన్న ఉత్తరప్రదేశ్ శాసనసభలో రచ్చ, గందరగోళం ఏర్పడింది.

అందుమీదట సభాపతి 10 నిముషాలపాటు సభను వాయిదా వేసారు.

సభాపతి ఆజ్ఞలను ఇద్దరు సోషలిస్టు సభ్యులు పదేపదే ఉల్లంఘించడంవల్ల వారిని బహిష్కరించడంతో సభలో గలభా చెలరేగింది. సభను వాయిదా వేసిన సమయంలో సోషలిస్టు సభ్యులను వెలుపలికి తీసుకొని పోయేందుకు పోలీసులు సభలో ప్రవేశించారు.

6 రోజుల వ్యవధి తర్వాత నిన్న శాసనసభ సమావేశం అయింది. ప్రశ్నోత్తరాలు ముగిసిన వెంటనే సభాపతి మాట్లాడుతూ రాష్ట్రంలో వరద పరిస్థితిని గూర్చి కొన్ని వాయిదా తీర్మానాలు, మరికొన్ని తీర్మానాలు తనకు అందినట్లు వెల్లడించారు.

ఈ విషయంపై ఒక ప్రకటన చేయవలసిందిగా రెవిన్యూ మంత్రిని కోరుతూ తీర్మానాలను సభాపతి నిరాకరించారు.

అంతట ప్రతిపక్ష సభ్యులు ప్రత్యేక చర్చ జరగాలని కోరారు. ఈ సందర్భంలో సోషలిస్టు పక్ష నాయకుడు శ్రీ ఉగ్రసేన్‌కు రెవిన్యూ మంత్రికి మధ్య ఉద్రేకపూరితమైన వాగ్వివాదం జరిగింది.

మరొక సోషలిస్టు సభ్యుడు శ్రీ చంద్రవాలి సింగ్ సభాపతి ఆదేశాలను కాదని మాట్లాడడం వల్ల రెవిన్యూమంత్రి సూచనపై సభాపతి అతనిని 3 రోజులు సభనుండి బహిష్కరించారు. శ్రీ చంద్రవాలిసింగ్ సభనుండి వెళ్లిపోవడానికి నిరాకరించడంతో సభ శాంతి భద్రతల ఉద్యోగిని పిలిపించారు.

ఇంతలోనే మరో సోషలిస్టు సభ్యుడు శ్రీ సర్జింగ్ నారాయణ్‌పాండే సభాపతి ఆదేశాలను ఉల్లంఘించి మాట్లాడడంవల్ల అతనిని సభ నుండి వారం రోజులు బహిష్కరించారు.

ఉభయ సభ్యులు సభనుండి వెళ్లిపోయేందుకు నిరాకరించడంతో సభాపతి సభను వాయిదా వేశారు. అందుమీదట పోలీసులు సభలోకి వచ్చి పై యిద్దరు సభ్యులను అడ్డువచ్చిన మరో యిద్దరు సోషలిస్టు సభ్యులను మొత్తం నలుగురిని బలవంతంగా వెలుపలికి తీసుకొనిపోయారు.

సభ తిరిగి సమావేశం కాగానే బహిష్కరించిన సభ్యులు ఇద్దరు మళ్లీ సభకు హాజరైనారు. కాని వారిని వెళ్లిపొమ్మని సభాపతి బతిమలాడారు.

ఈ సంఘటనపై దర్యాప్తు జరిపించాలని శ్రీ ఉగ్రసేన్ కోరగా సభాపతి అందుకు హామీ యిచ్చారు. ఈ దశలో సోషలిస్టు సభ్యులు తక్షణం దర్యాప్తు జరపాలని కోరారు. ఆ తర్వాత సభనుండి నిష్క్రమించారు.

మిగతా ప్రతిపక్ష సభ్యులు దర్యాప్తుకోసం పట్టుపట్టగా ముఖ్యమంత్రి శ్రీ చంద్రభాను గుప్తా జోక్యం కలిగించుకొని జరిగినదానికి తాను విచారిస్తున్నట్లు చెప్పారు.

ఉ. ప్రదేశ్ శాసనసభ్యుడి వింత ధోరణి

లక్నో, ఆగస్టు 21—ఇటీవల శాసన సభలో చర్చించి నిరాకరించిన అవిశ్వాస తీర్మానంపై ఓటింగ్ సందర్భంలో హర్దోయ్ నియోజకవర్గం సభ్యుడు తీర్మానానికి అనుకూలంగా ప్రతికూలంగా రెండువిధాల ఓటుచేసినట్లు ఉపసభాపతి నిన్న సభలో వెల్లడించారు.

అలాచేయడం అక్రమం అని కూడా పేర్కొన్నారు.

అందువల్ల అతడి ఓటును రద్దు చేసారు.

ప. ఇరియన్‌కు సమితి తరపున పాక్ దళాలు

ఇండొనీషియా సమ్మతి

సమితి, ఆగస్టు 21—

పశ్చిమ ఇరియన్ సమితి పాలనక్రింద ఉండేకాలంలో రక్షణకై 1000 పాక్ దళాలను సరఫరా చేయమని సమితి పాకిస్తాన్‌కు విజ్ఞప్తి చేసింది.

ఈ విషయమై పాక్ ప్రభుత్వం ఆలోచిస్తున్నదని త్వరలో ఒక నిర్ణయం చేయగలదని పాకిస్తాన్ విదేశీ మంత్రి శ్రీ మహమ్మద్ ఆలీ అన్నాడు.

సమితి ఆధ్వర్యంలో పాక్ దళాలు పనిచేయడానికి ఇండొనీషియా ప్రభుత్వం సమ్మతించినదని ఇండొనీషియా వర్గాలు చెప్పాయి.

పాకిస్తాన్ ఆగ్నేయ ఆసియా కూటమి సభ్యత్వ దేశం అయినప్పటికీ (ఇండొనీషియా తటస్థ దేశం) రెండు దేశాల మధ్య ఇస్లాం మతం సహజంగా ఉన్నదని ఈ వర్గాలు గుర్తుచేశాయి.

ఈ విజ్ఞప్తిని ఉథాంట్ సమితిలో పాక్ శాశ్వత ప్రతినిధి సర్ జఫ్రుల్లాఖాన్‌కు అందజేశారట.

మలయా అయిష్టత

మలయా సమాఖ్యకు ఇటువంటి విజ్ఞప్తినే పంపగా, దళాల సరఫరాకు అయిష్టతను ప్రదర్శించినదని అభిజ్ఞవర్గం ద్వారా తెలిసింది.

అయితే క్లిష్టతలను తగ్గించడానికి పశ్చిమ ఇరియన్‌కు దగ్గరగా ఉండే ఒక దేశంనుంచి దళాలను అన్నింటినీ తీసుకోవాలని సమితి ఆతృత పడుతున్నదట. ఈ దళాలను హాలెండ యాకు చేర్చి, వారికి సరఫరాలను చేయడానికి అమెరికా అంగీకరించింది.

అక్టోబరునుంచి పశ్చిమ ఇరియన్ సమితి తాత్కాలిక పాలనలోనికి వస్తుంది.

కెన్నెడీ ప్రశంస

పశ్చిమ ఇరియన్ భవితవ్యంపై డచ్—ఇండొనీషియా సంప్రదింపులలో విజయాన్ని సాధించినందుకు ఉథాంట్‌కు అమెరికా అధ్యక్షుడు శ్రీ కెన్నెడీ ఒక లేఖను పంపినట్లు తెలుస్తోంది.

పన్నులు ఏమాత్రమూ హెచ్చుగా పెరగలేదు

ముఖ్యమంత్రి సంజీవరెడ్డి ప్రకటన

చెర్లోపల్లె, ఆగస్టు 20—

"పన్నులు ఏమాత్రమూ హెచ్చుగా పెరగలేదు. రాయలసీమలో పుట్టిన నాకు రైతుల కష్టనష్టాలు బాగా తెలుసును. పన్నులను గురించి స్వతంత్ర పార్టీ చేసే ప్రచారాన్ని నమ్మవద్దు" అని ముఖ్యమంత్రి హెచ్చరించారు. సభకు ప్రదేశ్ కాంగ్రెసు ఉపాధ్యక్షుడు శ్రీ ఎస్. పి. చెంగల్వరాయ నాయుడు అధ్యక్షత వహించారు.

నీటిపారుదల, విద్యుచ్ఛక్తి శాఖల మంత్రి శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డి, జిల్లా కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కె. ఆదికేశవులు నాయుడు కూడా వచ్చారు. గ్రామ కాంగ్రెసు సంఘాధ్యక్షుడు శ్రీ మణియం, జానికిరామరెడ్డి స్వాగత మిచ్చారు. నాయకులను పూరేగించారు.

శ్రీ చెంగల్వరాయ నాయుడు మాట్లాడుతూ, రాయలసీమవారికి పన్నులు అంత ఎక్కువగా పెరగలేదనీ, కాంగ్రెసు ప్రభుత్వం రైతుల అభివృద్ధికి చాలా డబ్బు ఖర్చు పెట్టిందనీ, చిత్తూరు జిల్లాలో ఇప్పుడు 72 ఉన్నత పాఠశాలలు పెట్టారనీ, ప్రతి గ్రామానికీ పాఠశాల ఉన్నదనీ, పంచాయతీలుపెట్టి హరిజన క్షేమానికి కాంగ్రెసు కృషి చేస్తుందనీ అన్నారు.

తరువాత సుబ్బారెడ్డి ఇట్లా ప్రసంగించారు. ఇంతపెద్ద గ్రామంలో గడచిన ఎన్నికలలో కాంగ్రెసుకు తక్కువ ఓట్లు రావడం శోచనీయం. కాంగ్రెసు శాసన సభ్యుడు వీలాటి పనులు చేయక పోయినా చేయగల శక్తి వంతుడు మీరు చేయించుకోవాలి. 300 శాసన సభ్యులు గల శాసనసభలో స్వతంత్ర పక్షానికి 17 స్థానాలు మాత్రమే ఉన్నాయి. వారు మహరాజుల ఏజెంట్లు మాత్రమే. మీకు కావలసిన రోడ్లు, విద్యుచ్ఛక్తి త్వరలోనే మీకు లభిస్తాయి. ఈతూరి కాంగ్రెసును గెల్పించాలి.

తరువాత శ్రీ ఆదికేశవులు మాట్లాడుతూ "స్వతంత్రపార్టీని గెల్పించిన మీరు ఏమి అభివృద్ధి పొందు చున్నారు?" అని 75 ఏళ్ల చరిత్రగల కాంగ్రెసును గెల్పించాలనీ అభ్యర్థించారు.

తరువాత శ్రీ జానకిరామరెడ్డి ముఖ్యమంత్రికి సన్మానపత్రం సమర్పించారు. మహిళా సంఘం, యువజన సంఘం, రెడ్డి సంఘం మొదలగు సంఘాల తరపున మంత్రులకు పుష్పమాలలు సమర్పించారు.

ముఖ్యమంత్రి ఇట్లా ప్రసంగించారు: "శిస్తులు ఏమంత ఎక్కువగా పెరగలేదు. రాయలసీమలో పుట్టిన నాకు రైతుల స్థితిగతులు బాగుగా తెలుసును. నిన్ననే మా గ్రామానికి వెళ్ళివచ్చినాను. చేలన్నీ ఎండిపోయినవి. వర్షాలు పడలేదు. నీటితీరువ సరిచారి, వాణిజ్య పన్నులు మొదలైనవి తీసివేసి సరియైన

(మిగత 2 వ పేజీలో)

రష్యాచే మరొక అణ్వస్త్ర పరీక్ష

స్టాక్‌హోం, ఆగస్టు 21—సోవియట్ రష్యా నిన్న నోవాయా జెమ్లా ప్రాంతంలో 12 మెగా టన్నుల (డైనమెట్) పేలుడు శక్తిగల అణ్వస్త్రాన్ని గాలిలో పేల్చినట్లు ఉప్సాలా పరిశోధనాగార యంత్రాలు సూచించినటు తెలుస్తోంది.

సోవియట్ రష్యా అణ్వస్త్ర పరీక్షలు తిరిగి ప్రారంభించాక నోవాయా జెమ్లా ప్రాంతంలో ఇది ఆరవ అణ్వస్త్ర ప్రయోగమని తెలిపారు.

ఆగస్టు 1 వ మూడు మెగా టన్నులవి ఆగస్టు 5 వ 40 మెగా టన్నులవీ అణ్వస్త్రాలు పేల్చారు.

అమెరికా అణుశక్తి సంఘం "పెక్కు మెగా టన్నుల శక్తివంతమైన అణ్వస్త్రాన్ని నిన్న మరల సోవియట్ రష్యా నోవాయాజెమ్లా ప్రాంతంలో ప్రయోగించింది" అని ఈ వార్తను రూఢి పరచింది.

మధ్యప్రదేశ్ మంత్రిపై సాయుధచోరుల దాడి

ఇండోర్, ఆగస్టు 21—ఒక తుపాకి, ఒక రివాల్వర్, ఒక లాఠీని ధరించిన ముగ్గురు వ్యక్తులు మొన్న రాత్రి గం. 11—00ల సందర్భంలో సోన్‌కచ్చ్ పట్టణానికి రెండు మైళ్ల దూరంలో ఇండోర్ నుండి భోపాల్‌కు తిరిగి వెళ్తున్న మధ్యప్రదేశ్ ప్రణాళికాభివృద్ధి శాఖల మంత్రి శ్రీ తాఖత్ మల్ జైన్ కారును ఆపి, వారి జేబు గడియారాన్నీ, కొంత డబ్బునూ దోపిడీచేశారు.

మంత్రివెంట ఉండినవారి ప్రత్యేక కార్యదర్శి జేబులను, కారు డ్రైవరు జేబులను కూడా ఈ దొంగలు ఖాళీచేశారని తెలిసింది.

ఈ దొంగలు మొత్తం రూ. 40 ల రొక్కం దోపిడీ చేసుకుని వెళ్లారనీ, మంత్రివద్ద రూ 6 లు మాత్రమే ఉండినాయనీ తెలుస్తోంది.

ఈ దొంగలు రోడ్డుకు సమీపంలో దాగిఉండి, రోడ్డుకు అడ్డంగా పెద్ద రాళ్లను వేసి ఉండినారనీ, అందువల్ల మంత్రి తదితరులు రోడ్డుపై తమ కారును ఆపి క్రిందకు దిగవలసి వచ్చిందనీ వీరు క్రిందకు దిగగానే దొంగలు వీరి వద్దకు వచ్చి వీరి వద్దనున్న డబ్బును దొంగలించి చీకటిలో పారిపోయారనీ తెలుస్తోంది.

ఆటుపిమ్మట మంత్రి తదితరులు సోన్‌కచ్చ్‌కి చేరుకున్నారనీ, అక్కడికి చేరుకున్న వెంటనే మంత్రి ఈ దొంగతనం విషయాన్ని పోలీసులకు తెలియజేసి, తమ ప్రయాణాన్ని కొనసాగించారని తెలిసింది.

ఇండోర్ నుండి నిన్న ఉదయం ఒక పోలీసు దళం దోపిడీ జరిగిన ప్రాంతాన్ని గాలించడానికై వెళ్లింది. ఇంతవరకూ ఈ విషయమై ఎవరినీ అరెస్టు చేయలేదు. భారత నేర స్మృతిలోని 392వ అధికరణం క్రింద పోలీసులు ఈ అభియోగాన్ని దాఖలు చేసుకున్నారు.

మూడవ కూటమిగా సమష్టి విపణి?

భారతవాణిజ్య అవకాశాలపై శ్రీ నెహ్రూ ఆశాభావం

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

ఢిల్లీ, ఆగస్టు 21—ఒకవైపు రష్యా, మరొకవైపు అమెరికా శక్తులను సమన్వయపరిచే నిమిత్తం పశ్చిమ యూరప్ అంతా ఏకమై మూడవ కూటమిగా రూపొందడానికి 'సమష్టి విపణి—అందులో చేరడానికి బ్రిటన్ ఆసక్తి' ఒక రాజకీయ ఆర్థిక ఉద్యమమని ప్రధాని శ్రీ నెహ్రూ పార్లమెంటరీ కాంగ్రెసు సమావేశంలో అన్నారు.

యూరప్ సమష్టి విపణిలో బ్రిటన్ చేరడం వల్ల పరిణామాలను గురించి చర్చించే నిమిత్తం ఈ సమావేశం జరిగినది. దీనివల్ల భారతదేశ ఎగుమతులకు భంగం కలుగకుండా హామీకోసం సమష్టి విపణి సభ్యదేశాలతోనూ, బ్రిటన్‌తోనూ భారత ప్రభుత్వ సంప్రదింపులు ఇంతవరకూ ఏమంత సత్ఫలితాలను ఇవ్వలేదని ఆర్థిక మంత్రి శ్రీ మొరార్జీ దేశాయి తెలిపారు.

కాని భారతదేశం 'అమ్మకందార్ల స్వర్గం' కాబట్టి భారతదేశ వాణిజ్యానికి ఏ భంగంలేకుండా సమష్టి విపణి సభ్యదేశాలనుంచి హామీపొందగలదని శ్రీ నెహ్రూ ఆశాభావం వెలిబుచ్చారు. బ్రిటన్ కూడా మన శ్రేయస్సుకై కొంత ప్రయత్నిస్తుందన్నారు.

చర్చలో జోక్యం కల్పించుకుంటూ శ్రీ మొరార్జీ ఇట్లా అన్నారు: "మన ఎగుమతుల విషయంలో బ్రిటన్ హామీ ఇచ్చినప్పటికీ ఈ విషయంలో కర్తవ్యాన్ని గురించి మన నిర్ణయాలు మనం చేసుకోవాలి. భారతదేశంనుంచి మొత్తం ఎగుమతులలో 25 శాతంనుంచి 33 శాతం వరకూ బ్రిటన్‌కే. సమష్టి విపణి సభ్యదేశాలకు మన ఎగుమతులు ఇటీవల ఏమాత్రం పెరుగుదలలేకుండా నిలిచిపోయాయి. పెట్టుబడి సరుకుల విషయంలో మాత్రం ఆ దేశాలనుంచీ మన దిగుమతులుమాత్రం పెరిగాయి.

"విదేశ సుంకాల పెంపువల్ల బ్రిటన్‌కు మన ఎగుమతులకు భంగం తప్పదు. ఉభయదేశాల మధ్య సముచిత వాణిజ్యం కొనసాగాలని మనం హెచ్చరించాము. ఎగుమతులు ఒక్కసారి తగ్గినాయంటే తిరిగి పెంచుకొనడం చాలా కష్టం. అభివృద్ధి చెందవలసిన భారతదేశంవంటి దేశాలకు సహాయం చేయాలి.

"సమష్టి విపణి సభ్యదేశాలపై ఆధారపడి ఉన్న సముద్రాంతర భూభాగాలలో ఉత్పత్తి అయ్యే సరుకులను ఏ సుంకాలూ లేకుండా సమష్టి విపణిలోకి ప్రవేశం కల్పిస్తున్నారు. ఆ దేశాల అభివృద్ధి మనకూ హర్షనీయమే. కానీ మన అభివృద్ధికి తోడ్పడాలి."

చర్చలో శ్రీయుతులు గోపీచరెడ్డి, ఎన్. ఎం. లింగం ప్రభృతులు పాల్గొన్నారు. సమష్టి విపణిలో బ్రిటన్ చేరుతే భారతదేశానికి నష్టాలను గురించి ఆందోళన వెలిబుచ్చారు. దేశంలో పారిశ్రామిక ప్రణాళికకు భంగం వాటిల్లుతుందన్నారు.

ఈ విషయమై కామన్వెల్తు ప్రధానుల సమావేశంలో సమగ్రంగా చర్చిస్తారని ప్రభుత్వ ప్రకటన ఒకటి వెలువడినది. ప్రకటన ప్రతులను సభ్యులకు పంచిపెట్టారు.

కటాంగ స్త్రీలపై భారత సైనికుల చర్య అబద్ధం

సమితి పరిశీలక సంఘ నిర్ణయం: థాంట్ ప్రకాశిక

సమితి, ఆగస్టు 21—

జులై 17 న ఎలిజబెత్‌విల్‌లో వేలాదిమంది కటాంగా స్త్రీలు సమితి భారత సైనికులపై దౌర్జన్యం సాగించినప్పుడు భారత సైనికులు ఒక కటాంగా స్త్రీని, ఒక కుర్రవాడిని చంపారని కటాంగా చేసిన ఆరోపణలు నిరాధారమని సమితి పరిశీలక సంఘం తన నివేదికలో స్పష్టపరిచింది.

సమితి కార్యదర్శి ఉథాంట్ ఈ విషయాన్ని భద్రతామండలిలో కాంగో పరిస్థితిపై ప్రసంగిస్తూ చెప్పారు.

అంతేకాక దాదాపు 10 వేల మంది స్త్రీలు జరిపిన ఈ దౌర్జన్యం ముందుగా ఆలోచించి జరిపినదేననీ, దీనికి కటాంగా అధికారుల పూర్తి సమర్థన ఉన్నదనీ ఈ ముగ్గురు సభ్యుల సంఘం చెప్పినట్లు ఉథాంట్ అన్నారు.

ఏమయినప్పటికీ భారత సైనికులు ఎంత రెచ్చగొట్టే చర్యలు జరిపినా ఓర్పుతో, సహనంతో, క్రమశిక్షణతో ప్రవర్తించారని ఈ సంఘం పేర్కొన్నట్లు చెప్పారు.

వారిని కర్రలతో, రాళ్లతో స్త్రీలు ఎదుర్కొని, సైనికుల దుస్తులను కోసివేశారు. గడ్డి, గుడిసెలకు నిప్పంటించారు. కార్లను తిరగద్రోశారు—అని నివేదిక చెప్పింది.

సమితి దళాలు చివరికి గుంపులను తుపాకీతో చెదరగొట్టారు. తొమ్మిదిసార్లు గుంపు తలలపైనుంచి గాలిలోనికి కాల్పులు జరిగాయి.

కటాంగా ఉద్యోగాలలో ఉన్న సైనికులవల్ల ఏర్పడిన గాయాలతోనే పై ఇద్దరూ మరణించారని సమితి (కాంగో) అధిపతి శ్రీ రాబర్ట్ గార్డినర్ కటాంగా అధ్యక్షుడు శ్రీ త్షోంబేకు ఒక లేఖలో తెలియజేశారని ఈ నివేదికలో చెప్పారు.

కటాంగా సమస్య పరిష్కారమార్గం

కాంగోనుంచి కటాంగా వేర్పాటును అంతం చేయడానికి సమితి కార్యదర్శి ఉథాంట్ మూడు

(మిగత 2 వ పేజీలో)

లావోస్‌లో తిరిగి క్లిష్టపరిస్థితి

వియంటైన్, ఆగస్టు 21—

శ్రీ సోవన్నాఫౌమా నాయకత్వానగల లావోస్ మిశ్రమ ప్రభుత్వానికి లావోస్‌లో విదేశీ దళాల విషయమై మరొక క్లిష్టత సంభవించింది.

విదేశీ దళాలు తొలగవలసిన స్థలాలను అంతర్జాతీయ అజమాయిషీ సంఘానికి నివేదించవలసిన వ్యవధి ఇక 24 గంటలు ఉండగా ప్రభుత్వంలోని మూడు పక్షాలూ ఒక ఒప్పందానికి రాలేక వివాదానికి దిగాయి.

నిన్న ఉదయం జరిగిన మంత్రి మండలి సమావేశంలో ఈ సైన్యాలు ఎక్కడకు తొలగించాలన్న విషయంపై ఫౌమా పక్షానికి చెందిన వారికి, వామపక్షానికీ ఘర్షణ జరిగింది.

వియత్‌మిన్ దళాలు ఎక్కడికి తరలాలో వామపక్షాలు నిర్ణయించాలని కుడిపక్షం అన్నది. కాని వామపక్షాలు అందుకు తిరస్కరించాయి. తమ ప్రాంతంలో ఉత్తర వియత్నాం దళాలు లేనేలేవని వీరన్నారు.

ఈ పరిస్థితి ఎదురుకాగానే, పాత ప్రభుత్వంలోని మంత్రుల అధికారాలు కొత్త ప్రభుత్వానికి మార్పుచేసే ఘట్టాన్ని (నేడు జరగవలసి ఉంది) నిరవధికంగా వాయిదా వేయడం మంచిదని కుడిపక్ష మంత్రులు అన్నారు.

రేపటివరకు ఈ పరిస్థితిపై ఆలోచనలు జరుపవలెనని కోరుతూ శ్రీ ఫౌమా వాయిదావేశారు.

పెళ్లికి ముందు తల్లిని, పెళ్లి తరువాత
భార్యను త్రికరణ శుద్ధిగా అర్చించిన
మహాశక్తి పూజారి మరువరాని కథ...

విజయా వారి
గుండమ్మ కథ
నిర్మాతలు
నాగిరెడ్డి & చక్రపాణి



మద్రాసు సేల్సు డిపో.
2/121, ఆదియప్ప నాయక్ వీధి,
జి. టి. మద్రాసు.

ప్రకటన

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
ప్రాజెక్టు డిపార్టుమెంటు
నాగార్జునసాగర్ ప్రాజెక్టు

1. ఎ. నాగార్జునసాగర్ కుడికాల్వ త్రవ్వకము. మై 121—6—613 నుండి మై 122—1—613.
1. బి. మై 122—1—613 నుండి మై 122—5—283.
2 ఎ మై 122—5—283 నుండి మై 123—3—283
2 బి మై 123—3—283 నుండి మై 123—7—283

ఏప్రిల్ నెలలో ప్రచురింపబడిన నోటీసు పై నుదహరించిన పనులకు టెండర్లు తీసుకొనుటకు కాలపరిమితి 18—9—'62 సాయంత్రం 4 గం. వరకు పొడిగించడమైనది. టెండరు ఫారములకు దరఖాస్తులు తీసుకొను కాలపరిమితి కూడ 3—9—'62 వరకు పొడిగించడమైనది. టెండరు ఫారములు 3—9—'62 తదుపరి పొందవచ్చును

(సం) వి సూర్యనారాయణ,
సూపరింటెండింగ్ ఇంజనీరు, యన్ యస్ కెనాల్స్ సర్కిల్, గుంటూరు —4

సంగ్రహ ప్రకటనలు

ప్రకటన

రబ్బరు స్టాంపు తయారీకి తర్ఫీదు చేయబడును మీవిలాసంతో రబ్బరు స్టాంపు ఉచితంగా యివ్వబడును 25న పై స్టాంపుతో వ్రాయండి.
AMAR & COMPANY
VILLAPURAM — MADURAI-12(S I)

18-8-62 తేది ప్రకటన సవరణ

'మె హిందీ లగీ పేరేహల్' 5—2—62 తేదినను 'గరల్స్ హస్టల్' 15—4—62 తేదినను అగ్రిమెంట్లు అయినవి
ఇందిరా ఫిలింస్—కడప.

జ్యోతిషము

ఒక సం రానికి ఫలములు రు 5— మూడు ప్రశ్నలకు రు 3 పోస్టేజి అదనం జాతకం లేక ప్రశ్న కైనం పంపండి
శ్రీ శారదా విద్యాపీఠం — ఏలూరు

కావలెను

ఆకర్షణీయమైన డిజైనులలో వా ఫోటో 'ఆఫ్‌సెట్ క్యాలెండర్లకు' ఆర్డర్లు సంపాదించే నిమిత్తం సమర్థులైన ఏజంట్లు కావలెను.
Sri Ambal Offset Printers,
P.B. No. 85, Sivakasi.

ఏజెంట్లు కావలెను

ఆకర్షణీయమైన డిజైనులలో వా ఆఫ్‌సెట్ క్యాలండర్లకు ఆర్డర్లు బుక్ చేయుటకు ఏజంట్లు కావలెను. మంచి కమీషను. వివరాలకు వ్రాయండి:
AJANTA ART CALENDAR MFG. CO
Post Box No. 255, MADRAS-1

ప. ఇరియన్‌కు భారత ఉద్యోగులు

ఢిల్లీ, ఆగస్టు 21—పశ్చిమ ఇరియన్‌లోని సమితి రక్షణ దళానికి ఆరుగురు పైనికోద్యోగులను పంపమని సమితి చేసిన విజ్ఞప్తిని అంగీకరించాలని భారత ప్రభుత్వం నిర్ణయించింది.

సమితిలోని భారత శాశ్వత ప్రతినిధి శ్రీ బి. ఎస్. చక్రవర్తికి సమితి ఈ విజ్ఞప్తిని అందజేసింది.

శ్రీ ఆర్. కె. నెహ్రూ పదవీ కాలం

(ఎక్స్‌ప్రెస్ వార్తాసంస్థ)

ఢిల్లీ, ఆగస్టు 21—విదేశాంగ శాఖ ప్రధాన కార్యదర్శి శ్రీ ఆర్. కె. నెహ్రూ పదవీకాలాన్ని వరుసగా మూడో ఏపా మరో ఏడాది పొడిగించినట్లు తెలుస్తున్నది.

అందువల్ల శ్రీ నెహ్రూ 1963 డిసెంబరు వరకు ప్రధాన కార్యదర్శి పదవిలో ఉంటారు.

శుభకృతునామ సంవత్సరం
శ్రావణ బహుళ సప్తమి
1962 ఆగస్టు 22, బుధవారం
బహుళ సప్తమి: ఉ. 9—4 గం. వరకు
కృత్తిక: సా. 5—0 గం. వరకు
వర్జ్యం: 28—24 ఘడియలకు పైగా

ఆంధ్రప్రభ

1962 ఆగస్టు 22, బుధవారం

సింగరేణి అభివృద్ధి

సింగరేణి బొగ్గుగనుల అభివృద్ధికై తృతీయ ప్రణాళికలో కావలసిన డబ్బు సమకూర్చగల తాహతు ఆంధ్ర ప్రభుత్వానికి లేనందున ఆ మొత్తం యావత్తూ కేంద్ర ప్రభుత్వమే అడ్వాన్సు చెయ్యడానికి సమ్మతించిందనే వార్త సంతోషించదగిందే. కాని, ఇది పూరిగా చిత్తశుద్ధితో చేస్తున్న పని అవునో కాదో యింకా విస్పష్టం కాలేదు.

ఏలనంటే, కంపెనీ వ్యవహారాలపై పెత్తనం విషయంలో కేంద్ర ప్రభుత్వాని కీయదగిన స్థానం గురించి రాష్ట్ర ప్రభుత్వంతో సంప్రతింపులు జరుగుతున్నాయని కంపెనీ వార్షిక నివేదికలో సూచింపబడి ఉన్నది. పెత్తనం తనకు దఖలు పరచాలంటూ రాష్ట్ర ప్రభుత్వాన్ని ఒత్తిడిపెట్టే వైఖరిని కేంద్ర ప్రభుత్వం వదులుకున్నదా లేదా అనే సంగతి ఇచట తేలవలసి ఉన్నది.

ఈ వ్యవహారంలో రాష్ట్ర ప్రభుత్వాభిప్రాయం ఏమిటో ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి గారు లోగడ పెక్కుసార్లు స్పష్టపరిచే ఉన్నారు. ఆంధ్ర ప్రదేశంలోకెల్ల పెద్దదైన యీ బృహత్పరిశ్రమ యాజమాన్యం తానే వహించి కేంద్రప్రభుత్వ సహాయంతో గనుల అభివృద్ధి కార్యకలాపాలను నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వాశయం. ఆంధ్ర ప్రభుత్వపు వ్యవహార దక్షతను పూర్తిగా శంకిస్తేతప్ప, కేంద్రప్రభుత్వం యీ పద్ధతి ఒప్పుకోడానికి ఎలాంటి ఆక్షేపం ఉండవలసిన పనిలేదు.

పరిశ్రమను తాను చక్కగా నిర్వహించగలననే ఆత్మవిశ్వాసం రాష్ట్ర ప్రభుత్వానికి మెండుగా ఉన్నది. ఏ ప్రమాణం చేతనూ దీనిని తృణీకరించగల అధికారం కేంద్ర ప్రభుత్వానికి లేదు. రాష్ట్ర ప్రభుత్వాభిలాషను మన్నించి, పెత్తనంకోసం ఒత్తిడి పెట్టకుండా చేయవలసిన ఆర్థిక సహాయాన్ని ధారాళంగా, విస్సంకోచంగా చెయ్యడమే దాని విధ్యుక్త ధర్మం.

కంపెనీ పెట్టుబడులలో నూటికి 60 వంతులు రాష్ట్ర ప్రభుత్వానిదీ 40 వంతులు కేంద్ర ప్రభుత్వానిదీ అయిఉన్న ప్రస్తుత పరిస్థితిలో, దీనిని తల్లక్రిందులు చేసి కంపెనీ నిర్వహణం తాను చేపట్టాలన్న ఆదుర్దా కేంద్ర ప్రభుత్వానికి ఉండవలసిన పనిలేదు. గనుల ఉత్పత్తి కార్యక్రమాన్ని ప్రణాళిక ననుసరించి కొనసాగించడానికి రాష్ట్ర ప్రభుత్వం కూడా ఉత్సహిస్తూనే ఉన్నది.

పరిశ్రమ పేరుకు ఆంధ్ర ప్రభుత్వంచే నిర్వహించబడుతున్నదైనంతమాత్రంచేత అడుగడుగునా కేంద్రప్రభుత్వపు సలహా సంప్రతింపులూ దీనికి లేకుండాపోవు. ఎవరిచేతిమీదుగా యీ కృషి జరిగినా విశాలమైన దేశావసరాల నిమిత్తమై జరిగేదే. సింగరేణి గనులలో బొగ్గు ఉత్పత్తిని అధికంచేసే సమస్య అఖిలభారత సమస్య గాని కేవలం ఆంధ్ర రాష్ట్ర సమస్య కాదు.

తృతీయ ప్రణాళిక ముగిసే నాటికి సింగరేణి గనుల బొగ్గు ఉత్పత్తి 56 లక్షల టన్నులకు పెరగాలని అంచనా వేయబడింది. 1961 లో 28½ లక్షల టన్నుల ఉత్పత్తి మాత్రమే జరిగింది. అయితే, కంపెనీకి లాభాలు మాత్రం క్రిందటి సంవత్సరం కంటే సుమారు రు. 15 లక్షలు పెరిగి డివిడెండ్ కూడా 7 శాతం నుంచి 7½ శాతానికి పెంచడం సాధ్యపడింది. అభివృద్ధి కార్యకలాపాలను పెంచినకొద్దీ కంపెనీకి లాభాలు అధికతరంగా వస్తాయనడానికి సందేహంలేదు.

దేశంలో పరిశ్రమాభివృద్ధికి బొగ్గు ఉత్పత్తి అధికతరం కావడం అత్యంతావశ్యకం. విద్యుదుత్పాదనకు అవసరమైన యంత్రాలను నడిపేందుకు కూడా బొగ్గు అవసరం ఎంతగానో ఉన్నది. ఆంధ్ర ప్రదేశ్‌లో విద్యుచ్ఛక్తి కొరతను త్వరితగతిని తగ్గించడానికి కూడా సింగరేణి గనులలో బొగ్గు ఉత్పత్తి పెరగాలి. కొత్తగూడెంలో నెలకొల్పబడే 60 మెగావాట్ల విద్యుదుత్పాదక యంత్రాలకు బొగ్గు చాలా అవసరం. కాని, యిదంతా కేంద్ర ప్రభుత్వ సహాయ సహకారాలతో కొనసాగవలసినదే.

సింగరేణి కంపెనీ అభివృద్ధికి ఈ సంవత్సరం కావలసిన విదేశీ మారకద్రవ్యం రు. 342 లక్షలనీ, ఇందులో యింతవరకు దాదాపు రు. 176 లక్షలు కేటాయించడం జరిగిందనీ తెలుస్తున్నది. తక్కిన కేటాయింపులు కూడా నిర్విఘ్నంగా జరిగి, కంపెనీ అభివృద్ధి కార్యక్రమం హుటాహుటిని కొనసాగుతుందనీ, కేంద్రప్రభుత్వం ఈ విషయంలో తన పూర్ణ సహకారాన్ని నిండు మనస్సుతో అందివ్వగలదనీ ఆశిస్తున్నాము.

పెద్దనగరాలలో ప్రసారకేంద్రాలు

అల్పసంఖ్యాకులకోసం ఏర్పాటు: గోపాలరెడ్డి ప్రకటన

విజయవాడ, ఆగస్టు 20—

బొంబాయి, ఢిల్లీ, కలకత్తా, మద్రాసుల వంటి పెద్దనగరాలలో నివసిస్తున్న అల్పసంఖ్యాక భాషావర్గాల ప్రజల ప్రయోజనార్థం ఆయా నగరాలలో అదనంగా ఒక కిలోవాట్ స్టేషన్ నెలకొల్పడానికి కొన్ని పథకాలు కలపని విజయవాడ ఆకాశవాణి కేంద్రంలో వివిధభారతి కార్యక్రమాల ప్రసారక ట్రాన్స్‌మిటర్‌ను ప్రారంభోత్సవం చేస్తూ కేంద్ర సమాచారశాఖ మంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డి చెప్పారు.

కొంతకాలంనుంచి ప్రతి రాష్ట్రంలో ముఖ్యంగా నగర ప్రాంతాలలో అల్ప సంఖ్యాక భాషా వర్గాల అవసరాలను ఆకాశవాణి సమాచార శాఖ దృష్టిలో వుంచుకొన్నదనీ, వారి అవసరాలను నెరవేర్చడం కోసం అదనపు ట్రాన్స్‌మిటర్లను నెలకొల్పడం ఉత్తమమనీ శ్రీ గోపాల రెడ్డి వివరించారు.

అల్పసంఖ్యాక భాషావర్గ ప్రజల వాంఛలను గురించి చెబుతూ మద్రాసు, కటక్ నగరాలలోని ఆంధ్రులను కలకత్తాలో నివసిస్తున్న ఉత్కళులను బొంబాయిలోని గుజరాతీలను హైదరాబాదులోని ముస్లిములను వారు ఉదాహరించారు. ఈ అల్పసంఖ్యాక భాషావర్గాల ప్రజలు తమ మాతృభాషలలో రేడియో కార్యక్రమాలను వినడంకోసం తహతహలాడుతున్నారనీ పీటిని ఏరాటు చేయడంవల్ల నగర ప్రాంతాలలో రేడియో శ్రోతల సంఖ్య ఎక్కువ కాగలదని వారు అన్నారు.

వివిధ భారతి కార్యక్రమాలను ఏర్పరచడం రేడియో అభివృద్ధి కార్యక్రమాలలో ఒకమెట్టు అనీ, ఇటీవలనే డార్జిలింగ్ సమీపంలో కుర్సియాంగ్ వద్ద గిరిజనులకొక ప్రత్యేక రేడియోస్టేషన్ నెలకొల్పారనీ చెప్పారు. వివిధ భారతి కార్యక్రమాలు ప్రారంభించినప్పుడు దేశంలో 7 నుంచి 8 లక్షలవరకు మాత్రమే రేడియో సెట్లు వుండేవనీ, ఇప్పుడవి మూడు నాలుగు రెట్లు అధికమైనవనీ, వివిధ భారతి కార్యక్రమాల వల్లనే వీటి సంఖ్య పెరిగినట్లు తమ శాఖ భావిస్తున్నదనీ అన్నారు. అభివృద్ధి ప్రణాళికలవల్ల ఇదివరటికంటే ప్రజల చేతిలో ఎక్కువగా డబ్బు ఆడుతున్నదనీ, రేడియో సెట్లు కొనుక్కోడానికి కొంత వీలు చిక్కినదని అన్నారు. విజయవాడ ఆంధ్ర ప్రాంతానికి కేంద్రంవంటిదని, కనుక వివిధ భారతి కార్యక్రమాలు, శ్రోతల సంఖ్యను ఎక్కువ చేయగలవనీ మంత్రి అన్నారు. కడపలో 20 కిలోవాట్ల స్టేషను, విశాఖపట్నంలో 10 కిలోవాట్ల స్టేషన్ నెలకొల్పడంతో, హైదరాబాద్ స్టేషను 5 కిలోవాట్ల నుంచి 50 కిలోవాట్లకు పెంచడంతో, ఆంధ్రప్రదేశ్ ప్రాంతం పూర్తిగా రేడియో క్రిందకు రాగలదనీ కార్యక్రమాల సమన్వయానికి కడప, హైదరాబాద్‌తోను, విశాఖపట్నం విజయవాడతోను అనుబంధించారనీ వారు తెలియచేశారు.

అంతకుముందు శ్రీ షేక్ చినమౌలా సాహేబ్ నాదస్వరాన్ని వినిపించారు. శ్రీ ఎన్. భోగరాజ అవధాని బృందం వేదగానం చేశారు. శ్రీ ఎస్. సి. వి. జగన్నాథాచార్యులు, శ్రీమతి శ్రీరంగం గోపాలరత్నం, శ్రీమతి వింజమూరిలక్ష్మి స్వాగతగీతాలను గానంచేశారు.

రేడియో వాద్యబృందం స్వర లహరిని ఆలపించినపిదప నృత్య, నాటక ప్రదర్శనలు జరిగాయి. కుమారి వర్రా కనకదుర్గ భరతనాట్యం చేసింది. శ్రీ వేణుమాధవ్ ఏకపాత్రాభినయం శ్రీ సంపత్ కుమార్‌చే నృత్య ప్రదర్శన జరిగాయి. శ్రీ అద్దంకి శ్రీరామమూర్తి పాదుకా పట్టాభిషేకం నుంచి ఒక ఘట్టాన్ని అభినయించారు. ప్రభుత్వ సంగీత కళాశాల విద్యార్థులు కోలాటం శ్రీ శ్యామ్యూల్ బృందం డప్పులు ప్రదర్శించారు.

జాతీయ సహకార అభివృద్ధి సంస్థ బిల్లు

రాజ్యసభలో ఆమోదం

ఢిల్లీ, ఆగస్టు 21—జాతీయ సహకార అభివృద్ధి సంస్థ బిల్లును రాజ్యసభ నిన్న ఆమోదించినది.

బిల్లును పరిశీలక సంఘానికి నివేదించాలన్న ప్రతిపక్షాల సవరణను తిరస్కరించారు. బిల్లును లోక్‌సభ అప్పుడే ఆమోదించినది. సహకార పద్ధతిలో వ్యవసాయోత్పత్తి, ఇతర సరకుల అభివృద్ధి లక్ష్యంతో ఒక సంస్థను నమోదుచేసి క్రమబద్ధం చేసే నిమిత్తం ఈ బిల్లు అవకాశాలు కల్పిస్తుంది.

సంయుక్త సహకార సేద్యం వచ్చే రెండేళ్లలో బాగా అభివృద్ధి చెందుతుందని ఆశిస్తున్నట్లు సహకార మంత్రి శ్రీ ఎస్. కె. డే తెలిపారు. "సహకార వ్యవసాయంపై ప్రత్యేక శ్రద్ధ వహించడం అవసరమవడం వల్ల దీనిని ఈ సంస్థ క్రిందకు తీసుకురాలేదు. సహకార శాఖ అప్పుడే పారిశ్రామిక, గృహ వసతుల, రవాణా, పాడి, పశు సంక్షేమం, మత్స్య సహకార సంస్థలకు ఆరు కార్యాచరణ బృందాలను ఏర్పరచినది.

ప్రజలలో సహకార ఉద్యమం వ్యాప్తికై కృషి చేయడానికి ప్రభుత్వ జాతీయ సహకార సంఘాన్ని ఏర్పాటుచేసినది.

నిర్యుద్ధరేఖపై పాక్ అతిక్రమణలు

రాజ్యసభలో ప్రధాని వెల్లడి

ఢిల్లీ, ఆగస్టు 21—

నిర్యుద్ధరేఖ పైకి పాకిస్తాన్ నుంచి అతిక్రమణలు ఇటీవల మరీ ఎక్కువయిన సమాచారంలో అనుమానం ఏమీ లేదని ప్రధాని శ్రీ నెహ్రూ రాజ్యసభలో ప్రకటించారు.

శ్రీ భూపేష్‌గుప్తా (కమ్యూ)కు జవాబిస్తూ శ్రీ నెహ్రూ ఇంకా యిట్లా అన్నారు: "సరిహద్దుపై దాడుల విషయంలో ప్రభుత్వం సైనిక చర్యలు పోలీసు చర్యలు తీసుకొన్నది. ఈ చర్యలను ఇంకా తీవ్రంగా కొనసాగిస్తాము.

"సరిహద్దు వద్ద సంఘటనలు మాత్రం పశువులచోరీ మొదలయిన చిన్న రకానికి చెందినవే. ఇవి రాజస్థాన్ సరిహద్దులో జరిగాయి. వీటినివారణకై పాకిస్తాన్ ప్రతినిధులతో భారత హైకమీషనర్ సంప్రదిస్తున్నారు.

శ్రీ ఎం. ఎస్. గురుపాదస్వామి: నిర్యుద్ధరేఖపై పెద్ద సంఘటనల సంఖ్య పెరిగినపుడు రక్షణ ఏర్పాట్లను విస్తరించలేదా?

శ్రీ నెహ్రూ:—ఈ సంఘటనలకూ రక్షణ ఏర్పాట్లకూ సంబంధం లేదు. ఎవరో కొంతమంది దాడులు జరుపడం మామూలుగా జరుగుతూనే ఉన్న విషయం.

ప్రశ్న: సరిహద్దు సంఘటనలో భారత సైనికులు ఎంతమంది మరణించారు?.

శ్రీ నెహ్రూ: సంఖ్య కావాలంటే వెంటనే చెప్పలేను. ఉభయ పక్షాలలోనూ కొందరు మరణించినమాట వాస్తవమే.

భారత ప్రభుత్వానికి వ్యతిరేకంగా గోవాలో పోర్చుగీసువారు ప్రత్యేకంగా జరిపిన చర్యలు ఏవీ లేవనీ, కొన్ని ప్రాంతాలను నాశనంచేసే ఉద్దేశంతో బాంబులను ముందుగానే ఆయా ప్రాంతాలలో ఉంచారని కానీ పోర్చుగీసు వారు హడావుడిగా వెళ్ళిపోవలసిన పరిస్థితి రావడంతో అతరవాత బాంబులు ప్రేలినాయనీ శ్రీ భూపేష్‌గుప్తకు శ్రీ నెహ్రూ జవాబిచ్చారు.

ఎక్కువ బాంబులను ఎవరో ముట్టుకొనడం వల్ల హఠాత్తుగా ప్రేలినాయని ఉప మంత్రి శ్రీ దినేష్‌సింగ్ తెలిపారు.

తూర్పు పాకిస్తాన్ నుంచి శరణార్థులుగా వచ్చిన సంతాల్‌లకు దండకారణ్యంలోపునరావాస సదుపాయాలు కల్పించడానికి ప్రాముఖ్యం ఇస్తున్నారని గృహవసతులు మంత్రి శ్రీ మెహర్‌చంద్ ఖన్నా తెలిపారు.

శ్రీ భూపేష్‌గుప్తా: దండకారణ్యంలో పులులు దెయ్యాలు ఉన్నాయన్న ప్రచారం విని సంతాల్‌లు అక్కడకు వెళ్లడానికి భయపడుతున్న మాట నిజమేనా?

సభకు సీతారామన్, వెంకటపతి నాయుడు, సుబ్బరాయన్, రామస్వామినాయుడు అబ్బాయిరెడ్డి, ఆర్. రఘునాథరెడ్డి, ఎన్. రామునాథరెడ్డి, నాగరాజనాయుడు మొదలగువారు వచ్చారు.

శ్రీ సంజీవరెడ్డి ప్రకటన

(1 వ పేజీ తరువాయి)

భూమిశిస్తు చట్టం తయారు చేశాము. ఈ చట్టం వలన బీదలకు అంత ఎక్కువగా పన్నులు పెరగలేదు. పెద్ద పెద్ద ప్రాజెక్టుల క్రింద సాగు అయ్యే భూములకు మాత్రం కొంత పెరిగినా ఫరవాలేదు. కోట్ల రూపాయలు ఖర్చుచేసిన ప్రాజెక్టుల రైతులను 'అయ్యా! మీకు ఇంత ఖర్చు చేశాము. ఇప్పుడు మీరు చాలా బస్తాల ధాన్యం పండిస్తారు. ఇక 10 రూపాయలు యిలు ఎక్కువ ఇవ్వండి" అన్నాము. అంతేగాని మీకు అంత ఎక్కువగా పన్నులు పెరగలేదు. వర్షంవలన నిండే చెరువుల క్రింద భూములకు పన్ను తీసివేశాము. ఆ రోజు శాసనసభలో ఈ స్వతంత్రపార్టీ సభ్యులు రానేలేదు. ముఖ్యమైన బిల్లు చర్చకు వచ్చినపుడు రైతుల స్థితిగతులు చెప్పవలయునా లేదా? ఏదో ఓట్లు అడగడానికి వచ్చేశారు, మీ శాసన సభ్యులు. మేమే మీ స్థితిగతులు తెలుసుకొని వర్షంచే నిండే చెరువుల క్రింద పన్ను తీసివేసినాము. శ్రీ రంగావంటివారిని పార్లమెంటుకు పంపిస్తే శ్రీ నెహ్రూ అంతటివానితో జగడం చేయడానికి మాత్రమే పనికి వస్తారు. శ్రీ నెహ్రూ నాయకత్వాన్ని బలపరచాలంటే ఇదే తగిన సమయం. కులతత్వాలు కూడదు. కాంగ్రెసుకు ఓటిచ్చి అభివృద్ధిని పొందండి.

"మీ సన్మాన పత్రంలో వున్న కోరికలు ఏమంత పెద్దవి కావు. రోడ్లు, విద్యుచ్ఛక్తి త్వరగా వేసుకోవచ్చు. విద్యుచ్ఛక్తి ప్రతి గ్రామానికి వస్తుంది. త్వరపడవలసిన పనిలేదు. ఇక హరిజన గృహాలు ఇవి లక్షలు రూపాయలు ఖర్చుచేసే గృహాలు నిర్మిస్తున్నాము. హరిజన నాయకుడైన శ్రీ సంజీవయ్య నాకు నాకు ముందర ముఖ్యమంత్రిగా వున్నాడు. ఇప్పుడు అఖిల భారత కాంగ్రెసు అధ్యక్షుడయ్యాడు. మనం మాలవాళ్లు అంటాం. కానీ కానీ సంజీవయ్యను కాంగ్రెసు సంస్థ అధ్యక్షుని చేసింది. ఇదే హరిజనులకు కాంగ్రెసు చేసిన సహాయానికి తార్కాణం. మీకు దగ్గరలో కోట్ల రూపాయలు ఖర్చుచేసి నిర్మించిన ఫ్యాక్టరీ ఫ్యాక్టరీ ఉన్నది. ఇది ఎంతోమందికి నిరుద్యోగాన్ని తొలగిస్తుంది. మీ గ్రామంలో కాంగ్రెసు సంఘాన్ని స్థాపించారని శ్రీ జానికి రామిరెడ్డి చెప్పగా చాల సంతోషించాను. దీని మూలంగా మీరు, ఒక గుర్తింపు పొంది ప్రభుత్వానికి విన్నపాలు పంపవచ్చు. ఇక త్రాగుబోతులు సంగతి ఏదో కొద్దిమంది త్రాగుతారు. వారు కూడా మానాలి. ప్రభుత్వం కూడా తగిన చర్య తీసుకుంటుంది".

శ్రీ జానికిరామిరెడ్డి కృతజ్ఞత చెప్తూ గడచిన ఎన్నికలలో చేసిన తప్పును ఇప్పుడు చేయరనీ, త్వరలో విద్యుచ్ఛక్తి, రోడ్డు మొదలగు సౌకర్యాలు కలిగించగలరనీ హామీ ఇచ్చినందుకు కృతజ్ఞత లనీ చెప్పారు.

మధ్యప్రదేశ్ శాసన సభలో కాంగ్రెసు

స్వతంత్రులు చేరడంవల్ల సంఖ్యాధిక్యత

భోపాల్, ఆగస్టు 20—దాదాపు 12 మంది స్వతంత్రులైన శాసన సభ్యులు కాంగ్రెసు శాసనసభా పక్షంలో చేరాలని కోరుతున్నారనీ, వారి విషయాన్ని తమ పార్టీ ఆలోచిస్తున్నదని మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ మండ్లాయ్ చెప్పారు.

మధ్యప్రదేశ్ శాసన సభకు మొత్తం 39 మంది స్వతంత్రులు ఎన్నికయ్యారు. అందులో అయిదుగురు క్రితంలోనే కాంగ్రెసులో చేరారు. దానితో శాసనసభలోని కాంగ్రెసువారి బలం 147 కు పెరిగింది. సభలో మొత్తం 288 మంది సభ్యులున్నారు.

శ్రీ ఆదిరాజు వీరభద్రరావుకు సన్మానం

హైదరాబాదు, ఆగస్టు 21—గత 50 సంవత్సరాలుగా సాహిత్య రంగంలో సేవచేస్తున్న ఆదిరాజు వీరభద్రరావు పంతులుకు సెప్టెంబరు 15 న సన్మాన సభ ఏర్పాటు చేస్తున్నారు. ఈ సన్మాన సభకు శాసనమండలి అధ్యక్షుడు శ్రీ మాడపాటి హనుమంతరావు నాయకత్వాన హెచ్చుగా సన్నాహాలు జరుగుతున్నవి. ఈ సన్మాన సంఘంలో ప్రణాళికల మంత్రి శ్రీ డాక్టర్ మర్రి చెన్నారెడ్డి పార్లమెంటు సభ్యుడు శ్రీ పరోత్తమరెడ్డి, రాష్ట్ర సాహిత్య అకాడమీ కార్యదర్శి శ్రీ డి. రామానుజరావు, ఉస్మానియా విద్యాలయ తెలుగు భాష ఆచార్యుడు శ్రీ కె. లక్ష్మీరంజనం, శ్రీ బి. వెంకటాచార్యులు, డాక్టర్ బి. రామరాజు, శ్రీమతి వి. వనుమతి, శ్రీమతి కె. సుమిత్ర. ఈ సన్మాన సభలో శ్రీ పంతులుకు కొంత ధనం కూడా సమర్పించనున్నారు.

క్రీడాలోకం

ఇంగ్లాండుకు 5వ టెస్టులో విజయం

10 వికెట్ల తేడాతో పాకిస్తాన్ ఓటమి

లండన్, ఆగస్టు 20—ఇంగ్లాండు జట్టు 5 వ టెస్టు క్రికెట్ పోటీలో పాకిస్తాన్‌జట్టును 10 వికెట్ల తేడాతో నేడు ఓడించింది. పాకిస్తాన్ జట్టు శనివారం చేసిన 6 వికెట్ల నష్టానికి 289 పరుగుల మొత్తంతో యీ దినం 34 పరుగులు మాత్రమే చేర్చగలిగి 323 పరుగులకు అందరు చెంగిపోయారు.

ఇంగ్లాండు జట్టు యీ దినం ఉదయం 45 నిమిషాలలో 4 గురు పాకిస్తాన్ ఆటగాళ్లను 27 పరుగులకే అవుటుజేసి తాము రెండవ ఇన్నింగులో విజయానికి కావలసిన 27 పరుగులనుజేసి పాకిస్తాన్‌పై గెలిచారు.

స్కోర్లు:ఇంగ్లాండు 1 వ ఇన్నింగు. 5 వికెట్లకు 480 డిక్లేర్డు. రెండవ ఇన్నింగు ఎవరూ అవుటుగాక 27.

పాకిస్తాన్ 1 వ ఇన్నింగు 183. రెండవ ఇన్నింగు 323.

యుగోస్లావియాపై మెక్సికో గెలుపు

డేవిస్‌కప్ టెన్నిస్

మెక్సికోనగరం, ఆగస్టు 20—అమెరికా మండల డేవిస్‌కప్ టెన్నిస్ ఫైనలులో మెక్సికో, యూగోస్లావియాను 4—1 పోటీలతో నిన్న ఓడించి విజయం సాధించుకుంది.

కడపటి సింగిల్సులో మెరియోలాహన్‌వ్లాడో ప్రెసెకిని 6—0, 6—1, 6—1 తో ఓడించాడు.

ఈదినం మొదట నికోలాపిలిక్ ఫ్రాన్సిస్కో కాంటెరాస్‌ను 6—2, 6—2, 9—7 తో ఓడించి యుగోస్లావియాకు తొలి విజయాన్ని సాధించాడు.

సింగిల్సులో కృష్ణన్ ఓటమి

శెజాట్ (బెల్జియం) ఆగస్టు 20—భారత డేవిస్ కప్ ఆటకాడు నిన్న యిక్కడ అంతర్జాతీయ టెన్నిస్ సింగిల్సులో కార్లాస్ ఫర్నాండెజ్ (బ్రెజిల్) చేతుల్లో 2—6, 6—0, 3—6 తో ఓడి పోయాడు.

కృష్ణన్ మార్టిన్ ముల్లిగన్ పురుషుల డబుల్సులో ఐవోసిమెంటల్ ఫర్నాండెజ్‌లను 6—1, 6—0 తో ఓడించారు.

ఉషాసుందరరాజ్‌కు బిరుదు

పశ్చిమ మండలం టేబిల్ టెన్నిస్

అహ్మదాబాదు, ఆగస్టు 20—పశ్చిమ మండలం టేబిల్ టెన్నిస్ సింగిల్సు కడపటి పోటీలో భారత మేటి ఆటకాడు పి. పి. హల్దాంకర్ మాలిన్‌వ్యాస్‌ను వరుస సెట్లలో 21—19, 21—17, 21—13 తో ఓడించి బిరుదును గెలిచాడు.

పురుషుల డబుల్సు కడపటి పోటీలో ఆర్. చవద్, బి. ఖంబిట్టా హల్దాంకర్, యన్. కే. జోద్‌లను 17—21, 21—12, 16—21, 21—18, 21—17 తో ఓడించారు.

స్త్రీల సింగిల్సు కడపటి పోటీలో ఉష సుందరరాజ్, గూల్ ఇంజనీర్‌ను 21—17, 21—13, 21—19 తో ఓడించి బిరుదు గెలుచుకుంది.

గుజరాత్ ముఖ్యమంత్రి డా. జీవరాజ్‌మెహతా విజేతలకు బహుమతులు పంచిపెట్టారు.

జయదీప్‌ముకర్జీజట్టు గెలుపు

అమెరికా టెన్నిస్ పోటీలు

బ్రూక్లిన్, ఆగస్టు 20— అమెరికా టెన్నిస్ పురుషుల డబుల్సు తొలి వరుస పోటీలో జయదీప్ ముకర్జీ (భారత్) గార్డ్నర్ ముల్లాయ్ (అమెరికా) నేడిక్కడ ఫిలిప్ మోలోని ఎడ్వర్డు హూంక్‌ను (అమెరికా) 6—1, 6—4, 6—2 తో ఓడించారు.

ముల్లాయ్ యిదివరకే పోటీలలో నాలుగుసార్లు డబుల్సు బిరుదును గెలిచాడు. ముకర్జీ డబుల్సు చాంపియన్‌షిప్‌లో తొలిసారిగా ఆడుతున్నాడు.

టర్కీ టెన్నిస్‌లో ప్రేమ్‌జిత్‌లాల్ గెలుపు

స్తాంబుల్, ఆగస్టు 20—ఇస్తాంబుల్ అంతర్జాతీయ టెన్నిస్ సింగిల్సులో నేడు భారత ఆటకాడు ప్రేమ్‌జిత్‌లాల్ టొలెడోను (టర్కీ) 6—3, 6—1 తో సులభంగా ఓడించి రెండవ వరుస చేరుకున్నాడు.

బ్రిటన్ ఆటకాడు రోజర్ డిలర్‌గురాక్‌ను (టర్కీ) 6—1, 6—2 తో ఓడించాడు.

ఇంటర్‌జోనుడేవిస్‌కప్ ఫైనలు

భారత్ మెక్సికోల మధ్య పోటీ

ఢిల్లీ, ఆగస్టు 20—డేవిస్‌కప్ టెన్నిస్‌లో మెక్సికో—స్వీడెన్‌ల మధ్య పోటీ విజేతలతో భారతదేశం డిసెంబరు 1, 2, 3 తేదీలలో పోటీ ఆడవలసి ఉంటుందని భారత టెన్నిస్ సమాఖ్య కార్యదర్శి నేడిక్కడ తెలియజేశారు. ఈ పోటీలు కలకత్తాలోగాని ఢిల్లీలోగాని సాగుతవి. భారత బృందం ఆటగాళ్లు బహుశా ఆర్. కృష్ణన్, జే. ముఖర్జీ, పి. లాల్, అన్నారా లీలు అవుతారు.

రేడియో

(గురువారం, ఆగస్టు 23)

తెలుగులో వార్తలు :
ఉదయం 7; మధ్యాహ్నం 1-50
సాయంత్రం 7 గం
అంగ్లములో వార్తలు :
ఉదయం 8; మధ్యాహ్నం 1-30;
సాయంత్రం 9 గం.

హైదరాబాద్ (ఎ)

405.4 మీటర్లలో ఉదయం: 6—30 సుప్రభాత్, 6—35 భక్తిరంజని (విజయవాడ నుండి రిలే), 6—55 కార్యక్రమ వివరణ, 7—00 తె. వా., 7—15 సంగీత శిక్షణ (విజయవాడ నుండి రిలే), 7—30 విజయవాడ వలె, 8—00 అం. వా., 8—15 హిం. వా., 8—30 నౌకా చరిత్రం, మధ్యాహ్నం 12—30 కార్మికుల కార్యక్రమం, 1—00 స్త్రీల కార్యక్రమం, (ఉర్దూ), 1—30 లలిత్ సంగీత్: ఎమ్. వెంకటగోపాలన్, 1—50 తె. వా., 2—10 ఉ. వా., 2—30 సంభవామి యుగేయుగే నాటిక (జన్మాష్టమిని పురస్కరించుకొని) రచన, నిర్వహణ: వి. సహజానంద, సాయంకాలం: 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—15 ఉర్దూలో కుటుంబ కార్యక్రమం, 7—00 తె. వా., 7—30 ఈ పునాదులు చెడకూడదు. బడి ప్రసంగము: నాయని సుబ్బారావు, 7—40 విరామ సంగీతం, 7—45 రాగం, తానం, పల్లవి (మద్రాసు నుండి రిలే), 8—40 విరామ సంగీతము, 8—45 విలాయత్‌ఖాన్, రవిశంకర్: సితార్ వదన్, 9—00 అం. వా., 9—15 ఉ. వా., 9—30 లాలి శ్రీకృష్ణ సంగీత నాటిక (విజయవాడ నుండి రిలే), 10—30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్ (బి)

60.12 మీటర్లలో మధ్యాహ్నం: 1—00 బృందావన విహారి: నిజయవిద్యాంసులు, 2—00 వాతావరణ సూచన, గాత్ర కదంబం, సాయంకాలం: 6—15 గ్రామస్థుల కార్యక్రమం, 7—00 తె. వా., 7—15 గ్రామస్థుల కార్యక్రమం, 9—00 అం. వా., 9—15 లలిత సంగీత్, 10—30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ :

357.1 మీటర్లలో ఉదయం: 6—30 శుభోదయం, 6—35 భక్తిరంజని: శ్రీ కృష్ణ కర్ణామృతం, 6—55 ప్రసార తరంగిణి, 7—00 తె. వా., 7—15 సంగీత శిక్షణ, 7—30 కె. కన్నన్: వేణువు, 8—00 అం. వా., 8—15 హిం. వా., మధ్యాహ్నం: 12—30 కార్మికుల కార్యక్రమం (హైదరాబాదు నుండి రిలే), 1—00 కె. కన్నన్: వేణువు, 1—30 లలిత సంగీతము, 1—50 తె. వా., 2—00 వాతావరణ సూచన, సాయంకాలం: 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—15 గ్రామస్థుల కార్యక్రమం, 7—00 తె. వా., 7—15 గ్రామస్థుల కార్యక్రమం, 7—30 ప్రసంగము, (హైదరాబాదు నుండి రిలే), 7—45 రాగం, తానం, పల్లవి (మద్రాసు నుండి రిలే), 8—40 వాద్యసంగీతం, 9—00 అం. వా., 9—15 ఫిల్మ్ సంగీతం, 9—30 లాలి శ్రీ కృష్ణ సంగీత నాటిక, రచన: సత్య, సంగీతం, నిర్వహణ: వోలేటి వెంకటేశ్వర్లు, 10—30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మద్రాసు (ఎ)

416.7 మీటర్లలో ఉదయం: 6—45 మంగళగానం, 7—00 వాద్యగోష్ఠి, 7—30 మైథిలీ శ్రీనివాసన్, 8—00 మధురగీతం, మధ్యాహ్నం: 1—00 మహిళామండలి స్త్రీల కార్యక్రమం, 1—30 గానమంజరి, 1—40 హిం. వా., వాతావరణ సూచన, 1—50 గీతమంజరి, సాయంకాలం: 5—30 ఎస్. కె. దొరస్వామిపిళ్ల: నాదస్వరం, 7—40 పాటనేర్చుకుందాం, 8—10 గీతమంజరి, 8—40 వాద్య సంగీతము, 8—45 సంగీత మాల, 9—00 హరికేశవనల్లూర్ ఎమ్. వైద్యలింగం, 9—30 టి. కె. రాధాకృష్ణన్: వేణువు, టి. కె. రామచంద్రన్: వయొలిన్, సి. కె. శ్యామసుందర్: మృదంగం, 10—30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మద్రాసు (బి)

211.3 మీటర్లలో ఉదయం: 7—00 తె. వా., 7—15 సంగీత మంజరి, 8—00 అం. వా., మధ్యాహ్నం: 1—00 కదంబం, 1—30 అం. వా., 1—40 గీతమంజరి, 1—50 తె. వా., 2—00 మధురగీతం, సాయంకాలం: 5—30 పాశ్చాత్య సంగీతము, 5—50 స్థానిక ప్రకటనలు వాణిజ్య వార్తలు (ఆంగ్లము), 6—00 అం. వా., 6—20 శ్రీ కృష్ణునిపై కృతులు, 7—00 తె. వా., 7—15 టి. ఎమ్. త్యాగరాజన్, 7—45 రాగం, తానం, పల్లవి ద్వారం వెంకటస్వామి నాయుడు: వయొలిన్, ద్వారం మంగతాయారు: వయొలిన్, పి. ఎస్. రామస్వామి: మృదంగం, 8—30 శ్రోతలు కోరిన పాటలు, 9—00 అం. వా., 9—25 వాద్యసంగీతము, 10—30 ప్రసార సమాప్తి.

మద్రాసు (సి)

193.5 మీటర్లలో వివిధభారతి (రిలే).

భారత పాక్ సరిహద్దు నేరాల నిరోధం

సిల్చార్, ఆగస్టు 21—భారత పాకిస్తాన్‌లకు చెందిన జిల్లాస్థాయి ఉద్యోగులు గతవారం ఇక్కడ సమావేశమై సరిహద్దు ప్రాంతాలలోని దోపిడీ, గొర్రెల దొంగతనం మొదలైన నేరాలను అరికట్టడానికై ఒక "విస్తృతమైన ఒడంబడికను" కుదుర్చుకున్నారు.

మార్కెట్ ధరలు

వెండి బంగారు

మద్రాసు

మద్రాసు, ఆగస్టు 21—

సవరన్ 8 గ్రాములు	100—00
పాటా బంగారు	
10 గ్రాములు	130—25
మూసా బంగారు	
10 గ్రాములు	128—25
వెండి కడ్డీ రెడీ	
1 కిలోగ్రాము	220—50
చిల్లర ధర	
10 గ్రాములు	2—25

నూనె ధరలు

వేరుసెనగ (80 కిలో గ్రాముల బస్తా) కోరమాండల్ వేలురకం రు. 80—00
మేపుపంట. రు. 77—00
వేరుసెనగ నూనె, 100 కిలో గ్రాములు మద్రాసువద్ద (సుంకంతో సహా) రెడీ రు. 190—00
సెప్టెంబరు 191—50
63 జనవరి 182—00
ఆముదం (100 కిలోగ్రాములు కాండీ తిరువత్తూరు వరకు, మద్రాసువద్ద)రు.160—00
కొబ్బరినూనె(16—6 కిలోగ్రాముల డబ్బా పన్నుతో సహా) యమ్.ఎస్. క్వలన్‌రు. 49—00
ఆరోన్ రు. 48—00
సెనగపిట్టు (72—06 కిలో గ్రాముల బస్తా) ఎక్స్‌పెల్లర్ రకం రు. 30—50
31—00
చక్కెర 100 కిలోగ్రాములు టోకు ధర రు. 111—31 నుండి రు. 111—31

న్యూయార్కు ప్రత్తిధర

(అక్టోబరు)

న్యూయార్కు, ఆగస్టు —20

ప్రారంభ ధర	33—77
నేటి ముగింపు ధర	33—70

థాంట్ ప్రకటన

(1 వ పేజీ తరువాయి)

దశలలో అమలు జరుపవలసిన ఒక పథకాన్ని సూచించారు.

"కటాంగా వేర్పాటు విషయమై ఒక పరిష్కారానికి వెంటనే రావలసిన అవసరం ఏర్పడింది" అని థాంట్ నిన్న అన్నారు.

మొదటిదశలో కటంగా, కేంద్ర కాంగో ప్రభుత్వం మధ్య పన్నులు, సుంకాలు, గనుల నుంచి వచ్చే ఆదాయాలు సగానికి సగం వేరు చేయడం, విదేశీ మారక ద్రవ్యంపై అదుపుకు ఒక కాంగో ద్రవ్యమండలిని ఏర్పాటుచేయడం.

ఈ మండలి కటాంగా అత్యవసర వ్యవహారాలకు ఆదాయంలో సగం ఖర్చు చేస్తుంది.

రెండు నెలలలో కటాంగా, కేంద్ర ప్రభుత్వ దళాల విలీనీకరణ జరగాలని సూచించారు.

రెండవదశలో వర్తక నిషేధం జరుగుతుంది. ముఖ్యంగా కటాంగా రాగి, కోబాల్ట్ వర్తకంపై నిషేధం ఏర్పాటు.

మూడవ దశలో అన్ని మార్గాలను అవలంబించి వేర్పాటుకు కటాంగా చేసే ప్రయత్నాలను ఆపడానికి సమితి దేశాలకు అధికారాలు యివ్వడం. అంటే బలప్రయోగమే ఉద్దేశమని పరిశీలకులు భావిస్తున్నారు.

ఒకవేళ అభివృద్ధి త్వరగా సాధ్యంకాకపోతే, కాంగోనుంచి పూర్తిగా సమితి దళాల నిష్క్రమణ కూడా జరగవచ్చునని ఉథాంట్ అన్నారు.

భద్రతామండలికి శ్రీ థాంట్ కాంగోపై ఒక నివేదికను సమర్పిస్తూ పై విధంగా చెప్పారు.

మొదట కార్యక్రమాన్ని కాంగో ప్రధాని శ్రీ అదౌలాకు సమర్పించి ఆయన అంగీకారంపై రాజీకి శ్రీ త్షోంబేకు ప్రతిపాదనలను సమర్పించమని కాంగోలో సమితి ఉద్యోగి శ్రీ గార్డనర్‌కు తను తెలియజేసినట్లు ఉథాంట్ చెప్పారు.

కటాంగా దళాలతో యుద్ధం జరుగుతుంది

కాంగో దళాల అధిపతి జనరల్ మొబుటూ జాతీయ కాంగో వార్తాసంస్థకు ఒక ప్రకటన చేస్తూ, ఉత్తర కటాంగాలో కటాంగా దళాలకు వ్యతిరేకంగా యుద్ధం జరుగుతుంది అని అన్నారు.

జాతీయదళాలు ఈ యుద్ధంలో దాదాపు విజయాన్ని పొందివస్తేవని జనరల్ మొబుటూ అన్నారు.

ఆల్బర్ట్‌విలీ కబాలో, కాంబోంగొలా మధ్య రేఖ దాదాపు జాతీయ కాంగోదళం చేతులలోనే ఉన్నదని అన్నారు. ఇంకా అక్కడ ఉన్న 12 వేల మంది పోలీసు దళాన్ని కదిలి రావలసి ఉన్నదనీ, మరికొన్ని వారాలలో అక్కడి యుద్ధం ముగుస్తుందనీ అన్నారు.

భావే 'కొరాన్ సారాంశం'

విమర్శలు, వ్యాఖ్యానాలు లేవని వివరణ

వారణాశి, ఆగస్టు 20—ఆచార్య భావే రచించిన గ్రంథం 'కొరాన్ సారాంశం'తో విమర్శలూ, వ్యాఖ్యానాలూ లేవని అఖిల భారత సర్వ సేవా సంఘ సహాయ కార్యదర్శి శ్రీ డి. ఎ. దాస్తానే అన్నారు. ఈ గ్రంథం సెప్టెంబరు మొదటి వారంలో విడుదల అవుతుంది.

ఈ గ్రంథంపై శ్రీ దస్తానే సవిమర్శ జరుపుతూ, భూదాన నాయకుడు కొరాన్ సందేశాన్ని వెలుగుకి తెచ్చి ఏకమత్యాన్ని సాధించాలనే ఈ ప్రయత్నం చేశారని వివరించారు.

"ఆచార్య భావే ఏ అంశాలనూ వల్లివేయడం గాని, సంగ్రహించడంగాని చేయలేదు" అని అన్నారు.

బాలలచలనచిత్రోత్సవాలకు గోపాలరెడ్డి ప్రారంభోత్సవం

కలకత్తా, ఆగస్టు 21—సెప్టెంబరు 3 వ ఇక్కడ ప్రారంభించనున్న అంతర్జాతీయ బాలల చిత్రోత్సవాలకు కేంద్ర సమాచారశాఖ మంత్రి డా. బెజవాడ గోపాలరెడ్డి ప్రారంభోత్సవం చేయనున్నారు.

ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక
పాఠకుల ఆదరాభిమానాలు చూరగొన్న
శ్రీమతి ముప్పాళ రంగనాయకమ్మ
కొత్త సాంఘిక నవల | బలిపీఠం
1962 సెప్టెంబరు 5 వ తేది సంచికతో
ప్రారంభం
మీ కాపీ నేడే రిజర్వు చేసుకోండి

మూడు ఉపగ్రహాలపై అణ్వస్త్ర ప్రభావం

భూమిచుట్టు దట్టమైన అణు ప్రభామండలం ఉత్పన్నం

వాషింగ్టన్, ఆగస్టు 21—ఈ మాసం అమెరికా రోదసిలో ఎత్తున పేల్చిన భారీ అణ్వస్త్ర ప్రయోగంలో వెలువడిన అణ్వస్త్ర ధూళివల్ల, గత ఏప్రిల్‌లో కేప్‌కెనవరల్ నుండి నింగికెగిసిన రెండు అమెరికన్ ఉపగ్రహాలూ ఒక బ్రిటిష్ ఉపగ్రహం తీవ్రంగా అణుధూళి ప్రసారాలకు గురి అయినట్లు అమెరికా అణుశక్తి సంఘం నిన్న ప్రకటించింది.

అమెరికా పంపిన 'ట్రాన్సిట్‌వన్', 'ట్రాక్' అన్న ఉపగ్రహాలూ, బ్రిటిష్‌వారు పంపిన 'ఏరియల్' అన్న ఉపగ్రహమూ అణ్వస్త్ర ప్రయోగం వల్ల భూమిచుట్టూ దట్టంగా ఏర్పడిన అణు ప్రభామండలంనుండి వచ్చి అణుకిరణాలవల్ల చాలా మార్పు చెందినవని ప్రకటనలో తెలిపారు.

కొత్తగా ఏర్పడిన ఈ అణుప్రభామండలంలో అతి శక్తివంతమైన విద్యుదణువులు 'వాన్ అల్లెన్' విద్యున్మండలం వరకూ కూడా వ్యాపించినవనీ, అయితే, రోదసీ యాత్రలలో పాల్గొనున్న మానవుల కెవ్వరికీ వీటివల్ల ప్రమాదం ఉండదనీ అణుశక్తి సంఘం తెలిపింది.

సవరణ

ఆగస్టు 20- సోమవారం 'ఆంధ్రప్రభ' మొదటి పుట పతాక శీర్షిక వార్తలో శ్రీ సి. వి. ఎల్. నారాయణ (స్వ. పా.) కు గత జాతీయ ఎన్నికలలో 10606 ఓట్లుమాత్రం వచ్చినట్లు అచ్చుతప్పు పడింది. 106062 ఓట్లు వచ్చినట్లు పాఠకులు గమనించ ప్రార్థన.

రష్యా అమెరికా ప్రతినిధులు ప్రత్యేకంగా సంప్రదించుకోవాలి

అణ్వస్త్రపరీక్ష నిషేధపు ఒడంబడికకు భారత ప్రతినిధి లాల్ సూచన

జెనీవా, ఆగస్టు 21—

పదిహేడు రాజ్యాల నిరాయుధీకరణ సమావేశానికి సహ అధ్యక్షులయిన అమెరికన్ రష్యన్ ప్రతినిధులు విడిగా ఇద్దరూ మాత్రమే సంప్రదించుకొని అణ్వస్త్ర పరీక్షల నిషేధపు ఒడంబడికను సాధించటానికి ఆచరణ యోగ్యవిధానం నిర్ణయించాలని భారత ప్రతినిధి శ్రీ ఆర్థర్‌లాల్ నిన్న నిరాయుధీకరణ సంఘానికి సూచించారు.

అణ్వస్త్ర ప్రయోగపుటొడంబడిక సమస్యపై నియమించిన మూడు రాజ్యాల ఉపసంఘం ప్రస్తుతం సమావేశాలు ఆపి, రష్యా అమెరికా ప్రతినిధులైన సహ అధ్యక్షులు ఇద్దరూ సంప్రదింపులలో ఆచరణ సాధ్యమైన కృషి నిర్ణయించాలని శ్రీ లాల్ అన్నారు.

(శ్రీ లాల్ తర్వాత రాయిటర్ విలేఖరులతో ఈ ఉప సంఘాన్ని (మూడు రాజ్యాలలో రష్యా, అమెరికా బ్రిటన్‌లున్నవి.) రద్దు చేయాలని తన ఉద్దేశం కాదని ఇద్దరూ సన్నిహితంగా సంప్రదించుకోటానికి ఇది ప్రయోజనకరంగా ఉంటుందని అన్నారు).

శ్రీ లాల్ సమావేశంలో ప్రసంగిస్తూ "ఇప్పటికి ఉభయ పక్షాలూ చాలా సన్నిహితంగా రాగలిగాయి. ఇంక కొంత సంప్రదింపులు విడిగా ఉభయులూ సాగించ గల్గితే ఉభయుల మధ్య అవాంతరం సన్నగిల్లిపోతుంది. మరొక్క ఫలకం నిర్మించుకొంటే ఈ వంతెన పూర్తి అయిపోతుంది" అన్నారు.

సోవియట్ ప్రతినిధి వాసిలీకుజ్నెత్సోవ్ భారత ప్రతిపాదనను క్షుణ్ణంగా పరిశీలించ గలమని మాట ఇచ్చారు. "అణ్వస్త్ర పాటవ పరీక్షలు అతి శీఘ్రంగా అంతమొందించేందుకు శాయశక్తులా కృషిచేసే మా ప్రయత్నంలో భారత ప్రతిపాదనను తప్పక జాగ్రత్తగా పరిశీలించుతామని" హామీ ఇచ్చారు.

బ్రిటిష్ ప్రతినిధి సర్ మైకేల్ రైట్ ఇటీవల కమ్యూనిస్టు ప్రతినిధుల ప్రసంగాలను బట్టి ప్రాక్పశ్చిమ విభేదాలు చాల మటుకు తగ్గినట్లు ఆశ కలుగుతోందన్నారు.

"తటస్థ రాజ్యాల పథకం అంగీకరించే పక్షంలో ప్రత్యేక ఆహ్వానంపై పరిశీలన సంఘాల రాకకు కూడా అణ్వస్త్ర రాజ్యాలు అంగీకరించవని ముందుగానే తప్పు అభిప్రాయాలలోనికి రావనవసరం లేదని" గత శుక్రవారం సోవియట్ ప్రతినిధి కుజ్నెత్సోవ్ చేసిన ప్రకటన ఉటంకించి సర్ రైట్ పై అభిప్రాయం వెలిబుచ్చారు.

"సోవియట్ ప్రతినిధి ప్రసంగాన్ని బట్టి చూస్తే, ప్రత్యేక సంఘటనలు జరిగిన సందర్భాలలో పైవారు వచ్చి అణ్వస్త్ర ప్రయోగ స్థల పరిశీలనలు ప్రత్యక్షంగా చేసినందు వలన సోవియట్ రష్యా భద్రతకు భంగకరమైన అవాంఛిత ప్రమాదమేమీ లేదని సోవియట్ రష్యా అంగీకరించినట్లే అని పిస్తోంది. ఇదే నిజమైతే, ఒడంబడిక కుదుర్చుకొనేందుకు కొంత రాచబాట ఏర్పడినట్లే మనం భావించవచ్చును" అని మైకేల్‌రైట్ అన్నారు.

నిన్నటి సమావేశంలో బ్రిటిష్ ప్రతినిధి సర్ మైకేల్‌రైట్ ప్రప్రథమంగా ప్రసంగించారు.

నిరాయుధీకరణ సమావేశం నిలుపుదల

17 రాజ్యాల నిరాయుధీకరణ సమావేశానికి సహాధ్యక్షులైన ఆర్థర్‌డీన్, వాసిలీకుజ్నెత్సోవ్, అమెరికా రష్యా ప్రతినిధులిద్దరూ కలిసి నిన్నటి సమావేశంలో ఈ నిరాయుధీకరణ సమావేశం వని సెప్టెంబరు 1 నుండి నవంబరు 2 వరకు తాత్కాలికంగా అపుచేయాలని ప్రతిపాదించారు.

సెప్టెంబరు 18 న ఐక్యరాజ్య సమితి సమావేశాలు ప్రారంభంకానున్న దృష్ట్యా ఈ సమావేశాలు ప్రస్తుతానికి ఆపవలసి ఉంటుందని అందరూ అనుకొంటున్నదే.

హిమాలయ సీమలో అనేక భర్తృత్వం

దర్యాప్తు జరుగుతున్నట్లు రాజ్యసభలో ప్రకటన

ఢిల్లీ, ఆగస్టు 20—

హిమాలయాలలోని కొండ ప్రాంతాలలో అనేక భర్తృత్వం ఇంకా సాగుతున్నదన్న విషయమై నిజానిజాలు తెలుసుకొనడానికి ప్రభుత్వం దర్యాప్తు జరిపిస్తున్నదని న్యాయశాఖ ఉపమంత్రి శ్రీ బి. మిశ్రా రాజ్య సభలో ప్రకటించారు.

ఈ దురాచారాన్ని గురించి పత్రికలు ప్రకటన ద్వారా ప్రభుత్వం తెలుసుకొన్నదని ఉపమంత్రి చెప్పారు.

మనదేశంలో ఆచారాలకూ, సంప్రదాయాలకూ చాలా ప్రాముఖ్యం ఉన్నది. అనేక భర్తృత్వం యుగ యుగాలుగా వస్తున్న ఆచారమని పత్రికా ప్రకటనలోనే పేర్కొన్నారు. దీని నివారణకు ఏచర్య అయినా తీసుకొనే ముందు ఆయా రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా సమాచారం సేకరించవలసి ఉంటుంది— అని శ్రీ మిశ్రా వివరించారు.

శ్రీ నవాబ్‌సింగ్ చౌహాన్: ఈ ఆచారం పాటిస్తున్న ప్రజలనుంచి ఎటువంటి ఫిర్యాదులూ రానప్పుడు ప్రభుత్వం జోక్యం కల్పించుకొనడం అవసరమా? వివాదాలు ఒక భర్త— ఒక భార్య మధ్య కూడా వస్తూనే ఉన్నాయిగా?

శ్రీ మిశ్రా: పత్రికల వార్త ద్వారానే ఈ సంప్రదాయం వల్ల ఏ ఫిర్యాదులూ లేవని తెలుస్తున్నది. పెళ్లి వయస్సు ఆడపిల్లలు తక్కువ అవడంవల్ల ఈ ఆచారం ఇంకా సాగుతున్నది.

మోటారుసైకిళ్ల ఉత్పత్తి

ధరలు తగ్గకుంటే ప్రభుత్వం తీసుకుంటుందని హెచ్చరిక

ఢిల్లీ, ఆగస్టు 20— మోటార్ సైకిల్, స్కూటర్‌లు సామాన్య మానవుల వాహనాల క్రిందికే వస్తాయనీ, అందువల్ల వాటి ధరను రూ. 1,500 కు తగ్గించకుంటే, వాటి ఉత్పత్తి పరిశ్రమను ప్రభుత్వం స్వయంగా నిర్వహించే విషయమై పరిశీలించవలసి ఉంటుందనీ పోర్టుఫోలియో లేని కేంద్ర మంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి నిన్న మోటార్ సైకిల్, స్కూటర్ల ఉత్పత్తిదారులకు హెచ్చరిక చేశారు.

గంజాంజిల్లాలో పాలపొడి ప్రమాదం

ఆరోగ్యమంత్రి వివరణ

భువనేశ్వర్, ఆగస్టు 21—గంజాం జిల్లా పెండ్రకొల్లి గ్రామంలో గత మాసం 26 తేది పాలపొడితో తయారు చేసిన పాలు త్రాగిన మీదట 8 మంది బడిపిల్లలు మరణించడానికి సూక్ష్మజీవుల ద్వారా ఆహారం విషకలుషితం కావడం కారణమని అనుమానిస్తున్నట్లు ప్రాథమిక దర్యాప్తు నివేదిక ద్వారా తెలుస్తున్నది.

ఆరోగ్యశాఖ మంత్రి డాక్టర్ పి. వి. జగన్నాథరావు శాసన సభలో ఒక సభ్యుడి వాయిదా తీర్మానంపై ప్రసంగిస్తూ, ఆదేశాలకు భిన్నంగా పాలపొడిని మరగపెట్టని నదీజలంలో కలిపి పాలు తయారు చేసినట్లు ప్రాథమిక విచారణ ద్వారా వెల్లడి అయిందని చెప్పారు.

దర్యాప్తును గూర్చి తుది నివేదికకోసం ఎదురు చూస్తున్నట్లు చెప్పారు.

సభాపతి వాయిదా తీర్మానాన్ని నిరాకరించారు.

గ్రామ పారిశ్రామిక సంస్థల నిర్వహణ

రాష్ట్రస్థాయిలో ఒకే సంఘం ఉండాలని కేంద్రం సూచన

ఢిల్లీ, ఆగస్టు 20—రాష్ట్రంలోని గ్రామ పారిశ్రామిక సంస్థలన్నిటినీ సమన్వయం చేసేందుకు రాష్ట్రస్థాయిలో ఒకే ఒక సంఘం ఉండాలని రాష్ట్ర ప్రభుత్వాలకు కేంద్రం సూచించినట్లు అధికార ప్రకటన ఒకటి నిన్న వెలువడింది.

ఇటీవల రాష్ట్ర మంత్రుల సమావేశంలో జరిగిన నిర్ణయాల కనుగుణంగా సాంఘికాభివృద్ధి పంచాయతీ సహకార శాఖల కేంద్ర మంత్రివర్గం, సాంఘికాభివృద్ధి అధికారులను, గ్రామీణ పరిశ్రమలను చాలా అభివృద్ధిపరచవలసి ఉందని హెచ్చరించింది.

సాంకేతిక నిపుణుల సంఖ్యను పెంచేందుకు శిక్షణ శిబిరాలను వృద్ధిచేయవలసిందిగా అభివృద్ధిశాఖాధికారులకు సూచించారు.

రాష్ట్రాలలో గ్రామసీమల విద్యుత్‌సరఫరాలకు రాష్ట్ర విద్యుత్‌సంఘాలతో ప్రత్యేక విద్యుచ్ఛాఖా సంఘాలను నియమించాలని రాష్ట్రప్రభుత్వాలకు కేంద్రప్రభుత్వం ఆదేశించింది. గ్రామీణ విద్యుచ్ఛాఖ వ్యవహారాలు చూచేందుకు గ్రామాలలో విద్యుచ్ఛక్తి ఇతోధికంగా సరఫరా చేసే పనిపెట్టి ఒక ప్రత్యేకోద్యోగి నియమించాలని కూడా కేంద్రం రాష్ట్రాలకు సూచించింది.

సహకార శాఖలలో 'ప్రాసెసింగ్' పరిశ్రమలు చాల మందకొడిగా ఉన్నవనీ, మంజూరైన మొత్తాలు కూడా వినియోగం అవటంలేదనీ, ఈ విషయంలో తగు శ్రద్ధ తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాలను కేంద్రం హెచ్చరించింది. త్వరలో అభివృద్ధి సాధించాలని కూడా హెచ్చరిక నిచ్చింది.

28 సం॥ల అనుభవం
అనేకవేల మందికి బాగుచేసినాము
వరిబీజము(బుడ్డ) బోదబుడ్డవ్యాధులకు
ఆపరేషన్ లేకుండా బాగు చేయబడును.
వివరములకు:- శే అండ్ కో (రిజస్టర్డు)
ఆసుపత్రి, నయాబస్ డిపో వద్ద,
గౌలిగుడా హైద్రాబాదు. ఫోను: 5870.
KES

ఊపిరి తిరగనీయకుండా బాధించే పొడి
దగ్గుకు
'త్వరితమైన, నిశ్చయమైన గ్రహస్థ నివారిణి
Alembic గ్లైకోడిన్ టెర్ప్ వసాకా

GTV-7338 EVEREST

రసికత అమూల్యమనే వారికి
బిన్నీవారి ఫైన్‌టస్సూరులు
బిన్నీవారి ఫైన్ టస్సూరులు "ఎంతో శేలికైనవి. హాయివి కల్గించి చాలాకాలం మన్నుతాయి. అవి శ్రేష్ఠమైన పత్తినుండి తయారైనవి. ఆకర్షణీయమైన అనేక రంగులలోను, తెలుపులోను కూడా లభించును.
*చాలామటుకు ఈ బట్టలు 'నాన్ ష్రింక్' (కుదింపు రాని) మార్కు కలిగి ఉంటాయి. అది సెన్ఫర్స్ క్లూయెట్ పీబాడీ & కంపెనీ ఇంక్ యు. ఎస్. ఎ. వారిది. దీనిని ఉపయోగించుటకు మేము లైసెన్సు పొందియున్నాము.
బెంగుళూర్ ఉలెన్, కాటన్ & సిల్క్ మిల్స్ కంపెనీ లిమిటెడ్, అగ్రహారం రోడ్డు, బెంగుళూరు-2
బిన్నీ & కంపెనీ (మద్రాసు) లిమిటెడ్ వారివి
A SUBSIDIARY OF BINNY & CO. (MADRAS) LTD.
BANGALORE CITY
IWT-BM-T-1788

క్రమంతప్పక వాడండి
నీమ్ టూత్‌పేస్ట్
ఆధునిక టూత్ పేస్టులో వాడబడు అవసరమైన ఔషధము లన్నింటితో కలసి, వేపలోని శక్తివంతమైన భాగములన్నియు పొందియున్న ఒకే ఒక టూత్ పేస్ట్

కలకత్తా కెమికల్ కలకత్తా-29
NTP-192-TE

మీ యింటి చిన్న పిల్లలను నిలవచేసికొను అలవాటును అలవరచుకొన నీయుడు...
...వారుకూడ స్వంత పాస్ బుక్కు ఉండవలయునని సంబర పడుదురు — ది బ్యాంక్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ లో, ఒక్కొక్కరికి ఒక్కొక్కటి చొప్పున—సేవింగ్సు బ్యాంక్ ఎక్కవుంట్లను వెల ఆరంభింప రాదు?....వారు బడులలో పరీక్షలు పాసయిన దానికి, ఇంటిలో చిన్న చిన్న పనులు చేసినదానికి, పుట్టిన రోజులకు, ఇతరములయిన కానుకలకు—ధనరూపమయిన బహుమానములు ఇవ్వనంగుచు, వారు సంపాదించిన సొమ్మును నిలువచేసికొనునట్లుగా వారికి మీరు ప్రోత్సాహమీయుడు.

సంవత్సరమునకు మీకు 100 చెక్కులు: ఎప్పుడు కావలసిన అప్పుడు, ఎంతసొమ్మునయినా, ముందుగా నోటీసేమియు ఇవ్వనక్కరలేకుండగనే తీసికొనవచ్చును—మరి, మీకు నిలవయుండిన ధనమునకు సంవత్సరమునకు 3% వడ్డీవచ్చే వచ్చునుగదా.
ప్రత్యేక సౌకర్యము
ది బ్యాంక్ ఆఫ్ ఇండియా లిమిటెడ్
టి. డి. కన్సారా, జనరల్ మేనేజర్
BI/C/98/ A Te

అనుభవంగల నేత పనివారు
కొఠారి 80 నంబరు
సూపర్‌కూంబ్డ్ నూలే వాడతారు
నాణ్యమైన చీరలకు దోవతులకు



ఆశ్చర్యందేనికి! కొఠారివారి 80 నంబరు సూపర్ కూంబ్డ్ నూలుతో నేయబడిన గుడ్డలు చాలా అందంగా వుంటాయి, వెంటనే అమ్ముడు పోతాయి. మేలురకం పత్తినుండి ఆ నూలు తీయబడింది.
ఈమారు మీకు 80 నంబరు నూలు అవసరమైతే కొఠారివారి 80 నంబరు సూపర్ కూంబ్డ్‌నే కొనండి.
కొఠారివారి మేలురకములైన మరికొన్ని నంబర్ల నూలు:

44	నం	కూంబ్డ్	60	నం	కార్డెడ్ మరియు కూంబ్డ్
40	,,	కార్డెడ్	100	,,	కూంబ్డ్
2/64	,,	కార్డెడ్	120	,,	కూంబ్డ్
20	,,	కార్డెడ్	30	,,	కార్డెడ్
26	,,	కార్డెడ్	2/20	,,	కార్డెడ్

హాంక్స్ మరియు కోన్స్ కండెలు దొరకును.
తయారుచేయువారు:
KS కొఠారి టెక్స్‌టైల్స్ లిమిటెడ్ • ఆదోని స్పిన్నింగ్ & వీవింగ్ కంపెనీ లిమిటెడ్
మ్యానేజింగ్ ఏజెంట్లు: కొఠారి & సన్స్ (స్థాపితం-1918)
JWT/KT 1853



రోజంతా చల్లగా
మరియు సువాసన
వెదజల్లుతూ ఉండుటకు
పాండ్స్
డ్రీమ్‌ఫ్లవర్ టాల్క్
వాడండి
పాండ్స్ డ్రీమ్‌ఫ్లవర్ టాల్క్ ఎంతో మెత్తగా, పుష్పమువలె తాజాదనమును మరియు సువాసనను కలిగి ఉంటుంది! ఇది చికాకును కలిగించే చెమటను త్వరగా పీలుస్తుంది. మీరు రోజంతా సువాసన వెదజల్లుతూ హాయిగా ఉండుటలో సహాయపడుతుంది. దీనిని అన్ని కాలములలోనూ ప్రతి రోజు ఉపయోగించండి!
చీస్‌బ్రో-పాండ్స్ ఇన్‌కార్పొరేటెడ్
(పరిమిత మైన బాధ్యతతో యు.ఎస్.ఎ.లో స్థాపించబడినది)

సపట్ మలాం

దగ్గర వుంచుకొనడానికి మీరు ఇష్టపడతారు.

తామర, గజ్జి, పాదాలలోను, బొటమన వ్రేళ్ళలోను పగుళ్ళకు, మొటిమలకు, పుండ్లకు, కురుపులకు దీనిని మీ ఇంటిలో తప్పక ఉంచుకొనండి.

మంట పుట్టదు, చర్మమును మృదువుగా నుంచును.

తయారుచేసినవారు: **సపట్ అండ్ కంపెనీ, బొంబాయి-2**

ఏజెంట్లు: ట్రేడ్ ప్రమోటింగ్ కార్పొరేషన్, పి. బి. 350 విజయవాడ—2.

R.P.C.

పాకిస్తాన్ రాజకీయ ఖైదీలు

అందరినీ వెంటనే విడుదల చేయాలని సుహ్రావర్ది ప్రకటన

కరాచీ, ఆగస్టు 21— పాకిస్తాన్ మాజీ ప్రధాని, మొన్న సాయంత్రమే తను ఖైదునుండి విడుదల అయిన శ్రీ ఎస్. యస్. సుహ్రావర్ది "పాకిస్తాన్‌లోని రాజకీయ ఖైదీల నందరినీ వెంటనే విడుదల చేయాలి" అని విలేఖరుల గోష్ఠిలో ప్రకటించారు. సుహ్రావర్ది ఏడు మాసాలు ఖైదులో ఉన్నారు.

"మౌలానా భాషానీ, ఖాన్ అబ్దుల్ ఖయూం ఖాన్, ఖాన్ అబ్దుల్ గఫర్‌ఖాన్ మొదలైన సర్వ రాజకీయ నిర్బంధితులనూ వెంటనే విడుదల చేసేందుకు ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలి" అని సుహ్రావర్ది అన్నారు.



ఆగస్టు 1 న ధోర్‌పటన్ కొండలలో కూలిపోయిన నేపాల్ విమానం. ఈ విమాన ప్రమాదంలో భారత దేశంలో నేపాల్ రాయబారి శ్రీ థాపాతోపాటు విమానంలోఉన్న మొత్తం పదిమంది చనిపోయారు

కమ్యూనిస్టుపార్టీ శిస్తు నిరాకరణ ఉద్యమం

స్వతంత్ర జనసంఘ్ పార్టీలకు తావీయరాదని తీర్మానం

(ఆంధ్రప్రభ ప్రతినిధి) హైదరాబాదు, ఆగస్టు 21— దేశం మొత్తంపైన శిస్తు నివారణ ఉద్యమాన్ని విస్తృత ప్రాతిపదికగా జరిపిస్తూ సాధ్యమైనంతవరకూ ఐకమత్యం చెడకుండా చూడాలని, ఈ ఉద్యమాన్ని స్వతంత్ర, జనసంఘ్ పార్టీలు తమ స్వప్రయోజనాలకు వాడుకోకుండా చూడాలని కేంద్ర కమ్యూనిస్టు మండలి అన్ని అనుబంధ సంఘాలను కోరుతూ ఒక తీర్మానం చేసింది.

గత 7 రోజులుగా హైదరాబాదులో కేంద్ర కమ్యూనిస్టుపార్టీ మహా సభలు జరిగినవి. పార్టీ అధ్యక్షుడు శ్రీ యస్. ఏ. డాంగే అధ్యక్షత వహించారు.

ప్రభుత్వ పన్నుల విధానం కేవలం ప్రణాళికల పేర జరుగరాదనీ, భారీ పరిశ్రమల పట్ల హెచ్చు ఆసక్తి చూపాలనీ, ప్రణాళికా పక్షాల అమలుకు అవసరమైన ఆర్థిక వనరుల సేకరణలు కమ్యూనిస్టు పార్టీ ప్రభుత్వ విధానాలను బలపరుస్తుందనీ, మరొక తీర్మానం చేశారు. ప్రభుత్వం విధిస్తున్న అన్నిరకాల పన్నులకు కమ్యూనిస్టు పార్టీ వ్యతిరేకించటంలేదనీ, శ్రామిక వర్గాలపై అధికంగా భారం గల పన్నులను మాత్రమే కమ్యూనిస్టు పార్టీ వ్యతిరేకిస్తున్నదనీ, పరిపాలనా రంగంలో అనవసర ఖర్చులను తగ్గించాలనీ, పెద్ద పెద్ద భవనాల నిర్మాణానికి పూనుకోరాదనీ, ఉన్నత ఉద్యోగులకుఅధికంగా వేతనాలు ముట్టజెప్పరాదనీ దేశీయ ఆర్థిక వ్యవస్థ పెంపొందటానికి ధనికులపై అధికంగా పన్నులు వేయాలనీ, ఈ విధంగా చేస్తే ప్రభుత్వం బీదలపై అధికంగా పన్నులు విధించకుండా ప్రణాళికలకు అవసరమైన ఆర్థిక వనరులు సేకరించవచ్చునని తీర్మానించుకొన్నారు.

దేశంలో అధికంగా పన్నులు విధించినందుకు జనసంఘం స్వతంత్ర పార్టీలు, శిస్తు నివారణ ఉద్యమాలకు పూనుకున్నారనీ, ప్రజలలో అధిక పన్నుల పట్ల కొంత నిస్పృహ బయలుదేరినందున ఆ అవకాశం ఆధారంగా పై రెండు పార్టీలలోనూ తమ అభివృద్ధి నిరోధక సిద్ధాంతాలను ప్రచారం చేసుకోవటానికి చూస్తున్నారనీ, ఈ పార్టీల కార్యక్రమాలను అనుసరిస్తున్న వారందరూ పార్టీ ఆశయాలతో ఏలాటి సంబంధంలేదనీ తీర్మానాలు చేశారు. పై రెండు పార్టీలు నిర్వహిస్తున్న ఉద్యమాలు శిస్తు నిరాకరణకు సంబంధించిన మాత్రమే. పై పార్టీల సిద్ధాంతాలపట్ల ప్రజలకు ఎలాటి సానుభూతి లేదు.

అదనపు పన్నుల పట్ల కమ్యూనిస్టు పార్టీ నిరసన ఉద్యమాలను నడుపటానికి చూస్తున్నా, ప్రణాళికా అభివృద్ధి కృషికి ఏ విధంగానూ అడ్డు తగలకుండా చూస్తామనీ, కమ్యూనిస్టు పార్టీ జరుప తలపెట్టిన శిస్తు నిరాకరణ ఉద్యమం ఇతరులతో నిమిత్తం లేకుండా స్వతంత్రించి, అభివృద్ధికరమైన పంథాలు నిర్వహించాలని తీర్మానించుకొన్నారు.

భారతదేశానికి బదిలీ అయిన ఫ్రాన్సు వలస ప్రాంతాలను భాషాప్రపత్తి రాష్ట్రాలలో విలీనం చేయటం వల్లనే వాస్తవిక ప్రజాస్వామ్యంసుస్థిరం కాగలదనీ, ఈ నాలుగు ప్రాంతాలకు ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటుచేయటంవల్ల ప్రజాస్వామ్య పద్ధతులకు హెచ్చుగా దెబ్బ తగులగలదనీ, ప్రస్తుతానికి ఈ ప్రాంతాలన్నీ కేంద్ర పాలిత ప్రాంతాలుగా ఉండటం సమంజసమనీ తీర్మానాలు చేశారు.

పశ్చిమ బెంగాలు రాష్ట్రంలోని అందరు రాజకీయ ఖైదీలను విడుదల చేసినందుకు కేంద్ర కమ్యూనిస్టు పార్టీలలో హర్షాన్ని వెలిబుచ్చింది. ఇతర రాష్ట్రాలలో కూడా ఈ విధంగా రాజకీయ ఖైదీలను విడుదలచేయాలని మరొక తీర్మానం చేశారు.

దేశంలో అన్నిరకాల సరకుల ధరలు విపరీతంగా పెరిగిపోయినందున బీదప్రజల జీవనం చాల దుర్భరం అవతున్నదనీ, దానివల్ల వ్యాపారులు అధికంగా లాభాలు సంపాదించుకొంటున్నారనీ, గత ఎన్నికలలో అధిక ధరల పట్ల చాలమంది మంత్రులు తమ ఆశ్చర్యాన్ని అసంతృప్తిని వ్యక్తపరచి యిప్పుడు కాంగ్రెసు ప్రభుత్వం మౌనంగా వుండిపోవటం చాల విచారకరమనీ, అభివృద్ధికర వ్యవస్థలో అధికధరలు అనివార్యమని చెప్పడం సరికాదనీ తీర్మానాలు చేశారు.

ప్రజాస్వామ్య సిద్ధాంతాల ప్రాతిపదికగా ప్రణాళికలను రూపొందించేవట్ల, ధరలు విపరీతంగా పెరిగే ఆస్కారం వుందనీ, ప్రణాళికల లోపాల వల్ల ధనికులు, వ్యాపారులు, భూస్వాములు పెట్టుబడిదార్లు అధిక లాభాలను కాజేస్తున్నారనీ తీర్మానాలు చేశారు.

ఎగువసీలేరు ప్రాజెక్టు సమస్యపై చర్చ

ఒరిస్సా శాసనసభలో ప్రతిపక్షాల తీర్మానాలు

భువనేశ్వర్, ఆగస్టు 21—ఒరిస్సా శాసన సభ సమావేశాలు నిన్నటినుంచీ ప్రారంభమైనవి. ఈ పర్యాయం ప్రతిపక్ష సభ్యులు హెచ్చుగా వాయిదా తీర్మానాలు ప్రతిపాదించారు. ఇందులో ఎగువ సీలేరు ప్రాజెక్టు స్థల నిర్ణయంలో జరిగిన ఆలస్యాలను గురించి ప్రథమంగా కొన్ని తీర్మానాలు ఉన్నది. వీటన్నింటిపై చర్చకు సభాపతి శ్రీ అంగరాజు పాణిగ్రాహి ఆమోదం తెలియజేశారు. ఈ సమస్యలను గురించి తాను ప్రతిపక్ష నాయకులతో సంప్రతించి, 1, 2 రోజులలో తన అభిప్రాయాలను వ్యక్తపరుస్తానని ముఖ్యమంత్రి శ్రీ బిజయానంద్ పట్నాయక్ సమాధానం చెప్పారు. ఆ తర్వాత అవసరమని తోచితే చర్చకు అనుమతివ్వాలని వీరన్నారు.

ఈ సమస్యలపై చర్చకు 1 రోజు కేటాయించాలనీ, బలిమెల ప్రాజెక్టు భవితవ్యాన్ని గురించి ముఖ్యమంత్రి ఒక సమగ్రమైన ప్రకటన చేయాలనీ ప్రతిపక్ష నాయకుడు శ్రీ ఆర్ ఎన్ సింగ్ దేవ్ అన్నారు

పంజాబ్ రాజకీయ పరిస్థితి

సర్దుబాటుకు కాంగ్రెస్ పెద్దల కృషి

ఢిల్లీ, ఆగస్టు 21—పంజాబ్ కాంగ్రెస్ అధ్యక్షుడు మంత్రి అయిన శ్రీ దర్బారా సింగ్ నిన్న దేశీయాంగ మంత్రి శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రిని కలుసుకున్నారు.

పంజాబ్ రాజకీయాలను గూర్చి కాంగ్రెస్ అధిష్ఠానవర్గంతో మాట్లాడేందుకు ముఖ్యమంత్రి శ్రీ ప్రతాప్‌సింగ్ కైరాన్ కూడా ఢిల్లీకి వస్తున్నారు.

ముఖ్యమంత్రికి ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడికి మధ్యగల విభేదాలను పరిష్కరించే నిమిత్తం అధిష్ఠానవర్గం వారిని ఢిల్లీకి ఆహ్వానించారు.

అఖిలభారత ఫార్వర్డ్ బ్లాక్ సమావేశం

భోపాల్, ఆగస్టు 21—వచ్చే నెల 15 తేదీ నుండి 17 వరకు అఖిల భారత ఫార్వర్డ్‌బ్లాకు జాతీయ మండలి నాగపూర్‌లో సమావేశం అవుతుందని ప్రధాన కార్యదర్శి శ్రీ ఆర్. కె. ఖడిల్కర్ చెప్పారు.

15 తేదీ పార్టీ కేంద్ర సంఘం సమావేశం అవుతుంది.

రైలుప్రమాదాల సంఘ నివేదికలో ఆలస్యం

సభ్యునికి రోజుకు రు. 100 ఇవ్వడం కారణమా?

ఢిల్లీ, ఆగస్టు 20— రైలు ప్రమాదాలపై పరిశీలనకు ఏర్పడిన సంఘం సమావేశమయినా కాక పోయినా రోజుకు ప్రతి సభ్యునికీ రు. 100 ఇస్తారు. ఈ కారణంచేతనే ఆ సంఘ నివేదిక ఆలస్యమవుతున్నదా అని నేడు లోక్‌సభలో శ్రీ మొరార్కా (కాం) ప్రశ్నించారు.

ఇందుకు రైల్వేల ఉపమంత్రి శ్రీ షానవాజ్ ఖాన్ ఏమీ చెప్పలేక, తనకు సరియైన సమాచారం అందలేదని మాత్రం అన్నారు.

శ్రీ మొరార్కా ప్రశ్నలో నిగత పశ్నలన్నీ మూలబడ్డాయి.అందురు ఒక్కసారినవ్వుకొన్నారు. శ్రీ షా నవాజ్‌ఖాన్ మాట్లాడుతూ పై సంఘం రెండుసార్లు సమావేశ మయినదని, అయితే ఆ సంఘం నివేదికను ఎప్పుడు సమర్పించగలదో ఇప్పట్లో చెప్పడం సాధ్యం కాదని, అయితే త్వరలో కొన్నిసూచనలు మాత్రం చేయవచ్చునని అన్నారు.

శ్రీ మొరార్కాకు ముందే చాలా మంది సభ్యులు పై సంఘం చేస్తున్న ఆలస్యానికి నిరసనలను ప్రదర్శించారు. శ్రీ భక్తదర్శన్ (కాం) ప్రశ్నిస్తూ ప్రజలంతా నాశనమయాక సంఘం నివేదికను సమర్పిస్తుందా అని అడిగారు.

శ్రీ షా నవాజ్‌ఖాన్ సంఘ వివరాలను చెప్తూ, దీనిలో గత జాతీయ ఎన్నికలలో ఓడిపోయిన ఇద్దరు పార్లమెంటు సభ్యులు కూడా ఉన్నారని అన్నారు. లోక్‌సభలో ఈ సభ్యులు చేసే సూచనలను పై సంఘం గ్రహిస్తుందని చెప్పారు.

కోయంబత్తూరులో నకిలీ రు. 10 నోటు

పోలీసుల దర్యాప్తు

కోయంబత్తూరు, ఆగస్టు 21—స్టేట్ బ్యాంకు స్థానిక శాఖవారు నకిలీ 10 రూపాయలనోట్ల కేసు ఒకదానిని కోయంబత్తూరు పోలీసులకు తెలియ చేశారు.

పోలీసులు నేరం ఏమోరు చేసే తీవ్రంగా దర్యాప్తు చేస్తున్నారు.

గత మంగళవారం సింగనల్లూరు బట్టల మిల్లుకు చెందిన ఒక కార్మికుడు స్టేట్ బ్యాంకుకు వచ్చి 10 రూపాయల నోటుకు చిల్లర అడిగినట్లు తెలుస్తున్నది. అది నకిలీ నోటు అని తెలుసుకొని బ్యాంకువారు ఆ విషయం పోలీసులకు తెలియచేశారు.

గుంటూరులో ప్రణాళికల ప్రదర్శన

హైదరాబాదు, ఆగస్టు 21—గుంటూరు స్థానిక కళాశాలలోని ప్రణాళికా సదస్సు ఏర్పాటు సందర్భంగా హైదరాబాదులోని కేంద్ర సమాచార శాఖ ఉద్యోగి పంచవర్ష ప్రణాళికల ప్రదర్శనాన్ని ఒకదానిని ఏర్పాటుచేశారు. ఈ ప్రదర్శనం 7 రోజులపాటు వుంచుతారు.

నేపాల్ విమాన ప్రమాదం

పరిశీలన సంఘం పని ఈ వారం మొదలు

ఖాట్మాండు, ఆగస్టు 20— పదిమంది ప్రయాణీకులతో ఇటీవల ప్రేలి కూలిపోయిన రాయల్ నేపాల్ విమానయానాల సంస్థకు చెందిన డకోటా విమాన ప్రమాదం కారణాలను తెలుసుకొనే నిమిత్తం ఈ వారంలో నిపుణుల పరిశీలన ప్రారంభమౌతుంది.

ఈ పరిశీలనలో పాల్గొనడానికై ఖాట్మాండు ప్రభుత్వం చేసిన విజ్ఞప్తి మేరకు ఢిల్లీనుండి ఒక నిపుణుడు ఇక్కడికి రావలసి ఉంది.

ఆగస్టు 1 న పశ్చిమ నేపాల్‌లోని ధూరా పట్నం వద్ద జరిగిన ఈ ప్రమాదాన్ని కనుగొనడానికి జరిగిన ఆలస్యానికి కారణం ప్రాంతీయాధికారులు సరిగా సహకరించక పోవడమేనని తెలిసింది.

ఈ ప్రమాదం జరిగిన నాలుగు గంటలకు, అక్కడికి సమీపంలోని గ్రామవాసులు ప్రమాద జరిగిన ప్రాంతానికి వచ్చి, మెల్లగా లూటీ చేయడం ప్రారంభించారనీమరుదినం మరింత మంది వచ్చి పడడంతో లూట్ చేయడం పూర్తి అయిందని తెలుస్తోంది. అటుపిమ్మట ఒక గ్రామవాసి కొన్ని అమెరికా డాలర్లను స్వదేశీ ద్రవ్యం లోనికి మార్చుకొనడానికి ప్రయత్నించినప్పుడు ఈ ప్రమాదం సంగతి తెలిసిందనీ, అప్పుడు అంటే ప్రమాదం జరిగిన మూడవ రోజున ఇద్దరు పోలీసు అధికారులూ, ఒక అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటరూ ప్రమాదం జరిగిన ప్రాంతానికి వెళ్ళి ప్రేలి కూలిపోయిన విమానంనికి కాపలా ఏర్పాటు చేశారనీ తెలుస్తోంది.

అప్పుడు అంటే, ఆగస్టు 4 పధోరా పట్నంలోని నేపాల్ రేడియో ప్రసారాల ఉద్యోగి సిస్తంతి ద్వారా, ఖాట్మాండుకు ఈ ప్రమాదాని సంబంధించిన సమాచారాన్ని పంపినా, అవతలివారు ఈ సమాచారాన్ని గుర్తింపలేదనీ, అటుపిమ్మట మళ్లీ ఆగస్టు 9 పధోరా పట్నం నుండి ఖాట్మాండుకు సిస్తంతి ద్వారా ఈ విమాన ప్రమాదం దానిలాటి సరిత్రలకు సంబంధించిన సమాచారం అందిందనీ తెలుస్తోంది.

ఈ లూటీ ఎయిన్పై ముగ్గురిని అరెస్టు చేశారనీ, భారత, నేపాల్, అమెరికాలకు చెందిన కరెన్సీ నోట్లు 17 కట్టలు పోలీసులకు తిరిగి వచ్చినాయనీ తెలుస్తోంది.

ఈ విమానంలో ఉండిన 10 మంది ప్రయాణీకులలో కొందరైనా బ్రతికి ఉండవచ్చుననే వార్తలను ఇక్కడి వైద్య శాఖోద్యోగులు ఖండించారు. ఈ ప్రయాణీకులలో భారత దేశంలో నేపాల్ రాయబారిగా ఉండిన శ్రీ సర్దార్‌తాన్ థాపా ఒకరు, వీరి స్మృతి చింతకు సూచకంగా ఖాట్మాండు పౌరులు నిన్న ఇక్కడొక బహిరంగ సభ జరిపారు.

లెబనాన్ మాజీ కార్యదర్శి చిత్రవధ కథ

డెమాస్కస్, ఆగస్టు 20—లెబనాన్ కమ్యూనిస్టు పార్టీ మాజీ కార్యదర్శిని ఆమ్లం గల తొట్టెలో పడేసి చిత్రవధ చేసిన విషయాన్ని సిరియా పరిశీలక ఉద్యోగులు కనుగొన్నారు.

సైనిక పరిశీలన న్యాయమూర్తి ఇచ్చిన తీర్పు నిన్న ప్రకటితమయింది. దాని ప్రకారం 1959 జూన్ 25 న కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి ఫ్రశిహంజాల్లా ఎల్‌హిలో డెమాస్కస్‌లో అరెస్టయారని, అష్రఫ్ మానోసోర్ అనే పేరుతో లెబనాన్ నుంచి సిరియాకు వచ్చినప్పుడు ఈ అరెస్టు జరిగినదని తెలుస్తోంది. మరునాడు ఉదయం 12 గంటలు చిత్రవధ తరువాత ఆయన మరణించారు.

CUZ-1320 TG



ఈ తేడా పై మెరుగులో...

కారణము

కార్బొరండమ్ యూనివర్సల్‌వారి పూతపెట్టిన గరుకు కాగితము

కార్బొరండమ్ యూనివర్సల్ వారి సిలికాన్‌కార్బైడ్ 'అలాక్సైట్' పూత పెట్టిన గరుకు కాగితములు చర్మము చర్మపు వస్తువులకు అతి సున్నితమైన పై మెరుగు నిస్తాయి. అవి చర్మమును బాగి పీకకుండా అతి మృదువైన ఉపరితలాన్ని పొందించేటట్లు సరియైన నిర్ణయాలతో తయారౌతాయి.

గరుకు కాగితములు అఱ్ఱేజివులు

ఫ్లింటు (ఇసుక), గార్నెట్, ఎమరీ అలాక్సైటు & సిలికాన్ కార్బైడు షీట్లు, రోల్సు, బెల్టులు. డిస్కులు కన్‌వరటెడ్ షేపుల వగైరాలలోను. ఇంకా వెనుక కాగితము బట్ట, పీచు, ఇతర వస్తువులకు అంటించ బడినవి ఇవేగాక వాటర్‌ప్రూఫ్ సిలికాన్ కార్బైడ్ అఱ్ఱేజివు కాగితపు రీములు & అలాక్సైటు రెసిన్ సాండర్ డిస్కులు మొదలగు పరికరాలు.

ఉత్తమ ఫలితాలను మాచే తయారగు పూతపెట్టిన గరుకు కాగితములు

కార్బొరండమ్ యూనివర్సల్ లిమిటెడ్

హెడ్ ఆఫీసు 52/53 జహంగీరు స్ట్రీటు మద్రాసు 1 టెలిఫోను 29141 (8 లైనులు) కార్ఖానా తిరువత్తియూరు

మద్రాసు, పాండిచ్చేరి, ఆంధ్రప్రదేశ్, మైసూరు మరియు కేరళ రాష్ట్రాలకు డిస్ట్రిబ్యూటర్లు —మెసర్సు ఆర్ సుబ్బరామిష్ అండ్ కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్. "వాన్‌గార్డు హౌస్", 11/12 సెకండ్ లైన్ బీచ్, మద్రాసు-1 ఫోన్. 23060. తంతి "ABRASIVES" బ్రాంచి 141, రాష్ట్రపతి రోడ్, సికింద్రాబాద్ ఫోన్ 74212 తంతి "ABRASIVES"

కోమల దేహానికీ నిర్మల శరీరానికీ శీతల సుగంధానికీ

టాటావారి ఒడి కొలోన్ సబ్బు

Printed and Published by S. V. Swamy B.A., on behalf of Andhra Prabha Limited and Printed at Andhra Prabha Press and published at Chittoor. Editor Neelamraju Venkataseshaiah.

Regd. No. A-4
ANDHRA PRABHA, CHITTOOR
సంపుటి : 25 — సంచిక : 231
6 పేజీలు వెల : 7 నయాపైసలు
చిత్తూరు : గురువారం
23-8-1962

THE LARGEST CIRCULATED TELUGU DAILY

ఆంధ్రప్రభ

ఎడిటర్: నీలంరాజు వెంకట శేషయ్య

802504

SIMULTANEOUSLY PUBLISHED FROM CHITTOOR & VIJAYAWADA

ఢిల్లీ విద్యార్థుల ఆరోగ్యం

ఢిల్లీ, ఆగస్టు 22— ఢిల్లీలోని పురపాలక పాఠశాలల్లో ఉన్న విద్యార్థులలో నూటికి 60 మంది ఏదో ఒక వ్యాధితో బాధపడుతున్నట్లు వైద్య పరీక్షవల్ల తేలిందని కేంద్ర ఆరోగ్యశాఖ ఉపమంత్రి డా॥ డి. ఎస్. రాజు రాజ్యసభలో శ్రీ ఎ. బి. వాజ్‌పాయికి తెలియజేశారు. వీరందరికీ తగిన చికిత్సా సదుపాయాలు కల్పించినట్లు కూడా చెప్పారు.

చైనా దురాక్రమణపట్ల భారతకమ్యూనిస్టుల వైఖరి స్వాగతప్రాయం

వంగపత్రికలో చిత్రంపై లోక్‌సభలో అలజడి

కమ్యూనిస్టుల నింద్యమైన మౌనంపై ఆక్షేపణ

ఢిల్లీ, ఆగస్టు 22— బెంగాలునుంచి వెలువడే కమ్యూనిస్టు పత్రిక 'స్వాధీనత' లో ఈ క్రిందివిధంగా చిత్రం ఒకటి వెలువడింది....కొందరు భారతీయ రైతులు సుత్తి, కొడవలి పుచ్చుకుని ఉన్నారు. ఒకడు ఒక కంకి పట్టుకున్నాడు. ఇంకొక వరసలో కొందరు ఇట్లాగే సుత్తి కొడవలితో విలబడి ఉన్నారు. వారు భారతీయ రైతు పట్టుకుని ఉన్న కంకికోసం చేతులు జాచుతున్నారు. ఈ చిత్రం సంగతిని గురించి లోక్‌సభలో ప్రజా సోషలిస్టు సభ్యుడు శ్రీ హేం బారువా ప్రస్తావించి "చైనా అనుకూలవర్గం ఒకటి వృద్ధి పొందుతున్నది" అని హెచ్చరించారు.

చైనా రైతులు మన ఎల్లలు దాటివస్తుంటగా, మన రైతులు వారికి స్వాగతమిస్తున్నట్లు ఈ పత్రికలో చిత్రించినారనీ, ఈ చిత్రాన్ని చూసిన ప్రతి భారతీయుడూ క్రుద్ధుడవుతాడనీ, ప్రభుత్వం ఈ పత్రికపైన చర్య తీసుకొనక పోవటం దురదృష్టకరమనీ శ్రీ హేంబారువా అన్నారు.

దేశీయాంగ మంత్రి శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రీ సమాధానం చెప్పారు:—ప్రభుత్వం ఈ చిత్రాన్ని చూసింది. ఈ చిత్రాన్ని చూసినవారు దానిని ఏవగించుకొనటం సహజం. మన ఎల్లలపై ఇటీవల జరిగిన సంఘటన ఫలితంగా, ఇటువంటి చిత్రాలు మరింత ఏవగింపును కలిగిస్తాయి. ఈ చిత్రంలో చూపిన మైత్రీభావం, అపార్థానికే దారితీస్తుంది. మనదేశం ఎల్లలను ఇంకొకరు ఆక్రమించినా కూడా భారత కమ్యూనిస్టుపార్టీ వారికి తమ స్వాతంత్ర్య విషయమై ఇంకా సునిశ్చితాభిప్రాయం లేదు. భిన్న భావాలు కలిగివాయి. మనం ప్రశాంతంగా ఉండాలి. ప్రజలలో అలజడిని గాని అపార్థాలను గాని కలిగించరాదు. ఈ చిత్రాన్ని గురించి చట్ట సంబంధమైన చర్యలు ఏవి తీసుకోవాలా అని విచారించాలి. న్యాయశాఖను, పశ్చిమ బెంగాలు ప్రభుత్వాన్ని సంప్రదిస్తాము."

పై చిత్రంలో ఈ క్రింది వివరాలు కూడా ఉన్నాయని మంత్రి తెలియజేశారు:—ఒక మూల ముగ్గురు పరుగెత్తుతున్నారు. వారిలో ఒకరు సిక్కుయుడు. రెండవ వ్యక్తి గుడ్డలు సరిగా లేనివాడు—మూడవ వ్యక్తి ఒక అంగీ, ధోతీ కట్టుకుని ఉన్నాడు.

ఒకరు: అంగీ, ధోతీ కట్టుకుని పరుగెత్తున్న వ్యక్తి, దేశీయాంగ మంత్రి!

శ్రీ లాల్‌బహదూర్: పరుగెత్తు తున్నవ్యక్తి తలచినంత బలహీనుడు కాదు దేశీయాంగమంత్రి.

ప్రజాసోషలిస్టు సభ్యులు, తదితర సభ్యులు ఉద్రేకంతో ప్రశ్నలు వడగసాగారు. కమ్యూనిస్టు సభ్యులు మాత్రం మాట్లాడకుండా కూర్చున్నారు. అప్పుడు శ్రీ హెచ్. వి. కామత్ లేచి "కమ్యూనిస్టులు మాట్లాడరేం? దోషభూయిష్టమైన మౌనం వహించారేమి?" అని అడిగారు.

అబ్రహాంనాటి దేవాలయం

జోర్డాన్‌లో అమెరికన్ శాస్త్రజ్ఞుల పరిశోధన

అమ్మాన్, ఆగస్టు 22—బైబిలు పాత నిబంధనలోని పురాణ పురుషులు అబ్రహాం, జాకబ్‌లు దైవ ప్రార్థన లొనర్చిన పురాతన దేవాలయం, జోర్డాన్‌లో అమ్మాన్ నగర ప్రాంతంలో, అమెరికన్ ప్రాచ్య పరిశోధకసంస్థకు చెందిన పురాతత్వ శాస్త్రజ్ఞులు, త్రవ్వకాలలో బైలుపడి, గుర్తింపబడినట్లు జోర్డాన్ ప్రభుత్వ పురావస్తు శాఖ నిన్న ప్రకటించింది.

కానవీయులనాటి సీబెర్ నగరంలోని అనేక దేవాలయాలలో ఇది ఒకటని భావిస్తున్నారు.

అమ్మాన్ నగరానికి ఉత్తరంగా ఫాఫ్నాక్ ప్రాంతంలో పూర్వపు సీబెర్ నగర స్థలంలో అమెరికన్ భూగర్భ శాస్త్రజ్ఞులు ఇప్పటికి ఏడు వారాలుగా పురాతన సాధాలకోసం త్రవ్వకాలు సాగించి ముగించారు.

భూమిలో పొరలు పొరలుగా త్రవ్వుకొంటూ పోగా ఒక పవిత్రాన్నాలకలాపు పరుసని కట్టడాలు, ఒక్కొక్కొ అంతస్తున బయల్పడుతూ వచ్చాయట. బైబిలు (పాత నిబంధన) కాలం నాటి పురాతన నగరం అంతా కూడా త్రవ్వకాలలో బైటపడిందని ప్రభుత్వ ప్రకటనలో

కటాంగా లీనీకరణపై సమితి ప్రణాళిక

లియోపోల్డ్‌విలీ, ఆగస్టు 22—కటాంగాను తిరిగి కాంగోతో కలుపడానికిగాను సమితికార్యదర్శి చేసిన ప్రణాళికను కాంగో ప్రధాని శ్రీ అడోలా పూర్తిగా అంగీకరించారు.

గత రాత్రి సమితి కార్యదర్శి ఉథాంట్ సమితి సర్వసభ్య సమావేశంలో ఈ ప్రణాళికను నివేదించారు. శ్రీఅదొలా గతరాత్రే ఈ ప్రణాళికపై చర్చకు మంత్రి మండలిని సమావేశ పరిచారు. ప్రణాళికా వివరాలను కాస్త ముందుగానే శ్రీ గార్డినర్ శ్రీ అదొలాకు అందజేశారు. కాంగో ప్రభుత్వం ఈ ప్రణాళికను అంగీకరించింది.

అయితే యింకా ప్రణాళికా వివరాలు అధికారయుతంగా శ్రీ అదొలాకు అందలేదు.

శ్రీమతి రాజబన్సీదేవి కోలుకొంటున్నారు

హైదరాబాదు, ఆగస్టు 22—మాజీ రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్రప్రసాద్ సతీమణి శ్రీమతి రాజబన్సీదేవి ఇప్పు డిప్పుడే ఆరోగ్యం కొంత కోలుకొంటున్నా పరిస్థితి ఇంకా కొంత ఆందోళనకరంగానే వున్నదని తెలుస్తున్నది. వారి ఆరోగ్యాన్ని గురించి డాక్టర్ శ్రీ వత్సవ ఒక ప్రకటన చేశారు. నిన్న ఉస్మానియా ఆసుపత్రి వైద్యులు డాక్టర్ బి. కె. నాయక్, డాక్టర్ యన్. రామచంద్రరావు శ్రీమతి రాజ బన్సీదేవి ఆరోగ్యాన్ని పరీక్షించారు. నిన్న రాత్రి పరిస్థితి కొంత కుదుటపడినట్లు కన్పించింది. నాడి, రక్తప్రసారం సాధారణంగానే వున్నదని వైద్యులు ప్రకటించారు.

మంటల వాన

మెక్సికోసిటీ, ఆగస్టు 22— ఇక్కడకు 800 కిలోమీటర్ల దూరాన ఉత్తరంగా ఎల్‌రేయున్ జిల్లాలో నిన్న మంటల వాన కురిసిందనీ, వాన చినుకులు దేహంమీద పడగానే మంటలు దురదలు ప్రారంభమయి, చర్మమంతా ఎర్రగా దద్దుర్లెత్తి పొంగిందనీ వానలో తడిసిన రైతులూ, ఒక స్త్రీ చెప్పినట్లు, ఎల్ యూనివర్సల్ పత్రిక ప్రకటించింది.

భూసేకరణ సవరణ చట్టంపై లోక్‌సభ చర్చ

ఉభయపక్షాల సభ్యుల విమర్శలు: పరస్పర సమాలోచనలకు యత్నం

ఢిల్లీ, ఆగస్టు 22— భూసేకరణ సవరణ చట్టంపై లోక్‌సభలో ప్రతిపక్షాలు, కాంగ్రెసు సభ్యులు తీవ్రంగా విమర్శలు చేసిన ఫలితంగా చర్చ మంగళవారానికి వాయిదా వేసుకున్నారు. ఈ సవరణ బిల్లులో అనవసర అంశాలు ఉండేపట్ల పరస్పర సంప్రదింపులద్వారా పై లోపాన్ని నివారిస్తానని కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్ అన్నారు.

ఈ సవరణ చట్టంపై లోక్‌సభలో 4½ గంటలపాటు తీవ్రమైన విమర్శలు జరిగినవి. ఈ తీవ్రమైన విమర్శల ఫలితంగా, ప్రస్తుతం ఈ చట్టాన్ని సమష్టి పరిశీలన సంఘానికి పంపనికి అవసరమైన కాల వ్యవధి లేనందున ముఖ్యమైన సభ్యులతో సంప్రతింపులు జరిపి అనవసరమైన లోపాలు ఏవైనా వుంటే వాటిని నివారించనికి ప్రయత్నిస్తాననీ, ఇందుపై సభ్యులకుగల అపోహలను కూడా నివారించనికి కృషి చేస్తానని మంత్రి శ్రీ పాటిల్ అన్నారు.

ఈ చట్టం చాలవరకూ ధనికులు, పెట్టుబడిదార్లకు మాత్రమే లాభిస్తున్నందున పూర్తిగా రద్దు చేయాలని ప్రతిపక్షాలు, కొందరు కాంగ్రెసు సభ్యులు కోరారు. ఈ శాసనాన్ని అమలు జరుపటంవల్ల హెచ్చుగా అవినీతి, అక్రమాలు పెరిగిపోతవని వ్యవసాయశాఖ మాజీ మంత్రి శ్రీ ఎ పి జైన్ తీవ్రంగా విమర్శించారు. "ప్రజా సంక్షేమం" పేర ఈ చట్టాన్ని పెట్టుబడిదార్లు దుర్వినియోగపరుచగలరనీ, ఒకరి భూమిని దౌర్జన్యంగా కాజేసి మరొకరికి ఇచ్చే హక్కు ప్రభుత్వానికి లేదనీ చాలమంది ఎంపీలు తీవ్రంగా విమర్శలు చేశారు.

ప్రభుత్వేతర పారిశ్రామిక సంస్థలకు పరిశ్రమల స్థాపించుకోవటానికి అవసరమైన స్థలాలను సేకరించి పెటడంలో సుప్రీంకోర్టు తీర్పు ఫలితంగా ప్రస్తుతం హెచ్చు ఇబ్బందులను ఎదుర్కొనవలసి వస్తున్నందున, ఈ విషయమై గత మాసం రాష్ట్రపతి ఒక అత్యవసరం చట్టాన్ని జారీ చేశారు. ఈ అత్యవసర చట్టం స్థానే కేంద్ర ప్రభుత్వం పై సవరణ చట్టాన్ని ప్రతిపాదించింది.

ఉత్తర ప్రదేశ్‌లోని ఒక పరిశ్రమకుగాను స్థలాన్ని సేకరించే విషయంలో రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న చర్య సరికాదని గత డిశంబరు మాసంలో సుప్రీం కోర్టు తీర్పు ఇచ్చిన విషయం పాఠకులకు విదితమే. పరిశ్రమలు, నిర్మాణ కార్యక్రమాల నిర్వహణ "ప్రజా సంక్షేమ" కార్యంగా పుంచేటప్పు భూసేకరణ చట్టం అన్వయించదని సుప్రీంకోర్టు తమ తీర్పులో పేర్కొన్నది.

రాష్ట్రపతి జారీచేసిన అత్యవసర చట్ట కాలపరిమితి సెప్టెంబరు 16 కల్లా ముగియనున్నది. ఈ శాసనంపై ప్రజాభిప్రాయాన్ని తీసుకోవటంలో కానీ, సెలెక్టు సంఘానికి నివేదించటంలో కానీ ప్రభుత్వానికి ఏలాటి శ్రేయం లేదని సవరణ చట్టాన్ని ప్రతిపాదిస్తూ మంత్రి శ్రీ పాటిల్ అన్నారు.

శాసన సంబంధమైన భూసేకరణ సహకార సంఘాలకు, ప్రభుత్వ పరిశ్రమలకు మాత్రమే అన్వయించాలనీ, ప్రజా సంక్షేమం పేర పెట్టుబడిదార్లకు లాభం కలిగేలా చూడరాదని కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ హోమీదాజీ అన్నారు.

ఈ చట్టం ఫలితంగా రైతు ఆస్తి హక్కులు చాల దెబ్బతింటవనీ, ప్రభుత్వేతర పారిశ్రామిక వేత్తల లాభాలపై రైతులకు అన్యాయం చేయరాదనీ శ్రీ కాశీనాథ గుప్త (మహారాష్ట్ర) అన్నారు.

ఈ శాసనంలోని అంశాలన్నీ చాల సక్రమంగానే వున్నవని శ్రీ వి బి. గాంధీ (కాం—మహారాష్ట్ర) వాదించారు.

ఈ చట్టం ప్రభుత్వ పరిశ్రమలకు మాత్రమే వర్తించేటట్లు నిబంధనలను పొందుపరచాలని శ్రీమతి రేణుకా రాయ్ (కాం—పశ్చిమబెంగాల్) అన్నారు.

చిన్నకారు రైతుల భూములను చట్టం ద్వారా కాజేసి భారీ పారిశ్రామికవేత్తలకు యివ్వరాదనీ, త్వరపడి శాసనం చేయటానికి పూనుకొనే కన్నా సుభద్రా జోషి సమగ్రమైన పరిశీలన అవసరమనీ శ్రీమతి అన్నారు.

సంగీత నాటక అకాడమీ 1961-62 బహుమతులలో, కర్ణాటక గాత్ర సంగీతానికి బిరుదు పొందిన శ్రీమతి డి. కె. పట్టమ్మాళ్‌కు బహుమతి ఉత్సవంలో రాష్ట్రపతి అకాడమీ పతకం బహూకరిస్తున్నారు.

చైనా తగాదా పెట్టిన భూమికి చైనాకు సంబంధం లేదు

టిబెట్‌ను ఆక్రమించుకున్న తర్వాత పేచీపెట్టారని నెహ్రూ వివరణ

ఢిల్లీ, ఆగస్టు 22—"మనం చైనా భూభాగాన్ని ఆక్రమించామని చైనా వారంటున్నారు. పదిహేనేండ్ల క్రిందటి వరకూ చైనావారు ఆ పరిసరాలలో లేరు. అప్పుడు వారు టిబెట్‌లో కూడా లేరు. టిబెట్‌వారికి మనతో పేచీలేదు. చైనావారు ఆ తర్వాత టిబెట్‌లో చేరి, కొంతకాలం గడిచిన పిమ్మట చైనావారు తగాదాకు దిగారు. టిబెట్‌తో మాత్రం చిరకాలంగా మనకు ఒకటి రెండు విషయాలపై వివాదం ఉండేది" అని శ్రీ నెహ్రూ రాజ్య సభలో చెప్పారు.

సరిహద్దులపై చర్చను ప్రారంభిస్తూ శ్రీ నెహ్రూ ఇంకా ఇట్లా చెప్పారు —లడఖ్‌లో పరిస్థితి ఆగస్టు 13 వ ఉన్నట్లే ఉన్నది అయితే కాల్పులు జరిగినాయని పరస్పరం ఆరోపణలు చేసుకొనటం జరిగింది. కాల్పులు జరిగినా ఎవ్వరికీ గాయాలు తగలనట్లు జరిగిఉన్నట్లు విదితమవుతున్నది పరిస్థితి మెరుగు అయిందని చెప్పలేను గాల్వాన్‌కు మన సైనికదళం చేరుకుంటున్నది విమానాల ద్వారా సరఫరాలు అందజేస్తున్నాము. మన బలాన్ని వృద్ధిచేసుకుంటూ, శాంతియుత పరిష్కారానికి మార్గాలను వెదకాలి ఇరుపక్షాలూ ఉపసంహరించుకోవాలని మనం చేసిన సూచనకు చైనా ఒప్పుకుంటూ అందనే ఇంకా ఆశిస్తున్నాను. దీనివలన ఎవ్వరి ప్రతిష్ఠకూ భంగం కలుగదు. తాము మొదటనుంచీ లడఖ్‌లో ఉన్నట్లు చైనావారు చెప్పే మాట సరికాదు వారు ఇటీవల ఎచ్చినారు. ఇటీవలనే టిబెట్‌లోకి వచ్చి, లడఖ్‌కు వచ్చారు ఇరు పక్షాలూ ఉపసంహరించుకుని, ఉద్రేక రహితమైన వాతావరణం కల్పించి, చర్చలకు వీలు కలగజేయటం అవసరం చైనాకు ఆగస్టు 4 వ ఇదే సూచించాము. ఈ షరతులపై చర్చలకు మనం సిద్ధం.

సమితి సమావేశానికి శ్రీ కృశ్చేవ్

బాన్, ఆగస్టు 22—సెప్టెంబరులో జరిగే సమితి సర్వసభ్య సమావేశానికి తాను బహుశా హాజరు కావచ్చునని మాస్కోలో పశ్చిమ జర్మన్ రాయబారితో రష్యా ప్రధాని శ్రీ నికితా కృశ్చేవ్ అన్నారని అభిజ్ఞ వర్గాలద్వారా తెలిసింది.

ఈ విషయాన్ని శ్రీ కృశ్చేవ్ రష్యా రోదసీ యాత్రికుల గౌరవార్థం క్రెమ్లిన్‌లో ఏర్పరిచిన విందులో డాక్టర్ హాన్స్ క్రోవెన్‌తో అన్నారు.

సమితి సర్వసభ్య సమావేశంలో పశ్చిమదేశ అగ్రరాజ్యాలు మూడింటిపై రష్యా దాడికి తట్టుకొనమని పశ్చిమ జర్మన్ ప్రభుత్వం కోరుతున్నది అందువల్లనే రష్యా దాడులను, విమర్శలను తట్టుకొనేముందు పశ్చిమదేశ దృక్పథం సుస్థిరం చేసుకొనడానికి ఈలోపుగానే పశ్చిమ విదేశ మంత్రుల సమావేశం జరగాలని ప్రభుత్వ వర్గాలు అంటున్నాయి.

అయితే శ్రీ కృశ్చేవ్ రూఢిగా సమితి సమావేశానికి హాజరవుతారని తెలిసేవరకు అమెరికా, బ్రిటన్, ఫ్రాన్సులు ఆగుతున్నాయని సూచనప్రాయంగా తెలిసింది.

కామన్వెల్తు ప్రధానులసభలో కాశ్మీరు ప్రశ్నను రానివ్వము

లోక్‌సభలో శ్రీ నెహ్రూ ప్రకటన

ఢిల్లీ, ఆగస్టు 22—'జరగబోయే కామన్వెల్తు ప్రధానుల సమావేశంలో కాశ్మీరు సమస్యను గురించి ఎవ్వరైనా ప్రస్తావిస్తే, వారికి అట్లా ప్రస్తావించే హక్కులేదని చెప్తాను' అని శ్రీ నెహ్రూ లోక్‌సభలో చెప్పారు.

శ్రీ ప్రకాశ్‌వీర్ శాస్త్రి ప్రశ్నకు సమాధానంగా, కామన్వెల్తు ప్రధానుల సభ, ఉమ్మడి మార్కెట్‌లో బ్రిటన్ చేరిక సంగతినీ, మరి కొన్ని విషయాలనూ గురించి ఆలోచించటానికే జరుగుతున్నదని శ్రీ నెహ్రూ చెప్పారు.

శ్రీ నెహ్రూ ఈ సభలు జరిగిన తర్వాత ఘనా, నైజీరియాలకు వెళ్తున్నట్లు విదేశాంగ శాఖ ఉపమంత్రి శ్రీ దినేశ్‌సింగ్ చెప్పారు.

శ్రీ హేంబారువా : ప్రధాని ఆరోగ్యం బాగా లేదు కాబట్టి వారు ఈ ప్రయాణాలు చేసి అలసిపోరాదు.

శ్రీ నెహ్రూ : నేను వెళ్తున్నాను. నేను పోకూడదని చెప్పారు. అయినా వెళ్తున్నాను అయితే విదేశాలకు పోవచ్చునా లేదా అని వైద్యుల సలహాను అడిగిలేదు.

ఖనిజాల రవాణా ఫ్యాక్టరీ

ఢిల్లీ, ఆగస్టు 22—విశాఖపట్నం రేవులో ఖనిజాల ఎగుమతి సౌకర్యాలకు ఒక కర్మాగార నిర్మాణం పని అమెరికన్ కంపెనీ—స్టీ ఫెక్స్— ఆడిసన్ కంపెనీకి కంట్రాక్టు ఇచ్చినట్లు నేడు రాజ్యసభలో నౌకా వ్యవహారాల మంత్రి శ్రీ రాజబహదూర్ తెలిపారు.

మలయాకు భారత ఆవ్రో విమానం

తీసుకోవాలని ప్రధాని టుంకూరహమాన్ సంకల్పం

కౌలాలంపూర్, ఆగస్టు 22—భారతదేశంలో తయారైన ఆవ్రో 748 విమానం "సుబ్రతో"ను మలయా అవసరాలకోసం సంపాదించే అవకాశాలను పరిశీలించవలసిందిగా పౌర విమాన శాఖ ప్రవీణులను అడుగుతారని మలయా ప్రధాని టుంకూ అబ్దుల్ రహమాన్ నిన్న ఇక్కడ సూచనగా అన్నారు వారు నిన్న తన సహచర మంత్రులతో కలిసి "సుబ్రతో" విమానంలో మలయా రాజధాని నగరంపై విహరించారు.

"సుబ్రతో" విమానం ఇప్పుడు ఆగ్నేయాసియాలో ప్రదర్శనలు జరుపుతున్నది.

శ్రీ జైనారాయణ్ వ్యాస్‌కు ప్రధాని నెహ్రూ హామీ

ఢిల్లీ, ఆగస్టు 22—తనకు తెలిసినంతవరకు కొన్ని పత్రికలలో ప్రకటించినట్లు రాజస్థాన్ కాంగ్రెస్ నాయకుడు శ్రీ జైనారాయణ్ వ్యాస్‌పై ఎట్టి క్రమశిక్షణ చర్య తీసుకోలేదని ప్రధాని నెహ్రూ శ్రీ వ్యాస్‌కు లేఖ వ్రాసినట్లు తెలుస్తున్నది.

ఇటీవలి జాతీయ ఎన్నికలలో తను కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా పనిచేయలేదనీ, కాకపోతే యోగ్యతాయోగ్యతలనుబట్టి కొందరు వ్యక్తులనుమాత్రం వ్యతిరేకించినట్లు శ్రీ వ్యాస్ కాంగ్రెస్ అధిష్ఠానవర్గానికి నివేదించినట్లు తెలుస్తున్నది.

గౌహతి విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షుని రాజీనామా

విచారణసంఘ నివేదికపై విశ్వవిద్యాలయ న్యాయస్థానంచేసిన తీర్మానం ఫలితంగా

గౌహతి, ఆగస్టు 22— గౌహతి విశ్వ విద్యాలయ న్యాయస్థానం నిన్న గౌహతి విశ్వవిద్యాలయ విచారణ సంఘం నివేదికను పరిశీలించడం ప్రారంభించడంతో ఆ విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుడు శ్రీ పణిదత్త తమ పదవికి రాజీనామా ఇచ్చారు.

గౌహతి విశ్వవిద్యాలయం న్యాయస్థానం ఏకగ్రీవంగా చేసిన తీర్మానం మేరకు శ్రీ పణిదత్త తమ పదవికి రాజీనామా నిచ్చారు.

ఈ విశ్వవిద్యాలయంలోని కళల విభాగం అధ్యక్షుడు (డీన్) డా. బి. కె. బారువా కూడా తమ పదవికి రాజీనామాయిస్తూ, ఈ పదవిని తిరిగి పొందడానికై తాను పోటీచేయనని హామీనిచ్చారు.

నూతన ఉపాధ్యక్షుని ఎన్నుకొనే వరకూ ఈ విశ్వవిద్యాలయ వ్యవహారాలను నడుపుతూ ఉండవలసిందిగా ఈ న్యాయస్థానం, ఈ విశ్వవిద్యాలయం అధ్యక్షుడైన అస్సాం గవర్నరు, జనరల్ ఎస్. ఎం. శ్రీనగేశ్‌ను కోరింది. ఈ న్యాయస్థానం సమావేశానికి జనరల్ శ్రీనగేశ్ స్వయంగా అధ్యక్షత వహించారు.

విశ్వవిద్యాలయ నూతన ఉపాధ్యక్షుని ఎన్నుకొనే నిమిత్తం ఈ న్యాయస్థానం ఈ నెల 31న షిలాంగ్‌లో సమావేశమవుతుంది.

ఈ న్యాయస్థానం నిన్నటిరోజంతా పూర్తిగా విచారణ సంఘం నివేదికపై చర్చలు జరిపి, ఒక తీర్మానంచేస్తూ, విశ్వవిద్యాలయ విచారణ సంఘం నివేదికవల్ల బయటపడిన విశ్వవిద్యాలయ ఆర్థిక వ్యవహారాలలోని చాలా తీవ్రమైన అవకతవకలనూ, విశ్వవిద్యాలయ వ్యవహారాలలోని లోపభూయిష్టమైన నిర్వహణనూ, వాటిపై ఇద్దరు ఉద్యోగులకూ సరిగా అదుపులేకుండా ఉండడాన్ని తాను చాలా పెద్ద తప్పులుగా భావిస్తున్నానని తెలియజేసింది.

విశ్వవిద్యాలయంలోని కొందరు ఉద్యోగులపై ఆరోపించిన లంచగొండి నేరాల విషయమై తాము ఏ నిర్ణయానికీ రాలేని పరిస్థితిలో ఉండిపోయామని విచారణ సంఘంవారు చేసిన సూచనను ఈ న్యాయస్థానం తన గుర్తింపులోనికి తీసుకొంటూ, విశ్వవిద్యాలయ "ప్రస్తుత, భవిష్యత్తులలోని" శ్రేయస్సు దృష్ట్యా, సంఘం ఈ విశ్వవిద్యాలయం గౌరవ ప్రతిష్ఠలనూ, ప్రఖ్యాతినీ, నైతికాధికారాన్నీ గట్టిగా నిలబెట్టడానికై, ఈ విశ్వవిద్యాలయ ఉన్నతాధికార సంస్థగా తాను ఈ విషయమై ఏదో ఒక చర్యను తీసుకొనడం తప్పనిసరి కర్తవ్యంగా ఏర్పడిందని తెలియజేసింది.

ప. ఇరియన్‌కు రిఖీ ఆగమనం

సమితి పరిశీలనసంఘ ఏర్పాట్లు

హేగ్, ఆగస్టు 22—ఉథాంట్ ప్రధాన సలహాదారుడు బ్రిగేడియర్ రిఖీ నిన్న ఇక్కడికి వచ్చారు. డచ్—ఇండొనేసియా యుద్ధ విరమణ ఒడంబడిక సరిగ్గా అమలు జరిగేటట్లు పరిశీలన ఏర్పాట్లను వీరు జరుపుతారు.

ఆయనతోపాటు కెప్టెన్ పెలిన్ (స్వీడన్ నౌకాశాఖ) వచ్చారు ఈయన సమితి పరిశీలక బృందానికి అధ్యక్షం వహిస్తారు. త్వరలో తాను డచ్ గవర్నర్ శ్రీ పియుట్ ప్లాటిల్, డచ్ కమాండర్ రేర్ అడ్మిరల్ లిండర్ గ్రీనర్‌ను కలుసుకొంటారని శ్రీ రిఖీ చెప్పారు.

సెంటానీ విమానాశ్రయంలో కొందరు పాపువన్లు ప్రదర్శనలు జరిపారు.

సిల్చార్‌లో విద్యార్థుల సమ్మె - ప్రదర్శనలు

సిల్చార్, ఆగస్టు 21—గత సంవత్సరం భాషా సమస్య వివాదాలలో పాల్గొన్న విద్యార్థులపై మోపిన అన్ని నేరారోపణలనూ ఉపసంహరించుకోవాలనీ, వెంటనే మెహ్రోత్రా సంఘం నివేదికను ప్రకటించాలని కోరుతూ దాదాపు 10 వేల మంది విద్యార్థులు సమ్మెచేసి, పట్టణంలోని ముఖ్య వీధులలో ప్రదర్శనలు జరిపారు.

కరీంగంజ్, హయిలకండి తదితర గ్రామ ప్రాంతాలలోని కళాశాలలకూ, పాఠశాలలకూ చెందిన ఈ విద్యార్థులు గాంధిబాగ్ వద్ద ఒక బహిరంగ సమావేశం జరిపి తమ కోరికలను అమలు జరుపాలని కోరుతూ తీర్మానించారు.

రష్యన్ రోదసిజంట భూమికి చేరిన వైనం

తిరిగి వాతావరణం చొరగానే నికొలయేవ్‌కు భయంవేసిందట

మాస్కో, ఆగస్టు 22—తమతమ ఉపగ్రహాలలోనుండి గాలి గుమ్మటాలలో భూమికి దిగిరావటంలో తమ భావాలను అనుభవాలను రష్యన్ రోదసీయాత్రికుల జంట మొదటిసారిగా నిన్న వివరించినపుడు, భూమి వాతావరణంలో ప్రవేశించగానే తనకు కొంతభయంవేసినట్లు ఆండ్రియన్ నికొలయేవ్ విలేఖరులకు వెల్లడించారు.

నికొలయేవ్ పావెల్ పొపొవిచ్‌లు ఆగస్టు 15న భూమికి క్షేమంగా తిరిగి వచ్చిన తర్వాత జరిపిన మొదటి విలేఖరుల గోష్ఠి ఇదే.

తామున్న రోదసీ గోళిక వాతావరణంలో ప్రవేశించగానే రంగురంగుల మంటలు పొగలు రావటం చూడగానేచూడగానే నికొలయేవ్‌కు భయం వేసినదట కాని ఇంతలోనే గుళిక ప్రయాణంలో శాస్త్రీయమైన దోషాలు ఏమీలేవనీ, తన అనుమానాలూ భయమూ అనవసరమేననీ మనస్సుకు స్థైర్యం చిక్కినదట. గతుకుల రోడ్డుమీద కారు నడుస్తున్న విధంగా తనకు అనిపించిందని తర్వాత రోదసీ నౌకను వదిలి గాలి గుమ్మటంలో నేలకు దిగి వచ్చానని తెలిపారు. తాము రోదసీయాత్రకు శిక్షణనంతా నిజమైన రోదసీ నౌకలో పొందినట్లు నికొలయేవ్ వెల్లడించారు. తాము ప్రయాణం చేసినవాస్టాక్ నౌకలో ఒక్కరికే జాగా ఉన్నదనీ తాను మొత్తం నాలు రోజులుమించి రోదసీలోనే ఉండే అవకాశం ఉన్నా అంతవరకే తన యాత్రకు పరిమితి ఉంచారనీ, నికొలయేవ్ తెలిపారు. భూమికి రాగానే భూమిని ముద్దు పెట్టుకోవాలని నికొలయేవ్‌కు అనిపించినదట.

నికొలయేవ్ స్పష్టంగా తెలిపేవరకూ రోదసీ గోళికలలోనే వీరు నేలవరకూ దిగివచ్చినట్లు ఇతరులు భావించారు. గగారిన్, తితోవ్‌లు ఇద్దరు కూడా మునుపు రోదసీ నౌకలను వదిలాక గాలిగుమ్మటాలలో నేలకు దిగివచ్చారు.

పొపొవిచ్, జంటగా రోదసీయాత్ర చేయటం చాలా ఆనందదాయకంగా మహత్తర విషయంగా అనిపించినదని అన్నారు. రోదసీయానాలలో ప్రయత్నాలలో అంతర్జాతీయ సహకారం, అంతర్జాతీయ సమష్టి ప్రయాణాలు సాధ్యమౌతాయన్న ఆశను పొపొవిచ్ వెల్లడించారు. అంతర్జాతీయ యాత్రకు భాషా విభేదాలు ఎట్టి అభ్యంతరమూ కలిగించవనే తలపోస్తున్నట్లు చెప్పారు.

[illegible] ఒకరు 125 మైళ్లదూరంలో భూమికి దిగివచ్చారట. రోదసిలో ఒక్కొక్కసారి దాదాపు మూడుమైళ్ల సామీప్యంలోకి (5 కిలోమీటర్లు) రెండు నౌకలు వచ్చినవని పొపొవిచ్ చెప్పారు. పొపొవిచ్ మొత్తం 71 గంటలు రోదసీ నౌకలో ఉన్నారు. ఇంకా ఉండగల్గి ఉండునని నికొలయేవ్ చెప్పినట్లే వీరూ చెప్పారు.

వీరు ప్రయాణం చేసిన రోదసీనౌకలు దాదాపు ఐదుటన్నుల బరువు ఉన్నాయట. వీటిని భూమిమీదనుంచివిద్యుత్ప్రసారంవల్ల నడిపించటమేకాక తమకు తాముగా నడిపించుకొనే అవకాశం కూడా ఉన్నట్లు పొపొవిచ్ తెలిపారు.

ఈ విలేఖరుల గోష్ఠికి ప్రసిద్ధ సోవియట్ శాస్త్రజ్ఞులంతా వచ్చారు. గగారిన్, తితోవ్ ఇద్దరూ కూడా వీరిప్రక్కనే వేదికపై ఉన్నారు.

ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక

దీపావళి కథల పోటీ

1200 రూపాయలు బహుమతులు

ప్రతి ఏడాదివలెనే శుభకృతు సంవత్సరంలో కూడా దీపావళి సందర్భంలో ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక కథల పోటీ నిర్వహిస్తున్నదని ప్రకటించడానికి ఆనందిస్తున్నాము.

1961 దీపావళి కథల పోటీకి రు 1,000 ల బహుమతులు ఇచ్చాము. రచయితలు అందజేస్తున్న సహాయ సహకారాలకు కృతజ్ఞతతో, రచయితలకు ఇతోధికమైన ప్రోత్సాహమివ్వడానికి 1962 దీపావళి కథల పోటీకి రు 1,200 ల బహుమతులు ఇవ్వాలని సంకల్పించాము.

తెలుగు రచయితలు ఈ అవకాశం వినియోగించుకొని, పాఠకులకు ఉత్తమమైన కథలు సమర్పించాలనే మా పూనిక విజయవంతంగా నెరవేరడానికి తోడ్పడాలని అర్థిస్తున్నాము.

మొదటి బహుమతి రు500లు: రెండవ బహుమతి రు 300 లు.

మూడవ బహుమతి రు 200 లు

రెండు కన్సొలేషన్ బహుమతులు : చెరొక రు 100 లు

దీపావళి కథల పోటీలో పాల్గొనేవారు పాటించవలసిన నిబంధనలు:

1. రచన రఠావు సైజులో 10-12 పేజీలకు మించరాదు.
2. సిరాతో కాగితానికి ఒక ప్రక్కనే వ్రాయాలి.
3. ఇతివృత్తం ఆంధ్రుల జీవితానికి సంబంధించినదై ఉండాలి.
4. సాంఘిక, చారిత్రిక ఇతివృత్తం ఏదైనా ఎన్నుకోవచ్చు.
5. అనువాదాలు అంగీకరించబడవు. స్వీయరచనలు మాత్రమే పంపాలి.
6. బహుమతి పొందని కథలలో ప్రచురార్హమైనవి ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రికలో ప్రచురించే హక్కు మాకు ఉన్నది.
7. బహుమతి పొందని రచనలలో ప్రచురార్హం కాని వాటిని రచయితలకు త్రిప్పిపంపగలము.
8. పోటీకి రచన పంపేటప్పుడు కవరు మీద 'దీపావళి కథల పోటీ' అని స్పష్టంగా వ్రాయాలి.

బహుమతి పొందిన కథలను ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక దీపావళి ప్రత్యేక సంచికలో ప్రచురించగలము

దీపావళి కథల పోటీకి రచనలు మాకు చేరవలసిన ఆఖరి తేది | **1962 సెప్టెంబరు 25**

ఎడిటర్

అశోకా అమ్లా రత్నత్రయము...

అశోకా

అమ్లాహేర్ఆయిల్
అమ్లాశాంపూ
అమ్లాబ్రిలియంటైన్



విజయ కెమికల్స్
మద్రాసు-7.

ఒక సీసా,
అనేక
చికిత్సలు!



కీళ్ల వాతము, వాతపునొప్పులు
కండరములు బెణుకుట, అలసట
మొదలగు వాటికి బాధలు.
స్లోఆన్స్ లినిమెంట్ ఉపయో
గించండి. స్లోఆన్స్ మీ నొప్పి
ని తక్షణం దూరం చేస్తుంది.
వార్నర్-లాంబర్ట్
ఫార్మస్యూటికల్ కంపెని
(అపరిమితబాధ్యతతో యు.ఎస్.ఏ.లో స్థాపితము)

ఈ క్రింది
ప్రత్యక్ష వైరుధ్యాలన్నీ

పెన్‌పైన ఎండిపోదు
కాగితంపైన శీఘ్రం ఎండుతుంది

రంగు పల్చ అయినది
వరతంగా ప్రవహిస్తుంది

కాగితంపైన ఎన్నటికీ చెరగదు
కలాన్ని సుబ్బరంగా కడగవచ్చు

కలిసి సులేఖాసిరా

Sulekha
FOUNTAIN PEN INK

అందువలననే సులేఖా
హెచ్చుగా అమ్మకం అవుతున్నది.

SULEKHA WORKS LTD
CALCUTTA • DELHI • BOMBAY • MADRAS



ఉన్మాద చికిత్స

ఒక రోజు మందు వలన లాభము కలుగును.
పది రోజుల మందు వెల రు. 25/— మెంటల్
ఆయిల్ వెల రు. 8/—
రాజవైద్య పం. మనోహర్‌లాల్ మిశ్రా
కౌన్సెనియులం, ఉన్మాద్ చికిత్సాలయం,
చౌక్ మైదాన్ ఖాన్, చార్మినార్
హైదరాబాద్ — ఆం. ప్ర.

ఆంధ్రప్రదేశ్
స్టేట్ ఎలెక్ట్రిసిటీ బోర్డు
వేలం నోటీసు

ఒక మోటారు కారు ఎ.పి.కె. 3349 బ్యూక్ప్మెట్ మోడల్ 1940 సెడాన్ 31—8—62 సా. 3 గం. లకు విజయవాడ వద్ద గుణదల, సెంట్రల్ స్టోర్సు ఆవరణలో డివిజనల్ ఎలెక్ట్రికల్ ఇంజనీరు; ట్రాన్సుఫార్మర్ ఎరెక్షన్ వారిచే వేలము వేయబడును. అమ్మకం షరతులు, ఇతర వివరములు విజయవాడ—2, సూర్యారావుపేట, డివిజనల్ ఎలెక్ట్రికల్ ఇంజనీర్/ట్రాన్సుఫార్మర్ ఎరెక్షన్ డివిజన్ నుంచి తెలుసుకొనవచ్చును.

టి. యల్. స్వామి,
సూపరింటెండింగ్ ఇంజనీర్,
ఆపరేషన్, విజయవాడ—3.

శుభకృతునామ సంవత్సరం
శ్రావణ బహుళ అష్టమి
1962 ఆగస్టు 23, గురువారం
బహుళ అష్టమి: ఉ. 7—17 గం. వరకు
రోహిణి: ఛా. 4—6 గం. వరకు
వర్జ్యం: 37—29 ఘడియలకు పైగా

ఆంధ్రప్రభ

1962 ఆగస్టు 23, గురువారం

నాగరాష్ట్ర నిర్మాణం

నాగరాష్ట్ర నిర్మాణానికి ఒక బిల్లును ప్రధాని నెహ్రూ లోక్‌సభలో ప్రవేశపెట్టారు. దీని కనుగుణంగా భారత రాజ్యాంగ చట్టాన్ని సవరించే మరొక బిల్లు కూడా ప్రవేశపెట్టబడింది. నూతనంగా నిర్మించబడే యీ నాగ రాష్ట్రం భారత సమ్మేళనంలో 16 వ. రాష్ట్ర మవుతుంది.

ఇప్పటి అస్సాం రాష్ట్రం లోని కొహిమా, మొకక్‌చంగ్, ట్యూన్‌సాంగ్ అనే కొండ జిల్లాలు మూడింటితో యీ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడుతున్నది. 1960 జూలైలో భారత ప్రభుత్వం నాగ ప్రజా పరిషత్తుతో చేసుకున్న ఒడంబడిక ననుసరించి రూపొందిన పరిణామ మిది.

ఈ ప్రత్యేక నాగరాష్ట్ర నిర్మాణం అస్సాం రాష్ట్ర ప్రభుత్వానికి యిష్టంలేని మాట వాస్తవమే. కనుకనే యిటీవల యీ బిల్లును రాజ్యాంగ చట్ట మర్యాద ననుసరించి అస్సాం శాసనసభాభిప్రాయం నిమిత్తం పంపినప్పుడు గత్యంతరంలేక ఆమోదిస్తూనే యీ రాష్ట్ర నిర్మాణం జాతీయ సుస్థిరత్వానికి భంగకరమనే విమర్శను రాష్ట్ర ప్రభుత్వం తన తీర్మానంలో చొప్పించకుండా ఉండలేక పోయింది. ఈ విమర్శ ఏంత మాత్రం సహేతుక మైనదికాదు.

నాగరాష్ట్ర నిర్మాణం జాతీయ సుస్థిరత్వానికి భంగకారి కాక పోవడమే కాక, పైపెచ్చు సహాయకారి అవుతుందని నిశ్చయంగా చెప్పవచ్చు. రాష్ట్ర నిర్మాణం జరగకపోతేనే జాతీయ సమైక్యానికి హాని వాటిల్లే ప్రమాదం ఏర్పడి ఉండేది. నాగ రాష్ట్ర నిర్మాణం యీ విపత్తును నివారిస్తూ ఉన్నది.

ప్రత్యేక రాష్ట్రంకొరకుగాక, సర్వ స్వతంత్ర రాజ్యంకొరకే తీవ్రవాదులైన నాగ ప్రాంతీయులు కొందరు ఫిజో అనే అతని నాయకత్వాన కొంత మంది విదేశీయుల సహకార ప్రోత్సాహాలతో సాయుధమైన తిరుగుబాటు నడుపుతూ వచ్చిన సంగతి ఎల్లరికీ తెలిసిందే. భారత ప్రభుత్వం యీ స్వతంత్ర నాగరాజ్య వాదాన్ని పూర్తిగా తిరస్కరించి తిరుగుబాటు నణచ దానికై తీవ్ర చర్యలను తీసుకుంది. వీటి ఫలితంగా ఫిజో పలాయనం చిత్తగించి పర పంచల కాలక్షేపం చేయవలసి వచ్చింది.

అయితే, ఫిజోముఠా వారి ఆగడాలు నాగప్రాంతంలో శాంతి భద్రతలకు ఎడనెడ విషమ పరీక్షలను కల్పిస్తూనే వచ్చాయి. నాగ ప్రజానీకానికి అభయ హస్త మిచ్చి, భారత పౌరులుగా వారిని ఉత్సాహితులను చెయ్యడానికి ప్రత్యేక రాష్ట్ర నిర్మాణం ఆవశ్యకమైంది. కొంత స్వపరిపాలనాధికారంతో అస్సాం రాష్ట్రంలో అంతర్భాగంగా నాగ ప్రాంతాన్ని వ్యవస్థ చెయ్యడం యిందుకు సాహాయ్యకారి అయ్యేటట్టు కనిపించలేదు. అస్సామీయులకూ నాగ జాతీయులకూ మధ్య ఏమంత సౌమనస్యభావం లేక పోవడమే దీనికి కారణం కాదు.

నాగప్రాంతం అస్సాం రాష్ట్రంలో అంతర్భాగంగానే ఉండిపోవాలని అస్సామీయులు పట్టుపట్టగానే సరికాదు. అలా ఉండిపోవడానికి నాగ ప్రాంతీయులను ఉత్సాహపరిచే విధానాలను కూడా వారు అనుసరించడం అవసరం. కాని, అస్సామీయులు యిట్టి ప్రయత్న మేదీ సరిగా చెయ్యలేదనే చెప్పాలి. ఉభయులమధ్య వైమనస్యాలే అంతకంతకు వర్ధిల్లుతూ వచ్చాయి.

అస్సామీ నాయకత్వంలో ఏదో పెద్దలోపముంది. అది స్వజాత్యహంకారాన్ని పురస్కరించుకొని పెంపొందిన లోపం. దీని మూలంగానే నాగ ప్రాంతీయులే కాక, మరికొందరు కొండ జిల్లాలవారు కూడా ప్రత్యేక రాష్ట్రం నిమిత్తమై ఆందోళన చెయ్యడం జరుగుతూ ఉన్నది. ఇప్పటికైనా యీ లోపం తెలుసుకొని విశాల దృక్పథంతో తగిన విధానాలను వారు అనుసరించక పోతే, నాగరాష్ట్ర నిర్మాణానంతరం మిగులబోయే అస్సాం రాష్ట్రంలోనైనా సుఖశాంతు లుండబోవు.

నాగ రాష్ట్ర శాసనసభలో ప్రస్తుతానికి 46 స్థానాలుంటాయి. వీనిలో 6 స్థానాలు ట్యూన్‌సాంగ్ జిల్లాకు కేటాయించబడ్డాయి. తిరుగుబాటుదారుల దుశ్చేష్టలకు తావలమై ప్రస్తుతం అశాంతి నిలయంగా ఉన్న ప్రాంతమిదే. కనుకనే బిల్లులో దీని నిమిత్తం ప్రత్యేక నిబంధనలు చేయవలసి వచ్చింది. 35 గురు సభ్యులతో ఒక ప్రత్యేక సంఘం ఈ జిల్లాకు ఏర్పాటుచేస్తారు. శాసన సభకు ఎంచుకోవలసిన ఆరుగురినీ ఈ ప్రాంతీయ సంఘం తమలో నుంచే ఎంచుకుంటుంది. తక్కిన 40 స్థానాల సభ్యులూ ఆయా నియోజక వర్గాలనుంచి ఎన్నుకోబడిన వారు.

అస్సాం రాష్ట్రానికి, నాగ రాష్ట్రానికి హైకోర్టు మాత్రం ఉమ్మడిగా ఉంటుంది. ట్యూన్‌సాంగ్ ప్రాంతంలో శాంతి పరిస్థితులు నెలకొనే పర్యంతం నాగరాష్ట్ర శాంతి భద్రతల బాధ్యత నాగరాష్ట్ర గవర్నర్ దిగా ఉంటుంది. నాగరాష్ట్ర నిర్మాణంతో ప్రజా సహకారం యితోధికంగా ప్రభుత్వ కృషికి లభించడం తథ్యం గనుక, అచిరకాలంలోనే నాగరాష్ట్రం ఎట్టి తిరుగుబాటులకూ చోటులేని శాంతిసీమగా విలసిల్లగలదను టకు సందేహం లేదు.

చిత్తూరుపేటల్లో విద్యుచ్ఛక్తి సరఫరా

మంత్రులకు ప్రజల విన్నపాలు సఫలం

చిత్తూరు, ఆగస్టు 21—చిత్తూరు పట్టణంలో గుట్టల ప్రాంతంలో ఉన్న వినాయకపురం, అశోకపురం, శరవణపురం పేదలు నివసించే గుడిసెలున్నచోట్లు 14 సంవత్సరాలుగా ఏ సౌకర్యాలూ లేవు. అక్కడి ప్రజల సంఘం అధ్యక్షుడు శ్రీ ఎస్. కృష్ణారెడ్డి, ఉపాధ్యక్షుడు శ్రీ టి. రామచంద్రారెడ్డి, కార్యదర్శి శ్రీ ఇ. వి. రామయ్య, సంయుక్తకార్యదర్శి శ్రీ రాజగోపాల నాయుడు, శ్రీ కె. మునిస్వామినాయకర్, తూరు గోదావరి జిల్లా కాంగ్రెసు కార్యకర్త శ్రీ శ్రీపాదం సూర్యనారాయణమూర్తి ఒక ప్రతినిధివర్గంగా వెళ్లి ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిని, విద్యుచ్ఛక్తిశాఖమంత్రి శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డిని, జిల్లా పరిషత్తు అధ్యక్షుడు శ్రీ నాథమునిరెడ్డిని కలుసుకుని తమ కష్టాలను విన్నవించుకున్నారు. గుట్టలప్రాంతం కాబట్టి పాములు యథేచ్ఛగా తిరుగుతున్నాయని చెప్పుకున్నారు. ఆ ప్రాంతంలో వెంటనే విద్యుద్దీపాల్ని వెయ్యటానికి మంత్రులు ఉత్తరువు లిచ్చారు.

తర్వాత కృతజ్ఞత తెలియజేయటానికి శ్రీ సూర్యనారాయణమూర్తి అధ్యక్షతన సభ జరిగింది. మద్రాసు మంత్రి శ్రీ ఎం. భక్తవత్సలం, శ్రీ నాథమునిరెడ్డి, చిత్తూరు పురపాలక సంఘ అధ్యక్షుడు శ్రీ ఎం. ఎస్. రాజేంద్రన్ ప్రసంగించారు. ప్రజలందరూ కాంగ్రెసు అభ్యర్థి శ్రీ టి. ఎన్. విశ్వనాథరెడ్డికే ఓటు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

గూడ్సు రైలుకు ప్రమాదం

సేలం, ఆగస్టు 22—మొన్న సోమవారం నాడు సేలంకు వస్తున్న ఒక గూడ్సు రైలులో బాయిలరునుంచి మంటలు రావడంతో డ్రైవరు, ఫైర్‌మన్ బయటకు దూకివేశారు. ఇరువురికీ కొద్దిపాటి గాయాలు తగిలాయి. మిగిలిన సిబ్బంది బొగ్గుపెట్టె క్రింద దాక్కుని, మంటలు తగ్గగానే బయటకు వచ్చి రైలును సురక్షితంగా సేలం స్టేషన్ చేర్చారు.

రాజధాని విశేషాలు

మా హైదరాబాద్ విలేఖరి

ఆనాటి సూర్యుడే...ఏనాటికీ...

రెండు వందల సంవత్సరాలకాలం పద్ధతికుండా చెదరకుండా భారతాకాశంమీద పట్టిన కారు మబ్బులు ప్రజాజీవనంలో బానిసత్వపు జల్లులు కురిపించిన విదేశీ మబ్బులు—1947 ఆగస్టు 14 అర్ధరాత్రివేళ తెల్లవారకపోయినాయి. ఆనాడు తెల్లవారగానే ఉదయించిన సూర్యుడు—సరికొత్త సూర్యుడు. అతడు స్వేచ్ఛా వాయువుల్ని స్నిగ్ధకాంతుల్ని మోసుకుని భారతావనిమీద వెదజల్లగలిగాడు. ఆనాటి సూర్యుడే ఈనాటికీ ఉదయిస్తున్నాడు....ఏనాటికీ ఉదయించగలడు.

ఆనాడు భారత ప్రజల హృదయాలు తన్మయత్వంతో నృత్యం చేశాయి...మానవత్వపు ఛాయలు కొన్ని తొంగిచూచినా, దైవత్వానికి దగ్గిరగా తీసుకొనిపోయే స్వేచ్ఛ వందుకొని ఆనందించారు. అప్పటినుంచే భారత ప్రజలు 'పశువులు'—'పిసూతిక జీవులు'—'స్వేచ్ఛా జీవులు'—కాగలిగారు.

మొన్నటి ఆగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సవం ఆనాటి ప్రథమ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పదే పదే జ్ఞాపకం చేసింది. అంతవరకూ పది రోజులుగా నగరంమీద అలముకున్న కారుమేఘాలు ... కసిగా కురిసిన వర్షాలు, ఒక్కసారిగా తప్పుకున్నాయి. తమ తప్పు తాము తెలుసుకున్నట్లు ....సహకారానికి వప్పుకున్నట్లు...

15 వ తేదీ ఉదయం బాలభానుడు ఏ అదృశ్య హస్తమో చాటుమంచి ఎగురవేసిన పతాకలాగా బైటికి వచ్చాడు....నగరంమీద ఎగిరిన ప్రథమ పతాక అదే. వెంటనెంటనే వేలకువేలు జెండాలు గాలిలో ఎగిరిపాయి. రాజభవనంమీద ఎగిరింది.. భజన మందిరంమీద ఎగిరింది....ఎస్సెంబ్లీ హాలు మీదా ఎగిరింది....సెషన్ స్టోర్సుమీదా ఎగిరింది. కార్పొరేషన్‌మీదా ఎగిరింది. కూలివాని గుడిసెమీదా ఎగిరింది....ఎక్కడ చూచినా జెండాలు...స్వేచ్ఛా తరంగాలలో తేలిపోయినాయి.. ఉత్సాహంతో ఉయ్యాల లూగినాయి.

పతాకవందనం, రక్షాబంధన్...

మహా నాయకులు, నాయకులు, ఉపాధ్యాయులు విద్యార్థులు, వాణిజ్యవేత్తలు, కళాకారులు అందరూ పతాకవందనం చేశారు... భారతీయాత్మను మేల్కొలిపారు. ఎక్కడ చూచినా, కాంగ్రెసు పతాకం, ఎక్కడవిన్నా జనగణమన..... ఇదిగాక, ఆ రోజే 'రాఖీ' పూర్ణిమ వచ్చింది. నగరంలో ప్రతివారూ రక్షాబంధన్ కనిపించారు. రిజర్వు పోలీసు చేతినా, రిక్షాలాగే వాని చేతినా కూడా 'రాఖీ' కుసుమించింది.

ఆడపడుచులు అన్నదమ్ముల చేతులకు 'రాఖీ' కడతారు. దీనికి అర్థం సోదరీమణుల గౌరవ మర్యాదలు కాపాడే బాధ్యత వహించాలని చెప్పడమన్నమాట. నెహ్రూజీ దానికి మరో విశిష్టార్థం కల్పించారు. ఢిల్లీలో ప్రసంగిస్తూ....రక్షణకు, భక్తికి చిహ్నమైన ఈ 'అక్షను' భారతమాత సేవకోసం ప్రతివారూ హృదయాలలోనే కట్టాలన్నారు. మునుపటి ముత్తైదు చీకటి తెరలలోనుండి బైటికి వచ్చి చిరునవ్వులకోసం తాపత్రయపడే తల్లి......జీర్ణ స్థితిలోనుండి బైటపడి వెలుగు జిలుగులు సంతరించుకున్న తల్లి....ఆమె రక్షణకోసం కంకణం దాల్చకపోతే ఎందుకు జీవితాలు?

భారతదేశాన్ని సరిగా యిందుకు సాగనీయకుండా ఆనేక క్లిష్ట సమస్యలు వచ్చి అడ్డుకొంటున్నాయి. అవినీతి, అనైక్యత మొదలైన తక్షణం నిర్మూలించవలసిన సమస్యలు. ఇంటి చిక్కు. లీలా పుండగనే బైట చిక్కులూ కొన్ని తలెత్తుతున్నాయి. ఈ సమయములో ప్రతి భారతీయుడు పతాక వందనాన్ని ఒకనాటి పండుగగా భావించడం మాత్రమే కాకుండా దేశ సేవకు మనస్ఫూర్తిగా హృదయాన్ని అంకితం చెయ్యవలసి ఉంది....స్వాతంత్ర్య దినోత్సవమంటే....స్వార్థాన్ని త్రుంచి, త్యాగాన్ని పెంచుకునేందుకు బాస చెయ్యడమే అవుతుంది.

ఖూర్గులవారి భాషాసేవ!

మాజీ గవర్నరు శ్రీ బూర్గుల రామకృష్ణ రావుగారు వృద్ధులైనా వారిలో దేశసేవాసక్తి, సారస్వత భక్తి కొంచమయినా తగ్గలేదు. పార్లమెంటు సభ్యులుగా ఎన్నికైనారు గనుక, అటు ఢిల్లీలో, ఇటు హైదరాబాదులో కూడా వారు నిర్విరామంగా సేవచేయగలుగుతున్నారు. హైదరాబాదు నగరంలో వారు పాల్గొనని సభ ఉండదు. వారి చేయూత పందుకోని సంస్థ లేదు.

ఇటీవల వారిని కలుసుకున్నప్పుడు....సికింద్రాబాద్ నగరంలోగల వేదాంతవర్ధినీ కళాశాలను గురించి చెప్పారు...ఆ సంస్థ అభివృద్ధికోసం విరాళాలు కావాలనీ, వాటికోసం యత్నిస్తామనీ, చెప్పారు....కళాశాలను గురించి వారు చెప్పిన వివరా లివి.

ఈ కళాశాల సికింద్రాబాదులో ఒక దేవాలయములో వుంది. ఇందులో న్యాయశాస్త్రం తర్కం మీమాంస మొదలైన శాఖలన్నీవున్నాయి. ఈ కళాశాల స్థాపకులలో రామకృష్ణరావుగారితో పాటు కే. కే. నాగులపల్లి కోదండరామారావుగారు శతగోప రామానుజాచార్యులవారు వున్నారు. నైజాం ప్రభుత్వం ప్రతి సంవత్సరం రూ. 13 వేలు గ్రాంటు యిచ్చేది. రామకృష్ణరావుగారు ముఖ్యమంత్రిగా వుండగా, ఆ గ్రాంటు రూ. 18,000 పెంచడమేకాకుండా రు. 40,000 ప్రభుత్వ విరాళం కూడా యిప్పించారు.

తర్వాత ఈ కళాశాలనే సంస్కృత విశ్వవిద్యాలయంగా మార్చాలనే అభిప్రాయం కలిగింది. కేంద్ర ప్రభుత్వానికి వ్రాశారు. వారు అంగీకరిస్తారనే ఉద్దేశ్యంతో, కళాశాలను 'ఆశ్వే'కు మార్చబడింది. శ్రీ కిషన్ ప్రసాద్‌గారు విశ్వవిద్యాలయానికి సరిపోయే భవనం ఇచ్చారన్నారు. అక్కడ నాలుగు సంవత్సరాలు కళాశాల నడిచింది. కాని, విశ్వ విద్యాలయంగా మార్చడానికి కేంద్ర ప్రభుత్వం అంగీకరించలేదు. అందువల్ల కాలేజీ తిరిగి సికింద్రాబాదుకు మార్చబడింది.

ఈ సమయంలో రామకృష్ణరావు గవర్నరు పదవిలో వుండటంవల్ల ఎక్కువగా జోక్యం కల్పించుకోలేకపోయారు. బిర్లాగారు మాత్రం రూ. 15,000 విరాళం పంపారు, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం యిప్పుడు రూ. 18,000 గ్రాంటు ఇస్తూంది.

ఈ మొత్తం చాలడంలేదు. కాలేజీకి భవనం లేదు. హాస్టలు లేదు. ఇటీవల ఇక్కడ విద్య అభ్యసిస్తున్న ఒక పద్మశాలి విద్యార్థి వ్యాకరణంలో యూనివర్శిటీ ఫస్టుగా వచ్చాడు. తిరుమల దేవస్థానంవారు కొంతకాలం యీ సంస్థను పడిపారు. ఇప్పుడు సంస్థకు సహాయం కావాలి. సువారు యాభైవేలు కావాలి. దానికోసం రామకృష్ణారావుగారు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేయుదలచామని చెప్పారు. ప్రస్తుతం ఈ సంస్థకు డా. వ. వెంకటరెడ్డిగారు గౌరవకార్యదర్శిగాను అన్నా సత్యనారాయణగారు సహాయకార్యదర్శిగా వుండి, విశేష కృషి చేస్తున్నారు.

రామకృష్ణారావుగారు గీర్వాణభాషాప్రియులు. ఈ విద్యావ్యాప్తికి వారు చేయగల సేవ అపారం. ఆంధ్రప్రభుత్వం, ప్రజలు రావుగారి కృషికి సహకరించగలరని ఆశించవచ్చు.

నవకళా కేంద్ర ప్రదర్శనలు

ఆంధ్రప్రదేశ్ సంగీత నాటక అకాడమీ ఆధ్వర్యాన ఈ నెల 16 వ తేదీ సాయంత్రం రవీంద్ర భారతిలో హైదరాబాదు నవకళా కేంద్రం వారు ప్రదర్శనాలిచ్చారు. మొదటి 'కార్యక్రమంజెట్ట రాముడు' అనే బాలెట్ ప్రదర్శనం. రెండవది 'అశ్వర్యోంకా తలాష్' అనే హిందీ నాటిక. రైతు జీవనానికి సంబంధించిన ఈనాటిక ఎంతో హుందాగా ప్రదర్శించబడింది. మూడవది కొంకణ భాషలో 'గోవా జానపద గేయాలు'కు సంబంధించిన నృత్యాలు. ముఖ్యంగా గోవా తీరంలో మెలిగే జాలరులకు సంబంధించిన పాటలు పాడుతూ నృత్యం చేశారు. ఆంధ్ర విశ్వవిద్యాలయానికి చెందిన శ్రీ కె. గోపాలస్వామి నాయుడుగారు ఏకాదమీ తరపున కళాకేంద్రం వారిని అభినందించారు.

'భాషాకుటీరం' ప్రారంభోత్సవం

మొన్న స్వాతంత్ర్యోత్సవం నాడు హైదరాబాదులోని చిక్కడపల్లిలో కొందరు భాషాభిమానులు 'భాషాకుటీరం' అనే సంస్థను స్థాపించారు. ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు కమిటి అధ్యక్షులు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్యగారు దీనికి ప్రారంభోత్సవం జరిపారు. శ్రీయుతులు స్థానం నరసింహారావు, పాటిబండ మాధవశర్మ, శ్రీమతి యల్లాప్రగడ సీతాకుమారి ప్రభృతులు హాజరై సమితిని ఆశీర్వదించారు.

తిరుమలలో హత్య: ఒకని అరెస్టు

తిరుమల, ఆగస్టు 22—తిరుపతి గిరిపురం వాస్తవ్యుడు దళాలి సపల్లి వెంగయ్య అనే ఆయనకూ చిన్నపుల్లయ్యకు తిరుమలలోని గంగిరెడ్డి కుమారుడు రాధాకృష్ణయ్యకు, మాంసవిక్రయం విషయంలో కలిగిన తగాదాలో రాధాకృష్ణయ్యను తిరుమల దేవస్థానం ధర్మ ఆసుపత్రి ఎదుట రోడ్డుపైన ఈ 20 ఉదయం 6—30 గంటలకు కత్తితో పొడిచినారు. గాయపడిన వానిని తక్షణం ఆస్పత్రిలో చేర్చినారు. కాని వెంటనే మరణించినాడు. చిన్నపుల్లయ్యను తిరుమల పోలీసు సబ్ ఇన్‌స్పెక్టర్ శ్రీ బానప్ప అరెస్టు చేశారు. (మ. పి.)

చాపాడులో బేసిక్ పాఠశాల భవనం

గూడూరు అప్పయ్యగారి సుబ్బరాయుడు వితరణ

ప్రొద్దుటూరు, ఆగస్టు 21—మైదుకూరు బ్లాకులోని చాపాడులో "గూడూరు అప్పయ్యగారి సుబ్బరాయుడు సీనియర్ బేసిక్ పాఠశాల" భవనానికి జిల్లా కలెక్టరు శ్రీ ఎం. గోపాలకృష్ణన్ ప్రారంభోత్సవం చేస్తూ, విద్యాదానం అత్యుత్తమమైనదనీ, విద్యావ్యాప్తికై చేసే వ్యయం ప్రత్యక్షంగా ఫలితాలు గోచరించకపోయినా, కాలక్రమేపి ప్రజలలో చైతన్యం కలుగజేసి దేశ సౌభాగ్యానికి తోడ్పడగలదని అన్నారు.

చాపాడు పంచాయతీ అధ్యక్షుడు శ్రీ ఆర్. శోగిరెడ్డి అధ్యక్షత వహించారు.

మైదుకూరు సమితి అధ్యక్షుడు శ్రీ ఎస్. పి. నాగిరెడ్డి "శ్రీ గూడూరు అప్పయ్యగారి సుబ్బరాయుడు" చిత్రపటాన్ని ఆవిష్కరిస్తూ, ప్రజలనుంచిగానీ, ప్రభుత్వంనుంచి గానీ ఆర్థిక సహాయాన్ని అపేక్షించక, సుమారు రూ. 15 వేలకు మించి ఖర్చుచేసి భవన నిర్మాణం చేసిన శ్రీ సుబ్బరాయుడు ఔదార్యాన్ని వారి కుమారుడు శ్రీ గూడూరు రామకృష్ణయ్య ప్రోత్సాహాన్ని అభినందించారు.

ప్రజలలోగల దాతృత్వాన్ని ప్రోత్సహించి, ప్రజాహిత కార్యాలను సాగించటంలో అధికారులు, అనధికారులు ఎక్కువ శ్రద్ధవహించాలని కలెక్టరు హితవు చెప్పారు.

శ్రీ గూడూరు రామకృష్ణయ్య ఈ పాఠశాలను ఉన్నత పాఠశాలచేయటానికి సహాయం అర్థించారు.

ఇరియన్‌కు సైన్యాలుపంప మలయా నిరాకరణ

కౌలాలంపూర్, ఆగస్టు 22—పశ్చిమ ఇరియన్‌కు సమితి ఆధ్వర్యంలో సైనిక దళాలను పంపే స్థితిలో మలయా లేదని మలయా ప్రధాని శ్రీ అబ్దుల్ రహమాన్ విన్న చెప్పారు.

డచ్—ఇండొనేషియాల యుద్ధ విరమణకు ఒడంబడిక పరిశీలనకు మలయాకు దళాలు సరఫరా చేయమని సమితి కోరమన్నట్లు జరిగిన ప్రకటనపై సమీక్షిస్తూ శ్రీ తుంకు ఇట్లా అన్నారు: "కాంగోలో మా దళాలను తగ్గించాలని మేము చూస్తున్నాం. అందువల్ల ఇప్పట్లో మేము పంపలేము. మాకే చాలామంది కావాలి. మలయాసియా ఏర్పాటుకు మా పనులు చాలా ఉన్నాయి."

అయితే సమితినుంచి అధికారయుతంగా తనకే విజ్ఞప్తి రాలేదని అన్నారు.

గాజా మీదుగా ఇజ్రేల్ విమాన ప్రయాణం

కైరో, ఆగస్టు 21—గాజా ప్రాంతంలో గల ఇజ్రేలు విమానం అతి ఎత్తున ఆకాశంలో పోయి, ఇజ్రేల్ అరబ్‌ల మధ్య నిర్యుద్ధ సంధి ఒడంబడికను అతిక్రమించినట్లు, మిడిల్ ఈస్ట్ వార్తాసంస్థ తెలిపింది.

సమితి సంఘంలో అరబ్ ప్రతినిధి ఈ దురాక్రమణ విషయమై ఫిర్యాదుచేస్తూ వెంటనే దర్యాప్తు చేయవలసిందిగా సంఘాన్ని కోరాడట.

ఎన్నికలకు అభ్యర్థుల నిర్ణయం

మతదృష్టి కూడదని శ్రీ ఛటర్జీ సూచన

ఢిల్లీ, ఆగస్టు 22—రాజకీయ పార్టీలు ఎన్నికలకు మత దృష్టితో అభ్యర్థులను నిర్ణయించే పద్ధతి వదిలిపెట్టాలని శ్రీ యస్. పి. ఛటర్జీ జాతీయ సమైక్యతా సంఘముందు సూచించారు.

శ్రీ అశోక్‌మెహతా అధ్యక్షుడుగా నియమించిన జాతీయ సమైక్యత మతతత్త్వ వ్యవహారాల సంఘ సమావేశం మళ్లీ నిన్న యిక్కడ ప్రారంభమైనది.

జాతీయ సమైక్యత అభివృద్ధికి శ్రీ ఛటర్జీ చేసిన యితర సూచనలు యివి: విశ్వవిద్యాలయ స్థాయిలో వివిధ ప్రాంతాల మధ్య విద్యార్థుల మార్పిడి, ప్రతి రాష్ట్ర ప్రభుత్వోద్యోగులలో కనీసం మూడోవంతు యితర రాష్ట్రాలవారుగా ఉండాలి, కేంద్ర ప్రభుత్వ అధికారం క్రింద అఖిల భారత పోలీసుదళం సృష్టించాలి.

భారత సమాఖ్యనుండి చీలిపోవాలనే ప్రచారం రాజ్యాంగ విరుద్ధమని, ఒక్కసారి భారత పౌరసత్వం స్వీకరించిన తర్వాత భారత సమాఖ్య విచ్ఛిత్తికి ప్రయత్నించడం చట్ట వ్యతిరేకమని శ్రీ ఛటర్జీ వివరించారు. అలాంటి చీలిక కోర్కెలను నిషేధిస్తూ పార్లమెంటు శాసనం చేయవచ్చునని అన్నారు.

రామరాజ్య పరిషత్ నాయకుడు శ్రీ నందలాల్ శర్మ సభ్యులకు తన అభిప్రాయాలు వెల్లడిస్తూ కొన్ని రహస్య సంస్థలు మత కల్లోలాలను రెచ్చగొట్టుతున్నవని ఆరోపించారు. మతతత్త్వం పేరిట కొన్ని పార్టీలను నిషేధించేందుకు రాజకీయ కుట్ర జరుగుతున్నట్టు ఉన్నదని అన్నారు. అలాంటి చర్య జాతీయ సమైక్యతను పెంపొందించజాలదని పేర్కొన్నారు.

కాథలిక్ సంపాదక్కుడు శ్రీ డిసౌజా పాఠశాలల్లో యిండ్లలో విద్యార్థులకు సాంఘిక నీతి శాస్త్రాలు బోధించాలని చెప్పారు. పార్లమెంటులో కాథలిక్కులకు ఎక్కువ ప్రాతినిధ్యం కావాలని అన్నారు.

పార్లమెంటుకు పరోక్షపు ఎన్నికలు

రాజ్యసభ సభ్యుడు డాక్టర్ గోపాల్‌సింగ్ పంజాబీసుబా కోర్కె మత దృష్టితో కూడినదని చెప్పారు. కుల మతాలపై ఆధారపడిన పార్టీలను నిషేధించాలని పార్లమెంటుకు పరోక్షపు ఎన్నికలు జరగాలని సూచించారు.

ఆర్థిక శాస్త్రవేత్త డాక్టర్ వి. కె. ఆర్. వి. రావు వివిధ మతవర్గాల మధ్య పరస్పర గౌరవ సామరస్యం భావాన్ని ప్రభుత్వం ప్రోత్సహించాలని చెప్పారు.

జోధ్‌పూర్ ప్రాంతానికి రాష్ట్రపతి ప్రయాణం

జోధ్‌పూర్, ఆగస్టు 22—జోధ్‌పూర్ విశ్వవిద్యాలయానికి ఆగస్టు 24 న భారత రాష్ట్రపతి డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ ప్రారంభోత్సవం చేస్తారు. రాష్ట్రపతిగా వీరు ఇక్కడికి రావడం ఇదే మొదటి పర్యాయం.

మార్కెట్ ధరలు

వెండి బంగారు

మద్రాసు

మద్రాసు, ఆగస్టు 22—

పవరన్ 8 గ్రాములు	100—00
పిట్టా బంగారు	
10 గ్రాములు	130—55
మూసా బంగారు	
10 గ్రాములు	128—60
వెండి కడ్డీ రెడీ	
1 కిలోగ్రాము	221—00
చిల్లర ధర	
10 గ్రాములు	2—25

నూనె ధరలు

వేరుసెనగ (80 కిలో గ్రాముల బస్తా) కోరమాండల్ వేలుదకం రు.	79—80
వేసవినంట. రు.	77—00
వేరుసెనగ నూనె, 100 కిలో గ్రాములు మద్రాసువద్ద (సుంకంతో సహా) రెడీ రు.	189—00
సెప్టెంబరు	190—50
63 జనవరి	182—00
ఆముదం (100 కిలోగ్రాములు కాండీ తీరు పత్తూరు సరకు, మద్రాసువద్ద రు.	160—00
కొబ్బరిమానె(16—6 కిలోగ్రాముల డబ్బా పన్నుతో సహా) యుస్.ఎస్. క్లీన్‌రు.	49—00
ఆరోస్ రు.	48—00
సెనగపిట్టు (72—06 కిలో గ్రాముల బస్తా) ఎక్స్‌పెల్లర్ రకం రు.	30—50

చక్కెర 100 కిలోగ్రాములు టోకు ధర రు. 110—87 నుండి రు. 111—06

న్యూయార్కు ప్రత్తిధర

(అక్టోబరు)

న్యూయార్కు, ఆగస్టు —21

ప్రారంభ ధర	33—74
నేటి ముగింపు ధర	33—70

ఆచార్య హాల్డెన్‌తో ఒరిస్సా ఒప్పందం

జీవశాస్త్ర పరిశోధనకు డబ్బు సమకూర్చే విషయమై

భువనేశ్వరం, ఆగస్టు 21—జీవోత్పత్తి, వాటి పరిణామాలకు సంబంధించిన పరిశోధనలు జరపడానికై ఆచార్య జె. బి. ఎస్. హాల్డేన్‌కు వేతనం, తదితర ఖర్చులను ఇవ్వడానికి అంగీకరిస్తూ ఒరిస్సా ప్రభుత్వం ఒక ఒప్పందాన్ని కుదుర్చుకుంది.

దీనికోసం నేడు శాసన సభలో ప్రతిపాదింపబడ్డ అనుబంధ బడ్జెట్టులో రూ. 56 వేలు కేటాయించింది. శ్రీ హాల్డేన్ ఈ పరిశోధనను స్వతంత్రంగా జరుపుతారని కూడా అందులో తెలియజేశారు.

శ్రీ హాల్డేన్ అప్పుడే కలకత్తానుండి భువనేశ్వరానికి వచ్చారు.

సెంటిమెంట్లను పిప్పర మెంట్లులాగా

ఇప్పుడు తరచు వాడబడుతూ వుండే మాటల్లో 'సెంటిమెంటు' ఒకటి.

"నే తిప్పలు పడేదల్లా ఒక్క సెంటిమెంటు కోసం.....తక్కిన దల్లాపోయినా ఫరవాలేదు. సెంటు పరసెంటు సెంటిమెంటు కావాలి. నాకు" అంటూ వుం ా దొకాయన.

"మీ రెన్నన్నా చెప్పండి, నాగరికత ఎంత ముందుకన్నా పోనివ్వండి...మనం చంద్రమండలంలోకి ఎగిరి బ్రతికనివ్వండి ..వెళ్ళిన మర్నాడే ఏమీ దొరక్క చావనివ్వండి.....సెంటిమెంటును మాత్రం వెంటపెట్టుకు పోవలసిందే. దాన్ని వదలడంకంటె ప్రాణం వదలడం చాలా తేలిక" అంటాడు మరో ఆయన.

నిజమే. చాలామంది సెంటిమెంట్లను మధ్య మధ్య పిప్పరమెంట్లులాగా నోట్లో వేసుకుని చప్పరిస్తూనే వుంటారు. దాంట్లో చిరుపూటు. తిమ్మిరి వాళ్ళల్లో చైతన్యం కల్పిస్తూ వుంటుంది.

మా వూళ్ళో కొంచెం ఇంగ్లీషు చదివి మ్యాలు మాష్టరు చేస్తున్న పెద్దమనిషి మధ్య మధ్యలో పురాణాలు కూడా చెపుతూ వుండేవాడు. ఆయనగా రిలా వాఖ్యానిస్తూ ఉండేవారు: "శ్రీరాముడు పద్నాలుగేళ్ళు వనవాసానికి వెళ్ళాడంటే కారణమేమిటి? కేవలం దశరథుడికి భయపడి అనుకున్నారా? కాదు, సెంటిమెంటు—సీత ఆయన వెంటపడి వెళ్ళిందంటే పుట్టింట్లో చోటులేకనా ? కాదు, సెంటిమెంటు—అందులో మళ్ళీ ప్యూర్ సెంటిమెంటు.

వాళ్ళిద్దరి మాటా అలా వదలుదాం....లక్ష్మణుడు ఎందుకు వెళ్ళాలి? భరతుడు పట్టుకు తంతాడనా? పూర్ణిమ వత్తి నిద్రపోతు మని షనా? కాదు....సెంటిమెంట్...చివరకు చాకలివాడి మాటలు విని సీతను వదిలిపెట్టడం...సెంటిమెంటు కోసమే....అందుకనే రాముడు ఆవిణ్ని ముందు వదలి, తర్వాత విచారపడ్డాడు. విషాద రాఘవమంతా విజం చెప్పాలంటే 'యాంటీ సెంటిమెంటే!'—ఇలా పడిచేది ఆయన ధోరణి.

సెంటిమెంటుతో ట్రంకురోడ్డు....

ఒకాయన అన్నారు. నిజమే. జీవితంలో సెంటిమెంటును ఎక్కువ వాడుతూ వుండటం మంచిది. దాంతో సిమెంటు రోడ్డు వేసుకోవచ్చు...సెంటిమెంటు ఎలా సిమెంటుక్రింద వాడుతూ మధ్య మధ్య సొక్కిస్తైపేవి పంతొసక్రింద మార్చు కుంటూ పోతే.....అది స్వర్గానికి ట్రంక్ రోడ్డు అవుతుంది.

నిజమే పాపం! కొందరికి అలాటి అపేక్ష లుంటాయి....సెంటిమెంట్లతో, స్వర్గంలో పర్మనెంటు సీటు సంపాదించుకోవచ్చునని. ఎంత లేదన్నా దేశంలో ఇంకా సెంటిమెంటుమీద విశ్వాసం తగ్గిపోలేదు. సెంటిమెంటు పేరు చెప్పుకుని సంపాదించేవాళ్ళూ వున్నారు....ఖర్చు పెట్టే వాళ్ళు వున్నారు.

వాకిట్లోకి ఒక బిచ్చగా డొస్తే...పో పో, ఇప్పుడు కాదు అని అతణ్ణి తరిమివేస్తూ వుంటారు. అతడే కొంచెం నామం పెట్టుకుని 'గోవిందా' అంటూ వస్తే.....అతగాడికి కొంచెం బిచ్చంవేసి, వీలైతే నమస్కారం కూడా చేస్తారు. ఒకాయన అలాగే చేస్తే, ఆదేమిటి అలా నమస్కారం చేశారు? అని అడిగాము. "గోడకు నామం పెట్టినప్పుడే మనం దేవుడుగా భావించి నమస్కరిస్తున్నాం....మనిషి నామం పెట్టుకువస్తే పెట్టాడూ?" అన్నారు.

అందాకా ఎందుకు? గోడలమీద ఏ విష్ణుమూర్తిదో సినిమా పోస్టర్లు కనబడితే చాలు...చెప్పులు విప్పి, చెవులు పట్టుకుని తల వూపుతారు ఆరవ సోదరులు. మన తెలుగువారు కూడా చటుక్కున ఆగి నమస్కరిస్తూ వుంటారు. సినిమా ఎడ్వర్టయిజుమెంటు బండి ఒకటి వీధివెంట తోసుకుపోతూంటే...దానిమీదవున్న నరసింహమూర్తి బొమ్మ వగైరాలు చూచి, ఒకావిడ ఎదురుగా వచ్చి దణ్ణం పెట్టుకుని, చెంపలు వేసుకుని —

"కొంచెం ఆగండి నాయనా......లోపలికి పోయి హారతి కర్పూరం, పళ్ళూ తెస్తా" నందిట. వాళ్ళు 'ఇవి సినిమా బొమ్మలు బామ్మగారూ, అంటే...అయితే మాత్ర మేం నాయనా! ఆయన ఎక్కడుడితే అక్కడే వుంటాడు. ఎక్కడున్నా ఆయన ఆయనే అని లోపలికివెళ్ళి కర్పూరం, వగైరాలు తెచ్చిందిట.

పడకగదిలో పాలకడలి శయనుడు....

బాలాకాలంక్రింద మొదటిసారిగా పౌరాణిక చిత్రాలు వచ్చినప్పుడు సీనియర్ శ్రీరంజని సీత వగైరా పాత్రలు ధరిస్తూ వుండేది. ఆమె ఏదైనా వూరు వెళ్ళినప్పుడు ప్రజలు పూలూ పళ్ళూ తీసుకువచ్చి సమర్పించి కాళ్ళు పట్టుకోబోయే వారట. "ఇదేమిటి? నాకు నమస్కారం దేనికి? వేను డబ్బుకోసం వేషం వేశాను. మీరు నన్ను దీవించాలి. అనేదట ఆమె. ఫిలిములలో దేవతా చిత్రాలు చాలామంది పూజా మందిరాల్లో అతికిస్తుంటారు.

మా బంధువుల్లో ఒకాయన విష్ణుమూర్తి పాల కడలిలో శేషశయనంమీద పవళించివుండగా లక్ష్మీ పాదాలు నొక్కుతూవున్న పోస్టరొకటి సంపాదించి తెచ్చి ఎకా ఎకిని బెడ్‌రూములో అతికించి వుంచి....కాళ్ళు నొప్పులుగా ఉన్నప్పుడల్లా భార్యను పిలిచి ఆ పోస్టరు వంక చూపించేవాడుట పాపం ఆవిడ నోరెత్తకుండా పాదాలు వత్తుతూ వుండేదట.

పాపం, ఆవిడ చేతులు పగం అరిగిపోయినాయట. వేళ్ళు తిరగేసిన పచ్చ అరటికాయ పెచ్చుల్లాగా అయిపోయినాయట. ఆ విష్ణు పాదాలు వత్తుతుంటే నిద్రపోయేవాడో, లేదో తెలియదు. అనిమిషుడు గనుక, పాలకడలికి పైన ఆకాశంతప్ప వేరే కప్పులేదు గనుక, అలా చుక్కల్ని చూస్తూ వుండేవాడేమో బహుశః.

పోస్టరు గదిలో పవళించిన మహాశయుడు మాత్రం కాళ్ళు వత్తుతున్నంతసేపూ కళ్ళు మూసేవాడు కాదుట....అక్కడ పాలకడలి నురుగులు పైకి లేస్తూంటే....ఇక్కడ సిగరెట్టు పొగలు ఆ గది అంతాఆవరించేవట. పాపం, ఆవిడ లిస్తూ, భార్యాత్వంలోగల సెంటిమెంటు పెట్టే ఆవస్థను భరిస్తూ, కొంతకాల మలా సేవ నిమగ్నురాలైందిట.

చివరకు కోపిక తరిగిపోయింది. నిద్ర లేక పోవడంవల్ల నెత్తురు విరిగిపోయింది...మనస్సు చెప్పకుండా కొంచెం పక్కకు జారిపోయింది. ఒకనాడు అడిగిందట భర్తను: "మీకు పురాణాలన్నింటిమీదా విశ్వాసమేనా?" అని. "ఆ! అవి జీవితానికి విధానాలు" అన్నాడట. మరి ప్రబంధాలో? అందిట.

"పురాణ పురుషులకు సంబంధించినవన్నీ పురాణాల క్రిందే జమ! వాటిలో ఏదీ కాదనలేం" అన్నాడట. "వాటిమీద కూడా అంత విశ్వాసమా?" అని ఆవిడ ఆశ్చర్యపడ్డట్లు చూసిందట.

మరునాడు ఆవిడ ఎలాగో తంటాలుపడి, తులాభారం సత్యభామ కృష్ణుని తన్నిన పోస్టరు సంపాదించింది. తరువాత అతడు "నీ పాదము పెంచిందా పత్నీ?" అని అడుగుతున్న పోస్టరు కూడా తెచ్చింది. రెండింటినీ గదిలో అతికించిందట.....మామూలుగా భర్తగారు వచ్చి విష్ణుమూర్తి పటంవంక చూపించారు చెయ్యి జాపి.

విష్ణుమూర్తి పోష్టరు.... కృష్ణమూర్తి పోష్టరు!

ఆవిడ రెండు చేతులూ ఒకేసారి జాపి, తాను అతికించిన రెండు ఫోటోలు చూపించిందట!

"ఆదేమిటి?" అని ఆయన ఆశ్చర్యంగా అడిగాడట. "విష్ణుమూర్తి పోస్టరు ప్రకారం కొన్నాళ్ళు గడిపాంగా.....ఈ కృష్ణమూర్తి పోస్టరు ప్రకారం కొన్నాళ్ళు గడుపుదాం" అన్నదట.

"కృష్ణమూర్తి పోస్టర్లా! నన్ను తంతావా" అన్నాడట ఆయన. "కొత్తగా నేను ప్రారంభించడం లేదుగా.....సత్యభామ చేసిన పనేగా! మీకు ప్రబంధాలమీద విశ్వాసం వుందిగా" అన్నదట. "విశ్వాసం లేదు, వెర్రీ లేదు....అంత పని చెయ్యకు. నీకు పుణ్యముంటుంది" అన్నాడట.

"ఏమండీ తప్పేమిటి?" అని ఆవిడ గట్టిగా అడిగిందట.

ఏది చెప్పడానికీ తోచక చివరి కాయన—

"ఇది సెంటిమెంటుకు విరుద్ధం" అన్నాడట. "మరి, సత్య తన్నితే ఆయన పూరుకున్నాడే?"

"నిజానికి చావగొట్టవలసింది..... కాని ఆయనలో ఆడంటే కొంచెం వీక్‌నెస్ వుంది. అదే ఏ భద్రో, కాళో, మిత్రవిందో అయితే మెత్తగా బాదేవాడే" అన్నాడట.

"నావట్ల మీకు అలాంటి వీక్‌నెస్ లేదా?"

"ఏం చెప్పను?.....వుంది అంటే తంతావు... లేదంటే బాధపడతావు....కనుక, ఆ సంగతి తేల్చి తెయ్యి అన్నాడట" పాప మాయన ప్రాధేయపూర్వకంగా.

నిజమే మరి. భర్త భార్యను తంతే సెంటిమెంటు' ఆడ ఆయన్ని తంతే......యాంటీ సెంటిమెంటు. దీన్నిబట్టి ఆలోచిస్తే సెంటిమెంటు అనే నాణానికి ఒకవైపే బొమ్మ, రెండో వైపు సాపుగా అరిగిపోయిన దిసిరూపమే వుంటుందనిపిస్తుంది. ఒకాయన పీరుడు కావాలని కొందర్ని చూచివచ్చిన తర్వాత ఒక అబ్బాయిని గురించి చెపుతూ, "ఫలానా అబ్బాయి చాలా బాగున్నాడు......చదువుకున్నాడు.....కాని సెంటిమెంటు తక్కువ" అన్నాడట.

తంతే తన్నాడు....

దణ్ణం పెట్టొద్దూ!

"కాసేపట్లో. నీ కేలాతెలిసింది?" అని ప్రశ్నిస్తే, కాసే పేమిటి నే నక్కడ వుండగానే లోపలికి వెడుతూ, వాళ్ళ నాన్న కాలు తన బూటుకాలుతోతన్నాడు. పోనీ, పొరపాటున తన్నాడనుకుందాం. తన్నిన కాలికి దణ్ణం పెట్టొద్దూ? అలాటి పనేం చెయ్యలా! హాటాహుటిని లోపలికు వెళ్ళాడు.... ఆ తన్ను వాళ్ళ నాన్నను తన్నినట్లు లేదు. ఎకాఎకిని నిలోవున్న సెంటిమెంటు కొకాన్ని టచ్ చేసింది. దాంతో ఆ అబ్బాయిమీద ఆపేక్ష కాస్తా దూసుకుపోయింది..." అన్నాడు.

నిజానికి పెళ్ళిళ్ళు సెంటిమెంట్లకు సంబంధించినవే. అగ్నిసాక్షి వగైరాలన్నీ దానిక్రిందికే వస్తాయి....అలాంటి సెంటిమెంట్ల విషయాలు ఈ రోజుల్లో పట్టి డాక్యుమెంట్ల క్రిందకు వచ్చాయి.....ఇక వారి జీవితాల విషయం ఆలోచిస్తే పురాణ చిత్రాల స్థాయిలోనుంచి సాంఘిక చిత్రాల స్థాయిలోకి పోయి, అక్కడనుంచి క్రమంగా డాక్యుమెంటరీలోకి వచేస్తున్నాయి. వీటిని గురించి మళ్ళీసారి.

—రావూరు.

గులాతీసంఘ నివేదిక సమర్పణ

కొన్ని ప్రాజెక్టుల నిర్మాణంలో మార్పుసంభవం

1951 ఒడంబడిక శాసన అంశాలపై మౌనం

ఢిల్లీ, ఆగస్టు 22—

కృష్ణ, గోదావరీ నదీజలాల పంపిణీ తగాదా విచారణకై కేంద్రం నియమించిన గులాతీ సంఘం నిన్న 440 పుటలుగల తన నివేదికను ప్రభుత్వానికి సమర్పించింది. ఈ నివేదికలోని అంశాలు వివిధ రాష్ట్రాలమధ్య రాజీ చర్చలకు చాల ఉపయోగపడుతవనీ,

కొన్ని ప్రాజెక్టుల నిర్మాణంలో స్వల్ప మార్పులు సంభవమనీ, తెలుస్తున్నది. 1951 ఒడంబడిక భవితవ్యాన్ని గురించి గులాతీ సంఘం మౌనంగా వుండి పోయిందట.

గులాతీ సంఘం తన నివేదికను కేంద్ర నీటిపారుదల శాఖ కార్యదర్శి శ్రీ యం. ఆర్. సచ్‌దేవ్‌కు సమర్పించింది. విచారణ సంఘ అధ్యక్షుడు శ్రీ గులాతీ, భారత్ పాకిస్తాన్‌ల మధ్య ఏర్పడిన సింధూనదీ జలాల సమస్య పరిష్కార చర్చలలో భారత ప్రతినిధివర్గానికి నాయకత్వం వహించారు. కృష్ణ, గోదావరీ నదులకు సంబంధించిన వివిధ రాష్ట్రాలు రాజీగా ఈ సమస్యను పరిష్కరించుకోవటానికి చాల ఉపయోగకరమైన సూచనలు ఈ నివేదికలో వున్నట్లు తెలుస్తున్నది. ఈ ఉభయ నదులకు సంబంధించిన అభివృద్ధి కార్యక్రమాలు, ప్రాజెక్టుల నిర్మాణానికి ఒకఅంతర్రాష్ట్రీయమండలిని ఏర్పాటు చేసుకోవటం లాభదాయకంగా వుంటుందని శ్రీ గులాతీ సంఘం సిఫార్సు చేసిందట.

ఈ నివేదిక అందినంతనే వివిధ అంశాలపై చర్చలు జరపటానికి అంతర్రాష్ట్రీయ సమావేశాన్ని ఏర్పాటు చేస్తామని కేంద్ర నీటిపారుదల శాఖ మంత్రి శ్రీ హాఫీజ్ మహమ్మద్ ఇబ్రహీం ఒక ప్రకటన చేసిన విషయం పాఠకులకు విదితమే.

ఈ నదీజలాల పంపిణీపై ఆంధ్ర, మైసూరు, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఒరిస్సా రాష్ట్రాల మధ్య తగాదా ఏర్పడినందున 1961 మే మాసంలో కేంద్రం గులాతీ సంఘాన్ని ఏర్పాటు చేయవలసి వచ్చిందనీ ఉభయ నదులకు సంబంధించిన సాంకేతిక అంశాలు, ఇతర భోగట్టా సేకరించటమే తమ ప్రధాన కార్యక్రమమనీ శ్రీ గులాతీ ఇదివరకే తెలియజేశారు.

ఈ ఉభయ నదుల మధ్య ప్రస్తుతానికి వివిధ రాష్ట్రాలలో 350 భారీ, మధ్యరకం ప్రాజెక్టుల నిర్మాణానికై ప్రతిపాదనలు వున్నవి. ఇవికాక 1000 చిన్న నీటిపారుదల పథకాలు, 60 వేలు చెరువులు అభివృద్ధిని గురించి కూడా గులాతీ సంఘం సంపూర్ణంగా విచారణ జరిపింది.

ఈ నివేదిక 18 అనుబంధ జాబితాలలో 4000 పుటలు (మైపు), 37 చిత్రాలు వున్నవి. ఈ నివేదికను సమగ్రంగా ప్రచురిస్తున్నారు.

ఉభయ నదులలోని మిగులు జలాలు, గోదావరి నీటిని కృష్ణలోనికి తరలించే సమస్య మొదలగు అంశాలపై కూడా సిఫార్సులు జరిగాయి. ఈ నివేదిక ఫలితంగా ఉభయ నదులకు సంబంధించిన ప్రాజెక్టుల నిర్మాణ కార్యక్రమంలో కొంత మార్పులు సంభవించవచ్చు.

1951 ఒడంబడికకు సంబంధించిన శాసన, సాంకేతిక అంశాలపై గులాతీ సంఘం మౌనంగా వుంటూ, వివిధ రాష్ట్ర అవసరాలను మాత్రం లెక్క చేసింది. గోదావరి నదినుంచి కృష్ణలోనికి తరలించటానికి వీలయ్యే అదనపు జలాలను కూడా ఈ సంఘం లెక్కచేసిందనిఅంటున్నారు.

భూముల స్వాధీనం బిల్లు

పరిశీలనకు కాంగ్రెస్‌పక్ష ఉపసంఘ నియామకం

ఢిల్లీ, ఆగస్టు 22— భూములను స్వాధీనం చేసుకొనే బిల్లుపై కాంగ్రెసు సభ్యుల విమర్శల దృష్ట్యా ఆ బిల్లులోని నిబంధనలను పరిశీలించేందుకు పార్లమెంటు కాంగ్రెసు పక్ష కార్యవర్గం నిన్న ఒక ఉప సంఘం నియమించింది. ఈ బిల్లుపై లోక్‌సభలో చర్చ జరుగుతున్నది.

క్రిందటి నెలలో రాష్ట్రపతి జారీ చేసిన ఆసాధారణ శాసనానికి బదులుగా యీ బిల్లు ప్రవేశ పెట్టారు.

నిన్నటి కార్యవర్గ సమావేశంలో అనుభవశాలురైన సభ్యులు కొందరు మాట్లాడుతూ ప్రజాప్రయోజనానికి బదులు వ్యక్తిగత ఉపయోగం కోసం భూములను స్వాధీనం చేసుకొనడానికి ఈ బిల్లులోని నిబంధనలు దుర్వినియోగం జేస్తారని పేర్కొన్నట్లు తెలుస్తున్నది.

విమర్శలకు చెప్పిన సమాధానంలో 6 వారాలలోగా అసాధారణ శాసనానికి బదులు బిల్లును ప్రవేశపెట్టవలసి వున్నదని ఆ బిల్లును పరిశీలక సంఘానికి నివేదించేందుకు ఎక్కువ వ్యవధికూడా లేదని వివరించినట్లు తెలుస్తున్నది.

ఉప సంఘంలో ఆహార వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్, న్యాయశాఖ మంత్రి శ్రీ ఎ. కె. సేన్, డాక్టర్ హరేకృష్ణ మెహతాబ్ శ్రీ అజిత్‌ప్రసాద్ జైన్ శ్రీ మహవీర్‌త్యాగి సభ్యులు.

ఐర్లండులో పాకిస్తాన్ తొలి రాయబారి

డబ్లిన్, ఆగస్టు 21—ఐర్లండులో మొట్టమొదటి పాకిస్తాన్ రాయబారిగా నియమితులైన జనరల్ ముహమ్మద్ యూసఫ్ నిన్న ఐర్లండు అధ్యక్షుడు ఈమన్ డీవెలరాకు తన అధికారపత్రాలను సమర్పించారు. వీరిని తగు గౌరవాలతో అధ్యక్ష భవనం వరకు తీసుకెళ్లారు.

జనరల్ యూసఫ్ లండన్‌లో పాక్ హైకమీషనర్‌గా ఉంటూ ఐర్లండు రాయబారిగా కూడా వ్యవహరిస్తున్నారు. నేడు తిరిగి లండన్ జేరుకున్నారు.

అస్సాం వరదలు

జూన్‌లోకంటే విపరీతంగా నష్టం

షిల్లాంగ్, ఆగస్టు 22— గౌహతి వద్ద బ్రహ్మపుత్ర నీటి మట్టం నిన్న సాయంత్రం ప్రమాద స్థాయిని మించి 6½ అడుగులు వుంది. మూడు వందల మైళ్ళ ఎగువన దిబ్రూఘర్ వద్ద వరద మట్టం తగ్గింది.

గౌహతి నగరంలోని పల్లపు ప్రాంతాలు జలమయమయినాయి. నిన్న సాయంత్రం వరద మట్టం 166.55 అడుగులు వుంది. 1960లో అత్యధిక ప్రమాణం 165.95 అడుగులు మాత్రమే.

తీవ్రమైన వర్షాల కారణంగా బ్రహ్మపుత్రానదిలోనూ, దాని ఉపనదులలోనూ వరదలు సంభవించాయి. శిబసాగర్, లఖింపూర్, నౌగాంగ్, దర్రాంగ్, కామరూప్, గోల్పారా జిల్లాలు తీవ్రంగా దెబ్బతిన్నాయి.

దిబ్రూఘర్ పట్టణంలోని కొన్ని ప్రాంతాలు జలమయమయినాయి. లారువా, జమీరా, రోహమారియా, భోవాంగా గ్రామాలు వరదలకు గురియైనాయి. దిబ్రూఘర్ సబ్‌డివిజన్‌లో జలమయమైన ప్రాంతాలలో సుమారు 5 వేల మంది ప్రజలు గృహాలను ఖాళీచేసి వెళ్ళిపోయారు.

సహాయక చర్యలు చురుకుగా సాగుతున్నాయి. 3 లక్షల 50 వేల రూపాయలను ప్రభుత్వం మంజూరు చేసింది. ఇందులో నుంచి దిబ్రూఘర్ డివిజన్ ప్రజల సహాయానికి 50 వేల రూపాయలు మంజూరు చేశారు.

వరదల వల్ల పశువుల నష్టం తీవ్రంగా సంభవించినట్లు ఇక్కడ చేరుతున్న వార్తల వల్ల తెలుస్తున్నది.

ముఖ్య మంత్రి శ్రీ చాలిహా వరద ప్రాంతాలను విమానంలో పర్యటిస్తూ చూశారు. నిన్ననే గౌహతికి తిరిగి వచ్చారు. గోల్పారాలో తప్ప మిగిలిన ఐదుజిల్లాలలోనూ వరదలు తీవ్రంగా వున్నాయనీ, పంటల నష్టం, ఆస్తి నష్టం విపరీతంగా వున్నదనీ వారు చెప్పారు. జూన్‌లో సంభవించిన వరదలలోకంటే ఇప్పటి వరదల్లో నష్టం ఎక్కువ జరిగిందని వారు చెప్పారు. వరదలకు గురియైన జిల్లాలలో ధాన్యం నిల్వలు కొట్టుకుపోయినట్లు కూడా వారు చెప్పారు.

ఆరుగురి మృతి

దిబ్రూఘర్ సబ్ డివిజన్‌లో ఆరుగురు వ్యక్తులు వరదల్లో కొట్టుకు పోయారనీ, ఇతర ప్రదేశాలలో ఎక్కడా వేరే ప్రాణనష్టం జరగలేదనీ శ్రీ చాలిహా చెప్పారు.

వరదల వల్ల ఏర్పడిన తీవ్ర పరిస్థితిని ఎదుర్కొనడానికి సహాయం కోరుతూ వారు ప్రధాని నెహ్రూకులేఖ వ్రాశారు. వరదల పరిస్థితి గురించి రాష్ట్ర మంత్రివర్గం ప్రత్యేకంగా సమావేశమై చర్చిస్తుంది.

బీహారులో వరదలు

కోసీ, కమలా, కారే, కమలా—బాలన్, బాగ్మతీ నదులలో వరదలు బాగా ఉధృతమైనాయి. దర్భాంగా, మొంఘిర్ జిల్లాలలో పెక్కుగ్రామాలు జలమయమైనాయి. క్రిందటి వారాంతంనుంచి విపరీతంగా వర్షాలు కురుస్తున్నాయి. ఇప్పటో తగ్గే సూచనలు కన్పించడం లేదు. దర్భాంగా జిల్లాలో పెక్కు గృహాలు కూలిపోయాయి.

నిర్మలీ, ఘోఘర్డిహా మధ్య ఒక వంతెన వరద నీటిలో పూర్తిగా మునిగిపోయింది. నిర్మలీ రుూంజర్‌పూర్‌ల మధ్య రైళ్ళ రాకపోకలు నిలిపి వేశారు.

ఉత్తరప్రదేశ్‌లో

గోరఖ్‌పూర్ జిల్లాలో రాప్తి, రోహిణీ నదులలో వరదలు ఇంకా పెరుగుతున్నాయి. సాగర్ తాలూకాలో రోహిణీనదికి బార్హప్ వద్ద గట్టుకు గండి పడింది. గోరఖ్‌పూర్—కరిందా రోడ్డును వరద నీరు కోసివేసింది. ఆ ప్రాంతంలో ప్రజలను సురక్షిత ప్రాంతాలకు పంపివేస్తున్నారు.

ఘోగ్రానది, దాని ఉపనదులు చౌకాసిమ్, చౌరియారీ, సోతా నదులు వరదల్లో ఉన్నాయి. 194 గ్రామాలు జలమయమైనాయి.

బ్రహ్మపుత్ర నీటిమట్టం పెరుగుదల

బ్రహ్మపుత్రానది నీటిమట్టం గౌహతి వద్ద నేటి ఉదయం ప్రమాదస్థాయిని మించి ఏడు అడుగులు ఉంది. ఇప్పుడు నీటిమట్టం 167.15 అడుగులు ఉంది. గౌహతి నగరానికి ప్రమాదం ఏమీ లేదని కామరూప్ జిల్లా డిప్యూటీ కమీషనర్ చెప్పారు.

కృష్ణానది నీటిమట్టం

విజయవాడ, ఆగస్టు 22—విజయవాడ వద్ద కృష్ణానది నీటిమట్టం నిన్న రాత్రి 13.5 అడుగులకు పెరిగింది. ఈ రోజు 12.2 అడుగులకు తగ్గిపోయింది. కృష్ణానది వరదల గురించి ఆందోళన పడవలసిన పరిస్థితి ఏమీ లేదని పబ్లిక్‌వర్క్సు విజయవాడ మండలం సూపరింటెండెంటు ఇంజనీర్ తెలియజేశారు. నీటి మట్టం ప్రమాద స్థాయినిచేరలేదు. ప్రమాదస్థాయి16 అడుగులు.

వరదల్లో కొట్టుకుపోయిన జాకులా వంతెన

అల్మోరా, ఆగస్టు 22—పిథోరాఘర్ సరిహద్దు జిల్లా రామ్‌గంగా నదికి ఉపనదియైన జాకులలో వరదలు తీవ్రంగా ఉన్నాయి. నదిమీద గల జాకులా వంతెన వరదల్లో కొట్టుకుపోయింది. ఈ వంతెన పొడుగు దాదాపు 100 అడుగులు.

సభాపతి నిర్ణయానికి ప్రతిపక్షాల అసమ్మతి

ఉత్తరప్రదేశ్ శాసనసభలో సంఘటన

లక్నో, ఆగస్టు 22—ఉత్తరప్రదేశ్ మోటారు బండ్ల (ప్రయాణీకులు) బిల్లుపై జరుగుతుండిన చర్చను సభాపతి మామూలు విరామ సమయానికి 5 నిముషాలు ముందు తాత్కాలికంగా ఆపివేసి, పన్నులకు సంబంధించిన మరో రెండు బిల్లులు ప్రవేశపెట్టవలసిందిగా మంత్రులను కోరడంవల్ల, నిన్న ఉత్తరప్రదేశ్ శాసనసభనుండి కమ్యూనిస్టులు కొద్దిమంది స్వతంత్రులు మినహా మిగతా ప్రతిపక్ష సభ్యులు యావన్మంది అసమ్మతిగా వెళ్ళిపోయారు.

ఏ నిబంధనల ప్రకారం ఒక సభ్యుడు మాట్లాడుతున్న సమయంలో అతడి ప్రసంగాన్ని ఆపివేసి కొత్తబిల్లు ప్రవేశపెట్టడానికి వీలువున్నదని ప్రతిపక్ష సభ్యులు సభాపతిని ప్రశ్నించినప్పుడు సభలో రచ్చ చెలరేగింది.

అలాంటి చర్య తీసుకోడానికి తనకు అధికారం కలదని సభాపతి చెప్పారు.

సోషలిస్టువర్గ నాయకుడు శ్రీ ఉగ్రసేన్ మాట్లాడకుండా తన స్థానంలో కూర్చొనేందుకు నిరాకరించారు. జనసంఘ సభ్యుడు కూడా అదే పని చేశారు.

సభాపతి తన నిర్ణయం ప్రకటించడంతో ప్రతిపక్ష సభ్యులు కేకలు వేసుకుంటూ బల్లలు గుద్దుతూ సభనుండి నిష్క్రమించారు.

సోషలిస్టుసభ్యుడిబహిష్కరణ

సభనుండి బహిష్కరించిన సోషలిస్టు సభ్యుడు శ్రీ శివనాథ్ సింగ్ వెళ్ళిపోవడానికి నిరాకరించడంతో సభాపతి శాసనసభను నిన్న 10 నిముషాలపాటు వాయిదా వేశారు.

కాని తర్వాత ప్రతిపక్ష సభ్యులు ప్రతిపాదించినమీదట అతను సభలో కనుపించలేదు.

సోమవారం పోలీసులు తన్ను సభనుండి వెలుపలికి తీసుకొనిపోయిన సంఘటనను గూర్చి శ్రీ శివనాథ్ సింగ్ ఒక ప్రకటన చదువడం ప్రారంభించారు. సభాపతి హెచ్చరించినప్పటికి వినలేదు. అందుమీదట ముఖ్యమంత్రి ప్రతిపాదనపై అతడిని వారం రోజులు సభనుండి బహిష్కరించారు.

యెమెన్‌లో విద్యార్థులపై మారణకాండ

కైరో, ఆగస్టు 22—యెమెన్ పాలకుడైన ఇమాం, తనకు వ్యతిరేకంగా ప్రదర్శనలు జరిపారన్న కసితో, 16 మంది విద్యార్థులను కాల్చి చంపవలసిందని, మరి కొందరిని తలలు నరికి వేయవలసిందనీ ఆజ్ఞాపించినట్లు ఇచటి అల్‌గంహూరియా పత్రిక నిన్న ప్రకటించింది.

యెమెన్‌లో అనేక పట్టణాలలో నగరాలలో ఇమాంకు వ్యతిరేకంగా ప్రదర్శనలు సాగినవని, గత శుక్రవారం నాడు ఒకచోట గుంపుపై రాజ సైనికులు కాల్పులు సాగించటంలో ఇద్దరు చనిపోవటం, ఆర్గురు గాయపడటం జరిగినదని, యెమెన్ ఇనుప తెరలోపలి విషయాలను ఎలాగో ఈ పత్రిక వేగుతీయ గల్గినదట.

స్వర్ణదేవాలయంలో మళ్లీ అకాలీల గలభా

విస్తృతంగా పోలీసు బందోబస్తు

అమృతసర్, ఆగస్టు 22—ప్రస్తుత ఉద్రేకాల దృష్ట్యా స్వర్ణదేవాలయంలోని మంజీసాహిబ్ వద్ద బహిరంగ సభలు జరుపవద్దని శిరోమణి గురుద్వారా ప్రబంధక్ సంఘాధ్యక్షుడు శ్రీ కిర్పాల్‌సింగ్ షేర్వాలా నిన్న పోటీ అకాలీదళ్లను ఆదేశించారు.

అంతకుముందు మంజీసాహిబ్‌వద్ద మామూలుగా సంకీర్తన ముగియగానే సంత్‌ఫతేసింగ్ వర్గీయులు అక్కడి వేదికను వశపరచుకున్నారు ఫతేసింగ్ ఉపన్యాసం వినడంకోసం 5 వేలమంది అక్కడ చేరారు.

ఇంతలోకి ఎవరో విద్యుత్ తీగెలను కత్తిరించి వేయడంతో శబ్దవిస్తరణ యంత్రాలు ఆగిపోయి గలభా చెలరేగింది.

ఫతేసింగ్ ఉపన్యాసానికి అనుమతి ఉపసంహరించిన సంగతి వివరిస్తూ శ్రీ షేర్వాలా పంపిన లేఖను చదివి వినిపించారు.

శబ్ద విస్తరణ యంత్రాలు చెడిపోయినప్పటికి ఫతేసింగ్ వర్గీయులు కొందరు ప్రసంగించేందుకు ప్రయత్నించారు. ఇంతలోకి ప్రజలు వెళ్లిపోవడం ప్రారంభించారు.

ఈ సమయంలో ఫతేసింగ్ శిరోమణి గురుద్వారా ప్రబంధక్ సంఘ కార్యాలయంలో కూర్చొని ఉండినారు. తారాసింగ్ వర్గీయుల వైఖరివల్ల ఫతేసింగ్ తలపెట్టిన సభను వచ్చే నెల 2 తేదీకి వాయిదా వేసినట్లు ప్రకటించారు.

ఈలోగా ఫతేసింగ్ వర్గీయులు 15 మంది సర్దార్ షేర్వాలాపై అవిశ్వాస తీర్మానం ప్రతిపాదిస్తూ తాఖీదు అందచేశారు.

మంజీసాహిబ్ సంఘటన దృష్ట్యా పోలీసులు మళ్లీ స్వర్ణదేవాలయ ప్రాంగణంలో విస్తారమైన బందోబస్తు చేశారు.

ఫతేసింగ్ ప్రకటన

అకాలీదళ్‌కు తను అధ్యక్షుడని అతి త్వరలో కార్యవర్గ సభ్యులు యితర కార్యకర్తల పేర్లు ప్రకటిస్తామని సంత్‌ఫతేసింగ్ చెప్పారు.

హిందువులు సిక్కుల మధ్య ఐక్యత ప్రధాన విషయంగా సిక్కుల విజ్ఞానాభివృద్ధికి ఏర్పాట్లు చేస్తారని కూడా వెల్లడించారు.

స్వర్ణదేవాలయ ప్రాంగణంలోకి పోలీసుల ప్రవేశాన్ని ఫతేసింగ్ ఖండించారు.

ఉభయవర్గాలు ఒకరిపై ఒకరు దౌర్జన్యాలకు దిగేందుకు కిరాయి వ్యక్తులను నియమించినట్లు ఆయుధాలు నిల్వచేసినట్లు ముఖ్యమంత్రి శ్రీ కైరాన్ చేసిన ప్రకటనను ఖండించారు.

తనవర్గం శాంతియుత పద్ధతుల్లో చట్టబద్ధంగా పోరాటం సాగిస్తుందని వివరించారు.

ద. ఆఫ్రికాజాతి విచక్షణ సమస్య

సమితిలో చర్చించాలని 39 దేశాల విజ్ఞప్తి

సమితి, ఆగస్టు 21—సమితి సర్వ సభ్య సమావేశంలో దక్షిణాఫ్రికా జాతివిచక్షణ విధానాలపై చర్చ జరగాలని ఆసియాఫ్రికా దేశాలు యుగోస్లేవియాకు ఒక లేఖను వ్రాస్తూ విజ్ఞప్తి చేశాయి.

ఈ లేఖలో దక్షిణాఫ్రికా ప్రపంచ అభిప్రాయాలను వ్యతిరేకిస్తూ సమితి తీర్మానాలకు విరుద్ధంగా క్రూరంగా ప్రవర్తిస్తున్నదని ఈ దేశాలు పేర్కొన్నాయి.

ఇటీవల దక్షిణాఫ్రికా ప్రభుత్వం దౌర్జన్య నిర్మూలన బిల్లును అమలు జరిపినదని, దానితో వివిధ జాతుల మధ్య ఉద్రేకాలు మరింత పెరిగిపోయాయని అన్నారు.

కటాంగా అదనపు ఆదాయం

కాంగోకుగానీ సమితికిగానీ అప్పగింతకు త్షోంబే సిద్ధం

ఎలిజబెత్‌విలీ, ఆగస్టు 22—కటాంగాఅదనపు ఆదాయాన్ని కేంద్ర కాంగో ప్రభుత్వానికిగాని, సమితి ఎన్నిక చేసిన సంఘానికిగాని అప్పగించడానికి తాము సిద్ధమేనని శ్రీ త్షోంబే నిన్న అన్నారు.

ఒక పత్రికా ప్రతినిధుల సమావేశంలో కటాంగా అధ్యక్షుడు ప్రసంగిస్తూ తమను గురించి ప్రణాళికలు తయారుచేస్తున్న దేశాలు, సమితి కటాంగా ఆదాయాలు ఎట్లా విభజన జరగగలవో చూడడానికి నిపుణులను పంపవచ్చునని అన్నారు.

అయితే కాంగో నాశనం చేయకుండా తాము రక్షించుకొన్న ఆర్థిక వనరులు భగ్నం కాకుండా వారు చూడాలని శ్రీ త్షోంబే అన్నారు.

"మా సమాఖ్యవాద పద్ధతులన్నీ వారికి చూపుతాం. కటాంగా ఆర్థిక స్థితికి అధికంగా తోడ్పడేగనులకంపెనీలతో ప్రసంగించడానికి మేము అంగీకరిస్తాం." అని అన్నారు.

శ్రీ త్షోంబే పత్రికా సమావేశానికి పూర్వం మంత్రిమండలి సమావేశం జరిగింది. విదేశీ దౌత్య ఉద్యోగులు కూడా ఇందుకు హాజరయారు.

శ్రీ త్షోంబే ప్రస్తుతం పశ్చిమ, మధ్య కటాంగాల పర్యటనకు బయలుదేరారు. సమితి సర్వసభ్య సమావేశంలో ఉథాంట్‌చేసిన ప్రకటనలపై సమీక్షించడానికి ఆయన నిరాకరించారు.

కాంగో రాజ్యాంగం

కాంగోకు ఫెడరల్ రాజ్యాంగాన్ని తయారు చేయడానికి నైగీరియా న్యాయ మంత్రి, ఎటార్నీ జనరల్ డాక్టర్ ఎలియాస్ సహకరిస్తారని, సమితి వీరిని కాంగో ప్రభుత్వానికి సహాయంగా పంపుతుందని తెలుస్తోంది. నలుగురు న్యాయ మూర్తులలో డాక్టర్ ఎలియాస్‌ను ఉంచటానికి కాంగో ప్రధాని శ్రీ అదౌలా అంగీకరించారు

ఆస్ట్రియాకు సోస్టెలీ రాక

లండన్, ఆగస్టు 21—గాలిస్టు వ్యతిరేక పక్ష నాయకుడు శ్రీ జాక్విస్ సోస్టెలీకు శనివారం రాత్రి ఇటలీలో ప్రవేశానికి అనుమతి లభించలేదు. తరువాత ఆయన పొరుగుదేశాల లోనికి వెళ్లారని, బహుశా ఆస్ట్రియాగాని, జర్మనీగాని లేదా స్విట్జర్లండుగాని చేరిఉంటారని అనుకొంటున్నారు.

ఒక ఇటలీ పోలీసు ఇట్లా అన్నారు : "ఆయన ఆస్ట్రియాలో ఉన్నారో లేదో నాకు తెలియదు కాని మేము అతనిని ఆస్ట్రియా సరిహద్దువరకు సాగనంపాము."

చెర్లోపల్లిలో భూమి తగాదా: ముగ్గురిహత్య

ప్రొద్దుటూరు, ఆగస్టు 22—

పులివెందల తాలూకాలోని చెర్లోపల్లి గ్రామంలో మంగళవారం రాత్రి భూమికి సంబంధించిన ఒక తగాదారేగి, మూరి వెంకటరెడ్డి, చిన్న వెంగళరెడ్డి, తురక దస్తగిరి అనేవారు మరణించారు. తగాదాలో తుపాకులుగూడా ఉపయోగించారట. తుపాకులేవీ పోలీసులకు దొరకలేదు. గాయాలు తగిలిన ఒక వ్యక్తిని పులివెందల ఆసుపత్రిలో చేర్చారు. పోలీసు సూపరింటెండెంటు శ్రీ పి. వి. పవిత్రన్, డిప్యూటీ సూపరింటెండెంటు శ్రీశ్రీకంఠ రెడ్డి అక్కడికి వెళ్లారు.(మ.వి.)

దేశంలోని బంగారు నిల్వలు బయటికి తీసే ప్రయత్నం

చేయాలని కేంద్ర ఆర్థికమంత్రి అభిలాష

ఢిల్లీ, ఆగస్టు 22—

అభివృద్ధి ప్రణాళికలకు పెట్టుబడి పెట్టే నిమిత్తం, దేశంలో కూడబెట్టబడి ఉన్న బంగారాన్ని బయటికి వచ్చేటట్లు చేయాలని తాను కోరుకొంటున్నట్లు కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్ పార్లమెంటులోని ఆర్థిక శాఖ సలహా సంఘానికి చెప్పినట్లు తెలుస్తోంది.

ఈ కూడబెట్టబడిన బంగారాన్ని బయటికి తెచ్చే విషయమై ప్రభుత్వానికి చాలా సూచనలు అందాయని, వాటిని ప్రభుత్వం పరిశీలిస్తూ ఉన్నదనీ, అయితే ఈ బంగారాన్ని పొందడానికిగాను ప్రభుత్వం ఎప్పుడు ఏ విధంగా చర్య తీసుకుంటుందో తాను చెప్పజాలననీ శ్రీ మొరార్జీ అనినట్లు తెలుస్తోంది.

ఒక అంచనా ప్రకారం భారతదేశంలో సొమ్ముల రూపంలోనైతే నేమి, పోత కడ్డీల రూపంలోనైతే నేమి మొత్తం రూ. 4100 కోట్ల విలువగల బంగారం వృథాగా మూలన మగ్గుతూ ఉన్నదనీ, అంతర్జాతీయ రంగంలోని బంగారు ధర ప్రకారం భారతదేశంలో ఉన్న ఈ బంగారం మొత్తం రూ. 1850 కోట్లు విలువ చేస్తుందనీ ఆర్థికమంత్రి చెప్పారు.

ఈ సలహా మండలిలో శ్రీ మొరార్జీ, దేశంలోనికి దొంగచాటుగా ప్రవేశిస్తున్న బంగారం, పన్నుల ఎగవేత, ద్రవ్యోల్బణం, తృతీయ పంచవర్ష ప్రణాళికకు విదేశీ ఆర్థిక సహాయం, యూరోప్ సమష్టి విపణిలో బ్రిటన్ చేరబోతూ ఉండడం మొదలైన సంపతులను గురించి కూడా మాటాడారు.

ప్రతి సంవత్సరం మనదేశంలోనికి 20 నుండి 40 కోట్ల రూపాయల విలువగల బంగారం దొంగచాటుగా ప్రవేశిస్తూ ఉన్నదని శ్రీ దేశాయ్ అంచనా వేశారు. ఈ అక్రమ వ్యాపారాన్ని అరికట్టడానికి వివిధ చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. విదేశాలలోని వ్యక్తులనుండి వచ్చే సమాచారమే ఈ అక్రమ వ్యాపారులను పట్టుకొనడానికి తోడ్పడుతున్నదని అన్నారు.

ఒక విదేశీ సంస్థ దిగుమతి చేసుకున్న కుర్చీలు, బల్లలు మొదలైన సామానులో దాచబడి ఉండిన రూ. 40 లక్షల విలువగల బంగారాన్ని భారత ప్రభుత్వం విదేశాలనుండి అందిన సమాచారం సహాయంతో పట్టుకొనగలిగిందనీ, విదేశాన్నుండి ఈ విషయమై వచ్చిన సమాచారం ప్రకారం భారతదేశంలోని ఈ విదేశీ సంస్థ క్రితంలో నాలుగుసార్లు బంగారాన్ని దొంగచాటుగా భారతదేశంలోనికి దిగుమతి చేసిందనీ, మళ్ళీ అయిదవ సారి అదే ప్రయత్నంలో ఉన్నదని తెలిసిందనీ, దాని ప్రకారం రూ. 40 లక్షల విలువగల బంగారాన్ని పట్టుకొనడం జరిగిందనీ శ్రీ మొరార్జీ చెప్పారు.

ప్రస్తుతం సముద్ర సుంకాల చట్టాన్ని సవరించడంవల్ల అత్యధికంగా బంగారాన్ని తీసుకొని వచ్చేవారే, తాము అలా చేయడంలో అక్రమమైన ప్రవృత్తిని అనుసరించడం లేదని రుజువు చేసుకోవలసి వచ్చిందనీ, దీని మూలంగా బంగారాన్ని దొంగచాటుగా తీసుకొని రావడం తగ్గిపోతుందనీ అన్నారు.

తృతీయ ప్రణాళికకు విదేశీ సహాయాన్ని గురించి ప్రసంగిస్తూ, ఈ విధమైన సహాయాన్ని సాధ్యమైనంత ఎక్కువగా పొందడానికి భారత ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదనీ, ఇంతవరకు ఈ ప్రయత్నాల ఫలితాలు నిరాశను కలిగించేవిగా లేవనీ అన్నారు. ఇంతకూ ఎగుమతులను అభివృద్ధి చేయాలన్నారు.

ఈ సమావేశంలో, విదేశాలలోని భారత పౌరులవద్ద ఉండే విదేశీ మారక ద్రవ్యానికి సంబంధించిన అంశాన్ని కూడా చర్చించారు. భారతదేశానికి చెందిన మాజీ రాజకుమారులలో సహా భారత పౌరులకు అందరికీ కలిసి విదేశీ బ్యాంకులలో రూ. 303 లక్షల విలువగల అక్కౌంట్లు ఉన్నాయనీ, విదేశీ సెక్యూరిటీల క్రింద రూ. 40 కోట్లు ఉన్నాయనీ ఆర్థికశాఖ ఈ సలహా సంఘానికి తెలియజేసింది. అయితే ఒక సభ్యుడు మాజీ రాజకుమారులు విదేశాలలో రూ. 100 కోట్ల విదేశీ మారక ద్రవ్యాన్ని ఉంచారని ఆరోపించగా శ్రీ మొరార్జీ దేశాయ్ ఈ విషయం తనకు ఏమాత్రం తెలియదని అన్నారని తెలుస్తోంది.

పన్నుల ఎగవేత విషయమై ప్రసంగిస్తూ శ్రీ దేశాయ్, అదేమంత ఎక్కువగా కొనసాగడం లేదని అన్నారని తెలుస్తోంది. ధరలు పెరగకుండా అరికట్టడానికై ఋణాలపై ఆంక్షలను విధించడం, చౌక దుకాణాలను తెరవడం మొదలైన వివిధ చర్యలను తీసుకున్నట్లు కూడా వీరు చెప్పినట్లు తెలుస్తోంది.

సవరించిన ఆదాయం పన్ను చట్టాన్ని ఈ ఆర్థిక సంవత్సరం ప్రారంభంనుండి అమలులోనికి తీసుకుని రావడం ద్వారా పన్నుల ఎగవేతను సాధ్యమైనంత కనీస స్థాయికి తగ్గించడానికి వీలవుతుందని శ్రీ దేశాయ్ ఈ సంఘానికి హామీ నిచ్చారు.

చిన్న మొత్తాల పొదుపును గురించి మాట్లాడుతూ శ్రీ దేశాయ్, ఈ కార్యక్రమంపై ప్రజలకు ఆకర్షణ జనించే విధంగా చిన్న మొత్తాల సెక్యూరిటీలకు ఇచ్చే వడ్డీని ఎక్కువ చేసే విషయమై ప్రభుత్వం పరిశీలిస్తున్నదని అన్నారు.

కొడుకును రక్షించి ప్రాణం విడిచిన తల్లి

రియోడిజనీరో విమాన ప్రమాదం వివరాలు

రియోడిజనీరో, ఆగస్టు 22—నిన్నటి ప్రకటించిన జెట్ విమాన ప్రమాదంలో 105 మంది ఉన్నారని ఇటీవలి వార్తలు తెలిపాయి.

అన్నిటిలోకీ హృదయ విదారకమైన రెండు సంఘటనలు తెలిశాయి. రెండు నెలల పసిపాప ఈ ప్రమాదంలో మరణించాడు. ఆతడు జనీవాలో నిరాయుధీకరణ సమావేశానికి హాజరవుతున్న బ్రెజిల్ ప్రతినిధి శ్రీ జోసే డీక్రాస్టో మనుమడు.

ఒక ప్రయాణీకురాలు అయిదు నెలల పసికందునిచేతులో పెట్టుకొని ఒక అరమైలుదూరం నీటిలో ఈదుకొంటూ వచ్చి అక్కడ పసిపాపను ఉంచి, నేలమీద కూలి మరణించింది.

బ్రతికినవారిలో హెల్‌సింకీ విశ్వవిద్యాలయ ఆసుపత్రి వైద్య నిపుణుడు డాక్టర్ జోహాన్స్ ఉన్నారు.

ఆయన ప్రమాదం జరిగే సమయానికి విమానం చివరిభాగంలో ఉండిపోయారు. అతని తలమాత్రం నీటిపై ఉన్నది. లోపున పెట్రోలు వాయువుతో శరీరం గుబగుబలాడుతోంది. హఠాత్తుగా కుడిరెక్కకు ఒక రంధ్రం ఆయనకు కనిపించింది. మెల్లగా ఆయన రెక్కమీదకు వచ్చారు. విమానం క్రమంగా మునిగిపోతున్నట్లు తెలుసుకున్నారు. వెంటనే ఆయన నీటిలో ఈదుకుంటూ 100 గజాలు వచ్చారు. ఒడ్డున గల ఇద్దరు నీటిలోదూకి ఆయనను రక్షించారు.

విమానం లేవబోతుండగా రెండు ఇంజన్లు పాడయి, విమానంలో మంటలు లేచి గువానాబరాఅఖాతంలో కూలిపోయింది.

ఈ సంఘటనపై పరిశీలన వెంటనే ప్రారంభమయింది.

కంబోడియా సరిహద్దులో దళాల తొలగింపు

హాంకాంగ్, ఆగస్టు 22—ప్రేవిహార్ ప్రాంతంలోని కంబోడియా సరిహద్దునుంచి తాయ్ దళాలు తొలగినట్లు కంబోడియా రాజు సిహనౌక్ పూర్వమే నెన్‌లో ఒక పత్రికా ప్రతినిధుల సమావేశంలో చెప్పారు.

ఒక శిథిల దేవాలయంపై సరిహద్దువద్ద వివాదం రేగి ఈ దళాలు వచ్చినవని, అయితే కంబోడియా హెచ్చరిక, తమను సమర్థించమన్నట్లు చైనా విదేశమంత్రి మార్షల్ చెన్ ఈల ప్రకటనలో ఈ దళాలు వెనుకకుపోయినవని శ్రీ సిహనౌక్ చెప్పారు.

పత్రికా రచయితలకు విలాస కేంద్రం

హైదరాబాదు, ఆగస్టు 22—రాష్ట్రంలోని పత్రికా కార్యాలయాలలో పనిచేసే సిబ్బంది, పత్రికా రచనలు చేస్తున్న వ్యక్తుల సౌకర్యార్థం హైదరాబాదులో ఒక విలాస కేంద్రాన్ని ఏర్పాటు చేసుకోవాలని రాష్ట్ర పత్రికా రచయితల సంఘం తీర్మానించుకొన్నది. ఈ క్లబ్బు ఏర్పాటుకై అవసర సన్నాహాలు చేయటానికి శ్రీ యం. చంద్రశేఖర్ నాయకత్వాన సమావేశమైన కార్యవర్గ సంఘం 4 గురు సభ్యులుగల ఒక ఉప సంఘాన్ని నియమించింది. ఈ విషయమై విజయవాడ లేక గుంటూరులో రాబోవు అక్టోబర్ మాసంలో ఒక సమావేశాన్ని ఏర్పాటు చేయాలని కూడా తీర్మానించుకొన్నారు.

హైదరాబాదు, ఆగస్టు 22 శ్రీపూర్ణానంద నాటక సంఘంవారు (సురభి) తర్ఫీదు చేసిన 'శ్రీ కృష్ణ దేవరాయ' నాటకాన్ని, విరివిగా ప్రదర్శనలు ఏర్పాటు చేయటానికి కేంద్ర ప్రభుత్వం రూ. 7500 మంజూరు చేసింది. ఈ నాటకాన్ని మల్లాది వెంకటకృష్ణ శర్మ రచించారు. సెప్టెంబరు ఆఖరు వారంలో ప్రథమ ప్రదర్శన జరుగవచ్చు.

మీకు నమ్మకమైన నీలగిరి తైలం కావాలంటే కేమెల్ బ్రాండ్ వాడండి
అది కల్తీలేనిది

గ్రైప్ మిక్స్చర్
అజీర్ణం, శూల, పండ్లు మొలచే సమయం లోని సంకటములు మొదలైన బిడ్డల జబ్బులకు శమనమిచ్చును.
కాస్టోఫిన్ మాన్యుఫాక్చరింగ్ కం., వర్లి, బొంబాయి - 18.

వాటర్‌బరీస్ విటమిన్ కాంపౌండు



ఆరోగ్యానికి శక్తికి
దీనిని ఎంచుకొనడానికిగల నాలుగు కారణాలు...
1. సంవత్సరమంతా, అన్ని ఋతువులలోను, వాతావరణాలలోను, పిల్లలకూ, పెద్దలకూ ఆనందదాయకమైన, రుచికరమైన టానిక్కు.
2. రక్తాన్ని బలపరుస్తుంది, నరాలకు పత్తువ నిస్తుంది.
3. ఆకలి పుట్టించడానికి, జబ్బునుంచి తేరుకొనేవారికి ఇదిమంచిది. ఆహార లోపాన్ని ఇది పూర్తి చేస్తుంది.
4. కోల్పోయిన ఆరోగ్యాన్ని తిరిగి సమకూర్చుకొనేటందుకు ఇది సాటిలేనిది. అనారోగ్యం, ఆకలిలోపం, అలసట, ఖనిజలోపం, భౌతిక, మానసిక అలసట- వీటిని దూరం చేస్తుంది.
వాటర్‌బరీస్ విటమిన్ కాంపౌండు
వార్నర్-లాంబర్ట్ ఫర్మాస్యూటికల్ కంపెనీ,
(మిత బాధ్యతలతో యు.ఎస్.ఎ.లో స్థాపితము)

మీరు నిలవచేసుకోడానికి కెనరా మీకు డబ్బు ఇస్తుంది
ఫిక్సెడ్ డిపాజిట్లమీద
5⅛% సాలుసరి వడ్డీ
కాష్ సర్టిఫికెట్లమీద
4¼% సాలుసరి చక్రవడ్డీ
రెకరింగ్ డిపాజిట్లమీద
4% సాలుసరి చక్రవడ్డీ
సేవింగ్స్ బ్యాంక్ డిపాజిట్లమీద
3% సాలుసరి చక్రవడ్డీ
వివరములకు మీ సమీపమునగల మా బ్రాంచీలో అడగండి
CANARA BANK LIMITED
కెనరా బ్యాంకు లిమిటెడ్
(స్థాపన: 1906)
సమగ్రమైన సర్వీసు - పూర్తి హామీ

పిల్లల కడుపునొప్పులు త్వరలో నివారించును



గ్రైపానిల్ (గ్రైప్ మిక్చర్)
'టుపనార్' వారి ప్రొడక్టు
మార్టిన్ అండ్ హారిస్ (ప్రైవేట్) లిమిటెడ్,
మర్కెంటైల్ బిల్డింగ్స్, లాల్ బజారు, కలకత్తా-1.
బ్రాంచీలు: అహ్మదాబాదు, బెంగుళూరు, బొంబాయి, చండీఘర్, ఎర్నాకుళం, కటక్, గౌహతి, జబల్పూరు, జైపూరు, జమ్ము, కాన్పూరు, మద్రాసు, న్యూ ఢిల్లీ, పాట్నా, విజయవాడ.
G/P/3

ఎగ్జిమాకు

మొటిమలకు

కోతలకు

గాయములకు

బొబ్బలకు

దినినే అడగండి

లిటిల్సు ఓరియంటల్ బాం అండ్ ఫార్మస్యూటికల్సు లిమిటెడ్, మద్రాసు—2.

కాలిఫోర్నియాలో రైలు ప్రమాదం

టెంపుల్‌సిటీ, ఆగస్టు 21—దక్షిణ పసిఫిక్ ఎక్స్‌ప్రెస్ రైలు ఒక కారును ఢీకొని ఒక అరమైలు వరకూ దానిని ఈడ్చుకుపోయింది. ఏడుగురు మరణించారు. ఈ ప్రమాదం గత రాత్రి జరిగింది. ఆస్పిలసిటలీన్ సహాయంతో ఒకదానిలో నొకటి ఇరుక్కుపోయిన రైలు పెట్టెలను వేరు చేశారు.

డాక్టర్ వృత్తి చేయండి!

ఇంటిలో విశ్రాంతిగా కూర్చొని వుండేప్పుడు పోస్టల్ ట్యూషన్ ద్వారా, హోమియోపతి చదువు కొని, గవర్నమెంటు రిజిస్టర్డు కాలేజిద్వారా డిప్లొమా పొందండి. ప్రాస్పెక్టస్ ఉచితము. వివరములకు వెంటనే వ్రాయండి.

INDIAN HOMOEOPATHIC COLLEGE (A.P.), JULLUNDUR CITY

సి. పి. డబ్ల్యు. డి. మద్రాసు

విశాఖపట్నంలో ఇన్‌కంటాక్సు డిపార్టుమెంటుకు ఆఫీసు బిల్డింగు నిర్మించే నిమిత్తం సీల్డు టెండర్లు 29—8—62 వరకు మద్రాసు 10 సి. పి. డబ్ల్యు. డి. మద్రాసు సెంట్రల్ డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరుచే కోరబడుతున్నవి. ఎస్టిమేటు ఖరీదు రు. 1,86,507 టెండరు ఖరీదు రు. 10, మిగతా వివరములకు 18—8—62 ఇండియన్ ట్రేడ్ జర్నల్ చూడండి.

DA—925(15)/62

నోటీసు

స్మాలుకాజు కోర్టు, మద్రాసు

దావా నెం. 1480 ఆఫ్ 1962.

ఎక్స్‌ప్రెస్ న్యూస్ పేపర్సు లిమిటెడ్—వాదులు

వి. జగ్గరాజు, అమలాపురం —ప్రతివాది

ప్రతివాది బాకీ ఉన్న రు. 602—15 నయాపైసలు రాబట్టుకోటానికై దాఖలు చేసిన పై దావా రెండవ జడ్జిముందర 29—8—62 వ తేదీ ఉ॥ 11 గంటలకు విచారణకు రానున్నది.

వి. కుమారస్వామి,
వాదుల తరఫు అడ్వకేటు

దక్షిణ రైల్వే

టెండరు నోటీసు

కాకినాడలో టౌన్ బుకింగ్ ఆఫీసు

కాకినాడలో పోర్టు స్టేషన్ రైల్‌హెడ్‌గా కాకినాడలో బోట్‌వర్సు పార్శెల్సు, గూడ్సుకు సంబంధించిన ఒక టౌను బుకింగు ఆఫీసు పని చేయుటకు ఏర్పాటు, ఫారములో టెండర్లు కోరబడుతున్నవి.

టెండరు ఫారము (ఒకరిది మరొకరికి మార్చుకొనగూడదు) సెటు 1టికి రు 10 వంతున స్వయంగాగానీ, మణియార్డరు ద్వారాగానీ, 11—9—62 వరకు చెల్లించి మద్రాసు—3 పార్కు టౌను, దక్షిణ రైల్వే చీఫ్ కమర్షియల్ సూపరింటెండెంటు ఆఫీసు నుంచి పొందవచ్చును.

టెండరు ఫారము ఖరీదు వీ పరిస్థితులలోను వాపసు చేయబడదు. మిగతా వివరములు టెండరు ఫారముతో పంపబడును

చీఫ్ కమర్షియల్ సూపరింటెండెంటు,
మద్రాసు—3. 17—8—62.

ఒరిస్సా శాసనసభకు కమ్యూనిస్టు ఎన్నిక

హైకోర్టులో ఎన్నికల న్యాయస్థానం తీర్పు కొట్టివేత

కటక్, ఆగస్టు 22— ఒరిస్సా శాసనసభకు (శ్రీ రామచంద్రరాం (కమ్యూనిస్టు) ఎన్నిక చెల్లదని పూరీలోని ఎన్నికల న్యాయస్థానం చెప్పిన తీర్పును ఒరిస్సా హైకోర్టు నిన్న రద్దు చేసింది.

శ్రీ రామచంద్రరాం అప్పీలుకు హైకోర్టు అనుమతియిస్తూ, కమ్యూనిస్టు అభ్యర్థి బదులు వోడిపోయిన కాంగ్రెసు అభ్యర్థి శ్రీ రఘునాథరాయ్ గెలిచినట్లు ఎన్నికల న్యాయస్థానం చేసిన ప్రకటనను కూడా న్యాయమూర్తులు రద్దు చేశారు.

1961 జూన్‌లో జరిగిన ఒరిస్సా శాసనసభ మధ్యంతర ఎన్నికలలో శ్రీ రామచంద్రరాం రాన్‌పూర్ నియోజక వర్గం నుండి కాంగ్రెస్ అభ్యర్థిపై 5 వోట్ల తేడాతో గెలిచారు. కాంగ్రెసు అభ్యర్థి దరఖాస్తు ప్రకారం ఎన్నికోద్యోగి రెండో దఫాకూడా వోట్లు లెక్కపెట్టిన మీదట కమ్యూనిస్టు అభ్యర్థి గెలిచినట్లు ప్రకటించారు.

ఎన్నికల అర్జీపై విచారణ సాగించిన ఎన్నికల న్యాయస్థానం ఎన్నికోద్యోగి కమ్యూనిస్టు అభ్యర్థికి 16 వోట్లు అక్రమంగా జమకట్టినట్లు, కాంగ్రెసు అభ్యర్థికి చెందవలసిన మరో 16 వోట్లను చెల్లని వోట్లుగా అక్రమంగా నిరాకరించినట్లు నిర్ణయించింది అందువల్ల శ్రీ రామచంద్రరాం ఎన్నికను రద్దుచేస్తూ అతనికి బదులు కాంగ్రెసు అభ్యర్థి 27 వోట్లు తేడాతో నెగ్గినట్లు ఎన్నికల న్యాయస్థానం తీర్పు చెప్పింది.

శ్రీ రామచంద్రరాంపై కాంగ్రెసు అభ్యర్థి తెచ్చిన అవినీతి ఆరోపణలు బుజువు కాలేదని న్యాయస్థానం నిర్ణయించింది.

దేశవాళీవస్తు సామగ్రి ఉపయోగం

ప్రణాళికా సంఘంలో పారిశ్రామిక వేత్తల చర్చ

ఢిల్లీ, ఆగస్టు 21—విదేశీమారక ద్రవ్యం ఖర్చు తగ్గించి మిగిల్చే నిమిత్తం దిగుమతి చేసుకునే వస్తువులకు బదులు దేశంలో తయారు చేసే వస్తువుల ఉపయోగం ప్రశ్నను గూర్చి నిన్న ప్రణాళికా సంఘం భారతి వాణిజ్య పరిశ్రమల మండలుల సమాఖ్య ప్రతినిధుల మధ్య సమావేశంలో విపులంగా చర్చించినట్లు తెలుస్తున్నది.

ప్రణాళికా సంఘ ఉపాధ్యక్షుడు శ్రీ గుల్జారీలాల్ నందా, రక్షణ మంత్రి శ్రీ కృష్ణమీనన్ ప్రణాళికా సంఘంలోని ఇతర సభ్యులు యీ సమావేశానికి వచ్చారు. సమాఖ్య తరఫున శ్రీ శ్రీయాన్స్ ప్రసాద్‌జైన్, శ్రీ శాంతిప్రసాద్ జైన్, శ్రీ భరత్‌రాం, శ్రీ జి. డి. సోమాని, శ్రీ భాన్సాల్ హాజరైనారు.

దిగుమతి చేసుకునే వస్తువులు విడిభాగాలు బదులుగా స్వదేశీ వస్తువుల ఉపయోగంపై కొన్ని సూచనలు చేస్తూ సమాఖ్య సమర్పించిన పత్రాన్ని యీ సందర్భంలో పరిశీలించినట్లు తెలుస్తున్నది.

పురోభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థ క్రింది బరువు బాధ్యతలను నేడు అన్నివర్గాల ప్రజలుఅనుభవిస్తున్నందువల్ల విదేశీమారక ద్రవ్య పరిస్థితి క్లిష్టంగా ఉన్నందువల్ల ప్రస్తుత సమస్యల పరిష్కారంలో పారిశ్రామికవేత్తలతో సహా అన్నివర్గాలు తమ పాత్రను పూర్తిగా నిర్వహించాలని ప్రణాళికా సంఘంవారు సమాఖ్య ప్రతినిధులకు చెప్పారు.

విదేశీమారక ద్రవ్య ఖర్చులను తగ్గించే ఉద్దేశంతో పరిశీలనకు గాను నిర్దిష్టమైన ప్రతిపాదనలు చేయవలసిందిగా కూడా కోరారు.

భారతదేశ ఎగుమతుల పెరుగుదల

జనవరినుండి జులై వరకు రు. 212 లక్షలు ఎక్కువ

ఢిల్లీ, ఆగస్టు 21—ఎగుమతుల హెచ్చింపుకు భారతదేశ కృషి కొంత ఫలించింది ఈ ఏడాది జనవరి నుండి మొదటి 7 నెలల్లో రు. 371.05 కోట్ల విలువగల ఎగుమతులు జరిగినవి. క్రిందటి ఏడాది మొదటి 7 నెలల ఎగుమతులు కన్నా యీ ఏడాది ఎగుమతులు రు. 212 లక్షలు ఎక్కువ. ఈ ఏడాదిలో మొత్తం రు. 720 కోట్ల విలువగల ఎగుమతులను చేయాలని నిర్ణయించారు.

క్రిందటి నెల—జూలై లోనే రు. 5602 లక్షల విలువగల ఎగుమతులు జరిగినవి. అనగా క్రిందటి ఏడాది జులై కన్నా రు. 559 లక్షల ఎక్కువ.

నిన్న లభించిన ప్రభుత్వ సంఖ్యా వివరాలను బట్టి ఎగుమతులు పెరిగినప్పటికి విదేశీ వ్యాపారంలో భారతదేశం దిగుమతులు ఎక్కువగానే ఉన్నవి.

ఈ ఏడాది జనవరి నుండి జూన్ వరకు 6 నెలల్లో ఎగుమతులకన్నా దిగుమతులు రు. 184.77 కోట్లు ఎక్కువ. క్రిందటి ఏడాది మొదటి 6 నెలల్లో రు. 230.74 కోట్లు ఎక్కువ.

ల్యూటన్ ప్లాస్టిక్స్ కర్మాగారం సమ్మె విరమణ

ల్యూటన్ (లండన్), ఆగస్టు 21—జాతి విచక్షణతో తమ జీతాలు తగ్గించారని ఆరోపిస్తూ ఇక్కడున్న ఒక ప్లాస్టిక్ కర్మాగారంలోని భారత పాకిస్తానీ కార్మికులు వారం రోజుల క్రితం ప్రారంభించిన సమ్మెను నిన్నటితో ముగించారు.

వ్యాపారంలో ఏర్పడిన ఇబ్బందుల మూలంగానే తాము జీతాలు తగ్గించామని కంపెనీ యజమానులు చెప్పిన సంజాయిషీని తాత్కాలికంగా అంగీకరిస్తూ వీరు తిరిగి పనిలోనికి వచ్చారు.



బెంగుళూరులో ఆదివారంనాడు టెలికమ్యూనికేషన్సు ట్యుటోరియల్ కళాశాలకు రక్షణమంత్రి శ్రీ వి. కె. కృష్ణమీనన్ ప్రారంభోత్సవం జరిపిన సందర్భంలో కళాశాలలో సాంకేతిక పరికరాలు మొదలైనవి సందర్శిస్తున్నారు. మైసూరు ముఖ్యమంత్రి శ్రీ నిజలింగప్ప, కళాశాల నడుపుతున్న ఐ యల్ ఇ శాఖ ముఖ్యాధికారి కర్నల్ కె. కె. మెహతాలను కూడా చిత్రంలో చూడవచ్చును

గాల్వాన్ లోయ లడఖ్ పరిస్థితి

మార్పు లేదని శ్రీ నెహ్రూ వివరణ

ఢిల్లీ, ఆగస్టు 22—ప్రధాని నెహ్రూ నిన్న విదేశాంగశాఖకు సంబంధించిన పార్లమెంటు సభ్యుల యిష్టాగోష్ఠి సలహా సంఘంలో మాట్లాడుతూ యీనెల 13 తేదీ లోక్‌సభలో లడఖ్ పరిస్థితిని గూర్చి చర్చ జరిగినప్పటినుండి ఆ ప్రాంతంలో కొత్త మార్పు ఏమి రాలేదని చెప్పినట్లు తెలుస్తున్నది.

సలహా సంఘం గంటసేపు సమావేశం అయింది. ఈ సందర్భంలో చైనా భారత సరిహద్దు, చైనా దౌర్జన్య ప్రవర్తనకు కారణాలు, భూటాన్ ప్రధాని శ్రీ జిగ్మిదొర్జీపై యిటీవల లండన్‌లో చేసిన ప్రకటన, భారత దేశంనుండి 6 గురు సైనికోద్యోగులను పంపవలసిందిగా ఐక్యరాజ్యసమితి చేసిన అభ్యర్థన మొదలగు విషయాలను ముక్తసరిగా చర్చించారు

గాల్వాన్ లోయలోని తీవ్ర పరిస్థితిలో మార్పు లేదని శ్రీ నెహ్రూ చెప్పారని తెలుస్తున్నది. ఉభయదేశ ప్రభుత్వోద్యోగుల నివేదిక ఆధారంగా సంప్రదింపులు జరపాలని యాచిస్తూ చైనా యీ నెల 4 తేదీ పంపిన పత్రానికి భారతదేశం సమాధానం యింకా పంపలేదని రేపో మాపో పంపుతారని కూడా చెప్పారు

పరిహద్దుపై ఉద్రేకాల సడలింపుకోసం సంభాషణలకు భారతదేశం సుముఖంగా ఉన్నప్పటికీ, చైనా అంతర్జాతీయ సరిహద్దు వరకు ఉపసంహరించుకుంటే కాని సరిహద్దు తగాదా పరిష్కారానికి భారతదేశం చైనాతో ఎలాంటి సంప్రదింపులు జరుపబోదని ప్రధాని యిది వరకే లోక్‌సభలో ప్రకటించారు.

చైనా పత్రానికి భారత్ జవాబు యిదే ధోరణిలో ఉంటుందని కూడా చెప్పారు.

చైనా విస్తరణ కాంక్ష

బర్మా మొదలగు ఆగ్నేయ ఆసియా దేశాలను చైనా సైనికపరంగా లొంగదీసుకుంటుందని భావిస్తున్నారా — అని అడిగిన ప్రశ్నకు శ్రీ నెహ్రూ సమాధానమిస్తూ పూర్వకాలంలో చైనా బలీయంగా ఉండినప్పుడల్లా వారి సిద్ధాంతం ఏదైనప్పటికి అన్నిదిశల్లో వ్యాపించేందుకు ప్రయత్నించినట్లు చెప్పారని తెలుస్తున్నది కాని యీ రోజుల్లో సైనిక సంపత్తితో ఒక దేశాన్ని లొంగదీయడం చాల కష్టమని కూడా అన్నారట

సైనిక చర్య సాధ్యం అనికాని, బర్మా లేదా యితర ఆగ్నేయ ఆసియా దేశాలపై తన పలుకుబడి స్థాపించుకునే నిమిత్తం చైనా అలాంటి చర్య తలపెట్టినట్లు కాని తను భావించడంలేదని శ్రీ నెహ్రూ వివరించారు

భారత సైనికోద్యోగులకోసం సమితి చేసిన అభ్యర్థనపై మాట్లాడుతూ పశ్చిమ ఇరియన్‌కు పంపదలచిన సమితి సేనకు గాజాలోని సమితి సేననుండి కొందరు భారతీయులను బదిలీ చేస్తారని ప్రధాని చెప్పారట.

భూటాన్ ప్రధాని శ్రీ దోర్జి భారత దేశంతో భూటాన్ సంధిలోని నిబంధనలను తోసిరాజనడానికి ప్రయత్నిస్తున్నట్లు లండన్ నుండి వెలువడిన పత్రికా వార్తలు అతిశయోక్తులని పేర్కొన్నారట.

పశ్చిమ పాకిస్తాన్ దాడులు

కాశ్మీర్ సమస్యను ప్రస్తావిస్తూ, యూదఫా సమితి సర్వప్రతినిధి సభ కార్యక్రమం ఖరారు చేసేందుకు యీ నెల 18 తేదీ ఆఖరు గడువు అని యింతవరకు ఆ కార్యక్రమంలో కాశ్మీర్ ప్రసక్తిలేదని శ్రీ నెహ్రూ వివరించారు.

ఎక్స్‌ప్రెస్ వార్తాసంస్థ విలేఖరి యిట్లా వ్రాస్తున్నారు :

శ్రీ నెహ్రూ భారత పాకిస్తాన్ సంబంధాలను సమీక్షచేస్తూ పెరిగిపోతున్న సరిహద్దు సంఘటనలను ప్రస్తావించారు. తూర్పు సరిహద్దు సంఘటనలకు తను ప్రాముఖ్య మివ్వడం లేదని పశ్చిమ సరిహద్దుపై జరుగుతున్న దాడులు సైనిక ప్రాధాన్యం కలిగినవని పేర్కొన్నారు.

బెర్లిన్ సమస్యపై అమెరికా రష్యాలు అంగీకారానికి రావాలని భారతదేశం కోరుతున్నట్లు ప్రధాని చెప్పారు.

బందరు, ఆగస్టు 21—ఎనిమిది సంవత్సరాల అనంతరం తిరిగి ఇక్కడి ఓడ రేవులో ఓడలు ఆగుతున్నాయి. 'రాడ్నిన్' అనే విదేశీ నౌక 8500 టన్నుల యూరియా దిగుమతి చేసింది.

పరస్పర హత్యలకు అకాలీల యత్నం

పంజాబ్ ముఖ్యమంత్రి వెల్లడి

అమృతసర్, ఆగస్టు 21— అకాలీలలోని పోటీ వర్గాల వారు ఒకరినొకరు హత్య చేయించడం కోసం కిరాయి వ్యక్తులను నియమించుకున్నారని పంజాబ్ ముఖ్యమంత్రి శ్రీ సర్దార్ ప్రతాప్‌సింగ్ కైరాన్ నిన్న సంగ్రూర్‌లో చెప్పారు. అరెస్టు చేసిన అకాలీల విడుదల వార్తను ముఖ్యమంత్రి వెల్లడిస్తూ, ప్రభుత్వం ఉభయ వర్గాల సమావేశాలను వారి మధ్య కొట్లాటలను నివారించినట్లు వివరించారు.

రాష్ట్ర వ్యవహారాల మంత్రి శ్రీ మోహన్‌లాల్ సకాలంలో చర్య తీసుకోవడం ద్వారా రక్తపాతం నివారించడమే గాక స్వర్ణ దేవాలయ పవిత్రతను కూడా రక్షించినట్లు ముఖ్యమంత్రి పేర్కొన్నారు

పరిస్థితి చల్లబడిందని ఉద్రేకాలు తగ్గిపోయినట్లు కూడా చెప్పారు

ఉభయ వర్గాల మధ్య ప్రస్తుతం ఘర్షణకు అవకాశం లేదని అంటూ, ఇక వారు వివేకంతో వ్యవహరిస్తారని ఆశిస్తున్నట్లు చెప్పారు ఉభయ వర్గాల నాయకులు విశాల హృదయం కలిగి స్వల్ప విషయాలపై తగాదా పెట్టుకోరాదని అన్నారు

స్వర్ణ దేవాలయ ప్రాంగణంలో గురురాందాస్ సరాయ్ వద్ద శిరోమణి గురుద్వార్ ప్రబంధక్ సంఘ కార్యాలయం వద్ద అకాలీదళ్ కార్యాలయం వద్ద పెట్టిన పోలీసు కాపలాను నిన్న ఉపసంహరించారు

ఈ ఉపసంహారణకు ముందు సంత్‌ఫతే సింగ్ వర్గానికి చెందిన 5 గురు అకాలీ కార్యకర్తలు అకాలీదళ్ కార్యాలయంలో ప్రవేశించేందుకు విఫల యత్నం చేశారు పోలీసులు వారిని అటకాయించారు

పోలీసు కాపలా ఉపసంహరణ మీదట తారాసింగ్ వర్గీ యుడైన శ్రీ ఆత్మాసింగ్ తాత్కాలికంగా అకాలీదళ్ కార్యాలయాన్ని స్వాధీనం చేసుకున్నారు

నిన్న ఉభయ వర్గాలు స్వర్ణ దేవాలయంలో వేర్వేరుగా సమావేశాలు జరిపి తమ తమ తీర్మానాలు వివరించారు

కైరాన్ ప్రత్యర్థికి శిక్షలు

అకాలీ నాయకుడు జాతేదార్ మోహన్ సింగ్‌తూర్‌కు ఎంలో 13 నేరాల సందర్భంగా నగర న్యాయాధికారి 4 నెలల చొప్పున కఠినశిక్ష విధించారు కాని అన్ని శిక్షలు ఏక కాలంలో అనుభవిస్తారని చెప్పారు

పథలు ప్రదర్శనలు నిషేధిస్తూ ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వును ఉల్లంఘించినందుకు అతనిపై నేరాలు ఆరోపించారు

శ్రీ తూర్‌పై 52 నేరాలు ఆరోపించారు. ఇప్పటికి 32 నేరాలలో న్యాయాధికారి తీర్పు చెప్పారు.

ఇటీవల ఎన్నికలలో శ్రీ తూర్ ముఖ్యమంత్రి కైరాన్‌తో పోటీచేసి 34 వోట్ల తేడాతో వోడిపోయారు.

లోక్‌సభలో ప్రస్తావన

ఢిల్లీ, ఆగస్టు 21— నిన్న లోక్‌సభలో ప్రశ్నోత్తరాల తర్వాత అకాలీ సభ్యుడు శ్రీ భూతసింగ్ లేచి పంజాబ్ పరిస్థితిని గూర్చి ఒక వాయిదా తీర్మానం చదువసాగారు.

సభాపతి అడ్డువచ్చి హెచ్చరించి వినకుండా తీర్మాన పాఠాన్ని చదివి కూర్చున్నారు. ఈ తీర్మానాన్ని సభాపతి నిరాకరించినట్లుకూడా పేర్కొన్నారు.

అమృతసర్‌కు తారాసింగ్ రాక

అమృతసర్, ఆగస్టు 21—ధర్మశాల జైలు నుండి నిన్న విడుదల అయిన మాస్టర్ తారాసింగ్ నేడు యిక్కడికి వచ్చారు.

గురుదాసపూర్ జైలునుండి విడుదల అయిన సంత్‌ఫతేసింగ్ జలంధర్‌కు వెళ్ళారు. అరెస్టు చేసిన అకాలీలు అందరిని నిన్న విడుదల చేశారు.

ప్రభుత్వ కర్మాగారాల కార్మిక సంబంధాలు

పార్లమెంటరీ సలహాసంఘ సమావేశంలో పరిశీలన

ఢిల్లీ, ఆగస్టు 21—ప్రభుత్వ రంగంలోని ఉక్కు కర్మాగారాలు కార్మిక సంబంధాలు నిన్న ఇక్కడ కేంద్ర కార్మిక శాఖ మంత్రి శ్రీ జైసుకలాల్ హాథీ అధ్యక్షతన జరిగిన కార్మిక వ్యవహారాల (పార్లమెంటరీ) సలహా సంఘంలో పరిశీలనకు వచ్చాయి.

ఈ ఎంపిత్సరం ప్రారంభంలో సమ్మె, దాని వెనువెంట లాక్ ఔట్లు, జరిగిన రూర్కేలా ఉక్కు కర్మాగారంలో ఒక అధికారికమైన కార్మిక సంఘం అమలు లోనికి వచ్చేటట్లు చేయడానికై తగు చర్యలు తీసుకొనడం జరిగిందని శ్రీ హాథీ ఈ సమావేశంలో సభ్యులకు తెలియ జేశారని తెలుస్తోంది

ప్రభుత్వ గుర్తింపు పొందిన కార్మిక సంఘాలు గల భిలాయ్, దుర్గాపూర్ ఉక్కు కర్మాగారాల వద్ద పరిస్థితులు మామూలుగా ఉన్నాయని కూడా చెప్పారని తెలుస్తోంది

రూర్కేలాలోని వివిధ కార్మిక సంఘాల సంఖ్యాబలాలను పరిశీలించి, గుర్తింపు విషయంలో కర్మాగారం నిర్వాహకులకు సలహా నివ్వవలసిందిగా, ఒరిస్సా కార్మిక శాఖ కమీషనర్‌ను కోరడం జరిగిందని కూడా అన్నారు

తుంగభద్ర ఎగువకాలవకోసం కేటాయింపు పెంచాలి

హైదరాబాదు, ఆగస్టు 22—రాయలసీమ ప్రాంతాలలో కరువు నివారణ చర్యలు తీసుకోవలసిన అవసరాన్ని 1861లోనే గుర్తించడం జరిగింది 50 టిఎంసి ల నీరు పొందడానికి వీలుగా 10 రంధ్రాలతో కూడిన ఎగువ తూము లను నిర్మించే అవకాశం కూడా తుంగభద్రా డాములో కలిగించారు. 1956 జూన్‌లో బెంగుళూరులో జరిగిన అంతర్రాష్ట్రీయ సమావేశంలో ఎగువ కాలువ నీటి పంపకం విషయంలో మైసూరు, ఆంధ్ర ఒక అంగీకారానికి వచ్చాయి మైసూరు, ఆంధ్రులు 35 65 నిష్పత్తిలో నీటిని పంచుకోవాలనుతుది నిశ్చయం చేశారు

1956 లో తుంగభద్రా ప్రాజెక్టు ఎగువ కాలువ నిర్మాణానికి రూ 2535 లక్షల అంచనాను కేంద్ర జల విద్యుత్ సంఘానికి పంపారు ఈ పథకం అమలువల్ల మైసూరులో 1,36,000 ఎకరాలకు, ఆంధ్రప్రదేశ్‌లో 3,21,540 ఎకరాలకు నీటి సరఫరా జరుగుతుంది పులివెందల పథకం, పాపాఘ్ని నదికి క్రింద కడు దక్షిణ కాలువ క్రింద ఆయకట్టును యీ పథకంనుంచి వేరుచేసి ఖర్చు తగ్గించాలని పై సంస్థ సూచించింది పై రెండు పనులూ వేరుగా చేపట్టాలనీ కూడా ఆ సంస్థ అభిప్రాయ పడింది ఈ మార్పు వల్ల ఆంధ్రలో లోగడ తెల్పిన 3,21,540 ఎకరాల ఆయకట్టులో 70,000 ఎకరాలు తగ్గించారు

1957 లో ఆంధ్రప్రదేశ్, మైసూరు ప్రభుత్వాలు సంయుక్తంగా తుంగభద్రా ప్రాజెక్టు ఎగువకాలువ పథకంకై రూ 2190 లక్షలు ఖర్చుకాగల పథకాన్ని భారత ప్రభుత్వం ఆమోదానికి పంపారు. ప్రణాళికా కసంఘం ఈ పథకాన్ని ఆమోదిస్తూ రెండు దశలలో దీనిని అమలుచేయాలని సూచించింది. ఈ సూచన మేరకు పథకాన్ని రెండు దశలుగా విభజించి, రూ. 13 కోట్లు ఖర్చుకాగల మొదటిదశ పథకాన్ని భారతప్రభుత్వ ఆమోదానికి పంపారు. 1959 ఏప్రిల్ 9న భారతప్రభుత్వం ఆమోదం లభించింది. మొదటి దశ వల్ల మైసూరులో 68,000 ఎకరాలు, ఆంధ్రప్రదేశ్‌లో దాదాపు 1,19,115 ఎకరాలకు నీటి పారుదల సౌకర్యం లభిస్తుంది.

మొదటి దశ పథకంలో దిగువ పనులు ఉన్నాయి:—

తుంగభద్ర ప్రాజెక్టు డాం పెద్ద తూమునుంచి ఉరవకొండవరకూ దాదాపు 116 మైళ్ళ ప్రధాన మైన కాలువ పని. దీనివల్ల మైసూరుప్రాంతంలో 68వ. మైలు వరకు 68,000 ఎకరాలకు, ఆంధ్రప్రదేశ్ ప్రాంతంలో 68వ. మైలు, 116వ. మైలు మధ్య 35,000 ఎకరాలకు నీటి పారుదం సౌకర్యం లభిస్తుంది.

116వ. మైలులోపు ఉరవకొండ వద్ద పెన్నార్ నదిలోకి 1,000 క్యూసెక్కుల నీటిని నింపే పని.

సేద్యానికి నీరును సరఫరా చేయడానికి అనంతపురంలోని పెన్నార్ నదికి అడ్డంగా మధ్య పెన్నార్ రెగ్యులేటర్ పని.

అనంతపురం జిల్లాలో 18,500 ఎకరాలకు నీరు సరఫరా చేసే మధ్య పెన్నార్ ఉత్తర కాలువ పని.

అనంతపురం జిల్లాలో 70,615 ఎకరాలకు నీటి సరఫరా చేసే మధ్య పెన్నార్ దక్షిణ కాలువ పని.

తుంగభద్ర ప్రాజెక్టు నిర్వహణ మండలి చేసే పనులకు మైసూరు ప్రాంతంలో రూ 20958 వేలు, ఆంధ్రలో రూ 38922 వేలు ఖర్చుచేయాలి మైసూరు ప్రభుత్వం రూ 4738, వేలు, ఆంధ్రప్రభుత్వం రూ 65382 వేలు ఖర్చుచేయాలి

1950—57 లో ఈ పథకం అమలును ప్రారంభించారు నిర్వహణమండలి ప్రాంతంలోని ముఖ్య కాలువ (1వ మైలుమండి 6816 మైలు వరకు) పని అభివృద్ధి దశలో వుంది. ఆంధ్ర ప్రాంతంలోని మధ్య పెన్నార్ రెగ్యులేటర్, ఉత్తర దక్షిణ కాలువల పని ముమ్మరంగా సాగుతున్నది ఉరవకొండ వద్ద 68 మైలుమండి 116 వ మైలు వరకు ప్రధాన కాల్వ పనిని ప్రారంభించారు అనంతపురం జిల్లాలో క్షామ పరిస్థితులు ఏర్పడిన ప్రాంతం ప్రజలకు గత సంవత్సరం, ఈ సంవత్సరం ఈ ప్రాజెక్టు నిర్మాణం వల్ల చెప్పుకో దగ్గ జీవనోపాధి లభించింది

తృతీయ ప్రణాళిక ఆఖరు వరకు మొదటిదశ పథకం అమలు పూర్తి కావాలని ప్రతిపాదించారు రెండవ ప్రణాళిక ఆఖరు వరకు ఈ పథకం అమలుకై రూ 23057వేలు ఖర్చు చేశారు మూడవ ప్రణాళికలో ఈ పథకానికై రూ 742 లక్షలు కేటాయించారు. 1962 మార్చి ఆఖరువరకూ రూ. 14934 వేలు ఖర్చు చేశారు. ఆంధ్ర ప్రాంతంలోను, నిర్వహణ మండలి ప్రాంతం లోను పనులు చురుకుగా కొనసాగుతున్న కారణంగా ఈ సంవత్సరానికి జరిగిన కేటాయింపు సరిపోదు. అందువల్ల ఈ సంవత్సరం కేటాయింపులో అదనంగా రు. 40 లక్షలు ఎక్కువ చేయాలని ప్రతిపాదించారు.

ఉదరి పెద్దపల్లి క్షురకుల సమ్మె

షోలాపూర్, ఆగస్టు 22—మహారాష్ట్రలోని ఉస్మానాబాద్ జిల్లా లాతూర్ పట్టణ క్షుర కర్మ కారులు పురపాలక సంఘాధ్యక్షుడిగి ముఖక్షవరంకాని జుట్టు కత్తిరింపుగాని చేయరాదని నిశ్చయించారు.

క్షురకర్మకారులపట్ల అయన నీచమైన మాటలు ఉపయోగించారనే కారణంతో యీ నిర్ణయం తీసుకున్నారు. పురపాలక సంఘాధ్యక్షుడు ఉపయోగించిన మాటలను ఆయన క్షమాపణ చెప్పుకునేవరకు యీ బహిష్కరణ కొనసాగుతుందని క్షుర కర్మకారులు నిన్న యిక్కడ సమావేశమై తీర్మానించారు.

పట్టణంలోని ప్రధాన రహదారి ప్రక్కన ఉండిన క్షుర కర్మశాలలను పురపాలక సంఘంవారు యిటీవల తొలగించారు. అందుమీదట తమకు ప్రత్యామ్నాయ స్థలం కేటాయించవలసిందిగా క్షుర కర్మకారుల తరఫున ఒక ప్రతినిధివర్గం అధ్యక్షుడు శ్రీ చంద్రశేఖర్ బాజ్‌పాయ్‌ని కలుసుకొని అభ్యర్థించారు.

అధ్యక్షుడు వారి అభ్యర్థనను నిరాకరిస్తూ నీచంగా కొన్ని మాటలు ఉపయోగించినట్లు ఆరోపించారు.

ఈ అవమానానికి అసమ్మతిగా లాతూర్ ఉస్మానాబాద్ తుల్జాపూర్‌లోని క్షుర కర్మశాలలను నిన్న మూసివేశారు.

ఈ అవమానాన్ని గూర్చి రాష్ట్ర ముఖ్యమంత్రికి తెలియచేయాలని కూడా నిన్నటి సమావేశంలో నిశ్చయించారు.

ద. ఇటలీలో తీవ్ర భూకంపం

ఏడుగురి మృతి : 50 మందికి తీవ్రంగా గాయాలు

నేపుల్స్, ఆగస్టు 22— మంగళవారం మధ్యాహ్నం రెండుసార్లు ఇక్కడ భూమి తీవ్రంగా కంపించి ఏడుగురు మరణించారు. దాదాపు 50 మంది తీవ్రంగా గాయపడ్డారు.

నేపుల్స్‌లో నలుగురు, సాలెశలో ఒకరు, అవెలినో ప్రాంతంలో ఇద్దరు మరణించారు.

ఈ భూకంపాలకు ప్రజలు భయభ్రాంతులయి ఇళ్ళు వదిలి పారిపోయారు. వేలాదిమంది నేపుల్స్ విడిచి పారిపోవడానికి ప్రయత్నించారు. మరి కొంతమంది ఆరుబయలు ప్రాంతాలకు వచ్చి నిలిచిపోయారు.

అవెలినో ప్రాంతంలో చాలా గ్రామాలు దెబ్బతిన్నాయి. చాలా డజన్ల ఇళ్లు కూలిపోయాయి. ఒక రైలువంతెన కూలిపోయింది. ఒక ఆసుపత్రి శానిటోరియం పాక్షికంగా దెబ్బతిన్నది.

నేపుల్స్‌లో దాదాపు 20 మంది ఈ భూకంపం వల్ల దిగ్భ్రాంతులయి ఉండిపోయారు.

గోవాలో నిర్బంధ ప్రాథమిక విద్య

ఢిల్లీ, ఆగస్టు 22— గోవాలో నిర్బంధ ప్రాథమిక విద్య విధానాలను ప్రవేశపెట్టే విషయమై ప్రభుత్వం ఆలోచిస్తున్నదని విదేశీ వ్యవహారాలశాఖ ఉపమంత్రి శ్రీ దినేశ్‌సింగ్ రాజ్య సభలో తెలియజేశారు. ఈ ఏడు గోవాలో ప్రాథమిక విద్యాభ్యాసం ఉచితంగా జరిగేలాగు ఏర్పాట్లు చేశామనీ, ఈ ప్రాంతంలో 6—11 మధ్య వయస్సు గల బాలబాలికలలో 56 శాతం పాఠశాలలకు వెళ్ళియున్నారనీ, విద్యాభివృద్ధిని గురించి శ్రీ ఝా సంఘ నివేదిక అందిన తోడనే గోవాలో ఇంజనీరింగ్ కళాశాల స్థాపన విషయమై నిర్ణయాలు జరుగుతవని వారన్నారు

సంగ్రహ ప్రకటనలు

నోటీసు

అమదాలవలస సహకార పంచదార ఫ్యాక్టరీ. అమదాలవలస.

అమదాలవలస సహకార పంచదార ఫ్యాక్టరీకి గాను 1962 నవంబరు నెల నుండి 1963 ఏప్రిల్ నెలాఖరునకు సుమారు 1,20,000 టన్నుల నుండి, 1,50,000 టన్నుల చెరకును రోజునకు 1000 టన్నుల ప్రకారం రైతులు పొలములనుండి తోలవలసియున్నది.

లారీ సొంతదారులు తమ రేట్లను ఒకటన్నుకు ఒక మైలుకు యీ క్రింద కనపర్చిన వివరముల ప్రకారం సెప్టెంబరు 15వ తేదీలోపల పంపకోరడమైనది.

1. 5 మైళ్ళకు పైన 10 మైళ్ళ వరకు.
2. 10 మైళ్ళకు పైన 15 మైళ్ళ వరకు.
3. 15 మైళ్ళకు పైన 20 మైళ్ళ వరకు.
4. 20 మైళ్ళకు పైన.

కేన్ డెవలప్‌మెంటు ఆఫీసరు.

ప్రకటన

తెనాలి టవున్ మారీస్‌పేట కాపురస్థుడు రావి వీరయ్య గారి కుమారుడు నా భర్త సుబ్బయ్య గారికి సుమారు 70 సం. వయస్సు కలదు. 2 సం.ల నుంచి ఆయనకు మతి స్థిమితంగా లేదు. ఈ అవకాశం చూచుకొని కొందరు ఆయన వద్ద నుంచి అన్యాక్రాంతం పత్రములు వ్రాయించుకొనడానికి ప్రయత్నిస్తున్నట్లుగా తెలుస్తున్నది. నాకులయిదుగురుకుమాళ్ళు ఇద్దరు కూతుళ్ళు కలరు. కాబట్టి ఎవరైనా నా భర్తగారిచేత ఏట్టి దస్తావేజులు వ్రాయించుకున్నా అవి చెల్లవు. పస్సు నా మైనరులను బద్ధపరచవు. ఆయనకు అప్పులుచేయవలసిన అవసరమేలేదు.

—రావి శేషమ్మ.

టెండరు నోటీసు

భీమడోలు పంచాయతీ

ది. 29—8—62 వ తేదీ సాయంత్రము 4 గం. వరకు యీ దిగువ సంతకము చేసినవారిచే సుమారు రు. 2870 లు విలువగల రోడ్డు పనులు వగైరా పనిచేయుటకు టెండర్లు భీమడోలు పంచాయితీ ఆఫీసులో తీసుకొనబడును. టెండరు షరతులు, డిపాజిటు వివరములు పంచాయితీ ఆఫీసు పనిచేయు అన్ని వేళలలో తెలుసుకొనవచ్చును.

భీమడోలు (సం) ఎం. ఎస్. మూర్తి,
17—8—62. ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్.

కావలెను

మా ఆర్టు సిల్కు, కాటన్ జంపకానాలకు గట్టిచాయ దుప్పట్లకు మరమగ్గముల ప్రాడక్టులు లినెన్ నూలు దోవతులు, ఆర్టు సిల్కు రిబ్బనులు, సిల్కు షర్టింగులు, వగైరాలకు చిల్లర ఆర్డర్లు సంపాదించడానికి కమీషను మీద ఏజంట్లు కావలెను. వివరములకు: అమృతం టెక్స్‌టైల్స్, కార్పెట్స్ అండ్ టెక్సుటైల్ మాన్యుఫాక్చరర్లు, భవానీ, వయా ఈరోడ్డు.

కావలెను

బెజవాడలో ఒక సంస్థను నిర్వహించుటానికి ఒక రేడియో ఎలెక్ట్రీషియన్ కావాలి. వ్యక్తిత్వం, సాంకేతిక సామర్థ్యం అవసరం. వ్రాయండి—బాక్స్ 240 ఎం. ఆంధ్రప్రభ, మద్రాసు —2.

ఏజెంట్లు కావలెను

ఆఫ్‌సెట్ క్యాలెండర్లకు ఆర్డర్లు బుక్‌చేయుటకు ఏజంట్లు కావలెను. మనోహరమైన డిజైన్లు, లాభదాయకమైన కమీషను వ్రాయండి.

ELITE CALENDAR CO.
P.B. 1927, MADRAS-1

హోమియోపతి

పోస్టు ద్వారా హోమియోపతి నేర్చుకొని ఎం. డి. హెచ్. డిప్లమో పొందండి. ఉచిత ప్రాస్పెక్టస్‌కు వ్రాయండి.

HIND HOMOEOPATHY COLLEGE, (A.P.V) Sonepat (Punjab)

చర్మ వ్యాధులను పోగొట్టి చర్మమును ఆరోగ్యంగాను, పరిశుద్ధంగాను ఉంచడానికి ఎల్లప్పుడు

చంద్రికా ఆయుర్వేదిక్ టాయిలెట్ సబ్బు

వాడండి. ఇది అసలైన ఆయుర్వేద మూలికలతోను, ఉత్తమమైన శాకాహార నూనెలతోను తయారుచేయబడింది. 'చంద్రిక' శరీర సౌందర్యమును, ముఖవికాసమును పెంపొందించును.

S. V. PRODUCTS,
IRINJALAKUDA (KERALA)

ప్రకటన

తమిళనాడు ఆంధ్రప్రదేశ్ కేరళ మైసూరులలో నూలు వ్యాపారమునకు సంబంధించిన డీలర్లకు, బ్రోకర్లకు తదితరులకు

తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, కేరళ, మైసూరు, మద్రాసు చేరిన దక్షిణ మండలంలో నూలు వ్యాపారమునకు సంబంధించిన అందరు యారన్‌డీలర్లు, బ్రోకర్లు, తదితరుల సమావేశము 1962 సెప్టెంబరు కడపటి వారంలో జరపడానికి ఉద్దేశింపబడింది. ఈ ప్రతిపాదనను, 11—8—'62, 12—8—'62 తేదీలు మద్రాసులో జరిగిన, యారన్ డీలర్స్ అసోసియేషనుల ప్రతినిధులు, మాస్టర్ వీవర్స్, డైయర్స్, తదితరులతో జరిగిన సమావేశములో ఆమోదింపబడింది. సమావేశ ఉద్దేశములేవనగా

1. ప్రత్తినూలుకు మిల్లువద్ద నిర్ణయించిన అవాస్తవికమైన గరిష్ఠ ధరలకు నిరసనం తెలుపుతూ వ్యాపారం స్వేచ్ఛగా జరిగేందుకు అటి గరిష్ఠ ధరల తొలగింపును కోరుట.

2. ప్రైవేటు రంగంలో అనేకమంది వీవర్లకు నూలు పంపిణీ చేయుటలో నూలు వ్యాపారమునకు గూడ సబబైన భాగం లభించేటు కోరుట.

3. కాటన్ యారన్, ఆర్టుసిల్కు యారన్ వ్యాపారమునకు సంబంధించిన యిటువంటి సమస్యలన్నీ ప్రస్తుతమున్నూ యిక ముందున్నూ సమరంగా ఎదుర్కొనటానికి 'సదరన్ ఇండియా యారన్ డీలర్స్ ఫెడరేషన్' పేరుతో తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, కేరళ, మైసూరులోని అందరు యారన్ డీలర్ల సెంట్రల్ ఫెడరేషన్ ఒకటి నిర్మాణం చేయుట.

4. నూలు వ్యాపారం శ్రేయస్సును కాపాడటానికి, ఈ వ్యాపారమునకు చెందిన వర్తకులు, బ్రోకర్లు, మాస్టర్ వీవర్లు, డైయర్సు, తదితరుల న్యాయసమ్మతమైన హక్కులను పరిరక్షించడానికి అవసరమైన తదితర అన్ని చర్యలను తీసుకొనుట.

ఈ సమావేశమునకు ప్రతినిధులను చేకూర్చుకునే నిమిత్తం తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, కేరళ, మైసూరు ముఖ్య కేంద్రము లన్నిటిలోను కన్వీనర్లు నియమింపబడినారు. ఒక్కొక్క ప్రతినిధికి రుసుము రు. 20/— ఆహ్వాన సంఘ సభ్యులుగా చేరుటకు ప్రత్యేక రుసుము రు. 100/— చెల్లించవలెను.

దీనిలో ఆసక్తి గల వర్తకులు, బ్రోకర్లు, తదితరులు యావన్మంది ప్రతినిధులుగా గాని ఆహ్వానసంఘ సభ్యులుగాగాని చేరి సమావేశమును జయప్రదం గావింపవలసిందిగా కోరబడుతున్నారు. మిగతా వివరములు దిగువ అడ్రెసు నుంచి తెలుసుకొనవచ్చును.

సెక్రటరీ, కన్వీనింగ్ కమిటీ, (ఫోన్ నం: 32548)

సదరన్ ఇండియా యారన్ డీలర్సు కాన్ఫరెన్సు

నం. 38. మింట్ వీధి, మద్రాసు — 3.

రేడియో

(శుక్రవారం, ఆగస్టు 24)
తెలుగులో వార్తలు:
ఉదయం 7; మధ్యాహ్నం 1-50
సాయంత్రం 7 గం
ఆంగ్లములో వార్తలు:
ఉదయం 8; మధ్యాహ్నం 1-30,
సాయంత్రం 9 గం.

హైదరాబాద్ (ఎ)

405.4 మీటర్లలో ఉదయం 6—30 సుప్రభాత్, 6—35 భక్తిరంజని. లలితా పంచరత్నం, దేవీస్తుతి, 6—55 కార్యక్రమ వివరణ, 7—00 తె. వా., 7—15 గాంధీ మార్గము, 7—30 బుర్రి లక్ష్మీనాయుడు, 8—00 ఆం. వా., 8—15 హిం. వా., 8—30 హిందుస్థానీ సంగీత శిక్షణ: రాగ జైజైవంతి, మధ్యాహ్నం: 11—40 మాధ్యమిక పాఠశాలలకు (విజయవాడ నుండి రిలే), 12—10 మాధ్యమిక పాఠశాలలకు (ఉర్దూ) 12—30 కార్మికుల కార్యక్రమం (విజయవాడ నుండి రిలే), 1—00 స్త్రీ సంసార్ (ఉర్దూ), 1—30 ఆర్. జి. హెూనావర్-దిల్రుబా, 1—50 తె. వా., 2—10 ఉ. వా., సాయంకాలం 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 7—00 తె. వా., 7—15 గాంధీవద్ (ఉర్దూ), 7—30 కర్నాటక సంగీత కచేరీ (మద్రాసు నుండి రిలే), 9—00 ఆం. వా., 9—15 ఉ. వా, 9—30 ఉత్తర దక్షిణాల విశ్వత రూపకము, 9—45 మాత్ కే పార్ రూపకం (ఉర్దూ), 10—15 ఆర్. జి. హెూనావర్- దిల్రుబా, 10—30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్ (బి)

60 12 మీటర్లలో మధ్యాహ్నం 12—10 వాద్యత్రయి: నిలయవిద్వాంసులు, 1—00 ద్వారం వెంకటస్వామి నాయుడు. వయొలిన్, 1—30 వాతావరణ సూచన, 2—00 బుర్రి లక్ష్మీనాయుడు, సాయంకాలం. 6—15 గ్రామస్థుల కార్యక్రమం, 7—00 తె. వా., 7—15 గ్రామస్థుల కార్యక్రమం, 9—00 ఆం. వా., 9—15 ధ్వని నీహారిక: వాద్య చిత్రణ, 9—45 సంగీతసుధ సంగీత మాగజైన్ కార్యక్రమము సునర్ల గంగాధరశాస్త్రి ఉదాహరణాత్మక ప్రసంగము మనరాగ సంతకం సప్తసంగీతం, 10—30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ:

357.1 మీటర్లలో ఉదయం 6—30 శుభోదయం, 6—35 భక్తిరంజని (హైదరాబాదు నుండి రిలే), 6—55 ప్రసార తరంగిణి, 7—00 తె. వా., 7—15 గాంధీమార్గము గాంధీజీ జీవితగాథలు, 7—30 హైదరాబాదు వశి, 8—00 ఆం. వా., 8—15 హిం. వా., మధ్యాహ్నం: 11—30 రాష్ట్ర గానము, 11—40 మాధ్యమిక పాఠశాలలకు, 12—10 జాతీయ వాద్యబృందం, 12—30 కార్మికుల కార్యక్రమం, 1—00 ద్వారం సత్యనారాయణ, 1—30 లలిత సంగీతం- కె. ఎస్. పేర రాఘవన్, 1—50 తె. వా, 2—00 వాతావరణ సూచన, సాయంకాలం- 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—15 గ్రామస్థుల కార్యక్రమం, 7—00 తె వా., 7—15 గ్రామస్థుల కార్యక్రమం, 7—30 సంగీత కచేరీ (మద్రాసు నుండి రిలే), 9—00 ఆం. వా, 9—15 మిఖద సంగీత్ ఎస్ సూర్యనారాయణమూర్తి- క్లారినెట్, 9—30 వాటక (హైదరాబాదు నుండి రిలే), 9—45 ద్వారం సత్యనారాయణ, 10—30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మద్రాసు (ఎ)

416.7 మీటర్లలో ఉదయం: 6—45 మంగళగానం, 7—00 వాద్యగోష్ఠి, 8—00 మధురగీతం, మధ్యాహ్నం: 1—00 అలీ అక్బర్‌ఖాన్: సరోద్, 1—30 గానమంజరి, 1—40 హిం. వా., 1—50 వాతావరణ సూచన, గీతమంజరి, 2—40 విరామ సంగీతము, 2—45 పాఠశాలలకు (తెలుగు), సాయంకాలం: 5—30 ముఖవీణ: నిలయ విద్వాంసుడు, 6—00 భజన్, 7—30 ఎస్. ఎస్. దండపాణి దేశికర్, తిరుచ్చి బాలసుబ్బరాయుడు: వయొలిన్, మద్రాసు ఎ. కన్నన్: మృదంగం, సి. వి. వీరస్వామి: కంజీరా, 9—00 వాద్యగోష్ఠి, 9—15 కదంబం, 9—45 సంగీతామృతం సావిత్రి అమ్మాళ్: గోటువాద్యం, 10—30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మద్రాసు (బి)

211.3 మీటర్లలో ఉదయం: 7—00 తె. వా., 7—15 సంగీతమంజరి, 7—30 గురువాయూరప్పన్ కేశాది పాదాంత వర్ణన: పి. లీల, మహిషాసుర మర్దనీ స్తోత్రం: అనంతరామ దీక్షితర్, 8—00 ఆం. వా., మధ్యాహ్నం 1—30 ఆం. వా., 1—40 గీతమంజరి, 1—50 తె. వా., 2—00 మధురగీతం, సాయంకాలం: 5—30 పాశ్చాత్య సంగీతము, 5—50 స్థానిక ప్రకటనలు వాణిజ్య వార్తలు (ఆంగ్లము), 6—00 ఆం. వా., 6—20 ప్రేమాదొరస్వామి, 7—00 తె. వా., 7—15 సంగీతమాల, 9—00 ఆం. వా., 9—30 పాశ్చాత్య సంగీతము, 10—30 ప్రసార సమాప్తి.

మద్రాసు (సి)

193.5 మీటర్లలో వివిధభారతి (రిలే).

గొల్లపల్లిలో కలరా: 8 మంది మృతి

ప్రొద్దుటూరు, ఆగస్టు 21—మైదుకూరు సమీపాన గొల్లపల్లి గ్రామంలో పది మందికి కలరా తగిలి, 8 మంది మరణించారని తెలియవచ్చింది. కొత్తగా ఎవ్వరికీ తగలలేదు. జిల్లా ఆరోగ్య శాఖాధికారి అక్కడికి వెళ్లారు. (మ.వి.)

కల్తీ ఉత్పత్తులు చేసే కుక్క గొడుగు ఫ్యాక్టరీలు

అనుమతులు ఇప్పించిన పార్లమెంటు సభ్యులపై మంత్రి ఆక్షేపణ

ఢిల్లీ, ఆగస్టు 21— దేశవ్యాప్తంగా కల్తీ మందులు దొంగ మందుల సరఫరాలను ప్రభుత్వం నివారించలేక పోతున్నందుకు నిరసన తెలుపుతూ లోక్‌సభలో సభ్యులు తీవ్రంగా చర్చించగా, ఇందుకు కారకులు పార్లమెంటు సభ్యులు, రాష్ట్ర శాసన సభ్యులే అని ఆరోగ్య మంత్రి డా॥ సుశీలా నయ్యర్ ఆక్షేపణను తిప్పి కొట్టారు.

పార్లమెంటు సభ్యులు, శాసన సభ్యులు ప్రతి ఫ్యాక్టరీ స్థాపనకూ సిఫారసు చేయడం వల్లనే దేశమంతటా అనుమతిపొందిన ఫ్యాక్టరీలు కుక్క గొడుగుల్లా మొలిచి తక్కువ రకం వరకులను ఉత్పత్తి చేస్తున్నారని మంత్రిణి వివరించారు. ఇటువంటి ఉత్పత్తిదార్లను గురించి పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం దర్యాప్తు జరపబోగా కమ్యూనిస్టు పార్టీ అడ్డు వచ్చినదని కూడా డా. సుశీలా నయ్యర్ తెలిపారు.

చిన్న సంస్థల ద్వారా డబ్బు చేసుకొనే ప్రముఖులు

మంత్రిణి ప్రసంగవట్టు సభ్యులు తీవ్రమైన ఆక్షేపణలు తెలియజేయగా డా. సుశీలా నయ్యర్ తన్ను తాను సమర్థించుకొంటూ చిన్న చిన్న సంస్థల విషయంలో పార్లమెంటు సభ్యులు, శాసన సభ్యులే మద్దతు ఇచ్చి ఇంత ముఖ్యమైన జాతీయ సమస్యను రాజకీయ ప్రయోజనాలకు ఉపయోగించుకొన్న సంఘటనలు చాలా ఉన్నాయని అన్నారు. ఈ చిన్న సంస్థల ద్వారా డబ్బు చేసుకొనడం ప్రజల ప్రాణాల కంటే ముఖ్యమైనదా? అని అడిగారు.

చర్చను శ్రీ మణిరావ్ (సోషలిస్టు) ప్రారంభించారు:

శ్రీ మణిరావ్: ఔషధాలలోనే కాదు. ఆహార పదార్థాలలో కూడా కల్తీలు జరుగుతున్నాయి అనారోగ్య పరిస్థితులు కలుగ చేస్తున్నారు అదనపు తనిఖీ దార్లను నియమించాలి

శ్రీ హెచ్. వి. కామత్. (ప్ర.సో.పా.): సమాజానికి చీడపురుగుల వంటి యీ ఉత్పత్తిదార్లను ఉరితీయక పోయినా బహిరంగంగా కొరడాతో కొట్టాలి,

నేరస్థులను తీవ్రంగా శిక్షించాలి

శ్రీయుతులు ఫ్రాంక్ ఆంతొని, హరిశ్చంద్ర మథుర్, మహావీర్‌త్యాగి ప్రభృతులు చర్చలో పాల్గొన్నారు మార్కెట్‌లోకి పంపే ముందే మందులను తనిఖీ చేయాలనీ, ఉత్పత్తిదార్లకు తీవ్రమైన శిక్షలు విధించాలనీ సూచనలు చేశారు. దొంగమందుల ఉత్పత్తిదార్ల పేర్లను ప్రచురించాలని కోరారు.

రాష్ట్రాలకు కేంద్రప్రభుత్వ సహకారం

1960—61 లో 207 నేరాలను పట్టుకోగా 10 నేరాల విషయంలో మాత్రం విచారణ పూర్తిచేసి నేరస్థులను శిక్షకు పంపారని డా. సుశీలా నయ్యర్ తెలిపారు. కేంద్రప్రభుత్వం తమ బాధ్యతను ఎప్పుడూ మరువదనీ, ఈ సమస్య పరిష్కారానికై రాష్ట్ర ప్రభుత్వాలతో సహకరించడానికి ఎప్పుడూ సిద్ధమేననీ స్పష్టం చేశారు. రెండు మూడు నెలలలోనే అదనపు తనిఖీ దార్లను నియమిస్తామన్నారు. చిన్న చిన్న సంస్థలలో తగినంత సరంజామా లేకపోవడం వల్లనే అవి తయారుచేసే మందులు తక్కువ రకంగా ఉంటున్నాయని తెలిపారు. జాతీయం చేయాలన్న సూచనపై మాట్లాడుతూ ప్రభుత్వం రంగం క్రిందనే ఔషధాల కర్మాగారాలను స్థాపిస్తున్నట్లు, రష్యావంటి పెద్ద దేశాల సహకారాన్ని కూడా పొందుతున్నట్లు డా. సుశీలా నయ్యర్ తెలిపారు.

తుమ్మల చెరువులో మంచినీటి బావి

నగరి, ఆగస్టు 20—పుత్తూరు పంచాయతీ సమితిలోని తుమ్మల చెరువు అగ్రహారంలోని మంచినీటి బావికి జిల్లా కలెక్టరు శ్రీ బి. కె. రావు ప్రారంభోత్సవం జరిపారు.

శ్రీమతి బి. కె. రావు పార్కుకు ప్రారంభోత్సవం జరిపారు.

పుత్తూరు పంచాయతీ సమితి సభ్యుడు శ్రీ కె. చెంచురెడ్డి అధ్యక్షతను సభ జరిగింది. ఈ ప్రాంతంలో వర్షాభావంవల్ల రైతులకు నష్టం కలిగిందని శిస్తు మాఫీ చేయించాలనీ కోరుతూ కలెక్టరుకు వినతిపత్రం సమర్పించారు.

శ్రీ రావు తుమ్మల చెరువులో చెరువును పరిశీలించారు. (మ. వి.)

ఢిల్లీలో జంతుప్రదర్శన

ఢిల్లీ, ఆగస్టు 20—సంగీత నాటక అకాడమీ ఆధ్వర్యాన ఆధునిక, పురాతన సంగీత వాద్యాల ప్రదర్శన ఏర్పాటయింది. కేంద్ర పరిశ్రమల మంత్రి శ్రీ నిత్యానంద కనుంగో నేడు ఈ ప్రదర్శనకు ప్రారంభోత్సవంజరిపారు.

దాదాపు 3000 చిత్రాలలో భారత సంగీత వాద్యాలు, వాటి పుట్టుక మొదలైన వివరాలను ప్రదర్శించారు. కొన్ని పాత వాద్యాలు—'పుష్కర' 'యాజ్' వంటి వాటిని పురాతన శిల్ప ఖండాల నుంచి చిత్రాలను తీసి ప్రదర్శించారు.

వీణలు, సితార్‌లు, సారంగిలు, వివిధ రకాల మృదంగాలు, నగారాలు మొదలైన వాటిని ప్రదర్శించారు.

శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం

శాంతిసభకు శ్రీ గోవింద రాజులు ప్రారంభోత్సవం

తిరుపతి, ఆగస్టు 20— శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం కళాశాలలో గాంధీ శాంతి సభకు ఉపాధ్యక్షుడు, శ్రీ ఎస్ గోవిందరాజులు నాయుడు అధ్యక్షత వహించారు ఆచార్య మామిడిపూడి వెంకటరంగయ్య ఉపన్యసించారు శ్రీ కమలనాథన్ స్వాగతమిచ్చారు

గాంధీ తత్వ ప్రచారకుడు శ్రీ వంజారి సుబ్బరాజు తిరుపతి కేంద్రం చేస్తున్న గాంధీ తత్వప్రచారాన్ని గూర్చి తెలియచేసి, ఇంత ప్రచారం వల్ల ఏ ఒక్కరైనా సిద్ధాంతాలను ఆచరణలోనికి తీసుకొని వస్తే గొప్ప ఫలితాన్ని సంపాదించుకొన్నట్లవుతుంది అన్నారు.

శ్రీ గోవిందరాజులు ఇట్లా ప్రసంగించారు "గాంధీ తత్వం అనే మతాన్ని స్థాపించ కూడదు గాంధీగారి బోధనలను చదివి అర్థం చేసుకొని తర్కించి ఆచరణకు తీసుకొని రావాలి గాంధీ గారు ఒక్కరి సొత్తు కాదు. మానవులందరి సొత్తు. గాంధీగారి మాటలవకునరించి వుంటే ప్రపంచమే ఇంత కష్ట పరిస్థితికి రాదు అంతర్జాతీయ రంగంలో కూడా బలమైన పక్షానికి అనువుగా వున్న ఒక నీతి, వానికి ప్రతికూలంగా ఉంటే మరొక నీతి, జరుగుతున్నది మన దేశంలో కూడా నీతులు ఎట్లా పరిపాలిస్తున్నారో అందరికీ తెలుసు ఒకప్పుడు మద్రాసులో జాతీయ సంబంధమైన రాజకీయాలు ప్రబలివుండేవి జనాభాలో చాల తక్కువగా నుండిన, జాతి ప్రభుత్వ ఉద్యోగాలలో అధికంగా వుండేవారు ఈ విషయం గాంధీ గారికి కొందరు పిర్యాదు చేశారు గాంధీగారు "మీరు ఉద్యోగాలకు పోవద్దు" అని సలహా ఇచ్చారు. ఆ సలహాను పాటించి వుంటే మన దేశం ప్రస్తుతం ఇంత స్థితికి వచ్చి వుండేది కాదు ఇంగ్లీషుభాష విషయంలో కూడా అంతే గాంధీగారు ఎంత హిందీ అభిమానులుగా వున్నా వారి ఇంగ్లీషు రచన గొప్పదిగా వుండేది. ఆ భాషవల్లనే వారి సిద్ధాంతం ప్రపంచానికి వ్యాపించింది. గాంధీగారి సిద్ధాంతాలను చదివి అర్థం చేసుకొని సాధ్యమైనంత వరకూ ఆచరణలోనికి తీసుకొని రావటానికి ప్రయత్నించండి."

ఆచార్య శ్రీ మామిడిపూడి వెంకటరంగయ్య ఇట్లా ప్రసంగించారు "తాత్వికులందరి వలెనే గాంధీగారు కూడా అప్పటి కాలంలో ఉన్న పరిస్థితులకు విరుద్ధంగా ప్రచారం చేశారు. అంటే పాశ్చాత్య ఆచారాలను ఎదిరించే వారు. వాటివల్ల మనదేశానికి కలుగు కీడును స్పష్టం చేశారు కాని చరిత్రలో ఎప్పుడూ కూడా రెండు విధానాలుంటూ ఉన్నాయి. ఒక దానికొకటి విరుద్ధం. అని రెండూ కూడా ప్రపంచానికి అవసరమే. అన్నాహారాలవల్లనే మనిషి బ్రతకడం లేదు. అందువల్లనే ఎంతో అభివృద్ధి చెందివున్న పాశ్చాత్యులు భారతదేశానికి శాంతికై వస్తున్నారు. శ్రీ రమణమహర్షి శిష్యులుగాను, శ్రీ రామకృష్ణ పరమహంస మత శిష్యులుగాను వస్తున్నారు. మనశ్శాంతి అవసరం. మానవులు సుఖసౌఖ్యాలను వదిలి అడవికి వెళ్ళి సన్యాసులు కాలేరు. అందువల్ల ప్రస్తుత వైజ్ఞానిక యుగంలోని ఉత్కృష్టమైన వాటిని స్వీకరించి, మన ప్రాచీన సంస్కృతిలోని ఉత్కృష్టమైన వాటిని స్వీకరించి సమన్వయించేసి, జీవితాన్ని ఆదర్శంగా జరుపుకోవాలి. గాంధీగారి సిద్ధాంతాలు ఇటువంటి జీవితాన్ని తీర్చిదిద్దు కొనటానికి అనుకూలంగా ఉంటాయి."

ప్రిన్సిపాల్ డాక్టర్ టి. ఏ. పురుషోత్తం వందనలు సమర్పించారు. (మ.వి.)

ఫతేగంజ్ రబ్బరు ఫ్యాక్టరీ సమ్మె

25 మంది కార్మికుల అరెస్టు

బొరెయిల్లీ, ఆగస్టు 21—ఇక్కడికి 11 మైళ్ల దూరంలో ఫతేగంజ్ వద్ద ఉన్న శ్రీస్తీయ రబ్బరు కర్మాగారానికి చెందిన 25 మంది కార్మికులను మొన్న అరెస్టు చేశారు.

క్రితంలో ఈ కర్మాగారంలోని మొత్తం 3700 మంది కార్మికులలోనూ 800 మంది జీతాలు పెంచాలనీ, బోనస్ యివ్వాలనీ, తమకు వసతి సౌకర్యం కల్పించాలనీ కోరుతూ సమ్మె ప్రారంభించారు. ఆ సందర్భంలో ఈ 25 మంది సమ్మెలో పాల్గొని, పనికి వెళ్ళే కార్మికులపై హింసాత్మకమైన దౌర్జన్యానికి పూనుకొనినట్లు ఆరోపించారు.

సెప్టెంబరు 5 న ఉపాధ్యాయుల దినోత్సవం

హైదరాబాదు, ఆగస్టు 21—సెప్టెంబరు 5న దేశం మొత్తంమీదనే 'ఉపాధ్యాయ దినోత్సవం' జరిపించాలని రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి శ్రీ యల్. యన్. గుప్త నాయకత్వాన సమావేశమైన ఉపాధ్యాయుల సంఘ సమావేశంలో తీర్మానించారు. ఉపాధ్యాయుల సంక్షేమం నిమిత్తం ఒక జాతీయ నిధిని ఏర్పాటు చేయటానికి విరాళాలు సేకరించాలనీ, పతాకాలను అమ్మటం ద్వారా కూడా నిధుల సేకరణ జరగాలనీ తీర్మానించుకొన్నారు. ఈ నిధుల సేకరణ సంఘానికి రాష్ట్ర విద్యాశాఖమంత్రి శ్రీ పి. వి. జి. రాజు అధ్యక్షుడుగా ఉన్నారు. ఈ సమావేశానికి విద్యాశాఖ ఉద్యోగులు, స్థానిక ప్రధానోపాధ్యాయులు, ఇతర విద్యా సంస్థల ప్రతినిధులు హాజరైనారు.

ప్రాంతీయమండలి రాష్ట్రాల సంబంధాలు

అభివృద్ధి పొందే విషయమై తూర్పుమండలి సూచనలు

కలకత్తా, ఆగస్టు 21—భారతదేశంలోని తూర్పు విభాగం ప్రాంతీయ మండలికి చెందిన రాష్ట్రాల సమాచార శాఖ మంత్రుల సమావేశంలో, ఈ మండలికి చెందిన వివిధ రాష్ట్రం శాసన సభ్యులూ, పార్లమెంటు సభ్యులూ పరస్పరం ఇతర రాష్ట్రాలలోని అభివృద్ధి పథకాలను సందర్శించాలనీ, ప్రజలను కలుసుకోవాలనీ, సభలలో పాల్గొని ప్రసంగించాలనీ, ప్రాంతీయ పండుగలలో పాల్గొనాలనీ సూచించారు.

అలాగే ప్రణాళికా వారోత్సవాల సందర్భంలో ఈ రాష్ట్రాలకు చెందిన రైతులూ, కళాకారులూ, గ్రామ సేవకులూ, సేవికలూ, పంచాయతీల సభ్యులూ ఇతర రాష్ట్రాలలో పర్యటించాలని కూడా సూచించారు

పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి శ్రీ పి. సి. సేన్ అధ్యక్షతన నిన్న ప్రారంభించిన ఈ అయిదు రోజుల సమావేశంలో, ఈ తూర్పు విభాగం ప్రాంతీయ మండలిలోని రాష్ట్రాల భూగోళం, సాంస్కృతిక చరిత్ర, ఆర్థిక స్థితిగతులకు సంబంధించిన ఒక పుస్తకాన్ని తయారు చేసి, దాన్ని హిందీ, అస్సాం, ఒరియా, బెంగాలీ, ఆంగ్ల భాషలలో ప్రచురించాలనీ, చివరకు పాఠశాలల్లో ఏదో ఒక తరగతికి దీన్ని పాఠ్యగ్రంథంగా పెట్టాలనీ, ఈ గ్రంథాన్ని తయారు చేయడానికై నియమించే సంపాదక వర్గంలో ఇతరులతోపాటు ప్రముఖ రచయితలూ, గ్రంథకర్తలూ రాష్ట్రానికి ఒకరు చొప్పున ఉండాలనీ సూచించారు

తడుకుపేట తాళాల పరిశ్రమ

మంత్రి పరిశీలన

నగరి, ఆగస్టు 20—పరిశ్రమల మంత్రి డాక్టరు ఎం ఎన్ లక్ష్మీనరసయ్య తడుకుపేట గ్రామంలో వున్న తాళాల పరిశ్రమ కేంద్రాన్ని చూడడానికి వచ్చారు

నగరి పంచాయతీ సమితి అధ్యక్షుడు శ్రీ జి. వెంకటరాజు, పరిశ్రమల అసిస్టెంటు డైరెక్టరు శ్రీ షాజహాన్, తాళాల పరిశ్రమ కేంద్రం సూపరింటెండెంటు శ్రీ ఎం రాధాకృష్ణమూర్తి, బ్లాకు అభివృద్ధిశాఖ ఉద్యోగి శ్రీ కె. వేణుగోపాలు, తడుకుపేట పంచాయతీ అధ్యక్షుడు శ్రీ ఓ. బాలకృష్ణయ్య మంత్రికి స్వాగతం చెప్పారు.

మంత్రి తాళాల పరిశ్రమ కేంద్రంలో తయారవుతున్న తాళాలను వివిధ భాగాలను పరిశీలించారు.

ఈ పరిశ్రమలో దాదాపు వందమందికైనా పని కల్పించాలనీ, అనుభవం కలిగిన సాంకేతిక నిపుణులను నేయుంచి వారి ద్వారా పని నేర్పించాలనీ, పని నేర్చుకునేటప్పుడు ఉపకార వేతనాలు ఇప్పించాలనీ కోరుతూ తడుకుపేట పంచాయతీ తరపున సన్మాన పత్రం సమర్పించారు

రాష్ట్రంలోకల్లా ఇదొక్కటే తాళాల పరిశ్రమ కేంద్రం గనుక, దీని అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం తగురీతిన కృషి చేయగలదని మంత్రి తెలియజేశారు. (మ వి)

కృష్ణానది వరద

హైదరాబాదు, ఆగస్టు 22—కృష్ణానది వరదలు కొంత తీవ్రరూపం దాల్చే పరిస్థితి కన్పిస్తున్నది ఈ విషయమై ప్రభుత్వం చాల జాగ్రత్తగా పరిశీలిస్తున్నదని రాష్ట్ర నీటి పారుదలశాఖ ప్రతినిధి ఒక రన్నారు విజయవాడ వద్ద నీటిమట్టం 13 5 అడుగులకు పెరిగింది గోదావరి నీటిమట్టం కొంత తగ్గినట్లు వార్తలు వచ్చినవి.

మదనపల్లె ఆసుపత్రిలో అదనపు భవనవసతి

మదనపల్లె, ఆగస్టు 21— మేరీలాట్ లైల్ ఆసుపత్రిలో పురుషరోగుల విభాగానికి ప్రారంభోత్సవం, కీ॥ శే॥ వెంకట రమణారెడ్డి స్మారక భవనానికి శంకుస్థాపన ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి నిన్న జరిపారు. నిన్ననుంచీ ఈ ఆసుపత్రి స్వర్ణోత్సవాలు ప్రారంభమయినాయి.

"రోగుల యెడల సానుభూతి, ప్రేమ ఉండాలి. క్రైస్తవ ప్రచారకులు నెలకొల్పే ఆసుపత్రులలో ఈ లక్ష్యంతో పని చేస్తారు. ప్రేమ, సానుభూతి లేకపోతే ఆసుపత్రులు కేవలం ఉపకరణాలు భవనాలు మాత్రమే అవుతాయి. మానవ సేవ చేయటం ఒక ఆత్మానందాన్నిస్తుంది. ప్రభుత్వ ఆసుపత్రులలో పని ఈ సానుభూతి లోపించి, యాంత్రికంగా సాగుతున్నది" అని శ్రీ సంజీవరెడ్డి అన్నారు.

సభకు కలెక్టరు శ్రీ బి. కె. రావు అధ్యక్షత వహించారు. రెవరెండు సుమిత్ర స్వాగతం చెప్పారు. కుమారి ఆల్బర్ట్ ఆండ్రూ ప్రార్థన చేశారు, ఆసుపత్రి సూపరింటెండెంటు డాక్టర్ గిడియన్ స్వర్ణోత్సవ నివేదికను చదివారు. శ్రీ ఆర్. కృష్ణశాస్త్రి పౌరుల తరపున ప్రసంగిస్తూ ఆసుపత్రికి ప్రశంసల నందజేసి, మదనపల్లెలో వైద్య కళాశాలను నెలకొల్పాలని కోరారు.

రాష్ట్రంలో ఇప్పటికే వైద్య కళాశాలలు చాలా ఏర్పడి ఉన్నాయనీ, ఇక ప్రభుత్వం ఇప్పట్లో వైద్య కళాశాలలు ప్రారంభించ లేదనీ, క్రైస్తవ సంఘం వంటి సంస్థలు కళాశాలలను ప్రారంభిస్తే తమకు అభ్యంతరం లేదనీ చెప్పారు.

డా: జాన్ ఆల్ఫ్రెడ్ వందన సమర్పణ చేశారు. (మ. వి.)

అస్సాం వరదల సమస్య

కేంద్ర నిపుణుల పరిశీలన: ముఖ్య మంత్రి చాలిహా వెల్లడి

డిబ్రూగర్, ఆగస్టు 21—అస్సాం వరదల సమస్యను గూర్చి వరద ప్రవాహాలు ప్రక్క భూములను కోసివేసే సమస్యను గూర్చి చర్చించే నిమిత్తం కేంద్రంనుంచి నిపుణుల జట్టు వచ్చే అక్టోబరులో వస్తారని ముఖ్యమంత్రి శ్రీ బి. పి. చాలిహా నిన్న యిక్కడ వెల్లడించారు.

ఈ దఫా వరదలవల్ల డిబ్రూఘర్ విపరీతంగా దెబ్బతిన్నట్లు చెప్పారు.

వరద బాధితులకు సహాయం చేసే నిమిత్తం జిల్లా అధికారులకు అధికారం యిచ్చినట్లు చెప్పారు.

అనధికార సంస్థల సహాయాన్ని విద్యార్థుల సేవలను ప్రశంసించారు.

వరద పరిస్థితి చూచేందుకు నిన్న విమానంలో డిబ్రూఘర్‌కు వచ్చిన అస్సాం ముఖ్యమంత్రి శ్రీ బి. పి. చాలిహా, ఉత్తర కామరూప్ దరాంగ్ నౌగాంగ్ సిబ్‌సాగర్ జిల్లాలలో బ్రహ్మపుత్ర వరదలు కలిగించిన అపారనష్టాన్ని విమానం నుండి గమనించినట్లు తెలుస్తున్నది.

నిన్న డిబ్రూఘర్ వద్ద బ్రహ్మపుత్ర వరద మట్టం 26 అంగుళాలు తగ్గింది. కాని గౌహతి వద్ద స్వల్పంగా పెరిగింది.

రాష్ట్రం అంతటా అనేక ప్రాంతాలను వరద ముంచివేసింది.

బ్రహ్మపుత్ర వరదలవల్ల విస్తారమైన పంట భూములపై ఇసుకమేటలు వేసినట్లు అనేక యిండ్లు కూలిపోతున్నట్లు అస్సాం ఉప మంత్రి శ్రీ అల్తిదూల్ చెప్పారు.

ఉత్తర కామరూప్‌లో అనేక నదులు పొంగి పంటలను ఇండ్లను నాశనం చేసినట్లు వార్త వచ్చింది.

కొన్నిచోట్ల రహదారి రాకపోకలకు, రైళ్ళ రాకపోకలకు అంతరాయం కలిగింది.

మూడు రోజులుగా మజోలి దీవి ద్వీపమనుట్టు వరద నీరు ఆవరించడంవల్ల ఆ దీవిలోని 5 వేల కుటుంబాలు చిక్కుపడిపోయినవి. ఈ దీవి విస్తీర్ణం 275 చదరపు మైళ్ళు.

జోర్హాట్ ఉప మండలంలోని మజోర్‌వహారి మారిగన్ వద్ద 110 గిరిజన కుటుంబాలు వరదల వల్ల నిరాశ్రయులైనట్లు తెలుస్తున్నది.

ఉత్తరప్రదేశ్ వరద పరిస్థితి

లక్నో, ఆగస్టు 21—తూర్పు ఉత్తరప్రదేశ్ లోని ఘారిగండక్ మొదలగు నదీ ప్రవాహ ప్రాంతాలలో భారీ వర్షాలు కురుస్తున్నట్లు అధికారవార్తల ద్వారా తెలిసింది.

రప్తి, రోహిణి నదుల్లో వరద ఎక్కువ అయింది.

అనేకచోట్ల రహదారులు నీటిలో మునిగిపోవడంవల్ల రాకపోకలు ఆగిపోయినవి.

కాప్టెన్ గంజ్ -సిస్వా మధ్య రైలుమార్గంపై వరద నీరు ప్రవహిస్తున్నందువల్ల అక్కడ రైళ్ల రాకపోకలు నిలిపివేశారు.

ఇంతవరకు 2 లక్షల జనాభా కలిగిన 600 గ్రామాలకు వరద దెబ్బ తగిలింది

సితాపూర్ జిల్లాలో కూడా కొన్నిచోట్ల రహదారి రాకపోకలు, రైళ్లరాకపోకలు ఆగిపోయినవి.

కడప హిందీ ప్రచారిణీ సభ

కడప ఆగస్టు 21—కడపలోని దక్షిణ భారత హిందీ ప్రచారణీ సభ అనుబంధ సంస్థవారు ఈ ఏడు జరిగిన అన్ని రకాల హిందీ పరీక్షలకు 407 మంది విద్యార్థులను పంపారు. ప్రాథమిక పరీక్షనుంచీ, విశారద పరీక్షవరకూ హిందీ పరీక్షలకు తర్ఫీదు యివ్వటం జరిగింది. ఇందులో 115 మంది బాలికలు ఉన్నారు. ప్రాథమిక పరీక్షకు 101, మాధ్యమిక 128, రాష్ట్ర భాష 64, ప్రవేశిక 66 విశారద ఉత్తరార్థ 18, విశారద పూర్వార్థ 30 మంది విద్యార్థులు హాజరైనారు. (మ.వి.)

కాంగ్రెస్ హాళక్కి సభ్యత్వం

నివారణకు శ్రీ కె. కె. షా సూచన

బొంబాయి, ఆగస్టు 22— కాంగ్రెసులో హాళక్కి సభ్యత్వ నివారణకు ఎన్నికల కార్యాలయం ఓటర్ల జాబితాలో పేర్లు ఉన్నవారిని మాత్రం కాంగ్రెసు ప్రాథమిక సభ్యులుగా చేర్చుకోవాలని కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ కె. కె. షా నిన్న ఇక్కడ చెప్పారు.

కాంగ్రెసు కార్యకర్తలు తమకు ఏర్పాటు చేసిన సన్మాన సందర్భంలో శ్రీ షా మాట్లాడుతూ మండల కాంగ్రెసు సంఘాలు ఆయా ప్రాంతీయ ఓటర్ల జాబితాపై ఆధారపడి సభ్యులను చేర్చే పక్షంలో, స్వార్థపరులు కాంగ్రెసు సభ్యుల సంఖ్యను బూటకంగా పెంచేందుకు యుత రులను సభ్యులుగా చేర్చే వీలుండదని అన్నారు.

కొందరు కాంగ్రెసు వాదులు బూటకపు సభ్యులను చేర్పిస్తున్నందుకు శ్రీ షా విమర్శిస్తూ, ప్రజా జీవితంలో అన్ని రకాల అవినీతి పద్ధతులను తుడిచిపెట్టవలసిన అవసరాన్ని గూర్చి కూడా నొక్కి చెప్పారు.

కాంగ్రెసు సత్వరంగా పురోగమించేందుకు అది ప్రజలకు మరింత సన్నిహితం కావాలనిఅన్నారు.

దక్షిణ హంగెరీలో రైలు ప్రమాదం

వియన్నా, ఆగస్టు 22—దక్షిణ హంగెరీలో ఒక రైలు పట్టాలుతప్పి పడిపోవడంతో 15 మంది గాయపడ్డారు. వీరిలో అయిదుగురికి తీవ్రంగా గాయాలయినట్లు బుడాపెస్ట్ రేడియో ప్రకటించింది.

క్రీడాలోకం

సెమిఫైనలుకు గుంటూరు కాలేజి బృందం

జైయిన్ కాలేజి బాస్కెట్‌బాల్ పోటీ

మద్రాసు, ఆగస్టు 21—గుంటూరు హిందూ కాలేజి బృందం యీవేళ సాయంత్రం జైయిన్ కాలేజి బాస్కెట్‌బాల్ పోటీలో న్యూ కాలేజి జట్టును సులభంగా 81—39 పాయింట్లతో ఓడించి సెమిఫైనలు చేరుకుంది.

అదివరకు క్వార్టరు ఫైనలులో ప్రెసిడెన్సీ బృందంపై విజయాన్ని సాధించటానికి చాలా శ్రమపడ్డ హిందూ కాలేజివారు యీ పోటీలో ఆదినుండి పైచేయిగానే ఉండినారు.

పి. శ్రీనివాస మూర్తి విశేషదక్షతతో హిందూ కాలేజికై 28పాయింట్లు సాధించాడు. తొమ్మయ్య (22) వెంకటేశ్వరులు 17 పాయింట్లు సంపాదించి ఆయనకు బాగా తోడ్పడ్డారు

కోయంబత్తూరు టెక్నాలజీ కాలేజి బృందం హాజరు కాలేక పోయినందున మద్రాసు వెటర్నరీ కాలేజి కూడా సెమిఫైనలు చేరుకుంది

ఫలితం: హిందూ కాలేజి (గుంటూరు) 81 (పి. శ్రీనివాస మూర్తి 28, యస్ తొమ్మయ్య (22) పి. వెంకటేశ్వరులు 17) న్యూకాలేజి (మద్రాసు) ను 39తో ఓడించింది. (ఎం జయంత్ 16, రఘునాథన్ 13)

హిందూస్తాన్ ఎయిర్ క్రాఫ్టు జట్టుకు విజయం

బెంగుళూరు, ఆగస్టు 21—హిందూస్తాన్ ఎయిర్ క్రాఫ్టు జట్టు సాలెబెనహాళ్లి కలనల్ స్పోర్ట్సు క్లబ్ జట్టును 99—34 పాయింట్లతో సులభంగా నేడు ఓడించి జాతీయ కాలేజీస్పోర్ట్సు క్లబ్ బాస్కెట్‌బాల్ పై క్వార్టరు ఫైనలును చేరుకుంది. విరామ సమయానికి స్కోరు 59—22 పాయింట్లు.

విజేతల తరపున రాఘవేంద్ర 21, భాస్కర్ శ్రీధర్, సుందరమూర్తి చెరి 16, మాధవ మూర్తి 12 పాయింట్లు సంపాదించారు.

గీతాచందూకు రెండు బిరుదులు

మద్రాసు, ఆగస్టు 21—కుమారి గీతాచందూ మద్రాసు స్టేట్ బాడ్మింటన్ (షటిల్‌కాక్) చాంపియన్ షిప్ స్త్రీల సింగిల్సు బిరుదును స్క్వాడ్రన్ లీడర్ ముజుందార్ పురుషుల సింగిల్సు బిరుదును నిన్న సాయంత్రం గెలిచారు.

కుమారి చందూ కుమారి రాణి శర్మతో కలిసి స్త్రీల డబుల్సు బిరుదును సహా గెలిచారు

వినోద్‌శర్మ పురుషుల డబుల్సు మిక్సెడ్ డబుల్సు బిరుదులు గెలుచుకున్నాడు.

దక్షిణరైల్వే జనరల్ మేనేజరు శ్రీ హెచ్ డి సింగ్ బహుమతులు పంచిపెట్టారు.

ఫైనల్సు:

పురుషుల సింగిల్సు:—ఆర్. యస్. ముజుందార్ వినోద్ శర్మను ఓడించాడు. 15—5, 15—6.

పురుషుల డబుల్సు:—వినోద్‌శర్మ, రవీందర్ లాల్, భారతబంధూ సుసునరాజాలను ఓడించారు. 15—2, 15—3.

స్త్రీల సింగిల్సు:—కుమారి గీతాచందూ మిసెస్ రోసితా ఫర్నాండెజ్‌ను ఓడించింది 11—1, 11—0.

స్త్రీల డబుల్సు: కుమారి గీతా చందూ కుమారి రాణి శర్మ మిసెస్ యం. జి. నాయర్, కుమారి హిరాని పూంజాలను 15—3, 15—4 ఓడించారు.

మిక్సెడ్ డబుల్సు: కుమారి రాణి శర్మవినోద్ శర్మాలు, మిసెస్ డెసర్నాంట్, రవీంద్రలాల్‌ను 15—10, 14—10 16—7తో ఓడించారు.

ప్రేమ్‌జిత్‌లాల్ ఓటమి

ఇస్తాంబుల్, ఆగను 21—ఇస్తాంబుల్ అంతర్జాతీయ టెన్నిస్ 2 వరున పోటీలో భారత ఆటగాడు ప్రేమ్‌జిత్‌లాల్‌ను జర్మనీ ఆటగాడు బడ్డింగ్ 6—3, 6—1తో ఓడించాడు.

అయితే లాల్, యన్‌బారితో కలిసి ఫిస్టిడన్, గిరకేలను (టర్కీ) ఓడించి డబుల్సు రెండవ వరుస చేరారు.

సింహళంలో దక్షిణ సైనిక హాకీ బృందం

కొలంబో, ఆగస్టు 21— సింహళంలో పది రోజులపాటు పర్యటించే నిమిత్తం దక్షిణ భారత సైనిక హాకీ బృందం యీ సాయంత్రం ప్రత్యేక విమానంలో యిక్కడికి వచ్చింది.

ఆ బృందం యిక్కడ ఉండేటప్పుడు మొత్తం 5 పోటీలు కొలంబోలో 4, మతలేలో ఒకటి ఆడుతుంది. కొలంబోలో వాళ్ళు ఆగస్టు 22న, సింహళ సైన్యంతో ఆగస్టు 23న, కొలంబో హాకీ సంఘం జట్టుతో 27వ తేదీన, కంబైన్డు సర్వీసెస్‌తో 29న, నిఖిల సింహళం జట్టుతో పోటీలు ఆడుతారు. ఆగస్టు 25న మతలే హాకీ సంఘంతో పోటీచేస్తారు.

రంగూన్ నుండి కలకత్తాకు ముగ్గురు నాగానిందితులు

కలకత్తా, ఆగస్టు 21— కోహిమాలో జరిగిన ఒక నేరంలో నిందితులైన ముగ్గురు నాగా దుండగులను నిన్న 24 పరగణాల అదనపు జిల్లా మేజిస్ట్రేటు ఎదుట హాజరు పరచగా, వారు ఆ నిందితులను కోహిమాకు చేరే వరకూ జైలు నిర్బంధంలో ఉంచటానికి ఉత్తరువు యిచ్చారు.

ఈ ముగ్గురు నాగాదుండగులనూ భారత ప్రభుత్వ విజ్ఞప్తిపై బర్మా ప్రభుత్వం రంగూన్‌లో నిర్బంధించింది. అక్కడున్న భారత రాయబారికి అప్పగించగా అక్కడినుండి వారిని భారత విమానంలో ఇక్కడికి తీసుకొని వచ్చారు.

నూనె నజరానా చెల్లింపుల సమస్య

అస్సాం-కేంద్ర ప్రభుత్వాలకు తీర్పరిగా ప్రధాని నెహ్రూ

ఢిల్లీ, ఆగస్టు 20—నూనె త్రవ్వకం విషయంలో నజరానా చెల్లింపుల విషయమై అస్సాం రాష్ట్ర ప్రభుత్వానికీ, కేంద్ర ప్రభుత్వానికీ ఏర్పడిన తగాదాలో తీర్పరిగా ఉండడానికి ప్రధాని నెహ్రూ అంగీకరించారని విశ్వసనీయంగా తెలుస్తోంది.

అస్సాం ముఖ్యమంత్రి శ్రీ బి. పి. చాలిహా చేసిన విజ్ఞప్తి ఫలితంగా శ్రీ నెహ్రూ ఈ తగాదాలో తీర్పరిగా ఉండడానికి అంగీకరించారని తెలుస్తోంది.

ఇంతకూ ప్రధాని నెహ్రూ ఈ నూనె నజరానా సమస్యకు ఒక శాశ్వత పరిష్కారాన్ని కనుగొనడమేగాకుండా, ఈ సమస్యతో ఇమిడి ఉన్న రాజ్యాంగ, పరిపాలనా రంగాలకు చెందిన సమస్యలకు కూడా ఒక పరిష్కారమార్గాన్ని కనుగొనే నిమిత్తం కేంద్రంలోని ఆర్థిక మంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్, తదితర మంత్రుల సహాయాన్ని తీసుకుంటారని కూడా తెలుస్తోంది

గోల్డెన్ చందనపు సబ్బుతో స్నాన సౌఖ్యం అనుభవించండి



మన్నికైన సువాసనగలది హాయిగాను కమనీయముగాను ఉండును

బెంగాల్ కెమికల్
కలకత్తా; బొంబాయి; కాన్పూర్.

బహుమతి పత్రాలు

తొమ్మిదవ పర్యాయం బహుమతుల నిర్ణయం

1962 సెప్టెంబరు 1వ తేదీ శనివారంనాడు ఈ క్రింది 14 కేంద్రాలలోనూ వాటికి ఎదురుగా సూచించిన వర్గాల ప్రకారం బహుమతుల నిర్ణయం 'డ్రా' జరుగుతుంది.

కేంద్ర	రు. 100 విలువ వర్గం:	రు 5 విలువ వర్గం:
బొంబాయి	E,H,U మరియు V	AC, AH, AT, AU మరియు BA
కలకత్తా	B,J,M మరియు Q	AD, AJ, AP మరియు AR
ఢిల్లీ/న్యూఢిల్లీ	C మరియు N	AK మరియు AQ
మద్రాస్	K,L,T, మరియు W	AW, AX, AY మరియు AZ
బెంగుళూరు	D	AN
నాగపూరు	F	AS
లక్నో	A	AF
పాట్నా	S	AB
తిరువనంతపురం	—	AL
హైదరాబాద్	G	AE
అహ్మదాబాద్	R	AM
జయపూర్	—	AA
కోయంబత్తూర్	—	AV
చండీగఢ్	—	AG

ఆయా కేంద్రాలలో 'డ్రా' జరిగే స్థలం తరువాత ప్రకటించబడుతుంది.

ఈ 'డ్రా' బహిరంగముగా జరుగుతుంది. ప్రజలంతా వచ్చి దీనిని చూడవచ్చును. 'డ్రా' అయిన వెంటనే ఫలితాలను పత్రికలకు అందజేస్తారు.

ప్రముఖ వార్తాపత్రికల ద్వారా ఈ ఫలితాలను ప్రకటించే ఏర్పాటు జరుగుతుంది. బహుమతి పత్రాలను విక్రయించే కార్యాలయాలన్నిటిలోనూ బహుమతి పొందిన నంబర్ల పట్టిక ప్రదర్శించబడుతుంది. వీటి కాపీలను కూడా 5 నయాపైసల వెలకు ఈ కార్యాలయాలలో అమ్ముతారు.

మీ పూర్తి పేరు, చిరునామా ఇస్తూ, 'నేషనల్ సేవింగ్స్ కమిషనర్, నేషనల్ ఇన్సూరెన్స్ బిల్డింగ్, నాగపూర్' వారికి మనీఆర్డరు ద్వారాగాని, పోస్టల్ ఆర్డరుద్వారాగాని 1 రూపాయి 50 నయాపైసలు పంపిస్తే 9వ 'డ్రా' ఫలితాల పట్టిక, ముందు ముందు 'డ్రా' జరిగినప్పుడల్లా వాటి ఫలితాల పట్టికను మీకు పంపుతారు.

జాతీయ పొదుపు ఉద్యమ సంస్థ

DA-62/209

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

ప్రాజెక్టు డిపార్టుమెంటు శ్రీశైలం హైడ్రో ఎలెక్ట్రిక్ ప్రాజెక్టు బిల్డింగు స్కీము టెంపరరీ రెసిడెన్షియల్ క్వార్టర్సు

టెండరు నోటీసు

1 ఈ దిగువ సుదహరించిన పనులకుగాను సీలువేసిన టెండర్లు, నాగార్జునసాగర్ కెనాల్సు సర్కిల్ సూపరింటెండింగు యింజనీరు వారిచే గుంటూరులో వారి ఆఫీసు నందు 24—9—62 తేదీ సాయంత్రం 4 గంటల వరకు తీసుకొనబడును

గ్రూపు నెంబరు	పనిపేరు	ప్రథమ ధరావతు రు	అదనపు ధరావతు రు	కాలపరిమితి
1.	సూపరింటెండింగు యింజనీరు టైపు క్వార్టర్సు 1నెంబరు. ఎగ్జిక్యూటివ్ యింజనీరు టైపు క్వార్టర్సు—2 నెంబర్లు. అసిస్టెంటు యింజనీరు టైపు క్వార్టర్సు—2 నెంబర్లు. 'ఏ' టైపు ట్విన్ క్వార్టర్సు—2 నెంబర్లు.	4250	4250	6 మాసములు
2.	'ఏ' టైపు ట్విన్ బ్లాకులు—10 నెం. ఖర్చు,	5750	5750	4 మాసములు
3	'ఏ' టైపు ట్విన్ బ్లాకులు—10 నెంబర్లు.	5750	5750	4 మాసములు
4	'ఏ' టైపు ట్విన్ బ్లాకులు—10 నెంబర్లు	5750	5750	4 మాసములు
5	'డి' టైపు బ్లాకులు (6 యూనిట్లు) 14 నెం.	5250	5250	4 మాసములు

2 టెండరు ఫారములు ఒక్కొక్క గ్రూపుకు సేల్సుటాక్సుతోసహా రు 10 20 (పది రూపాయలు, యిరువది నయాపైసలు) చొప్పున సూపరింటెండింగు యింజనీరువారి ఆఫీసునుండి 10—9—62 తేదీ తరువాత పొందవచ్చును

3 టెండరు ఫారములకు దరఖాస్తులు 10—9—62తేదీ లోపుగా పంపవలెను

4 కంట్రాక్టు ఫారము. ఎల్. ఎస్ (లంప్‌సమ్)

5 టెండరుఫారముల ఖరీదు ఎగ్జిక్యూటివ్ యింజనీరు కన్‌స్ట్రక్షన్ డివిజను, శ్రీశైలం వారి పేరిట "పి డబ్ల్యు 1 రెమిటెన్సు" ఖాతా క్రింద ఎగ్జిక్యూటివ్ యింజనీరుగారి జ్యూడిషన్ డిక్లన్‌తో పెట్టి ట్రెజరీలోగాని, సబ్ ట్రెజరీలోగాని చెల్లించి ఎదరు చలాను టెండరు ఫారముల కొరకు దరఖాస్తుతో పంపవలెను

(సం) వి. సూర్యనారాయణ,
సూపరింటెండింగు యింజనీరు, ఎన్ ఎస్ కెనాల్సు సర్కిల్,
గుంటూరు—4



ఇటీవల పలమనేరులో స్వతంత్రపార్టీ ఎన్నికల ప్రచార సభలో రాజాజీ ప్రసంగించారు. వారి ప్రసంగాన్ని శ్రీ గౌతు లచ్చన్న అనువదించారు. శ్రీ రంగా, శ్రీ నాయకంటి శంకరరెడ్డి, రాజాజీ, శ్రీ నారు రంగారెడ్డి, శ్రీ లచ్చన్న.

అమ్మకంపన్ను రద్దుచేస్తే స్వతంత్రపార్టీ సహకారం

ప్రభుత్వానికి రాజాజీ సలహా

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

చిత్తూరు, ఆగస్టు 21—

ప్రభుత్వం అమ్మకం పన్ను రద్దు చేయటానికి సమ్మతించే పక్షంలో చిత్తూరు ఉప ఎన్నికలో స్వతంత్రపార్టీ అభ్యర్థి పోటీని ఉపసంహరింపజేస్తానని ప్రభుత్వానికి సవాలు చేస్తూ స్వతంత్ర పార్టీ వ్యవస్థాపకుడు రాజాజీ ఒక ప్రకటన చేశారు.

కుప్పంలో జరిగిన స్వతంత్ర పార్టీ ఎన్నికల బహిరంగ సభలో ఉపన్యసిస్తూ రాజాజీ ఈ క్రిందివిధంగా అన్నారు : దేశంలో అమ్మకం పన్నును నేనే ప్రవేశపెట్టాను. అప్పుడు మద్య నిషేధాన్ని అమలు జరుపటంవల్ల వచ్చే నష్టాన్ని భర్తీ చేయటానికి మాత్రమే ఈవిధంగా చేశాము. అప్పుడు రూపాయకు ఒక పయాపైసా చొప్పున అమ్మకం పన్ను విధించాము. ఇప్పుడు పన్ను వివిధ రూపాలుగా పెరిగిపోయింది. అమ్మకం పన్ను పెంచావని కాంగ్రెసువారు, వారి మిత్రులైన కమ్యూనిస్టులు పన్ను చూపుతున్నారు. కానీ వారిప్పుడా పన్నును రద్దు చేయటానికి సమ్మతించకపోవటమే కాకుండా, పన్నును విపరీతంగా పెంచారు. వారిప్పుడు అమ్మకంపన్నును రద్దు చేయటానికి పూనుకుంటే, పోటీనుంచి విరమించుకోమని నేను ఆచార్య రంగాను కోరుతాను.

స్వాతంత్ర్యానికి పూర్వం కాంగ్రెసులో ఏలాటి త్యాగాలకైనా పూనుకొని, ధైర్యంగా ప్రాణాలను కూడా త్యాగం చేయగల దిట్టలు చాల మంది వుండేవారు. కానీ ఈనాడు కాంగ్రెసు వారిని చూచి ధనికులు, బీదలు, సామాన్య ప్రజలు భయకంపితులౌతున్నారు. అంటే వారు పులులు, సింహాలు, సర్పాలుగా భయపడటం లేదు మంత్రులు కావున భయపడవలసి వస్తున్నది.

నాకు కాంగ్రెసులో 60 సంవత్సరాల అనుభవం వుంది ఇప్పుడు కాంగ్రెసు ఆశయాలన్నీ పెడమార్గం పట్టినవి దాన్ని బాగుచేయటానికి ప్రయత్నించటం నిరుపయోగం కానున్నందున, ఈ పెడమార్గాన్ని వ్యతిరేకించటమే సబబని తీర్మానించుకొన్నాను.

పంచవర్ష ప్రణాళికలు విషపు విత్తనాలు. అధిక ధరలకు కారణభూతమైనవి. మనం ఈ చెట్టును పూర్తిగా నరికివేసి లోపలి బీజాన్ని పెకలించివేయాలి. ఈ ప్రణాళికల 'పద్మవ్యూహం' నుంచి మనలను ఇక్కడినుంచి పోటీచేయు కాంగ్రెసు అభ్యర్థి రక్షించలేడు. ప్రణాళికలను అమలు జరుపటానికి నెహ్రూ మంత్రివర్గం అక్కడ వున్నదని భావించటం సబబుకాదు. మరొక్క నూతన మంత్రివర్గం ఏర్పాటైతే ఈ ప్రణాళికలను ఉంచాలా? సవరించటమా? లేక పూర్తిగా తీసివేయటమా? అని యోచించటానికి స్వేచ్ఛ వుంటుంది.

ఈ సమావేశంలో శ్రీ తెన్నేటి విశ్వనాథం కూడా ఉపన్యసించారు. వారు వాగ్దత్త అదనపు భూమిశిస్తు శాసనాన్ని తీవ్రంగా విమర్శించారు.

కాంగ్రెసు, కమ్యూనిస్టుల కలయిక

మదనపల్లిలో జరిగిన సభలో ఉపన్యసిస్తూ రాజాజీ ఈ క్రింది విధంగా అన్నారు : ప్రస్తుత పర్మిట్, లైసెన్సు, బస్సు రూట్ల, రాజ్యం, జమీందారీ రాజకీయంగా వుంది. పూర్వం జమీందారులు రైతులనుంచీ పన్నులు వసూలు చేసుకొని భూములపై హక్కుల కొరకు ఒకరితో మరొకరు పోట్లాడుకుంటూ వుండేవారు. ఇప్పుడు కాంగ్రెసు జమీందార్లు అన్ని కార్యక్రమాలపైన సర్వహక్కులు హస్తగతం చేసుకొని వున్నారు.

ఈనాడు కొద్దిమంది ప్రజలు రంగాగారి అభ్యర్థిత్వం అనవసరమని గట్టిగా వాదించలేకున్నారు. రంగా పార్లమెంటుకు పోవటంవల్ల నా పింఛను పెరుగుతుందని వా రంటున్నారు. నా పింఛనుకు, రంగాగారి అభ్యర్థిత్వానికి ఏలాటి సంబంధంలేదు. 12 ఏండ్ల క్రితం పింఛను సమస్య వచ్చినప్పుడు నేను దాన్ని వ్యతిరేకించాను. కానీ దాన్ని ఎవరూ సమ్మతించలేదు. ఇప్పుడు శ్రీ నెహ్రూ దాన్ని రద్దుచేయటానికి పూనుకుంటే నా అభ్యంతరం ఏమీలేదు. కానీ డాక్టర్ ప్రసాద్‌కు చాల ఇబ్బంది ఏర్పడుతుంది. నా పింఛనును రద్దు చేయుమని నేనే శ్రీ నెహ్రూను

కోరినా, వా రందుకు సమ్మతించరు. రాజకీయాలు అర్థంకానివారే ఇటువంటి అనవసర చర్చలకు పూనుకుంటారు.

రంగాగారు ఈ ప్రాంతానికి సంబంధించిన వారు కారని దుష్ప్రచారం చేయటం అనుచితంగా వుంది. ప్రజాప్రాతినిధ్యచట్టం ప్రకారం భారతీయ పౌరులందరూ ఏ ప్రాంతంలోనైనా పోటీచేయవచ్చు. తుంకూరు లోక్‌సభ ఉప ఎన్నికలలో కాంగ్రెసుకు విజయం దక్కింది. ఒక వ్యక్తి ఈ ప్రాంతంవారనీ, మరొక ప్రాంతం వారనీ చెప్పడం జాతీయ విరుద్ధంగా వుంటుంది. కులాల ప్రాతిపదికగా ఎన్నికల ప్రచారం సాగించటం జాతీయ సమైక్యతకు విరుద్ధం.

ఈ సమావేశానికి శాసన సభ్యుడు శ్రీ కుండు రామయ్య అధ్యక్షత వహించారు.

ఉదయం మదనపల్లె ప్రముఖుల సమావేశంలో రాజాజీ ఉపన్యసించారు. ఈ ఎన్నికలో తిరిగి ఒక కాంగ్రెసువారిని పంపితే అదనపు భూమి శిస్తు శాసనానికి మన సమ్మతి తెలియజేసినట్లు కాగలదని వా రన్నారు.

ఇక్కడ కాంగ్రెసు, కమ్యూనిస్టులకు పొత్తు కుదరటం, ఉభయ నాయకులు ఒకే కులానికి, జాతికి సంబంధపడి వుండటమే ప్రధాన కారణం. నాకు కమ్యూనిస్టులపై ఏలాటి కోపం లేదు. కానీ కాంగ్రెసువారి స్థితిని గురించి విచారిస్తున్నాను.

ఈ సమావేశానికి శ్రీ పి. నారాయణరెడ్డి అధ్యక్షత వహించారు. శ్రీయుతులు తెన్నేటి విశ్వనాథం, ఎన్. శంకరరెడ్డి, ఎన్. రంగారెడ్డి, గౌతు లచ్చన్న, ఆచార్య రంగా ఉపన్యసించారు.

నీరంగి కొత్తకోటలో జరిగిన సమావేశంలో ఉపన్యసిస్తూ, ఈ ఎన్నికలలో కాంగ్రెసు, కమ్యూనిస్టులు భాయి భాయి అనుకోవటం గమనించదగిన విషయమనీ, ప్రజలు ఓట్లువేయబోయే ముందు తిరిగి మరొక పర్యాయం యోచించి ఓటు చేయాలనీ, కమ్యూనిస్టుల సహాయంతో ఓట్లు అడగటానికి ప్రయత్నించటం కాంగ్రెసు నాయకులకు సిగ్గుచేటనీ రాజాజీ అన్నారు. ఈ సమావేశానికి శ్రీ యస్. జయరామరెడ్డి అధ్యక్షత వహించారు. తాలూకా స్వతంత్ర పార్టీ కార్యదర్శి శ్రీ యస్. ప్రభాకర గుప్త స్వాగతం చెప్పారు. శ్రీయుతులు కె. నరసింహారెడ్డి, ఆర్. నరసింహారెడ్డి, గౌతు లచ్చన్న ఉపన్యసించారు.

సాంఘిక విద్యా సమస్య పరిష్కార కృషి

సమగ్రంగా ఉండాలని డా॥ శ్రీమాలి వివరణ

ఢిల్లీ, ఆగస్టు 21—సాంఘిక విద్యకు సంబంధించిన వివిధ సమస్యల పరిష్కారానికై సమగ్రమైన కృషి అవసరమనీ, దీనికిగాను ఈ రంగంలో పని చేస్తున్న ప్రభుత్వ సంస్థలకూ ఐచ్ఛిక సంస్థలకూ మధ్య మరింత ఎక్కువ సమన్వయం అవసరమని కేంద్ర విద్యామంత్రి డా: కె. ఎల్. శ్రీమాలి నిన్న ఇక్కడ సాంఘిక విద్య విషయమై నియమించిన స్థాయి సంఘం మొదటి సమావేశానికి ప్రారంభోత్సవం చేస్తూ తెలియజేశారు.

విద్యారంగంలోని ఈ విభాగానికి క్రితంలో నిర్ణయించిన పరిమితి కంటే ఇంకా ఎక్కువ డబ్బును కేటాయించడంకోసం కేంద్ర విద్యాశాఖ ప్రణాళికా సంఘాన్నీ, కేంద్ర ఆర్థికశాఖనూ అనుమతి కోరిందనీ, ఈ విషయమై త్వరలో అనుకూలమైన ఏదో ఒక నిర్ణయానికి రావడం జరుగుతుందని తాము ఆశిస్తున్నామనీ అన్నారు.

ఈ సమస్యను త్వరగా పరిష్కరించవలసిన అవసరాన్ని గురించి ప్రసంగిస్తూ డా: శ్రీమాలి ఇలా అన్నారు: "ఎంత సంకుచిత విధానంలో పరిశీలించినా సాంఘిక విద్యకూ, ఉత్పత్తి కార్యక్రమానికీ చాలా సన్నిహితమైన సంబంధం ఉన్నట్లు విదితం కాగలదు. విద్యా కార్యక్రమాలపై పెట్టే ఖర్చులు జాతీయ ఆర్థిక రంగంలోని వివిధ శాఖలపై అమోఘమైన ప్రభావాన్ని చూపిస్తున్నాయని నేడు ప్రతి ఒక్కరూ తెలుసుకున్నారు. తమ జీవితాలకు చెందిన దైనందిన వాస్తవాలతో సంబంధంగల సమస్యలను తెలుసుకోలేని ప్రజలే ఎక్కువగా ఉండే ఏ దేశంలోనూ ప్రజాస్వామ్యం ఎక్కువ కాలం నిలువలేదు. అందువల్ల, సాంఘిక విద్య అనేది విద్యా రంగంలోని అన్ని శాఖలకూ సంబంధించినది గనుక, ఈ సమస్యను అఖిల భారత స్థాయిలో పరిష్కరించడం అవసరం".

కాంగోలోని భారత వైద్య ఉద్యోగులు

మొంబాసాలో వీడ్కోలు

నైరోబీ, ఆగస్టు 22—కాంగోలో ఒక సంవత్సరంపాటు పనిచేసిన భారత వైద్య ఉద్యోగులు, నర్సులు భారతదేశానికి తిరిగివచ్చే సమయంలో మొంబాసాలో వీడ్కోలు విందు జరిగింది.

వారంతా నేడు 'జనరల్ బ్లాంచ్ పోర్టు' నౌకలో భారతదేశానికి బయలుదేరారు.

ఈ విందుకు హాజరయినవారిలో మొంబాసాలోని భారతదళాల కమీషనర్ శ్రీ మహేందర్ సింగ్ ఉన్నారు. సమితిలోని భారత, పాకిస్తాన్ సైనిక ఉద్యోగులు కూడా వచ్చారు.

వీరి ప్రయాణంతో కాంగోనుంచి 2000 మంది భారతీయులు పూర్తిగా వచ్చినట్లవుతుంది.

సమితివలసల పరిశీలక సంఘం

పోర్చుగల్ సమాధానం

లిస్బన్, ఆగస్టు 21—సమితి వలసల పరిశీలక సంఘానికి పోర్చుగల్ సమాధానమిస్తూ ఈ సంఘం గోవా పర్యటన జరిపిన తరువాతనే పోర్చుగల్ పాలక ప్రాంతాల పర్యటన విషయమై సమాధానం యిస్తారని చెప్పారు.

మొదట ఈ సంఘం గోవాలో పర్యటించి సమితి తీర్మానాలు అక్కడ ఎట్లా అమలు జరిగాయో చూడాలని పోర్చుగల్ కోరిందని విదేశాంగ శాఖ ప్రకటన చెప్పింది.

ఇండొనేషియా కార్లపై పన్ను

జకార్తా, ఆగస్టు 22—మోటారు బళ్ళ యజమానులపై ఇండొనేషియా ప్రభుత్వం విధించిన అదనపు పన్నుల ఫలితంగా 3000 కొత్త కార్లకు యజమానులు 200000 రూపాయాలు చెల్లించుకోవాలి. ఈ పన్నుల విధింపు కారు తయారయిన సంవత్సరం, దానిలోని సిలిండర్లు, మొదలైన విషయాలపై ఆధారపడి ఉంటుంది.

భారతదేశంలో 10867 మంది చైనా జనాభా

వేగులచర్యలు జరుపుతున్నట్లు ఫిర్యాదులు

-56 మందికి బహిష్కరణ ఉత్తర్వులు

ఢిల్లీ, ఆగస్టు 21—ఈ సంవత్సరం జనవరి నుంచీ జూన్ 30 వరకూ భారత దేశంలో నివసిస్తున్న 56 మంది చైనావారికి ఆరు నెలలలో దేశం వదలి వెళ్ళిపోవలసినదిగా ఉత్తర్వులు జారీ చేసినట్లు దేశీయాంగశాఖ సహాయమంత్రి శ్రీ బి. ఎన్. దాతార్ లోక్‌సభలో ప్రకటించారు.

ఉత్తర్వు రద్దు చేయించుకొనడంకోసం వీరిలో ఒకరు న్యాయస్థానంలో ఫిర్యాదు చేశారనీ విచారణ సాగుతోందనీ శ్రీ ఎస్. ఎన్. దాసుకు శ్రీ దాతార్ తెలిపారు.

1962 జనవరి 1 నాటికి దేశంలో 10867 మంది చైనావారు ఉన్నట్లు జనాభా లెక్కల వల్ల తేలినది.

భారతదేశంలో దుకాణాలు పెట్టుకు బతుకుతున్న చైనావారు వేగులచర్యలు జరుపుతున్నట్లు ఫిర్యాదులు రాగా ప్రభుత్వం దర్యాప్తు జరిపించినదని శ్రీ హేంబారువాకు దేశీయాంగ మంత్రి శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి తెలిపారు.

ఆడిటర్ జనరల్ అధికారాలు, విధ్యుక్త ధర్మాలను నిర్వచించే బిల్లును పార్లమెంటు ప్రస్తుత సమావేశంలోగానే ప్రవేశపెట్టుతారని ఉపమంత్రి శ్రీ బి. ఆర్. భగత్ ప్రకటించారు.

రష్యా హెలికాప్టర్ల బేరం

రష్యా నుంచి భారీరవాణా విమానాలు, హెలికాప్టర్లు కొనడానికై సంప్రదింపులు జరుగుతున్నట్లు శ్రీ డి. సి. శర్మకు రక్షణ మంత్రి శ్రీ వి. కె. కృష్ణమీనన్ జవాబిచ్చారు.

గత ఏప్రిల్ తరవాత భారతదేశ ఆకాశంలోకి చైనా విమానాలు అతిక్రమించిన సంఘటన ఒక్కటిమాత్రం జరిగినదని శ్రీ శర్మకు శ్రీ మీనన్ తెలిపారు.

నేపాల్ విమాన ప్రమాదం దర్యాప్తు

భారతదేశం తోడ్పాటు

ఖాట్మాండూ, ఆగస్టు 22—ఆగస్టు 1 వ తేదీన జరిగిన నేపాల్ విమాన ప్రమాదంపై దర్యాప్తు జరపడంలో నేపాల్ ప్రభుత్వానికి తోడ్పడేందుకు భారత పౌరవిమాన నిపుణుడు శ్రీ ఎ. ఎం. ఎస్. శాస్త్రి నిన్న ఇక్కడకువచ్చారు. దర్యాప్తు సమయంలో ఒక హెలికాప్టర్‌ను ఇప్పించవలసిందని నేపాల్ ప్రభుత్వం భారతదేశాన్ని కోరింది. దర్యాప్తు ఈ రోజు నుంచి ప్రారంభమవుతుంది.

నగోరి గొర్రెల పెంపకం బహుమతి

ఉత్తమంగా నిర్వహించిన వారికి రూ. 1001

ఢిల్లీ, ఆగస్టు 22—నగోరి రకానికి చెందిన గొర్రెల పెంపకంలో అత్యుత్తమమైన విధంగా కృషిచేసిన వారికి జాతీయ పశుసంవర్ధక సంఘం వారు లొక్కాణరూపంలో రూ. 1001 ల బహుమతిని ఇస్తారు.

వచ్చే సంవత్సరం ప్రారంభంలో జరిగే అఖిల భారత పశు ప్రదర్శనలో ఇచ్చే ఈ బహుమతికి గాను రూ. 1001 లను అఖిల భారత సర్వసేవా సంఘం జాతీయ పశు సంవర్ధక సంఘానికి విరాళంగా ఇచ్చింది.

Printed and Published by S. V. Swamy B.A., on behalf of Andhra Prabha Limited and Printed at Andhra Prabha Press and published at Chittoor. Editor Neelamraju Venkataseshaiah.

మీ క్రమ సేవింగ్స్‌ను వృద్ధిచేయండి



I.O.B
రిక్కరింగ్ డిపాసిట్‌లో
డబ్బు పెట్టండి
చిన్న మొత్తముతో ఆరంభించండి— రూ 5/-లు అయినా చాలు— 34, 46 లేక 85 నెలలు తరువాత పెద్ద మొత్తముగా వచ్చును.
రిక్కరింగ్ డిపాసిట్ విధానమును వివరించు ఫోల్డరును అడగండి
ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంక్ లిమిటెడ్
(సెంట్రల్ ఆఫీసు)
151 మౌంట్‌రోడ్డు, మద్రాసు-2
25 YEARS SILVER JUBILEE
JWT-IOB-1850

కిర్లోస్కర్
(1888 లో స్థాపించబడినది.)



యంత్రపు చెరుకు గానుగలు

కిర్లోస్కర్ చెరుకు గానుగలు అతిస్వల్ప ఖర్చుతో అత్యధికంగా రసమును తీయుటకు, తదితర గానుగల కంటె ఎక్కువ పాదుపైనవి, సమ్మకమైనవి, వేగమైనవి. రోలర్లు, గేర్లు, బేరింగులు మొదలైనట్టి ముఖ్యభాగము లన్నియు; సంవత్సరాల కొలదీ నిరాఘాటంగా పనిచేయునట్లు ఎన్నికైన ఉక్కు, పాత ఇనుము, పరింగి లోహములతో తయారు చేయబడినవి.
ఇవి 5,10,15, గుర్రాల పవర్ సైజులలోను, పశువులచేత లాగబడునట్టి రకములు, 2,4,6, ఎడ్ల సైజులలోను నిర్మించబడినవి.
కిర్లోస్కర్ బ్రదర్స్ లి., కిర్లోస్కర్ (సాక్ సతారా జిల్లా)

రోజూ తొడిగే దుస్తులు సన్‌లైట్ వల్ల ఎంత తెల్లుపో ఎంత కాంతియో



తెల్లగాను, శుభ్రంగాను, మరియు తెల్లగాను, కాంతిగాను, వుంటవి మీ బట్టలను వుతికే సన్‌లైట్ గుణం అదే: మీ బట్టలన్నిటినీ ఇంట్లో సన్‌లైట్‌తో వుతుక్కోండి.
సన్‌లైట్ ఉత్తమ నురగనిచ్చే శుద్ధమైన సబ్బు
హిందుస్థాన్ లీవర్ ఉత్పత్తి

20 వ వారం
బాబూ మూవీస్
మంచిమనసులు
సి. సుందరం + ఆదుర్తి సుబ్బారావు శ్రీ ఫిలిమ్స్
వెండితెర నవల వెల 75 న. పై.
ప్రచురణ : మధు బుక్స్, మొగల్‌రాజపురం, విజయవాడ-2.

అతి తక్కువ ఖర్చుతో అతిచిక్కని అత్యంత రుచికరమైన తేనీరు ముడీస్ సూపర్ ఫైన్ తేయాకు

ముడీస్ సూపర్ ఫైన్ తేయాకు పొడి అత్యంత సుప్రసిద్ధమైన తేయాకులతో తయారుచేసినట్టిది కనుక దీనితో తయారుచేసిన తేనీరు బాగా సువాసనతో చిక్కగాను బంగారు వన్నెగాను వుండగలదు. చిన్న పొట్లంతో చాలా ఎక్కువగా—అనగా అనేక కప్పుల తేనీరుకు తయారుచేసుకోవచ్చు. అందుచేతనే ముడీస్‌వారి తేయాకు రకాలలో సూపర్ ఫైన్ ఒకటి. మీ కుటుంబీకులందరికి ఇంపైన తేనీరు మీరు ఇవ్వగల అతి తక్కువ ఖర్చులో ఇదే.
డబ్బు — తేయాకు పొడుం చిక్కనిదా రుచికరమైనదని పేరు పొందినది
బెస్ట్ ముడీస్ బ్లెండ్— అన్ని సామాన్యమైన సువాసన కొరకై ప్రత్యేకంగా ఏర్చి తేయాకులతో తయారుచేసినట్టిది

SBTC-757 TEL EVEREST

ప్రజలు ఎల్లప్పుడు వాడునవి.
టి.కే.కే. బనియనులు
ఖానూర్ నిట్టింగ్ కంపెని
పి.బి.నెం. 119, తిరుప్పూర్.

లీలామహల్‌లో - విజయవాడ
క్రిక్కిరిసిన రెండవవారం
కొలంబియా పిక్చర్సు చిత్రం
నవరోన్ ఫిరంగులు
(కలర్ అండ్ సినిమాస్కోప్)
సముద్రంలో భయంకరమైన తుఫాను పర్వతపు అంచులనుండి సాహసంతో తప్పించుకోవడం — రాడార్‌చే నడుపబడు ఫిరంగులచే ఓడలు మునిగిపోవటం—భయంకర పతాక సన్నివేశం...ఇదివరకు ఏ చిత్రంలోను ఇంత సాహసము...ఉద్వేగము ... సంభ్రమము గల సన్నివేశాలు లేవు. అందరూ చూడవచ్చును.
రోజూ 3 ఆటలు
ఆదివారం ఉదయం ఆట కలదు
రేట్లు: 2-00; 1-25; 75; 37 న పైలు

'అనాసిన్'
అందలి నాలుగు ఔషధములతో నొప్పి నివారణకు చాలా మేలైనది

1 అనాసిన్ నొప్పిని అతివేగముగా నివారించును. అనాసిన్, వైద్యుని సురక్షితమైన ఔషధ నిర్ణయమువలె వైజ్ఞానికంగా కూర్చబడిన అందలి నాలుగు మందులతో, తల నొప్పి, జలుబు, జ్వరము, పల్లు నొప్పి, ఒళ్ళు నొప్పులను అతి వేగముగాను పూర్తిగాను నివారించును.
2 అనాసిన్ నరముల పోట్లను శమనపరచును. అనాసిన్ నరముల బిగువును చాలాగుణవంతంగా సడలించి మీకు సౌఖ్యంగా విశ్రాంతి నిచ్చును.
3. అనాసిన్ నీరసమును పోగొట్టును. అనాసిన్ నొప్పి అనంతరం తరుచుగా సంభవించు నీరసమును పోగొట్టును.
4. అనాసిన్ జ్వరమును తగ్గించును. అనాసిన్ యాత్రమందు క్వినైన్ చేర్చబడుటవల్ల అది జ్వరములను తగ్గించ దగిన సంపూర్ణ మిశ్రమమైయున్నది.



* ఆరోగ్యకరంగా సీలుచేయబడినట్టి సిసాలో 'ఫ్రేన్ పేకెట్లలో' లభించును 2 బిళ్ళలు 13 న. పై. మాత్రమే
Registered User: GEOFFREY MANNERS & CO. LIMITED

... and
P... Relation, Hyd. A. P.

Regd. No. A-4
ANDHRA PRABHA, CHITTOOR
సంపుటి : 25 — సంచిక : 232
6 పేజీలు వెల : 7 నయాపైసలు
చిత్తూరు : శుక్రవారం
24-8-1962

THE LARGEST CIRCULATED TELUGU DAILY ★ ★

ఆంధ్రప్రభ

ఎడిటర్: నీలంరాజు వెంకట శేషయ్య 8102505

SIMULTANEOUSLY PUBLISHED FROM CHITTOOR & VIJAYAWADA

ఉపన్యాసం ఆపేందుకు సంగీత ఘోష

కొపెన్‌హాగెన్, ఆగస్టు 23— ఇచట జరుగుతున్న నాల్గవ అంతర్జాతీయ శబ్దశాస్త్ర పరిషత్తులో ఉపన్యాసకులెవరైనా, తమ కివ్వబడిన కాల పరిమితిని మించి అధికంగా మాట్లాడితే, వెంటనే, ప్రసిద్ధ గాయకుడు హేడన్ సృష్టించిన మహా ఘోషతో ఉండే సంగీతం రికార్డు నొకదానిని పాడించి ఉపన్యాసకుని మాటలను ముంచెత్తి వేస్తున్నారు.

రాష్ట్రాలకు విదేశీ మారకద్రవ్య మంజూరులో నిష్పత్తి జాబితా లేదు

ప్రణాళికా పథకాలకు ఏ లోపం ఉండదని హామీ

శ్రీ మొరార్జీదేశాయ్ వ్యాఖ్య

(ఆంధ్రప్రభ ప్రతినిధి) హైదరాబాదు, ఆగస్టు 23—
వివిధ రాష్ట్రాలమధ్య విదేశీ మారకద్రవ్య వనరుల మంజూరులో ఒక నిర్దుష్టమైన నిష్పత్తి జాబితా అంటూ పాటించటంలేదనీ, ప్రణాళికా పథకా లన్నింటికీ ఏలాటి లోపం వుండదనీ కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్ అన్నారు.

దేశీయ అభివృద్ధి కార్యక్రమాలకు దేశంలో నిల్వవున్న బంగారాన్ని వినియోగించుకోవటానికి ప్రభుత్వం కృషి చేస్తున్నదని కూడా వారన్నారు.

శ్రీ మొరార్జీ దేశాయ్ ఢిల్లీనుంచి విమానంలో మద్రాసుకు వెళ్లతూ బేగంపేట విమానాశ్రయంలో కొంతకాలం ఆగారు. పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ వారీ క్రిందివిధంగా అన్నారు:—దేశీయ అభివృద్ధి కార్యక్రమాలకు ఉత్పత్తిస్థాయి పెరగటానికి నిల్వవుంటున్న బంగారాన్ని సద్వినియోగం చేసుకోవటానికి ప్రభుత్వం కృషిచేస్తున్నది. దానివల్ల ద్రవ్యోల్బణ పెరుగుతున్నదనటం సబబుగా లేదు. ఇటువంటి చర్యల వల్ల రూపాయి విలువ పెరిగి అధిక ధరలు చాలవరకు తగ్గిపోవచ్చును.

అభివృద్ధి కార్యక్రమాలకు ప్రజల వద్ద ఉన్న

(మిగత 2 వ పేజీలో)

ఆంధ్ర గవర్నరుగా శ్రీనగేశ్ రాక

సెప్టెంబరు 7 న పదవి స్వీకరణ

(ఆంధ్రప్రభ విలేఖరి)
హైదరాబాదు, ఆగస్టు 23—ప్రస్తుతం అస్సాం గవర్నర్‌గా ఉన్న జనరల్ శ్రీనగేశ్ ఆంధ్ర రాష్ట్ర గవర్నర్‌గా సెప్టెంబరు 7 న పదవీ స్వీకారం చేస్తారు. 7వ తేదీ ఉదయం 9—30 గంటలకు ప్రభుత్వ విమానంలో ఢిల్లీనుండి హైదరాబాద్ వస్తారు. ఆనాడే సాయంత్రం 5 గంటలకు పదవీ స్వీకారం చేస్తారు.

ప్రస్తుత గవర్నరు శ్రీ భీమసేన్ సచార్ సెప్టెంబరు 5 సాయంత్రమే ఢిల్లీకి బయలు దేరుతున్నారు. … ఢిల్లీలోనే వార్త లప్పగిస్తారు.

కాంగ్రెసు అభ్యర్థి విజ్ఞాపన

చిత్తూరు లోక్‌సభ నియోజకవర్గం ఓటర్లకు నమస్కారపూర్వకంగా ఈ క్రింది విజ్ఞప్తి చేసుకుంటున్నాము.

గాంధీజీ, తిలక్, వల్లభాయ్‌పటేల్, ప్రకాశం, పట్టాభిసీతారామయ్య, రాజేంద్రప్రసాద్, జవహర్‌లాల్ నెహ్రూ ప్రభృత మహాపురుషుల సహకారంతో పునీతమై,దేశాన్ని పరాయి ప్రభుత్వ పరిపాలననుంచి విముక్తం చేసి, ప్రజాస్వామ్య యుతంగా ప్రజాభ్యుదయాన్ని సాధించటానికి అహర్నిశలూ పరిశ్రమిస్తున్న కాంగ్రెసు మహా సంస్థను గురించి ప్రజలు బాగా ఎరిగి ఉన్నవారే—ప్రజల అభిమానమే జీవంగా వర్థిలుతున్న ఈ మహాసంస్థను గురించి ఇప్పుడు ప్రత్యేకంగా చెప్పనవసరంలేదు. అటువంటి పవిత్ర సంస్థకు ప్రతినిధిగా నేను మీ అందరిని ఓటునివ్వమని ఎన్నప్పుడైన ప్రార్థిస్తున్నాను.

భారతదేశం ఒక మహాఖండం—విశాలమయిన దేశం. ఒక క్రమంలో ఈ దేశాన్ని స్థిర ప్రజా

(మిగతా 2 వ పేజీలో)

అధ్యక్షుడు డీగాల్ పై హత్యాప్రయత్నం

కారుపై మరతుపాకులతో కాల్పులు

పారిస్, ఆగస్టు 23—
అధ్యక్షుడు చార్లెస్ డీగాల్ హత్యకు నిన్న రెండు ముఠాలు ప్రయత్నించి విఫలమయాయి. మరతుపాకులతో నిన్న రాత్రి డీగాల్ కారుపై మొదటి ముఠా కాల్పులు జరుపగా కారు టైర్లు తూట్లు పడ్డాయి. అప్పుడు రెండవ కారు మార్చుకొనవలసి వచ్చింది.

పారిస్‌నుంచి విలాకోబ్లే విమానాశ్రయానికి వెళ్తున్న సందర్భంలో ఈ సంఘటనలు జరిగాయి.

గత 12 నెలలలో ఆయన హత్యను తలపెట్టి జరిగిన 4 వ ప్రయత్న మిది.

మూడు కార్లలోనుంచి అధ్యక్షునికారుపై కాల్పులు జరిగాయని, ఇక్కడి మూడు మైళ్ల దూరంలోగల లేపెటిట్ క్లమార్టోపిద్ద ఈ కాల్పులు జరిగాయని ప్రత్యక్షసాక్షి ఒకరుచెప్పారు కారుకు 200 గజాల దూరంనుంచి మొదటి

(మిగత 2 వ పేజీలో)

ఇటలీలో భూకంపం

భయభ్రాంతులయిన ప్రజల దీనస్థితి

నేపుల్స్, ఆగస్టు 23—నేపుల్స్, దక్షిణ ఇటలీ లోని కొన్ని భాగాలలో తీవ్రంగా భూమి కంపించిన తరువాత భయభ్రాంతులైన ప్రజలు దాదాపు 10 లక్షల మంది పైగా ఆరుబయలు ప్రాంతాలకు పారిపోయి నిన్న రాత్రి పార్కులలో, పొలాలలో, కార్లలో నిద్రపోయారు.

దాదాపు 10 మంది మరణించారు. 200 మంది గాయపడ్డారు. దాదాపు 3000 పైగా ఇళ్లు పాడయినాయి. ఆరుబయళ్లలోనికి వేలాది కార్లు తీసుకొనిపోయి రాత్రంతా అక్కడ గడిపాక ఉదయం తిరిగి ఇండ్లలోనికి వచ్చారు. ఇందువల్ల రాకపోకలలో కొన్ని ప్రమాదాలు జరిగిపోయాయి.

ప్రజలు పొలాలలో చాపలమీద, దుప్పట్ల మీద, తువ్వాళ్లమీద, పడక కుర్చీలమీద, కొందరు నేలమీద నిద్రపోయారు. కొందరు కార్లను పడక గదులుగా మార్చుకొన్నారు. ఆరు బయటలో ఉన్నవారికి రెడ్‌క్రాస్ సంస్థ 18 వేల దుప్పట్లను సరఫరా చేసింది.

స్వతంత్రపార్టీ అభ్యర్థి విజ్ఞాపన

చిత్తూరు పార్లమెంటు నియోజకవర్గంలోని ప్రజలందరికీ సవినయంగా ఈ క్రింది విజ్ఞప్తి చేసుకొంటున్నాను.

నేను గత ఎలభై సంవత్సరాల నుండి భారతదేశ ప్రజానీకానికీ, ప్రముఖ శ్రామిక ప్రజలకు ఉడుతాభక్తిగా చేస్తున్న సేవను గూర్చి మీ కందరికీ స్పష్టంగా తెలిసియే యున్నది.

కొందరు కోటీశ్వరుల శ్రేయస్సే ప్రధానంగా ఉంచుకొని, పర్మిట్లు లైసెన్సులతో మరికొందరి లాభాలకే ప్రభుత్వాధికారాలను ఉపయోగిస్తూ సామాన్య ప్రజానీకాన్ని విస్మరించినది కాంగ్రెస్ ప్రభుత్వం.

ఎన్నో పేద పన్నులు, ఆ అదనపు పన్నుల మీద మరలా పన్నులు విధిస్తూ రైతాంగాన్ని

(మిగత 2 వ పేజీలో)

హంగేరీలో తిరుగుబాటు అణచివేత

చాలామంది ఉన్నతోద్యోగుల బర్తరఫ్: కొందరి అరెస్టు

వియన్నా, ఆగస్టు 23—
హంగేరీలో 'తిరుగుబాటు' జరపడానికి ప్రయత్నం జరుపుతున్నారన్న అనుమానంతో చాలామంది ఉన్నతోద్యోగులను ఉద్యోగాలనుంచి తొలగించారు. మరికొందరిని అరెస్టు చేశారు. వీరంతా ప్రధాని, కమ్యూనిస్టు పార్టీ నాయకుడు శ్రీ జోనోస్ కాదర్‌పై తిరుగుబాటు జరుప ప్రయత్నించినట్టు అభిజ్ఞ దౌత్యవర్గం ద్వారా తెలిసింది.

దాదాపు 30, 50 మంది ఉద్యోగులు (దేశీయ, రక్షణ శాఖలలోనివారు) ఈ కుట్రలో పాల్గొన్నారనీ, వీరికి దేశీయాంగశాఖ ఉపమంత్రి అనతోల్ చార్టోవ్ నాయకత్వం వహించారని తెలుస్తోంది.

ఎంతోకాలం కాదర్ వ్యతిరేకపక్షం వ్యక్తి మాజీ వ్యవసాయ మంత్రి శ్రీ ఇంరేదొగే కూడా ఉన్నారని తెలిసింది. ఇతనిని ఈ సంవత్సరారంభంలో కమ్యూనిస్టుపార్టీ కేంద్ర సంఘంనుంచి తొలగించారు.

అకాలీదళ్‌కు ఫతేసింగ్ నాయకత్వం

అమృతసర్, ఆగస్టు 23—నిన్న ఇక్కడ జరిగిన ఒక బహిరంగ సభలో అకాలీదళ్‌కు సంత్ ఫతేసింగ్ నాయకత్వంలో విశ్వాసం ప్రకటిస్తూ ఒక తీర్మానం చేశారు.

స్వర్ణదేవాలయ సమీపంలో యీ సభ జరిగింది. గత శనివారం స్వర్ణ దేవాలయంలోకి పోలీసులను ఆహ్వానించినందుకు శ్రీ కిర్పాల్‌సింగ్ షేర్వాలను ఖండిస్తూ, శిరోమణి గురుద్వారా ప్రబంధక్ సంఘాధ్యక్ష పదవికి ఆయన రాజీనామా యివ్వాలని కూడా సభలో కోరారు.

భాషా ప్రాతిపదికన్న పంజాబీ సబ్బా ఏర్పాటు చేయాలని కూడా కోరారు.

గౌహతి, ఆగస్టు 23—అస్సాం శాసన సభకు లుండింగ్ నియోజక వర్గం నుండి నిఖిల వంగ భాషా—భాసి సమితి ప్రధాన కార్యదర్శి శ్రీ శాంతి రంజన్ దాస్ గుప్తా ఎన్నిక చెల్లదని ఆక్షేపిస్తూ, హోడిపోయిన కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ రాంనాథ్ శర్మ [illegible] చేసిన అర్జీని ఎన్నికల ట్రైబ్యునల్ కొట్టివేసింది.



వెండితెర నవల వెల 0.75 న.పై. పోస్టేజి అదనం. ప్రతులకు: మధు బుక్స్, మొగల్‌రాజ్‌పురం, విజయవాడ—2.

యూనివర్సల్ స్క్రూస్





ఆంధ్రప్రదేశానికి సోల్ ఏజంట్లు:
మెసర్స్ మూర్తి ఇండస్ట్రియల్ ఎంటర్‌ప్రైజెస్,
రంగాయపురావు వీధి, విజయవాడ—1.

కాఫీబోర్డు

బెంగుళూరు_9.

1962 సెప్టెంబరులో పూల్ కాఫీ అమ్మకములు, బహిరంగ పూల్‌కాఫీ వేలములు, స్థానిక కాఫీ అమ్మకముల ప్రోగ్రాం.

1962 సెప్టెంబరు పూల్‌కాఫీ అమ్మకములు, బహిరంగ పూల్‌కాఫీ వేలములు, స్థానిక కాఫీ అమ్మకములు దిగువచోట్ల, ఆయా తేదీలలో జరుగును.

పూల్ కాఫీ అమ్మకములు:

1. మైసూరు	13—9—62
2. కోయంబత్తూరు	25—9—62
3. విజయవాడ	19—9—62

బహిరంగ పూల్ కాఫీ వేలములు:

మైసూరు	14—9—62

లోకల్ కాఫీ అమ్మకములు:

1. మద్రాసు	11—9—62
2. గుంటూరు	14—9—62
3. తిరుచి	17—9—62
4. కొట్టయం	17—9—62
5. బెంగుళూరు	17—9—62
6. మధుర	18—9—62
7. విజయవాడ	18—9—62
8. తంజావూరు	19—9—62
9. పాలంకొట్ట	20—9—62
10. బళ్ళారి	24—9—62
11. ఆలెప్పి	26—9—62
12. ఢిల్లీ	27—9—62

ఫలితములు ప్రకటన తేదీ గురించిన వివరములు అమ్మకం కేంద్రముల వద్ద నోటీసు బోర్డులలో ప్రకటింపబడును.

జి. ఎస్. శ్రీనివాసన్,
చీఫ్ కాఫీ మార్కెటింగ్ ఆఫీసర్.
14—8—1962

శుభకృతునామ సంవత్సరం
శ్రావణ బహుళ దశమి
1962 ఆగస్టు 24, శుక్రవారం
బహుళ దశమి. రా. 5—0 గం. వరకు
మృగశిర రా. 3—50 గం వరకు
వర్జ్యం 9—16 ఘడియలకు పైగా

ఆంధ్రప్రభ

1962 ఆగస్టు 24, శుక్రవారం

మాయవేషం

భారత కమ్యూనిస్టుపార్టీ నేషనల్ కౌన్సిల్ తాను ఇండియా చైనా సరిహద్దు తగాదాను గురించి చేసిన తీర్మానంలో నెహ్రూ ప్రభుత్వ విధానాన్ని పూర్తిగా బలపరుస్తున్నట్టు లోకానికి కనిపించడానికి ఎంత తంటాలు పడినా, అందులో చిత్తశుద్ధి ఏమీ లేదని యించుక లోతుగా విచారిస్తే ఎవరికైనా తేటతెల్లం కాకపోదు.

చైనా ఎంత నమ్మకద్రోహపుపని చేసినా ప్రధాని నెహ్రూ పంచశీల విధానంపై ఆధారపడిన తన విదేశాంగ నీతిని వదలుకోలేదు. ఇతర దేశాలతో సైనిక సంధులు చేసుకుని చైనాతో యుద్ధం చెయ్యాలని సిద్ధపడడంలేదు. సరిహద్దు రక్షణకు ఒక ప్రక్క ఎన్ని సన్నాహాలు చేస్తున్నా శాంతి మార్గాన సమస్యా పరిష్కారం కావాలనే అభిలషిస్తున్నారు. ఇదే పద్ధతిని భారత ప్రభుత్వం ఎప్పటికీ అనుసరిస్తూ చైనాతో యుద్ధంలోకి దిగకుండా ఉండాలని భారత కమ్యూనిస్టు పార్టీ కోరిక. భారత ప్రభుత్వ విధానాన్ని వారు బలపరచడంలోని అంతర్యం యిదే:

చైనాపై మక్కువ కొద్దీ భారత ప్రభుత్వ విధానాన్ని వారు బలపరచడమే కాని, భారత ప్రభుత్వ వైఖరిని హృదయపూర్వకంగా ఆమోదించి కాదు. చైనా భారత దేశంపై దురాక్రమణ జరిపిందనే విషయాన్ని తమ తీర్మానంలో ఎక్కడా వారు స్పష్టం చేసిఉండకపోవడమే దీనికి తార్కాణం. చైనా దురాక్రమణ జరిపిందని అంగీకరించకుండా, భారత ప్రభుత్వ విధానాన్ని బలపరచడంలో అర్థమేమిటి?

భారత ప్రభుత్వం అవలంబిస్తున్న విధానమంతా యీ దురాక్రమణ అనేదానిపైననే ఆధారపడి ఉన్నది. రాజీ సంప్రతింపులకు ప్రాతిపదికగా సైనికోపసంహరణం జరగాలని ప్రధాని నెహ్రూ యీనాటికీ ప్రతిపాదిస్తూ ఉన్నది కూడా యిట్టి వైపరీత్య మొకటి జరిగినందువల్లనే. కాని, భారత కమ్యూనిస్టు పార్టీకి మాత్రం యిది దురాక్రమణగా కనిపించడం లేదు.

చైనా దురాక్రమణ చేసిందని స్పష్టంగా ప్రకటించడానికి భారత కమ్యూనిస్టుపార్టీ ఇంకా వెనుకాడుతున్నదంటే దురాక్రమణ చేసినటు భారత ప్రభుత్వం ఆరోపించడం తప్పనే అభిప్రాయం కూడా దానికున్నదని అనుకోక తప్పదు. ఇక భారత ప్రభుత్వ విధానాన్ని వీరు బలపరిచేదేమిటి?

సంప్రతింపుల ద్వారా పరిష్కారం పట్ల అపార విశ్వాసం కలవాడు కాబట్టే ప్రధాని నెహ్రూ సైనికోపసంహరణం జరగనిదే సంప్రతింపులు పొసగనేరవన్న వాదల్లా, సంప్రతింపుల కనుకూల వాతావరణం కల్పించే సంప్రతింపులకు అనుకూల్యం ప్రకటించాడు. ఇది అచ్చమైన శాంతి ప్రియుల లక్షణం. ఇట్టి శాంతి ప్రియత్వం చైనాలో కంచుకాగడాలువేసి వెదికినా కనిపిస్తుందా?

ఉభయులూ తగాదా ప్రాంతాల నుంచి సైన్యాల ఉపసంహరించుకోవాలనేది ఎంత చక్కని మాట: చైనాకు దురాక్రమణ బుద్ధి లేకపోతే యీ ప్రతిపాదనను ఎందుకు ఆమోదించక పోవాలి: ఆమోదించడం మంచిదని భారత కమ్యూనిస్టు పార్టీ అయినా చైనాకు ఎందుకు హితవు గరపలేక పోయింది?

చైనాను పల్లెత్తుమాట అనడం భారత కమ్యూనిస్టు పార్టీకి యిష్టంలేదు. చైనా చేసిన దురాక్రమణం దానికంటికి పక్రమమైన చర్యగా కనిపిస్తున్నది. అయినా అది భారత ప్రభుత్వ విధానాన్ని బలపరుస్తున్నదంటే, శాంతి సంప్రతింపుల పద్ధతికి స్వస్తి చెప్పి ఎక్కడ యుద్ధనీతి నవలంబిస్తుందోనన్న ఆదుర్దాచేతనే.

ఈ సరిహద్దు తగాదా పెద్ద యుద్ధంగా పరిణమించబోదని చైనా ప్రతినిధులు కొందరు ప్రకటించడం చైనా శాంతి ప్రియత్వానికి నిదర్శనంగా చూపెట్టి భారత కమ్యూనిస్టు పార్టీ సంతోషిస్తున్నది. కాని, యిది భారత దేశాన్నీ ప్రపంచాన్నీ మభ్య పెట్టడానికై చేసిన ప్రకటనయని చైనాతత్వం తెలిసిన వారెల్లరూ గ్రహించిందే.

చైనా భారతదేశంపై దురాక్రమణ జరిగిందనే వాస్తవిక విషయాన్ని దాటవేసి భారత కమ్యూనిస్టు పార్టీ భారత ప్రభుత్వ విధానాన్ని సమర్థిస్తున్నట్లుగా ఎన్ని మాయవేషాలు వేసినా భారత ప్రజ ఎంత మాత్రం విశ్వసించబోదు. భారత కమ్యూనిస్టు పార్టీ దేశభక్తికి కది కొత్తగా నిదర్శనం కానేరదు.

విజయవాడ రేడియో అభివృద్ధి

ఆంధ్ర ప్రాంతానికి విజయవాడ కేంద్రంవంటి దనదంలో భారత ప్రభుత్వ రేడియో, సమాచార శాఖల మంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు యథార్థాన్ని వెల్లడించారేగాని అతిశయోక్తులతో కవిత్వ మల్లలేదు.

అయినా, నిన్న మొన్నటి వరకూ విజయవాడ రేడియో కేంద్రాన్ని హైదరాబాదు స్టేషన్‌కు అనుబంధంగానే ఉంచి, దాని హోదాను పెంచకపోవడం ఏమంత ఘనమైన విషయం? ఇంతటనైనా విజయవాడ కేంద్రానికి కూడా స్టేషను డైరెక్టరును నియమించి ప్రభుత్వం యీ లోపాన్ని సవరించినందుకు శ్రీ గోపాలరెడ్డిగారిని అభినందిస్తున్నాము.

అయితే, స్టేషను అంతస్తు పెరగడ మొక్కటే చాలదు. దానితోపాటు, దాని వ్యాప్తిని ప్రయోజనాన్నికూడా పెంచాలి. అందుకుదాని 'రేంజ్'ని, ప్రసారక శక్తిని పెంపొందించాలి. అంటే కనీసం నూరు కిలోవాట్ల శక్తి గల ట్రాన్స్‌మీటర్‌నైనా విజయవాడ కేంద్రంలో నెలకొల్పాలి.

అప్పుడుగాని విజయవాడ స్టేషన్ నుంచి వెలువడే వివిధ కార్యక్రమాలు సుదూర ప్రాంతాలలోని తెలుగువారందరికీ చక్కగా సమగ్రంగా వినిపించే అవకాశం ఏర్పడదు. వివిధ భారతికి సంబంధించిన కర్నాటక సంగీత కార్యక్రమాలను యిప్పటివలె ఏ బొంబాయినుంచో ప్రసారం చెయ్యవలసిన అవసరం లేకుండా, ముందుగా రికార్డు చేసి విజయవాడనుంచే తెలుగుదేశం నలుమూలలకు వినిపించడానికి అప్పుడే వీలుంటుంది. కర్నాటక సంగీత విద్వాంసుల పేర్లను ఉచ్చరించడంలో దక్షిణ భాషలు రాని బొత్తరాహులు పలికే తప్పులుకూడా అప్పుడే తప్పిపోతాయి.

కాగా, బొంబాయి, ఢిల్లీ, కలకత్తా, మద్రాస్‌లవంటి మహానగరాలలోని అల్పసంఖ్యాక భాషా వర్గాలవారి ఉపయోగం కోసం అయా కేంద్రాలలో ఒక్కొక్క కిలోవాట్ స్టేషన్ నెలకొల్పడానికి సంకల్పించినట్టు మొన్న విజయవాడ సభలో డాక్టర్ గోపాలరెడ్డి చేసిన ప్రకటన కూడా ముదావహమే. ఇందువల్ల, మద్రాసువంటి పెద్ద నగరాలలో నివసించే తెలుగు శ్రోతల కొరతలు చాలవరకు సమసిపోగలవు.

ఇకపోతే, త్యాగరాజ కృతుల వంటి తెలుగు కీర్తనలకు హిందీలోకి అనువదించి బొత్తరాహులకు వినిపించాలనే రేడియోవారి సంకల్పం మంచిదే కావచ్చు. కాని ఉత్తర దేశంలో ఎంత వరకది ప్రజామోదాన్ని పొందగలదో యిప్పుడే నిర్ణయించ డానికి వీలులేదు.

తెలుగు కీర్తనల సాహిత్య భావాన్ని హిందీవారికి అందజెయ్యడానికి యీ ప్రయత్నం తోడ్పడే మాట నిశ్చయమే. కాని, తెలుగు కీర్తనల సాహిత్యంలోని శబ్ద మాధుర్యానికి, పద లాలిత్యానికి దీటు రాగల విధంగా, అర్థ సంపదకు, భావస్ఫూర్తికి లోటు లేకుండేటట్టుగా సమర్థులైన వాగ్గేయకారులచేతనే యీ అనువాదాలను చేయించ వలసి ఉంటుంది. వాటిని పాడేవారు కూడా అంతటివారుగానే ఉండడం అవసరం. అరకొర ప్రయత్నాల వల్ల అసలు ఉద్యమానికే హాని కలగవచ్చు.

డీగాల్‌పై హత్యాప్రయత్నం

(1 వ పేజీ తరువాయి)

కాల్పులు జరిగాయి. రెండవసారి కారుకు 50 గజాల దూరంనుంచి కాల్పులు జరిగాయి.

దేశీయాంగ మంత్రి శ్రీ రోగర్ ఫ్రే వెంటనే పోలీసు అధికారులనందరినీ నిన్న రాత్రి సమావేశపరిచారు.

అధ్యక్షుని కారుతో మోటారు సైకిలుపై వెళ్తున్న పోలీసు శరస్త్రాణుకికి రెండు తుపాకీ గుళ్ళు తగిలాయి. శ్రీ ఫ్రే ప్రధాని శ్రీ పాంపెడో కూడా చర్చ జరిపారు. 45 నిముషాల చర్చ తరువాత పత్రికా ప్రతినిధులతో ప్రసంగిస్తూ 'ఈ కుట్రదారుల ముఠా ఉద్దేశం అధ్యక్షుని హత్య చేయడం" అని చెప్పారు

డీగాల్ ఈ సంఘటనపై వెలిబుచ్చిన భావాలపై ప్రశ్నవేయగా ఆయన ప్రశాంతంగానే ఉన్నారు. ఈసారి ఈ ప్రయత్నం చాలా దగ్గరలో జరిగినదని భావించారు"

కుట్రదారులు ఉపయోగించిన రేనాల్ కారు ఇప్పటికే పోలీసులకు పట్టుబడింది. ఇంకా రెండవ ముఠా వివరాలు తెలియలేదు. వారికై తీవ్రమైన దర్యాప్తు ప్రారంభమయింది. రోడ్డు రాకపోకలను ఆపివేసి పోలీసులు పరిశీలనలను జరుపుతున్నారు.

చక్కెర ధరల సవరణ విధానం

టారిఫ్ సంఘ సిఫార్సులు లోక్‌సభకు సమర్పణ

ఢిల్లీ, ఆగస్టు 22—చక్కెర ధరల భారం చక్కెర ఫ్యాక్టరీలు, చెరుకుపంటదార్లపై పరిమితమైన శాతంలో పడే పద్ధతిలో చక్కెర ధరల నిర్ణయ విధానంపై టారిఫ్ సంఘం చేసిన సిఫార్సులను, వాటిపై ప్రభుత్వ నిర్ణయాలను నేడు లోక్‌సభకు ప్రభుత్వం సమర్పించింది.

చెరకు గడల మంచి చెడ్డలతో సంబంధం లేకుండా చెరకు ధరకు చక్కెర ధరకు ముడిపెట్టటం ఆర్థికంగా మంచిదికాదని, సాధ్యమైనంత త్వరలో ఈ సంబంధం విడగొట్టాలని టారిఫ్ సంఘం చేసిన సూచనను ప్రభుత్వం ఆమోదించింది. అయితే ఈ ధరల సంబంధం తయారు చేసుకొన్న పరిస్థితులను జ్ఞప్తికి ఉంచుకొంటే, ధరల సంబంధంలో స్థిరీకరించిన కనీసపు ధరకన్నా పై లాభాలు కల్పుతవని చెరకు పంట రైతులకు ఆశలు గొల్పించే హామీలను ఇచ్చి ఉండటాన్ని బట్టి 1958—59 నుండి 1961—62 వరకూ ప్రభుత్వం ఈ సంబంధం అట్టే ఉంచవలసి వచ్చిందని, ఇక ఈ పద్ధతి విరమించవలసి వచ్చిందని తెలిపారు. చక్కెర ధర ప్రభుత్వ అధీనంలో ఉన్న ప్రాంతాలలో చెరకు గడల వాయిదా ధరల చెల్లింపులను ఆమోదించాలన్న టారిఫ్ సంఘ సూచనను కూడా ప్రభుత్వం ఆమోదించింది.

అఖిల భారత స్థాయిలో ధరల సంబంధ నిర్ణయానికి కొత్త సమగ్ర విధానం ఏర్పరచాలన్న సూచనను ప్రభుత్వం అంగీకరించలేదు.

ఆంధ్రనాటక కళాపరిషత్తు ఉత్సవాలు

హైదరాబాదు, ఆగసు 23—డిశంబర్ 25 నుంచి 28 వరకూ 'రవీంద్ర భారతి'లో ఆంధ్రనాటక కళాపరిషత్తు 23 వ వార్షిక మహాసభలు జరుగుతవి. డిశంబర్ 23 వ భారతీయ నాట్యసంఘ వార్షిక సమావేశం కూడా జరుగుతుంది. ఈ ఉత్సవాలను ఏర్పాటు చేయటానికి ఒక ఆహ్వాన సంఘాన్ని నియమించుకొనే నిమిత్తం ఆగసు 25 న ఒక సమావేశాన్ని ఏర్పాటు చేస్తున్నామని కార్యదర్శి శ్రీ ఎ. ఆర్. కృష్ణ ఒక ప్రకటన చేశారు.

స్వతంత్రపార్టీ అభ్యర్థి విజ్ఞాపన

(1 వ పేజీ తరువాయి)

బాధిస్తున్నది. హరిజనులకు, వ్యవసాయ కూలీలకు శాశ్వత పట్టాలివ్వకుండా దేశంలోని పది కోట్ల ఎకరముల బంజరు భూమిని సమష్టి సేద్యం పేరుతో ప్రభుత్వమే ఉంచుకొంటున్నది. కనీసం ఇండ్ల వసతులను కల్పించకపోతున్నది. కానీ కోటీశ్వరులకు లక్షలు గ్రాంట్లు యిస్తున్నది.

వర్తకులమీద విపరీతమైన ఒత్తిడి చేస్తూ వారిని దొంగలుగా అనుమానిస్తూ వ్యాపారం కూడా స్వేచ్ఛగా సాగనివ్వడంలేదు.

ఉద్యోగులను న్యాయంగా నడుచుకోనివ్వకుండా తమ స్వలాభాలకు అడ్డుపడుతున్నారని బెదిరిస్తున్నది.

ప్రజలకు సంతృప్తి కరంగా లేదీ ప్రభుత్వమని అన్ని సమయములలో అన్ని సందర్భములలో అన్ని రంగములలో ప్రత్యక్షమైన ఉదాహరణాలతో ఋజువైపోయినది.

ఈ ఉప ఎన్నికలలో ప్రజలందరూ చూస్తున్నారు గదా? అందరు మంత్రులూ, పొరుగు రాష్ట్రం మంత్రులూ ఆయా కులాలవారిగా వచ్చి తమ అధికారాలను హద్దు పద్దూ లేకుండా దుర్వినియోగం చేసుకొంటున్నారు.

ఈవిధంగా ప్రజలకు అనేకవిధాలా నష్టాన్నీ కష్టాన్నీ భయాన్నీ కల్గిస్తున్న ప్రభుత్వాన్ని పార్లమెంటులో సమర్థవంతంగా ఎదుర్కొని పూజ్య గాంధీజీ సాధించిన స్వరాజ్యాన్ని సఫలీకృతంగా రూపొందించడానికి మీ అందరి ఆశీర్వాదాలతోను భగవంతుని అనుగ్రహంతోను ఈ ఉప ఎన్నికలో పోటీకి నిలబడ్డాను.

ధర్మము, సత్యము, న్యాయము, నీతినే సిరిసంపదలుగా గల చిత్తూరు జిల్లా వాసులైన మీరు నాకు చరిత్రాత్మకమైన అఖండమైన విజయాన్ని ప్రసాదించి తద్వారా మీ కీర్తిని ప్రపంచానికి చాటగలరని దృఢమైన నమ్మకంతో ఉన్నాను. మీ హృదయాభిమానాలను, పుష్కలమైన ప్రేమను, చల్లనైన ఆశీర్వాదాలను అనుగ్రహించమని ప్రార్థించుకొంటున్నాను.

—ఎన్. జి. రంగా.

'ఎన్నికలు స్వేచ్ఛగానే జరుగుతవి'

అరెస్టులు, బదిలీలుచేయటం లేదని ముఖ్యమంత్రి ప్రకటన

చిత్తూరు, ఆగస్టు 23—చిత్తూరు ఉప ఎన్నికల సందర్భంగా ప్రతి పక్షాలవారు అధికార పక్షంపై దుష్ప్రచారాలను లేవదీసి, ప్రజలను మభ్యపెట్టి ఓట్లు కాజేయటానికి చూస్తున్నారనీ, ఇటువంటి చర్యలు చాల విచారకరంగా ఉన్నవనీ ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి ఆంధ్రప్రభ ప్రతినిధితో అన్నారు.

ఈ ఎన్నికల సందర్భంగా కొందరు వ్యక్తులను దౌర్జన్యంగా అరెస్టు చేయాలని మేము సంకల్పించినట్లు ప్రతిపక్షాల వారు లేవదీసిన వార్తలు సత్యదూరమనీ, ఎన్నికలు స్వేచ్ఛగానే జరుగుతవనీ ఎలాటి దౌర్జన్యాలకు ఆస్కారం వుండదనీ ముఖ్యమంత్రి అన్నారు.

జిల్లా కలెక్టరును ఇక్కడినుంచి బదిలీ చేశామన్న వార్త కూడా ప్రతిపక్షాలు లేవదీస్తున్న దుమారమేకానీ వాస్తవానికి అటువంటి చర్యలేవీ జరుగలేదని శ్రీ సంజీవరెడ్డి అన్నారు.

హిందీ ప్రాంతాల బాధ్యతలు

ఆచార్య జుగల్ కిశోర్ వివరణ

అలీఘర్, ఆగస్టు 21—హిందీ మాట్లాడే రాష్ట్రాలు ద్విముఖ బాధ్యతను నెరవేర్చవలసి ఉన్నదని ఉత్తర ప్రదేశ్ విద్యాశాఖమంత్రి ఆచార్య జుగల్ కిశోర్ చెప్పారు.

ఒకటి ఉన్నత విద్యా అవసరాలు తీర్చే నిమిత్తం అవసరమైన సారస్వతం సృష్టించి హిందీ భాషను పరిపుష్టం చేయడం.

రెండు—జాతీయ భాషను బలవంతాన ప్రవేశపెట్టుతున్నారనే భావాన్ని దక్షిణాది ప్రజల మనసుల నుండి తొలగించడం.

హిందీభాషావాదులు యీ ప్రమాదాన్ని తగు విధంగా ఎదుర్కోని ఎడల హిందీకి భవిష్యత్తు లేదని అన్నారు.

అలీఘర్ ముస్లిం విశ్వవిద్యాలయ హిందీ సమితి ఆధ్వర్యం క్రింద ఏర్పాటు చేసిన విద్యార్థుల సభలో శ్రీ జుగల్‌కిశోర్ మాట్లాడుతూ దక్షిణాది ప్రజల విశ్వాసం పొందేందుకు వారి భాషను నేర్వడం ఒక పద్ధతి అని చెప్పారు.

హిందీ బోధనకు ప్రాధాన్యం యివ్వడం అంటే ప్రాంతీయ భాషను నిర్లక్ష్యం చేయడం కాదని కూడా అన్నారు.

కాంగ్రెసుపార్టీ అభ్యర్థి విజ్ఞాపన

(1 వ పేజీ తరువాయి)

నాయకులు అభివృద్ధి చేస్తున్నారు. ఏకకాలంలో అభివృద్ధి సాధ్యంకాదుకదా. దానికి ప్రజల సహకారాన్ని సంపాదిస్తూ, ప్రజలకు అవసరమైన సౌకర్యాలను క్రమేణా కల్పిస్తూ దేశాన్ని అభివృద్ధిమార్గాన నడిపిస్తున్నారు. దేశంలో ఈ విధంగా ప్రశాంతంగా ప్రజాసంక్షేమాన్ని సాధిస్తూ, అంతర్జాతీయంగాకూడా గాంధీజీశాంతి సందేశాన్ని ఉపయుక్తమైన కార్యాచరణ విధానంగా ప్రచారం చేస్తూ, జన్మభూమికి ఖ్యాతిని కలుగజేస్తున్నది కాంగ్రెసు నాయకత్వం. సర్వతోముఖంగా మానవాభ్యుదయానికి కృషి చేస్తున్నది కాంగ్రెసు నాయకత్వం. అందువలననే గత ఎన్నికలలో కాంగ్రెసును అత్యధిక సంఖ్యాబలంగల పక్షంగా ప్రజలు ఎన్నుకున్నారు. ఇది తమ పక్షమని ప్రజలు నిరూపించినారు.

చిత్తూరు ప్రజలు దేశంలో ఇతర ప్రాంతాల ప్రజలకు భిన్నమైవారుకారు—ఈ ప్రాంత ప్రజలు దేశానికి రాష్ట్రానికీ నాయకత్వాన్ని ఏసంప్రాప్తం చేసినవారు కాబట్టి ఈ ప్రాంతం విశిష్టత కలిగిన "సామూహిక నాయకత్వం" వంటిది

దేశాభివృద్ధి కార్యక్రమం ఒక శస్త్రచికిత్స లాంటిది. ఆరోగ్యం కలిగేవరకూ వైద్యుడు చేస్తున్న పనులు కొన్ని బాధను కలిగించేవిగా ఉండటం సహజం. ప్రజా కళ్యాణాన్ని ఆశించి కొన్ని చిక్కులను మనం సహించి, అభివృద్ధి కోసం సహకరించాలి. స్వాతంత్ర్యం లభించిన 15 ఏళ్ళలోగా ఇంతగా, ఇంత ప్రశాంతంగా, ఇంత ప్రజాస్వామ్యయుతంగా అభివృద్ధిని సాధించిన దేశమేదీ ప్రపంచంలో లేదనటం అతిశయోక్తి కాదు.

దేశాభ్యుదయాన్ని ఆకాంక్షించే చిత్తూరు నియోజకవర్గ ప్రజలు ప్రశాంతంగా పోలింగ్ కేంద్రాలకు వెళ్ళి, కాంగ్రెసుకే ఓటిచ్చి—కాడెద్దుల గుర్తుపైనే ముద్రవేసి—శ్రీ నెహ్రూ నాయకత్వాన్ని బలపరచాలని ప్రార్థిస్తున్నాను.

—టి. యన్. విశ్వనాథరెడ్డి.

శ్రీ మొరార్జీదేశాయ్ వ్యాఖ్య

(1 వ పేజీ తరువాయి)

బంగారాన్ని దుర్వినియోగం చేసుకోటానికి ప్రభుత్వం ఎటువంటి విధానాన్ని అనుసరిస్తుందన్న విషయమై నేనేమీ చెప్పలేను. కానీ ఈ విషయంలో ప్రభుత్వం నిర్దుష్టమైన చర్యలే తీసుకొంటుంది.

ఆంధ్రప్రదేశ్‌లో విదేశీ మారక ద్రవ్య వసతులను గురించి హెచ్చుగా ఇబ్బందులు ఎదురవుతున్నవని, ఈ విషయమై రాష్ట్ర పార్లమెంటు సభ్యుల సమావేశంలో ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి చేసిన ప్రకటనలను కొందరు పత్రికా విలేఖరులు అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పుతూ, విదేశీమారక ద్రవ్య వసతుల మంజూరుకు వివిధ రాష్ట్రాల మధ్య నిర్దుష్టమైన విస్తృతి జాబితాలు ఏంగాని లేవని, ప్రణాళికలు చేర్పించిన అన్ని రకాల పథకాలకు విదేశీ మారక ద్రవ్యం లభ్యం కాగలదని మంత్రి శ్రీ దేశాయ్ అన్నారు.

మంత్రి:-విదేశీ మారక ద్రవ్యం ఎక్కడున్నది? ఈ ద్రవ్య సముపార్జనకు రాష్ట్ర ప్రభుత్వాలు ఏమి చేస్తున్నవి?

విలేకరి:—దేశం మొత్తంమీద ఆంధ్రప్రదేశ్‌లో హెచ్చుగా పొగాకు పండుతూ ఉంది. దీనివల్ల విదేశ-మారక ద్రవ్యం హెచ్చుగా సంపాదించవచ్చు.

మంత్రి:—గుజరాతు, ఇతర రాష్ట్రాలుకూడా ఇదేవిధంగా పొగాకు పండిస్తున్నవి.

ప్రశ్న:—ఆ రాష్ట్రాలు పెద్దగా గోలచేసి హెచ్చుగా విదేశీ మారకద్రవ్య వసతులు మంజూరు చేయించుకొంటున్నవని వదంతి.

మంత్రి:—ఇది కేవలం అపోహ మాత్రమే. ఈ విధంగా గోలచేసే రాష్ట్రాలకు మేము మంచి పాఠాలు నేర్పగలము. ఇటువంటి చర్య ఎవరికైనా మంచిదే. ప్రతిరాష్ట్ర అర్హతలను పరిశీలించి మంజూర్లు చేస్తున్నాము.

ప్రశ్న:—బ్యాంకులలో అక్రమ నిల్వలను వేసుకున్న వారి పేర్లను ప్రచురించాలని స్విట్జర్లాండు ప్రభుత్వం ఒక శాసనం చేయనున్నట్లు విన్నాము. ఈ విధంగా భారతీయులు కూడా అక్రమంగా నిల్వలు చేసుకొని వుంటే, ఈ చర్యవల్ల బయటపడుతవా?

మంత్రి:—దాన్ని గురించి ఉభయ ప్రభుత్వాల మధ్య సంప్రతింపులు సాగాలి. ప్రభుత్వం మొత్తంమీద మనం అధికారం చెలాయించలేము.

మన రాష్ట్రపతి డాక్టర్ ప్రసాద్ తమ ఆరోగ్యాన్ని పూర్తిగా కోల్కొన్నందుకు మంత్రి శ్రీ దేశాయ్ తమ హర్షాన్ని వెలిబుచ్చారు. శ్రీమతి రాజ్‌బన్సీ ఆరోగ్యాన్ని గురించి విచారించి వెళ్లారు.

విదేశీ మారకద్రవ్య పరిస్థితి ఏమంత ఆందోళనకారి కాదు

ప్రణాళికా సంఘం అంచనా

ఢిల్లీ, ఆగస్టు 23—తృతీయ పంచవర్ష ప్రణాళిక ప్రథమ సంవత్సరంలో దేశంలో పారిశ్రామిక ఉత్పత్తి నూటికి 6 వంతులు పెరిగినట్టు 1962 పారిశ్రామిక అభివృద్ధి సమీక్ష వల్ల తెలుస్తున్నది.

పెక్కు ముఖ్య పరిశ్రమలలో ఉత్పాదక శక్తిని గణనీయంగా పెంచినట్లు 1961—62 సంవత్సరంలో ఇంతకుముందు దేశంలో ఉత్పత్తి కాని—అనేక కొత్త సరకు ఉత్పత్తి ప్రారంభమైనట్టు సమీక్ష తెలియజేసింది. అలారం గడియారాలు, చేతి గడియారాలు, రేడియో వాల్వులు కూడా దేశంలో తయారవుతున్నవి.

ప్రణాళికలో నిర్దేశించిన అభివృద్ధి కార్యక్రమాలలో మరికొన్నింటిని—ముఖ్యంగా పరిశ్రమలు, రవాణా, విద్యుచ్ఛక్తి, వ్యవసాయం, విద్య కార్యక్రమాలను గురించి సమీక్ష పరిశీలించింది.

1961—62 లో ప్రణాళిక పెట్టుబడి 1148 కోట్ల రూపాయలు. 1962—63 లో పెట్టుబడి ఇంకా 300 కోట్లు పెంచుతున్నారు 1961—62 లో 19,115 వాగన్లు ఉత్పత్తి అయినాయి. అంటే అంతకుముందు సంవత్సరం కంటె 7000 వాగన్లు ఎక్కువ ఉత్పత్తి అయినాయి.

దేశంలో కొత్తగా 4 వేల మైళ్ళు రహదార్లను నిర్మించారు. ఈ సంవత్సరం అదనంగా 4500 మైళ్ళు రహదార్లు నిర్మిస్తారు

విద్యుచ్ఛక్తి ఉత్పత్తి నూటికి 13 వంతులు పెరిగింది. అనేక ప్రదేశాలలో విద్యుచ్ఛక్తి అవసరాలు పెరిగాయి. పెక్కుచోట్ల విద్యుత్తు కొరతగా వుంది. వ్యవసాయ రంగంలో కూడా ఉత్పత్తి అంతకుముందు సంవత్సరంకంటె ఎక్కువగా వుంది. గోధుమల ఉత్పత్తి బాగా పెరిగింది. 1960—61 లో ఉత్పత్తి 108 లక్షల టన్నులు కాగా 1961—'62 లో ఉత్పత్తి 116 లక్షల టన్నులకు పెరిగింది.

ప్రాథమిక మాధ్యమిక, సెకండరీ పాఠశాలల్లో దాదాపు 45 లక్షలమంది విద్యార్థులు చేరారు.

1961—'62 లో అదనంగా 20 లక్షలమందికి ఉద్యోగాలు కల్పించారు. 1962—63 లో మరొక 24 లక్షల మందికి పని కల్పిస్తారు.

రష్యాచే జపాన్ నౌకల కొనుగోలు

పదికోట్ల డాలర్ల మేరకు ఒప్పంద

టోకియో, ఆగస్టు 23—జపాన్‌నుండి పది కోట్ల డాలర్ల విలువమేరకు సోవియట్ రష్యా ప్రభుత్వం నౌకలను కొనేందుకు ఒప్పందం కుదుర్చుకొన్నట్లు హితాచే నౌకా నిర్మాణ ఇంజనీరింగ్ కంపెనీ అధికారు లిప్పటు వెల్లడించారు.

మూడు ప్రఖ్యాత జపాన్ నౌకా నిర్మాణ సంస్థల ప్రతినిధులతో ఇటీవల రష్యన్ అధికారులు జరిపిన సంప్రదింపుల ఫలితంగా 35,000 టన్నుల బరువుగల టాంకర్ నౌకలు పన్నెండూ, 12,000 టన్నుల సరకు నౌకలు ఐదూ, ఆరు సక్షన్ డ్రెడ్జర్లూ, పన్నెండు పెద్ద తెప్పలూ, పది ఫ్లోటింగ్ క్రేన్ నౌకలూ జపాన్‌వారిచే నిర్మింపచేసి కొనుక్కొనేందుకు రష్యా అంగీకరించినదట.

నౌకల ఖరీదు సొమ్ము మొత్తంలో నూటికి డెబ్భైపాళ్ళు, ఆరు సంవత్సరాలలో చెల్లింపులకు అవకాశం ఉన్నదట.

నాజీ కల్నల్ ఆత్మహత్య

వియన్నా, ఆగస్టు 23—మాజీ నాజీ కల్నల్ హెర్మన్ కొస్లే వియన్నా జైలులో సోమవారం రాత్రి ఆత్మహత్య చేసుకొన్నట్టు తెలిసింది అతనిపై చాలా నేరారోపణలు జరిగాయి. వాటికి సంబంధించిన శిక్షను తప్పించుకొనడానికిగాను ఈ చర్యకు పూనుకొన్నట్టు తెలుస్తోంది.

జనవరి 1961 లో సాల్జ్‌బర్గ్‌లో హోస్లేను ఆస్ట్రేలియా పోలీసులు అరెస్టు చేశారు. ఆడోల్ఫ్ ఐక్మన్ కేసులో అతని పేరు ప్రసక్తి రాగా ఈ అరెస్టు జరిగింది

500 పేజీల ఆరోపణను ప్రాసిక్యూషన్ వాది చేస్తూ ఈతను పోలెండు యూదుల హత్యలకు కారణమని చెప్పారు

న్యూస్‌ప్రింట్ కోటా తగ్గింపు వ్యవహారం

ఢిల్లీ, ఆగస్టు 22—న్యూస్‌ప్రింట్‌కోటాను తగ్గిస్తూ ఇటీవల జారీచేసిన ఉత్తరువు విషయమై భారత ప్రాచ్య వార్తా పత్రికలసంఘం చేసిన విజ్ఞప్తి తమకు అందినదనీ, అయితే విదేశీ మారకద్రవ్యం కొరతవల్ల ఇట్టిచర్య అనివార్యమైనదనీ, పరిస్థితి చక్కబడగానే ఈ తగ్గింపును మళ్ళీ తీసివేస్తామనీ అంతర్జాతీయ వాణిజ్య వ్యవహారాల మంత్రి శ్రీ మనూభాయ్ షా చెప్పారు

ఒకే యాజమాన్యం క్రింద నాలుగైదు పత్రికలుంటే, అందులో ఏ పత్రికకు ఇచ్చిన కోటాను ఆ పత్రికకే ఉపయోగించాలనీ దాన్ని మార్చడానికి వీలులేదనీ చెప్పారు.

బ్రహ్మపుత్ర వరదల్లో 573 గ్రామాల మునక

డిబ్రూఘర్, ఆగస్టు 23—బ్రహ్మపుత్రా నది వరదలు డిబ్రూఘర్ సబ్ డివిజన్‌లోని 573 గ్రామాలను ముంచివేశాయని అస్సాం ఉపమంత్రి శ్రీ హజారికా తెలియజేశారు నేఫాకు, ఉత్తర లఖింపూర్ తేయాకు తోటలకూ రాకపోకలు నిలిచిపోయినట్లు వారు చెప్పారు.

మధ్యప్రదేశ్‌లో కాంగ్రెస్ సభ్యత్వం

గడువు పొడిగింపు

భోపాల్, ఆగస్టు 23—మధ్యప్రదేశ్‌లో కాంగ్రెస్ సభ్యులను చేర్పించే గడువును మరో నెలపాటు అనగా సెప్టెంబరు 20 వ తేదీవరకు పొడిగించారు.

రద్దుయిన మధ్య ప్రదేశ్ కాంగ్రెస్ కార్యవర్గ వ్యవహారాలు చూస్తున్న అఖిలభారత కాంగ్రెస్ ప్రతినిధులు శ్రీ మునీశ్వర్‌దత్ ఉపాధ్యాయ, శ్రీ భవానీప్రసాద్ త్వివారీ రాష్ట్రంలోని వివిధ జిల్లాలలో పర్యటించి కాంగ్రెస్ సంస్థ ఎన్నికల సన్నాహాలను ఆజ్మాయిషీ చేస్తారు.

లావోస్‌లో విదేశీ దళాలు

తొలగింపుపై నిర్ణయానికి 24 గంటల వ్యవధి

వియంషైన్, ఆగస్టు 23—లావోస్‌లోవి విదేశీ దళాలను ఏయే ప్రాంతాలనుంచి, ఎక్కడికి తొలగించాలో మరి 24 గంటలలో లావోస్ ప్రభుత్వం ఆదేశాలను యివ్వడానికి వ్యవధి ఇస్తున్నట్టు అంతర్జాతీయ ఆజమాయిషీ సంఘ అధ్యక్షుడు శ్రీ అవతార్‌సింగ్ నిన్న రాత్రిచెప్పారు.

నిన్న మధ్యాహ్నం శ్రీ సింగ్ లావోస్ విదేశీ మంత్రి శ్రీ క్వినిమ్‌ఫోల్సేనాను కలిశారు. కాని దళాలు ఎక్కడికి తొలగాలో మంత్రి చెప్పలేదట. జెనీవా ఒడంబడిక ప్రకారం ఈ దళాలు ఇప్పటికే తొలగవలసి ఉంది. శ్రీ సింగ్ వ్యవధిని పొడిగించడానికి అంగీకరించారు. ఈలోగా సైన్యాల తొలగింపుపై నిర్ణయాలు జరగని పక్షంలో ఈ విషయాన్ని తాము జెనీవా సమావేశ సమష్టి అధ్యక్షులకు తెలియజేయవలసి ఉంటుందని అన్నారు

జెనీవాసభ నవంబరు 12 కు వాయిదా

జెనీవా, ఆగస్టు 23—జెనీవా 17 దేశాల నిరాయుధీకరణ సమావేశం సెప్టెంబరు 8 కి బదులు నవంబరు 12 వ సమావేశం కావడానికి సభ్యులు నేడు ఒక అంగీకారానికి వచ్చారు. ఒక వారంముందే సమావేశం కావాలన్న రష్యా—అమెరికా ప్రతిపాదనను చాలా తటస్థ దేశాలు వ్యతిరేకించిన తరువాత ఈ ఒప్పందం జరిగింది. సెప్టెంబరు చాలా దగ్గరవడివది కనుక అప్పటికి అణ్వస్త్ర పరీక్షలపై సంప్రదింపులు కొనసాగి ఉండాలని, అందువల్ల సెప్టెంబరు 20 కు సమావేశం జరగాలన్న భారత ప్రతిపాదనను బ్రెజిల్, నైగీరియా, స్వీడన్‌లు సమర్థించాయి. చివరకు నవంబరు 12 వ సమావేశం జరపడానికి సభ్యులు ఒక ఒప్పందానికి వచ్చారు.

అయూబ్ అమెరికా సందర్శనం

వాషింగ్టన్, ఆగస్టు 23—పాకిస్తాన్ అధ్యక్షుడు జనరల్ అయూబ్‌ఖాన్, సెప్టెంబరు 24న ఒక్కరోజు మాత్రం వాషింగ్టన్‌కు, రావలసిన హోదా కాక మామూలుగా వస్తారని అధ్యక్ష భవనం (వైట్‌హౌస్) అధికారులు ప్రకటించారు. కెనడా సందర్శనం పూర్తిచేసుకుని వాషింగ్టన్ వస్తారు.

అధ్యక్షుడు అయూబ్‌ఖాన్‌ను కలుసుకొని పరస్పర ప్రయోజన కరమైన కొన్ని ముఖ్య విషయాలు చర్చించాలని అధ్యక్షుడు కెనెడీ ఎదురుచూస్తున్నారు.

అంరోహా లోక్‌సభ ఉపఎన్నిక

ఆచార్య కృపలాని పోటీనిగూర్చి చర్చ

లక్నో, ఆగస్టు 23—మౌలానా హిఫ్‌జుర్ రహమాన్ మృతి కారణంగా అంరోహా నియోజక వర్గంనుండి లోక్‌సభకు జరిగే ఉప ఎన్నికలో ఆచార్య కృపలానీ పోటీ చేసే విషయం యిక్కడి రాజకీయవర్గాలలో చర్చిస్తున్నారు

పోటీచేసేందుకు ఆచార్య కృపలానీ సమ్మతించే పక్షంలో ఆయనకు జనసంఘ్, రిపబ్లికన్ పార్టీ మద్దతు సంపాదించే నిమిత్తం ప్రజాసోషలిస్టు నాయకులు ఆ రెండు పార్టీలతో చర్చలు సాగిస్తున్నట్లు తెలుస్తున్నది

ఆచార్య కృపలానీ పోటీచేస్తే తన పార్టీ పూర్తి మద్దతు యిస్తుందని ప్రజాసోషలిస్టు పార్టీ పార్లమెంటరీ సంఘాధ్యక్షుడు శ్రీ త్రిలోకిసింగ్ చెప్పారు.

ఉత్తరప్రదేశ్ జనసంఘ్ అధ్యక్షుడు మాట్లాడుతూ తన పార్టీవారు ఆచార్య కృపలానీని కలుసుకొని అంరోహా ఉప ఎన్నిక వ్యవహారాలను గూర్చి చర్చించినట్లు చెప్పారు.

అంరోహా ఉప ఎన్నికలో పోటీ చేయుటకంగీకరించగా రాజకీయ పార్టీల నాయకులు మరికొందరు ప్రముఖులు తనకు చేసిన సూచనను గూర్చి ఆలోచిస్తున్నట్లు, ఆచార్య కృపలానీ తెలియజేశారు.

అత్తను, పినతల్లిని చంపిన వ్యక్తి

ఆస్తితగాదా కారణం

జబల్పూరు, ఆగస్టు 22—ఇక్కడకు 30 మైళ్ళ దూరంలో గల హియోటా గ్రామంలో నిన్న ఒక వ్యక్తి తన అత్తను, పినతల్లిని తుపాకితో కాల్చి చంపాడు. అతని వయస్సు 40 సంవత్సరాలు. పోలీసులు అతన్ని అరెస్టుచేసి తుపాకిని స్వాధీనం చేసుకున్నారు. ఆస్తి విషయంలో ఏదో తగాదా వచ్చి కోపం పట్టలేక ఆ వ్యక్తి అత్తను, పినతల్లిని చంపాడు.

బొగ్గు పంపిణీలో రేషనింగు విధానం

హైదరాబాదు, ఆగస్టు 23—బొగ్గు రవాణాలో వాగన్ల కొరత హెచ్చుగా వున్నందువల్ల ఆంధ్రప్రాంతంలో గృహాలకు రేషనింగు ద్వారా బొగ్గును సరఫరా చేయాలని ఉత్తర్వులు జారీ అయినవి. తెలంగాణా ప్రాంతం సింగరేణి బొగ్గు గనులకు కొంత సన్నిహితంగా వున్నందువల్ల రేషనింగ్ విధానం అవసరమని తోచలేదు. ఆంధ్రప్రాంతంలో ఈ రేషనింగు విధానాన్ని అమలు జరుపకపోతే వ్యాపారులు అక్రమ లాభాలకు పూనుకొనే ప్రమాదం ఏర్పడవచ్చు.

అస్పత్రులకు, పాఠశాలలకు విద్యార్థి వసతి గృహాలకు బొగ్గు పంపిణీకి పర్మిట్లు మంజూరు చేశారు. ఈ కోటా సక్రమంగా వినియోగిస్తున్నారా? లేదా? అని చూడటానికి పర్యవేక్షకులను కూడా ఏర్పాటు చేయటం జరుగుతుంది. ఈ పర్మిట్లు, రేషన్ల విధానం తాత్కాలికమైనదనీ, వరకు రవాణా సక్రమంగా జరిగినతోడనే ఈ విధానానికి స్వస్తి చెప్పుతామనీ ఒక ప్రభుత్వ ప్రతినిధి అన్నారు.

గులాటీ సిఫార్సులు నిర్దుష్టంగా లేవు

చిత్తశుద్ధలేని వైఖరి అని శ్రీ తెన్నేటి విమర్శ

విజయవాడ, ఆగస్టు 23—

కృష్ణ, గోదావరి నదీజలాలను గురించి గులాటీ సంఘం వారు నిర్దుష్టంగా ఏ అంశంపైనగాని వివరణ తెలియజేయలేదనీ, సంఘ నియామకాన్ని సార్థకం చేసుకోవటానికి కృషి చేశారని గానీ చిత్తశుద్ధితో సిఫార్సులు చేయలేదనీ ప్రజాపార్టీ నాయకుడు శ్రీ తెన్నేటి విశ్వనాధం అన్నారు.

వారింకా క్రిందివిధంగా అన్నారు -గులాటీ సంఘం తమ నివేదికలో, కృష్ణా, గోదావరి నదీ జలాల నీరు రాబోవు 20 సంవత్సరాలకు సరిపోతుందనీ, ఆ తర్వాత నీటికొరత ఏర్పడగలదనీ తెలియజేశారు. అంటే ఇంకా నిర్మించబోయే ప్రాజెక్టులన్నీ శాశ్వతమైనవిగా వుండేవా? లేక 20 సంవత్సరాల అవసరము మాత్రమే దృష్టిలో పెట్టుకొని అనుమతి జరుపాలని అన్న ప్రశ్నలు ఎదురవుతున్నవి.

నదీజలాలు ఇప్పటి అవసరాలకే సరిపోవని తేలగా 1951 ఒడంబడిక సరికాదని వాదిస్తూ, ఇటీవల జరిగిన అంతర్రాష్ట్రీయ సమావేశంలో వివిధ రాష్ట్రాల ముఖ్య నదీజలాల పంపిణీకి అంచనాలు రూపొందించుకొన్నారు. ప్రథమంగా అదనపు జలాల పరిమాణం తేలితేనే కానీ, వివిధ రాష్ట్రాల మధ్య పంపిణీ సమస్య పరిష్కారం కాదు. 1951 ఒడంబడిక సరికాదని రాష్ట్రీయ అవసరాల దృష్ట్యా నదీజలాల పునః పంపిణీ జరగాలని పొరుగు రాష్ట్రాల వారు వాదనలకు దిగారు. వారిప్పుడు ఏమని వాదిస్తారో చూడాలి. ఈ వాదనలకు సంబంధించిన అన్ని పథకాలకూ నీరు సరిపోవని గులాటీ సంఘం కూడా చెప్పుతూ ఉంది. ఈ అంశాన్ని నిర్దుష్టంగా చెప్పకుండా, 20 సంవత్సరాల వరకూ సరిపోతవనీ, ఆ తర్వాత నీటి కొరత ఏర్పడుతుందని చెప్పడం భావ్యం కాదు. 1951 లెక్కల ప్రకారం ఈ పథకాల్లో అదనపు జలాలు ఏమైనా కనిపిస్తున్నవా? అన్న ప్రశ్నపట్ల గులాటీ సంఘం మౌనంగా వుండిపోయింది. ఈ విషయమై నిర్దుష్టంగా ఏ విషయంగానీ చెప్పలేదు. ఆంధ్ర ఇంజనీర్లు చెప్పుతున్న వాదనలు సరికావని ఏదో విధంగా అనటానికే వారీ విధంగా చేశారు.

సింహళ ప్రభుత్వ పక్షంలో విభేదాలు

బియ్యం రేషన్ కోత ప్రతిపాదన విషయమై

కొలంబో, ఆగస్టు 23—సింహళ పార్లమెంటులోని ఆర్థికశాఖ కార్యదర్శి శ్రీ జార్జి రాజపక్షే నిన్న తమ పదవికి రాజీనామా నిస్తూ, బియ్యం రేషన్‌లో ప్రభుత్వం ప్రతిపాదించిన కోత మూలంగానే తాను ఈ విధంగా చేయవలసి వచ్చిందని తెలిపారు.

బియ్యం రేషన్ కోతను ప్రభుత్వం ఉపసంహరించుకోని ఎడల తాను ప్రస్తుతం ప్రతిపాదనలో ఉన్న బడ్జెట్టుకు వ్యతిరేకంగా వోటు చేస్తానని కూడా వీరు ప్రకటించారు.

వీరితోపాటు ప్రభుత్వ పక్షానికి చెందిన ఇంకొక సభ్యుడు శ్రీ డి జీ హెచ్. సిరిసేన కూడా ఈ బియ్యం రేషన్ కోతను వ్యతిరేకిస్తూ, ప్రభుత్వం దీన్ని ఉపసంహరించుకోని ఎడల తాను కూడా బడ్జెట్టుకు వ్యతిరేకంగా వోటు చేస్తానని ప్రకటించారు. అంతకుముందే ఇంకొక ప్రభుత్వ పక్షం సభ్యుడు శ్రీ డి. పి. పి. వీరశేఖర ప్రసంగిస్తూ బియ్యం రేషన్ కోతను ప్రభుత్వం ఉపసంహరించుకోకుంటే తనతోపాటు మొత్తం 10 మంది తమ పార్టీ సభ్యులు బడ్జెట్టుకు వ్యతిరేకంగా వోట్లు వేస్తారనీ, ఇకపై ప్రభుత్వానికి వీరు ఏవిధంగానూ సహాయం చేయరనీ తెలియజేశారు.

ఉ. ప్ర. శాసనసభలోని రెండు పన్నుల బిల్లులు

కాంగ్రెసు పార్టీ ఆమోదం

లక్నో, ఆగస్టు 20—ఉత్తర ప్రదేశ్ శాసన సభలోని రెండు పన్నుల బిల్లులను కాంగ్రెసు పార్టీ నేడు ఆమోదించింది. ఆ బిల్లులలో మొదటిది: మోటారుబళ్ళ పన్ను బిల్లు, రెండవది: మోటారు బళ్ళ ప్రయాణీకుల పన్ను బిల్లు.

పై పక్ష సభ్యులు ఈ బిల్లులపై గంట సేపు చర్చ జరిపి ఈ నిర్ణయానికి వచ్చారు.

అంతకుముందు పార్టీ నాయకుడు శ్రీ చంద్రభాను గుప్తా ప్రసంగిస్తూ మోటారు బళ్లపై పన్నులు అవసరమనీ, తృతీయ ప్రణాళిక సక్రమంగా అమలుజరగడానికి అన్ని మార్గాలలో నిధులను సేకరించాలని అన్నారు.

అంబరు చర్ఖాలు సక్రమంగా పనిచేస్తున్నవట

ఢిల్లీ, ఆగస్టు 22—1961—62 లో దేశం మొత్తంమీద 398 వేల అంబరుచరకాలు పంపిణీ చేశామనీ, ఇందులో 60 శాతం ప్రస్తుతం పని చేస్తున్నవనీ, రిజిస్టరు అయిన ఖాదీ నేత సంఘాలకు మాలును సరఫరా చేస్తున్నామనీ అంతర్జాతీయ వాణిజ్యశాఖ మంత్రి శ్రీ మనూభాయ్ షా రాజ్యసభలో అన్నారు. అంబరు చరకా పథకాన్ని పూర్తిగా రద్దు చేయాలన్న ప్రతిపాదనలకు సమ్మతించవనీ, పూర్వపు చరకాల కన్నా అంబరుచరకా అధునికమైనదిగనూ, సున్నితమైన దారాన్ని తీయటానికి వీలౌతున్నందున చాల లాభదాయకంగా వున్నదనీ, ఈ చరకాలు ప్రస్తుతం 4 లక్షలమందికి జీవన భృతి కల్గిస్తున్నవనీ మంత్రి అన్నారు.

బెర్లిన్ ఎల్లలవద్ద తీవ్రస్థితి

గాయపడిన వారికి వైద్యసహాయం ఏర్పాటు

బెర్లిన్, ఆగస్టు 22—తూర్పు పశ్చిమ బెర్లిన్‌ల రాకపోకల కూడలి 'చార్లీ' వద్ద తూర్పు బెర్లిన్ వైపు గాయపడిన కాందిశీకుల సహాయార్థం ఒక అంబులెన్స్ ఉంచుతున్నట్లు పశ్చిమ బెర్లిన్‌లో ఒక ప్రకటన జరిగింది.

మూడు పశ్చిమ దేశాల సైన్యాల అధిపతులు, పశ్చిమ బెర్లిన్ మేయర్ బ్రాంట్ చర్చలు జరిపిన తరువాత ఈ విధంగా ఒక సంయుక్త ప్రకటన చేశారు.

తూర్పు జర్మనీ శైల్ల కిటికీలు బద్దలు చేసిన కొన్ని గంటల తరువాత ఈ చర్యలు జరిగాయి.

గత శుక్రవారం పశ్చిమ బెర్లిన్‌లోనికి రాదలచిన పీటర్ ఫెచర్‌ను తూర్పు జర్మన్ పోలీసులు కాల్చి వైద్య సహాయం వచ్చే వరకు రక్తంలో కడిలి వేసిన సంఘటనలు జరిగినందున ఈ అంబ్యులెన్స్‌ను ఏర్పరచినట్లు అమెరికా కార్యాలయం నుంచి ప్రకటన జరిగింది.

డెబ్రోనిన్‌తో రస్కు చర్చలు

బెర్లిన్ సరిహద్దు పరిస్థితి తీవ్రతపై చర్చలు జరపడానికి వాషింగ్టన్‌లో అమెరికా ప్రధాని శ్రీ డీన్‌రస్కు, రష్యా రాయబారి శ్రీ అనటోలీ డెబ్రోనిన్‌ను పిలిపించారు.

15 నిముషాల చర్చల తరువాత శ్రీ డెబ్రోనిన్ పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ బెర్లిన్ పై చర్చలు జరిగినట్లు మాత్రం చెప్పారు. వివరాలు చెప్పలేదు.

శుక్రవారం జరిగిన సంఘటన వంటిది మరొకసారి జరిగితే ఏ చర్య తీసుకోవాలన్న విషయంపై మిత్రదేశాల మధ్య సంప్రదింపులు జరుగుతున్నాయి. తూర్పు బెర్లిన్ వారు వైద్య సహాయం యివ్వని పక్షంలో సైనిక అంబ్యులెన్సులతో అమెరికా వారు వెళ్ళే అనుమతిని కోరాలని అనుకుంటున్నారు.

అడినోవర్ లేఖలు

బెర్లిన్ పరిస్థితిపై తాను జర్మనీతోని పొత్తుగు దేశాలు—అమెరికా, ఫ్రాన్సు, బ్రిటన్, రష్యాలకు తాను లేఖలు పంపదలచినట్లు పశ్చిమ జర్మనీ ఛాన్సలర్ కొనార్డ్ అడినోవర్ నిన్న ప్రకటించారు.

తన పార్టీ పార్లమెంటరీ వర్గ సమావేశంలో శ్రీ అడినోవర్ పై ప్రకటన చేశారు.

బెర్లిన్‌లో అమెరికా దళాధిపతి

బెర్లిన్‌లో అమెరికా దళాధిపతి జనరల్ ఆల్బర్ట్ వాట్సన్ తూర్పు జర్మన్ రాజధానిలో ఉన్న రష్యా దళాల సహాయ అధిపతి కల్నల్ తారాసోవ్‌ను కలిసి మాట్లాడడానికి ఆదివారం, సోమవారం తిరస్కరించారు.

పశ్చిమ బెర్లిన్‌లో అమెరికా దళాల ప్రతినిధి ఈ ప్రకటన చేశారు. రష్యా అధిపతి కల్నల్ సిగనోవ్ బెర్లిన్‌పై చర్చకు జనరల్ వాట్సన్ అన్నాని తిరస్కరించానని కూడా ఈ ప్రతినిధి చెప్పారు.

ప. జర్మనీ బెర్లిన్‌ల మధ్య తిరిగేకార్లు

బాన్, ఆగస్టు 25—పశ్చిమ జర్మనీ, బెర్లిన్‌ల మధ్య తిరిగే కార్ల నెంబర్లను నమోదుచేయాలన్న ప్రతిపాదనను పశ్చిమ జర్మన్ ప్రభుత్వం నిన్న ఆమోదించింది. దీనివల్ల తూర్పు జర్మనీలో రహదారి మార్గాలపై జరిగే అరెస్టుల వివరాలు తెలియగలవని ఉద్దేశించారు.

సమితికి ఊథాంట్ బడ్జెట్ సమర్పణ

సమితి వసతు పెరిగిందని ప్రకటన

సమితి, ఆగస్టు 23—సమితి కార్యదర్శి ఊథాంట్ 1963 లో సమితి వ్యవహారాల నిర్వర్తింపుకుగాను రు. 86649500 డాలర్ల బడ్జెట్‌ను సమర్పించారు. సమితి ఖర్చు క్రమంగా పెరుగుతున్నాయని ఈ సందర్భంలో చెప్పారు.

సమితి ఆర్థిక స్థోమతుపై సభ్యత్వ దేశాలు ఆందోళన పడుతున్న విషయం వాస్తవమేనని అంగీకరిస్తూ, అంతర్జాతీయ సహకారాన్ని అభివృద్ధి చేయడంలో సమితి ఒక సమర్థనీయమైన పాత్రను వహించే విషయంలో కూడా సభ్యత్వ దేశాలు ఆందోళన పడుతున్నవని అన్నారు.

నానాటికీ మారే ప్రపంచంలో సమితి పురోగమనదృక్పథంలో ఉండాలని ఊథాంట్ అన్నారు.

1963 అంచనాలు 1962 అంచనాలకంటె 4504760 డాలర్లు ఎక్కువగా ఉన్నవని, సభ్యత్వదేశాలు కోరే కార్యక్రమాలు సరిగా అమలు జరుపడానికి ఈ ద్రవ్యం అవసరమని అన్నారు.

ఔషధాల అదుపు ఇన్‌స్పెక్టర్లు

కేంద్రంచే మరికొందరి నియామకం

మద్రాసు, ఆగస్టు 23—ఔషధాల ఉత్పత్తిని పరీక్షించి, వాటి అమ్మకంపై అదుపును నిర్వహించే నిమిత్తం రాష్ట్ర ఔషధాల అదుపుశాఖ సిబ్బందితో కలిసి పనిచేయడానికిగాను కేంద్రం త్వరలోనే తాను కూడా ఔషధాల అదుపు ఇన్‌స్పెక్టర్లను నియమిస్తుందని కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి డా. సుశీలా నయ్యర్ మొన్న ఇక్కడ ప్రకటించారు.

ఈ విషయాన్ని గురించి, కల్తీ ఔషధాల ఉత్పత్తిని నిరోధించే విషయాన్ని గురించీ డా. సుశీలానయ్యర్ ఇక్కడువున్న ఔషధాల అదుపుశాఖ అధికారులతోనూ, ప్రముఖులైన ఔషధాల ఉత్పత్తిదారులతోనూ చర్చలు జరిపారు.

నేపాల్ విషయంలో భారత నిర్దోషిత్వం

ముమ్మాటికి రుజువయిందని లక్ష్మీమీనన్ ప్రకటన

ఢిల్లీ, ఆగస్టు 22—భారత నేపాల్ సరిహద్దులలోని సంఘటన విచారణకై నియమించిన మొత్తం మూడు సంయుక్త సంఘాల నివేదికల ఫలితంగా, భారతదేశం తన భూభాగంలో నేపాళ్ ప్రభుత్వ వ్యతిరేకులకు అండ నివ్వడం లేదనీ, తన భూభాగాన్ని నేపాల్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉపయోగించుకోనివ్వడంలేదనీ రుజువయిందని భారత విదేశాంగ వ్యవహారాల సహాయ మంత్రి శ్రీమతి లక్ష్మీ మీనన్ నేడు లోక్ సభలో వెల్లడించారు.

ఈ విచారణలను నేపాల్ రాజు శ్రీ మహేంద్ర ఢిల్లీకి వచ్చిన సందర్భంలో చేసిన సంయుక్త ప్రకటనతో పొందుపరచిన విధానంలోనే జరిపినట్లు చెప్పారు.

ప. ఇరియన్‌లో యుద్ధ విరమణ

ఇండొనేషియా పారాచూట్ దళాల నివేదన

హేగ్, ఆగస్టు 22—గత వారం యుద్ధ విరమణ ఒడంబడిక జరిగిన తరువాత మొదటి ఇండొనేషియా పారాచూట్ దళం మెరౌకేలోని డచ్ జిల్లా కమీషనర్ కార్యాలయానికి వెళ్లి తమ ఉనికిని నివేదించుకున్నట్లు హేగ్ వార్తాపత్రిక "పార్సిసురాంటే" పేర్కొంది.

ఆరుగురు పారాచూట్ సైనికులు, లెఫ్టినెంట్ హామీద్ సుకోహో నాయకత్వాన ఈ కార్యాలయానికి వచ్చారు. వీరంతా ఫొటోగ్రాఫర్ల ముందు ఫొటోలకు నిలిచారు. ఇక వందలాది మంది యుద్ధ విరమణ నిబంధనల క్రింద తమ ఉనికిని నివేదించడానికి సిద్ధంగా ఉన్నారని చెప్పారు.

డచ్ కమీషనర్‌ను కలిసిన లెఫ్టినెంట్ మరోల్ డచ్ ఉద్యోగులతో మిగతా ఇండొనేషియా సైనికులను కలుపడానికి వెళారు.

"పెకింగ్ రివ్యూ" సంచికపై నిషేధం

ఢిల్లీ, ఆగస్టు 23—"పెకింగ్ రివ్యూ" పత్రిక 1962 జూలై 13 వ తేదీ సంచికను నిషేధిస్తూ భారత ప్రభుత్వం ఒక ఉత్తర్వును జారీచేసింది. దేశభద్రతకు, శ్రేయస్సుకు భంగకరమైన విధంగా భారత సరిహద్దులను, సార్వభౌమత్వాన్ని శంకిస్తూ ఆ సంచికలో ఒక వ్యాసాన్ని ప్రచురించారని ఉత్తర్వు పేర్కొన్నది. చైనా భూభాగంలో భారతదేశం సైనిక కేంద్రాలు స్థాపించినట్లు, భారత సైనికులు సుమారు 6 కిలోమీటరు చైనా భూభాగంలోనికి చొచ్చుకు వచ్చినట్లు ఆ పత్రికలోని వ్యాసం ఆరోపించింది.

పంజాబ్ శాసనసభలో కొత్త సమైక్యకూటమి

సర్దార్ గుర్నాంసింగ్ వెల్లడి

చండీగఢ్, ఆగస్టు 22— ఆర్థిక కార్యక్రమంపై ఆధారపడి కలిసి పని చేసేందుకు పంజాబ్ శాసనసభలోని అకాలీ పార్టీ, అభ్యుదయ స్వతంత్రపక్షం సమైక్య కూటమిగా ఏర్పడాలని నిశ్చయించినవి.

ప్రతిపక్షాలు ఏర్పాటుచేసిన ఒక బహిరంగ సభలో శాసనసభ అకాలీపార్టీ నాయకుడు సర్దార్ గుర్నాంసింగ్ యీ విషయం వెల్లడించారు.

పంజాబ్ తాత్కాలిక పన్నుల బిల్లుకు ఆమోదం యివ్వకుండాఆపి ఉంచమని రాష్ట్రపతిని కోరుతూ సభలో ఒక తీర్మానం చేశారు.

స్వర్ణ దేవాలయంలోకి పోలీసుల ప్రవేశాన్ని ఖండిస్తూ మరొక తీర్మానం కూడా చేశారు. కార్యనిర్వాహక శాఖను న్యాయశాఖనుండి వేరు చేయాలని కోరారు.

యుద్ధనౌకల తయారీకి ప్రభుత్వ సంకల్పం

ఢిల్లీ, ఆగస్టు 21—యుద్ధ నౌకలు తయారు చేసే విషయమై ప్రభుత్వం చాల తీవ్రంగా యోచిస్తున్నదని శ్రీ డి. పి. కర్మ అడిగిన ప్రశ్నకు సమాధానంగా రక్షణశాఖ మంత్రి శ్రీ వి. కె. కృష్ణమీనన్ లోక్‌సభలో తెలియజేశారు. మజగాన్ ఓడ రేవులో యుద్ధ నౌకల నిర్మాణానికిగల వీల్లను పరిశీలిస్తున్నామనీ, సముద్రంలోనూ, తీరంలోనూ మందుగునులను తొలగించే ఓడల నిర్మాణం ప్రస్తుతం కొనసాగుతున్నదనీ, సముద్రంలో సర్వే చేయ దానికి ఉపయోగపడే ఒక ఓడను ప్రస్తుతం విశాఖపట్నంలో నిర్మిస్తున్నారనీ వారన్నారు.

భారత సహాయానికి కెన్నెడీ సమర్థన

కమ్యూనిస్టుప్రభుత్వం స్వేచ్ఛకే ముప్పు-అని హెచ్చరిక

వాషింగ్టన్, ఆగస్టు 23—

అధ్యక్షుడు కెన్నెడీ నిన్న భారత సహాయ కార్యక్రమాన్ని సమర్థిస్తూ భారత దేశం ఎప్పుడయినా కమ్యూనిస్టు ప్రభుత్వానికి లోనయితే ఇరుగు దేశాలన్నింటితోనూ స్వాతంత్ర్య లక్ష్యానికి ముప్పు తప్పదు అని హెచ్చరించారు.

పత్రికా ప్రతినిధుల సమావేశంలో అధ్యక్షుడు ప్రసంగిస్తూ—అమెరికా నుంచి సహాయం పొందుతున్నదేశం, కమ్యూనిస్టుకూటమితో సైనిక ఆర్థిక సంబంధాలు పెట్టుకొనవచ్చునా అన్న ప్రశ్నకు పై విధంగా సమాధానమిచ్చారు.

విశేషించి భారతదేశం పేరు చెప్పకపోయినా, అతని మనస్సులో 'భారతదేశం' ప్రసక్తే ఉన్నదని అధ్యక్షుడు ఇలాగ అన్నారు: "మనం ఇస్తున్న సహాయం వారి దేశం ప్రత్యేకమైనదిగా చేసుకొనడానికి సహాయపడుతున్నదని అనుకొంటున్నారు. భారతదేశానికి సైనిక సహాయం విషయం ఇంకా తేలలేదు. భారతదేశం చాలా పెద్ద, ప్రత్యేకమైన దేశం. తటస్థదేశం. తన స్వేచ్ఛను తమ విలువకొట్టలేనని ఆదేశం మాచిన్నప్పుడు. అందువల్ల మనం సహాయం చేయడం అవసరం. ఒకవేళ భారతదేశం కమ్యూనిస్టుల ప్రభావానికి లోనయితే, అందువల్ల వారి స్వేచ్ఛ దెబ్బతినడమేకాక, ఇరుగుదేశాలన్నీ దెబ్బతింటాయి."

రోదసీ పరిశీలనలో అమెరికా వెనుకంజ

రోదసీ పరిశీలనలో అమెరికా రష్యాకు చాలా వెనుక ఉన్నదని శ్రీ కెన్నెడీ అంగీకరిస్తూ, మరి 10 సంవత్సరాలలో చాలా ముందుకు పోగలదన్న నమ్మకాన్ని వెలిబుచ్చారు.

రాకెట్లను ప్రయోగించే యంత్రం రష్యా నిర్మించిన పరిమాణంలో నిర్మించడానికి అమెరికాకు చాలా ప్రయత్నం అవసరమని అన్నారు. ఇప్పటి రోదసీ పరిశీలనకు బడ్జెట్ ఎక్కువే అయినా ఫలముంది; చాలా అధికంగా ధనం ఖర్చు చేయవలసి ఉంటుందని శ్రీ కెన్నెడీ అన్నారు.

కాంగో-కటాంగా ఒప్పందం

కాంగోలో తీసుకోదగిన ముఖ్యమయిన చర్య కాంగో, కటాంగాలు కలిసి ఒక రాజ్యాంగ సంబంధమైన ఒడంబడికకు రావటం మంచిదని శ్రీ కెన్నెడీ అన్నారు.

కాంగోలో అలజడి, గందరగోళాన్ని తగ్గించడానికి సమితి చర్యలను అమెరికా సమర్థిస్తుందని చెప్పారు.

కృశ్చేవ్‌తో చర్చలపై ఆశాభావం

శ్రీ కృశ్చేవ్ సమితి సర్వసభ్య సమావేశానికి వచ్చినప్పుడు తాము ఆయనతో చర్చలు జరిపే అవకాశం ఉంటుందని తాము భావిస్తున్నట్లు శ్రీ కెన్నెడీ చెప్పారు. అయితే సమితికి శ్రీ కృశ్చేవ్ హాజరయ్యేదీ తేదీ తమకు తెలియదని అన్నారు.

బెర్లిన్ సమస్య

తూర్పు బెర్లిన్‌లో రష్యా దళాల, అధిపతి కార్యాలయం రద్దు చేయడంవల్ల బెర్లిన్‌లో పశ్చిమ దేశాల హక్కులకేమీ భంగం రాదని, ఈ ధోరణిలోనే రష్యాకు పశ్చిమ దేశాలు సమాధానం ఉండగలదని శ్రీ కెన్నెడీ అన్నారు.

జీవితభీమా సిబ్బంది కోరికలదినం

ఆగస్టు 25 న దేశమంతటా

బొంబాయి, ఆగస్టు 23—జీవిత భీమా సంస్థతో రెండు సిబ్బంది సంఘాలు జరిపిన సంప్రదింపులు 40 రోజుల కొనసాగి చివరకు విఫలమయ్యాయనీ, దీనిమీదట ఆగస్టు 25 వ దేశవ్యాప్తంగా జీవిత భీమా సంస్థ ఉద్యోగులు "కోరికల దినం" జరుపుతారనీ, ఒకవేళ ఆ ఆందోళన ఫలించకుంటే, తరువాత తీసుకొనదగు చర్యలను గురించి తాము ఒక నిర్ణయానికి వస్తామనీ జీవిత భీమాసంస్థ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు శ్రీ ఆర్. ఎన్. నాయక్, పశ్చిమ విభాగం భీమాసంస్థ ఉద్యోగుల సమాఖ్య ఉపాధ్యక్షుడు శ్రీ ఘనేకర్‌లు నిన్న ఇక్కడ చెప్పారు.

40 రోజుల సంప్రదింపులలోనూ ఉద్యోగులు తాము మొదట కోరిన కోరికలను తగ్గించుకొని, ప్రస్తుతం ఉన్న దానికంటే అదనంగా మూడు కోట్ల రూపాయలు పెట్టుబడిపెడితే మాత్రం కోరే విధంగా తమ జీతాలను పునర్నిర్ణయించాలని కోరామనీ, అయితే నిర్వాహకవర్గంవారు దానికి నిరాకరిస్తూ అదనంగా ఒక కోటి ఏభైలక్షల రూపాయల వ్యయంతో కూడిన జీతాల పునర్నిర్ణయానికి మాత్రం అంగీకరిస్తున్నారనీ ఈ ఉద్యోగ సంఘాల నాయకులు తెలియజేశారు.

గ్రామాభ్యుదయరంగంలో ప్రత్యేకమైన కృషి

చేయడానికి పంచాయతీ సంస్థలకు ప్రోత్సాహాలు

ఢిల్లీ, ఆగస్టు 23—గ్రామాభ్యుదయ రంగంలో ప్రత్యేకమైన కృషిని చేయడానికిగాను పంచాయతీ రాజ్య సంస్థలకు తగిన ప్రోత్సాహాలు కల్పించాలనే ప్రతిపాదనను నిన్న పార్లమెంటులోని సమాజాభివృద్ధి, పంచాయతీ రాజ్య, సహకార శాఖల సలహా సంఘం ఆమోదించింది.

అయితే ఈ ప్రోత్సాహాలనే ఏదో వ్యక్తిగతమైన బహుమతుల రూపంలో కాకుండా సంస్థలకు చెందినవిగా ఉండాలని ఈ సంఘం సభ్యులు అభిప్రాయపడ్డారు. పార్లమెంటు సభ్యులతో ఈ విషయమై మరింత వివరంగా చర్చించిన మీదట ఈ ప్రతిపాదనను వివిధంగా అమలు జరుపవలెనది నిర్ణయిస్తామని మంత్రి శ్రీ ఎస్. కె. డే చెప్పారు.

గ్రామీణ పరిశ్రమల అభివృద్ధి, గ్రామాలలో బలహీనవర్గాల అభివృద్ధి మొదలైన అంశాలను గురించి ఈ సంఘంలో మరింత సమగ్రంగా చర్చించాలని, పిటిలో ఒక్కొక్క అంశానికి ఒక్కొక్క రోజును కేటాయించాలని కొందరు సభ్యులు చేసిన సూచనను ఈ సంఘం ఆమోదించింది.

అంతకుముందు మంత్రి శ్రీ డే ఈ సంఘంలో ప్రసంగిస్తూ గ్రామసభ, గ్రామపంచాయతీ, పంచాయతీ సమితుల నిర్వహణను గురించి పరిశీలించడానికి, తృతీయ పంచవర్ష ప్రణాళిక దృష్ట్యా పంచాయతీ రాజ్య సంస్థల ఆదాయ వ్యయాలు వివిధ దశలలో ఎలా ఉన్నది పరిశీలించడానికి శ్రీ ఆర్. ఆర్. దివాకర్, శ్రీ కె. సంతానంల అధ్యక్షతల క్రింద రెండు పరిశీలక సంఘాలను నియమించడమైనదని వెల్లడిస్తూ, ఈ సంఘాలు నిర్వహించే పరిశీలనలు చాలా ముఖ్యమైనవని నొక్కి చెప్పారు.

వియత్నాంలో వియత్కాంగ్ కమ్యూనిస్టుల వేట

సైగాన్, ఆగస్టు 22—దక్షిణ వియత్నాం ప్రభుత్వ సైన్యాలు, కామావూ పాయింట్ ప్రాంతంలో ఆగస్టు 15 నుండి 19 వరకు కమ్యూనిస్టులతో జరిపిన కొట్లాటలలో, వియత్‌కాంగ్ కమ్యూనిస్టులను 124 మందిని చంపారనీ, మరో 71 మందిని ఖైదీలుగా పట్టుకొన్నారనీ, సైనిక శాఖ ప్రకటించింది. 14 టన్నుల ప్రేలుడు పదార్థాలను కూడా స్వాధీనం చేసుకొన్నారట. ప్రభుత్వ సైన్యాలలో ఒకరుమాత్రమే చనిపోయి ఆర్గురు గాయపడ్డట్లు చెప్పుకొన్నారు.

సైమానిక నౌకా భూతల సైన్యాలన్నిటి సహాయంతో 400 మంది ప్రభుత్వ సైనికులు ఈ ప్రాంతంలో కమ్యూనిస్టు దళాలను రూపుమాపేందుకు వేట ప్రారంభించారట. కమ్యూనిస్టుల ధాన్యాగారాలను సైన్యాలు నాశనం చేశాయట. ఆయుధాలు, తదితర సైనిక పరంజామా చాలా స్వాధీనం చేసుకొన్నారట.

కేంద్ర పారిశ్రామిక స్థాయి సంఘ సమావేశం

ఢిల్లీ, ఆగస్టు 22—దేశంలో విద్యుచ్ఛక్తి ఉత్పత్తి అవసరమైన దానికంటే ఎక్కువగా ఉండాలనీ, విదేశీ వస్తువులను దిగుమతి చేసుకొని పనిచేసే పరిశ్రమలకు కావలసిన స్వదేశీ వస్తువులు పూర్తిగా కొరతలేకుండా సరఫరా చేయాలనీ పరిశ్రమల ప్రతినిధులు నిన్న కేంద్ర పరిశ్రమల సలహా సంఘానికి చెందిన స్థాయిసంఘ సమావేశంలో విజ్ఞప్తి చేశారు.

ఇకపోతే ప్రభుత్వరంగం తనకు కావలసిన యంత్రాలనూ, తదితర వస్తువులనూ, అవి వ్యక్తిస్వామిక రంగంలో లభించేట్లయితే అక్కడ నుండే కొనాలనీ, యంత్ర నిర్మాణ పరిశ్రమను స్వదేశీ అవసరాలు తీర్చేదిగా మాత్రమేకాకుండా విదేశీ అవసరాలు తీర్చేదిగా కూడా ఉండేటట్లు అభివృద్ధిచేయాలనీ వీరుకోరారు.

గిజెంగా నిరశనవ్రతం అవలంబించలేదట

లియోపోల్డ్‌విల్లి, ఆగస్టు 23—కాంగో మాజీ ఉపప్రధాని, ప్రస్తుతం ప్రభుత్వ నిర్బంధంలో ఉన్నవాడు, అంటోయిన్ గిజెంగా, తాము బెదిరించిన రీతిగా నిరశనవ్రతం ఏమీ ప్రారంభించలేదని కాంగో అంతరంగిక మంత్రి శ్రీ కామిటాటో వెల్లడించారు.

దేశంలో రైలు రహదారి రవాణాలు

పోటీలేకుండా అభివృద్ధి సాధ్యమని మంత్రి ప్రకటన

ఢిల్లీ, ఆగస్టు 22—దేశంలో అన్నిరకాల రవాణా మార్గాలూ కూడా అభివృద్ధిచెందే అవకాశం వున్నదనీ, వాటిలో వాటికి అవాంఛనీయమైన పోటీ ఏమీలేదనీ కేంద్ర రవాణా మంత్రి శ్రీ జగ్‌జీవన్‌రామ్ నిన్న ఇక్కడ తెలియజేశారు.

భారత రహదారి రవాణా సంస్థ ఢిల్లీశాఖ వార్షిక సమావేశంలో ప్రసంగిస్తూ వారు పై విధంగా అన్నారు. రైలు రవాణా రహదారి రవాణా, ఇతర రవాణాల సౌకర్యాలు అవసరమైన దానికంటె తక్కువగా వున్నాయనీ, అయితే వున్నవాటిని పూర్తిగా వినియోగించుకోవలసి వున్నదని వారు అన్నారు.

ఏవిధమైన రవాణా సౌకర్యాలు లేని ప్రాంతాలు దేశంలో ఇంకా కొన్ని వున్నాయనీ, ఈ ప్రాంతాలలో రైలు మార్గాలు నిర్మించడానికి చాలా ఖర్చు అవుతుంది కనుక, రహదారులనే నిర్మించవలసి వుంటుందనీ వారు చెప్పారు.

మరొక అత్యవసరమైన విషయం గ్రామీణ ప్రాంతాలలో రోడ్లు నిర్మించడమనీ, గ్రామాలకు, రోడ్లు నిర్మించడానికి కొన్నివేల కోట్ల రూపాయలు అవసరం కాగలదనీ, అందుచేత గ్రామీణ రహదారి నిర్మాణ నిధిని స్థాపించాలని ప్రభుత్వం తలపెట్టిందనీ శ్రీ జగ్‌జీవన్‌రామ్ చెప్పారు.

బొగ్గు రవాణా విషయం కూడా వారు ప్రస్తావించారు. బెంగాల్—బీహారు ప్రాంతాలలోని బొగ్గు గనుల క్షేత్రాలలో రోడ్ల అభివృద్ధికి ఒక పథకం తయారు చేశారని వారు చెప్పారు.

ఢిల్లీలో ఒకవనిత అపహరణ

రిక్షానుండి ఎత్తి బలవంతాన కారులో వేసుకు వెళ్లారట

ఢిల్లీ, ఆగస్టు 22—ఒక స్కూటర్‌రిక్షాలో వెళ్తుండిన ఒక 26 సంవత్సరాల వనితను ఎవరో ఇద్దరు వ్యక్తులు బలవంతాన ఎత్తి కారులో వేసుకొని వెళ్లారని, ఆ స్కూటర్ రిక్షా డ్రైవరు దార్యగంజ్ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదుచేశాడు.

తన రిక్షాకు కొంత దూరాన వెనుకగా వస్తూ ఉండిన ఒక కారు, కొంతదూరం వెళ్ళేసరికి వేగంగావచ్చి తన రిక్షాను దాటి ముందుకువెళ్లి దారిలో రిక్షాకు అడ్డంగా నిలబడిందనీ, అప్పుడు అందులోనుండి ఇద్దరు వ్యక్తులు క్రిందికిదిగి తన రిక్షాలో ఉండిన వనితను బలవంతాన ఎత్తి కారులో వేసుకొని పారిపోయారనీ ఆ రిక్షా డ్రైవరు చెప్పాడని దార్యగంజ్ పోలీసు స్టేషన్‌కు చెందిన పోలీసులు తెలియజేశారు.

డిబ్రూఘర్ వద్ద బ్రహ్మపుత్ర నీటిమట్టం తగ్గుదల

డిబ్రూఘర్, ఆగస్టు 23—డిబ్రూఘర్ వద్ద బ్రహ్మపుత్ర నది నీటిమట్టం నిన్న ప్రమాద స్థాయికి 8 అడుగులు తగ్గిపోయింది. నిన్న నీటిమట్టం 342 అడుగులు.

మార్కెట్ ధరలు

వెండి బంగారు

మద్రాసు

మద్రాసు, ఆగస్టు 23—

సవరన్ 8 గ్రాములు	100—00
పాట్నా బంగారు 10 గ్రాములు	130—00
మినాసా బంగారు 10 గ్రాములు	128—25
వెండి కడ్డీ రెడీ 1 కిలోగ్రాము	220—50
చిల్లర ధర 10 గ్రాములు	2—25

నూనె ధరలు

వేరుసెనగ (80 కిలోగ్రాముల బస్తా) కోరమాండల్ వేలురకం	రు. 79—00
వేసవిపంట.	రు. 76—00
	77—00
వేరుసెనగ నూనె, 100 కిలోగ్రాములు మద్రాసువద్ద (సుంకంతో సహా) రెడీ	రు. 187—00
సెప్టెంబరు	—
63 జనవరి	—
ఆముదం (100 కిలోగ్రాములు కాండీ తిరుపత్తూరు వరకు, మద్రాసువద్ద)	రు.160—00
కొబ్బరినూనె (16—6 కిలోగ్రాముల డబ్బా పన్నుతో సహా) యు.ఎస్. క్వైలన్	రు. 49—00
ఆరోస్	రు. 48—00
సెనగపిట్టు (72—06 కిలోగ్రాముల బస్తా) ఎక్స్‌పెల్లర్ రకం	రు. 30—50
చక్కెర 100 కిలోగ్రాములు టోకు ధర	రు. 110—06 నుండి రు. 111—31

న్యూయార్కు ప్రత్తిధర

అక్టోబరు

న్యూయార్కు, ఆగస్టు —22

ప్రారంభ ధర	33—65
నేటి ముగింపు ధర	

వస్త్ర పరిశ్రమలోని కార్మికులకు బోనస్

బొంబాయి మహాసభ నిర్ణయం

బొంబాయి, ఆగస్టు 23—1959 నుండి 61 వరకు—అనగా 3 ఏండ్లకు 12 మాసాల వేతనంతో సమానమైన బోనస్ వెంటనే ప్రకటించాలని మిల్లు యజమానులను ఒత్తిడిచేసే నిమిత్తం శుక్రవారం లాంఛనప్రాయంగా సమ్మె చేయాలని వస్త్ర పరిశ్రమ కార్మికుల బోనస్ మహాసభ నిన్న నిశ్చయించింది.

కమ్యూనిస్టుల ఆధ్వర్యం క్రింద ఉన్న బొంబాయి గిర్నికాంగర్ సంఘం శ్రీ యస్ ఎ డాంగే అధ్యక్షత క్రింద యీ మహాసభను ఏర్పాటు చేశారు.

బోనస్ సమస్యా పరిష్కారంకోసం మిల్లు యజమానుల ప్రతినిధులు ప్రభుత్వ ప్రతినిధులు కార్మిక ప్రతినిధులతో కూడిన త్రిపక్ష ఏర్పాటు చేయాలని మహాసభ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. ఉద్యమ నిర్వాహకు "కార్యాచరణ సంఘం ఒకటి కూడా నియమించారు."

ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని చోట్ల స్టాకిస్టులు కావలయును.

ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక

పాఠకుల ఆదరాభిమానాలు చూరగొన్న

శ్రీమతి ముప్పాళ రంగనాయకమ్మ

కొత్త సాంఘిక నవల | బలిపీఠం

1962 సెప్టెంబరు 5 వ తేదీ సంచికతో ప్రారంభం

మీ కాపీ నేడే రిజర్వు చేసుకోండి





దగ్గుల శీఘ్రనివారణ కోసం సేవించేది
'ZEPHROL'
Trade Mark Brand
'జెఫ్రోల్' కాఫ్ సిరప్ సేవించండి
నిర్మాతలు: మే అండ్ బేకర్ లిమిటెడ్
డిస్ట్రిబ్యూటర్లు మే అండ్ బేకర్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్
బొంబాయి • కలకత్తా • గౌహతి • మద్రాస్ • న్యూ ఢిల్లీ

లాభదాయకమైన లఘు పరిశ్రమ ప్రారంభించండి
"అధునాతన కుటీర పరిశ్రమలు" (తెలుగు) పుస్తకంలో లాభదాయకమైన వివిధ పరిశ్రమలు వున్నాయి ఈ పరిశ్రమలలో వున్నవారు చక్కటి లాభాలు ఆర్జిస్తున్నారు. ప్రతి పరిశ్రమను గూర్చి సంక్షిప్తమైన వివరాలు, ముడి పదార్థాలు లభించే చోట్లు, ముడిపదార్థం కొనుగోలుకు, వాయిదాల పద్ధతిన యంత్రాల కొనుగోలుకు ప్రభుత్వం యిచ్చే సహాయం యిందులో వున్నాయి లఘు పరిశ్రమలు ప్రారంభించ దలచుకున్న వ్యక్తుల సమస్యలకు తగిన పరిష్కార మార్గాలు యిందులో వున్నాయి. పుటలు 878, సుమారు 800 బొమ్మలు, ధర రూ 13 తపాలా రుసుము రూ 1—61 ఫోన్ 229835
COTTAGE INDUSTRIES P B (NA-74) 1262 Jamuna Road, Delhi-6.

ప్రకటన
సవాని ట్రాన్సుపోర్టు ప్రైవేట్ లిమిటెడ్
(హెడ్డాఫీసు: 163, ఫ్రేరి రోడ్డు, బొంబాయి-1)
సంతోషపూర్వకముగ తెలియపరచున దేమన
వారి బ్రాంచిలు నేడు అనగా 22-8-62 తేది
పాలకొల్లు పసుక్రాస్ స్ట్రీట్, రంగమన్నార్ పేటరోడు
భీమవరం డోర్ నం 7-5-1-73 ఎఫ్ మెయిన్ బజారునందును
(విజయవాడ, ఇస్లాంపేట, విజయవాడ జోన్ క్రింద)
ప్రారంభింపబడినది.

అరవింద్ షీట్ మెటల్ మెషినులు



అన్ని సైజులలో స్టాకువద్ద దొరకును.
హసంభాయ్ జేతా
షో రూమ్సు
118, మెడోవ్ స్ట్రీటు, ఫోర్టు, బొంబాయి-1

దేశ భాషలమధ్య పేచీలు ఇంగ్లీషుకు ఆస్కారం

డాక్టర్ రఘువీర్ వివరణ-సహాధికారభాషకు అసమ్మతి

బొంబాయి, ఆగస్టు 23—

భారతీయ భాషలమధ్య పేచీలు ఉన్నంత కాలం ఇంగ్లీషు ఈ దేశంలో ఉండిపోతుంది. ఇంగ్లీషు ఉన్నంతకాలం పేచీలు అలాగే ఉంటాయి అని డాక్టర్ రఘువీర్ ఇక్కడ జరిగిన భారతీయ భాషల మహాసభలో పేర్కొన్నారు.

1965 తర్వాత ఇంగ్లీషును సహ అధికార భాషగాచేసే ఉద్దేశంతో రాజ్యాంగ సవరణ నిమిత్తం ప్రస్తుత పార్లమెంటు సమావేశంలో ఒక బిల్లు ప్రతిపాదిస్తారని దేశీయాంగమంత్రి శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి వెల్లడించినందుకు భారతీయ భాషల మహాసభ నిన్న గట్టి అసమ్మతి ప్రకటించింది.

అధికార భాష విషయంలో ప్రభుత్వం రాజ్యాంగ బద్ధమైన ఆదేశాన్ని అమలు జరుపనందుకు మహాసభ విచారం వెల్లడిస్తూ, ఆదేశాన్ని అమలు జరపాలని, అంతర్రాష్ట్రీయ వ్యవహారాలకు కేంద్రంలో పరిపాలనకు హిందీని ఉపయోగించాలని కోరారు.

సుప్రసిద్ధ మరాఠీ సారస్వతవేత్త ఆచార్య ఆనంద్ కాన్‌కర్ మహాసభకు అధ్యక్షత వహించారు. ప్రసిద్ధ గుజరాతీ రచయిత శ్రీ గులాబ్ దాస్ మహాసభను ప్రారంభించారు.

డాక్టర్ రఘువీర మహాసభలో ప్రసంగిస్తూ మానవుని మేధస్సు వృద్ధిచెందడానికి అతడు తన వ్యవహారాలు అన్నిటిని తన మాతృభాషలో జరుపుకొనే వీలు ఉండాలని చెప్పారు.

భారతీయ భాషలమధ్య పేచీలు ఉన్నంత కాలం ఇంగ్లీషు యీ దేశంలో ఉండిపోతుందని, ఇంగ్లీషు ఉన్నంతకాలం పేచీలు కూడా ఉంటాయని వివరించారు.

అఖిలభారత గోష్ఠి

నిరవధికంగా ఇంగ్లీషును సహ అధికార భాషగా ఉంచాలని పార్లమెంటు కాంగ్రెసు పక్షం నిర్ణయించడంవల్ల ఏర్పడిన సమస్యలను గూర్చి చర్చించే నిమిత్తం సెప్టెంబరు రెండోవారం హైదరాబాద్‌లో అఖిల భారత గోష్ఠి ఒకటి ఏర్పాటు చేస్తారని తెలుస్తున్నది.

సర్వ సేవా సంఘ యాజమాన్యం క్రింద యీ గోష్ఠి ఏర్పాటు చేస్తారు.

1966 నాటికి ఔషదాల్లో సమృద్ధి

ఢిల్లీ, ఆగస్టు 21— ముఖ్యమైన ఔషధాలలో స్వయం సమృద్ధిని 1966 నాటికి సాధించవచ్చుని అధికార ప్రకటన వెలువడింది.

ఔషధాల పరిశ్రమలలో ఉత్పత్తి 1948 లో రు. 10 కోట్ల నుంచి రు. 125 కోట్లకూ, 1961లో రూ. 80 కోట్లకూ పెరిగినది. ముఖ్యమైన మందుల దిగుమతి తగ్గించడమే కాక సింహళం, బర్మా, పాకిస్థాన్, మలయా, థాయ్‌లాండ్, కెన్యా వంటి దేశాలకు ఎగుమతి చేస్తున్నాము. పరిశోధనలలో కూడా చాలా అభివృద్ధిని సాధించాము అని కూడా అధికార ప్రకటనలో పేర్కొన్నారు.

చిత్తూరులో ద్రావిడ మున్నేట్రకజగం ప్రచారం

చిత్తూరు, ఆగస్టు 20—ద్రావిడ అభ్యుదయ సంఘం శ్రీ కె. ఎం. ఎర్రయ్య అధ్వర్యాన రోజూ రెండు మూడు ఎన్నికల ప్రచార సభలు స్వతంత్రపార్టీ అభ్యర్థిని బలపర్చుతూ జరుగుతున్నాయి. ఆగస్టు 23 వరకూ సాయంత్రం వేళలలో వేపమాను వీధిలోనూ, గూలింగ్స్ పేట లోనూ, చిత్తూరు మండి వీధిలోనూ రాధా మాణిక్యం, కుమారి లక్ష్మి బృందంవారి సంగీతం.

ఆంధ్రప్రదేశ్ మైనింగ్ కార్పొరేషన్ లిమిటెడ్.,
హైదరాబాద్

ఆంధ్రప్రదేశ్ మైనింగ్ కార్పొరేషన్ లిమిటెడ్‌లో ఖమ్మం బారిటెస్ ప్రాజెక్టు నందు దిగువ ఉద్యోగములకు దరఖాస్తులు కోరబడుతున్నవి:

హాయిస్టు డ్రయివర్లు: 2 ఖాళీలు

జీతం స్కేలు: రు. 60—3—80 బున్నూ, నెలకు రు. 36/—డియర్‌నెస్ అలవెన్సున్నూ.

అర్హతలు: వైండర్సు ఓవర్ హాలింగులోను, మెయింటెనెన్సులోను అనుభవ పరిజ్ఞానము కలిగి హాయిస్టింగ్, హాలేజి ఇంజన్ల డ్రైవింగులో కనీసము 3 సం.ల అనుభవం కలిగి, చదువుకున్నవారు.

వయస్సు: 21 సం. లు తక్కువ వుండకూడదు.

దీనికి ప్రత్యేక దరఖాస్తు ఫారం లేదు. పిలిచినప్పుడు అభ్యర్థులు తమ స్వంత ఖర్చులతో ఇంటర్వ్యూకు హాజరుకావలెను. అభ్యర్థులు దరఖాస్తులను హైదరాబాద్—4, ఫతేమైదాన్ రోడ్డు, నిజాం సుగర్ ఫ్యాక్టరీ బిల్డింగు, రెండవ అంతస్తు, ఆంధ్రప్రదేశ్ మైనింగ్ కార్పొరేషన్ లిమిటెడ్ మేనేజింగు డైరెక్టరుకు పంపవలెను.

దరఖాస్తులు 1—9—62 వరకు తీసుకొనబడును.

సెక్రెటరీ,
ఆంధ్రప్రదేశ్ మైనింగ్ కార్పొరేషన్ లిమిటెడ్,
హైదరాబాద్.

సంగీత నాటక అకాడమీ బహుమతులు

1962 వ సంవత్సరానికి

ఢిల్లీ, ఆగస్టు 21—నిన్న విజ్ఞాన భవనం వద్ద ఏర్పాటు చేసిన ఒక కార్యక్రమంలో రాష్ట్రపతి డా: సర్వేపల్లి రాధాకృష్ణన్ ఈ సంవత్సరానికి చెందిన "సంగీత నాటక అకాడమీ" బహుమతులను ప్రముఖులైన కళాకారులకు పంచి పెట్టారు.

భరత నాట్యానికిగాను బహుమతి ఇవ్వడానికి ఎన్నిక చేసిన శ్రీమతి ఆర్. ముత్తురత్నాంబాళ్ తప్ప మిగిలిన కళాకారులందరూ ఈ గౌరవాన్ని పొందడానికై స్వయంగా ఇక్కడికి హాజరయ్యారు.

హిందూస్తానీ గాత్ర సంగీతంలో పేరెన్నికగన్న శ్రీ బడే గులాం ఆలీఖాన్ అనారోగ్యంగా ఉండినందున, చక్రాలు అమర్చిన కుర్చీలో వీరిని వేదిక వద్దకు తీసుకొని వచ్చారు.

నిన్న అకాడమీ సభ్యత్వాన్ని పొందిన నూతన వ్యక్తులలో శ్రీ గోపేశ్వర్ బందోపాధ్యాయ (హిందూస్థానీ సంగీతం), సాంబశివం శ్రీ ఆర్. శివన్ (కర్ణాటక సంగీతం—కూర్పు), డా: అన్నాస్వామి భాగవతర్ (హరికథ), శ్రీ ఉదయ శంకర్ (నాట్యం) ఉన్నారు. వీరికి రజత పతకాలూ, శాలువలనూ, యోగ్యతాపత్రాలనూ ఇచ్చారు.

ఈ సంవత్సరం బహుమతులు అందుకొన్నవారి జాబితా ఈ క్రిందివిధంగా ఉంది: శ్రీమతి ఆర్. ముత్తురత్నాంబాళ్ భరతనాట్యం. శ్రీ మోహన్‌రావు కల్యాణపూర్ కర్—కథక్ నాట్యం. శ్రీమతి త్రిపాఠీ మిశ్రా— బెంగాలీ నటీమణి, శ్రీ టి. కె. షణ్ముగం— తమిళ నటుడు. శ్రీ ఇబ్రహీం అల్కాజీ— ఆంగ్ల, హిందీ నాటక దర్శకుడు. శ్రీ రవిశంకర్—సితార వాద్యం. శ్రీ బడేగులాం అలీఖాన్—హిందూస్థానీ గాత్రం. శ్రీ టి. సుబ్రహ్మణ్య పిళ్ళై—నాగస్వరం. శ్రీమతి డి. కె. పట్టమ్మాళ్— కర్ణాటక సంగీతం (గాత్రం). శ్రీ టి. ఎస్. విశ్వనాథం తమిళనాటక రచయిత.

నాట్యంలో ప్రముఖులుగా గుర్తింపబడినవారికి ఇచ్చిన బహుమతులలో ఒక బంగారు పతకం, పట్టు అంచులతో కూడిన అంగవస్త్రం, యోగ్యతాపత్రం ఉన్నాయి.

నటునికీ, దర్శకునికీ ఇచ్చిన బహుమతులలో బంగారు పుష్పంతో కూడిన రజత పతకం, అంగవస్త్రం, యోగ్యతా పత్రం ఉన్నాయి.

తమిళ నాటక రచయిత శ్రీ విశ్వనాథానికి రూ. 3000లతో కూడిన ఒకచెక్కును ఇచ్చారు.

బహుమతులు పొందిన కళాకారులను అభినందిస్తూ రాష్ట్రపతి డా: రాధాకృష్ణన్, కళాకారులు ప్రాత క్రొత్తల మేలు కలయికను సాధించవలసిన అవసరాన్ని గురించి నొక్కి చెప్పారు.

అకాడమీ అధ్యక్షుడైన మైసూర్ మహారాజా ప్రసంగిస్తూ, భారత సంగీత శాస్త్రానికి సంబంధించిన సాంకేతిక పదజాలాన్ని, గ్రంథాలను సంకలనం చేసే కార్యక్రమం చాలా చురుకుగా కొనసాగుతున్నదనీ, ఈ సంవత్సరంలోనే ఈ కార్యక్రమం మొదటి దశకు సంబంధించిన మొదటి సంపుటాన్ని వెలువరించవచ్చునని అన్నారు.

పనువిగుళ్ల బాధ మరియు దంతక్షయముల
నివారణగురించి
ఆశ్చర్యకరమైన వార్తలు
అయాచితమైన ప్రశంసా జాబులు ఫోర్‌హాన్స్ యొక్క
అమోఘ విలువను ఋజువుపరచు చున్నవి
"ఇప్పుడు నా వయస్సు 55 ఏళ్లు"
నా పళ్ళన్నియు కదలక గట్టిగా నున్నగా వున్నవి. కాని 1943 లో—పైన మరియు క్రింద గల—ముని పళ్ళున్నూ, కోరలున్నూ, కదలుచూ గట్టిగా లేకయుండెను. అవి పోవలసినవే అని నేను తలంచితిని. 1943 లో ఒక వారు ఫోర్‌హాన్స్ ఔషధ యోగమును గురించి చదివితిని. నేను దానిని వాడ నారంభించితిని. ఫోర్‌హాన్స్ నా పళ్ళను రక్షించి వాటిని కదలకుండా గట్టిగా వుంచినది, అని ఇప్పుడు నేను ఆమితానందముగా చెప్పుచున్నాను."
"నేను సర్వదా ఫోర్‌హాన్స్ ఔషధ యోగమును నిర్ణయించితిని"
నా వద్దకువచ్చే రోగులకు తమ పళ్లే బాధలుగాని లేక పనువిగుళ్ల బాధలుగాని తెలిపినప్పుడల్లా ఈ ఔషధ నిర్ణయమునకు వారు సర్వదా నాకు కృతజ్ఞులై యున్నారు. బాల రోగులకు సహితం ఫోర్‌హాన్స్ వాడమని నేను ప్రోత్సహించితిని. నా ఔషధాలయమునకు వచ్చే అనేక మంది తమ పిల్లలకు ఫోర్‌హాన్స్ వాడుచున్నారు."
"నాకు అనుభవనీయంగా అపారమైన ఉపశమనం లభించింది"
ఫోర్‌హాన్స్ టూత్‌పేస్టు వాడుటవల్లనే, ఫోర్‌హాన్స్ పను విగుళ్లకు మహోపకారి అని ఇంతకు ముందు మా తండ్రి చెప్పగా విని యుంటిని. తదనుగుణ్యంగా, నాకు పనువిగుళ్ల బాధ ప్రారంభించగానే మా తండ్రి సలహాను జ్ఞప్తికి తెచ్చుకొని ఫోర్‌హాన్స్ వాడ నిశ్చయించుకొంటిని. అప్పటి నుండి నేను ఫోర్‌హాన్స్ వాడుచున్నాను."
ఫోర్‌హాన్స్
దంత వైద్యునిచేత తయారుచేయబడిన టూత్ పేస్టు



GEOFFREY MANNERS & CO. LTD.

రూపవాణి

ఫిల్ము నిర్మాణంలో పాశ్చాత్యుల ముందంజ

—నటుడు శేఖర్ వివరణ

నటుడు, నిర్మాత అయిన శేఖర్ యూరోపును, కైరోను, బీరూట్ (లెబనాన్‌రాజధాని)లను సందర్శించి తిరిగి వచ్చిన పిదప నేను చిత్ర నిర్మాణవిధానాలలో ప్రాశ్చాత్య దేశాలు మనకంటె అనేక రెట్లు ముందంజ వేసి వున్నవనీ, మనం పాత యంత్రపరికరాలను పాత విధానాలను వదలి క్రొత్త మెళుకువలను ప్రాకులాడుతున్నామనీ వివరించారు. ఈ విషయంలో త్వరలోనే గట్టిగా కృషి జరగడం అవసరమని ఆయనవొక్కి వక్కాణించారు.

లండన్‌లో శేఖర్ ఒక బ్రిటిష్ నిర్మాతను రతాపేర్‌సింగ్ అనే సాంకేతిక నిపుణుని కలుసుకొన్నారు. వారు 'ది లాంగ్ డ్యూయెట్'అనే పేరుతో ఒక చిత్రాన్ని ఇండియాలో నిర్మించడానికి సంకల్పించారు. సుల్తానా డాకూ అనే జానపద గాథను వీరు చిత్రీకరిస్తారు. ఈ సంకల్పం కార్య రూపం ధరిస్తే శేఖర్ ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌గా వుంటారు.

లండన్‌లో వుండగా శేఖర్ తన సూటు కేసు తాళపు చెవుల గుత్తిని పారవేసుకొన్నారు. రెండు రోజుల పాటు ఒక్కజతతోనే ఉన్నాను.అతను స్వయంగా ఉతుక్కుని ఎలెక్ట్రిక్‌డిసం వేడిమికి ఆరబెట్టి కట్టుకున్నాను.ఒక స్నేహితుని సలహామీద కస్టమ్స్ ఆఫీసులో వుండే తాళపు చెవుల గుత్తులను చూసి, సూట్‌కేసును తెరుచుకోగలిగాను"అన్నారు ఆయన నవ్వుతూ.

కయిరోలో వుండగా శేఖర్ కేంద్రమంత్రి శ్రీ మనుభాయ్‌షాను కలుసుకొన్నారు. ఆయనతో 'లాంగ్‌డ్యూయెట్'చిత్రనిర్మాణాన్ని గురించి ప్రస్తావించగా అటువంటి చిత్రాలను విదేశాలలో విడుదల చేసినప్పుడు డబ్బు రూపాయల రూపములో గాక విదేశమారక ద్రవ్యంరూపంలోనే అందేటట్లు చూడాలి సుమా' అని మంత్రి తను హెచ్చరించారని కూడా శేఖర్ అన్నారు.

సునీల్ చిత్రం 'ముఝె జీనే దో'

సునీల్ దత్ తొలి హిందీ చిత్రం 'ముఝె జీనే దో' తాలూకు తుది లొకేషన్ దృశ్యాల షూటింగ్ చంబల్ నదీలోయలో సెప్టెంబరు రెండోవారం పూర్తి అవుతాయి. ఆ లొకేషన్‌దృశ్యాలలో వహిదా రహిమాన్, రాజేంద్రనాథ్, జోహర్, సిద్ధూలు పాల్గొంటారు.

సునీల్ పతిమణి నర్గీస్ కూడా షూటింగ్ చూడ్డానికి వెడుతుంది. అజంతా ఆర్ట్సు ప్రొడక్షన్సు బ్యానర్ క్రింద తయారవుతున్న ఈ చిత్రం కథ బందిపోటు దొంగల మామూలు జీవితాలకు అలవాటు పడడం ఇతివృత్తంగాగలది. వినోబాజీ శాంతి యాత్ర 'ఇన్‌స్పయిర్' చేసిన కథ యిది.

గుమ్నాంలో నిరూపరాయ్

పౌరాణిక కథానాయిక పాత్రలకు, గృహిణి భూమికలకు పెట్టింది పేరు అనిపించుకొన నిరూపరాయ్ యిప్పుడు బి. ఆర్. చోప్రా చిత్రం'గుమ్నామ్'లో వ్యాంప్‌ను పోలిన పాత్రను ధరిస్తున్నది.

సునీల్‌దత్తు, మాలాసిన్హాలు ఈ చిత్రంలో నాయికానాయకులు.

ఈ చిత్రానికి రవి సంగీత దర్శకుడు.

సునీల్ కొత్తచిత్రం

భారతీయ సైనికుల ధైర్యసాహసపరాక్రమాలను నిరూపించే ఇతి వృత్తంగల కథను నిర్మాతగా మారిన నటుడు సునీల్‌దత్ స్వయంగా వ్రాశారు.

ఈచిత్రాన్ని ఆయన సినిమాస్కోప్‌లో రంగులలో తయారు చేస్తారు.

కేంద్ర ప్రభుత్వం అనుమతి పొందిన పిదప భారతీయ సైన్యం సహకారంతో ఈ చిత్రాన్ని సంవత్సరాంతంలోపుగా పూర్తి చెయ్యాలని ఆయన సంకల్పించు కొన్నారు.

ఫిలిం ఫైనాన్సు కార్పొరేషన్‌కు శ్రీ ఎస్. డి. మిహరోత్రా స్థానే శ్రీ బి. జి. కోటక్ అధ్యక్షుగా ఎన్నికైనారు. ఈయన మాజీ పౌరసరఫరాల వ్యవసాయమంత్రి, ప్రముఖ వ్యాపారస్తుడూను.

అబ్దుల్లా దివానా

ఆషీక్ చిత్ర నిర్మాతలు ఈసారి అరేబియన్ నైట్సులోని ఒక కథ ఆధారంగా అబ్దుల్లా దివానా అనే చిత్రాన్ని హిందీలో—అందులో రంగులలో నిర్మించ నున్నారు. దక్షిణాదిన రచయితగా, నిర్మాతగా, దర్శకుడుగా పేరు పొందిన శ్రీధర్ ఈ చిత్రాన్ని డైరెక్టు చేస్తారు.

రాజకపూర్, వందాలు ప్రధాన భూమికలు నిర్వహిస్తారు. కథ, మాటలు స్క్రిప్టుకూడా విశ్వమిత్ర ఆదిల్. పాటలు హస్రత్‌జైపూరీ వ్రాస్తారు. శంకర్, జైకిషన్‌లు సంగీతం సమకూరుస్తారు. రాజకపూర్ యూరప్‌నుంచి తిరిగి రాగానే షూటింగ్ ప్రారంభమవుతుంది.

వేములవాడ భీమకవి

కృష్ణకుమారి, జి. వరలక్ష్మి, రాజనాల, కాంతారావు, రమణారెడ్డి, పెరుమాళ్ళు మున్నగువారితో శ్రీ జగదాంబా ప్రొడక్షన్స్‌వారు వేములవాడ భీమకవి చిత్రం నిర్మిస్తున్నారు. శ్రీ సముద్రాల రాఘవాచార్య మాటలు, పాటలు వ్రాశారు. శ్రీ అన్నయ్య ఛాయాగ్రహణం, శ్రీ దక్షిణామూర్తి సంగీతం నిర్వహిస్తున్నారు. శ్రీ హెచ్. కృష్ణమూర్తి దర్శకుడు.

"లాలీగోర్డ్" అన్న శ్రీ ఆర్. కె. నారాయణ్ కథ పోర్టోరికో మోషన్ పిక్చర్స్ కోఆపరేటివ్ సంస్థ చిత్రంగా తయారుచేస్తున్నది. ఈ చిత్రం షూటింగు చూడడానికి పోర్టోరికన్ ప్రభుత్వం శ్రీ నారాయణన్‌ను ఆహ్వానించింది.



'మాసూం' చిత్రంలో ఒక సన్నివేశం

హాలీవుడ్ కాలింగ్

19 వ శతాబ్దంలో 'ఫాంటసీలు'రచించి అసాధారణ ప్రజ్ఞ ప్రదర్శించిన జూలెస్ వెర్నె కథలు ఈనాడుకూడా ప్రపంచంలోని అన్ని దేశాల ప్రజలను విపరీతంగా ఆకర్షిస్తున్నాయి.

"ట్వెంటీ థౌజండ్ లీగ్స్ అండర్ ది సీ" "ఎరౌండ్ ది వరల్డ్ ఇన్ ఎయిటీ డేస్" కథలు రంగులలోవెలసిన చిత్రాలుగారూపొందించబడినవి. అవి అపూర్వ విజయం పొందాయి.

ఇప్పుడు వెర్నె రచన "ఫైవ్ వీక్స్ ఇన్ ఏ బెలూన్"చిత్రంగా తయారవుతూంది. త్వరలోనే "మిస్టీరియస్ ఐలెండ్" అన్న కథచిత్రంగా తయారు కాబోతూ వుంది.

ఈ చిత్రం యిప్పుడు తాంత్రిక ఛాయాగ్రహణాన్ని మించిన 'సూపర్ డైనమేషన్'లో తయారు కాబోతూ వుంది.

"మిస్టీరియస్ ఐలెండ్"ప్రపంచ భూగోళంలో ఎక్కడాలేదు. ఈ చిత్రం నిర్మించడంలో నిర్మాత పెక్కు దేశాలలోని లోకేషన్‌లను ఉపయోగించు కొన్నాడు. స్పానిష్‌కోస్తాలోని ఎస్ ఆగారాలో కొన్ని దృశ్యాలు తీయ బడ్డాయి.

స్పెయిన్ మధ్య భాగంలోని మంజారినెవద్ద కొన్ని దృశ్యాలు చిత్రీకరించబడ్డాయి. ఇటాలియన్ ట్రయహినియెన్ సముద్రం కోస్తాలోను మాడ్రిడ్‌కు సుమారు 50 మైళ్ల దూరంలోని బుకాడెల్ అల్లాలోను కొన్ని దృశ్యాలు తీయబడ్డాయి. సిసిలీలోని ఎట్నా అగ్నిపర్వతం కూడా చిత్రీకరించబడింది.

ప్రధాన దృశ్యాలను షూట్ చెయ్యడానికి నిర్మాత చార్లెస్ స్కీనర్ తన బృందాన్నివెస్టిండీస్‌కు పంపాడు.

వెర్నె సృజించిన అద్భుతపాత్ర కెప్టెన్‌నెమో విస్టిరియస్ ఐలెండ్ చిత్రాలలో తిరిగి ప్రవేశపెట్టబడినాడు. కెప్టెన్ నెమో 'నాటిలస్' అనే జలాంతర్గామిలో అనేక సాహస యాత్రలు చేశాడు.

ఈ చిత్రంలో మైకేల్ క్రెయిగ్, మైకేల్ కాలెన్, గేరీ, మెర్రిల్, జోన్‌గ్రీన్‌వుడ్, హెర్బర్ట్ లామ్, బెత్‌రోగన్‌లు పాల్గొంటున్నారు.

"ఆశాజీవులు" చిత్రంలో రమణమూర్తి, గిరిజ

'నవరోన్ ఫిరంగులు' చిత్రంలో ఒక సన్నివేశం

చిత్రసమీక్ష :

గన్స్ ఆఫ్ నవరోన్

కొలంబియా పిక్చర్స్‌వారి "గన్స్ ఆఫ్ నవరోన్" ఇంగ్లీషు చిత్రం విజయవాడ లీలామహల్‌లో ఆగస్టు 15 వ తేదీ ఉదయం పత్రికాప్రతినిధులకు ప్రదర్శించబడింది.

అలెస్టెయిర్ మెక్లిన్ నవల ఆధారంగా సినిమాస్కోప్‌లో తయారైన ఈ వర్ణచిత్రాన్ని జె. లీ. థాంప్సన్ డైరెక్టు చేశాడు.

ద్వితీయ ప్రపంచ సంగ్రామకాలంలో గ్రీస్, టర్కీలమధ్య గల ఒకచిన్నదీవి నవరున్‌లో జర్మన్ల ఫిరంగులనమర్చి బ్రిటిష్ యుద్ధనౌకల ప్రయాణానికి అవరోధం కలిగించకుండా ఆఫిరంగులను ధ్వంసంచెయ్యడంకోసం బయలుదేరిన ఆరుగురు ధైర్య సాహసవంతులైన కమాండోల కథ యిది.

ఈ ఆరుగురు ఉద్యోగులు చూపిన సాహసచర్యలు ఒళ్ళు జలదరింప జేస్తాయి. ఆదినుంచి అంత్యంవరకు చిత్రం ఉద్రిక్తంగాకొనసాగుతుంది. యుద్ధవాతావరణం అడుగడుగున స్ఫురిస్తుంది.

ఇంత ఉద్రేకపూరితమైన చిత్రంలోనూ కించిత్తు ప్రణయంకూడా వుంది. గ్రిగరీపెక్, గియాస్కాలాలమధ్య, ఆంథోనీక్విన్, ఇరాన్‌పాపస్ మధ్య సాగిన ఈప్రణయ దృశ్యాలు చిత్రంలో మనం చూసేది కొంతసేపే అయినప్పటికీ యుద్ధదృశ్యాల ఆలోకనతో బరువైన హృదయాన్ని తేలికపరుస్తాయి.

గ్రిగరీ పెక్, డేవిడ్ నివెన్, ఆంథోనీ క్విన్‌లు నువ్వా నేనా అని పోటీపడి నటించారా అనిపిస్తుంది.

యుద్ధంపట్ల డేవిడ్ నివెన్ విముఖత ప్రదర్శించినప్పటికీ ఆతర్వాత నవరోన్ ఫిరంగులను నాశనంచెయ్యడంలో చూపిన తెగువ, పౌరుష్యం, సాహసం మన హృదయాలను స్పందింపజేస్తాయి.

డిమిట్రి థాంకిన్ సమకూర్చిన సంగీతం మృదువుగా, మనోహరంగా వుంది.

సాంకేతిక విలువలు అత్యున్నతస్థాయిలో వున్నాయి. అందరు తప్పక చూసి తీరవలసిన అసాధారణ చిత్రం యిది.

—రాధాకృష్ణ

విజయవాడ బాలల చలనచిత్రోత్సవ సంఘం

మంత్రి శ్రీ గోపాలరెడ్డికి మెమోరాండం

విజయవాడ, ఆగస్టు 20

భారతప్రభుత్వ సమాచార బ్రాడ్‌కాస్టింగ్ శాఖామంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డి ఆకాశవాణి విజయవాడ కేంద్రం వివిధభారతి కార్యక్రమ ప్రారంభోత్సవం సందర్భంగా వచ్చినప్పుడు 19 వ తేదీని విజయవాడలోని బాలల చలనచిత్రోత్సవసంఘం (చిల్డ్రన్స్ ఫిలిం ఫెస్టివల్ ఆర్గనైజింగు కమిటీ) ఒక మెమోరాండం సమర్పిస్తూ పిల్లల చిత్రాల ప్రదర్శనకు 12, 25, 35 నయాపైసల ప్రవేశరుసుము వసూలు చేస్తున్నామని, రాబడికంటే ఖర్చులు హెచ్చుగా వున్నందున ఈ ప్రవేశ రుసుములపై వినోదపు పన్ను మినహాయించవలసిందని కోరింది.

మద్రాసు రాష్ట్రంలో వలెనే హైదరాబాద్ ఫిలింస్ డివిజన్ మేనేజరుకు ధార్మికి ఝుంకార్, హిమాయాన్, ఇతర డాక్యుమెంటరీ చిత్రాలు పిల్లలకు ప్రదర్శించడానికి ఉచితంగా సప్లయి చేయించ వలసిందిగా ఆదేశించవలసిందని, పిల్లల చిత్రాలు తెలుగులో డబ్ చేయించవలసిందని, చిల్డ్రన్స్ ఫిలిం సొసైటీ వారిచిత్రాలు విజయవాడలో ఆదివారం మాత్రమే తాము ప్రదర్శించడానికి వీలుంటుంది కనుక అలా ఒక్క ప్రదర్శనకు మాత్రమే కాపీలు సప్లయి చేసేటట్లు డిస్ట్రిబ్యూటర్లకు ఆదేశించవలసిందని ఈ మెమోరాండం కోరింది.

ఇంటర్నేషనల్ ఫిలిం సొసైటీ మెమోరాండం

విజయవాడలోని ఇంటర్నేషనల్ ఫిలిం సొసైటీ అధ్యక్షులు శ్రీ కె. నరసయ్య ఒక మెమోరాండం అందజేస్తూ జాతీయ, అంతర్జాతీయ ఫిలిం ప్రదర్శనోత్సవాలలో బహుకృతులందిన చిత్రాలభోగట్టాను సొసైటీకి అందజేస్తు వుండవలసిందిగా తమ శాఖకు ఆదేశించవలసిందని, 1963 లో కేంద్రప్రభుత్వం జరుపదలచిన ఫిలిం ప్రదర్శనోత్సవ కేంద్రాలలో హైదరాబాద్, విజయవాడలను కూడా చేర్చవలసిందని కోరారు.

అవార్డులు పొందిన చిత్రాల ప్రదర్శన విషయంలో సొసైటీ ఎదుర్కొంటున్న చిక్కులను వివరించారు కూడా.

అనాకారి బిడ్డకై అన్వేషణ

లక్ష పౌనులు ఖర్చుపెట్టి మేర్ హెన్రీ అనే కెమోరావూన్ నిర్మాత నిర్మించ దలచిన "ఫోర్స్" అనే చిత్రానికి ప్రపంచం అంతటిలోనూ అనాకారి అయిన 18 మాసాలబిడ్డ కావాలట. దానికోసం నిర్మాత ప్రపంచ విస్తృతంగా అన్వేషిస్తున్నాడు. సరియైన బిడ్డ దొరికితే 4000 పౌనులు యిస్తాడట. అయితే ఏ తలిదండ్రులు తమ బిడ్డను'అనాకారి' అని చెప్పడానికి ముందుకు వస్తారు?

చాప్లిన్‌కు డాక్టరేటు

ప్రసిద్ధ హాస్యనటుడు ఛార్లెస్‌స్పెన్సర్ చాప్లిన్‌కు ఆక్స్‌ఫర్డ్‌లోని సెయింట్ జాన్స్ కళాశాల యిటీవల ప్రొఫెసర్ లాండ్, యెహూదీ మెనుహిన్ లతోపాటు డాక్టర్ గౌరవ బిరుదమిచ్చి సన్మానించింది.

తన కుమారుడు సిడ్నీతో కలిసి కొత్త హాస్య చిత్రం తయారు చేస్తానని చాప్లిన్ ప్రకటించారు. తన ఆత్మకథకూడా పూర్తిచేశానని ఈ సంవత్సరాంతానికి అది ప్రచురణ కావచ్చునని కూడా ఆయన అన్నారు.

ముల్జిమ్

ప్రొడ్యూసర్ డైరెక్టర్ ఎస్. ఎం. అబ్బాస్ 'ముల్జిమ్' హిందీచిత్రం అవుట్‌డోర్ దృశ్యాల చిత్రీకరణకు బదరీనాథ్ వెళ్ళారు తన బృందంతో. ప్రదీప్‌కుమార్, షకీలా, జానీవాకర్ హస్సైన్ మున్నగువారు నటిస్తున్న చిత్రమిది.

మొరాదాబాద్ విద్యార్థుల ప్రదర్శన

21 మంది అరెస్టు

హైదరాబాద్, ఆగస్టు 22—నిన్న ఇక్కడ రైల్వే స్టేషన్‌వద్ద జరిగిన సంఘటనం విషయమై పోలీసులు మొత్తం 21 మంది విద్యార్థులను అరెస్టు చేశారు.

మొరాదాబాద్, అంహెూరా, చాందౌసి ప్రాంతాలలో రెండు నెలలవరకు 144 వ సెక్షన్ అమలుజరుపుతూ ఉత్తరువులు చేశారు ఈ ప్రాంతాలలోని కళాశాలలను మూసివేయు ఎలనివదిగా జిల్లా మాజిస్ట్రేటు ఉత్తరువు జారీ శారు

(క్రితంలో 15 మంది విద్యార్థులు టికెట్లు లేకుండా రైలులో ప్రయాణం చేసినందుకు గాను వారిని అరెస్టు చేయగా, దానికి తమ నిరసన తెలియజేస్తూ విద్యార్థులు నిన్న ఇక్కడి రైలు స్టేషన్‌వద్ద ప్రదర్శనం ప్రారంభించారు. ఈ ప్రదర్శనను చెదరగొట్టే నిమిత్తం పోలీసులు తమ తుపాకులను గాలిలోనికి కాల్చవలసి వచ్చింది

సంగ్రహ ప్రకటనలు

అమ్మకము

మంచి కండిషన్‌లోవున్న రాయల్ ఎన్‌ఫీల్డు 1.5 సి. సి. ఎన్‌సైను మోడలు (4,000 మైళ్ళు తిరిగినవి) రెండు మోటారు సైకిళ్లు అమ్మబడును. ఫోన్: 1156.
ది మోడరన్ టైప్ ఇన్‌స్టిట్యూట్, రామగోపాల్ వీధి, విజయవాడ—1.

కావలెను

ఫ్రాంక్ (మోడల్ కొత్తది కాని లేదా కొంత కాలము ఉపయోగించినది కాని పరిశుభ్రమైన కండిషన్‌లో వున్నటువంటి క్రౌన్‌ఫోలియో సైజు ప్రెస్ కావలెను.
వివరములకు: కస్తూరు పాత్మశ్రీ, రాజమండ్రి—1.

టెండరు

ఒకసారి వాడిన పంచదార గోనె సంచులు ("ఏ"ట్వీల్స్) 1,38,732 కొనుటకు సీల్డు టెండర్లు ప్యారీ అండ్ కంపెనీ లిమిటెడ్ విశాఖపట్టణం వారికి 31—8—1962 తేదీలోగా చేరవలెను.

టెండర్లు పూర్తి మొత్తం బస్తాలకు కొనుటకు టెండర్లు పంపించవచ్చును. కాని 50,000 బస్తాలకు తక్కువ టెండర్లు అంగీకరించబడవు.

టెండర్లు 100 బస్తాల చొప్పున రేటు తెలియపరుస్తారు. 1000—0—0 లు ధరావత్తు నిమిత్తం విశాఖపట్టణం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మీద, ప్యారీ అండ్ కంపెనీ లిమిటెడ్ విశాఖపట్టణం వారిపేర డ్రాఫ్టుతో పంపవలెను.

ఖాయమైన టెండరుదారు, ఖాయమైన 48 గంటలలోగా పూర్తి ఖరీదు చెల్లించి, సదరు గోనె సంచులు 7 రోజులలోగా మా గోడవునుల వద్ద డెలివరి తీసుకొనవలెను. కట్టిన ధరావతు సొమ్ము ఆటుపైని ఇవ్వబడును.

ఖాయమైన టెండరుదారు పూర్తి సొమ్ము చెల్లించునపుడు అదనముగ 3 శాతం సేల్సు టాక్సు కూడా చెల్లించి, సదరు సంచులు డెలివరీ తీసుకొనవలెను.

పై విధముగా సొమ్ము చెల్లించి, నిర్ణీతకాలములోగా సంచులు డెలివరి తీసుకొనని యెడల, లేక 10-9-1962 తేదీలోగా ఖాయమైన టెండరుదారు తన టెండరు ఉపసంహరించుకొనిన ఎడల ధరావతు సొమ్ము "ఫర్‌ఫీట్" చేయబడును. సొమ్ము ఎంతమాత్రము వాపసు ఇవ్వబడదు.

గోనెసంచుల కండిషను గురించి ఏ విధమైన కంప్లైంటు అంగీకరించబడదు.

ఏ విధమైన కారణము చూపకయే కంపెనీ వారు టెండర్లు అంగీకరించుటకు లేక అంగీకరించక పోవుటయొక్క హక్కు కలిగియున్నారు.

ప్యారీ అండ్ కంపెనీ లిమిటెడ్,
విశాఖపట్టణం.

ఏజెంట్లు కావలెను

ఆకర్షణీయమైన డిజైనులతో మా ఆఫ్‌సెట్ క్యాలండర్లకు ఆర్డర్లు బుక్ చేయుటకు ఏజంట్లు కావలెను. మంచి కమీషను. వివరాలకు వ్రాయండి:
AJANTA ART CALENDAR MFG. CO
Post Box No. 255, MADRAS-1

నోటీసు

ఆమదాలవలస సహకార పంచదార ఫ్యాక్టరీ, ఆమదాలవలస.

ఆమదాలవలస సహకార పంచదార ఫ్యాక్టరీకి గాను 1962 నవంబరు నెల నుండి 1963 ఏప్రిల్ నెలాఖరువరకు సుమారు 1,20,000 టన్నుల నుండి, 1,50,000 టన్నుల చెరకును రోజునకు 1000 టన్నుల ప్రకారం రైతుల పొలములనుండి తోలవలసియున్నది.

లారీ సొంతదారులు తమ రేట్లను ఒకటన్నుకు ఒక మైలుకు యీ క్రింద కనపర్చిన వివరముల ప్రకారం సెప్టెంబరు 15వ తేదీలోపల పంపగోరడమైనది.

1. 5 మైళ్లకు పైన 10 మైళ్ల వరకు.
2. 10 మైళ్లకు పైన 15 మైళ్ల వరకు.
3. 15 మైళ్లకు పైన 20 మైళ్ల వరకు.
4. 20 మైళ్లకు పైన.

కేన్ డెవలప్‌మెంటు ఆఫీసరు.

ఉబ్బసం మందు

రిజిష్టర్డు చిత్రకూట కొండ మూలిక 14—9—62 పూర్ణిమనాడు పాల పాయసం (క్షీరం)తో తీసికుంటే ఉబ్బసం, రొమ్ముపడిశం, దగ్గు, ఊపిరాడక పోవటం మొదలైనవి నివారణమగును. జాబులు ఇంగ్లీషులో వ్రాయండి.
Manager, Shri Mahatma Naga Baba, Ayurvedashram P.O. Chitrakot, U.P.

రేడియో

(శనివారం, ఆగస్టు 25)
తెలుగులో వార్తలు :
ఉదయం 7; మధ్యాహ్నం 1-50
సాయంత్రం 7 గం
ఆంగ్లములో వార్తలు :
ఉదయం 8; మధ్యాహ్నం 1-30;
సాయంత్రం 9 గం.

హైదరాబాద్ (ఎ)

405.4 మీటర్లలో ఉదయం సుప్రభాత్, 6—35 భక్తి రంజని (విజయవాడనుండి రిలే), 6—55 కార్యక్రమ వివరణ, 7—00 తె. వా 7—15 సంగీత శిక్షణ (విజయవాడనుండి రిలే), 8—00 ఆం వా 8—15 హిం వా. 8—30 బృందగానం మధ్యాహ్నం 11—40 ఉన్నత పాఠశాలలకు, 12—10 మాధ్యమిక పాఠశాలలకు (ఉర్దూ), 12—30 కార్మికుల కార్యక్రమం, 1—00 వనితావాణి (విజయవాడ నుండి రిలే), 1—30 విశ్వవిద్యాలయాలకు, 1—50 తె. వా. 2—10 ఉ. వా. 3—30 బాలానందము పిల్లల కార్యక్రమం, 4—00 ప్రసార సమాప్తి. సాయంత్రం: 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాం. వా. 6—15 సవరస్ ఉర్దూలో కార్యక్రమం, 7—00 తె. వా. 7—15 సంస్కృత కవి పరిచయ: వాల్మీకికా బాహ్యప్రకృతి దృష్టి ప్రసంగం (హిందీ), 7-30 ప్రసంగం (విజయవాడ నుండి రిలే), 8—00 ప్రసంగం, (ఉర్దూ), 8—10 విరామ సంగీతం, 8—40 విరామ సంగీతం, 8—45 చెప్పుకోతగ్గ వార్తలు వార్తా సమీక్ష, 9—00 ఆం. వా. 9—15 ఉ. వా. 9—30 అఖిల భారత సంగీత కార్యక్రమం, (ఢిల్లీనుండి రిలే), 11—00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్ (బి)

60.12 మీటర్లలో మధ్యాహ్నం: 12—10 కె. రాజ్యలక్ష్మి, 2—00 వాతావరణ సూచన. సాయంత్రం: 6—15 గ్రామస్థుల కార్యక్రమం, 7—00 తె. వా. 7—15 గ్రామస్థుల కార్యక్రమం, 8—00 రాగాలాపన: మోహన, 9—15 నాటిక (విజయవాడనుండి రిలే), 11—00 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

విజయవాడ :

357.1 మీటర్లలో ఉదయం: 6—30 శుభోదయం, 6—35 భక్తిరంజని: సంప్రదాయ కీర్తనలు వి. శ్రీనివాసన్, బృందము, 6—55 ప్రసార తరంగిణి, 7—00 తె. వా. 7—15 సంగీత శిక్షణ, 7—30 బలిజేపల్లి రామకృష్ణశాస్త్రి, 8—00 ఆం. వా. 8—15 హిం. వా. మధ్యాహ్నం: 11—30 శాస్త్రగానం, 11—40 ఉన్నత పాఠశాలలకు (హైదరాబాద్ నుండి రిలే), 12—10 నాదస్వరం, 12—30 కార్మికుల కార్యక్రమం (హైదరాబాద్‌నుండి రిలే), 1—00 వనితావాణి స్త్రీల కార్యక్రమం, 1—30 విశ్వవిద్యాలయాలకు (హైదరాబాద్ నుండి రిలే), 1—50 తె. వా. 2—00 బొమ్మరిల్లు పిల్లల కార్యక్రమం, 3—00 వాతావరణ సూచన. సాయంత్రం: 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాం. వా. 6—15 గ్రామస్థుల కార్యక్రమం, 7—00 తె. వా. 7—15 గ్రామస్థుల కార్యక్రమం, 7—30 పుస్తక సమీక్ష నాగెళ్ల గురుప్రసాదరావు, 7—45 ఛక్కన నాటిక (హిందీ), రచన: వి. నాగేశ్వర్, 8—00 బలిజేపల్లి రామకృష్ణశాస్త్రి, 8—40 విరామ సంగీతం, 9—00 ఆం. వా. 9—15 సుందరి సుబ్బారావు నాటిక రచన: తిలక్, 9—30 అఖిలభారత సంగీత కార్యక్రమం, ఎ. కానన్ (ఢిల్లీనుండి రిలే), 11—00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మద్రాసు (ఎ)

416.7 మీటర్లలో: ఉదయం: 6—45 మంగళగానం, 7—00 వాద్య గోష్ఠి, 7—30 ఎస్. ఎస్. బాలసుబ్రహ్మణ్యశర్మ, 8—00 మధుర గీతం, మధ్యాహ్నం: 1—00 కదంబం, 1—30 గాన మంజరి, 1—40 హిం. వా. వాతావరణ సూచన. 1—50 గీత మంజరి, 2—10 వీణావాద్యం: నిలయవిద్వాంసులు, 2—30 పి. ఆర్. లక్ష్మీనారాయణరావు, సాయంత్రం: 5—30 ఎస్. అన్నపూర్ణ, 7—30 ఎస్. లలిత, 8—00 జానకీ కృష్ణస్వామి: వీణ, 8—40 వాద్య సంగీతం, 8—45 వాద్యగోష్ఠి, 9—00 చంద్రశేఖరన్: వయొలిన్, 9—30 అఖిల భారత సంగీత కార్యక్రమం, ఎ. కానన్ (ఢిల్లీనుండి రిలే), 11—00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మద్రాసు (బి)

211.3 మీటర్లలో ఉదయం: 7—00 తె. వా, 7—15 సుప్రభాతం సంస్కృత కార్యక్రమం, 8—00 ఆం.వా. మధ్యాహ్నం: 1—30 ఆం. వా. 1—40 గీత మంజరి, 1—50 తె. వా. 2—00 మధుర గీతం, సాయంత్రం: పాశ్చాత్య సంగీతం, 5—50 స్థానిక ప్రకటనలు, వాణిజ్య వార్తలు (ఆంగ్లం), 6—00 ఆం.వా. 6—20 పి. విశ్వనాథరావు: వేణువు, 7—00 తె. వా. 7—15 సంగీత మాల, 8—30 కె. యస్. వెంకటరామన్, 9—00 ఆం. వా. 9—25 వాద్య సంగీతం, 9—30 పాశ్చాత్య సంగీతం, 11—00 ప్రసార సమాప్తి.

మద్రాసు (సి)

193.5 మీటర్లలో: వివిధభారతి (రిలే).

అంతర్జాతీయ రచయితల సమావేశం

ఎడిన్‌బర్గ్, ఆగస్టు 21— కళాకారుల దినోత్సవం సందర్భంలో ఎడిన్‌బర్గ్‌లో ఏర్పాటు చేసిన అంతర్జాతీయ రచయితల సమావేశం నిన్న ఇక్కడ ప్రారంభమయింది. ఇందులో 20 దేశాలకు చెందిన రచయితలు పాల్గొంటున్నారు. ఇందులో భారత, సింహళ దేశాల రచయితలుకూడా ఉన్నారు. ఆస్ట్రియా, ఆస్ట్రేలియా, క్యూబా, ఈజిప్టు, గ్రీసు, హాలెండ్, ఇజ్రేల్, ఇటలీ, అమెరికా, యుగోస్లావియా తదితర దేశాల ప్రతినిధులు కూడా ఇందులో పాల్గొంటున్నారు.

అధికారపక్షం పెరుగుతూపోతే నియంతృత్వం ప్రబలుతుంది

స్వతంత్రపార్టీని బలపరుస్తూ శ్రీ విశ్వనాధం ప్రకటన

(ఆంధ్రపత్రిక ప్రత్యేక ప్రతినిధి) చిత్తూరు, ఆగస్టు 22—

పార్లమెంటులో కాంగ్రెసుకు హెచ్చుగా బలం వున్నందున మరొక అభ్యర్థి అనవసరమనీ, అధికారపక్షం బలం పెరుగనిస్తే నియంతృత్వానికి దారితీస్తుందనీ ప్రజాపార్టీ నాయకుడు శ్రీ తెన్నేటి విశ్వనాధం అన్నారు.

చిత్తూరు ఉపఎన్నికల సందర్భంగా స్థానిక డి. యం. కె. సంఘంవారు ఒక బహిరంగ సభను ఏర్పాటు చేశారు. రాష్ట్ర స్వతంత్రపార్టీ అధ్యక్షుడు శ్రీ బెజవాడ రామచంద్రారెడ్డి అధ్యక్షత వహించారు. శ్రీ తెన్నేటి ఉపన్యసిస్తూ ఈ క్రింది విధంగా అన్నారు:—కాంగ్రెసుకు ప్రస్తుతం అధిక సంఖ్యాబలం వున్నది. ఇందుకు తోడుగా మరొక అభ్యర్థిని పంపేకన్నా ప్రభుత్వ లోపాలను విమర్శించి చక్కదిద్దగల ప్రతిపక్ష సభ్యుని ఎన్నుకోవటం లాభదాయకంగా వుంటుంది.

స్వాతంత్ర్యం సిద్ధించిన తర్వాత కాంగ్రెసు సంస్థతోనూ, అధికార పక్షంతోనూ అవినీతి, అక్రమాలు పెరుగుతూ వచ్చినవి. ఈ కారణంగానే రంగా, ప్రకాశం, రాజాజీలాంటి పెద్దలు కాంగ్రెసుతో వుండలేకపోయారు. స్వాతంత్ర్యం ద్వారా దేశీయ సౌభాగ్యం పెంపొందించుకొని సర్వజనులు అనుభవించేలాగు చేసుకోవాలని ఆశించాము. సర్వజనులకు ప్రయోజనకరమైన సాంఘిక, ఆర్థిక వ్యవస్థ ప్రస్తుతం మృగ్యమై వున్నది. ఈ అవినీతి అక్రమాలను చాలకాలంగా కాంగ్రెసులోనే వుండి ఎదిరిస్తూ వచ్చాము. కానీ, మా ప్రయత్నం ఏ కోశాన కొనసాగలేదు. ప్రభుత్వంలోని అవినీతి, అక్రమ చర్యలను గురించి విచారించమని ప్రధాని శ్రీ నెహ్రూను కూడా కోరాము. ప్రభుత్వ ప్రతిష్ఠ చెడుతుందని వారందుకు సమ్మతించలేదు. ఈ కారణంగా 1952 నుంచి ప్రభుత్వ బలాన్ని తగ్గించటానికి ప్రయత్నిస్తున్నాము. 1952 లో ఓడిపోయినవారు దురదృష్టవశాత్తు తిరిగి గెలువటమే కాకుండా, దింపివేయటానికి దుస్సాధ్యమైనంత ఉన్నత స్థానంలో ఎక్కి కూర్చున్నారు.

ప్రభుత్వ పక్షబలం రాను రాను పెరుగుతుండటంవల్ల ప్రజల స్వేచ్ఛ పరిమితం కాగలదు. శాసనాలను అమలు జరుపటం జరుగుతున్నది. ఉదాహరణకు నిత్యజీవితావసర సరకుల ఆదపు చట్టం (1952) పరిశ్రమల అభివృద్ధి నిబంధనల చట్టం (1956) ప్రత్యక్ష నిదర్శనం. పరిశ్రమలు ఎక్కడ స్థాపించాలి? ఏలాటి పరిశ్రమలు స్థాపించాలి? ఉత్పత్తి ఎట్లా వుండాలి? అన్న అంశాలపై సంపూర్ణమైన అధికారం ప్రభుత్వమే కాజేసింది. బ్రిటిష్‌వారి కాలంలో ఇటువంటి నిబంధనలు వుండేవి కావు. ఇటువంటి చర్యలను నివారించటానికే ప్రతిపక్షం కావాలని అంటున్నాము. ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా ప్రభుత్వ అనుమతి లేనిదే ఏ పనీ చేయటానికి వీలులేదు.

స్వేచ్ఛగా ఎన్నికలు జరిపించాలి

ప్రజాస్వామ్యం పటిష్ఠం కావాలంటే ఎన్నికలు స్వేచ్ఛగా జరగాలి. చిత్తూరు ఎన్నికల్లో స్వేచ్ఛ కన్పించదు. రాష్ట్ర మంత్రులందరూ ఒక్కుమ్మడిగా జిల్లాను పంచుకొని తిరుగుతున్నారు. ప్రజలు స్వేచ్ఛగా ఆలోచించడానికి కూడా వీలులేకున్నది. అమ్మకం పన్ను ఉద్యోగులు, ఎక్సైజు ఇన్‌స్పెక్టర్లు, లైసెన్సులు మంజూరుచేసే సిబ్బందిని వెంటబెట్టుకొని బెదిరించి ఓట్లను అడుగుతున్నారు. మనం నిర్భయంగా ఎన్నికలలో పాల్గొననినాడే సంపూర్ణ స్వేచ్ఛను అనుభవించినట్లు కాగలదు.

దేశంలో ప్రతిపక్షం బలంగా లేకుంటే ప్రభుత్వవర్గం నిరంకుశ్యంగా వ్యవహరిస్తుంది. ప్రభుత్వ బలానికి నామమాత్రపు సంఖ్యాబలం చాలు. ప్రతిపక్షానికి కూడా తగు బలం వుంటేనే ప్రభుత్వ అక్రమాలను ఎదుర్కొనటానికి వీలుంటుంది. సెలెక్టు సంఘాలలో కూడా ప్రభుత్వ పక్షంవారే అధికంగా వుంటూ, ప్రతిపక్షానికి కూడా కొన్ని స్థానాలు కేటాయిస్తున్నారు. ప్రతిపక్షంవల్ల ప్రజాభిప్రాయాలకు రూపం వుంటుంది. ప్రభుత్వపక్ష బలం అధికంగా పెరుగుతూ వస్తే ప్రతిపక్షమే అనవసరమని శాసనం కూడా చేయవచ్చు. బెదిరించి ఓట్లు అడిగేవారు ప్రజల సంక్షేమాన్ని చూడరు. నీళ్ళ వంపులు, విద్యుచ్ఛక్తి, డబ్బును చూపి ఓట్లు తీసుకొనటంవల్ల తిరిగి మీ ఇబ్బందులు వీరు గుర్తించరు. ఈ ఎన్నికలు పెద్ద ఖర్చుతో కూడుకుని వున్నవి. దీన్నిబట్టి చూస్తే భవిష్యత్తులో హెచ్చుగా డబ్బులేనివారు ఎన్నికలలో నిలువటానికి వీలుండదనిపిస్తున్నది. ఇట్లా జరిగితే ప్రజాస్వామ్యం ధనమున్నవారి చేతుల్లోనికి పోతుంది. "మీరా పని చేయకపోతే పదవినుంచి పంపివేస్తాము" అని బెదరించే పరిస్థితులు ఏర్పడాలి. అప్పుడే వాస్తవిక ప్రజాస్వామ్యం ఏర్పాటు కాగలదు.

ఇంతకుపూర్వం ఎన్నికలలో ప్రభుత్వ పక్షం రూ. 5 కోట్లు ఖర్చు చేసింది. కాని ఈ ఖర్చులకు లెక్కలు లేవని చెప్పారు—ఈ విధంగా చూస్తే స్వాతంత్ర్య ఆశయాలన్నీ మా కండ్లముందే నాశనమవుతున్నట్లు కన్పిస్తున్నవి. కావున స్వతంత్రపార్టీ అభ్యర్థి, రైతు నాయకుడు అయిన ఆచార్య రంగాకు మీరందరూ ఓట్లు ఇవ్వాలని కోరుతున్నాను.

శ్రీ బెజవాడ రామచంద్రారెడ్డి ఉపన్యసిస్తూ ప్రభుత్వం విదేశాలలో విపరీతంగా అప్పులు చేస్తున్నందున ప్రస్తుతం మనం పన్నులు కూడా చెల్లించుకోలేని స్థితిలో వున్నామనీ, విదేశాలనుంచి మనకు రావలసిన అప్పులు ఎంత రాబట లేదనీ 1937 నుంచి కాంగ్రెసు ఏలుబడి చాలవరకూ పెరుగుతూ వస్తూ 1952 నుంచి తగ్గుతూ వస్తున్నదనీ, ఇందుకు కాంగ్రెసు ప్రభుత్వ అక్రమాలే ప్రధాన కారణమనీ అన్నారు. కాంగ్రెసు పట్ల ప్రజలకు ప్రేమ, విశ్వాసం తగ్గుతూ వస్తున్నదనీ, వారికి పిలిచి ఓట్లు ఇచ్చే దినాలు గతించాయనీ, ఇప్పుడు డబ్బు ఇచ్చి ఓట్లు కొనే అగత్యం పట్టిందనీ వారన్నారు. "కాంగ్రెసు ప్రభుత్వం అధికారంలో వుండి కూడా మంచి పనులు చేయనందున ఓట్లకు డబ్బు ఖర్చు చేయవలసి వస్తున్నది" అని అన్నారు. దేశంలో పన్నుల భారం 1946—67 లో రూ. 60 కోట్లనుంచి ఇప్పటికి రూ. 460 కోట్లకు పెరిగిందనీ అన్ని రకాల సరకులపైన ఎక్సయిజు సుంకాలు విధిస్తున్నందున ధరలు విపరీతంగా పెరిగిపోతున్నవనీ, ఇటీవల భూమి శిస్తును కూడా పెంచారనీ దేశీయ పరిస్థితుల దృష్ట్యా వ్యవసాయం లాభదాయకమైన వ్యాపారం కాదనీ శ్రీ రెడ్డి అన్నారు. ప్రజలందరూ నిర్భయంగా రంగా అభ్యర్థిత్వాన్ని బలపరచాలని కూడా శ్రీ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

తమిళనాడు డి. యం. కె. నాయకుడు శ్రీ గోవిందస్వామి, శ్రీ యస్. యస్. వరదాచారి, స్వతంత్రపార్టీ కార్యదర్శి శ్రీ కృష్ణమ్మ కూడా ఉపన్యసించారు. స్థానిక డి. యం. కె. నాయకుడు శ్రీ నరసింహులు స్వాగతం చెప్పారు. శ్రీ కె. యం. యర్రయ్య వందన సమర్పణ చేశారు.

25 పొట్లాల అమెరికా పాలపొడి స్వాధీనం

కలకత్తాలో ఇద్దరి అరెస్టు

కలకత్తా, ఆగస్టు 23—ధుబూలియా కాందిశీకుల శిబిరానికి చెందిన ఒక స్త్రీనుంచి 25 పొట్లాల అమెరికా పాలపొడిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. మంగళవారం నాడు ఆమె ఆ పాలపొడి పొట్లాలను ఒక కేటుపెట్టెలో పెట్టుకొని రిక్షాలో వెడుతూ వుండగా కలకత్తా పోలీసులు పట్టుకున్నారు. ఆమెను, రిక్షావానిని అరెస్టు చేసి, మేజిస్ట్రేటు ఎదుట హాజరు పరిచారు. ఆగస్టు 28 వరకు చెరి ఒక వంద రూపాయలు జామీను మీద వారిని విడుదల చేయవలసిందిగా మేజిస్ట్రేట్ ఉత్తరువు చేశారు.

రోదసీయాత్రికులకు సన్మానం

వాషింగ్టన్, ఆగస్టు 23—సోవియట్ రోదసీ యాత్రికులలో మొదటి ఇద్దరు, గగారిన్, టిటోవ్‌లకూ అమెరికన్ ప్రప్రథమ రోదసీ యాత్రికుడు షెపర్డ్‌కూ కలిపి, ఏథెన్సులో అంతర్జాతీయ వైమానిక ఫెడరేషన్‌వారు వచ్చే సమావేశంలో సన్మానం చేయనున్నట్లు ఇక్కడ ప్రకటించారు.

భారతదేశంలో వైజ్ఞానిక విద్య

అభివృద్ధికై సమితి సంస్థ సహాయం

ఢిల్లీ, ఆగస్టు 21—భారతదేశంలో ఉన్నత పాఠశాల స్థాయిలో వైజ్ఞానిక విద్యాబోధనను అభివృద్ధిచేయడానికీ, కొన్ని ఎన్నికచేసిన విశ్వవిద్యాలయాలలో ఆధునిక వైజ్ఞానిక విద్యా పరిశోధనల కేంద్రాలను స్థాపించడానికి సంబంధించిన కార్యక్రమాలను గురించి భారత ప్రభుత్వాధికారులతో సంప్రదింపులు జరిపే నిమిత్తం సమితి విద్యా వైజ్ఞానిక సంస్థకుచెందిన సలహా సంఘం ఒక పక్షం రోజులపాటు భారత దేశంలో పర్యటిస్తుంది.

ఈ కార్యక్రమాలకుగాను 1963 లో ప్రారంభమై 1968 లో అంతమయ్యే సమితి సాంకేతిక సహాయ పథకం క్రింద సమితి విద్యా వైజ్ఞానిక సంస్థ సహాయాన్ని కోరడం జరిగింది.

భారత రాజధాని నగరానికి ఆగస్టు 21న వచ్చే ఈ సలహా సంఘం ఒక వారం రోజులు ఇక్కడనే ఉండి, కేంద్ర విద్యాశాఖ కార్యదర్శి శ్రీ పి. ఎన్. క్రిపాల్, విశ్వవిద్యాలయాల గ్రాంట్ల సంఘం అధ్యక్షుడు డా: డి. ఎస్. కొఠారి తదితర ముఖ్యోద్యోగులతో సంప్రతింపులు జరుపుతుంది. ఆటుపిమ్మట ఢిల్లీ విశ్వవిద్యాలయానికి వెళ్లి, అక్కడున్న భౌతిక, రసాయనిక, జీవశాస్త్ర శాఖలను పరిశీలిస్తుంది. కేంద్ర విద్యాసంస్థనూ, కొన్ని ఉన్నత పాఠశాలలనూ దర్శిస్తుంది.

ఆటుపిమ్మట ఆగస్టు 27న ఈ సంఘం కలకత్తాకు వెళ్లి, కలకత్తా జాదవపూర్ విశ్వవిద్యాలయాల ప్రతినిధులను కలుసుకుంటుంది.

స్విట్జర్లాండుకు టిబెట్ బాలుర విద్యాభ్యాస యాత్ర

కలకత్తా, ఆగస్టు 22—స్విట్జర్లాండ్‌లో విద్యాభ్యాసం చేసే నిమిత్తం పలుగురు టిబెట్ శరణాగతులైన బాలురు నిన్న రాత్రి ఇక్కడి నుండి ఒక స్విట్జర్లాండ్ విమానంలో జెనీవాకు వెళ్లారు. వీరి చదువుకు అయ్యే ఖర్చునంతటినీ ఒక క్యాథలిక్ సంక్షేమ సంస్థ భరిస్తుందట. భవిష్యత్తులో స్విట్జర్లాండ్ ప్రభుత్వం వీరికి తోడ్పడవచ్చునని ఇక్కడున్న స్విస్ రాజకీయోద్యోగి చెప్పారు.

వ్యాపారుల కిచ్చే విదేశీ ద్రవ్యం పరిమితి

ఢిల్లీ, ఆగస్టు 22—చాలీచాలని విధంగా ఉన్న విదేశీ మారకద్రవ్యాన్ని పొదుపుగా వాడుకొనే ఉద్దేశంతో భారత ప్రభుత్వం, విదేశాలకు వాణిజ్యంకోసం వెళ్లేవారికి 30 రోజులకు మాత్రం సరిపడే విదేశీమారక ద్రవ్యాన్ని మాత్రమే ఇవ్వాలని నిశ్చయించినట్లు తెలుస్తోంది.

కొన్ని అసాధారణమైన సందర్భాలలో మాత్రం ఈ పరిమితికి మించి విదేశీ మారక ద్రవ్యాన్ని ఇస్తారట.

జీవితంనుండి మతాన్ని వేరుచేయడం అసాధ్యం

జాతీయసమైక్యతాసంఘంలో మహమ్మద్ ఇస్మాయల్ వివరణ

ఢిల్లీ, ఆగస్టు 23—జాతీయ సమైక్యత మత తత్వ వ్యవహారాల సంఘ సమావేశాలు నిన్నటితో యిక్కడ ముగిసినవి. ఈ సంఘం మళ్లీ సెప్టెంబరు 8వ తేదీ సమావేశం అవుతుంది. శ్రీ అశోక్ మెహతా యీ సంఘానికి అధ్యక్షుడు.

ఢిల్లీ సమావేశ సందర్భంగా సంఘ సభ్యులు రాజకీయ సాంస్కృతిక సంస్థల ప్రతినిధుల అభిప్రాయలు విన్నారు.

సెప్టెంబరు 1వ తేదీ నుండి మద్రాసులో జాతీయ సమైక్యత ప్రాంతీయ తత్వ వ్యవహారాల సంఘ సమావేశాలు ప్రారంభమవుతాయి. ఈ సమావేశాలకు హాజరయ్యే నిమిత్తం మద్రాసుకు పోతున్న శ్రీ అశోక మెహతా అక్కడ స్వతంత్ర పార్టీ నాయకుడు శ్రీ సి. రాజగోపాలాచారిని కలుసుకొని మత తత్వ నిర్మూలనంపై ఆయన అభిప్రాయాలు వింటారు.

మత తత్వ వ్యవహారాల సంఘం ఈ దఫా సమావేశమైనప్పుడు ఆచార్య కృపలానీ తన అభిప్రాయాలు వివరిస్తారని తెలుస్తున్నది.

నిన్న ఈ సంఘం ఆఖరుసారి సమావేశమైనప్పుడు మత తత్వ నిర్మూలన సమస్యను గూర్చి భారత ముస్లింలీగ్ అధ్యక్షుడు శ్రీ మహమ్మద్ ఇస్మాయిల్ జమీయత్ ఉలేమాహింద్ ప్రతినిధులు ఆర్య ప్రతినిధి సభ ప్రతినిధి శ్రీ జి. యస్. గుప్తా, రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ ప్రతినిధులు ఉస్మానియా విశ్వ విద్యాలయ ఆచార్యుడు సయ్యద్ లతీఫ్‌తో చర్చించారు.

సర్వపక్ష కేంద్ర సంఘం

శ్రీ ఇస్మాయిల్ తన అభిప్రాయాలు వెల్లడిస్తూ, భారత ముస్లింలీగ్ దేశ విభజనకు ముందువుండిన పాత ముస్లింలీగే అని చెప్పారు. భారత జాతి ఒకేజాతి అని తన పార్టీ విశ్వసిస్తున్నట్లు పేర్కొన్నారు.

మతం ఒక జీవిత విధానమని రాజకీయాలతో సహా జీవితంలోని ఏ విషయంనుండి కూడా మతాన్ని వేరుచేయడం సాధ్యం కాదని శ్రీ ఇస్మాయిల్ వివరించాడు.

భారతదేశంలో 'పాకిస్తాన్ జిందాబాద్' లాంటి నినాదాలను తనపార్టీ ఆమోదించబదని పేర్కొన్నారు.

పార్లమెంటులోని అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు అన్ని మతాల ప్రతినిధులతో కూడిన ఒక సంఘాన్ని కేంద్రంలో నెలకొల్పాలని వారు దేశమంతట పర్యటిస్తూ వివిధ మతాల వారి యిబ్బందులను విచారించాలని విజ్ఞప్తి చేశారు. జిల్లా, రాష్ట్ర స్థాయిలలో కూడా అలాంటి సంఘాలు ఉండాలని చెప్పారు.

మత కల్లోలాలను గూర్చి తక్షణం విచారణ జరిపించాలని విజ్ఞప్తిచేస్తూ, కల్లోలాలతో సంబంధంలేని మతాల వారు యితర రాష్ట్రీయులు అలాంటి విచారణ జరుపాలని సూచించారు.

హైందవ జీవన స్రవంతే జాతీయ జీవన స్రవంతి

జమీయత్ ఉలేమా హింద్ ప్రతినిధులు ముఫ్తి అటిక్యూర్ రహమాన్ మౌలానా మహమ్మద్ మియాన్ పార్టీ గ్రంథాలలో జాతీయ సమైక్యతకు హానికరమైన విషయాలు లేకుండా చేసేందుకు వాటిని ముందుగా పరిశీలించాలని విశ్వసించారు.

శ్రీ గుప్తా (ఆర్య ప్రతినిధి సభ) మత తత్వ నిర్మూలనకు సమైక్యతాభివృద్ధికి దేశానికంతా ఏకైక ప్రభుత్వం—రాష్ట్ర ప్రభుత్వాలు లేకుండా ఒకే ఒక మార్గమని చెప్పారు.

శ్రీ హన్సరాజ్ గుప్తా, శ్రీ నరేంద్రజిత్‌సింగ్ రాష్ట్రీయస్వయంసేవక్ సంఘం హైందవ జీవన స్రవంతే జాతీయ జీవన స్రవంతి అని పేర్కొన్నారు.

ఆచార్య సయ్యద్ లతీఫ్ అన్ని మత కలహాలు ప్రధానంగా ఆర్థిక సంబంధమైన కలహాలని చెప్పారు. ముస్లింలలో సహా అన్ని వెనుకబడిన వర్గాల అభివృద్ధికి ప్రత్యేక కార్యక్రమాలు ఉండాలని అన్నారు.

క్రీడాలోకం

కాకినాడ మెడికల్ జట్టుకు చెట్టినాడ్ కప్

మద్రాసు, ఆగస్టు 22—కాకినాడ మెడికల్ కాలేజీ జట్టు లయోలా కాలేజీ బాడ్మింటన్ పందాలలో తిరుచి జమాల్ మహమ్మద్ కాలేజీ జట్టును వరుస సెట్లలో 20-13, 20-7 తో నేడు ఓడించి కుమార రాజాచెట్టినాడ్ కప్‌ను దక్కించుకుంది

ఆంధ్ర బృందంలో నటరాజన్, మల్లేశ్వరన్ అమాన ప్రజ్ఞను ప్రదర్శిస్తూ ఆడి తమకు ఎవరూ సాటిలేదనిపించుకున్నారు. విజితులు ఈ రెండు ఆటగాళ్ల దాటికి తట్టుకోలేకపోయారు. విజితుల తరఫున ఒక్క ఇస్మాయిల్ మహమ్మద్ మాత్రం కొంతవరకు దీక్షతో పోరాడాడు.

రెవరెండ్ ఫాదర్ యం. వరప్రసాదం బహుమతులు పంచిపెట్టారు.

బాల్‌బాడ్మింటన్ ఛాంపియన్‌షిప్పు

హైదరాబాదు, ఆగస్టు 22—జాతీయ బాల్ బాడ్మింటన్ ఛాంపియన్‌షిప్ 1963 జనవరి 1 నుండి తుంగభద్రలో జరుగగలవని అఖిల భారత బాల్ బాడ్మింటన్ ఫెడరేషన్ కార్యదర్శి శ్రీ హమీద్ పాషా నిన్న యిక్కడ ప్రకటించారు.

ఈ పందాలలో పోటీ చేయటానికి యీ దిగువ సంఘాలు అంగీకరించి ఉన్నాయి. మద్రాసు, ఆంధ్ర, హైదరాబాదు, మైసూరు, బీహారు, కేరళ, పశ్చిమబెంగాలు, గుజరాత్, బొంబాయి, మహారాష్ట్ర, రాజస్థాన్, ఢిల్లీ, ఒరిస్సా, పాండిచేరి, రైల్వేస్.

పురుషుల సింగిల్సు బిరుదు రైల్వేస్‌వారు, స్త్రీల బిరుదు మైసూరువారు, బాలుర బిరుదు ఆంధ్రప్రదేశ్‌వారు నిరుడు గెలిచారు.

నతేకర్‌కు సింగల్సు బిరుదు

హిందూజింఖానా బాడ్మింటన్

బొంబాయి, ఆగస్టు 21—ఇక్కడ హిందూజింఖానా బాడ్మింటన్ పందాలలో యస్. యం. నతేకర్, ఉత్తరప్రదేశ్ ఆటకాడు సురేష్ గోల్‌ను 3 గేములలో 15—1, 16—17, 15—7తో ఓడించి నిన్న సింగిల్సు బిరుదును గెలుచుకున్నాడు.

ఆసియా క్రీడలలో క్లిష్టస్థితి

జాతీయ చైనాను చేర్చుకోవడం గూర్చి తగాదా

జకార్తా, ఆగస్టు 22—ఇక్కడ ఆగస్టు 24 నుండి ప్రారంభం కానున్న నాల్గవ ఆసియా క్రీడలలో జాతీయ చైనా, ఇజ్రేల్ బృందాలు పాల్గొనే సమస్య విషయమై తగాదా పరిస్థితి ఏర్పడేలాగు ఉంది.

భారత క్రీడా ఉన్నతోద్యోగులు మాత్రం తుట్టతుదకు తైవాన్, ఇజ్రేల్ తప్పక పాల్గొనగలవని విశ్వసిస్తున్నారు.

ఆసియా క్రీడల సమాఖ్య కార్యవర్గం యీ దినం సమావేశమైంది. గాని, ఇజ్రేల్, తైవాన్ బృందాలు పాల్గొనకపోయే విషయమై ఏ నిర్ణయానికీ రాలేదు. సభ వారా విషయంలో యీ రాత్రి ఒక నిర్ణయానికి రావచ్చని తెలుస్తున్నది.

కే. యం. టి. చైనాను చేర్చుకోక పోయేటట్లయితే భారతదేశం, జపాను, ఫిలిప్పీన్సు దేశాల బృందాలు క్రీడలనుండి విరమించడం జరగవచ్చునని ఆసియా క్రీడల సమాఖ్య భారత ఉపాధ్యక్షుడు శ్రీ జి. డి. సోంధి చెప్పినట్లు తెలిసింది.

సింహళం జట్టుపై దక్షిణ సైనికజట్టు గెలుపు

కొలంబో, ఆగస్టు 22—దక్షిణ భారత సైనికజట్టు తమ సింహళ పర్యటనలో నిన్న సాయంత్రం యిక్కడ సింహళం సైనిక జట్టును తమ ప్రథమ పోటీలో 5—1 గోలులతో ఓడించింది.

విరామం సమయానికి దక్షిణ సైనిక జట్టు 3—0 గోలులతో పైచేయిగా ఉండింది.

మొదటి నాలుగు గోలులను మాన్యుల్ సాధించగా తుది గోలును మూర్తి సంపాదించాడు.

ఫైనల్‌కు గుంటూరు కాలేజి

మద్రాసు, ఆగస్టు 22— ఇక్కడ జెయిన్ కాలేజి బాస్కెట్‌బాల్ పందాలలో లా కాలేజి, గుంటూరు హిందూ కాలేజి బృందాలు ఇంజనీరింగ్ వెటర్నరీ కాలేజి బృందాలను ఓడించి ఫైనల్సు చేరుకున్నాయి.

లా కాలేజి జట్టు ఇంజనీరింగ్ కాలేజి బృందాన్ని 76—50తో గుంటూరు హిందూ కాలేజి జట్టు వెటర్నరీ కాలేజిని 86—38తో ఓడించాయి.

ఆసియా క్రీడల ప్రారంభోత్సవం

జకార్తా, ఆగస్టు 22— ఇక్కడ ఆగస్టు 24న ప్రధాన స్టేడియంలో జరిగే ఆసియా క్రీడల ప్రారంభోత్సవంలో భారత పతాక వాహకుడుగా మిల్ఖాసింగ్ ఉంటారు. భారత క్రీడల బృంద ప్రధానాధికారి శ్రీ సుర్జిత్‌సింగ్ ఈ విషయాన్ని పాకిస్తాన్ రాయబారి ఏర్పాటుచేసిన విందులో వెల్లడించారు.

దక్షిణ వియత్నాం వైఖరి

తైవాన్‌కు ఆసియా క్రీడలలో పాల్గొనేందుకు అనుమతి యివ్వకపోయినట్లయితే దక్షిణ వియత్నాం ఆ క్రీడల నుండి విరమించునని ప్రభుత్వ సన్నిహిత వర్గాలు తెలుపుతున్నాయి.

వియత్నాం బృందం రేపు విమానంలో జకార్తాకు వెళ్లవలసి వుంది.

వరదల్లో కొట్టుకొని వచ్చిన అడవి పంది

ప్రమాదకారిగా ఉన్నందున పోలీసులచే వధ

గౌహతి, ఆగస్టు 22—వరద ప్రవాహంలో చిక్కుకొని కొట్టుకొని వచ్చి నిన్న దిబ్రూగర్ విభాగంలోని నాగబేలియా గ్రామంవద్దకు గడ్డ తొక్కిన ఒక అడవిపంది, ఆ ప్రాంతానికి ప్రమాదకారిగా పరిణమించిన కారణంచేత పోలీసులు దాన్ని కాల్చి చంపారు.

వరదబాధిత ప్రాంతాలలో పర్యటించి నిన్న ఇక్కడికి తిరిగి వచ్చిన అస్సాం ముఖ్యమంత్రి శ్రీ బి. పి. చాలిహా ఈ అడవి పంది కథను పత్రికా విలేఖరులకు తెలియజేశారు.

హైదరాబాదులో జీవిత భీమా సిబ్బంది ప్రదర్శనలు

హైదరాబాదు, ఆగస్టు 21—జంట నగరాలలోని జీవితభీమా కార్యాలయాలకు సంబంధించిన 400 మంది ఉద్యోగులు నిన్నటినుంచి సమ్మె చేస్తూ, ప్రదర్శనలకు పూనుకున్నారు. ఉద్యోగుల కోర్కెలు పరిష్కారం కావటానికి తిరిగి రాజీసంప్రతింపులు కొనసాగాలని వీరంటున్నారు. ఈ ప్రదర్శనలు ఆగస్టు 25 వరకూ కొనసాగిస్తారట. ఆగస్టు 25 వ దేశం మొత్తంపైన కోర్కెల దినం జరుపనున్నారు.

తూర్పుపాకిస్తాన్‌లో భావే పర్యటన

సెప్టెంబరు 5 నుంచి 15 రోజులు

గౌహతి, ఆగస్టు 23—భూదానోద్యమ నాయకుడు ఆచార్య వినోబా భావే గోల్పారా జిల్లాలోని సోనాహాట్ మీదుగా సెప్టెంబరు 5 వ తేదీన తూర్పు పాకిస్తాన్‌లోనికి ప్రవేశిస్తారని అఖిల భారత సర్వసేవా సంఘం కార్యదర్శి శ్రీ పి. ఎన్. జైన్ తెలియజేశారు. ఆచార్య భావేను కలుసుకుని శ్రీ జైన్ మొన్ననే ఇక్కడకు తిరిగివచ్చారు. ఆచార్య భావే 15 రోజులు తూర్పు పాకిస్తాన్‌లో పర్యటిస్తారనీ, కార్యక్రమం ఇంకా వివరంగా సిద్ధంచేయలేదనీ వారు చెప్పారు.

శ్రీ నాథ్‌పాయ్ ఆరోగ్యం

బొంబాయి, ఆగస్టు 23—గుండె పోటువల్ల గత శనివారం బొంబాయి ఆస్పత్రిలో చేరిన ప్రజాసోషలిస్టు పార్లమెంటు సభ్యుడు శ్రీ నాథ్‌పాయ్ తృప్తికరంగా ఆరోగ్యం పొందుతున్నట్లు హృద్రోగ వైద్యుడు చెప్పారు. శ్రీ నాథ్‌పాయ్‌కి విశ్రాంతి అవసరం కాబట్టి ఆయనతో మాట్లాడేందుకు ఎవ్వరికి అవకాశం యివ్వడం లేదని చెప్పారు.

ఉస్మానియా గ్రాడ్యుయేట్సు అసోసియేషన్ రాఫిల్

గడువు పొడిగింపు
ముగింపు తేది : 30—6—1963
డ్రాయింగు తేది : 15—8—1963
ఒక టిక్కెట్టుకొని ఉస్మానియా యూనివర్సిటీ ఎండోమెంటు ఫండ్ వగైరాలకు తోడ్పడండి.
రు. 25,000/— రు. 10,000/— రు. 5,000/—
185 యితర నగదు బహుమతులు కలవు.
టిక్కెట్లు హైదరాబాదు ఎగ్జిబిషన్ గ్రౌండ్సులోను, కాలేజీలలోను దొరకును

మలబద్ధమును పోగొట్టుకొనుటకు
లాగ్జిల్
వాడండి. ఆహ్లాదకరమైన రుచి వాసనగల విరేచనకారి



బెంగాల్ కెమికల్
కలకత్తా - బొంబాయి - కాన్పూరు.

టెండరు నోటీసు

ధరణికోట పంచాయతీ

గుంటూరు జిల్లా, ధరణికోట పంచాయతీ ఆఫీసులో యీ దిగువ ఉదహరించిన పనులకు 31—8—62 తేదీన సాయంత్రం 3 గంటలకు పంచాయతీ ఆఫీసులో ప్రెసిడెంట్‌గారిచే సీల్డు టెండర్లు అందుకోబడి అదే రోజు సాయంత్రం 5 గంటలకు హాజరయిన టెండరుదార్ల సమక్షములో తెరువబడును. వివరములు ఆఫీసు పనిచేయు కాలములో తెలుసుకొనవచ్చును.

పని వివరము	ఎస్టిమేటు విలువ	ధరావతు
1. సంబూరి నరసయ్య సమాధివద్ద అడ్డగోడ కట్టుట, మట్టిపని.	రు. 500—00	రు. 25—00
2. మంగలి వీరాస్వామి ఇంటివద్దనుండి కోటకట్టు వరకు గోడ కట్టుట, మట్టిపని.	రు. 500—00	రు. 25—00
3. కామిరెడ్డివారి రేవు భామయ్యగారి మర్రిచెట్టువద్ద అడ్డగోడ కట్టుట, మట్టిపని.	రు. 500—00	రు. 25—00
4. వడ్లమూడి చినరాములు ఇంటివద్దనుండి కంభంపాటి ముత్తాయ ఇంటివరకు రోడ్డు బాగుచేయుట.	రు. 960—00	రు. 50—00

(సం) ఆలపాటి నరసింహారావు,
ప్రెసిడెంట్, ధరణికోట.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

ప్రాజెక్టు డిపార్టుమెంటు శ్రీశైలం హైడ్రో ఎలెక్ట్రిక్ ప్రాజెక్టు బిల్డింగు స్కీము టెంపరరీ రెసిడెన్షియల్ క్వార్టర్సు

టెండరు నోటీసు

1. ఈ దిగువ నుదహరించిన పనులకుగాను సీలువేసిన టెండర్లు, నాగార్జునసాగర్ కెనాల్సు సర్కిల్ సూపరింటెండింగు యింజనీరు వారిచే గుంటూరులో వారి ఆఫీసు నందు 24—9—62 తేదీ సాయంత్రం 4 గంటల వరకు తీసుకొనబడును.

గ్రూపు నెంబరు	పని పేరు	ప్రథమ ధరావతు రు.	అదనపు ధరావతు రు.	కాలపరిమితి
1.	సూపరింటెండింగు యింజనీరు టైపు క్వార్టర్సు 1నెంబరు. ఎగ్జిక్యూటివ్ యింజనీరు టైపు క్వార్టర్సు—2 నెంబర్లు. అసిస్టెంటు యింజనీరు టైపు క్వార్టర్సు—2 నెంబర్లు. 'ఏ' టైపు ట్విన్ క్వార్టర్సు—2 నెంబర్లు.	4250	4250	6 మాసములు
2.	'ఏ' టైపు ట్విన్ బ్లాకులు—10 నెం. బర్లు	5750	5750	4 మాసములు
3.	'ఏ' టైపు ట్విన్ బ్లాకులు—10 నెంబర్లు.	5750	5750	4 మాసములు
4.	'ఏ' టైపు ట్విన్ బ్లాకులు—10 నెంబర్లు.	5750	5750	4 మాసములు
5.	'డి' టైపు బ్లాకులు (6 యూనిట్లు) 14 నెం.	5250	5250	4 మాసములు

2. టెండరు ఫారములు ఒక్కొక్క గ్రూపుకు సేల్సుటాక్సుతోసహా రు. 10.20 (పది రూపాయలు, యిరువది నయాపైసలు) చొ.న సూపరింటెండింగు యింజనీరువారి ఆఫీసునుండి 10—9—62 తేదీ వరకు పొందవచ్చును.

3. టెండరు ఫారములకు దరఖాస్తులు 10—9—62తేదీ లోపుగా పంపవలెను.

4. కంట్రాక్టు ఫారము: ఎల్. ఎస్. (లంప్‌సమ్)

5. టెండరుఫారముల ఖరీదు ఎగ్జిక్యూటివ్ యింజనీరు కన్‌స్ట్రక్షన్ డివిజను, శ్రీశైలం వారి పేరిట "పి. డబ్ల్యు. 1. రెమిటెన్సు" ఖాతా క్రింద ఎగ్జిక్యూటివ్ యింజనీరుగారి జ్యూరిస్‌డిక్షన్‌లో నున్న ట్రెజరీలోగాని, సబ్ ట్రెజరీలోగాని చెల్లించి సదరు చలాను టెండరు ఫారముల కొరకు దరఖాస్తుతో పంపవలెను.

(సం) వి. సూర్యనారాయణ,
సూపరింటెండింగు యింజనీరు, ఎన్. ఎస్. కెనాల్సు సర్కిల్,
గుంటూరు—4

జలుబు మరియు ఫ్లూ?
పూర్తిగా విముక్తి పొందండి
'అనాసిన్'
తీసుకొనండి
నొప్పులు బాధలు, తలనొప్పి, పంటినొప్పి, బహిష్టు నొప్పులు, జలుబు, ఫ్లూ, జ్వరం, గొంతునొప్పి, మొదలైన వాటినుంచి పూర్తిగా నివారణ పొందండి.
తిరిగి నిజముగా స్వస్థత పొందండి
నికొలాస్‌వారి (N) తయారు నాణ్యతకు మరియు శుద్ధతకు మీకు గ్యారంటీ కలదు

Rathna
తుప్పు పట్టనివి
నమ్మకమైనవి
బహు గట్టివి అయిన
రత్నా
మేలిరకం ప్రెస్ బటన్‌లు
ఉత్పత్తిదారులు:
నీడిల్ ఇండస్ట్రీస్ (ఇండియా) లిమిటెడ్
కెట్టి పోస్టు, నీలగిరి, దక్షిణ ఇండియా
ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన నీటా మేలిరకం ప్రెస్ బటన్‌ల ఉత్పత్తిదారులు:
మద్రాసు, మైసూరు, కేరళ, ఆంధ్రప్రదేశ్‌లకు
సోల్ డిస్ట్రిబ్యూటర్లు:
షా ధరమ్‌చంద్ భీమాజీ
13, నారాయణ మొదలి వీధి, మద్రాసు-1
FDS/NI/2 TE

31-8-62 నాడు విడుదల
ఆంధ్రప్రదేశ్ అంతటా
పురుషుని అసహనం, కామం, ఆశలపై ఉదాత్త త్యాగశీలంతో విజయం సాధించిన ఒక స్త్రీ కథ



రాజశ్రీ ప్రొడక్షన్స్
"ఆర్తి"
తారాగణం:—
అశోక్‌కుమార్, మీనాకుమారి, ప్రదీప్ కుమార్, శశికళ
విశిష్టమైన ఒక కుటుంబ కథ
రాజశ్రీ విడుదల



సరిహద్దు ప్రస్తుత స్థితి మార్పుకు పాక్ యత్నం!

భాషాల్ప సంఖ్యాకుల వసతులపట్ల మంత్రి సంతృప్తి

ఢిల్లీ, ఆగస్టు 23—

అస్సాంలోని కరీంగంజకు 31 మైళ్ళదూరంలో లతీటిల్లా ప్రాంతంలో సరిహద్దు ప్రస్తుత స్థితిని మార్చడానికై తూర్పు పాకిస్తాన్ సాయుధ సైనికులు గత జూలైలో ప్రయత్నించారని విదేశాంగ శాఖ సహాయ మంత్రి శ్రీమతి లక్ష్మీమీనన్ లోక్‌సభలో నిన్న తెలిపారు.

ఆ ప్రాంతంపై భారతదేశానికి మొదటి నుంచీ అదుపు ఉన్నదనీ ఆ పరిస్థితిని పాకిస్తాన్ ప్రభుత్వం 1959 లోనే అంగీకరించినది కూడా అని తూర్పు పాకిస్తాన్‌కు భారత ప్రభుత్వం తెలియజేసినట్లు ఢక్కాలో ఉభయ దేశాల ప్రధాన కార్యదర్శులు ఆగస్టు 1 న సమావేశమయినప్పుడు కూడా తిరిగి ఈ ప్రస్తావన వచ్చినట్లు శ్రీమతి మీనన్ వెల్లడిచేశారు.

"సాయుధ సంఘర్షణను నివారించే నిమిత్తం ఆ ప్రాంతంనుంచీ ఉభయ దేశాలు గస్తీ దళాలను ఉపసంహరించుకొనడానికి అంగీకారం ఉభయ దేశాలకూ ఆమోదయోగ్యంగా బ్రిగేడ్ కమాండర్లు 1959 లో రూపొందించిన ఏర్పాట్లను ఇప్పుడు అమలు జరపాలన్న భారత ప్రభుత్వ సూచనను పాకిస్తాన్ అంగీకరించినది"—అని కూడా శ్రీమతి మీనన్ వివరించారు.

భాషాల్ప సంఖ్యాకులకు ప్రత్యేక సదుపాయాలు ముఖ్యంగా విద్య, ప్రభుత్వోద్యోగాలు విషయాలలో కల్పించడాన్ని గురించి లోక్‌సభలో నిన్న చర్చించారు.

భాషాల్ప సంఖ్యాకులకు రాజ్యాంగం సూచించిన ప్రత్యేక వసతుల కల్పనలో రాష్ట్ర ప్రభుత్వాల కృషిపట్ల దేశీయాంగశాఖ సహాయ మంత్రి శ్రీ బి. ఎన్. దాతార్ సంతృప్తిని వెల్లడిచేశారు.

కాని పెక్కుమంది సభ్యులు అభిప్రాయ భేదాలు వెలిబుచ్చారు.

శ్రీ హోమీదాజీ (కమ్యూ): రాష్ట్ర ప్రభుత్వాలు భాషాల్ప సంఖ్యాకులను 'తప్పనిసరి' అంటు: ఇష్టం లేకపోయినా భరిస్తున్నట్లు కనిపిస్తున్నది.

శ్రీ ఎస్. ఎన్. ద్వివేది (ప్రజాసోషలిస్టు): భాషాల్ప సంఖ్యాకుల కమీషనర్ చేసిన అతి చిన్న సూచనలను కూడా రాష్ట్ర ప్రభుత్వాలు ఆమోదించలేదు.

భాషాల్ప సంఖ్యాకుల కమీషనర్ సమర్పించిన రెండవ మూడవ నివేదికలపై సభ నిన్న చర్చించినది.

భాషాల్ప సంఖ్యాకుల శ్రేయస్సుకై కృషి చేయడానికి ఏర్పాటు చేయనున్న ఉద్యోగ— వ్యవస్థను సహాయమంత్రి శ్రీ దాతార్ వివరించారు. ఈ విషయాన్ని ముఖ్యమంత్రులే స్వయంగా చూచుకోవాలన్న సూచనను రాష్ట్ర ప్రభుత్వాలు అంగీకరించాయి. ప్రత్యేక ఉద్యోగులను కూడా నియమించారు.

భాషాల్ప సంఖ్యాకుల పిల్లలకు మాతృభాషలో ప్రాథమిక విద్యా బోధనకు సదుపాయాలు చేయాలని పలువురు సభ్యులు కోరారు.

మంచినీటి బావుల్లేని 8 వేల గ్రామాలు

మహారాష్ట్రలో ఉన్నాయని మంత్రి వెల్లడి

నాగపూర్, ఆగస్టు 22—మహారాష్ట్రలోని ఎనిమిదివేల గ్రామాలు త్రాగటానికి ఒక్క మంచినీటి బావి అయినా లేక అల్లాడుతున్నాయని రాష్ట్ర గ్రామాభ్యుదయశాఖ ఉపమంత్రి శ్రీ ఎస్. ఎం. తిడ్కే చెప్పారు.

నాగపూర్ జిల్లా పరిషత్తువారు ఏర్పాటు చేసిన పంచాయతీ సమితుల అధ్యక్షుల సమావేశంలో ప్రసంగిస్తూ శ్రీ తిడ్కే, ఈ మంచినీటికోసం బాధపడే ప్రజలకోసం రాష్ట్రంలోని జిల్లా పరిషత్తులూ, పంచాయతీ సమితులు వెంటనే తగు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ సమస్యా పరిష్కారం విషయంపై రాష్ట్ర ప్రభుత్వం తగు శ్రద్ధ వహిస్తుందని అన్నారు.

కేంద్రానికీ, అస్సాంకూ నెహ్రూ మధ్యవర్తిత్వం

నూనె గనులపై నజరానా విషయంలో

ఢిల్లీ, ఆగస్టు 22—నూనె గనులపై నజరానావిషయంలో అస్సాం ప్రభుత్వానికి, కేంద్ర ప్రభుత్వానికి మధ్యవర్తిత్వం నెరపడానికి ప్రధాని నెహ్రూ అంగీకరించారు. వారు త్వరలోనే విదేశ పర్యటనకు బయలుదేరి వెళ్తారు. తిరిగిరాగానే ఈ విషయాన్ని పరిశీలిస్తారు.

ప్రభుత్వ రంగంలో వున్న నూనె, సహజ వాయువుల సంఘం అస్సాం గనుల నుంచి నూనెను తీసుకోవడానికి అనుమతి నివ్వకుండా అస్సాం ప్రభుత్వం పేచీ పెట్టడంతో వివాదం వచ్చింది. అందుచేత ప్రధాని నెహ్రూ జోక్యం చేసుకొనవలసిన ఆగత్యం ఏర్పడింది. మధ్యవర్తిత్వం నెరపవలసిందిగా శ్రీ నెహ్రూను ముఖ్యమంత్రి శ్రీ చాలిహా కోరారు.

అస్సాంలో వరదల పరిస్థితి

సహాయక చర్యలలో సైన్యం తోడ్పాటు

షిల్లాంగ్, ఆగస్టు 23—బ్రహ్మపుత్రానదీ, దాని ఉపనదులు పొంగటంవల్ల అస్సాంలో విపరీతమైన వరదలు సంభవించాయి. పెక్కు గ్రామాలు, తాలూకాలు జలమయమైనాయి. వరద బాధితులకు ఆశ్రయం కల్పించడానికి, ఇతర సహాయక చర్యలకు తోడ్పడడానికి అస్సాం ప్రభుత్వం సాయుధ దళాల సహకారం కోరింది. సహాయ కార్యక్రమాలను శీఘ్రగతిని సాగించవలసిందిగా ముఖ్యమంత్రి శ్రీ చాలిహా సైనిక అధికారులను కోరారు.

సహాయక చర్యలకు గాను రాష్ట్రంలోని ఆరు మైదాన ప్రాంతపు జిల్లాలను రెండు మండలాలుగా విభజించారు. ఎగువ అస్సాం మండలానికి ఒక కమీషనరును నియమించారు.

భారత వైమానిక దళానికి చెందిన ఒక విమానం వరద ప్రాంతాలపై తిరుగుతూ బాధితులకు ఆహార పదార్థాలు, వస్త్రాలు మొదలైన ఆవసర వస్తువులను క్రిందకు పడవేస్తోంది. ఈ విమానం వరద బాధితులను సురక్షిత ప్రాంతాలకు తీసుకువెళ్ళడానికి ఉపయోగిస్తోంది.

సహాయ చర్యలు గురించి చర్చించడానికి నిన్న ఉదయం పౌర, సైనిక, వైమానిక దళాధికారుల సమావేశం జరిగింది.

జోర్హాట్ సబ్ డివిజన్‌లో 9 గ్రామాలు వరదలవల్ల తీవ్రంగా దెబ్బ తిన్నాయి. దాదాపు 50 వేలమంది ప్రజలు కష్ట నష్టాలకు గురి అయ్యారు. కామరూప్ జిల్లాలో వరదల పరిస్థితి మరీ హీనంగా వుంది. ఆ జిల్లాలో ఇద్దరు పిల్లలు వరదలలో కొట్టుకుపోయారనీ, దాదాపు 200 పశువులు కొట్టుకుపోయాయనీ తెలిసింది.

గౌహతి సబ్ డివిజన్‌లో అనేకవేల ఇండ్లు కూలిపోయాయి. ఈ ప్రాంతంలోని 50 వేల ప్రజలు సమీపంలోని కొండలమీద, గట్లమీద రక్షణ పొందవలసి వచ్చింది.

ధుబ్రీవద్ద బ్రహ్మపుత్ర నీటిమట్టం ప్రమాద స్థాయినిమించి మూడు అంగుళాలు పెరిగింది. ధుబ్రీ పట్టణంలో అనేక ఇండ్లు మునిగిపోయాయి. ప్రభుత్వ కార్యాలయాలు, ఆస్పత్రి కూడా మునిగిపోయాయి.

'విజయవాడఎన్నికలు చట్టబద్ధం'

హైకోర్టులో రిట్ దరఖాస్తు త్రోసివేత

హైదరాబాదు, ఆగస్టు 22—విజయవాడ పట్టణంలో పురపాలక సంఘానికి కొత్తగా ఎన్నికలు జరిపించటం చట్టబద్ధంగానే వున్నదని, హైకోర్టు డివిజన్ బెంచి న్యాయమూర్తులు శ్రీ శేషాచలపతి, శ్రీ ఇ. వెంకటేశం తీర్పుచెప్పారు. ఎన్నికలు సరికావని పురపాలక సంఘ సభ్యుడు శ్రీ కళా వెంకట సుబ్రహ్మణ్యం దాఖలుచేసిన రిట్ దరఖాస్తును త్రోసిపుచ్చారు.

ఇక్కడ ఆగస్టు 27న ఎన్నికలు జరుగనున్నవి. కాంగ్రెసు, కమ్యూనిస్టుల సహకారం గల పట్టణ అభివృద్ధి సంఘం పోటీచేస్తున్నది.

ఎన్నికలు కొత్తగా జరిపించటం సరికాదనీ, పాలక సంఘాన్ని రద్దుచేసే ఏర్పాటు, నూతన ఎన్నికలకు సంబంధంలేదనీ, పట్టణంలో వార్డుల విభజన చట్టబద్ధంగా జరగలేదనీ అర్జీదారుడు చేస్తున్న వాదనలలో ఏమంత పస కన్పించదని న్యాయమూర్తులు అభిప్రాయపడ్డారు.

ప్రభుత్వం జూలై 17, 20 న చేసిన ఉత్తరువులకు భిన్నంగా హైకోర్టు ఉత్తర్వు వేయటానికి సరియైన కారణాలను అర్జీదారుడు చూపటం లేదని న్యాయమూర్తులు పేర్కొన్నారు.

ఈ రిట్ దరఖాస్తుకున్నట్టు పాలకసంఘాన్ని రద్దుచేసిన కారణాలకు సంబంధం లేనందున, రద్దు విషయమై పరిశీలన అనవసరమని న్యాయమూర్తులు అభిప్రాయపడ్డారు.

Printed and Published by S. V. Swamy B.A., on behalf of Andhra Prabha Limited and Printed at Andhra Prabha Press and published at Chittoor. Editor Neelamraju Venkataseshaiah.



THE LARGEST CIRCULATED TELUGU DAILY ★ ★

ఆంధ్రప్రభ

ఎడిటర్: నీలంరాజు వెంకట శేషయ్య

802506

SIMULTANEOUSLY PUBLISHED FROM CHITTOOR & VIJAYAWADA

Regd. No. A-4
ANDHRA PRABHA, CHITTOOR.
సంపుటి : 25 — సంచిక : 233
6 పేజీలు వెల : 7 నయాపైసలు
చిత్తూరు : శనివారం
25-8-1962

రాష్ట్ర ప్రభుత్వ నివేదిక రగనే శ్రీశైలం ప్రాజెక్టుపై కేంద్ర నిర్ణయం

వేరే ఆలస్యం లేదని లోక్ సభలో వివరణ

విద్యుదుత్పత్తి యంత్రాలకై విదేశీ ద్రవ్యం మంజూరైనది

ఢిల్లీ, ఆగస్టు 24—

శ్రీశైలం విద్యుచ్ఛక్తి ప్రాజెక్టుపై కేంద్ర నిర్ణయంలో జాగునకు కారణం ప్రాజెక్టుపై ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ఇంకా నివేదికను పంపకపోవడమేనని విద్యుచ్ఛక్తి శాఖ పార్లమెంటరీ కార్యదర్శి శ్రీ ఎస్. ఎస్. ఆర్. మహీదా లోక్ సభలో తెలిపారు.

శ్రీ హెచ్. సి. హెడా : నాగార్జున సాగర్ ఆనకట్ట నిర్మాణం పూర్తి అవుతేనేకాని శ్రీశైలం ప్రాజెక్టు పని ప్రారంభించరా?

కార్యదర్శి : నివేదిక వస్తేనేకాని ఏ విషయమూ చెప్పడానికి వీలు లేదు.

శ్రీ వెంకటసుబ్బయ్య : నాగార్జున సాగర్ ప్రాజెక్టులను రెండుదశలుగా విభజించడం ఆచరణ సాధ్యంకాదని ఆంధ్రప్రభుత్వం కోరినప్పటికీ కేంద్రం దానిని రెండుగా విభజించాలని కోరినదా?

కార్యదర్శి : మొదట రెండు దశలనూ ఒక పథకం క్రిందికి తెచ్చివమాట వాస్తవమే. తరువాత రెండుదశలూ వేరు వేరు చేసే నిర్ణయం జరిగినది.

రామగుండం కొత్తగూడెం విద్యుత్కేంద్రాలు

కొత్తగూడెం విద్యుత్కేంద్రానికి అంతర్జాతీయ అభివృద్ధి సంస్థనుంచి అప్పు లభించేందుకై తగు చర్యలు తీసుకొంటున్నట్లు, రామగుండం విద్యుత్కేంద్రానికి అప్పుడే అప్పు మంజూరయినట్లు శ్రీమతి లక్ష్మీకాంతమ్మకు ఉపమంత్రి శ్రీ అలగేశన్ తెలిపారు.

రామగుండం విద్యుత్కేంద్రంలో ఉత్పత్తి లక్ష్యాన్ని ఇంకా సాధించలేదని కూడా శ్రీ అలగేశన్ వెల్లడిచేశారు. ఇందుకు కారణం కేంద్ర ప్రభుత్వ లోపంకాదనీ, విదేశ ద్రవ్యం విషయంలో అవసరమైన మంజూర్లు 1962 మార్చిలోనే చేశారనీ తెలిపారు.

ప్రధాని నెహ్రూతో శ్రీమాండ్లోయ్ చర్చ

ఢిల్లీ, ఆగస్టు 24—మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ బి. ఎ. మాండ్లోయ్ నిన్న ప్రధాని నెహ్రూను కలుసుకున్నారు.

తన మంత్రివర్గ విస్తరణను గూర్చి ప్రదేశ్ కాంగ్రెస్ సంస్థను పటిష్టం చేసే విషయాన్ని గూర్చి శ్రీ మాండ్లోయ్ ప్రధానితో చర్చించినట్లు భావిస్తున్నారు.

నిన్న సాయంత్రం శ్రీ మండ్లోయ్ భోపాల్‌కు తిరిగి పోయారు.

రిఖేజకార్తా ప్రయాణం వాయిదా

ఇరియన్‌కు సమితి విమానాలు, హెలికాప్టర్లు

హేగ్, ఆగస్టు 24—ఉథాంట్ భారత సైనిక సలహాదారుడు బ్రిగేడియర్ రిఖే నిన్న జకార్తా ప్రయాణాన్ని వాయిదా వేసుకొన్నారు. పశ్చిమ ఇరియన్‌లోని మనోక్వారీ ప్రాంతానికి వెళ్ళి పాపువన్ వాలంటీర్ దళాలను దర్శించినట్టు హాలెండియానుంచి వార్త అందింది.

ఆకస్మాత్తుగా ఇండొనీషియాకు ప్రయాణం ఏర్పాటు చేసుకొనడానికి కారణాన్ని అధికార రీత్యా వివరణ ఏమీ యివ్వలేదు. అయితే అడవులలో ఇంకా మిగిలిపోయిన ఇండొనీషియన్లకు పత్రాల ద్వారా ఒప్పందం వివరాలను తెలియజెప్పడానికి విమానాలను పశ్చిమ ఇరియన్‌కు పంపమని కోరడానికి ఆయన వెళ్తున్నట్టు తెలుస్తోంది. నిన్న రిఖే ఇట్లా అన్నారు. "సమితి కోరినట్టుగా కొన్ని వ్యవహారాలు నడవడంలేదు."

సిక్నీలో రిఖే పత్రికా ప్రతినిధులతో ప్రసంగిస్తూ యుద్ధవిరమణ ఒడంబడిక అమలుకు పశ్చిమ ఇరియన్‌కు సమితి విమానాలు, హెలికాప్టర్లు పంపుతుందని అన్నారు.

జకార్తాకు వెళ్తూ దారిలో శ్రీ రిఖే ఇక్కడ ఆగారు. ఇండొనీషియా ప్రభుత్వంతో చర్చలకు వీరు బయలుదేరారు.

సైనిక పరిశీలకులుగా ఇప్పటికి 16 మంది సమితి ఉద్యోగులు వచ్చినట్లు చెప్పారు. "వారంతా స్వీడన్ నౌక దళాధిపతి కీంవ్ నెలిం ఆధ్వర్యంలో ఉన్నారు. మొత్తం 28 మంది పరిశీలకులు వస్తారు. ఆదివారం నాడు మిగతావారంతా వస్తారు."

ఎన్నికలు స్వేచ్ఛగా జరుగుతున్నాయి

శ్రీ నీలం సంజీవరెడ్డి హామీ

చిత్తూరు, ఆగస్టు 24—

చిత్తూరు లోక్‌సభ నియోజకవర్గం ఉప ఎన్నికలో ఓటర్లను ఎవ్వరూ నిర్బంధించరనీ, ఎవ్వరినీ నిర్బంధించటం జరగలేదనీ, స్వేచ్ఛగా ఎన్నికలు జరగటమే కాంగ్రెసు ఆశయమనీ ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి స్పష్టం చేశారు.

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు ఉపాధ్యక్షుడు శ్రీ ఎన్. పి. చెంగల్రాయనాయుడు అధ్యక్షత వహించిన బహిరంగ సభ జరిగింది. శ్రీయుతులు గొట్టిపాటి బ్రహ్మయ్య, జి. ఎస్. మేల్కోటే, అహమ్మద్ మొయినుద్దీన్, ఎం. లక్ష్మీవరసయ్య, బాదాల కృష్ణమూర్తిరావు, ఆదికేశవులునాయుడు, నాథమునిరెడ్డి, డి. శ్రీనివాసయ్యంగారు, గండవరపు హనుమారెడ్డి, సదాలక్ష్మి, టి. కె. టి. ఎస్. ఆర్. తాతాచారి, తిమ్మారెడ్డి ప్రభృతులు హాజరైనారు.

శ్రీ సంజీవరెడ్డి ఇట్లా ప్రసంగించారు:—"మేము కలెక్టరును మరి కొందరు ఉద్యోగులను బదిలీచేసినామని ఒక పుకారును కొందరు లేవదీశారు. ఇది అసత్యం. కల్లోలాలు ఏవీలేకుండా ఎన్నికలు జరపాలని మాత్రమే ప్రభుత్వ ఉత్తరువు. ఇక్కడ ప్రతిపక్షం వారిని కొందరిని అరెస్టు చేసినామని కూడా కొన్ని ప్రాంతాలలో పుకారు పుట్టించారు. ఎవ్వరూ అరెస్టుకాలేదు. ఎవ్వరినీ అరెస్టు చేయలేదని ప్రకటిస్తున్నాను. ప్రతివారికీ స్వేచ్ఛ ఉంది. మా కాంగ్రెసువారిలో ఎవ్వరూ మారలేదు. కాంగ్రెసు వారందరూ కాంగ్రెసు ప్రచారం చేస్తున్నారు. అందరికీ సమాన అవకాశాలు అవసరం. సమానమైన స్థాయి ఉండాలి. కానీ స్వతంత్ర పార్టీ వారి లక్ష్యం, కోట్లు ఆర్జించేవారు కోట్లు ఆర్జించాలనీ, కూలిచేసుకునేవారు కూలిచేసుకుంటూనే ఉండాలని. కానీ కోటీశ్వరుని అదుపు చేయాలి. పేదవాని బిడ్డలు కూడా కామరాజులా, కృష్ణమాచారిలాగా పైకి రావటానికి అవకాశం కల్పించాలి. ఫ్యాక్టరీలు కొనవచ్చు, ఇళ్లు కొనవచ్చు, ఓట్లు కొనరాదు. పేదవాన్ని ఆసరాగా చూసుకొని డబ్బు పెట్టాలంటే, ప్రజలు సహించరు. రెడ్డి—కమ్మ భేదాలు లేవు. స్వతంత్ర పార్టీ తరఫున రెడ్లు కొందరు ప్రచారం చేస్తున్నారు. పూర్వపు జస్టిస్ పార్టీవారు అనేకులు వారికి ప్రచారం చేస్తున్నారు. మా ప్రక్కన త్యాగాలు చేసిన దేశభక్తుడు బ్రహ్మయ్యగారున్నారు. మా ఉపాధ్యక్షుడు చెంగల్రాయనాయుడు. అతడిని నేను చీవాట్లు పెట్టినానని ఒక అసత్య ప్రచారం చేస్తున్నారట స్వతంత్ర పార్టీవారు. ఇది అబద్ధం! మా పార్టీలో అన్ని కులాల వారూ ఉన్నారు. వెనుకబడిన తరగతులవారు మా సిద్ధయ్యనాయుడు అధ్యక్షతన సంఘం పెట్టుకున్నారు. వెనుకబడిన బీద ప్రజలు హరిజనులు మోసపోరు. మా ఆధ్యక్షుడు సంజీవయ్య, మంత్రి సదాలక్ష్మి వచ్చి ఆ సంగతి ప్రజలకు బుజువు చేశారు. ఏ కులము పేరూ చెప్పక ఎవ్వరు పని చేయగలుగుతున్నారు? మీరంతా మాకు ఓట్లు చేయాలని ప్రార్థిస్తున్నాను. మీరందరూ నెహ్రూ నాయకత్వాన్ని బలపరచండని కోరుతున్నాను."

కేంద్రమంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి ఇట్లా ప్రసంగించారు: "నేను రాజాజీకి శిష్యుడను. అందువలన వారు వచ్చినచోటుకల్లా వస్తూ ఉంటాను. వారు పోయిన మార్గాన పోను (నవ్వులు). వారు పెద్దవారు. మమ్మల్ని పులులన్నారు. మేము పులులంకాము. రంగాకు పోటీ పెట్టరాదని కొందరంటున్నారు. రాజకీ

(మిగతా 3 వ పేజీలో)

త్రిపురా సరిహద్దులో సైనికుల గస్తీ

'స్వాధీనేత' వ్యంగ్య చిత్రంపై భూపేశ్‌గుప్తా సమర్థన

ఢిల్లీ, ఆగస్టు 24—త్రిపురాలోకి తూర్పు పాకిస్తాన్ ఉద్యోగులు ఇటీవల అతిక్రమించినప్పటి నుంచీ భారత సైన్యాలు సరిహద్దు రక్షణ బాధ్యత స్వీకరించినట్లు ప్రధాని శ్రీ నెహ్రూ రాజ్య సభలో తెలిపారు.

చైనావారు సరిహద్దు దాటి రావడానికై మైత్రీ పూర్వకంగా స్వాగతం' చెప్పడమే ఆగస్టు 15 వ 'స్వాధీనేత' వ్యంగ చిత్రంలో అంతరార్థమన్న ఆరోపణను కమ్యూనిస్టు వర్గనాయకుడు శ్రీ భూపేశ్‌గుప్తా ఖండించారు. శాంగార్ వర్మ చిత్రాలపై గింజాలు, పశ్చిమ బెంగాల్‌లో ప్రజలు ధరించే శిరస్త్రాణం 'టోకా' ఆధారంతో శ్రీ గుప్తా ఈ వ్యంగ చిత్రాన్ని సమర్థిస్తూ రైతులు—కార్మికుల సహకారాన్ని మాత్రమే అది సూచిస్తుందని అందులో చిత్రించిన పతాకాలకూ చైనా పతాకాలకూ పోలిక ఏదీ లేదని—చైనాతో వివాదం లేక ముందు ఐదేళ్ల క్రితమే 'స్వాధీనేత' వ్యంగ చిత్రాన్ని ఒకసారి ప్రచురించారని అన్నారు.

వాత పూర్వకమైన ఈ రుజువుకు అధ్యక్షుడు డా: రాజేకర్ హుసేన్ సంతృప్తి ప్రకటించారు.

అల్జీర్స్‌లో వ్యతిరేక వర్గాలమధ్య ఘర్షణలు

20 వేలమంది ప్రదర్శకులపై పోలీసుల చర్య

అల్జీర్స్, ఆగస్టు 24—

అల్జీర్స్‌లోని ప్రధాన ప్రభుత్వ కార్యాలయంపై దాదాపు 20 వేల మంది ప్రదర్శకులు దాడిచేసి ద్వారాలను పగులగొట్టి కిటికీలపై రాళ్లు రువ్వి భవనంలోనికి ప్రవేశించ బోగా పోలీసులు మంటలను ఆర్పే గొట్టాలతో వారిపైన నీటిని చిమ్మారు.

నగరంలోనే మరొక ప్రాంతంలో 8000 మంది దౌర్జన్యాలను ప్రారంభించి, కారులను ధ్వంసంచేసి అలజడులు చేశారు. ఈవిధంగా విమోచనదళం యొక్క రాజకీయ సంఘం గెరిల్లాదళాల మధ్యగల వైరుధ్యాలు బయట పడ్డాయి.

ఇక్కడి ప్రజలు అరుస్తూ 'మాటలు చాలు —మాకు చేతలు ముఖ్యం" అని అరిచారు.

రాజకీయ సంఘ సభ్యుడు శ్రీ మహమ్మేదీ ప్రభుత్వ కార్యాలయంపైకి వచ్చి మాట్లాడుతూ "మేము మీ పక్షంలోనే ఉన్నాము ప్రజలు వర్థిల్లాలి" అన్నారు. కాని ప్రదర్శకుల నినాదాల మధ్య ఆయన ప్రసంగం వినిపించలేదు.

ఎందఱోమంది యువకులు అల్జీర్స్ రోడ్లపై ఊరేగింపుగా నడిచారు. దాదాపు 1000 మంది యువకులు వాంప్—డి—మాసోవర్‌వద్ద పోగయారు. అక్కడ వారు మైక్రోఫోన్లలో నినాదాలు జరిపారు. ఎందుకు ప్రదర్శనలు జరుపుతున్నారని ప్రశ్నించగా ఒక యువకుడు ఇట్లా చెప్పారు: "మేము నిరుద్యోగాన్ని వ్యతిరేకిస్తున్నాము. ఫ్రెంచివారు వెళ్లిపోయాక మూతపడిన దుకాణాలు, ఫ్యాక్టరీలను తెరవాలి. మాకు ఉద్యోగాలు కావాలి."

మరొకరు ఇట్లా అన్నారు - "మేము ఎప్పుడూ ఆల్జీరియా జాతీయ విమోచన దళానికి ఎదురు తిరగము. ఇప్పటి సమస్య సైన్యానికి సంబంధించినదికాదు. నిరుద్యోగానికి సంబంధించినది" అని అన్నారు.

జోధ్‌పూర్‌కు రాష్ట్రపతి రాక

జోధ్‌పూర్, ఆగస్టు 24—రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ జోధ్‌పూర్ విశ్వవిద్యాలయానికి ప్రారంభోత్సవం చేయడానికై నేటి ఉదయం ఇక్కడకు చేరారు.

రాజస్థాన్ గవర్నర్ డాక్టర్ సంపూర్ణానంద్, ముఖ్యమంత్రి డాక్టర్ మోహన్‌లాల్ సుఖాడియా ప్రభృతులు విమానాశ్రయంలో రాష్ట్రపతికి స్వాగతమిచ్చారు. తర్వాత శ్రీ సుఖాడియా రాజస్థాన్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిని శాసనసభాపతిని, రాష్ట్రమంత్రులను రాష్ట్రపతికి పరిచయం చేశారు.

పిమ్మట రాష్ట్రపతి టాపులేని కారులో విమానాశ్రయంనుంచి ఉమదేభవనానికి వెళ్లారు. దారిపొడుగునా ప్రజలు బారులుతీరి నిలుచుని వారికి హర్షధ్వానాలతో అభివాదం చేశారు.

నారాయణపేట గ్రామ దేవతకు నరబలి

పోలీసుకుక్క సహాయంతో హంతకుల ఆచూకీ

హైదరాబాదు, ఆగస్టు 23—

ప్రపంచం ఇంత నాగరికంగా అభివృద్ధి చెందుతున్నా ఆగస్టు 16 న మహబూబ్‌నగర్ జిల్లా నారాయణపేట గ్రామంలో కొందరు ఒక బిడ్డను తీసుకొనిపోయి గ్రామ దేవతకు బలి యిచ్చారు. ఈ హంతకులను పోలీసు కుక్క "జిక్కి" గుర్తు పట్టింది.

13 మాసాల బాలిక వసంత అనే బాలికను గ్రామదేవతకు బలియిచ్చారట. ఈ నరబలి జరుగకపూర్వం బాలిక హంతకుల ఇంటివద్ద వున్నట్టు తెలియవచ్చి అనుమానంపై పోలీసులు చుట్టుప్రక్కల కాపురం వున్నవారందరినీ అరెస్టు చేశారు.

నేరాన్ని గురించి ఆచూకీ తెలుసుకోవటానికి చాల కష్టమైనందున, వాసనపట్టడానికి పోలీసు కుక్క "జిక్కి"ని పంపారు. ఈ కుక్క ప్రధమంలో బాలిక ధరిస్తూ వుండిన ... పట్టి, గ్రామం వెలుపల వున్న ఒక గుడివద్దకు తీసుక వెళ్లింది. ఈ పోలేరమ్మగుడి గ్రామం వెలుపల ఒక కొండపై వుంది. ఆ గుడిలో నరబలికి అవసరమైన సరుకులు, ... కూడుకొని పూవ్వు ..., రక్తపు మరకలు కనిపించాయి. అక్కడినుంచి "జిక్కి" పోలీసు స్టేషన్‌కు వెళ్లి అనుమానంపై అరెస్టు చేసివున్నవారిలో హంతకులైన వారిని పట్టుకొన్నది. ఈ నేరాన్ని గురించి ఇంకా దర్యాప్తు సాగుతూనే వుంది.

సాల్ట్‌లేక్ సిటీలో ప్రేలుడు

సాల్ట్‌లేక్‌సిటీ, ఆగస్టు 24—ఇక్కడికి 20 మైళ్ల దూరంలో ఉన్న రాకెట్ ఇంజన్ ఫ్యాక్టరీలో పెద్ద ప్రేలుడు జరిగి ఒక భవనం కూలిపోయింది. చాలమంది కార్మికులు కనిపించడం లేదట. బాచున్‌వద్దగల హెర్క్యులిస్ విద్యుచ్ఛక్తి కంపెనీలో ఈ ప్రేలుడు జరిగింది. ముగ్గురు కార్మికులు మరణించారని తరువాత తెలిసింది. చాలమంది గాయపడ్డారు. రాకెట్ ఇంధనం గల టాంకులు పేలడంవల్ల ఈ ప్రమాదం జరిగింది.

శ్రీధర్మారావు ఎన్నిక సరికాదని ట్రిబ్యునల్ తీర్పు

హైదరాబాదు, ఆగస్టు 24—కర్నూలు జిల్లా జగత్యాల నియోజకవర్గంనుంచి ఎన్నికైన స్వతంత్ర అభ్యర్థి డాక్టర్ ధర్మారావు ఎన్నిక సరికాదని వరంగల్లు జిల్లా సెషన్స్ న్యాయమూర్తి నాయకత్వాన ఏర్పడిన ఒక సభ్య న్యాయవిచారణ మండలి తీర్పు చెప్పింది.

ఈ ఎన్నిక వ్యవహారంలో అర్జీదారుడైన శ్రీ డి. హనుమంతరావుకు హెచ్చుగా ఓట్లు రానికారణంగా డాక్టర్ ధర్మారావు స్థానే తాను ఎన్నికైనట్లు ప్రకటించాలని చేసుకొన్న విజ్ఞప్తిని కూడా విచారణ మండలి త్రోసిపుచ్చింది.

డాక్టర్ ధర్మారావు కంట్రాక్టరుగా వున్నందున ఎన్నికలలో పోటీచేయడానికి వీలులేదనీ, ప్రజాప్రాతినిధ్య చట్టం రీత్యా ఈ ఎన్నికను రద్దుచేయాలనీ అర్జీదారుడు తన ఎన్నికలదావాలో విజ్ఞప్తి చేశారు.

కరీంనగరం జిల్లా బుగ్గారం నియోజకవర్గంనుంచి ఎన్నికైన శ్రీ అంగు నారాయణరెడ్డి (స్వ) ఎన్నిక సరికాదని శ్రీ వి. మోహనరెడ్డి పెట్టుకొన్న దరఖాస్తును ఎన్నికల విచారణ మండలి త్రోసిపుచ్చింది. అర్జీదారుడు తాను చెప్పుతున్న విషయాలన్నీ రుజువు చేసుకోలేకపోయాడన్న కారణంగా దావాను త్రోసిపుచ్చటం జరిగింది.

కర్నూలుజిల్లాలో కలరా

30 మంది మృతి: బడుల మూసివేత

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

కర్నూలు, ఆగస్టు 24—

కర్నూలు పట్టణం చుట్టుపట్ల 22 గ్రామాలలో కలరా వ్యాధి చాలా తీవ్రంగావుంది. ఈ వ్యాధి కారణంగా ఇంతవరకూ 39 మంది చనిపోయినట్లు ఇక్కడికి అందిన వార్తల వల్ల తెలుస్తున్నది.

కర్నూలు పట్టణంలోనూ, కర్నూలు, కడప కాల్వకు అంచుగావున్న ఆత్మకూరు, ఆళ్లగడ్డ, నందికొట్కూరు తాలూకాలకు సంబంధించిన గ్రామాలలో కలరా వ్యాధి సోకింది. 22 గ్రామాలపైకి ఒక్క నందికొట్కూరు తాలూకాలోనే 13 గ్రామాలలో ఈ వ్యాధి వ్యాపించింది. పరిసర గ్రామాలలో 111 మందికి ఈ వ్యాధి సోకింది. 36 మంది మరణించారు. కర్నూలు పట్టణంలో 50 మందికి ఈ వ్యాధిసోకింది. ముగ్గురు మరణించారు.

కలరా వ్యాధి సోకిన గ్రామాలన్నింటిలోనూ పాఠశాలలు మూసివేశారు.

ఈ గ్రామాలలోని పరిస్థితులను పరిశీలించటానికి రాష్ట్ర ఆరోగ్యశాఖ ప్రాంతీయ డైరెక్టర్ డాక్టర్ చంద్రశేఖర్ వచ్చారు. వారివెంట జిల్లా వైద్యశాఖ ఉద్యోగి డాక్టర్ బి. మహంతి ఉన్నారు. ఈ వ్యాధి వ్యాపించకుండా నిరోధక చర్యలు తీసుకొంటున్నారు. ఈ గ్రామాలలో 33,714 మందికి టీకాలు, సూదిమందు వేశారు. కర్నూలులో కలరా రోగులకు చికిత్స చేయటానికి ప్రత్యేకంగా ఒకవార్డు ఏర్పాటు చేశారు.

చిత్తూరులో ప్రశాంతత

సోమవారం నాడు ఎన్నిక ఫలితం ప్రకటన

చిత్తూరు, ఆగస్టు 24— చిత్తూరు లోక్‌సభ ఉపఎన్నిక ఎన్నికల అధికారి శ్రీ బి. కె. రావు, ఎన్నికల ప్రచారాలు ప్రశాంతంగానే సాగుతున్నాయనీ, కొద్ది చోట్ల ఉద్రేకంగా ఉన్నా, ఎన్నిక ప్రశాంతంగానే జరుగుతుందనీ చెప్పారు. 514 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటయ్యాయి. 2500 మంది ఉద్యోగులు పాలని ... ఆగస్టు 26, 27 లలో ఓట్ల లెక్కింపు జరుగుతుందనీ చెప్పారు.

అల్పసంఖ్యాక భాషా వర్గాల హక్కుల రక్షణ

గడచిన 6 నెలల్లో అనేక 'ప్రత్యేక చర్యలు' గైకొన్నట్లు శ్రీ శాస్త్రి వివరణ

ఢిల్లీ, ఆగస్టు 24—

అల్పసంఖ్యాక భాషా వర్గాలవారు ఎప్పుడూ తమకు అన్యాయం జరుగుతున్నదని ఫిర్యాదు చేస్తూ కూర్చో కూడదనీ, అలాగే అధిక సంఖ్యాక వర్గాలవారు కూడా అల్పసంఖ్యాకుల ఇబ్బందులను గుర్తించడం మరచిపోరాదనీ దేశీయాంగ మంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి నేడు లోక్‌సభలో అన్నారు.

అల్పసంఖ్యాక భాషా వర్గాల కమీషనర్ సమర్పించిన రెండవ, మూడవ నివేదికలపై జరిగిన చర్చకు సమాధానమిస్తూ ఆయనిట్లా చెప్పారు. జాతీయ శ్రేయస్సుకోసం మనం అంతా ప్రాంతీయతత్వాన్నీ, స్థానికతత్వాన్నీ విస్మరించాలనీ, వివిధ మతాలకు, కులాలకు, భాషలకు చెందిన ప్రజలు శాంతియుత సహజీవనం సాగించడానికి తగిన వాతావరణం కల్పించాలని వారు అన్నారు.

స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత అల్పసంఖ్యాక భాషా వర్గాలవారి శ్రేయస్సు, వారి హక్కులను కాపాడడానికి కొంత కృషి జరిగిందనీ, ముఖ్యంగా రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణవల్ల ఈ అల్ప సంఖ్యాక వర్గాల సమస్య ఏర్పడిందనీ వారు చెప్పారు. గత ఆరు నెలలో అల్పసంఖ్యాక భాషా వర్గాల విషయంలో రాష్ట్ర ప్రభుత్వాలకు దేశీయాంగశాఖ పంపిన ఆదేశాల అమలు జరిపేందుకు "ప్రత్యేక చర్యలు" తీసుకోవడం జరిగిందనీ, ఈ సమస్యను చాలా ఉన్నత స్థాయిలో పరిష్కరించవలసి వుందనీ, అందువేతనే కొన్నాళ్ళ క్రితం ముఖ్యమంత్రుల సమావేశం ఏర్పాటు చేయటం జరిగిందనీ వారు చెప్పారు. ఆ సమావేశంలో ఈ సమస్యను కూలంకషంగా చర్చించడం ...

(మిగతా 3 వ పేజీలో)

ఉ. కొలంబియా విమానం కూలి 23 మంది మృతి

బొగోటా, ఆగస్టు 24—

ఉత్తర కొలంబియాలోని చరాకా పెరొజ్ విమానాశ్రయం నుంచి బయలు దేరిన శ్రీ సి. 3 విమానం కూలి 23 మంది మరణించారు. 8 మంది బ్రతికి బయట పడ్డారు. వారికి స్వల్ప గాయాలు తగులగా ఆసుపత్రిలో చేర్చారు. విమానచోదకుడు, సహచరుడు, విమాన పరిచారిక చనిపోయారు.

"సేల్సు టాక్సు పత్రిక"

(సేల్సుటాక్సు విషయ ప్రచారక తెలుగు మాసపత్రిక)

బ్రాడీపేట, గుంటూరు-2. జన్మదిన సంచిక 1-9-62.

ముఖ్య ఆశయములు. 1 ప్రభుత్వ చట్టము, నిబంధనలలోని తరుచుగా వచ్చే మార్పులను ప్రజలకు తెలియజేయుట
2 వ్యాపారస్తుల యిబ్బందులకు కోరికలను ప్రభుత్వము వారి దృష్టికి తెచ్చి తొలగించుటకై ప్రయత్నించుట
3 వర్తక సంఘముల తీర్మానములను, ఆశయములను ప్రచారము చేయుట (మొదలగు అన్నిఅవసరములకుపయోగపడుట)

జన్మదిన ప్రత్యేక సంచిక (వినాయకచవితి ప్రత్యేక ఆకర్షణలతో) నాయకుల ఫొటోలు, వ్యంగ్య చిత్రాలు, ప్రశ్నోత్తరాలు, వివిధ వ్యాసాలు ఎన్నైనాలతో 1-9-62 న వెలువడును

చందా వివరం: సంవత్సర చందా రు. 5—50
6 నెలలకు రు 3—00
విడి ప్రతి రు 0—50 (పోస్టేజి అదనం)

ముఖ్యమైన పట్టణాలలో ఏజంట్లు కావలయును — ఎడిటరు.



పండిత డి.గోపాలాచార్యులవారి
అరుణ
స్త్రీల ఆరోగ్యసౌభాగ్యాలకు
ఆయుర్వేదాశ్రమం ప్రైవేట్ లిమిటెడ్ మద్రాసు-17

ఎస్కార్ట్స్‌తో అలవాటు... సరైన అలవాటు



మంచి క్షౌరమునకు
ఎస్కార్ట్స్ బ్లేడులు
అన్ని స్టోర్సులో దొరకును.
దక్షిణ మండలానికి డిస్ట్రిబ్యూటర్సు
హిందూస్థాన్ జనరల్ ఏజన్సీస్
36, జోషియల్ వీధి, నుంగంబాకం
మద్రాసు—34
5/16 పాత పోస్టాఫీసు రోడ్డు
కోయంబత్తూరు—1.
CPH/HI/284

సంగ్రహ ప్రకటనలు

అమ్మకము

సికింద్రాబాదులో 666 చ.గ. ప్లాటు అమ్మకానికి కలదు. ఆదర్శమైన ప్రదేశం. వివరములకు దిగువ అడ్రసుకు వ్రాయండి భగవాన్ మెడికల్ స్టోర్సు, గాంధి ఆస్పత్రి ఎదుట, సికింద్రాబాద్, ఫోన్ 74381, ప్రోకర్సు తేరు

నోటీసు

నర్సాపురం మునిసిపాలిటీ

సవరణ కాబడిన 1920 సం.ము మదరాసు డిస్ట్రిక్టు మునిసిపాలిటీల చట్టము సెక్షన్ 78 ప్రకారం చేయబడిన నోటీసు.

10—8—62 తేదీగల నెం. 100 రు తీర్మానములో లైటింగు ట్యాక్సు 1—10—62 తేదీనుండి, అర్ధ సంవత్సరమునకు బిల్డింగులు, వాటిచే ఆక్రమింపబడి లేక ఆనుకొనియున్న స్థలముల యొక్క, సంవత్సరపు విలువలో నూటికి రూ. 3—లు నుండి 4—లు వరకు పెంచుటకు నర్సాపురం మున్సిపల్ కౌన్సిలువారు ప్రపోజ చేసియున్నట్లు, మద్రాసు డిస్ట్రిక్టు మునిసిపాలిటీల చట్టము సెక్షను 78 ప్రకారము ప్రకటన చేయడమైనది

ఈ ప్రకటన ప్రచురణ చేయబడిన నెల రోజులలో సదరు విధముగా పెంచబడనున్న లైటింగు ట్యాక్సు విషయములో ఆక్షేపణలు ఏమైన యున్నయెడల కౌన్సిలువారిచే విచారింపబడును.

షెడ్యూలు

ఏ ఆస్తిపన్ను — 1—10—62 తేదీనుండి విధించి వసూలు చేయు రేట్లు.

ఆస్తిపన్ను తరగతి — బిల్డింగులు, వాటిచే ఆక్రమించుకొన్న స్థలములు వాటి నానుకొని యున్న స్థలములు

లైటింగు ట్యాక్సు—అర్ధ సంవత్సరమునకు సం.ము వారి విలువలో నూటికి నాలుగు రూపాయిలు

(సం) ఎస్. సీతారామయ్య, కమీషనరు.

ఏజెంట్లు కావలెను

ఆఫ్‌సెట్ క్యాలెండర్లకు ఆర్డర్లు బుక్‌చేయుటకు ఏజంట్లు కావలెను. మనోహరమైన డిజైన్లు లాభదాయకమైన కమీషను వ్రాయండి.

ELITE CALENDAR CO.
P.B 1927, MADRAS-1

కమిషను పద్ధతిపై మా ఆకర్షణీయమైన కేలండర్లకు—డైరీలకు ఆర్డర్లు సేకరించుటకు ఏజెంటు కావలెను

DIPTI PRINTING CO,
66, College Street, Calcutta-12

ఉబ్బసం మందు

సెప్టెంబర్లు చిత్రకూట కొండ మూలిక 14—9—62 పూర్ణిమనాడు పాల పాయసంతో క్షీరంలో వేసికుంటె ఉబ్బసం, దగ్గు, ... మొదలైనవి నివారణమగును. ... వ్రాయండి

Manager, Shri Mahatma Naga Baba, Ayurvedashram P O Chitrakot, U P.

శుభకృతునామ సంవత్సరం
శ్రావణ బహుళ ఏకాదశి
1962 ఆగస్టు 25, శనివారం
బహుళ ఏకాదశి రా 4—48 గం. వరకు
ఆర్ద్ర రా. 4—7 గం వరకు
వర్జ్యం: 16—17 ఘడియలకు పైగా

ఆంధ్రప్రభ

1962 ఆగస్టు 25, శనివారం

అనుకున్నంతా జరిగింది!

గులాతీ కమిషన్‌పట్ల ఆదినుంచి మనం ఏ అనుమానాలైతే పడుతూ వచ్చామో అవే నిజమయ్యేటట్టున్నాయి. కృష్ణా, గోదావరీ నదీజలాల పంపిణీపై 1951 లో ప్లానింగ్ కమిషన్ ఆధ్వర్యాన వివిధ రాష్ట్రాల మధ్య జరిగిన ఒప్పందాన్ని 25 సంవత్సరాల గడువు తీరకుండానే ఎగరగొట్టివేసే ఉపాయం అన్వేషించడం కోసమే గులాతీ కమిషన్ నియమించబడింది. కమిషన్ ఆ ప్రయోజనాన్ని యథావిధిగానే సాధించిపెట్టిందనుకోవచ్చు.

కమిషన్ కేంద్రప్రభుత్వానికి సమర్పించిన నివేదిక పూర్తి వివరాలు అధికారికంగా యింకా ప్రచురించబడని మాట వాస్తవమే. కాని, విశ్వసనీయ వర్గాల ద్వారా తెలియవచ్చిన ఆ నివేదికలోని కొన్ని విశేషాలను బట్టి చూస్తే, గులాతీ కమిషన్ శ్రీ తెన్నేటి విశ్వనాథంగారు చెప్పినట్టు తనను నియోగించినవారి ఉద్దేశ్యం నెరవేర్చిఉంటే వుండవచ్చు గాని, తన యోగ్యతకు తగినట్లు తాను వ్యవహరించక పోవడం ద్వారా తనకు తానే అన్యాయం చేసుకుంది.

కృష్ణా, గోదావరులలో లభించే నీటి మొత్తాన్ని గురించి 1951 ఒప్పందంనాడు ఒక అంచనా వెయ్యడం జరిగింది. అంతకంటె ఎక్కువ మొత్తం నీరు యీ నదుల్లో లభిస్తుందనేది ముఖ్యమైన సమస్య. కమిషన్ యీ ప్రశ్నకు సూటిగా సమాధానం చెప్పినట్లు కనిపించదు. డొంకతిరుగుడుగా యిప్పుడు కట్టగోరే ప్రాజెక్టులనే కట్టితే ఖరారైన సంవత్సరాల తర్వాత యీ నదుల్లో చాలినంత నీరుండదని సూచించినట్టున్నది. అంటే పర్యవసానానికి కట్టదలచిన ప్రాజెక్టులన్నిటికీ తగినంత నీరు ఉండదని చెప్పినట్టే కదా?

నదులలో నీరు యీ విధంగా పరిమితమని చెప్తూనే, మద్రాసుతో సహా ఆరు రాష్ట్రాల వారు నీటిని పంచుకోవాలని వీరు నిర్దేశించడం నిజంగా సాహసమనే చెప్పాలి. కృష్ణా, గోదావరులకూ, మద్రాసుకూ ఎలాంటి సంబంధాలూ లేవు. చాలని నీటిలో సంబంధంలేని రాష్ట్రం పాల్పడడమేమిటి? దీనికి గులాతీ కమిషన్ ఆమోదముద్ర వెయ్యడమేమిటి?

కృష్ణా నీటిని పెన్నకు మళ్ళించి తద్వారా మద్రాసు వరకు గొనిపోవాలనే ప్రయత్నం పూర్వం ఉమ్మడి మద్రాసు ప్రభుత్వం చేసింది. నదీ పరిసర ప్రాంతాలవారి ప్రయోజనాలను నిర్లక్ష్యంచేసి, స్వార్థదృష్టితో ఉమ్మడి మద్రాసు ప్రభుత్వం అనాడట్టి పథకం ఆలోచించి ఉండడం సహజమే. ఆంధ్రులలో రిటైరైన వారిలోగాని, ఉద్యోగం చేస్తున్నవారిలోగాని సూపరింటెండెంట్ ఇంజనీరు హోదా కలిగినవారెవ్వరూ లేకపోయిన కాలమది. ఉమ్మడి మద్రాసు ప్రభుత్వం ఆలోచించిన యీ కృష్ణా పెన్నార్ పథకం కృష్ణా తీరవాసులకే తీరని అన్యాయం చేస్తుందని దరిమిలా ఖోస్లా కమిటీ వచ్చి చెప్పితేతప్ప ఆ ప్రమాదం అప్పట్లో నివారితం కాలేదు.

ఖోస్లా కమిటీ అధిక్షేపించిన దాన్ని యిప్పుడు గులాతీ కమిషన్ రూపాంతరంలో బలపరుస్తున్నది. అయితే యిందుకు గోదావరి నీరు కృష్ణాలోకి మళ్ళించవలసి ఉంటుందనే మాట వాస్తవమే. విడిగా కృష్ణా నీరు దక్షిణాదికి గొంపోవడానికి చాలదు. ప్రత్యేకించి దక్షిణాదికి గొంపోయే నిమిత్తమే గోదావరి నీటిని కృష్ణాలో కలపాలి. కృష్ణా, గోదావరులకు సంబంధంలేని దక్షిణాదికి ఎందుకు గొనిపోవాలంటే దక్షిణాదివారు కోరుతున్నారు కాబట్టి! ఈ నదుల నీటిని యింతమంది పంచుకొనేటప్పుడు, పాపం, మద్రాసును మాత్రం ఏల పంచుకోనివ్వరాదని జాలి దలచి గులాతీ కమిషన్ యీ ఏర్పాటు సూచించినట్టుంది.

నదీతీర వాసుల ప్రయోజనాలు తీరగా మిగిలిన నీటిని యితర ప్రాంతాలవారి కివ్వడానికి మనమెప్పుడూ అభ్యంతరం చెప్పలేదు. ఈ యిచ్చేటప్పుడు నదీ ప్రాంతీయుల ప్రయోజనాలను సంకోచపరచి అయినా సరే మద్రాసువారికి భాగం పెట్టాలని వారి ఉద్దేశ్యమైనట్టుంది: విశాల దృష్టి పేరట బట్టతలకూ మోకాటికీ ముడిపెట్టజూచే ప్రయత్నమిది!

గోదావరి నదిలోని నీరు అత్యధికభాగం సముద్రంపాలై వృధా అయిపోతున్నమాట విజమే. ఇది నివారించడానికే రామపాదసాగరం ప్రాజెక్టు ఆంధ్రకేసరి ప్రకాశంగారి హయాములో సంకల్పించబడితే దక్షిణాదికి అది ఉపయోగపడదనే కారణంచేత తరువాత వచ్చిన ఉమ్మడి ప్రభుత్వాధినేతలు దానిని అణగద్రొక్కివేశారు. అనాడా పథకం సాగనిచ్చిఉంటే, యీనాడు గోదావరి నీటిని కృష్ణాకూ, కృష్ణా నీటిని పెన్నకూ, మద్రాసు గొంపోయే పథకాలకు కూడా వెరపు ఏర్పడి ఉండేదేమో.

ఆ రామపాదసాగరం ప్రాజెక్టును యిప్పుడు పునరుద్ధరణ చేస్తారనే మాట కల్ల. కానైతే, యిక మద్రాసుకు నీటిని గొనిపోయే నిమిత్తం అవసరమైనంత ప్రాజెక్టు నిర్మాణం మాత్రమే గోదావరిపై ఆమోదించడం జరగవచ్చు. ప్రాంతీయ ప్రయోజనాలు యీ పద్ధతిలో నిర్లక్ష్యం కావడం తథ్యం. కాని, మద్రాసుపై అవ్యాజ కరుణాకటాక్షం కలిగిన గులాతీ కమిషన్‌కు యిదేమీ అన్యాయంగా కనిపించకనే, తను సిఫారసు చేసిన ఉమ్మడి నదీ బోర్డులో మద్రాసుకు కూడా స్థానం కల్పించింది.

1951 ఒడంబడికను బుట్టదాఖలు చెయ్యాలని కమిషన్ అభిప్రాయమైనట్టు స్పష్టమే. ఎన్నడూ పరాయి ప్రభుత్వ హయాంలో లేక స్వతంత్ర ప్రభుత్వ కాలంలోనే ప్లానింగ్ కమిషన్ ఆధ్వర్యాన రూపొందించబడిన ఒడంబడికను యిలా చిత్తుకాగితంలాగా పరిగణించడం ఎంత విడ్డూరమైన సంగతో గుర్తించని దుస్థితిలో కేంద్రప్రభుత్వం ఉన్నప్పుడు దాని యింగితమెరిగి ఈ నివేదిక తయారుచేయించిన గులాతీ కమిషన్‌కు యీ విషయమై ఎట్టి ధర్మసంకోచం లేకపోవడంలో ఆశ్చర్యం లేదు.

మహారాష్ట్ర ప్రభుత్వం చేసిన వాదాలు కమిషన్‌కు బాగా నచ్చినట్టున్నాయి. 1951 లో సంకల్పించబడని ప్రాజెక్టులను కూడా యిప్పుడు క్రొత్తగా సంకల్పించుకొని, వాటికి కేంద్ర ప్రభుత్వామోదం సంపాదించి, వారికొరకై ఆంధ్రప్రభుత్వ పథకాలను సంకోచింపజెయ్యగోరే మహారాష్ట్ర ప్రభుత్వ సంకల్పాన్నే గులాతీ కమిషన్ బలపరుస్తున్నట్టుగా ఉంది. కేంద్రప్రభుత్వం కూడా దీనిని బలపరిస్తే ఆంధ్రులకు తీరని అన్యాయం జరిగినట్టే కాగలదు.

ఆంధ్రులు స్వార్థపరులనీ, సంకుచిత స్వభావులనీ విమర్శించే ప్రబుద్ధులు కొంద రుండవచ్చు. ఇది విశాలతపేరట తమ స్వార్థాన్నీ, తమ సంకుచితత్వాన్నీ వెల్లడించుకునే విమర్శ. ఆంధ్రుల కిదివరలో అనేక అన్యాయాలు జరిగాయి. ఇప్పుడు కూడా 1951 ఒడంబడికను బుట్టదాఖలు చేయించే రూపంలో బందిపోటులాంటి ఒక పెద్ద అన్యాయం జరిగే సూచనలు కనిపిస్తున్నాయి. ఆంధ్రులు, ఆంధ్రప్రభుత్వం దీనిని తీవ్రంగా ప్రతిఘటించడం అవసరం.

పంజాబు కాంగ్రెసు విభేదాలు

పరిష్కారానికి మొరార్జీ నియామకం

(ఆంధ్రప్రభ ప్రతినిధి).

ఢిల్లీ, ఆగస్టు 24 పంజాబ్ కాంగ్రెసులో తగాదాలను పరిష్కరించి ముఖ్యమంత్రి శ్రీ ప్రతాప్ సింగ్ కైరాన్, ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు (కైరాన్ మంత్రివర్గంలో మంత్రి కూడా), శ్రీ దర్బారా సింగ్‌ల మధ్య సయోధ్య ఏర్పరచవలసిందిగా కేంద్ర కాంగ్రెసు శాసనసభా సంఘం ఆర్థికమంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్‌ని కోరినట్లు తెలుస్తోంది.

శ్రీ దర్బారాసింగ్ ఇంతకుముందు శ్రీ మొరార్జీ దేశాయ్‌ని కలుసుకొన్నారు. తిరిగి శనివారంనాడు కలుసుకుంటారు. శనివారం నాటికి శ్రీ కైరాన్ కూడా ఇక్కడికి వస్తారు.

పంజాబ్ ప్రదేశ్ కాంగ్రెసు ఎన్నికల అధికారిగా నియమితులైన శ్రీ వీరేంద్ర ఆ పని చేపట్టగలరని తెలుస్తోంది. వీరు నిన్న శ్రీమతి ఇందిరా గాంధీనీ, రక్షణ మంత్రి శ్రీ వి. కె. కృష్ణమీనన్‌నూ కలుసుకొన్నారు.

సరిహద్దువద్ద భారతీయులపై నేపాల్ పోలీసుల దౌర్జన్యాలు

సంపదల కేంద్రీకరణ సమస్య: మంత్రి ప్రకటనపై లోక్‌సభ సభ్యుల విమర్శలు

ఢిల్లీ, ఆగస్టు 23— సరిహద్దు వద్ద భారత పౌరులపై నేపాల్ పోలీసులు దౌర్జన్యాలకు తల్లడిల్లి భయభ్రాంతులను చేసిన సంఘటనలు కొన్ని ఉన్నాయని ప్రధాని శ్రీ నెహ్రూ లోక్‌సభలో తెలిపారు.

శ్రీ బి. జె. ఆజాద్ ప్రశ్నకు జవాబిస్తూ శ్రీ నెహ్రూ ఇంకా ఇట్లా అన్నారు "ఈ సంఘటనలను గురించిన సమాచారం ప్రభుత్వానికి అందింది. కానీ ఇలువంటి సంఘటనల సంఖ్య ఇటీవల ఎక్కువ అయినదన్నమాట మాత్రం నిజం కాదు

"నేపాల్ పోలీసు దాడులను గురించి కేంద్ర ప్రభుత్వానికి బీహార్ ప్రభుత్వం ఎప్పటికప్పుడు తెలియజేస్తూనే ఉన్నది. తీవ్రమైన సంఘటనల విషయంలోనే నేపాల్ ప్రభుత్వానికి ఆక్షేపణ తెలియజేశాము. సరిహద్దు ప్రాంత ప్రజలకు అభయాన్ని ఇస్తూ బీహార్ ప్రభుత్వం తగు భద్రతా చర్యలు తీసుకొంటున్నది.

దేశంలో సంపదల కేంద్రీకరణ జరగడం లేదన్న పరిశ్రమల మంత్రి శ్రీ నిత్యానంద కనుంగో ప్రకటనపై పలువురు సభ్యులు విమర్శించారు.

శ్రీ ఆర్. ఆర్. మొరార్కా, శ్రీ మహావీర్ త్యాగి ప్రభృతులు: ఏ ఆధారంతో మీ రలా చెప్పగలుగుతున్నారు?

శ్రీ ఎస్. ఎం. బెనర్జీ: సంపదల కేంద్రీకరణను గురించి మహలనోబిస్ సంఘం దర్యాప్తు జరుపుతున్నది. ప్రభుత్వం తరపున ఒక నిర్దుష్ట నిర్ణయానికి వచ్చే హక్కు మంత్రిగారికి ఉన్నదా?

శ్రీ హోమీదాజీ: ఈ సమస్యను గురించి శ్రీ గుల్జారీలాల్ నందా వంటి ఒక సీనియర్ మంత్రి ఒక ఉద్దేశంలో ఉంటే ఒక జూనియర్ మంత్రి మరొక ఉద్దేశంలో ఉన్నారు.

సభాపతి: సభ్యుడు ఈ ప్రశ్నను తగు పద్ధతిలో నాకు తెలియజేసి ఉంటే నేను మంత్రిని అడిగేవాడిని.

లఘు పరిశ్రమల విస్తరణ, ప్రభుత్వరంగంలో పరిశ్రమల అభివృద్ధి సంపదల వికేంద్రీకరణకు తోడ్పడుతున్నవని శ్రీ కనుంగో తెలిపారు.

చక్కెర ఎగుమతులు

ఈ సంవత్సరం మొదటి ఏడు నెలలో 210 వేల టన్నుల చక్కెరను మిగతా ఐదు నెలలలో 220 వేల టన్నుల చక్కెరను ఎగుమతి చేయడానికై ఒప్పందాలు కుదుర్చుకొన్నది—అని అంతర్జాతీయ వాణిజ్య మంత్రి శ్రీ మనూభాయ్ షా తెలిపారు.

కెనడాకు వచ్చే సంవత్సరం 1 లక్ష టన్నుల చక్కెర ఎగుమతి చేయడానికి ఇప్పుడే ఒప్పందం కుదిరినది. ఈ బేరాలన్నీ దాదాపు మారకం పద్ధతినే. బదులుగా న్యూస్‌ప్రింట్, ఎరువులు మొదలయినవి దిగుమతి చేసుకొంటాము. పశ్చిమ యూరప్‌లో కొన్ని దేశాలు, కెనడా, సింగపూర్ పశ్చిమ ఆసియా, తూర్పు ఆఫ్రికా, మలయాలకు ఈ ఎగుమతులు చేస్తున్నాము—అని శ్రీ షా వివరించారు.

ఒకప్పుడు పోర్చుగీసు భూభాగమైన డామన్‌లో భూస్వాముల యాజమాన్యపు హక్కులను రద్దుచేసిన ఫలితంగా పరిస్థితి సామాన్యంగానే ఉన్నదని శ్రీ నెహ్రూ ప్రకటించారు.

మొరాదాబాద్‌లో విద్యార్థుల అల్లర్లు

పాతికమంది పోలీసు వారికి గాయాలు

మొరాదాబాద్, ఆగస్టు 23—మొన్న ఇక్కడ విద్యార్థులు ప్రదర్శనలు జరిపిన సందర్భంలో జరిగిన అల్లర్లలో ఒక పోలీసు ఇన్‌స్పెక్టరు, ఎనిమిదుగురు సబ్‌ఇన్‌స్పెక్టర్లు, 20 మంది పోలీసులు గాయపడ్డారు. టికెట్టు లేకుండా ప్రయాణం చేసిన ఏడుగురు విద్యార్థులను అరెస్టు చేసినందుకు నిరసనగా విద్యార్థులు అల్లర్లు చేశారు విద్యార్థులు రైల్వేస్టేషన్‌పై రాళ్ళురువ్వారు. పోలీసుల అధీనంలోవున్న విద్యార్థులను బలవంతంగా విడిపించడానికి విద్యార్థులు ప్రయత్నించారు పోలీసులు గాలిలోకి కాల్పులు జరిపి విద్యార్థులను చెల్లాచెదరు చేశారు

22 మందిని అరెస్టు చేశారు. పరిస్థితి ఇప్పుడు ప్రశాంతంగానే వుంది. అల్లర్లలో సుమారు 15 వేలకు రూపాయలు విలువగల ఆస్తి నష్టమయింది.

పశ్చిమ బెంగాల్‌కు ఆచార్య భావే ప్రయాణం

కలకత్తా, ఆగస్టు 24—ఆచార్య వినోబా భావే పాదయాత్రా కార్యక్రమం క్రింద తూర్పు పాకిస్తాన్‌నుంచి పశ్చిమ బెంగాల్‌కు సెప్టెంబరు 23 న వెళ్ళతారని తెలుస్తున్నది.

ముఖ్యమంత్రి శ్రీ పి. సి. సేన్ స్వాగతం చెప్పుతారు. ఆచార్య భావే ప్రయాణాన్ని గురించి శ్రీ జయప్రకాశ్‌నారాయణ్‌తో మొన్న మాట్లాడినట్లు శ్రీ సేన్ తెలిపారు.

ఆచార్య భావే ప్రస్తుతం అస్సాంలో ధూబ్రీ జిల్లాలోని కోకార్ఝార్‌లో ఉన్నారు. సెప్టెంబరు 5 న పాకిస్తాన్‌లోని రంగపూర్ జిల్లాలో ప్రవేశిస్తారు. పశ్చిమ బెంగాల్ చేరుకొనడానికి 18 రోజులు పట్టుతుంది. కార్యక్రమ తుది నిర్ణయాలు ఇంకా కాలేదు.

రాజస్థాన్ పంజాబ్ మధ్యప్రదేశ్ మంత్రివర్గ వ్యవహారాలు

కాంగ్రెసు కేంద్ర పార్లమెంటరీసంఘ సమీక్ష

(ఎక్స్‌ప్రెస్ వార్తాసంస్థ)

ఢిల్లీ, ఆగస్టు 23—కాంగ్రెస్ కేంద్ర పార్లమెంటరీ సంఘం నిన్న యిక్కడ సమావేశం అయినప్పుడు రాజస్థాన్ ముఖ్యమంత్రి శ్రీ మోహన్‌లాల్ సుఖాడియా శాసన సభా కాంగ్రెస్ పక్షంనుండి విశ్వాస ప్రకటన కోరేందుకు అనుమతించారు.

శ్రీ కుంభారాం ఆర్యపై క్రమశిక్షణ చర్య తీసుకున్న తర్వాత ఏర్పడిన వివాదం దృష్ట్యా కాంగ్రెస్ శాసన సభ్యుల విశ్వాస ప్రకటన పొందడానికి శ్రీ సుఖాడియా కాంగ్రెస్ అధిష్ఠానవర్గ అనుమతి కోరారు.

శ్రీ సుఖాడియా అఖిల భారత కాంగ్రెస్ సంఘంతో సంప్రదించి కాంగ్రెస్ పక్ష సమావేశానికి తేది నిర్ణయిస్తారు. అఖిల భారత కాంగ్రెస్ సంఘం తరపున యీ సమావేశానికి ఒక ప్రతినిధిని పంపుతారని భావిస్తున్నారు.

రాజస్థాన్ మంత్రివర్గ పునర్నిర్మాణ విషయమై ప్రస్తుతానికి ఎట్టి ప్రతిపాదనలేదు.

పంజాబ్‌లో సామరస్యానికి యత్నం

కేంద్ర పార్లమెంటరీ సంఘం ప్రత్యేకంగా పంజాబ్ కాంగ్రెస్ వ్యవహారాలను సమీక్ష చేసింది. పంజాబ్ ముఖ్యమంత్రి సర్దార్ ప్రతాప్ సింగ్ కైరాన్‌కు, పంజాబ్ కాంగ్రెస్‌అధ్యక్షుడు మంత్రి అయిన శ్రీ దర్బారాసింగ్‌కు మధ్య సామరస్యం కుదిర్చేందుకు అధిష్ఠానవర్గం తమ ప్రయత్నం సాగిస్తున్నది.

పంజాబ్ కాంగ్రెస్ ఎన్నికోద్యోగిగా శ్రీ వీరేంద్రను (శాసన మండలి సభ్యుడు) ముఖ్యమంత్రి ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు సమ్మతించారు. కాని శ్రీ వీరేంద్ర యింకా తన సమ్మతి ప్రకటించలేదు.

మధ్యప్రదేశ్ మంత్రివర్గ విస్తరణ

తన మంత్రివర్గ విస్తరణను గూర్చి మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ బి. ఎ. మండ్లోయ్ ఢిల్లీలో కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ సంజీవయ్యను, దేశీయాంగ మంత్రి శ్రీ శాస్త్రిని, కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ కె. కె. షాను కలుసుకొని చర్చించారు. ప్రధాని నెహ్రూను కూడా కలుసుకుంటారు. విస్తరణకు సాధారణ సమ్మతి కోరవచ్చునని తెలుస్తున్నది.

ముస్లింలు వెనుకబడిన తరగతులు స్త్రీలు—యీ మూడువర్గాల తరపున ముగ్గురు ప్రతినిధులను వెంటనే తన మంత్రివర్గంలోకి తీసుకోవాలని శ్రీ మండ్లోయ్ కోరుతున్నారు.

కాంగ్రెస్ పక్షంలోకి ఇతరుల ప్రవేశం

ఇతర పార్టీలకు చెందిన సభ్యులను స్వతంత్రులను పార్లమెంటరీ సంఘం కాంగ్రెస్ పక్షంలో చేర్చుకున్నది.

గోవా పార్లమెంటు సభ్యులు యిద్దరిని శ్రీ ముకీర్ ఘోష్ (స్వతంత్ర) ను శ్రీ డేవిడ్ ముజాని (స్వతంత్ర పార్టీ) ని పార్లమెంటు కాంగ్రెస్ పక్షంలో చేర్చుకున్నారు.

స్వతంత్ర శాసన సభ్యుపై శ్రీ పాండురంగ జాగ్‌హోప్‌ను మహారాష్ట్ర శాసనసభ కాంగ్రెస్ పక్షంలో చేర్చుకున్నారు.

శ్రీ మాన్‌ఫుల్‌సింగ్ (సోషలిస్టు) ను పంజాబ్ శాసనసభ కాంగ్రెస్ పక్షంలో సహ సభ్యుడుగా చేర్చుకున్నారు.

కమ్యూనిస్టు పార్టీ నెలకొల్పిన ప్రజాకూటమి సభ్యుడు శ్రీ పక్కిర్ మొహద్‌ను పుదుచ్చేరి ప్రాంతీయ మండలి కాంగ్రెస్ పక్షంలో చేర్చుకున్నారు.

మధ్యప్రదేశ్ స్వతంత్ర శాసన సభ్యులను కాంగ్రెస్ పక్షంలో చేర్చుకున్నారు. వీరితో కలుపుకొని కాంగ్రెస్ బలం 146 కు పెరిగింది.

పశ్చిమ బెంగాలు శాసన మండలిలో ఏర్పడిన ఖాళీకి కలకత్తా పురపాలక సంఘాధ్యక్షుడు శ్రీ రాజేంద్రనాథ్ మజుందార్‌ను కాంగ్రెస్ అభ్యర్థిగా నిర్ణయించారు.

విశాల ప్రాతిపదికపై ముస్లింలీగ్ సమ్మేళనం

కరాచీ, ఆగస్టు 24—సెప్టెంబరు 4 న ముస్లింలీగ్ సభ్యులను కరాచీలో సమావేశపరిచే నిమిత్తం తాను, మరి కొంతమంది ప్రముఖ నాయకులూ కలిసి విశాల ప్రాతిపదికతో కూడిన ఒక సమ్మేళనాన్ని ఏర్పాటు చేస్తున్నామని ముస్లింలీగ్‌కు చెందిన ఒక ప్రముఖ నాయకుడు శ్రీ చౌదరీ ఖాలిక్ ఉజ్జమాన్ నిన్న ఇక్కడ ప్రకటించారు.

ప్రస్తుతం దేశంలోని రాజకీయ రంగంలో లోపించిన చైతన్యాన్ని పునఃప్రవేశపెట్టడానికే తామీ చర్య తీసుకొంటున్నట్లు చెప్పారు.

త్వరలో జరుగనున్న ముస్లింలీగ్ సమావేశంలో పాల్గొనడానికి పాకిస్తాన్ మాజీ ప్రధాని శ్రీ హెచ్. ఎస్. సుహ్రావర్దీ అంగీకరించవచ్చునని వార్తాపత్రికల వార్తలను నేడు శ్రీ సుహ్రావర్దీ వ్యతిరేకించారు. వీరు అయిదురోజుల క్రితం జైలునుండి విడుదల చేయబడ్డారు.

తాను జైలునుండి విడుదల పొందడానికి పూర్వం, ఇకపై ఏలాటి విధ్వంసక చర్యలలోనూ తాను పాల్గొననని అధికారులకు హామీ నిచ్చినట్టుగా కొన్ని వార్తాపత్రికలలో పడిన వార్తను కూడా వీరు ఖండించారు. తాను ఏనాడూ విధ్వంసక చర్యలకు పాల్పడలేదనీ, అందువల్ల అట్టి హామీ నివ్వవలసిన అవసరం తనకు లేదని అన్నారు.

దేశంలో సైనిక శాసనం ఏర్పడక పూర్వం, దేశంలోని రాజకీయ పక్షాలకు ఎదురవుతూ ఉండిన సమస్యలకూ, ప్రస్తుతం ఎదుర్కొనవలసి ఉన్న సమస్యలకూ ఏకోశానా పోలికలేదనీ, అందువల్ల ప్రస్తుతం దేశం అభివృద్ధి చెందాలంటే, స్థిరంగా సమైక్యంగా ఉండాలంటే దేశంలోని ప్రజాస్వామ్య సంస్థలను పునర్నిర్మించి ప్రజాస్వామ్య విలువలను పునరుద్ధరించాలనీ, దీనికిగాను ఇట్టి ఆశయంగలవారందరూ ఒక్కటిగా చేరాలనీ, ఇది అధికారంకోసం చేసే పోరాటంగా ఉండకూడదనీ అన్నారు.

మాజీమంత్రి మహమ్మద్ అక్బర్ బుగ్తీ అరెస్టు

బెలూచిస్తాన్ ప్రాంతంలో ఒక ప్రముఖ నాయకుడుగా ఉంటూ, పాకిస్తాన్ మాజీ ప్రభుత్వంలో రక్షణశాఖ మంత్రిగా ఉండిన శ్రీ మహమ్మద్ అక్బర్ బుగ్తీని మొన్న ఇక్కడ పాకిస్తాన్ ప్రభుత్వం జారీచేసిన ఉత్తరువు మేరకు అరెస్టు చేశారు.

శ్రీ బుగ్తీ అభ్యంతరకరమైన కార్యక్రమాలలో పాల్గొంటున్నట్లు పాకిస్తాన్ అధ్యక్షుడు శ్రీ అయూబ్‌ఖాన్ ఇటీవల క్వెట్టాలో ఒక సభలో ప్రసంగిస్తూ తెలియజేశారు. దానిమీదట ప్రస్తుతం శ్రీ బుగ్తీని అరెస్టుచేయడం జరిగింది.

పాకిస్తాన్‌లో సైనిక శాసనం అమలులో ఉండిన కాలంలో శ్రీ బుగ్తీకి ఒక హత్యానేరంలో నిందితుడుగా ప్రత్యేక సైనిక న్యాయస్థానంలో మరణశిక్ష విధించడం, అటుపిమ్మట ఆ శిక్షణను జీవిత ఖైదుకు తగ్గించడం, మరికొంత కాలానికి శ్రీ బుగ్తీకి "సత్రమ ప్రవర్తన" అలవడిందనే కారణాన్ని చూపిస్తూ అధ్యక్షుడు శ్రీ అయూబ్ ఖాన్ శ్రీ బుగ్తీపై ఉండిన శిక్షనంతటినీ రద్దు చేయడం జరిగింది.

ప్రస్తుతం క్వెట్టానుండి వస్తున్న ధృవం కాని వార్తల ప్రకారం శ్రీ బుగ్తీ మరికొంతమంది కొండ జాతీయుల సర్దార్లతో కలిసి బెలూచిస్తాన్‌లో ప్రభుత్వ వ్యతిరేకోద్యమాన్ని ప్రారంభించాలని ప్రయత్నిస్తుండినట్లు తెలుస్తోంది.

ఖాక్సార్ నాయకుడు శ్రీ అల్లామ మష్రిక్‌పై గత మార్చిలో విధించి ఉండిన ఆంక్షలను నేడు పాకిస్తాన్ ప్రభుత్వం రద్దు చేసింది. వీరిని ఇచ్ఛా పోలీసు స్టేషన్ సరిహద్దులను వదలకుండా చేస్తూ గత మార్చిలో ఈ ఆంక్షలను విధించారు.

సైనిక శాసనం కాలంలో పాకిస్తాన్ విద్యామంత్రిగా ఉండిన శ్రీ హబిబుర్ రహమాన్‌ను స్విట్జర్లాండ్‌లో పాకిస్తాన్ రాయబారిగా నియమించారు.

కామన్వెల్తు ప్రధానుల సమావేశం

వలసప్రాంతాల మంత్రివర్గ ప్రతినిధులకు ఆహ్వానం

లండన్, ఆగస్టు 24—ఇక్కడ సెప్టెంబర్ 10న ప్రారంభం కానున్న కామన్వెల్తు ప్రధానుల సమావేశానికి హాజరు కావడానికి గాను బ్రిటిష్ గయానా, కెన్యా, మాల్టా, సింగపూర్, ఉగాండాల మంత్రివర్గ ప్రతినిధులను బ్రిటిష్ ప్రభుత్వం ఆహ్వానిస్తున్నదని నిన్న ఇక్కడి వలసలశాఖ కార్యాలయం ప్రకటించింది.

బ్రిటన్ యూరోప్ సమష్టి విపణిలో చేరడానికై చేస్తున్న ప్రయత్నాలకూ, ఈ వలస ప్రాంతాలకూగల సంబంధం వల్లనే ఆ ప్రాంతాల మంత్రివర్గ ప్రతినిధులను ఆహ్వానిస్తున్నట్లు తెలుస్తోంది. సమష్టి విపణిలో చేరడానికై బ్రిటన్ చేస్తున్న ప్రయత్నాలకు సంబంధించిన సమస్యను గురించే ముఖ్యంగా కామన్వెల్తు ప్రధానుల సమావేశంలో చర్చిస్తారని తెలుస్తోంది.

వేదవాఙ్మయ పరిశోధన సంస్థ భవనం

శ్రీ నందాచే శంకుస్థాపన

ఢిల్లీ, ఆగస్టు 23—వేద వాఙ్మయ పరిశోధన సంస్థకొరకై భారత సాధు సమాజం నిర్మిస్తున్న ఒక భవనానికి ప్రణాళికా మంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా నిన్న ఇక్కడ శంకుస్థాపన చేశారు. వేద మంత్రాలతో సంప్రదాయానుసారంగా శంకుస్థాపన జరిగింది. ఈ భవనం నిర్మాణానికి 1,10,000 రూపాయలు ఖర్చు కాగలదని అంచనా వేశారు. ఈ భవనానికి 70 వేల రూపాయలు విరాళంగా ఇచ్చిన బొంబాయి వాణిజ్య ప్రముఖుడు శ్రీ గోకుల్‌చంద్ మొరార్కా పేరిట ఈ భవనాన్ని 'మొరార్కా సాధన భవనం' అని వ్యవహరిస్తారు.

ప్రయాణీకులకు భీమా పథకం

ఢిల్లీ, ఆగస్టు 22—దేశంలో రైలు ప్రమాదాలు హెచ్చుగా సంభవిస్తున్నందున, వారికి రక్షణ కల్పించి ఆకర్షించటానికి వీలుగా జీవిత భీమా పథకాన్ని ఒకదానికి ప్రవేశపెట్టాలని రాజ్యసభలో నిన్న పలువురు సభ్యులు సూచనలుచేశారు. రైలు ప్రమాదాలు విపరీతంగా పెరిగిపోతున్నందున సభ్యులు తమ ఆశ్చర్యాన్ని వ్యక్తపరిచారు. ఈ విధంగా ప్రమాదాలు సంభవించటం పరిపాలనకు అప్రతిష్ఠకరమనీ, ప్రభుత్వం అవసర చర్యలు తీసుకోవాలనీ సూచనలు చేశారు.

ఈ సూచనలకు సమాధానంగా రైల్వే శాఖ మంత్రి శ్రీ స్వరణ్‌సింగ్ ఈ క్రింది విధంగా అన్నారు:—ప్రమాదాలు సంభవించకుండా అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నాము. హెచ్చు పని కల్పించటం వల్ల అలసట చెందుతున్నారన్న ఉద్దేశంతో పరిమితంగానే పని పెట్టడం, హెచ్చుగా పనివున్న చోట అదనంగా సిబ్బందిని నియమించటం జరుగుతున్నది.

ఆర్జెంటీనా సైన్యాధిపతిని పదవినుంచి తొలగింపు

బ్యూనోస్‌ఎయిర్స్, ఆగస్టు 22—ఆర్జెంటీనా సైన్యాధిపతి జనరల్ కార్లోస్ మారిప్ త్యురోలోను పదవి స్వీకరణ చేసిన ఎనిమిది రోజులకు పదవినుంచి తొలగించారు. ఆయన అధికారాన్ని గుర్తించడానికి క్రింది ఉద్యోగులు నిరాకరించడంతో వారి వత్తిడిపై ఈ తొలగింపు జరిగినట్టు తెలుస్తోంది. రెండు వారాల క్రితం జరిగిన తిరుగుబాటులో శ్రీ త్యురోలో జనరల్ తొరాండోతో కలిసి పనిచేయడంవల్ల ఆయన వ్యతిరేక పక్షంవాడని క్రింది ఉద్యోగులు భావిస్తున్నారు.



శ్రావణం ప్రమాణంగాని వారమేమిటి?

శ్రావణమాసం—పేరంటాల మాసం... మంగళ, శుక్రవారాల వ్రతాలు సామాన్యంగా ప్రతి ఇంటా జరుగుతూ ఉంటాయి.

మనువు కుదిరిన క్రొత్తలో మంగళవారాల నోములు తనువు చాలించేవరకో, 'తనం' చాలించేవరకో శుక్రవారం నోములు—నోస్తూ ఉంటారు స్త్రీలు.

శుక్రవారాల నోము ముఖ్యంగా పూర్ణిమ ముందు వారం నోస్తారు—ఇబ్బందులు సబ్బందుల వల్ల ఆ వ్రతం ఏ వారానికైనా మారవచ్చు. మొన్న ఇద్దరు వయస్సు వచ్చిన స్త్రీలు వీధిలో నిలబడి వ్రతాన్ని గురించి మాట్లాడుతున్నారు.

"మూడోవారం అంతముఖ్యం కాదంటారుగా పెద్దలు" అంది ఒకా విడ.

రెండో ఆవిడ కొంచెం రుజాంకుంటూ "గుజ్జు కాదూ... నోచేవాళ్ళ కే వారమైతే మాత్రమేం? శ్రావణం ప్రమాణంగాని వారం 'ప్రమాణ మేమిటి?' అంది.

నిజానికి వ్రతాలు కూడా వీళ్ళనుబట్టి జరుగుతున్నాయి... 'రోకళ్ళు దాస్తే ఆకళ్ళుపోతాయా?' అన్నట్టు, పాపం, వ్రతాలమీద అభిమానాలు తగ్గినప్పటికి మాత్రం... శ్రావణమాసం రాకుండా ఉంటుందా?... చాదస్తులు కొందరు నియమంగా నోములు, నోయకుండా వుంటారా?

నే శనగల కోసం పరుగెత్తలేను....

మొన్న ఒకాయన క్యాంపునుంచి భార్యకు ఉత్తరం వ్రాశాడట "నే వచ్చేలోగా నీ వ్రతాలూ పూజలూ పూర్తి కానియ్యి, ఆ తర్వాత నే శనగల కోసం, మినుములకోసం పరుగెత్తలేను?" అని... పాప మావిడ ఆ ఉత్తరం చదివి... మరుసటి వారమే, మాడువట్టునమానె పెట్టుకొని, మానెడు శనగలు నీళ్లలో పోసిందట.

"ఏమమ్మా అనుకోకుండా ఈ వారం తల పెట్టావు వ్రతం?" అని ప్రక్కవాళ్ళు అడిగితే ఉత్తరం మాట చెప్పకుండా.... "రాత్రి కల్లో దేవి కనిపించి, ఈ వారమే చెయ్యవే ఇందిరా అంది. ఆవిడమాట తీసెయ్యడమేమిటని ముందలు పెట్టాను' అని చెప్పిందట... పాపం కొంద రిలా భర్తను దేవతగా మార్చి చెపుతూ వుంటారు....

పాపం, మగవాళ్ళు శనగలకోసం, పళ్ళకోసం పరుగెత్తడం మామూలుగానే జరుగుతూనే ఉంటుంది.... ఒక ఉద్యోగస్థుడు నిన్నిమిది గంటల కన్నా పేరంటాళ్ళు అయిపోకుండా ఉంటాయా అని, అప్పటిదాకా ఏ వంతెనమీదో కూర్చుని, తోచక వేరుశనక్కాయలు కొనుక్కుతిని ఇంటికి వచ్చాడట....

వచ్చేసరికి వాకిట్లో ఒక పాతిక జతల ఆడ చెప్పులు కనుపించాయట.... వాటిని చూచి "హా! దైవమా" అనుకొని, దొడ్డిద్రోవను లోపలికి ప్రవేశించాడట... లోపల దేవి ఎదుట పాటలు వినిపించాయిట... గొడుగు చూరును తగిలించి, చొక్కా కిటికీలో పెట్టి, కూర్చుని వినడం ప్రారంభించాడట.

"అన్యాయమురా
అతివల మోసగించుట
అన్యాయమురా!...
అలనాటి బాసల
నిపుడే మరచుట
అన్యాయమురా!..."

అని వినిపించిందట పాట. అమ్మవారి దగ్గర ఈ 'అన్యాయం' పాట పాడటమేమిటి?—అని ఆయనగారికోపం వచ్చిందట. కాని ఎలా అవుతాడు?.... ఇంటికి అధికారి అయివుండి కూడా దీనాతి దీనుడై దొడ్డి వసారాలో కూర్చున్నాడట.

బంట్రోతులకంటె భర్తలే నయం!....

ఇంతలో భార్యవచ్చి చూచిందట. 'అయ్యో! వచ్చారా! ఎంతసేపైంది! చెప్పలేదేం?.. చప్పున వెళ్లి ఒక డజను అరటిపళ్లు తెండి.. పేరంటాళ్ళు మిగిలిపోయారు. ఇక్కడున్నట్లు రావాలి' అందిట.

"ఇప్పుడెళ్లి పళ్ళు తేవాలా! నేను రాకపోతే ఏం చేసేదానవు...?"

"ఇంకా నయం. నేను చేసుకోకపోతే ఏమయ్యేదానవు అన్నారు కాదు— చప్పున వెళ్లండి.. వాళ్ళకేవో కబుర్లు చెప్పి కూర్చోబెడతా... వెళ్ళిరావాలి. లేకపోతే మాట దక్కదు" అని ఆవిడ ఆజ్ఞాపించి లోపలికి పోయిందట.

ఆయనగారు "ఇంటికి రావడం తప్పయింది" అని పణుక్కుంటూ సందున పడ్డాడు. పాపమా ఇల్లాలు మాటిమాటికి బైటికి రావడం, పిల్లాణ్ణి పిలిచి 'ఆ వచ్చేది మీ నాన్నేమో చూడు' అనడం మొదలు పెట్టిందిట...

చివరకా కుర్రాడికి విసుగుపుట్టి పేరంటాళ్ళ దగ్గరికి వచ్చి, "మా అమ్మ శనగలిస్తుంది తీసుకోండి... మా నాన్న త్రోవలో ఎదురుపడితే అరటిపళ్లు తీసుకోండి" అన్నాడట....

ఇంటావిడకు కుర్రాడు చెప్పిన మాట తెలియక పేరంటాళ్ళ దగ్గరికొచ్చి, "బంట్రోతును పళ్ళు తెమ్మని పంపా... ఇంకా రాలా? ఎక్కడికి పోతే అక్కడే కూర్చుంటాడు" అన్నదట.

ఆ మాటలకు పేరంటాళ్ళు ముసిముసి నవ్వులు నవ్వుకొని, "ఈ రోజుల్లో బంట్రోతు లంతేనమ్మా వట్టి దండుగ... బంట్రోతులకు చెప్పడంకంటె భర్తలకు చెప్పుకోవడమే నయం!" అన్నారట...

ఇంతలో పిల్లవాడు, 'ఇదుగో అరటిపళ్ళు' అని తేవడం, 'వచ్చాడు బంట్రోతు?' అంటూ ఆవిడ వాటిని తుంచి పంచిపెట్టడం, వసారాలో నుంచి అది విన్న భర్త మనస్సు చివుక్కుమనడం ఒక్కసారే జరిగినాయట...

ఫోనులోనే ఆశీస్సులు... అక్షింతలు....

పేరంటంలో కూడా ఆధునిక పద్ధతులు చాలా వచ్చినాయి. ఇంటింటికి తిరగలేక పిలుపులు ఫోనులో సాగిస్తున్నారు కొంతమంది—"సాయంత్రం అయిదు గంటలకి పేరంటం" అని చెప్పడం.

సరిగ్గా అయిదు గంటలకు అవతలి వాళ్ళు ఫోనుచేసి 'పేరంటం మొదలు పెట్టారా! ఏం జరుగుతోం దిప్పుడు. ముత్తైదులు అక్షింతలు వేస్తున్నారా! నా పేరు కూడా చెప్పి కాసిని వేసుకోండి... మా పనిమనిషి వస్తా అవి తీసుకు వస్తోంది—తీసుకోండి...!' అనడం.

"అలాగా! మీరు రావడం లేదన్నమాట! పెద్దలుగదా పాదాలను నమస్కరించాలనుకొన్నా."

"ఫర్వాలేదు... ఫోనుదగ్గర రేపున్నాగా, ఫోనుకు నమస్కరించండి... కళ్లకు అద్దుకోండి."

"అద్దుకొన్నా..."

"గాడ్ బ్లెస్ యూ"—

"'యూ' అంటే—

"'యూ' అంటే నువ్వే..

"అలా అయితే కష్టం... ఈనోము వారికోసం చేశా!... ఇద్దర్నీ కలిసి దీవించండి... వీళ్ళైతే వారికి ప్రమోషన్ వచ్చేలాగా కూడా దీవించండి..."

"ఆల్‌రైట్... అలాగే కానివ్వండి."

"సంతోషమండీ!"

"సరే, నా పేరుచెప్పి అక్షింతలు వేసుకోండి."

"వేసుకుంటున్నా..."

"గుడ్... వెరీ గుడ్."

మొన్న హైదరాబాదులో ఒకరింట్లో పేరంటం జరిగితే... ఒకరు వస్తూ వస్తూ తమ వెంట ఒక విదేశీ విద్యార్థినికూడా తీసుకువచ్చారట... ఆవిడకు చిన్న గిన్నెలో గంధం ఇవ్వబోతే...అదేదో డ్రింకు అనుకొని, గిన్నెతీసుకొని త్రాగబోయిందట. "ఆ! అ...డ్రింకు కాదు గంధం" అని ఆ ఇల్లాలు లాక్కుందిట...."

"గంధం గంధం" వాట్ గంధం అందిట ఆ తెల్లపిల్ల.

అక్కడున్న ఒక ముసలమ్మ 'మా సంప్రదాయానికి గంధం, మీ సంస్కృతికి గండం' అందిట.

—రావూగు

అస్సాం వరదలు

సహాయక చర్యల సంరంభం

గౌహతి, ఆగస్టు 24— అస్సాంలో వరదలకు గురియైన ప్రాంతాలలో సహాయక చర్యలు చురుకుగా సాగుతున్నాయి. ఈ కార్యక్రమంలో పౌర సిబ్బందికి సైన్యం కూడా తోడ్పడుతున్నది. వరద ప్రాంతాల నుంచి వేలాది ప్రజలను సురక్షిత ప్రాంతాలకు చేరవేయడం పెద్ద సమస్యగా పరిణమించింది. అవసరమైనన్ని పడవలు అందుబాటులో లేకపోవడం చాలా ఇబ్బందిగా వుంది.

గౌహతివద్ద బ్రహ్మపుత్ర నీటిమట్టం మరొక మూడు అంగుళాలు పెరిగింది. ఇప్పుడు ప్రమాద స్థాయికి మించి 7½ అడుగులు వుంది. ప్రమాదస్థాయి 150 అడుగులు. వరదనీరు పొంగి నగరంలోని ముఖ్య వీధులలోనికి ప్రవహిస్తున్నాయి. నూన్‌మతి నూనెశుద్ధి కర్మాగారం ప్రాంతంలో కూడా నీరు నిలిచివుంది.

నౌగాంగ్‌లో బ్రహ్మపుత్ర నీటి మట్టం క్రమంగా పెరుగుతున్నది. మారుమూల ప్రాంతాలకు రాకపోకలు నిలిచిపోయాయి. నౌగాంగ్‌లో ఒక వాలుగేళ్ళపిల్ల మరణించింది. పెక్కు పశువులు మరణించాయి.

సహాయక చర్యలకు మరింత ఎక్కువ ధన సహాయం చేయవలసిందిగా ముఖ్యమంత్రి చాలిహా నిన్న ప్రధాని నెహ్రూకు విజ్ఞప్తి చేశారు.

వరద ప్రాంతాలకు వెళ్ళడానికి వాహన సదుపాయాలు లేవు. రోడ్లకు గండ్లు పడినాయి. విమానాలనుంచి ఆహార పదార్థాలను క్రింద పడవేయడం ప్రారంభించాలని ప్రభుత్వం నిశ్చయించింది.

కామరూప్ జిల్లాలో వరదల పరిస్థితి మరీ హీనమయింది. వర్షాలు బాగా కురుస్తున్నందువల్ల బ్రహ్మపుత్ర నీటిమట్టం అంతకంతకు పెరుగుతున్నది. జిల్లాలో 200 గ్రామాలకు పైగా జలమయమైనాయి.

పూతిమారీ నది క్రమంతప్పి ప్రవహించుతూ తమాల్‌పూర్ ప్రాంతాన్ని వరదమయం చేసింది. పెక్కు కుటుంబాలు నివాసాలు ఖాళీ చేయవలసి వచ్చింది. గౌహతి సబ్ డివిజన్‌లో బ్రహ్మపుత్ర దక్షిణపు గట్టపైవుగల పెక్కు ప్రాంతాలు వరదలకు గురియైనాయి.

నౌగాంగ్ జిల్లాలో ఇంకా వరదలు ఉధృతంగానే వున్నాయి. 542 గ్రామాలకు వరద ముంపు సంభవించింది. 50,690 కుటుంబాలు కష్టనష్టాలకు గురియైనాయి.

అధికారులు ఇంతవరకు వరద బాధితులకు 1700 మణుగుల బియ్యం, 48 మణుగుల ఉప్పు, 12 మణుగుల అటుకులు, 175 మణుగుల పప్పుధాన్యాలు పంచిపెట్టారు.

రోడ్లకు గండ్లు

వరదలవల్ల పెక్కు ప్రదేశాలలో రాకపోకలకు అంతరాయాలు ఏర్పడ్డాయి. కమరీగాం—కోహిమా రోడ్డు, జానియా—కదాంగ్ రోడ్డు, ఉత్తర కామరూప్ జిల్లాలోని పెక్కు ఇతర రోడ్లు మూసివేశారు. పెక్కు రహదార్లు గండ్లు పడినాయి.

పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి విరాళం

పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి శ్రీ పి. సి. సేన్ అస్సాం వరద బాధితుల సహాయార్థం ముఖ్యమంత్రి నిధినుంచి 12,500 రూపాయలను విరాళంగా సమర్పించారు. అస్సాం వరద పరిస్థితిని గురించి శ్రీ సేన్ అస్సాం ముఖ్యమంత్రిని టెలిఫోన్‌లో అడిగి తెలుసుకున్నారు.

వరదల్లో బాలుని మృతి

శివసాగర్ సబ్ డివిజన్‌లోని బందర్ మారిగాంలో క్రిందటి మంగళవారంనాడు ఒక బాలుడు వరదల్లో కొట్టుకుపోయినట్టు అధికారపూర్వకంగా తెలిసింది.

ప్రజలనుంచి విరాళాల సేకరణ

వరద బాధితులు, క్షామబాధితుల సహాయానికై ఏర్పడిన ముఖ్యమంత్రి నిధికోసం ఈ ఏడాది జూన్‌నుంచి ఆగస్టు వరకు ప్రజలనుంచి 1,22,397 రూపాయలు విరాళాలు వసూలు చేశారు.

వరదప్రాంతాలలో ఏనుగుల బెడద

డిబ్రూ నదీతీరంలో గల నేఫాపూ గ్రామం అసలే వరదలవల్ల దెబ్బతిని వుండగా, గ్రామంపై అడవి ఏనుగుల గుంపు దాడిచేసి ఎనిమిది గృహాలను నేలమట్టం చేశాయి. ఏడు గిడ్డంగులలోని ధాన్యాన్ని పాడుచేశాయి. ఈ ఏనుగులు డిబ్రూ సమీప అరణ్యాలనుంచి వచ్చాయి. అనేక ఇతర గ్రామాలలో కూడా దాడులు చేశాయి. బాకాలు వూది, డప్పులు మ్రోగించి వాటిని పారద్రోలాలని గ్రామప్రజలు ప్రయత్నించారు గానీ ఫలితం లేకపోయింది. అందుచేత ప్రజలు ఇళ్ళు విడిచి సురక్షిత ప్రాంతాలకు పోతున్నారు.

గౌహతి వద్ద బ్రహ్మపుత్ర నీటిమట్టం తగ్గుదల

గౌహతి, ఆగస్టు 24—గౌహతి వద్ద బ్రహ్మపుత్ర నీటిమట్టం నేటి ఉదయం మూడు అంగుళాలకుపైగా తగ్గింది. ఇప్పటి నీటిమట్టం 167.15 అడుగులు వుంది. అయితే ఇప్పటికీ ప్రమాదస్థాయికి మించి 7 అడుగులు వుంది.

వరదలతో పాటు ఏనుగుల బెడద

నలుగురి మృతి

కలకత్తా, ఆగస్టు 24—వరదలవల్ల అస్సాం కొండ ప్రాంతాల నుంచిఅస్సాం కొండ ప్రాంతాల నుంచి వచ్చిన ఏనుగులు లే ఫూస్ జిల్లాలోని నలుగురు గ్రామస్థులను నిప్పు తొక్కి చంపాయి. అంతేకాక ఈ ఏనుగులు 40 గుడిసెలను కూలద్రోసినట్లు కూడా తెలిసింది.

చైనాతో పాక్ సరిహద్దు చర్చలు

భారత్ అసమ్మతికి కరాచీ నిరాకరణ

కరాచీ, ఆగస్టు 24—సింకియాంగ్—పాకిస్తాన్ ఆక్రమణ క్రింది కాశ్మీర్ మధ్య సరిహద్దు నిర్ణయంకోసం చైనా పాకిస్తాన్ ప్రయత్నానికి అసమ్మతి ప్రకటిస్తూ భారత దేశం పంపిన పత్రానికి పాకిస్తాన్ జవాబును నిన్న యిక్కడ ప్రకటించారు.

భారతపత్రం పూర్తిగా అసమర్థనీయమని పేర్కొంటూ, కాశ్మీర్ భారత సమాఖ్యలో అన్యాక్రాంతం చేయడానికి వీలులేని అంతర్భాగమని పేర్కొంటున్న భారతదేశ హక్కును పాకిస్తాన్ కాని ఐక్యరాజ్య సమితి కాని ఏనాడు గుర్తించలేదని ఆ సమాధానంలో వివరించారు.

చైనా రాష్ట్రం అయిన సింకియాంగ్‌కు దానికి అనుకొని పాకిస్తాన్ రక్ష క్రింద ఉన్న ప్రాంతానికి మధ్య అంగీకృతమైన సరిహద్దు నిర్ణయంకోసం చైనాతో పాకిస్తాన్ సంప్రదింపులు కాశ్మీర్ తగాదాపై న్యాయమైన శాంతియుత పరిష్కారానికి ఏవిధంగా కూడా భంగకరంకాదని పాకిస్తాన్ సమాధానంలో పేర్కొన్నారు.

సరిహద్దుపై చైనా పాకిస్తాన్ అంగీకారం తాత్కాలికమైనదిగా ఉంటుందని కూడాచెప్పారు.

ఇరుగు పొరుగు రాజ్యాలతో అన్ని సరిహద్దు తగాదాలను శాంతియుతంగా సంప్రదింపులద్వారా పరిష్కరించుకోవాలనే పాకిస్తాన్ విధానం (చైనాతో) యీ చర్చలు ప్రారంభించాలని సంకల్పించడంలో ఉద్దేశమని పేర్కొన్నారు.

భారత పత్రంలో విషమ పర్యవసానాలను గూర్చి బెదిరిస్తున్న ప్రస్తావన నిష్కారణమైనదని, పూర్తిగా అవసరమని పాకిస్తాన్ పేర్కొన్నది. అంతేగాక ఐక్యరాజ్య సమితి ఆశయాల జాబితా ప్రకారం శాంతియుత పద్ధతిలో ఇరుగుపొరుగు రాజ్యాలతో ఘర్షణ అవకాశాలను తొలగించేందుకు పాకిస్తాన్ అచంచలమైన దీక్షతో తన విధానం అనుసరించకుండా బెదరించేందుకు నివారించేందుకు ఆ ప్రస్తావన చేసినట్లు వివరించారు.

గత మే 10 తేదీ పాకిస్తాన్‌కు అందచేసిన భారత అసమ్మతి పత్రంలో వారిదికాని భూభాగంపై చైనాతో లేదా మరొక దేశంతో సంప్రదింపులు సాగించేందుకు పాకిస్తాన్‌కు హక్కు లేదని, అన్యాక్రాంతం చేసేందుకు వీలులేని భారత సమాఖ్య అంతర్భాగాన్ని గూర్చి చైనా పాకిస్తాన్ ప్రభుత్వాల మధ్య ఎట్టి ఏర్పాటు—తాత్కాలికం కావచ్చు, మరొక రకంకావచ్చు—భారత ప్రభుత్వం ఎప్పుడు అంగీకరించదని పేర్కొన్నారు.

విదేశాంగ శాఖ ఉద్యోగి వివరణ

కాశ్మీర్‌పై భారతదేశ సార్వభౌమాధికారాన్ని పాకిస్తాన్ ఏనాడు గుర్తించనందువల్ల సరిహద్దు నిర్ణయం విషయమై చైనాతో పాకిస్తాన్ సంప్రదింపులకు అసమ్మతి తెలియచేస్తూ భారతదేశం పంపిన పత్రాన్ని పాకిస్తాన్ నిరాకరించింది.

పాకిస్తాన్ విదేశాంగ శాఖ డైరెక్టర్ జనరల్ శ్రీ షాహి గత బుధవారం కెట్టాలో యీ విషయం చెప్పారు.

చైనాకు పాకిస్తాన్ రాయబారిగా నియమించిన మేజర్ జనరల్ యన్. ఎ. యం. రజా పెకింగ్ చేరిన మీదట ఉభయదేశాల మధ్య సరిహద్దు సంభాషణల విషయంలో ప్రాథమిక చర్యలు తీసుకుంటారని వెల్లడించారు.

చైనాతో సరిహద్దు సంప్రదింపులు పూర్తిగా మామూలు దౌత్యమార్గాలలో జరుపుతారని జనరల్ రజా చెప్పినట్లు లాహోర్ దినపత్రిక ఒకటి ప్రకటించింది.

పాకిస్తాన్ ఆక్రమణ క్రింద కాశ్మీర్‌లో దాదాపు 4 వేల చదరపు మైళ్ళ విస్తీర్ణం తమదని చైనా పేర్కొన్నట్లు తెలుస్తున్నది.

చెన్‌యీను కలవమని మీనన్‌కు అనుమతి

రాజ్యసభలో మళ్లీ చర్చలు

ఢిల్లీ, ఆగస్టు 24—

జెనీవాలో జరిగిన మీనన్—చెన్‌యీ సంప్రదింపుల విషయం నేడు రాజ్యసభ ప్రశ్నోత్తరాల కాలంలో మళ్లీ చర్చకు వచ్చింది.

శ్రీ ఎ. బి. వాజ్‌పేయీ అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ ప్రధాని శ్రీ నెహ్రూ, ఈ సమావేశం ఒక రకంగా తానుచేసిన ప్రతిపాదన ప్రకారమే జరిగిందని అన్నారు.

శ్రీ మీనన్ జెనీవాకు వెళ్తూ ఉన్నందున వారు అక్కడ చాలమందితో కలుసుకొనవలసి ఉండినందునా, అందులోనూ చైనా విదేశాంగ మంత్రి మార్షల్‌చెన్‌యీ అప్పుడు జనీవాలోనే ఉండినందున, తాను శ్రీ మీనన్‌తో "లడక్ ప్రాంతంలో కాల్పులు జరుపడంవల్ల ఏర్పడిన విషమ పరిస్థితిని గురించి శ్రీ చెన్‌యీతో చర్చించడానికి ఈ అవకాశాన్ని ఉపయోగించుకొనవలసినదిగా చెప్పడమైనదని ప్రధాని శ్రీ నెహ్రూ అన్నారు."

"వారు మొదట సమావేశ భవనం వరండాలో మాట్లాడారని నేను విశ్వసిస్తున్నాను. అప్పుడు చైనా విదేశాంగమంత్రి శ్రీ మీనన్‌ను తన విడిదికి రావలసినదిగా కోరారు. అక్కడ వీరు ఈ విషయమై చర్చించారు అంటే ఒకరకంగా ఈ చర్యలకు రెండవసారి చైనా విదేశాంగమంత్రినుండే ప్రతిపాదన రావడం జరిగింది అని కూడా శ్రీ నెహ్రూ చెప్పారు."

శ్రీ భూపేశ్‌గుప్తా:— మీనన్—చెన్‌యీ సంప్రదింపులను చాలా దేశాలకు చెందిన పురోగామివర్గాల వారిచే ఆహ్వానించబడ లేదా? కొన్ని వార్తాపత్రికలలో ఈ విషయమై "అనుకూలమైన" వ్యాఖ్యానాలు కనిపించాయి కదా?

శ్రీ నెహ్రూ:—మామూలుగా అలాగే జరిగింది.

శ్రీ ఎ. డి మణి:—మీనన్ చెన్‌యీల సంప్రదింపుల కాలంలో పెకింగ్‌లో భారత రాజకీయోద్యోగి చైనా ప్రభుత్వానికి ఒక సందేశాన్ని అందజేయడానికి ఏది సరియైన స్థలం?

శ్రీ నెహ్రూ:—సరి అయిన స్థలం అంటే: అవసరం వచ్చినప్పుడు ప్రతిదీ సరి అయిన స్థలమే.

మార్షల్ చెన్‌యీతో సంప్రదింపులు జరిపిన సందర్భంలో శ్రీ మీనన్ "చైనా సైన్యాలు ఆక్రమంగా చొచ్చుకొని వచ్చిన", సంగతిని గురించి గట్టిగా మాట్లాడారని అయితే మార్షల్ చెన్‌యీ ఈ వాస్తవాన్ని అంగీకరించడానికి నిరాకరిస్తూ, భారతదేశంపైనే నింద మోపడానికి ప్రయత్నించాడని శ్రీ దినేశ్‌సింగ్ శ్రీరాం శాహీ అడిగిన ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

ఇప్పటి నేరాలు సూక్ష్మమైనవి

పోలీసులకు బలంకంటే తెలివి అవసరం: గాడ్గిల్

చండీఘర్, ఆగస్టు 24—ఈ ఆధునిక కాలంలో ఎక్కువ నేరాలు దౌర్జన్యంగానూ తీవ్రంగానూ కాక సూక్ష్మంలో జరిగిపోతున్నారు. ఈ అపరాధాలను పరిశోధించడానికి పోలీసులకు బలంకంటే తెలివి ముఖ్యం—అని పంజాబ్ గవర్నర్ శ్రీ ఎన్. వి. గాడ్గిల్ అఖిల భారత పోలీసు శాఖ కార్యకలాపాల తృతీయ సమ్మేళనానికి ప్రారంభోత్సవం చేస్తూ శ్రీ గాడ్గిల్ ఇలా అన్నారు: "నేరాల నివారణకై బ్రిటిష్‌వారి కాలంలోనూ, స్వాతంత్ర్యసిద్ధి తరవాత కూడా ఎంతగా కృషి చేసినప్పటికి సంతృప్తి కరమైన ఫలితాలు లేవు. పైగా గత ఐదేళ్ళుగా నేరాల సంఖ్య పెరుగుతూనే ఉన్నవని పోలీసు కార్యకలాపాల పరిశీలక సంఘ నివేదిక ద్వారా తెలుస్తున్నది. ఇవికాక ఫిర్యాదు రాని, నమోదుకాని నేరాలు 50 శాతం ఉంటాయి.

"నేరాలు తగ్గుతున్నాయని రాజకీయ నాయకులు, పోలీసు సూపరింటెండెంట్‌లు తమకు తామె సంతృప్తి పడవచ్చును. కానీ నేరాలు అధికమౌతూనే ఉన్నాయి. ఈ నేరాల నివారణకై పోలీసు ఉద్యోగులు తగు కొత్తమార్గాలను అన్వేషించాలి.

"మిశ్రమ ఆర్థిక వ్యవస్థవల్ల దిగుమతులు తగ్గించడంతో కొత్త సమస్యలు వస్తున్నాయి. నల్లబజారు వర్తకులు పోషణులయిన బందిపోటు దొంగలకంటే ప్రమాదకరమైన వారు. కంపెనీల డబ్బును దొంగ లెక్కలు వ్రాసి వెనకవేసుకొనే నిర్వాహకులు దోపిడీదార్లకంటే ప్రమాదకరమైనవారు. మద్యనిషేధాన్ని తప్పనిసరి అయిన నట్లు ఇష్టం లేకపోయినా అమలు జరపడంతో నేరాలను మరింత పెంచినది. ఈ విధమైన నేరాలను అదుపులో పెట్టడానికి పోలీసులకు కావలసినది బలమూ కాదు, జీపులు తుపాకులూ మొదలయిన హంగూ కాదు. సునిసితమైన నేర్పు తెలివి అవసరం."

ఉత్తరప్రదేశ్‌లో వరదలు

గోరఖ్‌పూర్ జిల్లాలో 830 గ్రామాలు వరదపాలు

లక్నో, ఆగస్టు 24—రాప్తి, రోహిణీనదులు పొంగి గోరఖ్‌పూర్ పట్టణాన్ని ముంచివేసే ప్రమాదం ఏర్పడడంవల్ల పట్టణంలోని పల్లపు ప్రాంతాల ప్రజలను సుమారు 50 వేలమందిని సురక్షిత ప్రాంతాలకు తరలించారు. గోరఖ్‌పూర్ జిల్లాలో 830 గ్రామాలు తుడిచిపెట్టుకుపోయాయి. 250 గృహాలు కూలిపోయాయి. మరొక 450 గృహాలు దెబ్బతిన్నాయి. దాదాపు రెండున్నర లక్షల మంది ప్రజలువరదలవల్ల కష్టనష్టాలకు గురియైనారు. ఇంతవరకు నలుగురు మరణించారు.

రాప్తి, రోహిణీ నదులు ఎన్నడూ కని విని ఎరుగనంతగా పొంగుతున్నాయి. రాప్తి నీటిమట్టం 250.95 అడుగులు, రోహిణీ నీటిమట్టం 259.45 అడుగులు వున్నాయి.

గోరఖ్‌పూర్ రక్షణకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు.

వరద బాధితుల సహాయార్థం రాష్ట్ర ప్రభుత్వం లక్ష రూపాయలు మంజూరు చేసింది. సహాయక చర్యలకోసం 350 పడవలను ఏర్పాటు చేసింది.

వ్యవసాయంపై జీవించే వారిసంఖ్య తగ్గించాలి

మంత్రి శ్రీ మొరార్జీ ప్రకటన

మద్రాసు, ఆగస్టు 24—

వ్యవసాయంపై ఆధారపడి జీవించేవారి సంఖ్య వీలున్నంత త్వరలో తగ్గించి భూమిపై ఒత్తిడిని తగ్గించాలని కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ మొరార్జీ దేశాయి ప్రకటించారు.

ఇక్కడికి సమీపంలోని ఎన్నూరులో సూపర్ ఫాస్ఫేట్ కర్మాగారానికి ప్రారంభోత్సవం చేస్తూ మంత్రి ఇట్లా వివరించారు: "70 శాతం మంది జనాభా వ్యవసాయం చేసుకొంటూ కానీ, వ్యవసాయ కూలీలుగా కాని బతుకుతున్నారు. భాగ్యవంతమైన దేశాలలో ఈ సంఖ్య చాలా తక్కువ. పరిశ్రమలు అధికంగా స్థాపించి ఎక్కువగా ఉద్యోగావకాశాలు కల్పిస్తేనే కానీ భూమిపై ఆధారపడి జీవించేవారి సంఖ్య తగ్గదు. కేవలం వ్యవసాయం ద్వారా ఏదేశమూ భాగ్యవంతం కాలేదు. పరిశ్రమలు ద్వారానే ప్రజల జీవన ప్రమాణాలను పెంచగలుగుతాము.

"జనాభా పెరుగుదలకు అనుగుణ వ్యవసాయోత్పత్తిని పెంచడం అవసరమే. ఇందుకు మంచి ఎరువులు విరివిగా ఉపయోగించాలి."

"దేశంలోని అన్ని ప్రాంతాల ప్రజలు అభివృద్ధిని కోరుతున్నారు. అన్ని ప్రాంతాలూ సమంగా అభివృద్ధి చెందేట్లు చూడవలసి ఉన్నది."

మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ కామరాజ నాడార్ అధ్యక్షత వహించారు. శ్రీ కొఠారి అహూతులకు స్వాగతం చెప్పారు.

శ్రీ మొరార్జీ నిన్న ఉదయం ఢిల్లీనుంచి వచ్చారు. నిన్న సాయంత్రమే బొంబాయి వెళ్లిపోయారు.

పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ అంతర్జాతీయ ఆర్థిక సహాయ నిధి నిబంధనలకు కట్టుబడిన ఏ దేశమూ కూడా సరుకులను అంతర్జాతీయ ధరలకు మించి అమ్మడం కాని కొనడం కానీ చేయకూడదన్నారు. రూ. 4 కోట్ల మేరకు దేశంలో గుప్తమైన బంగారాన్ని సేకరించే విషయమై ఇంకా పరిశీలిస్తున్నట్లు తెలిపారు.

మద్రాసులో గత జులై 19 న ద్రావిడ మున్నేట్ర కజగం వారి ప్రదర్శనవల్ల 'ప్రమాద స్థితి'ని చక్కగా పరిష్కరించిన మద్రాసు ప్రభుత్వాన్ని మంత్రి ప్రశంసించారు.

శ్రీ శాస్త్రి వివరణ

(1 వ పేజీ తరువాయి)

కూడా వారు తెలియజేశారు. జాతీయ సమైక్యత మహాసభలో కూడా దీన్ని చర్చించారని శ్రీ శాస్త్రి చెప్పారు.

ఆయన ఇంకా ఇలా తెలియజేశారు.

"జాతీయ సమైక్యత మహాసభ అయిన తర్వాత నేను ఈ విషయాన్ని ప్రాంతీయ మండలులలో కూడా చర్చించడానికి నిశ్చయించాను ప్రాంతీయ మండలులు నిద్రపోతున్నాయని ఒక సభ్యుడు అన్నారు. కాని అవి నిద్రపోవడం లేదని సభ్యులు గుర్తించాలి. ప్రథమంగా ఈ విషయాన్ని చేపట్టిన దక్షిణ ప్రాంతీయ మండలిని నేను అభినందిస్తున్నాను. ఆ మండలి జరిపిన చర్చలే మిగతా రాష్ట్రాలకు ఆదర్శమయినాయి. ముఖ్యమంత్రి సమావేశం చేసిన సిఫార్సులు ప్రాతిపదికగా పాఠ్య పుస్తకాలు, ఉద్యోగాల కేటాయింపు మొదలయిన విషయాలలో వివిధ సౌకర్యాలు కల్పించాలని ప్రాంతీయ మండలులు నిశ్చయించాయి.

"అల్పసంఖ్యాక భాషా వర్గాల హక్కులకు భద్రత కల్పించడానికి చర్యలు తీసుకోడానికై ప్రాంతీయ మండలుల ఉపాధ్యక్షులతో ఒక సంఘాన్ని నియమించడం జరిగింది. దానికి నేను అధ్యక్షుణ్ణి. నిర్ణయాలను అమలు జరపడం ఈ సంఘం పని. ఈ సంఘం ఇంతకు ముందు ఒకసారి సమావేశమయింది. త్వరలో మళ్ళీ ఒకసారి సమావేశం కాబోతున్నది. ఇతర ముఖ్య మంత్రులను కూడా సమావేశానికి ఆహ్వానించాము. ఈ విషయాలను ముఖ్యమంత్రులే స్వయంగా చూడాలని క్రిందటి సమావేశంలో నిశ్చయించాము.

"నిర్ణయాలను అమలుజరపడంలో ఎదుర్కొంటున్న సాధక బాధకాలను చర్చించడానికి ముఖ్యమంత్రులతోనూ, ఇతర మంత్రులతోనూ ఒక స్థాయీ సంఘాన్ని నియమించ దలచాను. ఈ చర్యలన్నీ దాదాపు గడచిన ఆరు నెలల్లోనే తీసుకొనడం జరిగింది. ఈ చర్యలన్నీ పరిస్థితులను మెరుగుపరచడానికి చాలా తోడ్పడ్డాయని నేను భావిస్తున్నాను.

"అల్పసంఖ్యాక భాషా వర్గాల వ్యవహారాల కమిషనర్‌కు కార్యనిర్వాహక అధికారాలు కూడా వుండాలన్న అభిప్రాయంతో నేను ఏకీభవించను. పరిస్థితులను గమనించి, నిర్ణయాలు అమలు జరుగుతున్నయో లేదో చూడడమే కమిషనర్ పని.

నేపాల్‌కు ఇచ్చిన హామీలు సర్వదా పాటించాము

ఢిల్లీ ఆగస్టు 24—

నేపాల్ ప్రభుత్వానికి వ్యతిరేకమైన ఏలాటి చర్యలనూ భారత భూభాగంనుండి జరుపడానికి అనుమతించమని నేపాల్‌కు యిచ్చిన హామీలను భారతదేశం ఎల్లప్పుడూ పూర్తిగా పాటిస్తూ వస్తున్నదని శ్రీ దినేశ్‌సింగ్ శ్రీ పి. ఎం. చోర్డియా అడిగిన ప్రశ్నకు జవాబిచ్చారు.

రెండు నెలల క్రితం నేపాల్‌మంత్రి డా: తులసీగిరి ఈ విషయమై చేసిన ఆరోపణను ఖండిస్తూ శ్రీ దినేశ్‌సింగ్, నేపాల్‌ను ఆనుకొని ఉన్న భారతదేశంలోని రాష్ట్ర ప్రభుత్వాలు ఈ విషయమై తగు నిరోధక చర్యలను తీసుకొన్నాయని కూడా చెప్పారు.

పాక్ అజాద్ కాశ్మీర్‌లలో విధ్వంసక చర్యల శిక్షణ

"చాలా తీవ్రమైన విషయమే" అని ప్రధాని నెహ్రూ ప్రకటన

ఢిల్లీ, ఆగస్టు 24—

పాకిస్తాన్‌లోనూ, అజాద్ కాశ్మీర్‌లోనూ విధ్వంసక చర్యలలో శిక్షణ నిచ్చే శిబిరాను ఏర్పాటు చేసిఉండడం "చాలా తీవ్రమైన విషయమే" నని ప్రధాని నెహ్రూ నేడు రాజ్య సభలో శ్రీ ఎ. ఎం. తారిఖ్‌కు చెప్పారు.

ఈ వృత్తాంతాన్ని గురించి ప్రభుత్వం పలు సారులు ప్రకటించి ఉన్నదనీ, నిర్బంధితులైనా కొందరు విధ్వంసకారులు శిక్షణ శిబిరాల విషయమై నిజం ఒప్పుకున్నారనీ ప్రధాని నెహ్రూ తెలియజేశారు. ఈ వ్యవహారంపైకి సమితి పరిశీలకుల దృష్టిని మరల్చడంకూడా జరిగిందని తాము విశ్వసిస్తున్నట్లు శ్రీ నెహ్రూ తెలిపారు.

జూన్ 1నుండి ఆగస్టు 15 వరకూ పూంచ్ జిల్లాలోని యుద్ధవిరమణ రేఖను పాకిస్తాన్‌లో నుండి వచ్చిన పలుగురు వ్యక్తులు ఉల్లంఘించారనీ, వెంటనే వారిని సరిహద్దు పోలీసులు అరెస్టుచేశారనీ విదేశాంగ వ్యవహారాల ఉపమంత్రి శ్రీ దినేశ్‌సింగ్ నేడు రాజ్యసభలో శ్రీ తారిఖ్ అడిగిన ప్రశ్నకు జవాబుగా చెప్పారు. ప్రస్తుత పరిస్థితులను ప్రభుత్వం జాగ్రత్తగా గమనిస్తున్నదనీ, జమ్మూ కాశ్మీర్ రాష్ట్రాలలో విధ్వంసక చర్యలను నిరోధించడానికి, అట్టి ప్రయత్నాలు చేసినవారినిశిక్షించడానికి తగు చర్యలను తీసుకున్నదనీ అన్నారు.

శ్రీ నీలం సంజీవరెడ్డి హామీ

(1 వ పేజీ తరువాయి)

యూలు అట్లా ఉండవు. ఎందరు సభ్యులున్నారు పోటీ అనేది తప్పదు. తగువారైతే పోటీ చేయుము. కాంగ్రెసుకు పట్టిన దోషం సోషలిజమేనని రాజాజీ చెప్తున్నారు. రాజాజీ గవర్నరు జనరలుగా పని చేసినవారు. చాలా పదవులు నిర్వహించారు. ఈ సోషలిజం వారికి తెలియకుండానే కాంగ్రెసులోనికి వచ్చినదని వారు అంటే, అది నిజం కాదు. తెల్ల ప్రభుత్వానికి పల్లకీ మోసిన జస్టిస్ పార్టీవారిని, తదితరులను ధనికులను కలుపుకుని రాజాజీ ఒక పార్టీ నడుపుతున్నారు. కాంగ్రెసులో అంత గౌండితనం అవినీతి ఉన్నాయని విమర్శిస్తున్నారు. పాటిని పోగొట్టటానికి జస్టిస్ పార్టీతోనూ, ధనికులతోనూ చేరితే ఏమి ప్రయోజనం. రాజాజీకి నెహ్రూ మీద కోపం— కామరాజు మీద కూడా కోపమే. రాజాజీ ఇట్లా చేయరాదు. రంగాగారు మారవచ్చు. రేపు మారుతారు. కృషిక్ లోక్ పార్టీ అంటారు. మరొకటి అంటారు. నాలుగణాలిచ్చి కాంగ్రెసులో చేరుతారు. అయినా నాకూ కామరాజుకు, సంజీవరెడ్డికి రాజాజీ గురువు. వారిని ఏమీ అనం. దూరంగా ఉంటాం. కాంగ్రెసువారు సోషలిజం అనుసరిస్తారని తెలిసి ధనవంతులు, వీళ్లకు ఎన్నికలకు డబ్బు ఇస్తున్నా సోషలిజం అంటున్నారే అని భయపడి ఒక పార్టీ పెట్టారు. కానీ వీరికి పార్టీ పెట్టే గౌరవ స్థాయి లేదు. అందువల్ల ఆస్థాయి కోసం రాజాజీని పట్టుకున్నారు. రంగా గారికి పదవి కావాలి— నెహ్రూగారు ఏదీ ఇవ్వలేదు. కాబట్టి వేరే పార్టీల్లో చేర్నారు. వీరితో విశ్వనాథంగారికి పొత్తు ఏమిటి! ఇద్దరూ కాంగ్రెసు పట్ల కోపంతో ఇట్లా ఏకమైనారు. ఒకే ఇంటిపేరు కల ఇద్దరు వియ్యమొందారట. ఇద్దరి ఇంటిపేరూ 'బండి' వారే. అదేమయ్యా! జ్ఞాతులైన వారు ఎట్లా వియ్యమొందారు అంటే, "వారి బండి గుర్రం బండి, మా బండి ఎద్దుబండి' అన్నారట. అట్లాఉంది ఈ రంగాగారు విశ్వనాథంగారు కలవటం. ప్రజలకు కట్టు బట్ట కావాలి. అది లభిస్తే, పై గుడ్డ కావాలి. అదిదొరికితే, చొక్కాకావాలి. ప్రభుత్వం అందుకు ఏర్పాట్లు చేయాలి. అదిన్యాయమే. పక్క గ్రామానికి విద్యుచ్ఛక్తి వస్తే, ఈ గ్రామానికీ కావాలి. న్యాయమే. ఇది సుభిక్షమైన మార్గం. ఇది కాంగ్రెసు మార్గం. వ్యాపారులు ఎవరు తలెత్తితే వారికి డబ్బిస్తారు. "మన కెందుకయ్యా!" అని ఇచ్చి వేస్తారు. వ్యాపారులకు లాభం వస్తున్నది. నేను పూర్వం సన్‌లైట్ సబ్బు అమ్మేరోజుల్లో, వ్యాపారికి ఖాళీ పెట్టె ఒక్కటే లాభం, ఇప్పుడు లాభాలు పెరిగినాయి. పన్నులు వేస్తే బాధ ఏమి? రాజాజీ కొంచెం అమ్మకం పన్ను వేశారు. కానీ వారి కాలంలో చేసిన అభివృద్ధి ఏమిటి? నేడు ఎన్నో కార్యక్రమాలు సాగుతున్నాయి. ద్రవిడ మున్నేట్ర కజగం, ఆదరణతో ఏ పని జరుగుతుంది. ఏమీ జరగదు. అందు వలన ప్రజలు ప్రయోజనకరమైన కాంగ్రెసును ఎన్నుకోవాలి. రంగా గారు లోక్ సభకు వెళ్లి కూర్చోటం తప్ప చేసే పని లేదు. విశ్వనాథరెడ్డి పార్టీలు మార్చడు. మంచివాడు. అతనికి ఓటివ్వండని కోరుతున్నాను".

మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ కామరాజ్ నాడారు ఇట్లా అన్నారు:— స్వతంత్రపార్టీవారికి మార్పులేవీ వద్దట. అభివృద్ధి కార్యక్రమాలూ వద్దట. పన్నులూ వద్దట. పోలీసులు ఉంటే చాలట. చదువులు, ఆహారం, వృత్తులు, ఇవేవీ అక్కర లేదు! ఉన్నవృత్తులు ఉండాలట. పేదవాడికి చదువు నిర్బంధం చేస్తే, వాడికి చదువెందుకయ్యా! వాడి తండ్రికి చదువు లేదు. వాడి తాతకు చదువు లేదు!" అనేది స్వతంత్రపార్టీ నాదం. కానీ తిండిలేకున్నా, బట్ట లేకున్నా, ఇల్లు లేకున్నా, కాంగ్రెసును తిట్టారు. మంచిదే. ఏవిలేకున్నా కాంగ్రెసునే తిట్టాలి కానీ, ఇవన్నీ ఉన్నవారికి కూడా కాంగ్రెసుపైన కోపం వచ్చి స్వతంత్ర పార్టీని పెట్టుకోవలసిన అవసరం ఏమి వచ్చింది? రైతులకు చిన్న పరిశ్రమలకు అప్పులు కావాలి. రోడ్లు కావాలి— బడులు కావాలి. అన్నీ కావాలి. పన్నులు మాత్రం వేయరాదట. ఇక ప్రభుత్వం ఎట్లా నడుస్తుంది? స్వరాజ్యం ఎందుకు వచ్చిందంటారు? మనం అందరం బాగు పడడానికి వచ్చింది. సౌకర్యాలు చేయాలి. సౌకర్యాలకై ధనం వెచ్చించాలి. సౌకర్యాలను పెంచాలి. డబ్బును వినియోగించాలి పెట్టెలో పెట్టి పూజించటానికి కాదు. దేశమంతా బాగుపడాలికానీ స్వరాజ్యం కూడా అక్కరలేని డి. ఎం. కే.కు తీరా స్వరాజ్యం వచ్చేసరికి, దానిని నాశనం చేయ బుద్ధి పుట్టింది. దీనికి స్వతంత్ర పార్టీ సహాయం దేనికి? దీని నిండా పాత జస్టిస్ పార్టీవారు చేరారు. వీరులోగడ, స్వాతంత్ర్యం వస్తే, బ్రాహ్మణ రాజ్యం ఏర్పడుతుందని చెప్పి, బ్రాహ్మణ అబ్రాహ్మణ భేదాలు లేవనెత్తారు. తీరా స్వరాజ్యం వచ్చేసరికి, అది అందరి రాజ్యం అవటం చూసి, తమ ధనికతత్వం ప్రదర్శించుకుంటున్నారు. వారి అసలు రూపం అది. గాంధీగారు కష్టపడి, మనం అందరం కలసి బతికే మార్గం చూపారు. ఇప్పుడు అటువంటి ఐకమత్యాన్ని భగ్నం చేయాలని కొందరు పూనుకొన్నారు. వారికి టిక్కెట్టివ్వద్దు. కాంగ్రెసుకే టివ్వండి".

శ్రీ టి. ఎన్. విశ్వనాథరెడ్డి వందన సమర్పణ చేశారు.

వియత్నాం శాంతి సంఘ నివేదికకు భారత మద్దతు

ఢిల్లీ ఆగస్టు 24—

ఉత్తర వియత్నాం, దక్షిణ వియత్నాంలను రెండింటినీ, దక్షిణ వియత్నాం ప్రజలకు సహాయపడుతున్నదన్న ఉద్దేశ్యంతో అమెరికా ప్రభుత్వాన్ని విమర్శిస్తూ వియత్నాంలోని అంతర్జాతీయ పర్యవేక్షణ సంఘంలోని అధిక సంఖ్యాకులు తయారు చేసిన నివేదికతో భారత ప్రభుత్వం ఏకీభవిస్తున్నదని ప్రధాని శ్రీనెహ్రూ నేడు రాజ్యసభలో వెల్లడించారు.

భారత, కెనడా దేశాల ప్రతినిధులచే సంతకాలు చేయబడిన ఈ శాంతిసంఘ నివేదికలో వియత్నాం విషయంలో జెనీవా ఒడంబడికను ఉల్లంఘించే అమెరికా వారి చర్యలను కప్పి పుచ్చడానికై ఉత్తర వియత్నాంనుండి దక్షిణ వియత్నాంలోనికి అక్రమ ప్రవేశాలు జరుగుతున్నాయనే బూటకాన్ని పైకి తీసుకొని రావడం జరగలేదా? అని శ్రీ భూపేశ్‌గుప్తా ప్రశ్నించారు.

దానికి సమాధానమిస్తూ శ్రీ నెహ్రూ, శ్రీ గుప్తా చెప్పింది "పూర్తిగా అసత్యపు ఆరోపణ" అని అన్నారు. శాంతి సంఘం నివేదిక బాగా చర్చించబడినదనీ, నిష్పక్షపాతమైనదనీ వాస్తవమైనదనీ అన్నారు.

ముస్లిం ప్రాంతాలపనుల మంజూరులో జాప్యం

శ్రీ సలావుద్దీన్ ఒవాసీ వివరణ

హైదరాబాదు, ఆగస్టు 24—హైదరాబాద్ కార్పొరేషన్‌లోని ప్రతిపక్షులెన్నికైన ముస్లిం నియోజకవర్గాలుగా ఉన్న ప్రాంతాలలో అభివృద్ధి పనులు సక్రమంగా మంజూరు చేయడం లేదని ఈ విషయమై ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి, రాష్ట్ర పట్టణశాఖపాలక మంత్రి శ్రీ ఆలపాటి వెంకట్రామయ్యవద్దకు రాయబారం వెళ్లాలనీ హైదరాబాద్ కార్పొరేషన్‌లోని మజ్లిస్ సంఘ నాయకుడు శ్రీ సలావుద్దీన్ ఓవాసీ ఒక ప్రకటన చేశారు.

ప్రతిపక్ష సభ్యులు ఎన్నికైన నియోజకవర్గాలలో అభివృద్ధి పనులు మంజూరుచేయడానికి కార్పొరేషన్‌లోని కాంగ్రెసు పక్షం పాక్షిక దృష్టితో వ్యవహరిస్తున్నదనీ, 1961—62లో అభివృద్ధి పనులకై కేటాయించిన ధనంలో హెచ్చుధనం అభివృద్ధి చెందిన కొత్త పేటలకు మంజూరు చేస్తున్నారేగానీ, పాత నగర ప్రాంతంపట్ల హెచ్చు ఆసక్తి చూపడం లేదనీ వీరన్నారు. నిరుటి సంవత్సరం అభివృద్ధి పనులక్రింద రూ. 20 లక్షలు మంజూరు చేశారనీ, ఇందులో పాతనగరంలోని అభివృద్ధి పనులకు రూ. 1 లక్ష కూడా మంజూరు చేయలేదనీ పాతనగరంలో జనాభా సగానికి పైగా ఉన్నారని శ్రీ ఓవాసీ అన్నారు.

మాస్కో, ఆగస్టు 24—మొన్నరాత్రి అధ్యక్షుడు డీగాల్‌పై హత్యాప్రయత్నం జరిగిన తర్వాత రష్యా ప్రధాని శ్రీ కృశ్చేవ్ ఆయనకు ఒక తంతివిసంపుతూ ఇట్లా అన్నారు: "మీ ప్రాణాలు తీయడానికి ప్రయత్నించినవారిని నేను తీవ్రంగా కంటగించుకున్నాను. మీరు క్షేమంగా ఉండగలరని ఆశిస్తున్నాను."

'ఎడిసన్' ఎలెక్ట్రికల్ అపయన్సెస్ ఖరీదు ఎక్కువైనా ఎక్కువ కాలం పనిచేయును. దేశమంతటా అమ్మబడుతున్నవి.

ఆంధ్రప్రదేశ్‌కు సోల్ డిస్ట్రిబ్యూటర్లు
సెంట్రల్ ట్రేడింగ్ కంపెనీ,
3120, రాష్ట్రపతి రోడ్డు, సికింద్రాబాద్ (ఏ. పి.)

లక్ష్యాన్ని నిర్ణయించుకొని బయలుదేరండి...

కార్పొరేషన్ బ్యాంక్

క్యుములేటివ్ డిపాజిట్ స్కీం

మీరు జీవితములో అన్ని అవసరములు పొందడానికి మంచి అవకాశము కలిగించును.

కరెంట్ వడ్డీ రేటు సాలుకు 5%

మీ జీవితంలో మొదటి లక్ష్యాన్ని ఈ దినమే నిర్ణయించుకొని మీ నిలవలను ఆంధ్రప్రదేశ్‌లోని దిగువచోట్ల మా బ్యాంకు ఏ బ్రాంచీలోనైనా సి. డి. అకౌంటులో జమ లుకట్టండి

★ చిత్తూరు ★ రాయదుర్గ ★ ఆదోని ★ హైదరాబాద్
★ సికింద్రాబాద్ ★ నెల్లూరు ★ కడప ★ ప్రొద్దుటూరు
★ నంద్యాల ★ తాడిపత్రి ★ చీరాల

The Canara Banking Corporation Limited
కెనరా బ్యాంకింగ్ కార్పొరేషన్ లిమిటెడ్
(స్థాపితము : 1906)

రిజిస్టర్డు ఆఫీసు: ఉడిపి
అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసు: మెంగుళూరు



నా తలనొప్పి ఎలా తగ్గుతుంది?"

ఏమో ఎప్పుడు అవసరమొస్తుందో ఎప్పుడూ అమృతాంజనం దగ్గర వుంచుకోవటం ఉత్తమం. అమృతాంజనం యింట్లో వుందంటే మీరు నిశ్చింతగా వుండవచ్చు.

అమృతాంజన్ లిమిటెడ్
14/15 లజ్ చర్చిరోడ్డు, మద్రాసు-4
బొంబాయి-1. కలకత్తా-1. న్యూఢిల్లీ-1.

JWT-AM 1881

పూర్తిగా కడిగివేయునది!
క్వింక్
వాషబుల్ రాయల్ బ్లూ
మరకలు పడితే ఇంకేమాత్రమూ చిక్కు లేదు. 'పార్కర్'స్ వాషబుల్ రాయల్ బ్లూ సిరా, సబ్బు మరియు నీళ్లతో సులువుగా కడిగి వేయబడును.
క్వింక్ ఒక్కటే సాల్వ్-X తో గూడిన సిరా
భారతదేశంలో తయారు చేయుబ.
చెల్‌పార్క్ కంపెనీ లిమిటెడ్
గిండి, మద్రాసు 32
ఇది ప్రపంచంలో ఎక్కువగా కోరబడే పెన్‌లను నిర్మించే పార్కర్ పెన్ కంపెనీ ఉత్పత్తి

మార్కెట్ ధరలు

వెండి బంగారు

మద్రాసు

మద్రాసు, ఆగస్టు 24—

సవరన్ 8 గ్రాములు 100—00
పాటా బంగారు
10 గ్రాములు 130—00
మూసా బంగారు
10 గ్రాములు 128—25
వెండి కడ్డీ రెడీ
1 కిలోగ్రాము 220—50
చిలర ధర
10 గ్రాములు 2—25

నూనె ధరలు

వేరుసెనగ (80 కిలో గ్రాముల బస్తా)
కోరమాండల్ వేలురకం రు 78—00
79—00
వేసవిపంట రు. 75—00
76—00

వేరుసెనగ నూనె, 100 కిలో గ్రాములు మద్రాసువద్ద (సుంకంతో సహా) రెడీ రు 187—00
సెప్టెంబరు 188—00
63 జనవరి 182—50

ఆముదం (100 కిలోగ్రాములు కాండీ తిరుపత్తూరు సరకు, మద్రాసువద్ద రు 160—00

కొబ్బరినూనె (16—6 కిలోగ్రాముల డబ్బా పన్నుతో సహా) యుప్ ఎస్ క్వలిన్ రు 49—00
ఆలోన్ రు 48—00

సెనగపిట్టు (72—06 కిలో గ్రాముల బస్తా) ఎక్స్‌పెల్లర్ రకం రు 30—50

చక్కెర 100 కిలోగ్రాములు టోకు ధర రు 110—06 నుండి రు 111—31

న్యూయార్కు ప్రత్తిధర

ఆక్టోబరు

న్యూయార్కు, ఆగస్టు —23
ప్రారంభ ధర 33—67
నేటి ముగింపు ధర 33—70

'ఫతే సింగ్‌తో అటో ఇటో తేల్చుకుంటాను'

తారాసింగ్ ప్రకటన

అమృతసర్, ఆగస్టు 23—అకాలీదళానికి ఎన్నికైన అధ్యక్షునిగా చెప్పుకొంటున్న సంత్ ఫతేసింగ్‌తో తాను అటో యిటో తేల్చుకోడానికి సిద్ధంగా వున్నానని మాస్టర్ తారాసింగ్ నిన్న ఇక్కడ ప్రకటించారు. శిరోమణి గురుద్వార ప్రబంధక్ మండలి సర్వసభ్య సమావేశంలో ఈ విషయం తెల్చుకుంటానని వారు చెప్పారు

తారాసింగ్‌పై అవిశ్వాస తీర్మానాన్ని చర్చించడానికి సర్వసభ్య సమావేశాన్ని జరపాలని శిరోమణి గురుద్వార ప్రబంధక్ మండలిలో సంత్ ఫతేసింగ్ అనుయాయులైన 16 మంది సభ్యులు మండలి అధ్యక్షుడు సర్దార్ కృపాల్‌సింగ్ షేక్ వాలాకు విజ్ఞప్తి చేశారు.

ఉస్మానియా గ్రాడ్యుయేట్సు అసోసియేషన్ రాఫిల్
గడువు పొడిగింపు
ముగింపు తేది: 30—6—1963
డ్రాయింగు తేది: 15—8—1963
ఒక టిక్కెట్టుకొని ఉస్మానియా యూనివర్సిటీ ఎండోమెంటు ఫండ్ వృద్ధికి తోడ్పడండి.
రు. 25,000/— రు. 10,000/— రు. 5,000/—
185 యితర నగదు బహుమతులు కలవు
టిక్కెట్లు హైదరాబాదు ఎగ్జిబిషన్ గ్రౌండ్సులోను, కాలేజీలలోను దొరకును

4½ శాతం
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి ఋణము
1974 నకు దయచేసి పెట్టుబడి పెట్టండి
ఋణం మొత్తం రూ. 10 కోట్లు
అమ్మకం వెల రూ. 99-50 శాతం
ప్రారంభ దినం 1962 ఆగస్టు 27 వ తేదీ

గుణము నిచ్చుటకు! గ్యారంటీ కొరకు!
కొనండి!
ప్యారిస్ ఎరువులు - ప్రథమశ్రేణికి చెందినవి
Parry's
అమోనియం ఫాస్ఫేట్
సూపర్ ఫాస్ఫేట్
బోన్ సూపర్ ఫాస్ఫేట్
అన్నిరకాల పంటలకు
ఎరువుల మిశ్రమములు
మరియు
ఇన్‌సెక్టిసైడ్స్ అండ్ ఫంగిసైడ్స్
వివరాలకు:
ది ఈస్ట్ ఇండియా డిస్టిలరీస్ అండ్ షుగర్ ఫ్యాక్టరీస్ లిమిటెడ్ పోస్టు బాక్సు 12. మద్రాసు – 1.
ది ఈస్ట్ ఇండియా డిస్టిలరీస్ అండ్ షుగర్ ఫ్యాక్టరీస్ లిమిటెడ్ పోస్టు బాక్సు 45. గుంటూరు – 4

శ్రీ సుఖాడియా నాయకత్వం

కాంగ్రెస్ శాసనసభ్యుల విశ్వాస ప్రకటన ఏర్పాటు

జైపూర్, ఆగస్టు 24—రాజస్థాన్ ముఖ్యమంత్రి శ్రీ మోహన్‌లాల్ సుఖాడియా శాసనసభ కాంగ్రెస్ పక్షంనుండి కొత్తగా విశ్వాస ప్రకటన కోరుతారు

ఇందు నిమిత్తం కాంగ్రెస్ పక్షం సెప్టెంబరు 4 తేదీ యిక్కడ సమావేశం అవుతుంది

కొందరు వ్యక్తులు సృష్టించతలచిన రాజకీయ అనిశ్చిత పరిస్థితి లేకుండా చేసేందుకు ప్రభుత్వం సమర్థవంతంగా పనిచేసేందుకు కొత్తగా కాంగ్రెస్ శాసన సభ్యులనుండి విశ్వాస ప్రకటన పొందడానికి అనుమతి కోరుతూ ముఖ్యమంత్రి గత మాసం 17 తేదీ ప్రధాని నెహ్రూ, దేశీయాంగ మంత్రి శ్రీ శాస్త్రి, కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ సంజీవయ్య లేఖలు వ్రాశారు

కాంగ్రెస్ కేంద్ర పార్లమెంటరీ సంఘం అందుకు అంగీకరించింది.

ఇట్లా విశ్వాస ప్రకటన కోరడంవల్ల కాంగ్రెస్ పక్షంలో ముఠాలు ఉన్నది లేనిదీ ఎవరు ఏవైపు ఉన్నది తెలిసిపోతుందని శ్రీ సుఖాడియా పత్రికా విలేఖరులతో చెప్పినట్లు 'ఎక్స్‌ప్రెస్ వార్తా సంస్థ' వార్త

శ్రీమతి రాజ్‌బన్సీ కోలుకొంటున్నారు

హైదరాబాదు, ఆగస్టు 23—మాజీ రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్రప్రసాద్ సతీమణి శ్రీమతి రాజ్‌బన్సీదేవి ఆరోగ్యం నిన్న ఉదయంనుంచీ కొంత మెరుగ్గా వున్నది నిన్న తెల్లవారు జామున 2 గంటలకు పరిస్థితి కొంత తీవ్రంగా వున్నా, ఉదయంనుంచీ చాల మెరుగ్గా కన్పిస్తున్నదనీ, ఆమెకు ఇంకా పూర్తిగా స్మారకం రాలేదనీ, ఉష్ణం సరిగానే వున్నదనీ, నాడి, రక్త ప్రసారం సరిగానే వుంచటానికి తీవ్రకృషి జరిగిందనీ డాక్టర్ శ్రీ వాత్సవ తెలియజేశారు.

తూ. బెర్లిన్‌లో రష్యా సైనికాలయం

రద్దుచేస్తున్నట్లు ప్రకటన

మాస్కో, ఆగస్టు 23—బెర్లిన్‌లో రష్యా సైనిక కార్యాలయాన్ని రద్దు చేస్తున్నట్టు సోవియట్ యూనియన్ ప్రభుత్వం నిన్న ప్రకటించింది. ఈ కార్యాలయం ఇంతవరకు వ్యక్తుల రాకపోకలు మొదలైన వ్యవహారాలను చూస్తున్నది

ఈ విధులను తాత్కాలికంగా తూర్పు జర్మనీలోని రష్యాదళాల ప్రధాన కార్యాలయానికి అప్పగించినట్టు రష్యా రక్షణశాఖ పేర్కొంది

ఈ రాకపోకల నిర్వహణ విషయమై ఈ నిర్ణయాన్ని బ్రిటన్, అమెరికా, ఫ్రెంచి అధికారులకు రష్యా తెలియజేసిందని 'టాస్' ప్రకటించింది

రష్యా దళాల ఆధిపత్యాన్ని అక్కడ రద్దు చేయడం ద్వారా బెర్లిన్‌లో తూర్పు జర్మనీ ఒడంబడికకు ప్రయత్నాలను ప్రారంభిస్తున్నదని అమెరికా ప్రభుత్వ ప్రతినిధి నిందించారు.

అయితే ఇప్పుడు అమలులో ఉన్న నాలుగు దేశాల ఒప్పందాలకు లొంగి బెర్లిన్‌లో రష్యా తన విధులను నెరవేర్చవలసి ఉన్నదని ఈ ప్రతినిధి అన్నారు.

గురువారంనాడు ఎన్నూరులో సూపర్ ఫాస్ఫేట్ ఎరువుల కర్మాగారాన్ని ప్రారంభించిన కేంద్ర ఆర్థికమంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్ కర్మాగారంలో మద్రాసు మంత్రులు కామరాజనాడార్, యం. భక్తవత్సలం, ఆర్. వెంకట్రామన్‌లతోనూ, శ్రీ కొరారీతోనూ కలిసి కర్మాగారం అంతా పరిశీలిస్తున్నారు

పశ్చిమ బెర్లిన్ మేయరు, విల్లీబ్రాండ్ట్ సతీమణి రత్‌బ్రాండ్ట్, గత శుక్రవారం తూర్పు జర్మన్ పోలీసుల కాల్పులలో హతుడైన కాందిశీక యువకుని సమాధి నిర్మించనున్న ప్రాంతంలో పుష్పగుచ్ఛాల నుంచుతున్నారు. మేయర్, బ్రాండ్ట్, వారి కుమారుడు ప్రక్కనున్నారు

ఎలిజబెత్‌విలీకి కాంగో విమానం

కటాంగా నిరసన లేఖ

ఎలిజబెత్‌విలీ ఆగస్టు 23—కాంగో వైమానిక శాఖ డిసి 4 విమానం ఒక సంవత్సరం తరువాత మొదటిసారిగా కటాంగా ప్రయాణానికి లియోపాల్‌విలీనుంచి వచ్చింది

ఈ విమానం రాకపై సమితి ప్రకటన అంతవరకూ ఆశ్చర్యాన్ని కలిగించింది

సమితి, కటాంగా ప్రతినిధులు చెప్పిన ప్రకారం ఈ విమానం రాకను ముందుగా కటాంగా అధికారులకు తెలియజేయలేదట

కటాంగా సమితికి ఈ విమానయానాల ప్రారంభంపై నిరసన లేఖను సంపినట్లు ప్రభుత్వం ప్రకటించింది

ఈ లేఖలో వ్రాస్తూ—కాంగో విమానంలో వచ్చిన ప్రయాణీకులు అక్రమంగా కటాంగాలో ప్రవేశించినట్లేనని, వారిని వెంటనే అరెస్టు చేయడానికి అధికారం ఉన్నదని హెచ్చరించారు

దానినిబట్టి లియోపాల్డ్‌విలీ ప్రభుత్వం నిర్ణయించిన చర్యలను అమలుజరిపే ఏజెంటుగా సమితి తయారయినదని తెలుస్తున్నదని ఈ లేఖలో పేర్కొన్నారు. ఈ విమానంలోనుంచి ముగ్గురు యూరోపియన్ వర్తకులు మాత్రం దిగారు

టెలిఫోన్ పరికరాల దొంగ శంకరరావు అరెస్టు

హైదరాబాదు, ఆగస్టు 23—తాను టెలిఫోన్ శాఖ ఉద్యోగినని చెప్పి ఇండ్లలోకి వెళ్లి విలువగల టెలిఫోన్ పరికరాలు కాజేస్తూ వచ్చిన శంకరరావు అనే వ్యక్తిని ఇటీవల పోలీసులు అరెస్టు చేశారు గత 15 రోజులుగా వీరు పోలీసు నిర్బంధంలో వున్నారు రేపు నాజె స్టేట్ కోర్టులో నేర విచారణ జరుగుతుంది వీ రింతవరకూ నగరంలో 15 దొంగతనాలు చేశారట ఇతనివద్ద కెమెరాలు, గడియారాలు, సైకిళ్లు, టెలిఫోన్ పరికరాలు మొదలైన [illegible] వేలు ఖరీదు చేయగలవి దొరికినవి. [illegible] ప్రముఖ ఉద్యోగులు, వాణిజ్యవేత్తల గృహాలలో దొంగతనాలకు, నమ్మకద్రోహానికి పూనుకున్నారు

ప. ఇరియన్‌కు పాక్‌దళాలు

సరఫరాకు పాకిస్తాన్ అంగీకారం

సమితి ఆగస్టు 24—పశ్చిమ ఇరియన్‌కు సమితి తరపున పనిచేయడానికి భద్రతాదళం అంతటిని సరఫరా చేయడానికి పాకిస్తాన్ అంగీకరించినట్టు నిన్న సమితికి తెలియజేశారు.

అంటే పాకిస్తాన్ 1800 మంది సైనికులను పశ్చిమ ఇరియన్‌కు పంపుతూంది వీరు స్థానిక పోలీసుదళంతో కలిసి సమితి పాలన సహాయంతో శాంతిభద్రతను కాపాడుతారు

తన ప్రఖ్యాత నిర్ణయాన్ని సమితిలో పాక్ ప్రతినిధి సర్ జఫ్రుల్లాఖాన్ సమితి కార్యదర్శి ఉథాంట్‌కు తెలియజేశారు

గాజానుంచి ఉద్యోగుల ప్రయాణం

గాజా, సినాయ్ ప్రాంతంలోని సమితి అత్యవసరదళంలోని 8 మంది ఉద్యోగులు పశ్చిమ ఇరియన్‌లో సమితి పరిశీలకులుగా పనిచేయడానికి నిన్న గాజానుంచి బయలుదేరారు ఈ ఎనిమిదిమందిలో నలుగురు భారత ఉద్యోగులు, ఇద్దరు స్వీడన్, ఇద్దరు బ్రెజిల్ ఉద్యోగులు.

బ్రిటన్ విజ్ఞాన శాస్త్రాభ్యుదయ సంఘ సమావేశం

భారత ప్రతినిధిగా డాక్టర్ ఆత్మారామ్ వెళ్తారట

కలకత్తా, ఆగస్టు 24—ఆగస్టు 29 నుంచి సెప్టెంబరు 5 వ తేదీ వరకు మాంచెస్టర్‌లో జరిగే బ్రిటన్ విజ్ఞాన శాస్త్రాభ్యుదయ సంఘం వార్షిక సమావేశానికి భారతదేశం తరపున ప్రతినిధిగా కేంద్ర [illegible] పరిశ్రమల పరిశోధ[illegible] డైరెక్టర్ డాక్టర్ ఆత్మారామ్ వెళ్తారని భారతీయ విజ్ఞాన శాస్త్ర మహాసభ సంఘం ప్రకటించింది. డాక్టర్ ఆత్మారాం ఈ సంఘానికి కార్యదర్శి కూడా.

రెండవ బాండుంగ్ సమావేశ సన్నాహాలు

ప్రాథమిక సమావేశానికి 23 దేశాల అంగీకారం

జకార్తా, ఆగస్టు 24—బాండుంగ్‌లో రెండవ సారి ఆసియా-ఆఫ్రికా దేశాల సమావేశాన్ని ఏర్పాటుచేయడానికిగాను ఈ సంవత్సరాంతంలోపుగా ఒక ప్రాథమిక సమావేశం జరుగుతుందనీ, ఇందులో పాల్గొనడానికి భారతదేశం, పాకిస్తాన్, సింహళాలతోపాటు మొత్తం 23 దేశాలు అంగీకరించాయనీ ఇండొనీషియా విదేశాంగ శాఖ ఉప మంత్రి శ్రీమతి సుపేని చెప్పారని "అంతారా" వార్తా సంస్థ ప్రకటించింది

ఈ ప్రాథమిక సమావేశం విదేశాంగ శాఖ మంత్రుల స్థాయిలో జరగాలని కూడా ఈ 23 దేశాలూ అంగీకరించాయని శ్రీమతి సుపేని చెప్పారు.

ఈ ప్రాథమిక సమావేశం బాండుంగ్‌లో జరుగుతుందనీ, అందులో ఆసియా-ఆఫ్రికా దేశాల సమావేశానికి స్థలాన్నీ, కాలాన్నీ నిర్ణయించి, ఒక చర్చనీయాంశాల జాబితాను తయారు చేస్తారని కూడా చెప్పారు

ఈ ఆసియా-ఆఫ్రికా దేశాల సమావేశంలో పాల్గొనడానికి టాంగన్యీకా, సౌదీ అరేబియా తదితర దేశాలు కూడా చాలా ఆసక్తిని కనబరుస్తున్నట్లు తెలుస్తున్నదని శ్రీమతి సుపేని వెల్లడించారు

హిందూ-ముస్లిం సంబంధాలపై సదస్సు

వారణాసిలో సెప్టెంబరు 12 నుంచి 27 వరకు

వారణాసి, ఆగస్టు 24—అఖిల భారత శాంతి సేన మండలి సెప్టెంబరు నెలలో ఇక్కడ హిందూ—ముస్లిం సంబంధాలపై ఒక సదస్సును నిర్వహించనున్నది. ఈ సదస్సు సెప్టెంబరు 12 నుంచి 27 వరకు జరుగుతుంది. శాంతి సేన మండలి అధ్యక్షుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ్ సదస్సులో పాల్గొన వచ్చునని తెలుస్తున్నది. శ్రీ అశోక్ మెహతా, శ్రీ జడ్. ఎ. అహమ్మద్, శ్రీ కమలాపతి త్రిపాఠీ ప్రభృతులకు ఆహ్వానాలు పంపారు

నాగపూర్ విద్యార్థుల ప్రదర్శనలు

నాగపూర్, ఆగస్టు 22—అంజుమాన్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు నిన్న మూకుమ్మడిగా ముస్లిం జింఖానాలో ప్రవేశించి కుర్చీలను, బల్లలను తిరగద్రోసి కిటికీ తలుపులు పీకివేసి, విద్యుచ్ఛక్తి తంతులను ధ్వంసంచేశారు ఈ విద్యార్థులందరూ 20 ఏళ్లలోపువారు

రెండు నెలలుగా జీతాలు ఇవ్వటంలేదని నిరసనగా అంజుమాన్ పాఠశాల ఉపాధ్యాయులు రెండురోజులనుంచి సమ్మె చేస్తున్నారు

పాఠశాల వ్యవహారాలను అవకతవకగా నిర్వహిస్తున్నారని వివాదాలు చేస్తూ విద్యార్థులు నల్ల జెండాలతో ప్రదర్శనలు జరిపారు. పాఠశాల యాజమాన్యం వారిపట్ల నిరసనగా విద్యార్థులు రెండురోజులనుంచి వూరేగింపులు సాగిస్తున్నారు

ఆగ్రాలో తప్పుడు పట్టాలు, డిప్లమోలు

లక్నో, ఆగస్టు 24—ఆగ్రా విశ్వ విద్యాలయానికి సంబంధించిన తప్పుడు పట్టాలు, డిగ్రీలను సృష్టించినందుకు 7 గురికి కారాగార శిక్షలు విధించారనీ, విశ్వవిద్యాలయ అర్హత పరీక్షలకు సంబంధించిన ప్రశ్నపత్రాలను బయట పెట్టినందుకు 8 మందిపై నేరవిచారణ సాగుతున్నదనీ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి ఉపమంత్రి శ్రీ కోశభన్ రాయ్ శాసన సభలో అన్నారు

క్రీడాలోకం:

బాస్కెట్‌బాల్‌లో గుంటూరు కాలేజి విజయం

జెయిన్ కాలేజి పందాలు

మద్రాసు, ఆగస్టు 23—గుంటూరు హిందూ కాలేజి బృందం జెయిన్ కాలేజి బాస్కెట్ బాల్ ఫైనలులో లాకాలేజీ జట్టును 71—69 తో ఓడించి సోమసుందరం బాస్కెట్ బాల్ బిరుదును గెలుచుకున్నారు

విజేతలు ఆదిలోనే 8 పాయింట్లతో ఆధిక్యత సంపాదించుకున్నారు తరువాత లాకాలేజీ జట్టు సహజ సామర్థ్యంతో ఆడి కొంత పోటీ యిచ్చారు అరగంట విరామం వేళకు స్కోరు 34—28 పాయింట్లు అయి ఉండింది. ఉత్తరార్థంలో ఉభయ బృందాలు దాదాపు సరిసమానంగా పాయింట్లు సాధిస్తూ ఆట ముగిసే వేళకు తుదకు హిందూ కాలేజి జట్టు విజయం పొందింది

హిందూ కాలేజి 71 (వెంకటేశ్వరులు 23, సోమయ్య 20, సాంబశివయ్య 12, శ్రీనివాసమూర్తి 12)

లాకాలేజి 69 (సూరి 29, ఏ టి థామస్ 18, పళనిస్వామి 10)

యం. యు. సి. ఫుట్‌బాల్

ఆగస్టు 28 నుండి మొదలు

మద్రాసు, ఆగస్టు 23—ఇక్కడ యీ నెల 28 వ తేదీ ప్రారంభం కాగల యం. యు. సి. ఫుట్‌బాల్ పందాలకు 32 బృందాలు పోటీ చేస్తున్నాయి

బయటవూర్లనుండి వచ్చిన విఖ్యాత జట్లలో యం. ఇ. జి. బెంగుళూరు, కేరళ స్టేట్ ట్రాన్సుపోర్టు (తిరువేంద్రం) మైసూరు రాష్ట్ర పోలీసు పాండిచేరి బృందం, వై. యం. యఫ్. ఏ రేణిగుంట, శక్తివిలాస్ బస్ సర్వీస్ ఐరయూర్, సన్‌రైజ ఫుట్‌బాల్ క్లబ్ (సింహళం) ఉన్నాయి

స్థానిక ముఖ్య జట్లతో లీగ్ ఛాంపియనుల ఐ సి యఫ్. రన్నర్సు అప్ ఏంకో, దక్షిణ రైల్వే, స్టేట్ బ్యాంక్ బృందాలు కలవు.

మోహన్ బాగన్‌కు ఛాంపియన్ షిప్

కలకత్తా, ఆగస్టు 23—మోహన్ బాగన్ జట్టు ప్రస్తుత ఛాంపియన్లు ఈస్టుబెంగాల్ జట్టును 2—0 గోలుతో ఓడించి కలకత్తా సీనియర్ లీగ్ ఫుట్‌బాల్ బిరుదును గెలుచుకుంది. ఈ రెండు గోలులు మోహన్ బాగన్ సెంటర్ ఫార్వర్డు యుంపురకాయస్త సాధించాడు

ఫైనలులో ప్రసాద్, సుబ్బారావులు

మద్రాసు, ఆగస్టు 23—అయోలా కాలేజి ఆటకాడు ప్రసాద్, ఐ. ఎ. టి. కి. చెందిన సుబ్బారావును అయోలా కాలేజి టేబిల్ టెన్నిస్ ఫైనలులో ఎదుర్కొనున్నారు

ప్రేక్షకులకు అభిమాని యైన బిరామరావును ప్రసాద్ సెమిఫైనల్సులో వరుస గేములలో 21—16 21—17 తో ఓడించి ఫైనలు చేరుకున్నాడు సుబ్బరావు, వి. కె. సీతారామన్‌ను (వివేకానంద) 21—15, 21—6, 21—15 తో గెలిచాడు

డబుల్సు సెమి ఫైనల్సులో సుబ్బరావు గోపాల కృష్ణన్, యస్. వి. కృష్ణన్ ప్యాన్లను 21—13, 21—16, 21—12 తోను పద్మనాభన్ రామకృష్ణరావు (పాలిటెక్నిక్) విశ్వనివాసన్ రామ కృష్ణన్ (జెయిన్) బృందాన్ని 21—17, 21—10, 16—21, 15—21 21—16 తో ఓడించారు

కెంట్ జట్టు 7 వికెట్లకు 265

పాకిస్తాన్ తొలిఇన్నింగులో 380

కాంటర్బరీ, ఆగస్టు 23—ఇక్కడ పాకిస్తాన్ కెంట్ జట్ల మధ్య జరిగిన క్రికెట్ పోటీలో పాకిస్తాన్ జట్టు తొలి ఇన్నింగులో సాధించిన 380 పరుగులకు మారుగా 7 వికెట్ల నష్టానికి సాయంత్రం ఆట ముగిసేవేళకు 265 పరుగులు సంపాదించింది. (బాబ్ విల్సన్ 83 ఆలెన్ డిక్సన్ 64).

సెమిఫైనలుకు కృష్ణన్ చేరిక

విగో, (స్పెయిన్) ఆగస్టు 23—భారత టెన్నిస్ మేటి ఆటకాడు రామనాథన్ కృష్ణన్ యిక్కడ అంతర్జాతీయ టెన్నిస్ పందాల సెమిఫైనల్సు చేరుకున్నాడు ఆయన నిన్న జె కసాడో (స్పెయిన్)ను 6—2, 6—1 తోను నేడు జి. హ్యాన్సు (రొడీసియా) 9—7, 6—1 తోను వోడించాడు

ఆగస్టు 27 న కడప, కర్నూలు రైతుల సమావేశం

హైదరాబాదు, ఆగస్టు 22—ఆగస్టు 27న కడప, కర్నూలు రైతుల ఇబ్బందులను గురించి చర్చలు జరుపటానికి చాగలమర్రిలో ఒక సమావేశం జరుగుతుంది. రాష్ట్ర నీటిపారుదలశాఖ మంత్రి శ్రీ ఏ సి. సుబ్బారెడ్డి ప్రారంభోత్సవం చేస్తారు సభాపతి శ్రీ బి వి సుబ్బారెడ్డి అధ్యక్షత వహిస్తారు ఈ సమావేశాన్ని రాష్ట్ర సర్వోదయమండలి కార్యదర్శి శ్రీ ఆర్ కె రామలింగారెడ్డి ఏర్పాటు చేస్తున్నారు. ఈ సమావేశంలో పై రెండు జిల్లాలకు సంబంధించిన అందరు రైతులు పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు.

మొరాదాబాద్ విద్యార్థుల విడుదల

మొరాదాబాద్, ఆగస్టు 24—ఇక్కడ రైల్వే స్టేషన్ వద్ద ఆగస్టు 21 న దొమ్మీ సందర్భంగా అరెస్టయిన 21 మంది విద్యార్థులనూ వారు చదివే విద్యా సంస్థల అధిపతులు, తల్లిదండ్రుల హామీమీపై విడుదల చేశారు.

టిక్కెట్లు లేకుండా రైలు ప్రయాణం చేసిన 15 మంది విద్యార్థులను పోలీసులు అరెస్టు చేసినందుకు నిరసనగా పట్టణ విద్యార్థులు ఆగస్టు 21 వ ప్రదర్శనలు జరిపినపుడు వీరిని అరెస్టు చేశారు.

పట్టణంలోని కళాశాలల అధిపతులు జిల్లా మేజిస్ట్రేట్ అధ్యక్షతన సమావేశమై విద్యార్థులను అదుపులో పెట్టడానికై తగు చర్యలు తీసుకోవాలని తీర్మానించారు

సమితి సర్వసభలో దక్షిణాఫ్రికా సమస్య

చర్చించాలని సమితికి భారత పాకిస్తాన్ల విజ్ఞప్తి

సమితి, ఆగస్టు 24—దక్షిణాఫ్రికాలోని భారత—పాకిస్తాన్ జాతీయుల విషయంలో దక్షిణాఫ్రికా ప్రభుత్వం అనుసరిస్తున్న విధానానికి సంబంధించిన సమస్యను సమితి సర్వసభ్య మండలి చర్చనీయాంశాలలో చేర్చాలని సమితికి లాంఛనప్రాయమైన విజ్ఞప్తిని సమర్పించడంతో భారతదేశంతో నిన్న పాకిస్తాన్ కలిసివచ్చింది.

ఈ విషయంలో గత వారంలో సమితిలోని భారత ప్రతినిధి శ్రీ బి. ఎన్. చక్రవర్తి చేసిన ప్రకటనను పోలిన ప్రకటనే నిన్న సమితిలోని పాకిస్తాన్ సహాయ ప్రతినిధి శ్రీ ఎ ఎ హమీద్ అలీ కూడా చేశారు ఈ రెండు ప్రకటనలతోనూ దక్షిణాఫ్రికా ప్రభుత్వం గత సంవత్సరం సమితి సర్వసభ్య మండలిలో ఈ సమస్య విషయమై చేసిన తీర్మానాన్ని అమలుజరుపలేదని ఆరోపించారు. ఆ తీర్మానం ప్రకారం భారత పాకిస్తాన్‌లతో దక్షిణాఫ్రికా ప్రభుత్వం సంప్రదింపులు జరుపవలసిఉంది. అయితే దక్షిణాఫ్రికా ప్రభుత్వం ఇంతవరకూ అట్టి సంప్రదింపులను ప్రారంభించక పోవడమే గాక, ఇక ముందు ప్రారంభిస్తుందనడానికి కూడా ఏలాటి సూచనలనూ చేయలేదని ఈ ప్రకటనలలో పేర్కొన్నారు.

దక్షిణాఫ్రికా అనుసరిస్తున్న జాతి వివక్షణ విధాన ఫలితంగా అక్కడి భారత జాతీయులు అనుభవిస్తున్న కష్టాల సమస్యను ఈ సంవత్సరం సమితి సర్వసభ్య మండలి చర్చనీయాంశాల జాబితాలో దక్షిణాఫ్రికాలోని జాతి విభేదాల సమస్యకు జోడిస్తారని తెలుస్తోంది

రెండు భాగాలుగా ఉన్న ఈ అంశాన్ని సమితి సర్వసభ్య మండలి చర్చనీయాంశాలలో చేర్చాలనే ప్రతిపాదనను బలపరిచే దేశాల సంఖ్య నేడు 42 కు పెరిగింది ఫిలిప్పైన్స్, నేపాల్ దేశాలు కూడా ఈ ప్రతిపాదనను బలపరిచేవారిలో చేరడం వల్లనే ఈ సంఖ్య అభివృద్ధి చెందింది ఈ 42 దేశాలలో యుగోస్లావియా దేశం మినహా మిగిలిన దేశాలన్నీ ఆసియా ఆఫ్రికా దేశాలే.

సమితి సర్వసభ్య మండలి 17 వ వార్షిక సమావేశం సెప్టెంబరు 18 న ప్రారంభమౌతుంది.

సోషలిస్టు శాసనసభ్యుడి బహిష్కరణ

నెలరోజుల పాటు

లక్నో, ఆగస్టు 24—సభాపతి ఆజ్ఞలను ఉల్లంఘించినందుకు ఉత్తరప్రదేశ్ సోషలిస్టు శాసనసభ్యుడు శ్రీ కాశీనాథ్ మిశ్రాను నిన్న నెలరోజులపాటు సభనుండి బహిష్కరించారు.

ఉత్తరప్రదేశ్ మోటారు బండ్ల (ప్రయాణికుల) బిల్లుపై చర్చ ముగించాలని ప్రభుత్వ పక్షం ఒక తీర్మానం ప్రతిపాదించినమీదట కూడా బిల్లుపై మాట్లాడాలని శ్రీ మిశ్రా పట్టుబట్టారు. కూర్చోమని సభాపతి ఆదేశించగా సోషలిస్టు సభ్యుడు ఆయనతో వాగ్వాదానికి దిగారు

అందుమీదట ముఖ్యమంత్రి శ్రీ చంద్రభాను గుప్తా ప్రతిపాదనపై శ్రీ మిశ్రాను నెలరోజులు సభనుండి బహిష్కరించారు.

మోటారు బండ్ల బిల్లును ఆమోదించే నిమిత్తం ప్రభుత్వ పక్షం పదే పదే సమావేశ కాలం పొడిగించాలని కోరినందుకు నిరసనగా కమ్యూనిస్టులు మినహా మిగతా ప్రతిపక్ష సభ్యులు అందరు సభనుండి నిష్క్రమించారు

తర్వాత 3—30 గంటలసేపు శాసనసభ సమావేశం జరిపి బిల్లును ఆమోదించారు.

పాపిరెడ్డి హత్యానేరంపై న్యాయవిచారణ ప్రారంభం

హైదరాబాదు, ఆగస్టు 23—పాపిరెడ్డి హత్యా నేరాన్ని గురించి నిన్న మునసబు మేజిస్ట్రేటు కోర్టులో (పశ్చిమం) విచారణ ప్రారంభమైనది హైదరాబాదు మునసబు మేజిస్ట్రేటు (తూర్పు) కోర్టులో ప్రథమంగా ప్రభుత్వ నిర్బంధంలోని ముద్దాయి గుర్తింపును గురించి ప్రాథమిక విచారణ జరిగింది నిన్నటి నుంచి ప్రాసిక్యూషన్ సాక్షులను మేజిస్ట్రేటు విచారిస్తున్నారు ఈ నేర విచారణ పూర్తిగా జరిపించి త్వరలో సెషన్సుకు పంపనున్నారు

మాజీ శాసన సభ్యుడు శ్రీ పి పాపిరెడ్డిని హైదరాబాదు జిల్లా నాదర్‌గుల్ గ్రామంలో జులై 7 వ హత్య చేసినట్లు అనుమానించటం జరుగుతున్నది ఈ హత్యా నేరంలో 17 మందికి సంబంధం వుంది అజ్ఞాతంలో వుంటూవచ్చిన ఇరువురిని కూడా అరెస్టు చేశారు.

పత్రికారచన స్వభావ సిద్ధమైన కళ

ఏదో ఒకఅంశంలో నైపుణ్యం సాధించాలని శ్రీరామన్ హితవు

హైదరాబాదు, ఆగస్టు 24—పత్రికారచన స్వభావ సిద్ధమైన కళ అనీ, పుట్టుకతో రావలసిందేకానీ ఎవరో తర్ఫీదునిస్తే అభ్యమయ్యే విద్య కాదనీ, కావున పత్రికా రచయితలందరూ ఏదోఒక రంగంలో నైపుణ్యం సాధించాలని ఇలస్ట్రేటెడ్ వీక్లీ ఆఫ్ ఇండియా సంపాదకుడు శ్రీ ఏ ఎస్. రామన్ అన్నారు.

ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఏర్పాటైన పత్రికా రచనశాఖకు శ్రీ రామన్ ప్రారంభోత్సవం చేశారు. పత్రికలపైన ప్రభుత్వం అనవసర నిబంధనలు పొందుపరుస్తున్నారనీ కాగితం కోటాను కూడా తగ్గించటం సరికాదనీ శ్రీ రామన్ అన్నారు

దేశంలో పత్రికా రచనస్థాయి రానురాను దిగజారిపోతున్నదనీ, పత్రికా రచనకు శైలి హెచ్చుగా ప్రాధాన్యం కాదనీ వాస్తవికత, నిజాయితీ అవసరమనీ, పత్రికా రచయితలందరూ అన్ని వర్గాలకూ సన్నిహిత సంబంధం కలిగి వుండాలనీ శ్రీ రామన్ అన్నారు

"పత్రికా విలేఖరులుగా వున్నవారు, తమపై అధికారం కలవారి ఇష్టానిష్టాలకు అనుగుణంగా వ్యవహరిస్తూ, స్థానికంగా అన్ని వర్గాలతోనూ సంబంధం కలిగించుకొని గొప్పగా పలుకుబడి సంపాదించడం చాల క్లిష్టతరమైన పని చాల మంది పత్రికా రచయితలకు సరియైన సమాచారం అందుబాటులో లేని కారణంగానూ సన్నిహిత సంబంధాలు ముఖ్యమైన కారణంగానూ తప్పుడు రచనలకు పూనుకోవలసి వస్తుంటుంది" అని శ్రీ రామన్ అన్నారు.

విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షుడు డాక్టర్ డి. ఎస్. రెడ్డి అధ్యక్షత వహించారు. పత్రికా రచన శాఖాధిపతి శ్రీ యస్ వి. గోవిందరాజన్ స్వాగతంచెప్పారు. ఉస్మానియా విశ్వవిద్యాలయంలో మాత్రమే పత్రికా రచనలో పోస్టు గ్రాడ్యుయట్ తరగతులను ఏర్పాటు చేశామని వారన్నారు. విద్యార్థి సంఘ కార్యదర్శి శ్రీ హారోన్ వందన సమర్పణ చేశారు.

న్యాయమూర్తుల వయో పరిమితి

హెచ్చింపుకు నాగపూర్ న్యాయవాదుల వ్యతిరేకత

నాగపూర్, ఆగస్టు 23—సుప్రీం కోర్టు, హైకోర్టు న్యాయమూర్తుల పదవీ విరమణ వయస్సు పెంచే సూచనలను నాగపూర్ హైకోర్టు న్యాయవాదుల సంఘం వ్యతిరేకించింది

గత మంగళవారం న్యాయవాదుల సంఘ సమావేశంలో యీ విషయమై ఒక తీర్మానం ఆమోదించారు.

మొట్టమొదట న్యాయమూర్తి పదవులకు అభ్యర్థులను ఎన్నుకొనేందుకు సురక్షితమైన లోపరహిత పద్ధతిని రూపొందించి కనీసం 5 ఏండ్లపాటు ఆ పద్ధతిని అమలు జరిపే వరకు పదవీ విరమణకు ప్రస్తుత వయోపరిమితిని అలాగే ఉంచాలని ఆ తీర్మానంలో ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

వయస్సు పరిమితిని పెంచడం న్యాయ పరిపాలనలో వాస్తవిక సంస్కరణగా ఉండినప్పుడే అట్లా చేయాలని కూడా పేర్కొన్నారు.

న్యాయమూర్తుల పదవీ విరమణకు ప్రస్తుత వయోపరిమితిని సవరిస్తున్న శాసనాన్ని ఆమోదించే సందర్భంలో దానిని ఆమోదించిన పిమ్మట నియమించే న్యాయమూర్తులకు మాత్రం దానిని వర్తింపచేయాలని కూడా సూచించారు.

పదవీ విరమణ వయస్సు 65 ఏండ్లు లేదా 60 ఏండ్లు మించిన ఏ సందర్భంలో కూడా మొత్తం పదవీకాలం 10 ఏండ్లకు మించరాదని పేర్కొన్నారు.

ఆక్ట్రాయ్ సుంకం పెంపుకు ఆందోళన

హైదరాబాదు, ఆగస్టు 23—హైదరాబాదు నగరంలో ఆక్ట్రాయ్ సుంకాన్ని పెంచాలని నగర పాలక సంఘ కమీషనర్ చేసిన సూచనలపై ఆంధ్ర వాణిజ్య మండలి కార్యదర్శి శ్రీ తారాచంద్ అగర్వాల్ తమ ఆందోళన వ్యక్తపరిచారు. ఈ సుంకాన్ని ఏవిధంగా పెంచినా జంటనగరాలలో వ్యాపారం పూర్తిగా దెబ్బతినటమే కాకుండా కార్పొరేషన్, ప్రభుత్వ రాబడి కూడా చాల వరకూ తగి పోతుందని వీరన్నారు. కావున ప్రస్తుత పన్ను స్థాయిని ఏవిధంగా పెంచినా వ్యాపారం పూర్తిగా దెబ్బతింటున్నందువని, ఈ సుంకాన్ని పూర్తిగా రద్దు చేయటానికి కార్పొరేషన్ ప్రయత్నించాలని శ్రీ అగర్వాల్ ఒక విజ్ఞప్తి చేశారు. జంటనగరాలలోని వ్యాపారులందరూ ఆక్ట్రాయ్ సుంకాన్ని తొలగించాలని ఇదివరకే ఆందోళన చేశారని ఈ విధంగా చేయటానికి కార్పొరేషన్ సమ్మతించని పట్ల కనీసం వున్న పన్నును పెంచకుండానైనా చేయాలని వారన్నారు

అన్నిమతాలవారిలో జాతీయ సమైక్యత

హైదరాబాదు, ఆగస్టు 24—అన్నిమతాలవారిలోనూ సర్వమానవ సమానత్వం, సోదర ప్రేమ పెంపొందేపట్ల జాతీయ సమైక్యతను నిర్మించటానికి వీలుగా వుంటుందని ఉత్తరప్రదేశ్ మాజీ గవర్నరు శ్రీ బూర్గుల రామకృష్ణరావు తెలియజేశారు. అన్నిమతాల వారికి మానవ ప్రేమ, దైవభక్తి, శాంతి మొదలగు అంశాలలో ఏలాటిభేదంలేదని, ఈ మతబోధన విధానాలలో మాత్రమే మార్పులు కల్పిస్తున్నారని శ్రీ బూర్గుల అన్నారు శ్రీ కృష్ణ జయంతినాడు ఏర్పాటు చేసుకున్న కాంగ్రెసు కార్యకర్త సమావేశంలో ఉపన్యసిస్తూ హైదరాబాదులాంటి ప్రధాన నగరాలలో అన్ని మతాలవారు చేరి ప్రధాన జాతీయ పర్వదినాలన్నీ జరిపించటం చాల బాగుంటుందని వీరన్నారు

ఈ ఉత్సవంలో హిందూ, ముస్లిం, క్రైస్తవ, సిక్కులు పాల్గొనటం చాల ఆనందదాయకంగా వున్నదని ప్రధాన కార్యదర్శి డాక్టర్ జీవానంద బ్రహ్మవాది అన్నారు.

రేడియో

(ఆదివారం, ఆగస్టు 26)

తెలుగులో వార్తలు :
ఉదయం 7; మధ్యాహ్నం 1-50
సాయంత్రం 7 గం
ఆంగ్లములో వార్తలు :
ఉదయం 8; మధ్యాహ్నం 1-30,
సాయంత్రం 9 గం.

హైదరాబాద్ (ఎ)

405 4 మీటర్లలో ఉదయం 6—30 సుప్రభాత్, 6—35 భక్తిరంజని (విజయవాడ నుండి రిలే), 6—55 కార్యక్రమ వివరణ, 7—00 తె. వా, 7—15 సంగీత శిక్షణ, సంస్కృత కార్యక్రమం (విజయవాడనుండి రిలే), 7—45 వి యు రజూర్కర్ ఖయాల్, 8—00 ఆం వా, 8-15 హిం వా., 8—30 ఇండియన్ మార్కెట్స్, 8—35 వబద్ధ సంగీతం, 8—45 పిల్లల పాటలు, 9—00 బచ్చోలకేయా 9—30 శాస్త్రీయ సంగీతం, 10—00 బిస్మిల్లాఖాన్, బృందం శహనాయ్ మధ్యాహ్నం 12—30 చిత్ర జగత్, 1—00 రంగవల్లి స్త్రీల కార్యక్రమం, 1—50 తె వా, 2-00 వాతావరణ సూచన, ప్రాదేశిక్ మ్యూజిక్ సంగీత్, 2—10 ఆ. వా, 2—20 బాలవినోదం పిల్లల కార్యక్రమము, 8—00 నక్కుబాయ్ (విజయవాడ నుండి రిలే), సాయంత్రం 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—15 వగరవాణి కార్యక్రమం, 7—00 తె వా, 7—15 మెహఫిల్—ఇ—షేర్ స్వీయ కవిత (ఉర్దూ) 7—30 వాద్య బృందం, 8—00 చిత్రసీమ, 8—30 వి. యు. రాజూర్కర్ ఖయాల్, 9—00 ఆం వా, 9—15 ఇ వా, 9—45 వి. యు. రాజూర్కర్ ఖయాల్, 10—00 వి బి జోగ్: వయొలిన్, 10—30 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

హైదరాబాద్ (బి)

60 12 మీటర్లలో ఉదయం 8—30 వి బి సీలారాయ్ వీణ వి ఎస్. లక్ష్మీనారాయణన్: మృదంగం, మధ్యాహ్నం 2—10 శాస్త్రీయ సంగీతం, సాయంత్రం 6—15 గ్రామస్థుల కార్యక్రమం, 7—00 తె వా 7—15 గ్రామస్థుల కార్యక్రమం, 9—15 రాగ లక్షణం తోడి ఉదాహరణాత్మక ప్రసంగం వింజమూరి వరదరాజ అయ్యంగార్, 10—30 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

విజయవాడ :

357 1 మీటర్లలో 6—30 శుభోదయం, 6—35 భక్తిరంజని త్యాగరాజకృతులు, 6-55 ప్రసార తరంగిణి, 7—00 తె. వా, 7—15 సంగీత శిక్షణ, 7—30 అమరవాణి సంస్కృత కార్యక్రమం, స్వీయ కవిత సి హెచ్. వీరభద్ర శాస్త్రి, ఎమ్. వెంకట రామశాస్త్రి, 7—45 త్యాగరాజకృతి సమాహ్వానం టి కె. రంగాచారి, 8—00 ఆం వా, 8—15 హిం వా 8—30 పాలవెల్లి పిల్లల కార్యక్రమం. మధ్యాహ్నం 12—30 జె సుబ్బులక్ష్మి వీణ, 1—00 సి హెచ్. భీమ్‌శంకరరావు ఖయాల్, 1—30 లలిత సంగీతం: సి సూర్యారావు, 1—50 తె వా., 2—00 వాతావరణ సూచన, 3—00 నక్కుభాయ్ రచన. మల్లాది అచ్యుత రామశాస్త్రి, 4—30 వాతావరణ సూచన సాయంత్రం 6—00 స్థానిక. వా. 6—15 గ్రామస్థుల కార్యక్రమం, 7—00 తె. వా, 7—15 గ్రామస్థుల కార్యక్రమం, 7—30 కల్పలత శ్రోతలు కోరిన పాటలు, 8—00 కోకా సత్యవతి, ఎస్. పి. హెచ్. కృష్ణమాచార్యులు వయొలిన్, డి రామ మోహనరావు. మృదంగం 9—00 ఆం వా, 9—15 లలిత సంగీతం. సి. సూర్యారావు, 9—45 జె. సుబ్బులక్ష్మి వీణ 10—15 ప్రార్థన, 10—30 వాతావరణ సూచన ప్రసార సమాప్తి.

మద్రాసు (ఎ)

416.7 మీటర్లలో ఉదయం: 6—45 మంగళగానం, 7—00 వాద్యగోష్ఠి 7—30 కనకదాసర్ కృతులు: ఎస్. శ్రీనివాసరావు, 8—00 మధురగీతం, 8—15 ఎ. ఆర్. గజలక్ష్మి, ఆలందూర్ ఎస్. నటరాజన్: వయొలిన్, మద్రాస్ టి. శ్రీనివాసన్: మృదంగం మధ్యాహ్నం: 12—30 కీర్తన మాల 1—00 హిందూస్థాని సంగీతం అబ్దుల్ కరీమ్‌ఖాన్, 1—30 గాన మంజరి, 1—40 హిం. వా., 1—50 వాతావరణ సూచన, గీతమంజరి, 2—10 వీణ, వేణువు: విలయవిద్వాంసులు, 2—30 లక్ష్మీనారాయణన్ 8—00 పగమే మాయ హాస్యనాటిక (తెలుగు) రచన, నిర్వహణ: ఆర్. కొండలరావు. సాయంత్రం: 5—30 జి. పి.ఎస్. కృష్ణమూర్తి, 7—30 ఎస్. రామనాథన్: వీణ 8—00 జి. పి. కమల, 8—30 లాల్‌గుడి అలమేలూ మహాలింగం: వయొలిన్, 9—00 ఇ. రామచంద్రన్ చెట్టియార్, 9—30 భక్తి పాడల్‌గళ్, 10—00 సంగీతామృతం శెమ్మంగుడి ఆర్. శ్రీనివాస అయ్యర్ 10—30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మద్రాసు (బి)

ఉ. 211.3 మీటర్లలో 7—00 తె. వా., 7—15 సంగీత మంజరి, 8—00 ఆం. వా., 8—15 మద్రాస్ ఎ వలి, 10—45 ఆటవిడుపు పిల్లల కార్యక్రమం మధ్యాహ్నం: 1—00 వాద్యగోష్ఠి, 1—30 ఆం. వా., 1—40 గీత మంజరి, 1—50 తె. వా., 2—00 మధుర గీతం, సాయంత్రం 5—30 పాశ్చాత్య సంగీతం, 5—55 స్థానిక ప్రకటనలు (ఆంగ్లం) 6-00 ఆం. వా., 6—20 కదంబం, 7-00 తె. వా., 7—15 వాద్యగోష్ఠి, 9—00 ఆంగ్లములో వార్తలు, 9—45 పాశ్చాత్య సంగీతం, 10—30 ప్రసార సమాప్తి.

మద్రాసు (సి)

193.5 మీటర్లలో వివిధ భారతి (రిలే).

డా॥ విజయకు శస్త్ర చికిత్స

లండన్, ఆగస్టు 22—మొన్న ఇక్కడ ఒక ఆసుపత్రిలో శస్త్రచికిత్స పొందిన విజయనగరం మహారాజ కుమారుడు డా. విజయ్ నిన్న ఆసుపత్రినుండి విడుదలచేశారు.

త్వరగా బస్సులను జాతీయం చేయాలి

రాష్ట్ర రవాణా సిబ్బంది సంఘ విజ్ఞప్తి

హైదరాబాదు, ఆగస్టు 23— ఆంధ్ర ప్రాంతంలో త్వరగా బస్సులన్నీ జాతీయం చేయాలని కోరుతూ రాష్ట్ర రవాణా మండలి సిబ్బంది సంఘం నిన్న ఒక తీర్మానం చేసింది గుంటూరు, కృష్ణ, పశ్చిమ గోదావరి జిల్లాలలోనే ప్రస్తుతం బస్సులను జాతీయం చేయటం జరిగింది. జాతీయ రవాణా కార్యక్రమాలను మిగతా జిల్లాలలో కూడా త్వరగా జరిపించాలన్నీ, అవసరం గిడ్డంగులు, వేరు వేరు కేంద్రాలు భవనాలు ఏర్పాటయ్యేంతవరకూ ఆగవలసిన అవసరంలేదనీ రాష్ట్ర రవాణామండలి 10వ వార్షిక సమావేశంలో తీర్మానించుకొన్నారు. ఇంతవరకూ ప్రభుత్వం సమ్మతించిన కార్మికుల కోర్కెలను 1 మాసం లోపుల అమలు జరిపేలాగు చూడాలనీ, కార్మికుల కోర్కెలను అమలు జరువనికి రవాణామండలి నిరాకరించేటట్లు 1 రోజు నిరసన సమ్మె చేస్తామని కూడా తెలియజేశారు. చెడిపోవుతున్న బస్సులన్నింటినీ మరమతు చేయటానికి కావలసినన్ని విడిభాగాలు ప్రభుత్వ గిడ్డంగులలో లేవనీ, శక రాలు పరియైన దశలో వుంచనిదే, వాటిని నడుపటానికి డ్రైవర్లు, కండక్టర్లు నిరాకరించాలని తీర్మానించుకొన్నారు. డ్రైవర్లను, కండక్టర్లను అనవసరంగా ఉద్యోగం మంచి తాత్కాలికంగా బర్తరప్ చేయటం సరి కాదనీ, సిబ్బందికి దుస్తులు యిప్పించాలనీ, తాత్కాలిక పనివారి ఉద్యోగాలు ఖాయ పరచాలని కోరుతూ మరికొన్ని తీర్మానాలు చేశారు

ఈ సమావేశానికి రాష్ట్ర శాసన మండలి ప్రతిపక్ష నాయకుడు శ్రీ మగ్దూం మొహియుద్దీన్ అధ్యక్షత వహించారు రాష్ట్ర రవాణా మండలి సిబ్బంది సంఘాలకు వ్యతిరేకంగా మరి కొన్ని చిన్న సంఘాలను ఏర్పాటుచేసుకోవటం వల్ల కార్మిక సంఘాల బలం తగ్గుతుందని వీరన్నారు కార్మికులలో శాంతి చేకూరటానికి ఒటేవల 5 ఏండ్ల ఒడంబడికను యథావిధిగా అమలు జరుపాలని అన్నారు.

గణపేశ్వరస్వామి ఆలయ ధర్మకర్తలు

హైకోర్టు తాత్కాలిక నిలుపుదల ఉత్తర్వు

హైదరాబాదు, ఆగస్టు 23—దివి తాలూకా లోని గణపేశ్వర స్వామి ఆలయ ధర్మకర్తల నియామకాన్ని గురించి ప్రభుత్వం అమలుజరుపదలచుకొన్న పథకాన్ని నిలుపుదల చేయవలసిందిగా ఆజ్ఞాపిస్తూ హైకోర్టు న్యాయమూర్తి శ్రీ జగన్‌మోహనరెడ్డి ఒక తాత్కాలిక నిలుపుదల ఉత్తర్వు చేశారు ఈ ధర్మకర్తల నియామకాన్ని గురించి కాకినాడలోని దేవాదాయ శాఖ డిప్యూటీ కమీషనర్ చేయనున్న ఉత్తర్వులు చట్టబద్ధమైనవి కావని మచిలీపట్నం వాస్తవ్యులు, పార్లమెంటు సభ్యులు అయిన శ్రీ యం. వెంకటస్వామి హైకోర్టులో ఒక రిట్ దరఖాస్తు దాఖలు చేశారు శ్రీ వెంకటస్వామి గణపేశ్వర ఆలయ శాశ్వత ధర్మకర్తలు తాను అవనిగడ్డ పంచాయతీ సమితి సభ్యుడుగా, ఆ తర్వాత కృష్ణాజిల్లా పరిషత్తు ఉపాధ్యక్షుడుగా ఎన్నికై, పార్లమెంటు ఎన్నికల్లో విజయంపొందినందుకు కొందరు పలుకుబడిగల రాజకీయవాదులు ఈర్ష్యచెంది ఇటువంటి ఆక్రమాలకు పూనుకొన్నారనీ, ఇదివరకే కొందరు ప్రభుత్వ ప్రతినిధులు ఈ ఆలయ యాజమాన్యాన్ని గురించి దర్యాప్తు సాగించి, పరిస్థితులన్నీ చాల సవ్యంగా జరుగుతున్నవనీ, ఇతర దేవస్థాన సంఘాలు కూడా ఈ నియమాలు పాటించటం ఉచితమనీ సిఫారసు చేసినట్లు అర్జీదారుడు తెలియజేశారు

ఎక్సైజు బకాయిల వసూళ్ల ఉద్యమం

కాలపరిమితి తిరిగి 6 మాసాలు పొడిగిస్తారని వెల్లడి

హైదరాబాదు, ఆగస్టు 23— ఎక్సైజు సుంకాల బకాయిల వసూళ్ళ ఉద్యమ కాలపరిమితి సెప్టెంబరు మాసాంతంతో ముగియనున్నది. ఈ కాలాన్ని తిరిగి 6 మాసాలపాటు పొడిగిస్తారని ఒక ప్రభుత్వ ప్రతినిధి అన్నారు. తెలంగాణా ప్రాంతంలో రూ. 4 కోట్లవరకూ ఎక్సైజు బకాయిలు వసూలు కావలసి వున్నదనీ, గత మే మాసంవరకూ రూ. 13 లక్షలు మాత్రమే వసూలు అయినవనీ, ప్రథమంలో కొన్ని శాసన సంబంధమైన ఇబ్బందులను ఎదుర్కోవలసిన అవసరం ఏర్పడినదనీ, జులై మాసం నుంచి వసూళ్ళ ఉద్యమం కొంత తీవ్రంగా జరుగుతున్నందున ఈ ఉద్యమ కాలపరిమితి మరి 6 మాసాలపాటు పొడిగించదలచామనీ ప్రభుత్వ ప్రతినిధి అన్నారు.

ప్రజలు త్వరగా బకాయిలు చెల్లించటానికి సమ్మతించనిచో, ఇంతవరకు జప్తు చేసిన ఆస్తిపాస్తులను ప్రభుత్వమే కొనదలచుకొన్నదనీ, ఇటువంటి చర్యలవల్ల త్వరగా బకాయిల వసూలు అయ్యే సూచనలు వున్నవనీ, ఈ వసూళ్ళ ఉద్యమంలో కనీసం రూ. 95 లక్షలు వసూలు చేయాలని తలచామనీ, కాలపరిమితిని పొడిగించటంవల్ల అంచనాల మేరకు వసూళ్ళు జరుగుతవని ఆశిస్తున్నామనీ వారన్నారు.

ఈ వసూళ్ళు ఉద్యమంలో 9 జిల్లాలపైకి 56 మంది డిప్యూటీ తహసిల్‌దార్లను నియమించటం జరిగిందని కూడా వారన్నారు.

టాగూర్‌పై ఇటలీ పత్రిక ప్రత్యేక అనుబంధం

రోమ్, ఆగస్టు 24—ఇటలీలోని ఆరబ్, ఆస్ట్రేయాసియా దేశాల సంస్థ నిర్వహిస్తున్న "ఈస్ట్ అండ్ వెస్ట్" అనే పత్రిక ఇటాలియన్ భాషలో విశ్వకవి రవీంద్రుని గురించి ప్రత్యేక అనుబంధాన్ని ప్రచురించింది. రవీంద్రుని గురించిన వ్యాసాలు, క్రిందటి సంవత్సరం రవీంద్ర శతజయంతి సందర్భంగా ఇటలీలో జరిగిన ఉత్సవాల నివేదికలు ఈ అనుబంధ సంచికలో వున్నాయి.

శ్రీకాకుళం పరిషత్తు అధ్యక్షునిపై రిట్

హైకోర్టు తాత్కాలిక నిలుపుదల ఉత్తర్వు

హైదరాబాదు, ఆగస్టు 22—శ్రీకాకుళం జిల్లా పరిషత్తు అధ్యక్షుడు శ్రీ బెండి కూర్మన్న భవిష్యత్తులో అధ్యక్షుడుగా వ్యవహరించరాదని హైకోర్టు డివిజన్ బెంచి న్యాయమూర్తులు శ్రీ శేషాచలపతి, శ్రీ వెంకటేశం ఒక తాత్కాలిక నిలుపుదల ఉత్తర్వు చేశారు.

ఈ విషయంపై హైకోర్టులో ఒక రిట్ దరఖాస్తును దాఖల్ చేయటం జరిగింది. అర్జీదారుని తరపున ఈ క్రిందివిధంగా వాదించడం జరిగింది —1958 లో రాష్ట్ర శాసన సభనుంచి శ్రీ కూర్మన్న శాసనమండలికి ఎన్నికైనారు శాసన మండలి సభ్యుడుగా శ్రీ కూర్మన్నకు జిల్లా పరిషత్తు సభ్యత్వం లభ్యమైనది పరిషత్తు సభ్యుడుగా, అధ్యక్ష పదవికి ఎన్నికైనారు జూన్ 30 కల్లా శ్రీ కూర్మన్న శాసన మండలి సభ్యత్వ కాలపరిమితి ముగిసింది కానీ జిల్లా పరిషత్తు అధ్యక్ష స్థానానికి తిరిగి ఎన్నికలు జరిగేంతవరకూ శ్రీ కూర్మన్న యథావిధిగా అధ్యక్ష పదవిని నిర్వహించాలని తాను ఉత్తర్వు చేసినట్లు జిల్లా కలెక్టరు పరిషత్తు ఉపాధ్యక్షునికి ఒక తాఖీదు పంపారు

శ్రీ కూర్మన్నను జులై 1 నుంచి తిరిగి శాసన మండలి సభ్యునిగా ఎన్నిక చేసినందున, తిరిగి అధ్యక్ష స్థానానికి ఎన్నిక జరిపించవలసిన అవసరం లేదని రాష్ట్రప్రభుత్వం కలెక్టరుకు సూచించినట్లు అర్జీదారుడు తమ అనుమానాన్ని వ్యక్తపరిచారు.

జిల్లా పరిషత్తు చట్టంలోని 37 (3 సెక్షన్) ప్రకారం జిల్లాకలెక్టరు 8 వారాల లోపల అధ్యక్ష ఎన్నికకై సమావేశం జరుపలేదనీ అర్జీదారుడు ఫిర్యాదు చేశారు శ్రీ కూర్మన్న రెండవ పర్యాయం శాసన మండలికి ఎన్నికైనా, ప్రథమ పర్యాయం అతని కాలపరిమితి ముగిసిన తర్వాత, యథావిధిగా తాను పరిషత్తు అధ్యక్షుడుగా ఉండవలసిన అవసరం లేదని ప్రభుత్వం ఈ విషయంలో చట్ట విరుద్ధమైన చర్యలకు పూనుకున్నదనీ, వీరన్నారు.

శ్రీ కూర్మన్న జులై 30 లో పరిషత్తు సభ్యత్వం కోల్పోయారనీ, అధ్యక్ష స్థానానికి తిరిగి ఎన్నికలు జరుగుతవనీ రాష్ట్ర ప్రణాళికల మంత్రి డాక్టర్ మర్రి చెన్నారెడ్డి శాసన సభలో ఒక ప్రకటన చేశారనీ, అర్జీదారుడు అన్నాడు. ఈవిధంగా తాత్కాలిక నిలుపుదల ఉత్తర్వు చేయటమే కాకుండా, తిరిగి ఎన్నికలు జరిపించాలని హైకోర్టు కలెక్టరును ఆజ్ఞాపించాలని కూడా వీరన్నారు

కోస్తాతల మొత్తి రాయలసీమకు విందు?

ప్రభుత్వంపై కాకినాడలో శ్రీ ఇస్మాయల్ విమర్శ

కాకినాడ, ఆగస్టు 22—శాసన సభ్యుడు శ్రీ దంటు భాస్కరరావును స్థానిక పేరువర్తక సంఘం సన్మానించారు.

ఈ సందర్భంలో శ్రీ మహమ్మద్‌ఇస్మాయల్ (కాంగ్రెస్ శాసన సభ్యుడు) నేడు రాష్ట్రంలో పరిపాలన మండలాభిమానాలతో మురుగెత్తుతోంది. ఒకళ్ళను తల మొత్తి ఎంకొకళ్ళను ఆశీర్వదించడం ప్రబలి పోయింది అని విమర్శించారు

"సక్రమమైన తమ హక్కులు నేలతొక్కి తమ ఖర్చున రాయలసీమ, తెలంగాణా ప్రజలకు విందులు చేస్తున్నారనే భావం నేడు కోస్తా ప్రజల హృదయాల్లో వేళ్ళు పాతుకు పోతోంది. కోస్తా జిల్లాల తలలు గుంజి రాయల సీమకు అందచందాలు, విందులు చేస్తున్నారు. రాష్ట్ర ఖజానాకు చేరే ఆదాయంలో 80 శాతం యీ కోస్తా ప్రాంతాలనుంచే కాదా? ఈ ధనం లోంచి ఆధమం 331/3% ధనం అయినా కోస్తా జిల్లాల కార్యక్రమాలకు వినియోగించటం నబబు కాదా?" అని శ్రీ ఇస్మాయల్ విమర్శించారు.

భూమిపన్ను పెంపు

భూమిపన్ను హెచ్చింపు బిల్లును గురించి శ్రీ ఇస్మాయల్ యిలా అన్నారు:

"ఈ హెచ్చింపు పన్ను ఎక్కువగా దెబ్బ తీసేది కోస్తా ప్రాంత ప్రజలను. కోస్తా జిల్లాల కలెక్టర్ల నివేదిక లందిన తర్వాత యీ విషయమై పునః పరిశీలిస్తారని ముఖ్యమంత్రి అన్నారు. కనుక యీ సందర్భంలో అవకతవకలు జరగకుండా అప్రమత్తతతో వుండటం లవశ్య కర్తవ్యం" అని వారు హెచ్చరించారు కాంగ్రెసు శాసన సభ్యులు, ప్రజలు ఒకే మాటతో సంచాలి కూడ అన్నారు

పరిపాలనలో ప్రాతినిధ్యం

తూర్పుగోదావరిజిల్లా, నియోజకవర్గాల్లో అత్యధిక వోట్లతో కాంగ్రెస్ - అభ్యర్థులు నెగ్గినమాట వాస్తవమే అయినా పరిపాలనా వ్యవస్థలో వారికి ప్రాతినిధ్యంలేనిమాటకూడ యదార్థమే అని ఆయన అన్నారు పునరాలోచన పరిస్థితులను సరిదిద్దక పొదని కూడా భావించారు

శ్రీయుతులు భాస్కరరావు, ఆర్ తిరుపతిరావు, శ్రీ ఇస్మాయల్ ప్రసంగానికి ఆమోద హర్షాలు ప్రకటించారు.

ఎర్రలమంజిల్ ప్రాంత ప్రమాదంలో ఇద్దరి మృతి

హైదరాబాదు, ఆగస్టు 23—నిన్న ఎర్రంమంజిల్ ప్రాంతంలో సంభవించిన ఒక కారు ప్రమాదంలో లచ్చమ్మ (30) మాలయ్య (35) అనే ఇద్దరు వ్యక్తులు మరణించారు. ప్రభుత్వ జీపుకారు ఒకటి ఇంటి గోడకు గుద్దుకొన్న ఫలితంగా ఈ ప్రమాదం సంభవించిందని అంటున్నారు. జీపుకారు ఒక ప్రక్కనుంచి మరొక ప్రక్కకు తిరుగుతున్నపుడు డ్రైవరు బ్రేకుపై కాలు పెట్టబోయి, ఆక్సిలరేటరుపై కాలు పెట్టాడట. దాని ఫలితంగా జీపుకారు ఏకదమ్మున ముందుకు ఎగిరిపడి ఇంటిగోడకు గుద్దుకున్నదని అంటున్నారు. రవాణా పోలీసు సిబ్బంది దర్యాప్తు సాగిస్తున్నారు.

1951 నాటి నదీజలాల ఒప్పందం: దాని పూర్వాపరాల విమర్శ

గత పండ్రెండు సంవత్సరాలనుంచి ఆంధ్ర దేశమునందలి నదీజలాల వినియోగమును గురించి ఆంధ్రప్రజానీకములో విరివియైన ప్రచారము జరుగుచూ వచ్చినది స్వరాజ్యము సంప్రాప్తించిన తరువాత, ప్రప్రథమముగ రామపాదసాగర్ ప్రాజెక్టును గోదావరిమీద నిర్మాణము చేయవలెనని ప్రణాళికను ఆంధ్రకేసరి ప్రకాశముగారి నాయకత్వమున ఏర్పడిన ప్రభుత్వము తయారు చేసినది. దీనికి ముఖ్యకారణము గోదావరిలో అత్యధికముగా ఉన్న నీరు సముద్రములోనికి పోవడము, ఆ నీటిని ఎక్కువగా భూమిమీద పారించుటానికి తగు ఏర్పాట్లు చేయాలనే ఉద్దేశము ఈ ప్రాజెక్టుకు తగిన భోగట్టా సేకరించుటానికి ఎంతో ధనము వ్యయముచేసినప్పటికీ ప్రకాశముగారి ప్రభుత్వము పోయిన వెంటనే ఇంచుమించుగా ఈ ప్రాజెక్టు గూడా విరమించబడినది. ఉమ్మడి మద్రాసు ప్రభుత్వమునకు అప్పటిలో ఆధ్వర్యము వహించిన వోమండూరు రామస్వామి రెడ్డిగారు నదీజలాల ఉపయోగానికై ప్రాజెక్టు ఏదైనా నిర్మించాలని తలపెస్తే, అది అరవదేశమునకు, తెలుగుదేశానికి ఉపయోగపడాలనే ఒక సంకల్పము చేసుకున్నారు ఆయన సంకల్పమే 'కృష్ణా పెన్నార్' పథకము 'రామపాదసాగరు' అయితే ఒక్క ఆంధ్రదేశమునకే ఉపయోగపడుతుందని, "కృష్ణాపెన్నార్" ఆంధ్రదేశానికి తమిళదేశానికి కూడా ఉపయోగపడుతుందని ఆయన తలంపు. ఈ కృష్ణాపెన్నార్ పథకము తయారు చేయించటానికి ఆయన ఎంతో ప్రయాసపడ్డారు. లక్షలాది ధనము కూడా వ్యయమైనది. ఈ కృష్ణాపెన్నార్ పథకము ఇంచుమించుగా సర్వప్రజామోదాన్ని కూడా బడసినది. కేంద్ర ప్రభుత్వము కూడా దీనిని ఆమోదించటానికి సిద్ధముగా ఉంది. ఈ ప్రాజెక్టుకు కావలసిన సిబ్బంది కూడా ఏర్పాటు అయినది. ఆంధ్ర ఇంజనీరులలో కూడా ఎవ్వరూ ఈ ప్రాజెక్టు విషయములో అభిప్రాయ భేదాలు అప్పుడు బాహాటంగా తెలియపర్చలేదు. దామోదర నదిమీద, సతలజ్ నదిమీద నిర్మింపబడే బ్రహ్మాండమైన ప్రాజెక్టులను మనస్సులో ఉంచుకొని, ఇండియాలో జరిగే గొప్ప గొప్ప నిర్మాణములను ఉత్తర దక్షిణ భారత దృష్టితో చూసుండే మద్రాసు ప్రభుత్వము బీహార్—బెంగాల్‌లకు ఉపయోగపడే దామోదర్‌వాలీ వంటి పంజాబ్—రాజస్థాన్‌లకు ఉపయోగపడే భాక్రా నంగల్ వంటి గొప్ప ప్రాజెక్టును, దక్షిణ హిందూ దేశములో కూడా నిర్మింపచేయవలెననే నిర్ణయానికి మద్రాసు నాయకులు వచ్చినారు. కృష్ణానది ఆంధ్రదేశమునుండి ప్రవహించే నది కాబట్టి దానివలన చేకూరే ప్రయోజనమంతా ఆంధ్రదేశానికి లభించుతుందని ప్రజలు నమ్మిన రోజులు అవి.

కృష్ణాపెన్నార్ ముఖ్యోద్దేశము కృష్ణనుండి ప్రవహించే నీటిని పెన్నలోనేసి, ఆ నీటిని దక్షిణాదికి తరలించాలనేది. ఈ విషయము బయటపడిన తరువాత దీనిని ఎక్కువగా అర్థము చేసుకొనటానికి ప్రయత్నాలు జరిగినవి. ఇందులో ఉన్న లోపాలు, వచ్చే అనర్థాలు నెమ్మది నెమ్మదిగా బయటపడ్డాయి ఆహార ధాన్యాల కొరతవల్ల ప్రాజెక్టులమీదనే ఎక్కువ ఆసక్తి చూపుతున్న కేంద్రప్రభుత్వము ద్వారా ఆంధ్రదేశానికి ఉపయోగపడే పథకము ఏదైనా తయారుకావడము అవసరమని కొంతమంది పార్లమెంటు సభ్యులు ఇంజనీర్లు ఆలోచనలు చేశారు. అప్పటికి సుమారు 40 సంవత్సరముల క్రిందట బ్రిటిష్ ఇంజనీర్లచే తయారు కాబడిన పులిచింతల ప్రాజెక్టు ఈ ఆలోచన ఫలితముగా పైకి వచ్చినది. ఈ ప్రాజెక్టునకు సంబంధించిన వివరాలు మూడు పెద్ద సంపుటాలలో పొందుపరుపబడి ఉన్నాయి. ఈ వివరాలని సంక్షేపముగా వ్రాసి ఒక చిన్న మహజరుగా తయారుచేసి 1950 వ సంవత్సరమున అప్పుడు రాష్ట్రపతిగా ఉన్న డాక్టరు రాజేంద్రప్రసాద్‌గార్కి సమర్పించుట జరిగినది. దానిని వారు చాలశ్రద్ధగా చదివి ప్రణాళికా సంఘానికి పంపించారు. ప్రణాళికా సంఘము దానిని మద్రాసు ప్రభుత్వానికి అందజేసి వారి అభిప్రాయాన్ని అడిగినది. మద్రాసు ప్రభుత్వము పులిచింతల ప్రాజెక్టు చాల పాతకాలమునాటిదని, ప్రయోజనహీనమైనదని, ఒకటి రెండు జిల్లాలకు మాత్రమే ఉపయోగపడేదని ఈసడించి తమ అభిప్రాయాన్ని పంప నిరాకరించినారు. ప్రణాళికా సంఘములో నీటిపారుదల వ్యవహారాలను చూస్తున్న శ్రీ వి. టి. కృష్ణమాచారిగారిని ఈ ప్రాజెక్టు విషయమై ఎన్నోసార్లు నేను కలుసుకొన్నాను. ఒకటి రెండుసార్లు ఆంధ్రదేశపు అగ్రనాయకులు స్వనామ ధన్యులయిన డాక్టరు పట్టాభి సీతారామయ్యగారితో కూడా కలసి కృష్ణమాచారిగారితో పులిచింతల ప్రాజెక్టును గురించి చర్చించినాము కాని ఏమి ఫలితము లేకపోయినది. హూరుకోట్లకంటె తక్కువ ఖర్చు అయ్యే ప్రణాళిక ఏది మద్రాసు ప్రభుత్వానికి నచ్చేటట్లుగా కనబడలేదు ఏ ప్రణాళికనైనా అది ఆంధ్ర తమిళదేశాలకి ఉమ్మడిగా పనికి వస్తేనే కాని వారు ఆలోచించేటట్లు లేదు ఇట్టి పరిస్థితులలో కృష్ణా పెన్నారుకు ఎదిరించటము, పులిచింతల కార్యక్రమాన్ని ముందుకి సాగించడము అసంభవముగా కనబడినది కృష్ణా పెన్నారులో ఉండే లోపాలు, దానివలన కృష్ణా డెల్టా వాసులకి, దాని తీరవాసులకు కలుగబోయే అనర్థాలు ప్రభుత్వ దృష్టికి, ప్రజల దృష్టికి తేవడము తప్ప వేరే గత్యంతరము లేకపోయినది. దానికి ఉపాయముగా ప్రణాళికా సంఘము ద్వారా ఒక పరిశీలన సంఘాన్ని నియమింపచేసేటట్లు ప్రయత్నము చేయడమే. "ఏదైనా ఒక ప్రాజెక్టును నిర్మింపవలసి వచ్చినప్పుడు ఐదుగురు ఇంజనీర్లతో కూడిన ఒక పరిశీలక సంఘాన్ని నియమించాలని, వారి అభిప్రాయము తెలియకుండా ప్రాజెక్టు విషయమై ఆలోచనలు సలుపకూడదని" ప్రణాళికా సంఘము మొదటి రిపోర్టులో ఒక నిర్ణయము పొందుపరుపబడి ఉంది. ఆ నిర్ణయాన్ని పురస్కరించుకొని అప్పుడు కేంద్రములో సహజ సంపదలకు మంత్రిగా ఉన్న శ్రీ ప్రకాశ్‌గారిని ఇటువంటి కమిటీ ఒకటి నియమింపవలసినదని కోరాము. ఈ కమిటీలో ప్రాజెక్టుకు సంబంధించిన రాష్ట్రమునుంచి కూడా ఇద్దరు ఇంజనీర్లు ఉండాలని ప్రణాళికా సంఘము యొక్క నిర్ణయము. అట్టి నిర్ణయము ప్రకారము మద్రాసునుంచి ఇద్దరు ఇంజనీర్లను నియమించేటప్పుడు అందులో ఒకరు ఆంధ్రులుగా ఉండి తీరాలని శ్రీ ప్రకాశ్‌గార్కి 1951 సెప్టెంబరు 11 తారీఖున నేను ఒక ఉత్తరము వ్రాసి యిచ్చినాను కాని అట్టి ఇంజనీరు సూపరింటెండెంట్ హోదాకి తగ్గకుండా ఉండాలి. కాని సూపరింటెండెంట్ హోదాలోగల ఇంజనీరు ఆ రోజులలో సర్వీసులో ఉన్నవారు గాని రిటైరు అయినవారు గాని ఆంధ్రులలో ఎవ్వరూలేరు. అందువల్ల విధరకు మద్రాసు ప్రభుత్వము ముగ్గురు ఇంజనీర్లతోనే పరిశీలక సంఘము ఉండటానికి, తమ తరపున కూడా ఇంజనీరును సంఘములో నియమించే ప్రయత్నమును విరమించుకోవడానికి ఒప్పుకొంది. తత్ఫలితంగా ముగ్గురు ఇంజనీర్లతో "ఖోస్లా కమిటీ" ఏర్పడింది.

ఇట్టి కమిటీని ఏర్పాటు చేయడానికి ముందు కమిటీవారు చేయవలసిన పని నిర్ణయించడానికి గాను ప్లానింగు కమీషనువారు 1951 జులై 27, 28 తారీఖులలో కృష్ణ, గోదావరి జలాలను వినియోగపరుచుకోగల ప్రభుత్వ ప్రతినిధుల సమావేశాన్ని ఒకదానిని ఢిల్లీలో ఏర్పాటుచేశారు. ఈ సమావేశంలో ఆయా ప్రభుత్వాల మంత్రులు వారి నీటిసరఫరా శాఖకు సంబంధించిన ఇంజనీర్లు కూడా పాల్గొన్నారు. అప్పటి ఉమ్మడి మద్రాసు,

శ్రీ మోటూరి సత్యనారాయణ

ఉమ్మడి బొంబాయి, మైసూరు, హైదరాబాదు, మధ్యప్రదేశ్ ప్రభుత్వాల ప్రతినిధులు ఈ చర్చలలో పాల్గొన్నారు. ఈ చర్చలు జరగడానికి పూర్వం తమ తమ రాష్ట్రాలలో వినియోగానికి ఎంతెంత నీరుకావలసిందీ కూడా తెలియజేయమని ఆయా ప్రభుత్వాలను కేంద్ర ప్రభుత్వ ప్రణాళికాశాఖ కోరింది. వారు తమకు కావలసిన భోగట్టాల నన్నింటినీ సేకరించుకొని చర్చలలో పాల్గొన్నారు. ఈ సమావేశంలో కొన్ని నిర్ణయాలు జరిగినాయి. ఈ నిర్ణయాలను మూడు భాగాలుగా విభజించవచ్చు:

(1) కృష్ణా—గోదావరులలో వినియోగపడే మొత్తం జలరాసి ఎంత! దానికి సంబంధించిన వివరాలు.

(2) సమావేశం జరగడానికిపూర్వం వ్యవసాయానికి ఉపయోగపడుతున్న జలం ఆయా రాష్ట్రాలలో ఎంతెంత? ఆయా రాష్ట్రాలు ఏర్పరచుకున్న పథకాల ప్రకారం ఎంత జలం ఉపయోగించుకొనడానికి వారు నిర్ణయించుకున్నారు.

(3) అంతవరకు అమలులో ఉన్న, అమలు కావలసిన పథకాలకు కావలసిన జలంపోను మిగిలిన జలం ఎంత? ఆ జలాన్ని ఆయా సిద్ధాంతాల మీద ఎవరెవరికి ఎంతెంత పంపిణీ చేయాలి?

కృష్ణానదిలో ప్రవహించే నీరు మొత్తం సంవత్సరానికి 1740 శ. కో. ఘ. అ. అని తేలింది. ఇందులో 780 శ. కో. ఘ. అ. నీటిని ఆయా ప్రభుత్వాలు ఉపయోగించుకుంటూ ఉన్నాయి. మిగిలిన 960 శ. కో. ఘ. అ. లను పంపిణీ లెక్క సౌకర్యంకోసం 1000 శ. కో. ఘ. అ. లుగా ఎంచి ఈ క్రిందివిధంగా పంపిణీ చేశారు.

(1) బొంబాయి రాష్ట్రానికి 202 శ.కో. ఘ. అ. (2) హైదరాబాదుకు 300 శ. కో. ఘ. అ. (3) మైసూరుకు 10 శ. కో. ఘ. అ. (4) ఉమ్మడి మద్రాసుకు (అంటే ఆంధ్ర రాష్ట్రానికి) 470 శ. కో. ఘ. అ. లు. ఇది నికరంగా వచ్చే నీటియొక్క పంపిణీ. ఇదికాకుండా వరదలవల్ల వచ్చే, అధిక ప్రవాహాన్ని పైనచెప్పిన దామాషా ప్రకారం పంపిణీ చేసుకోవాలని కూడా ప్రభుత్వ ప్రతినిధులు ఒప్పందాలు చేసుకున్నారు.

ప్రస్తుతం అమలులో ఉన్న పథకాలు కాకుండా ప్రతి రాష్ట్రం తాను అమలులో పెట్టడానికి తయారు చేసుకొనిన పథకాలకు కావలసిన నీటికి కూడా అంచనాలు వేసుకొని వచ్చినాయి. ఆ అంచనా లన్నింటిని ఒప్పుకుంటే మొత్తం రాష్ట్రాలన్నింటికి 1940 శ. కో. ఘ. అ. నీరుకావలసి వస్తుందని — అంటే ప్రస్తుతం లభించే నీటికంటే రెట్టింపు నీటిని ఉపయోగము చేసుకోగల పథకాలు ప్రభుత్వాల దగ్గర తయారుగా ఉన్నాయని తేలింది. ఇందులో ఉమ్మడి మద్రాసు ప్రభుత్వంవారు 635 శ.కో. ఘ. అ. లు "కృష్ణాపెన్నారు" ప్రాజెక్టుకు 200 శ. కో. ఘ. అ. పులిచింతల ప్రాజెక్టుకు, 25 శ కో ఘ అ. తుంగభద్ర కాల్వకు కావలయునని కోరారు మిగత ప్రభుత్వాలు ఇంత నీటిని మద్రాసుకు ఇవ్వడానికి ఒప్పుకోనందువల్ల, అందరికీ కావలసిన నీటిలో ఉన్న నీటిని అంతటినీ వెయ్యి శ కో ఘ అ లుగా అంచనావేసి అందరికీ తమ తమ పథకాలకు కావలసిన నీటిని మొత్తం మీద ఎగానికి కుదించుకోమనీ ఇచ్చిన సలహాను అన్ని ప్రభుత్వాలూ అంగీకరించినాయి.

1951 లో జరిగిన ఈ ఒప్పందాల ప్రకారం ఉమ్మడి మద్రాసుకు, హైదరాబాదుకు చేరి 770 శ కో ఘ అ ల నీరు లభించింది. ఉమ్మడి హైదరాబాదులో మరాట్వాడా (అంటే గోదావరికి చెందింది ప్రస్తుతం మహారాష్ట్ర రాష్ట్రంలో చేరింది) కర్నాటక ప్రాంతం (అంటే కృష్ణకు చెందింది—ప్రస్తుతం మైసూరులో ఉన్నది) అప్పటి హైదరాబాదులో చేరి ఉన్నది. న్యాయంగా ఆ ప్రదేశాలలో కృష్ణా—గోదావరి జలాలు ప్రవహించే ప్రదేశాలకు ఉపయోగపడవలయును గదా!

కృష్ణమీద అప్పటి బొంబాయి రాష్ట్రం ఏర్పాటుచేసిన పథకాల ప్రకారం కేటాయించిన నీటిని ప్రస్తుత మైసూరు రాష్ట్రం కొంత వినియోగ పర్చుకోవాలి. దీనికి సంబంధించిన పూర్తి వివరాలు ప్లానింగు కమీషనులో ఉన్నవేమోగాని ప్రజలకు ఇంతవరకూ తెలియలేదు. అప్పటి హైదరాబాదు రాజ్యం తయారు చేసిన పథకాలు కాకుండా ప్రస్తుత మైసూరు రాష్ట్రం రాయచూరు, గుల్బర్గా మొదలైన జిల్లాలకు ఉపయోగపడే జలాశయ నిర్మాణాల వివరాలు కూడా ఇంతవరకూ వచ్చి ఉండలేదు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పూర్వం హైదరాబాదుకు ఉమ్మడి మద్రాసు రాష్ట్రానికి వారను ఇచ్చినందు వల్ల మొత్తం ఈ వారసత్వంవల్ల లభించిన 770 శ కో. ఘ. అం. నీటిలో ప్రస్తుత మైసూరు రాజ్యానికి ఎంత ఇవ్వవలసినది మాత్రమే నిర్ణయించుకోవలసినది. ఇదే ఆంధ్రప్రదేశ్ ఒప్పుకొన్నకొలది మార్పులు అని మనం పూహించుకోవాలి.

ప్రణాళికా సంఘం ఏర్పాటు చేసిన సమావేశానికి దాని ఉపాధ్యక్షులు శ్రీ వి. టి. కృష్ణమాచారి అధ్యక్షత వహించారు. మద్రాసు తరపున ప్రథుత్వ చీఫ్ ఇంజనీరు వెంకటాచారిగారు, బొంబాయి తరపున చీఫ్ ఇంజనీరు వాంకేకర్ గారు సమావేశంలో పాల్గొన్నారు హైదరాబాదు ప్రభుత్వం ఏజెంటు శ్రీ వెల్లొడి మైసూరు తరపున మైసూరు ముఖ్యమంత్రి కె. సి. రెడ్డి, మధ్యప్రదేశ్ ప్రభుత్వం తరపున రామేశ్వర అగ్నిభోజ్ పాల్గొన్నారు. ఇంటిలో సంబంధం లేనప్పటికీ అప్పుడు కేంద్రంలో అమాత్యులుగా ఉన్న మహారాష్ట్ర నాయకుడు శ్రీ ఎస్. వి. గాడ్గిల్ కూడ (ప్రస్తుత పంజాబ్ మంత్రి) ఈ సమావేశంలో పాల్గొన్నారు వారిని ఈ సమావేశంలో పాల్గొన వలసినదిగా వారు ఆంధ్రకు ఎక్కువ న్యాయం చేస్తారనే ఉద్దేశ్యంతోనేమో, డాక్టరు పట్టాభి సీతారామయ్యగారు స్వయంగా ప్రార్థించారు. ఆయన సమావేశంలో పాల్గొని కర్నాటక మహారాష్ట్ర ప్రదేశాల పరిస్థితులను గురించి ఎక్కువగా మాట్లాడారని తెలుస్తుంది. పూనా, షోలాపూర్, బిజాపూర్ మొదలగు జిల్లాలకు సహాయం కావాలని నొక్కి చెప్పారని కూడా తెలుస్తుంది. ఇంతే కాకుండా మాకు అప్పుడు తెలియనిది తర్వాత బయటపడిన విషయమేమంటే శ్రీ గాడ్గిల్‌గారు కోయినా ప్రాజెక్టుకి — అంటే విద్యుచ్ఛక్తి తయారు చేయడానికి ఎక్కువ నీరు కావలయునని ఒత్తిడి తీసుకొని వచ్చారు దీనివల్ల విశేషమైన నీరు వ్యవసాయానికి ఉపయోగపడక సముద్రంపాలు అవుతుందని తెలిసి కూడ ఆయన కేంద్రంలో మంత్రిగా ఉన్నందువల్ల మొహమాటపడి ఆ సమావేశం కొయినాకు కావలసిన నీరు ఇవ్వడానికి ఒప్పుకుంది

శ్రీ గాడ్గిల్‌గారు మొదటి రోజున జరిగిన నిర్ణయాలు, ఒప్పందాలు రెండవ రోజు—అంటే 28 వ తారీఖున—జరిగిన మీటింగులో మరల తిరగతోడారు రెండవ రోజున జరిగిన సమావేశంలో కృష్ణానదీ జలాల విషయంలో మొదటి రోజున జరిగిన పంపిణీ సరియైనది కాదని, వెనుకబడిన ప్రాంతాలకు ఎక్కువ నీరు లభించాలని శ్రీ గాడ్గిల్ వత్తిడి తీసుకొని వచ్చియున్నారు. ఈ ఒత్తిడి ఫలితంగా హైదరాబాదునుంచి 20 శ కో ఘ అ నీరు బొంబాయికి ఇవ్వడానికి నిర్ణయం జరిగింది. తత్ఫలితంగా బొంబాయికి 240 శ కో ఘ అ హైదరాబాదుకు 280 శ కో ఘ అ మైసూరుకు 10 శ కో ఘ అ మద్రాసుకు (ఉమ్మడి) 470 శ. కో. ఘ. అ. నీరు లభించింది అన్నమాట. వరదలవల్ల గాని మరి ఏ కారణాలవల్లగాని కృష్ణలో వెయ్యి యూనిట్లకంటె ఎక్కువ నీరు ప్రవహించినప్పుడు దానిని బొంబాయి 30 వంతులు, హైదరాబాదు 30 వంతులు మైసూరుకు ఒక వంతు, ఉమ్మడి మద్రాసుకు 39 వంతులు పంచుకోవాలని కూడా ఒప్పందం జరిగింది: ఈ ఒప్పందంలో కొయినా విద్యుచ్ఛక్తికి ఉపయోగపడవలసిన జలాలు 67½ శ. కో. ఘ. అ. అని కూడా నిర్ణయం అయింది.

ఈ ఒప్పందంయొక్క ముఖ్య నిర్ణయాలలో ఇంకా ఏమిటంటే (1) కొత్తగా తయారురయే పథకాలకు గాను ప్రస్తుతం ఉపయోగపడే నీటి పారుదల ఏర్పాట్లకు ఎట్టి అవరోధాలూ కల్పించకూడదు. అప్పటికే ఒప్పుకున్న ఏ పథకానికీ అవరోధం కలిగించే జల వినియోగం ఏ ప్రభుత్వమూ చేయకూడదు. ఈ సమావేశంలో ఇదే కాకుండా (2) ఏ ప్రభుత్వమైనా తన రాష్ట్రం గుండా పోయే జలరాశిని అడ్డుకట్టి విద్యుచ్ఛక్తికి ఉపయోగించుకొన్నట్లయితే ఆ జలరాశిని తనకు లభించిన నీరుకంటే ఎక్కువ నీటికి అవరోధం కల్పించి ఎక్కువకాలం ఉంచుకోకూడదు. న్యాయసమ్మతమైన కాలవ్యవధి లోపుగా ఒప్పందం చేసుకొన్న తేదీల లోపుగ క్రిందికి ఆ నీటిని విడిచిపెట్టాలి. ఇటి ఒప్పందాన్ని అకారణంగా ఎప్పుడును మార్చరాదు.

ఈ ఒప్పందం ప్రకారం ఏర్పడిన పంపిణీల విషయంలో 25 సంవత్సరాల తర్వాతనే పునఃపరిశీలన జరుగుతుంది. (4) కృష్ణానది మీద ఏ పెద్ద జలాశయం నిర్మాణం ఏ ప్రభుత్వం కూడ పూర్తి పరిశోధన జరిపించనిదే దానికి సంబంధించిన పూర్తి వివరాలతో అంచనాలు తయారు చేయించి పరిశీలన జరిపించనిదే ప్రారంభించకూడదు.

ఈ నాలుగవ నిర్ణయం ప్రకారం ప్రణాళికా సంఘంవారు నియమించిన పరిశీలక కమిటీయే ఖోస్లా కమిటీ. ఈ కమిటీవారు 1952 ఫిబ్రవరి 17 మొదలు మార్చి 9 వ తేదీ వరకూ కృష్ణ, గోదావరి జలాల వినియోగము నిమిత్తము అన్ని రాష్ట్రాలలోనూ పర్యటన చేసి తమ నివేదికను సమర్పించారు. ఈ నివేదిక సమర్పించడానికి ముందు ఈ కమిటీ వారి ఎదుట ఆయా ప్రభుత్వాలు తయారు చేసిన పథకాలు మాత్రం ఉన్నాయి. బొంబాయి, మైసూరు, మధ్యప్రదేశ్ రాష్ట్రాలలో ఎప్పుడిగిన పథకాలు ఏవీ పరిశీలనకు రాలేదు. అందువల్ల ఒక్క కృష్ణా పెన్నారు, అంటే ఉమ్మడి మద్రాసు ప్రభుత్వం తయారు చేసిన పథకం పరిశీలనకు మాత్రమే ఈ కమిటీ నియామకము జరిగినదని మనలో జ్ఞాపకం ఉంచుకోవాలి. ఈ కమిటీ నియామకం చేస్తూ వారు పరిశీలించవలసిన విషయాలు గురించి ప్రభుత్వం తన ప్రకటనలో ఈ క్రింది విధంగా పేర్కొంది.

(1) కృష్ణా—గోదావరి జలాల వినియోగము ఏ విధంగా జరగాలి? ప్రణాళిక రెండవ భాగంలో చేర్చడానికి ఎక్కువ నీటి పారుదల వనరులు అత్యధిక భూభాగానికి ఉపయోగపడుతూ అల్ప వ్యయంతో అనతి కాలంలో పూర్తికాగల ఉత్తమ పథకం ఏది?

(2) కృష్ణా, గోదావరి డెల్టాలలో కృష్ణాపెన్నారు ప్రాజెక్టు నిర్మాణం జరిగితే వ్యవసాయానికి ప్రస్తుతం ఉపయోగపడుతున్నంత నీరు మిగులుతుందా లేదా?!

(3) కృష్ణా—పెన్నారు పథకం సాంకేతికంగా, ఆర్థికంగా సరియైనది అవునా? అంతకంటే మంచి పథకాలు ఉన్నవా? ప్రస్తుతం దేశంలో ఉన్న బియ్యపు కొరతను తీర్చడానికై అత్యవసరంగా ఈ పథకాన్ని కేంద్రీయ ప్రణాళిక రెండవ భాగంలో చేర్చవలయునా లేదా?

(4) కావలసిన ఆర్థిక సహాయం లభిస్తే ఈ పథకం మూడు నాలుగు సంవత్సరాలలో పూర్తి కాగలదా లేదా?

ఈ కమిటీ వారు తయారుచేసిన రిపోర్టును గురించి ఎన్నో తర్జన భర్జనలు జరిగాయి. ఈ రిపోర్టు ప్రకారము ఉమ్మడి మద్రాసు తయారు చేసిన కృష్ణా పెన్నారు ప్రణాళిక ప్రయోజన కారి కాదని, కృష్ణా జలాల ఉత్తమోపయోగం కృష్ణానదిని, మిట్టకొండలను తొలిచి పెన్నలో పడవేయడం కంటె నందికొండ దగ్గర జలాశయ నిర్మాణముచేసి పెన్నలో పడవేయడం ఎక్కువ ఉపయోగకారి అనీ, కృష్ణా పెన్నారు ద్వారా కృష్ణానది జలాలను చెంగల్పట్టు, దక్షిణ ఆర్కాటు వరకు తీసుకొని పోతే కృష్ణా డెల్టాలో వ్యవసాయానికి నీరు మిగులదని ఖోస్లా కమిటీ వారు స్పష్టం చేశారన్న విషయం ఆ రిపోర్టు వెలువడిన తరువాత ప్రజలందరికి తెలిసి పోయింది

ఉమ్మడి మద్రాసు ప్రభుత్వం ఢిల్లీలోను, మద్రాసులోను తమకున్న సమస్త పలుకుబడిని ఉపయోగించి కూడ ఖోస్లా కమిటీవారికి కృష్ణా పెన్నారు పథకాన్ని గురించి నచ్చేటట్లు చెప్ప లేక పోయింది. ఖోస్లా కమిటీవారు కృష్ణా పెన్నారుకు ప్రత్యామ్నాయంగా సిఫారసు చేసిన పథకాలకు వెలుక ఎంత చరిత్ర వుందో మరల ఒకసారి జ్ఞాపకం చేసుకొంటే ప్రజాబలం యెదుట ప్రభుత్వ బలం ఎంత గొప్పది అయినప్పటికీ కుటుంపడుతుందని తెలుస్తుంది.

భారత రుమేనియాల సహకార కృషి

నూనె త్రవ్వకంలో చాలా వేగంగా అభివృద్ధి

ఢిల్లీ, ఆగస్టు 22—నూనె గనుల త్రవ్వకం విషయంలో భారత రుమేనియా దేశాల సహకార కృషి 1957 లో ప్రారంభమయిందనీ, ఈ సహకారం రుమేనియా నుండి భారతదేశం రెండు నూనె గనుల త్రవ్వకం యంత్రాలను కొనడంతో ప్రారంభమయిందనీ, అప్పటినుండి అది చాలా వేగంగా అభివృద్ధి చెందిందనీ, ప్రస్తుతం భారతదేశంలో రుమేనియానుండి దిగుమతి చేసుకున్న ఏడు యంత్రాలు నూనె గనులను త్రవ్వుతున్నాయనీ భారత దేశంలోని రుమేనియా రాయబారి శ్రీ హెరాటిన్ ఇయాన్సు చెప్పారు.

ఆగస్టు 23 న జరిగే రుమేనియా 18 వ స్వాతంత్ర్య వార్షికోత్సవం సందర్భంలో పత్రికా విలేఖరులతో ముచ్చటిస్తూ శ్రీ ఇయాన్సు, భారత కార్మికులను అభినందించి, గౌహతి నూనె శుద్ధి కేంద్రం నిర్మాణ కార్యక్రమంలో భారత కార్మికులు చాలా త్వరగా పని నేర్చుకున్నారనీ, ఫలితంగా ఈ కార్యక్రమంలో పాల్గొంటున్న రుమేనియా సాంకేతిక నిపుణులకు త్వరగా స్వదేశానికి తిరిగి వెళ్ళే అవకాశం ఏర్పడిందనీ అన్నారు

గౌహతి నూనె శుద్ధి కేంద్రం నిర్మాణాన్ని ప్రారంభించిన ఆదిలో మొత్తం 60 మంది వరకూ రుమేనియా సాంకేతిక నిపుణులు అందులో పాల్గొన్నారనీ, ఆ కేంద్రం పనిచేయడం ప్రారంభించేనాటికి అక్కడ 35 మంది మాత్రమే మిగిలారనీ, అయితే వీరిలో కూడా చాలామంది ఇక కొన్ని వారాలలో స్వదేశానికి తిరిగి వెళ్ళగలరనీ భారత కార్మికులు ఈ కేంద్రాన్ని నడిపే పనిని త్వరగా నేర్చుకొనగలిగినందు వల్లనే రుమేనియా సాంకేతిక నిపుణులకు ఇటి అవకాశం ఏర్పడిందనీ అన్నారు.

గౌహతివద్ద రుమేనియా సాంకేతిక నిపుణులు అక్కడి కక్కడ భారత కార్మికులకు నూనె శుద్ధి కేంద్రాన్ని నడపడంలో శిక్షణ నిచ్చారనీ, దాదాపు 60 మంది భారత సాంకేతిక సిబ్బంది రుమేనియాలో ప్రత్యేకంగా శిక్షణ పొందారనీ శ్రీ ఇయాన్సు చెప్పారు

కాశ్మీర్, ఉత్తర ప్రదేశ్‌లలోని బొగ్గు గనుల ప్రాంతాలలో కొన్ని విద్యుచ్ఛక్తి కేంద్రాలను నెలకొల్పే విషయమై భారత ప్రభుత్వోద్యోగులతో తమ వాణిజ్య వ్యవహారాల ప్రతినిధివర్గం ప్రస్తుతం సంప్రదింపులు జరుపుతున్నాడని శ్రీ ఇయాన్సు వెల్లడించారు.

ఆటుపిమ్మట రుమేనియాలోని పరిశ్రమల అభివృద్ధి విషయమై ప్రసంగిస్తూ శ్రీ ఇయాన్సు ద్వితీయ ప్రపంచ సంగ్రామానికి పూర్వం అన్ని సంవత్సరాలకంటే ఎక్కువ పారిశ్రామికోత్పత్తులు 1938 లో రుమేనియా సాధించిందనీ, అయితే ప్రస్తుతం రుమేనియా 50 రోజులలో 1938లో సంవత్సరం పొడువునా చేసిన ఉత్పత్తులను ఉత్పత్తి చేయగల దశకు చేరుకున్నదనీ అన్నారు. గత రెండేండ్లలోనూ సంవత్సరానికి నూటికి 16 వంతుల ఉత్పత్తులను అభివృద్ధిచేసినట్టు చెప్పారు,

1938 వ సంవత్సరంతో పోల్చి చూస్తే రుమేనియా జాతీయాదాయం ఇప్పుడు మూడు రెట్లు పెరిగిందన్నారు. 1961 లో జాతీయాదాయం అభివృద్ధి అంతకుపూర్వం వేరే ప్రభుత్వం క్రింద తొమ్మిదేండ్లలోనూ సమోదు చేసిన అభివృద్ధిని మించిపోయిందని అన్నారు.

సింహళంలో బియ్యంరేషన్ కోత ఉపసంహరణ

కొలంబో ఆగస్టు 24—బియ్యం రేషన్‌లో కొంత కోతను ప్రవేశపెట్టాలని సింహళ ఆర్థికమంత్రి శ్రీ ఫిలిక్స్ ఆర్ దియాస్ బండారనాయకే తన బడ్జెటును సమర్పించే సందర్భంలో చేసిన ప్రతిపాదనను ఉపసంహరించుకోవాలని సింహళ మంత్రివర్గం నిన్న ఉదయం నిశ్చయించిందని తెలుస్తోంది.

దీనిపై ఆర్థికమంత్రి తమ పదవికి రాజీనామా నివ్వబోతున్నారని కొన్ని పత్రికలు ప్రకటించిన వార్తలను శ్రీ ఫిలిక్స్ బండారనాయకే ఖండించారు తాను అట్టి చర్య తీసుకోవలసిన అవసరం లేదనీ, తమ శ్రీ లంకా ఫ్రీడం పార్టీలో ఇద్దరు ముగ్గురు తిరుగుబాటు దారులు ఉన్నప్పటికీ, తమ బడ్జెట్టు ప్రతిపాదనలు తప్పకుండా నెగ్గుతాయనీ అన్నారు.

భారత - హంగరీ వాణిజ్య వివాదాలు

సామరస్య పరిష్కారానికి సౌకర్యాలు

ఢిల్లీ, ఆగస్టు 23—భారతీయ వ్యాపారులకు, హంగరీ వ్యాపారులకు మధ్య వచ్చే వాణిజ్య వివాదాలను సామరస్యపూర్వకంగా పరిష్కరించడానికి ఇప్పుడు సౌకర్యాలు ఏర్పడ్డాయి. భారత వాణిజ్య మండలుల సమాఖ్య మధ్యవర్తిత్వ సంఘానికి, హంగరీ వాణిజ్యమండలికి మధ్య కుదిరిన ఒప్పందం ఫలితంగా ఈ సౌకర్యాలు ఏర్పడ్డాయి.

గిజెంగా పరిస్థితిపై రష్యా ఆందోళన

మాస్కో, ఆగస్టు 23—రష్యాలోని ఆసియా, ఆఫ్రికా దేశాలతో సన్నిహిత బాంధవ్య సంఘం, నిన్న ఐక్యరాజ్య సమితి కార్యదర్శి యుథాంట్‌కు, కాంగో ప్రధాని సిరిల్ అదోలాకు గిజెంగా ప్రాణాపాయ పరిస్థితిపై ఆందోళన వెల్లడిస్తూ ఉత్తరాలు వ్రాసినట్లు, టాస్ వార్తాసంస్థ తెలిపింది.

గత ఎనిమిది మాసాలుగా కాంగోలో ఒక దీవిలో నిర్బంధంలో ఉన్న ఆంటోయిన్ గిజెంగా గత శనివారంనుండి 'నిరశనవ్రతం' ఆరంభించినట్లు వార్తలు వచ్చాయి.

ఆంధ్రప్రదేశ్ గవర్నమెంటు అబ్‌స్ట్రాక్టు

ధర్మాదాయములు — పశ్చిమ గోదావరిజిల్లా ఏలూరు తాలూకా —వసంతవాడ గ్రామం—శ్రీ బాపరాజు (లేటు) కొండయ్య ధర్మాదాయం—అవకతవక మేనేజిమెంటు—1951 హిందూ దేవాదాయ ధర్మాదాయముల చట్టం నిబంధనలను వర్తింపచేయుట—ప్రిలిమినరీ నోటిఫికేషన్—జారీచేయబడింది.

హోం (ఎండోమెంట్సు!) డిపార్టుమెంటు

జి. ఓ. మిస్‌లేనియస్ నం. 1256 తేది 10—7—62.

దిగువ తెలిపినవి చదవడమైనది:

(1) డిప్యూటీ కమీషనర్, హిందూ దేవాదాయ, ధర్మాదాయముల (అడ్మినిస్ట్రేషన్) డిపార్టుమెంటు కాకినాడనుంచి జాబు నం.డి.సి. 1/80/61 వి టి. ఎ3, తేది 19—10—61.

(2) కమీషనర్, హిందూదేవాదాయ, ధర్మాదాయములు (అడ్మినిస్ట్రేషన్) డిపార్టుమెంటు నుంచి జాబు నెం. ఏ. 1/25762/61/1. తేది 7—4—62

(3) రెవిన్యూబోర్డునుండి జాబు నెం. బి పి. ఆర్. టి. 1308/62 తేది 28—4—62

ఉత్తరువు:

ఆంధ్రప్రదేశ్ గెజెట్టులో దిగువ నోటిఫికేషను ప్రచురింపబడును

నోటిఫికేషన్

దిగువ షెడ్యూలులో నిర్దేశించిన ప్రకారము పశ్చిమ గోదావరిజిల్లా, ఏలూరుతాలూకా, వసంతవాడ గ్రామములో 'బ్రాహ్మణసత్రం' బైరాగి సత్రం, అనే పేరుతో వ్యవహరింపబడే ధర్మాదాయము మేనేజిమెంటులో అవకతవక ఉన్నదని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వమునకు తెలియజేయబడినందువల్లను,

సదరు ధర్మాదాయము అవకతవకగా నిర్వహించబడుతున్నదని ప్రభుత్వం నమ్ముటకు కారణముండుటచేతను,

సదరు ధర్మాదాయ శ్రేయస్సు దృష్ట్యా, దానికి 1951 ఆంధ్రప్రదేశ్ (ఆంధ్ర ఏరియా) హిందూ దేవాదాయ మతాదాయముల చట్టం (అక్టు 19 ఆఫ్ 1951) అన్నినిబంధనలను, దాని క్రింద చేయబడిన రూల్సును వర్తింపజేయడం అవసరమని ప్రభుత్వం తృప్తిచెందినందువల్లను,

సదరు అక్టు 3 వ సెక్షను (1) వ సబ్‌సెక్షన్ ద్వారా సంక్రమింపజేయబడిన అధికారం అమలు జరిపి, పైన తెలిపిన ధర్మాదాయమునకు సదరు అక్టు నిబంధనలను, దానిక్రింద చేయబడిన రూల్సును వర్తింపజేయడానికి ఆంధ్రప్రదేశ్ గవర్నర్ ఉద్దేశించి యున్నందువల్లను,

సదరు (1) సబ్‌సెక్షన్ నిబంధనల ప్రకారం యిందుమూలమున తెలియపరచున దేమనగా సదరు చట్టం నిబంధనలను, దాని క్రింద చేయబడిన రూల్సును పై ధర్మాదాయమునకు వర్తింపజేయుటకు తలపెట్టిన నోటిఫికేషన్ ఎందుకు జారీ చేయకూడదో సదరు ధర్మాదాయములో ఆసక్తికలవారు 15—10—62 లోగా కారణములను తెలియజేయవలెను

హైదరాబాదు ఆంధ్రప్రదేశ్ గవర్నమెంటు హోం (ఎండోమెంట్సు) డిపార్టుమెంటు, సెక్రెటరీ పై తేదీలోగా చేరు ఏ మనవి అయినను ఆంధ్రప్రదేశ్ గవర్నమెంటుచే సక్రమంగా విచారించబడును.

షెడ్యూలు

1. శాశ్వతంగా బ్రాహ్మణుల, బైరాగీ సౌకర్యం నిమిత్తం పై రెండు సత్రములు జరుగుటకు 3—1—30 తేది సెటిల్మెంటులో సత్రముల సంస్థాపకుని ఆదేశములకు విరుద్ధంగా ఆయన తరువాత ఎండోమెంటు మేనేజిమెంటుకు వచ్చిన ఆయన ఇద్దరు కుమారులు తమ తండ్రి ధర్మబుద్ధితో నెలకొల్పిన సత్రమునను వ్యక్తిగత కారణములవల్ల నిర్వహించలేకపోయినారు

2. ట్రస్టు ఉద్దేశ్యములకు భంగకరంగా రెండు సత్రాల బిల్డింగులు ఉపేక్షింపబడి, మరమ్మత్తులేక పడివున్నవి. 1949 లో గాలివానవల్ల బైరాగి సత్రము పూర్తిగా పడిపోయినది

3. తత్ఫలితంగా 1944నుంచి సదరు ఎండోమెంటు నిరర్థకమైపోయింది.

4. ఎండోమెంటు శ్రేయస్సుకు విరుద్ధంగా దాత కుమారులు ఎండోమెంటు తాలూకు భూమి 3—96 సెంట్ల భూమి మీద వచ్చే ఆదాయాన్ని దుర్వినియోగపరిచారు

5. ట్రస్టుకు సంబంధించిన జమా, లెఖ్ఖలను పెట్టలేదు

(ఆంధ్రప్రదేశ్ గవర్నర్‌గారి ఆర్డరుతోను పేరను)

జి. వి. బట్

గవర్నమెంట్ డిప్యూటీ సెక్రెటరీ

కొత్తగూడెం విశాఖ ఎరువుల కర్మాగారాలు

విదేశీ కంపెనీల సహకారానికి కేంద్రం అనుమతి

(ఆంధ్రప్రభ విలేఖరి)

ఢిల్లీ, ఆగస్టు 24—కొత్తగూడెం, విశాఖపట్నాలలో ఎరువుల కర్మాగార స్థాపనకు లైసెన్సు పొందిన ఆంధ్ర సుగర్సు లిమిటెడ్, కోరమాండల్ ఫెర్టిలైజర్సు ప్రైవేటు కంపెనీలురెండూ ప్రారంభ సన్నాహాలు పూర్తి చేసుకుంటున్నాయి. ఒక అమెరికన్ కంపెనీతో ఆర్థిక సాంకేతిక సహకారం పొందేందుకు ఆంధ్ర సుగర్స్ లిమిటెడ్ వారు సమర్పించిన పథకాన్ని కొద్ది రోజుల లోగా కేంద్ర ప్రభుత్వం ఆమోదించి అనుమతించనున్నట్లు తెలుస్తోంది. ఈ లోగా ఇచట విద్యుచ్ఛక్తి, నీరు సరఫరాలు, కర్మాగార నిర్మాణానికి ప్రాథమిక సన్నాహాలు, అనుబంధ సౌకర్యాలు అన్నీ ఆంధ్ర సుగర్సు కంపెనీ ప్రారంభించి కొనసాగిస్తూ ఉన్నది. 1965 మార్చి నాటికి ఇచట ఎరువు ఉత్పత్తి ప్రారంభం కాగలదని అంచనా.

విశాఖపట్నంలో కోరమాండల్ ఫెర్టిలైజర్సు లిమిటెడ్ కంపెనీ, ప్రపంచ ఆర్థిక సహకార కూటమి వారి ఆమోదం పొంది, ప్రభుత్వం వద్ద నుండి లైసెన్సు తెచ్చుకొని, ఫ్యాక్టరీ నిర్మాణానికి ప్రాథమిక సన్నాహాలన్నీ చేసుకుంటున్నది. కర్మాగార నిర్మాణానికి విశాఖపట్టణం రేవు అధికారుల వద్ద నుండి 400 ఎకరాల స్థలం ఈ కంపెనీ కౌలుకు పుచ్చుకొన్నది. ప్రపంచ సంస్థ నియమించిన మేనేజింగ్ డైరెక్టరు, గతమాసం భారతదేశం వచ్చారు. వీరు స్థలం స్వాధీనం చేసుకోగానే నిర్మాణం పని ప్రారంభం కాగలదట. 1964 లోగానే ఈ కర్మాగారంలో ఎరువుల ఉత్పత్తి ప్రారంభం కాగలదట.

ఎన్నూరు మంగళూరు కర్మాగారాల పని పూర్తి

కేంద్ర ప్రభుత్వం ప్రైవేటు కంపెనీలకు లైసెన్సులు అనుమతించిన మొత్తం ఆరు ఎరువుల కర్మాగారాలలో, మద్రాసు ఎన్నూర్ వద్ద, ఈస్ట్ఇండియా డిస్టిలరీస్ అండ్ సుగర్ ఫ్యాక్టరీల కంపెనీవారి ఎరువుల కర్మాగారం షావాలెస్ కంపెనీచే నిర్మాణం దాదాపు పూర్తి అయినది. త్వరలో ఉత్పత్తి ప్రారంభం కానున్నదట.

మంగుళూరులో షావాలెస్ కంపెనీ డచ్ కంపెనీల సహకారంతో నిర్మించదలచిన ఎరువుల కర్మాగారానికి ప్రభుత్వం కొన్ని షరతులపై లైసెన్సు యిచ్చివుంది. డచ్ నిపుణులు త్వరలో ఇచటికి రానున్నారట.

తూత్తుకుడిలో కొఠారిఅండ్ సన్సువారు అమెరికా సాంకేతిక ఆర్థిక సహాయంతో నిర్మించ దలచిన ఎరువుల కర్మాగారానికి కూడా కేంద్ర ప్రభుత్వం లైసెన్సు యిచ్చింది. అమెరికన్ నిపుణులు ఒడంబడికల నిర్ణయానికి వచ్చే నెల ఇండియాకు రానున్నారు.

రాజస్థాన్ హనుమాన్ గిరిలో ఒక ఎరువుల కర్మాగారం అమెరికా కంపెనీ సహాయంతో నిర్మించాలని తలపెట్టిన శ్రీ పి. యల్. జాలన్ మరొక లైసెన్సు పొందారు. వీరూ అమెరికన్లతో సంప్రతింపులు పూర్తిచేసుకుంటున్నారు.

మధ్యప్రదేశ్‌లో ముందు ప్రైవేటు కంపెనీకి ఎరువుల కర్మాగార నిర్మాణానికి ప్రభుత్వం అనుమతి నిచ్చింది కాని ప్రస్తుతం ఆ కర్మాగారం ప్రభుత్వమే స్వయంగా నిర్మింప దలపెట్టింది.

టర్కీ ఇరాక్‌దేశాల దౌత్య సంబంధాలు

విచ్ఛిన్నమై పోయే పరిస్థితి

అంకారా, ఆగస్టు 24—బాగ్దాద్‌లోని తన రాయబారిని వెంటనే స్వదేశానికి తిరిగి రావలసినదిగా టర్కీ ప్రభుత్వం ఆదేశించింది.

ఉభయదేశాల సరిహద్దు సంఘటనలను గురించి ఇరాక్ ప్రభుత్వం చేసిన ప్రకటన, బాగ్దాద్‌లో జరిగిన నిరసన ప్రదర్శనలూ, ఇరాక్ వార్తా పత్రికలు రేడియో అనుసరించిన "విరోధ వైఖరి" దీనికి కారణమని టర్కీ విదేశాంగ శాఖోద్యోగి చెప్పారు.

ఇటీవల టర్కీ జెట్ యుద్ధవిమానాలు కొన్ని ఒక ఇరాక్ విమానంపై సరిహద్దు ప్రాంతంలో కాల్పులు జరిపాయని ఇరాక్ ఆరోపించింది.

ఈ ఆరోపణ జరిగిన అనంతరం అంకారాలో ఉండిన ఇరాక్ రాయబారి తన సెలవును మధ్యలో రద్దు చేసుకొని బాగ్దాద్‌కు తిరిగి వచ్చారు.

ఇంతకూ సరిహద్దులోని ఈ విమానాల ఘర్షణ సంఘటన విషయమై టర్కీ ఇరాక్ దేశాలు పరస్పరం ఆరోపణలు చేసుకొంటున్నారు. ముందుగా టర్కీకి చెందిన కొన్ని గ్రామాలపై ఇరాక్ జెట్ యుద్ధ విమానాలుకొన్ని దాడి చేయగా వాటిపై టర్కీ విమానాలు ప్రతీకార చర్యకు మాత్రమే పూనుకున్నాయని టర్కీ రక్షణశాఖ ప్రకటించింది.

ఉ. కటాంగాలోని రొడీషియా విరాళం

శాలిస్‌బరీ, ఆగస్టు 24—జూలై 28 నుంచి సమితి ఆధ్వర్యంలో ఉత్తర కటాంగాలో ఉన్న రొడీషియా విమానశాఖ ప్రాంతంలోని ముగ్గురు ఉద్యోగులు సమితి విమానంలో నిన్న లియోపాల్డ్‌విల్‌నుంచి ఇక్కడికి వచ్చారు.

సమితి అనుమతించిన ప్రకారం కాంగోలోని ఆహార, వైద్య సరఫరాలు చేస్తూండగా భూమిపై నుంచి కాల్పులు జరిపి దానిని నిర్బంధంగా క్రిందికి దింపారు.

Printed and Published by S. V. Swamy B.A., on behalf of Andhra Prabha Limited and Printed at Andhra Prabha Press and published at Chittoor. Editor Neelamraju Venkataseshaiah.

హిందీలో శిక్షస్మృతులు

అధికార భాషాసంఘంచే సంకలనం పూర్తి

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

ఢిల్లీ, ఆగస్టు 24—అధికార భాషా (శాసన సభా) సంఘ కార్యకర్తలు హిందీ భాషలో, ఇండియన్ పీనల్‌కోడ్, కోడ్ ఆఫ్ క్రిమినల్ ప్రొసీజర్ కోడ్, ఇండియన్ ఎవిడెన్సు ఆక్టులు, హిందీ అనువాదాల సంకలనం పూర్తి చేశారు.

ఇండియన్ పీనల్‌కోడ్, క్రిమినల్ ప్రొసీజర్ కోడ్, ఎవిడెన్సు ఆక్టులలో వ్యవహార పదాలన్నిటికీ, హిందీలో పారిభాషిక పదకోశం తయారు చేస్తున్నారు. అధ్యక్షుని శాసనానుగుణంగా అధికార భాషలో ఫిజిక్సు, కెమిస్ట్రీ, మాథమాటిక్స్ మున్నగు శాస్త్రాలలో బి. యస్‌సి. చదువు వరకూ కావలసిన హిందీ శాస్త్రీయ సంకేతిక పదాలన్నింటినీ ప్రామాణికంగా సమకూర్చే ప్రయత్నం జరుగుతున్నది.

సమస్యలో సమీక్షా శాఖ, నిత్య సరిపాలనలో వ్యవహారానికి కావలసిన పదాల నన్నిటినీ సమీక్షించింది. అధికారశాఖల పేర్లు పదవులు నిర్ణయించే పని త్వరలో చేపట్టనున్నారు. న్యాయశాఖ ఇప్పటికే చట్ట నిబంధనలు, స్మృతులు 60 వరకూ అనువదించడమే కాక అర్జీ పత్రాలు మొదలైన వాటి వివిధ నమూనాలు హిందీలో 4840 తయారు చేసింది.

హిందీలో 1,15,000 మంది ఉద్యోగులకు శిక్షణ

ఇప్పటికి ప్రభుత్వోద్యోగులలో 1,15,1000 మంది హిందీ భాషలో వివిధ రకాల శిక్షణలు పొందడం పూర్తి అయింది మరో 40,000 మందికి శిక్షణ ఇచ్చేందుకు శిక్షణాపకాశాలను పృద్ధి చేశారు.

హిందీలో ప్రభుత్వ వ్యవహారాలు

ఆంతరంగికశాఖకు చేరిన అర్థ సంవత్సర నివేదికను బట్టి 1961 డిసెంబరు 31 నాటికి వివిధ మంత్రివర్గ శాఖలు అనుబంధ కార్యాలయాలకు హిందీలో ఉత్తరాలు 594,762 అందాయట. వీటిలో మొత్తం 382,404 లేఖలకు జవాబులు ఇచ్చినవాటిలో 135,992 లేఖలు (అంటే నూటికి 35 వంతులు) హిందీ లోనే ప్రత్యుత్తరాలు ఇవ్వటం జరిగిందట.

తూ. బెర్లిన్‌లో రష్యా సైనిక కార్యాలయం రద్దు

రష్యాకు బాధ్యతలు తప్పవని పాశ్చాత్యుల హెచ్చరిక

లండన్, ఆగస్టు 24—నగరంలోని నాలుగు దేశాల ఒప్పందాన్ని భగ్నంచేసే ప్రయత్నాలను రష్యా చేసినప్పటికీ తూర్పు బెర్లిన్‌లో ఏ చర్యలు జరిగినా దానికి రష్యాయే బాధ్యత వహించవలసిందని నిన్న మూడు పశ్చిమ అగ్ర రాజ్యాలు హెచ్చరించాయి.

అమెరికా, బ్రిటన్, ఫ్రాన్సులు ఒక ప్రకటన చేస్తూ, బెర్లిన్ ప్రజల రక్షణకు,వారి ప్రమాణాలు సక్రమంగా జరగడానికి తాము తీసుకొనవలసిన చర్యలన్నింటినీ తీసుకొంటున్నట్టు చెప్పారు.

అయితే ఈ ప్రకటనలో తూర్పు బెర్లిన్‌లో ప్రభుత్వం తమ సైనిక అధిపతిని చేసిన విషయం పేర్కొనలేదు. కాని ఈ ఉద్యోగితో పశ్చిమ దేశాలు జోక్యం పెట్టుకోరని అమెరికా ఉద్యోగులు అన్నారు.

రష్యా సైనిక కార్యాలయం రద్దు అయి 29 గంటలలో తూర్పు జర్మన్ ప్రభుత్వం ఒక సైనిక అధిపతి మేజర్ జనరల్ హెల్మట్ పొపే (35) ను నియమించింది.

ఈ నియామకం నగరంలోని నాలుగుదేశాల అధికార స్థాయిపై ఒప్పందాన్ని మరొక విధంగా భగ్నం చేసినట్లయినదని పశ్చిమ జర్మనీ ప్రభుత్వ ప్రకటనలో వివరించారు.

సహచరులపై కాల్పులు

తూర్పు జెర్మన్, ఫ్రెంచి ప్రాంతం మధ్య రైలు లైనుదాటి పశ్చిమ జెర్మన్‌లోనికి పోబోతున్న తన సహచరుడయిన పోలీసునే తూర్పు జర్మన్ పోలీసులు నిన్న రాత్రి కాల్చి చంపారు. గత శుక్రవారం ఒక 18 ఏళ్ల పీటర్ ఫెటెర్‌నా కాల్చి చంపిన తరువాత జరిగిన మరొక సంఘటన ఇది.

నిన్న మూడు రష్యా సాయుధ శకటాలారీలు పశ్చిమ బెర్లిన్‌లోనికి అమెరికా తోడ్పాటుతో వెళ్ళాయి.

మొదట ఈ తోడు అక్కరలేదని రష్యా నిరాకరించారు. ఒకసారి యిట్లా తోడునిస్తే తూర్పు బెర్లిన్‌లోనికి వెళ్ళే ప్రతి బండికీ వెళ్ళే పద్ధతి ఏర్పాటు అవుతుందని వారు అన్నారట.

అంతకు ముందు మిత్రదేశాల కారులు తూర్పు బెర్లిన్‌లోకి ప్రవేశించి రష్యా చర్యల వల్లనాకుపోకలకు భగ్నం కలుగుతున్నదో లేదో చూచారు. వాటిని ఎవరూ అడ్డగింప లేదు.

అమెరికా ప్రభుత్వ కార్యాలయం నిన్న ఒక ప్రకటన చేస్తూ, తూర్పు జర్మనీ పాలనను గాని, ఆదేశపుపాలన శాఖందేగాని గుర్తించే ఉద్దేశం తమకులేదని చెప్పింది.



ఇటీవలనే సిద్ధిపొందిన సద్గురు శ్రీ మళయాలస్వాములవారి (శ్రీ అసంగానందగిరిస్వామి) మండలారాధన శ్రీ వ్యాసాశ్రమంలో ఆగస్టు 20 సోమవారంనాడు జరిగింది. స్వామివారు సిద్ధిపొందకపూర్వం వారిని స్వామి శ్రీచిన్మయానంద కలుసుకున్నప్పుడు తీసినచిత్రం

మహారాష్ట్ర మైసూరు సరిహద్దు తగాదాకు పరిష్కారమార్గం

పటాస్కర్ సూత్రం ఒక్కటేనని వివరణ

బొంబాయి, ఆగస్టు 23—మహారాష్ట్ర—మైసూరు సరిహద్దు సంఘంలోని మహారాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధులు శ్రీ హెచ్. వి. పటాస్కర్ శ్రీ యం. డి. భట్ మహారాష్ట్ర ముఖ్యమంత్రికి సమర్పించిన నివేదికలో, మహారాష్ట్ర ప్రభుత్వం చేసిన ప్రతిపాదనల ప్రకారం ఉభయ రాష్ట్రాల మధ్య సరిహద్దును మళ్ళీ సర్దుబాటు చేసేందుకు గాను రాజ్యాంగ రీత్యా వెంటనే చర్య ప్రారంభించాలని కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

మహారాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధులు యిద్దరు నిస్సంకోచంగా బలపరచిన ఆ ప్రతిపాదనల్లో శిల్పాంగరం కార్వార్ నిప్పాణి పట్టణాలను 13 మధ్యరకం పట్టణాలను 798 గ్రామాలను మైసూరునుండి మహారాష్ట్రకు బదిలీచేయాలని మహారాష్ట్రనుండి 260 గ్రామాలను మైసూరుకు బదిలీచేయాలని ప్రధానంగా కోరారు.

శ్రీ పటాస్కర్ ప్రస్తుతం మధ్యప్రదేశ్ గవర్నర్‌గా ఉంటున్నారు. శ్రీ భట్ మహారాష్ట్ర విద్యుచ్ఛక్తి మండలి అధ్యక్షుడు.

మైసూరు ప్రభుత్వ ప్రతినిధులు—శ్రీ ఎస్. చన్నయ్య, శ్రీ యస్. యస్. మాలిమఠ్—నివేదికను మంగళవారం బెంగుళూరులో ప్రకటించడంతో మరునటిరోజు మహారాష్ట్ర ప్రతినిధుల నివేదికను యిక్కడ వెల్లడించారు.

శ్రీ పటాస్కర్ శ్రీ భట్ తమ నివేదికను గత మేనెలలో మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ చవాన్‌కు సమర్పించారు.

ఉభయ రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధులు గత జనవరిలో ఆఖరుసారిగా సమావేశం అయినప్పుడు తగాదాలో ఉన్న 11 అంశాలపై ఒక్క అంశం మీద మాత్రమే అంగీకారానికి రాగలిగారు. అందువల్ల ఉభయపక్షాలు వేర్వేరుగా నివేదికలు సమర్పించేందుకు అంగీకరించారు.

ఉభయరాష్ట్ర ప్రతినిధుల చివరి సమావేశంలో మైసూరు ప్రతినిధులు సరిహద్దులోని ప్రత్యేక ప్రాంతాలను గూర్చి పరిశీలించాలని చేసిన సూచనను మహారాష్ట్ర ప్రతినిధులు తమ నివేదికలో పేర్కొంటూ యీ తగాదా యిచ్చి పుచ్చుకునే ప్రాతిపదికపై సంతృప్తికరంగా పరిష్కారం అయ్యే వ్యవహారం కాదని చెప్పారు.

పటాస్కర్ సూత్రం ఒక్కటే సక్రమ పరిష్కార మార్గం

సామీప్యం గ్రామ ప్రాతిపదిక, సరిజిల్లాపై అధిక సంఖ్యాబలం సూత్రాలను ఒకేవిధంగా న్యాయంగా వర్తింపచేయడం ద్వారా యావత్ సరిహద్దును సర్దుబాటు చేసుకోవాలని వారు అభిప్రాయపడినారు.

అంతర్రాష్ట్రీయ తగాదా పరిష్కారానికి ఈ మూడు సూత్రాలను ఒకేవిధంగా వర్తింపజేసే ఎడల నిష్పక్షపాతభావం బలులు అందరి ప్రజల మధ్య సుహృద్భావం సామరస్యం తిరిగి నెలకొంటుందని వారి నివేదికలో చెప్పారు.

విభిన్న ప్రాతిపదికలపై ఆధారపడి సరిహద్దులోని విభిన్న ప్రాంతాలను ఆరకొర పరిష్కరించే ఎడల అంతటా మధ్య మధ్య అసంతృప్తితో కూడిన ప్రదేశాలు మిగిలిపోగలవని అన్నారు.

ఆంధ్ర—మద్రాసు సరిహద్దును సర్దుబాటు చేసుకున్న ప్రాతిపదికమీదనే సరిహద్దు సమస్యను పూర్తిగా సర్దుబాటు చేసుకోవాలని, అదొక్కటే సక్రమ పరిష్కారమని వివరించారు.

పటాస్కర్ సూత్రం ఆధారంగా ఆంధ్ర—మద్రాసు సరిహద్దు తగాదా పరిష్కారం అయింది. కాని మైసూరు ప్రభుత్వం యీ సూత్రాన్ని నిరాకరించినట్లు పేర్కొన్నారు.

మహారాష్ట్ర ప్రభుత్వం సూచించిన పరిష్కారాన్ని అనుసరించే ఎడల వివాదగ్రస్త ప్రాంతంలోని మరాఠీ ప్రజల్లో జాతీయ సమైక్యతా భావాన్ని ప్రజాస్వామ్యం ఎడల గౌరవాన్ని దృఢతరం చేసేందుకు అది తోడ్పడమేగాక, మైసూరు మహారాష్ట్రాలకు సంబంధించినంతవరకు భాషా ప్రయుక్తంగా రాష్ట్రాల పునర్విభజన కృషి ఫలింపుకు తోవ తీస్తుందని పేర్కొన్నారు.

లావోస్‌లో విదేశీ దళాలు

తొలగింపుపై మిశ్రమ ప్రభుత్వం ఏకీభావం

వియంట్యైన్, ఆగస్టు 24—లావోస్‌లోని విదేశీ దళాలు తొలగవలసిన స్థలాల విషయంలో నిన్న లావోస్ మిశ్రమ ప్రభుత్వ మంత్రి మండలి ఒక ఏకీభావానికి వచ్చిందని సమాచార మంత్రి ప్రకటించారు.

ఈ దళాలు నిష్క్రమించవలసిన మూడు మార్గాలు, తొలగవలసిన ప్రాంతాలు వియంట్యైన్ జార్‌పీఠభూమి, మధ్య లావోస్ ఉత్తరభాగం మొవారత్ నగరం (థాఖెట్ సమీపంలో)

వియంట్యైన్ నుంచి 800 అమెరికా సైనిక పరిశీలకులు నిష్క్రమిస్తారని ఆదర్శ ప్రభుత్వ వర్గాలద్వారా తెలిసింది.

జార్ పీఠభూమి నుంచి వియత్నాం కార్మికులు సాంకేతికులు తొలగుతారు. వీరిని ఖాంగ్‌కలో తటస్థ పక్షీయులు నియమించారు. నోమారత్ నుంచి కమ్యూనిస్టు పతేట్‌లావో దళాల తరఫున పనిచేసే విదేశీ దళాలు తొలగుతాయి. 14 దేశాల జనీవా సభలో లావోస్ నుంచి విదేశీ దళాలు తొలగడానికి 30 రోజుల గడువు పూర్తయాక మంత్రి మండలి సమావేశమయి ఈ నిర్ణయానికి వచ్చింది.

ఆగస్టు 27 వ జాతీయశాఖలన్నింటినీ మిశ్రమ ప్రభుత్వానికి అప్పగించడానికి తేదీగా నిర్ణయించినట్లు నిన్న సమావేశం తరువాత జరిగిన ప్రకటన స్పష్టపరిచింది.

ఇప్పటివరకు కుడిపక్షం ఏర్పాటు చేసిన పౌర ఉద్యోగులే వివిధ శాఖలను చూస్తున్నారు.

జనీవా ఒప్పందం అమలు జరిగేటట్లు చూడడానికి ఒక అజమాయిషీ సంఘాన్ని ఏర్పరచాలని మంత్రి మండలి నిర్ణయించింది.

ఉత్తర లావోస్‌లో దాడులు

కమ్యూనిస్టు ఉత్తర వియత్నాం నుంచి వియత్నాం దళాలు మెయో గిరిజనులపై ఉత్తర లావోస్‌లో దాడి జరిపినట్లు అమెరికా సైనిక వర్గాలు నిన్న చెప్పాయి.

రెండురోజుల క్రిందట ఈ దాడులు ప్రారంభమయాయని ఈ వర్గాలు చెప్పాయి. వీరు తుపాకులతో, మర తుపాకులతో ఎదుర్కొన్నారట.

మార్షల్ చెన్ ఈ విమర్శ

లావోస్ పై జనీవా ఒడంబడికను భగ్నం చేయడానికి అమెరికా కుట్ర జరుపుతున్నదని చైనా విదేశీ మంత్రి మార్షల్ చెన్ ఈ నిన్న రాత్రి విమర్శించారు. ఇండొనేషియా జాతీయ దినోత్సవంలో ప్రసంగిస్తూ ఒక వారంలో లావోస్ మంత్రి మండలిలో రెండు వివాదాలు వచ్చినవని అన్నారు.

గిజెంగాను చూడడానికి కామిటాటూ ప్రయాణం

లియోపాల్డ్‌విల్, ఆగస్టు 24—కాంగో దేశీయాంగ మంత్రి శ్రీ క్లియోఫాస్ కామిటాటూ నిన్న మాజీ ఉపప్రధాని శ్రీ గిజెంగాను కలుసుకొనడానికి బులాంబెంబాకు బయలుదేరారు. గిజెంగా జనవరినుంచి అక్కడ నిర్బంధంలో ఉన్నారు.

గిజెంగాను విడుదల చేయడానికి ఇది ప్రయత్నం కావచ్చునని పరిశీలకులు అంటున్నారు. గిజెంగాకు పార్లమెంటరీ ప్రత్యేక రక్షణలను తొలగించారు. నాని, ఇంకా పార్లమెంటులో అతని సభ్యత్వం మాత్రం అలాగే ఉన్నది.

తప్పించుకు ప. బెర్లిన్ చేరిన విద్యార్థి

తూర్పు జర్మన్ పోలీసులు పశ్చిమ బెర్లిన్‌లోనికి వెళ్ళబోతున్న తన సహచరుని కాల్చి చంపిన కొన్ని గంటలు తరువాత ఒక తూర్పు జర్మన్ విద్యార్థి ఏమీ గాయపడకుండా క్షేమంగా పశ్చిమ జెర్మన్‌కు చేరుకున్నాడు.

కండక్టరు ఉద్యోగాలకు నకిలీ యోగ్యతా పత్రాలు

34 మంది అభ్యర్థుల అరెస్టు

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

హైదరాబాదు, ఆగస్టు 24—

తాము వివిధ పాఠశాలలలో చదువుకొన్నామని తెలియజేసే తప్పుడు యోగ్యతా పత్రాలను జతపరుస్తూ బస్సు కండక్టర్ల ఉద్యోగాలకై దరఖాస్తులు చేసుకొన్న 34 మందిని నిన్న కేంద్ర క్రైమ్ బ్రాంచి పోలీసులు అరెస్టు చేశారు.

ఈ విధంగా సూర్యకొద్ది అభ్యర్థుల దగ్గర అధికంగా లంచాలు పుచ్చుకొని విద్యా సంస్థలకు సంబంధించిన తప్పుడు యోగ్యతా పత్రాలను అమ్మినట్లు రహస్య వర్తమానాలు పోలీసులకు అందినవి.

నిన్న రాష్ట్ర రవాణా మండలి కార్యాలయం వద్దకు ఇంటర్వ్యూకై వచ్చిన 34 మంది అభ్యర్థులను ఒకే గుంపుగా పోలీసులు అరెస్టు చేసుకొని వెళ్లారు. ఈ అభ్యర్థులందరూ హెచ్. యస్. సి. యోగ్యతా పత్రాల, నమూనాలు తప్పుడు యోగ్యతా పత్రాలను సృష్టించుకొన్నారు. వా రందరినీ పోలీసులు దర్యాప్తు చేసి, ఈ చర్యలకు కారణభూతమైన వారిని కూడా అరెస్టు చేయాలని నిన్న అర్థరాత్రివరకూ పోలీసులు గాలిస్తున్నారు. ఈ నేరాలకు సంబంధించిన ఇతర ఆధారాలుకూడా పోలీసులకు దొరికినవి. పై ఆధారాలన్నీ రహస్యంగా వుంచారు. పోలీసులు కాజేసిన యోగ్యతా పత్రాలన్నింటినీ ఒకే వ్యక్తి తయారు చేసినట్లుగా తెలుస్తున్నది.

రెండు రోజులప్పుడు ఇటువంటి నేరానికి జగదీశ్‌కుమార్ అనే విద్యార్థికి హైదరాబాదు సెషన్సు న్యాయస్థానం మూడుమాసాల కఠినశిక్ష విధించింది. ఈ నేరంలో ప్రత్యక్ష సంబంధం గల వ్యక్తిని నిన్న పోలీసులు అరెస్టు చేసి వుంచారు. ఈ వ్యక్తికి పై 34 యోగ్యతా పత్రాలకు వాల సన్నిహిత సంబంధం వున్నట్లు పోలీసులు చెపుతున్నారు.

ఇన్‌స్పెక్టర్ శ్రీ ఖాజ్‌లతీఫ్ అహ్మద్, జిల్లా పోలీసు శాఖ ఉద్యోగి శ్రీ ఆర్. కె. ముసుస్వామి ఏ. సి. పి. ఆర్. వి. సుబ్బారావు దర్యాప్తు సాగిస్తున్నారు.

మత్తుమందు దుష్ప్రభావం

ప. బెర్లిన్, ఆగస్టు 24—తల్లులు తాలిడోమైడ్ మందులను తరుచుగా ఉపయోగించడం వల్ల పశ్చిమ జర్మనీలో 60 మంది శిశువులు వికలాంగులుగా పుట్టారని బెర్లిన్ విశ్వవిద్యాలయ ఆచార్యుడు ఆడాల్బర్ట్ లోస్ట్ చెప్పారు. మందులవల్ల ఇంత ఘోరమైన విషాద సంఘటన చరిత్రలో ఎన్నడూ జరగలేదని వీ రన్నారు.

క్రిక్కిరిసిన ప్రేక్షకులతో
3 వ వారం
గుంటూరు
శ్రీసరస్వతి పిక్చరుప్యాలెస్‌లో
మెట్రోవారి
బెన్హూర్
(టెక్నికలర్)
రోజు 2 ఆటలు సా. 5-30 రా. 9.30
ఆదివారములు ఉ. 9.30 ఆటకలదు.
రేట్లు: 2-25; 1-50; 1-00; 0-62 న.పై.
అన్నిరకముల ఫ్రీ ప్యాసులు చెల్లనేరవు.



వివేకవంతులగు వ్యాపారస్థులు...
KG
నాణ్యమైన జిప్‌ఫాజెనరు
మాత్రమే వాడుదురు, ఎందువల్లననగా....
★ కె. జి. బ్రాండ్ జిప్పర్స్ జపాన్‌లోని ప్రపంచ ప్రఖ్యాత వై. కె. కె. జిప్పర్ ఫ్యాక్టరీ సహకారము క్రింద తయారు చేయబడుతున్నవని వారికి తెలియును.
★ కె. జి. బ్రాండ్ జిప్పర్లు అత్యంత ఆధునికమైన హైస్పీడ్ ఆటోమెటిక్ మెషినులతో తయారు చేయబడినవి.
★ కె. జి. బ్రాండ్ జిప్పర్స్ మాత్రమే దిగుమతిచేయబడుతున్న ఇదువర్కి అతి శ్రేష్ఠమైన విదేశీ తయారీ జిప్పర్స్‌కు సమానమైనవి.
కెన్ గ్యాస్ కం. (కలకత్తా) ప్రైవేట్ లి.,
4 రాబర్టురోడ్డు, కలకత్తా-28.
దక్షిణ ఇండియాకు ఏజంట్లు:
మెసర్స్ కె. ఆర్. అండ్ కో.
16, స్ట్రింగర్ స్ట్రీట్, ఎస్ప్లనేడ్, (లోన్‌స్క్వేర్) మద్రాసు—1



సిరియా సమస్యపై అరబ్ లీగ్ సమావేశం

షతౌరా, లెబనాన్, ఆగస్టు 24—సిరియా ఆంతరంగిక వ్యవహారాలలో ఈజిప్టు అక్రమంగా జోక్యం కలిగించుకొంటున్నదని సిరియా చేసిన ఆరోపణను గురించి చర్చలు జరిపే నిమిత్తం నిన్న ఇక్కడ జరుగవలసి ఉండిన అరబ్‌లీగ్ సర్వసభ్య మండలి ప్రత్యేక సమావేశాన్ని అరబ్ రిపబ్లిక్ ప్రతినిధి చేసిన విజ్ఞప్తి మేరకు శనివారం వరకూ వాయిదా వేశారు.

ఈ సమావేశానికి సిరియా సమర్పించిన వివిధ పత్రాలను పరిశీలించడానికై తనకు కొంత వ్యవధి కావాలని అరబ్ రిపబ్లిక్ ప్రతినిధి అరబ్ లీగ్‌కు విజ్ఞప్తి చేశారు.

గోడ విరిగిపడి నలుగురి మృతి

ఆగ్రా, ఆగస్టు 23—నిన్న రాత్రి ఇక్కడ ఒక గోడ కూలిపోయిన ఫలితంగా నలుగురు మరణించారు. మరొక ముగ్గురు గాయపడ్డారు. పోలీసులు వెంటనే ఆ ప్రదేశానికి వెళ్ళి గాయపడ్డ వారిని ఆస్పత్రికి చేర్చారు. మరణించినవారిలో ఒక వృద్ధ స్త్రీ, ఒక శిశువు కూడా వున్నారు. కుటుంబంలోనివారంతా నిద్రిస్తూ వుండగా గోడ కూలి పడింది

WRIGHTS
రైట్స్ ఒలింపిక్ సైకిల్ సీట్లు



90/IS ఒలింపిక్ సింగిల్ కాయిల్ తోలు సీటు
దృఢంగా వుంటుంది... ముచ్చటగొలుపుతూ వుంటుంది—హాయినిస్తుంది
మీరు చక్కని కొత్త సైకిలు కొనేటప్పుడు చక్కని దృఢమైన సీటుకూడా వుండాలిగదా మరి! ప్రయాణం చేసేటప్పుడు బాధాకరంగా వుండకూడదు. అందుకోసం రైట్స్ ఒలింపిక్ సీటునే కొనండి
రైట్స్ ఒలింపిక్ సీట్లలో రెండురకాలున్నాయి-90/3B ఒలింపిక్ ట్రిబుల్ కాయిల్ తోలుసీటు, 95/IS ఒలింపిక్ సింగిల్ కాయిల్ తోలు సీటు రెంటికి ముందు భాగంలో లావు వుంటుంది రెండూ శ్రేష్ఠమైన తోలుతో అమర్చబడినవే చాలాకాలం మన్నుతాయి
హెర్క్యులిస్, ఫిలిప్స్ కొత్తసైకిళ్ళలో రైట్స్ ఒలింపిక్ సీట్లు అమర్చబడినవి.
నిర్మాతలు:
రైట్ శాడిల్స్ ఆఫ్ ఇండియా, అంబత్తూరు (మదరాసు)

వరిగిపోయి జవజవలాడే సైకిలు సీటు మీద కూర్చొని తొక్కడం బాధగా వుంటుంది. కాని ఒలింపిక్ సీటు అలాకాదు. ఎన్నేళ్లు వాడినా దాని ఆకృతి మారదు.


ఒలింపిక్ సీటుకు ముచి తోలు ఉపయోగించబడు తోంది. అది దృఢంగాను చక్కగానూ వుంటుంది.


దృఢంగా వుండనే విషయాన్ని మీరే చూసుకోండి: ఒలింపిక్ సీటును నొక్కి చూస్తే అది దృఢంగా వున్నట్లు మీకే తెలుస్తుంది.


ఎగుడు దిగుడు రోడ్లమీద వెళుతున్నా, ఒలింపిక్ సీటుకు నాలుగు చుట్ల స్ప్రింగు వుండడం మూలాన బాధ అనిపించదు.

THE LARGEST CIRCULATED TELUGU DAILY ★ ★

ఆంధ్రప్రభ

ఎడిటర్: నీలంరాజు వెంకట శేషయ్య

802507

SIMULTANEOUSLY PUBLISHED FROM CHITTOOR & VIJAYAWADA

Regd. No. A-4
ANDHRA PRABHA, CHITTOOR.
సంపుటి : 25 — సంచిక : 234
8 పేజీలు వెల : 13 నయాపైసలు
చిత్తూరు: ఆదివారం
26-8-1962



తృతీయ ప్రణాళిక విజయవంతంగా అమలుపరిచి తీరుతాం

లోక్ సభలో శ్రీ నందా విశ్వాస ప్రకటన

అనుకొన్న మౌలిక లక్ష్యాలు సాధిస్తామని గట్టి హామీ

ఢిల్లీ, ఆగస్టు 25—

"తృతీయ పంచవర్ష ప్రణాళికను విజయవంతంగా అమలు చేసి తీరుతాము. ప్రణాళికలో ప్రాణప్రదంగా ఏర్పరచుకొన్న మౌలిక లక్ష్యాల నన్నిటినీ సాధించితీరుతాము" అని ప్రణాళికా మంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా నేడు లోక్‌సభలో గట్టి హామీ ఇచ్చారు.

గత అనేక మాసాలుగా సాధించిన కృషి ఫలితాలను దృష్టిలో పెట్టుకొనే తాము హామీ యిస్తున్నామనీ, ఎదుర్కోవలసిన కష్టాలను తేలికపరచి మాటలాడటం లేదనీ శ్రీ నందా వివరించారు.

శ్రీ వాజపేయి (పి. యస్. పి.) ఇచ్చిన తీర్మాన ప్రశ్నకు సమాధానం చెప్తూ శ్రీ నందా, తృతీయ ప్రణాళిక లక్ష్యసాధనలో చాలా లోటుపాట్లు కనబడుతున్నవన్నమాటను తాను విస్మరించలేదనీ, వివిధ రంగాలలో తాము తీసుకొంటున్న చర్యల ఫలితంగా గత మాసాలలో జరిగిన కృషి ప్రాతిపదికగానే తాను హామీ యియ్యగల్గుతున్నాననీ వివరించారు.

శ్రీ వాజపేయి ప్రశ్నిస్తూ, చర్చ [illegible] ఆగిపోయింది "ప్రణాళిక నిర్వహణలో ఈనాడూ, ముందు ముందు కూడా కష్టాలు ఎదుర్కోటములో మా శక్తి వంచనలేకుండా [illegible] వినియోగించి వాటిని అధిగమించ ప్రయత్నిస్తామని వేరే చెప్పనక్కరలేదు" అని శ్రీ నందా హామీ యిచ్చారు.

ప్రణాళికకు రాబడులపై ఆశాభావం

ప్రణాళిక నిర్వహణకు కావలసిన ఆర్థిక స్తోమతను, ఇంటా బయట కూడా సంపాదించగలమన్న విశ్వాసాన్ని శ్రీ నందా ప్రకటించారు.

"సూక్ష్మంగా చెప్పాలంటే మన ఇప్పటి పరిస్థితి ఇది. అతి సాదుపరితనంతో గనుక దేశం తనకు లభ్యమయే విదేశీ ద్రవ్యమారక పరిస్థితిని వినియోగించుకొంటూ, ఎగుమతుల అభివృద్ధికి పూర్తిగా కృషిచేయటంవల్ల ఇతర విదేశీ సహాయాలను కూడా పూర్తిగా సాధించగల్గితే తృతీయ ప్రణాళిక పథకాలలో ఏదీ కుంటుపడవలసిన అవసర మేమీలేదు.

మూడవ ప్రణాళికలో, విదేశీ సహాయం కనీసం రు 2030 కోట్లు రాగలదని అంచనా వేశాము ప్రణాళిక మొత్తం ఖర్చు రు 10,400 కోట్లూ, అందులో ప్రభుత్వ పరంగా అంచనా రు 7500 కోట్లూ అన్న లెక్కలో ఈ విదేశీ సహాయానికి అంచనా వేసుకొన్నాము. ప్రణాళికకాలంలో రు 1900 కోట్లు అప్పులు తీర్చటానికి కావాలనుకొన్నాము ఇటీవల తిరిగి పరిశీలించుకోగా, విద్యుచ్ఛక్తి, రవాణాపద్దుల క్రింద అదనపు ఖర్చులు అవసరమని తోచి మరో రు 120 కోట్లు పెంచటం అవసరమయింది

ప్రణాళిక ప్రయోజనాల దృష్ట్యా చెల్లింపులకు కావలసిన మొత్తం రు. 2150 కోట్ల మేరకు ఉంటుంది ఈ మొత్తాన్ని, దిగుమతులను క్రమబద్ధంచేసి, తగ్గించి, ప్రత్యామ్నాయ పద్ధతుల నవలంబించటంలో మరింత తీవ్రమైన శ్రద్ధ తీసుకోటం ద్వారా సాధించగలమని చూస్తున్నాం. దేశంలో పారిశ్రామిక నిర్వహణకు కావలసిన మాత్రానికే దిగుమతులను సంక్షిప్త మొనర్చాలని ప్రయత్నిస్తున్నా" అని వివరించారు.

తృతీయ ప్రణాళికను అంచనా వేసిన కొన్ని విదేశీ సహాయం మొత్తం 2600 కోట్ల రూపాయలు (అమెరికా ఆహార ధాన్యాల సరఫరా ఒడంబడిక రుణం పి యల్ 480 కాక) ఇంకా పెంచుకోవలసి వచ్చిన కారణాలను వివరిస్తూ, ద్వితీయ ప్రణాళిక పథకాల సొమ్ము దాదాపు రు. 400 కోట్ల పై చిలుకు తృతీయ ప్రణాళికకు చెల్లించుకోవలసి వచ్చినట్లు, తృతీయ ప్రణాళిక పద్దులు కూడా కొన్ని చతుర్థ ప్రణాళికలోకి పోక గలవని వివరించారు

(మిగత 2 వ పేజీలో)

రష్యాకూటమి దేశాల ఆర్థిక వ్యవస్థ

ఏర్పడాలని శ్రీ కృశ్చేవ్ కోరిక

లండన్, ఆగస్టు 25—

సోవియట్ కూటమి దేశాల మధ్య ఒక సమష్టి ఆర్థిక వ్యవస్థ ఏర్పడడం అవసరమని రష్యా ప్రధాని శ్రీ కృశ్చేవ్ నిన్న అన్నారు. వీటి ఆర్థిక వ్యవహారాలు ఒక సమష్టి ప్రణాళికపై నడిపే వీలుంటుందని కూడా చెప్పినట్టు మాస్కో రేడియో ప్రకటించింది.

"లెనిన్ మనస్సులో ఒకప్పుడు కలిగిన ఈ ఉద్దేశాన్ని కార్యరూపంలో పెట్టే అవకాశం దగ్గర పడింది" అని శ్రీ కృశ్చేవ్, కమ్యూనిస్టు కార్మికపక్షాల పత్రికలో 'శాంతి, సోషలిజం సమస్యలు' పై వ్యాసంవ్రాస్తూ చెప్పారు.

"అంతర్జాతీయ కార్మిక విభజనను అవకాశంగా తీసుకొనకుండా, ఇప్పుడు సోషలిస్టు దేశాల కూటమి ఉన్నది గనుక ఇటీవల శాస్త్ర—సాంకేతిక విజ్ఞానంలో సాధించిన అభివృద్ధులు ఆధారంగా ఉత్పత్తిని పెంచడానికి ఒక సమష్టి ఆర్థిక వ్యవస్థ ఏర్పడడం మంచిది—అని శ్రీ కృశ్చేవ్ అన్నారు.

"సామ్రాజ్యవాదులు తమ శక్తిని సమీకరించి, సోషలిజం అభివృద్ధిని అరికట్టాలని చూస్తున్నారు. అంతర్జాతీయ సామ్రాజ్యవాద సంఘాలు ఏర్పడే అవకాశాలు లేకపోలేదు. మేము ఈ సామ్రాజ్యవాదుల సమావేశం ఎల్ల కార్మిక తరగతులకు కలిగే నష్టా [illegible], అంతేకాక సామ్రాజ్య వాదులను వ్యతిరేకిస్తూ, సోషలిస్టు దేశాల ఆర్థిక సోమతను పెంచే కొర్కెలను యోచిస్తున్నాము." అని శ్రీ కృశ్చేవ్ వ్రాశారు.

బెర్లిన్ స్థితి సంస్కరణకు నాలుగు దేశాల చర్చలు

రష్యాకు పశ్చిమదేశాల విజ్ఞప్తి

మాస్కో, ఆగస్టు 25—

బెర్లిన్‌లో ఉద్రేక పరిస్థితిని సడలించడానికి—సాధ్యమైతే బెర్లిన్‌లోనే, నాలుగు దేశాల సమావేశం జరుపడం అవసరమని రష్యాకు బ్రిటన్, ఫ్రాన్సు, అమెరికాలు తమ పాత ప్రతిపాదననే తిరిగి చేశాయి.

బెర్లిన్ సరిహద్దు గోడవద్ద జరిగే సంఘటనలకు బాధ్యత రష్యాదేనని, పరిస్థితి యింకా విషమించకుండా చర్చలు జరగడం మంచిదని వీ రన్నారు.

నిన్న మధ్యాహ్నం ఒకే విధమైన లేఖలను రష్యా విదేశాంగ శాఖకు అందజేశారు.

జూన్ 25న పశ్చిమ దేశాలు పంపిన లేఖలను గుర్తుచేస్తూ బెర్లిన్‌లో నాలుగు దేశాల ప్రతినిధులు సమావేశమై బెర్లిన్ సంఘటనలపై చర్చ జరగడం మంచిదని సూచించిన విషయాన్ని గుర్తుచేశారు. మళ్లీ సంఘటనలు జరగకుండా చూడడమే ఈ సమావేశం లక్ష్యమని ఈ దేశాలు చెప్పాయి. ఈ ప్రతిపాదనను గత జూలై 14న, గత ఆగస్టు 29 న రష్యా తిరస్కరించిన విషయం కూడా ఈ లేఖలో పేర్కొన్నారు.

"ఇన్నిసార్లు తిరస్కరించినా, బెర్లిన్‌లో పరిస్థితి ఇంకా దిగజారకుండా చూడడానికి గాను రష్యా అధికారులతో చర్చలకు పశ్చిమ దేశాలు ఇంకా ప్రయత్నాలు జరుపుతున్నాయి" అని ఈ లేఖలో పేర్కొన్నారు.

నిరసనలు, ప్రతినిరసనలు

బెర్లిన్ గోడవద్ద జరిగిన దౌర్జన్యాలపై రష్యా, పశ్చిమ దేశాల మధ్య నిరసనలు, ప్రతినిరసనలు జరిగిపోయాయి

రష్యా అమెరికన్లకు ఒక లేఖ పంపుతూ సోవియట్ యుద్ధ స్మారక చిహ్నం దగ్గరికి వెళ్తున్న సోవియట్ కార్లపై ఇటీవల జరిగిన దాడులపై ఆరోపణలు జరిపారు.

ఈ రెచ్చగొట్టే చర్యలకు అమెరికా అధికారులు బాధ్యులని, అటువంటి చర్యలు తిరిగి జరిగితే ప్రతి చర్యలు తప్పక తీసుకొనవలసి వస్తుందని ఈ నిరసన లేఖలో హెచ్చరించారు.

మాస్కోలో దౌత్య వ్యవహారాల ఉద్యోగికి ఈ నిరసన లేఖను అందజేయడం జరిగింది.

బెర్లిన్‌పై పశ్చిమ దౌత్యచర్యలను సమర్థిస్తూ, అమెరికా ఏ ప్రత్యేక సైనిక చర్యలకు సిద్ధపడడం లేదనీ, పరిస్థితి హఠాత్తుగా దిగజారితే తప్ప ఏ చర్య తీసుకొనదని రక్షణ శాఖ ఏర్పాట్ల ద్వారా తెలిసింది.

ప్రిటోరియాలో జాతి విచక్షణ

ప్రిటోరియా, ఆగస్టు 25—వెరీనిగింగ్‌లో ఉంటున్న భారతీయులు, చైనీయులు, ఇతర శ్వేతర జాతులవారు తమ ప్రాంతాలను విడిచి ప్రభుత్వం నిర్ణయించిన ప్రాంతాలకు తొలగాలని ప్రభుత్వ గజెట్ ప్రకటించింది. వీరేకాక వాండెర్‌పార్క్, రెసిడెన్సియా పట్నాలనుంచి కూడా తొలగాలని ప్రకటన జరిగింది. ఈ పట్నాలు జోహాన్సుబర్గ్‌కు దక్షిణాన 45 మైళ్ల దూరంలో ఉన్నాయి.

వెరీనిగింగ్‌కు ఎనిమిది మైళ్ళ ఉత్తరానగల దాదావిలీ, మఫూబేవ్ (శ్వేతేతర ప్రాంతాలు) వీరు బ్రతుకుతారు.

వారు తమ వర్తకాన్ని కూడా వదులుకొనవలసి వుంటుంది. వారు ఇప్పుడు నివసించుచున్న ప్రాంతంలోనే వారి వర్తకానికి కూడా ఒక స్థలాన్ని ఏర్పాటు చేయనున్నారు.

ఒరిస్సా వ్యవసాయ విశ్వవిద్యాలయం

అమెరికా సహాయం చేస్తుందని శ్రీ గాల్‌బ్రైత్ హామీ

భువనేశ్వర్, ఆగస్టు 25—ఒరిస్సా వ్యవసాయ విశ్వవిద్యాలయంవంటి సంస్థలకు భారత—అమెరికా ఆహార ఒప్పందం క్రింద సహాయం లభించగలదని అమెరికా రాయబారి శ్రీ గాల్‌బ్రైత్ నిన్న హామీ ఇచ్చారు. వ్యవసాయ విశ్వవిద్యాలయానికి ప్రారంభోత్సవం చేస్తూ వారు పై విధంగా హామీ ఇచ్చారు.

ఉపాధ్యాయులను, సాంకేతిక సిబ్బందిని పంపడం ద్వారా ఈ విశ్వవిద్యాలయానికి మిస్సోరీ విశ్వవిద్యాలయం సహాయం చేయగలదని వారు చెప్పారు.

సీలేరు ప్రాజెక్టుకు 2 విద్యుత్కేంద్రాలు

రు. 65 లక్షల వ్యయంతో ఒక ఏడాదిలో నిర్మాణం

హైదరాబాదు, ఆగస్టు 25—

ఎగువ సీలేరు జల విద్యుచ్ఛక్తి ప్రాజెక్టు అవసరానికై కేంద్రప్రభుత్వం 120 మెగావాట్ల విద్యుత్తు ఉత్పత్తి చేయగల రెండు విద్యుత్కేంద్రాలను మంజూరు చేసినది.

ఈ కేంద్రాల స్థాపన ఒక్క ఏడాదిలో పూర్తి అవుతుంది. వ్యయం రూ. 65 లక్షలు.

ఎగువ సీలేరు ప్రాజెకు ను రూ. 20 కోట్లు ఖర్చు అవుతుంది. స్థలం విషయంలో ఆంధ్ర ప్రదేశ్—ఒరిస్సా వివాదం ఫలితంగా నిర్మాణ కార్యక్రమాలు ఆగిపోయాయి. కేంద్ర జల—విద్యుచ్ఛక్తి నిపుణుల పరిశీలనలు ప్రాతిపదికగా ఆంధ్ర ఒరిస్సా ఇంజనీర్లు నిన్న తిరిగి ఐ చర్చలు జరిపారు. ఆంధ్రలోని గుంటువాడలో ప్రాజెకు నిర్మిస్తే ఒరిస్సాలోని బలిమెలలోకంటే రూ. 25 లక్షలు ఖర్చు కలిసివస్తుందని నిపుణులు మొదట సూచించారు. తరువాత బలిమెలలో అయితేనే రూ. 220 లక్షలు చౌక అని తేల్చారు.

పబ్లిక్‌వర్క్సుశాఖ ఆదనపు కార్యదర్శి శ్రీ ఎల్. వెంకటకృష్ణ అయ్యర్ అధ్యక్షత వహించారు.

స్థల నిర్ణయ విషయంలో సంప్రదింపులు జరపడానికై ఆంధ్ర, ఒరిస్సా ముఖ్యమంత్రులు హైదరాబాద్‌లో సమావేశం కానున్నారు

సిక్కిం వరదల్లో వందమంది మృతి

తీస్తానదిలో రెండు వంతెనలు కొట్టుకు పోయిన ఫలితం

గాంగ్‌టాక్ (సిక్కిం), ఆగస్టు 25—

ఉత్తర సిక్కింలోని తీస్తా నదిలో మొన్నరాత్రి రెండు పెద్ద వంతెనలు కొట్టుకు పోయాయి. సుమారు వంద మంది కార్మికులు మరణించినట్టు భావిస్తున్నారు. ఈ సంఘటన తూంగ్‌వద్ద జరిగింది.

తీస్తానది బాగా వరదల్లో వున్నది. టన్ను బరువుగల ఒక లారీ కూడా వరదల్లో కొట్టుకుపోయింది. రహదారి నిర్మాణానికి అవసరమయే పరికరాలు, ఆహార పదార్థాలు, వస్త్రాలు ఆ లారీలో వున్నాయి.

చుంగ్‌థాంగ్ వద్ద వంతెన కూలిపోవడంతో ఉత్తర సిక్కింకూ, ఇతర ప్రాంతాలకు రహదారి సంబంధాలు తెగిపోయాయి. సిక్కిం అంతటికీ కీలకమైనది ఈ వంతెన. వరదలవల్ల గాంగ్‌టాక్—రంగో రహదారికి కూడా పెక్కుచోట్ల గండ్లుపడినాయి.

భూముల స్వాధీనం బిల్లు పరిశీలన

కాంగ్రెస్‌పక్ష ఉపసంఘంలో విభిన్నాభిప్రాయాలు

ఢిల్లీ, ఆగస్టు 25—

భూముల స్వాధీనం బిల్లు విమర్శకులను సంతృప్తి పరిచే నిమిత్తం ఏ పద్ధతుల్లో దానిని సవరించాలనే విషయంపై పార్లమెంటు కాంగ్రెస్ పక్ష ఉపసంఘం అంగీకారానికి రాలేకపోయినట్లు తెలుస్తున్నది.

వివాదాస్పదమైన యీ బిల్లును ఉపసంఘం పరిశీలించింది.

ఉపసంఘం నమోదు చేసిన విభిన్నాభిప్రాయాలను డాక్టర్ హరేకృష్ణ మెహతాబ్ కాంగ్రెస్ పక్ష నాయకుడు శ్రీ నెహ్రూకు తెలియచేశారు.

ఉపసంఘంలో డాక్టర్ మెహతాబ్, యీ బిల్లుకు సంబంధించిన మంత్రి శ్రీ యస్. కె. పాటిల్ కూడా సభ్యులు.

ఈ విషయాన్ని గూర్చి ప్రభుత్వం మళ్ళీ పరిశీలిస్తుందని భావిస్తున్నారు. మంగళవారం లోక్‌సభలో యీ బిల్లుపై చర్చ కొనసాగిస్తారు

ముందు అమల్లో ఉండిన భూముల స్వాధీన చట్టం ప్రకారం తీసుకున్న చర్యపై సుప్రీం కోర్టు అనుమానాలు వెల్లడించడంతో రాష్ట్రపతి ఒక అసాధారణ శాసనం అమల్లో పెట్టారు. దానికి బదులు ప్రభుత్వం యిప్పుడు యీ బిల్లును ప్రవేశపెట్టారు.

లాభాలు ఆర్జించడంకోసం వ్యక్తుల యాజమాన్యం క్రింది కంపెనీలు యీ బిల్లును దుర్వినియోగం చేస్తాయని విమర్శకుల వాదం.

వివరాలకు సంబంధించిన క్రింది రెండు అంశాలపై ఉపసంఘం అంగీకారానికి వచ్చింది ఒకటి—ఒక కంపెనీ స్వాధీనం చేసుకున్నభూమిని అన్యాక్రాంతం చేయరాదని లేదా హెచ్చు ధరకు మళ్లీ విక్రయించరాదని బిల్లులో ఒక నిబంధన చేర్చడం. రెండు—భూములను స్వాధీనం చేసుకొనే విషయమై నిబంధనలు తయారు చేసేందుకు ప్రభుత్వానికి అధికారమిస్తూ బిల్లులో ఒక నిబంధన చేర్చడం.

ప్రభుత్వ రంగంకోసం సహకార సంఘాలకోసం పబ్లిక్ కంపెనీలకోసం లోగడ స్వాధీనం చేసుకున్న భూములుగాక, ఇతర భూముల స్వాధీనం కూడా చెల్లుతుందని యీ బిల్లులో పేర్కొనడమా లేదా అనేది ఉపసంఘ సభ్యులలో విభిన్నాభిప్రాయాలు తెచ్చిపెట్టిన ఒక ప్రధాన అంశం.

ప్రయివేటు లిమిటెడ్ కంపెనీలు భూములను స్వాధీనం చేసుకోడానికి యీ బిల్లు సౌకర్యం కలిగించరాదని కొందరు సభ్యులు గట్టిగాచెప్పారు.

సుప్రీంకోర్టు చెప్పిన విషయాల దృష్ట్యా వ్యక్తుల యాజమాన్యం క్రింది కంపెనీలు భూములను స్వాధీనం చేసుకోడానికి వీలు కల్గించడంలో రాష్ట్ర ప్రభుత్వాలు పాతచట్టాన్ని తప్పుగా అర్థంచేసుకున్నట్లు వారు భావిస్తున్నారట.

ఉత్తర బెంగాల్‌లో వరదల తగ్గుముఖం

కలకత్తా, ఆగస్టు 25—ఉత్తర బెంగాల్ లోని దాదాపు అన్ని నదులలోనూ వరదలు క్రమంగా తగ్గుతున్నాయి అయితే ఇంకా కొన్ని ప్రదేశాలలో నీటిమట్టాలు ప్రమాదస్థాయిని మించి వున్నాయి

డార్జిలింగ్‌లోని కాలింపాంగ్ సమీపంలోగల ఆండర్సన్ వంతెనవద్ద తీస్తానది నీటిమట్టం నిన్న ఉదయం హఠాత్తుగా అత్యంత ప్రమాదకరమైన స్థాయికి పెరిగింది కాని ఐదు గంటల తర్వాత నీటిమట్టం మామూలుస్థాయికి వచ్చింది.

జల్పాయ్‌గురిలో మొన్న తీస్తా నదిలో ఒక 16 ఏళ్ళ బాలుడు కొట్టుకుపోయినట్టు వార్త చేరింది శవం ఇంకా కనుపించలేదు.

కూచ్‌బేహార్ పరిస్థితి మెరుగుగా వుంది. వచ్చే వారారంభంలో ముఖ్యమంత్రి శ్రీ పి. సి. సేన్ కూచ్‌బేహార్‌లో వరదల ప్రాంతాలను చూస్తారు.

నేపాల్ నాయకులకు కారాగార శిక్షలు

ప్రవాసంలో ఉన్నవారిపై న్యాయ విచారణ

ఖాట్మండూ, ఆగస్టు 25—

పదవీ భ్రష్టుడైన నేపాల్ ఉప ప్రధాని జనరల్ సుబర్ణ షంషేర్‌కు ఆయన పరోక్షంలో ఒక ప్రత్యేక న్యాయవిచారణ సంఘం యావజ్జీవిత కారాగార శిక్ష విధించినట్లు స్థానిక పత్రిక ద్వారా తెలిసింది.

ప్రస్తుతం భారతదేశంలో ప్రవాస జీవితం గడుపుతున్న జనరల్ షంషేర్, కొయిరాల మంత్రివర్గంలో ఉపప్రధానిగా ఉండేవారు. 1960 డిసెంబరులో నేపాల్‌రాజు కొయిరాల ప్రభుత్వాన్ని బర్తరఫ్ చేశారు.

మరో 5 గురికి—రద్దు అయిన పార్లమెంటులో ప్రతిపక్ష నాయకుడు భారత్ షంషేర్, సాని షంషేర్, రద్దుఅయిన మంత్రివర్గ సభ్యుడు పరశునారాయణ్, తేజ్‌బహదూర్ అమాత్య, బఖన్‌సింగ్ గురుంగ్—కూడా న్యాయ విచారణ సంఘం యావజ్జీవిత ఖైదుశిక్ష విధించింది.

విధ్వంసక నేరారోపణలమీద న్యాయ విచారణ సంఘం 60 మందికిపైగా రకరకాలుగా శిక్షలు విధించింది. వారిలో అనేకుల పరోక్షంలో విచారణ జరిగింది. దాదాపు వారు అందరు ప్రవాస జీవితంలో ఉన్నారు.

20 ఏండ్ల ఖైదుశిక్ష విధించినవారిలో జనరల్ సుబర్ణ షంషేర్ కుమారుడు కాంచన్ షంషేర్ ఒకరు.

ముగ్గురికి 12 ఏండ్లు కారాగారశిక్ష విధించారు.

13 మంది నేరం చేయలేదని న్యాయ విచారణ సంఘం నిర్ణయించింది.

దేశ విద్రోహ శక్తులను విచారించే నిమిత్తం ప్రత్యేకంగా అమలు జరిపిన శాసనంక్రింద యీ ప్రత్యేక న్యాయ విచారణ సంఘం నియమించారు. 6 ఏండ్ల ఖైదు రు. 5 వేల జుల్మానాకుమించి శిక్ష విధించేందుకు యీ సంఘానికి అధికారం లేదు. ఈ పరిమితికి మించిన శిక్షలను ఉన్నత న్యాయ స్థానాలు ధృవపరచవలసి ఉన్నది.

నేపాల్ ఘర్షణల్లో 100 మందిమృతి

ఖాట్మండు, ఆగస్టు 25—ఇంతవరకు నేపాల్ ప్రభుత్వ దళాలకు, తిరుగుబాటుదార్లకు మధ్య 138 ఘర్షణల సందర్భంగా 100 మంది మరణించినట్లు, 85 మంది గాయపడినట్లు అధికారపూర్వకమైన ఎంక్వైరీల ద్వారా తెలుస్తున్నది

ప్రభుత్వ పక్షంవైపు 23 మంది, తిరుగుబాటుదార్లవైపు 63 మంది మరణించారు. మిగతావారు యితరులు.

ఔరంగాబాద్‌లో 200 మంది జిల్లా కాంగ్రెసువారి రాజీనామా

పరిషత్తు అధ్యక్షుని ఎన్నికలలో ప్రదేశ్‌కాంగ్రెసు అధ్యక్షుని జోక్యం

ఔరంగాబాద్, ఆగస్టు 25—

ఔరంగాబాద్ జిల్లాలో 200 మంది కాంగ్రెసు వారు, "జిల్లా పరిషత్తు అధ్యక్షుని ఎన్నికలలో ప్రత్యేక అభ్యర్థి పేరుచెప్పి వారికే ఓటుచేయవలసిందిగా మహారాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు వత్తిడి చేయటానికి" అభ్యంతరం తెలుపుతూ కాంగ్రెసునుండి రాజీనామా చేసినట్లు తెలుస్తున్నది. వీరిలో ముగ్గురు శాసనసభ్యులు, 24 మంది జిల్లా పరిషత్సభ్యులు, అనేకులు తాలూకా పంచాయతీ అధ్యక్షులు ఉన్నారట. జిల్లా కాంగ్రెసు అధ్యక్షునికి వీరు తమ రాజీనామాలు అర్పించా[illegible]

మా తండ్రిగారు శ్రీ రావూరి అప్పారావుగారు 19—8—62 తేదీ రాత్రి 9 గం. లకు స్వర్గస్తులైనారని తెలుపుటకు చింతిల్లుచున్నాము. వారి ఆత్మకు శాంతి కల్పింప భగవంతుని ప్రార్థించుచున్నాము.

2—9—62 తేదీ ఆదివారంనాడు తాడేపల్లి గూడెంలో మా స్వగృహమందు పెద్దకర్మ జరుపబడును.

ఇట్లు,
రావూరి వెంకట సుబ్బారావు,
రావూరి పాండురంగారావు,
రావూరి రామమోహనరావు.

ఫోను నెం: 150, 2341
శ్రీ కనకదుర్గా గార్డెన్ హోటల్
మిలిటరీ భోజన విశ్రాంతి భవనం, అజంతాహోటలుకు ఎదురుగా
ఏలూరు రోడ్డు సెంటర్, విజయవాడ - 2.
మా హోటలు అయిదవ వార్షికోత్సవ సందర్భమున మా ఖాతాదారులకు శుభాకాంక్షలు అందజేయుచున్నాము. నేటినుండి అనేక నూతన మార్పులతో, నవీన పద్ధతులతో ప్రజల అభిరుచులకు అనుగుణముగా ఏర్పాట్లు చేసియున్నాము.
డిన్నరుపార్టీలకు మా ప్రత్యేకత. ఇట్లు: ప్రొప్రయిటర్సు.

క్యాలెండర్ వాచి

NO.92



FREE INDIA WATCH Co.
POST BOX No. 6705 CAL 7

శూలహరిణి

పరిణామ శూలలకు లేక కడుపు నొప్పులకు ప్రసిద్ధి గాంచిన దివ్యౌషధము. పై వ్యాధి ఎన్ని సంవత్సరముల నుంచి యున్ననూ, ఎంత సోడావుప్పు సేవించి యున్ననూ, ఏ వయస్సులో యున్ననూ బాగు చేయబడును ఆపరేషన్ అవసరము లేదు

15 రోజుల మందు ఖరీదు రు. 20/— ముందుగా రు 5/— అడ్వాన్సు పంపాలి

అనుభవ వైద్యశాల
హెడ్ ఆఫీసు, నెల్లూరు—2.
బ్రాంచి
177, గోవిందప్పనాయకన్ వీధి, మద్రాసు-1

SWASTIK

చెవిటివారికి శుభవార్త

రూ 200 లోపుధరకు చౌకగా మా 'హియరింగ్ ఎయిడ్స్' లభిస్తాయి

శాస్త్రీయమైన పరికరాల సహాయంతో మీ శ్రవణలోపాలను సరి చేసుకోండి.

ఆధునికమైన, చెవి వెనక అమరే యంత్రాలతో, ఇతర ట్రాన్సిస్టర్ మోడళ్లతో మీ శ్రవణ సమస్యలను అధిగమించండి ఈ క్రింది కార్యక్రమం ప్రకారం మా శ్రవణ ఉపకరణల నిపుణుడు శ్రీ జె. శ్రీనివాసన్ పర్యటిస్తారు మీ వినికిడి శక్తిలోపాలను పరీక్షించటానికి వారివద్ద ఆడియోమీటర్ ఉన్నది వివిధ రకాల శ్రవణోపకరణలు మీకు ప్రదర్శించగలరు; మీకు సహాయకరమైన సరియైన సలహా ఇవ్వగలరు.

కర్నూలు వెంకటేశ్వరహోటల్, ఫోర్టు, బస్‌స్టాండ్ సమీపాన 1962 ఆగస్టు 27, 28, 29.

హైదరాబాదు రిట్జో మైసూరు కెఫే బోర్డింగ్ అండ్ లాడ్జింగ్ 1962 ఆగస్టు 30, 31, సెప్టెంబరు 1.

మోడర్న్ రేడియో కంపెనీ,
మద్రాసు—10.

పేరొందిన దాల్మియా ప్రాడక్టు

నిరంతరము వీటికిగల గిరాకియే వీటి నాణ్యతకు ప్రబల నిదర్శనం

జామ్స్-సాసెస్-స్క్వాషెస్

ఏజెన్సీకి వ్రాయండి
దాల్మియా (ప) లిమిటెడ్,
టి. నగర్, మద్రాసు—33

నాగార్జునసాగర్ ప్రాజెక్టు (డాం)

టెండరు నోటీసు

No. 19|TS|CCII dated 16-8-1962.

దిగువ పనులకు సీల్డు టెండర్లు ఆంధ్రప్రదేశ్, నల్లగొండజిల్లా, మిరియాలగూడ తాలూకా, విజయపురి సౌత్, నాగార్జునసాగర్ డాం, బిల్డింగ్స్, రోడ్సు డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరుచే 4—10—62 సా. 4 గం.వరకు ఆంధ్రప్రదేశ్, నాగార్జునసాగర్ (ప్రాజెక్టు), సెంట్రల్ గవర్నమెంటు, లేదా ఏ ఇతర స్టేట్ "ఏ" తరగతి రిజిస్టర్డు కంట్రాక్టర్లనుండి స్వీకరించబడి, అదేరోజు సా. 4—15 గం.లకు తెరువబడును.

టెండరు షెడ్యూల్సు, ఇతర డాక్యుమెంట్లు ఆయన ఆఫీసునుండి ఆఫీసు వేళలలో 10—9—62 నుండి 3—10—62 వరకు సెట్టు 1 కి రు. 10—20 ఏ.పై. చెల్లించి పొందవచ్చును.

హిల్‌కాలనీ వద్ద నాగార్జునసాగర్ ఆస్పత్రి విస్తరణ.

ధరావతు సొమ్ము డిపాజిట్టు రు. 3,350—
పూర్తిచేయవలసిన కాలము 8 నెలలు.
కంట్రాక్టు స్వభావం లంప్సం.

(సం) సి. దొరైస్వామి,
సూపరింటెండింగ్ ఇంజనీర్,
కన్‌స్ట్రక్షన్ సర్కిల్—2, ఎన్. ఎస్. డాం.

సంగ్రహ ప్రకటన

ఏజెంట్లు కావలెను

ఇంగ్లీషు, తెలుగు ఎన్లార్జ్‌మెంట్ గల మా క్యాలెండర్లకు ఆంధ్రదేశమంతటా ఆర్డర్లు బుక్ చేయుటకు ఏజెంట్లు కావలెను. ఎంతటలకైనా నేడే మాతో సంప్రదించండి.

శ్రీ కృష్ణా ఆర్ట్సు క్యాలెండర్సు,
[illegible]—2.

శుభకృతునామ సంవత్సరం
శ్రావణ బహుళ ద్వాదశి
1962 ఆగస్టు 26, ఆదివారం
బహుళ ద్వాదశి: రా 4—57 గం. వరకు
పునర్వసు: రా 4—42 గం వరకు
వర్జ్యం 25—17 ఘడియలకు పైగా

ఆంధ్రప్రభ

1962 ఆగస్టు 26, ఆదివారం

కేంద్ర ప్రభుత్వ వైముఖ్యం

ఆంధ్రప్రదేశ్ ప్రాజెక్టుల పట్ల కేంద్రప్రభుత్వానికి సానుభూతి ఎంత లేదో, పైపెచ్చు ఎంత వైముఖ్యం ఉన్నదో లోక్‌సభలో పార్లమెంటరీ కార్యదర్శి తలవనితలంపుగా కొట్టవచ్చినట్టు బట్టబయలు చేశారు.

శ్రీశైలం జల విద్యుచ్ఛక్తి ప్రాజెక్టుకు కేంద్రప్రభుత్వామోద ముద్ర ఎప్పుడు పడుతుందా అని మనం చాలాకాలంనుంచీ ఆత్రుతతో ఎదురుచూస్తున్నాం. నాగార్జునసాగరం ప్రాజెక్టు నీరు పైకి ఎగదన్ని శ్రీశైలం ప్రాజెక్టు నిర్మాణానికి అంతరాయంగా పరిణమించకముందే దీనికి శంకుస్థాపన జరగడం అవసరమని కూడా ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డిగారు పెక్కు పర్యాయములు తమ ఆదుర్దా వెల్లడిస్తూ వచ్చారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించిన నివేదికను కేంద్రానికి పంపటం దానే దీని మంజూరును గురించి ఆయన పగటి కలలు కనటం ప్రారంభించారని అనలేముగదా! మరి ప్రాజెక్టు నివేదిక తమ కింతవరకు రాష్ట్రప్రభుత్వం నుంచి రానేలేదనీ, వచ్చిన తర్వాతగదా ప్రాజెక్టును మంజూరు చెయ్యడం ప్రసక్తి వచ్చేదనీ కేంద్రప్రభుత్వ పక్షాన పార్లమెంటరీ కార్యదర్శి రెట్టించి వెటకారంగా పలుకడమేమిటి?

కేంద్రప్రభుత్వం శ్రీశైలం ప్రాజెక్టు నింతవరకూ మంజూరు చేయకుండా ఉన్నది ప్రాజెక్టు నివేదిక రాష్ట్ర ప్రభుత్వంనుంచి అందకపోవడం చేత కాదు. మైసూరు, మహారాష్ట్ర ప్రభుత్వాలు లేవదీసిన కృష్ణాగోదావరి నదీజలాల తగాదాను అర్థరహితంగా యీ ప్రాజెక్టుకు ముడిపెట్టి దీనిని మంజూరు చేసే విషయం ఆలోచించకుండా త్రొక్కిపెట్టి ఉంచిందనేది బహిరంగ రహస్యమే. రాష్ట్ర ప్రభుత్వం మొదట సమర్పించిన శ్రీశైలం, నాగార్జున సాగరం జల విద్యుత్పథకం నుంచి నాగార్జున సాగరం పథకాన్ని ప్రత్యేకంగా విడగొట్టించింది యిందు కోసమే కదా. ఆ కారణాన్నే యిప్పుడుకూడా ఒప్పుకుంటూ గులాతీ కమిషన్ నివేదిక ప్రచురణానంతరం యీ విషయం విచారించబోతామని సూటిగా ఎందుకు చెప్పగూడదు?

శ్రీశైలం - నాగార్జునసాగర ప్రాజెక్టును ఉమ్మడి పథకంగా మొదట రాష్ట్రప్రభుత్వం ప్రతిపాదించింది కేంద్ర యిర్రిగేషన్ మంత్రిత్వశాఖ, కేంద్ర జల విద్యుత్సంఘాల సలహాలమీదనే. నిజానికి రెండూ ఒకదానినుంచి ఒకటి విడదీయరానివి. ఆ విషయం ప్లానింగ్ కమిషన్‌కు రాష్ట్రప్రభుత్వం ఒకానొక సందర్భంలో స్పష్టం చెయ్యడం జరిగింది కూడా. కాని లేనిపోని తగాదా ఒకటి దీనిలో ప్రవేశపెట్టి నాగార్జునసాగర పథకాన్ని దరిమిలా దీనినుంచి విడగొట్టించారు. నిజానికి విభజిత తాత్కాలికమైనది మాత్రమే. సాధ్యమైనంత త్వరలో యీ రెంటినీ తిరిగి ఏకం చెయ్యవలసిన అవసరం ఉంది. కేంద్రప్రభుత్వం యిది గుర్తించకపోవడం శోచనీయం.

ఆదిలో సమర్పించిన శ్రీశైలం, నాగార్జునసాగర్ ఉమ్మడి పథకంలో కొన్ని కారణాలవల్ల నాగార్జునసాగర్ పథకాన్ని విడదీసి విచారించవలసి వచ్చినంతమాత్రాన శ్రీశైలం పథకం నివేదిక సమర్పించనే లేదనడానికి వీలులేదు. అలా సమర్పించలేదని వాదించడం వల్ల తమ వైముఖ్యం బయట పెట్టుకున్నట్టవుతుందే కాని, యథార్థ పరిస్థితిని వెల్లడించినట్టు కానేరదు. ఈ స్థితిగతులు చూడగా, మన ప్రాజెక్టులు ఎలా మంజూరు అవుతాయా అనే సమస్యకంటె కేంద్ర ప్రభుత్వపు వైముఖ్యం ఎలా నివారణ మౌతుందో అనే సమస్య మనల నెక్కువగా చిక్కుపరిచేటట్టున్నది.

ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డిగారు ముందు ముఖ్యంగా యీ విషమ సమస్యను పరిష్కరించడానికై విశేష ప్రయత్నం చెయ్యవలసిన అవసరం ఉంది. ప్రసన్న చిత్తంతో మన సమస్యలను విచారించగల కేంద్ర ప్రభుత్వం మన రాష్ట్ర సత్వరాభివృద్ధికి అత్యంతావశ్యకం.

శ్రీ నందా ప్రకటన

(1 వ పేజీ తరువాయి)

రు. 1890 కోట్లు ఇప్పటికి లభించాయి

"మూడవ ప్రణాళిక ప్రారంభించినప్పుడు లభించగల విదేశీ సహాయం మొత్తం రు. 700 కోట్లు మాత్రమే ఉన్నది. అందులో రు. 330 కోట్లు, ప్రత్యేకంగా తృతీయ ప్రణాళిక పథకాలకు అని కేటాయించి యిచ్చారు. ఆ తర్వాత ఇంతవరకు రు. 700 కోట్లు విదేశీ సహాయం లభించటం వివిధపథకాలకు దానిని కేటాయించడం కూడా జరిగింది. ఇటీవల ప్రపంచ బ్యాంకు సమష్టి సంఘంలో జరిగిన సంప్రతింపుల వల్ల మరొక రు. 490 కోట్లు ఇస్తామని మాట యిచ్చారు. లాంఛనప్రాయంగా సంతకాలుమాత్రం జరుగవలసి ఉన్నది.

ఇలా మొత్తంగా చూసుకొంటే రు. 1890 కోట్లు ఇప్పటికి లభ్యమయాయి. వీటిలో రు.1450 కోట్లు ప్రాజెక్టుల అవసరాలకూ, రు. 440 కోట్లు ఇతర అవసరాలకూ కేటాయించాము" అని నందా వివరించారు.

నాల్గవ ప్రణాళికకు రు. 400 కోట్ల రూపాయలు నిల్వ సాగవలసి ఉంటుందని అంచనా వేసుకొంటే ఇంక కావలసిన మొత్తం సహాయం రు. 1100 కోట్ల రూపాయలవరకు ఉంటుందని శ్రీ నందా వివరించారు.

భారతదేశానికి సహాయ మొనర్చిన దేశాలన్నిటి పట్ల శ్రీ నందా తమ హృదయపూర్వకమైన కృతజ్ఞత వెల్లడించారు.

ఏ యే రంగానికై ఎంతచేరుతుందో ఇంకా సహాయంల పూర్తి పరిస్థితి ప్రత్యేక నిర్దేశాలు తెలియందే చెప్పలేకపోయినా, విద్యుచ్ఛక్తి, తదితర ప్రణాళికా ముఖ్య లక్ష్యాల సాధనమాత్రం విజయవంతంగా సాగగలదని శ్రీ నందా హామీ యిచ్చారు.

దేశాలు ఇలా ఇచ్చిన సహాయంకాక విడి వ్యక్తులు సంస్థల సహాయం కూడా రాగల అవకాశం ఉందనీ అది కూడా తక్కువది కాదనీ శ్రీ నందా అన్నారు.

స్వదేశంలో రాబడులు

దేశంలో పన్నులు పెంపకం ఇత్యాది కృషివల్ల ఈ సంవత్సరం రు. 47 కోట్లు రాగలదనీ, సంవత్సరం పూర్తిగా ఉంటే మొత్తం రు. 70 కోట్లవరకూ రావలసి ఉందనీ తెలిపారు. రాష్ట్రాలు 3 వ ప్రణాళికలో అదనపు పన్నుల ద్వారా రు. 610 కోట్లు సంపాదించి పెట్టవలసి ఉన్నదనీ మొదటి రెండు సంవత్సరాలలో ఐదు సంవత్సరాల మింజుమలై రు. 370 కోట్లు రాబట్టగల పన్నుల అభివృద్ధికి రాష్ట్రాలు హామీ యిచ్చాయనీ తెలిపారు. ఈ రీతిగా 5 ఏళ్ళ కాలంలో అదనపు పన్నుల రాబడి అంచనా వేసుకొన్నది 1710 కోట్ల రూపాయలైతే మొదటి రెండు సంవత్సరాలలో అదనపు పన్నులవల్లనే రు. 1200 కోట్ల రూపాయలు కేంద్రం రాష్ట్రం మొత్తంగా వేస్తున్న అదనపు పన్నుల రాబడిపద్దు లెక్క నందా చూపించారు.

ఏమైనా పూర్వానుభవంవల్ల నిత్య రుణాలు, పొదుపు రుణాలు, ప్రజా ప్రణాళికలలో అదనపు రాబడుల ఇన్నిటి ద్వారా అతి కష్టంమీద మొత్తం సాధించవలసి ఉంటుందనేది తథ్యమేనని శ్రీ నందా హెచ్చరించారు.

తూర్పు పాకిస్తాన్‌లో తీవ్రమైన వరదలు

ఆరుగురు పిల్లల మృతి

ఢక్కా, ఆగస్టు 25—బొగూరా జిల్లాలోని ఒక గ్రామంలో ఒక మంచెమీద ఆశ్రయం పొందిన ఆరుగురు పిల్లలు వరదల్లో కొట్టుకు పోయారు.

బొగూరా జిల్లాలో వరద పరిస్థితి మరి హీనముగుంది. అధికారులు సాధ్యమైన అన్ని విధాల సహాయ చర్యలు సాగిస్తున్నారు. తంగైల్ పట్టణంలో పరిస్థితి తీవ్రంగా వుంది. సహాయ చర్యలకు సైన్యం సహాయాన్ని కోరడం జరిగింది. తూర్పుపాకిస్తాన్‌లోని బోగ్రా జిల్లాలో వరదలు ఎన్నడూ కనివినీ ఎరుగనంతగా వున్నాయి. వరదలు ఇంకా పెరుగుతున్నాయి.

వరద ప్రాంతాలనుంచి ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు.

చిత్తూర్ లోక్‌సభ ఉప ఎన్నిక

సమస్థాయిలో పోటీ

చిత్తూరు, ఆగస్టు 25—చిత్తూరు లోక్‌సభ నియోజకవర్గంలో ఉపఎన్నిక నేడు ప్రశాంతంగా జరిగింది. అభ్యర్థులు కాంగ్రెసు తరఫున శ్రీ పి. ఎన్. విశ్వనాథరెడ్డి, స్వతంత్రపార్టీ తరఫున శ్రీ ఎన్. జి. రంగా. పోటీ దాదాపు సమబల స్థాయిలో జరిగినది కాబట్టి ఇరుపక్షాల వారు గెలుస్తామనే ఆశతోనే ఉన్నారు.

మొత్తం నూటికి 60 ఓట్లు పోలైవుండవచ్చునని అంచనా.

మామూలుగానే చిత్తూరు తాలూకాలో స్వతంత్రపార్టీకి ఎక్కువగా వచ్చి ఉంటాయని ఇరుపక్షాలు చెప్తున్నారు కానీ, ఈ పర్యాయం తమకు హెచ్చు ఓట్లు వచ్చినాయని కాంగ్రెసు వారు చెప్తున్నారు. చిత్తూరు తాలూకాలో తవణంపల్లె, చిత్తూరు, వేపంజేరి శాసనసభ నియోజకవర్గాలు ఉన్నాయి. క్రిందటిసారి ఈ మూడింటిలోనూ కాంగ్రెసు ఓడిపోయింది. వేపంజేరి నియోజకవర్గంనుంచి క్రిందటిసారి స్వతంత్రపార్టీ అభ్యర్థికి వచ్చిన ఓట్లు దాదాపు శూన్యం.

పలమనేరు శాసనసభ నియోజకవర్గం ప్రాంతంలో క్రిందటిసారి చాలా తక్కువమంది ఓటు చేశారు. ఇది హరిజన నియోజకవర్గం. ఈ పర్యాయం హెచ్చుగానే ఓటు చేశారు. మదనపల్లె పట్టణంలో పైకి కనపడిన చైతన్యాన్నిబట్టి కాంగ్రెసు అభ్యర్థికే హెచ్చు ఓట్లు లభించినట్లు కానవస్తున్నది.

కుప్పం శాసనసభ నియోజకవర్గంలో లోగడ కమ్యూనిస్టులు గెలిచారు. కమ్యూనిస్టులకు అండగా నిలిచిన కాంగ్రెసు వ్యతిరేకులలో కమ్యూనిస్టుపార్టీ అనుయాయులు కానివారు ప్రస్తుతం స్వతంత్రపార్టీని బలపరుస్తున్నారు.

ఏ పక్షంవారు ఆ పక్షం ఓటర్లను లారీలలో జీపులలో, కార్లలో యథేచ్ఛగా ఓట్లశాలల వద్దకు తెచ్చుకున్నారు.

రేపు మధ్యాహ్నం 2 గంటలనుంచి వేపంజేరి ప్రాంత ఓట్లను షెర్మన్ హైస్కూల్ ఆవరణలో లెక్కిస్తారు. ఆగస్టు 27 ఉదయం నుంచి ఇదే హైస్కూలులో చిత్తూరు, తవణంపల్లె ఓట్లను, జీవకారుణ్య సంఘంలో పుంగనూరు మదనపల్లె ఓట్లను, జిల్లా కలెక్టరు కార్యాలయంలో కుప్పం, పలమనేరు ఓట్లను లెక్కిస్తారు.

మహసముద్రం గ్రామంలోనూ, తవణంపల్లెలోనూ తమకు లేని ఓటును వేస్తున్న ఇద్దరిని పట్టుకున్నారు.

వచ్చే నెల లండన్‌లో నెహ్రూ కార్యక్రమం

చాగ్లా వెల్లడి

లండన్, ఆగస్టు 25—కామన్వెల్త్ ప్రధానుల సమావేశానికి హాజరయ్యే నిమిత్తం ప్రధాని నెహ్రూ సెప్టెంబరు 7 వ తేదీ ఇక్కడకు వస్తారని భారత రాయబారి శ్రీ ఎం. సి. చాగ్లా నిన్న తెలియజేశారు. సమావేశం సెప్టెంబరు 10 వ తేదీన ప్రారంభమవుతుంది.

లండన్‌లో శ్రీ నెహ్రూ అధికారపూర్వకమైన కార్యక్రమాలు చాలా తక్కువగా వుంటాయని వారు చెప్పారు.

శ్రీ నెహ్రూ కార్యక్రమాన్ని ఇంకా తయారు చేస్తున్నారనీ, అయితే ఇదివరకే ఒప్పుకున్న కార్యక్రమాలను మాత్రం మార్చరనీ శ్రీ చాగ్లా చెప్పారు.

సెప్టెంబరు 20 వ తేదీన శ్రీ నెహ్రూ లండన్‌నుంచి పారిస్‌కు బయలుదేరి వెళ్తారు. అక్కడ మూడు రోజులుంటారు. అధ్యక్షుడు డిగాల్ వారిని ఆహ్వానించారు. పారిస్‌నుంచి శ్రీ నెహ్రూ లాగోస్‌కు, అక్రాకు వెళ్తారు. ఆ రెండు నగరాలలో మూడేసి రోజులుంటారు. సెప్టెంబరు నెలాఖరులో తిరిగి భారతదేశం చేరుకుంటారు. ఈలోగా బహుశ వారు కైరో కూడా సందర్శించవచ్చు. లండన్‌లో శ్రీ నెహ్రూ భారత శాగూర్ కేంద్రం నిర్వహించే ఆధునిక భారతీయ చిత్రకళా ప్రదర్శనకు ప్రారంభోత్సవం చేస్తారు. భారతీయ సంఘంచేసే సన్మానానికి హాజరవుతారు.

ఢిల్లీ వర్గాల సమాచారం

ఢిల్లీ, ఆగస్టు 25—సెప్టెంబరు 10 వ తేదీ నుంచి ప్రారంభయ్యే కామన్వెల్త్ ప్రధానుల సమావేశానికి హాజరయ్యే నిమిత్తం ప్రధాని నెహ్రూ, ఆర్థిక మంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్ సెప్టెంబరు 8 వ తేదీన లండన్‌కు బయలుదేరి వెళ్తారని తెలుస్తున్నది. ఈ సమావేశం పది రోజులు జరుగుతుంది.

విదేశాంగశాఖ కార్యదర్శి శ్రీ ఆర్. కె. నెహ్రూ, ఆర్థికశాఖ కార్యదర్శి శ్రీ ఎల్. కె. ఝాకూడా లండన్‌కు వెళ్ళగలరని తెలుస్తున్నది. ప్రధానుల సమావేశానికి రెండు మూడు రోజులు ముందుగా జరిగే కామన్వెల్త్ ఉన్నతాధికారుల సమావేశానికి వారు హాజరవుతారు.

బీహారులో వరదల ఉధృతం పెరుగుదల

పాట్నా, ఆగస్టు 25—పూర్ణియా జిల్లాలోని ఖగారియా సబ్ డివిజన్‌లో అలౌలి, సెల్ఖ్వా, బక్తియార్‌పూర్, చౌతామ్ ప్రాంతాలు వరదల్లో మునిగిపోయాయి. బాగ్మతి, కారే, కమల, కోసీ నదులలో వరదలు ఉధృతంగా వున్నాయి. నదులు ఒడ్డులను కోసివేస్తున్నాయి. పరిస్థితి ఆందోళనకరంగా వుంది.

శ్రీ రాజేశ్వరదయాల్

కలకత్తా, ఆగస్టు 25—పాకిస్తాన్‌లో భారత హైకమిషనర్ శ్రీ రాజేశ్వర్‌దయాల్ నేడు ఉదయం బొంబాయినుండి విమానంలో సతీసమేతంగా ఇక్కడకి వచ్చారు. బెంగాలు ముఖ్యమంత్రి శ్రీ పి. సి. సేన్‌ను కలుసుకోనున్నారు. సాయంత్రం విమానంలో వీరు ఢక్కాకు బయలుదేరి వెళ్తారు.

మాస్కో, ఆగస్టు 25—మాస్కో ఉపగ్రహం 'కాస్మాస్—8' క్రమంగా భూమిచుట్టూ పరిభ్రమిస్తున్నట్టు సోవియట్ వార్తాసంస్థ 'టాస్' ప్రకటించింది. దానిని ఆగస్టు 18న ప్రయోగించారు.

కాశ్మీర్ సమస్యపై సమితిలో అమెరికా ఆడిన నాటకం

సింహళ ప్రతినిధి తన ప్రభుత్వానికి సమర్పించిన నివేదికలోని విశేషాలు

సమితి, ఆగస్టు 25—

ఈ సంవత్సరం సమితి సర్వసభ్య మండలి అధ్యక్ష పదవికి పోటీ చేస్తున్న సింహళ ప్రతినిధి శ్రీ జి. పి. మలాలశేఖర ఇటీవల భద్రతామండలిలో కాశ్మీర్ వ్యవహారంపై జరిగిన చర్చకు ప్రధాన స్థానాన్నిస్తూ మొత్తం సమితి వ్యవహారాలను గురించి తన ప్రభుత్వానికి సమర్పించిన అంతరంగిక నివేదిక ఎలాగో బట్టబయలై ఇక్కడి దౌత్యవర్గాలలో ఒక పెనుతుపానును సృష్టించింది.

ఈ సంవత్సరం సమితి సర్వసభ్య మండలి అధ్యక్ష పదవి కోసం శ్రీ మలాలశేఖరకు వ్యతిరేకంగా పాకిస్తాన్ ప్రతినిధి శ్రీ మహమ్మద్ జఫ్రుల్లా ఖాన్ పోటీ చేస్తున్నారు.

ఎలాగో బట్టబయలైన ఈ అంతరంగిక నివేదికలో శ్రీ మలాలశేఖర మొట్టమొదటనే కాశ్మీర్ వ్యవహారం విషయమై భద్రతా మండలిలో జరిగిన చర్చను గురించి వ్రాశారు. అందులో ఇలా ఉంది. "ఏనాటికైనా ప్రచ్ఛన్న యుద్ధ ఫలితాన్ని నిర్ణయించేది భారతదేశమేననేది, చాలా కాలంగా అమెరికా వారు అనుసరించే విధానానికి ముఖ్యాంశంగా ఉంది. అంటే ఈ ప్రచ్ఛన్న యుద్ధాన్ని ఎటూ మొగ్గు చూపనివ్వకుండా, ఇరుపక్షాల బలాలను సమపాళ్ళలో పెట్టే శక్తిగా భారతదేశం నిలిచి ఉంది. ఇంతవరకూ దాన్ని అలాగే ఉండనివ్వడం ద్వారా అమెరికా చాలా మంచి పనే చేసింది."

అయితే దురదృష్ట వశాత్తు అమెరికా వారి విధానం సైనిక కీలక స్థానాల విషయమై చాలా దృఢంగా కట్టుబడి ఉన్నందున, పాకిస్తాన్ దీన్ని అవకాశంగా తీసుకొని, తాను ఆగ్నేయాసియా మధ్యధరా సైనిక కూటాల మండి ఉపసంహరించుకొంటానని బెదరించడం ద్వారా అమెరికా ప్రభుత్వాధికారుల ఉన్నత రాజకీయ లక్ష్యాలకు వ్యతిరేకంగా కనీసం ఈ సైనిక వత్తిడిని చలాయించ గలుగుతూ ఉంది."

"ప్రచ్ఛన్న యుద్ధం బెర్లిన్ మండి ఆసియాలోనికి తరలి వస్తున్న సందర్భంలో కాశ్మీర్ గనుక పాకిస్తాన్‌కు స్వాధీనమైనదంటే, వాస్తవానికి మొత్తం సైనిక కీలక స్థానాల పరిస్థితే మారిపోతుంది. అందువల్ల అమెరికా సైనిక వాదుల ముందు వేసిన తాయిలం ఇదేననీ, దీనికోసమే వారు తంటాలు పడుతున్నారనీ స్పష్టంగా గోచరిస్తూ ఉంది."

"అయితే ఈ విషయమై ఒక తీర్మానాన్ని భద్రతా మండలిలో ప్రవేశపెట్టే బాధ్యతను తనపై వేసుకొని భారతదేశం ఎదుట నిలబడటం అమెరికాకు ఇష్టం లేదు. అందువల్ల ఈ బాధ్యతను భద్రతా మండలిలోని చిన్న దేశాలకు అప్పజెప్పాలని సమితిలోని అమెరికా ప్రతినిధి వర్గం శాయశక్తులా కష్టపడి పని చేసింది. అయితే చిన్న దేశాల వారు దానికి ఏమాత్రం అంగీకరించలేదు. దానితో వారిపై అమెరికా వారి వత్తిడి దినదినానికీ పెరిగిపోయింది. ఈ తమాషా చివరకు ఏమవుతుందో అనే ఆసక్తితో మేము చూస్తూ కూర్చున్నాము. భద్రతా మండలి సమావేశం తేదీలను నిర్ణయించడం, మళ్ళీ ఏదో ఒక సాకుతో దాన్ని విరమించడం జరుగుతూ వచ్చింది. చివరకు అమెరికా తన పరాజయాన్ని అంగీకరించ వలసి వస్తుందా అన్నట్లు ఉండింది ఈ పరిస్థితి."

"అప్పుడు ఈ పనిని నిర్వహించడానికై పెద్ద తలకాయలను రంగంలోనికి దించారు. పశ్చిమ తీర ప్రాంతాలలో ఉండిన శ్రీ అడ్లాయ్ స్టీవెన్‌సన్ స్వయంగా ఈ పనికి పూనుకున్నారు. అప్పటికే ఈ తీర్మానాన్ని ప్రవేశపెట్టడానికి ఒక ఐర్లండ్ మాత్రమే అంగీకరిస్తూ కనిపించింది. అయితే సమితిలోని ఐర్లండ్ శాశ్వత ప్రతినిధి శ్రీ ఫ్రెడెరిక్ బోలాండ్ చివరిదాకా ఈ పని చేయుడానికి నిరాకరిస్తూనే వచ్చాడనేది ఏమాత్రం దాపరికం కాదు. అందరికీ తెలిసిన విషయమే. కానీ ఐర్లాండ్ ప్రభుత్వం మండి ఆజ్ఞలు రావడంవల్ల శ్రీ బోలాండ్ ఈ పనికి ఒప్పుకొనక తప్పలేదు."

"ఈ తీర్మానాన్ని ప్రవేశపెట్టిన సమావేశం జరిగే రోజుకు ముందు రోజు రాత్రి నేను భారత రక్షణ మంత్రి శ్రీ వి. కె. కృష్ణమీనన్‌ను కలుసుకొన్నాను. అప్పటివరకూ వారు భద్రతా మండలిలో కాశ్మీర్‌ను గురించి ఏలాటి తీర్మానం ఉండదనే విశ్వాసంతోనే ఉండినారు."

"ఈ తీర్మానాన్ని ప్రవేశపెట్టగానే రష్యా వారు ఇందులోని అర్థాన్ని, ఈ చర్యలో కలిసి ఉన్న పెద్ద తలకాయలను గుర్తించి, వెంటనే ఒక ప్రకటన చేస్తూ, కాశ్మీర్ భారతదేశంలోని అవిభాజ్యమైన అంతర్భాగంగా రష్యా గుర్తిస్తున్నదనీ, తమ ఈ అభిప్రాయానికి అనుకూలంగా తాము ఈ తీర్మానంపై తమ వీటో అధికారాన్ని ఉపయోగిస్తున్నామనీ స్పష్టం చేశారు."

"తీర్మానం వోటింగ్‌కు వచ్చింది. అనుకూలంగా ఏడు వోట్లు పడ్డాయి. ప్రతికూలంగా రష్యా, రుమేనియాల వోట్లు రెండు మాత్రం పడ్డాయి. అరబ్ రిపబ్లిక్, ఘనాదేశాలు తాటస్థ్యం వహించాయి. అయితే రష్యా తన వీటో అధికారాన్ని ఉపయోగించి ఈ తీర్మానాన్ని రద్దు చేసింది. ఫలితంగా పాకిస్తాన్ ఆశలు మట్టిపాలైపోయాయి. ఈ తీర్మానంపై రష్యా తన వీటో అధికారాన్ని ఉపయోగించగానే, అమెరికా ప్రతినిధి శ్రీ అడ్లాయ్ స్టీవెన్‌సన్ రష్యాపై ఒక పెద్ద వాగ్వర్షాన్ని లేవదీశారు. అది ఎవరికీ సమ్మతం కాలేకపోగా ప్రచ్ఛన్న యుద్ధాన్ని మాత్రం మరింత తీవ్రతరం చేసింది."

"ఆ విధంగా భద్రతా మండలిలో వారు ఆడిన నాటకం పరిస్థితులను మరింత రెచ్చగొట్టడానికి మాత్రం పనికివచ్చింది. అసలే భారత చైనా సరిహద్దు వివాదాల మూలంగా అప్పటికే ఘర్షణలకు ఆలవాలమై ఉన్న ప్రాంతంలో తాము కూడా నూతనంగా దాడులు జరుపుతానని పాకిస్తాన్ బెదిరింపులు ప్రారంభించింది. ఈ పరిస్థితిలో భారతప్రధాని శ్రీ నెహ్రూ ఢిల్లీ పార్లమెంటులో చాలా ఉద్రేకంతో ప్రసంగిస్తూ, "ఒక్క దెబ్బతో ఇన్ని రోజులుగా భారత అమెరికాల మధ్య పెంపొందుతూ వచ్చిన సౌహార్ద భావం యావత్తూ గాలికి కొట్టుకొనిపోయింది" అని అన్నారు. దీన్నిబట్టి ఈ వ్యవహారం వల్ల భారతదేశం మనస్సు ఎంతగా చివుక్కుమన్నదో తెలుస్తోంది."

"భద్రతామండలి చర్చలు ముగిసిన రెండు రోజులకు ఒక పత్రికా విలేఖరుల గోష్ఠిలో ప్రసంగిస్తూ శ్రీ కృష్ణమీనన్ అమెరికా విధానాన్ని చాలా తీవ్రంగా ఈసడిస్తూ, భారత పాకిస్తాన్‌ల మధ్య ఆయుధాల పోటీ తీవ్రతరమవుతుందని సూచించారు. ప్రతివారూ నష్టపడినట్లే ద్యోతకమయింది తప్ప అంతర్జాతీయ రంగంలో ఏలాటి విజయం ఒనగూడలేదు."

"భద్రతామండలి చర్చ దౌత్యవర్గాలఆటలో మరింత నిరర్థకమై పడిపోయా, బూటకంగాను రుజువయింది" అని శ్రీ మలాలశేఖర తమ నివేదికలో తెలియజేశారు.

ఇది సమితి వర్గాలలోని 75 శాతంమంది అభిప్రాయం

తన అంతరంగిక నివేదికలో తాను వ్యక్తం చేసిన అభిప్రాయాలు, సమితిలోని 75 శాతం మంది అభిప్రాయాలేనని నిన్న శ్రీ మలాలశేఖర ఇక్కడి పత్రికా విలేఖరులతో చెప్పారు.

తన అంతరంగిక నివేదిక ఎలాగో బయట పడిందనీ, అందులోని అంశాలు తాను వ్రాసినవేననీ అంగీకరిస్తూ, ఇది బయటపడినందువల్ల సమితి సర్వసభ్య మండలి అధ్యక్ష పదవికి పోటీ చేస్తున్న తన అభ్యర్థిత్వానికి మరింత బలం చేకూరిందే కాని, కొందరు అపోహపడినట్లు దీనివల్ల తనకు బలం తగ్గిపోలేదని అన్నారు. ఇందులో తాను అమెరికాను ఏమాత్రం నిందించలేదనీ, వాస్తవ పరిస్థితులను మాత్రమే వివరించాననీ, పైగా శ్రీ కెన్నెడీ ప్రభుత్వానికీ, అమెరికా విధానాలకు మూలమైన అమెరికా ప్రజాసముదాయానికీ గల భేదాన్ని తాను ఇందులో వివరించాననీ శ్రీ మలాలశేఖర చెప్పారు.

గుమాస్తా చేసిన పొరపాటు

శ్రీ మలాలశేఖర తన ప్రభుత్వానికి పంపించదలచిన ఈ అంతరంగిక నివేదిక బట్టబయలు కావడానికి కారణం వారి గుమాస్తా చేసిన పొరపాటేనని తెలుస్తోంది.

కెనడాలో సింహళ రాయబారిగా కూడా పనిచేస్తున్న శ్రీ మలాలశేఖర సమితి సర్వసభ్య మండలి అధ్యక్ష పదవికి తన అభ్యర్థిత్వాన్ని బలపరచవలసినదిగా కోరుతూ కెనడాలోని వివిధ దేశాల రాయబార కార్యాలయాలకు విజ్ఞప్తి పత్రాన్ని సమర్పించవలసి ఉండింది. అయితే వారి గుమాస్తా ఈ విజ్ఞప్తి పత్రానికి మారుగా, వారి అంతరంగిక నివేదికను కెనడాలోని వివిధ దేశాల రాయబార కార్యాలయాలకు పంపించారు.

అస్సాంలో వరద పరిస్థితి

వరదల్లో ముగ్గురి మృతి

గౌహతి, ఆగస్టు 25—కామరూప్ జిల్లాలో జేకీ నది వరదల్లో కొట్టుకుపోతున్న కలపను ఒడ్డుకు తీసుకురావడానికై వెళ్లిన ముగ్గురు వ్యక్తులు నదిలో కొట్టుకు పోయినట్టు నిన్న రాత్రి కామరూప్ జిల్లా డిప్యూటీ కమిషనర్ వెలువరించిన పత్రికా ప్రకటన తెలియజేసింది. దీనితో మొత్తం కామరూప్ జిల్లాలో వరదవలన మరణించినవారి సంఖ్య 5 అయింది. జేకీ, మానస్ నదులు ఉరవడితో ప్రవహిస్తూ ఒడ్డులను తీవ్రంగా కోసివేశాయి.

బ్రహ్మపుత్ర నీటిమట్టం గౌహతివద్ద మాత్రం ఏడు అంగుళాలు తగ్గింది. ఇప్పుడు నీటిమట్టం 166.75 అడుగులు. జిల్లాలో వరద పరిస్థితి ఏమీ మారలేదు. గౌహతి సబ్ డివిజన్‌లో వరద మట్టం ఎక్కడా తగ్గలేదు.

తేజపూర్‌నుంచి విమానాలలో నిన్న నాలుగు సైనిక నావలను ఇక్కడకు తెచ్చారు. వాటిని ఇక్కడనుంచి ఆన్సాబారి, రంగియాలకు పంపించారు.

కామరూప్ జిల్లాలో సహాయక చర్యలు చురుకుగా జరుగుతున్నాయి. సహాయక చర్యలలో విద్యార్థి బృందాలు కూడా పాల్గొంటున్నాయి.

బార్‌పేట సబ్ డివిజన్‌లో జేకీ, కాల్దియా, పోహుమారా నదుల నీటిమట్టం మూడు అడుగులు తగ్గాయి. కాని ఇంకా క్రిందటి వరదలకంటె ఎక్కువ స్థాయిలోనే వున్నాయి.

భవానీపూర్, జేత్‌చారి, పాకా, సేరుక్షేత్రి, నాగాం, బార్‌పేట, మాదియాలలో వరదలు ఎక్కువైనాయి.

గోల్పారా జిల్లాలో వరద పరిస్థితి యథాతథంగా వుంది. దర్రాంగ్ జిల్లాలోని జేకీ లజాలీ ప్రాంతంలో 3800 మంది ప్రజలు గృహాలు ఖాళీచేసి, సహాయ కేంద్రాలలో ఆశ్రయం పొందారు.

అలీపూర్‌దౌర్ జంక్షన్—అమింగాం సెక్షన్ లోని సాకతి, బామునిగాం మధ్యరైళ్ల రాకపోకలు రేపటినుంచి తిరిగి ప్రారంభం కావచ్చునని అంటున్నారు.

అస్సాం వరద బాధితుల సహాయార్థం ముఖ్యమంత్రి నిధికి ధన రూపంలోనూ, వస్తురూపంలోనూ విరాళాలు ఇవ్వవలసిందని ముఖ్యమంత్రి శ్రీ చాలిహా [illegible] విజ్ఞప్తి చేశారు.

రేడియో

(సోమవారం, ఆగస్టు 27)

తెలుగులో వార్తలు : ఉదయం 7; మధ్యాహ్నం 1-50 సాయంత్రం 7 గం

ఇంగ్లీషులో వార్తలు : ఉదయం 8; మధ్యాహ్నం 1-30; సాయంత్రం 9 గం.

హైదరాబాద్ (ఎ)

404 మీటర్లలో ఉదయం 6—30 సుప్రభాత్, 6—35 భక్తిరంజని పురందరదాస కీర్తనలు, 6—55 కార్యక్రమ వివరణ, 7—00 తె వా, 7—15 సంగీత శిక్షణ (విజయవాడ నుండి రిలే), 7—30 ఎస్. జె రావు: సరస్వతి వీణ, 8—00 ఆం వా 8—15 హిం వా, 8—30 హిందుస్థానీ సంగీత శిక్షణ రాగ్‌జైజైవంతి, మధ్యాహ్నం 11—40 ఉన్నత పాఠశాలలకు, 12—10 ఉన్నత పాఠశాలలకు (ఉర్దూ), 12—30 కార్మికుల కార్యక్రమం (విజయవాడ నుండి రిలే), 1—00 శాంతా సుబ్రహ్మణ్యం, 1—30 వాద్య కదంబం, 1—50 తె. వా, 2—10 ఉ వా, సాయంకాలం 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—10 కదంబ కార్యక్రమం (హిందీ), 7—00 తె వా, 7—15 సౌజ్‌—ఒ—సాజ్ కె ఎస్. బేగ్, 7—30 జయలక్ష్మీ సంతానం, పి కుప్పుస్వామి వయొలిన్, ఎస్ వి శర్మ మృదంగం, 9—00 ఆం. వా, 9—15 ఉ వా, 9—30 ఆంధ్రదేశపు జానపద గేయాలు (విజయవాడ నుండి రిలే), 9—45 ధ్వని సాహిత్య మాగజైన్ కార్యక్రమం (మద్రాసు నుండి రిలే), 10—30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్ (బి)

60 12 మీటర్లలో మధ్యాహ్నం 12—10 ఏ. బి కనకదుర్గ, 2—00 వాతావరణ సూచన, శాంతా సుబ్రహ్మణ్యం, సాయంకాలం: 6—15 గ్రామస్థుల కార్యక్రమం, 7—00 తె. వా., 7—15 గ్రామస్థుల కార్యక్రమం, 9—15 లలిత సంగీత్: డి. సుశీల, 10—30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ :

357.1 మీటర్లలో ఉదయం: 6—30 శుభోదయం, 6—35 భక్తిరంజని (హైదరాబాదు నుండి రిలే), 6—55 ప్రసార తరంగిణి, 7—00 తె. వా., 7—15 సంగీత శిక్షణ, 7—30 హైదరాబాదు వలె, 8—00 ఆం వా., 8—15 హిం. వా., మధ్యాహ్నం 11—30 రాష్ట్రగానము, 11—40 ఉన్నత పాఠశాలలకు (హైదరాబాదు నుండి రిలే), 12—10 వాద్య సంగీతము, 12—30 కార్మికుల కార్యక్రమము, 1—00 ఎస్. కృష్ణమూర్తి: గోటువాద్యం, 1—15 రాగమంజరి, 1—30 భజనగీతాలు, 1—50 తె. వా., 2—00 వాతావరణ సూచన, సాయంకాలం: 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—15 గ్రామస్థుల కార్యక్రమం, 7—00 తె. వా., 7—15 గ్రామస్థుల కార్యక్రమం, 7—30 సంగీత కచేరీ (హైదరాబాదు నుండి రిలే), 9—00 ఆం. వా., 9—15 ఎస్. కృష్ణస్వామి: గోటువాద్యం, 9—30 ఆంధ్రదేశపు జానపద గేయాలు సమర్పణ: భమిడిపాటి అన్నపూర్ణ, 9—45 ధ్వని మాగజైన్ కార్యక్రమం (మద్రాసు నుండి రిలే), 10—30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మద్రాసు (ఎ)

416.7 మీటర్లలో ఉదయం: 6—45 మంగళగానం, 7—00 వాద్య సంగీతము వీణ, గోటువాద్యం, 7—30 లలితా కృష్ణమూర్తి, 8—00 మధురగీతం, మధ్యాహ్నం 1—30 గానమంజరి, 1—40 హిం. వా, 1—50 వాతావరణ సూచన, గీతమంజరి సాయంకాలం: 5—30 శకుంతలా శ్రీనివాసన్, 7—50 వాద్య సంగీతము, 8—00 పాల్ఘాట్ సుబ్రహ్మణ్య అయ్యర్, 9—00 కదంబం, 9—15 అనుతేదంపతి సీరియల్ స్కెచ్ (హిందీ), రచన: ఉమాచంద్రన్, 9—30 పి. కె. మదురై: నాదస్వరం, 10—30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మద్రాసు (బి)

211.3 మీటర్లలో ఉదయం 7—00 తె. వా., 7—15 వాద్యగోష్ఠి, 8—00 ఆం. వా., మధ్యాహ్నం: 1—00 కదంబం, 1—30 ఆం. వా., 1—40 గీతమంజరి, 1—50 తె. వా., 2—00 మధురగీతం, సాయంకాలం: 5—30 పాశ్చాత్య సంగీతము, 5—50 స్థానిక ప్రకటనలు వాణిజ్య వార్తలు (ఆంగ్లము), 6—00 ఆం. వా., 6—35 మయూరం ఎస్. పార్థసారథి, 7—00 తె. వా., 7—15 సంగీతమాల, 7—30 తాళవాద్య కచేరీ, 8—00 శ్రోతలు కోరిన పాటలు, 8—30 ఎస్. వి. రాము. ఎస్. వి. శారద, 9—00 ఆం. వా., 9—15 సంఘంకోసం చందా వసూలు ఏకపాత్రాభినయం రచన: ఎస్. ఎమ్. వై. శాస్త్రి, నటన: పేకేటి శివరాం, 9—30 ఆంధ్రదేశపు జానపద గేయాలు (విజయవాడ నుండి రిలే), 9—45 ధ్వని మాగజైన్ కార్యక్రమము, 10—30 ప్రసార సమాప్తి.

మద్రాసు (సి)

193.5 మీటర్లలో వివిధభారతి (రిలే).

బొగ్గు గనిలో నలుగురి మృతి

ధన్‌బాద్, ఆగస్టు 25—దక్షిణ బలిహారీ బొగ్గు గనిలో ఒకచోట పైకప్పు కూలిపోయిన ఫలితంగా నలుగురు కార్మికులు మరణించారు. మరొక ముగ్గురు గాయపడ్డారు. ఇద్దరు గాయపడకుండా తప్పించుకున్నారు. గాయపడ్డవారిని ఆస్పత్రిలో చేర్చారు.

సంగ్రహ ప్రకటనలు

టెండరు

ముట్లూరు పంచాయతీ

పంచాయత్ ఏరియాలో లోగడ ఖుండ్ల నంబర్లు పనికిరావంటువాటి నిడులు సక్రమంగా నంబరు వేసిన ఎనామిల్ మెటల్ ప్లేట్లను సప్లయి చేయుటకు సీల్డు టెండర్లు దిగువ సంతకందారుచే గాని, ఆయన ప్రతినిధిచే గాని 12—9—62 మ. 3 గం. వరకు కోరబడుతున్నవి ప్రతి టెండరుతో వాపసు చేయబడదగు రు 25— డిపాజిట్ చెల్లించవలెను. టెండర్లు అదేరోజు మ 3—30 గం.కు తెరువబడును వివరములు యింకను కావలసినవో ఆఫీసు నుంచి తెలుసుకొనవచ్చు

డి వి ఎస్ బి విశ్వనాథ్,
ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్

కనబడుటలేదు

తాతా రంగారావు అనే కుర్రవాడు, సుమారు పదహారు సంవత్సరముల వయస్సు, నాల్గవఫారము వరకూ చదివినాడు, చామనచాయ, ముక్కు పెద్దది, కొంచెము వాటుగా ఉంటాడు పర్వతీపురం నుండి వెళ్ళిపోయి ఎనారు నెం పైగా అవును ఇంతవరకూ ఇంటికి రాలేదు. ఎవరికి కనిపించినా నాకు తెలియజేయ ప్రార్థన. రంగా! వెంటనే ఇంటికి వెళ్ళిపోరమ్ము లేదా యెక్కడ ఉన్నావో ఉత్తరము వ్రాయుస్తే సేసూ., పెద్దనాయగా, మీ నాన్నగారి ఎస్తామ..

వడిసెంటి పతంజలిశాస్త్రి,
పార్వతీపురం, 10—8—62.

టెండరు నోటీసు

తరకటూరు పంచాయతీ

కృష్ణాజిల్లా బందరు తాలూకా తరకటూరు గ్రామపంచాయతీకి ఈ దిగువముదహరించిన రోడ్డు రోలరు రాతిది ఈ ఆఫీసుకు సప్లయిచేయుటకు సీలుచేసిన టెండర్లు ప్రెసిడెంటుగారిచేగాని, వారిచే అధికారము పొందిన వారిచేగాని 31—8—62 వ తేదీ సాయంత్రము 4 గంటలకు తీసికొనబడును. అదేరోజు సాయంత్రము 4—30 గంటలకు టెండర్లు తెరువబడును. మిగతా వివరములు ఆఫీసు పనిచేయు కాలమందు తెలిసికొనవచ్చును.

షరా:—5 టన్నుల బరువు, 4 అ. పొడవు, 3 అ. వ్యాసము గల రాతి రోలరు.

చెల్లించవలసిన డిపాజిట్టు రు. 30—00

(సం) జక్కా నాగేశ్వరరావు,
ప్రెసిడెంట్, తరకటూరు పంచాయతీ

ప్రకటన

మా 1963 క్యాలెండర్లు ఏజెన్సీ షరతులకు వ్రాయండి ఉచితము.

Imperial Calendar Co (A P) P Ltd
20, Sova Bazar St, Calcutta-5

ఏజెంట్లు కావలెను

ఆఫ్‌సెట్ క్యాలెండర్లకు ఆర్డర్లు బుక్‌చేయుటకు ఏజంట్లు కావలెను మనోహరమైన డిజైన్లు లాభదాయకమైన కమీషను వ్రాయండి.

ELITE CALENDAR CO
P.B. 1927, MADRAS-1

ఆకర్షణీయమైన డిజైనులలో మా ఆఫ్‌సెట్ క్యాలెండర్లకు ఆర్డర్లు బుక్ చేయుటకు ఏజంట్లు కావలెను. మంచి కమీషను. వివరాలకు వ్రాయండి

AJANTA ART CALENDAR MFG CO
Post Box No. 255, MADRAS-1

జ్యోతిషము

ఒక సం. రాశికి మాసఫలములు రు 5— మూడు ప్రశ్నలకు రు 3. పోస్టేజి అదనం. జాతకం లేక ప్రశ్న టైం పంపండి

శ్రీ శారదా విద్యాపీఠం — ఏలూరు

కావలెను

ఆకర్షణీయమైన డిజైనులలో మా ఫోటో 'ఆఫ్‌సెట్ క్యాలెండర్లకు' ఆర్డర్లు సంపాదించే నిమిత్తం సమర్థులైన ఏజంట్లు కావలెను.

Sri Ambal Offset Printers,
P B No 85, Sivakasi.

మా 1963 క్యాలెండర్లు, వివిధ ఆకర్షణీయమైన డిజైనులలో అమ్మడానికి ఏజంట్లు కావలెను మంచి కమీషన్.

REGENT CALENDAR PVT. LTD.,
4, BEADON ST., CALCUTTA-6

జ్యోతిష్యము

సీలుచేసిన కవరులో 5 ప్రశ్నలను పంపిన ఆ కవరును విప్పకనే దేవీ ఉపాసనలో సరియైన జవాబులు పంపబడును. పి. పి. రు. 2. శ్రీ గాయత్రీ మంత్రాలయం, పి. బి. నం. 808, బెంగుళూరు—2.

ఉబ్బసం మందు

రిజిస్టర్డ్ ఉబ్బసం హిమాలయన్ మూలిక క్షీర పాయసంతో (ఖీర్) 14—9—62 పౌర్ణమినాడు పుచ్చుకుంటే ఉబ్బసం, రొమ్ము పడిశం, పూసిరాడకపోవుట మొదలైనవి పూర్తిగా నయమగును. జాబులు ఇంగ్లీషులో వ్రాయండి.

Manager, SHRI MAHATMA SIDH BABA SEVA ASHRAM,
P.O. Chitrakot, U.P.

ఏజెంట్లు కావలెను

మా ఫోటో ఆఫ్‌సెట్ క్యాలెండర్లకు ఆర్డర్లు సంపాదించడానికి మంచి కమీషన్‌మీద సమర్థులైన ఏజెంట్లు కావలెను. జాబులు ఇంగ్లీషులో వ్రాయండి.

Raja Picture Mart Madurai-1.

రామన్న చెరువులో నీటితీరువ

పంటలకు పెంచుతూ ప్రభుత్వ ఉత్తరువు

హైదరాబాదు, ఆగస్టు 24—చిత్తూరు జిల్లాలో రామన్న చెరువులోనుండి నీరు పంటలకు సరఫరా చేసే రేట్లను యీ క్రిందివిధంగా ప్రభుత్వం పెంచి ఉన్నది. మెట్ట భూముల్లో వరి పండించే తొలి మాగాణి పంటకు నీటితీరువ రూ. 3— మెట్టభూముల్లో నీటిపారుదలతో వేరుశనగపంటలకు రూ. 2—25. రెండు మాగాణి దుఫసల్ పంటలకు రూ. 4—50

ఈ రేట్లు జూన్ 23, 1958—1961 ప్రభుత్వ ఉత్తరువు ప్రకారం 50 శాతం పెంచబడ్డవి చిటినియమాలు ... దినం వెలువడ్డ గెజిటులో ప్రకటితమైనయి

ముఖ్యమంత్రి పర్యటన కార్యక్రమం

హైదరాబాదు, ఆగస్టు 25—ముఖ్యమంత్రి నీలం సంజీవరెడ్డి తాజా కార్యక్రమం ప్రకారం నేడు గుత్తినుండి బొంబాయికి బయలుదేరారు. అక్కడ 26 న జరిగే జాతీయ సమైక్య సాధన కౌన్సిల్ కౌన్సిళ్ళ కమిటీ సమావేశానికి హాజరవుతారు. 27 వ హైదరాబాద్‌కు తిరిగి వస్తారు.

ఇరిగేషన్ మంత్రి శ్రీ ఏ. పి. సుబ్బారెడ్డి 25, 26 తేదీలలో నెల్లూరుజిల్లాలో పర్యటిస్తారు. 29 కి హైదరాబాద్‌కు చేరుతారు. ఆ రోజునే ఢిల్లీకి బయలుదేరి, సెప్టెంబర్ రెండుకు ఇక్కడకు తిరిగి వస్తారు.

నగరి, ఆగస్టు 24—నగరిలో లంగరుచుట్టలకు కరువు. నీటి ఫలితంగా ఇతర చుట్టల ధరలు పెరిగింది.

నగరి, ఆగస్టు 24— నగరిలో శ్రీ నీలం భద్రస్వామి కుంభాభిషేక మహోత్సవము అతివైభవంగా జరిగింది

ఈ ఉత్సవ సందర్భంలో బీదలకు అన్నదానం చేయబడింది

ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక

పాఠకుల ఆదరాభిమానాలు చూరగొన్న

శ్రీమతి ముప్పాళ రంగనాయకమ్మ

కొత్త సాంఘిక నవల | బలిపీఠం

1962 సెప్టెంబరు 5 వ తేదీ సంచికతో ప్రారంభం

మీ కాపీ నేడే రిజర్వు చేసుకోండి

మా తెలుగు ప్రచురణలు

జ్వాలాముఖి—నవల	— రు 3 50
(రచయిత: అనంత గోపాల్ శేవడే)	
ఎస్టేటు డ్యూటీ—సామాన్యులకు	— రు. 1 00
భారత దేశపు జానపద కథలు	— రు 0.75
భారత దేశము—నేడు.రేపు	— రు 0.75
కల్కి—లేక నాగరకతా భవిష్యత్తు	— రు 0 75
(డా. సర్వేపల్లి రాధాకృష్ణన్)	
అగ్ని ప్రమాదములనుండి—గృహముల రక్షణ	— రు 0 75
మెట్రిక్ పద్ధతి తూకములు, కొలతలు	— రు 0 35
అస్పృశ్యతా నివారణ (రేడియో ప్రసంగములు)	— రు 0 25
ప్రాతిపదిక విద్య—ప్రశ్నోత్తరములు	— రు 0 25
భారత దేశములో భూసంస్కరణలు	— రు 0 25
మద్యనిషేధము—ప్రశ్నోత్తరములు	— రు 0 20

పోస్టేజి, ప్యాకింగ్ చార్జీలు ధరలో 12½ శాతము (కనీసపు చార్జీ 10 న. పై.)

రిజిస్ట్రేషన్ చార్జీ 50 న. పై. అదనం.

రు. 25—00 కు మించిన ఆర్డర్లకు పోస్టేజి ఖర్చులు ఉచితం.

PUBLICATIONS DIVISION,
Regional Distribution Office,
ANAND SAGAR, 8, SANTHOME HIGH ROAD,
MADRAS-4

శాసనసభలో పోలీసుల జోక్యం

ఉ. ప్రదేశ్ సంఘటనపై ప్రాథమిక చర్చ

లక్నో, ఆగస్టు 24—ఉత్తర ప్రదేశ్ న్యాయశాఖ మంత్రి శ్రీ అలీ జహీర్ నిన్న శాసన సభలో మాట్లాడుతూ యీ నెల 20 తేది జరిగిన సంఘటనను అనగా పోలీసులను శాసన సభలోకి పిలవడం— తను గాఢంగా చింతిస్తున్నట్లు చెబుతూ, సభ్యులు చట్టబద్ధమైన పరిపాలన కావాలని కోరే ఎడల వారు నిబంధనలను అనుసరించాలని అన్నారు.

ముఖ్యమంత్రి శ్రీ సి. బి. గుప్తా మాట్లాడుతూ తను కాని తనపార్టీకాని శాసన సభలో ఎక్కడ కూడా పోలీసులు ఉండాలని కోరటం లేదని చెప్పారు.

సభలో రెండు తీర్మానాలపై చర్చ సందర్భంగా సోషలిస్టులు కమ్యూనిస్టులు పోలీసులను సభలోకి పిలిపించినందుకు విమర్శించారు.

ఈ తీర్మానాలలో ఒకటి ప్రతిపక్ష నాయకులు కలిసి ప్రతిపాదించినది. రెండోది పార్లమెంటరీ కార్యదర్శి ప్రతిపాదించినది.

ప్రతిపక్ష నాయకుల తీర్మానంలో, సెర్చ్ పెట్టి సభనుండి తాత్కాలికంగా బహిష్కరించిన 4 గురు సోషలిస్టు సభ్యులను యీ నెల 20 తేది బలవంతంగా తీసుకొని పోవడం నిబంధనలను ఉల్లంఘించడం అని సభను అగౌరవ పరచడమని పేర్కొన్నారు.

పార్లమెంటరీ కార్యదర్శి శ్రీ వీరేన్ షా తీర్మానంలో సభాశాంతి భద్రతల ఉద్యోగి తన విధ్యుక్త ధర్మాలను నిర్వహిస్తుండగా అడ్డుపోయిన ఇద్దరు సోషలిస్టు సభ్యులు సభా హక్కులను భగ్నం చేసినట్లు ప్రస్తావించారు.

కమ్యూనిస్టు వర్గ నాయకుడు డాక్టర్ జడ్. ఎ. అహమ్మద్ మాట్లాడుతూ అన్ని పార్టీల నాయకులు కలిసి కూర్చొని సభ్యుల ప్రవర్తనకు సంబంధించిన నిబంధనావళి తయారు చేయాలని చెప్పారు.

సోషలిస్టు పక్ష నాయకుడు శ్రీ ఉగ్రసేన్ మాట్లాడుతూ పోలీసులను సభలోకి పిలవడం సభ్యులను యీడ్చుకొని పోవడం ప్రజాస్వామ్యం అయ్యే పక్షంలో సోషలిస్టులు ఎంతటి పరిస్థితి నైనా ఎదుర్కొనేందుకు సిద్ధమని చెప్పారు

గుండాలను నేరస్థులను అదుపులో ఉంచేందుకు నియమించిన పోలీసులను ప్రజా ప్రతినిధులపై చర్య తీసుకునేందుకు పిలవడం అందరికి అమర్యాద అని ప్రజా సోషలిస్టు పక్ష నాయకుడు శ్రీ జెండా సింగ్ పేర్కొన్నారు.

శ్రీ కృష్ణపాల్‌సింగ్ ప్రసంగిస్తూ శాసన సభనుండి సభ్యులను తొలగించవలసిందిగా సభాపతి తన గదిఉండి ఉత్తర్వు చేసేందుకు నిబంధనల ప్రకారం హక్కులేదని చెప్పారు.

చివరన సభాపతి శ్రీ మదన్ మోహన్ వర్మ మాట్లాడుతూ రెండు తీర్మానాలపై మరునటి రోజు తమ నిర్ణయం చెబుతామని అన్నారు.

లఘుపరిశ్రమల అభివృద్ధికి ప్రభుత్వ శ్రద్ధ

హైదరాబాదు ఆగస్టు 25—రాష్ట్రంలోని లఘు పరిశ్రమల ఇబ్బందులను తొలగించడానికి, ముడి పదార్థాలను విరివిగా సమకూర్చడానికి తగు చర్యలు ప్రభుత్వం తీసుకుంటున్నదని నిన్న ఇక్కడ వాణిజ్య పరిశ్రమలశాఖ డైరెక్టర్ శ్రీ ఓస్మాన్ చెప్పారు. సనత్‌నగర్ పారిశ్రామిక ఎస్టేట్‌లో లీఫ్ స్ప్రింగ్ ఉత్పత్తి ఫ్యాక్టరీకి ఆయన ప్రారంభోత్సవం చేశారు.

కటాంగాలీనీకరణకు సమితి ప్రతిపాదనలు

సమాధానానికి కటాంగాకు 10 రోజుల గడువు

ఎలిజబెత్‌విల్లీ, ఆగస్టు 25— కాంగోలో సమితి ఉద్యోగి శ్రీ రాబర్ట్ గార్డనర్ కటాంగా విదేశీ మంత్రికి కటాంగాను కాంగోతో లీనీకరణకు ఉథాంట్ ప్రతిపాదనలను సమర్పించారు

ఈ ప్రణాళికను అంగీకరించడానికి కటాంగాకు 10 రోజుల వ్యవధిని ఇచ్చినట్టు సమితి ప్రతినిధి చెప్పారు

నిన్న శ్రీ గార్డనర్ అల్బర్ట్‌విలీకి వెళ్లి ప్రభుత్వ తాత్కాలిక ప్రధానిగా ఉంటున్న శ్రీ కింబాతో రెండు గంటలు చర్చ జరిపారు

పది రోజులలో ఈ ప్రతిపాదనలకు కటాంగా అంగీకరించినట్లయితే దీనిపై సాంకేతిక విషయాలను త్వరలో సిద్ధం చేస్తారని అభిజ్ఞవర్గాల ద్వారా తెలుస్తోంది

శ్రీ త్షోంబే, శ్రీ అదోలా పర్సులలో రెండు పక్షాలూ చేసిన ప్రతిపాదనలు ఆధారం చేసుకొనే ఈ సమితి ప్రతిపాదనలు తయారయినట్టు శ్రీ గార్డనర్ చెప్పారు. అంతేకాక వివిధ దేశాలు చేసిన సలహాలను కూడా గ్రహించారట.

ఈ పదిరోజుల కాలవ్యవధిలో కటాంగా ప్రతిపాదనలను పరిశీలించి సమాధానం పంపగలదని. కటాంగా ప్రభుత్వ ప్రతినిధి అన్నారు.

కడప కర్నూలు రైతుమహాసభ

చాగలమర్రిలో ఈ 27 న సర్వోదయచే ప్రారంభం

హైదరాబాదు, ఆగస్టు 24— కడప కర్నూలు జిల్లాల రైతు మహాసభను ఆగస్టు 27వ చాగలమర్రిలో జరుపుటకు ఆంధ్రప్రదేశ్ సర్వోదయ మండలి నిశ్చయించింది. రాష్ట్ర విద్యాశాఖ మంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి సభకు ప్రారంభోత్సవం జరుప సంగీకరించారు. రాష్ట్ర శాసన సభాపతి శ్రీ బి. వి. సుబ్బారెడ్డి మహాసభలో పాల్గొంటారు.

కడప, కర్నూలు జిల్లాల రైతులందరూ అధిక సంఖ్యాకులు సభకు వచ్చి ఈ మహాదవకాశాన్ని వినియోగించుకొని, తమ తమ కష్టసుఖాలన్నిటిని వెల్లడించుకొని, వాటిని తీర్చేందుకు మహాసభ ద్వారా ప్రభుత్వాన్ని వత్తిడి చేయవలసిందిగా సర్వోదయ మండలి కార్యదర్శి శ్రీ ఆర్. కె. రామలింగారెడ్డి జిల్లాల రైతులందరికీ విజ్ఞప్తిచేసుకొన్నారు.

నారాయణపేట మునిసిపల్ ఎన్నిక

రిట్ దావా త్రోసివేత

హైదరాబాదు, ఆగస్టు 24—మహబూబ్‌నగర్ జిల్లా నారాయణపేట నగర మునిసిపాలిటీకి 1961 ఏప్రిల్ 26 న జరిగిన ఎన్నిక చెల్లదని ఆక్షేపిస్తూ దాఖలైన రిట్ దావాను హైకోర్టు డివిజను బెంచి న్యా. శేషాచలపతి, న్యా. వెంకటేశం యీ దినం త్రోసివేశారు.

ఈ ఎన్నిక చాలా లోపాలతో చట్ట నిబంధనలకు తీవ్రంగా విరుద్ధమై ఉండినట్లు, పిటిషనరు శ్రీ సీతారామారావు వాదన. చట్టం 9 వ సెక్షను మేరకు వార్డుల విభజన జరగలేదని, మునిసిపల్ ఎన్నికల నిమిత్తం ఓటర్ల జాబితాలు తయారుకాక అసెంబ్లీ జాబితాలో ఉపయోగించారని రహస్య ఎన్నిక పద్ధతికి భంగం వాటిల్లెనని ఆయన తన దావాలో పేర్కొన్నారు.

నియమ నిబంధనల అతిక్రమణ యేమాత్రం జరగలేదని న్యాయమూర్తులు భావించి దావాను త్రోసివేశారు.

శ్రీ వై. శివరామశాస్త్రి, శ్రీ ఏ. రంగస్వామి పిటిషనరు తరఫున, శ్రీ పి. రామచంద్రారెడ్డి 3 వ గవర్నమెంటు ప్లీడరు ప్రభుత్వం తరఫున వాదించారు.

అమ్మకం పన్ను ప్రశ్నావళికి సమాధానాలు

కాలవ్యవధి పెంచాలని విజ్ఞప్తి

హైదరాబాదు, ఆగస్టు 24—ప్రభుత్వం ప్రచురించిన అమ్మకంపన్ను ప్రశ్నావళి పత్రానికి సమగ్రంగా సమాధానాలు పంపడానికి చాల స్వల్ప వ్యవధిని నిర్ణయించారని, ఈకాలాన్ని మరొక మాసంపాటు పెంచేలాగు చూడాలని కోరుతూ రాష్ట్ర వాణిజ్యమండలి ప్రధాన కార్యదర్శి శ్రీ తారాచంద్ అదర్వాల్, రెవిన్యూ శాఖ సహాయ కార్యదర్శికి ఒక విజ్ఞప్తి చేశారు.

ఈ ప్రశ్నావళి పత్రం పత్రికలలో ఆగస్టు 18న మాత్రమే ప్రచురించారని సమాధానాలకు కాలవ్యవధి మరొక మాసంపాటు పొడిగిస్తే సమగ్రంగా అన్నిరకాల సమాచారాన్ని సేకరించి సమాధానాలు పంపవచ్చని శ్రీ అగర్వాల్ అన్నారు.

ఈ ప్రశ్నావళిని రాష్ట్ర వాణిజ్యమండలి ప్రతినిధులందరూ క్షుణ్ణంగా పరిశీలించి తగు విధంగా నిర్ణయాలు చేయాలని పిలన్నారు

మార్కెట్ ధరలు

వెండి బంగారు

మద్రాసు

మద్రాసు, ఆగస్టు 25—

సవరన్	8 గ్రాములు	100—00
పాటా బంగారు	10 గ్రాములు	130—15
మూసా బంగారు	10 గ్రాములు	128—50
వెండి కడ్డీ రెడీ	1 కిలోగ్రాము	221—00
విలర ధర	10 గ్రాములు	2—25

నూనె ధరలు

వేరుసెనగ (80 కిలో గ్రాముల బస్తా)

కోరమాండల్	వేలురకం	రు. 80—00
—	పేపిపంట	రు 78—00

వేరుసెనగ నూనె, 100 కిలో గ్రాములు మద్రాసువద్ద (సంచంలో సహా) రెడీ రు 190—00

సెప్టెంబరు	191—00
63 జనవరి	184—00

ఆముదం (100 కిలోగ్రాములు కాండీ తిరుపత్తూరు సరకు, మద్రాసువద్ద రు.160—00

కొబ్బరినూనె(16—6 కిలోగ్రాముల డబ్బాసహా) యస్.ఎస్. క్వీలన్ రు. 49—00

ఆలోన్ రు. 48—00

సెనగపిట్టు (72—06 కిలో గ్రాముల బస్తా) ఎక్సెల్లర్ రకం రు. 30—50

చక్కెర 100 కిలోగ్రాములు టోకు ధర రు. 111—06 నుండి రు. 111—31

న్యూయార్కు ప్రత్తిధర

(అక్టోబరు)

న్యూయార్కు, ఆగస్టు —24

ప్రారంభ ధర	33—68
నేటి ముగింపు ధర	33—69

హైదరాబాద్‌లో సంచార గ్రంథాలయ యత్నం

హైదరాబాద్, ఆగస్టు 25—హైదరాబాద్ లోకల్ లైబ్రరీ అథారిటీ వారు షాహలిబండాలో గ్రంథాలయాన్ని బుధవారంనాడు తెరిచారు. లోకల్ లైబ్రరీ అథారిటీ ఛైర్మన్ శ్రీ నారాయణరావు మాట్లాడుతూ మల్కపేట, నాంపల్లిలలో మరి రెండు శాఖలు తెరచి నిర్వహించదలచామని చెప్పారు.

గ్రంథాలయానికి శ్రీ గుండేరావు వాచస్పతి ప్రారంభోత్సవం చేశారు. శ్రీయుతులు రాఘవరెడ్డి, ఆర్. ఎస్. శాస్త్రి, శ్రీ రాయ్‌మహబూబ్ నారాయణలు మాట్లాడారు. శ్రీ కె. ప్రసన్న గోపాల్ వందన సమర్పణ చేశారు.

డెట్‌తో ఉతికిన మీ బట్టలను సగర్వంగా ధరించండి.



ఇప్పుడు పెద్ద ప్యాకెట్ డెట్ తో స్టెయిన్‌లెస్ స్టీల్ చెంచా ఉచితం బహుమాన సరకు ఉన్నంతవరకు



పెద్ద ప్యాకెట్ డెట్ తో స్టెయిన్ లెస్ స్టీల్ చెంచా ఉచితం

రాజాషాహీ హిందువులపై పాక్ ముస్లింల దౌర్జన్యం

ఆగస్టు 21 న 12 మంది కాందిశీకులై వచ్చేస్తూంటే కొట్టి దోచుకొన్నారట

కలకత్తా, ఆగస్టు 25— తూర్పు పాకిస్తాన్‌లో రాజాషాహీనుండి ఆగస్టు 21 వ తేదీన 12 మంది హిందువులు కాందిశీకులై భారత దేశానికి పారిపోయి వస్తూంటే, పాకిస్తానీ ముస్లింలు కొందరు వారిపై బడి దౌర్జన్యంగా కొట్టి వారిని దోచుకొన్నట్లు, ఇప్పటికి ఆలస్యంగా చేరిన వార్తలవల్ల తెలుస్తున్నది.

కాందిశీకులు, భారత పాకిస్తాన్ సరిహద్దుకు సమీపంలో ముర్షిదాబాద్ జిల్లా రాజీనగర్ పోలీస్ ఠాణాకు చెందిన మొజాసీనగర్ చేరి అక్కడ ఉంచి చేర్దా మనుకుంటూ సరిహద్దు దాటి 500 గజాల దూరంలోకి వచ్చేశారట. అంతలో పాకిస్తాన్ ముస్లింలు మూకగా వచ్చి వారిపైబడి కొట్టి వారి దగ్గర ఉన్న ధనమూ వస్తువులూ అన్నీ దోచుకుని, బలవంతాన తిరిగి వారిని సరిహద్దు అవతలికి ఈడ్చుకొని పోజావారట.

కాందిశీకుల రోదన ధ్వనులను గలాటాను దగ్గిరలో భారతీయ గస్తీ స్థావరంలోని సబ్‌ఇన్‌స్పెక్టరు ఒకరు విని, గస్తీదళంతో పోయి పాకిస్తానీలను ఎదిరించారట. గస్తీదళాన్ని కూడా పాకిస్తానీ గుంపు కొట్టటానికి తలపడగా సబ్‌ఇన్‌స్పెక్టరు తన రివాల్వరుతో ఐదుసార్లు కాల్పులు సాగించారు. తుపాకి కాల్పులకు జడిసి పాకిస్తానీలు పారిపోయారు.

గస్తీదళం కాందిశీకులను రక్షించి భారత భూభాగంలోకి చేర్చారట.

అక్టోబరు 2 వ తేదీన పారిశుధ్య దినోత్సవం

హైదరాబాదు, ఆగస్టు 25—గాంధి జయంతినాడు అంటే అక్టోబర్ రెండున— జాతీయ పారిశుధ్య దినోత్సవం జరుపుతారు. ఇందుకు రాష్ట్ర ప్రభుత్వం అవసర ఆదేశములను జారీచేసింది.

రావల్‌గావ్ లెమన్ అండ్ రాస్‌బెర్రీ సాఫ్ట్‌సెంటర్

అపురూప ఆనందం...
రావల్‌గావ్ లెమన్ అండ్ రాస్‌బెర్రీ సాఫ్ట్ సెంటర్లు ప్రత్యేకతనం ఆనందమును సమకూర్చును.
రావల్‌గావ్ నుండి స్వీట్లు కొనండి.



సెల్లింగ్ ఏజెంట్లు: మెస్సర్స్. హొరొలాల్-గిర్ధారిలాల్ అహుర్కర్, మాలెగావ్, జిల్లా నాసిక్
ఆంధ్రప్రదేశ్‌కు సబ్‌ఏజెంట్లు వి మిలింద్ అండ్ కంపెనీ, 15—8—550, బేగంబజార్, హైదరాబాద్.

లిటిల్స్ ఓరియంటల్ బామ్



డబ్బాయి అయిదు సంవత్సరాలకుపైగా, సమస్తమైన జలుబులను, పోటులను, నొప్పులను నివారించుటలో నమ్మకమైన మందు

లిటిల్స్ ఓరియంటల్ బామ్ అండ్ ఫార్మస్యూటికల్స్ లిమిటెడ్,
ఎక్స్‌ప్రెస్ ఎస్టేట్స్, మద్రాసు-2.

అమోఫాస్ 20 : 20 ఎన్ : పి మోస్తరు

అమోఫాస్

20% నత్రజని

20% ఫాస్ఫరిక్ ఆసిడ్

కోరమాండల్ ఫెర్టిలైజర్స్ లిమిటెడ్ వారిచే

విశాఖపట్టణంలో

తయారు చేయబడునది

ప్రవేశ పెట్టుటకు సంతోషిస్తున్నాము.

వివరములకు దయచేసి దిగువ అడ్రసుకు వ్రాయండి.

ప్యారిస్ ఫెర్టిలైజర్ డిస్ట్రిబ్యూటర్సు

లేదా

ఈస్టు ఇండియా డిస్టిలరీస్ అండ్ షుగర్ ఫ్యాక్టరీస్ లిమిటెడ్

పోస్టుబాక్సు నం. 12 మదరాసు—1

4½ శాతం
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి రుణము
1974 నకు దయచేసి పెట్టుబడి పెట్టండి
రుణం మొత్తం రూ. 10 కోట్లు
అమ్మకం వెల రూ. 99-50 శాతం
ప్రారంభ దినం 1962 ఆగస్టు 27 వ తేదీ

ఢిల్లీలో విద్యుచ్ఛక్తి మామూలుగా సరఫరా

ఢిల్లీ, ఆగస్టు 25— ఇరవై తొమ్మిది రోజులుగా విద్యుచ్ఛక్తి కొరత అనుభవించిన అనంతరం, నిన్న సాయంత్రం పంజాబ్ నుండి ఢిల్లీకి విద్యుచ్ఛక్తి సరఫరాచేసే, రోజుపేట యంత్రాగారంలోని 38 మెగా వోల్టుల ట్రాన్స్‌ఫార్మరును బాగుచేయుటంతో, రాజధానిలో విద్యుచ్ఛక్తి సరఫరా తిరిగి మామూలు స్థాయి అందుకొన్నది.

ఈ ట్రాన్స్‌ఫార్మర్ గత జూలై 28న చెడిపోయినది. దీనిని ఆగస్టు 20 నాటికే బాగు చేయగలమని అనుకొన్నారు. కాని సాంకేతిక క్లిష్టతల వల్ల బాగుచేయుటంలో జాప్యమైనది.


'వేమన పద్యాల'ను తమిళ, సంస్కృత భాషలలోకి శ్రీ యస్. యస్. శ్రీరామదేశికన్ నూతనంగా అనువదించి కేరళ గవర్నరు శ్రీ వి. వి. గిరికి అంకిత మొనర్చారు. గత గురువారం మద్రాసు, మైలాపూర్ పి. యస్. హైస్కూలులో జరిగిన ఉత్సవంలో కవి తన కావ్యాన్ని శ్రీ వి. వి. గిరికి అంకితం అందిస్తున్నారు.



అఖిలభారత రచయితల సభ: మైసూరు సమావేశం వివరాలు

ఈ నెల 3,4,5,6 తేదీలలో మైసూరులో పి. ఇ. యన్. అఖిల భారత రచయితల మహాసభలు జరిగాయి. మహిషాసుర మర్దనంచేసిన చాముండిదేవి కృపాకటాక్ష వీక్షణములతో తులతూగుతున్న సుందరమైన మైసూరు నగరంలో రచయితలకు భౌతిక సౌందర్యారాధనతోపాటు ఆధ్యాత్మిక చింతన కూడా కలిగింది. మైసూరు విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుడు ప్రొఫెసర్ నిక్కమ్ రచయితలకు స్వాగతమిస్తూ మైసూరు చారిత్రక ప్రాశస్త్యాన్ని కన్నడరచయితల ప్రాభవాన్ని ఉగ్గడించారు. ఆ విశ్వవిద్యాలయంలో ఒకప్పుడు తత్వశాస్త్ర అధ్యాపకులుగా ఉన్న సర్వేపల్లి రాధాకృష్ణ నేడు రాష్ట్రపతిగాఉండి రచయితల సభలను ప్రారంభించడం ఎంతో ప్రశంసనీయమన్నారు ఆయన. డాక్టరు రాధాకృష్ణన్ సభలను ప్రారంభిస్తూ "గతంలో ఉద్భవించి ప్రస్తుతం జీవించడమేకాదు రచయితల పని. వారు భవిష్యత్తు నిర్మాతలు. వారు నవనవోన్వేషణపరులు. మానవుని సంస్కరించి స్వార్థపర దృక్పథం నుంచి స్వార్థత్యాగ చింతనకు మరల్చేదే మతం. అదే మానవుని సమగ్రత. అట్టి చింతన వల్ల క్రొత్తవిలువలు ఏర్పడుతాయి. అప్పుడు పరమాత్మ మానవునిలో ప్రకటితమవుతుంది" అన్నారు. ప్రొఫెసర్ హుమాయూన్ కబీర్, మైసూరు గవర్నరు జయచామ రాజేంద్ర వడయార్, బ్రిటిషు కౌన్సిల్ ప్రతినిధి ఆటే, ఆస్ట్రేలియా రాయబార కార్యాలయంలో సంస్కృత కార్యక్రమాల అధికారి, నార్మన్ బార్క్లె, అమెరికా రాయబార కార్యాలయ ప్రతినిధి జాన్ టి. రీడ్, ఇండొనేసియా ప్రతినిధి ఇమాం సుటారో ప్రారంభ సభలో పాల్గొని తమ దేశాల రచయితల శుభాకాంక్షలు తెలియజేశారు. పి. ఇ. యన్. సంస్థాపకురాలైన మేడమ్ వాడియా ఆధ్యాత్మిక చింతన ద్వారా ప్రపంచ సమైక్య సాధనకు కృషిసల్పడమే పి. ఇ. యన్. రచయితల లక్ష్యాలలో ప్రథమం అని వివరించారు.

సమకాలిక భారతదేశాన్ని రచయితలు ఏ దృక్పథంతో పరిశీలిస్తున్నారు. అనే విషయంపై మర్నాడు గోష్ఠి జరిగింది. డా. సి. పి. రామస్వామి అయ్యర్ యీ గోష్ఠికి అధ్యక్షత వహించారు. పాశ్చాత్య ప్రాచ్య సాహిత్య దృక్పథాలు వివరించి, నేటి భారతదేశంలో రచయిత, విపులమైన విషయ విజ్ఞానం కలిగి ఉండకపోవుటచే సమకాలిక భారతదేశ సమస్యలు, దృక్పథం, విజ్ఞానం సరిగా సృజనాత్మక సాహిత్యం ద్వారా వెల్లడింపడంలేదని అభిప్రాయపడ్డారు. కన్నడ పండితుడు, రచయిత, శ్రీ వి. సీతారామయ్య ప్రసంగిస్తూ ప్రాచీన సాహిత్యం ద్వారా యీ నాటికీ ఆ నాటికీ సమకాలిక దేశ పరిస్థితులు వ్యక్తమవుతున్నాయని, అయితే యీ నాడు నాగరికతా ప్రాభవం పెరగడంవల్ల, సంకుచిత మనస్తత్వాలు, జీవిత పరిధులు కలిగి, రచనద్వారా విస్తృత విజ్ఞానం, సందేశాలు అందివ్వటం లేదని అన్నారు. మహారాష్ట్ర రచయిత గంగాధర్ గాడ్గిల్ ప్రసంగిస్తూ, రచయిత సమకాలిక భారతదేశాన్ని భౌగోళికంగా,చారిత్రకంగా,పూర్తిగా అర్థం చేసుకుని రచనలు చేయవలసిన అవసరం లేదని, ఏ రచయిత అయినా తన రచపరిమిత వాతావరణంలో తాను పొందిన అనుభూతులు ఆధారంగా ఉద్వేగంతో రచన చేయడం జరుగుతుందని, అందువల్ల, రచయిత సమకాలిక భారతదేశాన్ని అర్థంచేసుకునే తలంపు కలిగి రచనలు సాగించాలని నిర్ణయించడం, లేదా నిర్బంధన చేయడం హాస్యాస్పద మన్నారు. గుజరాతీ రచయిత, పి. ఇ. యన్. గౌరవ కార్యదర్శి, పురాతన కాలంనుంచీ నేటికీ రచయిత తనదేశం యొక్క స్థితిగతులు సాంఘికంగా, తదితరంగా ప్రతిబింబిస్తూ, వస్తున్నాడని, కాని ఎవరూ రచయితను నిర్బంధించి ఫలానా రచన చేయమని ఆజ్ఞచేయడం గర్హనీయమని అన్నారు. గంగాధర్‌గాడ్గిల్ అభిప్రాయం

శ్రీ పోతుకూచి సాంబశివరావు

వాదోప వాదాలకు గురి అయింది. రచయిత రచనలో వైవిధ్యం ప్రతిబింబించటం ముఖ్యం కనుక, రచయిత తన పరిమితులుదాటి, జీవితం అర్థంచేసుకొని నిరాకరించడం ఉత్తమ సృజనాత్మక రచనకు న్యాయం చేకూర్చినట్లు కాదు అన్నఅభిప్రాయం పలువురు వక్తలు వెలిబుచ్చారు. అయితే, రచనలు ఒకదేశాన్ని ప్రతిబింబిస్తూ చరిత్రక రచనలుగానే వుండిపోడం ముఖ్యంకాదని, ప్రతీ రచనకు కొంత ప్రయోజనం వుండలని కూడా కొందరు రచయితలు ముఖ్యంగా డా. కృష్ణమూర్తి వెలిబుచ్చారు. మొత్తంమీద సమకాలిక భారతదేశ సాహిత్యంలో కష్టాలంటే పెద్దతరం, చిన్నతరం వారి దృక్పథాలు సమ్మేళన పరిచి, సమన్వయం కల్పించినప్పుడు అది సాధ్యం కాగలదని డాక్టరు సి. పి. తమ అంతిమ ఉపన్యాసంలో తెలియజేశారు.

'ఆధునిక కవితలో భావాలు' అనే విషయంపై జరిగిన చర్చకు, ప్రఖ్యాత గుజరాతీ కవి ఉమాశంకర్‌జోషి అధ్యక్షత వహించారు. భారతదేశంలో కవితా పోకడలు గురించి ఆమూలాగ్రంగా ఆయన సింహావలోకనం చేశారు. బొంబాయి రచయిత నిజిమ్ ఈజకెల్ యీ విషయంపై ప్రసంగిస్తూ, భావాలు లేనిదే కవిత్వం కాదని, కవిత్వం—భావాలు అవి విడదీసి, విషయాన్ని చర్చించడం ముఖ్య మన్నారు. పాశ్చాత్య ఆధునిక రచయితల పోకడలు దృష్టిలో పెట్టుకుని, నేడు భారతదేశంలో ఆంగ్లంలో కవిత్వరాసే వారి దృక్పథాలు, పోకడలు ఆయన వివరించారు. ఉత్తమ కవితా సృష్టికి, మూలం ఉత్తమభావాలే కాక, అనంతమైన భాషాపాండిత్యం, విషయ అవగాహన ముఖ్యమన్నారు. మాధవ అబ్బత్ మాట్లాడుతూ కవితకు ప్రమాణం వస్తు ఔన్నత్యం, తర్వాత భావ ప్రేరణము. నేటి భారతీయ కవితలో యీ రెండింటి సమ్మేళనకు ప్రాముఖ్యం యివ్వబడుతోంది. టాగూరు తర్వాత యీవిషయంలో ఎక్కువ శ్రద్ధ వహించిన కవులు అరుదు అన్నారు. కన్నడ ప్రొఫెసర్ గోపాలకృష్ణ అడిగ, నేటి ఆధునిక కవిత్వం భావాలు దూలాలుగా చూపిస్తూ శిల్పంలేని మందిరాల్లా ఉంటుందని తీవ్రంగా విమర్శించారు. బొంబాయినుంచి వచ్చిన మహారాష్ట్ర ప్రొఫెసర్ రాజ్యాధ్యక్ష మహారాష్ట్ర కవితలోని కొన్ని ఖండికలు ఉదహరిస్తూ ప్రస్తుత భారతీయ కవిత్వంలోని భావ వైవిధ్యాన్ని ప్రశంసించారు. చర్చ కొనసాగినప్పుడు గంగాధర్ గాడ్గిల్ కవికి ముఖ్యమైనది నిజాయితీ ఒక్కటే కాదని నిజాయితీతోపాటు, రచనలో సత్యత ప్రతిబింబించాలని వాదించారు. భారతీయ జ్ఞానపీఠ నిర్వాహకుడైన యల్. సి. జైన్ ప్రసంగిస్తూ నేటి కవిత్వంలోని భావాలకంటె, ప్రాచీన సంస్కృతి కావ్యాలలో చూపిన భావవైవిధ్యం వేయిరెట్లు మెరుగుగా ఉందన్నారు. అంతిమ ఉపన్యాసంలో శ్రీ ఉమాశంకర్ జోషి చర్చను సింహావలోకనం చేస్తూ, కవిత్వం పోకడలు పాశ్చాత్య సాహిత్య నుంచి ఏరుకుని చర్చించడం నాటి సభ ముఖ్యోద్దేశ్యం కాదని, భారతీయ భాషల్లో ఆధునికంగా వున్న కవిత్వంలో ఎటువంటి పోకడలు, భావాలు కలుగుతున్నాయో వక్తలు ఇంకా తెలియజేసిఉంటే బాగుండేదని అన్నారు.

భారతీయ భాషల్లో ఆధునిక సాహిత్యంలో హాస్యం' అనే అంశంపై జరిగిన గోష్ఠికి ప్రఖ్యాత కన్నడ రచయిత మాస్తి వెంకటేశ అయ్యంగార్ అధ్యక్షత వహించారు. శ్రీ వైష్ణవనామాలుపెట్టుకుని, చిన్నటోపీ ధరించి, ప్రాచీన తరానికి ప్రతిబింబంగా ఉంటూ, నిత్య చమత్కారంగా, సూటిగా, మాట్లాడగలిగే మాస్తి ఆ గోష్ఠికి అధ్యక్షత వహించడం చాలా సముచితంగా ఉన్నదన్నారు అంతా. హాస్యం ప్రధానంగా రచనలు సాగించేటప్పుడు ముఖ్యంగా భారతీయ సాంప్రదాయాలు, ఆచారాలు ఆధారంగా సముచితమైన హాస్యరస పోషణ కలగాలని మాస్తి ఉద్ఘాటించారు. జీవితంలో ఎన్నో ఉత్తమ లక్ష్యాలు మొదట పెట్టుకుని, అని సాధించలేని పరిస్థితులలో ఎక్కడిక్కడికి సవరణలు చేసుకుంటూ, జీవితాన్ని సరిదిద్దుకుని, సంతృప్తిపడటం నేటి ఆధునిక సంఘం యొక్క దురదృష్టకరమైన అలవాటు అని అన్నారు. ఒక దృష్టాంతం చెబుతూ, "కొన్ని కోతులు ఉపవాసానికి పూనుకున్నాయి. రేపటి భోజనానికి ఆ ఉపవాసంనాడే ఆహారసేకరణచేసి, దగ్గర వుంచుకుందామనుకున్నాయి. ఆహారం సేకరించి తెచ్చాక, కింద ఉంచితే ఆ పళ్ళు పాడైపోతాయి కనుక చేతులో వుంచుకుందా మనుకున్నాయి. చేతిలో వుంచుడు చూస్తుంటే,వాటి నోళ్ళు లాలాజలాలతో గ్రనించాయి. అయితే ఆ రోజు ఏకాదశి ఉపవాసం ఎలాగైనా పూర్తి చేయాలని నిర్ధారంగా పగలుగడిపి, రాత్రి పన్నెండు గంటలయేసరికి, ఒక పిల్లకోతి ఆకలి అని ఏడ్చింది. పెద్దకోతులు సంప్రదించుకొని, పోనీ పిల్లకదా అని భోంచేయమని దాన్ని వదిలేశాయి. తర్వాత పిల్లకోతి ఎట్లాగా తిందికదా, మనం మాత్రం యిలా ఆకలితో వుండటం ఎంతకాలం, సగంఉపవాసంగడిచిందికదా సగం,పుణ్యం లభిస్తుందని సంతోషించాయి. అలాగే వుంటుంది మన అతుకు బ్రతుకుల జీవితంలోని సవరణలు. ఇటువంటి సవరణలు హాస్యరస పోషణకు వినియోగించకూడదన్నారు మాస్తి. వివిధ భాషా సాహిత్యాల గురించి వివిధ రచయితలు అందులోని హాస్యం, హాస్యరచనలు గూర్చి తమ వ్యాసాలు చదివారు. వ్యాస రచయితలు డా. పి. గోస్వామి (అస్సామీస్) అజిత్‌కుమార్‌దత్తు (బెంగాలీ), హెచ్. హెచ్. అన్నయ్యగౌడ (ఇంగ్లీషు), ప్రొఫెసర్ యం. యం. ఝవేరీ (గుజరాత్) డా. ధర్మవీర్ భారతి (హిందీ), డా: యం. యస్.సంకాపూర్ (కన్నడ), ప్రొఫెసర్ జె. యల్. కోల్ (కాశ్మీర్), అనంత కానేకర్ (మరాఠీ) యన్. గోపీనాథన్ నాయర్, (మలయాళం) ప్రీతమ్‌సింగ్ (పంజాబీ) డా. వి. రాఘవన్ (సంస్కృతం), ప్రొఫెసరు రామ్ పంజ్వానీ (సింధి) కానా సుబ్రహ్మణ్యం (తమిళం) పోతుకూచి సాంబశివరావు (తెలుగు) ప్రొఫెసర్ ఆలే అహమద్ సురూర్ (ఉర్దూ) అంతిమ ఉపన్యాసంలో 'భారతదేశంలో జాతీయ సమైక్యత లేదంటూ అది పెంపొందించాలని అంటున్న నేటి పెద్దల వాక్యాలు,నిరసించారు మాస్తి. జాతీయ సమైక్యత దేశంలో వుందని, అందుకు యీ నాటి పదహారు భాషా సాహిత్యగోష్ఠి నిదర్శనమన్నారు. ఈ పదహారు ఉపన్యాసాలు, పదిహేడు భాషల్లోకి తర్జుమా అవటం చాలా అవసరం అనీ, ఇటువంటి పరస్పర పరిచయాలు కలిగించే సమావేశాలు,భావసమైక్యత, జాతీయ సమైక్యత కలిగిస్తాయని అన్నారు. 'ప్రాచ్యం— పశ్చిమం' అనే విషయంపై జరిగిన గోష్ఠికి మాడమ్ సోఫియా వాడియా అధ్యక్షత వహించారు. ప్రొఫెసర్ విలియం మౌల్డర్ డా: జాల్ బల్సారా, ప్రిన్సిపాల్ భాటే తమ ఉపన్యాసాలు చదివారు.

నేటి ఒకే ప్రపంచ సంస్కృతి వినాదాల దృష్ట్యా ప్రాచ్య పశ్చిమ సమన్వయం అత్యంత అవసరమనీ, ప్రాచ్య సిద్ధాంతాలనీ, ఆధ్యాత్మిక పరమనీ, పశ్చిమ దృక్పథమంతా భౌతిక పరమనీ విభజించుకోడం సముచితం కాదు. ఈ రెండింటిలో కూడా గణనీయమైన విలువలున్నాయని, ఆ విలువల సమూహం మాత్రమే ప్రతివ్యక్తికీ చాల అవసరమైన జీవిత చైతన్యం యివ్వగలదని మాడమ్ వాడియా వివరించారు.

ముగింపు సభలో మైసూరు గవర్నరు జయచామ రాజేంద్ర వడయార్, తమ సందేశాన్ని యిచ్చారు. దేశంలోని ప్రాచీన వైభవాన్ని, సాహిత్య సంపదను విస్మరించకుండా పురోగమించిన నాడే ఆధునిక రచయిత తన జీవిత లక్ష్యం ఉత్తమ సాహిత్య విలువలు సాధించగలడన్నారు. విశ్వవిద్యాలయంవారు యిచ్చిన విందులు, ఏర్పాటు చేసిన వినోద కార్యక్రమాలలో మహాసభలు సందడిగా గడిచాయి.రచయితలకు చాముండి దేవి గుడి, బృందావనం గార్డెన్సు చూపించారు. శీతల ప్రాంతమైన మైసూరులో, వానల్లో చాముండి దేవికొండ ఎక్కేటప్పుడు, మేఘాలు తాకుతూ నడిచే రచయితలకు ఎంతో ఉత్సాహం కలిగింది. విద్యుద్దీపాల కాంతుల్లో బృందావనం గార్డెన్సు అతి మనోహరంగా వున్నాయి. ఈ మహాసభల ఉత్సాహంతో, బెంగుళూరులో ఒక పి. ఇ. యన్. శాఖను శ్రీయుతులు సి. కె. నాగరాజారావు, డాక్టరు కృష్ణమూర్తి గారలు ప్రారంభించే ఏర్పాటు చేస్తూ పి. ఇ. యన్. రచయితలకు విందు చేశారు. ఆ సభకు మైసూరు ముఖ్యమంత్రి శ్రీ నిజలింగప్ప అధ్యక్షత వహిస్తూ నేటి రచయిత సంక్లిష్ట పరిస్థితులలో ఉన్నాడనీ దేశాభ్యుదయానికి ఎటువంటి నిర్మాణాత్మక రచనలు సాగిస్తే బాగుంటుందో తీవ్రంగా ఆలోచించాలని, ప్రతి దేశంలో విప్లవాలతోపాటు నిర్మాణాత్మక చైతన్యం ఉత్పన్నమైన రచయితలే కలిగించారని నుడివారు.

ఈ సభలకు కొందరు ప్రముఖ రచయితలు కృష్ణ రాజసాగర్ డాంకేంప్‌నుంచివచ్చారు. ముఖ్యంగా డా. బబానీ బట్టాచార్య (బెంగాలీ) శ్రీ వలియప్ప (తమిళం) రజనీ కాంతరావు (తెలుగు) డా. మూస్వే (సాహిత్య ఎకాడమీ సహాయ కార్యదర్శి) స్థానికంగా ఉంటున్న ప్రఖ్యాత కన్నడ ఆంగ్ల రచయిత ఆర్. కె. నారాయణ్ ఈ సమావేశాలలో పాల్గొన్నారు. పరస్పర సుహృద్భావంతో, రచయితలతో మహా సభలు ముగిసాయి.

క్రీడాలోకం :

జకర్తాలో ఆసియా క్రీడల ప్రారంభోత్సవం

17 దేశాల పోటీ

జకార్తా, ఆగస్టు 24—అసలు పోటీల పర్యవసానం యింకా అస్థిరంగా ఉండగా ఇండొనేసియా అధ్యక్షుడు సుకర్నో నేడిక్కడ సినయన్ స్టేడియంలో 4 వ ఆసియా క్రీడల ప్రారంభోత్సవాన్ని వైభవంగా జరిపారు.

17 దేశాల క్రీడాకారులు అధికారులు 1900 మంది కవాతులో పాల్గొన్న యీ ఉత్సవంలో ఇజ్రేల్ తైవాన్ బృందాలు హాజరుకాలేదు.

తైవాన్ పాల్గొనటానికి ఇండొనేసియా ప్రభుత్వం సమ్మతించలేదు గాని ఇజ్రేల్ పోటీ సమస్య యింకా తేలకుండా ఉంది.

దాదాపు లక్షమంది యీ క్రీడల ప్రారంభోత్సవాన్ని ఒలింపిక్ ఆటల పద్ధతిలో తిలకించారు. ఇండొనేసియా బృందానికి సోనేవెల్లి ఆధ్వర్యం వహించాడు.

ప్రెసిడెంట్ సుకర్నో యీ క్రీడలను ప్రారంభింప జేస్తూ తైవాన్ ఇజ్రేల్ దేశాలను తిరిగి ఆహ్వానించాలని ఆసియా క్రీడల సంఘం చేసిన విజ్ఞాపన గురించి మౌనం వహించారు.

ఈ ఉత్సవాలకు విదేశీ రాయబారులు యీ సంఘ సభ్యుడు కాని చైనా రిపబ్లిక్ ప్రతినిధి హాజరయ్యారు.

ఇండొనేసియా జాతీయగీతం గానం చేసినపుడు అసంఖ్యాక ప్రేక్షకులు లేచి నిలుచున్నారు.

త్రైవాన్‌కు అనుమతిలేదు

కుమింగ్‌టాంగ్ చైనా బృందానికి యీ పోటీలలో పాల్గొనటానికి అనుమతి యివ్వడంలేదని ఇండొనేసియా విదేశాంగ మంత్రి డా. సుబాండ్రియో వెల్లడించారు.

హాకీ బిరుదుకు ఉద్దండ జట్ల పోటీ

జకార్తా, ఆగస్టు 24—ఒలింపిక్ ఛాంపియనులు పాకిస్తాన్ బృందం ఆసియా క్రీడల ఛాంపియనులు భారత బృందం యీసారి ఆసియా క్రీడల హాకీబిరుదును గెలవటానికి కడపటి పోటీలో తప్పక ఎదుర్కోగలవని యిక్కడ అనుకొంటున్నారు.

తలవని తలంపు పరిస్థితులలో తప్ప యీ బృందాలను యితర దేశాలు ఓడించడం సాధ్యపడదని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఈ ఉభయపక్షాలు జకార్తాకు అన్ని దేశాలవారికంటే ముందుగా అరుదెంచి తర్ఫీదు పొందుతున్నాయి.

పాకిస్తాన్ రేపు జపానుతో సులభంగా గెలువవచ్చు. కాని మలయాను రేపు ఎదుర్కొనగల భారత బృందానికి కొంత పోటీ ఉండవచ్చును.

ఇటీవల ఆరు యేండ్లలో భారత పాకిస్తాన్ జట్లు మూడు దఫాలే ఎదుర్కొన్నాయి.

మెల్బోర్నులో 1960 ఒలింపిక్సునందు భారత దేశం గెలిచింది.

1958 ఆసియా క్రీడలలో భారత జట్టు పాకిస్తాన్‌తో సమానం అయినా అది గోలు సంఖ్యను ఎక్కువగా సంపాదించినందున బంగారు పతకం దక్కించుకుంది.

కెంట్‌తో పోటీ డ్రా

కెంట్, ఆగస్టు 24—పాకిస్తాన్ జట్టుకు కెంట్ జట్టుకు యిక్కడ సాగిన 3 రోజుల క్రికెట్ పోటీ డ్రా అయింది.

స్కోర్లు : పాకిస్తాన్ 7 వికెట్లకు 380 డిక్లేర్డు, మళ్లీ 3 వికెట్లకు 239 డిక్లేర్డు. కెంట్: 7 వికెట్లకు 285 డిక్లేరు, 4 వికెట్లకు 143.

చెరుకు ధరల నిర్ణయ విధానం

నీటి సరఫరా ఏర్పాట్లు లోక్‌సభలో వివరణ

ఢిల్లీ, ఆగస్టు 24—చెరుకులో చక్కెర పాలునుబట్టి ధర నిర్ణయించే పరిస్థితి పై రాష్ట్ర ప్రభుత్వాలు, చెరుకు ఉత్పత్తిదార్లు చక్కెర పారిశ్రామికులతో సంప్రదించిన మీదనే కేంద్రం నిర్ణయానికి వచ్చినదని ఉపమంత్రి శ్రీ థామస్ లోక్ సభలో తెలిపారు.

దైనందిన పారిశ్రామిక అవసరాలకు నీటి సరఫరాకై నదీలోయలలో ఎంత నీరు లభ్యమయేదీ పరిశీలన ఏర్పాట్లనుగురించి ప్రభుత్వం పరిశీలిస్తున్నట్లు ఆరోగ్యశాఖ ఉపమంత్రి డా: డి. ఎస్. రాజు తెలిపారు.

దేశంలో పుట్టకురుపు వ్యాధి వైద్య వసతులను విస్తరిస్తున్నట్లు కూడా ఉపమంత్రి ప్రకటించారు.

నాగపూర్ ఆంధ్ర విద్యార్థి సంఘం

కొత్త కార్యవర్గం ఎన్నిక

నాగపూర్, ఆగస్టు 25—నాగపూర్ ఆంధ్ర విద్యార్థి సంఘ కార్యవర్గ ఎన్నికలు నిన్న జరిగాయి మొత్తం 270 మంది ఎన్నికలలో పాల్గొన్నారు. కార్యవర్గమునకు 11 మంది పోటీ చేశారు. ప్రస్తుత కార్యవర్గ సభ్యులైన యం. రామచంద్రాచార్య (అధ్యక్షులు), డి. బి. ఈశ్వర రెడ్డి (ఉపాధ్యక్షులు), కె. రామకృష్ణారెడ్డి (కార్యదర్శి), ఆర్. పురుషోత్తమాచార్యులు (సహాయ కార్యదర్శి) నేడు సమావేశమై క్రొత్తగా ఎన్నికైన క్రింది సభ్యులకు బాధ్యతలు అప్పగించారు. గత సంవత్సరం రు. 500లు వసూలుచేసి వివిధ విద్యార్థి కార్యక్రమములను నిర్వహించారు.

ఎన్నికైన సభ్యులు :—అధ్యక్షులు: కె. లక్ష్మీపతిరావు, యం. ఎ. (ఫైనల్), ఉపాధ్యక్షులు : యం. సత్యనారాయణ, యం. ఏ. (ఫైనల్), కార్యదర్శి: కె. షరీఫ్, యం. ఏ. (ఫైనల్), స. కార్యదర్శి: పి. మురళీ మోహనరావు, బి. ఏ. యస్‌సి. (2 సం), కోశాధికారి: ఆర్. ఆర్. ఆర్. సి. రావు, యం. ఏ. (ఫైనల్).

ఆంధ్ర విద్యార్థి సంఘం 1945 లో నాగపూరులో స్థాపించబడింది. ఈ సంఘానికి నాగపూరు విశ్వవిద్యాలయ పరిపాలనశాఖ అధ్యక్షులు, ప్రొఫెసరు వి. యస్. మూర్తిగారు స్థాపకులుగాను, ప్రధాన సంపాదకులుగాను వ్యవహరిస్తారు. ప్రస్తుతం నాగపూరులో 300 మంది ఆంధ్ర విద్యార్థులు, వైద్య విద్య, ఇంజనీరింగు, ఎం. ఏ. బి. ఏ. లు చదువుచున్నారు. వీరిలో 200 మంది ఎం. ఏ. కొరకు చదివేవారే. ప్రస్తుతం నాగపూరు విశ్వవిద్యాలయంలో ప్రీయూనివర్శిటీ కోర్సులో మాత్రం తెలుగు భాష పాఠ్యభాషగా యున్నది. మిగత డిగ్రీ క్లాసులలో సహితము తెలుగును ఒక సబ్జక్టుగా వుంచాలని యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్‌ను యీ సంఘ కార్యవర్గము కలిసికొని విన్నవించింది.

బలిరెడ్డిపాళెం పంచాయతీ సమితి మార్పు

ఆంధ్ర హైకోర్టులో రిట్ దావా

హైదరాబాదు, ఆగస్టు 24—నెల్లూరు జిల్లా బలిరెడ్డిపాళెం పంచాయతీ సమితి ప్రధాన కార్యాలయం కోటకు మారుస్తూ ప్రభుత్వం గావించిన ఉత్తరువును ఆక్షేపిస్తూ డి. సుబ్బరామిరెడ్డి దాఖలు చేసిన రిట్ దావాను న్యా. జగన్మోహనరెడ్డి హైకోర్టులో బుధవారంనాడు దాఖలు చేసుకున్నారు.

ఈ రిట్ దావా పరిష్కారమయ్యే వరకు పై తీర్మానాన్ని అనుసరించి పంచాయతీ సమితిని కోటకు మార్చే చర్యలను ఏమీ తీసుకోరాదని కూడా న్యాయమూర్తి ఉత్తరువు చేశారు.

పంచాయతీ సమితి చట్టం సెక్షన్ 6 ను యీ తీర్మానం తృప్తిపరచలేదని, అందుచేత సమితి ప్రధాన స్థలాన్ని మార్చునుద్దేశించి చేసిన తీర్మానం చెల్లనేరదని పిటిషనర్ సూచించాడు. అదీగాక యీ ప్రధాన కార్యాలయం మార్చుటానికి తగిన కారణాలను కూడా ప్రభుత్వం తెలియజేయలేదు.

శ్రీ టి. వేణుగోపాలరెడ్డి, శ్రీ టి. శ్రీనివాస రెడ్డి పిటిషనర్ల తరపున హాజరైనారు.

తపాలాశాఖ 'లేట్‌ఫీ' పునర్వ్యవస్థీకరణ

నెల్లూరు, ఆగస్టు 24—దేశం మొత్తానికి తపాలా శాఖకు సంబంధించిన 'లేట్‌ఫీ' (ఆలస్యంగా జాబులు పంపుతున్నందుకు చెల్లింపు అదనపు సుంకం) పునర్వ్యవస్థీకరించనున్నామనీ జాబులను తపాలాపెట్టెలో సకాలంలో పడవేయడానికే ఈ చర్యలు తీసుకోవడం జరుగుతుందనీ కార్యాలయాలు పనిచేస్తున్న కాలం మినహాయించి ఆలస్యంగా తపాలాపెట్టెలోవేసే లేఖలన్నింటిపైనా కొంత అదనంగా సుంకం వసూలు చేస్తారనీ తపాలాశాఖ డైరక్టర్ శ్రీ రహిముద్దీన్ అన్నారు.

ఈ 'లేట్‌ఫీ' కాలపరిమితి ఇప్పటికన్నా మరి కొంత హెచ్చుగా పెంచనున్నారు.

నెల్లూరులోని దుర్గామిట్టలో మరొక డెలివరీ పోస్టాఫీసును ఏర్పాటు చేయతలపెట్టామనీ, కావలిలోని పోస్టాఫీసును రాబోవు జనవరి మాసంనుంచీ హెడ్ పోస్టాఫీసుగా అభివృద్ధి చేయనున్నామనీ, నెల్లూరు జిల్లాలో నూతన పోస్టాఫీసులు ఏర్పాటు చేసే కార్యక్రమం అంచెల వారీగా జరుగుతుందనీ శ్రీ అహ్మద్ అన్నారు.

నెల్లూరులోని పోస్టాఫీసులో టెలిగ్రాం మనియార్డర్లను తీసుకునే కాలపరిమితి ఉదయం 10 నుంచి కాక ఉదయం 7 నుంచీ తీసుకునేలాగు ఏర్పాట్లు జరిగాయని కూడా వీరన్నారు.

పాకిస్తాన్‌లో ఖాక్‌సార్ ఉద్యమ సభ బహిష్కరణ

రావల్పిండి, ఆగస్టు 24— సాల్వార్స్ (ప్రాంతీయ సైన్యాధిపతుల) పాకిస్తాన్ సభ మూడు రోజులు సమావేశాన్ని జిల్లా న్యాయమూర్తి బహిష్కరించారు. ఈ సభ ఈ ఖాక్‌సార్ ఉద్యమానికి చెందినది. శాంతి భద్రతల దృష్ట్యా, ప్రాణనష్టం కలగ కుండాను చూసే ఉద్దేశంతో ఈ సభను బహిష్కరించినట్లు న్యాయమూర్తి చెప్పారు.



ఆంధ్రప్రభ కళా సాహిత్య విజ్ఞాన వేదిక

మహితయోగి, మహాకవి శంకరుల "సౌందర్యలహరి"

ఏమి ఉజ్జ్వల భావన!
ఎంత కమ్మని పేరు!
సౌందర్య మాత్రమే కాదు
సౌందర్య ప్రవాహము!
ఏమి సౌందర్యము?

ఎవరి సౌందర్యము?- అని ప్రశ్నలు. ఉపపద రహితమైన సామాన్య శబ్దము ప్రయోగించి విశేష స్ఫూర్తిని కలిగించుట ఇందలి చమత్కారము.

సృష్టిలో మనము చూచు అన్ని తళుకులకు, వెలుగులకు మూలమైనది ఒకేఒక్క మహా సౌందర్య ప్రవాహము. దానినుండి చిందిన బిందువులు కావా ఈ ఉషస్సులు, మబ్బులు, మెరపులు, ఇంద్రధనుస్సులు, పువ్వులు, నవ్వులు!

ఆ మహాసౌందర్యమునకే వేరొకపేరు జగదీశ్వరి. ఆ దివ్యసౌందర్యము చూచుటకు అప్సరసలే మనసులో శివ సాయుజ్యము నందుదు రట. ఆ సౌందర్యమునే మనసునిండ భావించి అఖండ ప్రతిభతో అమృతవాహినిగా ఆచార్య శంకరులు నూరు పద్యములు చెప్పి దానికి 'సౌందర్యలహరి' అని పేరుపెట్టిరి.

శ్రీ శంకరులపేరుతోనున్న 'శివానందలహరి' మున్నగుస్తోత్రరచనములలో కెల్లయెత్తు. ఈసౌందర్య లహరి వేరొకయెత్తు. ఇందలి యోగతంత్ర పరిజ్ఞానము, భక్తి తన్మయత, విలక్షణపదగుంఫనము, ఉదాత్తభావసంపత్తి, నిరుపమానములై శంకర నామప్రసిద్ధములగు రచనము లన్నియు ఒక చేతి నుండియే రాలేదేమోయనిపించును.

శ్రీసౌందర్యము వేదాంతులకు ఎదురు చుక్క—అదియే యోగీశ్వరుల ధ్యానధారలోని చిత్కళ. కవులకు ఏకైకోపాస్యమగు ఆనంద జ్యోతి.

'శ్రుతీనామపి మధురం' అని వీరి ఉపనిషత్తు. ఆమె సౌందర్యార్చనములోనే ఈ ఉభయులకును అమృత వర్షిణియగు దివ్యకళానుభూతి చేతిలోని ఉసిరిక.

మహితయోగియు, మహాకవియునగు ఈ శంకరులు ఈ రెండుతత్త్వములను చక్కగా సమన్వయించి ఈ యద్భుతరచనమును సాగించిరి.

సౌందర్యలహరీరచనమును స్థూలముగా నిట్లు మూడు విభాగములు చేయవచ్చును. 1. తంత్ర సౌందర్యము. 2. భక్తిసౌందర్యము 3. భగవతీ సౌందర్యము.

తంత్రసౌందర్యము:—శక్త్యుపాసనము రెండు విధములని అభిజ్ఞు లందురు. 1. సమయాచారము. 2. కౌలాచారము.

సమయాచారము:— సాత్త్వికము, వైదికము, ఆభ్యంతరపూజానిరతము. కౌలము:— తామసికము, అవైదికము, బాహ్యపూజా ప్రవణము.

శ్రీశంకరు లీ రచనమునందు బహుళముగా ప్రతిపాదించినదియు, ప్రపంచించినదియు సమయకళ.

మూలాధార, స్వాధిష్ఠాన, మణిపూరక, అనాహత, విశుద్ధ, ఆజ్ఞాచక్రములను కడచి కుండలినీ రూపచిత్కళ సహస్రారమునందలి సదాశివతత్త్వముతో ఐక్యమునందగా ఉపాసకుడు పరమానంద లహరిలో ఓలలాడుట ఇందలి పరమార్థము.

ఈ యర్థమునే విజ్ఞు లిట్లు సంగ్రహించిరి:

దేహే దేహే సేయం
కుండలినీ నామ జగదంబా!
సా స్వపితి సంసృతిమతాం
యుంజానానాం ప్రబుద్ధా స్యాత్.
(ఉమాసహస్రము)

ఈ చిత్కళనే కవులు వాగేశ్వరిగా భావించి రిట్లని:

శ్వేతాం సరస్వతీం మూర్ధ్ని
చంద్రమండలమధ్యగాం!
అక్షరాభరణాం ధ్యాయేత్
పరా మమృతవర్షిణీమ్.
(క్షేమేంద్రకవి కంఠాభరణము)

శంకరులు సౌందర్యలహరీ ప్రారంభమున ఈ యోగరహస్యమును ఆరోహణక్రమములో నిట్లు వివరించిరి.

'అమ్మా, నీవు మూలాధారమునందలి భూతత్త్వమును, మణిపూరమందలి జలతత్త్వమును, స్వాధిష్ఠానమునందలి అగ్నితత్త్వమును, అనాహతమునందలివాయుతత్త్వమును, విశుద్ధియందలి ఆకాశతత్త్వమును, ఆజ్ఞయందలి మనస్తత్త్వమును ఇట్లు సకల సుషుమ్నామార్గమును భేదించుకొనిపోయి సహస్రారమునందలి రహస్యమైన సదాశివతత్త్వముతో కలసి విహరించుచున్నావు.' (శ్లో. 9.)

ఈ కుండలిని తిరిగి ఆధారముచేరుటను అవరోహణక్రమమున నిట్లు చెప్పిరి.

'నీ పాదద్వయమునుండి స్రవించిన అమృతధారలతో ఉపాసకుని 72 వేల నాడీమండలమును

రచన: శ్రీ ఇంద్రగంటి హనుమచ్ఛాస్త్రి

తడిపి తిరిగి స్వాస్థ్యస్థిత చంద్రమండలము నుండి ఆధారమునకు చేరి సర్పరూపమున చుట్ట చుట్టుకొని నిద్రింతువు.' (శ్లో. 10)

పిమ్మట 44 కోణములుగల శ్రీచక్రస్వరూపమును 'చతుర్భిః శ్రీకంఠైః' అను శ్లోకముచే అభివర్ణించిరి.

సమయమత నిరూపణమునకు ముందుగా పూర్వోత్తర కౌల స్వరూపమును 'శరీరం త్వం శంభోః' 'మనస్త్వం వ్యోమ త్వం' అను రెండు శ్లోకములచే సూచించి, 'తవాజ్ఞాచక్రస్థం' అను శ్లోకము మొదలుకొని 'తవాధారే మూలే' అను శ్లోకము వరకును సమయమతమును చక్కగా నిరూపించిరి.

భక్తి సౌందర్యము

1. మహిమ:—

ఇట్లు సంక్షేపముగా శక్తితంత్ర రహస్యముల పేర్కొని నడుమనడుమ భక్తిపొంగులువారగా భగవతీమహిమను వర్ణించిరి. లోకాతీతమగు పరమేశ్వరీమహిమానువర్ణనముతోనే ఈగ్రంథమిట్లు ప్రారంభమగును:

'శివః శక్త్యా యుక్తో యదిభవతిశక్తః ప్రభవితుం నచే దేవం దేవో న ఖలు కుశలః స్పందితు మపి అత స్త్వా మారాధ్యాం హరిహరవిరించాదిభి రపి ప్రణంతుం స్తోతుం వా కథ మకృతపుణ్యః ప్రభవతి'' (శ్లో —1)

'శివుడు శక్తితో కూడినపుడే జగన్నిర్మాణము జరుపగలడు. లేనిచో కదలనైన కదలనేరడు. అమ్మా, హరిహరబ్రహ్మాలకుగూడ ఆరాధ్య వైనట్టి నిన్నునుతించుటకును, మ్రొక్కుటకును పుణ్యహీనుడు ఎట్లర్హుడగును.' అంతేకాదు—

'బ్రహ్మ నీపాదపద్మరేణువును సంపాదించి లోకములను సృష్టింపగలుగుచున్నాడు. విష్ణువు ఆ రేణువును వేయితలలతో ధరించుచున్నాడు. మహేశ్వరుడు దానిని తనవిభూతిలో మెదిపి పూసికొనుచున్నాడు.' (శ్లో—2)

ఆ రేణుశక్తి అంతటితో నాగలేదు.

'అది అజ్ఞానుల హృదయాంధకారమునకు సూర్యద్వీపనగరము. మూఢులకు జ్ఞానము మకరందవాహిని. దరిద్రులకు చింతామణిమాల. సంసార సముద్రమగ్నులకు ఆదివరాహపు కోర.'— (శ్లో—3)

'తక్కిన దేవతలందరు చేతులతోవర, అభయముల నిత్తురు. భగవతి మాత్రము అట్టి అభినయము చేయకతన చరణకమలములచేతనే అభయమును అధికఫలములను ఇచ్చివేయగలదు, (శ్లో 4).

'హరిమోహినీ రూపమెత్తి శివునంతవానిని కలవరపరచెను. అనంగుడు పూలవింటితో లోకమునే ఏలుచున్నాడు. వీనికీలకమెచట నున్నది? అమ్మ అపాంగపు చలువలో నున్నది.' (శ్లో. 5).

ఆ కటాక్షములోని ఇంకొక చమత్కార మిది

'వాడు వట్టి ముసలి., దరిద్రపు కన్నులు, ఒక్క చక్కనిమాట అనలేనికుంత. అయిననేమి? అమ్మ కటాక్షమువానిపై సోకినది. ఇకచెప్పవలసిదేమి? వెరి కొప్పులు వీడగా, పైటలుజారగా, పట్టుచీరలముడులు సడలగా, సుందరీ రత్నములు వానివెంటనంటుదురట.' (శ్లో. 13) ఏమి శంకరు ఉక్తిచాతురిమ!

'అమృతము నాస్వాదించిన అమరులు సైతము కొంతకాలమునకు మృతిఁగొందక తప్పదు. గరళము మ్రింగిన శంకరుడు కలకాలము నిలిచి ఉన్నాడనగా తల్లీ, అది నీ ఐదవతనపు మహత్త్వముగాక ఇంకేమి?' (శ్లో. 28) అని శంకరి తాటంక మహిమను శంకరులు ప్రత్యేకముగా ఉగ్గడించిరి.

పదవాక్య శాస్త్రముల నెంత పుక్కిటబట్టినను రసశాస్త్రము నెంత యాచమించినను కవిత ఎక్కడనుండి వచ్చును. దానికి జగదంబికా చరణ సంస్పర్శనమే దివ్యౌషధము. అది అబ్బెనా—

'మధుక్షీరద్రాక్షామధురిమ ధురీణము లైన ఫణితులు' సన్నిహితములగునట!

అట్టి దివ్యానుభవము నందిన ధన్యులు గనుకనే శ్రీ శంకరు లిట్లు చెప్పగలిగిరి—

'అమ్మా, నీహృదయము సారస్వత క్షీరసముద్రమై స్తన్యరూపమున జాలువారగా దాని నాస్వదించి ద్రవిడశిశువు (ఆదిశంకరులు) కవీంద్రులలో కమనీయకవి యయ్యెను.' (శ్లో. 75.)

ఈ ప్రౌఢోక్తి ఎవరినోకాదు, వ్యంగ్యముగా సౌందర్యలహరీ కవీంద్రునే స్పృశించుచున్నది.

భగవతీపాదసంసేవనము లౌకికములగు అద్భుతసిద్ధుల ననేకము కలిగించును. సందేహములేదు. కాని చిత్కళను దర్శించి పరమానందము నందుటయే పరమార్థమని మన కిట్లు బోధింతురు.

'మెరపు తీగవలె సొగసైనది. సూర్య చంద్రాగ్ని తేజోమయ, షట్కములో పరినిష్ణాత అయిన దివ్యకళను విశుద్ధచిత్తముతో దర్శించిన మహాత్ములు పరమానందవాహినిలో ఓలలాడుదురు.' (శ్లో. 21.)

2. ప్రపత్తి:—

జ్ఞానులు, యోగులు వారివారి మార్గములలో ముక్తులు కావచ్చును. కాని గహనమైన ఆ మార్గములు త్రొక్కలేనివారికి అదంపలము లైన భక్తి ప్రపత్తులే శరణ్యము. ఆ మార్గమున శంకరుల ఆర్ద్ర హృదయమును చూడుడు:

'దృశా ద్రాఘీయస్యా దరదళితనీలోత్పలరుచా దవీయాంసం దీనం స్నపయ కృపయా మామపి శివే! అనేనాయం ధన్యో భవతి నచతే హాని రియతా వనే వా హర్మ్యే వా సమకర నిపాతో హిమకరః

'అరవిరిసిన నల్లగలువ సొగసు పుక్కిలించు నీ దీర్ఘదృష్టిని దయతో ఒక్కసారి దూరమున పడియున్న ఈ దీనునిపై ప్రసరింపజేయుము తల్లీ! దానితో వీడు ధన్యుడగును. ఇంతమాత్రమున నీకు నష్టము లేదు. అడవిలోను, హర్మ్యమునందును వెన్నెల సమముగానే ప్రసరించును గదా!' (శ్లో. 7.)

'ఒకడు భవానీ, నీ వీ దాసునిపై నీకరుణా దృష్టిని ప్రసాదింపుము' అని చెప్పదలచి 'భవానీ నీవు' అని సగము చెప్పినంతనే మెచ్చి ఆ భక్తునకు నీసాయుజ్యపదవి నీయగలవు' అని స్థూలముగా భగవతీ దయను వర్ణించి సూక్ష్మముగు విశేషార్థమును శ్రీ శంకరు లిట నిక్షేపించిరి. (శ్లో. 22.)

పసివాని తొక్కుపలుకుల యర్థము కన్నతల్లికే తెలియును: మూఢభక్తుని మాటనుండి ముఖ్యార్థము తీయుట జగన్మాతకే తెలియును.

భవానీ, నీవు— అనుమాటలకు సరియైన సంస్కృతము 'భవానీ, త్వం'—ఈ భవానీ శబ్దము క్రియ. త్వం= నీవు. భవానీ=అగుదునుగాక! (నీవే నేను కావలెను). ఈ మహావాక్యార్థమునే అంబ గ్రహించి సాయుజ్య మిచ్చును.

ఆత్మార్పణబుద్ధితో భక్తుడు చేయు సర్వక్రియా కలాపమును జగదంబికా పూజనమే అని శంకరుల భక్తి సత్క్రతి.

'అమ్మా, నావదరులే నీజపము, చేయు పనులన్నియు ముద్రలు నడచుట ప్రదక్షిణము, భోజనము ఆహుతి, నేలపై ఒరగుట నమస్కారము. ఇంద్రియసుఖములు మున్నగు సర్వచేష్టలును నీపూజకు పర్యాయములేయగుగాక. (శ్లో. 27.)

3. పరమేశ్వరీ సౌందర్యము :—

జగదీశ్వరీ కిరీటాది పాదపర్యంతము శ్రీశంకరులు చేసిన వర్ణనములో లోకోత్తరము. అతికాళిదాసము దేవీసౌందర్యలహరితోబాటు ఈయన కవితాసౌందర్యవాహినియును పరుగులెత్తినది. తక్కిన యన్నియంశములను 50 పద్యములలో సంగ్రహించి ఒక్క సౌందర్య వర్ణనమునకు ఈయన 50 శ్లోకములు ప్రత్యేకించెను. ఇందలి భావనాసంపత్తి అనన్యాదృశమని అందు ఏశ్లోకము జదివినను స్ఫురించును. అన్నియు నిట ప్రదర్శింపదలచుట అత్యాశ కనుక మనసును పట్టి పీడని కొన్నింటి నిట స్మరింతును. ఈ చిత్రణములో ముఖ, నేత్ర వక్షోజ, పాదపద్మ వర్ణనము ముఖ్యముగా శంకరులు ఉజ్జ్వలభావనకు నిదర్శనమైనది. ఇంత స్వచ్ఛముగ, ఆత్మీయముగా జగదంబికా సౌందర్యము ముద్రింపగల్గుటకు కారణము ముఖాముఖిని భగవతీ సాక్షాత్కారము నందుట కాక వ రి యింకేమగును!

తనోతు క్షేమం న స్తవ వదన సౌందర్యలహరీ
పరీవాహ స్రోతః సరణి రివ సీమంతసరణిః
వహన్తీ సిందూరం ప్రబలకబరీభారతిమిరద్విషాం
బృందై ర్బందీకృతమివ నవీనార్కకిరణమ్.' (శ్లో. 44)

'తల్లీ, నీముఖసౌందర్య ప్రవాహమునకు తలపై తీసిన పాపట ఒక పిల్లకాలువవలె నున్నది. అందుంచిన సిందూరరేఖ, నీకేశపాశ మనెడి చీకటిమూకలు శత్రువైన సూర్యకిరణమును పట్టి తెచ్చి బందిగా చేసినట్లున్నది.'

శంకరు లొకసారి కన్నుమూసికొని ధ్యానింపగా జగదీశ్వరీవదనసౌందర్యలహరి పొంగి పావటగా కాల్వకట్టుట సాక్షాత్కరించినది. ఆ సన్నివేశమే ఆయన గ్రంథమునకు పేరై నిలిచిన.

కాళిదాసు కుమారసంభవమున పార్వతీకేశభోగము చమరీవాలముకన్న మిన్న యనియే వర్ణించెను. కానియందలి పాపటదారను, అందలి సిందూరరేఖను ఇంతరమ్యముగా నూహింప లేదు.

భగవతీకేశవర్ణనములో శంకరులు చెప్పిన మరియొక చమత్కారమిది.

'స్త్రీలు పరిమళమునకై తలలోపూలు ధరింతురు కాని దేవికేశ సుగంధము నందుటకై నందన పారిజాతములే వచ్చి ఆమెతలపై వసించునట!' (శ్లో—43)

'లావణ్య విమలమైన భగవతీలలాటమును కొనలు క్రిందికి తిరిగిన రెండవనెలవంకవలె నున్నది. తలపై నున్న నెలవంకను దీనితో సరిగా త్రిప్పిన ముఖముపై నొకనిండుజాబిల్లి వెలుగు'నట. (శ్లో. 46)

'కపులమధుర కవితాస్వాదనివిష్టమైన చెవుల జంటను నరసాస్వాద నిష్ణమైన తుమ్మెదకాదములవంటి యీశ్వరీనేత్రద్వయము విడువదు. దానినిచూచి, తన భాగ్యములేకుగదాయని నొసటి కంటికి కన్నెఱ్ఱ'! ఏమి సొగసైన ఉత్ప్రేక్ష—

కన్నులు ఆ కర్ణాంతవిశాలము లనుటకును, చెవులు తొమ్మిదంకెను పోలిన వనుటకును ఎంత చక్కని కల్పన!

శబ్దశక్తివలన—భగవతి, దృష్టియే విశాల, కల్యాణి, అయోధ్య, ధార, మధుర, భోగవతి, అవంతి అన్నియు తానేయౌ సర్వనగర విజయవతి అగుట ఎంత చిత్రము! పరమేశ్వరికి విశాలాది అష్టదృష్టులు కల వను ఆగమరహస్యమును శంకరు లిట్లు చమత్కరించిరి.

అంబదృష్టి సర్వరసభరిత మని సాధించిన ఈ ఉక్తిచాతుర్యము గమనింపదగినది.

'ఆమె చూపుశివునియెడల శృంగారార్ద్రము. పరపురుషులయెడల బీభత్సము. గంగయెడల రౌద్రము. శివచరిత్రము నెడల అద్భుతము. శంకరాభరణములయెడల భయానకము. పద్మసౌందర్యమునెడల వీరము. సఖులయెడల హాస్యము. భక్తులయెడల కరుణము.' (శ్లో. 1)

[మిగతా 7 వ పేజీలో]



చంద్రగిరి రాజమహల్ —ఫొటో: ఎ రామకృష్ణరావు

ఏదో ఒకటి!

'జంగమయ్యా సింగారం గంగమ్మా కంగారు'

కవులు వర్ణించినట్లే గాయకులు పాడుతారు. కనక కవులూ, గాయకులూ ఒక కోవకే చెందుతారంటే తప్పులేదు.

పురికశాసం, బూదిగంధం, పురియకంఠం, పునుకపెల్లు, చిలువరాసొమ్ములు, చికిలి ముమ్మొనవాలు, అలపోతు టెక్కెం, వెట్టకన్ను—యివి శివుని సింగారం. లేదా ఆస్తి. కాదా, ఐశ్వర్యం. ఇంతకి అప్ప విశేషించి చెప్పవలసేది లేదు. ఇల్లు కొండమీద. దాని బండారం కూడా బయలుపెట్టాలి మరి. పేరో, ఏది ఎలావున్నా 'స్థాణువు'—రాయి అనే అర్థం ఆ పేరువల్లనే వచ్చింది.

''ఏమి టలా స్థాణువులా కూర్చున్నావు. మాటాపలుకూ లేకుండా—' అని అంటాము. అంటే శివుడులాగా కూర్చున్నా డని కాదు. రాతి బొమ్మలాగా కూర్చున్నావనే ఇట్టే తెలిసిపోతుంది. యిలాంటి మహనీయుడికి

ఇద్దరు పెళ్ళాలు—
యిది మరీ చోద్యం....

''సిరిగలవానికి చెల్లును
తరుణుల పదియారువేల తగ పెండ్లాడన్
తిరిపెమున కిద్దరాండ్రా ?
పరమేశా! గంగ విడువు, పార్వతి చాలున్''

అనే యీ చాటువు కవిసార్వభౌముడు శ్రీనాథుడిదిగా చరిత్రప్రసిద్ధిని పొందింది. ఆ యిద్దరు భార్యలూ సమానస్థితిలో లేరు. ఒకతె మగనిమేన సామేను గొప్పదికాగా, వేరొకతె నెత్తెక్కి కూర్చున్నది. అదే గంగమ్మ. అవేవో వూరు వెళ్ళితే శ్రీనాథుడికి దాహంవేసి ఆ వూళ్లో వాళ్ళని యిన్ని మంచినీళ్ళు యివ్వండని అడిగాడట. వాళ్ళు వూరివెలుపలవున్న నూతిని చూపించి ఒక చేదయిచ్చి నీళ్ళు తోడుకో మన్నారు. యీ నీటిమోర్దడి తెలుగుదేశంలో అక్కడక్కడ వొక్కొక్క ప్రాంతంలో ఆనాటినుంచీ వుండన్న మాట. పంచవర్షప్రణాళికలు రెండు వేంచేసినా యిప్పటికీ ఆవెర్తి ఒక్కొక్క ప్రాంతంలో అలాగే యిల్లరికంవచ్చిన అల్లుడులాగా తిష్టవేసుకుని కూర్చుండంటే అనాటిమాట వేరే చెప్పాలా? ఆ పరిస్థితి గమనించి శ్రీనాథుడు పై పద్యం చెప్పాడనీ, తరువాత ఆ నూతిలో నీళ్ళు మీదికి పొంగాయనీ ఒక జనశ్రుతి. యీ గంగమ్మ శివుని కామ్మ ఎలా అయిందనేదానికి భగీరథ ప్రయత్నమే కారణం అయిందని, పురాణాలు ఘోషిస్తున్నాయి. పురాణవచనాన్ని తు. చ. తప్పకుండా సర్వేసర్వత్ర అంగీకరిస్తూ వచ్చారు. యిది యిలా వుండగా, యీ మధ్య ఒక చిన్న తెలుగుకావ్యం చదవటం తటస్థించింది. దానిపేరు—

'శివలీలా విలాసం.'

కవి అభినవ కవిసార్వభౌమ కూచిమంచి తిమ్మకవి. రసికజనమనోభిరామంతో ప్రసిద్ధుడైన మహాకవి. శ్రీనాథుని తరువాత అన్ని గ్రంథాలు వ్రాసిన కవి యీయనొక్కడే. అన్నిగ్రంథాలూ సమానహోరణితోనే వున్నాయి. ఆయన గ్రంథాలన్నింటా నాకు విద్యార్థ్యవస్థనుంచీ బాగా నచ్చినది 'రసికజన మనోభిరామం' — యిప్పుడు చదివిన 'శివలీలా విలాసం' మూర్తికి చిన్నదైనా పరువానికి బరువైనదే అని అనిపించింది.

తిమ్మకవి కరణీకంచేస్తూ కాలం వెళ్ళించేవాడట. కరిణీకం లెక్కల్లో మునిగితేలుతూ యీలాటి పుత్తమ్మశ్రేణికి చెందిన గ్రంథాలు ఎలా వ్రాయగలిగాడా అని మనకు సందేహం పుట్టుతుంది. అంటే ఆ గ్రంథాలు ఆయనే వ్రాశాడా? అని కాదు. తీరుబాటు ఎప్పుడు దొరుకుతుంది అని సందేహం. ఏమయితేనేం. చాలా గ్రంథాలు వ్రాశాడు. చరితార్థు డయ్యాడు.

యీ శివలీలావిలాస కావ్యాన్ని ముప్పైవక్క దినాలలో చెప్పాననని యిలా అన్నాడు చివర—

''ఏను జీ కృతి మున్నదియొక
దినమునకుం జెప్పినాడ దేవునియానన్.''—

ఆయనకి పీఠాపుర కుక్కుటేశ్వరస్వామి దయాబలం ఉంది. కనక పూనితే చాలు పద్యాలు వస్తాయి. వ్యవహారాలు పరిష్కరించుకుంటూ, లెక్కలు వ్రాసుకుంటూ యింటికి వచ్చాక ఏ రాత్రో కూచుని పదిపద్యాలు చెప్తూవుంటే యే శిష్యుడో వ్రాస్తూ వుండవచ్చు. అలా అయిలాకాపాయిలాగా దీన్ని ఎక్కాలు అప్పగించినట్లు చెప్పేవుంటాడు. కాని ఎక్కడా ఆ 'స్వాధీమత్వానికి' వెళ్లి కనుపించదు.

యీ చిన్న కావ్యంలోవున్న గద్య, పద్యాలు మొత్తం మూడువందల అరవైమూడు. ప్రథమాశ్వాసంలో గంగమ్మ, శివుడు ఒకరి నొకరు చూసుకోడం, మాటాడుకోడం, శివుడు తన కోర్కె వెల్లడించడం అయిపోయింది.

రెండవ ఆశ్వాసంలో యిద్దరి విరహబాధ, గంగమ్మ పూదోటకి పోయి జంగమరాయడుగా వచ్చివెళ్ళిన శివునికోసం ఆరాటపడటం, తండ్రీ, కూతురూ మాటాడుకోడం, గంగ ప్రార్థన, శివుడు దేవతానీకంతో ప్రత్యక్షమవడం, యిద్దరికీ పెండ్లి, తరువాత శివుడు గంగను తోడ్కుని కైలాసానికి వెళ్ళడం, అంతకుముందే నారదుడు గంగావివాహం కథ పార్వతికి చెప్పివెళ్ళడం, పార్వతి కోపం, తలుపు గడియపెట్టివుండగా శివుడు తీయమనడం, పార్వతి తీయకపోవడం, చివరికి గంగచేత శివుడు పార్వతికిమ్రొక్కించటం,

శ్రీ యామిజాల పద్మనాభస్వామి

గంగకి తల, పార్వతికి సామేను యిచ్చి మన్నించటం చెప్పాడు. యీ మధ్యలో గంగా పార్వతులు మాటా మాటా అనుకుంటారు. అదే గంగా గౌరీ సంవాదముగా స్త్రీలపాటలలో ఒకటిగా వ్యాప్తిలో వుంది.

జానపదగేయంగా వున్న యీ ప్రసిద్ధకథను తీసుకుని తిమ్మకవి సార్వభౌముడు యీ చిన్ని కావ్యాన్ని తీర్చిదిద్ది వుంటాడు. దీనికి పౌరాణిక ప్రశస్తి కలిగించాలని కాబోలు.

ఒకనాడు హస్తినాపురంలో అర్జునుడు భీష్ముల్ని చూసి, మ్రొక్కి—

'శివుడు గంగనేల శిరమున నిడుకొనె
గంగ విష్ణుపాదకమలమున జ
నించుటెట్లు తాత! నిక్కంబుగా నిది
తేటపడగ నాకు తెలుపవలయు'—

అని అడిగి —

ఆ మహానది జాలరికన్నె అని అందరూ అంటారు, ఆ నదిమతల్లికి నువ్వు కూరిమి కొడుకువి కదా! దీని రహస్యం నాకు చెప్పుమా — అని అంటాడు. కాగా, భీష్ముడు తనకి నారదుడు చెప్పినది జ్ఞాపకంతెచ్చుకుని చెప్తున్నాను విను అని యీ కథ చెప్తాడు — అని యీ కావ్యం సాగించాడు.

బ్రహ్మ మొట్టమొదట నీటిని సృష్టించి దానిలో వీర్యముంచగా అది సువర్ణాండమయింది ఆ అండంవల్ల విరించి చరాచరాత్మకమైన సకల ప్రపంచం సృజించి వృద్ధిపొందిస్తూన్నాడు.

అలావుండగా మూషకాసురు డనే ఒకరాక్షసుడు ఆ అండానికి ఒక రంధ్రం పొడిచాడు. లోపలవున్న మహోదకం అంతా ఆ రంధ్రంనుంచి వరదగా ప్రవహించసాగింది. క్రమంగా నీరు మున్నీరులాగా పొంగి లోకాలకు ఉపద్రవం కలిగించగా, శివుడు దానిని తన జటాజూటంలో ధరించాడు. అప్పటికీ నీరు ఉండలేక, శివజటాజూటం లోంచి పొంగిపొరలి మహానదియై క్రిందికి దిగి, లోకాలను ముంచివేస్తూంది. అప్పుడు విష్ణువు మూషకాసురుణ్ని చంపి సువర్ణాండం రంధ్రాన్ని తన కాలి బొటనవ్రేలితో అడ్డుకున్నాడు. అది విష్ణుపాదోద్భవమ్మాజంతో ముల్లోకాలకూ ప్రవహించి గంగాభవాని అనే పేరుతో పవిత్రురాలైంది. తరువాత తన కెవరూ ఎక్కడా ఎదురులేరని గర్వాతిరేకంతో అన్నాది— అప్పుడు శివుడు కోపించి,

ఆడువానవు, యిలా గర్వించి మాటాడటం తగునా ? దీనికి నీకు శాస్తిచేస్తున్నాను చూడు. అని—

భూలోకంలో జాలరివానికులంలో జనించి వుందువుగాక! అని కఠోరంగా తిట్టాడు. ఆ తిట్టుతో గంగ గడగడ వడకి శివుణ్ని బతిమాలుకుని నిన్ను వదిలిపోలేను. తప్పుచేశాను. నన్ను రక్షించు దేవా! అని వేడుకున్నది. శివుడు దయాసముద్రుడు కనుక, వెంటనే శాంతించి

కొన్నాళ్ళు జాలరివాడింట కూతురుగా ఉండు. తరువాత నేను వచ్చి నిన్ను పెండ్లాడి నాదగ్గరకు తెచ్చుకుంటాను. అని అన్నాడు.

వెంటనే గంగ దాశకన్యాస్వరూపం ధరించి భూలోకానికి వచ్చి సముద్రతీరాన మహేశ్వరుణ్ని గురించి తపస్సుచేయ నారంభించింది.

ఏలూరుగా వున్న జాలర్లలో శంఖదేవుడు కాస్త మోతుబరి. వానిభార్య చక్రవేవి. శంఖదేవుడు ఒకనాడు సముద్రంలో చేపలవేటకి వచ్చి ఒడ్డునవున్న యీ దాశకన్యను చూసి

తల్లీ! ఎవరి పిల్లవు నువ్వు? ఏ కులం? ఎందుకు తపస్సు చేస్తున్నావు? అని అడిగాడు.

'నేను గంగను. ఒక కారణంవల్ల శివుడు జాలరికన్నెగా ఉండుఅని నన్ను శపించాడు. నా తల్లీ తండ్రీ నువ్వే. నా కెవరూ లేరు.' అని గంగ అన్నది.

తరువాత శంఖదేవయ్య ఆమెను తోడ్కొని

(మిగతా 7 వ పేజీలో)

వృత్తి నాటక సమాజాలు!

ప్రతిరోజూ నాటకం

"లండనుమహానగరంలో 44 నాటకమందిరాలున్నాయి. ఒక్క ఆదివారంతప్ప ప్రతిరోజూ నాటకాలు, బుధ, శనివారాల్లో అదనంగా మాటినీ ప్రదర్శనాలుంటాయి'' అంటే కొందరు ఆశ్చర్యంతో ''నిజంగానా'' అన్నారు. అంతేకాదు ''ఒక డిటెక్టివ్ నాటకం 9 సంవత్సరాల నుంచీ ఒకేచోట రోజూ ప్రదర్శించబడుతోంది. బెర్నార్డ్‌షా వ్రాసిన ''పిగ్మాలియన్'' మరో పేరుతో గత అయిదు సంవత్సరాలనుంచీ రోజూ ప్రదర్శిస్తున్నారు'' అని వినగానే కొందరు ఔత్సాహికులు వెంటనే ఆవేశంతో ఆవిషయం తమకు తెలిసిన పదిమందికీ చెప్పి, అందరికీ అరోజు మననాటక రంగ ప్రస్తుతపరిస్థితి, దేశం, రాష్ట్రం, నగరం, గ్రామస్థాయిలలో ఏవిధంగా ఎటువంటి అభ్యు

రచన: శ్రీ ఎ. ఆర్. కృష్ణ

దయ నిరోధక శక్తులు, వ్యక్తులు నాటకరంగాన్ని ముందుకు పోనీయకుండా అడ్డునిలుచున్నారో వివరించి, ఆవిధంగా ఆరోజు గడిపి మర్నాడు తన ఉద్యోగ నిర్వహణలో మునిగిపోతారు. నాటకకళ అభివృద్ధిలోకి రావాలని, పాశ్చాత్య దేశాలకంటే ఇంకా పురోగమించాలని ప్రతి కళాకారుడూ వాంఛిస్తాడు. కాని, మనలో చాలామందికి నాటకకళ అంటే అభిమానమేకాని, సంపూర్ణ విశ్వాసంలేదు. నాటకాన్ని జీవనంగా చేసుకుని, ధనం, కీర్తి సంపాదించి ప్రయోజకులమనిపించుకున్నవారు ఏకొద్దిమందో వుండడం, ఎన్నో ఇతర కారణాలవల్ల నాశనమయిపోయిన ఇతరులు నాటకరంగంలో ఎక్కువగా కన్పడడం కూడా ఈ పరిస్థితికి దారితీసింది. ''నటులకు సంఘంలో తగినంత గౌరవం లేదు. పలుకుబడిలేదు. భద్రతలేదు''—ఇలాంటి మాటలు ఇప్పటికీ విన్పడుతున్నా ఇంకా కొందరు నాటకరంగంలో ఉన్నారంటే మెచ్చుకోవలసిన విషయమే.

లోకంలో అన్ని వ్యాపారాలకూ, అన్ని సత్కార్యాలకూ పెట్టుబడి అవసరం. సరియైన పెట్టుబడి, నిర్వహణ లేకపోతే ఏసృష్టీ అభివృద్ధిచెందదు, ఏవ్యాపారానికైనా (ముఖ్యంగా సినిమాలకు) ఎంత పెట్టుబడైనా దొరకవచ్చుగాని ''నాటకానికి'' మాత్రం ఎవరూ ముందుకు రారు. ఇదివరలో తమకు చేతనయినంతవరకైనా పెట్టుబడులు పెట్టి నిర్వహించిన ఒకటి, రెండు వృత్తిసమాజాలవారైనా, శక్తిలేకనో, ప్రదర్శనలలో వస్తున్న మార్పులను అర్థంచేసుకోలేకనో, మరేభయం చేతనో అదనపు పెట్టుబడులు లేక పాతపద్ధతుల లోనే ప్రదర్శనాలిస్తూ విసిగిస్తున్నారు. ఏమైనా, ఆంధ్రదేశంలో 'నాటకం' అనేపేరు వింటున్నామంటే అది కాలేజీల్లోనూ, పరిషత్తుల పోటీల్లోనూ మాత్రమే. ప్రభుత్వాన్నీ, ప్రజల్నీ నిందించడంవలనగాని, ఎవరోనాటకరంగాన్ని పైకి రానీయడంలేదని అనడంవల్లగాని, పరిస్థితులు చక్కబడకపోగా, నాటక ప్రయోజన సిద్ధికి మనల్ని ఇంకా దూరంగా తీసుకుపోతున్నాయని పిస్తుంది. నాటకరచన, నటన, దర్శకత్వం, నిర్వహణ మొదలగు అన్ని విషయాల్లోనూ మనం ఒకసారి పునరాలోచించుకుని జాగ్రత్తగా అడుగుల వేయడం మంచిది. ఇతర దేశాల్లో కూడా నాటకరంగం ఒకేరోజు ఆస్తికి రాలేదు. ఇప్పటికీవాళ్ల క్రొత్తదారులు తొక్కుతున్నారు. కొత్తపద్ధతులలో పాతనాటకాలు ఆడుతున్నారు. మనకీనాడు ఉన్న సమస్యలన్నిటినీ వాళ్ళూ ఎదుర్కొన్నారు. శ్రీ అబ్బూరివారన్నట్లు ''ఇతర దేశాల్లోవలెగాక మనదేశంలో నాటకం పెరిగి కుదురుపడకముందే సినిమా వచ్చింది. ఈసినిమా వినోదాలముందు, పెరగని నాటకాల ఘోష డబ్బిచ్చి ఎవరువింటారు? అది నిజం. నాటకానికి, సినిమా పోటీరాకపోయినా, నాటకం పెరగనంతవరకూ, నాటక ప్రదర్శనలకు ప్రజాదరణ దొరకదు.

ఈ రోజున మనకున్న నాటకాలు రెండురకాలుగా ఉన్నాయి. ఈ రెంటికీ ఏపొత్తూలేదు. పైగా ఈరెండురూపాలసామాజికులు (ఆడియన్స్) కూడా వేరు. మొదటిది సంవత్సరాలనుంచీ వస్తున్న గద్య, పద్యాత్మక నాటకం. సంగీత ప్రధానంగా ఉండే ఈనాటకాలను ఆధునిక ప్రదర్శనా పద్ధతులను ఒప్పించి నిర్దుష్టంగా ప్రదర్శించడం మంచిది. పాశ్చాత్య దేశాల్లో ఉన్న ఆ పెరాకు దగ్గరగా వుండే ఈ రూపాన్ని ఎంతో ఘనంగా, క్రమశిక్షణతో ప్రదర్శిస్తే సంగీత నాటక ప్రియులంతా ఇంకా ఎక్కువ వచనమిచ్చి రోజూ చూస్తారు. ఇప్పుడు నాటకం ఎల్లా ప్రదర్శింపబడుతున్నా, తెలుగువారికి 'పద్యం' మీద ఉండేమక్కువవలనేననే ఇంకా ఈమాత్రం ఆదరాన్నైనా పొందుతోంది. కాని నవ్యాలు ఇందులో నాటకీయతలేదనీ, పాటకచ్చేరీయిపోయిందనీ, ఇలాంటివి చూడనే లేరు. కాని మంచిప్రయోజకత్వ ఆధ్వర్యంలో ఆధునిక సాంకేతిక నిపుణుల సహాయంతో ఈరూపాన్ని సరిదిద్ది ప్రదర్శిస్తే, అందరి మన్ననలూ పొందుతుందనంటే ఆశ్చర్యం?

(మిగతా 7 వ పేజీలో)

జె. సి. సూపర్
దానంతటదే మూసుకొనే నీటి కుళాయి



1. ఇది కారకుండా ఉండేటట్లు దానంతటదే మూసుకొనేటట్లు తయారైంది.
2. అరిగి పోవడం చాలాఅరుదు. ఎందుకంటే కదలే విడిభాగాలు ఎన్నో లేవు. వాషర్ మాత్రం మార్చుకోవలసి వస్తుంది.
3. ఏదైనా చెడిపోతే కుళాయి పనికిరానట్టు పారవేయక్కర్లేదు. ఏ విడి భాగమైనాసరే సునాయాసంగా క్రొత్తది వేసుకోవచ్చు.
4. జె సి సూపర్ కుళాయి ఇతర కుళాయిల కంటె దీర్ఘకాలం ఉపయోగకరంగా మన్నుతుంది. కాని ఉపయోగించు కోడం అతి చౌక.

పేటెంట్ నం. 845428/1960 (యు. కె.)
పేటెంట్ నం. 46294/1952 (ఇండియా)
పేటెంట్ నం.104725/1954 (పాకిస్తాన్)

కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాల ఉపయోగం కోసం జెసి సూపర్ కుళాయిలను ఆమోదించారు. గత ఆరు సంవత్సరాల్లోను వేలకువేల కుళాయిలు ఏర్పాటు చేయబడ్డాయి. ఏ ఒక్కటి మార్చుకోవలసిన అగత్యము రాలేదు. ఇంతేం కావాలి అరిగి పోకుండా బాగా పనిచేస్తాయన దానికి ప్రతి కుళాయి 300 పౌనుల ఒత్తిడి మీద పరీక్ష కావింపబడినది. అంతేగాక ప్రతి తయారీలోను చేతికి వచ్చిన వాటిని పరీక్ష చేయగా ప్రతి కుళాయి 5,00,000 సార్లు పిడి ఎత్తి దించి ఉపయోగించినా చెక్కు చెదరకుండా కారకుండా ఉండడంచేత జె సి సూపర్ కుళాయిల విశిష్టత నిర్ధారణైంది.

పేటెంటు చేయబడి తయారుచేయువారు:
TVS సుందరమ్స్ ప్రైవేట్ లిమిటెడ్
(టివియస్ & సెండిన వర్గం) ఎ/3-4 ఇండస్ట్రియల్ కాలనీ. మదురై-7
IWT/TVS-S-442

సొంపుగ వ్రాయుటకు
కృష్ణవేణి
సిరా

సోల్ ఏజంట్లు:
నేషనల్ ప్రొడక్ట్స్ సిండికేట్,
మద్రాసు - 21

పాపికొండలు

(గత ఆదివారం సంచిక తరువాయి)

18

కనిపెట్టి శారద 'ఎసలికోతి'' అన్న ఓరు దిచ్చింది కాని, నిజానికి డాక్టరు కోతికాదు. అలనిది ఉత్తుంగ విగ్రహం దృష్టిపడుతాయి. విశాలమైన నుదురు ... తీర్చినట్లు కన్నులు ... శివు లోలికే నడు

సైతస్కోపు విడిచి బయటికి వాయులుదేరితే అతడు మల్లెపువ్వులాంటి ఎన్నని ధోవతి కడతాడు. ఖిళ్ళగొచి పెడతాడు మీగడవంటి పొడుగాటి లాల్చీ వేస్తాడు ధోవతి కుచ్చీలు కుడిజేబులో దోపి అకుచెప్పులు తొడిగి బయలుదేరులాడు. ఎడమభుజాన పాము కుబుసంలాగ మోకాళ్ళవరకు జరిఉత్తరీయం వ్రేలాడుచుంటుంది కావాలని తీస్తేతప్ప అది ఆ బుజం దిగదు ఆఉత్తరీయ ధారణలోనే ఏదో మెలకువ ఉన్నది లేకపోతే గాలి వచ్చినా ఎందుకు జారిపోదు? చేతి చందనదండం వూపుకొంటూ ఒకడు బయలుదేరడంటే వాహ్యాళికి బయలుదేరినట్టే

అతడు కొంకిక్రర వూపుకొంటూ బయలు దేరాడు సాచి అంగలేస్తున్నాడు ఎరిగినవాళ్ళు కొందరు చిరునవ్వుతో పలకరిస్తున్నారు కొందరు నమస్కరిస్తున్నారు కొందరు కూర్చున్న వారు లేచి గౌరవం ప్రదర్శిస్తున్నారు అపరిచితులైనవారు ఎవరా అని విస్తుపోయి చూస్తున్నారు. కొందరు లోలోన ఈర్ష్యపడుతున్నారు సౌందర్య లాలసులు అతడు గుర్రమెక్కితే ఇంకెంతబాగుండునో అనుకొంటున్నారు యధోచితమర్యాదలు నెరపుతూ అతడు సాగిపోతున్నాడు

''బువ్వ బసవయ్యగారి మనుమడివి కాదూ?'' ఒక వృద్ధు అతన్ని దారిలో నిలవేశాడు నవ్వుతూ క్షణంసేపు అతడు నిలిచాడు ''అయన చాల గొప్పవాడులే'' అంటూ ఆ ముసలివి ఏదో చెప్ప బోయాడు రెండుచేతులెత్తి నమస్కరించి మరుమాటలేకుండా అతడు సాగిపోయాడు ఆ ముసలమ్మ శిలాప్రతిమ అయి పరపాలకసంఘ పరిత్యక్త ధర్మాన్ని తాత్కాలికంగా పూరించాడు

డాక్టరుకు వెనక ఎవరో పిలుస్తున్నట్లు వినిపించింది కాని అతడు ఆగక పోతూనేఉన్నాడు దారిలో సరస్వతీ విద్యాలయం కనిపించింది గేటు క్కర నిలిచి చెప్పులు విడిచి తలవంచి చేతులు జోడించి వెంటనే వెళ్ళి బయలుదేరాడు

''డాక్టరు గారూ, నమస్కారమండి!''

''ఏమిరా ధనంజయుడు! ఇలా పరుగెత్తుకు వస్తున్నావు!''

''మా కోసమేనండి'' ధనంజయుడు ... కుంటూ చెప్పాడు

''నాకోసమా, దేనికి?''

''ఉదయంనుంచి ఒకటే విరేచనాలు సార్!''

''ఎవరికి?''

''ఎవరికో అయితే నేనెందుకు పరుగెత్తుకు వస్తాను? నాకే!'' డాక్టరు పైకి లాగి కొంటూ ధనంజయు డన్నాడు

''రాత్రి ఏంతిన్నావ్?''

''ఈరోజుల్లో గడ్డితినే స్వాములు బాగానే ఉంటున్నారు ఎటుతిరిగీ అన్నంతినేవారికే కాని రోజులు'' ''అలాగా''

''ఇంకా అపనమ్మకమైతే మా హాస్టల్ కుక్కు నడగండి. మాపదపులు సనాయేమో ఈమధ్య రెండుముద్దలు ఎక్కువ తిన్నాగనే ఎందు కున్నాడు.''

''మరెందుకు వచ్చాయి విరేచనాలు?''

''ఆ సంగతితెలిస్తే నేనే వైద్యం ప్రారంభించే వాణ్ణి, రోజూ క్లాసులో మేష్టర్లచేత చివాట్లు తినడం దేనికి?''

''ఆ చివాట్లు ఆపాసే ఎక్కువైనా ఎక్కువం టాయి. ముందు వాటిని తగ్గించుకుంటే విరేచనాలు వాటంతట అవే కట్టుకొంటాయి'' డాక్టరు సాగారాడు.

''డాక్టరుగారు క్షమించండి! మీకు నవ్వొచ్చి బోతే స్వభావోక్తి అతిశయోక్తిలోకి దిగింది. చివాట్లు ఈవరిహేను రోజులనుంచి లేవు.''

''మరి''?

''రాత్రి నిద్రపట్ట లేదు.''

''ఎందుకో?''

''పరీక్షలు దగ్గరకొచ్చాయి. ఎలాపడుతుంది? అందులో సిగరెట్లు తాగుతున్నానని, సమ్మెలో తిరుగుతున్నానని మా హెడ్మాష్టరుగారికి నామీద గొంతువరకూ కోపముంది. ఇదివరకే వార్నింగ్ ఇచ్చారు. ప్రోగ్రెస్ బాగుండకపోతే పంపించి వేస్తానన్నారు. ఒకసారిక్కు తగ్గినా నాపని ఖాళీ. హరిశ్చంద్రుడున్నా అడితప్పతాడేమోకాని మా మాష్టారు తప్పరు. అన్నంత చేస్తారు. అందులో క్వార్టర్లీకి నావే తక్కువమార్కులు. అప్పు మార్కు లైనా తెచ్చుకోవాలా? అది అలా ఉండగా గంగాధరంగాడు రాత్రింబగళ్ళు ఒకటే రుబ్బుడు. వాడి కంటెతక్కువమార్కులువస్తే హెడ్మాష్టరుకంటె ముందు శారద వేపుకుతింటుంది. ఎలాచావను! ఆ గంగాధరంగాడికి మీరుచెప్పిన ఆరోగ్యసూత్రాలన్నీ చెప్పి చూచా. కాని ఏమి ప్రయోజనం? నా విరేచనాలమందునంగతి ఎలావున్నా ముందువాడికి కాస్త కూర్కుపట్టే మందివ్వండి అప్పుడు నా విరేచనాలు వాటంతటవే కట్టుకుంటాయి

''నువ్వనే దేమిటిరా? అంత పట్టుదలలో చదువుకొంటున్నవాడు నీ మందెలాతాగుతాడు?''

''ముందు మీరు మందివ్వండి, ఆసంగతి నేను చూచుకొంటాగా అరే అబ్బీ ఇవాళరాత్రి ఎవ రెక్కువసేపు మేలుకొంటారో పందెం కాస్తావా అంటాను ఏమిటిరా విశేషం అంటాడు ఇవాళ డాక్టరుగారు మందిచ్చారుగా నిద్రపట్టనే పట్ట దంటాను అరే నాకూ నాకుకూడా ఇవ్వరా అంటాడు ఇవ్వ నంటాను బతిమాలుతాడు కాస్త ఏడుపు,అంతా తాగేవుసుమా అంటాను. ఆతి కొద్ది ముప్పాతికభాళీచేస్తాడు నేను కొప్పడుతాను అరే బ్రదర్ చూడలేదురా అంటాడు పెరే ఏడవ మంటాను తొమ్మిదింటికే గుర్రుమంటాడు

''మందు తాగితే తొమ్మిదింటిదాకా ఎందుకు మెలకువ వుంటుంది?''

''మీకు తెలియదేమిటి? హెడ్మాష్టరు తొమ్మిదింటిదాకా హాస్టల్‌లోనే తిష్టవేస్తారు ఏ ఆట లైనా ఆ తరువాతనే

''హాహా అలాగా?''

''ఇంతకూ నా మందు ఏమిచేశారు?''

''ఏమందు?''

''విరేచనాలకు మందు''

''నిద్రపట్టడానికి మందడిగితివే?''

''అది వద్దులెండి నామందే నాకివ్వండి తొకు

శ్రీ జి. వి. కృష్ణరావు

తేదని యేడిస్తే ఒకకష్టం, ఎదుటివాడికి ఉన్నదని ఏడిస్తే రెండుకష్టాలాయె యిందుకు ఎచ్చిన కర్మ అందులో మీరు మాత్రం సామాన్యులా! ఇంతా విన్నవెనుక ఏమైనా చెయ్యగలరు''

''అరె ధనూ, నిజంచెప్పు! నీవు ఆసుపత్రికి వెళ్ళి మందివ్వమన్నానా, లేదా?''

''అబద్ధం చెప్పవలసిన కర్మ నాకేమిపట్టింది? వెళ్ళిండిగాను అడగడమేతడవుగా మీకాంపౌండరు శరభయ్యగారు శరభశ్శరభఅనిలేచాడు అతనితో ... కొన్నారు పంటెనా? వచ్చినవాణ్ణి ఎటూపోవాలను వీరయ్యను చూడాలని వెళ్ళాను సుశీల వరండా లోనే ఎదురుంది ఎక్కడికెటూ ఏనిమాడబ్బా ... నెత్తిసగొట్టబోయింది ... చప్పున పెట్టించుకొనే, ఈ ఏనిమాడబ్బా ఎక్కడ నెత్తిన కొట్టించుకోనేది అనుకొని ఒక్కంగంతున బయటపడ్డా, సరేకాని డాక్టరుగారు, హాస్టలు లోనీనర్సులకూ, కాంపౌండర్లకూ మీ తాతగారి మాత్రలేమైనా మిగిలిఉంటే ఇచ్చారా?''

''ఏమిటి విశేషం?''

''ముఖాలన్నీ అలా ఉన్నాయే?''

''ఒరే, నీవు క్లాసులో పాఠం ఎప్పుడైనా వింటున్నావటరా?''

''ఇనక ఏమిచేస్తున్నావంటారు?''

''ముఖాలు చూస్తూ ఉంటాను''

''అవునండీ, నల్లమొగాలు, తెల్లమొగాలు, ఎర్రమొగాలు, చేమ్మపు మొగాలు, ఒకటేమిటి రకరకాల మొగాలు కనిపిస్తుంటాయి. ఒకటా రెండా నాలైఖే నరేగాని కొంచెదిసి లిఖితపూర్వకంగా టెస్టిమోనియల్ దయచేయకుండి. మందు మాత్రం యిప్పించండి, వస్తా!''

''నీకు బొత్తిగా జ్ఞానం లేదురా!''

''అందుకేగా డబ్బుపోసి చదువుకొంటున్నది''

''చదువంటుతున్నట్లు లేదు''

''డబ్బుపోతున్నది పోస్''

''ఈసారి మీనాన్న వచ్చినప్పుడు తీసుకురా!''

''దేనికి? చదువు అంటించకపోయినా పిల్లవ ధరక అంటించేనా? మీకూ, మీ వైద్యానికీ నమస్కారం. వస్తా''!

''మందక్కరలేదా?''

''ఇక్కడ దొరికేవుంటే ఎప్పుడో ఇచ్చి పంపే వారు.''

''ఈరాత్రికి మందు వద్దులే. విరేచనాలైతే రేపు ప్రొద్దున హాస్పిటల్‌కిరా పరీక్షచేసి మందిస్తాను.

ధనంజయుడు నమస్కరించి వెనకకువెళ్ళాడు. ప్రసాదు నేరుగా మాధవరావుగారింటికి వెళ్ళాడు. ఆయన చకితుడయాడు. పనిమీలా డాక్టరు తన యింటికి రావటం అదే మొదటిసారి. ఇంట్లో ఎవరికి సుస్తీ చేసినా ఆసుపత్రికి పోయి మందు తెచ్చుకోవటమేతప్ప డాక్టరులను పిలుచుకొని వచ్చింది లేదు. అతడు తనకు తానై వచ్చిందీ లేదు.

మాధవరావు ఆప్యాయంతోలదీ స్వాగతమిచ్చాడు. బాలయ్యను పిలిచి ముంగిట కుర్చీలు వేయించి ''డాక్టరుగారు వచ్చారమ్మా!'' అని శారదకు కేక వేసి చెప్పాడు. నిమ్మరసం, తేనెలో చేసిన షర్బతు, బిస్కట్లు ట్రేలో పెట్టి బాలయ్యచేత పట్టించు కొని ఆమె వచ్చింది. ఫలహారం ముగిసింది.

''మా అమ్మాయి దగ్గరుంటే నోరెత్తే ప్రాప్తి కూడా లేదు. పెద్దతనానైనా మన్నించరండి!'' డాక్టరు ప్రసంగం ప్రారంభించాడు.

''పెద్దతనమంటే నోరు పారేసుకోవటమే కాబోలు! కల్చర్ నాకులేనిమాట వాస్తవమే. అనటం పడటం మాకే చెల్లింది'' శారద చటుక్కున లేచింది.

''వెళ్ళుతున్నావేం? కూర్చో! నిన్ను చూడాలని పనిమానుకొని వచ్చాను'' డాక్టరు నవ్వాడు.

''ఎందుకు బూకరింపులు! నాన్నగారితో ఏదో మాటాడదలచుకొని వచ్చారు. మాటాడుకోండి! మధ్య నేను దేనికి?''

అతడు కాదనబోయాడు.

''అమాత్రం జ్ఞానంలేకపోలేదు లెండి. నాకు కోపం తెప్పించి తరిమివేయాలనికాకపోతే ప్రస్తావన ఇలా ఎందుకు ప్రారంభిస్తారు? నేను వెళ్ళుతున్నాను. మీ రహస్యాలు కాగానే పిలవండి వస్తాను'' ఆమె నవ్వుతూ వెళ్ళిపోయింది.

డాక్టరు ప్రారంభించాడు:—''క్రమంగా కోలుకొంటున్న వీరయ్య ఇవాళ ఆకస్మికంగా ప్రమాదస్థితికి వచ్చాడు. నిజంగా మీతాతగారికి చేతులెత్తి నమస్కరించాలి. నాడిజ్ఞానం అనుగ్రహించారుకాబట్టి సరిపోయింది. లేకపోతే ఆ స్థితి అంతుపట్టి ఉండేది కాదు. ఈపాటి కతడు యమలోకంలో ఉండవలసింది.''

''ఏమి జరిగింది?'' మాధవరావు నిర్ఘాంతపోయాడు.

''డబ్బుకోసమనీ, స్నేహంకోసమనీ చాలా పొరపాటుపనిచేశాను. వీరయ్యను మాహాస్పిటల్‌లోచేర్చుకోవలసింది కాదు. గవర్నమెంటుహాస్పిటల్‌లోనో చేర్పించుకొమ్మంటేసరిపోయేది.'' డాక్టరు నిట్టూర్చాడు.

''అదేమిటి అలా అంటారు?''

''నిజానికి ఇవాళ వీరయ్య చనిపోయిఉంటే ఏమి జరిగేది? కోలుకొంటున్నవ్యక్తి ఆకస్మికంగా చనిపోతే అనుమానం కలగదా? నేనేకావాలని చంపానవాళ్ళు. కోర్టుకు ఈడ్చేవాళ్ళు. శవపరీక్ష చేయించి విషమిచ్చి చంపానని తేల్చి డిగ్రీరద్దుచేసి కారాగారశిక్ష విధించిఉండేవాళ్ళు. ఆయుష్షు వెంట్రుకవాసిలో తప్పింది. మీరు కొంచెం నాకు సహాయపడాలి. ధర్మారావుకు మీమాయం దెంతో గురి. మీమాటను కాదనడు. వీరయ్యను వెంటనే మా హాస్పిటల్‌నుంచి తీసుకువెళ్ళి గవర్నమెంటు ఆసుపత్రిలోనో, నమ్మకమున్న మరొక ప్రైవేట్ నర్సింగ్‌హోంలోనో చేర్పించమనండి.మాష్టారు, ఎలాగైనా ఈమాత్రం సహాయం చేయండి. నేనే ధర్మారావుకు చెప్పాలనుకున్నది. కాని ఏంలాభం? నమ్మడూ. నేనే ఏదో పన్నాగం పన్నానని కక్షగడతాడు. అతనితోశత్రుత్వం కొనితెచ్చుకోవడం నాకేమాత్రం ఇష్టంలేదు. మీరు చెబితే అతడు తప్పక నమ్ముతాడు. ఏమంటారు?'' డాక్టరు మాధవరావు వంక దీనంగా చూచాడు.

''ఇంతకూ మీ రనేది ఏమిటి? వీరయ్యకు విషమిచ్చారా? ఎవరిచ్చా రంటారు?''

''ఎవరని చెప్పేది? నేనో, నాకాంపౌండర్లో, నర్సులో ఇవ్వాలి. లేదా నారోగులలో ఎవరైనా ఇవ్వాలి.రోగులలో ఎవరో ఇచ్చారనటానికి అవకాశం లేదు. ఏది విషమో ఏది కాదో వారికేమి తెలుసు? పోతే తతిమ్మా వారిలో ఎవరో ఒకరు ఇవ్వాలి. నర్సులూ కాంపౌండర్లూ ఇవాళ వచ్చినవారు కారు. అంతా అయిదారేళ్ళనుంచి నా ఆసుపత్రిలో పనిచేస్తున్నారు. ఇంతకాలంనుంచి లేని ఆదుర్బుద్ధి ఇవాళ కొత్తగా పుడుతుందా ? పైగా నారోగులు ఆరోగ్యవంతులై వెళ్ళిపోతూ సంతోషంతో ఏమి ఇవ్వబోయినా పుచ్చుకోరు. అలాంటి వాళ్ళు యింతపనిచేస్తారా? లేదు. అయినా ఒక్కొక్కరినే పిలిచి అడిగాను. బెదిరించాను. అంతా నేనెరుగనంటే నేనెరుగ నన్నవాళ్ళే. పోలీసురిపోర్టు ఇద్దామనే అనుకొన్నాను. కాని ఆలోచించుకొంటే శ్రేయోదాయకంగా కనిపించలేదు. ఎలుకలపోరు పడలేక వచ్చని కొంపకు చిచ్చుపెట్టుకోవటమని పించింది. జరిగిందేదో జరిగింది. ఇప్పటికెలాగో బయటపడ్డాను. వీరయ్యస్థితి ఈ క్షణానికి బాగానే ఉన్నది. అతన్ని స్వస్థపరచేయడం నావల్ల కాదు. మరొకడాక్టరువద్ద చేర్పించమని ఎలాగైనా ధర్మారావుకు చెప్పండి. అతన్ని ఇంకా మా ఆసుపత్రిలో ఉంచటం ఏమాత్రం మంచిదికాదు. ధర్మారావుచేత ఎలాగైనా యీపని చేయించండి. మీ మేలు ఈ జన్మలో మరచిపోను.''

మాధవరావు నిశ్శబ్దుడయ్యాడు. ఒకటి రెండు నిమిషాలసేపు మాటాడలేదు. తరువాత అతడు మెల్లగా అన్నాడు:—

''డాక్టరుగారూ! ఆలోచించినకొలది నేటి స్థితిగతులు విచిత్రంగా కనిపిస్తున్నవి. వచ్చిన చిక్కులకుచింకాకుండి ధర్మారావుగారినిమీరుఅపార్థం చేసుకుంటున్నారేమో అనిపిస్తున్నది. వీరయ్య ఆయన కేమవుతాడు? అన్నా, తమ్ముడా, మేనత్త మేనమామల కొడుకా? ఆ వీరయ్యను కాపాడితే ఆయనకు వచ్చి ఒళ్ళో పడేదేముంది? ఏస్వార్థమూ లేదు. గురుమూర్తిగారికి ప్రమాదం వచ్చిపడింది. వీరయ్య బ్రతికి బట్టకడితే గురుమూర్తిగారి కేసుకు సాక్ష్యం లభిస్తుంది. ఆ అమాయికపాత్ర వర్తికి కొంతమేలు జరుగుతుంది. దానివల్ల న్యాయాలుకూ,విద్యార్థులకూ లాభం కలుగుతుంది. దానికే ధర్మారావుగారు ఇందులో దిగారు. మీలో ఆయనకు సంపూర్ణవిశ్వాస మున్నది. దానిని మున్నిడుకొనే వీరయ్యను మీ ఆసుపత్రిలో చేర్పించారు. సొంతకర్చులతో మీచేత చికిత్స చేయిస్తున్నారు. ఇందు ఆయన స్వార్థమేమున్నది? కాదు, స్వార్థ మేనంటే ప్రపంచంతో నిర్వ్యాజానురాగం లేకపోవాలి. చివరికి తలిదండ్రులవాత్సల్యం, ఈశ్వరుని కరుణ స్వార్థకలుషితమే కావాలి. నేను అలా అనుకోను. మీరుకూడా ఒప్పుకోరు. కాకపోతే కష్టంకలిగి తాత్కాలికంగా ఏదో బాధ పడుతున్నారు.

ధర్మారావుగారు మిమ్మల్ని శంకిస్తున్నా రన్న ప్రశ్నకే తావులేదు. కాదు, శంకిస్తున్నా రనే అందాము. ఇంక ఆయన ఎవరిని నమ్మేటట్లు? ఎవరివద్ద వీరయ్యను చేర్పేటట్లు? మీరే ఫలాని వారని చెప్పండి. ఆయనను అలాగేచేయమని అడుగుదాము.'' మాధవరావు డాక్టరువంక చూచాడు. అతడు మాటాడలేదు.

''అసలు ధర్మారావుగారి సంగతి అవలఉంచి మీ శ్రేయస్సుదృష్టితోనే ఆలోచిద్దాము. మంచికో చెడ్డకో వీరయ్యను ఆసుపత్రిలో చేర్చుకొన్నారు. నేడింత జరిగింది. వీరయ్యను కాదు మరొకరిని చేర్చుకొన్నా రనుకోండి? ఇలాంటి ప్రమాదం ... ఏవిధంగా జరిగిందో తెలుసుకో కోవడం అవసరం కాదా? ప్రాక్టీసు దృష్టితో నేమి, రోగులదృష్టితోనేమి తెల్సుకోవడం మీ కర్తవ్యం కాదా? ఎంతకాలం ఇలా పడగనీడను నిద్రపోతారు? ఇంతకూ మీ కాంపౌండర్లో, నర్సుల్లో ఈ ఘోరానికి ఒడికట్టి ఉండాలి.''

''నేనే ఈపని చేయలేదని నమ్మకమేమిటి?'' డాక్టరు ప్రశ్నించాడు.

''మీరా?''

''అవును, నేనే! డబ్బు ఎక్కువ రాబట్టాలని కాని, వీరయ్య బ్రతికిఉండటం ఇష్టంలేకకాని, మరొక ఉద్దేశంతో గాని చేసిఉండవచ్చును.''

''తార్కికంగా మీరు చెప్పింది సంభావ్యమైతే కావచ్చు కాని, ఇలాంటి దుష్టచింతన ఉంటే బయట పెట్టరు''మాధవరావు నవ్వాడు.

''ఏది ఎలా ఉన్నా ఒకటి స్పష్టం. మీర స్నేట్లు మాసర్సులలోనో, కాంపౌండర్లలోనో మెతకతనం ఉంటంవల్లనే ఈపనిజరిగింది. ఎవరో ప్రలోభపెట్టి ఉంటారు. లేదా అలాంటి ప్రేరకమేదో ఉంటుంది. ఆ వ్యక్తిని లేదా ఆ కారణాన్ని తెలుసుకోవడం నాకవసరమే. కాని వీరయ్య భద్రతకు ఇంకా నేను పూచీపడటం నావల్ల కానిపని. పూర్తిగా కోలుకొనేటంతవరకు ధర్మారావు మనిషో, మీ మనిషో ఉండటం అవసరం. అతనికి నాఆసుపత్రిలో చికిత్స జరగాలంటే అంతకన్నా గత్యంతరం లేదు.'' డాక్టరు నిష్కర్షగా చెప్పి వేశాడు.

''గట్టి చిక్కే తెచ్చిపెట్టావే!'' మాధవరావు ఆలోచనలో పడ్డాడు.

''రాత్రి 7 గంటలలోగా మనిషినిపంపించండి. మరి నేను వస్తా. అవస్తానాయి, శారదా!'' డాక్టరు కేకవేశాడు.

''అప్పుడే బయలుదేరుతున్నారే?''

''బయలుదేరక ఏమిచేయను? వయసువచ్చిన కొడుకన్నా ఉంటే కూర్చుందును.''

''అదేమిటండోయ్ ఇంతగా మాటాడు తున్నారు?''

''వింతేముంది?నిన్ను మాఅబ్బాయికిస్తేనేగాని వీల్లేదని మీనాన్నగారితో వాదిస్తూ కూర్చునే వాణ్ణి.'' డాక్టరు నవ్వాడు.

శారద చెక్కిళ్ళు జేగురువారాయి.

''ఇప్పుడైనా ఏమంచుకు పోయిన దేముంది? వయసువచ్చిన కుర్రవాణ్ణి పెంపకం తీసుకోనూ వచ్చు.మాశారదను కోడలుగాపుచ్చుకోనూవచ్చు.'' మాధవరావు ముఖంలో చిరునవ్వు మెరిసింది.

''కేవటివంగతి ఏమోకాని ఇవాళ వియ్యమంది నంత మాట అన్నారు. అదే పదివేలు.'' ప్రసాదు వెళ్ళిపోయాడు. (సశేషం)

''ప్రార్థన''—శ్రీ దేంగ్లేదివాకర్ కృష్ణాజీ చిత్రించినది

మన రాష్ట్రములోని చిత్రకళా విద్యావిధానం

నేడు మనదేశమున చిత్రలేఖనకళ అవ్యవస్థితస్థితిలో నున్నది.చిత్రకళా రంగమున మన దేశము అద్వితీయమైనయు గౌరవమును, ప్రతిపత్తిని ఆర్జించినది. కాని అప్రతిష్ఠయంతయు మనకు శాశ్వత కళాఖండముల నొసగిపోయిన పూర్వకళాకారులు ఆర్జించినదే. ఆ పూర్వవైభవమునే నేడు మనము మాటి మాటికి స్మరించు కొనుచున్నాము. కాని యింకొకవంక నేటి చిత్రలేఖనము, శిల్పము, సంగీతము ఉత్తమములయినట్టివిగా మనము మన అంతరాత్మలను కుహనా ప్రశంసాపుష్పములతో అభిషేకించు కొను చున్నాము. మన పూర్వుల ఉన్నతమయిన, ఉదాత్తమయిన కళామర్యాదలకు, సంప్రదాయము

రచయిత. చిత్రకారుడు
శ్రీ అకురాతి కోటేశ్వరరావు

లకు నుడనారముగా పోయి అత్యంత సులభమయిన యొక మార్గమును ఆధునిక చిత్రకారుడు నిర్మించు కొన్నాడు. చిత్రలేఖన చరిత్రలో అజంతా, ఎల్లోరా, చిత్రకారులు ఒరవడిగా పెట్టిపోయిన ఉన్నత సంప్రదాయములను ఆధునిక చిత్రకారుడు విస్మరించి, నిషేధించి, ఇప్పువచ్చిన ఏపో యుగుడు దిగుడు గీతలతో, మెరిసెడు రంగులతో—తన మనోతలముకకు అస్పష్టముగా కనిపించిన—కొన్ని ఆకృతులను చిత్రించెడి సుకరపద్ధతియు ప్రవృత్తికి దిగజారి పోయినాడు. ఇట్టిసులభపలన ఆధునిక చిత్రకళను బొత్తిగా పనికిమాలినదానినిగా నెంచి నట్లు అపార్థము చేసికొన కుందురుగాక. పరి, మన పూర్వచిత్రకళను పునరుద్ధరింప వలెనని నొక్కి చెప్పుటయే ఇటగల యుద్దేశము. చరిత్రాత్మక దృశ్యములనుగాని, దివ్యవిషయములను గాని సముచితమయిన ప్రకృతియు నైపథ్యమును తోడుగా సులభముగా రూపొందించుటకు మన భారతీయ పురాతన కళా సంప్రదాయములు ... అధునిక చిత్రకళ పై ... పిన విశేషములను విజయవంతముగా చిత్రించుటకు సమర్థము కాదు. లలితకళ యొ అవతారవేత్త నను భావానుభూతులను నివేదించును. ఉత్తమ కళాసృష్టికి తీవ్రమయిన యేకాగ్రత ఆత్మార్పణము కావలెను. ఏ కళాకారుడు కళాఖండ నిర్మాణములో స్థితప్రజ్ఞుడు కాలేడో అతడు కళాసంబంధులయిన చక్కని ప్రమాణములను అందుకోలేడు. సామాన్య మానవుని కసంభవమయిన సౌందర్య సందర్శనమును పొందుటకు కళాకారులు కళాసృష్టి సమయమున ధ్యానపరులు కావలయునని దీని అంతరార్థము.

నేడు చిత్రలేఖనము అంతులేని రీతిని ఒక వ్యాపార ధోరణికి దిగజారి పోయినది. కొందరు చిత్రకారులు సాధారణ అమాయిక ప్రజల మనోరంజనమునకై యత్నించుచున్నారు. మరి కొందరు ఆధునికత్వమనుపేరున ఒక మాయా కళా లోకమును సృష్టించుకొని అందలి తమ విహారములకు రూప కల్పనచేసి తమకు తాము సంతోషమును పొందుచు తనియుచున్నారు. నేడు కళాకారునకు సంపన్న శిష్టజనుల ఆదరము

రచన:
శ్రీ అంకోల వెంకటసుబ్బారావు
శ్రీ అకురాతి కోటేశ్వరరావు

నేరనున్న యిమైనది. కళాపోషకులయిన పూర్వ మహారాజుల యొక్క, జమీందారులయొక్క స్థానమును మన జాతీయప్రభుత్వము ఆక్రమించుకొని తానే చిత్రకళాభివృద్ధికి ఎంతేని తోడ్పడు చున్నది. ఈ ప్రభుత్వాదరణమును సక్రమముగా వినియోగించుకొని కళాసేవ చేయువలసిన బాధ్యత నేటి కళాకారులపై నున్నది. సామాన్యప్రజలలో కళాభిరుచిని, సౌందర్య సందర్శనాసక్తి నిరేకెత్తింప వలసిన బాధ్యతయు చిత్రకారులపై, చిత్రకళా ధ్యాపకులపై బడినది. చిత్రకళకు సమాజమునకు అవినాభావము గలదు. ప్రతిభావంతుడయిన చిత్రకారుని కర్మక్షేత్రమువపై నేడు నవీన చిత్రకళ (సినిమా) దండయాత్ర చేయుచున్నది. ఛాయాగ్రహణములోను, వర్ణసంవిధాన శాస్త్రములోను (ఫొటోగ్రఫీ అండ్ కలర్ టెక్నిక్‌లలో) వచ్చిన సాంకేతికమయిన శిల్పకళా సంబంధమయిన అభివృద్ధి కల్పనా చిత్రకారుల చేతులను నులివిమివేయుచున్నది. ఇట్టిస్థితిలో సమంజసమయిన చిత్రలేఖనా విధానమేదో చిత్రకారులక్కు అంతు పట్టకున్నది. అంతుపట్టక అంధానుకరణము అవధులు లేకుండ సాగిపోవుచున్నది. ఏది జాతీయమో ఏది విజాతీయమో కూడ తెలియని దుర్దశ పట్టినది మన చిత్రకళా రంగమునకు. కావున ఏప వ్యక్తిత్వమును కాపాడు చిత్రలేఖన రీతులను—సంప్రదాయములను ఉద్ధరి...

(మిగతా 7 వ పేజీలో)

చర్మ వ్యాధులను పోగొట్టి చర్మమును ఆరోగ్యంగాను,
పరిశుద్ధంగాను ఉంచడానికి ఎల్లప్పుడు
చంద్రికా ఆయుర్వేదిక్
టాయిలెట్ సబ్బు
వాడండి. ఇది అసలైన ఆయుర్వేద మూలికలతోను, ఉత్తమమైన శాకాహార నూనెలతోను తయారుచేయబడింది. 'చంద్రిక' శరీర సౌందర్యమును, ముఖవికాసమును పెంపొందించును.
S. V. PRODUCTS,
IRINJALAKUDA (KERALA)

బాలవిహారం

వర్షం విశేషం

ఓం.. శ్రీ ప్లవనామ సంవత్సరే—పాల్గుణ బహుళ ఏకాదశీ...ఆదివారం — వర్షం ఉదయం5—26నుంచి మొ. శ్రీసీతారామాభ్యాం నమః'' ఇది తగ్గుస్వరం.

''అమ్మా ఉపాదానంవాళ్ళువచ్చా'' ఇది హెచ్చుస్వరం. ఈ విధంగా కెనడా నుంచి దిగుమతి చేసుకున్న ఇంజన్ ప్లాట్‌ఫారం మీదకువచ్చినట్లు శాస్త్రుల్లుగారి ప్రవేశం, మగతనిద్ర పోతున్న సుబ్బారావుగారి నిద్రాభంగం అయాయి.

''అయితేమనం వర్షంలో పున్నామన్నమాట. ఇప్పు డప్పుడే నిద్రలో లేవకూడదు'' అనుకుని మళ్ళీ నిద్రా ప్రవేశంచేశాడు సుబ్బారావు.

''ఒరేయ్ సుబ్బారావు లేవరా నాయనా. ప్రొద్దెక్కింది'' అని ''పాండవులు...పాండవులు గోవిందారావు'అంటూ పాండవుల్లో కలిసింది బామ్మ.

''ఇక తప్పదురాబాబూ''అనుకుంటూ లేవాడు ఆవలిస్తూ లోపలికి పోతోన్నాడు...'అంతే మెరపులా వచ్చేస్తోంది కొక్కొంలా కొండి..ముందర గిట్టలు...ఇంకేముంది సుబ్బారావు కళ్ళు కాకర పువ్వొత్తుల్లా మెరిశాయి.

''ఎలాగా వర్షంలో వున్నాం గదా...తేలు ఎలాగూ కుడుతుంది...కాబట్టి మనమే కుట్టినట్లు ఏడిస్తే ఉత్తరోత్తర చాలా లాభం.....'' అనుకున్నాడు....సుబ్రావ్.

చూశారూ .... ఈ హయిడియా వెనకనే.. ఇంకో పెద్ద హయిడియావుంది. చూస్తారుగా..

ఈ హయిడియా వచ్చినందుకు సుబ్రతడు పుకొని..అతుక్కున్న రెండు చేతులతో మోకాలట్టుకున్నాడు. ఈలోగా ఉరుములూ—మెరుపులూ పెళ పెళ......

''ఓమ్మో...ఓనాయనమ్మో...నన్నుచూడండే నేనేం చెయ్యనే'' ఈ విధంగా సుబ్బారావు....

''మయిలపడి పోయెపోయ్...నీ మనుజజన్మ'' అనుకుంటూ ఎటూ పోడానికి కాళ్ళాడక నిశ్చల శిరస..నిర్నిమేష నయనమ్ములతో సుబ్బారావు ఎదుట ఎమెర్జెన్సీపొజిషన్‌లో నుంచుంది ఆ పూర్ణ వృశ్చికం.

ఈ లోగా అత్త, బామ్మ, అమ్మ...అదరా బాదరా పరిగెట్టుకుని వచ్చారు, తుడుస్తున్న గుడ్డతో కాలికి పుడేసింది విషంపైకెక్కకుండా, శాండో సుబ్బమ్మ.

''అయ్యో నాయనా...ప్రొద్దున్నే ఎవరి మొఖం చూశావో గదరా నా తండ్రి...ఆ తేలు ఎడు గాను నన్ను కుట్టు కూడదూ''అనుకుంటూ కళ్ళు తుడుచుకుంది బామ్మ.

''బామ్మోయ్..ప్రొద్దున్నే మునుకుడిన్నోం టే ఒచ్చేశావిపించావేమ్...నే బతకనే బామ్మోయ్ సుబ్బారావు ముఖం చేతుల్లో దాచుకున్నాడు.

బామ్మకళ్ళంబడి కురుస్తున్న కుంభవృష్టి హఠాత్తుగా ఆగి పోయింది. మళ్ళీ ఒక్క నిమిషం వాతావరణంలో మార్పు.

''ఓరి భడవా, నా మొహం చూశావాఏంటి మొహంకన్నావాగుల్నా...అట్లాకాదల్లే ముక్కూ మువ్వాను'' అంది చత్వారంజోడు తుడుస్తు కుంటూ.

''అదేటమ్మా..దుక్కలాటితేలుగుట్టే అయున నమ్మామంటే, ''అంది శాండో సుబ్బమ్మ.

''సుబ్బారావుకోనే సుబ్బాం.నీకేం తెలుసు..నన్ను చూస్తే వాడెప్పుడూ కళ్ళల్లో పెట్టు కుంటూ పుంటాడు''అంది.

ఈ విధంగా బామ్మ బాకా ఊదుతుండగా, శాండో సుబ్బమ్మ సాయాన సకుటుంబ సమేతంగా ఎదురింటి పరంధామయ్యగారి రెంటు కొంప ప్రవేశం చేశాడు సుబ్రావ్.

''ఏమిటి నాయనా? ఏం జరిగింది?'' పంచ సవరించుకుంటూ అడిగేరు పరంధామయ్యగారు.

''అబ్బాయిగారికి పేను కుట్టింది బాబూ'' అంది శాండో సుబ్బమ్మ.

''అయ్యో..అయ్యో మీ రద్దాంతం మండి పోను...పేనుగుడితే ఇంత గోల చెయ్యాలిట్రా'' మూతిమీద వేలేసు కున్నాడు.

''పేను గాదు బాబూ...తే...తేను.తేను బాబూ,''

''తేలా ఓ సి సి భాష మండి పోనూ. సుబ్బాం...అది ఎక్కడ కుట్టిందోయ్''పడుం మీద చేతులెట్టుకుని మెడపిగిడ్డి పరిశీలిసగా అడిగేరు.

''రిసెప్షన్ హాల్లోనండి.''

''అబ్బ అది కాదోయ్ కుట్టిన ప్రదేశం ఎక్కడా అని''

''అబే రిసెప్షన్‌హాల్లోనేనండి'' బాధగా అమ్మ వైపు చూశాడు సుబ్రావ్

''ఓరి నవటా నీ శరీరంమీద ఎక్కడకుట్టిం దోయ్''

''అయ్యబాబోయ్ అదాండి బాబయ్యాఅదినో ఆ సిటికినేలు మీద కుట్టిందండి'' అందిసుబ్బమ్మ.

''సరి...సరి ఆ శ్యామలా గ్లాసుడు నీళ్ళు తీసుకురామ్మా''

''ఆ వస్తున్నావూవయ్యా' అంటూ శ్యామల ప్రవేశం. సుబ్రావ్‌అమ్మ నాన్నల పునసంచారణ జరిగాయి.

''కాలు విదిలించునాయనా' అన్న మాటతో మళ్ళీ ఈలోకంలోనికి వచ్చిపడ్డాడు తలుపు దగ్గర నుంచున్న బొమ్మ (శ్యామల) కేసి చూస్తూన్న సుబ్బారావ్. మళ్ళీఆదేకోణంతో బొమ్మని చూస్తూ ఫేడేల్‌మని లాగిచ్చి విదిలించాడు కాలు. అంతే అలా విదిలించడమే తరువాయి.

''చచ్చాన్రోయ్‌సుబ్బాయ్..నీపొట్ట బొట్టుకున్నావ్ రోయ్''అంటూ శోకాలు మొదలెట్టింది అతని కాళ్ళ దగ్గర కూర్చున్న బామ్మ

వెంటనే బామ్మ సుబ్బమ్మల నిష్క్రమణ. తరవాత రెండవ మంత్రం ప్రారంభం.

''ఇప్పుడెక్కడుంది నాయనా''

''ఎవరండీ?'' అన్నాడు ద్వారం దగ్గరున్న బొమ్మ కేసి చూస్తూ

''ఎవరేమిటోయ్ నాబొంద విషం, విషం'' అన్నాడు పరంధామయ్య.

''ఇంకా పైకి పెరుగుతుంటండి'' ''తగ్గా లేదు...సరి తగ్గుతుంది .... ఏదీ మళ్ళీ విదిలించు అన్నాడుపరంధామయ్యగారు ఆసింటూ జరుగుతూ విదిలించి ''అబ్బా కాస్త దిగుతోంది'' అన్నాడు సుబ్బారావ్. హూ...చూశావోయ్ మన మంత్రం మీ ఎం. బి. బి. యస్‌...ఏదీ మళ్ళీ విదిలించు''

''హా స్వరబజ్జ...దిగేసిందండోయ్..పోయింది''

''మరేమిటనుకున్నావోయ్'' ఏదో ఆనందం పొందు తున్నాడు పరంధామయ్యగారు.

''ఆపద్బాంధవుల్లే ఆదుకున్నారు బాబూ.. మీ ఋణం''అంటోందత్తయ్య

''ఆ దాన్దేముంది తల్లీ ఇంతకీ శివుడాజ్ఞలేందే చీమైనా కుట్టదు''

సుబ్బారావు తలుపుదగ్గిరబొమ్మకేసిచూశాడు. ముసి ముసిగా నవ్వుతూ లోపలికెళ్ళింది శ్యామల.

''ఫరవాలా నాటకం రక్తి కట్టింది'' అనుకుంటూ తిరుగు ముఖం పట్టాడు సుబ్రావ్.

(ఇంకా వుంది)

—ప్రభల కుటుంబరావు

బాలవిహారం అనుబంధశాఖ
అనంతపురం

19—8—1962 ఆదివారం ఉదయం 9 గంటలకి అనంతపురంలోనున్న బాలవిహారం సభ్యులూ—కలంస్నేహితులూ కలిసి బాలవిహారం అనుబంధశాఖనీ—కలంస్నేహితుల సమాఖ్యనీ యేర్పరచు కొన్నారు. సమావేశానికి పుర ప్రముఖులనిగూడా ఆహ్వానించారు.

'బాలవిహారం — కలంస్నేహితుల సమాఖ్య' పుర ప్రముఖులైన 5 గురు పెద్దలని అబ్జర్వర్లుగా ఎన్నిక చేసుకొన్నారు. వారిపేర్లు: (1) శ్రీ పి. యస్. శర్మ, (2) శ్రీ పూర్ణచంద్రరావు (3) శ్రీ పరిగి హనుమంతరావు, (4) శ్రీ జక్కీ నారాయణరావు, (5) శ్రీ విఠలాచార్యులు.

కార్యదర్శి: శ్రీ చక్రవర్తి పి. యస్. వేణుగోపాల్, సహాయ కార్యదర్శి: శ్రీ వేమకోటి సీతా రామశాస్త్రి, కోశాధికారి శ్రీ శ్రీనివాస కాంత్, కార్యనిర్వాహక సభ్యులు: (1) శ్రీ రాజగోపాలాచార్యులు, (2) శ్రీ గురురాజారావు, (3) శ్రీ నాగరాజరావు, (4) శ్రీ కృష్ణమూర్తి.

బాలవిహారం అన్నయ్యతోసహా పదిమందిని గౌరవసభ్యులుగా సమావేశం అంగీకరించింది. వారందరికీ యీ విషయాన్ని తెలియజేసి సమ్మతిని తీసుకో నిర్ణయించారు.

పక్షంరోజుల కొకసారి సభ్యులందరూ సమావేశమై సంగీత, సాంస్కృతిక, సాహిత్య విషయాలని గురించి చర్చించాలి— ప్రముఖ వ్యక్తులని ఆహ్వానించి ఉపన్యాసాలు యేర్పాటు చేయాలని వివిధ ప్రదేశాలలోని అనుబంధ శాఖలతో ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపుకోవాలని నిర్ణయించారు. 2—9—62 వ తేదీనాడు అందరూ మళ్ళీ సమావేశ మౌతారు.

బందరులో బాలవిహారం
సభ్యుల సమావేశం

ఈనెల 27 వ తేదీ సోమవారం మధ్యాహ్నం రెండుగంటలకు బందరు పాతరామన్నపేటలోని 'గీతామందిరం'లో బాలవిహారం (బందరు) సభ్యుల సమావేశం జరుగుతుంది.

అనుబంధశాఖ ఏర్పాటును గురించి సమావేశంలో చర్చించ బడుతుందని చెల్లాయిలు ఎస్. కుసుమ, ఉ. సుందరి, తమ్ముడు నందం రామారావు వ్రాస్తున్నారు.

అనుబంధశాఖ తొలిసమావేశానికి మేము వస్తాను. —అన్నయ్య.

విజయవాడ బాలవిహారం శాఖ

బాలవిహారం కలంస్నేహితుల సంఘం ది 15—8—1962 తేది బుధవారం బాలవిహారం అన్నయ్యగారి అధ్యక్షతన వారి యింటిలో (14—13—9 కుటుంబరావువీధి, హనుమాన్‌పేట,విజయవాడ—3) సమావేశమైంది. విజయవాడకు స్థానిక బాలవిహారం శాఖను నిర్వహించుటకు అన్నయ్యగారిచే సభ్యుల సముక్షమున యీక్రింది వారిని నామినేట్ చెయ్యగా సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు.

అధ్యక్షులు: కుమారి యస్. యల్ నిర్మల, ఉపాధ్యక్షులుగా: (1) కుమారి కె. సి. లక్ష్మి, (2) ఏ. శారదారాణి, (3) జె. వి. రవికిశోర్, ప్రధాన కార్యదర్శి:వల్లూరి రామారావు, సంయుక్త కార్యదర్శులు: వింజమూరి రామమూర్తి, (2)కుమారి బి. యస్. చంద్రా, (3) టి. దమయంతి (ఆర్థిక విషయాలు), (4) ఏ శ్యామల రావు.

స్వాతంత్ర్య దినోత్సవ సందర్భమున 'నాగార్జునసాగర్' అనే సంగీతగేయ రూపక ప్రదర్శనము స్థానిక సభ్యులచే ప్రదర్శించబడినది. వింజమూరి రామూర్తి, ఏ. శ్యామలరావు, సి. హెచ్. సరోజ పాల్గొన్నారు.

సంచోదనా పరివర్తం

(గత ఆదివారం సంచిక తరువాయి)

భిక్షువులారా! బోధిసత్త్వుడు అంతఃపురం మధ్యన ఉన్నప్పటికీ ధర్మశ్రవణవిరహితుడు కాలేదు ధర్మంపట్ల సావధానుడు కాక పోలేదు. అది ఎలాగంటే: భిక్షువులారా, బోధిసత్త్వుడు పెక్కురాత్రులు ధర్మాలోచనలలోనే గడిపాడు ధర్మాలలోను, ధర్మభాణకాలలోను పట్టుదలతో ధర్మం కోరుతూ ధర్మకాముడూ, ధర్మరతిరతుడూ అయి, కేవల ధర్మ విషయమైన తర్కవితర్కాలతో అనంతప్రీతి పొందుతూ, యథార్థశుభధర్మాలను ప్రకాశింపజేస్తూ, సాటిలేని మహాధర్మదానపతిఅయి, లాభాపేక్షలేని ధర్మోపదేశకుడై, ధర్మదానంతో మాత్సర్యంపొందక, ఆచార్యుని పట్టునుంచి తప్పించుకొని, ధర్మాను ధర్మజ్ఞానం పొంది, ధర్మప్రతిపత్తి శూరుడై ధర్మాలయుడు, ధర్మత్రాణుడు, ధర్మ శరణుడు, ధర్మప్రతిశరణుడూ, ధర్మ పరాయణుడు అయి, ధర్మనిధ్యాప్తి కలవాడు, క్షాంతిని వెదకుతూ, ప్రజ్ఞాపారమితాచరితుడై ఉపాయ కౌశల్య మార్గం పొందాడు.

తర్వాత బోధిసత్త్వుడు గొప్పఉపాయ కౌశల్య శీలవలన సమస్తమైన అంతఃపురానికీ ఆధులనే పోగొట్టి, ధ్యానసమాధిమార్గాన్ని ప్రదర్శిస్తూ, లోకవిషయాలను అతిక్రమించిన పూర్వబుద్ధుల లోకానువర్తన పద్ధతినే అనుసరిస్తూ, పెక్కురాత్రులు కామాలవల్ల గలిగే దోషాలను గుర్తించి, సత్త్వపరిపాకం వలన అకామంతోనే కామోపభోగాలు చూచి, అపరిమితాలయిన కుశలాలకు మూలమైన పుణ్యసంభార బల విశేషంతో సాటిలేని లోకాధిపతిత్వాన్ని ప్రదర్శించి, దేవమనుష్యులకు అతీతమైనదీ, సౌందర్యమూ వివిధ విచిత్ర రూపశబ్దగంధరసస్పర్శ పరమ రతిరమణీయమూ అయిన కామరతి సౌఖ్యాన్ని చూచి, సర్వకామరతి విషయాలు ఎంత అనుభవించినా ఆశతీరనివిషమైన వాటివిషయంలో తన వశవర్తిత్వం వెల్లడించి, పూర్వజన్మ ప్రణిధానం (ధ్యానాదికం)వల్ల కలిగిన బలసహాయంతో కుశల మూలం అభివృద్ధిచెందిన ప్రాణులను సహవాసంతో పరిపాకంపొందించి, సర్వలోకక్లేశ దోషాల, కష్టాల సంపర్కంలేని మనస్సుకలవాడు గనుక అంతఃపురమధ్యంలో ఉన్నప్పటికీ, తన సత్త్వధాతువు పరిపాక కాలం ప్రతీక్షిస్తూ, ఆ సమయంలో విశేషంగా తన పూర్వప్రతిజ్ఞను మననం చేసుకుంటూ ఉన్నాడు బుద్ధ ధర్మాలను నెమరు వేసుకుంటూ ఉన్నాడు ప్రణిధాన బలం సడలించు కుంటూ ఉన్నాడు. సకల ప్రాణులయందు మహాకరుణారసం ప్రసరింపజేస్తూ ఉన్నాడు ప్రాణులముక్తిని గురించి ఆలోచిస్తూఉన్నాడు సమస్త సంపదలూ సర్వవ్యసనంలో విపత్తిని కలిగించేవని ఎదురుచూస్తూ ఉన్నాడు. ఈ సంసారం అనేకోపద్రవాలు, భయాలు నిండిన దని పరీక్షిస్తూ ఉన్నాడు. మార కలిపాశాలను ఛేదిస్తూ ఉన్నాడు. సంసార బంధనంనుంచి తనను విడిపించుకొని, మనస్సును నిర్వాణంలో పంచరింపజేస్తూ ఉన్నాడు

అంతేకాదు, భిక్షువులారా! బోధిసత్త్వుడు పూర్వమే సంసారంలోని దోషాలను గుర్తెరిగిన వాడు, సంస్కరించబడిన అధ్యాశయం కలవాడు గనుక ఆయనకు కోరికలన్నీ తొలగి పోయాయి. సర్వోపాదానాలతినుకోవడంవల్ల-ఆయన ఇతరుల నుంచి కోరదగిందేమీ లేదు బుద్ధధర్మాలకు, నిర్వాణానికి అభిముఖుడై సంసారపరాఙ్ముఖుడై, తథాగత విషయాలలో అభిరతి, మారవిషయాలలో అసంసర్గమూ కలవాడై ఉన్నాడు మండిపోతున్న ఈ సంసారంలోని దోషాలను చూచాడు త్రైధాతుకమైన ఈ లోకాల నుంచి వెడలిపోవడం మేలని అభిప్రాయపడి వాడు సంసారదోషాలనుంచి బయటపడడంలో కుశలత సంపాదించుకొని, ప్రవ్రజ్యను పొందాలనే అభిలాషతో, నిష్క్రమణాభిప్రాయంతో వివేక నిమ్నుడూ, వివేక ప్రవణుడూ, వివేకప్రాగ్భారుడుఅయి అరణ్యాపారణ్యప్రవాహి ముఖు డయాడు గొప్ప వివేకాన్ని, ప్రశమాన్నీ కోరసాగినాడు ఆత్మహితంలోను, పరహితంలోను ఆసక్తిగలవాడయి, అనుత్తర జ్ఞానశూరుడై లోకప్రయోజనం, లోక హితం కోరుతూ, లోక సుఖంలోకయోగక్షేమం కోరుతూ, లోకానుకంపతో కరుణా, మైత్రి విహారి అయి సంగ్రహ వస్తువులను సంగ్రహించుకొనడంలో కుశలత పొందాడు ఎప్పుడూ అతనిమనస్సు భేదం ఎరిగేది కాదు సకల సత్త్వాలను పరిపాకం పొందించాలనే దీక్షలో కుశలుడయాడు సకల ప్రాణులందూ ఏకపుత్రుని యందుండే ప్రేమతో ప్రవర్తించసాగినాడు సర్వ వస్తువులను అపేక్ష లేక పరిత్యజించాడు. దానపరుడై, త్యాగనిరతుడై, చేయువాచిత్యాగం చేయడంలో శూరుడై యాగాలు చేశాడు. పుణ్యాలు సమృద్ధిగా సంపాదించాడు పరి

శ్రీయుతులు:
తిరుమల రామచంద్ర,
బులుసు వేంకటరమణయ్య

ష్కారంతో మనస్సులోని మలమాత్సర్యాలు పోగొట్టుకొని, సాటిలేని మహాదానపతి అయి, ఫలితాన్ని ఎదురుచూడని ప్రధానశూరుడయాడు. ఇచ్ఛ,మహేచ్ఛ,లోభంద్వేషం,మదం,మాత్సర్యం, మానం, మోహం, మొదలయిన శత్రు- రూపాలయినక్లేశగణాలనునిగ్రహించడానికిసంసిద్ధుడై, సర్వజ్ఞతాచిత్తంనుంచి చలించక, మహాత్యాగం చేసే మనస్సాహసంతో లోకానుకంపనుడై, లోకహితం కోరుతూ వుండేవాడు. అతనికి వీర్యమే కవచం. ప్రాణులకు ముక్తిగలిగింతామనే మహాకరుణే బలపరాక్రమం. సర్వప్రాణులందూ తిరుగులేని సమాన చిత్తమూ, సమావత్యాగ దృష్టి అనేవే ఆయన ఆయుధాలు. ఆయన ఆయా ప్రాణులను వాటి ఆశయానుగుణంగా సంతోష పెడుతూ, బోధిజ్ఞానానికి భాజనుడై, కాలాకాలజ్ఞుడై ధర్మాన్ని (కాలాతీతంకాని ధర్మాన్ని) తెలుసుకొని, బోధిపరిణామ ప్రణిధిగా భాసించాడు. అనవనామితమైన ధ్వజం కలవాడు త్రిమండల పరిశోధన దానపరిత్యాగి, జ్ఞానమనే వజ్రదృఢమైన ఆయుధంతో క్లేశాలనే శత్రువులను నిగ్రహించి, శీలగుణచారిత్ర సంపన్నుడై, జీవితల రక్షణ పొందిన కాయవాఙ్మనఃకర్మలు కలిగి, అణుమాత్రమూ ఇతరులకు వెరపు కలుగనీయక, క్షమాపరిశుద్ధశీలుడై, అమల విమల నిర్మల చిత్తుడై, సకల దుర్భాషితాలకు, దురాగత వచనాలకు, ఆక్రోశాలకు, తిట్లకు, నిందలకు, తాడనాలకు, బెదిరింపులకు, వధబంధనాలకు, అవరోధన పరిక్లేశాలకు అంటోలపడని మనస్సు, అక్షుభితమనస్సు కలవాడయి, క్షాంతి సౌరత్య సంపన్నుడై, అక్షతుడు, అనుపహతుడు, అవ్యాపన్నచిత్తుడు అయి సమస్త ప్రాణులమేలు కోసం తీవ్రమైన ప్రయత్నం చేసేవాడై, సమస్తకుశలాలకు మూలమైన ధర్మం స్థాపించాలనే స్మృతి కలిగి, సుసంప్రజ్ఞతో కూడి, స్థిర మనస్కుడై, ధ్యానమండే ఏకాగ్రమయిన మనస్సు కలవాడై, ధర్మ ప్రచారకుశలుడై, కాంతిని పొంది, అజ్ఞానాంధకారం పోనాడి, దుఃఖంలేని ఆత్మ కలవాడై (అంతా అనిత్య మనే దుఃఖం తెలిసిన ఆత్మ కలవాడై) శుభాభాకారపరిభావితమైన మనస్సు కలవాడై, స్మృతి, ఉపస్థానం, సమ్యక్ప్రహాణం, ఋద్ధిపాదం, ఇంద్రియబలం, బోధ్యంగమార్గం, ఆర్య సత్యాలు,మొదలయిన సర్వబోధిపక్ష ధర్మకర్మలు మనస్సులో నిలిపి సమథ విపశ్యనలతో పరిశుద్ధమైన బుద్ధి కలిగి, ప్రతీత్య సముత్పాద మనే సత్యాన్ని దర్శించి, సత్యానుబోధంలో మహాప్రత్యయంకలిగి, త్రిలోక ధాతుమోక్ష ముఖంతో క్రీడిస్తూ, మాయ, మరీచి, స్వప్నం, ఉదక చంద్రుడు, ప్రతిశ్రుతి, ప్రతిభాసం— ఇలాటివాటితో సమానమైన సర్వధర్మనయాలను అవలోడించాడు.

భిక్షువులారా, ఈ విధంగా సహజంగానే ధర్మ విహారి, గుణ మాహాత్మ్యవిహారి, సర్వార్థాభియుక్త విహారి అయిన బోధిసత్త్వుడు, దశదిక్కుల బుద్ధుల ప్రభావంతో తూర్య సంగీతాలనుంచి వెలువడిన గాథలతో ప్రబోధితుడై ఆ సమయంలో చరమ భవోపగతులైన పూర్వబోధి సత్త్వులు అంతఃపురంలో ప్రబోధించిన నాలుగు ధర్మ ముఖాలను అభిముఖం చేసుకొనసాగినాడు. ఆ ధర్మముఖాలు నాలుగూ ఏవంటే. దానం, ప్రియవచనం, అర్థక్రియ, సమానార్థత.చతుస్సంగ్రహవస్తు ప్రయోగనిర్హార విశుద్ధి అనే ధర్మముఖాన్ని తెలుసుకొన్నాడు నాశరహితమైన సర్వజ్ఞతలో చిత్తప్రణిధాన బలాధానమైన సర్వ విషయ మనే ధర్మముఖం తెలుసుకొన్నాడు సకలప్రాణులను విడవకుండడం, మహాకరుణ రూపమనే ధర్మ ముఖం తెలుసుకొన్నాడు సర్వ బోధిపక్ష ధర్మమార్గంలో ఉండే భేదార్థాలను నిర్ణయించే జ్ఞానసంసార బలవిశేష సముదానయన మహావ్యూహమనే ధర్మ ముఖాన్నితెలుసు కొన్నాడు బోధిసత్త్వుడు ఈ నాలుగు ధర్మ ముఖాలను తెలుసుకొని, అభిముఖం చేసుకొని, ఆ సమయంలో అంతఃపురంలోని వారందరిని పరిపాకం పొందించడానికి అలాటి బుద్ధిని (మహాత్మ్యాన్ని) వ్యాపింపజేశాడు ఆ మాహాత్మ్య సంస్కృతమైన దాని వల్ల ఆ సంగీత రవాలనుంచి అనేక రూపాలయిన ధర్మముఖ శతసహస్రాలు ఈ విధంగా వెలువడ్డాయి. ఎలాగంటే ...

"ఉదార ఛందేవచ ఆశయేన
అధ్యాశయేన కరుణాయ ప్రాణిషు
ఉత్పద్యతే చిత్తవర్యాగ్ర బోధయే
శబ్దేచ రూప స్మృతియోథి నిశ్చరీ
శ్రద్ధా ప్రసాదో అధి ముక్తి గౌరవం
నిర్మాణతా ఓనమనా గురూణాం,
పరిపృచ్ఛతా కిం కుశలం గవేషణా
అనుస్మృతీ భావన శబ్ద నిశ్చరీ."

ఈ గాథల భావం యిది:

ఉదారమైన కోరికతోను, ఆశయంతోను, అధ్యాశయంతోను ప్రాణులయెడ కరుణతోను శ్రేష్ఠమైన సమ్యక్సంబోధికోసం చిత్తం ఏర్పడుతుంది—అని తూర్యారవాలనుంచి ధ్వని వెలువడింది

"శ్రద్ధా, ప్రసాదగుణం, ముక్తి, ఉత్కట గౌరవం, నిర్మాణత, గురువులపట్ల వినయభావం, పరిప్రశ్న,కుశలగవేషణ అనుస్మృతిభావన అవసరం" అనే ధ్వని వినబడింది.

"దానం, దమం, సదాయశీలం అవసరం క్షాంతి అవసరం వీర్యం ఉండాలి ధ్యానం, అధినిర్హారం, సమాధి ఉపాయం, ప్రజ్ఞ అవసరం' అనే శబ్దాలు భేరీ రవాలనుంచి వెలువడ్డాయి

"మైత్రి, కరుణ, ముదిత, ఉపేక్ష అనే చతుస్సంగ్రహ వస్తువుల నిశ్చయబుద్ధితోనే ప్రాణుల మనస్సు పరిపక్వమవుతుంది" అని సంగీత నినాదంనుంచి వాక్యాలు వెలువడ్డాయి

స్మృత్యుపస్థానం, సమ్యక్ప్రహాణం, ఋద్ధిపాదం, పంచేంద్రియాలు, పంచబలప్రభేదాలు, బోధ్యంగాలు—అనే మాటలు తూర్యారావాల నుంచి వెలువడ్డాయి

అష్టాంగమార్గం బలమైనదనే శబ్దమూ, సమథ, విపశ్యన అనే శబ్దాలు, అనిత్యదుఃఖాత్మ అనాత్మశబ్దమూ, అశుభార్థశబ్దమూ తూర్యారవంనుంచి వెలువడ్డాయి

విరాగం, వివేకం, క్షయజ్ఞానం, అనుత్పాదం, అనిరోధం, అనాలయం, నిర్వాణం అనే శబ్దాలు తూణ రవంలో పుట్టాయి

ఇలాటి శబ్దాలు, సంబోధిశబ్దమూ తూర్య రవంనుంచి బయలు వెడలాయి ఈ శబ్దాలను విని అంతఃపురంలోని ప్రమదలందరూ శిక్షణ పొంది బోధికోసం తమశక్తిని ఏకాగ్రంచేశారు

భిక్షువులారా, ఈ విధంగా అంతఃపురంలో ఉన్న బోధిసత్త్వుడు ఎనభై నాలుగు వేలమంది యువతుల మనసులనూ పరిపక్వం చేశాడు. అనుత్తర సమ్యక్సంబోధికోసం వచ్చిన దేవతాశత సహస్రాలు పరిపాకం పొందాయి

(సశేషం)

ప్రతిరోజూ నాటకం

(5 వ పేజీ తరువాయి)

లేదు. ఇక రెండోది ప్రయోగాత్మక దశలో ఉండిన బహుళంగా వ్యాప్తిలోవున్న ఆధునిక నాటకాలు, ఏకాగ్రత్త దృష్టితో చూచినా నిజమైన నాటకం, ప్రజల జీవితాలను ప్రతిబింబించే దర్పణం, ఈ నాటకరూపమే. ఈనాటకాలు కూడా అనమర్హులయినవారి చేతుల్లో పడి ప్రజారంజకత్వాన్ని పొందలేక, పడుతూ, లేస్తూ వున్నాయి. ఏనాటకమయినా రక్తిగట్టాలంటే,సామాజికులనురంజింప చేయాలంటే సమగ్రదృష్టిగల దర్శకుని నేతృత్వంలో ప్రదర్శింపబడాలి. దురదృష్టవశాత్తు తెలుగు నాటకరంగంలో ఇంకా పూర్ణ నాత్మక శక్తిగల దర్శకుడు, సాంకేతిక కార్యకర్త తమ స్థానాన్ని పొందలేదు. అందువలనే మన నాటకాలు కేవలం సంగీతం వలననో, కొందరి వాక్చాతుర్యంవలననో చేయూనిక జుగుప్సాకరమైన సంఘటనల వలననో (స్టంట్) తాత్కాలిక విజయాన్ని సాధించినా సామాజికులను నాటకం పైపు శాశ్వతంగా ఆకర్షించలేక పోతున్నాయి. నటీనటుల శక్తి సామర్థ్యంగాక నాటకం విజయవంతం కావడానికి దర్శకుని ద్వారా రచనకు సరియైన భావార్థము (ఇంటర్ ప్రెటేషన్) నటీనటుల సామూహిక చిత్రము (గ్రూపింగ్ అండ్ స్టేజి పిక్చర్) లైటింగు చాలా అవసరం. ఈరెండు నాటక రూపాలను వేర్వేరుగా అభివృద్ధిచేసి తెలుగు నాటకరంగాన్ని పరిపుష్టం చేయడం ప్రస్తుత కర్తవ్యం.

నాటక సదస్సులలోనూ, మహాసభలలోనూ ఎప్పుడూ నాటకరంగాన్ని ఎలా అభివృద్ధి చేయాలా అనే విషయాలపై అనేక చర్చలు జరగడం, ఎంతోమంది ఎన్నో సలహాలను ఇవ్వడం జరిగింది. మంచి నాటక రచనలు రావాలన్నా, మేటినటులు (ముఖ్యంగా నటీమణులు) కావాలన్నా, ప్రదర్శనలు జనరంజకంగా వుండాలన్నా, ముఖ్యంగా కావల్సింది మంచిసమాజం. వ్యాపారభాషలో దీన్ని 'కంపెనీ' అంటాం. మన దేశానికి కంపెనీలు కొత్తకావు. ఇంతవరకూ, యాక్టర్—మేనేజర్— కంపెనీలు మనకు తెలుసు. పృథ్వీరాజులాంటి నటశేఖరుడు ఎన్నో సంవత్సరాలు కంపెనీ నడిపి దేశమంతా తననాటకాలతో ఉర్రూతలూగించి నాటకకళా వ్యాప్తికి తోడ్పడ్డారు. ఇంగ్లండులో ఎక్కువ కంపెనీలు రిపర్టరీలు. ఒక్కొక్క నాటక మందిరానికి ఒక రిపర్టరీ కంపెనీ ఉండి ఎన్నో నాటకాలు రోజూ ప్రదర్శిస్తూ ప్రజలను ఆకర్షించి నాటకాన్ని ప్రజాజీవనంలో ఒకకార్యక్రమంగా రూపొందించారు. అయితే అన్ని రిపర్టరీలు ప్రైవేటు యాజమాన్యంక్రిందనే నిర్వహింపబడుతున్నాయి. రాయల్ షేక్స్పియర్ థియేటర్ కంపెనీ, హోల్డ్‌విక్, బర్మింగ్‌హామ్ రిపర్టరీ మొదలగు రిపర్టరీలుఆదర్శవంతమైనవి. సాడ్లర్స్‌వెల్స్ థియేటర్ మాత్రం 'ఆపెరా'లను ప్రదర్శిస్తుంది. మిగతా కంపెనీలు షేక్స్పియర్, షా, ఆధునిక రచయితల నాటకాలను ప్రదర్శిస్తారు. పారిస్‌లో, ఫ్రెంచిప్రభుత్వం 5, 6 నాటకమందిరాలను, కంపెనీలను నడుపుతోంది. రెండు కంపెనీలుమాత్రం సంవత్సరంలో మూడు నాలుగునెలలు జిల్లా కేంద్రాలకు పోయి ప్రదర్శనలిచ్చి తిరిగి వస్తూవుంటాయి. ప్రపంచంలోని అన్ని దేశాల్లోనూ నాటక కళను ఎక్కువగా ప్రోత్సహించేది జర్మనీదేశం. యుద్ధానంతరం పునర్నిర్మాణ కార్యక్రమంలో మొదటిఅంశం థియేటర్ల పునర్నిర్మాణం. ప్రతి జిల్లా కేంద్రానికి ఒక సివిక్ థియేటర్, ఒక కంపెనీ ప్రభుత్వం నిర్వహిస్తోంది. తూర్పు బెర్లిన్‌లో బెర్టోల్ట్ బ్రెహ్ట్ ఆధ్వర్యంలో ప్రఖ్యాతి చెందిన "బెర్లినర్ ఎన్‌సెంబిల్" ప్రభుత్వసంస్థ. ప్రభుత్వ యాజమాన్యంలో కళాసంస్థలు పైగనెమోసనే సందేహం కొందరికున్నా, ప్రస్తుత పరిస్థితులలో కొంతకాలమైనా, ప్రభుత్వం కష్ట, నష్టాలను భరించి కంపెనీలను నిర్వహించాలి. గత అనుభవాలదృష్ట్యా ఇప్పట్లో కొత్తగ ప్రైవేట్ కంపెనీలు స్థాపించబడి నాటకాలు ప్రదర్శిస్తాయంటే నమ్మకం లేదు.

1960 డిశంబరులో హైదరాబాద్‌లో సంగీత నాటక అకాడమీ జరిపిన నాటక సదస్సులో ఒక ప్రత్యేక సూచన చేయబడింది. "ప్రభుత్వం అకాడమీద్వారా సహకార నాటక సమాజాల, ప్రైవేట్ లిమిటెడ్ నాటక కంపెనీల స్థాపనకు తోడ్పడి క్రమంగా హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్నం, తిరుపతి పట్నాలలో వృత్తినాటక సమాజాల(మందిరాలు)నునిర్మాణంచవలెను". దీని విషయమై ప్రభుత్వం, అకాడమీ ఏమైనా తీవ్రంగా పనిచేశారో లేదో తెలియదు కాని, హైదరాబాద్‌నగరంలోమాత్రం ఆంధ్రులందరు గర్వించదగిన "రవీంద్రభారతి" నాటక మందిరం నిర్మించబడింది. ప్రభుత్వం ఈ మందిర నిర్వహణకు ఒక కమిటీని నియమించి అన్నిసమాజాలకు, నాటక ప్రదర్శనాలకు అవకాశమిస్తోంది.కలకత్తా, బొంబాయి, మద్రాసు నగరాల్లో ప్రతిరోజూ నాటకాలు ప్రదర్శింపబడుతూ వుంటాయి. ఆ నగరాల్లోనే నిజంగా నాటక సాంప్రదాయం వుందా అనిపిస్తోంది. ఆంధ్రరాజధాని హైదరాబాదుకు రోజూ ఎందరో అన్నిప్రాంతాలనుంచి వస్తూవుంటారు. నగరంలోకూడా ఇంక నాటక సాంప్రదాయం అలవడలేదు. అన్నిహంగులు గల 'రవీంద్రభారతి' ఈ సమయంలో చక్కని సాంస్కృతికకేంద్రం. ప్రభుత్వమైనా 'రవీంద్ర భారతి కమిటీ' ఆధ్వర్యాన ఒక కంపెనీ నడిపి సుశిక్షితులైన నటీనటులను, సాంకేతిక కార్యకర్తలను సమీకరించి 'రోజూ ఒకనాటకం' ప్రదర్శించవచ్చు, క్రమక్రమంగా నగరవాసులకు మంచినాటకాలు చూడటం అలవాటవుతుంది.

ఆంధ్రదేశంలో హైదరాబాద్ తర్వాత ముఖ్య నగరం విజయవాడ. విజయవాడ వ్యాపారకేంద్రమే కాక ఎక్కువ నాటక సమాజాల కూడలి. శ్రీ అక్కినేని నాగేశ్వరరావు ఎంతో ఉత్సాహంగా నాటక మందిర నిర్మాణానికి ముందుకు వచ్చినా, ఏవో అవాంతరాలు వచ్చినట్లూ, పనిఆగిపోయినట్లూ తెలుస్తోంది. ప్రభుత్వం ముందు ముందు థియేటర్ నిర్మించినా లేకపోయినా, శ్రీ నాగేశ్వరరావు సంకల్పించిన మందిర నిర్మాణం సత్వరంగా పూర్తికావడం అవసరం. ఆనాటక మందిరంతోనే త్వరలో ఒక కంపెనీ స్థాపించి నాటకమందిర నిర్వహణలో వారు మార్గదర్శకులవుతారని ఆశిద్దాం.

తిరుపతి పట్టణం నిత్యకల్యాణం పచ్చతోరణం. ఎన్నోవేలమంది యాత్రికులు రోజూ రోజూ వస్తూవుంటారు. దేవస్థానం కమిటీవారు లలిత కళలపట్ల ఎంతో శ్రద్ధచూపుతున్నారు. దిగువ తిరుపతిలోనూ, తిరుమలపై దైవసాన్నిధ్యంలోనూ రోజూ నాటక ప్రదర్శనలు జరిగితే యాత్రికులకు ఆనందమేగాక, విదేశీయులు సహితం మన సాంప్రదాయ కళారూపాలను సందర్శించడానికి వీలవుతుంది. పౌరాణిక నాటకాలు తిరుమలపైలోనూ, ఆధునిక చారిత్రాత్మక నాటకాలు దిగువ తిరుపతిలోనూ ఏర్పాటు చేయవచ్చును.

నాటక కళను ఎలా అభివృద్ధి పరచాలా అని పరిపరి విధాలుగా ఆలోచించి తర్జన భర్జనలలో కాలం గడపడంకంటె కనీసం ఈమూడు నగరాలలోనైనా వృత్తి సమాజాలు నెలకొల్పబడి నిర్వహింపబడితే "ప్రతిరోజూ నాటకం" ద్వారా తెలుగునాటకరంగం ఎంతో ముందుకుపోతుంది. ఈసమాజాల సక్రమ నిర్వహణ ఫలితాలద్వారా ఎంతోమంది బాలికలుకారులు 'నాటకం' జీవనంగా చేసుకొని తెలుగు నాటక సంప్రదాయాన్ని పెంపొందింపచేయడమే గాక ఇతర రాష్ట్రాల వారికి కూడా మార్గదర్శకులవుతారు. మనకు కావలసినంత నటనాశక్తి వున్నది. రచనాశక్తి వున్నది, నాటకాలను చూచి ఆనందించే సామాజికులూ వున్నారు. సుస్థిర నాటకసమాజాలు నాటక మందిరాలు ఈనాడుమనకులేవు.అవికావాలి.ఆంధ్రప్రదేశ్ సంగీత నాటక అకాడెమీ, రవీంద్రభారతి, తిరుపతి దేవస్థానంవారు, శ్రీ నాగేశ్వరరావు ఈ పరిస్థితులను గమనించి ఎంతత్వరలో కార్యోన్ముఖులైతే అంతమంచిది.

తారాబలం-చంద్రబలం

26—8—1962 మొదలు 1—9—1962 వరకు

గ్రహస్థితి

మిథునంలో, కుజుడు కర్కాటకంలో, రాహువు సింహంలో, సూర్యుడు కన్యలో, బుధుడు కన్య తులలలో, శుక్రుడు మకరంలో, శని కేతువులు కుంభంలో, గురుడు మిథున కర్కాటక సింహ కన్యలలో చంద్రుడు

వ్యాపార భవిష్యత్తు

బంగారము తేజీ, వెండి తేజీ- ప్రత్తి నూనెలు, వస్త్రములు, మండీ, నూనె విత్తనములు, పసుపు—మందీ

మేషం

అశ్విని, భరణి, కృత్తిక 1

అనహనపరులు కొందరు, ఏవోరూపంలో బయటపడు చుంటారు కాని, మీ అదృష్టాన్ని తొలగించలేరు అట్టినిబ్బరం మీలో వుండాలి వృత్తిలో అనుకూలత గౌరవం లభిస్తుంది. ఆలోచన లందివచ్చి అభివృద్ధి ముందుకు సాగుతుంది కుటుంబంలో సుఖము శాంతి లభిస్తవి సోదర వర్గంతో భేదాభిప్రాయాలు రావచ్చు ధర్మకార్యాలకై ధన వ్యయం 29, 30 లలో గొప్పవారితో సమావేశం కార్యసిద్ధి వ్యవహారానుకూలత.

వృషభం

(కృత్తి 2,3,4 పా, రోహి. మృగ. 1,2పా)

ఫలితంలేని పనుల నాశించి, వృత్తికి సంబంధించిన పనులలో తగిన ఆసక్తి చూపజాలక పోచుంటారు ఎప్పటికప్పుడు తొందరపడి తుది క్షణంలో మీ కార్యక్రమాలను నెరవేర్చుకోవలసి వస్తుంది ఏవిధంగానూ సుఖం కనుపించదు. అధికంగా ధనవ్యయం అవుతుంది జూదంవంటి వ్యాపారాలలో నష్టం రాగలదు కుటుంబంలో, సుఖ సంతోషాలు లభిస్తాయి 29, 31 లలో సంతోష కార్యాలు, సంఘంలో గౌరవం.

మిథునం

(మృగ. 3, 4 పా., ఆరు. పున. 1,2,3 పా.)

కొన్ని విషయాలలో మీరు అనుకున్నదానికి విరుద్ధంగా జరుగవచ్చు. మీ మాటలో మనస్సులో విధానం ఉండాలి. ప్రయాణాలలో జాగ్రత చూపవలసిన సమయం. ఆరోగ్యం కాపాడుకొనుట ముఖ్యం. మీ ఆలోచనలకు తగిన అవకాశములు లభించి, ఆర్థిక, వ్యవహారిక చిక్కులను కొంత సర్దుబాటు చేసుకో కలుగుతారు. వ్యాపార, ఉద్యోగాలలో అంత్యప్రోత్సాహం కనుపించదు. 29, 30 లలో కార్యసిద్ధి, ధన లాభం. గొప్పవారితో స్నేహం, గౌరవం, లభిస్తుంది.

కర్కాటకం

(పున. 4 పా., పుష్యమి, ఆశ్లే.)

ప్రతికూల వాతావరణం భయంకరంగా కనుపిస్తున్నా మీ మనోధైర్యం మీ ఆత్మవిశ్వాసం ముందుకు నడుపిస్తుంది. మీ వ్యాయం మీవిజయానికి తోడ్పడుతుంది. ఉద్యోగ, వ్యాపారాలలో ఇంతకుముందు కనుపిస్తున్న అశాంతి తొలగి అన్నివిధాలా స్వస్థత చిక్కుతుంది. మీ అంతరంగిక విషయాలలో ఇతరులకు చోటివ్వడం అంత మంచిదికాదు. తలవని తలంపుగా ద్రవ్యము లభించి తొందరలు తీరుతవి. 29, 30 లలో సంతోష వార్తలు, మిత్రలాభం.

సింహం

(మఖ, పూవ., ఉ. ఫ.1 పా.)

వృత్తిలో ఉన్నతస్థితికి పోగల అవకాశములు లభిస్తాయి. కార్యరంగంలో మీ సామర్థ్యము స్ఫుటపడుచు పది మందిలో గౌరవము చేకూరుతుంది. లలిత కళాభిరుచులు ఎక్కువవుతవి. సుఖ సంతోష కార్యాలనుగూర్చి విశేషంగా ఖర్చు చేస్తారు. కలసి చేయనెంచిన వ్యాపారాంలో ముందు ముందు పేచీలురాకుండా చూచుకోవాలి. కుటుంబి విషయాలు సుఖంగా జరిగి పోచుంటవి. 30,31 (క్రొత్తవారి స్నేహం. శుభవార్తలు.

కన్య

(ఉప 2, 3, 4 పా., హస్త, చిత్త 1,2 పా.)

నిలుకడలేని వ్యక్తుల మాటలు నమ్మి, వివిధంగానూ మీ భారాన్ని పెంచుకోవద్దు. వృత్తి, వ్యాపారాభివృద్ధినిగూర్చి, మీ ప్రయత్నం అనుకూలంగా సాగుతుంది. వ్యవహారిక చిక్కులు ఒకదారికి వచ్చి జరుగవలసిన కార్యక్రమాలకు మార్గం లభిస్తుంది. మీసాహిత్య పరిశ్రమకు తగిన ప్రోత్సాహం, గౌరవం లభిస్తుంది. తలవని తలంపుగా ద్రవ్యం సమకూరి అవసరములుతీరు చుంటాయి.శుభ పుణ్యకార్యాలకై విరివిగా ఖర్చగు చుంటుంది. 27, 28 లలో, కార్యసిద్ధి, గౌరవ ధన లాభములు.

తుల

(చిత్త 3, 4 పా., స్వాతి, విశా.1,2,3 పా.)

మీ న్యాయవర్తనయే అన్నివిధాలా తోడ్పడుచు ముందుకు నడిపిస్తుంది. శ్రమలేకుండగనే మీ ఆశయములు నెరవేరుచుంటవి. ఇంతకుముందు మిమ్ము అపార్థం చేసుకున్నవారు తమ తప్పును తాము తెలుసుకొని మీమార్గాన్ని అనుసరించుటకు ఒప్పుకుంటారు వృత్తిలో గౌరవ ధనలాభములు సమకూరుతవి. జర్నలిజంలో కృషిచేయువారికి ప్రజాదరణ పెద్దలసానుభూతి లభిస్తుంది. సుఖ సంతోష కార్యక్రమాలతో గృహస్థజీవితం సాగిపోతుంది.26,27లలో ప్రయాణం, ధనలాభం.

వృశ్చికం

విశా 4 పా., అనూరాధ, జ్యేష్ఠ.

లేనిపోని సందేహాలు కల్పించుకొని, చేజిక్కిన అవకాశాన్ని జారవిడువకండి.వ్యవహారికంగాజయం, సాంఘికంగా గౌరవం, లభిస్తుంది. తలవని తలంపుగా ద్రవ్యము సమకూరి ఆర్థిక చిక్కులు తొలగుతవి.వృత్తిలో రాబడికన్నా గౌరవం పెరుగుతుంది. కుటుంబంలో అనారోగ్యములు తొలగి సుఖము శాంతి లభిస్తవి. దైవకార్యాసక్తి అధికమవుతుంది. 30, 31 లలో కార్యసిద్ధి.

ధనుస్సు

(మూల పూషా., ఉషా. 1 పా.)

ధనసముపార్జనకై చేయు యత్నములు అనుకూలించి ముందుకుపోగల ధైర్యస్థైర్యములు చిక్కుతవి. ఎగ్రిమెంట్సు, కాంట్రాక్ట్సు వంటి పనులు లాభదాయకంగా కలసివస్తాయి. వ్రాత కోతలలో ముందు ముందు పేచీలు రాకుండా చూచుకోవాలి. ఉద్యోగ వ్యాపారాలలో అనుకూలత, అభివృద్ధి కనుపిస్తుంది. ప్రస్తుతం పెట్టుబడుల రూపంలో మీధనాన్ని వ్యయపరచవలసి వస్తుంది. వస్తువాహనముల్ని ప్రాప్తిస్తాయి. కుటుంబ విషయాలలో సామాన్య యిబ్బందులు తప్పవు.31,1 లలో, అనుకూల వార్తలు ప్రయాణం.

మకరం

(ఉషా 2.3,4 పా.. (శ్రవ.. ధని 1,2 పా.)

మీలో ధర్మప్రవృత్తి, ధర్మకార్యాచరణ అధికమవుతుంది. ప్రజాహిత కార్యక్రమాలకు పూనుకొంటారు పట్టుదల జూపిన కార్యాలలో ఫలితం లభిస్తుంది సోదరులకు మేలుచేయ కలుగుతారు ఉద్యోగ వ్యాపారాలు ప్రోత్సాహంగా సాగిపోచుంటారు సాహిత్యపరిశ్రమ చక్కగాకొనసాగి సంఘంలో గౌరవం సమకూరుతుంది 30, 31 లలో స్వల్ప అనారోగ్యం, వృథాశ్రమ

కుంభం

(ధని 3, 4 పా , శత, పూభా, 1,2,3 పా.)

మిత్రుల ప్రోత్సాహం నమ్మి శక్తికిమించిన భారాన్ని పెంచుకోకండి ఆదరిస్తున్నట్లు నటిస్తూ మీడబ్బుతో తమ కార్యాలను గట్టెక్కించుకొనుటకు కొందరు ప్రయత్నిస్తారు అట్టివారిని గూర్చి ముందుగా జాగ్రత్తపడటం మంచిది మధ్యవర్తుల ద్వారా మీ వ్యవహారిక సమస్యలు ఒక పరిష్కారమార్గానికొస్తాయి వృత్తి వ్యాపారాలు యథాక్రమంలో సాగిపోచుంటాయి సంతతికి స్వల్ప అనారోగ్యం సూచిస్తుంది. 30, 31 లలో ప్రయాణం. కార్యసిద్ధి.

మీనం

పూభా 4 పా., ఉభా., రేవతి

మీ మాటలు, మీ పనులు ఎదురులేకుండా సాగిపోచుంటాయి. మీ శ్రమకు, ఖర్చుకు, తగిన ఉపయోగం కనుపిస్తుంది. అధికారవర్గంలో మీ మాటకు గౌరవం లభిస్తుంది. వ్యవహారిక సమస్యలు రాజీగా పరిష్కార మార్గానికి రాగల సూచనలున్నవి. ప్రోత్సాహకరంగా మీ ఉద్యోగ వ్యాపారాలు సాగిపోచుంటాయి. దైవానుగ్రహంవలన తుది క్షణంలో ద్రవ్యము సమకూరి తొందరలు తొలగుచుంటవి. ప్రయాణాలలో జాగ్రత్త చూపాలి.

చిత్రకళా విద్యావిధానం

(6 వ పేజీ తరువాయి)]

పర్చుకొని ఆచరణ రంగమున నుండునట్లు చూడవలసిన గురుతర బాధ్యత చిత్రకారులమీద తత్త్వకారుల హితైషులమీద నున్నది.

ఇక చిత్రకళాధ్యాపకులను, వారి సమస్యలను గూర్చి యెంతతక్కువ చెప్పిన నంత యెక్కువ బాగుండును! చిత్రకళాధ్యాపకులు క మాభిక్షతో జీవించుచున్నారు. వారిలో చాలామంది ప్రభుత్వముచే గుర్తింపబడని పాఠశాలలలో తాత్కాలికోద్యోగములలో పనిచేయుచున్నారు. వారు ఆ పాఠశాలలలో ఆసక్తిపరులయిన కళా విద్యార్థులకు అధ్యాపనము చేయుచుందురు. ధనము, స్థలము, ప్రోత్సాహము మొదలయిన తగిన సౌకర్యములు లేకపోవుటచే వారి కృషికి ఎప్పుడును విఘ్న అంతరాయము కలుగుచుండును. ఆర్థిక స్తోమతలేనున్న పాఠశాలలలో స్థిరమయిన ఉద్యోగములలోనున్న వారికృషియు లెస్సగాసాగుటలేదు.చిత్రకళోపాధ్యాయులలో చాలమందికి జీవనయాత్ర సాగించుటకు సరిపడు వేతనములుయిన లభించుటలేదు. ముందు చిత్రకళాధ్యాపకుల వేతనములు వారి అర్హతలను, అనుభవమును అనుసరించి ప్రోత్సాహకరముగా నుండవలెను. భావిపౌరులగు బాలబాలికలలో కళానురాగమును, సౌందర్యానుభూతిని కలిగించువారు చిత్రకళా శిక్షకులే. నిజముగా వీరి కృషియే జాతినిర్మాణ కార్యక్రమములో ముఖ్యాంగమగును. మానవునకు పొట్ట నిండిన మాత్రాన చాలదు. వానికి సంస్కృతి చిహ్నమయిన కళాజ్ఞానము—కళానుభవము కావలెను. మన జాతీయ ప్రభుత్వము ఇది గుర్తించియే కళా వికాసమునకు లలితకళా ఎకాడమీలను రాష్ట్ర రాష్ట్రమున నెలకొల్పినది. ఇది యెంతయు హర్షింపదగినది.

చిత్రకళాధ్యాపకుల శిక్షణ విషయమున నొక మాట చెప్పవలసి యున్నది. శిక్షణ నిచ్చి గొప్పకవులను, గొప్ప చిత్రకారులను తయారు చేయవచ్చునని యెవరయిన భావించిన అది పొరపాటనవలసి వచ్చును. ఉత్తమ కళ యెప్పుడును దైవదత్తమగు వరప్రసాదము. ఉత్తమ కళాకారులను లోకమెప్పుడును విస్మరింపక ఉచితరీతిని ప్రోత్సహింపవలెను. ఆకళాకారులను ఒకచోట జేర్చి వారిచేత కళాభిరుచిగల యువతీ యువకులకు శిక్షణ యిప్పించవలెను. ఈ కళాకారుల విషయమున సాంకేతిక విద్యార్హతలకు చెందిన నిబంధనలను సడలింపవలెను. రాష్ట్ర ప్రభుత్వములు నిజమయిన ఉత్తమ కళాకారులకు తగు ప్రోత్సాహ సౌకర్యములు కలిగింపవలెను. చిత్రకళయే జీవనమునాగల ఉత్తమ కళాకారుల పట్టిక నెప్పటికప్పుడు తయారు చేయుచు, వారికి తగిన జీతబత్తెములను ఏర్పర్చి వారివలన దేశమున కళాప్రచార్యము—కళావికాసముజరుగు నట్లు చూడవలెను. చిత్రకళాధ్యాపకుల కిచ్చెడి శిక్షణము గాడిదబరువువోలెనుండరాదు. కళేతర విషయములకంటే కళానిర్మాణ విషయమునకు హెచ్చు ప్రాముఖ్యమీయవలెను. శిక్షణానంతరము పరీక్షించి యోగ్యతానుసారముగా యోగ్యతాపత్రముల నిచ్చుటకు కళామర్మజ్ఞులయిన చిత్రకారుల 'కమిటీ'ని నియమించవలెను. అట్లే పాఠశాలలలో చిత్రకళాధ్యాపకుల ఉద్యోగ ప్రవృత్తిని పరిశీలించుటకు చిత్రకళ తెలిసిన పర్యవేక్షకులను పంపుట యెంతయు సమంజసము.

ప్రతి పాఠశాలలోని చిత్రకళాశాఖకు, ఉపాధ్యాయునకు విద్యార్థులకు అవసరమయిన సాధనోపకరణములతో కూడిన ... (ఎక్స్‌ప్రెస్డ్) నయిన ప్రత్యేక శాల (స్టుడియోస్)లను సమకూర్చవలెను. అజంతా, ఎల్లోరా మున్నగువానికి సంబంధించిన ఉత్తమ ప్రతికృతుల (మోడల్స్)ను కళార్థుల కందుబాటులోనుంచి వారికి ఆయాసాంకేతిక జ్ఞానమును కలిగింపవలెను. విద్యార్థులు సమగ్రమయిన కళాపరిజ్ఞానము పొందుటకు చక్కని ఉపన్యాసములు, ప్రదర్శనములు, విజ్ఞానయాత్రలును మిక్కిలి అవసరము. అత్యంతాసక్తి యున్న విద్యార్థులు ఐచ్ఛికవిషయము (ఆప్షనల్ సబ్జెక్ట్) గా తీసికొనుటకును, వారికి బోధించుటకును ప్రత్యేక సౌకర్యములను కల్పింపవలెను. చిత్రలేఖనమును కళాశాల విద్యాస్థాయికి గొంపోవలెను. ఇటీవల ప్రభుత్వమువారు కళాధ్యయనము విస్తరిల్లుటకు యోగ్యులయిన విద్యార్థులకు తగు విద్యార్థి వేతనములనిచ్చుట ప్రారంభించుట యెంతయు ముదావహము. ఈసాయము ఇంకనూ విశాలరూపమున జరుగవలసియున్నది. ఉదారమయిన మన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పరిపాలనలో చిత్రకళకు, తత్కళాధ్యాపకవర్గమునకు ఉజ్జ్వల భవిష్యత్తు కలదని ఆశింపనగును.

ఏదో ఒకటి...

(5 వ పేజీ తరువాయి)

వచ్చి భార్యకి అప్పగించాడు. ఆ సాధ్వి గంగను కన్నబిడ్డలాగా పెంచుతూంది.

శంభుదేవయ్య కలవాడు. గంగ జాలరిపిల్లగా వాని యింటికిచేరినా, చీనీచీనాంబరాలకు, అవర్ణ మణిభూషణాలకూ, సుగంధవస్తువులకూ కొదవ లేదు. మహారాజపుత్రికకి జరిగినట్లు జరుగుతూంది. క్రమక్రమంగా బాల్యపుతెర జారి, యౌవనలేఖతో గంగ మినమినలాడుతూ చెలికత్తెలతో పూదోటలలో ఉల్లాసంగా విహరిస్తూ హాయిగా ప్రొద్దు గడుపుతూంది.

ఒకనాడు నారదుడు వెండికొండకు వచ్చి శివుణ్ణి దర్శించి రకరకాల స్తోత్రాలు చేసి గంగను వర్ణించి దేవా! 'ఆ బాల నీకే తగును' అని చెప్పి వెళ్ళిపోయాడు. వెంటనే శివుడు కొలువు చాలించి పెళ్ళికూతురుకోసం వేషం వేశాడు. మామూలు జంగందేవరవేషంవేస్తే గంగ వరిస్తుందో వరించదో అని అనుకున్నాడు.

"జడలు చక్కగా చిక్కుతీసి సిగ చుట్టుకున్నాడు. సిగకి సంపెంగ పూలదండ వేసుకున్నాడు. నొసట తీరుగా వెలిబూదిరేక, రేకల నడుమ మూడోకంటిమీద కస్తూరిచుక్క, బంగారు కొలువ వలెవాటు, మొలకి పట్టుదట్టి, శరీరాన గంధపుపూత చక్కగా వేసుకున్నాడు వేషం నిగారాలు చక్కగా సవరించి, బవిరిగడ్డం దువ్వుకుని గిలుకుపావలు తొడుక్కుని అతి మనోహరమైన జంగమాకారంతో బయలుదేరి ఏలారావచ్చి సరాసరిశంభుదేవయ్యగారిపూదోటలో ప్రవేశించాడు ఆ తోటలో చలువరాతితో కట్టిన ఒక తిన్నె ఉంది. దానిమీద ఠీవిగా కూర్చున్నాడు.

అంతలో చక్కగా ముస్తాబై చెలికత్తెలతో గంగ ఆ తోటలోకి వచ్చింది. వచ్చీయువ్వవచ్చినట్లు కొంతసేపు విహరించి యీ జంగమయ్య వున్న చోటికి కాస్త దగ్గరగా వచ్చింది. చూశాడు పెళ్ళికొడుకు. ఠీవిగా మీసందువ్వి పకలించాడు. నాలుగుకళ్ళూ కలిసాయి.

కన్నెలేడిలాగా గంగ పొదరింటివైపు పరుగెత్తి వెళ్ళిపోయింది చప్పున లేచాడు జంగందేవర. వెళ్ళాడు దగ్గరగా! అక్కడ ఆడుగుతాడుకదా!

"కొమ్మలను గూడి క్రొవ్విరి
కొమ్మంపై నిమ్ముమీర గూరిమి వూరు నా
లమ్ముల నెమ్మది ద్రిమ్మరు
తుమ్మెదల గలంచెదెట్లు దోపకుగాదే!—'.'

నీకోసమే నేను వచ్చాను. అలసిపోయావు. నెమ్మెనంత చెమ్మట క్రమ్మింది. పూసురటితో వీచుదునా! పొదరింటికి వస్తావా?

అని తెగించి అనేశాడు. పాపం! ఆ ముద్దరాలు ఏమీ చెప్పలేక పూరుకున్నది సిగ్గుతో. చెలికత్తెలువచ్చి చుట్టూ చేరారు. వాళ్ళని అక్కడ పెట్టక ఏవేవో అన్నాడు. వాళ్ళు శివమెత్తినట్లు విరుచుకుపడి జంగందేవరని దులపరించారు. కాని ఆ దులపరింతలకు కదలక—

"వెండియును పైడి నాయెడ
కొండలవలెనుండు మెండుకాని యెప్పుడునో
అండజగామిని! చూడన
ఖండ మహోన్నత విభూతిగలవాడజిమీ!
'అన్న మొన్నడు నెరుగ వీయావ, కన్ను
తెరవ వెరతును మంటచే తెరలుచుండు
మేను నగమయ్యె కుత్తుకలోని చేదు
వదల దరిచేటి! నీ మీది వలపుకతన'—

అని వ్యంగ్యంగా తమ్ము తా నెరిగింపుకుంటాడు.

శివుణ్ణి వుపాసించేవారికి సర్వం శివమయం. కాని, యింత చక్కగా మాటాడటం ఏ నాటికో, కోటికో వొక్కరు ఉంటారేమో! కూచిమంచి కవిసార్వభౌముని పద్యంతీరు యింత సొంపుగలిగి వుంటుంది. తేటతెలుగు పద్యాలతో చెప్పవలసేది సూటిగా చెప్పడం వాక్కు ప్రతిభాశాలిమైన కవికే చెల్లుబడి అవుతుంది.

గంగ కన్నెకనక మాటాడలేక, మాటయివ్వలేక, చెలికత్తెల బలవంతాన యింటికివెళ్ళి జంగందేవరకోసం కంగారు పడసాగింది.

'పూలు పన్నీరు గంధంబు పోకలాకు
లనటిపండులు, చక్కెర అగరు కప్పు
రంబు కస్తూరి కూర్చి అర్చనలొనరు
రార నైకంబ జంగమరాయ! యెపుడు'—

అని పలవరింతలతో, కలవరింతలతో సతమతమయిపోయింది.

తరువాత తల్లి, తండ్రి యీ వలరావాని వంతతో ముద్దుకుమారి నలిగిపోతున్నట్లు తెలుసుకున్నారు. తండ్రి దగ్గరగాతీసుకుని అంతా తెలుసుకుని,

అమ్మా! నీ మాట కాదనలేను. అతడు మామూలు జంగందేవర కాడంటావు! కానీ, నిజమూర్తి చూపించి సమస్తదేవతలతో మన యింటికి వస్తే ఆయనకి నిన్ను కన్యాదానపూర్వకంగా పెళ్ళిచేస్తాను అన్నాడు. వెంటనే గంగ మనసా శివుణ్ణి ధ్యానించింది.

'దేవ! మా తండ్రియగు శంభదేవు డిపుడు
నాకు నీకును పెండ్లియొనర్పగోరి
తివురుచున్నాడు, బ్రహ్మాది దివిజవరులు
దవిలి గొలువంగ వేవే తరలిరమ్ము!'

నిజంగా నామీద నీకు ప్రేమువుంటే యిప్పుడే యిక్కడ ప్రత్యక్షంఅయి, నామాటనత్యం నిరూపించాలన్నాది.

తరువాత ఏమి జరిగిందో నేను చెప్పనక్కర లేదు. 'శివలీలా విలాసం' చదవాలనిపించుతుంది.దీనితో తిమ్మకవి ఆశుకవితావిలాసంకూడా తెలుస్తుంది.

సౌందర్యలహరి...

[5 వ పేజీ తరువాయి]

బోరా, తల్లిగాక ఇంకెవరు రసమయి!

ఆమె గుండ్రని చెవికమ్మలను జూచి కవి చేసిన ఈ మధురకల్పనము చూడుడు —

'తతతతలాడు తల్లి చెక్కిళులందు పలయాకారముగనున్న కర్ణభూషణములు ప్రతిఫలించినవి దానితో ఆమెముఖము నాల్గు చక్రములమన్న రథమైనది. దాని నధిష్ఠించి మన్మథుడు మహావీరుడై సూర్యచంద్రచక్రములుగల భూరథమునెక్కియున్న పరమేశ్వరుని ధైర్యమును సైతము త్రిన్న భిన్నముచేసినాడు.' (శ్లో. 9).

'జగజ్జనని పాదిండ్లు అమృతమునిండిన రత్నపు గుండిగలే. సందేహము లేదు. ఆ మధురామృతము పురారి కుమార, గణపతులు తమ బాల్యము విడలేక యౌవనసౌఖ్యమును వదలుకొని రట,'— (శ్లో. 73).

ఈ పాదవర్ణనము హృదయంగమమైనది.

'అమ్మా, నీపాదములు పద్మములను పోలిన వనుట ఎంత యవివేకము! పద్మములునీనాడో విజితములైనవి.

'మంచుపడిన పద్మము నశించును— నీపాదములు మంచులో తిరుగ నేర్చినవి. అది రాత్రికన్ను మూయును—నీ పాదములు రాత్రియందయినను స్ఫుట ప్రకాశములు. అదికొంపు లక్ష్మికిచోటు. నీపాదము సమయకళారాధకులకు లక్ష్మినొసగ దిచ్చును.' (శ్లో. 87).

ఇంతవరకు ఈ వర్ణనములో ఈ కవీంద్రుని కవితాగుణము ఎంత పుష్కలముగా నున్నదో చూచితిమి. ఈ భావపరిమళమునకు ఈడు తీయని నాదసౌష్ఠవము, శబ్దప్రభుత్వము, రుచిర సమాససంధానము ఈ రచనను మరింత యలంకరింపవి.

దరదళిత నీలోత్పలరుచా, రతినయనశేష్యేన (వపుషా), నగపతిసుతాకే—వంటి సమాసములు ఒక్క పరిణత ప్రజ్ఞాదేవలుకగలడు.

ఒక మహాకవి పద్యములో భావమాధుర్యమునకు వెనువెంటనే తదనుగుణమైన శబ్ద సంగీతమొకటి బయలుదేరును. అదియొక శబ్దాలంకారమనుకొనుట లేతయూహ. అదినిజమునకు అట్టి యత్నముగ ప్రౌఢకవి హృదయమునుండి వెలువడిన ఒక దివ్య సంగీతము. దీనికే నప్పయ భట్టారకు లిడిన చక్కనిపేరు అక్షరరమ్యత ఆ సుగుణము ఈ రచనములో సమృద్ధిగానున్నది.

'క్వణత్కాంచీదామా కరి కలభ కుంభస్తననతా
పరిక్షీణా మధ్యే పరిణతశరచ్చంద్రవదనా!
ధనుర్బాణాన్ పాశం సృణిమపి దధానా కరతలైః
పురస్తా దాస్తాం నః పురమథితు రాహో పురుషికా.'

ఈ కవీంద్రుని నాదసౌష్ఠవమున కిదిమచ్చు. మూడు పాదములలో ఆరక్షరముల తరువాత వచ్చిన సమానాక్షరావృత్తి పద్యమునకు క్రొత్త తూగును కల్పించినది. మూడవ పాదమున ఏడవ చోట తెలుగు పద్యములవంటి ప్రాసయతి వచ్చినది. నాల్గవ పాదమున 'ప' కారావృత్తి మరికొంత యందము చేర్చినది.

శబ్దశక్తి, కవిభావములోని బొమ్మను కంటి యెదుట బెట్టును. త్రిపురారి అహంకారరూపిణి యగు ఒక సంపూర్ణ స్త్రీమూర్తి మన కిట ప్రత్యక్షమగును.

ఈ విశిష్టగుణము సౌందర్యలహరిలో ఎక్కడ బట్టిన అక్కడ సాక్షాత్కరించును.

'1. భవన్న్యాస్య తస్య దృవ పారణరాహితనయనా,
నహో రక్యాణ్యా కవిత కవిగీర్వాణగాయికా;
2. తవ స్వన్యం మన్యే ధరణిధరకన్యే హృదయతః
పయః పారావారం పరివహతి సారస్వతమివ!'

ఈ శతకము ముగించుచు శ్రీ శంకరులు 'తల్లీ నీ విచ్చినమాటలతో నిన్ను స్తుతించుటలో విశిష్ట మేమున్నది' అని వినయవినమితులైనారు

బోను—, ఆమె దయతోనిచ్చిన మాటలు కనుకనే ఈ సౌందర్యలహరి శాశ్వత కవితా సౌందర్య లహరియైనది.

డెంటోనిక్
యాంటి సెప్టిక్
టూత్ పౌడరు



అది శక్తివంతంగా క్రిములను నాశనమొనర్చి దుర్వాసన పోగొట్టును. చిగుళ్లను కాపాడి దంతములను తెల్లపరచును. డెంటోనిక్‌కు క్లోరోఫిల్ చేర్చడంవల్ల నోటిలోని విష కురుపులను మాన్పును. సాదాగాను క్లోరోఫిల్‌తో నూ దొరకును.

బెంగాల్ కెమికల్
కలకత్తా—బొంబాయి—కాన్పూరు.

బొరొన్లి
చర్మవ్యాధులకు
ప్రత్యేక చికిత్స
కేటలాగు,సలహా...ఉచితం.
జి.వి.రెడ్డి & కో రిజి
గోపాలపురం.
తూర్పుగోదావరి జిల్లా.
250 శాస్త్రీయ ఆయుర్వేద ఔషధములు లభించును

NATIONAL HOMOEO LABORATORY
ఇండియాలో సుప్రసిద్ధ హోమియోపతిక్
ఎస్టాబ్లిష్‌మెంటు
మా స్వంత లేబరేటరీలో అనుభవంకల కెమిస్టుల పరిశీలనక్రింద ఔషధములు తయారు చేయబడును. శుద్ధమైన హోమియోపతిక్, బయోకెమిక్ ఔషధములు, పేటెంటు మందులు, పుస్తకములు వగైరా సరసమైన ధరలకు దొరకును. కోరినవారికి ధరల జాబితా ఉచితం.
110 ACHARYA JAGADISH BOSE ROAD CALCUTTA-14

28 సం"ల అనుభవం
అనేకవేల మందికి బాగుచేసినాము
వరిబీజము(బుడ్డ) బోదబుడ్డవ్యాధులకు
ఆపరేషన్ లేకుండా బాగు చెయబడును.
వివరములకు:
శే అండ్ కో (రిజిస్టర్డు)
ఆసుపత్రి, నయాబస్ డిపో వద్ద,
గౌలిగుడా హైద్రాబాదు. ఫోను: 5870.
KGS

ఎన్నికలసంఘం బాలెట్ చీట్ల కట్టలు విప్పే అధికారం

లోక్‌సభలో సవరణబిల్లు ఆమోదం

ఢిల్లీ, ఆగస్టు 25—

ఎన్నికలలో ఉపయోగించిన బాలెట్ చీట్ల కట్టలను అవసరమయితే ఎన్నికల సంఘం విప్ప తీయడానికై అధికారాలు కల్పిస్తూ న్యాయ శాఖా మంత్రి శ్రీ ఎ. కె. సేన్ ప్రవేశపెట్టిన ఎన్నికల నిబంధనల సవరణ బిల్లును లోక్‌సభ నిన్న ఆమోదించినది.

బాలెట్ చీట్లకట్టలను విప్పదీయడానికై ఉత్తరువులను జారీచేసే ముందు అందుకు కారణాలను ఎన్నికల సంఘం నమోదు చేయాలన్న సూచనను కూడా ఆమోదించారు. విప్పదీసే ముందు అభ్యర్థులకునీ, వారి ప్రతినిధులకునీ దగ్గరఉండే అవకాశాలు కల్పించాలి.

సవరణ బిల్లు ఇక రాజ్య సభకు బదిలీ అవుతుంది.

వాణిజ్య బ్యాంకులకు సహాయం

వాణిజ్య బ్యాంకుల ఆర్థిక స్థితి గతులను చక్కజేయడానికీ, డిపాజిటర్లకు భద్రత కల్పించడానికై బ్యాంకింగ్ కంపెనీల చట్ట సవరణ బిల్లును ఆర్థిక శాఖ ఉపమంత్రి శ్రీ బి. ఆర్. భగత్ ప్రవేశపెట్టారు. ఈ బిల్లు క్రింద వాణిజ్య బ్యాంకులకు రిజర్వుబ్యాంకు అప్పులు ఇచ్చే సదుపాయాలు చేస్తారు.

కేంద్ర న్యాయవాదుల మండలితో సంప్రదించి రాష్ట్ర న్యాయవాదుల సంఘాలకు నిబంధనలు రూపొందించే నిమిత్తం కేంద్రప్రభుత్వానికి అధికారాలు యిచ్చే న్యాయవాదుల సవరణ బిల్లు లోక్‌సభ ఆమోదించినది. 1962 ఫిబ్రవరి 28 తరవాత గ్రాడ్యుయేట్లు అయిన న్యాయవాదుల శ్రేయస్సు దృష్ట్యా ఈసవరణ బిల్లును రూపొందించారు.

గృహవసతుల కల్పన: గోవాలో లఘుపరిశ్రమలసంస్థ

దేశంలో ఇళ్ల కొరతను తీర్చే నిమిత్తం గృహ వసతుల పథకాలను చురుకుగా అమలు జరిపే ప్రయత్నాలు జరుగుతాయని మంత్రి శ్రీ మెహర్‌చంద్‌ఖన్నా హామీ యిచ్చారు.

గ్రామీణ, పట్టణ గృహ సదుపాయాల కార్యక్రమాలను గురించి విచారణ సంఘాన్ని నియమించాలన్న తీర్మానంపై మాట్లాడుతూ ఈ కార్యక్రమాలు సత్వరంగా అమలు జరుప వలసినదిగా రాష్ట్ర ప్రభుత్వాల వర్క్స్ మంత్రులను కోరుతానని కూడా మంత్రి హామీ యిచ్చారు. తీర్మానాన్ని సభ తిరస్కరించినది.

సమాజంలో బీదవర్గాల ప్రజలకు గృహ సదుపాయాలు చేయడానికై ఎక్కువ డబ్బు కేటాయిస్తారని మంత్రి తెలిపారు.

గోవాలో లఘు పరిశ్రమలకు సహాయం చేసే ఒక శాఖను ఏర్పాటుచేయనున్నట్లు అంతర్జాతీయ వాణిజ్య మంత్రి శ్రీ మనుభాయ్ షా ప్రకటించారు. గోవాలో పారిశ్రామికాభివృద్ధి అవకాశాల పరిశీలక సంఘం ఈ సిఫారస్ చేసినది.

వార్తాపత్రికల పరిశ్రమలో గుత్తవ్యాపారం లేదు

వార్తాపత్రికల పరిశ్రమలో గుత్త వ్యాపారాభివృద్ధి, యాజమాన్య కేంద్రీకరణను గురించి దర్యాప్తు జరిపించాలన్న సూచనను సమాచార మంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డి తిరస్కరించారు.

మన దేశంలో దాదాపు అన్ని ముఖ్యమైన పత్రికలనూ ఒకే సంస్థ నిర్వహించడం లేదనీ పత్రికా పరిశ్రమలో గుత్త వ్యాపార దశ మన దేశంలో యింకా రాలేదనీ ప్రజలు అభిరుచులను బట్టి రకరకాల పత్రికలు లభ్యమవుతూనే ఉన్నాయనీ మంత్రి తెలిపారు.

త్వరలో 'పత్రికాధిపతుల మండలి'ని ఏర్పాటుచేయనున్నట్లు ఈ విషయంలో అనిరాజకీయ పక్షాలు అనుకూలంగా ఏకీభవించాలనీ శ్రీ రెడ్డి విజ్ఞప్తి చేశారు. దేశంలో పత్రికా పరిశ్రమ ఇంకా శైశవదశలోనే ఉన్నదనీ బాగా అభివృద్ధి చేయాలనీ అన్నారు.

లారీడ్రైవరు శిక్ష రద్దు

హైదరాబాద్, ఆగస్టు 24—కృష్ణా బారేజి సమీపాన 1960 మార్చి 30 వ తేదీన ఒక ముదుసలి స్త్రీ చావుకు కారకుడైన బి. రామమోహనరావు లారీ డ్రైవరుకు గుంటూరు అడిషనల్ మునసబు మేజిస్ట్రేటు విధించిన9 మాసాల కఠిన శిక్షను సెషన్సు జడ్జి ఖాయపరచగా అపీలులో హైకోర్టు న్యాయమూర్తి జగన్మోహనరెడ్డి నేడు రద్దుచేశారు.

మొజాంబిక్‌లో భారతీయుల సమస్య

పౌరసత్వ, ఆస్తుల విషయంపై పోర్చుగీసు శాసనం సవరణ

ఢిల్లీ, ఆగస్టు 25—పోర్చుగీస్ పాలనలోని మొజాంబిక్‌లో భారతీయుల పౌరసత్వాలను రద్దుచేస్తూ, వారి ఆస్తుల క్రయవిక్రయాలపై నిర్బంధ చట్టాలను జూన్ 25 నుండి పోర్చుగీస్ ప్రభుత్వం శాసనంగా ప్రకటించిన అనంతరం, భారతీయుల స్థితిగతులను పరిశీలించుటానికి భారత ప్రభుత్వ అభ్యర్థనపై ఉభయుల మధ్య దౌత్యసంబంధీకులైన లిస్బన్‌లో అరబ్ దౌత్యాధికారి ఇటీవల మొజాంబిక్ వెళ్లి అధికారులతో సంప్రదించిన మీదట, పోర్చుగీస్ శాసనాలను కొంత సవరించినట్లు, భారతప్రభుత్వ విదేశాంగ శాఖ అధికారు లొకరు తెలిపారు.

అయితే ఈ సవరణ స్వరూప స్వభావాలు, అవకాశాలు ఎంతవరకు ఉన్నదీ ఇంకా వివరంగా తెలియలేదన్నారు.

మొజాంబిక్ భారతీయుల ఆస్తుల క్రయవిక్రయాలపై పోర్చుగీస్ ప్రభుత్వం పెట్టిన ఆంక్షలను ఇటీవలనే కొంత సవరించినది. ప్రభుత్వ శాసనంలో మొజాంబిక్‌లోని భారతీయులందరి వలస పౌరసత్వ అనుమతి పత్రాలను రద్దుచేశారు. వలసలలో జన్మించిన భారతీయ శిశువులకు కూడా ఈ శాసనంవల్ల పౌరసత్వం రద్దయింది.

అరబ్ దౌత్యాధికారి నేడు మొజాంబిక్ నుండి కైరో చేరుకోంటున్నారు.

నెహ్రూతో దర్బారా సింగ్ సమావేశం

ఢిల్లీ, ఆగస్టు 25—పంజాబ్ ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడూ, పంజాబ్ ప్రభుత్వంలో మంత్రి అయిన శ్రీ దర్బారాసింగ్ నిన్న ప్రధాని నెహ్రూను కలుసుకొన్నారు. పంజాబ్ కాంగ్రెసు ఎన్నికలకు నిర్వహణోద్యోగి నియామకం విషయం వీరు నెహ్రూతో సంప్రదించినట్లు తెలుస్తోంది. ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడుగా ఉంటూ తాను మంత్రి పదవిలో ఉండవచ్చునా అన్న విషయం కూడా శ్రీ దర్బారాసింగ్ ప్రధానితో సంప్రదించారని అనుకొంటున్నారు. నేడు వీరు పంజాబ్ వ్యవహారాల్లో మధ్యవర్తిగా నియమితులైన శ్రీ మొరార్జీ దేశాయ్‌ను కలుసుకున్నారు.

ఈక్వెడార్ మంత్రిమండలి రాజీనామా

క్విటో, ఆగస్టు 25—

దేశంలో వివిధప్రాంతాలలో జరిగిన సమ్మెలు, రాజకీయ, సాంఘిక ఉద్యమాలు ఈక్వెడార్ కాంగ్రెసు వత్తిడి ఫలితంగా నిన్న ఉదయం అధ్యక్షుడు జూలియో ఆరోసెమినాస్ మంత్రిమండలి రాజీనామా చేసింది.

గత రాత్రి పార్లమెంటు అత్యవసర సమావేశం జరిపి అధ్యక్షుడు ఆరోసెమినాస్‌ను నూతన మంత్రిమండలి ఏర్పరచమని విజ్ఞప్తి చేయాలని నిశ్చయించింది.

దేశీయాంగ మంత్రి ఒక ప్రకటన చేస్తూ ఈక్వెడార్‌లో పరిస్థితి అంతా ప్రశాంతంగా ఉన్నదని చెప్పారు.

దేశాభివృద్ధికి యువకుల ప్రగతిపథయాత్ర

రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ ఆశాభావం

జోధ్‌పూర్, ఆగస్టు 25—

దేశంలోని యువతీ యువకులందరూ గతానికి లొంగిపోయిన ఖైదీలుగా కాక, భవిష్యత్తుపై ఆశతో ప్రగతిపథ యాత్ర సాగించగలరనీ, దేశానికి సర్వస్వం త్యాగంచేసే తత్వాన్ని అలవరచుకొని శాస్త్ర సాంకేతిక అభ్యుదయానికి కృషిచేయగలరనీ రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ నిన్న ఇక్కడ ఆశాభావం వ్యక్తం చేశారు.

జోధ్‌పూర్ విశ్వవిద్యాలయానికి ప్రారంభోత్సవం చేస్తూ వారు పైవిధంగా అన్నారు.

దేశంలో ఈనాడు విద్యార్థులకు ఎన్నో గొప్ప అవకాశాలు వున్నాయనీ, ప్రాంతీయ, వర్గ తత్వాలకు స్వస్తిచెప్పి, విజ్ఞాన సముపార్జనకు తమను తాము అంకితం చేసుకోగలిగినప్పుడే వారు ఘనకార్యాలను సాధించగలుగుతారనీ వారు చెప్పారు.

శాస్త్ర, సాంకేతిక విజ్ఞానంతో ప్రపంచంలో అనే బ్రహ్మాండమైన పరిణామాలు వస్తున్నాయనీ, సాంఘిక చైతన్యం అవతరిస్తున్నదనీ రాష్ట్రపతి అన్నారు.

వారు ఇంకా ఇలా ప్రసంగించారు :

"శాస్త్ర, సాంకేతికరంగాలలో వస్తున్న మహా విప్లవంలో తాము చేయగలిగినది ఏమిటి అని విద్యార్థులు ప్రశ్నించుకోవాలి. మానవుడు ఉన్నత పథాలకు పయనించి ఆకాశంలో నక్షత్రాలను చేరడానికి ప్రయత్నిస్తున్నాడు. ఈ విప్లవానికి తాము ఏవిధంగా దోహదం చేయగలమని విద్యార్థులు ప్రశ్నించుకోవాలి.

"ప్రపంచ చరిత్ర మహాప్రవాహంలో మనం ప్రవేశించాలి. ఇతర దేశాల యువకులు సాధిస్తున్నట్లుగానే మనదేశపు యువతీ యువకులు కూడా ఘనకార్యాలను సాధించగలరు. మా చిన్నతనంలో మాకువున్న అవకాశాలకంటె ఈకాలపు యువతీ యువకులకు గొప్ప అవకాశాలున్నాయి. గణితశాస్త్రంలో, తర్కశాస్త్రంలో, వేదాంత శాస్త్రంలో ఒకప్పుడు భారతదేశం అత్యున్నత శిఖరాలనందుకున్నది. ఆ రోజులు మళ్లీరావాలి. ఇప్పుడు కావలసిందల్లా శ్రద్ధాభక్తులు, నిస్వార్థ కృషి. అవి వుంటే సాధించలేని కార్యంలేదు.

"విశ్వవిద్యాలయాలు అంటే సామాన్యులకు అందుబాటులో లేనివని భావించకూడదు. అవి ప్రజలందరికోసం ఉద్దేశించినవి." కేంద్ర విద్యామంత్రి డాక్టర్ శ్రీమాలి, రాజస్థాన్ విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షుడు డాక్టర్ మోహన్‌సింగ్ మెహతా, జోధ్‌పూర్ విశ్వవిద్యాలయ అధ్యక్షుడు డాక్టర్ సంపూర్ణానంద్ ఉత్సవానికి హాజరైనారు.

సత్పరిపాలనకు నిదర్శనం శిష్టరక్షణ దుష్టశిక్షణ

సత్పరిపాలనకు నిదర్శనం శిష్టరక్షణ, దుష్టశిక్షణ అని డాక్టర్ రాధాకృష్ణన్ రాజస్థాన్ పరిపాలన, పోలీసుశాఖలలో శిక్షణ పొందుతున్న వారిని ఉద్దేశించి ప్రసంగిస్తూ అన్నారు. ఈనాడు మన పరిపాలనలో శిష్టులనూ, దుష్టులనూ కూడా రక్షించే ధోరణి కనుపిస్తున్నదనీ, దీని వల్ల నైతికనిష్ఠ చప్పబడిపోయి, పరిపాలనా పాటవం తగ్గిందనీ వారు అన్నారు.

అవినీతి, మోసం, అసమర్థత మొదలయినవాటిని అరికట్టడానికి గట్టి చర్యలు తీసుకోనకపోతే అవి పెచ్చుపెరిగిపోగలవని రాష్ట్రపతి అన్నారు.

"మన పరిపాలన చాలా ప్రశంసనీయమైనది. ఆయితే అలాగని మనం చేస్తున్నదానితో సంతృప్తిపడి మెదలకుండా పూరుకోకూడదు. ప్రశాంతి పరిస్థితిల్లో విద్యుచ్ఛక్తి కొరత, రైలు ప్రమాదాలు వంటి విషయాలు మనను బాధిస్తాయి. అవి యంత్రాల తప్పులు కావు. వాటిని నడుపుతున్న మనుషుల తప్పులు" అని వారు అన్నారు.

నాగాలకు శ్రీనగేశ్ వీడ్కోలు సందేశం

నూతన రాష్ట్రాభివృద్ధికి తోడ్పడమని హితవు

షిల్లాంగ్, ఆగస్టు 25—అస్సాం గవర్నరుగా పదవీ విరమణ మొనర్చి, ఆంధ్రప్రదేశ్ గవర్నరుగా రానున్న జనరల్ యస్. యం. శ్రీనగేశ్ నిన్న నాగా ప్రాంత ప్రజల నుద్దేశించి, "నూతనంగా అవతరిస్తున్న నాగా రాష్ట్రాభివృద్ధికి ప్రజలందరూ ప్రభుత్వంతో సహకరించవలసిందిగా వీడ్కోలు సందేశం ఇచ్చారు.

మొకోక్చుంగ్‌లో శ్రీనగేశ్‌కు ఏర్పరిచిన వీడ్కోలు సన్మాన సభలో ప్రజల సన్మానానికి ప్రత్యుత్తరం ఇస్తూ, నూతన రాష్ట్రం అవతరణలో అనుభవించవలసిన దుర్భర అపరాధాలు, చిక్కులూ, ఇత్యాది పురిటి గండాలన్నీ గడిచిపోయినవనీ, ఇక నాగాప్రాంతం, శాంతి సౌభాగ్యాలతో అభివృద్ధి చెందగలదనీ శ్రీ నగేష్ తన ఆశీస్సు అందించారు. నాగా పర్వత ప్రాంతాలలో శాంతిని భంగపరుస్తూ, ఇన్నాళ్లుగా ఉంటున్న విభేదాలూ, చిక్కులూ, కష్టాలూ అన్నిటికీ ఇక ప్రజలు స్వస్తి చెప్పాలని ఆదేశించారు.

సన్మాన సభకు నాగా వంశాధీశులు చాలామంది హాజరయారు. గవర్నరుకు పెక్కు కానుకలు అర్పించారు. గవర్నరు శ్రీనగేష్, కీర్తిశేషులయిన డా. ఆవో గౌరవార్థం, ఆయన సతీమణి శ్రీమతి ఆవోకు ఒక కానుకను పంపించారు.

Printed and Published by S. V. Swamy B.A., on behalf of Andhra Prabha Limited and Printed at Andhra Prabha Press and published at Chittoor. Editor Neelamraju Venkataseshaiah.

శ్రీ జైప్రకాశ్‌కు ఉస్మానియా ఆహ్వానం

మహాత్ముని ప్రబోధాలపై మూడు ఉపన్యాసాలు

హైదరాబాదు, ఆగస్టు 25—సర్వోదయ నాయకుడు శ్రీ జైప్రకాశ్ నారాయణను ఉస్మానియా విశ్వవిద్యాలయం ఆధ్వర్యాన నవంబరు మొదటి వారంలో మూడు ఉపన్యాసాలు ఈయవలసిందిగా ఉస్మానియా విశ్వవిద్యాలయ అధికారులు ఆహ్వానించారు.

మహాత్ముని జీవితమూ ప్రబోధాలపై ప్రముఖుల ఉపన్యాసాలిప్పించవలసిందిగా కేంద్ర ప్రభుత్వం చేసిన సూచనకు అనుగుణంగా విశ్వవిద్యాలయం ఈ నిర్ణయం తీసుకొన్నదట.

రాబర్ట్ సోబ్లెన్ విజ్ఞప్తికి తిరస్కృతి

లండన్, ఆగస్టు 25—తనను అమెరికాకు పంపాలన్న ఉత్తరువు చెల్లదని డాక్టర్ సోబ్లెన్ పెట్టుకొన్న దరఖాస్తును బ్రిటన్ హైకోర్టు నిన్న తిరస్కరించి కొట్టివేసింది.

వేగులవర్యకు నేరారోపణ జరిగిన సోబ్లెన్‌పై మూడు రోజుల విచారణ తరువాత ఈ తీర్పు యిచ్చారు. అమెరికాలో ఇతనిపై మరణ శిక్షను విధించారు.

సోబ్లెన్ న్యాయవాదులు పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ నేటి తీర్పుపై అప్పీలు విచారణ వచ్చే బుధవారం నాటికి వాయిదా వేసినట్లు చెప్పారు. ఇక్కడ కూడా తమ అపీలుకు పరాజయం లభిస్తే లార్డ్స్ సభకు విజ్ఞప్తి చేయదలచినట్లు చెప్పారు. బ్రిటన్ న్యాయ శాఖలో ఇది అంతిమ న్యాయస్థానం.

మీకు కావలసిన అన్నిరకముల

* అల్లిక దుస్తులకు (బనియన్లు
* కాటన్ వెస్టులకు
* పుల్ ఓవర్లకు
* స్లీవ్ ఓవర్లకు

ఎలిగెంట్ ప్రాడక్ట్సు, తిరుప్పూర్

వారిని అడగండి.

ఇవి నమ్మకమైన మేలిరకం సరుకులు.

శ్రీకృష్ణదేవరాయలపేరు వినని బాలలు ఎవరూ ఉండరు. ఆయన కొడుకే బాలకుమారరాయలు. బాలరాయలకు మహామంత్రి తిమ్మరుసు అంటే ఎంతో ప్రేమ! ఒక్కక్షణంకూడ అతనిని వదిలి వుండేవాడు కాడు.

బాలరాయల తల్లి అన్నపూర్ణ ఆమెతో బాబాయి వుండేవాడు. అతను 'దొంగ బాబాయి'. ఈ 'తాతయ్య' అంటే బాలరాయలకూ ఇష్టంలేదు. కాని - 'దొంగ తాతయ్య' బాలరాయలతో మంచిగా వుండి, ప్రేమనటించి - అతనికి విషం పెట్టి చంపివేశాడు! అంతేకాదు - తిమ్మరుసే బాలరాయలను చంపినట్లు నాటకం ఆడాడు!

ఏ పాపం ఎరగని ముద్దుల బాలరాయలు - ఈ దొంగ తాతయ్య కపట జిత్తులవాత పడి ఎట్లా కర్పూరమైనది --

గౌతమీ వారి మహామంత్రి తిమ్మరుసు చూడండి!!!

ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక దీపావళి కథల పోటీ

1,200 రూపాయలు బహుమతులు

ప్రతి ఏడాదివలెనే శుభకృతు సంవత్సరంలో కూడా దీపావళి సందర్భంలో ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక కథల పోటీ నిర్వహిస్తున్నదని ప్రకటించడానికి ఆనందిస్తున్నాము.

1961 దీపావళి కథల పోటీకి రు 1,000 ల బహుమతులు ఇచ్చాము. రచయితలు అందజేస్తున్న సహాయ సహకారాలకు కృతజ్ఞతతో, రచయితలకు ఇతోధికమైన ప్రోత్సాహమివ్వడానికి 1962 దీపావళి కథల పోటీకి రు 1,200 ల బహుమతులు ఇవ్వాలని సంకల్పించాము.

తెలుగు రచయితలు ఈ అవకాశం వినియోగించుకొని, పాఠకులకు ఉత్తమమైన కథలు సమర్పించాలనే మా పూనిక విజయవంతంగా నెరవేరడానికి తోడ్పడాలని అర్థిస్తున్నాము.

మొదటి బహుమతి రు500లు: రెండవ బహుమతి రు 300 లు

మూడవ బహుమతి రు 200 లు

రెండు కన్సొలేషన్ బహుమతులు : చెరొక రు 100 లు

దీపావళి కథల పోటీలో పాల్గొనేవారు పాటించవలసిన నిబంధనలు:

1. రచన రఠాపు సైజులో 10–12 పేజీలకు మించరాదు.
2. సిరాతో కాగితానికి ఒక ప్రక్కనే వ్రాయాలి.
3. ఇతివృత్తం ఆంధ్రుల జీవితానికి సంబంధించినదై ఉండాలి.
4. సాంఘిక, చారిత్రిక ఇతివృత్తం ఏదైనా ఎన్నుకొనవచ్చు.
5. అనువాదాలు అంగీకరించబడవు. స్వీయరచనలు మాత్రమే పంపాలి.
6. బహుమతి పొందని కథలలో ప్రచురణార్హమైనవి ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రికలో ప్రచురించే హక్కు మాకు ఉన్నది.
7. బహుమతి పొందని రచనలలో ప్రచురణార్హం కాని వాటిని రచయితలకు త్రిప్పిపంపగలము.
8. పోటీకి రచన పంపేటప్పుడు కవరు విూద 'దీపావళి కథల పోటీకి' అని స్పష్టంగా వ్రాయాలి.

బహుమతి పొందిన కథలను ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక దీపావళి ప్రత్యేక సంచికలో ప్రచురించగలము

దీపావళి కథల పోటీకి రచనలు మాకు చేరవలసిన ఆఖరి తేది | 1962 సెప్టెంబరు 25

ఎడిటర్

గతంతో సంబంధం.......

సుదేబ్ బాబు 80 ఏండ్ల వయోవృద్ధు. తాను పెరిగిన 19 వ శతాబ్దంలోని కలకత్తాను బాగా జ్ఞాపకముంచుకున్న కొద్దిమందిలో ఒకడు.

ఇప్పుడు చరిత్ర శేషంగా ఉన్న మహాపురుషులు, గుర్రాల బగ్గీలు, బావిలోపడ్డ కుండను బైటికి తీస్తానని కేకలు వేసుకుంటూ తిరిగే వ్యక్తులు, ప్రశాంతంగా సాగిపోయే జీవితగమనం, రూపాయి పెడితే ఎన్నో వస్తువులు దొరికే రోజులూ ఇవన్నీ జ్ఞాపకం వస్తాయి.

ఇవి కేవలం స్మృతిమాత్రంగానే నిలిచివున్నాయి. కాని సుదేబ్ బాబుకు, గతానికి సంబంధం గొల్పే కొన్ని విషయాలు యింకా నిలిచి వున్నవి. వాటిలో ఒకటి జబాకుసుం. తాను బిడ్డగా వుండగా హాయిరాయిగా దానిని వాడుతుండేవారు. అదే హాయిరాయిలు ఇప్పుడుకూడ అందమైన కురులపై తల నెండ్రుకలకు ఆయన చిన్న ముదిమనుమరాలు వాడుతూ ఉన్నది.

జబాకుసుం

మూడు తరాలనుంచి అభిమానపాత్రమైనది.

సి. కే. సేన్ అండ్ కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్, జబాకుసుం హౌస్, కలకత్తా-12

Kalpana JK-69.

ఎందువల్ల బర్క్లీ* సిగిరెట్లు బహు మంచివి?









సమపాళంగా, అతి వాకదక్యంగా వదునుచేసిన పొగాకుతో అంతర్జాతీయంగా అత్యంత అభివృద్ధి గాంచిన సాంకేతిక పద్ధతుల నవలంబించి, అత్యధునాతన యంత్రాలపై తయారుచేసి, అతిజాగ్రత్తగా టిష్యూ పాయిల్. అట్ట పెట్టెలలో పెట్టె తాజాగా మీకు చేర్చ కలుగుతున్నందున బర్క్లీ సిగిరెట్లు అతి నాణ్యమైనవేగాక, కమ్మని రుచి కలిగి, ధారాళంగా పొగ నివ్వగలవు.



కమ్మని రుచి ధారాళమైన పొగ

* ప్రతి బర్క్లీ సిగిరెట్టు పెట్టెమీదవున్న నక్షత్రం మార్కు, ఇవి ప్రఖ్యాత మైన తబ్బాకో కంపెనీ వారి నాణ్యత కట్టిగివున్న తయారీకి గ్యారంటీ.



THE LARGEST CIRCULATED TELUGU DAILY ★ ★

Regd. No. A-4
ANDHRA PRABHA, CHITTOOR.
సంపుటి: 25 — సంచిక: 235
6 పేజీలు వెల: 7 నయాపైసలు
చిత్తూరు: సోమవారం
27-8-1962

ఆంధ్రప్రభ

ఎడిటర్: నీలంరాజు వెంకట శేషయ్య

శం2508

SIMULTANEOUSLY PUBLISHED FROM CHITTOOR & VIJAYAWADA

ప్రతిరోజూ ఒకటే ప్రశ్న

లక్నో, ఆగస్టు 26— ఉత్తరప్రదేశ్ విధానసభ సోషలిస్టు శాసనసభా పక్షం, విధానసభలో పోలీసుల ప్రవేశానికి అభ్యంతరం చెప్తూ రోజూ ఒక సభికుడు ప్రశ్న అడిగి ఫలితం అనుభవించటానికి నిశ్చయించుకొంది. సభాపతి, ముఖ్యమంత్రి కూడా "విధానసభలో పోలీసులు ప్రవేశించరు" అని ప్రకటించేదాకా నిత్యం వేరే ఉద్యమం సాగిస్తారట.

గత రెండు ప్రణాళికలలో ఆంధ్రులకు అన్యాయం జరిగింది

రాష్ట్ర ఆర్థికశాఖమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ప్రకటన

బడుగుప్రాంతాలలో పరిశ్రమలు స్థాపించాలని కేంద్రానికి హితవు

మద్రాసు, ఆగస్టు 26—

దేశంలో జాతీయ సమైక్యతను స్థాపించటానికి ప్రథమంగా వెనుకబడిన ప్రాంతాలలో కేంద్రం నూతన పరిశ్రమలను స్థాపించేందుకు పూనుకోవాలనీ, గత రెండు ప్రణాళికలలోను ఆంధ్రకు చాల అన్యాయం జరిగిందనీ రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి అన్నారు.

మద్రాసులోని ఆంధ్రవాణిజ్య మండలి సమావేశంలో ఉపన్యసిస్తూ, శ్రీ బ్రహ్మానందరెడ్డి ఈ క్రింది విధంగా అన్నారు:—గత 2 ప్రణాళికలలోనూ నూతన పరిశ్రమల స్థాపనలో ఆంధ్రప్రదేశ్‌కు చాలా అన్యాయం జరిగింది. కేంద్రం ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి పట్ల కొంత అసక్తి చూపుతున్నా, ఈ సహాయం ఇంతవరకు అసంపూర్ణంగా ఉన్నది.

నూతన పరిశ్రమల స్థాపనకు ఆంధ్రప్రదేశ్ ముడిసరుకులు, ఇతర అవసర పరిస్థితులలో చాల లోపంగా ఉంటే కేంద్రం హెచ్చు ఆసక్తి చూపవలసిన అవసరం లేదు. కానీ ఆంధ్రలో అన్నిరకాల వసతులు పుష్కలంగా ఉండీ కూడా కేంద్రం కొంత అలక్ష్య భావం చూపడం కొంత విచారాన్ని కలిగిస్తోంది. ఆంధ్రప్రదేశ్‌లో హెచ్చుగా వ్యవసాయమే ప్రధాన వృత్తిగా ఉన్నది. పారిశ్రామిక అభివృద్ధిలో ఇప్పుడిప్పుడే ప్రారంభ కృషి జరుగుతూ ఉంది. ఆంధ్రలో పరిశ్రమల స్థాపనకు కావలసినన్ని వసతులు పుష్కలంగా ఉండటం చేత ప్రభుత్వమూ, వ్యాపారులూ సహకరించి పారిశ్రామికాభివృద్ధికి పూనుకోవలసి ఉంది.

రాష్ట్ర ప్రభుత్వం రూ. 10 కోట్ల ఋణాన్ని ప్రజలనుంచి సేకరించాలని తలపెట్టింది. ఇందుకు వ్యాపారులు, ధనికులు హెచ్చుగా తోడ్పడాలి. ఇందుకు చట్టాలు, భాష పరిహద్దు సమస్యలేవీ అడ్డులేవు. ఆర్థికాభివృద్ధే మా ప్రధాన సమస్యగా ఉంది. నూతన పరిశ్రమల స్థాపనలో పరరాష్ట్రాలవారుకూడా రాష్ట్రీయ పరిశ్రమలలో పెట్టుబడి పెట్టవచ్చు.

ప్రభుత్వం సేకరిస్తున్న ఋణాలను ప్రజల సంక్షేమానికే ఖర్చు చేయటం జరుగుతుంది. ఈ విధంగా చేయడంవల్ల రాష్ట్ర ఆర్థిక ఇబ్బందులను అందరూ అంగీకరించినట్లు కాగలదు. నాగార్జున సాగర్ ప్రాజెక్టు నిర్మాణాన్ని త్వరగా పూర్తిచేయాలని తీర్మానించుకొన్నాము. కానీ సాలీనా ఈ ప్రాజెక్టు నిర్మాణ కార్యక్రమాలు రాష్ట్ర ఆర్థిక పరిస్థితులపై పెద్దగా దెబ్బ తీస్తున్నందున కేంద్ర సహాయానికై అర్థిస్తున్నాము.

తృతీయ ప్రణాళికలో సేటిపారుదల ప్రాజెక్టులకు హెచ్చు ప్రాధాన్యం చూపుతున్నాము. దానివల్ల శ్రీశైలం జలవిద్యుత్ ప్రాజెక్టుకు ఏ లోపం జరుగదు. కొత్తగూడెం థర్మల్ ప్రాజెక్టు కూడా త్వరలో పూర్తి కాగలదు. రాష్ట్ర గిరుల అభివృద్ధి మండలిని కూడా హెచ్చుగా అభివృద్ధి చేయనున్నాము.

అమ్మకంపన్ను వల్ల వ్యాపారులు ఇబ్బంది పడుతున్నట్లు వార్తలు వస్తున్నవి. ఈ సమస్యను పరిశీలించేందుకు ప్రత్యేకంగా ఒక నిపుణుని నియమించాము. రాష్ట్ర ఆర్థిక పరిస్థితులదృష్ట్యా ఈ సమస్యను అందరూ పరిశీలించి నిర్మాణాత్మకమైన సూచనలు చేయవలసిందిగా కోరుతున్నాము.

అస్సాం వరదలు

శిబసాగర్ జిల్లాలో నలుగురి మృతి

షిల్లాంగ్, ఆగస్టు 26—అస్సాంలోని శిబసాగర్ జిల్లాలో ఈ వారారంభంలో నలుగురు వ్యక్తులు వరదల్లో కొట్టుకుపోయినట్లు నిన్న ఇక్కడ అధికారపూర్వకంగా తెలిసింది.

వరద పరిస్థితిని స్వయంగా చూసి, సహాయ చర్యలకు ఏర్పాట్లుచేసే నిమిత్తం ఎగువ అస్సాం సహాయ చర్యలకు నియామకమైన శ్రీ ఆర్. బి. వాఘ్మైవాలా డిప్యూటీకమిషనర్‌తో కలిసి మజాలీని సందర్శించారు. ఆ ప్రాంతంలోని ప్రజలకు వెయ్యి మణుగుల బియ్యం, పప్పు దినుసులు, పశుగ్రాసం పంచిపెట్టారు.

బ్రహ్మపుత్రా నీటిమట్టం జోర్హట్‌వద్ద క్రమంగా తగ్గుతున్నది. ఢోన్స్రీయనది మట్టం [illegible] బాగా పెరుగుతున్నది.

కోటి రూపాయలు కావాలని కేంద్రానికి విజ్ఞప్తి

వరద బాధితుల సహాయాన్ని తాత్కాలికంగా ఒక కోటి రూపాయలు మంజూరు చేయవలసిందని అస్సాం ప్రభుత్వం కేంద్రాన్ని అభ్యర్థించినట్లు అధికారపూర్వకంగా తెలిసింది.

ఈ నెల వరదలవల్ల జరిగిన నష్టం విపరీతంగా వుందనీ, ఈ సంవత్సరపు ప్రధానమైన పంట—వరిపంట పూర్తిగా ధ్వంసమైపోయిందని ప్రభుత్వ ప్రతినిధి ఒకరు చెప్పారు.

రాష్ట్ర ప్రభుత్వం ఇంతకుముందే సహాయ చర్యలకు 30 లక్షల రూపాయలు మంజూరు చేసింది.

బ్రహ్మపుత్రా నది నీటి మట్టం కొన్ని చోట్ల తగ్గినప్పటికీ మొత్తంమీద రాష్ట్రంలో వరద పరిస్థితి యథాతథంగానే వున్నట్లు ఇక్కడ తెలిసింది.

(మిగతా 3 వ పేజీలో)

చిత్తూరు ఉపఎన్నిక ఓట్ల లెక్కింపు

చిత్తూరు, ఆగస్టు 26—నిన్న జరిగిన చిత్తూరు పార్లమెంటు ఉపఎన్నిక ఫలితాల లెక్కింపు కార్యక్రమం ఈ దినం మధ్యాహ్నం 3 గంటలనుంచి ప్రారంభమైనది. షెర్మన్ హైస్కూలు పాఠశాలలో ప్రథమంగా పేపంజేరి శాసనసభ నియోజకవర్గానికి సంబంధించిన ఓట్లు లెక్కపెడుతున్నారు. ఫలితాలను తెలుసుకోవడానికి వేలకొద్ది ప్రజానీకం షెర్మన్ పాఠశాలముందు గుమిగూడారు. ఓట్ల లెక్కింపు చాల రహస్యంగా జరుగుతూ ఉంది. తీవ్రమైన పోలీసు బందోబస్తు ఉంచారు.

ఢిల్లీ, ఆగస్టు 26—గత ఏక్టాలను నిషేధించే విషయమై కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ కార్యదర్శి శ్రీ రఘునాథసింగ్ ప్రవేశపెట్టిన తీర్మానాన్ని లోకసభ సెప్టెంబరు 7న చర్చిస్తుంది.

ఉజ్జయినిలో మంత్రుల బొమ్మల దహనం

కొత్త కళాశాలలకోసం ఆందోళన

ఇండోర్, ఆగస్టు 26—నిన్న ఉజ్జయినిలోని షహీద్ చౌక్‌వద్ద 10 వేల జనసమూహం మధ్య ప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ బి. ఎ. మండ్లాయ్ ఆర్థిక మంత్రి శ్రీ యం. యల్. గంగ్వాల్ విద్యాశాఖ మంత్రి డాక్టర్ యస్. డి. శర్మ దిష్టిబొమ్మలను తగలబెట్టారు.

జనసమూహంలో అత్యధికులు విద్యార్థులు. ఉజ్జయినిలో వైద్య కళాశాల ఇంజనీరింగ్ కళాశాల వ్యవసాయ కళాశాల నెలకొల్పాలని కోరుతూ నగర ప్రధాన వీధుల వెంబడి బ్రహ్మాండమైన ఊరేగింపు జరిపిన మీదట మంత్రుల బొమ్మలను తగలబెట్టారు. వందలాది ప్రదర్శకులు శిరస్సులపై మట్టి కుండలు తీసుకొనిపోయి బొమ్మలను తగలపెట్టుతుండగా దహనక్రియ సందర్భంలోలాగ కుండలను పగులగొట్టి ఏడ్వడం ప్రారంభించారు.

నగరంలో ఎలాంటి దుస్సంఘటనలు జరుగకుండా నివారించే నిమిత్తం పోలీసులు విస్తృతమైన బందోబస్తు చేశారు.

ప్రభుత్వంచేత కోర్కెలను ఆమోదింప చేయడంలో కార్యాచరణ సంఘం విఫలమైన ఎడల తను నిరవధికమైన నిరాహారదీక్ష పూనదలచినట్లు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ సత్యనారాయణ జోషీ ప్రకటించారు.

ఈలోగా ఉజ్జయిని కాంగ్రెస్ ప్రతినిధులు భోపాల్‌లో ముఖ్యమంత్రిని ప్రణాళికాభివృద్ధి మంత్రిని కలుసుకొని వారి కోర్కెలను తెలియజేశారు.

సెప్టెంబరు మొదటి వారంలో ఉజ్జయినికి వస్తానని ముఖ్యమంత్రి చెప్పారట.

నిరాహారదీక్ష పూనిన మహమ్మద్

మరో నలుగురితోబాటు యీ నెల 2 తేది నుండి ఉజ్జయినిలో నిరాహారదీక్ష పూనిన మధ్యప్రదేశ్ అల్పసంఖ్యాక మండలి కార్యదర్శి శ్రీ తాజ్ మహమ్మద్ ఆరోగ్యం క్షీణించడంవల్ల అధికారులు నిన్న అతనిని ఆస్పత్రికి చేర్చారు.

ఉజ్జయినిలో వైద్య కళాశాల ఇంజనీరింగ్ కళాశాల వ్యవసాయ కళాశాల నెలకొల్పాలని సంయుక్త కార్యాచరణ సంఘం కోరుతున్నది. ఆ కోర్కెకు మద్దతుగా శ్రీ మహమ్మద్ మిగతా నలుగురు మొదటి జట్టుక్రింద నిరశనవ్రతం ప్రారంభించారు.

నిన్న ఉజ్జయిని విద్యాసంస్థలలోని విద్యార్థులు 5 వేల మందికిపైగా సంయుక్త కార్యాచరణ సంఘ కోర్కెను బలపరుస్తూ తరగతులకు గైర్‌హాజరు అయినారు.

విద్యార్థులు కలెక్టర్ కార్యాలయంముందు కొంతసేపు ప్రదర్శనం జరిపినమీదట, వారి కోర్కెలను వివరిస్తూ ఒక వినతిపత్రాన్ని కలెక్టరుకు సమర్పించి వెళ్ళిపోయారు. ఈ కోర్కెలను ప్రభుత్వానికి తెలియజేస్తానని కలెక్టరు హామీ యిచ్చారట.

ఆగ్రా, ఆగస్టు 26—గత శుక్రవారం కాస్‌గంజ్‌కు యాత్రికులను తీసుకువెళ్తున్న బస్సు బోల్తాకొట్టగా ఐదుగురు మరణించారు. పెక్కుమందికి గాయాలు తగిలాయి.

గాయాలు తగిలిన వారిలో మరిద్దరు కూడా మరణించినట్లు, వీరిని ఆస్పత్రికి తీసుకుని వెళ్ళకముందే బంధువులు వారి గ్రామాలకు తీసుకు వెళ్ళినట్లు కూడా తెలుస్తున్నది.

భూముల స్వాధీనం బిల్లుకు సవరణలు

కేంద్రప్రభుత్వ నిర్ణయం

ఢిల్లీ, ఆగస్టు 26—లోకసభ సభ్యుల కోర్కెలను మన్నించి భూముల స్వాధీనం బిల్లును సవరించే నిమిత్తం ముఖ్యమైన మార్పులు ప్రతిపాదించాలని కేంద్రప్రభుత్వం నిశ్చయించినట్లు తెలుస్తున్నది.

గత వారం ప్రారంభంలో ఈ బిల్లుపై లోక్‌సభలో పాక్షికంగా చర్చ జరిగింది. ఆహార వ్యవసాయ మంత్రి శ్రీ యస్. కె. పాటిల్ యీ బిల్లును సెలక్టు కమిటీకి పంపాలని సభ్యులతో చర్చించే నిమిత్తం లోక్ సభ చర్చను మంగళవారానికి వాయిదా వేశారు.

పార్లమెంటు కాంగ్రెస్ పక్షం నియమించిన ఉప సంఘం యీ బిల్లులోని వివాదాస్పదమైన నిబంధనలను పరిశీలించిన మీదట కాంగ్రెస్ పక్ష నాయకుడి పరిశీలనకోసం సవరణలు సవరించింది.

ఈ సవరణలు అన్నీ ప్రభుత్వానికి ఆమోదకరంగా ఉన్నట్లు తెలుస్తున్నది. ప్రభుత్వ సవరణలు ఉపసంఘం సూచించిన సవరణలకన్నా విస్తృతమైనవిగా ఉండగలవని అభిజ్ఞవర్గాలద్వారా తెలుస్తున్నది.

కొంతకాలం మీదట భూముల స్వాధీనంపై ప్రభుత్వం సమగ్రమైన మరొక శాసనం ప్రవేశపెట్టుతుందని కూడా తెలుస్తున్నది. ఈ శాసనం క్రింద ప్రభుత్వం భూములను స్వాధీనం చేసుకొని నిజమైన పారిశ్రామికాభివృద్ధి నిమిత్తం ఆ భూములను కంపెనీలకు కౌలుకు యిచ్చేందుకు వీలు ఉంటుంది.

ప్రభుత్వం ఆమోదించిన సూచనలలో కొన్ని యివి: ప్రజాహితకరమైన కంపెనీలు భవనాలు నిర్మించుకొనడానికి లేదా మరొక పనికోసం భూమి అవసరం అయినప్పుడు మాత్రమే భూములను స్వాధీనం చేసుకోవచ్చు. ఒక కంపెనీ స్వాధీనం చేసుకున్న భూమిని ముందుగా ప్రభుత్వ అనుమతి పొందకుండా అన్యాక్రాంతం చేయడం విక్రయించడం, కౌలుకు యివ్వడం కూడదు. భూముల స్వాధీనం విషయమై కేంద్ర ప్రభుత్వం నిర్దుష్టమైన నిబంధనలు తయారుచేసేందుకు బిల్లులో అవకాశం ఇవ్వాలి.

అల్జీరియా ఎన్నికలు వాయిదా

ప్రశాంతత నెలకొనేవరకూ

అల్జీర్స్, ఆగస్టు 26—రాజకీయ నాయకులు, దేశంలో సెప్టెంబరు 2 న జరపవలసిన ఎన్నికలను వాయిదావేశారు. సైన్యం తిరుగుబాటు తత్వంలోపడిందని కూడా ఆరోపించారు. ప్రశాంతత నెలకొనేదాకా ఎన్నికలు జరపరట.

ఉపప్రధాని బెన్‌బెల్లాకు వ్యతిరేకుడైన ఉపప్రధాని మహమ్మద్ బూదియాఫ్ ఈ ప్రకటన జరిగిన వెంటనే తన పదవికి రాజీనామా ఇచ్చారు. కొత్త శాసన సభ ఎన్నిక జరుగుతే పరిస్థితి చక్కబడుతుందని బూదియాఫ్‌వర్గం మొదటినుంచీ వాదిస్తున్న వారు.

సైన్యంలో ఒక భాగం (విలాయా 4) రాజకీయ మండలికి ఎదురుతిరిగి, న్యాయమైన ప్రభుత్వం ఏర్పడేవరకూ తాము విధేయత చూపబోమని ప్రకటించారు. ఈ సైన్యం జాతీయ వాదులకు అనుకూలం. ఎన్నికలకు నిలబడే అభ్యర్థుల జాబితాలో జాతీయ వాదుల పేర్లను తొలగించినారని, ఈ సైన్యం నాయకులు ఆరోపించారు. ప్రస్తుత స్థితి గతులను గురించి 'విలాయా' వారు పరిశీలిస్తున్నారు.

శ్రీ వేలప్పన్ మృతి

కేరళకాంగ్రెసుమంత్రికి హఠాత్తుగా హృద్రోగం

క్విలన్, ఆగస్టు 26—

కేరళ ఆరోగ్య విద్యుచ్ఛాఖల మంత్రి శ్రీ వి. కె. వేలప్పన్ 64 వ ఏట నేడు ఉదయం 8-15 గంటలకు మీందకారాలోని ఇండోనార్వేయిన్ ప్రాజెక్టు ఆస్పత్రిలో హఠాత్తుగా హృద్రోగంచే మరణించారు.

నిన్ననే తిరువనంతపురంలో శ్రీ వేలప్పన్ జన్మదినోత్సవం జరుపుకొన్నారు. నేడు ఉదయమే అలెప్పీలో ఒక సభకు హాజరు కావటానికి కారులో బయలుదేరారు.

వీరి దేహాన్ని మధ్యాహ్నం 12 గంటలకు అంత్యక్రియలకై తిరువనంతపురం తీసుకొనివచ్చారు.

శ్రీ వేలప్పన్ నేడు ఉదయమే తన స్నేహితుడగు డా. శివరామన్ నాయర్‌తో కూడా కలిసి కారులో బయలుదేరారు. కారు 'చావర' వంతెన సమీపానికి వచ్చేటప్పటికి వేలప్పన్ అకస్మాత్తుగా రెండు మూడుసార్లు నెత్తురు కక్కుకొని వంట్లో అస్వస్థతగా ఉన్నట్లనిపించారట.

వెంటనే అక్కడికి ఫర్లాంగుదూరంలో ఉన్న ప్రాజెక్టు ఆస్పత్రికి వేలప్పన్‌ను తీసుకొని వెళ్ళి చికిత్సకు చేర్పించారు. ఆస్పత్రిలో చేరిన పిదప నిముషాలకు 8—15 గంటలకు ప్రాణాలు వదిలారు.

తిరువనంతపురంనుండి ముఖ్యమంత్రి శ్రీ పట్టం థానుపిళ్ళై, వేలప్పన్ కుటుంబమూ కబురు వినగానే కారులో నైకాంకు బయలుదేరి వెళ్ళారు.

ఉదయం 11 గంటలకు శ్రీ పట్టం థాను పిళ్ళై, ఇతర మంత్రులు ఆస్పత్రి చేరుకొన్నారు. 12 గంటలకు అందరూ వేలప్పన్ దేహంతో తిరిగి తిరువనంతపురం చేరుకొన్నారు.

శ్రీ వేలప్పన్ గత 30 సంవత్సరాలుగా కేరళ రాజకీయ రంగంలో ప్రముఖపాత్ర వహిస్తూ ప్రజాసేవ చేశారు.

ప్రభుత్వం విషాద సూచకంగా చేసిన గెజెట్ ప్రకటనలో, ఆగస్టు 27 సోమవారంనాడు ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు అన్నీ మూసివేయాలని ఉత్తరువు ఇచ్చింది. ప్రభుత్వ భవనాలపై జెండాలను సగానికి దించివేశారు.

కాంగ్రెసును సోషలిస్టు సంస్థగా మార్చాలి

కార్మిక కర్షకులకు నాయకత్వం ఇయ్యాలని మెహతా సూచన

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

ఢిల్లీ, ఆగస్టు 26—

కాంగ్రెసును సరియైన "సోషలిస్టు సంస్థ"గా మార్చేందుకు కాంగ్రెసు శాసనసభా పక్ష డిప్యూటీ నాయకుడు డాక్టర్ హరేకృష్ణ మెహతాబ్ ప్రధాని నెహ్రూకు కొన్ని సూచనలు ప్రతిపాదిస్తూ, కార్మిక కర్షకులకు నాయకత్వం అధికంగా ఇవ్వాలని ప్రతిపాదించారు.

మూక మొత్తంగా కాంగ్రెసు సభ్యులను చేర్పించటం, కాంగ్రెసు సభ్యత్వానికి ప్రస్తుతమున్న అర్హతలు కాంగ్రెసు చేయవలసిన బృహత్కార్యానికి సంబంధం లేనివిగా తయారయాయని శ్రీ మెహతా అభిప్రాయపడ్డారు.

"ప్రజాస్వామ్య పద్ధతులపై పరిపాలనను సమర్థనీయంగా సాగించవలసిన గురుతర బాధ్యత ఇప్పుడు కాంగ్రెసుమీదే ఉన్నది. ప్రజాస్వామ్య విధానంతో సోషలిజం సాధిస్తున్న ప్రతిజ్ఞను నెరవేర్చవలసిన బాధ్యత కూడా కాంగ్రెసుమీదే ఉన్నది. అందుచేత ధనిక వర్గాలపై ప్రత్యక్షంగా అభిమానంగల వ్యక్తులను కాంగ్రెసు నాయకత్వంనుండి తప్పించి కార్మికులకు, కర్షకులకు, విద్యావంతులకు నాయకత్వం చేకూరేటట్లు కాంగ్రెసు నిబంధనావళిని సవరించుకోవలసి ఉంది.

దేశంలో వయోజను లందరికీ ఓటింగ్ హక్కు ఇచ్చుకొన్నాక మూక మొత్తంగా జనాన్ని కాంగ్రెసు పార్టీలో చేర్చుకోటంలో అర్థంలేదు. కాంగ్రెసుకు ప్రజా సమూహాలలో పలుకుబడి ఉన్నదీ లేనిదీ వయోజన ఓటింగులలో శాసనసభలకు ఎన్నికలే నిర్ణయించివేస్తవి" అని శ్రీ మెహతాబ్ సూచించారు.

డా. మెహతాబ్, శ్రీ మహావీర్ త్యాగి, మరి కొందరు పార్లమెంటరీ సభ్యులు మూకమొత్తంగా కాంగ్రెసు సభ్యత్వం పెంచటంపై పునరాలోచన జరగాలనీ ఏకగ్రీవంగా అభిప్రాయం వెలిబుచ్చి ఉన్నందున, ఈ విషయంపై అధిష్ఠానవర్గం తిరిగి ఆలోచనలో పడింది.

కాంగ్రెసు కార్యవర్గం ఈసారి సమావేశం కాగానే ఈ విషయం చర్చకురాగలదని తెలుస్తోంది.

శ్రీ మెహతాబ్ కాంగ్రెసు సభ్యత్వానికి అర్హతలను సూచిస్తూ, కాంగ్రెసు సభ్యునిగా ఒక వ్యక్తిని చేర్చుకొనేటప్పుడు ఆ వ్యక్తి జీవనాధారం ముఖ్యంగా ఎలా ఉన్నదీ పరిశీలించి, వ్యాపారాలలో పరిశ్రమలలో వాటాలపై లాభాలవల్ల గాని, ఇతరత్రా ఆర్జన అవసరంలేని ఆధారాలవల్లగాని జీవిస్తున్నాడా అని పరిశీలించటం ముఖ్యమని వివరించారు. (ఏటా పదివేల రూపాయలకు లోపలి ఆదాయాలు కలవారికి ధర్మకర్తలుగా వ్యవహరిస్తున్నవారికి ఈ నిబంధన వర్తించ నవసరంలేదని సూచించారు.)

కాంగ్రెసులో సభ్యులుగా చేరుకొనే ప్రతి సభ్యుని దరఖాస్తును పరిశీలించేందుకు ప్రధాని ఒక పరిశీలన సంఘాన్ని నియమించాలనీ, ఆ సంఘం అర్హుడని సమ్మోదం చేసినమీదట ఎవరినైనా కాంగ్రెసులో చేర్చుకోవాలని శ్రీ మెహతాబ్ మరొక ముఖ్య సూచనను ప్రతిపాదించారు.

ఈనాడు కాంగ్రెసు పార్టీకి, తను నిర్ణయించుకొన్న ఆదర్శాలను, లక్ష్యాలను సాధించేందుకు తగిన బలం లేదన్నట్లు మెహతాబ్ అభిప్రాయపడ్డారు. ప్రధాని నెహ్రూ అనంతరం ప్రస్తుత కాంగ్రెసు సోషలిజం అంతరించిపోతుందనీ, బలీయమైన ప్రతిపక్షమే లేనినాడు తిరిగి మనం 19 వ శతాబ్దపు ప్రజాస్వామ్యంలోకి వెనుకబడిపోతామనీ శ్రీ మెహతాబ్ అభిప్రాయపడ్డారు.

"కార్మిక కర్షకులను కాంగ్రెసులో చేరంపని ప్రబోధించటంలో అర్థంలేదు. ఇప్పుడు వారు కాంగ్రెసులోకి రావటం, స్థానికంగా పార్టీ నాయకులుగా వ్యవహరిస్తున్నవారి ఆగ్రహానుగ్రహాలపై ఆధారపడి ఉన్నది.

ఆ నాయకులే తమకు కావలసిన వారినే ప్రదేశ్ కాంగ్రెసు సంఘంలోనూ అఖిలభారత కాంగ్రెసు సంఘంలోనూ ఎన్నుకొనేట్టు చేయటానికి వీలుగా కాంగ్రెసు సభ్యులను మూకగా చేర్పించేస్తున్నారు. "ప్రదేశ్ కాంగ్రెసు సంఘంలోగాని అఖిలభారత కాంగ్రెసు సంఘంలోగాని సభ్యత్వం ఉంటే దానివలన పాలక వర్గంలో ప్రత్యక్షంగానో, పరోక్షంగానో పలుకుబడి ఉంటుందన్న" అభిప్రాయమే వీరిలో ఈ ఆశలు కల్పిస్తున్నది.

అంతేకాక వీరు ఆదర్శాలతో ఎటువంటి సంబంధంలేక అధికారదాహంతో స్థానిక నాయకుల అభిమానంతో కాంగ్రెసు స్థానాలను ఆక్రమించుకో కల్గుతున్నారు.

దీనితో ప్రజాపీడనను ప్రత్యేక సౌకర్యాలు కొందరికి ఉరడ[illegible], ఆర్థిక సదుపాయాలను ధనం కూడబెట్టే దాహాన్ని, అధికార దాహాన్ని ఎదిరించే మానసిక నిష్ఠగాని, రుజుత్వంగాని ఉద్రేకోత్సాహాలుగాని అంతకంతకూ సన్నగిల్లిపోతున్నది. కాంగ్రెసు లక్షించే సామ్యవాదంలో ఎట్టి విశ్వాసమునాని లక్ష్యశుద్ధిగాని లేనివారంతా కాంగ్రెసులో చేరటమే దీనికి కారణం.

పూర్వపు కాంగ్రెసువారిలోకూడా చాలమంది ప్రస్తుతం కనబడుతున్న అవకాశాలను స్వార్థానికి వినియోగించుకునే ప్రలోభం ముందు లొంగిపోతున్నారు" అని మెహతాబ్ వ్యాఖ్యానించారు.

ఎగుమతిదార్లకు ఋణ సౌకర్యాల ప్రాధాన్యం

రిజర్వుబ్యాంక్ గవర్నర్ శ్రీ భట్టాచార్య వివరణ

పూనా, ఆగస్టు 26—

ఎగుమతుల పెంపుదలకు ఉద్దేశించిన ఏ పథకంలో అయినా ఎగుమతిదార్లకు విస్తృతంగా చౌకగా ఋణ సౌకర్యాలు కలిగించే ఏర్పాటుకు ముఖ్య స్థానం ఉంటుందని రిజర్వు బ్యాంకు గవర్నర్ శ్రీ పి. సి. భట్టాచార్య చెప్పారు.

నేడు యిక్కడ మహారాష్ట్ర వాణిజ్య మండలిలో అఖిల భారత ఉత్పత్తిదారుల సంస్థ కేంద్ర సంఘ తొలి త్రైమాసిక సమావేశంలో శ్రీ భట్టాచార్య ప్రసంగిస్తూ ఎగుమతిదార్లకు సంపూర్ణ సహకారం రిజర్వుబ్యాంకు [illegible] చేయడంలో రిజర్వుబ్యాంకు [illegible] చేశారు. ద్రవ్య విధాన సంబంధమైన చర్యలను అమలు జరుపడంలో ఎగుమతులు పెంపుదల ఆవశ్యకతను గుర్తించుకున్నట్లు చెప్పారు.

మూడో ప్రణాళికలో రు. 3700 కోట్ల విలువగల ఎగుమతులు జరగాలని నిర్ణయించిన లక్ష్యాన్ని సాధించడం సులభం కాదని అన్నారు. ఎగుమతుల హెచ్చింపు పద్ధతులను ఆలోచిస్తున్న సమయంలో ఉత్పన్నమైన అనేక సమస్యలను ప్రభుత్వం పారిశ్రామికులు వ్యాపారులు పరిశీలిస్తున్నట్లు చెప్పారు.

శ్రీ భట్టాచార్య యింకా యిట్లా అన్నారు:—విశాల ప్రాతిపదికతో కూడిన ఎగుమతి విధానం ఒకటి రూపొందిస్తున్నారు. ఎగుమతుల సమస్య మనలో జాతీయ అవసరభావం సృష్టించవలసిన విషయం అందరికి తెలుసు. ఈ సమస్యలో ఇమిడి ఉన్న త్యాగాలకు అరమరిక సంకోచం లేకుండా ఆమోదించవలసి ఉన్నది. జాతి సంబంధమైన యీ కృషిలో ఉత్పత్తిదార్లకు ప్రాతినిధ్యం వహిస్తున్న మీ సంస్థపై గొప్ప బాధ్యత ఉన్నది. ఎగుమతులను గణనీయంగా హెచ్చించడానికి పుష్కలమైన సరఫరాలు ధరల స్థిరీకరణ అవసరం.

ధరల స్థిరీకరణ ప్రాముఖ్యతను గుర్తించి ప్రభుత్వం మూడో ప్రణాళికలో లోటు ఒడ్డు మొత్తం రు. 550 కోట్లకు మించరాదని పరిమితి విధించింది.

ఎగుమతుల ఖర్చులను న్యాయమైన స్థాయిలో ఉంచేందుకు రిజర్వుబ్యాంకు కొన్ని ప్రతిపాదనలను పరిశీలిస్తున్నది.

ద్రవ్య కేటాయింపులో ఎగుమతులకు ఉద్దేశించిన ఉత్పత్తులకు అధిక ప్రాధాన్యం లభిస్తుందని ప్రభుత్వం హామీ యిచ్చింది.

ఎగుమతిదార్లకు ప్రత్యేకంగా అనేక ప్రోత్సాహాలు సూచించడమేగాక ఎగుమతి చేసే పరిశ్రమకు వ్యాపారానికి సహాయపడే మార్గాలమగూర్చి ప్రభుత్వం నిర్విరామంగా పరిశీలిస్తున్నది.

మండలి అధ్యక్షుడు శ్రీ యస్. యల్. కిర్లోస్కర్ స్వాగతోపన్యాసం చేశారు.

ఉత్పత్తిదారుల సంఘ ఉపాధ్యక్షుడు శ్రీ పి. వి. మెహతా సమావేశానికి అధ్యక్షత వహించారు.

రెవిన్యూబోర్డు స్థానే ప్రాంతీయ కమీషనర్లు

రాష్ట్రప్రభుత్వ పరిశీలన

హైదరాబాదు, ఆగస్టు 26—

రాష్ట్ర రెవిన్యూ బోర్డు స్థానే ప్రాంతీయ కమీషనర్లను ఏర్పాటు చేసి, పరిపాలనా కార్యక్రమం యథావిధిగా కొనసాగించే విషయమై ప్రభుత్వం తీవ్రంగా ఆలోచిస్తున్నట్లు తెలుస్తున్నది.

ఈ విషయాన్ని 1958 లో ఆర్థిక మంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి నాయకత్వాన ఏర్పాటైన ప్రభుత్వ ఆర్థిక పరిశీలన సంఘం సిఫార్సు చేసింది. కాని అప్పట్లో ప్రభుత్వం ఎలాటి నిర్ణయాలు చేయలేక పోయింది. పై సిఫార్సులను ప్రస్తుతం రాష్ట్రప్రభుత్వం తీవ్రంగా పరిశీలిస్తున్నది. ఈ లోపల రెవిన్యూ బోర్డు సభ్యుల సంఖ్య 6 నుంచి 4 కు తగ్గించాలనే నిర్ణయం జరిగింది. 5 వ సభ్యుడు శ్రీ హెచ్. రాంలాల్ పదవీకాలం రాబోవు మాసంలో ముగియనున్నది. 6 వ సభ్యుడు శ్రీ ఆర్. యల్. గుప్తను విద్యాశాఖ కార్యదర్శిగా బదిలీచేయనున్నారు.

ప్రస్తుతం పంచాయతీ రాజ్య శాఖ కమీషనర్ పదవిని రద్దు చేసిఉన్నా, రెండవ సభ్యుడు పై కార్యక్రమంను యథావిధిగా సాగించుకుంటూనే ఉన్నారు.

ప్రథమ సభ్యుడు శ్రీ కె. ఎం. ఉన్నితన్ దక్షిణ భారత దేశంలోని ఐ. సి. యస్. ఉద్యోగులందరిపైన భారతదేశంలోని ఐ. సి. యస్. ఉద్యోగులందరి సీనియర్ ఉద్యోగి. వారిని రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమించవచ్చు.

రోమ్, ఆగస్టు 26—అంతర్జాతీయ పౌర వైమానిక సంస్థ మహాసభ సమావేశంలో నిన్న పాశ్చాత్యదేశంతోపాటు 18 దేశాల ప్రతినిధులను సంస్థ కార్యనిర్వాహకవర్గంగా ఎన్నుకొన్నారు.

బొంబాయి రాష్ట్రంలో జిల్లా కాంగ్రెసు ఎన్నికలు

బొంబాయి, ఆగస్టు 26—

అఖిల భారత కాంగ్రెసు కార్యదర్శి సలహాలకు విరుద్ధంగా బొంబాయి రాష్ట్రంలోని జిల్లా కాంగ్రెసు సంఘాలకు వచ్చే ఆదివారం ఎన్నికలు జరపాలని ప్రదేశ్ కాంగ్రెసు సంఘం నిశ్చయించినది.

వాషింగ్టన్, ఆగస్టు 26—రష్యా వారు నేడు రెండు అణ్వస్త్ర పరీక్షలు జరిపినట్లు అణుశక్తి సంస్థ వారు ప్రకటించారు. ఉత్తరధ్రువం దగ్గరగల నొవాయా జెమ్లియాలో అనేక మెగాటన్నుల శక్తిగల అస్త్రాన్ని, మధ్య సైబీరియాలోని సెమిపాలాటిన్స్క్‌లో ఒక తక్కువ రకం అస్త్రాన్ని పరీక్ష చేశారు.

రష్యాలోకూడా బ్లాక్ మార్కెట్

మాస్కో, ఆగస్టు 26—

కార్లు, ట్రాక్టర్లు కొన్నిచోట్ల బ్లాక్ మార్కెట్‌లోకి వెళ్లిపోతున్నాయనీ, ఈ అక్రమ వ్యాపారులను తీవ్రంగా శిక్షించాలనీ ఒక పత్రిక హెచ్చరించింది. కర్మాగారాలనుంచి ట్రాక్టర్లను, కార్లను దొంగలించి, వాటిని రాత్రివేళల సమష్టి సేద్య క్షేత్రాలకు అమ్మివేస్తున్నారట. క్షణంలో ఈ కార్లను, ట్రాక్టర్లను విడిభాగాలక్రిందకు తీసి కూడా అమ్మివేస్తున్నారట

2 నౌకలతో హవానాపై క్యూబా కాందిశీక విద్యార్థుల దాడి

అమెరికాచే రెండు నౌకల నిర్బంధం

మియామిని, (ఫ్లారిడా) ఆగస్టు 26—

క్యూబా కాందిశీకులు కొందరు ఒక యుద్ధ నౌకను, ఒక విధ్వంసక నౌకను చేజిక్కించుకుని, శుక్రవారం రాత్రి హవానాపైన దాడిచేశారు. హవానాలో ఒక హోటల్‌పైన గుండ్ల వర్షం కురిపించారు.

ఆ తర్వాత ఆ రెండు నౌకలను అమెరికా అధికారులు ఫ్లారిడాలోని మరాథాన్‌వద్ద పట్టుకుని నిర్బంధించారు. ఈ నౌకలను చేజిక్కించుకున్నవారు 19 నుంచి 23 ఏళ్ళలోపు క్యూబా కాందిశీక విద్యార్థులు. మొత్తం 23 మంది ఈ దాడిలో పాల్గొన్నారట. ఈ దాడి అమెరికా చేసినదేనని క్యూబా అధ్యక్షుడు ఫిడెల్ కాస్ట్రో ఆరోపించారు.

కేంద్ర శాఖల పునర్వ్యవస్థీకరణ

మంత్రులతో ప్రధాని చర్చలు

ఢిల్లీ, ఆగస్టు 26—కేంద్ర శాఖలను పునర్వ్యవస్థీకరించే నిమిత్తం ప్రముఖమైన మంత్రులతో ప్రధాని శ్రీ నెహ్రూ నిన్న నిన్న చర్చలు ప్రారంభించారు. అవసరమైతే శాఖలను తిరిగి కేటాయించే ఉద్దేశం కూడా ఉన్నది.

లండన్‌లో సెప్టెంబరు 8న జరిగే కామన్వెల్తు ప్రధానుల సమావేశానికి శ్రీ నెహ్రూ వెళ్ళేలోగానే కేంద్ర శాఖల పునర్వ్యవస్థీకరణపై తుది నిర్ణయాలు జరుగవచ్చునని తెలుస్తున్నది.

దుమ్రాన్ రైలు ప్రమాదం దర్యాప్తు

సిబ్బందిదే తప్పని శ్రీ సన్యాల్ వివరణ

పాట్నా, ఆగస్టు 26—జూలై నెలలో దుమ్రాన్‌వద్ద జరిగిన రైలు ప్రమాదం సిబ్బంది పొరపాటువల్లనే జరిగిందని భారత ప్రభుత్వపు అడిషనల్ సొలిసిటర్ జనరల్ శ్రీ హెచ్. ఎన్. సన్యాల్ నిన్న దర్యాప్తు సంఘానికి తెలియజేశారు. దురుద్దేశంతో కావాలని చేసిన పని మాత్రం కాదని కూడా వారు అన్నారు. త్రిసభ్య దర్యాప్తు సంఘానికి అధ్యక్షుడు పంజాబ్ హైకోర్టు న్యాయమూర్తి శ్రీ ఓషన్ నారాయణ్. దర్యాప్తులో తూర్పు రైల్వే తరఫున వాదిస్తూ శ్రీ సన్యాల్ పై విధంగా చెప్పారు. దర్యాప్తు సంఘం నిన్న విచారణ ప్రారంభించింది.

లడఖ్ ప్రజలకు తపాలా సౌకర్యాలు

అదనంగా 80 పోస్టాఫీసులు నెలకొల్పుతారట

శ్రీనగర్, ఆగస్టు 26—సముద్రస్థల ప్రదేశమైన లడఖ్‌లోని ప్రజలకు యితోధిక తపాలా సౌకర్యాలు కలుగజేసే కార్యక్రమంలోని భాగంగా మూడో ప్రణాళిక్రింద అక్కడ 80 పోస్టాఫీసులు నెలకొల్పుతారు.

వీటిలో కొన్నిటిని 12 నుండి 13 వేల ఎత్తుకు మించిన ప్రదేశాలలో నెలకొల్పుతారు. ప్రస్తుతం లడఖ్‌లో 25 పోస్టాఫీసులు ఉన్నవి. వీటిలో ఒకటి 12 వేల అడుగుల ఎత్తున ఉన్న గ్రామంలో ఉన్నది. ఒక స్త్రీ యీ తపాలా కార్యాలయం నడుపుతున్నది. కాశ్మీర్ రాష్ట్రం మొత్తంమీద తపాలా కార్యాలయం నడుపుతున్న స్త్రీ ఆమె ఒక్కతే.

మూడో ప్రణాళిక్రింద కాశ్మీర్ అంతటా అదనంగా 400 పోస్టాఫీసులు నెలకొల్పుతారు.

నెక్విటాల్
నరముల బలహీనతకున్నూ, రక్త పోటునకున్నూ రామబాణము. అనుభవ యుక్తముగా చేయబడినది.
8 ఔ సీసా 5-75 పోస్టేజి 1-75
ఇండియన్ మెడిసిన్ హౌస్, విజయవాడ-2.

వేకో విరోచన చాక్లెట్ కడుపులో మెలిపెట్టదు
తియ్యగా వుండును. అన్ని చోట్లలో దొరకును
ఇండియన్ డ్రగ్ కంపెనీ, విజయవాడ-2

సరళంగా ప్రవహించే కాంతివంతమైన
ఐరిస్ సిరాలు
రిసర్చి కెమికల్ లాబొరేటరీస్
బెంగుళూరు—12 మద్రాసు—20

డాక్టర్ వృత్తి చేయండి!
ఇంటిలో విరామంగా కూర్చొని వుండేప్పుడు పోస్టల్ ట్యూషన్‌ద్వారా, హోమియోపతి చదువుకొని, గవర్నమెంటు రిజిష్టర్డు కాలేజిద్వారా డిపొమా పొందండి. ప్రాస్పెక్టస్ ఉచితము వివరములకు వెంటనే వ్రాయండి
INDIAN HOMOEOPATHIC COLLEGE (A.P), JULLUNDUR CITY

పేరొందిన దాల్మియా ప్రాడక్ట్సు
నిరంతరము వీటికిగల గిరాకియే వీటి నాణ్యతకు ప్రబల నిదర్శనం
జామ్స్-సాసెస్-స్క్వాషెస్
ఏజెన్సీకి వ్రాయండి
దాల్మియా (ప్ర) లిమిటెడ్, టి నగర్, మద్రాసు—33

దక్షిణ రైల్వే నోటీసు

చీటగుంట, మునునూరు, రైల్వేస్టేషనులకు మధ్యనున్న శ్రీ వెంకటేశ్వరపాలెం స్టేషనులో తే 26—8—62 నుండి దక్షిణరైల్వేలో అన్ని స్టేషన్‌లకు ప్యాసెంజరు టిక్కెట్లు (లగేజితోసహా) ఇవ్వబడును. 73, 77, 79, 80 78, 74 నెంబరుగల ప్యాసెంజరు బండ్లు యీ స్టేషనులో నిలువబడును. ప్రప్రథమముగా నెం. 79 రు. గల రేణిగుంట—విజయవాడ ప్యాసెంజరు తే 26—8—62 ది సాయంత్రము 6—08 గంటలకు ఆపబడును.

డివిజనల్ సూపరింటెండెంటు,

దక్షిణ రైల్వే

టెండరు నోటీసు నం ఇ 8/62

దక్షిణ రైల్వే చీటగుంటలో 441 స్టాంది నివాస గృహములు ఎలెక్ట్రిఫికేషన్ పనికి సీల్డు టెండర్లు కోరబడుచున్నవి

పని సుమారు విలువ రు 85,500

టెండరు డాక్యుమెంట్లు దిగువ సంతకందారు ఆఫీసునుండి పొందవచ్చును అందుకుగాను, మద్రాసు 3, దక్షిణరైల్వే చీఫ్ కాషియరుకు ఒక్కొక్క టెండరుకు రు 5 చెల్లించి సదరు నగదు రశీదు చూపించవలెను

ధరావతు సొమ్ము నగదుగా మద్రాసు—3, దక్షిణ రైల్వే, చీఫ్ కాషియర్‌కుగాని, టెండరుతో తెలియపరచేకోరం ఏ రూపంలోగాని డిపాజిట్టు చేయవలెను

టెండర్లు 25—9—62 మ 2 గం వరకు తీసుకొనబడి ఆదేరోజు సా 3 గం కు తెరువబడును

ఇంజనీర్ ఇన్-ఛార్జి అండ్ చీఫ్ ఎలెక్ట్రికల్ ఇంజనీర్, మద్రాసు — 3

ముగ్గురు బ్యాంకు దొంగలకు శిక్ష

హైదరాబాదు, ఆగస్టు 26—వివిధ రాష్ట్రాలలో బ్యాంకులను లూటీ చేస్తుండిన తిరుచునాపల్లి జిల్లా వాస్తవ్యులు దొరైస్వామి, ముత్తురాజన్, పత్తిస్వామి అనే వ్యక్తులకు 12 నెలలు కఠినశిక్ష విధిస్తూ చెరి రూ. 1000 మేరకు జరిమానా విధించారు. వారు సికింద్రాబాదులోని పంజాబు నేషనల్ బ్యాంకులో రూ. 10 వేల డబ్బును జారీ చేసుకొని వెళ్ళారు. ఈ ముఠాకు చెందిన మరిముగ్గురు దొంగలు ఇంకా అజ్ఞాతంలోనే వున్నారు.

బ్యాంకు మేనేజరు రూ. 40 వేలను మరొక బ్యాంకుకు పంపమని షరాబుకు చెప్పాడట. డబ్బు పంపడానికి షరాబు 10 రూపాయల నోట్ల కట్టలను 10 ప్రక్క పెట్టుకొని, మిగతా డబ్బు ఎంచుకొంటుండగా, ముద్దాయిలు ఆ ధనాన్ని కాజేసి ఆ ప్రక్క సహాయకారులుగా వున్నవారికి అందించారట. ఈ విధంగా జరిగినతోడనే షరాబు గట్టిగా కేకవేశాడు. ఈ కారణంగా బ్యాంకు ముందు కాపలావున్న సిపాయి దొరైస్వామిని పట్టుకున్నారు. ఈ ముఠాకు సంబంధించిన మరొక వ్యక్తి కొంత ధనాన్ని తీసుకొని రైలులో వెళ్ళిపోతుండగా పోలీసులు మహబూబ్‌నగర్ వద్ద అరెస్టు చేశారు.

లండన్, ఆగస్టు 25—కాలవాలు పరిణ, వాటి తయారీల విషయంలో కామన్వెల్తు దేశాల మధ్య పరస్పర సహకారానికి సంబంధించిన ఒక కొత్త పథకాన్ని ప్రారంభించినట్లు నేడిక్కడి సాంకేతిక సమాచారశాఖ ప్రకటించింది.

జాతీయబొగ్గుఅభివృద్ధి సంస్థ పునర్నిర్మాణం

తగినన్ని అధికారాలతో ఆరు విభాగాలు చేసే పథకం

ఢిల్లీ, ఆగస్టు 25—దేశంలోని బొగ్గు ఉత్పత్తి ప్రాంతాల నన్నిటినీ మొత్తం ఆరు ప్రాంతీయ విభాగాలుగా చేసి, ఒక్కొక్క విభాగానికి తగినంత అధికారం ఇవ్వాలని కేంద్ర బొగ్గుగనుల శాఖ జాతీయ బొగ్గు అభివృద్ధి సంస్థకు సూచించిందని కేంద్ర మంత్రి శ్రీ కె డి మాలవీయ నేడు లోక్‌సభలో శ్రీ రామేశ్వర్‌తాంతియా ప్రశ్నకు సమాధానంగా ఈ సమాచారాన్ని అందజేశారు

జాతీయ బొగ్గు అభివృద్ధి సంస్థను మూడు నాలుగు విభాగాలుగా చేసే విషయమై కేంద్ర ప్రభుత్వం ఆ సంస్థకు ఏదైనా సూచనను చేసిందా? అని శ్రీ తాంతియా ప్రశ్నించారు.

ఈ సంస్థ పునర్నిర్మాణం విషయమై ప్రభుత్వం తన సూచనలను ఆ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్‌కు తెలియజేసిందని, వారు ఈ సూచనలకు "వ్యక్తిగతంగా" అంగీకారం తెలిపారని శ్రీ మాలవీయ చెప్పారు. ప్రస్తుతం తాము ఈ సూచనలను ఆ సంస్థ సర్వసభ్య సమావేశానికి తీసుకొనివెళ్ళి, ఆ సంఘానికి చెందిన అధికరణాలను సవరింపజేసే ప్రయత్నంలో ఉన్నామని అన్నారు.

ఈ వికేంద్రీకరణ పథకంలో జాతీయ సంస్థ క్రింద ఉండే ప్రాంతీయ సంస్థలకు అదనపు అధికారాలను ఇవ్వాలనే ప్రతిపాదన ఉందా? అని శ్రీ ఇంద్రజిత్ గుప్త అడిగిన ప్రశ్నకు జవాబిస్తూ, ఈ పథకంలోని ముఖ్యోద్దేశం అదేనని శ్రీ మాలవీయ చెప్పారు.

ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అదుపులో ఉన్న సింగరేణి బొగ్గుగనులను కూడా జాతీయ బొగ్గు అభివృద్ధి సంస్థ ఆజమాయిషీ క్రిందికి తీసుకొని రావాలని ప్రతిపాదించడం జరిగిందా? అని శ్రీ పెండేకంటి వెంకటసుబ్బయ్య అడిగిన ప్రశ్నకు జవాబిస్తూ శ్రీ మాలవీయ ఇలా అన్నారు: సింగరేణి గనులు కూడా జాతీయ బొగ్గు అభివృద్ధి సంస్థతో కలిసే పనిచేయాలని ఉద్దేశపడ్డాం. అయితే ఈ సహకారం ఏవిధంగా ఉండాలనే విషయాన్ని ఇంకా కేంద్రం, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాలు పరిశీలిస్తూ ఉన్నాయి."

జాతీయ బొగ్గు అభివృద్ధి సంస్థను పునర్నిర్మించడానికి కారణం, దానికి సంబంధించిన పథకాల విషయమై త్వరగా నిర్ణయాలు తీసుకొంటూ, వాటిని త్వరగా అమలు జరుపడానికి వీలుగా వివిధ స్థాయిలలో తగినన్ని ఆర్థిక, పరిపాలనాధికారాలతో అధికారులను నియమించడమేనని శ్రీ మాలవీయ చెప్పారు

బొబ్బిలి ప్రాంతంలో అటవీసంపద రక్షణ

పార్వతీపురం మొదలయిన ప్రాంతాలలో మంత్రి పర్యటన

బొబ్బిలి, ఆగస్టు 25—ఆంధ్ర అటవీ మత్స్యశాఖామాత్యులు, శ్రీ యస్ పళ్ళంరాజు పత్రికా విలేఖరులతో ప్రసంగిస్తూ ఈ ప్రాంతపు అటవీ సంపద రక్షణార్థం, అటవీశాఖ పునర్నిర్మాణంకోసం తాను ఈ ప్రాంతానికి వచ్చానన్నారు.

ఆంధ్ర అటవీ ప్రాంతముగుండా డి బి కె రైలుమార్గము వేయుటలో ఆంధ్ర అటవీశాఖ ఆఫీసర్లతో కొన్ని భేదాభిప్రాయములు వచ్చాయనీ, వాటిని సరిదిద్దుటకై తాము వచ్చామని కూడ ఆయన అన్నారు.

విశాఖపట్నంనుండి వస్తూ మంత్రి కోరుకొండలోనున్న సైనిక స్కూలును చూశారు. ఆ స్కూలు చక్కగా పని చేస్తున్నదని, పిల్లలు ఉత్సాహవంతులుగా వున్నారని ఆయనఅన్నారు. కమెండర్ పిల్లలను మిక్కిలి వాత్సల్యముతో చూచుచున్నారు కూడా అని ప్రశంసించారు.

వ్యవసాయశాఖ సెక్రటరీ శ్రీ వి. రాజేశ్వరరావు, చీఫ్ కన్సర్వేటర్ శ్రీ కరియప్ప, మిగతా ఆఫీసర్లు, బొబ్బిలిలో పంచదార మిల్లు మేనేజరు శ్రీ చెలికాని అచ్యుతరావు, రాజాంగనుల డిప్యూటీ కలెక్టరు శ్రీ నికోడమస్, మిగతా పెద్ద ఉద్యోగస్థులున్నూ మంత్రిని ఆహ్వానించారు. మంత్రి పార్వతీపురం, కురుపాం ప్రాంతములకు కూడా వెళ్ళారు.

పార్వతీపురంవద్ద స్థానిక యం. యల్. ఏ. శ్రీ చంద్రచూడామణిదేవ్, యం. యల్. సి. శ్రీరామమూర్తి, తదితర పెద్ద ఉద్యోగస్థులున్ను మంత్రిని ఆహ్వానించారు. కురుపాం అటవీ ప్రాంతమును చూచుకొని మంగళవారం రాత్రి మంత్రి పార్వతీపురం వచ్చారు.

విజయవాడలో 144 వ సెక్షను

విజయవాడ, ఆగస్టు 24—పురపాలక సంఘ ప్రాంతంలో 144 వ సెక్షన్ క్రింద ఎవ్వరూ కర్రలు, లాటీలు, ఇతర ఆయుధాలు కానీ దౌర్జన్యం జరిపే ఉద్దేశంతోనే కాక ఆత్మరక్షణోద్దేశంతో కూడా ధరించకూడదని విజయవాడ తాలూకా మేజిస్ట్రేట్ ఆదేశించారు.

విజయవాడ పురపాలక ఎన్నికల సందర్భంగా ఈ నిషేధాజ్ఞ ఆగస్టు 26 వ ఆగస్టు 27 వ అమలులో ఉంటుంది.

సింధుజలాల శాశ్వత సంఘ సమావేశం

ఢిల్లీ, ఆగస్టు 25—సింధు నదీజలాల ఒప్పందం క్రింద ఏర్పాటుచేయబడిన సింధుజలాల శాశ్వత సంఘం తొమ్మిదవ సమావేశం నిన్న ఇక్కడ ప్రారంభమయింది. ఈ సమావేశం వారం రోజులు జరుగుతుంది.

మున్సిపల్ ఆఫీసులో రికార్డుల గల్లంతు

దర్యాప్తు నిమిత్తం డైరెక్టరుకు సభ్యుల అభ్యర్థన

శ్రీకాకుళం, ఆగస్టు 25—ఇక్కడి మునిసిపాలిటీలో విచిత్ర సంఘటన జరిగింది. పన్నుల గురించి యివ్వబడిన 200 అప్పీళ్ళ కాగితాలు మటుమాయ మయ్యాయి. ఎవరో వెనుక వుండి చేయించినట్లు కొంతమంది మున్సిపలు కౌన్సిలర్లు భావిస్తున్నారు. ఈ విషయాన్ని ఇక్కడకు వచ్చిన శ్రీ మోషెన్ బిన్‌షబీర్ మున్సిపల్ డైరెక్టరుకు, కౌన్సిలర్లు సమావేశంలో ఆయన దృష్టికి తెచ్చారు.

మున్సిపల్ ఛైర్మన్ శ్రీ మాటూరు రామారావు, వైస్ ఛైర్మన్ రవూఫ్, సుబ్బారావు, హనుమంతరావు, డి. గణపతి మాట్లాడుతూ పన్నుల గురించి చర్చించి కౌన్సిలులో ప్యాసు అయిన తీర్మానాలను, మున్సిపల్ కమీషనర్ ఆచరణలో పెట్టడంలేదని, దోమల బాధ విపరీతంగా పెరిగిపోతున్నదని అన్నారు.

డైరెక్టర్ యిలా చెప్పారు: "ఇది జరిగిన కాలంలో ప్లానుతో గ్రామీణ అభివృద్ధి హెచ్చు ప్రాధాన్యత ఇవ్వబడింది. యిప్పుడు పరిశ్రమ అభివృద్ధికోసం, పట్టణాల అభివృద్ధికోసం కృషి జరుగుతోంది. ప్రతి పట్టణం ఆచరణయోగ్యమైన ఒక 'మాస్టర్ ప్లాన్' పథకాన్ని తయారు చేయాలి. పన్నుల ద్వారా మున్సిపాలిటీ ఆర్థిక స్తోమతను పెంచింది. మరి పన్నులు కాకుండా ఇతర సాధనాలద్వారా ఆర్థిక సౌష్ఠవాన్ని పెంపొందించే పథకాలను అమలుచేయాలి. అన్ని సెక్షనుల సహకారంతో పనులు చకచకమని నడిపించాలి.

హాయమైన సైళ్ళ గురించి ఆంధ్రపత్రిక ప్రతినిధి డైరెక్టరును ప్రశ్నించగా యిది చాలా విచారకరమైన విషయమనీ దానిని గురించి విచారించగలననీ అన్నారు.

ప్రతి గ్రామానికి ఒక బావి

మంత్రి చెన్నారెడ్డి వివరణ

హైదరాబాదు, ఆగస్టు 25—ప్రతి గ్రామంలోనూ కనీసం ఒక మంచినీటి బావిని త్రవ్వించవలసి ఉన్నదని రాష్ట్ర ప్రణాళికల మంత్రి డా. ఎం చెన్నారెడ్డి ఇక్కడకు 85 మైళ్ల దూరంలోని తాండూరులో కృత్రిమ గర్భోత్పత్తి కేంద్రానికి ప్రారంభోత్సవం చేస్తూ అన్నారు.

వ్యవసాయం ముఖ్య వృత్తి అయిన భారత దేశంలో పశువుల ప్రాముఖ్యాన్ని వివరిస్తూ పశు సంపదను మంచి పోషణద్వారానూ, కృత్రిమ గర్భోత్పత్తి ద్వారానూ వృద్ధిచేసుకోవాలని మంత్రి విజ్ఞప్తి చేశారు.

మోమిన్‌పేట పంచాయతీ సమితిలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి డా. చెన్నారెడ్డి ప్రారంభోత్సవం చేస్తూ గ్రామీణులు తమ తమ గ్రామాల స్వయంకృషితో అభివృద్ధి చేసుకొని శ్రేయోరాజ్య స్థాపనకై ప్రభుత్వంతో సహకరించాలని కోరారు. జిల్లా కలెక్టరు శ్రీ ఎ. కె. ఆవో, పార్లమెంటు సభ్యురాలు శ్రీమతి సంగం లక్ష్మీబాయి, శాసన సభ్యుడు శ్రీ అరిగె రామస్వామి ప్రభృతులు పాల్గొన్నారు. మంత్రి డా. రెడ్డిని తెలంగాణా సర్దార్ జిందాబాద్" అంటూ గ్రామీణులు నినాదాలు చేశారు.

రు. 10 లక్షల దొంగ బంగారం స్వాధీనం

బొంబాయి రేవులో

బొంబాయి, ఆగస్టు 25—రెండు రోజుల క్రితం ఒక బ్రిటిష్ నౌకలో ఇక్కడకు చేరిన ఎనిమిది అరబ్ ప్రయాణీకులనుంచి 10 లక్షల రూపాయలు విలువచేసే 7 వేల తులాలకుపైగా దొంగ బంగారాన్ని కస్టమ్స్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. వారిని మేజిస్ట్రేట్ ఎదుట హాజరు పరిచారు. తర్వాత జామీనుపై విడుదల చేశారు. దర్యాప్తు కొనసాగుతున్నది.

ఎల్లార్తిలో కలరా

షేక్‌సాహెబ్‌వాలే ఉరుసు సందర్భంలో 144 అమలు

ఎల్లార్తి, ఆగస్టు 25—ఎల్లార్తి పరిసర ప్రాంతాలంతటా కలరా ముమ్మరంగా ఉన్నందువలన ఇచట జరగనున్న షేక్ సాహెబ్‌వాలే ఉరుసు సందర్భంలో జనసమూహాలు చేరకుండా తాలూకా మేజిస్ట్రేటు, ఈ పరిసర ప్రాంతాలంతటా ఆగస్టు 25 నుండి సెప్టెంబరు 3 వరకూ 144 సెక్షను అమలులో ఉంటున్నట్లు ప్రకటించారు.

తెలంగాణాలో ఎక్సైజ్ బకాయిలు

మరో 6 నెలలపాటు వసూలు కార్యక్రమం

హైదరాబాదు, ఆగస్టు 25—ఎక్సైజ్ బకాయిల వసూలు ప్రత్యేక కార్యక్రమానికై ఏర్పాటైన వ్యవధి సెప్టెంబర్ ఆఖరుకు పూర్తి కానున్నది. ఈ వ్యవధి మరి ఆరు మాసాలు పొడిగింపబడవచ్చు అని ప్రభుత్వ ప్రతినిధి తెలియజేశారు.

తెలంగాణా జిల్లాలలో వసూలు కావలసిన దాదాపు నాలుగు కోట్ల రూపాయల ఎక్సైజ్ బకాయిలలో ఇంతవరకు ఏడుమూడు లక్షల రూపాయలు మాత్రమే వసూలైనదని, అయితే ప్రారంభంలో ఈ వసూలు కార్యక్రమంలో కొన్ని న్యాయ సంబంధమైన ఇబ్బందులను ఎదుర్కోవలసి వచ్చిందని, గత నెలనుండి వసూళ్ళు బాగా సాగుతున్నవని, వ్యవధిని మరి ఆరునెలలపాటు పెంచాలని ఎక్సైజ్ కమిషనర్, రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారని వివరించారు.

ఈ కార్యక్రమం సందర్భంగా జప్తుచేసిన ఆస్తులను కొనడానికి ఎవరూ ముందుకు రానప్పుడు, అటువంటి ఆస్తుల కొనుగోలుకు ప్రభుత్వం ఇటీవల నిర్ణయించిందని పేర్కొన్నారు.

మొత్తం నాలుగు కోట్ల రూపాయల బకాయిలలో ఒక కోటి రూపాయలు అనేక కారణాలవల్ల వసూలయే అవకాశం లేనందున వాటిని "రిటెన్ ఆఫ్" చేయవలసి వస్తుందని విశదీకరించారు.

వెల్లూరులో ఫ్లెమింగ్ పరిశోధక సంస్థ

రాజకుమారి అమృతకౌర్ చే ప్రారంభోత్సవం

వెల్లూరు, ఆగస్టు 25—భారత ఫ్లెమింగ్ నిధి అధ్యక్షురాలు రాజకుమారి అమృతకౌర్, ఈ నెల 2 న ఇక్కడ క్రైస్తవ వైద్య కళాశాలలో ఫ్లెమింగ్ పరిశోధన సంస్థకు ప్రారంభోత్సవం జరిపారు.

ఫ్లెమింగ్ నిధి మొదట బ్రిటన్ ఏర్పాటు చేయబడింది. పెన్సిలిన్ ఔషధాన్ని కనిపెట్టిన సర్ అలెగ్జాండర్ ఫ్లెమింగ్ జ్ఞాపక చిహ్నంగా ఏర్పాటు చేయబడిన నిధి ఇది. ఈ నిధికిగాను ఇండియాతోసహా అనేక దేశాలలో విరాళాలు సేకరించడం జరిగింది.

ఒక్క గ్రేట్ బ్రిటన్‌లోనేకాక, ప్రపంచంలో పలుభాగాలలో జరిపే వైద్య పరిశోధనలకుగాను ఈ నిధినుంచి 'అవార్డులు' ఇవ్వడం కూడా జరుగుతున్నది. గ్రేట్ బ్రిటన్ వెలుపల జరుగుతున్న వైద్య పరిశోధనలకుగాను, మొదటిసారిగా ఈ సంస్థ వెల్లూరులోని క్రైస్తవ వైద్య కళాశాలకు 15 వేల పౌనులు 'అవార్డుగా' ఇచ్చింది. ఈ కళాశాలవారు ఫ్లెమింగ్ పరిశోధన సంస్థను ఏర్పాటుచేసి, అక్కడ దేహ శాస్త్రానికి, ఔషధ శాస్త్రానికి సంబంధించి వివిధ పరిశోధనలు కొనసాగిస్తున్నారు. ముఖ్యంగా కుష్ఠు వ్యాధి విషయంలో అద్భుతమైన పరిశోధనలు జరుపుతున్నారు.

ఈ సందర్భంలో రాజకుమారి అమృతకౌర్ ప్రసంగిస్తూ, కుష్ఠువ్యాధి నివారణకై ఈ సంస్థ కొనసాగిస్తున్న పరిశోధనలు, కుష్ఠు వ్యాధితో బాధపడుతున్న 30 లక్షలమంది ప్రజలకు ఎంతగానో ఉపకరించగలవని పేర్కొన్నారు.

గ్రామసహాయక శిక్షణ మకాము

కడప, ఆగస్టు 24—కడపజిల్లా పెండ్లిమర్రి పంచాయితీ సమితికి చెందిన చింత కొమ్మ దిన్నె గ్రామంలో 1962 ఆగస్టు 18 నుండి 20 వరకు గ్రామ సహాయక శిక్షణ శిబిరంజరిగింది. పంచాయితీ సమితి అధ్యక్షుడు శ్రీ కె. రామసుబ్బారెడ్డి యీ మకామును ప్రారంభోత్సవం చేయగా కొమ్మదిన్నె అధ్యక్షుడు శ్రీ టి. వెంకటసుబ్బయ్య పంచాయితీ సమితి శిక్షణ మకాముకు ప్రారంభోత్సవానికి అధ్యక్షత వహించారు. పెండ్లిమర్రి పంచాయితీ సమితి ఉపాధ్యక్షుడు శ్రీ యల్. గంగిరెడ్డి సభాసదులకు స్వాగతం చెప్పారు. బ్లాక్ డెవలప్‌మెంటు ఆఫీసరు శ్రీ వి. లక్ష్మీ నారాయణ మకాములో యిక పైన సాగే కార్యక్రమాన్ని వివరించారు. జిల్లా విద్యాధికారి శ్రీ ఏ. వి. నాయుడు విద్యాశాఖలో సాగుతున్న అభివృద్ధి పనులను గురించి, వ్యవసాయంలో, పశుసంపద తదితర విషయాలను గురించి ఆచరణ పూర్వక ప్రదర్శనం చేశారు. చలన చిత్ర ప్రదర్శనం యితర సంగీత వినోద కార్యక్రమం కడపజిల్లా ప్రజా సంబంధపు ఉద్యోగి నిర్వహించారు. జిల్లా పంచాయితీ ఆఫీసరు శ్రీ పి. నారాయణ తర్ఫీదు పొందిన వారికి సర్టిఫికేట్లు పంచిపెట్టారు.

శ్రీయుతులు వెంకట సుబ్బయ్య, సి. రెడ్డెన్న డి. నారాయణరెడ్డి, ఏ. వెంకటస్వామి, కే. వి. సుబ్బయ్య, యీ మకామ విజయానికి కానుకలతో సహాయపడ్డారు. (స్వ.వి.)

నెల్లూరులో బాలిక ఘోర మరణం

సినిమాజనం త్రొక్కిడిలో కాల్వలో పడిపోయిందట

(ఆంధ్రప్రభ విలేఖరి)

నెల్లూరు, ఆగస్టు 25—నెల్లూరులో ఒక పంట కాల్వకు ప్రక్కనే ఉన్న ఒక సినిమా హాలు వద్ద కొత్త సినిమా చూడటానికి వచ్చిన జనం త్రొక్కిసలాటలో వెంకటలక్ష్మి అనే ఎనిమిది సంవత్సరాల బాలిక జనం కాళ్ళ సందున త్రోపులాటల్లో పంట కాల్వలోకి జారిపోయింది.

పిల్ల జారిన జాడే జనానికి తెలియలేదు. కొంతసేపటికి కూతురు ప్రక్కన కనబడక తల్లి ఏడ్పులాగా కేకలు మొదలు పెట్టేటప్పటికి, జనం పిల్లకోసం వెదుక సాగారు. కాల్వలో జారిపోయినచోటుకు రెండు ఫర్లాంగులదూరంలో పిల్ల కొట్టుకొనిపోతుంటే పట్టితెచ్చి ఆస్పత్రితో చేర్చారు. కాని పిల్ల చనిపోయింది.

సరిహద్దు తగాదాపై సంభాషణలు

చైనా పత్రానికి ఢిల్లీ జవాబు పంపినట్లు వార్త

ఢిల్లీ, ఆగస్టు 25—ఉద్యోగుల నివేదిక ప్రాతిపదికగా ఎలాంటి ముందు షరతులులేకుండా తక్షణం సంభాషణలు సాగించాలని సూచిస్తూ చైనా యీ నెల 4 తేది పంపిన పత్రానికి భారత ప్రభుత్వం సమాధానం యిచ్చినట్లు విశ్వసనీయంగా తెలిసింది.

చైనా ప్రభుత్వానికి ఆ సమాధానం అందిన వెంటనే దానిని పార్లమెంటు ఉభయ సభలకు సమర్పిస్తారు.

సరిహద్దు తగాదాపై ఫలప్రదమైన సంభాషణలకోసం ఏర్పాట్లు చేసేందుకు ఉద్రేకరహితమైన పరిస్థితిని ఎట్లా సృష్టించడం అనేది మొట్టమొదట ఆలోచించవలసిన విషయమని, అంతేగాక అలాంటి పరిస్థితిని సృష్టించడంలో ఉప సంహరణలు ఇమిడిఉంటాయని ప్రభుత్వం తన సమాధానంలో సూచిస్తుందని ప్రధాని నెహ్రూ యిదివరకే పార్లమెంటులో చెప్పిఉన్నారు.

ఈ పరిమిత ప్రశ్నలపై సంభాషణలకు భారత దేశం సిద్ధంగా ఉన్నట్లు, వాటివల్ల వ్యవహారం ముందుకు సాగేసక్షంలో మరికొంతదూరం సంభాషణలు సాగించవచ్చునని కూడా శ్రీ నెహ్రూ చెప్పి ఉన్నారు.

ఆగస్టు 4 తేది క్రింద చైనాపంపిన పత్రం అందిన వెంటనే అది 'ఆశాభంగకరం'గా ఉన్నట్లు శ్రీ నెహ్రూ పేర్కొన్నారు. చైనా ప్రభుత్వం వారి ఆరోపణలను వల్లిస్తూ, యధాతథమైన వైఖరి వహించడం అందుకు కారణం.

కాంగ్రెసుఅంతశ్శత్రుల తొలగింపు

ఆంధ్ర పార్లమెంటు సభ్యులతో శ్రీసంజీవయ్యచర్చ

ఢిల్లీ, ఆగస్టు 25—కాంగ్రెసుపార్టీ నుంచి పార్టీకి విరోధులైన సభ్యులను తొలగించే నిమిత్తం తీసుకోవలసిన చర్యలను గురించి ఆంధ్ర ప్రాంతానికి చెందిన పార్లమెంటు సభ్యులతో అఖిల భారత కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ దామోదరం సంజీవయ్య నిన్న చర్చించారు.

అన్ని రాష్ట్రాలకు చెందిన కాంగ్రెసు సభ్యులతోనూ శ్రీ సంజీవయ్య వరుసగా చర్చలు జరుపుతున్నారు.

కాంగ్రెసు సంస్థను ఇంకా పటిష్టమైనదిగా చేసే నిమిత్తం కాంగ్రెసుపార్టీ నిబంధనావళిని సవరించే విషయమై కూడా శ్రీ సంజీవయ్య చర్చించారు.

గత ఎన్నికలలో అధికార అభ్యర్థులకు వ్యతిరేక ప్రచారంచేసే సంస్థనుంచి బహిష్కరించబడిన కాంగ్రెసువారిని తిరిగి చేర్చుకొనేది లేదని శ్రీ సంజీవయ్య తిరిగి స్పష్టం చేశారు.

నవంబరు 6, నవంబరు 7 తేదీలలో కాంగ్రెసు కార్యవర్గం సమావేశమయేటప్పుడు ఈ సమస్యలను గురించి చర్చించే అవకాశాలు ఉన్నాయి.

మధ్యప్రదేశ్ మంత్రి మండలి విస్తరణ

త్వరలో జరగటం మంచిదని శ్రీ మండ్లాయ్ అభిప్రాయం

భోపాల్, ఆగస్టు 25—మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ బి. ఎ. మండ్లాయ్ నిన్న ఢిల్లీనుండి తిరిగిరాగానే విలేఖరులతో ప్రసంగంలో మంత్రిమండలి విస్తరణ విషయమై తాను ఢిల్లీలో ప్రధాని నెహ్రూ, శ్రీ లాల్ బహదూర్ శాస్త్రులతో సంప్రదించినట్లు చెప్పారు. ఈ విషయంలో తిరిగి శ్రీ శాస్త్రితో ఇంకా సంప్రదించనున్నట్లు వెల్లడించారు. ఇచటి పరిస్థితుల నన్నిటినీ నాయకులకు తెలియచెప్పామనీ, మంత్రిమండలిని ఎంత త్వరగా విస్తరించగలిగితే అంత మంచిదని శ్రీ మండ్లాయ్ అన్నారు.

మంత్రివర్గంలో ఎందరుంటారో సరిగ్గా సంఖ్య ఇప్పుడు చెప్పలేకపోయినా ఇతర రాష్ట్రాల మాదిరిగానే ఉంటుందని మాత్రం మండ్లాయ్ అన్నారు.

ప. ఇరియన్ బదిలీపై సమితి అనుబంధ పత్రం

సమితి కార్యదర్శిచే ప్రకటన

సమితి, ఆగస్టు 25—సమితి కార్యదర్శి ఉథాంట్ పశ్చిమ ఇరియన్ పాలన బదిలీ వివరాల అనుబంధ పత్రాన్ని నిన్న ప్రకటించారు.

అనుబంధ పత్ర పూర్తిపాఠం: (1) ఈ ప్రాంతంపై నెదర్‌లాండ్స్ ప్రభుత్వం అధికారం సమితి కార్యదర్శి ప్రత్యేక ప్రతినిధి పదవిని స్వీకరించడంతో ముగుస్తుంది. ఆ రోజునే సమితి పతాకాన్ని ఆవిష్కరిస్తారు.

(2) ఆ తేదీనుంచి నెదర్‌లాండ్స్ దళాల తొలగింపు సమితి ప్రతినిధి ఆధ్వర్యంలో జరుగుతుంది. వీలయినంత త్వరలో ఈ పని ముగుస్తుంది.

(3) అధికారం బదిలీ అయిన తేదీన ప్రక్కనే సమితి పతాకంతోపాటు నెదర్‌లాండ్స్ పతాకాన్ని ఎగురవేస్తారు. 1962 డిసెంబరు 31 వరకూ ఈ పతాకం ఎగురుతుంది.

(4) 1963 మే 1 తరువాత పాలను ఇండొనేషియాకు అప్పగించే ప్రయత్నాలు జరుగుతాయి.

లారిస్ నోర్‌స్టాడ్ పదవీ విరమణ

వాషింగ్టన్, ఆగస్టు 25—ఉత్తర అట్లాంటిక్ కూటమి కమాండర్ జనరల్ లారిస్ నోర్‌స్టాడ్ పదవీ విరమణకు అనుమతించాలని పెట్టుకున్న విజ్ఞప్తిని అమెరికా సెనేట్ అంగీకరించింది. ఇటీవల నోర్‌స్టాడ్ కూటమి యూరోపులోని మిత్రదేశాల దళాధిపతి పదవికి రాజీనామా యిచ్చారు.

పాక్-చైనా సరిహద్దు నిర్ణయం

భారత అధిక్షేపణకు పాక్ ప్రభుత్వం జవాబు

ఢిల్లీ, ఆగస్టు 25—చైనా పాకిస్తాన్‌ల మధ్య కాశ్మీరులో సరిహద్దు రేఖ నిర్ణయం పేరిట జరుగుతున్న సంప్రదింపులకు అభ్యంతరం చెపుతూ భారత ప్రభుత్వం అందించిన లేఖకు పాకిస్తాన్ ప్రభుత్వం సమాధానం పంపినదనీ, దాని విషయం భారత ప్రభుత్వం ఆలోచిస్తున్నదనీ, విదేశాంగశాఖ ఉద్యోగు లొకరు నిన్న తెలిపారు.

ఈ జవాబు పూర్తిపాఠం భారత ప్రభుత్వాని కందించేటప్పటికే కరాచీ పత్రికలు ప్రకటించాయి.

"కాశ్మీర్ భూభాగంపై భారత సార్వభౌమత్వాన్ని పాకిస్తాన్ ఏనాడూ గుర్తించలేదు. ఇప్పుడు ఈ సంప్రదింపులకు భారత ప్రభుత్వం అభ్యంతరం చెప్పటంలో న్యాయ మెంతమాత్రమూ లేదు" అని పాకిస్తాన్ చెప్పినట్లు కరాచీ పత్రికలలో ప్రకటితమయింది.

గత మేమాసంలో భారత ప్రభుత్వం పాకిస్తాన్‌కు తెలిపిన అభ్యంతరంలో "తనది కాని జమ్మూ—కాశ్మీర్ భూభాగం విషయంలో చైనా—పాకిస్తాన్‌ల మధ్య తాత్కాలికంగాగాని ఇతరత్రాగాని యివ్విధమైన ఒడంబడిక చేసుకొటానికి పాకిస్తాన్‌కు ఏమి హక్కు ఉన్నది" అని ప్రశ్నిస్తూ, జమ్మూ, కాశ్మీర్‌లు భారత భూభాగంలో వేర్పరచ వీలులేని భాగాలే అని నిర్ధారణగా తెలిపారు.

ఐ. ఎ. ఎస్. పోటీ పరీక్షలు పరిమితం

చేసే విషయమై ప్రభుత్వ పరిశీలన

ఢిల్లీ, ఆగస్టు 25—భారత పరిపాలనాశాఖ (ఐ. ఎ. ఎస్) కు సంబంధించిన ఉద్యోగాలకు పరిమితమైన పోటీ పరీక్షను జరిపే విషయమై ప్రభుత్వం చాలా శ్రద్ధగా పరిశీలిస్తున్నదనీ, ఇది ప్రభుత్వోద్యోగులలోని కొన్ని వర్గాలవారికి మాత్రమే నియమితం చేస్తారనీ, అట్టి ఉద్యోగులు నాలుగుయిదేండ్లు సర్వీస్ కలిగి, 29 నుండి 32 సంవత్సరాలలోపు వయసు కలవారై ఉండాలనీ దేశీయాంగశాఖ మంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి నేడు లోకసభలో శ్రీ హెచ్. సి. మధుర్ అడిగిన ప్రశ్నకు జవాబుగా చెప్పారు.

వ్యక్తి పరీక్ష

భారత పరిపాలనాశాఖ ఉద్యోగాల విషయంలో జరిగే (ఐ. ఎ. ఎస్) పరీక్షలలో "వ్యక్తి పరీక్షను" కొనసాగించడం అవసరమా, కాదా అనే విషయమై కేంద్ర ప్రభుత్వం ఇంకా కేంద్ర పబ్లిక్ సర్వీస్ కమీషన్‌తో ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపుతున్నదనీ, ఇంతకు ఈ "వ్యక్తి పరీక్షకు" ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వకూడదని ప్రభుత్వం అభిప్రాయపడుతున్నదనీ, అయితే భారత పోలీసుశాఖ (ఐ. పి. ఎస్.) విషయంలో ఈ "వ్యక్తి పరీక్ష"ను వేరే దృక్పథంతో చూడాలనీ, ఈ విషయమై ప్రభుత్వం కేంద్ర పబ్లిక్ సర్వీస్ కమీషన్ అభిప్రాయాలను తెలుసుకొన్న పిదప ఒక అంతిమ నిర్ణయానికి వస్తుందనీ శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి చెప్పారు.

పట్టణాలు-పల్లెల వృద్ధిలో సమన్వయం

నగర పాలక సంఘాల సభలో డా॥ సుశీలానయ్యర్ విజ్ఞప్తి

బెంగుళూరు, ఆగస్టు 26—దేశం శాస్త్రబద్ధంగా అభివృద్ధి చెందాలంటే పట్టణాలు—వాటి పొరుగున ఉన్న గ్రామీణ ప్రాంతాల అభివృద్ధిలో సమన్వయం ఉండాలని కేంద్ర ఆరోగ్య మంత్రి డా. సుశీలానయ్యర్ అఖిల భారత నగర పాలక సంఘాల 'సమాఖ్య తృతీయ సమ్మేళనం'లో మాట్లాడుతూ సూచించారు.

20 నగర పాలక సంఘాల ప్రతినిధులు హాజరయారు. సమ్మేళనంలో మైసూరు ముఖ్యమంత్రి శ్రీ నిజలింగప్ప, ఆరోగ్యమంత్రి డా నాగప్ప ఆల్వా కూడా మాట్లాడారు.

గ్రామాలు పట్టణాలలో మంచినీటి సరఫరా, పట్టణాల అభివృద్ధి ప్రణాళికలు, స్థానిక సంస్థల నిధులు సద్వినియోగ ఆవశ్యకతలను గురించి డా. నయ్యర్ మాట్లాడారు.

డా. నయ్యర్‌కు అనారోగ్యం కారణంగా రాలేకపోయారు. వారి ప్రసంగ పాఠాన్ని ఒక ఉద్యోగి చదివారు. నగర మేయర్ శ్రీ వి. ఎస్. ఎస్. కృష్ణఅయ్యర్ ఆహూతులకు స్వాగతం చెప్పుతూ ఆర్థిక నిధుల లోపం, మురుగు ప్రాంతాల పెరుగుదల నేటి పట్టణాలు నగరాలను ఎదుర్కొంటున్న ముఖ్య సమస్యలని తెలిపారు.

తూర్పు పాకిస్తాన్‌లో భావే పాదయాత్ర

ఖురాన్ ప్రతులు తీసుకువెళ్ళరట

ఢిల్లీ, ఆగస్టు 25—ఆచార్య వినోబా భావే తూర్పు పాకిస్తాన్ పాదయాత్రకు వెళ్ళేటప్పుడు తాను పరిష్కరించి ప్రచురించిన ఖురాన్‌ను వెంట తీసుకువెళ్ళరని విదేశాంగశాఖ ప్రతినిధి ఒకరు చెప్పారు. శ్రీ భావే పరిష్కరించిన ఖురాన్ పై పాకిస్తాన్‌లో తీవ్రమైన విమర్శలు చెలరేగిన విషయం పాఠకులకు విదితమే.

ఆచార్య భావే ఇప్పుడు అస్సాంలోని గోల్పారా జిల్లాలో వున్నారు. సెప్టెంబరు 5 వ తేదీన వారు తూర్పు పాకిస్తాన్‌లోని రంగ్‌పూర్‌జిల్లాలో ప్రవేశిస్తారు. వారు పాకిస్తాన్‌ను దాటి పశ్చిమ బెంగాల్ ప్రవేశించడానికి 18 రోజులు పడుతుంది.

శ్రీశైలం ప్రాజెక్టు నివేదిక ఎప్పుడో పంపారు?

కేంద్ర ప్రభుత్వ వైఖరిపై రాష్ట్ర వర్గాల ఆశ్చర్యం

హైదరాబాదు, ఆగస్టు 25—శ్రీశైలం ప్రాజెక్టుపై నివేదికను ప్రణాళికా సంఘానికి ఆంధ్ర ప్రభుత్వం ఇంకా పంపలేదని విద్యుచ్ఛక్తి శాఖ పార్లమెంటరీ కార్యదర్శి లోక్ సభలో చేసిన ప్రకటనపై ప్రదేశ్‌ప్రభుత్వవర్గాలు ఆశ్చర్యాన్ని ప్రకటించాయి.

ప్రాజెక్టు నివేదికను ప్రణాళికా సంఘానికి రెండేళ్ళ క్రితమే పంపారు. అపుడు దాన్ని శ్రీశైలం—నాగార్జునసాగర్ విద్యుదుత్పత్తి పథకంగా పేర్కొన్నారు. రెండు ప్రాజెక్టులలోనూ విద్యుచ్ఛక్తి విభాగాలను ఏకంచేయడం జరిగినది. కేంద్ర జల. విద్యుచ్ఛక్తి సంఘమే ఈ నివేదికను ఈవిధంగా పంపాలని కోరినది. ఆమోదనమే రాష్ట్ర ప్రభుత్వం అనుసరించినది.

తీరా పంపిన తరవాత శ్రీశైలం ప్రాజెక్టును ఆపివేస్తూ నాగార్జునసాగర్‌కు ప్రత్యేకమైన నివేదిక పంపాలని సంఘం కోరినది. రెండు ప్రాజెక్టులనూ విడదీయడం సాధ్యంకాదని రాష్ట్ర ప్రభుత్వం జవాబిచ్చినది.

తరువాత ప్రణాళికా సంఘ సభ్యుడు శ్రీ సి. ఎం. త్రివేది సలహాపై నాగార్జున సాగర్‌కు ప్రత్యేక నివేదికను కూడా పంపినది. దీనిని పంపి కూడా చాలా కాలమైనది. ఆ తరవాత గులాటీ సంఘ నివేదిక పేరుతో శ్రీశైలం ప్రాజెక్టునూ, పోచంపాడు ప్రాజెక్టునూ కూడా ఆపివేశారు.

గులాటీ సంఘ నివేదిక పరిశీలన

గులాటీ సంఘ నివేదిక ఆంధ్ర ప్రదేశ్ శ్రేయస్సుకు విరుద్ధమైనదని రాష్ట్ర ప్రభుత్వ వర్గాలు భావించాయి. ఈ నివేదిక ప్రతిరాష్ట్ర ప్రభుత్వానికి ఇంకా చేరలేదని ఒక ప్రతినిధి తెలిపారు.

నివేదిక అందగానే పబ్లిక్ వర్క్స్ శాఖ కార్యదర్శి శ్రీ ఎస్. ఎ. ఖాదర్ నాయకత్వాన నిపుణుల బృందం ఒకటి దానిని పరిశీలిస్తుంది. ఈ బృందంలో అదనపు కార్యదర్శి శ్రీ ఎల్. వెంకటరమణ అయ్యర్, నీటిపారుదల చీఫ్ ఇంజనీరు శ్రీ ఎ. ఆర్. వెంకటరామన్, నాగార్జునసాగర్ కాలువల చీఫ్ ఇంజనీరు శ్రీ జి. ఎ. నరసింహారావు ఉన్నారు. ఈ బృందం పార్లమెంటు సభ్యుడు డా. కె. ఎల్. రావు సలహాలను తీసుకొంటూ ఉంటారు. ఈ నిపుణులలో కొందరు గులాటీ సంఘ చర్చలలో పాల్గొన్నారు.

సింహళ ఆర్థికమంత్రి రాజీనామా

సింహళం, ఆగస్టు 25—సింహళ ఆర్థిక మంత్రి శ్రీ ఫెలిక్స్ దియాస్ బండారనాయకే నిన్న తన పదవికి రాజీనామాను ఇచ్చారు. ప్రధాని శ్రీ సిరిమావో ప్రభుత్వంలో ఈయన రెండు సంవత్సరాలు పని చేశారు.

తన బడ్జెట్ ప్రసంగంలో బియ్యం కోటా తగ్గింపును తొలగించాలన్న ప్రభుత్వ నిర్ణయాన్ని ప్రకటించాక, పార్లమెంటు 16 గంటలసేపు చర్చ జరిపింది. తరువాత మంత్రి తన రాజీనామా పత్రాన్ని నిన్న ఉదయం పార్లమెంటులో చదివారు.

బియ్యం కోటా తగ్గింపును తిరిగి ప్రవేశపెట్టడంవల్ల దానిస్థానే మరొక చర్యను తీసుకొనడానికి తనకు మార్గ మేమీ తోచలేదనీ, అందువల్ల తాను ఈ పదవిని నిర్వహించడం సమర్థనీయం కాదనీ అన్నారు.

శ్రీ బండారు నాయకే ప్రధాని పార్లమెంటరీ కార్యదర్శి కూడాను ప్రధాని అంగీకరించేపక్షంలో తాను పార్లమెంటరీ కార్యదర్శిగా ఉండడానికి సిద్ధమేనని అన్నారు.

ప. ఇరియన్‌లో సమితి పరిశీలకుల కృషి

హాలండియా, ఆగస్టు 25—ఆగస్టు 18 న యుద్ధ విరమణ ఒడంబడిక అమలులోనికి వచ్చాక పశ్చిమ ఇరియన్‌లో దిగినట్లు ఆరోపణ జరిగిన ఇండొనేషియా సైనికులను డచ్‌దళాలు నిర్బంధం లోనికి తీసుకొనే చర్యను పరిశీలించడానికి ఇద్దరు సమితి పరిశీలకులు ఇక్కడనుంచి బయలుదేరారు.

ఇక్కడికి 20 మైళ్ళ పశ్చిమానగల రానామెరా ప్రాంతంలో ఇండొనేషియన్లకై డచ్ పోలీసులు వెదుకుతున్నారు.

వీరిని నిర్బంధంలోనికి తీసుకొన్న తరువాత పశ్చిమ ఇరియన్‌లోనికి అక్రమంగా ప్రవేశించినందుకు గాను తిరిగి ఇండొనేషియాకు పంపివేస్తారని సమితి పరిశీలకుడు లెఫ్టినెంట్ కమాండర్ చిన్ మెలిన్ (స్వీడన్) చెప్పారు.

ప్రైజుబాండ్ల బహుమతులు రూ. 23 లక్షలు నిల్వ

ఢిల్లీ, ఆగస్టు 25—త్రైమాసిక బహుమతి పత్రాలకు (ప్రైజుబాండ్లకు) సంబంధించిన ధనం, బహుమతి పొందిన వారు కొని పోకుండా ఉన్నందున ప్రభుత్వం దగ్గర నిల్వ ఉండిపోయినది ఇంతవరకూ మొత్తం రూ. 23 లక్షలు ఉన్నదని కేంద్ర ఆర్థికమంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్ చెప్పారు.

రెండు గిడుపులకు సంబంధించిన ఈ బహుమతి పత్రాల మొత్తం రూ. 20 కోట్ల విలువగలవి అమ్ముడు పోయాయనీ వీటికిగాను బహుమతుల రూపంలో మొత్తం రూ. 86 లక్షలు పంచిపెట్టడం జరిగిందనీ అన్నారు.

రాయలసీమలో క్షామ ప్రాంతాలు

రెవిన్యూమంత్రి పర్యటన

అనంతపురం, ఆగస్టు 24—ఇక్కడ రాయలసీమ క్షామ ప్రాంతాల పర్యటనకై యీఉదయం వచ్చిన రెవిన్యూమంత్రి శ్రీ యస్. రామచంద్రారెడ్డి జిల్లా కలెక్టరు శ్రీ యం. యం. హక్ తదితర రెవిన్యూ ఉద్యోగులు వ్యవసాయ మరమతు శాఖ రహదారుల శాఖల అధికారులతో కాలమాన పరిస్థితుల గురించి క్షామ నివారణ అభివృద్ధి కార్యక్రమం గూర్చి యిష్టాగోష్ఠి, చర్చలు జరిపారు.

జిల్లా కలెక్టరు తదితర ఉద్యోగులు వెంటరాగా రెవిన్యూ మంత్రి అనంతపురం, రాయదుర్గం, ఉరవకొండ, కళ్యాణదుర్గం, ధర్మావరం తాలూకాలలో 200 మైళ్ళు తుపాను లాగా పర్యటించి గ్రామ ప్రాంతాలలో పంటలు నీటివసతి. ఆహారమున గ్రాసము రైతుల కష్ట నిష్ఠూరాలు పరిశీలించారు. ఆయన యీ రాత్రికి అనంతపురానికి తిరిగివచ్చి పత్రికా ప్రతినిధుల గోష్ఠిలో జిల్లా క్షామ పరిస్థితుల గురించి తన అభిప్రాయాన్ని తెలుపుతారు.

కొడిగెనహళ్ళిలో పుష్టికర ఆహార పథకం

కొడిగెనహళ్లి పంచాయతీ సమితిలో 10 గ్రామాల బడిపిల్లల నిమిత్తం పుష్టికర ఆహార పథకాన్ని విస్తరింపజేసే కార్యక్రమం 1962 జూలై విద్యా సంవత్సరంనుండి అమలు చేశారు ఈ పాఠశాలలో బడి పిల్లలకు మంచి కూరకాయలతో పుష్టికరమైన భోజనం పెట్టే ఏర్పాటు చేసి ఉన్నారు ఇందుకు కమలమ్మ శ్రీ రామయ్యశెట్టి రూ 1000 విలువచేసే ఒక ఎకరా భూమి పాఠశాలలో తోటను పెంచటానికి యిచ్చి ఉన్నది

జిల్లా పరిషత్తు మిడిల్ స్కూలుగా మార్చటానికి శ్రీమతి దేవర్ల సంజమ్మ (పెద్దిరెడ్డిపల్లి) సేవా మందిరంలో రూ 1000 నగదు విరాళం యిచ్చింది

అనంతపురం కళాశాల రాత్రి తరగతులు

ఎస్. వి. యు. (ప్రీయూనివర్సిటీ కోర్సు) యితర ఉద్యోగుల నిమిత్తం స్థానిక ఆర్ట్సు కాలేజీలో యిటీవల రాత్రి తరగతులు ప్రారంభమైనయి. రెండు గ్రూపులలో 48 అభ్యర్థులు విద్య నభ్యసించుచున్నారు

ఆసియా క్రీడల కార్యక్రమం

యథాతథంగా సాగేందుకు సమాఖ్య అనుమతి

జకార్తా, ఆగస్టు 25—ఇండొనేసియా ఒలింపిక్ కమిటీ ఆసియా క్రీడలలో తైవాన్ ఇజ్రేల్ బృందాలకు స్థానం యివ్వకపోవడం గురించి తీవ్ర అసమ్మతి తెలుపుతూ, ఆసియా క్రీడల మామూలు కార్యక్రమాన్ని అనుసరించి సాగటానికి క్రీడాకారుల కెట్టి ఆటంకం కలగకుండా అనుమతించింది.

టోకియో సమీపంలో అగ్నిపర్వతం ప్రేలుడు

టోకియో, ఆగస్టు 25—టోకియో అఖాతం సమీపంలోగల మియాకే దీవిలో ఒయామా అగ్నిపర్వతం నిన్న రగుల్కొని మంటలను ఎగచిమ్మింది. గత 22 ఏళ్ళలో ఇంత తీవ్రంగా ఏ అగ్నిపర్వతం రగుల్కొనలేదని జపాన్ భూగర్భ పరిశీలక సంస్థ నిన్న ప్రకటించింది. భయభ్రాంతులయిన ఎందరోవేలమంది గ్రామీణులు పాఠశాలలో తలదాచుకున్నారు

నగరి మార్కెట్

నగరి, ఆగస్టు 26—

రాజా సంబావు వడ్లు 64 శేర్లు బస్తా ధర	రు. 34—00
సంబావు వడ్లు 64 శేర్లు బస్తా ధర	రు. 34—00
చిన్న బైకొండ వడ్లు 64 శేర్లు బస్తా ధర	రు. 31—00
పెద్ద బైకొండ వడ్లు 64 శేర్లు బస్తా ధర	రు. 27—00
నెం. 2 వడ్లు 64 శేర్లు బస్తా ధర	రు. 30—00
చిన్న సంబావు వడ్లు 64 శేర్లు బస్తా ధర	రు. 29—00
తెల్లకారు వడ్లు 64 శేర్లు బస్తా ధర	రు. 26—00
బుడ్డ సంబావు వడ్లు 64 శేర్లు బస్తా ధర	రు. 26—00
ఒట్టుకిచ్చిలి వడ్లు 64 శేర్లు బస్తా ధర	రు 27—50
రాగులు 64 శేర్లు బస్తా ధర	రు 35—00
సజ్జలు 64 శేర్లు బస్తా ధర	రు 37—00
నూగులు 64 శేర్లు బస్తా ధర	రు 75—00
వేరుసెనగపప్పు బారువ ధర	రు 205—00

IODEX

బాధా నివారణకు అయొడెక్సును వాడండి

'Iodex' is a trademark X: PA 32 Ind

దక్షిణదేశంలో 4 వ నూనెశుద్ధి కర్మాగారం

1966-67 నాటికి 50 శాతం పెట్రోలియం సరుకులు దేశంలోనే ఉత్పత్తి

ఢిల్లీ, ఆగస్టు 26—

నాల్గవ నూనెశుద్ధి కర్మాగారాన్ని దక్షిణ భారతదేశంలో నెలకొల్పుతారని కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ సమావేశంలో గనులు నూనెల మంత్రి శ్రీ కె. డి. మాలవీయ ప్రకటించారు.

దక్షిణదేశానికి చెందిన ఒక సభ్యుని ప్రశ్నకు జవాబిస్తూ నాల్గవ కర్మాగారానికి స్థలం, ఆర్థిక తదితర సమస్యలనుగురించి ప్రభుత్వం పరిశీలిస్తున్నట్లు మంత్రి తెలిపారు. ప్రధాని శ్రీ నెహ్రూ అధ్యక్షత వహించారు.

కావేరీ ప్రాంతంలో నూనెబావుల పరిశోధన

ప్రభుత్వ రంగంక్రింద నూనె ఉత్పత్తి శుద్ధి కార్యక్రమాలను సమీక్షిస్తూ శ్రీ మాలవీయ ఇదికా ఇట్లా తెలిపారు: "కావేరీ ప్రాంతంలో నూనెజల పడే అవకాశాలు ఉన్నట్లు ఆశాభావం. పరిశోధన కార్యక్రమాలను చురుకుగా సాగించాలని గనులు—నూనెల శాఖ నిశ్చయించింది.

"1966—'67 నాటికి దేశానికి అవసరమైన పెట్రోలియం సరకులలో 50 శాతం దేశంలోనే ఉత్పత్తి చేసుకోవచ్చు. అప్పటికి మనకు 140 లక్షల టన్నుల పెట్రోలియం సరుకులు అవసరం అవుతాయి. ఇందులో 70 లక్షల టన్నులు మనదేశంలోనే ఉత్పత్తి చేసుకో వచ్చును.

"గుజరాత్ నూనెదొరికే అవకాశాలు ఉన్నాయి. ప్రభుత్వ రంగంక్రింద కోయలిలో నెలకొల్పే మూడవ నూనెశుద్ధి కార్మాగారంలో ఈ ప్రణాళికా కాలం ముగింపు నాటికి 30 లక్షల టన్నుల నూనె ఉత్పత్తి అవుతుంది.

"కొత్త నూనెశుద్ధి కర్మాగారాలకు చాలా విదేశీ ద్రవ్యము ఖర్చు అవుతుంది. సహజవాయువులు—నూనె పరిశోధనకై ఇంతవరకూ రూ. 43 కోట్లు ఖర్చుపెట్టారు. సంతృప్తికరమైన ఫలితాలు కనుపించాయి. గుజరాత్ విద్యుచ్ఛక్తి కంపెనీకి కాంబే సహజవాయువు ఉత్పత్తి కేంద్రం రోజూ50 వేల ఘనపుటడుగుల వాయువు సరఫరా చేయగలుగుతున్నది.

"జైసాల్మర్ ఎడారి ప్రాంతంలో నూనె కోసం ఫ్రెంచి నిపుణుల సహాయంతో పరిశోధనలు జరుగుతున్నాయి. ఉత్తరప్రదేశ్, బీహార్ లలో గంగానదీ ప్రాంతాల్లో కూడా ఈ పరిశోధనలు జరుగుతున్నాయి.

రష్యాలో నూనె ఉత్పత్తి

6 నెలల్లో 873 లక్షల టన్నులు

మాస్కో, ఆగస్టు 26—ఈ సంవత్సరం మొదటి ఆరునెలల్లోనూ రష్యా8,93,00,000 టన్నుల నూనెను ఉత్పత్తి చేసిందని టాస్ ప్రకటించింది. క్రిందటి ఏడాది మొదటి ఆరు నెలల్లో ఉత్పత్తి అయిన నూనెకంటె ఇది 90 లక్షల టన్నులు ఎక్కువ.

రేడియోకోబాల్టువల్ల కుటుంబ నాశనం

ముగ్గురి మృతి: ఇద్దరికి ప్రమాదస్థితి

మెక్సికోసిటీ, ఆగస్టు 26—మృత్యు కిరణ సన్నిభమైన రేడియేషన్ ప్రసారాలు చేసే ఒక రేడియో కోబాల్టు గుళికను పిల్లలు తెలియక ఇంట్లో తెచ్చిపెట్టిన కారణంగా ఇచట ఒక కుటుంబంలో ఆ కిరణ ప్రసారాల బారినిబడి ఇంతకుముందు ముగ్గురు విషపొందు రోగంతో మరణించారు. మిగిలిన ఇద్దరూ నేడు ఆస్పత్రిలో ప్రమాదస్థితిలో ఉన్నారు.

జోస్ ఎస్పినాల్ అనే అతడు జువాన్‌లిజారెటే అనే మెక్సికన్ ఇంజనీరు ఆఫీసులో పనిచేస్తున్నాడు. జారెటే ఒకరేడియేషన్ కోబాల్టు(60) గుళికను సీసపు పెట్టెలో చుట్టి భద్రంగా ఆ ఆఫీసులో ఇనుపపెట్టెలో ఉంచాడు. కాని ఎవరో అజాగ్రత్తగా దానిని బైటికితీశారు. ఎస్పినాల్ కూడా ఆఫీసులో లేనప్పుడు అతని పిల్లలిద్దరూ తండ్రి ఆఫీసులో ఆడుకొంటూ ఆ గుళికను తీసి సీసపు చుట్ట అవతల పారేసి ఆటవస్తువుగా ఇంటికి తీసుకుని వెళ్లారు.

పిల్లలిద్దరూ వారి తల్లీ అత్యధికంగా రేడియేషన్ పాలయి విషపొందు వ్యాధితో చనిపోయారు. జోస్ ఎస్పినాల్, అతని తల్లికి మాత్రం రేడియేషన్ కొంత తక్కువ మోతాదులో తగిలింది. ఈలోగా పోలీసుల పరిశోధనవల్ల కోబాల్టు గుళికను కనుగొని తీసుకొని వెళ్లారు. వైద్యులు ఎస్పినాల్‌నూ అతని తల్లినీ రక్షించగలమనే ఆశించారు. కాని వారిద్దరూ ప్రస్తుతం ప్రమాదస్థితిలో ఉన్నారు.

పంజాబ్ ప్రభుత్వంతో మిలాఖత్

ఫతేసింగ్ వర్గంపై తారాసింగ్ ఆరోపణ

అమృతసర్, ఆగస్టు 26—అకాలీదళ్‌ను విచ్ఛిన్నం చేసేందుకు సంత్‌ఫతేసింగ్ ఆయన అనుచరులు పంజాబ్ ప్రభుత్వంతో చేతులు కలిపినట్లు అకాలీనాయకుడు మాస్టర్ తారాసింగ్ ఆరోపించారు.

ఈ దఫా జరిగే శిరోమణి గురుద్వారా ప్రబంధక్ సంఘ సమావేశంలో ఫతేసింగ్ వర్గానికి వ్యతిరేకంగా తన వర్గానికి మద్దతు సమకూర్చుకొనే నిమిత్తం తారాసింగ్ నిన్న స్వర్ణదేవాలయ సమీపంలో ఒక గొప్ప బహిరంగసభలో ప్రసంగించారు.

కైరాన్ ప్రభుత్వ ఆదేశాల ప్రకారం నడిచేవారుగా పేర్కొన బడిన వ్యక్తులు ఫతేసింగ్ చుట్టూ చేరి ఉన్నారని ఆయన వారి చేతుల్లో కీలుబొమ్మగా వ్యవహరిస్తున్నారని తారాసింగ్ పేర్కొన్నారు.

తను ఫతేసింగ్‌తో మాట్లాడాలని కోరుతున్నప్పటికీ ఆయన తనతో మాట్లాడేంటుకు ఇష్టంగాలేదని అన్నారు.

రాజకీయాలనుండి విరమించుకోవాలని తను కోరుతున్నట్లు కాని అకాలీదళ్‌లోని చీలికకు అందుకు అటంకంగా ఉన్నట్లు తారాసింగ్ వివరించారు.

పాకిస్తాన్ గూండాలచే పశువుల అపహరణ

ఇద్దరు కాపరులను కూడా ఎత్తుకొనిపోయారట

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

జమ్మూ, ఆగస్టు 26—ఇచటికి సూరు మైళ్ళ దూరాన భారత పాకిస్తాన్ సరిహద్దు నౌకొర్ మండలంలో ఘరీ భవానీ ప్రాంతంలో గత సోమవారం పాకిస్తాన్ బందిపోటులు ఇటు ప్రవేశించి నూరు పశువులను ఎత్తుకొని పోయినట్లు ఇక్కడికి వార్త తెలిసింది. ఇంతేకాక వీరికి అడ్డు తగిలిన ఇద్దరు మనుష్యులను కూడా ఎత్తుకొని పోయినట్లు తెలుస్తోంది.

ఇక్కడికి అందిన వార్తలనుబట్టి సరిహద్దు సమీపంలో నల్గురు పశుల కాపరులు పశువులను మేపుకొంటూంటే, అకస్మాత్తుగా 20 మంది పాకిస్తానీలు పాకిస్తాన్ సైనికుల వత్తాసుతో భారత భూభాగంలో ప్రవేశించి, పశువులను అడ్డు తగిలిన ఇద్దరు పశువుల కాపరులతోసహా తమ భూభాగంలోకి తోలుకొని పోయారట. మిగిలిన ఇద్దరు పశువుల కాపరులకు కూడా బాగా దెబ్బలు తగిలినవట.

శ్రీ మొరార్జీదేశాయ్‌తో పంజాబ్ మంత్రి చర్చ

ఢిల్లీ, ఆగస్టు 26—పంజాబ్ కాంగ్రెస్ అధ్యక్షుడు మంత్రి అయిన శ్రీ దర్బారాసింగ్ నిన్న రాత్రి యిక్కడ ఆర్థిక మంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్‌ని కలుసుకున్నారు.

తను రెండు పదవులను ఉంచుకోవడమా లేక ఒకదానిని వదలిపెట్టడమా అనే ప్రశ్ననుగూర్చి శ్రీ సింగ్ యీ సందర్భంలో చర్చించినట్లు తెలుస్తున్నది.

ఈ విషయమై శ్రీ దేశాయ్‌తో మాట్లాడేందుకు పంజాబ్ ముఖ్యమంత్రి కైరాన్ ఢిల్లీకి వస్తారు.

ఈ వ్యవహారాన్ని గూర్చి ఉభయులతో చర్చించి పరిష్కారం ఏర్పాటుచేసేందుకు కాంగ్రెస్ అధిష్ఠాన వర్గం దేశాయ్‌ని నియమించింది.

మీకు నమ్మకమైన నీలగిరి తైలం కావాలంటే కేమిల్ బ్రాండ్ వాడండి

అది కల్తీలేనిది

Camel (BRAND) EUCALYPTUS OIL I.P.

S.d.Rab

మిల్క్ ఆఫ్ మెగ్నీసియా అంటే ఏమిటి?

అది మెగ్నీసియం హైడ్రాక్సైడ్ యొక్క ఎమల్షన్—పిత్తమును అరికట్టి, విరోచనకారిగా పనిచేసి, సకల విధములగు గ్యాస్ట్రిక్ పరిస్థితులను మాన్పుటకు విరివిగా వాడబడుచున్న పదార్థము.

మిల్క్ ఆఫ్ మెగ్నీసియాకు మెగ్నీసియం హైడ్రాక్సైడ్ మిక్చరు బి. పి., మెగ్నీసియా మాగ్మా యూ. ఎస్. పి., క్రీం ఆఫ్ మెగ్నీసియా బి. పి., మొదలగు పేర్లు గూడా ఉపయోగిస్తారు. దానికి ఏ పేరు పెట్టినా, అసలు పదార్థము ఒక్కటే. ఎల్లరు అంగీకరించే ఫార్మాకోపియాలో విధించిన రతిన సూత్రాలను, ప్రమాణాలను అనుసరించియే ఇది తయారుచేయబడుతుంది. వ్యాపార సరళి కొరకు ఒక పేరు పెట్టి మిల్క్ ఆఫ్ మెగ్నీసియాను అమ్మినప్పటికీ, ఆ వస్తువు నాణ్యత ఎంతమాత్రము తగ్గుట గాని, హెచ్చుటగాని జరుగదు. దానిని తయారుచేయువారిని గుర్తించుటకు మాత్రమే ఆ పేరు పనికొస్తుంది.

కాని, వాడుకదారుని మనస్తత్వము ప్రకారము ఈ వ్యాపార నామము నకు ముఖ్యత ఏర్పడుతుంది. ఏమంటే, ఎల్లరు మంచిదిగా ఎరిగిన పేరు దానిని తయారుచేయువారి నిజాయితీని గూర్చి వాడుకదారునికి వలసిన హామీ నిస్తుంది. అందువలననే లెక్కకు మిక్కుటమగు వాడుకదార్లు ప్రతిరోజు MandH మిల్క్ ఆఫ్ మెగ్నీసియాను కొంటున్నారు. అది యునైటెడ్ స్టేట్స్ ఫార్మాకోపియాలోని సూత్రాల ననుసరించి తయారుచేయబడి, ఉత్పత్తివిధానంలో ప్రతిమెట్టు వద్ద దాని నాణ్యత కొరతపడకుండ పరీక్షింపబడి, స్వచ్ఛతలోను, పనితనములోను సంపూర్ణ దోషరహితముగ నుండుటయేకాక, అన్నిటి కన్న మిన్నగ, తదితర MandH ఫార్మాస్యూటికల్ వస్తువులవలె ఔషధ క్షేత్రంలో పిభై ఏండ్లకు పైగా గడించిన అనుభవము దీని నంటియుండుట తటస్థించినది.

మార్టిన్ అండ్ హరిస్ ప్రైవేట్ లిమిటెడ్, మర్కంటైల్ బిల్డింగ్స్, లాల్ బజారు, కలకత్తా-1

అస్సాం వరదలు

(1 వ పేజీ తరువాయి)

చేరుతున్న వార్తలవల్ల తెలుస్తున్నది.

సహాయ చర్యలు

వరద ప్రాంతాలలో చిక్కుకున్న ప్రజలను రక్షించే పనులు చురుకుగా సాగుతున్నాయి. ఆహార పదార్థాలను ఆయా ప్రదేశాలకు చేరవేస్తున్నారు.

గోల్పారా జిల్లాలో వరదలు మరీ ఎక్కువైనాయి.—ఆ జిల్లాలో సమూరు 60 వేల కుటుంబాలు కష్టనష్టాలకు గురియైనాయి. జూలై నెల వరదల్లో ప్రభుత్వం 23,43000 వేల రూపాయలు ఖర్చు పెట్టింది.

మొత్తం 24 మంది మరణం

ఈ నెల వరదల్లో కామరూప్, లఖింపూర్, శిబసాగర్, దర్రాంగ్ జిల్లాలలో మొత్తం 24 మంది మరణించినట్లు గౌహతికి చేరిన వార్తల వల్ల తెలిసింది.

నౌగాంగ్ జిల్లాలో భాగిరోడ్డువద్ద నూనె గొట్టాలు పూర్తిగా మునిగిపోయాయి.

గౌహతివద్ద బ్రహ్మపుత్ర నీటిమట్టం నిన్న సాయంత్రం 166.55 అడుగులకు తగ్గింది. అంటే ప్రమాద స్థాయికిపైన ఇంకా 6¾ అడుగులు వుంది.

గౌహతిలో విమానాశ్రయం సురక్షితంగా వుంది. నిన్న విమానాలు మామూలుగా రాకపోకలు సాగించాయి. కామరూప్ జిల్లాలో వరదలు తగ్గటం ప్రారంభించాయి.

వరదల పరిశీలనకు ప్రధానిచే అధికారి నియామకం

ముఖ్యమంత్రి శ్రీ చాలిహా విజ్ఞప్తిని పురస్కరించుకొని అస్సాంలో వరదల పరిస్థితిని క్షుణ్ణంగా పరిశీలించే నిమిత్తం ప్రధాని నెహ్రూ కేంద్ర జల, విద్యుచ్ఛక్తి సంఘం ప్రధాన ఇంజనీరు శ్రీ ఆర్. డి. ధీర్‌ను నియమించారు.

ప్రధానినిధి నుంచి రు. 50 వేలు విరాళం

ప్రధాన మంత్రి జాతీయ సహాయ నిధి నుంచి 50 వేల రూపాయలకు ఒక చెక్కు నిన్న శ్రీ చాలిహాకు చేరింది. వరద బాధితుల పట్ల ప్రధాని నెహ్రూ సానుభూతి వ్యక్తం చేశారు.

బీహారులో వరదలు

మాంఘీర్‌వద్ద గంగానది నీటిమట్టం ప్రమాద స్థాయిని దాటినట్లు నిన్న ఇక్కడకు వార్త చేరింది. మాన్సీ రైలుస్టేషన్ సమీపంలో గంగానది ఒడ్డును కోసివేస్తున్నదనీ, ఇది మొత్తం ఈశాన్య రైల్వే, రహదారి మార్గాలన్నింటికీ కూడా ప్రమాదకరంగా పరిణమించవచ్చునని మాంఘీర్ జిల్లా మెజస్ట్రేట్ తెలియజేశారు. నది ఒడ్డును కోసివేయకుండా రాళ్ళ మట్టి అడ్డంగావేసే పని రాత్రింబవళ్ళు నిర్విరామంగా జరుగుతున్నదని వారు చెప్పారు.

ముస్సా, మహమ్మదా గ్రామాలవద్ద దుండా నదికి గండ్లు పడినాయి. ఆ ప్రాంతమంతా వరద నీరు వ్యాపించింది. వెయ్యి ఎకరాల వరిపైరు, మొక్కజొన్న తుడిచిపెట్టుకుపోయాయి. ఈ పంట నష్టం దాదాపు లక్ష రూపాయలు వుంటుంది.

నిర్మలీ రైలు స్టేషన్ సమీపంలో రైలు పట్టాల క్రిందవున్న మట్టి అంతా బాగ్మతి, కమలా నదుల వరదల్లో కొట్టుకుపోయింది. మళ్ళీ మార్గాన్ని కట్టుదిట్టంచేసే పని జరుగుతున్నది. మళ్ళీ వరదలు తిరగబెట్టకుండా నిర్మలీ, ఫ్రొఘర్ దిహోలమధ్య రైళ్ళ రాకపోకలను సెప్టెంబరు 5 వ తేదీనుంచి సాగించవచ్చునని ఒక అధికారి తెలియజేశారు. కోసీనది తీర ప్రాంతాల్లోతప్ప బీహారులోని మిగతా ప్రదేశాలన్నింటిలోనూ వరదలు తగ్గుతున్నట్లు వార్తలవల్ల తెలుస్తున్నది.

భాగల్పూరు జిల్లాలోని బీహపూర్ ప్రాంతంలో గంగానది వరదలవల్ల 2 వేల ఎకరాల మొక్కజొన్నపంట మునిగిపోయింది. ఉత్తర బీహార్‌లో పునమా అనే గ్రామం కోసీ వరదల్లో పూర్తిగా తుడిచిపెట్టుకుపోయింది. ఆ గ్రామంలోని 50 కుటుంబాలు ఎగువ ప్రాంతాలలో ఆశ్రయం పొందారు. వరదల నిరోధానికి కట్టలను పోసే పనులు, గండ్లను పూడ్చే పనులు చురుకుగా సాగుతున్నాయి.

ఉత్తర ప్రదేశ్‌లో వరదల తగ్గుముఖం

లక్నో,ఆగస్టు 26—గోరఖ్‌పూర్‌లో రోహిణి, రాప్తీ నదులు తగ్గుముఖం పట్టినట్లు లక్నో చేరుతున్న వార్తలవల్ల తెలుస్తున్నది. లక్నో నగరం సురక్షితంగానుంది. ఆరు చిన్న చిన్న గట్లకు గండ్లు పడినట్లు వార్తలు చేరాయి. సైనిక నావలుకాక, మరొక 391 పడవలు సహాయ చర్యలకు ఉపయోగపడుతున్నాయి. ఇంతవరకు 15,650 మంది ప్రజలను, 9 వేల పశువులను సురక్షిత ప్రాంతాలకు తరలించారు.

సిక్కింలో వరదలు

గాంగ్‌టోక్, ఆగస్టు 26—తీస్తా నది వరదలవల్ల సిక్కింలోని కొన్ని ప్రాంతాలు, ఇతర ప్రాంతాలతో ఏ విధమైన రాకపోకల సంబంధాలు లేకుండా వుండిపోయాయి. వరద ప్రాంతాలకు ఆహార పదార్థాలను పంపించడానికి వీలుగా సైనిక ఇంజనీర్లు, గట్టి త్రాళ్ళతో వంతెనలు నిర్మిస్తున్నారు. ఉత్తర సిక్కింకు, సిక్కింలోని ఇతర ప్రాంతాలకు మధ్యగల వంతెనలన్నీ వరదల్లో కొట్టుకుపోయాయి.

తూర్పుపాకిస్తాన్ వరదల్లో 8 మంది మృతి

ఢక్కా, ఆగస్టు 26—తూర్పు పాకిస్తాన్‌లో నదులు పొంగటంవల్ల పెక్కు ప్రాంతాలు జలమయమైపోయాయి. వందలాది ప్రజలు నిరాశ్రయులైనారు. ఇంతవరకు ఆరుగురు పిల్లలు, ఇద్దరు పెద్దవారు వరదల్లో కొట్టుకుపోయినట్లు తెలుస్తున్నది. పెక్కు పశువులు కూడా మరణించాయి. అనేక ప్రాంతాలలో రాకపోకలకు **అంతరాయం ఏర్పడింది.**

మహారాష్ట్ర వాదానికి గులాతీ సంఘం తలవొగ్గినదా?

విజయవాడ, ఆగస్టు 26—

కృష్ణా, గోదావరి నదీజలాలపై దర్యాప్తులో గులాతీ సంఘం తనకు నిర్దేశించిన పరిశీలనాంశాలను అతిక్రమించిందనీ, మహారాష్ట్రానికి లాభసాటిగా ఉండే విధంగా దర్యాప్తులో సంబంధం లేని అనేక ఇతర సమస్యలను కూడా ప్రవేశపెట్టిందనీ తెలుస్తున్నది.

1951 ఒప్పందాన్ని ధృవీకరించలేదనే మహారాష్ట్ర వాదనకు గులాతీ సంఘం ఎక్కువ విలువ నిచ్చినట్లు భావిస్తున్నారు.

1951 ఒప్పందం ప్రకారం జరిగిన పంపిణీ క్రింద ప్రస్తుతం కృష్ణా, గోదావరీ నదులలో బోలెడంత నీరు వృధా అవుతున్నదనే వాదాన్ని సమర్థించడానికి కూడా ప్రయత్నం జరిగిందని అంటున్నారు.

మహారాష్ట్ర ప్రభుత్వం ప్రకటిస్తున్న హక్కులకు ఇది ఎంతో పూతం యివ్వడమే కాక, 1951 ఒప్పందంపై చర్చల సందర్భంలో పేర్కొనని ప్రాజెక్టులను కూడా ఇప్పుడు వెలుగులోకి తీసుకువచ్చి, తమకు ఎక్కువ నీరు కేటాయించాలని మహారాష్ట్ర ప్రభుత్వం పట్టు పట్టడానికి కూడా అవకాశం యిచ్చిందని అంటున్నారు.

నివేదిక ప్రాథమిక వివరాలను బట్టి చూచినట్లయితే మహారాష్ట్ర ప్రభుత్వ వాదానికి గులాతీ సంఘం పూర్తిగా తల ఒగ్గిందనే అనుకోవలసి వస్తున్నది. ఉదాహరణకు మహారాష్ట్ర ప్రభుత్వం ప్రస్తుతానికి కృష్ణానది, దాని ఉపనదులలోని జలాల పాక్షిక వినియోగానికి కొన్ని నిర్దిష్టమైన పథకాలను, గోదావరి లోయకు సంబంధించిన పథకాలను మాత్రం పరిశీలిస్తే చాలునని సూచించిన విషయం ఈ సందర్భంలో గమనార్హం.

వెనుకటి బొంబాయి ప్రభుత్వం సమర్పించిన ప్రాజెక్టుల జాబితా సమగ్రమైనది కాదనీ, సాంకేతిక వివరాలు అందుబాటులో లేకపోవడం వల్ల అనేక పథకాలు తొలగించినారనీ, పూర్తి వివరాలు లభించిన తర్వాత ముందు ముందు ఆ పథకాలన్నీ కూడా జాబితాలో చేర్చగలరనీ మహారాష్ట్ర ప్రభుత్వం వెలిబుచ్చిన అభిప్రాయంతో గులాతీ సంఘం ఏకీభవించినట్లు తెలుస్తున్నది.

1951 ఒప్పందంలో అప్పటికి అవసరమైనవున్న కొన్ని ప్రధానమైన ప్రాజెక్టులను దృష్టిలో ఉంచుకొని మాత్రమే కేటాయింపులు జరిగినవనీ, రాష్ట్ర భవిష్యదవసరాలను పరిశీలించడం అనేది జరగలేదన్న అభిప్రాయాన్ని కూడా అంగీకరించినట్లు తెలుస్తున్నది.

1951 ఒప్పందం విషయంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేస్తున్న వాదనలు వేటినీ అంతగా దృష్టిలోకి తీసుకోలేదు. అంతేగాక, ఆంధ్రప్రదేశ్‌లోని ప్రాజెక్టుల క్రింద సాగుకు వచ్చే భూముల అవసరాలను దృష్టిలో ఉంచుకొని ఇతర రాష్ట్రాలకు జలాల మళ్లింపును ఆ ప్రాతిపదికపైనే నిర్ణయించాలన్న వాదనను కూడా వారు లెక్కచేయలేదు.

కృష్ణా, గోదావరి జలాలను పెన్న ద్వారా మళ్లించాలన్న అంశానికి—ఎగువ ప్రాంతాలలోని వారి అవసరాలు తీరిన తరువాత గాని ఈ విషయాన్ని నిర్ణయించరాదని మహారాష్ట్రప్రభుత్వం పట్టుపడుతున్నప్పటికీ—అనవసర ప్రాధాన్యం ఇచ్చినట్టు తోస్తున్నది.

మద్రాసు, ఆంధ్రప్రదేశ్‌ల మధ్య తప్పనిసరిగా ఇది పేచీలకే దారితీయగలదు. ఆంధ్రప్రదేశ్ తన ప్రాజెక్టుల క్రింద సాగయ్యే భూములకు కృష్ణానదీ జలాలను పూర్తిగా వినియోగించుకొనడానికి ఇది విఘాతం కల్గిస్తున్నది కనుక, పెన్నసుంచి నీటిని మళ్లించటానికి సంబంధించిన ఎట్టి పథకమైనా కాగితాలమీద ఉండవలసిందే గాని అది అమలులోకి రావడం కలలోనిమాటే.

1951 ఒప్పందాన్ని తిరగదోడాలన్న వాదనకు గులాతీ సంఘం సుముఖతను ప్రదర్శించినట్లు కూడా అనుమానా లున్నాయి.

నివేదికపై రాష్ట్రప్రభుత్వం తన అభిప్రాయాలను ప్రకటించడానికి ముందు రాష్ట్ర శాసన సభలో దానిపై చర్చ జరగాలని రాజకీయ పక్షాలవారు కోరుతున్నారు.

బొంబాయినగరం కాంగ్రెసు సంఘ విభజన

ఢిల్లీ, ఆగస్టు 26—బొంబాయి నగర కాంగ్రెసు సంఘాన్ని రెండు లేక అంతకంటె ఎక్కువ సంఘాలుగా విభజించే విషయమై పరిశీలించడానికి కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ దామోదరం సంజీవయ్య ముగ్గురు సభ్యులతో ఒక సంఘాన్ని ఏర్పాటు చేశారు. సభ్యులు: కేంద్ర ఆహారమంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్, రక్షణమంత్రి శ్రీ వి. కె. కృష్ణమీనన్, ముఖ్యమంత్రి శ్రీ చవన్.

దక్షిణ వియత్నాంలో చైనా గెరిల్లాల చర్యలు

హాంకాంగ్, ఆగస్టు 24—గత 6 మాసాలుగా దక్షిణ వియత్నాంలో చైనా గెరిల్లా దళాలు 16700 అమెరికన్లను పట్టుకొని, ఇందులో కొందరిని చంపడం, కొందరిని గాయపరచడం, ఖైదుచేయడం జరిగిందని న్యూచైనా వార్తా సంస్థ నిన్న ప్రకటించింది.

ఈ గెరిల్లా దళాలు 11 విమానాలను ధ్వంసం చేసినవనీ, 12 విమానాలకు నష్టం కల్గించినవనీ, 18 సాయుధ శకటాలను 30 వేల తుపాకులను చౌర్యంగా స్వాధీన పరుచుకొన్నట్లు దక్షిణ వియత్నాంలోని లిబరేషన్ వార్తాసంస్థ ప్రకటించింది.

వివాహం

తిరుపతి, ఆగస్టు 24—శ్రీ వెంకటేశ్వర హయ్యర్ సెకండరీ పాఠశాలలో తెలుగు పండితులు శ్రీ కసమలూరు శివరామయ్య తమ కుమార్తె సౌ. నాగభూషణమ్మకు కడప వాస్తవ్యులు శ్రీ జి. గంగన్న శెట్టి కుమారుడు చి. ఆంజనేయులు కున్ను, అతని సహోదరుడు శ్రీ జగన్నాథం కుమార్తె సౌ. శర్వాణమ్మ అను బంగారమ్మకు, కంచి వాస్తవ్యులు శ్రీ యస్. వరదరాజులు నాయుడు కుమారుడు చి. శ్రీనివాసులుకున్ను ఇచ్చి తిరుచానూరులో వివాహములు జరిపిరి.

* * * *

తిరుపతికి చెందిన రైల్వే టికెట్టు పరిశోధకులు శ్రీ పి. వి. శేషయ్యగారు తను సహోదరి సౌ. శాంతకుమారికి పాండిచ్చేరికి చెందిన శ్రీ ఆర్. వెంకట వరదయ్య కుమారుడు చి. వెంకటరత్నంకిని వివాహం తిరుపతిలో జరిపిరి.

నోటిఫికేషన్

ఆదిలాబాద్ జిల్లాలో 1962—63 సం. కు షాపుల సాలీనా ఎక్సైజు వేలములు (సెంది లిక్కర్, విదేశపు లిక్కర్, దేశవాళీ స్పిరిట్ చిల్లర షాపులు) దిగువ తేదీలలో ఆ యా చోట్ల జరుగును.

వరుస నం.	సెంటర్ పేరు.	తాలూకాల షాపులు.	వేలం తేదీలు.
1.	నిర్మల్.	నిర్మల్, బోత్, ఆదిలాబాద్, ఉట్నూరు, ఖానాపూర్, ముథోల్.	1962 ఆగస్టు 25 నుంచి 27 వ తేది
2.	మంచిరియల్.	లక్సెట్‌పేట, చిన్నూరు, ఆసిఫాబాద్, సిర్పూర్.	1962 ఆగస్టు 29, 30 తేదీలు

మిగతా వివరములు ఆదిలాబాద్, ఎక్సైజు సూపరింటెండెంటు ఆఫీసునుంచి పొందవచ్చును.

(సం) అసిస్టెంటు కలెక్టరు, ఆదిలాబాద్.



అచ్చమైన ఫ్యాక్టరీ రిప్లేస్‌మెంట్ ఇంజన్

తనిఖీ చేయబడి, పరీక్షింపబడి, కొత్తఇంజనుగా గ్యారంటీ చేయబడింది. అదే

పెర్కిన్స్ పి6వి ఇంజన్లకు సింప్సన్స్ పర్‌పెచ్యుటీ ప్లాన్

బండితో గాని, యజమానితో గానీ నిమిత్తం లేకుండా పెర్కిన్సు యింజనుకు రిప్లేస్‌మెంటు హక్కులు చేరి వున్నవి. ఎన్నిమైళ్ళ తరువాత యింజన్ రిప్లేస్ చేయాలో ఆపరేటరే నిర్ణయిస్తాడు. రిప్లేస్ జరిగిన తరువాత ఒక్కొక్క పర్‌పెచ్యుటీ రీప్లేస్‌మెంటు యింజను కొత్త యింజనుకువలె గ్యారంటీ కలిగివుంటుంది.

- సింప్సన్స్ / పెర్కిన్స్ రీ కండీషండ్ యింజన్లలో ఎల్లప్పుడూ నూతన అభివృద్ధులు మార్పులు చేయబడి వుంటాయి. అందువల్ల, పర్పెచ్యుటీ మీ యింజనును ఎప్పుడూ కొత్తదిగా ఉంచుతుంది.
- పర్‌పెచ్యుటీ ప్లానుక్రింద సప్లయి చేయబడు రిప్లేస్‌మెంటు ఇంజన్లు కొత్తయింజన్లవలె రీబిల్టు చేయబడి, పరీక్షింపబడుతాయి.
- పర్‌పెచ్యుటీ ప్లానుక్రింద అచ్చమైన ఫ్యాక్టరీ రిప్లేస్‌మెంటు యింజన్లు ఎల్లప్పుడూ సింప్సన్ అండ్ కంపెనీ లిమిటెడ్ నుంచి లభించును.

Perkins HIGH QUALITY DIESELS

Simpson & Co. Ltd

హెడ్డాఫీసు, వర్క్సు: మద్రాసు-2.

బ్రాంచీలు: ఉదకమండలం—బెంగుళూరు—తిరుచురాపల్లి—సికింద్రాబాద్.

S-329



పల్లికి 9 జీవములుండని అంటారు మీ టయర్లకు దానికి సమమైన లేక అంతకు పైగా జీవించునట్లు

టయర్‌సోల్స్ సర్వీసు చేయుచున్నవి



టయర్‌సోల్స్ నందున్న విశేష లోడడ్ పొసిషన్ క్యూర్ (exclusive loaded position cure) ఒక్కొక్క టయరుకును ఎక్కువ ట్రేడ్ జీవములను, బాగుగా త్రోవతో అణచుకొనిపోవు శక్తి (Better Road-holding) మొదలగునవి ఇచ్చుటయే గాక, రోడ్డుమీద పోవునప్పుడు టయర్లు ఉష్ణము చెందకుండా చేయుచున్నది. (Cooler running)

టయర్‌సోల్స్ తిరిగి తిరిగి క్రొత్త టయర్ మైలేజ్ ఇచ్చుచున్నది.

స్టేన్స్ టయర్ & రబ్బర్ ప్రాడక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్

తిరుచ్చి రోడ్డు, కోయంబత్తూరు. సౌత్ ఇండియా

మరియు ఫ్యాక్టరీలు: విజయవాడ, వెల్లూరు, మద్రాసు, మంగళూరు, తిరుచ్చి, కోట్టయం

EP.STR.4

ఆరోగ్యము మరియు ఉత్సాహమునకు హేమో-డ్రాక్షో మాల్ట్!

హేమో-డ్రాక్షో మాల్ట్ జీర్ణశక్తిని హెచ్చించి, ఆకలిని పుట్టించే ఒక టానిక్కు. అది మీ ఆరోగ్యమును బాగుచేసి శారీరకమైన మరియు మానసికమైన అలసటను పోగొట్టును. హేమో-డ్రాక్షో మాల్ట్‌లో శక్తినిచ్చే ఖనిజ లవణములు కలవు. అవి రక్తవర్ధకమైనవి కనుక నరముల పటుత్వమును యిస్తాయి. చాల కాలముగా వాడబడుతున్న హేమో - డ్రాక్షో మాల్ట్ మిమ్మల్ని శక్తిఉత్సాహములతో ఉండేలా ఉంచుటలో సహకరిస్తుంది.

A 62-472. TEL.
అలెంబిక్ ఉత్పత్తి

సహాయభాషగా ఆంగ్లం

ప్రజలు ఆందోళనచేయాలని రఘువీర్ విజ్ఞప్తి

హైదరాబాదు, ఆగస్టు 26—దేశంలో ఆంగ్లభాషను సహాయ భాషగా ప్రాధాన్యాన్ని ఇవ్వాలని కేంద్రం తీర్మానించుకోవటం చాల అన్యాయంగా వున్నదనీ, ఇందుకు ఒక చిత్తు శాసనాన్ని కూడా పార్లమెంటులో ప్రవేశపెట్టనున్నందున ప్రజలందరూ ఆందోళన సాగించాలనీ అఖిల భారతీయ భాషల మహాసభ సమావేశకర్త డాక్టర్ రఘువీర్ ఒక విజ్ఞప్తి చేశారు. రాబోవు సెప్టెంబరు మాసంలో ఆంగ్లభాష బిల్లు లోక్‌సభలో చర్చకు రాగలదనీ, దేశంలో ఆంగ్లభాష చాలమందికి తెలియజేయకుండా వున్నా ఈ ఈ భాషను భారతీయ భాషలన్నింటికీ సహాయ భాషగా చేయటం చాల అన్యాయమని వారన్నారు.

వివిధ రాష్ట్రాలలో ప్రాంతీయ భాషలన్నింటినీ అధికార భాషలుగా చేస్తూ, ఆ భాషలలోనే విద్యా బోధనలు జరిగేలాగు చూడాలని డాక్టర్ రఘువీర్ ఒక విజ్ఞప్తి చేశారు.

ఈ సమావేశానికి పార్లమెంటు మాజీ సభ్యుడు శ్రీ వినాయక్‌రావు అధ్యక్షత వహించారు. దేశం మొత్తంపైన ప్రజలు త్వరపడి హిందీ భాషను అభ్యసిస్తున్నందున ఆంగ్లభాష స్థానే హిందీ భాషను ప్రవేశపెట్టడానికి అనుకూల వాతావరణం హెచ్చుగా వున్నదని వారన్నారు.

ఆంగ్ల భాషను సహాయ భాషగా చేస్తూ శాసనాన్ని రూపొందించటానికి ప్రయత్నించటం తమ కేమాత్రము ఇష్టం లేదనీ, కాంగ్రెసు పార్టీకిగల అధిక సంఖ్యాబలంతో శాసనాలను చేయటానికి పూనుకుంటే తాము దేశం మొత్తంపైన ఆందోళన లేవదీయాలని తీర్మానించామనీ డాక్టర్ రఘువీర్ అన్నారు.

ఆంగ్ల భాష స్థానే హిందీ భాషను ప్రవేశపెట్టాలని 1950 లోనే ప్రజలు, ప్రభుత్వం తీర్మానించారు. ఇంత త్వరగా తమ అభిప్రాయాలను మార్చుకోవటానికి ప్రయత్నించటం ఆశ్చర్యకరంగా వున్నదని వారన్నారు. ప్రస్తుతం హిందీ భాషపట్ల ఒక్క మద్రాసు రాష్ట్రంలో మాత్రమే కొందరు ఛాందసులు వ్యతిరేక ఉద్యమాలను ప్రారంభించారనీ, దాని ఫలితంగా హిందీ భాష అభివృద్ధి కార్యక్రమాలు నిలుపుదల చేయవలసిన అవసరం లేదనీ డాక్టర్ రఘువీర్ తెలియజేశారు.

తాను మద్రాసుకు వెళ్ళి ఈ విషయమై తమిళ పండితులతో చర్చలు జరిపి నచ్చచెప్పవలసిన అవసరం ఇంతవరకూ ఏర్పడలేదని వారన్నారు.



అఖిలభారత నగరి పాలక సంఘాల వ్యవహారాల మహాసభ శనివారంనాడు బెంగుళూరులో జరిగింది. మైసూరు ముఖ్యమంత్రి శ్రీ నిజలింగప్ప ప్రారంభోపన్యాస మిచ్చారు

మన రాష్ట్రంలో భూమిశిస్తు హెచ్చింపు అవసరమా కాదా?

రచన
శ్రీ సి. వి. హెచ్. రావు

ఆంధ్రప్రదేశ్ శాసనసభలో బడ్జెట్ సమావేశంలో ప్రవేశపెట్టబడి ఆమోదింపబడ్డ భూమిశిస్తు హెచ్చింపు బిల్లు తీవ్ర వ్యతిరేక ఆందోళనకు దారితీసింది. కాంగ్రెస్ ప్రతిపక్షములు సెలెక్టు కమిటీలోను, శాసనసభలోను ఆ బిల్లును ప్రతి స్టేజియందు ప్రతిఘటించుటయేకాక శాసనసభ చివరి సమావేశములో బిల్లు ఆమోదింపబడక పూర్వము సభనుండి నిష్క్రమించుటకూడ జరిగినది.

మన రాష్ట్రమందేకాక ఇతర రాష్ట్రములలోను, ఇతర దేశములలో గూడ ఏదైనా క్రొత్త పన్ను విధించుటకాని లేక ఉన్న పన్నుల పరిమాణము పెంచుటకాని జరిగినప్పుడు ప్రజాబాహుళ్యము లేక ఆ పన్ను భారమును వహించవలసినవారు దానికి వ్యతిరేకత ప్రకటించుట సహజము. ఎవ్వరూ కూడ ఉన్నదానికన్నా హెచ్చు పన్నుల భారము మోయుట కంగీకరించరు. ఇదీకాక మన దేశంలో పన్నుల భారం ప్రతి సంవత్సరం హెచ్చుచున్న దను అభిప్రాయం ప్రజాసామాన్యములో పెరుగుచున్న దనుమాటకూడ నిజము. ప్రత్యక్ష పన్నులు, పరోక్షపు పన్నులు పెరుగుచున్నవి. ఇంత వరకు భూమిపై పన్నులను హెచ్చించుటకు ప్రయత్నములు జరుగలేదు. ఇప్పుడు ఆ పన్నును మన రాష్ట్ర మందేకాక ఇతర రాష్ట్రములలో కూడా హెచ్చించుటకు ప్రభుత్వములు పూనుకొనడంలో దానిని పురస్కరించుకొని గ్రామములలోను, వ్యవసాయదారులలోను ప్రభుత్వ వ్యతిరేక ఆందోళన జరుపుటకు ప్రతిపక్షములకు మంచి అవకాశము చిక్కినది.

ప్రజాస్వామిక రాజ్యాంగములో దేశములోని ఏ పక్షముకాని, పక్షములుకాని వారి వారి పాలసీ ననుసరించి అభిప్రాయములను ప్రకటించుటకు కాని, వాటికి దోహదముగ ఆందోళన జరుపుటకు కాని హక్కు కలిగియున్నది. ఆందోళన తీవ్రతరరూపమును దాల్చి, శాంతిని భంగముచేసే పరిస్థితులు ఏర్పడనంతవరకు ఆందోళన సాగించుట కెట్టి అభ్యంతరముండకూడదు. హైదరాబాదునందు ప్రతిపక్షములు ఏర్పాటుచేసిన నిరసన వూరేగింపులు ఎట్టి శాంతి భంగకరమైన కార్యరూపము దాల్చక శాంతియుతముగ జరిగిపోవుట ముదావహము.

శాసనసభ సమావేశము అంతమై, భూమిశిస్తు హెచ్చింపు బిల్లు ఆమోదింపబడినది కాబట్టి దానికి సంబంధించిన కొన్ని ముఖ్య ప్రశ్నలకు జవాబులు చెప్పుకొనుటకు అవకాశము ఏర్పడింది. ఈ ప్రశ్నలేవనగా: భూమిశిస్తు హెచ్చింపును గురించి ప్రతిపక్షములు చేయుచున్న ఆందోళనకు అవసరమున్నదా? అది సమంజసమైనదా? అసలు భూమి శిస్తును హెచ్చించుటకు అవకాశము, అవసరము ఉన్నదా? ఎప్పుడు ఎంతవరకు హెచ్చించుట సమంజసము—అను ప్రశ్న వచ్చును. ఈ విషయములను ఉద్రేకరహితముగాను, ప్రశాంతముగాను ఆలోచించుటకు ప్రతిపక్షములు ఆందోళన జరుపుచున్నప్పుడు, శాసనసభలోకాక బయట దానికి వ్యతిరేక ప్రదర్శనములు జరుపుచున్నప్పుడు సరియైన వాతావరణము లేకుండ పోయె ననుటకు సందేహములేదు. కాని ఇట్టి ప్రాముఖ్యమైన బిల్లును ఏదో ఒక రాజకీయపక్ష దృక్పథమునుండి కాక ప్రజాహిత దృక్పథమునుండి పరిశీలించుటవలన లాభముండును.

ఒకటి రెండు ప్రధాన విషయములను గురించి అన్ని రాజకీయ పక్షములును, మొత్తముమీద ప్రజాబాహుళ్యమంతా అంగీకరించెదరని అనుకొనవచ్చును. మనదేశం ఆర్థికంగాను, సాంఘికంగాను, ఇతరత్రా కూడ వీలైనంత త్వరలో ముందుకు సాగిపోవలయును అనునది వీటిలో మొదటిది.

ఇట్లు సాగిపోవుటకు ప్రధానముగ వీలైనన్ని దేశాభివృద్ధి, ప్రజాహితం, ముఖ్యంగా గ్రామ ప్రాంతముల సర్వతోముఖ అభివృద్ధి, వీటికి అవసరమైన కార్యక్రమములు నిర్వహింపబడవలెననునది రెండవది.

ఇట్టి కార్యక్రమములలో వ్యవసాయాభివృద్ధి (అనగా భూమినుండి హెచ్చు ఫలసాయము సంపాదించుట, దానివలన రైతుల ఆర్థిక సంపదను పెంపొందించుట) అట్టి అభివృద్ధికి కావలసిన కార్యకలాపములు, హెచ్చు భూమిని సేద్యము క్రిందకు తీసుకొనివచ్చుట, ఎక్కువ ఫలసాయము వచ్చుటకు అనువగు క్రొత్త వ్యవసాయ పద్ధతులు, క్రొత్తరకపు వ్యవసాయపు పనిముట్లు, ఎరువులు మొదలైనవి రైతులకు త్వరితగతిని అందచేయుట—వీటికి ప్రప్రథమ స్థానము ఈయబడుచున్నది. దేశములో ఇంకను వేళ్ళు పారుకొనియున్న ఆహారకొరతను తీర్చుటయే కాక, విదేశ మారకము సంపాదించుటకు, దేశమందలి పరిశ్రమలకు ముడి పదార్థములను సరఫరా చేయుటకు మానెంజలు, ప్రత్తి, పొగాకు మొదలైన పంటలను హెచ్చుగా పండించుట మన వ్యవసాయాభివృద్ధి కార్యక్రమముల ప్రధాన లక్ష్యములు.

ఇప్పటికి 12 సంవత్సరములనుండి సంక్షేమాభివృద్ధి కార్యక్రమము క్రింద ఆచరణలో ఉన్న క్రొత్త వ్యవసాయ పద్ధతులను (జపాన్ పద్ధతి మొదలైనవి) ప్రవేశపెట్టుట ద్వారా, భూమిసారమును హెచ్చుచేయుటకు ఏర్పడ్డ స్కీముల ద్వారా, మేలురకపు విత్తులు, పరికరములు, ఎరువులు సరఫరా చేయుటద్వారా, చిన్న నీటి వనరులను బాగుచేసి క్రొత్త చిన్నరకపు నీటి వనరులను ఏర్పాటు చేయుటద్వారా వీలైనంత వరకు ఎలెక్ట్రిసిటీచే నడుపబడే పంపులు మొదలైనవి సప్లయి చేయుటద్వారా వ్యవసాయాభివృద్ధికి డబ్బు ఖర్చు పెట్టబడుచున్నది. ప్రత్యేక వ్యవసాయాభివృద్ధి కార్యక్రమములపై ఆంధ్రప్రదేశ్‌లో మొదటి రెండు ప్రణాళికలలోను 48½ కోట్ల రూపాయలు పెట్టుబడి జరిగినది. మూడవ ప్రణాళికలో వీటికై 73 కోట్ల రూపాయలు పెట్టుబడి పెట్టుటకు నిశ్చయింపబడినది. ఈ ఖర్చు ఫలితముగ 1950—51 లో 4.01 మిలియన్ టన్నులు తిండి ధాన్యములు ఉత్పత్తి ఉండగా 1956 నాటికి ఆ ఉత్పత్తి 5.42 మిలియన్ టన్నులవరకు పెరిగినది. నూనె గింజల ఉత్పత్తి 1.11 మిలియన్ టన్నులనుంచి 1.20 మిలియన్ టన్నులవరకు పెరిగినది. రాష్ట్రం మొత్తంమీద సేద్యముక్రింద ఉన్నభూమి 1950—51 లో 250—లక్షల ఎకరములనుండి 1955—56 లో 294 లక్షల ఎకరములవరకు పెరిగినది.

వ్యవసాయదారులకు పెట్టుబడికై కావలసిన డబ్బు సమకూర్చే సహకార సంఘములు క్రమేపీ పెరుగుచున్నవి. వాటి సంఖ్య పెరుగుదలతో అవి ఇచ్చే సౌకర్యములను పొందే వ్యవసాయదారుల సంఖ్య కూడా క్రమేపీ పెరుగుచున్నది. దానితో బాటు సౌకర్యములు కూడ పెరుగుచున్నవి. బహుళార్థ సహకార సంఘములద్వారా క్రమేపీ రైతులకు అవసరమైన ప్రతి వస్తువు కూడ సప్లయి చేయుటకు ప్రయత్నములు చేయబడుచున్నవి. సహకార పద్ధతిలో పండిన పంటను లాభముగా అమ్ముకొనుటకు, అమ్ముకొనేంతవరకు సురక్షితముగా దాచుకొనుటకు అనుకవు సహకార సంఘములు ఏర్పాటు చేయబడుచున్నవి.

ఇదికాక ప్రతి గ్రామములోను స్కూళ్ళు నీటి వసతులు, వైద్య సౌకర్యములు సంక్షేమ కార్యక్రమములు ఏర్పాటు చేయుటతో రైతాంగమునకు ఇదివరకు లోపించినట్టి, వారి సుఖజీవనమునకు అవసరమైనట్టి అవకాశములు కల్పించబడుచున్నవి. ఆంధ్రప్రదేశ్‌లో సప్రథమముగా ఏర్పాటుకాబడ్డ పంచాయతీ రాజ్య సంస్థలైన గ్రామ పంచాయతీలు, పంచాయతీ సమితులు—వీటి ఉపయోగము, వాటివల్ల ప్రయోజనము ఏమైనా ఉన్నట్లయిన అది వ్యవసాయ పరిశ్రమాభివృద్ధికి వ్యవసాయమువల్ల రైతులకు హెచ్చు లాభము కలుగునట్లు చేయుటకు కావలసిన అన్ని ఏర్పాట్లు ఆ సంస్థలు చేయుటలోనే ఉన్నవి.

ఇన్ని కార్యక్రమములు, ఇంత ధనము, ప్రయత్నపూర్వకమైన ప్రయాసలతో రాష్ట్ర మొత్తంమీద పది సంవత్సరములకు పైగా జరుగుచుండగా, వాటివల్ల అంతకుముందు కంటె రైతుల ఆర్థిక ప్రమాణము పెరుగలేదని కాని, రైతాంగమునకు ఏ విధమైన లాభము చేకూరలేదని కాని వాదించుట సమంజసముగా యుండునది ప్రశ్న. భూమియొక్క ఫలసాయము, రైతాంగముయొక్క ఆర్థిక ప్రమాణం, భూమిమీద వచ్చే ఆదాయం పెరిగినవనుటలో ఎంతమాత్రం సందేహములేదు. అట్లు పెరుగకపోయిన ఇంతవరకు వ్యవసాయాభివృద్ధికి, నీటి పారుదల స్కీములపైన సంక్షేమాభివృద్ధి కార్యక్రమములపైన చేయబడిన కోట్లకొలది రూపాయల ఖర్చు వ్యర్థమగుటయే కాక, ఆ కార్యక్రమములన్నీ కూడ నిష్ఫలమైనవని చెప్పవలసియుండును.

కాని అట్లు చెప్పుట, వాదించుట సత్యమునకు వ్యతిరేకముగా నుండును. మాత్రం జ్ఞాపకముంచుకొనవలసి యున్నది. ఒక్క విషయం మాత్రం ఈ సందర్భంలో అంగీకరించవలసి యున్నది. ఉదాహరణకు, సహకార సంఘముల ద్వారా సరఫరా చేయబడుచున్న పెట్టుబడి ఋణములు సాధారణంగా గ్రామములలోని పెద్ద రైతులు, ఎలుకుబడికల భూకామందులకే లాభకరంగా ఉండే ఉండవచ్చును. చిన్న రైతులు, కౌలుదార్లు మొదలగువారికి వీటివల్ల అవసరమైనంత లాభము, సహాయము లభించకపోవచ్చును. అదీకాక గ్రామములలో అధిక సంఖ్యాకులుగా ఉన్న భూమిలేని వ్యవసాయ కూలీలు కౌలుదార్లు, ఇతర వెనుకబడిన సంఘములకు చెందినవారు సహకార సంఘములవల్ల కాని, ఇతర గ్రామాభివృద్ధి కార్యక్రమాలవల్ల కాని వారిఆర్థిక పరిస్థితిని, పరిమాణమును హెచ్చు చేసుకొనుటకు ఇంతవరకు ఎక్కువ అవకాశములు కలిగిలేవని కూడా అంగీకరించవచ్చును. ఇతరత్రా కూడ వివిధ అభివృద్ధి కార్యక్రమములవల్ల అన్ని గ్రామములు, అందరు రైతులు సమానమైన గాని, పూర్తియైన గాని లాభము పొందుచున్నా రనుటకు కూడ అవకాశములేదు. పంచాయతీలు, పంచాయతీ సమితులు ప్రజా సంస్థలైనప్పటికీ అన్ని సమితులలోను, అంతమంది సభ్యులు ప్రజాహితమే ప్రాధాన్యముగ చూచుకొనుచు వ్యవహరించుచున్నారనుటకు సాహసమేయగును.

ఈ లోపములను ఒప్పుకొనుట అవసరము ఎందువల్ల ఈ లోపము లేర్పడినవో విచారించుట, వాటిని తొలగించుటకు తగు చర్యలు తీసుకొనుట ప్రభుత్వ బాధ్యత అయియున్నది. కాగా వ్యవసాయాభివృద్ధికీ, రైతుల సంక్షేమమునకు దోహదము లిచ్చే కార్యక్రమములను ఇది వరకుకంటె ఎక్కువ చురుకుగా, ఎక్కువ పటిష్టతతో నిర్వహించుటకు, భూసారమును పెంపొందించుటకు, రైతుల ఆదాయము, ఆర్థికస్థితి పెంచుటకు వివిధ కార్యక్రమములలోని లోపములను సరిదిద్ది, హెచ్చు స్థాయిలో కార్యక్రమములను ఆచరణయందుంచుటకు వ్యవసాయ కూలీలకు సంవత్సరము పొడుగున పని కల్పించుటకు పథకము లేర్పాటు చేయబడుచున్నవి. వాటిపై హెచ్చుగా ఖర్చు చేయవలసిన అవసరమున్నది. అట్టి ఖర్చుకే ప్రభుత్వాదాయము పెరిగించుటకు మార్గముల నన్వేషించుట అవసరమైనది.

భూమిశిస్తు పెరుగుదలకు వ్యతిరేకులుగా నున్నవారు కూడ ఈ పది, పన్నెండు సంవత్సరములలో మనరాష్ట్రములో భూమి ఫలసాయము పెరుగలేదని కాని, భూముల ధరలు పెరుగలేదని కాని ఇంతవరకు చెప్పుటలేదు. ఫలసాయము పెరిగినప్పుడు, భూముల ధరలు పెరిగినప్పుడు, ఫలసాయముయొక్క ధరలు దాని ఫలితముగా రైతుల ఆర్థిక స్థితి పెరుగలే దను వాదన ఎట్లు సమంజసమగును. నీటితోబాటు ఇతర వస్తువుల ధరలు, వ్యవసాయపు—ఖర్చులుకూడా పెరిగిన మాట వాస్తవమే. ఇతర వస్తువుల ధరల పెరుగుదల వల్ల ఫలసాయము పెరుగుదల నుండి రైతులకు వచ్చే ఆదాయం కొంతవరకు తగ్గిపడుట విజమే అయినప్పటికీ, ఈ తగ్గుదల ఏశాతములోనున్నది స్పష్టముగ చెప్పుటకు ఆధారములేవీ లేవు. మొత్తం దేశమంతటా జాతీయ ఆదాయం 31 శాతముం పెరుగగా, ధరవరలు మొత్తంమీద 19 శాతములు పెరిగినట్లు ఈ మధ్య ప్రచురించబడిన మహల నోబిస్ కమిటీవారి తాత్కాలిక రిపోర్టులో చెప్పబడి యున్నది. వ్యవసాయదారుల విషయంలో ఈ మేరకు కాక ఇంకా ఎక్కువగా ధరలు పెరిగినవని కాని, లాభములు తగ్గినవనికాని చెప్పుటకు వీలులేదు.

కాగా వ్యవసాయ కూలీల ఆదాయం ఈ మధ్య 11.8 శాతము తగ్గినదని అంచనా వేయబడినది. ఈ అంచనా సంవత్సరం మొత్తంమీద వారి ఆదాయంలో తగ్గుదలగా భావించవలసి ఉన్నది. వ్యవసాయ పనుల రోజులలో రాష్ట్రంలో కొన్ని ప్రాంతాలలో, ముఖ్యంగా డెల్టా ప్రాంతాలలో, కూలీల ఖర్చు మామూలు కంటె హెచ్చుగా ఉండినను, ఆ ప్రాంతాలలో పంటపట్ల వచ్చే ఆదాయము వరకు అనగా పంటల అమ్మకమువలన వచ్చే ఆదాయమే మేరకు, పన్నులు కూడ కలుపుకొనినా, ఖర్చులు పెరిగినవని అంగీకరించుట కష్టమే.

ఇతర వెనుకబడిన ప్రాంతాలలో (అనగా రాయలసీమలోను, తెలంగాణాలో కొన్ని ప్రాంతములలోను) వ్యవసాయదారుల పరిస్థితి హీనంగా నున్నదనుటకు సందేహములేదు. వారి ఆర్థిక స్థితిని పెంపొందించుటకు, భూమి సాగు నుండి వారికి వచ్చే ఆదాయం పెంచుటకు, దానికి అవసరమైన సౌకర్యములు ఏర్పాటుచేయుటకు ప్రత్యేక అవసరమైన పథకములు, కార్యక్రమములు జరిపించుట అవసరం. ఈ పథకములు అత్యంత త్వరలో ఆచరణలోనికి వచ్చుటకు ప్రభుత్వం కృషిచేయవలసి ఉన్నది.

దేశాభివృద్ధికి, వ్యవసాయాభివృద్ధికి, మొత్తంమీద సంఘ సంక్షేమాభివృద్ధికి, వేయబడిన పథకములను నిర్వహించుటకు డబ్బు కావలసి యున్నదనునది నిర్వివాదాంశం. ఇది అన్ని రాజకీయ పక్షములు కూడా అంగీకరించుటయేగాక, కొంత వరకు స్వతంత్ర పక్షం మినహా, ఇతర పక్షములన్నియు ఆ నిర్వహణకు అవసరమైన కార్యక్రమములకు కూడ ఆమోదించి రనునది కూడ నిర్వివాదాంశమే. ఈ బాధ్యతను, దాని ననుసరించి యున్న భారమును మోయుటకు దేశమందలి అన్ని శాఖలకు తరగతులకు చెందినవారు పట్టణ వాస్తవ్యులు, పల్లె వాస్తవ్యులు, పరిశ్రమలతో సంబంధమున్న వారు, వ్యవసాయదారులు—అందరు వీలైనంత సమానముగా పంచుకొనవలసి యున్నది. 30 సంవత్సరములనుండి మనరాష్ట్రంలో భూమిశిస్తు రేట్లలో ఏవిధమైన మార్పు రాలేదను విషయము కూడ అందరు అంగీకరించినదే. ఈలోగా ఇతర తరగతులకు, శాఖలకు చెందిన వారిపై పన్నుల భారము క్రమేపీ పెరుగుచూ వచ్చుచున్నది. ఇంకా పెరుగుటకు సూచనలు కన్పించుచున్నవి. ఇంక పల్లె ప్రజలు, ముఖ్యముగా రైతులు కూడా, పరోక్షపు పన్నుల భారమును పెంచుకొనుచున్నా, ప్రత్యక్ష పన్నుల హెచ్చుదలలో ఎక్కువ పాలు పంచుకొనలేదనియే చెప్పవలసి యున్నది. ఇప్పుడు భూమిశిస్తు హెచ్చింపువల్ల కొంత క్రొత్త భారము, హెచ్చు భారమువారు మోయవలసి వచ్చిన దానికి వా రంగీకరింతురని ఆశించవచ్చును. ముఖ్యంగా వారి ఆదాయం పెరుగుటకు ఏర్పాటుచేయబడి నిర్వహింపబడుచున్న వివిధ కార్యక్రమముల దృష్ట్యా, వాటివలన వారు ముందు ముందు పొందగల లాభముల దృష్ట్యా, మన రైతాంగం ఈ పన్ను హెచ్చుదలను సమీక్షిస్తారని అనుకోవచ్చు.

కాన భూమిశిస్తు హెచ్చింపును ఏదో ఒక్క రాజకీయపు ఎత్తుగా గాని, లేక రైతులను బాధ పెట్టుటకు చేసిన ఎత్తుగాని, లేక వారిపై మోయలేని బరువును మోపుటకు చేసిన ఎత్తుగా కాని ప్రజా బాహుళ్యంలో ప్రచారమును చేయుట దేశాభివృద్ధికి వ్యతిరేకంగా ఉండే ప్రచారం చేయుటమే అవుతుంది. ఇట్టి విషయములను ప్రశాంతమైన దృష్టితో ఆలోచించుట అవసరం.

చివర కింకొక విషయం కూడా జ్ఞాపకం చెప్పుట అవసరం. రైతులపై భరించరాని పన్ను విధించి వారిని క్రుంగదీయుటకే శిస్తు హెచ్చింపుబిల్లు నిర్మాణము చేయబడినదనిను, దానితో బాటు కౌలుదార్లకు రక్షణ ఏర్పరచుటకై, చిన్న రైతుల హక్కులను కాపాడుటకై చేయబడుచున్న చట్టమును ఏ విధంగా వర్ణించవలెనో తెలుసుకొనవలసి ఉన్నది. శాసన సభలో ప్రవేశపెట్టబడిన కౌలుదార్ల రక్షణ చట్టం వారు కౌలుకు పుచ్చుకొని సేద్యం చేయుచున్న భూములనుండి కౌలుదార్లను తొలగించుటకు వీలులేకుండా రక్షణ నిచ్చుటకు, అట్టి రక్షణ పొందుటవలన కౌలుదార్లు వారు సాగుచేయుచున్న భూములలో ఫలసాయమును అభివృద్ధి చేయుటకు సంపూర్ణమైన కృషి చేసెదరనే ఉద్దేశ్యముతోను ప్రవేశపెట్టబడినది. ఒకప్రక్క వ్యవసాయాభివృద్ధికి వ్యవసాయ పరిశ్రమలతో ముఖ్యపాత్రలగు కౌలుదార్ల క్షేమమునకు కీలకమైన సంస్కరణను ప్రవేశపెట్టుచూ వేరొక పక్కనుండి రైతాంగమును క్రుంగదీయు ఉద్దేశ్యముతో మరొక చట్టమును ఏర్పాటు చేయుటయను పరస్పరవిరుద్ధ కార్యక్రమమును ఎంత తెలివి తక్కువ ప్రభుత్వమైనా తలపెట్టున్నా? ఇది చివరి ప్రశ్న!!

అఖిలభారత భీమా ఉద్యోగుల కోర్కెల దినం

వివిధ నగరాలలో ఊరేగింపులు నిరసన ప్రదర్శనలు సభలు

ఢిల్లీ, ఆగస్టు 26—"వేతనాలలో సమంజసమైన ప్రమాణాలను నిర్ణయించడం పట్ల, ఉద్యోగ పరిస్థితులను మెరుగుచేయడం పట్ల అధికారులు చూపుతున్న నిర్లక్ష్య వైఖరి"కి నిరసనగా రాజధానిలోని భీమా ఉద్యోగులు నిన్న "అఖిల భారత కోర్కెల దినం" జరిపారు.

ఉత్తర మండల భీమా ఉద్యోగుల సంఘం ఢిల్లీ విభాగం సభ్యులు నినాదాలు చేస్తూ నగర ముఖ్యవీధులలో వూరేగింపులు జరిపారు. తర్వాత బహిరంగ సభ జరిగింది. సభలో కోర్కెల పత్రాన్ని ఆమోదించారు.

వివాద పరిష్కారానికై ఉద్యోగులకు, జీవిత భీమా సంస్థకు మధ్య జరిగిన సంప్రతింపులు విఫలమైనాయని సభలో ప్రసంగిస్తూ శ్రీ ఎం. ఎం. పాఠక్ తెలియజేశారు.

ఉద్యోగుల కోర్కెలు సమంజసమైనవిగా అంగీకరించి, తిరిగి సంప్రతింపులు ప్రారంభించవలసిందిగా జీవిత భీమా సంస్థ అధికారులకు విజ్ఞప్తి చేస్తూ ఒక తీర్మానంచేశారు.

నాగపూర్‌లో ప్రదర్శనలు

జీవిత భీమా ఉద్యోగులు, బ్యాంకు ఉద్యోగులు సుమారు వెయ్యి మంది నిన్న నాగపూర్‌లో నిరసన ప్రదర్శనలు, వూరేగింపులు జరిపారు. అఖిల భారత జీవిత భీమా ఉద్యోగుల సంఘాలు నియమించిన సంయుక్తమండలి ఆదేశాన్ని పురస్కరించుకుని ఈ వూరేగింపులు జరిగాయి.

ఇటీవల జరిగిన బ్యాంకు తగాదాలా తీర్పుపట్ల నిరసనగా జీవితభీమా ఉద్యోగులతోపాటు ప్రదర్శనలు జరపవలసిందిగా విదర్భ బ్యాంకు ఉద్యోగుల సమాఖ్య బ్యాంకు ఉద్యోగులకు ఆదేశమిచ్చింది. వూరేగింపు తర్వాత బహిరంగ సభ జరిగింది.

వివిధ నగరాలలో అఖిల భారత కోర్కెల దినం

చండీఘర్, అంబాలా, జలంధర్, అమృతసర్, సిమ్లా, అలహాబాద్ నగరాలలో భీమా ఉద్యోగుల "అఖిల భారత కోర్కెల దినం" జరిపినట్లు ఇక్కడకు వార్తలు చేరాయి. ఈ నగరాలలో వూరేగింపులు, నిరసన ప్రదర్శనలు, బహిరంగ సభలు జరిగాయి.

హైదరాబాద్‌లో

హైదరాబాద్‌లో నిన్న జీవిత భీమా సంస్థ ఉద్యోగులు "కోర్కెల దినం" జరిపారు. ఉద్యోగుల వేతనాల విషయమై వచ్చిన వివాదాన్ని సంప్రతింపులు ప్రారంభించవలసిందిగా అధికారులకు విజ్ఞప్తి చేస్తూ ఒక తీర్మానాన్ని ఆమోదించారు. వేతన ప్రమాణాలను సవరించాలనీ, ఉద్యోగ పరిస్థితులను అభివృద్ధిచేయాలనీ ఉద్యోగులు కోరుతున్నారు.

అలెప్పీలో

అలెప్పీ, కయామూలం, చెంగనూరులలోని భీమా సంస్థల ఉద్యోగులు నిన్న 'కోర్కెల దినం' జరిపారు. తమ తమ కార్యాలయాల ఎదుట నిరసన ప్రదర్శనలు జరిపారు.

1962-63లో భారత కాఫీ ఎగుమతి కోటా

3,60,000 బస్తాలు

సమితి) న్యూయార్క్), ఆగస్టు 26—1962—'63 సంవత్సరంలో భారతదేశం 3,60,000 బస్తాల కాఫీగింజలను ఎగుమతి చేస్తుంది. 57 దేశాల మహాసభ కార్యనిర్వాహక మండలి ఈ ఎగుమతి కోటాను ఆమోదించింది.

సమితి అంచనా ప్రకారం ప్రపంచం మొత్తంమీద కాఫీపంట ఉత్పత్తి 6,70, 00,0000 బస్తాలు. ఎగుమతుల మొత్తం 5,22,00000 బస్తాలు.

Kleertone
క్లియర్ టోన్ వాటర్ హీటర్ వలన సాధ్యమయే సౌకర్యములకు



కుటుంబములోని వారందరూ ఎంతో సంతోషిస్తారు



మీకు ఎప్పుడు కావాలంటే అప్పుడు కావాలన్నంత వేడిగా వేడి నీళ్లను యిచ్చుటకు 'క్లియర్‌టోన్' వాటర్ హీటరుకు సాటిలేదు! దానిని పెట్టించుకొనుటకయే ఖర్చుదు ఎంతో తక్కువే కాకుండా దానికి అయే ఎలెక్ట్రిక్ చార్జీలుకూడ చాల తక్కువ!
'క్లియర్‌టోన్' వాటరు హీటరు ప్రతి కుటుంబమునకు ఉండవలసిన ఒక ముఖ్యమైన హంగు. మీరూ దానిని నేడే అమర్చుకోండి...కుటుంబములోని వారందరూ దానిని ఒక వరముగా చూసుకొంటారు!
పూర్తి వివరములకు మీ దగ్గరలోనున్న క్లియర్‌టోన్ శేర నేషనల్-ఎకో రేడియో డీలరును త్వరలోనే సంప్రదించండి
GRA జెనరల్ రేడియో & అప్లయన్సెస్ లి.
బొంబాయి • కలకత్తా • పాట్నా
మద్రాసు • బెంగుళూరు • ఢిల్లీ
సికిందరాబాదు
JWT. GRA. 61

డెట్టాల్

గాయాలను క్రిములనుండి రక్షించును

ఏదైనా గంటుగాని గాయముగాని తగిలితే, వెంటనే దానికి "డెట్టాల్" రాయండి. గాలిలోను, నీటిలోను, పట్టుకొనే వస్తువులలోను కంటికగపడని క్రిములుండి, గాయాలద్వారా శరీరము లోపల ప్రవేశించి తక్కినచోట్లను విషపూరితము చేయును. కాబట్టి అశ్రద్ధ చేయవద్దు—ప్రపంచమంతటా నమ్మదగిన క్రిమిసంహారిణి విష ప్రసారమునుండి మిమ్ములను కాపాడుతుంది. "డెట్టాల్" క్రిములను చంపుతుంది, మనలను రక్షిస్తుంది.
WTAEL 3499R
అట్లాంటిస్ (ఈస్టు) లిమిటెడ్ (ఇంగ్లండులో స్థాపించబడినది)



సంగ్రహ ప్రకటనలు

ప్రకటన

1956 సం రపు కంపెనీ ఆక్టు, సెక్షన్ 485,315 ననుసరించి ది అవుకు దయార్బ్యాగ్ స్టోర్సు (ప్రయివేటు) లిమిటెడ్ కంపెనీ, నష్టముతో నుండుటచే 16—4—1962 నుండి మూసివేయబడింది ఈ కంపెనీకి రావలసిన బాకీలు కాని, ఈ కంపెనీ చెల్లించవలసిన బాకీలు కాని లేవు ఇకనుండి జరుపబోవు కార్యక్రమము పూర్తిచేయుటకు తీర్మానం నంబరు 18-2, 23—6—62ననుసరించి లిక్విడేటర్లుగా శ్రీ జి క్రిష్ణయ్యగారిని, శ్రీ టి వి రామయ్య గారిని నియమించడమయినది

జి క్రిష్ణయ్య,
మేనేజింగ్ డైరెక్టరు,
ది అవుకు దయార్బ్యాగ్ స్టోర్సు (ప్రయివేటు) లిమిటెడ్ కంపెనీ

కావలెను

ఆనిమల్ మీల్, ఎముకలపొడి, చేపపొట్టు, జిప్సం, గిట్టలపొడి, కొమ్ములపొడి, చర్మం, ఫోట్లు, ముక్కున్నం వగైరాలు అమ్మదలచినా, కొనదలచినా మమ్ము సంప్రదించండి

A M & G Dastagiri Bank House, Konavaikalpalayam Podanur, P O (Via) Coimbatore

టెండర్లు

చాగల్లు పంచాయతి

పశ్చిమ గోదావరిజిల్లా చాగల్లు పంచాయతీలో ఈ దిగువ పనులు చేయుటకు సీలువేసిన టెండర్లు ది 31—8—62 వ తేదీ సాయంత్రము 4 గం వరకూ తీసుకొనబడును ఎదరు టెండర్లు ఆ దినముననే 4—30 గం. కు తెరువబడును మిగతా వివరములు ఆఫీసు పని చేయుకాలమందు తెలుసుకొనవచ్చును

1. హరిజనపేట ఆర్. ఎస్. నెం. 667 లో రేడియోరూము కట్టుట
   ఎస్టిమేటు మొత్తము రూ 3000—00
   చెల్లించవలసిన డిపాజిట్టు రూ 150—00
2. డైలీ మార్కెట్టు షెడ్డు నిర్మించుట
   ఎస్టిమేటు మొత్తము రూ 4200—00
   చెల్లించవలసిన డిపాజిట్టు రూ 210—00

(సం.) కొరారు మునేశ్వరరావు, ప్రెసిడెంటు.

టెండరు నోటీసు

ముండ్లపాడు పంచాయతీ

కృష్ణాజిల్లా, నందిగామ తాలూకా, ముండ్లపాడు గ్రామ పంచాయతీ ఏరియాలోని క్రొత్తగా మూడు మట్టిరోడ్లను వేయుటకు రు 2,500—లు ఎస్టిమేటుగలవానిని ముండ్లపాడు పంచాయతీ ప్రెసిడెంటుగారిచే వారి ఆఫీసులో ది 6—9—1962 వ తేదీ గురువారం సాయంత్రం గం 4—00 వరకు సీలు వేయబడిన టెండర్లు కోరబడుచున్నవి. ఆదే రోజు సాయంత్రము గం 4—15 నిముషములకు హాజరైన టెండరర్ల సమక్షమున తెరువబడును. ఇతర వివరములు, షరతులు-వగైరాలు ఆఫీసు పనిచేయు వేళలందు తెలిసికోవచ్చును. ధరావత్తు రు 100 కి రు 5—00 మా ఆఫీసులో చెల్లించి సదరు రశీదు టెండరుతో జతపరచవలెను

నలజాల వెంకటనర్సయ్య, ప్రెసిడెంటు.

జ్యోతిషము

జ్యోతిష కర్మకాండము

దివిజ, పూర్వజన్మ వృత్తాంతములో 12 భాగములుగా జననము మొదలు ఆయుష్యము వరకు నడిచెడు ఫలములు, గండాతిగండములు, వ్యాపారము, ఉద్యోగము అంతయు జ్యోతిష్యులనోయము లేకుండగనే తెలుసుకొనవచ్చును. ఇతరులకు చెప్పవచును కొన్ని ప్రతులే యున్నవి. త్వరపడినవారికి దొరకగలవు వెల రు 7—50. శ్రీ మార్కండేయబోధ — ఇందులో శ్రీ మార్కండేయులవారి జన్మకుండలి, మరియు వారి బోధ ఆయిదు భాగములుగా విభజించి చెప్పబడినవి. వెల రు 2—00 తపాలా ఖర్చు ఉచితము వలయువారు వ్రాయరడి రచ్చ కిష్టయ్య, శిద్ధిపేట్, జి మెదక్.

అమ్మకము

హైదరాబాద్, ముషీరాబాద్, సిమెంటురోడ్డు మీద బోర్డింగు, లాడ్జింగుకు తగిన ఒక మంచి బంగళా అమ్మబడును ఎస్టేట్ ఆక్షనర్సు, స్టేషను రోడ్డు, కాచిగూడ

ఏజెంట్లు కావలెను

మా జంపకానాలకు, దుప్పట్లకు, ఆర్డర్లు సంపాదించడానికి కమీషనుమీద ఏజంట్లు వలెను. వివరములకు వ్రాయండి

ANUSA WEAVING FACTORY, BHAVANI (South India)

WANTED

PRE-UNIVERSITY without SSC, SSLC ! Inter-Arts Commerce without PUC ! Save Years ! ! BA, MA, BCom, MCom LLB, LLM, MSc,—Prospectus Re 1/- Minerva College, Laxmi Road, Phone 2

ఉబ్బసం మందు

రిజిస్టర్డ్ ఉబ్బసం హిమాలయన్ మూలిక క్షీర పాయసంలో (ఖీర్) 14—9—62 పౌర్ణమినాడు పుచ్చుకుంటే ఉబ్బసం, రొమ్ము పడిశం,పూర్తిగాతగ్గిపోవును మొదలైనవి పూర్తిగా వయసునుబట్టి జాబులు ఇంగ్లీషులో వ్రాయండి.

Manager, SHRI MAHATMA SIDH BABA SEVA ASHRAM, P.O. Chitrakot, U.P.

హోమియోపతి

పోస్టు ద్వారా హోమియోపతి నేర్చుకొని ఎం. డి. హెచ్. డిప్లొమో పొందండి. ఉచిత ప్రాస్పెక్టస్‌కు వ్రాయండి.

HIND HOMOEOPATHY COLLEGE (A.P.V.) Sonepat (Punjab)

శుభకృతునామ సంవత్సరం
శ్రావణ బహుళ త్రయోదశి
1962 ఆగస్టు 27, సోమవారం
బహుళ త్రయోదశి: రా. 5—24 గం. వరకు
పుష్యమి: రా. 5—48 గం. వరకు
వర్జ్యం: 16—42 ఘడియలకు పైగా

రేడియో

(మంగళవారం, ఆగస్టు 28)
తెలుగులో వార్తలు
ఉదయం 7; మధ్యాహ్నం 1-50
సాయంత్రం 7 గం
ఆంగ్లములో వార్తలు
ఉదయం 8, మధ్యాహ్నం 1-30,
సాయంత్రం 9 గం.

హైదరాబాద్ (ఎ)

405 4 మీటర్లలో ఉదయం 6—30 సుప్రభాత్, 6—35 భక్తి రంజని, (విజయవాడ నుండి రిలే), 6—55 కార్యక్రమ వివరణ, 7—00 తె. వా 7—15 సంగీత శిక్షణ, (విజయవాడనుండి రిలే), 7—30 విజయవాడ వలె, 8—00 ఆం వా 8—15 హిం వా 8—30 జె ఎస్ డామింగో వయొలిన్, మధ్యాహ్నం 11—40 ఉన్నత పాఠశాలలకు, 12—10 ఉన్నత పాఠశాలలకు (ఉర్దూ), 12—30 కార్మికుల కార్యక్రమం, 1—00 సుగం సంగీతం, 1—15 సుబిద్ధ సంగీత్, 1—30 వాద్యగోష్ఠి, 1—50 తె వా 2—10 ఉ వా సాయంత్రం 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాం వా 6—15 సాహిత్య నందిని (విజయవాడనుండి రిలే), 6—30 నగరవాణి 7—00 తె వా 7—30 సుగమ్ సంగీత్, 7—45 రేడియో వార్తావాహిని, 8—00 ప్రసంగము, 8—10 విరామసంగీతం, 8—15 పరిచయ పత్రం: శ్రోతల ఉత్తరాలకు జవాబులు, 8—30 శ్రుతిబుధ సంగీత మాగజైన్ కార్యక్రమం, 9—00 ఆం. వా. 9—15 ఉ. వా. 9—30 సంగీత సభ: హిందుస్థానీ సంగీత కచేరీ (బొంబాయి నుండి రిలే), 11—00 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి

హైదరాబాద్ (బి)

6012 మీటర్లలో మధ్యాహ్నం 12—10 ఎస్ రాజ షణ్ముఖం, 2—00 వాతావరణ సూచన, సాయంత్రం: 6—30 గ్రామస్థుల కార్యక్రమం, 7—00 తె వా 7—15 గ్రామస్థుల రేడియో గోష్ఠి, 8—00 సంస్కృత నాటిక (విజయవాడనుండి రిలే), 9—15 ఎ కె. పి. నటరాజన్, క్లారినెట్, 9—30 హరికథా కాలక్షేపం) విజయవాడ నుండి రిలే), 11—00 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి

విజయవాడ :

3571 మీటర్లలో ఉదయం శుభోదయం 6—35 భక్తిరంజని నారాయణదాస్ కృతులు వేదముభట్ల వెంకటరామయ్య భాగవతర్, చల్లా కృష్ణమూర్తి శాస్త్రి మంచిరాజు సత్యనారాయణమూర్తి, 6—55 ప్రసార తరంగణి, 7—00 తె వా 7—15 సంగీతశిక్షణ, 7—30 దత్తాడ పాండురంగరాజు వయొలిన్, 8—00 ఆం. వా 8—15 హి వా 11—30 రాష్ట్రగానము 11—40 ఉన్నత పాఠశాలలకు) హైదరాబాదు నుండి రిలే), 12—10 గానమంజరి 12—30 కార్మికుల కార్యక్రమం (హైదరాబాద్‌నుండిరిలే), 1—00 పేరంటం స్త్రీల కార్యక్రమం 1—30 జాతీయ వాద్య బృందం 1—50 తె వా 2—00 వాతావరణ సూచన సాయంత్రం. 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాం వా 6—15 సాహిత్యనందిని సాహిత్య కార్యక్రమం, 6—30 గ్రామస్థుల కార్యక్రమం, 7—00 తె. వా 7—15 గ్రామస్థుల కార్యక్రమం, 7—45 రేడియో వార్తావాహిని (హైదరాబాద్ నుండి రిలే), 8—00 కళ్యాణయాత్ర నాటిక (పరిష్కృతం) 8—30 ఉభయకుశలోపరి— శ్రోతల ఉత్తరాలకు జవాబులు, 8—45 ఫిల్మ్ సంగీతం, 9—00 ఆం వా 9—15 దత్తాడ పాండురంగరాజు వయొలిన్, 9—30 రుక్మిణీ కల్యాణం కథాకాలక్షేపం, యెల్లటండి తాతారావు భాగవతర్, 10—30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి

మద్రాసు (ఎ)

4167 మీటర్లలో ఉదయం 6—45 మంగళగానం, 7—00 వాద్య గోష్ఠి, 7—30 ఆర్ వెంకట్రామన్ వయొలిన్, 8—00 మధుర గీతం, మధ్యాహ్నం 12—30 మాధ్యమిక పాఠశాలలకు 1—00 కదంబం, 1—15 వాద్య గోష్ఠి, 1—30 గానమంజరి, 1—40 హి. వా 1—50 వాతావరణ సూచన, గీతమంజరి, సాయంత్రం: 5—30 కల్పకం రమణి 7—30 చిత్రగానం, 9—00 విరామ సంగీతం, 9—15 రాహ చలతి చలతి రేడియోకాంగం ఎ. రమేష్‌చౌదరి, 9—50 కవిచోళ్ కోలీర్: స్వీయకవిత ఎ. ఎల్. వళ్లియప్ప, 10—00 సంగీతామృతం ఎమ్. వి. వరాహస్వామి: గోటు వాద్యం, 10—30 వాతావరణ సూచన ప్రసార సమాప్తి.

మద్రాసు (బి)

211.3 మీటర్లలో ఉదయం: 7—00 తె. వా. 7—15 సంగీత మంజరి, 8—00 ఆం. వా. మధ్యాహ్నం: 1—30 ఆం. వా. 1—40 గీత మంజరి, 1—50 తె. వా. 2—00 మధుర గీతం, సాయంత్రం: 5—30 పాశ్చాత్య సంగీతం, 5—50 స్థానిక ప్రకటనలు వాణిజ్య వార్తలు (ఆంగ్లం), 6—00 ఆం.వా. 6—20 తిరువెంగాడు సి. యస్. సెల్వరత్నం, 7—00 తె. వా. 7—15 గోటువాద్యం: సిలయ విద్వాంసుడు, 9—00 ఆ. వా. 9—15 కారణభూతం నాటిక (తమిళం), రచన: అంబు దాసన్, 9—30 అభిమానము రేడియోసంక్షిప్త శబ్ద చిత్రము 10—30 ప్రసార సమాప్తి.

మద్రాసు (సి)

193.5 మీటర్లలో: వివిధభారతి (రిలే).

రాష్ట్ర తృతీయ ప్రణాళికలో నీటిపారుదల పథకాలు

హైదరాబాద్, ఆగస్టు 25—ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తృతీయ ప్రణాళికలో నీటిపారుదల కార్యక్రమాలకు 3123 లక్షల రూపాయలను కేటాయించారు. అంతేగాక ప్రథమ ద్వితీయ ప్రణాళికలలో పూర్తికాకుండా మధ్యలో వదలి పెట్టిన 25 పథకాలకు 18,52 లక్షల రూపాయలను కేటాయించడానికి తోడుగా 25 కొత్త పథకాలను కూడా చేర్చారు. ఈ కొత్త పథకాలకు 938 లక్షల రూపాయలను ప్రత్యేకించడం జరిగింది ప్రథమ ద్వితీయ ప్రణాళికలలో వగంలో వదలిన భారీరకం పథకాలు తుంగభద్ర దిగువ కాలువ, తుంగభద్ర ఎగువకాలువ, కర్నూలు కడపకాలువ అభివృద్ధి, రాజోలిబండ మళ్లింపు పథకం, కడం మూసీ ప్రాజెక్టులు కొత్తగా తలపెట్టిన భారీ పథకాలు వంశధార, పోచంపాడు ప్రాజెక్టులు తుంగభద్ర ఎగువ కాలువ తప్ప ప్రథమ ద్వితీయ ప్రణాళికలలో మధ్యలో వదిలిపెట్టిన పథకాలను తృతీయ ప్రణాళికలో పూర్తి చేయాలని తలపెట్టారు మిగతా కొత్త పథకాలను ముమ్ముందు రానున్న ప్రణాళికలలో పూర్తి చేస్తారు

రాష్ట్ర తృతీయ ప్రణాళిక

నీటిపారుదల కార్యక్రమాలలో వరద నిరోధక కార్యక్రమాన్ని కూడా చేర్చి వరద నిరోధక, రక్షణ కార్యక్రమాలకు 243 లక్షల రూపాయలను కేటాయించారు రాష్ట్ర తృతీయ ప్రణాళికలో నీటిపారుదల కార్యక్రమాల క్రింద ఇంజనీరింగ్ పరిశోధన పథకాలకు 40 లక్షల రూపాయలను ప్రత్యేకించారు పథకాల పరిశీలనకై తృతీయ ప్రణాళికలో 50 లక్షల రూపాయలను కేటాయించారు.

1961-62 కు కేటాయింపు

1961—62 సంవత్సరం ప్రణాళికలో 470 లక్షల రూపాయలను (ఆంధ్ర ప్రాంతానికి 268 లక్షలు, తెలంగాణా ప్రాంతానికి 202 లక్షల రూపాయలు) కేటాయించారు. రాష్ట్రంలో ఆర్థిక వనరులు పరిమితంగా ఉన్నందున ప్రభుత్వం ప్రణాళికా వ్యయంలో పదిశాతం కోతను విధించింది. వరద నిరోధక కార్యక్రమాలను ఒక ఒడ్డుకు పట్టించడానికి 50 లక్షల రూపాయలను అదనంగా ఇచ్చింది. ప్రణాళికలో పదిశాతం కోత ఏర్పడిన ఇదివరకే రూపొందించబడిన నీటిపారుదల పథకాలకు ఆ మొత్తం పాలనందుననే 61-62సం లో పరిశ్రమల శాఖకు కేటాయించిన దానిలో 66 లక్షల రూపాయలను ప్రభుత్వం నీటి పారుదల కార్యక్రమాలకు ఇచ్చింది. ఐతే యీ మొత్తాన్ని నీటిపారుదల శాఖనుంచి 62—63 లో తిరిగి వనాలు చేయాలి ఇందువల్ల ప్రణాళికా వ్యయం 492 లక్షల రూపాయలైంది అంతేకాక తెలంగాణా ప్రాంతానికి 289 96 లక్షల రూపాయలు తీవ్రంగా పరిశీలించిన తర్వాత తుది మార్పులో 6 64 లక్షల రూపాయలను భారీ నీటిపారుదల కార్యక్రమాలనుంచి చిన్న తరహా పథకాలకు ఇవ్వాలని నిర్ణయించారు ఆ విధంగా నీటిపారుదల పథకాలకు పెట్టుబడి మొత్తం 485 36 లక్షలకు అయింది (ఆంధ్ర ప్రాంతానికి 283 30 లక్షలు, తెలంగాణాకు 202 06 లక్షల రూపాయలు)

62-63 సంవత్సరం ప్రణాళిక

62—63 సంవత్సరానికి ప్రణాళికకు ప్రభుత్వం 336.60 లక్షల రూపాయలకు (ఆంధ్రకు 239 30, తెలంగాణాకు 96 30 లక్షల రూపాయలు) ప్రభుత్వం నిర్దేశించింది 61—62 లో పరిశ్రమలరంగంనుంచి 66 లక్షల రూపాయలను నీటిపారుదల కార్యక్రమాలకు సర్దిన తరువాతనే 62—63 సంవత్సరానికి మొత్తాన్ని తుదిసారిగా కేటాయించారు. రెండవ ప్రణాళికలో కేంద్ర సహాయాన్నిమించి వరద సహాయ పథకాలపై ఖర్చుచేసిన 68.25 లక్షల రూపాయలలో కోతపెట్టడానికి ఒక సమన్వయ సమావేశంలో తీర్మానించారు. ఈ కోత వ్యయం అయిన 562 లక్షల రూపాయలను 335.60 లక్షలకు తగ్గించారు 62—63లో నీటిపారుదల పథకాల తగినంత దృష్ట్యా ప్రస్తుత పనులను ఆపకుండా వరద నిరోధక పథకాల ఖర్చులో 68.25 లక్షల రూపాయల కోతను తగ్గించడం వీలుకాదని ప్రభుత్వం తెలిపింది. 62—63 బడ్జెట్‌లో కేటాయించిన 11 40 లక్షల రూపాయలుగాక పోచంపాడు ప్రాజెక్టుకు అదనంగా 40 లక్షల రూపాయలను, తుంగభద్రా ప్రాజెక్టు హైలెవల్ కాలువకు 110 లక్షలను గాక అదనంగా 40 లక్షల రూపాయలను కేటాయించడం జరగవచ్చు

335.60 లక్షల రూపాయలు 62—63 సంవత్సరం ప్రణాళికను నిర్దేశిస్తూ ప్రభుత్వం 62—63 ప్రణాళికను రెండు భాగాలుగా విభజించింది మొదటిదశలోని పథకాలను 1—4—62 నుంచి ప్రారంభిస్తారు రెండవ దశలోని పథకాల ప్రారంభం లభిస్తే ప్రతిపాదనలమీద ఆధారపడి ఉంటుంది.

తిరుపతిలో వైద్యసౌకర్యాలు

పురపాలక సంఘం అభ్యర్థన

తిరుపతి, ఆగస్టు 24—తిరుపతి పురపాలక సంఘం అవసర సమావేశం గత మంగళవారం ఉపాధ్యక్షులు శ్రీ వి. వెంకటమునిశెట్టి అధ్యక్షత క్రింద జరిగింది. శ్రీ సి. యస్. రామయ్య ప్రతిపాదించిన క్రింది తీర్మానము ఏకగ్రీవంగా ఆమోదించారు.

తిరుపతిలో నిర్మించబోవు శ్రీ వేంకటేశ్వర రాంనారాయణ రూయా ఆసుపత్రి పూరికి రెండు మైళ్ల దూరములో ఉండుటవల్ల చిన్న చిన్న అసౌకర్యాలతో బాధపడువారికి ప్రస్తుత మున్న ఆసుపత్రిలోనే చికిత్స ఏర్పాటుచేయవలసినదని ప్రభుత్వమును కోరుచున్నాము.

కేంద్ర ఇంజనీరుగా శ్రీ జి.ఎ.నరసింహారావు

వదలటానికి రాష్ట్ర ప్రభుత్వ సంకోచం

హైదరాబాద్, ఆగస్టు 25—కేంద్ర జల విద్యుచ్ఛక్తి సంఘ సభ్యుడు డా. కె. ఎల్. రావు స్థానే నాగార్జునసాగర్ కాలువల చీఫ్ ఇంజనీర్ శ్రీ జి. ఎ. నరసింహారావును నియమించారు. లోక్‌సభకు పోటీచేసే నిమిత్తం డా. కె. ఎల్. రావు రాజీనామా ఇచ్చారు.

కాని రాష్ట్రప్రభుత్వం కేంద్ర జల విద్యుచ్ఛక్తి సంఘానికి శ్రీ నరసింహారావును వదులుకోదలచలేదని తెలుస్తున్నది. శ్రీ నరసింహారావు శ్రీశైలం ప్రాజెక్టు వ్యవహారాలను కూడా చూస్తున్నారు.

ఎల్లలుదాటిన నాగాలకు సహాయంచేసినవారి ఖైదు

కరింగంజ్, ఆగస్టు 26—నాగా తిరుగుబాటుదార్లు సరిహద్దుదాటి తూర్పు పాకిస్తాన్‌లో ప్రవేశించడానికి సహాయం చేశారన్న అనుమానంపై పోలీసులు కచార్‌లోని నిజలాల్‌పూర్‌లో తొమ్మిది మందిని గతవారంలో అరెస్టుచేశారు మొత్తం 250 మంది నాగాలు కచార్ సరిహద్దు గుండా తూర్పు పాకిస్తాన్‌లో వెళ్లారు

మల్లిపుడుగు ప్రాజెక్టు	0—20	0—20	—
పాలేరునుంచి బిట్రగుంటకాలువ వరకు	5—00	4—00	1—00
స్వర్ణముఖి ఎడమ కాలువ	0—84	0—70	0—14
కల్యాణి రిజర్వాయరు	0—10	0—08	0—02
కావుపూర్ కాలువ పథకం	4—00	3—30	0—70
భైరవానితిప్ప ప్రాజెక్టు	3—74	3—74	—
ఎగువ పెన్నారు ప్రాజెక్టు	2—00	2—00	—
డి బి పి హెచ్ ఎల్ సి ఆంధ్ర 51—00 బోర్డు 59—00	110—00	95—00 (ఆం.44—00) బో. 51—00	15—00 ఆం7—00 (బో.8 00)
టి బి పి. ఎల్ ఎల్ సి ఆంధ్ర 2—50 బోర్డు 6—81	9—31	7—31 (ఆం. 2—50 బో. 6—81)	—
వేన్నరాజస్వామిగుడి ప్రాజెక్టు	1—50	1—50	—
కె సి కాలువ	38—00	32—00	6—00
ఆంధ్రేరు రిజర్వాయరు	5—50	4—50	1—00
వరదనిరోధక పథకాలు:—			
గోదావరి వరద కట్టలు మొదలైనవి మధ్యలో వదలిన పథకాలు	17—10	11—85	5—25
ఉప్పుటేరు—కొండంగిలకు అభివృద్ధి	5—00	2—00	3—00
సర్వే పరిశోధన, శాస్త్రీయ పరికరాలు	0—10	0—10	—
పరిశోధనా బృందం	3—50	3—00	0—50
వంశధార వరద కట్టలు	1—00	1—00	—
నాగావళి వరద కట్టలు	2—38	2—38	—
ప్రాజెక్టుల పరిశోధన	6—50	5—50	1—00
ఆంధ్రలో మొత్తం	235—30	195—99	39—31
తెలంగాణా ప్రాంతం:—			
ఆర్ డి ఎస్.	20—00	17—00	3—00
మూసీ ప్రాజెక్టు	4—00	4—00	—
కడం ప్రాజెక్టు	40—00	33—00	7—00
పోచంపాడు ప్రాజెక్టు	11—40	10—00	1—40
స్వర్ణ ప్రాజెక్టు	3—00	2—50	0—50
జూట్పల్లి ప్రాజెక్టు	4—00	3—30	0—70
లక్నాపూర్ ప్రాజెక్టు	2—00	1—66	0—35
రామడుగు ప్రాజెక్టు	1—00	0—08	0—20
సిరాల ప్రాజెక్టు	0—40	0—40	—
పాలివాగు ప్రాజెక్టు	5—00	4—15	0—85
ప్రాజెక్టుల పరిశోధన			
ఎం ఐ ఆర్ సర్కిళ్లు	3—50	3—00	0—50
ఇంజనీరింగ్ పరిశోధన	6—00	5—00	1—00
	100—30	84—80	15—50
ఆంధ్రప్రదేశ్ మొత్తానికి.....	335—60	280.79	54—81

1,2 దశల కేటాయింపుల వివరాలు

నీటిపారుదల భారీ మధ్యరకం

రూపాయలు లక్షలు

పథకంపేరు.	ప్రభుత్వం ఆమోదించిన ప్రకారం 62—63కు కేటాయింపు మొత్తం	మొదటి దశలో చేర్చిన 5/6వ వంతు మొత్తం	రెండవ దశలో చేర్చిన 1/6వ వంతు మొత్తం
వంశధార ప్రాజెక్టు	10—00	8—30	1—70
నారాయణపురం ఆనకట్ట	5—00	4—20	0—80
నాగావళి కుడి కాలువ	0—10	0—10	—
వేగవతి ఆనకట్ట పథకం	0—20	0—20	—
సీతానగరం ఆనకట్ట	0—03	0—03	—
మైడిగం ప్రాజెక్టు	2—00	1—66	0—40
జికె గూడెంవద్ద తాండవ రిజర్వాయరు	1—00	0—20	0—80
తోరిగడ్డపంపింగ్ స్కీం	12—00	10—00	2—00
ప్రకాశం బ్యారేజి	2—42	2—42	—
రొంపేరు డ్రైనేజి	1—00	1—00	—
రాళ్ళపాడు ప్రాజెక్టు	0—10	0—10	—
సింహ ప్రాజెక్టు	1—00	1—00	—
దిగువ సాగిలేరు ప్రాజెక్టు	1—00	1—00	—

గులాబీ సంపు నివేదిక అందలేదు

పబ్లిక్ వర్క్సుశాఖ కార్యదర్శి ప్రకటన

హైదరాబాదు, ఆగస్టు 25—ఇంతవరకు గులాబీసంపు నివేదిక తమకు చేరలేదని పబ్లిక్ వర్క్సుశాఖ అదనపు కార్యదర్శి శ్రీ వేంకట కృష్ణఅయ్యార్ నేడు చెప్పారు. వివరాలు తెలియకుండా, తాను సమీక్ష ఏమీ జరుపలేనని అన్నారు.

అయితే 1951 ఒప్పందం చెల్లుతుందని, ఒకవేళ సవరణలు జరగడమే అవసరమైతే రాష్ట్రాల పునర్నిర్మాణంపైనే జరగాలని ప్రభుత్వం తన దృక్పథాన్ని స్పష్టం చేసినదని చెప్పారు.

నూతన పథకాలకు కృష్ణా, గోదావరి నదులలో 20 ఏండ్లవరకు సరిపోయేటంత నీరు ఉండగలదని ఆయన అన్నారు.

ఇది ఎట్లా సాధ్యమో వివరించవలసి కోరగా శ్రీ అయ్యర్ ఇట్లా అన్నారు—కృష్ణా, గోదావరీ నదీజలాలలో మరి 20 ఏండ్లవరకూ అన్ని పథకాలను నిర్మించే శక్తి ఉన్నది అయితే అంత కేటాయింపులు సాధ్యమా, అంత వ్యవధికి తట్టుకోగలమా అన్నదే ప్రశ్న'' ఉదాహరణకు పోలవరం జలాశయానికి రూ 100 కోట్లు అవుతుంది. పోచంపాడు రూ 120 కోట్లు, ఇచ్చంపల్లికి రూ. 80 కోట్లు అవుతుంది అంటే ఆయా రాష్ట్రాలు ప్రతిసంవత్సరం ఈ పథకాలకు సంవత్సరానికి రూపాయలు 10నుండి రూ. 15 కోట్లవరకూ ఖర్చుచేయాలన్న మాట

జాతీయ గీతంతో బడులలో చదువు ప్రారంభం

ఢిల్లీ, ఆగస్టు 26—జాతీయ ఐక్యతా సంఘం సూచించిన పద్ధతిని, పాఠశాలల్లో రోజూ పాఠాలు ప్రారంభించే ముందు విద్యార్థులందరిచేతా జాతీయ గీతం బృందగానం చేయించడానికి చాలా రాష్ట్రాలు ఒప్పుకొని ఇప్పటికిప్పుడే అమలులో పెట్టేనట్లు, లోక్‌సభలో విద్యామంత్రి డా కె ఎల్. శ్రీమాలి నిన్న వివరించారు

ఆంధ్రప్రదేశ్, బీహార్, మద్రాసు మైసూరు, కేరళ, మధ్యప్రదేశ్, ఒరిస్సా, రాజస్థాన్, పశ్చిమబెంగాల్ జమ్మూ కాశ్మీర్‌లలో ఈ పద్ధతి ఇప్పటికే అమలులో ఉందని, ఉత్తరప్రదేశ్ పంజాబ్, మహారాష్ట్ర, గుజరాతలు కూడా, జాతీయ గీతం బృందగానం పాఠశాలల్లో మొదటి అంశంగా ప్రవేశ పెట్టడానికి చర్యలు తీసుకుంటున్నాయనే శ్రీ మాలి వివరించారు కేంద్ర పాలిత ప్రాంతాలు కూడా ఇప్పటికే అమలు జరుపుతున్నవట.

దొంగనోట్ల ముద్రణ

ఈరోడ్‌లో 7 గురి అరెస్టు

కోయంబుత్తూరు, ఆగస్టు 26—నకిలీ కరెన్సీ నోట్లు ముద్రించారనే నేరంక్రింద యిక్కడికి 60 మైళ్ళు దూరంలో ఉన్న ఈరోడ్ వద్ద 7 గురు వ్యక్తులను అరెస్టు చేసినట్లు పోలీసులు నేడు చెప్పారు.

గత గురువారం అరెస్టుచేసిన యీ వ్యక్తులను అక్కడి న్యాయాధికారివద్ద హాజరుపెట్టగా నిర్బంధంలో ఉంచమని ఉత్తర్వు చేశారు.

ఈరోడ్ సమీపంలోని కరుగన పాలయంలో పోలీసులు ఒక యింటిని సోదాచేసి కాగితం పొట్లాలు కొన్ని స్వాధీనం చేసుకున్నారు.

ద. భారత వాణిజ్య సంస్థ అధ్యక్షుడుగా ముత్తయ్య

మద్రాసు, ఆగస్టు 25—దక్షిణభారత వాణిజ్య సంస్థకు 1962నుండి 63వరకు అధ్యక్షులుగా ఉండడానికి శ్రీ ఎం.ఏ. ముత్తయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

ఖైదు అయిన కజగం కార్యకర్త మృతి

నిర్బంధితులకు ఇచ్చిన ఆహారంపై పార్టీవారి వ్యాఖ్య

మధుర, ఆగస్టు 26—ద్రావిడ మున్నేట్ర కజగం కార్యకర్తలు జూలై 19న ఆందోళన జరిపినపుడు అరెస్టు ఆయి నిర్బంధంలో ఉన్న శ్రీ విల్లిపుత్తూరు యువకుడు (వయస్సు 23) పర్యాలయ్య గత గురువారం ఇక్కడి ప్రభుత్వ ఆసుపత్రిలో మరణించాడు.

జ్వరం రావడం వల్ల ఇతనిని ఆగస్టు 20న ఆసుపత్రిలో చేర్చారు. మరణించిన రోజుననే జామీనుపై విడుదలచేశారు.

ద్రావిడ మున్నేట్ర కజగం ఆధ్వర్యాన నిన్న రాత్రి యిక్కడ జరిగిన బహిరంగ సభలో సంతాప తీర్మానం చేశారు ఖైదులో పర్యాలయ్యకు యిచ్చిన ఆహారం మంచిదికాదని, బీజమయిన పర్యాలయ్య కూడా దానిని హరించుకోలేకపోయాడని ఉపన్యాసకులు ఆరోపించారు.

విచారణ లేకుండా కజగం కార్యకర్తలను దీర్ఘకాలం నిర్బంధంలో వుంచడమేకాక వారిని సరిగా చూడడం లేదని కూడా ఉపన్యాసకులు ఆరోపించారు

కేరళ పత్రికలపై అభియోగం

తిరువనంతపురం, ఆగస్టు 26—కేరళ 'ప్రభుత్వం' జనయుగ' విశ్వమేళి'' అన్న దిన పత్రికలపై కేరళ ఉపముఖ్యమంత్రి శ్రీ శంకర్‌పై పరువునష్టపు వ్రాతలు వ్రాశారని తెచ్చిన అభియోగంలో సెషన్సు న్యాయమూర్తి శ్రీ సి జె దేవాస్, నేరారోపణను నిర్ధారణ వరకు విచారణకు పెట్టారు

ముద్దాయిలు తాము నేరం చేయలేదని వాదించారు. కేసు విచారణ సెప్టెంబరు ఏడవ తేదీకి వాయిదా వేశారు

మహబూబ్‌నగర్ జిల్లా స్కౌట్లు, గైడ్ల సంఘం

హైదరాబాదు, ఆగస్టు 25—మహబూబ్‌నగర్‌జిల్లా బాలుర స్కౌట్లు, బాలికల గైడ్ల అధ్యక్షుడుగా కలెక్టర్ శ్రీ దస్తగిర్ కురేషీ ఎన్నికైనారు. శ్రీ రంగయ్య, శ్రీ సత్యారెడ్డి, ఉపాధ్యక్షులుగా ఎన్నికైనారు.

ది నేషనల్ ట్రేడింగ్ కంపెనీ, బొంబాయి-2 మద్రాసు-1.

నోటీసు

నవరత్నకల్ప జలంధర్‌లో మా ఫార్మశీలోగాని, ప్రతినెలా దక్షిణ ఇండియాలో క్రమం తప్పకుండా పర్యటనచేసే వైద్య వాచస్పతి, కవిరాజ్ పండిట్ దుర్గాదత్ శర్మవద్దగాని మాత్రమే లభించును.

కృత్రిమమైన నవరత్నకల్ప శ్రీ రామిరెడ్డి అనే వ్యక్తిచే అమ్మబడుతున్నట్లు తెలిసింది. ప్రజలు మోసపోకుండా జాగరూకులై వుండగలందులకు హెచ్చరింపబడుతున్నారు.

మేనేజరు:
నవరత్నకల్ప ఫార్మశీ,
జలంధర్ సిటీ.

4½% స్టేట్ గవర్నమెంటు ఋణములు 1974

	స్టేట్	మొత్తం (కోట్ల రూపాయలలో)	నూటికి ఇష్యూ ధర
1	ఆంధ్రప్రదేశ్	10	99-50
2	అస్సాం	3	99-50
3	బీహార్	4	99-50
4	గుజరాత్	6	100-00
5	కేరళ	4	99-50
6	మధ్యప్రదేశ్	5	99-50
7	మద్రాసు	12	99-75
8	మహారాష్ట్ర	12½	100-00
9	మైసూరు	6	99-75
10	ఒరిస్సా	7	99-50
11	పంజాబ్	3½	99-50
12	రాజస్థాన్	4½	99-50
13	ఉత్తరప్రదేశ్	9	99-75
14	పశ్చిమ బెంగాల్	7	99-75

అదనంగా చేరినసొమ్ములో పైన తెలిపిన మొత్తంకంటె అదనంగా నూటికి పదివంతులు వరకు చందాలను వుంచుకొనడానికి అన్ని స్టేట్ గవర్నమెంటులకు హక్కుకలదు

పై అన్ని ఋణములు 27—8—1974 తేదినాటికి సరికిసరి తీర్చివేయబడును.

ఋణములు 27-8-62 సోమవారం చందాలకు తెరవబడి, 1-9-62 శనివారంగాని, ఒక్కొక్క ఇష్యూకు రమారమి రావలసిన మొత్తమునకు సరిపోవు చందాలు చేరినచో యీలోపుగా తిరిగి తెలియపరచకుండాగాని ముగింపబడును.

అన్ని ఋణములకు 27—8—62 నుంచి వడ్డీ యివ్వబడును.

చందాలు నగదుగాగాని చెక్కులద్వారాగాని అన్ని ఋణములకు యివ్వవచ్చును.

3% బాండ్ల ప్రావిన్షియల్ డెవలప్‌మెంటు ఋణము 1962 సెక్యూరిటీలు, 3½% బాండ్ల స్టేట్ డెవలప్‌మెంటు ఋణము 1962 సెక్యూరిటీలు, మహారాష్ట్ర గవర్నమెంటు కొత్త ఋణమునకు మార్పిడి నిమిత్తం సరికిసరి అంగీకరింపబడును. 3¾% మధ్యప్రదేశ్ ఋణము 1962 సెక్యూరిటీలు, మద్రాసు గవర్నమెంటు 3¾% ఋణము 1962 సెక్యూరిటీలు, 3¾% ఉత్తరప్రదేశ్ ఋణము 1962 సెక్యూరిటీలు, 3¾% పశ్చిమబెంగాల్ ఋణము 1962 సెక్యూరిటీలుకూడా, ఆ యా స్టేట్ గవర్నమెంటుల కొత్త ఋణములకు మార్పిడి నిమిత్తం సరికిసరి అంగీకరింపబడును.

మార్పిడికి యివ్వబడిన 3% బాండ్ల ప్రావిన్షియల్ డెవలప్‌మెంటు ఋణము 1962 సెక్యూరిటీలమీద వడ్డీ 31—7—62 కలుపుకుని అప్పటివరకు సాలుకు 3% వంతునయున్న, 1962 ఆగస్టు 1 నుంచి 26 వరకు ఆరోజుతో సహా సాలుకు 4¾% వంతునయున్న వడ్డీ యివ్వబడును. మార్పిడికి యివ్వబడిన యితర సెక్యూరిటీలమీద వడ్డీ 26—8—62 కలుపుకుని అప్పటివరకు సాలుకు 3¾% వంతున యివ్వబడును.

అన్ని ఋణములకు దరఖాస్తులు బెంగుళూరు, బొంబాయి, కలకత్తా, మద్రాసు, నాగపూరు, న్యూఢిల్లీలలోని రిజర్వుబ్యాంకు ఆఫ్ ఇండియా ఆఫీసులలోను, పాట్నాలో స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా బ్రాంచిలోను, హైదరాబాద్‌లో స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాదు బ్రాంచిలోను తీసుకొనబడును.

దరఖాస్తులు ఆ యా స్టేట్సులో యితర చోట్లకూడ దిగువ తెలిపిన ప్రకారం తీసుకొనబడును:—

1. గవర్నమెంటుపని చేస్తున్న స్టేట్‌బ్యాంక్ ఆఫ్ బికనీర్ బ్రాంచిలు, స్టేట్‌బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండోరు, స్టేట్‌బ్యాంక్ ఆఫ్ జైపూర్, స్టేట్‌బ్యాంక్ ఆఫ్ మైసూరు, స్టేట్ బ్యాంక్ ఆఫ్ పాటియాల, స్టేట్ బ్యాంక్ ఆఫ్ సౌరాష్ట్ర.
2. గవర్నమెంటు పనిచేస్తున్న దాని సబ్సిడియరీ బ్యాంకుల బ్రాంచి లేనిచోట్ల స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచీలు.
3. పై బ్యాంకులు లేనిచోట్ల ట్రెజరీలలోను, సబ్ ట్రెజరీలలోను (అస్సాం, పశ్చిమబెంగాల్ స్టేట్సులోతప్ప.)

నోటిఫికేషన్ కాపీలు, దరఖాస్తు ఫారములు ఏ రిసీవింగు ఆఫీసునుంచి అయినా పొందవచ్చును.

బెంగుళూరు, బొంబాయి, కలకత్తా, మద్రాస్, నాగపూరు, న్యూఢిల్లీలోని రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆఫీసులలో దరఖాస్తులను యివ్వదలచిన దరఖాస్తుదార్లు, దరఖాస్తు చేసిన మొత్తంకంటె అధికంగా చందాలు చేరినపరిస్థితుల్లో తమ నగదు వాపసులను, యింకను చందాలు తక్కువైన ఏ యితర స్టేటు గవర్నమెంటు ఋణమునకైనా ట్రాన్సుఫరు చేసుకొనవచ్చును. ఈ సౌకర్యం వినియోగించుకొనటానికి, దరఖాస్తుదారులు, "స్పెషల్ ఆప్షన్ ఫారము" పూర్తిచేసి యివ్వవలెను. సదరు ఫారములు, పైనతెలిపిన రిజర్వుబ్యాంక్ ఆఫ్ ఇండియా శాఖలకు ఏ ఆఫీసులోనైనా లభించును.

NOPIN
నొపిన్ గుండె జబ్బుకు

NOPIN
నొపిన్ కండరముల నెప్పికి

NOPIN
నొపిన్ సయాటికా నొప్పికి

ది కలకత్తా కెమికల్ కంపెనీ, లి.
కలకత్తా—29.
దక్షిణ ఇండియా ఆఫీసు:
5/149, బ్రాడ్వే, మద్రాసు—1.

నిరాయుధీకరణ సమావేశం:

అమెరికా ప్రతిపాదనకు రష్యా నిరాకరణ

మండలాల ప్రాతిపదికపై తనిఖీ ఏర్పాట్లకు అభ్యంతరం

జెనీవా, ఆగస్టు 25—నిరాయుధీకరణ విషయంలో మండల ప్రాతిపదికపై తనిఖీ ఏర్పాటు చేయాలనే అమెరికా ప్రతిపాదనను రష్యా ప్రతినిధి శ్రీ వాలీ కుజ్నెత్సోవ్ నిన్న నిరాకరించారు. ఈ ప్రతిపాదనను అంగీకరించడం "గూఢచారులనే కుక్కలతోకను వూగనివ్వడం వంటిదే" నని విమర్శించారు.

రష్యావారి పథకం ప్రకారం నిరాయుధీకరణ ప్రథమ దశలో విదేశీ దళాలను వాటి స్వంత దేశాలకు ఉపసంహరించుకోవడం, విదేశీ స్థావరాలను ఎక్కడా లేకుండా చేయడం జరుగుతుందనీ, దీనివల్ల అమెరికాకే మేలుగా ఉంటుందనీ, దానికి కారణం యూరోప్‌లో ఎక్కడికైనా రష్యాకంటె అమెరికాయే తన సైన్యాలను త్వరగా పంపించగల స్థితిలో ఉండడమేననీ అన్నారు. రష్యా యూరోప్ లోనికి తన సైన్యాలను పంపాలంటే ఆరేడువేల కిలోమీటర్ల (అంటే దాదాపు నాలుగువేల మైళ్ళ) దూరం రవాణా చేయవలసి ఉంటుందని అన్నారు.

అయితే అమెరికా ప్రతినిధి శ్రీ డీన్ మాట్లాడుతూ శ్రీ కుజ్నెత్సోవ్ చెప్పిన దూరం దూర ప్రాచ్యంలోని ఖామత్ చట్కా ద్వీపకల్పంలోని రష్యా సైన్యాలకు మాత్రమే వర్తిస్తుందనీ, మిగిలిన రష్యా ప్రాంతాలు దగ్గరగా ఉన్నందున వాటికి ఇది వర్తించదనీ, అయినా చైనాతో రష్యాకుగల సంబంధ బాంధవ్యాల దృష్ట్యా ఈ విషయం "చాలా ఆసక్తిని" కలిగించేదిగానే ఉన్నదనీ అన్నారు.

సంప్రదాయ సిద్ధమైన ఆయుధాల నిరాయుధీకరణను గురించి ప్రసంగిస్తూ శ్రీ ఆర్థర్ డీన్ రష్యా ప్రతిపాదించిన విధంగా అణ్వస్త్ర వాహకాలైన అన్ని సాధనాలనూ నూటికి నూరుపాళ్ళు ధ్వంసం చేయాలంటే, మొదటి దశలోనే సంప్రదాయ సిద్ధమైన ముఖ్యాయుధాలన్నిటినీ మొదట దశలోనే నిర్మూలించవలసి ఉంటుందని అన్నారు.

"నిరాయుధీకరణ ఒడంబడికలోని మొదటి 24 నెలల దశలో సంపూర్ణ నిరాయుధీకరణ ప్రతిపాదనను రష్యా పూర్తి శ్రద్ధతో అమలు జరుపుతుందనే విశ్వాసం మాకు లేదు" అని కూడా శ్రీ డీన్ చెప్పారు.

రష్యా ప్రతినిధి శ్రీ కుజ్నెత్సోవ్ ప్రసంగిస్తూ, చాలాకాలంగా నిలిచిఉన్న అణ్వస్త్రపాటవ పరీక్షల విరమణ సమస్య విషయమై జెనీవా నిరాయుధీకరణ సమావేశం ఉమ్మడి అధ్యక్షులైన అమెరికా, రష్యాల ఉద్యోగులు జరిపిన రెండు ప్రత్యేక సమావేశాలూ విఫలమయ్యాయనీ, ఈ విషయంలో సామరస్యాన్ని సూచించే ఏలాటి అభివృద్ధి సాధ్యపడలేదనీ అన్నారు.

ఈ ప్రత్యేక సమావేశాలలో తాను శ్రీ డీన్‌కు ఒక ప్రతిపాదనను చేస్తూ, తటస్థ దేశాల సామరస్య పథకాన్ని ఆధారంగా పెట్టుకొని అణ్వస్త్రపాటవ పరీక్షల విరమణ ఉపసంహం ఒక ఒడంబడికను తయారు చేయాలని సూచించగా దానికి శ్రీ డీన్ అంగీకరించలేదని కూడా శ్రీ కుజ్నెత్సోవ్ తెలియజేశారు.

ఇంతకూ ఈ సమస్యా పరిష్కారానికి ఒక ప్రయోజనాత్మకమైన మార్గంగా తాము ఉమ్మడి అధ్యక్షులతో చర్చలను కొనసాగించడానికి అంగీకరిస్తూ ఉన్నామని అన్నారు.

అణ్వస్త్ర పాటవ పరీక్షల విరమణ ఉపసంఘం రేపు మంగళవారంనాడు సమావేశం కావాలని ఉమ్మడి అధ్యక్షులు ప్రకటించారు.

శ్రీ కుజ్నెత్సోవ్, శ్రీ డీన్‌ల ప్రత్యేక సమావేశాల వార్తతోపాటు, సెప్టెంబరు 8 న ఈ నిరాయుధీకరణ సమావేశాన్ని వాయిదావేసే లోపుగా పాశ్చాత్య ప్రతినిధులు ఒక సంపూర్ణమైన అణ్వస్త్రపాటవ పరీక్షల విరమణ పథకాన్నీ, ఒక తాత్కాలిక ఒప్పందాన్ని ఈ సమావేశంలో ప్రతిపాదించవచ్చుననే వార్తలు కూడా వినవస్తున్నాయి. రష్యా అమెరికాల ప్రతినిధులు ఈ పాశ్చాత్య ప్రతినిధుల ఉద్దేశాలను గురించి తమ సమావేశాలలో చర్చించి ఉండవచ్చునని ఇక్కడి దౌత్యవర్గాల పరిశీలకులు చెబుతున్నారు. అయితే వాస్తవం ఏమిటో తెలియడంలేదు.

నిన్న జరిగిన సమావేశానికి భారత, అరబ్ రిపబ్లిక్ దేశాల ప్రతినిధులను కూడా ఆహ్వానించాలని తాను ప్రతిపాదించగా దానికి శ్రీ డీన్ నిరాకరించాడని శ్రీ కుజ్నెత్సోవ్ వెల్లడించారు.

"నిరాయుధీకరణ విషయమై మెక్సికో, బ్రెజిల్ దేశాలు కూడా కొన్ని ప్రతిపాదనలు చేశాయి కదా, అట్టి సందర్భంలో ఏదో రెండు దేశాలకు మాత్రమే ఆహ్వానాలు పంపిస్తే ఇతరులకు అది సంకటంగా ఉంటుంది" అని శ్రీ డీన్ చెప్పారట.

ఈ సమావేశంలో శ్రీ కుజ్నెత్సోవ్ "చాలా కఠినంగా" మాట్లాడారని పాశ్చాత్య దౌత్యవర్గాలవారు చెబుతున్నారు.

"అమెరికా ఒక ప్రతినిధిని జెనీవాకు పంపింది. ఇంకొక ప్రతినిధి అట్లాంటిక్ కూటమి సమావేశానికి గాను ఏథెన్స్‌కు పంపింది. మరొక ప్రతినిధిని అమెరికా అణ్వస్త్రపాటవ పరీక్షల స్థావరమైన క్రిస్ మస్ దీవికి పంపింది. ఇక చూసుకోండి—ఇందులో అమెరికావారి నిజమైన విధానాన్ని ఏ ప్రతినిధి అనుసరిస్తున్నాడో వూహించడం సులభమే కదా! అది అలా ఉండగా అమెరికా అధికారులు ఇంకా అణ్వస్త్ర దాడులు జరిపే విషయమై మాట్లాడుతున్నారు. అట్లాంటిక్ కూటమి సైన్యాధికారులు సోషలిస్టు దేశాల ముఖ్యకేంద్రాలపై దాడిచేసే విషయమై పథకాలు వేస్తున్నారు." అని శ్రీ కుజ్నెత్సోవ్ ప్రసంగించారట.

దాని నాధారంగా అమెరికా ప్రతినిధి శ్రీ డీన్, రష్యాపై దాడి చేయాలని ఒకెంకా పథకాలు వేయుడంలేదని శ్రీ కుజ్నెత్సోవ్‌కు చెప్పడం తనకు చేతకాలేదని, ఈ విషయంలో తాను నిరాశచెందానని అన్నారట.

Printed and Published by S. Swamy B.A., on behalf of Andhra Prabha Limited and Printed at Andhra Prabha Press and published at Chittoor. Editor Neelamraju Venkataseshaiah.

బస్సుచార్జీ పేచీలో విద్యార్థుల ఆగడం

పోలీసులచే బలప్రయోగం: 12 మందికి గాయాలు

బర్ద్వాన్, ఆగస్టు 25—బస్సు సిబ్బందిలో కొందరి ప్రవర్తనకు అసమ్మతిగా ప్రదర్శనం చేస్తుండిన అల్లరి జనసమూహాన్ని చెదరగొట్టేందుకు నిన్న ఇక్కడ పోలీసులు బాష్పవాయువు లాఠీలు ప్రయోగించిన సందర్భంగా కొట్లాట వల్ల 12 మందికి—6 గురు పోలీసులు, 5 గురు విద్యార్థులు, దోవన పోతుండిన ఒక వ్యక్తి—గాయాలు తగిలినవి.

ప్రదర్శకులలో హెచ్చుమంది విద్యార్థులు. అంతకుముందు ఒక విద్యార్థిపై ఒక బస్సు కండక్టరు, క్లీనరు దౌర్జన్యం చేసినట్లు తెలిసింది.

అరసపు జిల్లా కలెక్టరు ద్వారా తెలిసిన వివరాలు యివి: స్థానిక కళాశాల విద్యార్థి ఒకరు బస్సులో ఎక్కి విద్యార్థుల పాసుకోసం నిర్ణయించిన చార్జీ యివ్వబోగా కండక్టరు నిరాకరించాడు. అంతటిలో తగాదా ప్రారంభం అయింది.

ఆ విద్యార్థి తన కళాశాలకు వెళ్ళి జరిగిన విషయం తోటి విద్యార్థులకు చెప్పాడు. పోలీసులు ఆ కండక్టరును, క్లీనరును అరెస్టు చేసి పోలీసు స్టేషన్‌కు తీసుకొని వచ్చారు.

ఈలోగా విద్యార్థులు బస్సు యజమానిని పట్టుకొని కళాశాలవైపు లాక్కొనిపోవడం ప్రారంభించారు. వారు పోలీసు స్టేషన్‌వద్దకు వచ్చేసరికి 500 మంది విద్యార్థుల ఉత్సవం కూడా అక్కడికి వచ్చింది. అప్పుడు పోలీసులు అడ్డపడగా కొట్లాట చెలరేగింది.

ప్రదర్శకులను ప్రతిఘటించి పంపివేసే నిమిత్తం అక్కడికి వెళ్ళిన యిద్దరు ఉపన్యాయాధికారులపై కూడా దౌర్జన్యం జరిగినట్లు తెలిసింది.

బాష్పవాయువు లాఠీ ప్రయోగం తర్వాత కూడా విద్యార్థులు ప్రదర్శనం సాగించడంవల్ల కళాశాల అధ్యాపకులు పోలీసు సూపరింటెండెంటు అరసపు జిల్లా కలెక్టరు తక్షణం అక్కడికి వెళ్ళారు. జరిగిన విషయంపై విచారణ జరిపి నేరస్థులను శిక్షిస్తామని అరసపు జిల్లా కలెక్టరు హామీ యిచ్చినమీదట ప్రదర్శకులు చెదరిపోయారు.

ప్లేగు వ్యాధితో మరణించిన శాస్త్రజ్ఞుడు

శాలిస్‌బరీ, ఆగస్టు 25—7 రోగ పరిశోధన కేంద్రం వద్ద న్యూమోనిక్ ప్లేగు వ్యాధితో మరణించిన ఒక శాస్త్రజ్ఞుడు గత 10 సంవత్సరాలలో 238 సార్లు ప్లేగు టీకాలను వేయించుకున్నారని ఒక పరిశీలన ద్వారా తెలిసింది.

ఈ అసాధారణమైన సాహస చర్యవల్ల శ్రీ జియోఫెరీ బేకన్ (44) మరణించినట్లు పరిశీలనవల్ల తేలింది.

పత్రికా ప్రకటనల వల్ల ఎక్కువ ప్రచారం జరగడం వల్ల ఒక సైనిక కార్యాలయం ఈ విషయంలో పరిశీలనజరిపింది.

మే 10న శ్రీ బేకన్ చివరిసారిగా టీకావేయించుకున్నారట. ఆగస్టు 1న మరణించారు.



మద్రాసు గౌడీయమఠంలో శుక్రవారంనాడు శ్రీ కృష్ణజయంతి ఉత్సవాలు కేరళ గవర్నరు శ్రీ వి. వి. గిరి అధ్యక్షతన జరిగినాయి. (ప్రక్కన ఉన్నవారు మఠం అధ్యక్షుడు శ్రీ భక్తివిలాస గోస్వామి.)

అగ్రకూటాలమధ్య భారతదేశం నిర్మాణాత్మకమైన మధ్యవర్తి

అమెరికా పార్లమెంటు సభ్యుని ప్రశంస

వాషింగ్టన్, ఆగస్టు 25—"ప్రచ్ఛన్న యుద్ధంలోని రెండు అగ్రకూటాల మధ్య నిర్మాణాత్మకమైన మధ్యవర్తిగా ఉండాలని భారతదేశం ఆశయం" అని భారత స్వాతంత్ర్య దినం 15వ వార్షికోత్సవ సందర్భంలో అమెరికా పార్లమెంటులోని డెమోక్రాట్ సభ్యుడు శ్రీ ఆడంక్లెటన్‌పోవెల్ చేసిన సూచనను అమెరికా పార్లమెంటు రికార్డులో ఎక్కించారు.

ఆ సందర్భంలో శ్రీ పోవెల్ చేసిన ఇతర అంశాలనుకూడా అమెరికాపార్లమెంటులో రికార్డు ఎక్కించారు. అందులో ఇలా ఉంది:

"భారతదేశం మానవజాతి గౌరవానికి సంబంధించిన ఆశయాలను దృఢంగా అంటిపెట్టుకొని ఉంది."

"గ్రామాలస్థాయికి ప్రజాస్వామ్యాన్ని విస్తృతం చేయడం ద్వారా భారతదేశం, ఒక వెనుకబడిన దేశం ప్రజలకు ప్రభుత్వ వ్యవహారాలలో పాల్గొనే నిజమైన అవకాశాన్ని కల్పించడానికి ఆశయాత్మకమైన నాయకత్వం ఏమి చేయగలదో ప్రపంచాని కంతటికీ ఆచరణరూపంలో చూపెట్ట కలిగింది."

"అంతర్జాతీయ రంగంలో భారతదేశం (న్యాయానికి) అనుకూలమైనదిగా ఆసియా ఆఫ్రికా ప్రపంచంలోని అధిక సంఖ్యాకుల అభిప్రాయాలను వ్యక్తంచేసే తటస్థదేశాల ప్రతినిధిగా ఉంది."

"నిజంగా మహాదాశయంతో కూడిన ప్రధాని శ్రీ నెహ్రూ, రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్‌ల నాయకత్వం క్రింద భారతదేశం ఆశయాత్మకమైన ప్రగతి పథంలో పురోగమించకుండా ఉండలేదు. అది భారతజాతి సంస్కృతికి సంబంధించిన సంపద."

వియత్నాం సమీపంలో పోరాటం

వియంటైన్, ఆగస్టు 25—దాదాపు 100 మియో గిరిజనులు తమను చుట్టుముట్టిన 500 మందలమంది వియత్నాం దళాలతో సామ్‌నువా రాష్ట్రంలోని ఫాంకోవద్ద గత మూడు రోజులుగా పోరాటం సాగిస్తున్నట్లు అమెరికా సైనిక వర్గాల ద్వారా తెలిసింది.

అయితే లావోస్‌లో వియత్నాం దళాలే లేవని అందువల్ల ఈ పోరాటం అసాధ్యమని ఒక పాథెట్ లావో సైనిక కమాండర్-జనరల్ ఫోనేసిపాస్కుత్ అన్నారు. తనకే విజయం ఏమీ తెలియలేదని కూడా చెప్పారు.

నెలపాటు మరొక సోషలిస్టు బహిష్కరణ

లక్నో, ఆగస్టు 25—నిన్న ఉత్తర ప్రదేశ్ శాసనసభలో సభాపతి ఆజ్ఞలను పదేపదే ఉల్లంఘించినందువల్ల మరొక సోషలిస్టు సభ్యుడు శ్రీ తేజ్‌ఖాన్ సింగ్‌ను నెలరోజులపాటు సభనుండి బహిష్కరించారు.

కాని తర్వాత రెవిన్యూ మంత్రి శ్రీ హుకుం సింగ్ ప్రతిపాదనపై బహిష్కరణ కాలాన్ని వారం రోజులకు తగ్గించారు.

సోషలిస్టు సభ్యుడిని బహిష్కరించాలనే తీర్మానంపై ఓటింగ్‌లో కమ్యూనిస్టులు, ప్రజాసోషలిస్టులు, స్వతంత్ర పార్టీ సభ్యులు పాల్గొనలేదు.

బహిష్కరించిన సభ్యుడు సభనుండి వెళ్లిపోయేందుకు నిరాకరించడంతో సభ శాంతిభద్రతల ఉద్యోగి వచ్చి సభ్యుడిని బలవంతంగా ఎత్తుకొనిపోయారు.

ఈ సంఘటనకు అసమ్మతిగా ప్రజాసోషలిస్టులు సభనుంచి నిష్క్రమించారు.

ఇంతలోకి సభలో సందరగోళం చెలరేగింది. సోషలిస్టు నాయకుడు శ్రీ ఉగ్రసేన్ మాట్లాడుతుండగా సభాపతి అరగంటసేపు సభను వాయిదా వేశారు.

శాంతికోసం ఒకపూట పస్తు

ప్రజలకు అఖిలభారత శాంతిసేన మండలి విజ్ఞప్తి

కలకత్తా, ఆగస్టు 26—సెప్టెంబరు 9వ తేదీన ఒకపూట భోజనం మానివేసి, ఆవిధంగా మిగిల్చిన డబ్బును శాంతి కృషికోరకై వారణాశిలోని అఖిలభారతశాంతి సేన మండలి కార్యాలయానికి పంపించవలసిందని మండలి దేశ ప్రజలకు విజ్ఞప్తి చేసినట్లు సంస్థ ప్రతినిధి ఒకరు నిన్న చెప్పారు. సెప్టెంబరు 9వ తేదీనే లండన్‌లో బెర్ట్రాండ్‌రస్సెల్ నాయకత్వాన అణ్వస్త్ర వ్యతిరేక ప్రదర్శనలు ప్రారంభమవుతాయి. ఆరోజున శాంతిసేనమండలి భారతదేశమంతటా ప్రదర్శనలు నిర్వహిస్తుంది. ఆరోజు శాంతియుతమైన వూరేగింపులు, బహిరంగ సభలు జరుగుతాయి.

మండలికి అధ్యక్షుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ్.

ప్రపంచ సమస్యలపై రష్యా వైఖరి

సంప్రదింపులకై మాస్కోకు థాంట్ రాక

మాస్కో, ఆగస్టు 26—ప్రపంచ పరిస్థితులు, ప్రస్తుతం సమితి పరిశీలనలు వున్న ప్రధాన సమస్యలపై సోవియట్ రష్యా వైఖరిని తెలుసుకోవటానికి, ఇక్కడి నాయకులతో చర్చలు జరిపే నిమిత్తం సమితి కార్యదర్శి ఉథాంట్ మాస్కోకు వచ్చారు. వారు రష్యా ప్రభుత్వ ఆహ్వానాన్ని పురస్కరించుకొని యిక్కడికి వచ్చారు. సెప్టెంబరు 18 న న్యూయార్కులో జరుగనున్న సమితి సర్వసభ్య సమావేశంలో రష్యా ప్రధాని శ్రీ కృశ్చేవ్ పాల్గొంటారా లేదా? అన్నవిషయం తెలుసుకోవటానికి శ్రీ థాంట్ హెచ్చు ఆసక్తి చూపుతున్నారు.

సమితికి సంబంధించిన ప్రధాన అంశాలపై తాను సోవియట్ నాయకులతో చర్చలు జరుపదలచుకున్నాననీ, ఈ సంప్రతింపుల వల్ల రష్యా వైఖరి అర్థం కాగలదని తాను ఆశిస్తున్నట్టు శ్రీ థాంట్ విమానాశ్రయానికి వచ్చిన పత్రికా ప్రతినిధులతో ముచ్చటిస్తూ అన్నారు.

శ్రీ యు థాంట్ సమితి కార్యదర్శిగా ఎన్నికైన తర్వాత ప్రథమంగా ఈ పర్యాయం మాస్కోకు వచ్చారు. వారికి సోవియట్ విదేశాంగ ఉప మంత్రి శ్రీ ఆర్కేడీ సోబోలోవ్, సమితి వ్యవహారాల శాఖ కార్యదర్శి శ్రీ యేల్‌జెనాకిసేలోవ్ స్వాగతం చెప్పారు.

శ్రీ యు థాంట్ మాస్కో నుంచి రేడియో ప్రసంగంచేయబోయే ముందు సోవియట్ వైమానిక దళాల తరపున కొందరు ఉన్నతోద్యోగులు వెళ్లని దుస్తులను ధరించి పూలగుచ్ఛాన్ని సమర్పించారు.

శ్రీ యు థాంట్ సోవియట్ వ్యోమగాములైన శ్రీ అండ్రియన్ నికోలోవ్, శ్రీ పొపొవిచ్‌ను చూచి వచ్చారు.

సోమవారం శ్రీ యు థాంట్ రష్యా అధ్యక్షుడు శ్రీ బ్రెజ్‌నదేవ్‌ను, విదేశీ వ్యవహారాల శాఖమంత్రి శ్రీ ఆంద్రీ గ్రోమికోను కలుసుకుంటారు. బర్మా రాయబారి కార్యాలయం వారు ఏర్పాటు చేస్తున్న సన్మాన సభలో కూడా పాల్గొంటారు.

మంగళవారంనాడు శ్రీ కృశ్చేవ్‌తో సంప్రతింపులు జరుప నిక. శ్రీ థాంట్ యాల్టా రాష్ట్రంలోని క్రిమియాకు వెళ్ళుతున్నారు.

90 వేల దొంగ బంగారం స్వాధీనం

డార్జిలింగ్‌లో

డార్జిలింగ్, ఆగస్టు 25—6567 నవరసాలను, 502 తులాల బంగారు కడ్డీలను ఒక టిబెట్ వ్యక్తిని స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలియజేశారు. ఈ బంగారం మొత్తం విలువ 90 వేల రూపాయలు ఆ వ్యక్తిని అరెస్టు చేశారు. మొన్న ఇక్కడ మరొక వ్యక్తిని అరెస్టు చేశారు. అతనినుంచి కొన్ని చైనా డాలర్లు స్వాధీనం చేసుకున్నారు.

మంచి పుస్తకాలు
జీవిత రహస్యాలు:- మీ దాంపత్యసుఖానికి అనేక కామ సూత్రాలు ... రూ. 3-50.
యువతి:- స్త్రీలను గురించి అనేక కుతూహల విషయాలు ... రూ. 3-50.
సంతానము:- గర్భనిరోధానికి 60 నవీన సులభ మార్గాలు ... రూ. 3-50.
ఉమ్మడి రహస్యాలు:- వ్యాపారంలో లక్షలు సంపాదించే అనేక కొత్తదారులు. రూ. 6-00
ఉద్యోగదర్శిని:- మనదేశంలోని అన్నిరకాల ఉద్యోగాలు, అర్హతలు, పొందే మార్గాలు. రూ. 5-00
ఆత్మజ్ఞానము:- శరీరానంతరం ఆత్మను గురించిన నవీన శాస్త్ర పరిశోధనలు. రూ. 2-50.
పోస్టేజి ఖర్చులుచితం. క్రింది ఎడ్రస్సుకు వ్రాస్తే వి. పి. పోస్టుద్వారా మీయింటికి పంపబడును.
దేశసేవ ప్రచురణలు, ఏలూరు, ఆంధ్ర

మంచి రహస్యం
గ్లోరియా ద్రవాన్ని మీ ముఖానికి రుద్ది తుడిచినంతలో అద్భుతమైన కాంతిని మంది అందాన్ని వెంటనే తెచ్చును ముఖంలో ముదిరూపును పోగొట్టి చక్కని లేతదనాన్ని తెచ్చును ఎండకువచ్చే నలుపును మొటిమలను సమూలంగా పోగొట్టును
వెల రూ 1-75 అన్ని షాపుల్లో దొరుకును
JANITA PRODUCTS, ELURU A P

ప్రకటన
ప్లేయర్స్ నేవీకట్ మీడియం మరియు విల్స్ గోల్డ్‌ఫ్లేక్ సిగరెట్లు
అలవికాని పరిస్థితులవల్ల, మేము తయారుచేస్తున్న సిగరెట్లు నాణ్యత తగ్గకుండా మిశాలన్న పొత్తుకారణంవల్ల ప్రజలు కోరుతున్న మేరకు ప్లేయర్స్ నేవీకట్ మీడియమ్ విల్స్ గోల్డ్‌ఫ్లేక్ సిగరెట్లను కొద్దికాలం వరకు తయారుచేసి, సరఫరా చేయలేకపోతున్నందుకు ది ఇంపీరియల్ టొబాకో కంపెనీ ఆఫ్ ఇండియా లిమిటెడ్ చాలా చింతిస్తున్నది. ఇందుకై కంపెనీ క్షమార్పణలు కోరుతూ, కొద్దికాలం ఈ ఇబ్బందిని భరించవలసిందిగా ఈ సిగరెట్లను కాల్చేవారిని అర్థిస్తున్నది.
పున్న సరుకు అందరికీ సమానంగా అందేటట్టు చేయడానికి, మామూలుగా ఈ సిగరెట్లు అమ్ముబడే ప్రాంతాలన్నింటిలోను ఇవి అమ్మేబడేటట్టు చూడ్డానికి సాధ్యమైనంత త్వరలోనే తగినంతగా సరుకును సరఫరా చేయడానికి కంపెనీ కృషి చేస్తున్నది.
ప్లేయర్స్ నేవీకట్ మీడియం మరియు విల్స్ గోల్డ్‌ఫ్లేక్ సిగరెట్ల చిల్లర అమ్మకం ధరలో మార్పులేదు 50 సిగరెట్ల డబ్బా రూ. 5/- 10 సిగరెట్ల పెట్టె రూ 1/- మాత్రమే.


IOB సేవింగ్స్ బ్యాంక్ నుండి మీ సొమ్మును వారానికి ముమ్మారు తీసుకోవచ్చు!
1 మీకు 3% చక్రవడ్డీ లభిస్తుంది—
2 చెక్కులను ఉపయోగించవచ్చు
3 కమీషన్ లేకుండా రూ 1,000/-ల వరకు ట్రాన్స్‌ఫర్ చేసుకొనే అవకాశము
25 YEARS SILVER JUBILEE
ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంక్ లిమిటెడ్
సెంట్రల్ ఆఫీసు: 151 మౌంట్‌రోడ్డు, మద్రాసు-2
IWT IOB 1842

★ అందానికి, ★ ఆనందానికి, ★ నాణ్యానికి

మోహన్ రేడియోలు
ఆంప్లిఫయర్లు
అద్వితీయం
మాన్యుఫాక్చరర్స్:
మోహన్ రేడియో అండ్ ఎలక్ట్రానిక్స్ మాన్యుఫాక్చరింగ్ కంపెనీ,
యిండస్ట్రియల్ ఎస్టేట్, సామర్లకోట, తూర్పుగోదావరి జిల్లా,
హెడ్డాఫీసు హమామ్ హౌస్, హమామ్ స్ట్రీట్, బొంబాయి-1.
ఆంధ్రదేశానికి సోల్ ఏజెంట్లు మెస్సర్స్ ట్రేడ్ ప్రమోటర్స్.
పోస్టు బాక్సు నెం 530, గాంధీనగరం, విజయవాడ—3.



THE LARGEST CIRCULATED TELUGU DAILY

Regd. No. A-4
ANDHRA PRABHA, CHITTOOR.
సంపుటి : 25 — సంచిక : 236
4 పేజీలు వెల : 7 నయాపైసలు
చిత్తూరు : మంగళవారం
28-8-1962

ఆంధ్రప్రభ

ఎడిటర్: నీలంరాజు వెంకటశేషయ్య

802571

SIMULTANEOUSLY PUBLISHED FROM CHITTOOR & VIJAYAWADA

పచ్చని ఆకులనుండి పాల తయారీ

లండన్, ఆగస్టు 27—

పచ్చి ఆకులనుండి పాలను తయారుచేసే నూతన విధానం ఒకటి హెర్ట్‌ఫర్డ్‌ గా ల్బిస్టన్ లోని శాకల పరిశోధనాగారంలోని శాస్త్రజ్ఞులు, డా. హూగ్ ప్రాంక్లిన్ నాయకత్వాన పరిశోధనలలో క్రొత్తగా కనిపెట్టినట్లు ఇచట తెలిసింది.

కారట్ ఆకులు, కాబేజీ ఆకులు మొదలైనవాటినుండి వీరు తయారు చేశారట. దాదాపు పచ్చని ఆకు లన్నింటినుండి పాలు తయారు చేయవచ్చునని వీరు చెప్తున్నారు.

చిత్తూరు లోక్‌సభ ఉపఎన్నికలో ఆచార్య రంగా విజయం

4 శాసనసభ నియోజకవర్గాలలో సంఖ్యాధిక్యత

మొత్తంమీద 1631 తేడా

(ఆంధ్రప్రభ ప్రతినిధి) చిత్తూరు, ఆగస్టు 27—

చిత్తూరు లోక్‌సభ నియోజకవర్గం ఉప ఎన్నికలో స్వతంత్రపార్టీ అభ్యర్థి ఆచార్య ఎన్. జి. రంగా 1631 ఓట్ల మెజారిటీతో గెలిచారు.

మొత్తం ఏడు శాసనసభా నియోజక వర్గాలలో నాలుగు నియోజక వర్గాలలో స్వతంత్రపార్టీకి సంఖ్యాధిక్యత లభించింది.

వేపంజేరిలో స్వతంత్రపార్టీకి 20488, కాంగ్రెసుకు 19518—చిత్తూరులో స్వ. పా.కు 24069, కాంగ్రెసుకు 17067—కుప్పంలో స్వ. పా. కు 13302, కాంగ్రెసుకు 14138 పలమనేరులో స్వ. పా. కి 23989, కాంగ్రెసు 10352—తవణంపల్లెలో స్వ. పా. కి 21607, కాంగ్రెసుకు 21234—పుంగనూరులో స్వ. పా. కి 18456, కాంగ్రెసుకు 21545, —మదనపల్లెలో స్వ. పా. కు 10260, కాంగ్రెసుకు 26655, ఓట్లు వచ్చాయి.

క్రిందటిసారి ఎన్నికలలో కాంగ్రెసు అభ్యర్థి శ్రీ అనంతశయనం అయ్యంగారికి 130026 స్వతంత్రపార్టీ అభ్యర్థి డా. సి. వి. ఎల్. నారాయణకు 106062 ఓట్లు వచ్చినాయి.

వేపంజేరి ప్రాంతంలో ఈ క్రింది విధంగా ఓట్లు వచ్చినవి:—

మొత్తం ఓట్లు	63794
సమోదైన ఓట్లు	41540
ఆచార్యరంగా (స్వ. పా)	20488
శ్రీ టి. ఎన్. విశ్వనాథరెడ్డి (కాం)	19518
మురిగిపోయిన ఓట్లు	1534

గత జాతీయ ఎన్నికలో వేపంజేరి శాసనసభ నియోజకవర్గంపైకి 51277 ఓట్లు సమోదైనవి. శ్రీ అనంతశయనం అయ్యంగారు (కాం) కు 23275, శ్రీ సి. వి. ఎల్. నారాయణ (స్వ.పా) 3975, శ్రీ కె. సిద్దయ్య నాయుడు (స్వ) కు 22772 ఓట్లు వచ్చినవి.

ఈ ఉప ఎన్నికలో వేపంజేరి నియోజకవర్గంనుంచి ఎన్నికైన స్వతంత్ర అభ్యర్థి శ్రీ జి. ఎస్. పట్టాభిరెడ్డి ఓడిన కాంగ్రెసు అభ్యర్థి శ్రీ ఎన్. పి. చెంగల్రాయనాయుడు కాంగ్రెసు పార్టీకే ప్రచారం చేశారు. కాని స్వతంత్రపార్టీ అభ్యర్థి శ్రీ ఆచార్య రంగాకు ఈ నియోజకవర్గంలో కాంగ్రెసు అభ్యర్థికన్నా 970 ఓట్లు అధికంగా వచ్చినవి.

చిత్తూరులో 7 రోజులు 144 సెక్షన్ అమలు

చిత్తూరు, ఆగస్టు 27—చిత్తూరు పురపాలకసంఘ ప్రాంతంలో నిన్న రాత్రి 12 గంటలనుంచి 7 రోజులపాటు 144 సెక్షన్ (నిషేధాజ్ఞలు) అమలు జరుపుతూ తాలూకా మేజిస్ట్రేటు ఒక ఉత్తర్వు జారీ చేశారు. ఈ ఉత్తర్వు ప్రకారం 7 రోజులపాటు ప్రజలెవ్వరూ రస్తాలపైన 5 మందికి పైగా ఒక చోట గుమికూడటం గానీ, కత్తులు, ఇతర బలమైన ఆయుధాలు పట్టుకొని నడవటం గానీ జరుగరాదు.

చిత్తూరు పార్లమెంటు నియోజకవర్గంలో జరిగిన ఉపఎన్నిక ఫలితంగా స్వతంత్రపార్టీ, కాంగ్రెసు పార్టీల కార్యకర్తల మధ్య తీవ్రమైన విభేదాలు చెలరేగి పట్టణశాంతికి భంగం కలిగే విధంగా ఉన్నందువలనే ఈ నిషేధాజ్ఞలను అమలు పరచడం జరిగింది.

నిన్న శాంతికి భంగకరమైన అలజడి సంఘటనలు కూడా సంభవించాయి. ఒక పార్టీ కార్యకర్తలు మరొక పార్టీ కార్యకర్తలపై రోషాలు పెంచుకుంటున్నారని అధికారులు అంటున్నారు. చిత్తూరులో ఈరోజు ఓట్ల లెక్కింపు జరుగుతున్నందువల అకస్మాత్తుగా ఉభయవర్గాలమధ్య తగాదాలు, కొట్లాటలు చెలరేగ వచ్చునని భావించడం జరుగుతున్నది.

నేపాలీలచే ఇద్దరు భారతీయుల హత్య

డార్జిలింగ్ జిల్లాలో దురాక్రమణ చర్య

కలకత్తా, ఆగస్టు 27—డార్జిలింగ్ జిల్లాలోని మిరిస్‌తానా ప్రాంతంలో ఒక గుడిశ వద్దకు నేపాళీ సైనికులు వచ్చి కాల్పులు జరిపారు. ఒక మనిషి తక్షణం మరణించాడు. మరొక మనిషి ఆసుపత్రికి పోయే దోవలో మరణించాడు. తర్వాత పోలీసులు అక్కడ వెతకగా నాలుగు ఉపయోగించిన గుండ్లు, ఒక ఉపయోగించని గుండు దొరికినాయి. ఎల్లలపై గస్తీని హెచ్చు చేశారు.

సమితి ప్రణాళికకు కాంగో సమ్మతి

లియోపాల్డ్‌విల్, ఆగస్టు 27—కటాంగా విలీనీకరణపై సమితి ప్రణాళికను కాంగో ప్రభుత్వంఅంగీకరించిందని ప్రధాని ఆడోలా చెప్పారు.

ప్రభుత్వ సమ్మతితో గల సమాధానాన్ని సమితి ప్రతినిధి శ్రీ గార్డినర్ కార్యదర్శి ఉథాంట్‌కు పంపినట్లు గతరాత్రి శ్రీ అడోలా ఒక రేడియో ప్రసారంలో చెప్పారు.

తన ప్రభుత్వం ఫెడరల్ రాజ్యాంగ ప్రణాళికను తయారు చేయడానికి ప్రయత్నాలు జరుపుతున్నదని శ్రీ అడోలా అన్నారు. వచ్చేనెల పార్లమెంటుకు ఈ ప్రణాళికను సమర్పించనున్నట్లు చెప్పారు.

బరేలీ జిల్లాలో మతకలహాలు

ఐదుగురి మృతి

బరేలీ, ఆగస్టు 27—బాహేరి తాలూకాలోని అంత్‌పూర్ గ్రామంలో మతకలహాలు జరిగి ఐదుగురు చనిపోయారు, 24 మందికి గాయాలైనాయి. కృష్ణజయంతి ఉత్సవాలపై ఎవరో అత్యాచారం చేసినారని ఉద్రేకాలు పెరిగి ఇట్లా అయినవట. 12 మందిని అరెస్టు చేశారు.

సమష్టి విపణిలో చేరికకు బ్రిటిష్ పౌరుల వ్యతిరేకత

కామన్వెల్తు స్నేహాలు పెంచుకోవాలని లండన్‌లో పెద్దపెట్టున ప్రదర్శనలు

లండన్, ఆగస్టు 27—రోమ్ ఒడంబడికకు బ్రిటన్ సంతకం చేయటాన్నీ, యూరప్ సమష్టి విపణిలో బ్రిటన్ చేరటాన్నీ తీవ్రంగా నిరసిస్తూ, బహిరంగంగా ప్రభుత్వాన్ని హెచ్చరించటానికి నిన్న లండన్ ఆల్బర్టు హాల్‌లో పెద్ద బహిరంగసభ జరిగింది.

సమష్టి విపణిలో సంప్రదింపులు వెంటనే ఆపివేయవలసిందనీ, రాబోవు కామన్వెల్తు ప్రధానుల సమావేశాన్ని సదవకాశంగా వినియోగించుకొని కామన్వెల్తు దేశాలతో సంబంధాలు దృఢతర మొనర్చుకొని పెంచుకొనేందుకు ప్రయత్నించాలనీ, సభవారు బ్రిటిష్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

సమష్టి విపణిలో బ్రిటన్ చేరటం, బ్రిటన్ యూరప్‌కు అమ్ముడుపోవటమేనని వేదికనుండి ఉపన్యాసకు లొక్కక్కరే గర్జించిన కొలదీ సభికులు కోలాహలంగా కరతాళ ధ్వనులు చేయసాగారు.

విపణిలో చేరికకు వ్యతిరేక ఉద్యమ అధ్యక్షుడు ఆలివర్ స్మిత్, "మన ప్రభుత్వంలో గుండె దిటవులేని నిరసులంతా చేరారు. వీరికి తనంతో గజగజ వణకుతూ వేయి సంవత్సరాల బ్రిటిష్ సంస్కృతిని, సాంప్రదాయాన్ని స్వాతంత్ర్యాన్ని, వ్యక్తిత్వాన్ని, రాజకీయ నైయక్తిక సర్వ స్వాతంత్ర్యాలను, చితికిన కుండపెంకులను యూరప్‌కు అమ్మివేయ చూస్తున్నారు" అని ధట్టించి చెప్పటంతో సభికులు హర్షధ్వానాలు చేశారు.

పార్లమెంటులో ప్రతిపక్షమైన కార్మిక పక్ష సభ్యుడు రిచర్డ్ మార్ష్, యూరప్ సమష్టి విపణిలో బ్రిటన్ చేరరాదని ఖండితంగా చెప్పారు. "ఎన్ని అవకతవకలున్నా, ఎన్ని వికృతాలున్నా, కామన్వెల్తులో ఒక సుగుణం ఉన్నది. ఇన్నాళ్ళుగా కామన్వెల్తు ప్రయోజనకరంగా పనిచేస్తూ రాగలటమే సుగుణమని" వర్ణించారు. సమష్టి విపణి ప్రతికూల సంఘ అధ్యక్షుడు జాన్ పాల్, కామన్వెల్తు దేశాలకు మిత్ర ద్రోహ మొనర్చి బ్రిటన్ యూరప్ సమష్టి విపణిలో చేరటం అధర్మమని హెచ్చరించారు.

మేజర్ జనరల్ హిల్టన్, "సమష్టి విపణి ధనికవరాల దొంగల దోపిడీ'యే తప్ప ఇతర ఆర్థికాదర్శాల సంస్థ ఏమీ కాదని విమర్శించారు.

కన్సర్వేటివ్ సభ్యుడైన సాండ్‌విచ్ ప్రభుత్వ బ్రిటిష్ ప్రధాని మాక్మిలన్ బెర్మూడా వెళ్ళినప్పుడు అమెరికా అధ్యక్షుడు కెన్నెడీ "బ్రిటన్ సమష్టి విపణిలో చేరా"లని ఆజ్ఞాపించినట్లు వెల్లడించారు.

"బ్రిటిష్ ప్రభుత్వానికి ఈ అమెరికా దాస్య ప్రగతి ఏల! తమ గొప్ప తంత్రా లన్నిటికి వంతపాట పాడాలని బ్రిటన్‌పై అమెరికా ప్రభావం చూపవలసిన పని ఏమి" అని వీరు వేదికనుంచి ఉరుము సాగారు

సమష్టి విపణిపై ప్రావ్దా విమర్శ

మాస్కో, ఆగస్టు 27—"సమష్టి విపణి కాపిటలిస్టు వర్గాలు, కాపిటలిజం కుళ్ళి ప్రణాళిపోయిన స్థితిలో ఆక్రమణలకు సైపూతలు మందులు వ్రాసి చికిత్సకై అథవా ఉపశమనకై చేస్తున్న తుది ప్రయత్నం. ఈ ప్రయత్నంలో సామ్రాజ్యవాదులు ద్వేషవర్గంగా నిలవడానికై తమ పరస్పర శత్రుత్వాలను కూడా విస్మరించి ఇలా కలవగలిగారు.

ప్రపంచ వాణిజ్య సమస్యల పరిష్కారానికి సర్వ ప్రపంచ దేశాల సమావేశం జరుగడం ఒక్కటే మార్గం". అని యూరప్ విపణిని విమర్శిస్తూ సోవియట్ అకాడమీ ఆఫ్ సైన్సెస్ ప్రపంచ వాణిజ్య ఆర్థికసంబంధాల శాఖ తయారుచేసిన రెండు పుటల వ్యాసాన్ని నిన్న ప్రావ్దా పత్రిక ప్రకటించింది.

5 కేంద్ర పాలిత ప్రాంతాల్లో ప్రజా ప్రభుత్వ స్థాపన

ఒక సంవత్సరంలోగా శాసనసభల ఏర్పాటు

ఢిల్లీ, ఆగస్టు 27—

ప్రస్తుతం కేంద్ర పాలిత ప్రాంతాలుగా ఉన్న హిమాచల్ ప్రదేశ్, మణిపూర్, త్రిపుర, గోవా, పాండిచ్చేరిలలోని ప్రాంతీయా పరిపాలనా మండలులను రద్దుచేసి, శాసన సభలను ఏర్పాటు చేయాలని ప్రతిపాదించడం జరిగినందున, ఈ ప్రాంతాలలో ప్రజాప్రతి నిధుల ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి ఒక సంవత్సరం కాలం పట్టవచ్చునని తెలుస్తోంది.

ఈ ప్రాంతాల విషయమై కేంద్ర న్యాయ శాఖమంత్రి శ్రీ ఎ. కె. సేన్ చేసిన సిఫార్సులకు మించి, త్వరగా ఈ ప్రాంతాలలో ప్రజాప్రతినిధుల ప్రభుత్వాన్ని స్థాపించే విషయమై ప్రధాని శ్రీ నెహ్రూ జోక్యం కలిగించుకున్నారని తెలుస్తోంది. గత పార్లమెంటు సమావేశంలో దేశీయాంగమంత్రి చేసిన ప్రకటనవల్ల ఈ కేంద్ర పాలిత ప్రాంతాల విషయంతో సేన్ సంఘం పరిశీలించవలసిన అంశాలను పరిమితం చేయడం జరిగింది.

ఈ ప్రాంతాలలోని పరిపాలనను క్రితంలో ఉండిన "సి" విభాగం రాష్ట్రాల విధానంలో ఏర్పాటు చేయాలని ప్రభుత్వం చేసుకున్న నిశ్చయాన్ని ప్రస్తుత పార్లమెంటు సమావేశాలు ముగిసేలోగా ప్రకటిస్తారని తెలుస్తోంది.

అయితే దీనికొరకు రాజ్యాంగాన్ని సవరించే శాసనాన్ని ఇప్పట్లో ప్రవేశపెట్టక పోవచ్చుననీ కొంత ఆలస్యం జరుగుతుందనీ తెలుస్తోంది.

అయితే ఢిల్లీ, అండమాన్స్, లక్కా దీవుల పరిపాలనా వ్యవస్థ మాత్రం ఇప్పుడున్న విధంగానే ఉంటుందనీ, పాతే ఢిల్లీపురపాలక సంస్థకు మాత్రం ఇంకా ఎక్కువ అధికారాలను ఇవ్వవచ్చునని తెలుస్తోంది.

హిమాచల్‌ప్రదేశ్ అదితరమైన అయిదు కేంద్ర పాలిత ప్రాంతాలకూ ప్రజా ప్రతినిధులతో కూడిన శాసనసభలనూ, శాసనసభలకు బద్ధులైన మంత్రివర్గాలనూ ఏర్పాటుచేస్తారు. ఈ శాసనసభలకు ముఖ్యంగా న్యాయభద్రతతో సహా అన్ని వ్యవహారాలలోనూ శాసనాలు చేసే అధికారాలు ఉంటాయి. అయితే వీటి పరిహద్దుల బాధ్యత మాత్రం కేంద్ర ప్రభుత్వ నిర్వహణలోనే ఉంటుంది.

హిమాచల్‌ప్రదేశ్, త్రిపుర, మణిపూర్ ప్రాంతాల శాసనసభలలోని ప్రజాప్రతినిధుల సంఖ్య ప్రస్తుతం ఆ ప్రాంతాల ప్రాంతీయ మండలులలోని ప్రతినిధుల సంఖ్యకు సమానంగానే ఉంటుందనీ, అయితే నియోజకవర్గాల విభజన విషయంలో మాత్రం కొంత మార్పు జరుగడం అనంభవమేమో కాదనీ తెలుస్తోంది. ఇకపోతే గోవా, పాండిచ్చేరి ప్రాంతాలలోని నియోజకవర్గాల విభజన దేశంలోని ఇతర రాష్ట్రాలలో అమలు జరిపిన సూత్రాలప్రకారమే జరుగుతుందని తెలుస్తోంది.

ఇరాన్‌కు అమెరికా అయుధ సహాయం

అమెరికా ఉపాధ్యక్షుడు జాన్సన్ ప్రకటన

టెహరాన్, ఆగస్టు 27—అమెరికా త్వరలోనే ఇరాన్‌కు ఆయుధ సైనిక సహాయాలకు ఒక పథకం ప్రారంభించ కలదని అమెరికా ఉపాధ్యక్షుడు లిన్‌డన్ జాన్సన్ నిన్న ఇక్కడ ప్రకటించారు. జాన్సన్ గత శుక్రవారంనాడు ఇక్కడికి వచ్చి షామహమ్మద్ రెజాపహ్లవీతో చాలసార్లు సంప్రదింపులు జరిపారు. అమెరికా సైనిక సహాయాన్ని గురించి షాతోనూ, ప్రభుత్వోద్యోగులతోనూ చర్చలు జరిపి నిన్న ఇప్పటిమండి అంకారా వెళ్ళారు.

ఇరాన్‌లో సంప్రదింపులు తను అనుకొన్న దానికంటే చాల ఎక్కువగా ఫలించినవని ఇరాన్ అమెరికాలు చాల సికాభిప్రాయంలో ఉన్నవని జాన్సన్ చెప్పారు.

అమెరికన్ ఉపాధ్యక్షుడు ఇప్పుడు ఆసియా ఆరబ్ ఆఫ్రికా రాజ్యాలను సందర్శిస్తున్నారు.

'చైనా, రష్యాలతో కలిసిపోతాం'

థాయ్‌లాండ్ బెదిరింపులకు కంబోడియా సమాధానం

ప్నాంపెన్, ఆగస్టు 26—"థాయ్‌లాండ్, దక్షిణ వియత్నాం ప్రభుత్వాలు నిత్యం కంబోడియాపై దాడిచేసే ప్రయత్నాలలో ఇలా మమ్మల్ని బెదిరించసాగి, మాకు ఇతర పరిష్కారమార్గం ఏదీ దొరకని పక్షంలో, కమ్యూనిస్టుచైనా, సోవియట్ రష్యాలతో సంబంధ బాంధవ్యాలు ఏర్పరుచుకో ప్రయత్నిస్తాం." అని నొరోదొం సిహనౌక్ రాకుమారుడు నిన్న ఇక్కడికి ఆగ్నేయంగా కొద్దిమైళ్ల దూరంలో ఉన్న అరాపాత్‌లో ఒక బహిరంగ సభలో ప్రకటించినట్లు కంబోడియా వార్తాసంస్థ తెలిపింది.

"కంబోడియా సైనికంగా ఇంత నిరసస్థితిలో ఉండడానికి అమెరికాయే ముఖ్య కారణం. నిత్యం ఈ రెండు పొరుగు దేశాలు మమ్మల్ని అవమానిస్తూ, బెదిరిస్తూ, దాడిచేస్తామని అదరగొట్టుతూంటే, మేము పిరికి పందలంగా వారు మూసుకుని పడిఉండాల్సిన స్థితిలో మమ్మల్ని శాశ్వతంగా పడేసి ఉంచాలని అమెరికా చూస్తున్నది.

త్వరలో ఈ పరిస్థితిని అంతమొందించగల పరిష్కార మార్గం కనపడకపోతే ఆత్మరక్షణకై చైనా రష్యాలతో స్నేహబాంధవ్యాలు పెంచుకోవడానికే ప్రయత్నిస్తాను" అని నొరోదొం రాకుమారుడు బహిరంగంగా తెలిపారు.

వివిధ రాష్ట్రాలలో వరదలు: 90 మంది మరణం

విశేషంగా పంటల నష్టం పశునష్టం

ఢిల్లీ, ఆగస్టు 27—వివిధ రాష్ట్రాలలో ఈనెల వరదలలో మొత్తం 90 మంది మరణించారు. 1803 పశువులు మరణించాయి. నీటిపారుదల, విద్యుచ్ఛక్తి శాఖలో మంత్రి శ్రీ ఒ. వి. అలగేశన్ నేడు పార్లమెంటు ఉభయ సభలకు సమర్పించిన ఒక ప్రకటనలో పై వివరాలు తెలిపారు.

అస్సాంలో వరదలు ఇదివరకూ ఎన్నడూ లేనంత తీవ్రంగా ఉన్నాయి. బీహారు, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాలలో కూడా తీవ్రంగా ఉన్నాయి. పశ్చిమ బెంగాల్, పంజాబ్, మధ్యప్రదేశ్, ఆంధ్రప్రదేశ్, మణిపూర్‌లలో వరదలు ఒక మోస్తరుగా ఉన్నాయి. వరదలవల్ల కలిగిన నష్టాన్ని అన్ని రాష్ట్రాలు ఇంకా పూర్తిగా అంచనావేయలేదు. కాని ఇప్పటివరకు ఇక్కడకు చేరిన సమాచారాన్ని బట్టి వివిధ రాష్ట్రాలలో ఈ ఏడాది వర్షాకాలం ప్రారంభమైనప్పటినుంచి 32,42,000 ఎకరాల వైశాల్యంగల 7527 గ్రామాలకు వరదల తాకిడి తగిలిందనీ, 34 లక్షలమంది ప్రజలు కష్టనష్టాలకు గురియైనారనీ తెలుస్తున్నది. ఉత్తరప్రదేశ్‌లో పంట నష్టాన్ని ఇంకా అంచనా వేయలేదు. మిగత రాష్ట్రాలలో 9,36,000 ఎకరాల పంటలు దెబ్బతిన్నాయి. 35,661 గృహాలు కూలిపోయాయి.

అస్సాంలో పరిస్థితి

అస్సాంలో విపరీతంగా వరదలకు గురియైనవి గోల్పారా, లఖింపూర్, కామరూప్, దర్రాంగ్, శిబసాగర్ జిల్లాలు సైన్యం సహాయంతో భారీ ఎత్తున సహాయక చర్యలు శీఘ్రగతిని సాగిస్తున్నారు. డిబ్రూఘర్‌పట్టణంలో పల్లపు ప్రదేశాలలో రెండు మూడు అడుగులలోతు నీరు నిలిచి ఉన్నప్పటికీ పట్టణం రక్షణకు చేసిన ఏర్పాట్లు ఏమీ దెబ్బతినలేదు. బ్రహ్మపుత్రానదికి, దాని ఉపనదులకుకూడా పెక్కుచోట్ల గండుపడ్డాయి. రాష్ట్రంలోని పెక్కు ప్రదేశాలలో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది.

బీహార్ పరిస్థితి

బీహారులో బాగ్మతి, కోసీ, బుర్హిగండక్, మహానందుల్లో వరదలు కొన్ని చోట్ల ఒక మోస్తరుగానూ, మరికొన్నిచోట్ల బాగా ఎక్కువగానూ ఉన్నాయి. కోసీనదిలో వరద మట్టం హఠాత్తుగా పెరగడంతో కొన్ని ప్రాంతాలు మునిగిపోయాయి. అయితే కోసీనది తూర్పు గట్టుకు, పడమర గట్టుకు, కోసీ ఆనకట్టకు అపాయం ఏమీ లేదు.

పంజాబ్‌లో

పంజాబ్‌లో సట్లెజ్, బియాస్, రావి, మార్కండ నదులలో వరదలు కొన్నిచోట్ల ఒక మోస్తరుగానూ, మరికొన్నిచోట్ల కొంచెం తక్కువగానూ ఉన్నాయి. పంతెసలకుగానీ, రవాదార్లకు గానీ, గట్లకుగానీ ప్రమాదం ఏమీ జరుగలేదు. 14,023 ఎకరాల వైశాల్యం 83 గ్రామాలకు వరదతాకిడి తగిలింది. 36 ఇండ్లు దెబ్బతిన్నాయి. ఒక వ్యక్తి మరణించాడు.

ఉత్తరప్రదేశ్‌లో

ఉత్తర ప్రదేశ్‌లో ఘాఘ్రా, రాప్తి, గండక్, రామ్‌గంగ, శారదానదులు వరదల్లో ఉన్నాయి. కొన్ని ప్రదేశాల్లో వరదలు తీవ్రంగా ఉన్నాయి. గోరఖ్‌పూర్ నగరానికి ప్రమాదం ఏర్పడే సూచనలున్నాయి. సహాయ చర్యలకొరకై రాష్ట్ర ప్రభుత్వానికి 32 మంది సైనిక ఉద్యోగులను, ఆరు పడవలను అందజేశారు.

తూర్పు పాకిస్తాన్ వరదల్లో 12 మంది మృతి

తూర్పు పాకిస్తాన్ వరదల్లో మరణించినవారి సంఖ్య నిన్నటికి 12 అయింది. నిన్న పలుగురు మరణించారు. వీరిలో ముగ్గురు పిల్లలు. వరదల్లో పెక్కు పశువులు కొట్టుకుపోయాయి. పంటలు విశేషంగా దెబ్బతిన్నాయి. డక్కా నగరంలోని కొన్ని ప్రదేశాలలో నీరు ఎదురురొమ్ములవరకు ఉన్నది. సైన్యం సహాయంతో సహాయ చర్యలు చురుకుగా సాగుతున్నాయి.

శుక్రగ్రహానికి అమెరికా రాకెట్

నూరు రోజుల ప్రయాణం

కానవరాల్ అగ్రం, ఆగస్టు 27—

శుక్రగ్రహానికి నూరు రోజులలో చేరేటట్లు ఒక రాకెట్‌ను అమెరికా నేడు ప్రయోగించింది. శుక్రగ్రహం దూరం 182000000 మైళ్ళు. డిసెంబరు మధ్యలో ఈ రాకెట్, శుక్రగ్రహానికి 10 వేల మైళ్ల సమీపానికి, పొగమంచు ప్రాంతంలోకి పోతుంది.

నేటి ఉదయం 6.53 కు ఈ 100 అడుగుల రాకెట్‌ను ప్రయోగించారు. ఈ రాకెట్‌లో 447 పౌండ్ల బరువుగల ఉపగ్రహం ఉన్నది. ఈ రాకెట్‌కు 5 ఇంజన్లు ఉన్నాయి. పైకివెళ్ళే సంరంభంలో నీలం—తెలుపు మంటలు గ్రక్కుతూ, దేదీప్యమానంగా ప్రకాశించి, పైకిపోయింది. ప్రయోగం అయిన ఏడు నిముషాలకు ఈ రాకెట్ సవ్యంగానే పోతున్నదని ప్రకటించారు.

తూర్పుపాకిస్తాన్ గుండా ఆచార్యభావే పాదయాత్ర

గౌహతి, ఆగస్టు 27—ఆచార్య వినోబాభావే సెప్టెంబరు 5 న అస్సాంలోని సోనారాత్‌గుండా తూర్పు పాకిస్తాన్‌లో ప్రవేశించి భూరుంగమారిలో మొదటి బస చేస్తారు. అక్కడినుంచి నాగేశ్వరీ, కూర్‌గ్రామ్, శివరామ్, లాల్‌మణిహారత్, హరగాచీ, రంగపూర్, ఫ్నాగాపూర్, దినపూర్, దోమోల్‌లలో ఆగుతూ సెప్టెంబరు 20 నాటికి పశ్చిమ బెంగాల్‌లోని రాధికాపూర్‌కు చేరుకొంటారు.

అల్జీర్స్ సమీపంలో భూకంపం

అల్జీర్స్, ఆగస్టు 27—అల్జీర్స్, పరిసర ప్రాంతంలో నిన్న స్వల్పంగా భూమి కంపించింది. మూడు సెకన్లసేపు ఈ కంపనం ఉన్నది. ఏ ప్రమాదాలూ, ప్రాణనష్టం సంభవించలేదు.

అనంతపురంజిల్లాకు 120 బావుల సబ్సిడీలు

రూ. 2500 వరకూ అప్పు: మంత్రి శ్రీ రామచంద్రారెడ్డి వెల్లడి

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

అనంతపురం, ఆగస్టు 27—

అనంతపురం జిల్లాకు ఈ ఏడు కొత్తగా 129 బావుల సబ్సిడీలు మంజూరు చేశామనీ, హెచ్చు మెట్టగావున్న ప్రాంతాలలో రైతులకు సబ్సిడీకాక అదనంగా రూ. 2500 ఋణం మంజూరు చేసే విషయమై ప్రభుత్వం ఆలోచిస్తుందనీ రాష్ట్ర రివిన్యు మంత్రి శ్రీ నూకల రామచంద్రారెడ్డి అన్నారు.

అనంతపురంజిల్లా ఉద్యోగులు, శాసన సభ్యులు సమితి అధ్యక్షులు సమావేశమైన సమష్టిసభలో ఉపన్యసిస్తూ మంత్రి శ్రీ రామచంద్రారెడ్డి ఈ క్రింది విధంగా అన్నారు:—తుంగభద్ర ఎగువకాల్వ, మధ్య పెన్నారు ప్రాజెక్టులు క్షామబాధితులకు వరప్రసాదం వంటివి. ఈ ప్రాజెక్టు క్రింద రోజూ 12600 మందికి పని కల్పించటం జరిగింది. ఈ అభివృద్ధి కార్యక్రమం యథావిధిగా కొనసాగేందుకు హెచ్చుగా ధనం మంజూరు చేయాలని ఎక్జిక్యూటివ్ ఇంజనీర్లు తెలియజేసిన అభిప్రాయాలతో నేను ఏకీభవిస్తున్నాను. ఈ కార్యక్రమాలన్నీ చాల ఉత్సాహంతో జరిపించటానికి ప్రభుత్వం అన్ని విధాల సహకరిస్తుందని హామీ ఇస్తున్నాను.

నేనీ జిల్లాలో 6 తాలూకాలు పర్యటించి వచ్చాను. ఇటీవల పడిన వర్షాలవల్ల రైతులకు కొంత ఉపశమనమే కానీ శాశ్వత నివారణకు దోహదం కాదు. ఈ ప్రాంతంలో నీటి పారుదల రవాణ వసతులు ఏర్పాటు చేయటానికి హెచ్చుగా నివారణ పనులు కల్పిస్తున్నారు. ఈ కార్యక్రమంలో యథావిధిగా కొనసాగగలదు.

ఈ ప్రాంతంలో హెచ్చుగా బావులు త్రవ్వించి చాకగా విద్యుచ్ఛక్తి సరఫరా చేయనిదే పరిస్థితులు కుదుటపడవని అర్థమౌతున్నది. మైసూరు రాష్ట్రంవలె రూ. 1500 తో బావులు త్రవ్వుకోలేని చోట్ల రూ. 2500 వరకూ ఋణాల మంజూరు చేయుటానికి ప్రభుత్వం యోచిస్తున్నది.

చౌక దుకాణాలకు ఆహార ధాన్యాల సరఫరా యథావిధిగా కొనసాగుతుందనీ, అడవులలో పుల్లరి చెల్లించకుండా పశువులను మేపుకొన వసతి కల్పించాలనీ ప్రజలు కోరారు. ఈ విషయాలను పరిశీలించి తగు న్యాయం కలుగచేస్తామని మంత్రి హామీ యిచ్చారు.

అనంతపురం జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను గురించి జిల్లా కలెక్టరు శ్రీ యం. యం. హాక్ ఒక నివేదికను సమర్పించారు.

శాసనసభ్యుడు శ్రీ టి. నాగిరెడ్డి మాట్లాడుతూ ఈ క్రింది విధంగా అన్నారు:—రాష్ట్ర రెవిన్యూ మంత్రి ఈ ప్రాంతంలో పర్యటిస్తున్నప్పుడు వర్షాలు కురిసినందున పరిస్థితులు చాల వరకూ కుదుటపడిందని మంత్రి భ్రమ పడటానికి వీలున్నది. దానివల్ల ప్రస్తుతం కొనసాగుతున్న అభివృద్ధి పనులు తగ్గించే ప్రమాదం వున్నది. గత 5 సంవత్సరాలుగా ఈ ప్రాంతంలో క్షామం సంభవించినందున నివారణ పనులు యథావిధిగా కొనసాగాలని కోరుతున్నాను.

హగరి

భైరవానితిప్ప ప్రాజెక్టు జలాలను కృష్ణాపురం, శెట్టూరు, మరి రెండు చెర్వులకు తరలించటంవల్ల అదనంగా 300 ఎకరాలను సాగులోనికి తీసుకురావచ్చనీ, హగం నదీజలాలను రాయదుర్గం తాలూకాలోని ఇతర చెర్వులకు కూడా తరలించి పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలనీ శాసనసభ్యుడు శ్రీ యల్. చిన్నపరెడ్డి కోరారు.

పెద్ద హగం, చిన్న హగం నదీజలాలను 15 మైళ్ళవరకూ తరలించటానికి కాల్వలు త్రవ్వించాలని, దానివల్ల హెచ్చుమందికి జీవన భృతి కల్పించవచ్చనీ, కాల్వలు త్రవ్వటానికి స్థానిక ప్రజలు శ్రమదానం చేస్తామని హామీ యిచ్చారనీ శాసన సభ్యుడు శ్రీ జి. సి. వెంకన్న అన్నారు. హగం నదీజలాలను కొట్నాల, హావలిగి, బయ్యాపురం, ప్రాంతాలకు తరలించటానికి పథకాలు తయారు చేయాలనీ వారన్నారు. పరిశీలిస్తామని మంత్రి హామీ యిచ్చారు.

వాషింగ్టన్, ఆగస్టు 25—అమెరికా నిన్న కెనడా సమీపంలో రెండు భూగర్భ అణ్వస్త్ర పరీక్షలను జరిపినట్లు అణుశక్తి సంఘం ప్రకటించింది. నిన్న జరిగినవి 48.49వ పరీక్షలు.

చైనాస్త్రీపై టిబెట్ బాలుని కాల్పులు

కాలింపాంగ్, ఆగస్టు 27—

ఇక్కడ చైనీస్ చెప్పుల దుకాణంలోకి మొన్న రాత్రి ఒక టిబెటన్ బాలుడు ప్రవేశించి కాల్పులు జరపగా దుకాణదారు భార్యకాలుకు గాయాలు తగిలాయి.

బాలుడు రెండు గుండ్లు పేల్చి చీకటిలోకి అదృశ్యమైనాడు. ఆ తరవాత ఈ దుకాణానికి 100 గజాల దూరంలో ఒక పిస్తోలు కనుపించినది.

ఒయామా అగ్నిపర్వతం నుంచి ఆవిరులు

టోక్యో, ఆగస్టు 27—టోక్యోకు దక్షిణాన గల మియాకెజిమా దీవిలోని ఒయామా అగ్నిపర్వతం శుక్రవారం రాత్రి హఠాత్తుగా రగులుకొనడం ప్రారంభించింది. లావా సముద్రంలోకి పారడం ప్రారంభించగానే పర్వతం నీటి ఆవిరితో నిండిపోయింది. ప్రజలంతా తమ తమ నివాసాలు వదలిపోయారు. 30 మందికి స్వల్పంగా గాయాలు అయినట్లు తెలుస్తోంది.

రు. 2 లక్షలు గల్లంతు చేసిన ఉద్యోగి అరెస్టు

పూనా, ఆగస్టు 27—2 లక్షల రూపాయల నిధులను దుర్వినియోగం చేసిన నేరానికి దేహూ రోడ్ కంటోన్‌మెంట్‌బోర్డు ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శ్రీ విశ్వనాధన్‌ను పూనా పోలీసులు మొన్న అరెస్టు చేశారు. భారత శిక్షాస్మృతి 409 సెక్షన్‌క్రింద శ్రీ విశ్వనాధన్ పై కేసు బనాయించారు.

బొంబాయి నగరంలోని జిల్లా కాంగ్రెసు విభజన

ఆదేశాలకు విరుద్ధంగా ప్రదేశ్ కాంగ్రెసు కార్యవర్గం చర్య

బొంబాయి, ఆగస్టు 27—

అఖిలభారత కాంగ్రెసు సంఘం ప్రధాన కార్యదర్శి ఆదేశాలకు వ్యతిరేకంగా బొంబాయి ప్రదేశ్ కాంగ్రెసు కార్యవర్గం నిన్న బొంబాయి నగరంలోని జిల్లా కాంగ్రెసు సంఘాన్ని మూడు జిల్లా కాంగ్రెసు సంఘాలుగా విభజించాలని క్రితంలో తాను చేసిన తీర్మానాన్ని అమలు జరిపింది.

నూతనంగా సృష్టించిన ఈ మూడు జిల్లా కాంగ్రెసు సంఘాల కార్యవర్గాలను ఎన్నికలను జరిపిన అనంతరం, ప్రదేశ్ ఎన్నికల ఉద్యోగి శ్రీ కె. ఎం. భూపురియా ఈ మూడు నూతన జిల్లా కాంగ్రెసు సంఘాల కార్యవర్గం సభ్యుల పేర్లను ప్రకటించారు.

బొంబాయి నగరంలోని జిల్లాకాంగ్రెసు సంఘాన్ని మూడు జిల్లా కాంగ్రెసు సంఘాలుగా విభజించి వాటికి కార్యవర్గాలను ఎన్నుకునే కార్యక్రమాన్ని ఆపివేయవలసినదిగా అఖిల భారత కాంగ్రెసుసంఘ ప్రధానకార్యదర్శి పంపిన ఒక తంతి సందేశాన్ని చూచిన పిమ్మట నిన్న సాయంకాలం బొంబాయి ప్రదేశ్ కార్యవర్గం ఒక అత్యవసర సమావేశాన్ని జరిపి, బొంబాయి నగరంలోని జిల్లాకాంగ్రెసు సంఘాన్ని విభజించాలనే తన తీర్మానాన్ని అమలు జరుపడానికి నిర్ణయించింది.

అఖిలభారత కాంగ్రెసు కార్యదర్శి ఈ ప్రదేశ్ కాంగ్రెసు కార్యవర్గానికి పంపిన సందేశంలో ఈ బొంబాయి నగర కాంగ్రెసు సంఘం విభజన విషయమై పరిశీలించడానికి అఖిలభారత కాంగ్రెసు అధ్యక్షుడు ముగ్గురు సభ్యులతో కూడిన ఒక సంఘాన్ని ఏర్పాటు చేశారనీ అందులో కేంద్ర ఆహారశాఖమంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్ రక్షణశాఖమంత్రి శ్రీ వి. కె. కృష్ణమీనన్, మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వై. బి. చవన్‌లు సభ్యులుగా ఉన్నారనీ, అందువల్ల బొంబాయి ప్రదేశ్ కాంగ్రెసు కార్యవర్గం ఈ విషయమై తన తీర్మానాన్ని అమలు జరుపకుండా వేచి ఉండాలని తెలియజేశారు.

ఈ సందేశాన్ని చూసిన వెంటనే బొంబాయి ప్రదేశ్ కాంగ్రెసు కార్యవర్గం సమావేశమై అఖిలభారత కాంగ్రెసు కార్యదర్శి ఇట్టి ఆదేశాన్ని పంపినందుకు తన విచారాన్ని ప్రకటిస్తూ ప్రదేశ్ కాంగ్రెసు కార్యవర్గం పూర్తిగా తనకు సంబంధించిన వ్యవహారంలో తీసుకున్న చర్యను ఇంతకాలం గడిచిన పిమ్మట వెనుకకు తీసుకొనడం ఆచరణ సాధ్యం కాదని, అలా చేయడం సమంజసంగానూ, గౌరవప్రదంగానూ ఉండదని తెలుపుతూ బొంబాయి నగర కాంగ్రెసు సంఘం విభజన విషయమై తాను చేసిన తీర్మానాన్ని అమలు జరుపడానికే నిశ్చయిస్తూ తీర్మానించింది.

నూతనంగా సృష్టించిన మూడు జిల్లా కాంగ్రెసు సంఘాల ప్రాంతాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి: బంద్రానుండి విలేపార్లే వరకు మొదటిది. అంధేరీనుండి బోరీవాలీ వరకు రెండవది. కుర్లా, చెంబూర్, ములుండ్‌లతో కూడినది మూడవది.

అశోకా రాయల్‌టూత్ పౌడర్ డీలక్స్

విజయా కెమికల్స్ మద్రాసు-7

ఏజంట్లు కావలెను
1963 కు మా ఆఫ్‌సెట్ వివిధ రంగుల బొమ్మల కాలెండర్లకు డైలీ షీట్ ఆఫ్ క్యాలెండర్లకు చురుకుదనము, పలుకుబడి గల ఏజంట్లు కావలెను. మిగతా వివరములకు 15 న. పై. స్టాంపులతో వ్రాయండి.
SAMPATH PRESS
(Phone 24182)
42, Elephant Gate Street,
MADRAS-1.

టెక్కలి డాక్టరుగారి సలహాను తే. 28-8-62 ఉ.8 నుండి 12 సా.3 నుండి 5
లివర్ అండ్ స్ప్లీన్ (బిళ్ల) వ్యాధుల విషయమై పొందుడు
కృష్ణా అండ్ కో., ఏలూరు
ది ఒరిజినల్ లివర్ రెమిడీ హోమ్ (రిజిష్టర్డ్) విశాఖపట్నం-1

కిలోల లోనే కొనండి

దేశమంతటా మెట్రిక్ తూనికలను విరిగా వాడితేనే న్యాయముగాను త్వరితముగాను బేరసారాలు జరగడానికి వీలు. ఏరుమాణాలలోనే, ఉదాహరణకి: 1 కిలోగ్రాం, 500 గ్రాములు 200 గ్రాములు లెక్కపైన కొనండి
1 కిలోగ్రాం = 86 తులాలు
1 సేరు (= 80 తులాలు) 1 రూపాయికి అమ్ముతూవుంటే, 1 కిలో 1రూ. 7న. పై. లకు అమ్మాలి.
భారత ప్రభుత్వమువారిచే జారీచేయబడినది. DA 61/3

నోటీసు
1963 సంగను ఆదిలాబాద్ ఫారెస్టు డివిజన్ సాలీనా వేలములు

కొన్ని మేజర్ ఫారెస్టు ప్రొడ్యూసు (Timber Compes etc.) అమ్మకం కంట్రాక్టులు 1962 సెప్టెంబరు 7, 8 తేదీలలో ఉ. 11 గం.కు అమలులోనున్న ఫారెస్టు కంట్రాక్టు రూల్సు ప్రకారం ఆంధ్రప్రదేశ్, ఆదిలాబాద్, డివిజనల్ ఫారెస్టు ఆఫీసు, వేలం హాలులో జరుగును.

కే. సి. జే. జోన్స్,
డివిజనల్ ఫారెస్టు ఆఫీసర్, ఆదిలాబాద్.

కావలెను
4 డజన్ల పాస్పోర్టులకు రోజూ ఆర్డర్లు బుక్ చేయగల ఏజంట్లు కావలెను. నెలకు జీతం రు. 200/— శాంపిల్ సెట్టు రు. 10/— (వాపసు చేయబడును)
SATISH & CO. JUMMA MASJID, DELHI-6.

సంగ్రహ ప్రకటన
ప్రకటన
ఇందుమూలముగా అందరికి తెలియజేయునది ఏమనగా, నాకు హక్కు కలిగి నా స్వాధీనానుభవములో వుండు చిత్తూరు టవున్, మాదాగుడి వీధిలో కొత్త మునిసిపల్ డోరు నెం. 12—1—24 కలిగిన యింటిని ఎవరెవరో విక్రయమునకు యిచ్చేలాగున వదంతి పుట్టిస్తున్నారు. నేనుతప్ప యింకెవ్వరికిన్ని సదరు యింటిని ఏలాటి పరాధీనము చేయుటకు హక్కులేదు. గనుక, సదరు ఇల్లు విషయమై ఎవ్వరుగాని ఏలాటి జోక్యము పుచ్చుకోకూడదు. మరి ఎవ్వరికిన్ని సదరు యింటిలో ఏలాటి అనుభవములేదు.
ఎస్. మునవాల వాయికర్,
మాదాగుడి వీధి, చిత్తూరు.

శుభకృతునామ సంవత్సరం
శ్రావణ బహుళ చతుర్దశి
1962 ఆగస్టు 28, మంగళవారం
బహుళ చతుర్దశి: రా. తె. 6—1 గం. వరకు
ఆశ్లేష: రా. తె. 6—1 గం. వరకు
వర్జ్యం: 31—0 ఘడియలకు పైగా

ఆంధ్రప్రభ
1962 ఆగస్టు 28, సోమవారం

వరదల బీభత్సం
ఉత్తర ప్రదేశంనుంచి తూర్పు పాకిస్తాన్‌వరకు యీ సంవత్సరం వరదల మూలంగా కల్పితమైన బీభత్సం చూస్తూంటే వరదల నివారణకై మన ప్రభుత్వాలు చేసే ప్రయత్నాలలో ఏదో పెద్ద లోపమున్నట్టే తోస్తున్నది. అసలీ సమస్యకు యివ్వవలసినంత ప్రాధాన్యం యివ్వడం లేదేమో అనుకోక తప్పదు.

ఇరిగేషన్ పథకాలపట్ల ఉండే శ్రద్ధ వరద నివారణ పథకాలపట్ల మృగ్యంగా ఉంటున్నది. ఫలితంగా వివిధ ప్రాంతాల పరిస్థితులు సంచి లాభం చిల్లి కూడదీసిన చందంగా ఉంటున్నాయి. వరదలనేవి తాత్కాలిక పరిహారాల నపేక్షించే విపత్తులచే దృష్టి తొలగనంతవరకూ యీ పరిస్థితి చక్కబడనేరదు.

ఉత్తర భారతంలోని గంగా, బ్రహ్మపుత్రాలూ వాటి ఉపనదులూ యీ ఏడు కూడా విపరీతంగా పొంగి, అనేక విధాలుగా ఆస్తినష్టం పశునష్టం, జననష్టం కల్పించాయి. ముఖ్యంగా అస్సాం రాష్ట్రానికి కలిగిన నష్టం చెప్పనలవికావు. ఒకచోట యీ వరదలో ఒక ఏనుగే కొట్టుకొని వచ్చిందంటే దాని ఉధృతం ఎంతటిదో ఊహించుకోవచ్చు.

భూగర్భంలో కలిగిన మార్పుల ఫలితంగా లోగడనే బ్రహ్మపుత్ర నదీగర్భం పైకులేచింది. దానికి తోడు, బ్రహ్మపుత్రలోయ యందంతటా విపరీతమైన వర్షాలు కురిశాయి. ఇక వరదనీరు కట్టలు తెంచుకొని రాష్ట్రమంతటా విలయతాండవం చెయ్యడంలో ఆశ్చర్యమేమున్నది?

వరద నీటి ప్రవాహవేగానికి బీహారులో ఒక ఉపనది తన మార్గమే మార్చుకుంది. అయితే, బీహారుకు యిటీవల విపరీతమైన అనావృష్టి సంప్రాప్తించినందున యిప్పుడే వరదలమూలంగా పడే కష్టా పడ్డప్పటికీ తరువాత వరిసాగుకు కొంత నీరేర్పడుతుందని సంతోషించేవారు కూడా కొందరున్నారు. అయితే, యింత మాత్రాన యీ వరద లీలా ప్రతి సంవత్సరం వస్తూ ఉండాలని ఎవ్వరూ అనలేరు కదా!

అనావృష్టికి పరిహారం అతివృష్టి వరదలూకావు. నదులపై యిరిగేషన్ ప్రాజెక్టుల నొకవైపున నిర్మించుకుంటూ, వేరొకవైపున అవి కట్టలు తెంచుకొని వినాశం కల్పించకుండా తగిన కట్టుదిట్టాలు చేసుకోడమే కర్తవ్యం. దేశమంతటా వరదల నివారణను కేంద్ర ప్రభుత్వం తన ప్రత్యేక బాధ్యతగా స్వీకరించడం అవసరమని ఇంజనీర్ల మహాసభ యీ మధ్య ఒక సిఫారసు చేసింది. దేశాభ్యుదయం దృష్ట్యా యీ సమస్యకు ఎంతటి ప్రాధాన్యం యివ్వవలెనో హెచ్చరిక చేస్తున్నదీ ప్రతిపాదన.

వరదలు అమాంతంవచ్చి పడ్డప్పుడు, ప్రజల కష్టనివారణకు అటు ప్రభుత్వ శాఖలు యిటు ప్రజాసేవా సంఘాలూ కూడా నిర్నిద్ర దీక్ష వహించవలసి ఉంటుందనేది వేరుగా చెప్పవలసిన పనిలేదు. అస్సాంలో యీ తాత్కాలిక జలప్రళయం మధ్య చిక్కుకున్న ప్రజలకు సహాయపడే నిమిత్తం సైనిక దళాలు నిర్విరామంగా పనిచేస్తున్నాయి. నిరాశ్రయులైన జనులను నావలపై సురక్షితస్థానాలకు చేర్చడమే కాక హెలికాప్టర్ల ద్వారా ఆహారపదార్థాలు అందజెయ్యవలసిన పనికూడా సైనికదళాలకు విశేషంగా తగిలింది.

నదులపై వీలైనన్ని రిజర్వాయర్లు కట్టడం వరదల ఉధృతాన్ని తగ్గించడానికి ఎక్కువ సహాయకారి అవుతుందన్నమాట నిజమే. కాని, అట్టి సమగ్ర పథకాలు వెంటనే సాధ్యపడనప్పుడు, కరకట్టలు ఎత్తుచెయ్యడం వరదనీటి మళ్లింపు పథకాలు చేపట్టడం వంటి పనులను ఎంతమాత్రం అశ్రద్ధ చెయ్యరాదు. ఆపద రానిచ్చి ఆదుకోడంకంటే రాకుండా కాపాడడం వేయి మడుగు లెక్కువ ఉపయోగకారి కదా!

మాస్కోలో ఉథాంట్
మాస్కో, ఆగస్టు 27—సమితి కార్యదర్శి ఉథాంట్ నిన్న మాస్కోకు చేరుకున్న తర్వాత నేడు నగరాన్ని చూడడానికి వెళ్లాడు.

లెనిన్ కార్యాలయం, క్రెమ్లిన్ ఆయన నివాసస్థలం, ఆయుధాగారం మొదలైన ప్రాంతాలను దర్శించారు.

సోవియట్ యూనియన్ జాతీయ ఆర్థిక విధానం, విజయాలకు సంబంధించిన ప్రదర్శనలు ఉథాంట్ దర్శించారు. ప్రదర్శన వద్ద ఉండే పుస్తకంలో ఆయన ఇట్లా వ్రాశారు: "నా జీవితంలో ఇది చాలా ఆనందకరమైన దినం. అసందర్భమైన, అనవసరమైన యుద్ధాలను మానవులు వదలుకుంటే ఎంత అభివృద్ధి సాధ్యమయ్యేది!"

"ప్రజాశ్రేయస్సు సంతోషాలు వర్ధిల్లేటట్టుగా మనం భవిష్యత్తును నిర్మించుకొనవచ్చు. సోవియట్ ప్రజలు, ప్రభుత్వ విజయాన్ని నేను కాంక్షిస్తున్నాను."

విశ్వవిద్యాలయాలలో విద్యార్థులకు ప్రవేశం
కులమత ప్రాంతీయ పట్టింపులు కూడదని తీర్మానం
బొంబాయి, ఆగస్టు 27—

జన్మస్థలం, నివాసస్థలం, కులం, మతం పేరిట ఏ విద్యార్థికీకూడా విశ్వవిద్యాలయాలలో ప్రవేశాన్ని తిరస్కరించ కూడదని జాతీయైక్యతపై ప్రాంతీయ మండలుల సంఘం ప్రకటించినది.

ఈ సంఘంలో దేశీయాంగమంత్రి శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి, ఐదు ప్రాంతీయ మండలుల ఉపాధ్యక్షులు ఉన్నారు. విశ్వవిద్యాలయాలలో విద్యార్థులను చేర్చుకొనేటప్పుడు కుల మత ప్రాంతీయ పట్టింపులను తొలగించడానికై తగు సలహాలు యిచ్చే నిమిత్తం 5 గురు సభ్యులతో ఒక పరిశీలక సంఘాన్ని నియమించాలని సూచించారు.

సంఘం చేసిన ఇతర సూచనలు: ఇంగ్లీషును హిందీని విద్యార్థులకు ఇంకా చిన్నతనంనుంచే బోధించాలి. ఆంగ్లభాషను ఆంధ్రప్రదేశ్, బీహార్, జమ్ము, కాశ్మీర్, ఒరిస్సా, పంజాబ్‌లలో 6 వ తరగతి నుంచీ నేర్పాలి. మైసూరు, మదరాసు, ఢిల్లీలలో 5 వ తరగతి నుంచీ నేర్పాలి. భాషాల్పసంఖ్యాకులకు మాతృభాషలో బోధనా వసతులు కల్పించాలి.

వివిధ రాష్ట్రాలలో ప్రభుత్వోద్యోగులలోనే భాషాల్పసంఖ్యాకులను తీసుకునేటప్పుడు కూడా పరీక్షలలో ప్రత్యేక వసతులు కల్పించాలి. జాతీయైక్యతా సమ్మేళనాలను దేశవ్యాప్తంగా జరిపించాలి.

లాల్ బహదూర్ సూచన: కొన్నిరాష్ట్రాల తిరస్కృతి
దేశ విచ్ఛిన్నకరశక్తుల అణచివేత, జాతీయైక్యత ఆవశ్యకతను ప్రజలకు బోధించే నిమిత్తం అఖిలభారత వ్యవస్థ నొకదానిని రూపొందించాలన్న తన సూచనను కొన్ని రాష్ట్రాలు ఆమోదించడానికి ముఖ్యమంత్రులు ఈ దఫా సమావేశమయినప్పుడు ఈ విషయమై తిరిగి ప్రస్తావించనున్నట్లు శ్రీ శాస్త్రి సంఘ సమావేశంలో తెలిపారు.

ప్రాంతీయ మండలుల ఉపాధ్యక్షులు: శ్రీయుతులు నీలం సంజీవరెడ్డి (దక్షిణం), చవన్ (పశ్చిమం), బి. బి. మండ్లాయ్ (మధ్యప్రాంతం) మోహన్‌లాల్ సుఖాడియా, (ఉత్తరం), సి. బి. గుప్తా. తూర్పు ప్రాంత ఉపాధ్యక్షులు శ్రీ బి.పి. సేన్‌కు అస్వస్థత వల్ల హాజరుకాలేక పోయారు.

జాతీయైక్యతా మండలి, ముఖ్యమంత్రుల సమావేశం సిఫారసులను వివిధ రాష్ట్రాలలో అమలును గురించి శ్రీ శాస్త్రి సంతృప్తి వెల్లడి చేశారు. వివిధ రాష్ట్రాలలో వెనుకబడ్డ జాతుల కులాల అభ్యున్నతికై ఆ శాఖల మంత్రులు కొన్ని సిఫారసులను చేశారని, వీటితోపాటు ధేబర్ సంఘ సిఫారసులను గురించి కూడా లోకసభ చర్చిస్తున్నదని శ్రీ శాస్త్రి తెలిపారు.

'భారత సంస్కృతి పట్ల రష్యా ఆసక్తి'
కలకత్తాలో చిత్రకళాప్రదర్శనం
కలకత్తా, ఆగస్టు 27—"భారతీయ సంస్కృతి పట్ల రష్యా ఆసక్తి" అనే చిత్రకళా ప్రదర్శనానికి ప్రముఖ చిత్రకారుడు శ్రీ అతుల్ బోస్ నిన్న ఇక్కడ ప్రారంభోత్సవం చేశారు. ఈ ప్రదర్శనం భారత—రష్యా సాంస్కృతిక మైత్రీ సంబంధాలను ప్రతిబింబిస్తుంది. ఈ ప్రదర్శనంలో 50 చిత్రాలు ఉన్నాయి. భారతదేశంలో నివసిస్తున్న ప్రముఖ రష్యన్ చిత్రకారులు కొందరి చిత్రాలుకూడా వీటిలో ఉన్నాయి. భారత—రష్యా సాంస్కృతిక సంఘం ఆధ్వర్యాన ఈ ప్రదర్శనం ఏర్పాటు చేశారు.

కామన్వెల్తు విద్యార్థులకు బ్రిటన్‌లో వార్షికాలు
లండన్, ఆగస్టు 27—కామన్వెల్తు దేశాల నుండి వచ్చిన పట్టభద్రులు 400 మందికి బ్రిటన్‌లో ఉపాధ్యాయుల శిక్షణ చదువులకు బ్రిటిష్ ప్రభుత్వం ఈ సంవత్సరం ఈయనున్న 400 వార్షికాలలో 150 మంది ఎన్నుకొన్న పేర్లను ఇప్పటికి బ్రిటిష్ ప్రభుత్వం ప్రకటించింది.

కామన్వెల్తు దేశాలలో ఉపాధ్యాయ శిక్షణ పొందిన ఉపాధ్యాయులు చాల కొరతగా ఉండుటచే బ్రిటిష్ ప్రభుత్వం ఈ పంచవర్ష ప్రణాళికను మొదలుపెట్టిన తరువాత ఇది మూడవ సంవత్సరం.

ఈ వార్షికాలు పొందిన భారతీయులు తొమ్మిదిమంది ఉన్నారు. శ్రీయుతులు పి. ఎస్. ఆత్వాల్, డి. పురోహిత్, డి. పింగ్, ఆర్.సి. డాన్ హెచ్. ఎల్. అగర్వాల్, హెచ్. కె.రావు, వి. ఎం. వేణు, ఎ. కె. బారువాయా, హెచ్. ఎం. బర్కాకుర్.

నగరపాలక సంస్థలకు నమూనా నిబంధనలు
రూపొందించడానికై సంఘాన్ని నియమించాలని సూచన
బెంగుళూరు, ఆగస్టు 27—

నగరపాలక సంస్థలకు నమూనా నిబంధనలను రూపొందించే నిమిత్తం ఒక సంఘాన్ని నియమించాలని నగరపాలక సంస్థల సభలో సూచించారు.

మేయర్లకు పార్టీల జెండా కూడదన్న సమస్యపై సభలో చర్చించారు.

ఇంకా ఈ సూచనలు చేశారు: ప్రస్తుత సంస్థల పదవీకాలం ఐదేళ్లలో ముగిసిపోవాలి. సంస్థల ఎన్నికలు రాష్ట్ర శాసనసభ, పార్లమెంటు ఎన్నికల సమయంలో జరగకూడదు.

మంచినీటి సరఫరా: మురుగు నివారణ
పట్టణ ప్రాంతాలలో మంచినీటి సరఫరా పథకాలకై కేంద్రప్రభుత్వం విరివిగా సబ్సిడీలు ఇవ్వాలి. అంతర్రాష్ట్ర నదీతోయ వ్యవస్థల ద్వారా మంచినీటి సరఫరా అవకాశాలను గురించి పరిశీలించే నిమిత్తం మరొక ప్రత్యేక సంఘాన్ని నియమించాలి.

మురుగు నివారణకు కూడా సబ్సిడీలు ఇవ్వాలి. ప్రత్యేకంగా ఆరోగ్యమైన పద్ధతులలో చౌకగా ఇళ్ళను నిర్మించి పౌరులకు చౌకగా అద్దెకు ఇవ్వాలి.

ప్రభుత్వం ఆస్తులపై పన్నులు విధించే హక్కు
ఈ సంస్థల ప్రాంతాలలో స్థిరాస్తుల బదిలీలపై పన్నులు, మోటారు బళ్ళు, వినోదాలపై పన్నులవల్ల రాబడి అంతనూ రాష్ట్ర ప్రభుత్వాలు ఈ సంస్థలకే ఇవ్వాలి.

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆస్తులపై ఈ సంస్థలు పన్నులు విధించే అవకాశం కల్పించాలి. భవనాలు, భూములపై ఒకే పద్ధతిలో పన్నులు వేసే నిమిత్తం పరిశీలనలు జరపడానికై మరొక సంఘాన్ని నియమించాలి.

పట్టణాల నగరాల అభివృద్ధి ప్రణాళికల తయారీ అమలును గురించి ప్రణాళికా సంఘ సూచనలను ఆమోదించారు. పట్టణాలు నగరాలలో జనాభా సాంద్రత ఎక్కువగా ఉన్న ప్రాంతాలలో పరిశ్రమలను దూర ప్రాంతాలకు బదిలీచేసే విషయమై చర్చించారు.

ప్రజాస్వామ్య వికేంద్రీకరణ కార్యక్రమాలలో పంచాయతీ సంస్థలు నగరపాలక సంస్థల పరిపాలనలకై తీసుకోదగిన చర్యలను గురించి పరిశీలించడానికై మరొక నిపుణుల సంఘాన్ని నియమించాలని సూచించారు. ప్రాథమిక విద్య, బాలల గ్రంథాలయాలు, పారిశుధ్య కార్యక్రమాలను గురించి కూడా చర్చించారు.

మైసూరు ఆరోగ్యమంత్రి డా. నాగప్ప ఆళ్వా అధ్యక్షత వహించారు.

ప్రజాస్వామ్యంలో ప్రజాభిప్రాయం
చాలా ముఖ్యమైన అంగమని శ్రీగాడ్గిల్ వివరణ
నాగపూర్, ఆగస్టు 27—ప్రజాస్వామ్యం విజయవంతం కావడానికి ప్రజాభిప్రాయం సర్వదా పనిచేస్తూ ఉండాలని పంజాబ్ గవర్నరు శ్రీ ఎన్. వి. గాడ్గిల్ నిన్న ఇక్కడ చెప్పారు.

నాగపూర్ విశ్వవిద్యాలయంలోని రాజకీయశాస్త్రశాఖ ఏర్పాటుచేసిన సభలో "ప్రజాస్వామ్యం—ప్రజాభిప్రాయం" అనే అంశాన్ని గురించి ప్రసంగిస్తూ శ్రీ గాడ్గిల్, వివిధ సమస్యలపై అభిప్రాయాలను ఏర్పరచుకొని, వాటిని అమలు జరుపవలసినదిగా ప్రభుత్వాన్ని కోరడం సమాజం యొక్క నిత్యకృత్యంగా ఉండాలని అన్నారు.

ప్రజాస్వామిక వ్యవస్థలో అన్ని స్థాయిలోనూ అంటే వోటర్ల స్థాయిలోనూ, పార్లమెంటులోనూ, మంత్రివర్గంలోనూ చర్చలు జరుగుతూ ఉండాలనీ, ఈ చర్చలు నిర్ణయాలకు దారితీసేవిగా ఉండాలనీ అన్నారు.

మనదేశంలో ఎక్కువమంది ప్రజలకు ఇష్టమైన రాజకీయపక్షం పార్లమెంటులో అధిక సంఖ్యాక సభ్యులుగల పక్షంగా అవుతున్నదనీ, దాని నాయకుడు దేశానికి ప్రధాన మంత్రి అవుతున్నాడనీ, అతనికి చాలా విస్తృతాధికారాలు ఇవ్వడం జరిగిందనీ, అతడుచేసే ప్రతి పని ఎల్లప్పుడూ రాష్ట్రపతి సలహాతోనే జరుగుతున్నదనీ అన్నారు. మనదేశం బ్రిటిష్‌వారి సంప్రదాయాలన్నిటినీ తెచ్చిపెట్టుకున్నదనీ అయితే వారి నైతిక బాధ్యతలలో దేన్నీ కూడా తెచ్చిపెట్టుకోలేదనీ అన్నారు.

ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రతి పౌరుడూ ప్రతి విషయాన్నీ జాగ్రత్తగా పక్రమంగా పరిశీలించి దానిపై తన అభిప్రాయాన్ని వ్యక్తం చేయడం అవసరమనీ ప్రతి వోటరూ ఒక న్యాయాధికారితో సమానమైన వివేచనాశక్తి కలిగిఉండాలనీ అన్నారు.

కాంగ్రెసు క్రమశిక్షణ సంఘ సమావేశం
ఢిల్లీ, ఆగస్టు 27—గుజరాత్ కాంగ్రెసువారిలో క్రమశిక్షణలోపం పై శ్రీ సాదిక్‌అలీ నివేదికను పరిశీలించే నిమిత్తం ఏడుగురు సభ్యులతో నియమించిన కాంగ్రెసు క్రమశిక్షణసంఘం ఆగస్టు 28న సమావేశమవుతుంది. బీహారు కాంగ్రెసుపై నివేదికనూ, రాజస్థాన్ మాజీ ముఖ్యమంత్రి శ్రీ జైనారాయణవ్యాస్‌పై చర్య తీసుకునే సమస్యను కూడా పరిశీలిస్తారు.

తీస్తానది వరదల్లో మృతుల సంఖ్య
150 వరకు ఉండవచ్చునని అధికారుల అనుమానం
గాంగ్‌టోక్, ఆగస్టు 27—సిక్కింలోని థూంగ్ సమీపంలో ఆగస్టు 24వ తేదీన తీస్తానది వరదల్లో సంభవించిన మరణాల సంఖ్య దాదాపు 150 వరకు ఉండవచ్చునని అనుమానిస్తున్నారు. ఇంతవరకు అధికారవర్గాలు ధ్రువపరచిన సంఖ్య 90 మాత్రమే. కాని ఇంకా ఎక్కువ మంది మరణించి ఉంటారని ఇప్పుడు భావిస్తున్నారు. నదిగట్టుమీద గుడిసెలలో దాదాపు 1100 మంది కార్మికులు ఉన్నారు. నది హఠాత్తుగా పొంగి రావడంతో వారిలో చాలామంది భయభ్రాంతులై పారిపోయి ప్రాణాలు రక్షించుకున్నారు. నదిలో కొట్టుకుపోయిన కార్మికుల సంఖ్యను ఖచ్చితంగా నిర్ణయించడం అధికారులకు చాలాకష్టంగా ఉంది.

టాక్సీ డ్రైవరుకు రోజుకు రు. 12 నష్టం
బొంబాయిలో పరిస్థితి
బొంబాయి, ఆగస్టు 27—బొంబాయిలో టాక్సీడ్రైవరుకు సగటున రోజుకు 12 రూపాయలు నష్టం వస్తున్నదని బొంబాయి టాక్సీడ్రైవర్ల సంఘం అధ్యక్షుడు శ్రీ జార్జి ఫెర్నాండెస్ నిన్న ఇక్కడ సంఘం సమావేశంలో తెలియజేశారు. ఒక టాక్సీకి పెట్టుబడి 18 వేల రూపాయలనీ, వడ్డీకి, మరమ్మత్తులకు, తరుగుదలకు, పన్నులకు కలిపి సంవత్సరానికి 6580 రూపాయలు అవుతుందనీ, కాగా పెట్రోలు ఖర్చులు పోనూ ఏడాదికి డ్రైవరుకు వచ్చే ఆదాయం 4550 రూపాయలు మాత్రమేననీ, ఈ లెక్కన సగటున రోజుకు 12 రూపాయలు నష్టం వస్తున్నదనీ వారు చెప్పారు.

కారికాల్ ఉపఎన్నిక
కారికాల్, ఆగస్టు 27—పాండిచ్చేరి శాసనసభకు కారికాల్ దక్షిణ నియోజకవర్గంనుంచి ఉపఎన్నికలో నిన్న పోలింగ్ చురుకుగా సాగినది. కాంగ్రెసు అభ్యర్థి, ద్రావిడ మున్నేట్ర కజగం మద్దతుతో స్వతంత్ర అభ్యర్థి, తమిళ్ నేషనల్ పార్టీ కమ్యూనిస్టుపార్టీల మద్దతుతో మరొక స్వతంత్ర అభ్యర్థి పోటీ చేస్తున్నారు.

క్రీడాలోకం:
భారత హాకీజట్టు తొలి విజయం
ఆసియా క్రీడలలో 3-0 గోలులతో మలయా ఓటమి
జకార్తా, ఆగస్టు 26—ఆసియా క్రీడల హాకీ బిరుదును తిరిగి గెలిచే స్థితిలో భారత జట్టు ఈదినం ఇక్కడ వార్షిక ఆసియా క్రీడల మూడవరోజు మలయాపై 3—0 గోలుల విజయాన్ని సాధించ కలిగింది.

ఈ పోటీని భారతజట్టు గెలిచిందే కానీ పాకిస్తాన్‌నుండి ఆసియా క్రీడల హాకీబిరుదును లాగుకొన ప్రయత్నిస్తున్న భారత ప్రదర్శించ ప్రజ్ఞను వారు ఇందులో చూపలేదు. భారత బృందం హాఫ్ ఉండవలసిన స్థలం కంటే వెనుకకు తగ్గుతూ అగ్రశ్రేణి ఆటగాళ్లుకూడా ఒక శ్రేణిలో దాడులు సాగింపలేక పోవడం వల్ల భారతీయులు గోలులువేసే కనీసం రెండు అవకాశాలు కోల్పోయారు.

భారత బృందం బలమైన రక్షణ ఆటలో మలయా దాడుల దాటికి తట్టుకొన్న మీదట గురుదేవ్ అరుల్‌రాజ్‌తో పీనాల్టీబుల్లియందు పై చేయిఅయి అరగంట విరామానికి ముందు భారతజట్టుకు తొలిగోలు సంపాదించి పెట్టాడు. 33వ నిమిషంలో మలయాగోలు అభిముఖంగా బంతిని నడుపుకొనుటూ వెళ్లిన పటేల్‌ను అరుల్‌రాజ్ అడ్డుపడ్డందున ఈ పీనాల్టీని ఉత్తరువు చేశారు.

ఉత్తరార్థంలో సహజమైన పుణ్యంతో ఆడలేకపోయిన గురుదేవ్ గోలుసమీపంలో ఉన్నప్పటికీ గోలు సాధించలేక మంచి అవకాశాన్ని కోల్పోయాడు.

10వ నిమిషంలో మలయాజట్టు వంచులింగ దాదాపు 1 గోలును సాధించే స్థితికి వచ్చినప్పుడు బంతిని బయటికి కొట్టేశాడు.

5 నిమిషాల తరువాత భారతజట్టు ఆడకాడు ఎర్మన్‌పటేల్‌నుండి బంతిని అందుకొని ఇరువురు ప్రత్యర్థులను చమత్కారంగా దాటుకొని రెండవ గోలువేశాడు. తిరిగి ఆయనే ఆట ముగియడానికి 5 నిమిషాలముందు స్వయం కృషిచే మూడవ గోలు కూడా సాధించాడు.

పాకిస్తానీయుని వద్ద తర్ఫీదుపొందిన ఈ యువక మలయా జట్టులో రక్షణ ఆటగాళ్లు కొంతవరకు ప్రజ్ఞను ప్రదర్శించారు. కానీ అగ్రశ్రేణివారు మాత్రం ఏకీభావాన్ని చూపలేకపోయారు.

భారతీలో మద్రాసు కళాశాల విద్యార్థి సెంటర్ హాఫ్ దొరైసింగం అవుట్ సైడ్‌లెఫ్ట్ సభాపతి కొంత రాణించారు.

తొలి విభాగంలో ఆడుతున్న భారత బృందం మంగళవారం హాంగ్‌కాంగ్ జట్టును ఎదుర్కొవలసి ఉంది.

భారత్:—లక్ష్మణ్, ప్రితిపాల్‌సింగ్‌శర్మ, దేశ్‌ముఖ్, చరంజిత్‌సింగ్, నిర్మల్, జోగిందర్, గురుదేవ్, ఎర్మన్‌పటేల్, హమీద్.

మలయా:—ఆరిఫిన్, తురై సింగం, షణ్ముగనాథన్, అరుల్‌రాజ్, దొరైసింగం, వాన్‌హ్యా జెన్, యోగీశ్వరన్, ఇస్మాయిల్అలీ, పరమలింగం, సభాపతి.

అంపయర్లు:—మాక్‌డొవెల్ (ఆస్ట్రేలియా) మట్సుమోటా (జపాన్).

మరొక పోటీలో జపాన్ సింగపూర్‌తో చెరియొక గోలుతో డ్రా చేసుకుంది. రెండు గోలులు మొదటి అరగంటలోనే పడ్డాయి.

మూడవ ఆటలో హాంగ్‌కాంగ్, కొరియాను 2—0 గోలులతో గెలిచింది.

400 మీ. హీట్సులో మిల్కా, మఖన్‌ల గెలుపు
గురుబచన్‌హార్డిల్సు ఫైనలుకు చేరిక
భారత క్రీడాకారులు మిల్కాసింగ్, మఖన్‌సింగ్ ఆదివారంనాడు ఆసియా క్రీడలలో 400 మీటర్ల పరుగు పోటీ హీట్సును సులభంగా గెలిచారు. ఇందులో మూడు హీట్సునుండి నలుగురు క్రీడాకారులు సెమీఫైనలుకు అర్హులయ్యారు.

మొదటి హీట్‌లో విక్టర్ ఆశీర్వాదం (మలయా) అగ్రజుడుగా హిరోటాకాహాయాసి (జపాన్) రెండవ వాడుగా పాలిహాకాజా (ఇండొనీషియా) మూడవ వాడుగా సోమ్వాంక్లీటాంగరాన్ (థాయ్‌లాండ్) అర్హులయ్యారు.

మఖన్‌సింగ్ రెండవ హీట్, మిల్కాసింగ్ 3వ హీట్‌లో (46—9 క్షణాలు) నెగ్గారు.

గురుబచన్‌సింగ్ (భారత్) హార్డిల్స్ రెండవ హీట్‌లో గెలిచి ఫైనల్ చేరారు. ఇక్బాల్ (పాకిస్తాన్) రెండవ స్థానం వాంగ్‌ఫెనాస్ (సింగపూర్) మూడవ స్థానం పొందారు.

ఇద్దరు భారత మల్లుల విజయం
మాల్వాకు బంగారు పతకం
భారత మల్లులు మాల్వా (ఫ్లైవెయిట్) ఉదయచంద్ (లైట్‌వెయిట్) గ్రీకోరోమన్ పద్ధతి మల్లయుద్ధంలో తమ పోటీలందు ఆదివారం గెలిచారు.

వాళ్ల బృందం మరో సభ్యుడు ఎన్. గోస్ (బంటంవెయిట్) మాత్రం ఓడిపోవడం జరిగింది. గోస్‌ను పాకిస్తాన్ మల్లుడుసిరాజుద్దీన్ పాయింట్లతేడాతో గెలిచాడు.

మాల్వా జపాన్ ప్రత్యర్థి హసుహారాను కొంత కష్టంమీద ఓడించాడు. ఆయనద్వారా భారత్‌కు రెండవ బంగారు పతకం దక్కింది.

ఉదయచంద్ పాకిస్తాన్ మల్లుడు ఆర్. సులామ్ పాయింటు మీద గెలిచాడు.

జపాన్ ఆటలలోపే క్రీడలలోను కుస్తీ 6 బంగారు పతకాలను యిప్పటికి గెలిచింది.

మార్కెట్ ధరలు
వెండి బంగారు
మద్రాసు
మద్రాసు, ఆగస్టు 27—

సవరన్ 8 గ్రాములు	100—00
పాటా బంగారు 10 గ్రాములు	130—50
మూసా బంగారు 10 గ్రాములు	128—50
వెండి కడ్డీ రెడీ 1 కిలోగ్రాము	221—00
చిల్లర ధర 10 గ్రాములు	2—25

నూనె ధరలు
వేరుసెనగ (80 కిలో గ్రాముల బస్తా)

కోరమాండల్ వేలుకం రు.	80—00
వేసవివంట. రు.	78—00
వేరుసెనగ నూనె, 100 కిలో గ్రాములు మద్రాసువద్ద (సుంకంతో సహా) రెడీ రు.	191—00
సెప్టెంబరు	191—00
63 జనవరి	183—00
ఆముదం (100 కిలోగ్రాములు కాండీ తిరువత్తూరు వరకు, మద్రాసువద్ద) రు.	160—00
కొబ్బరినూనె (16—6 కిలోగ్రాముల డబ్బా పన్నుతో సహా) యుఎస్.ఎస్. క్వైలర్ రు.	49—00
ఆరోస్ రు.	48—00
సెనగపిట్టు (72—06 కిలో గ్రాముల బస్తా) ఎక్స్‌పెల్లర్ రకం రు.	30—50

చక్కెర 100 కిలోగ్రాములు టోకు ధర రు. 111—06 నుండి రు. 111—31

బొంబాయి
బొంబాయి, ఆగస్టు 27—

వెండి	216—05
వాయిదా రెడీ	217—30
బంగారం రెడీ	126—70
వాయిదా	127—50
సవరను	97—75
వేరుశనగ	244—00
ఆగస్టు వాయిదా	228—75
వేరుశనగ నూనె	31—50
వేరుసెనగ రెడీ	48—75
అవిశనూనె రెడీ	17—85
ఆముదాలు రెడీ	33—62
అవిశగింజలు	40—50
వేరుశనగనూనె	19—75
	31—00

జోమో కెన్యాటా సభలో ఘర్షణ
పోలీసులచే కాల్పులు, బాష్పవాయు ప్రయోగం
నైరోబీ, ఆగస్టు 27—ఉత్తర రాష్ట్రంలోని సిటియోలో వర్ధ కెన్యా ఆఫ్రికా జాతీయ పక్ష నాయకుడు జోమోకెన్యాటా ప్రసంగిస్తున్న సభలో ఘర్షణ ప్రారంభమయ్యేసరికి హెచ్చరించి పోలీసులు గాలిలో కాల్పులు జరిపారు. బాష్పవాయు ప్రయోగం జరిపారు.

పార్టీ అనుకూలురను సోమాలీ గిరిజనులు ఎదుర్కొన్నప్పుడు ఘర్షణ ప్రారంభమైంది. రాళ్లతో ఇరుపక్షాలూ పోరాడుకొన్నారు. రెండు పక్షాలకూ బాగా దెబ్బలు తగిలాయి.

భారతదేశంచే అమెరికా బియ్యం కొనుగోలు
వాషింగ్టన్, ఆగస్టు 26—భారత—అమెరికా ఆహార ఒప్పందం క్రింద 80 లక్షల డాలర్ల ఖరీదుచేసే 50 వేల మెట్రిక్ టన్నుల మిల్లు బియ్యాన్ని కొనుక్కోడానికి అమెరికా వ్యవసాయశాఖ భారతదేశానికి అనుమతించింది.

సింహళంపై పాక్ హాకీ జట్టు విజయం
9-1 గోలులతో సింహళం తొలి ఓటమి
జకార్తా, ఆగస్టు 27—ఆసియా క్రీడల హాకీలో ప్రపంచ ఛాంపియనులు పాకిస్తాన్ బృందం, సింహళం జట్టుపై 9—1 గోలులతో ఘన విజయాన్ని సాధించింది. సింహళానికిది తొలి పరాజయం.

ప్రకాశవంతమైన సూర్యరశ్మిలో పాకిస్తాన్ సార్వభర్తలు అత్యంత చురుకుగా దాడులు జరిపారు. విరామానికి 6—0 గోలులు వేశారు. ఏ. వహీద్ 5 గోలులు సాధించాడు.

బాస్కెట్ బాల్‌లో మలయాపై జపాన్ గెలుపు
బాస్కెట్‌బాల్‌లో జపాను బృందం మలయాబృందాన్ని 65—58తో ఓడించింది. అరగంట వేళ స్కోర్ 30—28.

రేడియో
(బుధవారం ఆగస్టు 29)
తెలుగులో వార్తలు: ఉదయం 7; మధ్యాహ్నం 1-50 సాయంత్రం 7 గం.
ఆంగ్లములో వార్తలు: ఉదయం 8; మధ్యాహ్నం 1-30; సాయంత్రం 9 గం.

హైదరాబాద్ (ఎ)
405.4 మీ: ఉ: 6—30 సుప్రభాత్ 6—35 భక్తిరంజని: శ్రీకృష్ణ కంధార్తదేరువులు, 6—55 కార్యక్రమ వివరణ, 7—00 తెలుగులో వార్తలు, 7—15 సంగీత శిక్షణ (విజయవాడనుండి రిలే) 7—30 నేటి శ్రీరాము శర్మ, 8—00 ఆంగ్లమున వార్తలు, 8—15 హిందీలో వార్తలు, 8—30 హిందూస్తానీ సంగీత శిక్షణ: రాగజై జైవంతి.

మ: 11—40 ఉన్నత పాఠశాలలకు, 12—10 ఉన్నత పాఠశాలలకు (ఉర్దూ) 12—30 కార్మికుల కార్యక్రమం (విజయవాడనుండి రిలే), 1—00 మహిళా సమాజం (స్త్రీల కార్యక్రమము, 1—30 కె. డి. కటేకర్: ఖయాల్, 1—50 తెలుగులో వార్తలు.

సా: 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 7—00 తెలుగులో వార్తలు, 7—15 అదాన్ ప్రదాన్. తమిళకా వైష్ణవ సాహిత్య ప్రసంగం (హిందీ), కె. ఎస్. వరదరాజన్, 7—30 శ్రోతలు కోరిన పాటలు, 8—00 నాటిక (మద్రాస్‌నుండి రిలే), 9—00 ఆంగ్లమున వార్తలు, 9—15 ఉర్దూలో వార్తలు, 9—45 గ్యాని, బృందం: భజన్, 10—00 హసన్ మొహమద్, 10—10 కె. డి. కటేకర్: ఖయాల్, 10—30 వాతావరణ సూచన, సమాప్తి.

హైదరాబాద్ (బి)
60.12 మీ. ఉ:
మ: 12—10 టి. సులోచన: వీణ, 2—0 వాతావరణ సూచన, టి. సులోచన: వీణ.
సా: 6—15 గ్రామస్థుల కార్యక్రమము, 7—00 తెలుగులో వార్తలు, 7—15 గ్రామస్థుల కార్యక్రమము, 9—15 శాస్త్రీయ సంగీతం, 10—30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ:
357.1 మీ. ఉ: 6—30 శుభోదయం, 6—35 భక్తిరంజని (హైదరాబాద్‌నుండి రిలే), 6—55 ప్రసార తరంగిణి, 7—00 తెలుగులో వార్తలు, 7—15 సంగీత శిక్షణ, 7—30 హైదరాబాద్ వలె, 8—00 ఆంగ్లమున వార్తలు, 8—15 హిందీలో వార్తలు.

మ: 11—30 శాస్త్రీయ గానము, 11—40 ఉన్నత పాఠశాలలకు (హైదరాబాద్‌నుండి రిలే) 12—10 ఆంధ్రప్రదేశపు జానపద గేయాలు, సమర్పణ: వేటూరి శంకరశాస్త్రి, 12—30 కార్మికుల కార్యక్రమము, 1—00 మహిళా సమాజం (హైదరాబాద్‌నుండి రిలే), 1—30 మణిమాల: ఇతర ప్రాంత సంగీతం: అస్సాం, 1—50 తెలుగులో వార్తలు, 2—00 వాతావరణ సూచన.

సా: 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—15 గ్రామస్థుల కార్యక్రమం, 7—00 తెలుగులో వార్తలు, 7—15 గ్రామస్థుల కార్యక్రమం, 7—30 బొమ్మరిల్లు పాటలు: ఏడిద కామేశ్వరరావు బాలగేయాలు, 7—45 లలిత సంగీతం: చిత్తూర్ కె. ఎల్. రంగనాయకి, 8—00 నాటిక (మద్రాస్‌నుండి రిలే), 8—30 వాద్యబృందం 9—00 ఆంగ్లమున వార్తలు, 9—15 లలిత సంగీతం: చిత్తూర్ కె. ఎల్. రంగనాయకి, 10—30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మద్రాసు (ఎ)
416.7 మీ. ఉ: 6—45 మంగళ గానం, 7—00 వాద్య సంగీతం: వయొలిన్ యుగళం, 7—30 ఎం. ఎల్. వసంతకుమారి, 8—00 మధుర గీతం.

మ: 12—30 మాధ్యమిక పాఠశాలలకు, 1—30 గానమంజరి, 1—40 హిందీలో వార్తలు, 1—50 వాతావరణ సూచన, గీత మంజరి.

సా: 5—30 శారదా గణేశన్: వీణ, 8—00 ఖద్దరైకురిచి లక్ష్మీసుబ్రహ్మణ్యం, 8—30 మద్రాస్ బి. వలె, 9—00 కొత్తమంగళం వి. ఎస్. శ్రీనివాసన్, 9—30 బడేగులాం అలీఖాన్, 9—45 కె. ఎస్. సుబ్రహ్మణ్యం: నాదస్వరం, 10—30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మద్రాసు (బి)
211.3 మీ. ఉ: 7—00 తెలుగులో వార్తలు, 7—15 వాద్యగోష్ఠి, 8—00 ఆంగ్లమున వార్తలు.

మ: 1—00 కదంబం, 1—30 ఆంగ్లమున వార్తలు, 1—40 గీతమంజరి, 1—50 తెలుగులో వార్తలు, 2—00 మధుర గీతం.

సా: 5—30 పాశ్చాత్య సంగీతం, 5—50 స్థానిక ప్రకటనలు, వాణిజ్య వార్తలు (ఆంగ్లం) 6—00 ఆంగ్లమున వార్తలు, 6—15 కార్యక్రమ వివరణ, 6—20 కదంబం, 7—00 తెలుగులో వార్తలు, 7—15 బృందగానం, 7—30 సంగీత మంజరి, 7—45 విజ్ఞాన వీధులు విజ్ఞాన సమీక్ష: జి. బాలసుందరరావు నాటిక, 8—00 దేశాన్ని (టాల్‌స్టాయ్ కథ ఆధారంగా) రచన, నిర్వహణ: ఉమ, 8—30 ఎ. ఎస్. పంచాపకేశన్, 9—00 ఆంగ్లమున వార్తలు, 9—45 పాశ్చాత్య సంగీతం, 10—30 ప్రసార సమాప్తి.

మద్రాసు (సి)
193.5 మీ. వివిధ భారతి (రిలే)

హస్సన్ రాజుకు పుత్రికా జననం
రాబట్, ఆగస్టు 27—గత రాత్రి మొరాకో రాజు హస్సన్‌కు రోబట్‌లో పుత్రిక జన్మించింది. మాతా శిశువులు క్షేమంగా ఉన్నట్టు రాజభవనం నుంచి ప్రకటనలు జరిగాయి. గౌరవ సూచకంగా భవనంపై నుంచి ఫిరంగులు పేల్చారు.

గుడ్డలను నలగకుండా
ఉంచు బిన్నీవారి కొత్త పద్ధతిని
తయారవటంవల్ల

హనావా

రోజంతా తాజాగాను
అందంగాను కన్పిస్తుంది

అనేక విధములైన రంగులలో లభిస్తుంది

అతని కోటు కొంచెమైనా చెదరకుండా, మడతలు పడకుండా ఎంత అందంగా ఉందో చూశారా! రోజంతా శ్రమించినా బిన్నీవారి హ నా వా అలాగే వుంటుంది. ఎందుకంటే అది అనవసరమైన మడతల్ని రానీయదు.

బిన్నీవారి హనావాకు దానిని తయారుచేయుటలో ఉపయోగింపబడు మేలురకం పత్తిలోని సహజమైన మెరుగు ఉంటుంది.

అతను బిన్నీవారి గాబర్డీన్ క్వా 551 లోనే ట్రౌజర్లు కుట్టించుకుంటాడు.

QUALITY FABRICS
BINNY & CO. (MADRAS) LTD

మీకు కావలసిన బిన్నీవారి గుడ్డలను కంట్రోలు ధరలకే ఈ సైనుబోర్డుగల బిన్నీవ్యాపారస్థుల వద్దనే కొనండి.

బకింగ్‌హామ్ & కర్నాటిక్ కంపెనీ లిమిటెడ్
బిన్నీ & కంపెనీ (మద్రాసు) లిమిటెడ్ వారి శాఖ

JWT BC/H/1778

ప్రజా ప్రతినిధులలో క్రమశిక్షణ లోపం

శాసనసభలలో అక్రమ సంఘటనలపై రాష్ట్రపతి విచారం

ఢిల్లీ, ఆగస్టు 27— పార్లమెంటులోనూ, శాసన సభలలోనూ అక్రమమైన సంఘటనలు జరుగుతున్నాయనీ, శాసన సభ్యులు పార్లమెంటు సభ్యులలో మరింత క్రమ శిక్షణ అవసరమనీ రాష్ట్రపతి డా॥ రాధాకృష్ణన్ విజ్ఞప్తి చేశారు.

ఇక్కడి పశ్చిమ న్యాయ స్థానంలో పండిత మోతీలాల్ నెహ్రూ పాలరాతి విగ్రహాన్ని రాష్ట్రపతి ఆవిష్కరిస్తూ, ఇంకా ఇట్లా అన్నారు: "ప్రజాస్వామ్య దేశంలో పౌరులే పాలకులు ప్రజలూ కూడా. కాబట్టి వారు ఏ రంగంలో ఉన్నా ఆత్మ నిగ్రహంతో వ్యవహరించాలి.

పండిత మోతీలాల్ ఆదర్శం

"పండిత మోతీలాల్ నెహ్రూ సహనం, పార్లమెంటరీ మర్యాదల విషయంలో మహోన్నతమైన సంప్రదాయాలను నెలకొల్పారు. వారిని ఆదర్శంగా పెట్టుకొని ప్రస్తుత ప్రజా ప్రతినిధులయిన పార్లమెంటు సభ్యులు శాసన సభ్యులు ప్రజారంజకమైన పద్ధతులలో వ్యవహరించాలి. కానీ శాసనసభలలో చాలా ఘోరమైన అక్రమమైన సంఘటనలు జరుగుతూండటం విచారించవలసిన విషయం.

జాతివిచ్ఛిన్నకరశక్తులను అణచివేయాలి

"దేశంలో ఐక్యతా విచ్ఛిన్నకర శక్తులు కొన్ని వేర్పాటులు వేయడం విచారించవలసిన విషయం. కులమత విభేదాలు ఇందుకు కొన్ని కారణాలుగా కనుపిస్తున్నాయి. పండిత మోతీలాల్ అన్నట్లు నెహ్రూ కుటుంబంలో వారు దేశానికి మిగిలిఉన్నంతవరకూ దేశంలో స్వేచ్ఛా స్వాతంత్ర్యాలకు భంగం లేదు.

"దేశంలో ఆర్థిక వ్యత్యాసాలు తొలగిపోవాలి. అప్పుడే జాతి సుభిక్షం కాగలదు"

సభకు ఉపరాష్ట్రపతి డా. జకీర్ హుస్సేన్, ప్రధాని నెహ్రూ, రాజకుమారీ అమృతకౌర్ ప్రభృతులు హాజరయారు. ప్రముఖ కవులు సాగర్ నిజామీ, రామ్‌ధారీ సింగ్ దినకర్‌లు గీతాలు పాడారు.

కాలికట్ నగర పాలక ఎన్నికలు

పోటీ లేకుండా రాజకీయపక్షాల ఒప్పందం

కాలికట్, ఆగస్టు 27—నగర పాలక ఎన్నికలలో పోటీలను నివారించడానికై రాజకీయ పక్షాల మధ్య ఒప్పందం కుదిరినది. ఈ ఒప్పందం క్రింద 45 స్థానాలలోనూ 23 స్థానాలు కాంగ్రెసు, ఒక స్థానం ప్రజాసోషలిస్టుపార్టీ, (ఈ పార్టీకి ఇంతవరకూ ఒక్కస్థానమూలేదు) 14 స్థానాలు కమ్యూనిస్టుపార్టీ, 8 స్థానాలు ముస్లింలీగ్ పార్టీల సభ్యులు స్వీకరిస్తారు.

లక్షదీవుల సలహాసంఘం

కల్లికోట, ఆగస్టు 26—పునర్నిర్మాణంచేసిన లక్షదీవుల సలహా సంఘం సెప్టెంబరు 4 తేదీ కావరాత్తిలో సమావేశం అవుతుంది. సంఘసభ్యులు ఐదుగురు, పార్లమెంటులోని లక్షదీవుల సభ్యుడు యీ సమావేశానికి హాజరు అవుతారు.

ఈ సందర్భంలో లక్షదీవుల అభివృద్ధిని గూర్చి చేపట్టవలసిన పథకాలను గూర్చి సమీక్ష చేస్తారు.

ఈ నెల 29,30 తేదులలో ఢిల్లీలో జరుగనున్న భారతీయ వ్యావసాయిక పరిశోధనా మండలి వార్షికసమావేశంలో లక్షదీవుల వ్యవసాయ సమస్యలను చర్చిస్తారు.

నూన్మతి కర్మాగారం ఉత్పత్తి తగ్గింపు

వరదలవల్ల అవరోధం

ఢిల్లీ, ఆగస్టు 26—అస్సాం వరదల కారణంగా నూన్మతి నూనెశుద్ధి కర్మాగారం ఉత్పత్తిని సగానికి తగ్గించివేయవలసి వచ్చిందనీ, కర్మాగారం ఉత్పత్తులను బ్రహ్మపుత్రానదిమీదుగా చేరవేయుటకు వీల్లేకుండా విపరీతంగా వర్షాలు కురుస్తున్నాయనీ గనులు, ఇంధనములు శాఖామంత్రి శ్రీ మాలవీయ నిన్న కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ సమావేశంలో చెప్పారు.

వర్తకరంగం ప్రభుత్వ రంగం మధ్య సహకారం

మంత్రి శ్రీ డే విజ్ఞప్తి

బరోడా, ఆగస్టు 26—వర్తక రంగాన్నీ ప్రభుత్వ రంగాన్నీ సమన్వయపరిచే శక్తిగా సహకార రంగం పని చేయాలని కేంద్ర సహకార మంత్రి శ్రీ యస్. కె. డే ఇక్కడి ఎం. ఎస్. విశ్వవిద్యాలయ నూతన భవనానికి ప్రవేశోత్సవం చేస్తూ అన్నారు.

సామ్యవాద సరళి సమాజ స్థాపనకు సహకార సంస్థల స్థాపన అవసరమని మంత్రి సూచించారు. సహకార సంస్థలు సరిగా పనిచేస్తున్నదీ లేనిదీ పరిశీలించడానికి ప్రభుత్వం ఒక ప్రత్యేకసంఘాన్ని నియమించినట్లు తెలిపారు.

వర్తక చర్చలకు మాస్కోలో చైనామంత్రి

మాస్కో, ఆగస్టు 27—చైనా విదేశీవర్తక శాఖ ఉపమంత్రి లీత్సియాన్ వర్తక చర్చలకై నిన్న ఇక్కడికి వచ్చారు. 1962 మొదటి ఆరు నెలల్లో రెండు దేశాల మధ్య వస్తువుల మార్పిడి వర్తకంపై సంప్రదింపులను పూర్తిచేసి సంతకాలు చేయడానికి మంత్రి వచ్చినట్లు 'టాస్' వార్తాసంస్థ ప్రకటించింది.

గుజరాత్ సరిహద్దులో మద్యనిషేధం అమలు

పరిస్థితి హీనంగా వుందని అధికారుల ఆందోళన

రాజకోట, ఆగస్టు 27—గుజరాత్ రాష్ట్రంలో మద్యపాన నిషేధాన్ని అమలుజరిపే జిల్లా అధికారులు, సంఘ సేవకుల మహాసభ నిన్న ఇక్కడ ప్రారంభమైంది. ఈ సభ మూడు రోజులు జరుగుతుంది. డయ్యు, డామన్, దాద్రా నగర్‌హవేలీలలో మద్య విక్రయం స్వేచ్ఛగా జరుగుతున్నందున గుజరాత్ రాష్ట్రంలోని సరిహద్దు ప్రాంతాలలో నిషేధం అమలు పరిస్థితి మరీ హీనంగా తయారయిందని ఆందోళన ప్రకటిస్తూ నిన్న సమావేశంలో ఒక తీర్మానం చేశారు. ఆ ప్రాంతంలో కృషిని మరింత తీవ్రంగా సాగించాలని తీర్మానం సంఘసేవకులకు విజ్ఞప్తి చేసింది.

నాగపూర్‌లో ఉపాధ్యాయుల స్థితి

జీతాలు ఇవ్వలేదని నిరసన

నాగపూర్, ఆగస్టు 26—కొన్ని నెలలుగా నగరంలోని అనేక పాఠశాలల ఉపాధ్యాయులకు జీతాలు చెల్లించనందుకు నిరసన ప్రకటించే నిమిత్తం నాగపూర్ ఉపాధ్యాయులు దాదాపు 500 మంది నిన్న సాయంత్రం నగరంలో ప్రదర్శనం జరిపారు.

తర్వాత జరిగిన ఒక బహిరంగ సభలో నాగపూర్ సెకండరీ పాఠశాల ఉపాధ్యాయుల సంఘాధ్యక్షుడు శ్రీ వి. యస్. గోఖ్లే ప్రసంగిస్తూ పాఠశాల నిర్వాహకులు వారంతట వారు పాఠశాలలను పటిష్ఠంగా నిర్వహించలేని యెడల వారి సహకారంతో పాఠశాలలు నడిపేందుకు ఉపాధ్యాయులు సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు. ఉపాధ్యాయులు నేడు కడుపునిండా తిండిలేక బాధపడుతూ వారి కుటుంబాలను పోషించలేక పోతున్నారని వివరించారు.

తమ అవస్థలపట్ల అధికారుల దృష్టిని ఆకర్షించే నిమిత్తం నవంబరు వరకు ఉపాధ్యాయులు ప్రతినెల యీవిధంగా ప్రదర్శనలు బహిరంగ సభలు జరుపుతారని చెప్పారు.

నాగాలతో సైనికుల ఘర్షణ: ఒకరి మృతి

షిల్లాంగ్, ఆగస్టు 26—నాగా ప్రాంతంలో నాగా దుండగుల బసలపై భద్రతా దళాలు దాడులు జరిపి 25 మందిని అరెస్టు చేశారు. ఉభయ పక్షాలకూ సంఘర్షణ జరుగగా ఒక దుండగీడు మరణించాడు. మరి ముగ్గురు స్వాధీనమయ్యారు. 225 మంది నాగా దుండగులకు రహస్య బసలు అయిన 25 గుడిసెలను సైనికులు ధ్వంసం చేశారు. పెక్కు ఆయుధాలు పత్రాలు, ఆకుపచ్చ రంగు యూనిఫారమ్‌లు స్వాధీన పరచుకున్నారు.

4 గురు బందిపోటు దొంగల అరెస్టు

వారణాసి, ఆగస్టు 27—ప్రాంతీయ జిల్లాలలో దోపిడీలు జరుపుతున్న ముఠాకుచెందిన నలుగురు బందిపోటు దొంగలను అరెస్టుచేసినట్లు పోలీసులు ప్రకటించారు. ప్రభాత్‌పూర్‌లోని సభాపతి ఇంటిపై వీరు దాడిజరిపినప్పుడు పోలీసులు పట్టుకొన్నారట.

ట్రినిడాడ్-టొబాగోకు కామన్వెల్తు సభ్యత్వం

లండన్, ఆగస్టు 27—వచ్చే శుక్రవారం నాడు ట్రినిడాడ్ టొబాగో దీవులు స్వాతంత్ర్యం అందుకోగానే, కామన్వెల్తు సభ్యులుగా చేర్చుకునేందుకు బ్రిటిష్ కామన్వెల్తు దేశాలన్నీ అంగీకరించినట్లు బ్రిటిష్ ప్రధాని మాక్మిలన్ ట్రినిడాడ్—టొబాగో ప్రధాని డా॥ ఎరిక్ విలియమ్స్‌కు వ్రాసిన ఉత్తరంలో తెలిపారు. ఆ ఉత్తరాన్ని నిన్న బ్రిటిష్ ప్రధాని కార్యాలయం ప్రకటించింది.

ఒరిస్సాలో భీమా ఉద్యోగులప్రదర్శనలు

"అఖిలభారత కోర్కెల దినం" సందర్భంగా

కటక్, ఆగస్టు 26—ఒరిస్సాలోని జీవిత భీమా ఉద్యోగులు నిన్న "అఖిల భారత కోర్కెల దినం" జరిపారు. రాష్ట్రంలోని పెక్కు ప్రదేశాలలో నిరసన ప్రదర్శనలు, ఊరేగింపులు, బహిరంగ సభలు జరిగాయి.

కటక్‌లో సుమారు 600 మంది ఉద్యోగులు బహిరంగసభ జరిపారు.

భారతసేన కాల్పులు జరిపిందట

చైనా వార్తా సంస్థ ఆరోపణ

హాంకాంగ్, ఆగస్టు 26—భారత సైనికులు చైనా భూభాగంలోకి అతిక్రమించి చైనా స్థావరాలపై కాల్పులు జరిపారని న్యూ చైనా వార్తా సంస్థ నిన్న ఆరోపించింది.

గాల్వాన్ నదీలోయలోనూ, పాన్‌గంగా ప్రాంతంలోనూ భారతసేన ఆగస్టు 21 ఉదయమే అతిక్రమించి ఆగస్టు 23 సాయంత్రం నాలుగు గంటలలో చాలాసార్లు కాల్పులు జరిపినట్లు ఈ వార్తాసంస్థ ఆరోపించినది.

పశ్చిమ ఇరియన్‌లో ఇండొనీషియా సైనికులఅరెస్టు

హాలెండియా, ఆగస్టు 26—పశ్చిమ ఇరియన్ ప్రాంతంలో నిన్న 5 గురు సాయుధులైన ఇండొనీషియా సైనికులను నెదర్లాండ్ సైనిక దళాలు అరెస్టు చేసినట్లు నెదర్లాండ్ సైనికాధికారి ప్రకటించారు. నెదర్లాండ్ ఇండొనీషియాల నిర్యుద్ధ రేఖ ఒడంబడికను ఉల్లంఘించడానికి 30 మంది ఇండొనీషియా సాయుధ సైనికులు ఆగస్టు 20న రాత్రి ఉస్పమేరా అఖాత ప్రాంతంలోనికి వచ్చారు. ఈ అరెస్టు విషయాన్ని సమితి ఉద్యోగులకు కూడా తెలియజేసినట్లు నెదర్లాండ్ సైనికోద్యోగి తెలియజేశారు.

పార్టీలులేని పార్టీ

క్విలన్ పురపాలక ఎన్నికలకు కొత్తగా నిర్మాణం

క్విలన్, ఆగస్టు 26—క్విలన్ పురపాలక సంఘ ఎన్నికలలో పోటీ చేసేందుకు ఏ పార్టీకీ చెందని ప్రాతిపదికపై "నగర సేవా సమితి" అని ఒక కొత్త పార్టీ బయలుదేరింది.

న్యాయవాది శ్రీ యస్. నారాయణపిళ్ళై దీనికి అధ్యక్షులు. శ్రీ షెరీఫ్ రామన్, శ్రీమతి కె. శోభన ఉపాధ్యక్షులు. క్విలన్ పురపాలక సంఘం ఎన్నికలలో మొత్తంగా 32 వార్డులలోనూ వీరు పోటీచేస్తూ, వ్యక్తుల శీల సంపదను బట్టి అక్కడక్కడ ఇతర పార్టీ ప్రతినిధులకు కూడా వత్తాసు ఇస్తారని శ్రీ షెరీఫ్ రామన్ వెల్లడించారు.

టిబెట్‌లో జాతీయ ఎన్నికలకు యత్నాలు

హాంకాంగ్, ఆగస్టు 27—టిబెట్టులోని జాతీయ ఎన్నికలకు ప్రయత్నాలు జరుపడానికి శ్రీ పంఛెన్‌లామా అధ్యక్షతన ఒక సంఘం ఏర్పడినట్లు నవచైనా వార్తాసంస్థ లాసా వార్తను ప్రకటించింది. ఎన్నికలు ఎప్పుడు జరుగుతాయో ఈ వార్త స్పష్టం చేయ లేదు.

స్లోన్స్ బామ్ వాడి నొప్పిని వెంటనే పోగొట్టుకోండి

స్నాయువుల బెణుకులు, మెడ పట్టుట మరియు వీపు నొప్పులు, కీళ్ల ఉబ్బులు నాడీవ్యాధి మరియు నడుమునొప్పి మొదలగు నొప్పులకు నొప్పిగా ఉన్నచోటల్లా కొంచెము స్లోన్స్ బామ్ రాయండి. తక్షణమే దాని ఉపశమనము కూర్చే వేడి లోపలికి వ్యాపించి నొప్పిగా ఉన్న చోటుకు ఉత్తేజపరచే రక్తము క్రొత్తగా ప్రవహించుటలో సహాయపడును. వెంటనే ఉపశమనము కలిగించే ఒక స్లోన్స్ బామ్ సీసాను ఎల్లప్పుడూ యింట్లో ఉంచుకోండి.

వాతరోగము * బెణుకులు * స్నాయువుల నొప్పులకు

వార్నర్-లేంబర్ట్ ఫార్మస్యూటికల్ కంపెనీ (పరిమితమైన బాధ్యతతో యు.ఎస్.ఎ.లో స్థాపించబడినది)

కోటానుకోట్ల భారతీయులు, ఏళ్ల తరబడిగా, అమావాస్య అంధకారమును నిర్మూలించే దివ్యజ్యోతికోసం ప్రార్థించారు ... కామ దాహులు, కథువు పేదలు మరియు అంటుజాడ్య బాధలు... ప్రకాశహీనమైన రాత్రులు.

అటువంటి పరిస్థితిలో, టార్చి బ్యాటరీలను తయారుచేసే మొట్ట మొదటి భారతీయ సంస్థ 'ఎస్ట్రెలా' వేలాది పేద గృహములకు వెలుగును కలిగించుటలో తన కొద్దిపాటిదైనా ముఖ్యపాత్రను నిర్వహించింది ... అంధకార భీభత్సమును పటాపంచలు చేసింది ... రాత్రిని వెలుగైన పగలుగా మార్చింది ... మనోధైర్యము మరియు ఆత్మశక్తికి జ్ఞానోదయమును కల్పించి జ్యోతిర్మయ మార్గమునకు ముందంజవేయ నాందిపలికి మొదలిడింది.

భారతదేశ మందలి 5,60,000 గ్రామాలలో, 'ఎస్ట్రెలా' తన విపులమైన అర్థికనంటి సంబంధముగల అమ్మకపు విధానంతో, మారు మూల ఉందుగల వరిత్రాలకు వెలుగు మూలకంగా జ్ఞానోదయమును వ్యాపింపచేసింది. సాలుకు 4 కోట్ల బ్యాటరీలను సమకూర్చుతూ — ఎడతెగని పరిశోధన మరియు అభివృద్ధికర ప్రవృత్తుల మూలకంగా, 'ఎస్ట్రెలా' భారతదేశమందలి ధనిక, పేద, జన సామాన్యానికి దీర్ఘకాలం నిలువుండే, కాంతివంతమైన వెలుగునిచ్చే, మంచి సేవచేసే బ్యాటరీలను సమకూర్చుతున్నది.

ఎస్ట్రెలా

జ్యోతిర్మయ భారతాభ్యుదయానికి అంకిత మొనర్చబడునది

EB.G.12 TEL

లిటిల్స్
గ్రైప్ వాటర్

చంటి బిడ్డలకు, పెద్ద బిడ్డలకు తరచు వచ్చే అజీర్ణము మొదలైన ఉదరవ్యాధులను నివారించును. ఉదరమును చక్కపెట్టుటతో పిల్లల ముఖము ఆనందంతో వికసింపచేయును.

తయారుచేయువారు:
లిటిల్స్ ఓరియంటల్ బామ్ & ఫార్మస్యూటికల్స్ లి.,
మద్రాసు—2.



హాయైన
చిరు నవ్వు

కృష్ణా మిఠాయీలను మీ బిడ్డలకు యిచ్చి వారు సంతోషిస్తుంటే మీరు చూచి ఆనందించండి.

Krishna
CHOICE QUALITY
SWEETS

K C P

తయారు చేయువారు:—
కే. సి. పి. లిమిటెడ్.
38, మౌంట్‌రోడ్డు, మద్రాసు - 6.

KCP.13-5A

Firestone

ఫైర్‌స్టోన్

తెలిసిన మోటారిస్టులు
న్యూ డీలక్స్ ఛాంపియన్ టైర్లను
ఎందుకు సర్వదా ఎన్నుకుంటున్నారో ఇది మరియొకకారణం



అతి త్వరితంగా మరియు అతి
సురక్షితంగా ఆగును

ఈ టైరుకున్నట్టి ప్రత్యేకమైన ఫైర్ స్కిడ్ నమూనాలో గల వేలకొలది కోణములు ఏ విధంగా ఉపయుక్తమైనదో మీరు ఎప్పుడైనా బాగా విదానించి ఆలోచించారా? తెలిసినవారు దిగువ విషయములను ఎరుగుదురు: ఏళ్ల తరబడిగా సాంకేతిక పరిశోధన మూలకంగా రూపొందించబడిన ఈ జారు—నిరోధక కోణములు, చాలా వంకరలు తిరిగియున్న ఒంపులు యుండు సహితము మూల మూలా బాగుగా త్రిప్పుట, అదిరి జారకుండా చేయుట, మరియు అత్యంత కచ్చితంగా బ్రేక్‌వేసి పూర్తిగా నిలుపుట ఈ సౌకర్యములను కలిగించును.



విశ్రేష్ఠతా గుర్తు

సంగ్రహ ప్రకటనలు

కావలెను

బొమ్మల క్యాలెండర్లు 1963 కు సిద్ధంగా ఉన్నవి. ఆర్డర్లు కాన్వాస్ చేయడానికి అనుభవం గల ఏజెంట్లు కావలెను. వివరములకు జాబులు ఇంగ్లీషులో వ్రాయవలెను:
RAJA PICTURE MART, Madurai.

కావలెను

కాలికట్, రాంనాడ్, నాగర్‌కోయిల్, తంజావూరు, శివకాశి, సేలం, చెంగల్పట్టు, వేలూరు, కడప, చిత్తూరు, విశాఖపట్టణం, రాజమండ్రి, కాకినాడ, విజయవాడ, కర్నూలు, ఆదోని, తాడేపల్లిగూడెం, తిరువున్నావల్లిలో "హెచ్ కె ఎస్" ఎలెక్ట్రిక్ స్టార్టర్లు, మోటార్ కంట్రోల్ గేర్, అమ్మకములు అభివృద్ధిపరచుటకు డిస్ట్రిక్టు డీలర్లు కావలెను. డీలర్‌షిప్‌కు దయచేసి వ్రాయండి.
ARMSTRONG SMITH LTD., 106, Armenian St., Madras-1.

అమ్మకము

మా వద్ద మేలురకపు అల్‌షేషన్ కుక్కలు అమ్మకమునకు గలవు. వివరములకు: డాక్టర్ జి. సత్యనారాయుడు, ఆర్. ఎం. పి. పుల్లేటికుర్రు, కొత్తపేట తాలూకా, తూర్పు గోదావరిజిల్లా.

టెండరు నోటీసు

జిల్లా పరిషత్తు, గుంటూరు.

1962—63 సం.కు. తెనాలి తాలూకా పెదపూడి, పల్నాడు తాలూకా మాచర్ల గ్రామములలోగల గుంటూరు జిల్లా పరిషత్తు పారిశ్రామిక పాఠశాలలకు కావలసిన టేకుకొయ్య, మెషినరీ, యితర ముడిసరుకులు 5—9—'62 సాయంత్రం 4 గం. వరకు కోరబడుచున్నవి.

టెండరు షరతులు యితర వివరములు రు. 4/—లు నగదుగా గాని, లేక మనియార్డరు ద్వారా పంపిగాని జిల్లాపరిషత్తు ఆఫీసునుండి ఆఫీసు పనిచేయు కాలములో పొందవచ్చును.

సెక్రెటరీ.

EDUCATIONAL

పిట్‌మన్స్ (లండన్) టైపురైటింగు, షార్టుహేండు, కామర్సు డిశంబరు 62 పరీక్షలకు 24—9—62 లోగా దరఖాస్తులు పంపవలెను. వివరములు 25 న. పై. ది మోడరన్ టైపు ఇన్‌స్టిట్యూట్, విజయవాడ—1.

ఏజెంట్లు కావలెను

కొత్త డిజైన్లు, మంచి రంగులలో మా 1963 క్యాలెండర్లకు వ్రాయండి.
Surya Industrial Corporation, Post Box 36, Tiruchy-8.

ఆకర్షణీయమైన డిజైనులలో మా ఆఫ్‌సెట్ క్యాలండర్లకు ఆర్డర్లు బుక్ చేయుటకు ఏజంట్లు కావలెను. మంచి కమీషను. వివరాలకు వ్రాయండి:
AJANTA ART CALENDAR MFG. CO Post Box No. 255, MADRAS-1

ఉబ్బసం మందు

రిజిష్టర్డు చిత్రకూట కొండ మూలిక 14—9—62 పూర్ణిమనాడు పాల పాయసం (క్షీరం)తో తీసికుంటే ఉబ్బసం, దమ్ము, దగ్గు, ఊపిరాడక పోవటం మొదలైనవి నివారణమగును. జాబులు ఇంగ్లీషులో వ్రాయండి.
Manager, Shri Mahatma Naga Baba, Ayurvedashram P.O. Chitrakot, U.P.

నోటీసు

బెంగుళూరు మొదటి మునసబు కోర్టులో
హెచ్. ఆర్. సి. ఆఫ్ 1962
వాది ప్రతివాది
యస్. పి. రాజు అయ్యర్ నాగలాపురి బాలరాజు

బెంగుళూరు జయనగర్ 3వ బ్లాకు 16 ఏ. గృహంలో నివసిస్తూ యుండిన ప్రతివాది శ్రీ నాగలాపురి బాలరాజు పై గృహం నుండి బయటికి పంపివేయడానికి దాఖలైన దావా 11—9—1962 తేదీ నాటికి విచారణకు రానున్నది. ప్రతివాది ఆ రోజున ఉదయం 11 గంటలకు కోర్టులో హాజరు కాని పక్షంలో పై దావా ఎక్స్‌పార్టీగా తీర్పు చేయుడం జరుగుతుంది. కోర్టువారి ఉత్తరువుచే.

(సం) హెచ్. నంజుండశాస్త్రి,
బెంగుళూరు, బి. ఏ.ఎల్.ఎల్.బి.,
22—8—62. వాదితరపు అడ్వకేటు.

వేలం నోటీసు

తిరుమల-తిరుపతి దేవస్థానములు, తిరుపతి.

దేవస్థానం కళ్యాణకట్టలో ఒక వారానికి సేకరించిన తలనీలాలు తిరుమల పేష్కార్‌చేగాని లేక ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ గారిచే నియమింపబడిన మరే ఇతర ఆఫీసర్‌చేగాని ప్రతి మంగళవారం సాయంత్రం 4 గంటలకు తిరుమలలోని కళ్యాణకట్టవద్ద బహిరంగ వేలంలో అమ్మబడును. వేలం పాటలో పాల్గొనదలచినవారు రు. 100—ఎర్నెస్టు సొమ్ము డిపాజిట్టుగా సేల్ ఆఫీసర్ గారికి చెల్లించి తాను పాటకి అర్హత పొందవచ్చును. వేలం పాటలో ఖాయమైనవెంటనే పూర్తిగా సొమ్మును వేలం ముగిసిన వెంటనే చెల్లించాలి. ఈ విక్రయాన్ని సర్టిన ఆఫీసర్ గారు రూఢిపరచవలసి ఉంది. ఒక వారంలో సేకరించిన తలనీలాలు సరుసాయమైన తూకంలో చిన్న చిన్న కట్టల క్రింద చేసి వేలం వేస్తారు.

టి. టి. దేవస్థానం, (సం) పి. అన్నారావు,
తిరుపతి, 25—8—62. ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్.

తలలో తుపాకిగుండుతో బ్రతికిఉన్న విద్యార్థి

స్ప్రింగ్‌ఫీల్డ్, ఆగస్టు 27—డోనాల్డ్ ఫ్లిగర్ అనే 14 ఏళ్ల విద్యార్థి కణతమీద మూడువారాల క్రితం పొరపాటున మరొక మిత్రుడు పిస్టోలుతో కాల్చాడు. శస్త్ర చికిత్స చేయడం ప్రమాదకరమని వైద్యులు నిర్ణయించారు. కాని 10 రోజుల చికిత్స తరువాత హాయిగా ఫ్లిగర్ ఇంటికి తిరిగి వచ్చాడు. తలలో తుపాకి గుండు లేనట్టే సంచరింప సాగాడు. అయితే అప్పుడప్పుడు మత్తుగా ఉన్నదట. తలనొప్పి వస్తున్నదట. అది తప్పిస్తే ఆ విద్యార్థి క్షేమంగానే ఉన్నాడు.

సిరిసిల్కు కార్మికుల సమ్మె విరమణ

హైదరాబాదు, ఆగస్టు 27—సిరిపూరులోని సిల్కు, కాగితం కర్మాగారాలకు సంబంధించిన 500 మంది కార్మికులు ఈ దినం మంచి సమ్మెను విరమించి యధావిధిగా పనికి హాజరైనారు. కార్మికులు పనిలో చేరటానికి ఇంతవరకూ అడ్డగిస్తూ వచ్చిన కార్యకర్తలను నివారించి, ఆసక్తి గల కార్మికులకు ఎలాటి యిబ్బందులు లేకుండా పోలీసులు చర్యలు తీసుకున్నందుకు సమ్మె విరమించుకోవటం జరిగింది.

సిరిసిల్కు కర్మాగారంలో 2500 కార్మికులు ఉన్నారు. ఇందులో 500 మంది నిత్య జీవిత అవసరాల సర్వీసుకు చెందిన వారు. మిగతవారు కూడా త్వరగా పనికి హాజరవుతారని యజమానులు భావిస్తున్నారు.

కార్మికుల కోర్కెలపట్ల యజమానుల అలక్ష్యభావం చూపుతున్నందున జూలై 25 నుంచి సమ్మె ప్రారంభమైనది. కర్మాగారాల ముందు కొందరు కార్మికులు నిరాహార దీక్షలకు కూడా పూనుకున్నారు.

కార్మిక తగాదాల విచారణ కార్మిక న్యాయస్థానానికి పంపినందున, సమ్మె చట్ట విరుద్ధమని యజమానులు తెలియజేశారు.

కార్మికులు నిరాహార దీక్షను విరమిస్తూ పనికి యధావిధిగా హాజరుకావాలని, కార్మికశాఖ మంత్రి శ్రీ బి. వి. గురుమూర్తి కోరారు. కానీ ఈ సలహాను కార్మికులు పాటించలేదు. ఈ వ్యవహారం పరిష్కారం చేయటానికి యిటీవల మంత్రి ఒక త్రైపాక్షిక సమావేశాన్ని కూడా ఏర్పాటు చేశారు.

నిన్న 200 మంది కార్మికులు పనికి హాజరు కావటానికి ప్రయత్నించారు. కానీ వారిని ఇతరులు అడ్డగించారు. స్థానిక పోలీసులు తీసుకున్న చర్యల ఫలితంగా పనికి హాజరుకావటానికి ప్రయత్నిస్తున్న కార్మికులందరికీ రక్షణ కల్పించారు.

తృతీయ ప్రణాళికలో వ్యవసాయ పథకాలు

అభివృద్ధిని వేగిరంచేసే విషయమై ఈ నెల ఆఖరున వ్యవసాయ మంత్రుల చర్చలు

ఢిల్లీ, ఆగస్టు 27—

తృతీయ ప్రణాళిక ప్రథమ వత్సరంలో వ్యవసాయ పథకాల అభివృద్ధి మందకొడిగా ఉన్న విషయాన్ని చర్చించే నిమిత్తం ఈ నెల 29, 30 తేదీలలో ఇక్కడ రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రుల సమావేశం జరగబోతున్నది. కేంద్రప్రభుత్వం ఈ సమావేశానికి అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నది.

మంత్రులు ప్రస్తుత పరిస్థితిని గురించి సమీక్షించి, ప్రణాళికలోని మిగతా సంవత్సరాలలో వ్యవసాయ ఉత్పత్తులన్నింటిలోనూ లక్ష్యాలను సాధించడానికి చేయవలసిన కృషిని గురించి చర్చిస్తారు. అభివృద్ధి గతిని పెంపొందించడానికి వివిధ పథకాలను కూడా వారు పరిశీలిస్తారు.

ఆహార ధాన్యాలు, ప్రత్తి, జనపనార, నూనె గింజలు మొదలైన అన్ని పంటలకూ మేలురకం విత్తనాలను పంపిణీచేసే పథకాన్ని మరిన్ని ఎక్కువ ప్రాంతాలకు వర్తింపచేసే విషయం, రసాయనిక ఎరువుల వినియోగాన్ని గురించి, సస్యసంరక్షణ చర్యలను గురించి ప్రచారంచేసే విషయం ఈ సమావేశంలో పరిశీలిస్తారు.

మేలురకం విత్తనాల పంపిణీ పథకం క్రింద వున్న భూమి ద్వితీయ ప్రణాళికాంతానికి సుమారు 8 కోట్ల ఎకరాలు మాత్రమే వుంది. దీనిలో ఆహార ధాన్యాల పంట భూములు 5½ కోట్ల ఎకరాలు. తృతీయ ప్రణాళికలో మరొక 15 కోట్ల ఎకరాల భూమి ఈ కార్యక్రమం క్రిందకు రావలసివుంది. దీనివల్ల ఏడాదికి అదనంగా 38 లక్షల టన్నుల ఆహారధాన్యాలు ఉత్పత్తి అవుతాయి.

ఇంతకుముందే 3600 విత్తనాల క్షేత్రాలను స్థాపించడం జరిగింది. మూడవ ప్రణాళికలో మరొక 5000 క్షేత్రాలను స్థాపిస్తారు.

ఇక ప్రత్తి విషయంలో—దేశం మొత్తంమీద ప్రత్తి పంటక్రింద వున్న భూమిలో నూటికి 95 వంతులు భూమిని మేలురకం విత్తనాల పంపిణీ దశలవారీ కార్యక్రమం క్రిందకు తీసుకు రావడానికై ఒక నమూనా పథకాన్ని భారత కేంద్ర ప్రత్తి సంఘం రాష్ట్రాలన్నింటికీ అందజేసింది.

సస్యసంరక్షణ విషయంలో కృషిని మరింత శీఘ్రంగా జరపవలసిన అవసరం వుందని భావిస్తున్నారు.

చిన్న నీటి వనరులు, భూసార పరిరక్షణ కార్యక్రమాలను వ్యవసాయ మంత్రులు ప్రత్యేక శ్రద్ధతో చర్చిస్తారు. ఈ రెండింటి విషయంలో ప్రణాళికా లక్ష్యాలను నూటికి 20 వంతుల మేరకు పెంచాలని ఇటీవల కేంద్ర ఆహార, వ్యవసాయశాఖ, ప్రణాళికా సంఘం తీసుకున్న నిర్ణయం దృష్ట్యా మంత్రులు చర్చలు జరుపుతారు. తృతీయ ప్రణాళికలో చిన్న నీటి వనరులకు మొదట నిర్దేశించిన లక్ష్యం 128 లక్షల ఎకరాలు. దీనిలో 95 లక్షల ఎకరాలు అధికాహారోత్పత్తి పథకంక్రిందకు, 33 లక్షల ఎకరాలు సమాజాభివృద్ధి రంగంక్రిందకు వస్తుంది.

చిన్న నీటివనరుల పథకాల సంఖ్యను పెంచడానికై అదనపు నిధులను ఇవ్వగలవని కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు హామీ ఇచ్చింది.

ఆహార ధాన్యాల పంటల విషయంలో శ్రద్ధ తీసుకోవలసిందనీ, ప్రత్తి, నూనె గింజల పంటల నీటి పారుదల అవసరాలకు ప్రాధాన్యం ఇవ్వవలసిందనీ రాష్ట్రాలను కేంద్రం కోరింది.

భూసార పరిరక్షణ కార్యక్రమాల విషయంలో ద్వితీయ ప్రణాళిక లక్ష్యాలకంటె తృతీయ ప్రణాళిక లక్ష్యాలు నాలుగైదు రెట్లు ఎక్కువగా వున్నాయి. ఈ కార్యక్రమాల అమలును శీఘ్రగతిని సాగించడానికి తీసుకోవలసిన చర్యలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వ్యవసాయాధికారులు ఇంతకుముందే నిర్ణయించారు.

నిర్వహణకు సంబంధించిన ఇబ్బందులను, సాంకేతిక ఇబ్బందులను తొలగించడానికి ఇకముందు తీసుకోవలసిన చర్యలను గురించి వ్యవసాయ మంత్రులు చర్చిస్తారు.

దేశంలో రవాణా సౌకర్యాల అవసరాలు

ఉన్నతాధికార సంఘాన్ని నియమించినట్లు మంత్రి ప్రకటన

కలకత్తా, ఆగస్టు 26—దేశంలో రవాణా సౌకర్యాల అభివృద్ధిని గురించి, అవసరాలను గురించి తెలుసుకుంటూ వుండే నిమిత్తం ఒక ఉన్నతాధికార సంఘాన్ని నియమించినట్లు రవాణా మంత్రి శ్రీ జగ్‌జీవన్‌రామ్ నిన్న ఇక్కడ తెలియజేశారు. ప్రణాళికా సంఘంలో రవాణా వ్యవహారాలను చూసే సభ్యుడు ఈ సంఘానికి అధ్యక్షుడుగా వున్నారని వారు చెప్పారు.

భారత రహదార్లు, రవాణా అభివృద్ధి సంఘం కలకత్తాశాఖ వార్షిక సమావేశంలో ప్రసంగిస్తూ వారు పై విధంగా చెప్పారు.

రవాణా శాఖలో రహదారి రవాణాకు, రహదార్లకు, నౌకాయానానికి, రేవులకు వేర్వేరు ఉపసంఘాలను నియమించే విషయం ఆలోచనలో వున్నదని కూడా మంత్రి చెప్పారు.

అక్టోబర్‌లో జాతీయైక్యతా సప్తాహం

భారత పౌరులచే ప్రమాణం చేయిస్తూ సంతకాల సేకరణ

బొంబాయి, ఆగస్టు 27—

జాతీయైక్యతా వారోత్సవాలను అక్టోబరు 2 నుంచి అక్టోబరు 9 వరకు జరపాలని ప్రాంతీయ జాతీయైక్యతా మండలులపై ప్రత్యేక సంఘ సమావేశంలో తీర్మానించారు.

దౌర్జన్యాలకూ, జాతీయ విచ్ఛిన్నకర చర్యలకూ పాల్పడం—అని పౌరులచేత ఆవారంలో ప్రమాణాలు చేయిస్తారు. ఏటేటా ఈ ప్రమాణాలను తిరిగి చేయిస్తారు.

"పౌరులమధ్య పౌరుల ముఠాలు సంస్థల మధ్య ప్రతి వివాదాన్ని శాంతియుతంగా పరిష్కరించుకోవాలి. నాగరక సమాజానికి చెందిన విశ్వజనీనమైన ఈ నిబంధనను భారతీయ పౌరుడుగా నేను విశ్వసిస్తున్నాను. ఇరుగు పొరుగు వారితో కానీ, భారతదేశంలోని ఏ ఇతర ప్రాంతం వారితో కానీ వివాదం వచ్చినప్పుడు—దేశ ఐక్యతకు సంప్రాప్తించనున్న ప్రమాదం దృష్ట్యా దౌర్జన్యానికి పాల్పడనని ప్రమాణం చేస్తున్నాను."

జాతీయైక్యతా సహాయానికీ, ముఖ్యంగా పౌరులచే ప్రమాణం చేయిస్తూ సంతకాలు సేకరించే ఉద్యమానికి సహకరించవలసినదిగా విశ్వవిద్యాలయాలు, కళాశాలలు, పాఠశాలలు, పంచాయతీలవంటి అనధికార సంస్థలకు ప్రభుత్వం విజ్ఞప్తి చేయనున్నది.

3వ ప్రణాళిక మొదటి సంవత్సర లక్ష్యాలు

నివేదికలు పంపాలని రాష్ట్రాలకు ఆదేశం

పాట్నా, ఆగస్టు 27—తృతీయ పంచవర్ష ప్రణాళిక ప్రథమ సంవత్సర లక్ష్యాలను ఎంతవరకు సాధించినదీ నివేదికలు పంపవలసినదిగా రాష్ట్ర ప్రభుత్వాలకు ప్రణాళికా సంఘం ఉత్తరువులు జారీ చేసినది.

ప్రణాళికా కార్యక్రమాలకు ఖర్చుచేసిన డబ్బు, మిగిలిన డబ్బు ఖర్చు చేయలేకపోవడానికి కారణాల వివరణలను కూడా నివేదికలలో పేర్కొనాలని ప్రణాళికా సంఘం తెలియజేసినది.

Printed and Published by S. V. Swamy B.A., on behalf of Andhra Prabha Limited and Printed at Andhra Prabha Press and published at Chittoor. Editor Neelamraju Venkataseshaiah.


తన సామ్రాజ్యాన్ని కన్యాకుమారి వరకు విస్తరింప చేయాలనే ఆకాంక్షతో తాను సూర్యవంశ సంజాతకుడినని గర్విస్తూ - రాయలను దాసీపుత్రుడని నిందిస్తూ - మహావీరుడైన రాయలను మట్టుపెట్టేందుకు అనేక పథకాలను వేసి చివరకు తన కుమార్తెనే రాయలకిచ్చి వివాహంచేసి - ఆమెనే రాయలను హత్యచేయవలసిందిగా ఆజ్ఞాపించిన ప్రతాపరుద్ర గజపతి, ప్రతాపవంతుడా?
కన్న కుమార్తె ఎడ, తండ్రి చూపవలసిన ప్రేమ ఇదేనా??
అతని దురహంకారం చివరకెట్లా పరిణమించినదో—
గౌతమీ వారి మహామంత్రి తిమ్మరుసు చూడండి!!!

పబ్లిక్ వర్క్సు డిపార్టుమెంటు

వేలం నోటీసు

మిర్యాలగూడకి నల్లగొండజిల్లా, విజయపురి నార్తు, నాగార్జునసాగర్ డాం, మెకానికల్ డివిజన్ నెం. 3. పాత మెషినరీ యార్డు ఆవరణలో 5—9—62 తేదీన బహిరంగవేలం వేయబడును.

1. పాత టైర్లు—వివిధ సైజులు 160.
2. పాత బ్యాటరీలు 50.

టైర్లు, బ్యాటరీలు పై చోట ఆఫీసు రోజులలో ఉ. 10—30 గం. నుండి సా. 5 గం. వరకు తనిఖీ చేయవచ్చును.

అమ్మకం షరతులు, నిబంధనలు దరఖాస్తు మీద నల్లగొండజిల్లా, విజయపురి నార్తు, నాగార్జునసాగర్ డాం, మెకానికల్ డివిజన్ నెం. 3, ఎగ్జిక్యూటివ్ ఇంజనీరునుండి పొందవచ్చును.

ఎగ్జిక్యూటివు ఇంజనీర్,
మెకానికల్ డివిజన్ నెం. 3, నాగార్జునసాగర్ డాం.

నేడే చూడండి!
శేష్ మహల్—గుంటూరులో
ప్యాలెస్—కాకినాడలో
విద్యుల్లతను ఆనందడోలికలలో ముంచెత్తే ఫిల్ము
తేల్ మాలిష్ బూట్ పాలిష్
కుంకుం, చంద్రశేఖర్, ఆగా, నజీర్, షేక్ ముఖ్తార్. మ్యూజిక్: చిత్రగుప్త.
సీడెడ్, శ్రీనివాస పిక్చర్సు—కర్నూలు.
NAVIN నియాలైట్ రిలీజ.



నేడే విడుదల: శ్రీ కేసరి పిక్చర్ ప్యాలెస్—ఏలూరు
త్వరలో: శ్రీ సరస్వతి పిక్చర్ ప్యాలెస్—గుంటూరు



మార్టిన్ అండ్ హారిస్ (ప్రైవేట్) లిమిటెడ్,
MH/P/207 మర్కెంటైల్ బిల్డింగ్స్, లాల్ బజారు, కలకత్తా-1.

నేడే చూడండి!
విజయవాడ — శేష్‌మహల్‌లో
అశోక్‌కుమార్, అరూప్‌కుమార్
ప్రప్రథమంగా తండ్రి, కొడుకులుగా నటించిన చిత్రం.

గోప్ ప్రొడక్షన్స్ వారి,
బేజుబాన్
మరియు నిరూపారాయ్, డేవిడ్, హెలెన్.
మ్యూజిక్: చిత్రగుప్త
త్వరలో: కేదార్‌శర్మ సమర్పించు
హమారీ యాద్ ఆయేగీ
—వెరైటీ రిలీజ్
VARIETY'S

ఆహారంలోని క్రొవ్వువల్ల మీ ఆరోగ్యానికి కలిగె ఫలితాలు మీ కేమి తెలుసును?



మీ డాక్టరు చెబుతారు:

● విశేషం గుండె జబ్బులకు సంపూర్ణమైన క్రొవ్వులు కారణభూతమని గట్టిగా నిరూపింపబడక పోయినా, అవి కొంతవరకు దోహదకారులని అంగీకరింప బడింది.

● అసంపూర్ణమైన అనేక క్రొవ్వు ద్రవ్యములు అధికంగా కలిసి ఉన్న నూనెలు, హెచ్చు రక్తపుపోటు జబ్బులను శమనపరచడానికి తోడ్పడుతాయి.

● ఇవే నూనెలు, వాటిలో అవసరమైన క్రొవ్వు ద్రవ్యములు ఎక్కువగా ఉన్నంత మాత్రాన, గుండె జబ్బులను కలిగించవు.

పనరెప్ మార్కు పరిశుద్ధమైన నూనె మేము గొప్పగా చెప్పుకొనడం లేదు. అయితే శరీరంలో కొలెస్టరాల్ అనే ద్రవమును అసంపూర్ణమైన అనేక క్రొవ్వు ద్రవ్యములు విశేషంగా కలిసి వుండి ఈనాడు మార్కెటులో అమ్మబడుతున్న నూనెలలో ఇదికూడ ఒకటని మాత్రం చిత్తశుద్ధిగా చెప్పగలము. ఇంతేగాకుండా పనరెప్ మార్కు పరిశుద్ధమైన నూనె నమ్మకమైన వంట సాధనము. అది చాలా రుచిగా ఉంటుంది.

నేడే ఒక డబ్బా కొనండి 4, 2, 1 కిలోగ్రాములలోను, 15.5 కిలోగ్రాములలోను దొరకును.

ఇది OK ఉత్పత్తి
తయారీ:
ది ఈస్ట్ ఏషియాటిక్ కంపెనీ
(ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్,
మద్రాసు.

EAZ-1187 TG

ఏన్విల్
క్రిమిసంహారక ఆయింట్‌మెంట్
'ఏన్విల్' వాడి శామరమంటి ఊరట విముక్తి పొందండి.
'ఏన్విల్'కోతలను, రక్కులను, ఒరుపులను, మొటిమలను, కీటక కాట్లనుకూడా అమోఘంగా మాన్పును.
అట్లాంటిస్ (ఈస్ట్) లిమిటెడ్ (ఇంగ్లండులో స్థాపితం)

JWT-ANV-5314R TE AN 4



THE LARGEST CIRCULATED TELUGU DAILY ★ ★

ఎడిటర్: నీలంరాజు వెంకట శేషయ్య 802512

SIMULTANEOUSLY PUBLISHED FROM CHITTOOR & VIJAYAWADA

Regd. No. A-4
ANDHRA PRABHA, CHITTOOR.
సంపుటి : 25 — సంచిక : 237
6 పేజీలు వెల : 7 నయాపైసలు
చిత్తూరు: బుధవారం
29-8-1962

సౌభాగ్యమైన
వజ్రములు
బంగారపు ఆభరణములు
సూరజ్‌మల్స్
(1895 సంలో స్థాపించబడినది)
313, నేతాజీ రోడ్డు, మదరాసు-1
ఫోన్: 21650

నిత్యావసర వస్తువుల ధరలను అదుపుచేస్తారని శ్రీ నందా హామీ

స్వల్పాదాయ వర్గాలకు భద్రత కల్పిస్తారట

విదేశీ ధనార్జనకు అనువుగా ఎగుమతుల వృద్ధి

ఢిల్లీ, ఆగస్టు 28—

తృతీయ ప్రణాళికను అమలు జరపడంలో ఇబ్బందులున్నమాట వాస్తవమే అయినప్పటికీ, ప్రణాళికలోని కార్యక్రమాలను తగ్గించడం మాత్రం జరగదని ప్రణాళికా మంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా నిన్న లోక్‌సభలో నేడు రాజ్యసభలో ప్రకటించారు. నిత్యావసర వస్తువుల ధరలు అదుపు చేయటానికి ప్రభుత్వం శ్రద్ధ వహిస్తుందనీ, తక్కువ ఆదాయాల వారికి భద్రత కల్పిస్తుందనీ కూడా మంత్రి అన్నారు.

వివిధ రంగాలకు నిర్దేశించిన కేటాయింపులలో సర్దుబాటు చేస్తారనీ, కొన్ని కార్యక్రమాలను శీఘ్రతరం చేస్తారనీ, ప్రణాళికా లక్ష్యాలను అప్పటికే సాధించగలమనే తాము విశ్వసిస్తున్నామని శ్రీ నందా చెప్పారు.

తృతీయ ప్రణాళికలో ఎదుర్కొంటున్న ఆర్థికరంగాలను గురించి, ఇబ్బందులు గురించి రెండు రోజులు జరిగిన చర్చకు సమాధానమిస్తూ శ్రీ నందా ఇంకా ఇలా వివరించారు:

"ప్రణాళికను అమలు జరుపడానికి వలసిన ఆర్థిక వనరులను దేశంలోనూ, విదేశాలలోనూ కూడా సాధించగలమని నేను విశ్వసిస్తున్నాను.

నిత్యావసరవస్తువుల ధరల అదుపుకు హామీ

"ఆగస్టు నెల ఆరంభంలో టోకు ధరలు పెరగడం ఆందోళనకరంగా ఉంది. ఈ పరిస్థితిని కేంద్రం అతిశ్రద్ధగా పరిశీలిస్తున్నది. అత్యవసర, నిత్యావసర వస్తువుల ధరలను అదుపులో పెట్టడానికి అవసరమైన ఎటువంటి చర్యనైనా తీసుకొనడానికి ప్రభుత్వం సందేహించదు. తక్కువ ఆదాయాలు గలవారికి, పరిమితమైన ఆదాయాలు గలవారికి ప్రభుత్వం భద్రత కల్పిస్తుంది. వ్యవసాయ, పారిశ్రామిక ఉత్పత్తులను ప్రణాళిక అవసరాలకు అనుగుణంగా పెంపొందించటానికి ఎటువంటి చర్యనైనా ప్రభుత్వం తీసుకుంటుంది."

ఉత్పత్తి పెంపుదలకు సమధికకృషి

"గోధుమలు, బియ్యం, జొన్నలు, నూనె గింజలు, ప్రత్తి మొదలయిన ముఖ్య వ్యవసాయ ఉత్పత్తులను గురించి, వస్త్రాలు, కిరసనాయిలు, ఉప్పు, భోజనోపయోగమైన తైలాలు, పంచదార, బెల్లం, సబ్బులు, కాగితాలు, మందులు, శిశువులకు యిచ్చే గడ్డపాలు వగైరాలు, తదితర నిత్యావసరవస్తువులను గురించి ప్రభుత్వం శ్రద్ధగా పరిశీలిస్తున్నది. ఈ వస్తువుల ఉత్పత్తిలో గల సమస్యలను, ధరలను, పంపిణీ విషయాలను, అవసరాలను, క్రయ విక్రయాలను ప్రణాళికా సంఘం ఆయా మంత్రిత్వ శాఖల సహకారంతో పరిశీలిస్తున్నది. ఫలాలు, కూరగాయలు, పాలు, మాంసం, గ్రుడ్లు, చేపలు మొదలయినవాటి ఉత్పత్తిని పెంపొందించడానికి ఇప్పుడు చేస్తున్న కృషిని తీవ్రతరం చేయడానికి అవసరమ చర్యలు తీసుకుంటారు.

ప్రణాళికా విజయానికి ధరల అదుపు అవసరం

"అభివృద్ధిచెందుతున్న ఆర్థిక వ్యవస్థలో ధరల ఒడుదుడుకులు సహజం. ధరలు పెరగడం, తగ్గడం, చికాకు కల్పించే పరిస్థితులు రావడం అప్పుడప్పుడు జరిగినప్పటికీ ప్రజాసామాన్యానికి అవసరమైన వస్తువుల ధరలు మాత్రం సమంజసమైన స్థాయిలో నిలకడగా వుండటం ప్రణాళికా విజయానికి అత్యవసరమైన విషయం. ఉత్పత్తిదారులకు, వినిమయదారులకూ కూడా న్యాయం జరిగేవిధంగా ధరలను అదుపు పెట్టడానికి ప్రభుత్వం సర్వవిధాలా కృషిచేయగలదని హామీ యిస్తున్నారు. ధరల విధానాన్ని అమలు జరుపడానికి కొన్ని శాసన సంబంధమైన, పరిపాలనా సంబంధమైన చర్యలు తీసుకోవడం అవసరం.

పట్టావ్యాపారులు సంఘ విద్రోహులు

"అంతేకాదు. దేశమంత పారిశ్రామిక, వాణిజ్య రంగాలనుంచి బాధ్యతాయుతమైన నాయకత్వం, సహకారం చాలా అవసరం. నిల్వలు కొనుక్కుని, చట్టా వ్యాపారంచేస్తూ, లాభాలు ఆర్జించడమే జీవితాశయంగా పెట్టుకొనేవారిని సంఘ విద్రోహులుగా భావించి వారిపై చర్య తీసుకోవాలి. వారివల్ల దేశ ఆర్థికాభివృద్ధి కుంటుపడడమేకాక, ప్రణాళికాభివృద్ధి వల్ల సామాన్య ప్రజలు పొందవలసినంత లాభాన్ని పొందలేకపోవడం కూడా జరుగుతుంది. అందుచేత వివిధ చర్యలను అమలు జరిపేటప్పుడు ప్రభుత్వానికి పార్లమెంటు పూర్తి అండదండలు అవసరం.

ధరల విధానంలో అనేక అంశాలు ఉన్నాయి. ఆర్థిక విధానం, ద్రవ్య విధానం, చట్టా వ్యాపారాన్ని నిరోధించడం, స్థిర ధరలున్న వివరాల జాబితాలను తయారుచేయడం, క్రమబద్ధం చేయడానికి చర్యలు తీసుకోవడం, ప్రభుత్వ వ్యాపారం, సహకార మార్కెటింగ్, పంపిణీ మొదలైన పెక్కు విషయాలు యిందులో యిముడి ఉన్నాయి. ప్రభుత్వ సంస్థల నిర్వహణతో [illegible] సమస్యలు, [illegible] అభివృద్ధి, కృషికి సంబంధించిన సమస్యలు కూడా ఈ ధరల విధానంలోకి వస్తాయి. ఈ విషయాలన్నింటిలోనూ తగు చర్యలు తీసుకోవడం జరిగింది.

"తృతీయ ప్రణాళిక ప్రథమ సంవత్సరంలో టోకు ధరలు 3.6 శాతం తగ్గాయి. ద్వితీయ ప్రణాళిక చివరి రెండు మూడు సంవత్సరాలలో ధరలు బాగా పెరిగినమీదట ఈ మార్పురావడం

(మిగత 3 వ పేజీలో)

కొరియా వరదల్లో 84 మంది మృతి

మరొక 200 మంది కనబడటం లేదట

సియోల్, ఆగస్టు 28— నేడు ఉదయం దక్షిణ కొరియా తీరపు రేవు పట్టణం స్యొంచన్ వద్ద ఏది ముఖద్వారంలో వానలకు వరదలకు నది పొంగి కట్టలు తెంచుకొని వూరు ముంచెత్తటంలో 84 మంది చనిపోయినట్లు పోలీసు వార్తల వల్ల తెలిసింది.

మరొక 200 మంది పత్తాలేదు. వేలాది జనం ఇళ్ళు మునిగిపోయి అల్లాడుతున్నారు. నగరంలో మూడింట రెండుం పాళ్ళు నీటిలో మునిగి తేలుతున్నది. ఈ నగరం జనాభా 60000. నిన్న రాత్రి ఇక్కడ దాదాపు 15 దుక్కుల వర్షం కుండపోతగా కురిసింది.

ముంద్రాకంపెనీలలో భీమా పెట్టుబడులు

నష్టంవుండదని శ్రీకౌల్ వివరణ

బొంబాయి, ఆగస్టు 28—జీవిత భీమా సంస్థ అధ్యక్షుడు శ్రీ బి. కె. కౌల్ నిన్న ఇక్కడ పత్రికా ప్రతినిధుల సమావేశంలో మాట్లాడుతూ కొన్ని ఏండ్లక్రిందట జీవితభీమాసంస్థ 'ముంద్రాసంస్థ'ల్లో పెట్టిన పెట్టుబడుల ఖాతా విలువ పెరిగిందని మొత్తంమీద ఆ పెట్టుబడులు పెట్టడం చేయదగిన పని అని రుజువు అయినట్లు వివరించారు. ఈ పెట్టుబడుల మొత్తం రు. 3.25 లక్షలు.

వివాదాస్పదమైన ఈ పెట్టుబడులపై సూర్తి ఒక సంఘం విచారణ చేసింది.

ముంద్రా సంస్థల్లో కొన్నిటికి నష్టం వచ్చినప్పటికి మొత్తం మీద భీమాసంస్థకు నష్టం ఉండదని పేర్కొన్నారు.

ఖచ్చితమైన సంఖ్యా వివరాలు తనవద్ద లేవని చెబుతూ స్థూలంగా పరిస్థితిని వివరిస్తున్నట్లు చెప్పారు.

లోగడ ముంద్రా కంపెనీ అయిన బ్రిటిష్ ఇండియా కార్పొరేషన్‌లోని భీమాసంస్థ వాటాలను విక్రయించడం లేదని పేర్కొన్నారు.

లోక్‌సభలో స్వతంత్రపార్టీ నాయకుడుగా రంగా

(ఆంధ్రప్రభ విలేఖరి) ఢిల్లీ ఆగస్టు 28—

చిత్తూరు లోక్‌సభ నియోజకవర్గం నుండి ఎన్నికైన ఆచార్య యన్. జి. రంగాను నేడు లోక్‌సభలో స్వతంత్రపార్టీ నాయకునిగా, లోక్‌సభ స్వతంత్రపార్టీ సభ్యులు ఎన్నుకొన్నారు.

ఇంతవరకూ లోక్‌సభలో స్వతంత్రపార్టీ నాయకుడుగా వ్యవహరిస్తున్న శ్రీ పి. కె. దేవ్, ఆచార్య రంగాకు సభ్యుల అభినందనను పంపుతూ ఈ విషయం తెలియజేశారు.

ఆచార్య రంగా ఇంకా ఢిల్లీకి రాలేదు.

తిరుమలేశునికి రంగా మొక్కు చెల్లింపు

ఎన్నికలో విజయం తర్వాత తలనీలాల సమర్పణ

తిరుమల, ఆగస్టు 28—చిత్తూరు లోక్‌సభ నియోజకవర్గంనుంచి ఎన్నికైన శ్రీ రంగా, శ్రీమతి రంగా, శ్రీ గౌతులచ్చన్న, శ్రీ పి. వెంకటకృష్ణయ్యనాయుడు ఈ ఉదయం తిరుమలకు వచ్చారు. ఎన్నికలో విజయం లభించినందుకు, మొక్కుకున్న ప్రకారం శ్రీ రంగా తమ తలనీలాలను స్వామికి అర్పించారు. పేష్కారు శ్రీ దేవరాజు, వారికి స్వాగతమిచ్చి స్వామి దర్శనం చేయించారు.

శ్రీ రంగాకు స్థానిక స్వతంత్రపార్టీ నాయకుడు శ్రీ రాజగోపాల్ పూలమాల వేశారు. స్థానిక కాంగ్రెసు రాజకీయ బాధితుడు శ్రీ రంగస్వామికూడా పూలమాలవేసి, కౌగిలించుకున్నారు. రాజాజీ చిత్రానికి పూలమాలవేసి, స్వతంత్రపార్టీ [illegible] రాజాజీ ప్రారంభించిన ధర్మయుద్ధం [illegible] ప్రారంభమైనందుకు దేవునికి కృతజ్ఞత తెల్పుకున్నారు. (మ. వి)

చిత్తూరు లోక్‌సభ ఎన్నిక ఫలితం

1553 ఓట్లతో శ్రీ రంగా విజయం

చిత్తూరు, ఆగస్టు 28—చిత్తూరు లోక్‌సభ నియోజకవర్గం ఎన్నికలో పోస్టుద్వారా వచ్చిన ఓట్లతో సహా నికరమైన బలాబలాలు:—

మొత్తం ఓట్లు	438705
నమోదైన ఓట్లు	273518
ఆచార్య ఎన్. జి. రంగా	132209
శ్రీ టి. ఎన్. విశ్వనాథరెడ్డి	130656
చెల్లని ఓట్లు	10653

మద్రాసు మేయరుకు ఖైదు శిక్ష

మద్రాసు, ఆగస్టు 28—మద్రాసు మేయర్ శ్రీ జి. కుచేలర్, డిప్యూటీమేయర్ శ్రీ ఎం. వేదాచలం జూలై 19 వ తేదీని ధరల పెరుగుదల పట్ల నిరసనగా ద్రవిడ అభ్యుదయ సంఘం జరిపిన పికెటింగ్ ఉద్యమం సందర్భాన అరెస్టు అయిన వారికి ప్రధాన రాజధాని మేజిస్ట్రేటు శ్రీ బి. ఎస్. సోమసుందరం యీరోజు 3 నెలల విడి ఖైదు విధించారు.

పార్లమెంటు సభ్యుడు శ్రీ సి. శివశంకరన్, రాష్ట్ర శాసనసభ ప్రతిపక్ష నాయకుడు శ్రీ వి. ఆర్. నెడుంజెయన్ యింకా కే. ఏసుతియా జగన్, ఎస్. ఎస్. రాజేంద్రన్, కంచి మనిమోజియార్ అను ద్రవిడ అభ్యుదయ సంఘ సభ్యులకు మేజిస్ట్రేటు మూడు నెలల విడి ఖైదు విధించారు.

మంగుళూరు, ఆగస్టు 27— ఇక్కడికి 60 మైళ్ల దూరాన ఉన్న ముడిగెరే వద్ద ఒక పెద్ద మట్టిపెళ్లపడి ఇద్దరు మరణించారు, ముగ్గురికి గాయాలైనాయి. ముడిగెరే—మంగుళూరు రోడ్డును వెడల్పు చేయటంలో ఈ ప్రమాదం జరిగింది.

అస్సాం వరదల్లో 48 మంది మృతి

గౌహతి, ఆగస్టు 28—నౌగాంగ్ జిల్లాలో 14 మంది, గోల్పారా జిల్లాలో ఆరుగురు, కామరూప్ జిల్లాలో ఒక వ్యక్తి వరదలో మరణించినట్లు నిన్నరాత్రి ఇక్కడకు చేరినవార్త వల్ల తెలిసింది. దీనితో ఇంతవరకు అస్సాం వరదల్లో ఈనెల మరణించినవారి సంఖ్య 48 అయింది.

ముఖ్యమంత్రి శ్రీ చాలిహా గోల్పారాజిల్లాలోని వరద ప్రాంతాలో పర్యటించి ఇక్కడకు తిరిగి వచ్చారు. గోల్పారా పట్టణంలో నీరు కొద్దిగా తగ్గినప్పటికీ ఇంకా రోడ్లమీద నీరు నిలిచేఉందని వారు చెప్పారు.

గోల్పారా, గౌహతి పట్టణాలమధ్య ప్రభుత్వ బస్సుల రాకపోకలు తిరిగి ప్రారంభించాయి.

గౌహతి వద్ద బ్రహ్మపుత్ర నీటిమట్టం తగ్గిపోతున్నది. నిన్న నీటిమట్టం ప్రమాద స్థాయికి పైన 5 అడుగులు ఉంది.

మదనపల్లిలో 144 వ సెక్షన్

చిత్తూరు, ఆగస్టు 28—లోక్‌సభ ఉప ఎన్నిక అనంతరం ఏర్పడిన స్థితిగతుల ఫలితంగా మదనపల్లెలో 144 వ సెక్షన్‌ను జారీచేశారు.

చిత్తూరులో 26 రాత్రినుంచి వారం రోజుల పాటు ఈ ఉత్తర్వు అమలులో ఉంటుందన్న విషయం పాఠకు తెలిసినదే.

అమెరికా రాకెట్ దారి తప్పిందట

ఇక శుక్రగ్రహానికి చేరదని అంచనా

కెనవెరాల్, ఆగస్టు 28—

శుక్రగ్రహానికి అమెరికా పంపిన రాకెట్ నిన్న కాస్త దారి తప్పినట్లు తెలుస్తోంది. నూరు రోజులలో 1800 లక్షల మైళ్ళ ప్రయోగానికి గాను దీనిని అమెరికా ప్రయోగించింది.

12 అడుగుల రోదసీనౌక మొదటి దశలో అధికంగా పక్కలకు తిరగడం వల్ల దారి తప్పినదని తెలుస్తోంది.

ప్రయోగించిన అయిదు గంటలలో ఉద్యోగులు ఆ రోదసీనౌక నుంచి వచ్చే సంకేతాలను పరిశీలించి ఈ నౌక శుక్రగ్రహానికి 600000 మైళ్ళు దూరంగా తప్పి పోతుందని చెప్పారు. అంటే శుక్రునిపై ఉష్ణోగ్రత, ఇతర వివరాలను సేకరించే యంత్రాలుపనిచేసే అవకాశం ఉండదట.

అర్ధరాత్రికి— అంటే ప్రయోగించిన 17 గంటలకు ఈ శుక్ర గ్రహం రాకెట్ మైళ్ళు 160000మైళ్ళు ప్రయాణం చేసినదని, దాదాపు గంటకు 10000 వేగంతో ప్రయాణం చేస్తున్నదని చెప్పారు. దానిలోని నాలుగు రేడియోలు సరిగా పనిచేస్తున్నా, వివిధ కిరణ ప్రసారాలకు తట్టుకొని, ఉష్ణోగ్రత ఉల్కాపాతాలను నిలిచి పనిచేయగలవో లేవో చెప్పడం కష్టమని ఒక ఉద్యోగి అన్నారు.

ఈ పాటికే ఈ రాకెట్ మార్గమే మారిపోయి ఉండవచ్చునని రాకెట్ ప్రయోగ కేంద్ర ఉద్యోగులు ఆందోళనను ప్రకటించారు.

అమెరికా పొలారిస్ రాకెట్

అమెరికా నౌకాశాఖ నిన్న ఒక పొలారిస్ ఘన ఇంధనపు రాకెట్‌ను ప్రయోగించింది. దీనిలో ఆధునిక పరిశీలక యంత్రాలను అమర్చారు. ఈ రాకెట్ 1500 మైళ్ళు ప్రయాణం చేసి బ్రిటిష్‌వెస్ట్ ఇండీస్‌లోని ఆంటిగ్వ దీవి సమీపంలో పడాలని నిర్దేశించారు.

అణ్వస్త్ర పరీక్ష

స్టాక్‌హోమ్, ఆగస్టు 28—రష్యా మరొక 15 మెగాటన్నుల అణ్వస్త్ర పరీక్షను జరిపినట్లు స్టాక్‌హోమ్ పరిశీలక కేంద్రం కనుగొన్నది. స్టాక్‌హోంకు ఈశాన్యంగా 2200 కిలో మీటర్ల దూరంలో ఈ పరీక్ష జరిగినదని ఈ కేంద్రం చెప్పింది. ఇది రష్యా జరిపిన ఆరవ అణ్వస్త్ర పరీక్ష. మధ్యాహ్న బిదియాలో రష్యా మరిరెండు అణ్వస్త్ర పరీక్షలు జరిపింది. ఇప్పటికి రష్యా ఆగస్టు నుంచి 8 పరీక్షలు జరిపింది.

లక్ష రూపాయల చేతి గడియారాలు స్వాధీనం

కలకత్తా, ఆగస్టు 28—లక్ష రూపాయల విలువచేసే నేడు విదేశీ చేతిగడియారాలను నిన్న కలకత్తా కస్టమ్స్ ఉద్యోగులు 'అమెరికన్ మెయిల్' అనే నౌకలో ఆస్బెస్టాస్ సోదాచేసి పట్టుకొన్నారు. ఇదిగాక 5000 డాలర్లు నగదుగా పట్టుకొన్నారు.

ఈ నౌక అమెరికానుండి సింగపూర్‌ద్వారా కలకత్తా ఖిద్దర్‌పూర్ రేవుకు వచ్చి చేరింది.

అస్సాంతిగది నౌకసరంగు అధీనంలో ఉన్నదట. అధికారులు అతన్ని ప్రశ్నిస్తున్నారు. నౌకలో సోదా ఇంకా సాగుతూంది.

చిత్తూరు ఉపఎన్నికలో కాంగ్రెసు అభ్యర్థి ఓటమి

అధిష్ఠానవర్గంలో అలజడి

ఢిల్లీ, ఆగస్టు 28—

చిత్తూరు పార్లమెంటు నియోజకవర్గంలో జరిగిన ఉప ఎన్నికలలో కాంగ్రెసు అభ్యర్థి శ్రీ టి. ఎన్. విశ్వనాథరెడ్డి ఓడిపోవటం, స్వతంత్రపార్టీ అధ్యక్షుడు ఆచార్య రంగా గెలుపొందటం కేంద్ర మంత్రులను, అధిష్ఠానవర్గ నాయకులను ఆశ్చర్యచకితులను చేయటమేకాకుండా ఒక విధమైన అలజడి పరిస్థితి ఏర్పడింది.

జాతీయ ఎన్నికలు ముగిసిన స్వల్పకాలంలోనే తిరుచెంగోడు, చిత్తూరులలో ఉపఎన్నికలు జరుగుటం పై రెండు కాంగ్రెసు స్థానాలు ప్రతిపక్షాల హస్తగతం కావడంవల్ల, కాంగ్రెసు ఓటమికి దారితీసిన కారణాలను గురించి అధిష్ఠానవర్గం నాయకులు తీవ్రంగా ఆలోచిస్తున్నారు. జాతీయ ఎన్నికలు జరిగినవెంటనే అధిష్ఠానవర్గం ఈ విధంగా ఉప ఎన్నికలు జరిపించటానికి పూనుకోవటం ప్రథమంగా జరిగిన పొరపాటని కొందరు అంటున్నారు. ఉపఎన్నికలలో కాంగ్రెసు అభ్యర్థులు తీవ్రంగా ఎన్నిక కావటానికి మరికొంతకాలం ఆగాలన్న విషయం అధిష్ఠానవర్గం సరిగా గుర్తించలేకపోయిందని మరికొందరంటున్నారు.

గత ఎన్నికలలో చిత్తూరునుంచి ఎన్నికైన శ్రీ అనంతశయనం అయ్యంగారు, తిరుచెంగోడునుంచి ఎన్నికైన డాక్టర్ పి. సుబ్బరాయన్‌లు గవర్నరుగా నియుక్తులైనందున, వారు తమ రాజ్యసభ సభ్యత్వాలకు రాజీనామా చేసిన ఫలితంగా ఈ ఉపఎన్నికలు జరిగినవి. ఇదేవిధంగా పై రెండు ప్రాంతాలకు సరిహద్దులో వున్న చిక్కుబళాపురం ప్రాంతంనుంచి కాంగ్రెసు అభ్యర్థిగా ఎన్నికైన శ్రీ కె. సి. రెడ్డిని పంజాబు రాష్ట్ర గవర్నరుగా నియమించారు. ఈ ప్రాంతంలో జరుగనున్న ఉపఎన్నికలో ఏమి సంభవిస్తుందో అర్థంకాక,

(మిగతా 3 వ పేజీలో)

ఈజిప్టుకు వ్యతిరేకంగా అరబ్ రాజ్యాల కూటమి

జోర్డాన్ అరేబియారాజుల మంతనాలు

బేరూత్, ఆగస్టు 28—జోర్డాన్ రాజు హుస్సేన్, అరేబియా రాజు సౌదీ, నిన్న సమావేశమై ఈజిప్టుకు వ్యతిరేకంగా అరబ్‌రాజ్యాల కూటమినొకదానిని ఏర్పరచే విషయం చర్చించినట్లు రాజకీయవేత్తలు భావిస్తున్నారు.

గత కొన్ని వారాలుగా ఇట్టి కూటమి ఏర్పాటుకై కొన్ని అరబ్‌రాజ్యాలమధ్య సంభాషణలు జరుగుతున్నవి. సిరియా, జోర్డాన్, సౌదీ అరేబియాలు ఇందుకు ముందే ఒప్పుకున్నాయి. ఇరాక్ రాజు కాశిం నోటిమాటలతో వీరిని హెచ్చరిస్తున్నారు. కాని 'కువాయత్'ను స్వతంత్రరాజ్యంగా ఒప్పుకొన్న ఈ మిత్రులతో తీరా కార్యరూపంలో కూటమికి సహాయపడతారా అన్నది సందేహాస్పదమే నంటున్నారు.

మునిరెడ్డిగారిపల్లిలో తుపాకి కాల్పులు-నాటు బాంబులు

హైదరాబాదు, ఆగస్టు 28—

చిత్తూరు జిల్లాలోని మునిరెడ్డిగారి పల్లిలో గ్రామ కలతలవల్ల 2 గ్రామ ముఠాల మధ్య నాటు బాంబుల ప్రయోగాలు, తుపాకి కాల్పులు ఆగస్టు 25 న సంభవించాయని ఇక్కడి పోలీసు కార్యాలయానికి అందిన వార్తలనుబట్టి తెలుస్తున్నది. అదృష్టవశాత్తు ఈ కాల్పుల ఫలితంగా ఎవరికీ ప్రమాదం సంభవించలేదట. నలుగురు పొలంలో పనిచేసుకొంటుండగా, దారిన పోతున్న 9 మంది అక్రమంగా పొలంలో ప్రవేశించినందుకు ఈ కలహం జరిగిందని చెప్తున్నారు.

పోచంపాడు ప్రాజెక్టు పథక పునర్వ్యవస్థీకరణ

ఎగువసీలేరుపై కేంద్ర మౌనం: విద్యుచ్ఛక్తికి భారీ పథకం

ఢిల్లీ, ఆగస్టు 28—

గోదావరి కాల్వ ప్రాజెక్టుగా రూపొందించిన పోచంపాడు ప్రాజెక్టు పథకాన్ని కేంద్ర జల విద్యుత్ మండలి పరిశీలించి, పై పథకాన్ని పునర్వ్యవస్థీకరించవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరినదనీ, ఎగువసీలేరు ప్రాజెక్టు నిర్మాణ సమస్యలో కేంద్రం తటస్థంగా వుండదలచు కొన్నదనీ కేంద్ర నీటిపారుదలశాఖ సహాయ మంత్రి శ్రీ ఓ. వి. అలగేశన్ లోక్ సభలో అన్నారు.

శ్రీ రామేశ్వరి తాంతియా అడిగిన ప్రశ్నకు సమాధానం చెప్పుతూ మంత్రి శ్రీ అలగేశన్ ఈ క్రింది విధంగా అన్నారు:—దేశంలో లభించగల 114.6 లక్షల కిలోవాట్ల విద్యుచ్ఛక్తి ఉత్పత్తికి కేంద్ర జల విద్యుచ్ఛక్తి మండలి ఒక భారీ [illegible] పథకాన్ని రూపొందించింది. ఈ పథకం 1966-1986లోపల అమలు జరుగుతుంది. ఈ పథకంలోని అంశాలపై తమ తమ అభిప్రాయాలు తెలియచేయవలసిందిగా వివిధ రాష్ట్ర ప్రభుత్వాలను కోరాము.

ఈ విషయమై దీర్ఘకాలిక పథకాన్ని రూపొందించుకోవడానికి కేంద్ర జలవిద్యుత్ మండలి, ప్రణాళికాసంఘం ప్రతినిధులు వివిధ రాష్ట్రాల మంత్రులతో కూడిన ఒక సంఘాన్ని ఏర్పాటు చేసుకోవటం జరిగింది. ఈ ప్రణాళికలోని పథకాన్ని 4వ ప్రణాళిక విద్యుచ్ఛక్తి పథకాలుగా లెక్క చేయడం జరుగుతుంది.

పోచంపాడు ప్రాజెక్టు పథకాన్ని పునర్వ్యవస్థీకరించవలసిందిగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాన్ని కోరాము. ఇందుపై రాష్ట్ర ప్రభుత్వం ఇంతవరకు ఏలాటి సమాధానం పంపలేదు.

ఎగువసీలేరు ప్రాజెక్టు నిర్మాణ సమస్యకు సంబంధించిన ఆంధ్ర ఒరిస్సాల తగాదాలో కేంద్రం జోక్యం కలిగించుకోవడం అవసరమని ఇంతవరకూ అభిప్రాయపడటం జరుగలేదు.

ఈ సమస్యపై ఉభయరాష్ట్రాల మంత్రులు సమగ్రంగా చర్చలు జరిపారు. తిరిగి సెప్టెంబరు మాసంలో సమావేశం కానున్నారు.

రక్షణ వ్యవహారాల చర్చలపై ఆంక్షలు

ఉండకూడదని ప్రధాని నెహ్రూ ప్రకటన

ఢిల్లీ, ఆగస్టు 28—రక్షణ వ్యవహారాలను గురించి జరిగే చర్చలపై ఏలాటి పరిమితినీ నిర్దేశించ కూడదనీ, ఈ విషయంలో ప్రస్తుతమున్న సంప్రదాయాన్నే కొనసాగించాలనీ పార్లమెంటులోని కాంగ్రెసు పార్టీ కార్యవర్గ సమావేశంలో ప్రధాని నెహ్రూ దృఢంగా చెప్పారు.

నిన్న జరిగిన సమావేశంలో ఈ చర్చలపై ఏదైనా కొంత అదుపును ఏర్పాటుచేయటం సాధ్యమా? అని ప్రశ్నిస్తూ శ్రీ పన్నాలాల్ బరుపాల్ వ్రాసిన లేఖకు సమాధానంగా శ్రీ నెహ్రూ పై విధంగా చెప్పారు. అయితే ప్రజాశ్రేయస్సు దృష్ట్యా రక్షణ వ్యవహారాలకు సంబంధించిన కొన్ని సమాచారాలను దాచివుంచే హక్కు మంత్రికి ఉన్నట్లు లోక్‌సభ నిబంధన [illegible] సందర్భంలో సూచించారు.

దాదాపు ఒక నెలరోజులు ఢిల్లీని పట్టుకొని పీడించిన విద్యుచ్ఛక్తి సరఫరా లోటుకు కారణం ప్రభుత్వమేనని నిందిస్తూ లోక్‌సభలో ఇటీవల ప్రతిపక్ష సభ్యుడొకరు ప్రవేశపెట్టిన తీర్మానానికి వ్యతిరేకంగా వోటువేయకుండా ఉండినందుకు గాను శ్రీ టి. యస్. అవినాశిలింగం చెట్టియార్ నుండి తృప్తికరమైన సంజాయిషీనిపొందే కార్యక్రమాన్ని పార్టీ చీఫ్‌విప్‌కే వదిలివేయాలని ఈ కార్యవర్గ సమావేశంలో నిశ్చయించారు. తన ఈ చర్యకు శ్రీ అవినాశిలింగం లోగడనే తన విచారాన్ని ప్రకటించాడని చీఫ్‌విప్ తెలియజేశారు.

విదేశీ యాత్రికులకు బైరాగి టిక్కెట్లు

ఢిల్లీ, ఆగస్టు 28—'ఇష్టము వచ్చిన చోటుకు' ప్రయాణం చేయడానికి అనువుగా 30 రోజుల పరిమితిగల జోసల్ టిక్కెట్లను విదేశీయుల యాత్రాసౌకర్యార్థం రెండు సంవత్సరాలపాటు భారత రైల్వేలు ఏర్పాటు చేస్తున్నవి. టిక్కెట్టు ఖరీదు రు. 560 ఎయిర్ కండిషను క్లాసులోగాని అట్టిపెట్టెలు లేనిచోట మొదటి తరగతిలోగాని ఈ టిక్కెట్లపై విదేశీయాత్రికులు ప్రయాణం చేయవచ్చునని రైల్వేశాఖ ప్రకటించింది.

నేపాల్ విమాన ప్రమాద పరిశీలక విమానం మాయం

భారత ఉద్యోగితోసహా మొత్తం 6 గురితో పోఖ్రానుండి దోర్ పట్నానికి వెళ్లేదారిలో

ఖాట్మాండు, ఆగస్టు 28—

పోఖ్రా నుండి ఆరుగురు వ్యక్తులతో మొన్న ఉదయం దోర్ పట్నానికి బయలుదేరిన ఒక నేపాల్ ప్రభుత్వ విమానం ఆచూకీ తెలియకుండా పోయింది.

"సైలెంట్ పోర్టర్" అనే ఈ విమానానికి ఒకే యంత్రం ఉందేది. ఈ విమానంలోని ఆరుగురు వ్యక్తులలో భారతదేశానికి చెందిన విమాన ప్రమాదాల ఇన్‌స్పెక్టర్ శ్రీ ఎ. ఎం. ఎస్. శాస్త్రికూడా ఉండినారు. వీరు ఆగస్టు 1 న దోర్‌పట్నం సమీపంలోని కొండల వద్ద జరిగిన నేపాల్ డకోటా విమాన ప్రమాదాన్ని గురించి పరిశీలన జరపడానికై వెళ్తూ ఉండినారు.

ఈ విమానం మొన్న ఉదయం గం. 10—45కు పోఖ్రానుండి బయలుదేరిందనీ, అప్పటినుండీ దాని ఆచూకీ తెలియడం లేదనీ తెలుస్తోంది. ఈ విమానం బయలుదేరి వెళ్ళిన కొద్ది కాలానికే పోఖ్రానుండి దోర్ పట్నానికి బయలుదేరిన హెలికాప్టర్‌కు ఈ విమానం కనిపించలేదనీ, ఈ సమాచారాన్ని ఈ హెలికాప్టర్ దోర్ పట్నానికి చేరుకొనిన వెంటనే తెలియజేసిందనీ తెలుస్తోంది.

తప్పిపోయిన ఈ విమానాన్ని వెదకడానికై ఒక హెలికాప్టర్ ద్వారా చేయబోయిన మొదటి ప్రయత్నం వాతావరణం అనుకూలంగా లేకపోవడం వల్ల సాధ్యపడ లేదు. ప్రస్తుతం ఆ విమానం కోసం వెదుకుతున్నారు.

ఆ విమానంలోని మొత్తం ఆరుగురు వ్యక్తులలో భారత జాతీయులూ, నేపాల్ జాతీయులూ ఉన్నారనీ, వేరే జాతీయు లెవరూ లేరనీ తెలుస్తోంది.

కెప్టెన్ రాండ్వా నడుపుతూ వెళ్ళిన ఈ విమానం ఎత్తైన పర్వతాలమీద దిగడానికీ, అక్కడి నుండి మళ్ళీ పైకి ఎగరడానికీ వీలు

(మిగత 4 వ పేజీలో)



కుటికురా ఆయింట్‌మెంట్

చర్మరక్షణకు శతాబ్దానికి పైగా పేరుమోసింది.



మూటపది సంవత్సరాలు : ఇంత కాలంగా ప్రపంచమంతటా కుటికురా ఆయింట్‌మెంట్ ఉపయోగంలో ఉంటున్న మాట :

కుటికురా ఆయింట్‌మెంట్ మచ్చలు తెచ్చే క్రిములను నాశనంచేస్తుంది. మూరేడు కాయలూ, మొటిమలూ, గజ్జి మొదలైన వాటిని రూపుమాపి అవి మళ్లీ రాకుండా చేస్తుంది. దీనితోగల క్రిమిసంహార మూనెలు, ఒరపును, చెమట పొక్కులను, పురుగుల కాట్లనూ నయంచేస్తాయి : కోతలూ, కాల్లలను మాన్పుతాయి.

కుటికురా ఆయింట్‌మెంట్

కుటికురా టాల్కం పౌడరు డబ్బా కొనండి — కుటుంబానికి అంతటికీ ఉపయోగపడే బహుళ శీతోపయోగ టాల్కం పౌడరు

NATIONAL CO 3006BA

దగ్గులకు శీఘ్ర నివారిణి

కాసబిన్

నమ్మకమైన కాఫ్ సిరప్

కొన్ని టీ చెంచాల కాసబిన్ దగ్గులు, జలుబులకు శీఘ్రంగా శమనమిస్తుంది. ఇది పిన్నలకు పెద్దలకు అమోఘంగా పనిచేస్తుంది.

బెంగాల్ కెమికల్

కలకత్తా—బొంబాయి—కాన్పూరు.

హెడన్‌సా

మూలవ్యాధుల

నుండి

త్వరితగతిని నిరపాయముగ నివారణ కలిగిస్తుంది

హెడన్‌సాలో స్పర్శజ్ఞానము పోగొట్టు మందులేవీ లేవు—బట్టలకు మరకకాదు.

DZ-1285 TG

రైతుల సామూహిక నిరశన వ్రతం

మధురై, ఆగస్టు 28— తమ శ్రేయస్సుకు భంగకరంగా పారుగున ఉన్న కట్టికులం గ్రామ రైతులు వైగై జలాశయం నీటిని ఉపయోగిస్తున్న విషయం పట్ల, మద్రాసు ప్రభుత్వ దృష్టిని కేంద్రీకరింపజేసే నిమిత్తం రామనాథపురం జిల్లా మిలగనూర్ గ్రామస్థులు యావన్మంది గత ఆదివారం సామూహిక నిరాహార దీక్ష వహించారు.

అదే కారణంతో నిరశన వ్రతం సాగిస్తుండిన మిలగనూర్ గ్రామస్థుడు శ్రీ రామస్వామి 6 రోజుల తర్వాత గ్రామపెద్దల సలహామీద ఈనెల 21వతేదీ దీక్ష విరమించారని స్థానిక అధికారులు చెప్పారు. కాని ఆయన మళ్ళీ సామూహిక నిరాహార దీక్షలో పాల్గొన్నారు.

మిలగనూర్ కాలువద్వారా వచ్చే వైగై జలాశయం నీటిని గ్రామ చెరువులో నిల్వ చేసుకొన్నారు. కాని కట్టికులం గ్రామ రైతులు చెరువు నీరును పూర్తిగా ఉపయోగించుకొన్నారు. ప్రభుత్వం ఈ పనిని ఆపలేక పోయినందుకు నిరసనగా సామూహిక నిరశన వ్రతం సాగించారు.

శుభకృతునామ సంవత్సరం
శ్రావణ బహుళ చతుర్దశి
1962 ఆగస్టు 29, బుధవారం
బహుళ చతుర్దశి: ఉ. 6—8 గం. వరకు
ఆశ్రేష: ఉ. 7—19 గం. వరకు
వర్జ్యం: 33—14 ఘడియలకు పైగా

ఆంధ్రప్రభ

1962 ఆగస్టు 29, బుధవారం

జాతీయ సమైక్య సాధన

భారతదేశంలోని వివిధ రాష్ట్రాలలో అల్పసంఖ్యాక వర్గాలకు తగిన రక్షణలు, ప్రత్యేకమైన సదుపాయాలు కల్పించడం భారత జాతీయ సమైక్య సాధనలో ఒక ముఖ్యాంశం. శ్రీమతి ఇందిరాగాంధీ అధ్యక్షతన లోగడ ఏర్పడిన జాతీయ సమైక్య సాధన సంఘం ఈ విషయం గుర్తించబట్టే యిందు నిమిత్తమై కొన్ని సిఫారసులు చేయడం, వివిధ రాష్ట్ర ముఖ్యమంత్రుల సమావేశంలో వాటి కామోదం లభించడం జరిగింది. సమైక్య సాధనమే లక్ష్యంగా దేశంలో కొన్ని రాష్ట్రాలు కలిసి ఏర్పాటుచేస్తిన ప్రాంతీయ మండలుల కమిటీ ద్వారా వీటిని అమలు జరిపి ఉండటానికి భారత వ్యవహార మంత్రి ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. ఇదంతా సంతోషించదగిందే.

ఈ ప్రాంతీయ మండలుల కమిటీ మొన్న బొంబాయిలో సమావేశమై వివిధ రాష్ట్రాలలో యిందు నిమిత్తం యింతవరకు జరిగిన కృషిని సమీక్షించింది. అల్ప సంఖ్యాక వర్గాల రక్షణ సూత్రాలను అమలు పరచే నిమిత్తం అన్ని రాష్ట్రాలలోనూ జిల్లా స్థాయిలోకూడా తగిన ఏర్పాటులు వాటి బాధ్యతలు కలెక్టర్లకు అప్పగించారు. రాష్ట్రంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శుల సహకారంతో ముఖ్యమంత్రులే వివిధ రాష్ట్రాలలో యీ కార్యకలాపాలపై అజ్మాయిషీ చేస్తున్నారు. జరుగుతున్న పనిని గురించి అప్పటికప్పుడు నివేదికలు సమర్పించడానికి స్పెషల్ ఆఫీసర్లుకూడా నియోగించబడ్డారు.

ప్రాథమిక విద్యా స్థాయిలో అల్పసంఖ్యాక వర్గాలవారి పిల్లలకు మాతృభాషలో విద్యగరపే పాఠశాలల సంఖ్య యిటీవల బాగా వృద్ధిపొందించినారు. సెకండరీ విద్యాదశలో కూడా మాతృభాష ద్వారా విద్యాబోధకు పెక్కు రాష్ట్రాలలో సదుపాయాలు కల్పించబడ్డాయి. అనగా, కొన్ని రాష్ట్రాలలో యింకా యిట్టి సౌకర్యాలు ఏర్పాటు కాలేదన్న మాట. త్వరలో అచ్చట కూడా యివి ఏర్పాటు చెయ్యవలసిందని కోరుతూ ప్రాంతీయ మండలుల కమిటీ తీర్మానించింది.

ఇదే విధంగా అల్పసంఖ్యాక వర్గాల వారికి ఉద్యోగాలిచ్చే విషయంలోకూడా వారికి అన్యాయం జరగకుండే పద్ధతులు కొన్నిటి ననుసరించాలని నిర్దేశించబడినది-ఇవికూడా యథోచితంగా అమలు జరుగుతున్నట్లే చెపుతున్నారు. కాని, వివిధ రాష్ట్ర ప్రభుత్వాలు ఎంతో ఉదారతతో ప్రవర్తించవలసిన సందర్భమిది. ఏవో కొన్ని నియమాలు పాటించాలని అంటున్నారు గనుక, వాటి పట్ల ప్రత్యేకాభినివేశంతో వ్యవహరించి అల్ప సంఖ్యాక వర్గాలవారి భయసంశయాలను విచ్ఛిన్నం చేయగలిగినప్పుడే జాతీయ సమైక్యానికి వారు చక్కని దోహదం చేయగలిగిన వారౌతారు.

భాషా రాష్ట్రాలు భారత జాతీయతను పుష్టివంతం చెయ్యడానికి ఉద్దేశించబడినవే కాని విచ్ఛిన్నం చెయ్యడానికి కాదు. భారత జాతీయతకు విరుద్ధమైన సంకుచిత రాష్ట్రీయతత్వాన్ని పెంపొందించుకోడం భారత జాతీయతకు తదనుభూతమైన భాషారాష్ట్రీయతకుకూడా మహాపచారం చెయ్యడమే. ప్రతి రాష్ట్రంలోని అధిక సంఖ్యాక వర్గంవార్లు సంకుచిత రాష్ట్రీయ తత్వానికి మురిందు, ఆ మతీతులై భారత జాతీయతల నుపాసింప నేర్చినప్పుడే తమ యిరుగు పొరుగు నివసించే అల్ప సంఖ్యాక వర్గాలవారినికూడా ఆత్మీయులుగా భావించి వారికి తగిన న్యాయం చేకూర్చగలుగుతారు.

గాంధీమహాత్ముని జన్మదినోత్సవ సందర్భాన్ని పురస్కరించుకొని వచ్చే అక్టోబరు 2వ తేదీనుంచి వారంరోజులు జాతీయ సమైక్య సప్తాహం జరపడానికి ప్రాంతీయ మండలుల కమిటీ నిశ్చయించింది. ఏ వివాద పరిష్కారానికీ హింసాపద్ధతు లనుసరించబోమనే ప్రతిజ్ఞ ప్రతివారి చేతను చేయించడం సప్తాహ కార్యక్రమంలో ఒక ముఖ్య అంశం. కాని, జాతీయ సమైక్య సాధన సంవత్సరం పొడుగునా నిర్విరామంగా కొనసాగవలసి నదిగా ఒక వారంలో చేసి ఊరుకునేది కాదు. రేపు రాబోయే జాతీయ సమైక్య సప్తాహం అట్టి మహనీయ దీక్షకు ఉద్దీపనగా మాత్రమే ఉపయోగపడవలసి ఉంది. వివిధ ప్రాంతీయ భాషలు మాట్లాడే జనమంతా ఒకే భారత జాతి అన్న భావం మనలో ఉజ్జ్వలమై ప్రకాశించే పర్యంతం జాతీయ సమైక్య సిద్ధి కరతలామలకమైనట్టు కానేరదు.

తూ. బెర్లిన్‌లో ఘాతుక చర్యలు

రష్యా అనుమతిస్తున్నదని అమెరికా నిరసన

మాస్కో, ఆగస్టు 28— తూర్పు బెర్లిన్ పోలీసులు ఘాతుక చర్యలు చేయడానికి రష్యా అనుమతిస్తున్నదని అమెరికా నిన్న అందజేసిన ఒక లేఖలో విమర్శించింది.

బెర్లిన్‌లో ఉద్రేకతలను సడలించడానికి నాలుగు దేశాల మధ్య సంప్రదింపులు జరపడం మంచిదన్న విజ్ఞప్తిని ఈ లేఖ మరొకసారి గుర్తు చేసింది.

ఇక్కడి అమెరికా రాయబార కార్యాలయం ఈ లేఖను ప్రకటించింది. ఆగస్టు 24న పశ్చిమ బెర్లిన్‌వాసులు దౌర్జన్య చర్యలు చేశారంటూ రష్యా సమర్పించిన లేఖకు ఇది సమాధానం.

ప్రస్తుతం ఉద్రేకతలు బెర్లిన్ నగరంలో గోడ నిర్మాణం వల్ల, బుద్ధిహీనంగా రష్యా పోలీసులు ప్రవర్తించడం వల్ల ఏర్పడిందని అమెరికా లేఖ పేర్కొంది.

ఆగస్టు 23న మరొక జర్మన్ యువకుని తూర్పు జర్మన్ పోలీసులు వెనుకటున కాల్చారనీ, అతడు పశ్చిమ జర్మన్ ఆస్పత్రిలో మరణించాడని ఈ లేఖలో చెప్పారు.

"కోరి చేస్తున్న ఈ రెచ్చగొట్టే చర్యలను సహిస్తూనే బెర్లిన్‌లోని అమెరికా అధికారులు తమ ప్రాంతంలో శాంతి భద్రతలను కాపాడుతున్నారు. రష్యా సైనికదళాలకార్లు ఏ సంఘటనలు లేకుండానే తిరుగుతున్నాయి. సోవియట్ సిబ్బందిపై రాళ్ళు రువ్వినందుకు రష్యా ప్రభుత్వానికి కలిగిన ఆందోళనను అమెరికా అర్థం చేసుకొంది. కాని రష్యా ప్రభుత్వం ఈ ఘాతుక చర్యల వల్ల ఏర్పడే ఫలితాలను ఎదుర్కొనక తప్పదు."

పీటర్ ఫెచెర్ అంత్యక్రియలు

పదిరోజుల క్రితం తూర్పు జర్మన్ పోలీసులు ఘోరంగా కాల్చి చంపిన పీటర్ ఫెచర్ (18 ఏండ్ల) కు నిన్న అంత్య క్రియలు జరిగాయి. దాదాపు 300 మంది తూర్పు బెర్లిన్‌వాసులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

బెర్లిన్ గోడవద్ద ఫెచర్‌ను తూర్పు జర్మన్ పోలీసులు కాల్చి గంటకుపైగా మరణవేదనలోనే అతనిని విడిచిపెట్టారు.

పత్రికా ప్రతినిధులపై నిర్బంధం

అంత్యక్రియలకు వచ్చిన ముగ్గురు బ్రిటన్, ఇద్దరు అమెరికా పత్రికా ప్రతినిధులను తూర్పు బెర్లిన్ అధికారులు మూడు గంటలపైగా నిర్బంధంలో ఉంచారు. బ్రిటిష్ బ్రాడ్‌కాస్టింగ్ కార్పొరేషన్ ప్రతినిధి చార్లస్ వేలర్, డయిలీమెయిల్ ప్రతినిధి జార్జివైన్స్, అసోసియేటెడ్ ప్రెస్ ప్రతినిధి కారల్ హార్ట్‌మన్, టైమ్‌లైఫ్ పత్రికల ప్రతినిధి బాబ్‌లాచెంచ్, బ్రిటన్ ఫొటోగ్రాఫర్ ఎడ్మిడ్‌వర్స్‌ను పోలీసులు అరెస్టు చేశారు. వారిని మూడు గంటలసేపు ప్రశ్నించిన తర్వాత విడిచిపెట్టారు.

మట్టంచేరి పౌరఎన్నికలు

మట్టంచేరి, ఆగస్టు 28—స్థానిక పురపాలకసంఘ ఎన్నికలలో 32 స్థానాలకు గాను కాంగ్రెసు 29 స్థానాలకు అభ్యర్థులను పోటీ పెట్టింది.

రాజధాని విశేషాలు

మా హైదరాబాద్ విలేఖరి

జంటనగరాలలో పువ్వులపంట

ఉదయం తొమ్మిది గంటలయ్యేసరికి జంట నగరాలలో ఎక్కడ చూసినా, గుంపులు గుంపులుగా బడికిపోయే పసిపిల్లలు కనిపిస్తారు. ఆరు సంవత్సరాల తమ్ముణ్ణి పది సంవత్సరాల అన్న చెయ్యి పుచ్చుకొని బస్సు ఎక్కించడం, అదే ఈడు అక్కచెల్లెళ్ళు భుజాన బ్యాగులు వేసుకొని రిక్షాల్లో కూర్చుని రివ్వున బడికిపోవడం దృశ్యాలు కనిపిస్తాయి. ఒక్కొక్క రిక్షాలో అయిదారుగురు పిల్లలు ఒకేరంగుదుస్తులు ధరించి బడికిపోతుంటే చూచి ఒకాయన "బ్యూటిఫుల్ బొకే" అన్నాడు...

అవును, జంటనగరాలలో కొన్ని స్కూళ్ళలో బాలబాలికలకు ఒకేమాదిరి దుస్తులుండాలనే నిబంధన - వుంది....అందువల్ల ఎంతమంది జనంలోవున్నా, ఎక్కడున్నా వారందరూ ప్రత్యేకించి కనిపిస్తారు....విద్యారామంలో విచ్చబోతున్న వెలుగు మొగ్గలుగా కనిపిస్తారు.

ఒక చంకన పుస్తకాల సంచీ, ఒకచేతో మధ్యాహ్నం భోజనం పుచ్చుకొని, ఎడివడిగా పోతున్న ఆ బుడుతల్ని చూస్తుంటే ఎంతో ఆనందంగా వుంటుంది. వారి ఉత్సాహం చూస్తుంటే, భయంభయంగా పాఠశాలలకు వెడుతున్నట్లుండదు. భుజాన చల్ది చిక్కాలు, మోవిని పిల్లనగ్రోవి, బర్రెబర్గాలు ధరించి గోపబాలురు ప్రేమల్లో బూజాబంతులకు బయలుదేరిన దృశ్యం జ్ఞాపకం వస్తుంది.

'జంటనగరాలు నిజానికి పిల్లల పట్టణాలు' అన్నారొక కడిపెడు బిడ్డల్ని కన్న చిన్న ఉద్యోగి. 'ఎందువల్ల?' అని ప్రశ్నించాను... "చిన్నవాళ్ళకే ఖర్చు ఎక్కువ ఇక్కడ" అన్నాడాయన. "విద్యాలయాలకు పంపడంవల్లనా' అన్నాను 'అవును పెద్దవాళ్ళం ఎలాగో అలా బ్రతకవచ్చు...పిల్లలకు చదువు చెప్పించడం కష్టం....అందులో నాకు మళ్లే నలుగురు పిల్లలున్నవాళ్ళకు మరీ కష్టం' అన్నాడాయన. తరువాత వివరాలిలా చెప్పారు.

"స్కూలులో చేరగానే ప్రత్యేక దుస్తులు కావాలంటారు. పిల్లలకు పిక్‌నిక్‌లు, వినోద యాత్రలు అంటూ వుంటారు. వాటికి కొంత సొమ్ము కట్టాలి. పాఠశాలలు సామాన్యంగా చాలా దూరంలో వుంటాయి. బస్సులకూ, రిక్షాలకూ బోలెడు సొమ్ము ఖర్చు పెట్టాలి. పుస్తకాలు వగైరాలకు మరికొంత సొమ్ము కావాలి. ఇంకొక్క ముఖ్యవిషయం...చిన్నపిల్లలు వారి కేది లోటుచేసినా ఎంతో వేదన పడతారు. పసి హృదయాలు నిరాశలో పడకుండా కాపాడాలి' అన్నాడాయన.

జంట నగరాలలో, పిల్లలకు చదువులు చెప్పించడంకోసం తల్లిదండ్రులు అవస్థపడేమాట నిజం. కాని, ఈ విద్యార్థుల వదనాల్లో ఏదో ఆనందం తొణికిస లాడుతుంది...బడికిపోతున్నప్పుడు వారి ఉత్సాహం చూస్తే...భావి భారత పౌరులనే పదవులను అందుకోవటానికి ఆతురత చెందుతున్నట్లు కనిపిస్తుంది.

ఒకనాడు బడికిపోతున్న ఒక కుర్రాణ్ణి ఆపి "ఎక్కడ చదువుతున్నావు బాబూ" అన్నాను. "లిటిల్ ఫ్లవర్సు" అన్నాడు. ఎంతో చక్కగా వుందా పేరు...'చిన్ని చిన్ని పువ్వులు'—'నీపేరు?' అన్నాను 'రమణబాబు'—నేను 'క్లబ్స్'లో కూడా చేరా' అన్నాడు పెద్ద గర్వంగా!...

"క్లబ్బు' అంటే" అన్నాను.

"అంటే....అర్థం నాకు తెలియదు....మాస్టారు అందులో చేరమన్నారు చేరాను...దానికి వేరే డబ్బు కావాలి...వేరే జీతం కావాలి...వారానికి రెండు మాట్లుంటుంది క్లబ్బు పీరియడ్" అంటూ పరుగెత్తాడా కుర్రవాడు.

భావిభారతసౌధానికి పునాదులు

ఆంధ్రప్రదేశ్‌లో బడికిపోయే బాలబాలిక సంఖ్య చాలా అభివృద్ధి చెందింది. ఉచిత విద్యావిధానం, ఉచిత మధ్యాహ్న భోజనం వగైరా ఏర్పాట్లు చేస్తున్నది ప్రభుత్వం. జాతీయ జీవనం రాజకీయంగా, సాంస్కృతికంగా అభివృద్ధి చెందాలంటే విద్యాభివృద్ధి చెందాలనేది అందరూ అంగీకరిస్తున్న విషయమే. అందువల్లనే అభివృద్ధి ప్రణాళికల్లో విద్యాభివృద్ధికి గాను కొంత సొమ్ము ప్రత్యేకించింది ప్రభుత్వం.

మూడో ప్రణాళికలో ప్రాథమిక విద్యకు మాత్రం 141 లక్షలు కేటాయించింది ఆంధ్ర ప్రభుత్వం. ఆరు మొదలు 11 సంవత్సరాలలోపు పిల్లలు ఈ సంవత్సరం 1,70,000 మంది అదనంగా చేరతారని అంచనా వేసింది. వీరికిగాను అదనంగా 3,600 మంది ఉపాధ్యాయులు కావాలట. మాధ్యమిక పాఠశాల విద్యార్థులు అదనంగా 45,000 మందిని చేర్చుకొనే అవకాశాలు కల్పించింది ప్రభుత్వం. ఇది ఆరుమొదలు ఎనిమిది వత్సరాలమధ్య పిల్లలకు ఉచిత, నిర్బంధ విద్య అమలు జరుపదలచింది.

బీద విద్యార్థులకు సుమారు 2 లక్షలమందికి మధ్యాహ్న భోజనం ఏర్పాటుచేశారు. దీనిక్రింద సుమారు 6 లక్షలు ఖర్చు అవుతుంది. దీనికి ప్రత్యేకంగా ఒక్క డైరక్టరును నియమించారు. నెల్లూరు, రాయలసీమ జిల్లాలలో విద్యార్థులకు ఉచితంగా పాలు సప్లయిచేసే పథకం కూడా ఆమోదించబడింది. దీనిక్రింద సుమారు 3 లక్షలవుతుంది. చాలా గ్రామాలలో పాఠశాలలకు అనువైన భవనాలు కట్టిస్తున్నారు. ఇన్ని విధాలుగా బాలబాలికలకు విద్యా సౌకర్యాలేర్పడుతున్నాయి. 'అవిద్య' అనే చీకటిని చీల్చివేంతగా పారద్రోలడానికి ప్రభుత్వం కృషి చేస్తున్నది. ఇది భావిభారత జీవనసౌధానికి పునాది వేయడమే అవుతుంది. బాలబాలికలకు ఉజ్జ్వలమైన భవిష్యత్తున్నది...చిన్ని పువ్వులు విచ్చి పరిమళాలు వెదజల్లగలవని ఆశించడంలో ఆశ్చర్యం లేదు.

'అనంత విశ్వపుటంచుల్లో ఆడుతూ, పాడుతూ వుంటారు అమాయకులైన బాలబాలికలు'—అన్న రవీంద్రుని వాక్యం విన్నప్పుడు ఆ పసిపసల హృదయాలు, పసిడిపువ్వులుగా మారే దృశ్యం కనిపిస్తుంది.....భవిష్యత్‌వాణి వినిపిస్తుంది.

అందాలు చిందే "అయిదు కుంచెలు"

హైదరాబాదు నగరంలోని అజంతా పెవిలియన్‌లో అయిదుగురు ప్రముఖ చిత్రకారుల కళాఖండాలకు సంబంధించిన ప్రదర్శనం ఏర్పాటు చేయబడింది. మొత్తం 29 చిత్రాలు ప్రదర్శించారు. వీరిలో పి. టి. రెడ్డిగారి చిత్రాలు అయిదున్నాయి. వాటిలో 'స్త్రీలు' అనే చిత్రం ఎక్కువగా ఆకర్షించింది. 'ఇంప్రెషనిస్టు' స్కూలుకు చెందిన చిత్ర మిది. రెడ్డిగారి కుంచె ఎక్కువగా భావపుటంచుల్లో పరుగెత్తుతున్నట్లు కనిపిస్తుంది. వీరు లలితకళ ఎకాడమీ సభ్యులు.

రెడ్డి కరీంనగర్ జిల్లా అన్నవరం కాపురస్థులు. జె. జె. స్కూలులో విద్యాభ్యాసం. 1941 లో బొంబాయిలో చిత్రకారుల సంఘం స్థాపించి కొంత కృషి చేశారు. తర్వాత ఢిల్లీ, బొంబాయి, హైదరాబాదు నగరాలలో తమ చిత్రాలకు ప్రత్యేక ప్రదర్శనా లేర్పాటు చేశారు. వీరు రచించిన "సాంగ్ ఆఫ్ ది పెజెంట్" చిత్రం ఎకాడమీ ఎవార్డు సంపాదించింది.

"ఏలైనంతమంది చిత్రకారుల్ని ఒకే ప్లాటుఫారంమీదకు తీసుకురావాలని నా అభిలాష. ఆ ఆశయంతోనే మేము అయిదుగురు కలిసి ఈ ప్రదర్శన ఏర్పాటుచేశాం. ఏ చిత్రకారుడు వచ్చినా మేము అయిదుగురు ఆహ్వాన సంఘంగా వుండి, ఆయన చిత్రాలను ప్రదర్శిస్తాం. అనతి కాలంలో చాలామంది చిత్రకారులు వచ్చి మాతో చేరగలరని ఆశిస్తున్నాం" అన్నా రాయన.

వాసుదేవరావుగారి చిత్రాలు అయిదు ప్రదర్శించబడ్డాయి. ఇందులో "ఆపద" అనే చిత్రం చెప్పుకోతగ్గది. వాసుదేవరావుగారు భావానికి ఎక్కువ ప్రాధాన్యమిచ్చే కుంచెను చేతపట్టారు. కాని, పాత క్రొత్తల కలయికమీద అభిమానం. ఆసక్తి వున్నాయి. లేపాక్షినుంచి రియలిజం వరకూ వుంది వారి భావవీధి. వీరు హైదరాబాదు ఆర్ట్సు స్కూలులో చదివారు. 1957 లో డిప్లమా సంపాదించారు.

వీరి చిత్రాలు అనేక ప్రదర్శనాలలో బహుమతులు పొందాయి. ఢిల్లీ పార్లమెంటు భవనంలో వీరి చిత్రాల్లో ఒకదానిని చూడవచ్చు. వీరికి నృత్యంలో కూడా అనుభవం వుంది. కొన్ని ప్రదర్శనాలలో కూడా పాల్గొన్నారు. ప్రస్తుతం గవర్నమెంటు హైస్కూలు ఆర్ట్సు కాలేజీలో పని చేస్తున్నారు.

రంగులపొందిక నా బంగారుకల

సూర్యప్రకాశరావుగారి చిత్రాలు అయిదు ప్రదర్శించారు. వీటిలో ఎక్కువగా 'భావ గంభీరత' గోచరిస్తుంది. "నిర్మాణం" అనే వీరి చిత్రంలో వెలుగునీడల కలయిక, వెలలేని కాంతిగా ప్రకాశిస్తుంది. 'రంగుల పొందిక నా బంగారు కల' అంటూ డీ యువకుడు. 'కూర్చున్న వ్యక్తి' అనే వీరి చిత్రానికి ఎకాడమీ ఎవార్డు లభించింది. హైదరాబాదు లలిత కళాశాలలోనే విద్యాభ్యాసం [illegible] ఎక్కువగా [illegible] రచిస్తూ వుంటారు. ప్రస్తుతం హైదరాబాదు సమాచారశాఖలో పని చేస్తున్నారు.

జకీరు చిత్రాలు అయిదు ప్రదర్శించారు. విశ్వ సమ్మేళన అనే శీర్షికతో నాలుగు చిత్రాలు వేశారు. అయిదోది 'ఎర్ర ఇల్లు'—ఇది చెప్పుకోతగ్గ చిత్రం. నాడే అవే చిత్రకారుడు ప్రారంభించిన పద్ధతిలో ఈ చిత్రాన్ని సృష్టించారు జకీరుగారు. ఈ చిత్రంలో రంగుల గంభీరత ప్రస్ఫుటమవుతుంది. వీరి 'విశ్వసమ్మేళనం' ఎకాడమీ ఎవార్డు సంపాదించింది.

ఈయువ సికింద్రాబాద్ వాస్తవ్యులు. 22 వ ఏట ఎం. ఏ. చదువుతుండగా, కలంతోపాటు కుంచె చేతపట్టాలనే అభిలాష కలిగింది. ఆ కల ఫలించింది. తరువాత అనేక ప్రదర్శనాల్లో వీరి చిత్రాలు ప్రదర్శింపబడ్డాయి. పగలు బ్యాంకులో పనిచేస్తూ రాత్రిపూట చిత్రకళ బోధిస్తూ వుంటారు శిష్యులకు. 'విశ్వ సమ్మేళనం' జకీరుగారి కళాప్రమాణం.

యాసిన్ మహమ్మద్‌గారి చిత్రాలు నాలుగు ప్రదర్శించారు. 'ఆదే పిల్లలు' అనే శీర్షికతో రెండు చిత్రాలుంటాయి. వీరు రేఖలకు ఎక్కువగా ప్రాధాన్యమిస్తారు. ఆవే చిత్రాలకు జీవగర్రలు. 'చౌకతాయిని' మనసులో పెట్టుకొని వీరి కుంచె మసలుతూ వుంటుం దనిపిస్తుంది.... చిత్రణ పద్ధతిలోనే రసపోషణ కనిపిస్తుంది...

మహబూబ్‌నగర్ జిల్లాలో మొగిలిగిద్ద వాస్తవ్యులు. 1954 లో డిప్లమా సంపాదించారు. అనేక ముఖ్య నగరాలలో వీరి చిత్రాలు ప్రదర్శించబడ్డాయి. ఇటలీ, అమెరికాలనుంచి చిత్రకళ అభ్యసించడానికిగాను వీరికి ఆహ్వానాలు వచ్చినాయి. త్వరలో అమెరికాకు బయలుదేరి వెళ్ళనున్నారు. లలితకళ ఎకాడమీవారి ప్రత్యేక బహుమతులు సంపాదించారు వీరు.

ఈ 'అయిదుగురు అన్నదమ్ముల' కృషి ఫలించి, ఆంధ్రప్రదేశ్‌లోని చిత్రకారు లందరి సమ్మేళనకు దారితీయగలదని ఆశించవచ్చు.

సరిహద్దు తగాదా పరిష్కార మార్గం

బలప్రయోగం ఒక్కటే అని శ్రీ శర్మ వివరణ

(ఎక్స్‌ప్రెస్ వార్తాసంస్థ)

అలహాబాద్, ఆగస్టు 28—చైనాతో మన సరిహద్దు తగాదా పరిష్కారానికి శ్రీ జైప్రకాశ్ నారాయణ్ ప్రచారం చేస్తున్న సత్యాగ్రహ విధానం ఆచరణయుక్తం కాని వూహ అని ఉత్తర ప్రదేశ్ సహకార శాఖ మంత్రి శ్రీ చతుర్భుజ శర్మ చెప్పారు.

చైనా భారత సరిహద్దు సమస్యను ఒక్క బలప్రయోగం ద్వారానే పరిష్కరించవచ్చునని నొక్కిచెప్పారు.

శ్రీ శర్మ నిన్న యిక్కడ యువజన కాంగ్రెస్ ఆధ్వర్యం క్రింద జరిగిన బహిరంగ సభలో మాట్లాడుతూ దేశ సమైక్యతకు శక్తికి యువకులు గట్టిగా పాటుపడాలని చెప్పారు.

మహాత్మాగాంధి విభిన్న పరిస్థితుల క్రింద సత్యాగ్రహ ఆయుధం ఉపయోగించాలని, నేడు పాకిస్థాన్ చైనాలపట్ల ఆ పద్ధతి అవలంబించడం వల్ల లాభం లేదని అన్నారు. పరిస్థితిలోని వాస్తవికతను అలక్ష్యం చేయరాదని చెప్పారు.

పరిశ్రమలలో సాంకేతిక శిక్షణ

అప్రెంటిస్ చట్టంవచ్చే జనవరినుండి అమలు

ఢిల్లీ, ఆగస్టు 28—పరిశ్రమలలో క్రొత్తవారిని "అప్రెంటిస్"లుగా చేర్చుకొని వారికి సాంకేతిక శిక్షణ ఇయ్యాలన్న అప్రెంటిస్ చట్టాన్ని వచ్చే జనవరి నుండి అమలులో పెట్టగలరని తెలుస్తున్నది.

అప్రెంటిస్‌లకు ఇయ్యవలసిన శిక్షణ స్వరూపము, సబ్జెక్టు వివరాలు మొదలైనవన్నీ కేంద్ర అప్రెంటిస్‌షిప్ సంఘం వారు ఇటీవల తమ సమావేశంలో నిర్ణయించారు.

వీరు తయారు చేసిన పథకం ప్రకారం, స్వల్పకాల శిక్షణ, పూర్తి అప్రెంటిస్ శిక్షణ అని రెండు విభాగాలుగా 50 పరిశ్రమలలో అప్రెంటిస్‌లను చేర్చుకొనే నిబంధనలు నిరూపించారు. ఇంజనీరింగ్, ఎలక్ట్రికల్స్, కెమికల్ ఇంజనీరింగ్, మోటారుకారు ఇంజనీరింగ్, భారీ యంత్రాలు ఇత్యాదులకు పరిశ్రమలలో ఇప్పటికే అప్రెంటిస్ శిక్షణ నిబంధనలు ఏర్పడ్డాయి.

కేంద్ర అప్రెంటిస్ సంఘం, పారిశ్రామిక శిక్షణకై 20 వృత్తులను ఎన్నుకొని వాటిలో అప్రెంటిస్ శిక్షణను నిర్ణయించారు. ఫిట్టర్లు, మెషినిస్టులు (గ్రైండి మరలు నడిపే వారు, లేలునడిపేవారు) ఎలక్ట్రీషియన్లు (లైన్‌మన్, వైర్‌మెన్ మొదలైనవారు) కమ్మరపనివారు, వెల్డర్లు, పాటర్న్ తయారీ పనివారు, మొదలయిన వారందరికీ అప్రెంటిస్ శిక్షణావకాశం కల్పించారు.

పారిశ్రామిక శిక్షణ సంస్థలలో ఏణ్ణర్థం చదువు పూర్తిచేసుకొన్నవారికి, ప్రయోగ శిక్షణకై ఆరునెలలపాటు స్వల్పకాల శిక్షణ తరగతులు యంత్రాల నిర్మాణం పనులలో ఏర్పరిచారు. వీరికి నేషనల్ ట్రేడ్ సర్టిఫికెట్లు ఇస్తారు.

పూర్తి అప్రెంటిస్ కోర్సు మూడు సంవత్సరాల శిక్షణ ఉంటుంది. వీరికి ప్రాథమిక శిక్షణ, షాప్—ఫ్లోర్ ట్రైనింగులు ఇస్తారు. పేరా షాప్ - ఫ్లోర్ ట్రైనింగ్‌లో ప్రభుత్వమే ఉన్నత శిక్షణలు సమకూర్చినా శిక్షణ బాధ్యత అంత ఆయా పారిశ్రామిక కర్మాగారాలపైనే ఉంటుంది.

అప్రెంటిస్‌లకు ఒకటి రెండు, మూడు సంవత్సరాలకు వరుసగా నెలకు రు. 25—, రు. 50—, రు. 60—లు చొప్పున స్టైపెండులు ఇస్తారు.

పరిశ్రమలలో కార్మికుల సంఖ్యలో అప్రెంటిస్‌ల సంఖ్య 8వ వంతు ఉండాలని నిర్ణయించారు. అప్రెంటిస్ సలహాదారుడే, పరిశ్రమల రాహాతుమబట్టి ఒక్కొక్కరి క్రింద ఎందరు అప్రెంటిస్‌లుండాలో నిర్ణయిస్తారు.

ఆజాద్‌గోమంతక్‌దళ్

కాంగ్రెస్‌లో విలీనం కావడానికి నిర్ణయం

(ఎక్స్‌ప్రెస్‌వార్తాసంస్థ)

పాంజిం, ఆగస్టు 28—లోగడ ఆజాద్ గోమంతక్‌దళ్ పేరుతో పనిచేసిన గోవా ప్రజాస్వామ్య పక్షం భారతజాతీయ కాంగ్రెస్‌లో విలీనం కావాలని నిన్న నిశ్చయించారు.

అధ్యక్షుడు డాక్టర్ జి. యస్. దుబాసి మాట్లాడుతూ ప్రజాస్వామ్య పక్ష సభ్యులు అనేకులు యిదివరకే కాంగ్రెస్‌లో చేరిపోయినట్లు చెప్పారు.

గోవా విముక్తి ఉద్యమ సందర్భంగా యీ పక్షం రహస్య కార్యకలాపాలద్వారా ముఖ్యపాత్ర వహించింది.

గోవాలో సమైక్యతా సాధన సత్వరాభివృద్ధికి తోడ్పడం యీ విలీనీకరణ లక్ష్యం.

ప్రజాస్వామ్య పక్ష సర్వసభ్య సమావేశంలో ఒక తీర్మానంచేస్తూ ఉత్సాహకరమైన శ్రీ నెహ్రూ నాయకత్వం క్రింద కాంగ్రెస్‌లో చేరడంద్వారా గోవా సంక్షేమానికి ప్రజాస్వామ్యానికి ప్రపంచ శాంతికి ఎక్కువ సేవచేయ వచ్చునని పేర్కొన్నారు. రహస్య కార్యకలాపాలకు నాయకత్వం వహించిన 85 ఏండ్ల వృద్ధనాయకుడు శ్రీ కె. జి. ఏలున్కార్ యీ తీర్మానం ప్రతిపాదించారు.

కార్యదర్శి శ్రీ జెటికోడి పోజా మాట్లాడుతూ ప్రజాస్వామ్య పక్ష కార్యక్రమం కాంగ్రెస్ కార్యక్రమంతో పోలినదని అన్నారు.

గోవాలో జీవిత భీమా వ్యాపారం

బొంబాయి, ఆగస్టు 28—గోవా, డయ్యూ, డామన్‌లలోని జీవితభీమా వ్యాపారాన్ని తన నిర్వహణలోనికి తీసుకునే నిమిత్తం భారత జీవిత భీమా సంస్థ ప్రస్తుతం ఒక పథకాన్ని తయారు చేస్తున్నదని ఈ సంస్థ అధ్యక్షుడు శ్రీ బి. కె. కౌల్ చెప్పారు.

మాజీ పోర్చుగీసు వలస ప్రాంతాలైన గోవా, డయ్యూ, డామన్‌లలో ఈ సంస్థ ఈ సంవత్సరమే కొత్త వ్యాపారాన్ని ప్రారంభించి, అక్కడి జీవిత భీమా వ్యాపారాన్ని తన నిర్వహణలోనికి తీసుకునే చర్యను వాయిదావేసి, అంతవరకూ ఆ ప్రాంతాలలోని మాజీ పోర్చుగీసు జీవిత భీమా కంపెనీల ఏజెంట్లుగా ఉండిన భారతీయులకే, జీవితభీమా ప్రీమియంలను వసూలు చేసే సదుపాయాలు కల్పించిందని అన్నారు.

దారితప్పిన బ్యాలెట్ పత్రం

చిత్తూరు, ఆగస్టు 28—చిత్తూరు ఉప ఎన్నిక సందర్భంగా చిత్తూరు జిలా కలెక్టర్ పేర పంపిన పోస్టల్ బ్యాలెట్ పత్రం రాజస్థాన్‌లోని చితోర్‌ఘర్ జిల్లాకలెక్టరుకు వెళ్లింది. అక్కడినుండి తిరిగి చిత్తూరు జిల్లా కలెక్టరుకు ఆగస్టు 25న చేరింది. సకాలంలో రానందువల్ల బ్యాలెట్‌పత్రాన్ని త్రోసిపుచ్చినట్లు జిల్లాకలెక్టర్ శ్రీ బి.కె. రావు తెలియజేశారు.

రెండు ఓట్లు, పెట్టెలలో ఎవరో శ్రీ వెంకటేశ్వరస్వామి చిత్రాలను వేశారనీ, మరొకరు సైకిల్ బీగాన్ని బ్యాలెట్ పెట్టెలో పడవేశారనీ, ఓట్లు లెక్కింపు సందర్భంలో సైకిల్ బీగాన్ని యజమానికి అప్పజెప్పామనీ శ్రీ రావు అన్నారు.

'కోట' సమితి మేళా

మంత్రులకు పంచాయతీరాజ్యా అవసరాల వివరణ

గూడూరు, ఆగస్టు 26—పంచాయతీ సమితి ఆధ్వర్యాన కోట గ్రామంలో 'మేళా' ఉత్సవాలు వైభవంగా జరిగినవి.

ప్రణాళికామంత్రి డాక్టర్ చెన్నారెడ్డి ప్రారంభోత్సవం చేసి, కోట, గూడూరు, నాయుడుపేట, వెంకటగిరి పంచాయతీ సమితులవారు ఏర్పాటుచేసిన ప్రదర్శన శాలలను, ప్రభుత్వ ప్రదర్శనశాలలను చూశారు.

శాసనసభ్యుడు శ్రీ పసుపులేటి సిద్దయ్య నాయుడు అధ్యక్షతన జరిగిన బహిరంగసభలో మంత్రి ఇట్లా ప్రసంగించారు: 'పంచాయతీ రాజ్' ప్రథమంలో చిక్కులతో కూడిన కార్యక్రమమైనప్పటికీ, ప్రజల ఆర్థిక, నైతిక, సాంఘిక పురోగతిలో ఎంతో ఉపకరిస్తుంది. 'పంచాయతీరాజ్' విలువతెలుసుకొనే నేడు ఎంతో మంది అధ్యక్షులు, సభ్యులు కావడానికి ఎక్కువ ఖర్చు పెట్టుకొని ముందుకు వస్తున్నారు. నెహ్రూజీ నాయకత్వానవున్న కాంగ్రెసు ప్రభుత్వమే ప్రభుత్వ వ్యవస్థను మార్చి, అధికార వికేంద్రీకరణ ద్వారా ప్రజల అవసరాలు వెనువెంటనే తీర్చటానికి పూనుకొనినది. ప్రజాస్వామిక సూత్రాలపై రాష్ట్రమంతటా జరుగుతున్న "పంచాయతీ రాజ్" నిర్వహణ మనం కోరి తెచ్చుకొన్న సవాల్ వంటిది. రైతులు, పంచాయతీ సభ్యులు మొదలు అధికారులవరకు ప్రతివారూ ఐక్యతతో పని చేయాలి. ప్రజల అవసరాలన్నీ ఒకేమారు తీర్చలేనందుకు అసంతృప్తి వుండడం సహజం. ప్రజలు దేశానికి యజమానులు. ఉద్యోగులు మొదలు మంత్రుల వరకు ప్రజల పక్షాన పనిచేసే గుమాస్తాలం. వ్యాధి నివారణకు అవసరమైనప్పుడు "చేదు" మందు త్రాగాలి. ప్రణాళికల నిర్వహణ కొంత మందికి నచ్చకపోయినప్పటికీ, మన విధి నిర్వహణలో ఏలాటి లోటూ రానివ్వక, విజయానికై కృషిచేస్తూ ప్రజలకు తలవంచి జవాబు చెప్పాలి. 2½ వేల కోట్ల రూపాయలతో ప్రారంభమైన ప్రథమ పంచవర్ష ప్రణాళిక, 3 వ ప్రణాళిక పూర్తి కావడానికి 10 వేల కోట్లు కూడా చాలడంలేదు. మన కోర్కెలు హెచ్చుగా వున్నాయి. పంచాయతీ రాజ్యం ద్వారానే నూతన చైతన్యం మనలో ఏర్పడుతున్నది. గ్రామాల్లోని ప్రజాభ్యుదయ అవసరాలను గుర్తెరిగి చైతన్యవంతమైన నాయకులుగా తయారు కావటానికి పంచాయతీలు వ్యవహరించాలి. అప్పుడే అన్ని రంగాలలో అభివృద్ధి పెరిగి ఆర్థికసౌష్ఠవం హెచ్చుగాలదు."

"రానున్న సెప్టెంబరు నెలలో హైదరాబాదులో రాష్ట్ర పంచాయతీ మండలి"ని స్థాపించాలని, అందులో జిల్లా పంచాయతీల సంఘాలు సభ్యులుగా వుంటూ, తత్ఫలితంగా పంచాయతీరాజ్ లో జరిగే అన్ని ప్రోత్సాహకరమైన అభివృద్ధి కార్యక్రమాల వివరాలు వెనువెంటనే తెలుసుకొనటానికి వీలుంటుంది. వివిధ రంగాలలో జరిగే అభివృద్ధి కార్యక్రమాల బోగట్టాను తెల్పే పత్రికను కూడా పెట్టనున్నాము."

శ్రీ సిద్దయ్య నాయుడు మాట్లాడుతూ, అధికార వికేంద్రీకరణ విశిష్టతను వివరిస్తూ, కోట పంచాయతీ సమితి అధ్యక్షుడు శ్రీ యన్. శ్రీనివాసులురెడ్డి కృషిని ప్రశంసించారు.

జిల్లా కలెక్టరు శ్రీ ఎం. వి. రాజగోపాల్ "మేళా" ప్రదర్శనాలవల్ల కలిగే లాభాలను వివరించారు.

కోట పంచాయతీ సమితి ఉపాధ్యక్షుడు శ్రీ సి. సి. ఆర్. గోపాలరెడ్డి రహదారి సౌకర్యాలు గ్రామీణ ప్రాంతాలలో కల్పించవలని అభ్యర్థించారు.

శాసనసభ్యుడు శ్రీ మేర్లపాక మునుస్వామి, వెంకటగిరి పంచాయతీ సమితి అధ్యక్షుడు శ్రీ పాదులేటి వెంకటస్వామిరెడ్డి కూడా మాట్లాడారు.

మహాసభకు ప్రారంభంలో కోట పంచాయతీ సమితి అధ్యక్షుడు శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులు రెడ్డి మంత్రికి స్వాగతం చెప్తూ ఈ పంచాయతీ సమితిలోని పంచాయతీలు ఆర్థిక దుస్థితిలో వున్నవనీ, 3/4 గ్రాంటు ప్రభుత్వం యిస్తే, పాఠశాల భవన నిర్మాణానికై ఉపయోగపడ్తుందనీ అన్నారు. గూడూరులో ప్రభుత్వ ఆర్ట్సు కళాశాల స్థాపనకై కృషి చేయాలని కోరారు.

బి. డి. ఓ. శ్రీ ఎం. ఏనాదయ్య నివేదికలో స్వర్ణముఖినదినుండి తూపిలి చెరువుకు పోయే 2 మైళ్ళు పొడవుగల పూడివున్న కాలవను ఆయుకట్టుదార్లు 'శ్రమదానం' క్రింద ఎక్కువ లోతు తీశారని, "వేరుసెనగ పంట వుత్పత్తిని ఈ ప్రాంతంలో ప్రవేశింపజేసినారమనీ, సహకార సంస్థలద్వారా ఎరువులు సరఫరా చేసినారని కూడా చెప్పారు.

శ్రీ నల్లపరెడ్డి చంద్రశేఖరరెడ్డి ఇట్లా అన్నారు: జిల్లాలో, కోవూరు, నెల్లూరు తాలూకాలు తప్ప మిగతా తాలూకాలు చాలామట్టుకు మెట్ట ప్రాంతం వర్షాలు సకాలంలో కురవకపోతే కరువు పనులు కల్పించాలి. రోడ్లు తదితర పనులు కలిపించి కూలీలకు, రైతులకు ఇబ్బందులు లేకుండా చేయటానికి ధనం కావాలి. ఉపాధ్యాయుల సహాయార్థమై 'ఉమ్మడి శ్రేయస్సు నిధి'ని మంజూరు చేయాలి. ప్రతి ఉపాధ్యాయుని వద్దా నెలకు నాలుగు అణాలు చొప్పున చందాలు చేయగా వచ్చే మొత్తం అందుకు సరిసమానంగా పాఠశాలలను నిర్వహించే జిల్లా పరిషత్తువారు ఇచ్చే మొత్తంతో దీర్ఘకాలపు సెలవులపై జీతాలు తీసికొనటానికి వీలులేని ఉపాధ్యాయులకు, చనిపోయిన పేద ఉపాధ్యాయ కుటుంబీకులకు ఈ నిధి ఎంతో వుపయోగపడుతుంది. జిల్లా పరిషత్తు ఉద్యోగుల గృహనిర్మాణాలకు ఆరులక్షల రూపాయలు ఋణం మంజూరు చేయాలి. నెల్లూరు క్షయాసుపత్రిలో జిల్లా పరిషత్తు నౌకర్లకోసం రూ. 10,000 వ్యయంతో 12 పడకలతో "జిల్లా పరిషత్తు స్పెషల్ వార్డు"ను నిర్మించేందుకు అనుమతి ఇవ్వవలని కోరుతున్నాను."

ఈ సంవత్సరం ఎస్. ఎస్. ఎల్. సి. పరీక్షలలో నెల్లూరుజిల్లా పరిషత్తు పాఠశాలల్లో ప్రథమ స్థానం 'కోట' పాఠశాల పొందినందుకు (90 శాతం ఉత్తీర్ణులు) జిల్లా పరిషత్తువారి "రోలింగు షీల్డు"ను మంత్రి ప్రధానోపాధ్యాయుడు శ్రీ టి. సుందరేశన్‌కు బహూకరించారు. నెల్లూరు జిల్లాలోని పంచాయతీలలో ప్రథమ స్థానం "కోట పంచాయతీ" పొందినందుకు పంచాయతీ ప్రెసిడెంటు శ్రీ నల్లపరెడ్డి చంద్రశేఖరరెడ్డిగారు రూ. 5000 బహుమానాన్ని, కోట బ్లాకులో ఉత్తమ పంచాయతీగా ఎన్నికైన వాకాడు పంచాయతీకి ఆ పంచాయతీ అధ్యక్షుడు శ్రీ కాటంరెడ్డి రామలింగారెడ్డి రూ. 1000 బహుమానం మంత్రి ద్వారా పొందారు.

రెండవనాటి కార్యక్రమంలో ఆర్థిక శాఖ మంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి ఇట్లా మాట్లాడారు: చిన్ననీటి వనరులు వెంటనే కల్పించాలని కృషి చేస్తున్నాం. 16 వేల పెద్ద గ్రామాల్లో, 300 (మూడువేలు) గ్రామాలకే విద్యుచ్ఛక్తి సరఫరా ఉన్నది. ఇది లేనిదే ఏ అభివృద్ధి కార్యక్రమం జరగదు. ప్రజల సహకారంవల్లనే ఈ పనులన్నీ జరగవలసివుంది. నావద్దవున్న ఇనుపపెట్టె ఖాళీగా వుంది. గనుక, మీరు పన్నుల రూపంలో పైకం ఇస్తే, అందులో నుంచి మీ రలా మీ సౌకర్యాలకే ఆ పైకాన్ని వినియోగిస్తాను. కానీ, మీ రూపాయిలు నా వద్ద పైకంలేదు. సిమెంటు, పంచదార ఫ్యాక్టరీలు అదనంగా స్థాపించినప్పటికీ వాడకం హెచ్చుఅయింది. అభివృద్ధిని సాధించాం ప్రజలు, పంచాయతీ సభ్యులు, ప్రణాళికా బద్ధంగా జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాల విజయానికై కృషి చేయాలి. గ్రామాభ్యుదయ కార్యక్రమాలకై ప్రభుత్వం పెద్ద హెచ్చు మొత్తాలు ఖర్చుపెట్టునప్పుడు కొద్దిపాటి హెచ్చు భూమిశిస్తులు చెల్లించడంలో రైతులు ఏమాత్రం అసంతృప్తి చెందరాదు."

సభకు ముందు కోట పంచాయతీ సమితి అధ్యక్షుడు శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి మంత్రికి స్వాగతం చెప్తూ, గ్రామీణ ప్రాంతాలకు విద్యుచ్ఛక్తి సరఫరా చేయించమనీ, మల్లాం చెరువునుండి దుగరాజపట్నం చెర్వుకు, మామిడి కాలువనుండి కడివేడు చెర్వుకుకాలువలు త్రవ్వించమనీ, పూడిపోయివున్న చిలమత్తూరు కాలువను త్రవ్వించమనీ, తూపిలి గ్రామమే లేకుండా నిర్మానుష్యమైవున్న తూపిలి చెర్వుకు నీటివనరులు కల్పించమనీ అర్థించారు.

శాసనసభ్యులు శ్రీయుతులు పసుపులేటి సిద్దయ్య నాయుడు, మేర్లపాక మునుస్వామి, శ్రీ రామిరెడ్డి దశరథ రామిరెడ్డి, శ్రీ పాదులేటి వెంకటస్వామిరెడ్డి, శ్రీ కోడూరు శ్రీనివాసులు రెడ్డి, శ్రీ సి. సి. ఆర్. గోపాలరెడ్డి కూడా మాట్లాడారు.

మూడవనాడు సభకు జిల్లా పరిషత్తు కార్యదర్శి శ్రీ పి. మల్లికార్జునం అధ్యక్షత వహించారు. జిల్లా పశు శాఖాధికారి శ్రీ వి. ఉత్తరయ్య నాయుడు, జిల్లా వ్యవసాయాధికారి శ్రీ షేక్ హుస్సేన్, బియ్యం నిపుణుడు శ్రీ షేక్ ఇబ్రహీం ఉపన్యసించారు. సినీనటులు శ్రీ రాజనాల మాట్లాడుతూ, ప్రతి గ్రామంలోను నాటక మందిరం ఏర్పాటుచేసి, నాటక కళను పోషించవలె నన్నారు. సినీ దర్శకులు శ్రీ సి. యస్. రావు ఉపన్యసిస్తూ పల్లెప్రజల సమస్యలను చిత్ర పరిశ్రమ ద్వారా అందరికి తెలిసేటట్లు చేయగలమనీ తద్వారా సమాజ సేవ చేయగలమనీ చెప్పారు.

వివిధ పోటీలలో విజేతలకు సినీనటి శ్రీమతి రాజసులోచన బహుమతులు పంచిపెట్టారు.

పిదప, వాకాడు వసతి గృహ విద్యార్థినులు, కోట విద్యార్థినులు సాంస్కృతిక ప్రదర్శనలు చేశారు.

బి. డి. ఓ. శ్రీ యానాది వందన సమర్పణ చేశారు. (మ. వి.)

హోసూరు తాలూకా ప్రాథమికోపాధ్యాయులు

హోసూరు, ఆగస్టు 27—తాలూకా ప్రాథమిక ఉపాధ్యాయ సంఘ ప్రారంభోత్సవం ఉన్నత పాఠశాల ఆవరణలో శ్రీ టి. వెంకటరెడ్డి అధ్యక్షతన జరిగింది. దాదాపు తెంబువందల మంది ఉపాధ్యాయులు వచ్చారు.

శ్రీ కే. ఎస్. శంకరరామయ్య ప్రార్థన జరిపారు. శ్రీ కే. ఎస్. నరసింహం స్వాగతపత్రం చదివారు. పిదప శ్రీ ఎం. మునిరెడ్డి శ్రీ కే. ఎస్. కోదండరామయ్య శ్రీ సిద్దారెడ్డి (పంచాయతీ యూనియన్ ఉపాధ్యక్షుడు), శ్రీ నాగరాజశెట్టి, శ్రీ వెంకస్వామి (బప్పలవాడి) మొదలగువారు ఉపాధ్యాయుల సంఘాలను గురించి, వాటి ఉపయోగాలను గురించి ఉపాధ్యాయుల కర్తవ్యాలను గురించి మాట్లాడారు.

ఉపాధ్యాయుల తరుపున శ్రీ ఎం. రామచంద్రయ్య, శ్రీ గుల్లారెడ్డి, శ్రీ సత్యనారాయణ మాట్లాడారు.

శ్రీ కే. సీతారాం వందన సమర్పణ చేశారు. శ్రీ పి. పాపిరెడ్డి, కే. సీతారాం, వి. పాప్పన్న ఈ సమావేశాన్ని ఏర్పరచారు.

ఆంధ్రనాటక కళాపరిషత్తు వార్షిక మహాసభలు

హైదరాబాదు, ఆగస్టు 27—డిశంబరు 25 నుంచి 28 వరకూ హైదరాబాదులో జరుప తలపెట్టిన ఆంధ్ర నాటక కళా పరిషత్తు వార్షిక మహాసభలకు తగు ఏర్పాట్లు జరిపించటానికి రాష్ట్ర ప్రణాళికామంత్రి డాక్టర్ యం. చెన్నారెడ్డి నాయకత్వాన ఒక ఆహ్వాన సంఘం ఏర్పాటైనది. ఈ ఆహ్వాన సంఘ ఉపాధ్యక్షులుగా శ్రీయుతులు వి. వి. నరసింహారావు (సమాచార శాఖమంత్రి) బుర్రా సుబ్రహ్మణ్యం, వెల్లి జగన్నాథేశ్వరయ్య, కల్లూరు సూర్యనారాయణ గుప్త, రాణీ కుముదినీదేవి, కార్యదర్శిగా శ్రీ ఆనందం వున్నారు. ఈ సభలకు సంబంధించిన వివిధ కార్యక్రమాలకు వేరు వేరుగా ఉపసంఘాలు ఏర్పాటు చేసుకున్నారు.

సంగ్రహ ప్రకటనలు

కనబడుట లేదు

పుయ్యాలు కాపురస్తులు చిట్టూరి పరసయ్య భార్య క్రిష్ణవేణమ్మ సం 50 ల వయస్సులోవు. గుంటూరు గవర్నమెంటు హాస్పిటల్‌లో మైండు పరిలేక మందు తినుటకు వచ్చి ది 22—8—'62 తేదీ గం. 12ల నుంచి కనుపించుటంలేదు. లేత ఆకుపచ్చరంగు చెక్కలచీరె, పొట్టి మనిషి యెరుపుగా ఉండును. వెంట్రుకలు తెల్లగా వున్నవి. కొంచెం లావుగా ఉండును. వస్తువులు యేమీ లేవు. కనుపించినవారు తెలియపరచినచో తగిన బహుమతి యివ్వబడును.

చిట్టూరి పరసయ్య, పొదుర్తి కనకయ్యగారి సత్రంలో నెం. ఇ 8 గది, రైలుపేట, గుంటూరు.

అమ్మకము

బేరాలు లేకుండా 400 సెకండ్‌హాండ్ కాళీ డ్రమ్ములు "ఉన్నవి ఉన్నట్టుగా" అమ్మబడును. తనిఖీకి ఇతర వివరములకు మద్రాసు—2, మౌంట్‌రోడ్, ఎల్. ఐ. సి. బిల్డింగ్సు, 7 వ అంతస్తులోని హిందూస్థాన్ లివర్ లిమిటెడ్‌కు వ్రాయండి. టెలిఫోన్ నం. 83661.

కావలెను

ఎస్. ఎస్. ఏ., ఎస్. ఎస్. ఎల్. సి., లేకుండా ప్రీయూనివర్శిటీ, పి. యు. సి. లేకుండా యింటర్ ఆర్ట్సు), కామర్సు ఏండ్లు కలిపివచ్చును. బి. ఏ., ఎం. ఏ., బి. కాం., ఎం. కాం., ఎల్. ఎల్. బి., ఎల్. ఎల్. ఎం., ఎం. ఎస్. సి., (ప్రాస్పెక్టస్ రూ. 1/—.

MINERVA COLLEGE,
Laxmi Road, Poona-2.

టెండరు నోటీసు

కాశింకోట పంచాయతీ సమితి

వడ్డంగం, కమ్మరంలో (వివరులతో) కామన్ ఫెసిలిటీ సెంటరుకు కావలసిన మెషినరీ, పనిముట్లు, ఎక్విప్‌మెంటు సప్లయి చేయడానికి 15—9—'62 సా. 5 గం. వరకు సీల్డుకవర్లలో టెండర్లు దిగువ సంతకము దారుచే కోరబడుతున్నవి. మిగతా వివరములు దరఖాస్తు మీద దిగువ సంతకముదారుమండి పొందవచ్చును.

సదరు టెండరు 16—9—'62 ఉ. 11 గం. కు పంచాయతీ సమితి ఆఫీసులో దిగువ సంతకముదారుచే తెరువబడును. ఎట్టికారణములు తెలుపకుండానే ఏ టెండర్లనుగానీ, అన్ని టెండర్లనుగానీ, నిరాకరించుటకు దిగువ సంతకం దారుకు హక్కు కలదు.

(సం) ఎం. ఎస్. ఎస్. మూర్తి,
బ్లాకు డెవలప్‌మెంటు ఆఫీసరు, ఐ. పి.

ఏజెంట్లు కావలెను

ఆఫ్‌సెట్ క్యాలెండర్లకు ఆర్డర్లు బుక్‌చేయుటకు ఏజంట్లు కావలెను. మనోహరమైన వడిశైన లాభదాయకమైన కమీషను వ్రాయండి.

ELITE CALENDAR CO.
P.B. 1927, MADRAS-1

1974లో చెల్లించే అభివృద్ధి ఋణాలు

ఏడు రాష్ట్రాల్లో ఒకే రోజులో సేకరణ పూర్తి

బొంబాయి, ఆగస్టు 28—రాష్ట్ర ప్రభుత్వాలు సేకరించడం ప్రారంభించిన మొత్తం 14 అభివృద్ధి ఋణాలలోనూ, ఏడు రాష్ట్రాల ఋణాలు సేకరణ వాటి లక్ష్యాన్ని చేరుకోవడం లేదా అంతకుమించి వసూల్లు కావడం జరిగినందున వాటి సేకరణను నిన్న ప్రారంభించిన రోజునే తిరిగి మూసివేసినట్లు రిజర్వు బ్యాంకు ప్రకటించింది.

ఈ ఏడురాష్ట్రాలూ సేకరించిన ఋణాల మొత్తం రూ. 5150 లక్షలు. నిన్నటినుండి ప్రారంభించిన ఈ ఋణాల సేకరణలో 14 రాష్ట్రాలూ మొత్తం రూ. 3950 లక్షలను సేకరించవలసి ఉంది. గత సంవత్సరానికంటె ఒక పావలాభాగం వడ్డీరేటును పెంచి, నూటికి నాలుగున్నర వడ్డీరేటుతో వసూలు చేస్తున్న ఈ ఋణాలను 1974 లో తిరిగి చెల్లిస్తారు.

నిన్న ప్రారంభించిన రోజునే ఈ ఋణ సేకరణను మూసివేసిన ఏడు రాష్ట్రాల వివరాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి: మహారాష్ట్ర రూ. 1250 లక్షలు. మైసూరు రు. 6 కోట్లు. ఉత్తరప్రదేశ్ రూ. 9 కోట్లు. పశ్చిమబెంగాల్ రూ. 7 కోట్లు. ఒరిస్సా రూ. 7 కోట్లు. గుజరాత్ రూ. 6 కోట్లు. బీహార్ రూ. 4 కోట్లు. ఇందులో మహారాష్ట్ర, మైసూరు రాష్ట్రాలలో ఈ ఋణాల సేకరణ, వాటి లక్ష్యానికి మించిన వెంటనే ఆపివేయడం జరిగింది.

ఉత్తర ప్రదేశ్‌లో వరద పరిస్థితి

మంత్రి ప్రకటనపై సభ్యుల అసంతృప్తి: సభ వాయిదా

లక్నో, ఆగస్టు 28—వరద పరిస్థితిపై సభ్యుల నివేదికలు నిజమైన పక్షంలో గుప్తా మంత్రివర్గం రాజీనామా యివ్వాలని ప్రజా సోషలిస్టు సభ్యుడు శ్రీ కల్పనాథ్‌సింగ్ విధాన ఉత్తర ప్రదేశ్ శాసనసభలో కోరారు.

రెవిన్యూమంత్రి శ్రీ హుకుంసింగ్ వరద పరిస్థితిని గూర్చి తన ప్రకటన చదివి వినిపించిన మీదట శ్రీ సింగ్ ఆవిధంగా చెప్పారు.

మంత్రి ప్రకటనలో వరద పరిస్థితిని గూర్చి చాల తక్కువగా అంచనా వేసినట్లు ప్రతిపక్ష సభ్యులు ప్రభుత్వ పక్ష సభ్యులు కూడా పేర్కొన్నారు.

వరదలను గూర్చి సభ్యులు తమ నివేదికలను వ్రాతమూలకంగా తనకు సమర్పించవలసిందని శ్రీ హుకుం సింగ్ కోరారు.

రాజీనామా విషయం ప్రస్తావిస్తూ యిటీవల అవిశ్వాసతీర్మానం ఒకటి ఓడిపోయినట్లు ప్రతిపక్ష సభ్యుడు గుర్తించుకోవాలని చెప్పారు.

సభ్యులు వరద పీడిత ప్రాంతాలు సందర్శించేందుకు వీలుగా ఉత్తరప్రదేశ్ శాసనసభను నిన్న 7 రోజులపాటు వాయిదా వేశారు. శ్రీ హుకుంసింగ్ మొదట ఆ సూచనకు సమ్మతించలేదు. కాని తర్వాత 5 గురు సభ్యులు ఒక తీర్మానం ప్రతిపాదించగా సమ్మతించారు.

4½ శాతం

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి రుణం 1974

అమ్మకం వెల రూ 99-50 శాతం

1962 ఆగస్టు 27 తేదీన ప్రారంభం

దాదాపు రూ. 10 కోట్లు వసూలు అయిన వెంటనే యెట్టి ప్రకటన చేయకుండానే రుణ స్వీకారాన్ని ఆపుచేయడం జరుగుతుంది. అయితే ఎట్టి పరిస్థితులలోను 1962 సెప్టెంబరు 1 వ తేదీన పనివేళల తర్వాత ఋణస్వీకారం జరుగదు.

అ. బెంగుళూరు, బొంబాయి, కలకత్తా, మద్రాసు, నాగపూర్, క్రొత్త ఢిల్లీలలోని రిజర్వుబ్యాంకు ఆఫ్ ఇండియా కార్యాలయాలలోను, ఆ. పాట్నాలోని స్టేటుబ్యాంకు ఆఫ్ ఇండియా బ్రాంచిలోను, ఇ. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రభుత్వ వ్యవహారాలను నిర్వహిస్తున్న స్టేటుబ్యాంకు ఆఫ్ హైద్రాబాదు బ్రాంచీలలోను, ఈ. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో స్టేటుబ్యాంకు ఆఫ్ హైదరాబాదు శాఖలు లేనిచోట్లలో స్టేటుబ్యాంకు ఆఫ్ ఇండియా శాఖలలోను, ఉ. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో స్టేటుబ్యాంకు ఆఫ్ హైద్రాబాదు, స్టేటుబ్యాంకు ఆఫ్ ఇండియాశాఖలు లేనిచోట్లలో ప్రభుత్వ ట్రెజరీలు, సబ్ ట్రెజరీలలోను దరఖాస్తులు స్వీకరించబడతాయి.

పూర్తి వివరాలను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని పైన పేర్కొన్న కార్యాలయాలలోగానీ, లేదా శాఖలలోగానీ, లేదా ఏదైనా ట్రెజరీలోగానీ, సబ్ ట్రెజరీలోగానీ తెలుసుకొనవచ్చును.

28 సం॥ల అనుభవం
అనేకవేల మందికి బాగుచేసినాము
వరి బీజము(బుడ్డ) బోదబుడ్డవ్యాధులకు
ఆపరేషన్ లేకుండా బాగు చెయబడును.
వివరములకు: శే అండ్ కొ (రిజిస్టర్డు)
ఆసుపత్రి, నయాబస్ డిపో వద్ద,
గౌలిగుడా హైద్రాబాదు. ఫోను: 5870.
KDS

నిత్యావసర వస్తువుల ధరల అదుపు

(1 వ పేజీ తరువాయి)

[illegible]. అయితే ఏప్రిల్ ఈ ఏడాది ఆగస్టు నెల ప్రారంభం నాటికి టోకు ధరలు 3.1 శాతం పెరిగాయి. ఈ పెరుగుదల ఆందోళన కలిగించక పోదు.

"బియ్యం, పప్పులు, ఇతర [illegible] ఆహార ధాన్యాలు, పంచదార, బెల్లం, ఇంకా అనేక పారిశ్రామిక ఉత్పత్తుల ధరలు పెరిగాయి. కొన్నింటిధరలు బాగా పెరిగాయి. మరి కొన్నింటి ధరలు కొద్దిగా పెరిగాయి.

'విదేశమారకం ఇబ్బంది ఇప్పట్లో తీరదు'

"విదేశ మారకం యిబ్బంది పరిస్థితి ఇంకా చాలా సంవత్సరాలు యిలాగే ఉంటుంది. ఈ సమస్యా పరిష్కారానికై దిగుమతులను తగ్గించి, ఎగుమతులను పెంచవలసి ఉంది. ప్రపంచ వాణిజ్యంలో అభివృద్ధి చెందిన దేశాల వాటా ఎక్కువగా ఉండటం సహజం. అయితే అభివృద్ధి చెందుతున్న దశలో ఉన్న భారతదేశం వంటి దేశాల ఎగుమతులను ఎక్కువగా ప్రోత్సహించవలసిన అవసరం ఉందన్న భావం ప్రపంచ దేశాలలో ఇప్పుడిప్పుడు కనుపిస్తున్నది. కాని ఈ విషయంలో ఇంతవరకు కనుపించిన ప్రత్యక్ష ఫలితాలు చాలా తక్కువ.

ఎగుమతులను అధికం చేయడానికి కృషి

"ఎగుమతులను అధికం చేయడానికి దీర్ఘకాలిక ప్రయోజనం గల పెక్కు నిర్ణయాలు తీసుకోవడం జరిగింది. వీటిని ఇప్పుడు అమలు జరుపుతున్నాము. ఉత్పత్తిలో కొంతభాగం ఎగుమతికోసం ప్రత్యేకించవలసినదిగా ప్రభుత్వ రంగంలోని అన్ని సంస్థలను కోరడం జరిగింది. ఎగుమతులను అధికం చేయడమే ఇప్పుడు ఎదుర్కొంటున్న ముఖ్య సమస్య. దీన్ని సాధించటానికి అందరూ సహకరించగలరని నేను ఆశిస్తున్నాను.

"ప్రతి పంచవర్ష ప్రణాళికకు విదేశసహాయం ఇంకా ఎక్కువగా కావాలని కొందరు సభ్యులు విమర్శిస్తున్నారు. అయితే భారతదేశం ఇంకా బాగా అభివృద్ధిచెందని దేశం అన్న విషయాన్ని సభ్యులు జ్ఞాపకం ఉంచుకోవాలి. ద్వితీయ ప్రణాళికలో కంటె తృతీయ ప్రణాళికలో పరిశ్రమలకు ఖనిజాల ఉత్పత్తికి కేటాయించిన ధనం చాలా ఎక్కువ. వీటిలో లక్ష్యాలను సాధించాలంటే దేశం యంత్ర పరికరాలను ఇతర దేశాలనుంచి దిగుమతి చేసుకోవలసి ఉంది. భారీ యంత్రాలను ఉత్పత్తి చేసే శక్తిని భారత దేశం త్వరలో సంపాదించుకొనడానికి వీలుగా ప్రణాళికలు రూపొందించాము. అలాగైతే విదేశ సహాయం అవసరం అంతగా లేకుండానే మనం అభివృద్ధిని సాధించుకొనడానికి వీలుంటుంది. ప్రణాళికలోని కీలకమైన ఉద్దేశం ఇదే.

ప్రైవేటు రంగానికి విదేశీ మారకం కేటాయింపు

"క్రిందటి మే నెలాఖరుకు ప్రైవేటు రంగంలోని పరిశ్రమలకు కేటాయించిన విదేశమారకం 207 కోట్ల రూపాయలు. భారీరసాయనాల పరిశ్రమలు, సిమెంటు, కాగితం, మందులు, ప్లాస్టిక్, మోటారు పరిశ్రమలు, పెక్కు ఇంజనీరింగ్ పరిశ్రమలు విదేశీమారక ద్రవ్యాన్ని పొందాయి. ఇంకా రసాయనిక ఎరువులు, రిఫ్రాక్టరీలు మొదలైన పరిశ్రమలకు విదేశ మారకం కొరతగా ఉంది. విదేశమారకం కేటాయింపులు అవసరమైన 16 పరిశ్రమల జాబితా తయారు చేయడం జరిగింది. ఇక కేటాయింపులో వీటికి ప్రాధాన్యం ఇస్తారు.

"దేశం అభివృద్ధి చెందినంత మాత్రాన దారిద్ర్యం తొలగిపోదు. ప్రణాళికా ఫలితాలు అన్ని వర్గాల ప్రజల మధ్య సమానంగా పంపిణీ అయ్యేటట్టు చూడవలసిన అవసరం ఉంది.

"ఆర్థికాభివృద్ధి మందకొడిగా సాగుతున్నదని కొందరు విమర్శిస్తున్నారు. అభివృద్ధి అనేక విషయాలపై ఆధారపడిఉంది. గృహనిర్మాణలోని పొరపాట్లపై కూడా కొంతవరకు ఆధారపడి ఉంటుంది. భారతదేశంలో పొదుపు తక్కువ. భారతదేశం పొందే విదేశ సహాయం కన్నా ఇతర దేశాలు పొందుతున్న విదేశ సహాయం చాలా ఎక్కువ. దేశంలో అభివృద్ధి వేగం తక్కువగా వుండడానికి మరొక కారణం, నిధులలో అధిక భాగం యంత్రాలను ఉత్పత్తిచేసే పరిశ్రమలకు వినియోగించడం. ఇతరదేశాలు ఎక్కువగా మామూలు పరిశ్రమలకోసం డబ్బు ఖర్చు పెడుతున్నాయి. భారతదేశం చేస్తున్న కృషికి ఫలితాలు అతి త్వరలోనే కనుపించగలవు.

"జాతీయాదాయం పెరుగుదల గత గడిచిన సంవత్సరాలలో ఒకే స్థాయిలో లేదు. దీనికి అనేక కారణాలున్నాయి. వర్షాలనుబట్టి వ్యవసాయ ఉత్పత్తులలో ఎక్కువ తక్కువలు వస్తూ వుంటాయి. నీటి పారుదల సౌకర్యాలను పెంపొందించడం మేలు రకం విత్తనాలు సరఫరాచేయడం వంటి చర్యలవల్ల ఇక ముందు వ్యవసాయం విషయంలో ప్రకృతిపై ఆధారపడవలసిన అవసరం తగ్గుతుంది.

"విదేశ మారకాన్ని సకాలంలో త్వరగా అందచేసేందుకు ప్రత్యేకమైన పద్ధతులను ప్రవేశపెట్టబడినాయి. ప్రభుత్వరంగంలో కంటె ప్రైవేటు రంగంలో విదేశమారకం అందడం చాలా ఆలస్యంగా జరుగుతున్నది.

పరిపాలనలో పొరపాట్లు

"పరిపాలనలోనూ, ప్రభుత్వ సంస్థలోనూ లోపాలు, పొరపాట్లు అక్కడక్కడా జరుగుతూనే ఉన్నాయి. వాటి అన్నింటినీ గమనిస్తూనే ఉన్నాము. వాటిని నిరోధించడానికి, నివారించడానికి ప్రయత్నాలు చేస్తూనే ఉన్నాము."

కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ ఇంద్రజిత్‌గుప్తా మధ్యలో కల్పించుకొని మంత్రివర్గంలో మార్పులు చేసేమాట నిజమేనా? అని ప్రశ్నించారు. తనకు దానితో సంబంధంలేదనీ, పరిస్థితిలోనూ, తీసుకోవలసిన చర్యలతోనేగానీ వ్యక్తులతో తనకు నిమిత్తం లేదని శ్రీ నందా చెప్పారు.

తృతీయ ప్రణాళికలో తీవ్రమైన కొరతలను గురించి ప్రజా సోషలిస్టు సభ్యుడు శ్రీ నాథ్ పాయ్ ప్రతిపాదించిన తీర్మానాన్ని సభ త్రోసిపుచ్చింది. ప్రణాళికను జయప్రదంగా అమలు జరుపడానికి తీసుకున్న చర్యలను ఆమోదిస్తూ శ్రీ ఆర్.ఆర్. మొరార్కా ప్రతిపాదించిన తీర్మానం సభ ఆమోదాన్ని పొందింది.

చిత్తూరు ఉపఎన్నికల

(1 వ పేజీ తరువాయి)

అభివృద్ధి పథకాలు చాలవరకూ అమలవుతున్నాయి. శ్రీ రెడ్డిని కేంద్ర వాణిజ్య మంత్రిగా [illegible] వుంచాలని, ఇప్పుడు ఈ ఎన్నికలు అవసరమని కోరుతూ మైసూరు రాష్ట్రంనుంచి చాల మంది కాంగ్రెసు నాయకులు ప్రధాని శ్రీ నెహ్రూకు ఉత్తరాలు పంపారు.

ప్రభుత్వ దౌర్జన్యంపై ప్రజల విజయం

ఎన్నికల ఫలితాలను ప్రకటించిన తర్వాత చాలమంది పత్రికా ప్రతినిధులు ఆచార్య రంగాను కలుసుకున్నారు. రంగా అభ్యర్థిత్వాన్ని బలపరచిన వ్యక్తులు నియోజక వర్గంలోని వివిధ ప్రాంతాల నుంచి వేలకొద్ది మంది వచ్చారు. ఆచార్య రంగా ఈ క్రింది విధంగా అన్నారు: బ్రిటిష్ ప్రభుత్వాలవలె కాంగ్రెసు ప్రభుత్వం కూడా ప్రజల ఆశయాలకు భిన్నంగా వ్యవహరిస్తున్నది. ఈ ఉప ఎన్నిక ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య పోరాటం వంటిది. ప్రజల విజయానికి దైవసహాయం లభ్యమైంది.

కాంగ్రెసు ప్రభుత్వ విధానాలుగా వున్న ద్రవ్యోల్బణ, లోటు ఆర్థిక విధానం, అధిక పన్నులు, అదనపు భూమిశిస్తు పెంపుకు ఈ ఉప ఎన్నికలలో ప్రజలు సరియైన తీర్పు యిచ్చారు. మన రక్షణవిధానం, విదేశీ వ్యవహారాలు, చైనా దౌర్జన్యకాండను గురించి ప్రభుత్వం ఇంకైనా హెచ్చరికగా వుండాలి. ఈ ఎన్నికలలో ప్రజలు ప్రభుత్వవిధానాలు, పరిపాలనా కార్యక్రమం పట్ల తమవ్యతిరేకతను స్వేచ్ఛగా వ్యక్తపరచటానికి వివిధ రాష్ట్రాల మంత్రులు, కేంద్ర మంత్రులు చాల ఇబ్బందులు కల్గించటానికి ప్రయత్నించటం ఆశ్చర్యకరంగాఉంది. ఈ ఎన్నికలలో ప్రజల స్వేచ్ఛను ఈ విధంగా అరికట్టడానికి మంత్రులు పూనుకొంటూ రావటంవల్ల దేశంలో ప్రజాస్వామ్యం ఎంతవరకూ పరిరక్షింపబడుతుందో అర్థం కావటంలేదు.

పలమనేరులో నివాసం

తమ లోకసభ సభ్యత్వం 5 ఏండ్లు పూర్తి అయ్యేంతవరకూ పలమనేరులో ఒక కుటీరాన్ని నిర్మించుకొని, ఈ నియోజక వర్గ ప్రజలకు సేవచేస్తానని ఆచార్య రంగా పత్రికా ప్రతినిధులతో అన్నారు.

పలమనేరు శాసన సభ నియోజకవర్గంలో ఆచార్య రంగాకు ప్రత్యర్థికన్నా 13637 ఓట్లు అధికంగా వచ్చిన విషయం పాఠకులకు విదితమే. ఆచార్య రంగా గెలుపుకు ఈ నియోజక వర్గమే చాలవరకూ దోహదం చూపింది.

ఎన్నికల సందర్భంలో నియోజక వర్గం మొత్తంపైన రాను రాను తీవ్రమైన వాతావరణం పెరుగుతూ వచ్చినా, ఎన్నికలు చాలా ప్రశాంతంగా జరిగి పోయాయని జిల్లా కలెక్టరు శ్రీ బి. కె. రావు పత్రికా ప్రతినిధులతో అన్నారు.

ముఖ్యమంత్రి శుభాకాంక్షలు

చిత్తూరు ఉపఎన్నికల ఫలితాలను గురించి తమ అభిప్రాయాలు తెలియజేయవలసినదని హైదరాబాదులోని పత్రికా ప్రతినిధులు ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిని కోరగా, గెలుపొందిన రంగాకు అభినందనలు తెలియజేయుటం తప్ప తాను చెప్పదలిగిందేమీ లేదని వారన్నారు.

'కాంగ్రెసు పులి పోయింది'

స్వతంత్రపార్టీ వ్యవస్థాపకుడు శ్రీ చక్రవర్తి రాజగోపాలాచారి మద్రాసులోని పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ యీ క్రిందివిధంగా అన్నారు:— చిత్తూరు ఉప ఎన్నికలలో కాంగ్రెసువారి భగీరథ ప్రయత్నాలు, రక్తపూరితమైన విప్లవకారుల (కమ్యూనిస్టుల) సహకారంతో ఆచార్య రంగాను, స్వతంత్రపార్టీని ఓడించలేకపోయినందుకు నేను సంతోషిస్తున్నాను. ఈ ఎన్నికలలో చాలామంది ముఖ్యమంత్రులు, మంత్రులు చిత్తూరులో తిష్ఠవేసి కూర్చోవటం పై స్థానాన్ని దక్కించుకోవటానికి విశ్వ ప్రయత్నాలు చేశారనటానికి ప్రత్యక్ష నిదర్శనం.

గత ఎన్నికలలో గెలిచిన కాంగ్రెసు అభ్యర్థి శ్రీ ఎం. అనంతశయనంకన్నా ఈ ఎన్నికలో స్వతంత్ర పార్టీకి 2183 ఓట్లు అధికంగా వచ్చినందుకు సంతోషిస్తున్నాను. "చిత్తూరులో కాంగ్రెసు పులి పూర్తిగా చచ్చిపోయింది."

అదనపు భూమిశిస్తుపై ప్రజాహక్కు

రాష్ట్ర స్వతంత్రపార్టీ నాయకుడు సర్దార్ గౌతులచ్చన్న ఈ క్రిందివిధంగా అన్నారు: ఈ ఉపఎన్నికలో ధనికులు హెచ్చుగా లాలూచీకు పూనుకున్నా, స్వాతంత్ర్యంపై ప్రేమగలవారు, ప్రధానంగా రైతులు ఏకతాటిపై రంగా విజయానికి కృషి చేశారు. సామాన్య ప్రజానీకపు స్వాతంత్ర్యాన్ని అరికట్టడానికి పూనుకొన్నకాంగ్రెస్ కమ్యూనిస్టుల అపవిత్రమైన కలయికపై ప్రజాస్వామ్య శక్తులు విజయం సాధించాయి. ఈ ఎన్నికలలో ప్రజల తీర్పు అదనపు భూమిశిస్తు శాసనానికి వ్యతిరేకంగావుంది. సామ్యవాదం, అభివృద్ధి ప్రణాళికల పేరిట పార్లమెంటరీ సాంప్రదాయాలను విస్మరిస్తూ ప్రభుత్వం ప్రజలపై దౌర్జన్యాలకు పూనుకున్నది. కావున అదనపు భూమి శిస్తు శాసనపట్ల రాష్ట్రపతి తన ఆమోదాన్ని నిరాకరించవలసిందిగా కోరుతున్నాను.

పార్లమెంటు సభ్యుడు శ్రీ సి. ఎచ్. నరసింహారెడ్డి ఈ క్రిందివిధంగా అన్నారు:— ముఖ్యమంత్రి శ్రీసంజీవరెడ్డి యిప్పుడేమంటారు. కాంగ్రెసు పులి, స్వతంత్రపార్టీ భల్లూకం ఒకటిగా కలసి స్వతంత్రపార్టీ జ్యోతిని ఆర్పివేయటానికి కుట్రచేసినవి. కాని తగుమైన శాస్తి జరిగింది. స్వతంత్రపార్టీ ముందడుగు శిలాశాసనాలవలె గోడలపై వ్రాయబడిఉంది. 1967 మార్చిలో కాంగ్రెసు పార్టీ భవితవ్యాన్ని గురించి ఇప్పటినుంచి హెచ్చరిస్తున్నాను. ప్రజల నిత్య జీవిత వ్యవహారాలలో ప్రభుత్వం అనవసర జోక్యం కల్గించుకోకుండా కాంగ్రెసు ప్రభుత్వం బుద్ధిగలిగి వ్యవహరిస్తుందని ఆశిస్తున్నాను.

కెనడా ధ్రువ ప్రాంత పరిశీలకుని మృతి

హనోవర్, ఆగస్టు 27—ధ్రువప్రాంత పరిశీలకుడు శ్రీ స్టీఫాన్సన్ నిన్న ఆసుపత్రిలో మరణించారు. ఆయన వయస్సు 82 అతనికి భార్య మాత్రం ఉన్నది.

రేడియో

(గురువారం ఆగస్టు 30)

తెలుగులో వార్తలు : ఉదయం 7; మధ్యాహ్నం 1-50 సాయంత్రం 7 గం
ఆంగ్లములో వార్తలు : ఉదయం 8; మధ్యాహ్నం 1-30; సాయంత్రం 9 గం.

హైదరాబాద్ (ఎ)

405.4 మీటర్లలో ఉదయం: 6—30 సుప్రభాత్, 6—35 భక్తిరంజని (విజయవాడ నుండి రిలే), 6—55 కార్యక్రమ వివరణ, 7—00 తె. వా., 7—15 సంగీత శిక్షణ (విజయవాడ నుండి రిలే), 7—30 విజయవాడ వలె, 8—00 ఆం. వా., 8—15 హిం. వా., 8—30 సంగీత పరిచయ కార్యక్రమం, మధ్యాహ్నం: 11—40 మాధ్యమిక పాఠశాలలకు (విజయవాడ నుండి రిలే), 12—10 మాధ్యమిక పాఠశాలలకు (ఉర్దూ), 12—30 కార్మికుల కార్యక్రమం, 1—00 స్త్రీల సంగీత కార్యక్రమం (ఉర్దూ), 1—30 యింకి పాటలు, 1—50 తె. వా., 2—10 ఉ. వా., సాయంకాలం: 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—15 ఉర్దూలో కార్యక్రమం, 7—00 తె. వా., 7—30 రాష్ట్ర వికాస వేదిక సాల్గొనువారు: వి. రాజేశ్వరరావు 7—45 రాగం, తానం, పల్లవి (మద్రాసు నుండి రిలే), 8—40 విరామ సంగీతం, 8—45 వాద్య సంగీత్, 9—00 ఆం. వా., 9—15 ఉ. వా., 9—30 సమకాలీన సాహిత్య కార్యక్రమము (విజయవాడ నుండి రిలే), 10—30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్ (బి)

60.12 మీటర్లలో మధ్యాహ్నం: 12—10 షేక్ హుస్సేన్: క్లారినెట్, 1—00 పి. వరలక్ష్మి, 2—00 వాతావరణ సూచన, పి. వరలక్ష్మి, సాయంకాలం: 6—15 గ్రామస్థుల కార్యక్రమం, 7—00 తె. వా., 7—15 గ్రామస్థుల కార్యక్రమం, 9—00 ఆం. వా., 9—15 పద్య పఠనము: ఉప్పల సత్యనారాయణమూర్తి, 10—30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ :

357.1 మీటర్లలో ఉదయం: 6—30 శుభోదయం, 6—35 భక్తిరంజని అంతా రామమయం, 6—55 ప్రసార తరంగిణి, 7—00 తె. వా., 7—15 సంగీత శిక్షణ, 7—30 వెల్లూరి విఠల్‌రావు: వేణువు, 8—00 ఆం. వా., 8—15 హిం. వా., మధ్యాహ్నం: 11—30 రాష్ట్రగానము, 11—40 మాధ్యమిక పాఠశాలలకు, 12—10 లలిత సంగీతం: కౌతా ప్రియంవద, 12—30 కార్మికుల కార్యక్రమం (హైదరాబాదు నుండి రిలే), 1—00 వెల్లూరి విఠల్‌రావు: వేణువు, 1—30 గానసుధ, 1—50 తె. వా., 2—00 వాతావరణ సూచన, సాయంకాలం: 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—15 గ్రామస్థుల కార్యక్రమం, 7—00 తె. వా., 7—15 గ్రామస్థుల కార్యక్రమం, 7—30 ప్రసంగము (హైదరాబాదు నుండి రిలే), 7—45 రాగం, తానం, పల్లవి (మద్రాసు నుండి రిలే), 8—40 గీతమంజరి, 9—00 ఆం. వా., 9—15 ఫిల్మ్ సంగీతము, 9—30 సమకాలీన సాహిత్య కార్యక్రమము రేడియో మాగజైన్ (తెలుగు), 10—30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మద్రాసు (ఎ)

416.7 మీటర్లలో ఉదయం: 6—45 మంగళగానం, 7—00 వాద్య సంగీతం, 7—30 పి. సుశీల, 8—00 మధురగీతం, మధ్యాహ్నం: 1—00 మహిళామండలి స్త్రీల కార్యక్రమం, 1—30 గానమంజరి, 1—40 హిం. వా., 1—50 వాతావరణ సూచన, గీతమంజరి, సాయంకాలం: 5—30 వేదారణ్యం మూర్తి: నాదస్వరం, 7—30 తిరుందియ ఉణవు డా. ఎస్. శేషాద్రినాథన్‌తో పరిచయము, 7—40 పాటనేర్చుకుందాం, 8—10 గీతమంజరి, 8—40 వాద్య సంగీతం, 8—45 సంగీతమాల, 9—00 శ్రీ. రాజగోపాలన్: వయొలిన్, 10—30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మద్రాసు (బి)

211.3 మీటర్లలో ఉదయం: 7—00 తె. వా., 7—15 సంగీత మంజరి, 8—00 ఆం. వా., మధ్యాహ్నం: 1—00 కదంబం, 1—30 ఆం. వా., 1—40 గీతమంజరి, 1—50 తె. వా., 2—00 మధురగీతం, సాయంకాలం: 5—30 పాశ్చాత్య సంగీతము, 5—50 స్థానిక ప్రకటనలు, వాణిజ్య వార్తలు (ఆంగ్లము), 6—00 ఆం. వా., 6—20 ఎమ్. జయలక్ష్మి, 7—00 తె. వా., 7—15 సీల, వేణువు: నిలయవిద్వాంసులు, 7—45 రాగం, తానం, పల్లవి ముడికొండాన్ వెంకట్రామ అయ్యర్, తిరుచ్చి బాలసుబ్బరాయులు: వయొలిన్, కుంభకోణం కృష్ణన్: మృదంగం, 8—30 శ్రోతలు కోరిన పాటలు, 9—00 ఆం. వా., 9—25 వాద్య సంగీతం, 9—30 సమకాలీన సాహిత్య కార్యక్రమము (విజయవాడ నుండి రిలే), 10—30 ప్రసార సమాప్తి.

మద్రాసు (సి)

193.5 మీటర్లలో వివిధభారతి (రిలే).

బెంగాలు స్వాతంత్ర్య యోధుల సమాచార సేకరణ

కలకత్తా, ఆగస్టు 28—కేంద్ర ప్రభుత్వ శాస్త్రీయ పరిశోధన సాంస్కృతిక వ్యవహారాల శాఖ సూచన ప్రకారం భారత స్వాతంత్ర్య సమరంలో పాల్గొన్న వ్యక్తుల వివరాలు తయారుచేసేందుకు పశ్చిమ బెంగాలు ప్రభుత్వం ముగ్గురు సభ్యులతో ఒక సంఘం నియమించింది.

ఈ సంఘానికి సహాయకారిగా ఒక ఉద్యోగిని నియమిస్తారు.

మార్కెట్ ధరలు

వెండి బంగారు

మద్రాసు

మద్రాసు, ఆగస్టు 28—

సవరన్ 8 గ్రాములు	100—00
ప్యూర్ బంగారు 10 గ్రాములు	131—00
మూసా బంగారు 10 గ్రాములు	129—25
వెండి కడ్డీ రెడీ 1 కిలోగ్రాము	221—50
చిల్లర ధర 10 గ్రాములు	2—25

నూనె ధరలు

వేరుసెనగ (80 కిలోగ్రాముల బస్తా) కోరమాండల్ వెలురకం	రు. 80—00
వేపవినంట	రు. 78—00
వేరుసెనగ నూనె, 100 కిలోగ్రాములు మద్రాసువద్ద (సుంకంతో సహా) రెడీ	రు. 191—00
సెప్టెంబరు	191—50
63 జనవరి	183—50
ఆముదం (100 కిలోగ్రాములు కాండీ తిరుపత్తూరు సరకు, మద్రాసువద్ద	రు.160—00
కొబ్బరినూనె (16—6 కిలోగ్రాముల డబ్బా పన్నుతో సహా) యమ్.ఎస్. క్వీలన్	రు. 49—52
ఆరోన్	రు. 48—25
సెనగపిట్టు (72—06 కిలోగ్రాముల బస్తా) ఎక్స్‌పెల్లర్ రకం	రు. 31—00
చక్కెర 100 కిలోగ్రాములు టోకు ధర	రు. 111—31 నుండి రు. 111—44

బొంబాయి

బొంబాయి, ఆగస్టు 28—

వెండి	218—00
వాయిదా రెడీ	218—25
బంగారం రెడీ	129—25
వాయిదా	128—00
సవరను	98—25
ఆముదాలు సెప్టెంబరు	166—00
	168—50
వేరుశనగ	247—00
ఆగస్టు వాయిదా	232—62
వేరుశనగ నూనె	31—95
వేరుసెనగ రెడీ	48—75
అవిశగింజలు రెడీ	39—87
అవిశనూనె రెడీ	17—75
ఆముదాలు రెడీ	33—50
అవిశగింజలు	40—12
వేరుశనగనూనె రెడీ	19—95
వేరుశనగ ఎక్స్‌పెల్లర్	387—00
[illegible] ప్రత్తి మార్చి	741—75

న్యూయార్కు ప్రత్తిధర

న్యూయార్కు, ఆగస్టు—27

ప్రారంభ ధర	33—67
నేటి ముగింపు ధర	33—68

నగరి, ఆగస్టు 28—రాష్ట్రప్రభుత్వానికి నగరి పంచాయితీ సమితి రు. 35 వేలు ఋణం సేకరించి ఇచ్చింది.

లాభదాయకమైన లఘు పరిశ్రమ ప్రారంభించండి

"అధునాతన కుటీర పరిశ్రమలు" (తెలుగు) పుస్తకంలో లాభదాయకమైన వివిధ పరిశ్రమలు వున్నాయి. [illegible] పుటలు 878, నమూనాలు 800 బొమ్మలు, ధర రూ. 13. తపాలా రుసుము రూ. 1—61. ఫోన్: 229835

COTTAGE INDUSTRIES P.B. (NA-75) 1262, Jamuna Road, Delhi-6.

స్టేట్ బ్యాంకును ఎందుకు సంప్రదించ కూడదు?



వారు నాకు సహాయము చేయగలరంటారా?
తప్పకుండా చేయగలరు. స్థానిక బ్యాంకు ఏజెంటును కలుసుకోండి. మీకు స్నేహపూర్వకముగా, కావలసిన సలహాను యిచ్చుటకు ఆయన ఎదురుచూస్తూంటారు. ఆయన మీకు సత్వరమైన, మర్యాదమైన మరియు నిపుణమైన విధముగా సేవచేయుటకు ఎల్లప్పుడూ సిద్ధమే.

వారొసంగు సేవలు ఏవి?
మామూలు బ్యాంకింగ్ వ్యవహారములే కాకుండా, పెట్టుబడి పెట్టు ఆలోచనలో సహాయము, మీ ఆర్థిక అవసరములకు సహాయము మరియు స్వదేశము మరియు విదేశములలో క్రొత్త వ్యాపార సంబంధముల అభివృద్ధిలో సహాయము మీకు లభిస్తుంది.

నిజమా?
అవును, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా దేశమంతటా 900 పైగా ఆఫీసులతో దేశ సేవ చేస్తూంది, వారికి బర్మా, పాకిస్తాన్, లంక మరియు ఇంగ్లండులలో కూడ ఆఫీసులు కలవు మరియు ప్రపంచమంతటా ప్రతినిధులు (కరస్పాండెంట్లు) కలరు.

ది స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలోనా?
అవును, ది స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలోనే.

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
భారతదేశములో ప్రముఖ బ్యాంకు

TEL SISTA'S-SB-51A



STOCKS OF CZECHOSLOVAKIAN "MEOPTA" MICROSCOPES

Research Polarising, Stereoscopic Photomicrography Equipment and Dark Field Illuminators on the way to India.

Sales only to actual users at prices not exceeding those fixed by State Trading Corporation of India Ltd.

Actual users should contact immediately

విజయ సైంటిఫిక్ ఎక్విప్‌మెంట్సు
కాంగ్రెస్ ఆఫీసు రోడ్డు : : పి. బి. నెంబరు 333
విజయవాడ - 2

PHONE: 665 Grams: EQUIPMENT

శ్రేష్ఠతమమగు, రక్షణనిచ్చు అల్యూమినియం పెయింటు

షాలిమార్ **లస్ట్రాల్**



త్వరలో ఎండ, ఆటిపచ్చి, శీతోష్ణస్థితికి చెక్కుచెదరని షాలిమార్ లస్ట్రాల్ శ్రేష్ఠతమమగు అల్యూమినియం పెయింటు. మామూలుకన్న ఎక్కువ స్థలమునకు రంగు వేయుటకుపకరించి, ఎండిన తర్వాత ఇది చక్కగా ప్రకాశించును.

షాలిమార్ లస్ట్రాల్ తేమను అరికట్టుటలో చాలా హెచ్చుగా పనిచేస్తూ, తుప్పు మొదలగు వాటిని నిరోధించి, బొబ్బలు, తొక్కులు, నల్లబడటం లేకుండ, హెచ్చు ఉష్ణోగ్రత చర్యలకలుగు చోట్లలో ఉపయోగించవచ్చును.

షాలిమార్ లస్ట్రాల్ స్టోరేజి టాంకులు, గాసామీటర్లు, మెషీన్లు, బ్రిడ్జీలు, రెయిలింగ్స్, ఇంటి కప్పులు, గొట్టములు, బొమ్మల ఫ్రేములు మొదలగు వాటన్నిటికి ఉపయోగించ వచ్చును.



షాలిమార్ పెయింట్
కలకత్తా - బొంబాయి - మద్రాసు
న్యూఢిల్లీ - కాన్పూరు
PJA A MEMBER OF PINCHIN, JOHNSON AND ASSOCIATES
SPW676 TEL

బొంబాయి కాంగ్రెసు విభజన గొడవ

పాటిల్ మీనన్ కీచులాటగా ఉన్నట్లు పెద్దల భావం

(ఎక్స్‌ప్రెస్ వార్తాసంస్థ)

ఢిల్లీ, ఆగస్టు 28— బొంబాయి ప్రదేశ్ కాంగ్రెసు సంఘం ముగ్గురు సభ్యుల సంఘాన్ని ఖాతరు చేయక పోవడంలో అఖిల భారత కాంగ్రెసు సంఘ ఆదేశాన్ని ఉల్లంఘించడంపై కాంగ్రెసు అధిష్ఠాన వర్గం ఆందోళన చెందుతున్నది. అంతేగాక క్రమశిక్షణకు భంగకరంగా వ్యవహరించినట్లు కూడా ప్రతినిధి మాట్లాడుతూ ఆ విషయమై సమగ్ర నివేదిక కోసం ఎదురు చూస్తున్నట్లు చెప్పారు.

కాంగ్రెసు ప్రధాన కార్యదర్శులలో ఒక్కరైన శ్రీ జగన్నాథరావు చంద్రికి జరిగిన విషయాలకు విభ్రాంత పోతున్నట్లు ఒప్పుకున్నారు. కాని అంతా సర్దుబాటు అవుతుందని ఆశిస్తున్నారు. బొంబాయి కాంగ్రెసు వ్యవహారాలు చూసే బాధ్యతను శ్రీ చంద్రికి అప్పగించి ఉన్నారు.

బొంబాయి కాంగ్రెసు వ్యవహారంలో ప్రముఖ కాంగ్రెసు నాయకులకు జోక్యం ఉన్నందువల్ల అది చిక్కులతో కూడిన విషయం. కాని కాంగ్రెసు పెద్దలతో మాట్లాడిన మీదట, బొంబాయి కాంగ్రెసు వ్యవహారం నాయకుల మధ్య అనగా ఆహార వ్యవసాయశాఖ మంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్, రక్షణ మంత్రి శ్రీ వి. కె. కృష్ణమీనన్ మధ్య—కీచులాటగా ఉన్నదనే భావం కలిగింది. ఉభయులకు బొంబాయి ప్రదేశ్ కాంగ్రెసుతో బొంబాయి శివార్ల కాంగ్రెసుతో సంబంధాలు ఉన్నవి.

విభజన వ్యవహారాలు పైకి ఎగసిన తీరు, ప్రత్యేకంగా కాంగ్రెసు కార్యవర్గ సభ్యుడు కోశాధికారి అయిన ప్రముఖ నాయకుడు శ్రీ పాటిల్ బొంబాయిలో ఉండి కూడా యీ వ్యవహారం యిట్లా పరిణమించడం యిక్కడి కాంగ్రెసు కార్యవర్గాలకు విభ్రాంతి కలిగించింది. అఖిల భారత కాంగ్రెసు సంఘం తమ అధికారాలను హరించి వేస్తున్నట్లు బొంబాయి కాంగ్రెసు ఎంత బాధపడినప్పటికి శ్రీ పాటిల్ పరిస్థితిని అదుపులో పెట్టి ఉండ వచ్చునని భావిస్తున్నారు.

బొంబాయి కాంగ్రెసు సంఘం నేరుగా అఖిల భారత కాంగ్రెసుతో వ్యవహారాలు సాగించేందుకు హక్కు కలదని కాంగ్రెసు ప్రతినిధి ఒకరు చెప్పారు.

శ్రీ కృష్ణమీనన్ జోక్యంపై కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ సంజీవయ్య ముగ్గురు సభ్యుల సంఘం నియమించారని నగరంలోని కొందరు కాంగ్రెసు వాదుల అభిప్రాయం.

పరిశీలనకు వీలుగా మిగిలిన చర్యల వాయిదా

బొంబాయి, ఆగస్టు 28— అఖిల భారత కాంగ్రెసు అధ్యక్షుని అభిప్రాయాలకు వ్యతిరేకంగా బొంబాయి నగరంలోని జిల్లా కాంగ్రెసు సంఘాన్ని మూడు జిల్లా కాంగ్రెసు సంఘాలుగా విభజించే విషయమై బొంబాయి ప్రదేశ్ కాంగ్రెసు కార్యవర్గం ఇకముందు తీసుకోవలసిన చర్యలను మాత్రం కొద్దికాలం కట్టిపెడుతుందని బొంబాయి ప్రదేశ్ కాంగ్రెసు సంఘం ఉద్యోగి-ఒకరు నిన్న ఇక్కడ తెలియజేశారు.

భారత రక్షణ మంత్రి శ్రీ వి. కె. కృష్ణమీనన్, ఆహార శాఖ మంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్, మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వై. బి. చవాన్‌లతో కూడిన ముగ్గురు సభ్యుల సంఘం ఈ విభజన విషయమై పరిశీలించే వరకూ ఈ విభజన కార్యక్రమాన్ని అమలు జరుపవలదని కోరుతూ అఖిల భారత కాంగ్రెసు సంఘం ప్రధాన కార్యదర్శి మండి పచ్చిన ఆదేశాలకు వ్యతిరేకంగా బొంబాయి ప్రదేశ్ కాంగ్రెసు కార్యవర్గం మొన్న ఈ విభజన కార్యక్రమాన్ని అమలు జరిపి, తత్ఫలితంగా నూతనంగా ఏర్పడిన మూడు జిల్లా కాంగ్రెసు సంఘాలకూ కార్యవర్గం ఎన్నికలనూ కార్య నిర్వహణ మండలుల సభ్యుల ఎన్నికలనూ అమలు జరిపింది. ఈ ఎన్నికలను జరపడానికై అన్ని ఏర్పాట్లనూ పూర్తిచేసి ఉండినందువ, వాటిని ఆపడానికి వీలుకాలేదని బొంబాయి ప్రదేశ్ కాంగ్రెసు ఉద్యోగి తెలిపారు. ఇకపోతే ఇంకా మిగిలి ఉన్న చర్యలను మాత్రం కొద్దికాలం కట్టిపెడుతుందని అన్నారు.

కొత్తచర్యల ఆపుదల

బొంబాయి, ఆగస్టు 28— కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ సంజీవయ్య అభ్యర్థనను మన్నించి బొంబాయి శివార్లలో కొత్తగా సృష్టించిన జిల్లా కాంగ్రెసు సంఘాలు పని చేసే విషయంలో బొంబాయి ప్రదేశ్ కాంగ్రెస్ సంఘం కొత్త చర్యలు తీసుకోకుండా ఆపి ఉంచింది.

మూడు కొత్త జిల్లా కాంగ్రెసు సంఘాల విషయమై దర్యాప్తుకు అఖిల భారత కాంగ్రెసు ఒక సంఘం నియమించినప్పటికి కూడా ముందుగా ఏర్పాట్లు చేసి ఉన్నందువల్ల గత ఆదివారం ఆ 3 సంఘాలకు ఎన్నికలు జరిగిపోయినట్లు బొంబాయి ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ బి. ఎం. యాజ్ఞిక్ చెప్పారు.

ఢిల్లీ నుండి వచ్చిన తంతి వార్త అభ్యర్థన రూపంలో ఉన్నందువల్ల అఖిలభారత కాంగ్రెసు ఆదేశాన్ని అలక్ష్యం చేసిన ప్రశ్నలేదని వివరించారు.

ఒరిస్సాలో ప్రభుత్వంచే పాఠ్యపుస్తకాల ప్రచురణ

భువనేశ్వర్, ఆగస్టు 28—ఒకటవ తరగతిలో అన్ని పాఠ్యపుస్తకాలూ, 2 వ తరగతి లెక్కల పుస్తకమూ, 8 వ తరగతి ఇంగ్లీషు పుస్తకాలూ ప్రభుత్వమే ప్రచురణ సాగిస్తుందని నిన్న ఒరిస్సా శాసనసభలో విద్యా మంత్రి వెల్లడించారు. ప్రభుత్వం పాఠ్య పుస్తకాలు అచ్చువేసేందుకు భువనేశ్వర్‌లో ఒక ముద్రాక్షరశాల స్థాపిస్తున్నది. పాఠ్య పుస్తకాల రచనకు ఒక సంఘం నియమించారు.

శ్రీ కాశీపతి అవధానికి రాష్ట్రపతి సన్మానం

ఢిల్లీ, ఆగస్టు 28—అఖిలభారత కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ దామోదరం సంజీవయ్య ప్రోత్సాహంతో పాదిలవీటి వాస్తవ్యుడు శతావధాని శ్రీ పోకూరి కాశీపతి అవధాను లు రాష్ట్రపతి శ్రీ సర్వేపల్లి రాధాకృష్ణన్‌ను మొన్న రాష్ట్రపతి భవనంలో సందర్శించారు. కవి ప్రతిభకు రాష్ట్రపతి ఆనందించి వారికి రు. 100 ఇచ్చి సత్కరించారు.



మద్రాసు సాంఘిక విద్యాపాఠశాలల దశమ వార్షికోత్సవం శనివారంనాడు జరిగింది. గవర్నరు శ్రీ బిష్ణురాం మేధీ ప్రారంభోపన్యాస మిచ్చారు. వారితర్వాత పాఠశాల నిర్వాహక మండలి అధ్యక్షుడు శ్రీ కొఠారి, ప్రసంగిస్తున్నవారు అమెరికా కౌన్సల్ జనరల్ శ్రీ థామస్ సిమన్స్



ఉత్తర ఆర్కాటు జిల్లాలోని తిరుపత్తూరు పంచాయతీ యూనియన్ ప్రాంతంలో ఈ జూన్ 30 తో అంతమైన సంవత్సరంలో 426 సంతాన నిరోధక శస్త్ర చికిత్సలు చేసినందుకు మద్రాసు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ ఆర్. ఏ. గోపాలస్వామి నుంచి బహుమతి స్వీకరిస్తున్న ఆ ప్రాంతం ప్రతినిధి డా॥ శ్రీమతి ఎం. జె. రెడ్డి

నేపాల్ విమాన ప్రమాదం

(1 వ పేజీ తరువాయి)

కలిగించే పరికరాలతో కూడినదని తెలుస్తోంది. రెండు సంవత్సరాల క్రితం స్విట్జర్లాండ్‌కు చెందిన ఒక పర్వతారోహణ బృందం ఇటువంటి విమానాన్నే ఉపయోగించుకొని, ధవళగిరి పర్వతం మీద 20 వేల అడుగుల ఎత్తుకు కొన్ని టన్నుల పర్వతారోహణ ఉపకరణాలను చేరవేసుకొన్నారు.

మొన్న ఉదయం తప్పిపోయిన ఈ విమానానికి సంబంధించిన సమాచార మేదీ తమకు ఇంకా అందలేదనీ, ఈ విషయమై ఖాట్మాండు నుండి తదుపరి సమాచారం అందిన వెంటనే అవసరమైతే అత్యవసర సంరక్షణ చర్య తీసుకోవడం జరుగుతుందని కలకత్తాలోని విమానయానాల శాఖోద్యోగి ఒకరు నిన్న సాయంత్రం పి. టి. ఐ. విలేఖరితో చెప్పారు.

వాతావరణ దోషంవల్ల అన్వేషణకు ఆటంకం

ఢిల్లీ, ఆగస్టు 28—మొన్న ఆదివారంనాడు పోఖ్రానుండి దొర్ పట్నానికి బయలుదేరిన అనంతరం మాయమై పోయిన నేపాల్ ప్రభుత్వ విమానం "పైలెటస్ పోర్టర్" ఆజపాజాలు ఇంకా తెలియలేదని ఈనాటి మధ్యాహ్నం ఢిల్లీలోని డం డం విమానాశ్రయానికి చెందిన ఒక ఉద్యోగి తెలియజేశారు. ఈ విమానం కోసం అన్వేషించే కార్యక్రమాన్ని ఢిల్లీనుండి నడుపుతారని కూడా ఈ ఉద్యోగి చెప్పారు.

తప్పిపోయిన విమానంలో ఉండిన ఆరుగురు వ్యక్తులలో ఒక డాక్టర్, ఒక పోలీసు ఉద్యోగి మాత్రం నేపాల్ జాతీయులనీ, మిగిలిన నలుగురూ భారతీయులనీ, అందులో నేపాల్‌లోని భారత రాయబార కార్యాలయానికి చెందిన ప్రధాన కార్యదర్శి శ్రీ ఓ. డి. శర్మ కూడా ఉండినారని తెలిసింది.

ఈ విమానం కోసం జరిపే అన్వేషణ కృషికి వాతావరణం అనుకూలంగా లేకపోవడం ఒక పెద్ద ఆటంకంగా ఉన్నదనీ, ప్రస్తుతం అక్కడ కొండలమీద వర్షం పడుతున్నదనీ, మేఘాలవల్ల దిగువన ఉండటం వల్ల చూపు సరిగా ఆనడం లేదని తెలుస్తోంది. వాతావరణం సరిగా లేనికారణంచేత ఆ విమానంకోసం అన్వేషించడానికై వెళ్లవలసిన భారత వైమానిక శాఖకు చెందిన రెండు విమానాలు ఢిల్లీలోనే నిలబడవలసి వచ్చిందని కూడా తెలుస్తోంది.

తృతీయ ప్రణాళికలో ఎదుగులేని అభివృద్ధి

లోక్ సభలో విమర్శలు

ఢిల్లీ, ఆగస్టు 28—

తృతీయ ప్రణాళికలో అభివృద్ధి నాలుగు గోడల మధ్య చలనం లేకుండా నిలిచిన కాలనులో అభివృద్ధివంటిదేనని ప్రజా సోషలిస్టు అభ్యర్థి శ్రీ హేంబారువా లోక్ సభలో విమర్శించారు.

తృతీయ పంచవర్ష ప్రణాళికపై నిన్న తిరిగి చర్చ ప్రారంభమైనది.

శ్రీమతి రాం దులారీ సిన్హా (కాం—బీహారు) ప్రభుత్వ కార్మిక విధానం సంతృప్తికరంగా లేకపోవడం వల్లనే తృతీయ పంచవర్ష ప్రణాళిక మొదటి సంవత్సరం లక్ష్యాలను పూర్తిగా సాధించలేక పోయామని.

శ్రీ పి. ఆర్. చక్రవర్తి (కాం—బీహారు) నిరుద్యోగ సమస్యను పరిశీలించి ... తో పరిష్కరించాలి.

శ్రీ పి. జి. కరుత్తిరామన్ (కాం—మద్రాస్) గ్రామ పరిశ్రమల అభివృద్ధి ప్రాతిపదికగా ప్రణాళికను రూపొందించాలి. ఆహారోత్పత్తికి ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వాలి.

శ్రీమతి సరోజినీ మహిషి (కాం—మైసూరు) జనాభా పెరుగుదలను అదుపులో పెట్టి ప్రణాళిక అమలులో ... ఉండాలి.

శ్రీ పి. ముత్తయ్య (కాం—మద్రాసు) వ్యవసాయాభివృద్ధికై ఎరువులు ఉత్పత్తిని సరసరా చేయాలి.

శ్రీ శివమూర్తి (స్వతంత్రుడు—మైసూరు) సహకార రంగాన్ని అభివృద్ధి చేయాలి.

ఇంకా శ్రీయుతులు ఇంద్రలాల్ యాగ్నిక్ (గుజరాత్) విశ్వనాథ్ పాండె (ఉ.ప్ర.) ఏ. పి. శర్మ, (బీహార్), సి. కె. వాసుదేవ నాయర్ (కేరళ) ప్రభృతులు కూడా చర్చలో పాల్గొన్నారు.

సినిమా పోస్టర్లపై సెన్సార్

సినిమా పోస్టర్లను కూడా సెన్సార్‌బోర్డు అదుపుక్రింద తెచ్చే విషయం ప్రస్తుతం ప్రభుత్వం పరిశీలిస్తున్నది. పోస్టర్లపై పరిశీలన సంఘం నివేదికకోసం వేచియున్నట్లు సమాచార మంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డి తెలిపారు.

పోస్టర్లసంఘం యింతవరకూ నాలుగు సమావేశాలు జరిపినట్లు వారికి సమర్పించిన ఆరు సినిమాపోస్టర్లను పరిశీలించినట్లు ఉపమంత్రి ... సింహ తెలిపారు.

శ్రీ ... ఎగుమతి ... ప్రతినిధి వర్గాన్ని ఆస్ట్రేలియా, న్యూజిల్యాండులకు పంపనున్నట్లు విదేశ వాణిజ్య మంత్రి శ్రీ మనూభాయ్ షా ప్రకటించారు.

భారతదేశంలో ఏరకం అణుశక్తి ఉత్పాదక యంత్రాగారాన్ని నెలకొల్పాలో నిర్ణయం అయిన తరువాత కేరళలో ... తయారీకై అణుశక్తి ఉత్పాదక యంత్రాన్ని స్థాపించే సమస్యను పరిశీలించాలని ఉపమంత్రి శ్రీ దినేశ్‌సింగ్ వెల్లడించారు.

కాంగో సమస్య: భారతదేశ కృషి

కాంగోలో నిసుమ పరిస్థితులను ... ఐక్యరాజ్య సమితి కార్యదర్శి ఉథాంట్‌కు ... సైనిక సహాయం మంత్రి శ్రీమతి లక్ష్మీ మీనన్ ప్రకటించారు.

కాంగోలో ఏవిధమైన వివాదాలను భారతదేశం సాధ్యమైనంత వరకు ... కృషిచేస్తున్నదనీ, కొన్ని దేశాల స్వంత ప్రయోజనాల ... కూడా కాంగో ... ఉన్నాయనీ, వీటిని నివారిస్తేనేగాని కాంగోలో శాంతి నెలకొనదని శ్రీమతి మీనన్ వివరించారు.

సమితి సహాయానికై కాంగోకు పంపిన భారతీయ సైనికుల ... సమితి ... ప్రభుత్వమే ... భరిస్తున్నట్లు ... వివరించారు.

శ్రీ జి. సంజీవరెడ్డిపై నేరాల ఉపసంహరణ

హైకోర్టులో రిట్ దరఖాస్తు

హైదరాబాదు, ఆగస్టు 28—నిజామాబాద్ ... పట్టణ కర్మాగారాల సిబ్బంది సంఘం అధ్యక్షుడు, శాసన సభ్యుడు అయిన శ్రీ జి. సంజీవరెడ్డి, మరి 30 మందిపై ప్రభుత్వం ఆరోపించిన నేరాలను ఉపసంహరించుకోవాలని ప్రభుత్వ న్యాయవాది శ్రీ చిన్నపరెడ్డి దాఖలు చేసిన విజ్ఞప్తి పత్రాన్ని ఆదిలాబాద్ సెషన్సు న్యాయమూర్తి త్రోసిపుచ్చారు. సెషన్సు న్యాయమూర్తి తీర్పు పరిశీలించి ప్రభుత్వ న్యాయవాది శ్రీ చిన్నపరెడ్డి హైకోర్టులో 2 రిట్ దరఖాస్తులు దాఖలు చేశారు. ఈ దరఖాస్తులను శ్రీ పి. జగన్మోహన్ అడ్మిట్ దాఖలు చేసుకున్నారు.

పరిశ్రమల యజమానులు ... సెషన్సు ... శ్రీ చిన్నప న్యాయ స్థానంలో ... న్యాయమూర్తి అనుమతి ఇచ్చారు.

శాసన సభ్యుడు శ్రీ జి. సంజీవరెడ్డి, మరి 20 మంది ఇతరులపై దైటింగ్ నేరాలు ... 30 మంది ఇతరులపై హత్యాప్రయత్న నేరాలను ఉపసంహరించుకోవటానికి అనుమతి ఇవ్వ వలసిందిగా కోరుతూ ప్రభుత్వ న్యాయవాది దాఖలు చేసిన దరఖాస్తును అదిలాబాదు సెషన్సు న్యాయమూర్తి ఆగస్టు 3న త్రోసిపుచ్చారు.

సెషన్సు న్యాయస్థానంలోని నేర విచారణ కార్యక్రమాలను నిలుపుదల చేయవలసినదిగా హైకోర్టు న్యాయమూర్తి కోరారు.

మొజాంబిక్‌లోని భారతీయుల ఆస్తులు

పోర్చుగీసు అధికారులు దోచుకుంటున్న వైనం

నైరోబీ, ఆగస్టు 28—మొజాంబిక్‌నుండి గత వారాంతంలో మొంబసాకు వచ్చిన ఒక భారతీయుల బృందం వారు సి. టి. ఐ. విలేఖరిని కలుసుకొని, మొజాంబిక్‌లోని భారతీయులు ఎంతో కష్టపడి కూడబెట్టుకున్న ధనాన్ని వారికి కాకుండా చేయడానికై పోర్చుగీసు అధికారులు దొమ్మీగా నచ్చి దోచుకుంటున్నారని చెప్పారు.

తమకు ఇష్టమైన పౌరసత్వం ఉల్లంఘించిన తమ ... నాలు స్వాధీనం చేసుకున్నారని కూడా ఈ భారతీయులు చెప్పారు. అయితే ఈ భారతీయులు ఇంకా మొజాంబిక్‌లోనే ఉన్న తమ బంధువర్గం క్షేమాన్ని ఆశించి తమ పేర్లు ప్రకటించడానికి నిరాకరించారు.

భారత దేశానికి తిరిగివెళ్తున్న ఒక వృద్ధ దంపతులు ఇలా అన్నారు. "మేము ఇప్పుడు నిరుపేదలం. మొజాంబిక్‌లో 40 సంవత్సరాల కాలం మేము కష్టపడి కూడబెట్టిన ధనమంతా పోగొట్టుకున్నాం."

తాము బయలుదేరగానే మొజాంబిక్ వదలి వెళ్తున్నట్లు పత్రాలపై సంతకాలు చేయవలసిందిగా పోర్చుగీసు అధికారులు తమను బలవంతం చేశారని ఈ భారతీయులందరూ చెప్పారు. మొజాంబిక్‌లోని తన భారతీయుల విషయమై భారతదేశం పోర్చుగల్‌తో ఒడంబడికను కుదుర్చుకొని సమస్యను పరిష్కరించాలని అన్నారు.

క్రీడాలోకం:

మిల్కాకు రెండవ బంగారు పతకం

భారత్‌కు మరి 3 స్వర్ణపతకాలు

జకార్తా, ఆగస్టు 28—భారత మేటి పరుగు క్రీడాకారుడు మిల్కాసింగ్ నే డిక్కడ నాల్గవ ఆసియా క్రీడలలో 400 మీటర్ల పరుగు పందాన్ని 46.9 క్షణాలలో గెలిచి ఇదివరకు నాలుగేండ్ల క్రితంలో టోకియోలో తృతీయ ఆసియా క్రీడలలో గెలుచుకున్న బిరుదును మళ్లీ స్థిరపరచుకున్నాడు.

భారత క్రీడాకారుడు మకన్‌సింగ్ 47.5 క్షణాలలో పోటీని రెండవవాడుగా సాధించి రజత పతకాన్ని బడశాడు.

కాంస్యపతకం హిరోటాదాహయాసేకు (జపాన్) దక్కింది.

మిల్కాసింగ్ టోకియోలో వెనుక యీ పోటీని 47 క్షణాలలో గెలిచిన వాడు ఇప్పుడు ఒక క్షణంలో 10 వ భాగం తక్కువ కాలంలో యీసారి యీపోటీలో నెగ్గాడు. నిన్న హీట్‌లో నూ యిదే కాలంలో ఆయన గెలిచాడు.

భారత్‌కు యిప్పటికి 4 స్వర్ణ పతకాలు

ఈ రోజుకు భారతదేశానికి 4 బంగారు పతకాలు లభించాయి. కుస్తీ పోటీలలో జాతీయ మేటిమల్లుడు మాల్వా స్వైవెయిట్‌లోనూ "హింద్‌కేసరి" గణపత్ అండాల్కర్ హెవీ వెయిట్‌లోనూ విజయాన్ని సాధించి బంగారు పతకాలు గెలుచుకున్నారు.

భారత్ తొలి స్వర్ణపతకం శనివారంనాడు తర్లోక్‌సింగ్ 10000 మీటర్లలో నెగ్గి బడశాడు. కాని తర్లోక్‌సింగ్ 5000 మీటర్ల పోటీలో సహా నెగ్గి రెండు బంగారు పతకాలు గెలువవచ్చుననే ఆశ వమ్ము అయింది. ఆయన ఆ పోటీలో మూడవ స్థానం వహించి కంచు పతకం మాత్రమే గెలువ గలిగాడు.

భారత్‌కు మరి మూడు రజత పతకాలు, ఒక కంచు పతకం లభించాయి. మానే, సజ్జన్ సింగ్ రజత పతకాలు గెలిచారు.

32 ఏండ్ల పాకిస్తాన్ క్రీడాకారుడు మురారిక్షా తనతోటి పోటీదార్లను విశేషంగా అధిగమించి 5000 మీటర్లలో కొత్త రికార్డును సాధించాడు. తర్లోక్‌సింగ్ యొకోమిజో (జపాన్) మాత్రమే కడపటివరకు పరుగు పోటీ సాధించ గలిగారు. 20 మీటర్ల వెనుకగా వచ్చిన జపాన్ క్రీడాకారుడు రెండవ వాడుగా గెలిచాడు. తర్లోక్ 3వ వాడుగా వచ్చాడు.

21 ఏండ్ల ఇండొనీషియన్ మెడికల్ విద్యార్థి మహ్మద్ సెరంగట్ నిన్న 100 మీటర్లలో సాధించిన విజయంతోపాటు నేడు 110 మీటర్లలో విజయాన్ని కూడా సాధించాడు. అతడు యీ పోటీని14.3 క్షణాలలో (ఆసియా క్రీడల రికార్డు) గెలిచాడు. గుల్జార్ (రజీక్) పాకిస్తాన్ 14—3 క్షణాలలో పోటీలో నెగ్గి రెండవ స్థానం. హిరియొకజయసుడ (జపాన్) 14—4 క్షణాలు మూడవ స్థానం ఇక్బల్ సాహి పాకిస్తాన్ 14—9 క్షణాలు 4 వ స్థానం. గురుబచన్‌సింగ్ (భారత్) 15 క్షణాలు 5 వ స్థానాలు పొందారు.

మొనానులేమాన్ (ఫిలిప్పైన్సు) 200 మీటర్ల హెల్సును 24.7 క్షణాలలో గెలిచింది.

స్త్రీల హైజంప్ పోటీలో జపాన్ స్త్రీ కికుకొట్సుట్యామి 1.60 మీటర్లు (ఆసియా క్రీడల రికార్డు)తో ప్రథమస్థానంలో గెలిచింది. టపావరన్‌లినాసేన్ (థాయ్‌లాండ్) 1.5 మీటర్లు (2) మింట్‌విని (బర్మా) 1.50 మీటర్లు (3).

వివిధదేశాలు బడసిన పాయింట్ల క్రమం

జకార్తా, ఆగస్టు 27—ఆసియా క్రీడలలో జపాను తన పాయింట్లను మరీ ఎక్కువచేసుకొని అగ్రస్థానం వహించింది. రెండవస్థానానికి భారత పాకిస్తాన్, ఇండొనీషియాలమధ్య పోటీ సాగుతోంది.

1.జపాను 197 పాయింట్లు. 2. పాకిస్తాన్ 76. 3. భారత్ 75. 4. ఇండొనీషియా 73 5. ఫిలిప్పైన్సు 36. 6. థాయ్‌లాండ్ 30 7. మలయా 25. 8. దక్షిణకొరియా 20. 9. సింగపూర్ సింహళం 8. 11. బర్మా 6. 12. హాంగ్‌కాంగ్ ఉత్తర బోర్నియో 2. 14. కంబోడియా 1.

ఆఫ్ఘనిస్తాన్ దక్షిణవియత్నాం, సరవక్ యీ మూడుదేశాలు పాయింట్లు సాధించవలసి ఉన్నాయి.

భారత్ ఫుట్ బాల్ జట్టుపై కొరియా విజయం

అయినా సెమిఫైనలు చేరవచ్చు

జకార్తా, ఆగస్టు 27—కొరియా జట్టు ఆసియా ఫుట్‌బాల్ ఛాంపియన్‌షిప్‌లో భారత జట్టును 2—0 గోలులతో నిన్నరాత్రి 95000 ప్రేక్షకుల సమక్షాన ఓడించింది. విజేతలు భారత జట్టుకంటె ఎక్కువ నేర్పును ప్రదర్శించారు. గోలు రక్షకుడు బర్మన్, రక్షణ ఆటగాడు జెర్నెయిల్‌సింగ్‌లు ప్రదర్శించిన ప్రజ్ఞవల్లనే గోలులు ఇంకా ఎక్కువపడకపోయినవి.

30 వ నిమిషంలో చుంగ్‌తొలిగోలు రెండవ అరగంటలో ఇన్‌సైడ్‌లైట్ చా రెండవ, గోలు సాధించారు.

భారత్ ఇంకా థాయ్‌లాండ్, జపాన్‌లను ఎదుర్కోవలసి ఉన్నందున సెమిఫైనల్సుకు చేరుకోడానికి ఇంకా ఆస్కారం లేకపోలేదు.

భారత్:—బర్మన్, చంద్రశేఖర్, జెర్నెయిల్ సింగ్, త్రిలోక్‌సింగ్ (ఫ్రాంకోరామ్ బహదూర్, పి. కే. బానర్జి, యూసుఫ్‌ఖాన్, అఫ్జల్, గోస్వామి, బలరామ్.

కొరియా:—సి. వాహ్, కె. ఆర్. కామ్‌హెచ్ బి. కిం. యిప్. టి. పార్కు, సి. కె.కిం. యిన్. ఎస్. బొ, యిన్. సి. చుంగ్, టి. ఎస్. చా, సి. ఎస్. మూన్, వై. ఓ. చోకే. హెచ్. పార్కు.

అంతకుక్రితం మలయా ఫుట్‌బాల్‌జట్టు ఫిలిప్పైన్స్ 15—1 గోలులతో చిత్తుగా ఓడించింది. అరగంట విరామానికి 6—1 గోలులతో మలయా పైచేయిగా ఉండింది.

వాలీబాల్‌లో భారత్‌కు సులభ విజయం

భారత్‌జట్టు వాలీబాల్‌లో కంబోడియాపై 3—0 గేములతో సులభ విజయాన్ని సాధించింది. భారత జట్టు 15—10, 15—6, 15—5తో నెగ్గింది.

ఉభయ పాకిస్తాన్ల మధ్య రైలురాకపోకలు

పాక్ మంత్రి ఆరోపణ

కరాచీ, ఆగస్టు 28—భారతదేశం గుండా తూర్పు పశ్చిమ పాకిస్తాన్‌ల మధ్య రైళ్ల రాకపోకల పథకం అమలు జరుపడంలో ఆలస్యానికి భారత ప్రభుత్వం కారణమని పాకిస్తాన్ మంత్రి శ్రీ అబ్దుల్ సాదిర్‌ఖాన్ ఆరోపించారు.

ఆదివారం లాహోర్‌లో పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ ఉభయ పాకిస్తాన్‌ల మధ్య తలపెట్టిన రైలు మార్గం వివరాలను పాకిస్తాన్ ఇదివరకే ఖరారుపరచిందని, ఇక ఆ పథకాన్ని అమలు జరుపవలసింది భారతదేశం అని వివరించారు.

పాకిస్తాన్‌పట్ల భారతప్రభుత్వం సాధారణంగా సహాయ నిరాకరణ వైఖరి వహిస్తున్నట్లు శ్రీ ఖాన్ ఫిర్యాదుచేస్తూ అధ్యక్షుడు అయూబ్‌ఖాన్ ఎంత ప్రయత్నించినప్పటికీ భారతదేశంతో పాకిస్తాన్ సంబంధాలు వృద్ధిచెందకపోగా దిగనాసిల్లినట్లు చెప్పారు.

రాష్ట్రంలో ఫిల్ము ముడి పదార్థాల తయారీ

భవిష్యత్తులో ఎగుమతులకు వీలు

కలకత్తా, ఆగస్టు 28—ఆంధ్రప్రదేశ్‌లో "ఫిల్ము" తయారు చేయడానికి అవసరమైన ముడిపదార్థాలు సెల్యులోస్ యాసిటేట్ ధాతువులు తయారుచేయడానికి ఒక కర్మాగారాన్ని స్థాపించే నిమిత్తం కలకత్తాలోని ఒక పారిశ్రామిక సంస్థతో కేంద్ర పరిశ్రమల మంత్రి శ్రీ నిత్యానందకనుంగో సంప్రదింపులు జరిపారు. సంప్రదింపులు చాల సంతృప్తికరంగానే కొనసాగాయని మంత్రి అన్నారు.

ఈ పరిశ్రమకు అవసరమైన కొన్ని ముడి సరకులు విదేశాలనుంచి దిగుమతి చేసుకుంటే సెల్యులోస్ యాసిటేట్ ధాతువులను విదేశాలకు కూడా ఎగుమతి చేయవచ్చని భావించడం జరుగుతున్నది. ప్రస్తుతం ఇటువంటి కర్మాగారం ఒకటి ఉండంలో పనిచేస్తున్నదనీ, ఈ పరిశ్రమకు సంబంధించిన అన్నిరకాల ధాతువులను తామే తయారుచేస్తున్నామనీ, దాని వల్ల హెచ్చుగా విదేశీ మారక ద్రవ్యం లభ్యం కానున్నదనీ పారిశ్రామిక సంస్థ ప్రతినిధులు తెలియజేశారు.

అమెరికాచే క్యూబా ఎల్లల ఉల్లంఘన

కివెస్ట్, ఆగస్టు 27—క్యూబా విమాన, సముద్ర సరిహద్దులను అమెరికా రెండుసార్లు ఉల్లంఘించినదని క్యూబా నిన్న ఆరోపణలు జరిపింది. అమెరికా విమానం 9 వేల అడుగుల ఎత్తున గువానాబాసీ, లిమోనార్, కొలిసియో, సాన్‌మిగుల్, డిలాస్‌బానోస్‌ల మీదుగా వెళ్లినట్లు ఒక రేడియో ప్రసారంలో పేర్కొన్నారు. ఈ ప్రాంతాలు మాటాంజాస్ రాష్ట్రంలో ఉన్నాయి. ఒక అమెరికా విమానం హవానా రాష్ట్రంలోని మారియెల్‌కు నైరుతి దిశగా క్యూబా నౌకపైనుంచి వెళ్లినట్టుకూడా ఈ ప్రసారంలో వివరించారు. ఆగస్టు 24న ఈ సంఘటనలు జరిగాయి.

కీ॥ శే॥ శ్రీ ఇడమడక గురప్ప

ప్రొద్దుటూరు, ఆగస్టు 28-బెంగుళూరులో ప్రముఖ వ్యాపారి శ్రీ ఇడమడక గురప్ప (62) మొన్న బెంగుళూరులో మరణించినారు.

వారి దేహాన్ని స్వగ్రామమైన గోపవరానికి తెచ్చి అంత్యక్రియలు జరిపారు. (మ. వి)

క్షామప్రాంతంనుంచి కర్నూలుజిల్లా తొలగింపు

కర్నూలు కడప కాల్వవల్ల అభివృద్ధి: రెవిన్యూమంత్రి వెల్లడి

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 28—కర్నూలు, కడప, కాల్వ ఫలితంగా రెండు తాలూకాలు మినహాయించి కర్నూలుజిల్లా మొత్తంమీద చాలా సంతృప్తికరమైన అభివృద్ధి కనిపిస్తున్నదనీ గోడ రాయలసీమ క్షామప్రాంతాలకు కర్నూలుజిల్లాకు మధ్యచాలా తేడా ఉన్నందున క్షామప్రాంతంనుంచి కర్నూలుజిల్లాను వేరుచేయటంలో యిప్పటికే చాల ఆలస్యం జరిగిందని రాష్ట్ర రెవిన్యూశాఖ మంత్రి శ్రీ మాకల రామచంద్రారెడ్డి పత్రికా ప్రతినిధులతో అన్నారు.

రాయలసీమలోకెని క్షామ ప్రాంతాలన్నింటిలో మంత్రి శ్రీ రామచంద్రారెడ్డి పర్యటించివచ్చారు. వారి విధంగా అన్నారు: "ఈ ఏడు రాయలసీమలో చాల ఆలస్యంగా వర్షాలు కురిసినవి. గత వారం రోజుల్లో కొద్ది వర్షం పడింది. దానివల్ల పరిస్థితి కొంత మెరుగుపడింది. మరికొంతవర్షం పడితే పంటల పరిస్థితి చాలవరకూ సంతృప్తికరంగా ఉంటుంది. వర్షాలు కురవని పక్షంలో యిప్పటి పరిస్థితుల్లో ఏమాత్రమూ అభివృద్ధి కనిపించేది కాదు.

పంటల పరిస్థితులనుబట్టి చూస్తే, నిరుటికన్నా, ఈ ఏడు ఏమంత సంతృప్తికరంగా లేదు. హెచ్చుగా బావుల సబ్సిడీలు కావాలని విద్యుచ్ఛక్తి సరఫరా చేయాలనీ చాలామంది ప్రజలు కోరుతున్నారు. స్థానిక పరిస్థితులు పూర్తిగా లెక్కకు వచ్చినతర్వాత తగు చర్యలు తీసుకుంటామని హామీ యివ్వడం జరిగింది.

విశాఖపట్నం జిల్లాలో క్షామ పరిస్థితులు ఏర్పడినట్లు వార్తలు వస్తున్నవి. త్వరలో ఆ ప్రాంతాన్ని దర్శించనున్నాను. తెలంగాణాలో మహబూబ్‌నగర్, నల్గొండ ప్రాంతాలలో మాత్రం వర్షాలు కురియలేదు. మిగతా జిల్లా లన్నింటిలోనూ పరిస్థితులు సంతృప్తికరంగానే ఉన్నవి.

వరంగల్ జిల్లాలోని కొన్ని ప్రాంతాలలో పంటలకు అగ్నిదోహం పట్టిందన్న విషయం వాస్తవమే. కృష్ణాజిల్లాలోని మెట్ట పంటల పరిస్థితి కూడా ఈవిధంగానే ఉన్నది. కృష్ణా జిల్లాలో విమాన సహాయంతో క్రిమిసంహార ఔషధాలను చల్లించాలని ప్రభుత్వం తీర్మానించుకొన్నది. వరంగల్ జిల్లాలో కూడా ఇదేవిధంగా మందులు చల్లటం జరుగుతుంది.

రాష్ట్ర ప్రభుత్వ అభివృద్ధి భాగాల సేకరణ సమాప్తి

హైదరాబాదు, ఆగస్టు 28— రాష్ట్ర ప్రభుత్వం ఇంత వరకూ సేకరిస్తూ వచ్చిన రూ 10 కోట్ల అభివృద్ధి ఋణ భాగాలు నిన్నటితో సమాప్తమైనట్లు అధికార రీత్యా ప్రకటించడం జరిగింది. ఈ భాగాలపై 4¼ శాతం వడ్డీలో 1974లో తిరిగి చెల్లించటం జరుగుతుంది.

తాటిదోనెలో సముద్రయానం

తుపానులో చిక్కుపడ్డ ఇండొనీషియా జాలరి

కొటర్‌డాం, ఆగస్టు 28—మలయా దోయుడు, ఇండొనీషియాలో చేపలుపట్టే వృత్తి గడుపుతున్న 25 సంవత్సరాల జాలరి అబూబకర్ బుడేమాన్‌సేత్ అనునతడు, జూలై 31న ఇండొనీషియాలో సిగ్లే సముద్రతీరపు బజం అనే పల్లెనుండి, ఒక చెట్టుబోదె తొలిచి దోనెగా చేసి, చేపలుపట్టేందుకు దానిలోనే సముద్రంలోకి బయలుదేరాడు. సముద్రంలో ఉప్పెన ...తుపానులు వచ్చి అతన్ని హిందూమహాసముద్రం నడమధ్యంలోకి ఈడ్చుకునిపోయాయి. నాల్గురోజులు అలాగే గడిపారు. ఇక నిస్సహాయుడై దిక్కులు చూస్తుండగా దూరాన ఇప్పి నౌక ఒకటి కనబడింది. చొక్కా విప్పి గడ చివర కట్టి దానితో నౌకలో వారికి సంకేతం చేయగా ఆప్పినౌక వచ్చి అతన్ని రక్షించి కొటర్‌డాం రేవులో నిన్న దింపింది.

అబూ ఈ మాసమే సుమిత్రాతో ఒక కన్యను వివాహమాడడానికి నిశ్చయం జరుపుకొని ఉన్నాడు. ఎప్పుడెప్పుడు స్వదేశం చేర్తానా అని ఎదురుచూస్తున్నాడు.

పాక్ రైల్వే పనివారి పరిస్థితులు

ఐదుగురు ఘోషా స్త్రీల నిరశనవ్రతం

కరాచీ, ఆగస్టు 28—రైల్వే సిబ్బంది పనివారల భార్యలు ఐదుగురు, పర్దాలనుండి బైటికి రాని స్త్రీలు, షేక్ అబ్దుల్ ఘఫర్‌ఖాన్ నిరశన వ్రతానికి సానుభూతిగా తాము ఆమరణ నిరశన వ్రతాలు పూనారు.

షేక్‌ఘఫర్‌ఖాన్ రైల్వేపనివారల పరిస్థితులను బాగు చేయాలన్న కోరికలను ప్రభుత్వంచే వినిపింపచేయడానికై నిరశన వ్రతం సాగిస్తున్నారు. నిన్న పశ్చిమ పాకిస్తాన్ రైల్వే మంత్రి అబ్దుల్‌వాహిద్ ఘఫర్‌ఖాన్‌ను కలుసుకొని యూనియన్ కోర్కెల విషయం ఆలోచించగలమని చెప్పి నిరశనవ్రతం విరమించ వలసిందిగా కోరారు.

నగరి, ఆగస్టు 27—నగరిలో పంచాయితీ సమితి వ్యవసాయపు గోడాములో పట్టపగలు దొంగలు పడి తాళాలు పగలగొట్టారు. విచారణలు జరుగుతున్నవి. (మ. వి)

ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక దీపావళి కథల పోటీ

1200 రూపాయలు బహుమతులు

ప్రతి ఏడాదివలెనే శుభకృతు సంవత్సరంలో కూడా దీపావళి సందర్భంలో ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక కథల పోటీ నిర్వహిస్తున్నదని ప్రకటించడానికి ఆనందిస్తున్నాము.

1961 దీపావళి కథల పోటీకి రు 1,000 ల బహుమతులు ఇచ్చాము. రచయితలు అందజేస్తున్న సహాయ సహకారాలకు కృతజ్ఞతతో, రచయితలకు ఇతోధికమైన ప్రోత్సాహమివ్వడానికి 1962 దీపావళి కథల పోటీకి రు 1,200 ల బహుమతులు ఇవ్వాలని సంకల్పించాము.

తెలుగు రచయితలు ఈ అవకాశం వినియోగించుకొని, పాఠకులకు ఉత్తమమైన కథలు సమర్పించాలనే మా పూనిక విజయవంతంగా నెరవేరడానికి తోడ్పడాలని అర్థిస్తున్నాము.

మొదటి బహుమతి రు500లు: రెండవ బహుమతి రు 300 లు

మూడవ బహుమతి రు 200 లు

రెండు కన్సొలేషన్ బహుమతులు : చెరొక రు 100 లు

దీపావళి కథల పోటీలో పాల్గొనేవారు పాటించవలసిన నిబంధనలు:

1. రచన రచాపు సైజులో 10–12 పేజీలకు మించరాదు.
2. కిరాలో కాగితానికి ఒక ప్రక్కనే వ్రాయాలి.
3. ఇతివృత్తం ఆంధ్రుల జీవితానికి సంబంధించినదై ఉండాలి.
4. సాంఘిక, చారిత్రిక ఇతివృత్తం ఏదైనా ఎన్నుకొనవచ్చు.
5. అనువాదాలు అంగీకరించబడవు. స్వీయరచనలు మాత్రమే పంపాలి.
6. బహుమతి పొందని కథలలో ప్రచురార్హమైనవి ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రికలో ప్రచురించే హక్కు మాకు ఉన్నది.
7. బహుమతి పొందని రచనలలో ప్రచురార్హం కాని వాటిని రచయితలకు త్రిప్పిపంపగలము.
8. పోటీకి రచన పంపేటప్పుడు కవరు మీద 'దీపావళి కథల పోటీకి' అని స్పష్టంగా వ్రాయాలి.

బహుమతి పొందిన కథలను ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక దీపావళి ప్రత్యేక సంచికలో ప్రచురించగలము

దీపావళి కథల పోటీకి రచనలు మాకు చేరవలసిన ఆఖరి తేది **1962 సెప్టెంబరు 25**

ఎడిటర్

క్లుప్తీకరించిన బి. ఇడి. కోర్సు

ఈ సంవత్సరం నుంచీ పునః ప్రారంభం

హైదరాబాద్, ఆగస్టు 27—పట్టభద్రులై ఉండి, సెకండరీ గ్రేడు ట్రైనింగ్ పొందిన ఉపాధ్యాయులకు నిర్దేశించబడినటువంటి, రాజమండ్రిలోని ప్రభుత్వ శిక్షణ కళాశాలలో కొన్నాళ్లు నిర్వహించి కొన్ని కారణాలవల్ల క్లుప్తీకరించిన బి. ఇడి. కోర్సును, స్వల్పమైన మార్పులతో ఈ సంవత్సరం తిరిగి ప్రవేశపెట్టాలని ప్రతిపాదించారు. ఈ సంవత్సరం ప్రారంభించనున్న కోర్సులలోని కొన్ని ముఖ్యాంశాలు.

బి.ఎ., బి.యస్‌సి., బి.కాం., పట్టభద్రులై ఉండి, సెకండరీ గ్రేడ్ శిక్షణపొంది, గుర్తింపు పొందిన పాఠశాలలో పనిచేస్తున్న శాశ్వత ఉపాధ్యాయులకు మాత్రమే ఈ కోర్సును ఉద్దేశించారు. కేవలం అట్టి అభ్యర్థులను మాత్రమే ఈ కోర్సులో చేర్చుకుంటారు. ఈ కోర్సు కాల పరిమితి 5 నెలలు.

క్రొత్తగా శిక్షణ పొందే అభ్యర్థులకై 9 నెలల బి.ఇడి., కోర్సులకు విశ్వవిద్యాలయం నిర్దేశించిన పాఠ్య ప్రణాళికనే ఈ కోర్సులో కూడా అనుసరిస్తారు. కోర్సు కాలపరిమితిలోనే ప్రతి సబ్జెక్టులోని పూర్తి సిలబసు ముఖ్య అంశాలను పూర్తిచేయడానికి వీలుగా విస్తృత ప్రాతిపదిక పై ఉపన్యాసాలు ఏర్పాటుచేస్తారు. ఈ కోర్సులో చేరిన అభ్యర్థులను ప్రత్యక్ష పాఠశాల కార్యక్రమం నుండి మినహాయించడం జరుగదు. అయితే పట్టభద్రులు కానివారు ఇదివరకే శిక్షణ పొందిఉన్నందువలన, ప్రతి మెథోడాలజీ సబ్జెక్టులో 5 ప్రత్యక్ష పాఠాలను యివ్వాల్సిఉంటుంది. ప్రాక్టికల్ రికార్డులను నిర్వహించడంలో రాయితీలు ఉండవు. 9 నెలల బి.ఇడి., కోర్సుకై, విశ్వవిద్యాలయం నిర్దేశించిన ప్రాక్టికల్ రికార్డులనే వీరుకూడా నిర్వహించాలి. 9 నెలల బి.ఇడి., కోర్సు అభ్యర్థులకు మాదిరే వీరికికూడా కోర్సు ఆఖరులో విశ్వవిద్యాలయ పరీక్ష ఉంటుంది.

మామూలు బి.ఇడి., పరీక్షలో ఉత్తీర్ణులైన వారికి బి.ఇడి., డిగ్రీ యిచ్చినట్లుగానే, విశ్వవిద్యాలయ పరీక్షలో ఉత్తీర్ణులైనవారికికూడా బి.ఇడి., డిగ్రీని ఇవ్వడం జరుగుతుంది. అన్ని విషయాలలోను వారిలో సమానంగా పరిగణిస్తారు.

ఈ కోర్సును ప్రస్తుత విద్యా సంవత్సరంలో అక్టోబరునుంచి మార్చి వరకు నిర్వహించడానికి తీర్మానించారు. ఈ కోర్సును ఆంధ్ర విశ్వవిద్యాలయ ప్రాంతంలో రాజమండ్రిలోని ప్రభుత్వ ట్రైనింగ్ కళాశాలలోను, శ్రీ వెంకటేశ్వర ప్రాంతంలో కర్నూలులోని ప్రభుత్వ శిక్షణ కళాశాలలోను, ఆర్థిక స్థితిగతులను బట్టి ఉస్మానియా విశ్వవిద్యాలయ ప్రాంతంలో హైదరాబాదులోని ప్రభుత్వ ట్రైనింగ్ కళాశాలలోను నెలకొల్పుతారు.

వచ్చే విద్యా సంవత్సరం నుండి ఈ కోర్సును ఏప్రిల్‌నుంచి సెప్టెంబర్‌వరకు, అక్టోబరునుంచి మార్చివరకు సంవత్సరానికి రెండు సార్లు నిర్వహిస్తారు. ఇందులో చేర్చుకోబోయే అభ్యర్థులు పైన తెలిపిన మూడు కళాశాలలో ఏ కళాశాలలో చేరదలిచారో ఆ కళాశాల ప్రిన్సిపాలు వద్దనుంచి దరఖాస్తు పత్రాలను పొందవచ్చు. దరఖాస్తు పత్రాలను ఆయా పాఠశాలల అధిపతులద్వారాను, దరఖాస్తులో తెలిపే వివరాలను ధృవపరిచే ఆశాఖ పరిశీలనాధికారుల ద్వారాను పంపాలి.

అఖిలాంధ్ర వేదపరిషత్తు

నెల్లూరు, ఆగస్టు 27—అఖిలాంధ్ర వేదశాస్త్ర పరిషత్తు ప్రథమ సమావేశం రాజమండ్రిలో శ్రీ బులుసు పాపయ్యశాస్త్రి భవనంలో జరిగినది.

నెల్లూరు, కృష్ణా, గోదావరి, రాజమండ్రి తాపేశ్వరం వేదసభల కార్యదర్శులు శ్రీ బులుసు అప్పన్నశాస్త్రి, శ్రీ వారణాశి సుబ్రహ్మణ్యశాస్త్రి శ్రీ కల్లూరి వీరభద్రశాస్త్రి, మొదలగు పండితులు వచ్చారు.

వేద విద్యాప్రవర్ధక సభలు శాస్త్ర పరిషత్తులులేని మండలాలలో అనగా చిత్తూరు, కడప, కర్నూలు, అనంతపురం, తెలంగాణా మండలాలలో మండల విద్వత్సభలు స్థాపించాలని పత్తు నియమావళి తయారుచేయించి ఆశ్వయుజంలో విజయవాడలో సమావేశమేర్పాటు చేయాలని తీర్మానించారు. శ్రీ పంక లక్ష్మీనారాయణ, శ్రీ కల్లూరి వీరభద్రశాస్త్రి పర్యటన చేస్తారు.

దక్షిణ రైల్వే ఆంధ్ర కళామండలి

మద్రాసు, ఆగస్టు 27—దక్షిణ ప్రాంత రైల్వే ఆంధ్రకళామండలి శ్రీ పి. చెంచు రామయ్య అధ్యక్షతన సమావేశమై ఈ క్రింది కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు:— అధ్యక్షుడు పి. ఎస్. జాకియస్, ఉపాధ్యక్షుడు శ్రీ ఎం. సూర్యనారాయణమూర్తి, కార్యదర్శి శ్రీ ఎస్. ఎ. రషీద్, కోశాధికారి శ్రీ బి. బాలగురప్ప, లలితకళా కార్యదర్శి శ్రీ సి. వెంకటస్వామి, గ్రంథాలయ నిర్వాహకులు శ్రీ జి. వేణుగోపాల్, శ్రీ సి. సుబ్బారావు, సభ్యులు: శ్రీయుతులు ఆర్. జగన్నాథం వి. జెస్సీ, పి. వెంకటేశ్వర్లు, ఎమ్. ఎస్. ఎన్. రాజు, టి. వి. శేషగిరిరావు, ఎస్. అప్పారావు, యు. నాగభూషణం, పి. సుబ్రహ్మణ్యం, జి. సంజీవరాజు, కె. సుబ్రహ్మణ్యం.

హజరత్ షేక్ కలీముల్లా 241 వ ఉరుసు

ఢిల్లీ, ఆగస్టు 26—జుమ్మా మసీదు ఎదురుగా ఉన్న మైదానంలో ఔలియా ఫకీరు హజరత్‌షేక్ కలీముల్లా వారి సమాధివద్ద నిన్న కలీముల్లా 241 ఉరుసు ఉత్సవ సందర్భంలో ఢిల్లీలోని సర్వమతాల ప్రజలు వేలకొలదిగా సమావేశమయి, షేక్ కలీముల్లావారికి నివాళులర్పించారు.

ఉపరాష్ట్రపతి డా: జకీర్‌హుస్సేన్, కేంద్ర విద్యుచ్ఛక్తి మంత్రి హాఫీజ్ మహమ్మద్ ఇబ్రహీం; సమాచారశాఖ ఉపమంత్రి షానవాజ్ రైల్వే ఉపమంత్రి షానవాజ్‌ఖాన్ మొదలైన ప్రముఖులు సమాధిని దర్శించారు.

ఉత్సవ సందర్భంలో ముషాయిరా 'కవాలీ'లు కూడా ఏర్పాటు చేశారు.

నాలుగో ప్రణాళిక విద్యుత్ అవసరాలు

పార్లమెంటు సలహాసంఘంలో శ్రీ హఫీజ్ ఇబ్రహీం వివరణ

ఢిల్లీ, ఆగస్టు 25—నీటి పారుదల విద్యుచ్ఛక్తి శాఖమంత్రి శ్రీ హాఫీజ్ మహమ్మద్ ఇబ్రహీం నిన్న తనశాఖను సంబంధించిన పార్లమెంటు సభ్యుల యిష్టాగోష్ఠి సలహాసంఘంలో మాట్లాడుతూ నాలుగో ప్రణాళికలో విద్యుత్ యంత్రాగారాల వస్తు సామగ్రి అవసరాలను కొంతవరకు భోపాల్, హరిద్వార్, హైదరాబాద్ భారీ విద్యుత్ పరికరాల కర్మాగారాల ఉత్పత్తి నుండి భర్తీచేస్తారని చెప్పారు.

1964నుండి భోపాల్‌కర్మాగారంలో జల విద్యుత్ యంత్రాలు మామూలు విద్యుత్ ఉత్పత్తి యంత్రాల ఉత్పత్తి ప్రారంభం అవుతుందని భావిస్తున్నారు.

నిర్మాణంలో ఉన్న హరిద్వార్, హైదరాబాద్ కర్మాగారాలలో 1966—67నుండి ఉత్పత్తి ప్రారంభం అవుతుందని భావిస్తున్నారు.

1970—71 నాటికి ఈ మూడు కర్మాగారాలలో ఏడాదికి మొత్తం 11 లక్షల కిలోవాట్ల జలవిద్యుత్ యంత్రాలు దాదాపు 19 లక్షల కిలోవాట్ల మామూలు విద్యుత్‌ఉత్పత్తి యంత్రాలు ఉత్పత్తి చేసేందుకు వీలుగా నిర్మించారు.

నాలుగో ప్రణాళికలో విద్యుచ్ఛక్తి అభివృద్ధి కార్యక్రమం ఇంకా ఖరారు చేయడంపోవడం మూలాన దేశవాళీఉత్పత్తులు విద్యుత్‌ఉత్పత్తి వస్తుసామగ్రి అవసరాలను ఎంతవరకూ తీర్చేదీ చెప్పడం సాధ్యంకాదని డాక్టర్ కె. ఎల్.రావుకు చెప్పారు.

తాత్కాలిక ఆలోచనల ప్రకారం నాలుగో ప్రణాళిక విద్యుచ్ఛక్తి అవసరాలు 114 లక్షల కిలోవాట్లుగా అంచనా వేసిపట్టు ఇందుకు రూ. 2230 కోట్లు ఖర్చు అవుతుందని భావిస్తున్నట్లు మంత్రి పేర్కొన్నారు.

విద్యుత్ యంత్రాగారాలకు విదేశీసలహా ఇంజనీర్లపై ఆధారపడుతున్న ప్రశ్ననుగూర్చి కూడా డాక్టర్ రావు ప్రస్తావించినట్లు తెలుస్తున్నది. విదేశీయుల సలహాకోసం ప్రభుత్వం అతిగా ఖర్చు చేస్తున్నదని డాక్టర్ రావు ఇతర సభ్యులనేకులు ఫిర్యాదుచేస్తూ, విదేశీనిపుణుల సలహాకు రుసుం చెల్లించే బదులు వారిని ప్రభుత్వం క్రింద ఉద్యోగులుగా నియమించవచునని సూచించారు.

మంత్రి శ్రీ హాఫీజ్‌మహమ్మద్ ఇబ్రహీం సమాధానమిస్తూ విద్యుత్‌కేంద్రాలు యంత్రాగారాలకోసం సలహా ఇంజనీర్లపై మూడో ప్రణాళికలో రూ. 650 లక్షలు విదేశీమారక ద్రవ్యం ఖర్చుపెట్టవచ్చునని అన్నారు. భారతీయ సంస్థలనుండి ఇంజనీర్ల సలహా విషయంలో అవని చూచేందుకు కేంద్రజలవిద్యుత్ మండలిలో ఒక ప్రత్యేక సంస్థ నెలకొల్పుతున్నట్లు వివరించారు.

రాష్ట్ర ఉర్దూ రచయితల సహకార సంఘం

హైదరాబాదు, ఆగస్టు 26—ఆంధ్రప్రదేశ్ లోని ఉర్దూ రచయితల తమ రచనలను ప్రచురణకర్తల ద్వారా ప్రచురించుకోకుండా హిమాయత్ నగర్‌లో ఒక సహకార ముద్రణ సంఘాన్ని ఏర్పాటు చేసుకున్నారు. ఇటువంటి సహకార సంఘం ప్రథమంగా కేరళలో ఏర్పాటైంది.

ఉర్దూ భాషకు సంబంధించిన రచయితలు, కవులు, పత్రికా రచయితలకు ధన సహాయం చేసి, వారి రచనలు యథావిధిగా ప్రచురణ అయ్యేలాగు చూడటమే ఈ సంఘ ప్రథమ ఆశయం. ఈ సంఘం పై విధంగా ప్రచురించిన గ్రంథాలను అమ్మటానికి కూడా కొన్ని విక్రయశాలలను ఏర్పాటు చేసుకోనున్నది. ఇతర భాషలలోని ఉన్నతమైన గ్రంథాలను కూడా ఉర్దూ భాషలో ప్రచురించటానికి ఈ సంఘం సహకరిస్తుంది. ఒక సంచికను కూడా ప్రచురించాలని సంకల్పించారు.

ఈ సంఘ కార్యక్రమాలకు రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు కూడా ధన సహాయం చేస్తారని ఆశించటం జరుగుతున్నది. ఈ సంఘంలో ఇదివరకే 50 మంది రచయితలు సభ్యులుగా చేరారు. ఈ సంఘం అధ్యక్షుడుగా శ్రీ మాధవరావు అన్సారీ ఎన్నికైనారు. ఉపాధ్యక్షుడుగా శ్రీ హబీబ్—ఉర్—రహమాన్, కార్యదర్శిగా మొత్తంకాసుం 11 మందిగల కార్యవర్గం ఏర్పాటు చేసుకోవటం జరిగింది. ఈ సంఘంలో ఉర్దూ రచయిత లందరూ చేరాలని ఒక విజ్ఞప్తి కూడా చేయటం జరిగింది.

ఇంగ్లీషుకొనసాగింపు ప్రచారానికి సంఘం

అలహాబాద్, ఆగస్టు 27—ఇంగ్లీషు వినియోగాన్ని కొనసాగించాలని ప్రచారం చేసేందుకై ఒక కొత్త సంఘం ఇక్కడ రూపొందింది. నిన్న ఇక్కడ జరిగిన విలేఖరులు, న్యాయవాదులు, రచయితల సమావేశంలో ఈ సంఘం రూపొందింది. ఈ సంఘానికి అధ్యక్షుడుగా శ్రీ ఇందుదేవ్ నియామకమైనారు. ఇంగ్లీషును కొనసాగించాలన్న విషయమై సెప్టెంబరు 2 వ నడుస్తు నిర్వహించాలని నిర్ణయించారు.

విజయవాడ ఎన్నికల్లో ప్రశాంత వాతావరణం

విజయవాడ, ఆగస్టు 28— 36 మంది సభ్యులు గల విజయవాడ పురపాలక సంఘానికి నిన్న ఎన్నికలు చాలా ప్రశాంతంగా జరిగినవి. ఈ పట్టణంలోని 180000 మంది ఓటర్లపైకి 60 శాతం మంది ఓటర్లు ఓటింగులో పాల్గొన్నారు. ఈ ఎన్నికలలో కాంగ్రెసు, పట్టణ అభివృద్ధి సమితి, స్వతంత్ర అభ్యర్థులు 78 మంది వరకూ పోటీ చేశారు. ఉదయం కొంత పొడిగా వర్షం పడినందువ ఓటింగు కొంత మందకొడిగా వున్నా సాయంత్రానికల్లా చాల లక్షీనా ఓటర్లు పోలింగు కేంద్రాలకు వచ్చారు. బుధవారం ఓట్ల లెక్కింపు జరుగుతుంది.

భారత ప్రాంతీయ భాషల మహాసభ

ఆంధ్రప్రదేశ్ విభాగం ఏర్పాటు

హైదరాబాదు, ఆగస్టు 27—భారత ప్రాంతీయ మహాసభలకు సంబంధించిన ఆంధ్రప్రదేశ్ విభాగాన్ని నిన్న ఏర్పాటు చేసుకోవడం జరిగింది. ఈ సమావేశంలో హైదరాబాద్ లోని వివిధ సాహిత్య సంఘాలవారు పాల్గొన్నారు. ఉస్మానియా విశ్వవిద్యాలయ తెలుగుశాఖ ప్రధాన అధ్యాపకుడు శ్రీ కె. లక్ష్మీరంజనం అధ్యక్షత వహించారు.

నవ్యసాహిత్య సమితి అధ్యక్షుడు శ్రీ సాంబశివరావు సమావేశ కర్తగా ఒక కార్యవర్గ సంఘాన్ని కూడా ఏర్పాటు చేసుకొన్నారు. 1965 తరువాత కూడా భారతదేశంలో ఆంగ్లభాషను సహాయభాషగా ఉంచాలని కేంద్రం తీసుకొంటున్న చర్యలకు విరుద్ధంగా ప్రజాభిప్రాయాన్ని రేకెత్తించాలని ఈ సంఘంవారు తీవ్రంగా కృషి చేయుచున్నారు.

దేశం మొత్తంపైన ఆంగ్లభాష స్థానే ప్రాంతీయ భాష లన్నింటినీ అభివృద్ధి చేయాలనీ, ప్రభుత్వవ్యవహారాలన్నింటిలోనూ ప్రాంతీయ భాషలను ప్రవేశపెట్టాలనీ, ఈ ఉద్యమం విజయవంతం కావడానికి ఉపాధ్యాయులు విద్యార్థులు హెచ్చుగా కృషిచేయాలని భారత ప్రాంతీయ భాషల మహాసభ సమావేశకర్త డాక్టర్ రఘువీర్ అన్నారు. భారతీయ భాషల అభివృద్ధిని కాంక్షిస్తూ అధికార వ్యవహారాలలో ఆంగ్లభాషా ప్రాధాన్యం తగ్గించి, ప్రాంతీయ భాష ప్రాధాన్యం పెరిగేలాగు చూడాలని వీరన్నారు.

విద్యార్థి హత్యకేసులో ముద్దాయికి జీవిత ఖైదు

బోర్‌స్టల్ స్కూలుకుపంపమని సెషన్సుజడ్జి సిఫారసు

(మన విలేఖరి)

రాజమండ్రి, ఆగస్టు 27—తూర్పు గోదావరిజిల్లా సెషన్సుజడ్జి శ్రీ బి. ఎస్. రామమోహనరావు 21 వ తేదీన కాకినాడ విద్యార్థి హత్యకేసులో తీర్పుచెప్పారు. తొండెపూడి రామారావు తన సహాధ్యాయి అనుపోజు నరసింహాచారిని హత్య చేశాడనేది నేరారోపణ. ఇండియన్ పీనల్‌కోడ్ 302 సెక్షను క్రింద ముద్దాయికి యావజ్జీవ ఖైదు విధిస్తూ అతని వయస్సు 15 ఏండ్లు అయినందున అతనిని బోర్‌స్టల్ స్కూలుకు పంపవలసిందిగా ప్రభుత్వానికి సిఫారసు చేశారు.

ప్రాసిక్యూషన్ కథనం:

హతుడైన నరసింహాచారి ముద్దాయి ముద్దరూ కాకినాడలోని ఎం. ఎస్. చారిటీస్ పబ్లిక్ సర్వీస్ స్కూలులో 11 వ తరగతి చదువు[illegible] స్కూలులోని రెడ్ క్రాస్ సంఘానికి కార్యదర్శి కూడా. హత్య జరిగిన ఏప్రిల్ 12 వ తేదీని నరసింహాచారివద్ద ఆ రెడ్ క్రాస్ సంఘం ఫోటో వుంది. స్కూలులో ఉదయం తరగతులు నడుస్తూ ఉన్నాయి. నరసింహాచారి, యీ ముద్దాయీ కూడా మొదటి పీరియడ్‌లో తమ తరగతికి హాజరయారు. మొదటి, రెండవ పీరియడ్లమధ్య క్లాసును కంట్రోలు చేయుటకై నరసింహాచారి ఉపాధ్యాయ వేదికవద్దకు వెళ్ళాడు. అతని వెనుక కూర్చున్న ముద్దాయి స్కూలు రెడ్‌క్రాస్ సంఘం ఫోటో తీసుకుని అందులోని ఆడపిల్లల మొఖాలపై సిరా మరకలు (మీసములు) పెట్టి ప్రధానోపాధ్యాయుని ముఖానికి సంగినామం దిద్దాడు. నరసింహాచారి అది చూశాడు. నరసింహాచారి ముద్దాయిల మధ్య తీవ్ర వివాదం చెలరేగిన ఆవేశకావేషాలు పెరిగాయి. ముద్దాయి మూడవ పీరియడ్ ఎగనాట్టి ఇంటికివెళ్ళి కత్తి తెచ్చాడు.

తరగతి ముఖద్వారం ప్రక్కనున్న కిటికీలో నాలుగవ పీరియడ్ ఆరంభం కాకముందు కూర్చున్నాడు. ఆ పీరియడ్ ఉపాధ్యాయుడు తరగతిలో ప్రవేశించగానే, నరసింహాచారి మరొక బాలుడు చెయ్యీ చెయ్యీ కలుపుకొని తరగతి గదిలో ప్రవేశింపబోయేముందు నరసింహాచారి వెనుకనైపే వచ్చి అతనిని వీపుమీద పొడిచి ముద్దాయి పారిపోయాడు. తరగతి గదిలో తన బెంచిముందు డెస్క్‌మీద నరసింహాచారి వాలిపడిపోయాడు. బాలురు అతని వీపుపై రక్తాన్ని చూచి హెడ్‌మాస్టరుకి నివేదించగా హెడ్‌మాస్టర్ పోలీసుకు ఈ ఉదంతాన్ని నివేదించారు. నరసింహాచారిని వెంటనే గవర్నమెంటు ఆసుపత్రికి చేర్చారు. గాని వెంటనే చనిపోయాడు.

పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీ కల్వారి ఎల్లారెడ్డి ప్రాసిక్యూషన్ తరపున, శ్రీ వి. యస్. శర్మ ముద్దాయి తరపున వాదించారు.

గుండ్రాజుకుప్పంలో ప్రాథమిక పాఠశాల

నగరి, ఆగస్టు 28—గుండ్రాజుకుప్పం గ్రామంలో ప్రాథమిక పాఠశాల భవనానికి ప్రారంభోత్సవం జరిగింది. పంచాయితీ అభివృద్ధి ఉద్యోగి శ్రీ కె. వేణుగోపాలు, డాక్టర్ సుబ్బరంగయ్యశెట్టి, పంచాయితీ విస్తరణ ఉద్యోగి శ్రీ రామచంద్రరాజు, పాఠశాలల విస్తరణ ఉద్యోగి శ్రీ బి. గబ్రియేల్ ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు.

పంచాయితీ అధ్యక్షుడు శ్రీ వెంకటసుబ్బారెడ్డి స్వాగతం చెప్పారు. (మ. వి)

లారీ ప్రమాదంలో ఒకని మృతి

కోయంబత్తూరు, ఆగస్టు 25— 15 మంది కూలి వాళ్ళను తీసుకొని వెళ్తున్న ఒక లారీ నిన్న మధ్యాహ్నం పడుక్కొనైబై వచ్చి రోడ్డు మలుపు తిరుగుతూ ఉల్టాసిదగా బోల్తాకొట్టింది. ఒక కార్మికుడు చనిపోయాడు. ఫైర్‌సర్వీస్ వారువీరిని వెంటనే కోయంబత్తూరు చేర్చారు. పదమండుగురిని కోయంబత్తూరు ఆస్పత్రిలో చేర్చి చికిత్స చేస్తున్నారు. మిగిలిన వారికి కొద్దిగా గాయాలకు మందువేసి పంపించారు. డ్రైవరుకు గాయాలు తగలలేదు.

సంస్కృత నాటక ప్రదర్శనలో ఆంధ్రులదే పైచేయి

శ్రీ పింగళి లక్ష్మీకాంతం నిరూపణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

తిరుపతి, ఆగస్టు 26— తిరుపతి శ్రీ వేంకటేశ్వర యూనివర్సిటీ కళాశాల నాటక సంఘానికి ప్రారంభోత్సవం చేస్తూ నిన్న శ్రీ పింగళి లక్ష్మీకాంతం సంస్కృత భాషలో నాటకాలను ప్రదర్శించడంలో ఆంధ్రులదే పైచేయి అని తెలియ చేశారు.

పథకు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టి. ఏ. పురుషోత్తం అధ్యక్షత వహించారు.

సంఘ విద్యార్థి అధ్యక్షుడు శ్రీ వి. ఎల్. శ్రీనివాసమూర్తి స్వాగత వచనాలు పలికారు.

శ్రీ లక్ష్మీకాంతం తమ ప్రసంగంలో ఇలా వివరించారు:

"కవిత్వం నాటకం రెండిటిలో అద్భుత సంపాదించుకొన్నవాడే సరస్వతీదేవి అనుగ్రహం పొందినవాడనిపించు కొంటాడు. పూర్వంలో గురువులు తమ వద్ద వేదాభ్యాసం అభ్యసించిన వానికి అన్నివిధాల సహాయపడేవారు. అట్టివారే గురువులు. మూగాడయిని రత్నంగా మార్చకలిగేవే గురువవుతాడు. అందువల్లనే తెలివిలేని శిష్యునిపై అధికమైన శ్రద్ధ వహించేవారు ఆనాటి గురువులు. అట్టి తెలివితేటలు లేని శిష్యులను పరిదిద్ది పైకి తీసుకొని వచ్చేవారే గురువులు. 'ప్రబోధచంద్రోదయం' అనే నాటకాన్ని వేదాంతం సరిగ్గా అబ్బని శిష్యుని కోసం నాటకంగా వ్రాశారు. నాటకరూపంగా చెప్పడంతో ఆ శిష్యునికి వేదాంతం సరిగా అర్థమైనది. వేదాంతం తర్కరహస్యాన్ని కళ రూపంలో చెప్పడంవల్ల సులభంగా అందరికి అర్థమైయేది. ఒక్కొక్కరికి ఒక్కొక్కకళయందు పట్టు వుంటుంది.

కూచిపూడి నాటకం అచ్చు బంగారం

ఆకాలంలో కూచిపూడి భాగవతులు నాటకం వేస్తే విద్యావంతులు చూడడం అంతగా లేదు. ఇప్పుడిప్పుడే ఆ కళపై అభిరుచి అధికమగుచున్నది. ఢిల్లీకి వెళ్ళి 'కూచిపూడి'నాట్యం ప్రదర్శిస్తే అచ్చటి విమర్శకులు "మీకు కూచిపూడి నాట్యం అచ్చు బంగారం. దాని నుండి మంచి విలువ చేయించుకోవడం మీచేతకాదే అన్నారు. ఇతరులది పట్టి ఇత్తడి వగా పైతళుకులతో బంగారు విలువగా పలావుతే అవుతున్నవి" అని మన కూచిపూడి నాట్యాన్ని కొనియాడారు. వెల్లపల్లి వెంకటశాస్త్రి గారు నాటకాలు వ్రాశారు. వాటిని ప్రదర్శిస్తేనే సాధకమవుతుంది. అందువల్ల వారి శిష్యులైన మేము వేషం వేశాము.

నాటకాలంటేనే అపోహలు

ఆంధ్ర విద్యార్థులు ప్రదర్శించేందుకు నాటక సంఘం ఒక దాన్ని ఏర్పాటు చేసుకొన్నాం. మొట్టమొదలు ఆ కాలంలో వేషాలు వేయడానికి భయపడేవాళ్ళం. ఎందుకంటే నాటకాలలో వేషాలు వేసేవారు పెద్ద మనుష్యులు కారని ఆకాలంలో అపోహ వుండేది. కాని శ్రీ వెంకట శాస్త్రి గారివంటి గురువులు ప్రోత్సహిస్తుంటే, వారి శిష్యులు వేషం వేస్తే, అపోహలుంటాయా కాని నాటకాలలో వేషం వేసేవారికి ఒక ఉత్తమ వేదాంత రహస్యం అవగాహనమైంది. 'జగత్' అంతానాటకమే. ఒక్కడే మనిషి రాజు వేషం వేయవచ్చు, బంట్రోతు వేషం వేయవచ్చు. కాని రెండు వేషాలు వేసేవాడు ఒక్కడే.

నాయకులంతా వేషాలు వేసినవారే

ఈ దృష్టితో ఆనాడు మన నాయకులు అనేకులు వేషాలు వేసేవారు. అట్లు వేసినవారిలో శ్రీ టంగుటూరి ప్రకాశం, శ్రీ కాశీనాథుని నాగేశ్వరరావు, శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావుగార్లున్నారు. ఆ రోజులలో వారు చాలా శ్రద్ధ చూపించేవారు. పద్యాలు చాలా శ్రద్ధగా నేర్చుకునేవాళ్ళం.

రేడియో సంస్కృత నాటకాల ప్రఖ్యాతి

విజయవాడ రేడియోలో 30, 40 సంస్కృత నాటకాలు వేయించాం. ఈ నాటకాలవల్ల, విజయవాడ రేడియోకి గొప్పపేరు వచ్చింది. ఢిల్లీలో మీరు యెట్లా ఇన్ని చక్కని సంస్కృత నాటకాలు వేయకల్గిరని నన్ను అడిగారు. అదే ఆంధ్రుల ప్రత్యేకత అన్నాను. సంస్కృత భాష ఉచ్చారణ, పద్యాలు చదవడం వీటిలో ఆంధ్రులదే పైచెయ్యి అన్నాను. సంస్కృత నాటకాలను చక్కగా ప్రదర్శించడం ఆంధ్రుల ఒక్కరికే సాధ్యమవ్వాలు. సిస్మట వెట మంత్రాలను ఆంధ్రుల ఎల్లనే చెప్పించి రికార్డు చేశారు.

నాటకాలు వేయదలిచేవారు మొట్ట మొదట 'వేణీ సంహారం' 'చిత్ర నళీయం' నాటకాలు ప్రదర్శిస్తే మిగత నాటకాలు సులభంగా ప్రదర్శించవచ్చు. ఈ రెండు నాటకాలలో శిక్షణ అంత వున్నది. శాకుంతల నాటకం ఆ కాలంలో సాంఘిక నాటకమే, పాత నాటకమైనా, పురాణ నాటకంగా మారింది. పురాణ నాటకాలు పనికి రావని చెప్పడం తప్పు. 'చిత్రనళీయం' లో శ్రీ ధర్మవరం కృష్ణమాచార్యుల వారు 27 పద్యాలు వ్రాసి ఉన్నారు. ఆ పద్యాలు సాధన చేస్తే ఎటువంటి పద్యాలనైనా సులభంగా పలుకవచ్చు. నాటకంలో సంగీతం సహకారిభావే వారు. ఎందుకంటే నాటకాన్ని సంగీత కచేరిగా మార్చకూడదనే భావంతోనే. పద్యాలు పాడడం కష్టం. నిజంగా నటుడని అనిపించాలంటే ప్రాచీన నాటకాలు వేయవలసింది. పద్యాలు చదవడం నేర్చుకోవాలి. సాహిత్యాన్ని అలవరచుకోవాలి. సాంఘిక నాటకాలు వేయవచ్చును. కాని రచన బాగుండేటట్టు చూడాలి. నాటకాలు నాటకాలుగా వ్రాసినంతే బాగుండును. కథనా ఉండినవాటిని నాటకంగా వేసి అంత రుచించదు. నాటకాలంటే యెప్పుడు వర్తమానాన్ని తెలిపేవిగానే ఉండాలి. పూర్వచరిత్ర మనముందు సజీవంగా నిలవాలి.

నాటకాలలో స్వాభావికం

స్వాభావికం, యథార్థం అని నాటకాలు భంగం కలిగించ కూడదు. సాంఘిక నాటకంలో కాఫీ త్రాగడం అంటే వాస్తవమైన కాఫీని త్రాగడం చూపిన 'నాటకం' కాదు. త్రాగినట్లు చూపడమే నటన. నటన అంటేనే స్వాభావికం కాదు. అంగుళవల్ల స్వాభావికంగా ప్రదర్శించడం అంత విశేషం కాదు. శాకుంతల నాటకంలో శకుంతల ప్రేమలేఖ వ్రాసినట్లు నటించినది అన్నాడు కాళిదాసు. నిజంగా పేనా రాయితంపై కాదు. నాటకాలంతా నటనగానే ప్రదర్శించాలి. స్వాభావికం కాదు." అనిరి.

డాక్టర్ పురుషోత్తం మాట్లాడుతూ "ఈ కళాశాల నాటక సంఘం గత సంవత్సరం హైదరాబాదులో నాటకాలు వేసి బహుమతి పొందియున్నది. మనకు సంతోషం కలిగించియున్నది. నాటకములు వేయుటానికి పరికరాలు కొనుటకు తగిన ఏర్పాట్లు చేస్తాం. కాని విద్యార్థులందరు సంఘ సభ్యులుగా చేరవలసినది. మరియు ప్రతినాటకం ప్రదర్శించినప్పుడు విద్యార్థులు కొంత ధన సహాయం చేయవలసినది" అనిరి.

కార్యదర్శి శ్రీ పి. బాలసుబ్రహ్మణ్యం వందనసమర్పించారు.

నిజాం నవాబుపై హత్యాప్రయత్నం

హైదరాబాదు, ఆగస్టు 28—నిజాంనవాబును హత్య చేయటానికి ప్రయత్నించారన్న అనుమానంపై నరసింహులు, సలాం అనే ఇద్దరు వ్యక్తులను నిన్న రాత్రి 2—30 గంటలకు నిజాం అంతరంగిక రక్షకులు అరెస్టు చేసి పోలీసులకు అప్పజెప్పారు. నరసింహులు, నిజాం నగరులో పాకీపని చేస్తున్నారు. సలాం అరబ్బు వాస్తవ్యుడు. నిజాం సంస్థానంలో గోల్కొండ సైనిక దళంలో సైనికుడుగా పనిచేస్తూవుండి పదునుంచి బర్తరఫ్ చేయబడ్డాడు. వీ రిరువురూ రాజనగరుకు అంచునా వున్న కొంత స్థలాన్ని అక్రమంగా స్వాధీన పెట్టుకొని వున్నారనీ, వారిని వెళ్లగొట్టడానికి చట్ట సంబంధమైన చర్యలు తీసుకోవటం జరిగిందనీ రాజనగరులోని ఉద్యోగులు తెలియజేశారు.

వారిరువురు నిజాం నవాబు పడకగదికి ప్రక్కన పొంచి ఉండడం చూచి అంతరంగిక రక్షకులు అరెస్టుచేసి పోలీసులకు అప్పజెప్పారు. నిన్న రాత్రి వారిరువురు ఏదోవిధంగా కాపలా వారిని ఏమార్చి రాజనగరు ప్రసాదంలోనికి ప్రవేశించారు. నరసింహులు ఆ రాత్రి రాజ వీధిలో ఏమార్చు చేస్తుండగా ఒక సైనికుడు కనుక్కొన్నాడు. మరికొంత దూరంలో సలాం వున్నాడట. వారిరువురి కుట్రలను గురించి పోలీసులు పరిశోధిస్తున్నారు.

మధురమీనాక్షి దేవాలయోద్ధరణ

తంజావూరు ధర్మపురం మఠస్వామి విరాళం

మధుర, ఆగస్టు 26—మధుర మీనాక్షి సుందరేశ్వర దేవాలయంలో తూర్పుదిశ తొమ్మిది అంతస్తుల గాలి గోపురాన్ని తాము బాగు చేయిస్తామని, తంజావూరులోని ధర్మపురం మఠ జగద్గురు ఆదీనకర్తాస్వామివారు మాట ఇచ్చినట్లు దేవాలయ నిర్వాహకోద్యోగు లొకరు తెలిపారు.

కర్నూలు ప్రజలకు కలరా టీకాలు

వేసుకోవాలని కలెక్టరు ఉత్తరువు

కర్నూలు, ఆగస్టు 27—కర్నూలు పట్టణంలోని ప్రజలంతా కలరాటీకాలు వేయించుకోవాలని కర్నూలు కలెక్టరు ఉత్తర్వుచేశారు. సరిపోయినంత టీకామందు పురపాలక, ఆరోగ్య అధికారుల వద్ద ఉన్నదని మ్యునిసిపల్ కమిషనర్ శ్రీ రామచంద్రారెడ్డి చెప్పారు. పట్టణంలో దాదాపు 30 వేలమంది ఇప్పటికి టీకాలు వేయించుకున్నారు.

లమ్మస్ కంపెనీ కార్మికుల సమ్మె విరమణ

బారిల్లి, ఆగస్టు 27—ఇచటి లమ్మస్ కంపెనీ కర్మాగార కార్మికులు శ్రీ బ్రజమోహన్‌లాల్‌శాస్త్రి, శ్రీ ఎస్. సి. త్రివేదీల (రబ్బరు ఫ్యాక్టరీ జనరల్ మేనేజరు) మధ్యవర్తిత్వ ఫలితంగా నిన్న మధ్యాహ్నం సమ్మె విరమించుకోవడానికి నిశ్చయించారు. నేటినుండి పనిలోకి వస్తున్నారు.

లమ్మస్ కంపెనీ నిర్వాహకులు ఇక కార్మికుల ప్రతినిధులతో వారి కోర్కెల విషయమై చర్చలు జరిపి, అంగీకారం కుదరని విషయాలను మధ్యవర్తుల తీర్పుకు విడిచిపెట్టడానికి ఒప్పుకున్నారు. మధ్యవర్తిసంఘం పది హేను రోజులలోగా తీర్పు చెప్పుతుంది.

కార్మికులెవరిపైనా పనుమానేది లేదనీ అరెస్టయిన కార్మికులను విడిపించేందుకు ప్రయత్నిస్తామనీ కంపెనీ నిర్వాహకులు హామీ యిచ్చారు.

కాంగ్రెస్ మహిళా కార్యకర్తల సమావేశం

ఢిల్లీ, ఆగస్టు 28 - జిల్లా కాంగ్రెసు సంఘాలకు సంబంధించిన మహిళా సమావేశకర్తలు సెప్టెంబరు 3, 4 తేదిలలో యిక్కడ సమావేశమై కాంగ్రెసులోని మహిళల శాఖను దృఢతరం చేసే విషయం చర్చిస్తారు.

దాదాపు 200 మంది ప్రతినిధులు హాజరయ్యే ఈ సమావేశానికి శ్రీమతి ఇందిరాగాంధి అధ్యక్షత వహిస్తారు.

వాకాడులో బేసిక్ ఉపాధ్యాయ శిక్షణ

మంత్రిచే ప్రారంభోత్సవం

గూడూరు, ఆగస్టు 26—వాకాడులో, హరిజన విద్యార్థి ఉద్ధారక సంఘం స్థాపించిన "నేదురుమల్లి వెంకటరెడ్డి స్మారక బేసిక్ ఉపాధ్యాయ శిక్షణాలయం"కు రాష్ట్ర ప్రణాళిక శాఖామంత్రి డాక్టరు మర్రిచెన్నారెడ్డి ప్రారంభోత్సవంచేశారు. 50 మంది ఉపాధ్యాయులకు శిక్షణపొందే అవకాశమేర్పడింది.

హరిజన విద్యార్థి ఉద్ధారక సంఘ బాలుర వసతిగృహాలప్రక్కనే, కోట పంచాయితీ సమితి నూతనంగా నిర్మించిన "పిల్లల పార్కు"కు శ్రీ చెన్నారెడ్డి ప్రారంభోత్సవం చేశారు.

డాక్టర్ చెన్నారెడ్డి ఇట్లా ప్రసంగించారు: 1750 మంది విద్యార్థినీ, విద్యార్థులకు క్రమశిక్షణతో చక్కని సౌకర్యాలతో ఉన్న ఇంత పెద్ద వసతిగృహాన్ని నేను ఎక్కడా చూడలేదు. ఉదారవంతులైన దాతలు సహాయంచేయాలి. వ్యవస్థాపకుడు శ్రీ నేదురుమల్లి బాలకృష్ణారెడ్డి ఎన్నో ఇబ్బందులకు గురిఅయి ఈ సంస్థను ఇంత ఉన్నత స్థాయికి తెచ్చారు. వారికి అండగా నిలబడి ప్రోత్సాహమిస్తున్నవారినందరినీ అభినందిస్తున్నాను."

శ్రీ బాలకృష్ణారెడ్డి హరిజన విద్యార్థి ఉద్ధారక సంఘ 25 సంవత్సరాల చరిత్రను సంక్షిప్తంగా వివరిస్తూ, 15 మంది విద్యార్థులతో ప్రారంభమైన ఈ సంస్థ యీనాడు 1350 మంది బాలురు, 300 మంది బాలికలు, 100 మంది అనాథ విద్యార్థులు మొత్తం 1750 మందికి నిలయమై ఉంటున్నదన్నారు.

అంతకుపూర్వం, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీ జి. జాన్ వివేకం, వాకాడు పంచాయితీ తరపున శ్రీ ఎస్. జనార్దనరెడ్డి మంత్రికి స్వాగతపత్రాలు సమర్పించారు.

శ్రీయుతులు నల్లపరెడ్డి చంద్రశేఖరరెడ్డి (జిల్లా పరిషత్తు అధ్యక్షుడు) శాసన సభ్యులు శ్రీయుతులు పసుపులేటి సిద్దయ్యనాయుడు, ఎం. మునుస్వామి, శ్రీ టి. అంజన్ మాట్లాడుతూ, ఏటేటా క్రొత్తక్రొత్త భవనాలతో ఈ సంస్థలు సర్వాంగ సుందరంగా అభివృద్ధికి రావడానికి శ్రీ బాలకృష్ణారెడ్డి చేస్తున్నకృషి ప్రశంసనీయమన్నారు.

అంతకుపూర్వం మంత్రి స్కౌటు, విద్యార్థి సైనికదళం యిచ్చిన విన్యాసాలు చూశారు.

హరిజన విద్యార్థి ఉద్ధారక సంఘ బాలుర మాతృ వసతి గృహానికి ఆర్థికశాఖామంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ప్రారంభోత్సవం చేశారు. ఈ వసతి గృహ అభివృద్ధికై నిధి (1 రూ. తక్కువ గాకుండా) మొత్తం రూ. 1054ను మంత్రికి శ్రీ బాలకృష్ణారెడ్డి ఇవ్వగా, మంత్రి ఆ నిధి సేకరణ విజయవంతం కావాలని ఆశిస్తూ దానిని ప్రత్యేక ఖాతాలో జమకట్టేందుకై గూడూరు స్టేట్ బ్యాంకు అధికారికి, అందజేశారు.

మంత్రి మాట్లాడుతూ, ఈ సంస్థల దినదినాభివృద్ధికి మహాపాలకుడైన శ్రీ బాలకృష్ణారెడ్డి నిష్కళంకసేవను ప్రశంసించారు.

శ్రీయుతులు నల్లపరెడ్డి చంద్రశేఖరరెడ్డి, పాదులేటి వెంకటస్వామిరెడ్డి కూడా మాట్లాడారు. విద్యార్థినీ, విద్యార్థులు వివిధ సంగీత, నృత్య, నాట్య, వ్యాయామ ప్రదర్శనాలు ప్రదర్శించారు.

సైనిక విద్యార్థిదళ విన్యాసాల అనంతరం పెరేడలో మంత్రి మాట్లాడుతూ, "క్రమశిక్షణ" వుంటేనే, వ్యక్తిగాని, దేశంగాని, ఎంతో అభివృద్ధికి రాగలరనీ, వివరికక్తి పైవారు ఆధారపడాలని హితవు చెప్పారు. (మ. వి.)

మురుగు కాలువలు పూడ్చిన గ్రామం

ఉత్తమ పంచాయతీ

నగరి, ఆగస్టు 28—పరమేశ్వర మంగలం గ్రామంలోని మురికినీటి కాలువలను ఇసుక పోసి పూర్తిగా పూడ్చివేసినారు.

కేంద్ర ప్రణాళికలశాఖామంత్రి శ్రీ ఎస్. కె. డే ఈ మురికినీటి కాలువలకు ప్రారంభోత్సవం జరిపారు. ఈ కాలువలకు మొత్తం రూపాయలు రెండు వేలు ఖర్చుపెట్టారు.

ఈ గ్రామాన్ని తర్వాతి ఉత్తమ పంచాయతీగా ఎన్నుకొని వెయ్యి రూపాయలు బహుమతి కూడా ఇచ్చారు.

నగరి పంచాయితీ సమితిలోని గ్రామ సేవకుల వసతి గృహాలకు కొన్నిటిపై పెంకులు లేవు. కొన్నికూలిపోయే స్థితిలో ఉన్నవి. (మ. వి.)

న్యూజెర్సీ సమీపంలో హెలికాప్టర్ ప్రమాదం

ప్రయాణీకులు సురక్షితంగానే ఉన్నారట

న్యూయార్కు, ఆగస్టు 27—ఒక పెద్ద వాణిజ్య హెలికాప్టర్ నిన్న న్యూజెర్సీ విమానాశ్రయంనుంచి బయలుదేరిన కొద్ది క్షణాలకు 'పసెక్ రివర్'లో కూలింది. హెలికాప్టర్‌లో ఒక ఇంజను పాడవడంవల్ల మెల్లిగా నదిలో పడింది. అందువల్ల 25 మంది ప్రయాణీకులు, సిబ్బందికి ఎటువంటి అపాయం సంభవించలేదు.

తీర రక్షక ఉద్యోగి ఒక రక్షణ నావ సహాయంతో హెలికాప్టర్‌ను తీరానికి తీసుకువచ్చారు. ప్రయాణీకులు సురక్షితంగా ఒడ్డుకు దిగారు.

ఇండియాకు ఆర్చిబిషప్ మకారియోస్ రాక

బేరూత్, ఆగస్టు 28—సైప్రెస్ అధ్యక్షుడు ఆర్చిబిషప్ మకారియోస్ అక్టోబరు నెలలో భారతదేశం సందర్శిస్తారు. బేరూత్‌లోని భారత రాయబారి సైప్రెస్‌కు కూడా రాయబారిగా వ్యవహరిస్తూ, సిరివారం అక్కడికి వెళ్లినప్పుడు అధ్యక్షుని పర్యటన కార్యక్రమం నిర్ణయించుకొని వచ్చారు.

ఉపాధ్యక్షుడు డా: ఫజిల్ కచ్చక్ ఫిబ్రవరి మాసంలో భారతదేశాన్ని విడిగా సందర్శిస్తారు. ఈయన సైప్రెస్‌లో టర్కీ వారికి నాయకుడు.

నెల్లూరు థర్మల్ కేంద్ర యంత్రాల మార్పు

మంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి వివరణ

నెల్లూరు, ఆగస్టు 27—నెల్లూరు థర్మల్ విద్యుత్ కేంద్రంలోని 2.5 మెగావాట్ల విద్యుత్ ఉత్పాదక యంత్రాన్ని ఇతరప్రాంతానికి మళ్లించనున్నారని ఇటీవల కొన్ని పత్రికలలో ప్రచురించిన వార్తలపై వ్యాఖ్యానిస్తూ రాష్ట్ర విద్యుచ్ఛక్తి మంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి ఈ క్రింది విధంగా ఒక ప్రకటన చేశారు:—నెల్లూరు థర్మల్ కేంద్రంలో ప్రస్తుతం 30 మెగావాట్ల విద్యుత్ ఉత్పాదక కేంద్రాన్ని ఒకదానిని స్థాపించడం జరుగుతూ ఉంది. ఈ కార్యక్రమం ఇప్పుడిప్పుడే ప్రారంభమైనది. 1963 అంత్యానికల్లా పూర్తికావచ్చునని భావిస్తున్నాను. ఈ 30 మెగావాట్ల యంత్రం స్థాపనపూర్తి అయిన తరువాతనే 2.5 విద్యుత్ యంత్రాన్ని నెల్లూరు నుంచి మరొక ప్రాంతానికి బదిలీ చేయడం జరుగుతుంది.

గుంటూరు, కృష్ణా, ఖమ్మం, ఇతర తెలంగాణా జిల్లాలలోని విద్యుచ్ఛక్తి కొరతను తీర్చడానికి విజయవాడలో 36 మెగావాట్ల ఉత్పాదక శక్తి గల 2 విద్యుత్ ఉత్పాదక యంత్రాలను స్థాపించనున్నాము. ఈవిషయమై నేను ఇటీవల ఢిల్లీకి వెళ్ళినప్పుడు కేంద్ర ప్రభుత్వ ప్రతినిధులతో సంప్రదింపులు జరిపాను.

శ్రీశైలం ప్రాజెక్టు నివేదిక పంపి రెండు ఏళ్ళు అయింది

శ్రీశైలం ప్రాజెక్టును గురించి నివేదికలు కేంద్రానికి ఇంతవరకూ అందలేదని ఢిల్లీ నుంచి వెలువడిన వార్తలు సత్యదూరమనీ, ఈ ప్రాజెక్టుపై అయ్యేఅయిన అంతిమ నివేదిక ఇదివరకే వెలువడినదనీ, ప్రాజెక్టు నిర్మాణ కార్యక్రమం ఇంతవరకూ చాల అభివృద్ధికరంగా కొనసాగుతున్నదనీ, ఈ కార్యక్రమంలో ఏలాటి అవరోధాలు ఉండవనీ మంత్రి అన్నారు.

కృష్ణజయంతి మత కలహం

జమంత్‌పూర్ సంఘటన వివరాలు

బారైలీ, ఆగస్టు 28—కృష్ణ జయంతి సందర్భంగా మత కలహం సంభవించిన జమంత్‌పూర్‌లో ప్రశాంతి నెలకొన్నట్లు, సాయుధ పోలీసులు అక్కడ గస్తీ తిరుగుతున్నారని పోలీసు సూపరింటెండెంటు చెప్పారు.

బాహేరి నుండి హిందువులు పంపిన తంతి వార్తవల్ల మొదట యీ సంఘటన విషయం జిల్లా అధికారులకు తెలిసింది.

ఈమతకలహం సందర్భంగా 5 గురు మరణించారు. 19 మందికి గాయాలు తగిలినవి—కొందరికి బలమైన గాయాలు తగిలినవి.

అధికారులు వెల్లడించిన వివరాలు యివి: జమంత్‌పూర్ గ్రామంలోని ప్రధాన బజారు మీదుగా కృష్ణజయంతి ఉత్సవం ప్రారంభించారు. కాని దోవంతా బురదగా ఉన్నందువల్ల, అల్పసంఖ్యాక వర్గం నివసిస్తున్నపేట మీదుగా మరొక దోవన ఉత్సవం తీసుకునిపోయారు. లోగడ యీ దోవను ఉపయోగించుకొని ఉన్నారు కూడా. ఆ పేట వద్ద అక్కడి పెద్ద ఆరడి కుమారుడు ఉత్సవాన్ని ఆ దోవన తీసుకొని వెళ్ళేందుకు అభ్యంతరం చెప్పారు. ప్రధాన రహదారి బురదగా ఉన్నందువల్ల యీ దోవన తీసుకొనిపోవలసిన అవసరం వచ్చిందని ఉత్సవ నిర్వాహకులు జవాబు చెప్పారు. ఆ మీదట ఒకరి నొకరు రెచ్చగొట్టుకున్నారు. అల్పసంఖ్యాకులు ఉత్సవంపై రాళ్ళు విసిరినట్లు ఉత్సవంలోని వారిపై దౌర్జన్యం చేసి గాయపరిచినట్లు తెలిసింది. కృష్ణ విగ్రహ సింహాసనానికి నష్టం కలుగచేశారు. ఈ వార్త తెలియగానే ఉత్సవంకోసం 5 ఫర్లాంగులదూరంలో కాచుకొనిఉండిన జనం కొందరు వచ్చి 5 ఇండ్లపై దాడిచేశారు. పూరిగుడిసెలకు నిప్పు అంటించారు. అనేకులకు గాయాలు తగిలినవి. కొంత ఆస్తి ధ్వంసం చేశారు.

పనామాలో దాడికి కోస్టారికా దళాలు

పనామా, ఆగస్టు 27—పసిఫిక్ తీరంలో కోస్టారికానుంచి దాడి చేయడానికి దళాలు వచ్చినవని తెలియగానే జాతీయ దళాలు ఇక్కడికి తూర్పున రహదారులకు అడ్డంకులను ఏర్పాటుచేశారు.

ఒక మాజీ సైనికోద్యోగి ఈ దళాలకు నాయకత్వం వహిస్తున్నట్లు మొదటి వార్తల ద్వారా తెలిసింది.

పనామాకు 17 మైళ్ళ దూరంలోగల తోకుమెన్ అంతర్జాతీయ విమానాశ్రయంవద్ద మంచి రక్షణ ఏర్పాట్లు జరిగాయి.

ప్రొద్దుటూరు ఆర్యవైశ్య సంఘం

ప్రొద్దుటూరు, ఆగస్టు 28—ఆర్యవైశ్య సంఘ సర్వసభ్య సమావేశం శ్రీ ఎలిశెట్టి వెంకట సుబ్బయ్య అధ్యక్షతన సమావేశమై ఈక్రింది కార్యనిర్వాహక వర్గాన్ని ఎన్నుకున్నారు:— శ్రీ ఎలిశెట్టి వెంకటసుబ్బయ్య (అధ్యక్షుడు), శ్రీ చెక్కా నారాయణ (ఉపాధ్యక్షుడు), శ్రీ పత్రసాల పెద్దబాలయ్య (కార్యదర్శి), శ్రీ ముల్యాల పాండురంగయ్య (కోశాధికారి) సభ్యులు: శ్రీ కొప్పరపు సుబ్బరావు, శ్రీ సోమిశెట్టి పెద్ద సుబ్బరాయుడు, శ్రీ సోమిశెట్టి చిన్నసుబ్బరాయుడు, శ్రీ సోమిశెట్టి కృష్ణమూర్తి, శ్రీ కొప్పరపు రామలింగయ్య, శ్రీ మిట్టా వెంకటకృష్ణయ్య, శ్రీ జూటూరు వేమయ్య, శ్రీ ముడియం సీతారామయ్య, శ్రీ కోగిశెట్టి మట్టుశేటి, శ్రీ మేడా శేషయ్య, శ్రీ చెక్కా వెంకటసుబ్బయ్య ఉరవ్ చింతగుంట సుబ్బరాయుడు, శ్రీ దేవరశెట్టి సుబ్బరాయుడు, శ్రీ మాలేపాటి వెంకటసుబ్బయ్య శ్రీ వి. ఆదినారాయణ, శ్రీ మాలేపాటి చిన్న వెంకటసుబ్బయ్య. (మ. వి)

ప్రొద్దుటూరులో మశూచి

ఆరోగ్యశాఖ ప్రకటన వాస్తవాలకు భిన్నం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

ప్రొద్దుటూరు, ఆగస్టు 27—ప్రొద్దుటూరు పట్టణ ప్రాంతంలో మశూచి వ్యాధి సంభవించిన విషయమై ఆగస్టు 22 వ రాష్ట్ర ఆరోగ్యశాఖ ఉద్యోగులు చేసిన ప్రకటనలను ప్రచురించటం జరిగింది. ఈ ప్రకటనలోని వాస్తవిక అంశాలను తెలుసుకోవటానికి ఆంధ్రపత్రిక ప్రతినిధి ఇంటింటికీ వెళ్ళి మశూచి వ్యాధివల్ల చనిపోయినవారిని గురించి సమగ్రంగా తెలుసుకొని, ఈ క్రింది విధంగా వ్రాస్తున్నారు: వసంతపురం (19 వ వార్డు) రామేశ్వరపురం (20 వ వార్డు) లోని లెక్కలనుబట్టి మాత్రమే మశూచి వ్యాధివల్ల 100 మంది చనిపోయి వుంటారని తెలియజేయటం జరిగింది. ఇతర వార్డులలోని చావులను కూడా లెక్కచేస్తే ఈ సంఖ్య మరికొంత పెరుగుతుంది. రాష్ట్ర ఆరోగ్యశాఖకు సంబంధించిన హెల్తుమంది సిబ్బంది ఈ ప్రాంతానికి వచ్చి దర్శించి కూడా వాస్తవిక పరిస్థితులను క్షుణ్ణంగా తెలుసుకోలేకపోవటం చాల విచారకరంగా వున్నది.

ఈ పట్టణంలో మశూచి వ్యాధివల్ల సుమారు 200 మంది చనిపోయి వుంటారని అనధికార వార్తలనుబట్టి తెలుస్తున్నది. ఇంటింటికీ వెళ్ళి పరిస్థితి తెలుసుకొంటే చావులు ఏ పరిస్థితిలోనూ 100 కి తక్కువ కాకుండా వుంటాయని తెలుస్తున్నది. చనిపోయిన 75 మంది వ్యక్తులను గురించి పూర్తి విలాసంతోటి ఆధికారులకు పంపడం జరిగింది. ఈ జాబితా క్రొత్త వార్డులకు మాత్రమే సంబంధపడి వున్నది. అంతేమిగతా వార్డులలో మశూచి చావులు లేవని చెప్పడానికి వీలులేదు. చాలమంది తమ కుటుంబాలలో చనిపోయిన వ్యక్తులను గురించి అధికారులకు తెలియజేయకపోవటానికి అనుమానం, భయం ప్రధాన కారణంగా వుండవచ్చు. దీనివల్ల పూర్తి సమాచారం అధికారులకు అందకపోయి వుండవచ్చని భావించటానికి వీలున్నది.

మశూచి చావులను గురించి ఆగస్టు 6 వ ప్రచురించిన వార్తలు అతిశయోక్తిగా అధికారులు అభిప్రాయపడేటట్లు, స్థానిక పత్రికా ప్రతినిధులను, పురపాలక సంఘ సభ్యులను కలుసుకొనివుంటే వాస్తవిక పరిస్థితులు తెలుసుకోవటానికి వీలుండేది. ఇందుకు భిన్నంగా పరిస్థితులు ఏమంత ఆందోళనకరంగా లేవన్న అభిప్రాయం రేకెత్తించటానికి ఆరోగ్యశాఖ ఉద్యోగులు పూనుకొన్నారు.

మశూచి వ్యాధిని పూర్తిగా అదుపులో పెట్టగలిగామని ఉద్యోగులు చెప్పడం మరీ ఆశ్చర్యకరంగా వుంది. ఇటీవల కూడా కొత్తగా కొందరికి వ్యాధి సోకింది. ఆగస్టు మాసంలో కూడా 6 మంది మశూచి వ్యాధివల్ల చనిపోయారని తెలుస్తున్నది. 1962 మార్చినుంచి 31 మంది కూడా చనిపోలేదని అధికారులు చెప్తున్నారు. మొత్తానికి 200 మందివరకూ చనిపోయి వుంటారని అంచనా. పైన తెలియజేసిన విధి వాస్తవాల ఆధారంగా ఆరోగ్యశాఖ ఉద్యోగులు తరువాత అంచనాలను సరిచేసుకోవచ్చు.

ప్రొద్దుటూరు తాలూకాలో కలరా వ్యాధి

17 మంది మరణం

ప్రొద్దుటూరు, ఆగస్టు 27—ప్రొద్దుటూరు తాలూకాలో గత శనివారంనుంచీ అక్కడక్కడ కలరావ్యాధి వ్యాపించింది. వెలవలి, చాపాడు, గొల్లపల్లి, పెద్దగురవలూరు గ్రామాలలో 24 మందికి కలరావ్యాధి సోకి 17 మంది చనిపోయారు. ప్రొద్దుటూరు తాలూకా సరిహద్దులో ఉన్న కమలాపురం తాలూకా గ్రామాలు కోగటం, హనుమలగుట్ట, వెంకన్నగారిపల్లి గ్రామాలలోకూడా కలరావ్యాధి సంభవించినట్లు తెలుస్తున్నది. ప్రొద్దుటూరు పురపాలక సంఘ ప్రాంతంలో ఇరువురికి కలరా వ్యాధి సోకింది. రాష్ట్ర ఆరోగ్యశాఖవారు వ్యాధి నిరోధక మందులు వేస్తున్నారు.

రాష్ట్రంలో మధ్యాహ్న ఉచిత భోజనవసతి

ఆహార ధాన్యాలతో అమెరికా నావలు మద్రాసుకు రాక

హైదరాబాదు, ఆగస్టు 27—ఆంధ్రప్రదేశ్ పాఠశాలలలో అమలుజరిపిన మధ్యాహ్న ఉచిత భోజన వసతులకు అమెరికా విరాళంగా యిచ్చిన ఆహార ధాన్యాలు రవాణా చేస్తున్న 3 అమెరికా నావలు ఈ దినం మద్రాసు ఓడరేవు చేరుకున్నట్లు అమెరికా సహకార వినారణ సంస్థ ప్రతినిధి శ్రీ జె. యస్. వారిన్ తెలియజేశారు. ఇక్కడినుంచి ఆహార ధాన్యాలు రాష్ట్రమొత్తానికి సరఫరా చేస్తారు.

మద్రాసులో ఈ సరుకును దిగుమతి చేసుకొని, వివిధ ప్రాంతాలకు సరఫరాజేసే కార్యక్రమాలకు ప్రాథమిక ఏర్పాటు జరిపించి ఈ దిగుమతి సరకులలోని 1/3 భాగం ఈ ఏడు పాఠశాల లన్నింటిలోనూ ఖర్చు అవుతవి. పై సరకును జిల్లా విద్యాశాఖ ఉద్యోగులమధ్య పంపిణీ చేస్తారు. ఆపై కేంద్రాలలోనూ మధ్యాహ్న ఉచిత భోజన కేంద్రాలను ఏర్పాటు చేశారు. దినసరి 2 లక్షలమంది పాఠశాలల బాలబాలికలకు మధ్యాహ్న ఉచిత భోజన వసతి కల్పిస్తారు.

హైదరాబాద్ నగరపాలక కార్మిక సంఘాల విలీనం

హైదరాబాదు, ఆగస్టు 26—హైదరాబాదు లోని నగర పాలక సంఘాలకు సంబంధించిన రెండు కార్మిక సంఘాలు నిన్న విలీనమై పోయినవి. ఈ రెండు కార్మిక సంఘాలకు సంబంధించిన కార్యవర్గ సభ్యుల సమావేశం రేపు శ్రీ వాసుదేవనాయక్ నాయకత్వాన సమావేశం కానున్నది. ఈ సంఘానికి రాష్ట్ర పురపాలక సంఘాల సహకార మజ్దూర్ సంఘమని పేరు పెట్టారు.

బ్యాంకులలో బంగారానికి బదులు 'బేరర్-బాండ్లు'

దాచిన బంగారం బయల్పెట్టేందుకు ప్రభుత్వ వివిధ ఆలోచనలు

(ఆంధ్రప్రభ ప్రతినిధి
ఢిల్లీ, ఆగస్టు 27—

ప్రభుత్వంవద్ద ప్రజలు నిల్వలుగా ఉంచిన బంగారం బదులు 'బేరర్-బాండ్లను' ఇచ్చి తద్వారా దేశంలో నిగూఢంగా నిల్వలు చేసుకొన్న బంగారాన్ని బైటపెట్టించటానికి ఆలోచనలు జరుగుతున్నట్లు విశ్వసనీయంగా తెలుస్తున్నది.

పార్లమెంటరీ ఆర్థిక సలహా సంఘం సాదాగా జరుపుతున్న సమావేశాలలో బంగారం దాపరికాలను బైటపెట్టాలన్న ప్రభుత్వ నిశ్చయంపై విధానాలపై ఆలోచనలు జరుగుతున్నాయి.

భారతీయ స్త్రీలు బంగారం దాచుకోటం అనేది సంప్రదాయసిద్ధంగా వస్తున్న ఆచారం కాబట్టి ప్రణాళికాభివృద్ధి పనులకు నిరుపయోగంగా చాల బంగారం దేశంలో నిర్లిప్తంగా ఉండి ఉండాలని వీరి అంచనా. అంటే ప్రజల దగ్గరమున్న బంగారాన్ని ప్రభుత్వం బలవంతంగా స్వాధీనం చేసుకొంటుందని మాత్రం కాదు. శ్రీ మొరార్జీయే స్వయంగా స్త్రీల నగల రూపంలో ఉన్న బంగారాన్ని ప్రభుత్వ ప్రయోజనాలకు వాడటం అనే ప్రసక్తి ఉండకూడదని స్పష్టంగా తెలిపిఉన్నారు.

ఇకపోతే బంగారం చట్టా వ్యాపారాలు తగ్గినా కూడా ప్రభుత్వం వాటిని మరింత అదుపులో పెట్టవచ్చును. తగినంత బంగారం నిల్వ లేనందున పెద్ద పెట్టున వ్యాపారం జరిగే అవకాశం ఇప్పుడే లేదని నిపుణు లంటున్నారు.

ఈ రెండు మార్గాలు దాదాపు లేనట్టే అయినవి గనుక ఇక ప్రభుత్వం బంగారం దొంగ రవాణాను అరికట్టటం, ప్రభుత్వం చేతులలోకి రాగల బంగారం నిల్వలను ఆకట్టి పెంపకం చేసుకోవాలి. అంటే వ్యక్తులు తాము బహిరంగంగా కాక మారు పేర్లతో దాచుకొంటున్న బంగారాన్ని కూడా వెలికి తీయాలి.

రిజర్వు బ్యాంకు 'బేరర్ బాండ్లు' విడుదల చేయటానికి సుముఖంగా లేదట. ప్రభుత్వం ఎప్పుడూ పేరులేని వ్యక్తులతో కాక ఏదో ఒక పేరుగల వ్యక్తిపైనే ఎప్పుడూ వ్యవహార కాండ జరుపవలసి ఉంటుంది గనుక "బేరర్ బాండ్ల"ను ఇయ్యటానికి విముఖంగా ఉందట. ఒకవేళ అట్టి బాండ్లు ఇచ్చినా, బంగారం ధర నిత్యం మారుతూ ఉంటుంది కాన అట్టి బాండ్లకు వడ్డీ ఇవ్వ[illegible] అని బ్యాంకు అభిప్రాయం.

భారతదేశంలో బంగారం ధర అంతర్జాతీయ విపణిలో బంగారం ధరకు తగ్గివచ్చేవరకూ ప్రభుత్వానికి ఈ సమస్య ఇలాగే ఉంటుందని ఆర్థిక నిపుణు లన్నారు.

ఇక దేశంలో బంగారం ఉత్పత్తి పెంచాలంటే దీర్ఘకాల ప్రణాళికగాతప్ప ఇప్పట్లో ప్రయోజనం అంతంత మాత్రమే. ప్రభుత్వం ఏ చర్యలవల్లనైనా ఇప్పు డాశించేది, దాచి ఉంచిన బంగారం అంతా వెలికితీయించినా, 20, 30 సంవత్సరాలపాటు నూటికి ఆరున్నర పాళ్ళు బంగారం అదనంగా ప్రభుత్వ ప్రయోజనాలకు లభించగలదని మాత్రమే.

అల్జీరియా ఎన్నికల వాయిదా

సైనిక సంఘాల సమర్థన

అల్జీర్స్, ఆగస్టు 27—తాత్కాలికా అల్జీరియా రాజకీయ సమన్వయ సంఘాన్ని సమర్థిస్తున్నట్లు నాల్గవ విలయా సైనిక సంఘం ప్రకటించింది. ఈ విలయాయే ప్రస్తుతం అల్జీర్స్ వ్యవహారాలను చూస్తున్నది. మళ్ళీ దేశంలో విప్లవం తీసుకురావడానికి దేశ రాజకీయ నాయకులు ప్రయత్నిస్తున్నారని నిన్న రాత్రి పై విలయా నిందించింది.

ఆరు గెరిల్లా ముఠాలలో ఒకటయిన ఈ విలయా ప్రతినిధులు నిన్న పత్రికా ప్రతినిధుల సమావేశంలో ప్రసంగిస్తూ ప్రస్తుత క్లిష్ట స్థితి తొలగడానికి వెంటనే పార్లమెంటు సమావేశం కావాలని చెప్పారు.

ఆరు గెరిల్లా ము లలో ఒకటయిన ఈ విలయా ప్రతినిధు నిన్న పత్రికా ప్రతినిధుల సమావేశంలో ప్రసంగిస్తూ ప్రస్తుత క్లిష్ట స్థితి తొలగడానికి వెంటనే పార మెంటు సమావేశం కావాలని చెప్పారు.

నిన్న రాజకీయ సమన్వయ సంఘం ఒక ప్రకటన చేస్తూ తాము అధికారాన్ని అమలు జరుపలేకపోతున్నామని, నాల్గవ విలయా బహిరంగంగా ఎదిరింపు జరుపుతున్నదని నిందించింది.

మళ్ళీ దేశంలో ప్రశాంతత నెలకొనేవరకు సెప్టెంబరు 2 న జరుగవలసిన ఎన్నికలను రాజకీయ సమన్వయ సంఘం వాయిదా వేసింది. నాల్గవ విలయా ఆయుధాల సహాయంతో ఆల్జీర్స్‌లో అధికారం చేస్తున్నదని నిందించింది.

నిన్న నాల్గవ విలయా రేడియో ప్రసారాలపై కూడా పర్యవేక్షణను ఏర్పాటు చేసింది. నిన్నటి ప్రకటన జరిగే సమయంలో నగరమంతటా సాయుధులైన సైనికులు గస్తీ తిరుగుతున్నారు.

ఇప్పటికి 18 వేల మంది మృతి

1954 జనవరి 1 నుంచి 1961 డిసెంబరు 31 వరకు అల్జీరియాలోని అలజడులు దాడులు ఫలితంగా 18,022 మంది ప్రజలు మరణించినట్టు తెలుస్తోంది. వీరిలో 2348 మంది యూరోపియన్లు, 15674 మంది జాతీయవాదులు. చనిపోయిన సైనికుల సంఖ్య 23405. వీరిలో మూడవవంతు ప్రవాస వశాత్తూ మరణించినవారు. ఫ్రెంచి పార్లమెంటులో ప్రధాని ఒక ప్రశ్నకు సమాధానంగా ఈ వివరాలను చెప్పారు.

ఉత్పత్తి ఖర్చుల లెక్కింపు ఉపయోగం

కేంద్ర ఆర్థికమంత్రి వివరణ

కలకత్తా, ఆగస్టు 27—ఒక పథకం ప్రాథమిక దశలో కూడా అంటే ఉత్పత్తిని ప్రారంభించక ముందు కూడా ఉత్పత్తి ఖర్చుల లెక్కింపు చాలా ప్రముఖ పాత్ర వహించగలదని కేంద్ర ఆర్థికమంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్ నిన్న ఇక్కడ చెపారు.

మొదటిసారిగా ప్రభుత్వం ఇక్కడ నెలకొల్పిన ఉత్పత్తి ఖర్చుల లెక్కింపు శిక్షణ పాఠశాలకు ప్రారంభోత్సవం చేస్తూ శ్రీ దేశాయ్, ఇంకా ఇలా అన్నారు. "ఉత్పత్తిని ప్రారంభించిన తరువాత కూడా ఉత్పత్తి ఖర్చుల లెక్కింపు మరింత ముఖ్యమైనదిగా ఉంటుంది. ఖర్చుల తగ్గింపుకు ఎక్కడెక్కడ వీలవుతుందో దీని వల్ల నిర్వాహకవర్గంవారు తెలుసుకొన గలుగుతారు."

మంత్రిని దోచుకున్న సంఘటన: మూడోవ్యక్తి అరెస్టు

ఇండోర్, ఆగస్టు 2 —ఈనెల 19న తేదీ ఇండోర్—భోపాల్ త రీదారిలో మధ్యప్రదేశ్ మంత్రి శ్రీ ఎ త్‌మ జైన్‌ను తుపాకిచూపి బెదిరించి ఆయన వస్తువులు అపహరించిన సందర్భంగా పోలీసులు నిన్న మూడో వ్యక్తిని అరెస్టు చేశారు.

బొంబాయి—ఆగ్రా రహదారిపై గల తిర్కి గ్రామంలో మరిద్దరిని అరెస్టు చేశారు.

పంజాబ్ కాంగ్రెస్ చిక్కులు

రేపోమాపో నిర్ణయం

ఢిల్లీ, ఆగస్టు 28— కాంగ్రెసులో చిక్కులను గూర్చి పంజాబ్ 2,3 రోజుల్లోనైనా ఒక నిర్ణయం తీసుకోవచ్చునని కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ కె. కె. షా ద్వారా తెలిసింది.

శ్రీ షా నిన్న పంజాబ్ ముఖ్యమంత్రి సర్దార్ ప్రతాప్‌సింగ్ కైరాన్‌ను కలుసుకొన్నారు.

పంజాబ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ దర్బారా సింగ్, ముఖ్యమంత్రి శ్రీ కైరాన్ నిత ని నారం శ్రీ మొరార్జీ దేశాయ్‌ని కలుసుకొన్నారు.

ప్రదేశ్ కాంగ్రెసు ఎన్నికోటీయగా శ్రీ వీరేంద్ర నియామకంపై అంగీకారం కుదిరినప్పటికీ, ప్రదేశ్ కాంగ్రెసు సంఘ సమావేశం ఏర్పాటు చేయాలని కైరాన్ వర్గీయులు అందజేసిన కోర్కెను ఉపసంహరించుకోవాలని శ్రీ దర్బారాసింగ్ భావిస్తున్నట్లు తెలుస్తోంది.

అంతేగాక దర్బారాసింగ్ అధ్యక్షత ఎంతవరకు అనే అంశంపై కూడా నిర్ణయం తీసుకోవలసి ఉన్నది. డిసెంబరులో ఆయన అధ్యక్ష పదవి గడువు పూర్తి అవుతుంది.

కివూ రాష్ట్రంలో అత్యవసర పరిస్థితి

సమితికి నిరసన

ఉసుంబురా, ఆగస్టు 27—కివూ రాష్ట్రంలో అత్యవసర పరిస్థితిని కాంగో ప్రధాని శ్రీ అదౌలా ప్రకటించాలని నిర్ణయించడం పట్ల కివూ (కాంగో) రాష్ట్ర ప్రధాని శ్రీ జీన్ మిరుకో సమితికి తన నిరసనను తెలియజేశారు.

ఇటువంటి నిరసనే శ్రీ మిరుకో కాంగోలో సమితి ప్రతినిధి శ్రీ గార్డినర్‌కు కూడా పంపారు.

కివూ అధికారాన్ని గౌరవించేటట్లు ఉథాంట్ జోక్యం చేసుకుని కివూ ఎన్నిక చేసిన వ్యక్తే పాలన జరిపేటట్లు చూడాలని శ్రీ మిరుకో కోరారు.

అత్యవసర పరిస్థితిని వెంటనే తొలగించకపోతే, నూతన రాష్ట్ర వ్యవహారాలు చూస్తున్న ప్రత్యేక కమీషనర్లతో తన సహకారాన్ని వెంటనే అప్పజెప్పజాలననట్లు శ్రీ మిరుకో చెప్పారు.

అణ్వాస్త్ర పరీక్షల రద్దుపై పశ్చిమ ప్రతిపాదన

నిరాయుధీకరణ సభలో రష్యా తిరస్కృతి

జెనీవా, ఆగస్టు 28—

నిన్న నిరాయుధీకరణ సభలో అమెరికా, బ్రిటన్‌లు ప్రతిపాదించిన అణ్వస్త్రపరీక్షల రద్దు చిత్తును రష్యా తిరస్కరించింది.

అమెరికా ప్రతినిధి శ్రీ ఆర్థర్ డీన్ 17 దేశాల నిరాయుధీకరణ సమావేశంలో ప్రతిపాదించిన చిత్తులో భూగర్భ అణ్వస్త్రపరీక్షల ప్రసక్తి రష్యా తరచు వ్యతిరేకించే పర్యవేక్షణ ప్రసక్తి లేదు. ఈ విషయాలపైన అభిప్రాయభేదాలవల్ల ప్రాక్పశ్చిమ చర్చలలో ప్రతిష్టంభన ఏర్పడింది. దీనిని సడలించడానికై పూర్తి నిరాయుధీకరణ ప్రతిపాదనకు మారుగా ఈ పాక్షికమైన ఒప్పందం చిత్తును అమెరికా సమర్పించింది.

రెండు చిత్తులను అమెరికా ప్రతినిధి శ్రీ ఆర్థర్ డీన్ సమర్పిస్తూ ఇట్లా అన్నారు: "బ్రిటన్, అమెరికాలు ఈ చిత్తు ఒడంబడికలను సమర్థిస్తూ మానవులందరి శ్రేయస్సు దృష్ట్యా ఒప్పందానికి కొన్ని దృఢమైన నిర్ణయాలకు వచ్చాయి."

రష్యా ప్రతినిధి శ్రీ వాసిలీ కుజ్నెత్సోవ్ మాట్లాడుతూ, స్థూలంగా చూస్తే రెండు ప్రతిపాదనలలోనూ పెద్ద మార్పు కనిపించడం లేదని అన్నారు.

భూగర్భ పరీక్షలను పూర్తిగా నిలిపివేయడానికి కూడా ప్రతిపాదనలు జరిగితేనే ఈ చిత్తును పునఃపరిశీలన జరుపడానికి రష్యా అంగీకరిస్తుందని అన్నారు. లేకపోతే భూగర్భ పరీక్షలను ఈ విధంగా అంగీకరించినట్లు అవుతుందని రష్యాప్రతినిధి అన్నారు.

తటస్థ దేశాల ప్రణాళిక

సంప్రదింపులకు ఒకే ఒక్క ప్రాతిపదిక మిగిలినదని రష్యా ప్రకటించిన తటస్థదేశాల ప్రణాళికను పూర్తిగా తిరస్కరించినట్లు ఈ పశ్చిమదేశాల చిత్తువల్ల రుజువయినదని శ్రీ కుజ్నెత్సోవ్ అన్నారు.

ప్రాంతీయ పర్యవేక్షణను నిర్బంధంగా అమలు చేయడం వీరి లక్ష్యంగా కనిపిస్తున్నదని, 'అదే నిజమయితే ఒప్పందానికి అది ప్రాతిపదిక ఎన్నటికీ కాదని, శ్రీ కుజ్నెత్సోవ్ అన్నారు.

పాక్షిక ఒడంబడికపై ఈయన ప్రసంగిస్తూ అన్నిపరీక్షలనూ పూర్తిగా ఆపు చేయాలని రష్యాకోరుతున్నదని అన్నారు.

నూతన బ్రిటన్—అమెరికా ఒడంబడికలో ఆరు అంశాలు ఉన్నాయి.

(1)(అ) రోదసిలోనూ, వాతావరణంలోనూ, సముద్రంలోనూ, ఇతర స్థలాలలో, రేడియో ధార్మికశక్తిని ఉత్పత్తిచేసేచోట్ల పరీక్షల రద్దు.

(ఆ) ఒప్పందం బహిష్కరించినా పరీక్షలు మరొకదేశం జరుపడానికి సహాయం చేయడంపై నిషేధం.

(2) ఒప్పందం మీద సంతకం చేసినవారంతా అంగీకరించే పక్షంలో శాంతియుతప్రయోజనాలకు పరీక్షలు జరపవచ్చు.

(3) సంతకం చేసిన ఏ దేశం ఒప్పందాన్ని ఉల్లంఘించినా ఏ ఇతరదేశమయినా ఒప్పందాని నిరసన తెలుపవచ్చు.

(4) ఒప్పందానికి సభ్యత్వదేశాలు సవరణలు సూచించే అవకాశం ఉన్నది. అయితే వీటికి సభ్యత్వ దేశాలలో 2/3 వంతు సంఖ్యాబలం లభించాలి.

(5) ఏ దేశమయినా ఎప్పుడయినా ఈ ఒప్పందంలో సభ్యత్వం పొందవచ్చు.

(6) ఒప్పందం ఇంగ్లీషు, రష్యాభాషల ప్రతులు రెండూ చెల్లుతాయి.

మాక్మిలన్-కెన్నెడీ ప్రకటన

బ్రిటన్ ప్రధాని శ్రీ మాక్మిలన్, అధ్యక్షుడు కెన్నెడీ సమష్టిగా ఒక ప్రకటన జరుపుతూ భూగర్భ పరీక్షలవలెగాక వాతావరణం, సముద్రం, రోదసిలో జరిపే పరీక్షలను ప్రాంతీయ పర్యవేక్షణ అవసరం లేకుండానే కనుగొనవచ్చునని చెప్పారు.

"ఈ అణ్వస్త్ర పరీక్షలను పూర్తిగా ఆపివేయాలని మేము రూఢిగా చెప్పలేకపోతున్నాము. అందరి రక్షణ, భద్రతదృష్ట్యా ఈపాటిమాత్రం ఆగిపోవాలి. ఈ ప్రయత్నం సఫలమవడానికి మాతో సహకరించవలసి మేము రష్యాకు విజ్ఞప్తిని చేస్తున్నాము" అని చెప్పారు.

Printed and Published by S. V. Swamy B.A., on behalf of Andhra Prabha Limited and Printed at Andhra Prabha Press and published at Chittoor. Editor Neelamraju Venkataseshaiah.

చిన్నకారు పథకం వాయిదాపై సమర్థన

రాజ్యసభలో ఉద్రేకచర్చ

(ఆంధ్రప్రభ ప్రతినిధి).
ఢిల్లీ, ఆగస్టు 28—

చిన్నకారు పథకాన్ని వాయిదా వేస్తూ ప్రభుత్వ నిర్ణయాన్ని ఉక్కు-భారీ పరిశ్రమల మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం రాజ్యసభలో సమర్థించారు. చర్చాసమయంలో మంత్రి, ప్రతిపక్ష నాయకుడు శ్రీ భూపేశ్ గుప్తా మధ్య ఉద్రేకపూరితమైన వాద ప్రతివాదాలు జరిగాయి.

మంత్రి: ఆర్థికాభివృద్ధి కార్యక్రమాలలో చిన్నకారు పథకానికి ఏమంత ఎక్కువ ప్రాముఖ్యంలేదు.

శ్రీ గుప్తా: గుత్తవ్యాపారవర్గాలు ఉండవనే అనుమానంతో ఈ పథకాన్ని వాయిదా వేసినట్లు కనుపిస్తోంది.

మంత్రి: కాదు. ఈ పథకాన్ని అసలు అమలు జరపడం అంటూ ఉంటే ప్రభుత్వ రంగంలోనే.

ఈ జవాబుతో శ్రీ గుప్తా వాదం ఆగిపోయింది.

మొదట మంత్రి ఉపన్యాసాన్ని శ్రీ గుప్తా మాటిమాటికీ అడ్డుకొనే ప్రయత్నాలు చేయగా ఉభయుల మధ్య ఉద్రేకపూరితమైన సంభాషణలు జరిగినవి.

మంత్రి: నిజానిజాలు ఏవో సభ్యునికి అర్థం కాలేదు. తప్పు సమాచారంఆధారంతో వాదిస్తున్నారు.

శ్రీ గుప్తా ఉద్రేకంతో 'మంత్రిగారు సభామర్యాదను పాటించాలి' అని హెచ్చరించారు.

మంత్రి: మంత్రిగా నా దృష్టిలో ఇటువంటి ప్రతిపక్ష నాయకుని ఎప్పుడు చూడలేదు.

శ్రీ గుప్తా: ఇటువంటి మంత్రిని నేనూ చూడలేదు.

శ్రీ కె. సంతానం (కాం): మాత్రం వెయ్యి రూపాయలకంటే తక్కువ రాబడిగల ప్రజలకు కారు నిర్వహణ తలకుమించిన భారం అవుతుందన్నారు. మిగతా సభ్యులందరూ ఈ చిన్నకారు పథకం అవసరమనే వాదించారు.

శ్రీ గుప్తా తప్ప మిగతా వారందరూ ఈ పథకాన్ని ప్రభుత్వ రంగంలో అమలు జరపాలా వర్తక రంగంలో అమలు జరపాలా పట్టించుకోలేదు. పథకాన్ని వాయిదా వేయడానికి ఆర్థిక సంబంధమైన కారణాలను సూచించినా వీరు అంగీకరించలేదు.

మంత్రి తృతీయ ప్రణాళిక తుది నిర్ణయాలు చేసినప్పుడు అసలు చిన్నకారు పథక ప్రాముఖ్యాన్ని గురించిన ప్రస్తావనే రాలేదు. ఈ పథకాన్ని ఇప్పుడు తృతీయ ప్రణాళికలో చేర్చే పరిస్థితులూ రాలేదు.

కమ్యూనిస్టు దేశ రష్యా ప్రధాని శ్రీ నికితా క్రుశ్చేవ్‌కూడా కార్ల కర్మాగారం కంటే ట్రాక్టర్ల కర్మాగారానికి ప్రాముఖ్యం ఇచ్చారు. దీనిని బట్టి భారత కమ్యూనిస్టులు నిజమైన కమ్యూనిస్టులు కాదని అర్థమవుతోంది.

చిన్నకారు పథకాన్ని అమలు జరపాలంటే విదేశీ ద్రవ్య కారణంగా ఇంకా ప్రాముఖ్యమైన ప్రాజెక్టులను ఆదుపు చేయవలసి వస్తుంది.

శ్రీ గుప్తా భావిస్తున్నట్లు కార్యదర్శుల సంఘం ఈ పథకానికి అనుకూలంగా నిర్ణయాలు చేయలేదు. విదేశీ ద్రవ్యలోపం కారణంగా విదేశాంగ శాఖకూడా ఈ పథకంపట్ల సుముఖంగా లేదు. ఈ విషయమై మంత్రి మండలిలో అభిప్రాయభేదాలు ఉన్నాయన్న సమాచారం కూడా తప్పు. కార్ల తయారుచేసే వర్తక సంస్థలు ఏవీ మితి మించి లాభాలు తీయడం లేదు. కార్లధరలపై ప్రభుత్వం ఉచితమైన నిర్ణయాలు చేసినది. అంతకు మించి పెంచడానికి వీల్లేదు.

మైసూరు మహారాష్ట్ర సరిహద్దు సమస్య

ముందు చర్చలకై నెహ్రూతో శాస్త్రి సంప్రదింపులు

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

ఢిల్లీ, ఆగస్టు 27—దీర్ఘకాలంగా రాజుకున్న మైసూరు—మహారాష్ట్ర సరిహద్దు తగాదాలో, కేంద్ర ప్రభుత్వం ఏ చర్య తీసుకొనే ముందు, ఆంతరంగిక మంత్రి శ్రీ లాల్ బహదూర్‌శాస్త్రి ప్రధాని శ్రీ నెహ్రూతో ఆంతరంగికంగా ఆలోచించనున్నట్లు విశ్వసనీయంగా తెలుస్తున్నది.

మైసూరు ప్రతినిధివర్గానా, కూడా లాంఛనప్రాయంగా తమ నివేదికను అందించివేయుటంతో, ఇకముందు చర్య కేంద్రప్రభుత్వంపైనే బడింది. నివేదికను బట్టి మైసూరు మహారాష్ట్ర వర్గాలు పరస్పర విభిన్న అభిప్రాయాలతోనే ఇంతవరకూ ఉన్నట్లు రూఢి అయింది. మైసూరు ప్రతినిధులు పునర్వ్యవస్థీకరణ సంఘ నివేదికనుబట్టి సరిహద్దు నిర్ణయించాలంటే, మహారాష్ట్రులు పటాస్కర్ తీర్పునుబట్టి పోవాలని పట్టుపట్టుతున్నారు. దక్షిణమండలిక ప్రాంతంలో మైసూరును చేర్చడంతో మండలిక సమావేశాలలో తగాదా తీర్చుకోగల అవకాశం అప్పుడే అంతరించింది. చతుస్సభ్య సంఘ సభ్యులు మొదటినుంచి చెరొక వైపునకూ లాగుతూ ప్రతిపాదనలు పరస్పర విరుద్ధంగా ఫలిస్తూ వచ్చాయి. తగాదా ప్రాంతాల పరిశీలన కూడా (ముఖ్యంగా బెల్గాం, కార్వార్‌లు) సమిష్టిగా జరుగ లేదు.

మహారాష్ట్ర ప్రతినిధులు కేంద్ర ప్రభుత్వం కలుగజేసుకొని సరిహద్దు సరి తీర్చాలని కోరినట్లు సర్వత్రా విదితమయినది. ఇక ఏ చర్య తీసుకోవాల్సింది కేంద్రమే నిర్ణయించవలసి ఉన్నది.

సూక్ష్మ క్రిమి పరిశోధక ప్రమాదాలు

ఇతోధిక భద్రతలకు బ్రిటిష్ సైన్యాలయ నిశ్చయం

లండన్, ఆగస్టు 26—విల్ట్‌షైర్‌లోని సూక్ష్మ క్రిమి శాస్త్ర పరిశోధనాలయంలో శ్రీ జఫ్రీబేకన్ అనే వైజ్ఞానికవేత్త గత మాసంలో ప్లేగు వ్యాధివల్ల మరణించడంవల్ల ఈ పరిశోధనాలయంలో కొత్త భద్రతా చర్యలు తీసుకొన్నట్లు బ్రిటన్ యుద్ధ తంత్ర కార్యాలయం ప్రకటించినది.

సూక్ష్మ క్రిములు వల్ల జరిగే అవసరాన్ని గురించి శ్రీ బేకన్ పరిశోధనలు జరుపుతుండగా వీరికి ఒక రకమైన ప్లేగ్ వ్యాధి సోకినది. దీనినే ఒకప్పుడు 'బ్లాక్‌డెత్' వ్యాధి అని పిలిచేవారు.

పార్టీ ఆధిపత్యం కోరిక అయూబ్‌కు లేదట

రావల్పిండి, ఆగస్టు 27—ఏ రాజకీయ పక్షానికి నాయకత్వం వహించే కోరికగానీ, ప్రయత్నంగానీ తాను చేయడం లేదని పాక్ అధ్యక్షుడు శ్రీ అయూబ్‌ఖాన్ చెప్పారు.

కాశ్మీర్ ఉద్యమ వ్యవహర్త శ్రీ ఖుర్షిద్ ఖాలిద్ చేసిన విజ్ఞప్తికి సమాధానమిస్తూ అధ్యక్షుడు పై విధంగా చెప్పారు.

శ్రీ ఖాలిద్‌కు ఒక లేఖను పంపుతూ స్వాతంత్ర్య దేశంలో సైనికసరళిలో ప్రైవేటు రాజకీయ సంస్థలు ఉండడానికి వీలులేదని అన్నారు.

ప్రపంచానికి ఇండియా కానుక



రీటా కుట్టు మెషినులు

రీటా ఇండియాలోను, విదేశములలోను ప్రఖ్యాతి గడించినవి. మీరు 'రీటా' కొంటే తేలికగాను, ఖచ్చితంగాను కుట్టే మంచి మెషిను నమ్మకంగాకొంటున్నారు. రీటా జీవిత పర్యంతం ఏట్టి ఇబ్బందిపెట్టకుండా పనిచేస్తూ, ఆశాభంగం కలిగించదని మీకు తెలుసును.

రీటా మెకానికల్ వర్క్సు, లూధియానా



In the foreground of Fashion

ఫ్యాషనులో అగ్రస్థానం

యుటిలిటి ఉక్కు ఫర్నిచరు

Utility

ఆఫీసుకు, ఇంటికీ, లేదా ఆస్పత్రికి

ఎందువల్ల?

కారణములు:

అవి చూడడానికి అందంగా ఉంటాయి. తక్కువ స్థలం పట్టుతుంది. జీవితపర్యంతం ప్రయోజనకారి. అయినా సరసమైన ధరలు.



తయారుచేసిన వారు:

యుటిలిటి మెటల్ వర్క్సు

సనత్‌నగర్, హైదరాబాద్—18.

డిస్ట్రిబ్యూటర్లు అండ్ స్టాకిస్టులు:

మోడల్ ఫర్నిచర్స్, 39 ఫెయిత్ బజార్, ఢిల్లీ—6. కృష్ణా కమర్షియల్ కంపెనీ, గాంధిబాగ్ ఫౌంటెన్, నాగపూర్—2. సురేష్ కమర్షియల్ కార్పొరేషన్, జవహర్‌గంజ్, జబల్‌పూర్. రాణి అండ్ కంపెనీ, 21 వెస్ట్ ఆవని మూల వీధి, మధురై. రాజేశ్వరి ట్రేడర్స్, గంజ్‌రోడ్ చౌరస్తా, రాయచూర్. శ్రీనివాస ఏజన్సీస్, సుబేదార్‌పేట రోడ్, నెల్లూరు. వేదెళ్ల రాజ, మెయిన్‌బజార్, ఏలూరు. శివ కమర్షియల్ కార్పొరేషన్, స్టేషన్ రోడ్, గుంటూరు.

గుప్త అండ్ కంపెనీ, స్టేషన్‌రోడ్, నిజామాబాద్. శంకర ఏజన్సీస్, మెయిన్‌రోడ్, విశాఖపట్నం—1. గుండా వెంకటసుబ్బయ్య, గాంధి బజార్, అనంతపూర్. గెల్లాన్ ఏజన్సీస్, కమాన్‌బజార్, ఖమ్మం. ఓ. కృష్ణమూర్తి (బ్రదర్స్), ఉక్కు ఫర్నిచర్ డీలర్లు, ఆదోని. శాంతి ఏజన్సీస్, స్టేషన్‌రోడ్, వరంగల్. అల్లైడ్ ట్రేడింగ్ కార్పొరేషన్, గుల్బర్గా. స్వస్తిక్ ఏజన్సీస్, 763 రావివార్‌పేట, పూనా—2. విఠల్‌దాస్ బాల్ ముకుంద్, జాల్నా, పుసంచంద్ ముథ, సుభాష్ రోడ్, పర్బని. వెంకటేష్ ట్రేడింగ్ కంపెనీ, మోండా బజార్, నందేడ్. ఎం. రాజలింగం, 151/ఏ, అప్పుచెట్టి వీధి, శివాపేట, సేలం—2.

సోల్ సెల్లింగ్ ఏజంట్లు:

బి. శంకరలాల్ అండ్ కంపెనీ (ప్రై) లిమిటెడ్,

అబిద్‌రోడ్, హైదరాబాద్ [ఏ. ప.]

ఫోన్: 35463. Garms: "COSTUMES"

టెలెరాడ్ రేడియోస్ అండ్ హిమాలక్స్ రెఫ్రిజరేటర్సు డీలర్లు.

లిప్టన్

LAOJEE

లావోజీ టీ



లావోజీ టీ

LAOJEE

కమ్మదనమునకు ఎక్కువ దిగుబడికి

Regd. No. A-4
ANDHRA PRABHA, CHITTOOR.
సంపుటి : 25 — సంచిక : 238
6 పేజీలు వెల : 7 నయాపైసలు
చిత్తూరు: గురువారం
30-8-1962

THE LARGEST CIRCULATED TELUGU DAILY ★ ★
ఎడిటర్: నీలంరాజు వెంకట శేషయ్య 802513
SIMULTANEOUSLY PUBLISHED FROM CHITTOOR & VIJAYAWADA

ఉపాధ్యాయులుగా అంధులకు శిక్షణ

హైదరాబాదు, ఆగస్టు 29—అంధులకు విద్య గరుపటానికి, ఉపాధ్యాయులుగా అంధులకే శిక్షణ ఇంటులు కల్పించాలని రాష్ట్ర విద్యాశాఖ ఒక పథకాన్ని పరిశీలిస్తున్నది. ఈ పథకం క్రింద ఏటా 16 మంది ఆంధ్ర విద్యార్థులకు ఉపాధ్యాయ శిక్షణ వసతి కల్పిస్తారు. వారికి నెలసరికి రూ. 35 ఉపకార వేతనం ఇస్తారు. ఈ పథకానికి సాలీనా రూ. 16 వేలు ఖర్చు అవుతుంది. ఈ పథకాన్ని తృతీయ ప్రణాళికలో చేర్పించే ప్రయత్నం జరుగుతున్నది. హైదరాబాదులోని ముఖర్జీపేటలోని అంధుల పాఠశాలలో విద్యార్థులను హయ్యర్ సెకండరీ పరీక్షలకు కూడా పంపుతున్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం 25 వేలమంది అంధులు వున్నారు. వారిలో 10 వేల మంది 6—11 మధ్య వయస్సు గలవారని అంచనా. ప్రస్తుతం ఈ అంధ పాఠశాలలోని సిబ్బందిలో 50 శాతం అంధులే అధ్యాపకులుగా వున్నారు. కొన్ని నెలలలో అధ్యాపకులందరూ అంధులనే నియమించే పనులు.

సిర్పూరులో సంఘ విద్రోహశక్తుల ప్రజ్వలన

కార్మిక నాయకులచే రెచ్చగొట్టే ప్రసంగాలు

రక్షణకోసం ప్రభుత్వానికి ఉద్యోగుల విజ్ఞప్తి

ఆంధ్రప్రభ ప్రతినిధి హైదరాబాదు, ఆగస్టు 29—

సిర్పూరు కర్మాగారాలలో పనిచేసే ఉద్యోగుల, సాంకేతిక ఉద్యోగుల కుటుంబాలకు చెందిన స్త్రీలు, బాలలు ఊరువిడిచి వెళ్ళిపోతున్నారు. ఊరులో భయానక పరిస్థితులు ఏర్పడినాయి. కాగితం కార్మాగారం, పట్టు కర్మాగారాలలో పనిచేసే ఉద్యోగులు కొందరు నేడు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని కలుసుకొని, సంఘ విద్రోహ శక్తులచర్యలు, మితిమీరిపోతున్నాయనీ, రక్షణ కావాలనీ కోరారు.

వారి విజ్ఞాపనలో ఈ క్రింది అంశాలు ఉన్నాయి:—[illegible] కర్మాగారాలలో నెల రోజులనుంచీ సమ్మె సాగుతున్నది. 500 మంది కార్మికులను యజమానులు తొలగించారు. పట్టణంలో అశాంతి నెలకొన్నది. సంఘ విద్రోహ శక్తులు చేస్తున్న అకృత్యాలను గురించి పోలీసులకు ఫిర్యాదుచేసినా పోలీసులు జోక్యం పుచ్చుకోవటం లేదు. కార్మిక నాయకులు రెచ్చగొట్టే ప్రసంగాలు చేస్తున్నారు. అందువల్ల పరిస్థితి విషమించే సూచన లున్నాయి. ఇళ్ళల్లో పనిచేసే నౌకర్లు ఏవైనా వస్తువులు తెస్తుంటే, [illegible] లాక్కొంటున్నారు. కార్మిక యజమానుల వాదాలతో ఉద్యోగులకు సంబంధంలేదు. ఉద్యోగులకు రక్షణ అవసరం.

ఈ పరిస్థితిని గురించి పోలీసు ఇన్‌స్పెక్టర్ జనరల్‌కు తెలియజేస్తానని ప్రధాన కార్యదర్శి చెప్పారు.

గ్రీసు, ఇటలీలలో తీవ్ర భూకంపాలు

మాల్టాలో కూడా :

సమాచారసంబంధాలు భగ్నం

ఏథెన్స్, ఆగస్టు 29— దక్షిణ గ్రీసు, ఇటలీలలో నిన్న మధ్యాహ్నం తీవ్రంగా భూమి కంపించింది. అయిదు సెకన్ల సేపు ఈ కంపనం ఉన్నదట. మాల్టాలోకూడా భూమి కంపించినట్లు తెలిసింది.

సమాచార సంబంధాలు భగ్నం కావడం వల్ల ఈ ప్రాంతపు ప్రజల పరిస్థితి తెలియడం లేదు. నేపుల్స్, దక్షిణ ఇటలీ ప్రాంతాల ప్రజలు వీధులలోనికి పరిగెత్తి వచ్చారు మూడు నిముషాల తరువాత బారీలో రెండవసారి భూమి కంపించింది. సాలోనికాలో కూడా భూకంపం జరిగింది. ఏథెన్సుకు నైరుతిగా 60 నుంచి 85 మైళ్ళ దూరంలో ఈ కంపం ప్రారంభమయినదని అధికార వార్తల ద్వారా తెలిసింది.

ట్రియస్టే, సిసిలీ తూర్పు భాగం, ముఖ్యంగా మెసినాల వద్ద నిన్న మధ్యాహ్నం భూమి కంపించింది.

రాష్ట్రాభివృద్ధి ఋణాల సేకరణ

మరి నాలుగు రాష్ట్రాలలో పూర్తి

బొంబాయి, ఆగస్టు 29— ఆంధ్రప్రదేశ్, మద్రాసు, అస్సాం, రాజస్థాన్‌లలో కూడా రాష్ట్రాభివృద్ధి ఋణాల సేకరణ పూర్తి అయినట్లు రిజర్వ్ బ్యాంకు ప్రకటించినది.

ఇంకా పంజాబ్, కేరళ, మధ్యప్రదేశ్‌లలో రాష్ట్రాభివృద్ధి సేకరణ పూర్తికాలేదు. సెప్టెంబరు 1 వరకూ గడువు ఉన్నది.

14 రాష్ట్రాలు మొత్తం రు. 9350 సేకరించాలి. ఇప్పటికి 11 రాష్ట్రాలు రూ. 81 కోట్లు సేకరించాయి.

ఎం. వి. జిల్లీ మోటారునౌక విడుదల

కలకత్తా, ఆగస్టు 29— హైకోర్టు ఉత్తర్వు మేరకు గత జూలై 25న అరెస్టు చేసిన ఎం. వి. జిల్లీ నౌకను నిన్న వదలి పెశారు.

నౌక తనదిగా వాదిస్తూ ఏథెన్సుకు చెందిన జార్జినికోలా పెటియమైడ్స్ దరఖాస్తు పెట్టుకోగా ఈ నౌక అరెస్టుకు ఉత్తర్వులు జారీ చేశారు. తరువాత కేప్‌టౌన్‌లోని సెనామా వియన్ కంపెనీకి అనుకూలంగా తీర్పుఇస్తూ నౌకను విడుదల చేయించారు.

రాష్ట్ర ప్రణాళికకు సలహాదార్లు

మంత్రి అభిప్రాయం

హైదరాబాదు, ఆగస్టు 29—కేంద్ర ప్రభుత్వం సూచించినట్లు రాష్ట్ర ప్రణాళికా మండలిని నియమించే బదులు, సలహాదార్లను నియమించాలని తాము ప్రతిపాదించనున్నట్లు రాష్ట్ర ప్రణాళికల మంత్రి డా. మర్రి చెన్నారెడ్డి చెప్పారు.

మంత్రి అన్ని వ్యవహారాలనూ చూడటం అసంభవం కాబట్టి, కేంద్ర ప్రణాళికా మండలి వ్యవహరిస్తున్న రీతిలోనే సలహాదార్ల మండలికూడా వ్యవహరించేటట్లు ఏర్పాట్లు చేయాలని మంత్రి అన్నారు.

"ప్రతి గ్రామానికీ మంచినీటిబావి, మూడవ ప్రణాళికలోగా ఏర్పడాలి. మంచి నీటి బావుల కోసం, ఇతర సౌకర్యాల కోసం అనేకమైన దరఖాస్తులు వస్తున్నాయి. కడప పురపాలక సంఘం మురుగునీటి పారుదల పథకం కావాలని కోరుతున్నది. ఎందరు మంత్రులకు చెప్పినా ప్రయోజనం లేకపోతున్నదని వారు అంటున్నారు. సలహాదార్ల మండలి ఉంటే ఇవన్నీ లభ్యమవుతున్న రూ. 305 కోట్ల ధనాన్ని దృష్టిలో ఉంచుకొని, చూస్తారు. ఈ ధనాన్ని దృష్టిలో ఉంచుకొనే వ్యవహరించాలి" అని మంత్రి అన్నారు.

కాంగ్రెసులో 4 అణాల సభ్యత్వం రద్దు సూచన

బెంగాల్ పార్లమెంటు సభ్యుల వ్యతిరేకత

ఢిల్లీ, ఆగస్టు 29— కాంగ్రెసులో నాలుగణాల సభ్యత్వాన్ని రద్దు చేయాలన్న సూచన పట్ల పశ్చిమ బెంగాల్ పార్లమెంటు సభ్యులు వ్యతిరేకతను తెలియజేశారు. సంస్థ నిర్వహణకు సంబంధించిన సమస్యలను చర్చించే నిమిత్తం నిన్న వారు కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ సంజీవయ్యను కలుసుకొన్నప్పుడు ఈ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

కాంగ్రెసు నాలుగణాల సభ్యత్వాన్ని తొలగించాలని అస్సాం కాంగ్రెసు పార్లమెంటు సభ్యులు శ్రీ సంజీవయ్యకు మొన్న సూచించారు. దాని వల్ల నకిలీ సభ్యులు లేకుండా పోతారని వారి అభిప్రాయం.

నకిలీ సభ్యుల సమస్య తమ రాష్ట్రంలో లేదని పశ్చిమ బెంగాల్ పార్లమెంటు సభ్యులు చెప్పారు. నకిలీ సభ్యులను తొలగించడానికి ఇది సరైన పద్ధతి కాదని కూడా వారు అభిప్రాయపడ్డారు.

కెన్యాటా అనుకూలురు వ్యతిరేకుల ఘర్షణ

నైరోబీలో ముష్టియుద్ధం

నైరోబీ, ఆగస్టు 29—కెన్యాటా కెన్యా ఆఫ్రికా జాతీయసంఘ సభ్యులు, వ్యతిరేక [illegible] సభ్యులకూ మధ్య [illegible] కార్యాలయంవద్ద నిన్న ముష్టి యుద్ధం జరిగింది. ఇరుపక్షాలవారూ రాళ్ళతో కూడా కొట్టుకున్నారు.

పోలీసులు ఇంకా ఈ ప్రాంతంలో గస్తీ తిరుగుతున్నారు. కెన్యాకు బలమైన కేంద్ర ప్రభుత్వం ఉండాలా, ప్రాంతీయ స్వయం పాలన ఉండాలా అనే విషయమై రెండు పక్షాల మధ్య తీవ్రమైన ఘర్షణలు జరుగుతున్నాయి.

శ్రీశైలం ప్రాజెక్టు పని ఈ ఏడాది ప్రారంభం

చాగలమర్రి రైతుల సభలో శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డి ప్రకటన

(ఆంధ్రప్రభ ప్రతినిధి) ప్రొద్దుటూరు, ఆగస్టు 29— చాగలమర్రిలో జరిగిన కర్నూలు కడపజిల్లాల రైతుల మహాసభలో ప్రసంగిస్తూ రాష్ట్ర నీటివనరు — విద్యుచ్ఛక్తి శాఖ మంత్రి శ్రీ ఏ.సి. సుబ్బారెడ్డి, శ్రీశైలంప్రాజెక్టు ఏర్పడి తీరుతుందనీ, ఈ సంవత్సరాంతంలోగా పని ప్రారంభమవుతుందనీ అన్నారు.

మైసూరు మహారాష్ట్ర ప్రభుత్వాలతో గల అభిప్రాయ భేదాలను, సంప్రదింపుల ద్వారాను, రాజీమార్గంలోనూ, ఆంధ్ర ప్రభుత్వం పరిష్కరించి తీరుతుందనీ, ఈ ప్రయత్నాన్ని ఎవరూ అపలేరనీ శ్రీ సుబ్బారెడ్డి అన్నారు. "నాగార్జున సాగరం రెండవ దశ నిర్మాణం పూర్తిఅయితే శ్రీశైలం వరకూ అంతా మునిగిపోయి, శ్రీశైలం ప్రాజెక్టు నిర్మాణం అసాధ్యమైపోతుంది. శ్రీశైలం ప్రాజెక్టు 700 మెగా [illegible] విద్యుచ్ఛక్తిని ఉత్పత్తి చేయగలుగుతుంది. రాష్ట్రానికి చాలా ప్రధానమైనది. అందువలన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం శ్రీ నీలం సంజీవరెడ్డి నాయకత్వం క్రింద తగు కృషిచేసి, ఈ ప్రాజెక్టు ప్రాధాన్యాన్ని కేంద్రానికి నచ్చజెప్పి, దీనిని ఆమోదింపజేసుకొంటుంది." అని శ్రీ సుబ్బారెడ్డి అన్నారు.

కేంద్ర వైఖరి

లోక్‌సభలో చర్చ

ఢిల్లీ, ఆగస్టు 29—లోక్‌సభలో శ్రీ పెండేకంటి వెంకటసుబ్బయ్య శ్రీశైలం ప్రాజెక్టు విషయమై ఆగస్టు 24 న అడిగిన ప్రశ్న, నీటి వనరుల—విద్యుచ్ఛక్తి శాఖమంత్రి పార్లమెంటరీ కార్యదర్శి సమాధానాలు:—

శ్రీ వెంకట సుబ్బయ్య:—శ్రీశైలం ప్రాజెక్టు నిర్మాణానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి కేంద్రం అనుమతి ఇచ్చిందా?,

సమాధానం:—లేదు.

ప్రశ్న:—అక్కడ ఉత్పత్తి అయ్యే విద్యుచ్ఛక్తి దేశంలోకల్లా చౌకగా ఉంటుందా?

సమాధానం:—ప్రాజెక్టు నివేదిక తయారైన తర్వాతనే ఆ సంగతి తెలుస్తుంది.

ప్రశ్న:—నాగార్జున సాగరం నిర్మాణం పూర్తి అవుతే, శ్రీశైలం ప్రాజెక్టు నిర్మాణం కష్టసాధ్యమవుతుందని రాష్ట్ర ప్రభుత్వం తెలియజేసినదా? త్వరగా మంజూరు చేస్తారా?

సమాధానం:—ఆంధ్రప్రదేశ్‌నుంచి ఇంకా నివేదిక రానేలేదు.

ప్రశ్న:—శ్రీశైలం ప్రాజెక్టుకు, నాగార్జున సాగరం విద్యుదుత్పత్తి ప్రాజెక్టుకు విడివిడిగా నివేదికలు పంపమని కోరినారా? ఈ రెండూ విడిగా ఉండటం ఆర్థిక కారణాలవలన వాంఛనీయంకాదనీ, ఇవి ఒకే జలాశయానికి ముందు వెనుక భాగాలలో ప్రాజెక్టులని విడిగా ఉంచటం వాంఛనీయంకాదని కేంద్రానికి తెలియజేశారు కదా.

సమాధానం:—ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈ రెండు ప్రాజెక్టులనూ కలిపి పంపలేదు. అవి విడివిడి ప్రాజెక్టులని నిర్ణయించటం జరిగింది కాబట్టి, వాటిని విడివిడిగానే తీసుకుంటారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి నాగార్జున సాగరం నివేదిక అందింది. శ్రీశైలం నివేదిక అందలేదు.

శ్రీ హరిశ్చంద్ర హెడా:—నాగార్జునసాగరం పూర్తికాకమునుపే శ్రీశైలం ప్రాజెక్టునిర్మాణాన్ని చేపట్టారనీ, శ్రీశైలం విద్యుచ్ఛక్తి చాలాచౌకగా ఉంటుందనీ అనే మాట నిజమేగదా?

సమాధానం:—చౌకగా ఉంటుందని ఆశిస్తున్నారు. కానీ ప్రాజెక్టు నివేదిక రానిదే చెప్పటం సాధ్యంకాదు.

శ్రీ కాశీరాంగుప్త:—శ్రీశైలం ప్రాజెక్టు ఎంత శక్తిని ఉత్పత్తిచేస్తుంది?

సభాపతి:—అసలక్కడ ప్రాజెక్టు లేదే!

సమాధానం:—దాని ఉత్పత్తిశక్తి...

ఒక సభ్యుడు:—వేరే ప్రశ్న వేయమనండి!

సమాధానం:—నాదగ్గిర వివరాలున్నాయి.

సభాపతి:—సమాధానం తయారుగా లేదలే ఉన్నది... గౌరవ సభ్యుడు శ్రీ గుప్త...

శ్రీ గుప్త:— సమాధానం ఇస్తున్నారు.

సభాపతి:—దీనికోసం ఇంత కాలయాపన జరగరాదు. సమాధానం తయారుగా లేకపోతే తర్వాత ఇస్తారు.

శ్రీ ఈశ్వరరెడ్డి:—కృష్ణా జలాలను గురించిన తగాదా పరిష్కారం కాలేదు. ఈలోగామరే రాష్ట్రానికైనా, కృష్ణానదీపైన ప్రాజెక్టులు కట్టలానికి అనుమతించారా?

సమాధానం:—లేదు.

శ్రీ శివాజీరావ్ దేశముఖ్:—శ్రీశైలం ప్రాజెక్టుకు వాడుకొనదగు నీటి విషయమై, మహారాష్ట్ర ప్రభుత్వంతో సంప్రదించాలా?

సభాపతి:—అసలు ప్రాజెక్టులేనిదే! దానిని ఆ తర్వాత చూదాం—

జాతీయోత్సవంలో నీగ్రోలపట్ల విచక్షణ

భారతదేశం ఉపసంహరణ

వాషింగ్టన్, ఆగస్టు 29—డిసెంబరులో బాల్టిమోర్ సమీపంలో జరిగే "అఖిల జాతీయ దినోత్సవానికి" పంపిన ఒక భారతీయ వస్తువును ఉపసంహరించుకోవడం జరిగిందని భారత రాయబార కార్యాలయానికి చెందిన ప్రతినిధి ఒకరు నిన్న తెలియజేశారు.

ఈ ఉత్సవం జరిగే ఆవరణలోనికి నీగ్రోలు రాకూడదన్న ఆంక్ష వుండటంవల్ల ఈ విధంగా ఉపసంహరించుకున్నట్లు వారు చెప్పారు. అఖిల జాతీయ సమతా సంఘం విజ్ఞప్తిని పురస్కరించుకుని ఈ చర్య తీసుకొన్నట్లు కూడా వారు తెలియజేశారు.

పరిషత్తుల సమితుల పదవీకాలం

ఐదేండ్లకు పెంచుతూ త్వరలో శాసనం

హైదరాబాదు, ఆగస్టు 29— జిల్లా పరిషత్తుల సమితుల అధ్యక్షుల పదవీకాలాన్ని ఐదేళ్ళు చేస్తూ, ప్రభుత్వం త్వరలో ఒక అసాధారణ శాసనాన్ని జారీ చేస్తుందని మంత్రి డా. చెన్నారెడ్డి చెప్పారు. కాబట్టి సమితులకు, పరిషత్తులకు మే 1964లో ఎన్నికలు జరుగుతాయి.

శాసనసభ్యులు, పార్లమెంటు సభ్యులు సమితులలో పరిషత్తులలో ఓటు హక్కు కలిగి ఉండ వచ్చునని మంత్రి భావించారు. శ్రీ వెహ్రా, వీరికి ఓటు హక్కు ఉండరాదని సలహా చెప్పారు. ఓటు హక్కులేక పోతే, వీరు సమావేశాలకు హాజరు కారని మంత్రి భావిస్తున్నారు. సమితుల పరిషత్తుల [illegible] సవరణ బిల్లు ప్రస్తుతం పరిశీలక మండలి పరిశీలనలో ఉన్నదనీ, శాసన సభ్యులు వీటిలో ఏ హోదాలో ఉండాలో ఆలోచించి ప్రభుత్వం సవరణ సూచిస్తుందని మంత్రి చెప్పారు.

చిత్తూరు ఉపఎన్నిక ప్రధానకులాల తగాదా

శ్రీ సంజీవరెడ్డికి హెచ్చరిక అని శ్రీ తాతాచారి వ్యాఖ్య

చిత్తూరు, ఆగస్టు 29— చిత్తూరు లోక్‌సభ నియోజకవర్గంలో జరిగిన ఉప ఎన్నిక ఫలితం కాంగ్రెసు పట్లగానీ, సజ్జనుడైన కాంగ్రెసు అభ్యర్థి శ్రీ విశ్వనాధరెడ్డి పట్లగానీ ప్రాతికూల్యాన్ని సూచించదని కాంగ్రెసువాది శ్రీ టి. కె. టి. ఎన్. ఆర్. తాతాచారి ప్రకటిస్తున్నారు.

శ్రీ రంగా కాంగ్రెసు మీద కాని కాంగ్రెసు విధానంపై కాని చివరన సజ్జనుడైన శ్రీ విశ్వనాథరెడ్డి మీదకాని విజయం పొందలేదు. ఈ ఉప ఎన్నిక కేవలం రెండు పెద్ద కులాల మధ్య జరిగిన పోటీ. ఉభయులు ఒక్కొక్క పార్టీ జెండాను ఆశ్రయించగా, రాష్ట్రంలో హద్దు మీరిన విధానానికి వ్యతిరేకంగా హెచ్చరిక చేసే నిమిత్తం చిన్న చిన్న కులాల వారు ఇష్టం వచ్చిన పక్షం వహించారు. ఆ విధానం ఫలితంగా అసంపూర్ణత్వం అసమర్థత ప్రతివర్గం ప్రజలకు గొప్ప కష్ట నష్టాలు సంప్రాప్తించినవి. శ్రీ రంగాకు ఓటుచేసిన ప్రజలకు స్వతంత్రపార్టీ విధానాన్ని బలపరచే ఉద్దేశం ఉంటే ఇటీవల జాతీయ ఎన్నికలలోనే ఆ పనిచేసే వారు. 6 నెలల క్రిందట జరిగిన ఆ ఎన్నికలలో వారు శ్రీ అనంతశయనం అయ్యంగారిని 24 వేల ఓట్ల తేడాతో గెలిపించారు.

ఈ ఉప ఎన్నికలో ఆత్మ సంతుష్టితో కూడిన శ్రీ సంజీవరెడ్డి ఉదాసీనత, దుడుకుతనం మాటలు ప్రతిచోటా కులతక్కులను వెంటబెట్టుకొని ఆయన ప్రదర్శించిన ఎటాటోపాలను సరిదిద్ద వలసిందిగా కాంగ్రెసు పెద్దలను హెచ్చరించడం క్షేమదాయకమని భావించారు.

ప్రభుత్వ పరిశ్రమల అజ్మాయిషీ సంఘం

విభేదాలపై కాంగ్రెస్ పక్ష కార్యవర్గ చర్చ

ఢిల్లీ, ఆగస్టు 29— నిన్న హడావిడిగా ఏర్పాటు చేసిన పార్లమెంటు పక్ష కార్యవర్గ ఇష్టాగోష్ఠి సమావేశంలో ప్రభుత్వ పరిశ్రమల అజ్మాయిషీ నిమిత్తం నెలకొల్పదలచిన సంఘ స్వరూపాన్ని గూర్చి ఉభయ సభల సభ్యుల మధ్యగల విభేదాలను చర్చించారు.

కార్యవర్గంలోని రాజ్యసభ సభ్యులు, అజ్మాయిషీ సంఘంలోని లోక్‌సభ సభ్యులతోపాటు తమకు సమాన హక్కులు ఉండేందుకు వీలుగా వాణిజ్య పరిశ్రమల మంత్రి లోక్‌సభలో ప్రవేశపెట్టిన ప్రతిపాదనను సవరించాలని గట్టిగా కోరినట్లు తెలుస్తున్నది.

కార్యవర్గంలోని లోక్‌సభ సభ్యులలో ఎక్కువ మంది అందుకు వ్యతిరేకంగా ఉన్నందువల్ల, న్యాయశాఖ మంత్రి, వాణిజ్య పరిశ్రమల మంత్రి ఉభయ సభల సభ్యులతో సంప్రదించి ఆ విషయమై మరి కొంత పరిశీలించాలని సమావేశంలో నిశ్చయించారు.

ఈ లోగా లోక్‌సభలో ప్రవేశపెట్టిన ప్రతిపాదనపై చర్చ వాయిదా వేయాలని కోరవచ్చునని తెలుస్తున్నది.

రాష్ట్రసరకులరవాణాకై వాగన్ల మంజూరు

రైల్వే, వాణిజ్య ప్రతినిధుల మధ్య చర్చలు

హైదరాబాదు, ఆగస్టు 29— ఆంధ్రప్రదేశ్ నుంచీ వివిధ ప్రాంతాలకు సరకుల ఎగుమతి చేయటానికి వాగన్ల మంజూరులో వ్యాపారులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను గురించి రాష్ట్ర వాణిజ్య మండలి ప్రతినిధులు రైల్వేశాఖ ప్రతినిధుల మధ్య చర్చలు జరిగినవి.

గోవా ప్రాంతానికి సరకులు ఎగుమతి చేసే విషయమై నిబంధనలు సడలించలేదనీ, ఈ ప్రాంతానికి సరకులు సరఫరా చేసే విషయమై బొంబాయిలోని కేంద్ర రైల్వే అధికారులు వాగన్ల పరిమితి నిర్ణయిస్తారనీ, తెలుస్తున్నది.

బొగ్గు రవాణాలు రైల్వే స్టేషన్‌లలో నిల్వ క్షేత్రాలను ఏర్పాటు చేసినందుకు, ఈ క్షేత్రాలలో సరకును దింపి, తిరిగి రవాణా చేయటం వల్ల ప్రతి టన్ను సరకుపై అనవసరంగా రూ. 10 కూలీల క్రింద ఖర్చు అవుతున్నదని వాణిజ్య మండలి ప్రతినిధులు అన్నారు. కానీ బొగ్గు సరఫరా సాఫీగా జరిపించటానికి ఈ విధానం చాలా లాభదాయకమని రైల్వే శాఖ ప్రతినిధులు అన్నారు.

సికింద్రాబాదు నుంచి పొగాకు ఎగుమతికి ప్రస్తుతం మాసానికి 4 వాగన్లు మాత్రము సరఫరా చేస్తుండటం సబబుగానే వున్నదని రైల్వేశాఖ ఉద్యోగులు తెలియజేశారు.

విశాఖపట్నం నుంచి సికింద్రాబాదు మీదుగా బొంబాయికి ప్రత్యేకంగా ఒక రైలు బండిని నడిపించటం వీలుకాదని ప్రస్తుతం బెజవాడ, బొంబాయిల మధ్య నడుస్తున్న రైలు బండి అన్ని అవసరాలను తీర్చగల్గుతున్నదనీ వీ రన్నారు.

పరిశ్రమలకు బొగ్గు సరఫరా చేయటానికి వాగన్ల మంజూరులో ఏలాటి ఇబ్బందులు లేవనీ, ప్రస్తుతం భద్రాచలంనుంచి వెదురు రవాణా కావలసి వున్నందున కొంత ఇబ్బంది పడుతున్నారనీ త్వరలోనే పరిస్థితి కుదుట పడుతుందనీ, ఆ తర్వాత సాఫీగా బొగ్గు రవాణా కాగలదనీ, రైల్వే శాఖ ప్రతినిధులు అన్నారు.

గోదావరి ఆనకట్ట ఎత్తు పెంచే వీలులేదు

రాష్ట్రానికి కేంద్ర సలహా

ఢిల్లీ, ఆగస్టు 29— ధవళేశ్వరంవద్ద గోదావరి ఆనకట్ట తలుపుల ఎత్తును పెంచటం ఆనకట్టకు ప్రమాదం కాబట్టి ఎత్తును పెంచరాదని కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వానికి సలహా ఇచ్చినదని నీటి వనరుల శాఖా మంత్రి శ్రీ అలగేశన్ రాజ్యసభలో శ్రీమతి సీతా యుధ్వీర్ ప్రశ్నకు సమాధానమిచ్చారు.

హైదరాబాదు నగరంలో విద్యుచ్ఛక్తి కొరతను తీర్చటానికి, రెండు గ్యాస్ టర్బైన్లను దిగుమతి చేసుకొనే నిమిత్తం ఒక కోటి రూపాయల విదేశీద్రవ్యాన్ని ఆంధ్రప్రదేశ్‌కు మంజూరు చేసినట్లు కూడా మంత్రి తెలియజేశారు.

ఆకాశవాణి కార్యక్రమాల సలహా సంఘం

ఢిల్లీ, ఆగస్టు 29—సమాచార, ఆకాశవాణి శాఖకు అనుబంధించిన కేంద్ర కార్యక్రమాల సలహా సంఘంలో సభ్యులుగా ముగ్గురిని నియమించారు. వారు: శ్రీమతి ఇళాపాల్ చౌదరి (కలకత్తా), మద్రాసు మాజీ ప్రధాన న్యాయమూర్తి, శాసన మండలి సభ్యుడు అయిన శ్రీ పి. వి. రాజమన్నార్, పార్లమెంటు సభ్యుడు శ్రీ జగన్నాథ్ కౌశల్ (పంజాబ్). వీరి సభ్యత్వ కాలం రెండు సంవత్సరాలు.

శుక్రగ్రహ రాకెట్

కేప్‌కెనెవెరల్ అగ్రం, ఆగస్టు 29—అమెరికా శుక్రగ్రహానికి పంపిన రాకెట్ ఇప్పటికి 200 వేల మైళ్ళు ప్రయాణం చేసిఉంటుందని శాస్త్రజ్ఞులు చెప్పారు.

ప్రయోగంలో వచ్చిన పొరపాటును ఈ రాకెట్ క్రమంగా సవరించుకోగలదని వీరన్నారు. మరి కొంతకాలంలో చాలా ముఖ్యమయిన సమయం ఆసన్నమవుతుంది. అప్పటికి ఈ రాకెట్ శుక్ర గ్రహం సమీపానికి వస్తుంది.

భూగర్భ పరీక్షలను అనుమతించే ఒడంబడిక

రష్యా అంగీకరించదని ప్రకటన

జెనీవా, ఆగస్టు 29— భూగర్భ పరీక్షలకు అనుమతించే అణ్వస్త్ర ఒడంబడిక విషయమై రష్యా ఆలోచించదని నిన్న ప్రకటించింది. సోవియట్ విదేశాంగ శాఖ ఉప మంత్రి శ్రీ వాసిలీకుజ్నెత్సోవ్ ఈ విషయాన్ని నిరాయుధీకరణ సమావేశపు ఉపసంఘంలో స్పష్టంగా చెప్పివేశారు.

ఔషధాల ధరల వృద్ధికి ప్రభుత్వమే కారణం

డాక్టర్ రమేశ్‌గాంధీ విమర్శ

హైదరాబాదు, ఆగస్టు 29— ఔషధాల ధరలు అధికంగా పెరిగిపోవటానికి ప్రభుత్వమే ప్రధాన కారణంగా ఉన్నదనీ, ప్రభుత్వం చౌక ఔషధ విక్రయ శాలలను ఏర్పాటు చేయటంవల్ల నకిలీ మందుల విక్రయాలను అరికటటానికి వీలుండదనీ రాష్ట్ర ఔషధ విక్రయదార్ల సంఘం అధ్యక్షుడు డాక్టర్ రమేశ్ గాంధీ అన్నారు.

చౌక ఔషధ విక్రయశాలలను ఏర్పాటు చేయటంవల్ల, ఔషధాల విక్రయాలలో ప్రభుత్వం వ్యాపారులమధ్య పోటీ ఏర్పడుతుందనీ, ఔషధాల ఉత్పత్తిలో ప్రభుత్వం అధిక ఖర్చులు చేస్తున్నదనీ, ఔషధాలన్నింటిపైన ప్రభుత్వం 10 శాతం సర్‌ఛార్జి విధించినందున ధరలు విపరీతంగా పెరిగినవనీ వీ రన్నారు. ఔషధాలను విలాస వస్తువులుగానో నిత్యజీవితావసర వస్తువులుగానో [illegible] వీలులేకున్నదనీ, ప్రభుత్వ సర్‌ఛార్జీలు కేవలం ఔషధాలపైనే కాకుండా ఔషధాలను పరీక్షించే సీసాలు మొదలగు సరకులపై కూడా ఈ సుంకం విధిస్తున్నారనీ, ఈ విధంగా చేయటంవల్ల ఉత్పత్తి ధరలు 25 శాతం పెరిగినవనీ, ఔషధాలపై 6½ శాతం అమ్మకపు సుంకం విధించాలని హైదరాబాదు కార్పొరేషన్ తలపెట్టినదనీ వీరన్నారు.

ఔషధాల విక్రయాలలో అక్రమమైన పోటీని నివారించటానికి ప్రభుత్వం ధరలు నిర్ణయిస్తూ శాసనం చేయాలని డాక్టర్ రమేశ్‌గాంధీ సూచించారు.

పాకిస్తాన్‌లో సరిహద్దు నేరాలు

కరాచీ, ఆగస్టు 29—నేషనల్ అవామీపార్టీ మాజీ కార్యదర్శి శ్రీ మహమ్మద్ హుస్సేన్ అనాథాను, శ్రీ కలాత్‌ను, మహమ్మద్ అజీత్ ఖాన్‌కురుదీస్‌ను సరిహద్దు నేరాల చట్టం క్రింద అరెస్టు చేశారు. మావలోనూ, మాస్తుంగ్‌లోనూ వీరిని అరెస్టు చేసినట్లు క్వెట్టానుంచి వార్త వచ్చింది.

సోవియట్ నాయకులతో థాంట్ చర్చలు

మాస్కో, ఆగస్టు 28—సమితి కార్యదర్శి ఉథాంట్ నేడు సోవియట్ నాయకులతో చర్చ జరిపారు. ఉథాంట్ ప్రస్తుతం తూర్పు యూరోపులో పర్యటిస్తున్నారు. అధ్యక్షుడు బ్రజ్నేవ్‌తో సహృదయ పూర్వకమైన చర్చలు జరిపినట్లు ఒక అధికార ప్రకటన జరిగింది. విదేశీమంత్రి శ్రీ గ్రోమికోతో కూడా చర్చించారు.

చక్కెర ధరలుపెంచే ఆలోచనలేదు

కేంద్ర ప్రభుత్వ ప్రతినిధి వివరణ

ఢిల్లీ, ఆగస్టు 29—పంచదార పరిశ్రమదారుల కోర్కెలను అనుసరించి చక్కెర ధరలు పెంచేందుకు భారత ప్రభుత్వం ఆలోచిస్తున్నట్లు కొన్ని పత్రికల్లో ప్రచురించిన వార్తలు నిజం కాదని కేంద్ర ఆహార వ్యవసాయశాఖ ప్రతినిధి ఒకరు నిన్న ఖండించారు.

ఆ వార్తలు నిరాధారమైనవని అలాంటి ప్రతిపాదన ఏదీ పరిశీలనలో లేదని పేర్కొన్నారు. పోగా ధరలు పూర్వముఖం పట్టేవిడల అదుపులో పెట్టేందుకు ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉన్నట్లు చెప్పారు.

నాగరాష్ట్రనిర్మాణానికై రాజ్యాంగ సవరణ

బిల్లు ఆమోదం: జనసంఘ్ సభ్యునికి శ్రీ నెహ్రూ చీవాట్లు

ఢిల్లీ, ఆగస్టు 29— నాగారాష్ట్ర నిర్మాణానికై రాజ్యాంగం సవరణ బిల్లును లోక్‌సభ నిన్న ఆమోదించినది. బిల్లుపై ఆరుగంటలసేపు సజీవమైన ఉద్రేకపూరితమైన చర్చ జరిగినది.

జనసంఘ సభ్యుడు శ్రీ యు. ఎమ్. త్రివేది తప్ప మిగతా సభ్యులంతా బిల్లును బలపరిచారు. నాగారాష్ట్ర నివాసులకు కొన్ని ప్రత్యేక అధికారాలు కల్పించే విషయంలో కొందరు సభ్యులు విభేదించారు.

జాతీయైక్యతకు మరింత కృషి చేయవలసిన ఈ సమయంలో 350 వేల మాత్రం జనాభా గల ఇంత చిన్న రాష్ట్రాన్ని ఏర్పాటు చేయడం

(మిగత 2 వ పేజీలో)

నేపాల్ విమానం జాడ ఇంకా తెలియలేదు

ఖాట్మాండూ, ఆగస్టు 29—నిన్న సాయంకాలం ఆయిదు గంటలవరకు మాయమయిన నేపాల్ విమానం జాడ ఇంకా తెలియలేదు. ఆదివారంనుంచి ఈ విమానం కనిపించటంలేదు.

ఆగస్టు 1 వ తేదీ పాకిస్తాన్‌వద్ద జరిగిన విమాన ప్రమాదం పరిశీలనకు వెళ్ళిన భారత, నేపాలీ ఉద్యోగులు ఈ విమానంలో ఉన్నారు.

భారత ఉద్యోగులలో రాయబార కార్యాలయ ప్రధాన కార్యదర్శి, భారత పౌర విమానశాఖలోని ప్రమాదాల ఇన్‌స్పెక్టర్ శ్రీ ఎ. ఎమ్. ఎస్. శాస్త్రి ఉన్నారు.

రెండు హెలికాప్టర్లు నిన్న పరిశీలన జరిపాయి. రెండు భారత విమానశాఖ విమానాలు కూడా పరిశీలనను ప్రారంభించనున్నాయి.

చెరకు బిల్లుపై చర్చకు కాంగ్రెస్‌సభ్యులసమావేశం

ఢిల్లీ, ఆగస్టు 29— సోమవారం లోక్‌సభలో ప్రవేశపెట్టిన చెరకుసప్లై అదుపు (అదుపు అధికారాలు) బిల్లును చర్చించే నిమిత్తం గురువారం పార్లమెంటు కాంగ్రెసు పక్ష సమావేశం ఏర్పాటుచేశారు.

ఈ బిల్లును సవరించవలసి రావచ్చునని కొందరు కాంగ్రెసు సభ్యులు అభిప్రాయపడినందువల్ల దానిపై చర్చ జరగాలని కోరినట్లు తెలుస్తున్నది.

సుంకాల సంఘం సిఫారసుల మేరకుసవరించిన ప్రభుత్వ సూత్రాన్ని అమలులో పెట్టే నిమిత్తం చెరుకుపై అదుపు ఉత్తర్వులను సవరించేందుకు ఈ బిల్లు అధికారం కోరుతున్నది.

భారత సరిహద్దుదాటి పాక్ విమానాల విహారం

అగర్తాలా, ఆగస్టు 29— త్రిపురలోని సబ్రూమ్, బెలోనియా పట్టణాల సమీపంలో మొన్న పాకిస్తాన్ విమానాలు భారత ఆకాశ సరిహద్దునుదాటి సుమారు 10 మైళ్ళు లోపలికి చొచ్చుకువచ్చినట్టు నిన్న ఇక్కడకు చేరిన వార్తవల్ల తెలిసింది. విమానాలు సరిహద్దును పెక్కుసార్లు ఉల్లంఘించి త్రిపుర భూభాగంపై పరిశీలనాత్మక విహారాలు జరిపినట్టు వార్త పేర్కొన్నది.

సంగ్రహ ప్రకటనలు

టెండరు నోటీసు

అనకాపల్లి మునిసిపాలిటీ

ఈ క్రింది పనులకు టెండరు నోటీసులో తెలిపిన షరతులకు లోబడి 5—9—62 తేదీ సా. 4—30 గం. వరకు సీలువేసిన టెండర్లు కోరబడినవి. అవి ఆ తేదీ సా. 5 గం. లకు హాజరైన టెండరుదార్ల సమక్షమున తెరువబడును. మరియు టెండరు ఫారములు, వగైరాలకు మున్సిపల్ ట్రెజరీలో రూ. 3—మరియూ రూ. 1/— చెల్లించి ఆఫీసు పని దినములలో 4—9—62తేదీ సాయంత్రము 4 గంటలవరకు పొందవచ్చును. డిపాజిట్టు ఆ తేదీ 4—00 గంటలలోగా జమకట్టి చలానా టెండరుకు జత పరచవలయును. అన్ని వివరములు, ఆఫీసు పని చేయుకాలములో మునిసిపల్ ఇంజనీరుగారి వద్ద నుండి పొందవచ్చును. ఆమోదించబడిన టెండరుదారు పని ఒకటవ నెంబరుకు రూ. 300 అదనపు డిపాజిట్టు కట్టవలయును.

(1) గాంధీ మార్కెట్టు ఆవరణలో మెటలు రోడ్డు వేయుటకు, మరియు కాలువపై సిమ్మెంటు కప్పురాళ్ళు వేయుట.
ఎస్టిమేటు రూ. 14,500
టెండరు డిపాజిట్టు రూ. 360

(2) మునిసిపల్ ఆఫీసు వద్దనైరా భవనములకు వెల్ల వేయుట.
ఎస్టిమేటు రూ. 400
టెండరు డిపాజిట్టు రూ. 20

కె. రామనాథం, కమీషనర్.

ప్రకటన

ఆంధ్ర విశ్వవిద్యాలయం, వాల్తేరు.

డిగ్రీలు, డిప్లొమాలు, పోస్టు గ్రాడ్యుయేట్ డిప్లమోలు ప్రసాదించే నిమిత్తం రాబోవు స్నాతకోత్సవము 8—12—62 శనివారము సా. 5 గంటలకు వాల్తేరులోని యూనివర్శిటీ కాంపస్‌లో జరుగును. ఈ కాన్వొకేషన్‌లో తమ డిగ్రీలు, డిప్లొమాలు, పోస్టు గ్రాడ్యుయేట్ డిప్లమోలు, స్వయంగాగాని, పరోక్షంగాగాని తీసుకొనదలచిన అభ్యర్థులు నిర్ణీత ఫారములో నిర్ణయించిన రుసుముతోసహా తమ దరఖాస్తులను రిజిస్ట్రారుకు 16—11—62 తేదీగాని, ఆలోగాగాని అందులాగున పంపవలెను. ఇందుకుగాను అవసరమగు దరఖాస్తు ఫారములు యూనివర్శిటీ ఆఫీసునుంచి తెప్పించుకొనవచ్చును.

(అనుమతిని)
కె. వి. గోపాలస్వామి, రిజిస్ట్రార్,
యూనివర్శిటీ ఆఫీసు, వాల్తేరు.

కావలెను

శ్రీ సింహాచలం దేవస్థానం
ఓరియంటల్ హైస్కూలు, సింహాచలం

శ్రీ సింహాచలం దేవస్థానం ఓరియంటల్ హైస్కూలులో గవర్నమెంటు వారి రివైజుడు స్కేల్సు ప్రకారం పనిచేయుటకు యీ క్రింది ఉద్యోగములకు 10—9—62 తేదీ లోగా దరఖాస్తులు కోరబడుచున్నవి. ఇంటర్వ్యూకు కోరిన పక్షమున అభ్యర్థులు తమ స్వంత ఖర్చులతో రావలసియుండును.

ఒక గ్రేడు 1. సంస్కృత పండితుడు:—
వ్యాయ శేక వ్యాకరణ శిరోమణిగాని, విద్యాప్రవీణగాని అయి, సంస్కృతములో పండిట్స్ ట్రెయినింగు అయి ఉండవలెను.

ఒక గ్రేడు 2. తెలుగు పండితుడు:—
భాషాప్రవీణ ఫైనల్ ప్యాసయియుండవలెను. ఒక హయ్యర్ గ్రేడు ఫిజికల్ ట్రెయినింగు ఇన్‌స్ట్రక్టర్ పై ఉద్యోగములకు రిటైరు అయి 60 సంవత్సరములు లోపువారు కూడ దరఖాస్తు చేయవచ్చును. దరఖాస్తుదారులు తమ దరఖాస్తులను క్రిందివారికి పంపుతూ, ఒకకాపీనిఓరియంటల్ స్కూల్స్ ఇన్‌స్పెక్టర్, విజయవాడ—3 వారికికూడ పంపవలయును.

కరస్పాండెంటు.

టెండరు

ఆళ్ళగడ్డ తాలూకా ఆలమూరు గ్రామమునందు సహకార సంఘమునకు గోడౌను కట్టించుటకు అనుమతిపొందిన కంట్రాక్టర్ల వద్దనుంచి సీలువేసిన టెండర్లు ఈ నెల 30—8—62 తేదీలోగా ఈ క్రింద ఉదహరించిన అడ్రసుకు చేరులాగున పంపవలయును. డిపాజిట్టు 100కి 5—00(అయిదురూపాయల)ప్రకారం అడ్వాన్సు చేయవలెను. సదరు సీలువేసిన టెండర్లు డైరెక్టర్ల ఎదుట వాపసుచేసి తక్కువ మొత్తం చూపించిన వారికి కంట్రాక్టు యివ్వబడును.

పని వివరం: ఆలమూరు గ్రామం ఎస్. నం. 186/2 లో గోడౌను కట్టించుటకు 11,400 (పదకొండువేల నాలుగువందల రూపాయలు) మాత్రం.

పూర్తి విషయాలు తెలుసుకొన గోరువారు ఈ క్రింది అడ్రసువారిని అడిగి తెలుసుకొనవచ్చును.

S. RAMI REDDY, President,
Alamore Co-op Society,
Allagadda Tq., Kurnool Dist.

టెండరు నోటీసు

పంచాయతీ సమితి, సంజామల.

సంజామల గ్రామంలో పంచాయతీ ఆఫీసు భవన నిర్మాణముకొరకు 28—9—62 తేదీ సాయంకాలము 4 గంటలకు సీలువేసిన టెండర్లు శ్రీ సంజామల బ్లాకు డెవలప్‌మెంటు ఆఫీసరు గారిచే స్వీకరించబడును. పని విలువ సుమారు రూ. 72,000. ప్రతి టెండరు రూ. 1800 ధరావతుకుగాను ఒక చలానాను కోవెలకుంట్ల సబ్ ట్రెజరీలో (కర్నూల్ జిల్లా) సంజామల సమితి నిధికి చెల్లించి జతపరచి పంపవలెను. టెండరు షెడ్యూల్లు మరి యితర వివరములు 10—9—62 తేదినుండి ఆఫీసు పనిచేయు కాలములో రూ. 10—50 న. పై. చెల్లించి పొందవచ్చును. టెండర్లు 28—9—62 వ తేది సాయంకాలము 5 గంటలకు శ్రీ బి. డి. ఓ. గారిచే తెరువబడును.

(సం) పి. పుల్లయ్య,
మండల వికాసాధికారి, సంజామల.

శుభకృతునామ సంవత్సరం
శ్రావణ బహుళ అమావాస్య
1962 ఆగస్టు 30, గురువారం
అమావాస్య: ఉ. 7—23 గం. వరకు
పుబ్బ: ఉ. 9—21 గం. వరకు
వర్జ్యం: 28—20 ఘడియలకు పైగా

ఆంధ్రప్రభ

1962 ఆగస్టు 30, గురువారం

ధరల పెరుగుదల

జీవితావసర వస్తువుల ధరలు ఇటీవల దేశంలో ఆకస్మికంగా పెరుగ నారంభించినాయి. ఈ ధోరణి గనుక ఇట్లే మరికొంత కాలం కొనసాగితే అనేక విష పరిణామాలను ఎదుర్కొనవలసి వచ్చేమాట నిశ్చయం.

లోగడ ద్వితీయ పంచవర్ష ప్రణాళిక ఉత్తరార్ధ కాలంలో ధరలు పెరిగి జనులను చాల భయపెటాయి. ద్వితీయ ప్రణాళిక మొత్తంమీద యీ ధరల పెరుగుదల నూటికి సగటున 30 వంతులని లెక్కవేయబడింది. ఆహార పదార్థాల ధరలు 27 శాతం పెరుగగా పరిశ్రమలకు కావలసిన ముడి వస్తువుల ధరలు 45 శాతం పెరిగాయి. వీటి విషఫలితాలను తటుకోడం ప్రజకు చాల కష్టమైపోయింది.

తృతీయ ప్రణాళిక తొలి సంవత్సరంలో ఈ ధోరణి మారి ధరలు కొంత తగ్గుదలను సూచించగా సంతోషించాము. 3—6 శాతంగా లెక్కవేయబడిన ఈ తగ్గుదల స్వల్పమాత్రమే అయినప్పటికీ, అక్కడికి అదే అపరూపం కదా! కాని, ఆ తగ్గుదల కేవలం తాత్కాలికమై తిరిగి ఎప్పటి పెరుగుదలలే మనకు సంప్రాప్తించేటట్టున్నాయి.

గత సంవత్సరం ఆగస్టు నెలలో 128—7 గా ఉండిన టోకుధరలసూచి యీ సంవత్సరం ఆగస్టు నెలలో 131.1 కి లేచింది. బియ్యం, జొన్నలు, యితర ఆహార పదార్థాలు, పంచదార, బెల్లం మొదలైన వస్తువుల ధరలు వేర్వేరు ప్రమాణాలలో పెరిగాయి. ఈ ధోరణి ప్రమాదకరమైనదిగా ప్రభుత్వం సైతం గుర్తించక తప్పలేదు.

తృతీయ పంచవర్ష ప్రణాళికపై జరిగిన చర్చలో ప్లానింగ్ మంత్రి శ్రీ నందా ఈ విషయం ప్రస్తావిస్తూ, ప్రభుత్వం ఈ ఆకస్మిక పరిణామాన్ని ప్రత్యేక శ్రద్ధతో గమనిస్తూ, యీ ఉన్న దాని ధరల పెరుగుదల నరికట్టే నిమిత్తం అవసరమైన చర్యలు తీసుకోడానికి ఎంతమాత్రం వెనుకాడబోమని ప్రకటించారు. తీసుకోవలసిన చర్యలను గురించి ఆలోచనలు జరుగుతున్నవని కూడా వక్కాణించారు.

ఈ ధరల పెరుగుదల నరికట్టే సందర్భంలో ఒకవైపున ఉత్పత్తిదారులకు నష్టం లేకుండేటట్టు చూడవలసిన అవసరం ఎంత ఉన్నదో, వినియోగదారుకు కష్టం కలుగకుండా చూడవలసిన బాధ్యత కూడా అంతగానే ఉన్నది. ముఖ్యంగా రెక్కాడితే డొక్కాడని పరిస్థితిలో ఉన్న పేదజనానికి, పరిమితాదాయాలు కలిగిన మధ్యతరగతి కుటుంబాలవారికి యీ ధరల పెరుగుదలలు విషమ పరీక్షలను కల్పించి, అశాంతిని రేకెత్తించడమే కాక, ప్రణాళిక నిర్వహణ ఎప్పటికప్పుడు నూతన సమస్యలు తెచ్చిపెట్టుతూ ఉంటాయి. అన్నివర్గాలవారికి అనుకూలమైన విధంగా ధరలను సముచితమైన స్థాయిలో నిలువరిచ్చగలిగితేతప్ప, ప్రజకు, ప్రభుత్వానికి కూడ క్షేమం లేదు.

అయితే ప్రభుత్వం యీ కార్యక్రమాన్ని ఎలా నిర్వహించగలుగుతుందనేది ఒక చిక్కు ప్రశ్న. ఉత్పత్తి కార్యక్రమాలు యథావిధిగా కొనసాగి, మార్కెట్‌లోకి సరకు పుష్కలంగా వచ్చిపడుతూ ఉంటే, యీ సమస్య అంతగా ఉదయించదు. ధరలు వాటి తోడనే తగ్గుమొగం పట్టుతాయి. ఉత్పత్తి ధరకు నష్టం కలుగకుండే ఉపాయాలను మాత్రం ప్రభుత్వం అప్పుడు అన్వేషించవలసి ఉంటుంది. ఒక వసీసపు ధరకు సరకును ప్రభుత్వమే కొనివెయ్యడం— అటువంటి ఉపాయమే.

ఉత్పత్తి తగినంత పుష్కలంగా లేని పరిస్థితిలో మధ్య దళారీలు విపరీత లాభాలపై దురాశతో సరకును ట్రాక్కపెట్టి, తద్వారా కొరతను మరింత పెంచి, ధరలు ఆకాశపథం అంటేటట్టు చెయ్యడం కద్దు. ఇట్టివారు ఎంతటి దేశద్రోహులో వేరుగా వివరించవలసిన పనిలేదు. శ్రీ నందా యిట్టివారి విషయమై ప్రస్తావించి, వీరిని శిక్షించడానికై కఠిన చర్యలు తీసుకోగలమని ఉద్ఘాటించారు. ఇలాంటి దేశద్రోహులను నిజానికి ఏమిచేసినా పాపంలేదు.

అయితే, యిట్టివారిని కఠినంగా శిక్షించగలమని చెప్పడానికి, చెప్పినట్టు చెయ్యడానికి ఎంతో తేడా ఉంటుంది. శిక్షించడానికి ముందు యిట్టివారిని పట్టుకోడం జరగాలి కదా. అన్ని యంత్రాంగాల్ని, సిబ్బందిని సృష్టి చెయ్యాలి గదా. సామాన్యంగా యివి కంచెయే చేను మేసిన చందంగా తయారైన క్రొత్త సమస్యలను సృష్టి చెయ్యడం కూడా కద్దు. ప్రభుత్వం యీ వైపరీత్యాలకు కూడా తగిన పరిహారం ఆలోచించవలసి ఉంటుంది.

తక్కువ ఆదాయాలవారికి ముఖ్యమైన జీవితావసర వస్తువులు సరసమైన ధరకు అందచేయడానికి పంపిణీ విధానాన్ని తగిన రీతిగా సంస్కరించవలసిన అవసరాన్ని కూడా శ్రీ నందా గుర్తించారు. అవసరమైన రేషనింగ్‌ను విస్తృతంగా అమలు జరపాలంటే, అది ప్రభుత్వానికీ, ప్రజకూ కూడ ఎంతో క్షేమం కల్పించే విషయమే. ఇట్టి పరిస్థితిలో శ్రీ నందా రూపొందించగోరే నూతన విధానాలెట్టివో చూడవలసి ఉంది.

ధరల పెరుగుదల నరికట్టడానికి ఉత్పత్తి కార్యక్రమాలను అవ్యాహతంగా నడిపించడం అత్యావశ్యకమనేది ఎల్లరంగీకరించిందే. తృతీయ ప్రణాళికలో సాధింపదలచిన ఉత్పత్తి లక్ష్యాలన్నీ ఏవిధంగానైనా నరే శాసించితీరడం అవసరం. వాటికి సంప్రాప్తమయ్యే ప్రతిబంధకాలను నిర్మూలించడానికి ప్రభుత్వం ఎట్టి ప్రయత్న లోపం చెయ్యగూడదు.

కనువిప్పు కాగలదా?

చిత్తూరు పార్లమెంటు నియోజకవర్గం ఉప ఎన్నికలో ఆచార్య రంగా కమరిన విజయం స్వతంత్ర పార్టీ సిద్ధాంతాల్లో అక్కడి ప్రజ కేర్పడిన విశ్వాస ఫలితంగానా? అంతకంటే కాంగ్రెస్ విధానాలపట్ల వారి కేర్పడిన వైముఖ్య మనడమే సహేతుకం.

నిన్నగాక మొన్న జనరల్ ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థికి విజయం కట్టబెటిన చిత్తూరు నియోజకవర్గం ఓటర్లకు యింతలోనే స్వతంత్రపార్టీ విధానాలపై అత్యంతమైన భక్తి పుట్టుక వచ్చిందా? కానేరదు. ప్రస్తుతం కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీచేసిన శ్రీ టి. యన్. విశ్వనాథరెడ్డి లోగడ ఆ నియోజకవర్గంలో గెలుపొందిన శ్రీ అనంతశయనం అయ్యంగారికంటే తీసిపోయిన వాడుకాదు. ఆయనకంటే ప్రజావిశ్వాసాన్ని చూరగొనదగిన వ్యక్తి కాంగ్రెస్ వాదులలో మరొకడు లేడు.

ఆచార్య రంగా పేరుగల నాయకుడే కావచ్చు. కాని, స్థానికుడు కాడు. శ్రీ విశ్వనాథరెడ్డి స్వతంత్రపార్టీ నాయకుని స్థాయికి రాకపోవచ్చు. అయినా స్థానికబలిమి గలవాడు.

స్వతంత్రపార్టీ ప్రచారం కోసం యితర రాష్ట్రంనుంచి రాజాజీవంటి నాయకులు రప్పించబడిన మాట నిజమే కాని, కాంగ్రెస్ అభ్యర్థిని శ్రీ కామరాజనాడార్, శ్రీ టి.టి. కృష్ణమాచారి ప్రభృతులు ఆదుకున్నారుగా. డి. యం. కే. రూపంలో స్వతంత్ర పార్టీకి ఒక దుష్టశక్తి తోడైతే, కమ్యూనిస్టుల ద్వారా కాంగ్రెస్‌కు వేరొక దుర్జన సాంగత్యం తటస్థమైంది. అందుచేత లాభంగాని, నష్టంగాని ఒకదాని కొకటి పరిహారమే.

ఈ పరిస్థితులలో కాంగ్రెస్ అపజయానికి కారణం? కాంగ్రెస్ వాదులలో సమైక్యత లోపించడానికి తోడు, కాంగ్రెస్ విధానాలు, ముఖ్యంగా ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన భూమి శిస్తు పెంపకంవంటి శాసనాలు కాంగ్రెసు ప్రజానురాగాన్ని కోల్పోవడానికి ప్రధాన హేతువులు.

కాంగ్రెస్ ప్రభుత్వం భూమి శిస్తులను హెచ్చించడం భావితరాల క్షేమం కోసమే ననడం తగు సమాధానం కాదు. అదెంత సదుద్దేశ పూర్వకమైనా ఈనాటి ప్రజల కడగళ్ళను ప్రభుత్వం పాటించక తప్పుతుందా? ప్రతిపక్షాలవారేకాక, ప్రభుత్వపక్షంలోకూడా అనేకులు బిల్లుకు వ్యతిరేకులున్న విషయాన్ని ప్రభుత్వం గమనించడం అవసరంకాదా? పోనీ ఈ ఎన్నికల ఫలితంగా కాంగ్రెస్ పార్టీ యింతటనైనా మేలుకుంటే అది కొంతమేలే. కాంగ్రెస్‌లోని అంతఃకలహాలు అంతరించడానికి, ప్రజానుకూల్యం లేని కాంగ్రెస్ విధానాల పునర్విచారణకు చిత్తూరు ఎన్నిక ఫలితం దారి చూపెట్టేటట్టయితే స్వతంత్రపార్టీ విజయానికి ఏమంత విచారించ నక్కరలేదు. పార్టీ విభేదాలనుబట్టి కాకుంటే పార్లమెంట్ సభ్యుడుగా నుండదగిన ప్రముఖుడే కదా ఆచార్య రంగా!

పోర్చుగల్‌కు వెళ్లే గోవా జాతీయులు

111మందికి ప్రభుత్వానుమతి ఇచ్చినట్లు శ్రీ నెహ్రూ వెల్లడి

ఢిల్లీ, ఆగస్టు 28—గోవాను విముక్తంచేసిన పిమ్మట పోర్చుగల్‌కు వలస వెళ్ళడానికై అనుమతిని కోరినవారిలో 111మంది గోవా జాతీయులకు అనుమతి నివ్వడం జరిగిందనీ, ఇంకా 59 మందికి సంబంధించిన 51 అభ్యర్థన పత్రాలు ప్రభుత్వ పరిశీలనలో ఉన్నాయనీ ప్రధాని నెహ్రూ నేడు రాజ్యసభలో శ్రీ వి. ఎం. కోర్డియా అడిగిన ప్రశ్నకు లిఖితపూర్వకమైన సమాధానం ఇచ్చారు.

అయితే భారతదేశాన్ని వదలివెళ్ళినవారి సంఖ్య ఖచ్చితంగా తెలియడం లేదు.

నిరుద్యోగులు 3 వేలమంది

గోవా విముక్తం చేయడంతో, గోవాలో పోర్చుగీసువారి సైనిక శాఖలలోనూ, పోలీసు, రేడియో, తదితరమైన సంస్థలలో పనిచేస్తూ ఉండిన గోవా జాతీయులు దాదాపు మూడువేల మంది నిరుద్యోగులయ్యారని విదేశాంగశాఖ సహాయమంత్రి శ్రీమతి లక్ష్మీమీనన్ నేడు రాజ్య సభలో శ్రీ కృష్ణ చంద్రకు తెలియజేశారు.

అటుపిమ్మట వీరిలో కొంతమందిని మళ్ళీ ఉద్యోగాలలోనికి తీసుకున్నారనీ, మిగిలినవారికి ఉద్యోగాలు కల్పించే నిమిత్తం తగుచర్యలు తీసుకున్నారనీ చెప్పారు. ఇటీవల అక్కడ నెలకొల్పిన ఉద్యోగకల్పనల కార్యాలయంలో 600 మంది తమ పేర్లను నమోదు చేయించుకున్నారని కూడా అన్నారు.

ప. ఇరియన్ వ్యవహారాల మంత్రిగా సుబాంద్రియో

జకార్తా, ఆగస్టు 29—ఇండొనీషియా విదేశీ మంత్రి డాక్టర్ సుబాంద్రియోను అధ్యక్షుడు సుకర్నో ప. ఇరియన్ వ్యవహారాల మంత్రిగా నియమించినట్టు విదేశీ కార్యాలయం ప్రకటించింది.

నెదర్‌లాండ్సుతో ఇరియన్ సమస్యలపై సంప్రదింపులుజరిపిన బృందానికి డాక్టర్ సుబాంద్రియో నాయకత్వం వహించారు.

బేసిక్ విద్య —భూదానోద్యమం

శంకర్‌రావ్ దేవ్ వివరణ

సేవాగ్రామ్, వార్ధా, ఆగస్టు 29—సంయుక్తాలిమ్ (బేసిక్ విద్య) కార్యక్రమాల క్రింద భూదానోద్యమానికి ప్రాముఖ్యం ఇవ్వకపోవడం వల్లనే ఈ ఉద్యమం సత్ఫలవంతం కావడం లేదని సర్వోదయనాయకుడు శ్రీ శంకర్‌రావ్ దేవ్ బేసిక్ విద్యా సమ్మేళనంలో మాట్లాడుతూ అన్నారు.

శ్రీ దేవ్ ఇంకా ఇట్లా అన్నారు: "బేసిక్ విద్య ముఖ్యలక్ష్యం గాంధీ కలలుకన్న నవ సమాజాన్ని దేశంలో నెలకొల్పడమే. దేశంలో బేసిక్ విద్య విఫలమైనదని ఉపరాష్ట్రపతి డా. జకీర్‌హుస్సేన్ అన్నారు. విద్యామంత్రి డాక్టర్ శ్రీమాలి అంగీకరించారు. ఇందుకు కారణం బేసిక్ విద్యకు మొదటినుంచి తగిన ప్రాముఖ్యం ఇవ్వకపోవడమే.

"బేసిక్ విద్యాసంఘం సర్వసేవాసంఘ విలీనం 'ఘాతికమైన వివాహం' వంటిదే కాని ఫలితాలు కనుపించలేదు.

"బేసిక్ విద్య బాలలకుమాత్రమే కాదు. యువకులకూ, ఏయోజనులకూ కూడా బోధించాలి."

అఖిల భారత సర్వసేవాసంఘ ఆధ్వర్యాన ఈ సమ్మేళనం జరిగినది. గుజరాత్ విద్యావేత్త శ్రీ దవే అధ్యక్షత వహించారు.

గనికార్మికుల ఆందోళన

కోర్కెలు పరిశీలించక పోతే వచ్చేనెల 11 నుంచి సమ్మె

జెంషెడ్పూర్ (బీహార్), ఆగస్టు 29—భారత జాతీయ ట్రేడ్ యూనియన్ ఆధ్వర్యంలోగల భారత జాతీయ గని కార్మికుల సమాఖ్య కార్యవర్గం మొన్న సమావేశమై, సెప్టెంబరు 11వ తేదీలోగా గని కార్మికుల కోర్కెలను పరిశీలించక పోయినట్లయితే సమ్మె ప్రకటించాలని నిశ్చయించింది. ఈ సమాఖ్య ఒక లక్షమంది కార్మికులకు ప్రాతినిధ్యం వహిస్తుంది. వేతన ప్రమాణాలను, కరువు భత్యాలను పెంచాలనీ, జీతంతో కూడిన సెలవులు వుండాలనీ కార్మికులు కోరుతున్నారు.

బ్యాంకు సిబ్బంది సమస్యపై చర్చలు

బ్యాంకుల సంఘానికి విజ్ఞప్తి

ఢిల్లీ, ఆగస్టు 29— బ్యాంకు ఉద్యోగుల ఉద్యోగ పరిస్థితులను గురించి—దేశాయ్ తీర్పు ప్రాతిపదికగా— సంప్రదింపులు జరిపి పరిష్కారం కుదుర్చుకోవాలని అఖిల భారత బ్యాంకు ఉద్యోగుల సంఘం మరొకసారి భారతీయ బ్యాంకుల సంఘానికి విజ్ఞప్తి చేసింది.

దేశాయ్ తీర్పు అనేక విషయాలలో ఉద్యోగులకు న్యాయం చేయదనీ, అయినప్పటికీ కూడా అందులోని కొన్ని వైరుధ్యాలను తొలగించి సవరింపులు చేసినట్లయితే దాన్ని ఆమోదించడానికి ఇంకా తాను సిద్ధంగానే వున్నట్లు బ్యాంకు ఉద్యోగుల సంఘం తెలియజేసింది.

తిరుపతిలో యువజన కాంగ్రెసు మహాసభలు

హైదరాబాదు, ఆగస్టు 29— తిరుపతిలో ఏర్పాటు చేయుమన్న "శ్రీ వెంకటేశ్వరనగర్"లో సెప్టెంబరు 23 నుంచి భారత యువజన కాంగ్రెసు మహాసభలు జరుగుతవి. భారతదేశంలోని వివిధ ప్రాంతాల నుంచి 5 వేల మంది ప్రతినిధులు, ఇతర సాంస్కృతిక, క్రీడా సంఘాల ప్రతినిధులు పాల్గొంటారు. కేంద్ర దేశీయాంగ శాఖ మంత్రి శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి ప్రారంభోత్సవం చేస్తారు. అమెరికా, రష్యా, బ్రిటన్ ఇండోనీషియా, ఆసియా, ఆఫ్రికా దేశాల ప్రతినిధులు కూడా వస్తారు.

ఈ సందర్భంలో కోతులు, సంస్కృతిక కార్య కలాపాలు, సంగీతం, నృత్యాలు, వాయిద్యం చిత్రలేఖన, ఛాయాచిత్రాలు తీయటం మొదలగు వాటిలో పోటీలు నిర్వహిస్తారు.

భారతదేశానికి సంబంధించిన వివిధఅంశాలపై పెద్ద ప్రదర్శన కూడా ఏర్పాటు చేయనున్నారు. వివిధ రాష్ట్ర ప్రభుత్వాలు, కేంద్ర ప్రభుత్వ వ్యాపార సంస్థలు ప్రదర్శన శాలను ఏర్పాటు చేస్తవి.

కంబోడియాలోని ప్రపంచ సభకు కృశ్చేవ్ రాక?

ఫ్నామ్‌పెన్, ఆగస్టు 29— కంబోడియాలో జరిగే అంతర్జాతీయ మహాసభకు హాజరుకావడానికి శ్రీ కృశ్చేవ్ తన సంసిద్ధతను ప్రకటించినట్టు కంబోడియా వార్తాసంస్థ ప్రకటించింది. కంబోడియా రాజు శ్రీ సిహనౌక్ లేఖకు సమాధానంగా ఈ సమాధానం వచ్చింది.

లావోస్ తాటస్థ్యాన్ని గుర్తించి, దాని వర్తింపజేయడానికి హామీ యిచ్చిన దేశాలను సమావేశపరచి, కంబోడియా తాటస్థ్యాన్ని గుర్తింపజేయడానికి సమావేశం జరపాలని శ్రీ సిహనౌక్ ప్రయత్నాలను ప్రారంభించారు.

బాబూరాజేంద్రప్రసాద్ 78 వ జన్మదినోత్సవం

హైదరాబాద్, ఆగస్టు 29—సెప్టెంబరు 7న మాజీ రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్రప్రసాద్ 78వ జన్మదినోత్సవం హైదరాబాద్‌లోనిలేక్‌వ్యూ వసతిగృహంలో నిరాడంబరంగా జరుపుతారు. ఆ రోజున డాక్టర్ ప్రసాద్ గౌరవార్థం ఒక సన్మాన సభను ఏర్పాటు చేయాలని కార్పొరేషన్ సంఘం తీర్మానించుకొంది.

నారాయణి వరదల్లో 30 గ్రామాల మునక

4 వేలమంది నిర్వాసులు

ఖాట్మాండూ, ఆగస్టు 29— నారాయణి నది వరదలలో 30 గ్రామాలు మునిగిపోయాయి. 4 వేల మంది నిర్వాసులయ్యారని, పశ్చిమ నేపాలు పట్టణం భైరవనుండి తెలియవచ్చింది.

నిర్వాసులు అడవులలో తలదాచుకొంటున్నారు. పారుగు గ్రామాలకు చెందిన మరి వెయ్యి మంది కూడా అడవులకే చేరారని ఈ వార్తద్వారా తెలిసింది.

ఈలోగా గత వారంనుంచి ఉధృతమైన వరదలతోఉన్న త్రిశూలి నది శాంతింపసాగింది. నీటిమట్టం 15 అడుగులుతగ్గింది. త్రిశూలివద్ద 32 ఇళ్ళు, ఒకదేవాలయం, ఒక వంతెన వరదలకు పూర్తిగా తుడిచిపెట్టుకు పోయాయి.

వరద నివారణ బృందం ఖాట్మాండూ నుంచి త్రిశూలికి వచ్చింది. తీవ్ర వర్షపాతం వల్ల ఖాట్మాండూ త్రిశూలి మధ్యగల 50 మైళ్ల రోడ్డు చాలా పాడయింది.

దక్షిణ నేపాల్‌లో భాగ్మతి నది 10 గ్రామాలను ముంచివేసింది. పంటలు చాలా నష్టమయాయి. ఆరుగురు సైనికులు, ఇద్దరు పౌరులు ఈ వరదలలో కొట్టుకు పోయారని తెలుస్తోంది. వీరి జాడ ఇంతవరకు తెలియలేదు.

దుమ్రాన్ రైలు ప్రమాదం దర్యాప్తు వాయిదా

పాట్నా, ఆగస్టు 28—దుమ్రాన్ రైలు ప్రమాదాన్ని గురించి దర్యాప్తు చేస్తున్న త్రిసభ్య సంఘం కొన్ని సాక్ష్యాలను పరిశీలించినమీదట విచారణను నిరవధికంగా వాయిదా వేసింది. మళ్ళీ విచారణ కొనసాగించవలసిన అవసరం ఉందనిపిస్తే అందుకు సంబంధించిన అధికారులకు తర్వాత తెలియజేస్తామని త్రిసభ్య సంఘం అధ్యక్షుడు శ్రీ బిషన్ నారాయన్ చెప్పారు. ప్రమాదం సందర్భంగా ఇద్దరు రైల్వే ఉద్యోగులపై నేరారోపణచేశారు. వారిపై బక్సార్ కోర్టులో విచారణ జరుగుతున్నది. ఇప్పుడు దర్యాప్తును కొనసాగించితే కోర్టు కార్యక్రమాన్ని ధిక్కరించినట్లవుతుందనే అభిప్రాయంతో త్రిసభ్య సంఘం విచారణను వాయిదా వేశారు.

బక్సార్ కోర్టులో ఈ కేసుపై విచారణ ఈ నెల 30 వ తేదీన ప్రారంభమవుతుంది.

బరైలీ వద్ద కృష్ణాష్టమి అల్లర్లు

ఐదుగురి మృతి: 32 మంది అరెస్టు

లక్నో, ఆగస్టు 29—బరైలీ జిల్లాలోని షాహి గ్రామంలో శుక్రవారం జరిగిన అల్లర్ల సందర్భంగా ఇంతవరకు 32 మందిని అరెస్టు చేశారు. అల్పసంఖ్యాక మతస్థులువున్న ఒక సందులోనుంచి కృష్ణాష్టమి ఊరేగింపు సాగించడంతో అల్లర్లు జరిగాయి. అల్లర్లలో ఐదుగురు మరణించారు. 19 మంది గాయపడ్డారు.

సింహళ ఆర్థికమంత్రిగా శ్రీ సిల్వా నియామకం

కొలంబో, ఆగస్టు 28—సింహళం ఆర్థిక శాఖ మంత్రిగా శ్రీ పి. పి. డిసిల్వా నేడు ఉదయం ప్రమాణ స్వీకారం చేశారు. గత శనివారం నాడు శ్రీ ఫెలిక్స్ ఆర్. డియాస్ తమ మంత్రి పదవికి రాజీనామా నివ్వడంవల్ల ఈ ఖాళీ ఏర్పడింది. శ్రీ సిల్వా ఆర్థిక శాఖతోపాటు క్రితంలో తాము నిర్వహిస్తూవచ్చిన ఇతర శాఖలను కూడా నిర్వహిస్తారని ప్రకటించారు. ఇకపోతే శ్రీ డియాస్‌ను మంత్రివర్గంలోని ఏదైనా ఇంకొక శాఖను తీసుకొనవలసిందిగా ఆహ్వానించవచ్చునని తెలుస్తోంది.

అల్జీరియా రాజకీయసంఘానికి కమ్యూనిస్టు సమర్థన

అల్జీరియా, ఆగస్టు 28—అల్జీరియా కమ్యూనిస్టుపార్టీ నిన్న రాజకీయ సమన్వయ సంఘాన్ని సమర్థిస్తున్నట్టు ఒక ప్రకటన చేసింది. నాల్గవ విలయా సైనిక సంఘం రాజకీయ సమన్వయ సంఘాలమధ్య అధికారానికై వివాదం జరుగుతున్నది. ఈ సందర్భంలో సమన్వయ సంఘానికే అధికారం చెందాలని ఈ ప్రకటనలో పార్టీ వెల్లడించింది.

కెయిరోలో 27 మంది రైతుల మృతి

కెయిరో, ఆగస్టు 28—పొలంలో పనిచేసే 27 మంది యువకులు, యువతులు ట్రాక్టరు వెనుకనున్న బండిలో వెళ్తూండగా, ట్రాక్టరు నుంచి ఆ బండి వేరై పక్క కాలువలో పడింది. అందరూ మునిగిపోయారు. ఈ సంఘటన కైరోకు 60 మైళ్ల నైరుతిదిశగా ఫెయూమ్ వద్ద జరిగింది.

శ్రీ పి. యస్. జి. రావు కాలధర్మం

మద్రాసు, ఆగస్టు 28—డి. జే. కీమర్ అండ్ కంపెనీ మేనేజరుగా ఉండి విరమించిన శ్రీ పి. యస్. జి. రావు గత శనివారం గాంధీ నగరులో తన స్వగృహమందు 62 ఏట చనిపోయారు. మొదట ఎలెక్ట్రికల్ ఇంజనీరుగా పనిచేసి ఈయన తరువాత యీ అడ్వర్టైజింగ్ కంపెనీలోచేరి 1959 లో అందులోనుండి విరమించారు. ఆయన కొంతకాలం మద్రాసు రోటరీ క్లబ్ అధ్యక్షుడుగా ఉండినారు. వారికి 5 కుమారులు ముగ్గురు కుమార్తెలు ఉన్నారు.

ఢిల్లీ, ఆగస్టు 29—లాహోరు హైకోర్టు మాజీ న్యాయమూర్తి బక్షీ టేక్‌చంద్ నిన్న ఇక్కడ మృతి చెందారు. వీరి వయస్సు 79 సంవత్సరాలు. వీరు చాలాకాలంగా జబ్బుతో తీసుకుంటున్నారు.

నాగా రాష్ట్రం

(1 వ కాలం తరువాయి)

సంచిది కాదని మరికొందరు విమర్శించారు. శ్రీ త్రివేది విమర్శలు మాత్రం మరింత ఉద్రేకపూరితంగా ఉన్నాయి.

శ్రీ నెహ్రూ: సభ్యునికి పూర్తి గౌరవం ఇస్తూ మాట్లాడాలంటే శ్రీ త్రివేది జాతీయవాది కాదని తేలుతున్నది.

ఈ వ్యాఖ్యతో సభ పూర్తిగా స్తబ్దం అయిపోయింది.

శ్రీ త్రివేది తన స్థానంలో చిన్నగా లేచి మెల్లగా మాట్లాడుతూ 'మీరు చాలా దూరం పోతున్నారు'—అని వ్యాఖ్యానించారు.

శ్రీ నెహ్రూ జాతీయైక్యతను గురించి శ్రీ త్రివేది దృక్పథం సరికాదు. భారతదేశంలో ప్రాచీన కాలంనుంచి వివిధ కులాలు మతాల వర్గాలమధ్య సహనం సహకారం వెల్లివిరుస్తున్నాయి. ఏకత్వంలో అనేకత్వం అనేకత్వంలో ఏకత్వమే భారత సంస్కృతి ప్రత్యేకత. కాని శ్రీ త్రివేది దృక్పథంలో ముస్లింలు, క్రైస్తవులు, హిందువులు కాని ఇతరు లందరూ జాతీయ హోదులు కారని.

శ్రీ త్రివేది: అది కాదు నే చెప్పేది.

శ్రీ నెహ్రూ: అయితే చాలా మంచిది. భారతదేశం అంటే, హిందువులు, ముస్లింలు, బౌద్ధులు, క్రైస్తవులు, నాస్తికులు, ఈ దేశంలో నివసించే ప్రతి ఒక్కరూ అని శ్రీ త్రివేది నమ్ముతున్నారనే అనుకొందాము. అయితే భారతదేశంలో ఉన్న ప్రతి ఒక్కడూ అసలయిన జాతీయవాది అన్నమాట. దీన్ని మనమంతా అర్థం చేసుకోవాలి.

ఒక సిక్ సభ్యుడు: మల్లీ (సిక్కులు) మరిచిపోకండోయ్ (సభలో నవ్వులు)

శ్రీ త్రివేది: తమ భారతీయుడుగా నమ్మిన ప్రతి ఒక్కనికీ (కులాలతో సంబంధం లేకుండా) భారతదేశంలో నివసించే హక్కు ఉండాలి.

శ్రీ నెహ్రూ: అంతే. శ్రీ త్రివేది చెప్పినట్లు జాతీయవాదులు అయిన అందరికీ ఆ హక్కు ఉంటుంది. కానీ శ్రీ త్రివేదికంటే మించినవారంతా తక్కువ జాతీయ వాదులేం కాదు. అసలు శ్రీ త్రివేదియే జాతీయవాది కాదనుకొంటాను. కారణం జాతీయ తత్వం అంటే ప్రతి ఒక్కడికి సంబంధించినది కాబట్టి.

శ్రీ త్రివేది: మీరు చాలా దూరం పోతున్నారు.

శ్రీ నెహ్రూ: సభ్యునిపట్ల పూర్తి గౌరవంతో నే నలా అన్నాను (నవ్వులు) జాతీయ తత్వం ఎంత గొప్పదయినప్పటికీ ఒక మతానికి పరిమితం కాదనే నే నన్నాను. ప్రతి ఒక్కడూ ప్రతిదాన్ని గురించీ జాతీయతత్వం ప్రాతిపదికగా మాట్లాడటం మోజు అయిపోయింది—అట్లా మాట్లాడకపోతే తను జాతీయతత్వానికి అనుకూలుడుగా అందరూ భావించరనేమో.

గవర్నర్‌కు ప్రత్యేక అధికారాలను శ్రీ నెహ్రూ సమర్థించారు.

చర్చలో శ్రీయుతులు పి. కె. దేవ్, రామచంద్ర విఠల్ బడే, శ్రీమతి రేణూ చక్రవర్తి ప్రభృతులు పాల్గొన్నారు.

చర్చకూ శ్రీ నెహ్రూ సమాధానం చెప్పుతూ ఈ బిల్లు చరిత్రను వివరిస్తూ, నాగాలను మిత్రులుగానూ, అందరితో సమాన హక్కులుగల పౌరులుగాను చూడటమే ఈ బిల్లు లక్ష్యమని తెలిపారు.

నాగారాష్ట్రానికి పూర్తి అధికారాలు

లోక్‌సభలో నెహ్రూ ప్రకటన

ఢిల్లీ, ఆగస్టు 28—నాగా రాష్ట్రంలో ఇప్పుడు ప్రశాంత పరిస్థితి ఏర్పడినది కాబట్టి అన్ని ఇతర రాష్ట్రాలవలెనే ఈ రాష్ట్రానికి పూర్తి అధికారాలు లభిస్తాయని ప్రస్తుతానికి మాత్రం స్వతంత్రాధికారాల విషయంలో కొన్ని పరిమితులు ఉంటాయనీ ప్రధాని శ్రీ నెహ్రూ లోక్‌సభలో ప్రకటించారు.

నాగారాష్ట్ర నిర్మాణానికై లోక్‌సభలో రెండు బిల్లులు ఉన్నాయి. నాగారాష్ట్రం దేశంలో 16 వ రాష్ట్రం అవుతుంది.

క్రీడలకు అవకాశాల అభివృద్ధికి కృషి చేయడానికై తంతి తపాలాశాఖ కేంద్ర కార్యాలయంలో అసిస్టెంట్ డైరెక్టర్ పదవిని కల్పించారని ఉపమంత్రి శ్రీ భార్గవ తెలిపారు.

లావోస్ మిశ్రమ మంత్రి మండలి

తమ తమశాఖలలో పని ప్రారంభం

వియంటైన్, ఆగస్టు 28—లావోస్ ప్రధాని శ్రీ సోవన్నా ఫౌమా నిన్న ఒక ప్రకటనచేస్తూ నూతన మిశ్రమ ప్రభుత్వం వివిధ శాఖ బాధ్యతలను నేడు తీసుకొన్నదని, ఇక కుడిపక్ష బూన్‌ఫూం ప్రభుత్వం పూర్తిగా పదవీ విరమణ చేసినట్టే అని చెప్పారు.

ఇక శ్రీ ఫౌమా రాజ పతన్నాసు లువాంగ్ ప్రభాంగ్‌లో దర్శించి రాజకీయ పరిస్థితిని వివరించి చెప్తారు. ఈ పదవీ స్వీకరణతో లావోస్‌లో శ్రీ ఫౌమా మిశ్రమ ప్రభుత్వాన్ని సుస్థిరంగా ఏర్పాటు చేసినట్టే అవుతుంది.

కేంద్రపాలిత ప్రాంతాల రాజకీయ వ్యవస్థ

గురువారం లోక్‌సభలో సవరణబిల్లు ప్రతిపాదన

ఢిల్లీ, ఆగస్టు 29—కేంద్ర పాలిత ప్రాంతాల రాజకీయ వ్యవస్థ విషయంలో ప్రభుత్వ నిర్ణయాలను పొందుపరుస్తూ దేశీయాంగ మంత్రి శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి రేపు 14 వ రాజ్యాంగ సవరణ బిల్లును లోక్‌సభలో ప్రవేశపెట్టుతారని భావిస్తున్నారు.

ఈ బిల్లు పుదుచ్చేరి గోవా డామన్ డయ్యూ హిమాచల ప్రదేశ్ మణిపూర్ త్రిపుర ప్రాంతాలకు సంబంధించి ఉంటుందని తెలుస్తున్నది.

రేడియో

(శుక్రవారం ఆగస్టు 31)

తెలుగులో వార్తలు :
ఉదయం 7; మధ్యాహ్నం 1-50
సాయంత్రం 7 గం

ఆంగ్లములో వార్తలు :
ఉదయం 8; మధ్యాహ్నం 1-30;
సాయంత్రం 9 గం.

హైదరాబాద్ (ఎ)

405.4 మీటర్లలో ఉదయం: 6—30 సుప్రభాత్, 6—35 భక్తిరంజని: వివిధ వాగ్గేయకారుల దేవీ కీర్తనలు, 6—55 కార్యక్రమ వివరణ, 7—00 తె. వా. 7—15 గాంధీమార్గము (విజయవాడనుండి రిలే), 7—30 వి. బాలసుబ్రహ్మణ్య భాగవతర్, 8—00 ఆం. వా. 8—15 హి. వా. 8—30 హిందూస్థానీ సంగీత శిక్షణ: రాగజైజైవంతి, మధ్యాహ్నం: 11—40 మాధ్యమిక పాఠశాలలకు విజయవాడనుండి రిలే), 12—10 మాధ్యమిక పాఠశాలలకు (ఉర్దూ), 12—30 కార్మికుల కార్యక్రమము (విజయవాడనుండి రిలే), 1—00 స్త్రీ సంసార్ (హిందీ), 1—30 తనదుక్ హుస్సేన్: ఖయాల్, 1—50 తె. వా. 2—10 ఉ. వా. సాయంత్రం: 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 7—00 తె. వా. 7—15గాంధీ వథ్ (హిందీ), 7—30 కర్ణాటక సంగీత కచేరీ (మద్రాస్‌నుండి రిలే) 9—00 ఆం. వా. 9—15 ఉ. వా. 9—30 నాటిక (విజయవాడనుండి రిలే), 9—45 ఫురుకీ బాత్ నాటిక (హిందీ) 10—15 తనద్దుక్ హుస్సేన్ ఖయాల్ 10—30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్ (బి)

60.12 మీటర్లలో మధ్యాహ్నం:12—10 వి. సరస్వతి: వీణ, 1—00 ఎస్. ఎల్. ఎస్. శాస్త్రి: వయొలిన్, 2—00 వాతావరణ సూచన, వి. బాలసుబ్రహ్మణ్య భాగవతర్ సాయంత్రం: 6—15 గ్రామస్థుల కార్యక్రమం, 7—00 తె. వా. 7—15 గ్రామస్థుల కార్యక్రమము, 9—00 ఆం. వా. 9—15దేశభక్తుని త్యాగశీలము (ప్రసంగం (విజయవాడ నుండి రిలే), 9—45మణి మంజూష, సంగీత కచేరిల నుండి కొన్ని ఘట్టాలు ఎస్. వి. పార్థసారధి, కె. రంగాచారి, తెమ్మంగుడి శ్రీనివాస అయ్యర్,మైసూర్ టి. చౌడయ్య 10—30వాతావరణ, సూచనప్రసార సమాప్తి.

విజయవాడ :

357.1 మీటర్లలో ఉదయం: 6—30 శుభోదయం, 6—35 భక్తిరంజని (హైదరాబాద్‌నుండి రిలే) 6—55 ప్రసార తరంగిణి, 7—00 తె. వా 7—15 గాంధీ మార్గము, 7—30 హైదరాబాద్ వలె, 8—00 ఆంగ్ల వా. 8—15 హి. వా. మధ్యాహ్నం: 11—30 రాష్ట్రగానము, 11—40 మాధ్యమిక పాఠశాలలకు, 12—10 గానసుధ, 12—30 కార్మికుల కార్యక్రమము, 1—00పాడుకున్న విశ్వనాథం: వీణ, 1—30 లలిత సంగీతం, 1—50 తె. వా. 2—00 వాతావరణ సూచన, సాయంత్రం: 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—15 గ్రామస్థుల కార్యక్రమం, 7—00 తె. వా. 7—15 7—15 గ్రామస్థుల కార్యక్రమము, 7—30 సంగీత కచేరి (మద్రాస్‌నుండి రిలే) 9—00 ఆం. వా. 9—15 దేశభక్తుని త్యాగశీలము (కొండా వెంకటప్పయ్య) ప్రసంగము వి. సూరు నారాయణ, 9—30 సుమేధుడు నాటిక రచన: వి. శివరామారావు, 9—45 పాలుమ్మి విశ్వనాథం; వీణ 1రా—30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మద్రాసు (ఎ)

416.7 మీటర్లలో ఉదయం 6—45 మంగళగానం, 7—15 వాద్య గోష్ఠి, 8—00 మధురగీతం, మధ్యాహ్నం: 12—30 మాధ్యమిక పాఠశాలలకు, 1—00 హిందూస్థానీ సంగీతం, 1—30 గానమంజరి, 1—40 హిం. వా. 1—50 వాతావరణ సూచన, గీతమంజరి, 2—40 విరామ సంగీతం, 2—45 పాఠశాలలకు (తెలుగు) సాయంత్రం5—30 ముఖవీణ: నిలయవిద్వాంసుడు, 6—00 భజన్, 9—00 వాద్యగోష్ఠి, 9—15 కదంబం, 10—00 సంగీతామృతం, 10—30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మద్రాసు (బి)

211.3 మీటర్లలో ఉదయం:7—00 తె. వా. 7—15 సంగీతమంజరి, 7—30 లలితా సహస్రనామం అమృతానందయోగి 8—00 ఆం. వా. మధ్యాహ్నం 1—00 వాదర్‌నిస్సి స్త్రీలకు 1—30 ఆం.వా. 1—40 గీతమంజరి, 1—50 తె. వా. 2—00 మధురగీతం, సాయంత్రం: 5—30 పాశ్చాత్య సంగీతం, 5—50 స్థానిక ప్రకటనలు వాణిజ్య వార్తలు (ఆంగ్ల) 6—00 ఆ. వా. 6—20 వి. మీనాక్షి 7—00 తె. వా. 7—15 సంగీతమాల, 7—37 (టి. వి. సుబ్బారాయం. ఆర్. ఎస్. గోపాలకృష్ణన్: వయొలిన్, దండమూడి రామమోహనరావు: 9—00 ఆం. వా. 9—30 పాశ్చాత్య సంగీతం, 10—30 ప్రసార సమాప్తి.

మద్రాసు (సి)

193.5 మీటర్లలో వివిధభారతి (రిలే).

బెంగాల్‌లో తలసరి విద్యుచ్ఛక్తి వాడకం

మిగతా రాష్ట్రాలన్నింటి కంటె ఎక్కువట

ఢిల్లీ, ఆగస్టు 29—తలసరి విద్యుచ్ఛక్తి వాడకంలో దేశమంతటిలోకి పశ్చిమ బెంగాల్‌కు ప్రథమ స్థానం లభిస్తుందని నిన్న లోకసభలో విద్యుచ్ఛక్తి మంత్రి ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. పశ్చిమ బెంగాల్‌లో వాడకం 88.9 కిలోవాట్లు. మహారాష్ట్రానికి రెండవ స్థానం లభిస్తుంది. ఆ రాష్ట్రంలో వాడకం 75.4 కిలోవాట్లు.

రిన్‌టాన్
తాంబూల
మాత్రలు

వడిశము, కఫము,
అజీర్ణము, వినిని, హరించు;
శ్రేష్ఠమైన సువాసన గలవి.......

యూనివర్సల్ కెమికల్ ఇండస్ట్రీస్, మదరాస్-7

పాతకాలం
నుంచి
వర్తమానానికి

2 x 2

ఫుల్ వాయిల్స్ మరియు లెనోన్

మఫత్ లాల్
గ్రూప్

న్యూ షర్రాక్ (షర్రాక్), అహమ్మదాబాద్ • న్యూ షర్రాక్, నడియాద్. స్టాండర్డ్, బొంబాయి • స్టాండర్డ్, (న్యూ చైనా), బొంబాయి • స్టాండర్డ్ డివాన్ • ససూన్, బొంబాయి • ససూన్ (న్యూ యూనియన్), బొంబాయి • సూరత్ కాటన్, సూరత్ మఫత్‌లాల్ ఫైన్, నవ్‌సారి • గగల్‌భాయ్ జూట్, కలకత్తా • ఇండియన్ డైస్టఫ్, బొంబాయి •

Graphic MF 57

గ్రామాలకు మంజూరైన ఇళ్లన్నీ నిర్మించలేదు

రాష్ట్రాలకు డబ్బు ఇచ్చినా ఫలితం లేకపోయిందట

ఢిల్లీ, ఆగస్టు 28— గ్రామీణ గృహ నిర్మాణ పథకాల క్రింద ఐదేళ్లకు 35060 ఇళ్లు మంజూరుచేసి రూ. 42133 వేలు డబ్బు కూడా సహాయం చేయగా రాష్ట్రాలు 10567 ఇళ్లు మాత్రమే నిర్మింపగలిగాయని మంత్రి శ్రీ ఎం. సి. ఖన్నా రాజ్య సభలో వెల్లడి చేశారు.

ఐదేళ్లగడువు 1962 మార్చి మాసాంతంతో పూర్తి అయినది.

శ్రీ దేవకీనందన్ నారాయన్ ప్రభుతులు మూడవ వంతు ఇళ్లు మాత్రమే నిర్మింప గలగడం ఏమిటి?

ఉపమంత్రి శ్రీ జగన్నాధరావు: రాష్ట్ర ప్రభుత్వాలు ఈ కార్యక్రమాలకు ప్రాముఖ్యం ఇవ్వలేదు. తగినంత సాంకేతిక సిబ్బంది కూడా లేదు.

బ్రిటిష్ఇండియా కార్పొరేషన్ పై చర్చలు, ఉద్రేకాలు

బ్రిటిష్ ఇండియా కార్పొరేషన్‌పై లాజ్య సభలో ఉద్రేకపూరితమైన చర్చ జరిగింది. ఈ సంస్థలో 45 శాతం వాటాలు జీవిత భీమా సంస్థకు ఉన్నాయి.

ఈ సంస్థ జాతీయాకరణను రద్దు చేస్తున్నారని స్వతంత్రపార్టీ నాయకుడు శ్రీ దాహ్యాభాయ్ పటేల్ ఆరోపించారు.

పరిశ్రమల మంత్రి శ్రీ నిత్యానందకనుంగో ఈ ఆరోపణను తిరస్కరించారు. కానీ కొద్ది రోజుల క్రితమే ఆర్థిక శాఖ ఉపమంత్రి ఈ విషయాన్ని స్పష్టం చేశారని శ్రీ పటేల్ తెలిపారు.

చర్చ ప్రారంభింపడానికి మంత్రి అంగీకరిస్తూ గడువు కోరారు.

ప్రభుత్వ కార్యాలయాలు వేటినీ ఢిల్లీ బయటి ప్రాంతాలకు బదిలీచేసే ఉద్దేశం ప్రస్తుతానికి లేదని మంత్రి శ్రీ ఖన్నా తెలిపారు.

భారతీయుల చిత్రవధ:
గోవా ప్రతినిధుల ఎన్నికలు

మొజాంబిక్‌లో ఆరుగురు భారతీయులను చిత్రవధ చేశారన్న సమాచారంలో నిజానిజాలను దర్యాప్తు చేయవలసినదిగా సంయుక్త అరబ్ రిపబ్లిక్ ఉద్యోగులను భారత ప్రభుత్వం అభ్యర్థించినట్లు విదేశాంగశాఖ ఉపమంత్రి శ్రీ దినేశ్‌సింగ్ తెలిపారు.

గోవా ప్రతినిధుల మండలి ఎన్నికలు వీలయినంత త్వరలో జరిపే నిర్ణయం జరిగినట్లు శ్రీ దేవకీనందన్ నారాయన్‌కు శ్రీమతి విూవన్ తెలిపారు.

భారతీయ చలనచిత్రాల ఎగుమతుల వల్ల 1961లో రాబడి కొద్దిగా తగ్గినదని సమాచారశాఖ ఉపమంత్రి శ్రీ శ్యామ్‌నాద్ వెల్లడి చేశారు.

ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్

పరీక్షలు—స్పెషల్ అండ్ డిపార్టుమెంటల్ టెస్టులు డిసెంబరు, 1962

రాబోవు స్పెషల్ డిపార్టుమెంటల్ టెస్టులు ఈ కమీషన్‌చే 1962 డిసెంబరులో జరుపబడును. స్పెషల్ టెస్టులకు దరఖాస్తులు కమీషన్ ఆఫీసుకు 1—10—62న గాని, ఆలోగాగాని చేరవలెను. డిపార్టుమెంటల్ టెస్టులకు దరఖాస్తులు ఆయా ఆఫీసుల లేదా డిపార్టుమెంటుల హెడ్సుకు 24—9—62 న గాని ఆలోగాగాని చేరవలెను.

దరఖాస్తు ఫారములు లిఖితపూర్వకమైన రిక్విజిషన్‌మీద హైదరాబాద్—1, జాంబాగ్ ఏ. పి. పి. ఎస్. సి. సెక్రటరీనుంచి పొందవచ్చును. ఇందుకుగాను అభ్యర్థులు స్వంత అడ్రెసు వ్రాసి, 15 న.పై. పోస్టేజి స్టాంపులు అంటించిన కవరు పంపవలెను. స్వంత అడ్రెసు వ్రాసిన కవరు పై భాగమునను, కమీషనుకు అడ్రెసు చేసిన కవరు పై భాగమునను అభ్యర్థులు తాము ఏ టెస్టుకు దరఖాస్తు పెట్టుతున్నారో సదరు టెస్టు పేరు ఉదహరించవలెను. అట్టి కవరు లేకుండా పంపే రిక్విజిషనులు గమనింపబడవు.

మిగతా వివరములకు 23—8—62 తేదీ ఆంధ్రప్రదేశ్ గెజెట్టులో ప్రకటింపబడిన నోటిఫికేషన్ చూడండి.

షరా:— స్వంత అడ్రెసు వ్రాసిన కవరు కనీసము 9 అం. ల పొడవు ఉండవలెను.

టి.కే.కే. బనియనులు
ఖీమూర్ నిట్టింగ్ కంపెని
ఏ.బి.నెం. 119, తిరుపూర్.

మార్కెట్ ధరలు

వెండి బంగారు

మద్రాసు

మద్రాసు, ఆగస్టు 29—

సవరన్ 8 గ్రాములు	101—00
పాటా బంగారు 10 గ్రాములు	132—15
మూసా బంగారు 10 గ్రాములు	130—10
వెండి కడ్డీ రెడీ 1 కిలోగ్రాము	221—50
చిల్లర ధర 10 గ్రాములు	2—30

నూనె ధరలు

వేరుసెనగ (80 కిలో గ్రాముల బస్తా) కోరమాండల్ వేలురకం రు. 80—00
వేసవిపంట. రు. 78—00
వేరుసెనగ నూనె, 100 కిలో గ్రాములు మద్రాసువద్ద (సుంకంతో సహా) రెడీ రు. 191—50
సెప్టెంబరు 191—50
63 జనవరి 183—50
ఆముదం (100 కిలోగ్రాములు కాండీ తిరుపత్తూరు వరకు, మద్రాసువద్ద) రు. 160—00
కొబ్బరినూనె (16—6 కిలోగ్రాముల డబ్బా పన్నుతో సహా) యుఎస్.ఎస్. క్వీలన్ రు. 49—25
ఆరోన్ రు. 48—25
సెనగపిట్టు (72—06 కిలో గ్రాముల బస్తా) ఎక్స్‌పెల్లర్ రకం రు. 31—00
చక్కెర 100 కిలోగ్రాములు టోకు ధర రు. 111—31 నుండి రు. 111—44

బొంబాయి

బొంబాయి, ఆగస్టు 28—

వెండి	218—00
పాయిదా రెడీ	218—25
బంగారం రెడీ	129—25
పాయిదా	128—00
సవరను	98—25
ఆముదాలు సెప్టెంబరు	166—00
	168—50
వేరుశనగ	247—00
ఆగస్టు పాయిదా.	232—62
వేరుశనగ నూనె	31—95
వేరుసెనగ రెడీ	48—75
అవిశగింజలు రెడీ	39—87
అవిశనూనె రెడీ	17—75
ఆముదాలు రెడీ	33—50
అవిశగింజలు	40—12
వేరుశనగనూనె రెడీ	19—95
వేరుశనగ ఎక్స్‌పెల్లర్	387—00
ఝరిల్లా (పత్తి మార్చి)	741—75

న్యూయార్కు ప్రత్తిధర

న్యూయార్కు, ఆగస్టు —28

ప్రారంభ ధర	33—73
నేటి ముగింపు ధర	—

రోమ్, ఆగస్టు 29—సమితి ఆహార, వ్యవసాయ సంస్థలోని ఆర్థిక శాఖ ఉప డైరెక్టర్ జనరల్‌గా శ్రీ ఆల్ఫ్రెడ్ మైడెల్ (ఆస్ట్రేలియా) నియమితులైనట్టు ప్రకటన జరిగింది.

ఈ క్రింది
ప్రత్యక్ష వైరుధ్యాలన్నీ

పెన్‌పైన ఎండిపోదు
కాగితంపైన శీఘ్రం ఎండుతుంది

రంగు పక్కా అయినది
సరళంగా ప్రవహిస్తుంది

కాగితంపైన ఎన్నటికీ చెరగదు
కలాన్ని శుభ్రంగా కడగవచ్చు

కలసి సులేఖాసిరా

Sulekha
FOUNTAIN PEN INK

అందువలననే సులేఖా
హెచ్చుగా అమ్మకం అవుతున్నది.

SULEKHA WORKS LTD.
CALCUTTA • DELHI • BOMBAY • MADRAS

డాక్టర్ వృత్తి చేయండి!

ఇంటిలో విరామంగా కూర్చొని వుండేప్పుడు పోస్టల్ ట్యూషన్‌ద్వారా, హోమియోపతి చదువుకొని, గవర్నమెంటు రిజిస్టర్డు కాలేజిద్వారా డిప్లమా పొందండి. ప్రాస్పెక్టస్ ఉచితము. వివరములకు వెంటనే వ్రాయండి.

INDIAN HOMOEOPATHIC COLLEGE (A.P.), JULLUNDUR CITY.

పబ్లిక్ వర్క్సు డిపార్టుమెంటు
వేలం నోటీసు

దిగువవాటికి నల్లగొండజిల్లా, విజయపురి నార్తు, నాగార్జునసాగర్ డాం, మెకానికల్ డివిజన్ నెం. 3, హెవీ మెషినరీ యార్డు ఆవరణలో 5—9—62 తేదీన బహిరంగవేలం వేయబడును.

1. పాత టైర్లు—వివిధ సైజులు 160.
2. పాత బ్యాటరీలు 50.

టైర్లు, బ్యాటరీలు పై చోట ఆఫీసు రోజులలో ఉ. 10—30 గం. నుంచి సా. 5 గం. వరకు తనిఖీ చూచుకొనవచ్చును.

అమ్మకం షరతులు, నిబంధనలు దరఖాస్తు మీద నల్లగొండజిల్లా, విజయపురి నార్తు, నాగార్జునసాగర్ డాం, మెకానికల్ డివిజన్ నం. 3, ఎగ్జిక్యూటివ్ యింజనీరునుండి పొందవచ్చును.

ఎగ్జిక్యూటివు యింజనీర్,
మెకానికల్ డివిజన్ నం. 3, నాగార్జునసాగర్ డాం.

కాఫీ బోర్డు
బెంగుళూరు

గోనెసంచుల టెండరు నోటీసు

మేటుపాళయంలో ఉంటున్న పై బోర్డు పూల్ డిపోలోగల 20,000 పలురకాల గోనె సంచులు కొనేందుకు సీలువేసిన టెండర్లు ఆహ్వానింపబడుతున్నవి.

టెండర్ నోటీసు వివరాలు గోనె సంచుల సంఖ్య, రకాలు సైజులు మొదలైన యితర భోగట్టా మేటుపాళయం కాఫీబోర్డు అసిస్టెంటు కాఫీ మార్కెటింగ్ ఆఫీసరునుండి పొందవచ్చును.

బెంగుళూరులో టెండర్లు అందుకునేందుకు ఆఖరు రోజు 14 సెప్టెంబరు 1962.

బెంగుళూరు, 25—8—1962.
జి. ఎస్. శ్రీనివాసన్, చీఫ్ కాఫీ మార్కెటింగ్ ఆఫీసరు.

ఎంచుకొందుకు వీలుగా సొగసైన
వివిధ మోడలుల
నేషనల్ ఎక్కో
రేడియోలు

మోడలు ఎ-730: ఏసి సెట్. 9 విధములుగా పనిచేసే 6 'నోవల్' వాల్వులు, 8 బ్యాండులు. కఱ్ఱ క్యాబినెట్.
మోడలు యు-730: ఏసి/డిసి సెట్. 9 విధములుగా పనిచేసే 6 'నోవల్' వాల్వులు, 8 బ్యాండులు. కఱ్ఱ క్యాబినెట్. రు. 570.00

నేషనల్-ఎక్కో రేడియోల వివిధ మోడలులలో ఒకటి మీకు తప్పకుండా నచ్చుతుంది! నేషనల్-ఎక్కో రేడియో ఏదైనా శ్రేష్ఠమైనది. అద్భుతముగా పనిచేస్తుంది. అది గంటలతరబడి వినోద కార్యక్రమములను అందచేస్తుంది. దానిని ఏళ్లతరబడి విని ఆనందించగలరు.

నేషనల్-ఎక్కో రేడియోలు 10 అద్భుతమైన మోడలులలో కలవు. వాటి ధర రు. 125.00 అంత తక్కువనుండి రు. 725.00 వరకు ఉంది.

అన్ని ధరలూ ఎక్సైజ్ డ్యూటీతో సహా; పన్నులు అదనము



మోడలు బి-755: డ్రై బ్యాటరీ సెట్. 5 'నోవల్' వాల్వులు, 3 బ్యాండులు. కఱ్ఱ క్యాబినెట్.
మోడలు యు-755: ఏసి/డిసి సెట్. 6 'నోవల్' వాల్వులు, 3 బ్యాండులు. కఱ్ఱ క్యాబినెట్. రు. 355.00



మోడలు ఎ-744: ఏసి సెట్. 9 విధములుగా పనిచేసే 6 'నోవల్' వాల్వులు, 4 బ్యాండులు. అందమైన క్యాబినెట్. రు. 405.00



మోడలు యు-764: ఏసి/డిసి సెట్. 5 వాల్వులు, 3 బ్యాండులు. అందమైన క్యాబినెట్.
మోడలు బి-764: డ్రై బ్యాటరీ సెట్. 4 వాల్వులు, 3 బ్యాండులు. రు. 265.00



మోడలు యు-756 (జనతా): ఏసి/డిసి సెట్. 3 వాల్వులు మరియు రెక్టిఫైయర్. 2 బ్యాండులు: మీడియమ్ వేవ్, షార్ట్‌వేవ్. సొగసైన క్యాబినెట్.

రు. 125.00

నేషనల్-ఎక్కో రేడియోలు శ్రేష్ఠమైనవి...అవి మాన్‌సూనైజ్ చేయబడినవి

జెనరల్ రేడియో & అప్లయన్సెస్ లిమిటెడ్
బొంబాయి • కలకత్తా • మద్రాసు • ఢిల్లీ • పాట్నా • బెంగుళూరు • సికింద్రాబాదు

అమ్మకమునకు మరియు సర్వీసు చేయుటకు
దేశమంతటా 600 మందికి పైగా అధికారముపొందిన డీలర్లు ఉన్నారు

JWT-GAR-3470 (a)



NGB/8-TEL

ఇదంతా ఎలా? నేషనల్ అండ్ గ్రిండ్లేస్ బ్యాంకులో సుశీల డబ్బు దాచుకున్నది. మొదట 5 రూపాయలతోనే ఆ బ్యాంకులో సుశీల సేవింగ్స్ ఖాతా ప్రారంభించుకుంది. ఆమె డబ్బు సురక్షితంగా వుండడమేగాక సాలీనా నూటికి 3 రూపాయలు వడ్డీకూడా లభించింది. ప్రతి నెలా ఎంత మిగుల్చుకొనగలిగితే అంతా ఆ బ్యాంకిలో సుశీల దాచుకొనేది. కాగా కొద్దికాలంలోనే అది పెద్ద మొత్తమైంది. ఆమె తెలివైనది. భవిష్యత్తుకు, తన కుటుంబానికి. ముమ్ముందు సౌఖ్యం అనుభవించడానికిగాను ఆమె దాచుకొనడం ప్రారంభించింది.

మీ కుటుంబంకొరకై డబ్బు దాయాలని మీ రెన్నడైనా ఆలోచించారా?

నేషనల్ అండ్ గ్రిండ్లేస్ బ్యాంక్ లిడ్.,

యునైటెడ్ కింగ్‌డమ్‌లో ఇన్‌కార్పొరేట్ చేయబడింది — మెంబర్ల బాధ్యత పరిమితము

బ్రాంచీలు: మద్రాసు: 3, నార్త్ బీచ్‌రోడ్డు; 378 నేతాజీ సుభాష్ చంద్రబోస్ రోడ్డు, (లాయెర్స్ బ్రాంచి); 6, ఆర్మీనియన్ స్ట్రీట్; 153, మౌంట్ రోడ్డు, హైదరాబాద్: అబిద్ రోడ్.

హత్యానేరంపై 5 గురు సాయుధ పోలీసుల అరెస్టు

ఉత్తరప్రదేశ్ గ్రామంలో అసాధారణ సంఘటన: శాసనసభలో ఉపమంత్రి వివరణ

లక్నో, ఆగస్టు 28— రాష్ట్రీ వ్యవహారాల ఉపమంత్రి శ్రీ నేవల్‌కిశోర్ నిన్న ఉత్తరప్రదేశ్ శాసన సభలో మాట్లాడుతూ హత్యా నేరంపై రాష్ట్రీయ సాయుధ పోలీసులు 5 గురిని ఝాన్సి జిల్లా ధౌరా గ్రామంలో అరెస్టు చేసినట్లు దర్యాప్తు సాగుతున్నదని చెప్పారు.

ఒక కమ్యూనిస్టు సభ్యుడి ప్రతిపాదనపై శ్రీ కిశోర్ ప్రకటనచేస్తూ, భారత శిక్షాస్మృతిలోని 302—వ సెక్షన్ క్రింద 5 గురు పోలీసులపై నేరం నమోదు చేసినట్లువారు. ఇప్పుడు జైలులో ఉన్నారని తెలియచేశారు.

మొదట ఒక పిండిమిల్లులో ఒక శ్రీకి ఇద్దరు పోలీసులకు మధ్య తగాదా రాగా మిల్లు యజమాని బాబుఖాన్ జోక్యం కలిగించుకున్నట్లు, ఒకరినొకరు దేహశుద్ధి చేసుకున్నట్లు ఉపమంత్రి చెప్పారు.

తర్వాత పోలీసులు ఇద్దరు వారి శిబిరాలను వెళ్ళి తుపాకులతో సహా మరో ముగ్గురు పోలీసులను వెంటపెట్టుకొని బాబుఖాన్ ఇంటికి వెళ్ళారు. బాబుఖాన్‌ను పేరుపెట్టి పిలిచారు. రంజాన్‌ఖాన్ అనేవ్యక్తి వచ్చి బాబుఖాన్ వెలుపలికి రాడని చెప్పారు. పోలీసులు తుపాకి మడమలతో అతడిని కొట్టగా రంజాన్‌ఖాన్ క్రింద పడిపోయారు. ఇంతలోకి ఆయింటిలోనుండి షంషుద్దీన్ అనే మరో వ్యక్తివచ్చి కర్రతో పోలీసులను కొట్టినందువల్ల, వారు తుపాకితో అతడిని కాల్చినట్లు తెలుస్తున్నది.

ఈ సంగతి తెలియగానే సబ్‌డివిజనల్ ఆఫీసరు పోలీసు సూపరింటెండెంటు ఆ గ్రామానికి వెళ్ళారు. పోలీసు సర్కిల్ ఆఫీసరు ఆజ్మాయిషీ క్రింద విచారణ సాగుతున్నట్లు శ్రీ కిశోర్ తెలియచేశారు.

కమ్యూనిస్టు వర్గ నాయకుడు డాక్టర్ జడ్. ఎ. అహమ్మద్ మాట్లాడుతూ ప్రజలను రక్షించే నిమిత్తం యిచ్చిన తుపాకితో ఒక పోలీసు ఒక వ్యక్తిని కాల్చి వేయడం అసాధారణ నేరమని అన్నారు. ఉన్నతస్థాయి సి. ఐ. డి. ఉద్యోగి దీని విషయంలో దర్యాప్తు సాగించవలసిన అవసరం కలదని భావిస్తున్నట్లు చెప్పారు.

ఉపమంత్రి శ్రీ కిశోర్ ఆ సూచనకు అంగీకరించ లేదు.

ఉన్నతోద్యోగుల అనుమతితో పోలీసులు శిబిరంనుండి తుపాకి తీసుకుని పోయినదీలేనిదీ ప్రస్తుతానికి తెలియదని వివరించారు.

బస్సుప్రమాదంలో ఒకవ్యక్తి మృతి

26 మందికి గాయాలు

మంగుళూరు, ఆగస్టు 29—ఇక్కడకు సుమారు పదిమైళ్ళ దూరంలో మొన్న ఒక బస్సు ప్రమాదానికి లోనైన ఫలితంగా ఒక వ్యక్తి మరణించాడు. 26 మందికి గాయాలు తగిలాయి. వీరిలో ఐదుగురు తీవ్రంగా గాయపడ్డారు. ఉడిపినుంచి మంగుళూరుకు వస్తున్న ఈ బస్సు ఒక చోట మలుపు తిరుగుతూ రోడ్డు ప్రక్కనే వున్న ఒక పెద్ద గోతిలోనికి బోల్తా పడిపోయింది.

పన్నుల వ్యతిరేకోద్యమం: సోషలిస్టుపార్టీ వైఖరి

పాట్నా, ఆగస్టు 28—ప్రజాసోషలిస్టు పార్టీ కమ్యూనిస్టు పార్టీ లేదా జనసంఘంచే ప్రారంభించే పన్నుల వ్యతిరేక ఉద్యమంలో తనపార్టీ చేరేందుకు సిద్ధమేనని, కాని సమైక్య ఆందోళన సాగించే పార్టీలు వాటివాటి సొంత ధ్యేయాలనుబట్టి ఆందోళన ఉపసంహరణకు లేదా కొనసాగింపుకు నిశ్చయించరాదని సోషలిస్టు పార్టీ అధ్యక్షుడు శ్రీ రాజ్‌నారాయణ్‌సింగ్ చెప్పారు.

ఈ ఆందోళనకోసం ప్రతిపక్షాల సమైక్య కూటమి అవసరంలేదని ఏకకాలంలో సమైక్యంగా ఆందోళన ప్రారంభిస్తే సరిపోతుందని అన్నారు.

'అనాసిన్'
అందలి నాలుగు మందులతో

నొప్పిని నివారించును
నరములను శమనపరచును
నీరసమును పోగొట్టును
జ్వరమును తగ్గించును

'అనాసిన్' వైద్యుని సురక్షితమైన ఔషధ నిర్ణయమువలె వైజ్ఞానికంగా కూర్చబడిన అందలి నాలుగు మందులతో నొప్పిని అతి వేగముగాను, పూర్తిగాను నివారించును. అనాసిన్ (1) తల నొప్పి, జలుబు, జ్వరము, పన్ను నొప్పి, ఒళ్లు నొప్పులను అతి వేగముగా నివారించును.
(2) నరముల పోటులను శమనపరచి — మీకు సౌఖ్యంగా విశ్రాంతి నిచ్చును.
(3) నీరసమును పోగొట్టును (4) జ్వరమును తగ్గించును. అనాసిన్ అందలి నాలుగు మందులతో నొప్పి నివారణకు చాలా మేలైనది
'అనాసిన్' ను ఎల్లప్పుడూ ఇంట్లో వుంచుకోండి.

* ఆరోగ్యకరంగా సీలుచేయబడినట్టి సెల్లో పేన్ పేకెట్లలో లభించును 2 బిళ్ళలు 13 న. పై. మాత్రమే





'అనాసిన్' చాలా మంచిది

Registered User: GEOFFREY MANNERS & CO. LIMITED

TEL-Z. 43

సమష్టి విపణివల్ల మేలు సాధ్యమని ఆశ

నిబంధనలు సడలాలని శ్రీ నెహ్రూ వివరణ

లండన్, ఆగస్టు 29—

సమష్టి విపణివల్ల బ్రిటన్‌కు భారతదేశ సరుకుల ఎగుమతి విషయంలోనూ, సమష్టి విపణి సభ్యదేశాలకు ఎగుమతుల విషయంలోనూ, విదేశ వాణిజ్య సుంకాల్ల విధింపులోనూ నిబంధనలను ప్రస్తుతంకంటే ఇంకా సడలించి భారతదేశ శ్రేయస్సును కాపాడుతారని భారత ప్రధాని శ్రీ నెహ్రూ ఆశిస్తున్నారు.

బి. బి. సి. టెలివిజన్ ప్రసారంలో రాజకీయ వారపత్రిక 'స్పెక్టేటర్' యజమాని శ్రీ ఇయాన్‌గిల్‌మూర్‌తో శ్రీ నెహ్రూ జరిపిన గోష్ఠిలో వారు పై ఆశాభావం వెలిబుచ్చారు.

శ్రీ నెహ్రూ: ప్రస్తుతం నిబంధనలు మాకు ఏ మాత్రం సంతృప్తికరంగాలేవు. మా ప్రణాళికలు, భవితవ్యంలో మా ఆర్థికస్థితిగతులు అన్నీ మా ఎగుమతులపైననే ఆధారపడి ఉంటాయి. ఎగుమతులను ఏ మాత్రం పరిమితం చేసినా చాలా దెబ్బతింటాము.

శ్రీ గిల్‌మూర్: రష్యా నుంచీ మిగ్ విమానాలు కొంటున్నారా?

శ్రీ నెహ్రూ: కేవలం వాణిజ్యం దృష్ట్యానూ, కొనడమేకాక తయారుచేసుకొనే అవకాశాల దృష్ట్యానూ ఈ సమస్యను పరిశీలిస్తున్నాము. రష్యా, అమెరికాలతో సైనిక సంబంధాలకూ, ఈ సమస్యకూ ఏ విధంగానూ సంబంధంలేదు. విదేశీ ద్రవ్యం ఖర్చు కాకుండా విమానాలకు బదులుగా మా సరకులు ఇచ్చే ఏర్పాటు మాకు అనుకూలం అవుతుంది.

రక్షణ మంత్రి శ్రీ వి. కె. కృష్ణమీనన్ గురించి అడుగగా "ఇతరులకు ఇష్టంకాని పద్ధతిలో వారు అప్పుడప్పుడు మాట్లాడ వచ్చు. కానీ వారు తలపెట్టిన పనులను సఫలవంతంగా చేయగలరు" అని శ్రీ నెహ్రూ జవాబిచ్చారు.

జీవితభీమా అభివృద్ధి

జాతీయం చేసిన పిమ్మట ద్విగుణీకృతం అయిందట

బొంబాయి, ఆగస్టు 28—1961 సంవత్సరంలో జీవిత భీమాసంస్థ జారీచేసిన పాలసీలను తీసుకొన్నవారిలో 10 లక్షలమందికి పైగా మొదటి సారిగా జీవిత భీమా చేసుకుంటున్నవారు ఉన్నారని జీవిత భీమాసంస్థ 75 వ సమావేశంలో దాని అధ్యక్షుడు శ్రీ బి. కె. కౌల్ చెప్పారు.

నిన్న ఇక్కడ జరిగిన ఈ సంస్థ సమావేశంలో ప్రసంగిస్తూ శ్రీ కౌల్ ఇంకా ఇలా చెప్పారు. "ఈ సంస్థనుండి జీవితభీమా రక్షణను కోరే ప్రతిముగ్గురిలోనూ ఇద్దరు క్రొత్తగా జీవితభీమా చేసుకుంటున్నవారే ఉన్నారు. ఈ సంస్థ పాలసీలను పొందిన వారిలో మూడింట ఒకవంతు మందికి ఈ సంస్థ వైద్యపరీక్షను కోరకుండానే పాలసీలను ఇస్తున్నది."

ఆటుపిమ్మట పత్రికా విలేఖరులకు తన ప్రసంగాన్ని తెలియజేస్తూ శ్రీ కౌల్, జీవిత భీమాసంస్థకు 1961వ సంవత్సరం చాలామంచి సంవత్సరమని అన్నారు. ఇకముందు వచ్చే సంవత్సరంలో, పరిస్థితులు ఇంతకంటే మరింత బాగా ఉండగలవని తాము భావిస్తున్నామన్నారు.

1961లో జీవితభీమాసంస్థ వ్యాపారం 22.4 శాతం అభివృద్ధి చెందిందనీ, ఆ సంవత్సరంలో మొత్తం 1469664 పాలసీలను క్రొత్తగా జారీచేశారని చెప్పారు. 1960లో 12,57,557 పాలసీలను మాత్రమే జారీచేయడం జరిగిందన్నారు. 1961లో హామీ లభించిన జీవిత భీమాలు మొత్తం రూ. 60882 లక్షల విలువ చేసేదిగా ఉన్నాయన్నారు. 1960లో ఇవి రూ. 49754 లక్షలు చేసేవిగా మాత్రం ఉండినాయన్నారు.

ఈ దేశంలోని జీవితభీమా చరిత్రలో మొదటి సారిగా 1961లకినే ప్రీమియంలవల్ల వచ్చిన డబ్బు రూ. 100 కోట్లను దాటిందన్నారు. 1961లో వచ్చిన ప్రీమియంల డబ్బు మొత్తం రూ. 11230 లక్షలున్నదన్నారు. 1960లో ఇది రూ. 9689లక్షలు మాత్రం ఉండిందన్నారు. జీవిత భీమాను జాతీయం చేయడానికి ముందు సంవత్సరం అంటే 1955లో ఇది రూ. 5855 లక్షలు మాత్రమే నని అన్నారు.

1960లో ఈ సంస్థ నిర్వహణలో మొత్తం రూ. 2285 కోట్లు వ్యాపారం ఉండిందనీ, అది 1961లో 8777 వేల పాలసీల క్రింద రూ. 2737 కోట్లకు పెరిగిందని అన్నారు. 1955 లో ఇది 4792 వేల పాలసీల క్రింద రూ. 1220 కోట్లుగా మాత్రమే ఉండిందని అన్నారు.

సమాజంలోని మధ్యతరగతి వారికీ, మధ్యతరగతిలోని తక్కువ వర్గాలవారికీ, గృహాలను నిర్మించుకునే నిమిత్తం ఆర్థికంగా సహాయపడే విషయమై జీవితభీమాసంస్థ ఒక పథకాన్ని తయారుచేస్తున్నదని, ఈ పథకం తయారీ ఇప్పుడు చివరి దశలో ఉన్నదనీ, ఇక కొద్ది కాలానికి ఇది అమలు లోనికి రాగలదనీ అన్నారు.

గృహనిర్మాణానికి సంబంధించిన సమస్యను పరిష్కరించే నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వాలకు ఋణాలను ఇవ్వడమేగాక, తనస్వంత పాలసీలకు కూడా ఇళ్లు కట్టుకునే నిమిత్తం సహాయపడటం అవసరమని ఈ సంస్థ గుర్తించిందనీ అందువల్ల ఆస్తుల తనఖాపై ఋణాలనిచ్చే విషయంలో ఈ సంస్థ విధానాన్ని సవరించడం జరిగిందనీ అన్నారు.

సంస్థకూ సిబ్బందికీ గల సంబంధాలను గురించి ప్రసంగిస్తూ శ్రీ కౌల్, సిబ్బంది కోరికలన్నీయ చాలా ఎక్కువగా ఉన్నందున వాటిని తీర్చగలశక్తి ఈ సంస్థకు లేదని అన్నారు.

ఈ సంస్థ ఆర్థిక పరిస్థితి అభివృద్ధి చెందినందున, ఈ సంస్థ తన పాలసీదారులకు ఇచ్చే బోనస్‌ను ఎక్కువ చేస్తుందా? అని ఒక విలేఖరి అడిగిన ప్రశ్నకు జవాబిస్తూ శ్రీకౌల్ ఆసంగతిని ఈ సంస్థకు సంబంధించిన లెక్కల పరిశీలనను, రెండు సంవత్సరాల కొకపర్యాయం జరిగేదానినీ, మూడవసారి అమలు జరిపిన అనంతరం, దాని ఫలితాలనుబట్టి నిరయించవలసి ఉంటుందనీ ఈ లెక్కల పరిశీలన ప్రస్తుతం కొనసాగుతున్నదనీ, ఇది ఈ సంవత్సరాంతంలోగా ముగుస్తుందనీ అన్నారు.

నకిలీ మందుల పీడ నిర్మూలన

ప్రజా సహకారానికి డాక్టర్ నయ్యర్ విజ్ఞప్తి

ఢిల్లీ, ఆగస్టు 29— నకిలీ మందుల పీడను నిర్మూలించడంలో కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి డాక్టర్ సుశీలానయ్యర్ ప్రజలసహకారం కోరారు.

ఔషధాల కల్తీ నివారణకు ప్రభుత్వం చేయగలిగినదంతా చేస్తుందని చెబుతూ, వికాసం పొందిన ప్రజాభిప్రాయం ఈ విషయంలో ఎంతో సహాయ పడవచ్చునని అన్నారు.

డాక్టర్ నయ్యర్ యువతీ సంక్షేమ మండలి ఆధ్వర్యం క్రింద జరిగిన బహిరంగసభలో ప్రసంగిస్తూ ఇలా అన్నారు:

ఔషధాల కల్తీని గూర్చి పత్రికలలో విమర్శలు వచ్చినవి. వాటిలో కొన్ని సమర్థనీయమైనవి, మరికొన్ని సమర్థనీయం కానివి. కాని మందులను కల్తీ చేస్తున్నమాట నిజం.

ఔషధాలను కల్తీ చేయడం ఎంతటి నేరమో ప్రజలు గ్రహించి సంఘం పట్ల వారి బాధ్యతను నెరవేర్చేఎడల కేవలం ప్రభుత్వ చర్యద్వారా కన్నా త్వరగా నకిలీ మందుల పీడ విరగడ అవుతుంది.

జిల్లాకో గ్రామీణ మరామతు కేంద్రం

రాష్ట్రప్రభుత్వ సంకల్పం

హైదరాబాదు, ఆగస్టు 28—రాష్ట్రంలోని 20 జిల్లాలలోనూ జిల్లాకొక గ్రామీణ మరామత్తు కేంద్రాన్ని స్థాపించాలని రాష్ట్ర సమాజాభివృద్ధి శాఖ వారు తీర్మానించుకున్నారు. ప్రస్తుతం ఇటువంటి కేంద్రాలు 66 వరకు వివిధ పంచాయితీ సమితులలో పనిచేస్తున్నవి. ఈ మరామత్తు కేంద్రాలన్నీ అభివృద్ధి చేయదలుచుకున్నారు.

జిల్లా కేంద్రాలలో స్థాపింప తలపెట్టిన గ్రామీణ మరామత్తు కేంద్రాలను సమితుల సహాయంతో జిల్లాపరిషత్తులు నిర్వహిస్తావి ఈ కేంద్రాలకు చేరి రు 25 వేలకు ఖర్చు అవుతుంది సాలీనా రూ 6 వేలు ఖర్చు చేయవలసి వస్తుంది. ఈ కేంద్రాలలో ఆధునిక పనిముట్లని తయారుచేయుటం జరుగుతూంది.

పంచాయతీ రాజ్యపాలనపై జిల్లాకలెక్టర్ల చర్చలు

హైదరాబాదు, ఆగస్టు 29—పంచాయతీ రాజ్యపాలన, అభివృద్ధి పనులను గురించి సెప్టెంబరు 10 నుంచి 12 వరకూ జిల్లాకలెక్టర్ల సమావేశం జరుగుతుంది. సెప్టెంబరు 7 వ జనరల్ శ్రీ వగోస్ రాష్ట్ర గవర్నరు పదవిని స్వీకరించనున్నారు. వారి సమావేశానికి ప్రారంభోత్సవం చేస్తారు. రాష్ట్ర రెవిన్యూశాఖ మంత్రి శ్రీ మాకుల రామచంద్రారెడ్డి అధ్యక్షత వహిస్తారు. ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి ఉపన్యసిస్తారు. రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతోద్యోగులు, ప్రధాన కార్యదర్శి, ఇతర కార్యదర్శులు చర్చలలో పాల్గొంటారు.

ఆఖరు రోజున జిల్లా కలెక్టర్లు మాత్రం సమావేశమై పరిపాలనకు సంబంధించిన ప్రత్యేక సమస్యలను గురించి చర్చలు జరుపుతారు.

ఈ సమావేశం గత మాసంలోనే జరుగవలసి వుండేది. రాష్ట్రంలోని క్షామ ప్రాంతాలను గురించి కూడా చర్చలు జరుపనున్నారు. అనంతపురంజిల్లా కలెక్టరు క్షామ పరిస్థితులను గురించి ఒక సమగ్రమైన నివేదికను సమర్పిస్తారు.

రంగూన్‌కు "సుబ్రతో" రాక

రంగూన్, ఆగస్టు 28—భారతీయులు స్వయంగా నమూనా వేసుకొని, తయారుచేసిన ఆవ్రో—748 రవాణా విమానం "సుబ్రతో" భారత వైమానిక పరిశ్రమశక్తి సామర్థ్యాల అభివృద్ధికీ, భారత వైజ్ఞానిక సాంకేతికశాస్త్రాల అభివృద్ధికీ ఒక మహత్తరమైన నిదర్శనంగా ఉన్నదని బర్మా రవాణాశాఖ మంత్రి శ్రీ కర్నల్ బా—ని నిన్న ఇక్కడ ప్రశంసించారు.

ఆగ్నేయాసియా దేశాలలో ప్రదర్శనాత్మకమైన పర్యటనను ముగించుకొని భారతదేశానికి తిరిగి వెళ్తూ నిన్న మధ్యాహ్నం ఇక్కడికి చేరుకున్న "సుబ్రతో" కెప్టెన్‌కూ, సిబ్బందికీ తన శుభాకాంక్షలను అందజేస్తూ కర్నల్ బా—ని, "మా గొప్ప మిత్ర దేశమైన పొరుగు రాజ్యం నిర్మించిన ఈ విమానం బర్మాకు రావడం మాకు చాలా సంతోషాన్ని కలిగించింది" అని అన్నారు. ఈ ఘనమైన విజయానికి భారతదేశం నిజంగా గర్వించవచ్చుననీ, తోటి ఆసియా దేశవాసులుగా ఈ విజయంవల్ల ఏర్పడిన సంతోషాన్ని తాము కూడా పంచుకుంటున్నామనీ అన్నారు.

"సుబ్రతో" విమానం ఇక్కడ ఈ రోజు తన ప్రదర్శనను ఇస్తుంది.



ఫ్రాన్సులోని విశ్వవిద్యాలయాల పోస్టుగ్రాడ్యుయేట్ విద్యార్థుల బృందం ఒకటి భారతదేశంలో పర్యటించటానికి వచ్చింది. వారు రాష్ట్రపతి డా॥ రాధాకృష్ణన్‌ను సోమవారంనాడు సందర్శించారు



ముఖ్య మంత్రి శ్రీ కామరాజు చిత్రాన్ని కేరళ గవర్నరు శ్రీ వి. వి. గిరి మద్రాసులో సోమవారంనాడు ఆవిష్కరించారు.

క్రీడా లోకం:

మొహిందర్ ద్వారా భారత్ 5 వ స్వర్ణపతకం

1500 మీటర్లలో కొత్త రికార్డు

జకార్తా, ఆగస్టు 29— భారత క్రీడాకారుడు మొహిందర్‌సింగ్ నేడిక్కడ ఆసియా క్రీడలలో 1500 మీటర్ల పరుగు పోటీని 3 నిమిషాలు 48.6 క్షణాలలో గెలిచి కొత్త ఆసియా రికార్డు స్థాపిస్తూ భారతదేశానికి 5వ స్వర్ణ పతకాన్ని లభింపజేశాడు. 200 మీటర్ల పరుగు పోటీని సహా మిల్ఖాసింగ్ గెలువగల్గునని ఆశించిన వారికి ఆయన పోటీలో విజయాన్ని సాధించలేకపోవడం ఆశ్చర్యం కలిగించింది.

25 యేండ్ల మొహిందర్‌సింగ్ ఈ పోటీలో ఆదినుండి తుదివరకు అగ్రగాముడుగానే ఉండి అమృతపాల్ కంటె 5 మీటర్ల దూరం తేడాతో ముందుగా వెళ్లాడు. ఇవషెటా (జపాన్) మరి 10 మీటర్లు వెనుకపడ్డాడు. నిన్న జరిగిన హీట్‌లో అతడే అందరికంటె ఎక్కువ వేగంతో పరుగెత్తాడు.

200 మీటర్లలో ఆదివరకు బిరుదు గెలిచి ఉండిన మిల్ఖాసింగ్ తొలి సెమీఫైనల్లో నేడు ఆశ్చర్యకరంగా ఓడిపోయాడు. ఈ పోటీలో జగదీశన్ (మలయా) 21—5 క్షణాలలో పోటీని ప్రథమునిగా గెలుచుకున్నాడు— జె. వో. రో (ఇండొనేసియా) 21—5 క్షణాలు (2) హెచ్. అంమిక (జపాన్) 21—5 క్షణాలు (3) మిల్ఖాసింగ్ (భారత్) 21—5 క్షణాలు (4) స్థానాలలో వచ్చారు.

మరో సెమీఫైనలులో మకన్‌సింగ్ సెమీఫైనలు చేరుకున్నారు. 1500 మీటర్ల మొహిందర్‌సింగ్ బంగారు పతకం అమృతపాల్ రజత పతకం గెలిచారు. పోటీలో పాల్గొన్న ఏకైక స్త్రీ ఎలిజెబెల్ డెవెన్పోర్టు డిస్కస్‌తో పోటీలో కంచు పతకం గెలిచింది.

1500 మీటర్ల పోటీలో కంచు పతకాన్ని సట్స్యూయివాషిటా (జపాన్) గెలుచుకొన్నాడు.

ఫుట్‌బాల్‌లో భారత్ 4-0 గెలుపు

జకర్తా, ఆగస్టు 29—ఆసియా క్రీడల హాకీలో భారత ఫుట్‌బాల్ జట్టు తాయ్‌లాండును 4—0 గోలులతో నేడు ఓడించింది. దీని విజేతలు రేపు జపానుతో ఆడవలసి ఉంది.

(బి) విభాగంలో మలయా జట్టు ఇండొనీషియాను 3—2 గోలులతో గెలిచింది.

సోమవారంనాడు ఇండొనీషియా కొరియాలు వరుసగా తమ రెండవ విజయాలు సాధించాయి. ఇండొనేషియా ఫిలిప్పైన్సును 6—0 తో కొరియా తాయ్‌లాండ్ జట్టును 3—2 తో ఓడించారు.

శ్రీ బ్రౌన్ జీవిత చరిత్ర ప్రచురణ

హైదరాబాదు, ఆగస్టు 28—తెలుగు భాష, సాహిత్యాభివృద్ధికి హెచ్చుగా సేవచేసిన శ్రీ బ్రౌన్ జీవిత చరిత్రను ప్రచురించాలని ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీవారు తీర్మానించుకొన్నట్లు కార్యదర్శి శ్రీ దేవులపల్లి రామానుజరావు తెలియజేశారు. ఈ గ్రంథాన్ని అమెరికా విశ్వవిద్యాలయంలో తెలుగుశాఖ ఆచార్యుడుగా పనిచేస్తున్న శ్రీ కొత్తపల్లి వీరభద్రరావు రచిస్తారు. శ్రీ సి. పి. బ్రౌన్ జీవితానికి సంబంధించిన వివిధ రహస్య సమాచారాలను కూడా ఈగ్రంథంలో ప్రచురించడం జరుగుతుంది. శ్రీ బ్రౌన్ తెలుగు సాహిత్య సేవను గురించి విపులంగా రచిస్తారు.

తిరుపతి వేంకటకవుల సర్వ సాహిత్య విమర్శ, కట్టమంచి రామలింగారెడ్డి జీవిత చరిత్రలను రచించినవారికి సాహిత్య అకాడమీ వేరువేరుగా 2 బహుమతులను మంజూరు చేసింది. డిశంబరు 31లోగా రచయితలు తమ రచనలనుపంపుకోవాలి.

కజగం సభ్యులకు కఠిన జైలుశిక్ష

జులై 1 ఆందోళనలో పాల్గొన్నందుకు

కోయంబత్తూరు, ఆగస్టు 29—ధరల పెరుగుదలకు నిరసనగా జులై 1 వ తేదీన జరిగిన ఆందోళన సందర్భంగా అరెస్టు అయినవారిలో ఇద్దరు ద్రావిడ మున్నేట్రకజగం స్వచ్ఛంద సేవకులకు నిన్న పదేసి వారాల కఠిన జైలుశిక్ష విధించారు.

ఆందోళన సందర్భంగా కోయంబత్తూరు జిల్లాలో మొత్తం 1026 మందిని అరెస్టు చేశారు. వీరిలో 485 మంది క్షమాపణ చెప్పుకున్నందునవిడుదల చేశారు. మిగిలినవారిపై కోర్టులలో విచారణ జరిపారు. 252 మందికి 6 వారాలు మొదలుకొని 4 నెలలవరకు కఠిన ఖైదు శిక్ష విధించారు.

మద్రాసునగరపాలకసభ్యులు ముగ్గురికి జైలు శిక్ష

మద్రాసు నగర పాలక సంఘ సభ్యులలో ద్రావిడ మున్నేట్రకజగంకు చెందిన ఇద్దరికి నిన్న కఠినఖైదు శిక్ష విధించారు. ఒకరికి పది వారాలు, మరొకరికి రెండు నెలలు శిక్ష విధించారు. వీరు కూడా జులై 1 వ తేదీ ఆందోళన సందర్భంగా అరెస్టు అయినవారే. ఇదే సందర్భంలో అరెస్టు అయిన మరొక కజగం సభ్యునికి 150 రూపాయలు జరిమానా, లేదా మూడు వారాల జైలుశిక్ష విధించారు.

ప్రితిపాల్ హాట్ ట్రిక్

హాంగ్‌కాంగ్‌పై భారత హాకీజట్టు 4-0 గోలులతో గెలుపు

జకార్తా, ఆగస్టు 28— భారత హాకీజట్టు ఆసియా క్రీడల రెండవ హాకీ పోటీలో నేడు హాంగ్‌కాంగ్‌పై 4—0 గోలులతో విజయం సాధించింది.

గురువారంనాడు కొరియాతో ఆడవలసి ఉన్న భారతీయులు తొలి అరగంటలో 3—0 గోలులువేసి పైచేయిగా ఉండినారు. ఈ మూడు గోలులువేసి పైచేయిగా ఉండినారు. ఈ మూడు గోలులు షర్మ ద్వారా సాధించినవే. ఎర్మన్ తొలిగోలు వేయగా ప్రితిపాల్‌సింగ్ తతిమ రెండు గోలులు సాధించాడు. రెండవ అరగంటలో 15 నిమిషాల ఆట సాగినప్పుడు ప్రితిపాల్‌సింగ్ క్రీడారంగమధ్యమునుండి బంతిని అసమాన ప్రజ్ఞతో ప్రత్యర్థులెవరికీ అందివ్వకుండా తానే నడుపుకుంటూ వెళ్ళి మరొక గోలువేసి తద్వారా హాట్రిక్ సాధించాడు.

భారతీయులు ఇంకా ఎక్కువ గోలులు వేయకుండా హాంగ్‌కాంగ్ గోలు రక్షకుడు కదిర్ కాపాడుకో గలిగాడు. భారత ఆటగాళ్ళు ఆ తరువాత గోలుల మొత్తం పెంచటానికి [illegible] ఆడలేదు.

భారత్:—లక్ష్మణ్, ప్రితిపాల్‌సింగ్‌శర్మ, దేశ్‌ముఖ్, చరంజిత్‌సింగ్, నిమల్, జోగిందర్‌సింగ్, గురుదేవ్‌సింగ్ ఎర్మన్, పటేల్, హమీద్.

హాంగ్‌కాంగ్:— కదిర్, మూండెరోహద్నాం సింగ్, రాయ్, బొసెడె, రహమన్, డాసిల్వా, గుట్టెర్స్, జియాహుసేన్‌డొల్లా, అలంగో.

మరొక పోటీలో మలయా కొరియానూ 5—1 గోలులతో ఓడించింది.

ఈనాటికి వరుసక్రమం

1 వ విభాగం

	ఆటలు సంఖ్య	డ్రా	ఓటమి	తామేసిన గోలులు	తమపై గో.
భారత్	2	0	0	7	0
మలయా	1	0	1	5	4
కొరియా	0	0	2	1	7
హాంగ్‌కాంగ్	1	0	1	2	4

2 వ విభాగం

	ఆటలు సంఖ్య	డ్రా	ఓటమి	తామేసిన గోలులు	తమపై గో.
పాకిస్తాన్	2	0	0	14	1
జపాన్	0	1	1	4	5
ఇండొనేసియా	0	0	2	2	5
సింగపూర్	1	1	0	3	2
సింహళం	1	0	1	4	10

కాన్పూర్ బట్టల మిల్లు కార్మికులు

డాక్టర్ సంపూర్ణానంద్ మధ్యవర్తిత్వ తీర్పు

లక్నో, ఆగస్టు 28—కాన్పూర్‌లోని 9 బట్టల మిల్లులలో శాశ్వతబద్ధమైన సర్దుబాట్ల సమస్యపై సంపూర్ణానంద్ మధ్యవర్తిత్వ తీర్పును నిన్న యిక్కడ అధికారపూర్వకంగా ప్రకటించారు.

దాని ప్రకారం కాన్పూర్ కార్మికులకు తొలిసారిగా పడపు విరామణ సౌకర్యం గావ్యయిటే పండగ సెలవులు లభించినవి.

అంతేగాక వారి నెలసరి వేతనాలలో రు. 5 హెచ్చుగా లభించే అవకాశం ఉన్నది.

ఉత్తరప్రదేశ్ బట్టల మిల్లు యజమానులు కార్మికులు 1961 లో యీ సమస్యపై మధ్యవర్తిత్వం చేయాలని డాక్టర్ సంపూర్ణానంద్‌ను అభ్యర్థించారు.

డాక్టర్ సంపూర్ణానంద్ తన తీర్పులో వీలైనంతవరకు బొంబాయి ప్రాథమిక వేతనాల పద్ధతిని కొంతవరకు కోయంబత్తూరు మొదలగుచోట్ల అమల్లోఉన్న పద్ధతినిని అనుసరించారు.

1960 జులైలో నైనిటాల్‌లో జరిగిన త్రైపాక్షిక సమావేశం విఫలం కావడంతో మధ్యవర్తిత్వం చేయాలని డాక్టర్ సంపూర్ణానంద్‌ను అభ్యర్థించారు.

ఈ తీర్పుద్వారా 25 ఏండ్లనాటి తగాదా పరిష్కారం అయింది.

కాన్పూర్ బట్టల మిల్లులలో 40 నుండి 45 వేలమంది కార్మికులు పని చేస్తున్నారు. వీరిలో నూటికి 55 మంది సర్దుబాటు పద్ధతిపై పని చేస్తున్నారు.

'కాంగ్రెసు-కమ్యూనిస్టు కలయిక ఓడిపోయింది

చిత్తూరు ఉపఎన్నిక ఫలితంపై శ్రీ బెజవాడ రామచంద్రారెడ్డి భావం

నెల్లూరు, ఆగస్టు 29—చిత్తూరు ఉపఎన్నికలలో స్వతంత్రపార్టీ అభ్యర్థుడు ఆచార్య రంగా విజయం పొందిన విషయంపై రాష్ట్ర స్వతంత్రపార్టీ అధ్యక్షుడు శ్రీ బెజవాడ రామచంద్రారెడ్డి వ్యాఖ్యానిస్తూ పత్రికా విలేఖరులతో ఈ క్రింది విధంగా అన్నారు:—తెనాలిలో కాంగ్రెసు, కమ్యూనిస్టులు స్వతంత్రంగా పోటీ చేస్తూనే స్వతంత్రపార్టీని ఓడించారు. చిత్తూరు ఉపఎన్నికలలో కాంగ్రెసు, కమ్యూనిస్టులు విపరీతమైన ఎన్నికల పొత్తు కుదుర్చుకొని పని చేసినా స్వతంత్రపార్టీ వారిరువురిని కలిపి ఓడించింది. ఈ ఎన్నికలలో స్వతంత్రపార్టీ విజయం, కమ్యూనిస్టు, స్వతంత్రపార్టీ సభ్యుల సహాయంతో ప్రభుత్వం అమలు జరిపిన ఆదనపు భూమిశిస్తు శాసనసంపట్ల ప్రజల నిరసనకు ప్రత్యక్ష నిదర్శనం. శ్రీమాన్ రాజగోపాలాచారి వృద్ధాప్య దశలో ఎన్నికల ప్రచార ఉద్యమాన్ని చాల తీవ్రంగా నడిపించి స్వతంత్రపార్టీ విజయానికి దోహదం చేసినందుకు వారికి నా అభివందనలు తెలియజేస్తున్నాను.

శ్రీ గోపాలరెడ్డి కార్యక్రమం

ఢిల్లీ, ఆగస్టు 29—కేంద్ర సమాచార ఆకాశవాణి శాఖల మంత్రి డా. బెజవాడ గోపాలరెడ్డి కార్యక్రమం: సెప్టెంబరు 2న బయలుదేరి సెప్టెంబరు 3 ఉదయం హౌరా, రాత్రిబయలుదేరి 4 ఉదయం భువనేశ్వర్. మధ్యాహ్నం కటక్. 5 ఉదయం వాల్తేరు. 6 ఉదయం బయలుదేరి రాత్రికి బెజవాడ—అక్కడినుంచి గుంటూరు. 7 మధ్యాహ్నం గుంటూరునుంచి చేకూరపాడు, ఒంగోలుమీదుగా రాత్రికి ఉలవపాడు. 8,9లలో కందుకూరు తాలూకాలో పర్యటన. 9 రాత్రి శ్రీశైలం. 10 సాయంత్రం బయలుదేరి రాత్రికి ఒంగోలుకు. అక్కడినుంచి రైలులో బయలుదేరి 12 ఉదయం ఢిల్లీకి చేర్తారు.

మాస్కోలో జపాన్ వాణిజ్య బృందం

మాస్కో, ఆగస్టు 29—సోవియట్ వాణిజ్య మండలుల సంఘ అధ్యక్షుడు శ్రీ మైఖేల్ నెస్తెరోవ్‌తో జపాన్ వాణిజ్య బృందం రెండు దేశాలమధ్య ఆర్థిక, వాణిజ్య సంబంధాలపై చర్చలు జరిపింది. ఆగస్టు 1 వ మరొక జపాన్ వర్తక బృందం రష్యాతో 35700000 పౌన్ల వర్తకానికి ఒడంబడిక చేసుకొన్నది.

రూ. 615 ఖర్చుతో ఆధునిక గృహాలు

ముఖ్యమంత్రి ప్రశంసలు

హైదరాబాదు, ఆగస్టు 29—హైదరాబాదు పురపాలక సంఘంవారు రూ. 615 ఖర్చుతో చౌకగా ఒక ఆధునిక గృహాన్ని నిర్మించారు. ఈ గృహాన్ని సికింద్రాబాద్‌లోని ఆస్పత్రిలో నిర్మించారు. ఇంత చౌకగా గృహాన్ని నిర్మించటం చాల ఆదర్శప్రాయమైన చర్య అని, ముఖ్యమంత్రి ప్రశంసించారు. ఇటువంటి చౌక గృహాలను మురికిపేటలలో హెచ్చుగా నిర్మించటానికి రాష్ట్ర పట్టణ పాలక శాఖవారు కృషి చేయాలని ముఖ్యమంత్రి హితవు చెప్పారు.

ఈ ఆధునిక గృహ వైశాల్యం 225 చదరపు అడుగులు. నేలమట్టితో వయం చేయటం వల్ల మొత్తం ఖర్చు రూ. 614.71. ఈ గృహాలకు రేకుల కప్పు స్థానే కాంక్రీటు రేకులు వేయటంవల్ల మరీ శాశ్వతంగా వుంటుందని ముఖ్యమంత్రి అన్నారు. ఈ గృహానికి ప్రక్కనా కాంక్రీటు రేకులతో కప్పువేసిన ఒక గృహాన్ని నిర్మించటంవల్ల రెండు రకాల గృహాల తేడాలను సమగ్రంగా పరిశీలించవచ్చునీ ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి, పట్టణ పాలకశాఖ మంత్రికి సూచించారు.

మురికిపేటలలో గృహనిర్మాణాలకుగానూ కేంద్రం 1250 చదరపు గజాంమేరకు ఇండ్ల స్థలాలను కేటాయించే కార్యక్రమం మాత్రమే అమలు జరిపిందనీ, ఇటువంటి చౌక గృహాలను నిర్మించి కొన్ని గృహాలకు ఒకటిగా స్నానపు గదులు, పాకీ దొడ్లు ఏర్పాటు చేయవచ్చునీ మంత్రి శ్రీ అలపాటి సమాధానం చెప్పారు. ఈ చౌక గృహ నిర్మాణ పథకాన్ని కేంద్రం ఆమోదించేపట్ల, రాష్ట్ర గృహ నిర్మాణ కార్యక్రమాలలో చాలవరకూ మార్పు రావచ్చని కూడా మంత్రి అన్నారు.

ఆరబ్ లీగ్‌నుంచి యునైటెడ్ ఆరబ్ రిపబ్లిక్ నిష్క్రమణ

చర్చకు లీగ్ నాయకుల సమావేశం

లండన్, ఆగస్టు 29—

ఆరబ్‌లీగ్‌నుంచి యునైటెడ్ ఆరబ్ రిపబ్లిక్ తొలగినట్లు కెయిరో రేడియో విన్న ప్రకటించింది.

ఆరబ్ రిపబ్లిక్ సభ్యత్వాన్ని రద్దు చేసుకోవడంవల్ల ఏర్పడిన ప్రమాద స్థితిపై నేటి ఉదయం లీగ్ ప్రతినిధి వర్గాల నాయకులు చర్చలు జరిపినట్లు రేడియో ప్రకటించింది.

ఆరబ్ రిపబ్లిక్ ప్రతినిధి శ్రీ అక్రం డైరీ ఉపన్యాసం పూర్తయిన వెంటనే లీగ్‌నుంచి ప్రతినిధివర్గం వెళ్ళిపోయినట్లు రేడియో ప్రకటించింది. సభలో పూర్తి నిశ్శబ్దం ఏర్పడినదట.

వెంటనే ప్రతినిధి వర్గాల నాయకులు రహస్య సమావేశాన్ని జరిపారు.

సిరియా వ్యవహారాలలో ఈజిప్టు జోక్యం చేసుకొంటున్నదని సిరియా ఆరోపణలు జరిపాక యునైటెడ్ ఆరబ్ రిపబ్లిక్ ప్రతినిధివర్గం నిరసనగా సభనుంచి తొలగిపోయింది. సిరియా ఆరోపణలు యునైటెడ్ ఆరబ్ రిపబ్లిక్ వ్యవహారాలలో జోక్యం చేసుకొన్నట్లు అవుతున్నదని ఈ ప్రతినిధివర్గం అన్నది.

అంతకుముందు సమావేశంలో ఆరబ్ రిపబ్లిక్ జోక్యాన్ని నిరూపించే పత్రాలను సిరియా లీగ్‌కు సమర్పించింది. ఈ పత్రాలు అన్నీ అబద్ధాలు, కల్పించారు అని ఆరబ్ రిపబ్లిక్ ప్రతినిధి శ్రీ డైరీ అన్నారు.

మొన్న ఆరబ్ రిపబ్లిక్‌పట్ల నిరసన తెలుపుతూ ఒక తీర్మానం చేయమని సిరియా ప్రతినిధి శ్రీ ఖాలిల్ ఎల్‌కాల్ లీగ్‌ను కోరారు.

ఆరబ్ లీగ్‌లో ఉన్న దేశాలు: ఇరాన్, జోర్డాన్, లెబనాన్, లిబ్యా, మొరాకో, సౌదీ అరేబియా, సూడాన్, ట్యూనీసియా, యునైటెడ్ ఆరబ్ రిపబ్లిక్, యేమెన్, కువాయిత్, సిరియా, అల్జీరియా.

తిరిగి లీగ్‌లో చేరమని లీగ్ కార్యదర్శి విజ్ఞప్తి

ఆరబ్ లీగ్ కార్యదర్శి శ్రీ అబ్దుల్ ఖాలెక్ హసౌనా యునైటెడ్ ఆరబ్ రిపబ్లిక్ ఈజిప్షియన్ ప్రతినిధులను తన గృహంవద్ద కలిసి వారిని లీగ్‌లో తమ స్థానాలను తీసుకొనమని కోరారు. తాము కెయిరోనుంచి ఆదేశాలకు ఎదురు చూస్తున్నామని, అంతవరకు తామే చర్య తీసుకోబోవడం లేదని ప్రతినిధివర్గం చెప్పింది.

సిరియా హెచ్చరిక

యునైటెడ్ ఆరబ్ రిపబ్లిక్ సిరియా వ్యవహారాలలో జోక్యం చేసుకొంటున్నదని నిరసనగా సిరియా ప్రవేశపెట్టిన తీర్మానం విఫలమయితే తాము లీగ్‌నుంచి తొలగుతున్నట్లు సిరియా ప్రభుత్వం లీగ్‌కు అధికారికంగా తెలియజేసింది.

చాలా ఆరబ్ పరిశీలకులు చెప్పిన ప్రకారం—సిరియా జోర్డాన్, సౌదీ అరేబియాలు కలిసి మరొక వ్యతిరేక లీగ్‌ను ప్రారంభించవచ్చునని తెలుస్తోంది.

చాలా ప్రతినిధి వర్గాలు సిరియా, ఆరబ్ రిపబ్లిక్‌లమధ్య మధ్యవర్తిత్వం వహించబోగా వాటిని సిరియా త్రోసిపుచ్చి, ఆరబ్ రిపబ్లిక్ పట్ల నిరసన తీర్మానాన్ని సమర్థిస్తున్నది.

దొంగపత్రం

పాలస్తీనా కాందిశీకుల వ్యవహారాన్ని మెల్లగా రద్దుచేసే ఉద్దేశంతో ఆరబ్ రిపబ్లిక్ అమెరికాతో రహస్యంగా చర్చలు జరుపుతున్నది కనుక ఈ విషయమై చర్చలను పూర్తిగా ఆపుజేయమని యునైటెడ్ ఆరబ్ రిపబ్లిక్ విదేశాలలో తన ఉద్యోగులకు పంపిన ఒక ఉత్తరవును సిరియా లీగ్‌కు సమర్పించగా, అది దొంగ పత్రమని, దానికి అసలు పత్రాన్ని చూపమని ఆరబ్ రిపబ్లిక్ ప్రతినిధులు అన్నారు. సిరియా ఫోటో స్టాట్ పత్రాన్ని సమర్పించింది.

భారతీయ నౌకలలో భారతీయ సిబ్బంది

తప్పనిసరిగా ఉండేటట్లు చేసే సవరణ బిల్లు

ఢిల్లీ, ఆగస్టు 28—భారతీయ నౌకలలో తప్పనిసరిగా భారతీయులనే సిబ్బందిగా తీసుకోవాలని నిర్దేశించే నిమిత్తం వ్యాపార నౌకల చట్టాన్ని సవరించే విషయమై ప్రస్తుతం భారత ప్రభుత్వం పరిశీలిస్తున్నదని నౌకావ్యవహారాల మంత్రి శ్రీ రాజ్‌బహదూర్ నేడు లోక్‌సభలో ప్రకటించారు.

శ్రీ ఇంద్రజిత్ గుప్త అడిగిన ప్రశ్నకు జవాబిస్తూ శ్రీ రాజ్‌బహదూర్, జయంతి నౌకాయానాల సంస్థవారు తమ "ఆది జయంతి" అనే నౌకలో విదేశీ సిబ్బందికి మారు భారతీయ సిబ్బందిని నియమించడానికి అంగీకరించారని అన్నారు. ఈ కార్యక్రమానికి 1962 ఆగస్టు 24 వరకు వ్యవధి నివ్వడం జరిగిందనీ, అటుపిమ్మట ఈ వ్యవధిని సెప్టెంబరు 24 వరకు పొడిగించినట్లు చెప్పారు.

హైదరాబాదులో సర్వోదయపర్వం

హైదరాబాద్, ఆగస్టు 28—హైదరాబాద్‌లోని సర్వోదయ మండలి వారు సెప్టెంబరు 11 మంచి అక్టోబర్ 2 వరకూ సర్వోదయ పర్వ ఉత్సవాలను జరుపదలచుకున్నారని అధ్యక్షుడు శ్రీ ప్రభాకర్‌జీ తెలియజేశారు. ఈ సందర్భంలో అణు ఆయుధాల తయారీ అణ్వస్త్ర పరీక్షలకు నిరసనగా ఉద్యమాన్ని ప్రారంభిస్తామని వారన్నారు.

జంటనగరాలగుండా పురజనుల పూరేగింపులు జరుగుతుందనీ, మాజీరాష్ట్రపతి డాక్టర్ రాజేంద్రప్రసాద్ విశ్రాంతి తీసుకుంటున్న లేక్‌వ్యూ వసతి గృహానికి వెళ్ళతారనీ వారన్నారు.

అక్టోబర్ 2 గాంధి జయంతినాడు అణ్వస్త్ర ఆయుధాల తయారీకి నిరసనగా 5 లక్షల సంతకాలు గల ఒక విజ్ఞప్తి పత్రాన్ని డాక్టర్ రాజేంద్రప్రసాద్‌కు సమర్పిస్తామని అక్టోబరు 2 వరకూ హైదరాబాద్‌లోనే ఉండాలనికూడా తాము డాక్టర్ ప్రసాద్‌ను కోరామని కూడా వారన్నారు.

సర్వోదయ సాహిత్య ప్రదర్శనలు

ఈ ఏడు సర్వోదయ మండలి వారు హైదరాబాదు, విశాఖపట్నం, విజయవాడ, తిరుపతులలో సర్వోదయ సాహిత్య ప్రదర్శనను జరుపదలిచారని శ్రీ ప్రభాకర్‌జీ అన్నారు. అక్టోబరు 2న గాంధీ భవన్ వద్ద ఒక బహిరంగ సభకూడా జరుగుతుందట

సమైక్యం ఆరబ్ రాజ్యానికి పునాది ఆరబ్‌లీగ్

శ్రీ మక్సుద్ ప్రకటన

ఢిల్లీ, ఆగస్టు 28—ఆరబ్‌లీగ్ మండలితో ఆరబ్ రిపబ్లిక్ చర్యలను ఖండించకుంటే, లీగ్‌నుండి తమ సభ్యత్వాన్ని ఉపసంహరించుకుంటామని లీగ్‌లోని ఏ దేశాలూ బెదిరించలేదని లీగ్ ప్రతినిధి శ్రీ క్లోవిస్ మక్సుద్ నేడిక్కడ చెప్పారు.

ఆరబ్‌లీగ్ అనేది భవిష్యత్తులో 13 ఆరబ్ దేశాలతోనూ కలిసి ఏర్పడబోయే ఆరబ్ సమైక్య రాజ్యానికి పునాదివంటిదనీ, అందువల్ల ఈ ఆరబ్ లీగ్ రాజ్యాలలో ఉన్న రాజకీయ తగాదాలూ వైషమ్యాలూ తాత్కాలికమైనవేననీ శ్రీ మక్సుద్ ఈ వేయి పదాల ప్రకటనలో తెలియజేశారు.

అవినీతి నిర్మూలన సంఘం

త్వరలో దేశీయాంగ మంత్రి ప్రకటన

ఢిల్లీ, ఆగస్టు 29—పరిపాలనలో అవినీతి నిర్మూలనకు తగిన చర్యలు సూచించే నిమిత్తం దేశీయాంగ మంత్రి శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి కొన్ని రోజుల్లో ప్రభుత్వోద్యోగులు అనధికారులతో కూడిన ఒక సంఘ నిర్మాణాన్ని గూర్చి వెల్లడిస్తారు.

ఈ సంఘంలో 10 నుండి 12 మంది సభ్యులు ఉంటారని తెలుస్తున్నది. పార్లమెంటు సభ్యులు శ్రీ కె. సంతానం శ్రీ నాథ్‌పాయ్ శ్రీ తికారాం పాలీవాల్ యీ సంఘంలో సభ్యులుగా ఉంటారు. శ్రీ సంతానం అధ్యక్షుడుగా వ్యవహరిస్తారు.

ఈ సంఘ మొదట ప్రభుత్వానికి ఒక తాత్కాలిక నివేదిక సమర్పిస్తుంది. తర్వాత సమగ్ర నివేదిక సమర్పిస్తారు.

తెలుగు కన్నడ సాహిత్యాల సంబంధం

బెంగుళూరు, ఆగస్టు 28—తెలుగు, కన్నడ భాషా సాహిత్యాల పరస్పర బాంధవ్యాన్ని గూర్చి బెంగుళూరులో ఆంధ్ర సారస్వత విజ్ఞానసంఘం జరిపిన సభలో మైసూరు విశ్వవిద్యాలయం తెలుగు భాషా శాఖాధ్యక్షుడు ఆచార్య కె. సుబ్బరామప్ప ఉపన్యసిస్తూ ఈ రెండు సాహిత్యాలకూ భాషలకూ గల పొత్తును గూర్చి సోదాహరణంగా వివరించినారు.

తెలుగు కన్నడ భాషలకు ఏకలిపిని రూపించే విషయమై ప్రస్తావిస్తూ, ఈ ప్రయత్నంలో చాలినంత ప్రచారంజరిగిందనీ, ఆంధ్ర మైసూరు ప్రభుత్వాలూ బళ్లారిలో జరిగిన అఖిల మైసూరు కన్నడ సాహిత్య పరిషత్తువారూ తత్త్వాన్ని ఒప్పుకున్నారనీ అన్నారు. ఆంధ్ర మైసూరు ప్రభుత్వాలు ఉమ్మడిగా ఒక సంఘాన్ని వేస్తే ఈ సమస్య పరిష్కారం కాగలదని చెప్పి ఏకలిపి వలన కలిగే మేళ్లను సృష్టీకరించినారు. శ్రీ వి. విశ్వనాథశాస్త్రి అధ్యక్షత వహించారు.

రామాపురం వద్ద కారు ప్రమాదం

నగరి, ఆగస్టు 28—రామాపురం వద్ద వంతెనకు కారు ఢీకొని ప్రమాదం జరిగింది.

అదృష్టవశాత్తు కారులో వున్న వారికి కొద్ది గాయాలతో బయటపడ్డారు. కారు పూర్తిగా దెబ్బతిన్నది. (మ.వి.)

ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమీషన్

అడ్వర్‌టైజ్‌మెంటు నం. (9)

1962—63

ఆంధ్రప్రదేశ్ మినిస్టీరియల్ సర్వీసు, ఆంధ్రప్రదేశ్ జుడీషియల్ మినిస్టీరియల్ సర్వీసు, ఆంధ్రప్రదేశ్ సెక్రటేరియట్ సర్వీసులలో ఉద్యోగముల నియామకం.

దిగువ ఉద్యోగములకు డైరెక్టు రిక్రూటు మెంటు నిమిత్తము 1962 లో ఆంధ్రప్రదేశ్ పబ్లిక్‌సర్వీసు కమీషనుచే జరుపబడు ఎస్. ఎస్. ఎల్. సి. స్టాండర్డు పోటీ పరీక్షకు ప్రవేశము కొరకు దరఖాస్తులు కోరబడుతున్నవి.

(1) ఆంధ్రప్రదేశ్ మినిస్టీరియల్ సర్వీసులోనూ, ఆంధ్రప్రదేశ్ జుడీషియల్ మినిస్టీరియల్ సర్వీసులోనూ, లోయర్ డివిజను గుమస్తాలు.
(ఎ) సెక్యూరిటీ డిపాజిటు చేయవలసినవి.
(బి) సెక్యూరిటీ డిపాజిటు చేయ నవసరం లేనివి.

(2) ఆంధ్రప్రదేశ్ సెక్రటేరియట్ సర్వీసు, ఆంధ్రప్రదేశ్ మినిస్టీరియల్ సర్వీసు, ఆంధ్రప్రదేశ్ జుడీషియల్‌మినిస్టీరియల్ సర్వీసులలో టైపిస్టులు, స్టెనోటైపిస్టులు.

వయస్సు:—1—7—62 నాటికి 18 సం.లు దాటి వుండవలెను. అనగా 1—7—44 గాని, అంతకుముందు గాని జన్మించి వుండవలెను.

2. (ఎ) ముల్కీ సర్టిఫికెట్టు లేనిచో 1—7—62 నాటికి 25 సంవత్సరములు దాటి వుండకూడదు. అనగా 2—7—1937 గాని, తరువాతగాని జన్మించి వుండవలెను.

(బి) ముల్కీ సర్టిఫికెట్టు కలిగివున్నచో 30 సం. లు దాటి వుండకూడదు. అనగా 2—7—32 గాని, తరువాతగాని జన్మించి వుండవలెను.

నోటు: షెడ్యూల్డు కులాలకు, షెడ్యూల్డు తెగలకు, వెనుకబడిన తరగతులకు, లేదా ఏజెన్సీ ఏరియాలలో అనాది తెగలకు చెందినవారికి కనీస సాధారణ విద్యా, యోగ్యతకంటె ఎక్కువ సాధారణ విద్యార్హత కలిగియుండి నియామకమునకు అన్యథా తగియున్నచో పైన తెలిపిన వయఃపరిమితులు వర్తించవు. పై కమ్యూనిటీలలో కనీస సాధారణ విద్యార్హతకంటె ఎక్కువకాకుండా, సాధారణ విద్యార్హత కలిగియున్నవారికి గరిష్ఠ వయః పరిమితి సర్వత్రా 5 సంవత్సరములు పెంచబడును.

రెగ్యులర్‌గా నియమింపబడి యిదివరకే స్టేట్ గవర్నమెంటు సర్వీసులో వున్నవారు, స్టేట్ గవర్నమెంటులో వారి రెగ్యులర్ సర్వీసు కాలముమేరకు గరిష్ఠ వయఃపరిమితి విషయం నిమిత్తం, గరిష్ఠ ప్రమాణం 3 సంవత్సరములవరకు తమ వయస్సునుంచి మినహాయించుకొనుటకు అనుమతింపబడుదురు.

విద్యార్హతలు:— కనీస సర్వసాధారణ విద్యార్హత కలిగియుండవలెను. అనగా, కాలేజి కోర్సులకు అర్హతతో ఎస్. ఎస్. ఎల్. సి. ప్యాసు కావలెను, లేదా లోగడ హైదరాబాదు స్టేట్ హెచ్. ఎస్. సి., హెచ్. ఎస్. ఎల్. సి. 1. వ తరగతిలో గాని, 2 వ తరగతిలో గాని, 3 వ తరగతిలోగాని ప్యాసు కావలెను, లేదా మద్రాసు, లేదా ఆంధ్ర, లేదా ఉస్మానియా యూనివర్శిటీ మెట్రిక్యులేషన్ పరీక్ష ప్యాసు కావలెను. లేదా కావలసిన అర్హతలతో ఎస్. ఎస్. ఎల్. సి. గాని, హెచ్. ఎస్. సి. గాని, హెచ్. ఎస్. ఎల్. సి. గాని ప్యాసు కావలెను లేదా, "(INSTRUCTIONS ETC., TO CANDIDATES") Annexure 1 లో తెలిపిన ప్రకారం పై వాటికి సమానమైన ఏ ఇతర పరీక్ష అయినా ప్యాసు కావలెను.

యుద్ధం సర్వీసు అభ్యర్థులకు (ఐ. ఎస్. ఎ. ఉద్యోగులుసహా) మాజీ బర్మా గవర్నమెంటు ఉద్యోగులకు, డిఫెన్సు డిపార్టుమెంటులో డిస్చార్జి చేయబడిన సివిలియన్ ఉద్యోగులకు, సివిల్ సప్లయిస్ డిపార్టుమెంటునుండి డిస్చార్జి అయినవారికీ లేదా దానిలో యింకను పని చేస్తున్నవారికీ, ఇండియా గవర్నమెంటు రేషనింగు ఎస్టాబ్లిష్‌మెంటు డిపార్టుమెంటునుండి రిట్రెంచి అయినవారికీ వయస్సు విషయములో కొన్ని సౌకర్యములు చూపబడును. పాకీస్తాన్‌నుంచి వచ్చిన శరణార్థులకు సైన్యంలోనుండి, నౌకాదళంలోనుండి, వైమానిక దళంలోనుండి డిమోబిలైజ్ అయినవారికీ, వయస్సులోనూ, విద్యార్హతలలోనూ కొన్ని సౌకర్యములు చూపబడును.

నజార్డిటేటు సర్వీసులకు చెందినవారు కూడా పరీక్షకు దరఖాస్తు పెట్టుకొనవచ్చును. ఇది వారి విషయములో ప్రమోషనుకుగాని, ట్రాన్స్‌ఫరుకుగాని, కన్‌ఫర్‌మేషనుకు గాని, హెచ్చు రేటు జీతమునకుగాని, అర్హత పొందుటకు ఎస్. ఎస్. ఎల్. సి. స్టాండర్డులో సాధారణ విద్యా పరీక్షగా పరిగణించబడును.

దరఖాస్తులు కమీషను ఆ పీ సు లో 1—10—62 వరకు తీసుకొనబడును.

పూర్తి వివరములు, దరఖాస్తుఫారము 'హైదరాబాద్—దక్కన్, ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ సెక్రటరీ నుంచి పొందవచ్చును. ఇందుకుగాను ఉద్యోగంపేరు తెలుపుతూ, లిఖిత పూర్వకముగా రిక్విజిషన్ పంపి, స్వంత అడ్రసు వ్రాసి, తగినంత పోస్టేజి అంటించిన కవరున్నూ, ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమీషన్ అసిస్టెంటు సెక్రటరీకి చెల్లింపబడేటట్లు 50 న. పై సలకు ట్రెజరీ రశీదున్నూ, లేదా క్రాసుచేసిన ఇండియన్‌పోస్టల్ ఆర్డరున్నూ జతపరచి పంపవలెను. ట్రెజరీ రశీదు విషయంలో సదరు సొమ్ము గవర్నమెంటు ట్రెజరీలోగానీ, రిజర్వుబ్యాంక్ ఆఫ్ఇండియాలోగానీ, ఆంధ్రప్రదేశ్‌గవర్నమెంట్ జమలో "XXI-Miscellaneous Departments-(a) Fee for Application form-Andhra Pradesh Public Service Commission." హెడ్ క్రింద చెల్లించవలెను.

ఆంధ్రప్రదేశ్ స్టేట్ వెలుపలి ట్రెజరీలో అయినా సొమ్ము చెల్లించినచో చలాను పైభాగము కుడిమూల బాగా కనపడేటట్లు ఎర్ర సిరాలో "ఆంధ్రప్రదేశ్ స్టేట్" అనే మాటలు వ్రాయవలెను.

ఆలయ ప్రవేశ ప్రకటన రజతోత్సవాలు

జాతి సమైక్యతకు పునాది అని శ్రీ తానుపిళ్లె వివరణ

తిరువేంద్రం, ఆగస్టు 29— **దేశసైర్య పురోగమనాలకు జాతీయ సమైక్యత యొక్క ప్రాధాన్యాన్ని గురించి నిన్న ఇక్కడ డా॥ సి. పి. రామస్వామి అయ్యర్, కేరళా ముఖ్యమంత్రి శ్రీ పట్లం తానుపిళ్లై నొక్కి చెప్పారు.**

హరిజనులకు ఆలయ ప్రవేశార్హతనిస్తూ చేసిన ప్రకటనయొక్క రజతోత్సవ వేడుకలను మూడు రోజులపాటు జరిగే వాటికి నిన్న ఇక్కడ డా. రామస్వామి అయ్యర్ ప్రారంభోత్సవం చేశారు. అదే సందర్భంలో శ్రీ చిత్ర హిందూ మత గ్రంథాలయానికి కూడా డా. అయ్యర్ ప్రారంభోత్సవం చేశారు. ఈ వేడుకలకు రాష్ట్ర మంత్రులూ, మత గురువులూ, పురప్రముఖులూ హాజరయ్యారు.

డా. అయ్యర్ ప్రసంగిస్తూ, జాతీయ సమైక్యతా నినాదం ఏదో క్రొత్తగా నిమిత్తంగా సృష్టించబడినదిగా భావించరాదనీ, భారత చరిత్ర ఎంత పాతదో యిది కూడా అంత పాతదేననీ, ఇది తరతరాలుగా వస్తున్న సాంప్రదాయానికి సంబంధించినదనీ అన్నారు. సామరస్యం, సహకారం, సమన్వయం, సహనం అనేవి ఏవో క్రొత్త ఆశయాలు కావనీ, అవి మన వారసత్వంలోని భాగమేనని అన్నారు.

పూర్వకాలంలో కూడా, ప్రయాణాలు కష్టాలతో కూడినవిగా ఉండినప్పటికీ, భాషాభేదం అడ్డుగా ఉండినప్పటికీ, దక్షిణ భారత ప్రజలు ఉత్తర ప్రజలు ఉత్తర భారత దేశానికి యాత్రలు వెళ్ళేవారనీ, అలాగే ఉత్తరాదులు దక్షిణ పథానికి యాత్రలువచ్చేవారనీ, ఈవిధంగా వారు పరస్పరం భావనలనూ, ఆశయాలనూ ఇచ్చి పుచ్చుకొంటూ ఉండినారనీ చెప్పారు.

ప్రస్తుతం మన దేశంలో ఏర్పడిన విభేదాలూ, వైషమ్యాలూ, విచ్ఛిన్నశక్తులూ నూతన ప్రజారాజ్య స్థాపనతో ఏర్పడిన రాజకీయ పోరాటం వల్ల వచ్చినవేననీ, ఇట్టివి సహజమేననీ, అయితే భారతదేశ చరిత్రనూ, పూర్వపు స్థితి గతులనూ సర్వావలోకనంచేస్తే భారతదేశం సర్వదా స్నేహ సహకార సంబంధాలతో కూడినదిగా ఉండినట్లు స్పష్టం కాగలదనీ అన్నారు.

ఈ దేశం ప్రజలు సర్వదా సత్యాన్వేషణకులుగా ఉండినారనీ, భారతజాతికిగల ఒక గొప్ప సుగుణం, వారి జీవితంలో ధనానికి ఏనాడూ గొప్ప ప్రాధాన్యం గానీ, గుర్తింపుగానీ ఉండలేదని అన్నారు. ఔదార్యం, ధర్మచింతన, ఆత్మసాక్షాత్కారాలకు సమున్నతమైన ప్రాధాన్యం గలదిగా ధనాన్ని వారు గుర్తించలేదనీ, అది భారతీయుల సంప్రదాయమనీ అన్నారు. అనాటి సన్నిహిత సహకార సంబంధాలతో కూడిన సంప్రదాయం పునఃస్థాపిత మవుతుందని తాను గట్టిగా చెప్పగలనని కూడా డా. అయ్యర్ చెప్పారు.

ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కేరళ ముఖ్యమంత్రి శ్రీ పట్టం-తానుపిళ్ళె ప్రసంగిస్తూ, జాతీయ సమైక్యతకు నేడు క్రితంలో ఏనాడూలేనంత అత్యధికమైన అవసరం ఏర్పడిం దన్నారు. భారతీయులందరూ సమైక్యంగా నిలిచి భారత జాతీయతను పటిష్టం చేయకుంటే, భారతదేశ పురోభివృద్ధి కుంటుపడుతుందనీ, దానితో భారతదేశం అంతర్జాతీయ రంగంలో తనకు సముచితమైన స్థానాన్ని పొందలేకుండా పోతుందనీ అన్నారు.

సమాజంలోని వివిధ వర్గాలమధ్య స్నేహ సమైక్యతలను పెంపొందించడానికి "ఆలయ ప్రవేశ ప్రకటన" ఒక పునాదిగా పని చేసిందనీ, ఇక భారతీయులు ఆ పునాదిపై స్నేహ సమైక్యత లకు చిహ్నమైన ఒక గట్టి భవనాన్ని నిర్మించుకొని ఏక్యంలో భారతదేశ భవితవ్యం ఆకర్షవంతంగా ఉండాలనీ అన్నారు.

హిందువులను వివిధ వర్గాలుగా విభజించే అడ్డుగోడల నన్నిటినీ పూర్తిగా ధ్వంసం చేయాలనీ, అస్పృశ్యతా దికమైన దురాచారాలకు మన సమాజంలో చోటు ఇవ్వకూడదనీ అన్నారు.

"ఆలయ ప్రవేశ ప్రకటన" విషయంలో డా. రామస్వామి అయ్యర్ నిర్వహించిన పాత్రను శ్రీ తానుపిళ్ళె ఘనంగా శ్లాఘించారు.

"హిందువులలోని అన్ని వర్గాలవారికీ ఆలయ ప్రవేశాన్ని అనుమతించాలని మహారాజా తీసుకున్న మహత్తరమైన, దూరదృష్టితో కూడిన నిర్ణయాన్ని అమలు జరపడానికి బలమైన చేతులు అవసరమయ్యాయి. అట్టి చేతులను డా. అయ్యర్ సమకూర్చారు." అని శ్రీ పిళ్ళె ప్రశంసించారు.

"డా. అయ్యర్‌కు తప్ప ఇక ఏ పరిపాలకునికీ ఈ నిర్ణయాన్ని అమలుజరిపే శక్తి ఉండేది కాదు. డా. అయ్యర్ ఈ నిర్ణయాన్ని అందరిచేత అంగీకరింపజేయడానికి అవసరమైన పరిస్థితిని ఏర్పరచగలిగారు" అని కూడా శ్రీ తానుపిళ్లె శ్లాఘించారు.

డా. రామస్వామి అయ్యర్ ప్రసంగిస్తూ, ఆలయ ప్రవేశార్హతను ఏదో ఒక వర్గానికి మాత్రమే పరిమితం చేయకుండా ఉండడమే "ఆలయ ప్రవేశ ప్రకటన"కు అర్థమని అన్నారు.

పోస్టలు ఆర్డర్లు, లేదా ట్రెజరీ రశీదులు బదులు కమీషను ఆఫీసులో మనీఆర్డర్లుగానీ, నగదుగానీ అంగీకరింపబడవు. స్టాంపు అంటించిన కవరున్నూ, ట్రెజరీ రశీదున్నూ, లేదా పోస్టల్ ఆర్డరున్నూ జతపరచకుండా పంపే రిక్విజిషన్ గమనింపబడదు.

షరా: 1 స్వంత అడ్రసు వ్రాసిన కవరు 9" పొడవు వుండి, దానిమీద 15 న. పై. పోస్టేజి అంటించవలెను.

2. స్వంత అడ్రసు వ్రాసిన కవరు పైభాగం మీదను, కమీషనుకు అడ్రసు చేసిన కవరు పైభాగం మీదను తాము దరఖాస్తు చేయదలచిన ఉద్యోగం పేరు వ్రాయవలెను.

వరద బాధితులకు ఆహార ధాన్యాలు

సరఫరా ఏర్పాట్లపై వివరణ

ఢిల్లీ, ఆగస్టు 29—అస్సాం బీహార్ తూర్పు ఉత్తరప్రదేశ్ వరదపీడిత ప్రాంతాలనుండి ఆహార ధాన్యాలకోసం వస్తున్న కోర్కెలను కేంద్ర ప్రభుత్వం పూర్తిగా అత్యంత ప్రాధాన్యంతో నెరవేరుస్తున్నట్టు తెలుస్తున్నది.

అస్సాం బీహార్ రాష్ట్రాలలో వరద దెబ్బతిన్న జిల్లాలకు శీఘ్రంతో కూడిన సమీపస్థ కేంద్రాలనుండి తగినంత బియ్యం గోధుమ నిల్వలు పంపేందుకు కేంద్ర ఆహార వ్యవసాయశాఖ ఏర్పాట్లు చేసింది.

ఉత్తర ప్రదేశ్‌లో రాష్ట్ర ప్రభుత్వ నిల్వలు గాక కేంద్ర ప్రభుత్వం 3 లక్షల టన్నుల గోధుమ బియ్యం నిల్వచేసి ఉన్నది. కష్ట నష్టాలకు గురైన ప్రాంతాలకు స్వల్ప వ్యవధిలో కూడా ఆహార ధాన్యాలు సరఫరా చేసేందుకు యిబ్బంది లేదని చెబుతున్నారు.

కేంద్ర ఆహార వ్యవసాయశాఖ మంత్రి శ్రీ యస్. కె. పాటిల్ భారత ప్రజా క్షామ నిధి నుండి పై రెండు రాష్ట్రాలకు రు. 10 వేలు చొప్పున కేటాయించారు.

కాంగ్రెసు ప్రముఖులతో బీహారుమంత్రి చర్చలు

ప్రదేశ్ కాంగ్రెసు వ్యవహారాలను గురించి

ఢిల్లీ, ఆగస్టు 29—బీహారు ప్రణాళికా, సహకారశాఖల మంత్రి శ్రీ కృష్ణ బల్లభ్ సహాయ్ నిన్న ప్రధాని నెహ్రూను, కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ సంజీవయ్యను విడివిడిగా కలుసుకున్నారు. బీహారు కాంగ్రెసు వ్యవహారాలను గురించి వారు చర్చించినట్లు తెలుస్తున్నది. శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి, శ్రీ హఫీజ్ మహ్మద్ ఇబ్రహీంలతోసహా కొందరు అధిష్ఠాన వర్గ సభ్యులను కూడా శ్రీ సహాయ్ కలుసుకున్నారు.

బీహారు ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడుగా శ్రీ ఎ. అన్సారీ స్థానంలో శ్రీ రాజేంద్ర మిశ్రాను ఎన్నుకొన్న తీరు బీహారు కాంగ్రెసువారిలో కొందరికి అత్యంతరకరంగా వున్నట్టు తెలుస్తున్నది. ఈ సంవత్సరాంతంలో పార్టీ ఎన్నికలు జరగవలసి వుంది.

అమెరికా మాజీ అధ్యక్షుని ఆరోగ్యం

న్యూయార్కు, ఆగస్టు 29—పేగులలో కేన్సర్ వ్యాధికి సంబంధించిన దోషాన్ని తొలగించడానికి శస్త్రచికిత్స జరిపిన తరువాత అమెరికా మాజీ అధ్యక్షుడు శ్రీ హెర్బర్ట్ హూవర్ స్థితి సంతృప్తికరంగా ఉన్నట్టు తెలుస్తోంది. 1925 నుంచి 1933 వరకు శ్రీ హూవర్ అమెరికా అధ్యక్షుడుగా ఉన్నారు.

పాకిస్తాన్ కవికి లెనిన్ శాంతి బహుమానం

మాస్కో, ఆగస్టు 28—పాకిస్తాన్ కవి ఫయిజ్ అహ్మద్ ఫయిజ్‌కు దేశాలమధ్య శాంతి స్థాపనకు ఇతోధిక కృషి జరిపినందుకుగాను అంతర్జాతీయ లెనిన్ శాంతి బహుమానాన్ని యిచ్చినట్లు 'టాస్' ప్రకటించింది.

కార్మిక తగాదాల్లో రాజకీయ ప్రమేయం

ప్రభుత్వ పాక్షిక వైఖరిపై శ్రీ సత్యనారాయణరెడ్డి విమర్శ

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 29— **కార్మిక తగాదాలలో ప్రభుత్వం రాజకీయ ప్రమేయం కల్పించి, సిరిపూరు కార్మిక నాయకుని రక్షించటానికి పాక్షిక వైఖరిని అవలంబించినదని రాష్ట్ర కార్మిక సంఘ ప్రధాన కార్యదర్శి, ఆల్విన్ సిబ్బంది సంఘ అధ్యక్షుడు అయిన శ్రీ సత్యనారాయణరెడ్డి ఒక విమర్శ చేశారు.**

సనత్‌నగర్‌లో జరిగిన కార్మిక బహిరంగ సభలో ఉపన్యసిస్తూ శ్రీ సత్యనారాయణరెడ్డి ఈ క్రింది విధంగా అన్నారు:—సిరిపూరు తగాదాకు సంబంధించిన బాధితులు, పరిశ్రమల యజమానులు వద్దటున్నా కార్మిక నాయకుడు శ్రీ జి. సంజీవరెడ్డిపై, మరి 29 మంది పైగల నేరాలను ఉపసంహరించుకోవటానికి ప్రభుత్వం ప్రయత్నిస్తున్నది. ఇందుకు హైకోర్టులో అప్పీలు దరఖాస్తును కూడా దాఖలు చేయటం జరిగింది.

ప్రాగా పనిముట్ల కర్మాగార సిబ్బందికి సంబంధించిన ఇదే విధమైన మరొక తగాదా హైదరాబాదు న్యాయ స్థానంలో విచారణలో వున్నప్పుడు, ఈ నేరాలను ఉపసంహరించుకోవాలని పరిశ్రమ యాజమాన్య మండలి అధ్యక్షుడు రాష్ట్ర పరిశ్రమలశాఖ కార్యదర్శి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసినా, అందుకు సమ్మతించలేదు.

సిరిపూరు కార్మిక నాయకులపై హత్యా ప్రయత్నం, దోపిడీ, రైటింగు, అపాయకరమైన ఆయుధాలు ధరించటం, బలమైన గాయాలు కలుగజేయటం లాంటి నేరాలను ఆరోపించటం జరిగింది. ఇట్లా చేయటం ఇది ప్రథమ పర్యాయం కాదు. సిరిపూరు కార్మికులు ఈ విధంగా పూర్వం 3 పర్యాయములు అక్రమ చర్యలకు పూనుకోవటం, వారిపై ప్రభుత్వం నేరాలను మోపి, తిరిగి ఉపసంహరించుకోవటం జరిగింది.

ప్రాగా పనిముట్ల కర్మాగార కార్మికులు చిన్న తప్పులు చేసినా, మన్నించలేని ప్రభుత్వం ఈనాడు పై నేరాలను ఉపసంహరించుకోవటానికి ప్రయత్నిస్తున్నది. సిరిపూరులో ప్రస్తుతం శాంతి భద్రతలు చాలవరకూ శోభించి వున్నవన్న విషయంపై ముఖ్యమంత్రిని హెచ్చరిస్తున్నాను. అక్కడి కార్మిక నాయకులకు హెచ్చు ఆధిపత్యం కలిగివున్నందున 8 వేల మంది కార్మికులు, వారి కుటుంబాలు చాల అధ్వాన్న స్థితిలో వున్నవి. దానికంతటికీ ప్రభుత్వ పాక్షిక విధానమే ప్రధాన కారణం.

కార్మిక తగాదాల పరిష్కారానికి కార్మికశాఖ మంత్రి త్రైపాక్షిక సంఘాన్ని సమావేశపరుస్తున్నారు. ఈ వ్యవహారం ప్రస్తుతం కార్మిక న్యాయ సానంలో విచారింపబడుతూ వున్నందున ఈ విధంగా చేయటం చాల అన్యాయంగా ఉంది. ఇదికాక ప్రస్తుత పరిస్థితులకు కారకు లెవరో తెలుసుకోవటానికి ప్రభుత్వం ఒక విచారణ సంఘాన్ని నియమించింది. ఈ సంఘం తమ విచారణ కొనసాగిస్తుండగా ప్రభుత్వం హైకోర్టు నుంచి నిలుపుదల ఉత్తర్వుకై ప్రయత్నించటం సబబైన చర్య కాదు. విచారణ సంఘం తమ విచారణ పూర్తిగా జరిపించేంతవరకూ ప్రభుత్వం మౌనంగా వుండివుంటే చాలా బాగుండేది.

రాష్ట్ర కార్మిక సంఘాలలో ఆల్విన్ సంఘ సిబ్బందికి అధిక సంఖ్యాబలం వున్నది. కావున ప్రస్తుత కార్మిక నాయకుడు హెచ్చుమంది విశ్వాసం కోల్పోతున్నారు. రహస్య ఓటింగు ద్వారా కార్మిక నాయకత్వాన్ని తిరిగి పునర్వ్యవస్థీకరించాలని కోరుతున్నాను. ప్రజాస్వామ్య విధానాలపట్ల కార్మిక సంఘాలు ఎందుకు దూరమైపోవాలి?

సిరిపూరులోని కర్మాగారాలు మూసివేసే ఉత్పత్తి దెబ్బ తినటానికి ప్రస్తుత ప్రభుత్వ విధానమే కారణం. కావున ముఖ్యమంత్రి తమ అనుయాయులను రక్షించటానికి ఈ సమస్య తమ గౌరవానికి సంబంధించినదిగా తీసుకోరాదని హెచ్చరిస్తున్నాను.

నాగపూర్ కలెక్టర్ కుమారుని దుర్మరణం

నాగపూర్, ఆగస్టు 28—నాగపూర్ కలెక్టర్ శ్రీ డి. హెచ్. దేశముఖ్ కుమారుడైన శ్రీ అరుణ్ దివాకర్ దేశముఖ్ (21 సం) నిన్న ఉదయం తమ గదిలో తుపాకి కాల్పువల్ల గాయపడి మరణించి ఉండినట్లు తెలిసింది.

నిన్న ఉదయం శ్రీ అరుణ్ ఉండిన గదిలోనికి వారి సోదరి వెళ్ళిందనీ, అప్పుడు శ్రీ అరుణ్ ఒక కుర్చీలో కూర్చొని కొద్దిగా ఒకవైపు వాలి ఉండినట్లు ఆమెకు కనిపించిందనీ, ఆమె దగ్గరగా వెళ్ళగా శ్రీ అరుణ్ వక్షస్థలంపై రక్తం, ప్రక్కన ఒక తుపాకి ఉండినట్లు ఆమె కంటపడిందనీ తెలుస్తోంది.

శ్రీ మలయాళస్వామి మండలారాధన

సికాల, ఆగస్టు 28—శ్రీ మలయాళస్వామి మండలారాధన ఆగస్టు 20 నాడు శ్రీ వ్యాసాశ్రమంలో జరిగినది. భక్తులనేకులు వచ్చారు. సహస్రనామార్చన, అభిషేకం జరిగిన తర్వాత శ్రీ వారి స్మృతిమందిర ప్రారంభోత్సవంచేసి, సమాధి మందిరానికి శంకుస్థాపన చేశారు. 200 మంది పేద స్త్రీలకు వస్త్రదానంచేశారు. ఆశ్రమాధిపతి శ్రీ విమలానంద ఆధ్వర్యాన కార్యక్రమమంతా జరిగింది. ఈ సందర్భంలో, శ్రీ డి. లక్ష్మయ్య శ్రీ స్వామి వారిని గురించి ఇట్లా వ్రాస్తున్నారు:—

శ్రీ మలయాళస్వామి వారు కేరళదేశమున క్రీస్తుశకము 1877 ఈశ్వర నామసంవత్సర మార్గశిర మాసమున సంపన్న క్షత్రియ కుటుంబములో జన్మించిరి. సంస్కృతాది విద్యలనేర్చిరి.

శ్రీవారి జాతకమున పదునెనిమిదవ ఏట గృహమును వీడి కొన్నాళ్లకు సాధువులకు, బ్రహ్మనిష్ఠులకు అధిపతియైన మఠమును నెలకొల్పెదరని యుండెను. తల్లిదండ్రులు భయపడి కుమారుని ఇంటినుండి దూరము వెళ్లనీయక పరిశీలించుచుండిరి. శ్రీవారికి సంస్కారవశమున పరమార్థ విచారముతో రాత్రింబవళ్లు గడచుచుండెను. ఒకనాడర్ధరాత్రమున గృహమును వీడి యావద్భారత దేశమును పాదచారులై తీర్థాటనమొనర్చిరి. కడకు శ్రీ వెంకటేశ్వరుని సన్నిధిన గోగర్భమున తప మొనర్ప బూనిరి. శీతాతపములను, వర్షాధారములను సహించుకొని గాలిలేని చోట దీపశిఖవలె, నిశ్చల మనస్కులై పంద్రెండేళ్లపైగా తపమొనర్చిరి. బ్రహ్మసాక్షాత్కారమొందిరి. భక్తుల సంఖ్య మీరుచుండెను. కొందరు అప్పటనే శ్రీవారి బోధలు వినుచు కాలము గడుపుట కిచ్ఛగించుచుండిరి.

శ్రీకాళహస్తి తాలూకా ఏర్పేడు గ్రామభక్తులు కొందరు శ్రీ వారిని గోగర్భమునకువెళ్లి దర్శించుచుండిరి. వారు తమ గ్రామము వద్ద వనప్రాంతమున కాశీబుగ్గ గలదనియు, ఉత్తర కేశ్వరాలయము కలదనియు నివేదించిరి. అది దట్టమైన వనభూమి, గ్రామ సమీపమైనను క్రూరజంతు సంచారము. కాని శ్రీవారి సంకల్పమునకు సరిపోయినందున భక్తుల సహకారములతో, దుర్గమారణ్యమును నుగమ మొనర్చుకొని 3–6–1926 న అచ్చట శ్రీ వ్యాసాశ్రమమునకు శంకుస్థాపన మొనర్చిరి. ఆనాటినుండి క్రమముగ ఆ వనప్రదేశము నందన వనమువలె శోభించుచున్నది. ఆ క్రూర జంతువుల సంచార మెట బోయెనో తెలియదు. కొందరు మలయాళ దేశీయులగుటచే మంత్ర ప్రభావముచే ప్రజాకర్షణ ఏర్పడినదని భావించుచు, తదకు తపః ప్రభావమని గుర్తించిరి.

సాధువులందరికి నియమావళి నేర్పరచి ఆశ్రమమున గీతా పారాయణ నిత్య పఠనము నేర్పరచిరి. గీతలోని రహస్యములన్నింటిని భక్తులకు తెలుపుచుండిరి. మరియు గోగర్భమున నున్నపుడే స్వానుభవములను ఏర్చికూర్చి "తుష్కు వేదాంత తమో భాస్కరము" అను గ్రంథమును, శ్రీ వేంకటేశ్వర పూజా పంచరత్నమాలను రచించి ఆంధ్రలోకములో వలుమూలల సుప్రతిష్ఠులైరి. ఉపదేశామృతము, ఓంకారము, ఈశ్వర కృప మొదలగు నుత్కృష్ట గ్రంథ రచనముల నెన్నిటికో కారకులైరి. ముఖ్యముగ శ్రీ భగవద్గీతకు శ్రీవారు వ్రాసినట్లు సరళమయిన తెలుగుభాషలో సామాన్య పాఠకుల కర్థమగునట్లు వ్రాసినవారు మరొకరు లేరని చెప్పుట సాహసము కాదు. ఎట్టి కఠిన విషయమును దృష్టాంత ప్రమాణములతో విద్యా గంధములేని బాలురకు, స్త్రీలకు సైతము అవగాహనమొనర్చిరి. తెలుగు మాతృభాషగా గలవారుగూడ చెప్పలేనంత సరళశైలిలో శ్రీవారు ఉపన్యసించెడివారు. సంస్కృత, కేరళ, తమిళభాషలలో పాండిత్యమును గడించి, తీర్థాటన సందర్భమున తెలుగున గూడ పాండిత్యము సంపాదించిరి. ఇతరములైన దేశ భాషా పరిచయము గూడ మాట్లాడునంత గలదు. గ్రంథరచన నిర్విఘ్నంగా సాగుచుండ, మాస పత్రికను నడుప సంకల్పించి "యథార్థ భారతి" యను దానిని స్థాపించిరి. నానాటికి ఆంధ్రదేశమున భక్తుల సంఖ్య హెచ్చుచు నూతన ఆశ్రమములు నెలకొనుచుండెను. శ్రీవారి యాజమాన్యమున నడచుచుండిన ఆశ్రమముల సంఖ్య దాదాపు ఏబది మించియుండును.

సంస్కృత పాఠశాలా నిర్వహణ:—శ్రీవారు చేసిన మహా సేవ లోక విదితమై, ప్రభుత్వ మన్ననల నందుకొన్నది (సంస్కృత పాఠశాల నిర్వహణమే). పదునాల్గు మైళ్ళ దూరమున తిరుపతిలో ఒక సంస్కృత పాఠశాల యుండుటచే ఇచ్చటి ఆశ్రమములో మెరియొక పాఠశాలకు ప్రభుత్వము అంగీకరించలేదు. ఇది ఏర్పడకుండ కొందరు స్వార్థ వాదులు ప్రయత్నించిరి కాని సంకల్ప మెరవరిది? భగవంతునిది గదా?.... ఎట్లో పాఠశాల స్థాపించబడి, ప్రభుత్వముచే గుర్తింపబడి తగు పాఠ్య ప్రణాళికతో ప్రవేశ పరీక్షకు తయారుచేయు విద్యార్థుల నెందరినో పైకి తెచ్చినది. ఆ దినములలో బ్రాహ్మణేతర విద్యార్థులు, సంస్కృతములో సాహిత్య, వ్యాకరణ, తర్క, వేదాంత శిరోమణులలో సుత్తీర్ణత బొందిన వారు ఎక్కువ మంది ఈ ఆశ్రమ పాఠశాలలోనివారే. నేటికిని వీరిలో అనేకులు ఉభయ భాషా ప్రవీణులై ఆంధ్రదేశమున నలుమూలలు కవులై, విద్వాంసులై, విమర్శకులై, గీతోపన్యాసకులై శ్రీవారి కీర్తికి తార్కాణముగ రాణించుచునే యున్నారు. స్త్రీలలో ముఖ్యముగ గర్వించదగిన విషయమేమన, యావదాంధ్రమున కంతటికి వ్యాకరణ శిరోమణి యందుత్తీర్ణులైన వారు ఈ సంస్థ నుండి వెడలిన వారు. క్రమముగ మరికొందరు విద్వాంసురాండ్రయిరి. ఇంతటితో నాగక స్త్రీలకు ప్రత్యేకమైన గురుకులమును దశాబ్ద ముసకు ముందే ఏర్పాటుగావించి యున్నారు. దానినే "కన్యా గురుకులము" అందురు. బాలికలకు ఎనిమిది సంవత్సరముల నుండి పంద్రెండు సంవత్సరములలోని వారికే యుందు ప్రవేశము. వీరికి అందచందములయిన వస్త్రధారణకూడదు. ఆభరణము లుండరాదు. నిరాడంబరమయిన ఋషి జీవితమే వీరి లక్ష్యముగా నుండవలెను. నేటి సమాజమున మహోద్ధారణ కార్యక్రమము లలో నిది ముఖ్యమయినది. వీరి విద్యాభ్యాసముతోబాటు నిత్యము సమయమునకు జరుగు ప్రార్థన, పూజా కార్యక్రమము, అందు పాలు నెడి బాలికల నియమము, వారి వేద ఉపనిషత్పఠనము చూచువారికి ఎంతయు వాకర్షణీయమె, భారతనారీ లోకమున కాదర్శవంతమగునటులుండును.

శ్రీ సనాతన వేదాంత జ్ఞానసభ:—శ్రీ వారి శిష్యకోటి ఆంధ్ర, తమిళ, కర్ణాటకములలో పలువురుండుటచే నెవరికివారు దూరముయినందున, సంవత్సరమున కొక పర్యాయము సమావేశమయి, గురూపదేశమును శ్రవణమొనర్చిన బాగుండునని భక్తులకు సంకల్పము గలిగినది. భక్తులకొరకే అవతరించినవారుగాన, కార్యమునకు రూపమును కల్పించి, అర్ధసమ్మతముగ శ్రీ సనాతన వేదాంతజ్ఞాన సభ అని నామకరణము జేసిరి. పూర్వము నైమిశారణ్యమున ద్వాదశవర్ష సత్రయాగము చేయబడెను. అందు సూతమహర్షి సనకాది మునీంద్రులకు, నానావిధ ధర్మసూత్రములను వినిపించి ఆనందపరచెను. దీనివి లక్ష్యముగ గొని, శ్రీ స్వాములవారు గూడ వేదాంత జ్ఞాన సభను 1926వ సంవత్సరము ఫాల్గుణ శుద్ధ పౌర్ణమినాడు ప్రారంభించి వరుసగ మూడు దినములతో పూర్తి జేసిరి. ఇది ప్రథమమున శ్రీ కాళహస్తి తాలూకా పాంచ్చూరు గ్రామంలో జరుపబడెను. అది క్రమముగా ప్రతిసంవత్సరంపై నిర్ణీత కాలములోనే ఆంధ్ర, తమిళ, కర్ణాటక దేశములలో నిర్విఘ్నముగ నేటి వరకు కొనసాగు చున్నది. దీనిలో స్త్రీలకు ప్రత్యేక ప్రాతినిధ్యము గల్పించి వారినిగూడ జ్ఞానోన్ముఖుల జేసిరి. కృష్ణా గోదావరి తీరములలో నాల్గు చాతుర్మాస్య వ్రతములు జరిగెను. ఇవిగాక సత్రయాగములు, సప్తాహములు, సాధుమండలి, గీతా యజ్ఞములు మొదలైన సభలెన్నియో జరిగినవి. విద్యావంతులై నియమనిష్ఠలతో కాలము గడుపుచు బ్రహ్మచర్యాశ్రమమున నున్నవారికి శ్రీవారు స్వయంగా సన్యాసాశ్రమము నొసంగిరి. వారును సుప్రసిద్ధులై ఆశ్రమములను స్థాపించి యున్నారు. శ్రీవారు సింహమును బోలి గంభీరులై, తపస్తేజముతో వార్ధక్యమునందు గూడ కఠిన నియమములకులోనై జీవితము గడిపిరి. భక్తులు శ్రీవారికి విశ్రాంతి లేదే అని బాధపడుచుండెడివారు. వారు విద్యార్థులకు బోధించు శ్లోకములు, ఆపటి చదివిపోయిన వారందరికి నేటికి మనస్సునకు స్ఫురించకపోవు. "మితనిద్రా మితాహారో మితవస్త్ర పరిగ్రహః, మితభాషణ మేకైకం భూషణం బ్రహ్మచారిణామ్" "సుఖార్థినః కుతో విద్యా కుతో విద్యార్థినస్సుఖమ్" పురోభివృద్ధిని గోరు తల్లిదండ్రులు తప్ప మరెవ్వరు ఇట్టి ఉత్తమ విషయముల బోధింప నిచ్చగింతురు?

నిర్యాణము:—విద్యార్థులకు తల్లిదండ్రి, గురువులుగా, సాధువులకు జీవన్ముక్తులుగా క్షుధార్తులకు అన్నప్రదాతగా, సామాన్య ప్రజానీకమునకు లోకసేవా పరాయణులుగా రూపొంది వేద వేదాంతసారమును సువారు నలుబది సంవత్సరములనుండి దిగంతముల వెదజల్లి వేలకొలది జిజ్ఞాసువులకు జ్ఞానోపదేశ భిక్షనొసంగిన శ్రీ సద్గురువులువారు కొంత కాలమునుండి అనారోగ్య కారణముగా నుండుటచే 1962జూలై 12 వ శుభకృతు నామ సంవత్సర ఆషాఢశుద్ధ ఏకాదశి రాత్రి గం. 12—5 ని. లకు శ్రీ వ్యాసాశ్రమమున స్వతపోమందిరములో తమ భౌతిక శరీరమును వదలి శాశ్వత విశ్రాంతి గైకొని, అదృశ్యులైరి. శుష్క వేదాంత తమో భాస్కరుడస్తమించెను. ఇరువదవ శతాబ్దముయొక్క ఉత్తరార్ధములో మన దక్షిణ భారత దేశమున ప్రఖ్యాతిగన్న ఆధ్యాత్మికజ్యోతిత్రయములో (శ్రీ అరవింద, శ్రీ రమణ, శ్రీ మలయాళ మహర్షులు) మిగిలిన ఈ అంతిమ జ్యోతిగూడ యీనాటితో అంతరించినది. శ్రీవారి అంతిమ సందర్శనమునకై రాసాగిన అసంఖ్యాక భక్తులతో ఆశ్రమమంతయు నిండిపోయెను. దూరస్థులగు భక్తులు నిరాశ చెందగలరను భావముతో 14వ తేదీ సాయం కాలము వరకు శ్రీవారి దేహము ఆటులనే ఉంచబడినది. భక్తులందరు యీ రెండు రోజులు నిద్రాహారములు లేక శ్రీవారి సాన్నిధ్యమున అఖండ నామ కీర్తన చేయుచుండిరి. మహాసమాధి సమయ మాసన్న మగుకొలది భక్తులతో, శ్రీ వారి అంతిమ దర్శనార్థమేతెంచిన పరిసర ప్రాంతీయ జనులతో ఆశ్రమము కిటకిటలాడిపోయెను. 14 వ తేదీ మధ్యాహ్నము 12 గంటలకు పైన శ్రీవారి దేహమును శ్రీ సద్గురు నివాస్ నుంచి కదలించి భారతీయ మందిరము ముందు బల్లపై ఉంచబడినది. గంగా జలముతో అభిషేకముచేసి, పిదప అష్టోత్తర శతనామావళితో యథావిధిపూజ గావింపబడినది. భక్తులెల్లరు మనసార కన్నార తనివితీర శ్రీవారిని సందర్శింప గలిగిరి. శ్రీవారి భౌతికదేహమును పుష్పాలంకృతమగు విమానములో నుంచిరి. శ్రీవారి కతిప్రియమ్మైన "హరేరామ" నామసంకీర్తనముతో పూరేగింపు బయలుదేరినది. శ్రీవారి అంతిమ సంస్పర్శాభిలాషచే భక్తులందరు అహమహమికతో విమానమును మోయ సాగిరి. ప్రథమమున పూజామందిర ప్రదక్షిణజేసి శ్రీవారి మహాప్రయాణానుమతికో అన్నటుల ఈశ్వరునికి హారతి ఈయబడినది. తరువాత భోజనశాల, గోశాలకు వెళ్లి, ఆ పిమ్మట శోభాయాత్ర (పూరేగింపు) కన్యాగురుకులమునకు చేరినది. అచ్చట గురుకుల బ్రహ్మచారిణులందరు శ్రీవారి శుభాగమనమయమున చేయు సత్క్రియా స్తోత్ర పఠనముల గావించి హారతి యిచ్చిరి. అటనుంచి పాఠశాల, అనాథ శరణాలయములలో గూడ విద్యార్థులు అత్యుత్సాహముతో టెంకాయలు గొట్టి హారతి యిచ్చిరి. శ్రీవారు చిరకాలము స్నానమాచరించిన తామర కుంట వద్ద నిలిపి, హారతి యీయబడెను. ఇక మార్గగతములగు మాతృనివాసములకును పూరేగింపు సాగినది. మొదట్లో చిరకాలము నుంచి శ్రీవారి యందచంచల భక్తి శ్రద్ధలతో సేవించుచు శ్రీవారినే ప్రత్యక్షదైవముగానమ్మి ఆశ్రమగత స్త్రీ మండలికి అధినేతగా అందరికివి శిక్షాబుద్ధులు గరపుచు శ్రీ వారి భారమును కొంత తేలిక చేయుచు తపోమయ జీవితమును గడుపుచు మృత్యువును ప్రతీక్షించుచున్న వృద్ధమాతయగు శ్రీ అన్నపూర్ణమ్మగారి ఆశ్రమమునకు వెళ్లి శ్రీవారికి తృప్తికలుగు నటుల తులసికోటపై కొంత తడవు శ్రీవారిని ఆసీనుల జేసిరి. అచట హారతు లిచ్చిరి. తరువాత గౌరీమందిరము, శ్రీ కృష్ణమందిరము, బ్రహ్మవిద్యా పాఠశాల, జపాలాశ్రమము, మొదలగు ప్రదేశములలో నున్న తల్లు లందరూ ఆయాచోట్ల శ్రీవారికి అంతిమ హారతులిచ్చుకొనిరి. బ్రహ్మవిద్యా పాఠశాలలో నున్న శ్రీ సాధుమాతగారున్ను, శ్రీ గురుదేవుని దేహమునకు అంతిమహారతి నిచ్చి గద్గదస్వరులైరి. శ్రీ సాధుమాతగారు స్వయముగ నడువలేని స్థితిలో నుండియు, శ్రీ వారి అనారోగ్య వార్త విని సందర్శనాకుతూహలముతో దైవప్రేరణచే మూడు రోజుల ముందుగనే ఆశ్రమమునకు వచ్చియుండిరి. శ్రీవారు వెమ్మదిగ అమ్మగారి రెండుచేతులు పుచ్చుకొని పైకెత్తి, కేల్మోడ్చి సమస్కరించిరి. అదియే అంతిమ వీడ్కోలు అని అమ్మగారికిమాత్రము, పాపమేమి తెలియును? చివరికి, శ్రీవారి అభివాదమే అంతిమ స్వాగతమైనది. తరువాత పూరేగింపు నెమ్మదిగా శ్రీవారి విష్ణ్వాశ్రమమునకు చేరినది.

విష్ణ్వాశ్రమము చిరకాలమునుంచి శ్రీవారి చరణస్పర్శచే, ధ్యానముష్మనములచే పునీతమైనది. శ్రీవారిచటనే ధ్యానావంతరము కూర్చుని అనేక గ్రంథములను రచించిరి. కనుక ఆశ్రమములో దీనికొక ప్రత్యేకత, పవిత్రత, విశేషములు. కనుకనే శ్రీవారి మహాసమాధికై ఈ పునీతస్థలము పూర్వమే శ్రీవారిచే నిర్ణీతమై యుండెను. ఇంతవరకు యీ కుటీరములో శ్రీవారు, మరి దానిని శుభ్రపరచువారు తప్ప యితరు లెవ్వరును అడుగిడి యెరుగరు. అట్టిదీనాడు అసంఖ్యాక భక్తజన చరణధూళిచే పూసరితమైనది. విష్ణ్వాశ్రమము ముందు దించి శ్రీవారిని పుష్పమాలాలంకృతుల గావించి, హారతి యీయబడెను. సరిగా ఆదే సమయమునకు అనస్యభక్తులగు శ్రీ పెద్ద పవని రాజ దంపతులు భక్తితో పంపిన పుష్పమాలలు, సమాధికి కావలసిన సుగంధ ద్రవ్యాది సామగ్రి శ్రీ బలరామిరెడ్డిగారి ద్వారా సమర్పింపబడెను. అనన్యభక్తులగు పులివెర్ల శ్రీమతి బి.వి. పార్వతమ్మగారు శ్రీవారిని పుష్పమాలాలంకృతులను గావించి, అంతిమ హారతి యిచ్చిరి. భక్తులందరు ఉచ్చైస్వరమున ప్రణవనాద మొనర్చుచుండ శ్రీవారి దేహము సమాధి స్థలమునకు తీసుకొనిరాబడినది. విధి విహితముగు సకల క్రియలు జరుపబడినవి. ఆ క్షణమున భక్తుల ఆర్తనాదము భగవన్నామములో లీనమైనది. ఈ కార్యకలాపమంతయు శ్రీ నారాయణానంద స్వాములవారి ఆధ్వర్యమున, శ్రీ విమలానందస్వాములవారిచేత జరిపింపబడినది. శ్రీ రాజయ్యగారు దగ్గరఉండి అన్ని కార్యములు జరిపించినారు.

పరమహంసగారు తమ సర్వశక్తులను వివేకానందస్వామికి ధారపోసినట్లు గురుస్వామిపూర్ణులై, సకల విద్యాశోభితులై, సద్గుణాలంకృతులైన శ్రీ విమలానందస్వాములవారికి శ్రీ సద్గురుదేవుల దివ్యశక్తి సంతయు ప్రసాదించెదరని ప్రార్థించుచూ శ్రీ గురుదేవుని పవిత్రచరణాంబుజములకు సభక్తికముగా శ్రద్ధాంజలి సమర్పించుకొనెద.

పారిస్‌కు డిగాల్ తిరిగిరాక

పారిస్, ఆగస్టు 29—హత్యకు కుట్ర పన్నిన శత్రువుల మురాలను తప్పించుకొని అధ్యక్షుడు మొదట వెళ్ళిన మార్గం వెంబడే రాజధానికి తిరిగి వచ్చారు. గత బుధవారం తన స్వస్థలానికి వెళ్తున్న అధ్యక్షునిపై కాల్పులు జరిగాయి. నిన్న కార్లలో సాయుధ సైనికదళాలు, మోటార్ సైకిళ్ళలో సైనికులు ముందూ వెనుక నడిచారు.

అనంతపురంజిల్లాలో క్షామ పరిస్థితులు

మంత్రి శ్రీ రామచంద్రారెడ్డి వివరణ

అనంతపురం, ఆగస్టు 29—అనంతపురం జిల్లాలోని క్షామ పరిస్థితులను పరిశీలించుటకై రాష్ట్ర రెవిన్యూ మంత్రి శ్రీ నూకల రామచంద్రారెడ్డి ఇటీవల రెండు రోజులు పర్యటించారు. వర్షంపై ఆధారపడిఉన్న మెట్టపంటలన్నీ చాలవరకూ ఎండిపోతున్నవనీ, మరికొన్ని ప్రాంతాలలో తెగుళ్లు హెచ్చుగా ఉన్నవనీ, మెట్టప్రాంతాలన్నింటిలోనూ బావుల్లో నీరు యింకిపోతున్నదనీ వీరన్నారు. జిల్లాలో ఖండవృష్టిపడినందున, వర్షం పడని ప్రాంతాల్లో త్రాగునీటి బావుల చాలావరకు ఎండిపోతున్నవని, ఇప్పుడు కురిసిన వర్షాలకన్నా మరికొంత వర్షం హెచ్చుగా కురిస్తేనట్ల పరిస్థితులు చాలవరకూ కుదుటపడగలవని వీ రన్నారు.

అనంతపురం జిల్లాలో రాష్ట్ర పరిశ్రమల మంత్రి డాక్టర్ యం. ఎస్. లక్ష్మీ వరదయ్య కూడా పర్యటించారు. జిల్లా శాసన సభ్యులు, పారిశ్రామిక వేత్తలు, పరిశ్రమల శాఖ విస్తరణ ఉద్యోగులకు సంబంధించిన సమష్టి సమావేశంలో ఉపన్యసిస్తూ మంత్రి ఈ క్రిందివిధంగా అన్నారు: ఆంధ్రప్రదేశ్‌లో పరిశ్రమలను అభివృద్ధి చేయుటానికి కేంద్రప్రభుత్వం 3 ప్రాంతీయ పారిశ్రామిక ప్రయోగాత్మక పథకాలను మంజూరు చేసింది. ఈ పథకాలను అనంతపురం,గుంటూరు, నల్లగొండలలో అమలు జరపడం జరుగుతుంది. ఈ ప్రయోగాత్మక కార్యక్రమం విజయవంతంగా కన్పించేపట్ల, ఇతర ప్రాంతాలకు కూడా విస్తరించడం జరుగుతుంది. బీదరికంతో మూర్తీభవించిన వెనుకబడిన క్షామప్రాంతాలన్నింటిలోనూ లఘు పరిశ్రమలను స్థాపించటం తప్ప వేరే గత్యంతరం కన్పించదు. చేనేత కార్మికులకు సంబంధించినంతవరకూ ప్రభుత్వం హెచ్చుగానే సహాయం చేస్తున్నది.

రాష్ట్ర పరిశ్రమల శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ శ్రీ దేశికన్ స్వాగతం చెప్పారు. లఘుపరిశ్రమల మండలి సభ్యుడు శ్రీ చిట్టా వెంకటస్వామి విజ్ఞప్తి పత్రాన్ని సమర్పించారు.

రాష్ట్ర రెవిన్యూ మంత్రి శ్రీ నూకల రామచంద్రారెడ్డి హైదరాబాదులోని పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ,రాయలసీమలోని క్షామ పరిస్థితులను గురించి ఈ క్రిందివిధంగా అన్నారు: అనంతపురంజిల్లా హెచ్చుగా క్షామ బాధకు గురి అవుతున్నందున నివారణ పనుల క్రింద ప్రభుత్వం రూ. 15 లక్షల వరకూ ధనసహాయం చేసికూడా పరిస్థితులు సంతృప్తికరంగా అభివృద్ధి చెందలేదు. 1368 ఫసలీకి సంబంధించినంతవరకు రూ.689వేలు శిస్తులు మాఫీచేయటం జరిగింది. ఆగస్టు 25 వ రెవిన్యూబకీర్డు సభ్యుడు శ్రీ ఎం. టి. రాజు అనంతపురం జిల్లాలో పర్యటించనున్నారు.

మార్కాపురం తాలూకాలో వర్షాలు సరిగా పడనందున పరిస్థితులు చాలా దారుణంగా ఉన్నవి. ఈ ప్రాంతంలో హెచ్చుగా నివారణ పనులు జరిపించే విషయమై కలెక్టరు నివేదిక అందిన తర్వాత తగువిధంగా నిర్ణయాలు జరుగుతవి. ఇటీవల అనంతపురం జిల్లాలో కొంతవరకు వర్షాలు కురిసినందువల్ల రేగడి భూముల్లో నాటు వరకూ నాట్లు ప్రారంభించవచ్చు. ఇవిగాక ప్రస్తుతం వున్న 500 చౌక దుకాణాలకు అదనంగా ప్రభుత్వం 25 చౌక దుకాణాలను ఏర్పాటు చేయనున్నది.

కర్నూలు జిల్లాలో పత్తికొండ, ఆలూరు తాలూకాలు మినహాయించి మిగతా ప్రాంతాలు మెరుగ్గా వేఉంది. ఈ జిల్లాలో రోడ్డు పనుల క్రింద రూ. 75వేలు, త్రాగునీటి బావుల క్రింద రూ. 14 వేలు మంజూరు చేయటం జరిగింది. కడప జిల్లాలో పులివెందుల తాలూకాల్లో కమలాపురం తాలూకాలోని మరికొన్ని గ్రామాల్లో హెచ్చుగా దెబ్బతిన్నవి. చిత్తూరు జిల్లాలోని కుప్పం, పుంగనూరు తాలూకాలలో కొంత వరకూ క్షామ పరిస్థితులు కన్పిస్తున్నవి.

వివాహం

బళ్లారి, ఆగస్టు 28—శాసన సభ సభ్యుడు శ్రీ టి. జి. సత్యనారాయణ కుమార్తె చి. సౌ. సావిత్రికీ, మద్రాసు మాజీ డిప్యూటీ మేయరు డా. కె. వి. స్వామి కుమారుడు డా. మోహన్ కుమార్‌కూ నిన్న వివాహం జరిగింది. ఉరవకొండ స్వాముల వారు, మైసూరు మంత్రులు శ్రీయుతులు మల్లప్ప, వీరేంద్ర పాటిల్, ఆర్.ఎం. పాటిల్ శాసన సభ్యులు శ్రీయుతులు అల్లం కరిబసప్ప, రేవణ సిద్దయ్య, ఆంధ్ర శాసన సభ్యులు శ్రీయుతులు నరసప్ప, హెచ్. సీతారామరెడ్డి ప్రభృతులు వచ్చి వధూవరులను ఆశీర్వదించారు.



తపాలా స్టాంపుల సేకరణదార్ల సంఘంవారు మద్రాసులో ఇటీవల జరిపిన తృతీయ వార్షిక సమావేశంలో — పోస్టుమాస్టర్ జనరల్ శ్రీ ఎల్. కె. నారాయణస్వామి, అమెరికా సమాచార శాఖ డైరెక్టరు శ్రీ రెంజోపాగిన్, అమెరికా కాన్సల్ జనరల్ శ్రీ థామస్‌సిమన్స్ (ప్రసంగిస్తున్నవారు), శ్రీ ఎస్. రామస్వామి (సంఘ అధ్యక్షుడు)

విశాఖపట్టణం మునిసిపాలిటి
నోటీసు

దిగువ ఉద్యోగములకు నిర్ణీత అర్హతలు కలిగివుండి రెండవ భాషగా తెలుగు తీసుకొన్న అభ్యర్థుల నుండి దరఖాస్తులు దిగువ సంతకదారుకు 10—9—'62వ లోగాను చేరులాగున కోరబడుతున్నవి.

వరుస సం.	ఉద్యోగం పేరు.	ఖాళీల సంఖ్య.	జీతం స్కేలు.	కావలసిన అర్హతలు.
1.	(ఎ) ఎలెక్ట్రీషియన్ గ్రేడు 1.	—	62—3—92—4—120	పేజి 345లో స్టాట్యుటరీ రూల్సు ప్రకారం.
2.	(బి) ఎలెక్ట్రీషియన్ గ్రేడు 2	—	50—2—64—3—85.	
3.	మీటర్ రీడరు.	1	50—2—64—3—85.	పేజి 464.
4.	ప్లేసరు.	1	41—2—65.	21—11—40 తేదీ ఎల్.ఎ. 4033 జి. ఓ. ఎమ్. ఎస్. ప్రకారం
5.	ఫిట్టర్ హెల్పర్సు.	4	26—1—40.	—
6.	బోర్‌వెల్ అటెండర్సు.	2	26—1—40.	—
7.	లైటింగ్ సూపరింటెండెంట్	1	30—1—45.	226 పేజి స్టాటుటరీ రూల్సు ప్రకారం

షరా:—పై ఉద్యోగములు తాత్కాలికము. అయితే ఖాయం కావచ్చును.

(సం) అజిత్ సింగ్,
స్పెషల్ ఆఫీసరు, మునిసిపల్ ఆఫీసు, విశాఖపట్నం.

నెహ్రూ ఉన్నంతకాలం కాశ్మీర్ సమస్య తీరదు
అమెరికా పత్రికా ప్రతినిధులతో అడ్మిరల్ నిమిట్జ్ ప్రసంగం

రావల్పిండి, ఆగస్టు 29— కాశ్మీర్ సమస్యా పరిష్కారానికి శ్రీ నెహ్రూ ఒక పెద్ద అడ్డంకు అని అడ్మిరల్ శ్రీ నిమిట్జ్ అన్నట్లు ఒక పౌర, సైనిక గజెట్‌లో ప్రకటించారు.

కాలిఫోర్నియాలోని ఇంటిలో శ్రీ నిమిట్జ్ పత్రికా ప్రతినిధులతో ప్రసంగిస్తూ ఇట్లా అన్నారు:

"నెహ్రూ బ్రతికి ఉన్నంతకాలం భారత, పాకిస్తాన్‌ల మధ్య అభిప్రాయభేదాలు పరిష్కారం కాగలవని నే ననుకోను. రెండు దేశాల నాయకులు సఖ్యతతో సమావేశములు సంప్రదింపులు జరిపే వరకు ఈ సమస్యలు పరిష్కారం కావు" అని అన్నారు. శ్రీ నిమిట్జ్ పేరును జనవాక్య సేకరణ అమలుదారుడుగా ప్రతిపాదించగా, అందుకు శ్రీ నెహ్రూ తిరస్కరించినట్లు తెలుస్తోంది.

"పాకిస్తాన్ సంప్రదింపులకు ఎప్పుడూ సిద్ధంగానే వుంది. సమితి ప్రతిపాదించినట్లు జనవాక్య సేకరణకు సిద్ధంగా ఉంది" అని అన్నారు.

క్రుశ్చేవ్-ఉథాంట్ చర్చలు

మాస్కో, ఆగస్టు 29—శ్రీ క్రుశ్చేవ్, సమితి కార్యదర్శి ఉథాంట్ నిన్న స్నేహపూర్వకంగా, స్వేచ్ఛగా, సౌహార్దపూర్వకంగా చర్చలు జరుపుకొన్నట్లు 'టాస్' ప్రకటించింది.

తన స్వగృహంలో తన కుటుంబంతో విందుకు శ్రీ క్రుశ్చేవ్ థాంట్‌ను ఆహ్వానించారు.

అంతకుముందు ఉథాంట్ యాల్టాకు వెళ్ళి రష్యా విదేశాంగమంత్రి శ్రీ గ్రోమికోతో సమితి సమస్యలపై చర్చలు జరిపారు. గురువారంనాడు ఆయన పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతారు.

అల్జీరియా గెరిల్లాలతో ఫ్రెంచిదళాల యుద్ధం
ఎవియన్ యుద్ధవిరమణ ఒడంబడిక ఉల్లంఘన?

అల్జీర్స్, ఆగస్టు 28—నిన్న అల్జీరియా గెరిల్లాలు, ఫ్రెంచి దళాలమధ్య కాల్పులు జరిగాయని ఫ్రెంచి సైనిక ఉన్నతాధికార సంఘం ప్రకటిస్తూ ఈ సంఘటన ఎవియన్ యుద్ధ విరమణ ఒడంబడికను ఉల్లంఘించినట్లు అవుతున్నదని చెప్పారు. అల్జీర్స్ సమీపంలో ఈ సంఘటన జరిగింది.

ఫ్రాన్స్‌కు వెళ్ళిపోవడానికి సిద్ధపడుతున్న ఫ్రెంచి కుటుంబాన్ని ఎవరో బెదిరించగా రక్షించడానికి మారెంగోకు ఫ్రెంచిదళం తరలి వెళ్ళింది. అక్కడ అల్జీరియా గెరిల్లాలతో ఘర్షణ జరిగింది. మొదటినుంచి ఫ్రెంచి దళాలకు నష్టం సంభవించిందట. పొరుగున ఉన్న మరొక దళం [illegible] మారెంగోకు ఉత్తరాన ఆ దళాన్ని ఎదుర్కొన్నారు. కాల్పులు రెండు ప్రక్కల జరిగాయి. ఇరువక్షాలకూ నష్టం సంభవించింది.

తూర్పుపాకిస్తాన్‌లో తీవ్రమైన వరదలు
50 లక్షల మంది నిరాశ్రయం

ఢక్కా, ఆగస్టు 28—బూరిగంగా నది వరదల వల్ల ఢక్కా నగరంలో నిన్న ఎదురు రొమ్ములలోతున నీరు నిలిచి ఉంది. గృహాల లోనికి కూడా నీరు ప్రవేశించింది. ప్రజలు ఇళ్ళ పైకప్పులు ఎక్కి ప్రాణాలు కాపాడుకొంటున్నారు. సిడిసెలు, పూరిళ్ళు కొట్టుకుపోయాయి. తూర్పు పాకిస్తాన్ అంతటా మొత్తం 50 లక్షల మంది నిరాశ్రయులైనారు. ఇప్పటికి తెలిసినంతవరకు 13 మంది మరణించారు. రాకపోకలన్నీ కేవలం పడవల మీదనే జరుగుతున్నాయి.

బీహారు వరదలు

పాట్నా, ఆగస్టు 28—బుర్హిగండక్ నీటి మట్టం బాగా పెరిగింది. దర్భాంగా జిల్లాలోని సమస్తిపూర్ పట్టణానికి ప్రమాదం ఏర్పడే పరిస్థితి ఏర్పడింది. నది నీటిమట్టం ప్రమాద స్థాయిపైన ఆరు అడుగులు ఉంది. సమస్తిపూర్ ముక్తాపూర్‌ల మధ్య పంటెస మీదుగా నీరు ప్రవహిస్తున్నది. సమస్తిపూర్ పట్టణానికి 8 మైళ్ళ దూరంలోగల జాల్‌మల్‌పురా వద్ద గట్టుకు గండి పడింది. దర్భాంగా జిల్లాలో బాగ్మతీ కారే, బుర్హీగండక్ నదులు నిలకడగా ఉన్నాయి. కాని కమలా, ఖోరోయ్ నదులు ఇంకా పెరుగుతూనే ఉన్నాయి. దర్భాంగా జిల్లాలో 640 గ్రామాలకు వరదల తాకిడి తగిలింది. 180 లక్షల రూపాయలవరకు పంట నష్టం సంభవించింది. సుమారు 1300 గృహాలు కూలిపోయాయి. మోహుర్ఘాట్, నిర్మలిల మధ్య రైళ్ళ రాకపోకలు ఇంకా నిలిచిపోయే ఉన్నాయి.

ఖగారియా సబ్ డివిజన్‌లో సుమారు 25 వేల ఎకరాల పంట కొట్టుకుపోయింది. 119 వేల ఎకరాల పంట మునిగిపోయింది. 121 గ్రామాలలోని సుమారు 2 లక్షలమంది ప్రజలు కష్టనష్టాలకు గురియైనారు.

ఉత్తర ప్రదేశ్ వరదల్లో 20 మంది మృతి

లక్నో, ఆగస్టు 28—ఉత్తరప్రదేశ్‌లో వరదల వల్ల 20 మంది మరణించారనీ, రాష్ట్రంలోని 21 జిల్లాలకు వరదల తాకిడి తగిలిందనీ రాష్ట్ర రెవెన్యూమంత్రి శ్రీ హుకుంసింగ్ నిన్న విధానసభలో తెలియజేశారు. 6895 గ్రామాలకు వరద తాకిడి తగిలిందనీ, 4,51,000 ఎకరాల భూమి జలమయం అయిందనీ, 16,94,000 మంది ప్రజలు కష్టనష్టాలకు గురిఅయినారని వారు చెప్పారు. 10 వేల గృహాలు దెబ్బతిన్నాయనీ, 2 వేల గృహాలు పూర్తిగా కూలిపోయాయనీ కూడా వారు చెప్పారు.

వరదలో 8 మంది నేపాల్ ఉద్యోగుల మృతి

ఖాట్మాండూ, ఆగస్టు 28—నేపాల్ సైన్యానికి చెందిన ఆరుగురు వ్యక్తులు, నేపాల్ ప్రభుత్వ సరిహద్దు గస్తీ కేంద్రానికి చెందిన ఇద్దరు వ్యక్తులు వరదల్లో కొట్టుకుపోయినట్లు వార్త చేరింది. నేపాల్ టిబెట్ సరిహద్దుపైగల రాసువాగ్రీ వద్ద వరదల్లో వీరు కొట్టుకుపోయారట.

తూర్పు పాకిస్తాన్ నుంచీ 11371 మంది అక్రమ ప్రవేశం
అమెరికాకు యంత్రాలు ఎగుమతిచేసే ప్రయత్నం: రాజ్యసభలో వెల్లడి

ఢిల్లీ, ఆగస్టు 28— **తూర్పు పాకిస్తాన్ నుంచీ 1961—62 లో మొత్తం 11371 మంది అస్సాం, పశ్చిమ బెంగాల్, త్రిపురా, మణిపూర్‌ల లోకి అక్రమంగా ప్రవేశించారని దేశీయాంగశాఖ మంత్రి శ్రీ బి. ఎస్. దాతార్ రాజ్య సభలో నిన్న తెలిపారు.**

అమెరికాకు యంత్రాలు ఎగుమతిచేసే అవకాశాల కోసం హిందూస్తాన్ యంత్ర పరికరాల సంస్థ ప్రయత్నిస్తున్నట్లు భారీ పరిశ్రమల మంత్రి శ్రీ సి. సుబ్రమణ్యం వెల్లడి చేశారు.

విదేశమారక ద్రవ్యం పరిస్థితి శోచనీయంగా ఉండగా విదేశీయులు 50 శాతంవరకూ కూడా తమ దేశాలకు డబ్బుపంపే హక్కు ఎందుకు కల్పించారని ఆర్థికమంత్రిని సభ్యులు అడిగారు.

ఇప్పుడు 50 శాతం తగ్గించారని ఉపమంత్రి శ్రీమతి తారకేశ్వరీ సిన్హా జవాబిచ్చారు.

బస్తర్ సంస్థానాధీశుడు ప్రవీణ్‌చంద్‌భంజ్‌దేవ్ సంస్థానాన్ని ప్రస్తుతం విడుదలచేసే ఉద్దేశం లేదని దేశీయాంగమంత్రి శ్రీ లాల్ బహాదూర్ శాస్త్రి తెలిపారు.

సింద్రీ ఎరువుల కర్మాగారం అమ్మకం

సింద్రీ ఎరువుల కర్మాగారాన్ని ప్రభుత్వం అమ్మివేసినట్లు, 750 వేలు వచ్చినట్లు శ్రీ భార్గవకు మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం జవాబిచ్చారు.

1962—63 ఆర్థిక సంవత్సరానికి రూ. 842 లక్షల మేరకు అదనపు పద్దులపై సభ నిన్న అసంపూర్తి చర్చ జరిపినది.

ప్రభుత్వ రంగంలో వాణిజ్య పారిశ్రామిక సంస్థలపై పార్లమెంటరీ సంఘానికి సహాయ సభ్యులుగా రాజ్యసభ సభ్యులు కొందరిని నియమించడానికి ప్రభుత్వ నిర్ణయాన్ని ప్రతిపక్ష నాయకులు కొందరు కాంగ్రెసు సభ్యులుకూడా అభ్యంతరం తెలిపారు.

అస్సాం వరదలకు శాశ్వత పరిష్కారం
త్వరలో ప్రవీణుల సంఘం నియామకం

ఢిల్లీ, ఆగస్టు 28—అస్సాంలో వరదల సమస్యను కుణ్ణంగా పరిశీలించి, దీనిని శాశ్వతంగా పరిష్కరించడానికి తగు మార్గాలను కనుగొనే నిమిత్తం కేంద్ర ప్రభుత్వం త్వరలో ఒక ప్రత్యేక ప్రవీణుల సంఘాన్ని నియమించబోతున్నది.

అస్సాంకు చెందిన కొందరు పార్లమెంటు సభ్యులు గత శనివారంనాడు కేంద్ర జల, విద్యుచ్ఛక్తి శాఖ మంత్రులు శ్రీ హాఫీజ్ మహమ్మద్ ఇబ్రహీం, శ్రీ ఓ. వి. అలగేశన్‌ను కలుసుకుని విజ్ఞప్తి చేసుకోగా వారు పై విషయం హామీ ఇచ్చారు.

లడఖ్ ప్రాంతంలో టిబెట్ కాందిశీకులు
4 వేల మందికి పునరావాసం కల్పించే ప్రయత్నం

ఢిల్లీ, ఆగస్టు 28—లడఖ్ ప్రాంతంలో దాదాపు నాలుగువేలమంది టిబెట్ కాందిశీకులు ఉన్నారనీ, ఆ ప్రాంతంలో లభించే భూమినిబట్టి ఈ కాందిశీకులలో సాధ్యమైనంత ఎక్కువ మందికి వ్యవసాయదారులుగా అక్కడ పునరావాసం కల్పించడానికి జమ్మూ కాశ్మీర్ ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదనీ విదేశాంగ వ్యవహారాల ఉపమంత్రి శ్రీ దినేష్‌సింగ్ నేడు రాజ్యసభలో శ్రీ మహేశ్వర్‌దాసుకు తెలియచేశారు.

కొన్ని నెలలలో చైనాచే అణుశక్తి ప్రేలుడు

వాషింగ్టన్, ఆగస్టు 28—కొన్ని నెలలో చైనా అణుశక్తి ప్రేలుడును జరుపవచ్చునని అమెరికా ఉన్నతాధికారులు నిన్న అన్నారు. అయితే అస్త్రాలను ప్రయోగాలను తయారుచేయడానికి ఇంకా కొన్నిసంవత్సరాలు పట్టుతుందని వీరన్నారు.

సంగ్రహ ప్రకటనలు

PUBLIC NOTICE

IN THE HIGH COURT OF JUDICATURE, ANDHRA PRADESH, HYDERABAD.
(Original Jurisdiction).
Comp. Petn. No. 6 of 1962.
In the matter of the Companies Act, 1956,
and
In the matter of Sri Tripura Sundari Cotton Press Company Ltd., Vijayawada.
Sri Tripurasundari Cotton Press Co., Ltd., Petitioner.
Notice of Petition.

A PETITION under Section 17 of the Companies Act, 1956 for confirming the alteration of memorandum was presented by Sri Tripurasundari Cotton Press Co., Ltd., on the 16th day of July, 1962 and the said petition is fixed for hearing before the Company Judge on 21st September 1962. Any person desirous of supporting or opposing the said petition should send to the petitioner's advocate, notice of his intention, signed by him or his advocate, with his name and address, so as to reach the petitioner's advocate not later than two days before the date fixed for the hearing of the petition. Where he seeks to oppose the petition, the grounds of opposition of a copy of his affidavit shall be furnished with such notice. A copy of the petition will be furnished by the undersigned to any person requiring the same on pyament of the prescribed charges for the same.

K. RAMACHANDRA RAO,
and
C. NARASIMHACHARYA,
(Advocates for Petitioner).

Adress : K. Ramachandra Rao, Advocate, 3-6-467, Hardikarbagh, Himayatnagar, HYDERABAD.
Dated 17-8'62.

నోటీసు

జిల్లాపరిషత్, కర్నూలు.

కర్నూలు జిల్లా ఆళ్ళగడ్డ తాలూకా పాత కందుకూరు గ్రామములో వుండు సర్కారు పుల్ల సర్వే నంబర్లు 189, 196, 198, 200మొత్తము 51.93 ఎకరముల భూములను 29—9—62 వ తేదీన శనివారం ఉదయం 11 గంటలకు కర్నూలుజిల్లా ఆళ్ళగడ్డ తాలూకా రహదారి బంగ్లావద్ద, కర్నూలు జిల్లా పరిషత్తు కార్యదర్శి బహిరంగముగా వేలము వేయుదురు. ఈ భూములను కె. సి. కాల్వవల్ల సాగు చేయుటకు వీలున్నది.

కార్యదర్శి,
జిల్లా పరిషత్తు, కర్నూలు.

ఏజెంట్లు కావలెను

మోటారు పాత టైర్లు మళ్లీ కొత్తగా తయారుచేసేందుకు ఆర్డర్లు సంపాదించి పెట్టటానికి అన్ని పట్టణాలలో ఏజెంట్లు కావలెను. శ్రమకుతగ్గ పారితోషికంలభించగలదు. మోటారు రబ్బరు వ్యాపారంతో పరిచయం కలిగి అనుభవం కలవారు, ఏషియాటిక్ టయర్సు 71, జనరల్ పాటర్సురోడ్డు మౌంట్‌రోడ్ మద్రాసు—2 కు దరఖాస్తు చేయవచ్చును.

ఉబ్బసం మందు

రిజిస్టర్డ్ ఉబ్బసం హిమాలయన్ మూలిక క్షీర పాయసంతో (ఖీర్) 14—9—62 పౌర్ణమినాడు పుచ్చుకొంటే ఉబ్బసం, రొమ్ము పడిశం, పూపిరాడకపోవుట మొదలైనవి పూర్తిగా నయమగును. జాబులు ఇంగ్లీషులో వ్రాయండి.

Manager, **SHRI MAHATMA SIDH BABA SEVA ASHRAM,** P.O. Chitrakot, U.P.

Printed and Published by S. V. Swamy B.A., on behalf of Andhra Prabha Limited and Printed at Andhra Prabha Press and published at Chittoor, Editor Neelamraju Venkataseshaiah.

మీకు నమ్మకమైన నీలగిరి తైలం కావాలంటే కేమిల్ బ్రాండ్ వాడండి
అది కల్తీలేనిది
S.d.Rao

అంజలి పిక్చర్సు సమర్పించు
స్వర్ణమంజరి
వేదాంతం రాఘవయ్య ఆదినారాయణరావ్

అజంతా బనియన్లు ఆంధ్రప్రదేశ్ అంతటా దొరుకును.
AJANTHA BANIANS
అజంతా AKM బనియనులు
TRADE MARK
REGD NO. 181065
AJANTHA KNITTING MILLS
TEL: AJANTA TIRUPUR PHONE: 281

ఊపిరి తిరగనీయకుండా బాధించే పొడి
దగ్గుకు
'త్వరితమైన, నిశ్చయమైన గృహస్థ నివారిణి
Alembic గ్లైకోడిన్ టెర్ప్ వసాకా

సావ్లాన్ కొనండి భద్రతను కొనండి


సావ్లాన్
అంటిసెప్టిక్ ద్రావకం
క్రిములను త్వరితంగా సంహరించగలదు
అతి శక్తివంతమైన క్రిమి సంహారక పదార్థాలని వైద్యులందరి ఆమోదం పొందిన "హిబిటేన్", "సెట్రావ్లాన్"లతో కలిపి తయారుచేయబడిన సావ్లాన్ ద్రావకం అంటిసెప్టిక్‌లలో సాటి లేనిది. ఇతర అంటిసెప్టిక్ ఏదీకూడా సావ్లాన్ అంతటి అధికంగా అనేక రకములైన క్రిములను సంహరించలేదు. ముందే జాగ్రత్త పడండి. ఆధునాతన పద్ధతుల నవలంబించండి.
అత్యధునాతనమైన అంటిసెప్టిక్‌నే కోరండి.
కొనండి సావ్లాన్. అది ఉపయోగము [illegible] ఎందువి కూడా గుర్తుంచుకోండి.
ఇంపీరియల్ కెమికల్ ఇండస్ట్రీస్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్
కలకత్తా బొంబాయి మద్రాసు న్యూఢిల్లీ

ఈ కుటుంబమూ, లక్షలాది ఇటువంటి కుటుంబాలూ, పొదుపైన, ఆకర్షణీయమైన సాయాజీ మిల్స్ నాణ్యమైన వస్త్రాలు వాడతారు! సాయాజీ మిల్స్ అనేక రకాల, బలమైన, బాగా మన్నే వస్త్రాలు ఉత్పత్తి చేస్తారు. ఆకర్షణీయమైన రంగులు, ప్రత్యేక డిజైనులు...మధ్య తరగతి లేక సున్నితమైన వస్త్రాలు...మీకు ఏవి కావలిస్తే అవి దొరుకుతాయి :
పాప్లైనులు ● మల్లులు ● వాయిల్లు ● చీరెలు ● ధోతీలు ● షర్టుగుడ్డలు ● పైజామా గుడ్డలు ● నాణ్యమైన ప్రింటెడ్ మరియు అద్దకపు బట్టలు.
ఉత్పత్తి దారులు: సాయాజీ మిల్స్ నెం. 1. బరోడా శుభలక్ష్మి మిల్స్, లిమిటెడ్., కెంబే | ప్రొప్రయిటర్లు: సాయాజీ మిల్స్ లిమిటెడ్., అహమ్మదాబాద్ 21
ఈ కుటుంబమూ ఇంకా లక్షలాది కుటుంబాలూ ముచ్చటగా పొదుపుగా ఆకర్షణీయంగా బట్టలువేసుకొంటారు

ఆతడు తిరోగ్ముఖుడు కాలేదు...

1920 వ సంవత్సరంలో, అప్పుడే స్కూలు నుంచి బైటికొచ్చిన వి. కె. ఛటర్జీ అను యువకుడు టాటా స్టీలులో ఎప్రంటిస్ డ్రాఫ్ట్‌మన్‌గా చేరాడు.

క్రొత్త విషయాలు నేర్చుకోవాలనే వాంఛ, ఆశయం పూర్తిగా అతనిలో ఉప్పొంగుతున్నందున, విరామ సమయమందు చదువుకోటానికి సదుపాయముండే కంపెనీ వారి టెక్నికల్ స్కూలులో ప్రవేశించాడు. ఇంజనీరింగులో మూడేళ్ళ కోర్సు ప్రథమంగా పూర్తిచేసిన వారిలో ఒకడైనాడు యువక ఛటర్జీ.

అలాగ పనిచేస్తూ కొద్ది ఏళ్ళలో ఛటర్జీ ఇంజనీరింగు డిపార్టుమెంటులో బాగా పైకొచ్చాడు. బ్లాస్టు ఫర్నేసులు ఆతనికి అభిమాన వస్తువులైనవి. జంషెడ్‌పూర్ కర్మాగారములో అతని సహాయముతో పునర్నిర్మాణము కావింపబడిన బ్లాస్టు ఫర్నేసులలో, పూర్తిగా అతని డిజైను ప్రకారం పునర్నిర్మాణం కావింపబడిన ఒక బ్లాస్టు ఫర్నేసు దినమునకు 1000 టన్నుల శక్తి కలిగినది గూడా ఉన్నది — భారత దేశంలో ఇలాటి ప్రయత్నం ఇదే మొదటిసారి.

ప్రత్యేక ప్రణాళికంమీద ప్రస్తుతం అసిస్టెంటు ఇంజనీరుగా పనిచేస్తున్న ఛటర్జీ వివిధ ప్రదేశములు సందర్శించి, ప్రపంచమంతటా బ్లాస్టు ఫర్నేసులను డిజైను చేయువారి మన్ననలకు పాత్రుడైనాడు.

జంషెడ్‌పూర్ నగరమందు నిర్మాణ శక్తికి తగు విలువనిచ్చి పెంపొందింపబడు నమటకు ఇది మరొక తార్కాణము. ఆ నగరంలో పరిశ్రమ కేవలం జీవనోపాధియే కాదు. అది ఒక జీవన పథము.



జంషెడ్‌పూర్
ఉక్కు నగరము
The Tata Iron and Steel Company Limited

THE LARGEST CIRCULATED TELUGU DAILY

Regd. No. A-4
ANDHRA PRABHA, CHITTOOR.
సంపుటి : 2 — సంచిక : 239
6 పేజీలు వెల : 7 నయాపైసలు
చిత్తూరు : శుక్రవారం
31-8-1962

ఆంధ్రప్రభ

ఎడిటర్: నీలంరాజు వెంకట శేషయ్య

802514

SIMULTANEOUSLY PUBLISHED FROM CHITTOOR & VIJAYAWADA

ఎలుకలవల్ల 50 గ్రామాలు ముంపు

పాట్నా, ఆగస్టు 30— బీహార్‌లోని దర్భాంగా జిల్లా వారిస్ నగర్ ప్రాంతంలో ఎలుకలు భూగర్భంలో సొరంగం తవ్వడంవల్ల బూర్హీ గండక్ నదికి 200 గజాల గండిపడి వరదనీరు 10 చదరపు మైళ్ల ప్రాంతంలోని 50 గ్రామాలను ముంచివేసింది. దాదాపు లక్ష మందికి బెడద కలిగినది.

బస్సుల జాతీయంలేని ప్రాంతంలో వ్యాపారులచే రస్తాల నిర్మాణం

పన్నులు చెల్లించకుండా బస్సులు నడిపింపవచ్చు

ప్రభుత్వం ఆలోచిస్తున్నదని మంత్రి శ్రీ చెన్నారెడ్డి వెల్లడి

ఆంధ్రప్రభ ప్రతినిధి హైదరాబాద్, ఆగస్టు 30—

బస్సు మార్గాలు జాతీయం చేయని ప్రాంతాలలో రస్తాలు లేని చోట్ల యజమానులు తమ స్వంత ఖర్చుతో రస్తాలు వేయించి పన్ను చెల్లించే అవసరం లేకుండా బస్సులు నడిపించే ఒక నూతన పథకాన్ని అమలు జరిపే విషయమై రాష్ట్ర ప్రభుత్వం యోచిస్తున్నదని రాష్ట్ర ప్రణాళికల మంత్రి డాక్టర్ మర్రి చెన్నారెడ్డి తెలియ జేశారు.

రాష్ట్ర తృతీయ ప్రణాళికా పెట్టుబడులనుంచి చిన్ననీటిపారుదల వనరుల వృద్ధికి రూ. 3 కోట్లు పద్దుల జరిపివేసేపట్ల కేంద్రం అదనంగా రూ. 7 కోట్లు మంజూరు చేయనున్నదని కూడా వా రన్నారు.

రిట్జ్ హోటల్లో జరిగిన హైదరాబాదు లోటరీ క్లబ్బు సమావేశంలో ఉపన్యసిస్తూ మంత్రి ఈ క్రింది విధంగా అన్నారు:—రాష్ట్రం మొత్తంపైన ప్రస్తుతం చాల ప్రాంతాలలో రస్తాలు సరిగాలేవు. కొన్నిచోట్ల బస్సుమార్గాలు వేయలేదు. ఈ ప్రాంతాల వారందరికీ బస్సు రవాణా వసతి కల్పించేందుకు ప్రభుత్వం ఒక పథకాన్ని ఆలోచిస్తున్నది. ఈ పథకం ప్రకారం బస్సు యజమానులు కొత్తగా రస్తాలువేస్తే, వారే ఆ ప్రాంతాలలో బస్సులు నడుపుకోవచ్చు. ఇందుకు ప్రభుత్వానికి పన్ను కూడా చెల్లించ వలసిన అవసరంలేదు. బస్సు మార్గాలు జాతీయం చేయని ప్రాంతాలలోనే ఈ పథకాన్ని అమలు జరుపుతారు. కొత్తగా రస్తాలు వేయటానికి బస్సు యజమానులు ముందుకువస్తే ఈ మార్గాలను 20, 25 సంవత్సరాలవరకూ జాతీయం చేయకుండా ప్రభుత్వం హామీ ఇస్తుంది.

ఈ విధంగా బస్సు యజమానుల శక్తికి తగ్గట్టుగా 10, 20 మైళ్ళవరకూ అక్కడక్కడ నూతన రస్తాలు ఏర్పడి బస్సు ప్రయాణ వసతి కల్పించటం జరుగుతుంది.

పంచాయతీ సమితులలో హెచ్చుగా లఘు పరిశ్రమలు వృద్ధిచెందవలసి వుంది. ఇందుకు అవసరమైన వాటా ధనాన్ని స్థానిక వనరుల నుంచి సేకరించుకోవాలి. ఈ కార్యక్రమాల పట్ల ప్రభుత్వం హెచ్చు ఆసక్తి చూపి, పారిశ్రామిక విస్తరణ ఉద్యోగులు, సమితి అధ్యక్షులు, సహకారశాఖ ఉద్యోగుల్లో నూతన ఉత్సాహాన్ని కల్గిస్తుంది.

ప్రస్తుతం మన రాష్ట్రంలో 360 పంచాయతీ సమితులు వున్నవి. ఈ సమితు లన్నింటిలోనూ ఏ విధంగా పరిశ్రమలను వృద్ధిచేయాలి అన్న అంశంపై ప్రభుత్వం తీవ్రంగా ఆలోచిస్తున్నది.

మన రాష్ట్రంలో స్థాపించనున్న కేంద్ర పరిశ్రమలు చాల తక్కువ. కాని కేంద్ర పరిశ్రమలు హెచ్చుగావున్న బీహారు రాష్ట్రంకన్నా మన రాష్ట్రంలో తలసరి ఆదాయం హెచ్చుగా వుంది. లఘు పరిశ్రమలు హెచ్చుగావున్న ప్రాంతాలలోనే జాతీయ ఆదాయం తలసరి లాబడి పెరుగుతూవుంది. మనరాష్ట్రంలో లఘు పరిశ్రమలు హెచ్చుగా అభివృద్ధిచెందే సూచనలున్నవి. ఇందుకు తోడుగా ప్రాజెక్టు కాల్వలవల్ల హెచ్చుగా సాగుకు వసతులు కల్పించుకోవాలి.

రాష్ట్ర ప్రణాళికా మండలి

డాక్టర్ చెన్నారెడ్డి పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ ఇంకా ఈ క్రింది విధంగా అన్నారు:— వివిధ రాష్ట్రాలలో ప్రణాళికా మండలాలు ఏర్పాటు చేసుకోవాలని కేంద్రం చేసిన సూచనలపై రాష్ట్ర ప్రభుత్వం ఇంకా ఒక నిర్ణయానికి రాలేదు. ఈ ప్రణాళికా మండలి కార్యక్రమం ఏవిధమైనదిగా వుండాలి? అన్న అంశంపై ప్రభుత్వం తీవ్రంగా యోచిస్తున్నది. కేంద్ర ప్రణాళికామండలివలె, రాష్ట్ర సంస్థలకు కూడా అధికారాలు వుండేపట్ల ప్రభుత్వ నిత్య కృత్యాలలో అనవసరమైన ఇబ్బందులు ఏర్పడుతవని నా అభిప్రాయం. ఈ ప్రణాళికా మండలిలో సభ్యులుగా నిపుణులు వుంటూ సలహా సంఘంగా పనిచేస్తే ప్రభుత్వానికి ఎంతో లాభదాయకంగా వుంటుందని నా అభిప్రాయం. కేంద్రం చేసిన సూచనలలో నా భావాలకు అవకాశం వున్నదా? లేదా? అన్న విషయాలు పరిశీలిస్తున్నాను.

సౌదీ అరేబియా జోర్డాన్‌ల కూటమి

ఇతర అరబ్ రాజ్యాలకు ఆహ్వానం

అమ్మాన్, ఆగస్టు 30— జోర్డాన్ రాజు హుస్సేన్, సౌదీఅరేబియా రాజు సౌద్, "తమ రెండు దేశాలు సైనిక వ్యవహారాలన్నిటిలోనూ, విదేశీ విధానాలలోనూ, ఏకాభిప్రాయంతో ఉంటూ ఆర్థిక సహకారాలకు కూడా సమన్వయ కృషి జరుగగలదని సమగ్రమైన ఒడంబడిక నొకదానిని వ్రాసుకొన్నట్లు" ప్రకటించారు. ఉభయ రాజధానులలోనూ ఒకేసారి ఈ ప్రకటన జరిగింది.

ఇతర అరబ్ రాజ్యాలు కూడా తమతో ఈ కూటమిలో చేరవలసిందిగా వీరు ఆహ్వానించారు.

ఉభయ దేశాధిపతులు చేసిన ప్రకటనలో రెండు రాజ్యాలకు ఒకే సేనాధిపత్యం ఉంటుందనీ, ఉభయ దేశాల మధ్య రాకపోకలు రవాణాలు, వ్యాపారాలపై ప్రస్తుతమున్న నిర్బంధాలన్నీ తొలగించి వేస్తున్నామనీ తెలిపారు.

పాలస్తీనా అరబ్‌ల హక్కులను రక్షించి సర్వశక్తులా తోడ్పడి వారి హక్కులను వారికి సమకూర్చ గలమని ప్రకటనలో తెలిపారు.

కొత్త అరబ్ లీగ్‌కు కైరో ప్రయత్నం

సర్వ అరబ్ ప్రజల మైత్రి సమితి నొకదానిని కొత్తగా ఏర్పరిచేందుకు ప్రారంభ సంఘం ఒకదానిని నియమించుకొన్నట్టు, కైరో ఈజిప్షియన్ రేడియో గత రాత్రి ప్రకటించింది.

ఈజిప్టు ట్రేడ్‌యూనియన్ అధ్యక్షులతో ఏర్పడిన ఈ సంఘం, సోమవారం తిరిగి సమావేశమయి, 'అరబ్ ప్రజా సంబంధ' శాఖ ... కైరోలో త్వరలో జరుగనున్న సర్వ అరబ్ ప్రజల సమావేశంలో అరబ్‌లీగ్ ఏర్పాటు విషయం చర్చకై వివిధ అరబ్ దేశాల ప్రజలను రప్పించే పని పేరిపై నున్నదట.

అణ్వాస్త్ర పరీక్షల రద్దుకు వచ్చే జనవరి 1 గడువు

నిర్ణయానికి అమెరికా సిద్ధమని శ్రీ కెన్నెడీ ప్రకటన

వాషింగ్టన్, ఆగస్టు 30—అణ్వస్త్ర పరీక్షలను పూర్తిగా రద్దు చేయుడానికి జనవరి 1ని గడువు తేదీగా నిర్ణయించడానికి అమెరికా అంగీకరిస్తుందని అధ్యక్షుడు శ్రీ కెన్నెడీ నిన్న పత్రికా ప్రతినిధుల సమావేశంలో అన్నారు.

ఈ తేదీ సముచితమైనదేనని అధ్యక్షుడు అంటూ ఏ అణ్వస్త్ర పరీక్షల రద్దు ఒడంబడికతోనయినా పర్యవేక్షణ నిబంధన ఉండాలని అన్నారు. అంతేకాని పెద్ద మనుషుల ఒడంబడిక, అనధికారికంగా రద్దుకు ఒడంబడికలు చాలవని అన్నారు. "అబద్ధపు ఆశలను పెంచుకునే పద్ధతికి అమెరికా లొంగదు. ఒక సంవత్సరం క్రితం రష్యా చెదరగొట్టిన ఆశల లాంటివి ఇప్పటి ఒప్పందాలకు చాలవు" అని శ్రీ కెన్నెడీ అన్నారు.

అమెరికా బ్రిటన్‌లు సూచించినట్లు వాతావరణ రోదసీ అణ్వస్త్రపరీక్షల రద్దుతోపాటు భూగర్భ పరీక్షలపై సరిపోయేటంత పర్యవేక్షణల ఏర్పాట్లువల్ల అణ్వస్త్రాల పోటీ తగ్గి, రేడియో ధార్మికశక్తి ప్రమాదాలు తగ్గుతాయని శ్రీ కెన్నెడీ అన్నారు.

అణ్వస్త్రపరీక్షల రద్దుపై ... సమయం ... పర్యవేక్షణ అవసరముంటుందని ... అన్నారు.

మరొక ప్రశ్నకు సమాధానమిస్తూ రష్యా, అమెరికాలు ఒక వాతావరణ పరీక్షల పైనవే ఒప్పందానికి వస్తే, అప్పుడు భూగర్భ పరీక్షలు జరుగుతూంటాయి. అని తన్నారు. ఇప్పటి రష్యా పరీక్షల వల్ల అమెరికా భద్రతకు భంగంకలుగదని అన్నారు. రష్యా పరీక్షల తరువాత అమెరికా మళ్ళీ పరీక్షలు జరుపుతుందా అని ప్రశ్నించగా శ్రీ కెన్నెడీ సూటిగా సమాధానం చెప్పక జనవరి 1లోగా ఒప్పందం జరిగితే దేశ భద్రతకు భంగం కలుగదని అన్నారు.

కాంగోలో కటాంగా లీనీకరణ అవసరం

"కాంగోలో కటాంగా లీనీకరణ చాలా అవసరం. ఈ పని నిర్వహణలో సమితి విఫలమయితే, కాంగోలో చాలా ప్రమాదకరమైన పరిస్థితి ఏర్పడుతుంది. అందువల్ల స్వేచ్ఛా ప్రపంచాని కంతటికీ ముప్పు రాగలదు" అని అన్నారు.

కంబోడియా తాటస్థ్యానికి అమెరికా సమర్థన

కంబోడియా స్వాతంత్ర్యాన్ని, తాటస్థ్యాన్ని అమెరికా సమర్థిస్తున్నదని శ్రీ కెన్నెడీ అన్నారు. ఆ తాటస్థ్యాన్ని రక్షించడానికి అమెరికా ఏ సహాయమైనా చేయడానికి సిద్ధంగా ఉన్నదని అన్నారు.

అమెరికా విదేశీ సహాయ ప్రాముఖ్యం

గ్రీసు, టర్కీ, పాకిస్తాన్, థాయ్‌లాండ్, దక్షిణ కొరియా, చైనావంటి పెద్ద దేశాలు కమ్యూనిస్టు కూటమిలో చేరిపోకుండా జాగ్రత పడడానికి అమెరికా విదేశీ సహాయవిధానం చాల ముఖ్యమైనదని అన్నారు. రష్యా ఇటీవల ఇండొనేషియాకు 3000 లక్షల డాలర్ల సైనిక ఆర్థిక సహాయం ఇస్తున్నదని, క్యూబాకు కూడా చాల సహాయం చేస్తున్నదని గుర్తు చేశారు.

క్యూబాకు కమ్యూనిస్టు దళాలు వచ్చిన సాక్ష్యం లేదని శ్రీ కెన్నెడీ అన్నారు. క్యూబాలో జరిగే సంఘటనలను జాగ్రత్తగా అమెరికా కనిపెట్టోంది అని శ్రీ కెన్నెడీ అన్నారు.

కోట్ల డాలర్లు అమెరికా రక్షణకు ఖర్చు పెడుతూ, కమ్యూనిజం ఆక్రమించనున్న విదేశాలకు సహాయాన్ని విస్మరించడం పెద్ద తప్పు అని శ్రీ కెన్నెడీ అన్నారు. ఆసియా, ఆఫ్రికా, దక్షిణ అమెరికాలలో చాలా దేశాలు తన స్వాతంత్ర్యాన్ని అమెరికా సహాయంతోనే కాపాడుకొంటున్నాయి అని చెప్పారు.

పశ్చిమ దేశాల విదేశాంగ మంత్రుల సభ

వాషింగ్టన్, ఆగస్టు 30—వచ్చే నెల సమితి సర్వసభ్య సమావేశం ప్రారంభం కాకపూర్వం నాలుగు పశ్చిమ దేశాల విదేశీ మంత్రులు సమావేశమవుతారనీ అధ్యక్షుడు కెన్నెడీ నిన్న ఒక పత్రికా ప్రతినిధుల సమావేశంలో చెప్పారు.

అటువంటి సమావేశం జరగాలని సిద్ధాంతరీత్యా ఒక అంగీకారానికి వచ్చినట్టు చెప్పారు. ఇంకా తేదీ, ఇతర వివరాలు నిర్ణయం కాలేదని అన్నారు.

అయితే బ్రిటన్, ఫ్రాన్సు, అమెరికా, పశ్చిమ జర్మనీల విదేశీ మంత్రులు బెర్లిన్ ఉద్రేక స్థితిపై చర్చలకు సమావేశమవుతారని స్పష్టంగా శ్రీ కెన్నెడీ చెప్పలేదు.

రష్యా నాయకుడునుయ్యాయూర్కు వచ్చినప్పటిలో తాను చూడగలరని ఆశిస్తున్నాను.

విజయవాడ పురపాలక ఎన్నికలు

ఇప్పటికి 18 స్థానాలలో కాంగ్రెస్‌కు 10 లభ్యం

విజయవాడ, ఆగస్టు 30—విజయవాడ పురపాలక సంఘ సభ్య స్థానాలకు సోమవారం నాడు వోటింగ్ జరిగినది. నిన్నటినుండి వోట్ల లెక్క జరుగుతున్నది.

నేటి సాయంత్రం 4 గంటలవరకు 18 స్థానాలకు ఫలితాలు పూర్తిగా తెలిసినవి. అందులో 10 స్థానాలు కాంగ్రెసుకు 8 స్థానాలు పట్టణ అభివృద్ధి సమితికి (కమ్యూనిస్టులు విడి వ్యక్తులు కలిసి ఏర్పడిన పక్షం) వచ్చినవి. ఇక 12 స్థానాలు లెక్క తెలియాలి. నిన్నరాత్రి 12 గంటలకు లెక్కపెట్టడం ఆపేటప్పటికి రెండు పక్షాలకు చెరి ఆరు స్థానాలు వచ్చినవి. వోట్ల లెక్క రేపటివరకూ సాగవచ్చు ననుకొంటున్నారు.

భూముల స్వాధీనం బిల్లు

లోక్‌సభ ఆమోదం

ఢిల్లీ, ఆగస్టు 30—ఆహార వ్యవసాయశాఖ మంత్రి శ్రీ యస్. కె. పాటిల్ నేడు సూచించిన ప్రకారం భూముల స్వాధీనం సవరణ బిల్లును సవరించినమీదట లోక్‌సభవారు ఆ బిల్లును ఆమోదించారు.

భూముల స్వాధీనం విషయంలో వ్యవసాయదారులకు కొన్ని ... కలిగించినట్లు వెల్లడించడం ద్వారా, ... కార్యంకోసం భూములను స్వాధీనం చేసుకోవాలనే ప్రతిపాదనను అంగీకరించటం ద్వారా కేంద్ర ఆహార వ్యవసాయశాఖ మంత్రి శ్రీ యస్. కె. పాటిల్ భూముల స్వాధీనం బిల్లుపై లోక్‌సభ నిశిత విమర్శలకు నేడు తలయొగ్గారు.

అణ్వాస్త్ర పరీక్షల రద్దుకు రష్యా కొత్త ప్రతిపాదన

ఒప్పందానికి నవంబరు 1 వరకు గడువు

జెనీవా, ఆగస్టు 29—

భూగర్భ పరీక్షల విషయమై బాగా ఒకరినొకరు అవగాహన చేసుకొన్న తరువాత పరిమితమైన అణ్వస్త్ర పరీక్షల రద్దు ఒడంబడికకు రష్యా సిద్ధమని రష్యా ప్రతినిధి శ్రీ వాసిలీకుజ్నెత్సోవ్ చెప్పారు.

అణ్వస్త్ర పరీక్షల రద్దుకు నవంబరు 1 ని గడువు తేదీగా ఉంచడం మంచిదని రష్యా సూచించింది.

నిన్నటి ఉదయపు నిరాయుధీకరణ సమావేశంలో శ్రీ కుజ్నెత్సోవ్ ప్రసంగిస్తూ భూగర్భ పరీక్షల ప్రసక్తిలేని పాక్షిక అణ్వస్త్ర పరీక్షల రద్దుపై బ్రిటన్—అమెరికాల ప్రతిపాదనను తిరస్కరించారు.

సోమవారంనాడు పై రెండు దేశాలు చేసిన ప్రతిపాదనలను రష్యా తీవ్రంగా విమర్శిస్తూ, రోదసీ, వాతావరణం, జలగర్భంలో పరిమిత పరీక్షలను రద్దుచేసే ఒడంబడిక చేసుకొనడం మంచిదని సూచించారు. ఈ ఒడంబడిక భూగర్భ పరీక్షల విషయమై ఒక 'అవగాహన'తో జరగాలని, అన్ని రకాల పరీక్షలను రద్దుచేసే ఒడంబడిక జరిగేవరకు ఇది అమలులో ఉండవచ్చునని రష్యా ప్రతినిధి అన్నారు.

అయితే ఈ 'అవగాహన' ఎటువంటిదో శ్రీ కుజ్నెత్సోవ్ వివరించలేదు. ఈ ఏర్పాటు అణ్వస్త్ర పరీక్షల పూర్తి విరమణ అని మాత్రం చెప్పలేదు.

సోవియట్ ప్రతినిధి ఇట్లా అన్నారు: "అన్ని అణ్వస్త్ర పరీక్షలను ఆపుజేస్తూ ఒక ఒడంబడికకు సిద్ధం కమ్మని మేము పశ్చిమ దేశాలకు ఒక ప్రతిపాదనను చేస్తున్నాము. రష్యా ఈ విషయమై నిర్మాణాత్మక దృక్పథంతో అన్ని ప్రతిపాదనలను పరిశీలించడానికి సిద్ధంగా ఉంది. రోదసీ, జల వగైరా పరీక్షల రద్దు విషయం, భూగర్భ పరీక్షలను ఆపటంపై ... పరిశీలించాలని రష్యా ... ఇప్పుడు ... పరీక్షల రద్దుచేసే ఒడంబడిక చేయడం సాధ్యం ... జెనీవా చర్చల ... ఆశ కలిగించింది."

ఈ అణ్వస్త్ర పరీక్షల రద్దుకు ఒక గడువు తేదీ నిర్ణయం కావాలన్న పశ్చిమ ప్రతిపాదనతో ... తమ ... తేదీ ... జనవరి 1 ని ప్రతిపాదించగా, బ్రిటన్, అమెరికాలు నవంబరు 1 అని చెప్పాయి అని అన్నారు.

పశ్చిమ దేశాల ప్రతిపాదనలను నిరాకరించినందుకు బ్రిటన్ ప్రతినిధి శ్రీ జోసెఫ్ గోడ్బర్ రష్యాను తీవ్రంగా విమర్శించారు.

శ్రీ గోడ్బర్ ఆటువంటి భాషను ఉపయోగించడానికి వీలులేదని శ్రీ కుజ్నెత్సోవ్ ఎదురన్నారు.

అమెరికా—బ్రిటన్‌లు ప్రతిపాదనలు జరిపిన 48 గంటలలో వాటిని రష్యా తిరస్కరించి నిరాయుధీకరణ సభనే అవమానపరిచినదని శ్రీ గోడ్బర్ అన్నారు. రష్యా ప్రతినిధి ఒకసారి మాస్కోవెళ్ళి ప్రభుత్వ ఆదేశాలు పొందిరావడం మంచిదని చెప్పారు.

"ప్రతిపాదనలు పూర్తిగా పరిశీలించనిదే తిరస్కరించడాన్ని సమావేశం అంగీకరించదని చెప్పాలి" అని శ్రీ గోడ్బర్ సమావేశాన్ని కోరారు.

క్రుశ్చేవ్ సమితికి వెళ్ళే ఊహలేదు

తనతో చెప్పినట్లు ఊథాంట్ ప్రకటన

మాస్కో, ఆగస్టు 30—సోవియట్ ప్రధాని నికితాక్రుశ్చేవ్ వచ్చేనెలలో సమితి సర్వసభ్య సమావేశాలకు హాజరయ్యే ఉద్దేశ్య మేదీ ప్రస్తుతం లేనట్లు సమితి కార్యదర్శి ఊథాంట్‌కు తెలిపారని నేడు ఊథాంట్ విలేఖరుల గోష్ఠిలో వెల్లడించారు.

నల్ల సముద్రతీరాన ఆల్టావద్ద విశ్రాంతి తీసుకొంటున్న సోవియట్ ప్రధాని క్రుశ్చేవ్‌ను ఊథాంట్ మంగళవారంనాడు కలుసుకున్నారు.

నేడు ఊథాంట్ వార్సాకు విమానంలో వెళ్ళారు.

ఊథాంట్ నిన్న కీవ్‌లో ఉక్రేనియన్ విదేశాంగ మంత్రి లూకా పాలామార్చుక్‌ను కలుసుకున్నారు. ఉక్రేనియన్ ప్రధాని వ్లాడిమిర్ షెర్బిట్‌స్కీ నిన్న ఊథాంట్‌కు విందుచేసి, మాస్కోకు విన్ననే ఊథాంట్ తిరిగివచ్చారు.

ప్రతి గ్రామానికి ప్రణాళిక తయారీ

రాజ్యసభ చర్చలో కృష్ణమాచారి వివరణ

ఢిల్లీ, ఆగస్టు 30—

మూడో ప్రణాళికపై రాజ్యసభలో మూడో రోజు చర్చ సందర్భంగా నిన్న ప్రణాళికా సంఘ మాజీ ఉపాధ్యక్షుడు శ్రీ వి. టి. కృష్ణమాచారి ప్రసంగిస్తూ గ్రామ ఉత్పత్తి ప్రణాళికలు తయారు చేయాలనీ, ప్రభుత్వోద్యోగుల ఎన్నికకను, శిక్షణను అభివృద్ధి పరచాలనీ, ధరల స్థాయిని అదుపులో పెట్టాలనీ కోరారు.

ప్రణాళికా సంఘం దేశీయాంగ సమాజాభివృద్ధి శాఖల తరఫున తాను తయారుచేసిన నివేదికలో మొదటి రెండు విషయాలను చర్చించినట్లు శ్రీ కృష్ణమాచారి పేర్కొన్నారు.

1963 నాటికి దేశం అంతటా పంచాయతీ రాజ్యం అమల్లోకి వస్తున్నది కాబట్టి ప్రతి గ్రామం అక్కడికి పంచాయతీ ద్వారా సహకార సంఘం ద్వారా విడిగా సొంత ప్రణాళిక తయారు చేసుకోవాలని వివరించారు.

ఆంధ్రప్రదేశ్ పట్ల అశ్రద్ధ

శ్రీ యం. గోవిందరెడ్డి (కాం) మాట్లాడుతూ ప్రణాళికా సంఘంలో వ్యవసాయ విషయాలు చక్కగా తెలిసిన వ్యక్తి లేకపోయినందుకు విచారం వెలిబుచ్చారు. పురోభివృద్ధి సంతృప్తికరంగా లేదని, రాబడి తేడాలను ఆశించినంత మేరకు తగ్గించలేదని అన్నారు.

శ్రీ జూర్కుల రామకృష్ణారావు (కాం) ప్రణాళిక ప్రజల్లో సంతృప్తిభావం కలిగించలేదని తాను భావిస్తున్నట్లు చెప్పారు. అభివృద్ధిలో తేడాలను గూర్చి, తన సొంతరాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్ పట్ల అశ్రద్ధను గూర్చి ఫిర్యాదుచేశారు. దేశంలోని జనశక్తిని పూర్తిగా వినియోగించుకొనక పోవడం లక్ష్యసాధనలో లోటుపాట్లకు

(మిగతా 2 వ పేజీలో)

భూముల స్వాధీనం బిల్లుపై లోక్‌సభ చర్చ

ప్రభుత్వ రాజీ సవరణపై సభ్యుల నిశితవిమర్శ

ఢిల్లీ, ఆగస్టు 30—

భూముల స్వాధీనం సవరణ బిల్లుపై నిన్న లోక్‌సభలో తిరిగి చర్చ ప్రారంభం అయినప్పుడు కంపెనీలకోసం భూములను స్వాధీనం చేసుకోడానికి కారణాలు పేర్కొంటూ రాజీగా ప్రభుత్వం తెచ్చిన సవరణను కాంగ్రెస్ సభ్యులు ప్రతిపక్ష సభ్యులు నిశితంగా విమర్శించారు.

కాంగ్రెస్ సభ్యుడైన పారిశ్రామిక నేత శ్రీ రాంరతన్‌గుప్తా ఒక్కరు మాత్రం సవరణను బలపరిచారు. శ్రీ గుప్తా మాట్లాడుతుండగా కొన్ని సందర్భాలలో సభలోని యువసభ్యులు గోలగా కేకలు వేశారు.

గొప్పవారు శక్తివంతులైన పెట్టుబడిదారులు పేదవారి భూములను స్వాధీనం చేసుకోడానికి యీ బిల్లు వీలుకలిగిస్తుందని ప్రధానంగా విమర్శించారు.

సుప్రసిద్ధ కాంగ్రెస్ వాది శ్రీ కె. పి. శర్మ మాట్లాడుతూ యీ బిల్లు వర్తకులు వ్యాపారుల లాభం కోకసం బీదతరగతుల వారిపై ఆర్థిక దాస్యాన్ని స్థిరపరుస్తున్నదని పేర్కొన్నారు. అలాంటి పద్ధతి 18— శతాబ్దంలో ఇంగ్లాండులో అమల్లో ఉండినట్లు చెప్పారు.

సభలో వచ్చిన నిశిత విమర్శలను బట్టి యీ బిల్లును ప్రతిపాదించిన ఆహార వ్యవసాయమంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్ సభ్యులతో జరిపిన సంప్రదింపులు సభవారిని సంతృప్తిపరచలేక పోయినట్లు తెలిసింది. సభలో యీ బిల్లుపట్ల గాఢమైన నిరసన చెలరేగడంమూలాన దానిపై చర్చను మరొక రోజు పొడిగించాలని సభ్యులు చేసిన సూచన నెగ్గింది.

ఈ బిల్లును పరిశీలక సంఘానికి నివేదించాలని ప్రతిపక్షాలు తెచ్చిన సవరణను సభ వారు నిరాకరించినమీదట దాదాపు నిన్నటిరోజు అంతా ప్రభుత్వ సవరణపై చర్చ జరిగింది.

పరిశ్రమల స్థాపన నిమిత్తం ఒక కంపెనీ కొరకు భూములను స్వాధీనం చేసుకోవచ్చుననే

(మిగతా 2 వ పేజీలో)

ఎక్స్‌ప్రెస్ రైళ్ల ఢీ: 34 మందికి గాయాలు

ఢిల్లీ, ఆగస్టు 30— పఠాన్‌కోట నుంచి ఇక్కడకు వస్తున్న జనతా ఎక్స్‌ప్రెస్ ముసోరీ నుంచి డెహ్రాడూన్ వెళ్తున్న ఎక్స్‌ప్రెస్ మొన్న రాత్రి తల్హేరీ—దేవ్‌బంద్ మధ్య ఢీకొనగా 34 మందికి గాయాలు తగిలాయి. రెండు రైళ్ళ ఇంజన్లూ పూర్తిగా దెబ్బతిన్నాయి. రైళ్ళు పట్టాలు తప్పలేదు.

శ్రీమతి రామేశ్వరీదేవి (ఢిల్లీ) అనే స్త్రీకి తీవ్రమైన గాయాలు తగిలాయి. గాయపడిన వారిలో ముగ్గురు రైల్వే సిబ్బందిలోని వారు. గాయపడిన వారందరికీ అక్కడికక్కడే ప్రాథమిక చికిత్సలు చేశారు.

రైల్వే ఉపమంత్రి శ్రీ షానవాజ్ ఖాన్, ఉత్తర రైల్వే జనరల్ మేనేజరు శ్రీ జి. పి. భల్లా రోడ్డు మార్గంలో ఇక్కడ నుంచి ప్రమాద స్థలానికి వెళ్ళారు.

రైల్వే భద్రతా కమిషనర్ శ్రీ ఆర్యభూషణ్ ఈ ప్రమాదాన్ని గురించి సెప్టెంబర్ 1న దర్యాప్తు జరుపుతారు.

చిత్తూరు లోక్‌సభ నియోజకవర్గం

ఓటర్లకు కృతజ్ఞత



చిత్తూరు లోక్‌సభ నియోజకవర్గం ఉప ఎన్నికలో కాంగ్రెసు మహాసంస్థ పట్ల అభిమానంతో, నాపట్ల ఆదరంతో కృషిచేసినవారికీ, ఓటుచేసినవారికీ నా హృదయ పూర్వక కృతజ్ఞతాభివందనలు సమర్పించుకుంటున్నాను. కాంగ్రెసు అభ్యర్థికి కొద్ది ఓట్లు తక్కువ వచ్చినంతమాత్రాన అది కాంగ్రెసుకు అపజయం కాదు.-కాంగ్రెసు కార్యకర్తలకు విరుత్సాహకారి కాదు. ప్రజలకు మరొకసారి కృతజ్ఞత తెలియజేసుకొంటున్నాను.

టి. ఎస్. విశ్వనాధరెడ్డి.





కావలెను

A జన్సు ఫన్సిగుడ్సుకు రోజా ఆర్డర్లు బుక్ చేయగల ఏజంట్లు కావలెను. నెలకు జీతం రూ॥ 200/— శాంపిల్ సెట్టు రు. 10/— (వాపసు చేయబడును)
SATISH & CO. JUMMA MASJID, DELHI-6.

కావలెను

"GIRNARSON SHAWLS" కు ఏజంట్లు కావలెను. ఫ్రీలిటరేచరుకు వ్రాయండి. జాబులు ఇంగ్లీషులో వ్రాయవలెను.
GIRNARSON KNITTING WORKS, Ludhiana.

సంగ్రహ ప్రకటనలు

పుస్తకములు

శ్రీ సత్య సాయిబాబా శతకం. ఇందు భక్తి జ్ఞాన వైరాగ్యములు శ్రీ సత్యసాయిబాబ మాహాత్మ్యమును విపులముగా వర్ణించబడెను. రచయిత: నంగెవు వీర్రాజశాస్త్రి. వలయువారు: నంగెపు వీర్రాజశాస్త్రి, మంగళవారపేట, రాజమండ్రి. వెల: రూ. 2—50.

టెండరు నోటీసు
భీమవరం మునిసిపాలిటీ

5 హార్సు పవర్‌గల ఎలెక్ట్రిక్ మోటారు, కిర్లోస్కార్ బ్రదర్స్‌చే తయారుచేయబడిన పంపుతో సప్లయి చేయుటకుగాను 6—9—1962 వ తేదీ సాయంకాలము 4—00 గంటల వరకు సీలువేసిన టెండర్లు తీసికొనబడును. టెండరుదారు యీ మునిసిపల్ ఖజానాలో రు. 100—లు ధరావత్తుగా చెల్లించవలెను. టెండరు షరతులకు దరఖాస్తు పెట్టి పొందవచ్చును.
సి. వి. శంకరరావు, కమీషనర్ మరియు స్పెషల్ ఆఫీసర్.

ట్రెయినింగ్
"జూనియర్ హిందీ పండిట్సు ట్రెయినింగ్ కోర్సు"

కృష్ణాజిల్లా ఉయ్యూరు హిందీ ప్రేమీ మండలిద్వారా జి. ఓ. నెం. 2487 ననుసరించి పై కోర్సుకు శిక్షణ యిస్తారు. (1) రాష్ట్రభాషావిశారద (2) భూషణ్ (3) సాహిత్య విశారద. వీనిలో ఏదో ఒక పరీక్షయం దుత్తీర్ణులై 3 వ ఫారము లేక 8 వ తరగతి సర్టిఫికెట్టు జతగా యుండాలి. 1—9—62 లోగా దరఖాస్తులు పంపాలి. హాస్టలు సౌకర్యము కలదు.
డాక్టర్ కె. రంగారావు, ప్రెసిడెంట్.

ప్రకటన

ఈ క్రింది ముగ్గురు సమష్టి కుటుంబ వ్యవహారముగా నిర్వహిస్తూ వస్తున్న బుక్ సెంటర్ విశాఖపట్నమును 1—4—1962 తేదీ నుండి సదరు ముగ్గురు భాగస్తులుగా ఎమ్. వి. చెట్టి అండ్ కో అనే పార్ట్‌నర్‌షిప్ ఫర్ముగా మార్చి బుక్ సెంటర్ పేరుతోనే నడుపుటకు నిర్ణయించడమయినది.

ఈ మార్పును గుర్తించమనియు, సమష్టి కుటుంబ సంస్థకు చెందియున్న ఇంపోర్ట్ లైసెన్సు హక్కులను పార్ట్‌నర్‌షిప్ ఫర్ముకు ఇవ్వవలెననియు మద్రాసు జాయింటు చీఫ్ కంట్రోలర్ ఆఫ్ ఇంపోర్ట్ అండ్ ఎక్స్‌పోర్ట్ వారికి దరఖాస్తు పెట్టడమయినది. ఈ విషయములో ఎవరైనను అభ్యంతరమున్నచో నేటినుండి మూడు వారములలోగా సదరు ఆఫీసరువారికి తెలియజేయవలెను. వారి ఉత్తరము కాపీ మాకు పంపవలెను.
మట్టా వరహాలు శెట్టి,
29—8—62. మట్టా నరసింహమూర్తి,
మట్టా బంగారమ్మ.

పుస్తకములు
మోటారు మాన్యుయల్

మెకానికల్ భాగము రు. 6, ఎలెక్ట్రికల్ భాగము రు. 6, స్టీమ్ ఇంజన్ డ్రైవింగ్ రు. 5, ఆయిల్ ఇంజన్ డ్రైవింగ్ రు. 5, మెకానిక్స్ గైడ్ రు. 5. అన్నియు తెలుగు పుస్తకములు. కోట యజ్ఞరామశర్మ, ఎం. ఇ. చింతగుంటపాలెం, బందరు పోస్టు (కృష్ణాజిల్లా)

కావలెను

రీట్రెడింగుకు టైర్లు బుకింగు చేసే నిమిత్తము అన్ని పట్టణములలో ఏజెంట్లు కావలెను. మంచి పరుమానం గ్యారంటీ చేయబడును. ట్రాన్సుపోర్టు ఆపరేటర్లతో సంబంధం కలవారు దిగువ అడ్రసుకు వ్రాయండి:
Asiatic Tyres, 71, General Patters Road, Mount Road, Madras-2.

శుభకృతునామ సంవత్సరం
భాద్రపద శుద్ధ పాడ్యమి
1962 ఆగస్టు 31, శుక్రవారం
శుద్ధ పాడ్యమి: ఉ. 9—2 గం. వరకు
పూ—ఫ. ఉ. 11—47 గం. వరకు
వర్జ్యం: 32—26 ఘడియలకు పైగా

ఆంధ్రప్రభ

1962 ఆగస్టు 31, శుక్రవారం

చిన్న నీటివనరుల అభివృద్ధి

ఆంధ్రప్రదేశ్ మూడవ పంచవర్ష ప్రణాళిక పెట్టుబడి మొత్తం గరిష్ఠ ప్రమాణాన్ని రు. 305 కోట్ల వరకు పెంచేటట్టు అతికష్టంమీద కేంద్రప్రభుత్వంచే లోగడ ఒప్పింపచేయగలిగిన రాష్ట్రప్రభుత్వం యిప్పుడు యింకొక రు. 7 కోట్ల మేరకు కూడా దాన్ని పెంచడానికి ఒప్పించిందన్న శుభవార్తను రాష్ట్ర ప్లానింగ్ మంత్రి శ్రీ చెన్నారెడ్డిగారు మొన్న హైదరాబాదు రోటరీ క్లబ్బులో వినిపించారు. ప్రత్యేకించి మైనర్ ఇరిగేషన్ పథకాల అమలుకై ఉద్దేశింపబడిన పెంపుదల యిది.

రు. 305 కోట్ల ప్రణాళికలో మైనర్ యిరిగేషన్ పథకాలకు లోగడ కేటాయించబడినది రు. 18-5 కోట్లు మాత్రమే. మేజర్ యిరిగేషన్ పథకాల కంటే తక్కువ వ్యయ ప్రయాసలతో నిర్వర్తించబడి శీఘ్ర ఫలితాల నివ్వగల ఈ మైనర్ యిరిగేషన్ పథకాల ప్రాముఖ్యం తగినంతగా గుర్తించ బడలేదనే సంగతిపై కొద్దిపాటి కేటాయింపే చెప్పక చెప్పుతూఉన్నది. కాని, సంతోషించదగిన విషయమేమంటే, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు త్వరలోనే పరస్పర సహకారంతో యీ లోపాన్ని కొంత వరకు సర్దుబాటు చేయగలిగాయి.

ప్రణాళికలో చిన్న నీటివనరులకు కేటాయింపును రాష్ట్రప్రభుత్వం మరి మూడు కోట్లకు పెంచే షరతుపై కేంద్రప్రభుత్వం తాను ఏడు కోట్ల రూపాయ లివ్వడానికి అంగీకరించింది. ఈ తత్ఫలితంగా ప్రణాళిక పెట్టుబడి లక్ష్యం రు. 305 కోట్ల నుంచి రు. 312 కోట్లకు పెరుగుతూ ఉన్నది. దీనిని చక్కగా సద్వినియోగం చేసుకోడమే యిక కావలసినది.

వ్యవసాయోత్పత్తులను పెంచి సద్యః ఫలితాలను మనకు సాధించి పెట్టగల పథకాలు ప్రస్తుతం అత్యవసరంగా అమలు జరగవలసి ఉన్నాయి. చిన్న నీటి వనరుల అభివృద్ధి యిట్టి పథకాలలో చాల ముఖ్యమైనవనే సంగతి ఎల్లరికీ తెలిసిందే. రాష్ట్ర భవిష్యదభ్యుదయం కోసమై విస్తారమైన పెట్టుబడులతో పెద్ద ఎత్తున బృహత్పథకాలొక వైపున అమలు జరుగుతూ ఉండగా యీ చిన్న పథకాలనుంచి కూడా సద్యః ప్రయోజనాలను సాధించ గలిగినప్పుడే దేశంలో ఆహారధాన్యోత్పత్తులు తగినంతగా పెరిగి ధరలను అదుపులో నుంచ గలుగుతాయి. లేని ఎడల ప్రణాళికా వ్యయం ధరల పెరుగుదలకు దారితీసినదీ మాత్రమే అవుతుంది.

ముఖ్యంగా రాయలసీమవంటి కరువు ప్రాంతాలకు యీ పథకాలు కేవలం వరప్రసాదములే అవుతాయి. లఘుపరిశ్రమల విస్తరణ కూడా యీ ప్రాంతీయాభి వృద్ధికి ఎంతో సహాయకారి అవుతుందన్న మాట నిజమే. కాని, యీ చిన్న నీటివనరుల అభివృద్ధి అంతకంటే కూడా ముఖ్యమైనదని చెప్పవచ్చు. వీటిని నిర్లక్ష్యం చెయ్యడం ఎంతమాత్రం పనికిరాదు.

రాయలసీమ ఒకప్పుడు చిన్న నీటి వనరులకు ఎంతో ప్రసిద్ధి చెందినదే. దురదృష్టవశాత్తూ యీ నాడా ప్రాంతం వాటిని కోల్పోయి ఎగాదిగా తయారయింది. ప్రత్యేక దీక్షతో వాటిని పునరుద్ధరించవలసిన అవసరం యిప్పు డెంతైనా ఉంది. ఈ పని ఎప్పుడో సావకాశంగా గాక ఎంత త్వరగా సాధిస్తే అంత సార్థక్యం ప్రజాప్రభుత్వం సంపాదించుకున్న దౌతుంది.

చిన్న నీటివనరులకు కేటాయింపులు పెంచారనగానే సంబరం కాదు. అవి సద్వినియోగమయ్యేటట్టు చూచుకోవలసిన బాధ్యత దానిని వెన్నంటే ఉన్నది. అలసత్వం, అసమర్థత, అవినీతి, లంచగొండితనం మొదలైనవి విజృంభిస్తే పెంచిన రు. 7 కోట్లలో రైతుకూ, రైతు పండించే భూమికీ దక్కేది అత్యల్పాంశమే అవుతుంది. కనుక రాష్ట్రప్రభుత్వం యీ విషయంలో అత్యంత జాగరూకత వహించడం అవసరం.

ఇన్ని కోట్ల రూపాయల ప్రణాళికనూ మనం అమలు జరుపుకోగలుగుతున్నామనే దానికంటే, దానిని దుర్వినియోగం కాకుండా ఎంతవరకు కాపాడుకోగలిగాం, అనుకున్న సత్ఫలితాలను ఎంతవరకు సాధించుకోగలిగాం అనేది చాలా ముఖ్యం. దీనిని నిర్లక్ష్యం చేసే ఏ అంచనాలైనా వట్టి అడియాసలు కాక తప్పవు.

భూముల స్వాధీనం బిల్లుపై చర్చ

(1 వ పేజీ తరువాయి)

నిబంధనతో సభ్యులు సంతృప్తి చెందకపోవడంవల్ల లోగడ యీ బిల్లుపై చర్చను వాయిదా వేయవలసివచ్చింది.

నిన్న ప్రభుత్వం రాజీగా ప్రతిపాదించిన సవరణతో కంపెనీ స్థాపింపబడిన పరిశ్రమ ప్రజా శ్రేయస్సుకు లాభమని భావించే పక్షంలో భూములను స్వాధీనం చేసుకోవచ్చునని పేర్కొన్నారు.

కంపెనీలకోసం భూములను స్వాధీనం చేసుకోడానికి గల కారణాలను విస్తృతం చేయాలని సూచిస్తూ కాంగ్రెస్ సభ్యులు ప్రతిపక్ష సభ్యులు ప్రతిగా సవరణలు ప్రతిపాదించారు. ఏ కంపెనీ కోసం భూములు స్వాధీనం చేసుకుంటారో ఆ కంపెనీలో ప్రభుత్వానికి నూటికి 51 వాళ్ళకు మించిన వాటాలు ఉన్నప్పుడు తప్ప తగినంత నష్ట పరిహారం చెల్లించినప్పుడు తప్ప భూమిని స్వాధీనం చేసుకోవడం జరగదని షరతు పెట్టాలని సభ్యులు కోరారు. ఈ సందర్భంలో వచ్చిన మరి కొన్ని సూచనలు యివి: స్థాపించదలచిన పరిశ్రమ సోషలిస్టు పద్ధతిలో దేశ ఆర్థికాభ్యుదయం పెంపుదలకు అనుగుణంగా ఉద్దేశించినప్పుడు మాత్రమే భూమిని స్వాధీనం చేసుకోవాలి.

నిర్దిష్టమైన ప్రజోపయోగ కార్యక్రమంకోసం మాత్రమే భూములను స్వాధీనం చేసుకోవాలి.

ఈ బిల్లు క్రింద సహకార సంఘాలు భూములు పొందడానికి వీలు కల్పించాలని సభ్యులు కోరారు.

తర్వాత చర్చ మరునటి రోజుకు వాయిదా పడింది.

ప్రతిగ్రామానికి ప్రణాళిక

(1 వ పేజీ తరువాయి)

ప్రధాన కారణం అని చెప్పారు. కాబట్టి లఘు పరిశ్రమలు, గ్రామీణ పరిశ్రమల అభివృద్ధికి యిత్తోధిక ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు.

జనసంఘం నాయకుడు శ్రీ అటల్ బిహారీ వాజపేయి ధరలపెరుగుదలను అదుపులో పెట్టేందుకు ప్రభుత్వ శక్తి సామర్థ్యాలపై అనుమానాలు వెల్లడించారు. ప్రజల నుండి తగినంత తోడ్పాటు లభించకపోవడం ప్రణాళికకు లోటు అని పేర్కొన్నారు.

స్వతంత్రపార్టీ ప్రతినిధి శ్రీ యం. రత్నస్వామి వ్యవసాయక పారిశ్రామిక లక్ష్యాలలో లోటుపాట్ల వల్ల ప్రణాళికలో ప్రాధాన్యం యివ్వని విషయాలను మరొక పరిపక్రమంలో ఏర్పాటు చేయాలని కోరారు.

శ్రీమతి అమ్మన్నరాజా (కాం) అనేక భారీ పరిశ్రమలు నెలకొల్పినందుకు ప్రణాళికా సంఘాన్ని ప్రశంసించారు. కాని యీ విషయంలో అన్ని రాష్ట్రాలకు రావలసినంత వాటా లభించడం లేదని అన్నారు.

శ్రీ యం. గురుపాదస్వామి (ప్రజాసోషలిస్టు) ప్రణాళికా నిర్వహణలో ప్రజల సహకారం తగినంతగా లేదని ఫిర్యాదు చేశారు. ప్రజల మనసులపై ప్రణాళిక అవసరమైన ప్రభావం సృష్టించలేక పోవడం అందుకు కారణమని పేర్కొన్నారు.

శ్రీ పి. రామమూర్తి (కమ్యూ) ప్రణాళికా లక్ష్యాల సాధన నిమిత్తం మార్పులు చేసేందుకు ప్రభుత్వం తన ప్రాతిపదిక విధానాలను గూర్చి పునరాలోచన చేయాలని కోరారు. ప్రభుత్వం ఇంత వరకు ప్రణాళికా నిర్వహణకు గుత్త పెట్టుబడిదారులపై ఆధారపడగా వారు ప్రభుత్వానికి ద్రోహం చేశారని పేర్కొన్నారు.

శ్రీ జి. మురహరి (సోషలిస్టు) విదేశీ కంపెనీలను జాతీయం చేయాలని లేదా ఆ కంపెనీలు ఆర్జించే లాభాలను స్వదేశాలకు పంపివేయకుండా నివారించాలని సూచించారు.

శ్రీ పి. డి. మణి (స్వతంత్రుడు) ప్రణాళికలోని తీవ్రమైన లోటుపాట్లను అలక్ష్యం చేయడానికి వీల్లేదని అన్నారు.

ప్రజల నిత్యజీవనం కష్టసాధ్యమవుతున్నది

తిరుపతిలో రంగా సన్మాన సభలో విమర్శలు

ఆంధ్రప్రభ ప్రతినిధి

తిరుపతి, ఆగస్టు 30—

"పరిపాలకులు సోషలిజం పేరిట సాగిస్తున్న అవినీతి చర్యల మూలంగా ప్రజల నిత్యజీవనం దుర్భరమవుతున్నది. ధరలు పెరిగిపోతున్నాయి. ప్రజల స్వేచ్ఛకు గూడా భంగం కలుగుతున్నది" అని శ్రీ గౌతు లచ్చన్న తిరుపతిలో ఆచార్య ఎన్. జి. రంగా గౌరవార్థం ఏర్పాటుచేసిన సభలో విమర్శించారు.

ఆచార్య రంగా, శ్రీ గౌతు లచ్చన్న, శ్రీ ఎస్. పి. వెంకటకృష్ణయ్యనాయుడులను స్థానిక స్వతంత్రపార్టీ నాయకులు శ్రీ ఎస్. శేషాద్రి, శ్రీ సి. ఎస్. రామయ్య, శ్రీ ఈశ్వరరెడ్డి, శ్రీ వి. ఎం. గోవిందయ్య, శ్రీ ఎం. వేంకటేశం పూరేగించి సత్కరించారు.

శ్రీ లచ్చన్న ఇట్లా ప్రసంగించారు:— "చిత్తూరు ఎన్నిక ఫలితం చిత్తూరు ప్రజలకే కాక భారతదేశ ప్రజలకే విజయమని చెప్పవచ్చును. సోషలిజం పేరిట పరిపాలకులు అవలంబిస్తున్న అవినీతి ప్రజల నిత్యజీవితాలకు నష్టం కలుగజేస్తున్నది. ధరలు పెరిగినాయి. ప్రజల స్వేచ్ఛకే భంగం కలుగజేస్తున్నారు. శ్రీ సంజీవరెడ్డిగారు అభ్యర్థి శ్రీ టి. ఎన్. విశ్వనాథరెడ్డి కాదని, తానే అభ్యర్థినని చెప్పి ప్రచారం చేశారు. ఇప్పుడు శ్రీ విశ్వనాథరెడ్డిగారు ఓడిపోయినారా? లేదు. సంజీవరెడ్డిగారు ఓడిపోయిరందామా? మొదటినుంచి కూడా మేము ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు పాటుపడ చేశాము. మద్రాసులో 1952 లో రాజాజీకి సహాయపడి ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టాం. శ్రీ ప్రకాశం మంత్రి పదవి పోయిన తర్వాత జరిగిన ఎన్నికలో మేము సహకరించి నందువలన ప్రజాస్వామ్యం నిలబడ గలిగినది. కాని ఇప్పుడు కాంగ్రెసుకు కమ్యూనిస్టుల సహకారం కావలసి వచ్చింది. చిత్తూరు ఎన్నికలో అధికార దుర్వినియోగం ఎంతో జరిగింది. కాని ప్రజలకు కొన్ని మేళ్లు కూడా కలిగినాయి. ఎన్నిక ప్రచారంచేస్తూ మూడు పాఠశాలలు తెరిచారు. రెండు మాధ్యమిక పాఠశాలలు ఏర్పాటుచేశారు. విద్యుచ్ఛక్తి సరఫరాకు అప్పటికప్పుడే ఉత్తర్వులు జారీ చేశారు. చిత్తూరు పురపాలక వ్యవస్థకు చెందిన వినాయకపురంలో విద్యుచ్ఛక్తి వేశారు. కానీ వినాయకపురంలో మాకే అధికంగా ఓట్లు వచ్చాయి. శ్రీ అనంతశయనంగారు గవర్నర్ కాగానే వారి స్థానానికి రంగాగారిని నిలబెట్టవలసినదని రాజాజీ సూచించారు. దైవానుగ్రహంవల్ల విజయం పొందాం."

శ్రీ వెంకటకృష్ణయ్య నాయుడు ఇట్లా అన్నారు: "చిత్తూరు ప్రజలను అభినందిస్తున్నాను. ప్రజలు ప్రభుత్వ అధికార దర్పానికి భయపడకుండా ధైర్యంగా నిలవటానికి సాహసించారు. ఇంత కోలాహలం కల్పించిన ఉపఎన్నికను నేను చూడలేదు. కానీ చిత్తూరు ప్రజలు రంగాగారికి విజయం కలిగించగా తిరుపతివారు వారి ఇట్టు తీసుకుని కళ్యాణం కల్పించారు. మీకు కృతజ్ఞుడను."

తర్వాత శ్రీ రంగా ఇట్లా ప్రసంగించారు. "నాకు వచ్చిన వెయ్యి ఓట్లు ఆయుధమై పడివుంటే పరిస్థితులు వేరేవిధంగా ఉండేవి. అదే ప్రజాస్వామ్యంలోని ఉపాయం. ప్రజాప్రతినిధులు పట్టంలో అభ్యర్థులు ఎంతవరకూ ఎన్నికలలో ఖర్చు పెట్టవచ్చునో నిర్ణయించారు. సామాన్య ప్రజల అందుబాటులో ఎన్నిక లుండాలని ఇట్లా చేశారు. కాని ఎన్నికల తీరుచూస్తే నాకు స్థాన ముండేటట్టు తోచలేదు. నాకే కాదు— సామాన్యవ్యక్తి ఎవ్వడూ ఎన్నికలలో నిలబడేందుకు అవకాశం ఉన్నట్లు కనపడటం లేదు. ఎన్నికలకు సామాన్యులు నిలబడటం అసాధ్యంగా చేసి, కాంగ్రెసుపార్టీ రాజ్యాన్ని నడపాలనుకొని కొన్ని ఏండ్లలో అయూబ్‌ఖాన్‌గా తయారయ్యేటట్లున్నది. మన కాంగ్రెసువారి ధోరణి ప్రజాస్వామ్యానుగుణంగా లేదు. కమ్యూనిస్టులు కాంగ్రెసుతో మెల్లమెల్లగా ధరాని వశం చేసుకుంటారో ఏమో! నిజంగా కమ్యూనిస్టులకూ కాంగ్రెసు వారికీ భేదం కనపడటం లేదు. గత ఎన్నికలలో ఈ కమ్యూనిస్టులు కృపలానీకి వ్యతిరేకంగా పనిచేశారు. ప్రస్తుతం నాకు వ్యతిరేకంగా కాంగ్రెసుతో సహకరించారు. చరిత్రలో ఇది ప్రముఖ ఘట్టం—కాంగ్రెసువారితో కమ్యూనిస్టులు చేయికలిపి పనిచెయ్యడానికి ప్రారంభ ఘట్టం. రాజాజీ కాంగ్రెసుకూ, కమ్యూనిస్టులకూ భేదం లేదని చెప్పి విరాపించారు."

"చిత్తూరు ఎన్నికలో మన మంత్రులు తమ అధికారాన్ని ఎంతో దుర్వినియోగం చేశారు. ఒక మంత్రి ఒక గ్రామానికి వెళ్ళి గ్రామ కరణాన్ని బహిరంగ సభలో మాట్లాడమన్నారు. ఆ కరణం కొంత తెలివైనవారు" మీ హృదయానికి ఎవరి కివ్వాలనితోస్తే వారికి ఓట్లు వెయ్యండి" అని అన్నారట. కాని కొందరు అధికారబలానికి లొంగారు. మొత్తంమీద ప్రజలు ధైర్యంగా నిలబడ్డారు కాబట్టే నేను గెలిచానని చెప్పడం జరిగింది. నిజంగా గెలిచానా అనిపిస్తున్నది. ఈ ఎన్నికలో మా ప్రధాన నాయకుడు శ్రీ వెంకటకృష్ణయ్యనాయుడు, శ్రీ రాజగోపాలనాయుడు, శ్రీ సి. డి. నాయుడు, శ్రీ నరసింహారెడ్డి మొదలైనవారు ఎంతో కృషి చేశారు. శ్రీ సి. డి. నాయుడు గారు 35 వేలు సంపాదించుకున్నారు గత ఎన్నికలలో. కాంగ్రెసు అభ్యర్థికి 13 వేలే వచ్చినవి. కాని నాకు అంత సంఖ్యాబలం రాలేదు. 7 వేలే వచ్చినాయి. దీని భావమేమి తిరుమలేశా? అందరూ విచ్చి చిత్తూరుపైన పడ్డారు. దారుణ పరిస్థితి ఏర్పడింది. స్వతంత్రపార్టీ దేశంలో విజయవంతమై బాధ్యతగల ప్రతిపక్షాన్ని నిర్మింపడానికి కృషి చేస్తున్నది. అందువల్లనే శ్రీ తెన్నేటి విశ్వనాథంగారు తనంతట తాను వచ్చి మాకు సహాయపడ్డారు. వారికి కృతజ్ఞులం. బలమైన ప్రతిపక్షం ఉంటేనే ప్రజాస్వామ్యం సక్రమంగా ఉంటుంది. అందువల్లనే రాజాజీ బలీయమైన ప్రతిపక్షాన్ని తయారుచేయవలసిన ఆవశ్యకతను తెలియజేస్తున్నారు. నా శక్తి వంచనలేకుండా ప్రజాస్వామ్య నియమాలకు అనుగుణంగా ప్రజలకు సేవ చేస్తాను. నన్ను గెలిపించినది శ్రీ వేంకటేశ్వరులే."

అస్సాం వరదల్లో 53 మంది మృతి

బ్రహ్మపుత్ర నీటిమట్టం తగ్గుదల

గౌహతి, ఆగస్టు 29— అస్సాం వరదల్లో మృతి చెందిన వారి సంఖ్య 53కు పెరిగిందని నిన్న రాత్రి చేరిన వార్తల వల్ల తెలిసింది. కామరూప్ జిల్లాలో 16 మంది, నౌగాంగ్ జిల్లాలో 14 మంది, లఖింపూర్ జిల్లాలో 10 మంది, గోల్పారాలో ఆరుగురు, శిబసాగర్‌లో ఐదుగురు, దర్రాంగ్‌లో ఇద్దరు మరణించారు.

లఖింపూర్ జిల్లాలోని ఉత్తర లఖింపూర్, దిబ్రూఘర్ సబ్‌డివిజన్‌లలో రెండున్నర లక్షల మంది ప్రజలు వరదల వల్ల కష్టనష్టాలకు గురియైనట్టు ఆ ప్రాంతాలలో పర్యటించి వచ్చిన డిప్యూటీ కమీషనర్ శ్రీ బి. కె. భూయాన్ తెలియజేశారు. బ్రహ్మపుత్రా నీటిమట్టం ప్రమాద స్థాయికంటే తగ్గిందని వారు చెప్పారు.

రాష్ట్రంలో వరదల వల్ల అంటు వ్యాధులు వ్యాపిస్తున్నట్టు వార్తలు వస్తున్నాయి.

ఆదివారంనాడు వరద ప్రాంతాల్లో పర్యటించిన కేంద్ర జలవిద్యుచ్ఛక్తి సంఘం ప్రధాన ఇంజనీరు శ్రీ ఆర్. డి. భీక్ నిన్న రాత్రి ముఖ్యమంత్రి శ్రీ చాలిహాను కలుసుకొని వరద నిరోధక చర్యలను గురించి చర్చించారు.

ఉత్తరప్రదేశ్‌లో లక్షల మంది నిరాశ్రయులు

లక్నో, ఆగస్టు 29— వరదల వల్ల తూర్పు ఉత్తర ప్రదేశ్‌లో సుమారు 10 లక్షల మంది ప్రజలు నిరాశ్రయులైనట్టు ప్రభుత్వానికి వార్తలు చేరాయి. ఈ ప్రజలు తమ మిద్దెలతో మూల్లెలతో ప్రభుత్వ సహాయ శిబిరాలలో ఆశ్రయం పొందుతున్నారు. ఈ నిర్వాసితులందరూ తిండికి, బట్టకూ ప్రభుత్వ దయాదాక్షిణ్యాలపైనా, ప్రభుత్వ సహాయంపైనా ఆధార పడుతున్నారు.

ఘాగ్రానది వరదలు ఇంకా తగ్గుముఖం పట్టలేదు. పరిస్థితి ఇంకా ఆందోళనకరంగానే వుంది. అజంఘర్ జిల్లాలో పంటనష్టం 3½ లక్షల రూపాయల వరకూ వుంటుందని అంచనా వేశారు.

సిక్కింవరద బాధితులకు ప్రధాని నెహ్రూ విరాళం

గాంగ్‌టోక్, ఆగస్టు 29— సిక్కిం వరద బాధితులకు సహాయార్థం ప్రధాని జాతీయ సహాయ నిధి నుంచి 20 వేల రూపాయల విరాళాన్ని శ్రీ నెహ్రూ మంజూరు చేశారు. సిక్కింలోని టిబెట్ కాందిశీకుల పునరావాస సంఘం కూడా కొంత సహాయాన్ని మంజూరు చేసింది.

ఉత్తరప్రదేశ్ బీహార్ అస్సాంలలో వరదలు

దేవ్‌రియాలో ఒకరి మృతి

లక్నో, ఆగస్టు 30—ఉత్తర ప్రదేశ్‌లో ఘగ్రా, రప్తి నదుల వరద నీరు క్రమేణా తగ్గుతున్నది. దేవ్‌రియాలో ఒకరు కొట్టుకుపోయారు. వరదల వల్ల రాష్ట్రంలో మొత్తం 21 మంది మరణించారు. దేవ్‌రియా జిల్లాలో మొత్తం 1200 గ్రామాలలోని 13500 ఇళ్లు కూలిపోయాయి.

విపరీత వర్షాల కారణంగా అస్సాంలోని బ్రహ్మపుత్రానది తిరిగి పొంగుతున్నది. నిన్న మొన్నటి 48 గంటలలోనూ నీటిమట్టం ఎనిమిది అంగుళాలు పెరిగినది. నౌగాంగ్ జిల్లాలో వరదలవల్ల 4 లక్షల మందికి బెడద కలిగినది. 600 చదరపు మైళ్ల వైశాల్యంలో పైర్లు దెబ్బతిన్నాయి. 1500 పశువులు మరణించాయి.

బీహార్‌లో బూర్హీ గండక్ నది వరదలు ఆడ్డకట్ట దర్భంగా జిల్లాలో కళ్యాణపూర్ వద్ద నిన్న హఠాత్తుగా తెగిపోవడం వల్ల ఉధృతంగా ప్రొర్లి వచ్చిన వరద నీరు 200 చదరపు మైళ్ళ ప్రాంతంలో సర్వస్వమూ తుడిచిపెట్టుకుపోయినది. జిల్లా మేజిస్ట్రేట్ శ్రీ జె. సి. కుంద్రా గండి వద్దకు వెళ్లి పరిశీలించినవార్లు. ప్రమాదం తీవ్రమైనదని తెలిపారు. దర్భంగాజిల్లాలో కోశినది తిరిగి పొంగుతున్నదని శ్రీ కుంద్రా తెలిపారు.

భూతాని నది కూడా పొంగి వరదల వల్ల భూమి కోతవల్ల 200 ఇళ్ళు కొట్టుకు పోయాయి. మరి 200 ఇళ్లు కూలిపోయాయి.

సమస్తిపూర్-దర్భంగా మధ్య ఒక వంతెనపై వరద నీరు ప్రవహిస్తున్నది. కార్లు, బళ్లు రాకపోకలు నిలిచిపోయాయి.

బొంబాయి కాంగ్రెసు విభజన తతంగం

తనకు సంబంధం లేదని శ్రీ చవన్ ప్రకటన

బొంబాయి, ఆగస్టు 30—అఖిల భారత కాంగ్రెసు సంఘంనుండి వచ్చిన ఆదేశాలకు విరుద్ధంగా బొంబాయి నగర కాంగ్రెసు సంఘాన్ని మూడు సంఘాలుగా విభజించవలదని ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడైన శ్రీ యాగ్నిక్‌కు సలహా ఇచ్చినట్టు మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వై. బి. చవన్ చెప్పారు.

మూడు జిల్లా సంఘాలుగా విభజింపబడిన బొంబాయి నగర కాంగ్రెసు సంఘం ఎన్నికలను అమలు జరపడానికి ముందు రోజున, అంటే శనివారంనాడు, ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు తనవద్దకు వచ్చి ఈ విషయంలో తన సలహాను కోరాడని కూడా శ్రీ చవన్ చెప్పారు.

అప్పుడు తాను శ్రీ యాగ్నిక్‌తో, అఖిల భారత కాంగ్రెసు ఆదేశాలను అనుసరించడమే ఉచితంగా ఉంటుందని, ముఖ్యంగా ఈ విషయమై పరిశీలించడానికి ఒక సంఘాన్ని నియమించి ఉన్నప్పుడు అంతకంటే మంచి మార్గం వేరే లేదని చెప్పానని అన్నారు.

ఈ విషయమై కాంగ్రెసు అధ్యక్షుడు నియమించిన త్రైసభ్య సంఘం నుండి కేంద్ర ఆహారశాఖ మంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్ తమ సభ్యత్వానికి రాజీనామా ఇవ్వడాన్ని గురించి ప్రసంగిస్తూ, "ఇక ఈ సంఘం భవిష్యత్తు ఏ విధంగా ఉంటుందో నాకు తెలియదు" అని కూడా శ్రీ చవన్ చెప్పారు.

ఒక పత్రికా విలేఖరి ప్రశ్నకు జవాబిస్తూ, తాను మాత్రం ఈ సంఘంలోని తన సభ్యత్వానికి రాజీనామా ఇవ్వననీ, సంస్థకు విధేయుడైన కాంగ్రెసు వాదిగా తాను కాంగ్రెసు అధ్యక్షుని ఆదేశాలను పాటిస్తాననీ చెప్పారు. ఈ సంఘంలోని ఇంకొక సభ్యుడుగా భారత రక్షణమంత్రి శ్రీ వి. కె. కృష్ణమీనన్ ఉన్నారు.

బొంబాయి నగర కాంగ్రెసును మూడు జిల్లా కాంగ్రెసు సంఘాలుగా విభజించడానికి ముఖ్య కారణం బొంబాయి మహారాష్ట్ర కాంగ్రెసులను విలీనం చేయాలన్న ప్రతిపాదనే అని తాను భావించడం లేదన్నారు. ఈ ప్రతిపాదనను చేస్తూ తాను ఉభయవర్గాల మధ్య సౌహార్దం ఉండేటే ఈ విలీనాన్ని అమలుజరపాలని తెలిపానని అన్నారు.

తప్పిపోయిన నేపాల్ విమానం

ఉభయదేశాలచే అన్వేషణ సాగింపు

ఖాట్మండు, ఆగస్టు 30—గత ఆదివారం నుంచీ అదృశ్యమైన నేపాల్ ప్రభుత్వ విమానంలో ఉన్న వ్యక్తుల పేర్లను నేపాల్ ప్రభుత్వం ప్రకటించింది— వైమానికుడు కెప్టెన్ ఆర్. ఎస్. రాంధావా, ఇక్కడి భారతీయ తోడ్పాటు కార్యాలయంలో ప్రధాన కార్యదర్శి శ్రీ బి. డి. శర్మ, భారత ప్రభుత్వ పౌర వైమానిక వ్యవస్థలో ప్రమాదాల ఇన్‌స్పెక్టర్ శ్రీ ఎ. ఎం. ఎస్. శాస్త్రి, రాయల్ నేపాలీ ఎయిర్‌లైన్స్ ఇంజనీరు శ్రీ ఆర్. కె. భూవాలాలా, డా. ఎం. దీక్షిత్, పోలీసు ఉద్యోగి శ్రీ రామేశ్వర ప్రసాద్. వీరిలో చివరి ఇద్దరు నేపాలీలు. మొదటి నలుగురూ భారతీయులు.

ఆగస్టు 1 వ నేపాల్ విమానం కూలు విషయంలో పరిశోధనలో శ్రీయుతులు రాంధావా, శర్మ పాల్గొన్నారు. గత ఆదివారం ఉదయం 11 గంటలకు కెప్టెన్ రాంధావా ఇతర ఉద్యోగులతో కలిసి పోఖ్రానుంచి ధోర్ పటాన్‌కు బయలుదేరారు. 45 నిమిషాలలో ధోర్ పటాన్‌కు చేరిఉండవలసినది. కాని చేరలేదు.

దర్యాప్తు నిమిత్తం ఆ రోజు మధ్యాహ్నమే 3 గంటలకు పోఖ్రానుంచి ఒక హెలికాప్టర్ ధోర్ పటాన్‌కు వెళ్లినది. కాని ఫలితం లేకపోయినది.

తప్పిపోయిన విమానం కోసం నిన్న నాల్గవ రోజు కూడా భారతీయ, నేపాలీ బృందాలు నేలమీదనుంచీ ఆకాశంలో విమానాలు పైనుంచి అన్వేషణ కొనసాగించారు.

నేపాల్ ప్రభుత్వం పశ్చిమ నేపాల్‌లోని ఆరు జిల్లాలలో ఆరు బృందాలచేత అన్వేషణ జరిపిస్తున్నది. గత ఆదివారం తరువాత వాతావరణం కూడా సరిగా లేకపోవడంవల్ల, అన్వేషణ కార్యక్రమానికి ఆటంకాలు ఏర్పడుతున్నాయి.

సరిహద్దులో చైనా కాల్పులు

లోక్‌సభలో ప్రశ్నకు శ్రీ కృష్ణమీనన్ జవాబు

ఢిల్లీ, ఆగస్టు 30—రక్షణమంత్రి శ్రీ కృష్ణమీనన్ నిన్న లోక్ సభలో శ్రీ డి. యస్. తివారి ప్రశ్నకు వ్రాతమూలకంగా సమాధానమిస్తూ గత మేనెల నుంచి భారత చైనా సరిహద్దులో భారతసైనికులపై చైనా కాల్పుల సంఘటనలు రెండు జరిగినట్లు, ఆత్మ రక్షణకోసం భారత సైనికులు ఎదురు కాల్పులు జరుపవలసివచ్చిందని వివరించారు.

వీటిలో ఒక సంఘటన జూలై 21 తేది జరిగింది. ఆ సందర్భంగా దౌలత్‌బేగ్ ఓల్డీ ప్రాంతంలో భారత గస్తీదళంపై చైనా సైనికులు తుపాకులు కాల్చారు. మొదట భారత సైనికులు ఎదురుకాల్పులు చేయలేదు. కాని చైనా కాల్పులు కొనసాగించడం వల్ల తర్వాత ఆత్మరక్షణకోసం ఎదురు కాల్పులు చేశారు.

రెండో సంఘటన ఆగస్టు 14 తేది జరిగింది. ఆనాడు పాంగాంగ్ సరస్సు ప్రాంతంలో భారతీయ కేంద్రంపై చైనీయులు కాల్పులు జరిపారు. ఆత్మరక్షణకోసం భారత సైనికులు ఎదురు కాల్పులు జరిపారు.

చైనా సైనిక కేంద్రాలు ఇప్పుడు 30గా ఉండవచ్చునని శ్రీ మీనన్ తెలియజేశారు.

కళ్ళికోట పౌర ఎన్నికలు

లీగ్-కాంగ్రెస్-కమ్యూనిస్టు పొత్తుపై జనసంఘ్ విమర్శ

కళ్లికోట, ఆగస్టు 30—కళ్ళికోట పురపాలక సంఘ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ కమ్యూనిస్టు ముస్లింలీగ్ మధ్య మైత్రిని వారి మధ్య స్థానాల పంపకాన్ని ఖండిస్తూ, కళ్లికోట మండలి జనసంఘ్ మంగళవారం ఒక తీర్మానం చేసింది.

సెప్టెంబరు 26 తేది యీ ఎన్నికలు జరుగవలసి ఉన్నది.

లక్ష్య సాధనకు అనుసరిస్తున్న మార్గాలలోని న్యాయాన్యాయాలతో నిమిత్తం లేకుండా పురపాలక సంఘ అధికారాన్ని గుత్త కొనడమే యీ త్రిపక్ష కూటమి ఏర్పాటులోని ఆశయం అని తీర్మానంలో వివరించారు.

కమ్యూనిస్టుపార్టీ ముస్లింలీగ్‌లతో చేరడం ద్వారా కాంగ్రెస్ తన సూత్రాలను ఉల్లంఘించినట్టు, ఆ విధంగా జాతీయ సమైక్యతా సూత్రం పట్ల గౌరవం చూపలేదని జనసంఘం ఆరోపించింది.

ఈ త్రిపక్ష కూటమి ప్రజాస్వామ్య సూత్రాలను పూర్తిగా నిరాకరించడం అని రాజకీయ అవకాశవాదం అని పేర్కొన్నారు.

ప్రజా సోషలిస్టు పార్టీ ఎన్నికల సంఘ సమావేశకర్త శ్రీ పి. కె. శంకరన్‌కుట్టి ఒక పత్రికా ప్రకటన చేస్తూ, స్థానాల పంపకం విషయమై ముస్లిం లీగ్‌తో జరిగిన చర్చల్లో తన పార్టీ పాల్గొనలేదని వివరించారు.

చిత్తూరు ఎన్నికలో స్వతంత్రపార్టీ బలం

శ్రీ రాజగోపాలాచారి వ్యాఖ్య

మద్రాసు, ఆగస్టు 30—చిత్తూరు పార్లమెంటరీ ఉపఎన్నికలో స్వతంత్రపార్టీ అభ్యర్థి ఆచార్య రంగా 1553 ఓట్ల సంఖ్యాబలంతోనే నెగ్గాడని తేలికగా చెప్పడం సరికాదని గత ఎన్నికలలో కాంగ్రెసు అభ్యర్థిగా గెలుపొందిన శ్రీ అనంతశయనం అయ్యంగార్‌కన్నా 2500 ఓట్లు అధికంగా వచ్చిన విషయం మరువరాదని స్వతంత్రపార్టీ వ్యవస్థాపకుడు శ్రీ రాజగోపాలాచారి అన్నారు. "ఇటువంటి చర్యలవల్ల కాంచన గంగాకన్నా ఎవరెస్టు శిఖరం 1000 అడుగులు మాత్రమే ఎత్తుగా వున్నదని చెప్పడం వల్ల, ఎవరెస్టు శిఖర ప్రాధాన్యం దెబ్బతినదు." అని రాజాజీ అన్నారు.

అధికారపక్ష విధానాలు, పార్టీ వైఖరిపై ప్రజలలో నిరుత్సాహాలు ప్రబలిన కారణంగానే కాంగ్రెసు ఓడిపోయిందని శ్రీ రాజాజీ తెలియజేశారు.

స్వతంత్రపార్టీ అభ్యర్థి ఆచార్య రంగా గౌరవార్థం ఏర్పాటైన సన్మానసభలో రాజాజీ ఉపన్యసించారు. తిరువెంగోడు, చిత్తూరులలో కాంగ్రెసుపార్టీ ఓడిపోవటం, కాంగ్రెసుపై ప్రజలకుగల అసంతృప్తి, ప్రధాన కారణమనీ, ప్రజలు అవకాశాలకే ఎదురుచూస్తున్నారనీ రాజాజీ అన్నారు.

ఈ ఉపఎన్నికలలో స్వతంత్రపార్టీ విజయానికి ద్రవిడ మున్నేట్రకళగంవారు సహాయం చేసినందుకు తమ అభినందనలు తెలియజేస్తున్నాననీ, ఒకవేళ కాంగ్రెసు అభ్యర్థి గెలిచివుంటే, కాంగ్రెసువారందరూ కమ్యూనిస్టులకు బహిరంగంగా తమ కృతజ్ఞత వెల్లడించేవారని రాజాజీ అన్నారు.

చిత్తూరు ఉపఎన్నికలో స్వతంత్రపార్టీ కార్యక్రమం వ గియ్యలేదని కాంగ్రెసుపార్టీ తమ ప్రజా వ్యతిరేక విధానాలను అనుసరిస్తున్నట్లయితే స్వతంత్రపార్టీ కార్యక్రమం యధావిధిగా కొనసాగించాలని రాజాజీ తెలియజేశారు.

ఈ ఎన్నికలలో స్వతంత్రపార్టీ విజయం ప్రజల విజయమనీ, అధికారపక్షంవారు ఎన్ని రకాల ఆశలు చెప్పినా, భయపెట్టినా, ప్రజలందరూ చాల ధైర్యంతో నిలువగలిగారనీ, చిత్తూరులో రాష్ట్ర మంత్రులందరూ తిష్ఠ వేసి కూర్చున్నా అధికార పలుకుబడికి ప్రజలు లోను కాలేదని శ్రీ ఎన్. జి. రంగా అన్నారు.

శ్రీ నెహ్రూ నాయకత్వాన కాంగ్రెసు సంస్థ గాంధీజీ బోధించిన ధర్మ మార్గాన్ని తప్పిందని, కాంగ్రెసులోనే వుంటే ప్రజలకు సేవ చేయలేమన్న భావం కల్గినందున తాను కాంగ్రెసును వదలి స్వతంత్రపార్టీని ఏర్పాటు చేసుకున్నానని శ్రీ రంగా అన్నారు.

తమ విజయానికి కారకులైన ద్రవిడ మున్నేట్రకళగం, ప్రజాపార్టీ నాయకుడు శ్రీ తెన్నేటి విశ్వనాథంకు ఆచార్య రంగా తమ అభినందనలు తెలియజేశారు.

భవిష్యత్తులో కాంగ్రెసుకు, కమ్యూనిస్టులు కలిసిపోనున్నారనీ, చిత్తూరు ఉపఎన్నికలో ఇందుకు నాంది జరిగిందని కూడా శ్రీ రంగా అన్నారు.

శ్రీ దర్బారాసింగ్‌తో విభేదాలు

పంజాబ్ ముఖ్యమంత్రి స్పష్టీకరణ

చండీగఢ్, ఆగస్టు 30—తన వ్యక్తిగతానికి సంబంధించినంతవరకు పరిశ్రమాభివృద్ధి మంత్రి ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు అయిన శ్రీ దర్బారా సింగ్‌తో విభేదాలు లేవని పంజాబ్ ముఖ్యమంత్రి సర్దార్ ప్రతాప్‌సింగ్ కైరాన్ నిన్న పత్రికా విలేఖరులతో చెప్పారు.

ఒక ప్రశ్నకు ముఖ్యమంత్రి సమాధానమిస్తూ ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్ష పదవినుండి శ్రీ దర్బారా సింగ్ రాజీనామా యివ్వాలని తను పట్టుబట్టలేదని చెప్పారు.

ఈ నెల 25 తేది ఢిల్లీలో శ్రీ మొరార్జీ దేశాయ్‌తో జరిపిన చర్చలను గురించి అడిగిన ప్రశ్నలకు శ్రీ కైరాన్ సమాధానం యివ్వలేదు.

రేడియో

(శనివారం సెప్టెంబర్ 1)

తెలుగులో వార్తలు : ఉదయం 7: మధ్యాహ్నం 1-50 సాయంత్రం 7 గం

ఇంగ్లీషులో వార్తలు : ఉదయం 8: మధ్యాహ్నం 1-30; సాయంత్రం 9 గం.

హైదరాబాద్ (ఎ)

405.4 మీటర్లలో ఉదయం: 6—30 సుప్రభాత్, 6—35 భక్తిరంజని (విజయవాడ నుండి రిలే), 6—55 కార్యక్రమ వివరణ, 7—00 తె. వా., 7—15 సంగీత శిక్షణ (విజయవాడ నుండి రిలే), 7—30 విజయవాడ వర్త, 8—00 ఇం. వా., 8—15 హిం. వా., 8—30 బృందగానం, మధ్యాహ్నం: 11—40 మాధ్యమిక పాఠశాలలకు (విజయవాడ నుండి రిలే), 12—10 మాధ్యమిక పాఠశాలలకు (ఉర్దూ), 12—30 కార్మికుల కార్యక్రమం, 1—00 వనితావాణి (విజయవాడ నుండి రిలే), 1—30 రేడియో కళాశాల (విజయవాడ నుండి రిలే), 1—50 తె. వా., 2—10 ఉ. వా., 3—30 బాలానందం పిల్లల కార్యక్రమం, సాయంకాలం: 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—15 నవరస్ ఉర్దూలో కార్యక్రమం, 7—00 తె. వా., 7—15 ధనక్ 7—25 శ్రోతల ఉత్తరాలకు జవాబులు (ఉర్దూ), 7—30 ప్రసంగము (విజయవాడ నుండి రిలే), 7—40 ప్రాదేశిక సుగమ సంగీత్, 8—00 ప్రసంగము హిందీ), 8—10 విరామ సంగీతము, 8—40 విరామ సంగీతము, 8—45 దెహాత్ తక్క వార్తలు వార్తా సమీక్ష, 9—00 ఇం. వా., 9—15 ఉ. వా., 9—30 అఖిల భారత సంగీత కార్యక్రమము ఇస్తియాక్ హుస్సేన్‌ఖాన్ కల్యాణీరాయ్: సితార్ (ఢిల్లీ నుండి రిలే), 11—00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్ (బి)

60.12 మీటర్లలో మధ్యాహ్నం: 12—1 రాగాలాపన: కల్యాణి ఎస్. ఎస్. శ్రీనివాసన్ వేణువు, 2—00 వాతావరణ సూచన, సాయంకాలం: 6—15 గ్రామస్థుల కార్యక్రమం, 7—00 తె. వా., 7—15 గ్రామస్థుల కార్యక్రమం, 8—00 శాస్త్రీయ సంగీతము, 9—15 సంగీత రూపకం రచన: వి. ఆనందమూర్తి నిర్వహణ: ఎస్. బి. రావు, 11—00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ

357.1 మీటర్లలో ఉదయం: 6—30 శుభోదయం, 6—35 భక్తిరంజని: వెంకటాద్రి స్వామి కీర్తనలు, 6—55 ప్రసార తరంగిణి, 7—00 తె. వా., 7—15 సంగీత శిక్షణ, 7—30 ఎస్. గోపాలాచారి, 8—00 ఇం. వా., 8—15 హిం. వా., మధ్యాహ్నం: 11—30 రాష్ట్రగానం, 11—40 మాధ్యమిక పాఠశాలలకు, 12—10 వాద్యసంగీతం, 12—30 కార్మికుల కార్యక్రమం (హైదరాబాదు నుండి రిలే), 1—00 వనితావాణి (స్త్రీల కార్యక్రమం, 1—30 రేడియో కళాశాల విశ్వవిద్యాలయాలకు 1—50 తె. వా., 2—00 వాతావరణ సూచన, బొమ్మరిల్లు పిల్లల కార్యక్రమం, సాయంకాలం: 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—15 గ్రామస్థుల కార్యక్రమం, 7—00 తె. వా., 7—15 గ్రామస్థుల కార్యక్రమం, 7—30 హిందీ సాహిత్య పఠనం, ప్రసంగము: వెంకటసుబ్బయ్య, 7—40 ఫిల్మ్‌సంగీతము, 8—00 ఎస్. గోపాలాచారి, 8—40 సంకీర్తనము, 8—45 హైదరాబాదు వర్త, 9—00 ఇం. వా., 9—15 నాటిక (హైదరాబాదు నుండి రిలే), 9—30 అఖిల భారత సంగీత కార్యక్రమం ఇస్తియాక్ హుస్సేన్‌ఖాన్ కల్యాణీరాయ్: సితార్ (ఢిల్లీ నుండి రిలే), 11—00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మద్రాసు (ఎ)

416.7 మీటర్లలో ఉదయం: 6—45 మంగళగానం, 7—00 వాద్యగోష్ఠి, 7—30 టి. చౌడయ్య: వయొలిన్, 8—00 మధుర గీతం, మధ్యాహ్నం: 1—00 కదంబం, 1—30 గానమంజరి, 1—40 హిం. వా., 1—50 వాతావరణ సూచన, గీతమంజరి, 2—10 వయొలిన్, విశ్వవిద్యాలయాలకు, 2—30 ఎ. మహాదేవన్, సాయంకాలం: 5—30 మీనాక్షి రామకృష్ణన్, 7—30 సి. సరోజ, సి. లలిత, 8—00 కల్యాణం స్వామినాథన్: వీణ, 8—40 వాద్య సంగీతము, 8—45 వాద్యగోష్ఠి, 9—00 టి. వి. కృష్ణమూర్తి, 9—30 అఖిల భారత సంగీత కార్యక్రమం ఇస్తియాక్ హుస్సేన్‌ఖాన్, కల్యాణీరాయ్: సితార్ (ఢిల్లీ నుండి రిలే), 11—00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మద్రాసు (బి)

211.3 మీటర్లలో ఉదయం: 7—00 తె. వా., 7—15 సుప్రభాతమ్ సంస్కృత కార్యక్రమము, 8—00 ఆం. వా., మధ్యాహ్నం: 1—30 ఆం. వా., 1—40 గీతమంజరి, 1—50 తె. వా., 2—00 మధురగీతం, సాయంకాలం: 5—30 పాశ్చాత్య సంగీతము, 5—50 స్థానిక ప్రకటనలు, వాణిజ్య వార్తలు (ఆంగ్లము), 6—00 ఆం. వా., 6—20 పల్లడం నాగరాజారావు: వేణువు, 7—00 తె. వా., 7—15 సంగీతమాల, 7—30 దాహం నాటిక (తిరుచ్చి నుండి రిలే), 8—30 మధురై టి. వెంకటేశన్, 9—00 ఆం. వా., 6—25 వాద్యసంగీతము, 9—30 పాశ్చాత్య సంగీతము, 11—00 ప్రసార సమాప్తి.

మద్రాసు (సి)

193.5 మీటర్లలో వివిధభారతి (రిలే),

హెవీ ఎలెక్ట్రికల్సు (ఇండియా) లిమిటెడ్

(ఇండియా గవర్నమెంటు సంస్థ)

హెవీ పవర్ ఎక్విప్‌మెంటు ప్లాంటు.
ప్రాజెక్టు ఆఫీసర్ (నేల అంతస్తు)
6-1-174 పతే మైదాన్ రోడ్డు,
హైదరాబాదు - 4.

అడ్వర్‌టైజ్‌మెంటు నెం. 6/62

దిగువ ఉద్యోగములకు దరఖాస్తులు కోరబడుచున్నవి. హైదరాబాద్, ఏ.పి., 6—1—174 పతే మైదాన్‌రోడ్డు, హెవీఎలెక్ట్రికల్సు(ఇండియా) లిమిటెడ్, అసిస్టెంటు అకౌంట్సు ఆఫీసరుపేర రు. 2— కు క్రాసుచేసిన ఇండియన్ పోస్టల్ ఆర్డరు (షెడ్యూల్డు కులాలకు, షెడ్యూల్డు తెగలకు రు. 0—50 న. పై.) దరఖాస్తుతో జత పరిచి పంపవలెను.

1. సీనియర్ డ్రాఫ్ట్స్‌మన్ (స్ట్రక్చరల్) గ్రేడు 2.
(1 ఖాళీ సెలెక్షనుకు, 1 ఖాళీ పేనల్‌కు.)
స్కేలు — రు 330—15—420.
వయస్సు: 45 సం. కంటె మించకూడదు.
అర్హత, అనుభవము: సివిల్ ఇంజనీరింగులో డిప్లమోలేదా, స్ట్రక్చరల్ డ్రాయింగుఆఫీసులో 6 సం॥ ల అనుభవంతో సివిల్ ఇంజనీరింగ్ డ్రాఫ్ట్సుమన్ షిప్పులో సర్టిఫికెట్టు. స్ట్రక్చరల్ స్టీల్‌వర్కు డ్రాయింగులు తయారు చేయడంలో అనుభవం గలవారికి ప్రాముఖ్య మివ్వబడును.

2. డ్రాఫ్ట్స్‌మన్ (సివిల్)
(1 ఖాళీ సెలెక్షనుకు, 2 పేనల్‌కు)
స్కేలు రు. 265—20—285—15—450—ఇబి—20—570
వయస్సు: 45 సంవత్సరములకు మించకూడదు. ప్రత్యేక సందర్భములలో సడలించబడును.
అర్హత, అనుభవము: 1. ఆర్కిటెక్చరులో డిప్లమో(4 సం. ల కోర్సు) లేదా బొంబాయి జె. జె. స్కూల్ ఆఫ్ ఆర్ట్సు ఆర్కిటెక్చరులో అడ్వాన్సు పరీక్ష సర్టిఫికెట్టు లేదా దానికి సమానమైనది.

లేదా

2. 3 సంవత్సరముల ఎల్. ఎస్. తో ఆర్కిటెక్చరులో (సర్ జె. జె. స్కూల్ ఆఫ్ ఆర్ట్సు, బొంబాయి) ఇంటర్మీడియట్ పరీక్ష లేదా దానికి సమానమైనది.

లేదా

3. 6 సం. ల అనుభవముతో సివిల్ డ్రాఫ్ట్సుమన్ షిప్‌లో డిప్లమో.
మంచి డ్రాఫ్ట్సుమన్‌షిప్, వర్కింగ్ డ్రాయింగ్స్, టవున్‌ప్లానింగ్ లేఔట్లు తయారుచేయడంలో పరిజ్ఞానము, గలవారికి ప్రాముఖ్యమివ్వబడును. స్ట్రక్చరల్ ఇంజనీరింగులో అనుభవం గలవారికి ప్రాముఖ్య మివ్వబడును.

3. జూనియర్ డ్రాఫ్ట్స్‌మన్ (సివిల్)
(3 ఖాళీలు సెలెక్షనుకు, 4 పేనలుకు)
స్కేలు రు 155—10—165—5—185—6—209—11—220—ఇబి—6—250.
వయస్సు: 45 సం. లోపువారికి ప్రాముఖ్య మివ్వబడును.
అర్హత, అనుభవము: 1. సివిల్ డ్రాఫ్ట్సుమన్‌షిప్‌లో (ఐ. టి. ఐ.) డిప్లమోతో మెట్రిక్యులేషను లేదా దానికి సమానమైనది. మరియు డిప్లమో పొందిన తరువాత క్వాలిఫైడ్ ఆర్కిటెక్టులఆఫీసులో 2 సం. ల ప్రాక్టికల్ అనుభవము.

లేదా

2. మహరాష్ట్ర గవర్నమెంటుఆర్కిటెక్చరులో ఎలిమెంటరీ పరీక్ష లేదా దానికి సమానమైనది. వర్కింగ్ డ్రాయింగ్స్, టవున్ ప్లానింగ్ లే అవుట్లు తయారు చేయుడంలో పరిజ్ఞానం కలిగివున్న వారికి ప్రాముఖ్య మివ్వబడును.

4. స్టోర్ కీపరు
(1 ఖాళీ సెలెక్షనుకు, 1 పేనలుకు)
స్కేలు: రు. 265—15—280—10—370.
వయస్సు: దరఖాస్తు పంపే తేదీకి 35 సం. లోపు.
అర్హత, అనుభవము: గ్రాడ్యుయేటు అయివుండవలెను. (సడలింపు చేయబడదు) స్టోరు కీపరుగా స్టోర్సులో కనీసము 8 సం. ల అనుభవము కలిగివుండి, స్టోరుకీపింగ్, స్టోరు అకౌంటింగు, స్టోరు సామగ్రి భద్రపరచటంలో క్షుణ్ణంగా తెలిసివుండవలెను.

నోటు:— స్టోరుకీపరు ఉద్యోగమునకు సెలెక్టు కాబడిన అభ్యర్థి, హెవీ ఎలెక్ట్రికల్సు(ఇండియా) లిమిటెడ్., చే అప్రూవు కాబడిన భీమా కంపెనీ నుంచి రు. 10,000— లకు ఫైడెలిటీ బాండ్ గాని, ఇద్దరు షూరిటీదారులతో సెక్యూరిటీగా రు 10,000— నగదుగాని యివ్వవలెను.

జీతంలో డియర్‌నెస్ అలవెన్సు కలిసివున్నది. ఇతర ఏ అలవెన్సు యివ్వబడదు.

సెలెక్టు అయిన అభ్యర్థులు సాధారణంగా ప్రాజెక్టు ఆఫీసులోగాని, రామచంద్రపురంలో పైన తెలిపిన స్థలమువద్దగాని పనిచేయవలసి వుండును. లేదా ఇండియాలో ఎక్కడైనా ఆర్గనైజేషన్ ఇతర యూనిట్లలో పనిచేయవలసి వుండును. వారు అప్పుడప్పుడు కంపెనీచే చేయబడు రూల్సు, రెగ్యులేషన్లకు లోబడి పనిచేయవలెను. సెంట్రల్ లేదా స్టేట్ గవర్నమెంట్లలోగాని, గవర్నమెంటు సంస్థలలోగాని నియమింపబడినవారు తమ అధికారులద్వారా దరఖాస్తులు పంపవలెను.

దరఖాస్తులు సాదా కాగితంమీద పంపవచ్చును. వాటిలో పేరు, దరఖాస్తుచేసిన ఉద్యోగము, ప్రస్తుతం అడ్రెసు, పుట్టిన తేది, శాశ్వతమైన యింటి అడ్రెసు, సాధారణ విద్య, సాంకేతిక యోగ్యతలు, అప్రెంటిస్ షిప్, అనుభవము, గత సర్వీసు వివరములు, తీసుకున్న జీతములు గురించిన పూర్తి వివరములు తెలుపవలెను. దరఖాస్తులు హైదరాబాద్—4,ఏ.పి. 6—1—174 పతే మైదాన్ రోడ్డు, హెవీ ఎలెక్ట్రికల్సు (ఇండియా) లిమిటెడ్ ప్రాజెక్టు ఇంజనీరుకు 15—9—62 లోగా చేరవలెను. తగిన అభ్యర్థులు ప్రాజెక్టు ఇంజనీర్ ఆఫీసులో ఇంటర్‌వ్యూ నిమిత్తం తమ స్వంత ఖర్చులతో హాజరగుటకు కోరబడుదురు.

దరఖాస్తులతో సర్టిఫికెట్లు, యోగ్యతాపత్రముల కాపీలు జతపరిచి పంపవలెను. ఇంటర్‌వ్యూ సమయంలో అభ్యర్థులు వాటి ఒరిజినల్సు చూపవలెను. ఆవిధంగా వారికి ముందు తెలియజేయబడును. ఉద్యోగములు తాత్కాలికము అయితే కొనసాగవచ్చును.

నోటు:—
1. ఎంప్లాయిమెంటు ఎక్స్ఛేంజిలో రిజిస్టరు అయిన వారికి ప్రాముఖ్య మివ్వబడును.
2. షెడ్యూల్డు కులాలకు, షెడ్యూల్డు తెగలకు, ప్రాంతీయశాతములమీద ఖాళీలు రిజర్వు చేయబడును.

(సం) ఎస్. రామారావు,
ప్రాజెక్టు ఇంజనీర్.

మైసూరు పౌరఎన్నికలో కాంగ్రెస్ విజయం

మైసూరు, ఆగస్టు 30—గత ఆదివారం జరిగిన మైసూరు పురపాలక సంఘ ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీకి సంపూర్ణమైన అధిక సంఖ్యాబలం లభించింది. క్రిందటిసారికన్నా 5 గురు కాంగ్రెస్ అభ్యర్థులు ఎక్కువగా గెలిచారు.

32 మంది సభ్యులున్న పురపాలకసంఘంలో యిప్పుడు వివిధ పార్టీల బలా బలాలు యివి: కాంగ్రెస్—22, ప్రజాసోషలిస్టులు—7, సోషలిస్టులు—1, కమ్యూనిస్టు—1, స్వతంత్రుడు1.

సంగ్రహ ప్రకటనలు

కావలెను

మా కొలువులు అమ్మడానికి ఏజంట్లు కావలెను. శాంపిల్సు ఉచితం. ఇంగ్లీషులో వ్రాయండి. వివరములకు:
MON FABRICS MILLS, LUDHIANA

ప్రకటన

కొత్త ఫుల్ సర్క్యూల్ స్పైర్ రిసోలింగ్ మెషినరీ ఒక ఫిక్సెడ్ టేబిల్, సపరేట్ రింగ్సు కలిగిన కారుస్పైజు మెటలు జయింట్ స్పై జవరకు స్పైర్సు రీ సోలింగ్ చేయవచ్చును. ఫలభంగాను చౌకగాను చేయవచ్చును. తయారు చేసినవారు:
కృష్ణా ఇంజనీరింగ్స్,
327 నానాపేట, పూనా—2.

నోటీసు

పెనుకొండ డి॥ ము॥ కోర్టు
(అనంతపురం జిల్లా)
OS 65/62 I.A. 228/62

ఎ. రంగరావు, బట్టల వ్యాపారం, పెనుకొండ —వాది
గౌతమీ ఇండస్ట్రియల్ సిండికేట్, హైదరాబాదు —ప్రతివాది

వాది ప్రతివాదితో రు. 173—85 న. పై. రాబట్టు కొనను దావా చేసినాడనియు, ప్రతివాది పెనుకొండ కోఆపరేటివ్ టౌన్ బ్యాంకుకు పంపి వుండు చీరలను ప్రతివాదికి వాపసు పంపకుండు లాగున ఐ. ఏ. 228/62 లో బ్యాంకువారిని హుకుమ్‌ద్వారా నిషేధించినారనియు, పై దావా అంబయున్న, 12—9—'62 కు వేసినారనియు ప్రతివాది ఆదినం హాజరు కానియెడల అతని పరోక్షమున తీర్మానింపబడునని తెల్పనైనది.

యం. నాగేంద్రయ్య,
పెనుకొండ, వాదిపరం అడ్వొకేటు.
17—8—'62.

కావలెను

శ్రీ సింహాచలం దేవస్థానం
ఓరియంటల్ హైస్కూలు, సింహాచలం

శ్రీ సింహాచలం దేవస్థానం ఓరియంటల్ హైస్కూలులో గవర్నమెంటు వారి రివైజుడు స్కేల్సు ప్రకారం పనిచేయుటకు యీ క్రింది ఉద్యోగములకు 10—9—62 తేదీ లోగా దరఖాస్తులు కోరబడుచున్నవి. ఇంటర్వ్యూకు కోరిన పక్షమున అభ్యర్థులు తమ స్వంత ఖర్చులతో రావలసియుండును.

ఒక గ్రేడు 1. సంస్కృత పండితుడు:—
న్యాయ శేక వ్యాకరణ శిరోమణిగాని, విద్యాప్రవీణగాని అయి, సంస్కృతములో పండిట్స్ ట్రెయినింగు అయి ఉండవలెను.
ఒక గ్రేడు 2. తెలుగు పండితుడు:—
భాషాప్రవీణ ఫైనల్ ప్యాసయియుండవలెను.
ఒక హయ్యర్ గ్రేడు ఫిజికల్ ట్రెయినింగు ఇన్‌స్ట్రక్టర్
పై ఉద్యోగములకు రిటైరు అయి 60 సంవత్సరముల లోపువారు కూడ దరఖాస్తు చేయవచ్చును. దరఖాస్తుదారులు తమ దరఖాస్తులను క్రిందివారికి పంపుతూ, ఒకకాపీనిఓరియంటల్ స్కూల్స్ ఇన్‌స్పెక్టర్, విజయవాడ—3 వారికికూడ పంపవలయును.

కరస్పాండెంటు.

ఏజెంట్లు కావలెను

ఆఫ్‌సెట్ క్యాలెండర్లకు ఆర్డర్లు బుక్‌చేయుటకు ఏజంట్లు కావలెను. మనోహరమైన డిజైన్లు లాభదాయకమైన కమీషను వ్రాయండి.
ELITE CALENDAR CO.
P.B. 1927, MADRAS-1

ఆకర్షణీయమైన డిజైనులలో మా ఆఫ్‌సెట్ క్యాలెండర్లకు ఆర్డర్లు బుక్ చేయుటకు ఏజంట్లు కావలెను. మంచి కమీషను. వివరాలకు వ్రాయండి:
AJANTA ART CALENDAR MFG. CO
Post Box No. 255, MADRAS-1

ఉబ్బసం మందు

రిజిస్టర్డు చిత్రకూట కొండ మూలిక 14—9—62 పూర్ణిమనాడు పాల పాయసం క్షీరం తో తీసికుంటే ఉబ్బసం, ఒమ్ముపడిశం, దగ్గు, ఊపిరాడక పోవటం మొదలైనవి నివారణమగును. జాబులు ఇంగ్లీషులో వ్రాయండి.
Manager, Shri Mahatma Naga Baba, Ayurvedashram P.O. Chitrakot, U.P.

పత్రికల విధానాలపై సంపాదకులకు స్వేచ్ఛ

ఉండాలని శ్రీ గోపాలరెడ్డి అభిప్రాయం

ఢిల్లీ, ఆగస్టు 30—

సంపాదకీయ విధానాలకు సంబంధించినంతవరకు సంపాదకునికి పూర్తి స్వేచ్ఛ వుండాలని సమాచార, ఆకాశవాణి శాఖా మంత్రి డాక్టర్ బి. గోపాలరెడ్డి నిన్న అన్నారు.

"సంపాదకులకు స్వేచ్ఛలేదని యజమానులు ఆదేశించినట్లల్లా ఆడుతారని పార్లమెంటులో పలువురు ఆక్షేపించగా విన్నాను. కాని ఇది పూర్తిగా నిజమని నేను అనుకోను. పత్రికకు సంబంధించిన దైనందిన వ్యవహారాలలో ప్రతి చిన్న విషయంలోనూ సంపాదకునిపై యజమాని వత్తిడి ఉంటుందని నేను అనుకోను. అయితే—పత్రికకు పలుకుబడి, ప్రతిష్ఠ, అమ్మకం పెరుగుతున్నకొద్దీ సంపాదకుని విలువ తగ్గిపోతూ ఉంటుందనీ ఇదివరకటి కాలంలో సంపాదకునికి ఉన్న హోదా, గౌరవం ఇప్పుడు లేదనీ ఒక భావం పార్లమెంటులో వుంది." అని శ్రీ గోపాలరెడ్డి అన్నారు.

భారతీయ పత్రికా ప్రతినిధుల క్లబ్బు తన గౌరవార్థం ఏర్పాటుచేసిన విందులో ప్రసంగిస్తూ వారు పై విధంగా అన్నారు. ఈ సందర్భంలో వారు ఇంకా ఇలా ప్రసంగించారు:

సంపాదకీయ విధానాలకు సంబంధించినంత వరకు సంపాదకునికి పూర్తి స్వేచ్ఛ, అధికారం ఉండాలనీ, సంపాదకునికి పూర్వపు ప్రతిష్ఠ, హోదా రావాలనీ నేను కోరుతున్నాను. పత్రికం, ప్రచురణకు ఉపయోగించే కాగితం కొనుగోలు విషయం, ఇతర నిర్వహణ వ్యవహారాలు యజమాని చూసుకొంటాడు. రాష్ట్ర పరిపాలనలోని విధానాలకు ముఖ్య మంత్రి ఏవిధంగా బాధ్యుడై ఉంటాడో అదే విధంగా సంపాదకీయ విధానాలకు సంపాదకుడు బాధ్యుడై ఉండాలి."

పత్రికా ప్రతినిధుల సంప్రతింపుల సంఘాన్ని స్థాపించే విషయాన్ని, ప్రజలలో మాతృదృక్పథాన్ని కొని రావలసిన అవసరాన్ని గురించి, సాంస్కృతిక అభివృద్ధి, జాతీయ సమైక్యతకు సంబంధించిన విషయాలకు పత్రికలలో మరింత ప్రచారం కల్పించవలసిన అవసరాన్ని గురించి శ్రీ గోపాలరెడ్డి తన ప్రసంగంలో ప్రస్తావించారు.

పత్రికా ప్రతినిధులు అడిగిన కష్ట ప్రశ్నలకు సమాధానం చెబుతూ, ఉర్దూలోని హిందీ వార్తలను పరిశీలన చేయడానికై నియామకమైన సంఘం ప్రస్తుతం పాత, కొత్త హిందీ వార్తల శైలి రీతులను పరిశీలిస్తున్నారని తెలియజేశారు.

భారతీయ వార్తా సంస్థలు అంతర్జాతీయ వార్తలను కూడా సేకరించడానికి పెయిగా తగినంత సిబ్బందిని నియమించే ఉద్దేశం ప్రభుత్వానికి ఉన్నదా అని ఒక విలేఖరి ప్రశ్నించగా పెక్కుదేశాల రాజధానీ నగరాలలో విలేఖరులను నియమించే ఉద్దేశం ప్రెస్‌ట్రస్ట్ ఆఫ్ ఇండియా (పి. టి. ఐ.)కు వున్నదనీ, ఆ విధంగా నియమించే విలేఖరులందరూ భారతీయులే అయి వుంటారనీ, వారు ఎటువంటి మొహమాటాలకు లోను కాకుండా స్వేచ్ఛగా వ్రాస్తారని శ్రీ-రెడ్డి అన్నారు.

పత్రికా ప్రతినిధుల సంప్రతింపుల సంఘాన్ని స్థాపించే విషయం ప్రస్తావిస్తూ వారు ఇలా అన్నారు:

"కొన్ని వార్తలను బయటికి పొక్కకుండా అణచివేసే ఉద్దేశంతో యుద్ధకాలంలో స్థాపించిన పత్రికా సలహాసంఘం వంటిదే ఇది కూడా అని చాలా మంది అపార్థం చేసుకొంటున్నారు. కాని దానికీ దీనికీ ఏమీ పోలిక లేదు. ఈ సంప్రతింపుల సంఘం చేసేపని అంతా పత్రికా మండలి స్థాపించే విషయం పరిశీలించడమే. ప్రభుత్వానికి, పత్రికా రంగానికి మధ్య ఈ సంఘం అనుసంధానం కల్పిస్తుంది."

ప్రజలలో ఆధునిక దృక్పథాన్ని తీసుకొని రావడానికై పత్రికలు తోడ్పడాలనీ, ప్రజలలో ఆధునిక దృక్పథం ఏర్పడినప్పుడే శాస్త్ర, సాంకేతిక అభ్యున్నతిని సాధించ గలుగుతామనీ శ్రీ గోపాలరెడ్డి అన్నారు.

దేశంలోని ఆంగ్ల వార్తా పత్రికలు ఈ విషయంలో ఆధునిక దృక్పథాన్ని అవలంబిస్తున్నప్పటికీ, భారతీయ భాషా పత్రికలు మాత్రం ఇంకా కొంత వరకు పూర్వీకపు దృక్పథాన్నే అనుసరిస్తున్నాయనీ వారు అన్నారు.

భారతీయ పత్రికలు బాగా అభివృద్ధి చెందుతున్నాయనీ, గడచిన ఐదు, లేక పది సంవత్సరాల కాలంలో పత్రికల అమ్మకం బాగా పెరుగుతూ వచ్చిందనీ, అయితే దేశంలోని అక్షరాస్యుల సంఖ్యతో పోల్చుకొంటే పత్రికల అమ్మకం సంఖ్య చాలా తక్కువేననీ శ్రీ రెడ్డి అన్నారు.

ప్రజలందరూ వార్తా పత్రికలు కొని చదువుతూ, జాతీయ, అంతర్జాతీయ విషయాలను తెలుసుకొంటూ ఉండాలని ప్రభుత్వం ఒక ప్రక్క కాంక్షిస్తూ ఉన్నప్పటికీ, విదేశీ మారకం ఇబ్బందుల వల్ల, కాగితం కొరత వల్ల పత్రికల సర్క్యులేషను విస్తృతం కాకుండా నిరోధించవలసిన పరిస్థితి ఏర్పడిందనీ, ఇది చాలా విచారకరమైన విషయమనీ వారు అన్నారు. ఈ పరిస్థితిని అర్థం చేసుకొని అందరూ ప్రభుత్వం పట్ల సానుభూతి చూపగలరని తాను ఆశిస్తున్నానని కూడా వారు చెప్పారు.

రాజకీయ విషయాలకు, అంతర్జాతీయ విషయాలకు అక్కే ప్రాముఖ్యం ఇవ్వవద్దనీ, సాంస్కృతిక [illegible] సంబంధించిన విషయాలకు [illegible] ఎక్కువ ప్రాముఖ్య[illegible] పత్రికలకు విజ్ఞప్తి [illegible] వార్తలకు ప్రాముఖ్యమివ్వనందుకు వారు సంతోషం వెలిబుచ్చారు.

ఆల్జీరియా శిశువులకు 670 లక్షల డాలర్ల సహాయం

ఐసమితి, ఆగస్టు 30—సమితి శిశు సంక్షేమనిధినుండి ఆల్జీరియాలో నిర్వాసులై తలితండ్రులను కోల్పోయిన శిశువుల రక్షణకై 670 లక్షల డాలర్లను మంజూరు చేసినట్లు నిన్న ప్రకటించారు.

ఆల్జీరియా తాత్కాలిక ప్రభుత్వం అనాథ శిశువుల పోషణకై సమితి సహాయాన్ని కోరినట్లు తెలిసింది.

ఘనా మంత్రుల నిర్బంధం

దేశభద్రతకై విదేశాంగ సమాచారమంత్రుల అరెస్టు

అక్రా, ఆగస్టు 30—

ఘనా విదేశాంగ మంత్రి అకో అడ్జే, సమాచార మంత్రి తావియా అడమాఫియోలను దేశభద్రతకై నిర్బంధంలో ఉంచవలసిందిగా ఘనా ప్రభుత్వం నిన్న ఉత్తరువులిచ్చింది. వీరిని మంత్రి పదవులనుండి తొలగించారు. ప్రభుత్వ నిర్వాహక కార్యదర్శి కోఫీ—క్రాబ్బీనికూడా నిర్బంధంలోకి చేర్చినట్లు అధ్యక్ష కార్యాలయం ప్రకటించింది.

అడ్జే 1959 నుండి ఘనా విదేశాంగమంత్రిగా ఉన్నారు. కామన్వెల్తు సమావేశానికి వీరుకూడా అధ్యక్షుడు న్క్రుమాతో లండన్‌వెళ్లి, ఒకవేళ అధ్యక్షుడు హాజరుకాకుంటే, ప్రతినిధి వర్గ నాయకులుగా వ్యవహరించవలసి ఉన్నది.

రెండు రోజుల క్రితం, సివిల్ ఉద్యోగుల వ్యవహారాలను, సమాచార మంత్రి అడమాఫియో హస్తాలనుండి తొలగించి తాను స్వయంగా ఆ శాఖను చూచుకొంటూవున్నట్లు అధ్యక్షుడు న్క్రుమా వెల్లడించారు.

నాల్గువారాలక్రితం అధ్యక్షుడు న్క్రుమాపై జరిగిన బాంబు ప్రయోగంతో అడమాఫియోకి ఏదో సంబంధం ఉన్నదని ఇటీవల ప్రవాదాలు ఎక్కువగా ఉన్నాయి.

తొలగించిన మంత్రుల స్థానంలో కొత్తవారి నెవరినీ నియమిస్తున్నట్లు ప్రకటించలేదు.

అడమాఫియో ఇటీవల మంత్రివర్గం మార్పులలో సమాచార మంత్రిగా నియమితులయ్యారు. అంతకుముందు అధ్యక్ష వ్యవహారాల మంత్రిగా ఉండేవారు. ఈయన న్క్రుమాకు చాలా అండగా ఉండేవారని ఇన్నాళ్లు ప్రబలమైన భావం ఉండేది.

కోఫీ—క్రాబ్బీ, కన్వెన్షన్ పీపుల్స్ పార్టీ (అధికార పక్షం) లో ముఖ్య నాయకులలో ఒకరే కాక పార్టీ నిర్వాహక కార్యదర్శి కూడా. వీరుముందు అక్రా జిల్లా కమీషనరుగా వ్యవహరించారు.

సమష్టి విపణిలో బ్రిటన్ చేరిక

శ్రీ అడెనోవర్ సమీక్ష

బెర్లిన్, ఆగస్టు 29—సమష్టి విపణిలో బ్రిటన్ చేరిక, యూరోప్ రాజకీయ సంఘంతో ముందు ముందు బ్రిటన్ సంబంధాలూ—ఇవి రెండూ వేర్వేరు సమస్యలని డాక్టర్ అడెనోవర్ అన్నారు.

"అయితే బ్రిటన్ సమష్టి విపణిలో చేరాలో వద్దో అనే విషయంలో మాత్రం జర్మన్‌గా, యూరోపియన్‌గా నేను ఆహ్వానిస్తున్నాను. ఈ మాటే ఇదివరకు చెప్పాను. ఎప్పుడూ చెప్తాను."

పశ్చిమ జర్మన్ పత్రికా ప్రతినిధులతో శ్రీ అడెనోవర్ ప్రసంగిస్తూ పెద్ద ఆర్థిక వ్యవస్థ ఉండటం ప్రయోజనకారి అని అన్నారు.

"రాజకీయ సమస్యలలో ఒక సభ్యుని వ్యతిరేకతను అంగీకరించేటట్లయితే—నేను అట్లాంటిక్ కూటమి విషయం చెప్తున్నాను. చరిత్రగతి పూర్తిగా నిలిచిపోతుంది" అని అన్నారు.

ఆగ్రాలో అవిటివారికి గృహ వసతి

మనీలా, ఆగస్టు 30—అంతర్జాతీయ సజవ సాహసకులుగాను ఈ సంవత్సరం మగసేసే బహుమతిని పొందనున్న రోమన్ క్యాథలిక్ మత ప్రచారకురాలు తెరెసీ మాత, తనకు ఈ బహుమతి రూపంలో లభించనున్న 10 వేల అమెరికా డాలర్లను భారతదేశంలోని ఆగ్రా నగరంలో సంఘ త్యజితులైన నవారికీ, అవిటివారికీ ఒక గృహాన్ని నెలకొల్పడానికి వినియోగిస్తానని చెప్పారు.





1962 ఆగస్టు నెలలో విడుదలైన క్రొత్త రికార్డులు

హిందీ

'రేపటితారలు'

NAS 1001	తుంహైసే ముఝ్కో ప్రేమసికాయ	—	అంబర్ కుమార్ అండ్ సురిత
	న జానే కిధర్ ఆజ్ మేరీ నా చలిరే	—	అంబర్ కుమార్
NAS 1002	నాచో నాచో ప్యారే మన్ కి మోర్	—	రాజేంద్ర
	పూజారి మోర్ మందిర్ మన్ ఆవో	—	మీనా అండ్ రాజేంద్ర
NAS 1003	చల్ చల్ రే నౌజవాన్	—	సెఫాలిరాణి అండ్ తరుణ్‌కుమార్
	మైన్ బన్‌కి చిడియా బన్‌కే	—	సెఫాలిరాణి అండ్ తరుణ్‌కుమార్
NAS 1004	అబ్ తేరే బిన	—	సుజాతా అండ్ మదన్‌జీత్
	అంఖియన్ మిలాకే	—	రత్నశర్మ

తెలుగు

N. 96220/96221	"వాలి సుగ్రీవ యుద్ధం (భాగములు 1 నుండి 4)	పృథ్వి వెంకటేశ్వరరావు, టి. శ్రీరాములు, జె. రామ్మోహనరావు అండ్ బి. కొండన్న.
N. 96219	పూజలందవయ్యా గణేశా / వినాయక చతుర్థి కథా విధానము	ఘంటసాల

పిల్ము: సిరిసంపదలు

69716	సిగ్గెందుకో	—	ఘంటసాల అండ్ పి. సుశీల
	చిట్టిపొట్టి పాపలారా	—	పి. శాంతకుమారి

"HIS MASTER'S VOICE"
The Hallmark of Quality
Trade Mark Regd.

అధికారము పొందిన డీలర్లు

1. లక్ష్మీగణేశ్వర్ ట్రేడింగ్ కంపెనీ (రిజిస్టర్డ్) భీమవరం.
2. విజయా అండ్ కో., గుంటూరు.
3. విజయా స్టోర్సు, గుంటూరు.
4. గిరి అండ్ కో., కాకినాడ.
5. కె. వి. రావ్ అండ్ సన్స్, రాజమండ్రి.
6. దుర్గా వెంకటరమణయ్య, శ్రీకాకుళం.
7. డి. శ్రీరాములు, విజయనగరం.
8. వైజాగ్ ఎంపోరియం, విశాఖపట్నం.
9. రేడియో హౌస్, విశాఖపట్నం.
10. ఆఫ్రికన్ షాప్ అండ్ మెడికల్ స్టోర్స్, విజయవాడ-1.
11. ఆఫ్రికన్ షాప్ అండ్ మెడికల్ స్టోర్స్,—ప్రకాశం రోడ్డు, గవర్నరుపేట, విజయవాడ—2.

శరీరము గాయపడినప్పుడు, చర్మము కోసుకొన్నప్పుడు, పురుగులు కుట్టినప్పుడు, నోరు పుక్కిలించుటకు, గడులు మొదలగు వాటిని క్రిములు లేకుండా కడుగుటకు.

ఆంటాల్

దొరకు సైజుల సీసాలు 55 మిలీ. 110 మిలీ., 450 మిలీ., టిన్నులు 4·5 లీటర్లు (1 గ్యాలను).

బెంగాల్ ఇమ్యూనిటీ వారి వస్తువు.

క్రీడా లోకం:

జపాన్‌పై భారత్ ఘన విజయం

సెమి ఫైనలు చేరే అవకాశం మెరుగైంది

జకర్తా, ఆగస్టు 29—ఆసియా ఫుట్‌బాల్ పోటీల (బి) వర్గంలో భారత్‌జట్టు జపాన్ జట్టును 2—0 గోలులతో ఓడించి సెమి ఫైనలును చేరుకోటానికి అవకాశాన్ని మెరుగు పరుచుకుంది.

జపాన్ కిందటి 1—1 పాటింతో (బి) వర్గంలో ఇంకా ఉన్నందువల్ల వాళ్ళు సెమి ఫైనలుకు రావటానికి దక్షిణ కొరియాను 2 గోలులకంటే ఎక్కువ తేడాతో గెలవాల్సిఉంది. జపాను గెలిచినట్లయితే, కొరియా, జపాను, భారత్ 2—1 తో పోటీ తేయాల్సి ఉంటాయి. రేపు కొరియా జపానును ఓడించేట్టయితే కొరియా, భారత్ దేశాలు సెమిఫైనల్సు చేరుకో గలవు.

పి. కే. బెనర్జీ, బలరాంలు భారత్ తరపున చెరి ఒక గోలు జపాన్‌పై వేశారు.

"భారత నాయకుల మార్గాన నడవాలి"

సింహళ న్యాయశాఖ పార్లమెంటరీ కార్యదర్శి హితవు

సింహళం, ఆగస్టు 29—సింహళంలో తామంతా భారత నాయకుల మార్గాన్ని అనుసరించవలసి ఉన్నదని న్యాయశాఖ పార్లమెంటరీ కార్యదర్శి శ్రీ కరుణ రత్నే నిన్న అన్నారు.

గవర్నర్ జనరల్ ఖర్చులపై జరిగే చర్చల సందర్భంలో ప్రసంగిస్తూ నెహ్రూతోసహా భారత నాయకులంతా ఈ విషయంలో చాలా త్యాగాలు చేశారని అన్నారు. "మనం భారత దేశంనుంచి వచ్చామని చెప్పుకొంటాం. సామాన్యంగా మనం భారత పద్ధతినే అనుసరిస్తాం. ఈ విషయంలో కూడా మనం భారత మార్గాన్నే అనుసరించాలి" అని కరుణ రత్నే అన్నారు.

అంతకుపూర్వం మరొక సభ్యుని ప్రసంగం మధ్య జోక్యం చేసుకుంటూ భారత మాజీ రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ సింహళ గవర్నర్ జనరల్ అంత జీతాన్ని పుచ్చుకోలేదని అన్నారు.

గవర్నరు జనరల్ ఖర్చులను తగ్గించాలన్న విషయంపై చాలామంది సభ్యులు ప్రసంగించారు.

తూ. పాకిస్తాన్‌లో పోలీసుల దండప్రయోగం

కరాచీ, ఆగస్టు 29—కరాచీలోని తూర్పు పాకిస్తాన్ సంఘానికి చెందిన రెండు ప్రత్యర్థి వర్గాల మధ్య ఘర్షణలు జరిగిన సందర్భంలో పోలీసులు జోక్యం చేసుకొని దండ ప్రయోగం జరిపారు. ఈ సంఘటన గత ఆదివారం జరిగింది.

సంఘ వార్షిక సమావేశంలో కార్యవర్గాన్ని ఎన్నుకొనే సమయంలో ఈ ఘర్షణ జరిగింది. రాళ్ళు రువ్వడంవల్ల ఆరుగురు గాయపడ్డట్లు తెలుస్తోంది. వేర్వేరు కేంద్రమంత్రుల సమర్థించే ఒక్కొక్క పక్షం వేదికపైకి వచ్చి మిగతా పక్షాన్ని వెడలగొట్టడానికి రాళ్ళు రువ్వడం ప్రారంభించాయి. వెంటనే పోలీసులు వెళ్ళించుకోవలసి వచ్చింది.

సింగపూరుపై పాక్ హాకీ జట్టు గెలుపు

పాకిస్తాన్ హాకీజట్టు సింగపూరు జట్టును 4—0 గోలులతో నేడు ఓడించింది. పాకిస్తాన్ ఇప్పటికి జరిగిన పోటీలు మూడింటిలోనూ నెగ్గింది.

రిలే పోటీలో భారత్ విజయం

ఫిలిప్పీన్ బాలికకు 2 బిరుదులు

జకర్తా, ఆగస్టు 30—ఇక్కడ ఆసియా క్రీడల 4×400 మీటర్ల రిలే పరుగు పోటీలో భారత బృందం ఒక నూతన ఆసియా రికార్డును (3 నిమి 10.2 క్షణాలు) సాధించి బంగారు పతకాన్ని గెలుచుకుంది.

మలయా 3 నిమి 12—8 క్షణాలలో పోటీలో నెగ్గి రెండవ స్థానాన్ని ఆక్రమించి రజత పతకం సంపాదించుకుంది.

మలయా రికార్డు 1958 లో టోకియోలో జపాను సాధించిన రికార్డుకంటే క్షణంలో 10 వ భాగం మెరుగు.

జపాన్ యీ పోటీలో కంచుపతకం గెలిచింది. ఆ తరువాత వరసలో ఫిలిప్పీన్సు, తాయ్‌లాండ్, ఇండొనీషియా, నరవళ్ ఉత్తివ్యూ నాలుగు స్థానాలు ఆక్రమించాయి.

4×400 మీటర్ల పోటీలో భారత్ బంగారు పతకం గెలవడంతోపాటు షాట్‌పుట్ పోటీలో దిన్నా ఇరాని రజత పతకం, జోగిందర్ సింగ్ కంచు పతకం గెలుచుకున్నారు.

భారత క్రీడాకారులలో కనీసం ముగ్గురు వారి వారి పోటీలలో విశేష ప్రజ్ఞ ప్రదర్శిస్తూ అగ్రస్థానాన్ని పొంద గలిగారు.

1600 మీటర్ల [illegible] పోటీలో దల్జిత్ సింగ్, [illegible] సింగ్, మిల్కాసింగ్ [illegible] తో స్వర్ణం [illegible] గెలిచి బంగారు పతకం [illegible] జేశారు.

మిస్ సులేమాన్‌కు బిరుదు ద్వంద్వం

ఫిలిప్పీన్సు కన్య మోనా సులేమాన్ నేడు స్త్రీల వంద మీటర్ల పోటీలో విజయంగాంచి 11.8 క్షణాల కొత్త రికార్డును స్థాపించింది. ఆమె యిదివరకే నిన్న 200 మీటర్ల పరుగు పోటీ 24—4 క్షణాల వ్యవధిలో గెలిచి ఆసియా నూతన రికార్డు స్థాపించుకుంది. ఈ విధంగా ఆమె బిరుదు ద్వంద్వాన్ని సాధించింది.

మలయా యువకుని విజయం

పురుషుల 200 మీటర్ల పోటీలో మలయా యువకుడు జగదీశన్ 21.3 క్షణాలలో పోటీని గెలిచి కొత్త రికార్డు స్థాపించాడు. జపాన్ క్రీడాకారుడు ఇజిమా, యం. సరంగట్ (ఇండొనీషియా) ద్వితీయ, తృతీయ స్థానాలు ఆక్రమించారు.

డిస్కస్ త్రో పోటీలో జపాన్ స్త్రీ కీకో ఎసురసే 44.50 మీటర్ల దూరానికివేసి కొత్త రికార్డు స్థాపించింది.

మారతాన్‌లో జపాన్ విజయం

మసయుకి నగాటా (జపాన్) మారతాన్ పోటీని 2 గంటలు 34 నిమిషాలు 54—2 క్షణాలలో గెలిచాడు.

భారత సైనికుడు దల్జిత్‌సింగ్ అమృతపాల్ 800 మీటర్ల తమ సైనల్సులో నెగ్గారు.

నిన్న టియోషికావా ఫ్రీ పిస్టల్ షూటింగ్ పోటీలో 558 పాయింట్లతో రికార్డు స్థాపించి బంగారు పతకం గెలిచాడు.

టేబిల్ టెన్నిస్‌లో జపాను దేశంవారు పురుషుల స్త్రీల పోటీలలో విజయం సాధించారు. పురుషుల ఫైనల్సులో జపాను కొరియాను 5—0 తో ఓడించింది. స్త్రీల ఫైనల్సులో జపాన్ హాంగ్‌కాంగ్‌ను 3—0 గేములతో గెలిచింది.

పతకాల వరుసక్రమం

జకర్తా, ఆగస్టు 28—ఆసియా క్రీడల 5 వ రోజున జపాను తన బంగారు పతకాల సంఖ్య మొత్తాన్ని మూడింట రెండుపాళ్ళు పెంచుకోగలిగింది. దానికిపుడు అన్ని దేశాలూ కలిపి పొందిన సంఖ్యకు రెట్టింపు సంఖ్య పూర్ణ పతకాలు లభ్యమై ఉన్నాయి.

దేశాలు	బంగారు	వెండి	కంచు
జపాను	35	22	9
ఇండియా	6	7	4
ఇండొనీషియా	5	5	13
పాకిస్తాన్	3	7	4
ఫిలిప్పీన్సు	2	3	6
కొరియా	1	3	6
మలయా	1	3	3
తాయ్‌లాండ్	1	2	3
బర్మా	0	1	1
సింహళం	0	1	1
హాంగ్‌కాంగ్	0	1	0
సింగపూరు	0	0	1

వ్యవసాయ రంగంలో సత్వరాభివృద్ధి సాధన

ప్రభుత్వ చర్యలపై రాజ్యసభలో శ్రీ గుల్జారీలాల్ నందా వివరణ

ఢిల్లీ, ఆగస్టు 29—వ్యవసాయ రంగంలో మరింత సత్వరాభివృద్ధికి పౌర బొట్ల సర్దుబాటుక్రింద ప్రభుత్వం తీసుకొన్న చర్యలను ప్రణాళికా మంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా నిన్న రాజ్యసభలో స్థూలంగా వివరించారు.

మూడో ప్రణాళికపై రెండు రోజుల చర్చ ప్రారంభించిన సందర్భంగా శ్రీ నందా ప్రసంగిస్తూ చిన్న చిన్న నీటి వసతుల వల్ల, భూసార రక్షణ వల్ల లాభం పొందే భూముల విషయమై నిర్ణయించిన లక్ష్యంలో 20 శాతం పెరుగుదల సాధించేందుకు పత్తి, నూనె గింజల ఉత్పత్తి హెచ్చింపుకు అదనంగా రు. 50 కోట్లు కేటాయించినట్లు చెప్పారు. వ్యవసాయ విభాగాలను దృఢతరం చేయడం పైరు పంటల రక్షణ పటతులను తీవ్రతరం చేయడం ప్రభుత్వం తీసుకొన్న ఇతర చర్యలని పేర్కొన్నారు.

వ్యావసాయక గ్రామీణ అభివృద్ధి కార్యక్రమాలు అమలు జరుపడంలో పంచాయతీల ద్వారా ప్రజలను ఉపయుక్తంగా సమీకరించడం ప్రధాన అంశమని శ్రీ నందా చెప్పారు. ప్రణాళికా సంఘం వ్యవసాయానికి అవసరమైన ద్రవ్య వసతులు సమకూర్చేందుకు వాగ్దానంచేసి వున్నానని అన్నారు.

శ్రీ నందా గంటకుపైగా ప్రసంగిస్తూ మూడో ప్రణాళికకు చేర్పులను వివరించారు. అనగా రైల్వేలకు రు. 145 కోట్లు, అంతర్జాతీయ అభివృద్ధి సంఘ ఋణ సహాయంతో అదనపు రహదారి కార్యక్రమాలకు రు. 29 కోట్లు, విద్యుచ్ఛక్తికి రు. 34 కోట్లు, చమురు కార్యక్రమానికి రు. 10 కోట్లు, వ్యవసాయానికి రు. 50 కోట్లు, విద్య సాంఘిక వసతులు రు. 20 కోట్లు, అదనంగా ఖర్చు పెట్టాలని నిర్ణయించినట్లు చెప్పారు.

ధరల పెరుగుదలను అదుపులో పెట్టే విషయంలో అసంఖ్యాకమైన యిబ్బందులను ఉన్నట్లు శ్రీ నందా అంగీకరించారు. ఈ కృషిలో వ్యతిరేక శక్తులు శక్తివంతంఅయినవని ఆ శక్తులు లొంగదీయడంలో పటిష్ఠమైన చర్యలను గూర్చి ఆలోచించవలసి ఉంటుందని అన్నారు. టోకుధరలు ఎక్కువగా మారనప్పటికి చిల్లర ధరలను బట్టి దళారీల లాభం మితిమీరినట్లు తెలుస్తున్నదని శ్రీ నందా వివరించారు.

చర్చ వివరాలు

చర్చలో పాల్గొన్న కమ్యూనిస్టు ప్రజా సోషలిస్టు ప్రతినిధులు కొద్ది మంది చేతుల్లో ఆర్థిక శక్తి కేంద్రీకృతం అవుతున్న సంగతిని ప్రస్తావించగా, కాంగ్రెసు సభ్యులు ప్రత్యేక రంగాలలోని లోటు పాట్లను ప్రముఖంగా పేర్కొన్నారు.

శ్రీ భూపేశ్‌గుప్తా (కమ్యూనిస్టు) 61 సవరణలు ప్రతిపాదిస్తూ తీవ్రమైన వ్యవసాయ సంస్కరణలు ఎక్కువగా ప్రత్యక్ష పన్నులు విదేశీ సహాయంపై ఆధారపడే బదులు పెట్టుబడుల పట్ల యితోధికమైన శ్రద్ధ కావాలని కోరారు.

శ్రీ రోహిత్‌దేవ్ (ప్రజాసోషలిస్టు) సత్వరంగా పట్టణాల పెరుగుదల గ్రామీణ పట్టణ ప్రాంతాల మధ్య తేడా పెరుగుదలకు సాక్ష్యం అని పేర్కొన్నారు.

కాంగ్రెసు సభ్యులు శ్రీ శ్రీరామారెడ్డి శ్రీ దేవకినందన్ నారాయణ్ వ్యవసాయ గ్రామీణ అభివృద్ధి రంగాలలో లోటు పట్ల ఆందోళన ప్రకటించారు.

శ్రీ లోక్‌నాథమిశ్రా (స్వతంత్రపార్టీ) ప్రభుత్వం భారీ పరిశ్రమల కన్నా లఘు పరిశ్రమల పట్ల శ్రద్ధ చూపాలని చెప్పారు. కాంగ్రెసు సభ్యులు శ్రీ జి. విజయవర్గీయ శ్రీ విజయసింగ్ పరిపాలనను అభివృద్ధి పరచాలని కోరారు. అస్సాం సభ్యుడు శ్రీ ఎస్. సి. దెబ్ మాట్లాడుతూ బ్రహ్మపుత్రా వరదలను అదుపులో పెట్టడంతోబాటు ప్రభుత్వం దీర్ఘకాలిక వరద నిరోధక చర్యలను రూపొందించాలని కోరారు.

బడిపిల్లల ఆరోగ్య పరిశీలన

ప్రభుత్వ సంకల్పంపై సుశీలానయ్యర్ సూచన

ఢిల్లీ, ఆగస్టు 29— బడిపిల్లల ఆరోగ్య పరిశీలన విభాగం ఒకటి నెలకొల్పే విషయాన్ని గూర్చి కేంద్ర ఆరోగ్యశాఖ పరిశీలిస్తున్నది.

ఆరోగ్యశాఖకు సంబంధించిన పార్లమెంటు కాంగ్రెస్‌పక్ష స్థాయీ సంఘ సమావేశంలో నిన్న ఆరోగ్యశాఖ మంత్రి డాక్టర్ సుశీలా నయ్యర్ యీ విషయం సూచించారు.

బడిపిల్లల ఆరోగ్యానికి సంబంధించిన పరిస్థితి ఎక్కువ సంతృప్తికరంగా లేదనీ, కళాశాల విద్యార్థులలో కూడా ఎక్కువమంది ఏదో ఒక జబ్బుతో లేదా కండ్ల జబ్బుతో బాధపడుతున్నారనీ డాక్టర్ నయ్యర్ చెప్పినట్లు తెలుస్తున్నది.

పాఠశాలల్లో స్వచ్ఛమైన మంచినీరు తగినంత వెలుతురు తగిన పారిశుద్ధ్య ఏర్పాట్లు సమకూర్చాలని స్థాయీ సంఘ సభ్యులు విజ్ఞప్తిచేసినట్లు తెలుస్తున్నది.

ప్రాథమిక పాఠశాలల్లో ఆరోగ్య సౌకర్యాలను గూర్చి సమాచారం పంపవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వాలను కోరేందుకు నిశ్చయించారు.

గులాతీసంఘ నివేదికపై ముఖ్యమంత్రుల సమావేశం

బొంబాయి, ఆగస్టు 30—కృష్ణా గోదావరి నదీజలాల పంపిణీ విషయమై గులాతీ సంఘం తయారుచేసిన నివేదిక ఇంకా మహారాష్ట్ర ప్రభుత్వానికి అందలేదని మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వై. బి. చావన్ తెలియజేశారు.

ఈ నివేదిక దృష్ట్యా ఈ సమస్యను గురించి చర్చించడానికై, దీనితో సంబంధంగల రాష్ట్రాల ముఖ్య మంత్రుల సమావేశం జరుగవచ్చునని కూడా శ్రీ చావన్ అన్నారు.

ఆంధ్ర నాటక కళా పరిషత్తు పోటీలు

గుడివాడ, ఆగస్టు 30—ఆంధ్ర నాటక కళా పరిషత్తు కార్యదర్శి శ్రీ పసల సూర్యచంద్రరావు ఇట్లా ప్రకటిస్తున్నారు: హైదరాబాదులో "రవీంద్ర భారతి"లో డిసెంబరు 25 నుంచి 28 వరకూ జరగనున్న పరిషత్తు 23 వ వార్షిక మహాసభలలో పాల్గొనదలచిన నాటక, నాటిక, ప్రత్యేక పాత్రాభినయ, పోటీ దరఖాస్తులు స్వీకరించటానికి గడువు సెప్టెంబరు 15 వరకూ పొడిగించటమైనది. వివరాలకు కార్యదర్శి గుడివాడకు వ్రాయాలి.



ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని చోట్ల స్టాకిస్టులు కావలయును.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

అటవీశాఖ, వరంగల్లు

వరంగల్ అటవీశాఖకు చెందిన కలపను 1962 సంవత్సరానికి వేలం అమ్మకం

ప్రకటన

ఈ శాఖకు సంబంధించిన తొమ్మిదివేల ఎనిమిది వందల పందొమ్మిది (9819) ఘనపు టడుగుల టేకు కలప, ఇతర కలపను 6—9—62 తేదీ మధ్యాహ్నం రెండు గంటలకు మహబూబాబాద్‌లోని ప్రభుత్వ డిపోలో బహిరంగ వేలం ద్వారా అమ్మబడునని ఇందుమూలముగా తెలియజేయబడుతున్నది. మిగతా వివరాలు వరంగల్‌లో డివిజనల్ ఫారెస్టు కార్యాలయంనుండి పొందవచ్చు.

కె. సుబ్బన్న,
డివిజనల్ ఫారెస్టు ఆఫీసర్, వరంగల్.

బహిష్టు రోజులకు—

సారిడన్ 'రోష్'

నొప్పిని పోగొట్టును, సేదదేర్చును, నవోత్సాహము కలిగించును

సారిడన్ నొప్పులనుండి త్వరితముగా, నిశ్చయముగా, నిరపాయముగా స్వస్థత కలిగించును. తలనొప్పి, ఒంటినొప్పి, పంటినొప్పి, జ్వర చిహ్నములు, మామూలు అస్వస్థతలకు సారిడన్ వేసుకోండి.



ఒకే ఒక బిళ్ల చాలును
ఒక బిళ్ల ఖరీదు 13 నయా పైసలు

'రోష్' తయారు ఏకైక డిస్ట్రిబ్యూటర్లు: వాల్టాస్ లిమిటెడ్ JWT-VT 3527

అహా...

ఎంత బాగుగా నున్న పరిశుభ్రతయో కోలినోస్ సురక్షకమైన నురగు వల్లనే!

చురుకైన జీవితమును గడిపే జనులు కోలినోస్ సూపర్ వైట్ ఎన్నుకుంటారు...ఎందుకనగా, కోలినోస్ యందుగల నురుగును గలిగించే చర్య మాత్రమే దంతక్షయం మరియు నోటి దుర్గంధం బారినుండి సర్వదా సంరక్షించును. కనుక కోలినోస్ సూపర్ వైట్‌నే మీ టూత్‌పేస్టుగా వాడుచూ దృఢమైన నమ్మికతో నిబ్బరంగా వుండండి.

కోలినోస్‌తో చిరునవ్వులు-నమ్మికైన చిరునవ్వులు

లేక, చురుకైన క్లోరోఫిల్ యొక్క జలదరించే పరిశుభ్రత మీకు కావలెనంటే ఇట్లు అడగండి, కోలినోస్ క్లోరోఫిల్.



Registered User: GEOFFREY MANNERS & CO. LIMITED

చర్మ వ్యాధులను పోగొట్టి చర్మమును ఆరోగ్యంగాను, పరిశుద్ధంగాను ఉంచడానికి ఎల్లప్పుడు

చంద్రికా ఆయుర్వేదిక్ టాయిలెట్ సబ్బు

వాడండి. ఇది అసలైన ఆయుర్వేద మూలికలతోను, ఉత్తమమైన శాకాహార నూనెలతోను తయారుచేయబడింది. 'చంద్రిక' శరీర సౌందర్యమును, ముఖవికాసమును పెంపొందించును.

S. V. PRODUCTS,
IRINJALAKUDA (KERALA)

రంగుల నిప్పు పెట్టెలు

దీపావళికి "రైజింగ్ సన్" బ్రాండ్ శ్రేష్ఠమైన రకం ఎరుపు, ఆకుపచ్చ, బెంగాల్ లైట్ కలర్ (Bengal Light Colour Matches) నిప్పు పెట్టెలకు మాకు వ్రాయండి.

RAJAMONEY MATCH FACTORY, Sattur.
Tel: STAR. Phone: 207.


PPS/BJ-2/62

ELEPHANT BRAND

బిర్లా జూట్ తివాచీలు
అందానికి, ఉపయోగానికి

తయారు చేసినవారు:
బిర్లా జూట్ మాన్యుఫాక్చరింగ్ కంపెనీ లిమిటెడ్,
జూట్ కార్పెట్సు, వెబ్బింగ్సు డిపార్టుమెంటు,
4, రాధాబజార్ లేన్, కలకత్తా—1. ఫోన్: 22—4465. Gram: JUTWEAVER

ఆంధ్ర, మద్రాసు, కేరళకు సెల్లింగ్ రిప్రజెంటేటివులు:
మోడరన్ ట్రేడ్ ప్రమోటర్సు,

గాంధినగర్, విజయవాడ-3. Gram: PROMOTERS Phone: 457

42, లింగిచెట్టి వీధి, మద్రాసు-1. Gram: JUTEMAT Phone: 5739

Rathna

తుప్పు పట్టనివి
నమ్మకమైనవి
బహు గట్టివి అయిన
రత్నా
మేలిరకం ప్రెస్ బటన్‌లు

ఉత్పత్తిదారులు:
నిథిత్ ఇండస్ట్రీస్ (ఇండియా) లిమిటెడ్
[illegible]
[illegible]
మద్రాసు, మైసూరు, కేరళ, ఆంధ్రప్రదేశ్‌లకు
సోల్ డిస్ట్రిబ్యూటర్లు
మా ధరమ్‌చంద్ భీమాజీ
13, నారాయణ మొదలి వీధి, మద్రాసు-1
FDS/NI/2 TE

ద్రవిడనాడు వాదంపై సుబ్బరాయన్ ఖండన

ఉత్తర దక్షిణ భారతదేశాల సాంస్కృతిక సంబంధాల వివరణ

బొంబాయి, ఆగస్టు 29—తమిళ సంస్కృతి ఏదో అనన్య సామాన్యమైనదనీ, దాన్ని భారత దేశంలోని ఇతర సంస్కృతుల నుండి వేరుగా ఉంచినప్పుడే అది శోభించగలదనీ వాదించేవారి వాదనను మహారాష్ట్ర గవర్నరు డా. పి. సుబ్బరాయన్ ఖండించారు.

"మానవజాతి ఎంత స్థలాన్ని ఆక్రమించుకొని ఉన్నదో అంత విశాలమైనది నా గృహము. నేను పాడే పాటలను మానవజాతి సర్వమూ వింటుంది" అని పాడగలిగిన మహాకవికి వారసులైన ప్రజలు, దేశంలోని ఏదో ఒకమూలన కూర్చొని, ఇతరులతో సంబంధాలు పెట్టుకొనడానికి భయపడి, తమ బ్రతుకు తెరువును వెదుకుకొనడంతో సంతృప్తి చెందగలరా? అని డా. సుబ్బరాయన్ ప్రశ్నించారు.

గౌరవనీయులైన భారత పౌరులుగా, దేశంలోని ఏ ప్రాంతానికైనా స్వేచ్ఛగా రాకపోకలు జరుపుతూ, సాంస్కృతికమైన సంబంధాలలో ఇచ్చి పుచ్చుకొంటూ ఉండడానికి తమకు పుట్టుకతో లభించిన హక్కును ఉపయోగించుకొనడం వారికి అభీష్టం కాదా? అని కూడా డా. సుబ్బరాయన్ ప్రశ్నించారు.

బొంబాయి విశ్వవిద్యాలయం అధ్యక్షుడుగా డా. సుబ్బరాయన్ నిన్న ఆ విశ్వవిద్యాలయ వార్షిక స్నాతకోత్సవ సభలో ప్రసంగిస్తూ, దాటిపోతున్న తరానికి చెందినవారు భారత స్వాతంత్ర్యార్జనమూ, రాజకీయ సమైక్యతనూ మాత్రమే ధ్యేయంగా పెట్టుకొని పని చేయడం జరిగిందనీ, అందువల్ల వారు దేశంలో సాంఘిక, సాంస్కృతిక సమైక్యతను సాధించలేకపోయారనీ, ఇక ఈ సంబంధాలను సంరక్షించుకొంటూ, వాటిని బలపరచేటట్లు చేసే బాధ్యత యువతరం వారు నిర్వహించాలనీ అన్నారు.

మన సంస్కృతికి నిజమైన నిదర్శనంగా ఉన్న గంగానదీ వాసులకూ, తమిళుల నివాసానికీ, వారి సౌభాగ్యానికీ నిలయమైన కావేరీ తీరానికీ మధ్య ఏ పురాతన కాలంలోనో ప్రారంభమైన సంబంధాలను ప్రాంతీయవర్గ విభేదాల మూలంగా ఇప్పుడు విచ్ఛిన్నం కానివ్వకూడదని డా. సుబ్బరాయన్ కోరారు.

తమిళ సంస్కృతివాడనని చెప్పుకొనడానికి తాను ఎల్లప్పుడూ గర్విస్తున్నాననీ, అయితే ఈ గర్వం ఏనాడూ తనలోని భారత జాతీయతకూ, భారతీయుడుగా తాను నిర్వహించే బాధ్యతలకూ అడ్డు రాలేదనీ డా. సుబ్బరాయన్ చెప్పారు.

"దక్షిణ భారతదేశంలో చాలా దిగువనఉన్న [illegible] అగస్త్యుడు ఉత్తర భారతదేశాన్నుండి వచ్చినవాడే. ఉత్తర దేశానికి చెందిన మనువు వర్ణధర్మ విషయమై నిర్దేశించిన సూత్రాలను ఏనాడూ జవదాటకుండా అనుసరించి ఒక చోళ వంశం రాజు అమరత్వాన్ని ఆర్జించుకున్నాడు. "కావేరి గంగకంటే పవిత్రమైన నది" అని అనడంలో తమిళులు ఉత్తర హిందూదేశంవారు సృష్టించిన వ్యాకాన్నే తిరుగు మంత్రంవేసి ఉపయోగిస్తున్నారు."

"ఇంతకూ ఈ సంస్కృతి ఒకప్పుడుగానే వ్యాపించలేదు. దక్షిణ భారతదేశ వాసుల దేవుడైన శివునికి ఉత్తర హిందూ దేశమ్ములు హిమాలయాలలో నివాసం కల్పించి "మూర్తిత్రయం"లో స్థానం ఇచ్చారు. బౌద్ధమతం క్షీణించిన సమయాన ఏర్పడిన ఒక నూతన మతోద్ధరణ శ్రీ శంకరాచార్యులు వారికి ఈ పురాతన భారతదేశ మంతా ఒక రంగస్థలంగా మారింది"

"విదేశీయుల దాడులు ఉత్తర హిందూదేశ క్షేత్రభూముల నన్నిటినీ ముంచెత్తి, దక్షిణ హిందూదేశంలో ప్రవేశించ సమకట్టిన కాలంలో దక్షిణ హిందూదేశం మహారాష్ట్రుల బలమైన డాలుచాటున సౌఖ్యంగా ఉంటూ, భారత జాతి వారసత్వమైన దేవాలయాలనూ, విద్యలనూ సంరక్షించుకొనగలిగింది. తమిళనాడులోని తంజావూరు ఈనాటికీ తమిళుల కళా సంస్కృతులకు గొప్ప కేంద్రంగా ఉన్నదంటే, దానికి మహారాష్ట్ర రాజులు పోషకులుగా ఉండడం అల్పమైన కారణం, ఇట్టి మహారాష్ట్ర రాజులలో సర్ఫోజి మిక్కిలి సంస్మరణీయుడు" అని కూడా డా. సుబ్బరాయన్ చెప్పారు.

తిలక్, టాగూర్, గాంధీ మహాత్ములవంటి గొప్పవారందరూ ఏదో ప్రాంతీయమైన, వర్గ నిమిత్తమైన ఆశయాలకోసం కాకుండా, దేశానికంతటికీ, తిరుగులు అంతకంటే పెద్దదైన మానవజాతికి సంబంధించిన ఆశయాలకోసం కృషి చేశారని చెబుతూ డా. సుబ్బరాయన్, భారత స్వాతంత్ర్యంకోసం గాంధీ మహాత్ముని పిలుపునకు దేశంలోని ప్రజలందరూ కదలి రావడానికి మూలమైన అనాటి ఆశయోద్దీపితమైన సమైక్యతను నేడు భారతీయులు మళ్ళీ సంపాదించుకోవాలని కోరారు.

ఉత్తర దక్షిణ భారతదేశాలు ఒకే సంస్కృతికి వివిధ భంగులతో సహాయపడి దాన్ని మరింత సమృద్ధికరం చేశాయని చెబుతూ డా॥ సుబ్బరాయన్ ఇంకా ఇలా అన్నారు: "వాక. చాలా ఘనమైన దినాలుగా ఉండిన దినాలు, మేము ఒకేజాతి వ్యాప్తమైన సంస్కృతికి వారసులమనే భావంతో తదనుగుణంగా నడుచుకున్న దినాలే కాని వేరుకావు."

"ఇంతకు ముందు రాజకీయంగా మేము ఒకే కూటంగా ఏనాడూ పనిచేసి ఉండక పోవచ్చు. కాని ఈ రాజకీయ విభేదాలవల్ల తమ సాంస్కృతిక సమైక్యతను విచ్ఛిన్నం కానివ్వడానికి మన ప్రజలు ఏనాడూ అంగీకరించలేదు. భౌతిక సంబంధాలకు లొంగక అగోచరంగా నిలిచిన ఈ సాంస్కృతికాలయం వారికి (భారతీయులకు) ప్రాంతీయ సంకుచిత బంధాలకు అతీతమైన జాతీయతా భావాన్ని పొందడంలో దోహదకారిగా నిలిచి వివిధ వర్గాలతో ఏర్పడిన సంతోషప్రదమైన సమాజాన్ని ఏర్పరచింది" అని కూడా డా. సుబ్బరాయన్ చెప్పారు.

"వివిధ వ్యవహారాలకు సంబంధించిన పథకాల విషయంలో భారతదేశం, తనలోని అంతర్గామిగా వివిధజాతుల వారికీ, సాంఘిక వ్యవస్థల వారికీ అంగీకారయోగ్యమైన విధంగా నడుచుకోవలసిన ఒక విచిత్రమైన కర్తవ్యాన్ని నిర్వహించవలసి వుంది. దీన్నే టాగూర్, "సమైక్యత కర్తవ్యం" అని వివరించారు."

"కొన్ని శతాబ్దాల అనంతరం మనం నేటికి ఏనాడూ లేనంత పెద్ద స్థాయిలో రాజకీయ సమైక్యతను స్థాపించుకొన్నాము. ఇట్టి శుభ తరుణంలో విచ్ఛిన్నకరమైన దృక్పథాలు మొలకెత్తి దేశం మళ్ళీ చేసిన పనినే తిరిగి చేయవలసిన పరిస్థితులు ఏర్పడడం దురదృష్టం" అని కూడా అన్నారు.

విభజనను కోరేవారు ఆర్థిక శాస్త్రం, చరిత్ర వనకు నేర్పిన పాఠాలను త్రొక్కివేసే వారుగా కేరవ అన్నారు. సాంకేతిక శాస్త్రం ఇంత అభివృద్ధి చెంది ఉన్న ఈ రోజులలో దేశంలోని ఏ ప్రాంతంకూడా ఒంటరిగా జీవితయాత్ర నిర్వహించజాలదనీ, పైగా ప్రస్తుతం మన దేశ ప్రాదేశిక అఖండత్వానికి విదేశాల నుండి ప్రమాదం సంభవించే పరిస్థితి ఏర్పడి ఉన్నదనీ, అందువల్ల ఈ పరిస్థితులలో భారతదేశం విభిన తగాదాలకు కాలాన్ని వృధా చేయజాలదనీ, ఈ పరిస్థితిని విస్మరించి బాధ్యతారహితంగా ప్రవర్తించే భారతీయులు ఆత్మహత్యా ద్రోహం తలపెట్టినవారవుతారనీ అన్నారు.

ఉద్యోగులు-ఉద్యోగాలు

హైదరాబాదు, ఆగస్టు 29—హైదరాబాదు కార్పొరేషన్ అడిషనల్ కమిషనరుగా పని చేస్తున్న శ్రీ పి. వాసుదేవన్‌ను రాష్ట్ర పట్టణ పాలకశాఖ డిప్యూటీ డైరెక్టరుగా బదిలీ చేశారు. ఈ స్థానంలో పనిచేస్తున్న శ్రీ వై. సుబ్బారెడ్డిని విశాఖపట్నం అభివృద్ధి మండలి అధ్యక్షుడుగా నియమించారు.

రేణిగుంట రైల్వే న్యాయస్థాన గౌరవ మేజిస్ట్రేట్‌గా శ్రీ చెందువారెడ్డిని 1963 ఏప్రిల్ 18 వరకూ తిరిగి నియమించారు.

అనకాపల్లి పట్టణ ఆరోగ్యశాఖ ఉద్యోగిగా పనిచేస్తున్న డాక్టర్ కామరాజును గుంటూరు మశూచి నివారణశాఖ ఉద్యోగిగా బదిలీ చేశారు. వారిని ఇటీవల చిత్తూరులో పురపాలక సంఘా[illegible] ఉత్తర్వులు రద్దు అయినవి. [illegible] ఆరోగ్యశాఖ ఉద్యోగి డాక్టర్ [illegible] మశూచి నివారణ శాఖ [illegible] పాలెము కూడా సెప్టెంబరు [illegible] తీసుకొంటారు.

ప్రస్తుతం సెలవులోవున్న శ్రీ ఆర్. గోపాలకృష్ణయ్యను నంద్యాల పురపాలక సంఘ కమిషనరుగా బదిలీ చేశారు. ఈ స్థానంలో పనిచేస్తున్న శ్రీ టి. ఆర్. రంగారావును హైదరాబాదు కార్పొరేషన్‌కు బదిలీ చేశారు.

శ్రీశైలం ప్రాజెక్టు భవితవ్యం

కేంద్రనాయకులతో చర్చలకు రాష్ట్రప్రతినిధులు పయనం

హైదరాబాద్, ఆగస్టు 30—శ్రీశైలం, పోచంపాడు ప్రాజెక్టుల నిర్మాణాన్ని గురించి కేంద్ర నాయకులకు నచ్చచెప్పటానికి, రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డి, ప్రధాన ఇంజనీరు శ్రీ జె. ఏ. నరసింహారావు, శ్రీ ఏ. వెంకట్రామన్ ఢిల్లీకి వెళ్ళారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించిన వివిధ అంశాలపై ఢిల్లీలో 2 రోజుల పాటు చర్చలు జరుగగలవు.

రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి శ్రీశైలం ప్రాజెక్టు చాలా ముఖ్యమనీ, నాగార్జునసాగర్ ప్రాజెక్టు పని త్వరితంగా సాగిపోతున్నందున శ్రీశైలం ప్రాజెక్టు విషయంలో హెచ్చుగా ఆలస్యం జరుగరాదనీ, నాగార్జునసాగర్ ప్రాజెక్టు నిర్మాణం పూర్తికాకుండానే శ్రీశైలం ప్రాజెక్టు పని త్వరగా ప్రారంభించాలని మంత్రి శ్రీ సుబ్బారెడ్డి పత్రికా విలేకరులతో అన్నారు.

నాగార్జునసాగర్, శ్రీశైలం ప్రాజెక్టులు రెండూ, ఒక సమగ్ర పథకానికి సంబంధించినవనీ, ఈ ప్రాజెక్టులపై కేంద్ర జలవిద్యుత్ మండలి ఇదివరకే ఆమోదాన్ని వ్యక్తపరచిందనీ, ఈ సిఫార్సులు ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం పరిశీలనలో ఉన్నవనీ మంత్రి అన్నారు.

మంత్రి నిన్న ఢిల్లీకి వెళ్ళారు. సెప్టెంబరు 1న తిరిగి హైదరాబాదుకు వస్తారు.

గవర్నర్ శ్రీ సచార్‌కు ఉర్దూ సంఘాల వీడ్కోలు

హైదరాబాద్, ఆగస్టు 29—హైదరాబాద్‌లోని అన్ని రకాల ఉర్దూ సంఘాలు సమష్టిగా గవర్నర్ భీమ్‌సేన్ సచార్ గౌరవార్థం హిమాయత్‌నగర్‌లో ఒక వీడ్కోలు సభను ఏర్పాటుచేసినవి. గవర్నర్ సమాధానం చెబుతూ ఈ క్రిందివిధంగా అన్నారు:—నేను హైదరాబాద్‌లో 5 సంవత్సరాల పాటు ఉన్నాను. ఈ కాలాన్ని నా జీవితంలో ఎప్పుడూ మరచిపోలేను. హైదరాబాదు ప్రజలు చాల దయా ప్రేమా గలవారు. ప్రస్తుతం పరిస్థితుల అనుగుణంగా ఉర్దూ భాష అభివృద్ధి చెంటానికి తగువిధంగా మార్గాలను రూపొందించుకోవాలి. భాషలకు సంబంధించిన సమస్యలను పరిష్కరించటానికి విజ్ఞతతోకూడిన శాంతియుత విధానాలే శరణ్యం.

అంజుమన్ తారక్కీ కార్యదర్శి శ్రీ హబీబ్ ఉర్ రహమాన్ సన్మాన పత్రాన్ని సమర్పించారు. సయ్యద్ అలీ అక్బర్ అధ్యక్షత వహించారు. శ్రీ జానకీ పెర్షాద్ గవర్నర్‌కు పూలమాలలు వేశారు.

మార్కెట్ ధరలు

వెండి బంగారు

మద్రాసు

మద్రాసు, ఆగస్టు 30—

నవరన్ 8 గ్రాములు	101—00
పాటా బంగారు 10 గ్రాములు	132—15
మూసా బంగారు 10 గ్రాములు	130—237
వెండి కడ్డీ రెడీ 1 కిలోగ్రాము	223—00
చిల్లర ధర 10 గ్రాములు	2—30

నూనెదరలు

వేరుసెనగ (80 కిలోగ్రాముల బస్తా)	
కోరమాండల్ వేలరకం	రు. 80—00
వేసవిపంట.	రు. 78—00
వేరుసెనగ నూనె, 100 కిలోగ్రాములు మద్రాసువద్ద (సుంకంతో సహా) రెడీ	రు. 191—70
సెప్టెంబరు	192—00
63 జనవరి	183—00
ఆముదం (100 కిలోగ్రాములు కాండీ తిరువత్తూరు సరకు, మద్రాసువద్ద)	రు. 160—00
కొబ్బరినూనె (16—6 కిలోగ్రాముల డబ్బా పన్నుతో సహా) యుఫ్.ఎస్. క్వీలన్	రు. 49—25
ఆరోన్	రు. 48—25
సెనగపిట్టు (72—06 కిలోగ్రాముల బస్తా) ఎక్స్‌పెల్లర్ రకం	రు. 31—00
చక్కెర 100 కిలోగ్రాములు టోకు ధర	రు. 111—06 నుండి రు. 111—81

బొంబాయి

బొంబాయి, ఆగస్టు 30—

వెండి	218—00
వాయిదా రెడీ	218—25
బంగారం రెడీ	129—25
వాయిదా	128—00
సవరను	98—25
ఆముదాలు సెప్టెంబరు	166—00
	168—50
వేరుశనగ	247—00
ఆగస్టు వాయిదా	232—62
వేరుశనగ నూనె	31—95
వేరుసెనగ రెడీ	48—75
అవిశగింజలు రెడీ	39—87
అవిశనూనె రెడీ	17—75
ఆముదాలు రెడీ	33—50
అవిశగింజలు	40—12
వేరుశనగనూనె రెడీ	19—95
వేరుశనగ ఎక్స్‌పెల్లర్	387—00
రుబరిల్లా ప్రత్తి మార్చి	741—75

న్యూయార్కు ప్రత్తిధర

(అక్టోబరు)

న్యూయార్కు, ఆగస్టు —29

ప్రారంభ ధర	33—68
నేటి ముగింపు ధర	—65

రాష్ట్ర తాటిబెల్లం సహకార సమాఖ్య

నిడదవోలు, ఆగస్టు 28—రాష్ట్ర తాటిబెల్లం సహకారసంఘాల సమాఖ్య సర్వసభ్య సమావేశం శ్రీ ఏ. వెంకటపతి అధ్యక్షతన ఇటీవల జరిగింది. ఈ క్రింది నూతన నిర్వాహకవర్గాన్ని ఎన్నుకున్నారు:—అధ్యక్షుడు శ్రీ డి. వి. చలపతి, ఉపాధ్యక్షుడు శ్రీ వి. సేతురామయ్య, కోశాధికారి శ్రీ పి. సుందరేశ్వరరావు, శ్రీ జె. పోతురాజు, శ్రీ ఎస్. వెంకటయ్య, శ్రీ ఎస్. రామదాసు, శ్రీ వి. భీమ, శ్రీ ఎన్. సూర్యచంద్రరావు. (ఎ. వి)

పసిబిడ్డల కడుపు నొప్పిని పోగొట్టును.
గ్రైప్ మిక్చర్

అజీర్తివల్ల పసిబిడ్డలకు కలిగే కడుపునొప్పి మొదలైన సమస్త ఉదర సంబంధమగు జబ్బులను వెంటనే పోగొట్టు ప్రశస్తమైన మూలికలు దీనిలోచేర్చబడ్డవి.
బెంగాల్ కెమికల్
కలకత్తా—బొంబాయి—కాన్పూరు

గుణము నిచ్చుటకు! గ్యారంటీ కొరకు!
కొనండి!
ప్యారిస్ ఎరువులు - ప్రథమశ్రేణికి చెందినవి
Parry's
అమోనియం ఫాస్ఫేట్
సూపర్ ఫాస్ఫేట్
బోన్ సూపర్ ఫాస్ఫేట్
అన్నిరకాల పంటలకు
ఎరువుల మిశ్రమములు
మరియు
ఇన్‌సెక్టిసైడ్స్ అండ్
ఫంగిసైడ్స్
వివరాలకు:— లేక
ది ఈస్ట్ ఇండియా డిస్టిలరీస్ అండ్ షుగర్ ఫ్యాక్టరీస్ లిమిటెడ్ పోస్టుబాక్సు 12. మద్రాసు—1.
ది ఈస్ట్ ఇండియా డిస్టిలరీస్ అండ్ షుగర్ ఫ్యాక్టరీస్ లిమిటెడ్ పోస్టుబాక్సు 45. గుంటూరు—4


మీ సూటు మీలాగే కష్టపడి పనిచేస్తోంది...
కొంతకాలం శ్రమించేసరికి సాధారణంగా సూటు నలిగిపోతుంది; పలుచోట్ల ముడతలు పడతాయి. బిన్నీవారి అర్లీన్ అలాకాదు. ముడత చెరగకుండా నలగకుండా వుంచు సరికొత్తవద్ధతిని తయారవటంవల్ల అది ఎప్పుడూ కొత్తగావుంటుంది. అనవసరమైన ముడతల్ని రానీయదు.
అర్లీన్ ఎన్నో ముదురురంగులలో లభ్యమవుతుంది.
అర్లీన్ కోపాటు బిన్నీవారి లినలీన్ షర్టింగ్ వాడండి. అది తెలుపు, గళ్ళు, ఖాకీ యితర రంగులలో దొరకును.
బకింగ్‌హామ్ & కర్నాటిక్ కంపెనీ లిమిటెడ్
బిన్నీ & కంపెనీ (మద్రాసు) లిమిటెడ్ వారిచే
బిన్నీవారి అర్లీన్ ను
ధరించండి
— అది యిప్పుడు నలగకుండా ఉండు
కొత్త పద్ధతిని తయారవుతోంది
QUALITY FABRICS
BINNY & CO. MADRAS LTD
మీకు కావలసినవ్వి బిన్నీవారి గుడ్డలను కంట్రోలు ధరలకే ఈ సైనుబోర్డుగల బిన్నీ వ్యాపారస్తులవద్దనే కొనండి.
JWT/BC-AN-1

సువర్ణ హస్తా ఘంటా కంకణ, గండపెండేరాది బిరుదాంకితులు, ఆంధ్ర వశిష్ఠులు, అయిన

డా. ఎస్. ఆర్. ఆచార్యగారు
ఈ క్రింది విధముగా పర్యటించెదరు.
స్పెషల్ ప్రోగ్రాము: సెప్టెంబరు 1, 2 తేదీలు లక్ష్మీ బిల్డింగు, [illegible], వరంగల్‌లో — మకాం చేయుదురు.
ప్రతినెల: 4, 18 తేదీలు 11 వ వార్డు, గుడివాడ, కృష్ణాజిల్లా.
" 11, 12 తేదీలు మోడరన్ కేఫ్, గాంధీనగరం, విజయవాడ.
" 14, 15 తేదీలు యెల్లో [illegible] లాడ్జి, కొత్తపేట, గుంటూరు.
వీరు స్వీయ ఔషధములతో సమస్త మేహవ్యాధులు, కుష్ఠు, బొల్లి, క్షయ, ఉబ్బసము, సంజ, వ్రణములు, శ్లేష్మ, వాతవ్యాధులు, పక్షవాతము, మూల, శూలలు, మొదలగు దీర్ఘవ్యాధులకు చికిత్స చేయుదురు.
పరీక్ష రుసుము రు. 5/— [illegible] పోస్టులద్వారా చికిత్స పొందవచ్చును. జవాబుకు 15 న. పై. స్టాంపు పంపవలెను. మా [illegible] వ్రాయుడు.
మేనేజరు,
గుడివాడ, 11 వ వార్డు. శ్రీ పద్మదేవు ప్రాథకృష్ణ

అలమూరు పంచాయతీ, రామచంద్రపురం తాలూకా, తూ.గో.జిల్లా

టెండర్ల నోటీసు

ROC No. 133/62 Date: 22-8-'62

అలమూరు గ్రామ పంచాయతీకి ఈ దిగువ నుదహరించిన పనులు చేయుటకుగాను సీలు వేయబడిన టెండర్లు ఈ పంచాయతీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుగారి వద్దనగాని, వారిచే అధికారము యివ్వబడినవారివద్దన గాని తేది 1—9—'62 సాయంత్రము 3—30 గం. ల వరకు స్వీకరించబడును. అదే దినమున హాజరైన టెండర్ల దారుల సమక్షములో 4 గంటలకు పరిశీలించబడును. కావలసిన వివరములు ఆఫీసు పనిచేయు కాలములో తెలుసుకొనవలెను.

క్ర. సం.	పనియొక్క వివరము.	ఎస్టిమేటు మొత్తము.	టెండర్లు డిపాజిట్టు
1.	కుమ్మర వీధికి గ్రావలు వేయుపని.	రూ. 320—	రూ. 16—
2.	నెక్కంటి అప్పారావుగారి వీధికి రీ మెటలింగు చేయుపని.	రూ. 400—	రూ. 20—
3.	విక్రమార్క ఆలయము వీధికి గ్రావలు వేయుపని	రూ. 400—	రూ. 20—
4.	హరిజన చెరువు వీధికి గ్రావలు వేయుపని.	రూ. 340—	రూ. 17—
5.	కొత్తూరు హైస్కూలు రోడ్డునకు గ్రావలు వేయుపని.	రూ. 340—	రూ. 17—
6.	గన్నివారి వీధికి మెటలు వేయుపని.	రూ. 900—	రూ. 45—
7.	మార్కెట్టు షెడ్లకు స్పెషల్ రిపేర్లు చేయుటకు.	రూ. 1050—	రూ. 53—

(సం) పి. వి. యస్. ప్రకాశరావు, బి. ఏ.,
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.

ఆయిల్ అండ్ నాచురల్ గ్యాస్ కమిషన్

మాన్యుఫాక్చరర్లకు [illegible]

కాంబే, అంక్లేశ్వర్, అహమ్మదాబాద్, సిబ్‌సాగర్, షాజహాన్‌పూర్, బుడాన్, [illegible], హోషియార్‌పూర్ వగైరా ప్రదేశములలో వివిధ క్షేత్రస్థలములందలి ఆయిల్ అండ్ నాచురల్ గాస్ కమిషన్ వారి కార్యకలాపాలలో వినియోగింపబడు ఇన్‌స్పెక్షన్ (డ్రిల్లింగురిగ్సు), ఆయిల్ ప్రొడక్షన్ యంత్రాల ఎక్విప్‌మెంటు మాన్యుఫాక్చర్లు, కాపిటల్ ఓవర్‌హాల్ (capital overhaul) సంబంధించి కావలసిన విడిభాగములు, పరికరములు వగైరాలు దేశములో తయారు చేయబడిన వాటిని బహిరంగ టెండర్లద్వారా ఆయిల్ అండ్ నాచురల్ గాస్ కమిషన్ వారు కొనదలచి ఉన్నారు. ప్రస్తుతము ఈ విడిభాగములలో విశేష భాగములు విదేశములనుండి దిగుమతి చేయబడుచున్నవి. కావలసిన కొన్ని ముఖ్యమయిన కాంపోనెంట్లు దిగువ తెలుపబడినవి.

1. వివిధ సైజు జల్ల ప్లాన్‌పంపులకు సిలిండర్ లైనర్లు:— బయటి వ్యాసము 350 ఎం.ఎం. బోర్ : 130 ఎం. ఎం. నుండి 200 ఎం. ఎం. పొడవు 650 ఎం. ఎం. సామగ్రి అలాయ్‌స్టీల్ కాస్టింగు
2. వివిధ సైజుల పిస్టన్లు—స్టీల్ కోరుతో రబ్బరై జాడు చేయబడినవి.
3. పిస్టన్‌రాడ్స్ (అలాయ్‌స్టీల్) డయామీటరు 65 ఎం. ఎం. పొడవు 1400 ఎం.ఎం.
4. ప్లాన్ పంపులకు వాల్వులు
5. [illegible] 500 ఎం.ఎం. [illegible]
6. [illegible] 250 ఎం.ఎం.
7. [illegible]
8. [illegible]
9. [illegible]
10. [illegible]
11. [illegible]

వాటికి సాధారణంగా [illegible] కాస్టింగ్—ఫెరస్, నాన్‌ఫెరస్ [illegible], సెంట్రిఫ్యూగల్ కాస్టింగ్, [illegible], ఫోర్జింగ్, గ్రైండింగు, [illegible], హీట్‌ట్రీట్‌మెంటు, [illegible] పద్ధతులలో [illegible] వెల్డింగు—[illegible], రబ్బరైజేషన్.

పరికరములు [illegible] నిర్వహించవలసిన మాన్యుఫాక్చరర్ల నుండి కమిషను వారు కొరస్పాండెన్సు కోరుతున్నారు. ఎంక్వయిరీలు కోసం ప్రాసెస్సు వారు మొట్టమొదట వారికర్మాగారములలో నెలకొల్పబడిన [illegible] మాన్యుఫాక్చరింగు ఎక్విప్‌మెంటు వివరములు ముఖ్యముగా హీట్‌ట్రీట్‌మెంటు [illegible] అవకాశములు, తాము చేయుటానికి కెపాసిటీ, రేటు, [illegible] మొదలైన వివరములు [illegible] తెలుపవలెను. పరికరముల [illegible] కోరినవారికి సాధారణ చార్జీలకు సప్లయి చేయబడును. కమిషను పనిచేయుటానికి అనర్హ కలవారికి పరికరములు చేసే సాంకేతిక పద్ధతులు [illegible] చేయబడును. తరువాత కమిషను పనులు నిర్వహించవలసినకల కెపాసిటీగానీ, శక్తిగానీ, అంగీకరింపబడే సప్లయిదారు అట్టి వరకుల [illegible] చెయ్యకొనబడుదురు. పదరు పరికరములు సప్లయి చేయుటానికి [illegible] అడ్వర్టైజ్‌మెంటు చేయునప్పుడు పదరు పరములు టెండర్లు [illegible].

(సం) ఎల్. ఎస్. గుప్త,
మెంబర్ సెక్రెటరీ, డిజైన్ అండ్ మాన్యుఫాక్చర్ యూనిట్
ఆయిల్ అండ్ నాచురల్ గాస్ కమిషన్, 4 ఏ తెలు [illegible], డెహరాడూన్.

DA-1061 (23)/62



Khira
మా ఆధునికమైన కార్ఖానాలో,
బళ్ళారి జిల్లాయొక్క ఆధునిక అవసరములకు తగిన
రకరకముల సొగసైన, నాణ్యమైన
ఖీరా స్టీల్ ఫర్నిచరు
తయారవుతోంది
ఈ మధ్యనే పెద్దదిచేయబడిన మా ఆధునికమైన, బొంబాయిలోనున్న కార్ఖానా నుండి ఇళ్లకు, ఆఫీసులకు, కార్ఖానాలకు మరియు షోరూములకు తగిన ఒకటో రకమైన స్టీల్ ఫర్నిచరును మేము అందచేస్తాము. ఖీరా స్టీల్ ఫర్నిచరు త్రుప్పుపట్టకుండా మరియు తినివేయబడకుండా ప్రత్యేకముగా సురక్షితము చేయబడినది. అంతేకాక, యీ ఫర్నిచరు ఆధునికమైన అసెంబ్లీ - లైన్ పద్ధతులలో తయారుచేయబడుతోంది.
బళ్లారి జిల్లాకు అధికారము పొందిన
మా క్రొత్త డీలరుయొక్క షోరూములలో
యిప్పుడు ప్రదర్శింపబడుతున్నాయి
పట్టప్స్ ఎలెక్ట్రికల్స్
బెంగుళూర్ రోడ్, బ్రూస్‌పేట, బళ్లారి-2


ఖీరా స్టీల్ వర్క్స్ ప్రైవేట్ లిమిటెడ్
హార్న్‌బీ రోడ్, కాంతా క్రుస్, బొంబాయి.54
ఖీరా స్టీల్ ఫర్నిచరుతో కంటికి యింపుగా అలంకరించుకోండి!
JWT/KSW/4065a

1962-రాఫిల్
ఆంధ్రప్రదేశ్ వెల్ ఫేర్ ఫండ్

తా॥ 2—9—62 ఆదివారం సాయంత్రం 4.30 గంటలకు
హైదరాబాద్ నిజాం కాలేజి పావిలియనులో
ఆంధ్రప్రదేశ్ గవర్నమెంటు ముఖ్యమంత్రి
శ్రీ ఎన్. సంజీవరెడ్డి సమక్షమున
ఏ. వి. ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ పర్యవేక్షణ క్రింద
శ్రీమతి నాగరత్నమ్మ సంజీవరెడ్డిచే బహుమతులు డ్రా తీయబడును.

సముద్రంలో క్రుశ్చేవ్, థాంట్‌ల ఈత

మాస్కో, ఆగస్టు 30— ఉభయులు శ్రీ క్రుశ్చేవ్, ఊథాంట్ నల్ల సముద్రంలో ఈదినట్లు సోవియట్ వార్తా సంస్థ ప్రకటించింది. శ్రీ క్రుశ్చేవ్‌తో ఊథాంట్ రెండు గంటలు చర్చలు జరిపి, సంభాషణ ముగిసిన తరువాత, ఈ కూడా రమ్మని శ్రీ క్రుశ్చేవ్ ఆహ్వానించారని ఈ ప్రకటన పేర్కొన్నది. సోవియట్ విదేశాంగ శాఖ ఉద్యోగి శ్రీ ల్యానా సిన్, ఊథాంట్ సలహాదారుడు శ్రీ ఎరిగన్స్ కసెరెన్ ఈ సందర్భంలో ఉన్నారట.

ఆంధ్రప్రదేశ్ అంతటా నేడే విడుదల!

రాజశ్రీ ప్రొడక్షన్సు

ఆర్తి



తారాగణం:
- ★ అశోక్‌కుమార్
- ★ మీనాకుమారి
- ★ ప్రదీప్‌కుమార్
- ★ శశికళ

తరతరాలుగా సంసారం సాభాగ్యవంతం చేసి గృహమును
ఆనందనిలయం మొనర్చిన భారత నారీమణికి
"ఆర్తి"
అంకితం గావించబడింది.

ఒక సంసారపక్షమైన కథ కొద్ది తేడాతో మాత్రమే!

రాజశ్రీ విడుదల! "మౌలిస్"

అల్జీర్స్‌లో తీవ్రంగా కాల్పులు

కర్ఫ్యూ ఉల్లంఘన: చాలామంది మృతి

అల్జీర్స్, ఆగస్టు 30— అల్జీర్స్ నగర వీధులలో నిన్న తీవ్రంగా కాల్పులు ప్రారంభమయినాయి. మధ్య అల్జీర్స్‌లోని ప్రభుత్వ కార్యాలయం సమీపాన గల కొండల పైన కూడా కాల్పులు జరిగాయి. చాలామంది మరణించారనీ, ఎందరో గాయపడ్డారనీ తెలుస్తోంది.

అంబులెన్సులు మధ్య అల్జీర్స్‌లో సహాయానికి వచ్చాయి. నగరంలో చాలాచోట్ల ప్రతిరేక అల్జీర్స్ వర్గాలమధ్య కాల్పులు ప్రారంభమయాయి.

కార్మిక నివాస ప్రాంతం బాబ్ ఎల్‌వోద్‌లో కూడా కాల్పులు జరిగాయి. ఇది ఒకప్పుడు రహస్య సైనిక సంస్థ కీలక స్థానం.

నిన్న మధ్యాహ్నం పోలీసులు అప్రమత్తతతో సాయుధులై సిద్ధంగా ఉన్నారు. తుపాకి కాల్పులు 24 మందికి తగిలాయని టూరాండన్‌నుంచి వచ్చిన ఒక పోలీసు కారు తెలిపింది. ఎందరు చనిపోయారో తెలియలేదు.

కొంతసేపటికి కాల్పులు ఆగిపోయాయి.

వాల్లన విలయా దళానికి చెందిన ఒక నాయకుడు, కాల్పులు చూస్తూ "ఏమంత పెద్ద జంపోతు జరగలేదు. ఎక్కువమంది నాయకుడు లేదు. త్వరగా అణచివేయబడుతుంది." అన్నాడు.

తరువాత తెరుచుకొని రోడ్లపక్కన అంబులెన్సులు పరిగెడుతున్నాయి. నిన్న రాత్రి 8 గంటలకు కర్ఫ్యూను విధించారు.

వాల్లన విలయా దళంలోని నలుగురు సైనికులు ఈ కాల్పులలో మరణించినట్లు ఒక అధికారవర్గం ద్వారా తెలిసింది. ఇతరులు ఎంతమంది గాయపడ్డారో తెలియలేదు.

అల్జీర్స్ ప్రాంతానికి అజమాయిషీ వహిస్తున్న వాల్లన విలయా దళాలు, ప్రస్తుతం అల్జీర్స్ రాజకీయ సమన్వయ సంఘం (బెన్ బెల్లా నాయకత్వం)ను బహిరంగంగా ప్రతిఘటిస్తున్నాయి.

రెండవసారి కాల్పులు

కర్ఫ్యూ అమలు జరిగిన కొంతసేపటికి వేలాదిమంది అల్జీరియన్లు కర్ఫ్యూను ధిక్కరించి వీధుల్లో ప్రదర్శనలు జరిపారు. 500 మంది అల్జీరియా పతాకాలు పట్టుకొని అలెట్టి కోటలో సమావేశమయారు. సమీపంలో ప్రభుత్వ భవనం ఉంది. "ఈ ఏడేళ్ళ అలజడులు చాలును" అని వీరు నినాదాలు చేశారు.

బెన్‌ఖెడ్డా విజ్ఞప్తి

అల్జీరియా తాత్కాలిక ప్రభుత్వ ప్రధాని శ్రీ బెన్ ఖెడ్డా ప్రజలకు ఒక విజ్ఞప్తి చేస్తూ రక్తపాతానికి దారితీసే దారుణాలను మానమని కోరారు. "ఈ దారుణాల అంతర్యుద్ధం రేగుతుంది. మనం దానిని తప్పక ఆపువేయాలి. ఇట్లా పరిస్థితి కొనసాగితే విదేశీ జోక్యం తప్పదు" అని ఆయన అన్నారు.

అల్జీరియా కార్మిక సంస్థ ఒక విజ్ఞప్తి చేస్తూ అల్జీరియా సైనిక, రాజకీయ నాయకులు ఒక ఒప్పందానికి రావాలని కోరింది. అల్జీర్స్ పోలీసు కార్యాలయం కూడా ప్రశాంతంగా ఉండమని విజ్ఞప్తి చేసింది.

కాస్బాలో ఇద్దరు వాల్లన విలయా దళాలు పోరాటం చేసే సమయంలో ఈ కాల్పులు ప్రారంభమయాయని సమన్వయ సంఘ వర్గం ద్వారా తెలిసింది. శ్రీ బెన్‌ఖెడ్డా ఈ ఘర్షణకు కారణమైన రెండు పక్షాలకు మధ్య మధ్యవర్తిత్వం వహించడానికి ప్రయత్నిస్తున్నారు.

విజయవాడ - శ్రీ లీలామహల్‌లో
విజయవంతమైన
3 వ వారం

కొలంబియా పిక్చర్సు చిత్రం
నవరోన్ ఫిరంగులు
(కలర్ మరియు సినిమాస్కోపు)

ఇప్పుడే చూడండి—వదులుకోవద్దు! సాటిలేని అద్భుత సాహస సన్నివేశాలతో గూడిన చిత్రం! ప్రచండ ఝంఝామారుతము! నౌకావిధ్వంసము! ఎత్తయిన కొండ ప్రక్కలనుండి తప్పించుకొని పారిపోవడము! రాడార్‌చే పేల్చబడు ఫిరంగులు! పర్వత శిఖరాగ్రమందలి కోట ప్రేల్చబడి, శిథిలమగు దృశ్యం!

రోజు 3 ఆటలు

మహామంత్రి తిమ్మరుసు

దర్శకత్వం
కె. కామేశ్వరరావు బి.ఎ.
నిర్మాతలు
యస్. రామబ్రహ్మం
ఎ. పుండరీకాక్షయ్య
డిస్ట్రిబ్యూటర్స్
ఆంధ్ర: సీడెడ్: నైజాం
గౌతమీ భాస్కర్ వాణీ
CHITRALEKHA

అంజలీ పిక్చర్సు సమర్పించు......

స్వర్ణమంజరి



చమ్రియా రిలీజ్

దర్శకత్వం... వేదాంతం రాఘవయ్య * నిర్మాత: సంగీత దర్శకుడు... ఆదినారాయణ రావ్

Printed and Published by S. V. Swamy B.A., on behalf of Andhra Prabha Limited and Printed at Andhra Prabha Press and published at Chittoor, Editor Neelamraju Venkataseshaiah.